Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS ★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 229
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు: సోమవారం
2-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

పాకిస్థాన్ మంత్రివర్గంనుంచి జోగేంద్ర మండల్ రాజీనామా?

కలకత్తా, అక్టోబర్ 1 — పాకిస్థాన్ మంత్రివర్గంలో వున్న ఒకేఒక నాన్ ముస్లింమంత్రి శ్రీ జోగేంద్రనాథ్ మండల్ (తూర్పు బెంగాల్-హరిజన్) త్వరలో రాజీనామా చేయనున్నాడని స్థానిక పత్రిక ప్రకటించింది. ప్రస్తుతం ఇక్కడేవున్న శ్రీ మండల్‌ను ఇంటర్వ్యూచేసినా ఆయన ఈవార్తను ఖండించలేదు. (పి. టి. ఐ.)

ఇండియా-ఇండొనీసియా వాణిజ్య ఒడంబడిక

త్వరలో సంతకాలు జరుగగలవట

సింగపూర్, సెప్టెంబర్ 30 — త్వరలో సంతకాలు జరుగనున్న ఇండియా ఇండొనీసియా వాణిజ్య ఒడంబడికను అనుసరించి ఏటా ఉభయదేశాలమధ్య 400 లక్షల గిల్డర్లు పరస్పరం వాణిజ్యం జరగడానికి అవకాశాలుండని ఆగ్నేయా ఆసియాలో ఇండియా వాణిజ్య ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ ఏ. యల్. వరియత్‌వాలా ప్రకటించాడు.

38 వ అక్షాంశరేఖ దాటి ఉత్తర కొరియాలో దక్షిణ కొరియన్‌ల ప్రవేశం

జనరల్ మెకార్థర్ ఆదేశంపైనే జరిగివుంటుందని మిలిటరీ వర్గాల ఊహలు

దక్షిణ కొరియన్ సేనలు దాటిన 38 వ అక్షాంశరేఖ

తక్షణమే లొంగిపోకపోతే సర్వనాశనం తథ్యమని ఉత్తర కొరియన్ సేనానికి సమితి సేనాని హెచ్చరిక

ట్యాగూ, అక్టోబర్ 1 — దక్షిణ కొరియన్ సైన్యాలు 38 వ అక్షాంశరేఖను దాటివెళ్ళాయి. బహుశా, ఇందుకు జనరల్ డగ్లస్ మెకార్థర్ అనుమతి యిచ్చివుంటాడని విశ్వసనీయ వర్గాలవా రంటున్నారు.

ఉత్తర కొరియన్ సర్వ సైన్యాధ్యక్షుణ్ణి ఉద్దేశించి మెకార్థర్ నేడు బ్రాడ్‌కాస్ట్ చేస్తూ, ఉత్తర కొరియన్ సైన్యాలు శరణాగతి కావలసిందనీ, లేకపోతే అవి సర్వనాశనం చెయ్యబడగలవనీ హెచ్చరించాడు.

ఉత్తర కొరియన్‌లు శరణాగతి అయేయెడల అందుకు తగు ఏర్పాట్లు చెయ్యగలనని కూడా మెకార్థర్ తెలియజేశాడు. మిత్రరాజ్యసమితి సైన్యాలకు చెందిన యుద్ధఖైదీల నందరినీ విడుదల చెయ్యాలని కూడా మెకార్థర్ చెప్పాడు.

మెకార్థర్ బ్రాడ్‌కాస్ట్ పూర్తిపాఠం మిత్రరాజ్య సమితికి పంపబడింది. ఉత్తరకొరియన్ సర్వ సైన్యాధ్యక్షుని హెచ్చరిస్తూ మెకార్థర్ ఇంకాక్రింది విధంగా పేర్కొన్నాడు:

"ఇంకా రక్తపాతాన్ని తప్పించడానికి, ఆస్తినాస్తులువిధ్వంసంకాకుండా నేచుకో డానికేమి మీరు ఈ అవకాశాన్ని తీసుకొని, సాధ్యమైనంత త్వరలో శరణాగతి కావడానికి నిర్ణయించుకొండి."

అయితే, మెకార్థర్ తన బ్రాడ్‌కాస్ట్‌లో ఉత్తర కొరియన్‌ల శరణాగతికి గడువు పెట్టలేదు. మిత్రరాజ్య సమితి సైనిక కార్యాలయం టోక్యోలోని అన్ని రేడియో స్టేషన్‌లనుండి మెకార్థర్ హెచ్చరిక బ్రాడ్‌కాస్ట్ చెయ్యబడుతుంది.

ప్రెసిడెంటు ట్రూమన్ పంపిన సందేశానికి జనరల్ మెకార్థర్ సమాధానమిస్తూ క్రింది విధంగా పేర్కొన్నాడు:

"మీరు పంపిన సందేశానికి కృతజ్ఞతలు. దానిని నా సేనానులకు పంపగలను. మిత్రరాజ్య సైనికులు అందరకు మీ సందేశం శక్తిఉత్సాహాల నొసంగగలదు."

తొలి వార్తలు

టోకియో, సెప్టెంబర్ 30 — ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య సరిహద్దు 38 వ అక్షాంశరేఖ వరకు ఇంకా వస్తున్న దక్షిణ కొరియన్ సైన్యాలకేమి, వెలుపోట్లను నివరిస్తున్న అమెరికన్ సైన్యాలకేమి ఉత్తర కొరియన్ సైన్యాలు ఏమయాయో అగమ్య గోచరంగావుంది.

ఆదిలో 1,00,000 మందిగల ఉత్తర కొరియన్ సైన్యాలలో అధికభాగం నాలుగురోజుల యుద్ధంలో హరించి పోయిందని, లేదా హరించినట్లు కావవస్తున్నదనీ 38 వ అక్షాంశరేఖమీద గల అమెరికన్ సైనికాధికారు లంటున్నారు.

దక్షిణ కొరియాలో పదింట తొమ్మిది వంతులు మిత్రరాజ్యసైన్యాల వశమైనదని వేటిరాత్రి ప్రొద్దుపోయిన తరువాత యుద్ధరంగం దేశపటాలను తిరగవెయ్యగా తేలింది. మిగతా పదవవంతుభాగం పశ్చిమతీరంలో చిన్‌జూ పశ్చిమాన వున్నది. ఇది కూడా శీఘ్రగతిని కుంచించి పోతున్నది.

చెదరిపోయిన ఉత్తర కొరియన్ సైన్యాలు ఎక్కడెక్కడ వున్నవో కనిపెట్టడానికి అమెరికన్ వి. ఐ. డి. వుద్యోగులు తంటాలు పడుతున్నారు.

38 వ అక్షాంశరేఖకు లోపల దాని సమీపంగా క్యావన్‌నుంచి యాంగ్‌యాంగ్ వరకు బలీయ రక్షణశ్రేణిని నిర్మించుకోడానికి ఉత్తరకొరియన్‌లు ప్రయత్నిస్తుండవచ్చునని ఒక సైనికాధికారి అన్నాడు.

పోల్ నగరంలో సుమారు పదిలక్షలమంది దుర్భర జీవనపీడితులు కాగల ప్రమాదం ఏర్పడింది. తమ సైన్యాలు 38 వ అక్షాంశరేఖను దాటి వెళ్ళడానికి అనుమతి యివ్వవలసిందని దక్షిణకొరియన్ అసెంబ్లీవారు మిత్రరాజ్య సమితిని కోరారు. కొరియాను సమైక్యపరచడానికి, కొరియా పునర్నిర్మాణానికి కూడా సహాయపడవలసిందని దానిని అర్థించారు.

కొరియా పశ్చిమ తీరంలో 187 వ అమెరికన్ విమాన దళానికిచెందిన సైనికులు ప్రస్తుతంలో 38 వ అక్షాంశరేఖకు 20 మైళ్ళదూరంలో వున్నారు.

పోల్ నుంచి ముందడుగు వేసిన అమెరికన్ దళాలు నగరానికి పదిమైళ్ళ ఉత్తరానికి వెళ్లాయి.

(మిగతా 2 వ పేజీలో)



"మైనారిటీల విషయంలో పాకిస్థాన్‌ను ఇండియా అనుసరించబోదు": టాండన్ అభిభాషణ

కలకత్తా, సెప్టెంబర్ 30 — పాకిస్థాన్‌లో ఏమి జరిగినప్పటికీ ఇండియాలో మాత్రం ఒక్క ముస్లింకైనా అపకారంగాని, అగౌరవంగాని జరగబోదని, అందుకు అవకాశం వుండబోదని, అట్టి పరిస్థితి ఉపేక్ష చేయబడదని కాంగ్రెసు అధ్యక్షుడు పురుషోత్తమదాస్ టాండన్ నేడు యిక్కడ హామీ నిచ్చాడు.

మైనారిటీలపట్ల అవలంబించవలసిన విధానం విషయంలో పాకిస్థాన్‌ను మాత్రం ఇండియా అనుసరించజాలదని కూడా ఈ సందర్భంలో టాండన్ అన్నాడు.

మహమ్మద్ అలీపార్కులో పశ్చిమ బెంగాల్ ముస్లిములు తనకు సన్మానంచేసినసభలో ప్రసంగిస్తూ పై విధంగా కాంగ్రెస్ అధ్యక్షుడు వక్కాణించాడు.

ముస్లింలను రావించలేకపోవడం హిందువులకు అవమానకరమని అనేకసార్లు తాను స్వయంగా చెప్పేవున్నానని వివరిస్తూ హిందూ-ముస్లిం సమైక్యతే సర్వదా కాంగ్రెసు లక్ష్యమని, కాంగ్రెసు సంస్థలో హిందువులు, ముస్లిములు ఆదిమించి కలసి పనిచేస్తున్నారని ఖిలాఫత్ ఉద్యమం సంగతి ప్రపంచానికంతటికీ తెలుసునని అయితే ముస్లింలీగ్ మాత్రం కొన్ని అవకతవకలు చేసిందని, ప్రత్యేక నియోజకవర్గ విధానాన్ని కాంగ్రెసు నాయకులు ఆమోదించివుండడమే తప్పిదమని కూడా అన్నాడు.

దేశ విభజన హిందూ-ముస్లిం సమస్యకు ఎన్నటికీ పరిష్కారమార్గం కాజాలదని వివరిస్తూ స్వాతంత్ర్య సంసిద్ధికి మరికొంత విలంబన జరిగినప్పటికీ దేశాన్ని విభజించకుండా ఈ సమస్యను ఏదోఒక విధంగా పరిష్కరించుకోవాలని తాను బహిరంగంగా చెప్పేవున్నానని, ఎంతో తటపటాయించిగాని దేశ విభజనకు గాంధీజీ సమ్మతించలేదని ప్రపంచం మొత్తానికి తెలుసుననీకూడా అన్నాడు.

జనాబ్ జిన్నా, ఆయన అనుచరులుకూడా ముస్లిం సంస్కృతి, హిందూసంస్కృతికి భిన్నమైనదని పదే పదే చెబుతూ వచ్చేవారని, ఈ వాదంపైనే దేశవిభజనమాత్రం ఆధారపడివున్నదని, కాని, విభజనానంతరం చరిత్ర పుటలను తిరగవేస్తే ఈ సిద్ధాంతం, ఈ వాదం ఎంత తప్పిదమో తేలిపోగలదని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నాడు.

మతానికి, సంస్కృతికి ఎలాంటి సంబంధం లేదని, ఈ రెండూ రెండుగాని ఒకటి కాదని చెబుతూ భారతదేశం సంస్కృతి ఒక్కటేనని తాను చెప్పినంతమాత్రంచేత ఇండియాలో ముస్లిము లందరూ హిందువులుగా మారిపోవాలని తాను వాదిస్తున్నానని అనుకోరాదని, ముస్లిములు ముస్లింగానే వుండాలని తన ఆశయమనీకూడా ఆయన తెగవేసి చెప్పాడు.

మత గ్రంథాలనుంచి కొన్ని శ్లోకాలను ఉల్లేఖించి, హిందూ ఇస్లాం మతాల ప్రాతిపదికలు ఒక్కటేనని ఆ రెండింటి మూలం ఒకటేనని ఆయన నిరూపించాడు.

ఈ సందర్భంలోనే టాండన్ ఇంకా ఇలా అన్నాడు:

"నేను అలహాబాదు నివాసిని. ఆ నగరంలోనే నివసిస్తున్న ముస్లింలు, నాకు సంస్కృతి విషయంలో ఎలాంటి భేదం లేనేలేదు.

యుగ యుగాలనుంచి భారతీయ సంస్కృతి సజీవంగా వర్ధిల్లుతూ వస్తున్నదని, హిందువుల వల్ల, ముస్లిములవల్ల వారి సంపర్కంలో అది వర్ధిల్లిందని, ఎప్పటికప్పుడు అది ఎరివర్తనం చెందుతూ సజీవంగా చైతన్య వికసితమై వర్ధిల్లుతున్నదని వివరిస్తూ ఇలా అన్నాడు:

(మిగతా 2 వ పేజీలో)

పఖ్తూనిస్థాన్ నిర్మాణంపట్ల ఆఫ్ఘనిస్థాన్ దీక్ష - కుంజ్రూ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 1 — స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భంలో ఆఫ్ఘనిస్థాన్‌ను దర్శించి వచ్చిన పండిట్ హృదయనాథ కుంజ్రూ అక్కడి విశేషాలను గురించి చెపుతూ స్వతంత్ర పఖ్తూనిస్థాన్ నిర్మాణంకోసం ఆఫ్ఘన్ ప్రజలు కంకణం కట్టుకొని పని చేస్తున్నారని అన్నాడు.

"ఆఫ్ఘన్‌లు పఠాన్‌లవంటి క్రమశిక్షణలేని మొరటువాళ్ళనేవారు తరచుగా మనం ఇండియాలో భావిస్తూవుంటాం. పాకిస్థాన్‌కు, ఆఫ్ఘనిస్థాన్‌కు సరిహద్దులలోగల పఠాన్‌లు, ఆఫ్ఘన్ ప్రజలు ఒకే తరహాకు చెందినవారుకారు. మనం ఒకసారి ఆఫ్ఘనిస్థాన్‌కు వెళ్లిచూస్తే ఆ ప్రజలు ఎంత మర్యాదస్థులో, ఎంత శాంతికాములో మనకు తెలుస్తుంది" అని పండిట్ కుంజ్రూ అన్నాడు.

వారి స్వాతంత్ర్య ప్రియత్వం మనందరికీ తెలిసిందేనని, తమ స్వాతంత్ర్యాన్ని నిలుపుకోడానికి వారు ప్రాణాలనుకూడ బలిపెట్టగల ధీరులని ఆయన ప్రశంసించాడు. వారికి సర్వస్వమూ తమ దేశమేనన్నాడు. కాగా వారిని గురించి మన అభిప్రాయాలు మార్చుకోవాలన్నాడు.

బొంబాయి-సూరత్‌లమధ్య తిరిగే "ఫ్లయింగ్ రాణి" రైలుబండి నడపబడుతుందని బి బి సి ఐ రైల్వే జనరల్ మానేజరు నేడు ప్రకటించాడు. వేగంగా నడపబడే ఈ స్పెషల్ రైలును యుద్ధకాలంలో రద్దుచేశారు.

మరల బీహార్‌లో భూకంప ప్రమాదం?

పాట్నా, అక్టోబర్ 1 — ముజఫర్‌పూర్ జిల్లా (బీహార్) గౌరీ గ్రామం ప్రజలు కొంతకాలం నుంచి భూమిలో ఫిరంగులు ప్రేల్చినట్టు శబ్దం వింటున్నారని ఇక్కడికి వార్తలు చేరాయి.

ఈ ధ్వని ఒకచోట రెండెకరాల మేర మట్టి దిబ్బనుంచి వినిపిస్తున్నదట. గ్రామీణులు ఏమికీడు మూడుతుందో అని భయపడుతున్నారు.

"ఆయన ఉపదేశాలను ఇకపైన అనుసరించాలి"
—సర్దార్ వల్లభాయ్ పటేల్

న్యూఢిల్లీ, అక్టోబర్ 1 — గాంధీజీ సిద్ధాంతాలను, ఉపదేశాలను, కార్యక్రమాన్ని మరొకమారు హృదయపూర్వకంగా ఆచరణలో పెట్టవలసిన అవసరం కలదని గాంధీజయంతి సందర్భంగా భారత ఉపప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ సందేశం పంపాడు.

సందేశంలో ఆయన ఇంకా క్రింది విధంగా అన్నాడు:—

"నిరుడు గాంధీ జయంతి జరిపాము. సంవత్సరం గడిచింది. ఈసారి మరల జయంతి జరుపుతున్నాము. ఈ మహోత్సవాన్ని నిజంగా మనం హృదయపూర్వకంగా చేస్తున్నామా అనే సందేహం అప్పుడప్పుడు నాకు కలుగుతుంది. గాంధీజీ ఉపదేశాలన్నీ బాలవరకు పాతబడిపోయినట్టుకూడా కనిపిస్తున్నది. ఆయన పేరు ప్రతిష్ఠలతో మన పని కొనసాగించుకొనే అవసరం కలిగినప్పుడే ఆయన మనకు జ్ఞాపకం వస్తున్నట్టు తోస్తున్నది. మన మాటలను చేతలను సమర్థించుకొనడానికే ఆయన ఉద్బోధలను మనం ఉపయోగించుకొంటున్నాము. ఆయన రాట్నం ఆరాధనను, ఖద్దరుదీక్షను ఈ సందర్భంలో ఉదాహరించవచ్చు. నిజంగా మనకు దరఖాస్తైన, ఖద్దరుపైన భక్తివుంటే, ప్రస్తుతం ఎంతో క్లిష్ట పరిస్థితి కలిగిస్తున్న వస్త్ర సమస్యను ఎప్పుడో పరిష్కరించి వుండేవారం.

"ఆ విధంగానే ఆయన వుపదేశించిన స్వయం సమృద్ధ సూత్రంకూడా ఈ సూత్రాన్ని మనం ఆచరణలో పెట్టివుంటే, మనం తరచు ఎదుర్కొంటున్న పెక్కు దుర్భాగ్య పరిస్థితులను అధిగమించి వుండేవారం. భారతదేశ పరిస్థితినిబట్టి ఆయన నిర్మాణ కార్యక్రమ మొక్కటే, దారిద్ర్యం, నిరక్షరాస్యతా సమస్యలను పెద్ద ఎత్తున పరిష్కరించగలది. ఆ నిర్మాణ కార్యక్రమాన్ని కూడా మనం మరచిపోయాము.

ఇంకా తరుణం మించిపోలేదు గాంధీజీ సిద్ధాంతాలను, ఉపదేశాలను, కార్యక్రమాన్ని హృదయపూర్వకంగా మరొకమారు అనుసరించవలసిన అవసరం కలదనడంకన్న ఈ సందర్భంలో నొక్కి చెప్పదగింది. మరేమీ లేదు."

"తారి పీరింగ్"

ఇండొనీసియా దీపనృత్యం

కేమూర్ మాంట్రూ, సెప్టెంబర్ 30 — ప్రపంచ నైతిక పునరుద్ధరణనంతు మహాసభలో పాల్గొన్న ఇండొనీసియా ప్రతినిధులు నేడు పాశ్చాత్య ప్రపంచానికి తెలియని "తారీపీరింగ్" (దీపనృత్యం) ప్రదర్శనంచేసి సభ్యులను ఆనందపరవశులను చేశారు.

ఇండొనీసియా ప్రపంచంలోకల్లా నూతన రిపబ్లిక్, మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం సంపాదించిన కొత్తదేశం. ఈ దేశ ప్రతినిధులు తమ జాతి సంస్కృతిని తెలిపే ఈ అపూర్వ నృత్యం వివిధదేశాల ప్రతినిధులకు ఆశ్చర్యం కలిగించింది

ఈ ప్రతినిధివర్గంలో జా వా. జా వా. సమ్మోలైన చైనీస్, ఇండొనీసియా, ఆరబ్ జాతులవారు 30 మంది వున్నారు

"గాంధీజీచూపినమార్గం విడువరాదు"

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ సందేశం

సిమ్లా, అక్టోబర్ 1 — గాంధీజీ జన్మదినోత్సవం సందర్భంగా ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ భారత ప్రజలకు సందేశం యిస్తూ, గాంధీజీ మనకు ఉద్బోధించిన ఆశ్వీలను సాధించగలమని ప్రజలు తిరిగి ప్రమాణం స్వీకరించాలని కోరాడు. ఆయన సందేశంలో ఇంకా క్రిందివిధంగా తెల్పబడింది.

"గాంధీజీ వెలిగించిన కుమ జీవన జ్యోతి ఆరిపోకుండా కాపాడుకొనడం మన విధి. ఆయన చేసిన అమోఘమైన సేవవల్లనేమి, మహాత్యాగం వల్లనేమి, తుదకు వీరమరణం వల్లనేమి, మనం విదేశ దాస్యశృంఖలాలను విచ్ఛేదించుకొనడమే కాక, మన స్వాతంత్ర్య సమరకాలంలో కలలు కంటూ వచ్చిన వ్యవస్థా స్థాపనకు మార్గం వేసుకోగలిగాము

"ఆయన ఉద్బోధించిన లక్ష్యం సాధ్యపడక ఈ పర్వదినంనాడు మనం పునః ప్రమాణ స్వీకారం చెయ్యాలి

మన జీవిత విశేషములైన సత్యం, పేదవారిపట్ల ప్రేమలతో మహత్తర లక్ష్యం ధర్మ వ్యవస్థ నిర్మాణానికి, మన దేశంలో మానవ సమానత్వ సాధనకు, ప్రపంచ శాంతి సాధనకు పురోగమించాలి.

"గాంధీజీ చూపిన మార్గమే మన విమోచనకు, శాంతి సౌఖ్యాలకు శరణ్యం ఈ మార్గాన్ని విడువక అనుసరించాలని నా దేశీయులకు హృదయపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను."

ప్రకటన

సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ లిమిటెడ్

మేనేజింగు ఏజెంట్లు: ఈస్టర్న్ షిపింగు కార్పొరేషన్ లిమిటెడ్

★

మద్రాసు - నాగపట్నంనుండి మలయాకు ప్రయాణము.

"యస్. యస్. జలగోపాల్

ఇండియా, మలయా దేశాల మధ్య క్రమంగా ప్రయాణించేసే భారతీయ నౌక.

3-10-1950 న మద్రాసు నుండి ★ 4-10-1950 న నాగపట్నము నుండి బయలుదేరి మలయాకు పోనున్నది.

సింగపూరు, పినాంగుకు టిక్కెట్లు ఇవ్వబడును.

మొదటి రెండవ క్లాసులు, సాధారణ ప్రయాణీకులకు వసతులు తగినంత గలవు. శాకాహారులకు, మాంసాహారులకు వేరువేరుగా భోజన వసతులు ప్రత్యేకముగా ఏర్పాట్లు చేయబడినవి.

సింగపూరు, పినాంగు, స్వేటన్‌హామ్‌రేవుకు సరుకులుకూడా తీసికొనిపోబడును

నౌకలో ప్రవేశము తేది 3-10-50 మధ్యాహ్నం 3 గంటలు

పూర్తి వివరములకు వ్రాయండి:

ఏజెంట్లు:

కే. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కంపెనీ

41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1 అండ్ పండగశాల, నాగపట్నం

తంతి: (మద్రాసు అండు నాగపట్నం) ఫోను { 4972/3 మద్రాసు /02 నాగపట్నం

అక్టోబరు 5వ తేదిని మొదటి సంచిక ప్రచురణ

సోవియట్ భూమి

సచిత్రాంధ్ర పక్ష పత్రిక

ప్రతి నెల 5, 20 తేదీలలో ప్రచురణ

సోవియట్ ప్రజల జీవిత సమగ్రస్వరూపాన్ని, ప్రఖ్యాతులైన సోవియట్ రచయితలు, శాస్త్రవేత్తలు, పంపుసేవకులూ రచించిన వార్తా చిత్రాదులు, రచనలద్వారా, ఆంధ్ర ప్రజలకు చూపడమే "సోవియట్ భూమి" లక్ష్యం సామ్యవాద నిర్మాణ విజయాలనూ; సామ్యవాద ఆర్థిక శాస్త్ర సాంస్కృతిక పురోగమనాన్నీ, తెలుగుపాఠకులకు పరిచయంచేయడమే 'సోవియట్ భూమి' ఆశయం

సోవియట్ దేశంలో నిరుద్యోగం లేదు; ఎందుచేత సోవియట్ దేశంలో ఆర్థికసంక్షోభమూ, దారిద్ర్యమూ వుండవు? యుద్ధోన్మాదుల కుతంత్రాలనెదిర్చి, శాంతిరక్షణకోసం సోవియట్ దేశం శతవిధాలా పాటుపడడానికి కారణమేమిటి? —యిటువంటి అనేక ముఖ్యమైన ప్రశ్నలకు "సోవియట్ భూమి" లో సమాధానాలుంటాయి

చందా వివరాలు: సంవత్సర చందా రూ. 3
అర్ధ సం॥ ,, 1-2
పావు సం॥ చందా అ. 1 8

విడి పత్రిక రెండణాలు మాత్రమే

చందాదారులు, ఏజెంట్లు యీ దిగువ అడ్రసుకు వ్రాయండి:—

Representative, TASS in India,
6, CANNING ROAD, NEW DELHI

నాణ్యమైన నాల్గవ వారము

మొదటి రాత్రి (తెలుగు)

తారాగణం: జి వరలక్ష్మి, పి కె సరస్వతి, వారాధులారావు శివరావు, ప్రకాశ్‌రావు

శ్రీ కృష్ణ టాకీస్
(మింటు బస్సు స్టాండు ఎదురుగా)
ప్రతి దినము 3 ఆటలు
సాయంత్రం 2-30; 6-0; 9-30 గంటలకు
అడ్వాన్సు బుకింగు ఉ॥ 9 మొదలు 12 గంటలవరకు రూ. 2-8-0; అండ్ 1-14-0 లకు మాత్రమే

శ్రోతలకు మధురవార్త

శ్రీ ఘంటసాల వారు ఆంధ్రదేశము [illegible] చంద్రమండలంలో వారి స్వంత ఆర్కెష్ట్రా తోసహా పాట కచ్చేరీలు జరుపుటకుగాను 3 వ తారీఖున బయలు దేరుచున్నారు. వారు యీనెల 4, 5, 7, 8 తేదీలలో భీమవరం, తణుకు, జగ్గన్నపేట, విజయనగరములలో పాట కచ్చేరీలు జరుపుదురు. గాన తెలియపరచడమైనది.

ఇట్లు,
సూరపరాజు,
1—10—50.

చూడండి! చదవండి!

పరలోకమునుండి దిగివచ్చిన జీవాహారము నేనే; నాయొద్దకు వచ్చువానికి ఆకలిదప్పులు కలుగవు (19) నాయందు విశ్వజీవము పొందుము అంత్యదినమున లేపుదుము ఏ యాత్మ ఆకలిదప్పులు తీర్చుకొనడానికి యేసుక్రీస్తు కాక చెప్పి జరిగించువాడెవడు? (82) జె ఎస్. 6 35, 40

డెంటానిక్

ఆంటి-సెప్టిక్ పండ్లపొడి

ప్రతినిత్యం వాడడానికి శ్రేష్ఠమైనది.



పండ్లకు కాంతినిచ్చును
చిగుళ్లకు బలమునిచ్చును
నోటి దుర్వాసన పోగొట్టును
సువాసన కలిగించును

BENGAL CHEMICAL
Calcutta Bombay Kanpur
ఏజెంట్లు:-యన్ దేశాయిగౌండర్ & కో
41, బందరు వీధి, మద్రాసు.

లక్నోలో తోడేళ్లవద

లక్నో, సెప్టెంబర్ 25—

యు పి పోలీసు వైర్లెస్ సెక్షన్‌కు చెందిన కానిస్టేబుల్ ఇక్కడికి మూడుమైళ్ల దూరంలో ఒక గ్రామంలోని ఒక తోడేలును పట్టపగలు కాల్చి చంపాడు మరి రెండింటిని గాయపరిచాడు.

ఇప్పటికి మొత్తం 8 క్రూరజంతువులు, చంపబడినవి.

బెంగుళూరు సమ్మెలో ప్రముఖుల అరెస్టు

ఇద్దరు స్థానిక పత్రికా సంపాదకుల నిర్బంధం కూడా

(మన విలేకరి)

బెంగుళూరు అక్టోబర్ 1—

హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఫ్యాక్టరీ సమ్మెకు సంబంధించిన పలువురు ప్రముఖులు నేడు అరెస్టు చేయబడ్డారు. వారిలో కొందరు వీరు:—

శ్రీ ఎం. వి సింగ్. (ఎయిర్ క్రాఫ్ట్ ఫ్యాక్టరీ ఉద్యోగుల సంఘం కార్యదర్శి.) "ప్రజావాణి" సంపాదకుడు శ్రీ కె శామణ్ణ ఈ పత్రిక మేనేజర్ శ్రీ లక్ష్మణరావ్. "కిడి" పత్రిక సంపాదకుడు శ్రీ పి. శేషప్ప, సోషలిస్టు నాయకుడు శ్రీ హెచ్ ఎ రామస్వామి మరి ముగ్గురు.

సమ్మెదారులు నేడు ఊరేగింపుకు ఏర్పాటు చేశారు

కార్మికుల సమ్మె

మార్పేమీ కనిపించడంలేదట

బెంగుళూరు, సెప్టెంబర్ 30—

హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఫ్యాక్టరీ పరిస్థితిలో మార్పేమీ కనిపించడంలేదు నేడుకూడా ఫ్యాక్టరీకి వచ్చే రైళ్ళన్నీ ఖాళీగానే వున్నాయి

"ఫ్యాక్టరీ కార్యాచరణ సంఘాధ్యక్షుడు శ్రీ ఎం వి. సింగ్ క్రిందివిధంగా ప్రకటించారు.

"కార్యాచరణ సంఘాన్ని, ఆ సంఘం ఉపాధ్యక్షుడు రద్దుచేశాడని ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ చేసిన ప్రకటన పూర్తిగా నిరాధారం గడచిన ఆదివారం సర్వసభ్య సమావేశం నియమించిన ఈ కార్యాచరణ సంఘాన్ని రద్దుచేయడానికి ఎవరికీ అధికారంలేదు ఉపాధ్యక్షుడైన శ్రీ వి దండాయుధపాణి ఎట్ల అవిశ్వాసం ప్రకటిస్తూ. ఉద్యోగులలో అధిక సంఖ్యాకులు సంతకాలు చేసి మెమోరాండం పంపారు గనుక, ఆయన ఉత్తర్వులకు సంఘం ఏ విధంగానూ కట్టుపడదు

"ఉపాధ్యక్షుడు ప్రస్తుతం ఫ్యాక్టరీ యాజమానులతో, పోలీసుల కాంటాతో పని చేస్తున్నాడు.

వారంరోజుల పిదప కార్ఖానా తెరచినా వచ్చినవారు కొద్దిమందేనట

బెంగుళూరు, సెప్టెంబర్ 29—

హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫ్యాక్టరీ నేడు మామూలుగా తెరవబడింది నేను ఫ్యాక్టరీకి వెళ్ళి చూడగా మేళ్ళపై లెక్కించవలిగినంత మంది మాత్రమే వున్నారు

పోలీసులు మాత్రం బెంగుళూరునుంచి ఫ్యాక్టరీ ప్రాంతంవరకు ఏడు మైళ్ల దారి పొడవునా కవిసెందారు. ఫ్యాక్టరీ చుట్టుపట్ల సాయుధ రిజర్వు పోలీసులు కాపలా పెట్టబడ్డారు.

ఫ్యాక్టరీలోని పెక్కు శాఖలు నిర్మానుష్యంగా కనిపించింది.

పత్రికా ప్రతినిధులు ఫ్యాక్టరీ అధికారులను అడుగగా, అధికార పూర్వకమైన ప్రకటనకోసం వేచివుండమన్నారు. సాయంకాలానికి కాని ఏ సంగతిని చెప్పలేమన్నారు. అమీదట, తాము చూచినదానిని, విన్నదానిని తమ పత్రికలకు పంపడానికి పత్రికా ప్రతినిధులు నిశ్చయించుకున్నారు

బెంగుళూరునుంచి ఫ్యాక్టరీకి అదనంగా వచ్చిపోయే రైళ్లు నేడు ఖాళీగా వున్నాయి. సమ్మె మొదటినుంచి పనిమానుకోని కొందరు మాత్రమే ఆ బండ్లలో కనిపించారు.

పరిస్థితి శాంతంగానే వున్నది.

తమ సంఘం కార్యదర్శి శ్రీ సింగ్‌ను బర్తరఫ్ చేసినందుకు నిరసనగా ఫ్యాక్టరీ కార్మికులు సమ్మె చేయడం, సెప్టెంబర్ 21 వ తేదీన యాజమానులు ఫ్యాక్టరీని తాత్కాలికంగా వారంరోజులు మూయడానికి ప్రయత్నించడం 'ఆంధ్రప్రభ' పాఠకులకు విదితమే.

ఆగ్నేయ ఆసియా ఆర్థికాభివృద్ధి

లండన్‌సభలో పాల్గొనడానికి ఇండో చైనా ప్రతినిధులరాక

లండన్, సెప్టెంబర్ 29—

ఆగ్నేయా ఆసియా దేశాలకు ఆర్థిక సహాయం చెయ్యడం విషయమై లండన్‌లో కామన్వెల్త్ రాజ్యాలు జరుపుతున్న సమాలోచనలలో పాల్గొనడం నిమిత్తం ఇండోచైనానుంచి తొలిసారిగా వియత్‌నామ్ ప్రతినిధులు రేపు ఇక్కడకు విమానంలో వస్తున్నారు

ఈ ప్రతినిధివర్గానికి ఇదివరలో వాణిజ్య మంత్రిగా వున్న ఫాన్‌వాన్ హై నాయకుడు

ఈ వారాంతానికి కంబోడియా. లావోస్‌ల ప్రతినిధులుకూడా ఇక్కడకు వస్తారని అనుకొంటున్నారు.

ఆగ్నేయ ఆసియా ఆర్థికాభివృద్ధికి నిర్ణయించదగు ఒక షడ్వర్ష ప్రణాళికను గురించి ఏడు కామన్వెల్తు రాజ్యాలు జరుపుతున్న చర్చలలో సోమవారంనుంచి ఇండోచైనా, బర్మా, సయాం, ఇండొనీసియాల ప్రతినిధులుకూడా పాల్గొంటారు

లండన్‌లోని బర్మా ఇండొనీసియాల ప్రతినిధులు ఈ సమావేశంలో పరిశీలకులుగా పాల్గొంటారు.

న్యూయార్క్ ప్రత్తి (డిశెంబర్)

న్యూయార్క్, సెప్టెంబర్ 30—

నేటి ఓపెనింగ్	....	40 12
నేటి క్లోజింగ్	....	39 80

1950 అక్టోబర్ 2 సోమవారం

వికృతినామ సంవత్సర
భాద్రపద, బహుళ షష్ఠి
షష్ఠి పా॥ 5 34 గంటలవరకు
రోహిణి నక్షత్రం ప॥ 9-54 గంటలవరకు
వర్జ్యం: పా॥ 5-14 మొద 7-0 గంటలవరకు

అస్సాంలో 15,200 మైళ్లకు భూకంపం తగిలిందట

4,60,000 మందికి నష్టం వాటిల్లినదని

అసెంబ్లీలో ముఖ్యమంత్రి మేధీ విశదీకరణ

షిల్లాంగ్, సెప్టెంబర్ 30—

గత ఆగస్టు 15 వ తేదీని అస్సాంలో కలిగిన భూకంపానికి ఎగువ అస్సాంలో 15,200 చదరపు మైళ్ళ భూభాగం, 4,60,000 మంది ప్రజలు లోనైనట్లు నేడు రాష్ట్రశాసన సభతో అస్సాం ముఖ్యమంత్రి శ్రీ విష్ణురాం మేధీ ప్రకటించారు.

తెలిసినంతవరకు 575 మంది చనిపోయారని అందు 532 మంది వరకు ఉత్తర లఖింపూర్‌లోని సుబన్‌సిరినదీ ప్రాంతానికి చెందినవారని, వేలకొలది పశువులు విగత జీవులయ్యాయని కూడ ఆయన పేర్కొన్నారు.

భూకంపాలు, వరదలు రాష్ట్రాన్ని ఎంత క్రూరంగా చిందరవందర చేశాయో సవివరమైన ఒక ప్రకటనను చేస్తూ, ప్రజలకు తక్షణ సహాయం చెయ్యడానికి. రైతులకు ఋణాలను ఇవ్వడానికి ఇతర సహాయకార్య క్రమాలకు రు 20,75,000 లను సప్లిమెంటరీ బడ్జెట్టులో ప్రభుత్వం కోరనున్నదని ఆయన వెలిబుచ్చారు.

ప్రపంచంలో ఇంతవరకు జరిగిన ఐదు పెద్ద భూకంపాలలోను ఇది ఒకటని చెపుతూ, భూకంపం జరిగిన ఆరువారాల అనంతరంకూడ ఆ ప్రాంతాలకు వెళ్ళడానికిగాని, నష్టాలనుఅంచనా వెయ్యడానికిగాని సాధ్యంగాకుండా వున్నదని ఆయన అన్నారు ఎన్నో గ్రామాలు అసలు ఆనవాళ్లు లేకుండా తుడిచి పెట్టుకు పోయాయని, కాగా ఎంత మంది చనిపోయారో, ఎంత నష్టం వాటిల్లిందో అంచనా వెయ్యడం ఎప్పటికీ సాధ్యంకాదన్నారు.

ముఖ్యభూభాగంనుంచి విడిపోయిన ప్రాంతాల ప్రజలకు ఇండియా వైమానికశాఖ విమానాలు సెప్టెంబరు 25 వ తేదీ వరకు 118 ట్రిప్పులుఎగిరి సుమారు 6,020 మణుగుల ఆహార పదార్థాలను, మందులను అందజేశాయని ఆయన చెప్పారు.

అవసరానికి ఆదుకొన్నందుకు ఇండియా ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయనకృతజ్ఞత తెలిపారు.

డిబ్రుగర్‌లో తిరిగి భూకంపం

నిన్న శనివారం మధ్యాహ్నం ఒంటిగంటకు డిబ్రుగర్‌లో తిరిగి భూమి కంపించింది. కంపం రెండు నిమిషాలపాటు వున్నది. ఆఫీసులలో పని చేసే విద్యార్థులు, ఇళ్లల్లో వున్నవారు అంతా తలుపులు, కిటికీలు దబదబ కొట్టుకొంటుంటే బైటికి పారిపోయారు.

గత 47 రోజులనుంచికూడ నిత్యమూ ఇక్కడ భూమి కంపిస్తూనే వున్నది. గౌహతిలో నేడు మధ్యాహ్నం ఒంటిగంటకు మూడు నిమిషాల పాటు భూమి కంపించింది.

పండిట్ నెహ్రూ అభినందన

అస్సాంలో రక్షణకార్యాలు జరిగించిన ఇండియా వైమానిక దళాన్ని పండిట్ నెహ్రూతన పత్రికావిలేకరుల గోష్ఠిలో ప్రశంసించారు. అస్సాంలో సహాయ కార్యక్రమ మంచే మంది గుండెధైర్యం, సాహసంతో కూడుకొన్నవని అని ఆయన అన్నారు.

ఇండియా సైన్య సర్వాధిపతికి ఒక అభినందన సందేశాన్ని పంపుతూ, అస్సాంలో సైనికులు చేసిన సహాయ కృషికి పండిట్ నెహ్రూ ఎంతో సంతోషాన్ని వెలిబుచ్చారు.

అస్సాం భూకంప బాధితుల విషయంలోనే గాక లోగడ కాశ్మీర్ లోయలో ఏర్పడిన వరదల బాధ సందర్భంలోకూడ సైనికులుచేసిన సేవను పండిట్ నెహ్రూ ప్రశంసించారు.

సహాయనిధికి గానకచ్చేరీ

లండన్, సెప్టెంబర్ 29—

అస్సాం భూకంప సహాయనిధి లండన్‌లోని ఇండియా హైకమీషనర్ ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి లేడీమౌంట్ బాటెన్ సభ అధ్యక్షత వహించ వలసివున్నప్పటికీ అత్తగారు చనిపోవడంవల్ల రాలేక పోయింది. కాగా మాజీ బొంబాయి గవర్నర్ లార్డు బ్రైదెన్‌మూర్ అధ్యక్షత వహించారు.

నిధికి లేడీ మౌంట్ బాటెన్ సతి 500 పౌన్లు, సెంట్ జాన్స్ ఉంబు లెస్సువారు 2,500 పౌన్లు ఇచ్చారు

ఈ సహాయనిధికోసం లండన్‌లో ఒక గానకచ్చేరీ ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికి అమ్ముడుపోయిన టిక్కట్లనుబట్టి చూస్తే ఇప్పటికే ఖర్చులు పోను 200 పౌను లాభం తేలింది.

కడుపు మాడ్చుకొని వరద బాధితులకు తిండి పెట్టిన భారత సైనికులు

అమృతసర్, గుర్దాస్‌పూర్ జిల్లాలలో సైనికదళాల కృషివివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29—

అమృతసర్ జిల్లాలోని కొందరు సైనికులు కొన్నిపూటల తిండిమాని అందువల్ల మిగిలిన ఆహారాన్ని వరదబాధితులకు స్వయంగా సమర్పించినట్లు యిక్కడకు వార్తలువచ్చినవి అమృతసర్‌లోని సైనికదళాలు ఒకపూట భోజనంమాని వేసి 40 మణుగుల గోధుమపిండిని, 60 మణుగుల పప్పులను, ఐదుమణుగుల ఉప్పును, 100 డొన్నులతేయాకు పొడిని సమర్పించారు. మిర్దాన్ పూర సైనికదళాలు కూడా ఈ విధంగానే భోజనంమాని పట్టణంలో తలదాచుకొనడానికి వచ్చిన ఆర్తులకు 15 మణుగుల భక్ష్యాలను యిచ్చారు.

మీరట్ జిల్లా (యు పి) హసన్ పూర్‌లో ప్రాంతీయ రక్షకదళ సభ్యుడు పోతడు వరద బాధితులకు సహాయం చేస్తుండగా మరణించినట్లు వార్త వచ్చింది.

వరదలకు గురి అయిన పంజాబ్, జమ్మూ, కాశ్మీర్ ప్రాంతాలను ఇండియా సర్వసేనాని జనరల్ కరియప్ప నేడు విమానంలో చూచి వచ్చారు.

ఎగువ అస్సాంలో రాకపోక సౌకర్యాల పునరుద్ధరణ

గౌహతి, సెప్టెంబర్ 30—

ఇండియా ప్రభుత్వం సర్వసాధారణ డిప్యూటీ మంత్రి శ్రీ సురేంద్రనాథ బురాగోహైన్ ప్రత్యేక విమానంమీద కలకత్తానుంచి నేడిచ్చటికివచ్చి, వెంటనే షిల్లాంగ్‌కు బయలుదేరి వెళ్ళారు

ఎగువ అస్సాంలో భూకంపంవల్ల సంభవించిన సమస్యల పరిష్కారం రహదారులు, వార్తా సౌకర్యాల ఏర్పాట్లు మొదలగు సమస్యలనుగురించి ఈయన అస్సాం గవర్నర్‌తోనూ మంత్రులతోనూ సంప్రదింపులు జరుపుతారట వర్షాకాలంలోగా ఎగువ అస్సాంలో రహదార్లు, వార్తా సౌకర్యాల పునరుద్ధరణ జరగనిచో అనేక కష్టనష్టాలను ఎదుర్కొనవలసివస్తుందని ఆయన పత్రికా విలేకరులతో చెప్పారు

తిరుచినాపల్లి జిల్లాబోర్డు విరాళం

అస్సాం భూకంప బాధితుల నివారణ నిధికి వెయ్యిరూపాయల విరాళం యివ్వడానికి తిరుచునాపల్లి జిల్లాబోర్డు నేడు సమావేశంలో తీర్మానించింది.

కాంగ్రెస్ విధానంలో కట్టుబాట్ల అవసరం

సి. పి. మంత్రి సూచన

నాగపూర్, సెప్టెంబర్ 30—

మధ్యప్రదేశ్ హోంశాఖమంత్రి పండిట్ డి పి మిశ్రనేడు ఘోరం వార్షికసమావేశంలో కాంగ్రెస్‌ను గురించి ప్రసంగిస్తూ, కాంగ్రెస్ తన విధానాలను కట్టుదిట్టం చేసుకోవాలని, దేశంలో శాంతి వి. నక్రమ పరిపాలనను నెలకొల్పగల ప్రభుత్వనిర్మాణానికి తోడ్పడే సంస్థగా కాంగ్రెస్‌ను మార్చాలని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య మంత్రి పండిట్ రవిశంకర శుక్లా, తక్కిన మంత్రులు, అసెంబ్లీ స్పీకరు పాల్గొన్నారు.

శ్రీ హెచ్. వి. కామత్ హిందూ సంపాదకుడు శ్రీ కె. శ్రీనివాసన్, కేంద్రప్రభుత్వ మంత్రి శ్రీ కె. ఎం. మున్షీ మున్నగు ప్రముఖులు సందేశాలు పంపారు

పండిట్ మిశ్రా తన ప్రసంగంలో కాంగ్రెస్ వాది కర్తవ్యాలను ప్రస్తావించి, కాంగ్రెస్‌వారిలో అంత గొందికతనం, స్వార్థం ప్రబలిపోయినట్లు దేశమంతా కోడై కూస్తున్నదని, స్వాతంత్ర సమర సందర్భంలో కాంగ్రెస్‌వాదులలోని కొందరి దోషాలను ఎవరూ గమనించలేదని, నేడు వారు అధికారానికి రాగానే ఆ దోషాలు బాహాటంగా కనిపించసాగాయని ఆయన అన్నారు. ఇన్నిలోపాలున్నా నేడు కాంగ్రెస్సే జాతీయ సంస్థ అనడం నిస్సందేహమని, అగ్రనాయకులలో మనస్పర్థలేమీలేవని ఆయన వివరించారు.

బెర్లిన్, సెప్టెంబర్ 30—

తూర్పు జర్మనీకి, కమ్యూనిస్టు చైనాకు వాణిజ్యం ఒడంబడిక త్వరలో పూర్తికాగలదని తూర్పు జర్మనీ ప్రెసిడెంటు విల్‌హెల్మ్ పీక్ నేటి రాత్రి చెప్పారు.

చైనీస్ పీపుల్స్ రిపబ్లిక్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా అతడు మోసేటుంగ్‌కు సందేశం పంపిస్తూ ఈ విషయాన్ని పేర్కొన్నారు.

(1 వ పేజీ తరువాయి)

"ఇండియాలోని హిందువులు, ముస్లిములు కూడా తాము మానవులమని ముందు గ్రహించాలి చిత్తశుద్ధితో, విశ్వాస్యమైన హృదయంతో సమైక్యంగా వారు తమను కన్న దేశానికి సేవ చేయాలి"

ఇంతకు పూర్వం పశ్చిమ బెంగాల్ లెజిస్లేటివ్ అసెంబ్లి స్పీకర్ ఈశ్వర్‌దాస్ ఏర్పాటు చేసిన విందులో కాంగ్రెసు అధ్యక్షుడు ప్రసంగిస్తూ, తన దేశంలో నివసిస్తున్న హిందువుల పెట్ల తనకుగల బాధ్యతను పాకిస్థాన్ గుర్తించగలందులకై దాని పట్ల కొంచెం కరుకుననం చూపడం అవసరమని ఆయన ఉద్బోధించారు.

మైనారిటీలపట్ల తనకుగల బాధ్యతను పాకిస్థాన్ తప్పించుకొనజాలదని. ఈ పరిస్థితిని అది తెలుసుకొనేటట్లు చేయడం అవసరమని కూడా ఆయన అన్నాడు.

పాకిస్థాన్‌లోని ఉభయ భాగాలనుంచి కోటికి పైగా వచ్చిన శరణార్థులకు పునరావాస సౌకర్యాలు కల్పించడం తలకుమించిన కార్యమని వివరిస్తూ దేశవిభజన సమయంలో గాంధీ మహాత్ముడు సర్దార్ వల్లభాయ్‌పటేల్‌వంటి నాయకులు పాకిస్తాన్‌లోని వారల జీవితాలకు తాము బాధ్యులమని హామీ యిచ్చివున్నారని అందుచేతనైనా శరణార్థులకు పునరావాస సౌకర్యాలు సమకూర్చాలని అన్నాడు.

పాకిస్తాన్‌లో 3 500 కోట్ల రూపాయల విలువగల ఆస్తిని శరణార్థులు వదిలివేసి వచ్చినారని, ఈ మూడు సంవత్సరాల నుంచి శరణార్థులకు ఇండియా ప్రభుత్వం ఖర్చుపెట్టింది.

75 కోట్లు మాత్రమేనని చెరుకూ శరణార్థుల సముద్ధరణకు ప్రత్యేకంగా పన్నువిధించాలని తాను సూచించినారని అన్నారు.

మైనారిటీల మంత్రి సి సి విశ్వాస్ డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ అతుల్యఘోష్ మున్నగువారలు ఈ విందుకు వచ్చారు

మార్వాడీ సంఘంలో కూడా కాంగ్రెసు అధ్యక్షుడు ఉపన్యసించారు.

కొరియా యుద్ధం

(1 వ పేజీ తరువాయి)

ఈ నౌకాదళం సైనికులు అర్ధ చంద్రాకారంగా విస్తరిస్తున్నారు

పోర్ ఆగ్నేయదిశలో అమెరికన్ సైన్యాలు మిలాఖత్ అయిన రంగానికి మరికొన్ని దళాలు పంపబడ్డాయి

అన్ని రంగాలలోని సేనానులు కూడా "ఉత్తర కొరియన్‌లు ప్రతిఘటించడం లేదనే చెప్పాలి" అని చెబుతున్నారు.

అయిదు ఉత్తర కొరియన్ సైన్యాలకు చెందిన కొన్నిదళాలు పశ్చిమ తీరాన చిక్కుపడ్డాయి. కాని దక్షిణకొరియాలో కలపనుకున్న సుమారు తొమ్మిది ఉత్తర కొరియన్ డివిజన్‌లు ఏ మయాయో ఇంత వరకు తెలవడం లేదు. చాలామంది సైనికులు తమ మిలిటరీ దుస్తులను విడనాడి రైతులలో కలిసిపోయి వుండవచ్చుననీ, కొండలలోకి పారిపోయి వుండవచ్చునని భావించబడుతున్నది అంతే కాక, అనేకమంది 38 వ అక్షాంశరేఖను దాటిపోయి వుండవచ్చునట.

కొందివేలమంది ఉత్తర కొరియన్‌లు పోర్ నగరంలో అమెరికన్‌లను మూడు రోజులపాటు తీవ్రంగా ప్రతిఘటించడం ద్వారా, పోర్ వెనుక నుంచి తమసైన్యాలు తప్పించుకొని పోడానికి అవకాశం కలిగించారని కొందరుఅమెరికన్ సైనికాధికారులు తలపోస్తున్నారు

కొరియా తీరంలో అమెరికన నౌక విధ్వంసం

తొమ్మండుగురి మరణం

వాషింగ్టన్, సెప్టెంబర్ 29—

అమెరికన్ డిస్ట్రాయర్ నౌక "బ్రష్ బుధవారం నాడు కొరియా, జపాన్‌ల మధ్య సముద్రంలో ఒక మందుగుండు గనికి తగులుతున్నదనీ, తొమ్మండుగురు మరణించారనీ, పదిమంది గాయపడ్డారనీ మరొక అయిదుగురు కానరావడంలేదనీ నేడు అమెరికన్ నౌకాకార్యాలయంవారు ప్రకటించారు

ప్రభుత్వంపై సిరియన్ సైన్యం కొత్త కుట్ర

తిరిగి 20 మంది పౌరుల అరెస్టు

బీరూట్, సెప్టెంబర్ 29—

సిరియన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొందరు సైనికులు కుట్రచేసినట్లు జరిగిన ఆరోపణపై దర్యాప్తు కొనసాగిన సందర్భంలో ప్రభుత్వాధికారులు నేడు 20 మంది పౌరులను అరెస్టు చేశారు.

ప్రభుత్వానికి, సైన్యానికిమధ్య చాలకాలం నుంచి ఏర్పడివున్న విభేదాలఫలితంగా దేశం కొత్త విషమపరిస్థితి నెదుర్కొంటున్నట్లు, డమాస్కస్ నుంచి విన్న వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

అయితే ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంత తీవ్రమైన కుట్రఏదీ జరిగినట్లు కనిపించదని అభిజ్ఞ రాజకీయ వర్గాలవారు అన్నారు.

నిన్నటి వార్తలలో కొంత అత్యుక్తి వుండవచ్చునని వీరు సూచించారు కూడా.

పరిస్థితిని పరిశీలించడానికి నేడు దేశంలోని రాజకీయ సంఘాలు సమావేశాలు జరిపినవి.

ఇండో - పాక్ వాణిజ్య ఒడంబడిక

గడువు పొడిగించడానికి ఇండియా వైముఖ్యం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29—

సెప్టెంబర్ 30 వ తేదీతో అంతమయ్యే ఇండియా—పాకిస్తాన్ వాణిజ్య ఒడంబడిక గడువు పెంపుచేసేఅభిమతం తమకులేదని ఇండియా ప్రభుత్వం పాకిస్థాన్‌ప్రభుత్వానికి తెలియపరిచినట్లు తెలుస్తున్నది.

అయినా ఈ విషయమై ఉభయ ప్రభుత్వాల మధ్య ఇంకా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నవని, ఈ ఒడంబడిక ప్రకారం అదనంగా మరి 40 లక్షల బేళ్ల జనపనారను సరఫరా చేయ గలనని పాకిస్థాన్ చేసిన సూచనను గురించి కూడా ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నందున తాత్కాలికంగా మరొక ఒడంబడిక కుదిరే అవకాశం లేకపోలేదని భావించబడుతున్నది.

పాకిస్థాన్ జనపనార ఖరీదు చెయ్యడానికి ఇండియా ఏవిధంగాను తొందర పడడంలేదని ఇండియాలో జనుమువంట దాదాపు 45 లక్షల బేళ్లవరకు ఉండగలదని భావించబడుతున్నది ఇండియాలో మిల్లులకు ఏడాదికి 60 లక్షల బేళ్లవరకు జనపనార కావలసి వున్నదట

కరాచీ అధికార ప్రకటన

కరాచీ, సెప్టెంబర్ 30—

ఇండో-పాకిస్తాన్ వాణిజ్యఒడంబడికప్రకారం, ఇండియన్ యూనియన్‌కు సప్లయి చేయవలసిన ముడి జనపనార పూర్తిగా ఎగుమతి చేయబడిందని కరాచీలో నేటిరాత్రి ఒక ప్రకటన జరిగింది

ఏప్రిల్ 21 వ తేదీన సంతకాలుజరిగిన ఈ ఒడంబడిక నేటి రాత్రితో రద్దుఅయినది

అయితేజనపనారకుబదులు, ఇండియాసంపించవలసిన సరుకులు పూర్తిగా రాలేదనికూడా వివరణ జరిగింది వీటి సప్లయికి కావలసిన కాలంవరిమితికి పాకిస్తాన్ తగినఏర్పాట్లు చేసిందటకూడా.

చెరుకు పంట విశేష వ్యాప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28—

ఈ ఏడాది ఇండియాలో 38 14 000 ఎకరాలు చెరుకు పంట సాగు చేయబడుతున్నది నిరుడు 34 1 000 ఎకరాలలో మాత్రమే ఈ పంట పండించబడింది అని ఇండియా ప్రభుత్వం వ్యవసాయశాఖ ప్రకటించింది

ఉత్తర ప్రదేశ్‌లో ఎక్కువ విస్తీర్ణంలో చెరుకు సాగు చేయబడడం చేతనే ఈ పెంపు కనబడినట్లు ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

టిబెట్ భావిపై ఢిల్లీలో చర్చ

పండిట్ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30—

టిబెట్ చైనాల మధ్య భావికాలంలో ఏర్పడదగు సంబంధ బాంధవ్యాల విషయమై టిబెట్ ప్రతినిధులు ఇండియా ప్రభుత్వంతోను చైనా కొత్తరాయబారితోను సంభాషించారనీ సంభాషణల వివరాలు ఆయా ప్రభుత్వాలకు తెలుపబడినవనీ వాటిపై ఆ ప్రభుత్వాల సమాధానాలు రావలసివున్నదనీ ప్రధాని పండిట్ నెహ్రూ నేడు తన పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నారు (యు పి ఐ)

సంభాషణలు ఇంకా పూర్తికాలేదు

చైనా టిబెట్ ప్రతినిధుల మధ్య సంభాషణలు ఎట్టి నిర్ణయాలు జరగకుండానే ముగిసినట్లు కాలింపొంగ్‌లోని ఒక అధికారవర్గంవారు అన్నారని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి తెలుపుతున్నారు.

చైనీస్ రాయబారి టిబెట్ ప్రతినిధులతో సంభాషించిన పిమ్మట వారిని పెకింగ్‌కు వెళ్ళవలసినదని సలహా ఇచ్చాడట

ప్రత్యేకంగా ఒడంబడికలు చైనా పూర్తిచేసే అధికారం తనకులేదని చైనా రాయబారి టిబెట్ ప్రతినిధులతో చెప్పినట్లు వ్యక్తమౌతున్నది

దీనినిబట్టి టిబెట్‌తో జరగదగు ఏ ఒడంబడిక అయినా ఆంగ్లో అమెరికన్ ప్రభావానికి లోనుకాకుండా పెకింగ్‌లో జరగాలనే చైనా లావాకు సూచించినట్లు బోధపడుతున్నదని అభిజ్ఞవర్గాలవారు అన్నారు

టిబెట్ ప్రతినిధులు పెకింగ్‌కు వెళ్లే అవకాశం లేకపోలేదని ఆ ప్రతినిధివర్గానికి చెందిన ఒక ఉద్యోగి అన్నారు.

ఎక్కువ పండించేవారికి బహుమతులు

మద్రాసు ప్రభుత్వం ఏర్పాట్లు

మద్రాసు, సెప్టెంబర్ 30—

రాష్ట్రంలో ప్రతి ఎకరా వరిపంట అభివృద్ధి చెందడానికి వీలుగా వ్యవసాయదారుల మధ్య పోటీలు పెట్టి 1951-51 పసలీలో ఎక్కువ పండించిన రైతులకు బహుమానాలు యివ్వడానికి వీలుగా మద్రాసు ప్రభుత్వం ఒక పథకాన్ని ప్రవేశ పెట్టింది.

పోటీచేసిన వ్యవసాయదారుల భూములలో ప్రతి ఎకరాలో ఎక్కువ పండించినరైతుకు బహుమానంయిస్తారు. ఈ పోటీ వరిపండే భూములకే వర్తిస్తుంది. ఈ పోటీలు ప్రాంతీయంగాను, తాలూకా, జిల్లా, రాష్ట్రవారీగాను జరుగుతాయి

పోటీదారుల ప్లాటుకు అయిదు రూపాయల ప్రవేశరుసుం చెల్లించాలి ప్లాటు విస్తీర్ణం అర ఎకరాకు తగ్గివుండకూడదు పసలీ సంవత్సరంలో మామూలు చేయబడే ఏవరిధాన్యమైనా, ఎలాంటి నీటి పారుదల విధానం కిందనైనా పోటీదార్లు పండించవచ్చు

ఈ ప్రణాళిక అమలులో జయంపొందిన వారికి నగదు బహుమతులు, పతకాలు యిచ్చే నిమిత్తం ప్రభుత్వం రు 16,600 లు మంజూరు చేసింది.

రాష్ట్రం మొత్తంమీద మొదటి బహుమతి దారుకు రు 58 ల రొక్కం, నూరు రూపాయలు కిమ్మతుచేసే బంగారు పతకం యిస్తారు.

ఒక ప్రాంతంలో మొదటి బహుమతి దారుకు రు. 250 లు రొక్కం, రు. 500 విలువగల బంగారు పతకం చొప్పున రాష్ట్రంలో అయిదు ప్రాంతాలకు యిస్తారు ఉత్తర సర్కార్లు, రాయలసీమ, మధ్య ప్రాంతం, పశ్చిమకోస్తా, దక్షిణ ప్రాంతం అని రాష్ట్రం అయిదు ప్రాంతాలుగా విభజించబడినది.

జిల్లాలో ఒక్కొక్కదానికి రు 100లరొక్కం, అయిదు రూపాయల విలువగల వెండి పతకం మొదటి బహుమతిగా యివ్వబడుతుంది.

తాలూకాలో ఒక్కొక్కదానికి రు 50 నగదు ఒక వెండిపతకం యివ్వబడుతుంది.

రెవిన్యూ శాఖ సహకారంతో వ్యవసాయ శాఖ వారి ఆధ్వర్యాన ఈ పోటీలు ఏర్పాటు చేయబడతాయి.

సుఖవ్యాధుల నిర్మూలనం

చెన్నరాష్ట్రంవారు ఉత్తమశిక్షణ పొందడానికి అవకాశం

మద్రాసు, సెప్టెంబర్ 28—

సుఖవ్యాధుల నిర్మూలనకు, బాలింతల సంరక్షణకు మిత్రరాజ్యసమితి శిశుసంరక్షణ సంఘం తలపెట్టిన కార్యక్రమాలవల్ల చెన్నరాష్ట్రంవారు కూడా సత్ఫలితాలు పొందనున్నారని మిత్రరాజ్యసమితి ప్రతినిధి మిస్టర్ దేవిన్ నేడు ఇక్కడ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. సుఖవ్యాధుల నిర్మూలనకు ఆధునాతన విధానాలను అనుసరించడంలో సమితి ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నదని తెలియజేశారు సిమ్లాలో నిర్వహించ బడనున్న ఈ తరగతులకు ఇండియాలోని అన్ని రాష్ట్రాలవారు తమ ప్రతినిధులను పంపే అవకాశం చేకూర్చనున్నామని తెలియపరిచారు.

కొరుకు వ్యాధి నిర్మూలనకు ఉపయోగించే నిమిత్తం అనుమతులకు పెన్సిలిన్ సరఫరా చేసున్నామని వెల్లడించారు.

పాలపొడి సప్లయి

ఇండియా ప్రభుత్వం అభ్యర్థన పై సమితి త్వరలో 3 700 టన్నుల పాలపొడి పంపగా చేయనున్నదని వెల్లడించారు ఈ కోటా ఇండియా మొత్తంపై గల స్త్రీ శిశు సంరక్షణ కేంద్రాలకు పంపబడుతుందిట చెన్నరాష్ట్రానికి విడిగా నూరు టన్నుల పాలపొడి పంపనున్నదని తెలియజేశారు.

రేడియో

(మంగళవారం, అక్టోబరు 3)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 సెమ్మంగుడి శ్రీనివాసయ్యర్ (రికార్డులు); 7.30 దరలవాడ సుబ్బయ్య (వయొలిన్); 8.0 అంగ్లమున వార్తలు; 8-15 విజయవాడ రేడియో ఆర్కెష్ట్రా (గాత్రపాట)

మధ్యాహ్నం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 చిత్రవాణి (రికార్డులు) 1-30 అంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు; 2 0 సితార్ (విలయ విద్వాంసుడు); 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం

సాయంత్రం 5-30 కొడమర్తి బాలశివరావు (గాత్రపాట); 6-0 అంగ్లమున వార్తలు; 6.15 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 గీతమంజరి (రికార్డులు); 6.30 "గ్రామస్థుల కార్యక్రమం" మంచకే—భక్తిగీతం, వ్యవసాయగోష్ఠి, విశేషాలేమిటి; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" కబీర్‌దాసు భజనావళి—గోష్ఠిగానం. 7.30 టి ఎన్. రాజరత్నంపిళ్లై (నాదస్వరం); 7.45 అన్నాళ్ళరామానుజ కీర్తనలు; (విలయ-ద్వాంసుడు); 8.0 వినోదన—నాటిక రచన: వి శివరామారావు 8.30 దరలవాడ సుబ్బయ్య (వయొలిన్). 9.0 ఆంగ్లమున వార్తలు; 9.30 ప్రచార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211 3. 49 30 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 కె ఎన్. కృష్ణన్ (గాత్రపాట); 8.0 అంగ్లమున వార్తలు.

211 3. 31.2 మీటర్లలో మధ్యాహ్నం 1-30 అంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1.50 ఫిలిం సంగీతం (రికార్డులు); 2.10 మద్రాసు "బి" వలె

211 3. 41 32 మీటర్లలో 4.30 మద్రాసు "బి" వలె.

211.3, 49 30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు 270 2 మీటర్లలో 5-30 పి ఎస్. లక్ష్మి (వయొలిన్); 6-0 అంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (అంగ్లమున); 6-20 మన్నార్ గుడి ఆర్. సాంబశివన్; 7.0 గీతమంజరి (రికార్డులు); 7-30 పి ఎమ్ సోమసుందరపిళ్లై, 7 45 తంజావూర్ లక్ష్మీనారాయణ భాగవతర్ (గాత్రపాట), తిరుగోకర్ణం ఎస్ ఉలగనాథన్ (వయొలిన్), కారైకుడి పశేశయ్యర్ (మృదంగము), (తిరుచ్చి వలె), 9.0 అంగ్లమునవార్తలు; 9.15 హిందీపాఠము 9.30 మద్రాసు "బి" వలె; 10.0 వాద్యసంగీతం (రికార్డులు), 10-30 ప్రచార సమాప్తి

(బి)

270.3, 41.32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7-10 టి వి రత్నం; (రికార్డులు); 7-30 మద్రాసు "ఎ" వలె

270 3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 12.0 కార్మికుల కార్యక్రమం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1.0 మహిళా మండలి కార్యక్రమం; 1.30 మద్రాసు "ఎ"వలె; 1-40 ఫిలిం సంగీతం (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు; 2-0 పారంగి (విలయవిద్వాంసుడు); 2.15 ఉన్నత పాఠశాల విద్యార్థుల కార్యక్రమం

270.3, 31 28 మీటర్లలో 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం, 4.30 మద్రాసు "ఎ" వలె.

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు 60 98 మీటర్లలో 5-30 మద్రాసు "ఎ" వలె; 6.20 గాయం సంగీతం (రికార్డులు); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" మరవకే—భక్తిగీతం, వ్యవసాయగోష్ఠి, విశేషాలేమిటి; ప్రకటనలు, ధరలు, వాతావరణము 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" కబీర్‌దాసుభజనావళి—గోష్ఠిగానం; 7.30 దక్షిణదేశపునదులు, గోదావరి—ప్రసంగం అడవి బాపిరాజు; 7-45 మద్రాసు "ఎ" వలె. 9 30 ఎస్ రామస్వామి; 10-0 మద్రాసు "ఎ" వలె 10.30 ప్రచార సమాప్తి

హైద్రాబాద్

411.0 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-10 పి కుప్పుస్వామి (వయొలిన్); 7 45 రాజేశ్వరరావు [illegible] (రికార్డులు); 8-0 ఆంగ్లమున వార్తలు; 8-10 సురేష్ హర్దాన్‌కర్ (శాస్త్రీయ సంగీతం) 8 4 [illegible] ఘజల్ గీత్); 9-0 ఉర్దూలో వార్తలు

మధ్యాహ్నం 12-30 (రికార్డులు); 12-50 మహారాష్ట్రమున వార్తలు, 1-0 హేమంతకుమార్; (రికార్డులు); 1 10 (రికార్డులు), 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు

సాయంత్రం 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం; 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 సురేష్ హర్దాన్‌కర్ (ఖ్యాల్, ఠుమ్రీ); 6-45 "గ్రామసీమ" గీతావళి ఎమ్. వెంకటరాజు, 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామసీమ"; ప్రఖ్యాత ప్రదేశాలు ఉదయపూర్ —[illegible] 7-45 [illegible] వార్తలు; 8-10 ప్రసంగం; 8-30 ఉస్తాద్ హిందీలీ ఫ్లూట్; 8-40 కానీజ్ ఫాతిమా (ద్రామా, గీత్); 9.0 ఆంగ్లమున వార్తలు; 9.15 హిందీలోవార్తలు; 9.30 ప్రసారవిజ్ఞానం-నాటిక, రచన కె సీతారామయ్య; 9-55 సురేష్ హర్దాన్‌కర్ (శాస్త్రీయ సంగీతం); 10-10 ప్రచార సమాప్తి

సిడిబోలు, సెప్టెంబర్ 30—

[illegible] పోరాటము [illegible] సందర్భంలో, [illegible] గురించి కొందరు బోర్డుల ఇన్‌స్పెక్టర్‌వద్దకు రాయబారం వెళ్లినట్లు లోగడ ప్రకటించబడినవార్త నిజంకాదట.

ప్రపంచం పోకడ

1970 సంవత్సరం నాటికి అమెరికా దేశంలో ఒక పట్టణం నుంచి మరొక పట్టణానికి జరిగే ప్రజల రాకపోకలు రైళ్ల మీదకంటె జాస్తిగా విమానాలద్వారా జరుగుతాయని న్యూయార్కు విమానాశ్రయాల అధికారులు ఊహిస్తున్నారు. అమెరికాలోని ప్రధాన నగరాల మధ్య ఇప్పటికికూడా విమానాలు బస్సులవలె తిరుగుతున్నవి. రైళ్లకు, విమానాలకు తీవ్రమైన పోటీ కూడా ఏర్పడుతున్నది. చాలా రైల్వేలకంటె పెద్ద పెద్ద విమాన కంపెనీలు కొన్ని ఎక్కువ ఆదాయాన్ని ఇప్పటికీ పొందుతూనే వున్నవి.

* * *

"ఆస్ట్రేలియాలో రికీపీల్ అనే ఆసామి ఒక్కొక్క టిక్కెట్టు పొసుచొప్పున పెయ్యిపాములకు ఒక లాటరీ ఏర్పాటుచేశాడు. ఈ లాటరీలో మొదటిబహుమానం అతడేనట! రికీ వయస్సు 27 యేండ్లు. పొడుగా, బలంగావుంటాడు. అతడు సిరాంగి. కొయ్యలు కోస్తాడు. దబ్బ కట్టుతాడు. ఉదయాస్తమయాలు 36 ఆవులను పాలు పితుకుతాడు. ఇంతేగాకుండా, వంటచేస్తాడు. ఈ లాటరీలో మొదట బహుమతివచ్చిన యజమానివద్ద ఒక సంవత్సరంపాటు జీతం బత్తెం లేకుండా ఉచితంగా పనిచేస్తానని అతనంటున్నాడు.

* * *

ఆస్ట్రేలియాలో ఈయేడు ప్రతి నదీ, ప్రతికాలువ వరదలతో దేశాన్ని ముంచి యెత్తింది. ఒక్క న్యూసౌత్ వేల్సులోనే 20 లక్షల పౌనులకు పైగా వరద దెబ్బవల్ల నష్టం కలిగింది. 20 లక్షల గొర్రెలు వరదలు వచ్చిన ప్రదేశంలో చిక్కుబడి మేతలేక ఎస్తుఖండవలసి వచ్చింది. అవి చావకుండా రక్షించబడేందుకై విమానాల ద్వారా ఎర్రిక మోపులు వాటికి అందజేశారు.

* * *

లండనులో గ్రాము ఎడసలను నిర్మాణం చేస్తున్నారు. ఒకమనిషి భుజంమీద పెట్టుకొని ఎంత దూరమైనా మోసుకొని పోగలిగినంత తేలికగా వుండేట్లు, విండొఫ్ఫిల్లన్నా నీటిమీద తేలుతుండేంతటి తేలికగాను వీటని తయారు చేస్తున్నారు. శీతోష్ణాలకు ఇవి చెక్కుచెదరవు. చెదలు పట్టడం, పుచ్చిపోవడం వుండదు. 7½ అడుగుల పొడుగువుండి, ముగ్గురు మనుష్యులను మోయుటానికి వీలుగా నిర్మించబడినవి.

* * *

బ్రిటనులో గత యుద్ధములో జర్మనువిమాన దాడులకు వెఱచి, ఎరిం బ్రిగ్స్ అనే అతడు తన కష్టార్జితమైన సొత్తు 1,050 పౌనులను ఒక బిస్కత్తు డబ్బాలో పెట్టి, తానున్న యింటితోటలో ఆ డబ్బాను పూడ్చిపెట్టాడు. అది జరిగి పదేండ్లయింది. ప్రస్తుతం ఆ ఇంటిలో అద్దెకున్న మరొక ఆసామి తోటను తిరగ దవ్వుతూ వుండగా ఆ డబ్బున్న బిస్కత్తు డబ్బా బైటపడ్డది. "నేను ఆ యింటిని వదిలిపెట్టి వెళ్లగానే ఆ డబ్బు విషయం పూర్తిగా మరిచిపోయాను" అంటాడు బ్రిగ్స్. దొరికిన ధనాన్ని ఎవరికి ఇవ్వవలసిందీ "నిధి విచారణ" అధికారులు నిర్ణయిస్తారట.

* * *

గత మంగళవారంరాత్రి బ్రిటనులో అంతటా చంద్రుడిరంగు నీలంగా కనుపించింది. ఎడింబరోలో చూచినవారికీ, బ్రిస్టల్‌లో చూచినవారికీ అందరికీ కూడా చంద్రుడు ఒక నీలపు ఎర్గెం వలెగా కనుపించాడు. దీనికి శాస్త్రవేత్తలు ఒక కంతాయిషీ చెబుతారు. స్కాట్లండు తూర్పు దిక్కున ఇసుక దుమ్ము ఆకాశంలో 43,000 అడుగుల ఎత్తుకు లేచి నిన్న కలిసినది. పీటికితోడు మంచు తునకలు 20 లేక 30 వేల అడుగుల ఎత్తున ఆకాశంమీద మేఘాలవలె ఏర్పడినవట. కొన్నిరోజుల క్రితం అమెరికాలో ఒక పెద్ద గాలిదుమారంవల్ల ఇసుకంతా ఆకాశానికి లేచింది. అట్లాంటిక్ సముద్రం మీదుగా అది ఇటు బ్రిటనుకు కొట్టుకువచ్చిందనీ, లేక అడవి తగలడ్డం చేతగానీ, అగ్నిపర్వతం పగలడం వల్లగానీ, ఇలాంటి దట్టమైన మేఘం ఏర్పడి చంద్రుడిని కప్పివేయడంచేత, రంగు మారినట్లు కపించింది అంటారు.

* * *

1953 లో "ఆర్థిక స్వాతంత్ర్యం" సాధించేటందుకు జపాను ప్రభుత్వం ఒక ప్రణాళికను తయారుచేసింది. విపులమైన పారిశ్రామికాభ్యుదయానికి తగిన సన్నాహమంతా చేయబడుతున్నది. జపానులో ఆర్థికశాస్త్ర నిపుణులలో నొకరైన మిస్టర్ హిడియో సుదో అనువారు ఈ ప్రణాళిక ముఖ్య సూత్రాలను ప్రకటించినారు. పారిశ్రామిక అభ్యుదయ ప్రణాళికకు ముఖ్యంగా విద్యుచ్ఛక్తిని వృద్ధిపొందించడం ప్రధానంగా పెట్టుకున్నారు. ఆహారఅధికోత్పత్తి విధానాలు, ఓడరేవుల పెంపకం కూడా ఈ కార్యక్రమంలో భాగాలు. ఎక్కువ ధన సహాయం చేసి ప్రైవేటు పరిశ్రమలను వృద్ధి పొందించుతారు. ప్రభుత్వంవారి కార్యక్రమంవల్ల ప్రైవేటు వ్యాపారస్థులకు దెబ్బతగలకుండా కూడా చూస్తారట.

(గ్లోబ్, రెన్స్, పి.టి.ఐ. వార్తలు)

రెవరెండ్ స్కాట్

అమెరికా వెళ్లవచ్చునట

లేక్‌సక్సెస్, సెప్టెంబర్ 29—

రెవరెండ్ మైకేల్‌స్కాట్ అమెరికాకు రావడానికి వీలుగా వీసాపొందడానికిగల అవరోధాలన్నీ తొలగి పోయినట్లేనని మిత్రరాజ్య సమితి ప్రతినిధి ఒకరు ఇండియా ప్రెస్ ట్రస్ట్ విలేకరితో అన్నారు.

నైరుతి ఆఫ్రికా సమస్యపై చర్చ సందర్భంలో రెవరెండ్ మైకేల్‌స్కాట్ అమెరికాకువచ్చి సాక్ష్యం ఇవ్వడం అవసరమని మిత్రరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘం అధ్యక్షుడు ప్రెసిడెంట్ ట్రూమన్‌కు లేఖ వ్రాసినట్టు తెలుస్తున్నది.

చైనీస్ పీపుల్స్ రిపబ్లిక్‌కు ఇండియన్ రిపబ్లిక్ అభినందన

పెకింగ్ ప్రభుత్వం ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా మావ్ సే-టుంగ్‌కు ప్రెసిడెంట్ ప్రసాద్ సందేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 1—

"నా తరఫున, ఇండియా ప్రభుత్వం తరఫున, ఇండియా ప్రజల తరఫున నవ చైనా రిపబ్లిక్ ప్రథమ జాతీయ దినోత్సవం సందర్భాన మీకు నా మనఃపూర్వకాభినందనల నందజేస్తున్నా"నంటూ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ చైనీస్ ప్రజా రిపబ్లికన్ ప్రభుత్వాధ్యక్షుడు మావ్ సే-టుంగ్‌కు నేడు ఒక సందేశం పంపాడు.

చైనీస్ ప్రజా రిపబ్లికన్ ప్రభుత్వ విదేశాంగ మంత్రి చౌ-ఎన్-లైకు ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ ఈ సందర్భంలోనే ఒక సందేశం అందజేస్తూ ఇలా అన్నాడు:

"చైనా జాతీయ దినోత్సవం సందర్భాన మీకు, మీ ప్రభుత్వానికి, చైనీస్ ప్రజలకు ఇండియా ప్రభుత్వం తరఫున ప్రజల తరఫున శుభాకాంక్షలను అందజేస్తున్నాను.

ఇండియా చైనాల మధ్య ఇటీవల రాయబారుల నియామకం కూడా జరగడంతో చిరకాలానుగతమైన ఉభయ దేశాల స్నేహ సంబంధాలు ఇంకా వృద్ధియై ప్రపంచశాంతికి దోహదమీయగలవని నేను విశ్వసిస్తున్నాను."

చైనా రాయబారి సందేశం

కలకత్తా, సెప్టెంబర్ 30—

"సామభూతి సుహృద్భావాలు పరిలగా ఇండియా, చైనాలమధ్య ఏర్పడివున్న మైత్రి ఆసియాలోను ప్రపంచంలోను సుస్థిర శాంతిస్థాపనకు విశేషంగా తోడ్పడగలదనే నేను ఆశిస్తున్నా"నని ఇండియాలో చైనా రాయబారిగా నియమింపబడిన యువాన్ చింగ్ హిసీన్ అన్నాడు.

చైనీస్ ప్రజా రిపబ్లిక్ ప్రథమ వార్షికోత్సవాన్ని జరపడానికి కలకత్తాలోని క్వీట్ ఆసియా ఉద్యమం వారు పెద్ద ప్రదర్శనను ఏర్పాటు చేసిన సందర్భంలో ఒక సందేశాన్ని అందజేస్తూ, చైనా ఇండియాల ప్రజల మధ్య శతాబ్దానుగతంగా చారిత్రకసాంస్కృతిక సంబంధాలు నెలకొనివున్నవనీ, ఉభయదేశాలు కూడా తమ స్వాతంత్ర్యంకోసం దీర్ఘ సమరం సాగించి అధికంగా నష్టపడినవనీ కూడా యువాన్ చింగ్ హిసీన్ నేడు అన్నారు.

చైనా అంతటా వేడుకలు

పెకింగ్, సెప్టెంబర్ 30—

చైనా కేంద్ర ప్రజా రిపబ్లికన్ ప్రభుత్వ ప్రథమ జాతీయవార్షిక దినోత్సవ సందర్భాన చైనాలో ప్రతి నగరంలోను ప్రతిపట్టణంలోను, ప్రతి గ్రామంలోను, ప్రజలు మహోత్సాహంతో రేపు ప్రదర్శనలు, ఊరేగింపులు, వేడుకలు జరపడానికి పెద్ద పెట్టున నేడు సన్నాహాలు చేస్తున్నారనీ పెకింగ్ నగరం నేటిరాత్రి చైనీస్ కమ్యూనిస్టు పతాకాలతోను, దీపాలతోను అలంకృతమై శోభాయమానంగా కనిపిస్తున్నదనీ ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు.

ప్రెసిడెంట్ మావ్ సే-టుంగ్ పెకింగ్‌లోని విదేశ రాయబారులకు, చైనీస్ ప్రముఖులకు నేడు విందు చెయ్యడంతో జాతీయ దినోత్సవాలు ప్రారంభమైనవని, ఇవి మూడు రోజులపాటు జరగగలవని కూడా ఈ విలేఖరి తెలుపుతున్నాడు.

మూడవరోజున పెకింగ్‌లోని రెడ్ స్క్వేర్‌లో బ్రహ్మాండమైన ప్రదర్శన జరగగలదని, యాభై లక్షలమందికి పైగా సైనికులు, కర్షకులు ఈ ప్రదర్శనలో పాల్గొంటారని తెలుస్తున్నది.

ఫార్మోజాకు విముక్తి కలిగించి తీరుతాము

చౌ ఎన్-లై ప్రకటన

టోకియో, సెప్టెంబర్ 30—

కమ్యూనిస్టు చైనా ప్రథమ జాతీయవార్షిక దినోత్సవం సందర్భాన ప్రధాని, విదేశాంగమంత్రి ఆయన చౌ-ఎన్-లై నేడు ఒక ప్రకటన చేస్తూ యునైటెడ్ స్టేట్సునుంచి ఫార్మోజాను విడిపించడానికి చైనీస్ ప్రజలు దృఢంగా సంకల్పించుకొని వున్నారని అన్నట్టు పెకింగ్ రేడియో ప్రకటించింది.

కొరియాలో యుద్ధాన్ని అమెరికాయే తెచ్చి పెట్టినదని ఫార్మోజాకు సప్తమ నౌకాదళాన్ని పంపడమే గాక మంచూరియాపై విమానదాడులు జరిపించినదని చౌ-ఎన్-లై ఈ ప్రకటనలో అమెరికాను నిందించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

చైనీస్ ప్రజా రిపబ్లికన్ ప్రభుత్వం ఏర్పడిన నాటినుంచికూడా యునైటెడ్ స్టేట్స్ విరుద్ధవిధానాన్ని అనుసరిస్తూవుంది. మిత్రరాజ్యసమితిలో చైనాకు సభ్యత్వం లభించకుండా ప్రతిబంధకాలు కల్పిస్తున్నది. జపాన్ విషయంలో ఏర్పాటు చెయ్యబడిన మిత్రరాజ్య సలహా సంఘంలో చైనాకు అవకాశంలేకుండా చేసినది. జపాన్ శాంతి ఒడంబడిక పరిష్కారంలో రష్యా చైనాలు పాల్గొనడానికి వీలులేని పరిస్థితులను తెచ్చిపెడుతున్నది.

"కొరియా పరిస్థితి చైనాకు తీవ్రమైన ఆందోళన కలిగిస్తున్నది. కొరియన్ ప్రజలు త్వరలో అటో ఇటో తేలిపోకుండా యుద్ధాన్ని చాలరోజులు సాగించి విజయం పొందగలరనే మేము విశ్వసిస్తున్నాము."

(యు. పి. ఏ)

దక్షిణాఫ్రికా రక్షణ ప్రణాళికలు

లండన్, సెప్టెంబర్ 29—

దక్షిణాఫ్రికా రక్షణకు తగు ప్రణాళికలను తయారుచేసే సందర్భంలో బ్రిటన్ దక్షిణాఫ్రికాలతో పలసలకల ఎక్కువ యూనియన్ రాష్ట్రాల దక్షిణాఫ్రికా ప్రతినిధులతో నైరోబీలో త్వరలో జరపడానికి నిశ్చయించబడినట్టు తెలుస్తున్నది.

కచ్ ఎడారి ప్రాకుతున్నదట

బొంబాయి, సెప్టెంబర్ 30—

ఇండియన్ యూనియన్ వాయవ్య ప్రాంతంలో గల కచ్ ఎడారి మెల్లిమెల్లిగా బొంబాయి రాష్ట్రంలో గల గుజరాత్ జిల్లాల వైపు ప్రాకుతున్నట్టు విశ్వసించబడుతున్నందున ఈ సంగతి విచారించేందుకై ఒక సంఘాన్ని బొంబాయి ప్రభుత్వం నియమించింది.

ఈ సంగతి విచారించి ఎడారిగా మారిపోయిన ప్రాంతాన్ని తిరిగి సస్యశ్యామలం చేయడానికి అనుసరించదగు మార్గాలను సూచించవలసిందిగా కూడా ఈ సంఘాన్ని బొంబాయి ప్రభుత్వం కోరింది.

కొరియా భవితవ్య సమస్య

వెంటనే చర్చకు మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘం ఆమోదం

సమావేశంలో రసాభాస అనంతరం నిర్ణయం

లేక్‌సక్సెస్, సెప్టెంబర్ 30—

"కొరియా సమస్యను గురించి వెన్వెంటనే చర్చ జరపడానికి మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ రాజకీయ సంఘం నేడు నిర్ణయించింది."

పెద్దపెట్టున గ్రీస్‌లో జరుగుతున్న దౌర్జన్యాలను గురించి ముందుగా చర్చించాలని, 11 గురు గ్రీక్ దేశభక్తులపై విధించబడిన మరణదండనలను గురించి అసెంబ్లీ అధ్యక్షుడు గ్రీస్ ప్రతినిధులతో సంభాషించాలని సోవియెట్ ప్రతినిధివర్గ నాయకుడు, ఇతర తూర్పు యూరప్‌దేశాల ప్రతినిధులు పట్టుబట్టి సమావేశంలో తీవ్రమైన అలజడి కలిగించిన పిమ్మటనే రాజకీయసంఘం కొరియా సమస్యపై తక్షణం చర్చ జరపడానికి తీర్మానించింది.

గ్రీస్ పరిస్థితిపై ముందుగా చర్చ జరగాలని రష్యన్ విదేశాంగమంత్రి ప్రతిపాదించినసందర్భంలోనే కొరియాసమస్యను సమైక్యకొరియాస్థాపనకు బ్రిటన్, మరి ఏడు రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని చర్చకు పెట్టవలెనని ఇతర ప్రతినిధులు సూచించారు.

ఏ అంశాలను వరుసగా చర్చించవలసినదీ ముందుగా నిర్ణయించవలెనని గ్రీక్ ప్రతినిధులు అన్నారు.

రష్యా ప్రతిపాదనకు అనుకూలంగా చెక్ ప్రతినిధి గ్రీస్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శిస్తూ ప్రసంగం సాగించగా, ఇతర ప్రతినిధులు ఎజెండాను అనుసరించే చర్చ కొనసాగాలని అన్నారు.

చెక్ ప్రతినిధి ప్రసంగంపట్ల అసహనంగా చిలీ, బొలివియాల ప్రతినిధులు తమ బల్లలపై తమ దేశం పేరున్న ప్లేటులతో కొట్టారు.

సమావేశంలో గందరగోళం హెచ్చడంతో 10 నిమిషాలపాటువరకు వాయిదావేశానని అధ్యక్షుడు రాబర్ట్ ఉర్దానెటా (కొలంబియా) అన్నాడు.

సమావేశం పునఃప్రారంభంకాగానే రష్యా తిరిగి గ్రీస్ పరిస్థితిపై తన ప్రతిపాదనసుగురించే చర్చించాలని వాదించినప్పటికీ లక్ష్యపెట్టక కొరియా సమస్యను చర్చించాలన్న ఫిలిప్పీన్స్ ప్రతినిధి ప్రతిపాదనను వోటుకు పెట్టారు. 46 రాజ్యాలు అనుకూలంగా వోటువేశాయి. సోవియెట్ రాజ్యాల కూటమి వోటింగ్‌లో పాల్గొనలేదు.

కొరియాపై జరిగే చర్చలో పాల్గొనడానికి ఉత్తర దక్షిణకొరియన్ ప్రతినిధులను ఆహ్వానించవలసినదని విషిన్‌స్కీ ప్రతిపాదించాడు.

రెండుగంటలపాటు వృధా చర్చ జరిగినందున కొరియా సమస్యపై వెంటనే చర్చప్రారంభించడానికి వీలుగా ఒక రూలింగ్ ఇవ్వవలసిందని ఫిలిప్పీన్స్ ప్రతినిధి అధ్యక్షుని కోరాడు.

ఇక ఏ విధమైన చర్చ జరగరాదని, కొరియా సమస్యపైనే చర్చ ప్రారంభం కావాలని అధ్యక్షుడు రూలింగ్ ఇచ్చాడు.

దక్షిణ కొరియా ప్రతినిధినే సమావేశానికి ఆహ్వానించవలెననీ, ఉత్తర కొరియన్ ప్రతినిధిని ఆహ్వానించరాదని చైనీస్ నేషనలిస్ట్ ప్రతినిధి డాక్టర్ టి ఎఫ్ టిసియాంగ్ అన్నాడు.

ఉత్తర కొరియనులు దోషులైనప్పటికీ వారి వాదం కూడా వినవలసిన దేనని సిరియా ప్రతినిధి ఫారిస్ బే ఎల్ కౌరీ అన్నాడు.

మిత్రరాజ్య సమితిని ఇప్పటికే ధిక్కరించి, దురాక్రమణ సాగిస్తున్నవారిని ఆహ్వానించడం అసంబద్ధంకాదా అని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ వారెన్ ఆస్టిన్ ప్రశ్నించాడు.

దక్షిణ కొరియా ప్రతినిధిని ఆహ్వానించడానికై రాజకీయసంఘం నిర్ణయించాలనీ, సోవియెట్ ప్రతిపాదనకు తాను వ్యతిరేకంగా వోటుచేస్తాననీ మిస్టర్ ఆస్టిన్ అన్నాడు.

కొరియా సమస్యా పరిష్కారానికి కొరియన్ ప్రజల సందరసు సంప్రతించడానికి అవకాశమిచ్చే ప్రతిపాదనను తాము మరి కొన్ని రాజ్యాలతో కలిసి చెయ్యగోరుతున్నామని బ్రిటిష్ ప్రతినిధి ఆయన అన్నాడు.

ఉత్తర దక్షిణ భేదం లేకుండా కొరియన్‌లతో సంప్రతించాలనే నిర్ణయం ఎంత త్వరలో చేస్తే అంత మంచిదని మిస్టర్ యూగర్ అన్నాడు.

కొరియా సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి దక్షిణ కొరియా ప్రయత్నించగా ఉత్తర కొరియా కత్తి చేబట్టి మిత్రరాజ్యసమితితో యుద్ధానికి దిగిందనీ, అటువంటి దేశాన్ని ఈ సమావేశానికి ఆహ్వానించనక్కరలేదనికూడా బ్రిటిష్ ప్రతినిధి అన్నారు.

ఉత్తర కొరియా వాదాన్ని వినరాదని టర్కీ ప్రతినిధి సలీం సర్పర్ అనగా, ఇటువంటి ముఖ్య విషయంపై నిర్ణయంలో తొందరపాటు కూడదని ఈజిప్టు ప్రతినిధి మహమ్మద్ ఫౌజీబే అన్నాడు.

అనవసర వాదోపవాదాలతో కాలయాపన చెయ్యకుండా వెంటనే చర్చింపవలసిన అవసర సమస్య ఇది అని ఫిలిప్పీన్స్ ప్రతినిధి జనరల్ రోములో అన్నాడు.

సమావేశం మధ్యాహ్నానికి వాయిదా వేయబడింది.

కెనడా కరెన్సీ విలువ హెచ్చింపు

అధికార ప్రకటన

ఒట్టావా, సెప్టెంబర్ 29—

కెనడా డాలర్, ప్రపంచ మార్కెట్లలో స్వేచ్ఛగా చెలామణి కావడానికి అవకాశం కలిగించాలని నిశ్చయించినట్టు కెనడా ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

కెనడా ఆర్థికమంత్రి మిస్టర్ డగ్లస్ యాబట్ నేటిరాత్రి ఒకప్రకటన చేస్తూ ప్రస్తుతానికి డాలర్‌కు కొత్త మారకంరేటు అధికారరీత్యా నిర్ణయించరాదని ప్రభుత్వం నిశ్చయించిందన్నాడు. గత నలభైఐదు సంవత్సరాలలోనూ ఇలా ఎన్నడూ జరగలేదు.

తిరిగి నోటీసు వచ్చేవరకు విదేశమారకంలో వ్యాపారాన్ని కట్టిపెట్టాలని కెనడా ప్రభుత్వం గతరాత్రి బ్యాంకీలను ఆదేశించింది. కెనడా కరెన్సీ విలువను పునఃనిర్ణయం చేయడాన్నిగురించి అంతర్జాతీయ ద్రవ్యనిధితోకూడా సంప్రతింపులు జరిపారట.

మిస్టర్ యాబట్ తన ప్రకటనలో ఇంకా ఇలా అన్నాడు:—

'అధికార రీత్యా మారకం రేటు నిర్ణయించడం కంటె కెనడాలో విదేశ కరెన్సీలకు గల గిరాకినిబట్టి డాలర్ మారకంరేటు దాని కదే నిర్ణయం కావాలని తీర్మానించడం జరిగింది.'

"యునైటెడ్ స్టేట్సునుంచి కొనుగోలు వరుసల దిగుమతులమీద 1947 లో విధించిన నిబంధనలు, జనవరి రెండవ తేదీనుంచి రద్దు చేయబడగలవని" కూడా ఆయన ప్రకటించారు. ఇంక యంత్రాలు వగైరాల దిగుమతులను గురించి పారిశ్రామికశాఖ పరిశీలించి నిబంధనలలో తగిన సడలింపులు చేస్తుంది.

గత సెప్టెంబరు నెలలో స్టర్లింగ్ విలువ తగ్గించబడిన నాటినుంచి అమెరికా డాలరు విలువ కంటె నూటికి తొమ్మిది వంతులు విలువ తక్కువగా వుంది. ఇప్పుడు ఆ విలువ పెరగడానికి అవకాశం లభించింది.

కెనడా డాలర్ చెలామణిలో చాలా చౌకగా వుండడంవల్లనే దానివిలువ పెంచాలనే యోచన జరిగింది. స్టర్లింగ్ విలువ తగ్గించబడినప్పుడు కెనడా కూడా తన డాలర్ విలువను తగ్గించింది. అయితే అమెరికాలో పెరిగినంతగా ధరలు కెనడాలో పెరగలేదు అందు వల్ల అమెరికాలో అమెరికన్ డాలర్‌తో కొనగల వస్తువులకంటె కెనడాలో కెనడా డాలర్‌తో తక్కువ వస్తువులు కొనడానికి వీలు కలిగింది. అంటే అమెరికన్ డాలర్‌తో పోల్చినప్పుడు కెనడా డాలర్ చాలా చౌకగా చెలామణి జరుగుతున్నదన్నమాట.

దీనివల్ల అమెరికన్‌లు, తదితర దేశాలవారు కెనడాలో చౌకగా సరుకులు కొనడం, పెట్టుబడులు పెట్టడం జరుగుతున్నది. అమెరికా డాలర్‌తో పోల్చినప్పుడు ఇతర దేశాల కరెన్సీలుకూడా చౌకగానే వుంటున్నవి.

స్టర్లింగ్ విలువ హెచ్చింపాలనే యోచన బ్రిటన్‌కు లేదు. కాని, ఆస్ట్రేలియా మాత్రం ఏదో ఒక చర్య తీసుకోనక తప్పదని నిపుణులు చెబుతున్నారు.

బ్రిటన్‌కు ఇండియా ఎగుమతుల పెరుగుదల

లండన్, అక్టోబరు 1—

1949 లో మొదటి ఏడునెలలలో ఇండియానుంచి బ్రిటన్‌కు జరిగిన ఎగుమతులతో పోల్చినప్పుడు ఈ ఏడాది మొదటి ఏడునెలలలోనూ 20 లక్షల పౌనుల సరుకులు ఎక్కువగా ఎగుమతి జరిగినవి. కాని బ్రిటన్‌నుంచి ఇండియా కొనే సరుకుల పరిమితి నూటికి 30 వంతులకు తగ్గింది.

“రెండు తలల శిఖండి”

బ్రిటన్‌పై పెకింగ్ ప్రధాని విమర్శ

టిబెట్‌ను “విముక్తి” చెయ్యడానికి చైనా నిశ్చయం పునరుద్ఘాటన

హాంగ్‌కాంగ్, సెప్టెంబర్ 30—

చైనీస్ ప్రధాని చౌ-ఎన్-లై చైనీస్ నాయకులనుద్దేశించి ఉపన్యసిస్తూ, పెకింగ్‌పట్ల లండన్ అవలంబిస్తున్న అమిత వైఖరిని విమర్శించాడని నేడు పెకింగ్ రేడియో ఉదహరించింది.

చైనీస్ ప్రజల రాజకీయ పరిషత్తు నేషనల్ కమిటీలో ఉపన్యసిస్తూ చౌ-ఎన్-లై క్రింది విధంగా అన్నాడు:

"చైనీస్ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని బ్రిటన్ గుర్తించింది. అయినప్పటికీ, చాంగ్-కై-షేక్ ముఠాతో బిటావికి రాజకీయ సంబంధ బాంధవ్యాలను కలిగే వున్నది. ఈ విషయాన్ని చైనీస్ ప్రభుత్వం ఎట్టిదల వహించక తప్పదు.

"టిబెట్‌ను విముక్తి చెయ్యడానికి చైనా ప్రతిజ్ఞ పట్టింది. కాని ఈ సమస్య శాంతియుతంగా పరిష్కరించబడాలని మనం వాంఛిస్తున్నాం."

దూరప్రాచ్యాన్ని తన ప్రాబల్యంలోకి తెచ్చుకోడానికి అమెరికా దురాక్రమణపూరిత విధానాన్ని అనుసరిస్తున్నదనీ, ఫార్మోజాలోని నేషనలిస్ట్‌ల తరఫున అమెరికా జోక్యం కలిగించుకొంటున్నదనీ చౌ-ఎన్-లై అన్నాడు.

చైనీస్ విమాన, నౌకాదళాలను బలీయం చేసుకోవాలనీ, శాంతియుతంగా దేశాన్ని అభివృద్ధి పరచుకోవాలనీ, అయితే, యుద్ధం సంభవించినట్లయితే ఏ దురాక్రమణపరులనైనా సరే చైనా ప్రతిఘటించగలదనీ ఆయన వివరపరిచాడు.

ఇటలీకి పౌర రక్షణ సైన్యం

రోమ్, సెప్టెంబర్ 27—

పెద్దదైన మహా విపత్తుగాని, యుద్ధంగాని సంభవించగల పక్షంలో పనిచేసే నిమిత్తం వాలంటీర్లతో పౌరరక్షణ సైన్యాన్ని నిర్మించడానికి నిశ్చయించినట్టు నేడు ఇటాలియన్ ప్రభుత్వం ప్రకటించింది.

ఈనిశ్చయంతో ఇటలీ రక్షణచర్యలను ఇతోధికం గావించడానికి ప్రభుత్వం తలపెట్టిన ప్రణాళికలో ద్వితీయ ఘట్టం పూర్తి అయినదని హోంశాఖ మంత్రి విలేకరులకు వివరం చేశాడు.

ఇటలీ సైన్యాన్ని శాంతి ఒడంబడికలో పేర్కొనబడిన మేరకు 12 డివిజన్‌ల వరకు పెంపొందిస్తూ, దానికి తగిన ఆయుధ సామగ్రిని సంపాదించడానికి గడచినవారంలో ప్రభుత్వం చేసిన నిశ్చయం ఈ కార్యక్రమంలో తొలి ఘట్టమని వివరించబడింది.

కాశ్మీర్ సంస్థానంలోని ఇండియా సేనల తగ్గింపు—పండిట్ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30—

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ సర్ ఓవెన్ డిక్సన్‌కు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఇండియా కాశ్మీర్‌లో తనసేనలలో నూటికి ఇరవై ఇరవైఅయిదు వంతుల వరకు తగ్గించ వేసిందని అన్నాడు.

ఈ సందర్భంలో కాశ్మీర్ సమస్యను గురించి ఇండియా ప్రభుత్వం వైఖరిని వివరిస్తూ చేసిన ప్రకటనను "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది.

పత్రికా విలేకరులు అడిగిన ఇంకొక ప్రశ్నకు జవాబుచెబుతూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు "కాశ్మీర్ సమస్యాపరిష్కారాన్ని దుష్కరం చెయ్యడం ఇండియా ప్రభుత్వం అభిమతం కాదు. కాశ్మీర్‌లో ఎవరు దురాక్రమణదారులో గుర్తించబడాలని మాత్రమే ఇండియా ప్రభుత్వం కోరుతున్నది.

కాని కాశ్మీర్ సమస్య పరిష్కారానికి అది అవరోధం కావాలని ఇండియా కోరడంలేదు. ప్రపంచం దృష్టిలో పాకిస్థాన్‌ను కించ పరచడానికి ఇండియా ప్రభుత్వం ఏమీ చేయదలచు కోలేదు.

ఇంతవరకు మేము కాశ్మీర్‌లో తీసుకున్న ప్రధాన చర్య లన్నింటికి నేను బాధ్యత వహిస్తున్నాను. ఇండియా ప్రజలు ఈ సందర్భంలో నేను తీసుకున్న చర్యలను భారత ప్రజలు ఆమోదించకపోతే వారు తమ ప్రతినిధిగా నన్ను కాక మరొకరిని ఎన్నుకోవలసి వస్తుంది."

కాశ్మీర్ సమస్యపై అక్టోబర్ 5 వ తేదీన పాకిస్థాన్ పార్లమెంట్ చర్చ

కరాచీ, సెప్టెంబర్ 30—

కాశ్మీర్ సమస్యపై సమగ్ర చర్చకు అవకాశం చేకూర్చే నిమిత్తమై అక్టోబర్ అయిదవ తేదీన తను పార్లమెంట్‌లో ఒక ప్రతిపాదన చేయగలనని నేడు పాకిస్థాన్ పార్లమెంటులో ప్రధాని లియాఖత్ అలీఖాన్ వెల్లడించాడు.

పాకిస్థాన్‌కు నేషనల్ గార్డ్స్, ప్రాంతీయసేన

పార్లమెంట్‌లో రెండు బిల్లులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29—

ఇండియా పాకిస్థాన్‌ల మధ్య రైల్వే ప్రయాణాల నియమావళికి సంబంధించిన పెక్కు సమస్యలపై ఉభయదేశాల రైల్వే ప్రతినిధుల మధ్య ఏకాభిప్రాయం కుదిరినట్టు నేడు ప్రకటించబడింది. ఉభయదేశాల ప్రతినిధుల మధ్య నాలుగు రోజుల చర్చ ఫలితంగా ఈ ఒడంబడిక కుదిరిందట.

నేపాల్ మహారాజా హత్యకు కుట్ర

బయటపడిందని ఢిల్లీలో నేపాల్ రాయబారి ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29—

శ్రీ సుందరరాజు దావిస్‌తోసహా నేపాల్ కాంగ్రెస్ కార్యకర్తలు కొంతమందిని సెప్టెంబర్ 24 వ తేదీని అరెస్టుచేసినతరువాత, నేపాల్ మహారాజాను ఆయన ముఖ్యమంత్రిని, సర్వసేనానిని, తదితర ఉన్నతోద్యోగులను హత్యచేయడానికి కుట్ర జరిగినదని చెప్పడానికి తగుసిదర్శనాలు ఖాట్మాండులో దొరికినవని నేపాల్ రాయబారి కార్యాలయం ఇక్కడ ఒక ప్రకటన చేసింది.

ఈ కుట్రతో సంబంధంకల ఖాట్మాండు పౌరులందరూ అరెస్టు చేయబడినారనీ, మహారాజాను, ఆయన ముఖ్యబంధువులను హత్యచేయవలసినటువంటి ఆయుధాగారాలను, మందుగుండు కొఠీలను, కీలక ప్రాంతాలను ప్రేల్చి పారవేయవలసిందని తాము ఆదేశించబడినట్టు వీరందరూ అంగీకరించారని కూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

నేపాల్ సైన్యం మాజీసర్వసేనాని అయిన ఇంటిని సోదాచెయగా ఒక స్టెన్ తుపాకి, కొంత మందుగుండు సామగ్రి వైర్‌లెస్ ట్రాన్స్‌మిషన్, రిసీవర్ యంత్రాలు పట్టుబడినవనికూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

జోహాన్సెబర్గ్, సెప్టెంబర్ 29—

1953-54 సీజన్‌లో దక్షిణాఫ్రికా రొడీషియాలలో పర్యటన చేయడానికి ఒక క్రికెట్ టీమును పంపవలసిందని దక్షిణాఫ్రికా ప్రభుత్వం న్యూజిలెండ్‌ను కోరగలదట.

వేలం నోటీసు

ఆంధ్రా బ్యాంకు లిమిటెడ్, విజయవాడ

విజయవాడలోని నేషనల్ రేడియో ఎలక్ట్రిక్ కార్పొరేషన్ మావద్ద కుదువపెట్టిన (Pledge) ఎలక్ట్రిక్ సామానులను మాకు యివ్వవలసిన బాకీ క్రింద 7-10-1950 శనివారం మధ్యాహ్నము రెండుగంటలు లగాయతు విజయవాడలో మా బ్యాంకు (Town) ఆఫీసువద్ద బహిరంగముగా వేలము వేయబడును. సరుకు యావత్తు విడుదల అయ్యేవరకు వేలం ప్రతిరోజూ జరుపబడును.

పాటదారులు, సామానుల వివరములు బ్యాంక్ వారిని అడిగి తెలుసుకొనవచ్చును.

విజయవాడ 29-9-1950 } ఈ. సూర్యనారాయణ, బి. కాం., ఏజెంటు.



జి. యం. డీసెల్లులు నగరపు ఆహారమును సప్లై చేయుటలో సహాయపడుచున్నవి!

దుమారు 20 టన్నుల చేపలను తీసుకొనిపోవు ధృఢమైన ఈ చిన్న నావ, శక్తివంతమైన 6-సిలిండర్ల జి.యం డీసెల్ ఇంజన్నుతోనే నడపబడుచున్నది!

జనరల్ మోటార్స్ డీసెల్లులు నమ్మకమైన, మిక్కిలి శ్రేష్ఠమైన మెరీన్ ఇంజన్నులు. సరళమైన రెండు సైకిళ్లుల చలనము, త్వరగా వేగము హెచ్చును; పిస్టనురొకొక్క ప్రతియొక దిగుబిళ్ళలో శక్తి యున్నది, యూనిట్ ఫ్యూయల్ ఇంజక్టర్లు; అధిక భాగములు పరస్పర మార్పు వసతి—ఈ విశేష గుణములే జి. యం. సిరీస్ 71 డీసెల్లులు పేర్గాంచుటకు కారణము. జనరల్ మోటార్స్ వారిచే సప్లై చేయబడు ప్రతియొక డీసెల్ ఇంజన్నుకు, తయారించే వారి గ్యారంటీ, ప్రత్యేక భాగములను సప్లై చేసే వసతి, విక్రయానంతర సర్వీస్ సౌకర్యము వున్నవి. వివరములకై వ్రాయుడు.

2-6 సిలిండర్ ఇంజన్నులు [illegible] తగ్గింపుకు పూర్వమున్న ఖరీదులతోనే దొరుకును.

జనరల్ మోటార్స్ ఇండియా లి.

ఫాస్‌బెరి రోడ్, సివ్‌రి, బొంబాయి.

ఎక్కువ స్థలము పట్టకుండ, దట్టమైన డీసెల్ పవర్

GM GENERAL MOTORS DIESEL POWER

తాళ్లూరు హరిజనుల యిక్కట్లకు స్వస్తి

ఇకముందు పోలీసు దౌర్జన్యాలకు గురి కాబోరని నాయకుల వాగ్దానం

సత్తెనపల్లి, సెప్టెంబర్ 27—

గడచిన ఆగస్టు 28, 29 తేదీలలో మంగళారు పోలీసుల అత్యాచారాలకు గురియై గ్రామం విడిచి ఎన్నో పీడలకై అల్లాడుతున్న ఉయ్యందల తాళ్లూరు హరిజనులు నిన్న ఆ గ్రామంలో ఏర్పాటు చేయబడిన ఒక సమావేశం ఫలితంగా స్వగ్రామానికి తిరిగి వచ్చారు

ఈ సభను సత్తెనపల్లి తాలూకా వ్యవసాయ కూలీ యూనియన్ అధ్యక్షుడు శ్రీ గంటెల శౌరయ్యగారు సమావేశపరిచారు మిస్టర్ యస్. లాజరస్ సభకు అధ్యక్షతవహించారు. గుంటూరు జిల్లా శాసన సభ్యులు మిస్టర్ అరుణరావు, శ్రీ మేడూరి నాగేశ్వరరావుగార్లు సభలో ఉపన్యసిస్తూ, కమ్యూనిస్టుల దుష్టచర్యలు ఫలితంగా గ్రామస్థులు పోలీసు అత్యాచారాలకు గురి కావలసి వస్తున్నందుకు విచారం తెలిపి విచ్ఛిన్నకరపార్టీలకు తోడ్పడకుండా ప్రభుత్వాన్ని బలపరుస్తూ న్యాయంగా వుంటే వారికి యెట్టి కష్టాలు రాకుండా చేయగలమని వాగ్దానం చేశారు

మిస్టర్ కారంశెట్టి లూథర్, శ్రీ బూతుకూరి సత్యనారాయణరెడ్డి, బండారు ఇశ్రాయేల్ మున్నగు వారు కూడా సభలో ఉపన్యసించారు.

రెవరెండ్ చేపాటిలాజరస్ అధ్యక్షోపన్యాసంతోను, రెవరెండ్ వి. సాలమన్ ఆశీర్వాదంతోను సభ ముగిసింది. రాత్రి 7½ గంటలకు ఆహ్వాన సంఘంవారు సభికులకు విందుచేశారు.

బ్లాక్‌మార్కెట్టు కుట్రకేసు విచారణ

తిరుపతి, సెప్టెంబర్, 26—

బ్లాక్‌మార్కెట్టు వ్యాపారం చెయ్యడానికి కుట్రపన్నినారనే ఆరోపణపై యిటీవల బ్లాక్ మార్కెట్టు నిర్మూలనశాఖ పోలీస్ సబ్-యిన్‌స్పెక్టర్ శ్రీ అరుణాచలంగారు అరెస్టుచేసిన కె. నారాయణరెడ్డి (పుత్తూరు). యం. రంగయ్య చెట్టి (పుత్తూరు) కె పి నరసింహులు చెట్టి (ముద్దనూరు)లపై పెట్టబడ్డకేసు నిన్న తిరుపతి అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు వద్దకు విచారణకు వచ్చింది.

తిరుపతి అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ యం. కె లక్ష్మణశర్మగారు పలుగురు సాక్షులు చెప్పినసాక్ష్యం విన్నారు. వారు పుత్తూరు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీ మునుస్వామినాయుడుగారు, పుత్తూరు డిప్యూటీ తహసీల్దార్ శ్రీ యస్. యల్. నరసింహంగారు. పుత్తూరు స్టేషన్‌మాస్టర్ శ్రీ గోపాలరాజుగారు. పుత్తూరులోని గుడ్స్ గుమస్తా శ్రీ యస్. వెంకటశేషయ్యగారు. ముద్దాయిల తరఫున శ్రీయుతులు టి. మోహనరంగం, వి. శేషాచలం, అల్లాడి రామకృష్ణన్ వాదిస్తున్నారు.

పీలేరు గ్రామంలో కలరా

ఇప్పటికి పదిమంది మరణించారట

మదనపల్లి, సెప్టెంబర్ 27—

ఇప్పటికి దాదాపు 35 మైళ్లదూరాన గల పీలేరు గ్రామంలో కలరా విజృంభించినదని నేడిక్కడికి వచ్చిన జిల్లా కిసాన్ పంచాయత్ ఆర్గనైజర్ శ్రీ యస్. రాధాకృష్ణగారు తెలిపారు. నిన్నటివరకు దాదాపు 37 మందికి కలరా సోకినదని, అందులో 10 మంది మరణించారని ఆయన చెప్పారు ఆరోగ్యశాఖోద్యోగులు ప్రజలకు సూదిమందు వగైరాలేవీ విజృంభణను అరికట్టుటకు ప్రయత్నిస్తున్నారని, పీలేరుగ్రామంలో ఆరోగ్య పరిస్థితులు మురుగుకాలవలు పరిశుభ్రముగా లేనందువలననే వ్యాధి వ్యాపిస్తున్నదని, ఆరోగ్యశాఖోద్యోగులను ఎక్కువ చేయాలని, ప్రజలు ఊరు విడిచి పలస పోకుండా చేయాలని కోరారు స్థానికపాఠశాలలు కాఫీహోటళ్లు, వారము జరుగు సంత మొదలగునవి మూసివేయబడినవని, అక్కడి సబ్ మేజిస్ట్రేటుకోర్టును మరియొక ప్రాంతమునకు మార్చాలని కోరారు.

రేషన్‌షాపులలో ఒత్తిడి

స్థానిక ప్రముఖ వర్తకుడును, కాంగ్రెస్ వాదియు అగు శ్రీ దొంతి కృష్ణయ్యశెట్టిగారిచే నడుపబడుచున్న రేషను దుకాణం కొలది మాసాల క్రితం ఆహార శాఖోద్యోగులచే తనిఖీ చేయబడి లెక్కలకు మించి ధాన్యం నిలువ ఉండిననే కారణంపై లైసెన్సు రద్దు చేయబడినది.

ఇదివరలో కో-ఆపరేటివ్ సొసైటీచే నడుపబడుచుండిన రేషను దుకాణం కూడా సొసైటీ అక్కౌంట్లే కాగా మూసివేయబడినది ఇదివరకు ఆ రేషను దుకాణాలను మరి ఎవ్వరికీ కూడా ఇవ్వక పోవడంచే మిగిలిన రేషనుదుకాణాలలో జనసమ్మర్దం ఎక్కువై చాలా కష్టంగావుంది.

ప్రముఖ న్యాయవాది మృతి

పెద్దాపురం, సెప్టెంబర్ 24—

స్థానిక న్యాయవాది సంఘ కార్యదర్శి, శ్రీ అల్లమరాజు విశ్వనాథం బి.ఎ.బి.ఎల్ గారు ఈ నెల 18 వ తేదీ రాత్రి ఒంటిగంటకు పరమపదించారు వీరి వయస్సు 32 సంవత్సరాలు మాత్రమే వీరు స్థానికంగా సామాజిక సేవారంగంలో ప్రజల మన్ననలకు పాత్రులైనవారు. 20 రోజుల నుండి టైఫాయిడ్ జ్వరంతో తీవ్రంగా బాధపడి, పిఠాపురం అగ్రహారం అమెరికన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూనే వీరు ఇహలోక జీవనం ముగించారు

వీరి అకాలమరణానికి పౌరులెల్లరూ మిక్కిలి వనట చెందుతున్నారు సంతాపచిహ్నంగా 19 వ తేదీన స్థానిక న్యాయ స్థానాలు పనిచేయలేదు.

కీ శే విశ్వనాథంగారికి వృద్ధపిత భార్య ముగ్గురు చిన్న బిడ్డలు ఉన్నారు.

పశ్చిమ గోదావరిజిల్లా వ్యవసాయ పరికరాల ఉత్పత్తిదారుల మహాసభ 1-10-50 తేదీ ఆదివారం ఉదయం 10-30 గం॥ లకు తాడేపల్లిగూడెంలో శ్రీ కృష్ణ బాలాజీ టాకీసు హాలులో జరుగుతుంది.

"ముద్దాయిలకు సాక్ష్య వివరాలను చెప్పకపోవడం అక్రమం"

అనంతపురం పోలీసుల ప్రవర్తనపై హైకోర్టు జడ్జి ఖండన

మద్రాసు, సెప్టెంబర్ 29—

హత్యచెయ్యడానికి ప్రయత్నించాడనే ఆరోపణమీద బోయ చిన్నలింగప్ప అనే వ్యక్తికి రెండు సంవత్సరాలు కఠిన శిక్షను విధిస్తూ అనంతపురం జిల్లా సెషన్సు జడ్జి యిచ్చిన తీర్పుపై చెయ్యబడ్డ క్రిమినల్ అప్పీలులో మద్రాసు హైకోర్టు జడ్జి శ్రీ ఎన్. సోమసుందరం నేడు తీర్పునిస్తూ ఆ శిక్షను రద్దు చేశారు

ఈ కేసులోని రెండవ ముద్దాయి నిర్దోషియని చెప్పి సెషన్సు జడ్జి విడుదల చేశారు. పై చెప్పిన మొదటి ముద్దాయికి రెండు సంవత్సరాల కఠిన శిక్షను విధించారు.

జస్టిస్ శ్రీ ఎన్ సోమసుందరం తన తీర్పులో ఇలా అన్నారు.

"ఈ కేసులో గమనించతలచిన న్యాయ సూత్రాలు కొన్ని వున్నవి. నేరానికి సంబంధించిన సాక్ష్యాన్ని స్టేషన్ రైటరు రికార్డు చేశారు. ఈ సాక్ష్య వివరాలను ముద్దాయిలకు తెలియజెయ్యలేదని. ఈ విషయంలో పోలీసుల ప్రవర్తన తిన్నగా లేదని సెషన్సు జడ్జి పేర్కొన్నారు అయినా, ఆయన ముద్దాయికి శిక్ష విధించారు. ఈ సాక్ష్య వివరాలను ముద్దాయికి తెలియజెయ్యడం అవసరమని లోగడ ప్రీవీ కౌన్సిల్ కూడా నిర్దేశించింది. కనక. ముద్దాయి చెబుతున్న అభ్యంతరం సబబుగానేవున్నది. అందువల్ల అతడికి న్యాయం జరగలేదని చెప్పవచ్చు.

"అనంతపురంజిల్లాలో పోలీసులు ఇలా ప్రవర్తించడం నేను, చాలా సార్లు గమనించాను సాక్ష్య వివరాలన్నిటినీ కామోక "స్పెషల్ రిపోర్టు"లో పొందుపరుస్తున్నామని చెప్పి, వాటి ప్రతులను ముద్దాయిలకు అంద జెయ్యకుండా ఈ జిల్లాలోని పోలీసులు వింత ధోరణిని అవలంబిస్తున్నారు క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ లోని 162 వ సెక్షన్‌కు ఇది విరుద్ధం. పోలీసుల ఇట్టి ప్రవర్తనవల్లనే కింది కోర్టులలో విధించబడిన శిక్షలను హైకోర్టులు రద్దుచెయ్యవలసివస్తున్నది.

'ఈ కేసులో అనంతపురంజిల్లా పోలీసులు వ్యవహరించిన తీరును గమనించవలసిందనీ ఇకముందు ఇట్టి అక్రమాలు జరగకుండా శ్రద్ధ వహించవలసిందనీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్‌ను కోరుతున్నాను"

చివరకు శిక్షను రద్దుచేస్తున్నానని ఆయన తీర్పు యిచ్చారు

ముద్దాయి తరఫున శ్రీ కె వెంకటరత్నం, శ్రీ ఓ. చిన్నప్పరెడ్డి, శ్రీ ఓ. రామకృష్ణ వాదించారు. ప్రభుత్వం తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు.

బళ్లారిజిల్లా ఆహార పరిస్థితి

కలెక్టరు నివేదిక

(మన విలేకరి)

బళ్లారి, సెప్టెంబర్ 29—

జిల్లాలో బియ్యం 13 రోజులకు, గోధుమలు 6 రోజులకు, మెట్టధాన్యములు 20 రోజులకు సరిపోవు సరుకు నిల్వవున్నదని, జిల్లా కలెక్టర్ రామిరెడ్డిగారు తమ వారపు విషయ నివేదికలో తెల్పారు.

భూకంప బాధితులకు సహాయం

ఇట్టలవర్తక సంఘం ఆవరణలో శ్రీముండ్లూరు గంగప్పచౌదరీగారి అధ్యక్షతను జరుపబడిన సమావేశంలో, అస్సాం భూకంప బాధితుల సహాయార్థం విరాళాలు ప్రోగుచేయుటకుగాను, జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ పై మహాబలేశ్వరప్పగారిని అధ్యక్షులుగాను, యం. సత్యవంతరావుగారిని కార్యదర్శిగాను, శ్రీ గణేశ్‌మల్ ప్రతాప్‌మల్‌గారిని కోశాధికారిగాను నియమించుచు మరికొందరు పెద్దలతో ఒక కమిటిని ఏర్పాటుచేశారు

రేషనింగ్ సలహాసంఘం

క్రొత్తగా నిర్మింపబడిన స్థానికరేషనింగ్ అడ్వయిజరీ కమిటీకి అధ్యక్షులుగా, పురపాలక సంఘ సభ్యులును, ఆంధ్ర సెనేట్ సభ్యులును అగు శ్రీ రాజగోపాల శెట్టిగారిని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ సమావేశం, రేషనింగ్ ఆఫీసులో నిన్న రేషనింగ్ ఆఫీసరు శ్రీ రాజశేఖరంగారి అధ్వర్యాన జరిగినది.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

మునిసిపల్ ఛేర్మన్ శ్రీ ముండ్లూరు గంగప్పగారి అధ్యక్షతను ఈ దినం జరిగిన పురపాలక సంఘ సమావేశంలో కప్పగల్లురోడ్డుపై తారువేయుటకుగాను అర్ధగ్రాంటు పద్ధతిలో రూ 38,800లు మంజూరు చేశారు. అస్సాంబాధితులకు రూ 500 న్నూ, స్థానిక హరిజన బాల బాలికల వసతి గృహంకు రూ 100 న్నూ విరాళంగా మంజూరుచేశారు.

హైస్కూలు భాషాసమితి

వార్డా హైస్కూలులో భాషాసమితివారి అధ్యక్షత క్రిందనిన్న జరిగిన బహిరంగసభలో మద్రాసు క్రిస్టియన్ కాలేజి కన్నడ ప్రొఫెసర్ శ్రీ కె నరసింగరావుగారు కన్నడ నాటకముల చరిత్రను వివరించారు.

పాతకాల కన్నడ పండితులు శ్రీ బసవరాజ శర్మగారు సభకు అధ్యక్షత వహించారు ప్రప్రథమమున సభలో సహోపాధ్యాయుడగు శ్రీ ఘటికాచలరావుగారి ఆకస్మిక మరణమునకు సంతాప తీర్మానం ఆమోదింపబడింది

సాలూరు మునిసిపాలిటీ

మద్రాసు ప్రభుత్వం ప్రకటన

మద్రాసు, సెప్టెంబర్ 29—

సాలూరు, గుమడాం, బంగారమ్మపేట గ్రామములనుకలిపి 1950 అక్టోబర్ 3 వ తేదీనుంచి సాలూరు మునిసిపాలిటీని ఏర్పాటుచేయడమైనదని మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది.

మునిసిపల్ కౌన్సిల్‌లో 20 మంది కౌన్సిలర్సు ఉంటారు.

"స్వీయ ప్రాబల్యానికి పల్లెలలో పార్టీ కక్షలు పెంచడం దేశద్రోహం"

—మంత్రి చంద్రమౌళిగారి హెచ్చరిక

తెనాలి, సెప్టెంబర్ 25—

స్థానిక పరిపాలనా శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు మెట్ట తాలూకాలలో పర్యటన ముగించుకొని 23 వ తేదీ వుదయం 10 గంటలకు తెనాలిచేరి, 24 సాయంకాలం వరకు తెనాలి రహదారిబంగాళాలో పలువురు అధికారులతోను, అనధికారులతోను సంప్రతింపులు జరిపారు 24 సాయంకాలం 4 గంటలకు వారి స్వగ్రామమైన మోపర్రువెళ్లి మరల రాత్రికి తెనాలి చేరారు 2 వ తేదీ వుదయం 7 గంటలకు యలవర్రుగ్రామం వెళ్లారు

యలవర్రులో లైబ్రరీవద్ద మంత్రి నేతాజీవిగ్రహాన్ని యలవర్తి గోపాలకృష్ణ చౌదరి మెమోరియల్ ప్రాథమికోన్నత పాఠశాలలో జవాహర్‌లాల్ చిత్రపటమును ఆవిష్కరించారు. శ్రీ చంద్రమౌళిగారి ఛాయా చిత్రాలు గ్రంథాలయంలో గుంటూరు జిల్లా కలెక్టర్ శ్రీ ఆరుళ్ దాసుగారి చేతను, స్కూలుభవనంలో శ్రీ మంతెన వెంకట్రాజుగారి చేతను ఆవిష్కరింపబడినవి

యలవర్రుగ్రామ గ్రంథాలయంవద్ద శ్రీకల్లూరి చంద్రమౌళిగారికి బహిరంగసభలో గ్రామ పౌరులు. పంచాయతీబోర్డువారు. పరపతిసంఘంవారు. ఆది ఆంధ్రసంఘంవారు. గోపాలకృష్ణ చౌదరి మెమోరియల్ కమిటీ పాఠశాల సంఘంవారు. వుపాధ్యాయ సంఘంవారు వినతి పత్రాలు సమర్పించారు శ్రీ మంతెన వెంట్రాజు (యం యల్ ఏ) గారు సభలో మాట్లాడుతూ, శ్రీ చంద్రమౌళిగారు మంత్రిపదవిలోనికి వచ్చిన తర్వాత వారి శాఖల అభివృద్ధికై చేసిన శాసనాలను, మార్పులనుగూర్చి, రాష్ట్రానికి ముఖ్యంగా గుంటూరుజిల్లాకు చేసిన సేవలనుగురించి ఉగ్గడించారు ఆర్థిక. సాంఘిక, రంగాలలో సమానత్వ సాధనకై పూర్తిగా తప్పక సాగాలదనీ. ఆర్థిక సమానత్వము నెలకొల్పబడువరకు దేశంలో శాంతి యుండజాలదనీ. కాని ప్రస్తుతం కమ్యూనిస్టులు అవలంబించుచున్న విధానం వారి ఆత్మహత్యకే తోడ్పడగలదనీ. దౌర్జన్యంవల్ల నెహ్రూప్రభుత్వాన్ని కూలద్రోయదలచినచో వారు యెండమావులలో తిరుగుచున్నారని చెప్పకతప్పదనీ చెప్పారు ఏదైనను శాంతియుత పద్ధతులపై ఎవరి ఆదర్శములు వారు నెరవేర్చుకొనుటకు పయోగన ఓటింగును వుపయోగపరచుకొనవలెనని. యితర పద్ధతులను విడనాడవలెనని హెచ్చరించారు.

మంత్రి ఉపన్యాసం

పిమ్మట శ్రీ చంద్రమౌళిగారు మాట్లాడుతూ సమానత్వమనేది సృష్టిలోనే లేనపుడు అది సాధించుటయూ సాహసకార్యము కాగలదని. గాంధీజీ నాయకత్వాన మనము స్వరాజ్యం సంపాదించుకొని ప్రతివారు పైకిపోవుటకుగల అవకాశములను తొలగించి సమాన అవకాశాలుఇచ్చి మానవాభ్యుదయమునకు కృషిచేయుచున్నామన్నారు. ఆర్థిక సమానత్వం అనేవాదంతో కమ్యూనిస్టులు దొంగలముఠాగా తయారై పసిపిల్లలను, స్త్రీలను హత్యచేసి లూటీలు చేయుచున్నారనీ, కమ్యూనిస్టులలోనే సమానత్వం లేనపుడు వారు దానిని స్థాపించబూనడం హాస్యాస్పదమనీ చెప్పారు కమ్యూనిస్టులు వారికి ఆశ్రయమిచ్చిన ఇంటివేగాక గ్రామానికి ప్రజలకు ముప్పు తప్పక తెచ్చిపెడుతారనీ అటువంటి అనుభవము అమ్మతలూరివారికి గలదనీ అన్నారు కొద్దిమంది దుండగులు స్వార్థంకోసం హత్యలకు పూనుకొనినపుడు వారిని కాల్చివేయడం తప్ప గత్యంతరంలేదనీ, శాంతిని నిలబెట్టుట ప్రభుత్వానికి ప్రథమకర్తవ్యమనీ స్పష్టంచేశారు.

ప్రజానాయకులమని ప్రజల మేలుకొరకే పని చేస్తున్నామని చెప్పి స్వప్రయోజన సాధనకై గ్రామాలలో పార్టీలు పెట్టడం చాల హేయమైన పని అని. తన జీవితంలో యెన్నడూ తన ప్రాబల్యానికై పార్టీ కక్షలు పెంచలేదని ధీమాగా చెప్పగలమనీ అన్నారు. ఎటువంటి రాజ్యాంగ మున్నను ప్రజలు దానిని సక్రమంగా అమలుపరచుకోలేనిచో నిష్ప్రయోజనం కాగలదనీ, పంచాయతీ బిల్లువల్ల చక్కటి రాజ్యాంగ వ్యవస్థకు బీజములు నాటబడినవనీ, వాటిని పల్లవింపజేయవలసిన పని ప్రజలదేనని హెచ్చరించారు.

గ్రామాలలో ఆర్థిక సౌష్టవం చేకూరవలెనన్న అవి పూర్వకాలములోవలె స్వయంపోషకంగా వుండవలెననీ. అట్టి ఆదర్శంతోనే సహకారసంఘములను మార్వాడి వర్తకమునకుగాక, సకలార్థ సాధక సంస్థలుగా పనిచేయుటకై మార్పు చేయుచున్నామని చెప్పారు బండిఎద్దులు. ఎరువులు పంచుటకు బి యస్. సి డిగ్రీలు పొందిన డిమాన్‌స్ట్రేటర్లు అవసరంలేదని ముఖ్యమంత్రితో చెప్పినమీదట ఆయనగారు దానికంగీకరించి సహకార సంఘాలకే పని అప్పగించుటకు ఒప్పుకొన్నారనీ, వాటి పంపకము యిప్పుడు ఫిర్కా కేంద్రములకు అప్పగించబడుట తాత్కాలికంగా అవి యెట్లు పనిచేయునో చూచుటకేననియు క్రమంగా ప్రతి గ్రామసంఘానికి కోటావచ్చు యేర్పాట్లు త్వరలోనే చేయబడగలవనీ అన్నారు

నిజమైన స్వరాజ్యంలో అధికారాల కేంద్రీకరణ జరుగవలెననీ గ్రామస్థులు వారి స్థానికావసరములకై ప్రభుత్వంవారిని దేబిరించే పద్ధతి పోవలెననీ, పంచాయితీ బిల్లు అమలులోకి వచ్చిన పిదప వినతిపత్రములలో వారి రోడ్లకు, ఆసుపత్రులకు విజ్ఞప్తులు చేసుకోవలసిన అవసరముండదని చెప్పి సభను ముగించారు

భోజనానంతరం, మంత్రిగారు గోపాలకృష్ణ మెమోరియల్‌కమిటీ స్కూలు భవనములో తేనీరు సేవించి సాయంకాలం 5 గంటలకు గోవాడగ్రామం వెళ్లారు యలవర్రు గ్రామంలో ఆది ఆంధ్రసంఘమువారు ప్రత్యేకంగా ఒక చెర్వు కావలెనని వారిఎల్లరు తీసుకొనివెళ్లి చూపించగా గ్రామాలలో మాలలు మాదిగలు ఏకంగాని వారు అభివృద్ధిచెందజాలరనీ, వారిలోగల కక్షలనుబట్టి ప్రభుత్వంవారు ప్రత్యేకప్రత్యేకంగా చెరువులు, బావులు నిర్మించజాలరనీ, పైవర్గముల వారిలో మార్పులేదని ఆందోళన చేయకపూర్వమే వారితో ఐకమత్యం యేర్పరుచుకోవలననీ సలహా యిచ్చారు

గోవాడలో రేడియో స్థాపన

శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు నేటి సాయంకాలం 5 గంటలకు గోవాడగ్రామంచేరి శ్రీ ఆలపాటి సూర్యనారాయణగారి యింటిలో తేనీటి విందు ఆరగించి 6 గంటలకు బహిరంగ సభకు పూరేగింపుతో వచ్చారు పూరేగింపు జరుగుచుండగా కొంతమంది "రంగాకి జై" శ్రీ ప్రకాశం పంతులుకు జై" అను నినాదాలతో పూరేగింపు సాగనివ్వకుండా ప్రయత్నించారు. కాని శ్రీ చంద్రమౌళిగారు కారుమందిదిగి అల్లరిలేకుండా పూరేగింపులో పాల్గొని సభకు వచ్చారు సభలో శ్రీ చంద్రమౌళిగారికి పంచాయతీబోర్డు, గ్రంథాలయ కమిటీ, పరపతి సంఘం, రజక సంఘం, ఆది ఆంధ్ర సంఘం మున్నగు పలు సంఘములవారు పత్రములు సమర్పించి పుష్పమాలాలంకృతులు గావించారు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు జెండా ప్రతిష్ఠాపన చేశారు శ్రీ మంతెన వెంకట్రాజుగారు జవహర్‌లాల్ ఛాయా చిత్రమును, జిల్లాకలెక్టర్ ఆరుళ్‌దాసుగారు మహాత్మాజీ ఛాయా చిత్రమును, శ్రీ మర్రెడ్డి గురవారెడ్డిగారు (జిల్లాబోర్డు వుపాధ్యక్షులు) సర్దార్ పటేల్ చిత్రమును బహిర్గత మొనర్చారు శ్రీ పెదవోలు సీతారామయ్యగారు నేతాజీ బోస్ శిలావిగ్రహాన్ని ప్రతిష్ఠించారు.

శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు రేడియోను ప్రారంభోత్సవం చేస్తూ, ప్రజలలో క్రమశిక్షణ. సహనభావము తుంటువడుచున్నదనీ మనం అంగీకరించవలసినంతమాత్రాన యితరుల హక్కులను భంగపరచుట కూడదనీ చెప్పారు. భారతదేశం స్వాతంత్ర్యము పొందినతర్వాత గ్రామాల అభివృద్ధికై వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు పాటుబడుచున్నవనీ. బ్రిటిష్ వారు వారి 300 సంవత్సరాల పరిపాలన కాలంలో గ్రామాల అభివృద్ధికి ఎంత ఖర్చు చేశారో దాదాపు అంత మొత్తము ఈ మూడు సంవత్సరాలలో గ్రామాలలో గల రోడ్లు మైనరు ఇరిగేషన్ ప్రాజెక్టులకై వెచ్చింపబడిందని గ్రామాలలో వసూలు చేయబడు శిస్తులో పంచాయతీ బిల్లు వచ్చిన పిమ్మట 8 వ వంతు పంచాయతీలకు యిచ్చు ఏర్పాట్లు చేయబడగలదనీ చెప్పారు

గ్రామాలకు పంచాయతీ బోర్డు, సహకారసంఘం రెండూ పూపిరితిత్తులు మాదిరిగా పని చేసిననే అభివృద్ధి చెందగలవనీ తనకు సంబంధించిన యీ రెండు శాఖలు అభివృద్ధికి కృషిచేయగలమనీ అన్నారు వినతిపత్రములలో కోరినప్రకారము రోడ్లు వేయుటకు బాధ్యత పూర్తిగా తనమీద లేదనీ. జిల్లాబోర్డువారు దానికి బాధ్యత వహించవలెననీ. వారిమీద అజమాయిషీ మాత్రమే ప్రభుత్వంవహించగలదనీ చెప్పారు శ్రీ ఆలపాటి సూర్యనారాయణగారు మురుగు కాల్వవిషయంలో శ్రద్ధవహించవలెనని కోరగా మంత్రి సమాధానం చెప్పుచూ ఇంజనీరింగు శాఖవారు కాల్వవిషయంలో త్వరలో రిపోర్టు పూర్తిచేసి నవంబరుమాసంలోగా ఎంసగిల్లినచో రాబోవు బడ్జెటులో కాల్వక్రింద కొంత సొమ్ము మంజూరుచేయించుటకు వీలుంటుందనీ, లేకున్న పనులు త్వరలో నెరవేరుట కష్టమని చెప్పినారు శ్రీ ఆలపాటి సూర్యనారాయణగారి అభివందనాలతో సభ ముగిసింది, రాత్రిభోజనానంతరం మంత్రి తెనాలికి తిరిగివచ్చారు.

"పురపాలక సంఘాలు నాటకప్రదర్శన శాలలు నిర్మించాలి"

ఆంధ్ర నాటక కళాపరిషత్తు అభ్యర్థన

విజయవాడ, సెప్టెంబర్ 26—

మొన్న సాయంత్రం విజయవాడలోని ఫేమస్ ఫిలింస్‌వారి కార్యాలయంలో ఆంధ్ర నాటక కళాపరిషత్కార్యవర్గ సమావేశం శ్రీ కాజ వెంకట్రామయ్యగారి అధ్యక్షతను జరిగింది. సమావేశానికి శ్రీ బసవరాజు సుబ్బారావు, విండుమూరి శివరామారావు, వేమూరి ఆంజనేయశర్మ, యర్రోజు మాధవాచార్యులు, మధుసూదనరావు, శ్రీమతి పూర్ణిమ మొదలగు పలువురు సభ్యులు హాజరయ్యారు.

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి శ్రీ రాయప్రోలు సుబ్రహ్మణ్యంగార్ల మృతికి సంతాపం తెలియజేస్తూ సభలో తీర్మానించారు తిరుపతి నాట్యకళ ప్రతికకు నిధిని సేకరించుటకు శ్రీ మాదవపెద్ది వెంకట్రామయ్య, శ్రీ సానం నరసింహారావు శ్రీ బందా కనకలింగేశ్వరరావు శ్రీ కాజ వెంకట్రామయ్య శ్రీ వేమూరి ఆంజనేయశర్మ, శ్రీమతి పూర్ణిమ, శ్రీమతి రాజేశ్వరి గార్లతో ఒక ఉపసంఘాన్ని నియమించి శ్రీ బసవరాజు సుబ్బారావు గారిని సమావేశకర్తగా ఏర్పాటు చేశారు

విజయవాడ, గుడివాడ శాఖలను అంగీకరించారు

తమతమ పటణాలలో నాటకశాలలు నిర్మించి తద్వారా నాటక కళాభివృద్ధికి తోడ్పడవలసినదిగా ఆంధ్రదేశంలోని పురపాలక సంఘాలను కోరుతూ మరొక తీర్మానం చేశారు

ఆంధ్రదేశమంతటా పరిషద్వాఖల ఏర్పాటుకు వీలుగా ఉపనియమావళికి తగిన మార్పులు చేశారు

అస్సాం భూకంప నిధికి ప్రొద్దుటూరు విరాళం

మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

(మన విలేకరి)

ప్రొద్దుటూరు సెప్టెంబర్ 26—

నిన్న సాయంత్రం ఛైర్మన్ శ్రీ ఎర్ర మునిరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో అస్సాం భూకంపనిధికి రు 216 ల విరాళంగా ఇవ్వడానికి తీర్మానించారు

ప్రొద్దుటూరు పవర్ అండ్ లైట్ లిమిటెడ్ కంపెనీని డిశంబరు 29 వ తేదీన ప్రభుత్వం స్వాధీనం చేసుకొనగలదనే విషయం సభలో చదివి రికార్డుచేశారు

స్థానిక పురపాలక సంఘపు శ్యానిటరీ యిన్‌స్పెక్టర్లకు, వేక్సినేటర్లకు, జనన మరణ రిజిష్ట్రీకు ప్రభుత్వపు సిఫార్సు ప్రకారం ఒక్కొక్కరికి దుస్తులకోసం 50/- లను మంజూరుచేయుచు ఖద్దరు యూనిఫారములనే వుపయోగించాలని తీర్మానించారు

కలరా వ్యాధి నిరోధానికై మునిసిపల్ హెల్తు ఆఫీసరుగారి వివరణ ప్రకారం ఒక సైకిల్ ఆర్డర్లీని, ఒక కూలిని అదనంగా నియమించుటకు తీర్మానించారు విదేశాలనుంచి బియ్యం దిగుమతి చేసుకుని ఆహార క్షామంవల్ల జననష్టం కలగకుండా చూడాలని కోరారు.

నవంబరునెలలో ఢిల్లీలో జరుగబోవు అఖిల భారత పురపాలక సంఘాల సభకు యిద్దరు ప్రతినిధులను పంపడానికి కౌన్సిల్ తీర్మానించింది.

అదనపు సిబ్బంది విషయంలో కమీషనరు సూచనలను కౌన్సిలు ఆమోదించింది.

ప్రొద్దుటూరు మునిసిపాలిటీ 1949—50 సంవత్సరం పరిపాలనా నివేదికను, అందుపై ఛేర్మెన్‌గారి వివరణ, సభ్యులకు చదివి వినిపించబడింది ప్రసూతి శిశుపోషణాలయము స్థాపించవలసిన ఆవశ్యకతను ముఖ్యమైన రోడ్లపై సిమెంటు వేయవలసిన అవసరాన్ని ఛైర్మన్ వివరించారు అధికాహారోత్పత్తి దృష్ట్యాను, ప్రజారోగ్యం దృష్ట్యాను ప్రభుత్వం మడూరు కాల్వను మరమ్మతు చేయవలసి వుందని చెప్పారు.

నిన్న మధ్యాహ్నం జరుగవలసిన అత్యవసర సమావేశం కోరం లేకపోవడంచే వాయిదా వేయబడింది.

చోరీ ఆస్తుల స్వాధీనం

రెండుమాసముల క్రితం స్థానిక రెవిన్యూడివిజనల్ ఆఫీసరుగారి యింటిలోజరిగిన చోరీ సందర్భంలో స్థానిక పోలీస్ సబ్‌యిన్‌స్పెక్టర్ శ్రీ వి రామచంద్రారెడ్డిగారి అవిరామ కృషివల్ల ఈడిగ బాలగురవప్ప అనువారు అరెస్టు గావించబడి. వాని వద్దనుండి దొంగిలింపబడిన వస్తువులు స్వాధీనపరచుకొనబడినవి

ఎరుకల గంగడనువాడు యిటీవల బోర్‌స్టల్ స్కూలు నుండి విడుదలయి 19 వ తేదీన అరెస్టు గావింపబడినాడు. స్థానిక పోలీసు సబ్‌యిన్‌స్పెక్టరు శ్రీ వి రామచంద్రారెడ్డి గారు వానిని అనుమానంపై అరెస్టుచేసి సోదా చేయగా స్థానిక శాసన సభ్యులు శ్రీ కె బాలనారాయణరెడ్డి గారి యింటిలో చోరీ కాబడిన వస్తువులు దొరికినవని స్థానిక సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు కోర్టులో యీ పిల్లవానిపై ఛార్జీ పెట్టబడినది.

తిరుపతి దొమ్మీ కేసు ముద్దాయిల విడుదల

తిరుపతి, సెప్టెంబరు 30—

తిరుపతి దొమ్మీకేసులోని ముద్దాయిలందరిని విడుదల చేస్తూ అడిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ రఘునాథరావుగారు నేడు తీర్పుచెప్పారు

ఈ కేసులోని ముద్దాయిలు మొత్తం పదమూడు మంది 18 నెలలనుంచి ఈ కేసు విచారణలో వున్నది.

రజకులకు వేతనాలు

తాడిపత్రి సభ సూచన

(మన విలేకరి)

తాడిపత్రి, సెప్టెంబరు 27—

ఈ నెల 24 వ తేదీ సాయంత్రం తాడిపత్రి పట్టణ రజక మహాసభ శ్రీ కర్నాటక రంగప్పశెట్టిగారి అధ్యక్షతను జరిగింది. ఈ సభకు గ్రామస్థులు అన్నికులాలకు చెందినవారు దాదాపు 1000 వందలమంది హాజరయ్యారు.

ప్రథమమున శ్రీ నరసింహాద్రి గారు మాట్లాడుచూ, రజకులకు హెచ్చు వేతనాలు యివ్వవలసిన అగత్యాన్ని వివరించారు తర్వాత శ్రీ కె. నాగప్ప, శ్రీ నాగేశ్వరరెడ్డి మున్నగువారు ఉపన్యసించిన పిమ్మట అనంతపురం జిల్లా రజకసంఘం అధ్యక్షులు శ్రీ ఆదెన్నగారు రజకసంఘం నిర్ణయించిన వేతనాల్ను. మజూరీ పట్టికను చదువుతూవుండగా సభలో కొంత గందరగోళం బయలుదేరింది వెంటనే అధ్యక్షుడు జోక్యం కలిగించుకొని సర్దుబాటు చేసి వేతనాలు నిర్ణయించడానికి రజకులతో సహా అన్ని కులవర్గాలతో కూడిన ఒక సంఘాన్ని ఏర్పరచి వారి నిర్ణయాలను అమలుజరపడం బాగుంటుందని సూచించారు దానిపై రజక సంఘంవారు ఉపపాదించిన వేతనాల పట్టిక ఉపసంహరించుకోబడినది వందన సమర్పణతో సభ ముగిసింది.

మద్యనిషేధ చట్టంక్రింద అరెస్టులు

స్థానిక ప్రొహిబిషన్ సబ్‌ఇన్‌స్పెక్టరు శ్రీ పి. చెన్నారెడ్డిగారు సిబ్బందితో 25 వ తేదీరాత్రి ఆలూరుకోన అనుకొండలో ఇద్దరు వ్యక్తులు రెండు టిన్నులలో దాదాపు 8 గ్యాలన్ల వంటసారాయి తెచ్చుచుండగా వారిని అరెస్టుచేసి తాడిపత్రి స్టేషనరీ సబ్‌మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపరచారు

నిన్న సాయంత్రం 6 గంటలకు ఆలూరు గ్రామంలో వాటుకరి వెంకట్రామయ్య వంటసారాయి గల ఒక మట్టిపాత్రను స్వాధీన పరుచుకొన్నారు ఆదే గ్రామంలో సారాయి త్రాగివున్నారనే కారణంతో యిద్దరిని అరెస్టుచేసి తాడిపత్రి స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటువద్ద హాజరుపరిచారు.

రైళ్ల రాకపోకలు

అక్టోబర్ ఒకటినుంచి జరిగిన మార్పులు

మద్రాసు, అక్టోబర్ 1—

యం యస్ యం రైల్వే కంపెనీవారు రైళ్ళ పోకల వేళలను మార్చారు ఈ కొత్త టైములు నేటినుంచి అమలులోనికి వచ్చినవి అందులో ముఖ్యమైనవాటిని ఇక్కడ ప్రచురిస్తున్నాము

మద్రాసు సెంట్రల్

(గంటలు)

	రాకడ	పోకడ
గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్	18 35	9 20
బొంబాయి మెయిల్	5 45	21 15
బొంబాయి ఎక్స్‌ప్రెస్	19 05	7 40
కలకత్తా మెయిల్	8 25	20.35
కలకత్తా ప్యాసింజర్	21 05	6.40
ఖుర్దారోడ్ ప్యాసింజర్	10 40	19 20
రాయచూర్ ప్యాసింజర్	17.05	8.55
రేణిగుంట ప్యాసింజర్	9 48	17.30
చిట్రగుంట ప్యాసింజర్	15.50	13 05
జోలార్‌పేట ప్యాసింజర్	13 20	11 20
ఆర్కోణం ప్యాసింజర్	..	18.44

విజయవాడ

(బ్రాడ్ గేజి)

(గంటలు)

	రాకడ	పోకడ
వాల్తేరువైపు వెళ్లేవి:		
కలకత్తా మెయిల్	5 50	6.25
ఖుర్దారోడ్ ప్యాసింజర్	8 50	9 35
కాకినాడ ప్యాసింజర్	13 55	15 10
రాజమండ్రి ప్యాసింజర్	17 15	17 55
గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్	18 25	
కలకత్తా ప్యాసింజర్	21.47	22 42
మద్రాసువైపు వెళ్లేవి:		
మద్రాసు ప్యాసింజర్ (కలకత్తా)	5. 0	5 53
గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్	8.40	9. 5
గూడూరు ప్యాసింజర్	10,50	11 25
చిట్రగుంట ప్యాసింజర్	14 35	15 25
మద్రాసు ప్యాసిం. (ఖుర్దారోడ్)	18 30	19 20
మద్రాసు మెయిల్	21 57	22 32

(మీటర్ గేజి)

	రాకడ	పోకడ
బందరువైపు వెళ్లేవి:		
బందరు ప్యాసింజర్ (56)	..	3 25
" " (54)		6 50
గుంతకల్లు-బందరు ప్యాసింజర్	7 40	8 30
మాచెర్ల-బెజవాడ ప్యాసింజర్	9 30	..
దొనగొండ-బందరు ప్యాసింజర్	11 10	11 50
నరసారావుపేట-బందరు ..	15 0	15 30
బందరు ప్యాసింజర్ (48)	.	17. 5
మాచెర్ల బెజవాడ ప్యాసింజర్	17 45	.
నరసరావుపేట-బందరు ..	19 45	20 35
దొనకొండ-బెజవాడ ..	20 50	. .
హుబ్లీ-బెజవాడ ..	23 42	....
గుంతకల్లువైపు వెళ్లేవి:		
బెజవాడ-మాచెర్ల ప్యాసింజర్	...	5 20
బెజవాడ-దొనకొండ ..	...	6 35
బందరు-నరసారావుపేట..	7 55	8 25
బందరు-బెజవాడ ..	9.55	....
బందరు-నరసారావుపేట..	11 15	12 20
బెజవాడ-మాచెర్ల ప్యాసింజర్	...	13 20
బందరు-దొనకొండ ..	14 50	15 42
బందరు-గుంతకల్లు ..	18. 3	16 40
బందరు-బెజవాడ ..(53)	21.35	....
బందరు-బెజవాడ ..(55)	23.35	....
బెజవాడ-హుబ్లీ ..	....	1.55

(నిజాం స్టేట్ రైల్వే)

విజయవాడ నుంచి వెళ్లేవి:		
ప్యాసింజర్ (1)	....	6 45
గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్	18 25	18 50
వార్ధా ఎక్స్‌ప్రెస్ (8)	....	22 40
పార్శిల్ ప్యాసింజర్ (7)	....	14 25
విజయవాడవైపు వచ్చేవి:		
ప్యాసింజర్ (2)	20 35	....
వార్ధా ఎక్స్‌ప్రెస్	4.10	. ..
పార్శిల్ ప్యాసింజర్	12 15	...
గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్	8.40	9. 5

గుంతకల్లు

(బ్రాడ్ గేజి)

(గంటలు)

	రాకడ	పోకడ
రాయచూర్‌వైపు వెళ్లే రైళ్లు:		
బొంబాయి మెయిల్	8 41	9 11
రాయచూర్ మిక్స్‌డ్	12 47	13 17
బొంబాయి ఎక్స్‌ప్రెస్	18. 5	18.25
రాయచూర్ ప్యాసింజర్	5.24	6. 4
మద్రాసువైపు వెళ్లే రైళ్లు:		
మద్రాసు ఎక్స్‌ప్రెస్	3 30	3.50
గుత్తి మిక్స్‌డ్	11 21	11 51
మద్రాసు మెయిల్	17 39	18 9
మద్రాసు ప్యాసింజర్	22 21	22 51

(మీటర్ గేజి)

	రాకడ	పోకడ
బందరువైపు వెళ్లే రైళ్లు:		
బళ్లారి-గుంతకల్లు ప్యాసింజరు	17 15	....
గుంతకల్లు-బందరు ప్యాసింజరు		18 25
హుబ్లీ-మైసూరు ప్యాసింజర్	19. 0	.
హుబ్లీ-బెజవాడ ప్యాసింజర్	7 25	9 5
బళ్లారి-గుంతకల్లు ప్యాసింజర్	8 0	...
హుబ్లీవైపు వెళ్లే రైళ్లు		
గుంతకల్లు-బళ్లారి ప్యాసింజర్		8 35
మైసూరు-హుబ్లీ ప్యాసింజర్	8 10	9 13
గుంతకల్లు-బళ్లారి ప్యాసింజర్		18 30
బెజవాడ-హుబ్లీ ప్యాసింజర్	17.45	19 35
బందరు-గుంతకల్లు ప్యాసింజర్	8 34	....

వేనకు వేలమంది యీ సబ్బునే ఎందుకు కోరాలి?



ధర సరసమైనది, శ్రేష్ఠమైనది కాబట్టే! మీరు కూడ 1001 సబ్బునే కొని ఆనందించండి.

ది క్షేమా సోప్ ఇండస్ట్రీస్ మట్టన్‌చేరి, కొచ్చిన్.

తంతి - క్షేమ ఫోను 529 ఆఫీసు, 629 రెసిడెన్సు

బార్లుగాను, చిన్న బిళ్లలుగాను దొరుకును.

ఉచితము



మా ఫౌంటెన్ కలాలు, స్విస్ తయారు 1950మాడలు గడియారాలు ప్రచారంలోకి తెచ్చేదానికి మేము వేల డైరీ క్యాలెండరులు ఉచితముగా ఇవ్వదలచినాము. వెంటనే మాకు వ్రాసి డైరీని పొందండి.

SWISS WATCH SUPPLIERS (A.P.M.)
Putlighar, Amritsar

ఉచితము

ప్రసిద్ధిచెందిన బ్లాక్ ఆయిల్ నెం. 55) రు



డింకు వాడడంవల్ల నెరసిన కురులు శాశ్వతంగా నల్లబడతాయి జుట్టు రాలిపోవడం ఆగడమే కాకుండా అందమైన నిడుపాటి ఉంగరాల జుట్టు పెరగడానికి తోడ్పడుతుంది. బట్టతలను నివారించును. మెదడుకు చల్లదనాన్ని చేకూర్చుతుంది. సువాసన కలది ఒక సీసా వెల రూ. 1-15-0 లు పూర్తికోర్సు మూడు సీసాలు రూ. 5-0-0 లు. ఈ నూనెనుగురించి ప్రజలలో ప్రచారం చేసేందుకై మేము ఒక అందమైన ఫ్యాన్సీ గడియారాన్ని, రెండు అమెరికన్ ర్యూగోల్డు ఉంగరాలు, ఒక లాకెట్ చెయిను. ఒక సీసా కొనేవారికిన్ని. మూడు సీసాలు కొనేవారికి 4 అందమైన ఫ్యాన్సీ చేతిగడియారాలు. 4 గాజులు 2 వుంగరాలు. పంపబడును. మీకు వచ్చక పోతే సొమ్ము వాపసు చేస్తాము.

NAVJIWAN PHARMACY (APM)
Azadnagar, Amritsar,

నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు విచ్చును గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమై యుండిన రు. 2-8-0. 3 at a time Rs. 6-8-0 మధ్యరకమై యుండిన రు. 3—8—0. 3 bottles at a time Rs 9 పూర్తిగా యుండిన రు. 5/- 3 at a time Rs. 12/-.

Vijoy Laboratories (N 125)
P O Manoharpur (Singhbhum)

ఉబ్బసం మందు

వెంటనే జబ్బును పోగొట్టును తాత్కాలిక వుపశమనం మాత్రమే యిచ్చే యితర మందుల వంటిదిగాదు ఈ మందు తీసుకొంటే తిరుగులేదు. ఉబ్బసము ఊపిరితిత్తులజబ్బు, కడుపుపోట్లు, మూలవ్యాధులకునుగూడా ఎంతకాలంగా వున్నా తప్పక పోగొట్టును ధర. రూ 12/-.

కంటిలో పొరలు

(ఆపరేషన్ లేకుండా)

ముదిరినా, ముదరకున్నా. అతి వృద్ధులకును కూడా తప్పక పోవును. పడక పెట్టవలసిన పనిలేదు ధర రూ 12/- ఇంగ్లీషులోనే వ్రాయండి.

Himalaya Chemical Pharmacy,
(A P M.), HARDWAR (U P).

మీకు కావలసింది పొందండి లేదంటే బహుమానము రు 1000/-



ఏమి తోచకున్నా. ఇక్కట్టులో నున్నా, దుఃఖంలో వున్నా వరే భయపడవద్దు. మరియు పోయిన వస్తువులు రాబట్టు కొనేందుకు, పరీక్షల్లో ప్యాసైయ్యేందుకు. మీ కోరికలు చెల్లించుకొనుటకు. విరోధిని సాధించేందుకు వెంటనే మా మాజిక్ ఉంగరానికి వ్రాయండి. దీనికి మాంత్రిక శక్తులు కలవు విలువ రు 12/- 3 ఉంగరాలు రు 2/4/- ఉంగరం పనిచేయకుంటే రు 1,000/- బహుమానం

Shree Mahamuni Jyotish Ashram
A.R.M Putli Carm, Amritsar

తణుకు తాలూకాలో 3,000 బస్తాల ధాన్యం సేకరణ

తణుకు, సెప్టెంబర్ 28 —
పశ్చిమ గోదావరి జిల్లాకలెక్టర్ మిస్టర్ జె పి యల్ గ్విన్ జిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ వి వి. నారాయణరావు నాయుడు, తణుకు తాలూకా సప్లయి ఆఫీసరు శ్రీ టి వి సుబ్బారావు గార్లతో కలిసి తణుకు తాలూకాలో సుమారు 3000 బస్తాల ధాన్యం, సేకరించారు.

రైతుల తరపున శ్రీ మల్లపూడి హరిశ్చంద్ర ప్రసాద్‌గారు మాట్లాడుతూ ఈమధ్య కురిసిన విపరీత వర్షాలవల్ల పొలములన్నీ నీటిలో మునిగి పోయినవని ప్రభుత్వం క్రొత్త క్రొత్త ప్రణాళికల కొరకు అధికధనము వెచ్చించడంకన్న పంటలు అధికంగా పండించడానికి, యితోధికంగా సహాయం చెయ్యదలచుకున్నట్లయితే ప్రతి సంవత్సరం వానలవల్ల రైతుపొందే యిక్కట్లులను తొలగించడానికి తక్షణం పూనుకొనవలెనని హెచ్చరిక చేశారు.

కలెక్టర్‌ను పూర్తి రెమిషన్ యివ్వవలసిందని ప్రభుత్వానికి సిఫార్సు చెయ్యవలసినదిగా కోరారు

కలెక్టర్ ప్రసాద్ సూచనలను ఆదరణతో పెట్టుటకు వాగ్దానం చేశారు తరువాత హరిజనులు తమకు నివేశస్థలాలు యిప్పించవలసిందని విజ్ఞప్తి చేశారు. త్వరలో ఈసమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తానని ఆయన వాగ్దానం చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లాకు పదిలక్షల రూపాయల ఎరువుల సరఫరా

పశ్చిమ గోదావరి జిల్లా ప్రత్యేక వ్యవసాయ శాఖాధికారి శ్రీ వి హనుమంతరావుగారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఇలా తెలియజేశారు:

"మద్రాసు ప్రభుత్వం ఈ జిల్లాకు పదిలక్షల రూపాయల ఎరువుల సరఫరా చెయ్యడానికి నిర్ణయించింది. అందులో 1,50,000 రూపాయల ఎరువులు తణుకు తాలూకాకు కేటాయించడమైనది. ఇంతవరకు 1,20,000 రూపాయల ఎరువులు సరఫరా చేసింది. రైతులు ఈ ఎరువుల ఉపయోగించుటవల్ల అధికలాభము పొంది, ఎకరమునకు మామూలు కంటె మూడు బస్తాల ఎక్కువ పండించుట చాలా ప్రయోజనం పొందిరి. ఈ మధ్య పంటలకు పట్టిన "చుక్కల జబ్బు" ఈ ఎరువుల ఉపయోగించినందువలన. వ్యవసాయ శాఖవారు యిచ్చే విజ్ఞానపు సలహాల వల్లను అరికట్టడమైనది."

రైతులు ఈ "ఎరువు అప్పు ప్రణాళికవల్ల" ప్రయోజనము పొందుటవల్ల ఈ ప్రణాళిక దాల్వా కొనసాగించవలసినదిగా ప్రభుత్వమును కోరుచున్నట్లు తెలియజేశారు వేరుశెనగ పంట, యితర మెరుగైన జనవరిలోపుగా రైతులు ఉపయోగించుకొనుటకు వీలుండును. కావున ప్రభుత్వమువారు జనవరి లోపుగా విరివిగా ఎరువులు సరఫరా అయ్యేలా చూడవలసినదని వారు సూచించారు.

ఎరువుల సరఫరా ప్రణాళిక అమలు వివరాలు

(మన విలేకరి)
ఏలూరు, సెప్టెంబర్ 28 —
అధిక ఆహారోత్పత్తికి ఎరువుల సరఫరా ప్రణాళిక క్రింద ఇంతవరకు పశ్చిమ గోదావరి జిల్లాలోను, ముఖ్యంగా ఏలూరు తాలూకాలోను, జరిగిన కృషినిగురించి జిల్లా వ్యవసాయ శాఖ ఆఫీసర్లు శ్రీయుతులు బి.యస్. కృష్ణన్‌నాయుడు, వి. హనుమంతరావు, యం. వి. భాస్కరరావు గార్లు క్రిందివిధంగా తెలిపారు.

ఈ ఎరువుల ప్రణాళిక క్రింద జిల్లాకు 9.2 లక్షల రూపాయల అప్పు కోటానిర్ణయించబడినది. ఇంతవరకు 9,65,000 ల రూపాయల కిమ్మతుగల ఎరువులు మంజూరుచేయబడి, అందు క్రింద సవబరచిన రైతులకు 7,00,000 రూపాయల ఎరువుల బట్వాడా చేయబడినవి.

ఏలూరు తాలూకాలో 40 గ్రామాలనుండి 1281 దరఖాస్తులురాగా, మొత్తం 1,65,330 రూపాయల ఎరువులు మంజూరుకాబడి, రైతులకు రు.1,25000 అప్పుక్రింద బట్వాడా చేయబడినవి,

666 టన్నుల అమోనియా సల్ఫేటు, 61 టన్నుల సూపర్ ఫాస్ఫేటు రైతులకు అప్పుల క్రిందను, 270 టన్నుల అమోనియా సల్ఫేటు, 3 టన్నుల సూపర్ ఫాస్ఫేటు నగదుక్రిందను అమ్మబడినవి. పై ఎరువులు 26,320 యకరాల భూమిలో చల్లబడినవి. 2,820 టన్నుల ధాన్యం అదనంగా పండవచ్చునని ఊహించబడుచున్నది

ఆంధ్రవైద్యమండలి

రజతోత్సవం జరపడానికి నిర్ణయం

(మన విలేకరి)
బందరు, సెప్టెంబరు 28 —
బందరు వరానుపేటలోని శ్రీ ధన్వంతరీ వైద్యశాలయందు రాజవైద్య శ్రీ అగ్నిహోత్రం విజయ సారధి ఆచార్యులుగారి అధ్యక్షతను ఆంధ్రవైద్య మండలి స్థాయి సంఘ సమావేశం మొన్న సాయంత్రం జరిగింది

క్రిందటినెల ఢిల్లీలో జరిగిన వివిధరాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రుల సభలో, ఆయుర్వేదమును గూర్చి చేసిన తీర్మానాలు, ఆయుర్వేదాభివృద్ధికి ఆటంకకరంగా మన్నందున అఖిలభారత మహామండలివారి ఆదేశప్రకారం ఏర్పా... పట్టణ సంఘాలు వెంటనే అసమ్మతితీర్మానాలుచేసి కార్యస్థానానికీ, ప్రభుత్వానికి పంపవలసినదిగా కోరడమైనది

బందరులో ఆంధ్రవైద్యమండలి రజతోత్సవము 2 సంవత్సరాల సమారోహంతో పాటు జరిపించుటకు తీర్మానించారు.

శ్రీ విజయసారధిగారు కార్యదర్శిగా కార్యాలిక ఆహ్వానసంఘం ఏర్పడి చురుకుగా పనిచేస్తున్నది


గతవారంలో పెద్దపురంతాలూకా కిర్లంపూడిగ్రామానికి సోషలిస్టు నాయకుడు జయప్రకాశ్‌నారాయణ్ వచ్చిన సందర్భంలో జరిగిన బ్రహ్మాండమైన ఊరేగింపు


కిర్లంపూడిలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తున్న జయప్రకాశ్

ధాన్యసేకరణ అంచనాల లోపాలు

సవరణకై, ఇచ్ఛాపురం తాలూకా రైతు మహాసభ సూచనలు

ఇచ్ఛాపురం, సెప్టెంబర్ 28 —
ఇచ్ఛాపురం తాలూకా రైతు మహాసభ శ్రీ ఆసి పీలాద్రి రెడ్డిగారి అధ్యక్షతను ఈ నెల 25 వ తేదీన ఇచ్ఛాపురంలో జరిగింది. తాలూకాలోని 58 గ్రామాలనుండి సుమారు 150 మంది ప్రముఖ రైతులు ఈ మహాసభలో పాల్గొని రైతు సమస్యలనుగురించి ప్రస్తుతం ధాన్య సేకరణ విధానంలోని లోపాలనుగురించి చర్చించి తీర్మానాలు చేశారు

శ్రీయుతులు ఉప్పాడ రంగబాబు, డి సింహాద్రి రెడ్డి, డి. రామస్వామిరెడ్డి, భట్టాచారిగార్లు సభలో ఉపన్యసించారు

ఇచ్ఛాపురం తాలూకాలో ఏ పరిస్థితిలోను ఎకరాకు పది కట్టల పంటకు మించివుండదు కాబట్టి అంచనాలలో 16 అడాల పంట అంటే 'పది కట్టలుగా ఎంచుకుంటే డిమాండులో హెచ్చు తేడాలు వుండవనీ. ధాన్య సేకరణ డిమాండులో కంట్రాక్టులు జిరాలు మినహాయించకపోవడం అన్యాయమనీ, సప్లయి డిపార్టుమెంటువారు తమకుతోచినప్పుడల్లా రైతుల యిండ్లలో ప్రవేశించి దౌర్జన్యంగా ధాన్యం సేకరించేపద్ధతి వల్ల రైతులలో అసంతృప్తి హెచ్చుతున్నందున ఇకముందు అలాంటి విధానం విరమించబడాలనీ, పంట అంచనాల కార్డీకరణాల ఇవ్వం చొప్పునగాక రైతుల సమక్షన సేకరించబడాలనీ, వ్యవసాయదారులకు మనిషికి రోజుకు రెండుశేర్ల ధాన్యం చొప్పున రేషన్ యివ్వబడాలనీ. రైతులవద్ద ధాన్యం బండి 1 కి రు 118 ల చొప్పున సేకరించి అదే ధాన్యాన్ని రు 160 ల కిమ్మతుకు వినియోగదారులకు విక్రయిస్తూ రైతుకు చెందవలసిన లాభాన్ని దళారులకు ముట్టజెప్పే విధానానికి స్వస్తి చెప్పాలనీ. రేషన్ డిపోలలో అమ్మేధర రైతుకు యివ్వాలని కోరుతూ, సభలో తీర్మానాలు చేయబడ్డాయి.

ఇంకా గ్రామాలలో పంచదార పంపకం న్యాయంగా జరిగించాలనీ, పంట చెరువులను మరమ్మతుచేయించడంలో రైతు పంచాయితీదార్లను సలహాచేయాలనీ, బాహుదానది, గొడియామారి ప్రాజెక్టులు నిర్మించబడాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఇచ్ఛాపురంలో తిరిగి సబ్ మేజిస్ట్రేటుకోర్టును పెట్టించాలని కోరారు.

జిల్లాబోర్డుసభ్యుని అరెస్టు

ప్రభుత్వోద్యోగిని ప్రతిఘటించినట్లు ఆరోపణ

(మన విలేకరి)
గూడూరు, సెప్టెంబర్ 29 —
ప్రభుత్వోద్యోగి తన విధిని నిర్వర్తించకుండా ప్రతిఘటించాడన్న ఆరోపణపై జిల్లాబోర్డు కాంగ్రెస్ సభ్యుడు టి యస్ పీటర్స్‌ను పోలీసువారు అరెస్టుచేసి గూడూరు సబ్ జెయిలులో నిర్బంధించారు.

రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీ రావుసుబ్బరామ నాయుడుగారు రేషన్‌కార్డులు తనిఖీ చెయ్యటానికి జిల్లాబోర్డు కాంగ్రెస్ సభ్యుడు టి. యస్ పీటర్స్ యింటికి వెళ్లారట అతనివద్ద రెండురేషన్ కార్డులు ఉన్నవట ఒకటి సరైనది మరొకటి దొంగకార్డు అట. రెండుకార్డులు స్వాధీనం చేసుకున్నట్లు తనకు రసీదు యివ్వవలసిందని రెవిన్యూ ఇన్‌స్పెక్టర్‌ను పీటర్స్ అడిగినాడట అందుకు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ నిరాకరించగా అతను దుర్భాషలాడి ఇన్‌స్పెక్టర్‌ను నిరోధించాడట అంతట ఆయన పోలీసులకు రిపోర్టు చేశారు

గూడూరు పోలీసు ... దర్యాప్తు ... పీటర్స్‌ను అరెస్టుచేసి గూడూరు సబ్‌జెయిలులో నిర్బంధించారు అతనిపై ఇండియన్ పీనల్‌కోడ్ 353, 341 సెక్షన్లక్రింద కేసు రిజిష్టర్ చేశారు.

జయప్రకాశ్‌కు పాలవర్తకుని కాన్క

కాకినాడ సెప్టెంబర్ 29 —
తూర్పు గోదావరిజిల్లా కడియపు లంక సమీపంలో వున్న బొర్రెల్లంక వాస్తవ్యుడు వీర్రాజు అనే పేద పాలవర్తకుడు అఖిల భారత సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌ను తన కుటీరానికి ఆహ్వానించి తాను ఆయిదేళ్ళుగా అప్పుడప్పుడు కాని, అర్థణా చొప్పున దాచివుంచిన డబ్బు నూటపదహారు రూపాయలు కానుకగా సమర్పించాడు.

అతను తన కుమారునికి జయప్రకాశ్ అని, తన కుమార్తెకు అరుణాఅసఫాలీ అని పేర్లు పెట్టాడు.

శ్రీ జయప్రకాశ్ ఆ కానుకను ఆదరంతో స్వీకరించి వీర్రాజు బిడ్డలను ఆశీర్వదించాడు.

నెల్లూరు థర్మల్ స్కీము ప్రారంభోత్సవం

మంత్రి శ్రీ భక్తవత్సలం అధ్యక్షతను

మద్రాసు, సెప్టెంబర్ 30 —
నెల్లూరు థర్మల్ స్కీముకు అక్టోబర్ రెండవ తేదీన ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారిచే ప్రారంభోత్సవం చేయబడుతుంది. పబ్లిక్‌వర్క్సు శాఖ మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం అధ్యక్షత వహిస్తారు

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సప్లయి హెచ్చుచేయడానికి మద్రాసుప్రభుత్వం రూపొందించిన పంచవర్ష ప్రణాళికలో నెల్లూరు థర్మల్‌స్కీము ఒక భాగం జిల్లాలోని వివిధ ప్రాంతాలలో పారిశ్రామికాభివృద్ధి హెచ్చుగా వున్నందున, వడుగుపాడుగ్రామం వద్ద థర్మల్‌స్టేషన్ నిర్మాణంజరగాలని ప్రభుత్వం నిర్ణయించింది. 1949 మార్చిలో పనిని ప్రారంభించింది. వచ్చే పది సంవత్సరాలలో ఈ కేంద్రం నుంచి నెల్లూరు జిల్లా కంతకూ కావలసిన విద్యుచ్ఛక్తి సప్లయి చేయబడటమేగాక క్రమంగా ఉత్తరాన మాచ్‌ఖండ్ విస్తంతోను, దక్షిణానకల మద్రాసు థర్మల్ విస్తంతోను, పళ్ళ మానకల ంయులనీమ విస్తంతోనూ జతపరచడం జరుగుతుంది

నెల్లూరు నగరానికి దగ్గరగా గ్రాండ్‌ట్రంక్ రోడ్డుమీద పెన్నానది ఆనకట్టకు ఉత్తరంగా ఒకమైలు దూరంలో కల వడుగుపాడు గ్రామంలో ఈ స్టేషన్ నిర్మింపబడింది మద్రాసు - కలకత్తా రైల్వేలైనుమీదకల వడుగుపాడు స్టేషన్ దానికి అరమైలు దూరంలో వుంది. ముందు నెల్లూరుకు, నెల్లూరు - గూడూరు, చుట్టుపట్లగల గ్రామాలకు, మైకాగనులకు విద్యుచ్ఛక్తి సప్లయి జరుగుతుంది ఆ తరువాత కావలి, నాయుడుపేట, వెంకటగిరి, కాళహస్తి మొదలగు ప్రాంతాలకు సప్లయి చేస్తారు.

దీనికి ౬9 లక్షల 71 వేల ప్రారంభపు ఖర్చుతో పది సంవత్సరాల నాటికి 101 లక్షల వ్యయంతో పూర్తి కాగలదని అంచనా వేయడం జరిగింది.

సిద్దిపురం కార్మికులకు 250 యకరాల భూమి మంజూరు

నెల్లూరు, సెప్టెంబర్ 27 —
నెల్లూరుజిల్లా భూమి కాలనైజేషన్ కమిటీ సమావేశం విన్న కలెక్టర్ ఆఫీసులో జిల్లా కలెక్టర్ శ్రీ వి. జోగప్పగారి అధ్యక్షతను జరిగింది భూమి లేని సిద్దిపురం కార్మికులకు ఒక్కొక్కరికి 30 సెంట్లచొప్పున మొత్తం 250 యకరాల భూమిని కలిగిరి రిజర్వాయర్ సమీపంలో కాలనైజేషన్ స్కీముకింద మంజూరు చేశారు.

భూమి పంపక కార్యక్రమాన్ని నిర్వహించవలసిందిగా కావలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌ను కోరినారు,

కార్మికులకు హరిజనులకు భూమిని పంపకం చేసే బాధ్యత రెవెన్యూ అధికారులకు విడిచిపెట్టవలసిందని, ఆ పనిలో ఎట్టి జోక్యం కలుగజేసుకోవలదని కార్మిక నాయకులకు విజ్ఞప్తి చేశారు

నెల్లూరు కార్మిక నాయకుని అరెస్టు

నెల్లూరు, సెప్టెంబర్ 28 —
కలిగిరి రిజర్వాయర్‌లోని భూములను యానాదులు, హరిజనులు, తదితర కూలీలందరికి సమానంగా పంపకం చెయ్యాలని, లేనియెడల వెంటనే సత్యాగ్రహం ప్రారంభింపబడగలదని హెచ్చరిస్తూ జిల్లాకలెక్టర్‌కు ఒక నోటీసు అందజేసిన కారణంగా, విన్న మధ్యాహ్నం కలెక్టర్ బంగళాలో శ్రీ రేబాల చంద్రారెడ్డిగారిని నెల్లూరు టవున్ పోలీసులు అరెస్టుచేశారు.

నేటి వుదయం సుమారు 300 మంది కూలీలు కలెక్టర్ బంగళాలో కలెక్టర్‌ను సందర్శించి, సదరు భూములను న్యాయంగా పంపకం చెయ్యాలని, చంద్రారెడ్డిగారిని వెంటనే విడుదల చెయ్యాలని కోరారు

ప్రత్యేక సదుపాయం

నెల్లూరు, సెప్టెంబర్ 29 —
తనఖీచెయ్యని రేషన్‌కార్డులవారికి ఈవారం రేషన్ యివ్వబడక పోవడంవల్ల కలుగుతున్న యిబ్బందిని తొలగించడానికి సివిల్ సప్లయిస్ డిప్యూటీ కమిషనర్ ఈ రోజు సెంపుఅయినప్పటికి రేషన్ దుకాణాలన్నిటిని తెరచివుంచి రేషన్ తీసుకోడానికి 'వచ్చేవారందరికి రేషన్ యివ్వవలసిందని ఉత్తరువు చేశారు ఈ వారం రేషన్ తీసుకోడానికి ఆదివారంవరకు గడువుపొడిగించబడింది. అప్పటికి రేషన్ కార్డుల తనిఖీ పూర్తి కాగలదట.

కృష్ణాజిల్లాలో మద్యనిషేధం

సలహాసంఘం సమావేశం

(మనవిలేకరి)
బందరు, సెప్టెంబర్ 26 —
కృష్ణాజిల్లా కలెక్టర్ శ్రీ పి యం. నాయక్‌గారి అధ్యక్షతను విన్న సాయంకాలం కలెక్టరాఫీసులో కృష్ణాజిల్లా మద్యనిషేధ సలహాసంఘ సమావేశం జరిగింది.

అనధికార సభ్యులలో శ్రీమతి వల్లభనేని సీతా మహలక్ష్మమ్మ, తూర్పుకృష్ణాజిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యార్లగడ్డ లింగయ్యగార్లు హాజరైనారు

జిల్లా ప్రొహిబిషన్ ఆఫీసర్ శ్రీ జి వి రంగారెడ్డిగారు జూలై, ఆగస్టు మాసాల రిపోర్టును చదివారు ఈ రెండు మాసాలలోను పట్టుబడిన కేసులసంఖ్య 307—429 గత సంవత్సరం అదే నెలలో పట్టుబడ్డ కేసులు 294 — 258 ఎన్‌ఫోర్సుమెంటు సిబ్బంది నైజాము రాష్ట్ర సరిహద్దులలో అప్రమత్తులై ఉంటున్న కారణాన పై అభివృద్ధి కానవస్తున్నది. దొంగతనంగా బట్టీలు పెట్టి సారా కాయుచున్న కేసులు యీ రెండు మాసాలలోను వరుసగా 196-226 రిపోర్టు కాబడెను కల్లుగీత కేసులు రిపోర్టు కాలేదు.

సముద్రతీర గ్రామాలలో గంజాయి, నల్లమందు వ్యాప్తి వుంటూనే ఉన్నది ఆ ప్రాంతాలలో డిపార్టుమెంటు సిబ్బంది తరుచు కాపలాకాస్తూనే వున్నారు.

గ్రామాలపై తరుచుదాడులను సాగిస్తున్నా మద్యనిషేధశాసనం ఉల్లంఘిస్తున్న సందర్భాలు చాలా ఉంటున్నవనీ, దానిని సంపూర్ణంగా పరిష్కరించవలెనన్న ప్రజల సహకారం పూర్తిగా వుండాలనీ ఆయన సూచించారు.

స్పెషల్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ పి. రామకృష్ణగారు పై రెండు మాసాలకు తమ డిపార్టుమెంటు కార్యక్రమమును గూర్చిన రిపోర్టును చదివారు అందు వ్యవసాయ కూలీల కో-ఆపరేటివ్ సంఘాలు, పాల సరఫరా సంఘాలు, గృహ పరిశ్రమసంఘాలు ఎట్లు పని చేయుచున్నదీ వివరించారు తలపెటిన 30 ఫీల్డు లేబరు సొసైటీలలోను 27 పని చేస్తున్నవన్నారు

మద్యనిషేధ శాసనానికి సంబంధించిన కేసులన్నీ వారములో ఒకటి రెండు రోజులు మాత్రమే విచారణ ఏర్పాట్లు చేయవలసిందిగా ఆయా స్టేషనరీ సబ్‌మేజిస్ట్రేట్లకు ఉత్తర్వులివ్వించవలసిందిగా జిల్లామేజిస్ట్రేటును కోరుతూ సలహాసంఘం తీర్మానించింది. ఈ ఏర్పాటువల్ల మిగతా రోజులలో సిబ్బందికి ఇతర పనులకు వినులుబాటు కలుగుతుంది.

తాలూకా సలహాసంఘ సమావేశాలకు సరిగా రాని వారిస్థానే ఈ శాఖలో ఉత్సాహంచూపుతున్న వారిని వేయవలసిందిగా రెవిన్యూడివిజనల్ ఆఫీసర్లను కోరారు.

గ్రామోద్యోగులు తమ ఏరియాలో మద్యనిషేధ శాసనోల్లంఘన సంబంధమైన కేసులను గూర్చి ప్రొహిబిషన్ శాఖవారికి వెంటనే నివేదిక పంపవలసిందిగా ఉత్తర్వులిచ్చుటకు జిల్లాకలెక్టరుగారిని కోరారు. తాలూకా సెంటర్లలో బహిరంగ సమావేశములు జరుపుటకును అందు (సెక్షన్ 411 కె సెక్షన్ 37) మున్నగు మద్యనిషేధ చట్టంలోని సెక్షనులవల్ల ప్రజాసామాన్యంయొక్క బాధ్యతలను గూర్చి ప్రచారం చేయుటకును తీర్మానించారు

మోటారు ట్యూబులలో దొంగ సారాయి

ఏలూరు, సెప్టెంబరు 26 —
గత శనివారం రాత్రి ఏలూరు మద్యపాననిషేధ సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ వి రామబ్రహ్మంగారు తమ సిబ్బందితో కాపలావేసి పెదవేగి గ్రామం నుంచి రెండెడ్లబండిలో 6 గోనెసంచుల మూటలలో గల మోటారు ట్యూబులలో 19 గ్యాలన్ల దొంగ సారాయిని దాచుకొని ఏలూరు బస్తీకి వచ్చుచుండగా తంగెళ్లమూడి రోడ్డుమీద పట్టుకొన్నారు. ఈ సందర్భంలో ముగ్గురుని అరెస్టు చేశారు పట్టుబడిన సారాయివెల సుమారు రూ 1000లు ఉండవచ్చునని తెలుస్తున్నది.

బందరులో అభివృద్ధి ప్రణాళికల నిర్వాహణ

ప్రభుత్వం కొంత సొమ్ము విరాళంగా యివ్వాలని మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

(మన విలేకరి)
బందరు సెప్టెంబరు 27 —
వైస్ చైర్మన్ శ్రీ కోళ్ళపర్తి నరసింహారావుగారి అధ్యక్షతను విన్న సాయంకాలం బందరు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం జరిగింది కౌన్సిల్‌లో ప్రతిపక్షంవారు తెచ్చిన వాయిదా తీర్మానాలను కొంత చర్చానంతరం అధ్యక్షులు త్రోసివేశారు

రాబోవు బడ్జెటు సంవత్సరానికి కౌన్సిలు తలపెట్టిన పట్టణాభివృద్ధి ప్రణాళికలకుగాను 4.75 లక్షల రూపాయలు విరాళంగానూ, 4.25 లక్షల రూపాయలు అప్పుగానూ మంజూరు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ కౌన్సిల్ తీర్మానించింది.

దీనితో సిమెంటురోడ్లను పొడిగించుట, కాయకూరగాయల మార్కెట్ నిర్మాణం, మున్సిపల్ బాలికా హైస్కూలుకు భవన నిర్మాణం, మంచినీటి సరఫరా యంత్రాల అభివృద్ధి, ఎలక్ట్రిక్ లైనులను వ్యాప్తిచేయుట. శాస్త్రీయమైన కంపోస్టు తయారుచేయు కార్ఖానాను ఏర్పాటుచేయుట మున్నగు పనులు చేస్తారు.

3225 రూపాయల ఖరీదుతో రెండు పెద్ద గడియారాలను కొని బస్సుస్టాండులో ఒకటి. రామానాయుడుపేట కూడలిలో ఒకటి అమర్చుటకు సివిల్ ఇంజనీరు చేసిన సూచన కౌన్సిలుచే అంగీకరించబడింది.

నవంబరు మాసంలో ఢిల్లీలో జరుగనున్న అఖిలభారత స్థానిక సంస్థల మహాసభకు కౌన్సిలు పక్షాన ప్రతినిధిగా చైర్మన్ డాక్టర్ రాళ్ళపల్లి అచ్యుతరామయ్యగార్ని ఎంపుటకు తీర్మానించారు

మున్సిపల్ సిబ్బంది క్లబ్

నేటి సాయంకాలం బందరు మున్సిపల్‌సిబ్బంది క్లబ్‌లో జరిగిన సభలో పలువురు ప్రముఖుల సమక్షాన మున్సిపల్ కౌన్సిల్సు లోకల్‌బోర్డ్సు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ కె వెంకటాద్రి చౌదరిగారు క్లబ్ భవనంలోని పై అంతస్తు నిర్మాణమునకు శంకుస్థాపన జరిపారు సమావేశానికి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ అచ్యుతరామయ్యగారు అధ్యక్షత వహించారు.

పెడనలో జూనియర్ రెడ్‌క్రాస్ గ్రూప్ ప్రారంభోత్సవం

పెడన బోర్డు హైస్కూలు భవనంలో విన్న సాయంకాలం జూనియర్ రెడ్‌క్రాస్ గ్రూపుకు సబ్ రిజిస్ట్రారు శ్రీ వి హెచ్ నరసింహస్వామిగారు ప్రారంభోత్సవం జరిపారు

అఖిల భారత రెడ్‌క్రాస్ సొసైటీవారి ఆమోదమును పొందినందుకు గ్రూపు సభ్యులను అభినందిస్తూ సొసైటీ ఆదర్శాలను పూర్తిగా అవగాహన చేసుకొని వానిని అనుసరించు ప్రయత్నించవలసిందిగా యువకులను హెచ్చరించారు.

గ్రూపు సభ్యులు కొందరు ఆసనములు వగైరా కొన్ని వ్యాయామ ప్రదర్శనములు జరిపారు. శ్రీ ఉప్పు శరభలింగంగారు పిల్లలకు మిఠాయి పంచిపెట్టారు.

అనంతరం అదే ప్రదేశంలో విశాఖపట్టణం జిల్లాకు బదిలీ అయిన శ్రీ నరసింహస్వామిగారి గౌరవార్థం తేనీటివిందు జరిగింది. ఆసందర్భంలో పంచాయితీ బోర్డు అధ్యక్షులు శ్రీ కొనన లింగరాజుగారు, నరసింహస్వామిగారు పెడన పౌరులకు అన్ని రంగములలోనూ చేసిన సేవను ప్రశంసిస్తూ వారెక్కడ వున్నను పెడన పౌరులు వారిని మరువజాలరని చెప్పారు.

3,000 రూపాయల వస్తువులతో సహా దొంగ స్వాధీనం

(మనవిలేకరి)
గూడూరు, సెప్టెంబర్ 27 —
23 వ తేదీ రాత్రి నాయుడుపేటలో చిత్తూరుజిల్లా తిరుత్తని తాలూకా వాస్తవ్యుడు డి రాఘవరెడ్డి అను నతనిని, గస్తీ తిరుగుతున్న నాయుడుపేట సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి మోహన్‌దాసుగారు అనుమానంమీద అరెస్టు చేశారు సదరు రాఘవరెడ్డిని సబ్ ఇన్‌స్పెక్టర్ పరీక్షించి అతనివద్ద వున్న గుడ్డలమూటను తనిఖీ చెయ్యగా బంగారు, వెండి ఆభరణాలు. పట్టుగుడ్డలు దొరికినవి వాటిని ఆయన స్వాధీనం చేసుకున్నారు.

విచారించగా ఈ వస్తువులు 22 వ తేదీ రాత్రి రాపూరు తాలూకా కృష్ణారెడ్డిపల్లి గ్రామంలో శ్రీ వలూరు రమణయ్యగారి యింటిలో దొంగతనం జరిగినసందర్భంలో అపహరింపబడ్డవని తెలిసింది

రమణయ్యగారింట దొంగిలింపబడ్డ వస్తువుల వెల సుమారు మూడువేల రూపాయల ఖరీదు అని తెలుస్తున్నది.

శ్రీ పురుషోత్తమదాస్ టాండన్‌కు పౌరసన్మానం

విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

విజయవాడ, సెప్టెంబర్ 29 —
శ్రీ టంగుటూరు ప్రకాశంగారి కంచు విగ్రహ ఆవిష్కరణ మహోత్సవం జరపడానికి వచ్చే నెలలో విజయవాడకు రానున్న కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తందాస్ టాండన్‌కు పౌరసన్మానం చెయ్యడానికి విన్న సాయంత్రం సమావేశమైన విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు తీర్మానించారు

ప్రస్తుతం బొంబాయి జోన్‌కిందవున్న హైదరాబాద్ రేడియో కేంద్రాన్ని మద్రాసు జోన్‌కిందికి మార్చవలసిందిగా ఇండియాప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు.

"కామధేను చేనేత వస్త్రములు" నాణ్యమునకు మన్నికకు, గ్యారంటీ రంగుకు పేరుగాంచినవని మీకు మరల జ్ఞాపకము చేయుచున్నాము

బెడ్‌షీట్లు, తుండ్లు, చీరలు, షర్టింగులు, ధోవతులు, కోటింగులు చీటి

మధురవార్త

తియ్యటి పిప్పరమెంట్లు: అతి తియ్యటి పంచదార బిళ్ళలు శ్రేష్ఠమైన చాకలేట్లు, సరసమైన ధరలకు అందజేయువారు.

ఎం. ఏ. పి. ఇండస్ట్రీస్

(షియాలి కన్‌ఫెక్షనరీ యజమానులు)

363/364, తిరువత్తియూరు హైరోడ్డు,
తండియారుపేట, మద్రాసు-21.

తంతి: "మాపింధన్" .... టెలిఫోను 2583.

గవర్నమెంటు రిజిష్టరు నెం. 682 అపూర్వ కానుక

రూ. 20,000 పైగా తప్పక గెలువండి

ప్రతి సరియైన సొల్యూషన్‌కు	రూ 1000	గ్యారంటీ.
ప్రతి మొదటి రెండు వరుసలు సరియైన సొల్యూషన్‌కు	రూ 100	,,
ప్రతి మొదటి వరుస సరిఅయిన సొల్యూషన్‌కు	రూ 30	,,
ప్రతి మొదటి మూడు అంకెలు సరిఅయిన సొల్యూషన్‌కు	రూ 15	,,
ప్రతి మొదటి రెండు అంకెలు సరిఅయిన సొల్యూషన్‌కు	రూ 5	,,

ముగింపు తేది **14-10-50** ఫలితములు **26-10-50**

ప్రవేశరుసుము :— ఒక్క ఎంట్రీకి రు. 1-0-0.
6 ఎంట్రీలకు రు 5-0-0, 15 ఎంట్రీలకు రు 10-0-0, 60 ఎంట్రీలకు రు 35-0-0

58

ఈ గళ్లల్లో 7 మొదలు 22 వరకు అంకెలువేసి. నిలువుగా, అడ్డముగా, ఆయమూలగా ఎటు కూడినా 58 వచ్చేటట్లు ఉండవలెను ప్రతి అంకె ఒకమారే వాడవలెను మా కరెక్టు సొల్యూషన్ "ప్రీమియరు బ్యాంకు ఆఫ్ ఇండియా, లిమిటెడ్ మద్రాసు'లో డిపాజిట్టు చేయబడియున్నది మనియార్డరు రశీదులు. లేక క్రాసుచేయని పోస్టలు ఆర్డరుతో ఎన్ని ఎంట్రీలైననూ తెల్లకాగితముపై వేసి పంపవచ్చును అంకెలు. మీ పేరు. చిరునామా. పెద్ద అక్షరములతో వివరంగా వ్రాయండి ఈ విషయములో ఉత్తరప్రత్యుత్తరాలు చేయకూడదు. మేనేజరు తీర్మానము అంతిమ చట్టబద్ధమైనది. సొల్యూషన్‌కు 0-4-0 పంపవలెను

COMPETITION, NO. 7

VIJAYALAKSHMI (A)
1/1 PERIANNA MAISTRY ST MADRAS 1.

"విజయలక్ష్మి"
కాంపిటేషన్ నెం 4 యొక్క కే సెల్యూషన్

Key solution of Competition No 4

46

19	12	8	7
10	5	17	14
13	18	6	9
4	11	15	16

We hereby certify that the above is the solution in original deposited with us by VIJAYALAKSHMI on a sealed cover which was opened in our presence to day and that a copy of the above solution has been lodged with the Bank.

For The Premier Bank of India Ltd.

ప్రకటన

హైదరాబాద్‌స్టేటు వరంగల్‌లో, తనసొంత ఖాతాపై, మా దినపత్రికలు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంధ్రప్రభ, దినమణి, దినమణికదిర్ అమ్ముటకు 1-10-50 నుండి శ్రీ కాసర్ల సామయ్య సానె శ్రీ ఆర్ డి. లింగంగారిని నియమించడమైనది

మేనేజరు.
ఆంధ్రప్రభ.

తాజా వార్తలు

టోకియో, అక్టోబర్ 1—

సైనిక రీత్యా అవసరమైతేనే ఉత్తర కొరియా లోనికి దక్షిణ కొరియన్ సైన్యాలను పంపవచ్చునని జనరల్ మెకార్థర్ ఆదేశించినట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్ హిందీ ప్రచార సమితి

మహబూబ్‌నగర్ కేంద్రంలో యోగ్యతా పత్ర ప్రదానం

మహబూబు నగరు, సెప్టెంబర్ 30—

వారంక్రితం స్థానిక సినిమా హాలులో శ్రీ యం గోపాల కిషన్ రావుగారు బి ఎ ఎల్ ఎల్, బి సెకండ్ తాలూక్దార్‌గారి అధ్యక్షతన, హిందీ ప్రమాణ పత్ర ప్రదానోత్సవం జరిగింది

ప్రార్థన పిదప దక్షిణ భారతావనిలో హిందీ ప్రచారాన్ని గురించి శ్రీ యన్. వెంకట నరసింహారావుగారు రాష్ట్రభాషగా హిందీ యోగ్యతను గురించి కేంద్ర వ్యవస్థాపకుడు శ్రీ చొడవరపు పురుషోత్తంగారు జాతీయ భాషాభివృద్ధిని గురించి పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె వి గోపాల్ ప్రాంతీయ భాషలు రాష్ట్రభాషను గురించి శ్రీ చిదిరాల శంకరలింగంగారు రాష్ట్రభాష కర్తవ్యమునుగురించి స్థానిక మేజిస్ట్రేటు శ్రీ రంగారెడ్డిగారు, హిందీభాష దాని ఐక్యతను గురించి శ్రీ లక్ష్మీకాంతరావుగారు ఉపన్యసించారు.

హైద్రాబాద్ రాష్ట్ర హిందీ ప్రచారసభవారి ప్రథమ, మధ్యమ ఉత్తమ పరీక్షలలో యీ కేంద్రంనుంచి ఉత్తీర్ణులైనవారికి యోగ్యతా పత్రం లొసగిన పిదప, సభాధ్యక్షులు ప్రసంగిస్తూ, మన రాజ్యాంగపరిషత్తు రాష్ట్రభాషగా నిర్ణయించిన హిందీని, రాష్ట్రలిపిగా నిర్ణయించిన దేవనాగరి లిపిని సత్వరముగా నేర్చుకోవలెనని, 15 సంవత్సరాలలోగా, అన్ని ప్రభుత్వ శాఖలలోను హిందీని వ్యవహారం చేయడానికి వీలుగా మనము సిద్ధము కావలెనని ఉద్బోధించారు.

కేంద్ర వ్యవస్థాపకుని కృతజ్ఞతాభి వందనముతో సమావేశం సమాప్తమైంది.

సంస్థానంలో గోధుమ సాగుబడి

ఈసారి సంస్థానంలో 1,20,296 ఎకరాలలో గోదుమ సాగుచేయబడిందని 27,898 టన్నుల గోధుమ ఉత్పత్తి కాగలదని ప్రభుత్వం ప్రకటించింది.

అస్సాం సహాయనిధి

అస్సాం భూకంప బాధితుల నిధికోసం అక్టోబరు 8, 11, 15, తేదీలలో వాలుగు రేసులు నడపడానికి నిశ్చయించబడింది.

మిల్లులలో బియ్యం ధరల హెచ్చుదల

సప్లయి ఆఫీసరు సమాధానం

భద్రాచలం, సెప్టెంబర్ 28—

ఈనెల 25వతేదీన మద్రాసునుంచి స్ట్యాటిషన్ ఆఫీసరు, కాకినాడనుంచి జిల్లా సప్లయి ఆఫీసరుగార్లు భద్రాచలం వచ్చి శ్రీరామచంద్రమూర్తి దర్శనం చేసుకున్నారు.

మరునాడు ఉదయం భద్రాచలం తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కుడుపేటి శ్రీరామమూర్తిగారు వారినిసందర్శించి తాలూకాలోనిఆహార పరిస్థితిని వివరించారు మిల్లర్లు పర్మిట్లు తీసుకొని మిల్లర్లవద్దకు వడ్లకోసం వెళ్లగా బస్తా 1 కి రెండునుంచి అయిదురూపాయలవరకు బ్లాక్ ధర యిస్తేనేగాని వడ్లు లేదని అంటున్నారనీ, ఈ విషయం తాలూకా అధికారులకు చెప్పుకున్నప్పటికీ ప్రయోజనంలేకుండా వుందనీ శ్రీరామమూర్తిగారు చెప్పగా జిల్లా సప్లయి ఆఫీసరుగారు మిల్లర్లు కూడా బ్లాకులో ధాన్యం కొంటున్నారనీ, ఇలాంటి విషయాలలో వర్తకులుపోవాలనీ, అలా వద్దనుపోయేవారికే పర్మిట్లు యిస్తే బాగుంటుందనీ, మీరంతా పత్రికల్లో అందోళనచేసేవారేగాని పనిచేసేవారుగా కనపడ్డంలేదనీ" స్ట్యాటిషన్ ఆఫీసరు సమక్షనే అన్నట్లు తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు తెలియజేశారు.

ఈ హెచ్చు ధరలవిషయంలో అంబాజీపేట, ముక్తేశ్వరం మిల్లుల లైసెన్సులు రద్దుచేయ వలసిందిగా తాము సిఫార్సుచేసినట్లు లోగడ ఆగస్టు15వ తేదీన స్థానిక తాసిల్దార్ విలేకరులకుతెలిపాడు.

తర్వాత అధికారులు పర్వతాల మున్నగు పుణ్యక్షేత్రాలు సందర్శించి పాయంత్రానికి భద్రాచలం తిరిగివచ్చి కొన్ని రేషన్ డిపోలు తనిఖీ చేశారు ఒక డిపోలో పుచ్చుపడుతున్నా విడుదలచేయకుండా నిల్వవుంచిన వాలుగు గోదుమ బస్తాలు అధికారులుజూచి వాటిని వెంటనే విడుదల చేయించమని తాలూకా అధికారులతో చెప్పారు పిమ్మట 27 వ తేది ఉదయం తిరిగి లాంచిపై అధికారులు రాజమండ్రికి వెళ్లారు.

ఆదాయం పన్ను మదింపులో లోపాల సవరణ: కేంద్ర రెవిన్యూబోర్డు సభ్యుని హామీ

మద్రాసు అక్టోబరు 1—

ఆస్తిమీద వచ్చే ఆదాయంనుంచి మునిసిపల్ పన్నును మినహాయించిన తరువాతనే ఆదాయం పన్ను మదింపు జరగాలని ఈ మధ్యను సుప్రీంకోర్టు చెప్పిన తీర్పును అమలుజరపడానికి తగిన శాసనం చేయాలని ఇండియా ప్రభుత్వం పరిశీలను చేస్తున్నది.

సెంట్రల్ రెవిన్యూబోర్డులో ఆదాయం పన్నుల శాఖ సభ్యుడు శ్రీ కె గోవిందన్ నాయర్ నిన్న మధ్యాహ్నం దక్షిణభారత వాణిజ్యమండలి అందజేసిన మెమోరాండానికి సమాధానంచెబుతూ పై సమాచారాన్ని తెలియజేశారు.

దక్షిణ భారత వాణిజ్య మండలివారు ఆంధ్ర వాణిజ్యమండలివారు హిందూస్థాన్ వాణిజ్య మండలివారు, వేర్వేరుగా ఆదాయం పన్ను మదింపులో కష్టనష్టాలను వివరిస్తూ శ్రీ నాయర్‌కు మెమోరాండాలు అందజేశారు

ఆంధ్ర వాణిజ్య మండలి అధ్యక్షులు శ్రీ గుంటూరు నరసింహారావుగారు తమ మెమోరాండంలో చిన్నతరహా వర్తకులతోవున్న కాతాలు నక్రమమైనవిగా ఆమోదించాలని ఆదాయంపన్ను ఆఫీసర్లను అనేక తరగతులుగా విభజించి అప్పీళ్ళ విచారణలో ఆలస్యానికి స్వస్తి జరిగేటట్లు చూడాలని కోరారు చిల్లర వర్తకుల విషయంలో సాం. అకౌంట్లు చూడాలనే ఒత్తిడి జరగకుండా చూడాలన్నారు సెంట్రల్ రెవిన్యూబోర్డు సూచనలు ప్రజలకు అందుబాటులో వుంచాలని, శాసన నిబంధనలు తెలియనివారిపై హెచ్చుగా పెనాలిటీ విధించ రాదని ఇలా ఆదాయం తియాలనే ధోరణి లేకుండా నామ మాత్రంగా (వంద రూపాయలు, వుండేటట్లు చూడాలనికూడా విజ్ఞప్తిచేశారు

దీనికి శ్రీ గోవిందన్‌నాయర్ సమాధానం చెబుతూ ఆదాయం పన్ను మందిపు చేసే ఆఫీసర్లకు, ఆదాయం పన్ను చెల్లించేవారికి మధ్య సన్నిహిత సహకారం వుండా లన్నారు ఇతర దేశాలతో పోల్చిన పుడు ఇండియాలో ఆదాయం పన్ను చాలా తక్కువగా విధించబడుతున్నదన్నారు ఆదాయం పన్ను శాఖకు చెందిన కంప్లయింట్స్ సెక్షన్‌ను రెక్లమేషన్ సెక్షన్‌గా అభివృద్ధి చేయడానికి తాను కృషి చేస్తున్నామన్నారు అప్పీళ్ల తగ్గడానికిగాను వారి గ్రామికులకు, ఆఫీసర్లకు మధ్య సామరస్యం సంప్రతింపులు అవసరం అన్నారు పెద్దమనుష్యులనే వారు పన్ను చెల్లించకుండా వుండటానికి ప్రయత్నిస్తున్నప్పుడు ఆఫీసర్లనుగురించి ఆరోపణలు చేయడంలో సబబు లేదన్నారు.

దేశంలో పారిశ్రామికులు దాదాపు ఏడులక్షం మంది కలరని వీరే హెచ్చుపన్ను చెల్లిస్తున్నారని అంటూ, దేశ ఆర్థిక వ్యవస్థకు ఇదే ప్రధాన ప్రాతిపదికగా వుందన్నారు, దేశవిభజనవల్ల నిపుణుల కొరత ఏర్పడిందని, అందువలనే పరిపాలనా వ్యవహారాలలో లోపాలు వుంటున్నవని, అంతమాత్రంతో మనం నిరుత్సాహపడరాదన్నారు

అప్పీళ్లను త్వరితగతిని పరిష్కరించాలని, తీర్పు పూర్తిగాచెప్పేలోగా ఆఫీసర్లను ట్రాన్స్‌ఫర్ చేయరాదని ఉత్తరువులు పంపించబడినవని కూడా వివరించారు

దక్షిణ భారత వాణిజ్యమండలిలోనూ హిందూస్థాన్ వాణిజ్య మండలిలోనూ శ్రీ గోవిందన్ నాయర్ ఉపన్యసిస్తూ చెప్పిన విషయాలివి.-

డబుల్ టాక్సేషను గురించి బర్మాతో ఇండియా సంప్రతింపులు జరుగుతున్నవి రెండు ప్రభుత్వాల మధ్య త్వరలో కొన్ని ఏర్పాట్లు జరుగవచ్చు

దూరప్రాచ్యం, సమీప ప్రాచ్యం, ఆఫ్రికాలలో ఇండియనుల పెట్టుబడులపై వచ్చేలాభాలు ఆదాయం పన్ను విధించబడకుండా ఇండియాకు పంపించడానికి తగిన ఏర్పాట్లకు వివిధ ప్రభుత్వాలతో సంప్రతింపులు జరుపుతున్నాం

పన్ను చెల్లించేవారికి కష్టాలు చిక్కులు లేకుండా చేయడానికి పూర్తిగా ఏర్పాట్లు జరుగుతున్నవి

వెనకటి ముదరాలు చెల్లించబడకుండా, కొత్త పన్ను వసూలుచేయరాదని ఉత్తరువులు జారీచేయబడినవి

ఆదాయాన్ని సక్రమంగా చూపించలేదని అనుమానం కలిగినప్పుడు "వెరిఫికేషన్ సర్టిఫికేట్లు నిరాకరించబడినవి అప్పీలుకు అవకాశం వున్నందున ఆఫీసర్లమీద ఫిర్యాదు చేయవలసిన అవసరంలేదు

దేశవిభజన జరిగి, సంస్థానాల విలీనంవల్ల ఆదాయంపన్ను శాఖ నిర్వహించవలసిన బాధ్యతలు హెచ్చినవి అసలే నిపుణుల లోపంవున్నా సాధ్యమైనంతవరకు త్వరగా వ్యవహారాలు పూర్తి చేయడానికి ప్రయత్నిస్తున్నాం

అడ్వాన్సుగా సొమ్ము వసూలుచేయడం మంచి పద్ధతి అనకతప్పదు నెలసరిగా సొమ్ము వసూలు చేసే ఉద్యోగస్థులతో సమానంగా వర్తకులను కూడా చేర్చడానికి యుద్ధకాలంలో ప్రతిపాదించిన ఈ పద్ధతి అమలు జరగక తప్పదు

విషయ నిర్ధారణనుగురించి అసిసెంటు కమిషనర్ వద్దకల అప్పీలు పరిష్కారం అగుపరకు పన్ను వసూలు నిలుపుచేయాలని ఉత్తరువులు జరిగినవి శాసన సంబంధమైన విషయాలపై అప్పీలులోకూడా తీవ్రమైన చర్యలు తీసుకొనబడ లేదు

తాము పరిశీలిస్తున్న కేసుల పరిశీలన ముగింపు అయిన తరువాతనే ఆఫీసర్ల ట్రాన్స్‌ఫర్ జరగాలనే సూచనలు కూడా జారీచేశాం.

ఆహారధాన్యాల విక్రయ శిక్షణ

60 మందికి తర్ఫీదు పూర్తి

మద్రాసు, సెప్టెంబర్ 30—

ఆహార పదార్థాలను తనిఖీ చేయడంలోను, జాగ్రత్తగా విక్రయించేయడంలోను శిక్షెషర్ కోర్సు ద్వారా పొందుతున్న తర్ఫీదు నేడు పూర్తిఅయింది ఈ విధంగా 60మంది ప్రభుత్వోద్యోగులు ఈ శిక్షణ పొందారు

ధాన్యం విక్రయ విధానం నిపుణుడు, స్టోరేజి డైరెక్టర్ శ్రీ త్యాగరాజన్ వీరికి పదిరోజులు తర్ఫీదు నిచ్చాడు

ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ ఇన్‌స్పెక్టర్లు మద్రాసు, మైసూరు, తిరువాన్కూరు, కొచ్చిన్ ప్రభుత్వం ఆహారశాఖోద్యోగులు ఈ తరగతులకు హాజరైనారు

శిక్షణ తరగతులు పూర్తిఅయిన సందర్భంగా నిన్న జరిగిన సభలో రెవిన్యూమంత్రి శ్రీ హాలాహర్వి సీతారామరెడ్డిగారు ఉపన్యసిస్తూ ప్రజల విమర్శలు సహేతుకమైనవని శ్రేయోదాయకమైనవని గ్రహించి, వాటిని అవగాహన చేసుకొని వీరు చూపిన లోపాలను సవరించడానికి ప్రయత్నించాలని. ధాన్యాదులను విక్రయించేయడంలో కొన్ని లోపాలు వున్నమాట వాస్తవమేనని సలహానిచ్చారు

వాడకం దారులకు మేలురకం ఆహారపదార్థాలను సరఫరా చేయడం తమ విధ్యుక్త ధర్మమని ప్రభుత్వోద్యోగులు గుర్తించుకోవాలని. ధాన్యం విక్రయించేయడంలోగల లోపాలను సరిదిద్దాలని సలహానిచ్చారు

ప్రాంతీయ ఆహార శాఖ కమీషనర్ మిస్టర్ మహబూబ్ మొయిన్ వందన సమర్పణతో సభ ముగిసింది.

చెన్నపురి కమీషనర్ శ్రీ సి. నరసింహగారు

బ్రిటన్‌లో మిత్రుల స్వాగత సన్మానాలు

లండన్, సెప్టెంబర్ 30—

బ్రిటిష్ కౌన్సిల్ అతిథిగా బ్రిటన్‌లో ఆరు వారాలపాటు పర్యటన చెయ్యడానికి ఇప్పుడే బ్రిటన్‌కు వచ్చిన మద్రాసు కార్పొరేషన్ కమీషనర్ శ్రీ సి నరసింహంగారికి ఆయన భారతీయ మిత్రులు, బ్రిటిష్ కౌన్సిల్ ప్రతినిధులు స్వాగతమిచ్చారు.

శ్రీ నరసింహంగారి పర్యటన గ్లాస్గో నగరాన్ని సందర్శించడంతో ప్రారంభమవుతుంది ఈపట్టణం జనాభా దాదాపు మద్రాసు నగరం జనాభా అంత వుంటుంది, ఈయన గ్లాసోలో రెండు వారాలపాటు వుంటారు, అప్పుడు యావత్తు నగర పరిపాలన వ్యవస్థలను పందర్శించగలరు

ఆ తరువాత ఆయన ఎడింబరో న్యూకేసిల్, లివర్‌పూల్ బర్మింగ్‌హాం నగరాలనుకూడా సందర్శించగలరు ఆయన రెండు వారాలపాటు లండన్‌లో ఉండి బరోకౌన్సిల్ కృషిని, లండన్ జిల్లా కౌన్సిల్ కృషిని పరిశీలించగలరు.

ఇద్దరు ప్రముఖ భారతీయ విద్యావేత్తలు ప్రస్తుతం ఇంగ్లండులో బోధనాభ్యసన పద్ధతులను పరిశీలిస్తున్నారు. బ్రిటిష్ రాష్ట్రాలలో వారి పర్యటనకూడా ప్రారంభమైంది వీరిలో ఒకడు ఢిల్లీలో సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనంతనాథబాసు రెండవవారు మద్రాసు విద్యాశాఖ డైరెక్టర్ డాక్టర్ సదాశివరెడ్డిగారు సెకండరీ విద్యకు సంబంధించినంతవరకు బ్రిటిష్ విద్యావిధానాలను వీరు పరిశీలిస్తున్నారు

లండన్‌లో పదిరోజులుండి వీరు ఎడింబరో బర్మింగ్‌హాం ఎక్సెటర్, ఆక్స్‌ఫోర్డ్ నగరాలను వీరు సందర్శిస్తారు డాక్టర్ బాసు అక్టోబర్ రెండవవారంవరకు ఇక్కడ ఉంటారు డాక్టర్ రెడ్డి నవంబర్ మొదటివారం వరకు ఉంటారు

దక్షిణ భారత పురాతత్త్వ పరిశోధక సంఘం

మద్రాసు, అక్టోబరు 1—

దక్షిణ భారత పురాతత్త్వశాస్త్ర పరిశోధక సంఘం వార్షిక సంఘం నిన్న సాయంకాలం ఫోర్టు మ్యూజియంలో ఆచార్య టి ఎస్. చిరంజీవి అధ్యక్షతను జరిగింది

సంఘ కార్యదర్శి డాక్టర్ ఎ అయ్యప్పన్, (మద్రాసు మ్యూజియం సూపరింటెండెంట్) వార్షిక నివేదిక చదివి వినిపించారు

ఈ సంవత్సరం ఈ సంఘాధ్యక్షుడుగా డాక్టర్ ఎ లక్ష్మణస్వామి మొదలియార్ ఉపాధ్యక్షుడుగా జస్టిస్ ఎ ఎస్ పి అయ్యర్ ఎన్నుకొబడ్డారు ఆచార్య వి. ఆర్ రామచంద్ర దీక్షితర్ శ్రీ వి డి, కృష్ణస్వామి, డాక్టర్ అబ్దుల్‌హక్ శ్రీ ఇ వి సుందరరెడ్డి శ్రీ ఎస్ తిరువిక్రమనారాయణన్, శ్రీ టి జి, ఆరావముదు మరి ఆరుగురు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు

సంస్కృత కథలపోటీ

మైలాపూర్ సంస్కృత పరిషత్ జరుపుతున్న సంస్కృత కథపోటీలో ఈనాడి శ్రీ కంకానారాయణశాస్త్రిగారు (ఉపన్యాసకులు, మహారాజా సంస్కృత కళాశాల, జయపూర్, రాజస్థాన్,) 'విమాతా (సవతితల్లి) అనే కథకు బహుమతి లభించింది బహుమానంగా ఇచ్చే 100 రూపాయలు ఈ నెల 19 వ తేదీన జరిగే కాళిదాసదినోత్సవం నాడు రచయితకు ఇవ్వబడుతాయి

కలకత్తా, సెప్టెంబర్ 29—

పశ్చిమ బెంగాల్ గవర్నరు డాక్టర్ కె యస్ .....

ఇండోర్‌కు సర్దార్ పటేల్ రాక

నగరంలో అమితంగా పోలీసు బందొబస్తు

ఉపప్రధాని రెసిడెన్సీకి వెళ్ళేదోవకూడా రహస్యంగా వుంచబడిందట

ఇండోర్, అక్టోబర్ 1—

ఇండియా ఉప ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ నేడు ఢిల్లినుంచి విమానంలో ఇక్కడికి వచ్చారు

సర్దార్ పటేల్ విమానంనుంచి దిగగానే మధ్యభారత్ రాజ ప్రముఖ్ ముఖ్యమంత్రి శ్రీ గోపీకృష్ణ విజయ వర్గీయ, రీజనల్ కమీషనర్ శ్రీ పి ఎస్ రావ్ స్వాగతమిచ్చారు

సర్దార్ పటేల్ వెళ్ళిన వీధులలో ఇరుప్రక్కల ప్రజలు తండోపతండాలుగా గుమిగూడి హర్షనినాదాలు చేశారు వీధులు అలంకరించబడ్డాయి 'సర్దార్ పటేల్ చిరంజీవి అగుగాక!' 'బ్లాక్ మార్కెట్ వ్యాపారం అంతమొందించండి " అనే నినాదాలు గోడలపై వ్రాయబడ్డాయి

సర్దార్ పటేల్ రేపు కస్తూర్బా గ్రామానికి శంకుస్థాపన చేస్తాడు, కస్తూర్బా గ్రామ నిర్మాణానికి దాదాపు 20 లక్షల రూపాయలు ఖర్చు కాగలవని అంచనా వేయబడింది ఇది అన్ని విధాలా స్వయంపోషకంగా వుండగలదట గ్రామోద్ధరణ కార్యక్రమంలో ఆసక్తిగల స్త్రీలకు ఈ కేంద్రంలో సాంఘిక శాస్త్రశిక్షణ ఇవ్వబడుతుంది

సర్దార్ పటేల్ రేపు గాంధీజయంతి ఉత్సవాలలో పాల్గొంటారు బహిరంగసభలో ప్రసంగిస్తారు.

సర్దార్ పటేల్ వచ్చే వీధులలో జనాన్ని అదుపులో పెట్టడానికి పోలీసు బందోబస్తు చేయబడింది జిల్లాలనుంచి కూడా అదనంగా పోలీసులు రప్పించబడ్డారు.

సర్దార్ పటేల్ వెంట ఆయన కుమార్తె మణిబెన్ పటేల్, ఆయన కార్యదర్శి వున్నారు

పటేల్‌కు మధ్యభారత్ పోలీసుదళాలు వందనం చేశాయి పిదప ఆయనకు విమానాశ్రయానికి వచ్చిన ప్రముఖులు పరిచయం చేయబడ్డారు

పిదప పటేల్ కారులో రెసిడెన్సీ భవనానికి బయలుదేరాడు

పోలీసు కాపలా

ముందు జాగ్రతల నిమిత్తం ఉదయంనుంచే నగరమంతటా ముఖ్యంగా విమానాశ్రయంలో పోలీసు బందోబస్తు చేయబడింది నగరంలో ముఖ్యప్రదేశాలలో ఢిల్లినుంచి ప్రత్యేకంగా వచ్చిన ప్రముఖ పోలీసు ఉద్యోగులు కనిపించారు విమానాశ్రయంలోను, నగరంలోను పెక్కుమంది సి ఐ డి ఉద్యోగులు నియమించబడ్డారు

సర్దార్ పటేల్ ఏ దోవగుండా కారులో రెసిడెన్సీకి వెళ్లేదీ రహస్యంగా వుంచబడింది.

సర్దార్ పటేల్ గాంధీస్మారకనిధి ధర్మకర్తృత్వ సంఘకార్యవర్గానికి అధ్యక్షత వహిస్తాడు సాయంకాలం మంత్రులతో ముచ్చటిస్తాడు

(యు పి ఐ)

సర్దార్ పటేల్

5 వ తేదీన హైదరాబాద్ ఆగమనం

సికిందరాబాద్, సెప్టెంబరు 30—

సర్దార్ పటేల్ ఇక్కడికి వచ్చినప్పుడు హైదరాబాద్, సికిందరాబాద్, మునిసిపాలిటీలు ఆయనకు సన్మానపత్రం సమర్పించడానికి నిర్ణయించాయి

సర్దార్ పటేల్ 3 వ తేదీ ఉదయం ఔరంగాబాద్‌కు వచ్చి అనాడే ఎల్లోరాలను చూస్తాడు స్థానిక అధికారులతోను, అనధికారులతోను, కూడా అనాడే సంభాషిస్తాడు.

4 వ తేదీన అజంతాకు వెళ్ళి ఆయనకు రాత్రి ఫరీద్‌పూర్ అతిథిభవనంలో గడిపి, 5 వ తేదీన ఔరంగాబాద్‌కు తిరిగివచ్చి అనాడే సికిందరాబాద్‌లో బయలుదేరుతాడు. పిదప రెండు రోజులు హైదరాబాద్‌లో గడుపుతాడు 8 వ తేదీ పునఃహైదరాబాద్‌కు వెళ్తతాడు

నిజాం ముఖ్యమంత్రి శ్రీ వెల్లోడి ఆయన సతీమణి సర్దార్ పటేల్‌కు స్వాగత మివ్వడం కోసం 2 వ తేదీన ఔరంగాబాద్‌కు వెళ్లుతారు.

లంకనుంచి భారతీయులకు స్వస్తి

పండిట్ నెహ్రూకు చేసినవాగ్దానంపై ప్రధాని సేనానాయకే వివరణ

కొలంబో, సెప్టెంబర్ 30—

లంకలో ఉద్యోగాలు లంక పౌరులకే ఇవ్వడం ప్రభుత్వ విధానమైనప్పటికీ ఇతర దేశాల ప్రజలకు ఇప్పటికీ అంగీకరిస్తుంచి. స్వాగతమిస్తుందని లంక ప్రధాని డి, ఎస్ సేనానాయకే అన్నట్లు ఒక విశ్వసనీయ వర్గంద్వారా తెలుస్తున్నది.

లంక ప్రభుత్వం ఉద్యోగాల విష్వడం విషయములో అనుసరించదలచుకున్న విధానాన్ని స్పష్టీకరించవలసినదిగా ఇండియా ప్రభుత్వం కోరినమీదటనే ప్రధాన సేనానాయకే పైవిధంగా అన్నాడట

లంక పౌరసత్వం అభిలషించని భారతీయులు వారి వృత్తి వ్యాపారాలను యథాప్రకారంగా కొనసాగించుకోవచ్చునని సేనానాయకే, ఇండియా ప్రధాని పండిట నెహ్రూకు ఆ మధ్య ఉభయ దేశాలమధ్య రాయబారాలు కొనసాగిన సందర్భములో ఇచ్చిన సంగతిని ఇండియా ప్రభుత్వం జ్ఞాపకానికి తెచ్చిందని వీరు అన్నారు.

ఈ హామి లంకలో స్థిరపడిపోయిన వారి విషయంలోనే వర్తిస్తుందని కూడా వీరు సూచించారు

లంక పౌరుల యోగక్షేమాల దృష్ట్యా వలస రాకడను ఉద్యోగాలను కంట్రోల్ చెయ్యడం అవసరమైందని. అయినప్పటికీ మాతో కలిసిమెలిసి వున్న విదేశప్రజలను ఆదేవిధంగా వుండనివ్వడమేగాక కొత్తగా వచ్చేవారికికూడా స్వాగతమిస్తామని ప్రధాని సేనానాయకే అన్నట్లు ఈ వర్గాలవారు తెలుపుతున్నారు.

బౌద్ధమత ప్రచారానికి డాక్టర్ అంబేడ్కర్ నిర్ణయం

బొంబాయి, సెప్టెంబర్ 30—

ఇండియా న్యాయశాఖామంత్రి డాక్టర్ భీమారావు రాంజీ అంబేడ్కర్ గత రాత్రి బొంబాయి నగరంలోని వర్లిలో గల బౌద్ధ దేవాలయంలో జరిగిన ఒక సమావేశంలో మాట్లాడుతూ, ఇండియా ప్రజలంతా బౌద్ధమతాన్ని స్వీకరించాలని కోరారు తన శేష జీవితాన్ని బౌద్ధమత ప్రచారంలో గడపడానికి నిశ్చయించుకొన్నట్లు కూడా ఆయన వెల్లడించాడు

నేడు హిందూమతం" అని పిలువబడేది వెయ్యి సంవత్సరాల క్రితం బౌద్ధమతమేనని, ఆ తరువాత జరిగిన ముస్లింల దండయాత్రలవంటి అనేక దుర్ఘటనల మూలకంగా దానిలో ఎంతో అనర్థకమైన కుళ్ళుచేరి, పవిత్రత నశించి నేటి హిందూమతంగా పేరుకొన్నదని ఆయన నక్కాణించాడు

రాజకీయ స్వాతంత్ర్యంతో ప్రజల ఇబ్బందులన్నీ తీరిపోతాయనే వాదాన్ని ఖండిస్తూ, డాక్టర్ అంబేడ్కర్ ఇలా అన్నాడు:

'ప్రజలలో చిత్తశుద్ధి లేనంతకాలం దైనందిన జీవిత కార్యక్రమంలో దుర్మార్గాలు, నైతిక ధర్మదిక్కారాలు తప్పవు ఒక మనిషి రెండో మనిషి ఎట్లా ఎలా ప్రవర్తించాలో తెలియనంతకాలం మనిషికీ మనిషికీ మధ్య అడ్డుగోడలు కట్టబడి వున్నంతకాలం ఇండియా సౌభాగ్యవంతం కాజాలదు

'ఈ అవకతవకలను, అరిషాలను అధిగమించాలంటే ఇండియా బౌద్ధమతాన్ని అవలంబించవలసివుంటుంది నైతిక ధర్మాలకు ఆధిక్యతనిచ్చేమతం, మామూలు మనిషి అభ్యుదయం కోసం కృషి చెయ్యడాన్ని విధించే మతం ఒక్క బౌద్ధమతమే

తన శేష జీవితాన్ని ఇండియాలో బౌద్ధమత పునరుద్ధరణకోసం ప్రచారంకోసం వినియోగించడానికి నిశ్చయించుకొన్నానని డాక్టర్ అంబేడ్కర్ ప్రకటించాడు.

సమావేశంలో గల హరిజనుల నుద్దేశించి డాక్టర్ అంబేడ్కర్ ఇలా అన్నాడు.

'రాజకీయ రంగంలో నేను చెయ్యగలిగిందేదో నేను చేశాను అంటరానివారి అభివృద్ధికోసం హృదయ పూర్వకంగా నేను పోరాడాను మీశక్తి ఎట్టిదో, మీ బలం ఎంతటిదో మీకు తెలియజెప్పాను మీ ఎనేమిటో మీరు గుర్తించుకునేలాగ చేశాను ఇప్పుడు మీ కార్యక్రమాన్ని మీరే నిర్ణయించుకుని, దానిని మీరే కొనసాగించుకోగల సమర్థత మీకు కలిగిందని విశ్వసిస్తున్నాను మీ కాళ్ళమీద మిమ్మల్ని నిలబెట్టాను అంతవరకే నా పని ఇక ముందుకుపోవలసిన పని మీదే నా పని ముగిసింది ఇక నేను ఇండియాలో బౌద్ధమత వ్యాప్తి కోసం పని చేస్తాను నిజానికి నా జీవితపు తుది ఆశ్రమంలో నేను చెయ్యవలసినవనే ఇది ఈ నా కృషిలో మీరంతా నాకు తోడ్పడతారని ఆశిస్తున్నాను

జూదగృహాలకు, సారా పాకలకు పోకుండా బౌద్ధాలయాలకు వెళ్లి జీవితాలను పునీతం చేసుకోవలసిందిగాను బౌద్ధ ధర్మానుసారంగా తమ జీవితాలను దిద్దుకోవలసిందిగాను డాక్టర్ అంబేడ్కర్ హరిజనులకు విజ్ఞాపన చేశాడు

బొంబాయి బట్టల మిల్లు సమ్మె

శనివారం 25 వేలమంది పనిలోకి వచ్చారని ప్రభుత్వ ప్రకటన

(మన ప్రత్యేక విలేకరి)

బొంబాయి, సెప్టెంబర్ 30—

బట్టలమిల్లు కార్మికుల సమ్మె పరిస్థితి ముందున్న కన్న నయమని బొంబాయి ప్రచురణశాఖ డైరెక్టర్ నేడు ప్రకటించాడు

21 మిలుల నేడు పనిచేశాయని, 25,235 మంది కార్మికులు పనికివచ్చారని, నిన్నటికంటె 2,000 మంది హెచ్చుగా హాజరయ్యారని ఆ ప్రకటనలో పేర్కొనబడింది

సమ్మెను కొనసాగించడానికి ప్రయత్నిస్తున్న వారిని పోలీసులు వెన్నాడుతున్నారు నేడు పాయంకాలానికి దాదాపు 24 మంది అరెస్టుచేయబడ్డారు

కాలాచౌక్ ప్రాంతంలో పొరపాటున ఒక లోహపు పనివాడు పొడువబడ్డాడు ఈయన ఆస్పత్రికి తీసుకొనిపోబడ్డాడు,

బట్టల మిల్లు కార్మికుల సమ్మె సంఘం క్రింది విధంగా ఒక ప్రకటన చేసింది -

"మిల్లు మజ్దూర్ సభ నోషలిస్టు పార్టీ బట్టల మిల్లు సమ్మెను ఆపివేసినట్లు తెలిపే కరపత్రాలు మహారాష్ట్రంలో పెక్కు జిల్లాలలో విమానాలనుంచి పడవేయబడ్డాయని మాకు వార్తలు వచ్చాయి ఈ వార్తలే నిజమైతే, సమ్మె వీగిపోవడానికి తమ ఇతర ప్రయత్నాలు వ్యర్థంకాగా, ఇలాటి దుష్ప్రచారానికి పూనుకొనడం శోచనీయం.

' ఈ దుష్ప్రచారానికి మోసపోవద్దని బట్టల మిల్లు కార్మికులను హెచ్చరిస్తున్నాము ''

నేటి పరిస్థితి

బొంబాయి, అక్టోబరు 1—

నేడు మరొక బట్టల మిల్లు పని ప్రారంభించిందనీ దీనితో మొత్తం 16 మిల్లులు పనిచేస్తున్నాయనీ, 2 350 మంది కార్మికులు హాజరయ్యారని బొంబాయి ప్రభుత్వం ప్రకటించింది

వోర్లిప్రాంతంలో రాళ్ళ దెబ్బలు తగిలిన ఒక కార్మికుడు ఆస్పత్రిలో చేర్చబడ్డాడు.

యస్. యస్. యల్. సి పరీక్ష

రాజమండ్రిలో కేంద్రం మార్పు

మద్రాసు సెప్టెంబర్ 30—

1950 అక్టోబర్ నెలలో జరుగనున్న యస్ యస్ యల్ సి పరీక్ష పబ్లిక్ పరీక్షలు రాజమండ్రిలో లోగడ ప్రకటించబడినట్లు ట్రెయినింగ్ కాలేజిలోకాక మునిసిపల్ హైస్కూలులో జరుగగలవని సెకండరీ ఎడ్యుకేషన్‌బోర్డు కార్యదర్శి ప్రకటించాడు.

జనరల్ మార్షల్

సైగాన్ సెప్టెంబర్ 29—

మార ప్రాచ్యంలో ఫ్రెంచిసేనల జనరల్ మార్షల్ ... నేడు ... ఇక్కడికి చేరుకున్నాడు ... తన ... పరిశీలించడానికి వచ్చానని తెలుస్తున్నది.

అమెరికాలోని అదనపు ఆహార ధాన్యాలు

ఇండియాకు సప్లయి చేయడానికి శాసనం

కొలంబో, అక్టోబర్ 1—

అమెరికాలో అదనంగా నిల్వలోకల ఆహార ధాన్యాలను, ఆహార పదార్థాల అవసరంగల ఇండియా, పాకిస్తాన్ లంకలవంటి దేశాలకు చౌకధరకు సప్లయి చేయడానికి యోచన జరుగుతున్నది. అమెరికన్ కాంగ్రెస్ శనక దానికి సంబంధించిన శాసనాన్ని ఆమోదిస్తే, విటి రవాణా వ్యయంకూడా అమెరికా చెల్లిస్తుందట కొన్ని ధాన్యాలను ఉచితంగా యిస్తుందట కూడా.

అమెరికాలో అదనంగా నిల్వలో వున్న ధాన్యాలను, వాటి అవసరం వున్న దేశం, తక్కువ ధరలకు కూడా కొనలేక పోతున్నదని, రవాణాఖర్చులు ఎక్కువగా వుండటమే దీనికి కారణమనే ఉద్దేశ్యంతో ఈ శాసన ప్రతిపాదన జరిగింది, ఇతరులు అన్నం లెకుండా వుండగా తమ అదనపు నిల్వలు వృధా చేస్తున్నారనే భావం ప్రపంచానికి కలగకుండా చేయడమే దీని ప్రధాన లక్ష్యం కూడా.

COMPARE THE PRICES

ఇతర కంపెనీల ధరలు నాణెము ద్వారాను మా కంపెనితో పోల్చి చూచిన మా వాచీలు వెల సరసమైనదనియు బహు నాణ్యమైనదియు, దీర్ఘకాలం పనిచేసేదియునై యున్నదని రూఢిగా తెలియ పరచుచున్నాము ఈ క్రింది చేతి వాచీలు 4 నుంచి 7 సం॥ వరకు నిరాటంకముగా సేవ చేయును బహు ముచ్చటైన స్విస్ లెదరు లేక ప్లాస్టిక్ స్ట్రాప్‌తో బాగనైన వెల్వెటు పెట్టెతో అందచేయుదుము పోస్టేజి ప్యాకింగు, సేల్సు టాక్సు ఉచితము.



ఉచితము

ఒక ఫౌంటెన్ పెన్ ప్రతి వాచితో ఉచితముగా యియ్యబడును.
రెండువాచీలు కొన్నను, ఒకకలం, పెన్సిలు సెట్టు, డైరీ రుండు పెట్టు బ్యాట్టరి టార్చి, యియ్యబడును.
మూడు వాచీలు కొన్నవారికి ముచ్చటైన టేబిల్ గడియారము యియ్యబడును

నాగరికపు ప్లాస్టిక్ కాలెండరు ప్రతివాచీకి ఉచితము



చిన్నగుండ్రని రెండవసైజు $8\frac{3}{4}$

క్యాటలాగు నెం		జ్యూ.	ఖరీదు
419	క్రోమ్ స్టీల్‌బ్యాక్	5	30
420	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	33
421	పూర్తి రోల్డుగోల్డు కేసు	5	35
422	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	34
423	రోల్డుగోల్డు కేసు	7	37
424	పూర్తి రోల్డుగోల్డు కేసు	7	40
485	క్రోమ్ స్టీల్‌బ్యాక్	15	59
486	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	64
488	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	17	95
489	20 మైక్రోన్స్‌తోటి గోల్డుకేసు	17	110



రెక్టాంగ్యులర్ షేపు సైజు $7\frac{3}{4}$

435	క్రోమ్ స్టీల్‌బ్యాక్	5	33
436	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	36
437	పూర్తి రోల్డుగోల్డు కేసు	5	40
438	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	38
439	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	42
440	పూర్తి రోల్డుగోల్డు కేసు	7	45
497	క్రోమ్ స్టీల్‌బ్యాక్	15	50
498	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	55
489	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	42
	దళమైన గ్లాసుతో	15	62
499	ఎ 20 మైక్రోన్స్ గోల్డుకేసు	15	65
499	బి రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	17	75
593	18 క్యారెట్ గోల్డు ప్లేటెడ్ సెంటర్ సెకండ్ కేసు	15	80



రౌండు సెంటరు సెకండు సైజు $10\frac{1}{2}$

401	క్రోమ్ స్టీల్‌బ్యాక్	5	22
402	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	25
403	పూర్తి రోల్డుగోల్డు కేసు	5	28
404	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	35
405	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	38
406	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	8	43
474	క్రోమ్ స్టీల్‌బ్యాక్	15	43
475	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	48
477	క్రోమ్ స్టీల్‌బ్యాక్	17	65
478	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	17	70
479	20 మైక్రోన్స్ గోల్డుకేసు	17	80



మాడరన్ లేడీస్ రాక్ షేప్ సైజు $5\frac{1}{4}$

562	క్రోమ్ స్టీల్‌బ్యాక్	5	40
563	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	43
564	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	48
565	క్రోమ్ స్టీల్‌బ్యాక్	15	60
566	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	63
567	20 మైక్రోన్స్ గోల్డుకేసు	15	68
568	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	17	70
569	20 మైక్రోన్స్ గోల్డుకేసు	17	80
570	18 క్యారెట్ పాలిష్ గోల్డుకేసు	17	140



టోన్నో షేప్ సైజు $6\frac{3}{4}$

447	క్రోమ్ స్టీల్‌బ్యాక్	5	37
448	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	40
449	పూర్తి రోల్డుగోల్డు కేసు	5	43
450	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	41
451	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	44
452	పూర్తి రోల్డుగోల్డు కేసు	7	48
452	బి రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ కేసు ఫాన్సీ ఆప్టికల్ గ్లాస్	7	50
506	క్రోమ్ స్టీల్‌బ్యాక్	15	52
507	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	57
508	పూర్తి రోల్డుగోల్డు కేసు	15	60
509	20 మైక్రోన్స్ గోల్డుకేసు	15	67



రౌండు చిన్న రెండవసైజు $10\frac{1}{2}$

407	క్రోమ్ స్టీల్‌బ్యాక్	5	20
408	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	23
409	పూర్తి రోల్డుగోల్డు కేసు	5	26
410	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	30
411	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	33
418	పూర్తి రోల్డుగోల్డు కేసు	7	36
468	క్రోమ్ స్టీల్‌బ్యాక్	15	38
469	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	43
470	20 మైక్రోన్స్ గోల్డుకేసు	15	53
471	క్రోమ్ స్టీల్‌బ్యాక్	17	58
472	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	17	63
473	20 మైక్రోన్స్ గోల్డుకేసు	17	73



వాటర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్, డస్టు ప్రూఫ్ అంటిమాగ్నటిక్ సైజు $8\frac{3}{4}$ సెంటర్ సెకండు

530	క్రోమ్ స్టీల్‌బ్యాక్ కేసు ఫ్లాట్ షేప్ రేడియం డయల్	15	85
531	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ కేసు ఫ్లాట్ షేప్ రేడియం డయల్	15	90
532	20 మైక్రోన్స్ గోల్డుకేసు ఫ్లాట్ షేప్ రేడియం డయల్	15	95
533	క్రోమ్ స్టీల్‌బ్యాక్ కేసు ఫ్లాట్ షేప్ రేడియం డయల్	17	105
534	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్ కేసు ఫ్లాట్ షేప్ రేడియం డయల్	17	110

అలారం టైమ్‌పీస్ నెం 584 సైజు 4

580	బేబీ టైమ్‌పీసు బ్యూటిఫుల్	18
581	మాడరన్ అలారం టైమ్‌పీసు	20
582	స్విస్ మేక్ అలారం టైమ్‌పీసు	22
583	ఇంగ్లీష్ మేకర్ అలారం టైమ్‌పీసు	20
584	ట్రాన్స్‌మేక్ అలారం టైమ్‌పీసు పైన రేడియం డయల్.	25

ASIA WATCH HOUSE

DIRECT IMPORTERS OF WATCHES
A27, SADASHIVE LANE P B 3607 GIRGAUM BOMBAY-4

ADAPEX

సింధియా

మద్రాసు రంగూన్‌లమధ్య రెగ్యులర్ సర్వీస్

S.S. "ENGLESTAN"

పై ప్యాసింజరు స్టీమరు 10-10-1950 ప్రయాణము కానున్నది

మద్రాసునుండి రంగూనుకు ప్రయాణీలను, సరకులను తీసికొనిపోవును మొదటి రెండవ తరగతులలోను, డెక్కుమీదను కావలసినంత వసతులు కలవు ప్యాస్‌పోర్టు పొంది. ప్రయాణము చేయదలచిన ప్రయాణీకులు టిక్కెంగుకు, ఇతర వివరములకు ఈ క్రిందివారికి వ్రాయగోరడమైనది.

K. P. V. SHAIK MOHAMED ROWTHER & CO.,
41, Lunghi Chetty Street,
MADRAS.

తంతి: "జలనాథ్" మద్రాసు. ఫోను నెం. "4972"

డెక్ ప్యాసింజరు బ్రోకర్లు:-ఓ.యన్. సతాక్ తంబి మారికార్ అండ్ కంపెనీ,
ఫోను: 4728. 25, ఎల్లువాల చెట్టి వీధి, జి టి మద్రాసు

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the 'Indian Express" Press Old Madras Club Compound 'CLUB HOUSE' Mount Road, Madras.

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS ★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 230
8 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: మంగళవారం
3-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

803478

వియత్ మిన్‌ల సైనిక కేంద్ర పతనం

సైగాన్, అక్టోబర్ 2—

హనోయ్‌కి ఉత్తరంగా 40 మైళ్ళ దూరంలోని వియత్‌మిన్‌ల సైనిక రాజధాని "థాయ్‌నూగ్యెన్" నిన్నరాత్రి ఫ్రెంచి, వియత్‌నమీస్ సేనల కైవసమైనట్లు ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది. గత మేమాసంలో వియత్‌మిన్‌లపై యుద్ధచర్యలు ప్రారంభించిన పిదప ఫ్రెంచి వియత్‌నమీస్ సేనలు సాధించిన ఘనవిజయ మిది అనికూడా ఈ ప్రకటన పేర్కొన్నది.

మధ్యభారత ముఖ్యమంత్రి రాజీనామా

ఇండోర్ అక్టోబరు 2—

మధ్యభారత ముఖ్యమంత్రి శ్రీ గోపీ కృష్ణ విజయవర్గియా నేడు రాజప్రముఖ్‌కు తన రాజీనామాను అందచేశారు.

ఈ రాజీనామాను రాజప్రముఖ్ ఆమోదించినట్టు కూడా తెలుస్తున్నది.

అమెరికా దండెత్తితే, ఉత్తర కొరియాకు చైనా సహాయం

ఇరుగు, పొరుగు రాజ్యాల స్వాతంత్ర్యానికి ప్రమాదాన్ని సహించమని చౌ ఎన్-లై హెచ్చరిక

టిబెట్టు, ఫార్మోజాల విముక్తికి కంకణం కట్టుకున్నామని కూడా ప్రకటన

లండన్ అక్టోబర్ 1—

కమ్యూనిస్టు చైనా ప్రధాని, విదేశాంగమంత్రి చౌ ఎన్-లై నేడు పెకింగ్‌లో చైనా ప్రజా ప్రతినిధులకు చైనా రిపబ్లిక్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంలో జరిగిన విందులో ప్రసంగిస్తూ, సామ్రాజ్యవాదులు కానాలని తమ ఇరుగు పొరుగు రాజ్యాలపై దాడిచేస్తే చైనా ప్రజలు చూస్తూ ఊరుకోబోరని హెచ్చరించినట్టు సోవియెట్ టాస్ న్యూస్‌ఏజెన్సీ పంపిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఒకవేళ ఉత్తరకొరియాపై అమెరికా దండయాత్ర చేసేపక్షంలో చైనా ఉత్తర కొరియాకు తప్పక సహాయం చేయగలదనికూడా కమ్యూనిస్టు చైనా ప్రధాని ఉద్ఘాటించాడని అమెరికా యునైటెడ్ ప్రెస్ విలేకరి వ్రాస్తున్నాడు.

చైనాకు వ్యతిరేకంగా అమెరికా, చైనా వ్యవహారాలలో జోక్యం కలిగించుకొని, దానిపై దురాక్రమణకు పూనుకునే పక్షంలో చైనా అమెరికాను ఓడించగలదని కూడా జనరల్ చౌ. ఎన్. లై. హెచ్చరించినట్టు తెలుస్తున్నది.

శత్రు పురోగమనాన్ని విరోధిస్తూ అతి దీర్ఘ కాలం విరోధయుద్ధాన్ని సాగించడంవల్ల కొరియా ప్రజలకు అంతిమ విజయాన్ని సాధించే అవకాశం లభించగలదని ఆయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా ఉపన్యసించారు:

"తమ యావత్తు భూభాగాన్ని వేషవలిస్తుల ఏలుబడినుంచి తప్పించినతరువాత చైనా ప్రజలు శాంతి కాలపుపరిస్థితిలో ఎట్టి దురాక్రమణ ప్రమాదం లేకుండా తమ పరిశ్రమలను, వ్యవసాయాన్ని, సంస్కృతిని, విద్యను పెంపొందింపుకోవడానికి కృషి చేయగలరు.

కాని ఇదంతా చైనా ప్రజల బలహీనతకు నిదర్శనమని అమెరికన్ దురాక్రమణదారులు భావించేటట్టయితే, కోమింటాంగ్ అభివృద్ధి విరోధకులు ఎట్టి ఘోరమైన తప్పిదాన్ని చేశారో వారు కూడా అట్టి పొరబాటునే చేసినవారవుతారు.

చైనా ప్రజలు త్రికరణశుద్ధిగా శాంతిప్రియులేమాట తథ్యం. అయితే శాంతి సంరక్షణకోసం దురాక్రమణను ఎదిరించి పోరాడడానికి వారు సర్వదా సంసిద్ధులే. విదేశీయుల దురాక్రమణను వారు ఎన్నటికీ సహించజాలరు.

తమ పొరుగురాజ్యాల ఎల్లలను సామ్రాజ్యవాదులు కావాలని ఉలంఘించి దురాక్రమణ జరిపేటట్టయితే చైనాప్రజలు తమ్ముకాదన్నట్టు ఊరుకోవజాలరు

48 కోట్ల చైనా ప్రజలకు మిత్రరాజ్యసమితిలో ప్రాతినిధ్యం లభించకుండా ఆటంకాలు కల్పిస్తున్నవారు ప్రపంచ జనాభాలో నాలుగోవంతు ప్రజానీకం శ్రేయస్సుకు వ్యతిరేకంగా కృషిచేస్తున్నవారు

ప్రాచ్యఖండంలో చైనాకు సంబంధించిన సమస్యలపై తమ ఇష్టం వచ్చినట్టు పరిష్కరించడానికి ప్రయత్నించేవారు దాని దుష్ఫలితాలను అనుభవించక తప్పదు.

కొరియాపై అమెరికా దండయాత్ర ప్రారంభమైన నాటినుంచి అక్కడ జరుగుతున్న సంఘటనలను చైనాప్రజలు జాగరూకతతో గమనిస్తున్నారు కొరియా ప్రజలు కొరియా ప్రజా సైన్యం అనుపమ ధైర్య, సాహసాలతో పోరాడుతున్నారు ఇప్పటికే వారు ఘన విజయాన్ని సాధించారు. ప్రపంచ ప్రజలందరి మన్ననలను చూరగొన్నారు.

సోవియెట్ యూనియన్ నాయకత్వాన గల శాంతి ప్రియులైన అంతర్జాతీయ ప్రజా స్వామ్య కూటంలో చైనా చేరి, ప్రపంచ శాంతి స్థాపనకు ఎల్లప్పుడూ కృషిచేయగలదు. సోవియెట్ యూనియన్‌తో చైనా సుదృఢమైన స్నేహ, సంబంధాలను పెంపొందించుకున్నది.

చైనా-రష్యా మిత్రత్వ సంధివల్ల ఈ రెండు దేశాల ప్రజల మధ్య సైనికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా స్నేహ సంబంధాలు విశేషంగా పెంపొందినవి ఇందువల్ల ప్రాచ్యఖండంపై దురాక్రమణ చేసేవారికి వ్యతిరేకంగా కృషి చెయడానికి ఈ రెండు దేశాలకు ఇతోధికమైన బలసంపదలు చేకూరినవి. సోవియెట్ ప్రభుత్వం చైనాకు ఉదారంగా ఎంతో సహాయం చేస్తున్నది"

చైనా రిపబ్లిక్ స్థాపన తొలి వార్షికోత్సవం సందర్భంలో ఈ విందు జరిగింది

'ప్రావ్దా' పత్రికలో వ్యాసం

చైనా ప్రధాని చౌ ఎన్-లై "ప్రావ్దా" పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ "టిబెట్" విముక్తిని సాధించడానికి అమెరికా దురాక్రమణదారుల బారినుంచి ఫార్మోజాను తప్పించడానికి చైనా కృతనిశ్చయమై ఉన్నదని నొక్కివక్కాణించారు.

ఈ వ్యాసాన్ని మాస్కో-రేడియో ప్రసారం చేసింది.

చైనా శత్రువుకు టిబెట్ విముక్తిని సాధించడం అత్యవసరమని నొక్కివక్కాణిస్తూ ఆ వ్యాసంలో మిస్టర్ చౌ ఎన్-లై ఇంకా ఇలా వ్రాశాడు:

"టిబెట్ విముక్తిని శాంతియుతమైన రాయబారాలద్వారా సాధించడానికి చైనా ప్రభుత్వం కృషి చేయగలదు టిబెట్‌లో దేశభక్తులందరూ ఇట్టి ప్రతిపాదనపట్ల ఎంతో హర్షాన్ని ప్రకటిస్తున్నారు ఈవిషయంలో స్థానికంగా టిబెటన్ సైతం అధికారులు శాంతియుతంగా ఈ సమస్య పరిష్కారం కావడానికి ఎట్టి అవరోధమూ కలిగించరనే నా విశ్వాసం.

చైనా ప్రజల రిపబ్లిక్‌కు అతి ప్రమాదకరమైన అగ్రశత్రువు అమెరికా. అమెరికా దురాక్రమణదారుల సాయుధసైన్యాలు చైనాప్రజల రిపబ్లిక్ స్థావరాలపై దాడి చేశాయి. ఏ సమయంలో చైనా ఈ దురాక్రమణ ఇతర ప్రాంతాలకు సైతం వ్యాపించగల ప్రమాదం లేకపోలేదు.

ఇంకా చెదురుమాటుగా మిగిలివున్న కుమింగ్‌టాంగ్ అభివృద్ధి విరోధకులతో చైనాప్రజల పోరాటం ముగియలేదు. ఎందుకంటే వారు తలదాచుకుంటున్న ఫార్మోజా ఇంకా అమెరికా రక్షణలో ఉన్నది.

అమెరికా దురాక్రమణదారుల బారినుంచి ఫార్మోజాను విడిపించి తీరడానికి, అభివృద్ధి విరోధకుల ఈ తుది స్థావరాన్ని నాశనం చేయడానికి చైనా ప్రజాసైన్యం కృతనిశ్చయమై ఉన్నది.

పవిత్రమైన న్యాయం మనపక్షాన ఉన్నది. మన సేనలు దగ్గరలోఉన్నవి మనకు సేనలు అపారంగా ఉన్నవి. వాటి ధైర్య సాహసాలు అనుపమమైనవి అంతిమ విజయం కోసం మనం సేనలను సన్నద్ధం చేద్దాం: పరస్పర సమానత్వం ప్రాతిపదికగా, పరస్పర సరిహద్దులను, సార్వభౌమాధికారాన్ని గౌరవించుకునే పద్ధతిలో, కోమింగ్‌టాంగ్ అభివృద్ధి విరోధకులతో సర్వసంబంధాలను తెగతెంపులు చేసుకొని, చైనా పీపుల్స్ రిపబ్లిక్‌పట్ల సానుభూతి సద్భావంకల విదేశరాజ్యాలతో చైనా పీపుల్స్ రిపబ్లిక్ రాజకీయ సంబంధాలను ఏర్పాటు చేసుకోగలదు

చైనా సోవియెట్ మిత్రత్వసంధిపై సంతకాలు చేయడంవల్ల, దానిని అమలుజరపడంవల్ల, చైనా పట్ల సోవియెట్ నాయకులు చూపిన అపార సుహృద్భావానికి, సద్భావానికి చైనా ప్రజలు ఎంతో కృతజ్ఞులై ఉన్నారు ఇది చారిలో ఎంతో ఉత్సాహాన్ని రేకెత్తించింది సోవియెట్ యూనియన్ ప్రభుత్వంపట్ల, సోవియెట్ ప్రజలపట్ల సోవియెట్ నాయకునిపట్ల చైనా ప్రజలు కృతజ్ఞులై ఉన్నారు.

చైనా పీపుల్స్ రిపబ్లిక్ స్థాపించబడినప్పటి నుంచి చైనా ప్రజలపట్ల అమెరికా శత్రుత్వం మరింత తీవ్రతరమైంది.

సోవియెట్ యూనియన్, ఇండియా తదితర రాజ్యాలు ఎంత సహేతుకంగా విమర్శించినప్పటికి మిత్రరాజ్యసమితి కార్యకలాపాలలో చైనా ప్రజల వాస్తవ ప్రతినిధులు పాల్గొనకుండా అమెరికా ప్రభుత్వం విరోధిస్తున్నది. విశేషించి కోమింగ్‌టాంగ్ అభివృద్ధి విరోధకులను బలపరుస్తున్నది."

చైనా రిపబ్లిక్ ప్రథమ వార్షికోత్సవ సందర్భంలో చౌ-ఎన్. లై చేసిన 15000 మాటలు గల ఒక ప్రకటనలో "కొరియా సంఘటనను అమెరికా తన స్వార్థానికి వినియోగించు కుంటున్నదని, మిత్రరాజ్యసమితిలోనేకాక జపాన్ పరిపాలనకు మిత్రరాజ్యాల కౌన్సిల్‌లో సైతం చైనా రిపబ్లిక్ పాల్గొనకుండా అమెరికా పాటుపడుతున్నదని, జపాన్ శాంతిసంధిలో రష్యా చైనాలు పాల్గొనకుండా చెయ్యడానికి అమెరికా నేడు తంటాలు పడుతున్నదని చౌ-ఎన్. లై విమర్శించినట్టు టోకియోనుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

పెకింగ్‌లో ఇచ్చిన ఉపన్యాసంలో కమ్యూనిస్టుచైనా ప్రధాని చౌ-ఎన్ లై బ్రిటన్ వైఖరి సవచైనాకు స్నేహపూర్వకంగా లేదని, కమ్యూనిస్టు చైనాను గుర్తించినా, బ్రిటన్ నేషనలిస్టు అభివృద్ధి విరోధకులతో రహస్య సంబంధాలు కలిగి ఉన్నారని ఈ పరిస్థితి ఎట్ల చైనా ఎంతో ఆందోళన చెందుతున్నదని విమర్శించినట్టు పెకింగ్ రేడియో ప్రకటించింది.

(మిగత 3 వ పేజీలో)



సేవాగ్రాంలో తన కుటీరంవద్ద గాంధీజీ

గాంధీజీకి శ్రద్ధాంజలి

భారతదేశం మొత్తంపై జయంత్యుత్సవాలు

మద్రాసు, అక్టోబర్ 2—

గాంధి మహాత్ముని 81 వ జయంత్యుత్సవం నేడు భారతదేశం మొత్తంపై అత్యంత శ్రద్ధాసక్తులతో జరుపబడినట్లు "ఆంధ్ర ప్రభ" కార్యాలయానికి వార్తలు వచ్చినవి.

ఈ ఉత్సవాలలో కాంగ్రెసు మంత్రులు, నాయకులే కాక పామరులు మొదలు పండితులవరకు సమస్త ప్రజానీకం పాల్గొన్నది

కలకత్తాలో

కలకత్తా, అక్టోబర్ 2—

ఇక్కడకు 16 మైళ్ళ దూరంలో గల గాంధీ ఘాట్‌కు నేటి ఉదయం రాష్ట్రపతి టాండన్, పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కైలాసనాథ కట్జూ మరి అనేకవేలమంది పౌరులు వెళ్ళి గాంధి మహాత్మునిపట్ల తమకుగల అపారశ్రద్ధాభక్తులను పలువిధములుగా ప్రకటించారు గాంధిమహాత్ముని పవిత్రాస్థికలను గంగానదిలో కలిపిన పుణ్యస్థలమే గాంధీఘాట్‌గా వ్యవహరించబడుతున్నది. రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షుడు మంత్రులు, కాంగ్రెసు నాయకులు, ప్రముఖ అధికారులు కూడా గాంధీఘాట్‌కు వెళ్ళారు.

బాపూజీ సంస్మరణార్థం ఆయన చిత్రపటం వుంచబడినప్రదేశంలో ముందు రాష్ట్రపతిటాండన్, ఆతరువాత రాష్ట్ర గవర్నర్, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, మంత్రులు మరి 50 సంస్థల ప్రతినిధులు భక్తిపూర్వకంగా పూలమాలలు వుంచారు సామూహిక ప్రజ మౌన ప్రార్థనలు జరిపింది.

కలకత్తాలోను, పరిసర పారిశ్రామిక ప్రాంతాలలోను పౌరులు జాతీయపతాక తోరణాలుకట్టి, ప్రార్థనలు జరిపి ఉత్సవం చేశారు గాంధీజీ సిద్ధాంతాలు భిక్షులకు వివరించబడినవి

గవర్నమెంట్ హౌస్‌లో నేటి ఉదయం పేదలకు మందిరిపైగా సూత్రయజ్ఞం చేశారు గవర్నర్ కూడా దీనిలో పాల్గొన్నారు.

గాంధీఘాట్‌లో ప్రత్యేకంగా జరిగిన ఒక సమావేశంలో రాష్ట్రపతి టాండన్ ఉపన్యసిస్తూ మహాత్ముని మహనీయ సిద్ధాంతాల నాధారంగా నవసమాజాన్ని నిర్మించవలసిందని భారతీయులకు ఉద్బోధించారు భారత ప్రజానీకం గాంధీజీ బోధనలను అనుసరించడం లేదని ఆరోపించి అందుకు విచారం ప్రకటించారు

బొంబాయిలో

బొంబాయి, అక్టోబర్ 2—

మాధవబాగ్‌లో నేటి ఉదయం గాంధీ జయంతి జరుపబడింది మొదట బాపూజీని సంస్మరిస్తూ ప్రార్థనలు చేయబడినవి ఆతరువాత జాతీయపతాక ప్రతిష్ఠించబడింది

బొంబాయిరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్ కె పాటిల్ ఈసందర్భంలో ఉపన్యసిస్తూ బాపూజీ భవ్యజీవితాన్ని వివరించారు

ఆ తర్వాత జైహింద్ కాలేజీలో జరిగిన ఒక సమావేశంలో ప్రసంగిస్తూ గాంధీజీ ఆశయ ఆదర్శాలను సాధించడానికి మనం మన జీవితాలను పునరాంకితం చేయాలన్నారు.

నేటి ఉదయమే గాంధీ భాండార్ ఎగ్జిబిషన్‌ను బొంబాయి మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి ప్రారంభోత్సవం చేశారు.

చెన్నపట్నంలో

మద్రాసు అక్టోబర్ 2—

త్యాగరాయనగర్ (చెన్నపురి)లోని దక్షిణ భారత హిందూస్థానీ ప్రచారసభ విద్యార్థులు.

(మిగతా 2 వ పేజీలో)

బ్లాక్‌మార్కెటీర్ల డిటెన్షన్

బీహార్ ఆలోచన

పాట్నా, అక్టోబర్ 2—

బీహార్‌లో ఆహార పదార్థాల కొరత ఏర్పడినందున, ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం ప్రకారం బ్లాక్‌మార్కెటీర్లను డిటెయిన్ చేయడానికి వారిజాబితాను బీహార్‌ప్రభుత్వం తయారు చేస్తున్నట్టు తెలుస్తున్నది

ఉత్తర కొరియా జవాబుకై మిత్రరాజ్యసమితి నిరీక్షణ

లొంగుబాటుకు గడువును, ఆ తర్వాతి చర్యలను మెకార్థర్ సేనాని ఈవరకే నిర్ణయించుకొన్నాడా?

న్యూయార్క్, అక్టోబర్ 2—

శరణాగతులు కావలసినదిగా హెచ్చరిస్తూ మెకార్థర్ సేనాని అందజేసిన సందేశానికి ఉత్తర కొరియా ఏ విధంగా జవాబిస్తుందో అని మిత్రరాజ్యసమితి నేడు ఆదుర్దాతో ఎదురుచూస్తున్నదని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు.

"ఉత్తర కొరియనులకు సక్రమమైన సలహా ఇవ్వబడ గలదా?" అనే సమితిలోని పేర్చేదు రాజ్యాల ప్రతినిధి వర్గనాయకులు, రాయబారులు నేడు ప్రశ్నిస్తున్నారు

మెకార్థర్ సేనాని సందేశానికి ఉత్తర కొరియనులు ఎలా సమాధాన మిస్తారో అన్న విషయంపై ఆసియా దేశాల ప్రతినిధులు అంత ఆదుర్దా చూపడంలేదు కాని, రేపు రాజకీయ సంఘంలో చర్చల సందర్భాన వారు అవలంబించే వైఖరిపరంగా ఉత్తర కొరియనుల జవాబు తత్పరిణామంగా జరిగే చర్చలు ఆసియా రాజ్యాలకు ముఖ్యమైనవి కాకపోవు

ఉత్తరకొరియనులు జవాబియ్యదగు గడువును మెకార్థర్ సేనాని నిర్ణయించుకొని అది దాటిపోగానే తన సందేశాన్ని వారు తిరస్కరించినట్లుగా భావించి, అంతకుముందే నిర్ణయించుకున్న విధంగా చర్యలను గైకొనగలడని పెక్కుమంది భావిస్తున్నారు.

38 వ అక్షాంశరేఖను మిత్రరాజ్య బలాలు మొత్తంమీద దాటి ఉత్తర కొరియాలో ప్రవేశించే పక్షాన కొరియా యుద్ధం కొత్తఘట్టంలో ప్రవేశించి, ఊహించడానికి అతీతమైన చిక్కులు ఏర్పడవచ్చునని ఆత్రంతో నిరీక్షిస్తున్న సమితి సభ్యులు గ్రహించకపోలేదు

ఉత్తర దక్షిణ కొరియాలమధ్య జరుగుతున్న ఈ సంఘర్షణ ఎరంగా ఏర్పడ్డ ఉద్రిక్త పరిస్థితిలో తూర్పు, పశ్చిమ యూరప్‌లమధ్య నెలకొంటున్న వైమనస్యానికి ప్రబలిబంగా వున్నట్లు తోస్తున్నందువల్లనే తాము ఆందోళన పడుతున్నామని కొందరు ప్రతినిధులు అన్నారు

పరిస్థితి ఇంకా తీవ్రస్వరూపం ధరించే పక్షంలో జనరల్ అసెంబ్లి నిర్ణయించదగు సత్వరచర్యలలో తోడ్పడడానికి సమితిలోని రాజ్యాలు సర్వసిద్ధంగా వున్నవనికూడా కొందరు ప్రతినిధులు సూచించారు

నిన్నటి రాజకీయ సంఘ సమావేశంలో నేషనలిస్ట్ చైనాప్రతినిధి డాక్టర్ టి ఎఫ్ టిసియాంగ్‌తో బెలో రష్యన్ ప్రతినిధి "అప్పుడే విజయ ఘంటానినాదం వినిపిస్తున్నదని సంబర పడకండి. ముందేవున్నది ముసళ్ళపండుగ" అన్నమాటకు ఎవరూ అంత ప్రాధాన్యమివ్వడంలేదు.

(మిగతా 2 వ పేజీలో)

ఉత్తర కొరియాలోనికి దక్షిణాది సాయుధబలాల అతి స్వల్ప పురోగమనం

—ఎనిమిది మైళ్లవరకు వెళ్లినవట

టోకియో, అక్టోబర్ 2—

నిన్న ఉదయం 11.15 గంటలకు 38 వ అక్షాంశరేఖను దాటి ఉత్తర కొరియాలో ప్రవేశించిన దక్షిణ కొరియన్ సైన్యానికి చెందిన గస్తీదళాలు, సరిహద్దునుంచి ముందుకు అయిదుమైళ్ల దూరంలోనున్న యాంగ్‌యాంగ్ వరకు వెళ్ళినవి. కాని, ఆ తరువాత విమానాలద్వారా తమకు అంద చేయబడిన ఆదేశాల ప్రకారం అవి సాయంత్రానికి నాలుగుమైళ్ళ వెనుకకు తగ్గి, సరిహద్దుకు ఉత్తరంగా ఒక మైలు దూరంలోవున్న మూడవడివిజన్ సైన్యాన్ని చేరుకున్నవి

సరిహద్దు దాటి ఉత్తర కొరియాలో ప్రవేశించవలసినదిగా దక్షిణ కొరియన్‌లకు ఉత్తరువుచేసింది అమెరికన్ అష్టమ సైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ వాల్టన్ వాకర్ అని టోకియోలో వ్యాపించిన వార్తలు తెలుపుతున్నవి. అయితే, ఈ వార్తలు ధ్రువపడలేదు.

ఉత్తరకొరియనుల తరపున తాము యుద్ధంలో సోమవారంనాడు ప్రవేశిస్తామని చైనీస్ కమ్యూనిస్టులు బెదిరించినప్పటికీ, దక్షిణ కొరియనులు నేడు 38 వ అక్షాంశరేఖనుదాటి ఎనిమిదిమైళ్లముందుకు చొరబడ్డారని కొత్తగావచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

యాంగ్‌యాంగ్ కొరియా తూర్పు తీరంలో సరిహద్దునుంచి అయిదుమైళ్లదూరానగల ఉత్తర కొరియన్ రేవుపట్టణం.

శరణాగతులు కావలసినదిగా హెచ్చరిస్తూ తాము పంపిన సందేశాన్ని ఉత్తర కొరియనులు పాటించని పక్షంలో అమెరికన్, బ్రిటిష్, ఆస్ట్రేలియన్ దక్షిణకొరియన్ సైనికులుగల ఒక మిత్రరాజ్య సైనికదళాన్ని పంపించడానికి మెకార్థర్ సేనాని యోచిస్తున్నాడని కొందరు టోకియో పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

38 వ అక్షాంశ రేఖకు ఉత్తరంగా ఉత్తర కొరియనులు బహుశా రక్షణ యుద్ధం చెయ్యవచ్చునని గూఢచారిశాఖ ఉద్యోగులు తెలిపినట్లు మెకార్థర్ సేనాని ప్రధాన కార్యాలయం ప్రతినిధి అన్నాడు

అమెరికన్ సైనికోద్యోగులు ఇంకా 38 వ అక్షాంశరేఖను దాటలేదు కాని, కాకలు తీరిన దక్షిణ కొరియన్ సైనికదళాలలో ఒకటైన మూడవ డివిజన్‌తో వుండడానికి తమకు ఉత్తరువు చెయ్యబడినదని వారు అన్నారు

బ్రిటిష్ దళాలతో మిలాఖత్ కావడంకోసం ఆస్ట్రేలియన్ సైనికులు నేడు 20 మైళ్ల దూరం పురోగమించారు

ఉత్తరకొరియా దండయాత్ర జరిపిన నాడే 38 వ అక్షాంశరేఖ రూపుమాసి పోయిందని దక్షిణ కొరియన్ ప్రభుత్వ తాత్కాలిక ప్రధాని షిన్‌సుంగ్‌మో అన్నాడు

శరణాగతులు కావలసినదిగా మెకార్థర్ సేనాని హెచ్చరిక ముద్రించబడిన కరపత్రాలు వేలకు వేలుగా ఉత్తర కొరియా [illegible] నప్పటికీ ప్యాంగ్‌యాంగ్ రేడియో నేటిరాత్రికూడా ఏమీ వ్యాఖ్యానించలేదు.

ప్యాంగ్ యాంగ్ సమీపాన అమెరికన్‌లు దిగగలరట

సైనిక ధర్మం అవసరం దృష్ట్యా 38 వ అక్షాంశరేఖను మిత్రరాజ్య సైన్యాలు దాటడం సంభవమైనప్పటికీ, కొరియా ప్రజాస్వామిక హక్కులపై దురాక్రమణ జరగబోదని హామీనిస్తూ ఒక సూత్రాన్ని తయారు చెయ్యడానికి మిత్రరాజ్య ప్రధాన కార్యాలయంవారు ప్రయత్నిస్తున్నారని తెలుస్తున్నది.

మిత్రరాజ్య సైన్యాలు 38 వ అక్షాంశరేఖను దాటడానికి అధికారం వుండనే వున్నదని అమెరికన్ విదేశాంగ కార్యాలయంవారు ఇదివరకే స్పష్టంచేశారు

మిత్రరాజ్య సైన్యాలు ప్యాంగ్‌యాంగ్ సమీపాన తీరంలో దిగడం సంభవమని అమెరికన్ మిలిటరీ వర్గాలవారు తలపోస్తున్నారు

ఉత్తర కొరియా విమానదాడులు

ఉత్తర కొరియాపై విమానదాడులు

మిత్రరాజ్య విమానాలు ఒకవంక విధి విరామం లేకుండా ఉత్తర కొరియన్ భూభాగంపై దాడులు జరుపుతూనే వున్నవి గత కొన్ని రోజులలోను కొరియా తూర్పు కోస్తాను దక్షిణ కొరియనులకు ముట్టడిలో తోడ్పడిన మిత్రరాజ్య యుద్ధనౌకలు ఇటుపైనకూడా ఉత్తర కొరియన్ భూభాగంపై ముట్టడు జరిపేది, లేనిదీ ఇంకా తెలియదం లేదు అయితే విమాన వాహక నౌకల నుంచి వెళ్ళిన జెట్ విమానాలు ప్యాంగ్‌యాంగ్ విమానాశ్రయంలోని రెండు యాక్ ఫైటర్ విమానాలను ధ్వంసం చేశాయి 38 వ అక్షాంశరేఖకు ఉత్తరంగా గల సైనిక స్థావరాలపై అగ్నివర్షం కురిపించాయి కూడా

ఉత్తర కొరియనుల కొత్త రక్షణ సన్నాహాలు

ప్యాంగ్‌యాంగ్‌దగ్గర, ఇతర ఉత్తరకొరియన్ పట్టణాల దగ్గర కొత్త రక్షణ శ్రేణులను నిర్మించుకొనడానికి, కొత్త విమానబలాల్ని నిర్మించుకొనడానికి ఉత్తర కొరియనులు సన్నాహాలు చేసుకొంటున్నట్లు వైమానికుల పర్యాలోకన చర్యలలో కనిపించినదని మెకార్థర్ సేనాని ప్రధాన కార్యాలయం ప్రకటించింది అయితే దక్షిణ కొరియన్ అగ్రదళాలు పురోగమిస్తున్న ప్రాంతంలో ఉత్తర కొరియనుల రక్షణశ్రేణు లేవీ కనిపించలేదని ఒక మిత్రరాజ్య విమానంలో సరిహద్దు దాటి చూచివచ్చిన ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి అన్నాడు.

38 వ అక్షాంశ రేఖకు దిగువను సోల్-ఇన్ఛన్ వంతెన ముఖప్రాంతంలోని, మిత్రప్రదేశాల ఆక్రమించుకున్న ఉత్తర కొరియను లింకా చెదురుగా ప్రతిఘటిస్తున్నారు

నాక్టాంగ్ రంగంలోని పోంగ్‌జూ దగ్గరవున్న

ఉత్తరకొరియాసై ప్రకటన

లండన్, అక్టోబర్ 1—

కొరియన్ ప్రజాసైన్యదళాలు మిత్ర రాజ్య సైన్యాలకు చెందిన ఆరు టాంకులను, ఏడు విమానాలను ధ్వంసం చేసినవని ప్రజాసైన్యదళాలు ప్రచండ ప్రతిఘటన సాగిస్తు ఉత్తర దిశగా కొత్త రక్షణ స్థావరాలకు తిరోగమిస్తున్నవని సోల్‌నగరానికి ఉత్తర తూర్పు దిశలలో ఇంకా ప్రతిఘటన జరుగుతున్నదనీ ఉత్తర కొరియన్ సైనిక కార్యాలయం ప్రకటించినట్లు లండన్ చేరిన ఒక న్యూస్ ఏజన్సీ వార్త తెలుపుతున్నది.

ఇక త్వరలోనే శాంతి భద్రతలు నెలకొనవచ్చు

ట్రిగ్వేలీ ఆశాభావం

లేక్ సక్సెస్ అక్టోబర్ 1—

మెకార్థర్ సేనాని కొరియా యుద్ధ పరిస్థితిపై పంపిన ప్రత్యేక నివేదిక అందగానే ఇక కొరియాలో త్వరలో శాంతి భద్రతలు నెలకొని జననష్టం సంభవించక పోవచ్చునని సమితి కార్యదర్శి ముఖ్యూర్ ట్రిగ్వేలీ ఆశాభావాన్ని వెలిబుచ్చారు.

మెకార్థర్ సేనాని నివేదిక ప్రతులు మిత్రరాజ్య సమితిలోని ప్రతినిధులందరూ—వారి ప్రభుత్వాలకు పంపించడంనిమిత్తం అందచేయబడినవి.

యూరప్ కమ్యూనిస్టు వర్గాల అలజడి

వాషింగ్‌టన్, అక్టోబర్ 1—

ఉత్తర కొరియనుల ప్రతిఘటన అకస్మాత్తుగా విరిచిపోవడం మధ్యయూరప్ దేశాలలోని కమ్యూనిస్టువర్గాలకు తీవ్రమైన అలజడి, ఆందోళన కలిగించింది.

ఈ ఆందోళనే ఆస్ట్రియా జర్మనీలలో కమ్యూనిస్టు కల్లోలాలకు కారణమై వుండవచ్చునని, ఆస్ట్రియాలో 50,000 మంది కార్మికులు తరచూ హెచ్చరికలపట్ల ఆక్షేపణగా సమ్మె చేశామన్నప్పటికీ ఈ సమ్మెకు వెనక రష్యా ప్రోద్బలంకూడా వుండవచ్చునని పాశ్చాత్య రాజ్యాల పరిశీలకులు అన్నారు.

ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము
క్రీ॥ శ॥ 1800 వరకు
కర్త శ్రీఖండవల్లి లక్ష్మీరంజనం, ఎం ఏ
ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్ర శాఖాధ్యక్షులు
పీఠిక శ్రీసురవరం ప్రతాపరెడ్డి బి ఎ బి ఎల్
ఇందు గద్య, పద్య శతక, యక్షగాన గేయ వాఙ్మయ వివరణం తెలంగాణ రచయితలతో సహా కవుల సంగ్రహచరిత్ర వర్ణింపబడినది
350 పేజీలు 3 రూపాయలు మాత్రమే
ఆంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజారు, హైదరాబాదు

ATTRACTIVE CHARMING WRIST WATCHES
OF MODERN DESIGNS
GUARANTEED FOR 5 YEARS
NO 22 RS. 16/-
NO 233 RS 21/-
NO 366 RS 25/-
NO 455 RS 29/-
NO. 599 RS 35/-
LIMITED STOCKS GET YOUR REQUIREMENTS IMMEDIATELY
RS 5/- EXTRA
FOR ROLLED GOLD CASES
BANSAL BROS & CO.
KOTHI MEM ( ) DELHI 6

ఆంధ్ర విశ్వ విద్యాలయం (1950-51)
బి. యే. విద్యార్థులకు
పూజ్యశ్రీ జంధ్యాల పాపయ్య శాస్త్రిగారి
'విజయశ్రీ'లో ద్రౌపతి
రచన: ఉషశ్రీ.(తరుణసాహితి) వెల 0-1-0
బుక్‌సెల్లర్లకు, ఏజంట్లు 25% కమీషను తగ్గించు కొని కావలసిన కాపీలకు వెంటనే సొమ్ము పంపండి
మధు ప్రచురణలు.
పి. బి. నెం 9 తాడేపల్లిగూడెం

నోటీసు

కర్నూలు జిల్లా, డోన్ తాలూకా అంబాపురం గ్రామము 1. గుండా నాగిరెడ్డి కుమారుడు పెద్ద తిమ్మారెడ్డి 2 వడిపి తిమ్మారెడ్డి కుమారుడుగుండా వేణటిరెడ్డి వల్ల సరియైన సలహా పొందినవ్యులకు యీయందు మూలకముగా తెలియజేయడ మేమనగా:— పై చెప్పబడిన అంబాపురం గ్రామములో మా కక్షిదార్లయుక్క సమీప జ్ఞాతిగా వుండి యేలాటి సంతానము లేకను, (ఇన్ టెన్ టేట్) గాను, గుండా కర్రె తిమ్మారెడ్డి కుమారుడు తిమ్మారెడ్డి ఆమనకను చనిపోయి వుంటున్నారు. అతని తాలూకు యావదాస్తులు వారసత్వ రీత్యా అతని భార్య గుండా సుబ్బమ్మకు మితహక్కుతో సంక్రమించి అమె అధీనములో వున్నవి సదరు సుబ్బమ్మ యనంతరము లేటు తిమ్మారెడ్డి ఆస్తులు యావత్తు మా కక్షిదార్లకు చెంద వలసియున్నవి. అట్లు చెంద కూడదనే దురుద్దేశ్యముతో యేలాటి బద్ధ సమ్మతమైన అవసరము లేకనే సదరు గుండా సుబ్బమ్మ ఆస్తులను అన్యాక్రాంతపరచ వలెనని ప్రయత్నించుచున్నది. అట్లు ఆమె అన్యాక్రాంతము చేయుటకు వెల్లి వేరదు. కనుక ఎవరే గాని సదరు సుబ్బమ్మ వల్ల విక్రయాదులు పొందిన యెడల అవి మా కక్షిదార్ల హక్కును బాధించ నేరవని యిందువల్ల తెలుపడ మయినది.

(సం). టి. కృష్ణమూర్తి రావు,
అడ్వొకేట్, డోన్. 19 9-50

ప్రకటన

హైదరాబాద్ స్టేటు వరంగల్‌లో, తనసొంత ఖాతాపై, మా దినపత్రికలు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంధ్రప్రభ, దినమణి, దినమణికదిర్ అమ్ముటకు 1-10-50 నుండి శ్రీ కాసర్ల సామయ్య స్థానే శ్రీ ఆర్. డి. లింగంగారిని నియమించడ మైనది

మేనేజరు
ఆంధ్రప్రభ.

రు. 100 బహుమానం
(గవర్నమెంటు రిజిస్టర్డు)
తెల్ల వెంట్రుకలను అంత మొందించండి రంగులు వాడకండి మా ఆయుర్వేద సువాసన "సెంట్రల్ మోహిని ఆయిల్" 60 ఏళ్లదాకా నల్లగా ఉంచును. ఇది మీ దృష్టిని వృద్ధిపరచి తలనొప్పిని కుదుర్చుతుంది కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రు 2-0-0 తో ఒక సీసా మూడు ఒకసారి 6-8-0) కొనండి, హెచ్చు తెల్లబడితే 3-0-0 పెట్టె (మూడు ఒకసారి 9-0-0)కొనండి తలంతా తెల్లబడితే రు 5-0-0 అది (మూడు ఒకసారి రు 12) కొనండి ఇది అబద్ధమని ఋజువుచేసిన వారికి రు 100 బహుమానం పూర్తి విశ్వాసానికి అణాన్నర స్టాంపు పంపి గ్యారంటీ తీసుకొనండి
Bharat Kalyan Aushadhalaya
Post Bag No. 6725, Calcutta.

కైలాసగిరి మూలిక (రిజిస్టర్డ్) రు 2-10-50 (పోస్టేజి) వాడు ఒక్క మోతాదు సేవిస్తే దానితో ఆయిదురకాల ఉబ్బసం సంపూర్ణంగా నివారణ కాగలదు ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషు, లేక హిందీలో —
Brahmachari G Das
Sri Sidh Brahmacharya Seva Ashram,
P O Chitrakot (U.P)

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక
1950 అక్టోబరు 3 మంగళవారం

పాకిస్థాన్ వైఖరి

నవ్వారు కాదు వెయ్యిమాట్లు పుటం పెట్టినా ఇత్తడి ఇత్తడే, బంగారం బంగారమే. ఇత్తడి బంగారం కాదు. వెయ్యికాదు పదివేలసార్లు కడిగి తోమినా కుక్క కుక్కే గోవు గోవే కుక్క గంగగోవు కాజాలదు. లక్ష కాదు పది లక్షల దఫాలు పునశ్చరణ చేసినా కల్ల కల్లే నిజం నిజమే, కల్ల నిజం కాజాలదు.

ఎందరు మధ్యవర్తులు వచ్చినా, ఇకెందరు పరిష్కర్త లేతెంచినా, ఎన్ని విచారణ సంఘాలను నియమించినా, మరెన్ని రాయబారాలు కొనసాగించినా కాశ్మీర్ విషయంలో దురాక్రమణకు పూనుకొన్నది పాకిస్థాన్ అన్న మాటను కాదన డానికి వీలు లేదు.

పాకిస్థాన్ దురాక్రమణకు పాల్పడ్డదన్న విషయం సర్ ఓవెన్ డిక్సన్ నేడు కొత్తగా బయటపెటిండి కూడా కాదు. యావత్ప్రపంచానికి తెలిసిన విషయాన్నే, మిత్రరాజ్యసమితి పరోక్షంగా అంగీకరించిన అంశాన్నే, సర్ ఓవెన్ మరొకింత స్పష్టంగా వివరించాడు. పాకిస్థాన్ సల్పిన ఆకార్యాన్ని "దురాక్రమణ" అని సర్ ఓవెన్ వర్ణించివుండకపోవచ్చు: న్యాయవేత్త కాబట్టి 'అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధమ'ని నిర్వచించి వుండవచ్చు. అంతమాత్రంచేత పాకిస్థాన్ దుశ్చర్య దురాక్రమణ కాకుండా పోలేదు.

అంతవరకు సర్ ఓవెన్ నిర్ణయం సక్రమమే; సత్య సమ్మతమే. కాని, కాశ్మీర్ సమస్యకు పరిష్కారం సూచించడంలో దురాక్రమణకు పాల్పడ్డ పాకిస్థానునూ, న్యాయవిహితంగా కాశ్మీర్ ప్రజల సంరక్షణకు తలపడిన ఇండియానూ ఒకే గాట కట్టి, గాడిద గుఱ్ఱం సమానమే నటడంలో సర్ ఓవెన్ డిక్సన్‌వంటి న్యాయశాస్త్ర పారంగతుడు నైతం పప్పులో కాలు వేశాడని చెప్పక తప్పదు.

అంతర్జాతీయ న్యాయసూత్రాను గుణ్యంగా ఇండియా తనకు ఏర్పడిన హక్కు ననుసరించి పాకిస్థాన్ కాశ్మీర్ నుంచి సాంతంగా తరలిపోవాలనీ, యుద్ధవిరమణకు రెండు వైపుల నుండే కాశ్మీర్ ప్రజల అభిమతం ప్రకారం కాశ్మీర్ భవితవ్యం నిర్ణయించబడాలనీ ఎట్టుబట్టి ఉండవచ్చు: ఉండివలసిందికూడాను కాని, భారత ప్రభుత్వానికి సహజమైన శాంతి ప్రియత్వంచేత, ప్రపంచానికి నచ్చజెప్పలేకపోతామా అన్న ఆత్మ విశ్వాసం చొప్పునా తన హక్కులను కాశ్మీర్‌లో కొంతభాగానికి మాత్రం పరిమితం చేసుకొని, ప్రజాభిప్రాయ పరిగణన విషయంలో ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వ ప్రాంతాన్ని ప్రత్యేక సీమగా ఆమోదించింది.

ఈ మంచితనమే, ఈ శాంతి కాముకత్వమే, ప్రపంచాభిప్రాయంలో తనకు గల ఈ విశ్వాసమే ఇండియా కిప్పుడు ప్రాణగొడ్డమైంది. మూడై వచ్చి దబ్బనమై తేలిన సామితగా, న్యాయంగా ఏవిధమైన హక్కు గాని లేక, అక్రమాని కొడిగట్టిన పాకిస్థానిప్పుడు ఇండియాతో సమాన ప్రతిపత్తిని కోరుతున్నది. అంతే కాదు. దోషమంతా ఇండియా తలకు చుట్టుతున్నది.

దోషి ఎవ్వరైందీ నిర్ణయించిన పిమ్మట కూడా, ఇండియా పాకిస్థానులకు రెంటికి సమానప్రతిపత్తి నిచ్చి మాట్లాడటమే సర్ ఓవెన్ డిక్సన్ పరిష్కార సూచనలలోని ప్రధాన లోపం ఈ అంశాన్నే భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మొన్న పత్రికా ప్రతినిధి సమావేశంలో విపులంగా, సహేతుకంగా, సోదాహరణంగా వివరించారు.

కాశ్మీర్ సమస్య భద్రతాసంఘానికి నివేదింపబడేముందు పూర్వం, ఇండియా తనంత తానే ప్రజాభిప్రాయ పరిగణనద్వారా కాశ్మీర్ భవిష్యత్తు నిర్ణయం కాగలదని ప్రకటించింది అంతేకు ఇండియా విధించిన షరతులు రెండు: కాశ్మీర్ భద్రతకు మరొకసారి భంగ మేర్పడరాదన్నది ఒకటి; చట్టసమ్మతంగా నెలకొల్పబడిన (షేక్ అబ్దుల్లా) ప్రభుత్వాధికారాన్ని ఆక్షేపించరాదన్నది రెండు ఈ రెండు షరతులకు లోబడి ప్రజాభిప్రాయ పరిగణను నిష్పాక్షికంగా జరిపేటందుకు సహేతుకమైన సూచనలు వేటికైనా సమ్మతించడానికి ఇండియా సిద్ధపడింది.

కాశ్మీరంలోని ఇండియా సేనలను నూటికి 20 లేక 25 వంతులు తగ్గించడానికి ఇండియా ఆమోదించింది. మిత్రరాజ్యసమితి ప్రతినిధుల పరిశీలనక్రింద ప్రజాభిప్రాయ పరిగణన జరుపబడేందుకు నైతం ఇండియాకు ఏవిధమైన ఆక్షేపణగాని లేదు. అట్టియెడ "నా అభిప్రాయం ప్రకారం ప్లెబిసైట్ నిష్పాక్షికతకు భంగ మేర్పడని విధంగా ఇండియా తన సేనలను తగ్గించడానికి సమ్మతిస్తుందని నే ననుకోను" అని సర్ ఓవెన్ చేసిన వ్యాఖ్యానంలో పస లేదు. పండిట్ నెహ్రూ అన్నట్లు ఇండియా కాశ్మీర్‌లో తన సేన లుంచడంగాని, షేక్ అబ్దుల్లా ప్రభుత్వం అధికారం చలాయించడం గాని ప్లెబిసైట్ నిష్పాక్షికతకు అంతరాయాలుగా భావించడమే గొప్ప పొరబాటు.

దేశ రక్షణకోసం అట్టిపెట్టిన సైన్యాలను ఇండియా కాశ్మీర్ నుంచి తొలగించడమేమి, చట్టసమ్మతంగా స్థాపించబడిన షేక్ అబ్దుల్లా ప్రభుత్వాన్ని తీసివేయడమేమి దురాక్రమణకు తలఒగ్గడమూ, బహు వ్యయ ప్రయాసలతో రక్షించబడిన కాశ్మీర్‌ను తిరిగి దుండగుల చేతులకు వప్పగించడం తప్ప మరొకటి కాదు.

పాకిస్థాన్ దుష్ప్రచారాన్ని, పాకిస్థాన్ ప్రజ్వలింపజేసే మత విద్వేషానలాన్ని, పాకిస్థాన్ పూర్వచరిత్రను గమనించిన వారెవ్వరూ ఈ విషయాన్ని శంకించవలసిన పనిలేదు.

పాకిస్థాన్‌ను సంతృప్తి పరిచేటందుకు కాకపోయినా, శాంతి నిమిత్తమైనా ఇండియా ఇంతవరకు అంతర్జాతీయ విషయాల్లో ఏ ప్రభుత్వం ప్రదర్శించని సౌమ్య భావాన్ని, సమరస వైఖరిని ప్రదర్శించింది. ఈ మంచితనమే ఇండియా దౌర్బల్యంగా ఇతరులు పరిగణించె స్థితి వచ్చింది. అందుచేత ఇంతటనైనా ఇండియా న్యాయమైన తన హక్కులను పట్టుదలతో కాపాడుకొనేందుకు ప్రయత్నించడం లెస్స. ఆ కారణంచేతనే "మేము శాంతి ఎధాన్ని అవలంబించినాము. కాని, ఆ శాంతికి అపాయ మేర్పడేట్టయితే, సంపూర్ణ విశ్వాసంతోను, సమధిక బలంతోను, ఆ అపాయాన్ని ఎటులైనా ఎదుర్కొనేందుకు సంసిద్ధులం" అని భారత ప్రధాని ప్రకటించడం సమయోచితం.

సికిందరాబాద్, అక్టోబర్ 2— రాయచూర్‌లో మొన్న జరిగిన ధాన్యం లూటీ విషయమై విచారణ జరిపేందుకు ఒక సంఘాన్ని నియమించాలని హైదరాబాద్ ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు స్టేట్ కాంగ్రెస్‌వర్గాలద్వారా తెలుస్తున్నది ఈ విచారణ సంఘంలో అధికారులు అనధికారులు వుండగలరట

బలవంతపు బ్రాహ్మణార్థం!



వర్కింగ్‌కమిటీలో చేరేవిషయమై పండిట్ నెహ్రూచేత ఎలాగైనా ఒప్పించడానికి అగ్రనాయకులందరూ యత్నిస్తున్నారు
("శంకర్స్ వీక్లీ" సౌజన్యంతో)

ఆపామాషీ

"వెంకప్పంగని పాములంత గడగడ వణకెన్" అని పూర్వం ఒక కవికి ఎవరో సమస్యనిచ్చి పూరించమన్నారట ఓడలు బళ్లు బళ్లు ఓడలు కావచ్చునేమోకాని, తోడేలును మేకపిల్ల సంహరించడం ఎన్నడైనా, ఎక్కడైనా సంభవిస్తుందా? మరి, కప్పను చూచి పాములు వణకడమేమిటో, ఆ రెంటినీ సృష్టించిన బ్రహ్మదేవుడికైనా కొరుకుడుపడని సమస్యగానే పరిణమిస్తుందనడంలో సందేహంలేదు కాని, బ్రహ్మదేవుడికి కొరుకుడువడక పోయినంత మాత్రంచేత మన కవి మాత్రం దానిని ఏమి సాధిస్తాడని సంశయించ నక్కరలేదు రవి కాననిచోట కవి కాంచును కదా! అందుకనే ఆ కడా సమస్యను ఇట్టే విప్పిచెప్పాడు పద్యాన్ని పూరిస్తూ "వెంకప్పంగని పాములంత గడగడ వణకెన్" అని చిక్కును విడదీశాడు:

ప్రతివాదులను నిర్జించే ప్రయత్నంలో ఇటువంటి చిక్కు సమస్యలనిచ్చి, చికాకు పెట్టడానికి ప్రయత్నిస్తూ వుంటారు చాలామంది కనకనే, పాండిత్యంతో, కవితా శక్తితో పాటు, వరోక్తులను విసరడం, ఎదురువానిని వెయ్యడం, హేళన చేసెయ్యడం, సమయస్ఫూర్తి మున్నగునవి కూడా వుంటేతప్ప, నెగ్గుకురావడం అసంభవమౌతుంది అసలు వాదోపవాదాలు జరిగేటప్పుడు ఇటువంటి వాటికే ఎక్కువ ప్రాముఖ్యం వుంటుంది వాదబలంకంటె వాదిబలంతోనే చాలామంది కొట్టుకొస్తూవుంటారు. ఎంత పాండిత్యమున్నా, ఎంత విజ్ఞానమున్నా, తన మనస్సులో వున్నది స్పష్టంగా చెప్పలేకపోవడమో, ఎదటివారికి నచ్చేతీరుగా వివరించలేకపోవడమో, ప్రతివాది కుంటి ప్రశ్నలకు సమాధానం చెప్పలేకపోవడమో జరిగే ఎకంలో అతగాడి వాదమంతా జావజావ అయి పూరుకొంటుంది అతడి విజ్ఞానం అక్కరకూ రాదు. రాణకూ రాదు. విషయపరిజ్ఞానం లేకపోయినా, పైచెప్పిన గారడీ ద్యలు తెలిసినవాడికీ "బ్లఫ్" చెయ్యడం నేర్చినవాడికీ మాత్రం విజయం తప్పదు:

ఇంతకూ, ఆ కాలంలో కనక "కప్పంగని పాములంత గడగడ వణకెన్" అన్న సమస్యను ఆ విధంగా పూరించాడు కాని, నిన్నమొన్ననో ఆ సమస్య నిచ్చి నట్టయితే, ఆ కవి మరొక విధంగా పూరించేవాడేమో నని పిస్తుంది

కప్పను జూచి పాము వణకడమె కాదు— పామును కప్ప పాప్-సీదాగా మింగేసిందనే తెలియవచ్చింది మొన్న కలకత్తానుంచి వచ్చిన వార్తవల బాలార్ ఘాట్ సమీపంలో ఒక గోదురుకప్ప 18 అంగుళాల పొడుగున వున్న ఒక తాచుపామును కబళించిందట కప్ప, పాము కలిసి గంటసేపైగా పోరాడాయి చివరకు కప్పనే వరించింది విజయలక్ష్మి! ఈ ప్రదర్శనాన్ని వీక్షించిన వందమంది గ్రామీణులు విపులంగా వ్యాసినవారు చెరారట.

[illegible]

కుండా తప్పు తప్పించుకొన్నదని సంతోషించడానికి మారుగా, 'అయ్యో, పాము చచ్చిపోయిందే! అందులో కప్పకు ఆహారమై, నిక్కష్టపు చావు చచ్చిందే!' అని విలపించే వారు కూడా వుండకపోరు

కార్మికులను యజమానులు పీడిస్తున్నప్పుడు నోరెత్తకుండా, కార్మికులు సమ్మెచేసినప్పుడు మాత్రం యజమానులు నష్టపోతున్నారని గోలచేసే బుద్ధిమంతులు ఈ కోవకు చెందినవారే! అంతగా అయితే అహింసద్వారా తమ హక్కులను సాధించుకోరాదా అని సలహా లిస్తారు. మీదపడి చంపుతున్న పామును, కప్ప అహింసతో యెదుర్కొడం ఏమిటో ఆ పరమాత్మునికి తెలియాలి, చెప్పే బుద్ధిమంతులకు తెలియాలి! బోధీ కప్పకు బోధించిన అహింసను వీరు పాముకు కూడా బోధిస్తే బాగుండును.

అహింస పరమ ధర్మమే అయినా, ధర్మసూక్ష్మాలను యెరగకుండా ఆ ధర్మాన్ని అవలంబిస్తే బెడిసి కొడుతుంది వైరీత్యాలకు దారితీస్తుంది పావురాన్ని డేగ చంపవస్తే దానికి ఆశ్రయ మిస్తాడు శిబిచక్రవర్తి. దానిని చంపవద్దని డేగను అర్థిస్తాడు. "మరి నా ఆకలి తీరేదెలా?" అని అది ప్రశ్నిస్తే, తన మాంసాన్నే కోసియిస్తాడు పావురానికి యిచ్చిన మాటను నిలబెట్టుకోడం, దానిమీద కలిగిన అనురాగం, దాని ప్రాణరక్షణకు తాను ప్రాణత్యాగం చెయ్యడానికి సిద్ధపడడం-ఇవే మనకు శిబిలో కనబడే విశిష్టగుణాలు విశరణం, కారుణ్యం అతడిలో మూర్తీభవించినాయి కాని, అతడు చూపించినమార్గం మాత్రం అనుసరణీయం కాదు ఈ డేగకు తన మాంసం కోసి యిచ్చాడు పావురాన్ని రక్షించాడు మరి మిగతా డేగలన్నిటికీ ఎలా ఆహారం సరఫరా చేస్తాడు? ఇతర జీవులను చంపి తినే జంతువు లన్నిటికీ ఆహారం ఏమి పెడతాడు? ఎన్నింటికని పెడతాడు? సింహం చేత గడ్డి కొరికిస్తాడా? అసంభవం శిబి చూపిన పరిష్కార మార్గంద్వారా, దేగల సమస్య తీరదు!

అరవిందఘోష్ అన్నాడు—"ఏసుక్రీస్తులు, గౌతమ బుద్ధులు రావచ్చు, పోవచ్చు కాని, ప్రపంచాన్నిఎట్టి నడిపించేది మాత్రం ప్రచండ రుద్రుడే: ప్రాణప్రదమైన ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ప్రాణహంతములు కూడా సృష్టిలోనే సంహారం జరుగుతున్నది. సంహారంనుంచే సృష్టి సాగుతున్నది' అని మనం గాలి పీల్చుకొని బతుకుతుంటే, ఆ గాలిలోనే అనేక జీవులు చచ్చిపోతున్నప్పుడు హింసాహింసలకు సరిహద్దులను నిర్ణయించడము ఎలా సాధ్యమౌతుంది! సమయ భేదం లేకుండా ఒకే ధర్మాన్ని అనుసరించడం ఎలా సాధ్యమౌతుంది?

అందుకనే, "క్రాస్" పరమాదర్శం కాదు, పొమ్మన్నాడు, అరవిందుడు!

—"యోగానంద"

నిరీక్షణ

(1 వ పేజీ తరువాయి)

విపరీతమైన పరిస్థితు లేర్పడితే ఆసియా రాజ్యాలు ఏం చేస్తవని కొందరు ప్రశ్నిస్తున్నారు దీనికి" అవి కలసివస్తే సరి అవసరమైతే అవి కలిసిరాకపోయినా చర్యలు తప్పవు' అనే సమాధానమే వినవస్తున్నది

ఎవరు తమ మిత్రులో, ఎవరు తమ శత్రువులో తేల్చి వేయడానికి దురాక్రమణ విప్పలమని, దురాక్రమణ ప్రతిఘటన లాభకరమని ఆసియా రాజ్యాలకు స్పష్టీకరించడానికి మిత్రరాజ్యసమితిలోని రాజ్యాలు, అట్లాంటిక్ రాజ్యాలు నిర్ణయించుకొన్నవని అమెరికన్ విదేశాంగశాఖకు సన్నిహితమైన ఒక వర్గంవారు అన్నారు

రష్యా తరువాతి చర్య?

ఇండియాద్వారా శాంతిసూచన సంభవమా?

వాషింగ్టన్, అక్టోబర్ 1— సమయం మించిపోతున్నప్పటికీ కొరియాలో యుద్ధవిరమణకు తోడ్పడగలమంటూ రష్యా తుది క్షణంలో ప్రతిపాదన చెయ్యడంద్వారా ఉత్తర కొరియనుల గౌరవాన్ని కొంతవరకు కాపాడడానికి రష్యా యత్నించవచ్చునని తెలుస్తున్నది

ఉత్తర కొరియనులు ఓడిపోతున్నప్పటికీ రష్యా ఇంతవరకు ఏ సూచననైనా ఎందుకు చెయ్యలేదు అని అమెరికన్ విదేశాంగశాఖ ఉద్యోగులు కొందరు ఆశ్చర్య పడుతున్నారు

కొరియాయుద్ధాన్ని మిత్రరాజ్యసమితే ప్రారంభించిందని, శాంతిస్థాపనకు తాను కృషి చేస్తున్నానని ఆంధోళనచేస్తూ, కొరియా విషయంలో ఏ కోశ్యం పెట్టుకోకుండా తటస్థంగా వుండడం, లేదా కొరియాలో యుద్ధవిరమణ సాధనకు తాను మధ్యవర్తిత్వం చెయ్యగలనని ఇండియాద్వారా [illegible] ఈ రెంటిలో రష్యా ఏదో ఒకటి చెయ్యవచ్చునని అమెరికన్ విభుణులు అభిప్రాయపడుచున్నారు

రష్యా ఏ ప్రయత్నమైనా చేసినా చెయ్యకపోయినా ఉత్తర కొరియా ఎరాజయంతో రష్యా [illegible] కమ్యూనిజం ప్రతిష్ఠ గిట్టిపెట్టి [illegible] ప్రాంతాల [illegible] ఉత్సహించే [illegible] రాజ్యాలు రష్యా తంత్రం [illegible] ఉద్యోగులు అభిప్రాయ పడుచున్నారు

మిత్రరాజ్యసమితి ఎరంగా ప్రచండాధిపత్యానికి అమెరికా [illegible] ప్రచారానికి రష్యా

గాంధీ జయంతి

(1 వ పేజీ తరువాయి)

అధ్యాపకులు సభా భవనం ఆవరణలో నేటి ఉదయం గాంధీ జయంతి జరిపారు సభ ప్రధాన కార్యదర్శి శ్రీ మోటూరి సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు హిందీలో వారు ప్రసంగిస్తూ మాతృదేశానికి మహాత్ముడు చేసిన మహనీయసేవను వివరించారు బాపూజీ బోధనలను తు చ తప్పకుండా అనుసరించవలసిందని ఉద్బోధించారు.

పిల్లలకు మిఠాయి పంచిపెట్టిన పిమ్మట ఉత్సవం సమాప్తమైనది

ఢిల్లీలో

న్యూఢిల్లీ అక్టోబర్ 2— ఢిల్లీ, న్యూఢిల్లీలలో నేటి తెల్లవారు జాము నుంచే గాంధీజయంత్యుత్సవాలు ప్రారంభించబడినవి, తెలవారుజామున ప్రభాత ఫేరీలు జరిపినవారు భానుడుదయించగానే రాజ్‌ఘాట్‌కు చేరుకుని అత్యంత భక్తి శ్రద్ధలతో త్రివర్ణ పుష్పమాలలను వుంచారు ప్రధాని పండిట్ నెహ్రూ సయితం ఉదయమేవచ్చి శ్రద్ధాంజలిఘటిస్తూ పూలమాలను గాంధీజీ సమాధిపై పెట్టారు.

పూనుకొనడానికిముందే తనకు ఉత్తర కొరియాలో ప్రాదేశికవాంఛలేదని అమెరికన్ రేడియో ప్రచారం ప్రారంభించింది

శాంతిస్థాపనకు మరింతగా అవకాశం

కొరియా యుద్ధంపై అచిసన్ ప్రకటన

న్యూయార్క్, అక్టోబర్ 1— కొరియాలో దురాక్రమణను తన యావచ్ఛక్తితోను ప్రతిఘటించడానికి మిత్రరాజ్యసమితి నిర్ణయించుకోడంతో శాంతిస్థాపనకు మరింతగా అవకాశం కలిగినదని అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ డీన్ అచిసన్ ఎబిసి రేడియో నెట్‌వర్క్ టెలివిజన్ కార్యక్రమంలో జరిపిన ఇంటర్వ్యూ సందర్భాన పేర్కొన్నారు

శాంతి నెలకొంగోరే మిత్రరాజ్యసమితి సభ్యత్వంగల రాజ్యాల భద్రతకు సమష్టికృషి చెయ్యడమే ఇప్పుడు జనరల్ అసెంబ్లి కర్తవ్యమని కూడా ఆయన అన్నారు

కొరియా పునర్నిర్మాణానికి తాను ఎంత కృషి చెయ్యగలిగేది మిత్రరాజ్యసమితి ఇప్పుడు ప్రపంచానికి విశదంచవచ్చునని, కొరియా సమస్య మూలంగా జనరల్ అసెంబ్లి ఎంత ముఖ్యమైన నిర్ణయాలను చెయ్యగలిగినదీ తేటపడుతున్నదని కూడా ఆయన అన్నారు.

తాజావార్తలు

టోకియో అక్టోబర్ 2— దక్షిణ కొరియన్ సైన్యాలు 38 వ అక్షాంశ రేఖ దాటి ఉత్తర కొరియన్ రేవుపట్టణం యాంగ్ యాంగ్‌ను వశపరుచుకొన్నమీదట మరి నాలుగు మైళ్లు-అంటే మొత్తంమీద ఏడుమైళ్ల వరకు పురోగమించాయి

చెణుకులు

"సమితి సేనలు ఉత్తర కొరియా సరిహద్దును అతిక్రమించి పోకూడదు"
—పండిట్ నెహ్రూ.

"సముద్రపు టలలు నే గిచినగీటు దాటి రాకూడదు"
—కాన్యూట్‌రాజు

★

"38 వ అక్షాంశరేఖపైకి సమితిబలాలు చేరిక"
—ఒక శీర్షిక.

మొత్తంమీద 38 వ అక్షాంశరేఖ "కొరియా దేశపు ఆలాట లిఖితారేఖ" కావచ్చు

★

"ప్రతి చిన్న విషయానికి మంత్రులు వద్దకు పోరాదు."
—శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు.

ఎందుకూ, మధ్యన యం. యల్. ఏ. లుండగా!

★

"బియ్యంలో గడ్డలు, ఊకా, తాలూ కలిసి ఉన్నట్టు సమాజంలో దుశ్శీలురు ఉంటారు"
—శ్రీ తిరుమలరావుగారే.

ఊకా, తాలూ, గడ్డలను ఏరివేసినట్టు వీరిని కూడా సమాజం నుంచి వేరుచేయడం జరగాలనేగా!

★

"ఇండియాలో బౌద్ధమతోద్ధరణకు డాక్టర్ అంబేడ్కర్ శపథం"
—ఒక శీర్షిక.

భారత ప్రభుత్వం న్యాయశాఖ ద్వారానేనా!

★

"రాజకీయాల్లో భారత ప్రధాని పండిట్ నెహ్రూ అద్వితీయుడు"
—సర్దార్ పటేల్.

"ఏకమేవా ద్వితీయం బ్రహ్మ" అని శ్రుతి వాక్యం.

★

"లంక నుంచి భారతీయులకు స్వస్తి"
—ఒక శీర్షిక.

మానవులకు దానవులకు ఏనాడు పొసగింది గనక!

గ్రహమండల యాత్ర

పారిస్, అక్టోబర్ 1— ఒక గ్రహం నుంచి మరొక దానికి ప్రయాణాలు సాగించడానికి కల అవకాశాలను గురించి దర్శించడానికి వివిధ దేశాల వైజ్ఞానికుల సమావేశం నిన్న పార్‌బోన్‌లో ప్రొఫెసర్ హెర్మి మైనర్ అధ్యక్షతను సమావేశమైంది, బ్రిటన్, అర్జంటైనా, డెన్మార్క్, స్వీడన్ ఉభయ జర్మనీల నుంచి పెక్కుమంది ప్రతినిధులు హాజరయ్యారు

(3 వ పేజీ తరువాయి)

కమ్యూనిస్టుల, వట్టియిచ్చిన తోయనాయకుని సాయుధులైన కమ్యూనిస్టులు పోలీసువేషములతో వారి యింటికి వెళ్లి మోసంచేసి బైటకితీసుకొనివచ్చి చంపి వారి తలకాయను వారి ఊళ్లోనే ఊరేగింపుచేసిరని తెలియుచున్నది ఇక కమ్యూనిస్టులంటే సాధారణ ప్రజలు భయపడితే ఆశ్చర్యమేమి? తుపాకులు లేకున్న మిలిటరీ ట్రైనింగు కాకున్న శ్రమకోర్చి సాంఘిక రక్షణకొంతైతే జీతభత్యముల పుచ్చుకొనకనే గ్రామరక్షణ దళాలలో చేరిన యువకులను ఎం ఎస్ పి వారు, సత్తెనపల్లి తాలూకాలో, కొన్ని ప్రదేశాలలో ఆధ్యక్షతరహితంగా, దూషిస్తూ, కొట్టుతూవుండుట జరుగుచున్నది. ఇందువల్ల గ్రామములకు యం. యస్ పి. వారి తోగాని, ప్రభుత్వము తోగాని సహాకరించవలెననే పుత్సాహం తగ్గుచున్నది.

నెల్లూరుజిల్లా కనిగిరి ఆత్మకూరు దర్శి, గూడూరు తాలూకాలలోను గుంటూరు జిల్లా వినుకొండ సత్తెనపల్లి పల్నాడు, నర్సరావుపేట, వంగోలు తాలూకాలకు సంబంధించిన కొన్ని గ్రామాలలో కాంగ్రెసు వారెన్నో బాధలకు, భయములకు లొంగక చాలాకాలంనుండి, ప్రభుత్వం, పోలీసుబలగాలతో కమ్యూనిస్టుల దౌర్జన్యాల సమయములలో సహకరిస్తున్నప్పటికి వారి విరోధులు కొందరు అనుచితమైన, రిపోర్టులు యిచ్చినారనే నెపంతో, తాలూకాజిల్లా కాంగ్రెసు పెద్దలనుగాని, తుదకు కలెక్టరునకు సంహోపిచ్చుటకైన యేర్పర్చబడ్డ కమ్యూనిస్టు వ్యతిరేక సంఘమునుగాని సంప్రతించకయే, అట్టి స్వచ్ఛంద కాంగ్రెసువాదులను పట్టి, తిట్టి కొట్టి అరెస్టుచేయుట, వారిని కమ్యూనిస్టు కేడీలుగా, జాబితాలు ప్రాయుట జరుగుచున్నది ఇందువల కాంగ్రెసువారిలోనే ప్రభుత్వం బలహీనపడుట పోలీసువారికి అండగావుండదగు కాంగ్రెసువారు వ్యతిరేకులగుట తటస్థించకమానదు.

అనేక గ్రామాలలో, కమ్యూనిస్టులుగా నుండిన వారు పరారియైపోగా, అప్పటి ప్రజలను వలుమారులు పరారైనవారిని పట్టియివ్వమని నిర్బంధ పర్చడం, కమ్యూనిస్టులన్న అమాకీ తెల్పగా సత్యరంగా వారిని పట్టుకొనుటకు పోలీసులు రాకపోవడం, వచ్చిన కొన్ని ప్రదేశాలలో గూడా, కమ్యూనిస్టుల వెంబడించి పట్టుకొనుటకు ధైర్యం చేయక పోవడం, తుదకు కమ్యూనిస్టుల ముట్టడించుటకు సాయుధులైన పోలీసులు పూనుకొనుటకు బదులు నిరాయుధులయిన ప్రజలనే ముందుకు త్రోయుట ద్వారా ఎం ఎస్. పి. వారు తమ ప్రతిష్ఠను వమ్ము చేసుకొంటున్నట్లు రిపోర్టులు వస్తున్నవి.

ఇది యిటులుండగా ఘాతుక కృత్యాలు చేస్తున్న కమ్యూనిస్టు అనుమానితులు ఏమే శెక్షనుల క్రింద అరెస్టుచేసి తాత్కాలికంగా డిటెన్షన్‌లో వుంచుచున్నారో ఆ విధంగానే సాధారణ కాంగ్రెసు వాదులైనవారిని, తెనాలి తాలూకా పెదపాలెంలోవలె అన్యాయంగా అరెస్టుచేసి అమర్యాదకులకు గురిచేయుచున్నారు.

ఇట్టి లోపాలను త్వరలో సరిదిద్ది కమ్యూనిస్టు వ్యతిరేకశక్తులను సంఘటితపరచి, కాంగ్రెసువారి సంపూర్ణ సహకారం పొందుట ప్రభుత్వ పవిత్ర ధర్మమని మరొకమారు హెచ్చరించారు.

చైనా హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

నవచైనా సర్వసేనాధ్యక్షుడు జనరల్ చూ టే, చైనా రక్షణసైన్యాలకు ఒక సందేశాన్ని పంపుతూ చైనా రాజకీయ సమైక్యతను, సార్వభౌమాధికారాన్ని సంరక్షించడం కోసం శక్తి సామర్థ్యాలను పెంపొందించుకోవలసిందని విజ్ఞప్తి చేశాడు.

పెకింగ్ రెడ్ స్క్వేర్‌లో చైనా రిపబ్లిక్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంలో సైనిక విన్యాసాల జరిపిన సైనికులనుద్దేశించి ప్రసంగిస్తూ ఇంతవరకు సాధించిన దానితో సంతృప్తి పడరాదని హెచ్చరించాడు.

కొరియా యుద్ధపరిస్థితి పట్ల తన ఆందోళనను ప్రకటిస్తూ, మన ఇరుగుపొరుగువారిపై దాడిచేసినప్పుడు, ఎట్టి పరిస్థితినైనా ఎదుర్కొనడానికి చైనా ప్రజావిముక్తి సైన్యం సర్వసన్నద్ధంగా ఉండాలని జనరల్ చూ టే హెచ్చరించాడు

చైనా గడ్డనుంచి కుమింగ్‌టాంగ్ అభివృద్ధి విరోధకులందరిని తుడిచిపెట్టవలసిన, బాధ్యత ప్రజావిముక్తి సైన్యానికి కలదని ఆయన హెచ్చరించాడు.

చౌన్-ఎన్ లై ప్రసంగం ముగిసిన వెంటనే చైనా ప్రజాసైన్యాలు, "చైనా రిపబ్లిక్ జిందాబాద్, తైవాన్ (ఫార్మోజా) టిబెట్‌ల విముక్తిని సాధించాలి, అమెరికన్ దురాక్రమణదారులు నశించాలి, అని దిక్కులు మార్మోగేటట్లు నినాదాలు చేశారు.

చైనా రిపబ్లిక్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంలో "రెడ్ స్క్వేర్" అంతా వేలకొలది ఎర్రజండాలతో, ఎర్ర పోస్టర్లతో, పువ్వులతో, ఎర్రదీపాలతో కోలాహలంగా కన్నుల పండువుగా అలంకరించబడింది

ఏడుగంటలసేపు జరిగిన, సైనిక విన్యాసాలలో, ప్రదర్శనలలో దాదాపు అయిదులక్షలమంది స్త్రీ పురుషులు, సైనికులు వేలకొలది బాలబాలికలు పాల్గొన్నారు ఈ ఉత్సవాలను మావ్ సేటుంగ్, తదితర చైనా జాతీయ నాయకులు, పెకింగ్‌లోని విదేశ రాయబారులు సందర్శించారు

నవచైనా సైనిక సామర్థ్యాన్ని నవచైనా సమైక్యతను నిరూపించే ఈ ప్రదర్శనాలను రెడ్ స్క్వేర్ చుట్టుప్రక్కల చెట్లెక్కి, గట్లెక్కి వేలకొలది పౌరులు తిలకించారు.

చైనా విప్లవ నాయకులతో బాటు రష్యా విప్లవ పితామహుడు స్టాలిన్ వియత్‌మిన్ విప్లవ నాయకుడు డాక్టర్ హోచిమిన్ ప్రభృతుల చిత్రపటాలను ధరించి పౌరులందరూ ప్రదర్శనాలు జరిపారు.

చైనా రిపబ్లిక్ ప్రథమవార్షికోత్సవ సందర్భంలో ఏర్పాటు చేయబడిన మూడు రోజుల కార్యక్రమంలోను నేటి ప్రదర్శనతే అత్యంత ప్రధానమైనది.

మావ్ - సే - టుంగ్ ప్రభృతి నాయకులు వేదిక నధిరోహించి వచ్చారు దిక్కులు పిక్కటిల్లేటట్లు ప్రజలు హర్షధ్వానాలు చేశారు.

ఎర్రటి బట్టమీద బంగారు అక్షరాలతో చైనా రిపబ్లిక్ వర్ధిల్లాలని, ప్రపంచ ప్రజల సమైక్యత వర్ధిల్లాలని నినాదాలు వ్రాయబడినవి.

రిపబ్లిక్ పట్ల గౌరవ సూచకంగా 54 ఫిరంగులు ప్రేల్చబడినవి ఆ సమయంలో 300 మంది సైనికుల మిలిటరీ బ్యాండ్ పై చైనా జాతీయ గీతాలు మనోహరంగా వాయించారు

నవచైనాలో కార్మికుల నీలి యూనిఫారం ధరించి అనేక వేలమంది యువతీయువకులు రెడ్ స్క్వేర్‌లో జరిగిన ఈ ఉత్సవాలలో పాల్గొన్నారు

చైనా సాయుధ సేవలకు చెందిన నాలుగు డివిజన్ల సైనికులు సాయుధులై సైనిక విన్యాసాలు చేస్తూ ఉండగా పైన 43, మూడు ఇంజన్ల విమానాలు ప్రదర్శన స్థలిపై వైమానిక విన్యాసాలు జరిపినవి.

ఆ తరువాత ముదురు నీలం యూనిఫారం ధరించి కార్మికులు పల్లెగొనులు తెల్ల టోపీలతో రైతులు, నీలపు లాగులు, తెల చొక్కాలు ధరించి 8—15 సంవత్సరాల వయస్సులోవు బాలబాలికలు చేత నినాదాలుగల అట్టలు, నాయకులచిత్రపటాలు పగ్గెరాల చేత ధరించి పెద్ద ఊరేగింపుగా రెడ్ స్క్వేర్‌లో ప్రదర్శనాలు చేశారు

మంగోలులా టిబెటనులు మియాలు, తదితర చైనా జాతుల ప్రతినిధులు రకరకాల దుస్తులు పాగాలు ధరించి ఈ ప్రదర్శనంలో పాల్గొన్నారు.

మావోకు స్టాలిన్ సందేశం

లండన్, అక్టోబర్ 1—

నవచైనా రిపబ్లిక్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంలో సోవియెట్ రష్యా అధినేత మార్షల్ స్టాలిన్ ప్రెసిడెంట్ మావోను ఒక అభినందన సందేశం పంపించాడు చైనా కమ్యూనిస్టు పార్టీకి సోవియెట్ కమ్యూనిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ కూడా ఒక అభినందన సందేశాన్ని పంపించింది

ప్రపంచశాంతి రక్షణదృష్ట్యా చైనా రష్యాల ప్రజలమధ్య ఇతోధిక స్నేహసంబంధాలు మరింత సుదృఢంగా నెలకొనగలవనే ఆశాభావాన్ని ప్రకటిస్తూ రష్యా విదేశాంగ మంత్రి ముష్యూర్ ఆండ్రీ విషిన్‌స్కీ చైనా విదేశాంగమంత్రి జనరల్ చౌ-ఎన్-లైకి ఒక అభినందన సందేశం పంపించారు.

నవచైనా సాధించిన అభివృద్ధి

చైనా కార్మిక నాయకుని వివరణ

వందలై లక్షల సభ్యత్వంకల అఖిల చైనా కార్మిక సమాఖ్య ఉపాధ్యక్షుడు మిస్టర్ లూ-పింగ్-యూ నేడు లండన్‌లో పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఫార్మోజా విముక్తిని చైనా ప్రజలందరూ తరతమ భేదాలు లేకుండా ఏకగ్రీవంగా కోరుతున్నారని అన్నాడు.

చైనా వ్యవహారాలలో అమెరికా జోక్యం చైనా ప్రజలందరికీ-ఎంతో ఆగ్రహాన్ని కలిగిస్తున్నదని కూడా ఆయన అన్నాడు

చైనా ప్రభుత్వవర్గాలలో విశేషమైన పలుకుబడిగల మిస్టర్ లూ బ్రిటన్‌లో కమ్యూనిస్టుల అధ్వర్యాన గల, బ్రిటన్ చైనామిత్రత్వ సంఘం ఆహ్వానంపై బ్రిటన్ ప్రజలకు చైనీస్ ప్రజల అభివృద్ధిని గురించి తెలియచెప్పడానికి ఇక్కడికివచ్చినట్లు తెలుస్తున్నది

ఈయన సెప్టెంబర్ 22 వ తేదీని పెకింగ్‌లో బయలుదేరి మాస్కో ప్రాగ్ నగరాల మీదుగా విమానంలో లండన్‌కు వచ్చాడు

ఇండియా ప్రెస్‌ట్రస్ట్ విలేకరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో తమ ప్రభుత్వాన్ని తాము కమ్యూనిస్టు ప్రభుత్వమనిపిలవబోమని, పీపుల్స్‌ప్రభుత్వమంటామని అదే దాని సక్రమమైన హోదా అని ఆయన అన్నాడు చైనాలో కమ్యూనిస్టుపార్టీ పలుకుబడి ఎక్కువ అని ప్రజలందరూ కమ్యూనిస్టు పార్టీని విశేషంగా బలపరుస్తున్నారని ఆయన అన్నాడు

చైనా కమ్యూనిస్టు పార్టీలో 50 లక్షల మంది సభ్యులు కలరని ఆయన అన్నాడు.

చైనా జనాభా 4750 లక్షల మంది అన్న సంగతి ఆంధ్రప్రభ పాఠకులకు విదితమే

అంతట ఆయన చైనా ప్రభుత్వం తలపెట్టిన భూస్వామ్య సంస్కరణలు 1951 లో పూర్తిగా అమలు జరుగగలవని, చెప్పి వచ్చే శీతకాలం నాటికి చైనాలో ఆహార పదార్థాల కొరత ఉండబోదన్నాడు

నవచైనాలో కార్మికులకే విశేష ప్రాధాన్యం కలదని అన్నాడు

నవచైనాలో 35 సంవత్సరాలలో నిరక్షరాస్యతను రూపుమాపడానికి గట్టిగా కృషి జరుగుతున్నదని అధికోత్పత్తి బాగా ప్రోత్సహించబడుతున్నదని అన్నాడు మిస్టర్‌లూ ప్రతినిధి వర్గంలో నలుగురు కళాశాల అధ్యాపకులు ఉన్నట్లు తెలుస్తున్నది

అస్సాంలో రెవెల్యూషనరీ కమ్యూనిస్టుల రహస్య స్థావరం చుట్టివేత

—శివ్‌సాగర్ డివిజన్‌లో పోలీసు బందోబస్తు

షిల్లాంగ్, అక్టోబర్ 2—

ఇంతవరకు పోలీసులకు చిక్కక తప్పించుకు తిరుగుతున్న రెవెల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ నాయకుని రహస్య స్థావరం శివ్‌సాగర్ ఎస్ డివిజన్‌లో వున్నట్లు అస్సాం పోలీసులు నేడు గుర్తుపట్టి దానిని చుట్టుముట్టారని, తెలుస్తున్నది.

పోలీసులు ఇంతటి దండయాత్రను ఇదివరకు జరుపలేదట.

ఈ రెవెల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు తన 200 మంది అనుచరులతో గ్రామాలపై దండయాత్ర జరుపడానికి సన్నాహాలు చేస్తున్నాడని, సి ఐ డి పోలీసులు అంటున్నారు

తాము ఆధునాతన ఆయుధాలతో ఆ దుండగులను ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నామని వారి రహస్య స్థావరమైన కొండచుట్టూ కందకాలు త్రవ్వుకొని సిద్ధంగా వున్నామని పోలీసులు అంటున్నారు.

స్పెషల్‌పోలీసు సూపరింటెండెంట్ ఆప్రాంతానికి వెళ్ళి విశేషంగా కట్టుదిట్టాలు చేస్తున్నారు వెంటనే శరణుపొందవలసినదని కమ్యూనిస్టునాయకునికి సూపరింటెండెంటు సందేశం పంపించాడట గ్రామీణులుకూడా ఆయనవద్దకువెళ్లి వ్యర్థంగా పోరాడవద్దని పట్టుబడడం మంచిదని సలహా యిద్దారట పోలీసులతో ప్రతిఘటించడంవల్ల పరిసరగ్రామాలవారందరికీ అపాయం తప్పదని వారు అన్నారట.

శివసాగర్ డివిజన్‌లో పోలీసు దర్యాలను ఆపివేయాలని, ఆదనపు పోలీసు దళాలను తొలగించాలని ఆ కమ్యూనిస్టు నాయకుడు షరతు పెట్టాడట.

400 మంది అరెస్టు

శివసాగర్ సబ్ డివిజనులో రెండువారాలుగా జరుగుతున్న హత్యలు, అరాజకం మున్నగువానిని అణచే సందర్భంలో పోలీసులు దాదాపు 400 మందిని అరెస్టు చేశారు. తరువాత వీరిలో కొందరు విడుదల చేయబడ్డారు.

లైసెన్సులేని ఆయుధాలు పోలీసులకు ఎన్ని దొరికాయో వివరాలు తెలీవు కాని విప్లవవాదులు పోలీసులు రాకముందే ఆయుధాలను కొన్నిటిని ధ్వంసం చేశారని, కొన్నిటిని దాచివేశారని తెలుస్తున్నది.

అస్సాం డిపీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ కె ఆర్ చౌధురీ, స్పెషల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి దాస్‌గుప్త ముఖ్య మంత్రితో దర్శనం కోసం షిల్లాంగ్‌కు తిరిగి వచ్చారు కాని ఆదనపు పోలీసు దళాలు మాత్రం కొంతకాలం వరకు ఆ ప్రాంతంలోనే వుంటాయట.

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ, అక్టోబర్ 2—

సెప్టెంబరు 30 వ తేదీ వుదయం 6 గంటలకు విజయవాడవద్ద కృష్ణానది ఆనకట్టపై నీటిమట్టం 74 అడుగులు ఉన్నది

"అమెరికా చైనాల స్నేహం బలపరచండి"

మావ్ సే-టుంగ్‌కు హెన్రీవాలెస్ సూచన

న్యూయార్క్, సెప్టెంబర్ 30—

అమెరికా మాజీ ఉపాధ్యక్షుడు మిస్టర్ హెన్రీ వాలెస్ చైనీస్ ప్రజారిపబ్లికన్ ప్రభుత్వాధ్యక్షుడు మావ్ సె-టుంగ్‌కు నేడు ఒక రైతు మరొక రైతుకు వ్రాసిన విధంగా లేఖ వ్రాస్తూ అమెరికా చైనాల స్నేహాన్ని సమర్థించవలసినదని కోరాడు

"మాస్కో అడుగులకు మడుగు లొత్తుతూ అమెరికాపై ద్వేషాన్ని పెంపొందించుకొనడంలో అర్థంలేదని చైనీస్ పత్రికలు అమెరికా పై విష ప్రచారం సాగించడం అక్రమమని మిస్టర్ వాలెస్ అన్నాడు

చైనాలో మీరు అమెరికాలో నేను వ్యవసాయసంస్కరణలను ప్రారంభించాము తృతీయ ప్రపంచ సంగ్రామం సంభవిస్తే మన కార్యక్రమాలకు అంతరాయం తథ్యం అని కూడా మిస్టర్ వాలెస్ అన్నాడు.

కామన్‌వెల్త్ ఆర్థిక ప్రణాళిక

కామన్‌వెల్త్‌లో చేరని ఆసియారాజ్యాలకు ప్రాతినిధ్యం

లండన్, సెప్టెంబర్ 30—

కామన్‌వెల్త్ మంత్రుల సమావేశంలో పాల్గొనడానికి గాను ఇండో-చైనా వియత్‌నాం లావోస్ కంబోడియా, మంత్రులు నేడు విమానంమీద ఇక్కడకు వచ్చారు ఇక్కడకు వచ్చిన వెంటనే బ్రిటన్ లోని ఫ్రెంచి రాయబారి మిస్టర్ రెనిమాస్సిగ్లిని కలుసుకున్నారు ప్రతినిధులుగావచ్చినవారిలో అనేక మంది వియత్‌నాం మంత్రివర్గంలో పనిచేసినవారే. వీరందరు ప్రతినిధులుగానే కామన్‌వెల్త్ సమావేశంలో పాల్గొంటారు

సయాం ప్రభుత్వం ప్రతినిధిగా లండన్‌లోని సయాం రాయబారి కూడా పాల్గొంటారు, ఇంక బర్మా ఇండొనీసియాలు మాత్రం పరిశీలకులుగా ఈ సమావేశానికి హాజరు కాగలవు

నెదర్లెండ్స్ వెస్టిండీస్ భవితవ్యం

వచ్చే వేసవిలో రౌండ్ టేబుల్ సమావేశం

హేగ్, సెప్టెంబర్ 30—

నెదర్లెండ్స్ వెస్టిండీస్ భవితవ్యాన్ని నిర్ణయించే నిమిత్తం వచ్చే సంవత్సరం వేసవిలో ఒక రౌండ్ టేబుల్‌సభ జరగగలదని ఇక్కడి అధికార వర్గాలవారు నేడు అన్నారు

ఈ సమావేశానికి సురినాం (డచ్ గయానా) నెదర్లెండ్స్ ఆంటిల్లిస్ దీవుల ప్రతినిధులు రాగలరట

ఆంటిల్లిస్ ద్వీప సమూహంలో క్యూరకావో అరుబా, బోనైర్ సెయింట్‌యూస్టేటియస్, సబా, సెయింట్ మార్టిన్ దీవు లున్నాయి.

రౌండ్ టేబుల్ సభ జరిగేలోపుగానే ఆంటిల్లిస్ దీవులకు ఇతోధికంగా స్వపరిపాలనాధికారం ఇవ్వడానికి నిర్దేశించబడిన ఒక పథకాన్ని డచ్ పార్లమెంటు సెప్టెంబర్ 27 వ తేదీని ఆమోదించింది

ఈ పథకం ప్రకారం ఆంటిల్లిస్ దీవులలో తాత్కాలికంగా కొత్త ప్రభుత్వం ఏర్పాటు చెయ్యబడుతుంది.

దీవుల ప్రతినిధులుండే సంస్థ "పాలెన్‌శు" ఎన్నికలు జరుగుతవి.

సురినామ్ విషయంలో కూడా ఇటువంటి ప్రణాళికే నిర్ణయించబడుతుంది.

డచ్ న్యూగినీ భావి

హేగ్, సెప్టెంబర్ 29—

పశ్చిమ న్యూగినీ పరిస్థితిపై సంయుక్త డచ్ ఇండొనీసియా ప్రతినిధివర్గాలు పంపిన నివేదికపై నేడు ఇక్కడ రెండవసారిగా రహస్య సమావేశం జరిగినది.

సమావేశానంతరం ఎట్టి ప్రకటన చెయ్యబడలేదు.

మిత్రరాజ్య సమితి కార్యాలయంలో జకార్తాపతాకం

లేక్ సక్సెస్, సెప్టెంబర్ 28—

మిత్రరాజ్య సమితి కార్యాలయ భవనముందు ఇండొనీసియన్ ప్రతినిధి వి ఎల్ ఎన్, పాలార్ ఇండొనీసియా పతాకాన్ని ప్రతిష్ఠించాడు. ఈ పతాకం ఇండియా ఇరాక్‌ల పతాకాలమధ్యగా వున్నది.

బొంబాయి, సెప్టెంబర్ 30—

టర్కీలో ఇండియా మాజీరాయబారి దివాన్ చమన్‌లాల్ ఇస్మాయెల్‌యూసఫ్ కాలేజీలో ఉపన్యసిస్తూ ప్రపంచ శాంతిస్థాపన దృష్ట్యా పండిట్ నెహ్రూ తగు తరుణంలో అగ్రరాజ్య చతుష్టయ సమావేశం ఇండియాలో ఏర్పాటు చేయ వలసినదని సూచించాడు ఈ సూచన నెహ్రూకు చిరకాలం క్రిందటే చేయబడిందనిచెప్పి ప్రస్తుత పరిస్థితులలో దేశప్రజలందరూ పండిట్ నెహ్రూను ఏకగ్రీవంగా బలపరచాలని ఆయన అన్నాడు.

నెహ్రూ నాయకత్వంపై సర్దార్ పటేల్‌కు పరిపూర్ణ విశ్వాసం

—ప్రధానితో విభేదాలు కలవన్న వదంతి ఖండన

ఇండోర్, అక్టోబర్ 2—

ప్రధాని పండిట్ నెహ్రూకు, తనకు విభేదాలు కలవన్న వదంతులను నేడు డిప్యూటీ ప్రధాని వల్లభాయి పటేల్ ఖండించారు కస్తూరిబా గ్రాంకు శంకుస్థాపన మహోత్సవాన్ని జరుపుతూ ఉపన్యసించిన సందర్భంలో నెహ్రూతో విభేదాల వదంతి ప్రసక్తితెచ్చి సర్దార్ పటేల్ ఇలా అన్నారు:

"గాంధీజీ నడిపించిన స్వాతంత్ర్య భారత సైన్యంలో మేమందరం సైనికులమే నేను డిప్యూటీ ప్రధానిని నేనెన్నడూ అనుకోలేదు. ఆ విషయాన్ని ఎన్నడూ పాటించలేదు. రాజకీయ రంగంలో ప్రధానమంత్రిఅయిన పండిట్ నెహ్రూయే నాయకుడు ఇందుకు తిరుగులేదు బాపూ బ్రతికి వుండగానే, తనకు నెహ్రూయే వారసుడుకావాలని ఎన్నుకొన్నారు.

"అంధకారబంధురమైన ఈ జగతికి తను చూపించిన దివ్యజ్యోతిని పండిట్ నెహ్రూ పట్టుకొనదగినవాడని బాపూ పదేపదే స్పష్టంగా చెప్పాడు.

అందువల్ల భారతజాతిపిత గాంధీజీ ఆశయాన్ని నెరవేర్చడం, ఆయన భావాలను గౌరవించడం మన విద్యుక్త ధర్మం బాపూజీ ఆశయాలను హృదయపూర్వకంగా సమర్థించనివారు దైవానికే అపచారం చేస్తున్నట్లు లెక్క.

"నేనూ గాంధీజీ సైనికులలోని వాడినే బాపూ ఆశయాలను సతతం వెన్నుపోటు పొడిచేకిరాతకుడను కాను నిజానికి నేను అగ్రనాయకులలో ఒకడినని అనుకోవడం లేదు రాజకీయరంగంలో నాకు కూడా స్థానం వున్నమాట వాస్తవమే గాంధీ మహాత్ముని అనుచరులలో ఒకడినిగా దేశానికి సేవ చేయడానికి నేను తీసుకున్నదే ఆస్థానం నా కంతే చాలు."

క్రమశిక్షణ చర్యల రద్దుకు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సలహా సంఘం అసమ్మతి

—విజయవాడ సమావేశంలో తీర్మానాలు

విజయవాడ, సెప్టెంబర్ 30—

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు వ్యవహారాల నిర్వహణలో శ్రీ యస్. కె పాటిల్‌కు తోడ్పడే నిమిత్తం ఎన్నుకోబడ్డ అయిదుగురు సభ్యుల సలహా సంఘం గత 28 వ తేదీన విజయవాడలో సమావేశమై, గుంటూరు మున్సిపల్ చైర్మన్ ఎన్నికల సందర్భంలోను, పశ్చిమ గోదావరి జిల్లా బోర్డు ఎన్నికల సందర్భంలోను కాంగ్రెసు క్రమశిక్షణకు విరుద్ధంగా అధికార కాంగ్రెసు అభ్యర్థులను ఓడించిన శ్రీ వి. వి పున్నయ్య, మాగంటి సీతారామదాసు గార్లపై ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు తీసుకున్న క్రమశిక్షణ చర్యను రద్దుచేస్తూ డాక్టర్ పట్టాభి సీతారామయ్య గారు తాము రాష్ట్రపతి పదవినుంచి ఒక వారం రోజులలో విరమించనుండగా ఉత్తరువులు జారీ చేసినందుకు అసమ్మతి తెలుపుతూ తీర్మానించారు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి తాత్కాలిక కార్యవర్గంగా వ్యవహరిస్తూ, నిధులను నిర్వహించడానికి తమ సంఘానికి అనుమతించవలసినదిగా కాంగ్రెస్ హైకమాండ్‌ను కోరుతూ ప్రథమ తీర్మానం చేశారు. అస్సాం భూకంప బాధితులకు సానుభూతి తెలియజేసి బాధితుల సహాయం నిమిత్తం అస్సాం గవర్నర్ ఏర్పరచిన నిధికి విరివిగా విరాళాలు యివ్వాలని ఆంధ్రులకు విజ్ఞప్తిచేస్తూ మరొక తీర్మానంచేశారు (ఈ రెండు తీర్మానాలు సెప్టెంబరు 30 వ తేదీ 'ఆంధ్రప్రభలో' ప్రకటించబడినవి. —ఎడిటర్)

ధాన్యసేకరణ విధానం

ధాన్యసేకరణ విషయంలో సలహాసంఘం వారు కింది విధంగా తీర్మానం చేశారు:

ఇంతకుముందు ధాన్యసేకరణ జరిగినగ్రామాలలోగూడ, రైతులశక్తిని గమనించక గ్రామీణ ప్రజల నిత్యజీవితావసరములతో, నిమిత్తం లేకుండా తిరిగి రెండవపర్యాయం, మూడవపర్యాయం ధాన్యసేకరణ ప్రారంభించినందున గ్రామాలలో రైతులు, వారినసుసరించి జీవించేవ్యవసాయకూలీలు తమకుటుంబ పోషణకు తిండిగింజలులేక బాధపడుతున్నారు. ప్రొక్యూర్‌మెంటు అధికారులు పండించేవారి, కనీస అవసరాలనుగూడ గమనించకుండా, కనుపించిన ధాన్యంలో సగానికిసగం నిర్బంధంగా, అనేక చోట్ల దౌర్జన్యంచేసిగూడ, తీసుకొనిపోవుటవల్ల ప్రజలలో అసంతృప్తి ప్రబలుతున్నది.

దీనివల్ల సాధారణమైన స్థానిక ధాన్యోత్పత్తిద్వారా ఆహార స్వయంసమృద్ధమైన ప్రాంతాలు కూడా, కరువు ప్రాంతాలుగా మారుతూండటం తటస్థిస్తున్నది ఫలితం, రేషన్‌లమీద ఆధారపడినబస్తీకే చాలీ చాలని రేషన్‌లపై అసంతృప్తి పొందుతుండగా, గ్రామాలుకూడా కరువు ప్రదేశాలుగా మార్చబడి వాటికిగూడ రేషన్‌లు సప్లయి చేయవలసిన ఆదనపు బాధ్యత ప్రభుత్వం నెత్తిమీద వేసుకొనడం తటస్థించక తప్పదు కనుక ఈ అదనపు నిర్బంధపు ప్రొక్యూర్‌మెంట్లు ఆపుదల చేయుటే శ్రేయస్కరమని సలహా యిస్తున్నారు

కమ్యూనిస్టుల ఘాతుకాలు

"కమ్యూనిస్టుల ఘాతుక కృత్యాలు. కృష్ణా గోదావరి జిల్లాలనుండి గుంటూరు నెల్లూరు కర్నూలు జిల్లాలకు నైజాము సరిహద్దు ప్రాంతాలు మెట్టగ్రామాలకు వ్యాపిస్తున్నవని, 1950 సెప్టెంబరు మాసంలో జరుగుచున్న కమ్యూనిస్టు దాడులే తెల్పుచున్నవి ఎల్లంపేట (మాచర్ల తాలూకా) లో కమ్యూనిస్టు బలగాలు ఎమ్ ఎస్ పి దళమును ఎదుర్కొని అనేకుల తీవ్రంగా గాయపరచి, నలుగురిని చంపి తుపాకులను దోపిడీచేసి వెళ్ళినారు

'వినుకొండ తాలూకా బొన్నపాడు గ్రామంలో

(మిగతా 2 వ పేజీలో)

కడపజిల్లాలో ఆహారపరిస్థితి విషమించే సూచనలు

జిల్లా ఆహార కమిటీ సభలో కలెక్టర్ ప్రకటన

కడప అక్టోబర్ 2—

రవాణాలో అన్నిటికంటె అగ్రస్థానం యిచ్చి వారం రోజులలోగా కనీసం 200టన్నుల బియ్యం కడపకు హుటాహుటిని చేర్చితేతప్ప జిల్లాలో ఆహారపరిస్థితి చాలాక్లిష్టంకాగలదని గత శనివారం నాడు సమావేశమైన జిల్లాఆహారకమిటీ సభలో కడపజిల్లాకలెక్టర్ శ్రీ బి మాధవరావు నాయుడు గారు విశదం చేశారు

కాలమాన పరిస్థితిని వివరిస్తూ వర్షాభావం కారణంగా జిల్లాలోని పెద్దపెద్ద చెరువులన్నీ ఎండిపోయివున్నాయనీ కొన్నిటిలో నీరువున్నా వారం రోజులకు సరిపడేమాత్రం వుందనీ కలెక్టరుగారు వివరించారు.

నెలల పర్యంతమైన వ్యాధిగ్రస్తతను తప్పించండి

కృంగదీయగలిగిన లివర్‌వ్యాధి, పిల్లలలో కొద్దికొద్ది జబ్బుచిహ్నములతోనే ప్రారంభమవును ఈ లక్షణములు విడువకుండాయున్నా, లేక తిరుగబెట్టుతున్నా, వాటి కారణములను వైద్యుని కనుగొననివ్వండి.

మలబద్ధకము లేక అతిసారము - వాంతులు - స్వల్ప జ్వరము - ఆహారమందరుచిత - పోమరితనము - చిరచిరలాడుట - కడుపు ఉబ్బరము లేక వాత - బరువు తగ్గిపోవుట.

జమ్మివారి లివర్‌క్యూర్

లివర్, ప్లీహ వ్యాధుల నివారణకు నిరోధనకుగూడా సహాయపడును అన్ని మందుల షాపుల్లో దొరకును.

గాంధీనగర్, విజయవాడ. బాజాబార్ విజయనగరము. ఇతరవైద్యశాలలు — బొంబాయి, నాగపూరు, ఢిల్లీ, కలకత్తా, తిరిచిరాపల్లి, బెంగుళూరు.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు, 2, బ్రాడీస్ రోడ్, మైలాపూరు, మదరాసు

అడ్రసు మార్పు

మాడరన్ ఇంజనీరింగు కంపెనీ

మద్రాసు

"స్లేవియా" డీసెలు ఇంజన్‌లు, "హన్సా" పిండిమరలకు, సోలు ఏజెంట్లు; మిషనరీ వ్యాపారులు

★

ఈ దిగువ వివరించిన వారి క్రొత్త భవనమునకు తే 4 సెప్టెంబరు 1950 నుండి మారినారని మిక్కిలి సంతసముతో తెల్పుచున్నారు.

2/27, బ్రాడ్వే, మద్రాసు

ఫోను నెంబర్ 2745 లో మార్పు లేదు పాత నెంబరే.

REDUCED SALE PRICE Rs. 15-8-0. SALE! SALE!! SALE!!!

జెంట్స్ లివర్ రిస్టువాచ్ నెం. 44 — 3 సంవత్సరం గ్యారంటీ



పూర్వపు ధర రూ 30/- ఇప్పటిధర రూ 15/8

స్విజ్ తయారు లివర్ మూమెంటు ఒక్కవిమిష మైనను తేడాలేక కాలం సరిగాచూపును. ఇండియా అంతట అనేకవేలు ఈ మాదిరి గడియారములు అమ్మియుంటిమి. కాని యింత తక్కువధరలకు అమ్మియుండలేదు చేతియందుధరించిన అంగారపు ఆభరణమువలె యుండును. రోల్డుగోల్డు కేస్ నెం. 44 రూ. 15/8

సుప్మా అండ్ కంపెనీ, పోస్టుబాక్సు నెం. 89, మద్రాసు

వీలున్నంతవరకు బస్సు ఖర్చు తగ్గించండి!

Ford

194 అంగుళాలవీల్‌బేస్ ప్రత్యేక బస్సు చట్టము

"194 అంగుళాల వీల్‌బేస్‌గల ఫోర్డు స్పెషల్ బస్ చట్టము" మామూలు బస్సుల్లోకంటె రెండింతల ప్రయాణీకుల స్థలము వుండేటట్లు బస్సుల బాడీలు కట్టేందు కనుకూలంగా నిర్మింప బడినది.

ప్రతి ఒక ప్రయాణానికి ఇదివరకంటె రెండింతల ప్రయాణీకులను తీసుకువెళ్లి ప్రయాణపుకాలము, ఖర్చులు తగ్గించండి.

జార్జి ఓక్స్ లిమిటెడ్.

హెడ్ ఆఫీసు—మద్రాసు

బ్రాంచిలు —బెంగుళూరు, బెజవాడ, కోయంబత్తూరు, మధుర, తిరువనంతపురము

సేలములో సర్వీసు స్టేషను

సబ్ డీలర్లు —కాలికట్ & తలిచ్చేరి సి సి ఆటోమొబైల్సు లిమిటెడ్ గుంటూరు బెజవాడ మోటారు స్టోర్సు మంగుళూరు ... నెల్లూరు ... తిరునల్వేలి ... తిరుచినాపల్లి, కుంభకోణం ...

దక్షిణ ఇండియా అంతటా పేరుగన్న ఫోర్డువర్తకులు

చెన్నపురి

మద్రాసు, అక్టోబర్ 1—

హిందూస్థానీ ప్రచార సభ్యాసమితి (త్యాగరాయనగర్)వారు అక్టోబర్ మూడవతేదీ సాయంకాలం ఆరుగంటలకు రంగస్వామి అయ్యంగార్ హాలులో హిందీ ప్రచార వారోత్సవం జరుపుతారు. మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. హెచ్. రామచంద్రరావుగారు అధ్యక్షత వహిస్తారు. శ్రీ పి శ్రీనివాసరావుగారు, శ్రీ ఎస్. ఆర్. శాస్త్రి ప్రభృతులు ఉపన్యసిస్తారు.

* * *

అక్టోబర్ రెండవ తేదీ సోమవారం సాయంకాలం 5-30 గంటలకు మైలాపూరులోని ఆంధ్ర మహిళాసభలో గాంధీజయంతి జరుపబడుతుంది. శ్రీ బులుసు సాంబమూర్తిగారు అధ్యక్షత వహిస్తారు. శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి శ్రీ వసంతరావు వెంకట్రావుగారలు ప్రసంగిస్తారు.

* * *

అక్టోబర్ ఒకటవ తేదీనుంచి చెన్నపట్నంలోని జనరల్ పోస్టు ఆఫీసు, మౌంట్‌రోడ్డు పోస్టు ఆఫీసు రాత్రి 10 గంటలవరకు కాక, 8-30 గంటలవరకు మాత్రమే పనిచేయాలని కేంద్ర ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

* * *

నేటి సాయంకాలం తిరువళిక్కేణి పెప్‌లంక్ పార్కులో బాలభట సప్తాహానికి మద్రాస్ కలెక్టర్ శ్రీ టి. ఎస్. రామచంద్రన్ ప్రారంభోత్సవం చేశారు. శ్రీ లాల్‌చంద్ దాదా అధ్యక్షతను జరిగిన ఈ పుత్సవంలో శ్రీ పి రంగనాయకులుచెట్టి శ్రీ టి ఆర్. కోదండరామ మొదలియార్, శ్రీ పి దొరైస్వామిపిళ్ళె ప్రభృతులు పాల్గొన్నారు. బాలభటోద్యమ ప్రాశస్త్యాన్ని ప్రజానీకానికి మరొకమారు వివరించడం నిమిత్తం ఈ పుత్సవాలు తలపెట్టబడిన విషయం పాఠకులకు విదితమే.

చెన్నరాష్ట్రానికి మరి 2,500 పోస్టు ఆఫీసులు

ఉదకమండలం, అక్టోబర్ 1—

ఇండియా మొత్తంపై కొత్తగా 4,608 పోస్టు ఆఫీసులు తెరవాలని ప్రభుత్వం తలపోస్తున్నట్లు తంతి తపాలాశాఖ డైరెక్టర్ జనరల్ శ్రీకృష్ణప్రసాద్ నేడు యిక్కడ వెల్లడించారు. వీటిలో చెన్నరాష్ట్రం వంతు 2,500 లట.

ఇండియాలోని హెచ్చుపెద్ద నగరాలలో నేటి నుంచి రాత్రివేళల పనిచేయనున్న పోస్టుఆఫీసుల ప్రయోగం జయప్రదమైతే మరికొన్ని నగరాలకుకూడా అట్టి ఏర్పాట్లు చేయబడగలవని వెల్లడించారు. నగరాలు ఉత్తరాల గ్రామకొనే తీరికలేని పెద్ద నగరాలవారి సౌకర్యార్థం పోస్టుఆఫీసుల పనివేళలు పెంచబడిన వన్నారు.

తపాలాఖర్చులు పెరిగిపోయిన రోజులలో పోస్టల్ సర్వీసుని హెచ్చుచేయడం సాధ్యంకాని మాటని స్పష్టంచేశారు.

రేపటి నాయకుల ఎన్నిక

డాక్టర్ లంక సుందరంగారి హెచ్చరిక

సికిందరాబాద్, అక్టోబర్ 1—

రాబోవు ఎన్నికలలో ఇండియా పార్లమెంటు, రాష్ట్ర శాసనసభలకు ఆంధ్ర నియోజకవర్గాల నుంచి పోటీచేసే అభ్యర్థులకు ఆరునెలలలో ఆంధ్రరాష్ట్రం సాధించలేకపోయినట్లయితే వోటర్ల ఆదేశాన్ని శిరసావహించి తమ సభ్యత్వానికి మళ్ళీ నెలలోనే రాజీనామా యివ్వగలమని, మనస్ఫూర్తిగా హామీయిచ్చేవారికి మాత్రమే వోటు చేయాలని డాక్టర్ లంక సుందరంగారు నేడు యిక్కడ ఒక బహిరంగసభలో వక్కాణించారు.

ఈ కృత్రిమార్గాన నడిపించే ఆంధ్రనాయకులకు బుద్ధి చెప్పి పనులు మానన్నమైందని గుర్తించవలసిందని ఆంధ్రప్రజానీకాన్ని ఉద్బోధించారు.

"నేడుకాకపోతే శతాబ్దంవరకుసున్న"

వయోజనుల వోటింగ్ పద్ధతి ఆంధ్ర రాష్ట్ర నిర్మాణానికి రాజమార్గం తీయకపోతే శతాబ్దంవరకు రాష్ట్రావతరణ కల్లయని వక్కాణించారు.

తెలంగాణాతో సహా పొరుగు రాష్ట్రాలలోని అన్ని ఆంధ్ర ప్రాంతాలను చేర్చి విశాలాంధ్రను వెంటనే నిర్మించడం అత్యావశ్యకమని నొక్కి చెప్పారు. విశాలంలో విశాలాంధ్ర ఉత్తరప్రదేశ్ తర్వాతి స్థానం అలంకరించ గలదన్నారు. విశాలాంధ్రావతరణకు ప్రతిబంధకంకాగల కార్యక్రమాలలో పాల్గొనవలదని తెలంగాణా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ సుందరంగారు నేటిపుదయమే యిక్కడకు వచ్చారు. అక్టోబర్ ఆరవతేదీని విజయవాడకు పయనమై వెళతారు.

నేపాల్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపన

నేపాల్ కాంగ్రెస్ ఆశయాల పునరుద్ఘాటన

కలకత్తా, సెప్టెంబర్ 30—

నేపాల్ కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యుడు జనరల్ సువర్ణ షంషేర్‌జంగ్ బహదూర్‌రాణా నేపాల్ ప్రముఖ నాయకుడు శ్రీ హిరణ్య షంషేర్ జంగ్ బహదూర్‌రాణా, ఉభయులు కలిసి నేడు ఒక సంయుక్త ప్రకటనచేస్తూ, వ్యక్తులపై దౌర్జన్య చర్యలు చేయడానికి నేపాల్ కాంగ్రెస్ ఎల్లప్పుడూ వ్యతిరేకంగా ఉన్నదని ప్రకటించారు.

నేపాల్ మహారాజాను చంపడానికి నేపాల్ కాంగ్రెస్ కుట్రచేసిందని ఆరోపిస్తూ నిన్న వెలువడిన ప్రకటనను ప్రస్తావించి ఇవే ఎత్తుగడలవల్ల కలిసి వచ్చేదిఏమీలేదని పైగా ఇందువల్ల ప్రజలకు వెరుపై భోగలదని వారు ఆ ప్రకటనలో హెచ్చరించారు.

తమ సభ్యులకు తాము ఎన్నడూ ఆయుధాలు సరఫరా చెయ్యడం లేదని అయినా నేపాల్‌లో పౌరస్వాతంత్ర్యం పూర్తిగా మృగ్యం కావడం చేతనే, ప్రజలను రహస్యంగా కలుసుకోవలసి వస్తున్నదని వారు ఆ ప్రకటనలో సూచించారు.

వ్యక్తిగతంగాను నేపాల్ కాంగ్రెస్ సభ్యులుగాను తమ రాజకీయాభిప్రాయాలను ఇదివరలో పెక్కుసార్లు బహిరంగంగానే ప్రచురించినామని, ప్రస్తుతం మహారాజాఎడల తమకు వ్యక్తిగతంగా ఎట్టి ద్వేషంలేదని, నేపాల్‌లో ప్రస్తుత ఫ్యూడల్ విధానాన్ని కూలద్రోయడమే తమ అభిమతమని వీరు ఆ ప్రకటనలో స్పష్టంగా పేర్కొన్నారు.

అఖిల భారతీయ హిందీ పరిషత్

బొంబాయి సమావేశం వివరాలు

(మన విలేకరి)

బొంబాయి, సెప్టెంబర్ 30—

అఖిల భారతీయ హిందీ పరిషత్ ద్వితీయ సమావేశం ఈ నెల రెండవవారంలో జరిగింది. ఆంధ్రప్రతినిధులు ఇద్దరు శ్రీ దిట్టూరి లక్ష్మీనారాయణశర్మ, శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగార్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

బొంబాయి కాంగ్రెస్ భవనంలో శ్రీ మోటూరి సత్యనారాయణగారి పరిచయ వాక్యాలతో సభ ప్రారంభమైనది. శ్రీ శంకరరావుదేవ్‌గారు అధ్యక్షత వహించారు. అస్సాం, ఒరిస్సా, సి. పి. గుజరాత్, బొంబాయి, మహారాష్ట్ర, కర్నాటక, తమిళ, ఆంధ్రప్రాంతీయ హిందీ ప్రచార సంస్థల తరపున వచ్చిన ప్రతినిధులందరూ పాల్గొన్నారు.

సభాధ్యక్షులు ఉపన్యసించిన తర్వాత ప్రతినిధులుగా వచ్చిన కార్యకర్తలకు తమతమ అభిప్రాయాలను వ్యక్తపరచుకొనడానికి అవకాశమిచ్చారు. శ్రీ సత్యనారాయణగారు సభ్యుల సందేహాలన్నిటికి సమాధానాలు చెప్పి మూడు కమిటీలు ఏర్పాటు చేశారు. మరునాటి ఉదయంనుంచి మధ్యాహ్నం రెండు గంటలకు, సిలబస్, పరీక్ష, శబ్ద-వ్యాకరణ విషయములపైన కార్యవిధానమును తయారు చేయడానికి ఒప్పించారు. అంతటితో ఆనాటి సభాకార్యక్రమం ముగిసింది.

మరుసటిరోజు మధ్యాహ్నం సమావేశానికి బొంబాయి హోం మంత్రి శ్రీ మొరార్జీ దేశాయి వచ్చారు. శ్రీ సత్యనారాయణగారు వారికి స్వాగతము చెప్పి ప్రతినిధులను పరిచయం చేశారు. "రాష్ట్రభాష-హిందూస్థానీ" పై బాపూజీ భావములను గురించి శ్రీ దేశాయి అరగంటసేపు ఉపన్యసించారు. పేరు మారినను రాజభాష-హిందీ స్వరూపం బాపూజీ భావములకు అనుగుణంగానే నిర్ణయింపబడిందని సంతోషాన్ని వ్యక్తపరుస్తూ కార్యకర్తలను ప్రోత్సహించారు. సబ్ కమిటీల రిపోర్టులు వరుసగా చదివినమీదట కొన్ని మార్పు కూర్పులతో అంగీకరించబడినవి.

మరల రెండుమాసములకు పరిషత్ తృతీయ సమావేశం మద్రాసులో జరపడానికి నిర్ణయం జరిగింది.

పండిత అవధనందన్, శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్య, శ్రీ యన్. రామచంద్రశాస్త్రి, శ్రీ పరశురామ్ నేనేజీ, జేఠాలాల్‌జీ, మహాలింగ ప్రభృతుల సహకారం సమావేశానికి పుష్టి నిచ్చింది. ఆనంద వసంత కౌసల్యాయున్, మగన్ లాల్ దేశాయి మొదలగు మహారథులు కూడా యిందు పాల్గొన్నారు. ప్రాంతీయ సంస్థలు నడుపుచున్న హిందీపరీక్షలకు పరస్పర సంబంధం కల్పించి కార్యవిధానంలో సంకుచిత భావములకెడమీయక అఖిల భారతీయ హిందీ పరిషత్ ద్వారా ఉన్నత పరీక్షలు నడిపిస్తూ రాజభాషకు చక్కని రూపమును, వికాసమును విస్తృత ప్రచారమును పెంపొందించుటకు ఈ సభలో పునాదులు పడినవి.

ఈ పరిషత్ ప్రథమ సమావేశం ఢిల్లీలో జరిగింది. సెంట్రల్ అసెంబ్లీ స్పీకరు శ్రీ మవ్‌లంకర్ గారు అధ్యక్షత వహించారు. రాష్ట్రపతి శ్రీ రాజేంద్రబాబూ, శ్రీ వల్లభభాయ్ పటేల్ ఆశీర్వదించారు. ఈ సమావేశకర్త శ్రీ మోటూరి సత్యనారాయణగారు ప్రాంతీయ హిందీప్రచార సంస్థలన్నిటినీ సంఘటితపరచి క్రమపద్ధతులలో అభివృద్ధిపరచుటకు ప్రశంసనీయమైనకృషి చేశారు.

వివిధ మత సామరస్యాన్ని సాధించిన ప్రజ్ఞానిధి

డాక్టర్ అనిబెసెంట్‌కు 103 వ జయంతి సందర్భంలో శ్రీ రాజగోపాలాచారి జోహార్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 1—

మానవ జాతిని సదుపదేశంతో సముద్ధరించి పవిత్రం చేసేవారు మహాపురుషులే కాని, సంస్థలు కావని కేంద్రప్రభుత్వ మంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేడిక్కడ జరిగిన డాక్టర్ బెసెంట్ 103 వ జయంతి సందర్భంలో వక్కాణించారు.

మతసంస్థలు ఇతర సంస్థలు మన కనుమరుగైపోయిన మహాత్ముల స్మారక చిహ్నాలుగా మిగిలిపోతాయి. ఆ మహాత్ములు చేసిన పనులను చేయలేవని ఆయన అన్నారు.

అనిబెసెంట్‌తో సంభాషించినవారు ఆమె వివేకానికీ హృదయ సౌందర్యానికీ ముగ్ధులైపోయేవారని అంటూ శ్రీ రాజగోపాలాచారిగారు ఆమె ప్రతిభా విశేషాలను ఇంకా క్రింది విధంగా వర్ణించారు -

"తమ వివేకంతోను ఆత్మగుణాలతోను ప్రజలను ముగ్ధులను చేసేవారిని కొందరిని మనం కన్నులార చూచాము రామకృష్ణ పరమహంస, మహాత్మాగాంధీ ఇలాటివారు. అనిబెసెంట్ కూడా వారి కోవలోనిదే.

గీతోపదేశం

"అన్నిమతాల పరమార్థం ఒక్కటే. పూజా విధానం ఏరీతిగావున్నా భక్తే నన్ను చేరుతుంది నేను వారి బాధ్యత చూచుకుంటాను" అని కృష్ణభగవానుడు అన్నాడు. ఈ మాట అని ఎంతకాలమైందో ఎవ్వరికీ తెలీదు. కాని దీనిని మనం ఇంతవరకు వినిపించుకోలేదు. పాత సంగతులను ఇప్పటి పరిస్థితులకు సన్నిహితంగా చేసే స్వభావంగల పండితులు, చరిత్రకారులు గీత 2,000 ఏండ్లదని నిర్ణయించుకున్నారు. దక్షిణపథంలో వేయి సంవత్సరాలకు ముందున్నట్లు భావించబడుతున్న శైవ వైష్ణవ భక్తులుకూడా తమ గీతాలలో గీతాచార్యుడు చెప్పినవాటినే వివరించారు.

వారు భక్తుడు ఏరూపంలో, ఏపేరుతో ధ్యానిస్తాడో భగవంతుడు ఆరూపంతో ఆపేరుతో ఆయనకు సాక్షాత్కరిస్తాడని ఒక ఆళ్వారు అన్నారు.

ఇటీవలి సంగతే తీసుకొండి, అక్బర్ చక్రవర్తి విశాలమనస్సును సర్వ మానవ సమానభావన్ని నేర్పాడు. ఫతేపూర్‌సిక్రిలో సర్వమత సమత్వాన్ని తెలిపే ఉత్సవం నేటికి జరుగుతున్నది. అక్బర్ గొప్ప దివ్యజ్ఞాని. అక్బర్ అస్తికలు ఆగ్రాసమాధిలో వున్నవి. మనకు మనస్సెప్పుడు వికసిస్తుందా అని ఎదురు చూస్తున్నవి.

"వందఏండ్ల క్రిందట దేశం సంధిగ్ధావస్థలో వున్నకాలంలోనే శ్రీ రామకృష్ణపరమహంస అవతరించారు. అన్నిమతాల పరమార్థం ఒక్కటే అని, అన్నిమతాలు సమానంగా గౌరవార్హాలే అనే సిద్ధాంతాన్ని అత్యంత వ్యాప్తిలోకి తెచ్చిన ఆమె అనిబెసెంట్.

సర్వమత సమత్వం

"ఆమె భారత స్వాతంత్ర్యంకోసం చేసిన పోరాటంలో మత ప్రచారం మరుగైపోయింది. కాని, ఆమె చేసిన సర్వమత సమత్వ ప్రచారం స్వాతంత్ర్యోద్యమానికి ప్రతికూలమేమీ కాదు. భారత జాతీయోద్యమానికి పునాది. అన్ని మతాల మతగ్రంథాలఎడల సమాన భక్తిశ్రద్ధలే అపర్వ మత సమానత్వ సిద్ధాంతపు పునాదిసడలితే మన స్వాతంత్ర్య భవనం కూడా శిథిలమౌతుంది"

'రోమన్ క్యాలెండర్' ప్రకారం గాంధీజీ, బెసెంటుల జయంతి ఒకేరోజు కావడం హర్షించదగింది. అన్ని మతాలు సమానమైనవని అన్ని పూజావిధానాలను ఒక్కటిగానే గౌరవించాలని భగవంతుని నామధేయాలు-ఈశ్వర్ అల్లా, రాం, రహీం, గాడ్-పరమార్థం ఒక్కటేనని వీరిద్దరూ తమ అనుచరులకు ఉపదేశించినవారు.

"తను దీర్ఘకాలం జీవించివుంటే, తన వారసులు తను చెప్పినట్లుఇతరదేశాల దేవతలను తన మత దేవతలను సమానంగా గౌరవించగలిగితే ప్రపంచంలోనిమానవులందరూ అన్నదమ్ములు గానుని బృహస్పతి పుత్రులమని భావించేకాలం వస్తుందని జూలియస్ సీజర్ అన్నట్లు ఇటీవలి ఒక రచయిత వ్రాశాడు.

'ఈ సాధన అనాదిగా జరుగుతున్నది కాని ఇంతవరకు సాధించలేకపోతున్నాము నేడు మనం జరిపే జయంతులవంటివి అసిద్ధికి తోడ్పడగలవని ఆశిస్తున్నాను.

"అలౌకికానుభూతికలవారు అసాధారణవివేకవంతులు ఆత్మసౌందర్య విలసితులు అప్పుడప్పుడు అవతరిస్తుంటారు వారు తమ సన్నిహితులకుప్రేమపాత్రులై వారిలో భక్తి జ్ఞానాలను వికసింపజేస్తారు. అలౌకికానుభూతి అసాధారణ దూరదర్శిత్వం మున్నగు వాటివల్ల వారు జీవన్ముక్తులైరౌతారు. అలాంటి వారిని ఆత్మసౌందర్యంతోను అసమాన వివేకంతోను ప్రజలను మంత్రముగ్ధులుగా చేసేవారిని మన కాలంలోనే చూచాము రామకృష్ణ పరమహంస, మహాత్మా గాంధీ అలాంటివారు జీవన్ముక్తులని వెంటనే మనకు తడుతుంది. అనిబెసెంట్ కూడా ఆకోవలోనిది. ఆమె తన అశేషప్రజ్ఞతో ఆత్మసౌందర్యంతో తనకాలంలోప్రజలను సమ్మోహితులను చేసేది తన అనుచరులలో ఆమె కలిగించిన భక్తావేశం కార్యదీక్ష అద్వితీయమైనవి.

"పూలగుత్తిని తేనెటీగలు మునురుకున్నట్లు స్త్రీలు పురుషులు ఆమెకాలంలో థియసాఫికల్ సొసైటీని మూగేవారు. ఆమె జీవించినప్పుడు థియసాఫికల్ సొసైటీ తేనెతెట్టుగా కనిపించేది కాని, ఆమె మరణానంతరం అన్ని సంస్థలలాగే థియసాఫికల్ సొసైటీకూడా ఆమె సాధించిన కార్యాలను సాధించలేకపోతుండడం శోచనీయం. దర్బేల మతసంస్థలు మహాత్ముల స్మారక చిహ్నాలుగా పరిణమిస్తాయేకాని వారి మిగిల్చిన పనిని చేయజాలవు. మహాత్ములే ప్రజాసామాన్యాన్ని సదుపదేశంతో సముద్ధరించి పవిత్రులనుగా చేయగలరుగాని సంస్థలు చేయలేవు.

తీర్చరాని ఋణం

"నేను బిసెంటును బాగా ఎరుగుదును. ఆమె క్రింద పని చేసే అవకాశం నాకు కలుగక పోయినా, ఆమెను వాద ప్రతివాదాలలోను, సహకారం కోసమో తరచు చూడడం సంభాషించడం తటస్థించేది. గాంధీజీకి బిసెంటుకు పరస్పరంకల అభిమానం, అభిప్రాయ భేదం, గౌరవం నాకు తెలుసు.

"ఆమె గాంధీజీని సంతోష పెట్టడం కోసం తను ముసలితనంలో కూడా మనకు మామతో చర్ఖా త్రిప్పి నూలువడకడం నేను చూచాను. ఆరోజులు తలచుకొంటేనే ఆనందం కలుగుతుంది. భారతదేశం ఆమె ఋణాన్ని తీర్చుకోజాలదు. తల్లిని కోల్పోయిన పిల్లలా ఆమె పశ్చిమ ఖండంనుంచి భారతదేశానికివచ్చి, ఇక్కడే వివిధ మార్గాల అపూర్వ శక్తులతో సేవచేసి యోగులులాగ అవతార పురుషులులాగ వేనకు వేల శిష్యులను అనుయాయులను సంతరించుకొంది. ఆమె ఆత్మ మనలను పవిత్రులుగా చేయుగాక: మనహృదయం విరాళోపహతమైనస్సుకు నవ చైతన్యం ప్రసాదించుగాక!"

భారతదేశానికి ఆమె చేసిన బహుముఖసేవ

చెన్నపురి సభలో జోహార్లు

మద్రాసు, అక్టోబర్ 2—

నిన్న సాయంకాలం గోఖలేహాలులో జరిగిన అనిబెసెంట్ 103 వ జయంతి సందర్భంలో పలువురు ఉపన్యాసకులు ఆమె భారతదేశానికి చేసిన బహుముఖ సేవనుగురించి వివరించారు. మద్రాసు మేయర్ డాక్టర్ చెరియన్ అధ్యక్షత వహించారు.

వై. ఎం. సి. ఎ. అధ్యక్షుడు కాప్టెన్ జి శ్రీనివాసమూర్తి ప్రసంగిస్తూ, అనిబెసెంట్ సాంఘిక, రాజకీయ ఆధ్యాత్మిక విద్యారంగాలలో అసమాన సేవ చేసిందన్నాడు. అఖిల భారత పత్రికా సంపాదక సంఘాధ్యక్షుడు శ్రీ పి ఆర్. శ్రీనివాసన్ మున్నగువారు ప్రసంగించారు.

శ్రీ బులుసు రామకృష్ణ రావుగారు

సాగర్, సెప్టెంబర్ 29—

శ్రీ బులుసు రామకృష్ణరావుగారు సాగర్ యూనివర్సిటీ విద్యార్థులచే యూనివర్సిటీ పత్రిక ముఖ్య సంపాదకులుగా ఎన్నుకోబడ్డారు. వీరు బందరు కాలేజీలో బి. ఏ. చదివి, ప్రస్తుతం ఇక్కడ ఎమ్. ఎ. ఎల్. ఎల్. బి. చదువుతున్నారు.

సవరణ

సెప్టెంబర్ 19 వ తేదీ ఆంధ్రప్రభ'' లో 'పండిత రాజవాటువులు'' క్రింద ప్రచురించబడ్డ విషయంలో "పీతునాధకు' అని వుండడానికి బదులు 'పీతునాధ అని పొరబాటుగా ముద్రించబడింది. పాఠకులు ఈ సవరణను గమనింతురు.

చింద్వారా జిల్లాలో చించిఖండ్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయింది.

"పరమ సాధువు, కాని వజ్ర సంకల్పుడు"

గాంధిజీకి అమెరికన్ నీగ్రో నాయకురాలి అంజలి

న్యూయార్క్, అక్టోబర్ 1—

"గాంధి పరమసాధువు అయినా వజ్రసంకల్పుడు అయనే దుర్మార్గమణ శక్తిని విజయంగా ప్రతిఘటించినవాడు." అని, గాంధి జయంత్యుత్సవ సందర్భంగా ఇక్కడ జరిగినసభలో మిసెస్ ఎడిత్ శాంపన్ ఉపన్యసిస్తూ పేర్కొన్నది.

మిత్రరాజ్యసమితి అమెరికన్ ప్రతినిధివర్గంలో సభ్యురాలైన మిసెస్ ఎడిత్ శాంపన్ ఇండియా లీగ్ ఏర్పాటుచేసిన ఈ సభలో ఉపన్యసిస్తూ ఇంకా కిందివిధంగా పేర్కొన్నది.

'ఇతరులపై ఆధిపత్యాన్ని వహించాలనేఅమానుషశక్తికి ఒకదానితరువాత మరొకటిగా ఎన్ని సౌకర్యాలుఇచ్చినా ఎంతగా లొంగిపోయినాదానిని సంతృప్తిపరచడం అసంభవమని నీగ్రోలమైనమాకు పూర్తిగానుభవమే దుష్టశక్తినిసమాధానపరచడం గాంధీజీకి గిట్టనే గిట్టదు దానిని ఆదినుంచి అంతంవరకు ప్రతిఘటించడమే ఆయన దీక్ష.

"దుర్మార్గమణ శక్తిని ప్రతిఘటించడానికి గల మూడు మార్గాలలోను అమెరికన్ నీగ్రోలమైనమా అనుభవమే. సమాధాన పడడం. ఆయుధాలతో ప్రతిఘటించడం అహింసాయుత ప్రతిఘటనోద్యమం — ఇవే ఆ మూడు విధానాలు. సమాధాన పడడం ద్వారా కొంతమందినీగ్రోలకు తృణమో, ఫలమోముట్టేది తాత్కాలికంగా లాభం పొందారు. దుష్టశక్తిని ఆత్మశక్తితో ప్రతిఘటించటం అమెరికన్ నీగ్రోలలో చాలామందికి తెలిసినా, కొద్దిమందికి మాత్రమే అందులోని ప్రావీణ్యంతెలుసు అయితే స్వాతంత్ర్యంలేని శాంతి "శ్మశాన శాంతి"యని మా అందరికి తెలుసు.

"గాంధీజీ దీనజన రక్షకుడు పతిత జనబాంధవుడు. జాతి వివక్షకు దారిద్ర్యానికి బలి అయినవారికి ఆయన తోడునీడ. గాంధి లక్ష్యాలు, నెహ్రూ ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిగా అవగతంచేసుకోడానికి ప్రత్యేకంగ మాకే అవకాశంవున్నదేమో. ప్రజాస్వామికంలో అహింసా విధానం ఒక్కటే సమంజసమైన ప్రతిఘటన విధానమని మాకు తెలుసు. అయితే ప్రజాస్వామిక విధానంలోకూడా చేరినలోపాలనుంచి బయట పడడానికి కమ్యూనిజమ్‌ను అమెరికన్ నీగ్రోలు కౌగలించుకొనబోరు. బానిసల వ్యాపారానికి, ప్రజాస్వామికానికి గల భేదం మాకు తెలుసు.

బానిసలకు నిరుద్యోగ సమస్య లేనేలేదని, అందుకు వారు తెగపొందవలసిన అవసరమే లేదని కూడా మాకు తెలుసు కాని, మామటుకు మేము శ్మశాన శాంతికోసం స్వాతంత్ర్యాన్ని తెగనమ్ముకోజాలము.

"అసంబద్ధమైన వివాదాలద్వారా నీగ్రోలను మోసగించడం అసంభవం. కొరియాయుద్ధాన్ని రంగుజాతులయుద్ధమని కమ్యూనిస్టులు ప్రచారం చేసినంతమాత్రంచేత మేము అసత్యాన్ని నమ్మే స్థితిలో లేము.

"కొరియా యుద్ధానికి వర్ణవివక్షణ సమస్యను కమ్యూనిస్టుప్రచారకులు అంటగట్టారు కాని, మిత్రరాజ్యసమితి తరపున 'కొరియాలో పోరాడుతున్న నీగ్రో సైనికుల సంగతి వారు చెప్పవే చెప్పరు. కొత్త ఇంపీరియలిజం ప్రమాదానికి ఆ నీగ్రో సైనికులే తగిన సమాధానం చెప్పారు."

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆంధ్రభాషా సమితి

కుహనా శాసనసభ సమావేశం

వాల్తేరు సెప్టెంబర్ 29—

ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థుల కుహనా శాసనసభా సమావేశము మొన్న ఇక్కడ 27 వ తేదీ బుధవారం జరిగినది.

శ్రీ పి. వేణుగోపాలరావుగారు ప్రధానమంత్రిగను, శ్రీ వి ఎట్టాళి రామారావుగారు సభానాయకులుగాను ఎన్నుకోబడిరి. శ్రీ పొన్నాడ సుబ్బారావు, శ్రీ యలి. రామనాథరావుగార్లు ప్రతిపక్షమునకు నాయకత్వం వహించిరి.

విద్యార్థులందరు చాల ఉత్సాహముగ నుండిరి సుమారు ఎడెనిమిది వందలమందితో నిండియున్న ఆ సభ ప్రశ్నలతో ప్రారంభమైనది. అనుబంధ ప్రశ్నలు చాల యుక్తియుక్తముగ నున్నవి. వాటికి ప్రభుత్వ స్థానాలలోనివారు చక్కని సమాధానములను ఇచ్చిరి. కాలాతీతమగుచుండుటచే చివరకు కొన్ని ప్రశ్నలు నిలిపివేయబడి విశ్రాంతి కాలమైన తర్వాత బిల్లుపై చర్చ ఆరంభమైనది. అనిర్దిష్ట శాఖామంత్రి గారగు శ్రీ బి. హెచ్. కృష్ణమూర్తిగారు భైతుకవృత్తి నివారణ బిల్లును ప్రవేశపెట్టిరి. ప్రతిపక్షం తరపున శ్రీ పొన్నాడ సుబ్బారావుగారును, శ్రీ బి. హెచ్. సత్యనారాయణమూర్తిగారును, శ్రీ కె. వి. గోపాలస్వామిగారును ప్రసంగిస్తూ, బిల్లులోని లోపములను వివరించిరి. మంత్రివర్గమువారును కొందరు ప్రసంగించిరి. చివరకు ఓటింగు ఫలితంగా బిల్లు పూర్తిగా త్రోసివేయబడినది.

నూజివీడు తాలూకా వ్యవసాయకూలీ సభ

(మన విలేకరి)

నూజివీడు, సెప్టెంబర్ 29—

అశోకా టాకీసులో మొన్న మధ్యాహ్నం నూజివీడు తాలూకా వ్యవసాయకూలీ సభ మాజీ కార్మికమంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారి అధ్యక్షతను జరిగినది. తాలూకా వ్యవసాయకూలీ సంఘాధ్యక్షుడు ఎలగాని గోపాలస్వామిగారు శ్రీ కూర్మయ్యగారికి స్వాగతమిచ్చారు. వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న యిబ్బందులను గురించి వారి సంఘ సమైక్యత గురించి ముమ్మందు రానున్న ఎన్నికలలో వారికి గల పాత్రను గురించి శ్రీ కూర్మయ్యగారు ఉపన్యసించారు. పశ్చిమ గోదావరిజిల్లా హరిజన నాయకుడు శ్రీ నూకా వెంకన్నగారు, దాసరి సంజీవరావుమున్నగువారుకూడా ఉపన్యసించారు.

రెండు రూపాయలతో నెలకు కుటుంబానికి వైద్యసలహాలు

బాగ్దాద్ డాక్టర్ యత్నం

బాగ్దాద్, అక్టోబర్ 1—

నెలకు రెండురూపాయల ఖర్చుతో ఒక్కొక్క కుటుంబం వైద్యసహాయం పొందుతున్నది. ఈ విధంగా బాగ్దాద్‌లో 500 కుటుంబాలు వున్నవి. ఇరాకీ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ ఇస్మాయల్ నాజీ కొత్తగా ప్రారంభించిన స్కీము వల్లనే ఈ 500 మంది కుటుంబాలు ఈ సౌకర్యం పొందగలుగుతున్నవి.

కుటుంబంలో గల వారి సంఖ్యతో నిమిత్తం లేకుండా నెలకు రెండు రూపాయలుకట్టి కుటుంబంలోవున్నవారి పేర్లు గల ఒక కార్డును తనకు పంపితే, ఆ నెలలోజులు ఆ కుటుంబంలోనివారి కేమి జబ్బుచేసినా తాను సలహా లివ్వగలనని, ఇదే తన స్కీము అని డాక్టర్ నాజీ అన్నారు.

నలుగురు సమర్థులైన డాక్టర్లు తనతోకలిసి పని చేస్తున్నారని వారిలో ఒక ఆడ డాక్టరు కూడా కలదని వివరిస్తూ, కొద్ది సంపాదనతో బ్రతుకులు వెళ్లమార్చుకొనేవారికి కూడా నిపుణులైన డాక్టర్లు సలహా లభించేటట్లు చేయడమే తన స్కీమ్ లక్ష్యమని అన్నారు.

వచ్చే సంవత్సరానికి ఒక పెద్ద ఆసుపత్రిని నిర్మించగలనని అనుకొంటున్నానని, అప్పుడు ఈ విధంగా నెలసరి రుసుం చెల్లించేవారికి, కొద్ది ఫీజుతో ఆసుపత్రిలోనే చికిత్స చేయడానికి ఏర్పాట్లు చేయగలనని ఆయన వెలిబుచ్చారు.

పశ్చిమ గోదావరిజిల్లా కమ్యూనిస్టు విడుదల

మద్రాసు, సెప్టెంబర్ 30—

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం ప్రకారం డిటెయిన్ చెయ్యబడివున్న పశ్చిమ గోదావరి జిల్లా కమ్యూనిస్టు శ్రీ దండు అప్పలరాజు తను కమ్యూనిస్టు పార్టీతో సకల సంబంధాలను వదులుకున్నట్లు హామీ యిచ్చినందున ఆయనను విడుదల చేయవలసిందిగా మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు చేసినట్లు నేడు మద్రాసు ప్రచారశాఖ డైరెక్టర్ ప్రకటించారు.

కృష్ణాజిల్లా కమ్యూనిస్టులు శ్రీ ఉమ్మినేని వుల్లయ్య, శాస్త్రి మల్లికార్జునరావు, మాదిరెడ్డి వెంకటనారాయణరెడ్డి గారలను రెండు నెలలవరకు పెరోల్‌పై విడుదల చేయాలని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు చేసినట్లుకూడా మద్రాసుప్రభుత్వ ప్రచారశాఖ డైరెక్టర్ ప్రకటించారు.

గుంటూరు మునిసిపాలిటీ వార్షికోత్సవం

గుంటూరు, సెప్టెంబర్ 29—

గుంటూరు మునిసిపాలిటీ వార్షికోత్సవం నిన్న 28 వ తేదీని శ్రీ నములూర్తి వీరభద్రస్వామిగారి అధ్యక్షతను మునిసిపల్ ఆఫీసులో జరిగింది.

ఈ సభలో మునిసిపాలిటీ కృషిని వివరిస్తూ శ్రీ వి. వి పున్నయ్యగారు ఒక నివేదికను చదివారు.

ఈ సభలో శ్రీ తెల్లాకుల జాలయ్యగారు, డి హనుమంతరావు, ఉన్నవ లక్ష్మీనారాయణపంతులు, అబ్దుల్ సలాం, చావలి సూర్యనారాయణ ప్రభృతులు ప్రసంగించారు.

అనంతరం అధ్యక్షులు తన బసలో అందరికి విందుచేశారు.

రాజకోట, అక్టోబర్ 1—

విద్యార్థులు నేడిక్కడ "హరిజన దినోత్సవం" జరిపి, హరిజన వాడకుపోయి అక్కడ ఆటలాడి, హరిజన బాలబాలికలతో భోజనం చేశారు. హరిజన వాడలను పరిశుభ్రం చెయ్యడానికి పని చేశారు.

మధ్యాహ్నం మంత్రులు, అధికారులు, కార్మికులు హరిజనులను ఆహ్వానించి వారితో పంక్తి భోజనాలు చేశారు.

సౌరాష్ట్రంలోని పలు పట్టణాలలో, గ్రామాలలో ఇదే విధంగా జరిగింది.

విపణి వీధి

ఢిల్లీమార్కెట్ ధరలు

[ఆస్సిరర్ హరియామల్, గడోడియా మార్కెట్]

ఢిల్లీ, సెప్టెంబర్ 30—

గుర్యాలు (84⅓ పౌనుల) మణుగు 1 కి రు 600—

లవంగాలు	..	185—
శొంఠి	..	205—
యాలకులు	..	130—14[illegible]
చెక్కలు	..	90—120
పసుపు (కరోద్)	..	50—
.. (నిజామాబాద్)	..	46—47
.. (దుగ్గిరాల)	..	48—
లిప్‌తూర్ కొబ్బరి	..	85—88
నగ్గుబియ్యం	..	58—
మిర్చి	..	80—120
జీలకర్ర	..	60—90
ధనియాలు	..	9[illegible]—107
నాము (కర్నూలు)	..	—60
సోంపు	..	50—60
మెంతులు	..	38—40
మామిడివరుగు	..	30—85
గసగసాలు	..	75—77
బాదం	..	98—14[illegible]
కిస్‌మిస్	..	88—105
జీడిపప్పు	..	140—14[illegible]

1950 అక్టోబర్ 3 మంగళవారం

వికృతినామ సంవత్సర

భాద్రపద బహుళ సప్తమి

సప్తమి రా॥ 7 20 గంటలవరకు

మృగశిర నక్షత్రం ఎ॥ 12-2' గంటలవరకు

వర్జ్యం: రా॥ 9-32 నుంచి 11 17 గంటలవరకు

రేడియో

(బుధవారం, అక్టోబర్ 4)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 ఎమ్. ఎల్. వసంతకుమారి (రికార్డులు); 7-30 ఉప్పలపాటి సూర్యనారాయణ (గాత్రపాట); 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 ఎమ్. వి. నాగరాజు (గీతావళి).

మధ్యాహ్నం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 చిత్రవాణి (రికార్డులు); 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు; 2 0 వేణువు; 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

సాయంత్రం 5-30 ఎ. జయలక్ష్మి (వీణ); 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 ఎమ్. వి. నాగరాజు (భావగీతాలు); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" వీరసాహారమునలని రోగాలు—ప్రసంగం, వెన్నెలలో—(జానపదం) విశేషాలేమిటి: ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" కురుపాండవ బలాబలాలు (మహాభారతము—పురాణ కాలక్షేపం 7-30 "తారాపథం" మహ్మద్ రఫీ షంషాద్; 7-45 పుస్తక పరిచయం; 8-0 ఉప్పలపాటి సూర్యనారాయణ (గాత్రపాట). 8-30 ఎ. జయలక్ష్మి (వీణ); 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 "గానసుధ" (రికార్డులు), 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211 3, 31 28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 టి. ఆర్. లింగప్ప (వీణ); 8-0 ఆంగ్లమున వార్తలు.

211 3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1-0 మహిళామండలి; 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 హిందీలో వార్తలు, 1-50 "ఫిలిం సంగీతం" (రికార్డులు); 2-10 మద్రాసు "బి" వలె.

211 3, 41 32 మీటర్లలో 4-30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు);

211 3, 49 30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు 270 3 మీటర్లలో 5-30 ఎ. ఆర్. ఆళిరాజ (సారంగి); 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆంగ్లమున); 6-20 ఎన్. జయలక్ష్మి(గాత్రపాట) 7-0 కె. ఎస్. దాస్ (గాత్రపాట); 7-30 ఆంధ్ర సమ్మేళనము; 8-0 సావిత్రి శ్రీనివాసన్ (గాత్రపాట); 8-30 మద్రాసు "బి" వలె; 9-0 ఆంగ్లమున వార్తలు; 9-30 మద్రాసు బి వలె; 10-0 శాస్త్రీయ సంగీతం (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి.

(బి)

270.3, 31.28 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 (రికార్డులు); 7-30 మద్రాసు "ఎ" వలె.

270.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 సినిమా పాటలు (రికార్డులు); 1-30 మద్రాసు "ఎ" వలె; 1-40 "ఫిలిం సంగీతం" (రికార్డులు) 1-50 తెలుగున వార్తలు; 2-0 గోటువాద్యం (రికార్డులు) 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

270.3, 31 28 మీటర్లలో 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; పరదేశాల పురాణగాథలు: హెర్క్యులెస్-(ప్రసంగం) ఛాయలు, కథలు, గుమ్మడికాయల దొంగా అంతుపాటలు అడుముకోవడం (ప్రసంగం) సంగీత పాఠం, 4-30 మద్రాసు "ఎ" వలె.

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 5-0 నుండి 7-0 వరకు 60 98 మీటర్లలో 5-30 మద్రాసు "ఎ" వలె; 6-20 "సాయం సంగీతం" (రికార్డులు); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" వీరసాహారమునలని రోగాలు—ప్రసంగం, వెన్నెలలో—జానపదం, విశేషాలేమిటి: ప్రకటనలు, ధరలు, వాతావరణం: 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" కురుపాండవ బలాబలాలు, (మహాభారతము—(పురాణ కాలక్షేపం); 7-30 మద్రాసు "ఎ" వలె; 7-45 వర్ధమాన భాష: వాఙ్మయం—ప్రసంగం: కోరాడ రామకృష్ణయ్య; 8-0 మార్గనంది (నాటిక); 8-30 మన్నార్‌గుడి ఎస్. నగనాదయ్యార్ (గాత్రపాట); 9-0 మద్రాస్ "ఎ"వలె 9 30 పెంజి లక్ష్మయ్యానాయుడు (వేణువు); 10-0 మద్రాసు "ఎ"వలె 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411.0 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 పి. చెల్లప్ప (గాత్రపాట); 8-0 ఆంగ్లమునవార్తలు; 8-15 బాలముకుంద్ (శాస్త్రీయ సంగీతం), 8-30 క్యమర్ జహాన్ (దాద్రా) 8-45 కన్హయాలాల్ (ఘజల్) 9-0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12-30 'సాజ్ సంగీత్' (రికార్డులు); 12-50 మహారాష్ట్రమున వార్తలు; 1-0 హిరాబాయి బరోడేకర్ బేగమ్ (రికార్డులు); 1-10 వాద్యసంగీతం (రికార్డులు); 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 ఆంధ్ర సమ్మేళనం" (రికార్డులు) 1-50 తెలుగున వార్తలు.

సాయంత్రం 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 బాలముకుంద్ (శాస్త్రీయ సంగీతం); 6-45 "గ్రామసీమ" పి. చెల్లప్ప (కర్ణాటక సంగీతం); 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామసీమ" మొండిపట్టు-నాటిక రచన: ఎస్. లింగమూర్తి, వీణ విశేషాలు, మార్కెట్ ధరలు, వాతావరణం; 7-45 కన్నడమున వార్తలు; 8-0 ఉర్దూలో వార్తలు; 8-30 కన్హయాలాల్ (భజన్), 8-40 క్యమర్ జహాన్ (ఠుమ్రీ); 9-0 ఆంగ్లమున వార్తలు, 9-15 హిందీలో వార్తలు; 9-30 శ్రోతల కోరికలు" 10-15 ప్రసార సమాప్తి.

అమెరికా నుంచి అస్సాం భూకంప బాధితులకు ఫుడ్ పార్సెల్సును సప్లయి చేస్తున్న అమెరికన్ కోఆపరేటివ్‌వారు కాశ్మీరుకు కూడా పార్సెల్సును పంపేస్తున్నారు.

మధ్యభారత్ మంత్రులకు సర్దార్ పటేల్ "వార్నింగ్"

'మీలో విభేదాలను త్వరలో పరిష్కరించుకొనకపోతే మీ ప్రభుత్వాన్ని ఢిల్లీ వశపరచుకోగలదు'

ఇండోర్, అక్టోబర్ 1—

మధ్యభారత్ మంత్రులు త్వరలో తమ గిల్లి కజ్జాలను మానుకొని పరస్పర సహకారం కుదుర్చుకోలేకపోతే మధ్యభారత్ పరిపాలనను కేంద్ర ప్రభుత్వం హస్తగతం చేసుకోవలసివస్తుందని ఇండియా డిప్యూటీ ప్రధాన మంత్రి సర్దార్ పటేల్ నేడిక్కడ ప్రకటించాడు.

సర్దార్ పటేల్ రెండురోజులు గడపడంకోసం ఢిల్లీనుంచి నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు హిందూస్థాన్ మజ్దూర్ సేవాసంఘంవారి ఆధ్వర్యాన జరిగిన కార్మిక ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన మధ్యభారత్ రాజకీయాలను గురించి ప్రస్తావించి పైవిధంగా అన్నారు.

ఆయన ఇక్కడ విమానం దిగింది మొదలు సాయంత్రంవరకు ఐదు సభలలో మాట్లాడారు. కస్తూరిబాగాంధీజాతీయస్మారకనిధి కార్యవర్గంసమావేశానికిఅధ్యక్షత వహించారు. ఆ సమావేశంలో ఇంతవరకు నిధి నిర్వహణలో జరిగిన పని సింహావలోకనం చెయ్యబడిందట. ఇండోర్ దగ్గర "కస్తూర్బా గ్రాం" అనేపేర సర్వసమృద్ధమైన ఒకగ్రామాన్ని కట్టడానికి ప్రాథమిక చర్యగా ఐదు లక్షల రూపాయలను అలాట్ చెయ్యడానికి సదరు కార్యవర్గం నిర్ణయించింది.

తర్వాత ఆయన మధ్యభారత్ రాజప్రముఖ్ ఇచ్చిన విందు పార్టీకి హాజరైనారు. ఈ సందర్భంలో మధ్యభారత్ మంత్రులు అభిప్రాయభేదాలను తగించుకోవాలని, ఐకమత్యంతో పరిపాలనను సౌష్ఠవం చెయ్యాలని ఉద్బోధించారు

తర్వాత ఇండోర్-మిల్లు యజమానుల సంఘంవారు సర్దార్ పటేల్‌ను చూచి తమ కష్టనిష్ఠూరాలను చెప్పుకొన్నారు. ప్రతి పరపరా సమస్యను గురించి కూడా వారు చర్చించారట.

ఇండోర్ జిల్లా యజమానుల సంఘంవారు కస్తూరిబా స్మారకనిధికి 51 000 రూపాయలను, మధ్యభారత్ మిల్లు యజమానుల సంఘంవారు అస్సాం భూకంప బాధితుల సహాయనిధికి 10,000 రూపాయలను ఆయనకు అందజేశారు.

శాసనసభ్యుల సమావేశం

మంత్రులు తమలోతాము సఖ్యపడకపోతే మధ్యభారత్ ప్రభుత్వాన్ని కేంద్రం హస్తగతం చేసికోగలదని సర్దార్ పటేల్ చేసిన హెచ్చరిక దృష్ట్యా పరిస్థితులను చర్చించడంకోసం మధ్యభారత్ శాసనసభ కాంగ్రెస్‌పార్టీ అత్యవసర సమావేశం నేటి రాత్రి 10 గంటలకు జరుపబడింది. అయితే ఈ రాత్రే ఒక నిర్ణయానికి రావడం సాధ్యం కాదని తెలుస్తున్నది.

హిందుస్థాన్ మజ్దూర్ సేవాసంఘం వారిచే ఏర్పాటు చేయబడిన కార్మిక సంక్షేమ కేంద్రం ప్రారంభోత్సవానికి అధ్యక్షతవహిస్తూ, ఐకమత్యం సంపాదించుకొని, తమ అభివృద్ధి కోసం గాంధేయపంథాను అనుసరించ వలసిందిగా సర్దార్ పటేల్ కార్మికులకు విజ్ఞప్తిచేశారు.

దేశ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తమ భవిష్యత్తును బాగుచేసుకోవడమో, పాడుచేసుకోవడమో తమ చేతులలోనే వున్నదని చెపుతూ, రైతులు, కూలీలు కలిసి ధర్మబద్ధమైన పంథా ననుసరించి కోతే ఇండియాలో కూలీ రాజ్యాన్ని స్థాపించడం కష్టం కాదని సర్దార్ పటేల్ అన్నారు.

ఆయన 20 నిమిషాలపాటు చేసిన ఉపన్యాసంలో బొంబాయి బట్టలమిల్లు కార్మికులసమ్మె, కార్మికులలో ఏకీభావం, మధ్యభారత్ రాజకీయాలను గురించి ప్రస్తావించాడు.

మధ్యభారత రాజకీయాలు

మధ్యభారత రాజకీయాలను గురించి చెపుతూ సర్దార్ పటేల్ ఇలా అన్నారు:

"ఇండోర్‌కు రావడం అసలు నాకు ఇష్టం లేదు. ఎందుకంటే ఇక్కడ ప్రజాప్రతినిధులైన శాసన సభ్యులు మంత్రులు పరిస్థితులను గందరగోళంచేసి విడిచి పెట్టారు అయితే రేపు అఖిల భారత కస్తూరిబాగాంధీ స్మారకనిధి కేంద్ర కార్యాలయ నూతన భవనానికి శంకుస్థాపన చెయ్యవలసి వున్నందున నేనిక్కడికి రాక తప్పింది కాదు అయితే ఈ విషయంలో నేనొక్కటి చెపుతాను మధ్యభారత్ రాజకీయాలలో ఈ రకమైన దుష్ట పరిస్థితులు ఇక ఎంతో కాలం సాగనివ్వరాదు

మధ్యభారత్ ప్రభుత్వాన్ని నడుపుతున్న ప్రజాప్రతినిధులు తమ బాధ్యతను తాము గుర్తించుకొని, త్వరలోనే తమ విభేదాలను తొలగించుకొని సఖ్యపడకపోతే కేంద్ర ప్రభుత్వమే ఈ స్టేట్ పరిపాలనను కైవసం చేసుకోగలదు ప్రభుత్వాన్ని తిరిగి రాజులకు కట్టబెటజాలం కాబట్టి కేంద్రప్రభుత్వమే ఈ భారాన్ని వహిస్తుంది

తమలో తమకుగల పిచ్చివిభేదాలను కట్టిపెట్టి, కాలానుగుణ్యంగా మధ్యభారత్ మంత్రులు వ్యవహరిస్తారని ఇంకా నేను ఆశిస్తున్నాను తమ గౌరవ ప్రతిష్ఠలను వారు బుగ్గిపాలు చేసుకొనకుండురుగాక అని కోరుతున్నాను"

మధ్యభారత్ రాజకీయాలను గురించి ఊరికే ప్రస్తావన వశాత్తు చెప్పానని, రేపు బహిరంగ సభలో ఈ విషయమై విపులంగా చర్చించగలనని ఆయన వెల్లడించాడు

బొంబాయి సమ్మె

బొంబాయి బట్టలమిల్లు కార్మికులపట్ల తమకు ఎంతటి సానుభూతి వున్నప్పటికీ తాము కలుగజేసుకోడానికి వీలులేని పరిస్థితి ఏర్పడ్డాయని సర్దార్ పటేల్ అన్నారు తాము కలుగజేసుకుంటే కార్మిక వివాదాలను పరిష్కరించడానికి తాము చేసిన చట్టాలను తామే అతిక్రమించడమవుతుందన్నారు వివాదాలు పరిష్కరించడానికి ఏర్పాటుచెయ్యబడ్డ న్యాయస్థానాలను కార్మికులు పూర్తిగా ఉపయోగించుకోవాలన్నారు అనిర్దిష్టంగా సమ్మెను సాగించడంవల్ల లాభంలేదని చివరకు బాధపడేదే వారు. నష్టపడేవారు. కార్మికులే నని. ఈ సమ్మె కాలంలో ఎవరూ వారికి తిండిపెట్టే వారుండరని సర్దార్‌పటేల్ అన్నారు సమ్మెను సాగిస్తున్న పోషకులనుగురించి చెపుతూ, కార్మికులంతా తమ చెప్పుచేతలలో వున్నారని లోకానికి ప్రదర్శించడాన్నే పోషకులు చూచుకొంటున్నారు గాని అందువల్ల కార్మికులకుకలిగే సాధకబాధకాలనుగురించి వారు ఆలోచించడమే లేదన్నారు.

దేశంలోని కార్మికులందరూ హిందూస్థాన్ మజ్దూర్ సేవక్‌సంఘం ఆధ్వర్యంక్రింద బలపడవలసిందిగా సర్దార్ పటేల్ (ఆయనే ఆ సంఘానికి అధ్యక్షుడు) కార్మికులందర్నీ కోరుతూ, బొంబాయిలో కార్మికులకు బలంలేదని తేలిపోయిందని, బలంవుంటే సమ్మె ఇంతకాలం సాగుదుగా వుండేదికాదని, చాలమంది కార్మికులు తిరిగి పనులలో ప్రవేశించడానికి ఆతురత పడుతున్నారు కాని ఇతర కార్మికులకు భయపడుతున్నారని అన్నారు.

"మనం ఈనాడు ఏమిచేసినా, మన గౌరవానికే భంగకరమైన మార్గాలను అవలంబించకుండా మాత్రం మనం చూచుకోవాలి హిందూస్థాన్ మజ్దూర్ సేవక్ సంఘం ప్రారంభించిన కార్మికోద్యమం విరామంలేకుండా ముందుకు సాగిపోయేటట్లు మనం కృషిచెయ్యాలి ఈ విషయంలో అహమ్మదాబాద్ కార్మికులు ఆదర్శ ప్రాయులు. కార్మికులలో విభేదాలు లేకుండా, అందరూ ఒక్కత్రాటిపై నిలిచి పురోగమించ వలసిందిగా మిమ్ము నేను కోరుతున్నాను" అని సర్దార్ పటేల్ కార్మికులను ఉద్బోధించాడు.

సంక్షేమ కేంద్రం

ఈ సంక్షేమ కేంద్రం హిందుస్థాన్ మజ్దూర్ సేవక్ సంఘం వారి ఆధిపత్యానగల కార్మిక సంఘాలనుంచి చందా చెయ్యబడిన సుమారు 1,30,000 రూపాయలతో నిర్మించబడింది.

ఈ కేంద్రంలో కార్మిక సేవాకర్తలకు శిక్షణ ఇవ్వబడుతుంది. దీనికి చెంది ఒక ముద్రాశాల వుంది. అందు ఒక కార్మిక వారపత్రిక ప్రకటించబడగలదు. ఒక హాస్టలు, ఒక ఆటస్థలం గలవు మధ్యభారత్ జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ కేంద్ర కార్యాలయం కూడ ఇక్కడనే వుండగలదు.

ఇండోర్ మిల్ మజ్దూర్ సంఘం 23,000 మంది కార్మికుల తరపున సర్దార్ పటేల్‌కు 11,001 రూపాయల నిధిని సమర్పిస్తూ, దానిని అస్సాంభూకంపబాధితులకు అందజేయవలసిందిగా కోరారు

ఇండోర్ బట్టలమిల్లుల గుమాస్తాలు ఆదే కార్యంకోసం 1,800 రూపాయలను సమర్పించారు.

తమ అణాలను పైసలను ఈవిధంగా తోడి పీడిత ప్రజల సహాయంకోసం వినియోగపరచినందుకు కార్మికులను సర్దార్ పటేల్ అభినందించాడు. ఒక ప్రాంతంలో ప్రజలుపడుతున్న బాధలకు మరొకప్రాంతంలో ప్రజలు ఈ విధంగా సానుభూతిని ప్రదర్శించేపక్షంలో మనమధ్యనుంచి బాధలు, అసంతృప్తిని తొలగించివేసుకోడానికి ఎంతోకాలం పట్టదన్నాడు.

భీమావ్యాపారం రక్షణ

ప్రత్యేక సంఘ స్థాపనకు శ్రీ కె. పి. గోయంకా సూచన

కలకత్తా, సెప్టెంబర్ 29—

భారతీయ భీమాకంపెనీల సంఘం 14 వ వార్షికోత్సవంలో శ్రీ కె పి గోయంకా ప్రసంగిస్తూ ఇండియాలోని భీమా వ్యాపారంలో నూరింట 72 వంతులు ఇప్పటికీ విదేశసంస్థలకే దక్కినా భారతీయ భీమా కంపెనీలు క్రమేపి అభివృద్ధి పొందుతూ వుండడం ముదావహమని అన్నాడు.

భీమా కంపెనీలు తమ మటుకు ఆస్తే పెట్టకొనే వ్యాపారంగాక, మిగులు వ్యాపారాన్ని తిరిగి భీమా చెయ్యడం (ఇన్స్యూరెన్స్) వల్ల విదేశాలకు 1 75,00 000 పోతున్నదనీ, దీని పరికట్టడంకోసం మనదేశంలోనే ఒక సంస్థను ఏర్పాటు చేసుకొనడం అవసరమనికూడా ఆయన అన్నాడు

అమెరికాపట్ల ఇండియా అభిప్రాయాలు

శ్రీ చలపతిరావుగారి వివరణ

హ్యూస్టన్, సెప్టెంబర్ 29—

"నేషనల్ హెరాల్డ్" పత్రికా సంపాదకులు శ్రీ చలపతిరావుగారు ఇక్కడ ఒకసభలో ప్రసంగిస్తూ మిత్రరాజ్యసమితిలో అమెరికా నేషనలిస్టు చైనాను బలపరచడంవల్ల, డూబ్ వెర్ట్ హ యాం లో వలె ఇవ్వను అమెరికాపట్ల భారతీయులకు అచంచల విశ్వాసంలేదని వివరించారు పత్రికా స్వాతంత్ర్యం ఆవశ్యకతను భారతీయ నాయకులు గుర్తించారని చెబుతూ. ఇండియా ప్రజలకు నేడు ఇతోధిక స్వాతంత్ర్యం కావలసివున్నదని ఆయన అన్నాడు

సిమ్లాలోని ప్రభుత్వ భవనంలో ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్‌ను 30 వ తేదీన పంజాబు మంత్రులు, గవర్నర్‌లు, పురప్రముఖులు కలుసుకున్నారు.

అస్సాం సంస్థలకు ప్రపంచ విజ్ఞాన సమితి సహాయం సంభవమట

షిల్లాంగ్, అక్టోబర్ 1—

భూకంపంవల్ల అస్సాంలో నష్టపడిన విద్యా సాంస్కృతిక, శాస్త్రీయసంస్థల పునర్నిర్మాణానికిగాను మిత్రరాజ్యసమితి తాలూకు ప్రపంచ విజ్ఞాన సమితి 20,000 డాలర్లను కేటాయించడానికి అవకాశంకలదని తెలుస్తున్నది.

ప్రపంచ విజ్ఞానసమితి తాలూకు ఆగ్నేయ ఆసియారంగ సలహాదారుడు డాక్టర్ అలెగ్జాండర్ వాల్‌స్కీ అస్సాంలో భూకంపంవల్ల విద్యా, సాంస్కృతిక, శాస్త్రీయ విజ్ఞాన ప్రచారక కేంద్రాలకు సంభవించిన నష్టాలను పరిశీలించిరావడానికై నియోగించబడినాడు. వాటి పునర్నిర్మాణానికి ప్రపంచ విజ్ఞానసమితి ఏ విధంగా సహాయం చేయగలదో సలహా లివ్వవలసిందిగాకూడా ఆయన అర్థించబడినాడు.

ఆయన భూకంపం దెబ్బతిన్న ప్రాంతంలో 339 చదరపు మైళ్ల మేరకు పర్యటించివచ్చి, ఆ సంస్థలు అన్నీ విపరీతంగా నష్టపడినవని పత్రికా విలేకరులతో అన్నాడు.

డిబ్రూగర్, ఉత్తర లఖీంపూర్ ప్రాంతాలలో ముఖ్యంగా ఆయన పర్యటనచేశాడు.

అధికారుల అంచనా ప్రకారం ఈ సంస్థలకు సంభవించిన నష్టం 14 లక్షల రూపాయలని. ఈ సంస్థలకు అవసరమైన వస్తువులు, సామాన్య గ్రంథాలయిచ్చి ప్రపంచ విజ్ఞాన సమితి సహాయం చేయగలదని కూడా డాక్టర్ వాల్‌స్కీ అన్నారు సమితిలో సభ్యత్వం కలిగివున్న దేశాలన్నింటిని విరివిగా విరాళాలు పంపవలసిందిగా వినతిచేయబడగలదని కూడా ఆయన సూచించాడు.

ఇండో-పాక్ సంబంధాలు

పండిట్ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30—

ఇండియా, పాకిస్థాన్‌లమధ్య ఇదివరలో జరిగివున్న నిర్యుద్ధ ఒడంబడిక (యుద్ధానికి తలపడకుండా సమస్యలను పరిష్కరించుకోవడం) తిరిగి పునరుద్ధరించబడిందని ప్రధానమంత్రి నెహ్రూ నేడిక్కడ వెల్లడించాడు. అయితే ఆ ఒడంబడికకు వెనకా ముందూ సంబంధ, అనుబంధ విషయాలేమీలేవని, నిర్యుద్ధ ఒడంబడిక అంటే నిర్యుద్ధ ఒడంబడికేనని ఆయన వివరించాడు.

అదిగాక మరొక 'రెండు' ముఖ్య సమస్యల విషయంలోకూడా పరిష్కార మార్గాలను సూచించామని ఆయన అన్నాడు. శరణార్థుల ఆస్తులు, కాలువ నీటి పంపకం ఈ రెండు సమస్యల పరిష్కారానికి ఉభయదేశాల ఉన్నత న్యాయమూర్తులతో ఒకట్రిబ్యునల్ ఏర్పాటుచెయ్యాలని ఇండియా పాకిస్థాన్‌కు సూచించిందన్నాడు. ఈ ట్రిబ్యునల్ తీర్పుకు కట్టుబడివుంటామని కూడా ప్రకటించాడు

అటువంటి ఒక ట్రిబ్యునల్‌ను ఏర్పాటు చేస్తే అది ఈ సమస్యలను న్యాయదృష్టితో పరిశీలించి సవ్యమైన తీర్పును ఇవ్వగలదని అంటూ, ఒకవేళ ఏదైనా విషయాల మీద ఆ ట్రిబ్యునల్ ఏకాభిప్రాయానికి రాలేకపోతే ఆ విషయాల పరిశీలనకు మరొక విధానాన్ని అవలంబించవచ్చునని పండిట్ నెహ్రూ ఉగ్గడించాడు. ఈ సమస్యలపై పూర్తి అంగీకారం కుదరకపోతే, కనీసం పరిష్కారమార్గమైనా ముఖ్యతరం కావడానికి అత్యంతరం వుండదన్నాడు.

"పాకిస్థాన్‌కు మనకు మధ్య ఏర్పడగల అన్ని వివాదాల సందర్భంలోనుకూడా ఇట్టి ట్రిబ్యునల్ పరిష్కారమార్గాన్నే అవలంబించదలచాం. కాగా, పాకిస్థాన్‌తో నిర్యుద్ధఒడంబడికను పునరుద్ధరించుకోవడమేగాక, వివాద సమస్యల పరిష్కారానికొక మార్గాన్నికూడా పాకిస్థాన్‌కు మనం సూచించాం" అని పండిట్ నెహ్రూ అన్నాడు.

"ఇండియా, పాకిస్థాన్‌లు రెండూ కూడా మిత్రరాజ్య సమితిలో సభ్యదేశాలే కదా, నిర్యుద్ధ ఒడంబడిక చేసుకోవలసిన అవసరం ఏమి వచ్చింది?" అని ప్రశ్నించగా—అది సత్యమేననీ, అయినప్పటికీ ఇటువంటి ఒడంబడిక ఒకటివుంటే ఉభయదేశాల ప్రజలకు పూర్తిగా యుద్ధభయం తీరి, పరస్పరం స్నేహంగా వివాదాలను పరిష్కరించుకోడానికి అవకాశం ఏర్పడుతుందని పండిట్ నెహ్రూ అన్నాడు:

పాకిస్థాన్ ప్రధానమంత్రి తనకొక లేఖ వ్రాసినట్లు పత్రికలలో వార్తపడిందని, తనకుమాత్రం అట్టిలేఖ ఏదీ ఇంకా అందలేదని ఆయన వెల్లడించాడు.

శరణార్థుల ఆస్తిహక్కుల రిజిస్ట్రేషను

బొంబాయి, సెప్టెంబర్ 30—

ఇండియా ప్రభుత్వపు సంయుక్త ప్రధాన క్లెయిమ్సు కమీషనర్ మిస్టర్ ఎస్ బి కపూర్ నిన్న బొంబాయివచ్చి, సింధ్ హిందూ సేవా సమితివారి నాయకులతో శరణార్థుల ఆస్తిహక్కుల రిజిస్ట్రేషనుగురించి చర్చించాడు.

రు 20 వేలకు తక్కువ మొత్తాలకు కూడా రిజిస్టరు చెయ్యవలసిందిగా ఆయా అధికారులకు ఉత్తర్వుచేస్తానని ఆయనవాగ్దానంచేశాడు పంటలు, తోటలు, ముడిపదార్థాలు చరాస్తులలోకి పోతాయి కాబట్టి రిజిస్టరు చెయ్యబడవనీ, వ్యవసాయ క్షేత్రంలో స్థాపించబడ్డ యంత్రాలు మాత్రం స్థిరాస్తులలోనే రిజిస్టరు చెయ్యబడతాయనీ ఆయన వెల్లడించాడు.

ముస్లింల పునరాగమనం: హిందువుల వలస

కరాచీ సెప్టెంబర్ 29—

రేపు కరాచీనుంచి 1500 మంది ముస్లిం శరణార్థులను తీసుకుని ఒక ప్రత్యేక రైలు ఇండియాకు బయలుదేరుతున్నదని తెలుస్తున్నది.

ఇండియాకు తిరిగి పోతున్న ముస్లిం శరణార్థులు 6 000 మందిలోను వీరు మొదటి జట్టు ఇదివరలో 5 000 మంది ముస్లింలు తిరిగి ఇండియాకు పోయి వున్నారు అక్టోబరు నెలాఖరుకు ఈ 6000 మంది కూడా ఇండియాకు వెళ్లగలరు

సింధునుంచి హిందువులు ఇండియాకు పారిపోయి రావడం ఏ మాత్రమూ తగ్గలేదని ఒక బొంబాయివార్త తెలుపుతున్నది.

నేషు ఎస్ ఎస్ సరస్వతి నౌకమీద 60 మంది హిందువులు కరాచీనుంచి బొంబాయికి వచ్చారట అందులో ఒక శరణార్థి యు పి, ఐ విలేకరితో మాటాడుతూ, ఢిల్లీ ఒడంబడికకు పూర్వం వున్న పరిస్థితులే నేడుకూడా సింధులో వున్నాయనీ, దిక్సన్ పరిష్కారయత్నం విఫలమైనాక సింధులో హిందువులు అతి పీడంగా చూడబడుతున్నారని ఎద్దు ఎర్రగుడ్డను చూచినటు హిందువును చూచి ముస్లింలు ఎర్రబడుతున్నారని అన్నాడు.

దేశ రక్షణలో యువకుల బాధ్యత- కాంగ్రెసు అధ్యక్షుని ఉద్బోధ

కలకత్తా అక్టోబర్ 1—

జపాన్‌లోని "ఆత్మ విధ్వంసక దళాల" నమూనాలో మాతృదేశ రక్షణకోసం భారత యువకులు ఆత్మార్పణ చేయాలని, ప్రాణాలను లెక్కగావక పోరాడడానికి సర్వసిద్ధులై వుండాలని, అవసరం వచ్చినప్పుడు వారే దేశరక్షణలో ద్వితీయ రక్షణ శ్రేణిగా తయారు కావలసి వుంటుందని కాంగ్రెస్ అధ్యక్షుడు టాండన్‌జీ నేడిక్కడ ఒక శరణార్థుల మహాసభలో మాట్లాడుతూ ఉద్ఘాటించాడు

చిన్న చిన్న విషయాలపై వివాదాలుపడవద్దని యువకులను కోరుతూ, సాహసోపేత కార్యనిర్వహణ మనస్తత్వాన్ని అలవరచుకొనవలసిందిగా ఆయన యువకులను కోరాడు

ఏదివస్తేరానీ—అనే ధైర్యసాహసాలు గల యువకులు కావాలని. దేనికీ భయపడగూడదని. ప్రజలనందర్నీ ఆదేవిధంగా యువకులు తయారు చెయ్యాలని జవసత్వాలు. ధైర్యసాహసాలు యువకుల జీవితాదర్శాలుకావాలని ఆయన ఉద్బోధించాడు

పాకిస్థాన్‌పట్ల మరికొంచెం కఠినంగా వ్యవహరించడం అవసరమని అంటూ అయినా ఇది అంతర్జాతీయ సమస్య అని, ఈ విషయంలో ఇండియా ప్రభుత్వం తగిన చర్య తీసుకోవాలని అన్నాడు.

తమ ఇబ్బందులను గురించి రాష్ట్రకాంగ్రెస్ నాయకులకు చెప్పుకోవలసిందిగాను. వారి ద్వారా వాటిని తొలగించుకోవలసిందిగాను శరణార్థులను కోరాడు.

హిందీని "ఆధునికం" చెయ్యవలసిన అవసరం

బాల ముకుందగుప్త స్మారక సంఘ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ, హిందీ భాషలోను హిందీ సాహిత్యంలోను ఆధునిక పద్ధతులను ప్రవేశపెట్టడం అవసరమని టాండన్‌జీ వక్కాణించాడు.

పూర్వం ఒకప్పుడు భారత జాతీయ భాషగా వుండిన సంస్కృతభాష కాలానుగుణ్యంగా మారక పోవడం వల్ల వెనకబడి పోవలసి వచ్చిందని చెబుతూ, సంస్కృత భాషకు పట్టిన గతే హిందీ భాషకు కూడ పట్టకుండా చూచుకోవలసిందిగా హిందీ రచయితలను టాండన్‌జీ హెచ్చరించాడు. దేశకాలానుగుణ్యంగా భాషకూడ మారాలన్నాడు. హిందీ శైలిలోను, వ్యాకరణంలోను సంస్కరణ జరగాలన్నాడు.

హరిజన బాలబాలికలు

కాళీఘాట్‌లో జరిగిన హరిజన బాలబాలికల సాలుసరి ఆటలపోటీ ఉత్సవానికి అధ్యక్షత వహిస్తూ, హరిజనాభివృద్ధి ఆవశ్యకతను గురించి వివరించాడు. 300 మంది హరిజన బాలబాలికలు ఆయనకు స్వాగతమిచ్చారు.

హౌరా మైదానంలో పశ్చిమ బెంగాల్ జిల్లా బోర్డులు, హౌరా మునిసిపాలిటీ కలిసి టాండన్‌జీని సన్మానించారు. ఆ సన్మాన సమావేశంలో సుమారు లక్షమంది ప్రజలు పాల్గొన్నారు

సన్మానానికి కృతజ్ఞత తెల్పుతూ, శరణార్థులకు సంబంధించిన అనేక సమస్యలను టాండన్‌జీ చర్చించాడు. శరణార్థుల పునరావాసకల్పనకోసం ప్రత్యేక పన్నుద్వారా ధనంసేకరించ వలసిందిగా ఆయన ఇండియా ప్రభుత్వాన్ని కోరాడు. గాంధీజీ అంభవా ప్రకారం పెట్టుబడిదార్లు తమ ఆస్తులకు కేవలం ధర్మకర్తలు మాత్రమేనని. కాగా ఈ సమస్య. ఇంకా అనేక అవసర సమస్యల పరిష్కారంకోసం వారి ధనాన్ని సద్వినియోగం చెయ్యాలని టాండన్‌జీ కోరాడు తమ పీడిత, బాధిత సోదర ప్రజల బాధానివారణకోసం తమ ధనంలోనుంచి కొంత భాగాన్ని వినియోగించడానికి ధనవంతులు సంతోషంతో అంగీకరించగలరని తాను ఆశిస్తున్నానన్నాడు.

ఆయన నేడు ఎనిమిది ఉత్సవాలలో పాల్గొన్నాడు. స్వర్గీయ శరత్‌చంద్రబోస్ గృహాన్ని దర్శించి వచ్చాడు.

విద్యార్థులకు సలహా

విద్యార్థులు రాజకీయాలలో పాల్గొనరాదని, తమ కాలాన్ని విజ్ఞానార్జనలోను. శీల నిర్మాణంలోను వినియోగించాలని బీహార్ ప్రవాసీ ఛాత్ర సంఘ వార్షికోత్సవంలో మాట్లాడుతూ టాండన్‌జీ ఉద్ఘాటించాడు.

విద్యార్థులు ఎల్లప్పుడు దేశకాల పరిస్థితులను గమనిస్తూవుండాలని, మంచిచెడ్డల నిజానిజాలను గ్రహిస్తూవుండాలని ఆయన అన్నాడు.

ఆ సమావేశంలో బీహార్‌ముఖ్యమంత్రి, పశ్చిమ బెంగాల్‌గవర్నర్ కూడ ఉపన్యసించారు

ఇండో - పాక్ సద్భావ సంఘ సమావేశం

లక్నో సెప్టెంబర్ 30—

ఇండియా, పాకిస్థాన్ సద్భావ సంఘ సమావేశం ఇండియా వాణిజ్య శాఖామంత్రి శ్రీ శ్రీప్రకాశ్ అధ్యక్షతను నేడిక్కడ సమావేశమయింది దానికి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి పండిట్ పంత్ ప్రారంభోత్సవం చేశాడు

ఇండియా పాకిస్థాన్‌లనుంచి సుమారు 60 మంది ప్రతినిధులు సమావేశంలో పాల్గొన్నారు

ప్రెసిడెంట్ ప్రసాద్, పండిట్ నెహ్రూతోమ్మిదిరాష్ట్రాలలోని గవర్నర్లు ఈ సమావేశ విజయాన్ని కోరుతూ సందేశాలు పంపించారు.

ఇండియా పాకిస్థాన్ హైకమీషనర్లు సమావేశవిజయాన్ని కాంక్షించారు

సమావేశంలో మాట్లాడుతూ శ్రీ శ్రీప్రకాశ్ పండిట్ పంత్‌లు ఇండియా పాకిస్థాన్ సఖ్యత అవసరాన్ని గురించి, హిందూ ముస్లిం ప్రజల ఐక్యత అగత్యాన్ని గురించి వివరించారు. అట్టి శాంతి సామరస్య విధానాన్ని తమ ప్రభుత్వాలు అవలంబించేటట్లు ఉభయదేశాల ప్రజలు శ్రద్ధ వహించాలని వారు ప్రజల్ని హెచ్చరించారు.

చైనీస్ పీపుల్స్ రిపబ్లిక్ వార్షికోత్సవం

ఢిల్లీలోని పెకింగ్ రాయబారిచే విందు

న్యూఢిల్లీ, అక్టోబర్ 1—

చైనీస్ పీపుల్స్ రిపబ్లిక్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నేటి రాత్రి ఢిల్లీలోని చైనీస్ రాయబారి జనరల్ యువాన్ ఛాంగ్‌సీన్ చేసిన విందుకు దాదాపు వెయ్యిమందికి పైగా అతిథులు వచ్చారు

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, సి రాజగోపాలాచారి తదితర మంత్రులు, ఉన్నతోద్యోగులు, వివిధరంగాలకు చెందిన పెద్దలు మాత్రమేగాక, నవచైనాను గుర్తించిన దేశాలకు చెంది ప్రస్తుతం ఢిల్లీలోవున్న ఆ దేశాల రాయబారులు కూడా ఈ విందుకు హాజరైనారు

చైనీస్ రాయబారి కార్యాలయం ఆవరణ అంతా వివిధరకాల విద్యుద్దీపకాంతులతో వెలిగిపోయింది. చైనీస్ సాంప్రదాయిక్చి, చైనీస్ సంగీతం వినిపించి. కోమిన్‌టాంగ్ ప్రభుత్వంపై చైనీస్ కమ్యూనిస్టులు జరిపిన పోరాటాన్ని చిత్రిస్తున్న చైనీస్ ఫిల్మును ప్రదర్శించి అతిథుల అమితంగా సత్కరించబడినారు

చైనీస్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ మావ్‌సే టుంగ్, సర్వసేనాని చూ టే మున్నగువారి చిత్రపటాలు ప్రదర్శించబడినవి.

నవచైనా నవపతాకం, మావ్‌సేటుంగ్ చిత్రం కలిసివున్న పతకాలు అతిథులకు బహూకరించబడినవి.

కలకత్తాలో సభ

చైనీస్ పీపుల్స్ రిపబ్లిక్ తొలి వార్షికోత్సవం సందర్భంగా నేడు కలకత్తాలో జరిగిన బహిరంగ సభలో ఆసియా దేశాలనుంచి విదేశాల సైనిక దళాలన్నీ ఉపసంహరించబడాలని. కొరియా సమస్యను శాంతియుతంగా పరిష్కరించాలని కొరియా తీర్మానించబడింది.

చైనీస్ నాయకుల చిత్రపటాలు ప్రముఖంగా ప్రదర్శించబడినవి. ఇంపీరియలిస్టుల వ్యతిరేక నినాదాలతో నగరంలో ఊరేగింపుకూడా జరిగింది.

కలకత్తాలోని బహువిధ వామపక్షాలకు చెందిన సంస్థలచే ఈ సమావేశం, ఈ ప్రదర్శనాలు ఏర్పాటు చేయబడినవి.

ఆసియాలోని అగ్రరాజ్యాలు అయిన చైనా, ఇండియాల మధ్య స్నేహ, సుహృద్భావక సంబంధాలను నెలకొల్పి, పొంపొందింపచేసే నిమిత్తమై నైనో ఇండియన్ సుహృద్భావ సంఘాన్ని నెలకొల్పాలని కూడా ఈ సభలో తీర్మానించబడింది

భారత ప్రధానికి మద్రాసు విద్యార్థుల కానుక

న్యూఢిల్లీ సెప్టెంబర్ 30—

మద్రాసు ప్రెసిడెన్సీ కళాశాలకు చెందిన 30 మంది ఎకనమిక్స్' విద్యార్థుల సభలో ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ ఉపన్యసించాడు

భారత దేశమంతటా పర్యటన చేస్తున్న ఈ విద్యార్థులు, కలకత్తా లక్నో వగైరా వివిధ పట్టణాలను సందర్శించి మొన్న శుక్రవారంనాడు ఢిల్లీకి వచ్చారు.

వీరి సమావేశంలో ఉపన్యసిస్తూ కష్టపడి పని చేయవలసిందని పండిట్ నెహ్రూ ఉద్బోధించాడు.

ఈ విద్యార్థులు పండిట్ నెహ్రూను ఆయన బంగళాలో సందర్శించారు పండిట్ నెహ్రూ వారితో అరగంట సేపు కాలక్షేపం చేశాడు ఈ సమయంలో సాంనింగ్ కమిషన్ ఎకనమిక్స్ డివిజన్ పరిశోధక శాఖాధికారి యస్ వి శేషాద్రి కూడా అక్కడే ఉన్నారు.

ఈ విద్యార్థులు అస్సాం సహాయ నిధి కోసం 116 రూపాయలు ఒక చిన్న "లేడీస్ పర్స్"లో పెట్టి పండిట్ నెహ్రూకు బహూకరించారు ఇంత అందమైన ఈ బుల్లి "పర్సు" అస్సాం సహాయ నిధికి జమకాదే. అని పండిట్ నెహ్రూ చలోక్తి విసరగా "పర్సు" ప్రధాన మంత్రికి, అందులోని రొక్కం అస్సాం సహాయ నిధికి అని వారిలో ఒక విద్యార్థి చమత్కరించాడట అంతట అందరూ విరగబడినవ్వారు

పాక్ ప్రధాని లియాకత్ ఆలీఖాన్

లీగ్ అధ్యక్షుడుకూడా కాగలడా?

కరాచీ, అక్టోబర్ 1—

పాకిస్థాన్ ముస్లింలీగ్ అధ్యక్ష పదవికి ప్రధాని లియాకత్ అలీఖాన్ పేరు సూచింపబడనట్లు అతి విశ్వసనీయవర్గాలనుంచి తెలుస్తున్నది.

చౌదరి ఖలీ కుజ్జమాన్ రాజీనామాను ఆమోదించే పక్షంలో కొత్త అధ్యక్షుని ఎన్నిక లీగ్ నూతన నియమావళి ప్రకారం ఈ రెండు కొత్త అంశాలను ఎజెండాలో చేర్చినందున రాజకీయ వర్గాలలో ఊహాగానం ఎక్కువ అయింది.

ఈ కొత్త నియమావళి ప్రకారం మంత్రులు లీగ్ కార్యవర్గంలో వుండరాదనే అంశ రద్దు చేయబడుతున్నది.

చౌదరి ఖలీకుజ్జమాన్ తన రాజీనామాను ఉపసంహరించుకోబోడని ఒక ప్రభుత్వ మంత్రి లీగ్ కొత్త అధ్యక్షుడుగా ఎన్నుకోబడడం తథ్యమని అభిజ్ఞవర్గాలనుంచి తెలుస్తున్నది.

సిపాయి విప్లవంలో బీహార్ పాత్ర

అసెంబ్లీలో ప్రస్తావం

పాట్నా, సెప్టెంబర్ 30—

బీహార్‌లో సైనిక శిక్షణ పాఠశాలను నెలకొల్పాలని నిన్న బీహార్ శాసనసభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ రామ్‌చరణ్ సిన్హా ప్రతిపాదించిన తీర్మానం కొంత చర్చ జరిగినమీదట ఉపసంహరించుకోబడింది

సర్దార్ హూహర్‌సింగ్ (కాంగ్రెస్) ఈ తీర్మానాన్ని సమర్థిస్తూ సిపాయి విప్లవంలో బీహారీలు ప్రదర్శించిన బలదర్పాలను ప్రస్తావించి. బ్రిటిష్ వారు కసితీర్చుకొనడంకోసం బీహారీలను సేనలో భర్తీచేయడం మానివేశారని. సిపాయి విప్లవంలో పాల్గొన్న షహాబాద్ ప్రజలను పూర్తిగా సేనగా వారినిగా చేరారని అన్నాడు

ప్రతిపక్ష సభ్యుడు మిస్టర్ అమీన్ అహమ్మద్ తీర్మానాన్ని సమర్థిస్తూ, బీహార్ చరిత్ర ప్రసిద్ధులైన షేర్ షా వంటి మహావీరులకు పుట్టినిల్లని కాగా, రాష్ట్రంలో సైనిక శిక్షణాలయ స్థాపన అవసరమని అన్నాడు

అభివృద్ధిశాఖామంత్రి డాక్టర్ సైయద్ మహమూద్ చర్చలకు జవాబుచెబుతూ సైనిక శిక్షణ కేంద్రప్రభుత్వం చర్చించవలసిన విషయమన్నాడు.

అధికాహారోత్పత్తికి తక్షణ కార్యక్రమం

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసు సూచనలు

విజయవాడ ఏప్రిల్ 24—

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు యిలా ప్రకటిస్తున్నారు:

"మనరాష్ట్రంలో ఆహారసమస్య తీవ్రమైనది. అధికాహారోత్పత్తికై ప్రజలు, ప్రభుత్వము సహకరించుకోవాలి. కృషిచేసే రైతుల బాధలను తొలగించుకొనవలసిన బాధ్యతవున్నది. క్రొత్త ప్రాజెక్టుల నిర్మాణం ఇప్పట్లో సాధ్యంకాక పోవచ్చు కాని, ప్రస్తుతం సాగు అవుతున్న ఏరియాలోనే సాగు, మురుగు సౌకర్యములు లేక ప్రతిసంవత్సరం కొన్నివేల యకరాలు పంట నష్టపడుతున్నది. ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధవహించిన కొద్ది వ్యయంతో ఎక్కువపంట పండించే సావకాశం కలిగించవచ్చును.

"పూర్వం ఎప్పుడో కొద్దిఏరియాకు త్రవ్వబడిన పంటకాల్వలక్రింద సాగు పెరిగినప్పటికి అలానే వుండి, అగస్టు ఆఖరువరకు సాగులు పూర్తికాక పంట నష్టపడుచున్నది. ఇట్టికాల్వల తూములు పెంచి మధ్య డ్రాపులు వెడల్పుచేసి నీటి సౌకర్యం కలిగించాలి.

"పెద్ద కాల్వలు సక్రమంగా వున్నప్పటికి తూములు, సరిఅయిన లెవెలులో లేకపోవడం విస్తీర్ణమునుబట్టి తూములు పెద్దవి చేయకపోవడం మూలంగా సకాలంలో సాగులు పూర్తికాక కొంత పంట నష్టమగుచున్నది.

"ప్రతి సంవత్సరం కాల్వల మరమ్మతులు సరిగా చేయకపోవడం మూలంగా కొంతపంట నష్టపడుచున్నది.

సాగు సౌకర్యాలు మాత్రమేచేసి మురుగు సౌకర్యాలు చేయకపోవడం మూలంగా చాలా నష్టపడుచున్నాం. జమీందారీ యేరియాలలో ఇట్టి నష్టాలు తీవ్రంగా ఉన్నవి. జమీందారీలన్నీ రద్దయి పోయిగాన ప్రభుత్వం వెంటనే మురుగు సౌకర్యాలు కలిగించాలి. అధికాహారోత్పత్తి కావాలనే ప్రభుత్వమునకు ఇందుకు ఖర్చుపెట్టేది నష్టంకాదు. రైతులు ఎల్లప్పుడు ఆందోళన చేస్తూనే వున్నారు కాని ప్రభుత్వం అశ్రద్ధవల్ల ఏమియు పూర్తికావడంలేదు. పి. డబ్ల్యు. డి. వారు హెచ్చు శ్రద్ధ తీసుకొన్నగాని ఈ కొరత తీరదు. కొన్ని ప్రాంతాలలో రైతాంగం సహకరించినా ప్రభుత్వం శ్రద్ధ చూడడంలేదు.

"అధికాహారోత్పత్తికై ప్రత్యేక సిబ్బంది ఏర్పడి పనిచేస్తున్నది. చాలా చెరువులకు సాగుసౌకర్యం చేయవలసివుంది. ప్రభుత్వంవారు హెచ్చుగా డబ్బు వెచ్చించి చెరువులు మరమ్మతులు పూర్తిచేయాలి.

"ఈ పనిలో ఆయా ప్రాంతాల రైతాంగంకూడా ప్రభుత్వంతో సహకరించాలి. ఈ కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించడానికి కిసాన్ కాంగ్రెస్ సంఘాలు, ప్రజలు తమ ఏరియాలలో ఎట్టి సౌకర్యాలు కావలెనో విచారించి కరపత్రాల ద్వారా ప్రభుత్వానికి తెలియజేయవలెను. ప్రాంతాలతోసహా ఎన్ని ఎకరాలకు సాగు ఒదరు, మురుగు సౌకర్యాలు చేసినందున ఎంత పంట అదనంగా పండేదీ వివరాలతోసహా సేకరించి జిల్లా ఇరిగేషను సమావేశాలలో అంగీకరింపజేసి ఈ సంవత్సరం పనులు సాగునట్లు పి. డబ్ల్యు. డి. శాఖకు వత్తిడిచేయాలి. ప్రతి జిల్లా సంఘం, తాలూకా సంఘాలద్వారా పైవివరాలు సేకరించవచేసి, అవసరమైన చర్యలు తీసుకొంటూ, తాము నిర్వహించిన కార్యక్రమాలు, స్కీముల వివరాలు ఒకకాపీ ఆంధ్ర కిసాన్ కాంగ్రెస్ కు పంపించాలి. విషయసేకరణ నెలరోజులలోగా పూర్తికావాలి. అన్ని సంఘాలు అవసర కార్యక్రమంగా భావించాలని కోరుతున్నాను."

రాయలసీమ డెవలప్ మెంటు బోర్డు

మద్రాసు, సెప్టెంబర్ 30—

రాయలసీమ డెవలప్ మెంటు బోర్డు సమావేశం అక్టోబర్ 3 వ తేదీని హాస్పేటలో సమావేశమై ఇప్పుడు ధర్మవరంలో ఒక వ్యవసాయ పరిశోధక కేంద్రం స్థాపనగురించి చర్చించగలదని తెలుస్తున్నది.

సేరాల విచారణ చట్టం సవరణ బిల్లుపై ఉత్తరప్రదేశ్ శాసన సభ ప్రస్తుతం చర్చలు జరుపుతున్నది

(7 వ కాలం తరువాయి)

వరకు తిండిగింజలు దొరుకుతున్నందున చౌక డిపోలను మూసివేయడంవల్ల ప్రజలకు యిబ్బంది కలుగగలదనడానికి కారణమే లేకపోయింది. సెప్టెంబర్ 29 వ తేదీ ఉదయాన్నే చౌక డిపోలు తిరిగి తెరవాలని అధికారులు నిర్ణయించారు కూడా. అయినప్పటికీ ప్రభుత్వం తలపెట్టింది కొనసాగకమునుపే జన సమూహం ధాన్యం గిడ్డంగులను దోచుకొన ప్రారంభించింది.

హైదరాబాద్ ముఖ్యమంత్రి కొలది రోజులలోనే తగు ఏర్పాటు చేస్తూ ఉత్తరువు చేస్తాడు. ఈలోగా తొమ్మిది చౌకడిపోలు తెరువబడినవి. ఇవి విన్న ఉదయంనుంచి పనిచేస్తున్నవి"

ముఖ్యమంత్రి శ్రీ ఎమ్ కె వెల్లోడి సెప్టెంబర్ 30 వ తేదీని రాయచూర్ వెళ్ళి అధికారులను ఆహార సలహాసంఘ సభ్యులను మరి కొందరిని కలుసుకొన్నాడు. ఆసుపత్రికివెళ్ళి కాల్పులవల్ల క్షతగాత్రులైనవారిని చూచాడు.

కాల్పులలో మరణించిన ఇద్దరి కుటుంబాలకు చెరి 500 రూపాయలు యివ్వవలసిందిగా ఉత్తరువు చేశాడు. క్షతగాత్రులకు 50 మొదలు 100 రూపాయల వరకు మంజూరు చేశాడు.

హైదరాబాద్ నుంచి సాయుధులైన 100 మంది పోలీసులు రాయచూర్ కు పంపబడినారు. ఇప్పుడు పరిస్థితి చక్కబడినట్లు తెలుస్తున్నది.

గోధుమ పంట

విదులీకంటె ఈ యేడాది హైదరాబాద్ సంస్థానంలో అదనంగా 1,29,486 ఎకరాలలో గోధుమ పండించబడిందని ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది. పంటకూడా 27,898 టన్నులు పెరిగినట్లు అంచనవేయబడింది.

ఈ యేడాది 3,83,759 ఎకరాలలో గోధుమ పండించబడిందని, మొత్తంపంట 42,338 టన్నులు వచ్చిందని తుది అంచనాలవల్ల తెలుస్తున్నది. విదుకు 2,63,463 ఎకరాలలో గోధుమవేయగా 14,470టన్నుల పంటవచ్చిందట

"ప్రస్తుతం గండం గడవడానికి ప్రభుత్వంతో సహకరించండి"

—గుంటూరు సభలో తిరుమలరావుగారి వినతి

గుంటూరు, సెప్టెంబర్ 29—

గుంటూరు జిల్లా పెక్కు గ్రామాలలో పర్యటన చేసిన తరువాత కేంద్రప్రభుత్వం ఆహారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు రీజియనల్ ఫుడ్ కమిషనర్ మిస్టర్ మహబూబ్ మియాతో కలిసి ఇక్కడకు వచ్చారు. ఇండియా పార్లమెంటు సభ్యుడు షేక్ గాలిబ్ సాహెబ్, శ్రీమద్ది సుదర్శనం (యం. యల్. సి.) అసెంబ్లీ సభ్యులు యం. నాగేశ్వరరావు, కాసు బ్రహ్మానందరెడ్డి, మంతెన వెంకట్రాజుగారు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు జిల్లా కలెక్టర్ శ్రీ అరుణ్ దాస్ గారు డిప్యూటీ మంత్రి వెంట ఉన్నారు.

ఈ సందర్భంలో మంత్రికి గుంటూరు జిల్లా, నగర రచయితల సంఘం తేనీటి విందు చేసింది.

ఆ తరువాత మంత్రిగారికి ఏ కాదంబయ్య పంతులు హాలులో భారతీయ పొగాకు వర్తకుల సంఘం ఒక మెమోరాండం అందచేసి తేనీటి విందు చేసింది. ప్రస్తుత ఆహార దుస్థితిని బాపడానికి రామపాదసాగర్ ప్రాజెక్టును వెంటనే నిర్మించాలని ఆ సన్మాన పత్రంలో సూచించబడింది.

అక్కడనుంచి మంత్రి వాల్కార్ట్ భవనానికి వెళ్ళి కొందరు ఆంధ్రులు ఇచ్చిన విందును స్వీకరించారు.

అక్కడనుంచి స్వరాజ్య మైదానానికి వెళ్ళి బ్రహ్మాండమైన బహిరంగ సభలో ఉపన్యసించారు. అక్కడ మునిసిపల్ చైర్మన్ శ్రీ వి. వి. పున్నయ్యగారు పౌర సన్మాన పత్రాన్ని సమర్పించారు.

ఈ సభకు పార్లమెంటు సభ్యుడు షేక్ గాలిబ్ సాహెబ్ అధ్యక్షత వహించారు.

సభలో శ్రీ తిరుమలరావుగారు ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గురించి ఆహార పరిస్థితులను గురించి ఒక గంటసేపు ఉపన్యసిస్తూ ప్రభుత్వానికి సహాయం చేయవలసిందని అసమానం విమర్శచేసి ప్రభుత్వ గౌరవాన్ని కించపరచవలదని ప్రజలందరికి విజ్ఞప్తిచేశారు.

తన ప్రసంగంలో ఇంకా ఇలా అన్నారు:

ఇంటా, బయటా పరిస్థితులు అనుకోకుండా విషమించడంతో దేశంలో ఆహారపదార్థాలకు కొరత ఏర్పడింది. ప్రభుత్వందగ్గర ఆహార పదార్థాలు చాలినంత నిలవలేనివాడు కంట్రోల్సును రద్దుచేయడం సాధ్యంకాదు. ఈ సందర్భంలో ప్రజలు పరిస్థితులను సవ్యంగా అర్థం చేసుకొని ప్రభుత్వంతో సహకరించగలరని ఆశిస్తున్నాను.

దేశ శ్రేయస్సుకోసం ప్రజలు తమ అవసరాలను కొంతవరకు తగ్గించుకోవాలని ప్రార్థన.

"ఇప్పటి పరిస్థితులలో ప్రభుత్వంతో స్వచ్ఛందంగా సహకరించకపోతే అతి తీవ్రమైన పరిస్థితులను ఎదుర్కోవలసి వస్తుంది. అందుచేత ప్రజలు ముఖ్యంగా ధనవంతులు పరిస్థితుల తీవ్రతను గుర్తించి తమ స్వార్థానికి కొంతవరకు స్వస్తి చెప్పాలి.

"ఆహార పరిస్థితిని చక్కబరచడం కోసం ప్రభుత్వం శక్తివంచనలేకుండా పాటుపడుతున్నది. త్వరలోనే పరిస్థితిచక్కబడగలదని ఆశిస్తున్నాను. వచ్చిన ఇబ్బంది అల్లా ఏమిటంటే రైతులో సహ వర్తకులు వినియోగదారులు అందరూ స్వార్థపరులైపోతున్నారు. వర్తకసరి పంటల సాగు ఎక్కువై ఆహార పంటల సాగుబడి తక్కువ అయి పోతున్నది. వర్తకులు బ్లాక్ మార్కెట్ చేస్తున్నారు. వినియోగదారు తనఅవసరానికి మించిన సరుకును నిలవచేసుకున్నారు. ఈ విధంగా ప్రతివారు బ్లాక్ మార్కెటింగ్ ను అపేటిని అంతో ఇంతో ప్రోత్సహిస్తున్నవారే. ఈ పరిస్థితిని ఎంత జాతీయ ప్రభుత్వమైనా ప్రజలసహకారంలేనిదే అరికట్టజాలదు.

ఇక ఆంధ్రరాష్ట్రం సంగతి ఇందుకు సంబంధించిన ప్రాథమిక సిద్ధాంతాన్ని ప్రభుత్వం ఇదివరకే అంగీకరించింది కాని, ఆంధ్రనాయకులలో సమైక్యత లేకపోవడంతో రాష్ట్రం రాకుండా పోయింది. ఏమైనా ఈ ఆటంకాలన్నీ తొలగిపోయి త్వరలో ఆంధ్రరాష్ట్రం రాగలదని ఆశిస్తున్నాను.

ఆ రాత్రి శ్రీ తిరుమలరావుగారు "విట్ కార్ప్" భవనంలో జరిగిన సమావేశంలోకూడా ఉపన్యసించారు. అక్కడ శ్రీ మద్దిసుదర్శనంగారు విందు చేశారు. ఈ సభకు ఎ. సి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పోలిస్ అధ్యక్షత వహించారు.

నేటి ఉదయం శ్రీ తిరుమలరావుగారు పార్లమెంటు సభ్యులు షేక్ గాలిబ్ సాహెబ్ ఇచ్చిన ప్రాతఃకాల ఫలహారాన్ని స్వీకరించి వెళ్ళిపోయారు.

ఆహారక్షీణతను తొలగించడానికి ఇండియా ప్రభుత్వం కృషి

శ్రీ తిరుమలరావుగారి వివరణ

(మన విలేకరి)

విజయవాడ, సెప్టెంబర్ 30—

"విదేశాలలో ఆహారధాన్యాలను కొనడానికి ఇండియాప్రభుత్వం ఇప్పుడు 130 కోట్ల రూపాయలకుపైగా ఖర్చు పెడుతున్నది. ఇంకా ఎక్కువ సొమ్ము ఖర్చు పెట్టవలసిందని కోరడం వాంఛనీయంకాదు" అని విన్నసాయంత్రం విజయవాడలో జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ఇండియాప్రభుత్వ ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు చెప్పారు.

ఆయన తన ఉపన్యాసంలో యింకా యిలా తెలియజేశారు:

'కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలు ఆహారసమస్యలో ప్రస్తుతం ఏర్పడ్డ క్లిష్టతను తొలగించడానికి శాయశక్తులా కృషి చేస్తున్నవి. మిగులు ధాన్యాలు కల వారంతా తమ ధాన్యాన్ని ప్రభుత్వానికి అప్పగించవలసిందిగా కోరుతున్నాను. ఆహారం కొరతను తీర్చడానికి చేస్తున్నకృషిలో ప్రభుత్వానికి ఎల్లరు విధిగా తోడ్పడాలి. కొంతకాలం అందరు ఓపికపట్టాలి. సంతృప్తిగా పరిష్కారం అయ్యేవరకు ఈ సమస్యను ఇండియాప్రభుత్వం విడిచిపెట్టదని నేను మీకు హామీ యిస్తున్నాను.''

కంట్రోల్సును గురించి ముచ్చటిస్తూ ప్రస్తుత పరిస్థితులలో కంట్రోల్సును తొలగించి సరఫరా, పంపకం సక్రమంగా జరిగిక అస్తవ్యస్తంచెయ్యడానికి ప్రభుత్వం సమ్మతించజాలదని శ్రీ తిరుమలరావుగారు చెప్పారు.

1952వ సంవత్సరంనాటికి ఇండియాకు ఆహార విషయంలో స్వయం సమృద్ధంగా చెయ్యడానికి కేంద్రప్రభుత్వం దృఢనిశ్చయం చేసుకున్నదని చెబుతూ చెన్నరాష్ట్రంలో ఆహార పదార్థాలలో యేర్పడగల కొరత అయిదు లక్షల టన్నులు మాత్రమే గనుక రాష్ట్రప్రభుత్వం అచిరకాలంలో ఈ కొరతను భర్తీచెయ్యగలదన్నారు.

ఈ సభా కార్యక్రమం ప్రారంభం కాకముందు శ్రీ తిరుమలరావుగారికి విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ పౌరసన్మానంచేసింది.

ఇండియా ప్రభుత్వ చిహ్నం

స్థానిక సంస్థల సీలులో చేర్చరాదని హెచ్చరిక

(మన విలేకరి)

తిరుపతి, సెప్టెంబర్ 29—

ఒక పంచాయితీబోర్డు తమ రబ్బరు స్టాంపులో ఇండియా ప్రభుత్వ చిహ్నాన్ని వేసినట్లు ప్రభుత్వానికి తెలిసింది. ఇండియా ప్రభుత్వ చిహ్నాన్ని పంచాయితీబోర్డులు ఈ విధంగా తమ రబ్బరు స్టాంపులో వుపయోగించివుండకూడదు. స్థానిక సంస్థల రబ్బరు స్టాంపులలోను అధికారంలో వ్రాయబడే ఉత్తరాలకు వుపయోగించు కాగితాలను, ఇతర అధికార కాగితములలోను ప్రభుత్వ చిహ్నాన్ని స్థానిక సంస్థలు వుపయోగించకూడదు. ఏ ప్రభుత్వ చిహ్నాన్నిగాని వుపయోగించకూడదు. వారు (బోర్డులు) సాధారణంగా తమ పూరును తెల్పు స్టాంపులుగా చేయించవలెను. ఇట్లు ప్రస్తుతం ప్రభుత్వ చిహ్నాలను తెల్పే రబ్బరు స్టాంపులు వాడుకలో వున్నదాన్ని వెంటనే ఎలుపవలెనని అన్ని స్థానిక సంస్థలకు ఇన్స్పెక్టరు తెలియజేశారు.

రాజస్థాన్ లో మత్స్య పరిశ్రమాభివృద్ధికి ప్రాథమిక ఏర్పాట్లు జరిగినట్లు జయపూర్ వార్త

సికిందరాబాద్, మాచెర్ల మధ్య కొత్త రైలుమార్గ నిర్మాణం

తగు సర్వే జరపవలసిందిగా నిజాం స్టేట్ రైల్వేకు ఇండియా రైల్వేబోర్డు ఆదేశం

సికిందరాబాద్, అక్టోబర్ 1—

సికిందరాబాద్ నుంచి, నల్లగొండజిల్లా మీదుగా, మాచెర్లకు కొత్త రైలుమార్గం నిర్మించడానికి తొలిసర్వే జరపవలసిందిగా నిజాం రైల్వే అధికారులను ఇండియా రైల్వేబోర్డు ఆదేశించినట్లు అతివిశ్వసనీయంగా తెలుస్తున్నది.

130 మైళ్ళదూరం వుండగల ఈ మార్గంలో మిటర్ గేజ్ బండ్లు నడపడానికి తలపెట్టబడినట్లు కూడా తెలుస్తున్నది.

నిజాం స్టేట్ రైల్వే అధికారులు సర్వే ప్రారంభించేముందు, కొత్తరైలుమార్గంవల్ల రాగల ఆదాయం తదితర వివరాలు నివేదికరూపంలో పంపడానికి నిశ్చయించి అప్పుడేకృషి ప్రారంభించారు.

రైలుమార్గం నిర్మాణానికి దాదాపు రెండు కోట్ల రూపాయల వ్యయంకాగలదని అంచనా వేయబడింది. ముస్సీనదిమీదుగా ఒక వంతెన, కృష్ణానది మీదుగా మరొకవంతెన నిర్మించవలసి వుండడంచేత ఇంత మొత్తం కావలసి వుంటుందట. ఈ కొత్తమార్గం సికిందరాబాద్ - ద్రోణాచలం, సికిందరాబాద్ - కాజీపేట మార్గాలను ఖండించుకొంటూ పోతుందట.

నిషేధాజ్ఞ ఉపసంహరణ

హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిషేధిస్తూ లోగడ జారీచేయబడిన ఉత్తరువు విన్న రద్దు చేయబడింది. నిషేధాజ్ఞను అమలులో వుంచవలసిన అగత్యం దాటిపోయిందని, అందేకనే దానిని రద్దుచేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది.

రాయచూర్ కాల్పులు: ప్రభుత్వం సమర్థన

క్రిందటి శుక్రవారంనాడు రాయచూర్ లో ప్రభుత్వం ధాన్యం గిడ్డంగిని కొల్లగొట్టడానికి ప్రయత్నించిన మూకపై పోలీసులు కాల్పులు జరపడం సమర్థిస్తూ ప్రభుత్వం నేడు ఒక ప్రకటన చేసింది.

"దుండగులు కాల్పులు అనివార్యం చేశారు. అవసరమైన మేరకే కాల్పులు సాగించబడినవి" అని విశదం చేసింది.

నాటి సంఘటనను ఇంకా క్రిందివిధంగా వివరించింది:

"రాయచూర్ లోని చౌక డిపోలు 5000 మందికి ఆహార ధాన్యాలు సరఫరా చేయడానికి మాత్రమే ఉద్దేశించబడినవని సెప్టెంబర్ లో ధాన్యం వినియోగం చాలా ఎక్కువైనట్లు కనుగొనబడింది. దాదాపు 10,000 మంది రేషన్లు తీసుకొంటున్నట్లు తెలియవచ్చింది. రేషన్ కార్డులను తనిఖీ చేయడంనిమిత్తం డిపోలను మూసివుంచడానికి సివిల్ పరిపాలనా నిర్వహణాధికారి నిర్ణయించారు. ఇందుకు ఆహార సలహాసంఘం కూడా సమ్మతించింది. మార్కెట్ లో ఆహారధాన్యాలు లభిస్తున్నందున, అందులో 28 వ తేదీ సాయంకాలం

(మిగతా 1 వ కాలంలో)

పారిశ్రామికంగా నెల్లూరుజిల్లా పురోభివృద్ధి సాధనలో తొలి మెట్టు

పడుగుపాడు పవర్ స్టేషన్ కు మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిచే ప్రారంభోత్సవం

5,000 కిలోవాట్స్ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయగలదట

(మన విలేకరి)

నెల్లూరు, అక్టోబర్, 2—

మద్రాసు ప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నెల్లూరు థర్మల్ స్టేషన్ కు నేటి సాయంకాలం ప్రారంభోత్సవం చేశారు. పడుగుపాడు గ్రామంవద్ద నిర్మింపబడిన థర్మల్ స్టేషన్ వద్ద జరిగిన ఈ ప్రారంభోత్సవ సభకు పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి శ్రీ భక్తవత్సలం అధ్యక్షత వహించారు.

ఎలక్ట్రిసిటీ చీఫ్ ఇంజనీర్ శ్రీ జి సుందరంగారు తమ స్వాగతోపన్యాసంలో ఇలా అన్నారు:

"యుద్ధానంతరం విద్యుచ్ఛక్తి సప్లయికి మద్రాసు ప్రభుత్వం ప్రారంభించిన పంచవర్ష ప్రణాళికలో కల అనేక స్కీములలో నెల్లూరు థర్మల్ స్కీము ఒకటి

"ఈ పంచవర్ష ప్రణాళిక ప్రకారం కొత్తగా రెండు పెద్ద హైడ్రో-విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల నిర్మాణం, మాచ్ ఖండ్, మోయార్ నదులపై జరగవలసివుంది. నెల్లూరు, మధురలలో రెండు థర్మల్ స్టేషన్ల ఏర్పాటు, పైకారా, పాపనాశనం, మద్రాసు, విజయవాడ, విశాఖపట్నం పవర్ స్టేషన్లను అభివృద్ధి చేసి 1,700 మైళ్ళ పొడవున కొత్త లైనులు వేయడం జరగవలసి వుంది.

"1946 లో ప్రారంభమైన ఈ ప్రణాళిక 1951కి ముగింపు కావలసివుంది కాని యంత్రాలు, పనిముట్లు సప్లయిలో చిక్కులవల్ల 1953 నాటికిగాని ఈ ప్రణాళిక పూర్తికాని పరిస్థితి ఏర్పడింది. ఈ ప్రణాళిక పూర్తిఅగునప్పటికి ఇప్పటికంటె రెట్టింపు అదనంగా రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి జరుగుతుంది. ఈ ప్రణాళిక కింద 30 కోట్ల రూపాయలు వ్యయంకాగలదని అంచనా వేయడం జరిగింది. అన్ని విధాల ఈ ప్రణాళికల కార్యక్రమం జోరుగా సాగుతున్నది.

నెల్లూరు స్కీము వివరాలు

"ఒక లిమిటెడ్ కంపెనీద్వారా 1934 లో నెల్లూరు ప్రాంతానికి విద్యుచ్ఛక్తి సప్లయి జరిగింది. ఈ కంపెనీ లైసెన్సు నెల్లూరు పట్టణానికి, చిట్రగుంట, ఈ రెండింటికి మధ్యకల ఒక ప్రాంతానికి విద్యుచ్ఛక్తి సప్లయి చేయడానికి మాత్రమే పరిమితమై వుంది.

'నెల్లూరుజిల్లా అంతకి విద్యుచ్ఛక్తి సప్లయి చేయాలనే ఉద్దేశ్యం 1945 లో కలిగింది. నాయుడుపేటలో వెంకటగిరిరాజా ఒక రాయన్, కెమికల్ ఫ్యాక్టరీ నెలకొల్పడానికి అప్పుడు ఆలోచన చేశారు. ఈ ప్రాంతంలో పరిశీలనలు జరిపించగా విద్యుచ్ఛక్తి హెచ్చు వాడకానికి అనేక అవకాశాలు వున్నట్టు తేలింది. గూడూరు, రాపూరు తాలూకాలలో అనేక మైకాగనులున్నవి. పింగాణీ ఫ్యాక్టరీ కూడా ఈ ప్రాంతంలోనే వుంది.

ఇండియా ప్రభుత్వం యుద్ధ సమయంలో రిజర్వుచేసిన 'పూల్' నుంచి ఒక సెట్టును తెచ్చుకొని నాయుడుపేటలో పవర్ స్టేషన్ ఏర్పాటుచేయాలని 1946 జనవరిలో ఒక ప్రణాళిక తయారుచేసి ప్రభుత్వానికి అందజేయబడింది. కాని ఈ ఉద్దేశ్యాన్ని మార్చుకొని, ఒక సెట్టుకు బదులు రెండు సెట్టులను ఏర్పాటుచేయాలనే ఆలోచనతో మరొక ప్రణాళిక 1946 సెప్టెంబర్ లో తయారు చేయబడింది. ఇంతలో రాయన్, కెమికల్ ఫ్యాక్టరీ నిర్మాణోద్దేశ్యం విరమించబడటంతో పరిస్థితులను బట్టి ఈ ప్రణాళికనుకూడా మార్పుచేయవలసి వచ్చింది. జిల్లాలోని అన్ని ప్రాంతాల అవసరాలను తీర్చగల విధంగా పవర్ స్టేషన్ నెల్లూరులో వుంచాలని 1947 జూన్ లో మరొక ప్రణాళిక ప్రభుత్వానికి అందజేయబడింది. 1948 ఫిబ్రవరి 24 వ తేదీన దీనిని ప్రభుత్వం మంజూరుచేసింది.

"నెల్లూరు థర్మల్ స్కీము ప్రారంభదశలో ఇలా వుంటుంది —

5,000 కిలోవాట్ల పవర్ హౌసు నెల్లూరు పట్టణ సమీపంలో నిర్మించడం, దీనికి అనుబంధంగా ఒక ట్రాన్స్ఫార్మర్ స్టేషన్ నిర్మించడం, ముందు 33 కిలోవాట్లతో పని చేయగల ట్రాన్స్మిషన్ లైనును నెల్లూరు నుంచి గూడూరు ఏర్పాటుచేసి ఆ తరువాత 66 కిలోవాట్లను పెంచడం, మైకాగనుల ప్రాంతానికి సప్లయికు గాను గూడూరులో సబ్-స్టేషన్ నిర్మాణం.

విద్యుచ్ఛక్తి వాడకం హెచ్చిన కొలదీ, పవర్ హౌసుకు మరి కొన్ని యంత్రాలను అదనంగా ఏర్పాటు చేయడం. గూడూరు నుంచి నాయుడుపేటవరకు ట్రాన్స్మిషన్ లైనులు పెంచి, అక్కడనుంచి వెంకటగిరి, కాళహస్తివరకు, నెల్లూరు నుంచి కావలివరకు లైను వేయడం జరుగుతుంది.

ఈ ప్రణాళికకు ప్రారంభదశలో 59 లక్షల 71 వేల రూపాయలు వ్యయం కాగలదని, పది సంవత్సరాలనాటికి ఇది 101 లక్షరూపాయల వరకు పెరుగుతుందని అంచనా.

'రైల్వేల టెక్నికల్ కారణంగా నెల్లూరు పట్టణానికి సన్నిహితంగా రైల్వే "సైడింగ్" రావడంలో చిక్కులు ఏర్పడి, నిర్మాణకార్యకలాపాలు కొంతకాలం నిలిచిపోయినవి. చివరకు పడుగుపాడు గ్రామానికి చెందిన ఈ ప్రాంతంలో పవర్ హౌస్ నిర్మాణం జరిగింది. 1949 మార్చినెలలో ఆపని ప్రారంభమైనది. అనేక చిక్కుల ఫలితంగా పని తొందరగా జరిగిందని చెప్పడానికి వీలులేదు. రెండు పవర్ సెట్టులకు ఏర్పాటు సెంట్రల్ ఎలక్ట్రిక్ కమిషన్ ద్వారా జరిగింది. ఈ సందర్భంలో ఆ కమిషన్ ఆఫీసర్లకు అభివందనాలు తెలియజేస్తున్నాను.

"పవర్ హౌస్ నిర్మాణం, ఇతర సివిల్ వర్క్సు, ట్రాన్స్మిషన్ లైనుల ఏర్పాటు ప్రభుత్వశాఖల ద్వారా జరిగింది. ఈ సందర్భంలో ఆయా శాఖల ఉద్యోగులను అభినందించక తప్పదు.

"2,500 కిలోవాట్ల శక్తికల రెండు పవర్ యూనిట్ లతో విద్యుచ్ఛక్తి సప్లయి చేయడానికి ఈ పవర్ హౌస్ ఇప్పుడు సిద్ధంగా వుంది. ఇదివరకు లైసెన్సుదారులు సప్లయి చేస్తున్న నెల్లూరు పట్టణానికి, చిట్రగుంటకు ముందు దీని నుంచి సప్లయి జరుగుతుంది. దీని ప్రారంభోత్సవంకూడా మనం త్వరలో చూడబోతాము.

'ట్రాన్స్ఫార్మర్ స్టేషన్ ఇంకా సిద్ధంకాలేదు. గూడూరుకు, గూడూరు పట్టణంలోను లైనుల ఏర్పాటు ఇంకా పూర్తికాలేదు. వచ్చే ఏడాది ప్రారంభానికి ఇవి పూర్తికాగలవు. అప్పటినుంచి ప్రణాళికలో ఉద్దేశించిన ప్రకారం పూర్తి సప్లయి జరగగలవుకూడా.'

చెన్నరాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సప్లయి

1953 తో పూర్తికాగల పంచవర్ష ప్రణాళిక వివరాలు

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సప్లయికి మద్రాసు ప్రభుత్వం రూపొందించిన పంచవర్ష ప్రణాళిక 1953 నాటికి పూర్తికాగలదని ఎలక్ట్రిసిటీ ఇంజనీర్ శ్రీ జి సుందరంగారు నేడిక్కడ ప్రకటించారు.

పడుగుపాడు స్టేషన్ ప్రారంభోత్సవం పంచవర్ష ప్రణాళిక ప్రకారం ఇప్పటికి ఈ కింది కార్యక్రమం పూర్తిఅయినట్లు ప్రకటించారు.

మద్రాసు థర్మల్ స్టేషన్ లో ట్రాన్స్ఫార్మర్ సెట్టు ఏర్పాటు (1948 జూన్ లో) రాయలసీమ ప్రణాళికలో మైయాయినుంచి సప్లయికి ప్రారంభం (1949 జూన్ లో) నెల్లూరు థర్మల్ స్కీము ప్రారంభం (1950 అక్టోబర్)

మిగిలిన కార్యక్రమం ఈ కిందివిధంగా పూర్తి కాగలదు:

పాపనాశనంలో 7000 కిలోవాట్ల శక్తి గల నాల్గవ యూనిట్ ఏర్పాటు (1951 జనవరి) విశాఖపట్నం థర్మల్ స్కీములో 1500 కిలోవాట్ల శక్తిగల నాల్గవ యూనియట్ (1951 జనవరి), విజయవాడ థర్మల్ స్కీములో 6000 కిలోవాట్ల శక్తికల నాల్గవ అయిదు యూనిట్లు (1951 జూన్), విశాఖపట్నం థర్మల్ స్కీములో 1500 కిలోవాట్ల శక్తికల అయిదవ యూనిట్ (1951 సెప్టెంబరు), మద్రాసు థర్మల్ స్టేషన్ అభివృద్ధి మొదటి దశకు ప్రారంభం (1951 డిశంబరు); రెండవ దశకు ప్రారంభం (1953 మధ్యలో). మాచ్ ఖండ్ మొదటి దశ (1953 మధ్యలో). ఇవిగాక దక్షిణాదికి సంబంధించిన అయిదు స్కీములు కూడా దీనిలో వున్నవి.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక

ఈ కార్యక్రమం పూర్తి అగునాటికి, ప్రస్తుతం తయారు చేయబడుతున్న ద్వితీయ పంచవర్ష ప్రణాళికకు ప్రారంభోత్సవం జరుగుతుంది.

"తుంగభద్ర స్కీము కింద 37,500 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికిగాను ఒక నివేదిక ప్రభుత్వానికి అందజేయబడింది. త్వరలోనే దానిని ప్రభుత్వము మంజూరుచేయగల అవకాశం వుంది. ఈ ప్రణాళికలో కల మరికొన్ని ముఖ్య ప్రణాళికలలో మాచ్ ఖండ్ స్కీమును విస్తృతం చేయడం, మద్రాసు థర్మల్ స్కీమును అభివృద్ధి చేయడం మొదలగునవి వున్నవి.

"నెల్లూరు థర్మల్ స్కీము ప్రస్తుతం విడిగానే వుంది. మొత్తం చెన్నరాష్ట్రం "గ్రిడ్"తో దానిని కలపడం జరుగుతుంది కూడా. విద్యుచ్ఛక్తి వల్ల ప్రజల జీవనప్రమాణం పెరుగుతుంది. పరిశ్రమలు, వ్యవసాయం హెచ్చు గాగలదు. ప్రజల ఉత్పాదక శక్తి కూడా పెరుగుతుంది. ఈ స్కీము వల్ల ఈ ప్రాంతప్రజలకు హెచ్చు లాభం చేకూరి, సర్వేసుభిక్ష ప్రాంతం కాగలదని ఆశిస్తున్నాను."

బీహారుకు అదనంగా ఆహారధాన్యం కోటా

రాంచీ, సెప్టెంబర్ 30—

అమెరికానుంచి వచ్చే ఎర్రజొన్నలలో బీహారుకు మూడువేల టన్నులు కొత్తగా ప్రత్యేకించబడగలవని ఇందువల్ల కేంద్రంనుంచి బీహారుకు ఇచ్చే కోటా 90,000 టన్నులకు పెరగగలదు. ఈ సరుకులో కొంత అక్టోబర్ మధ్యలో కలకత్తాకు రాగలదని భావించబడుతున్నది.

బీహార్ ప్రభుత్వం మధ్యభారత ప్రభుత్వం దగ్గరనుంచి మరొక అయిదువేల టన్నుల గోధుమలను కూడా పుచ్చుకొనగలదట.

జమ్మూ రాష్ట్రంలో వరద బీభత్సం

40 వేల యిండ్ల నష్టం: ఒక్క జిల్లాలోనే 100 మంది మృతి

జమ్మూ, అక్టోబర్ 1—

ఇటీవల విపరీతంగా కురిసిన వర్షాల మూలంగా జమ్మూజిల్లాకు తగిలిన వరదదెబ్బకు జమ్మూ జిల్లాలో మొత్తం మీద 15,000 గృహాలు శిథిలమైనవని, 100 మంది మరణించినారని వివరిస్తూ కాశ్మీర్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

జమ్మూ, కాథువాలో వరదలవల్ల దాదాపు 1200 పశువులు మరణించినవని, జమ్మూ రాష్ట్రంలోని మిగతా మూడు జిల్లాలలోను 25,000 దాకా గృహాలు నష్టపడినవని కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

ఈ మూడుజిల్లాలలో సంభవించిన జననష్టం సంగతి ఇంకా తెలియలేదు. అయితే, జమ్మూ రాష్ట్రం మొత్తంమీద జననష్టం చాలా హెచ్చుగా వుండగలదని భావించబడుతున్నది.

నిర్వాసు లయినవారికి విద్యాలయాలలోను, గవర్నమెంట్ భవనాలలోను తాత్కాలికంగా వసతి కల్పించబడిందని, వరదలో చిక్కుపడిపోయి వున్నవారికి కూడా సరఫరాలు అందించబడుతున్నవని కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

మీ బాలురు భోజనమన్న ముఖము చిట్లించెదరా?

వానాటికి మీబాలురు పోతబడినే రకముల తినుబండములచేత, భోజనమన్న ముఖము చిట్లించెదరా? ఉండవచ్చును. అందులకుముఖ్యకారణము నేటి కఱవు, ప్రస్తుతపురేషనువల్ల మీరు మీ బాలురకు

స్వస్తిక్ గోవలిన్ బ్రాండ్ వనస్పతి వంటకు తగిన సాధనము. సాటి లేనిది.

కాని ఈ సమస్యను గురించి, మీరెప్పుడైనను తీవ్రముగ నాలోచించితిరా? అనగా నెంత తక్కువ వంట వలసియున్నను, ఎట్లు వండెదరనుటనుగూర్చి, మీరు తిను బండములను మీ బాలుర రుచికి తగినట్లు వండెదరా! రుచి రకరమగు తిను బండములన్న కూనలకు రుచి కరమగు భోజనమును వంటింట చిక్కనమునగును.

వారు కోరునదంతయుకాని, మీరు వారికిమ్మటకు అభిలషింపుననంతయుగాని యివ్వలేకున్నారు

గోవలిన్ బ్రాండ్ వనస్పతి దీని గుణమును కాపాడునట్లు సీలుచేసిన డబ్బాలలో వచ్చుచున్నది



స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

SHILPI SOM 43 Telugu

సేల్సు డిపోలు

బెంగుళూరు సిటీ.	మదరాసు.	దేవాంగిరి.	మదుర.
ఆర్కాట్ శ్రీనివాసాచార్లోడ్డు.	14, స్ట్రింగర్సు వీధి బ్రాడ్వే	మండి పేట.	నం 13, వాస్తుదిత్తి స్ట్రీట్.
విశాఖపట్టణం	హైదరాబాద్ (డక్కన్)	మెంగుళూరు.	కొచ్చిన్
20/12 థాంప్సన్ వీధి.	5 2 బ్లాక్ 4. పారహ ఉస్మానిసుల్తాన్ బజార్.	20/165 పిరేష్ వాలయ్య రోడ్డు	కల్వెర్టీ రోడ్డు.

పశ్చిమ గోదావరి జిల్లాలో ఆహార పరిస్థితి

సంతృప్తికరంగా వున్నదట

ఏలూరు, సెప్టెంబర్ 27—

పశ్చిమ గోదావరి జిల్లాలో మొత్తంమీద ఆహార పరిస్థితి సంతృప్తికరంగానే వున్నదని ఇటీవల జరిగిన జిల్లా ఆహార సంఘ సమావేశంలో కలెక్టర్ మిస్టర్ జె పి యల్. గ్విన్ తెలియజేశారు.

జిల్లాలోని ఆహార పరిస్థితిని గూర్చి తరుగు జిల్లాలకు ఎగుమతులనుగూర్చి సమీక్షిస్తూ క్రింది విధంగా తెలియజేశారు :—

"సెప్టెంబరు 16 వ తేదీతో అంతమయ్యే వారం ఆఖరువరకు జిల్లాలో బియ్యం 8,226 టన్నులు. గోధుమలు 3395 టన్నులు మైదా 92.2 టన్నులు నిల్వలున్నవి. ఈ మొత్తాలు జిల్లా ప్రజలకు ఒక నెలవరకు సరిపోగలవు నవంబరు నెలాఖరు వరకు జిల్లా ప్రజల వాడకానికి సరిపోవలెనంటే అదనపు వడ్లు 5,000 టన్నులు గత వత్సరపు మొదటి రెండవ పంటల ధాన్యం సేకరించవలసివుంటుంది గోధుమ వాడకం నెలకు 100 టన్నులు. మైదా వాడకం 0 టన్నులు అగుటచేత, ఇప్పుడున్న నిల్వలు మూడు మాసాలవరకు సరిపోగలవు.

ధాన్యసేకరణను గూర్చి ముచ్చటిస్తూ ఆయన క్రింది విధంగా చెప్పారు

"మన జిల్లాకు నిర్ణయించిన 1,65,000 టన్నులబియ్యంఎగుమతికోటాకు మింజామలె ఇంతవరకు 1,13,217 టన్నుల బియ్యం సేకరించబడినవి. ఇది నూటికి 68 కి క్రింద లెక్క తేలింది విధిలో నష్టయి. రెవిన్యూ అధికారులు జిల్లాలోని వరి యకరాలకంటె ఎక్కువ భూమి ఉన్న ఉత్పత్తిదార్లను కలుసుకొని తమ తమ అధిక నిల్వల నుండి ధాన్య మివ్వవలసిందిగా కోరుతూ విశేష మొగ శ్రమపడుతున్నారు. ఈ కృషికి కమిటీ సభ్యులంతా ఇతోధికంగా సహాయపడాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

"తరుగు జిల్లాలకు మన జిల్లానుంచి పంపవలసిన కోటా 1,10,000 టన్నులు అందుకు మింజమలె ఈ నెల 23 వ తారీఖువరకు 69,805 టన్నుల బియ్యం తరుగు జిల్లాలకు రవాణా చెయ్యబడినవి. ఇంకా కోటా పూర్తిచెయ్యడానికి 40,195 టన్నుల బియ్యం పంపవలసి వున్నది. ఈ రవాణా ముఖ్య జిల్లాలోని నిల్వలను. ధాన్యసేకరణలను బట్టి చెయ్యబడుతవి వచ్చే నెలలో బుడమధాన్యం మార్కెట్టులోకి వచ్చేవరకు ఎగుమతులు అంత సంతృప్తికరంగా ఉండవు మొత్తంమీద జిల్లా ఆహార పరిస్థితి సంతృప్తికరంగానే వున్నది" ఆహార సంఘ సభ్యులు తమ అభిప్రాయం తెలియజేశారు. తిరిగి అక్టోబరు 24 వ తారీఖున సమావేశం జరుపుటకు తీర్మానించారు.

వ్యవసాయకూలీల కష్టాలు

శ్రీ బి. ఎస్. మూర్తిగారి పర్యటన

ఏలూరు సెప్టెంబర్ 29—

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బి ఎస్. మూర్తిగారు చింతలపూడితాలూకా కామవరపుకోట, తడికెలపూడి, బొర్రంపాలెం గ్రామాలలో హరిజనులు. వ్యవసాయకూలీలు ముత్తరాములు మొదలగు కూలీల ఆహ్వానంపై పర్యటన చేశారు. శ్రీయుతులు కొమ్మారెడ్డి సూర్యనారాయణమూర్తి కృష్ణావతారం, రాజారామరాజు, సూర్యనారాయణరాజుగార్లు మరికొందరు పాల్గొన్నారు.

శ్రీ మూర్తిగారు వెళ్లిన ప్రతిగ్రామంలోను బహిరంగసభ ఏర్పాటు చెయ్యబడింది. ప్రతి గ్రామంలోను హరిజనులు తాము పడుతున్న నానావిధ కష్టాలను శ్రీ మూర్తిగారికి తెలియజేసుకున్నారు ఇతర గ్రామాలవారు తమ గ్రామాలలోని బంజర్లను అక్రమించుకుంటున్న సంఘటనలను తిండి గింజలు దొరకక పడుతున్న యిబ్బందులను వివరంగా చెప్పుకుని తమ కష్టాలను తొలగించవలసిందిగా విజ్ఞప్తి చేశారు

పగటి దొంగలు. కొమ్ములు తిరిగిన రాజకీయ నేతలు అన్యాయంగా చేస్తున్న కార్యక్రమాలు భరించరానివని. ఆ విషయమై తగు శ్రద్ధ తీసికొని భూములను పేద హరిజనులకు, వ్యవసాయ కూలీలకు తప్పక యిప్పించేందుకు తన సర్వశక్తులా ధారపోస్తామని నాయకులు వాగ్దానం చేశారు శ్రీ మూర్తిగారు పిదప ఏలూరు బస్సు కార్మికుల మహాసభలో మాట్లాడి రాత్రి కలకత్తా మెయిల్‌లో చెన్నపురికి వెళ్లారు.

కామవరపుకోట ఫిర్కాలో వ్యవసాయ కూలీ కాంగ్రెస్ సంఘ స్థాపన

కామవరపుకోట ఫిర్కా వ్యవసాయకూలీ కాంగ్రెస్ సంఘ ప్రారంభోత్సవ సభ శ్రీ రాజా రాఘవరాజు సూర్యనారాయణరాజుగారి అధ్యక్షతను గత నెల 13 వ తేదీన 10 గంటలకు జరిగింది చుట్టుపట్ల గ్రామాలనుంచి వ్యవసాయ కూలీ కాంగ్రెస్ సంఘ సేవకులు హాజరైనారు ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బి ఎస్ మూర్తిగారి సమక్షంలో ఫిర్కా వ్యవసాయకూలీ కాంగ్రెస్ సంఘం స్థాపించబడింది దీనికి అధ్యక్షులుగా శ్రీ రాజా రాఘవరాజు సూర్యనారాయణరాజుగారు కార్యదర్శిగా శ్రీ పాలిమెట్ల జీవరత్నంగారు ఎన్నుకోబడ్డారు మరికొందరిని సభ్యులుగా తీసికొన్నారు ఫిర్కా అన్ని గ్రామములనుండి వ్యవసాయకూలి సేవకులను కోఆప్ట్ చేసుకొనడానికి అధ్యక్ష కార్యదర్శులకు అధికార మివ్వబడింది

స్థానికంగా శ్రీ కృపాలిసిగారిచే గత రెండు సంవత్సరాలుగా నడుపబడుతున్న హరిజన బాలికల వసతిగృహాలను ప్రభుత్వం గుర్తించి వెంటనే గ్రాంట్లు యిచ్చి ప్రోత్సాహించ వలసిందిగా సభవారు తీర్మానించారు.

పశ్చిమ గోదావరిలో మురుగుకాల్వల దుస్థితి

పబ్లిక్‌వర్క్సు మంత్రివద్దకు రాయబారం

మదరాసు, సెప్టెంబర్ 27—

నీటిపారుదల శాఖామంత్రి శ్రీ యమ్ భక్తవత్సలం వద్దకు, పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు (యం ఎల్ ఎ.) గారు, నర్సాపురంతాలూకా కాంగ్రెసు అధ్యక్షులు ఉద్దరాజు సూర్యరాజు దాట్ల బలరామరాజుగార్లు పశ్చిమ గోదావరి జిల్లా రైతుల తరపున రాయబారం వెళ్లారు గొంతేరు, కాజ నక్కల. మొగల్తూరు ఎనమదుర్రు ఉప్పుటేరు మొదలయిన మురుగు కాల్వలకు చాలా కాలంగా ఎట్టి మరమ్మతులు లేకుండా అలక్ష్యం చేయడం వలన వేలాది ఎకరాలలోని సస్యం ప్రతి సంవత్సరం ముంపులవల్ల నాశనమైపోతున్నదనీ ఈ సంవత్సరం వచ్చినముంపు తీరని నష్టాన్ని కలుగజేసినదనీ, గతంలో సంభవించిన తుపాను కొట్టిన దెబ్బనుండి యింకా రైతు తెప్పరిల్లకముందే తిరిగి ఈసారి వచ్చిన ముంపులవల్ల మూలుగుతున్న నక్కపై తాటిపండు పడ్డట్లయినదనీ మద్రాసుప్రభుత్వంబడ్జెట్టులో ప్రతిసంవత్సరం కొంతడబ్బు ఈ మురుగుకాల్వల మరమ్మతులకై కేటాయించబడియుండుటేగాని ఇంతవరకు తగిన పని జరుగలేదని రాయబారులు మంత్రిగారికి తెలిపారు.

అధికాహారోత్పత్తిఉద్యమాన్ని బాగా ప్రోత్సహించవలెనని ప్రభుత్వం ప్రయత్నిస్తూ, యిల్లాంటి ముంపుప్రమాదాలను నివారించేందుకు తీసుకోవలసిన చర్యలను ఉపేక్షచేయడం ఏమీ న్యాయం కాదని తెలియజేశారు ఈ సంవత్సరమైనా తప్పని సరిగా మరమ్మతులకు పూనుకోవాలని కోరినారు

మంత్రి ఈ విషయాలను ఓపికగా విని తగిన శ్రద్ధ తీసుకుంటామనీ, యిప్పటికి మంజూర్ అయివున్న స్కీములను అమలుజరపడమేకాక, అవసరమైన నూతన స్కీములను మంజూరు చేస్తామనీ వాగ్దానం చేశారు

రేపల్లెతాలూకా నాయీబ్రాహ్మణసభ

(మన విలేకరి)

రేపల్లె, సెప్టెంబర్ 28—

రేపల్లెతాలూకా ప్రథమ నాయీబ్రాహ్మణ మహాసభ శ్రీ నాగళ్ల శివరామకృష్ణయ్యగారి (జిల్లా యువజనసంఘ అధ్యక్షులు) అధ్యక్షతన నిన్న శ్రీ కృష్ణ సినిమాహాలులో జయప్రదంగా జరిగింది ఉదయం వివిధగ్రామసంఘాలనుంచి వచ్చిన దాదాపు 200 మంది ప్రతినిధుల సభకు శ్రీ వలకలూరు నారాయణగారు (జిల్లా నాయీబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు) అధ్యక్షతవహించారు శ్రీ వందిపాటి రామయ్యగారు ఎజెండా ప్రతిష్ఠాపన జరిపిన పిమ్మట శ్రీ ధూళిపాళ్ల పార్థసారథిగారు సభను ప్రారంభించారు మహాసభాధ్యక్షులు శ్రీ నాగళ్ల శివరామకృష్ణయ్య. శ్రీ కాండూరి సీతారామయ్యగార్లు సంఘీయులకు సంఘసంస్కరణలో కొన్ని సలహాలిచ్చారు శ్రీ వలకలూరు నారాయణ. శ్రీ జువ్వెలదిన్నె చెంచయ్య. శ్రీ పగడాల లక్ష్మయ్య. ఆంధ్రరాష్ట్ర వెనుకబడ్డ జాతుల సంఘ ఆర్గనైజర్) శ్రీ పురిటి రామయ్యగార్లు. ఇంకా మరికొందరు ప్రతినిధులు సంఘంలో వున్న దురాచారాలను తొలగించుకొని సంఘాన్ని ఐక్యపరచుకొని సంఘాభివృద్ధికి అందరు పాటుపడి స్వతంత్ర భారతంలో స్వతంత్ర పౌరులుగా మనవలెనని ఉపోద్ఘాటించారు అనంతరం శ్రీ డి శేషయ్యగారు కార్యదర్శి నివేదికను సమర్పించిన మీదట చాలా నాయీబ్రాహ్మణ విద్యార్థులకు ఉచిత విద్యాసౌకర్యాలు కలిగించవలసిందనీ ఈనాం భూములకు పట్టాలిప్పించాలనిక మ్యూనల్ జి ఓ ననుసరించి సంవత్సరాలవరకు తొలగించవద్దనీ వృత్తి విద్యలను పోషించమని, నాయీబ్రాహ్మణసదమును షెడ్యూలు జాతులపట్టికలో చేర్చాలనీ అధికాహారోత్పత్తికై బంజరు భూములను సాగుచేయడానికి యీ సంఘాలకు ఇవ్వాలనీ క్షౌరకర్మకాలంకవసరమగు వస్తువులన్నీ కంట్రోలు ధరల కిప్పించాలని ప్రభుత్వాన్ని కోరూరు కొన్ని తీర్మానాలు ఆమోదించబడినవి

రామమోహనరాయ్ 117 వ వర్ధంతి

మాధవరంలో

మాధవరం, సెప్టెంబర్ 29—

నవభారత నిర్మాత శ్రీ రాజారామ్‌మోహనరాయ్ 117 వ వర్ధంత్యుత్సవ సందర్భంలో సెప్టెంబరు 27వ తేదీ వుదయం మాధవరంలో స్థానిక బ్రహ్మసమాజం ఆధ్వర్యాన నగర సంకీర్తన జరిగింది

ఉదయం 8 గంటలకు భారత గ్రంథాలయం వద్ద ఆంధ్ర బ్రహ్మసమాజ ప్రచారకులు శ్రీ వెంపలి సత్యనారాయణగారి ఆచార్యత్వాన ఈశ్వరోపాసన జరిగింది శ్రీ రామమోహనుని శతవార్షికోత్సవం సందర్భంలో ఆంధ్ర బ్రహ్మసమాజ ట్రస్టువారిచే ముద్రించబడిన శ్రీ రాజా రామమోహనుని జీవిత చరిత్రను శ్రీ పత్తి శేషయ్యగారు చదివి వినిపించారు

రాత్రి ఎనిమిది గంటలకు నెహ్రూ వయోజన పాఠశాలలో జనాబ్ షేక్ మస్తాన్ సాహేబ్ అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది శ్రీయుతులు సోమలంక శేషయ్య తిమ్మిశెట్టి వీరన్నగార్లు రామమోహన్‌రాయ్ జీవిత సందేశాన్ని గూర్చి ఉపన్యసించారు

లారీక్రిందపడి బాలునిమరణం

అమలాపురం, సెప్టెంబర్ 30—

కడప-బళ్లారి రోడ్డులో అమలాపురానికి దగ్గరలో చదిపిరాలవద్ద నిన్న పుదయం సుమారు 8 గంటలకు చదిపిరాళ్లగ్రామం కొణతాల కొండారెడ్డి కుమారుడు గంగిరెడ్డి అను 18 సంవత్సరాల పిల్లవాడు లారీక్రిందపడి మరణించాడు. ఈసంగతి తెలియగానే స్థానిక పోలీసు సబ్ ఇన్స్పెక్టరు ఆ స్థలానికివెళ్లి లారీడ్రయివరుమీద తగు చర్య తీసుకొన్నారు.

తెలుగునాడు

పెద్దాపురం

ఈ పట్టణంలో వెంగళరావుపేటలో శ్రీ గణపతి నవరాత్ర మహోత్సవాల సందర్భంలో 24 వ తేదీ రాత్రి శ్రీ భీదం బృందంవారిచే "నేతాజీ జీవితగాథ" బుర్రకథ కాలక్షేపం జరిగింది శ్రీ సుభాసు జీవితచరిత్ర సంగ్రహంగా ఈ కథకులు ప్రజా హృదయరంజకంగా వినిపించి శ్లాఘాపాత్రులయ్యారు

మదనపల్లె

సెప్టెంబర్ 26 వ తేదీన కోటబయలు గ్రామంలో శ్రీ సి కె నారాయణరెడ్డిగారి అధ్యక్షతక్రింద దాదాపు 400 మగాలవారు సమావేశమై చేనేత సంఘాన్ని ఏర్పరచుకున్నారు ఈ సంఘాన్ని అధికారులు గుర్తించాలనీ. కలెక్టరు నియమించే సలహాసంఘంలో ప్రాతినిధ్యం యిప్పించాలని కోరుతూ తీర్మానించారు శ్రీ పోలిశెట్టి వెంకటస్వామిశెట్టి అధ్యక్షులుగాను, శ్రీ గంగారపు వెంకటస్వామిశెట్టి కార్యదర్శిగాను, శ్రీయుతులు నిర్వాల నాగయ్య నూటి నాగయ్యశెట్టి, మద్దిశెట్టి వెంకటస్వామిశెట్టిగార్లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు అధ్యక్షులు చేనేత మగ్గాలవారి కష్టాలనుగురించి ఉపన్యసిస్తూ ప్రభుత్వము వెంటనే మగాలకు తగినంతనూలు సరఫరా చేయాలని కోరారు.

వాల్తేరు

సెప్టెంబరు 23 వ తేదీని యోగాశ్రమంలో శ్రీ రాఘవేంద్ర యోగీశ్వరులవారి అధ్యక్షతను విశాఖపట్టణం రేంజి ఎలిమెంటరీ స్కూళ్ళ టీచర్ల సెంటర్ క్లాసుమీటింగు జరిగింది, సుమారు 400 మంది టీచర్లు హాజరైరి శ్రీ యు రాధాకృష్ణ చౌదరిగారు ఇండియాలోని అన్ని ప్రాంతముల నుండి వచ్చి యోగాశ్రమంలో చికిత్స పొందుచున్న రకరకాల దీర్ఘరోగులను గురించి. అక్కడ జరుగుచున్న, జల,సూర్యకిరణ, యోగవ్యాయామ మొదలగు వివిధములైన చికిత్సావిధానములను గురించి ఉపన్యసించారు, ఇన్‌స్పెక్టరు, డి వి జగన్నాథరాజుగారు ఉపన్యసించిన పిమ్మట శ్రీ యోగీశ్వరులవారిచే రచించబడిన పంచభూతముల చికిత్స అను వ్యాసము చదువబడింది

గరికిపాడు

లోగడ గుంటూరుజిల్లాబోర్డుకు తాత్కాలిక అధ్యక్షుడుగా పనిచేసి ప్రజల మన్ననలు పొందిన శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యగారి మృతికి సంతాపం తెలిపే నిమిత్తం ఈ గ్రామంలో బహిరంగసభజరిగినది. అప్పాపురం ప్రాజెకు రైతులు నజరానాలు చెల్లించవసరంలేకుండా శ్రీ వెంకటసుబ్బయ్యగారు చేసినకృషిని గురించి శ్రీ రావి నరసింహారావు రు సభలో ఉపన్యసించారు

కొవ్వూరు

శ్రీ స్వామి శివానంద సరస్వతి తమ శిష్య బృందంతో రాజమండ్రినుంచి సెప్టెంబరు 27 వ తేదీ సాయంత్రం స్టీమ్‌లాంచీమీద ఇక్కడకు వచ్చేరు స్వామీజీకి శ్రీయుతులు పాలకోడేటి రామలింగేశ్వరరావు. కోమూరి కృష్ణారావుగార్లు పురజనుల తరపున ఆహ్వానించి. పూలమాలలువేసి సత్కరించారు స్వామీజీని. అలంకరించిన కారులో పురవీధులవెంట ఊరేగించిన తదుపరి బహిరంగసభ జరిగింది.

పాలకొల్లు

పశ్చిమ గోదావరి మండల హరిజన వెనుకబడిన జాతుల విద్యార్థి హాస్టల్సు మేనేజర్ల సభ హరిజన బాలబాలికల హాస్టల్ మేనేజర్ మునిసిపల్ కౌన్సిలర్ డాక్టర్ మత్తే నరసింహంగారి అధ్యక్షతను జరిగింది అందులో మేనేజర్ల సంఘం ఏర్పాటు చెయ్యబడింది దానికి అధ్యక్షులుగా డాక్టర్ మత్తే నరసింహంగారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కమిటీ కార్యదర్శిగా మారేరు హరిజన హాస్టల్సు మంత్రులు కళా వెంకటావు జాతీయ సేవాసదన నిర్వాహకులు, శ్రీ బి గోవిందరెడ్డిగారిని ఎన్నుకున్నారు మిగిలిన కార్యవర్గసభ్యులను నియమించడానికి అధ్యక్షునికి అధికారమివ్వబడింది ప్రత్యేక ఆహ్వానంపై హాజరైన శ్రీ బత్తెన రంగనాయకులుగారు. శ్రీ పాల వెంకన్నగారు శెటిబలిజ పత్రికాధిపతులు శ్రీ ఆదినారాయణమూర్తిగారు మేనేజర్లు బోర్డర్లకు చెయ్యవలసిన ఏర్పాటునుగురించి హితవచనాలు పలికారు.

సత్తెనపల్లి

పల్నాడు తాలూకా ఇలియంపేట పోలీసుస్టేషనుపై కమ్యూనిస్టులు జరిపినదాడి వివరాలను తెలిసికొని తగినసలహాలు చెప్పుటానికిగాను శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు ఆ గ్రామానికి వెడుతూ 29 వ తేదీ సాయంకాలంఇక్కడి తాలూకా కాంగ్రెస్ ఆఫీసుకువచ్చారు కమ్యూనిస్టులదుండగాలు ఈ తాలూకాలలో హెచ్చుస్థాయికి వస్తున్నవని, ప్రజలు పోలీసువారికి తగినంత సహకారము జేసి వారిని పట్టి ఇచ్చిననే గాని శాంతంగా జీవించలేమని, పోలీసు స్టేషనుపై దాడి జరిపి హత్యలు, లూటీలుజేసి తుపాకులను యెత్తుకొని పోవటం ఈ తాలూకా అచ్చంపేటలో జరిగిన తరువాత ఇలియంపేట రెండవదని ప్రజాసహకారంలేని ప్రభుత్వం ఏమీ చేయజాలదని సాధ్యమైనంతవరకు పోలీసు సహకారము కోరకుండానే కమ్యూనిస్టు దుండగాలను యెదుర్కొని ధన, కనక, పశువాహనాలను కాపాడుకొనుట శ్రేయస్కరమని అచట సమావేశమైన వారికి చెప్పారు.

• • •

ఇటీవల కుందురువారిపాలెంలో ధాన్యసేకరణ సందర్భంలో తహసీల్‌దార్ తొమ్మిది మంది రైతులను అన్యాయంగా అరెస్టుచేయించి చేతులకు సంకెళ్లువేసి అందరు చూచునట్లు కాలినడకను తెలుకు తీసుకొనిరావటం, ఒక ఇంటికి సీలువేసి ఇంటివారిని ఇబ్బంది పెట్టడం మొదలగు విషయాలనుగురించి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ కందుల ఓబులరెడ్డిగారికి అనేక మంది చెప్పిన కారణాన ఆ విషయాలను స్వయంగా తెలిసికొనుటకుగాను ఇచటకువచ్చి కుందురువారిపాలెం వెళ్లారు

కైతేపలి

దోడా మొహానలెం ఫిర్కా కైతేపల్లి పంచాయితీ బోర్డు అధ్యక్షుని ఎన్నికకొరకు సభ్యులు జనాబ్ షహాలియా మొహదీన్ అధ్యక్షతను జరిగిన సమావేశంలో శ్రీ కామరాజు సిద్ధ వెంకటసుబ్బారావుగారు అధ్యక్షులుగా యేకగ్రీవంగా ఎన్నుకొనబడ్డారు వీరి గౌరవార్థం సభ్యులు అల్పాహార విందు చేశారు ఈ గ్రామంలో నూతనంగా పోస్టాఫీసు నెలకొల్పబడినది

బోడసకుర్రు

అమలాపురం తాలూకా బోడసకుర్రుగ్రామంలో బుధవారంనాటి రాత్రి (27 వ తేదీన) శివాలయంలో దోపిడి జరిగిందట, గుడియలమాని శ్రీ కంఠం కామేశ్వరావుగారు పదిమంది జట్టు వున్నట్లు చూచినారట ఆయన అక్కడనుంచి కేకలు వేస్తూ గ్రామస్థుల దగ్గరకు వచ్చి గ్రామమునసబుతో చెప్పుకొన్నారు మునసబు గ్రామస్థులు కొంతమంది బయలుదేరి వెళ్ళేటప్పటికి ఆ గుంపు వెళ్ళిపోయింది. వీరు వెళ్ళిచూచుకొనేటప్పటికి తలుపులు ఎత్తేసి లోపల తాళముల బద్దలకొట్టి దేవుని దగరనగలు వడాణం మంగళసూత్రం కంటె కలిసి 10 కాసుల బంగారం, 20 తులముల వెండి అపహరించబడింది దొల్లూ చూచుకొనేటప్పటికి ఆ దేవుని వెండికిరీటం ఆ దొంగలతువాలు దొరికాయి, ఈ రెండుకూడ మునసబు తీసుకొని పోలీసులకు రిపోర్టుచేసినారు. వారు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రగడపుటిగ

ఇద్రాపురం తాలూకాలోని గోదావరిగెడ్డ మురుగునీటివలన ప్రతియేటు సముదితర ప్రాంతమందలి 3 వేల యకరాలలో పంట పోవుచున్నది మురుగువల్ల ఈ సంవత్సరం పూడ్చినవాలలో పంట, కపాన్కుద్ది పుటియాదక, మున్నగు గ్రామాలు తాలూకు సుమారు 1,510 యకరాలు నష్టపడినవి సుమారు 15 సంవత్సరాలనుంచి స్థానిక సంఘాలు, ప్రజలు మురుగు నివారణ యేర్పాట్లు చేయవలెనని ప్రభుత్వాన్ని కోరుతున్నారు

నార్నెపాడు

గ్రామసహకార ఎరవుతిసంఘానికి సంబంధించిన నార్నెపాడు, గుండాలపాడు, పొనుగుపాడు, లంకెలకూరపాడు యర్రగుంట్లపాడు, ముప్పాళ్ల, గోళ్ళపాడు, మునగపాడు గ్రామాలలో బండి పట్టాలు కావలసిన రైతులు అయా గ్రామాధికార్ల సర్టిఫికేటులతో గాని, ఫిర్కా రివిన్యూ ఇన్‌స్పెక్టర్, తాలూకా దిమాన్ సేటరుపల్లగాని ధ్రువపత్రములతో దరఖాస్తులు పంపుకొనాలని గవర్నమెంటు యిచ్చిన బండిపట్టాల కోటా చాలా తక్కువగా వున్నందున ముందువచ్చినదరఖాస్తులకు ప్రాధాన్యమివ్వబడునని ఎరవతి సంఘం ప్రెసిడెంటు శ్రీ వంకాయలపాటి వీరయ్యగారు ఒక ప్రకటన చేశారు

గ్రామసేవా కేంద్రాల ఏర్పాటు

సహాయానికి విజ్ఞప్తి

కాకినాడ, సెప్టెంబర్ 29—

కస్తూర్బాగాంధీ జాతీయ స్మారకనిధి, ఆంధ్రశాఖ ఆర్గనైజరు శ్రీమతి రాచర్ల సామ్రాజ్యంగారు దిగువ విజ్ఞప్తి చేస్తున్నారు :

"నేడు దేశంలో గల క్లిష్ట సమస్యలను ఎదుర్కొనుటకు బాపూజీ సూచించిన నిర్మాణ కార్యక్రమం ఒక్కటే శరణ్యం, కస్తూరిబాగాంధీ జాతీయ స్మారకనిధి మహాత్ముని ఆదర్శంకూడా ప్లానులో నిర్మాణ కార్యక్రమాన్ని అమలుపరచి వాటిని పురోభివృద్ధి కావించడమే

'ఆంధ్ర దేశంలో సుమారు అయిదు సంవత్సరాలనుంచి కస్తూరిబా ట్రస్టు ఆధ్వర్యాన స్త్రీ కార్యకర్తల ద్వారా పని జరుగుతున్నది తూర్పు గోదావరి జిల్లాలోని సీతానగరంలో గ్రామసేవికా శిక్షణ కేంద్రంలో రెండు సంవత్సరాలు బేసిక్ ట్రయినింగ్ శిక్షణయిచ్చి వీరిద్వారా వేర్వేరుగ్రామాలలో గ్రామసేవా కేంద్రాలు నడుపబడుతున్నవి

'ఇప్పటివరకు తూర్పు గోదావరిజిల్లా పురుషోత్తపట్టణం, రాజాపాలెం, పశ్చిమ గోదావరి జిల్లా రావివాసు, కృష్ణాజిల్లా ఎటమట గుంటూరు జిల్లా బుర్రిపాలెం నెల్లూరుజిల్లా సిద్ధిపురం. కడప జిల్లా చింతకొమ్మదిన్నె. చిత్తూరుజిల్లా అంకిశెట్టిపల్లిగ్రామాలలో గ్రామసేవా కేంద్రాలలో పని జరుగుతున్నది ఇందు నిర్మాణ కార్యక్రమమందలి బేసిక్ విద్య వయోజన విద్య రాష్ట్రభాషాప్రచారం మద్యనిషేధం అస్పృశ్యతానివారణ స్త్రీ జనోద్ధరణ, ఖాదీప్రచారం గ్రామపారిశుధ్యం, గ్రామఆరోగ్యం గ్రామపత్రికలు, కుల మత సామరస్యం మొదలగు కార్యక్రమాలు గ్రామస్థుల సహకారంతో నిర్వహింపబడుతున్నవి

'ఇట్టి గ్రామసేవాకేంద్రాలను ఆంధ్రదేశంలో విరివిగా స్థాపించి నిర్మాణ కార్యక్రమం ప్రచారం జరుపవలసి వున్నది కాన. ఆంధ్ర ప్రజానీకాన్ని యిట్టి గ్రామసేవా కేంద్రాలను స్థాపించుటకు తగు ప్రోత్సాహ మిప్పించకోరుతున్నాను

వీటి గురించి వివరాలు క్రింది చిరునామాకు వ్రాసి తెలుసుకొనవచ్చును

"రాచర్ల సామ్రాజ్యం ఆర్గనైజర్, ఆంధ్ర కస్తూరిబాగాంధీ జాతీయ స్మారకనిధి సీతానగరం (వయా) రాజమండ్రి తూర్పుగోదావరి జిల్లా"

నూజివీడు తాలూకా ఏనాదుల, ఎరుకల సభ

నూజివీడు, సెప్టెంబర్ 29—

అశోకా టాకీసులో మొన్న సాయంత్రం నూజివీడు తాలూకా ఏనాదుల, ఎరుకల సభ శ్రీ మరుపిళ్ళ చిట్టిగారి అధ్యక్షతను జరిగింది శ్రీ వేముల కూర్మయ్యగారు ప్రారంభోత్సవం జరిపారు

శ్రీ చిట్టిగారు ఎరుకల ఏనాదుల దీనస్థితిని గురించి వివరించి, బాపూజీ సిద్ధాంతాన్ని పాటించవలసిందిగా వారిని కోరారు పిమ్మట తాలూకాలోని ఎరుకల ఏనాదుల సంఘాభివృద్ధికి సలహాసంఘం ఒకటి స్థాపించబడింది

రేపల్లె తాలూకాలో ధాన్య సేకరణ

మితిమీరి జరిగిందని రైతు కాంగ్రెస్ ఆరోపణ

(మన విలేకరి)

రేపల్లె, సెప్టెంబర్ 30—

రేపల్లె తాలూకా రైతు కాంగ్రెసు కార్యవర్గ సమావేశం సంఘకార్యాలయంలో సెప్టెంబరు 21వ తేదీన శ్రీ పెనిగళ్ళ సుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగింది

"జిల్లాబోర్డు మాజీ అధ్యక్షులు జిల్లారైతు కాంగ్రెసు మాజీ అధ్యక్షులు శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యగారి అకాలమరణానికి చింతిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ తీర్మానించారు

తాలూకాలో పశువులకు వైద్యశాల ఒక్కటి కూడా లేక రైతులు నానా యిబ్బందులు పడుతున్నారు ఈ సంవత్సర జబ్బులవల్ల విపరీతంగా పశుల నష్టం సంభవించింది ఇటీవల రెవిన్యూ బోర్డు సభ్యుడు జిల్లాకలెక్టరు కనకసుందరంగార్లు రేపల్లెకురాగా పై విషయాలను శ్రీ పెనిగళ్ళ సుబ్బయ్యగారు మెమోరాండంద్వారా చెప్పారు వారిరువురు వెనువెంటనే వైద్యశాల పెట్టించెదమని వాగ్దానం చేశారు ఇంతవరకున్న జబ్బులవల్ల పశునష్టం విపరీతముగా జరుగుచున్నది కాన వెనువెంటనే ప్రభుత్వ మిప్పటికైనా జోక్యము కలుగజేసుకొని ఒక వైద్యశాల ఏర్పాటు చేయవలసిందిగా జిల్లాకలెక్టర్, జిల్లావెటర్నరీ సర్జనులను కోరుతూ తీర్మానించారు కూడా

తాలూకాలో మురుగుపోవు వసతి లేక ప్రతిసంవత్సరం కొన్ని వేల ఎకరాలు పంట నష్టపడుచున్నదని రైతులు ఎన్నో సంవత్సరాలనుండి ఆందోళనచేస్తున్నా యింతవరకు ప్రభుత్వం జోక్యము చేసుకొనకపోవుట శోచనీయము ఇసుకపల్లి అక్విడేటును పెద్దదిగాచేసి మురుగు కాలువను తాళ్ళతిప్ప మీదుగా. నేరుగా సముద్రములోనికి త్రవ్వుటకు ఎస్టిమేటుకూడా తయారుచెయ్యబడ్డా ఆ పనిని యింతవరకు పూర్తి చేయనందుకు గర్హిస్తూ, ఈ సంవత్సరమైనా ఆ పనులను పూర్తిచేయించిన సాతమాగాణి పండుటయేగాక బంజరుగాయున్న కొన్ని వేల యకరాలు పంటకు వచ్చి అధికాహారోత్పత్తికి తోడ్పడగలదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ తీర్మానించారు

కృష్ణానది వరదలు యీ సంవత్సరం రెండు పర్యాయములు వచ్చి లంకలలోని మెట్టపైర్లను నాశనముచేసి రైతాంగానికి, పశువులకు అపారనష్టము కలిగించింది కాన ప్రభుత్వమువారు రైతులకు కావలసిన విత్తనాలవగైరాలు సప్లయి చేస్తూ, శిస్తురెమిషన్ కూడా యిప్పించాలని కోరుతూ తీర్మానించారు

తాలూకాలోని సముద్రపక్క గ్రామాలలోను లంకల గ్రామాలలోనూ బియ్యందొరకక బీదప్రజానీకం ఆందోళన చెందుచున్నది గనక ప్రభుత్వం ఆలోచించి, బియ్యపుడిపోలు పెట్టించి, సప్లయి చేయించవలసిందిగాను ఈ తాలూకాలో జరిగిన ప్రొక్యూరుమెంటు కావలసినదానికంటే అధికముగాచేసినట్లు తెలుస్తున్నందున ప్రస్తుతం ధాన్యసేకరణను నిలిపివెయ్యవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు కూడా.

విశాఖ నౌకా నిర్మాణ కేంద్రం

కార్మిక సంఘ సర్వసభ్య సమావేశం

గాంధీగ్రాం, సెప్టెంబర్ 30—

ఈ నెల 25 వ తేదీ సాయంత్రం గాంధీగ్రాం పట్టాభినాయుకలో సింధియా షిప్‌యార్డు కార్మిక సంఘ సర్వసభ్య సమావేశం సర్దార్ గౌతు లచ్చన్న (ఎం ఎల్ ఏ) గారి అధ్యక్షతను జరిగింది

మొట్టమొదట యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సూరిశెట్టి సాంబశివరావ్ బాబ్జిగారు మాజీ ఉపాధ్యక్షులు శ్రీ కృష్ణారావుగారికి కార్మిక సంఘం తరపున స్వాగతం చెప్పారు

అధ్యక్షులు సర్దార్ లచ్చన్నగారు గత 14 వ తేదీని భారత పరిశ్రమల శాఖామంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ యూనియన్ కార్యకర్తలు జరిపిన సంభాషణలు వివరించారు

ఉపాధ్యక్షులు శ్రీ బీశెట్టి అప్పారావుగారు మాట్లాడుతూ ప్రభుత్వం యెన్నెన్నో కోట్ల రూపాయలు తదితర కార్యక్రమాలకు ఖర్చుపెట్టూ కూడా యీ ముఖ్య నౌకా నిర్మాణ పరిశ్రమయెడల అశ్రద్ధ చూపడం అన్యాయ మన్నారు

ఆఖరున కార్యదర్శి శ్రీ సాంబశివరావ్ బాబ్జీ ఉపన్యసిస్తూ ఇటీవల ఒడంబడిక తదనంతరం కంపెనీ యజమానులు గావించిన దూబరాఖర్చులను పేర్కొని విమర్శించారు

కార్మిక నాయకునికి స్వాగతం

గాంధీగ్రామ్, సెప్టెంబర్ 30—

తమ ఉన్నత విద్యాభ్యాసాన్ని ముగించుకుని ఈ మధ్య భారత దేశానికి వచ్చిన సింధియా కార్మిక నాయకుడు, కార్మిక సంఘ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ ఎరపోలు కృష్ణారావుగారి గౌరవార్థం ఈ నెల 20 వ తేదీ మధ్యాహ్నం సింధియా షిప్‌యార్డు ఎంప్లాయీస్ యూనియన్ తరపున సర్దార్ గౌతు లచ్చన్నగారి (ఎం ఎల్ ఏ) అధ్యక్షతను గాంధీగ్రాం కార్మిక భవనంలో అల్పాహారవిందు చెయ్యబడింది.

విందులో విశాఖపట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొలూరి వీరభద్రరావుగారు (ఎం ఎల్ సి), విశాఖ తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కాటికొండ నరసింగరావుగారు గాంధీగ్రాం కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ తట్టా వీరరాఘవాచారిగారు, చీఫ్ షిప్‌యార్డు మేనేజరు మిస్టర్ జె వి. కేంప్‌బెల్-అసిస్టెంటు మేనేజరు శ్రీ వి యస్ నారాయణన్ గారు లేబరువెల్ఫేర్ ఆఫీసర్ శ్రీ చేట్లోలు హనుమంతరావుగారు శ్రీ పురిపండా అప్పలస్వామిగారు కార్మికసంఘ కార్యనిర్వాహకవర్గ సభ్యులు కార్మికుల కోఆపరేటివు సొసైటీ డైరక్టర్లూ పాల్గొన్నారు

సన్మానానికి శ్రీ కృష్ణారావు తమ కృతజ్ఞత తెలియజేస్తూ, యిదివరకు వలెనే కార్మిక సేవ చేస్తూంటానని చెప్పారు.

సత్తెనపల్లి నియోజకవర్గాలు

కొన్ని ముఖ్య సూచనలు

(మన విలేకరి)

సత్తెనపల్లి సెప్టెంబర్ 28—

డాక్టర్ వి సి హెచ్ కృష్ణమాచార్యులు గారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు

'మద్రాసు అసెంబ్లీ నియోజకవర్గ నిర్మాణంలో సత్తెనపల్లి తాలూకా ముక్కలు ముక్కలుగా చేయబడి ఇతర తాలూకాలతో చేర్చి నియోజకవర్గాలను నిర్మించుట న్యాయ సమ్మతంగా లేదు ప్రచురించిన సూచనల ప్రకారం తాలూకాలోని 1)సత్తెనపల్లి, ఫిరంగిపురం రెవిన్యూ ఫిర్కాలను నర్సారావుపేట తాలూకాలోని కొన్ని గ్రామాలతో చేర్చి ఒక నియోజకవర్గంగాను, (2) గుంటూరు తాలూకా తాడికొండ రెవిన్యూ ఫిర్కాతో సత్తెనపల్లి తాలూకా పెదకూరపాడు, అచ్చంపేట ఫిర్కాలను చేర్చి, తాడికొండ నియోజకవర్గంగానూ (3) సత్తెనపల్లి తాలూకాలోని బెల్లంకొండ ఫిర్కాను పల్నాడు తాలూకాలోని గురజాల, దాచేపల్లి పిడుగురాళ్ల ఫిర్కాలతోచేర్చి పిడుగురాళ్ల నియోజకవర్గముగాను ఏర్పరచియుండుటవల్ల ఈ తాలూకా మూడు ముక్కలై తన వ్యక్తిత్వమును పోగొట్టుకొన్నది ఇట్టి విభజన నియోజకవర్గ నిర్మాణ మూలసూత్రములకే విరుద్ధంగావున్నది ప్రభుత్వంచే అంగీకరింపబడిన పద్ధతిని 1950 సంవత్సరానికి ఈతాలూకా జనాభా 2,78,715 కావున ఈ తాలూకాకు రెండు స్థానములు ప్రత్యేకించవలసి వున్నది తాలూకాలోని భౌగోళిక, రహదారి, పరిపాలన సౌలభ్యాన్ని, నియోజకవర్గ నిర్మాణ మూలసూత్రములను దృష్టియందుంచుకొని ఈ క్రింది విధంగా నియోజవర్గం ఏర్పరచుట సమంజసం (1) సత్తెనపల్లి రెవిన్యూఫిర్కా (జనాభా 67,818)ను ఫిరంగిపురం రెవిన్యూ ఫిర్కా (జనాభా 65,424)తో చేర్చి 1,33,242 జనాభాగల సత్తెనపల్లి నియోజకవర్గం, (2) పెదకూరపాడు రివిన్యూ ఫిర్కా (జనాభా 36,958)తో అచ్చంపేట రెవిన్యూఫిర్కా (జనాభా 44,367) బెల్లంకొండ రెవిన్యూ ఫిర్కా (జనాభా 44,148) లను చేర్చి 1,45,473 జనాభాగల అచ్చంపేట నియోజకవర్గం, మలబారులోని 2.5 లక్షల జనాభాగల వాయినాడ్‌కు రెండుస్థానములు కేటాయించినపుడు 2,78,715 జనాభాగల సత్తెనపల్లి తాలూకాకు రెండు స్థానములు ప్రత్యేకించుట సమంజసమే కాగలదు

ఎగువ శాసనసభ విషయంలో ఈ తాలూకాను రెండు ముక్కలుగాజేసి కొంత భాగము విజయవాడ నియోజకవర్గముతోనూ మిగిలిన భాగము నర్సరావుపేట నియోజకవర్గముతోనూ కలిపిన సూచనకూడా యుక్తముగాదు పరిపాలనా దృష్టితో గుంటూరు సత్తెనపల్లి తాలూకాలు ఒకే రెవిన్యూ డివిజన్‌గా వ్యవహరించుచుండినందున ఈ తాలూకాను గుంటూరు నియోజకవర్గముతో చేర్చుట యుక్తంగా లేదా ? తాలూకా మొత్తంగా నర్సారావుపేట నియోజకవర్గంతోగాని విజయవాడ నియోజకవర్గంతో గాని చేర్చి తాలూకా వ్యక్తిత్వమును కాపాడవచ్చునుకదా ?"

గుంటూరులో సీటీసన్నును నూటికి 22 సంతులకు పెంచడానికి శ్రీ యం ఎ సలాం (ఉపాధ్యక్షుడు) అధ్యక్షతను జరిగిన అత్యవసర సమావేశంలో గుంటూరు మునిసిపాలిటీ తీర్మానించారు

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కూలీ యూనియన్

శ్రీ కూర్మయ్యగారి అధ్యక్షతను కార్యవర్గసమావేశం

విజయవాడ సెప్టెంబర్ 29—

ఇక్కడ వ్యవసాయకూలీ ప్రముఖాలయ భవనంలో మాజీమంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారి అధ్యక్షతను మొన్న రాష్ట్ర వ్యవసాయకూలీ యూనియన్ వర్కింగ్‌కమిటీ సమావేశమైంది.

శ్రీ పి గున్నయ్య, పార్వతీపురం, శ్రీ ఆర్. చంద్రయ్య పెక్కలి; శ్రీ ఎన్ సింహాచలం, చోడవరం, శ్రీ ఎమ్ మీరయ్య కాకినాడ; శ్రీ జి వెంకటరెడ్డి, ఆకివీడు, శ్రీ ఎన్ వి హెచ్. వెంకయ్య, ఏలూరు శ్రీ ఎమ్ లక్ష్మయ్య, ఏలూరు, శ్రీ డి. సంజీవరావు, నూజివీడు, శ్రీ కె. ప్రసాదరావు, గుడివాడ, శ్రీ ఎన్. వెంకటసుబ్బయ్య, గుంటూరు శ్రీ ఎ చలమయ్య తెనాలి, శ్రీ వి సుందరరామయ్య, నెల్లూరు, గారలు మరికొందరు ప్రత్యేకాహ్వానితులు సమావేశంలో పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీల కష్టనిష్టూరాలకు కారణమైన అనేక సమస్యలను పరిశీలించినమీదట చాల తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించబడ్డాయి. అందులో (1) వ్యవసాయకూలీల జనసంఖ్యకు అనుగుణంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థులను ఎక్కువమందిని వ్యవసాయకూలీల నుంచే నిలపవలసిందిగా కాంగ్రెస్ హైకమాండును కోరుతూనూ, (2) ఆహారం లోటుగా వున్న ప్రాంతాల గ్రామాలలో తక్కువ ధరల షాపులను నెలకొల్పవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూను, (3) భూమి సంస్కరణల విషయములో కుమారప్ప కమిటీ నివేదికను అమలు పరచవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూను, (4) వచ్చే రాష్ట్రమహాసభను శ్రీ గున్నయ్యగారి కోరికననుసరించి శ్రీకాకుళంజిల్లా పార్వతీపురంలో జరపడానికి ఆమోదిస్తూనుచెయ్యబడిన తీర్మానాలు కొన్ని.

గోగినేని వెంకట సుబ్బయ్యగారి మృతికి సంతాపం

తెనాలి, సెప్టెంబర్ 29—

తెనాలి తాలూకా కిసాన్‌సమితి అధ్యక్షులు శ్రీ మారౌతు నరసింహారావుగారు కీర్తిశేషులు శ్రీ గోగినేని వెంకట సుబ్బయ్యగారి మృతిపట్ల తమ సంతాపాన్ని వెల్లడిస్తూ దిగువ ప్రకటన చేశారు:

"శ్రీ సుబ్బయ్యగారు 46 సంవత్సరాల ప్రాయంలోనే ఈ లోకాన్ని వీడిపోవుట గుంటూరు జిల్లా రైతాంగమునకు తీరనిలోటు, వీరు గుంటూరు జిల్లా మార్కెటింగు కమిటీ అధ్యక్షుడుగా, జిల్లా కిసాన్ కాంగ్రెసు అధ్యక్షుడుగా, గుంటూరు జిల్లా ఉపాధ్యక్షుడుగా తాత్కాలిక అధ్యక్షుడుగా గత ఎన్నికలలో జిల్లా కాంగ్రెసు సెలక్షను కమిటీ చైర్మనుగా పనిచేసి రైతు లోకానికి అపారసేవ చేసినారు అట్టి రైతునాయకుని మృతికి తెనాలి తాలూకా కిసాన్‌సమితి చింతిల్లుతూ వారి కుటుంబానికి సానుభూతి తెలుపుతున్నాను.

భీమవరం సెప్టెంబర్ 27—

ఢిల్లీలో అక్టోబర్ 14, 15, తేదీలలో అఖిలభారతకాంగ్రెస్‌అధ్యక్షులు శ్రీ బాబూ పురుషోత్తమదాస్ టాండన్ అధ్యక్షతను అఖిలభారత ప్రకృతి వైద్య మహాసభ జరుగుతుంది.

ప్రఖ్యాతి గాంచినవి.
30 సంవత్సరములుగా
షాల్టింగు బెల్టింగులు. పంపులు. బోల్టులు. నట్లులు. హాల్లర్లు సాధారణ ఇంజనీరింగు విడిభాగములు పనిముట్లు
జనరల్ హార్డువేర్.
ఏ. మహామద్ & కంపెనీ.
313, లింగి చెట్టివీధి. మద్రాసు.
తంతి : WELLKNOWN - ఫోను: 2773.

పంపు, మీ జీవితం ఆఖరీవరకు ఫలితం చెప్పును



పితురార్జితం, స్వార్జితం, యితర ఆస్తి సంప్రాప్తయోగం. సంతాన సంప్రాప్తం బంధుమిత్ర శత్రుకారణములు, భూములు గృహయోగ లక్షణములు విద్యా పుద్యోగ వివరం వ్యాపారము లేక యితర వృత్తులు ధనజాతకము ఋణజాతకము, భక్తిసాధకయోగము, దేశాంతరప్రఖ్యాతి స్థానం మార్పు వివరములతో తీసుమానం అంత్యం కాలం వరకు భూత భవిష్యత్ వర్తమానంలో తెలుసుకొనగోరితే వెంటనే ఒక కార్డుపై మీకు యిష్టమగు ఒక పంకు పేరున్ను, మీ యింటిపేరు, తండ్రిపేరు మీ పేరు సుమారు వయస్సువేసి (ఆడవారికి పెనిమిటిపేరు) కార్డు వ్రాసే సైంప్రస్తా మీసరియగు అడ్రసుతో పంపితే 8 రోజులలో మీజాతకము వ్రాసి పంపుతాము యిందుకు ఛార్జి వి పి పోస్టేజీ 3-12-0 లు మేము పంపే లోగట్టా సరిలేనిచో పైకమువాపసు పరీక్షించి చూడుడు నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం

కొందరికి దుష్టనవగ్రహమువల్ల దశమద్యంకలిగి విద్యభిన్నం, ఉద్యోగ చిక్కులు, వ్యాపార నష్టములు జాయింటు అపకారం, లావాదేవి రుణకారణం సర్కార్ వ్యవహార చిక్కులు, ఆటంకములు వృత్తులు చెడిపోవడం బంధువులలో యితులలోచేసేపనులలో శత్రువులు, స్త్రీ వ్యతిరేకములు అనవసర ఖర్చులు, త్రిప్పట యిండోవారికి శరీరదోషములు, సుఖంపోషణ తగ్గి, విచారములు. గృహప్రవేశగుట యిలాంటి ఖర్మదోషములు గలవారికి యీ మకయాళసమ్మందం అమరియాట్‌వల్ల 41 రోజులు సాధనతో తయారుచేయబడిన బీజ అక్షరములుగల నవగ్రహశాంతిగలసబకట్టు వశీకరం పైదోషములకుగాను 3 సంవత్సరములు గ్యారంటీగా శాంతిపర్చి పనిచేయును యిందుకు ఛార్జి రూయిత్తు వి పి తో సహా రు 7-10-0 లు అడవారికి గ్రహ రక్షకాడేరి దోషముకు ఎన్ను మొగపిల్లవారికి, ఆడపిల్లలకు మోహిని దోషముకు సంటిబిడ్డలకు, బాలగ్రహాలకు గ్యారంటీ తావీజులు వున్నవి కోరేవారికి వివరములు తెల్పుతాము

యం. ఇబ్రహీం ఖాన్, అస్ట్రాలజర్,
పొత్తూరువారితోట - గుంటూరు (యం అండ్ యస్ యం రైల్వే)
MAHAMAD IBRAHIM KHAN ASTROLOGER Pathurivari Thota GUNTUR

గాంధీజీ పెట్టిపోయిన భిక్ష - సేవాగ్రామంలోని వృత్తి విద్యాలయం

సకలార్థసాధకమైన నవీన విద్యాబోధ

సామాన్య ప్రజల మనోవికాసానికి విద్యావేత్తలు చేసిన కృషికంటే మతాచార్యులు, రాజకీయ నాయకులు చేసిన కృషి ఎక్కువగా ఫలించినట్లు, మానవ చరిత్రలో మనకు పెక్కు నిదర్శనాలు కనిపిస్తున్నవి. అయినా పెద్ద ఎత్తున

శ్రీ
పి. వి. పతి

జరిగిన ఈ మతాంతీకరణ, ధ్రాతీకరణ వికాసానికి అంతగా తోడ్పడకపోవడం శోచనీయం.

ఉదాహరణకు మన దేశంలో ప్రాచీనకాలంలో వున్న విద్యాకేంద్రాలు ఏదో ఒక మతసిద్ధాంతాలకు అనుబంధ సంస్థలుగా వుండేవి. నవీన విద్యా సంస్థలు ఆంగ్ల విద్యావిధానం నుంచి మొలకెత్తినవి. మొదట పేర్కొన్న సంస్థలలోనేమో మతానికి ప్రాధాన్యం. తర్వాత పేర్కొన్న వాటిలో రాజకీయాల ప్రాముఖ్యం.

ఈ రాజకీయ ప్రాముఖ్యమే మన ఇప్పటి నూతన విద్యావిధానానికి ప్రాతిపదిక. ఈ రెండింటికంటే విభిన్నమైనది సాధనలోను స్థితిలోను కూడా అంతకన్న వాస్తవిక దృష్టికలది నయీ తాలీం. నవ విద్యావిధానం ఇదే మన ప్రజాసామాన్యం చదువు సామంలను తీర్చి దిద్దేది

సామాన్య ప్రజల మనస్సులను సరిదిద్ది వికసింపజేసే ఈ నూతన పద్ధతిని కనిపెట్టిన మహా మేధావి గాంధీజీ 12 సంవత్సరాలక్రితం ఆయన "హరిజన్"లో క్రింది విధంగా వ్రాశారు.

"ఆర్థిక స్తోమతపైన మాత్రమే ఆధారపడితే, మనజాతిని విద్వత్కాలంలో విద్యావిలసితం చేయలేనంతగా మనం వెనుకబడివున్నాము. కాగా, నిర్మాణాత్మక సూచనలు చేయడంలో నాకుగల ఖ్యాతికి భంగం కలుగగలదనే సంకోచం కొంచెంకూడా లేకుండా, విద్య స్వయంపోషకంగా వుండాలని సూచించడానికి నేను సాహసించాను. చదువంటే నా ఉద్దేశం, పిల్లలైతేనేమి, పెద్దలైతేనేమి సర్వతోముఖంగా — శారీరకంగా మానసికంగా, ఆధ్యాత్మికంగా—వికసింపజేసేదే. అక్షరాస్యత విద్యకు పరమావధి కాదు. ప్రారంభం అంతకంటెనూ కాదు. అది స్త్రీ పురుషుల చదువు నేర్పడానికి ఒక సాధనం మాత్రమే. అక్షరాస్యత మాత్రమే చదువుకాదు కనుక. ఉపయోగకరమైన చేతిపనులను నేర్పడం ద్వారా పిల్లలకు చదువు చెబుతాను. దానివల్ల శిక్షణ కాలంలోనే జీవనోపాధికి అవకాశం కలిగిస్తాను. ఈ విధంగా ప్రతి పాఠశాల స్వయంపోషకం కాగలదు. ఈ పాఠశాలలో తయారైన వస్తువులను ప్రభుత్వం ఖరీదు చేస్తుంది"

నేడు భారతదేశంలోని పెక్కు రాష్ట్రాలలోను, లంకలోను చిలువలు పలువలుగా వ్యాపించిన నయీ తాలీం పాఠశాలలకు మూలం సేవాగ్రాంలోవున్న నయీ తాలీం పాఠశాలే. ఈ సంస్థ నేడు రామరతంపరగా అల్లుకొనడమే గాంధీజీ దూరదృష్టికి తార్కాణ

వృత్తి విద్యాలయంలో మొదటి తరగతి (ప్రాథమిక తరగతికి ముందు బోధించబడేది) బాలబాలికలు గృహ పరిశ్రమలలో ప్రావీణ్యం పొందడానికి ఇది చక్కని సాధకం



ఆటపాటలతోనే విద్యాబోధ—సీసమున్నం, బంకమన్నులతో ఆటలు ఆడుకుంటూనే చిత్రకళ నభ్యసిస్తున్న బాల వీరులు. ఈ ఆటలవల్ల అంగసౌష్ఠవం చేకూరగలదు

విద్యాబోధన ప్రారంభించినప్పటినుంచి, బాలబాలికలు ఉపయోగకరం కాగల పనులు చేస్తూవుండాలని ఆదినుంచి గాంధీజీ సిద్ధాంతం. ఆ సూత్రం ప్రకారమే నిర్వహించబడుతున్న ఈ విద్యాలయంలో అక్షరాలను నేర్పడంతోపాటు అరక దున్నడానికి అనువైన శిక్షణ పొందుతున్నవారిని ఈ చిత్రంతో చూడవచ్చు

[illegible]
వే యుండినాడా నయీ తాలీమ్ లక్ష్యం. ఈ చిత్రంలో పెద్ద చిత్రాలను రచిస్తున్న విద్యార్థులను చూడవచ్చు

నయీ తాలీమ్‌లో మూడో తరగతి: వృత్తి విద్యానంతర కక్షలలో (కాలేజీ తరగతులలో [illegible])

ఈమె సిఫారసు

లోధ్ర
స్త్రీలకు ఉత్తమౌషధము
బహిష్టునొప్పుల తొలగించును
బహిష్టు నొప్పులు హరించును
గర్భస్రావములు నివారించును
దౌర్బల్యము పోగొట్టును
గ్రాండ్ బాట్లు · ఏ మందులషాపులోనైనా, లేదా,
కేసరికుటీరం లిమిటెడ్.,
మద్రాసు 14

మూర్ఛ. అపస్మారము
(Hysteria Epilepsy)
స్త్రీలకు సంబంధించిన అన్నిరకముల మూర్ఛలు స్మృతితప్పి పడిపోవుట అరచుట, మతిచెడి యిటు అటు పరుగులెత్తుట, ఇతరులను కొరుకుట, కొట్టుట, మొదలగు వ్యాధిలక్షణాలన్నిటికి "శుభశంకర్" తప్పక గుణమిచ్చును. పురుషుల ధనుర్వాతము ఎగ్గెరలచే బాధపడువారు "మిర్గినాశక్"నయమగును. అతి ప్రమాదములైనవి కూడా నయమైనవి. వెల రూ 1/-
HIMALAYA CHEMICAL PHARMACY,
HARDWAR.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Madras Club Compound, CLUB HOUSE Mount Road, Madras

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS ★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 231
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: బుధవారం
4-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807479

ఆదివారం ప్రభావం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) ఇండోర్ అక్టోబర్ 2—

నేటి ఉదయం కస్తూరిబా గ్రామీణ సర్దార్ పటేల్ శంకుస్థాపన మహోత్సవాన్ని జరిపిన సందర్భంలో ప్రెసిడెంట్ ప్రసాద్, ప్రధాని నెహ్రూల శుభసందేశాలు రానేలేదు. వారిరువురూ సందేశాలను టపాలో పంపించారు కాని, అన్నిచోట్లవలె, ఇక్కడ కూడా ఆదివారంనాడు టపా బట్వాడా లేనందున అవి సమయానికి అందనేలేదు.

రష్యాలో స్థానిక సోవియెట్లకు ఎన్నికలు

లండన్, అక్టోబర్ 1—

రష్యా ఫెడరేషన్‌లోను బైలో రష్యాలోను, యుక్రైన్‌లోను డిసెంబర్ 17 వ తేదిని స్థానిక సోవియెట్లకు ఎన్నికలు జరుగగలవని మాస్కో రేడియో నేడు ప్రకటించింది

అఖిలభారత మహిళా మహాసభ అలహాబాద్ శాఖ అక్టోబర్ 2 వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖ మంత్రి రాజకుమారి అమృత్ కౌర్‌కు స్వాగత మిచ్చింది

ఉత్తర కొరియన్ల సహాయానికి చైనీస్ సేనల ఆగమనం?

మంచూరియా సరిహద్దులను దాటివచ్చునని హాంగ్‌కాంగ్ పత్రిక కథనం

చైనీస్ కమ్యూనిస్టులకు, అమెరికన్లకు సంఘర్షణ అనివార్యమని పెకింగ్‌లో ఊహలు

హాంగ్‌కాంగ్, అక్టోబర్ 3—

చైనీస్ కమ్యూనిస్టుల నాల్గవ కాల్బలం మంచూరియానుంచి యాలూనదినిదాటి ఉత్తర కొరియాలోకి వెళ్ళిందని, హాంగ్‌కాంగ్‌లోని నేషనలిస్టుల పత్రిక "హాంగ్‌కాంగ్ టైమ్స్'' నేడు ప్రకటించింది.

కొరియా — మంచూరియా సరిహద్దులో చైనీస్ కమ్యూనిస్టులు 2,00,000 మంది సైనికులను కేంద్రీకరించారని యునైటెడ్‌ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరి టోకియోనుంచి తెల్పుతున్నాడు.

యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేకరి ఇంకా క్రింది వివరాలు తెలియజేస్తున్నారు:

"ఉత్తర కొరియన్లకు సహాయపడగల మంటూ ఇదివరలో చైనీస్ కమ్యూనిస్టులు బెదరిస్తూవచ్చారు. తమ బెదిరింపులకు తర్కంగా సైన్యాలను ఉత్తర కొరియా సరిహద్దులో కేంద్రీకరించారు కాని, కమ్యూనిస్టులు కేవలం బుకాయిస్తున్నారని మాత్రమే మిత్రరాజ్య సైనికాధికారులంటున్నారు.'

తైపే (ఫార్మోజా) నుంచి వచ్చిన వార్తను ఉదహరిస్తూ, "హాంగ్‌కాంగ్ టైమ్స్'' పత్రిక క్రింది విధంగా పేర్కొన్నది:

"మంచూరియా - కొరియా సరిహద్దుగావున్న యాలూనదిని దాటి వెళ్ళిన చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలకు ఒంటికంటి జనరల్ లిన్‌పావో నాయకత్వం వహిస్తున్నారు. మంచూరియన్ పట్టణం అన్‌తుంగ్‌కు అభిముఖంగా ఉత్తర కొరియాలో గల సిన్విజీవద్ద చైనీస్ సేనలు కేంద్రీకరింపబడుతున్నాయి.'

కొరియా యుద్ధ సందర్భంగా అన్‌తుంగ్‌పై అమెరికన్ విమానాలు దాడులు జరిపాయని కమ్యూనిస్టు చైనా అనేకసార్లు ఆరోపణచేసింది.

కమ్యూనిస్టు చైనా ప్రధాని చౌ-ఎన్-లై నిన్న ఉపన్యసిస్తూ అమెరికాను హెచ్చరించడంలో క్రొత్తలేదని, "అమెరికన్ దురాక్రమణ" గురించి ఇదివరకునుంచి చేస్తున్న విమర్శలవలెనే ఇదికూడా చేశాడని మెకార్థర్ కార్యాలయంలోని అభిజ్ఞవర్గాలవారన్నారు.

చౌ ఎన్-లై అమెరికాను హెచ్చరించడం, 38 వ అక్షాంశరేఖను మిత్రరాజ్య సైన్యాలు సమీపించడం కాకతాళీయ వ్యూహంగా మాత్రమే జరిగాయనికూడా వారు తలపోస్తున్నారు. ఆతడి ఉపన్యాసం నిస్సందేహంగా చాలా రోజుల క్రితం తయారు చెయ్యబడిందన్నారు.

కొరియా సరిహద్దులో కేంద్రీకరించబడిన వంటున్న సైన్యాలు, యుద్ధంలో చైనా జోక్యం కలిగించుకోడానికి చాలినన్ని లేవనికూడా పరిశీలకు లంటున్నారు.

అమెరికన్, చైనీస్ సైన్యాలు నిదిగా సంఘర్షించ గలవట

పెకింగ్, అక్టోబర్ 2—

"ఉత్తర కొరియాలో అడుగుపెట్టడానికి ప్రయత్నిస్తున్న జనరల్ మెకార్థర్ సైన్యాలు చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలతో సంఘర్షించక తప్పదని నేడు పెకింగులోని రాయబారుల వర్గాలలో భావించబడుతున్నది" అని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి ఎం. శివరాం వ్రాస్తున్నారు.

వార్షికోత్సవాలతో ఇంకా కోలాహలంగావున్న చైనా రాజధాని పెకింగ్‌లో ఉద్రిక్తపూర్వక వాతావరణం సూచనలు కానరాక పోయినప్పటికీ దూరప్రాచ్యంలో సంఘటనలకు సంబంధించిన అతిముఖ్య నిర్ణయాలు నేపథ్యంలో జరుగుతున్నవని మొత్తం మీద భావిస్తున్నారట.

విదేశాల దురాక్రమణను చైనాప్రజలు ఎంతమాత్రం సహించబోరనీ తమ పొరుగురాజ్యంపై దండయాత్ర జరిగినప్పుడు తమకు పట్టనట్లుగా వుండజాలరనీ చైనీస్ ప్రధాని చౌ-ఎన్-లై నిన్న చేసిన హెచ్చరికను రాయబారుల వర్గాలలోని అభిజ్ఞులు ఈ సందర్భంలో ముఖ్యంగా ఉదహరిస్తున్నారు. కొరియా యుద్ధం వల్ల ఈ సారి రాగల పరిణామాలను గురించి చర్చించుకుంటూ చౌ-ఎన్-లై హెచ్చరికను విస్మరించ రాదంటున్నారు.

"మన పొరుగు రాజ్యం మీద ఎవరైనా ముట్టడి జరిపినట్లయితే మనం చర్య తీసుకోవలసి వుంటుంది అందుకు సిద్ధంగా వుండండి" అంటూ సర్వ సైన్యాధ్యక్షుడు జనరల్ చూ-టే తన సైన్యాలకు యిచ్చిన సందేశం కూడా ముఖ్యంగా గమనించ వలసినదని చెబుతున్నారు.

ఉత్తర కొరియన్లు శరణాగతి కాకపోతే ఉత్తర కొరియాను ఆక్రమించ గలమని జనరల్ మెకార్థర్ చేసిన హెచ్చరికకు చౌ-ఎన్-లై, జనరల్ చూ-టేల ప్రకటనలు సందేహానికి తావులేని నూటి సమాధానాలని భావించాలని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

తటస్థ పరిశీలకులు ప్రస్తుత ఉపద్రవకర పరిస్థితికి ఆందోళన చెందుతున్నారు. చైనాకు అమెరికా బద్ధవిరోధి అని కమ్యూనిస్టు చైనా నాయకులు రాజకీయసలహాసంఘంలో ప్రకటించడంబట్టి అమెరికన్ విధానంపట్ల చైనా వహిస్తున్న వైఖరి వ్యక్తపడుతున్నదని కూడా అంటున్నారు.

చౌ-ఎన్-లై ఇంకా యిలా అన్నాడు:

'యాభైకోట్లమంది ప్రజలుగల చైనాకు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం లభించకుండా ఎవరు ప్రయత్నించినా, చైనా ప్రజల ప్రయోజనాలను వమ్ముచేసి, దానితో నిమిత్తంలేకుండా దూరప్రాచ్య సమస్యల్ని నిరంకుశంగా పరిష్కరించడానికి ఎవరు ప్రయత్నించినా వారి బుర్ర పగలగలదు.'

పరీక్షలో క్రొత్త ఫక్కీ

మీరట్, అక్టోబర్ 3—

ఇక్కడి హైస్కూలు మూడు నెలల పరీక్షలలో క్రొత్తపద్ధతి అవలంబించబడింది.

పరీక్షలకు ఎనిమిది రోజులకు ముందే ప్రశ్నలు విద్యార్థులకు తెలుపుతారు. ప్రతి విద్యార్థి నూటికి 50 మార్కులు సంపాదించితీరాలి.

విద్యార్థులకు పరీక్షలంటే వున్న భయాన్ని, అనవసరపు వ్యయాన్ని తగ్గించడానికి ఈ విధానం అవలంబించబడిందట.

వర్కింగ్ కమిటీ నిర్మాణం

ఇంకా తుదినిర్ణయం చేయలేదని శ్రీ టాండన్ వివరణ

హౌరా, అక్టోబర్ 2—

నేటిరాత్రి కలకత్తానుంచి లక్నో వెడుతున్న రాష్ట్రపతి టాండన్‌ను హౌరా స్టేషన్‌లో పత్రికా విలేకరులు కలుసుకుని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఎవరెవరు వుండగలరని ప్రశ్నించగా ఈ విషయమై ఇంతవరకు తుదినిర్ణయం చేయలేదని ఆయన వెల్లడించారు. సరిగా ఏ తేదీన నూతన కార్యవర్గ సభ్యుల పేర్లను ప్రకటించగలరో కూడా చెప్పలేనన్నారు.

ప్రభుత్వపు ఆహార సలహా సంఘాలలో చేరడానికి నిజాం సోషలిస్టుల నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 2—

హైదరాబాద్ సోషలిస్టుపార్టీ గత వారం జరిపిన అత్యవసర సమావేశంలో, రాజధానిలోను, జిల్లాలలోనుకల ఆహారసలహాసంఘాలలోను, ఉపసంఘాలలోను కొన్ని షరతులకు లోబడి చేరడానికి నిర్ణయించింది.

(1) ఆహార సలహాసంఘాల అధికారాలను హెచ్చించాలని, (2) సలహాసంఘం అధికారాలు పెంచడానికి, వాటి సలహాలను అధికారులు ఆచరణలో పెట్టడానికి వీలుగా నియమనిబంధనలలో మార్పులు చేయాలని (3) ఈ నియమనిబంధనలు అన్ని జిల్లాలలోను ఒకే విధంగా వర్తించాలని (4) కేంద్రసలహాసంఘంలోను ఇతరత్రా కూడా సోషలిస్టుపార్టీకి తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని షరతులు సూచించబడ్డాయి.

హైదరాబాద్ సంస్థానంలోని వివిధ రాజకీయ పక్షాలతో త్వరలో 'న్యాయమైన ఎన్నికల మహాసభ జరపడానికి కూడా సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహక సంఘం నిర్ణయించింది.

ఆస్‌బెస్టాస్ సిమెంటు షీట్లు

"హైదరాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంటు ప్రొడక్ట్సు కంపెనీ లిమిటెడ్" సనత్‌నగర్, వారిచే తయారుచేయబడు ఆస్‌బెస్టాస్ సిమెంటు షీట్లు "ఆంధ్రదేశ మునకు సర్వ హక్కులుపొందిన యేజంట్లుగా" ఏర్పాటుకాబడితిమని సంతోష పూర్వకముగా తెలియజేయుచున్నాము. ఈ వ్యాపారములో అనుభవముగల స్టాకిస్టుల నుండి వ్యాపారవిచారణలకై ఎదురుచూచుచున్నాము. మావద్ద స్టాకు సిద్ధముగానున్నవి.

"యం. యస్. సి. రెప్రజన్‌టేషన్సు."

ప్రొప్రయిటర్లు.

ది మైసూరు ఫరిటైసింగు కంపెని,

ఫోను 2066 31-ఏ, నార్తుబీచ్‌రోడ్డు, పి. బి 1206, మదరాసు

కొరియా యుద్ధ విరమణకై రష్యా ప్రతిపాదన

లేక్‌సక్సెస్, అక్టోబర్ 2—

కొరియాలో తక్షణమే యుద్ధాన్ని విరమింపజేసి మిత్రరాజ్యసమితి సేనల నుపసంహరించి, ఉత్తర, దక్షిణ కొరియా ప్రభుత్వాలు రెండూ కలిసి ఎన్నికలు జరిపించాలని, ఆ ఎన్నికలను చైనా, రష్యాలకు ప్రాతినిధ్యంకల మిత్రరాజ్యసమితి కమిషన్ పరిశీలించవలసినదని రష్యా నేడు తీర్మానంలో అర్థించింది.

ఉత్తర, దక్షిణ కొరియా ప్రభుత్వంలో కలిసి ఎన్నికలను జరిపి, రాజకీయ ప్రభుత్వాన్ని ఏర్పరచే వరకు ప్రస్తుతపు ఉత్తర కొరియా శాసన సభ్యులు దక్షిణ కొరియా శాసన సభ్యులు కలిసి ఎన్నుకొనగల తాత్కాలిక ప్రభుత్వమే అధికారాన్ని నిర్వహించాలని కూడా పేర్కొనబడింది.

కొరియా భవితవ్యం

సోవియెట్ రష్యా విడిగా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగలదట

లేక్‌సక్సెస్, అక్టోబర్ 2—

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లి రాజకీయ సంఘంలో నేడు సోవియెట్ రష్యా విదేశాంగ మంత్రి మిష్యూర్ విషిన్‌స్కీ మాట్లాడుతూ కొరియా భవితవ్యం గురించి తాను కూడా వేరొక తీర్మానాన్ని ప్రతిపాదించగలనని వివరించాడు.

నేడు కొరియా సమస్యపై చర్చను ప్రారంభిస్తూ సమైక్య కొరియా సంస్థాపనా కార్యక్రమాన్ని

(మిగతా 3 వ కాలంలో)

(5 వ కాలం తరువాయి)

పరిశీలించేందుకై ఇతోధిక శక్తివంతమైన మిత్రరాజ్య సమితి కమిషన్ నియామకాన్ని అర్జెంటైనా రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని తీవ్రంగా విమర్శించాడు.

కొరియాలోని మిత్రరాజ్య సైనిక దళంతో కమిషన్ సంప్రతిస్తూ వుండాలనడంవల్ల సమస్తాధికారాన్ని ఆ సైనిక దళానికే కట్టబెట్టినట్లు కాగలదని అన్నాడు.

ఇతర రాజ్యాల ప్రతినిధివర్గాలు కలిసి వస్తే కొరియా భవితవ్యంగురించి తాను వేరొక తీర్మానాన్ని ప్రతిపాదించగలనని చెబుతూ, శాంతి కాముకులైన ప్రజలపై అమెరికన్ విమానాలు జరుపుతున్న అమానుష దండయాత్రలను తక్షణం అరికట్టాలని కోరుతూ వేరొక తీర్మానాన్ని రష్యా ప్రతిపాదించగలదని కూడా ఆయన అన్నాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ ఇండియాకు ప్రయాణం కావలెనని సూచన

షికాగో అక్టోబర్ 2—

దూరప్రాచ్య వ్యవహారాల నిపుణుడు ఓవెన్ లాటిమోర్ నేడిచ్చట ఉపన్యసిస్తూ స్వతంత్రాసియా మన్ననను పొందడానికి, నైతిక బలాన్ని పెంపొందచేసుకొనడానికిగాను ప్రెసిడెంట్ ట్రూమన్ ఇండియాకు ప్రయాణమై వెళ్లి పండిట్ నెహ్రూను కలుసుకోవాలని సూచించాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి యూరపు, ఆసియా స్వాతంత్ర్య దేశాల ప్రతినిధులను ఆ సమావేశానికి ఆహ్వానించాలని కూడా ఆయన సూచించాడు.

'అమెరికన్ ప్రెసిడెంట్ ఇండియాకు బయలుదేరివెళ్లడం చారిత్రక సంఘటనకాగలదు. ఆసియాపై పశ్చిమ రాజ్యాల ఇంపీరియలిజానికి అమెరికా స్వస్తి చెప్పగోరుతున్నదనడానికి ఇది తార్కాణం కాగలదు. ఆసియాలో పోలీసు రాజ్యాలను అమెరికా నెలకొల్పదలచిందని సోవియట్ యూనియన్, ఆయా దేశాల కమ్యూనిస్టు

(మిగతా 5 వ పేజీలో)

పూలమొక్కలపై నెహ్రూ ప్రేమ

న్యూఢిల్లీ అక్టోబర్ 2—

తనను చూసే ఆతుర్దాలో పూల మొక్కలను కూడా లక్ష్యం చేయకుండా వాటిని తొక్కుకుంటూ, త్రోసుకు వస్తున్న జనాన్ని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడు మందలించాడు.

పండిట్ జవహర్ లాల్ నెహ్రూ గాంధీ జయంతిసందర్భంగా రాజఘాట్‌లో ఒకగంట సేపు సూత్రయజ్ఞం చేసి వస్తుండగా, ఆయన దర్శనంకోసం జనం మూగ సాగారు. క్రింద అందమైన పూలమొక్కలు ఉన్నవనికాని, తాము సరైన దారిలో పడవడం లేదని కాని, తెలుసుకొనకనే వారు ముందుకు త్రోసుకొని వస్తున్నారు. ఇదిచూచి పండిట్ నెహ్రూ దిరిసెన పూవు వంటి హృదయం కమిలిపోయింది. పూల మొక్కలు తొక్కుతూ నడుగెత్తుకొని వస్తున్న ఒక వ్యక్తి రెట్ట పట్టుకుని 'దోవచూచి నడవడం నేర్చుకోవయ్యా! పూల మొక్కలపైనా నడవడం?'' అని గట్టిగా అదలించాడు.

అందరూ విస్తుపోయి, ఆయన మాటలు వినడానికి మరింత దగ్గరగా మూగారు.

కొరియా యుద్ధం, ఇరుగు పొరుగు దేశాలకు ప్రాకవచ్చునని పండిట్ నెహ్రూ ఆందోళన

"పోరాటం మరి కొంతకాలం సాగితే కొరియా సర్వనాశనం తప్పదు"

న్యూఢిల్లీ, అక్టోబర్ 2—

కొరియా యుద్ధం ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించగల భయం ఇటీవలి సంఘటనలవల్ల మరల జనిస్తున్నదని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గాంధీ జయంతి సందర్భంలో జరిగిన బహిరంగసభలో అన్నాడు. కొరియా ఇరుగు పొరుగున రష్యా, చైనాలవంటి పెద్ద దేశాలు వుండడంవల్ల పరిస్థితి మరింత క్లిష్టంగా పరిణమించిందని ఆయన అన్నాడు.

కొరియా యుద్ధం త్వరలో అంతంగాకపోతే, కొరియా పూర్తిగా విధ్వంసమైపోగలదని, ఇప్పటికే సగం దేశం పాడయిందని, పోరాటం ఇంకా కొనసాగితే, శాంతి సంప్రతింపులు కొరియాప్రజల శవాలమీదే జరుగవలసి వుంటుందని పండిట్ నెహ్రూ ఆవేదనపడ్డాడు.

విదేశాంగ వ్యవహారాలను, మత, ఆర్థిక విషయాలనుగురించి ఇటీవల నాసిక్ కాంగ్రెస్ ఆమోదించిన మూడు తీర్మానాలను భారతీయులు ఆచరణలోపెట్టాలని పండిట్ నెహ్రూ హెచ్చరించాడు.

ఈ తీర్మానాలు మూడూ భారతజాతి దృఢసంకల్పానికి ప్రత్యక్షరూపాలని, కాంగ్రెస్ నిర్ణయించిన ఈ మార్గాన్ని ప్రజలు అనుసరించే పక్షంలో, ఆరు నెలలలోగా దేశపు రూపే మారిపోగలదని, ప్రస్తుతం క్లిష్టంగా కనిపిస్తున్న పెక్కు సమస్యలు సులభంగా పరిష్కరింపబడగలవని అన్నాడు.

నాసిక్ కాంగ్రెస్‌కు కొన్ని రోజులక్రితం తను చేసిన ప్రకటనలోని అంశాలను నాసిక్ కాంగ్రెస్ ఆమోదించినందుకు సంతోషిస్తున్నానని, చర్చల సమయంలో శ్రద్ధ చూపిన కాంగ్రెస్ డెలిగేట్లు తీర్మానాలనుకూడా అమలుపరచడానికి పూనుకుంటారనీ ఆశిస్తున్నానని అన్నాడు. ఆయన ఇంకా క్రిందివిధంగా అన్నాడు.

నామట్టుకు నేను కాంగ్రెస్ అనతికి కట్టుబడి నడుస్తాను. వాటికి కట్టుబడనివారు నేను ఎవరిలో వుండవలసిన అవసరమే లేదు.

గాంధీజీపై విదేశాలలో ఎక్కువ గౌరవం

"గాంధీజీతోపాటు పనిచేసే అవకాశం ఆయన సహచరులకు లభించడం విశేషం కాని, ఇప్పుడు మనం ఆయన పేరునే మరచిపోయామని, మన దేశంకంటె విదేశీయులే ఆయనను ఎక్కువగా ప్రేమిస్తున్నారని చెప్పడానికి సిగ్గుపడుతున్నాను.

"గాంధీజీ జీవితవిధానం, ఆయన సిద్ధాంతాలు, వాటికోసం ఆయన బలికావడం అన్ని కాలాల పరీక్షకు నిలిచేవి. భారతీయులు గాంధీజీని విస్మరించక, ఆయనసిద్ధాంతాలను అనుసరించేపక్షంలో తమ చిక్కులన్నిటినీ తొలగించుకోగలరని నేను నిస్సంకోచంగా చెబుతున్నాను.

ఇండో-పాక్ సంబంధం

"గడచిన మూడు సంవత్సరాలుగా ఇండియా-పాకిస్థాన్లు పరస్పర వినాశకరంగా ప్రవర్తిస్తున్నవి. మారకం విస్తృతి మున్నగువాటిని గురించి ఒడంబడికలు కుదరనందున ఉభయదేశాలమధ్య వాణిజ్య వ్యాపారాలు స్తంభించిపోయాయి. ఉభయదేశాలమధ్య ఇంకా పరిష్కారం కాని వివాదాలెన్నో ఉన్నవి. మారకపు రేటుకు సంబంధించినంతవరకు భారత ప్రభుత్వం పాకిస్థాన్ వైఖరి కోసం ఇంకా వేచివుంటుంది. ఈ వివాదాలన్నీ సమసిపోయే కాలం వస్తుందని నా విశ్వాసం. ఆ కాలం కోసం అందరూ కృషిచేయడం అందరి కర్తవ్యం.

"నిర్వాసితుల ఆస్తిపాస్తుల సమస్య ఎంత త్వరగా పరిష్కరిస్తే ఉభయ దేశాలకూ అంత మేలు. ఈ విషయమై పెక్కు సమావేశాలు జరిగాయి కాని, ఇంతవరకు సమాధానం కుదరలేదు.

"పంజాబు కాలువనీటి సమస్య మరొకటి. ఈ సమస్య ఇండియా పాకిస్థాన్లు చెరి ఇద్దరు న్యాయవాదులతో నియమించిన ట్రిబ్యునల్‌తో పరిష్కరించుకోవాలని భారతప్రభుత్వం సూచించింది కాని, పాకిస్థాన్ ఇంతవరకు జవాబివ్వలేదు.

"ఇండో-పాకిస్థాన్ సమస్యల పరిష్కారానికి యుద్ధమే శరణ్యమని కొందరు వాదిస్తారు. దాని వల్ల మరికొన్ని సమస్యలు, చిక్కులు ఏర్పడుట రావడం తప్ప మరేమీ జరుగదు."

"నిర్వాసితుల పునరావాసం కోసం కొత్తపన్ను వుండదు"

నిర్వాసితుల సమస్యను మరల ప్రస్తావించి ఆయన క్రిందివిధంగా అన్నాడు:-

'నిర్వాసితుల పునరావాసంకోసం ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తున్నది. తమకోసం ఎక్కువేమి చేయడంలేదని నిర్వాసితులు వారి మిత్రులు ఆక్షేపిస్తున్నారు. ఇది నిజమేకావచ్చు. నిర్వాసితులకు తగిన ప్రతిఫలం ఇవ్వడంకోసం ప్రత్యేకమైన పన్ను విధించాలని కొందరి సూచన. ఈ సూచన ఆచరణయోగ్యం కాదు. మనదేశం అంతటిపన్ను చెల్లించజాలదు. ఈ ఆర్థిక సహాయం కొన్ని సమస్యలలో అవసరమైనా, అదే ముఖ్యమైన విషయం కాదు. నిర్వాసితులను జాతి నిర్మాణ కార్యకర్మంలో నియమించడమే ఇప్పటి సమస్య. ఉత్పత్తి కార్యక్రమం మాత్రమే లక్షలకొలది నిర్వాసితులకు పునరావాసం కల్పించగలదు.

"నిర్వాసితులసమస్య భారత దేశంలోనే కాదు. జర్మనీని రెండుముక్కలు చేయడంవల్ల నేడు పశ్చిమ జర్మనీలో దాదాపు కోటిమంది నిర్వాసితులున్నారు కాగా, నిర్వాసితులసమస్య ఆర్థికసమస్య గనుక దారిద్ర్యసమస్యవలెనే, వ్యవసాయం ఇతోధికంచేసి ఉత్పత్తిని అధికం చేయడం, ఎక్కువ కార్ఖానాలను నెలకొల్పి వాటిలోకూడా ఉత్పత్తిని హెచ్చుచేయడం- మున్నగు కార్యక్రమంపై పరిష్కరించబడవలసి వున్నది.

"అందరూ అధికోత్పత్తికి పూనుకొన్నప్పుడే దేశం సమృద్ధంగా వుండగలదు. ఒకరిద్దరు శ్రీమంతులు వుండడంవల్ల మాత్రమే దేశం ఐశ్వర్యవంతం కాదు. అమెరికా ప్రజలు సమష్టిగా పాటుపడుతున్నారు. గనుకనే ఆదేశం ఐశ్వర్యవంతంగావుంది. ప్రజలందరూ అధికోత్పత్తి కొనసాగిస్తే మనదేశపు సమస్య కూడా తీరిపోతుంది."

"ప్రత్యేక శిఖ్ఖురాష్ట్రం కావాలనడం పిల్లతనం"

"భారతదేశంలో ప్రత్యేకంగా శిఖ్ఖురాష్ట్రాన్ని నెలకొల్పాలనకోరడం "పూర్తిగా పిల్లతనం. ఆ విధంగా కోరేవారికి దేశవిభజన కష్టాలు తెలియవు, ప్రపంచ చరిత్రకూడా తెలియదు.

"విచ్ఛిన్నకర వాంఛలు కోరేవారందరూ దేశశత్రువులు. అలాంటి వాంఛలు, కాంగ్రెస్‌తో

(మిగతా 2 వ పేజీలో)

చంద్రమండలానికి టెలిఫోన్ ఏర్పాటు!

లండన్, అక్టోబర్ 2—

లండన్‌లో ముందు సంవత్సరం జరుగగల వస్తుప్రదర్శనలో ప్రేక్షకులు "చంద్రమండలానికి టెలిఫోన్" చెయ్యడానికి వీలుగా ఒక రేడియో టెలిస్కోప్ నిర్మించబడుతున్నది. ఒక మీటర్ నొక్కినట్లయితే 4,77,720 మైళ్ళలోవున్న చంద్రమండలానికి రేడియో వేవ్లు వెళ్ళి రెండున్నర సెకండ్‌లలో తిరిగిరాగలవు. ఈ వేవ్లు ఒక పెద్ద కాథోడ్ ట్యూబ్‌లో కనిపిస్తాయి.

జోగేంద్రమండల్

కలకత్తా, అక్టోబర్ 2—

పాకిస్థాన్ కార్మికమంత్రి శ్రీ జోగేంద్రనాథ మండల్ నేడు పత్రికావిలేకరి ఇంటర్వ్యూ చేయగా, తాను విశ్రాంతి తీసుకొనడం అవసరమని డాక్టర్లు సలహా చెప్పినందున, కనీసం తాత్కాలికంగానైనా తన పోర్టుఫోలియోను మీరొకరికి అప్పగించాలని ప్రధాని లియాఖత్ అలీఖాన్‌ను తను కోరానని చెప్పారు.

తన రాజీనామా వదంతిని గురించి ఏదీ చెప్పడానికి ఆయన నిరాకరించాడు. త్వరలోనే ఒక ప్రకటన చేయ్యగలనని అన్నాడు.

శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు రాజమండ్రి



మాయొక్క ప్రసిద్ధములగు 250 రకముల మందులును, అనుభూత మందులును, గ్రంథములును మావద్దను, మా ఏజంట్లు అందరి వద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును. 15 రోజులకు సరిపోవు 8 ఔ॥ సీసా 1-8 రు. 3-0-0 లు.

N·B:-మాకు ఆంధ్ర దేశమందు సుమారు 100 ఏజన్సీలు కలవు.

చూడండి: చదవండి:
పరలోకమునుండి దిగివచ్చిన జీవాహారము నేనే; నాయొద్దకు వచ్చువానికి ఆకలిదప్పులు కలుగవు (19) నాయందు విశ్వజీవము పొందును అంత్యదినమున లేపుదును ఏ యాత్మ ఆకలిదప్పులు తీర్చు కొనడానికి యేసుక్రీస్తు కాక చెప్పి జరిగించు వాడెవడు? (82) జె ఎస్. 6: 35, 40

హారతి
(సచిత్ర కథల మాస పత్రిక)
3 వ సంచిక విడుదల
అక్టోబరు 15
హైదరాబాదు, పిఠాపురం విజయనగరాలలో ఏజెంట్లు కావలెను.
వివరాలకు:—
మేనేజరు హారతి
66 పిటర్సురోడ్డు మద్రాసు 6

ఆయుర్వేద వైద్యులు
కనీసము పదిసంవత్సరాల వైద్యానుభవముగల వారికి నిజమైన గవర్నమెంటు రిజిస్ట్రేషన్ పొందుటకు అవకాశమున్నది. ఇదియే ఆఖరిఛాన్సు వివరములకు 8 అణాల పోస్టుబిళ్లలతో వెంటనే వ్రాయండి కవిరాజ్ టి. యస్. రావు, చిలువూరు పోస్టు, వైయా దుగ్గిరాల. గుంటూరుజిల్లా.

కావలెను
సి. యస్. 530 ఆఫ్ 638/49 మదరాసు హైకోర్టు. అప్లికేషన్ నెం 2691/50.
హైకోర్టువారి ఉత్తరవుమేరకు రిసీవరుగారి స్వాధీనంలోయుండు హేడన్ అండ్ కో 49½ బ్రాడ్వేయన్ వీధి. మదరాసు 1. అద్దెఆఫీసు తీసుకొనుటకుగాని, వడవునకుగాని రు 15000/- పెట్టుబడి పెట్టువారు కావలెను. వివరాలకు — యస్. వి. శె యస్. రంగస్వామిఅయ్యంగారు, అడ్వకేటు ఆఫ్ రిసీవరు.
ఫోన్ 55044 హేడన్ అండ్ కో మదరాసు

ప్రకటన
కొలంబోలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి కదిర్, ఆంధ్రప్రభలను అమ్ముటకు 6-10-50 నుండి మెసర్సు వెస్టన్ న్యూస్ ఏజన్సీస్ వారే మెసర్సు ఇండియా న్యూస్‌మార్టు 11. మిల్వాన్ లేన్ కొలంబో 11. వారిని వారిసొంత ఖాతాపై నియమించడ మైనది.
మేనేజరు.
ఆంధ్రప్రభ

రష్యాలోని యుద్ధఖైదీలు
ప్రత్యేక విచారణ సంఘ నియామకానికి అమెరికా సమ్మతి
వాషింగ్టన్, అక్టోబర్ 2—
ఇప్పటికీ రష్యాలో బందీకృతులై వున్న జర్మన్, జపానీస్ యుద్ధఖైదీల విచారించేందుకు గాను ప్రత్యేక సంఘ నియామకం అమెరికా విదేశాంగశాఖ సమ్మతమని నేడు వివరించబడింది
జులై 14 వ తేదీన బ్రిటన్ ఫ్రెంచి, అమెరికన్ ప్రభుత్వాలు పంపిన నోటుకు ముక్తసరిగా రష్యా పంపిన సమాధానంపై వ్యాఖ్యానించేస్తూ పై విషయాన్ని అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి వెల్లడించారు.
జర్మనీ యుద్ధఖైదీలను వారి మాతృదేశానికి పంపనందుకు రష్యాకు ఈ ప్రభుత్వాలు కూడా నిరశన తెలిపినవి.

ప్రతిరాష్ట్రానికి ఆరోగ్య చట్టం
ఇండియన్ యూనియన్ ఆరోగ్యశాఖ డైరెక్టర్ల నిర్ణయం
కాండీ, అక్టోబరు 2—
ఇండియన్ యూనియన్‌లోని ప్రతిరాష్ట్రం ఆమోదించడానికి తగిన ఆరోగ్యశాసన చిత్తుప్రతిని ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆధ్వర్యాన సమావేశమైన ఆగ్నేయ-ఆసియాదేశాల ప్రాంతీయ ఆరోగ్యశాఖ డైరెక్టర్ల సమావేశం నేడు ఆమోదించింది. హైదరాబాదు ఆరోగ్యశాఖడైరెక్టరు మేజర్ జనరల్ భాటియా ఈ సమావేశానికి అధ్యక్షత వహించాడు. కాశ్మీర్‌తోసహా 18 ఇండియన్ యూనియన్‌రాష్ట్రాల ఆరోగ్యశాఖాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు

బాల్కన్ రాజ్యాలలో నైతిక పతనం
అమెరికా ఆరోపణ
లేక్‌సక్సెస్, అక్టోబర్ 2—
బల్గేరియా, హంగరీ- రుమేనియాలు నైతికంగా పూర్తిగా పతనమైనవని నిరూపించడానికి తగిన నిదర్శనం కలదని మిత్రరాజ్య సమితి రాజకీయ అడ్‌హాక్‌కమిటీకు నేడు అమెరికా ప్రతినిధి వాదించాడు
ప్రాథమిక పౌరస్వత్వాలకు హామీ నిస్తున్న శాంతిసంధులలోని షరతులను ఈ బాల్కన్ రాజ్యాలుమూడు అపహాస్యం చేసినవని నిరూపించడానికి తగిన సాక్ష్యాన్ని తాను చూపించగలననికూడా అమెరికా ప్రతినిధి బెంజిమన్ ఈ సందర్భంలో అన్నాడు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1950 అక్టోబరు 4 బుధవారం

కొత్త రైలు మార్గం

ఆర్థిక, వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో ఆంధ్రదేశాభ్యుదయాన్ని అరికట్టిన ప్రధాన హేతువులలో దేశమంతటా చాలినన్ని రైలు మార్గాలు లేకపోవడం ఒకటి.

ఒక్క చెన్నరాజధానిలోనే ఆంధ్ర, తమిళ ప్రాంతాలను రెంటినీ పోల్చి చూసేట్టయితే, బ్రాడ్‌గేజిగాని మీటర్ గేజిగాని రెండూ చేరి, మొత్తంమీద అరవ దేశంలోకంటె తెలుగుదేశంలో వున్న రైలు మార్గం పొడవు చాలా తక్కువ అని తెలిసిపోతుంది. ఇదే విధంగా వంతెనల నిర్మాణంలోకూడా అరవవారిదే ముందడుగు.

ఉద్దేశపూర్వకమో, అనుద్దేశ చారిత్రక సంభవమో, కారణం ఏదైనా కావచ్చు. కల్లుకు తేలిన విషయం అనేకవాటిల్లో మోస్తరుగా ఈ రైలు మార్గ నిర్మాణంలో కూడా తెలుగు దేశం మీద ప్రభుత్వం శీతకన్ను తప్పిందికాదు.

ఆంధ్రుల వాణిజ్య, పరిశ్రమలు అభివృద్ధి కావాలంటే ఆంధ్రదేశంలో అన్ని మూలలకూ రైల్వే లైను వ్యాపించాలి. కాకినాడ, గుంటూరు మొదలైన ప్రధాన పట్టణాలు మెయిన్ లైనుతో సంబంధం కలిగివుండాలి. అటు ఆంధ్ర ప్రాంతమైన హైద్రాబాదుకూ, ఇటు రాయలసీమకూ సర్కారులతో సన్నిహిత సంబంధం ఏర్పడేటట్టు దగ్గర దగ్గరగా రైలు మార్గాలు నిర్మించబడాలి.

సికిందరాబాద్‌నుంచి గుంటూరు జిల్లాలోని మాచెర్లకు కొత్త రైలు మార్గం నిర్మించడానికి ఇండియా రైల్వే బోర్డు తలపెట్టినట్టూ, ప్రాథమిక సర్వే జరపవలసిందిగా నిజాం రైల్వే అధికారులను ఆదేశించినట్టూ నమ్మకంగా తెలుస్తున్నది.

నల్లగొండజిల్లామీదుగా సికిందరాబాద్, ద్రోణాచలం, సికిందరాబాద్ - ఖాజీపేట మార్గాలను ఖండించుకుంటూ పోగల ఈ కొత్త లైను విడివి 130 మైళ్ళనీ, కృష్ణా, మూసీ నదులమీద రెండు వంతెనలు ఇందుకుగాను నిర్మించవలసి వుంటుందనీ, ఈ కొత్త లైనుకు మొత్తం రెండు కోట్ల రూపాయలు వ్యయమౌతుందనీ అంచనా కట్టబడినట్టు కూడా తెలుస్తున్నది.

ఈ రైల్వే లైను నిర్మాణం వల్ల తెలుగు జిల్లాలకు నిజాం ప్రాంతానికి రాకపోకల విషయంలోనేమి, సరకుల రవాణా విషయంలోనేమి చాలా సౌకర్యం ఏర్పడుతుంది. ప్రస్తుతం విజయవాడ నుంచి ఖాజీపేట మీదుగా సికిందరాబాదుకు వుండే దూరంకంటే మాచర్ల నుంచి సరాసరి సికిందరాబాదుకు వేయబడే కొత్తమార్గం చాలా సమీపం. అంతేగాక నల్లగొండజిల్లాలో మరికొంత ప్రదేశం రైలు మార్గం కిందికిరావడం, పొరుగునున్న తెలుగు జిల్లాలతో సంబంధం ఏర్పడడం వెనక బడివున్న ఆ జిల్లా అభివృద్ధికి కూడా ఉపకరిస్తుంది.

హైదరాబాదుకు అందుబాటులో ఎక్కడా ఓడ రేవున్న పట్టణం లేదు. అందుకనే చాలాకాలంనుంచి హైద్రాబాద్ నిజాం బందరు మీద కన్నువేసి, బ్రిటిషు ప్రభుత్వంతో రాయబారాలు సాగిస్తూ వచ్చాడు. హైద్రాబాదిప్పుడు ఇండియాలో అంతర్భాగమైందిగనకా, నేడు కాకుంటే రేపు మావటిలోనైనా తెలంగాణాతో చేరిన సమగ్రాంధ్ర రాష్ట్ర స్థాపన తథ్యమే గనకా, ఈ కొత్తమార్గం ద్వారా ఉభయ ప్రాంతాలకు సన్నిహితత్వం ఏర్పడడం కోరదగిందే.

మరొక్క విషయం కూడా ఈ సందర్భంలో ప్రాముఖ్యతకు రావచ్చు. మాచెర్ల ప్రాంతం వర్తమానంలో అప్రధానంగా వుండిపోయినప్పటికీ రెడ్డిరాజుల కాలంలోనూ, అంతకు పూర్వం శతాబ్దాలక్రితం బౌద్ధయుగంలోనూ, అనేకవిధాల చారిత్రక ప్రసిద్ధి నందింది. విశ్వవిఖ్యాతిగాంచిన నాగార్జున కొండకు బహిఃప్రపంచంతో సంబంధం మాచెర్లద్వారానే. పూర్వకాలంలో ఉత్తర, దక్షిణ భారతాలకు మాచెర్ల ప్రాంతంగుండానే మార్గమట. ఆంధ్రుల ప్రాచీన కళా వైభవాన్ని శతాబ్దాలతరబడి కడుపున దాచి రక్షించిన నాగార్జున కొండ ప్రధాన క్షేత్రంగా పునరుద్ధరించబడేందుకు కూడా ఈ కొత్త రైలుమార్గం తోడుపడవచ్చు. అప్పుడు ఆ కొనను అజంతా, ఈ కొనను అమరావతి-నాగార్జునకొండలలో ఆంధ్రుల శిల్ప, చిత్రకళా సంపదలు శాశ్వత చిహ్నాలుగా వెలయగలవు.

మాచెర్ల దాపునే చంద్రవంక నది ఆకాశగంగగా ఎత్తునుంచి పడే చోటుకు ఎత్తిపోతల అని పేరు. దక్షిణ దేశంలో కొర్తాలం మోస్తరుగా ఈ ఎత్తిపోతల ప్రకృతి రమణీయకతకు పెట్టింది పేరు. ఈ ప్రదేశాన్ని ఆరోగ్య కేంద్రంగా, విహార యోగ్యంగా అభివృద్ధి చెయ్యవచ్చు.

ఏవిధంగా చూచినా రైల్వే బోర్డు తలపెట్టిన ఈ కొత్త రైలు మార్గం చాలా సమంజసమైందిగా తోస్తుంది. దీనితోబాటు, సర్కారులు, రాయలసీమ ప్రాంతాలను దగ్గర చేర్చే మార్గాలను కూడా రైల్వే బోర్డువారు అన్వేషించి, అమలుజరపాలని ఆశిస్తున్నాము.

నెహ్రూ ఆందోళన
(1 వ పేజీ తరువాయి)

ముఖాలు చేరానికి అవసరదాయకాలు. ప్రస్తుత పరిస్థితిలో దేశం ఏకఖండంగావుండి ఆర్థిక సమస్యలను ఎదుర్కోవాలి. ప్రపంచం యుద్ధభయంతో గడగడలాడుతున్నది. ఈ భయం భారతీయులలో కూడా కలుగుతున్నది. ఈ మనోదౌర్బల్యానికి దేశంబలికాకుండా చూడడం నాప్రభుత్వధర్మం. పాకిస్తాన్ పత్రికలు రెచ్చగొడుతాయన్నంత మాత్రాన మనంకూడా యుద్ధోన్మత్తులు కాకూడదనినాఅభి.

"ఇప్పటి ప్రభుత్వాన్ని కాని, సాంఘిక వ్యవస్థనుకాని మార్చివేసుకొనే స్వేచ్ఛ ప్రజలకు పూర్తిగా కలదు. కాని,వారు అహింసనుంచి మాత్రం తప్పుకోరాదు హింసను ఏ మాత్రమూ ప్రోత్సహించరాదు. అది దేశాన్ని దుర్బలంచేసి, సమస్యలన్నిటినీ శకలికలుగా వదలివేస్తుంది

ఎన్నికలు
"నిర్ణీత కాలానికే ఎన్నికలు జరగడం నా అభిమతం కొందరుమాత్రం ఎన్నికలకోసం ఎత్తుపై ఎత్తులు వేస్తూ, నిర్మాణ కార్యక్రమం మానివేస్తుండడం మాత్రం శోచనీయం

"వచ్చే ఎన్నికలలో సరైన ప్రజాప్రతినిధులే ఎన్నుకోబడాలని నా ఉత్కంఠ కాని, ప్రజలు మాత్రం ఎందుకు ఎన్నికలను గురించే ఎప్పుడూ కుదనపడాలో నాకు అర్థం కావడంలేదు

"దారిద్ర్యాన్ని దూరం చేయడంలో ప్రజలు ఉత్సాహంతో ప్రభుత్వంతో చేతులు కలపాలని కోరుతున్నాను నిర్వాసితుల పునరావాసకల్పన కూడా దీనికి సంబంధించిందే ప్రజలందరూ పూనుకుంటే బ్లాక్ మార్కెట్ వంటి సంఘ ప్రతికూల చర్యలను అరికట్టడం సాధ్యమౌతుంది. చట్టాలవల్ల సమస్యలు పరిష్కారం కావు"

ఖాన్ సోదరుల సంస్మరణ
"గాంధీజీ జన్మదినోత్సవ సందర్భంలో ఆయన అపూర్వ సహచరుడు ఖాన్ అబ్దుల్ గఫ్ఫార్ ఖాన్ తన సోదరుని డాక్టర్ ఖాన్ సాహెబ్‌తోపాటు తన సిద్ధాంతాలకోసం నేడు కారాగారంలో కేశపడడం స్మరణకు వచ్చినప్పుడు నా హృదయం కుమిలిపోతున్నది." అని పండిట్ నెహ్రూ అనగానే సభలో చాలా సేపటివరకు హర్షధ్వనులు చెలరేగాయి

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు

"ఖాన్ సోదరులు నా తలపుకు వచ్చినప్పుడు, తమ సిద్ధాంతాలను నమ్మినందుకే వారు నేడు జెయిలులో అష్టకష్టాలు పడుతూవుండడం కండ్లకు కట్టినప్పుడు, నా ప్రధాన మంత్రిపదవి ముండ్లకంపవలె కనిపిస్తున్నది ఇంతమాత్రం సాధించలేకపోయానే అని మనస్సు క్రుంగిపోతుంది

'ఖాన్ సోదరుల విడుదలకు మన మేమీచేయలేకపోవడం నిజమే. కాని, ఈ పరిస్థితిలో మనం ఒక్కటిమాత్రం చేయాలి ఖాన్ సోదరులు నేడు ఏ సిద్ధాంతాలకు, ఆదర్శాలకు జెయిలు అనుభవిస్తున్నారో ఆ సిద్ధాంతాలను, ఆదర్శాలను జీవితం ధారపోసి ఆచరించాలి '

ప్రాగ్, అక్టోబర్ 1—
దక్షిణ ప్రాగ్‌నగరంలోని క్లాసింప్రభాకోర్టు అక్రమంగా ఆయుధాలు సేకరించి మంత్రి నొకరిని హత్యచేయడానికి కుట్రపన్ని దేశద్రోహ వ్యాప్తికి పూనుకొన్న నేరానికి చాలమంది వ్యక్తులను ఒక శిక్ష కఠినశిక్షలు విధించింది.



మిత్రరాజ్యసమితిలో చైనాకు కొమింటాంగ్ ప్రభుత్వమే ప్రాతినిధ్యం వహించాలని నిర్ణయించబడింది.
("శంకర్స్ వీక్లీ" సౌజన్యంతో)

ఆర్థిక సాంఘిక రంగాలలో పసిఫిక్ దేశాల అభివృద్ధి
—లక్నో మహాసభ ప్రారంభ విశేషాలు

లక్నో, అక్టోబర్ 3—
పసిఫిక్ వ్యవహారాల సంస్థ పదకొండవ సమావేశం పండిట్ హృదయనాథ్ కుంజ్రూ అధ్యక్షతను నేటి సాయంకాలం లక్నో యూనివర్సిటీలో ప్రారంభమైనది. ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు.

జపాన్, లంక, ఫిలిప్పీన్స్, సం. రా. అమెరికాల ప్రతినిధులు ఆగ్నేయ ఆసియా ఆర్థికసంస్థ, అంతర్జాతీయ కార్మికసంస్థ ప్రతినిధులు దాదాపు 40 మంది నేటి ఉదయానికి ఈ సమావేశంలో పాల్గొనడానికి వచ్చారు. సాయంకాలానికి దాదాపు వందమంది రాగలరని తలంచబడుతున్నది.

ప్రొఫెసర్ హలీం నాయకత్వాన ఎనిమిదిమంది సభ్యులతోకూడిన పాకిస్థాన్ ప్రతినిధివర్గం మధ్యాహ్నానికి ఇక్కడకు వచ్చింది

ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేయడానికి పండిట్ నెహ్రూ ప్రత్యేక విమానంమీద నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు, సమావేశం కార్యదర్శి ఆయనను కలుసుకున్న మీదట, పై 40 మంది ప్రతినిధులు పండిట్ నెహ్రూను దాదాపు గంటన్నరసేపు కలుసుకొని ఇష్టాగోష్టి సంప్రతింపులు జరుపుకున్నారు.

1925 లో హొవాయ్‌లో స్థాపించబడిన పసిఫిక్ వ్యవహారాలసంస్థ, ఏ పార్టీకి, ఏ ప్రభుత్వానికి చెందక, వివిధ జాతులకు సంబంధించిన ప్రయివేటు అంతర్జాతీయ సంస్థగావుండి పసిఫిక్‌ప్రాంతం దూరప్రాచ్యం వ్యవహారాలను శాస్త్రీయ దృక్పథంతో పరిశీలించడం దీని ప్రధాన కర్తవ్యం గత దఫా సమావేశం 1947 లో షేక్స్‌పియర్ జన్మస్థలమైన స్ట్రాట్‌ఫర్డులో జరిగింది

ఈ సంస్థకు అనుబంధంగా ఈ కింది దేశాలలో స్వతంత్ర సంస్థలున్నవి — ఆస్ట్రేలియా కెనడా, చైనా, ఫ్రాంసు, జపాన్, న్యూజిలెండ్ ఇండియా, పాకిస్థాన్ ఫిలిప్పీన్స్ బ్రిటన్, రష్యా, అమెరికా.

'దూరప్రాచ్యం ఆర్థిక రాజకీయ పురోభివృద్ధి, అంతర్జాతీయంగా దాని ఫలితాలు" గురించి ముఖ్యంగా గత రెండు సంవత్సరాలనుంచి ఈ సంస్థ ఆధ్వర్యాన పరిశోధనలు జరుగుతున్నవి,

దూరప్రాచ్యం సమస్యలను గురించి సమగ్రంగా చర్చించగల ఈ సమావేశంలో 13 దేశాల నుంచి దాదాపు నూరుమంది ప్రతినిధులు పరిశీలకులు పాల్గొంటారు 12 రోజులపాటు ఈ సమావేశం జరుగుతుంది

ఇంతవరకు కెనడా, ఇండియా జపాన్ నెదర్లాండ్సు, బ్రిటన్. అమెరికాలనుంచి 28 మంది ప్రతినిధులు, మలయా లంక వియట్‌నాంలనుంచి నలుగురు అతిథులు ఆగ్నేయ ఆసియా ఆర్థిక వ్యవహారాల సంఘం, అంతర్జాతీయ కార్మికసంస్థ, రాకిఫెల్లర్ సంస్థనుంచి ముగ్గురు పరిశీలకులు యిక్కడకువచ్చారు

ఆస్ట్రేలియా ఫ్రాంసు న్యూజిలెండ్, పాకిస్థాన్‌ల ప్రతినిధులు త్వరలో రాగలరని తలంచబడుతున్నది చైనా రష్యాల ప్రతినిధులు ఈ సమావేశానికి వచ్చేదీరానిదీ ఇంకా తెలియలేదు

ఇండియా ప్రతినిధివర్గం నాయకుడు పండిట్ హెచ్.ఎన్. కుంజ్రూనేనిచ్చుటకు వచ్చారు బ్రిటిషు ప్రతినిధివర్గం నాయకుడు సర్ జార్జి శాన్సమ్ 14 మంది సభ్యులతో వచ్చారు పసిఫిక్ వ్యవహారాల సంస్థ కార్యదర్శి మిస్టర్ విలియం హాలెండ్, ఇండియా కౌన్సిలు కార్యదర్శి డాక్టర్ అప్పాదొరై కూడా నేడిప్పటికి వచ్చారు, ఇండియా మంత్రివర్గంలో మైసూరు మాజీ-మంత్రి శ్రీ ఎమ్ వి శ్రీనివాసన్ కూడ వున్నారు.

ఈ సమావేశాల్ని గురించి కెనడా ప్రతినిధివర్గం నాయకుడు మిస్టర్ ఎడ్ మెన్జస్ లక్నో రేడియో నుంచి ఉపన్యసిస్తూ ఇలా చెప్పారు —

"ఇది పసిఫిక్ ప్రాంతంలోని మేధావంతులందరినీ ఒక చోటను సమీకరించే అసదృశ సంఘటన ఈ సమావేశంద్వారా వివిధ ప్రాంతాల వారు పరిచయులు కావడం ఎంతో సహాయం కలగజేస్తుంది

అనేక దేశాలనుంచి అనేక వ్యాపకాలనుంచి, మేము వచ్చాం మూల భిన్నాలం, అనేక జాతీయతలు కలవారుగా మేముంటూ వున్నప్పటికీ మనకు సంబంధించిన సమస్యలను గురించి చర్చించుకొనవలసిన అవసరం వుందని మేమంతా తలపోస్తున్నాం లక్నో సభ జయప్రదం కావాలని ఆశిస్తున్నాం అనేక సమస్యలపై వాద ప్రతిపాదనలు జరగవచ్చు అభిప్రాయ భేదాలు కలగవచ్చు కాని చివరకు సుహృద్భావంతో వివిధ సమస్యలపై ఏకాభి ప్రాయానికి రాగలమనే విశ్వాసం నాకువుంది

"పసిఫిక్ దేశాలమధ్య సుహృద్భావం, సామరస్యం నెలకొల్పి, ఒక ప్రాంతంవారి కష్టసుఖాలు మరొక ప్రాంతానికి తెలియజేస్తూ, ప్రాంతీయ సామరస్యం సాధించాలనే లక్ష్యంతో పాతిక సంవత్సరాలనాడు పసిఫిక్ వ్యవహారాల సంఘం నెలకొల్పబడింది ఈ సంఘంకింద పదిపన్నెండు జాతీయ సంఘాలున్నవి. బ్రిటన్ ఫ్రాంసులు కలిసి యూరపుకు, కెనడా, అమెరికా కలిసి ఉత్తర అమెరికాకు, ఆస్ట్రేలియా, న్యూజిలెండులు కలిసి పసిఫిక్ ప్రాంతానికి ఇండియా - పాకిస్తాన్‌లు ఆసియాకు ఈ సంస్థలో ప్రాతినిధ్యం వహిస్తున్నవి

"ఆసియా దేశాల పరిస్థితులు, ప్రజల నీతిగతులను గురించి ముందు ముఖ్యంగా పరిశోధనలు జరగవలసి వున్నవి వీటిలో కొన్నింటిని ఈ సంఘంవారు ఇదివరకే ప్రచురించి, వివిధ దేశాలకు అందుబాటు చేశారు

"దీనికితోడు కొన్ని సంవత్సరాల కొకదఫా ఇలాంటి సమావేశాలు ఏర్పాటు చేయబడి, అనేక దేశాల ప్రతినిధులంతా సమావేశమై వివిధ సమస్యలపై చర్చలు జరిపి వాటి పరిష్కార మార్గాలను గురించి సమష్టిగా నిర్ణయాలు చేసుకుంటారు కూడా."

ప్రతినిధుల అభిప్రాయాలు
బ్రిటిష్ ప్రతినిధివర్గంనాయకుడు మిస్టర్ ఆర్థర్ క్రీచ్ జోన్స్ నేటి రాత్రి పత్రికా విలేకరులతో మాటాడుతూ దూర ప్రాచ్యంలో నూతన జాతీయ దృక్పథం నెలకొంటున్నదని, పాత ఇంపీరియలిజం ఎక్కడికక్కడ విచ్చిన్న మౌతున్నదని అలాంటి పరిస్థితిలో జరుగుతున్న ఈ సమావేశం అత్యంత ప్రాధాన్యతను కలిగివుందన్నాడు. ఆర్థిక సమస్యలపై ఈ సమావేశంలో ఎక్కువగా దృష్టిని కేంద్రీకరించడం జరగాలన్నాడు. దూర ప్రాచ్యం అభివృద్ధి సాంఘిక రంగంలో హెచ్చుగా జరగవలని వుంటుందన్నాడు.

జపాన్ ప్రతినిధిగావచ్చిన కోడోన్యూస్ ఏజన్సీ డైరెక్టరు మిస్టర్ యోషీసాబురో మాట్సుకాటా ద్వితీయ ప్రపంచం యుద్ధానంతరం జపాన్ ప్రథమంగా పాల్గొంటున్న ఆసియారాజ్యాల సమావేశం ఇదేనన్నాడు గత పదిసంవత్సరాలుగా జపాన్ ప్రపంచంనుంచి వేరుపడివున్నదని అంటూ తమ గురించి ఇతరులు ఏమనుకుంటున్నది తెలుసుకొనగోరుతున్నామన్నాడు తాము ఈ సమావేశంలో పాల్గొన గలగడానికి ఇండియా తగు అవకాశం కలిగించినందుకు ధన్యవాదాలు అర్పించారు

మలయా ప్రతినిధి మిస్టర్ అబ్దుల్ అజీజ్ (28 సంవత్సరాలు) మలయాలోని జాతీయతను గురించి తాను ఈ సమావేశంలో చర్చించదలచుకున్నట్టు తెలియజేశారు మలయా జాతీయోద్యమాలకు ప్రత్యేకత కలదన్నారు మలయేలకు, చైనీయులకు ఇండియనులకు ప్రత్యేక జాతీయ సంస్థలు కలవని వీరంతా స్వాతంత్ర్యాన్ని కోరుతున్నా ఏక భాష ఏక సంస్కృతి కొరవడిన సందున స్వాతంత్ర్య బాధ్యతలను స్వీకరించడానికి సిద్ధంకాలేకపోతున్నారని ముందు వైజ్ఞానిక, జాతీయ చైతన్యం కలిగించవలసి వున్నదని అన్నాడు.

ఫిలిప్పీన్ ప్రతినిధి వర్గంనాయకుడు మిస్టర్ గ్రెగోరియో అరనేటా తాము ప్రపంచ సమస్యలలో తగిన బాధ్యత వహించాలని కోరుకొంటూ దానికిగాను సాంఘిక, ఆర్థిక రాజకీయ రంగాలలో శాంతిని సాధించగోరుతున్నామన్నాడు తమ దేశంలో కొందరు మైనారిటీలు ఆందోళనచేస్తున్నా ఇది ప్రజాస్వామిక దేశమని కమ్యూనిస్టు పార్టీని తమ ప్రభుత్వం నిషేధించలేదని ప్రకటించాడు

లంక ప్రతినిధివర్గం నాయకుడు మిస్టర్ ఎడ్వర్డ్ ... ప్రపంచ సమస్యలలో ఆసియా ప్రతిపత్తి నానాటికి పెరుగుతున్నదని అంటూ పసిఫిక్ వ్యవహారాలలో ఆసియాలోనే ఎక్కువ ప్రాధాన్యం ఎంతో ప్రాముఖ్యమైన విషయమని చెప్పాడు

పండిట్ నెహ్రూ కార్యక్రమం
ప్రధాని పండిట్ నెహ్రూ కుమార్తె శ్రీమతి ఇందిరా గాంధీతో కలిసి విమానంమీద న్యూఢిల్లీ నుంచి నేటి ఉదయం 8-40 గంటలకు యిక్కడకు వచ్చారు ఒరిస్సా గవర్నరు మిస్టర్ అసఫ్ అలీ, డాక్టర్. ఎస్ ఎస్ భట్నాగర్, ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ సహాయ కార్యదర్శి మిస్టర్ ఎస్. ఎన్ హక్‌సార్ కూడా ఆయన వెంటవచ్చారు

యు పి. గవర్నరు శ్రీ హెచ్ పి మోడీ ముఖ్యమంత్రి పండిట్ పంత్, పండిట్ హృదయనాథ కుంజ్రూ, డాక్టర్ విలియం హాలెండ్, యు. పి కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య జుగల్ కిశోర్, యు పి ప్రభుత్వం ఉద్యోగులు, మరి ఇతరులు ఆయనకు విమానాశ్రయంవద్ద స్వాగతం చెప్పారు.

పండిట్ నెహ్రూను చూడాలనే అభిలాషతో దాదాపు వెయ్యిమంది బాలురు సైకిళ్ల మీద కాలినడకను ఎనిమిదిమైళ్ల దూరంలోవున్న యామూసీ విమానాశ్రయానికి వచ్చారు అనేకమంది స్త్రీలు బాలబాలికలు చాలాసేపు ఎదిరిచూశారు ప్రధానమంత్రి విమానం దిగి కారులో ఎక్కడానికి వెళ్లబోయేసరికి వారంతా ఒక్కసారిగా పోలీసులను తోసుకొని పండిట్ నెహ్రూకి జై అని నినాదాలు చేస్తూ ముందుకు వచ్చారు పండిట్ పంత్ వారిని సద్దానికి ప్రయత్నించారు ఇంతలో పండిట్ నెహ్రూ కారువద్దకు వచ్చి తన వద్దవున్న పూలదండలను తన చుట్టూ చేరిన చిన్నపిల్లలకు పంచిపెట్టారు

విమానాశ్రయం నుండి సెలవుచనాన్ని గైకొని యు పి ముఖ్యమంత్రి పండిట్ గోవిందవల్లభపంత్ ఇంటికి వెళ్లారు ఆ తరువాత ముందుల పరిశోధనశాలలను వృక్షశాస్త్ర పరిశోధన కేంద్రాన్ని పరిశీలించారు

భోజనాల అనంతరం యు పి మంత్రివర్గ సభ్యులను యు పి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులను పండిట్ నెహ్రూ కలుసుకున్నారు

బుధవారంనాడు ఉదయం 9-30 గంటలకు ఇక్కడనుంచి బయలుదేరి న్యూఢిల్లీ వెడతారు.

స్వతంత్ర రాజ్యాలకు కార్డెల్ హల్ హెచ్చరిక
కల్లోల ప్రేరేపితుల పట్ల ఔదాసీన్యం తగదని
వాషింగ్టన్, అక్టోబర్ 2—
ప్రపంచంలో కల్లోలం చెలరేపుతున్నవారి పట్ల స్వతంత్ర దేశాలన్నీ కట్టుదిట్టమైన వైఖరితో గట్టిగా ప్రవర్తించాలని అమెరికా మాజీ మంత్రి కార్డెల్ హల్ నేడు హెచ్చరించాడు

కొరియా యుద్ధం పూర్తి కావచ్చినంతమాత్రాన ఔదాసీన్యం తగదని అమెరికన్లను ప్రత్యేకంగా హెచ్చరించాడు తన 79 వ జన్మదినోత్సవం సందర్భంగా జరిగిన సభలో పైవిధంగా కార్డెల్ హల్ హెచ్చరిక చేశాడు ఇంత గట్టిగా ఆయన తన అభిప్రాయాన్ని వెల్లడించి చాలాకాలమైంది.

యూరప్ రక్షణకు 40 డివిజన్‌ల సేన
నిర్మాణానికి అట్లాంటిక్ కౌన్సిల్ యోచన
న్యూయార్క్, అక్టోబర్ 1—
రష్యా దురాక్రమణ నుంచి పశ్చిమ యూరోపును రక్షించడంకోసం సర్వాయుధ సంపన్నమైన 40 డివిజన్ల సేనలను వచ్చే ఏడు ఆఖరుకు నెలకొల్పాలని అట్లాంటిక్ కౌన్సిల్ నిర్ణయించినట్టు తెలుస్తున్నది

అక్టోబర్ 24 వ తేదీనాటికి ఇందుకు సంబంధించిన ప్రణాళికలన్నీ సిద్ధం కాగలవని బహుశా జనరల్ ఐసెన్‌హోవర్ కొలది వారాలలో ఈ సేనలకు సర్వసేనానిగా నియమించబడగలడని తెలుస్తున్నది.

జపాన్‌లో జనాభా లెక్కల సేకరణ
టోకియో, అక్టోబర్ 1—
జపాన్‌లో జనాభాలెక్కల సేకరణ యుద్ధం ముగిసిన తరువాత తొలిసారిగా నేటి అర్ధరాత్రి ప్రారంభమైంది ఈ సందర్భంలో 300000 మంది ప్రభుత్వోద్యోగులు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

బాన్, అక్టోబర్ 9—
జర్మనీలో చెలరేగుతున్న విమర్శనలను అరికట్టడం కోసం ఆక్రమణ వ్యయాన్ని తగ్గించేందుకై మూడు పశ్చిమరాజ్యాల హైకమీషనరు వారి సిబ్బంది గట్టిప్రయత్నం చేస్తున్నట్టు తెలుస్తున్నది

చెణుకులు

"తగవులాటలు మానుకోకపోతే రాష్ట్ర ప్రభుత్వాన్ని కేంద్రం వశపరచుకోవలసి వస్తుంది"
—మధ్యభారత్ మంత్రులకు సర్దార్ పటేల్ హెచ్చరిక
పిట్ట పోరు పిట్ట పోరు పిల్లి తీరుస్తుంది

★

"నెహ్రూకు నాకు విభేదా లున్నవనే వదంతులు కేవలం కట్టుకథలు" —సర్దార్ పటేల్.
కథలమీద మనకు మోజు ఎక్కువ కదండీ!

★

"ఈడు జోడు కాని పెండ్లిండ్లు నిషేధించడానికి బీహారు శాసన సభలో ఒక బిల్లు" —ఒకవార్త.
ముదిరిపోయిన బ్రహ్మచారులతోపాటు బెండకాయలను కూడా ప్రభుత్వం నిషేధిస్తుందా?

★

"సికందరాబాదుకు మాచెర్లకు రైలుమార్గం" —ఒకవార్త.
ఈడు జోడు లేని వివాహనిషేధచట్టం కిందికి వస్తుందేమో!

★

"వియట్‌మిన్ సైనిక రాజధాని పతనమైనట్లు ఫ్రెంచి సైనిక కార్యాలయ ప్రకటన" —ఒకవార్త.
శని కన్యలో ప్రవేశించడంతో కమ్యూనిస్టులకు ఏలినాటిశని పట్టిందా ఏమిటి?

★

"పొడుం పీల్చేవాడికి పొడుం వాసనేగాని దైవవాసన ఎట్లావస్తుంది?" —శ్రీ స్వామి శివానంద సరస్వతి.
పొడుంలోనే దేవుణ్ణి చూడగలడేమో!

★

"సోషలిస్టుపార్టీ అధికారంలోకి వస్తే ఆంధ్ర రాష్ట్రం నిర్మించబడుతుంది." —శ్రీ జయప్రకాశ్.
బేరంలో చాలా తేడావుంది!

★

"అఖిల పాకిస్తాన్ ముస్లింలీగు అధ్యక్షుడుగా లియాకత్ అలీయే ఎన్నిక కావచ్చునని లీగు వర్గాలలో ఊహాగానం" —ఒక వార్త.
స్వయం రాజా, స్వయం మంత్రి అనవచ్చును కంటాయే లేదు.

★

"అతి వినమ్రుడు, అపార శక్తి సంపన్నుడు గాంధీ." —ఒక శీర్షిక.
"అతి వినయం ధూర్త లక్షణం" గనక ధూర్తుడని కూడానా?

★

"మధ్య ప్రాచ్య రక్షణకు పశ్చిమ రాజ్యాల సంయుక్త సంఘం?" —ఒక శీర్షిక.
ప్రపంచ భారాన్ని మూపులపై మోసే ఆది కూర్మాలు కాబోలు పశ్చిమ రాజ్యాలు?

నవచైనా ప్రథమ జాతీయ దినోత్సవం
అమెరికా దురాక్రమణను ప్రతిఘటించాలని దీక్షాకంకణం
పెకింగ్, అక్టోబర్ 1—
నవచైనా ప్రథమ జాతీయ దినోత్సవం సందర్భంలో చైనాలోని అనేక నగరాలలో బహిరంగ సభలు ఊరేగింపులు ఉత్సాహపూరితంగా జరిగినట్లు అనేక వార్తలు వస్తున్నవి.

షాంగ్‌హైలో జరిగిన ప్రదర్శనాలలో నాలుగు లక్షలమంది సైనికులు పాల్గొన్నారు. అమెరికా దురాక్రమణను ప్రతిఘటించాలని టిబెట్, ఫార్మోజాలను విముక్తిచేయాలని దీక్ష గైకొన్నారు. చైనా తూర్పుతీరంలోని నగరాలన్నింటిలోనూ ఇదేదీక్ష గైకొనబడిందికూడా.

రెవరెండ్ స్కాట్‌కు పాస్‌పోర్టు
లేక్‌సక్సెస్, అక్టోబర్ 2—
మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తాలూకు ధర్మకర్తృత్వసంఘం సమావేశం నేడు ఇక్కడ ప్రారంభమైంది. జులై 31 వ తేదీన రెవరెండ్ మైకేల్ స్కాట్ పాస్‌పోర్టుకోసమై పెట్టుకున్న దరఖాస్తును ఆమోదించి, ఆయనకు పాస్‌పోర్టు లివ్వవలసిందిగా లండన్‌లోని అమెరికన్ రాయబారికి ఆదేశాలు చేరినట్టు తనకు తెలిసిందని అమెరికన్ ప్రతినిధివర్గం ప్రకటించింది

నైరుతిఆఫ్రికా సమస్యపై వాదించేందుకుగాను మైకేల్ స్కాట్‌కు అధికారం కలదని కిందటి సమావేశంలో అనేకదేశాల ప్రతినిధులుచేసిన ప్రకటనల ఫలితంగా, స్కాట్‌కు పాస్‌పోర్టును యివ్వవలసిందిగా సభ్యత్వంగల దేశాలకు ధర్మకర్తృత్వ సంఘాధ్యక్షుడు ఒక లేఖ పంపించాడు.

ఆ లేఖను గురించి పైవిధంగా చర్య తీసుకొనబడిందని నేటి సమావేశంలో అమెరికన్ ప్రతినిధివర్గం వెల్లడించింది

ఫిన్లెండులో స్థానిక సంస్థల ఎన్నికలు
హెల్సింకీ, అక్టోబర్
ఫిన్లెండులోని 543 స్థానికసంస్థలకు నేడురేపు ఎన్నికలు జరుగనున్నవి ఈ ఎన్నికలవల్ల ప్రస్తుతం అధికారంలో వున్న రాజకీయ పక్షాలబలం విశేషంగామారబోదని భావించబడుతున్నది.

అస్సాంలో భూకంపం, వరదలవల్ల పీడించబడిన వారికి సహాయంచేయుటకై కాశ్మీర్ ప్రభుత్వం అయిదువేల రూపాయలను విరాళమివ్వదలచింది.

ఉత్తరకొరియాలోకి 30 మైళ్లు దక్షిణాత్యుల పురోగమనం

ముప్పేట ముట్టడిలో రెండు పట్టణాల ఆక్రమణ

టోకియో, అక్టోబర్ 2—

మూడవ దక్షిణ కొరియన్ డివిజన్ కు చెందిన ఒక దళం 38 వ అక్షాంశ రేఖకు 30 మైళ్ళు ఉత్తరానికి నేడు పురోగమనం జరిపి, తూర్పు తీరంలోని పట్టణం కాన్‌సంగ్‌ను వశపరుచుకున్నదని నేటిరాత్రి టోకియో వచ్చిన సమాచారాలు తెల్పుతున్నాయి.

ఉత్తర కొరియన్‌లు ఉత్తరానికి [illegible] వేయడానికి వీలుగా ఒక దళం [illegible] కొరియన్‌లను స్వల్పంగా ప్రతిఘటిస్తున్నది

మూడవ దక్షిణకొరియన్ డివిజన్‌లోని సైనికులందరు నేడు 38 వ అక్షాంశరేఖమీద వున్నారు

మరొక దక్షిణ కొరియన్ డివిజన్ దళాలు కూడా తూర్పు తీరానికి సమానరేఖపై ఉత్తర దిశగా ముట్టడులు జరుపుతున్నాయి మరొక సైన్యం 38 వ అక్షాంశరేఖ మధ్యభాగంనుంచి వెళ్ళుతున్నది.

దక్షిణ కొరియన్ సైన్యాలు వన్‌సాన్ పట్టణాన్ని పట్టుకోడానికి ముట్టడులు జరుపుతున్నవని భావించబడుతున్నది. వన్‌సాన్, తూర్పుతీరంలో కీలకమైన రేవు ప్రదేశం రైలుమార్గాలకు, రోడ్లకు జంక్షన్ ఉత్తరకొరియన్ సరిహద్దుకు 70 మైళ్ళు వుత్తరాన వుంది

మూడవ దక్షిణ కొరియన్ డివిజన్‌తోకూడా ఇద్దరు అమెరికన్ లైజాన్ అధికారులు 38 వ అక్షాంశరేఖను దాటారు.

సరిహద్దుకు అయిదు మైళ్ళలోగల యాంగ్ యాంగ్ పట్టణాన్ని ఇంతకుముందు దక్షిణకొరియన్‌లు వశపరుచుకున్నారు.

మిత్రరాజ్య విమానాలు నేడు 38 వ అక్షాంశ రేఖకు 300 మైళ్ల ఉత్తరాన ఒక ప్రధాన ఉత్తర కొరియన్ సరఫరా స్థావరాన్ని నాశనం చేశాయి

అమెరికన్ విమానాలు పిన్న ప్యంగ్‌యాంగ్‌పై అగ్నివర్షం కురిపించాయి.

38 వ అక్షాంశరేఖకు 60 మైళ్ళ దక్షిణాన దక్షిణ కొరియన్ సైన్యాలు రెండు ఉత్తర కొరియన్ దళాలతో చేచన్ జంక్షన్‌కు ఉత్తరాన తీవ్రంగా పోరాటం జరిపాయని నేడు వెలువడిన అమెరికన్ అష్టమ సైనిక కార్యాలయ ప్రకటనలో పేర్కొనబడింది.

ఏడవ అమెరికన్ పదాతిదళం సైనికులు విజంగ్‌బూవద్ద ఉత్తర కొరియన్‌లు మర తుపాకులతో ప్రతిఘటిస్తున్న ప్రాంతంమీద పడ్డారు దక్షిణ కొరియా యుద్ధం ఇక్కడి పోరాటంతో సమాప్తి కాగలదని అనుకోవచ్చునట ఈ ప్రాంతం పోర్‌రంగంలో వుంది. మధ్యాహ్నంవరకు పోరాటం జరిగినప్పటికీ ఇది అమెరికన్‌ల వశం కాలేదు.

విజంగ్‌బూ అనేది రైలు, రోడ్డు జంక్షన్, సోల్‌కు ఉత్తరాన పదిమైళ్ళలో వుంది సోల్ నగరంనుంచి వెనుకకు వెసిన ఉత్తరకొరియన్ సైనికులు ఇక్కడకు వెళ్ళారు.

కొరియాలోని మిత్రరాజ్య సైన్యాలకు ఇంత వరకు పట్టుబడిన ఉత్తర కొరియన్ యుద్ధఖైదీలు 25,000 మందికి పైగాను, 35,000 మందికి లోపుగాను వుండగలరని నిన్నరాత్రి ఒక సీనియర్ సైనికోద్యోగి అన్నారు

ఉత్తర కొరియన్ సైన్యాలు సర్వనాశనమైన సంగతి, కొందరు యుద్ధఖైదీల మాటలవల్ల స్పష్టపడుతున్నది ట్యాజన్‌లో 60 మందియుద్ధ ఖైదీలు పట్టుబడ్డారు. ఒక అమెరికన్ సైనికోద్యోగి ఇల్లా అన్నాడు:

"సెప్టెంబర్ 10 వ తేదీన అనేకవేల మంది యువకులు సైనిక శిక్షణాలయాలలో వున్నారు కాని వారికి యుద్ధమంటె ఏమిటో తెలియదు శిక్షణ లేనివారు వారివద్దగల ఆయుధాలు మంచివి కావు

"38 వ అక్షాంశ రేఖకు దిగువనే ఉత్తర కొరియన్‌లు తమ టాంకులను, భారీఫిరంగులు మున్నగువాటిని కోల్పోయారు.

"మంచూరియానుంచి దక్షిణానికి తెరిపిలేకుండా మోటారు లారీలు మున్నగునవి వస్తున్నాయి అయితే, విచ్చిన్నమైన ఉత్తర కొరియన్ సైన్యాలకు తిరిగి ఆయుధాలు మున్నగునవి సప్లయిచెయ్య బడుతున్న సూచనలు లేవు.

"అమెరికన్ సైన్యాలు 38 వ అక్షాంశ రేఖను ఇంకా దాటలేదనే ప్రశ్నలేదు ఎందుకంటే, అవి ఇంకా 38 వ అక్షాంశరేఖను సమీపించలేదు "

ఉత్తర కొరియన్ ప్రకటన

లండన్, అక్టోబర్ 2—

శరణాగతి కావలసిందని ఉత్తర కొరియన్‌లను హెచ్చరిస్తూ జనరల్ మెకార్థర్ ప్రకటన చేసిన 36 గంటల తరువాత వెలువడిన ఒక ఉత్తరకొరియన్ ప్రకటనలో క్రింది విధంగా పేర్కొనబడింది.

"కొరియన్ ప్రజాసైనికదళాలు ఇంతకుముందు పోర్‌రంగంలో వశపరుచుకున్న స్థానాలను కాపాడుకొంటున్నాయి అమెరికన్‌లతో తీవ్రంగా పోరాటాన్ని సాగిస్తున్నాయి

"సోల్ నగరానికి ఈశాన్యదిశలో మిహరి అనే కొండకోసంపోరాటం జరిగింది ఇది అనేకసార్లు చేతులు మారింది అమెరికన్‌లకు విశేషంగా నష్టాలు కలిగించబడ్డాయి

"కొన్ని అమెరికన్ నౌకలు సెప్టెంబర్ 25 వ తేదీన తూర్పు తీరంలో, కూన్‌సాన్ సమీపంగా ఒసికిటో దీవిలో సైనికులను దింపడానికి ప్రయత్నించాయి దీవిలో దిగిన సైనికులను ప్రజాసైనిక దళాలు నాశనం చేశాయి.

'అక్టోబర్ 1 వ తేదీన రెండు అమెరికన్ విమానాలు కూల్చబడ్డాయి

కొరియా జలాలలో మందుగుండు గనులు

రష్యనో మందుగుండు గనులను పోలి వున్నవట

వాషింగ్‌టన్, అక్టోబర్ 2—

రష్యన్ మందుగుండు గనులను పోలినట్టివి అనేకం కొరియా సముద్ర జలాలలో అమెరికన్ యుద్ధనౌకలకు కానవచ్చాయని అమెరికన్ నౌకాదళం కార్యాలయ ప్రధాని అడ్మిరల్ ఫారెస్టు షెర్మన్ నేడన్నారు.

అమెరికన్ ప్రతినిధుల సభలోని సాయుధ బలాల సమస్యల సంఘంలో అడ్మిరల్ షెర్మన్ మాట్లాడుతూ ఇంకా క్రింది విధంగా అన్నారు:

"అమెరికన్ నౌకలు సముద్రంనుంచి తీయగలిగిన కొన్ని మందుగుండు గనులను పరిశీలించగా, ఇవి ఈమధ్యనే వాడబడినవని తెలుస్తున్నది

"గత బుధవారంనాడు మందుగుండుగని తగిలి ఒక అమెరికన్ డిస్ట్రాయర్ నౌక విధ్వంసమైంది దీనిలోనివారిలో తొమ్మండుగురు మరణించారు పదిమంది గాయపడ్డారు అయిదుగురిజాడ కానరాలేదు.

"పైకి తీయబడిన మందుగుండు గనులు, "మార్క్-26" అని గుర్తువుండే రష్యన్ మందుగుండుగనులు ఇవి చిన్న నౌకలకు ప్రమాదం తేగలవు

"ఇవి నదులలో వదలబడితే, క్రమంగా సముద్రంలోకి వచ్చివుంటాయి లేదా, పడవలలోవచ్చి సముద్రంలో వదిలి వుంటారు."

సరిహద్దుకు దిగువనే ఉత్తర కొరియన్ సైన్యం నిశ్శేషమై వుండవచ్చు

జనరల్ ఆల్మండ్ ప్రకటన

సోల్, అక్టోబర్ 2—

38 వ అక్షాంశరేఖకు దిగువనే ఉత్తర కొరియన్ సైన్యం పూర్తిగా నిశ్శేషమైపోయినట్లు తాను భావిస్తున్నానని సోల్ నగరాన్ని పట్టుకొన్న పదవ అమెరికన్ సైనిక దళాధిపతి మేజర్ జనరల్ ఎడ్వర్డ్ ఆల్మండ్ నిన్నరాత్రి పత్రికా విలేకరులతో పేర్కొన్నాడు.

దక్షిణకొరియాలోని లక్షమంది సైనికులలో, బహుకొలదిమంది మాత్రమే మిత్రరాజ్య బలాలు పెద్దపెట్టున జరిపిన దండయాత్రకు ఏమ్మట ఉత్తర కొరియాకు తప్పించుకు పోగలిగి వుంటారని, వారిలో చాలమంది తమ ఆయుధాలను వదిలివేసి, పౌరుల దుస్తులలో కొండప్రాంతాలకు పారిపోయి వుంటారని జనరల్ ఆల్మండ్ అన్నాడు.

సోల్ నగరంనుంచి విస్తరించి పురోగమిస్తున్న మిత్రరాజ్య సైన్యాలు అతి స్వల్పంగానే ఉత్తర కొరియనుల ప్రతిఘటన నెదుర్కొన్నావని ప్రకటించినవి.

ఉత్తర కొరియాపై విమానదాడులు

సోవియెట్ తీర్మానానికి భద్రతాసంఘం తిరస్కృతి

లేక్‌సక్సెస్, అక్టోబర్ 1—

ఉత్తర కొరియాలో సైనిక లక్ష్యాలుకాని వాటిపై అమెరికన్ విమానాలు అమానుషమైన దాడులు జరిపినవన్న రష్యా తీర్మానాన్ని భద్రతా సంఘం నిన్నరాత్రి తిరస్కరించిన మీదట గడువు లేకుండా సమావేశాన్ని వాయిదా వేసింది.

రష్యా తీర్మానానికి వ్యతిరేకంగా తొమ్మిది రాజ్యాలు, అనుకూలంగా ఒక రాజ్యం వోటు వేశాయి అనుకూలంగా వోటువేసినది రష్యా, యూగోస్లావియా తటస్థంగా వుండిపోయింది

వ్యతిరేకంగా వోటువేసిన రాజ్యాలలో ఇండియా కూడా వుంది.

కొరియాలో విమానదాడులు పెద్దపెట్టున జరిగిన మాట నిజమైనప్పటికీ ఆ దాడులనుంచి దర్యాప్తు చెయ్యమనకుండానే నిరసన చూపినందు వనే రష్యా తీర్మానానికి తాము వ్యతిరేకంగా వోటు చేస్తామని శ్రీ బి. ఎన్. రావు అన్నారు

యాంగ్ యాంగ్ ఆక్రమణ

ఉత్తర కొరియన్ రేవుపట్టణం

టోకియో అక్టోబర్ 2—

సరిహద్దుదాటి ఉత్తర కొరియాలో ప్రవేశించిన దక్షిణకొరియన్ సైనికులు నేడు తూర్పు కోస్తారేవుపట్టణం యాంగ్‌యాంగ్‌ను ఆక్రమించుకొన్నారు

దక్షిణ కొరియను సైనికులు 38 వ అక్షాంశ రేఖను దాటడం విషయమై అడిగిన ప్రశ్నలకు మెకార్థర్ కార్యాలయోద్యోగులు నేడు సమాధానమీయ నిరాకరించారు ఆ సైన్యం తమకు ఏమి తెలియదని వీరు అన్నారు

ఉత్తర కొరియనులను శరణాగతి కావలసిందని మెకార్థర్ సేనాని నిన్న హెచ్చరించడానికి కొన్ని నిమిషాలకు పూర్వమే దక్షిణ కొరియనులు సరిహద్దు దాటారు

కొరియా సైరుతి రంగంలో చిక్కుపడ్డ ఉత్తర కొరియనులను నిశ్శేషం చెయ్యడానికి మిత్రరాజ్య సైన్యాలు విస్తరించి పురోగమించడం తప్పితే నేడు యుద్ధరంగంలో మార్పులేదు

చంగ్‌గా, ట్యాజన్ ప్రాంతంలో ఉత్తర కొరియనులు మూడు గంటలకాలు [illegible] నిశ్శేషం చెయ్య[illegible]

సోల్ నగరంనుంచి [illegible]

భిస్తున్న అమెరికన్ నౌకాదళ సైనికులు 38 వ అక్షాంశరేఖకు 12 మైళ్ళ దూరంలో వున్నారు

విమాన నిర్మాణంలో రష్యన్ వైజ్ఞానికుల ముందంజ

లండన్, అక్టోబర్ 1—

కాస్మిక్ - రే - లేబరేటరీ పరికరాలను అమర్చి రేడియో - కంట్రోలు ద్వారా ఒక విమానాన్ని గాలిలో 16 మైళ్ళ ఎత్తుకు రష్యన్ వైజ్ఞానికులు పంపగలిగారని నేడు మాస్కో రేడియో ప్రకటించింది.

వాతావరణంలో కాస్మిక్ కిరణాల సాంద్రతను కొలవడానికి ఈ విమానంలో ప్రత్యేక యంత్రాలు అమర్చబడినవట. ఈ ఫలితాలు ఎప్పటికప్పుడు భూమిమీదకు ప్రసారం చేయబడినవని, వాటిని ఫోటో ఫిలుముల మీద "రికార్డు" చేశారని కూడా ప్రకటించబడింది.

"కాస్మిక్ ఫిజిక్స్'లో రష్యనులు సాగించిన కొత్త పరిశోధనల ఫలితంగా పరమాణు శక్తి పరిశోధనలను కొత్త దృక్పథంతో సాగించడానికి వీలుఅయిందని కూడా ప్రకటించబడింది.

ఈ విషయంలో విదేశాల వైజ్ఞానికుల కంటె సోవియెట్ విజ్ఞానులు ఎంతో ముందంజ వేశారనికూడా చెప్పబడుతున్నది.

హిందూమహాసభలో మైనారిటీ వర్గాలకు ప్రాతినిధ్య మిస్తారట

మొరాదాబాద్, అక్టోబర్ 2—

హిందూ మహాసభలో హిందువులు కాని మైనారిటీ వర్గాలకు కూడా స్థానమివ్వడానికి అఖిల భారత హిందూమహాసభ కార్యవర్గం నేడు యిక్కడ తీర్మానించింది.

ఇండియాలో హిందువులుకాని మైనారిటీలకు చాలా ఆస్తిపాస్తులు ధనధాన్యాలు మున్నగునవి కలవని తాము నెలకొల్పదలచిన "హిందూ రాష్ట్రం"లో అవన్నీ సంరక్షించబడాలని హిందూ మహాసభ కాంక్షిస్తున్నదని కూడా కార్యవర్గం ఆ తీర్మానంలో పేర్కొన్నది.

అయితే మైనారిటీ వర్గాల ప్రతినిధులు మహాసభకు సంబంధించిన పార్లమెంటరీ కార్యక్రమాలలో మాత్రమే పాల్గొనాలని, శాసనసభలద్వారా మహాసభ లక్ష్యాలను నెరవేర్చాలని కూడా తీర్మానించింది

ముప్పయి సంవత్సరాలుగా మితవాద విధానాన్ని అనుసరిస్తున్న మహాసభ నియమావళిలో ఇప్పుడీ మార్పు తేవడంలో ఉద్దేశం హిందూ రాష్ట్రంలో హిందువులు కానివారికి దిక్కు-మొక్కు వుండదని కొందరు చేస్తున్న దుష్ప్రచారం అసత్యమని నిరూపించడమేనట.

"ప్రజాస్వామిక, జాతీయ సిద్ధాంతాలే మహాసభకు పునాదులు, ఇండియాలోని వివిధ వర్గాల పట్ల మహాసభ ఎన్నడూ విచక్షణ పక్షపాతం చూపదు" అనికూడా కార్యవర్గం స్పష్టం చేసింది

పాకిస్థాన్ కాశ్మీర్‌ను దురాక్రమణ చేసిందని, అంతర్జాతీయ న్యాయసూత్రాలకు భిన్నంగా ప్రవర్తించిందని ఆరోపిస్తూ మిత్రరాజ్యసమితి పరిష్కారానికి పంపిన (కాశ్మీర్) కేసును ఉపసంహరించుకోవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేసింది.

కాశ్మీర్ విషయమై పాకిస్థాన్‌తో కటువుగా ప్రవర్తించడం అత్యవసరమని ప్రజాపీకం కూడా భావించడానికిగాను ఇండియా మొత్తంపై అక్టోబర్ 29 వ తేదీని "కాశ్మీర్ దినోత్సవం" జరపడానికి నిశ్చయించింది కాశ్మీర్‌ను విభజించడానికి పండిట్ నెహ్రూ "సమ్మతించడం"పట్ల సంతాపం ప్రకటించింది.

కార్యవర్గ సమావేశానికి డాక్టర్ ఎన్. బి. ఖరే అధ్యక్షత వహించారు.

బాబూ టాండన్ హితవు

కలకత్తా, అక్టోబర్ 2—

గాంధీజయంతి సందర్భంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కాంగ్రెసు ఏర్పాటుచేసిన ఒక సభలో రాష్ట్రపతి టాండన్ ఉపన్యసిస్తూ హిందూ మహాసభవారు రాజకీయాలలో పాల్గొనక సంఘ సంస్కరణకే యావచ్ఛక్తి వినియోగించడం సముచితమన్నారు.

హిందూ సమాజాన్ని చక్క దిద్దవలసిన పని చాలా వున్నదని హిందూ మహాసభవారు ఈ పనికే దృష్టినంతా కేంద్రీకరిస్తే మంచిదికాని అసలు రంగా రాజకీయాలలో జోక్యం కలుగజేసుకొని క్లిష్ట సమస్యలను మరింత క్లిష్టంచేసి రాజకీయ వ్యవస్థను భగ్నంచేయడం తగదని వక్కాణించారు.

"ప్రతి శాసన సభ్యుడు ప్రజలకు నమ్మిన బంటుగా వుండాలి"

ప్రజాసేవను మించిన ఉత్తమాదర్శం మరొకటి లేదని ప్రెసిడెంట్ ప్రసాద్ అభిభాషణ

సిమ్లా, అక్టోబర్ 2—

"ప్రజలచేత ఎన్నుకోబడిన శాసనసభ్యులు ప్రజాసేవకులై వుండాలి. ప్రజాసేవ తప్ప వారికి మరి యే ఆదర్శమూ వుండరాదు" అని నేడిక్కడ పంజాబ్ అసెంబ్లీ భవనంలో, గాంధీజీ తైలవర్ణ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ ఇండియా ప్రెసిడెంటు డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఉగ్గడించాడు.

శాసనసభ్యులు ప్రజలకు నమ్మిన సేవకులుగా వుండాలని, ఏ ప్రజలచేత తాము ఎన్నుకోబడ్డారో ఆ ప్రజల అభిప్రాయాలను సరిగా వారు ప్రకటించాలని, తమ నియోజకవర్గాల ప్రజల బాగోగులకు తాము బాధ్యులైవుండాలని ప్రెసిడెంట్ ప్రసాద్ అన్నారు అన్ని ప్రజాస్వామిక దేశాలలోనుగల పద్ధతి ఇదే నన్నాడు.

నూతన రాజ్యాంగం, అందు కలిగించబడిన వయోజన వోటింగు హక్కులను గురించి చెపుతూ ప్రతి వయోజనుడికీ, యువతికీ వోటు హక్కును కలిగించడంలో తమ వుద్దేశం [illegible]మైన, నమ్మకమైన ప్రజా సేవకులు శాసనసభలకు ఎన్నుకోబడాలనేదే నని ఆయన వెల్లడించాడు

ఇంగ్లాండులో వలెనే ఇండియాలో కూడా ఆరోగ్యవంతమైన పార్టీ ప్రభుత్వం పని చెయ్యడానికి వీలుగా రాజ్యాంగ చట్టం నిర్మించబడిందనీ అక్కడవలెనే ఇక్కడ కూడా ఈ విధానం జయప్రదంకాగలదని ఆశిస్తున్నానని ఆయనఅన్నారు.

పార్టీల విధులు

"ఇంగ్లాండులో వున్నవిధంగా పార్టీలు వుండవచ్చు మరోవిధంగాకూడా వుండవచ్చు. అయితే వ్యక్తిగత ద్వేషాలతోను, అధికార వ్యామోహంతోను కూడుకొన్న మురాలు పార్టీలు కాజాలవు పార్టీ అంటే ప్రజాభ్యుదయంకోసం ఒక సుస్పష్టమైన, విశిష్టమైన కార్యవిధానం కలిగినదే పార్టీ' అని ఆయన వక్కాణించాడు

వేరువేరు పార్టీలకు వేరువేరు కార్యక్రమాలు వుంటాయని, అయితే నేడు మనం ప్రత్యక్షంగా చూస్తున్న కక్షలు మురాలుమాత్రం పార్టీలు కావని, అవి అసహ్యకరమైన స్వార్థపరుల గూడుపురాణీలని ఆయన అన్నాడు

"మనదేశంలో నిజమైన ప్రజాపార్టీలు ఎన్ని తలయెత్తినా నాకు అభ్యంతరం లేదు ఎందువల్లనంటే నిజమైన ప్రజాసేవకు డెప్పుడూ దేశశ్రేయస్సుకు వ్యతిరేకంగా వెళ్లడు దేశహితైక దృష్టితో తన అగ్రస్థానాన్ని మరొకరికిచ్చి, తాను ఒక అంత్యస్థానాన్ని స్వీకరించవలసివస్తే నిజమైన ప్రజాసేవకుడు ఏ పార్టీకి చెందినవాడైనా సరే ఆనందంతో అలా చేస్తాడు కాగా ప్రజాస్వామ్యదయమే ఆదర్శంగాగల దేశసేవకులుగల పార్టీలు దేశంలో ఎన్నివున్నా ఫర్వాలేదు' అని ఆయన ఉద్ఘాటించాడు.

'ఒక వాలంటీరు స్థానాన్ని నేను తీసుకుని ఆ వాలంటీరును ఇండియా ప్రెసిడెంటు స్థానంలో ప్రతిష్ఠించడానికి నాకే యభ్యంతరమూలేదు" అని కూడా అన్నాడు.

అవ్యవస్థనుంచి వ్యవస్థ

గాంధీజీని కీర్తిస్తూ, ఆయన ప్రబోధం మనకు యుగయుగాల తరబడిగా మార్గదర్శకం అవుతుందనీ ఈ పవిత్ర దినంనాడు ఆయనను జ్ఞాపకం చేసుకుని, ఆయన సిద్ధాంతాలను మననం చేసుకోగలగడం మన అదృష్టమని ప్రెసిడెంట్ ప్రసాద్ అన్నాడు.

దేశ విభజనతో, పంజాబులో ఏర్పడిన అవ్యవస్థ నుంచి, శాంతిభద్రతలతోకూడిన ఒక వ్యవస్థను రూపొందించినందుకు పంజాబ్ ప్రభుత్వాన్ని ఆయన అభినందించాడు. ఏ రాష్ట్ర ప్రభుత్వానికీ తీసిపోని శక్తిసామర్థ్యాలను పంజాబ్ ప్రభుత్వం ప్రదర్శిస్తున్నదని ప్రశంసించాడు.

పాకిస్థాన్‌లో ఆస్తులు విడిచిపెట్టుకొని వచ్చిన శరణార్థులకు పూర్తిగా నష్టపరిహారం ఇవ్వడం సాధ్యపడదని, అయినా సాధ్యమైనంత ఎక్కువగా తోడ్పడడానికే ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆయన వెల్లడించాడు.

మార్షల్ టిటోపై ఆరోపణల ఖండన

లండన్, అక్టోబర్ 1—

పశ్చిమరాజ్యాల సహాయంతో ఆల్బేనియాపై దండెత్తడానికి మార్షల్ టిటో ప్రయత్నిస్తున్నాడని కోమిన్‌ఫారంచేసిన ఆరోపణలలో నిజంలేదని జాతీయ శాంతిసభ ప్రతినిధివర్గం నేడిక్కడ ప్రకటించారు ఈ మధ్యను వారు మూడువారాలపాటు యుగోస్లావియాలో పర్యటన చేసివచ్చారు "

యుద్ధం ముగిసిన పిదపనా ఆస్ట్రేలియనుల రాక?

సిడ్నీ, సెప్టెంబర్ 30—

కొరియాలో యుద్ధానికి ఆస్ట్రేలియన్ సైన్యాలు అంత ఆలస్యంగా రావలసిన కారణమేమో బహిరంగంగా విచారణ జరిపించవలసినదిగా ఫెడరల్ ప్రభుత్వాన్ని కోరడానికి 2,00,000 మంది మాజీ ఆస్ట్రేలియన్ సైనికుల సంఘం [illegible] నిశ్చయించింది

జపాన్‌లోని [illegible] యుద్ధ సిబ్బంది [illegible] ఆస్ట్రేలియన్ సైనికుల విషయమై [illegible] ఆస్ట్రేలియన్ సైనికులు [illegible] వల్లనే కొరియాలో యుద్ధం పూర్తి అయ్యేవరకు అవి రాలేదని ఈ [illegible] అని. ఈ సందర్భంలో [illegible] బ్రిటిష్ [illegible] సేనల నాయకుడు [illegible] అన్నారు [illegible] తిరిగి పిలిపించవలసి [illegible] అన్నాడు.

ఆసియా పునర్నిర్మాణానికి స్టర్లింగ్ నిల్వల వినియోగం

—బ్రిటిష్ ప్రభుత్వం సమ్మతించవచ్చునట

లండన్, అక్టోబర్ 3—

బ్రిటన్ తనవద్ద నున్న ఆగ్నేయ ఆసియాదేశాల స్టర్లింగ్ నిల్వలనుంచి కామన్‌వెల్తు ఆర్థిక ప్రణాళికకు కావలసిన ఆర్థిక సంపత్తిని చేకూర్చగలదు. ఆస్ట్రేలియా కూడా కొంత సొమ్మును అప్పుగా యివ్వడానికి సమ్మతించింది. అయితే, అమెరికా ఏమేరకు ఆర్థిక సహాయం చేస్తుందనే విషయంమీదనే మిగిలిన సమస్యలన్నీ ఆధారపడివున్నవి.

ఇక్కడ జరుగుతున్న కామన్‌వెల్త్ మంత్రుల సమాలోచనలు పూర్తికానున్న సందర్భంలో గ్లోబ్ విలేకరిపై పై సమాచారాన్ని సేకరించాడు

యూరపుని మార్షల్ ప్రణాళిక ధోరణిలోనే దూరప్రాచ్యానికికూడ ఆర్థిక ప్రణాళికను అమలు జరపడం సందర్భంలో కామన్‌వెల్త్ దేశాలతో సహకరించడానికి మిగిలిన ఆసియా దేశాలన్నింటికీ ఒప్పించడానికి పూర్తికృషి జరిగిందనికూడా ఆ విలేకరికి విశ్వసనీయంగా తెలియవచ్చింది

ఆగ్నేయ ఆసియాకు కామన్‌వెల్తు ఆర్థిక ప్రణాళికలో స్థానం పంచుకొనడానికి కామన్‌వెల్తు మంత్రులు రూపొందించిన ప్రతిపాదనలను బర్మా ఆమోదించడం తథ్యమని విశ్వసించబడుతున్నది

ఈ సందర్భంలోనే నిన్నను జరిగిన సంప్రతింపులలో బర్మా ఇండొనీసియా, సయాం ప్రతినిధులు పాల్గొన్నారు కూడా

ఆసియారాజ్యాలకు ప్రాతినిధ్యం

ఆసియాకు కామన్‌వెల్తు ఆర్థిక ప్రణాళికపై యిక్కడ జరుగుతున్న సమావేశాలలో కామన్‌వెల్తు చెరని ఆరు ఆసియారాజ్యాలు బర్మా, ఇండొనీసియా, సయాం కంబోడియా లావోస్, వియత్నాం నేడు పాల్గొన్నవి

గతవారం సమావేశాలలో వీరు పాల్గొనలేదు. కాని, కామన్‌వెల్తు ప్రతినిధులమాత్రం సంప్రదింపులకు ఆగ్నేయ ఆసియా [illegible] నెలకొల్పడానికి తీర్మానించారు. కామన్‌వెల్తు దేశాల ఆర్థిక ప్రణాళికలపై [illegible] ఆమోదించారు

[illegible] ఈ సంప్రతింపుల [illegible] బ్రిటిష్ ఆర్థిక శాఖామంత్రి [illegible] కామన్‌వెల్తులో చేరని [illegible] ఇంకా ఆ ప్రణాళికలను నిపుణుల కమిటీకి అందజేయనందున. ప్రస్తుతం జరుగుతున్న సంభాషణలు సమాచార సేకరణకు, ఇష్టాగోష్ఠి సంప్రతింపులకు సంబంధించినవిగావుండగలవన్నాడు, కనక ఈ సమావేశంలో పరిమిత సమస్యలపై చర్చలు జరగగల వన్నారు

గత వారంలో కామన్‌వెల్తు మంత్రులు ఆమోదించిన నివేదిక, చేసిన నిర్ణయాల పూర్తివివరాలు ఆసియా దేశాల ప్రతినిధులకు అందజేయడం జరుగుతుందటకూడా.

కామన్‌వెల్తు దేశాల ప్రతినిధుల సమావేశం మంగళవారం నాటికిగాని, బుధవారంగాని సమాప్తం కాగలదు. సమావేశానికి పాకిస్థాన్ ఆర్థిక మంత్రి మిస్టర్ గులాం మహ్మద్, ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మిస్టర్ స్పెండర్ నేటి సమావేశంలో పాల్గొనలేదు

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనడానికి గాను మిస్టర్ స్పెండర్ ఇక్కడనుంచి విమానం మీద బయలుదేరి న్యూయార్కు వెళ్లారు ఆస్ట్రేలియా ఆర్థిక నిపుణులు ఆయన తరపున ఈ సమావేశాలలో పాల్గొంటారు.

మిస్టర్‌గులాం మహ్మద్ అంతర్జాతీయ ఇస్లాం సభ ద్వితీయ సమావేశానికి అధ్యక్షత వహించడానికిగాను శుక్రవారంనాడు టెహరాన్‌కు బయలుదేరి వెళ్లారు బ్రిటన్‌లోని పాకిస్థాన్ రాయబారి మిస్టర్ రహింతుల్లా ఇక కామన్‌వెల్తు నిపుణుల సమావేశంలో పాల్గొంటారు

కామన్‌వెల్తు మంత్రుల సభ సమావేశంపూర్తి కావడంతోనే ఒక అధికార ప్రకటన జరుగుతుంది ఆ తరువాత ఆర్థిక నిపుణుల సంఘ ప్రథమ సమావేశం ఇక్కడనే జరుగగలదని కూడా తెలుస్తున్నది.

సరిక్రొత్త ఎటర్నా చేతి గడియారాలు పురుషులకు ధరించుటకై

9523 8/9' తళతళలాడు పై భాగంతోను స్టీలుకేస్‌కలది .. రూ 213

9052 11½" 40 మైక్రోన్స్ రోల్డుగోల్డుగల పైభాగము వాటర్‌ప్రూఫ్ స్టీలు అడుగుభాగము గలది .. .. రూ 214

9473 7¾—11" బాగుగా పాలిష్‌చేసిన రెక్టాంగులర్ స్టీల్ కేసుగలది రూ. 198

ఇతర మాడల్సుగల క్యాటలాగుకు నేడే వ్రాయుడు.



ETERNA WATCHES

FAVRE-LEUBA

ఫేవర్ ల్యూబా అండ్ కంపెనీ, లిమిటెడ్. బొంబాయి. కలకత్తా.

Stronachs

4 గోల్డన్ బంగారు నగలు రూ. 5-14-0



స్త్రీలు చూచినయెడల సంతోషపడుదురు. క్రొత్త అందమైన రకములు. గోల్డన్ బంగారుతో కట్టబడినది. గ్యారంటీ. ప్రతిదినము ఉపయోగించినను అసలు బంగారు నగలవలె ప్రకాశించును. అన్ని మతముల వారు ఉపయోగించవచ్చును ధనవంతులు చాల ప్రీతిగా ఉపయోగించెదరు. 4 ఆభరణముల వివరము, జత బంగారు డైమన్ గాజులు 1 జత చంద్రరేఖ స్టార్‌లోలకులు. 1 డైమన్ 8 రాళ్ల ఉంగరం 1 నిమిషా జ్యోతి నెక్‌లెస్ చైను, 4 ఆభరణములు పెట్టెతోసహా రు 5-14-0 అన్ని ఆభరణములు, ప్రస్తుత నాగరీక సమసరించియు, రాత్రికాలమందు రవ్వలవలెప్రకాశించును.

సుప్మా అండ్ కంపెనీ

పోస్టు బాక్సు నెం 89, మద్రాసు 1.

సింధియా

మద్రాసు రంగూన్‌లమధ్య రెగ్యులర్ సర్వీస్

S.S. "ENGLESTAN"

పై ప్యాసింజరు స్టీమరు 10-10-1950 ప్రయాణము కానున్నది

మద్రాసునుండి రంగూనుకు ప్రయాణీకులు. సరకులను తీసికొనిపోవును. మొదటి రెండవ తరగతులలోను, డెక్కుమీదను కావలసినంత వసతులు కలవు. ప్యాసుపోర్టు పొంది, ప్రయాణము చేయదలచిన ప్రయాణీకులు టిక్కెంగుకు. ఇతర వివరములకు ఈ క్రిందివారికి వ్రాయగోరడమైనది.

K. P. V. SHAIK MOHAMED ROWTHER & CO.,
41, Linghi Chetty Street,
MADRAS.

తంతి: "జలనాథ్" మద్రాసు. ఫోను నెం. "4972"

డెక్ ప్యాసింజరు బ్రోకర్లు -ఓ యస్. సతాక్ తంబి మారికార్ అండ్ కంపెనీ,

ఫోను 4728 25, ఎఱ్ఱబాలు చెట్టి వీధి. జి టి మద్రాసు.

నా అనుంగు అక్క చెల్లెండ్రకు ఒక్క మాట

మీలాగే నేను ఒక సంసార స్త్రీని డాక్టరుగా గాని, వర్తుగాగాని యెప్పుడు పనిచేయలేదు నాకు పెండ్లి అయిన సుమారు 12 నెలలకు నాకు "ల్యూకోరియా" సంభవించింది. దీనివలన నేను చాలా బాధపడ్డాను సరిగా ఆకలి అయ్యేదిలేదు శ్వేతస్రావం వలన ఒకే బాధ. దినదినమునకు బలహీనంజా నిఅయి పాలిపోయినాను కండ్లలో తేజస్సులేదు. శరీరంలో ఉత్సాహం లేదు. వెన్నుపోటు, తలనొప్పి అమితంగా వుండేది. ఎంత ఖర్చు పెట్టినా నా వ్యాధి కుదురలేదు. యీవిధంగా సుమారు రెండు సంవత్సరాలపైగా బాధపడగా ఒకనాడు ఒక మహాత్ముడువచ్చి "కుమారీ: ఏమిటమ్మా నీవంటిలోజబ్బు!" అని ఆదరంగా అడుగగా విషయమంతా తెలిపినాను. వెంటనే ఆయన ఒక పత్రంలోజాలకు మందు ఇచ్చినాడు. దాంతో నాకు జబ్బుపోయింది. నేను యీ మందును యీజబ్బుతో బాధపడే నా తోటి స్త్రీలకు ఎంతోమందికి వాడినాను. వారంతా ఇప్పుడు ఆరోగ్యంగా వున్నారు కావాలంటే మీకుకూడా పంపుతాను నాకు లాభమువద్దు అసలు క్రయానికే పంపుతాను పోస్టేజికాక యీ మందు క్రయం 2-14-0 అగును ఇకె జబ్బుల విషయము వాకువ్రాయవద్దు.

BIBI SANTOSH KUMARI

C/o STANDARD CO. (A.B.M) JULLUNDUR CITY. Pb.

1950-51 జరుగబోవు విషయములు





ఊరక ఒక పోస్టుకార్డుపై ఒక పుష్పం పేరు, పూర్తివిలాసమును వ్రాశిపంపుడు. మేము రు 1-4-0 లకు (పోస్టేజీసహా) మీకు 12 నెలలలో జరుగబోవు వ్యాపారములలో లాభనష్టములు. మార్పులు. ప్రమోషనులు, పుట్టుకలు. పెండ్లిళ్ళు, సౌఖ్యములు తదితర విషయములు. వాని ఎదుర్కొనుటకు పూర్వములు పోస్టుద్వారా పంపెదము

పండిత దేవదత్‌శాస్త్రి, రాజ్‌జ్యోతిష (ఏ పి యం) కర్తాపూర్ (ఇ పి)

Pt. Dev Dutta Shastri Raj-Jyotishi (A.P.M.), Kartarpur (E.P.)

బార్బరు బ్రిడ్జి రోడ్డు ఏరియా ఇంప్రూవ్‌మెంట్ స్కీము

1945 సం॥ మదరాసుసిటీ. ఇంప్రూవ్‌మెంటు ట్రస్టుఆక్టు 45 సెక్షన్ మేరకు

నోటీసు

మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టువారు పై సెక్షను క్రింద సమూదు ఏరదియుండు షెడ్యూలు దాఖలా డివిజన్‌లో కొంతభాగం అభివృద్ధి చేయుటకు ఒక స్కీము తయారుచేసి యిందుమూలముగా ప్రకటించబడినది.

ఇందులకు సంబంధించిన యావత్తు వివరములు ఏయొక్క రుసుములేక, పనివేళలో తప్ప, ఆఫీసు 60, గోవతి నారాయణసామి రోడ్డు, త్యాగరాయనగరం, మద్రాసు-17 లో 11 గం॥ మొదలు 5 గం॥ల వరకు చూచుకొన వచ్చును

(ఎ) స్కీముకు సంబంధించిన చిత్తుప్లానులు
(బి) స్కీముకు సంబంధించిన మాప్ (ప్లాన్ నెం 1.)
(సి) కొనుటకు నిర్ణయించబడ్డ భూమి వివరం.
(డి) అధనపు పన్ను విధించ దగియుండు భూముల స్టేటుమెంటు వివరములు.
(3) పై నాలుగింటి ఏ. మొదలు డి వరకుగల దస్తావేజుల నకళ్లు కోరువారు రు. 4-8-0 బోర్డు చేర్మన్‌వారికి చెల్లించి పొందవచ్చును స్కీముకు సంబంధమైన 2. ప్లాను కోరువారు ప్లాను ఒకటికి రు 0/8/0 చెల్లించవలెను.

షెడ్యూలు

ఉత్తరమున పీటర్సురోడ్డు. తూర్పున బార్బరు బ్రిడ్జిరోడ్డు. దక్షిణమున లాయడ్సురోడ్డు, పడమట వెంకటాచలమొదలివీధి ఈ మధ్యగల భూములు తే 21 సెప్టెంబరు 1950 వ మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు తాలూకు ట్రస్టీల బోర్డు తీరపున యీ ప్రకటన జారీచేయబడినది.

ఎ రాఘవరెడ్డి.
చేర్మన్.
తే 21-9-50 సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు.

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహవ్యాధులకు, పెద, వడాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం ఎ.వి. రెడ్డి అండ్ కో.. "జాన్సన్కారాశ్రమము" గోపాలపురం. తూర్పు గోదావరి జిల్లా.

కుట్టుపని స్వబోధిని (తెలుగు)
"Self Tailoring and Cutting Teacher"
క్రొత్త పద్ధతిలో కత్తరించి కుట్టు పాఠములు గలది ప్రతి దర్జీవారికి, స్త్రీలకు ముఖ్యము 92 పేజీలు 88 పటములుగల పుస్తకము అణా 12 కొనుక్కురండి ఆజీ 5 — మహరాజ పుస్తకశాల బజారు మొదలి వీధి. 26 బీటు. మదరాసు.

ఉచితము



మా కొంపెన్ కలాదు, స్విస్ తయారు 1950మాడలు గడియారాలు ప్రచారంలోకి తెచ్చేదానికి మేము పది వేల డైరీ క్యాలెండరులు ఉచితముగా ఇవ్వదలచినాము. వెంటనే మాకు వ్రాసి డైరీని పొందండి.
SWISS WATCH SUPPLIERS (A P.M.)
Putlighar, Amritsar

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది యేమనగా: —

1-10-50. నుండి ఇండియా ఏజెన్సీస్, ప్రొప్రయిటర్లు తొండెపు చిన్నరామయ్య అండ్ మాజేటి వరదయ్య అను పేరుతో 12/34 కాన్వెన్ట్ స్ట్రీటులో విజయవాడలో జరుపుచున్న మిషనరీ, ఏక్స్‌పెల్లర్ స్పేర్‌పార్ట్సు వగైరా వ్యాపారం విరమించెయడమైనది బాకీదారులందరు తమ బాకీలు వెంటనే చెల్లించవలయునని కోరుచున్నాము పై పేరుతో యితరు లెవరైనను వ్యాపారం ఆదేచోట ప్రారంభించిన యెడల. అందువల్ల రాబడే చిక్కులకుగాని, లావాదేవీలకుగాని మేము బాధ్యులముకామని, కూడా తెలియజేయుచున్నాము

పార్టనర్లు
విజయవాడ -10-50
తొండెపు చినరామయ్య
మాజేటి వరదయ్య
కోట కృష్ణమూర్తి

ఆత్మపరిశోధనకు ఆవశ్యకత

ఆచార్య రంగా ఉద్బోధ

బొంబాయి అక్టోబర్ 2 —

ఈసంవత్సరం జాతీయ వారోత్సవాన్ని కాంగ్రెసు నైతిక పునరుజ్జీవన ప్రచార వారోత్సవంగా పరిగణించాలని బాపూ బ్రతికివుండగా ప్రకాశించిన ఉత్కృష్ట లక్ష్యాలను, ఉత్సాహాన్ని తిరిగి సమకూర్చుకొనేందుకై మనం శక్తికొలదీ కృషిచేయాలని ఉద్బోధిస్తూ ఆచార్య యన్ జి రంగాగారు ఒక సందేశమిచ్చారు

ఈ సందేశంలోనే ఆయన ఇంకా కిందివిధంగా పేర్కొన్నారు -

"స్వాతంత్ర్యం సిద్ధించిన పిమ్మట ఈ మూడు సంవత్సరాలలోను తెలిసివుండిగాని. లేదా తెలియకుండాగాని ప్రజాసేవకై గాంధీజీ చూపిన పవిత్ర మార్గాన్ని మనం విడవటాము ఎటూకోచని క్లిష్ట పరిస్థితులు అనేకసార్లు సంభవించినమాట వాస్తవమే.

"కాని. వెనుతిరిగి వాస్తవికస్థితి ఏమిటో సమీక్ష చేసుకోవలసిన సమయం ఆసన్నమైంది. చిరకాలంనుంచి అమిత బాధలను ఓర్చుకుంటూ జీవిస్తున్న సామాన్యప్రజలకు సేవ చేయడానికి అనువైన నూతన మార్గాలను అన్వేషించ వలసిన తరుణం కూడా ఆసన్నమైన మాట వాస్తవం.

మన సంఘాన్ని క్రమబద్ధంగా పురోగమింపచేసి, అభ్యుదయకరమైన సాంఘిక వ్యవస్థను నిర్మించుకొనవలెనంటే. ప్రజా సమూహమే రాజకీయాధికారాన్ని గైకొనడం అత్యవసరం. అటి రాజకీయాధికారంలో తమకు రావలసిన పాలు వచ్చేది. కాంగ్రెసు ద్వారా మాత్రమే గాబట్టి ప్రజా సమూహం ఒక్కుమ్మడిగా కాంగ్రెసులో చేరడానికి ఎదురుచెప్తుతున్నదంటే విమర్శించేవారిని కాను ప్రజలకే పరిపాలనాధికారం సంక్రమించాలంటే యింతకు మించి మరొక మార్గం లేనేలేదు

అయితే, మనలో ప్రతి ఒక్కరం వ్యక్తిగత లాభార్జనాసక్తిని వదిలిపెట్టి దేశశ్రేయస్సునే ప్రధానంగా భావించి కృషి చేయడం అత్యవసరం.

అందుచేత, హరిజనులకు వాస్తవంగా కాంగ్రెసు వాదులచేత సేవ చేయించి, సంఘంవారికి సముచితస్థాన మిప్పించడానికై చిరస్మరణీయమైన ఆ రోజులలో, అనగా 1933 సంవత్సరంలో బాపు ఏ విధంగా ఆయితే ఆత్మ పరిశోధనకు గడంగి. సత్యమార్గాన్ని తెలుసుకోగలిగాడో, అదే విధంగా ఇప్పుడు మనంకూడా ఆత్మ పరీక్షకుపక్రమించి. సముచిత మార్గాన్ని తెలుసుకోవడం అత్యవసరం "

అసఫాలీ ఉద్బోధ

ఒరిస్సా గవర్నర్ మిస్టర్ అసఫాలీ గత శనివారంనాడు ఢిల్లీ మునిసిపల్ కమిటీ ఏర్పాటు చేసిన గాంధి జయంత్యుత్సవ సభలో ఉపన్యసిస్తూ గాంధి మహాత్ముని బోధనలను మనసారా అనుసరించడం అత్యవసరమని ఢిల్లీ ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు.

అబ్దుల్లా సందేశం

గాంధి జయంతి సందర్భంగా సోమవారంనాడు కాశ్మీర్ రేడియోనుంచి బ్రాడ్‌కాస్ట్ చేస్తూ, సామాన్య ప్రజలందరికి సమమే అయిన ప్రమాదాలను, కష్టాలను ఎదుర్కొడానికి ప్రజలందరు సమైక్యంగా నిలచి, పండిట్ నెహ్రూకు పూర్తిగా అండనివ్వాలని కాశ్మీర్ ప్రధాని షేక్ అబ్దుల్లా ఉద్బోధించాడు.

ఈ సందర్భంలోనే జనాబ్ అబ్దుల్లా ఈ కింది విధంగా అన్నాడు :—

"ఇక బాపూజీ లేడు కనుక ఆయన లక్ష్యాలను ఆయన విధానాలను ప్రచారంచేసే బాధ్యత, వాటిని సాధించే బాధ్యత పండిట్ నెహ్రూపై పడినవి మనందరికి సమంగా ప్రమాదకరం కాగలవాటిని మనమందరం సమైక్యంగా ఎదుర్కొన్నడంవల్లనే పండిట్ నెహ్రూకు తగు అండదండలను చేకూర్చగలం. భారతీయులు స్వతంత్రంగా జీవించాలని భావిస్తే ప్రస్తుతం ఇండియాను ఎదుర్కొన్న కష్టాంనుంచి దానిని తప్పించడం అవసరం. అందుకు సమర్థుడు పండిట్ నెహ్రూ ఒక్కడే ఆయనకు అండగా మనం వ్యవహరించడం మానవజాతి సముద్ధరణకై కృషిచేసి. ఆ కృషిలోనే మరణించినగాంధీజీ స్మృతికి ఇదిఒక్కటే తగిన చిహ్నం."

పాకిస్తాన్‌కు తొలి జనపనార మిల్లు

కరాచీ, అక్టోబర్ 1—

పాకిస్తాన్‌లో ఓంప్రథమంగా మొదటి జనపనార మిలు వచ్చే ఏప్రిల్‌నుంచి పని ప్రారంభించగలదని తెలుస్తున్నది

వచ్చే మూడు సంవత్సరాలలో పాకిస్తాన్ ప్రభుత్వం నిర్మించదలచిన పది మిల్లులలోను ఇది మొదటిది

ఆంధ్ర పాఠక లోకానికి శుభవార్త
తెలుగులో కార్టూన్ మాస పత్రిక వస్తూంది
సంతోషి
వ్యంగ్య చిత్ర పత్రిక
విడి కాపీ 0-8-0 ★ సంవత్సర చందా రు 6-0-0
దేశంలోని అన్ని రంగాలను, అన్ని కళలను వ్యంగ్యంగా సమీక్షించే చిత్రాలతో,
కవ్వించి నవ్వించే రాజా రచనలతో కళకళ లాడే త్రివర్ణ (ఆర్టుపేపర్) ముఖచిత్రంతో
1950 సం॥ నవంబరు 1-వ తేదీన వెలువడ్తుంది
సినిమా కార్టూన్‌లు ఒక ప్రత్యేకత !
అన్నిచోట్లా ఏజంట్లు కావాలి.
ఏజెన్సీలకు, యితర వివరాలకు
మేనేజరు: సంతోషి
28 గోవిందప్ప నాయక్ స్ట్రీట్, మద్రాసు—1.

బాపూజీకి భక్త్యంజలి

దేశ విదేశాలలో గాంధీ జయంతి

రాజకోట్, అక్టోబర్ 2—

గాంధిజీ జన్మస్థలమైన రాజకోట్‌లో నేడు ఆబాలగోపాలమూ అత్యంత భక్తిశ్రద్ధా సమలతో మహాత్ముని జన్మదినోత్సవం జరిపారు. 1939 లో "భారతజాతి పిత" నిరాహారదీక్ష సాగించిన రాష్ట్రీయశాలలో సూత్రయజ్ఞం ప్రార్థనలు జరుపబడినవి. సాయంకాలం జరిగిన ప్రత్యేకసమావేశంలో సౌరాష్ట్ర లెజిస్లేటివ్ అసెంబ్లీ స్పీకర్ శ్రీజాదవ్‌జీమోడి ఉపన్యసిస్తూ, భారతీయులు ఖాదీ ప్రాముఖ్యాన్ని గుర్తించి గాంధీజీ ఆశించిన సర్వోదయసమాజ నిర్మాణానికి అహరహం కృషి సాగించాలని ఉద్బోధించారు.

హైదరాబాద్‌లో

హైదరాబాద్. అక్టోబర్ 2—

గాంధీజయంతి సందర్భంగా నేటి ఉదయం హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ కార్యాలయంలో పతాక ప్రతిష్ఠాపనోత్సవం జరుపబడింది స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దిగంబరరావు బిందూ త్రివర్ణపతాకను ప్రతిష్ఠించారు

సికిందరాబాద్‌లోని లాల్‌గూడాలో రైల్వే కార్మికసంఘం ఆధ్వర్యాన మహాత్ముని జన్మదినోత్సవం జరుపబడింది. మంత్రులు శ్రీ వినాయకరావు విద్యాలంకార్, శ్రీ పూల్‌చంద్ గాంధీ శ్రీ వల్లూరి బసవరాజుగారలు హాజరైనారు

ఇక్కడకు 0 మైళ్ళ దూరంలోవున్న హైదర్‌షా కోటలోని కస్తూరిబా గ్రామసేవాదళంలో 12 గంటలసేపు పెక్కుమంది సూత్రయజ్ఞం చేశారు తెలవారు జామున ప్రభాత ఫేరీలు, ఉదయం ఊరేగింపులు జరుపబడినవి సాయంకాలం గాంధీజీ జీవితచరిత్రను నాటకంగా ప్రదర్శించారు

అహమ్మదాబాద్‌లో

అహమ్మదాబాద్, అక్టోబర్ 2—

నేటి ఉదయం యిక్కడ కాంగ్రెస్ కార్యాలయం ఆవరణలో నగరకాంగ్రెస్ సంఘాధ్యక్షుడు మిస్టర్ గులాం రసూల్ ఖురేషీ జాతీయపతాకను ప్రతిష్ఠించారు. గాంధీజీ బోధనలను తు. చ తప్పకుండా అనుసరించ వలసిందని, సమస్త ప్రపంచానికి మార్గదర్శకమయ్యేటట్లు చూడవలసిందని ఆయన ఆ సందర్భంలో వక్కాణించారు.

అలహాబాద్‌లో

గాంధిమహాత్ముని 82 వ జన్మదినోత్సవ సందర్భంగా నేడు అలహాబాద్ నగర కాంగ్రెస్ సంఘంవారు 82 నిమిషాలసేపు సూత్రయజ్ఞం జరిపించారు నగరంలో జరిగిన పెక్కు జయంత్యుత్సవాలలో ఇండియా ఆరోగ్యశాఖ మంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ ఉపన్యసించింది.

అంబాలాలో

మాలపల్లెలు ఉత్సవంతో యిక్కడ గాంధీ జయంత్యుత్సవాలు ప్రారంభమైనవి. భరత్ సంఘంవారు జయంతి సందర్భంగా ఒక ఎగ్జిబిషన్ ఏర్పాటుచేశారు, స్థానిక సోషలిస్టు పార్టీవారు విడిగా బహిరంగసభలు జరిపారు

కాశిలో

నిర్విరామంగా సూత్రయజ్ఞం జరపడం, పతాకోత్సవాలు. ఖాదీ అమ్మకం కాశిలో నేడు జరిగిన గాంధీ జయంతిలో విశేషాలు. 110 మంది కాంగ్రెసు ప్రచారకులు కాలి నడకపై పెక్కుగ్రామాలకుపోయి గాంధీజీ సిద్ధాంతాలను సామరులకు బోధించారు.

బరోడాలో

బరోడా పట్టణ కాంగ్రెస్ వారు నేటి మధ్యాహ్నం ఏర్పాటు చేసిన సూత్రయజ్ఞంలో అనేక వందల మంది పాల్గొన్నారు. సాయంకాలం జరిగిన బహిరంగ సభలో శ్రీ బాపీలాల్ బిషి, శ్రీ గి జె సుతరియ మున్నగు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు ఉపన్యసించారు.

కటక్‌లో

నేటి ఉదయం స్వరాజ్యాశ్రమంలో (కటక్) ఉత్కళరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ విశ్వనాథ దాసుగారు జాతీయ పతాకను ప్రతిష్ఠించారు గాంధీజీ ప్రబోధించిన జీవితమార్గాన్ని అనుసరించవలసిన ఆవశ్యకత మున్నెన్నటికన్నా యిప్పుడే అధికంగా వున్నదని ఆయన ఆ సందర్భంలో వక్కాణించారు.

గౌహతిలో

గౌహతి కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీజీ సంస్మరణార్థం నేటి ఉదయం జరిగిన ప్రార్థనలోను, సూత్రయజ్ఞంలోను అనేక వందల మంది పాల్గొన్నారు చాలా మంది ఒకపూట ఉపవాసం చేసి అందువల్ల మిగిలిన ఆహారధాన్యాలను వరద భూకంప బాధితులకు సమర్పించారు

నాగపూర్‌లో

నాగపూర్‌లో 200 మంది ప్రభుత్వోద్యోగుల వినియోగార్థమై నిర్మించబడిన వసతిగృహాలకు, మేయో హాస్పెటల్‌లోని క్రొత్త బ్లాకులకు ముఖ్యమంత్రి పండిట్ రవిశంకరశుక్లా నేటి ఉదయం ప్రారంభోత్సవం జరపడంతో గాంధీజయంత్యుత్సవం ప్రారంభించబడింది

చెన్నపురిలో

గాంధీజయంతిసందర్భంగా నేటి సాయంకాలం రాజాజీహాలులో (చెన్నపురి) మద్రాసు జిల్లా కాంగ్రెసు, మద్రాసుమహాజనసభ సమిష్టి ఆధ్వర్యాన బహిరంగసభ జరుపబడింది. న్యాయశాఖ మంత్రి శ్రీ కె మాధవమీనన్ ఉపన్యసిస్తూ శుపవహించడంలో గాంధీజీ చూపిన అభ్యుదయ మార్గాన్ని అనుసరించవలసిందిగా ప్రజానీకానికి ఉద్బోధించారు

అటుపిమ్మట మద్రాసు లెజిసేటివ్ అసెంబ్లీ సభ్యురాలు బేగం సుల్తాన్ మీర్ అమీరుద్దీన్ కస్తూరిబా గాంధి చిత్రపటాన్ని ఆవిష్కరించింది

సభలో అల్లరి

శ్రీ ఎస్. అన్నామలైపిళ్లె శ్రీ టి. చెంగల్వరాయన్, డాక్టర్ పి వి చెరియన్ శ్రీమతి రాజంభారతి ఉపన్యసించినపిమ్మట శ్రీ కె శరగోపన్ మాట్లాడుతూ గాంధీజీ జీవిత విశేషాలు గురించి, ఆశయ ఆదర్శాలుగురించి యిప్పుడు లెక్చర్లుదంచవలసినపని లేదని గాంధీజయంతి జరిపేటప్పుడు మౌనముద్రలో నిమగ్నులై తదేకదీక్షతో ఆయన కొంతతడవు ధ్యానిస్తే బాగుంటుందని చెప్పారు

అంతట సభికుల కొందరిని మిశాలసేపు హాలంతా మారుమోగేటట్టుగా కరతాళ ధ్వనులు చేశారు

చప్పట్లతరువాత చల్లారినపిమ్మట శ్రీ కె కోయిలూర్ రాజగోపాలన్ ఉపన్యసిస్తూ బాపూజీకి శ్రద్ధాంజలి సమర్పించడంనిమిత్తం సమావేశమైన ఈ సమయంలో ఇట్టి అల్లరి దుస్సహమని నొక్కిచెప్పగానే తిరిగి కొద్దిగా అల్లరి ఆరంభమైంది. అంతట పోలీసులువచ్చి ఇద్దరిని హాలునుంచి బైటకు గెంటివేశారు అటుపిమ్మట సభ శాంతంగా జరిగింది.

గోఖలే హాలులో

నేటి సాయంకాలం గోఖలేహాలులో భారత యువజన సంఘంవారు గాంధీ జయంతి జరిపారు భారతదేశం మహర్షులకు పుట్టినిల్లనీ, మున్ముందు కూడా ఎందరో మహాపురుషులు వెలయాలని తాను కాంక్షిస్తున్నానని అధ్యక్షులు మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి సత్యనారాయణరావుగారు వక్కాణించారు.

ఆంధ్రమహిళా సభలో

నేటి సాయంకాలం మైలాపూర్‌లోని ఆంధ్ర మహిళాసభలో శ్రీ బులుసు సాంబమూర్తిగారి అధ్యక్షతను గాంధీజయంత్యుత్సవం జరుపబడింది

శ్రీ వసంతరావు వెంకటరావుగారు ఉపన్యసిస్తూ గాంధిమహాత్ముడు కర్మయోగి అని కేవలం ఉద్బోధలు చేయడమేకాక వాటిని ఆచరించి చూపేవాడని పేర్కొన్నారు మట్టిముద్దలనుంచి మహపీయులను సృష్టించిన మహాపురుషుడు గాంధీజీయని శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రిగారు జోహార్లు అర్పించారు

బాపూజీ అవతార పురుషుడని. నవభారత నిర్మాతయని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు వక్కాణించారు.

అణుశక్తి యుగంలో అహింసామూర్తి గాంధీజీయని శ్రీ డి వి. రామస్వామిగారు (ఎమ్ ఎల్ ఏ) జోహార్లు అర్పించారు

మహిళాసభ కార్యదర్శిని శ్రీమతి జమునాబాయ్ వందనసమర్పణతో సభ సమాప్తమైనది.

మహిళాసభకు చెందిన విద్యార్థినులు, శిక్షకులు ఉపాధ్యాయినులు నేడు 24 గంటలసేపు జరిగిన సూత్రయజ్ఞంలో అత్యంత శ్రద్ధాసక్తులతో పాల్గొన్నారు.

గాంధీనగర్ మహిళాసభలో

గాంధీనగర్ (అడయార్) లేడీస్ క్లబ్బువారు, గాంధీనగర్ విద్యాలయంవారు సమష్టిగా గాంధీ జయంతి జరిపారు మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, శ్రీ పి వి రాజమన్నార్ అధ్యక్షత వహించారు. లేడీస్ క్లబ్బువారు ఈ సందర్భంగా తెలుగు నాటక మొకటి ప్రదర్శించారు శ్రీమతి టంగుటూరి సూర్యకుమారి ఈ నాటకానికి దర్శకత్వం వహించింది.

విదేశాలలో గాంధి జయంతి

పారిస్‌లో

పారిస్. అక్టోబర్ 2—

నేడు పారిస్‌లో భారత రాయబారి కార్యాలయంలో గాంధీజయంతి జరుపబడింది. నగరంలోని భారతీయులు, సర్దార్ మాలిక్ (పారిస్‌లో ఇండియారాయబారి), రాయబార కార్యాలయోద్యోగులే కాక ప్రెంచి. బ్రిటిష్ ప్రముఖులు దాదాపు 500 మంది ఉత్సవానికి హాజరైనారు. పీడిత ప్రజాకోటి అభ్యున్నతికి గాంధి మహాత్ముడు సాధించిన అపారకృషిని వివరించి, ఆయన చూపిన మార్గాన్నే పండిట్ నెహ్రూ తు చ తప్పకుండా అనుసరిస్తున్నాడని సర్దార్ మాలిక్ తన ఉపన్యాసక్రమంలో పేర్కొన్నాడు.

ఆ సున ప్రసంగానంతరం రాయబార కార్యాలయంలోని భారతమహిళామణులు గాంధీజీకిప్రియతమమైన గీతాలను శ్రవణ మధురంగా పాడారు

ఆ తర్వాత గాంధీజీ జీవిత విశేషాలను చిత్రించిన రెండు చలనచిత్రాలు ప్రదర్శించ బడినవి

కరాచీలో

కరాచీ. అక్టోబర్ 2—

గాంధీజయంతి సందర్భంగా నేటిసాయంకాలం కరాచీలోబహిరంగసభజరుపబడింది పాకిస్తాన్‌లో ఇండియా హైకమిషనర్ డాక్టర్ సీతారామ్ అధ్యక్షత వహించారు.

పాకిస్తాన్ పత్రికా సంపాదకుల మహాసభ అధ్యక్షుడు మిస్టర్ రషీద్, కరాచీలోని పార్సీమత గురువు డాక్టర్ దస్తూర్ ధల్ ప్రభృతులు బాపూజీకి జోహార్లుఅర్పిస్తూ ఉపన్యసించారు.

ఢాకాలో

ఢాకా. అక్టోబరు 2—

ఢాకాలోని ఇండియా డిప్యూటీ హైకమీషనర్ కార్యాలయంలో నేడు గాంధిమహాత్ముని జన్మదినోత్సవంజరుపబడింది ఉదయం రామధున్ చేయబడింది సాయంకాలం జరిగిన ప్రత్యేక సమావేశంలో గాంధీజీ జీవిత విశేషాలను వివరిస్తూ శ్రీ బదియనాథ్ ముఖర్జీ (ఢాకాలో ఇండియా డిప్యూటీ హైకమీషనర్) ప్రభృతులు ఉపన్యసించారు.

వినయాశ్రమంలో గాంధి జయంతి

గుంటూరు అక్టోబర్ 2—

వినయాశ్రమం కార్యదర్శి శ్రీ ఎస్ వి చలపతిరావుగారు క్రింది విధంగా ప్రకటిస్తున్నారు

గాంధీ మహాత్ముని 82 వ జన్మ దినోత్సవం సందర్భంగా జూలై 19 వ తేదీని వినయాశ్రమంలో ప్రారంభించబడిన సూత్రయజ్ఞం నేటితో సమాప్తమైనది వచ్చే శని, ఆది రెండు వారాలలో జరుగనున్న జయంత్యుత్సవాలలో శ్రీ కె సి కుమరప్ప శ్రీ చింతగుంట రాఘవరావు. శ్రీ దామోదర మోదిగారలు పాల్గొంటారు.

చెన్నరాష్ట్రంలోని నియోజకవర్గాలు

సలహాసంఘ సమావేశం

మద్రాసు అక్టోబర్ 3—

చెన్నరాష్ట్రం నియోజకవర్గాల విభజనసమన్వయ శీలక సంఘం నేటినుంచి చెన్నపురిలో సమావేశాలను ప్రారంభించనున్నది

చెన్నరాష్ట్రం సలహాసంఘం కన్వీనర్ అయిన శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ ఈ సమావేశాలకు అధ్యక్షతవహిస్తారు రాష్ట్రఅసెంబ్లీ కౌన్సిల్ నియోజకవర్గాల విభజన గురించి, చెన్నరాష్ట్రంలో పార్లమెంట్ నియోజకవర్గాల విభజన గురించి ఈ సంఘం చర్చించి సలహా నిస్తుంది

అక్టోబర్ 5 వ తేదీన ఇండియా ప్రభుత్వం చీఫ్ ఎలెక్షన్ కమీషనర్ శ్రీ సుకుమారసేన్ ఈ సంఘ సమావేశానికి హాజరవుతారు.

షెడ్యూల్డు తరగతుల అభ్యర్థన

పూనా, అక్టోబర్ 2—

1951 సంవత్సరంలో ఎన్నికలు జరిగిన తరువాత, ఆ ఫలితాలనుబట్టి షెడ్యూల్డు తరగతులకు స్థానాలను కేటాయించవలసి వుంటుందని కోరుతూ అఖిల భారత షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ పి యన్. రాజభోజ్ నేడు శ్రీ సుకుమార్‌సేన్‌కు ఒక లేఖ వ్రాశారు.

ఒక్కొక్క సభ్యుని మాత్రమే ఎన్నుకొనే ఒట్టుగా ఏకసభ్యనియోజకవర్గాలను నిర్ణయించడం మంచిదికాదని వివరిస్తూ శిలువ్యస్థానాలు కొన్ని కేటాయించబడినప్పటికి, షెడ్యూల్డు తరగతులు, వెనుకబడినజాతులవంటి మైనారిటీలకు ఇది అన్యాయమే కాగలదని కూడా ఈ లేఖలో ఆయన పేర్కొన్నాడు

నియోజకవర్గాల విభజనగురించి వివిధపార్టీల వ్యక్తుల అభిప్రాయాలను తెలుసుకొనే నిమిత్తమై ఆ గడువును అక్టోబర్ మాసాంతంవరకు పెంచవలసిందని కూడా కోరాడు.

నిజాం సోషలిస్టు గృహంలో పెక్కు ఆయుధాలు

ఒక దోపిడీ కేసు దర్యాప్తులో బయట పడినవట

సికిందరాబాద్. అక్టోబర్ 2—

ఇటీవల జరిగిన ఒక దోపిడీకేసు సందర్భంగా పోలీసులు దర్యాప్తు చేస్తుండగా నరసక్కపల్లిలో శ్రీ నరసింహారెడ్డి అనే సోషలిస్టు ఇంటిలో చాలా ఆయుధాలు, మందుగుండు సామగ్రి, చట్ట విరుద్ధమైన ఇతర ఆయుధాలు దొరికాయని ఇక్కడికి వార్త వచ్చింది.

లాయిక్ అలీ మంత్రివర్గం కేసు వాయిదా

లాయిక్ అలీ మంత్రివర్గం కేసు విచారణను హైకోర్టు ఈ నెల 9 వ తేదీకి వాయిదా వేసింది.

అస్సాం బాధితులకు విరాళం

భారత సంఘసేవక మహాసభ బీదర్ శాఖవారు అస్సాం భూకంప బాధితుల నిధికి 1,000 రూపాయలు విరాళమిచ్చారు.

నిజాం మంత్రుల ఔరంగాబాద్ ప్రయాణం

సర్దార్ పటేల్‌కు స్వాగతం చెప్పడం నిమిత్తం

సికిందరాబాద్, అక్టోబర్ 2—

ఇండియా డిప్యూటీ ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఔరంగాబాద్ సందర్శించనున్న సందర్భంలో పర్యవసన్నాహాలు చేయడం నిమిత్తం హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ ఎమ్ కె వెల్లోడీ, రెవిన్యూమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు. స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దిగంబరరావు బిందూ నేటి మధ్యాహ్నం ప్రత్యేక విమానంలో యిక్కడనుంచి ఔరంగబాద్‌కు బయలుదేరి వెళ్లారు

సర్దార్ పటేల్ ఎల్లోరా అజంతా కళాక్షేత్రాలను సందర్శించి. అక్టోబర్ ఐదవ తేదీని సికిందరాబాద్‌కు బయలుదేరి వెళతాడు అక్కడ రెండు రోజులువుండి ఏడిమిదవతేది పుదయం బొంబాయికి పయనమౌతాడు.

ఔరంగాబాద్‌కు సర్దార్ పటేల్ ప్రయాణం

ఇండోర్, అక్టోబరు 3—

సర్దార్ వల్లభాయిపటేల్ నేడు పుదయం ఇక్కడనుంచి విమానంలో ఔరంగాబాద్‌బయలుదేరాడు అక్కడ ఆయన రెండు రోజులపాటు వుంటాడు

మధ్యభారత రాజప్రముఖ్ ముఖ్యమంత్రి, ఇతర మంత్రులు స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నందలాల్ జోషి, ఇతర నాయకులు విమానాశ్రయంలో ఆయనకు వీడ్కోలు ఇచ్చారు మధ్యభారత్ ప్రభుత్వం ఉన్నతాధికారులు కూడా విమానాశ్రయానికి వచ్చారు

ఇండో - పాక్ వాణిజ్యం పునరుద్ధరణ

ఉభయ ప్రభుత్వాలమధ్య తిరిగి ఉత్తర ప్రత్యుత్తరాలు

కరాచి అక్టోబర్ 2—

ఇండో - పాక్ వాణిజ్యం పునరుద్ధరణ సమస్య గురించి రెండు రోజులుగా ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు నడుస్తున్నవని తెలుస్తున్నది

ఏప్రిల్ 21 వ తేదీన జరిగిన ఇండో - పాక్ వాణిజ్య ఒడంబడిక గడువు సెప్టెంబరు 30 వ తేదీతో పూర్తిఅయిందన్న సంగతి పాఠకులకు విదితమే

రేడియో

(గురువారం, అక్టోబర్ 5)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 అరియకుడి టి రామానుజయ్యంగార్ (రికార్డులు); 7-30 మాచికొండ కమలాదేవి (గాత్రపాట) 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా)

మధ్యాహ్నం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం, 1-0 చిత్రవాణి (రికార్డులు, 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు. 2 0 వయొలిన్ (విలయ విద్వాంసుడు); 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

సాయంత్రం 5-30 మాచికొండ కమలాదేవి గాత్రపాట); 6-0 ఆంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు. 6.20 గీతమంజరి (రికార్డులు), 6.30 "గ్రామస్థుల కార్యక్రమం" విమల భారత—జాతీయ గేయం, వ్యవసాయ గోష్ఠి విశేషాలేమిటి? ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామస్థుల కార్యక్రమం" గీతావళి; 7.30 వాద్యసంగీతం (రికార్డులు); 7.45 మనవారి పెద్దలు: జాతకాలపెర్రి—ప్రసంగము, 8-0 అంతా వేదాంతం—స్కెచ్; 8-15 మద్రాసు నుండి, 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 గీతమంజరి (రికార్డులు). 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211 3. 31 28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం, 7-30 ముడికొండాన్ ఎల్. కృష్ణమూర్తి (గాత్రపాట), 8-0 ఆంగ్లమున వార్తలు.

211 3. 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.0 మహిళామండలి కార్యక్రమం; 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 "ఫిలిం సంగీతం" (రికార్డులు): 2-10 మద్రాసు "బి" వలె.

211 3. 41 32 మీటర్లలో 4.30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు):

211 3. 49.30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు 270 3 మీటర్లలో 5-30 కె ఎల్. కామకోటి పిళ్లె (నాదస్వరం), 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆంగ్లమున); 6-20 కోయంబత్తూర్ శకుంతల 7-0 క్లారినెట్ (విలయ విద్వాంసుడు), 7-45 గీతమంజరి (రికార్డులు); 8-0 మద్రాసు "బి" వలె; 8-15 రాగం, తానం, పల్లవి, కారైకుడి సాంబశివయ్యర్ (వీణ), కారైకుడి ముత్తు అయ్యర్ (మృదంగం); 9-0 ఆంగ్లమున వార్తలు; 9-30 మద్రాసు "బి" వలె, 10.0 పాశ్చాత్య సంగీతం (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి

(బి)

270 3. 31 28 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 శ్యామల (రికార్డులు); 7-30 మద్రాసు "ఎ" వలె.

270.3, 41 32 మీటర్లలో మధ్యాహ్నం 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1.0 సినిమా పాటలు (రికార్డులు); 1-30 మద్రాసు "ఎ" వలె, 1.40 "ఫిలిం సంగీతం" (రికార్డులు) 1.50 తెలుగున వార్తలు; 2-0 ద్విధాయి: (విలయ విద్వాంసుడు) 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

270, 3, 31 28 మీటర్లలో 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-30 మద్రాసు "ఎ" వలె.

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు 60.98 మీటర్లలో 5-30 మద్రాసు "ఎ" వలె, 6-20 "సాయం సంగీతం" (రికార్డులు): 6-30 'గ్రామస్థుల కార్యక్రమం" విమల భారత—జాతీయ గేయం, వ్యవసాయగోష్ఠి విశేషాలేమిటి? ప్రకటనలు. ధరలు వాతావరణం 7-0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామస్థుల కార్యక్రమం" గీతావళి; 7-30 నూనెగింజల సాగుబడి—ప్రసంగము ఎమ్ సత్యనారాయణ, 7-45 మద్రాసు "ఎ" వలె; 8-15 మద్రాసు "ఎ" వలె, 9 30 కడలూర్ ఎమ్ సుబ్రహ్మణ్యం (గాత్రపాట): 10-0 సినిమా పాటలు (రికార్డులు), 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411 0 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 ఎమ్ నటేశన్ (కర్ణాటక సంగీతం): 7-45 రామదాసు కీర్తనలు—ఎమ్ వెంకట్రాజు; 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 గీతాంజలి (రికార్డులు); 8-30 సురేష్ హర్దాన్‌కర్ (శాస్త్రీయ సంగీతం), 8-50 శాంతా రంజన్ గీత్, భజన్); 9-0 ఉర్దూలో వార్తలు

మధ్యాహ్నం 12-30 మధురవాణి (రికార్డులు); 12-50 మహారాష్ట్రమున వార్తలు, 1-0 శ్రీ సంసార్; 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 రాగలహరి 1-50 తెలుగున వార్తలు

సాయంత్రం 5-30 బాలవినోదం నిర్వహణ అన్నయ్య శాస్త్రికావి కథ—కథానిక, పద్యాల పోటీ, బాలగోష్ఠి, 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 సురేష్ హర్దాన్‌కర్ (శాస్త్రీయ సంగీతం): 6-45 గ్రామసీమ" గీతావళి, 7-0 తెలుగున వార్తలు: 7-15 గ్రామసీమ రంగనాథ రామాయణము—పురాణ కాలక్షేపము పద్యావళి, విశేషాలు. మార్కెట్ ధరలు, వాతావరణం: 7-45 కన్నడమునవార్తలు: 8-0 ఉర్దూలో వార్తలు: 8-15 హిందీ సాహిత్య కా ఖావ్ప్రకాశ్, శృంగారరస—హిందీలో ప్రసంగం చతుర్‌సేన్ శాస్త్రి. 8-30 గోటువాయిద్యం: ఎమ్ నటేశన్. 8-40 వయొలిన్ (విలయ విద్వాంసుడు). 9-0 ఆంగ్లమున వార్తలు; 9.15 హిందీలో వార్తలు; 9.45 శాంతా రంజన్ (గీత్, భజన్); 10-0 సురేష్ హర్దాన్‌కర్ (శాస్త్రీయ సంగీతం, 10-15 ప్రసార సమాప్తి.

కోడక్ కెమిరాలతో ఫోటో తీయుట తేలిక!



"బ్రౌనీ" రిఫ్లెక్స్ కెమిరా
సింక్రో మోడల్ ప్లాస్టిక్ మరియు లోహపు కేసు పూర్తి టైన "ఫ్లాష్" ఫ్యాషైంబర్. 127 ఫిలింపై 12 కళకళ మరియు చిత్రములను తీయును
వెల రూ 44/
కేసు రూ 5/12



సిక్స్-20 "బ్రౌనీ" సి కెమిరా
సాధారణమైనది, ఖచ్చితమైనది
వెల రూ 26/-
కేసు రూ 4/4



సిక్స్-20 "బ్రౌనీ" డి. కెమిరా
వెల రూ 31/-
కేసు రూ 4/4-

ఇంకా యితర నమూనాలు కూడా ఉన్నవి. అంత సులభముగాని చిత్రములను తీయుటకొరకుగాను అధిక కౌశలముగల కెమిరాలలో కొన్ని యిప్పుడు షాపులలో లభించగలవు. అన్ని రకాలు కావాలంటే మీరు కొంత కాలము వేచియుండాలి—కాని కోడక్ కెమిరాలు వేచియుండతగినవని అందరకు తెలుసు! మీ కోడక్ డీలరును అడుగుచుండుడు.

★ పైధరలలో అమ్మకపు పన్ను చేరలేదు.

కోడక్ లిమిటెడ్ (ఇంగ్లండులో స్థాపితము)
బొంబాయి-కలకత్తా-మద్రాసు ఇంకా, ఢిల్లీ-లాహోరు-కరాచీ

మీకు కావలసింది పొందండి
లేదంటే బహుమానము రు 1000/-

ఏమి తోచకున్నా. ఇక్కట్టులో నున్నా. దుఃఖంలో వున్నా నకే భయపడవద్దు మరియు పోయిన వస్తువులు రాబట్టు కొనేందుకు, పరీక్షల్లో ప్యాసైయ్యేందుకు. మీ కోరికలు చెల్లించుకొనుటకు. విరోధిని సాధించేందుకు. వెంటనే మా మాజిక్ ఉంగరానికి వ్రాయండి. దీనికి మాంత్రిక శక్తులు కలవు విలువ అ. 12/. 3 ఉంగరాలు రు 2/4/- ఉంగరం పనిచేయకుంటే రు 1,000/- బహుమానం.
Shree Mahamuni Jyotish Ashram
ARM Putli Garh, Amritsar.

కళా శాస్త్రము

ఇది ప్రాచీన ఆసలు కొక్కోక గ్రంథము. 260 పుటలు (ఫొటోలతో)పోస్టుఖర్చులతోసహా 1-8-0 నేడే రూ 1-8-0 మనియార్డరు ద్వారా పంపండి, వి పి లేరు రాయల్ ఫొటో కంపెనీ. 27. బీటు, జి టి మద్రాసు

నల్లని శరీరాన్ని తెల్లపర్చును!

భారతదేశ ప్రాచీన శాస్త్రమే, ప్రస్తుతము, అమెరికాకోను యూరప్‌దేశములోని దేశములలోను జరుగు శాస్త్రీయపరిశోధనలకు మూలాధారం ఔషధ శాస్త్రములో ఇంతవరకెన్నడూ కనివిని ఎరుగని పరిశోధన--హూర్ క్రీము ఈ క్రీము నల్లని శరీరాన్ని అద్భుతంగా తెల్లపరుచును ముఖానికి కాంతినిమ్మును. నలుపులు, మచ్చలు, మొటిమలు. వగైరాలు 24 గంటలలో పోగొట్టును మంచిసువాసన గలది పెద్దబుడ్డీ రూ 5/-. చిన్నబుడ్డీ రూ 3/-. పోస్టేజీ 0-12-0 ప్రత్యేకం. (ఇంగ్లీషులో వ్రాయండి)
AMERICAN TRADING CORPORATION (A P M)
PULL BANGASH, DELHI

గనోక్స్యోల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

చెన్నపురి

మద్రాసు, అక్టోబర్ 2—

ఇటీవల జరిగిన స్వతంత్ర నగర్ సంఘ సేవా కేంద్రం సర్వసభ్య సమావేశంలో వచ్చే ఏడాదికి క్రింది కార్యకర్తలు ఎన్నుకోబడినారు :—

అధ్యక్షుడు :—శ్రీ వంటీవ కామత్. ఉపాధ్యక్షుడు :— శ్రీ ఆర్. ఎస్ ముత్తు పాండయ నాడార్. ప్రధాన కార్యదర్శి :— శ్రీ ఎస్. ఏ రాఘవన్. సంయుక్త కార్యదర్శి—శ్రీ వి. ఆర్ మునుస్వామి, కోశాధికారి—శ్రీ పి. శేషయ్య గారు.

రాయపేటలోని సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీలో అక్టోబర్ నాలుగవ తేదీనుండి మంగళ గురు, శనివారాలలో సాయంకాలం 6-30 మొదలు 7.30 వరకు హిందీ ప్రాథమిక తరగతులు నిర్వహించబడుతవి.

* * *

త్యాగరాయనగర్‌లోని గోవింద్‌స్ట్రీట్ 17 వ నెంబరు భవనంలో ప్రాథమిక మధ్యమ హిందూ స్థాపకతరగతులు ప్రారంభింపబడినవి.

మద్యనిషేధ చట్టంపై దరఖాస్తులు

దాఖలు చేసుకోడానికి హైకోర్టు సమ్మతి

మద్రాసు, అక్టోబర్ 3—

మద్రాసు ప్రభుత్వం అమలు జరుపుతున్న మద్యనిషేధ చట్టం నవ రాజ్యాంగం దృష్ట్యా చెల్లనేరదని, రాజ్యాంగంలోని పౌరస్వత్వాల విభంధనలకు అది పూర్తిగా విరుద్ధమైనది కనుక దానిని ప్రభుత్వం అమలు జరపకుండా ఉత్తరువులు జారీ చేయాలని కోరుతూ నవభారత రాజ్యాంగంలోని 226 సూత్రం ప్రకారం దాఖలు చేయబడిన రెండు దరఖాస్తులను నేడు మద్రాసు హైకోర్టు ఎడ్మిట్ చేసుకున్నది.

చీఫ్ జస్టిస్ శ్రీ పి. వి రాజమన్నారు, జస్టిస్ వి. వి. శాస్త్రి గారలు ఈ దరఖాస్తులను ఎడ్మిట్ చేసుకొని రికార్డులను దాఖలుచేయాలని మూడు వారాల గడువులో ప్రభుత్వానికి నోటీసు జారీ చేయాలని ఉత్తరువు చేశారు.

బాయిస్ అనే వ్యక్తి ఒక పిటీషన్‌ను, మద్రాసు వారి మరొక పిటీషన్‌ను పెట్టినారన్న సంగతి పాఠకులకు విదితమే.

కోయంబత్తూరు జిల్లాలో క్షామం

మాజీమంత్రి ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 3—

కోయంబత్తూరు జిల్లాలోని ఉత్తరాది తాలూకాలు ఖాళీ, మున్నగు వాటిలో తను పర్యటన చేసి వచ్చిననీ, అక్కడ రతులు నాలుగు రోజులు కూడా బియ్యం అందడంలేదని ప్రజలు పశువులకువేసే వేరు వెనగ పిట్టుతిని బ్రతుకుతున్నారని వివరిస్తూ మాజీ మంత్రి అవినాశలింగంచెట్టియార్ నేడొక ప్రకటన చేశారు.

ఐలెండ్ గ్రౌండ్స్‌లో రిజర్వుబ్యాంకి భవనాలు

జోక్యం కల్పించుకోడానికి మద్రాసు ప్రభుత్వం నిరాకృతి

మద్రాసు, అక్టోబర్ 3—

చెన్నపురిలోని ఐలెండ్ గ్రౌండ్స్‌లో ఇండియా రిజర్వుబ్యాంకికి భవనాలు నిర్మించే విషయమై జోక్యం కలిగించుకోడానికి మద్రాసు ప్రభుత్వం నిరాకరించింది.

ఆమైదానంలో రిజర్వుబ్యాంకి భవనాలను నిర్మించరాదని, ఈ విషయంలో జోక్యం కల్పించుకొని భవనాల నిర్మాణాన్ని నిలిపిందాలని మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ కార్పొరేషన్ ఒక తీర్మానం చేసిన సంగతి పాఠకులకు విదితమే.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి, అక్టోబర్ 3—

	ఓపెనింగ్ ధరలు	క్లోజింగ్.
టాటా డిఫర్డ్	1730- 0-0	1737- 8-0
ఆర్డినరీ	330- 0-0	332-12-0
డైయింగ్స్	930- 0-0	931-14-0
కోహినూర్స్	30?- 0-0	311-12-0
స్వదేశీ	267- 0-0	267- 8-0
సెంట్రల్	240- 0-0	241- 0-0
ఇండియా యునైటెడ్	11-11-0	11-11-0
.. .. (ఓవర్స్)	1-13-0	1-13-6
అకోలా	3- 0-0	3- 0-0
బర్మాన్	530- 0-0	532- 8-0
ఏసిమెంట్స్	167 0 -0	169- 0-0
సింధియా	13- 8 0	13-11-6
ఇండియన్ ఐరన్	32- 9-0	32 13-0
బెంగాల్ స్టీల్	2?-14-0	28- 1-0
టాటా కెమికల్	13- 5-0	13- 6-0
బర్మా కార్ప్స్	3- 1-0	3- 1-6
ఇండియన్ కాపర్	2-11-6	2-11-0
ఇండియా స్టీమ్ షిప్	7- 6-0	7- 8-0
హింద్ మోటార్స్	6- 2-0	6- 2-0
యూకో బ్యాంక్	45- 0-0	45- 8-0
బి. బి. పెట్రోలి	1- 9-0	1-9 9
బి. జి. పి.	—	8 14-6
విక్టోరియాస్	2- 0-0	2- 0-0
.. (ప్రెఫరెన్స్)	4- 0-0	4- 0-0
ఫిస్ట	—	255- 0-0
బ్లాక్	—	238-12-0

వచ్చే ఎన్నికలలో వోటు వినియోగం

ప్రస్తుతానుభవాలను దృష్టిలో పెట్టుకోవలసిందని సోషలిస్టు నాయకుని హెచ్చరిక

(మన విలేకరి)

విజయనగరం, సెప్టెంబర్ 30—

అఖిల భారత సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సతీసమేతంగా సెప్టెంబరు 28 వ తేదీ సాయంకాలం 3-30 గంటలకు మహారాజా వారి కళాశాలకు వచ్చారు ఈ సందర్భంలో శ్రీ ఏ.ఎల్. నారాయణగారి అధ్యక్షతను సభ జరిగింది. శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తన ఉపన్యాసంలో నిరుద్యోగం మున్నగు సమస్యలవల్ల ప్రజలు పడుతున్న యిక్కట్లను తెలియజేశారు. సర్వమానవులకు సమానమైన అవకాశాలను కల్పించగల ప్రభుత్వాన్ని స్థాపించడానికి విద్యార్థులెల్లరు దీక్ష వహించాలని ప్రబోధించారు.

విద్యార్థి సంఘాధ్యక్షుడు ఆయనకు అస్సాం బాధితుల వినియోగార్థం పర్సును బహూకరించారు.

సాయంకాలం ఏడు గంటలకు మహాత్మా పార్కులో బహిరంగసభ జరిగింది ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ వి. వి సంజీవరావుగారు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు సన్మానపత్రం చదివి సమర్పించారు. పిమ్మట 626 రూపాయల 12 అణాల అరుపైసలుగల పర్సును బహూకరించారు శ్రీ జయప్రకాశ్ పర్సును స్వీకరించి ఆ సొమ్ము ఆంధ్రదేశంలో సోషలిస్టుపార్టీని అభివృద్ధిపరచడానికి వినియోగింపబడగలదని తెలియజేశారు. ఆయన తన ప్రసంగంలో యిలా చెప్పారు:—

"మనకు స్వాతంత్ర్యం వచ్చి మూడున్నర సంవత్సరాలైంది దేశంలో చాలా మార్పులు వచ్చినవి ప్రజలలో చాలమందికి ప్రభుత్వంపై విరక్తి కలిగింది; గాంధీ మహాత్ముని ఆశయాలు ఆయనతోనే పోయినవి. దేశ విభజన జరిగింది. దానితో అల్లరులు చెలరేగినవి. గత రెండున్నర సంవత్సరాలలో కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రదేశంలో చేస్తున్న హత్యాకాండ ఘోరాతిఘోరంగా వున్నది.

"వచ్చే ఎన్నికలలో అన్ని పార్టీలవారు పోటీ చెయ్యడానికి అర్హత వున్నది. మన దేశంలో సుమారు 18 కోట్ల వోటర్లువున్నారు వారిలో కొన్ని లక్షలమంది ధనికులు, జమీందారులు, వర్తకులు కలరు. మిగిలిన వారందరు కాయకష్టంతో జీవిస్తున్న వారే. ప్రజలందరు బాగుగా యోచించి, ఏపార్టీవారిగా ప్రజలకు కడుపునిండా తిండి, వొంటి నిండా బట్ట యివ్వగలదో, నిరుద్యోగ సమస్యను తీర్చగలదో ఆ పార్టీనే ఎన్నుకోడం తెలివైన పని

"కాంగ్రెసు ప్రభుత్వం కొన్ని చట్టాలను ప్రవేశ పెట్టింది. కాని, వాటిని సార్థకంగా అమలు పరచడంలేదు. జమీందారీలను రద్దుచేశారు కాని వారికి గల అదనపు ఆదాయం కొన్నికోట్లు. పెట్టుబడిదారులు, పెద్ద భూస్వాములు ఈ చట్టంవలన చాల ధనవంతులైనారు. పేదవారు మరింత పేదలైనారు. నైజాంకు సంవత్సరానికి 50 లక్షల రూపాయలు పన్ను లేకుండా యిస్తున్నారు మైసూరుకు 36 లక్షల రూపాయలు యిస్తున్నారు. ఈలాగున పెద్దమొత్తాలను ప్రత్యేక సంస్థానాలకు యివ్వడం చేత ప్రభుత్వం చాలా యిబ్బందులకు లోనవుతున్నది. ఈ జమీందారులకు అంత మొత్తాలు యివ్వడంకంటె వారిని ఏ రాయబారిగానో సైన్యాధిపతులుగానో నియమించి వేతనాలు యివ్వడం మంచిది.

"సోషలిస్టుపాలనలో జమీందారీలు పూర్తిగా రద్దుచెయ్యబడుతవి. పెట్టుబడిదారుల పద్ధతి తొలగింపబడుతుంది. పెద్ద భూస్వాములు ఉండరు ఉద్యోగులకు సరియగు జీతాలు యివ్వబడుతవి ప్రతివారికిని కనీసం 1½ ఎకరాల భూమి వుంటుంది. 30 ఎకరాల భూమికిమించి ఏ వ్యక్తికి ఉండదు. బంజరుభూములన్ని వెంటనే సాగు చెయ్యబడుతవి. పండినపంటను ప్రజలకు సమానంగా పంచిపెట్టబడుతుంది. బ్లాక్‌మార్కెట్ వ్యాపారం, అంతగొందితనం పూర్తిగానిర్మూలించబడుతవి.

"మనది వ్యవసాయికదేశం, నూటికి 80 మందికి వ్యవసాయమే ముఖ్యవృత్తి అధిక పంటలను పండించుటకు తగిన వసతులను ప్రభుత్వం చేయకపోవుటచే దేశంలో ఆహారకొరతఏర్పడింది జమీలను రద్దు చెయ్యడంవల్ల మరింత ధనికులైనారు. పేదలు మరింత పేదలైనారు.

"నూతన యంత్రసామగ్రి, రసాయన ఎరువులు వినియోగింపబడలేదు. కాంగ్రెసు మంత్రులందరు అధిక పంటలను పండించమని బోధించడమే గాని అందుకుకావలసిన వసతులను కల్పించలేదు గాంధీ మహాత్ముడు అనేక ప్రాంతాలలో కాలినడకనే ప్రయాణంచేశారు, నేటి మంత్రులు విమానాలు, రైళ్లు కావాలి. అపరిమితంగా ఉపయోగిస్తూ అందుకు విశేషధనం వ్యయంచేస్తున్నారు వచ్చే ఎన్నికలలో ఏ పార్టీని ఎన్నుకుంటే తమకు అన్నివిధాల క్షేమంకలుగుతుందో ప్రజలు బాగా యోచించుకోవాలి.

కాలేజీలో విద్యార్థులు లిఖితపూర్వకంగా అడిగిన కొన్ని ప్రశ్నలకు పార్కులో జరుగనున్న బహిరంగ సభయందు సమాధాన మిచ్చెదననిచెప్పి వెళ్లిమర్ల కార్మికసభలో ఉపన్యసించి తిరిగిసాయంకాలం 7 గంటలకు మహాత్మాగాంధీ పార్కులో ఉపన్యసించారు బహిరంగసభలో ప్రజలు వ్రాతపూర్వకంగా అడిగిన ప్రశ్నలకు సమాధానము వార్తాపత్రికలద్వారా యిచ్చెదననిచెప్పారు.

శ్రీ అన్నపూర్ణయ్యగారు జయప్రకాశ్ నారాయణ ఉపన్యాసాన్ని తెలుగులో తర్జుమాచేశారు.

పంచదార దిగుమతి

న్యూఢిల్లీ, అక్టోబర్ 3—

విదేశాలనుండి 20 వేల టన్నుల పంచదారను దిగుమతి చేయడానికి ఇండియా ప్రభుత్వం అన్ని ఏర్పాటులు చేసినట్టు తెలుస్తున్నది లోగడ 25 వేల టన్నుల దిగుమతికి ఒడంబడికలు జరిగినవి అవి గాకుండానే కొత్తగా ఈ 20 వేల టన్నులు దిగుమతి కాగలవు ఇంకా 15 వేల టన్నుల దిగుమతికై బేరాలు జరుగుతున్నాయి.

"కంట్రోల్సును రద్దుచేస్తే పేదవారికి పిడికెడు గంజనైన పుట్టదు"

—డిప్యూటీ మంత్రి తిరుమలరావుగారి వివరణ

(మన విలేకరి)

విజయవాడ, సెప్టెంబరు 30 —

ఇండియా ప్రభుత్వ ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు నిన్న ఉదయం గుంటూరుజిల్లా పర్యటన ముగించుకొని ఇక్కడికి వచ్చారు, స్థానికకాంగ్రెస్ నాయకులు, జిల్లా రెవిన్యూ, ఆహారశాఖోద్యోగులు ఆయనకు స్వాగతం చెప్పారు.

సాయంత్రం గాంధీజీ మునిసిపల్ హైస్కూలు ఆవరణలో విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ వారు శ్రీ తిరుమలరావుగారికి పౌర సన్మానం చేశారు ఈ సందర్భంలో బహిరంగసభ ఏర్పాటు జరిగింది.

బహిరంగ సభకు పూర్వం జిల్లాలో గల రైస్ మిల్లర్లు మంత్రికి అల్పాహార విందు చేశారు వారి కష్ట నిష్ఠురములను తెలియచేస్తూ ఒక మెమోరాండం సమర్పించారు. మంత్రికి ఇచ్చిన స్వాగత పత్రంలో ప్రస్తుతం దేశాన్ని పీడిస్తున్న ఆహారసమస్య పరిష్కరించడంలో ప్రభుత్వానికి తోడ్పడ గల మని వారు వాగ్దానంచేశారు

మంత్రి స్వాగత పత్రానికి సమాధాన మిస్తూ, సామాన్య ప్రజలకు నేడు ఆహార పదార్థాల సరఫరా విషయమై కలుగుతున్న ఇబ్బందులలో మిల్లు యజమానులు తమ బాధ్యతను గుర్తించుకొని, వీలైనంత వరకు ప్రజల కష్టములను తొలగించుటకు ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడ్పడవలసిందిగా కోరారు.

తర్వాత మంత్రి ఆఫీసర్స్ క్లబ్బులో శ్రీ గార్లపాటి వెంకటేశ్వరరావుగారు చేసిన విందుకు వెళ్లారు. అడిషనల్ సెషన్సుజడ్జి శ్రీ బుద్ధవరపు చినకామేశ్వరమూర్తిగారు మంత్రిని అభినందిస్తూ, కేంద్ర ప్రభుత్వంలో అత్యున్నతపదవి నందిన వారిలో వి. యస్. శర్మగారి తర్వాత తిరుమలరావుగారే కావడం వ..షపాయక మన్నారు

అనంతరం మంత్రి బహిరంగసభకు వెళ్లారు డాక్టరు టి. వి. యస్. చలపతిరావుగారు మంత్రికి సన్మానపత్రం సమర్పించారు. సన్మానపత్రంలో తిరుమలరావుగారి దేశసేవా నిరతికి జోహారులు అర్పించి యిలా అన్నారు.

"సస్యశ్యామలమై, తత్వగర్భయగు పవిత్ర భారతదేశంలో స్వతంత్రభానుడుదయించినతర్వాత భాతజామసంవత్సరపు కరువు పోలింది. ఈ యేడు ఏర్పడు ఆకరు విచారకరం. ఇట్టి క్లిష్ట సమస్యా పరిష్కారంలో ప్రభుత్వం, ప్రజలు ఒకే అభిప్రాయంతో పని చేయలేకపోవడం మరీ విచారకరం. కంట్రోల్స్ వద్దని ప్రజలు ఘోషించుచుండ అత్యవసరమని ప్రభుత్వం వాదించడానికి కారణమేమో తెలియకున్నది. ఆ జనసప్తటికి కంట్రోల్స్ సక్రమంగా అమలుజరిగినచో దేశములో ఈనాడు ప్రభుత్వం డిపోలద్వారా ప్రజలకు అందచేస్తున్న పూక, మట్టి, రాళ్లతో కలిసిన ఒకమాదిరి తెల్ల బియ్యమని, యిదివరకు తెన్నడు చూడని యీ రకపు బియ్యంతో ప్రజలు బాధపడవలసిన దుస్థితి ఏర్పడేది కాదు. నానాటికి ఆహారకొరత ఎక్కువయ్యేదికాదు. నిజంగా చూస్తే దేశంలో ఆహారకొరతకంటె మానవునిలో నీతి కొరత ఎక్కువగా వుండుటచేతనే ఆహారపుత్పత్తి సేకరణకు ప్రభుత్వం కోట్లకొలది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికి ప్రభుత్వ డిపోలలోకంటె బ్లాక్ మార్కెట్టు అని పిలువబడే బహిరంగ మార్కెటులో మంచి బియ్యం కావలసినంత దొరకుతున్నది అట్టి అవినీతి పరులను శిక్షించుట ప్రభుత్వకర్తవ్యమైవుండగా, వారిని లొంగదీయకుండా కంట్రోల్స్ రద్దు అయితే కలవరం చెలరేగునని ప్రభుత్వం భీతిచెంది వాదించుట సమంజసం కాదు.

"మూడు సంవత్సరాలుగా అమలు జరుగుతున్న ధాన్యసేకరణలో ఏదో గొప్ప లోపముండబట్టి ఇట్టి స్థితి ఏర్పడింది. నాసిక్ కాంగ్రెస్ మహాసభ వాదోపవాదాల తర్వాత కంట్రోల్సుకు అనుకూలంగా తీర్మానించింది అందువలన ప్రభుత్వం పరిస్థితులను కూలంకషంగా పరిశీలించి, ప్రజాభిప్రాయదృష్టమంచి ధాన్య సేకరణ పద్ధతులను త్వరలో మార్చెదరని ఆశిస్తున్నాము

సన్మానపత్రానికి శ్రీ తిరుమలరావుగారు ఇచ్చిన సమాధానంలో ఇలా తెలియజేశారు:

"అనేకంగా దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ఎవరెవరు ఏ సూచనలు, సలహాలు, ఆలోచనలు చెబుతున్నా, వానిని సవినమ్రకంగా పరిశీలించి, అధికసంఖ్యాకులైన ప్రజలకు ఏది ప్రయోజనకారిగా వుంటుందో ఆ మార్గాలనే ప్రభుత్వం తన కార్యక్రమాలను అమలు పరుస్తుంది. నేడు మన ముఖ్య సమస్యలలో కంట్రోల్స్ ఒకటి. ఆహారపదార్థాల కొరత యింకొకటి ప్రభుత్వం దేశంలోగల నేటి ఆహార పదార్థాల కొరతను శ్రద్ధతో పరిశీలిస్తున్నది. పరిష్కారానికి సర్వశక్తులా ప్రయత్నిస్తోంది.

"కంట్రోల్స్ రద్దుచేసి వుండ వలసినదని సన్మానపత్రంలో ఉదహరించారు మనం కంట్రోల్స్ అంతరార్థం ముందు అవగాహన చేసుకోవాలి. డెల్టాలో మిగులు ప్రాంతంలో వున్న ప్రజలమైన మనం ఒక అస్వాభావిక మానసిక పరిస్థితిలో ఎర్దాము మందు పుచ్చుకుంటుంటే జబ్బు కుదరక పోవడంచేత విసుగెత్తి వచ్చిన తిరిపోతుందనే మానసికావస్థలోకి వచ్చిన రోగివలె కంట్రోల్సులేకపోయినా ఈ పరిస్థితులు బాగుపడేవేమో నని అనుకుంటున్నాము కాని, యిది సరియైన దృక్పథం కాదు

'కంట్రోల్సువల్ల కలిగే ఉపకారం పేదవారికేకాని. లక్షాధికారులకు కాదు దేశంలో నాలుగు మూలలోను తినడానికి తిండి లభించేట్లు ప్రభుత్వం చూడవలసిన పనివున్నది ప్రభుత్వానికి దేశమంతా ఒక్కటే. అందుచేత ఒక ప్రాంతంలో వున్న మనం నా చిన్నపొట్టకు శ్రీరామ రక్ష అని అనుకుని ఆ ధోరణిలో సలహా లిచ్చినా దేశమంతటిని ఒకే దృష్టితో చూడవలసిన ప్రభుత్వం ఆ సూచనలు అమలుపరచలేదుకదా: గత సంవత్సరం మిగతా రాష్ట్రాలవారు మన తుపాను బాధితులకు తోడ్పడ్డారంటే నేడు అస్సాంలో భూకంపంతో బాధపడుతున్నవారికి. యింకొక చోట తిండి లేక బాధపడుతున్నవారికి మనం సహాయపడాలి మనే కదా: ప్రభుత్వం కంట్రోల్సును అమలుపరచడములో ఎవరితరపున వ్యవహరించాలి అనేదే ప్రశ్న: ఎంత ఖరీదైనా కొనుక్కొనే ధనికుల తరపునా, లేక అవకాశంలేక వస్తుండవలసిన పేదవారి తరపునా?"

"కృష్ణా, గోదావరి డెల్టాలలో జీవిస్తున్నవారు పూర్వంవలె మొక్కజొన్న, సజ్జ మొదలయినవి ఉపయోగించడం మానేసి. అందరూ వరితినడానికి అలవాటు పడడమేకాక, బర్మా, సయాం, ప్రాంతాలనుండి రావలసిన సుమారు 20 లక్షల టన్నుల బియ్యం రాకపోవడంచేత, మన ప్రాంతాలనుండి ఎక్కువగా దేశంలో యితర ప్రాంతాలకు ఎగుమతి చెయ్యవలసి వస్తున్నది నేటి కొరతకు మన అలవాటులో కలిగిన మార్పుకూడా ఒక కారణం పైగా వరి ఎక్కువ వుపయోగించడంచేత ప్రజాభివృద్ధి కూడానట. ఇక మన యువకులు సుఖజీవనానికి అలవాటుపడి, తెలివి మీరి, తమ శక్తినంతటినీ కోర్టుల వ్యాజ్యాలకు, గాంధీ స్టాలిన్ ప్రబోధాలను అనుసరించే రాజకీయాలలోకి ప్రవేశిస్తున్నారు నిర్మాణాత్మకమైన కృషి జరగడంలేదు

"దేశంలో ఆహారపదార్థాల కొరత తక్కువగా వున్నదనే సంగతి ప్రభుత్వానికి తెలియదని కాదు. కాని, బ్రిటిష్‌వారు దేశంలో విడిచివెళ్లాక మనం ఎన్నో సమస్యలను ఎదుర్కొనవలసి వచ్చింది వాటిలో ఆహారసమస్య ఒకటి ఇందులో గంజి త్రాగేవారు ఉప్పుకోసం ఏడిస్తే, పాలలోకి పంచదార లేక మరొకరు ఏడుస్తారు ప్రభుత్వం వీరికి కావలసిన అవసరాలనుగూర్చి కానవాలు చేస్తుంటే వీటిని తిరస్కరించడం ఎలాగని ఆలోచించేవారి తరగతి ఒకటి తయారయింది. ధాన్య సేకరణ అమలుజరిపితే పందలకొలది బస్తాలు మాయమవుతున్నాయి. పంచదార కంట్రోలుచేస్తే వీశ అయిదు రూపాయలకు కావలసినంత వరకు దొరికేది. కంట్రోలుదరకు అసలు దొరకదు. ఇదేమిటయ్యా అని అడిగితే ఈ విచిత్రమునకు స్వార్థం, ఆశలతో సమన్వయపరుస్తూ అర్థం చెబుతారు ఇక ఆఫీసర్లు—పెద్దవారి దగ్గరకు వెడితే మంత్రులతో చెప్పగలనని బెదరిస్తారు. అందుకోసం క్రిందితరగతి ఉత్పత్తిదారులనే పీడిస్తారు అలాగనే చిల్లరదుకాణదారుడు. ఈ విధంగా ప్రతిచోట్ల అవినీతి ప్రబలింది. దీనికి చికిత్స ఏమిటి? ఎక్కడ ప్రారంభించడం? ఇట్టి సందర్భంలో కంట్రోల్సును తీసివేస్తే మొదట పెద్ద ఉత్పత్తిదారులు, బియ్యంవ్యాపారస్థులు ఏకమై ఖరీదులు హెచ్చించేస్తే ఎవరుబాధపడేది: నష్టపోయేది: పేదజనాదేకదా? వారికి దాచుకొని, వారి ఖరీదు వచ్చేవరకు వారు అమ్మనేఅమ్మరు. అందుచేత కంట్రోల్సును తీసివేయుమనేముందు, వాటి ప్రయోజనం, ఎలాగ పనిచేసేది అర్థం చేసుకోవాలి కదా.

"అమలులో లోపాలు వుంటే వాటిని సవరించుకోవడం, సరిగా అమలుకావడానికి ప్రయత్నించడం మంచిదికదా.

"ఇంతేకాక ప్రతిసంవత్సరం మనకు 50 లక్షల టన్నుల బియ్యం లోటు వస్తున్నాయి. ఇందులో 25 లక్షలు వస్తాయనుకున్నవికూడా రాలేదు ఆర్థిక శాస్త్రరీత్యా మనకు సరుకు తక్కువైనప్పుడే కదా కంట్రోల్సును అమలుచేసేది. ఇందుకోసం 30 కోట్ల నష్టం భరిస్తూ, 140 కోట్ల రూపాయల ఆహార పదార్థాలు ప్రభుత్వం దిగుమతి చేస్తున్నది కూడా: ఒకవైపున అవినీతి, రెండవవైపున సరుకు తక్కువ అయినప్పుడు, కంట్రోల్స్ రద్దు తీసేస్తే జరిగేదేమిటి: ప్రభుత్వం నీటి వసరు ఉన్నచోట్ల అన్నిచోట్ల పంటలు పండించేందుకు తోడ్పడుతున్నది పై రెండు సంవత్సరాలలో మనకు గల ఆహార పదార్థాల కొరత తీరిపోవచ్చును. ఇక అయిదారు సంవత్సరాలలో దుదుమా, హిరాకుడి ప్రాజెక్టులు కూడా పూర్తికాగలవు

"రామపాదసాగర్ ప్రాజెక్టు కూడా మన దేశంలో నిర్మాణం చేయబోయే పెద్ద స్కీములలో వున్నది. దాని నిర్మాణ మునకయ్యేఖర్చు 130 కోట్లు అని అంచనా వేయడంచేత దానిని తాత్కాలికంగా వాయిదా వేసిందికాని దానిని పూర్తిగా వదలివేయాలని ప్రభుత్వమునకు లేదు.

"అందుచేత వచ్చే రెండు సంవత్సరాలలోనే మన దేశం సుభిక్షం కాబోతున్నది. అంతవరకు దేశంలోగల ఉత్పత్తిదార్లు మిల్లర్లు వ్యాపారస్తులు ప్రభుత్వముతో ఆహార సమస్యా పరిష్కార మార్గాలలో సహకరించాలని కోరుతున్నా. మీరు మీవద్దనున్న సరుకును విడుదలచేయక దాచి అసంతృప్తిని రెచ్చగొడితే అది విప్లవానికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నాను

"ఈ విధంగా దాచేవారిపట్ల ఏ ప్రభుత్వం కూడా ఏవిధంగానూ దయనుచూపదని, రక్షించదని జ్ఞాపకముంచుకోవలసిందిగా హెచ్చరిస్తున్నా. ప్రత్యేకంగా సస్యశ్యామలమయిన కృష్ణాజిల్లాలో తిండి కొరత అంటే సిగ్గుపడవలసిన విషయం. జిల్లాలోగల పెద్దరైతులంతా కావాలంటే ఈ గడ్డురోజులు దాటేవర[illegible] ఒక లక్ష బస్తాల బియ్యము సంపాది[illegible] లదు జిల్లాలో శ్రీ కాశేశ్వరరావుగారివం[illegible] నాయకులు తిరిగితే ఈ మాత్రం బియ్యం [illegible]కపోవు అందుచేత పెద్ద రైతులు, ప్రజానా[illegible]లు, ఆహారపదార్థాల సరఫరాతో సంబంధించిన ఆఫీసర్లుఅంతా కలిసి ఈ గడ్డురోజులు గడపడానికి కృషి చేస్తారని ఆశిస్తున్నాను; చెయ్యవలసిందని విజ్ఞప్తి చేస్తున్నాను."

పౌరసన్మానపత్రానికి కృతజ్ఞత తెలియచేశారు.

డాక్టర్ చలపతిరావుగారి వందనవాదకంతో సభ ముగిసింది. సభకు వచ్చినవారిలో చాలామంది స్థానికంగా యిటీవల రేషనులో యిస్తున్న కైకలూరు బాలాకా దాళవాసంట ఎర్రబియ్యం మంత్రికి చూపడానికి తెచ్చినా వారి ఉపన్యాస మంతా విన్నతర్వాత బియ్యం చూపలేదు కార్యక్రమమంతా ముగిసిపోయింది రాత్రి రైలులో తిరుమలరావుగారు కాకినాడ వెళ్లారు

స్థానిక ప్రముఖులతో సమాలోచనలు

శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు స్థానిక జిల్లా రెవిన్యూ ఆహార, పబ్లిక్‌వర్క్సు శాఖోద్యోగులను, యితర జిల్లా ఆహార సరఫరా, అభివృద్ధి సంఘాలసభ్యులను కలుసుకొని జిల్లాలోగల నీటివసతులనుగూర్చి, అధికోత్పత్తికి సంబంధించిన యితర సమస్యలను గూర్చి చర్చించారు.

ప్రథమంలో జిల్లాకలెక్టర్ మిస్టర్ పి యమ్. నాయక్‌గారు జిల్లాలో ఆహారపరిస్థితిగూర్చి యిలా వివరించారు.

"ఈ సంవత్సరం 97,374 టన్నుల బియ్యం మాత్రం సేకరించగలిగాము. అందులో 54 783 టన్నులు ఎగుమతి చెయ్యబడినవి. గత ఆగస్టు మాసంనుంచి ఎగుమతులు పూర్తిగా నిలిపివేయబడినవి. గత మాసంలో ఆదివరకు వెలలో పంపవలసిన కోటాలో ఏర్పడ్డలోటును భర్తీచేయుటకు కొద్దిగా ఎగుమతులు జరుపవలసివచ్చినా, వాటిని నిలిపివెయ్యవలసిందని ఉత్తరువులు వచ్చినవి. జిల్లాలో ఆహారపదార్థాల కొరత వున్నమాట నిజమే వారానికి 500 టన్నులకు తక్కువగా బియ్యం సేకరిస్తున్నారు వారానికి జిల్లాలో ఉపయోగానికి 700 టన్నులపైగా కావలసివున్నది. అందుచేత వున్న నిల్వనుంచి వాడుకోవలసివస్తున్నది"

జిల్లా పెద్ద రైతులువచ్చి స్వయంగా ఈ గడ్డురోజులు గట్టెక్కి కొత్తపంట వచ్చేవరకు తోడ్పడవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

నీటి వసతులు, అధికోత్పత్తి గూర్చి ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు మాట్లాడుతూ బుడమేరు మొరుగునీటి స్కీమును, వరదల ముంపుదల నుండి పొలాలను రక్షించేందుకు కట్టలను కట్టడం మొదలయినవి తీసుకోవడం చేత కొత్తగా 14,000 ఎకరాలు వరి సాగుక్రిందకు రావడమేగాక యిప్పుడు బుడమేరు ముంపుకు పాడవుతున్న 25,000 ఎకరాలుకూడా రక్షింపబడుతాయని అన్నారు ఈ స్కీములు తయారయి చీఫ్ ఇంజనీరు ఆమోదంకూడా పొందాయని. ప్రభుత్వం ఆమోదంకోసం ఎదురుచూస్తున్నామని అన్నారు అక్టోబర్ చివరకైనా ఆమోదం పొంది వచ్చే వేసవికే పని ప్రారంభం కాగలట్లు చూడమని కోరారు.

కృష్ణాజిల్లా బోర్డు అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం కృష్ణానది షట్టర్సు 1½ అడుగులు పెంచితే 20,000 ఎకరాలు అదనంగా సాగుకాగలవని అందుకు షట్టర్సును ఎత్తు పెంచవల్సిందిగా సూచించారు.

పశ్చిమకృష్ణాజిల్లా అధ్యక్షుడు పేటవాసయ్యగారు మైనరు ఇరిగేషన్ పనులు చేయడంచేత కూడా మెట్టతాలూకాలో ఆహారపదార్థాల పంట హెచ్చు కాగలదని ప్రభుత్వం వెంటనే కొద్దికాలంలోనే తగు ఫలితాలను చూడగలదన్నారు.

బుడమేరు స్కీము గూర్చి సూపరింటెండెంటు యింజనీర్ మిస్టర్ డి సెల్వా మాట్లాడుతూ, స్కీము పూర్తిఅయ్యేవరకి మూడు సంవత్సరాలు పడుతుందని, రెండుకోట్ల రూపాయల ఖర్చు అంచనా వేశారని చెప్పారు.

మంత్రి తిరుమలరావుగారు వివిధమయిన సూచనలకు. సలహాలకు ధన్యవాదములను అర్పిస్తూ బుడమేరు స్కీము విషయమై మద్రాసు ప్రభుత్వంతో తాను చర్చించి, అనవసరంగా కాగితాలు డిపార్టుమెంటులో తిరగకుండా త్వరితంగా చురుకుగా పని జరిగేమార్గం చూస్తానని హామీయిచ్చారు. సూపరింటెండెంటు యింజనీరుకు బుడమేరు స్కీముకు సంబంధించిన వివరాలు, తర్వాత త్వరితంగా అధికాహారోత్పత్తికి పనికివచ్చే యితర స్కీముల వివరాలు తనకు యియ్యవలసిందిగా కోరారు

(1 వ పేజీ తరువాయి)

పార్టీలు చేస్తున్న ప్రచారానికి గొడ్డలిపెట్టు కాగలదు ఆసియాలో ఏమికావాలని ఆసియావాసులు కోరుతున్నారో తాను తెలుసుకోవాలని అమెరికా వాంఛిస్తున్నదనే లక్ష్యం సుస్పష్టం కాగలదనికూడా ఆయన ప్రకటించారు

ప్రాణాయామ పరాయణుడు

లక్నో, అక్టోబర్ 3—

నే డిక్కడికి వచ్చిన ప్రధాని నెహ్రూ, యు ఎన్ సర్వీస్ క్లబ్బులో వున్న సెంట్రల్ డ్రగ్ ఇన్‌స్టిట్యూట్‌కు వెళ్ళారు. అక్కడ ఆయన వూపిరితిత్తులను పరీక్షించారు. మామూలు మనిషి ఊపిరితిత్తులకెంత యు వాయువును నిలుపుకో గలిగివుండగా నెహ్రూ ఊపిరితిత్తులు 86 యూనిట్లగాలిని నిలుపుకోగలిగివున్నవట. పండిట్ నెహ్రూ ప్రాణాయామంచేస్తూ, ఊపిరితిత్తులకు తగిన పరిశ్రమ ఇస్తున్నట్టు దీనివల్ల ధ్రువపడింది.

"మరి మూడురోజులు ప్రాణాయామం చేశానంటే, మరి రెండు యూనిట్లగాలిని నిలుపుకోగలను" అని నెహ్రూ అన్నారు

నియోజకవర్గాల విభజన సలహాసంఘం

చెన్నపురిలో విచారణ

కార్యక్రమం ప్రారంభం

మద్రాసు, అక్టోబర్ 3—

చెన్నరాష్ట్ర నియోజకవర్గాల విభజన సలహాసంఘం నేడు శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగారి అధ్యక్షతన సమావేశమై నియోజక వర్గాల విభజన గురించి పలువురివద్ద సాక్ష్యం గైకొన్నది. సలహా సంఘ సభ్యులు ఆచార్య యన్. జి రంగా, టి ఎ. రామలింగం చెట్టియార్, కరుణాకరమీనన్, అహమ్మద్ మీరా, ఎ. పి శేషరావు, మంత్రి గోపాలరెడ్డిగారులు కూడా నేటి సమావేశానికి హాజరైనారు సభ్యుడు శ్రీనివాసమల్లయ్యగారు నేడు హాజరుకాలేదు.

ప్రారంభంలో సంఘవిచారణ కార్యక్రమం గురించి సభ్యులు సమాలోచనలు జరుపుతున్నారు. కోయంబత్తూరు, సేలం, నీలగిరి జిల్లాల ప్రతినిధులు నేటిఉదయం సాక్ష్యమిచ్చారు.

దక్షిణాపథానికి హిందీ సద్భావసంఘం

కలకత్తా, అక్టోబర్ 3—

దక్షిణాపథంలోని విశ్వ విద్యాలయాలతోను, విద్యాసంస్థలతోను, ప్రాంతీయభాషాపండితులతోను సన్నిహిత సంబంధం కలిగించు కొనడం కోసం ఒక సద్భావ సంఘాన్ని పంపడానికి అఖిల భారత హిందీ సాహిత్య సమ్మేళన్ నిర్ణయించింది

ఈ సద్భావసంఘం అక్టోబర్ 5 వ తేదీనుంచి చెన్నపురిలో పని ప్రారంభిస్తుందట

నైజాం స్టేటు రైల్వేలో రైళ్ల రాకపోకల మార్పులు

తేదీ 1 అక్టోబరు 1950 నుండి

1-10-50 నుండి బ్రాడ్‌గేజి మీటర్‌గేజి సంతు రైళ్ళ రాకపోకల వేళలుమార్పు చేయబడ్డవి. ముఖ్య మార్పులు క్రింద వివరించబడ్డవి.

ఇతర వివరములు తెలుసుకొనగోరువారు స్టేషనులలో దొరకు స్పెషల్ టైమ్ టేబిల్ చూడవచ్చును.

బ్రాడ్ గేజి.

నెం. 1 అప్ ప్యాసింజరు —	బెజవాడ	బయలుదేరుట	6 గం 45 ని	ఇప్పటికన్న	30 నిమిషములు	ముందుగానే
	సికిందరాబాదు	బయలుదేరుట	17 గం 30 ని	ఇప్పటికన్న	22 నిమిషములు	ముందుగానే
	వాడి	చేరుట	23 గం 30 ని	ఎప్పటివలెనే.		
నెం. 2 డవున్ ప్యాసింజరు —	వాడి	బయలుదేరుట	4 గం 5 ని	ఇప్పటికన్న	5 నిమిషములు	ఆలస్యముగా
	సికిందరాబాదు	బయలుదేరుట	10 గం 30 ని	ఇప్పటికన్న	5 నిమిషములు	ఆలస్యముగా
	బెజవాడ	చేరుట	20 గం 35 ని	ఇప్పటికన్న	5 నిమిషములు	ఆలస్యముగా
నెం. 3 అప్ ఎక్స్‌ప్రెస్ —	బెజవాడ	బయలుదేరుట	22 గం 40 ని	ఇప్పటికన్న	5 నిమిషములు	ముందుగానే
	సికిందరాబాదు	బయలుదేరుట	9 గం 20 ని	ఇప్పటికన్న	25 నిమిషములు	ముందుగానే
	వాడి	చేరుట	15 గం	ఇప్పటికన్న	5 నిమిషములు	ఆలస్యముగా
నెం. 4 డవున్ ఎక్స్‌ప్రెస్ —	వాడి	బయలుదేరుట	12 గం 25 ని	ఇప్పటికన్న	25 నిమిషములు	ఆలస్యముగా
	సికిందరాబాదు	బయలుదేరుట	18 గం 40 ని	ఇప్పటికన్న	20 నిమిషములు	ఆలస్యముగా
	బెజవాడ	చేరుట	4 గం 10 ని	ఇప్పటికన్న	15 నిమిషములు	ఆలస్యముగా
నెం. 5 అప్ గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ —	బెజవాడ	బయలుదేరుట	18 గం 50 ని	ఇప్పటికన్న	5 నిమిషములు	ఆలస్యముగా
	ఖాజీపేట	బయలుదేరుట	30 ని	ఇప్పటికన్న	10 నిమిషములు	ఆలస్యముగా
	బల్‌హార్‌షా	చేరుట	5 గం 5 ని	ఎప్పటివలెనే		
నెం. 6 డవున్ గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ —	బల్‌హార్‌షా	బయలుదేరుట	23 గం	ఇప్పటికన్న	10 నిమిషములు	ఆలస్యముగా
	ఖాజీపేట	బయలుదేరుట	4 గం 10 ని	ఇప్పటికన్న	20 నిమిషములు	ఆలస్యముగా
	బెజవాడ	చేరుట	8 గం 40 ని	ఎప్పటివలెనే		

నెం. 1 అప్ మరియు 2 డవున్ ప్యాసింజరుబండ్లు చింతకాని, బోనకాలు మధ్య మండు నాగత్‌పందలో కూడా ప్రయాణీకులు దిగుటకు ఎక్కుటకు వీలుగా నిలుపబడును.

మీటర్ గేజి.

నెం. 28 మిశ్రమ ప్యాసింజరు —	ఆదిలాబాద్	బయలుదేరుట	6 గం 30 ని	ఇప్పటికన్న	30 నిమిషములు	ముందుగానే
	ముద్‌ఖేడ్	చేరుట	12 గం 18 ని	ఇప్పటికన్న	30 నిమిషములు	ముందుగానే
నెం. 29 అప్ ప్యాసింజరు —	మన్‌మాడ్	బయలుదేరుట	8 గం 30 ని	ఇప్పటికన్న	2 గం 5 నిమిషములు	ముందుగానే
	సికిందరాబాద్	చేరుట	5 గం 15 ని	ఇప్పటికన్న	5 నిమిషములు	ముందుగానే
	కాచిగూడ	చేరుట	6 గం	ఎప్పటివలెనే.		
నెం. 30 డవున్ ప్యాసింజరు —	కాచిగూడ	బయలుదేరుట	19 గం 50 ని	ఇప్పటికన్న	8 గం 35 నిమిషములు	ఆలస్యముగా
	సికిందరాబాదు	బయలుదేరుట	20 గం 40 ని	ఇప్పటికన్న	8 గం 45 నిమిషములు	ఆలస్యముగా
	మన్‌మాడ్	చేరుట	16 గం 50 ని	ఇప్పటికన్న	9 గం 15 నిమిషములు	ఆలస్యముగా
నెం. 31 అప్ ఎక్స్‌ప్రెస్ —	మన్‌మాడ్	బయలుదేరుట	20 గం 35 ని	ఇప్పటికన్న	45 నిమిషములు	ముందుగానే
	సికిందరాబాద్	చేరుట	11 గం 20 ని }	ఇప్పటికన్న	50 నిమిషములు	ముందుగానే
	కాచిగూడ	చేరుట	12 గం }			
నెం. 32 డవున్ ఎక్స్‌ప్రెస్ —	కాచిగూడ	బయలుదేరుట	17 గం 45 ని }	ఇప్పటికన్న	3 గం నిమిషములు	ముందుగానే
	సికిందరాబాద్	బయలుదేరుట	18 గం 25 ని }			
	మన్‌మాడ్	చేరుట	9 గం 25 ని	ఇప్పటికన్న	2 గం 25 నిమిషములు	ముందుగానే
నెం. 33 అప్ ప్యాసింజరు —	మన్‌మాడ్	బయలుదేరుట	2 గం 15 ని	ఇప్పటికన్న	5 నిమిషములు	ముందుగానే
	సికిందరాబాదు	చేరుట }		ఎప్పటివలెనే.		
	కాచిగూడ	చేరుట }				
నెం. 34 డవున్ ప్యాసింజరు —	కాచిగూడ	బయలుదేరుట	5 గం 45 ని }	ఎప్పటివలెనే	10 నిమిషములు	ముందుగానే
	సికిందరాబాదు	బయలుదేరుట	6 గం 25 ని }			
	మన్‌మాడ్	చేరుట	0 గం 35 ని	ఎప్పటివలెనే	5 నిమిషములు	ముందుగానే
నెం. 37 అప్ ప్యాసింజరు —	ద్రోణాచలం	బయలుదేరుట	20 గం 40 ని	ఎప్పటివలెనే	20 నిమిషములు	ముందుగానే
	కాచిగూడ	చేరుట	5 గం	ఎప్పటివలెనే	13 నిమిషములు	ముందుగానే
	సికిందరాబాదు	చేరుట	5 గం 35 ని	ఎప్పటివలెనే	10 నిమిషములు	ముందుగానే

సికిందరాబాదు, దక్కన్.
తేది 27-9-50.

చీఫ్ ట్రాఫిక్ మానేజరు.

"గ్రామాల దైనందిన సమస్యల విషయమై ఉపేక్ష పనికిరాదు"

—ఇండియా డిప్యూటీ ప్రధాని హెచ్చరిక

బొంబాయి, అక్టోబర్ 2—

శతాబ్దాలకొలది మనం బానిసత్వం అనుభవించివుండడంవల్ల, విదేశీయుల పరిపాలన మనలను ఇంతకాలం అణిచిపెట్టివుండడంవల్ల గ్రామాలలోని మన దైనందిన జీవిత సమస్యలపట్ల మనకొక విధమైన ఉపేక్ష అలవాటుఅయిపోయింది. అభివృద్ధికి రావలసిన ప్రజలపట్ల అట్టి ఉపేక్షఏవిధంగాను క్షంతవ్యం కాదు" అని సర్దార్ పటేల్ నేడు బొంబాయి రాష్ట్రంలో ప్రారంభమైన గ్రామాభ్యుదయ సప్తాహానికి ఒక సందేశమిస్తూ వక్కాణించాడు.

ఇండియా ఆర్థిక వ్యవస్థకు గ్రామమే కేంద్రమనే విషయాన్ని మనకు ఈ గ్రామ పునర్నిర్మాణ సప్తాహ మహోత్సవాలు ప్రతియేటా జ్ఞాపకంచేస్తూ వుంటాయని చెబుతూ, పట్టణాలకు నగరాలకు దేశ ఆర్థిక వ్యవస్థలోను, రాజకీయ వ్యవస్థలోను స్థానం వున్నప్పటికీ ఇండియా జనసంఖ్య అత్యధికభాగం పల్లెటూళ్ళలో వున్నారని, వారంతా వ్యవసాయం, దానికి సంబంధించిన ఇతర వృత్తులు అవలంబించి బ్రతుకుతున్నారని, కాగా గ్రామాలను కాదని లేక గ్రామాలకు పైదొంగి పట్టణాలు మనజాలవని, అందువల్ల మన దృష్టినంతటినీ గ్రామాభివృద్ధిపై కేంద్రీకరించాలని ఆ సందేశంలో సర్దార్ పటేల్ వివరించాడు.

ఆయన ఇంకా ఇలా పేర్కొన్నాడు:—

"శతాబ్దాలకొలది దాస్యం మనకు క్షమించరాని అలక్ష్యభావాన్ని అలవాటుచేసింది. గ్రామాలంటే, అక్కడి మన దైనందిన సమస్యలంటే మనకు లక్ష్యంలేదు. బాగా సోమరితనం ముదిరింది మన గృహాలను పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకొవడం, పశువులను జాగ్రత్తగా కాపాడుకోవడం, గ్రామాలను ప్లాను ప్రకారం నిర్మించుకోవడం, ఎరువు జాగ్రత్తపెట్టడం, వ్యవసాయ పద్ధతులలో ఆధునిక పద్ధతుల ప్రవేశపెట్టడం, బంజర్లను దున్నడం, పంటలను శాస్త్రప్రకారం మార్చడం, మంచి విత్తనాలు వినియోగించుకోవడం. ఒక గొప్పదేశపు పౌరుల బాధ్యతలేవో తెలుసుకొని వాటి ప్రకారం నడుచుకోవడం ఈమొదలైన విషయాలలో మనం నిత్యం శ్రద్ధాళువులమై వుండవలసి వుంది

"ఈ సమస్యలపై మనం దృష్టిని కేంద్రీకరించి, గ్రామాలలో మనకు మనంగా, ఇతర సహాయం అక్కరలేకుండానే వీటిని పరస్పర సహకారంతో ఎలా పరిష్కరించ గలమో చూచుకోడానికే ఈ గ్రామాభివృద్ధి సప్తాహ మహోత్సవాల ఉద్దేశం. మనదైనందిన జీవితాలకు సంబంధించిన ఈ పై సమస్యలను పరస్పర సహకారం ద్వారా సులభంగా పరిష్కరించుకోవచ్చును. కూరే ఇతర సమస్యలను ఇంత సులభంగా పరిష్కరించలేం. ఆయితే ఈ సులభ కార్యక్రమాన్నే మనం నిర్వహించలేక పోతున్నాం. గ్రామ పంచాయతీలను మనవ్యక్తిగత ద్వేషాలు, పగలు సాధించుకోడానికి సాధనాలుగా మనం ఉపయోగించుకోకుండా సార్థరహితమైన ప్రజాసేవ చెయ్యడానికి తీర్మానించుకుంటే బహుముఖాలుగా మనం మన గ్రామాలను అభివృద్ధి పరచగలం

"మనం ఒక సువిశాలమైన గొప్ప దేశానికి పౌరులమనే విషయాన్ని మనం మరచిపోగూడదు మన సోదర ప్రజలపట్ల మన బాధ్యతలేమిటో, మన ప్రవర్తన ఎలా వుండాలో మనం గుర్తించుకోవాలి ప్రతిమనిషీ తన పొరుగువాళ్ళ తిండి, బట్ట అవసరాలను చూచేబాధ్యత తనకుకూడ గలదని గుర్తించుకోవాలి. దానికను గుణ్యంగా ప్రవర్తించిననాడే ఈ ఆధునిక ప్రపంచపు గందరగోళానికి

(మిగత 6 వ కాలంలో)

విల్లిగన్నా అయినా లేని సర్దార్ పటేల్

ఇండోర్ అక్టోబర్ 2—

ఇండియా డిప్యూటీ ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ నేడు ఇచట జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ తనకు అంగుళమేర భూమి ఆస్తి లేదని పేర్కొన్నాడు

బొంబాయి రాష్ట్రంలో తనకుగల భూమికి చాలాకాలంగా తాను శిస్తు చెల్లించనందున ఆ విషయమై తనకు నోటీసులు జారీ చేయబడినవని ఇటీవల కొన్ని పత్రికలు ప్రచురించిన వార్తల ప్రసక్తితెచ్చి తనకు సెంటు ఆస్తి లేకపోయినప్పటికీ ఆ వార్తను చూడగానే అసలు సంగతేమిటో తెలుసుకుందామని తాను విచారణ జరిపిచానని ఒక ప్రజాసంస్థ కోసమై ధర్మకర్తగా తను స్వీకరించిన భూమి, ఆ ధర్మకర్త హోదాలోనే ఇంకా తన పేరుతో వున్నదని చెబుతూ ఇలా అన్నాడు

"నాకు సొంత భూమిగాని ఆస్తిగాని వున్నదని బుజువు చేసిన వారికి వెంటనే అది వ్రాసి ఇస్తాను" (యు పి ఐ)

లైసెన్స్ లేకుండా తుపాకి గుండ్లను తన అధీనంలో వుంచుకున్నందుకు జయపాల్‌సింగ్ అనే వైవరుకు కాన్పూరు మేజిస్ట్రేటు ఒక సంవత్సరం కఠిన శిక్ష విధించాడు

వాస్తవిక ప్రజాసేవా రంగం

శాసనసభలు కనే కాజాలవని కాంగ్రెసువాదులకు పటేల్ హితవు

కస్తూరిబాగ్రామ్ ప్రారంభోత్సవ సభలో ఉద్బోధ

ఇండోర్, అక్టోబర్ 2—

"ఎక్కువ తక్కువల, కలిమిలేముల తేడాలు లేకుండా, కులమత వర్గ విభేదాలకు తావివ్వకుండా, ప్రజలంతా ఏక మనస్తత్వం కలిగి, ఏకలక్ష్యంతో పురోగమించ గలిగితేనే గాంధీజీ దర్శించిన రామరాజ్యాన్ని నిర్మించగలరు. మనమంతా భారతదేశానికి పుత్రులం, పుత్రికలమనే సత్యాన్ని గుర్తించి, సర్వజన సమత్వంకోసం కృషి చెయ్యవలసివుంది" అని నేడిక్కడ కస్తూరిబా గ్రాం నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవాన్ని జరుపుతూ సర్దార్ పటేల్ ఉద్ఘాటించాడు.

గాంధీజీ బోధించిన ధర్మసూత్రాలకు అనుగుణంగా తమ జీవితాలను దిద్దుకోడానికి శపథం తీసుకోవలసిందిగా భారత ప్రజలను కోరుతూ, ఆ మహాత్ముని అడుగుజాడలే మనలను మన లక్ష్యాలకు చేర్చగలవని, హృదయపూర్వకంగా మనం వాటిని అనుసరించడానికి దీక్షవహించాలని ఆయన ఉద్బోధించాడు.

కస్తూరిబా గ్రాం ఇండోరుకు 5 మైళ్లదూరంలో వుంది అక్కడనే అఖిలభారత కస్తూరిబా గాంధి స్మారకనిధి కేంద్రకార్యాలయం నెలకొల్పబడగలదు

పండిట్ నెహ్రూకు, తనకు మధ్య విభేదాలేమీ లేవని గాంధీజీ తరువాత దేశానికి ఏకైక నాయకుడు పండిట్ నెహ్రూయేనని విశదంచేసినతర్వాత, (ఈ భాగాన్ని విన్ననే "ఆంధ్రప్రభ" ప్రచురించింది) పదవుల వెంట పరుగులెత్తే కాంగ్రెస్ వాదులను గురించి చెపుతూ ప్రభుత్వ పదవులను ఆక్రమించడంలో ఒక విధమైన విలువవున్నప్పటికీ, కాంగ్రెస్ వారికి పదవులే ఆదర్శం కారాదని సర్దార్ పటేల్ హెచ్చరించాడు అంధ వ్యామోహంతో అధికార పదవుల వెంట పరుగులెత్తేవారు గాంధీజీ ప్రసాదించిన సేవాపథం నుంచి పతితులై పోగలరని ఆయన అన్నాడు, అట్టివారి జీవితమంతా ఆ పిచ్చి పందాలతోను, గిల్లికజ్జాలతోను కలుషితమై కడతేరి పోతుందన్నాడు.

అధికారం మత్తుపదార్థం వంటిదని చెపుతూ దానిని సేవించేవారు ఒకటు పూరిదిపోకాడని, ఏదో ఒక అధికార పదవిని హస్తగతం చేసుకుని, దాని ద్వారా ప్రజాసేవ చెయ్యాలనుకోవడం పొరపాటని సర్దార్ పటేల్ వక్కాణించాడు విశాలమైన మానవసేవా భావనవలనే పెంపొందాలనే జరగగలదని, స్వార్థం విడిచిపెట్టుకుంటేనేగాని ప్రజాసేవకు పీఠుకలుగదని, స్వార్థరహితుడికి శాసన సభలతోను, అధికార పదవులతోను సంబంధమే అక్కరలేదని ఆయన వెల్లడించాడు, ఒక రాష్ట్రానికి ముఖ్య మంత్రి కావడంలో గొప్పేమీలేదని, అదొక సామాన్య విషయమని, అందువల్ల ఎవరికీ ఏమీ వాలికేది లేదని అంటూ, స్వార్థరహితమైన ప్రజాసేవే సర్వ మాన్యమైనదని సర్దార్ పటేల్ అభిభాషించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు.

"మధ్య భారత్ ముఖ్యమంత్రి శ్రీ గోపాల్ కృష్ణ విజయవర్గీయ తన ముఖ్యమంత్రి పదవికి ఈ నాడు రాజీనామా విస్తే నేను ఆయనను ఎంతో అభినందిస్తాను. అంతేగాక ఆ స్థానాన్ని ఆక్రమించడానికి సిద్ధమయ్యేవాణ్ణి చూచి జాలిపడతాను.'

కస్తూరిబా గాంధి గురించి మాట్లాడుతూ అటువంటి ఉత్తమురాలు మన యుగంలో జన్మించడం వల్ల మనకెంతో ధన్యత లభించిందని సర్దార్ పటేల్ కీర్తించాడు ఆమె పెద్ద విదుషీమణిగాని, ఉపన్యాసకురాలు గాని కాకపోయినప్పటికీ భారత సతీత్వం ఆమెలో మూర్తీభవించిందని, సీత, సావిత్రివంటి పతివ్రతల్లుల నామ ధేయాలతో కస్తూరిబా నామధేయంకూడ అజరామరంగా, ఆచంద్ర తారార్కంగా మనగలదని ఆయన ప్రశంసించాడు.

కస్తూరిబా స్మారకనిధి నిర్వహణగురించి చెపుతూ, గ్రామాలలో, ప్రజాసేవలో ఈ నిధి ఉపయోగింపబడాలని, అప్పుడే ఆమె ఆశీర్వాదాలు మనకు లభించగలవని అన్నాడు గాంధీజీ కస్తూరిబా ఈ దంపతులు మనకు చూపిన సేవామార్గమే భారత యువతీయువకులకు సర్వథా అనుసరణీయమన్నాడు గాంధీజీ సిద్ధాంతాలను మనం ఏ దశలోను విస్మరించరాదని భారత సౌభాగ్యానికి ఆయన చూపినదే సరైనమార్గమని సర్దార్ పటేల్ వక్కాణించాడు

కస్తూరిబా గ్రాం నిర్మాణానికి 20 లక్షల రూపాయలు ఖర్చవుతుందని అంచనా వెయ్యబడింది అక్కడి స్త్రీలకు, బిడ్డలకు, గ్రామ సేవకులకు తగు వృత్తులలో శిక్షణ గరపబడుతుంది నిర్మాణంలో కొంతభాగం 1951 ఫిబ్రవరి 22 వ తేదీకి (ఆమె ఏడవ వర్ధంతి నాటికి) పూర్తి అవుతుంది ఈగ్రాం నిర్మించబడుతున్న స్థలం సుమారు 248 ఎకరాలు మధ్య భారత్ ప్రభుత్వం ఉచితంగా గ్రాంటు చేసింది

కస్తూరిబా స్మారకనిధి కార్యవర్గం పక్షాన శ్రీ దేవదాస్ గాంధీ మాట్లాడుతూ, నిధి నిర్వహణ కస్తూరిబాగ్రాంటు ధ్యాణం మొదలైన విషయాలను గురించి చెపుతూ ఈ పవిత్రోత్సవానికి శంకుస్థాపన చేసిన సర్దార్ పటేల్‌కు, ఆయన సేవను అనేక విధాల ప్రశంసించాడు

ఈ సందర్భంలో ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, పండిట్ నెహ్రూ మహారాజ హోల్కర్, శ్రీ రాజగోపాలాచారి వంటి ప్రముఖులు శుభాకాంక్షలను అందజేశారు.

"పరిశ్రమలను జాతీయం చేయడం ఇంతలో జరగదు"

—ఇండోర్‌సభలో పటేల్ విస్పష్ట ప్రకటన

ఇండోర్, అక్టోబర్ 2—

పరిశ్రమలను జాతీయంచేసే అవకాశం ఎంతమాత్రం లేదని నేడిచట జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో ఇండియా ఉప ప్రధాని సర్దార్ పటేల్ ఉద్ఘాటించాడు.

పరిశ్రమలను జాతీయం చేయాలనే వారు మాటలు చెప్పడం తెలిసే కాని దాన్ని అమలు జరపడం ఇంతలో సాధ్యంకాదని సర్దార్ పటేల్ ఇలా చెప్పారు:

'దేశంలో కార్మిక, కర్షకుల జీవిత ప్రమాణం అభివృద్ధి చేయడానికి పరిశ్రమలను జాతీయం చేయడమే పరిష్కార మార్గమని సోషలిస్టులు కమ్యూనిస్టులు విసుగు విరామంలేకుండా అల్లరి పెడుతున్నారు ఇండియా ప్రస్తుతం పారిశ్రామికంగాను ఆర్థికంగాను వెనకబడివుంది ఈ పరిస్థితిలో పారిశ్రామికవేత్తల సహాయంలేకుండా అభ్యుదయం సాధించగలమని రుజువుచేసేపక్షంలో వారికంటె కూడా ముందడుగు వేయడానికి నేను సిద్ధంగా వున్నాను.

"ప్రస్తుతం ఇండియా పారిశ్రామికవేత్తల సేవలని కోల్పోగల పరిస్థితిలో లేదు వారిని మనం పూర్తిగా ఉపయోగించుకోవాలి ఈ కారణంచేతనే కనీసం పదేళ్లవరకైనా పరిశ్రమలను జాతీయం చేయాలనే విషయమై ఎట్టి ఆలోచన చేయరాదని, కీలక పరిశ్రమలుమినహా మిగతా పరిశ్రమల నన్నిటినీ వాటినినిర్వహించడానికి తగిన సాధనసంపత్తి, అనుభవం, యోగ్యతవున్న వారి ఆధీనంలోనే వుండాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది.

'కార్మికుల కష్టాన్ని దోచుకుని టాటా, బిర్లాలు లక్షలు, కోట్లు గడించారని కొందరు ఆరోపిస్తున్నారు కాని, స్వాతంత్ర్య పోరాటంలో ఈ పారిశ్రామిక కుటుంబాలవారు చేసిన సహాయం వారికి తెలియదు వారు తమ వ్యాపారంలో లాభాలు సంపాదించినప్పటికీ విదేశ దాస్యత్వంనుంచి దేశాన్ని విముక్తి చేయడానికి ఎంతో తోడ్పడ్డారు

"దేశంలోని సంపదలను సమానంగా పంచాలని సోషలిస్టులు చేసే సూచన ఆచరణ సాధ్యం కాదు. యథార్థ పరిస్థితులు ఎంతమాత్రం తెలియనివారు మాత్రమే అలా అంటారు. నేడు ఇండియా చాలా బీదదేశం. ఈ బీదదేశం సంపదలను ప్రజలందరికి ఎలా పంచడం? పంచితే ఒకొక్క తృణమైనా, పణమైనా రాబోదు.

"ప్రస్తుతం కాంగ్రెసు ఒక్కటే దేశంలో బలమైన సంస్థ అది ఎన్నటికీ అంతరించదు కాంగ్రెసులో ఐకమత్యం పూర్వంవలె దృఢంగానే వుంది. కాంగ్రెసుసంస్థ ఎన్ని కల్లోలాలను, చిక్కులను ఎదుర్కోవలసి వచ్చినప్పటికీ చిరకాలంగా ఆర్జించుకున్న బలపంపదతో వాటిని అధిగమించగలదు కొందరు దుష్టవర్తనులు చేరడం మూలంగా కాంగ్రెసు బలహీన పడవచ్చు కాని తుదకు ఆ దుష్టులు కాంగ్రెసును విడిచిపోక తప్పదు. అంతేకాని కాంగ్రెసు సంస్థ మాత్రం ఎన్నటికీ పతనంకాదు కాంగ్రెసు తప్పుదారిని పడిపోకుండా నాయకుడు జవహర్‌లాల్ దానిని రక్షించగలడు. పూర్వంవలెనే కాంగ్రెసు మొత్తంగా ఒక సుసంఘటిత శక్తిగా ఆయన వెనక నిలిచివుంది ఈ అంశాన్ని నాసిక్ కాంగ్రెసు రుజువుచేసింది."

సర్దార్ పటేల్ మొత్తం 55 నిముసాలకాలం సభలో ఏకధాటిగా ఉపన్యసించాడు. కాంగ్రెసులో ఐక్యత, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఉండవలసిన సహకారం, గాంధీజీ ప్రబోధాలు, మధ్య భారత్ రాజకీయాలు, విద్యావిధానం, కంట్రోల్స్ ఆవశ్యకత, పరిశ్రమలను జాతీయం చేయడం మున్నగు వివిధ అంశాలపై ఆయన ఉపన్యసించాడు

కాంగ్రెసు సిద్ధాంతాలను, విధానాలను బలపరుస్తూ నాసిక్ కాంగ్రెసులో అన్ని సమస్యలపైన ఇంచుమించు ఏకగ్రీవంగా తీర్మానాలు చేయబడినప్పటికీ కాంగ్రెసు నాయకులమధ్య విభేదాలు కలవని ఇంకా కొందరు అనడం విచిత్రంగా వుందని సర్దార్ పటేల్ పేర్కొన్నాడు

'కాంగ్రెసులో అసంతృప్తి పెచ్చుపెరిగిందనీ, ఆ సంస్థ ఛిన్నాభిన్నమై పోతున్నదని ఆదిలో వారు భావించారు కాని వారి ఊహలు యథార్థం కావని నాసిక్‌లో తేలిపోయింది దానితో నాసిక్‌లో ఏమి జరిగినప్పటికీ కాంగ్రెసులో రెండు వర్గాలు ఉన్నవనే సంగతి మాత్రం యథార్థమని వారు అంటున్నారు

నాసిక్‌లో ప్రదర్శింపబడిన ఐక్యత మీ కందరకు తెలిసినదే నాసిక్ కాంగ్రెసు ముగిసిన వెంటనే మన ప్రధాని చేసిన ఉపన్యాసాన్ని కూడా మీరు చదివేవుంటారు కాంగ్రెసులో విభేదాలు కలవనే అంశం అసత్యమని ఆయన స్పష్టం చేశాడు కాంగ్రెసులో ముఠాలులేవు, ఇకముందు వుండవు కూడా

'కాంగ్రెసువాదులు కనక సంకుచిత మనస్తత్వంతో స్వల్పవిషయాలకోసం తగవులాడుకుంటూవుంటే, కాంగ్రెసును మనం ముందుకు తీసుకుపోలేము మన కృషికి విఘాతం కలుగుతుంది అందుచేతనే స్వల్ప విషయాలను వదలి మొత్తం దేశశ్రేయస్సు దృష్ట్యా కాంగ్రెసు వాదులు తమ కార్యకలాపాలను కొనసాగించాలని నేను ఎప్పుడూ చెబుతూ వుంటాను ఒక సజీవమైన సంస్థగా పురోగమించగల శక్తి సామర్థ్యాలు కాంగ్రెసుకు కలవని నాకు పూర్తిగా విశ్వాసం వుంది

కాంగ్రెసు వాదులు స్వార్థచింత విడనాడి అధికార పదవుల వ్యామోహానికి వశంకాక, స్వార్థ సాధనకోసం పదవులను వినియోగించకుండా ప్రవర్తించడమే నేడు ముఖ్యంగా కావలసింది

అత్యవసర వస్తువుల కొరత ఏర్పడి నప్పుడు కంట్రోల్స్ అవసరమవుతుంది కంట్రోల్స్ అవినీతి వ్యాప్తికి కారణమై, దోషాదమైనప్పటికీ వాటివల్ల కొన్ని సమయాలలో ప్రజలకు కొంత ఉపకారం కలిగినప్పటికీ ప్రజల సౌకర్యం కోసమే వాటిని అమలు జరపవలసి వస్తున్నదని మరవరాదు తగినంత ఆహారం దేశంలో ఉత్పత్తికానందున ఆహారపదార్థాలపై కంట్రోలు అమలు జరపవలసివచ్చింది బెంగాల్ కరువులో పదిలక్షలమంది ప్రజలు మరణించారు తిరిగి అలాంటి సంఘటన జరగకుండా మనం ఆహార పదార్థాలను దిగుమతి చేసుకుంటున్నాం

"ప్రపంచంలో మన యువకులు స్వశక్తిపై ఆధారపడి జీవించడానికి వీలుగా ప్రస్తుతం మన విద్యావిధానం లేదు డిగ్రీలు సంపాదించిన పిమ్మట ఉద్యోగాలకోసం వెదుక్కోవడమే విద్యార్థుల పనిగావుంది ఉద్యోగాలు దొరకని నిరాశతో వారు తరుచు అతివాద పార్టీలలో చేరడం కూడా జరుగుతున్నది వ్యావసాయిక, పారిశ్రామిక రంగాలలో మన విద్యార్థులు స్వయంగా కృషి చేయడానికి వీలైన బోధనాపద్ధతులద్వారా విద్యా విధానాన్ని సంస్కరించాలి

'గాంధీజయంతి ఉత్సవాలు చేసేటప్పుడు మనం ముందుగా కొంత ఆత్మపరిశీలన చేసుకోవాలి గాంధీజీ సిద్ధాంతాలను మనం సరిగా అనుసరిస్తున్నామో లేదో చూచుకోవాలి గాంధీజీ ప్రబోధించిన సిద్ధాంతాలన్నీ మనం ఆచరణలో పెట్టడం లేదనే చెప్పాలి మనం అలాచేస్తే దేశం ఇలా వుండేదికాదు నేనైనా గాంధీజీ ఉపదేశాలను తు చ తప్పకుండా అనుసరిస్తున్నానని చెప్పలేను మానవ సహజమైన బలహీనతలు కొన్ని ఉండక తప్పదు, అయినా గాంధీజీ సిద్ధాంతాలకు అనుగుణంగా జీవించడానికే నేను సదా కృషిచేస్తున్నాను

"గ్వాలియర్‌లో విద్యార్థులపై కాల్పులు జరిగినప్పుడు నేను చాలా బాధపడ్డాను మనం సేనలను, పోలీసులను ఉంచింది విద్యార్థులపై తుపాకులు కాల్చడానికి కాదు ప్రస్తుతం ఈ విషయమై విచారణ జరుగుతున్నందున ఇంతకుమించి చెప్పను విచారణ సంఘంవారి నిర్ణయాలు పూర్తిగా అమలు జరుగుతాయి

'బుద్ధినైపుణ్యం, సుసాంప్రదాయాలుగల మధ్యభారత్ ప్రజలు తమ స్వల్ప వివాదాలను అంతరింప చేసుకోగలరనే నా విశ్వాసం ప్రతివ్యక్తి తన స్వంత సంస్థానం విషయం మరచి తాను మధ్యభారత్ పౌరుడననే భావించుకోవాలి. నామటుకు నేను పలానా రాష్ట్రంలో నివసిస్తున్నాననికాక భారత పౌరుడననే భావించుకుంటున్నాను మధ్య భారత్‌లో బ్రాడ్‌గేజి రైలుమార్గం సౌకర్యాలు ఏర్పాటుచేయడానికి కేంద్రప్రభుత్వం శక్తికొలది తోడ్పడుతుంది

'ప్రజల సహకారం లేనిదే ప్రభుత్వం చేసే కృషి జయప్రదం కానేరదు స్వాతంత్ర్యం సంపాదించడంతో అన్ని కోరికలు సిద్ధించినట్లేనని ప్రజలు భావించరాదు ప్రజాస్వామ్యాన్ని సుదృఢం చేయడానికి ప్రజలు ఇతోధిక త్యాగాలు చేయవలసిన అగత్యంవుంది.

'ఇదివరకు ఎవరైనా కాంగ్రెసును వ్యతిరేకించినప్పటికీ ఇప్పుడు దాని సిద్ధాంతాలను అంగీకరించి కాంగ్రెసులో చేరగోరే వారిని విశాలదృష్టి హృదయంతో కాంగ్రెసు వాదులు ఆహ్వానించాలి లోగడ బ్రిటిష్‌వారు చేసిన అత్యాచారాలను కూడా మరచి ప్రస్తుతం కాంగ్రెసు వారిని స్నేహితులనుగా భావిస్తున్నది అందుచేత ఎప్పుడో కాంగ్రెసును వ్యతిరేకించారనే కారణంతో ఎల్లకాలం వారు కాంగ్రెసులో చేరరాదనడం కూడదు"

కాంగ్రెసువాదులకు సలహా

నేడు సర్దార్ పటేల్ రెసిడెన్సీ భవనంలో కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో కూడా ప్రత్యేకంగా ఉపన్యసించాడు కాంగ్రెసు వాదులు తమలో విభేదాలను విస్మరించి రాష్ట్రంలోగల విధ్వంసక శక్తులను నిర్భయంగా ఎదిరించాలని ఆయన కార్యకర్తలను ఉద్బోధించాడు కాంగ్రెసు కార్యకర్తలు గాంధీజీ సూచించిన నిర్మాణ కార్యక్రమాలను వదిలి తమలోతాము కలహించుకుంటూ, కాంగ్రెసు సంస్థకే హానిచేస్తున్నందుకు ఆయన విచారం వెలిబుచ్చారు. కాంగ్రెసు వాదులే కాంగ్రెసుకు శత్రువులుగా ప్రవర్తించడం చూస్తే తనకు బాధాకరంగా వుందన్నారు ఇందువల్ల కాంగ్రెసు ప్రతిష్ఠ దెబ్బతింటున్నదనీ. గాంధీ టోపీకి ఈ రోజులలో విలువలేకుండా పోయిందనీ అన్నాడు, ప్రతివారు ఆత్మపరిశోధన చేసుకుని ఇందుకు కారణం ఏమిటో అన్వేషించాలన్నాడు

తర్వాత గ్వాలియర్ సంఘటనలను గురించి ప్రస్తావించి, అక్కడ కాంగ్రెసువాదులు బయటకు రావడానికే భయపడ్డంచూస్తే కాంగ్రెసు మరణించినట్లుగా కన్పడుతున్నదనీ బ్రిటిష్ వారి నెదిర్చి ధైర్యంగా పోరాడినవారు బాలురను చూచి భయపడిపోతున్నారనీ సర్దార్ పటేల్ హెచ్చరించాడు. కాంగ్రెసులోగల కుళ్లును కడిగివేయని పక్షంలో రాబోవు ఎన్నికలలో కాంగ్రెసు జయంపొందగలదని ఆశించడం కష్టమని ఆయన విశదం చేశాడు అందరూ ఐకమత్యంతో కాంగ్రెసును బలపరచాలని ఆయన విజ్ఞప్తి చేశాడు ఈ సమావేశంలో నాలుగువందలమందికి పైగా కాంగ్రెసువాదులు పాల్గొన్నారు

అంతకుముందు సర్దార్ పటేల్ మధ్యభారత్ అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సభలో ఒక గంటసేపు ఉపన్యసించాడు అసెంబ్లీ పార్టీ సభ్యులు అత్యధిక ఓట్లతో తమ నాయకుణ్ణి ఎన్నుకోవాలని ఆయన వారికి సలహా యిచ్చాడు

బీహారుకు లక్షపౌనుల పాలపొడి

ఉచితంగా పంపడానికి మిత్రరాజ్యసమితి సంస్థ నిర్ణయం

పాట్నా అక్టోబర్ 2—

బీహారుకు లక్షపౌనుల పాలపొడిని ఉచితంగా యివ్వగలనని [illegible] బాలబాలికల ఆత్యవసర సహాయనిధి నేడు ప్రకటించింది.

విపణి వీధి

మద్రాసు అక్టోబర్ 3—

అమ్మకం వస్తు		రు అ పై
నవరం చిల్లరధర	..	76- 2-0
పొట్లా బంగారం	..	113 8-0
మూసా బంగారం	.	111- 4-0
వెండి వందతులాలు	.	183 8-0
వెండి చిల్లర ధర	.	1-14-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ వరకు (కోరమాండల్)	215-0-0	216-0-0
వేరుశెనగ నూనె బజారు ధర		
3% ఎస్. ఎఫ్. ఎ. సెప్టెంబర్		422- 0-0
అక్టోబరు 3%		
నవంబర్ 3%		390- 0-0
నవంబర్, డిసెంబర్	414-0-0	415- 0-0
డిసెంబర్, జనవరి		380- 0-0

ఆముదం

'నరసారావుపేట్లు' (500 పౌన్లు)	345-0-0	350- 0-0

కొబ్బరినూనె

37½ పౌన్లుగలడబ్బా 1 కి	40. 8-0	40-12-0

పంచదార

మార్ హౌరా	(2 అందర్)	93- 0- 0
"లోహట్"	..	91-10- 6
సరయా"	..	91- 3- 3
'మతి హోలియా"	..	92- 0-11
"ఉయ్యూరు"	..	90-12-
"గౌరి"	..	93- 7-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 3—

అమ్మకం వస్తు		రు అ.పై
పొట్లా బంగారం	....	112- 6-0
వెండి 100-తులం	....	182 10-0
నవరసు	....	75-14-0

ఢిల్లీమార్కెట్ ధరలు

[బన్సీధర్ బనియామల్, గడోడియా మార్కెట్]

ఢిల్లీ అక్టోబర్ 2—

నిర్యాసం (84½ పౌనులు)	మణుగు 1 కి రు	558—
లవంగాలు	..	185—
గోంతి	..	210—212
యాలకులు	..	130—140
వక్కలు	..	87—118
పసుపు (ఈరోడ్)	..	50—
,, (నిజామాబాద్)	..	46—48
,, (దుగ్గిరాల)	..	48—
టిప్‌టూర్ కొబ్బరి	..	84—88
సగ్గుబియ్యం	..	59—
మిర్చి	..	88—105
జీలకర్ర	..	50—88
ధనియాలు	..	90—110
వాము (కర్నూలు)	..	55—60
సోంపు	..	40—60
మెంతులు	..	38—43
మామిడివరుగు	..	30—70
గసగసాలు	..	77—78
బాదం	..	88—140
కిస్మిస్	..	—120
జీడిపప్పు	..	—145

న్యూయార్క్ ప్రత్తి (డిసెంబర్)

న్యూయార్క్, డిసెంబర్ 2—

నేటి ఓపెనింగ్	....	39 76
నేటి క్లోజింగ్	....	40.52

1950 అక్టోబర్ 4 బుధవారం
వికృతినామ సంవత్సర
భాద్రపద బహుళ అష్టమి
అష్టమి రా॥ 8-46 గంటలవరకు
ఆర్ద్ర నక్షత్రం ప॥ 2-38 గంటలవరకు
వర్జ్యం: రా॥ 3-27 నుంచి 5 13 గంటలవరకు

వరద దెబ్బనుంచి కాశ్మీర్ లోయ రక్షణ

పంచవర్ష ప్రణాళిక

శ్రీనగర్ అక్టోబర్ 2—

కాశ్మీర్ లోయను వరద దెబ్బనుంచి కాపాడేందుకై తయారుచేయబడుతున్న పంచవర్ష ప్రణాళికనుగురించి చర్చించేందుకుగాను కాశ్మీర్ మంత్రివర్గం త్వరలో సమావేశం కానున్నది

(2 వ కాలం తరువాయి)

తట్టుకొని దేశపు ఆర్థిక వ్యవస్థ నిలవగలదు మనకు చాలగా మిగిలిన ధాన్యాన్ని బజారుకు పంపడం, మనదారం మనం వడుక్కుని, మన బట్ట మనం నేసుకోవడం, మిగిలిన బట్టను ఇతరులకోసం ప్రత్యేకించడం, ఈ మొదలైన పనులవల్ల మనకు మనం సహాయం చేసుకొంటూ ఇతరులకు సహాయపడాలి అందరూ ఈ విధంగా ప్రవర్తిస్తే మన గ్రామాలు చక్కగా అభివృద్ధి పొందుతాయి"

ఇండియా ఆహార శాఖామంత్రి శ్రీ కె ఎమ్ మున్షి తన రాష్ట్ర (బొంబాయి) ప్రజల కొకసందేశమిస్తూ గ్రామాలలోని చెత్త-చెదారం యావత్తూ ప్రోగుచేసి దానిని కంపోస్టు ఎరువుగా తయారుచెయ్యాలని విజ్ఞాపనచేశాడు ఇంతవరకు మన బంగారం అంతా ఆహార ధాన్యాలను కొనడంలో విదేశాలకు పోయిందని, ఇప్పుడు మన ధాన్యాలు మనమే పండించుకునేయాన సౌభాగ్యం తిరిగి పొందాలని, గ్రామాలలోని చెద్దనంతా కంపోస్టు ఎరువుగామార్చి దానితో మన పొలాలను సారవంతం చెయ్యడంద్వారా అది సిద్ధిస్తుందని ఇతర ఆసియా దేశాలు తమ చెత్త-చెదారాన్ని ఆహారంగా మార్చుకొంటున్నాయని, మనకుమాత్రం అది సాధ్యమేనని అన్నాడు.

సహజ సౌందర్య

పెంపొందించుటకు ప్రతి స్త్రీ దినం కామినియా ఆయిల్ ఉపయోగించి వారి శిరోజ సౌందర్యాన్ని పెంపొందింప జేసుకుంటున్నారు అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది మెదడుకు చలవనిస్తుంది బుద్ధి నైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్
రిజిస్టర్డు
ఉచిత శాంపిల్‌సీసాకు ఒకఅణా స్టాంపు పంపండి

ఆటో దిల్ బహార్
రిజిస్టర్డు
మనోహరమైన పరిమళ ద్రవ్యం

ప్రాచ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది దీని పరిమళం ఎంతకూ తగ్గకుండ, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత శాంపిల్‌సీసాకు 4 అణాలస్టాంపు పంపండి.
అంపరు పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుచుంది.
హోల్ ఏజెంట్లు
ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

7 నిమిషాలలో తీట క్రిముల సంహారం

మీ చర్మములో దాదాపు 5 కోట్ల అతిసూక్ష్మమైనగ్రంథులున్నాయి వాటిలోసూక్ష్మక్రిములుదాగివుండి విపరీతమైన తీట, జిలల, చర్మం వాపు మంటలు, పొరలు పూడిపోవడం గోకుడుపుండ్లు, తామర, సొరెమున్స్, నల్లకురుపులు, మొటిమలు, పాదాలపై కురుపులు మున్నగునవి బయలుదేరుటకు కారణమౌతాయి సామాన్య చికిత్సమూలంగా తాత్కాలికోపశమనం మాత్రమే కలుగుతుంది. ఎందుకంటె, అవి ఈ బాధలకు మూలకారణమైన క్రిములను చంపవు. ప్రస్తుతం క్రొత్తగా కనిపెట్టబడిన నిక్సోడర్మ్ (NIXODERM) ఏడు నిమిషాలలో అట్టి క్రిములను సంహరిస్తుంది. వారంరోజులలో చర్మం యథారీతిగా మృదువుగా, పరిశుభ్రంగా ఆకర్షణీయంగా తయారవడానికి పూచీ. ఇలాకాక పోతే, ఖాళీ ప్యాకేజిని పంపితే సొమ్ము వాపసుచేయబడుతుంది పూచీగలనిక్సోడర్మ్‌ను (NIXODERM) మీ కెమిస్టునుండి నేడే మీరు కొని, చర్మవ్యాధులకు మూలకారణాన్ని తొలగించుకొండి

Nixoderm చర్మ వ్యాధులకు
నిక్సోడెర్మ్

యం. & యస్. యం. రైల్వే
మదనపల్లి టవున్ - అవుట్ ఏజన్సీ

మదనపల్లి టవున్‌లో యం. యస్. యం. రైల్వే అవుట్ ఏజన్సీ ఆఫీసు ప్రారంభించుటకు టెండరు దరఖాస్తులు అంగీకరించ బడును.

అంగీకరించ బడ్డ కంట్రాక్టరు 1950 సం॥ డిసెంబరు నెల 1 వ తేది నుంచి పని ప్రారంభించ వలయును

నిబంధనలకు, యితర వివరములకు, టెండరు సమర్పించినవారి వద్ద రు 10 చెల్లించి అప్లికేషన్ తీసుకొనవచ్చును టెండరుదారు ఈ రైల్వే పే మాస్టరు అండ్ క్యాషియరు వద్ద రు 1000/- చెల్లించిన డ్యూప్లికేటు రశీదును, అప్లికేషన్ ఫారంతో జత పరచియుండు, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును పూర్తిచేసి పంపవలెను

ఈ రైల్వే జనరల్ మానేజరు, టెండరుదార్లను పరిశీలించి ఎన్నుకొనుదురు వారి పుత్తరవు ఆఖరు చట్టబద్ధమైనది

నిరాకరించ బడ్డ టెండరుదార్ల సైకం వాపసు చేయుచూ అంగీకరించ బడ్డ వారి సైకం డిపాజిట్టులో, వారి పని పూర్తియగు వరకు వుంచుకొనబడును

1950 సం॥ అక్టోబరు 25-వ తేదీలోగా సీలు వేసిన టెండర్లు పంపుకొనుచూ, టెండరుకవర్లపై "అవుట్ ఏజన్సీ ఆఫీసు మదనపల్లిటవున్" అనివ్రాసి పంపుకొనవలెను

పై తేదీకి తరువాత వచ్చు టెండర్లు డిపాజిట్టు, ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటు లేనివి టెండర్లుగానీ అంగీకరించబడవు

మద్రాసు-3
27-9-50
కె యల్ క్రాఫోర్డు
చీఫ్ కమ్మర్షియల్ మేనేజరు.

ఇనుప పుర మేకులు
మేము తయారు చేస్తాము
వివరములకు:
ఏ. బాలకృష్ణ అయ్యర్ & కంపెనీ,
పి బి నెం 41 ఎర్నాకులం, (కొచ్చిన్)

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express Press Old Madras Club Compound, 'CLUB HOUSE Mount Road, Madras

మీరు మెక్లీన్‌తో నేడు పళ్లు తోముకున్నారా?



నోటిని పరిమళభరితం మొనర్చి దుర్వాసనను నివారిస్తుంది

చిగుళ్లను విరివిచేసి మీ చిగుళ్లను సంరక్షిస్తుంది

పళ్లమీది మరకలను తొలగించి వాటిని ధవళతర మొనర్చుతుంది

ఒక ట్యూబు మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్‌పేస్టును కొనండి అది ఎంత శుభ్రంగా స్వచ్ఛంగా ఉంటో చూడండి సొగసుగా ముద్రించిన ట్యూబు, మెటిల్ సీల్లి వాల్వ్, మరియు మూరె, ఆధునిక విజ్ఞానశాస్త్రప్రకారం చేయగలంత పరిశుభ్రంగా తయారైనది కనుక, దాని రక్షణకు ఇంతగా శ్రద్ధవహించడం అవసరం, సముచితంకూడా.

నేడే మెక్లీన్స్ కొనండి!

MTX 419

సంచిక 232
8 పేజీలు అణా ::
:: ఒక అణా
మద్రాసు: గురువారం
5-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 100102

రష్యా- మిత్రరాజ్య... తెగిపోకపోవచ్చు

న్యూయార్క్, అక్టోబర్ 4— మిత్రరాజ్యసమితి సమావేశాల నుంచి రష్యా తిరిగి వాకౌట్ చెయ్యడం ఇప్పట్లో జరగదని నమ్మడానికి ఒక నిదర్శనం కానవస్తున్నది. రష్యన్ ప్రతినిధివర్గంవారి కార్యాలయానికై అందమైనపేట వెస్ట్‌ఛెస్టర్‌లో ఒక భవనాన్ని తీసుకున్నారు. వీరు ఇంతకుముందు గల భవనం అద్దె కాలం ఇప్పుడే పూర్తి అయింది.

1952 ... పేకరమైన ... కాగలదని శ్రీ ... యోగి కోన్క్య ... కొరియాకు ... మూడవ ప్రపంచ ... ప్రారంభ హేతువు

“మరొక ప్రపంచ సంగ్రామం వస్తే, సర్వవినాశనం తప్పదు”: హెచ్చ

యుద్ధప్రమాదాన్ని హెచ్చించగల ఏ దుడుకు చర్య తగదని అగ్రరాజ్యాలకు వినతి

ధాన్యం దొంగరవాణా చేసిన దర్భాంగా వ్యాపారి డిటెన్షన్

పాట్నా, అక్టోబర్ 4— దర్భాంగాజిల్లా జైనగర్‌లో ఒక ప్రముఖ వ్యాపారస్థుడు ప్రివెంటివ్ డిటెన్షన్ ఉత్తరువు ప్రకారం డిటెయిన్ చేయబడ్డాడని ఇక్కడికి వార్తలు వచ్చాయి.

మధుబని సబ్‌డివిజన్ బియ్యంమరలలో వున్న వడ్లను, బియ్యాన్ని అమ్మకూడదని లోగడ సబ్‌డివిజనల్ ఆఫీసర్ చేసిన ఉత్తరువులకు ప్రతికూలంగా ఈ వ్యాపారస్థుడు 4000మణుగుల బియ్యాన్ని, వడ్లను జైనగర్ నుంచి నేపాల్‌కు రవాణా చేశాడట.

ఈయనను "సి" క్లాస్ బందీగా దర్భాంగా జైలులో నిర్బంధించారు.

ఉత్తర కొరియాకు చైనా నుంచి సహాయం వస్తున్న సూచనలు

పెద్ద కాన్వాయ్ దళాలు బయలుదేరి కన్పారంటగా ఏటిపై విమానదాడులు జరిగినవట

టోకియో, అక్టోబర్ 3— కమ్యూనిస్టు మంచూరియా నుంచి ఉత్తర కొరియాకు నూరుమైళ్ళ పొడవుగల పెద్ద కాన్వాయ్‌దళం, ట్రక్కులు, శతఘ్నులు మున్నగు వాటితో, యుద్ధంలో దెబ్బతిన్న ఉత్తర కొరియన్‌లకు సహాయంగా వస్తున్నదని ఒక అమెరికన్ పర్యాలోకన వైమానికుడు నేడు సమాచారం కొనివచ్చాడు.

మంచూరియా పరిహద్దునుంచి దక్షిణదిశగా ప్యాంగ్‌యాంగ్‌వైపు వస్తున్న పెద్దదళాలపై కొరియాలోని మిత్రరాజ్య విమానాలు దాడులు జరిపాయని నేడు న్యూయార్క్ రేడియో వార్తలు తెల్పుతున్నాయి.

ఆయితే పైన పేర్కొన్న కాన్వాయ్‌దళం సరిహద్దున ప్రవేశించినదో లేదో అమెరికన్ వైమానికుడు స్పష్టపరచలేదు. కాని, సరిహద్దుకు ఆగ్నేయంగా 100 మైళ్లలోగల ఉత్తర కొరియా రాజధాని ప్యాంగ్‌యాంగ్ దిశగా వెళ్తున్నదన్నాడు.

న్యూయార్క్ రేడియో టోకియోలోని అమెరికన్ వైమానిక కార్యాలయం ప్రతినిధిని పేర్కొని, మంచూరియానుంచి సైన్యాలు వస్తున్నవో; ప్రజలు వస్తున్నారో అతడు వివరాలను తెల్పలేదని బ్రాడ్‌కాస్ట్ చేసింది.

లిన్ పియావ్ నాయకత్వాన చైనీస్ కమ్యూనిస్టు సైనికులు యాలూ నదిని దాటి ఉత్తర కొరియాలో చొరబడ్డారంటూ నేషనలిస్ట్ వర్గాలద్వారా వచ్చిన వార్తలు మొంతమాత్రం ధ్రువపడలేదు. అవి వెలువడిన వెన్వెంటనే అమెరికన్ వైమానికుడు పైన తెల్పిన రీతిగా తెల్పావార్తలు తెచ్చాడు.

దక్షిణ కొరియన్లు మంచూరియా వరకు పురోగమిస్తారట

మూడవ దక్షిణ కొరియన్ సైనిక కార్యాలయ ప్రధాని లెఫ్టినెంట్ కర్నల్ జాంగ్ శే హియోక్ నేడు యాంగ్‌యాంగ్ (కొరియా)లో క్రింది విధంగా అన్నాడు:

"మా సైన్యాలు మంచూరియా సరిహద్దువరకు ముట్టడులు జరుపుతూ పోగలవు. మంచూరియా సరిహద్దును అవి చేరడానికి ఒకటి, రెండు నెలలు మాత్రమే పట్టగలదు. ఏమైనా శీతాకాలంలోగా అవి మంచూరియా సరిహద్దును చేరుకోగలవు."

మూడవ ఉత్తర కొరియన్ డివిజన్‌కు చెందిన అగ్రిదళాలు, 38 వ అక్షాంశరేఖలోపల 30 మైళ్ళ దూరానగల చోన్‌జిన్‌వద్ద ఉత్తర కొరియన్ల వెనుకనాగంలోని 200 మంది సైనికులతో పోరాటం జరుపుతున్నాయి.

సుమారు 6000 మందినుంచి 7000 మంది వరకుగల ఉత్తరకొరియన్లు వన్‌సాన్ వరకు వెనుకకుగు వెయ్యడానికై ఈ 200 మంది సైనికులు దక్షిణకొరియన్లను ప్రతిఘటిస్తున్నారు. వన్‌సాన్ నగరం తూర్పుతీరంలో కీలకమైన ప్రాంతం, ప్యాంగ్‌యాంగ్‌కు తూర్పున 90 మైళ్ళలోను. దక్షిణకొరియన్ దళాలకు ఈశాన్యంగా ఇంకా 80 మైళ్ళలోను వుంది.

ఉత్తర కొరియన్లు వన్‌సాన్‌నుంచి తీవ్ర ప్రతిఘటన జరపగలరట.

నేటి వునయం 8-30 నిమిషాలకు యాంగ్ యాంగ్‌నుంచి ఉత్తర, ఒక్కొక్కోత్తర దిశగా ముట్టడులు జరిపిన దక్షిణ కొరియన్లు ఆయుధ ... పురోగమించారు.

దక్షిణ కొరియన్ సైనికులు 38 వ అక్షాంశ రేఖలోపల మొత్తం 20,000 మంది వున్నారు.

దక్షిణ కొరియన్ సైనికులకు సలహాలు

ట్యాగూ, అక్టోబర్ 3— ఉత్తర కొరియాలో ప్రవేశించిన దక్షిణ కొరియన్ సైనికులు అనుసరించవలసిన కొన్నిసూత్రాలపట్టికను దక్షిణ కొరియన్ ప్రధాన సైనిక కార్యాలయంవారు ప్రకటించారు. ఈ పట్టికలో గల అయిదు సూత్రాలు యివి.

ఒకటి— ఉత్తర కొరియన్ సోదరులు విముక్తి చెయ్యబడిన సోదరులు గాని, శత్రువులు కారు.

రెండు— వారికి భావి కొరియా పౌరసత్వాలు కలవు. వారి ఆస్తిపాస్తులను కాపాడితీరాలి.

మూడు— దక్షిణ కొరియన్ సైనికుడు ఉత్తర కొరియన్ సోదరునికి రక్షకుడుగాని, విజేత కాడు.

నాలుగు— ప్రజాస్వామిక దేశం సైన్యాలు ప్రజలకు ప్రయోజనకరమేగాని, నొప్పికి కాదని దక్షిణ కొరియన్ సైనికుడు కార్యరూపంలో చూపాలి.

అయిదు— ప్రతి దక్షిణ కొరియన్ సైనికాధికారి, సైనికుడు కూడా ప్రజాస్వామ్యానికి రాయబారి వంటివాడు. ప్రజాస్వామిక పరిపాలన కమ్యూనిస్టు డిక్టేటర్ల నిరంకుశ పరిపాలనకంటె ఉత్తమమైనదని సౌశీల్య దాక్షిణ్యాది సద్గుణాలద్వారా వారు నిరూపించాలి.

మెకార్థర్ హెచ్చరికకు సమాధానం రాలేదట

వాషింగ్టన్, అక్టోబర్ 3— ఉత్తర కొరియన్ సైన్యాలు శరణాగతి కాకపోతే అవి సర్వనాశనం చెయ్యబడగలవంటూ గత ఆదివారంనాడు జనరల్ మెకార్థర్ చేసిన హెచ్చరికకు ఉత్తర కొరియన్ నాయకులవద్ద నుంచి ఇంతవరకు సమాధానం వచ్చిన జాడ కానరాదు.

మెకార్థర్ హెచ్చరిక గంట గంటకు ఉత్తర కొరియన్ భాషలో బ్రాడ్‌కాస్ట్ చెయ్యబడుతున్నది. ప్యాంగ్‌యాంగ్ మీదను, ఇతర ఉత్తర కొరియన్ నగరాల మీదను, ఉత్తరకొరియన్ సైనికులు గల ఇతరప్రాంతాల మీదను మెకార్థర్ హెచ్చరిక గల 25,00,000 కరపత్రాలు ఏక కాలంలో పడవేశారు.

(మిగతా 2 వ పేజీలో)

పసిఫిక్ వ్యవహారాల మహాసభలో ఇండియా ప్రధానమంత్రి ప్రసంగం

లక్నో, అక్టోబర్ 3— తృతీయ ప్రపంచ సంగ్రామానికి ఎదురుచూస్తున్నవారు ఏ సమస్యలను పరిష్కరించక, కొత్త చిక్కులను తెచ్చిపెట్టిన గత రెండు ప్రపంచ యుద్ధాల గుణపాఠాన్ని విస్మరించరాదని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ పసిఫిక్ వ్యవహారాల సంస్థ పదకొండవ సమావేశాన్ని నేడు ప్రారంభించిన సందర్భాన ఉద్ఘాటించాడు.

"తృతీయ ప్రపంచ సంగ్రామానికి దారితీయగల ఏ దుడుకు చర్యలకు తొందరపడి దిగరాదు. మరొక యుద్ధమే సంభవిస్తే, అది మానవ జాతికి అపరిమితమైన వినాశాన్ని తెచ్చిపెట్టగలదు. ఈ సత్యాన్ని ఎవ్వరు కాదనజాలరు" అని కూడా ఆయన అన్నాడు.

పండిట్ నెహ్రూ ఈ సందర్భాన ఇంకా ఈ విధంగా అన్నాడు:

"మనూరుగా గత మూడుమాసాలనుంచి కొరియాలో ఒక చిన్నయుద్ధం జరుగుతూవుంది. అయితే ఆ యుద్ధంలో మరొక ప్రపంచ సంగ్రామానికి అంకురార్పణ చేసేటట్లు లేకపోలేదు. ఆ యుద్ధం ఇతర దేశాలకు విస్తరించరాదని, అక్కడనే ముగిసిపోవాలని ప్రపంచంలోని దేశాల ప్రజలు అభిలషిస్తున్నారు.

"అలాగాక, ఆ యుద్ధం విస్తరించడం అవసరమని, దానివల్ల కొన్ని ముఖ్యసమస్యలు పరిష్కారం కావచ్చునని - కొందరు సైనిక నేతలు ఇప్పటికీ సూచిస్తున్నారు. కాని "పెరుగుట విరుగుట కొరకే" అన్నచారిత్రకసత్యం వీరు గ్రహించలేకున్నారు. మితిమీరి వ్యవహరించడంవల్ల పతనం పొందడమే గాక కొత్త చిక్కులలో ఇరుకుకొనవలసివస్తుందని వీరు గమనించలేక పోతున్నారు.

"పాశ్చాత్యరాజ్యాలు ఆసియా పరిస్థితి పరిణామంను ఈనాడు ఒక్కవిధంగా గాక అనేకవిధాలుగా అనేక దృక్పథాలతో యోచించవలసివున్నది. ఈ పరిణామం చారిత్రకమైనది.

"ఆసియాలోని రాజ్యాల మధ్య ఒక విచిత్రమైన అభిమానం ఏర్పడివుంది. ఆసియాలోనున్న మనం ఏ దేశానికి చెందినవారమైనప్పటికీ పరిసర రాజ్యాల సమన్వయము. పెక్కు పాశ్చాత్యరాజ్యాలకంటె [illegible] వున్నాము.

"ఆసియా రాజ్యాలకు, పాశ్చాత్య రాజ్యాలకు మధ్య ఇతోధిక సమరసభావం ఏర్పడడం అవశ్యకమని నేను భావిస్తున్నాను. ఆసియా దేశాలలో నేడు పరివ్యాప్తమైవున్న స్వాతంత్ర్య చైతన్యోత్సాహాలను, కలోనియల్ పరిపాలనపట్ల ఏర్పడ్డ వైముఖ్యాన్ని గుర్తించవలసినదిగా పాశ్చాత్యరాజ్యాలను కోరుతున్నాను. స్వాతంత్ర్య సంవాదవేదృతో ముందుకు దూకుతున్న కోటానుకోట్ల ఆసియా ప్రజల దృష్టిలోనే ఆసియా సమస్యలను పరిశీలించవలసినదని ఈ సమావేశంలో పాల్గొంటున్న విబుధులను కోరుతున్నాను."

నేటి సమావేశంలో పండిట్ నెహ్రూకు సిమ్మట జాపనీస్, అమెరికన్ ప్రతినిధి వర్గాల నాయకులు కూడా సంభాషించారు.

పది సంవత్సరాలనుంచి ప్రపంచంలో ఏ రాజ్యంతోను సంబంధంలేకుండా జపాన్ వేరు చెయ్యబడిందని, జపాన్ పాల్గొన్న తొలి అంతర్జాతీయ సమావేశం ఇండియాలో జరగడంలోని అంతర్యాన్ని, ప్రాధాన్యాన్ని జాపనీస్ ప్రజలెప్పటికీ మరువజాలరనీ జపాన్ ప్రతినిధివర్గ నాయకుడు కొమాకియో మట్సువోకా అన్నాడు.

పసిఫిక్ వ్యవహారాల సంస్థ కృషి

పండిట్ నెహ్రూ తన ఉపన్యాసాన్ని కొనసాగిస్తూ పసిఫిక్ వ్యవహారాల సంస్థతో సుమారు 20 సంవత్సరాలకుపైగా తనకు పరిచయం కలదని - ఆదిలో ఈ పరిచయం అంతంతగానే వున్నా ఆ తర్వాత అది సాన్నిహిత్యంగా పరిణమించిందని, సంస్థ ప్రచురణలు పెక్కు తాను చదివానని, పసిఫిక్, దూరప్రాచ్య ప్రాంతాల సమస్యాపరిష్కారానికి సంస్థ సాగిస్తున్న కార్యక్రమం ప్రశంసనీయమైనదని అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:—

"రాజకీయ కారణాలవల్లనేమి, తదితర కారణాలవల్లనేమి దూరప్రాచ్య పరిస్థితుల పరిణామంలో ప్రపంచ సమస్యలు చిక్కుపడగలవని నేను చాలరోజులనుంచి భావిస్తున్నాను.

"ఒక విధంగా ఏ అపకారమైనా సంభవించడానికి, లేదా ఏ మేలైనా సమకూడడానికి దూరప్రాచ్యంగాని, ఆసియాలోని పెక్కు దేశాలు కాని కేంద్రం కాగలవనే నేను అనుకున్నాను.

"ఆసియా సమస్యలనుగురించి చర్చిస్తున్న ప్రజలు వాటి ప్రాధాన్యాన్ని తగినవిధంగా గ్రహించక, ఇతరప్రపంచ సమస్యలనుగురించే ముఖ్యంగా యూరపు సమస్యలనుగురించే శ్రద్ధ వహించి వ్యవహరిస్తున్నట్లుగా నాకు తెల్పుతున్నది. యూరప్ సమస్యలు ముఖ్యమైనవే కావచ్చుకాని అభివృద్ధిమార్గంలో పురోగమిస్తున్న ఆసియా సమస్యలపట్ల వారు ప్రపంచదృష్టితో పరిణామదృష్ట్యా అవసరమైనంత శ్రద్ధవహించడం లేదనే నా భావన.

"యూరప్‌లోను, ప్రపంచంలోని ఇతర ప్రాంతాలలోను జరుగుతున్న సంఘటనలు ఎంతో ముఖ్యమైనవని మనకు అందరకు తెలుసు. యూరప్‌లోను, ఇతర దేశాలలోను సంభవిస్తున్న మార్పులు త్రోసివేయదగినవి కావు. కాని చరిత్రదృష్ట్యా ఆసియా సమస్యలపట్ల కూడా శ్రద్ధవహించవలసిన ఆవశ్యకత ఈనాడు ఎంతైనా కలదని చెప్పకతప్పదు. అడుగు దేశాల అభివృద్ధి దృష్ట్యా, ఆహారాన్ని సమకూర్చుకోవడం అవసరం పరంగా, ఇంకా అనేక విధాల ఆసియా సమస్యలనుగురించి శ్రద్ధవహించడం అవసరమైనదని ఆస్థిమించి ఆసియా సమస్యలను సక్రమంగా అవగాహన చేసుకొని వర్తించవలసి వున్నదని నేను విశ్వసిస్తున్నాను.

"ఆసియా దేశాల పరిస్థితి ఇప్పుడు మార్పొందుతున్నది. ఈ మార్పుతోపాటు ఆందోళనావేదనలు కూడా కానవస్తున్నవి. ఆసియాలోని కొన్ని దేశాలలో ప్రశాంతి కానరాగా, మరికొన్నిటిలో కల్లోలం ప్రజ్వరిల్లుతున్నది.

"విదేశ దండయాత్ర [illegible] పేర్కొనడంలేదు. ప్రపంచంలోని వేర్వేరు దేశాలలో జరుగుతున్న సంఘటనలను గురించి, ముఖ్యంగా ఆసియా సంఘటనలను గురించే నేను చెబుతున్నది. ఆసియా విషయమై ఎక్కువ శ్రద్ధవహించడానికి దానిలో ప్రత్యేకాధిక్యం వున్నదని నేను వాదించబోవడం లేదు. ఎన్నో తరబడిని వెనుకబడివున్న ఆసియా ఇతర ప్రపంచ రాజ్యాలతోపాటు అభ్యున్నతికై పురోగమించగోరడమే దీనికి కారణం.

"మమ్ము వెనక అట్టేపెట్టి కాలం ముందుకు పరుగెత్తినది. కాలంతోపాటు ముందుకు పోలేక, తలవని తలంపుగా ఒక పుట్టాన్ని చేరుకొనడంతో మేము నడకకు మారుగా పరుగును ప్రారంభించవలసివచ్చింది. ఈ పరుగులో మేము తూలిపడవచ్చు. పడితే తిరిగి లేచి పరుగుకొనసాగించగలం. మెల్లగా నడిచే పక్షంలో ఇతర శక్తులు మాకు ప్రతిబంధకం కావచ్చు. పురాతనమైన ఆసియా వంటి ఖండం వున్నట్లుంది. పురోభివృద్ధికై పరుగు తీయడంలో ప్రమాదం గర్భితమై వుండక పోలేదు. కాని తప్పనిసరి పరిస్థితిలో పడ్డాము కనక మాకు గత్యంతరంలేదు. మా హృదయాలు అనంతమైన ఆవేదనతో పొగిలిపోతున్నవి. మా మనోవీధులలో పరంపరగా సమస్యలు పుట్టుకొస్తున్నమై వేగిరపెడుతున్నవి.

"మా పరిస్థితులను మీరు తెలుసుకోనగోరుతారా: మా ఆర్థిక, సాంఘిక రాజకీయ సమస్యలను గురించి కొంచెంగానైనా చర్చించండి. అయితే ఆసియా ప్రజల మనఃప్రవృత్తిని, ఆవేదనను గ్రహించాలంటే మీరు తీవ్రమైన కృషిచెయ్యవలసి వుంటుంది. ఆసియాలోని వేర్వేరురాజ్యాల సమస్యలువిభిన్న రూపాలలో వుంటవి. చివరవరకు వీటిని పరిష్కరించుకోవలసినది మేమే అయినప్పటికీ ఇతరులు ఈ పరిష్కారానికి సాయపడగలరు. లేదా చిక్కులైనా కలిగించగలరు. కోటానుకోట్ల ప్రజలకు తీరని సమస్యలతో ఆందోళనావేదనలను కలిగించి, కొన్ని సమయాలలో వక్రమార్గంలోను, మరికొన్ని సమయాలలో క్రమపంథాలోను నడవడానికి దారి చూపుతున్న ఈ సమస్యలను మీరు స్థూలంగానే కాక, సూక్ష్మంగా కూడా పరిశీలించవలసినదని నేను కోరుతున్నాను.

"ఆసియా పెద్దఖండం. ఆసియా రాజ్యాలమధ్య పరస్పరంగా అభిమానం కలదని అంటున్నాము. దాని అర్థం నాకు స్పష్టంగా కానరాలేదు. ప్రాచీనమైన సాంప్రదాయాలలో - ఆచారాలలో, సంపత్తులలో ఎంతో భిన్నత్వం కలదు. అయితే

(మిగతా 2 వ పేజీలో)

కృష్ణాజిల్లా ఆహారపరిస్థితిపై అసెంబ్లీలో అడ్జర్న్‌మెంటు ప్రతిపాదన త్రోసివేత

మద్రాసు, అక్టోబరు 4— కృష్ణా జిల్లాలోను, విశాఖపట్నంలోను ప్రభుత్వం క్రమవిరుద్ధంగా ధాన్యం సేకరించి ఎగుమతి చేస్తూ, ఆ ప్రాంతాల పట్ల అశ్రద్ధ చూపిన ఫలితంగా ఏర్పడిన ఆహార క్లిష్టతను గురించి చర్చించడానికి శ్రీ అయ్యదేవర కాళేశ్వర రావుగారు తెచ్చిన అడ్జర్న్‌మెంట్ తీర్మానాన్ని స్పీకర్ త్రోసివేశారు. ఇది అత్యవసరమైన సమస్యలకు సంబంధించినదికాదని కూడా ఈ సందర్భంలో స్పీకర్ చెప్పారు.

శ్రీ కాళేశ్వరరావుగారు ఈ ప్రతిపాదనను గురించి ప్రస్తావిస్తూ తమ జిల్లాలో ఈ మధ్యనే కృష్ణా జిల్లాలో ఆహార క్లిష్టత ఏర్పడిందన్నారు. అది మిగులు జిల్లా కావడంవల్ల ప్రభువారు అక్కడి పరిస్థితులు మామూలుగా వున్నట్లు తలపోస్తున్నారని అంటూ జిల్లానుంచి ధాన్యం అంతా సేకరించి, ఎగుమతి చేసిన తరువాత పరిస్థితులు విషమస్థితికి వచ్చినట్లు కనిపెట్టడం జరిగిందన్నారు.

దీనిపై స్పీకర్ మాట్లాడుతూ అడ్జర్న్‌మెంట్ ప్రతిపాదన ఇదివరకు చర్చ జరగని విషయానికి సంబంధించినదిగా వుండాలని అన్నారు.

దానిపై శ్రీ నాగరాజమనిగార్ మాట్లాడుతూ అనేక జిల్లాలలో పరిస్థితి ప్రమాదంగా వున్నదని తన జిల్లాలో గత రెండురోజులుగా బియ్యంలేవని చెబుతూ, రాష్ట్రఆహార పరిస్థితిని గురించి చర్చ జరపాలన్నారు.

సభానాయకుడు శ్రీ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ చర్చకు ఈ సమావేశంలో అవకాశం లేదని అంటూ సభ్యులు ప్రశ్నలువేసి సమాచారం సేకరించవచ్చునని తెలియజేశారు.

చైనా భూభాగంపై అమెరికన్ బాంబులు

పెకింగ్ ఆరోపణకు అమెరికా సమాధానం

లేక్ సక్సెస్, అక్టోబరు 3— ఆగస్టు 27 వ తేదీన అమెరికన్ బాంబర్లు "పొరపాటున" చైనా భూభాగానికి వెళ్లి, అంతంగ్‌కు ఈశాన్యంగా గల విమానాశ్రయ ప్రాంతం మీద తుపాకులు కాల్చినవని యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వం నేడు మిత్రరాజ్య సమితికి తెలియజేసింది.

తమ భూభాగం మీద అమెరికన్లు బాంబులు వేస్తున్నారని చైనా కమ్యూనిస్టులు చేసిన ఆరోపణకు సమాధానంగా ఈ సమాచారం తెలియజేయబడింది.

ఆగస్టు [illegible] అనేక అమెరికన్ మిలిటరీ విమానాలు చైనా భూభాగం మీద దాడి చేసి ఉత్తర కొరియాకు, తమకు సరిహద్దుగా వున్న యాలూ నదివద్దగల భవనాలు రైల్వే స్టేషన్‌ల మీద బాంబులువేసి, అనేకమందిని చంపివేసినవని చైనా కమ్యూనిస్టులు ఆరోపణచేసి వున్నారు.

దీనిపై అమెరికన్ ప్రతినిధి మిస్టర్ వారన్ ఆస్టిన్ మిత్రరాజ్య సమితి కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వీలీకి లేఖ వ్రాస్తూ, చైనా కమ్యూనిస్టులు చేసిన ఆరోపణలను గురించి దర్యాప్తు చేయించగా ఆరోపణలు నిరాధారమని తేలిందన్నాడు. మిత్రరాజ్యాల సైన్యాధిపతి ఆదేశం ప్రకారం ఈ దర్యాప్తు జరిపించబడిందన్నాడు కూడా. ఉత్తర కొరియాలోని చోంగ్‌చోన్ నది ఉత్తర తీరంలోని కేంద్రాలను ఉద్దేశించి ఆ విమానాలు బయలుదేరి వెళ్లినవని, వాతావరణం సరిగా లేనందున, యాలూ నదిని చోంగ్‌చోన్‌గా దానిలోని వైమానికులు భావించడం జరిగిందని కూడా వివరించాడు.

“నేషనలిస్ట్ చైనాను బలి పెట్టబోము”

అమెరికన్ విదేశాంగశాఖ ప్రతినిధి ప్రకటన

వాషింగ్టన్, అక్టోబర్ 3— చైనీస్ కమ్యూనిస్టు ప్రభుత్వాన్ని గుర్తించడానికి ముందు అమెరికా స్వప్రయోజన సాధనకు నేషనలిస్ట్ చైనాను బలిపెట్టడానికి యోచిస్తున్నదనే ఆరోపణ నిజంకాదని యునైటెడ్ స్టేట్స్ విదేశాంగ శాఖ ప్రతినిధి నేడు అన్నాడు.

మిత్రరాజ్యసమితిలో కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వం ఇవ్వడం విషయమై బ్రిటిష్ విదేశాంగ కార్యాలయానికి అమెరికన్ విదేశాంగశాఖకు మధ్య ఒక ఒడంబడిక జరిగినట్లు తనకు తెలిసిందని రిపబ్లికన్ సెనేటర్ స్టయిలెస్ బ్రిడ్జి అన్నాడు.

న్యూఢిల్లీ, అక్టోబరు 3— విదేశాలనుంచి 20,000 టన్నుల పంచదారను దిగుమతి చెయ్యడానికి కేంద్రప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలుస్తున్నది. ఇదివరలో ఏర్పాటు జరిగిన 24,000 టన్నుల పంచదారతోపాటు, ఈ 20,000 టన్నులుకూడా రాగలవు.

ఇంకా 15,000 టన్నుల పంచదారను దిగుమతి చెయ్యడానికి కేంద్రప్రభుత్వం [illegible] జరుగుతున్నవి.

48 గంటల లోపుగా వైస్‌కాన్సల్ ఉపసంహరణ

బ్రిటన్‌కు చెక్ ప్రభుత్వం తాఖీదు

ప్రాగ్, అక్టోబర్— బ్రాటిస్లావాలోని బ్రిటిష్ వైస్ కాన్సల్ లారెన్స్ గేట్‌ను 48 గంటల లోపుగా ఉపసంహరించుకోవలసిందని చెక్ ప్రభుత్వం బ్రిటిష్ రాయబార కార్యాలయానికి ఒక లేఖ పంపింది.

మొరావియాలోని బ్రనో దగ్గర గూఢచార వ్యవహారించిన నేరానికి ఎనమండుగురు ద్రోహులు విచారణకు పెట్టబడిన సందర్భంలో మిస్టర్ గేట్, ఆయన చెకోస్లోవాక్ పనిమనిషి గూఢచారిదళాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొనబడింది.

పాకిస్తాన్‌లో అల్లామా మష్రికీ అరెస్టు

మాజీ ఖాక్సార్ నాయకుడు

లాహోర్, అక్టోబర్ 3— మాజీ ఖాక్సార్ నాయకుడు అల్లామా మష్రికీని నేడు పాకిస్తాన్ పోలీసువారు అరెస్టుచేశారు. మష్రికీ కుమారులలో ఇద్దరినికూడా అరెస్టుచేశారు. "కితాబీ లాహోర్" అనే నిషిద్ధ కరపత్రాన్ని ప్రకటించిన సందర్భంగా వీరి అరెస్టు జరిగింది. మష్రికీ యింటిని పోలీసువారు సోదాచెయ్యగా, అనేక నిషిద్ధ కరపత్రాలు పట్టుబడ్డాయి.

“కులతత్వ పిశాచిని ఏ రూపంలో తలెత్తినా కాలరాచి సాగనంపాలి”

—లక్నో సభలో పండిట్ నెహ్రూ ఉద్బోధ

లక్నో, అక్టోబర్ 3— ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇక్కడ అమీనుద్దౌలా పార్కులో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ దేశంలో నానాటికి కులమతతత్వం ప్రమాదం హెచ్చు పెరిగిపోతున్నదని ప్రజలందరిని హెచ్చరించారు.

కులమత తత్వం, కులమత సంస్థలు—అవి హిందూమహాసభ అయినా, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం అయినా శిఖ్ సభ అయినా లేదా మరే సంస్థఅయినా—దేశశ్రేయస్సుదృష్ట్యా అణచివేయవలసివున్నదని పండిట్ నెహ్రూ హెచ్చరించారు.

పండిట్ నెహ్రూ ఉపన్యసించిన ఈ సభకు కాంగ్రెస్ అధ్యక్షుడు బాబూ పురుషోత్తమదాస్ టాండన్ కూడా హాజరైనాడు.

ఈ సభలో ప్రసంగిస్తూ, పదవిలో ఇంకా కొంత కాలంపాటు ఉండాలా? లేక ప్రధాని పదవికి రాజీనామా ఇచ్చి ప్రజలకు సేవ చెయ్యాలా? అని కొంత కాలంగా మానసికంగా తాను పడుతున్న వ్యధను గురించి పండిట్ నెహ్రూ ప్రస్తావించారు. ఆయన ఈ సందర్భంలో ఇంకా ఇలా ఉపన్యసించారు:

"ప్రధాన మంత్రిగా ఉండడం నా వృత్తికాదు. ప్రజల మధ్య ప్రజలతో కలిసి కృషి చెయ్యడం ద్వారా నేను దేశానికి కొంత సేవ చెయ్యదలచుకున్నాను. ప్రస్తుతం ప్రపంచ పరిస్థితులు ఎంతో క్లిష్టంగా వున్నాయి ఈ గడ్డు సమయంలో అంతర్జాతీయంగా నేను కొంత సేవ చేయగలననే విశ్వాసం నాకు కలదు. అందుచేతనే, ఆ నమ్మకంతోనే నేను ఇప్పటికీ ప్రధానిగా ఉంటున్నాను.

కొంతమందికాంగ్రెసువాదులు సయితం నెమ్మదినెమ్మదిగా కులతత్వం కేసి మొగ్గుచూపుతున్నారు. కొన్ని సంస్థలు, కొందరు వ్యక్తులు "హిందూరాష్ట్రం" అనే నినాదాన్ని లేవదీశారు. "హిందూరాష్ట్రం" కావాలని కోరుకోవడం అతి సంకుచితమైన కోరిక తప్ప అన్యంకాదు. ఈ విధానం అవలంబించడంవల్ల దేశానికి అనర్థం తప్పదు.

ఇంతకీ 'హిందూరాష్ట్రం' నినాదమే నాకు అర్థంకాదు. కులమతతత్వమంటే నాకు కొన్ని తీవ్రమైన అభిప్రాయాలే కలవు. ఇంతకీ ఈ రాష్ట్రవాదులు కోరేది, పూర్వకాలంలో అస్పృశ్యతను సృష్టించి దేశానికి వినాశం కొనితెచ్చిన హిందూరాష్ట్ర స్థాపనయే నా? ప్రస్తుత పరిస్థితులలో కుల మత పక్షపాతంవల్ల దేశానికి అనర్థం తప్పదని నేను గట్టిగా నమ్ముతున్నాను. ఈ విషయమై నా అభిప్రాయాలలో మార్పు ఎన్నటికీ ఉండబోదు. ఈ విషయమై రాజీ అనేది లేనేలేదు.

పెక్కురాజకీయపక్షాలుచేరి ప్రభుత్వానికి వక్రమమైన ప్రతిపక్షంగా వ్యవహరించ బూనుకోవడం ముదావహమైన విషయం. కాని ఇప్పట్లో ఏపక్షం కూడా కాంగ్రెస్‌ను త్రోసిరాజనగలిగినంత పటిష్ఠంగా లేదు.

నేను అట్టేకాలం బహుశా కొలది సంవత్సరాలకంటే ఎక్కువకాలం బ్రతకక పోవచ్చు. ఈ దేశానికి మున్ముందు [illegible] ఏదిండి. ఈ దేశం పటిష్ఠం కావాలని సౌభాగ్య విలసితం కావాలని నేను కోరుకుంటున్నాను.

"మైక్రోఫోన్" చెడిపోవడంచేత పండిట్ నెహ్రూ ప్రసంగానికి ఇరవై నిముషాలసేపు అంతరాయం కలిగింది.

మొత్తం మీద 50,000 మంది ప్రజలు ప్రధాని నెహ్రూ ఉపన్యాసాన్ని వినడానికివచ్చారు. "మైక్" చెడిపోయినప్పుడు దూరానవిలబడ్డ ప్రజలు ముందుకు త్రోసుకువచ్చి వేదికచుట్టూకట్టిన కర్రలదడిని విరగగొట్టారు. కాని ఆ తరువాత పండిట్ నెహ్రూ ప్రసంగాన్ని ప్రశాంతంగా విన్నారు.

పండిట్ నెహ్రూ ఉపన్యసించినప్పుడు వేదికమీద బాబూ టాండన్‌తోపాటు, ఆచార్య జుగల్ కిశోర్, పండిట్ గోవిందవల్లభ్‌పంత్ ఆసీనులయ్యారు.

ఈ సభలో పండిట్ నెహ్రూ మొత్తంమీద 80 నిముషాలు ఉపన్యసించారు.

ఆ ఉపన్యాసంలో పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:

"కాంగ్రెస్‌కు ప్రజలతో సంబంధం తగ్గిపోవడంతో దానికి వెనుకటి జవసత్వాలు ఉడిగిపోయినవి. కాంగ్రెస్ తన వెనుకటి జవసత్వాలను పూరించుకొని దేశానికి సేవ చేయవలసివున్నది.

ప్రస్తుతం దేశంలో కొన్ని లోపాలు కనిపిస్తున్నాయంటే అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బలహీనత కొంతవరకు కారణమని చెప్పవచ్చు. ఈ లోపాలను అరికట్టకపోతే ప్రభుత్వాన్ని జయప్రదంగా నిర్వహించడం సాధ్యంకాదు.

దేశం ఒకవంక పురోగమిస్తూ ఉంటే మరొకవంక తిరోగమించవలసి వస్తున్నది. ఇట్టి పరిస్థితులలో తాము అభ్యుదయగాములమని ప్రోత్సహించవలెనో లేక అభ్యుదయ విరోధక శక్తులను ప్రోత్సహించవలెనో ప్రజలే నిర్ణయించుకోవాలి.

గాంధీజీ ప్రాణంతో ఉండగా దేశాన్ని 30 సంవత్సరాల పాటు [illegible] నడిపించారు. ఆయన మన [illegible]

(మిగతా 2 వ పేజీలో)

ముటి.
ముచేసిన
గంటల
ఒడదుతో

బెర్నార్డ్ షా భార్య ఛార్లటీ-ఆపరేటివ్ మరణించింది. [illegible] చేసిన వెల్లించి ఆనర్ అనే తన స్నేహితుడ్నా వివరములు ... [illegible] ... కో-ఆపరేటివ్ దిగా చెప్పి గరించింది. ... సొసైటీ ఆఫీసు ... [illegible]

ఆంధ్ర దినపత్రిక
1950 అక్టోబరు 5, గురువారం

ప్రాక్పశ్చిమాలు

బెర్ట్రాండ్ డి జొవెనెల్ అనే ఒక రచయిత 'మాంచెస్టర్ గార్డియన్' పత్రికలో ఆసియాఖండంలో పాశ్చాత్యులు అవలంబించిన విధానాల ఫలితాలను సూక్ష్మబుద్ధితో చర్చిస్తూ, ఈ క్రింది వాక్యాలలో తన అభిప్రాయాన్ని ముక్తసరిగా చెప్పినాడు:

'ఆసియా జాతులకూ పాశ్చాత్యులమైన మనకూ సంఘర్షణ తటస్థిస్తున్నది. రష్యాకు అటి స్థితి పట్టలేదు. ఈ పరిస్థితి రష్యాకెంత లాభం? ఏమన్నా అనండి, ఆసియా ప్రజలు ఏవిషయంలోకూడా మనకు ఎంత మాత్రం తీసిపొయ్యేవారు కారు. ప్రపంచ చరిత్రలో, గత ఐదు శతాబ్దాలలో మాత్రమే మనం వారికంటె ఎక్కువ ప్రాముఖ్యంలోకి వచ్చాము. ఇది మొదలు మరొక 50 యేండ్ల లోపల మనం ఎందుకూ పనికిరానంతిగా వారు ముందుకు పోవచ్చు. సోవియెట్ నాగరికతా సిద్ధాంతాలననుసరించి ఈ పురోగమనానికి రష్యా కారకురాలు అయ్యేట్టుంటే, ప్రపంచానికి మార్గదర్శిగా వుండే అవకాశాన్ని పాశ్చాత్యులు పూర్తిగా కోల్పోతారు.''

వ్యాసాన్ని ముగిస్తూ పై రచయిత వ్రాసిన ఈ క్రింది వాక్యాలు మరింత భావగర్భితమైనవీ, వర్తమానానికి సంబంధించినవీ:

"ప్రస్తుతం ఆసియాలో మనం యుద్ధాన్ని కోల్పోయే స్థితిలో వున్నాము. కొరియాలో యుద్ధపరిస్థితి నుద్దేశించి నే నీమాట చెప్పడంలేదు: ఆ యుద్ధంలో మనకు అపజయం వాటిల్లకపోవచ్చు. ఐనా, రాజ్యతంత్రంలో మనకు పరాజయం తప్పదు. ఆసియాలో పాశ్చాత్యుల చిక్కులకు మూలకారణం ఆసియా ప్రజల మానసిక, రాజకీయ తత్వాన్ని పాశ్చాత్యులు అర్థం చేసుకోలేకపోవడమే. నెహ్రూ ఉన్నాడు. కాని, అతడి మాటలు మనం చెవి కెక్కించుకోవడంలేదు."

పాశ్చాత్యులలో కూడా ఆసియా ప్రజల జీవిత సమస్యలనూ, మనస్తత్వాన్నీ, వారి దృక్పథాన్నీ అర్థం చేసుకోజాలినవారు మిస్టర్ బెర్ట్రాండ్ లాంటి వ్యక్తులు కొందరు లేకపోలేదు. కాని, పాశ్చాత్య రాజ్యాంగవేత్తలలో ఎక్కువమందికి ఈ పరిజ్ఞానం లోపించి వుంటుందని ఒప్పుకోవాలి.

ఇది పూర్తిగా వారి లోపం కింద జమకట్టేందుకు కూడా వీలులేదు. ఎందుచేతంటే, భారత ప్రధాని పండిట్ నెహ్రూ నిన్నటి దినం లక్నోలో పసిఫిక్ వ్యవహార మహాసభను ప్రారంభిస్తూ చెప్పినట్టు 'ప్రాక్పశ్చిమాలనే భేదం లేకుండా తత్వతః యావత్ప్రపంచం ఒకటే అయినప్పటికీ, పూర్వ చరిత్ర, భూగోళపరిస్థితి, శీతోష్ణస్థితి, సంస్కృతి, సంప్రదాయం మొదలైనవాటిమూలంగా ఏర్పడిన విశిష్టగుణవిశేషంవల్ల జాతులు జాతుల మధ్య అంతరాలుండక తప్పవు.'

స్థూలంగా ఒకరి సమస్యలను ఒకరు అర్థంచేసుకోడంగాని, ఒకరి మనస్తత్వాన్ని ఒకరు గ్రహించడం గాని ఏమంత దుస్తరమైన విషయం కాకపోవచ్చు. కాని ప్రజల భౌతిక పరిస్థితులు ఎప్పుడుగానీ వారి అంతరంగిక మనోవృత్తులతో సంబంధం లేకుండా వుండవు. ఒకదాని కొకటి పెనవేసుకొని జటిలంగా వుండే ఈ సమస్యలను సమగ్రంగా గ్రహించే శక్తీ, ఆసక్తీ సర్వజనీన, సమహిత చింతగల ఏ కొద్దిమంది వ్యక్తులకో గాని అలవడదు. అందుచేతనే, ఆసియా ఖండ ప్రజలు తమ ఇరుగు పొరుగు దేశాలవారి కష్టసుఖాలను, మనోవైఖరులను పాశ్చాత్యులకంటె సులభంగానూ, సూక్ష్మంగానూ గ్రహించగలరని పండిట్ నెహ్రూ అన్న మాటలో అతిశయోక్తి లేదు. అదేవిధంగా, పాశ్చాత్య ప్రజల దృక్పథాన్ని సంపూర్ణంగా తెలుసుకోడానికి ప్రాగ్దేశ ప్రజలకు సాధ్యంకాక పోవచ్చు.

భిన్న తత్వాలు, భిన్న సంస్కారాలు, భిన్న జీవిత విధానాలు గల ప్రపంచ ప్రజలలో అన్యోన్యతను, సహిష్ణుతను, పరస్పర సహకార సానుభూతులను పెంపొందించడమే పసిఫిక్ వ్యవహార సంస్థవంటి ప్రతిష్ఠాపనల పరమ ప్రయోజనం.

ఆసియాఖండ ప్రజలలో నేడు ప్రత్యక్షమయ్యే జాతీయత పాశ్చాత్య బుద్ధికి అర్థం కాకపోవచ్చు: అయిష్టం కూడా కావచ్చు. కాని, శతాబ్దాలుగా పశ్చిమ జాతులు ఆసియా ఖండంలో అమలు జరిపిన—కొన్నిచోట్ల ఈనాటి కింకా ప్రత్యక్షమవుతున్న—వలసరాజ్య విధానంచేతనేమి, సామ్రాజ్యాహంకారధోరణి చేతనేమి, స్వతంత్రతను బడసిన దేశాలు సైతం పాశ్చాత్య భావ వైఖరులను పూర్తిగా అవలంబించలేదన్నా, పాశ్చాత్యుల రాజకీయోద్దేశాలను నిస్సంకోచంగా అంగీకరించడం లేదన్నా ఆ తప్పును ఆసియా తలకు చుట్టడానికి వీలు లేదు. తరతరాలుగా దాస్యంలో మునిగి, సర్వవిధాలా కొల్లగొట్టబడినవారికి పాశ్చాత్యులు తమ చిత్తశుద్ధివల్లా, విశుద్ధ వర్తనం వల్లా సంశయ రాహిత్యం చెయ్యవలసి వుంటుంది.

యంత్ర సహాయం, భౌతిక శాస్త్ర విజ్ఞానంద్వారా పాశ్చాత్యులు ప్రాగ్దేశవాసులను అధిగమించి, బల సంపదలతో తులతూగుతున్నారు. అవి లోపించిన హేతువుచేత ప్రాగ్దేశ ప్రజలు ఆర్థికంగా చితికి, శల్యావశిష్టులై వున్నారు. ఆసియా ఆర్థికాభ్యుదయానికి బల సంపన్నమైన పాశ్చాత్య దళాలు నిస్స్వార్థ బుద్ధితో తోడ్పడి ఆసియనుల మైత్రి విశ్వాసాలను బడయవచ్చు. అంతేగాని, ఆసియా ఖండవాసులను తమ తమ చదరంగపు పెత్తులకు పాచికలుగా ఉపయోగించుకొనడాన్ని మాత్రం ఇండియా, బర్మా, ఇండొనీసియా వంటి స్వతంత్ర దేశాలెంతమాత్రం సహించవు. అమెరికాయే గాక, రష్యాయేగాదు ఏ రాజ్యమైనా ఈ సంగతిని గ్రహించడం అవసరం.


తాను ఖూనిచేస్తున్న వర్ణజాతులవారి కంకాళాలు బయటపడరాదని కాబోలు తన వ్యవహారాలలో బ్రిటిష్ మంత్రులు జోక్యంపెట్టుకోరాదని దక్షిణాఫ్రికా ప్రభుత్వం హెచ్చరించింది

కమ్యూనిజం నిర్మూలనకు మార్గం

"స్వాతంత్ర్యమిచ్చి ప్రజల పరిస్థితిని చక్కబరచడమే"

పసిఫిక్ వ్యవహారాల సంస్థ సభలో పండిట్ కుంజ్రూ సూచన

లక్నో, అక్టోబర్ 4—

కమ్యూనిజం నిర్మూలనకు ప్రచారం ఏవిధంగాను ఉపకరించజాలదని, ప్రజల స్వాతంత్ర్యేచ్ఛను తీర్చి వారి పరిస్థితులను చక్కబరచడం వల్లనే దాని నరికట్టగలమని పసిఫిక్ వ్యవహారాల సంస్థ 11 వ సమావేశానికి అధ్యక్షత వహించిన పండిట్ హృదయనాథకుంజ్రూ నేడు పేర్కొన్నారు.

"ప్రజాస్వామిక విరోధులు సూచించిన మార్గం కంటె ప్రజాస్వామిక విధానమే దారిద్ర్య నివారణకు తగు మార్గమని ప్రజలకు నచ్చచెప్పాలి. స్వాతంత్ర్యం, సంతృప్తి లభించిననాడు ఆసియా ప్రజాస్వామిక విధానం పట్ల ఎన్నటికీ విముఖత్వం వహించదని నేను విశ్వాసయంగా చెప్పగలను'' అని కూడా పండిట్ కుంజ్రూ అన్నారు.

నేటి మధ్యాహ్నం సమావేశంలో చర్చకు రాదగు అంశాలను గురించి సూచించిన సమయంలోనే పండిట్ కుంజ్రూ పైవిధంగా అన్నారు.

పసిఫిక్ వ్యవహారాల సంస్థ ప్రధాన కార్యదర్శి మిస్టర్ విలియమ్ ఎల్. హాలెండ్ ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

ఈవిధంగా అమెరికా ప్రాబల్యం బాగా వ్యాపించివున్న జపాన్ సహా తూర్పు ఆసియాలోని రాజ్యాల ప్రభుత్వాలన్నీ ఈనాడు సోషలిస్ట్ ఆర్థిక వ్యవస్థకు అనుకూలంగా వ్యవహరిస్తున్నవి. ఇది అమెరికనులకు మిక్కిలి ముఖ్యమైనది. యూరప్‌లో అమెరికా కనక ఇటువంటి పరిస్థితి నెదుర్కొనడం కూడా ఒక సమస్య అయివుండేది. కాని తూర్పు ఆసియా రాజ్యాలలో అమెరికాకు గల [illegible] సమస్య మరింత ప్రాధాన్యం వహిస్తున్నది. అయితే ఈ దేశాలలో ఆర్థిక వ్యవస్థ సోషలిస్టు సిద్ధాంతాలకు అనుగుణంగా ఏర్పడివుంటే అది మరింత ప్రాధాన్యం వహించివుండేది."

నియోజకవర్గాల విభజన

అసెంబ్లీలో చర్చ ప్రారంభం

మద్రాసు, అక్టోబరు 4—

నూతన రాజ్యాంగ ప్రకారం మద్రాసు ప్రభుత్వం రూపొందించిన నియోజకవర్గాల విభజన ప్రాతిపదికలను గురించి నేటి అసెంబ్లీ సమావేశంలో చర్చ ప్రారంభమైనది. స్పీకర్ శ్రీ శివషణ్ముఖంపిళ్లై ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

మద్రాసు ప్రభుత్వం రూపొందించిన ప్రతిపాదనలను ఆంధ్రపత్రిక ఇదివరకే ప్రచురించిన సంగతి పాఠకులకు విదితమే.

నూతన రాజ్యాంగప్రకారం రాష్ట్రఅసెంబ్లీలో 375 వోట్లు వుంటవి. కేంద్రప్రజా ప్రతినిధుల సభకు చెన్నరాష్ట్రంనుంచి 75 మందిని ఎన్నుకొనవలసి వుంటుంది. బహుసభ్య నియోజకవర్గాలలో ఒకటి రిజర్వుసీటు ఒకటి జనరల్ సీటు వుండాలని, మిగిలినవన్నీ ఏకసభ్య నియోజకవర్గాలుగా వుండాలని కూడా ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ ప్రతిపాదనలపై చర్చ జరపాలని సెప్టెంబరులో జరిగిన అసెంబ్లీ తుది సమావేశంలో సభానాయకుడు శ్రీ గోపాలరెడ్డిగారు ఒక తీర్మానం ప్రతిపాదించారు. దానికి నేడు అనేక సవరణలు ప్రతిపాదించబడినవి.

కొరియా యుద్ధం

(1 వ పేజీ తరువాయి)

అక్టోబర్ 1 వ తేదీన 8,785 మంది ఉత్తర కొరియన్లు యుద్ధఖైదీలుగా పట్టుబడ్డారు. 1154 మందికి ప్రమాదాలు జరిగాయి. ఆవేళ పట్టుబడినంతమంది యుద్ధఖైదీలు అంతకుపూర్వం మరెప్పుడు చిక్కలేదని అమెరికన్ రక్షణకార్యాలయంవారు ప్రకటించారు.

దక్షిణకొరియాలో ఇదివరకు అమెరికన్ రాయబారి జాన్ జే మక్కియో తన కార్యాలయంలోని తొమ్మండుగురితోసహా సోల్‌కు తిరిగివెళ్లాడు. అమెరికన్ రాయబారి కార్యాలయం విధ్వంసమైనదనీ, దానిని ఉత్తరకొరియన్లు కొల్లగొట్టారనీ, ఒక రక్షణకార్యాలయం ప్రతినిధి అన్నాడు.

సోల్ నగరవాసుల పునరాగమనం

సోల్, అక్టోబర్ 2—

దక్షిణాన కొండప్రాంతాలలోకి పారిపోయిన సోల్ నగరవాసులు నేడు తిరిగి సోల్ నగరానికి ప్రవాహంగా వచ్చారు. ఆకలిదప్పులతో అలమటించిన ఈ అభాగ్యుల ముఖ [illegible]. ఏదోవిధంగా ఎవరో ఒకరు తమకు తలదాచుకోడానికి నీడ యిస్తారనే ఆశతో వచ్చారు.

సోల్ నగరంలో మూడింట రెండువంతులు సర్వనాశనమైంది. ప్రజలకు బియ్యం అవసరం. నీటి [illegible] లేవు; [illegible] దొరకడం లేదు.

నగరంలోని వాణిజ్యప్రాంతంలో ఒక భవనమైనా మిగలలేదు. బ్యాంకీలు నాశనమయాయి. పోస్టాఫీసు నామరూపాలు లేవు. నాలుగు పెద్ద సంస్థలభవనాలు దగ్ధమయమయాయి. కార్మికులలో అధిక సంఖ్యాకులు ఉత్తరకొరియన్ సైన్యాలకు సమీకరించబడ్డారు. లేదా, నగరంనుంచి పారిపోయివుంటారు.

ఉత్తర కొరియన్లు నగరంలోని పెద్ద వ్యాపారస్థులను, స్థానిక నాయకులను కూడా యుద్ధఖైదీలుగా పట్టుకొని పోయారు.

ఇవన్నీ యిలా వుండగా, ఒక విషయం మాత్రం సంతోషింప తగింది. దక్షిణ కొరియాలో ధాన్యం విశేషంగా పండింది. సాధారణంగా దేశానికి అవసరాన్ని మించి ధాన్యం పండుతూ వుంటుంది. ప్రస్తుత యుద్ధంవల్ల పంటలు పాడవలేదు.

సోల్ నగరంలోని అన్నపవంతులలో ప్రెసిడెంట్ సింగ్మన్ రీ కూడా ఒకరు. ఆయన కార్యాలయానికి పెద్ద ప్రమాదమేమీ జరగలేదు. నగరం ఈశాన్యభాగంలోవున్న ఆయన సొంత భవనం కిటికీలు మాత్రం ప్రమాదపడ్డాయి.

మతసంస్థలు

(1 వ పేజీ తరువాయి)

జించిన తరువాత దేశం బలహీనమైపోయింది. రాజకీయంగా స్వతంత్రమైనా, ఇతరత్రా బలహీనంగా వెనుకబడి, అంతఃకలహాలతో బాధపడుతూ ఉండే దేశం నాకు అక్కరలేదు. ఇలాంటి భారత దేశం కోసం కాదు నేను ఇంతవరకు కృషి చేసింది.

ఈ పరిస్థితి ఇలాగే ఉంటే మనం కష్టపడి సంపాదించుకున్న స్వాతంత్ర్యం కాస్తా జారిపోవచ్చు అప్పుడు మన పార్లమెంటు నామమాత్రావశిష్టమై పోతుంది.

ఆర్థికంగా మనకు పుష్టి కలిగినప్పుడే మన స్వాతంత్ర్యం సార్థకమవుతుంది. బ్రిటన్ సంగతి చూడండి. ఆ దేశం రాజకీయంగా స్వతంత్రదేశమే కాని ఆర్థికంగా అమెరికా చెప్పుచేతలలో నడుస్తున్నది."

ఇది ఇలా ఉండగా స్వాతంత్ర్యంలేని జర్మనీ, జపాన్‌లు ఆర్థికంగా త్వరత్వరగా కోలుకుంటున్నవని పండిట్ నెహ్రూ తన ప్రసంగంలో సూచించారు.

కాంగ్రెస్ భవిష్యత్తును గురించి ప్రస్తావించి పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"కాంగ్రెస్ నియమావళి భవిష్యత్తులో ఎలా ఉండాలి అన్న సంగతిని గురించి నేను తీవ్రంగా ఆలోచిస్తున్నాను. కేవలం ఎన్నికలపట్ల అమితమైన ఆసక్తికలిగిన సంస్థగా కాంగ్రెసే [illegible] తండడం నాకు ఇష్టంలేదు. దేశ భవిష్యత్తును తీర్చిదిద్దగల సంస్థ ఇప్పటికీ కాంగ్రెసే అనినా నమ్మకం. ఏమి అయినా దేశశ్రేయస్సుకు ఏకాభిప్రాయ బద్ధులైన ప్రజలే, వారు ఏ రాజకీయ పక్షానికి చెందినప్పటికి అధికారంలోకి రావడం అవసరం."

ఈ సాయంత్రం పండిట్ నెహ్రూ యు. పి. మంత్రివర్గ సభ్యులను, రాష్ట్రకాంగ్రెస్ కార్యవర్గ సభ్యులను పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ ఇంటిలో కలుసుకొని, ప్రస్తుత జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను గురించి ఆంతరంగికంగా సంప్రతింపులు జరిపినట్లు తెలుస్తున్నది.

ఎన్నికలలో కుతంత్రాలు

ఆచార్య కృపలానీ హెచ్చరిక

పాట్నా, అక్టోబర్ 3—

రక్తపాతంతో కూడిన ఘోర విప్లవం ఆసన్నమౌతున్నట్టు కనిపిస్తున్నదని ఆచార్య జె. బి. కృపలానీ నేటి మధ్యాహ్నం గాంధీ మైదానంలో జరిగిన బహిరంగసభలో హెచ్చరించారు.

"ఇలాంటి విప్లవానికి పూర్తిబాధ్యత మన ప్రభుత్వానిది, లంచగొండితనం బంధు పక్షపాతం. అవినీతిని ప్రోత్సహించే వారిది, ప్రజాస్వామిక వ్యవస్థను భగ్నంచేసేవారిది మాత్రమే కాగలదు". అని కూడా ఆయన చెప్పారు.

ఆయన ఇంకా ఇలాఅన్నారు.

"వోట్ల విషయంలో కపటంగా వ్యవహరించే ప్రభుత్వాన్నిఅయినా ప్రజాస్వామికమార్గాలద్వారా దించివేయడం సాధ్యంకాదు. మిస్టర్ చర్చిల్ కనక ప్రజాస్వామిక విధానాలను మార్చడానికి, వోట్ల లెక్కింపులో మోసంచేయడానికి తన ప్రభుత్వ యంత్రాన్ని, శక్తియుక్తులను వినియోగించివున్నట్టయితే ఈనాడు ఇంగ్లండులో లేబర్ ప్రభుత్వం ఏర్పడివుండేదికాదు. వోట్ల లెక్కింపువిషయంలో కపటనాటకం ఆడితే, తలలు ఎగిరిపోగలపరిస్థితులను ఏర్పరచడమే కాగలదు. 14 వ లూయీ, జార్, ఒకటవ ఛార్లెస్, హిట్లర్, ముస్సోలినీ, తదితర డిక్టేటర్లు ఇలాగే ప్రజాస్వామికాన్ని విచ్ఛిన్నం చేశారు.

"ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలని మహాత్మా గాంధీ మనకు ప్రబోధించారు. ఎవరిజీవితాన్ని వారు పాడుచేసుకొనడానికి పూర్తి హక్కు వున్నదికాని జాతిజీవితాన్ని కల్లోలంచేయడానికి ఎవరికీ హక్కులేదు. నీయిష్టం వచ్చినంత చెడ్డగా నీవు వ్యవహరించు; కానిజాతిజోలికిమాత్రం పోకూడదు. బాపూ నీకు సంపాదించి పెట్టిన ప్రతిపత్తినుంచి దిగజారిపోకుండా నీవు చూచుకోవాలి. మహాత్ముడు మనకు నవజీవనం ప్రసాదించారు. పిరికితనం చేత దానిని వ్యర్థం చేసుకొనడం అవివేకం.

"1942లో మహాత్ముని నాయకత్వాన కాంగ్రెస్ వర్కింగు కమిటీ సర్వశక్తి సమన్వితమై బ్రిటిష్ ప్రభుత్వాన్ని ధైర్యంగా ఎదుర్కొన్నది. జైళ్లన్నా, లాఠీదెబ్బలన్నా, తుపాకిగుండ్లన్నాఆనాడు కాంగ్రెస్ వారికి భయంలేదు. ఈనాడు వారిపై లాఠీల ప్రయోగంలేదు. తుపాకి గుండ్లు గురిపెట్టబడటంలేదు. జైళ్ల భయం అంతకంటెలేదు. పైగా మంత్రులు చేసే బెదిరింపులకు భయపడునంతటి పిరికివారై జిలాబోర్డుల వంటి వాటిలో ప్రాతినిధ్యంకోసం ప్రాకులాడే స్థితికి వచ్చారు.

"ధైర్యంగా మనతో కలిసి ఒకచోట నిలబడి పోరాటాలు జరిపినవారు, ఈనాడు మంత్రుల అభిమానం కోసం వారి ఇంటిలోని కెక్కడానికి సర్వ ప్రయత్నాలు చేస్తున్నారు.

"మనం అనేక రాతిబొమ్మలను పూజచేశాం. ఇంక ఈ దొంగదేవుళ్లకు స్వస్తిచెప్పి మహాత్ముని ప్రబోధాలనుంచి ఆయన వ్యక్తిత్వంనుంచి గుణపాఠాలు నేర్చుకొనడాని సంసిద్ధం కావాలి.

"గంగాజలం పవిత్రమైనదే అయినప్పటికీ [illegible] కాల్వలగుండా ప్రవహిస్తుంటే దానిని మనం తాకము. అదేవిధంగా బాపూజీ సిద్ధాంతాలను తృణీకరిస్తున్నవారే వాటిని గురించి ప్రసంగిస్తూ చెబుతున్నప్పుడు, వాటిని మనం ఎలా నమ్మగలం!" (యు. పి. ఐ.)

తాజా వార్తలు

55 మైళ్లు దక్షిణ కొరియన్ సైనిక దళాల పురోగమనం

టోకియో, అక్టోబర్ 4—

దక్షిణకొరియన్ సైన్యాలు 38 వ అక్షాంశరేఖ లోపల 55 మైళ్లవరకు తూర్పుతీరంలో పురోగమించాయని జనరల్ మెకార్థర్ ప్రకటించాడు.

ఉత్తర కొరియన్‌లకు ఇదివరలో [illegible] కేంద్రంగావున్న పిజంగ్ యాంగ్ పట్టణాన్ని అమెరికన్ నౌకాదళం సైనికులు వశపరచుకున్నారని నేడు అధికారికంగా ప్రకటించబడింది. ఇది సోల్ నగరానికి ఉత్తరాన ఐదు మైళ్లదూరంలోవుంది.

బొంబాయిలో 17మంది సమ్మెదారుల అరెస్టు

నిషేధాజ్ఞలను ఉల్లంఘించారట

(మన విలేకరి)

బొంబాయి, అక్టోబర్ 3—

కాలాచౌక్‌మిల్లు ప్రాంతంలో నేడు 17 మంది సమ్మెదారులు అరెస్టుచేయబడ్డారు. పోలీసు కమిషనర్ విధించిన నిషేధాజ్ఞలను వీరు వుల్లంఘించారట. స్వామిభక్తులైన కార్మికులను పనికి పోకుండా అడ్డగించారట.

అరెస్టుచేయబడినవారిలో ఇద్దరివద్ద సోషలిస్టు పతాకాలు దొరికాయి.

నేడు 16 మిల్లులు 17,285 మంది కార్మికులతో పనిచేస్తున్నవని ప్రభుత్వ ప్రచురణశాఖ [illegible]

మిల్లు మజ్దూర్‌సభ సమ్మెను మానివేసినట్టు ప్రభుత్వం కరపత్రాలద్వారా [illegible] ప్రచారం చేస్తున్నదని ఇటీవల సోషలిస్టు నాయకులు చేసిన ప్రకటనలకు రాష్ట్రప్రభుత్వం నేడు జవాబు చెప్పింది. సోషలిస్టుల ప్రకటన పచ్చి కట్టుకథ అని ప్రచురణశాఖ డైరెక్టర్ అన్నాడు.

ప్రపంచ ట్రేడ్ యూనియన్ సమాఖ్య బట్టల మిల్లు సమ్మెదారుల కుటుంబాల సహాయం నిమిత్తం డబ్బు పంపినట్టు పత్రికలో వచ్చినవార్తను అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. డాంగే ఖండించారు.

జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకుని ఆశ

జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకుడు మిస్టర్ అబిదల్ జాఫర్‌బాయి నేడొక ప్రకటన చేస్తూ, సమ్మెను కొనసాగిద్దామని సోషలిస్టులు తహ తహ పడుతున్నారని ఆక్షేపించారు. రోజురోజుకు పెక్కుమంది కార్మికులు పనిలో చేరుతున్నారు. గనుక సమ్మె త్వరలో ఆగిపోగలదని ఆయన అన్నారు.

నేడు మరొక మిల్లు పని చేస్తున్నదట

బొంబాయి, అక్టోబర్ 4—

నేడు మరొకమిల్లుపని ప్రారంభించిందని, మొత్తం 20,310 మంది కార్మికులు పనిచేస్తున్నారని ప్రభుత్వ ప్రచురణశాఖ డైరెక్టర్ ప్రకటించాడు.

[illegible]

"గ్రామసీమల సంస్కరణ [illegible] కండి!"

—

లంకణాలేగాని [illegible] వండి!

★

"మధ్యభారత్ ప్రముఖ విజయ వర్గీయ రాజీనామా"

ప్రముఖ మంత్రిత్వంకంటె పతనం ఎక్కువ కామా!

★

"పార్లమెంటు సభ్యుడుగా 50 సంవత్సరాలు పూర్తి చేసిన ప్రతికూల పక్ష నాయకుడు చర్చిల్‌కు బ్రిటిష ప్రధాని అట్లీ అభినందనం"

—ఒక వార్త.

పేదివస్తే పోట్లాడతాం, పెండ్లికి పిలిస్తే భోం చేస్తాం. దానికి దానికే; దీనికి దీనికే!

★

"కోడిగుడ్లలో వేల ఎముకలు!"

—ఒక శీర్షిక.

గాంధీ టోపీ కింద బ్లాక్‌మార్కెటీర్!

★

"ఇప్పట్లో వర్తకములను ప్రభుత్వం జాతీయం చెయ్యడం అసాధ్యం"

—సర్దార్ పటేల్.

స్వతంత్రం సాధించి, సంస్థానాలను రద్దుచేసిన సర్దార్ మాటలేనా ఇవి!

★

"కొరియా సర్వనాశనమైన తర్వాత జరిగే శాంతి ప్రయత్నం నిరుపయోగం."

—పండిట్ నెహ్రూ.

ఆత్మశాంతికి తోడుపడవచ్చునేమో లెండి!

★

"అనేక హత్యలకు కారణభూతుడైన పాపారాయుని అరెస్టు."

—ఒక వార్త.

ఇంటిపేరు "శాస్త్రి" కాదు కదా!

★

"శాసనసభలలో ప్రతినిధులు ప్రజాభిప్రాయాన్ని వ్యక్తపరచాలి."

శ్రీ రాజేంద్రప్రసాద్.

నిజాభిప్రాయాలంటూ లేకపోయినప్పటికిన్నీ!

★

"ఫరూక్ రాజుకు శృంగార సమస్య"

—ఒక శీర్షిక.

శృంగారంకోసం రాజ్యపరిత్యాగం చేసిన రాజు లెందరులేరు గనక!

కొత్తబావుల నిర్మాణం

ముందుసంవత్సరం కూడా విరాళాలు యివ్వవిషయమై ప్రభుత్వం ఆలోచన

మద్రాసు, అక్టోబర్ 4—

రాబోవు సంవత్సరం కొత్తగా నిర్మించబడే సాగుబావులకు విరాళాలు యివ్వాలా అన్న సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు మద్రాసు అసెంబ్లీలో రెవెన్యూమంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు ఒక ప్రశ్నకు సమాధానం యిచ్చారు.

ప్రణాళిక క్రింద 1950-51 సంవత్సరం విరాళాలు ఈ నెలాఖరు వరకు యివ్వబడగలవన్నారు.

ఈ ప్రణాళికను మరికొంతకాలం అమలు జరపాలనే సూచనను ప్రభుత్వం పరిశీలించగలదన్నారు. విరాళం పుచ్చుకొని నూతులు త్రవ్వని వారు శీఘ్రంగా శిక్షింపబడ్తారని ఒక ప్రశ్నకు జవాబుగా మంత్రిగారు చెప్పారు.

మిసర్ సలాం: ఇండియా ఆహార మంత్రిగారి సూచనమేరకు నూతుల నిర్మాణం విషయంలో "పాసీ మహారాజ్" సహాయం తీసుకుంటున్నారా?

మంత్రి: మన రాష్ట్రంలో కూడా నీటిజాడలు చెప్పగలవారు చాలామంది వున్నారు. ఇలాంటి స్థానిక "పాసీ మహారాజ్"ల సహాయం తీసుకుంటూనే వున్నాము." (నవ్వు.)

నెల్లూరు జిల్లాలో బావుల ప్రణాళిక క్రింద 1946—47 నుంచి 49—50 వరకుగల [illegible] 26 కొత్తబావులు నిర్మించబడినాయని గ్రామాలవారీగా వివరాలు తెలిపే పట్టికను కూడా మంత్రిగారు సభలో సమర్పించారు.

లోగడ ధాన్యం నిల్వలపై విధించబడిన సర్ ఛార్జి

1947 డిసెంబర్ 7 వ తేదీన తంజావూరు జిల్లాలో ధాన్యం, బియ్యం ధరలు హెచ్చింపబడ్డాయనీ, అంతకుముందురోజునాటికి ఖర్చుకాకుండా నిల్వదారులవద్ద మిగిలివున్న ధాన్యంపై హెచ్చింపు ధర మేరకు సర్ ఛార్జి విధించబడినదనీ, ఒక మిల్లరు ప్రభుత్వంపై దావావేసి సర్‌ఛార్జి వాపసు డిక్రీపొందాడనీ, మరికొందరుకూడా దావాలు వేయబోతున్నట్లు తెలుస్తున్నదనీ శ్రీ యస్. యస్. వరదాచారిగారి ప్రశ్నకు ఆహారశాఖామంత్రి సమాధానం యిచ్చారు.

రవాణామంత్రి కారునే ఢీకొన్న బస్సు

తడవద్ద సంఘటన

మద్రాసు, అక్టోబర్ 4—

మద్రాసు రవాణా శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నెల్లూరునుంచి నిన్న ఉదయం కారులో వస్తు దారి తడ సమీపంలో చెన్నపట్నానికి 45 మైళ్ల దూరంలోవున్న ప్రాంతంలో ఎదురుగా నుంచి నెల్లూరు వెళుతున్న ఒక బస్సు మంత్రి కారును ఢీకొన్నది. రెండు కారులముందుభాగమూ దెబ్బతిన్నట్లు తెలుస్తున్నది.

చిత్రకోట్

శ్రీ స్వామి బుటి

మన ప్రఖ్యాతిగాంచిన యీ ఔషధమును [illegible] -10-1950 దినమున ఒక మోతాదు [illegible] ఆస్మా ఉబ్బసము వ్యాధివల్ల [illegible] బాధపడువారికి ఇది అమృతమైనది.
వంకరకు అంగ్లమున త్వరలో వ్రాయుడు:—
Shree Mahatma Maunibaba
AYURVEDIC ASHRAM,
Chitrakot Dist. BANDA, U. P.

ప్రకటన

కొలంబోలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభలను అమ్ముటకు 1-10-50 నుండి మెసర్సు వెస్టన్ న్యూస్ ఏజన్సీస్ స్థానే మెసర్సు ఇండియా న్యూస్‌మార్టు 11, మిట్కస్ లేన్ కొలంబో 11. వారిని వారిసొంత ఖాతాపై నియమించడమైనది.
మేనేజరు.
ఆంధ్రప్రభ.

విక్రయము

కల్డ స్టార్టింగు క్రూడ్ ఆయిల్ ఇంజను [illegible] — రస్టన్ అండ్ హార్న్స్‌బీ లిమిటెడ్ తయారు చేయబడినది. అమ్మబడును. [illegible] జను:— 3 వి × ఎ.ఎస్.—క్లాసు 3, నెం. [illegible] బి. హెచ్. పి. 75. [illegible] నెం. 449 [illegible] 12,000 పౌనులతో [illegible]

శ్రీ మోహనకుమారమంగళం విడుదలకు మద్రాసు హైకోర్టు తీర్పు

తిరిగి అరెస్టు చేయాలని ప్రభుత్వం ఉత్తరువు

మద్రాసు, అక్టోబరు 4—

మద్రాసు హైకోర్టు శ్రీ మోహన్‌కుమారమంగళం తరపున దాఖలు చేయబడిన హెబియస్ కార్పస్ అర్జీని విచారించి, శ్రీ కుమారమంగళంను వెంటనే విడుదల చేయాలని నేడు తీర్పు చెప్పింది.

అయితే ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం ప్రకారం తిరిగి అరెస్టు చేసి, డిటెన్షన్‌లో వుంచాలని మద్రాసు ప్రభుత్వం నిశ్చయించినట్టు తెలుస్తున్నది. ఆయన ప్రస్తుతం వెల్లూరు జైలులో వున్నారు.

బొంబాయి స్టాక్ ఎక్స్చేంజి

బొంబాయి, అక్టోబర్ 4—

	ఓపెనింగ్ ధరలు	క్లోజింగ్.
ఖాతా దివద్దు	—	1736-4-0
ట. అర్డినరీ	—	383-0-0
డైయింగ్స్	—	84-4-0
కోహినూర్స్	—	313-8-0
స్వదేశీ	—	271-0-0
సెంట్రల్	—	243-0-0
ఇండియా యునైటెడ్	—	11-11-6
,, ,, (డిఫర్డ్)	—	1-13-6
అపోలో	—	3-0-0
బర్మాన్	—	523-12-0
సిమెంట్స్	—	171-4-0
సింధియా	—	14-0-6
ఇండియన్ ఐరన్	—	38-1-6
బెంగాల్ స్టీల్	—	23-3-0
టాటా కెమికల్	—	13-5-0
బర్మాకార్ప్స్	—	3-2-6
ఇండియన్ పవర్	—	2-12-6
ఇండియా స్టీమ్ షిప్	—	7-9-0
హిందూ మోటార్స్	—	6-4-0
యూకో బ్యాంక్	—	46-0-0
బి. బి. సెంట్రల్	—	1-9-9
బి. బి. సి.	—	8-15-6
విక్టోరియాస్	—	2-0-0
,, (ప్రెఫరెన్స్)	—	4-0-0

చెన్నపురి

మద్రాసు, అక్టోబర్ 3—

వాషర్‌మన్‌పేటలోని సర్ త్యాగరాయ కాలేజీకి ఒకే సారి రెండు లక్షల రూపాయల గ్రాంటు మంజూరు చేసే విషయమై ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ మొత్తం మంజూరు చెయ్యడం నిమిత్తం భవన నిర్మాణ నియమావళి కాలేజీకి వర్తించకుండా ఉత్తరువు చేయవలసి వుంటుందని తెలుస్తున్నది.

• • •

20 వ మద్రాసు విద్యావారోత్సవం అక్టోబరు 25 వ తేదీ నుంచి ఆరంభమౌతుందని మద్రాసు ఉపాధ్యాయ సంఘం కార్యదర్శి వ్రాస్తున్నారు.

* * *

దక్షిణభారత సంస్కృత పండిత సంఘం సెప్టెంబర్ 28 వ తేదీన సమావేశమై హిందూ దేవాదాయ ధర్మాదాయ సంస్థల నిర్వహణబిల్లు పట్ల తీవ్ర అసమ్మతి ప్రకటిస్తూ ఏకగ్రీవంగా ఒక తీర్మానం చేసింది. మఠాధిపతులను కించపరిచే ఈ బిల్లును బుట్టదాఖలు చేయాలని తీర్మానంలో పేర్కొనబడింది.

• • •

ఐలెండ్ గ్రౌండ్స్‌లో రిజర్వు బ్యాంకికి ఒక భవనం నిర్మించడం విషయమై కార్పొరేషన్‌కు, బ్యాంకి గవర్నర్‌కు ఉత్పన్నమైన వివాదంలో జోక్యం కల్పించుకొని ఉభయులకూ సమాధానం కుదర్చడానికి ప్రభుత్వం నిరాకరించింది.

• • •

స్వామి శివానంద సరస్వతి నేడు అడయార్‌లోని అద్వైత ఆనాధాశ్రమాన్ని, కళాక్షేత్రాన్ని సందర్శించారు. సాయంకాలం వారికి త్యాగరాయనగర్‌లోని వాణీమహల్‌లో సన్మానం చేయబడింది. రాత్రి విల్లుపురంకు బయలుదేరి వెళ్లారు.

• • •

చిత్రా టాకీసు నిర్వహణకు లైసెన్సు కోరుతూ అడ్వొకేట్—రిసీవర్ మిస్టర్ ఏ. ఏ. మహమ్మద్ ఇబ్రహీం పెట్టుకొన్న దరఖాస్తుపై అక్టోబర్ ఆరవ తేదీలోగా—లోగడ యిచ్చిన అనుమతి గడువు దాటిపోయేలోగా—ఉత్తరువులు జారీ చేయవలసిందని, ఆ తేదీకి సాధ్యం కాకపోతే తుది ఉత్తరువులు జారీచేసేవరకు లోగడ యిచ్చిన గడువును పొడిగించవలసిందని పోలీసు కమిషనర్‌ను హైకోర్టు నేడు ఆదేశించింది. ఆయన పెట్టుకొన్న ఒక అర్జీని పరిష్కారంచేసిన సందర్భంలో హైకోర్టు పై విధంగా ఉత్తరువు చేసింది.

* * *

చెన్నపురిలోని సాయుధ రిజర్వు పోలీసుదళం వినియోగార్థం ఏర్పాటు చేయబడిన ఫలహారశాలపై వచ్చిన ఆదాయం 6333 రూపాయలను దుర్వినియోగంచేసి దొంగలెక్కలు చూపించాడని సార్జెంటు జె. సి. బ్రాస్‌పై మోపిన కేసును ఐదవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు నేడు కొట్టివేశాడు. అతనిని నేరస్థునిగా పరిగణించడానికి తగినంత ఆధారం లేదని న్యాయమూర్తి పేర్కొన్నారు.

* * *

భార్యకు మనోవర్తి చెల్లించని కారణంగా శిక్ష అనుభవించి ఆకాలంలో కూడా మనోవర్తి యివ్వనందుకు భర్తను తిరిగి ఖైదుకు పంపరాదని నేడు మద్రాసు హైకోర్టులో ఒక క్రిమినల్ రివిజన్ తీర్పుచెప్పిన సందర్భంలో న్యాయమూర్తి ఆస్ట్రేలియన్ ఏ. ఎస్. పి. అయ్యర్ పేర్కొన్నారు.

* * *

ఏర్పాట్లు త[illegible] హిందీ ప్రచారసభలో క్రమంగా సవరి[illegible]న హిందీ ప్రచార వారోత్సవానికి [illegible] అధ్యక్షత వహించిన సందర్భంలో శ్రీ చింతగుంట వెంకటరావుగారు (మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి) ఉపన్యసిస్తూ జాతీయ భాష అయిన హిందీ ఇతరభాషల అభివృద్ధికి ప్రతిబంధకం కాగలదని భయపడనవసరం లేదన్నారు. సేఠీపుత్రసంలో శ్రీ మోటూరి సత్యనారాయణగారు, శ్రీ ఎస్. వి. కృష్ణ, శ్రీ ఎస్. ఆర్. శాస్త్రి ప్రభృతులు పాల్గొన్నారు.

* * *

మద్రాసు మద్యనిషేధచట్టం భారతరాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక స్వత్వాలను భగ్నంచేస్తున్నదని అందుచేత దానిని అమలులో లేకుండా చేయాలని రాజ్యాంగం 226 వ మాత్రం ప్రకారం మద్రాసు హైకోర్టులో పెట్టుకొన్న రెండు అర్జీలను విచారించడానికి ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ శ్రీ ఏ. వి. విశ్వనాథశాస్త్రిగారలు నిర్ణయించారు.

కలకత్తా, అక్టోబర్ 3—

కలకత్తాకు దక్షిణంగా వున్న నంగి, బడ్జబడ్జి స్టేషన్‌ల మధ్య ఆయిల్ ట్రెయిన్‌నుంచి ఆయిల్ బారెల్స్ ఎత్తుకొని పోవడానికి ప్రయత్నిస్తున్న ఒక గుంపుపై నేటి తెల్లవారుజామున రైల్వే పోలీసులు కాల్పులు జరిపారు. ఇందు మూలంగా ఒకరికి గాయాలు తగిలినవి.

[illegible]యం నెలకొల్పాలి—అఖిలభారత కుష్ఠరోగ నివారణ మహాసభలో డాక్టర్ రాజన్ ఉపోద్ఘాత

మద్రాసు, అక్టోబర్ 3—

అఖిలభారత కుష్ఠరోగ నివారణ కార్యకర్తల మహాసభ తృతీయ వార్షిక సమావేశం నేడు సాయంకాలం 5-0 గంటలకు ఇక్కడ రాజాజీ హాలులో ప్రారంభమైంది.

మద్రాసు ప్రభుత్వం ఆరోగ్యశాఖా మంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ మహాసభకు ప్రారంభోత్సవం జరిపారు. డాక్టర్ ఇ. ముయిర్ అధ్యక్షత వహించారు.

కుష్ఠరోగం తరచుగా గ్రామసీమలలో వ్యాపించే దీర్ఘవ్యాధి అని, దానిని అరికట్టడానికి గ్రామసీమలలో తగు కట్టుదిట్టాలు చేయాలని, కుష్ఠనిరోధానికి ప్రభుత్వంకూడా తగు నియమ నిబంధనలు చేసిందని రాష్ట్రంలో కూడా నివారణ కార్యక్రమం జరుగుతున్నదని, తిరుమల తిరుపతి దేవస్థానంవారు తిరుపతిలో ఇటీవల ఒక కుష్ఠరోగ చికిత్సాలయాన్ని నెలకొల్పారని, యాత్రాస్థలాల యాచనకోసం కుష్ఠరోగం తగిలిన బిచ్చగాళ్లు రావడంవల్ల కనుక, ప్రతి యాత్రాస్థలంలోను కుష్ఠరోగ చికిత్సాలయాలు నెలకొల్పడం సముచితమని మంత్రి డాక్టర్ రాజన్ తమ ప్రారంభోత్సవంలో అన్నారు.

కుష్ఠరోగం ఎక్కువగా గ్రామసీమల రోగంగనుక వచ్చే మహాసభ గ్రామాలలో జరపాలని ఆయన సూచించారు.

కుష్ఠునిర్మూలన, నివారణ కార్యక్రమాలన్నింటిని ఆరోగ్యశాఖకే అప్పగించాలని ప్రభుత్వం తలపోస్తున్నదని వెల్లడించారు. ఇంతవరకు వ్యాధి నివారణకు కృషిసాగించబడలేదని అన్నారు.

ప్రభుత్వంచే ధనసహాయం పొందుతున్న వైద్యాలయాలు కుష్ఠురోగులనివారిని మాత్రమే చేర్చుకోవాలనే నిబంధనను వచ్చేసంవత్సరంనుంచి తు. చ. తప్పకుండా పాటించాలని ప్రభుత్వం ఉత్తరువు చేయదలంచిందన్నారు. ఈ నియమాన్ని అనుసరించక పోతే ప్రభుత్వం వ్యయం విపరీతంగా పెరిగిపోగల ప్రమాదం రాగలదన్నారు.

వ్యాధి నిర్మూలనకు దీర్ఘస్వల్పకాలిక ప్రణాళికలను ప్రభుత్వం తలపెట్టిందన్నారు. వైద్యాలయాలలో ఇప్పుడు వున్న సదుపాయాలను రెట్టింపు చేయడం స్వల్పకాలిక ప్రణాళిక లక్ష్యమన్నారు. దీని ప్రకారం అప్పుడే వ్యాధికి గురైనవారు ఆసుపత్రులలో చేర్చబడుతారని, అక్కడ వారికి అన్ని సదుపాయాలు సమకూర్చబడుతవని చెప్పారు. వ్యాధిప్రబలిన ప్రాంతాలలో కొత్తగా వ్యాధిసోకినవారు విధిగా ఆసుపత్రిలో రక్షణ పొందడంకోసం చిన్న చట్టమొకటి అవసరమైతే అమలు పరచబడుతుందన్నారు. ఈ ప్రణాళికలవల్ల వ్యాధి నివారణ శీఘ్రగతిని సాగుతుందని పేర్కొన్నారు. వ్యాధి నిర్మూలనకు దీర్ఘకాలిక ప్రణాళికలువున్నవన్నారు. పల్లెసీమలకుపోయి వ్యాధి వ్యాపించకుండా చేయడం, వ్యాధికి గురైనవారిని త్వరగా ఆసుపత్రులకు చేర్చడం వాటిలక్ష్యమని చెప్పారు. ఏ గ్రామానికి ఆ గ్రామంవంతున లేదా కొన్ని గ్రామాలను కలిపి స్వచ్ఛందసేవకుల సహాయ సహకారాలతో ప్రత్యేక సంఘాలు లేదా దళాలు ఏర్పరచబడుతవని వెల్లడించారు.

ఇంతకుపూర్వం మేయర్ డాక్టర్ ఏ. వి. చెరియన్ సభాసదులకు స్వాగతంచెబుతూ, రాష్ట్రంలో ప్రతిఫలం ఆశించకుండా కుష్ఠు నిర్మూలనకు అనేకులు విశేషంగా కృషి సాగించడం ప్రశంసనీయమన్నారు.

[illegible] తమ ఇక కొన్ని నెల్లలో భారతదేశం నుంచి వెళ్లిపోతున్నామని, మరి ఇక్కడికివచ్చే అవకాశం వుండదేమోనని, ప్రభుత్వాలు, జిల్లా అధికారులు, వైద్యులు, కార్యకర్తలు, కుష్ఠురోగుల యోగక్షేమం ఎట్ల అత్యంత శ్రద్ధ వహించాలని కోరుతున్నానని అన్నారు.

భారతదేశ మంతటినుంచి నూరుమందికి పైగా ప్రతినిధులు మహాసభకు హాజరైనారు. వీరిలో కుష్ఠునిర్మూలన నిపుణులు, సంఘసేవకులు, ఆరోగ్య శాఖాధికారులు కలరు.

మూడురోజులపాటు జరుగనున్న మహాసభలో కుష్ఠువ్యాధికి సంబంధించిన అనేక విషయాలపై ప్రముఖులు వ్యాసాలు చదవగలరని వాటిపై చర్చ జరగగలదని ఆశించబడుతున్నది.

టిబెట్ వాణిజ్య ప్రతినిధి వర్గ నాయకుడు

కలకత్తా, అక్టోబర్ 2—

ఇండియాలో టిబెట్ వాణిజ్య ప్రతినిధివర్గ నాయకుడు మిస్టర్ శె. ఎస్. దెపోన్ నేటి రాత్రి విమానంలో కాలింపాంగ్ మీదుగా ఢిల్లీ వచ్చారు. దెపోన్ వెంట ఇద్దరు టిబెట్ అధికారులుకూడా వచ్చారు.

"భారతదేశానికి గ్రా[illegible] విశ్వవిద్యాలయాలు కావాలి"

—ఔరంగాబాద్‌లో సర్దార్ పటేల్ ప్రసంగం

ఔరంగాబాద్, అక్టోబర్ 3—

భావి పౌరులుగా నేటి యువకులు భారతదేశ భవితవ్యాన్ని సౌష్ఠవమైన పద్ధతులతో తీర్చిదిద్దడానికి వీలుగా వారికి నిర్మాణాత్మకమైన కార్యక్రమాలలో తగు శిక్షణ గరపడానికి గ్రామీణ విశ్వవిద్యాలయాలను విరివిగా స్థాపించవలసిందని ఇండియా ఉప-ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేడు సిద్ధార్థ కళాశాలలో ఉపన్యసిస్తూ దేశంలోని విద్యావేత్తలందరికీ విజ్ఞప్తి చేశారు.

సర్దార్ పటేల్, ఇండియా న్యాయశాఖామంత్రి డాక్టర్ అంబేద్కర్ స్థాపించిన "పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ" సభ్యుల, సిద్ధార్థకళాశాల విద్యార్థుల సమావేశంలో ఉపన్యసిస్తూ పై విజ్ఞప్తి చేశారు.

తనకోసం ప్రత్యేకంగా ఎయిర్‌కండిషన్ చేయించబడ్డ విమానంలో సర్దార్ పటేల్ ఇండోర్ నుంచి నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు.

సర్దార్ పటేల్‌వెంట ఆయన కుమార్తె మిస్ మణిబెన్ పటేల్, ఆయన కార్యదర్శి మిస్టర్ శంకర్‌కూడా వచ్చారు. వీరికి విమానాశ్రయంలో హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ యం. కె. వెల్లోడీ, శ్రీమతి వెల్లోడీ, హోమ్‌మంత్రి శ్రీ శేషాద్రి, విద్యామంత్రి శ్రీ బూరుగుల రామకృష్ణరావుగారు, సివిల్ అడ్మినిస్ట్రేటర్ రాజ్వాడే, పోలీస్ ఇన్‌స్పెక్టర్ జనరల్ పి. కె. మొన్నప్ప, స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దిగంబరరావు బిందూ, రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యం. కె. ఎడ్గాంకార్ ప్రభృతులు స్వాగతం ఇచ్చారు.

మంత్రులను, ప్రభుత్వోద్యోగులను శ్రీ వెల్లోడీ సర్దార్ పటేల్‌కు పరిచయం చేశారు. అయిదవ గూర్ఖా రైఫిల్స్ దళం సర్దార్ పటేల్‌కు సైనిక వందనసమాచరించింది.

ఇక్కడకు వచ్చిన వెంటనే ఈ సమావేశంలో ప్రసంగిస్తూ, తాను ఇటీవల బొంబాయికి వెళ్లినప్పుడు ఒకసారి సిద్ధార్థ కళాశాలలో ఉపన్యసించవలసిందని డాక్టర్ అంబేద్కర్ తన్ను కోరాడని అందుకు తను వెంటనే అంగీకరించానని, ఇంతవరకు ప్రపంచంలో దేశ దేశాలనుంచి యాత్రికులను ఆకర్షించిన అజంతా, ఎల్లోరా గుహలను తాను ఇంతవరకు సందర్శించలేదని సర్దార్ పటేల్ అన్నారు.

హైదరాబాదుకు గర్వకారణమైన ఈ గుహలను చూడక పోతే తాను మహాపాపం చేసినట్టు కాగలదని సర్దార్ పటేల్ అన్నారు.

విద్యా కళాశాలను గురించి ప్రస్తావించి సర్దార్ పటేల్ ఇలా అన్నారు:

"దేశంలో నానాటికి అభివృద్ధి చెందుతున్న నూతన విద్యా సంస్థలంటే నాకు అభిమానం చాలా ఎక్కువ. దేశంలో విద్యా విధానంలో పెక్కు మార్పులు రావలసి వున్నవి.

మొన్న ఇండోర్‌లో పాఠశాలలన్నీ మూడు "షిఫ్టుల"తో పనిచేస్తున్నవని చెప్పారు. మిల్లులు షిఫ్టులతో పనిచెయ్యడం సంగతే నాకు తెలుసు కాని, పాఠశాలలు కాదు. కాని ఇప్పుడు పాఠశాలలు సైతం ఈ పద్ధతిలో పని చేయడమంటే కళాశాలలు, పాఠశాలలకు దేశంలో గిరాకీ ఎంత హెచ్చుగా ఉన్నదో అర్థం అవుతుంది. ఇంతకీ ఈ విద్యాసంస్థలలో చదువు ముగిసిన తరువాత విద్యార్థులు ఏమి చేస్తారనేది మనం ఆలోచించదగిన ప్రశ్న.

ఇండోర్ విద్యార్థులను ఈ ప్రశ్న అడిగాను. ఏవో కొన్ని [illegible] జవాబు చెప్పానన్నులతు

మన కళాశాలలో నేడు చదువు కుంటున్న విద్యార్థులందరూ ఉద్యోగాలు కోరితే వారందరికి చాలినన్ని ఉద్యోగాలు ఎక్కడినుంచి వస్తాయి? పరిస్థితులు ఇలా ఉంటే మనదేశం గతి ఏమవుతుంది? ఈ విద్యార్థుల భవితవ్యం ఏమికాగలదు? అన్న ప్రశ్నలను గురించి విద్యావేత్తలు ఆలోచించాలి.

ఇంక వేరే చెయ్యడానికి ఏమీ లేకపోతే, నిర్మాణాత్మకం కాకపోయినా తమ ఇష్టంవచ్చిన పని చెయ్యడానికి మన విద్యార్థులకు అవకాశం ఉండనే వున్నది.

ఈ సందర్భంలో గుజరాత్‌లో ఆనంద్ దగ్గర గాంధీజీ ఆశీర్వాదాలతో విద్యావేత్తలు వల్లభ విద్యానగర్‌ను నిర్మించారు.

ఇట్టి విద్యాలయాలనే మన విద్యావేత్తలు సైతం నిర్మించడం దేశానికి మేలు కాగలదు. గుజరాత్ యువకులకు నిర్మాణకార్యక్రమంలో దేశాభివృద్ధి కార్యక్రమంలో తగు శిక్షణగరపడానికే ఈ వల్లభ విద్యానగర్ నిర్మించబడింది. ఇట్టి చర్యలు తీసుకోకపోతే భావిలో ఇండియా పెక్కు కఠిన సమస్యలను ఎదుర్కొనవలసి వస్తుంది.

ఆనంద్ ప్రాంతమంతా ఇదివరలో అడవులలో నిండి, బందిపోటు దొంగలకు ఆవాస భూమిగా ఉండేది. ఇప్పుడు అక్కడ రెండు వేల మందికి పైగా విద్యార్థులు ఇంజనీరింగ్, వ్యవసాయ విద్యలను అభ్యసిస్తున్నారు.

ఇక్కడ ఇప్పుడు నవీన పద్ధతులతో ఒక ఆదర్శప్రాయమైన గ్రామం వెలుస్తున్నది.

మూడు సంవత్సరాల స్వల్ప వ్యవధిలో ఈ కృషి దేశంలోని విద్యా వేత్తలందరి మన్ననలను పొందింది. ఇక్కడి విద్యార్థులు పాఠశాలలను వదలిన పిమ్మట ఉద్యోగాలను వెదకుటంటూ పోరు.

పెక్కు విద్యాసంస్థ లన్నింటిలోవలె ఇంజనీరింగ్ కళాశాలలోకూడా హెచ్చుమంది విద్యార్థులను చేర్చుకోవలసిందనే ఒత్తిడి నానాటికి ఎక్కువ అవుతున్నది. వీరందరికీ ఉద్యోగాలు చూపించడం ప్రభుత్వానికి సాధ్యంకాని పని. అయితే సిద్ధార్థ కళాశాలను స్థాపించిన పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అభిప్రాయాలేమిటో నాకు తెలియవు.

విద్యార్థుల నైతిక పటుత్వం దెబ్బతింటున్న ఆధునిక విశ్వవిద్యాలయాలకంటె ఒక గ్రామీణ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం మంచిదని నా అభిప్రాయం.

నేను విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించాలనే కోరిక చాలా హెచ్చుగా ఉన్నది. మన విద్యార్థులలో ఈ దబలాటాన్ని మనం చాలావరకు అరికట్టాలి. లేకపోతే, విదేశాలనుంచి తిరిగివచ్చిన తరువాత వీరిలో కొంతమంది మాత్రమే కార్యకుశలురు కాగలుగుతారు.

గ్రామసీమలలో గ్రామీణ విశ్వవిద్యాలయాలను స్థాపించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

ఇట్టి విశ్వవిద్యాలయాలను గ్రామీణ వాతావరణంలో గ్రామ సీమలలో స్థాపించడంవల్ల మన యువకులకు ఎంతో మేలు చేకూరగలదు. విపులురైన, సమర్థులైన యువకులకోసం నేడు గిరాకీ ఎక్కువగా ఉన్నది."

హైదరాబాద్ వ్యవహారాలను గురించి ప్రస్తావించి సర్దార్ పటేల్ ఇలా అన్నారు:

"హైదరాబాదు స్థాయిమారినా యావత్తు దేశ వ్యవహారాలకు, శ్రేయస్సుకు అనుగుణంగా ఈ మార్పు ఇంకాపూర్తికాలేదు. యావత్తు దేశాన్ని ఏక ప్రాంతంగా సంఘటితం చెయ్యడానికి ఇప్పుడు మేము కృషిచేస్తున్నాము. వచ్చే జనరల్ ఎన్నికలలోగా ఈ కృషిని పూర్తిచేయవలసి వున్నది.

మన స్వాతంత్ర్యం మనకు గర్వదాయకం. కాని ప్రజల జీవనప్రమాణం స్థాయిని హెచ్చించలేకపోతే, మన యువజనుల ఆశయాలను పూర్తి చెయ్యలేకపోతే, మనం విజయంగా గర్వించడానికి ఏమీ లేదు."

ఇట్టి విద్యాసంస్థలను స్థాపించినందుకు సర్దార్ పటేల్, డాక్టర్ అంబేద్కర్‌ను అభినందించాడు. ఈ సందర్భంలో ప్రస్తుతానికి కేంద్ర ప్రభుత్వం యాజమాన్యంలో ఉన్న రాష్ట్రి ప్రభుత్వం సానుభూతితో ఆర్థిక సహాయం చేయడానికి ప్రయత్నించగలదని కూడా ఆయన అన్నాడు.

త్వరలోనే హైదరాబాదులో ప్రజా ప్రభుత్వం ఏర్పడగలదని సర్దార్ పటేల్ అన్నారు.

నవహైదరాబాద్ నిర్మాణానికి ఈ కళాశాల విశేషంగా తోడ్పడగలదనే ఆశాభావాన్ని సర్దార్ పటేల్ ప్రకటించారు.

కళాశాల ప్రిన్సిపాల్ మిస్టర్ యం. బి. చిట్నీస్ సర్దార్ పటేల్‌ను స్వాగతంఇస్తూ సర్దార్ అనుపమ ప్రతిభా సంపన్నులవల్లనే దేశం సమైక్యం కాగలిగిందని, సంస్థాన మంత్రివర్గం తోడ్పాటు లేక బయటి విద్యాసంస్థలు ఇట్టి కళాశాలను స్థాపించడం సాధ్యపడి ఉండేదికాదని అన్నాడు.

సర్దార్ పటేల్ నేటిమధ్యాహ్నం అజంతా గుహలను సందర్శించి ఆ తరువాత వన గౌరవార్థం 30 సంస్థల వారు కలిసిచేసిన విందులో పాల్గొన్నారు.

హైదరాబాదులో సర్దార్ పటేల్ కార్యక్రమం

హైదరాబాద్, అక్టోబర్ 3—

ఇండియా ఉప-ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ ఔరంగాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో అయిదవ తేదీ ఉదయం ఇక్కడకు రానున్నారు.

ఆయనను బేగంపేట విమానాశ్రయంలో నిజాం, రాజప్రముఖ్, ముఖ్యమంత్రి శ్రీ యం. కె. వెల్లోడి స్వాగతంఇచ్చి, "లేక్‌వ్యూ" అతిథి మందిరానికి తీసుకు వెళ్లుతారు.

ప్రస్తుత కార్యక్రమాన్ని అనుసరించి ఉప ప్రధాని అక్టోబర్ 6 వ తేదీని స్టేట్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఉపన్యసిస్తారు. [illegible] స్థానిక [illegible] మందిర [illegible] కొన్న తిలక్ స్మారక [illegible] చేస్తారు. ఆ మధ్యాహ్నం [illegible] న్యాయమూర్తి, శ్రీ ఆర్. యస్. [illegible] స్పెషల్ కమిషనర్ కెప్టెన్ [illegible] తరులకు ఇంటర్వ్యూలు ఇస్తారు. [illegible] "కింగ్‌కోఠీ"లో రాజప్రముఖ్ [illegible] హైదరాబాదు ప్రభుత్వం "[illegible]" గౌరవార్థం ఏర్పాటుచేసిన విందులో [illegible]టారు.

మర్నాడు ఉదయం [illegible] కాంగ్రెస్ నిర్మిస్తున్న [illegible] చేసి హైదరాబాదు వాణిజ్యప్రము[illegible] ఇస్తారు. ఆ మధ్యాహ్నం [illegible] పత్రికావిలేకరులతో గోష్ఠి జరుపుతారు.

ఏడవతేదీ మధ్యాహ్నం ఫతే మైదానంలోని బహిరంగసభలో ఉపన్యసించి కొంతమంది అనధికార ప్రముఖులకు ఇంటర్వ్యూలు యిస్తారు.

అక్టోబర్ 8 వ తేదీని ఆయన బేగంపేట విమానాశ్రయంనుంచి బయలుదేరి బొంబాయికి వెళ్లుతారు.

[illegible]సభ మధ్యభారత్‌కు కొత్త ముఖ్యమంత్రి

తఖత్‌మల్ జైన్ ఎన్నిక

ఇండోర్, అక్టోబర్ 3—

నిన్నరాత్రి మధ్యభారత్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ తనపై విశ్వాస రాహిత్యం ప్రకటించడం వల్లనే ముఖ్యమంత్రి శ్రీ గోపీకృష్ణ విజయవర్గీయ నిన్న తెల్లవారిన తరువాత తన పదవికి రాజీనామా చేశారు.

మొన్న రాత్రి దాదాపు పది గంటలకు ప్రారంభమైన లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ సమావేశం నిన్న తెల్లవారుజామున నాలుగు గంటల వరకు జరిగిన పిమ్మట గోపీకృష్ణ విజయవర్గీయపై తెలపడిన విశ్వాసరాహిత్యప్రతిపాదనకు అనుకూలంగా 14 మంది, ప్రతికూలంగా 13 మంది ఓటుచేశారు. పార్టీ సభ్యులమొత్తం 80 మంది. 42 మంది మాత్రమే ఈ సమావేశానికి హాజరైనారు. కాని, 27 మందిమాత్రమే వోటింగులో పాల్గొన్నారు.

తిరిగి నిన్న మధ్యాహ్నం కాంగ్రెస్‌పార్టీ సమావేశమై తఖత్‌మల్ జైన్‌ను కొత్త నాయకుడిగా ఎన్నుకున్నది. నేటిఉదయం సర్దార్‌పటేల్ ఇక్కడి నుంచి బయలుదేరి ఔరంగాబాద్ వెళ్ళడానికి పూర్వం శ్రీ జైన్ ఆయనను కలుసుకొని కొత్త మంత్రివర్గ నిర్మాణంగురించి చర్చించారు. ఒక వారం రోజులలోగా కొత్త మంత్రివర్గ సభ్యుల జాబితాలను రాజప్రముఖ్‌కు కొత్త నాయకుడు శ్రీ జైన్ సమర్పించ వచ్చు.

మధ్యభారత్ ప్రజలకు సర్దార్ పటేల్ సందేశం

సర్దార్ పటేల్ ఔరంగాబాద్ నుంచి నేడు మధ్యభారత్ ప్రజలకు ఒక సందేశాన్ని పంపుతూ, నూతన ముఖ్యమంత్రిపట్ల సద్భావంతో, సానుభూతితో ప్రభుత్వంతో సహకరించవలసిందని, "పునర్నిర్మాణ కార్యక్రమాలను తదేక దీక్షతో అమలు జరుపవలసిందని విజ్ఞప్తి చేశారు.

పదవీవ్యామోహంతో ప్రాకులాడకుండా, స్వార్థ రహితబుద్ధితో దేశశ్రేయస్సుకు పాటుపడవలసిందని సర్దార్ పటేల్ ఉద్బోధించారు.

విద్రోహాల చెప్పుడుమాటలవిని మోసపోవలదని సర్దార్ పటేల్ మధ్యభారత్ ప్రజలకు సలహా ఇచ్చారు.

జన్మతః నాయకుడు

పండిట్ నెహ్రూకు పాటిల్ జోహార్లు

(మనవిలేకరి)

బొంబాయి, అక్టోబర్ 2—

"పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మతః నాయకుడు. కనుకనే, ఆయనపై ప్రజాభిమానికి అంతమన్నది లేదు. ఆయన ఎటు కదిలితే అటే ప్రజాసముదాయం జగన్నాథ రథంవలె కదులుతుంది. ఇండొనేసియాకు వెళ్లినపుడు ఆయనకు లక్షలాది ప్రజలు స్వాగతమిచ్చారు. ఆయనను సంపన్నునిగా ప్రజాకోటి ఎంతగాతలవరించిందో మనకందరికీ తెలిసిందే. ఆయన నిర్మానుష్యమైన అటవీ ప్రాంతానికి వెళ్ళినా అక్కడవుండే వన్యమృగాలే ఆయన పాదాలచెంత మోకరిల్లి, స్వాగతమివ్వగలవనడం నిజం." అని నేడు గాంధీ జయంత్యుత్సవ సందర్భంగా చౌపాటీలో జరిగిన సభలో ఉపన్యసిస్తూ బొంబాయి కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యస్. కె. పాటిల్ ఇండియా ప్రధానికి జోహారు అర్పించారు.

అస్సాం బాధితులపట్ల పాటియాలా రాజా శ్రద్ధ

పాటియాలా, అక్టోబర్ 1—

అస్సాం భూకంప బాధితులకు ఉదారంగా విరాళమివ్వాలని పాటియాలా యూనియన్ రాజప్రముఖ్ నేడొక ప్రకటన చేశారు. ఇంతటి భూకంపం ఇదివరకు సంభవించలేదని ఇది క్వెట్టా భూకంపంకన్న పెద్దదని అన్నారు.

కమ్యూనిస్టు దళ నాయకుడు మంగపతి

పోలీసులకు దొరికినాడా?

(మన విలేకరి)

ఖమ్మంమెట్టు, అక్టోబర్ 3—

ప్రముఖ తెలంగాణా కమ్యూనిస్టుదళనాయకుడు మంగపతి పోలీసులకు దొరికినట్టు గత రెండు రోజులనుంచి ఇక్కడ పెద్ద వదంతిగా వుంది. కాని అధికారవర్గంవారు ఈవార్తను ధ్రువపరచలేదు. మంగపతి తన దళంవారితో వరంగల్ నల్లగొండ జిల్లాలో లూటీలు జరపడం, హత్యలు చేయడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే. ఈయనకోసం నిజాం పోలీసులు రెండు మూడు సంవత్సరాలుగా వెదుకుతున్నారు.

హైదరాబాద్ ప్రధాన మంత్రి శ్రీ ఎమ్. కె. వెల్లోడి ఈ నెల [illegible] ఖమ్మంమెట్టు పట్టణానికి రాగలరని [illegible] తెలుస్తున్నది. వారు ఇక్కడి [illegible] ప్రారంభోత్సవం జరుపుతారు. [illegible] జరుగనున్న [illegible] విద్యుచ్ఛక్తి ప్రారంభోత్సవం కూడా పాల్గొంటారు.

ఖమ్మంమెట్టు పురపాలక సంఘంవారు, [illegible] పట్టణమునకు [illegible] ఏర్పాటు చేయుటకు నిర్ణయించారు. [illegible] పట్టణంలో రోడ్లను బాగుచేయించడానికి, [illegible] నిర్మాణానికి [illegible]

శ్రీ [illegible] సౌకర్యం [illegible]

[illegible]కౌన్సిల్

నియోజకవర్గాల విభజన ప్రాతిపదికలు

మద్రాసు, అక్టోబర్ 3—

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ నియోజక వర్గాలను గురించిన ఈక్రింది ప్రతిపాదనలను మద్రాసు మంత్రి వర్గం నేడు ఆమోదించింది.

ఉపాధ్యాయుల నియోజకవర్గానికి ఆరుసీట్లు రిజర్వు చేయబడినవి. రాయలసీమ, నెల్లూరు సర్కారుజిల్లాలకు కలిపి వీనిలో రెండుసీట్లు కేటాయించారు. మిగిలిన నాలుగు సీట్లు రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలకు కేటాయించారు.

పట్టభద్రుల నియోజకవర్గానికికూడా ఆరుసీట్లు కేటాయించారు. ఉపాధ్యాయుల నియోజకవర్గం వలెనే వీటినికూడా విభజించారు.

స్థానిక సంస్థల నియోజక వర్గానికి 24 సీట్లు కేటాయించి ఆంధ్రప్రాంతానికి ఇలా కేటాయించారు.

శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాలకు రెండుసీట్లు, పశ్చిమగోదావరి, కృష్ణా, గుంటూరు జిల్లాలకు మూడు, నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు రెండు, బళ్లారి, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు రెండు సీట్లు.

ఇంక అసెంబ్లీ సభ్యులు ఎన్నుకొనడం ద్వారా మరి 24 సీట్లు పూర్తికావలసివుంది. గవర్నరు నామినేట్ చేయడానికి పన్నెండు సీట్లు ప్రత్యేకించబడినవికూడా.

ఈ ప్రతిపాదనలు నేడు నియోజకవర్గ సలహా సంఘాధ్యక్షుడు శ్రీ అనంతశయనం అయ్యంగారికి అందజేయబడినవి.

చేనేత పారిశ్రామికులకు సహాయం

ఇండియాప్రభుత్వం వివరణ

మద్రాసు, అక్టోబర్ 3—

అమెరికానుంచి దిగుమతిచేయబడిన 68 వేల బేళ్ళపత్తిని తక్కువ ధరలకు నూలు మిల్లులకు సప్లయి చేసినామని అవి ఉత్పత్తిచేసే నూలు చేనేతపారిశ్రామికులకు యివ్వబడుతుందని మద్రాసు చేనేత పారిశ్రామికుల సహాయ సంఘానికి ఇండియాప్రభుత్వం పారిశ్రామికశాఖ తెలియజేసింది.

ఇంకా క్రింది చర్యలు తీసుకోబడినట్లుకూడా తెలియజేసింది:

(1) 30, అంతకు తక్కువ నెంబరుగల నూలు ఎగుమతిని నిషేధించడం:

(2) దేశం మొత్తంపై ఉత్పత్తి చేయబడే 30కి మించిన నెంబరు నూలులో నాలుగవవంతు మాత్రమే ఎగుమతి చేయడం.

(3) బట్టల మిల్లులు ఉత్పత్తి చేసే కోటాలో మూడవ వంతును మిల్లు యజమానులు తమ ఇష్టానుసారం పంపిణీ చేయవచ్చుననే నిబంధన 1950 జూన్ 31 వ తేదీనుంచి రద్దు చేయబడింది. అంటే ఉత్పత్తి అయ్యేకోటా అంతటిపై ప్రభుత్వపు కంట్రోలు వుంటుందన్నమాట. బొంబాయి టెక్స్‌టైల్ కమిషనరే వాటి పంపిణీ వ్యవహారాలను చూస్తారు.

ఈ చర్యలవల్ల నూలు సంపకం సవ్యంగా సాగగలదని, రాష్ట్రాలకు ఎక్కువ నూలు సరఫరా కాగలదని ఇండియా ప్రభుత్వం ఆశిస్తున్నదట.

"కంపోస్టు వారోత్సవం"

చెన్నపురిలో ప్రారంభం

మద్రాసు, అక్టోబర్ 2—

కంపోస్టు ఎరువులను విరివిగా ఉపయోగించాలని ఉద్బోధించడంనిమిత్తం గాంధీ జయంతితోపాటు జరపదలచిన "కంపోస్టు" సప్తాహానికి నేడు వుదయం యిక్కడి గవర్నమెంట్ హౌస్ ఆవరణలో గ్రామాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ వి. పరమేశ్వరన్ ప్రారంభోత్సవం జరిపారు. క్రిందపడిన ఆకు అలములను మంత్రి తనంత తానే ప్రోగుచేసి ఒక బకెట్‌లో భద్రపరచడంతో ఈ వుత్సవం చరిత్రాత్మకంగా ప్రారంభమైంది.

చెత్త చెదారంతో వినియోగంతో చేమలను సర్వ పైరుల మయంచేసి పడిపోతున్న పల్లెసీమలను పసిడిసీమలు చేయవలసిందిగా మంత్రి తదనంతరం ఉద్బోధించారు.

మద్రాస్ కలెక్టర్ శ్రీ టి. ఎస్. రామచంద్రన్, వ్యవసాయ శాఖ ప్రాంతీయ డైరెక్టర్ శ్రీ కె. వెంకట్రామన్, గవర్నమెంట్ హౌస్ ఎస్టేట్స్ సూపరింటెండెంట్ శ్రీ సి. గోవిందరాజ మొదలియార్ ఉత్సవానికి హాజరైనారు.

పదిమంది మనుజులను పొట్టబెట్టుకున్న బెబ్బులి

కూనవరం ప్రాంతాల ప్రజలలో భయోత్పాతం

(మన విలేకరి)

భద్రాచలం, అక్టోబర్ 2—

ఇక్కడకు 30 మైళ్ల దూరంలోగల కూనవరం చుట్టుప్రక్కల గ్రామాలలో మానవరక్తం రుచి మరిగిన ఒక బెబ్బులి స్వైరవిహారంచేస్తూ ఇప్పటికి పదిమంది మనుష్యులను, 15 పశువులను చంపితిన్నట్టు ఇక్కడకు వార్తవచ్చింది. ఇంతవరకు రెవిన్యూ అధికారులుగాని, అటవీ శాఖవారుగాని ఈ పెద్దపులిని సంహరించడానికి ఎట్టిచర్య తీసుకొనట్టు తెలుస్తున్నది. కూనవరం పరిసర గ్రామాల ప్రజలు చాలా భయపడుతున్నట్లుకూడా తెలుస్తున్నది.

సిమ్లా కొండలలోని ధరంపూర్ క్షయవైద్యశాల సూపరింటెండెంట్ సర్జన్ డాక్టర్ ఖుష్‌దేవ్‌సింగ్ క్షయరోగంలో విశేష పరిశోధన జరుపుటానికి నాలుగవ తేదీన వార్సా బయలుదేరాడని భటిండా వార్త.

హై[illegible]



రంగు

హైగ్రాడ్ రంగులు మిక్కిలి ప్రశస్తమైనవి పై పూతలకు లోపలిపూతలకు ఆదర్శమైన యీ రంగులు పాడుటకు సిద్ధముగా కలపవలసినవి. ఆకర్షణీయమగు అనేక రంగులలో అవి 4.14.28 పౌనుల డబ్బాలలో లభించును. ఇవి లండన్ హార్విష్ అండ్ ఎనామెల్ కం. లి. వారిచే తయారైనవి.

మంచిరంగులకు

S

చిహ్నము

ప్రతిచోటను విక్రయదారులున్నారు.

వర్తక వివరములకు స్పారీ కంపెనీ సెక్రటరీలకు ప్రెజిడెంట్లకు వ్రాయుడు.

స్పారీ అండ్‌కో లిమిటెడ్

పోస్టు బాక్సు 12 మద్రాసు. పోస్టు బాక్సు 172 న్యూ ఢిల్లీ. పోస్టు బాక్సు 208 కలకత్తా

బొంబాయి డిస్ట్రిబ్యూటర్లు

గ్రీవ్స్ కాటన్ అండ్‌కో లిమిటెడ్

పోస్టు బాక్సు 91 బొంబాయి.

ఉబ్బసం-శ్వాసకాస కఫం కరిగిపోతుంది-

దగ్గు, ఊపిరినొప్పి పోతుంది

పగళ్ళు, గురక, ఊపిరి నొప్పితో కూడుకున్నట్టి ఉబ్బసం, శ్వాసకాస మీ శక్తికి విషప్రాయమై, ఆరోగ్యాన్ని చెడగొట్టి, గుండెను దుర్బలపరుస్తాయి. ఒక ప్రసిద్ధవైద్యుడు కనిపెట్టిన మెండాకో (MENDACO) ఔషధం 3 నిమిషాలలో రక్తం ద్వారా అంతటా వ్యాపించి, త్వరలో బాధను అణచివేస్తుంది. ఔషధం సేవించిన మొదటిరోజునే శ్వాసనాళాన్ని అణచివేసే కఫం కరిగిపోతుంది. అందువలన సులభంగా ఊపిరి పీల్చవచ్చును. రాత్రుల్ల హాయిగా నిద్రపడుతుంది. పొడుములను కాల్చి పొగపీల్చడంగాని, ఇంజక్షనులుగాని అవసరంలేదు. భుజించునప్పుడు రుచి రహితమైనట్టి, మనోహరమైనట్టి మెండాకో (MENDACO) టేబిల్లెట్లు సేవిస్తే, ఇదివరకు ఎన్ని సంవత్సరాలుగా ఉబ్బసం, [illegible] కాసలతో బాధపడుతున్నప్పటికీ, క్షణంలో ఆ నివారణ కాగలదు. మెండాకో (MENDACO) గంటలలో మీకు సులభంగా శ్వాసపీల్చడానికి వదేలాగ చేస్తుంది. మీ ఉబ్బసాన్ని 8 రోజులలో సంపూర్ణంగా పోగొట్టుతుందని పూచీ. గుణం ఇవ్వకపోతే ఖాళీప్యాకెట్టినిపంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది. మీకెమిస్టునుండి నేడే మెండాకో (MENDACO) సంపాదించండి. ఇది మీకు హామీ నిస్తుంది. ఉబ్బసాన్ని, పొన్న కాసను, శ్వాసను నివారిస్తుంది.

Mendaco

మెండాకో

అమ్మకము

42, 46 మాడల్ ట్రక్కులు రెండు. 3 కార్లు స్టూడియో బేకర్ మాడల్ 37, సొందరు 12, హెచ్. పి. మాడల్ 38, ప్లిమత్ మాడల్ 35. ఇవి సెకండ్‌హాండు వి. అయినా బాగాపనిచేయు స్థితిలోయున్నవి. వివరములకు:—

శ్రీ యస్. దుర్గారావు,

కేరాఫ్ వెంకట్ లైమ్ వర్క్సు, కాటవి, యం. సి.

హోం ప్రింటింగు ప్రెస్సు



పేర్లు, అడ్రెసులు, పు[illegible], లేబిల్సు, ప్రోగ్రాములు దీని సహాయంతో అందంగా అచ్చువేసుకొనవచ్చును. ప్రతి ఇంట్లోవుండవలెను. ఖరీదు శ్రేష్ఠమైనది 3-0-0; స్పెషల్ రు. 5-0-0 లు; ప్యాకింగు పోస్టేజి 14 అ॥

జ్యుయల్సుగల మేలురకం రిష్టువాచీలు

క్రమమైన టైము జూపునది. గట్టిపనితనము నమ్మకమైనది. అందమైనది. ప్రతి గడియారం 3 సం॥ లు గ్యారంటీ. క్రోమియంకేసు రు. 13/-



మేలురకం, 4 జ్యూవెల్స్ రు. 14/- లేడీస్ సైజు రు. 18/- గోల్డు ప్లేటెడ్ రు. 20/- రెక్టాంగులర్ బ్రైట్ క్రోమ్ 6 జ్యూవెల్స్ గంది రు. 28/- మేలురకం 7 జ్యూవెల్స్ రు. 28/- రెక్టాంగులర్ రోల్డుగోల్డు (కేసు 10 సం॥ లు గ్యారంటీ. రు. 48/- 15 జ్యూవెల్స్ రు. 80/- టైంపీసు రు. 14/- పోస్టేజి ప్రత్యేకం. వుత్తరాలన్నీ ఇంగ్లీషులో వ్రాయండి.

ORIENTAL FANCY STORES. (SCE 20T)

15/1, Joy Mitra Street, Calcutta—5.

గాంధీ హోమియో హాల్

మెజిస్ట్రేటు కోర్టువద్ద, కాకినాడ.

అనేక యోగ్యతాపత్రములు పొంది చౌకైనయినమా 72 రకముల హోమియో పేటెంటు ఔషధములను అన్నివ్యాధులకు ఉపయోగింపుడు.

అంతటా స్టాకిస్టులు కావలెను.

డన్‌లప్

ఆర్‌హెచ్‌బస్. ట్రక్ & బస్ టైర్లు



ఈ పెద్ద, బరువైన టైరులోని రీయిన్‌ఫోర్స్ట్ కేసింగు, అపూర్వమైన డన్‌లప్ ప్రక్రియద్వారా సహజమైన రబ్బరులో ఊరబెట్టబడిన రేయాన్ దారాలతో దృఢతరమొనర్చబడినది. దీని దృఢత్వం, పంగిడి శక్తి ఆధునిక టైర్ చరిత్రలో మహోన్నతాభివృద్ధిని సూచిస్తున్నది.

పెద్దవి బరువైనవి భద్రమైనవి

లేటెక్స్‌తో దృఢపరచబడినవి

షరాల ధోరణి

పర్యాలోకన

...వా. అక్టోబర్ 1.—
అమెరికన్ స్వెక్యు... ...ట్ల డాలర్లు సంపించిన ఈ మారకం రేటులేకుండా ఆర్థిక శాఖోద్యోగి ఒకరు ... ...ంచింది. అనే తన ...ం రేటుకు రావాలని కోరుతూ ... ...రకం రేటు అనేది లేకుండా ...ం జరిగి... ఫలితాలు ఎలా వుండేదీ ... ఊహించడంలేదనికూడా ఆ ఉద్యోగి ...న్నారు.

రేపు బ్యాంకిలు తెరవడంతోటే డాలర్ రేటు ఎలావుండేదీ ఎవరూ చెప్పడంలేదు. స్థిరంగా ఒక రేటు నిర్ణయం కావడానికి కొంతకాలం పట్టవచ్చునని అంటున్నారు.

తన డాలర్ మారకంరేటు దానికదే. నిర్ణయం కావాలని కెనడా నిర్ణయించిందంటే, అంతర్జాతీయ ద్రవ్యనిధికి చేసిన వాగ్దానాలను కెనడా చెల్లించడం లేదన్నమాట. అయినప్పటికీ ఆ సంస్థ సభ్యురాలుగా వుంటూనే వుంది.

అమెరికన్ వర్గాల అభిప్రాయం

కెనడా డాలర్ విలువ అమెరికన్ డాలర్ విలువకు పెరగడం తథ్యమని అమెరికన్ అధికారవర్గాలు ఊహిస్తున్నవి. కెనడా డాలర్ విలువ ఎంతవరకు పెరుగుతుందో ఆ దేమేరకు అమెరికాలోని కెనడా సరుకులధరలుకూడా పెరగగలవని వీరు చెబుతున్నారు.

అంటే అమెరికన్ మార్కెట్ను నిలబెట్టుకొనడానికిగాను కెనడా వర్తకులు తమ సరుకుల ధరలను తగ్గించరనే ఉద్దేశ్యంతో ఇలా చెబుతున్నారు.

మొదలగువానికి కెనడా మీదనే అమెరికా ఆధారపడివుంది. వీటి ధరలు తగ్గించడం జరగదనుకుంటున్నారు.

ఇతర దేశాలలో అమెరికన్ సరుకులతో పోటీ పడుతున్న కెనడా సరుకుల ధరలు మాత్రం, కెనడా వర్తకులు తప్పక తగ్గించగలరనుకుంటున్నారు. అమెరికన్ డాలర్లలో సొమ్ము చెల్లించాలని కంట్రాక్టు జరిగిన కెనడా సరుకుల ధరలు కూడా పెంచరట.

అమెరికా విపరీతంగా యుద్ధసామగ్రులను ఎగుమతి చేస్తున్నందున. ఈ సామగ్రుల నిర్మాణానికి కెనడా నుంచి రావలసిన అత్యవసర సరుకుల ధరలను కెనడా పెంచగలదని ప్రస్తుత పరిస్థితులలో అనుమానాలకు తావులేదని కూడా వీరు తలపోస్తున్నారు. యురేనియం, రాగి, నికెల్, లంబర్, మొదలగువాటిని కెనడా అమెరికాకు సప్లయి చేస్తున్నది. ఇకముందు అల్యూమినం కూడా సంపించవలసి వుంటుంది.

అమెరికన్ డాలర్ విలువమేరకు కెనడా డాలర్ విలువ పెరిగితే, స్టర్లింగ్ విలువలో కెనడా డాలర్ ధర నూటికి పదివంతులు పెరుగుతుంది.

కెనడాముఖ్యంగా గోధుమలు, కొయ్య, న్యూస్ ప్రింట్, లోహాలు, మొదలగువాటిని సప్లయి చేస్తుంది. వీటిధరలు ముఖ్యంగా అమెరికా డాలర్లనూ, స్టర్లింగ్ లలోనూ పెర్గుయిస్తారు.

ఆస్ట్రేలియా నిర్ణయం

కెనడా అడుగుజాడలనే ఆస్ట్రేలియాకూడా అనుసరించవచ్చునని. అప్పుడు ఉన్న ధరలు పెరగగలవని. చివరకు బ్రిటన్ కూడా తన మారకం రేటును పెంచవలసి వుంటుందని. వాషింగ్టన్ అధికారవర్గాలు భావిస్తున్నవి.

కెనడా చేసిన నిర్ణయం అమెరికాకు ... సమానమని ఒక అధికారి అన్నాడు: "మీ కరెన్సీ పెరిగిపోతున్నది. మేము చెల్లిస్తున్న మూల్యానికి తగిన సరుకులు రావడంలేదు. కనక ఇకముందు వాస్తవికతకు తగిన ఏర్పాట్లు చేసుకుందాం."

కెనడా డాలర్ విలువ

బ్యాంకి ఆఫ్ ఇంగ్లాండ్ నిర్ణయం

లండన్, అక్టోబర్ 3—
ఒక పౌను, స్టర్లింగ్కు సంబంధించినంతవరకు కెనడా డాలర్ విలువ 2.93 లగాయతు 2.98 డాలర్లని బ్యాంకి ఆఫ్ ఇంగ్లాండ్ పేర్కొన్నది.

నిన్న ఈ బ్యాంకి కెనడా డాలర్కు 2.80 లగాయతు 2.93 డాలర్ల వరకు రేటును నిర్ణయించింది.

...ప్రకటించిన ఈ మార్పువల్ల కెనడా డాలర్ విలువ 96.4 నుంచి 94.7 అమెరికా సెంట్సుకు తగ్గిపోయింది. ఈ విధంగా బ్యాంకి ఆఫ్ ఇంగ్లాండ్ కెనడా డాలర్ విలువ మార్పును సమస్యను ఎదుర్కొన్నది.

కరాచీకి ప్రపంచ బ్యాంకి ప్రతినిధుల రాక

కరాచీ, అక్టోబరు 3—
ప్రపంచ బ్యాంకి తరఫున ఏడుగురు వ్యక్తులతో కూడిన ఒక రాయబారవర్గం అక్టోబరు 15 వ తేదీ కరాచీకి రాగలదని తెలుస్తున్నది.

ఈ రాయబారవర్గంవారు అయిదు వారాలపాటు యిక్కడవుండి పాకిస్తాన్ ప్రభుత్వం ప్రపంచ బ్యాంకికి అందజేసిన అభివృద్ధి ప్రణాళికలను గురించి చర్చలు జరుపుతారు. వ్యాపారిక, వ్యవసాయ రంగాలలో తాను అమలు జరపగోరే అభివృద్ధి ప్రణాళికల నిమిత్తం అప్పు కావాలని ప్రపంచ బ్యాంకిని పాకిస్తాన్ ప్రభుత్వం కోరింది.

కేంద్ర ప్రభుత్వం పొదుపు

న్యూఢిల్లీ, అక్టోబర్ 3—
కేంద్ర ప్రభుత్వోద్యోగులకు ఇదివరకు ... అలవెన్సు ఉండేది. ప్రభుత్వం పొదుపు విధానానికి అనుగుణంగా ఆ భత్యం 1949 లో రద్దు చెయ్యబడింది. అది 1952 వరకు ...

మిత్ర ఉత్తర కొరియాలోకి వెళ్లరాదనే ఇండియా పట్టుదల

—అమెరికా, రష్యా తీర్మానాలపట్ల తాటస్థ్యం

లేక్ సక్సెస్, అక్టోబర్ 3.—
ఉత్తర కొరియాకు మిత్రరాజ్యసమితి సేనలను పంపి, శాంతిభద్రతలు నెలకొనేవరకు వాటిని అక్కడ నిలపాలన్న ప్రతిపాదనను ఇండియా నేడు ప్రతిఘటించింది.

ఇండియా ప్రతినిధి సర్ బి. యన్. రావుగారు నేడు రాజకీయ సంఘంలో ఉపన్యసిస్తూ. ఉత్తర కొరియాకు మిత్రరాజ్యసమితి సేనలను పంపడం వల్ల ఉత్తర కొరియనుల ప్రతిఘటన ఎక్కువై దేశంలో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడవచ్చునని అన్నారు.

శ్రీ రావుగారి అనంతరం ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మిస్టర్ పెర్సీ స్పెండర్ ప్రసంగిస్తూ, కొరియా సమస్య పరిష్కారానికి రష్యా ప్రతిపాదించిన తీర్మానం మృదుత్వాన్ని చూచి మోసపోవలదని హెచ్చరించారు.

స్వతంత్ర సమైక్య కొరియా స్థాపన కృషికి దోహద మివ్వడానికి ఇతోధికంగా శక్తివంతమూ, అధికారయుతమూ అయిన మిత్రరాజ్యసమితి కమిషనను నియమించాలని బ్రిటన్ ప్రోత్సాహంపై ఎనిమిది రాజ్యాలుకలిసి రచించిన తీర్మాన ప్రతిపాదకులలో స్పెండర్ కూడా ఒకరు.

కాని సోవియట్ విదేశాంగమంత్రి ముష్యూర్ ఆంద్రీ విషిన్ స్కీ ఈ ఎనిమిది రాజ్యాల తీర్మానాన్ని తిరస్కరించి తను ప్రత్యేకంగా మరొక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

కొరియాలో వెంటనే యుద్ధవిరమణ జరగాలని విదేశీసేనలు ఉపసంహరించబడాలని ముష్యూర్ విషిన్ స్కీ తన తీర్మానంలో ప్రతిపాదించారు.

మిస్టర్ స్పెండర్ నేడు ప్రసంగిస్తూ ఎనిమిది రాజ్యాలుకలసి ప్రతిపాదించిన తీర్మానాన్ని సాధ్యమైనంత త్వరలో ఆమోదించవలసిందని రాజకీయ ఉపసంఘానికి విజ్ఞప్తిచేశారు.

శ్రీ బి. యన్. రావుగారు ప్రసంగిస్తూ ఇండియా ఎనిమిది రాజ్యాల తీర్మానంపైన, సోవియట్ రష్యా తీర్మానంపైన జరిగే వోటింగ్ లో, ఆ తీర్మానాలు యథాతథంగా ఉండే పక్షంలో, ఇండియా పాల్గొనజాలదని విస్పష్టంగా ప్రకటించారు.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదకులందరూ ఒకచోట సమావేశమై అందరికి ఆమోదయోగ్యమైన తీర్మాన పాఠాన్ని తయారుచేయడం అంత అసాధ్యంగా కనబడడంలేదని ఆయన అన్నారు.

ప్రస్తుతం కమిటీ ఎదుట చర్చకు ప్రతిపాదింపబడిన రెండు ప్రధాన తీర్మానాలపైన చర్చ జరగబోయేముందు, కొరియా యుద్ధసమాప్తి కనుచూపుమేరలో ఉన్నందుకు ఆయన తన హర్షాన్ని ప్రకటించారు.

ఈ సమయంలో ఎంతో నిగ్రహంతో వ్యవహరించవలసివున్నదని లేదా ఈ యుద్ధం అనవసరంగా మరికొంతకాలం పొడిగింపబడడమే కాకుండా, ఇతరప్రాంతాలకు కూడా వ్యాపించవచ్చునని శ్రీ బి. యన్. రావుగారు హెచ్చరించారు.

కొరియాలో ఇట్టి సత్ ఫలితాన్ని సాధించడానికి తోడ్పడిన దేశాలకు, వ్యక్తులకు జోహార్లు అర్పిస్తూ ఇతరులు చెప్పినదానితో శ్రీ రావుగారు కూడా ఏకీభవించారు.

సాధ్యమైనంతవరకు వివాదంలోకి ముఖ్యంగా కొరియాలో లోగడ జరిగిన దుస్సంఘటనలను గురించి దిగకుండా ఉండడమే ... వేత కొరియా భవితవ్యాన్ని గురించి ఇప్పుడు చర్చించడమే మేలు కాగలదని చెప్పి ఈ రెండు తీర్మానాలలోని ప్రధానాంశాలను గురించి శ్రీ రావుగారు ప్రస్తావించారు.

బ్రిటన్ ప్రతిపాదించినతీర్మానంలో ఈ నాలుగు సూచనలు కలవు.

(1) కొరియా అంతటా శాంతిభద్రతలు నెలకొనడానికి అవసరమైన చర్య లన్నింటిని తీసుకోవాలి.

(2) సర్వస్వతంత్ర కొరియాలో స్వతంత్ర, సమైక్య ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడడానికి అనువుగా, మిత్రరాజ్యసమితి ఆధ్వర్యాన ఎన్నికలు జరపడమే కాకుండా అందుకు అవసరమైన చర్యలన్నింటిని తీసుకోవాలి.

(3) పైన పేర్కొన్న లక్ష్యాలను సాధించడానికి అవసరమైన ప్రాంతాలలో తప్ప కొరియాలో ఇతరత్రా మిత్రరాజ్యసమితి సేనలు ఉండరాదు.

(4) ఆర్థికంగా కొరియా పునర్నిర్మాణానికి అవసరమైన చర్యలన్నింటిని తీసుకోవాలి."

ఆగ్నేయ ఆసియాలో అమెరికా సైనిక స్థావరాలను కోరదట

న్యూఢిల్లీ, అక్టోబర్ 3—
యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వానికి దక్షిణ ఆసియాలో ఏవిధమైన మిలిటరీ స్థావరాలు నెలకొల్పాలనే వాంఛ లేదనీ, వీటి విషయంలో ఎవరితోనూ అధికారపూర్వకంగానేమి, ఇష్టాగోష్టిగానేమి ఎన్నడూ సంప్రతింపులు జరిపివుండలేదని ఇండియాలోని అమెరికన్ రాయబారి లాయ్ హెండర్సన్ నేడిచ్చట చెప్పారు.

"ఆగ్నేయ ఆసియాలో కొన్ని మిలిటరీ స్థావరాలు సంపాదించడానికి యునైటెడ్ స్టేట్సు ప్రయత్నిస్తున్నదని ప్రచారంలో వున్న కథలను గురించి" ఆయన ప్రస్తావిస్తూ పత్రికలలోనూ. వ్యక్తులద్వారాను ప్రచారం జరుగుతున్న ఈ కథలను" యునైటెడ్ స్టేట్సుకు దుష్కీర్తి కలదని చెప్పడానికి సృష్టించిన నిరాధారమైన కట్టుకథలుగా" పరిగణించాలని కూడా ఆయన కోరారు.

మిస్టర్ హెండర్సన్ వేరొక ప్రకటనచేస్తూ ఇలా అన్నారు:—

"దక్షిణ ఆసియాలోని పత్రికలలో కొన్నినెలలనుంచి అనేక "కథలు" ప్రచురింపబడుతున్నవి. పాకిస్తాన్ లోనూ లేదా కాశ్మీర్ లోను మిలిటరీ స్థావరాలు నెలకొల్పడానికి యునైటెడ్ స్టేట్సు ప్రయత్నిస్తున్నదని వీటిలో ఆరోపించబడుతున్నది. నేపాల్ లేదా గోవాలో అమెరికన్ మిలిటరీ స్థావరాలు నెలకొల్పబడవచ్చునని కొన్ని ప్రచారం చేస్తున్నవి.

"అమెరికన్ విదేశాంగ విధానాలతో పరిచయం వున్నవారెవ్వరూ. ఈ కథలను గుర్తించరు. అయితే ఈ వార్తలు జోరుగా ప్రచారం జరుగుతున్నందున వాస్తవిక పరిస్థితులు తెలియనివారు వీటిపట్ల అపోహ పడగల అవకాశంకలదుకనక ఈ ప్రకటన చేయవలసివచ్చింది. దక్షిణఆసియాలో ఏవిధంగానూ మిలిటరీ స్థావరాలు నెలకొల్పాలనే కోర్కె అమెరికాకు ఎన్నడూలేదు. ఏ సందర్భంలోను. వీటికిసంబంధించిన విషయాలపై అధికారపూర్వకంగాగాని, ఇష్టాగోష్టిగాగాని ఎన్నడూ సంప్రతింపులు జరిగివుండలేదని ఈ సందర్భంలోనే స్పష్టపరచదలచాను కూడా."

ఇండియాలోని అమెరికా రాయబారి కార్యాలయంలో కౌన్సిలర్ గా వున్న లాయిడ్ స్టీవర్ కు ప్రెసిడెంట్ ట్రూమన్ "మినిస్టర్" ప్రతిపత్తి కలిగించారు. ... అమెరికన్ రాయబారి కార్యాలయంలో ఆయన ఇక "డిప్యూటీ ఛీఫ్"గా వ్యవహరిస్తారు కూడా.

బర్మాకు ఇండియా వాణిజ్య రాయబారవర్గం

రంగూన్, అక్టోబర్ 3—
గడచిన సెప్టెంబరు 30 వ తేదీకి రాగలవనున్న ఇండియా వాణిజ్య రాయబారవర్గం అక్టోబరు 7 వ తేదీకి రంగూన్ వస్తున్నది.

ఉభయదేశాల ప్రయోజనాల దృష్ట్యా ఇండియా, బర్మా దేశాల వాణిజ్యాన్ని పెంపొందించడానికిగల అవకాశాలను, చర్యలను పరిశీలించే నిమిత్తం సంభాషణలు జరపడమే ఈ రాయబారవర్గంవారి ఉద్దేశం.

పుదుచ్చేరి, అక్టోబర్ 2—
గాంధీ జయంత్యుత్సవ సందర్భంగా జరిగే సభలలో విదేశీయుల దాస్యంనుంచి విముక్తి సాధించేందుకై అహింసాయుత పోరాటాన్ని సాగించగలమని ప్రతిన గైకొనవలసిందిగా పుదుచ్చేరి, కారైక్కాల్, మాహే, యానాములలోని. ఫ్రెంచి ఇండియా పౌరులను ఉద్బోధిస్తూ ఫ్రెంచి ఇండియా భారతయువజన సంఘం వినతి చేసింది.

ఇస్లామ్ దేశాల ఆర్థిక సమైక్యత

పాకిస్తాన్ ఆర్థిక మంత్రి సూచన

టెహరాన్ లో అంతర్జాతీయ ఇస్లామ్ సభ ప్రారంభం

టెహరాన్, అక్టోబరు 3—
ప్రపంచ మార్కెట్ లో పోటీకి అవసరమైన సహజ సంపదలలో గాని, ఆర్థిక, పారిశ్రామిక శక్తులలో గాని, ఇస్లామిక్ దేశాలు ఏ విధమైన లోపంలేదని, పాకిస్తాన్ ఆర్థికమంత్రి మిస్టర్ గులాం మహ్మద్ నేడిక్కడ ప్రకటించారు.

"ఆర్థిక సమస్యలు ప్రాతిపదికగా పరస్పర లాభంకోసం ఇస్లాం రాజ్యాలకు ఏదో ఒక విధంగా సమైక్యం కావడం అత్యవసరం" అని కూడా ఆయన సూచించారు.

పదకొండు రోజులపాటు యిక్కడ జరగనున్న ప్రపంచ ఇస్లామిక్ రాజ్యాల ద్వితీయ ఆర్థిక సమావేశానికి అధ్యక్షత వహిస్తూ ఆయన ఈ అభిప్రాయాలను చెప్పారు కూడా.

కొన్ని ఇతర దేశాలతో పోల్చి చూచి నప్పుడు తూర్పుదేశాలకు, మధ్య ప్రాచ్యానికి మిత్రరాజ్యసమితి ప్రత్యేక సంస్థలు చేస్తున్న సహాయం చాలా తక్కువగా వుంటున్నది.

ఇస్లాందేశాల ఆర్థిక సమస్యలపట్ల మిత్రరాజ్యసమితి సంస్థలు ప్రత్యేక శ్రద్ధ చూపించాలి.

ఆసియారాజ్యాల అభివృద్ధిపట్ల హెచ్చు శ్రద్ధ కనపరుస్తున్న ప్రపంచ బ్యాంకి. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంఘాలనుంచివచ్చే సాంకేతిక సహాయాన్ని ఇస్లామ్ రాజ్యాలు ఎక్కువగా ఉపయోగించుకోవాలి.

ఆర్థిక పురోభివృద్ధికిగాను ఇస్లామ్ దేశాలు తమ పరిపాలనా వ్యవస్థలో తగు మార్పులు చేయక తప్పదు. పూర్వకాలపు విధానాలకు స్వస్తిచెప్పి సాంకేతిక ... విధానాలను మార్పు చేసుకొన దానికి కూడా ఇస్లాందేశాల ప్రజలు సైర్యం కలిగివుండాలి.

ముస్లిందేశాల ఆర్థిక కష్టాలు

ముస్లిందేశాల ఆర్థిక కష్టాల ... కొంత విరామం యివ్వడానికి ఆగాఖాన్ అంగీకరిస్తూ, వాటికి కొంత సహాయం చేయాలనుకుంటూ ... వ్రాసిన సందేశాన్ని మిస్టర్ గులాం మహ్మద్ ఈ సభలో చదివి వినిపించారు.

...రకం పేరంగి

న్యూయార్క్, అక్టోబర్ 2—
దక్షిణ కొరియా యుద్ధం నడచిన తర్వాత ఉత్తర కొరియనులు ... విమాన ... ... వచ్చినట్లు కొరియా నుంచి వచ్చిన ఒక వార్త తెల్పుతున్నది.

ఈ ... గుండ్లను కాల్చలేదట. ఉత్తర కొరియనులు దీనిలో చిన్న రబ్బరుబంతి ప్రమాణంగల ... వాటిలో ఒకటి అమెరికన్ విమానంలో పడ్డది.

ఇండియా ప్రభుత్వం తంతి, తపాలాశాఖ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ పి. ఎస్. ఎం. సుందరం కలకత్తాలో టెలిఫోన్స్ శాఖకు జనరల్ మానేజరుగా నియమించబడ్డాడని కలకత్తా వార్త.

భద్రతా సంఘంలో సభ్యత్వానికి పోటీ

పాకిస్తాన్ను నిలబెట్టాలనే ప్రయత్నాల వైఫల్యం

లేక్ సక్సెస్, అక్టోబర్ 2.—
భద్రతా సంఘానికి పాకిస్తాన్ను ఎన్నుకోడానికి అరబ్ రాజ్యాలు చేసిన ప్రయత్నం ఫలించలేదు. 20 వోట్లుగల దక్షిణ అమెరికన్ రాజ్యాలు పాకిస్తాన్ను బలపరచమన్నాయి.

భద్రతా సంఘంలో ఇంకా ఖాళీగా వున్న ఒకే ఒక స్థానానికి టర్కీ, లెబనాన్లు పోటీచేశాయి. గత శుక్రవారంనాడు పన్నెండుసార్లు వోట్లు తీసుకున్నప్పటికీ, పోటీ తెగలేదు. అందుచేత, ఈ రెండింటినీ కాక, పాకిస్తాన్ను నిలబెట్టితే ప్రతిష్టంభన తొలగగలదని అరబ్ రాజ్యాలు యోచించాయి.

కాని. మధ్యప్రాచ్యంలో లెబనాన్ వొకటే క్రైస్తవ దేశమనీ. అందుచేత దానిని మాత్రమే బలపరచగలమనీ దక్షిణ అమెరికన్ రాజ్యాలు అన్నాయి.

ఎట్టి సమాధానం పొసగనిపక్షంలో టర్కీ, లెబనాన్ లమధ్య పోటీ తెగబోదని అనిపిస్తున్నది.

థాయ్ లెండ్ కు అమెరికా ఆర్థిక సహాయం

73 వేల డాలర్లు మంజూరు

వాషింగ్టన్, అక్టోబరు 2—
థాయ్ లెండ్ కు ఆర్థిక సహాయం చేయడానికి అమెరికా ఆర్థికసంస్థ సోమవారంనాడు నిశ్చయించింది. ఆగ్నేయ ఆసియాకు కేటాయించిన 46కోట్ల డాలర్లలో నూ 73 వేల డాలర్ల విలువ మేరకు అమెరికన్ సరుకులను థాయ్ లెండ్ కొనడానికి వీరు అంగీకరించారు.

"గాంధీ గ్రంథాలయం"

బాపూజీ జన్మదినోత్సవ సమయంలో లండన్ లోని భారతీయ ప్రముఖులు సమర్పించిన నీరాజనం

లండన్, అక్టోబర్ 2—
లండన్ లోని ఇండియా లీగ్ కు చెందిన రెండు గదులు నేడు గాంధీజీ జన్మదినోత్సవసందర్భంలో గాంధీజీకి అంకితం చెయ్యబడ్డాయి.

ఆ గదులు రెండూ అందమైన తివాసీలతోను. ఆకర్షణీయమైన పటాలతోను అలంకరించబడ్డాయి. గాంధీజీ రచనలు సేకరించబడి. అందు పొందుపరచబడ్డాయి. దక్షిణాఫ్రికాలోని భారతీయులు ఈ విషయంలో దాల్ శ్రద్ధను తీసుకున్నారు. ఇండియా ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్, మిస్ అగ్గా హారిసన్ కొన్ని వ్రాతప్రతులను సమర్పించారు.

హాస్య పత్రికల ప్రసిద్ధ వ్యంగ్యచిత్రకారుడు మిస్టర్ లో వ్రాసిన చిత్రాలతో గోడలు మనోజ్ఞంగా అలంకరించబడ్డాయి. అందులో గాంధీజీ జీవిత చరిత్రలోని వివిధఘట్టాలు చిత్రించబడ్డాయి.

ఈ గదులను గాంధీజీకి అంకితంచేస్తూ. ఈ స్మారక చిహ్నం కేవలం పూజాస్థలంగానో. దేవాలయంగానో వుండడం తమ ఆశయం కాదని. ప్రజలను గాంధీజీ జీవితంనుంచి ఆశాజ్యోతిని, అనర్ఘ చైతన్యాన్ని పొందేటట్లు వుండడానికి ఉద్దేశించబడిందని ... కృష్ణమీనన్ అన్నాడు. అంతకన్న పెద్దభవనం దొరికేవరకు ఆగకుండా ఇప్పుడే స్వల్పంలో దీనిని ప్రారంభించామనీ. ముందుముందు ఇది బాగా అభివృద్ధి కాగలదని ఆశిస్తున్నామనీ ఆయన అన్నాడు.

ప్రపంచ నాగరికతకు కేంద్రమైన లండన్ నగరంలో ప్రపంచానికంతకూ శాంతి జ్యోతిని చూపిన మహాత్మునికి స్మారక చిహ్నం లేకపోయిందనే లోటును భర్తీ చేయడానికే ఈ మందిరాన్ని ఆయనకు అంకితం చేశామని అంటూ. నేడు ప్రపంచానికి అవసరమైనది ఒక్క గాంధీజీ సందేశమేనని శ్రీ కృష్ణమీనన్ వక్కాణించాడు.

పార్లమెంటు సభ్యుడు మిస్టర్ రెజినాల్డ్ సోరెన్సన్ మాట్లాడుతూ ఈ సందర్భంలో ఒక్క గాంధీజీకే. ఆయన స్వాతంత్ర్య పోరాటానికి సంబంధించిన వస్తుచయమేగాక విశ్వమానవ సేవలో జీవితాలగడిపినవారికి, పోరాటాలకు చెందిన స్మారక వస్తుసంచయం కూడా వుండడం సముచితమన్నాడు.

శ్రీ కృష్ణమీనన్ మూర్ఛ

గాంధీజీ జన్మదినోత్సవ సందర్భంలో ఇండియా హౌస్ గ్రంథాలయ ఆవరణలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఇండియా హై కమీషనర్ శ్రీ వి. కె. కృష్ణ మీనన్ స్పృహతప్పి పోయినాడు.

ఆయన వేదిక మీద నుంచి తీసుకు పోబడగా, కొందరు మహిళలు లేచి సభలో ఇండియాజాతీయ గీతాన్ని గానం చెయ్యడం ప్రారంభించారు.

ఆ తర్వాత ఆయన తేరుకొన్నాడని. ఆ పేర గల ఇతర కార్యక్రమానికి హాజరుకాగలడని ప్రకటించబడింది.

ఆయన మూర్ఛపోయేముందు గాంధీజీ జీవితం ప్రపంచానికి ఏ ఎంతో మార్గదర్శకమో శ్రీ కృష్ణమీనన్ ఉద్వేగంతో వివరిస్తూవున్నాడు. గాంధీజీ ఉపదేశించిన ఒక సిద్ధాంతాల గురించి ... ఆయన ... ప్రపంచం ... సమస్యలనుండి ... ఆయన అంటున్నాడు.

హిందూ, క్రైస్తవ, ముస్లిం, సిక్కు, సంప్రదాయాలలో ప్రార్థనలు చెయ్యబడ్డాయి. గ్రంథాలయంలో గాంధీజీ ... ప్రతిష్ఠించబడింది.

కౌలాలంపూర్ లో ఉత్సవాలు

కౌలాలంపూర్, అక్టోబర్ 3—
కౌలాలంపూర్ (మలయా) లో జరిగిన గాంధీ జయంత్యుత్సవంలో మాట్లాడుతూ, నేడు ప్రపంచశాంతికి గాంధీజీ సూచించిన అహింసామార్గమే సాధనమని ఆగ్నేయాసియాకు ఇండియా వాణిజ్య రాయబారసంఘంనాయకుడు శ్రీ పి. ఏ. నరియల్ వాలా వక్కాణించారు.

ఈ వాణిజ్య రాయబార సంఘం సింగపూర్ నుంచి ఆదివారం ఇక్కడికివచ్చింది. నేడిక్కడి నుంచి పెనాంగ్ కు బయలుదేరుతున్నది.

సూరత్ శ్రద్ధాంజలి

సూరత్, అక్టోబర్ 2—
ఇంగ్లీషు, హిందీ, గుజరాతీ భాషలలో గాంధీజీ వ్రాసిన గ్రంథాలను, ఆయనను గురించి ఇతరులు వ్రాసిన గ్రంథాలను సేకరించి "గాంధీ గ్రంథాలయం" పేరుతో ఇక్కడ శ్రీ కేదారనాథ్ జీ ఒక గ్రంథాలయాన్ని నేటి ఉదయం తెరిచారు. శ్రీ కేదార్ నాథ్ జీ గాంధీజీ అనుచరులలో ఒకరు.

గాంధీజీ మరణించి నప్పటినుంచీ రాష్ట్రభాషా ప్రచారక మండలి (హిందీ). ఈ గ్రంథసేకరణకు పూనుకొని. నేటికి అమూల్యమైన గ్రంథాలను సేకరించింది.

ఈ సందర్భంలో మాట్లాడుతూ గాంధీజీ సిద్ధాంతాలను ప్రచారం చెయ్యడం మాత్రమేకాక, వాటిని దైనందిన జీవితంలో అనుసరించబడేటట్లు చెయ్యడంకూడా ... తమ ఉద్దేశమై వున్నదని శ్రీ కేదార్ నాథ్ వక్కాణించారు.

గాంధీ గీతావళి

రాజకోట, అక్టోబర్ 3—
1914 నుండి 1950 వరకు గాంధీజీని గురించి గుజరాతీలో వ్రాయబడ్డ గీతాలు, ఆయన బోధనలను గురించి చేయబడ్డ కీర్తనలు మొదలైన 500 పద్యాలను సేకరించి ఒక గ్రంథరూపంలో ప్రకటించడానికి ఇక్కడ ప్రయత్నించబడుతున్నది. ఈ గ్రంథంమీద వచ్చేరాబడి గాంధీజీకి ఇష్టమైన నిర్మాణ కార్యక్రమాలకోసం వినియోగించబడగలదు.

పుదుచ్చేరిలో గాంధీ జయంతి

పుదుచ్చేరి, అక్టోబర్ 2—
పుదుచ్చేరిలోని ఇండియా కన్సలేట్ జనరల్ కార్యాలయంలో గాంధీ జయంత్యుత్సవం వైభవోపేతంగా జరుపబడింది.

శిరోజ... మూర్ఛలు ... మతిచెడి ... కొలుకుట, కొట్టు... టికి "శుభశంకర్" ... గుణమిచ్చును ... పుడు దసుర్వాతము వస్త్రరాలచే బాధపడువవ్వుడు "మిర్గినాశోన"వయమగును. అతి ప్రమాదములైనవి కూడా నయమైనవి. ధర. రూ. 12/-
HIMALAYA CHEMICAL PHARMACY, HARDWAR.

పలు... మూర్, ... డాగ్, స్టా... కట్టర్లు, నేయ్ హాక్ టొ...

నిడుపై నిగనిగలాడే కేశాలకు ప్రసిద్ధి గన్న సుందరాంగుల కన్నగడ్డ మలబారులో తయారైనది. మలబారు మూలికా తైలాలు సౌందర్య వర్ధక పదార్థాలు కలిపి తయారుచేసినది.
చుండ్రుని చేరకుండ కర్గే దక్కని సువాసన తలపైని చర్మమునకు బలమిచ్చి తలకట్టు ఒత్తుగా పెరగడానికి అకాలంలో కలిగే తల నెరుపు ఆపడానికి తోడ్పడు తుంది.
4 ఔన్సుల సీసాలలో దొరుకుతుంది. ఇంకా లాభసాటి అయిన 16 ఔన్సుల పెద్ద సీసాలలో కూడా దొరుకుతుంది. 2½ రెట్ల వెలకే 4 రెట్ల మాల లభిస్తుంది.
తయారు చేయువారు.
జయభారతం కంపెనీ
వెంకటరోడ్, ఎర్నాకుళం
21, నుంకురామచెట్టి వీధి, మద్రాసు-1.
SISTA'S-JB-5-TEL

కాట్స్ వాల్ ను
ధరించి సుఖముగా నుండుడు—
శరీరమునకు సమ శీతోష్ణమును చేకూర్చు గుడ్డ!



Cotswol

ఉన్ని. పత్తి ... అత్యుత్తమముగా తయారైన కాట్స్ వాల్ ధరించువారికి అన్ని కాలములలో సౌఖ్యమును చేకూర్చును. యువకులకైనను, వృద్ధులకైనను. సాధారణముగా ధరించుటకు ఈ గుడ్డకన్న యుక్తమైన గుడ్డ మరేదియులేదు. కాట్స్ వాల్ కై మీ డీలరును ఇప్పుడే అడుగుడు.

ది బెంగుళూర్ ఉలన్, కాటన్ & సిల్క్ మిల్స్ కం. లి.
బెంగుళూర్ సిటీ — చే మాత్రమే తయారైనది.
ఏజంట్లు, కార్యదర్శులు, కోశాధికారులు:
బిన్నీ & కం. (మదరాసు) లి.

కాట్స్ వాల్ మీద దిగుమతి పన్ను లేదు. ... అత్యంత అభివృద్ధి ... కాట్స్ వాల్ ... మీరు ... కట్టుకొనుటకు ... గుడ్డ ఇదియే!

స్టాకిస్టులు:—
మెసర్సు హెచ్. ఏ. ఆర్. మహమ్మదు సేట్ అండు సన్సు, చిక్ పేట, బెంగుళూరు సిటీ
మెసర్సు హెచ్. ఏ. ఆర్. మహమ్మదు అండు సన్సు, గొడౌనువీధి, మదరాసు
మెసర్సు హాజీ ఇబ్రాహిం ఈసాక్ అండు సన్సు, చిక్ పేట, బెంగుళూరు సిటీ
మెసర్సు రాంనారాయన్ గిరిధర్ దాస్ అండు కంపెని, దొడపేట్, బెంగుళూరు సిటీ
ది మద్రాసు మిల్స్ ట్రేడింగ్ కంపెని, సొండర్సు రోడ్డు, సికిందరాబాదు, (దక్కన్)

అపూర్వమైన దసరా కానుకలు !! ప్రతీ ఆల్ కరెక్ట్ ఆన్సర్ కు రు. 1000 గ్యారంటీ ప్రయిజు !!

పోటీ నెం. 10. గెలవండి! రు 20,000. గెలవండి!!

గవర్నమెంటు రిజిష్టర్డ్ ఫారం నెం. 342

66

ముగింపు తేదీ 12-10-50 ఫలితములు 19-10-50

అన్నీ గ్యారంటీ బహుమతులు. ప్రయిజులు హెచ్చించబడినవి

మా సీలు ఆన్సరుతో పూర్తిగా సరిపోయే ప్రతి కరెక్టు ఎంట్రీకి రు. 1000 మొదటి రెండువరుసలు కరెక్టు ఎంట్రీకి రు 100. మొదటి వరుస కరెక్టు ఎంట్రీకి రు 25. మొదటి వరుసలో మొదటి అంకె కరెక్టు ఎంట్రీకి రు 5 వంతున గ్యారంటీ బహుమతులు యివ్వబడును. పై చతురములో 9 మొదలు 24 వరకు గల అంకెలను నిలువు, అడ్డము ఐ మూలలలో ఎటుకూడినా 66 వచ్చునట్లు పూర్తిచేయాలి. ఒక అంకె ఒకేసారివాడాలి.

ప్రవేశరుసుము:—చతురము ఒక్కటికి ఒక్కరూపాయి. లేక 6 చతురముల పెట్టుకు రు. 5 ల వంతున ఎన్ని చతురములైనా, తెల్లకాగితముమీద వ్రాసి. ప్రవేశరుసుము మనియార్డరు ద్వారాగాని, క్రాస్ చేయని ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారాగాని పంపాలి. M. O. ద్వారా పంపితే పోస్టు రశీదుగూడా జతపర్చాలి. 12 వ తేదీనగూడా పోటీదార్లు చతురములు పంపవచ్చు. పోటీ విషయంలో ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు. పోటీకి సంబంధించిన అన్ని విషయములలోనూ, మా నిర్ణయమే ఖాయమైనది. వ్రాయబడ్డమైన సీలు, సీలు ఆన్సరు 17-10-50 తేదీ సాయంత్రం 5-30 గంటలకు మా ఆఫీసులో ఓపెన్ చెయ్యబడును. మద్రాసులోని పోటీదార్లు ఆ సమయమున హాజరుకావచ్చును. సొమ్ము పంపని చతురములు అంగీకరించబడవు యితర నిబంధనలు. ఫలితముల జాబితా 0-2-0 ల పోస్టు బిళ్ల పంపినవారికి పంపబడగలవు. మనియార్డరు కూపన్ లోకూడా పోటీదారు తమ విలాసమును తెలుగులోగాని ఇంగ్లీషులోగాని వ్రాయాలి.

9-వ పోటీ కీ సొల్యూషను

62

23	9	14	16
10	20	19	13
17	15	8	22
12	18	21	11

తొమ్మిదవ పోటీలో గెలుపొందినవారు.

1. పిలిపెద్దెమ్మ. కరప్పాడిపాలయం; 2. బి. సుబ్బరామయ్య. చిట్టిగుంట; 3. హవల్దార్ రాంసింగ్. జబల్పూర్; 4. ఎస్. ఎన్. దుబే. అయోధ్య; 5. హరిశంకరశర్మ. అజ్మీర్; 6. చెర్. సుబ్బారావు. రాదేపల్లిగూడెం; 7. ... నటేశన్. పెరియకుళత్తు పాళియం; 8. పి. రామూర్తి. అరండల్పేట, గుంటూరు; 9. పేరిశెట్టి పైడిరాజు, బొబ్బిలి; 10. సి. హెచ్. సి. వెంకన్న. పెనుగొండ; 11. యాసం అప్పారావు, మల్లంపేట; 12. ముత్తిరెడ్డి రత్తయ్య. గొరిగపూడి; 13 ఉల్లాస్ దాగ్ జీ దద్వే, బొంబాయి; 14. బనార్సిదాస్. స్లీపర్. జెహానాన్; 15. ఎస్. ఉమేద్కర్. లేనా. మరి 14 గురు. ప్రయిజులు 22-10-50 న m/o. ద్వారా పంపబడుతవి.

KISHORE PUZZLES No. 10 (A.P.) 1/27 R. H. Road, Madras 14.


పెన్నార్ ఆనకట్టకు ఉత్తరంగా సుమారు మైలు దూరంలో నెల్లూరుకు సమీపానగల పడుగుపాడు గ్రామంలో నిర్మించబడిన పవర్ హౌస్ ముందుభాగం

మంత్రి శ్రీ భక్తవత్సలంగారి అధ్యక్షతను నెల్లూరు థర్మల్ స్టేషన్‌కు ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ప్రారంభోత్సవం జరిపినప్పటి ఫోటో



పల్లెలకు విద్యుచ్ఛక్తి సప్లయి

శ్రీ భక్తవత్సలం ప్రకటన

(మన విలేకరి)

నెల్లూరు, అక్టోబరు 2—

"ఇంతవరకు బస్తీలవారికి మాత్రమే విద్యుచ్ఛక్తి సప్లయి జరుగుతూవుండేది. పల్లెప్రాంతాలను అశ్రద్ధచేయడం జరిగింది. ఇంక అలా జరగడానికి వీలులేదు. విద్యుచ్ఛక్తి సప్లయిలో గ్రామాలపట్ల పూర్తిశ్రద్ధ చూపవలసివుంది" అని మంత్రి శ్రీ భక్తవత్సలం నెల్లూరు థర్మల్ స్కీము ప్రారంభోత్సవం సందర్భంలో జరిగిన సమావేశానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి ఏర్పాట్లు హెచ్చు చేయాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇంతవరకు ఇండియా మొత్తంమీద చెన్నరాష్ట్రంలోనే హెచ్చు గ్రామాలకు (1700) విద్యుచ్ఛక్తి సప్లయి ఏర్పాట్లు జరిగినవని కూడా ఆయన ఈ సందర్భంలో చెప్పారు.

ఆయన ఇలా చెప్పారు కూడా:—

"ఈ విధానాన్ని అమలుపరచే సందర్భంలో స్థానికంగా విద్యుచ్ఛక్తి సప్లయిచేసే సంస్థలను ప్రయివేటు కంపెనీలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవలసి వచ్చింది. దానికిగాను కొన్ని నెలల కిందట ఒక శాసనం తయారుచేయబడింది. కొన్ని సంవత్సరాలలో ఈ సంస్థలన్నీ క్రమక్రమంగా ప్రభుత్వం స్వాధీనం కాగలవు. అప్పటికి గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయి హెచ్చు కాగలదని ప్రభుత్వం ఆశిస్తున్నది.

ఆంధ్రప్రాంతాలకు సప్లయి

"ఆంధ్రప్రాంతాలకు సంబంధించి సంతవరకు [illegible] పోల్చినప్పుడు విద్యుచ్ఛక్తిసప్లయి [illegible] తక్కువగావేసున్నవి. ఈలోపం క్రమ[illegible]బడుతుంది.

"ముందు ఈ [illegible] ఈ జిల్లా అంతకూ కావలసిన విద్యుచ్ఛక్తిని సప్లయి చేస్తుంది. వచ్చేఏడాది విజయవాడ, విశాఖపట్నం థర్మల్ స్టేషన్లకు అదనపు యంత్రాలు ఏర్పాటు చేయబడతవి. రాయలసీమ స్కీము. మైసూరు సప్లయి ద్వారా అప్పుడే పనిచేస్తున్నది. 1948 నాటికి మాచ్‌ఖండ్ ప్రాజెక్టులో మొదటిదశ పూర్తి అవుతుంది. దానికి ప్రారంభోత్సవం చేయడంతో ఆంధ్ర ప్రాంతాలకు కావలసిన విద్యుచ్ఛక్తి పూర్తిగా సప్లయి చేయబడుతుంది. దీనికితోడు రాయలసీమకు ఉపకరించే తుంగభద్ర ప్రాజెక్టు స్కీము కూడా అమలు జరుగుతుంది"

తరువాత మద్రాసు ప్రభుత్వం పంచవర్ష ప్రణాళికను గురించి మంత్రి భక్తవత్సలం వివరించి చెబుతూ 15 సంవత్సరాల కిందట స్థాపించబడిన నెల్లూరు పవర్ కంపెనీకి తన అభినందనాలు తెలియజేశారు.

రాకడ: పోకడ

మద్రాసు, అక్టోబరు 3—

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా మధురనుంచి, మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు డాక్టర్. టి. ఎస్. ఎస్. రాజన్ నెల్లూరునుంచి నేడు మద్రాసుకు తిరిగివచ్చారు.

మద్రాసు ఏరియా జనరల్ కమాండింగ్ ఆఫీసర్ మేజర్ జనరల్ ఏ. ఏ. రుద్రా నేడు విమానంలో బొంబాయికి బయలుదేరి వెళ్ళారు.

బాపూజీ-ఆంధ్రుల శ్రద్ధాంజలి

నూజివీడు, అక్టోబరు 2—

గాంధీ మహాత్ముని జన్మదినోత్సవం నూజివీడులోని హైస్కూలు భవనంలో ఉపాధ్యాయులు విద్యార్థులు వైభవంగా జరిపారు. నాటి పుదయం 8 గంటలకు హైస్కూలులో డాక్టర్ కూనపులి వేంకటేశ్వర్లుగారి అధ్యక్షతను సభ జరిగింది. పుర ప్రముఖులనేకులు సభకువచ్చారు. ధ్వజారోహణ జరిగిన పిమ్మట అధ్యక్షులు ప్రసంగిస్తూ గాంధీ మహాత్ముని కృషివల్ల ఇండియాకు మాత్రమే గాక పాకిస్థాన్, బర్మా, సింహళం, ఇండోనేసియా, ఇండోచైనా మున్నగు దేశాలకు కూడ స్వాతంత్ర్యం సిద్ధించినదని చెప్పారు. ధ్వజమునుగూర్చి ముచ్చటించుచు, ధ్వజము దేశ గౌరవమును దేశ ఔన్నత్యమును తెల్పునవియు కనుక అట్టి ధ్వజమును గౌరవించుట ప్రతిపౌరుడు తెలిసికొనవలెనని ప్రబోధించారు.

శ్రీ దన్నెంరాజు అప్పారావుగారు గాంధీజీ జీవిత విశేషాలనుగూర్చి ఉపన్యసించారు. జాతీయ గీతం పాడిన తరువాత సభ ముగిసింది.

పురవీధులన్నీ తోరణములతో అలంకరించబడినవి. గొప్ప ఊరేగింపు కూడా జరిగింది.

కార్వేటినగరంలో

గాంధీ మహాత్ముని 81వ జన్మదినోత్సవం కార్వేటినగరం గ్రామ కాంగ్రెస్ సేవాదళ సంఘ ఆధ్వర్యాన జరుపబడింది.

సాయంత్రం 3 గంటలకు మహాత్ముని చిత్రపటం పూరేగించబడింది. 6 గంటలకు గాంధీమిట్ట వద్ద బహిరంగ సభ జరుపబడింది. సదరు సభకు మదరాసు శాసన సభాధ్యక్షులు శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజుగారు అధ్యక్షత వహించారు. ఆయన గాంధిమహాత్ముని జీవిత విశేషములను గూర్చి ఉపన్యసించారు. తదనంతరం స్థానికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ టి. యల్. నారాయణరావునాయుడుగారు, జిల్లాబోర్డు సభ్యుడు శ్రీ యం. సుబ్రహ్మణ్యంరాజుగారు ఉపన్యసించారు.

తర్వాత కాంగ్రెస్ సేవాదళ ఆఫీసరు ఈ సుబ్రహ్మణ్యం రెడ్డిగారు, గ్రామస్థులందరు పుత్సవంలో పాల్గొని పుత్సవం జయప్రదముగా నడిపించి నందులకు గ్రామస్థులందరకు కృతజ్ఞత తెలుపుతూ అధ్యక్షులవారికి, ఉపన్యాసకులకు వందన మర్పించిరి. సభలో పాల్గొన్న ప్రజలందరు రెండు నిమిషములు మౌనముగా [illegible] అర్పించారు.

కోడూరులో

కడపజిల్లా కోడూరు గ్రామంలో గాంధీ విగ్రహమును రెండు ఎద్దుల బండి మీద పూరేగించారు. సాయంకాలం శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానంలో గాంధి మహాత్ముని సందేశాన్ని గురించి శ్రీ లక్ష్మీనారాయణ భాగవతర్ ఉపన్యసించారు.

కర్నూలులో

కర్నూలు పట్టణ కాంగ్రెసు ఆధ్వర్యాన గాంధీ జయంతి వైభవంగా జరుపబడింది. పురముఖ్యవీధులగుండా ఊరేగింపు జరిగిన తరువాత సభ జరిగింది. దాదాపు పదివేలమంది ప్రజలు హాజరైనారు. శ్రీ దేవీ ప్రసాద్ మన్కర్‌గారు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు యస్. నాగప్ప (యం. యల్. ఏ), పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు కాసుల చిన్న తిమ్మయ్యగారు, డి. వి. సుబ్బాశాస్త్రిగారు, యస్. యస్. గుప్తగారలు మహాత్ముని జీవితాదర్శములను గురించి ఉపన్యసించారు. పట్టణ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ టి. సి. వెంకటప్పగారు మాట్లాడుతూ కాంగ్రెస్‌పట్ల ప్రజలకు భక్తివిశ్వాసాలు కలిగేవిధంగా నాయకులు అధికారులు కృషి చెయ్యాలని చెప్పారు.

చెన్నూరులో

ఆంధ్రబాలానంద సంఘంవారు గాంధీజయంతి ఉత్సవం "బాల" పెన్ను మిద్దెమీద జరిపారు. మాస్టర్ కుందు (బాలహోస్కవటుడు) గారు సభకు అధ్యక్షత వహించారు. గాంధీతాత జీవిత చరిత్రను గురించి, గాంధీతాత చిన్ననాటి ముచ్చట్లనుగురించి బాలబాలికలు ముచ్చటించారు. కొందరు బాలికలు గాంధీపాటలు పాడారు. [illegible] సంపకంతో సభ ముగిసింది.

అవుకులో

కర్నూలు జిల్లా అవుకు గ్రామంలోని పుర ప్రముఖులు కాలేజీ హైస్కూలు విద్యార్థులు కలసి గాంధి జయంతి జరిపారు. ఉదయం ప్రభాత్ ఫేరీ జరిగింది. పిమ్మట పతాకావిష్కరణ, భగవద్గీతా పఠనం జరిగినవి. సాయంత్రం గాంధీ మహాత్ముని చిత్రపటమును ఊరేగించారు. తరువాత శ్రీ అవధానం, లక్ష్మీ నరసింహ శాస్త్రి గారి అధ్యక్షతను సభ జరిగింది. అందులో శ్రీ చిన్నంటి వెంకట సుబ్బయ్య గారు శ్రీ పెరవలి చిదంబరయ్య గారు హైస్కూలు తెలుగుపండితులు శ్రీ అవధానం చంద్రమౌళి శాస్త్రి గారు గాంధీ జీవిత విశేషాలను గురించి వారి ఆశయములను గురించి ఉపన్యసించారు. జాతీయ గీత గానంతో సభ ముగిసింది.

జమ్మలమడుగులో

తాలూకా కాంగ్రెసు యాజమాన్యాన గాంధీ జయంత్యుత్సవాలు వివిధ గ్రామాలలో వైభవోపేతంగా జరుపబడినవి. ఈ సందర్భంలో బాపూజీ ఆదేశించిన నిర్మాణ కార్యక్రమ సూత్రాలను ఆచరించవలెనని, నాసిక్ కాంగ్రెసు మహాసభాధ్యక్ష పీఠమునుండి ఆదేశించిన శ్రీ బాబు టాండన్‌జీ ఆశయాలను అమలునందుంచవలెనని అధికాహారోత్పత్తి, ఎరువుల అభివృద్ధి చేయవలెనని ప్రజానీకానికి ఆజ్ఞాపించారు.

నాగలదిన్నెలో

నాగలదిన్నె గ్రామంలో గాంధీ జయంత్యుత్సవం జరుపబడింది. శ్రీ బి. రాచప్పగారి అధ్యక్షతను సభ జరిగింది. సభ జరగడానికి ముందు పెద్ద ఊరేగింపు జరిగింది.

భీమవరంలో

భారత పితామహుండు పూజ్య బాపూజి జయంత్యుత్సవ సందర్భంలో స్థానిక జాస్తాడి గంగయ్య ఉన్నత పాఠశాలలో భీమవరం రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ కె. వి. అంబరకర్ అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. స్థానిక హైస్కూలు మేనేజరుగారి [illegible].

స్థానిక తాలూకా కచ్చేరియందు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ వెంకయ్యానాయుడుగారు జెండా ఎగురవేశారు. అనంతరం శ్రీ నాయుడుగారి అధ్యక్షతను జరిగిన సభలో గాంధి జయంతి ప్రాముఖ్యాన్నిగూర్చి శ్రీ లక్ష్మణరావుగారు ఉపన్యసించారు. రైతులంతా విరివిగా ఎరువులను తయారు చేసుకొనే స్థితిలో ఉండాలని, స్వయం శక్తిమీద ఆధారపడాలని ఉద్బోధించారు. ఈ సందర్భంలో స్థానిక వ్యవసాయక శాఖవారు ఎరువులను తయారు చేసే విధానాన్ని విపులీకరించారు.

హిందూపురంలో

గాంధీ జన్మదినోత్సవం సందర్భంలో ఉదయం పట్టణంలో ప్రభాత్‌ఫేరీ జరుపబడింది. స్థానిక మునిసిపల్ ఆఫీసులో శ్రీ దొంతి భీమయ్యగారిచే పతాకోత్సవం జరుపబడింది. స్థానిక ఉన్నత పాఠశాలలో బేసిక్‌స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. నరసింహంగారి అధ్యక్షతను సభ జరుపబడింది. శ్రీయుతులు గల్పిటమృత్యుం జయశాస్త్రి టి. వి. వరదాచార్యులుగార్లు మున్నగువారు మహాత్ముని ఆశయాలను గురించి ఉపన్యసించారు.

చౌడేపల్లెలో

పుంగనూరు తాలూకా చౌడేపల్లె గ్రామంలో బాపూజీ జన్మదినోత్సవం బోర్డుప్రాథమిక పాఠశాల ఆధ్వర్యాన జయప్రదంగా జరుపబడింది. ఉదయం బాలబాలికలు బారులుతీరి విలువిడి బాపూజీ చిత్రపటం ఎడ్లబండిపై నలంకరించి ఊరేగించారు. సాయంకాలం డాక్టర్ దొంతి సిద్దప్పశెట్టిగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది. సభలో మునసపల్లె వాస్తవ్యులు శ్రీ యం. వి. పాపన్నగుప్తగారు శ్రీ కె. యం. రామయ్యగారు శ్రీ కంచిసామిరెడ్డిగారు బాపూజీని గురించి ఉపన్యసించారు. రాత్రి 8-30 గంటల నుంచి 10-30 గంటలవరకు శ్రీ యల్. రాజగోపాలనాయుడుగారు గాంధీమహాత్ముని జీవితము బుర్రకథ చెప్పారు. అనంతరం బోర్డు ఎలిమెంటరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులచే కృతజ్ఞతాళి వందనము లర్పింపబడినవి.

అనంతపురంలో

గాంధీజయంత్యుత్సవ సందర్భంలో అనంతపురంలోని శ్రీ రాజేంద్ర మునిసిపల్ మాధ్యమిక పాఠశాల ఉపాధ్యాయ విద్యార్థి బృందం ఉదయం 7.30 గంటలకు సమావేశమైనది. ప్రార్థనానంతరం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. రామనాథన్‌గారు మహాత్ముని జీవితవిశేషాలను గూర్చి, ఆయన ఆశయాలనుగూర్చి ఉపన్యసించారు. "జననీ జన్మ భూమిశ్చ" యను [illegible] దెలిపి, ప్రతివిద్యార్థి మహాత్ముని సందేశాలను ఆచరణలో పెట్టాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. చెన్నరాయుడుగారు. గాంధీ సప్తమహావ్రతములనుగూర్చి, చెప్పి పిల్లలచేత "రఘుపతి రాఘవ" భజనను చేయించారు. పిమ్మట గాంధీగారిపటమును ఊరేగించినారు. బాలురకు ప్రసాదము పంచిపెట్టబడినది.

బందరులో

గాంధీజయంత్యుత్సవం జాతీయ సేవాసంఘం తరపున ఆంధ్రకేసరి హాల్‌లో వైభవంగా శ్రీ పెనుమర్తి లక్ష్మీపతిశాస్త్రిగారి అధ్యక్షత క్రింద జరిగింది. రాట్నంమీద నూలు కొందరు శ్రీ పురుషులు వడికినారు. డాక్టర్ సీలంశెట్టి హనుమంతరావు, చిన్నకోట వెంకటస్వామినాయుడు, పర్ అనే, అనుముకొండ వెంకట్రామయ్యగార్లు మహాత్మాగాంధీ కాంగ్రెసును. ఇండియాకు ఏవిధంగా సేవచేసి స్వరాజ్యం తెచ్చింది సాధించినదీ చెప్పారు. శ్రీ జి. విజయలక్ష్మిగారు గాంధీ ఆశయాలను గురించి గేయాలు పాడినారు. రాజ్యలక్ష్మిగారి పాటకచ్చేరీకూడా జరిగింది.

పెద్దాపురంలో

ఉదయం పెద్దాపురం అగ్రికల్చర్ ఆఫీసులో శ్రీ మోమహరి విశ్వేశ్వరరావుగారు జెండా ప్రతిష్ఠాపన చేశారు. నగర సంకీర్తన జరిగిన తరువాత మునిసిపల్ పార్కులో బహిరంగసభ జరుపబడింది. డిప్యూటీ కలెక్టర్ పతాకోత్సవం జరిపారు. గాంధీజయంతి ఉత్సవం, కంపోస్టువారం గురించి మాట్లాడారు. ఎరువు గోతులుతీసి ఈ వ్యవసాయ శాఖ సిబ్బంది సహాయమున, మునిసిపల్ సిబ్బంది సహాయమున డిప్యూటీ కలెక్టరు వచ్చిన ఎరువుగోతులు వచ్చి రొట్ట, మలము, పేడలో క్రమపద్ధతిని పూడ్చబడినవి. శ్రీ అప్పారిన తిరాజాగారు మునిసిపల్ కౌన్సిలర్ బడిపిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు.

బళ్లారి, కర్నూలు జిల్లాలకు బియ్యం రవాణా

మద్రాసు, అక్టోబర్ 3—

సేలం జిల్లాకు 500 టన్నులు, బళ్లారికి మూడు వందలు. కర్నూలుకు రెండు వందల టన్నుల బియ్యం పంపబడినవనీ, అవి ప్రస్తుతం మార్గమధ్యంలో కలవని సివిల్ సప్లయిశాఖ డైరెక్టర్ నేడు ప్రకటించారు.

తరుగు జిల్లాలకు తిండి గింజలు

త్వరిత గతిని పంపబడుతున్నవని ప్రభుత్వోద్యోగి ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 3—

బియ్యం కొరత ఏర్పడిన జిల్లాలకు బియ్యం కోటాలు హుటాహుటిగా పంపిస్తున్నామని మద్రాసు సివిల్ సప్లయిస్ శాఖ డైరెక్టర్ శ్రీ ఎన్. ఎస్. అరుణాచలం నేడు పత్రికా ప్రతినిధులకు తెలియజేశారు.

బళ్ళారికి 300 టన్నులు, కర్నూలుకు 200 టన్నులు, సేలంకు 600 టన్నులు, ఉత్తర ఆర్కాటుకు 600 టన్నులు పంపించబడినవని తెలియజేశారు.

ఒరిస్సా ఆంధ్రుల సాధకబాధకాలు

ముఖ్యమంత్రి వాగ్దానం

గుణుపురం, అక్టోబరు 3—

శ్రీ ప్రహరాజు సన్యాసిరాజుగారు ఒరిస్సా ఆంధ్రుల అసౌకర్యాలనుగురించి ముఖ్యమంత్రిని సందర్శించి వివరించగా అఖిలభారత విద్యావిధాన [illegible] సెకండరీ స్కూళ్లలో బోధనవిషయం విద్యార్థుల ప్రాంతీయ భాషలో [illegible] వారికి మాతృ భాషలోనే విద్యాబోధన జరిగే విధానాన్ని ఉత్కళ విశ్వవిద్యాలయం అనుసరించేటట్లు ఆదేశింపగలమని వాగ్దానం చేశారు.

ద్విభాషా ప్రాంతాలలో తెలుగుపాఠశాలలు [illegible] ప్రభుత్వం [illegible] ముఖ్యమంత్రి చెప్పారు.

[illegible]

ఫిలిప్పీన్సులో బియ్యం కంట్రోలు విధానం

శ్రీ రాయన్ వివరణ

మద్రాసు, అక్టోబర్ 4—

ఫిలిప్పీన్సులో తగినంతమంది జనంలేక సాగుకు లాయకైన భూమి విస్తారంగా బంజరుగా పడివున్నందున ఈ భూమిని సాగుచేయడానికి ముఖ్యంగా ఇండియావంటి దేశాలనుంచి వలస రావలసినదిగా కొందరిని ఆహ్వానించితే బాగుంటుందని మద్రాసు కో-ఆపరేటివ్ సొసైటీల రిజిస్ట్రారు శ్రీ రాయన్ మనీలా నగరంలోని ఇండియా కాన్సల్‌కు సూచించినట్లు తెలిపారు.

మిత్రరాజ్యసమితి ఆహార, వ్యవసాయసంస్థకు సలహాదారుగా శ్రీ రాయన్ ఇటీవలనే ఫిలిప్పీన్సు మున్నగు దూరప్రాచ్య దేశాలలో పర్యటించి వచ్చారు.

నిన్న సాయంత్రం ఇక్కడ రోటరీక్లబ్ సమావేశంలో శ్రీరాయన్ దూరప్రాచ్య దేశాల విషయమై తమ అభిప్రాయాలను విశదీకరిస్తూ ఫిలిప్పీన్సు దేశంలో బియ్యం కంట్రోలు విధానాన్ని వివరించి, ఆ విధానం ఇండియాలో కూడా అనుసరించి చూడదగునని చెప్పారు. ఈ సభకు డాక్టర్ సి. పి. వి. మీనన్ అధ్యక్షత వహించారు.

"ఆహారం విషయంలో ఫిలిప్పీన్సు కొరత [illegible] ప్రభుత్వాధీనంలో నిర్వహింపబడే బియ్యం వ్యాపార సంస్థ ఒకటి వుంది. ఈ సంస్థ దేశంలో మొత్తం బియ్యం కొరతను అంచనా వేసి ఆ మేరకు సరుకు దిగుమతి చేసుకుంటుంది. దేశంలో సందే బియ్యంపై మాత్రం కంట్రోలు ఏమీలేదు. కాని కొరత ప్రాంతాలకు దిగుమతి చేసుకున్న బియ్యాన్ని హుటాహుటిగా పంపిస్తుంది. అయినా దేశంలో సందేబియ్యం ధర హెచ్చుతోనేవుంది. ఫలితంగా ధరలు గిట్టుబాటుగా వుండడంచేత వ్యవసాయ దారుడు ఎక్కువ భూమిలో వరిపంట పెడుతున్నాడు. ఇండియాలో కూడా ఈ విధానం అమలు జరిపి చూస్తే బాగుంటుంది" అని శ్రీ రాయన్ చెప్పారు.

వ్యాపార విషయాలలో అంతర్జాతీయ సహకార విధానాన్ని అమలు జరపడానికి ప్రపంచ ఆహారసంస్థ కృషిచేస్తున్నదనీ, ఒక దేశంలోగల ఉత్పత్తిదారుల సహకారసంఘాలు మరొక దేశంలోని వినియోగదారుల సహకార సంఘాలకు నేరుగా సరుకులను అమ్మడంద్వారా దళారీ వ్యాపారాన్ని తొలగించి ఉభయ దేశాలలోను ధరలను తగ్గించడానికి ఒక ప్రణాళిక తయారు చేయబడినదనీ ఆయన పేర్కొన్నారు.

విద్యా విధానం

ఫిలిప్పీన్సులో వ్యవసాయ కళాశాలల నిర్వహణ విధానాన్ని గురించి వివరిస్తూ, విద్యార్థులను దశలుగా విభజించి ఒక్కొక్క దశవారికి పదేసి ఎకరాల భూమి యివ్వబడుతున్నదనీ, ఆ భూమిలో విద్యార్థులు ఆచరణలో పెట్టి పరిశీలించడమే కాక తమ ఖర్చులకోసం కొంతసొమ్ము కూడా సంపాదించుకొనగలుగుతున్నారనీ శ్రీ రాయన్ తెలిపారు. ఇందువల్ల కాలేజీ వదలి బయటకు పోయినపిమ్మట జీవితంలో స్థిరపడడానికి తగినంత సొమ్ము కూడా వారు మిగుల్చుకుంటున్నారని చెప్పారు. విద్యాభ్యాస కాలంలో వారు పొలాలలో మామూలు రైతులవలెనే కష్టించి పనిచేస్తున్నారని అన్నారు.

ఫిలిప్పీన్సులో ఉన్నత విద్య సభ్యసించగోరేవారు అత్యధికంగా వున్నందున అక్కడ విద్యావిధానం వ్యాపారసరళిమీద నిర్వహింపబడుతున్నదనీ, సహకార సంఘాల ద్వారా ఎన్నో కళాశాలలు నిర్వహింపబడి తగిన లాభాలు కూడా గడిస్తున్నాయనీ. ఈ లాభాలపై ప్రభుత్వం పన్ను విధిస్తున్నదని ఆయన తెలిపారు.

"అన్నిసాగుకులాయకైన నేలమీదనూ [illegible] సాగుచేయబడుతున్నది. వ్యవసాయంలో స్థిరపడగోరే వారికి ఒక్కొక్కరికి 25 ఎకరాలు సాగుకు లాయకైన భూమిని ఉచితంగా యిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయినా చాలా కొద్దిమంది మాత్రమే ఇందుకు సిద్ధమయ్యారు. అందుచేత తగినంతభూమి వుండి కూడా ఇప్పటికీ ఆహారం విషయంలో అది కొరత దేశంగానే వుంది. వ్యవసాయానికి అవసరమైన పశువులలో నూటికి 15 మాత్రం అక్కడ వున్నాయి.

"ఇండియా నుంచి కొన్ని వందల పశువులను అక్కడకు పంపడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. సహకార సంఘాల ద్వారా కొన్ని పాడిపశువులను ఎగుమతి చేయమని అక్కడివారు కోరారు. అక్కడ పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవడానికే ఈ పశువులు వినియోగించబడగలవనే షరతుతో కొన్ని పాడి పశువులను పంపే విషయం కూడా ఆలోచనలోవుంది.

"థాయిలాండ్ కూడా వ్యవసాయ ప్రధానమైన దేశం. అక్కడ కౌలుదారులంటూ లేరు. ఫిలిప్పీన్సులో స్వల్పంగా కౌలుదారులు వున్నప్పటికీ వారందరూ భూస్వాములుగా మారడానికి తగిన ప్రోత్సాహం యివ్వబడుతున్నది. రెండు దేశాలలోను జీవన ప్రమాణం చాలా హెచ్చు స్థాయిలో వుంది. వ్యవసాయదారులు కేవలం వ్యవసాయాన్నే కాక కోళ్లు, పందులు, చేపలు మున్నగువాటిని పెంచి ఆదాయం తీస్తారు."

తర్వాత శ్రీ రాయన్ కొన్ని ప్రశ్నలకు సమాధానం యిస్తూ, దేశంలో [illegible] పాలు త్రాగడాన్ని ప్రోత్సహించే వుద్దేశంతో పాలపొడిని దిగుమతి చేసుకోవడంలో కొత్తకంట్రోలు జరగకపోవచ్చనీ, గ్రామాలలో పాలపరిశ్రమను అభివృద్ధిచేసే నిమిత్తం ప్రభుత్వం [illegible] అప్పుడు యిస్తున్నదనీ చెప్పారు.

మిస్టర్ వి. వి. కన్నింగ్హామ్ వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

ఉద్యోగులు

మద్రాసు, అక్టోబర్ 3—

కో ఆపరేటివ్ సొసైటీస్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ ఆర్. గణపతినాయుడుగారికి అక్టోబర్ ఒకటవ తేదీనుంచి మూడునెలల సెలవు మంజూరు చేయబడింది.

అనంతపురంజిల్లా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. మోహనరావుగారు కర్నూలుకు, కర్నూలు జిల్లా హెల్త్ ఆఫీసర్ డాక్టర్ జి. సి. సుదర్శనం అనంతపురంకు బదిలీ చేయబడినారు.

శిక్షణ పూర్తికాగానే మిస్టర్ ఎమ్. అమీరుద్దీన్ శ్రీ వి. ఆర్. కృష్ణస్వామి అయ్యర్ స్థానే గుంటూరులో స్పెషల్ రెవిన్యూ డిప్యూటీ కలెక్టర్‌గా పని చేస్తారు.

శ్రీకాకుళంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మిస్టర్ మహమ్మద్ హబీబుల్లా స్పెషల్ డ్యూటీ పని ముగియగానే తుంగభద్ర ప్రాజెక్టు భూమి సేకరణకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా శ్రీ కె. కృష్ణస్వామి స్థానే పనిచేస్తారు. శ్రీ కృష్ణసామిగారు అనంతపురం జిల్లాలో తమ పూర్వపు ఉద్యోగంలో చేరుతారు.

విజయవాడలో ఈనాం సెటిల్‌మెంట్ ఆఫీసర్ శ్రీ జి. కృష్ణస్వామి అయ్యంగార్ తమ స్పెషల్ డ్యూటీ కాగానే శ్రీకాకుళం అడిషనల్ [illegible] యన్ సెటిల్‌మెంట్ ఆఫీసర్‌గా పని చేస్తారు. ఆయన ప్రధాన కార్యాలయం బొబ్బిలిలో వుంటుంది.

[illegible] ఎమ్. ఎమ్. మందన్నగారు చిత్తూరు డివిజన్‌కు బదిలీ చేయబడినారు.

తూర్పుబెంగాల్ మైనారిటీల కష్టసుఖాల విచారణ

ఢాకా, అక్టోబర్ 2—

తూర్పుబెంగాల్ మైనారిటీ కమిషన్ అధ్యక్షుడు మిస్టర్ యస్. వి. సలీమ్, సంఘసభ్యులు ఇద్దరు కలిసి తూర్పుబెంగాల్‌లోని రాజాషాహి, రంగపూర్ బోగ్రాజిల్లాలలో పర్యటన చేస్తున్నారు.

ఈ సందర్భంలో వారు అనేక ప్రాంతాలలో పుపన్యసిస్తారు. ఈ మూడుజిల్లాలలోను మైనారిటీల కష్టసుఖాలను వారు విచారించినస్తారు.

నిర్యాణము

శ్రీ అన్నన రామచంద్రరావు శ్రేష్ఠిగారు గత సెప్టెంబరు 28 వ తేదీ, లక్ష్మీవారము ఉదయం 10 [illegible] దివంగతులైరని తెలుపుట కెంతయు చింతిల్లుచున్నారము. వీరికి 63 ఏండ్లు. ఒక సంవత్సరమునుండి అనారోగ్యముగ నుండిరి. విశాఖపట్టణము దరినున్న బాలచెఱువు ఉప్పుకొట్టాలకు వీరు యజమానులు. విశాఖపట్టణపు జిల్లాలో, నూట సంవత్సరములకు ప్రభుత్వమువారు వీరిని వినియోగించిరి. మిక్కిలి ఉదారస్వభావులు. కింగ్‌జార్జి ఆసుపత్రిలో చికిత్సపొందుటకు వచ్చిన వారికొఱకు రు. 20,000/-లు విరాళమొసగి వారి వసతి కొరకు ఒక భవనమును, ఆసుపత్రి ఎదురుగా నిర్మించుటకు ఏర్పాటుచేసిరి. ఇంకా ఎన్నియో ధర్మకార్యముల నొసరించిరి. పురజనుల ఆదరాభిమానములనుబడసిరి. భార్యను, ఒక కుమారుని మరియు అన్నదమ్ము[illegible] మొందరో బంధువులను విదారసాగరమునముంచి స్వర్గస్థులయ్యెను. ఈయన ఆత్మకు పరమాత్మ దివమందు శాంతి నొసంగుగాక.

పట్టణములో బట్టల దుకాణములన్నియు వీరి గౌరవార్థము శుక్రవారము మూసివేయబడెను.

మార్గో సబ్బు

వాసనలేని వేప నూనెతో ప్రత్యేకంగా తయారైంది. చీని మృదువైన, ఆరోగ్యకరమైన. మసుగు, మురికిని, శరీరము పైని నానా రోగకారణమైన పురుగులను ఎల్లిపేసి, చర్మమును చక్కగా శుభ్రపరచును. ఆ విధంగా చర్మాన్ని మృదువుగానేసి, అందంగాచేస్తుంది. ఈ సబ్బు [illegible] సువాసన గలిది. ఎంతటి సుకుమారమైన చర్మానికి కూడా వాడ తగినది.

A CALCHEMICO PRODUCT

(మద్రాసు ఆఫీసు: 6/149, బ్రాడ్వే, మద్రాసు.)



...ఘ్యం ...స్వాధీనం

...సంలో

...ట్నీ, అక్టోబర్ 1— ...సంలలో ...మ్మాలని శాఖా ఇన్స్ ... 30 శ...హ్మణ్యంగారు, సబ్ ...డా కొంబర్ ...రామారావుగారి సహా ...కోగిందని ...సంలో పెద్ద వర్తకుడు ...స్టెక్ షా ఖాన్పుడు, యింటిలో దాచివుంచిన ...రటించింది. ...నేశన ...ఇప మారక మారు 1000 శేస్లు) ...బస్... న... ...ల మా...కొన్నారు. ఈ వర్తకుడు ... ...క్రయించుటకు లైసెన్సు లేకుండానే చాలాకాలంనుంచి యిలాటి వ్యాపారం సాగించుకున్నాడని చెప్పబడుతున్నది. ఈ విషయమై అధికారులు యింకా దర్యాప్తు చేస్తున్నారు.

ఫిర్కా అభివృద్ధికమిటీ సమావేశం

మొన్న సాయంత్రం అల్లాడపల్లి గ్రామంలో ఫిర్కా అభివృద్ధి సంఘసమావేశము జమ్మలమడుగు రెవెన్యూ డివిజనల్ ఆఫీసరు మేజరు పి. వి. రత్నంగారి అధ్యక్షతను జరిగింది.

ఫిర్కా డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ బి. రామశాస్త్రిగారు గతమాసంలో వివిధశాఖలద్వారా జరిగిన అభివృద్ధినిగురించి, అక్టోబరునెల కార్యక్రమాన్ని గురించి ఒక నివేదికను సభ్యులకు వినిపించారు.

గ్రామాలలో పోస్టాఫీసుల స్థాపన, బండి బాటలు, ఎరువుల పంపకం, వీటి సాగుదల సౌకర్యాలు, నేతగాండ్రకు నూలు సరఫరా మున్నగు సమస్యలపై శ్రీయుతులు వి. వీరబ్రహ్మం, రావుల మునిరెడ్డి, రెవరెండు జాన్, డి. కె. వర్మ మున్నగు ప్రముఖులు కొన్ని సూచనలు చేశారు. కొంత చర్చ జరిగినపిమ్మట ఈ సూచనలపై ఆయా శాఖోద్యోగుల అభిప్రాయం తెలుసుకొనవలెనని నిర్ణయించారు.

పి. డబ్ల్యు. డి. సబ్‌డివిజనల్ ఆఫీసరు శ్రీ సి. సుబ్బరామశాస్త్రిగారు సీటిపారుదల యిబ్బందులకు కారణములను పేర్కొంటూ, ఆయాసీటిపారుదల వనరులక్రింద ఆయకట్టువిస్తీర్ణం నిర్ణయించడం ద్వారా పరిస్థితులను కొంత సరిదిద్దవచ్చునన్నారు.

వ్యవసాయ డిమాన్‌స్ట్రేటరు కంపోస్టు ఎరువులను తయారుచేసే పద్ధతినిగురించి, ఉపయోగములనుగురించి విపులంగా తెలియజేశారు.

పిమ్మట మేజరు పి. వి. రత్నంగారు ప్రజలు ఉపేక్షాభావం వీడి అధికారులతో సహకరించడం అవసరమని చెప్పారు.

హిందూపురంలో దొంగబియ్యం జప్తు

హిందూపురం, అక్టోబర్ 3— హిందూపురం రేషనింగ్ ఆఫీసరు శ్రీ సి హనుమంతరావు నాయుడుగారు సెప్టెంబర్ 29 వ తేదీన స్థానిక రైల్వేస్టేషనులో 90 శేర్ల బియ్యమును పట్టుకున్నారు. ఈనెల 3 వ తేదీన 66½ శేర్ల బియ్యము ఒకరినుండి, 43 శేర్ల బియ్యం ఒకరినుండి ఎద్దుబండ్లపై తీసుకొని వస్తుండగా పట్టుకొన్నారు.

ఆత్మహత్యకు ప్రయత్నం

హిందూపురంలో రామకృష్ణయ్య అనే బీడీల వర్తకుడు జీవితంపై విరక్తి చెంది విన్న ద్రావకం త్రాగినాడు. కాని, వెంటనే వాంతి కావడంవల్ల ద్రావకం కడుపులోనికి వెళ్ళలేదు. నోరు అంతా పుండు అయినది. వెంటనే స్థానిక ఆసుపత్రి యందు చేర్పబడి చికిత్స పొందు తున్నాడు. ప్రాణాపాయం లేదని తెలుస్తున్నది.

కంపోస్టు ఎరువుల ప్రదర్శన వారం

కంపోస్టు ఎరువుల తయారు చేసే పద్ధతుల ప్రదర్శన వారం స్థానిక మునిసిపల్ హెల్తు శాఖవారిచే ప్రారంభింప బడింది. ఈ సందర్భంలో నేటి ఉదయం పతాకోత్సవం, ఊరేగింపు జరిగాయి. పిమ్మట ఎరువులను తయారుచేయు విధము ప్రదర్శింప బడింది. శ్రీ డి. కదిరప్ప గారు ఉపన్యసిస్తూ, ఎరువులను శాస్త్రీయంగా తయారుచేయుటవలన కలిగే లాభాలను వివరించారు. స్థానిక ఆరోగ్య శాఖాధిరి శ్రీ కె. వెంకోబ రావు గారు ఎరువులను చేయు పద్ధతిని గురించి ఉపన్యసించారు.

వ్యభిచార నిర్మూలన సంఘం

కర్నూలు పట్టణంలో సభ

కర్నూలు, అక్టోబర్ 3— మద్రాసు ప్రభుత్వంచే నియమింపబడిన వ్యభిచార నిరోధక సంఘంవారు కర్నూలు పట్టణమునకు విచ్చేసిన సందర్భంలో మొన్న బహిరంగసభ జరుపబడినది. శ్రీమతి వి. టి. లక్ష్మి గారు సభలో మాట్లాడుతూ వ్యభిచారాన్ని నిర్మూలించడానికి ప్రతివారు సహకరించి సంఘంలో అవినీతిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు.

నిర్బంధంగా చట్టాన్ని అమలు జరపడంవల్ల కాక ప్రచారం ద్వారా వ్యభిచార నిర్మూలనకు ప్రజాభిప్రాయాన్ని సుముఖం చేయాలని శ్రీ దళవాయి గారు చెప్పారు.

శ్రీమతి బుద్ధిమాబు అమ్మాళ్ (యం. యల్. ఏ.) ఉపన్యసించిన పిమ్మట శ్రీమతి డి. యస్. జానకి (పట్టణ వ్యభిచార నిరోధక సంఘ కార్యదర్శిని) నివేదిక చదువుతూ ప్రజా సహకారం పరిగా లభించుట లేదని చెప్పారు.

నదిలో స్నానం చేస్తుండగా చోరీ

కాళహస్తి, సెప్టెంబరు 29— కాళహస్తి ... ... సుబ్బయ్య ... స్నానం చేస్తుండగా, గట్టుపై 200 రూపాయలు గల సంచి, బట్టలు పెట్టినాడు. ... [illegible] ... ప్రస్తుతం అందుకు ...

మైసూరు మరికొన్ని కోటాల నూలు

సప్లయి చేయాలని ఇండియా టెక్స్‌టైల్ కమిషనర్‌కు విజ్ఞప్తి

(మన విలేకరి)

బెంగుళూరు, అక్టోబర్ 3— ఇండియా టెక్స్‌టైల్ కమిషనర్ శ్రీ భరత్ నేడు యిక్కడ మైసూర్ సివిల్ సప్లయిస్ కంట్రోలర్‌ను, మిల్లు, చేనేత, నూలు పర్తకుల ప్రతినిధులను కలుసుకొని టెక్స్‌టైల్ పరిస్థితి గురించి, ముఖ్యంగా సంస్థానానికి అవసరమైన వస్త్రాలు, నూలుగురించి చర్చించారు.

పత్తి కొరత ఏర్పడినందువల్ల, బొంబాయి టెక్స్‌టైల్ కార్మికుల సమ్మె మూలంగానేమి మైసూరుకు సంపేకోటాలు సగానికిసగం తగ్గించబడినవి.

చేనేత మగ్గాలకు, మరమగ్గాలకు సరిపోయే నెంబరునూలు సప్లయి చేయాలని, నూలు కోటా హెచ్చించాలని చేనేత పారిశ్రామికులకు సహకార సంఘాలు నెలకొల్పాలని భరత్‌కు సూచింపబడినట్లు తెలుస్తున్నది.

మైసూర్‌లో ఇతోధిక ఆహారోత్పత్తి

ఢిల్లీచే రూ 33 లక్షల మంజూరు

బెంగుళూరు, అక్టోబర్ 3— 1950-51 సంవత్సరానికి మైసూర్ ప్రభుత్వం తలపెట్టిన అధికాహారోత్పత్తి ప్రణాళికను ఇండియా ప్రభుత్వం ఆమోదించి, 33,38,238 రూపాయల గ్రాంటు రూపంలోను, 40 లక్షల రూపాయలు ఋణరూపంలోను మంజూరు చేసినట్లు తెలుస్తున్నది.

మైసూరు సంస్థానాన్ని ఆహారం విషయంలో స్వయం సమృద్ధం చెయ్యడానికి ప్రభుత్వం త్రివర్ష ప్రణాళికను తలపెట్టింది. సంస్థానంలో జొన్నల కరువులేదని. ఇతర తిండిగింజలు 2,41,054 టన్నులవరకు కొరతగా వుంటుందని అధికారుల అంచనా.

నియోజక వర్గాల విభజన

రాజంపేట తాలూకా రైతు సంఘం సూచనలు

రాజంపేట, సెప్టెంబర్ 30— విన్న సాయంత్రం రాజంపేట భూమి తనఖా బ్యాంకి ఆవరణలో రాజంపేట తాలూకా రైతు సంఘం రాజంపేట లోన్ అండ్ సేల్ సొసైటీ కార్యదర్శి శ్రీ యస్. నారాయణగారి అధ్యక్షతన సమావేశమై ఎరువులు, కమ్ములు, ఇతర వ్యవసాయ పరికరాలు కో-ఆపరేటివ్ సొసైటీ ద్వారా పంచే ఏర్పాట్లు చేయించాలని, పేదరైతుల ద్రవ్యమును ఖర్చుపెట్టి కష్టించి సాగులోనికి తెచ్చిన సర్కారు బంజరు భూములు పోరంబోకలు రాజకీయ బాధితులకు పట్టాలు యివ్వరాదనీ, చీనీ తోటలలో దొంగతనాలను అరికట్టడానికి పోలీసులు చర్య తీసుకోవాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

నియోజకవర్గాల విభజనలో తాలూకాను ముక్కలుగా చేసి రెండు లక్షల పైగా జనాభా గల ఈ తాలూకాకు ప్రత్యేకస్థానం లేకుండా చేశారనీ, ప్రస్తుతం నిర్ణయించబడిన నియోజక వర్గాలు ఓటర్లకు అభ్యర్థులకు కూడా వ్యయ ప్రయాసలు కలిగించేవిగా వున్నవనీ ... రాష్ట్రీ అసెంబ్లీకి రాజంపేట "ఎ" సిద్ధవటం నియోజకవర్గాలను కలిపి బహుజననియోజకవర్గంగా ఏర్పరచాలని, లేదా రాజంపేట తాలూకాకు ప్రత్యేకముగా స్థానం యిచ్చి ఎక్కువగా గల జనాభాను సిద్ధవటం తాలూకాకు కలపాలనీ సూచించారు.

కేంద్ర పార్లమెంటుకు రాజంపేటను ఏకనియోజకవర్గంలోనే వుంచాలని, అందుకుగాను రాజంపేట, రాయచోటి, సిద్ధవటం, బద్వేలు, కడప తాలూకాలను కలపాలనీ సూచించారు.

రామసముద్రం (పుల్లంపేట ఫిర్కా) ప్రజలకు త్రాగునీటికిగాను పకటావిని త్రవ్వించాలనీ ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ పద్మరాజు చిన్నప్పరాజుగారు సహాయ కార్యదర్శి పదవికి, వర్కింగ్ కమిటీకి యిచ్చిన రాజీనామా ఆమోదించబడింది.

నియోజకవర్గాల విభజన విషయమై అధికారులతో రాయబారము జరుపుటకుగాను రాజంపేట రైతుసంఘము తరపున శ్రీ కె. వరసారెడ్డి, శ్రీ యం. సుబ్బరామయ్యగార్లు ప్రతినిధులుగా ఎన్నుకోబడ్డారు.

దేవాలయంలో హత్య

(మన విలేకరి)

రాజంపేట, సెప్టెంబర్ 30— నేటి ఉదయం 7 గంటలకు రాజంపేట జవిళి వ్యాపారస్థుడు వచ్చి పులును వెంకటస్వామిశెట్టి శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో దేవునికి ప్రదక్షిణలు చేస్తుండగా ఆయనను ఎవరో కత్తితో గాయపరచి హత్యచేశారు. ఈ సందర్భంతో రాజంపేట మకాంలోవున్న డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఎ. యస్. పి. విశ్వనాథంగారు, స్థానిక సర్కిలు యిన్‌స్పెక్టర్, సబ్ యిన్‌స్పెక్టర్ల సహాయంతో, చెరుకుపల్లి సుబ్రహ్మణ్యం, మరి కొందరిని నిర్బంధించి స్థానిక సబ్-జైలులో వుంచారు. పోలీసువారు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విజయవాడ, సెప్టెంబర్ 30— కృష్ణా సెంట్రల్ డివిజను ... ఇరిగేషన్ మహాసభ అక్టోబర్ నెలలో జరుగనున్నది. ... [illegible] ...

రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ సభ్యులు శ్రీ జయప్రకాష్ నారాయణ్‌కు స్వాగతమిచ్చినప్పటి చిత్రం

"ఆసియా రాజ్యాల భద్రతకు స్వశక్తిని వృద్ధిచేసుకోవాలి"

అమెరికాతోగాని, రష్యాతోగాని చేరడం ప్రమాదమని రాజమండ్రిసభలో జయప్రకాశ్‌సూచన

రాజమండ్రి, అక్టోబరు 1— "గడచిన మూడున్నర సంవత్సరాలలోను కాంగ్రెస్ ప్రభుత్వం శరణార్థుల పునరుద్ధరణవంటి దిక్కుచనసమస్యలెన్నో ఎదుర్కోవలసివుండడంవల్ల ప్రజానీకానికి సరియైన సౌకర్యాలు చేకూర్చలేకపోయిందనీ, మరొక అవకాశంయిస్తే తప్పక దేశాభివృద్ధికి పునాదులు వేస్తుందనీ, మీలో చాలామంది అభిప్రాయ పడుతునట్లున్నారు. మూడున్నర సంవత్సరాలు కాదుగదా 30 సంవత్సరాలైనా కాంగ్రెస్సుప్రభుత్వం కష్టజీవుల శ్రేయస్సు కొరకు పాటుపడలేదు. ఈపరిస్థితులలో పేదప్రజల కష్టనివారణకై సాంఘిక విప్లవమే గత్యంతరం. ఈ విప్లవంవల్లనే దేశంలో నూతన సమాజ వ్యవస్థ నిర్మాణమై కార్మిక కర్షక ప్రజారాజ్యం స్థాపింపబడగలదు." అంటూ విన్న సాయంకాలం సుబ్రహ్మణ్య మైదానంలో పట్టణ సోషలిస్టుపార్టీ యాజమాన్యాన జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ ఉద్ఘాటించారు. సభకు 15 వేలమంది పైగా ప్రజలు వచ్చారు.

ఆంధ్ర సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తన సతీమణి శ్రీమతి ప్రభావతీదేవి, కార్యదర్శి శంకర్, శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగార్లతో విన్న మధ్యాహ్నం రైలులోవచ్చి, రాజమండ్రి స్టేషన్‌లో దిగగానే సోషలిస్టుపార్టీ ప్రముఖులు పెక్కుమంది స్వాగతమిచ్చారు.

మధ్యాహ్నం రాజమహేంద్రవరం పురపాలక సంఘంవారు జయప్రకాశ్ నారాయణకు సన్మాన పత్రం సమర్పిస్తూ, ఆసియాఖండ ప్రజలను విదేశీ ప్రభువుల బారినుండి రక్షించవలసిన సమయం ఆసన్నమైందనీ, రక్షించగల నాయకులు జయప్రకాశ్, పండిట్ నెహ్రూలని ప్రజలు విశ్వసిస్తున్నారనీ తెలియజేశారు. ఆసియాఖండాన్ని విద్రోహ కృత్యంనుంచి, సామ్రాజ్యతత్వంనుంచి, రక్షించ మహోధ్యోదులు జయప్రకాశ్, నెహ్రూలేనని ఆసియా ప్రజల దృఢనమ్మకమనీ, క్విట్ ఏషియా, ఉద్యమానికి ఈ యిద్దరూ వారసులనీ, ఆ ఉద్యమమే యావత్ప్రపంచ జనుల కష్టాలను తొలగించే తారక మంత్రమనీ, అదే ప్రపంచ శాంతికి రాజబాట అనీ కూడా సన్మానపత్రంలో తెలియచేశారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ సమాధానం చెబుతూ, నెహ్రూ, తాను విభిన్న పక్షాలకు చెందినప్పటికీ జాతీయ, అంతర్జాతీయ వ్యవహారాలలో దేశక్షేమం కొరకు ఏకమై ఎంతవరకు పాటుపడవలెనో అంతవరకూ కృషి చేస్తామని చెప్పారు. ప్రపంచంలో నేడు ముఖ్యంగావున్న అమెరికా, రష్యా ఈ రెండు పక్షాలవారు తాము యితర దేశాలకు ఉపయోగపడేవారు కాకుండా యితరులను తమ కోసం ఉపయోగించుకుంటున్నా రన్నాడు. అమెరికా డాలర్ దేశం అయిపోయిందనీ, సోవియెట్ నియంతృత్వంచెలాయిస్తున్నదనీ, అందువల్ల ఈ రెండు పక్షాలను విసర్జించి యుద్ధాన్ని నివారించి ప్రపంచశాంతికి పాటుపడగల మూడవ పక్షస్థాపన కోసం సోషలిస్టుపార్టీ కృషిచేస్తోందని ఆయన చెప్పారు.

అప్పటినుంచి ఆయన గవర్నమెంటు ఆర్ట్సు కాలేజీ యూనియన్ ఏర్పాటు చేసిన విద్యార్థుల సభకు హాజరై క్రిందివిధంగా ఉపన్యసించారు:—

"రష్యాలో 30 సంవత్సరాల నుంచి కొత్త సమాజం నిర్మింపబడి, పరిశ్రమలు జాతీయం చేయబడ్డాయి. కాని, వ్యక్తుల సంస్కారంలో మార్పు రాకపోవడంవల్ల అదొక ధనిక మార్గ సమాజంగానే వుండిపోయింది గాని మంచి సమాజంగా తయారు కాలేదు. ఒక విధమైన పోలీసురాజ్యమే అక్కడ స్థాపించబడింది. శాస్త్ర పరిశోధనకు గూడా అక్కడ స్వాతంత్ర్యం లేదు. ఎవరు గూఢచారులో తెలియదు. కొడుకు-తండ్రికి, భార్య-భర్తకూ భయపడుతున్న స్థితి ఆదేశంలో కానవస్తోంది. అందువల్ల సోషలిస్టు పార్టీ గమ్యస్థానం భౌతిక వస్తు సంపద సృష్టి చెయ్యటమే గాక సంఘం కొరకు పాటుపడే శీల సంపన్నులను తయారుచెయ్యడం కూడా. మహాత్మాగాంధీ కూడా యిట్టి అభివృద్ధికోసం పాటుపడినవాడే. అయితే అందుకు ఆయన అవలంబించిన పద్ధతి వేరు. వ్యక్తిగతమైన మార్పుకు ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు. అయితే సోషలిస్టు పార్టీ యిటువంటి వ్యక్తులను ఎక్కువ విలువ యిస్తోంది ... [illegible] ..."

నా... [illegible] ... బహిరంగసభలో జయప్రకాశ్‌ను అనేక సంఘాలవారు ... [illegible]

పుష్పమాలాలంకృతుని చేశారు. తర్వాత పట్టణ సోషలిస్టు పార్టీవారు తాము వసూలుచేసిన 1,962 రూపాయలు జయప్రకాశ్ నిధికి సమర్పించుకున్నారు. శ్రీ జయప్రకాశ్ తన ఉపన్యాసంలో క్రింది విధంగా చెప్పారు:—

"దేశంలో ప్రస్తుతం ఎక్కడ చూచినా నిస్పృహ, విరాళ కనబడుతున్నాయి. అందుకు కారణం ఏమిటి? స్వరాజ్యం వస్తే వారి కష్టాలన్నీ తొలగిపోతాయనీ సుఖజీవనం చేయగలుగుతామనీ ప్రజలు ఆశించారు. వారి ఆశలు సఫలమైతే నూతన సమాజం కూడా ఏర్పడుతుందని ప్రజలు ఎదురుచూశారు. జీవితానికి అవసరమైన వస్తువుల ధరలు పెరుగుతాయని, లంచగొండితనం పెరిగిపోతుందనీ వారనుకోలేదు. కాని, వారికన్న మధురస్వప్నాలు స్వప్నాలుగానే మిగిలిపోయాయి. ఈ మూడున్నర సంవత్సరాల కాంగ్రెస్‌పాలనలో అవినీతి బాగా పెరిగిపోయి దేశంలో అధ్వాన్నస్థితి ఏర్పడింది. దీనిలోనుంచి తప్పించుకొనడానికి తరుణోపాయ మేమి? మన మవలంబించవలసిన విధానమేమి? ఇదే నేటి సమస్య.

"కాంగ్రెస్ స్వరాజ్యసిద్ధికిపూర్వం జాతీయ సంస్థ. అప్పట్లో దానిలక్ష్యం సంపూర్ణ స్వాతంత్ర్య సముపార్జన. స్వరాజ్యం రావడంతో అది ఒక రాజకీయపక్షంగా ఏర్పడింది. దాని అవసరంలేదని కాంగ్రెస్ నాయకులే అన్నారు. నెహ్రూ తన స్వీయ చరిత్రలో మహాత్మాగాంధీ ఇంకొక మెట్టు పైకిపోయి, అఖిల కలాం ఆజాద్ స్వరాజ్యంవచ్చాక కాంగ్రెస్‌వుంటే అది ఏకపక్ష నియంతృత్వంగా మారుతుందన్నారు. మహాత్మాగాంధీ తన అంతిమసందేశంలో కాంగ్రెస్ రద్దు కావాలనీ అదొక రాజకీయసంస్థగా వుండరాదనీ, లోకసేవకసంఘంగా ఏర్పడాలనీ స్పష్టంగా ప్రకటించారు. గాంధీజీ ప్రధాన శిష్యుడైన మహావాలా అంతటి మహాపురుషుడు విజాయితీగల మనిషికి నేడు కాంగ్రెస్‌లో స్థానం లేదంటే కాంగ్రెస్ పతనావస్థ బాగానే తెలుస్తుంది. కాంగ్రెస్ ... ముఖ్యనాయకులే యిలా చింతించి ఉద్ఘోషిస్తుండగా కాంగ్రెస్ నుంచి విడిపోవడం భావ్యంకాదని కొందరుచేసే ఆరోపణలు సమంజసమైనవి కావని హెచ్చరిస్తున్నాను.

"కష్టజీవులకు సాయం చేయాలన్న కాంగ్రెస్ తీర్మానాలు అటుండగా దేశంలోని పరిశ్రమలన్నీ జాతీయం చేయాలనీ, చేస్తామనీ 1931 వ సంవత్సరంలో కరాచీ కాంగ్రెస్‌లో తీర్మానం చేసిన నెహ్రూయే పదేళ్ళవరకు పరిశ్రమలను జాతీయం చెయ్యడం లేదని, పెట్టుబడిదార్లకు హామీ యిచ్చారు. దీనిని బట్టి చూస్తే నేను కాంగ్రెస్ ఇంగ్లాండులోని కన్సర్వేటివ్ పార్టీగా తయారైందని చెప్పక తప్పదు."

సోషలిస్టుపార్టీ కార్యక్రమాన్ని గురించి మాట్లాడుతూ జయప్రకాశ్ యిలా అన్నారు:

"ఈ పరిస్థితులనుంచి దేశాన్ని రక్షించి సుస్థిరమైన సాంఘిక వ్యవస్థ నిర్మాణానికి సోషలిస్ట్ పార్టీ మూడు ముఖ్యసమస్యలపై సాంఘిక విప్లవం తేవడానికి సిద్ధంగా వున్నది.

"మొదటిది స్వదేశసంస్థానాలను రద్దుచెయ్యడం. స్వదేశప్రభువుల్నిగురించి నెహ్రూ వ్రాసిన వ్యాసాలు చూస్తే వీరంతా ఏమైపోతారో అనిపించింది. కాని, నేడు ఆయన ప్రభుత్వంలోనే రాజ ప్రముఖులకు ఉపరాజప్రముఖులకు రాజ్యాంగ చట్టంలో అధికారాలు యివ్వబడ్డాయి. వారికిపుస్తున్న అసులతుబోడు ప్రతిసంవత్సరం లక్షలకొలంది రూపాయలు అలవెన్సులుకూడా ఇస్తున్నారు. నైజాంప్రభువుకుసాలుకు 50 లక్షలు మైసూర్‌కు 38 లక్షలు, గ్వాలియర్‌కు 22లక్షలు ఈవిధంగా ఒక్కొక్కరికీ యిస్తున్నారు. నైజాంకు యిచ్చే 50 లక్షలు హైదరాబాద్ అభివృద్ధికి వెచ్చిస్తే అయిదేళ్లలో అది స్వర్గసీమగా తయారవడంలో సందేహమేముంది? ఈ సొమ్ము వారికి యిచ్చేది, ఎక్కడనుంచి? మీసవారి పన్నులనుంచి అలానేస్తూ ఈ వాద్యాన్ని ప్రజాస్వామిక మంటున్నారు.

"రెండవది: పెట్టుబడివారీవిధానం, ... [illegible] ... ప్రభుత్వం పెట్టుబడిదార్లకు అండగా ఉంటోంది. పెట్టుబడిదారీ విధానం వుంటేగాని పరిశ్రమలు అభివృద్ధిపొందవని ప్రభుత్వం ... [illegible] ..."

పశ్చిమ గోదావరిలో ముంపునష్టం

ప్రజలు, పశువులు వ్యాధులకు లోనవుతున్నట్లు శ్రీ పుసులూరి కోదండరామయ్యగారి వివరణ

పోలవరం, అక్టోబర్ 1— శ్రీ పుసులూరి కోదండరామయ్యగారు అధికవర్షముంచే నష్టపోయిన వరసాపురం, పోలవరం, తాడేపల్లిగూడెం తాలూకాలలోని ముంపు ప్రదేశాలలో సుమారు 15 దినములు సంచారముచేసి నేడు పోలవరం వచ్చారు. ముంపువల్ల చాలా పంట నష్టమయిందనీ వరిచేలు కుళ్ళిపోయినవనీ, కొన్ని గ్రామములలోని పశువులు ముంపువే చచ్చినవి, మేత మేయుటకు వీలులేక జబ్బులతగిలి వనితో యినవనీ సముద్రపుఒడ్డున నివసించే పేదజనులు యిప్పవాకిళ్ల కొట్టుకొనిపోయి ఆహారధాన్యాలు నష్టమయినవనీ చాలామంది ప్రజలకు జ్వరములు వగైరా వ్యాధులు కలుగుతున్నవనీ అంతర్వేదిలోని లైటుహౌసు కూలిపోయినదనీ చెప్పినారు.

మంత్రి చంద్రమౌళిగారు

మద్రాసు, అక్టోబర్ 3— స్థానిక స్వపరిపాలనశాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు అక్టోబర్ 7 వ తేదీన మధుర వెళ్ళి, 8 వ తేదీన అక్కడజరుగనున్న భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు సమావేశానికి హాజరై, 9 వ తేదీన తిరిగి వస్తారు.

ఉపయోగంలేని వనస్పతి లాంటి పరిశ్రమలు ప్రోత్సహిస్తున్నది.

"మూడవ విధానం: వ్యావసాయిక విప్లవాన్ని సాధించడం. జమీందారీవిధానం రద్దుచెయ్యడానికి శాసనాలు చేశారు. దానివల్ల లాభంపొందినదెవరు? ఈ దేశంలో నూటికి 50 మంది సెంటు భూమి లేనివారున్నారు. భూమి పంపకం చాలా అసమానంగావుంది. కొద్దిమంది చేతులలోనే అధిక భూభాగంవున్నది. సోషలిస్టుపార్టీ ఈ వ్యత్యాసం పోగొట్టి సమాన పంపిణీకి కృషిచేస్తుంది. 12½ ఎకరాలకు తక్కువ లేకుండా 30 ఎకరాలకు ఎక్కువ లేకుండా ప్రతి ఒక్కరికీ భూమి వుండాలనే నిర్ణయాన్ని అమలుపరచేటందుకు సోషలిస్టు పార్టీ యత్నిస్తుంది. ఆపైన వున్నవారివద్ద భూమి స్వాధీనపర్చుకొని లేనివారికి పంచిపెట్టడం ఈ పార్టీ లక్ష్యం.

"సాగుబడికి వీలుగావున్న లక్షల కొలది ఎకరాల బంజరుభూమిని సాగులోకి తేవడానికి కర్షక సైన్యాన్ని తయారుచేసి సరియైన పంపిణీ ఏర్పాటు చేయడానికి ఈ పార్టీ పూనుకున్నది. ఈ విధంగా భూమి సంస్కరణచేయడం పార్టీ అధికారంలోకి వస్తే, వ్యక్తికి కనిష్ఠవేతనం 100 రూపాయలు, అధికవేతనం 500 రూపాయలు ఆదాయంగా నిర్ణయిస్తుంది. నెహ్రూ ప్రభుత్వంలో కూలివానికి నెలకు 30 రూపాయలు, ఇండియన్ రిపబ్లిక్ అధ్యక్షునికి 10 వేల రూపాయలు జీతం. నెలకు 500 రూపాయలకన్న ఎక్కువ వుండరాదన్న గాంధీజీ సూచనను అనుసరులే త్రోసివేశారు.

"చారిత్రాత్మకమైన అమూల్య మహూర్తా లన్నీ బాగా యోచించి గ్రామీణ జీవుల క్షేమదృష్ట్యా సోషలిస్టుపార్టీని బలపర్చవలసిందిగాకోరుతున్నాను. ఈ పార్టీకి ఒక అవకాశమిచ్చి ఎంతవరకు కృషి సాగిస్తుందో గమనించమని నా విజ్ఞప్తి.

జయప్రకాశ్ జన్మ దినోత్సవం

అక్టోబరు 20 వ తేదీని జరపవలసిందని విజ్ఞప్తి

విజయవాడ, అక్టోబరు 2— శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు దిగువ విజ్ఞప్తి చేస్తున్నారు.

"ఈ నెల 20 వతేదీ (విజయదశమి) అఖిల భారత సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ పుట్టినరోజు. నాటికి ఆయనకు 48 సంవత్సరాలు పూర్తి అవుతవి. శ్రీ జయప్రకాశ్ జన్మదినోత్సవం వముచితంగా జరపవలసిందిగా సోషలిస్టు పార్టీలవారికి, ఆంధ్ర మహాజనులకు విజ్ఞప్తి చేస్తున్నాను"

కార్యక్రమంలో మార్పు

విజయనగరం, అక్టోబర్ 2— ఆంధ్రరాష్ట్ర సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

"సెప్టెంబరు 23 వ తేదీని కాకినాడలో ప్రారంభమైన శ్రీ జయప్రకాశ్ నారాయణ ఆంధ్రదేశ పర్యటన కార్యక్రమం యింతవరకు విర్విఘ్నంగా సాగుతున్నది. ఈ నెల 20 వ తేదీ వరకు యింతవరకు మొదట నిర్ణయించబడ్డ కార్యక్రమం ప్రకారం ఆయన పర్యటన చేస్తారు. 20 వ తేదీ నుంచి ఆయిదు రోజులపాటు పర్యటన కార్యక్రమం నిలిపి వేయ్యబడుతుంది.

"శ్రీ జయప్రకాశ్ నారాయణ్ 20 వ తేదీ వుదయం గుంతకల్లులో బయలుదేరి సాయంత్రం 7-45 గంటలకు చెన్నపురి చేరతారు. ఆయన చెన్నపురిలో అయిదురోజులు వుంటారు. అఖిల భారత రైల్వేమెన్స్ ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశ కార్యక్రమంలో పాల్గొంటారు. 24 వ తేదీ రాత్రి 9-15 గంటలకు ఆయన బొంబాయి మెయిలులో బయలుదేరి 25వ తేదీ ఉదయం 8-37 గంటలకు గుంతకల్లుకు వస్తారు. అక్కడినుంచి ఆయన ఆంధ్రదేశంలో పర్యటన చేస్తారు. నవంబరు 6 వ తేదీతో గూడూరులో పర్యటన కార్యక్రమం సమాప్తమవుతుంది. పర్యటన కార్యక్రమంలోని ఈ మార్పును అందరు గమనించవలసిందిగా కోరుచున్నాను."

కడపజిల్లా కార్యక్రమం

రాజంపేట, అక్టోబర్ 3— అఖిల భారత సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కడపజిల్లా పర్యటన కార్యక్రమంలో కొంత మార్పు జరిగింది. ఈ మార్పు ప్రకారం ఈ నెల 28, 29, 30 తేదీలలో కడప జిల్లాలో పర్యటన చేస్తారు. ఆయన రాజంపేటకు ఈ నెల 30 వ తేదీన వస్తారు.

పశ్చిమ గోదావరిలో నూలు సరఫరా సలహా సంఘాల నిర్మాణ

పాలకొల్లు, సెప్టెంబరు — పశ్చిమ గోదావరిజిల్లాలో నూలు ఇన్‌ఫార్మల్ రేషనింగ్ అమలు జరుపుటకు కమిటీలను విధుమించే ... మిత్రం యిటీవల పాలకొల్లులో శ్రీ వరిచా మల్లయ్య జాన మూలయ్యగార్ల భవనంలో జిల్లా టెక్స్‌టైల్ కంట్రోలు ఆఫీసరు శ్రీ జి. గోపాలంగారి సమక్షమున చేనేత ప్రతినిధుల, నూలువర్తకుల సమావేశం జరిగినది.

మద్రాసు ప్రభుత్వంవారు నిర్ణయించినట్లుగా చేనేత పారిశ్రామికులకు నూలు కొరకు ఏకరసముల లోను 5 మైళ్ళకంటె ఎక్కువ దూరం పోకూడదనే నిర్ణయంపై వర్తకులు, చేనేత ప్రతినిధులు ఆలోచించి జిల్లాను దిగువ పేర్కొన్న 11 కేంద్రాలుగా విభజించి ఆయా కేంద్రాలు నూలు సలహా సంఘాలను నిర్మాణం చేయవలసినదిగాను, ఆ సంఘాలలో 9 మంది సభ్యులను నియమించేటట్టయితే 7 గురు నేతపనివారిని, 2 మంది నూలువర్తకులను, 5 మంది సభ్యులను నియమించేటట్టయితే 4 గురు నేతపనివారిని, 1 నూలు వర్తకుని నియమించుతూ కమిటీ నిర్మాణము చేయవలసినదిగాను కలెక్టరును కోరడమైనది. నర్సాపురం, పాలకొల్లు, వీరవాసరం, భీమవరం, ఆకివీడు, పెనుగొండ, అత్తిలి, పేల్పూరు, తాడేపల్లిగూడెం, ఏలూరు, దాళ్లపూడి నూలుపంపకం కేంద్రాలుగా వుండాలని సూచించారు.

చేనేత పారిశ్రామికుల మధ్య నూలు పంపిణీ చేయుటకు జిల్లాలోని నూలు వర్తకుని నూలు సముముగా కేటాయించబడలెనంటే ఆయా కేంద్రాలలో ఎక్కువగావున్న వర్తకులు యితర కేంద్రాలకు తమ లైసెన్సులను మార్పు చేసుకోవచ్చునని టెక్స్‌టైల్ కంట్రోలు ఆఫీసరు నూలువర్తకులకు సలహా యిచ్చారు.

జిల్లాలో నూలు ఇన్‌ఫార్మల్ రేషనింగ్ చురుకుగా అమలుజరుపుటకు శక్తివంచన లేకుండా కృషి చేయగలమని జిల్లా చేనేత కాంగ్రెస్‌తరపున అధ్యక్షుడు తాళ్లకోటి వీరయ్య, కార్యదర్శి పనుమంటి వీరకోటయ్యగార్లు టెక్స్‌టైల్ కంట్రోలు ఆఫీసరు గారికి మనవి చేసినారు. జిల్లా కొకకో అర్జినేబు కమిటీని ఏర్పాటు చేయవలసినదిగాకూడా సూచించినారు.

కాళహస్తికి మరొక ప్రాథమికపాఠశాల

పద్మసాలీయ పేటలో

కాళహస్తి, సెప్టెంబర్ 29— కాళహస్తి పద్మసాలీయ పేటలో జిల్లాబోర్డు నిర్బంధ ప్రాథమిక పాఠశాల భవన ప్రారంభోత్సవం శ్రీ పిలి శ్రీనివాసులు శెట్టి జిల్లాబోర్డు సభ్యులు అధ్యక్షతక్రింద జరుపబడింది. శ్రీ యన్. పి. చెంగల్రాయనాయుడు (జిల్లాబోర్డు అధ్యక్షుడు) అధ్యక్షతవహించడానికి మొదటనిర్ణయించబడింది. కాని, ఆయన రాలేదు.

సభను ప్రారంభిస్తూ, బోర్డు వున్నత పాఠశాల హెడ్మాస్టరు విద్యాప్రాముఖ్యాన్ని గురించి ముచ్చటించారు. శ్రీ పి. వి. నారాయణశెట్టిగారు (జిల్లాబోర్డు సభ్యులు) సమోజన విద్యావశ్యకత నవభారత రాజ్యాంగంలో యొంతేవి పౌరుల పురోభివృద్ధికి అవసరమని, ప్రభుత్వం ప్రజలు పరస్పరం సహకారంతో నిరక్షరత నిర్మూలనకు తోడ్పడవలెనని నొక్కి చెప్పారు.

శ్రీ బి. ... (డిప్యూటీ యిన్‌స్పెక్టరు ఆఫ్ స్కూల్సు కాళహస్తి రేంజి) నిర్బంధ ప్రాథమిక విద్యా నిర్మాణాన్ని గురించి, చట్టంలోని అంశములు, పౌరులు అనుసరించవలసిన విధానము వివరముగ సభికులకు తెలియజేశారు. అమెరికావంటి సౌభాగ్య దేశములో సెకండరీ విద్యార్థులకు ఉచిత భోజనమిడి ప్రయాణసౌకర్యాలు కలుగజేసి విద్యావ్యాపనం చేస్తున్నారన్నారు.

శ్రీ బి. కృష్ణనాయుడుగారు మాట్లాడుతూ నేటికి పద్మసాలీయుల కోరికతీరి ఈ ప్రదేశములో ఒక ప్రత్యేక పాఠశాల యేర్పడుట వారి భాగ్యమని, దాని అభివృద్ధికి అందరు తోడ్పడవలయునని కోరారు.

అధ్యక్షుడు వారు మాట్లాడుతూ జిల్లాబోర్డు వారు పాఠశాలకు కావలసిన సౌకర్యాలు కలుగజేసెదరని ప్రస్తుతం ఆర్థిక లోపముచే భారీగా బోర్డువారు స్కూలు భవనములకు వ్యయపరచలేక పోవుచున్నారని హామీ యిచ్చారు.

శ్రీ పి. ఈశ్వరయ్య సద్గిగాని అధ్యక్షులను ఈ పాఠశాల బీదవిద్యార్థులకు కావలసిన పుస్తకములు, పలకలు అందరికి ఉచితంగా సప్లయిచేయమని కోరగా అందులకు వారు అంగీకరించారు.

శ్రీ పైడి వెంకటసుబ్బారావుగారి వందన సమర్పణముతో సభ ముగిసింది.

మద్యనిషేధ చట్టంక్రింద జరిమానాలు

కోవెలకుంట్ల, సెప్టెంబర్ 30— అసిస్టెంటు ప్రొహిబిషన్ ఆఫీసర్ శ్రీ వి.సుబ్బారెడ్డిగారు తన సిబ్బందితో కలిసి 26 వ తేదీ ఉదయం కోవెలకుంట్లకు 2 మైళ్ళదూరంలో గల బిజనవేముల గ్రామంపై దాడిచేసి మద్రాసు ప్రొహిబిషన్ ఆక్టు 4 (ఏ) క్రింద 9 కేసులు, సెక్షను 4 (1) బి. క్రింద 2 కేసులు పట్టుకొని ముద్దాయిలను కోవెలకుంట్ల స్టేషనరీ సబ్ మేజిస్ట్రేటు శ్రీ లల్. వి. కె. విశ్వేశ్వరరావుగారి ఎదుట హాజరుపరచారు. మేజిస్ట్రేటు మొదటి 8 మందికి ఒక్కొక్కరికి రూ 60 లున్ను, సారాయి విల్వవుంచి త్రాగినవానికి రూ 125/- లున్ను జరిమానా విధించారు.

(7 వ కాలం తరువాయి)

ప్రసంగము, ముని ఆన్ని మనస్సు — నాటిక గీతావళి (రికార్డులు); 7-45 ఇన్నడమున వార్తలు; 8-0 ఉర్దూలో వార్తలు; 8.15 ప్రసంగం; 8-30 మహారాజపురం విశ్వనాథయ్యర్ (కర్ణాటక సంగీతం); 9-0 ఆంగ్లమున వార్తలు; 9.15 హిందీలో వార్తలు; 9-30 ... ; అమ్మాన్ సాయాజీ ...; 10-0 ... (కర్ణాటక సంగీతం); 10-15 ప్రసార సమాప్తి.

రేడియో

(శుక్రవారం, అక్టోబరు 6)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7.15 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి (రికార్డులు); 7.30 దాలిపర్తి సూర్యనారాయణ (నాదస్వరం); 8.0 ఆంగ్లమున వార్తలు; 8-15 గీతావళి: ఎమ్. వి. సరసరాజు.

మధ్యాహ్నం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 చిత్రవాణి (రికార్డులు); 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు; 2.0 సారంగి: (విలయ విద్యాంసుడు); 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

సాయంత్రం 5-30 దాలిపర్తి సూర్యనారాయణ (నాదస్వరం); 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, 6-20 భావగీతాలు: ఎమ్. వి. సరసరాజు; 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" గ్రామజీవితము: గాథా సప్తశతి — ప్రసంగము, గోవిందస్వామయ్య — తరంగం, విశేషాలేమిటి? ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామముల కార్యక్రమం" కథావళి; 7.30 తారాపథము (రికార్డులు); 7-45 ప్రస్తుత విశేషము — ప్రసంగము; 8-0 సీతాకళ్యాణం — హరికథా కాలక్షేపం డి దావయ్య నాగపరల్. 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 గీతమంజరి (రికార్డులు); 9-30 ప్రసార సమాప్తి.

అక్టోబరు 16 వ తేదినుంచి నూతన కార్యక్రమం

విజయవాడ, అక్టోబరు 4— ఈ నెల 16 వ తేదీనుంచి ఆలిండియారేడియో విజయవాడ కేంద్రంనుంచి ఉదయం 6-55 గంటలకు "ప్రాతఃస్మరణం" అనే నూతన కార్యక్రమం ప్రసారం చెయ్యబడుతుంది. చిరకాలంగా మనకు సంక్రమిస్తున్న భారతీయ ఆధ్యాత్మిక, ధార్మిక విషయాలకు సంబంధించిన ఉత్తమరచనలలో నుంచి రోజంతా మననం చేసుకోదగ్గ ఘట్టాలు కొన్ని ఏరివెంచబడినవి. పిమ్మట వాటికి తెలుగులో అనువాదం చెప్పబడుతుంది.

మద్రాసు

(ఎ)

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7-30 ఎన్. అండాలమ్మాళ్ (గాత్రపాట); 8.0 ఆంగ్లమున వార్తలు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 "ఫిలిం సంగీతం" (రికార్డులు): 2-10 మద్రాసు "బి" వలె.

211.3, 41.32 మీటర్లలో 4.30 హాస్యరత్న సంగీతం (రికార్డులు);

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 6.0 నుండి 7.0 వరకు 270.3 మీటర్లలో 5-30 ఎన్. వి. యశోధర; 6.0 ఆంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లమున); 6-20 టి. ఎస్. వాసుదేవన్; 7.0 గీతమంజరి (రికార్డులు); 7-30 సినిమాపాటలు (రికార్డులు); 7-45 జంత్రవస్తు్యకనము; 8-0 ఎన్. రాజలక్ష్మి (గాత్రపాట); 8.30 మధుర టి. వెంకటేశన్ (గాత్రపాట) ... ; 9.30 మద్రాసు "బి" వలె; 10-30 ప్రసార సమాప్తి.

(బి)

270.3, 41.32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7.15 బి. ఎస్. రాజయ్యంగార్ (రికార్డులు); 7-30 మద్రాసు "ఎ" వలె.

270.3, 31.28 మీటర్లలో మధ్యాహ్నం 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1.0 సినిమా పాటలు (రికార్డులు); 1-30 మద్రాసు "ఎ" వలె; 1-40 "ఫిలిం సంగీతం" (రికార్డులు) 1.50 తెలుగున వార్తలు; 2.0 వయొలిన్ (విలయ విద్వాంసుడు); 2-15 ఉన్నత పాఠశాలావిద్యార్థుల కార్యక్రమం.

270.3, 31.28 మీటర్లలో 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-30 మద్రాసు "ఎ" వలె.

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6.0 నుండి 7.0 వరకు 60.98 మీటర్లలో 5-30 మద్రాసు "ఎ" వలె; 6.20 "సాయం సంగీతం" (రికార్డులు); 6.30 "గ్రామస్థుల కార్యక్రమం" గ్రామ జీవితము: కథాసప్తశతి — ప్రసంగము, గోవింద ఘటయ — తరంగం, విశేషాలేమిటి? ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" దొందూ దొందే: కథావళి; 7-30 మద్రాసు "ఎ" వలె; 9.0 మద్రాసు "ఎ" వలె; 9.30 శ్రోతలు కోరిన పాటలు (రికార్డులు); 10.0 ఆధునిక గీతమంజరి — కె. మల్లిఖార్జునరావు; 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411.0 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7.15 మహారాజపురం విశ్వనాథయ్యర్ (కర్ణాటక సంగీతం); 8-0 ఆంగ్లమున వార్తలు; 8.15 మూర్తిహౌస్ బేగం (ఖ్యాల్ ఠైరవ్, రుస్మీ); 8.40 లక్ష్మణరావ్ (హైద్రా. ఘజల్); 9.0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12.30 (రికార్డులు); 12-50 మహారాష్ట్రమున వార్తలు; 1-0 జగ్‌మోహన్, మహమ్మద్ రఫీ (రికార్డులు): 1.10 (రికార్డులు); 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు.

సాయంత్రం 5.30 మహారాష్ట్రమున కార్యక్రమం; 6-0 ఆంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు; 6.20 మూర్తిహౌస్ బేగం (రుస్మీ, దాద్రా); 6-45 "గ్రామసీమ" ఆదికావ్యోత్సవం — సంభాషణ; ... ; 7.0 ... ; 7.15 "గ్రామసీమ" ... ; ... —

(8 వ కాలం చూడుడు)

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS. THE LARGEST CIRCULATED TI DAILY

సంపుటి 13 సంచిక 233
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: శుక్రవారం
6-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 8001/01

అలహాబాద్ యూనివర్సిటీలో దక్షిణాది భాషల బోధన

మద్రాసు, అక్టోబర్ 5—

అలహాబాద్ హిందీ యూనివర్శిటీలో వచ్చే సంవత్సరంనుంది దక్షిణాది ప్రాంతీయభాషలు ఆప్షనల్స్‌గా బోధించబడగలవు. దక్షిణాపథానికి, ఉత్తరాదికిమధ్య సన్నిహిత సంబంధాల అభివృద్ధికి ఇది అత్యవసరమని హిందీ సాహిత్య సమ్మేళనంచే నియమించబడిన సుహృద్భావ సంఘం సలహా నివ్వగలదట. ఈ సుహృద్భావక సంఘం నేడే మద్రాసు చేరింది.

బెర్నార్డ్‌షా ఆరోగ్యం

ఆస్పత్రినుంచి ఇంటికి పయనం

లూటాన్, అక్టోబర్ 4—

తోటలో కాలుజారిపడగా విరిగిన తుంటి ఎముకకు గత మాసం 11 వ తేదీని శస్త్రచికిత్స చేయించుకున్న 94 ఏళ్ల జార్జి బెర్నార్డ్‌షా ఆస్పత్రినుంచి నేడు, అంబులెన్స్‌కారులో తన ఇంటికి వెళ్లారు. వయోవృద్ధులకు ఇలాంటి చికిత్స జరిగినప్పుడు తగ్గడం కొంచెం కష్టం. 94 ఏళ్లవాడైనా ఈ శస్త్రచికిత్సకు బెర్నార్డ్‌షా బాగానే తట్టుకున్నాడని చెప్పవలసి వున్నది.

తిరిగి ఉత్తర కొరియన్ సైన్యాల తీవ్ర ప్రతిఘటన

దక్షిణ కొరియన్ సైన్యాలు 80 మైళ్లు పురోగమించిన పిదప

టోకియో, అక్టోబర్ 5—

దక్షిణ కొరియన్ సైన్యాల్ని ఉత్తర కొరియన్‌లు తీవ్రంగా ప్రతిఘటించనారంభించారని అగ్రరంగంనుంచి వచ్చినవార్తలు తెల్పుతున్నాయి. 38 వ అక్షాంశరేఖలోపలకు సుమారు 80 మైళ్లు దక్షిణ కొరియన్ సైన్యాలు సునాయాసంగా పురోగమించిన పిమ్మట, ఉత్తర కొరియన్‌లు మహా రోషావేశపరవశులై తిరగబడ్డారు.

తూర్పు కోస్తాలో రాజమార్గానికి రైల్వే మార్గానికి జంక్షన్ అయిన టాంగ్‌జూన్‌కు మూడుమైళ్ల ఉత్తరాన ప్రతిఘటన జరపడానికి ఉత్తర కొరియన్‌లు నిశ్చయించుకున్నారు. ఇక్కడి ఉత్తర కొరియన్‌ల వెనుకనే చాలాదూరం లోపలకు బలీయ రక్షణస్థానాలు నిర్మించబడ్డాయి.

కోస్తా ఎగువకు అతివేగంగా పురోగమిస్తున్న దక్షిణ కొరియన్‌లు ఉత్తర కొరియన్‌ల ప్రతిఘటనను వెంటనే ఎదుర్కొని, యుద్ధవిమానాల సహాయానికై కబురు పంపారు.

38 వ అక్షాంశరేఖకు అయిదుమైళ్లలోపలగల యాంగ్‌యాంగ్ పిమ్మట దక్షిణ కొరియన్‌లను ఉత్తర కొరియన్‌లు తీవ్రంగా ప్రతిఘటించడానికి ఇదే ప్రథమం.

ఉత్తర కొరియన్‌లు వన్‌సాన్‌వద్ద తీవ్ర ప్రతిఘటన చెయ్యగలరని ఇంతకుముందు వచ్చిన వార్తలు తెల్పుతున్నాయి.

"గ్లోబ్" విలేకరి క్రింది విధంగా తెల్పుతున్నాడు:

తూర్పు తీరంలో వన్‌సాన్ దిశగా "తగినంత మంది వస్తున్నారు" అని నిన్న జనరల్ మెకార్థర్ కార్యాలయం ప్రకటించింది. ఉత్తర కొరియన్‌లు వన్‌సాన్‌వద్ద ప్రతిఘటన చెయ్యవచ్చు.

మంచూరియా సరిహద్దునుంచి ప్యాంగ్‌యాంగ్ దిశగా శాన్యాయదళాలు వస్తున్నట్లు కొన్ని వార్తలవల్ల ధ్రువపడింది.

వన్‌సాన్‌వద్ద 30,000 మంది ఉత్తర కొరియన్ సైనికులున్నారని రహస్య వర్తమానాలు తెల్పుతున్నాయి. వారు ఎదురుముట్టడికూడా జరపవచ్చునని కొందరు భావిస్తున్నారు.

కొరియా సమస్యా పరిష్కారం

విద్వేషాలకు తావులేనిరీతిగా సంభవమని అమెరికన్ విదేశాంగమంత్రి అచిసన్ ఆశాభావం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 4—

"పరస్పరం ఎటి విద్వేషంలేకుండా, ఉభయపక్షాలు తమ మధ్య విభేదాలను తొలగించుకోగల రీతిగా కొరియా సమస్యను పరిష్కరించవచ్చునని ఆశిస్తున్నాను" అని విదేశాంగమంత్రి డీన్ అచిసన్ నేడన్నాడు.

కొరియా ఆర్థిక పునర్నిర్మాణానికి జనరల్ అసెంబ్లీకి పెద్ద అవకాశం కలదని, అది జనరల్ అసెంబ్లీకి ఒక పెద్దపరీక్ష వంటిదనీ కూడా అచిసన్ అన్నారు.

విలేకరుల గోష్టిలో మాట్లాడుతూ అచిసన్ ఇంకా క్రిందివిధంగా అన్నాడు:

"ప్రస్తుత జనరల్ అసెంబ్లీ సమావేశం అత్యంత ముఖ్య నిర్ణయం చెయ్యడానికి ఉద్దేశించబడింది. ఈ సమావేశం ఫలితంగా అది ప్రజాస్వామ్యాన్ని విస్తృతంచేసి, ఇతోధికబాధ్యతలను వహించగలదు."

దురాక్రమణ విరోధానికై జనరల్ అసెంబ్లీ అధీనంలో అంతర్జాతీయ సైన్యం వుండాలని తను చేసిన ప్రతిపాదనను ప్రస్తావించి, అంతర్జాతీయ సైన్యవిధులను గురించి ఈ క్రింది మూడు విషయాలు చెప్పారు:

ఒకటి—అంతర్జాతీయ సైన్యం మిత్ర రాజ్య సమితికి చెందిన ప్రత్యేక సైన్యంగా వుండబోదు.

రెండు—ప్రతిదేశానికి చెందిన కొన్ని దళాలు [illegible] చర్యలు తీసుకోడానికి సిద్ధంగా వుంచబడుతాయి.

మూడు—ఇవి దురాక్రమణ విరోధానికి మిత్రరాజ్యాల ఇతర అవసరాలకు వినియోగించబడవు.

అమెరికన్ విదేశవిధానం ప్రసక్తి తెచ్చి అచిసన్, "రష్యాతో సమాన స్థాయిలో వుంటే తప్ప దానితో సంభాషణలు జరపడం అసాధ్యం" అని అన్నారు. అందుచేత, "స్వతంత్ర ప్రపంచ సైన్యాలు" విశేషంగా వృద్ధి చెయ్యబడాలసి. ఏదో ఒక ఎడానికి అధిక సైనిక బలం వున్నంతకాలం సోవియెట్ యూనియన్‌తో దీర్ఘకాలిక ఒడంబడికలకై సంభాషణలు జరిపినప్పటికీ ఫలితం వుండదని అనుకుంటానని అచిసన్ వివరించాడు. రష్యాతో సమాన సైనిక శక్తి వున్నప్పుడే దానితో సంభాషణలు జరపడంవల్ల ప్రయోజనం వుంటుందన్నాడు.

చైనా సరిహద్దులోని ప్రధాన రక్షణ స్థానాలనుంచి ఫ్రెంచి సైనికదళాల నిర్గమనం

సైగాన్, అక్టోబర్ 4—

చైనా సరిహద్దుకు 15 మైళ్ళ దూరంలోని కేబాంగ్ దగ్గరవున్న తమ ప్రధాన సరిహద్దు స్థావరాన్ని ఖాళీచేశామని ఇండో-చైనాలోని ఫ్రెంచి సైన్యం నేడు ప్రకటించింది. ఈ స్థావరం ఇండో-చైనా ఈశాన్యభాగంలో వుంది.

వరిపంట విశేషంగా పండే టోన్‌కింగ్ డెల్టా వియట్‌మిన్ సైన్యం పాలపడకుండా కాపాడడానికి వీలుగా సైన్యాలను విస్తృతంగా పునర్నిర్మించుకొంటున్నామని ఒక ఫ్రెంచి సైనిక ప్రతినిధి అన్నాడు.

కేబాంగ్‌లోని కాకచుతేరెన్ ఫ్రెంచి పటాలపు సైనికులు, మురాక్, వియత్‌నమీస్ సైనికులు 30 మైళ్ల దూరంలోని థట్‌కే దగ్గరవున్న మరొకస్థావరం వైపుగా వెళుతున్నారని, సెప్టెంబర్ 18 వ తేదీని వియత్‌మిన్ గెరిల్లాల వశమైన డాంగ్ ఖే గుండా గెరిల్లాల ప్రతిఘటన నెదుర్కొనకుండానే వీరు ప్రయాణం చెయ్యగలిగారని ఈ ప్రతినిధి అన్నాడు.

రెడ్‌నదికి దక్షిణాన లావోకే ప్రాంతంలోనే ఫ్రెంచి సైనికదళాల పునర్నిర్మాణం జరగగలదని వియత్‌మిన్‌లు రహస్యంగా జొరబడడంవల్లనే లావోకేకు తూర్పున 22 మైళ్ల దూరంలోని పాఖదగ్గర, పాఖకు ఈశాన్యంగా 30 మైళ్ళ దూరంలోని హాంవాంగ్‌సుపి దగ్గరవున్న స్థావరాలను ఫ్రెంచి దళాలు ఖాళీ చేశాయని ఈ ప్రతినిధి అన్నాడు.

కేబాంగ్‌ను ఫ్రెంచిసేనలు ఖాళీచెయ్యాలని జనరల్ మార్సెల్ కార్పెంటియరే నిర్ణయించాడని కేబాంగ్‌లోని పౌరులు 2,000 మంది [illegible] విమానాలలో ఖాళీచెయ్యబడ్డారని కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

వియత్‌మిన్ ప్రాంతంనుండి పారిపోయివచ్చిన కరడార్గీగా భావించి ఓడలోనికి రప్పించబడిన ఒక వియత్‌నమీస్ యువతి మూట కేస్‌లోని బాంబు ప్రేలడం ఫలితంగా ఒక ఫ్రెంచి స్లూప్ నౌక కెప్టెన్, మరిముగ్గురు నావికులు, ఆ యువతి మరణించడమేగాక, ఓడలో 30 అడుగుల మేర ప్రేలిపోయిందని తెలుస్తున్నది.

ఫార్మోజాకు అమెరికన్ ప్రతినిధుల పోకడ

వాషింగ్టన్, అక్టోబర్ 4—

ఫార్మోజా పరిస్థితిని సైనికదృష్ట్యా పరిశీలించి జపాన్‌కు తిరిగి వెళ్లిపోయిన ఒక అమెరికన్ ప్రతినిధి వర్గం చర్యలకు తాము ఎంతమాత్రం బాధ్యతవహించమని, ఇందులో రాజకీయంగా ఎట్టి ప్రాధాన్యం లేదని అమెరికన్ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

భద్రతాసంఘం ఇండియా మెడలను విరవాలట

—పాక్ పార్లమెంట్‌లో కాశ్మీర్ సమస్యపై చర్చ

కరాచీ, అక్టోబర్ 5—

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్‌అలీఖాన్ నేడు పాకిస్థాన్ పార్లమెంటులో ఉపన్యసిస్తూ కాశ్మీర్ సమస్యవల్ల యావత్తు ఆసియా ఖండంలోనూ శాంతి అనేది లేకుండా పోయిందని, ఇండో-పాకిస్థాన్ సత్సంబంధాలకు ఇది మూలచ్ఛేదంగా పరిణమించిందని అన్నాడు.

కాశ్మీర్ సమస్యను గురించి పార్లమెంటులో చర్చించడానికి వీలుగా ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ మిస్టర్ లియాకత్ అలీఖాన్ 4,000 మాటలుగల ఒక పెద్ద ప్రకటన చేశారు.

కాశ్మీర్ సమస్యను పరిష్కరించుకునే కార్యభారం తను వాది, ప్రతివాదులు ఇద్దరికీ వదలిపెయ్యాలని [illegible] కేవలం నిరాశ చెందినవారు మాత్రమే చెప్పే సలహా కాని అన్యంకాదని కూడా మిస్టర్ లియాకత్ అలీఖాన్ అన్నాడు.

ఇట్టి పరిస్థితులలో భద్రతాసంఘం కర్తవ్యం ఏమిటో అతిస్పష్టమని కూడా మిస్టర్ లియాకత్ అలీఖాన్ అన్నాడు.

ఈ సందర్భంలో భద్రతాసంఘం, పాకిస్థాన్-ఇండియాల మధ్య ఆమోదించబడిన తీర్మానాన్ని అమలు జరుపవలసిందిగా ఇండియాను భద్రతాసంఘం ఒత్తిడి చేయవలసి వున్నదని కూడా మిస్టర్ లియాకత్ అలీఖాన్ అన్నాడు.

మిస్టర్ లియాకత్ అలీఖాన్ ఇంకా ఇలా అన్నాడు:—

"ప్రపంచంలో శాంతి భద్రతల సంరక్షణకు భద్రతాసంఘం కంకణం కట్టుకున్నది. ఇటి పరిస్థితిలో కాశ్మీర్ సమస్యను గురించి భద్రతాసంఘం తన బాధ్యతను వదలుకోజాలదు.

ఒకవేళ ఇండియా వ్యాఖ్యానంలో ఏమైన తేలవస్తే ఆ సమస్యమీద భద్రతాసంఘమేమిటో తెలియచేయాలి, లేదా దానిని మధ్యవర్తి నిర్ణయానికి పంపాలి"

పాకిస్థాన్ రాజ్యాంగంలో ఫాసిస్టు పోకడలు

—తూర్పు బెంగాల్ ప్రతిఘటిస్తుందట

ఢాకా, అక్టోబర్ 4—

పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు ఆదేశంపై నవరాజ్యాంగానికి ప్రాతిపదికలన్న పేరుతో ఉపసంఘం తయారుచేసిన ప్రాథమిక సూత్రాలు ప్రజాస్వామికానికి విరుద్ధంగా వున్నవని విమర్శిస్తూ, ఈ సూత్రాలతో తయారుచేయబడగల రాజ్యాంగాన్ని పాకిస్థాన్ ప్రజానీకానికి, ముఖ్యంగా తూర్పు బెంగాల్‌కు అంటగట్టబడకుండా నిరోధించడానికిగాను 17 మంది సభ్యులతో ఒక కార్యాచరణ సంఘం నిన్న ఇక్కడ నియమించబడింది.

పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తుచే నియమించబడిన నవ రాజ్యాంగానికి ప్రాతిపదికల సంఘం నివేదికను గురించి చర్చించే నిమిత్తమై నిన్న ఇక్కడ బహిరంగ సమావేశం ఏర్పాటు చేయబడింది.

ప్రాథమిక స్వత్వాల సలహాసంఘం తయారుచేసిన నివేదికను గురించి చర్చ జరిగిన పిమ్మట ఆ నివేదిక ప్రజాస్వామిక సూత్రాలకు పూర్తిగా విరుద్ధమైనదని, ఫాసిస్టు సూత్రాలు ఆ నివేదికలో కలవని వివరిస్తూ, 1940 లో లాహోర్‌లో ఆల్ ఇండియా ముస్లింలీగ్ చేసిన తీర్మానానికి ఇది విరుద్ధమైనదని దానిలో పాకిస్థాన్ ప్రజలకు స్వపరిపాలనాధికార మివ్వబడగలదని స్పష్టంగా పేర్కొనబడి వుండగా, దానికిది పూర్తిగా విరుద్ధంగా కలదని కూడా విమర్శిస్తూ ఈ సమావేశంలో ఒక తీర్మానం చేయబడింది.

ఈ నివేదికపై సంతకాలు చేయడానికి ప్రాథమిక సూత్రాల సలహాసంఘ సభ్యులలో తూర్పు బెంగాల్ ప్రతినిధులు నిరాకరించి వుండవలసిందని, కనీసం డిసెంటును కూడా తెలుపకుండా, పాకిస్థాన్ ప్రజల పౌరసత్వాలను తెగనమ్మిన వారు రాజ్యాంగపరిషత్తులో తమ సభ్యత్వాలకు రాజీనామాలు నివ్వవలెనని కూడా ఈ తీర్మానంలో పేర్కొనబడింది. పాకిస్థాన్ నిర్మాణాన్ని ఆర్తస్తూ లాహోర్‌లో 1940 వ సంవత్సరంలో ఆల్ ఇండియా ముస్లింలీగ్ చేసిన తీర్మానాన్ని దృష్టిలో వుంచుకొని పాకిస్థాన్ నవరాజ్యాంగానికి ప్రాతిపదికలు కాదగు సూత్రాలను తయారుచేయడానికి అయిదుగురు సభ్యులలో ఒక ఉపసంఘంకూడా నియమించబడింది.

రాజ్యాంగ పరిషత్తుచే లోగడ నియమించబడిన ప్రాథమిక సూత్రాల సలహాసంఘం నివేదికను ప్రతిఘటించవలసిందిగా రాజ్యాంగ పరిషత్తు సభ్యులకు, ప్రజానీకానికి వినతిచేస్తూ తూర్పు బెంగాల్ శాసనసభ్యులు అయిదుగురు కలసి నేడు ప్రత్యేకంగా ఒక ప్రకటన చేశారు. వీరు అయిదుగురు అవామీ లీగ్‌సభ్యులే.

పాకిస్థాన్‌లో నియంతృత్వ సంస్థాపనకు దోహద మివ్వగల ప్రాథమిక సూత్రాలు ఇంతకు మించి మరేమీ వుండబోవనికూడా ఆ ప్రకటనలో వారు పేర్కొన్నారు.

తూర్పు బెంగాల్ రాష్ట్రాన్ని శాశ్వతంగా తమ ఐనుప పాదాలకింద తొక్కి వుంచడానికి పాకిస్థాన్ కేంద్ర ప్రభుత్వానికి ఇంతకు మించి మరొక సాధనం వుండబోదనికూడా వారీ ప్రకటనలో విమర్శించారు.

పాకిస్థాన్ పౌరసత్వం

కరాచీ, అక్టోబర్ 4—

పాకిస్థాన్ పౌరసత్వాన్ని నిర్వచిస్తున్న బిల్లును దేశీయశాఖామంత్రి ఖ్వాజా షహబుద్దీన్ నేడు పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తులో ప్రతిపాదించారు.

ఇంతవరకు [illegible] చిన్నున్న బిల్లు [illegible] రంలో (బి [illegible] ఇప్పటివర [illegible]

193[illegible] 1947 నాటి భారత స్వాతం[illegible] సవరిస్తూ, ఆ రెండు చట్టాలలోను [illegible] రాజు" నుదహరిస్తున్న వివిధ క్లాజులనుం[illegible] పదాన్ని తొలగించడానికి దోహదం మివ్వ[illegible] సవరణబిల్లు నేటి రాత్రి పాకిస్థాన్ గెజెట్ ప్రకటించబడింది.

1947 ఆగస్టు 15 వ తేదీ నుంచి బ్రిటిష్ [illegible] ప్రసక్తి ఇంతటితో రద్దు అయినట్లు పేర్కొనడమే ఈ బిల్లు ఉద్దేశం.

విశాఖపట్నంవారికి పూర్తి రేషన్‌లు యివ్వగలమని అసెంబ్లీలో మంత్రి హామీ

మద్రాసు, అక్టో[illegible]

విశాఖపట్నం వాసులకు ఆరుఔన్సుల బియ్యము, ఆరుఔన్సుల గోధుమ సరఫరా చేయడానికి తగు చర్యలు తీసుకొనబడుతున్నవని నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నోత్తర కాలంలో ఆహార శాఖామంత్రి మిస్టర్ జె. ఎల్. పి. రోచ్ విక్టోరియా వెల్లడించారు.

"బియ్యం రేషన్ ప్రమాణం పెంచే అవకాశమున్నదా?" అని ప్రశ్నించగా కోతలకాలం వరకు ఇది సంభవంకాదని స్పష్టంచేశారు.

నేటి సమావేశానికి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి అమ్మన్న రాజాగారు అధ్యక్షత వహించారు.

ఆగస్టు 20 వ తేదీని విశాఖపట్నం పౌరసభ చేసిన తీర్మానాలపై ప్రభుత్వం ఎట్టి చర్య తీసుకొన్నదని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు మొదట ప్రశ్నించగా పై సమాధానాలు వచ్చినవి.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ జిల్లాసప్లయి ఆఫీసర్లను, రేషనింగ్ ఆఫీసర్లను తరచు మార్చడం ప్రజోపయోగకరంగావుంటే ప్రభుత్వం తప్పకతగు పుత్తరువు చేస్తుందన్నారు.

సింహళంలో అక్రమపు వలస నిరోధానికి చర్యలు

—ఇండియా ప్రభుత్వం పూనిక

కొలంబో, అక్టోబర్ 4—

దక్షిణాది జాలరి గ్రామాలనుంచి, చిన్నచిన్న పడవల ద్వారా భారతీయులు లంకలోకి అక్రమంగా వలసరావడాన్ని అరికట్టడంకోసం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్టు అతివిశ్వసనీయవర్గాల నుంచి తెలుస్తున్నది.

ఈ సందర్భంలో తూత్తుకుడి, మండపం, నాగపట్నంలోని "ఇమిగ్రెంట్స్ ప్రొటెక్టర్స్"కు ఎక్కడనుంచి అయితే ఇట్టి అక్రమ వలసలు జరుగుతున్నవని అనుమానం కలుగుతుందో ఆ ప్రాంతాలకు సిబ్బంది ఉద్యోగులతో కలిసి హఠాత్తుగా వెళ్లి తనిఖీచేయవలసిందని ఇండియా ప్రభుత్వం ఆదేశించినట్టు తెలుస్తున్నది.

జాలరి నౌకలన్నింటిని రిజిష్టరు చేయవలసిందని, అందువల్ల ఒక రేవునుంచి మరొక రేవుకు వెళ్లేటప్పుడు అవి "క్లియరెన్స్‌సర్టిఫికేట్స్" విధిగా తీసుకోవలసి వున్నదని అనుశాసించడానికి ప్రభుత్వము తగు ఏర్పాట్లు చేస్తున్నట్టు ఈ వర్గాలనుంచి తెలుస్తున్నది.

ఈజాలరి పడవలు చేపలవేట పేరు చెప్పి "క్లియరెన్స్ సర్టిఫికేట్స్" లేకుండా బయలుదేరి మధ్యదోవలో కార్మికులను ఎక్కించుకొని లంక చేరుతున్నవని అనుమానింప బడుతున్నది.

లంక హోమ్‌మంత్రి మిస్టర్ ఇ. ఎ. పి. విజయరత్నే ఇటీవల సెనేట్‌లో ప్రసంగిస్తూ లంకలోకి అక్రమంగా వ్యక్తుల వలస, దొంగతనంగా వస్తువులను చేరవేయడం జరుగుతున్నదని, వీటినిఅదుపు చేయడానికి తీవ్రమైన చర్యలు తీసుకోవలసి వున్నదని చెప్పినసంగతి పాఠకులకు విదితమే.

ఆహ్వానము

శ్రీ పై. అబ్బయ్య, (బి. యల్. అడ్వకేటు) గారి అధ్యక్షతను
గుంటూరు బృందావన్ హాలులో
7-10-50 రాత్రి 10 గంటలకు శనివారం
"హాస్యనట చక్రవర్తి" శ్రీ కె. శివరావుగారికి
శ్రీ జి. రాఘవకవిగారిచే
సింహతలాటక బహూకరణ
విజయవాడ శ్రీ శివాని నాట్యమండలివారిచే
సాని—సంసారి
అరసెడు:—వడ్డె కొండలరావు, మ్యునిసిపల్ కౌన్సిలర్, విజయవాడ.

పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులో సంఘర్షణ

ముట్టడిదారులను తరిమికొట్టడంలో పాక్ సైనిక, వైమానికదళాలు పాల్గొన్నవని కరాచీనుంచి ప్రకటన

కరాచీ, అక్టోబర్ 4—

బెలూచిస్థాన్ ప్రాంతంలో పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులనుదాటి తమ ప్రాంతంలో ప్రవేశించిన సాయుధ ఆఫ్ఘన్ కొండజాతులవారిని, ఆఫ్ఘన్ సైనికులను వైమానిక, హోంగార్డ్ దళాల సహాయంతో పాకిస్థాన్ పదాతి దళం వెనక్కు (ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దువైపు) తరుముతున్నట్లు నేటిరాత్రి పాక్ రక్షణశాఖ ప్రకటించింది.

ఆఫ్ఘన్ సైనికులు, సాయుధులైన ఆఫ్ఘన్ కొండజాతులవారు కలసి (సాయుధులైన గుంపు) ఒకటి సెప్టెంబర్ 30 వ తేదీన బెలూచిస్థాన్‌లోని ఖమిన్‌కు ఈశాన్యంగా 30 మైళ్ల దూరంలోగల దేబందీ ప్రాంతంలో పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దును అతిక్రమించి పాకిస్థాన్ భూభాగంలో ప్రవేశించినవని, ఈ ప్రాంతంలోని క్వెట్టా-ఖమిన్ రైల్వేను ముట్టడించడమే ఆ గుంపులక్ష్యమని వివరిస్తూ, పాకిస్థాన్ రక్షణశాఖ ఈ ప్రకటనలో పేర్కొన్నది.

"ఈ సాయుధదళం నాయకుడు [illegible] గఫూర్‌ఖాన్ [illegible] ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులో గల స్పిన్‌బాల్‌దాక్‌లోని ఆఫ్ఘన్ దళాలకు నాయకుడుగా అతడు లోగడ పనిచేశాడట. ఈ ప్రకటనలో ఇంకా కింది విధంగా పేర్కొనబడింది:

"అక్టోబర్ రెండవ తేదీన ఖమిన్ నుంచి దోగ్రా కనుమ వైపు పౌరదళాలు పంపబడినవి. పాకిస్థాన్ సరిహద్దులో నాలుగుమైళ్ల లోపలగా వున్న భూభాగం ఈ ఆఫ్ఘన్ సాయుధ దళం ఆక్రమించుకొని వుండడం ఈ పాక్ దళాలు చూచినవి. దోగ్రా కనుమ ప్రారంభంలోనే ఆ ఆఫ్ఘన్ దళాలు పాకిస్థాన్ పౌరదళాలను ప్రతిఘటించినవి.

అప్పటికే పాకిస్థాన్ పదాతి దళాలు దోగ్రా కనుమ పాదానికి చేరినవి. పాక్ వైమానిక [illegible] దేబందీవైపు తిరోగమనం ప్రారంభించింది.

"ఆ గుంపువెంట పాకిస్థాన్ పదాతిదళం, పౌర సైనికదళం కూడా పడి తరుముతున్నవి. వీటికి రాయల్ పాకిస్థాన్ వైమానికదళం కూడా సహాయం చేస్తున్నది. పాకిస్థానీ సరిహద్దుల నుంచి ఆఫ్ఘన్ గుంపును తరిమివేయడమే వీటి లక్ష్యం."

ఈ ప్రాంతంలోనే కొన్ని మాసాల క్రితం ఆఫ్ఘనిస్థాన్ నుంచి సాయుధులైన దుండగీండ్రు కొందరు సరిహద్దులు దాటి పాకిస్థాన్ ప్రాంతంలో ప్రవేశించారు.

అప్పుడు పాకిస్థాన్ సరిహద్దులోవున్న స్కౌట్లతో సంఘర్షణ సంభవించింది. ఇందువల్ల ఇరుపక్షాలా కొంత జననష్టం సంభవించింది.

జోర్డాన్-ఆఫ్ఘన్ ఒడంబడిక

అమ్మాన్ (జోర్డాన్), అక్టోబర్ 5—

జోర్డాన్, ఆఫ్ఘనిస్థాన్‌ల మధ్య నేడు స్నేహపూర్వకమైన ఒడంబడికపై సంతకాలు జరిగినవి.

ఇరాక్‌లోని ఆఫ్ఘన్ రాయబారి సర్దార్ గులాం యాకియాఖాన్ ఆఫ్ఘనిస్థాన్ తరఫున, జోర్డాన్ తరఫున విదేశాంగమంత్రి [illegible] సంతకాలు చేశారు.

వేంచేయండి.

అందమునకు
చందమునకు
సౌకర్యమునకు
ఆకర్షణకు



నవనాగరికతకు తగిన అనేక రకములు ప్రదర్శింపబడి యున్నవి

[illegible] వివరములకై వ్రాయకోరెదము.

> చూడండి! చదవండి ::
> నేను లోకమునకు వెలుగునై యున్నాను; నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు గలవాడై యుండునని యేసు క్రీస్తు చెప్పెను. యోహా. 8: 12. ఈ లోకములో మనము పాపమను చీకటిలో చిక్కుబడి పరలోకపు త్రోవతప్పియుండగా, ఈవర్తమానం ఎంతో ఆదరణ కలిగిస్తుంది. యోహా. 8: 12.

20/22, హెచ్. పి. "రస్టన్" హారిజంటల్ ఆయిల్ యింజను, "క్రాంతి" మాడరన్ యింజనీరింగు కంపెనీయందు రెడీగా దొరుకును.
2/27, Broadway, MADRAS.
Phone: 2745. Grams: "TRACTORS."

వాస్తునుధ రు. 4. ఇట్టిపద్ధతిలో ఇంతవరకెన్నడవతరించలేదని పండితామోదమొందె. సమస్త సందేహములదీర్చు 250 నవతద్ధిగణితవాస్తుయంత్రములతో ఎన్నట ఏలోతున ఏనీటివిదెల్సు 340 పేజీలు. సిద్ధాంతి అ॥ ప్రసాదరావు. విడమూరు (పోస్టు) కృష్ణాజిల్లా.

ప్రకటన
ఇందుమూలముగా అందరికి తెలియజేయునది యేమనగా, కమ్యూనిస్టుపార్టీలోవున్న విధ్వంసకచర్యలను నేను అసహ్యించుకుని ఆ పార్టీ నుండి వైదొలగుచున్నాను. బొర్రా శేషగిరిరావు. బావాజిగూడెం, కృష్ణాజిల్లా.

కావలెను
అధమము 5 సం॥ డీజెల్ ఆయిల్ ఇంజనుల వర్కింగులో అనుభవముగల ఒక మెకానిక్ మద్రాసులోని కంపెనీకి కావలెను. మంచి జీతము ఇవ్వబడును. అర్హతలతో దరఖాస్తు పోస్టుబాక్సు నెం. 450. కేర్ ఆంధ్రప్రభ మౌంటురోడ్డు మద్రాసు 2. పంపుకొనవలెను.

కావలెను
మేము క్రొత్తగా దిగుమతిచేసికొన్న అనేక రకాల ఫౌంటెన్ కలాలు, చేతి గడియారాలు ఇండియా అంతటా విక్రయించుటకు. నెలకు రూ. 300/- మొదలు 500/- అలవెన్సు లేక కమీషన్‌పై ఏజెంట్లు కావలెను. సాంపిల్సు; షరతులు, వగైరాలకై వెంటనే వ్రాయండి.
BANSAL & BROTHERS,
Kothi Mem, (A.P.M.), DELHI-6.

"మిత్రరాజ్యసమితిపట్ల మాకు విశ్వాసం లేదు"

డాక్టర్ మలాన్ ప్రకటన

నైరుతి ఆఫ్రికా విషయంలో సమితి అన్యాయం చేసిందట

కింబర్లీ, అక్టోబర్ 4— నైరుతి ఆఫ్రికా సమస్యపై మిత్రరాజ్యసమితి [illegible] దక్షిణాఫ్రికా రాష్ట్రము [illegible] ...అన్నాడు.

...సంస్థాపనే లక్ష్యంగాగల మిత్రరాజ్య[సమితి]తో సహకరించడానికి దక్షిణాఫ్రికా అభిలషిస్తున్నదనీ, అయితే, నైరుతిఆఫ్రికా విషయంలో [మిత్ర]రాజ్య సమితి దక్షిణాఫ్రికాకు అన్యాయం చేసిందనీ ఆయన అన్నాడు.

నైరుతి ఆఫ్రికాపై దక్షిణాఫ్రికా ఎటి అధికారాన్ని బలాయించకపోవడమే గాక, మిత్రరాజ్యసమితి సూచించిన ప్రజాస్వామిక విధానాని అనుగుణంగా నూతన రాజ్యాంగాన్ని నిర్ణయించిందని, దక్షిణాఫ్రికాలోని యూరోపియనుల సిద్ధాంతాలకు భిన్నమైన వాటిని విధించడానికి ఎవరు యత్నించినప్పటికీ సహించబోమనీ డాక్టర్ మలాన్ హెచ్చరించాడు.

"నైరుతి ఆఫ్రికాలోని రంగు జాతుల ప్రజ సమాన ప్రతిపత్తి-ముఖ్యంగా రాజకీయ [హక్కు]ల విషయంలో దక్షిణాఫ్రికా ఎప్పటికీ [ఇవ్వ]జాలదు. రంగుజాతులవారికోసం ప్రత్యేకంగా [ఏర్పా]టు చేసిన ప్రాంతాలను రద్దు చెయ్యబోదు" అని ఆయన అన్నాడు.

ఈ సందర్భంలోనే డాక్టర్ మలాన్ ఇంకా [ఈ వి]ధంగా అన్నాడు:

ప్రతిపక్ష పత్రికలు [దక్షిణాఫ్రిక]హా ప్రభుత్వంపై విమర్శ[లు] ఏ లోగట్టా ఇస్తున్నవి. దర్యాప్తు చెయ్యటానికి సంఘాన్ని ఏర్పాటు [illegible]

[కమ్యూనిస్టు]వాదవ్యాప్తికి వ్యతిరేకంగా సాగే చర్యలలో [ఆఫ్రి]కాఖండంలోని బ్రిటిష్, డచ్ సంతతులవారు [ఐక్య]ంగా ఏకం కాగలరు. కమ్యూనిజానికి [వ్యతిరేక]ంగా తగు చర్యలను గైకొనడానికి వీలుగా [illegible] తన సైనిక బలాన్ని పెంపొందించు[కొంటుం]ది.

[ఇండియా] ఏ విధంగా రిపబ్లిక్‌గా అవతరించి [కామన్‌వెల్త్‌లో] తన సభ్యత్వం కొనసాగిస్తున్నదో దక్షిణాఫ్రికా కూడా రిపబ్లిక్‌గా [illegible] ఈ విషయమైదక్షిణాఫ్రికా ప్రభుత్వం [illegible] విధానాన్ని విదేశాలలో పెక్కు[మంది] [అపార్థం చేసుకుం]టున్నారు. దక్షిణాఫ్రికా బ్రిటిష్ [illegible] సంపూర్ణంగా స్వతంత్రమైనదేశం. [illegible] ఉభయ దేశాల [సంబంధాలు] కొనసాగాలంటే ఇటువంటి విమ[ర్శలు] [illegible]"

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1950 అక్టోబరు 6, శుక్రవారం

'బ్లాక్‌మార్కెట్' నిర్మూలన

ఆహార క్షామంవల్ల, ప్రతి వస్తువుకూ ధర పెరుగుదలవల్ల, దేశంలో ప్రజలొక చెంప అలమటించిపోతున్నారు. ఇదే సమయమని దొంగతనంగా ధాన్యం నిలవచేసీ, అధిక లాభాపేక్షతో వస్తువుల ధరలు పెంచీ మరొక చెంప కొందరు వ్యక్తులు చీడపురుగులవలె సంఘాన్ని పీల్చుకతింటున్నారు.

కూటికి లేని నిరుపేదల దీనావస్థగాని, నిరాశతో కుంగిపోతున్న మధ్య తరగతి ప్రజల కష్టస్థితిగాని, దేశ నాయకుల ధర్మప్రబోధంగాని, పత్రికల విజ్ఞప్తులుగాని స్వలాభపరాయణులగు దొంగ వ్యాపారులను చలింపజేయలేకున్నవి.

జయనగర్ (దర్భంగా)లో ఒక వర్తకుడు 4,000 మణుగుల ధాన్యాన్ని అధికారుల ఉత్తరువులకు భిన్నంగా నేపాలుకు తరలించినాడనే నేరంమీద బీహారు ప్రభుత్వంవారి ఉత్తరువుల ప్రకారం డిటెన్షన్‌లో ఉంచబడినట్టు నిన్నటి వార్త.

దూరాన ఎక్కడో దర్భంగాలో గాక, మన రాష్ట్రంలోనే కడపజిల్లా ఎర్రగుంట్ల గ్రామంలో ఒక మోతుబరి వర్తకుడు తన ఇంటిలో దాచివుంచిన 15 బస్తాల బియ్యం నాలు గైదు రోజులకిందట అధికారులు వశపరచుకొన్నట్టూ, లైసెన్సు లేకుండ చాలా కాలంగా ఇలాంటి వ్యాపారం అతడు సాగిస్తున్నాడన్న విషయమై దర్యాప్తు చేస్తున్నట్టూ మరొక వార్త.

ముజఫర్‌నగరులో గుడ్డల వ్యాపారంచేసే దుకాణా లన్నిటినీ స్థానికాధికారులు పోలీసుల కాపలాతో లెఖ్ఖలు తనిఖీ చూస్తున్నట్టూ, పశ్చిమ బెంగాలులో అక్టోబరు నెలలో గుడ్డల దుకాణాలవద్ద పికెటింగ్ చెయ్యడానికి రాష్ట్ర సోషలిస్ట్ సంఘంవారు నిర్ణయించినట్టూ వేరొక వార్త.

గుంటూరుజిల్లా నర్సరావుపేటలో [illegible] మిల్లు గుడ్డ ఎక్కువ ధరకు అమ్మి, నోటీసు బోర్డులో చూపకుండా రహస్యంగా కొంత గుడ్డను దాచినందుకు గాను [illegible] బట్టల వ్యాపారస్తుడు ఒకరిని అరెస్టు చేసినట్టు ఇంకొక వార్త.

ఈవిధంగా 'బ్లాక్‌మార్కెటీర్ల' చరిత్రాంశాలతో, గణుతించదగిన వారి వంచనా శిల్పంతో ఈ పత్రిక పుటలెన్నింటినైనా నింపవచ్చు. మచ్చుకు పైనుదహరించిన సంఘటనలు చాలు.

దేశంలో క్షామాన్ని, ప్రజల అనహాయ స్థితిని అవకాశంగా జేసుకొని వ్యాపారస్తు లీవిధమైన సంఘ విద్రోహానికి పాల్పడరాదని ఇదివరలో మేమనేకసారులు,—కొరియా యుద్ధం ఆరంభమైంది లగాయతు మరింత తరుచుగా—హెచ్చరిస్తూనే వున్నాం. ఇటీవల భారత ప్రభుత్వం 'బ్లాక్ మార్కెటింగ్' నిర్మూలనకై తీవ్రతర శిక్షలతో కొత్త శాసనాన్ని కూడా ఆమోదించింది.

కాని దేశం నలుమూలలనుంచి అనుదినం వచ్చే వార్తలనుబట్టి 'బ్లాక్ మార్కెటింగ్' వ్యాపారం దినదినాభివృద్ధి చెందుతున్నట్టు కనిపిస్తున్నది. ఒకవేళ, ఇదివరలో కూడా ఇదే విధంగా నాలుగు కాళ్లమీద నడుస్తూ వుంది. ప్రస్తుతం అధికారుల అప్రమత్తతవల్ల ఈ అధర్మ ప్రవృత్తి ఎక్కువగా బయటపడుతున్నదేమో!

ఏదైనప్పటికీ, దేశ వ్యాప్తమైన ఈ విద్రోహశక్తులను ఎంత కఠినంగానైనాసరే అణచివేయడం అవసరంగా తోస్తుంది.

బ్లాక్‌మార్కెటీర్లను విచారణ లేకుండ డిటెన్షన్‌లో వుంచేటందుకు బీహార్, అస్సాం ప్రభుత్వాలు నిశ్చయించినవి. విచారణలేని డిటెన్షన్ పద్ధతిని సాధారణంగా మేము హర్షించలేము. బ్రిటన్‌లో యుద్ధం మొదలైన అసాధారణ ఉపద్రవ పరిస్థితులలో మాత్రమే ప్రభుత్వం ఇలాంటి నిర్బంధ చర్యలను గైకొంటుంది.

కాని, ప్రస్తుతం మన దేశ పరిస్థితిని, మన ప్రజల దురవస్థను గమనించినట్లయితే యుద్ధంవంటి అసాధారణ పరిస్థితి దేశంలో వ్యాప్తమై ఉన్నట్టు భావించవచ్చు. సాయుధ శత్రుసైన్యాలతో యుద్ధం లేకపోయినా, కరువు కాటకాలతో, అధిక లాభాలతో, సంఘ విద్రోహ శక్తులతో తీవ్రంగా యుద్ధం చేస్తున్నట్టే. అంతేగాక, రాజకీయ నేరాలలోకంటె బ్లాక్‌మార్కెటింగుకు సంబంధించిన నేరాలలో అధికారులకు సాక్ష్యం వగైరా లభించడం కష్టమైన పని. కాబట్టి, కఠిన నిర్బంధ విధానంచేత గాని ఈ మహానర్థం వారించబడక పోయినట్లయితే, ఇతర రాష్ట్రాలుకూడా అంతటి తీవ్రవిధానాలు అవలంబించి ఈ చెడుగును తుదముట్టించడం అవసరమనీ, ప్రజాసంస్థలు ఈ సందర్భంలో ప్రభుత్వంతో సహకరించడం విధాయకమనీ మా అభిప్రాయం.

హైదరాబాద్‌కు సర్దార్ పటేల్ రాక

విమానాశ్రయంవద్ద నిజాంనవాబు స్వాగతం

సికిందరాబాద్, అక్టోబర్ 5— ఇండియా డిప్యూటీ ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ నేటి ఉదయం 9 గంటలకు స్పెషల్ విమానంలో ఔరంగాబాద్ నుంచి ఇక్కడికి వచ్చాడు.

ఆయన విమానంనుంచి దిగుతూ వుండగా హైదరాబాద్ రాజప్రముఖ్ నిజాం నవాబు, ముఖ్యమంత్రి యం. [illegible] ఆయనకు స్వాగత[మి]చ్చారు.

విమానంనుంచి దిగిన పిమ్మట గూర్ఖా రెజిమెంటు సమర్పించిన సైనిక వందనాన్ని స్వీకరించిన అనంతరం, విమానాశ్రయం వద్ద ఆయనకు స్వాగత మివ్వడానికి వచ్చిన అధికార, అనధికార ప్రతినిధులు పరిచయం గావించబడినారు. వీరిలో బేరార్ యువరాజుకూడా వున్నారు.

సర్దార్ పటేల్ బీగంపేట విమానాశ్రయంలో దిగగానే హైదరాబాద్ రాజప్రముఖ్, నిజామ్ ఆయనకు స్వాగతం ఇచ్చారు. నిజామ్ తన మామూలురీతినే వస్త్రాలను ధరించి వున్నారు. హైదరాబాదుపై పోలీసు చర్య జరిగిన తర్వాత ఇక్కడికి సర్దార్ పటేల్ రావడం ఇది రెండవసారి. ఉదయం 8-30 గంటలకు సర్దార్ పటేల్ విమానం సరిగా బీగంపేట విమానాశ్రయాన్ని చేరగానే, నిజాం వెళ్లి, చేతులు మోడ్చి ఆయనకు నమస్కారం చేశారు. సర్దార్ పటేల్ రెండడుగులు ముందుకు వేసి నిజాంతో కరస్పర్శ చేశారు.

సర్దార్ పటేల్ చాల ఉత్సాహ పూరితంగా కనిపించారు. ఆయనకు స్వాగత మివ్వడానికి వచ్చిన మిస్ పద్మజనాయుడు, స్వర్గీయ సరోజినీ నాయుడు భర్త మేజర్ ఎమ్. జి. నాయుడు గార్లను సర్దార్ పటేల్ పరామర్శ చేశారు.

ఆ తర్వాత హైదరాబాద్ ముఖ్యమంత్రితో కలిసి లేక్‌వ్యూ గెస్టుహౌసుకు వెళ్లారు. ఆయన హైదరాబాదులో వున్నంతకాలం ఇక్కడే మకాం చేస్తారు. హైదరాబాదు ముఖ్యమంత్రికూడా తన మకాంను తాత్కాలికంగా అక్కడికే మార్చుకున్నారు.

మంత్రులను స్టేట్ కాంగ్రెస్ ప్రెసిడెంటును నేడు సాయంకాలం సర్దార్ పటేల్ కలుసుకుని మాట్లాడుతారు. రేపు ఇతర ఉన్నతోద్యోగులను కలుసుకుంటారు.

ఫతే మైదానంలో బహిరంగసభలో ఆయన ఉపన్యసిస్తారు. గాంధీభవన్‌కు, మహారాష్ట్ర మండలికు శంకుస్థాపన చేస్తారు. రేపు ఉదయం 500 మంది కాంగ్రెస్ వర్కర్లతో ఇష్టాగోష్ఠి జరుపుతారు. రేపు సాయంత్ర నైజాంతో విందారగిస్తారు.

ఇంకా పారిశ్రామిక, వాణిజ్య ప్రముఖులతో సంభాషించి, 8 వ తేదీ ఉదయం సర్దార్ పటేల్ బొంబాయికి బైలుదేరి వెళతారు.

17 మిల్లులలో తిరిగి పని ప్రారంభం

బొంబాయి, అక్టోబరు 5— బొంబాయిలో నేడు 17 బట్టల మిలులు పని చేస్తున్నవి. ఉదయం షిఫ్టులో అన్ని మిల్లులలోను కార్మికులు చాలా మంది పనిచేస్తున్నారు.

ఎనిమిది మిల్లులలో పూర్తిగాను, తొమ్మిది మిల్లులలో సగంమంది కార్మికులు పనిచేస్తున్నారు.

కాశ్మీర్ మధ్యవర్తి సర్ ఓవెన్ డిక్సన్, భద్రతాసంఘానికి సమర్పించిన నివేదికపై పాకిస్థాన్ మండిపడుతున్నది.
("శంకర్స్ వీక్లీ" సౌజన్యంతో)

ఆషామాషీ

ప్రొద్దు కూర్చున్నానన్నమాటే కాని, చెడ్డ బడలికగా వుంది. కళ్లు మండుతున్నవి. కనురెప్పలు బరువుగా వున్నాయి. ఎండముఖం మాద్యం కిప్తమై పోతున్నది. తల నాదు. కీలు కీలు నమలుతున్నది. నడుం నిలవడంలేదు. అసలు శరీరమే బరువెక్కినట్టుగా వున్నది. అవలింతలు వస్తున్నవి. ఇన్ని లక్షణాలు చెప్పిన తర్వాత ఇక రోగనిదానం కష్టం కాదు. అది.—నిద్రలేమి. రాత్రి సరిగా నిద్రపట్టనే లేదు. చదువుతున్న పుస్తకాన్ని పదేపదే అవతల పెట్టాను. పడక కుదురుకుండేమోనని దిండ్లను ఇటు మార్చాను. అటు మార్చాను. కళ్లు గట్టిగా మూసుకున్నాను. వొస్తున్న పద్దే దేవదవ మంచంలో కొట్టుకున్నాను. లేచి పచార్లుచేశాను. ఇంత చేస్తే కంటిమీద రెప్పపడేసరికి చుక్కలు పూర్తిగా వాలిపోయాయి; తొలికోడి కూసింది.

పెట్టిపుట్టిన కొందరికి ఇట్టే నిద్ర పడుతుంది. వీరు 'ఓ' అంటే నిద్ర "కో" అంటుంది. తల్లి పాడినజోలకే బిడ్డకంటె వడిగా వీరు నిద్రాదేవత వక్షంకాన్ని చేరతారు. కంచుగంటలా ఈ క్షణంవరకు మోగుతూనే వుంటారు: మరు క్షణంలో కిమిన్నాస్తి! మాట ఎప్పుడు మాని వేస్తారో, గురక ఎప్పుడు మొదలిడతారో చెప్పడం మహాకష్టం. ఆ వేళకు మనమే మాట్లాడుతూ వుండడం, తాము "ఊ" కొడుతూ వుండడం తటస్థిస్తే మాగన్ను వస్తూనే "ఊఁ, ఊఁ" అంటూ వుంటారు. అయితే, అది మరొకలోకం [illegible] ...శ్రమ క్రమంగా అది మందగిస్తుంది. చివరికి అసలే ఖరిచిపోతుంది. తర్వాత కొన్ని క్షణాలకుగాని మనం మాట్లాడుతున్నది గాలి కని తెలుసుకోము. విశిధి విస్తరిత వెంటనే ద్విగుణీకృతమైనట్టు తోస్తుంది. అది మనలను వెక్కిరిస్తున్నట్టు కూడా అనిపిస్తుంది. ఆ వెక్కిరింతకు మనం ఉడికిలము; మందహాసం చేస్తాము. లేదా, "ఎంత అదృష్టవంతుడు" అని నిద్రపోతున్న వ్యక్తిని చూచి రవ్వంత అసూయపడతాము. చూస్తూ చూస్తూ వుండగానే ఇలా చిటుక్కున నిద్ర పోగలవారు సర్వసాధారణంగా చీకూ చింతా లేనివారై వుంటారు. కల్లా కపటం యెరగనివారై వుంటారు: లేదా, నోట నాలుక లేనివారై వుంటారు. తూర్పు పడమరా తెలియనివారై వుంటారు.

జాగ్రదవస్థనుంచి సుషుప్త్యవస్థలోకి వెళ్లడమంటే చేతన జగత్తునుంచి అచేతన ప్రపంచంలోకి పాదం పెట్టడం. నిద్రపోయిన ప్రతిసారి మనం మృత్యులోకంలోకి తొంగిచూచినట్టే. నిద్ర తాత్కాలికమృతి కావడంవల్లనే మనకు తెలిసినంతవరకు అన్ని భాషలలోను "దీర్ఘ నిద్ర", "శాశ్వత నిద్ర" మృత్యువుకు పర్యాయపదాలైనాయి. క్రిస్టఫర్ మార్లో మృత్యు, నిద్రా దేవతలకు అక్కచెల్లెళ్ల వరసపెట్టాడు. అవి కవలబిడ్డలని అలెగ్జాండర్‌పోప్ అన్నాడు.

నిద్రకు మృతికి ఇంత దగ్గరి చుటరికం వున్నందున సుషుప్త్యవస్థలో ఏదాలంభే మృత్యు లక్షణాలు కొన్ని అవహించాలి. వీటిలో ముఖ్యమైంది శూన్య మనస్సు. ఇందువల్ల ఎవరికి మనస్సు శీఘ్రంగా, సులభంగా శూన్యం కాగలదో వారికే శీఘ్రంగా, సులభంగా నిద్ర పడుతుంది. చీకూ చింతా వున్నా, కల్లా కపటం వున్నా మనస్సుకే నిద్ర వుండదు. మనస్సుకే నిద్ర లేనప్పుడు మనిషికి ఎలా నిద్ర పడుతుంది? స్వామిద్రోహానికి వొడిగట్టి డంకన్‌ను హత్యచేసిన వెంటనే మెక్బెత్‌కు "ఓరీ; మరి నువ్వు నిద్రపోవద్దు. హత్యకు నిద్ర వుంటుందటరా!" అని ఎవరో అన్నట్టు వినబడుతుంది. ఆ మాటకు అతడు ఉలిక్కిపడతాడు. నిజానికి ఆ మాటను పలికింది మరెవ్వరో కాదు, అతని మనస్సే. అదే చీకూ, చింతా లేనివారికికాని, కల్లా కపటం లేనివారికికాని సుఖంగా నిద్రపట్టదని అతని నోట అనిపిస్తుంది.

నిర్మలమైన మనస్సుకు ముందుగా చెప్పుకోవలసింది పసి పిల్లలను. అందువల్లనే వారికి ఇట్టే నిద్ర పడుతుంది. హాయిగా నిద్ర పడుతుంది. ఒకరి జోలికి, శొంఠికి పోక, తమ రెక్కల కష్టంపై తాము బ్రతికే పాటకపు జనం మనస్సు కూడా అద్దంలా స్వచ్ఛమై, స్నిగ్ధమైవుంటుంది. అందువల్ల మంచంపై మేను వాల్చడమే తడవుగా వారూ గాఢనిద్రలో పడతారు. అసలు మెదడు తక్కువైనవారికి కూడా తేలికగా నిద్ర పడుతుంది. జడత్వానికి నిద్రతో చెలిమి కలదు కనుకనే మందబుద్ధిని "నిద్ర మొహం" అంటారు. జడబుద్ధి కాబట్టే కుంభకర్ణుడు నిద్రపోతే వరసగా ఆరు నెలలు అదే నిద్రపోయేవాడని మన పురాణాలు చెబుతున్నవి. మైమరచి నిద్రపోవడాన్నే మెచ్చుకోవలసివస్తే, అందరికంటె ఎక్కువగా మనం కుంభకర్ణుని మెచ్చుకోవాలి. కాని, మనం అతనిని మెచ్చుకోము; "నిద్రాదేవత నిన్ వరించెగదరా, నిర్భాగ్య దామోదరా!" అని అపహసిస్తాము.

మాట్లాడుతూ, మాట్లాడుతూ నిద్రపోవడం కాదు, మైమరచి నిద్రపోవడంకాదు విశేషాలు కానేకావు; కోరినప్పుడు, కోరినంతసేపు నిద్రపోగలగడమే విశేషం. నెపోలియన్‌కు ఈ అద్భుతశక్తి వుండేదట. గుర్రమెక్కి—నుడికారపు గుర్రాన్ని కాదు సుమండీ! నిజమైన గుర్రాన్నే—కదనరంగంలో నిలిచి వుండగానైనా సరే నిద్రాదేవతను ఆవాహన చేస్తే, త్రుటిలో సాక్షాత్కరించేదట. ఒక్క అయిదు నిమిషాలపాటే సేద తీర్చుకోవాలని అనుకుంటే, అయిదు నిమిషాల తర్వాత తంతనగా మెలుకువ వచ్చేదట. ఈ విద్యలో మన గాంధీజీ కూడా [illegible] ఏ జాతీయోద్యమానికో, ఏ పతితజన సముద్ధరణకో భిక్షాపాత్రను చేతబట్టి, దేశం ఆ మూలనుంచి ఈ మూలవరకు కుగ్రామాలనైనా దిగవిడవకుండా పర్యటనచేస్తూ ఏ కాస్త విరామం దొరికినా ఒక కునుకు తీసేవారు. రైలు స్టేషన్ స్టేషన్‌కూ వేనకువేలు విరగబడ్డం తప్పకపోయినా, అది మిట్టమధ్యాహ్నం కానివ్వండి, అర్ధరాత్రే కానివ్వండి, "గాంధీకి జై" అంటూ చెవులు చిల్లులు పడేటట్టు వారు కేకలు పెట్టడం తప్పకపోయినా, రెండు స్టేషన్లమధ్య ఆయన రెప్ప వాల్చగలిగేవారు. కదులుతూ రోడ్డుపై పోతున్న కారు కుదుపుకు వొళ్లు హూనహూనమైపోతున్నా, రెండు ఎల్లె పెట్టులమధ్య నడుం వాల్చగలిగేవారు. లక్నోలో పోయిన మోతీలాల్ నెహ్రూ శవాన్ని అలహాబాద్‌కు తెస్తుండగా, వెంట నడిచిన కార్లలో ఒకదానిలో గాంధీజీ వున్నారట. సగందారిలో మహాత్ముకున్న కారు బోల్తా కొట్టి దట. దానిలోని వారందరు కొన్ని గజాల దూరం వెళ్లి కుప్పతిప్పలుగా పడ్డారట. ఈ ప్రమాదం జరిగినప్పుడు నిద్రపోతున్న బాపూజీ కళ్లు విప్పి "ఏమి జరిగింది" అని ప్రశ్నించారట. కాని, జవాబుకు వేచివుండక అంతలోనే తిరిగి సుఖ నిద్ర చెందాడట!

గాంధి, నెపోలియన్ లవలె కోరినప్పుడు కోరినంతసేపు నిద్రపోగలవారి కోవకు చెందాలంటే ఎంతో సంయమశక్తి కావాలి. తన మెదడు అరలరల భోషాణం వంటిదని, ఎప్పుడు ఏ అరతో పనిపడితే దాన్ని తెరుస్తుంటానని, అన్ని అరలను మూసివేయగానే తనకు నిద్రవస్తుందని నెపోలియన్ చెప్పేవాడట. తన మనస్సు తన అదుపాజ్ఞలలో వుండేదని దీని తాత్పర్యం. మహా చంచలమైన మనస్సుపై ఇంతగా అధికారం సంపాదించాలంటే, ఎంతగానో ఏకాగ్రత కావాలి. కొంత వరకైనా జితేంద్రియత్వం కావాలి. ఈలక్షణాలు తరుచుగా కానవచ్చేది మహా పురుషులైన వారిలోను, మహాత్ములైనవారిలోను మాత్రమే. నిద్రాదేవికి బానిసలు కాక నాథులై, దాన్ని తమ కనుసన్నల నర్తింప జేసుకోగలవారు వీరే.

సర్వదా ఏదో అశాంతి పడనిదే, లోలోపల ఏవో తుపానులు రేగనిదే మహాకవి కావడం కష్టం. ఇందువల్లనే కావచ్చు. మహాపురుష లక్షణాలను కొన్నింటిని చూపగలవారైనా, దానావు ప్రతి మహాకవి కంటినిండా నిద్రకు నోచుకోనివాడే! షేక్స్పియర్ జైసందిన జీవితక్రమాన్ని గురించి మనకు తెలిసిన వివరాలు బహు స్వల్పమైనా, ఆయన నాటకాలలో కనబడే నిద్రాదేవత స్తోత్ర పాఠాలను చూస్తే, ఆమె కృపావీక్షణం ఆయనకు లేదనే తీర్మానించుకోవలసి వస్తుంది. మస్తుగా తిని మస్తుగా నిద్రపోతున్న బానిసను ఈసడిస్తూనే, అతనివలె రాజులు కమ్మని నిద్రకు నోచుకోలేరుగదా అని హెన్రీ ఐదవ ఇనుమంత బాధను బయట పెడతాడు. ఘోరహత్యకు పాల్పడినవెంటనే మెక్బెత్ ఆక్రోశించింది నిద్రకు మరి తాను దూరమైనాననే. కర్తవ్య నిరూపణను చేసుకోలేక హామ్లెట్ చిత్తవైకల్యాన్ని పొందివున్న సమయంలో అతని ఆవేదన మృత్యుదేవతో, కపీసం దాని సోదరి నిద్రాదేవతో తనను ఎందుకు చెంతకు తీయదనే! షేక్స్పియర్ సృష్టించిన ఈపాత్ర లందరు నిద్రాదేవత చూపు ఎంత చల్లనిది, ఎంతగా శ్రమను బాపగలదది, ఎట్టి కేశాలపైనైనా ఎంత పూర్తిగా విస్మృతి యవనికను లాగగలదది, దాన్ని తలచుకొని, తలచుకొని నిట్టూర్చినవారే. ఇందువల్ల షేక్స్పియర్ నిద్రాదేవతావరణంలో వేదుర్లేనివాడే అని తీర్మానించుకోవచ్చు ననుకుంటాను. మరొక ఆంగ్లేయ కవి—అలెగ్జాండర్ పోప్—నిద్ర తన రెప్పలకు దూరమైందని స్పష్టంగా చెప్పుకున్నాడు. ఇటీవలి మన రచయితలలో శ్రీ కందుకూరి వీరేశలింగంగారు కంటినిండా నిద్ర నెరుగనివారే.

మహాకవిని కాను సరిగదా, నేను కవినైనా కాను త్వరగా నిద్రపట్టదు. ఒకసారి నిద్రపడితేమాత్రం ఒక పట్టాన మెలుకువరాదు. పొదు సూర్యుడు పడిపోయినట్టు వచ్చి, నసారాలో పడుకున్న నాకళ్ళకొక కిరణాల సూదులతో పొడిచాడు. అందువల్లే చాలీచాలని నిద్రవల్ల ఇంతగా బడలిక!

"తత్వానంద"

భారతీయోద్యోగుల బర్తరఫ్

డర్బన్ కౌన్సిల్‌కు కోర్టు ఉత్తరువు

పీటర్‌మార్టిజ్‌బర్గ్, అక్టోబర్ 4— 824 మంది భారతీయులను ఉద్యోగాల నుంచి బర్తరఫ్ చెయ్యడానికి వీలులేకుండా ఎందుకు వారించ కూడదో తెలుపవలసినదిగా ఇక్కడి న్యాయమూర్తులలో ఒకరైన మిస్టర్ కార్లయల్ నేడు డర్బన్ సిటీ కౌన్సిల్‌కు ఉత్తరువు చేశారు.

అక్టోబర్ 11 వ తేదీలోగా తమకు సంజాయిషీ ఇవ్వవలెనని ఆయన డర్బన్ సిటీ కౌన్సిల్‌కు ఆదేశించారు కూడా.

సిటీ కౌన్సిల్‌లో ఉద్యోగులుగాను, కార్మికులుగాను పనిచేస్తున్న భారతీయులు ప్రభుత్వం చట్టాల ఎడల ఆక్షేపణగా తమ యూనియన్ ఒక రోజును పరిగణించిందనుకొని జూన్ 26 వ తేదీని పనికి హాజరుకాకుండా వుండిపోయారు.

రాజీకి మధ్యవర్తి సంఘాన్ని నియమించమని కోరుతూ భారతీయోద్యోగులు న్యాయమంత్రికి దరఖాస్తు చేయగా, ఆయన ఆ దరఖాస్తును త్రోసివేశారు.

మంత్రి నిర్ణయంపై చేసిన అప్పీలును న్యాయమూర్తి బ్రూమ్ తిరస్కరించారు.

ఉద్యోగులను మునిసిపల్ ఇళ్లనుంచి ఖాళీ చేసిపోవడానికి వారం రోజుల గడువు ఇవ్వబడింది.

ఉద్యోగుల అప్పీలుపై న్యాయమూర్తి కార్లయిల్ సిటీ కౌన్సిల్ పంజాయిషీ కోరుతూ ఉత్తరువు చేశారు.

ఈ సందర్భంలో పర్యవసానం తేలేవరకు కౌన్సిల్‌లో భారతీయులు ఉద్యోగాలు చేస్తున్నట్లే లెఖ్ఖ.

శ్రీ తిరుమలరావుగారు

మద్రాసు, అక్టోబర్ 5— ఇండియా ప్రభుత్వంలో ఆహారశాఖ ఉప-మంత్రి శ్రీ తిరుమలరావుగారు నేటి ఉదయం ఏలూరు నుంచి చెన్నపురికి వచ్చారు.

1951 జనవరి 26 వ తేదీన మునిసిపల్ గార్డెన్‌లో ఏర్పాటు గాంధీ విగ్రహావిష్కరణోత్సవాన్ని జరపడానికై ప్రెసిడెంట్ ప్రసాదును ఆహ్వానించడానికి జలంధర్ మునిసిపల్ కౌన్సిల్ తీర్మానించింది.

'చేస్తున్న పనిపట్ల ఆసక్తి పెంచుకోవాలి'

భారతీయ విద్యార్థులకు శ్రీ దేశముఖ్ సలహా

లండన్, అక్టోబర్ 4— "మీరు చేయవలసిన పనిపట్లనే మీకు ఎక్కువ ఆసక్తి కలిగించుకోండి. మీకు వచ్చినపనికంటె, మీరు చేయవలసివున్న పనిమీదనే ఎక్కువ శ్రద్ధాసక్తులను చేకూర్చుకొనడం చాలా మంచిది" అని, ఇండియా ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ లండన్‌లోని భారతీయ విద్యార్థులకు నేడు సలహా నిచ్చారు.

ఈ సందర్భంలోనే దేశముఖ్ ఇంకా కిందివిధంగా అన్నారు:—

"మీరు అనుకున్నట్టుగా మా జీవితం సాగదు. నేను చదువుకున్నది కృతశాస్త్రం. కాని, నా జీవితమంతా బ్యాంకులలోనే సుడిపడిపోయింది.

"ఎలాంటి పనికైనా, ఎంతగానైనా అవకాశం వున్నది. ప్రతివాడూ రాణించడానికి ఇండియాలోగల అవకాశం ఇంకెక్కడా లేదు. మీరు సముచితమైన మార్గాన్ని అవలంబిస్తే విజయంపొందడం తథ్యం".

చెణుకులు

"'వెరోహన్ కుమారమంగళం విడుదలకు హైకోర్టు ఉత్తరువు - తిరిగి అరెస్టు చేశారట."
—ఒక వార్త.

రాజు తలచుకుంటే దేనికి మాత్రం కొరవ!

★

"తనకు సెంటు భూమికూడా లేదని భారత ఉప-ప్రధాని సర్దార్ పటేల్ ఇండోర్ బహిరంగ సభలో ప్రకటించారు"
—ఒక వార్త.

విశ్వమంతా వ్యాపించజాలిన శ్రీ మహావిష్ణువు బలిని మూడడుగులు దానమడిగాడు!

★

"పోషరిజం ఒక్కటే శరణ్యం"
—బ్రిటిష్ ప్రధాని అట్లీ.

అర్థంగాని వారికి అది వొట్టి అరణ్యం!

★

"నవీన విశ్వవిద్యాలయాలకంటె గ్రామ విశ్వవిద్యాలయాలే దేశానికి అవసరం"
—సర్దార్ పటేల్.

ఉద్యోగాలే విద్యాలయాల పరమార్థం అయినంతవరకు ఈ వ్యామోహాన్ని అరికట్టడం అసాధ్యం.

★

"కాంగ్రెస్ కార్యకర్తల నైతిక వర్తనం అభివృద్ధి చెందటానికై నిరశనవ్రతం"
—ఒక వార్త.

వారి నైతిక వర్తనం అభివృద్ధిమాట ఏమైనా, అప్పుడప్పుడు ఇట్టి వ్రతావలంబనం ఒళ్లు చేసే వారి ఆరోగ్యం అభివృద్ధి కావచ్చు!

"పసిఫిక్ వ్యవహారసంస్థ నుంచి జాతీయ చైనా ఉపసంహరణ"
—ఒక వార్త.

గుడ్డికన్ను తెరిస్తే ఎంత, మూస్తే ఎంత అని తక్కినవారి అభిప్రాయం కావచ్చు!

★

"1952 లో మూడవ ప్రపంచ యుద్ధం!"
—ఒక శీర్షిక.

మూడు మూర్తులు;
మూడు జగత్తులు;
మూడు గుణాలు;
మూడు కరణాలు;
వీటితోపాటు ముచ్చటగా మూడు యుద్ధాలు!

నేపాల్‌లో విశేషంగా అరెస్టులు

రాక్సాల్, అక్టోబర్ 4— నేపాల్ కాంగ్రెస్ తలపెట్టిన సత్యాగ్రహోద్యమాన్ని ముందుగా ధ్వంసం చెయ్యడానికి జనసామాన్యాన్ని పెద్ద ఎత్తున అరెస్టు చెయ్యడం జరుగుతున్నదని నేపాలీ కాంగ్రెస్ రాక్సాల్‌శాఖ కార్యదర్శి నేడు ఒక ప్రకటన చేశారు.

ఇంతవరకు 300 మందిని అరెస్టు చేశారనీ వారందరిని ఖాట్మాండ్‌కు 18 మైళ్ల దూరంలో దులిఖేల్ నిర్బంధ శిబిరంలో బంధించారని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

దసరా రోజులలో నేపాల్ కాంగ్రెస్, సంస్థానంలో ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపనకోసం ప్రజా ఉద్యమాన్ని ప్రారంభించదలచుకున్న సంగతి పాఠకులకు విదితమే.

కాంగ్రెస్ అధ్యక్షుని కార్యాలయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 4— కొత్త కాంగ్రెస్ అధ్యక్షుని ప్రధాన కార్యాలయంగా అఖిలభారత కాంగ్రెస్ సంఘం సెక్రటేరియట్ ముందుభాగంలోఉన్న విశాలమైన హాలును మార్చబడుతున్నది.

ఈ హాలును కర్రగోడలతో మూడు చిన్న గదులుగా విభజింపబడుతున్నారు. ఇందులో ఒకటి కాంగ్రెస్ అధ్యక్షునికి. రెండవది ప్రధాన కార్యదర్శికి. మూడవది అతిథులకు ప్రత్యేకించబడగలదు.

ఆంస్ట్రాంగ్

ఆయిల్ ఇంజనుళ్ళు 8 అండ్ 16 హార్సు.పి.



దీనిపై ఆధారపడుటలో ఎప్పటికిలోటులేదు సక్రమ కార్య నిర్వర్తిలో అత్యున్నతమైనది. వ్యయము అతి స్వల్పము

తదితర వివరాలకు యీనాడే వ్రాయండి

సోల్ ఏజంట్లు:

కె. ఎస్. శివ్‌జీ అండ్ కంపెనీ

178-179, బ్రాడ్వే, మద్రాసు-1.

స్వతంత్ర, సమైక్య కొరియా స్థాపనకు సత్వరమే చర్యలు

—మిత్రరాజ్యసమితికి రాజకీయసంఘం సిఫారసు

లేక్‌సక్సెస్, అక్టోబర్ 4—

స్వతంత్ర సమైక్య కొరియాలో ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి, మిత్రరాజ్యసమితి ఆధ్వర్యాన ఎన్నికలు జరపడంతోసహా, అవసరమైన చర్యలన్నింటిని తీసుకోవాలని సిఫారసు చేస్తూ మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘం నేటి సమావేశంలో తీర్మానించింది.

దీనిపై జరిగిన వోటింగ్‌లో అనుకూలంగా 53, ప్రతికూలంగా అయిదుగురు వోటు చేశారు. ఒకరు తటస్థంగా ఉన్నారు.

కొరియా సమస్యాపరిష్కారానికి ప్రతిపాదింపబడిన తీర్మానాలన్నింటిని చర్చించడంకోసం ఒక సబ్‌కమిటీని నియమించాలని ఇండియా చేసిన ప్రతిపాదన కూడా జనరల్ అసెంబ్లీ రాజకీయ సంఘంలో వీగిపోయింది.

కొరియానుంచి విదేశ సేనలన్నీ తక్షణమే, ఉపసంహరించబడాలని రష్యా చేసిన ప్రతిపాదనకూడా 46-5 వోట్లతో వీగిపోయింది.

కొరియాలో శాంతిభద్రతలు నెలకొనడానికి అవసరమైన చర్యలన్నింటిని మిత్రరాజ్యసమితి తీసుకోవాలని ఎనిమిది రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానానికి అనుకూలంగా 47 వోట్లు వచ్చాయి. అయిదుగురు వ్యతిరేకంగా వోటు చేశారు. ఏడుగురు తటస్థంగా ఉన్నారు.

పైన పేర్కొన్న ఆశయసిద్ధికి అనువైన ప్రాంతాలలో తప్ప మిత్రరాజ్యసమితి సేనలు కొరియాలో ఇతరత్రా ఎక్కడా ఉండరాదన్న తీరానం 50-5 వోట్లతో ఆమోదించబడింది. పదుగురు తటస్థంగా ఉన్నారు.

కొత్త కొరియా కమిషన్ నియమించబడాలన్న తీర్మానం 53-5 వోట్లతో ఆమోదించబడింది. ఒక్కరు మాత్రమే తటస్థంగా వున్నారు.

ఈ కమిషన్‌లో ఆస్ట్రేలియా, చిలీ, నెదర్లెండ్స్, పాకిస్థాన్, ఫిలిప్పీన్స్, టర్కీ—మరొక సభ్యుడు నియమించబడవలసి వున్నది—సభ్యులుగా వుండాలని నిర్ణయించబడింది.

ఈ కొత్త కమిషన్, పాతకమిషన్‌స్థానే మిత్రరాజ్యాల [illegible] స్వతంత్ర సమైక్య, ప్రజాస్వామిక కొరియా ప్రభుత్వ స్థాపనకు కృషిచేయగలదు.

కొరియా ఆర్థిక పునర్నిర్మాణానికి తగు ప్రణాళికలు తయారుచేయవలసిందని మిత్రరాజ్యసమితి ఆర్థిక, సాంఘిక వ్యవహారాల కౌన్సిల్‌కు సిఫారసుచేస్తూ మరొక తీర్మానాన్ని కూడా రాజకీయ సంఘం ఆమోదించింది.

సోవియెట్ కూటం రాజ్యాలు గట్టిగా ప్రతిఘటించిన బ్రిటిష్ తీర్మానంలో స్వతంత్ర సమైక్య కొరియా స్థాపనకు ఇతోధికార సమన్వితమైన మిత్రరాజ్యసమితి కమిషన్‌ను నియమించాలని ప్రతిపాదించబడింది.

ఈ తీర్మానంపై జరిగిన తుది వోటింగ్ ఇండియా, ఈజిప్టు, యుగోస్లావియా యెమెన్, సౌదీ అరేబియా, లెబనాన్, సిరియా దేశాలు పాల్గొనకుండా తటస్థంగా వున్నవి.

కొరియాపై ప్రతిపాదన లన్నింటిని చర్చించడానికి ఒక సబ్‌కమిటీని నియమించాలనిఇండియా ప్రతిపాదించిన తీర్మానం 8:-24 వోట్లతో నిరాకరింపబడింది. ముగ్గురు తటస్థంగా వున్నారు.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, ఈ సబ్‌కమిటీలో మూడు ఆసియాదేశాలతో సహా ఏడు దేశాల ప్రతినిధులు వుండాలని, కొరియాలో శాంతి స్థాపనకు సంబంధించిన తీర్మానాలన్నింటిని ఈ సంఘం పరిశీలించాలని సర్ బి. యన్. రావు గారు ప్రతిపాదించారు.

పాకిస్తాన్, నెదర్లెండ్స్, టర్కీ దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. బ్రిటన్, అమెరికాలు వ్యతిరేకంగా వోటు చేశాయి. సోవియెట్ కూటానికి చెందిన రాజ్యాలు పెక్కు అరబ్బు రాజ్యాలు ఇస్రాయెల్ కొన్ని లాటిన్ అమెరికన్ రాజ్యాలు అనుకూలంగా వోటుచేశాయి.

మొన్న సోమవారంనాడు రాజకీయ సంఘంలో చర్చకు ప్రతిపాదించబడిన రష్యన్ తీర్మానంలో కొరియాలో వెంటనే యుద్ధవిరమణ జరగాలని, విదేశసేనలు తక్షణమే ఉపసంహరించబడాలని సూచించబడింది.

యుక్రైన్, బైలో రష్యా, పోలెండు, చెకోస్లోవేకియా దేశాలతో కలిసి రష్యా ప్రతిపాదించిన తీర్మానంలో ఉత్తర, దక్షిణ కొరియా అసెంబ్లీలు కలిసి నియమించగల ఒక సంయుక్త కమిషన్ ఆధ్వర్యాన సమైక్య కొరియా ప్రభుత్వ స్థాపనకు ఎన్నికలు జరగాలని కూడా ప్రతిపాదించబడింది.

సోవియెట్ ప్రతినిధి, విదేశాంగ మంత్రి మిస్టర్ ఆండ్రీ విషిన్‌స్కీ నేడు ప్రసంగిస్తూ రష్యా ప్రతిపాదించిన తీర్మానం ఒక్కటే కొరియా భవితవ్యం శాంతియుతంగా పరిష్కరించడానికి తోడ్పడగలదని ప్రకటించాడు.

కొరియాలో అమెరికా సేనలు నిరవధికంగా మకాం చేయడానికి అవకాశాన్ని కల్పిస్తూ మిత్రరాజ్యసమితి ఏర్పాటు ఒక "ముసుగు"గా ఉపయోగ పడగలదని తీర్మానంలోని అంశాలను ముష్యూర్ విషిన్‌స్కీ వెలిబుచ్చాడు.

కొరియాలో యుద్ధం ప్రారంభం కాగానే మిత్రరాజ్యసమితి ఆమోదించిన తీర్మానం [illegible]

అప్పట్లో అది చేసిన నిర్ణయాలు భద్రతా సంఘం ప్రణాళికకు వ్యతిరేకమని చెబుతూ, ఇప్పుడు అంతావ్యంగానే ఉన్నదని వారు చెబుతున్నారని, మంత్రి బలంతో ఏదైనా చేయడం సుళువేనని. అయితే సర్వశక్తివంతమైన బ్రిటిష్ కామన్స్ సభ ఏదైనా చెయ్యగలదు కాని మగవాణ్ణి ఆడదానిగా చెయ్యలేదు కదా. వలువను తెలుపు చెయలేదు కదా: గాడిదను గుర్రం చేయలేదు కదా. అని ముష్యూర్ విషిన్‌స్కీ ప్రశ్నించాడు.

బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ కెన్నెత్‌యంగర్ ప్రసంగిస్తూ కొత్త కొరియా కమిషన్‌లో అయిదుగురికి తగ్గకుండా, ఏడుగురికి మించకుండా సభ్యులుండాలని అష్టరాజ్య తీర్మాన ప్రతిపాదకులు భావిస్తున్నారని అన్నాడు.

ఆస్ట్రేలియా, చైలీ, నెదర్లాండ్స్ పాకిస్థాన్, ఫిలిప్పీన్స్, టర్కీ దేశాలు కొత్త కొరియా కమిషన్‌లో సభ్యులుగా ఉండాలని ఆయన సూచించాడు.

సమర్థులైన వ్యక్తులతో విశేషాధికారాలతో ఈ కమిషన్ స్థాపించబడాలని ఆయన అన్నాడు. ఇందులో భద్రతా సంఘంలో శాశ్వత సభ్యులు ఎవ్వరూ ఉండరాదని కూడా ఆయన అన్నాడు.

అష్టరాజ్య తీర్మానంలో సైనిక చర్యల తరువాత మిత్రరాజ్యసమితి వహించవలసిన గురుతర బాధ్యత అంతా సూచింపబడిందని చెబుతూ కొరియా గడ్డమీద ఆత్మబలిదానం చేసిన వారి త్యాగం వృధా కారాదని అన్నారు.

ఇలా ఉండగా రష్యా ప్రతిపాదించిన తీర్మానం వల్ల జూన్ 26వ తేదీకి పూర్వపు స్థితి ఏర్పడగలదని విమర్శించాడు.

సిరియా ప్రతినిధి ఫెయిర్సలే ప్రసంగిస్తూ ఇండియా ప్రతిపాదనను బలపరిచాడు.

ఫ్రెంచి ప్రతినిధి జీన్ దాపెల్ ప్రసంగిస్తూ రష్యా తీర్మానంవల్ల కొరియా ప్రజలు తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా ప్రకటించగల అవకాశం లభించదని విమర్శించాడు.

ఇస్రాయెల్ విదేశాంగమంత్రి మిస్టర్ మోషే షారెట్ ప్రసంగిస్తూ వెంటనే యుద్ధాన్ని విరమించవలసిందని ఉత్తర కొరియనులకు విజ్ఞప్తిచేస్తూ మిత్రరాజ్యసమితితో సహకరించగలసని వారి నగరమందు ఒక హామీని పొందడానికి ప్రయత్నించవలసిందని, ఈ రెండు షరతులూ అంగీకరించబడిన [illegible] తమ సేనలు పురోగమనాన్ని విలపవచ్చునని సూచించాడు.

ఇండియా తీర్మానాన్ని మెక్సికో, ఈజిప్టు దేశాలు బలపరిచాయి.

అమెరికా ప్రతినిధి మిస్టర్ వారెన్ ఆస్టిన్ ప్రసంగిస్తూ అష్టరాజ్య తీర్మానానికి, రష్యా ప్రతిపాదనకు ఎక్కడా పొత్తుకుదరదని అన్నాడు.

ఈ సందర్భంలో ఇండియా కృషి సర్వజనుల ప్రశంసకు పాత్రమైనదని ఇండియా చిత్తశుద్ధితోనే ఇట్టి కృషిని సాగిస్తున్నదన్న నమ్మకం తమకు కలదని చెబుతూ, ఇక్కడ తీర్మానాలపై చర్చలను పొడిగిస్తూ కాలక్షేపం చెయ్యడం దురాక్రమణదారులకు ప్రోత్సాహకరం కాగలదని అన్నాడు.

ఒక సబ్-కమిటీని నియమించాలని, ఇండియా చేసిన ప్రతిపాదన వల్ల చాలారోజులు విలంబన జరుగగలదని, ఎక్కడా పొత్తుకుదరని రెండు తీర్మానాలను గురించి చర్చించినపుడు మూడవ ప్రతిపాదన చేయడం జరుగవచ్చునని. ఈ సందర్భంలో ఒక్కక్షణం విలంబన జరిగినా కొరియాలో పోరాడుతున్న మన సైనికులకు ముప్పు మాత్రమే కాకుండా, మనం మిత్రరాజ్య సమితిద్వారా దురాక్రమణను అరికట్టడానికి చేస్తున్న ఉత్తమ కృషి కూడా విఫలం కాగలదని ఆస్టిన్ హెచ్చరించాడు.

ముష్యూర్ విషిన్‌స్కీ ప్రసంగిస్తూ కొరియా సమస్యకు ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనడం కోసం ఇండియా కృషి చేస్తున్నదని, ఆస్టిన్ అట్టి కృషికి అవరోధం కలిగిస్తున్నాడని, కొరియా సమస్య శాంతి యుతంగా పరిష్కారం కారాదని కోరేవారే ఇట్టి వైఖరిని అవలంబించ గలరని విమర్శించాడు.

కొరియాలో సమైక్య ప్రభుత్వ స్థాపనకు మిత్రరాజ్యసమితిసంస్థలు చేసేకృషితో సహకరించవలసిందని ఉత్తర దక్షిణ కొరియాలోని అన్ని వర్గాలు, సంస్థలవారిని ఆహ్వానించాలని ఇస్రాయిల్ ప్రతినిధి అష్టరాజ్య తీర్మానానికి ప్రతిపాదించిన సవరణను రాజకీయ సంఘం ఆమోదించింది.

అష్టరాజ్యాల తీర్మానంపై, సవరణలతోసహా మొత్తం 18 సార్లు వోటింగ్ జరిగింది. ఇందులో అన్ని పేరాలు పెద్ద మెజారిటీతో ఆమోదించబడ్డాయి.

38వ అక్షాంశరేఖను దాటడానికి మిత్రరాజ్యసమితి సేనలకు అధికారంఇచ్చే వివాదాస్పదమైన పేరా-కొరియాలో శాంతి భద్రతలస్థాపనకు అవసరమైన చర్యలన్నింటిని తీసుకోవాలని ప్రతిపాదించే పేరాకు అన్నింటికంటె అల్పమైన మెజారిటీ వచ్చింది, 47 వోట్లు అనుకూలంగా. అయిదు వ్యతిరేకంగా వచ్చాయి. ఏడుగురు తటస్థంగా ఉన్నారు.

ఇస్రాయెల్, యుగోస్లావియా, ఇండియా, ఈజిప్టు, లెబనాన్, సిరియా, సౌదీ అరేబియా దేశాలు తటస్థంగా ఉన్నాయి. మొత్తం ఉపసంహరణ అంతకే ఇండియా వ్యతిరేకంగా ఉన్నా, [illegible] ఆర్థిక పునర్నిర్మాణానికి మిత్రరాజ్యసమితి [illegible] [illegible]

నౌకాయానానికి పరమాణు శక్తి

లండన్, అక్టోబర్ 4—

మహాసముద్రాంతం పెద్ద పెద్ద నౌకలను సైతం నడపడానికి చాలినంత పరమాణు శక్తిని ఒకచిన్న సూట్‌కేసులో పెట్టి నౌకల మీద తీసుకుపోవచ్చునని నౌకా నిర్మాతలు ఆశిస్తున్నారు.

నౌకలను నడపడానికి పరమాణుశక్తి వినియోగాన్ని గురించి లండన్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెరైన్ ఇంజనీర్స్ గురించి కొంత కాలంగా చర్చిస్తూ ఉన్నారు. పరమాణుశక్తితో నౌకలను నడపడానికి అనువైన సాధనాలను ఇంకా కనిపెట్టవలసే ఉన్నది. ఇందుకు సంబంధించిన చిక్కులన్నింటిని అధిగమించి ఖర్చులను చాలావరకు తగ్గించగలిగినట్లయితే, ఇందువల్ల ఎన్నో సౌకర్యాలు కలుగ గలవని భావించబడుతున్నది.

తయారుచేయాలన్న అంశాన్ని పూర్తిగా బలపరచింది.

యుగోస్లావియా మొత్తం తీర్మానంపై జరిగిన వోటింగ్‌లో పాల్గొనక పోయినా, ప్రతి పేరాలోను కార్యాచరణకు సంబంధించిన భాగాలను వేటినీ ప్రతిఘటించలేదు.

సోవియెట్‌రష్యా తీర్మానంపై జరిగిన వోటింగ్ సందర్భంలో ఎనిమిదిసార్లు "రోల్‌కాల్" పిలవవలసివచ్చింది.

యుద్ధ విరమణకోరే పేరాకు వ్యతిరేకంగా 43, అనుకూలంగా ఆరువోట్లువచ్చాయి. తటస్థులు పదిమంది.

మిత్రరాజ్యసమితి సేనల ఉపసంహరణ సమస్యపై అనుకూలంగా 5, ప్రతికూలంగా 46 వచ్చాయి. తటస్థులు ఎనిమిదిమంది.

ఎన్నికలు జరపడానికి పార్టీ కమిషన్‌నియామకంపై అనుకూలంగా 7, ప్రతికూలంగా 40వోట్లు వచ్చాయి. తటస్థులు తొమ్మిదిమంది. పైనాలోసహా మిత్రరాజ్యసమితి కమిషన్ నియామకంనమస్యపై అనుకూలంగా అయిదు, ప్రతికూలంగా 43,వోట్లు వచ్చాయి.తటస్థులు 11 మంది. పునర్నిర్మాణ ప్రణాళికలకు 17 మంది అనుకూలం. 43 మంది వ్యతిరేకులు పదిమంది తటస్థులు.

ఎన్నికల తరువాత కొరియాకు మిత్రరాజ్యసమితి సభ్యత్వం సమస్యకు 18 మంది అనుకూలురు 10 మందివ్యతిరేకులు 31 మందితటస్థులు.

మిత్రరాజ్యసమితి సేనలు 38వ అక్షాంశరేఖను దాటరాదని ఇండియావారన్న ప్రయివేటు సంభాషణంలో లాబీసర్గాలవారు విశేషంగా బలపరుస్తున్నారని, ఇండియా ప్రెస్‌ట్రస్ట్ విలేకరి వ్రాస్తున్నాడు.

కొత్త కొరియా కమిషన్‌లో ఫిలిప్పీన్స్, పాకిస్తాన్, ఇండోనీసియా, ఇండియా, నెదర్లాండ్స్ చైలీ, టర్కీ, ఆస్ట్రేలియా దేశాలు సభ్యులుగా ఉండాలని అష్టరాజ్య తీర్మాన ప్రతిపాదకులు భావిస్తున్నట్లు తెలుస్తున్నది. కాని కొత్త కొరియా కమిషన్‌లో ఇండియా ఎంతవరకు చేరుతుందో నిర్ధారణగా చెప్పడానికి వీలులేదనికూడా మిస్టర్ వాగుల్ వ్రాస్తున్నాడు.

కొరియా సమస్యపై రష్యా తీర్మానంపై ఇండియా విమర్శ

[మిత్రరాజ్య సమితి రాజకీయ సంఘంలో కొరియా సమస్యా పరిష్కారానికి ప్రతిపాదింపబడిన అష్టరాజ్య నిర్మాణం తోను రష్యా ప్రత్యేక తీర్మానం తోను ఇండియా ఏకీభవించ జాలదని ఇండియా ప్రతినిధి శ్రీ బి. యన్. రావుగారు స్పష్టం చేశారు. ఈ ఉపన్యాసంలో తొలిభాగాలను నిన్న ప్రచురించాము. మిగతా భాగాలను నేడు ప్రచురిస్తున్నాము. —ఎడిటర్.]

ఎనిమిది రాజ్యాలవారు ప్రతిపాదించిన తీర్మానంలోని అంశాలను సింహావలోకనం చేసిన తరువాత శ్రీ బి. యన్. రావుగారు ఇలా అన్నారు:

"సమైక్య కొరియా లక్ష్యంతో మా ప్రతినిధివర్గం పూర్తిగా ఏకీభవిస్తున్నది. ఈ తీర్మానంలో ప్రతిపాదింపబడిన ఆర్థిక పునర్నిర్మాణ ప్రణాళికను హృదా మేము బలపరుస్తాము. అయితే ఈ సూచనలలో మొదటిది, మూడవదాని గురించి మాకు చాలా పెద్ద సందేహాలున్నవి.

ఈ సూచనను అనుసరించి కొరియాలో ఏ భాగంలో అయినా ప్రవేశించడానికి అంటే ఉత్తర కొరియాలో కూడా ప్రవేశించడానికి, సుస్థిరమైన సమైక్యత ఎప్పటివరకు అక్కడే ఉన్న సేనలకు సహాయపడడానికి మిత్రరాజ్యసమితికి అధికారం లభిస్తున్నది. ఇందువల్ల ఉత్తర కొరియనుల ప్రాతినిధ్యం, [illegible] కావచ్చు.

ఈ తీర్మానం [illegible] అంశాలకు సరిగా [illegible] మా ప్రతినిధి వర్గం [illegible] అంటే ఎన్నికలద్వారా స్వతంత్ర సమైక్య కొరియా స్థాపన, కొరియా ఆర్థిక పునర్నిర్మాణ కృషి జరుగవలసివున్నదని మా అభిప్రాయం.

[illegible]

మధ్యధరాప్రాంతం రక్షణ

అట్లాంటిక్ రాజ్యాలతో సహకారానికి గ్రీస్, టర్కీ ప్రభుత్వాల సమ్మతి

లండన్, అక్టోబర్ 4—

మెడిటరేనియన్ ప్రాంతం రక్షణకు సమష్టిగా సైనిక సన్నాహాలు చేసే సందర్భంలో సహకరించవలసినదిగా కోరుతూ అట్లాంటిక్ రాజ్యాలు పంపిన ఆహ్వానానికి గ్రీస్, టర్కీలు నేడు సమ్మతి తెలిపినవి.

అట్లాంటిక్‌రాజ్యాల ఆహ్వానానికి గ్రీస్ అంగీకరించినట్లు గ్రీక్ ప్రధాని సోఫో కిల్స్ వెనిజిలోస్ నేటి రాత్రి ఏథెన్స్‌లో ప్రకటించాడు.

మెడిటరేనియన్ ప్రాంతం రక్షణకు పన్నెండు అట్లాంటిక్ రాజ్యాలు చేసే కృషితో సహకరించగలమని-యునైటెడ్‌స్టేట్స్ విదేశాంగ శాఖ నేటి ఉదయం ప్రకటించింది.

ప్రస్తుతంలో అట్లాంటిక్ రాజ్యాలకు గ్రీస్ టర్కీలకు మధ్య జరిగిన ఏర్పాటుప్రకారం అవి అట్లాంటిక్ ఒడంబడికలో సభ్యత్వం పొందవు.

పన్నెండు అట్లాంటిక్ రాజ్యాల విదేశాంగ మంత్రులకాల ఉత్తర అట్లాంటిక్ కౌన్సిల్ క్రిందటి మాసాన న్యూయార్క్‌లో సమావేశమైనపుడు ఈ రెండు దేశాలను ఆహ్వానించాలని నిర్ణయించుకొన్నది.

వాషింగ్టన్‌లోని రష్యా రాయబారి మిస్టర్ ఏ. ఎర్కిన్‌కు, విదేశాంగ మంత్రి మిస్టర్ డీన్ అచిసన్‌కు మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను బహిరంగ పరచడంద్వారా విదేశాంగశాఖ టర్కీ అంగీకారాన్ని వెల్లడించింది.

ఉత్తర అట్లాంటిక్ కౌన్సిల్ తరపున అమెరికన్ విదేశాంగ మంత్రి మిస్టర్ అచిసన్ స్వయంగా సంభాషణలు జరిపాడు.

ఈ సందర్భంలో మిస్టర్ అచిసన్ ఇలా అన్నాడు:

"మెడిటరేనియన్ ప్రాంతం రక్షణలో అట్లాంటిక్ రాజ్యాలు చేస్తున్న సన్నాహాలలో సహకరించడానికి టర్కీ సిద్ధపడడం ఆ ప్రాంతం రక్షణకు ఎంతైనా ముఖ్యం కాగలదు."

ఉత్తర కొరియా దయాదాక్షిణ్యాలకు దక్షిణ కొరియాను వదలివేయడమే కాని అన్యంకాదు.

ఇక రష్యన్ తీర్మానంలో మూడవ సూచన, మిత్రరాజ్యసమితి సేనల ఉపసంహరణ తరువాత సమైక్య కొరియాకు జనరల్ ఎన్నికలు జరపడానికి సంబంధించింది. ఎప్పుడు మిత్రరాజ్య సమితిసేనలను ఉపసంహరించాలి అన్న ప్రశ్నను మినహాయిస్తే ఈ సూచనపట్లకూడా ఎవ్వరికీ ఎట్టి అభ్యంతరమూ ఉండజాలదు."

కెనడా విదేశాంగమంత్రి మిస్టర్ లెస్టర్ పియర్సన్ ప్రసంగిస్తూ ఎనిమిది రాజ్యాల తీర్మానం సహేతుకంగా నిర్మాణాత్మకంగా, ఉన్నదని బలపరుస్తూ ప్రసంగించాడు.

ఇండియా వైఖరిని గురించి తను ఈ సందర్భంలో తాను ఎట్టి వ్యాఖ్య చేయబోవడంలేదని అన్నాడు.

ఫిలిప్పీన్స్ ప్రతినిధి జనరల్ కార్లాస్ రోములో ప్రసంగిస్తూ, సోవియెట్ తీర్మానాన్ని ప్రతిఘటించాడు. కొరియాలో అమెరికాకు సైనిక స్థావరాలు కావాలని రష్యా చేసిన ఆరోపణలను ఖండిస్తూ అమెరికాను సమర్థించాడు.

నార్వే ప్రతినిధి మిస్టర్ ఆర్నీసండే ప్రసంగిస్తూ కొరియాలో సాయుధ సంఘర్షణ జరిగినందున కొరియా సమస్య పరిష్కారంలో అంతర్జాతీయ శాంతిస్థాపన కృషికి సంబంధించి ఉన్నదని అన్నాడు.

కొరియాలో మిత్రరాజ్యసమితి సేనలు, మిత్రరాజ్యసమితి కమిషన్ వుండడంవల్ల ఉత్తర కొరియన్‌లపై అకారణంగా వగతీర్చుకోవడం ఉండబోదనడానికి నిదర్శనం కాగలదని అన్నాడు.

మిత్రరాజ్యసమితి కొరియన్ కమిషన్‌లో ఆసియా రాజ్యాలన్నింటికి విశేషమైన ప్రాతినిధ్యం ఉండాలని ఆయన అన్నాడు.

చైనీస్ నేషనలిస్ట్ ప్రతినిధి డాక్టర్ టి. ఎఫ్. టిసియాంగ్ అష్టరాజ్యాలతీర్మానాన్ని బలపరిచాడు. ఈ సందర్భంలో ప్రపంచంలోని కమ్యూనిస్ట్‌పార్టీలన్నీ ప్రస్తుత ప్రభుత్వాలను త్రోసి రాజనడానికి ప్రయత్నిస్తున్నాయని వారికి సోవియెట్ యూనియన్ మద్దతు చాలా కలదని రష్యా తలచుకుంటే కొరియా యుద్ధం జరుగకుండా చేయగలిగేదని కూడా ఆయన అన్నాడు.

యుగోస్లావ్ ప్రతినిధి, విదేశాంగ మంత్రి అష్టరాజ్యాల తీర్మానాన్ని, సోవియెట్ రష్యా తీర్మానాన్ని కూడా విమర్శిస్తూ, అందరికీ ఆమోదయోగ్యమైన తీర్మాన రచనకు అనువుగా తాను ఒక సప్రమాణ ప్రణాళికను తయారుచేశాడు.

యుగోస్లావ్ ప్రతినిధి సూచనలు ఇవి:

1. వెంటనే యుద్ధవిరమణ.

2. ఉత్తర దక్షిణ కొరియా తాత్కాలిక సరిహద్దుగా 38వ అక్షాంశరేఖను గుర్తించడం.

3. యావత్తు దేశంలోను ఎన్నికలు జరపడం

బ్రెజిల్‌లో ఎన్నికలరోజున కాల్పులు

ఏడుగురి మరణం

రియోడిజనీరో, అక్టోబర్ 4—

బ్రెజిల్‌లో నిన్న ఎన్నికలు జరిగిన సందర్భాన ప్రభుత్వ సైనికులకు మధ్య కాంపోస్, మిరాసిమా, జావోపెడ్రో దాల్డెలో పట్టణాలలో జరిగిన సంఘర్షణల ఫలితంగా ఏడుగురు పౌరులు మరణించారు. కొందరు గాయపడ్డారు. గాయపడినవారిలో ఫెడరల్ సెనేటర్ ఇస్మాయెల్ గోల్స్ మాంటిరో కూడా వున్నాడు.

కాంపోస్‌లో శాంతిని నెలకొల్పుతున్న సందర్భాన డిప్యూటీ షరీఫ్. మిగిలిన రెండు పట్టణాలలోను స్థానిక రాజకీయ నాయకులు నిహతులైనారు.

బ్రెజిల్‌కు కొత్త అధ్యక్షుని,ప్రతినిధుల సభను, సెనెట్‌లో కొందరు సభ్యులను శాసనసభలకు, మునిసిపల్ కౌన్సిళ్ళకు ప్రతినిధులను ఎన్నుకొనడం సందర్భంలోనే ఈ సంఘర్షణలు జరిగినవి.

4. ఎన్నికలను మిత్రరాజ్యసమితి కమిషన్ ఆధ్వర్యాన జరపడం.

5. ఎన్నికలద్వారా స్వతంత్రసమైక్య కొరియా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మిత్రరాజ్యసమితి సంస్థలు ఆ దేశంనుంచి వైదొలగడం.

6. మిత్రరాజ్యసమితిద్వారా ఆ దేశ ఆర్థిక పునర్నిర్మాణానికి కృషిచెయ్యడం.

7. యుద్ధవిరమణపై ఆమోదించబడే తీర్మానాన్ని అనుసరించి కొరియానుంచి విదేశ సైన్యాల ఉపసంహరణ.

ఈ సూచనలను ఒక తీర్మానరూపంలో ప్రతిపాదించగలనని చెబుతూ. వివిధ ప్రతిపాదనలను గురించి చర్చించడానికి ఒక సబ్ కమిటీని నియమించాలని సర్ బి. ఎన్. రావుగారు చేసిన సూచనను యుగోస్లావ్ ప్రతినిధి బలపరిచాడు.

బర్మా ప్రతినిధి ప్రసంగిస్తూ. అందరికీ ఆమోదయోగ్యమైన తీర్మాన రచనకు ఒక ఉపసంఘాన్ని నియమించాలనే ఇండియా సూచనను బలపరిచాడు.

ఈ రెండు తీర్మానాలలోను అందరికీ ఆమోదయోగ్యమైన అంశాలు కొన్ని కలవని అందుచేత అందరికీ ఆమోదయోగ్యమైన తీర్మాన రచన అసాధ్యంకాదని ఆయన అన్నాడు.

అంతట భద్రతాసంఘం సమావేశం బుధవారానికి వాయిదా పడింది.

విషిన్‌స్కీ ప్రకటన

రష్యా విదేశాంగమంత్రి ఆండ్రీ విషిన్‌స్కీ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ తన తీర్మానానికి, ఎనిమిది రాజ్యాల తీర్మానానికి మధ్య రాజీ పొసగుతుందనే విశ్వాసం తనకు ఏమీ లేదని, ఏదైనా చర్య తీసుకొబోయేముందు విదేశ సేనలన్నీ కొరియానుంచి వైదొలగాలని తన తీర్మానం కోరుతున్నదని అన్నాడు.

కాల్గేట్ టూత్ పౌడరు



దంతములు మెరియుచు మిక్కిలి పరిశుభ్రముగా యుండును.

పెద్ద సైజును తీసుకొన్నచో పెంతక్కువ

18 CT. ROLLED GOLD
GUARANTEED FOR 10 YEARS

18 క్యారెట్లు రోల్డుగోల్డు ఆభరణాలు. 10 సం॥ గ్యారంటీ—400 ల సరికొత్త రకాలు—గాజులు, హారాలు, కప్ బటన్లు, కాలరు పిన్నులు, గాజులు, నగయిరాలు — అన్ని బంగారు వన్నె గలవి. వర్ణనలకు వ్రాయండి.

N. Krishnappia & Co,
Jewellers,
Kadri Road, Mangalore.



బహిష్టు ఆలస్యమైనదా?

"మెన్సోలి" వాడుటచే చాలానెలలుగా నిలిచి పోయియున్నను తప్పక సక్రమముగా బహిష్టు అగును. వెల రు. 12/- "మెన్సోలి" మొదటి రకం వెంటనే పనిచేయును. రు. 22/-

సంతాన నిరోధము

మా మందు వేనకువేల కేసులలో చక్కగా పనిచేసియున్నది. ఇది వాడినను బహిష్టు క్రమముగా వచ్చును.

5 సం॥ల వరకు గర్భనిరోధం మందు రు. 18/-
శాశ్వత నిరోధం .... రు. 22/-

ఇంగ్లీసులోనే వ్రాయండి

Himalaya Chemical Pharmacy.
LADY DEPARTMENT,
Hardawar. (A.P.M.).

ప్రకటన

కొలంబోలో ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, దినమణి కదిర్, ఆంధ్రప్రభలను అమ్ముటకు 3-10-50 నుండి మెసర్సు పెనన్ న్యూస్ ఏజన్సీస్ స్థానే మెసర్సు ఇండియా న్యూస్‌హవుస్ 11, [illegible] 11 వారిని వారిసొంత [illegible] వియమించడమైనది.

మేనేజరు,
ఆంధ్రప్రభ.

కేశ సంపద

మెత్తని ఉంగరాల వెంట్రుకలతో చిన్న పిల్లలు చాలా అందంగా, ప్రియతమంగా అగపడుతారు. [illegible] వెంట్రుకలు

సమృద్ధిగా పెరగ [illegible] రన్నను బాగా పోషించుట అవసరము,



తలకు నూనెను తేలికగా మర్దించి దువ్వండి.

ప్రతివారము ఒక సారి శిరోజములను కడగండి.



టాంకో
కొబ్బరినూనె
మరియూ షాంపూ

ది టాటా ఆయిల్ మిల్సు కంపెనీ లిమిటెడ్



స్టాండర్డ్—వాక్యూమ్ ఆయిల్ కం. [illegible]

"నియోజకవర్గ నిర్ణయాలకు ఢిల్లీ సూచనలే ఆధారం"

జనాభా పరిమితులను సరిపుచ్చడానికి కొన్ని ఫిర్కాల విభజన తప్పలేదని అసెంబ్లీలో మంత్రి ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 4—

ఇండియా చీఫ్ ఎలక్షన్ కమీషనర్ చేసిన సూచనలను అనుసరించే మద్రాసు రాష్ట్రంలోని నియోజకవర్గాలు నిర్ణయించబడ్డాయని, జనసంఖ్య పరిమితిని సరిపుచ్చడంకోసం సుమారు 40 ఫిర్కాలను విభాగించి, ఇతర ఫిర్కాలలో కలపవలసివచ్చిందని తమ నియోజకవర్గ నిర్ణయ తీర్మానంపై - అసెంబ్లీలో నేడు ప్రారంభమైన చర్చా సందర్భంలో - ఆర్థికశాఖామంత్రి శ్రీ గోపాలరెడ్డి గారు విశదపరిచారు.

డీలిమిటేషన్‌కు చెందిన రాష్ట్రీ పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు శ్రీ అనంతశయనం అయ్యంగారు, ఇతర సభ్యులు ప్రేక్షకులుగా చర్చా విశేషాలను గమనించారు.

(ఈ విషయమైన వార్తలను అందినంతవరకు నిన్ననే ప్రకటించాం—సం.)

ప్రభుత్వ తీర్మానానికి నేడు అనేక సవరణలు ప్రతిపాదించబడ్డాయి మిస్టర్ రజాఖాన్ ఒక సవరణను ప్రతిపాదిస్తూ, ముస్లింలకు ఇతర మైనారిటీలకు అసెంబ్లీలో స్థానాలు లభించేటందుకు ఆయా మైనారిటీలు మెజారిటీగా వున్న ప్రాంతాలలో, అవసరమైతే జనాభా పరిమితి సూత్రాన్ని అతిక్రమించి అయినాసరే, కొన్ని నియోజక వర్గాలను ఏర్పాటు చెయ్యాలని, మద్రాసు నగరానికి కనీసం 20 స్థానాలైనా వుండాలని కోరారు.

తన వాదాన్ని వివరిస్తూ, మైనారిటీలకు, ప్రత్యేక వృత్తులకు ప్రత్యేక ప్రాతినిధ్యాన్ని రద్దు చేయడమే ఒక పొరపాటని, ఎన్నికలలో అర్హత గాని, పార్టీ సిద్ధాంతాలుగాని గమనించబడక, కేవలం కులమత తత్వాలే ప్రాధాన్యత వహిస్తాయని మిస్టర్ రజాఖాన్ అన్నాడు. అందువల్ల మైనారిటీలకు అన్యాయం జరుగుతుందన్నాడు. కాగా మైనారిటీలు అధిక సంఖ్యగల ప్రాంతాలను కలిపి కొన్ని నియోజక వర్గాలను ఏర్పరచి అసెంబ్లీలో మైనారిటీలకు స్థానం లభించేటట్లు చూడడం ప్రభుత్వ ధర్మమన్నాడు. మద్రాసు నగరానికి ఎనిమిది స్థానాలు మాత్రమే ఇవ్వబడడం అన్యాయమని, జనాభాను బట్టి చూచినా ఇంకా ఎక్కువ స్థానాలు ఇవ్వబడాలని, జనాభా ఒక్కటే కాక ఇంకా అనేకవిధాల ప్రాధాన్యతగల పట్టణం కాబట్టి చెన్నపట్టణానికి ఎక్కువ ప్రాతినిధ్య మివ్వడం అవసరమని ఆయన అన్నాడు.

బహుసభ్య నియోజక వర్గాలు

శ్రీ ఎస్. ఎస్. వరదాచారి ఒక సవరణను ప్రతిపాదిస్తూ రాష్ట్రశాసన సభలకు పార్లమెంటుకు సభ్యుల ఎన్నికలకోసం మొత్తంమీద ఏక సభ్య నియోజక వర్గాలనే ఆమోదిస్తూ, మొత్తం నియోజక వర్గాలలో నాలుగోవంతు భాగం బహుసభ్య నియోజక వర్గాలుగా వుంచబడాలని అందుకు కుమ్యులేటివ్ వోటింగు పద్ధతి అమలు జరపబడాలని కోరారు.

ఏకసభ్య నియోజక వర్గాలు మంచివేనని, అయితే [..]రిగా అ[..] అనుసరించడం [..] మైనారిటీ[..]. అది దేశానికి నష్టదాయకమని, కనుక ఇతర అభిప్రాయాలు గల వారికి కూడ అవకాశ మివ్వడానికి కొన్ని బహుసభ్య నియోజక వర్గాలుండడం అవసరమని, బ్రిటిష్‌వారి ఎన్నిక పద్ధతి మన దేశ పరిస్థితులకు అంతగా సరిపడదని, ఈ విషయాన్ని ఇండియా ప్రభుత్వం గమనించి [..] ఎన్నికల విట్లలో [..] చెయ్యాలని ఆయన [..]రు.

శ్రీ ఎల్. ఎన్. గోపాలస్వామి ఒక సవరణను ప్రతిపాదిస్తూ, ఏ నియోజక వర్గంలోనైనా ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలంటే దానికి ఏక సభ్య నియోజకవర్గ పద్ధతి ఒక్కటే మార్గమన్నాడు. [..]లమత దృష్టి ఇక పనికి రాదన్నాడు. ఎవరైనా సరే తన నియోజక వర్గంలోని అధిక సంఖ్యాకుల అభిప్రాయాన్ని బట్టి పోవలసిందేనన్నాడు.

నియోజకవర్గ నిర్ణయాలను విమర్శిస్తూ, ఏ సూత్రాలను అనుసరించి ఈ నిర్ణయాలు చేయబడ్డాయని మంత్రిగారు చెప్పారో, ఆ సూత్రాలు అనుసరించబడడం కంటే అతిక్రమించ బడడమే ఎక్కువగా జరిగిందని, అనవసరంగా ఫిర్కాలు, తాలూకాలుకూడ ముక్కచెక్కలు చెయ్యబడ్డాయని ఆయన విమర్శించారు.

మైనారిటీల పరిస్థితి

నిగం అమీరుద్దీన్ మాట్లాడుతూ, ముస్లింలు, క్రైస్తవులు, ఇతర ఆర్థిక-సాంఘిక మైనారిటీలు వీరందరికీ శాసన సభలలో స్థానం వుండాలని, అందుకు ఏకసభ్య నియోజక వర్గాలు పనికిరావని [..]చింది. మన దేశంలో వున్నన్ని విభేదాలు [..]దేశాలలో లేవని, అందువల్ల [..] వర్గతులు మన [..] అన్నాడు.

ముస్లింనుగాని, మరొక అల్ప సంఖ్యాకవర్గ వ్యక్తినిగాని అభ్యర్థిగా కాంగ్రెస్ నిలబెడితే బ్రాహ్మణేతర హిందువులు వోట్లిస్తారా అని ఆయన అడిగారు. అందువల్ల ఏకఖండ, నిర్ణీత జనాభా సూత్రాలను అతిక్రమించిఅయినా మైనారిటీలకు వీలైన కొన్ని నియోజకవర్గాలను ఏర్పరచాలన్నాడు.

జనరల్ నియోజక వర్గాలతో సంబంధం లేకుండా షెడ్యూల్డు జాతుల ప్రత్యేక స్థానాలకు ప్రత్యేక నియోజక వర్గాలు ఏర్పాటు చెయ్యాలని శ్రీ భాష్యం అన్నాడు.

శ్రీ వి. ఐ. మునిసామిపిళ్లె మాట్లాడుతూ హరిజనులకు ఏకసభ్య నియోజకవర్గాలే ఏర్పాటు చెయ్య లన్నాడు.

శ్రీ భాష్యం వుద్దేశాలతో ఏకీభవిస్తూ, ఒక్క ముస్లింలకు మాత్రమే కాక రెడ్లు మొదలైన మైనారిటీ కులాల శ్రేయస్సుకోసం కూడా బహుసభ్య నియోజకవర్గాలు ఏర్పాటు చెయ్యబడాలని మిస్టర్ అబ్దుల్ సలాం అన్నాడు.

అధికారంలోగల పార్టీ స్వలాభాపేక్షతో తాలూకాలను, ఫిర్కాలనుకూడా ముక్కలుచేసి నియోజక వర్గాలు నిర్ణయించిందని విమర్శించాడు.

ఏక సభ్య నియోజక వర్గాలనే నిర్ణయించాలని నిర్బంధం లేదని, ఉత్తర ప్రదేశ్ వంటి రాష్ట్రాలు తమయిష్టంవచ్చిన పంథాను అనుసరిస్తున్నాయనీ మిస్టర్ సలాం అన్నాడు.

అధికారంలో గల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి తాలూకాలోను నియంతలను తయారుచేసిందని, ఆ నియంతల సౌకర్యార్థం నియోజకవర్గాలను విడదీసిందనీ, లేకపోతే ఒక 50 నియోజకవర్గాలనైనా బహుసభ్యంగా చెయ్యడానికి ప్రభుత్వం ఎందుకు జంకాలని ఆయన అడిగాడు. కులమతతత్వం తమలో లేదని, ఇప్పు డధికారంలో వున్న పార్టీవారే మూర్తీభవించిన కులతత్వమని మిస్టర్ సలాం విమర్శించాడు.

ప్రతిపక్షంచేసే ప్రతివాదానికి ఏదో అపార్థాన్ని ఆపాదిస్తుంటే ఇక ఈ వాదనలవల్ల లాభమే లేదన్నాడు.

శ్రీ టొక్కా గౌడర్, మిస్టర్ మహిన్ బమనెద్, మిస్టర్ హైద్రాన్‌లు కొన్ని సవరణలు ప్రతిపాదిస్తూ మాట్లాడారు.

తెన్నేటి విశ్వనాధంగారి సవరణ

తర్వాత శ్రీ తెన్నేటి విశ్వనాధంగారొక సవరణను ప్రతిపాదిస్తూ, లక్ష జనాభాకు మించివున్న [..] వర్గంగా నిర్ణయించాలని, ఇప్పుడు [..] ఇరవై యెదువేల జనసంఖ్యకు మించివున్న విశాఖపట్టణం మునిసిపాలిటీని ప్రత్యేకంగా ఒక నియోజకవర్గం చెయ్యాలని, విశాఖపట్టణం తాలూకాకు సబ్బవరం గాని, కొత్తవలస గాని చేర్చి ఒక నియోజకవర్గం చెయ్యాలని కోరారు.

తాలూకాలు, ఫిర్కాలు విభజించబడడం వంటి కొన్ని విమర్శలతో నేకీభవిస్తున్నా తా నన్నారు. మైనాడ్‌లోని 5,000 మంది కొండజాతుల కొక స్థానం పత్యేకించి, విశాఖపట్నంలో లక్షకుపైగల ఆటవికులకు ఏమీలేకుండా చెయ్యడం అన్యాయమని, ఈ విషయమై ప్రభుత్వం తిరిగి ఆలోచించాలని శ్రీ విశ్వనాధంగారు వక్కాణించారు.

తమ సొంతజిల్లా విశాఖపట్నం గురించి చెప్పుతూ, విశాఖపట్టణానికి స్థానంలేకుండా చెయ్యడానికి ఎంతో కుట్ర జరిగిందని ఆయన అన్నారు. విశాఖపట్నం జనాభా 1941 నాటికంటె 14,000తక్కువచేసి 67,000 గా మాత్రమే జూపబడిందని, నిజానికి నేడు విశాఖపట్నం జనాభా 1,25,000 అనీ ఆయన అన్నారు. నియోజక వర్గ నిర్ణయ సమయంలో శాసన సభ్యులను కాక ప్రభుత్వ స్నేహితులయినవారితో సమాలోచించ బడిందన్నాడు. ఇదంతా కుట్రకాదా అని ఆయన ప్రశ్నించారు.

శ్రీ క్రొవ్విడి లింగరాజుగారు మాట్లాడుతూ తూర్పు గోదావరి జిల్లాలో తాలూకాలు, ఫిర్కాలు అనవసరంగా విభజించబడ్డాయని విమర్శించారు.

శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డిగారు ఒక సవరణను ప్రతిపాదిస్తూ, బహుసభ్య నియోజక వర్గాలు కావాలనడం ప్రత్యేక నియోజకవర్గాల పద్ధతిని దొడ్డిదారిని తీసుకురావడ మేనని వివరించారు. ప్రత్యేక నియోజక వర్గాలు దేశానికి చాల [..]షదాయకాలని, అదృష్టం కొలది అవి రద్దయినా[..], వాటికి తిరిగి ప్రాణం పోయగలమని ప్రతి[..]వారు కలలో కూడా ఆశించరాదని ఆయన [..].

[..]ర్వాత మిస్టర్ హుస్సేన్, శ్రీ పి. వెంకట[..]సు అయ్యర్, శ్రీ నాచియప్ప గౌండర్ మాట్లా[..]రు.

రాయలసీమ ప్రాతినిధ్యం

శ్రీ కె. వరదాచారి మాట్లాడుతూ, శ్రీబాగ్ ఒడంబడికను గుర్తుకు తెచ్చి, దాని ప్రకారం [..] లో పంచబడాలన్నాడు. జనాభా పరి[..] విషయంలో అత్యధిక పరిమితి 1,65,000 అల్ప పరిమితి 1,25,000 ను తీసుకుని [..]ములో నియోజక వర్గాలు నిర్ణయించ[..] అలా అయితే ఇప్పటికంటె [..]వరకు రాయల సీమకు అధికంగా [..]న్నాను.

[..] విషయంలో రాయలసీమకు అన్యాయం జరిగిందన్నారు.

శ్రీ ఎన్. నాగప్పగారు మాట్లాడుతూ, శ్రీ బాగ్ ఒడంబడిక ప్రకారం కోస్తాకు 94 సీట్లు రాయలసీమకు 51 సీట్లు ప్రత్యేకించబడాలన్నారు.

శ్రీ కాళేశ్వరరావుగారు బహుసభ్య నియోజక వర్గాలు కావాలని వాదించారు.

వెనుకబడిన జాతులు ఉపేక్ష చెయ్యబడ్డారని శ్రీ ఏ. సుబ్రహ్మణ్యం విచారపడ్డారు.

చర్చ రేపు ఉదయానికి వాయిదా వెయ్యబడింది. రేపు సాయంకాలం డీలిమిటేషన్ కమిటీవారు ప్రభుత్వ సభ్యులతో సంప్రదింపులు జరుపుతారు. కనుక అసెంబ్లీ సమావేశం వుండదు.

ప్రాంతీయ భాషలో ప్రభుత్వ వ్యవహారాలు

ప్రభుత్వ విధానం వివరణ

మద్రాసు, అక్టోబర్ 4—

ప్రభుత్వానికి, ప్రజలకు జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ప్రాంతీయ భాషలోనే వుండాలని ప్రభుత్వం నిర్ణయించలేదని నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు సమాధానం చెప్పారు.

ప్రభుత్వ వ్యవహారాలు సాధ్యమైనంతవరకు ప్రాంతీయ భాషలోనే జరగాలనీ, కనీసం జిల్లాలలోనైనా ఈ సంస్కరణను ప్రారంభించాలని ప్రజలు ఆందోళన చేస్తున్నారని శ్రీ రాఘవయ్యగారు తెలియజేశారు.

ఆ విషయం ప్రభుత్వంకూడా గమనించిందనీ, అయితే అన్ని జిల్లాలలోను ప్రాంతీయభాషలో ప్రభుత్వ కార్యకలాపాలు జరిపించేముందు ప్రభుత్వం చక్కబెట్టవలసిన పనులు చాలా వున్నవని గమనించాలని మంత్రి అన్నారు.

ఇప్పటివరకు కొత్త పద్ధతి అమలు పరచబడిన జిల్లాలలో ఫలితా లెలావున్నవని మిస్టర్ రజాఖాన్ ప్రశ్నించాడు. ఫలితాల సంగతి యెలా వున్నా యిప్పటి కిప్పుడే మరికొన్ని జిల్లాలలో దానిని అమలుపరచదలచలేదని మంత్రి సమాధాన మిచ్చారు.

15 సంవత్సరాలలో ప్రభుత్వపు ఉత్తర ప్రత్యుత్తరాలలో ఇంగ్లీషుకు స్థానం వుంచరాదని కేంద్రప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని రాష్ట్రప్రభుత్వం ఎంతవరకు అమలుపరచిందని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రశ్నించారు.

రెండు జిల్లాలలో ప్రాంతీయ భాషలో ప్రభుత్వ వ్యవహారాలు నిర్వహించబడుతున్నవని, హిందీ వ్యాప్తికి ప్రభుత్వం ధారాళంగా ఖర్చు పెట్టుతున్న మంత్రి సమాధాన మిచ్చారు.

తెలుగు జిల్లాలకు తెలుగురాని ఉద్యోగులను తండోపతండాలుగా పంపడంవల్ల సామాన్య ప్రజ పడుతున్న అనిర్వచనీయమైన కష్టాలను ప్రభుత్వం గ్రహించిందాఅని ఒక సభ్యుడు ప్రశ్నించాడు. వీలైనంతవరకు స్థానికభాష తెలిసినవారినే నియమించడానికి ప్రభుత్వం తంటాలు పడుతున్నదని మంత్రి చెప్పారు.

అసెంబ్లీ నియోజక వర్గాల విభజన

లక్ష జనాభాకు పైబడిన మున్సిపాలిటీలను ఒకే నియోజక వర్గంగా చెయ్యాలని అభ్యర్థన

విశాఖపట్నం, అక్టోబర్ 2—

లక్ష జనాభాకు పైబడిన మున్సిపాలిటీలను అసెంబ్లీ ఎన్నికలలో ఒకే నియోజక వర్గంగా ఏర్పాటు చేయాలనీ, ఇంతవరకు ఒక ప్రత్యేక నియోజకవర్గంగా వున్న విశాఖపట్టణాన్ని ఇకముందుకూడా అలాగే వుంచాలనీ, ఇందుకోసం అవసరమైతే మున్సిపల్ సరిహద్దులను పెంచాలనీ విశాఖపట్నం పురపాలకసంఘంవారు అత్యవసర సమావేశం జరిపి తీర్మానించారు.

[..]ర్యా నిషేధచట్టం నియమావళి

మద్రాసు, అక్టోబర్ 4—

బహు భార్యాత్వ నిషేధచట్టంలోని ఆరవ సెక్షన్ ప్రకారం రూపొందించవలసిన చిత్తు నియమావళిని మద్రాసు ప్రభుత్వం నేడు ప్రకటించింది. 1950 నవంబరుకు లేదా ఆ తరువాత వాటిని శాసన సభలో ప్రతిపాదిస్తుందట.

సైగాన్, అక్టోబర్ 1—

మిస్టర్ జినామెల్పి నాయకత్వాన ఇండో-చైనాకు వచ్చిన అమెరికా సైనిక ప్రతినిధి వర్గం నేడు విమానంలో మనిలాకు బయలుదేరి వెళ్లింది.

శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లా బోర్డులు

ఎన్నికల కార్యక్రమ వివరాలు

మద్రాసు, అక్టోబరు 4—

శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాబోర్డుల ఎన్నికలు ఈ క్రింది కార్యక్రమాన్ని అనుసరించి జరుగుతాయని ప్రభుత్వం ప్రకటించింది.

నోటీసు ప్రకటన నవంబరు రెండవతేదీ, నామినేషనులు 15,16 వ తేదీలు. నామినేషనుల పరిశీలన 17 తేదీ. నిర్దుష్టమైన నామినేషనుల ప్రకటన 23 వ తేదీ, (పోటీ లేమైనావుంటే 27 వ తేదీ). పోలింగు డిసెంబరు 27 వ తేదీ. వోట్ల లెక్కింపు 28 వ తేదీ.

దైవోపహతుడు!

లక్నో, అక్టోబర్ 4—

అమీనుద్దౌలా పార్కులో పండిట్ నెహ్రూ ప్రసంగాన్ని వినడానికి వెళ్లి 22 సంవత్సరాల యువకు డొకడు నేడు ప్రాణాలను కోల్పోయాడు. మరికొందరితో చేరి సిమ్మెంటుతో మూయబడిన ఒక నూతిమీద నిలబడి పండిట్ నెహ్రూ ప్రసంగాన్ని వింటుండగా ఆ పలక పగిలిపోయి ఈ నిర్భాగ్యుడు నూతిలో పడిపోయాడు. వెంటనే "ఫైర్ సర్వీసు" దళాలువచ్చి ఈ యువకుణ్ణి పైకి తీసి ఆస్పత్రిలో చేర్చుకుని అక్కడ ఈ గాయాలకు వెంటనే మరణించారు.

కాంగ్రెసువారు స్వాతిశయం విడనాడాలని నెహ్రూ హెచ్చరిక

లక్నో, అక్టోబరు 4—

కాంగ్రెస్ సంస్థను పటిష్టం చేయవలసిన ఆవశ్యకత ఇదివరకటికంటె ఇప్పుడు హెచ్చుగా కలదని ప్రధాని పండిట్ నెహ్రూ నేడిక్కడ ప్రకటించారు.

ఉత్తర ప్రదేశ్ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఆయన ఉపన్యసిస్తూ కాంగ్రెస్ కనక ప్రజల అభిమానాన్ని కోల్పోయి, వారికి సక్రమమార్గాన్ని చూపించలేనప్పుడు "ప్రమాద పరిస్థితి" ఏర్పడగలదని కూడా హెచ్చరించారు.

వాస్తవిక సమస్యలను అర్థం చేసుకొనగల శక్తి కాంగ్రెస్ వాదులలో కొరవడి నప్పుడు ఆ సమస్యలను పరిష్కరించగల పటిమ కాంగ్రెస్‌లో లేకుండా పోగలదని అంటూ "కాంగ్రెస్ కనక జాతికి ఒక మార్గాన్ని చూపిస్తూ, ఆదర్శనీయంగా వుండని సందర్భంలో, ఆ బాధ్యతను నిర్వహించగల మరొక సంస్థ లేదని, మరే పార్టీకి అలాంటి పటిమ లేదని" కూడా ప్రకటించారు.

స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత అభివృద్ధి చెందిన స్వాతిశయాన్ని కాంగ్రెసువాదులు విడనాడాలని అంటూ కాంగ్రెసువాదులుకనక దృఢ నిశ్చయులుగా లేనప్పుడు జాతి ప్రతిష్ఠతకే భంగం రాగల ప్రమాదంకలదని కూడా పండిట్ నెహ్రూ హెచ్చరిక చేశారు.

ప్రపంచంలోని అనేక దేశాలవారు తమప్రధాన సమస్యలను గురించి శ్రద్ధవహిస్తుండగా ఇండియా స్వల్ప విషయాలపై దృష్టిని కేంద్రీకరించి వాస్తవిక సమస్యలను విస్మరిస్తున్నదని, క్లిష్ట సమస్యలను ఎదుర్కొనడానికి బలాన్ని చేకూర్చుకొనడానికి బదులు, ఏ విధంగానూ ప్రయోజనకరంగాని సమస్యలపై చర్చలు, ముఠాతగాదాలతో కాలయాపన చేయడం తగదని అంటూ, దానినిబట్టి చూడగా దేశ భవితవ్యమే అగమ్యగోచరంగా వున్నట్లు తోస్తున్నదన్నారు.

అతి క్లిష్ట సమస్యలను పరిష్కరించుకొనగల సాహసం భారతీయులకు జన్మతహాకలదని అంటూ, ప్రజలలో నైతికబలాన్ని, క్రమశిక్షణను అలవడజేయడం అత్యవసరమని, "అది లేనివారు ఇండియాను స్వతంత్రజాతిగా మనుగడ అంటూ వుండదని" కూడా హెచ్చరిక చేశారు.

ఉత్తర ప్రదేశ్ వ్యవహారాలు తనకు ఆందోళన కలిగిస్తున్నవని అంటూ, కాంగ్రెస్ వాదులు ఎక్కడికక్కడ స్థానిక తగాదాలను పరిష్కరించుకొని కాంగ్రెస్ హైకమాండ్‌కు అప్పీలు చేయవలసిన అవసరం లేకుండా చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి యు. పి. ముఖ్యమంత్రి పండిట్ పంత్ అధ్యక్షత వహించారు. రాష్ట్రపతి శ్రీ పురుషోత్తందాస్ టాండన్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఢిల్లీకి పునరాగమనం

పండిట్ నెహ్రూ నేటి మధ్యాహ్నం లక్నో నుంచి విమానంమీద న్యూఢిల్లీ వచ్చారు.

వాణిజ్యం పంటల విస్తీర్ణం నిర్ణయిస్తూ త్వరలో శాసనం

—రాజమండ్రిసభలో తిరుమలరావుగారి ప్రకటన

(మన విలేకరి)

రాజమండ్రి, అక్టోబర్ 3—

ధనార్జనే లక్ష్యంగా పెట్టుకొని వ్యవహరించే నేటి వర్తకుని మనస్తత్వం మారే పరిస్థితులు దేశంలో యేర్పడేవరకు ఆహార పదార్థాల మీద కంట్రోలు వుండవలసిందే. కంట్రోలు తీసివేస్తే పరిస్థితులు విషమించగలవని ప్రభుత్వం దృఢాభిప్రాయం కలిగివుంది. 1945 లో బెంగాల్‌లో సంభవించిన లక్షలాది ఆకలిచావులు అక్కడ ఆహార పదార్థాలు లేకగాదు, వాటిని సక్రమంగా సరఫరా చేయనందునే అని గ్రహించి అప్పటినుండే యీ కంట్రోల్సు పద్ధతిని ప్రభుత్వం అమలు పరిచింది" అంటూ కేంద్రప్రభుత్వ ఆహారశాఖా ఉపమంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు నిన్న యిచ్చట శ్రీ సుబ్రమణ్య మైదానంలో శ్రీ గాంధీ జయంతి వుత్సవ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు అధ్యక్షత వహిస్తూ ఉద్ఘాటించారు.

"ప్రకృతిసైతం చిన్నచూపుచూచుటవలన దేశంలోని వివిధప్రాంతాలలో ఒకవంక అతివృష్టి, యింకొకవంక అనావృష్టి, మరియొకవైపు భూకంపం మొదలగు ప్రకృతి వైపరీత్యాలవచ్చి యేమో [..] పంటలు పండించవలసిన భూములలో పొగాకు, వేరుశెనగ మొదలగు పంటలను పండించుటవలనకూడా కొంతవరకు ఆహార కొరత యేర్పడిన విషయం ప్రభుత్వానికి తెలియకపోలేదు. వ్యవసాయ శాఖవారు పంటల అభివృద్ధికై సరఫరా చేసే యెరువులను యితర పంటలకై వుపయోగించువారికి బ్లాక్‌మార్కెటులో విక్రయించువారు కూడా లేకపోలేదు. హైదరాబాదులో వరిపైరు సాగుబడిక్రింద వుండిన నాలుగులక్షల యెకరాల భూమి వేరుశెనగ సాగుబడిక్రింద మార్చబడిన విషయంకూడా ప్రభుత్వం గమనించే వున్నది. అందుచేతనే త్వరలో చట్టం ద్వారా ఆయా పంటల సాగుబడి విస్తీర్ణాలను నిర్ణయించి, నిర్బంధ వ్యావసాయక విధానం అమలులోనికి వచ్చే యేర్పాట్లు ప్రభుత్వం చేస్తున్నది. ప్రజలు సహకరిస్తేనే ప్రభుత్వం సక్రమంగా సాగగలదు. ఎట్టికాలవనాలుగాని నిర్విఘ్నంగా అమలు జరుపుటకు ప్రజల తోడ్పాటు యెంతేని అవసరం. అన్ని విధాల ప్రభుత్వం ఆహారపరిస్థితులను చక్కబరచుటకు శక్తివంచన లేకుండా పాటుపడుతూనేవుంది. కాలం కర్మం కలిసివచ్చినపుడు చిక్కులన్నీ తీరగలవు." అని ఆయన చెప్పారు.

సభలో జిల్లా కార్మిక సంఘం, జాతీయ అల్యూమినం సంఘం, జాతీయ తోళ్ళ కార్మికసంఘం, శానిటరీ మేస్త్రీల సంఘం, హోటల్ వర్కర్సు యూనియన్, హిందూస్తానీ ప్రేమీమండలి, పట్టణ యువజన కాంగ్రెసు, కోటిలింగాల కళల జాతీయ సంఘం, ఆంధ్రాపేపరు మిల్లు వర్కర్సు యూనియన్, మోటారు వర్కర్సు యూనియన్, బండ్ల కార్మిక సంఘం మొదలగు సంఘాలవారు మంత్రి గారిని పుష్పమాలలతో సన్మానించారు.

గాంధి జన్మదినోత్సవసందర్భంలో గాంధి జీవితాన్నిగురించి జరిగిన హిందీ వుపన్యాసపోటీలలో నెగ్గిన శ్రీమతి జనాబాయి, కటకం మల్లిఖార్జునరావు గార్లకు మంత్రిగారు బహుమతులు పంచారు.

శ్రీ పైడిమర్రి సత్యనారాయణగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

తిరుమలరావుగారు తూర్పు గోదావరిజిల్లాలో పర్యటనచేసి నిన్న సాయంకాలమే శ్రీ పెనుమత్స సత్యనారాయణ రాజా, దయానందరాజు, మోతే నారాయణరావు యం. యల్. సి జిల్లా వ్యవసాయ శాఖాధికారి, జిల్లా కలెక్టర్, జిల్లాబోర్డు అధ్యక్షుడు మూర్తి నరసన్న మొదలగు ప్రముఖులతో యిచ్చటికి విచ్చేశారు.

రాజమండ్రి ఛేంబర్ ఆఫ్ కామర్సువారు పురమందిరంలో డిప్యూటీ మంత్రిగారికి తేనీటి విందు చేశారు.

ఆ సంఘంవారు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానం చెబుతూ, వర్తకులు ప్రజోపయోగమైన పరిశ్రమలను స్థాపించుటకు కృషిసల్పాలని హెచ్చరించారు. అన్ని పంటలు పుష్కలంగా పండే తూర్పు గోదావరిజిల్లాలో తిండి సమస్యతో ప్రజలు కష్టపడుచున్నారంటే కారణం పరస్పర విశ్వాసంతో ప్రజలు సమష్టి కుటుంబంగా వ్యవహరించలేకపోవడ మేనని తలచవలసి యున్నదనీ, దేశం పురోభివృద్ధి, ప్రజలలో సమైక్యత మీదనే ఆధారపడి వున్నదనీ మంత్రిగారు అన్నారు.

అప్పటినుండి బయలుదేరి మంత్రిగారు అశోకటాకీసులో ఏర్పాటుచేసిన తేనేటి విందులో పాల్గొన్నారు. అచ్చట శ్రీ పోతిని గణపతిరావు పాత్రుడుగారు మంత్రిగారిని సన్మానించారు.

తరువాత మునిసిపల్ సంఘంవారు యేర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొన్నారు. చేర్మెన్ డాక్టర్ ఏ.బి. నాగేశ్వరరావు గారు సన్మాన పత్రాన్ని చదివారు. సన్మాన పత్రానికి జవాబిస్తూ, తూర్పుగోదావరిజిల్లా ఆంధ్రావనికే గాక భారతావనికిగూడ [..] గడ్డలనీ ప్రతిపక్షయంలోను గోదావరీతీర విశిష్టతను కాపాడుటకు తాను సర్వదా కృషిచేస్తాననీ డిప్యూటీమంత్రిగారు చెప్పారు.

శ్రీయుతులు క్రొవ్విడి లింగరాజు, యం. యల్. ఏ., డాక్టరు ఏ. బి. నాగేశ్వరరావు, డాక్టరు కే. యల్. నరసింహారావు, ముత్యూరి సోమసుందరం, పైడిమర్రి సత్యనారాయణ, దూడ వీరాస్వామిరెడ్డి, నప్పాసూర్యనారాయణ, వెన్నేటి సత్యనారాయణ మొదలగు ప్రముఖులు మంత్రిగారికి ఘనమైన స్వాగత మిచ్చారు.

పెద్దాపురం స్వాగతం

పెద్దాపురం, అక్టోబర్ 3—

కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు నిన్న పెద్దాపురం వచ్చిన సందర్భంలో శ్రీ సోమరాజుటాకీసు హాలులో బహిరంగ సభ ఏర్పాటుచేయబడినది. సభలో పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ ముస్సిన పెద వీరభద్రరావుగారు స్వాగతపత్రాన్ని చదివారు. వ్యవధి లేనందున మిగతా స్వాగత పత్రాలు [..] శ్రీ తిరుమలరావుగారు స్వీకరించి ఆయా సమితుల [..] ఉపన్యసించారు. [..] యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ అల్లు చినవీరభద్రంగారు [..] సంఘంలో జరుగుతున్న అన్యాయాలను మంత్రికి నివేదించారు. తర్వాత మంత్రి కాకినాడకు బయలుదేరి వెళ్లారు.

మరల బ్రహ్మపుత్రానది పొంగు

డిబ్రూగర్ నగరంలోకి చొచ్చుకు వస్తున్నదట

డిబ్రూగర్, అక్టోబర్ 4—

టింకోమియా మైదాన్ పార్కుకు, డిబ్రూగర్ సర్క్యూట్‌కు మధ్యన 70 వేల చదరపుటడుగుల మేర భూమి నిన్న మరలా బ్రహ్మపుత్రానది వరదల మూలంగా కొట్టుకొనిపోయింది.

ఏడు మైళ్ల వెడల్పున వున్న నది నీరు పెద్ద పెట్టు గాలి వీచడం మూలంగా శరవేగంతో డిబ్రూగర్ వైపు చొచ్చుక వస్తున్నది. నది వరద ప్రస్తుతం డిబ్రూగర్ పోస్టాఫీసుకు 50 అడుగుల దూరంతో పొంగివస్తున్నది.

అక్టోబర్ 6 వ తేదీ నుంచి చాందీగార్ పరిసర పౌరులు మరల [..] విశ్చయించారని అంబాలా వార్త.

జమీందారులకు సుసొమ్ము స్వాధీనం

జిల్లా కలెక్టర్లకు అధికారం కలిగిస్తూ కొత్త ఏర్పాట్లు

మద్రాసు, అక్టోబర్ 4—

జమీలలో శిస్తు తగ్గింపు చట్టం ప్రకారం శిస్తు వసూళ్ళకు సంబంధించిన నిబంధనావళిని మద్రాసు ప్రభుత్వం సవరించింది.

సవరించబడిన నియమావళిలోని "రూలు" ఇలా వుంది:—

"రూల్సు ప్రకారం భూస్వామికి చెల్లించవలసిన మొత్తం, నిర్ణయం కావడానికి ముందు, ఫసలీ సంవత్సరంతో ఎప్పుడైనా జిల్లా కలెక్టరు, అప్పటికి వసూలు అయిన శిస్తు మొత్తంనుంచి, దాని వసూలుకు జరిగిన వ్యయం, పేష్కష్ పెన్షను తదితరంగా ఆ భూస్వామినుంచి ప్రభుత్వానికి రావలసిన సొమ్మును, (పవోర్షన్ ప్రకారం) మినహాయించి, ఆయా భూస్వాములకు చెల్లించవచ్చు. ఇదేవిధంగా ఒక ఫసలీ సంవత్సరంలో ఎన్నిదఫాలు ఇలా చేయవచ్చునని తాను తలపోస్తాడో అన్ని దఫాలు జిల్లాకలెక్టరు చెల్లించవచ్చు.

అయితే శాసనరీత్యా ఒక ఫసలీ సంవత్సరంలో ఆ భూస్వామికి చెల్లించవలసిన మొత్తంలో సగానికి మించి ఈ దఫాలవారీసొమ్ము చెల్లించరాదు."

కొమరవారిపాలెంపై దాడి చేసిన కమ్యూనిస్టులు

ధరించిన యూనిఫారాలు దొరికి ఇద్దరి అరెస్టు

నెల్లూరు, అక్టో[..]

సెప్టెంబరు 12 వ తేదీన గూడూ[..] కొమరవారిపాలెంమీద కమ్యూనిస్టుల[..] సందర్భంలో వారు ధరించిన పో[..]ఫారాలు, బెల్టులు, క్రాస్‌బెల్టులు, కొ[..] నెల్లూరు తాలూకా విడుగుంటపాలె[..] జనునియింట దొరికినవని తె[..] సందర్భంలో ఆ హరిజనుని, [..] సమ్మయ్య సుందరరామిరెడ్డిని [..] తెలియుచున్నది.

అరెస్టు చేయబడ్డ జిల్లాబోర్డు సభ్యునికి జామీను

గూడూరు, అక్టోబరు 3—

ప్రభుత్వోద్యోగిని ప్రతిఘటించిన ఆరోపణపై యిటీవల అరెస్టుచెయ్యబడ్డ నెల్లూరు జిల్లాబోర్డు సభ్యుడు మిస్టర్ టి. యస్. పీటర్సు జామీనుపై విడుదల చెయ్యబడ్డాడు. అరెస్టుచెయ్యబడ్డ సందర్భం క్రిందివిధంగా తెలుస్తున్నది:

రేషన్ కార్డులను తనిఖీచేస్తున్న గూడూరు తాలూకా తిక్కవరం ఫిర్కా రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీ సుబ్రహ్మణ్య నాయుడు గారివద్దకు మిస్టర్ పీటర్సు వెళ్లి తనవద్దవున్న రెండు రేషన్ కార్డులను చూసి సంతకం చెయ్యవలసిందని కోరినాడట.

రెండు కార్డులలో ఒకటి అనుమానాస్పదంగా వున్నదని, తాను మిస్టర్ పీటర్సుయింటికివచ్చి, తనిఖీచేసి పిదప చేవ్రాలు చేస్తానని రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ [..] దుర్భాషలాడి ఇన్‌స్పెక్టర్‌ను ఉద్యోగధర్మాన్ని నిర్వర్తింపనివ్వక అడ్డగించాడట.



'బళ్లారిజిల్లాలో మద్యనిషేధం పూర్తి విఫలమైనట్టే'

సలహాసంఘ సభ్యత్వానికి రాజీనామా చేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని వివరణ

ఆదోని, అక్టోబరు 3—

"బళ్లారి జిల్లాలో మద్య నిషేధ కార్యక్రమం పూర్తిగా విఫలమై పోయింది" అని చెబుతూ బళ్లారి జిల్లా కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. జి. తిమ్మయ్య చెట్టిగారు తన జిల్లా మద్య నిషేధ సలహాసంఘ సభ్యత్వానికి రాజీనామా యిచ్చారు. ఆయన తన రాజీనామా పత్రంలో క్రిందివిధంగా తెలియజేశారు:

"దొంగ తనంగా సారాయి తయారుచేసుకోడం రోజురోజుకు ఎక్కువై పోతున్నది. మద్య నిషేధ చట్టం అమలులోకి రాకముందు దుకాణానికిపోయి సారాయి కొనుక్కునేవారు ఇప్పుడుఎవరికి కావలసిన సారాయినారు తనయింట్లో తయారు చేసుకుంటున్నారు. మద్య నిషేధ చట్టం అమలు పరచిన తర్వాతకనబడుతున్న మార్పు యిదొక్కటే.

"ప్రభుత్వం అవలంబించిన మద్య నిషేధ కార్యక్రమం ఎంత మాత్రం సంతృప్తికరంగా లేదు. ఈ చట్టం వల్ల ఏమో ప్రయోజనం కలుగుతుందని ఆశించాము, త్రాగుడు అలవాటు వద్దవారి ఆర్థిక, సాంఘిక, నైతిక స్థాయి చక్కబడుతుందనుకున్నాము. కాని, ఫలితం అనుకున్న దానికి భిన్నంగా జరిగింది.

"మద్య నిషేధ చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేస్తేనే కొంత మేలు కలుగుతుందని నా అభిప్రాయం. ఈ చట్టాన్ని రద్దు చేస్తే ప్రభుత్వానికి రాగల 30 కోట్ల రూపాయల ఆదాయంతో హరిజనోద్ధరణ, రోడ్లనిర్మాణం, ఆసుపత్రులమున్నగు ప్రజోపయోగకరమైన పనులకు సార్థకంగా వినియోగించవచ్చు.

"మద్యనిషేధ శాఖోద్యోగులు మద్యనిషేధ చట్టాన్ని సార్థకంగా అమలు పరచలేక పోతున్నారు, ప్రొహిబిషన్ గార్డులలో అనేకమంది త్రాగుబోతు ప్రజలకంటె ఎక్కువగా అలవాటు పడ్డవారే. ఈచట్టాన్ని సక్రమంగా అమలుపరచడానికి కావలసినంత సిబ్బందిని నియమించక పోవడం ప్రభుత్వం లోపమే. శాసనం కఠినంగా లేకపోవడంచేత, నేరస్తులకు వెంటనే శిక్షవిధించకపోవడం చేత, ఉద్యోగుల అవినీతివల్ల, ప్రజాసహకారం లోపించడంవల్ల మద్యనిషేధ చట్టం పూర్తిగా నిష్ఫలమై పోయిందని మున్ముందే ఒప్పుకుంటున్నాము."



చెన్నపురి

మద్రాసు, అక్టోబర్ 4—

ఇటీవలతిరువొత్తియూర్‌లో కూలీలజీతంవాటలు దక్కులీసుకొని సైకిలుపై వస్తున్న గన్నన్ డంకర్లి కంపెనీ అక్కౌంటెంట్ శ్రీ కళ్యాణసుందరం అయ్యర్‌ను రివాల్వర్‌తో పేల్చిచంపినారని నేర మారోపిస్తూ కుప్పుస్వామి, మునియాండి అనే ఇద్దరిపై నేడు సైదాపేట సబ్‌డివిజన్ మేజిస్ట్రేటు కొర్టులో విల్లివాకం సర్కిల్ (చంగల్పట్టు జిల్లా) ఇన్‌స్పెక్టర్ మిస్టర్ పి. అబ్దుల్ జబ్బర్‌ఖాన్ కేసు పెట్టారు. మలయా భారతీయులైన వారుభయులూ ఇటీవలే గుడి యాత్తంలో అరెస్టు చేయబడిన విషయం పాఠకులకు విదితమే.

ప్రముఖ వర్తకులు శ్రీ పి. ఎమ్. రామానుజులు చెట్టిగారు చిన్న పార్కుటౌన్‌లోని స్వగృహంలో పరమపదించారు. రిజిస్టర్డ్ స్టాక్ హోల్డర్ల సంఘానికి వారు డైరెక్టర్. ఆంధ్రవాణిజ్యమండలి ఉపాధ్యక్షులు కూడా.

గిండీ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థుల సౌకర్యార్థం మరికొన్ని క్లాసులు ఏర్పరించాలని ప్రభుత్వం తలపోయడం లేదని నేడు మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో ప్రశ్నోత్తర కాలంలో మంత్రి శ్రీ ఎమ్. భక్తవత్సలం వెల్లడించారు. విశ్వవిద్యాలయాధికారులు సమ్మతించక పోవడం వల్ల కాలేజీలో "షిఫ్‌పద్ధతి" ప్రవేశ పెట్టడం సాధ్యంకానిమాట యని తెలియజేశారు.

ఆదిఆంధ్ర యువజన సంఘం ఆధ్వర్యాన నగర హరిజనులు సోమవారంనాడు గాంధీజీ జయంతిని అత్యంత శ్రద్ధాసక్తులతో జరిపారు. జయంత్యుత్సవానంతరం శ్రీ కె. సంజీవకామత్ రామనగర్‌లో హరిజనులకు నిర్వహించబడనున్న హిందీ తరగతులకు ప్రారంభోత్సవం చేశారు.

నగరంలో కలరా ప్రబలివున్నదని చట్టంప్రకారం ప్రతిఒక్కరు టీకాలు వేయించుకోవాలని చట్టాన్ని పాటించనివారు శిక్షార్హులు కాగలరని కార్పొరేషన్ ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎస్. ఐ. డి. మాశిలామణి నేడు హెచ్చరించారు.

ఆస్తిక మహాజనసభ, హిందూ యువజన మండలి సమష్టి ఆధ్వర్యాన అక్టోబర్ ఐదవ తేదీ సాయంకాలం 6-30గంటలకు ఆచారప్పన్ స్ట్రీట్ లోని ఉడైయవర్ ఆలయంలో జరుగనున్న బహిరంగ సభలో శ్రీ కె. శివానంది కావార్ "రామరాజ్యం" గురించి ప్రసంగిస్తారు. శ్రీ కె. ఎమ్. సుబ్రహ్మణ్యం సభకు అధ్యక్షత వహిస్తారు.

ఏప్రెల్-మే నెలలలోనే ఎన్నికలు

కొన్నిరాష్ట్రాలు వెనుకబడిపోయినా ఇబ్బందిలేదట

మద్రాసు, అక్టోబర్ 4—

ఒకటి రెండు రాష్ట్రాలు వెనుకబడి పోయినప్పటికీ లక్ష్యం చెయ్యకుండా, వచ్చే ఎన్నికలను 1951 ఏప్రెల్-మేనెలలో జరిపించడానికే నిశ్చయించుకొన్నామని ఇండియా చీఫ్ ఎలక్షన్ కమీషనర్ శ్రీ సుకుమారసేన్ నేడు ఇక్కడ మీనంబాకం విమానాశ్రయంలో దిగినప్పుడు పత్రికా విలేకరులు సందర్శించగా వెల్లడించారు.

అలా వెనుకబడి పోయే రాష్ట్రాలలో ఎన్నికలు 1951 జూన్ నెలలో జరుగగలవన్నారు.

ఢిల్లీ నుండి శ్రీ సుకుమారసేన్ నేడిక్కడికి వచ్చారు. రేపు 7 వ తేదీ వరకు మద్రాసులోనే వుండి, డి-లిమిటేషన్ కమిటీ కార్యక్రమంలో పాల్గొనగలరు.

చెరువుల అభివృద్ధి

చురుకుగా కృషి సాగుతున్నదని ప్రభుత్వ ప్రతినిధి వివరణ

మద్రాసు, అక్టోబర్ 4—

అధికాహారోత్పత్తి కృషిలోభాగంగా చెరువులను అభివృద్ధి పరచడానికై గడచిన ఆగస్టులో ప్రభుత్వం ప్రారంభించిన కృషి శీఘ్రగతిని సాగుతున్నదని ఆహారశాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ యు. ఆనందరావు గారు నేడు యిక్కడ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో వెల్లడించారు.

1952 మార్చినాటికి అదనంగా 1,70,000 ఎకరాలకు నీటి సదుపాయం కలుగజేయాలని ప్రభుత్వం తలపెట్టిందని వెల్లడిస్తూ ఇప్పటి కార్యవిధానం చూస్తే ప్రభుత్వాశయం తప్పక నెరవేరే టట్లున్నదన్నారు.

విశాఖపట్టణం, నెల్లూరు, చిత్తూరు, మద్రాసు, శివగంగ, మధురలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు స్వయంగా అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని వెల్లడించారు

బట్టల మిల్లులలో పని

ప్రభుత్వం ఉత్తరువు కాలపరిమితి పొడిగింపు

మద్రాసు, అక్టోబర్ 4—

పారిశ్రామిక వివాదాల పరిష్కార చట్టానికి సంబంధించి [illegible] 'ఓవర్‌టైమ్' పరిశ్రమ, మద్రాసు, [illegible], మోటారు సర్వీసు [illegible] తేదీ నుంచి (అక్టోబర్ ఐదవ తేదీ నుంచి) మరి ఒక నెల పాటు అమలులో వుంటుందని ప్రభుత్వం నేడు ప్రకటించింది.

శ్రీ కె. మాధవమీనాన్

మద్రాసు, అక్టోబర్ 4—

[illegible] శ్రీ కె. మాధవ మీనాన్ [illegible] ఈరోజు ఉదయం [illegible] సంవత్సరం 12వ తేదీన [illegible]

"ప్రస్తుత ఆహార క్షీణత కేవలం కృత్రిమమైందే"

నిజంగా ధాన్యం కొరవడలేదని

శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులుగారి నమ్మకం

ఏలూరు, అక్టోబరు 3—

అఖిల భారత కాంగ్రెసువారి సూచన ప్రకారం ఎన్నుకోబడిన ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్నే తాత్కాలిక రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గంగా పరిగణించి, రాష్ట్ర కాంగ్రెసు విధులను కూడ వారే వ్యవహరింప జెయ్యవలసిందిగా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమ దాస్ టాండన్‌ను, ఆయనచే నియమింప బడబోవు కాంగ్రెసు కార్యవర్గం వారిని అర్థించాలని నిన్న సాయంకాలం ఏలూరు పేరయ్యకోనేరు పార్కులో గాంధీ జయంత్యుత్సవ సందర్భంలో శ్రీ వీరమాచనేని వెంకట నారాయణగారి అధ్యక్షత క్రిందజరిగిన బహిరంగ సభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.

సభకుకొన్ని వేలమంది శ్రీ పురుషులు హాజరైనారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ వెంకట నారాయణగారు తమ తొలిపలుకులలో ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులుగారు ఈ సమా వేశానికిహాజరు కావడం చాలా అదృష్టమని, ఇటీవల నాసిక్‌లో జరిగిన 56 వ కాంగ్రెసు మహాసభకు ముక్కోటి ఆంధ్రుల పక్షమున ముగ్గురు ఆంధ్రులు మాత్రమే ప్రతినిధులుగ వెళ్లేటట్లు చేసిన కాంగ్రెసు అగ్రనాయకుల ప్రవర్తనకు ఆంధ్రదేశం ఆక్రందిస్తున్నదని, అగ్రనాయకులు మహాత్మునికి కంట్రోల్సును తొలగిస్తామని వాగ్దానంచేసి, మహాత్ముడు బ్రతికివుండగా కంట్రోల్సును తీసివేసి, ఆయన అస్తమించగానే తిరిగి కంట్రోల్సును ప్రవేశపెట్టారని, నాసిక్ కాంగ్రెసులో కంట్రోల్సు రద్దు తీర్మానం ఓడిపోవడం చాలా విచారకరమని, మహాత్ముని ఆత్మశాంతికి కంట్రోల్సును వెంటనే తొలగించాలని, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీని రద్దుపరచి, ఇతరరాష్ట్రమువారికి అప్పగించమనడం ఆంధ్రులకు తీరని అవమానమని, కాంగ్రెసును కట్టుదిట్టంగా నిర్వహించాలని, ఆంధ్రకేసరి నాయకత్వంక్రింద త్వరలోనే ఆంధ్రులు తమకుకూడా ఒకజాతి, ఒకభాష, ఒకరాష్ట్రం తేజం ఉన్నదని నిరూపించాలనిచెప్పి శ్రీ ప్రకాశంపంతులుగారిని మాట్లాడవలసిందిగా కోరారు.

జయజయ ధ్వనుల మధ్య శ్రీ ప్రకాశం పంతులుగారు క్రిందివిధంగా ఉపన్యసించారు.

"నేడు మహాపవిత్రమైన దినం. గాంధీమహాత్ముని జన్మదినం. గాంధీ దక్షిణ ఆఫ్రికాలో చేసిన సేవ, తదుపరి మన దేశానికి వచ్చి కాంగ్రెసుకు నాయకత్వం వహించి, సత్యం కోసం ఏ విధంగా సత్యాగ్రహం చేయవలెనో మనకు నేర్పి, మహాద్భుతంగా మనలను పరాయి ప్రభుత్వ దాసినత్వం నుంచి విముక్తులను జేసి మనకు, మన దేశానికి స్వాతంత్ర్యాన్ని సంపాదించిపెట్టి పోయాడు. [illegible] అయితే దేశం ఇంకా నిజంగా స్వతంత్రం కాలేదు.

"దేశంలో ఈ నాడు ఆహార సమస్య చాలా క్లిష్టంగా ఉన్నది. నాలుగు సంవత్సరాల నుంచి మద్రాసు స్టేటులో కాంగ్రెసు ప్రభుత్వమే పరిపాలిస్తున్నప్పటికీ ఈ రోజున ప్రజలకు రేషన్ ఏదో ఇచ్చామంటే ఇచ్చామని చెప్పుకోవలసిన దుర్గతి పట్టడం చాలావిచారకరం.

"నేను ముఖ్యమంత్రిగా వున్నప్పుడు పెట్టిన స్కీము ఇప్పుడు అమలులోవుంటే ప్రభుత్వోద్యోగులకు ధాన్యం సేకరించడానికి యింతకష్టం వుండేదికాదు. ప్రజలు ఇంత అల్లాడవలసిన అవసర పట్టేదికాదు. దేశంలో కూడులేకపోలేదు. కావలసినంత వున్నది. ఉన్నసరుకు బహిర్గతం కాకుండా అణచిపెట్టితే ఎలావస్తుంది? గాంధీమహాత్ముడు కంట్రోల్సు వద్దన్నాడు—వద్దే అన్నాడు నెహ్రూ. వెంటనే తీసివేశాడు. మహాత్ముడు చావగానే మళ్ళిపెట్టామన్నాడు కంట్రోల్సు. వద్దంటె వినరు. చెప్పితే ఆక్షేపిస్తారు. నేపెట్టిన సంఘాలు వున్నట్టయితే ఈ బాధలు ఉండేవికావు. నా తరువాత వచ్చిన మంత్రివర్గం వాటిని నాశనం చేసేంతవరకు నిద్రపోలేదు. అయితే వర్తకులే విజయవాడ, ఏలూరు పట్నాలలో పూరీ పద్ధతి పెట్టి బియ్యం పోగుచేసి న్యాయంగా డబ్బు సంపాదించు కుంటున్నారని నాకు తెలుసు. గుంటూరులో కొందరు వర్తకులు ఇదే విధంగా చేసుకొంటామంటే ఒక మహానుభావుడు వద్దని అడ్డుపడ్డాడు. ప్రభుత్వం కేవలం తమ విపులులమీద, గుడ్డిగా ఆధారపడకూడదు. అంచనాలు, లెక్కలు వారిచ్చిన వాటిమీద ఆధారపడబట్టి ఈ రోజు తిండికి ఇంతఅవస్థ వచ్చినది."

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘ రద్దునుగూర్చి మాట్లాడుతూ శ్రీ ప్రకాశంగారు యిలా చెప్పారు.

"కాంగ్రెసు సెక్రటేరియటువారు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కమిటీవారికి ఏ విధమైన నోటీసుఇవ్వకుండా, వారికి సమాధానమిచ్చే అవకాశం కూడా యివ్వకుండా రద్దుచెయ్యడం చాలా దారుణం. అందులో ఆంధ్ర కాంగ్రెసు వ్యవహారాలను ఆంధ్రేతరులైన మరొకరాష్ట్రంవారి చేతులలో ఉంచమనడం ఆంధ్రులకు చాల అవమానకరం. ముఖ్యంగా కాంగ్రెసు అధ్యక్షుడుగా, కాంగ్రెసు కార్యదర్శిగా ఆంధ్రులు వ్యవహరించిన సమయంలో యిలా జరగడం చాలా నిగుచేటు. ఇది కాంగ్రెసువారు చెయ్యవలసిన పనికాదు, అందులో పోయేపోయే ఈ పనిచేసి మరీ వెళ్లారు."

ప్రస్తుతం మద్రాసు స్టేట్‌లోవున్న కాంగ్రెసు మంత్రివర్గాన్ని గూర్చి ముచ్చటిస్తూ ప్రకాశంగారు ఇలా అన్నారు:

"ప్రస్తుతం మదరాసు స్టేట్‌ను పరిపాలిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనా అని నేను అడుగుతున్నాను? క్రమశిక్షణను గురించి [illegible] ఆంధ్రులే మాట్లాడాలిసింది? నేను [illegible] నందు నా నాయకత్వమను [illegible] నాకు పూర్తి [illegible] రాజాజీ [illegible] శ్రీ [illegible] ఎన్నుకొంటే [illegible] మించుకొన్న మంత్రివర్గాన్ని నేను [illegible]

గవర్నమెంటువి ఎలా ఉపయోగించును? నిన్న నేడు ఎన్నను గోదావరిజిల్లాబోర్డు అధ్యక్ష ఎన్నికలో మంత్రివర్గంవారు అధికార కాంగ్రెసు అభ్యర్థిని ఓడించారు. ఇది కాంగ్రెసువారు చెయ్యవలసిన పనియేనా? ఇట్టివారు క్రమశిక్షణను గురించి మాట్లాడవచ్చునా? ఆ జిల్లాబోర్డుపదవ్యులమీద ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసువారు క్రమశిక్షణచర్య తీసుకొందే వారిని కాంగ్రెసు మాజీ అధ్యక్షుడు తమ పదవిని అప్పగించడానికి ముందు రద్దుచేశారు. ఇది కాంగ్రెసువారు చెయ్యదగ్గ పనేనా?

"వర్కింగ్‌కమిటీని నియమించు విషయంలో నేను టాండన్‌తో మాట్లాడినాను. బొంబాయినుంచి స్టేటుమెంటుకూడా ఇచ్చాను. నూతన పరిపాలనలో కూడా పరిస్థితులు చక్కబడకపోతే అప్పుడు ఏమి చెయ్యవలెనో తెలుసుకోవడానికి మళ్ళి మీవద్దకు వస్తాను."

శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు క్రింది తీర్మానమును ఉపపాదించారు. శ్రీ మాలే వెంకట నారాయణ గారు బలపరిచారు.

"అఖిల భారత కాంగ్రెసువారి సూచన ప్రకారం ఎన్నుకోబడిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘాన్ని తాత్కాలిక రాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గంగా పరిగణించి, రాష్ట్ర కాంగ్రెసు విధులను కూడా వారే వ్యవహరింప జెయ్యవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు టాండన్‌ను వారిచే నియమింపబడబోవు కాంగ్రెసు కార్యవర్గాన్ని సభవారు కోరుతున్నారు."

తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదింపబడింది.

ఉత్తర విశాఖజిల్లాలో ధాన్యసేకరణ

విపరీతంగా జరుగుతున్నదని

శ్రీ గౌతులచ్చన్నగారి విమర్శ

విశాఖపట్టణం, అక్టోబర్ 4—

ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న (యం. యల్. ఏ.) గారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:—

"సెప్టెంబరు 26 వ తేదీనుంచి ఈ నెల 1 వ తేదీ వరకు నేను చీపురుపల్లి, పాలకొండ, పార్వతీపురం, బొబ్బిలి, పాలూరు తాలూకాలలో పర్యటనచేసి ఆహార పరిస్థితిని స్వయంగా తెలుసుకున్నాను. ఈ ప్రాంతాలలో రేషనింగ్ పూర్తిగా భగ్నమైంది. ఉద్యోగులు క్రమ విరుద్ధమైన పద్ధతులు అవలంబించి నిర్బంధంగా ధాన్యం సేకరిస్తున్నట్లు ప్రజలు గగ్గోలుపెడుతూ నాకు ఫిర్యాదు చేశారు.

[illegible] ఘోరంగా చెయుతున్నారు. వారు నానావిధాల ప్రజలను భయపెడుతున్నారటకూడా. ప్రజలకు రేషను ప్రకారం యివ్వడానికి అయినా దుకాణాలలో చాలినంతగా ధాన్యం నిల్వలు లేవు. గ్రామాల పరిస్థితి మరింత హృదయ విదారకంగా వున్నది. పట్టణాలలో యిచ్చేపాటి బియ్యమైనా గ్రామీణులకు లభించడంలేదు. ఉద్యోగులు బలాత్కారంగా రైతులవద్దనుంచి ధాన్యం సేకరిస్తున్నారు. వందలవేలకొలది బస్తాలు సేకరిస్తున్నారు. ఈ విధంగా సేకరించిన ధాన్యాన్ని యితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారట. అందుచేత ప్రజలు తేరు రూపాయి నాలుగణాలచొప్పున వేరే కొనుక్కోవలసినవారవుతున్నారు. న్యాయానికి ఆ విధంగా ప్రజలు కొనుక్కుంటున్న ధాన్యం రేషన్‌షాపులలో విక్రయించ బడవలసినదే.

"ఇదివరలో తొన్నలరు బదులుగాయిచ్చే నల్ల వస్తు యిప్పుడు బియ్యానికి బదులుగా యిస్తున్నారు. ఆ నల్లవస్తు అయినా చాలినంత యివ్వడంలేదు. బొబ్బిలితాలూకాలో ఆయువేలబస్తాలనల్లు నిల్వ చెయ్యబడ్డవట. బొబ్బిలికి 12 మైళ్ళదూరంలో వున్న పార్వతీపురం, సాలూరుతాలూకాలలో ఆహారపరిస్థితి విషమంగావున్నది. ఆహారపరిస్థితి యింతగా విషమించడానికి కారణాలు దురూహ్యంగా వున్నవి. ధాన్యసేకరణోద్యోగులు జట్లు, జట్లుగా అనేకసార్లు వచ్చి ధాన్యం తీసుకుపోతున్నారు.

"చీపురుపల్లి, పొందూరు, పార్వతీపురం, [illegible] కేంద్రాలలో రెండు నెలలనుంచి కార్డులపై పంచదార యివ్వడంలేదు. మామూలుగా యిచ్చే వారికే మాత్రం స్పెషల్ పర్మిట్లు యివ్వబడినవట. వాటిపై మాత్రమే చక్కెర యిస్తున్నారట. రైతులకు సక్రమమైన కోటాలు యివరకే యిచ్చినప్పటికీ ధాన్య సేకరణోద్యోగులు ఆ విషయం గమనించకుండా, చెప్పినా వినిపించుకోకుండా తమ వద్ద వున్న ధాన్యం మళ్ళీమళ్ళీ తీసుకు పోతున్నారని రైతులు గోల పెడుతున్నారు.

"ఇక్కడి ఆహార పరిస్థితిని గురించి, అధికారుల చర్యలను గురించి, ప్రజల బాధలనుగురించి నాయకులు, ప్రభుత్వం వెంటనే దర్యాప్తు చేసి, పరిస్థితులను చక్కపరచడం అత్యవసరం."

ఆంధ్రకేసరి అభినందన గ్రంథ సంపుటం

విజయవాడ, అక్టోబర్ 4—

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరి ప్రకాశంగారి [illegible] విశేషాలను, ఆయన నిర్వహించిన మహత్తర కార్యాలను వివరించే గ్రంథాన్ని ప్రచురించడానికి "ఆంధ్రకేసరి అభినందన గ్రంథసంపుటం" ఏర్పాటు అయింది. ఈ సంఘానికి [illegible] ప్రెసిడెంట్ టిక్నాడీ ప్రస్తుత శ్రీ మాడిషాస్ [illegible] అధ్యక్షులు.

[illegible]

చలన చిత్ర గతి

మద్రాసు సెక్రటేరియట్ ఆంధ్ర ఉద్యోగుల సభలో

శ్రీ వై. వి. రావుగారి వ్యాఖ్య

మద్రాసు, అక్టోబర్ 3—

"ప్రభుత్వంవారు శ్రద్ధ తీసుకొని స్వయంగా సహాయంచేస్తే తప్ప సినిమా పరిశ్రమకు మోక్షం లేదు. సినిమా వాణిజ్యమండలులు కొన్ని నియమనిబంధనలు ఏర్పరచుకొన్నప్పటికీని వాటి నిర్మాతలే గు. చ. తప్పకుండా అనుసరించలేకుంటున్నారు.

అందుకు ఒక త్రోవను పోవుటలేదు. కాబట్టి ప్రభుత్వం ఒక ఆర్థిక సహాయ సంస్థను పెట్టి, సెన్సార్ షిప్పు నిబంధనలను క్రమబద్ధం చేయాలి. ఇది జయగనంతకాలం-ఈ పరిశ్రమ అభివృద్ధి చెందజాలదు" అని సుప్రసిద్ధ నటుడు, దర్శకుడు, నిర్మాత శ్రీ వై. వి. రావుగారు - సెక్రటేరియట్ ఆంధ్ర సంఘంవారి యాజమాన్యాన ఫోర్టుసెంట్ జార్జిలో జరిగిన సభలో "నేటి సినిమా పరిశ్రమ" అనే విషయంపై ప్రసంగిస్తూ పేర్కొన్నారు. వ్యాయశాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ కే. రమణామయ్యగారు అధ్యక్షత వహించారు. ఆరంభంలో ఆంధ్ర సంఘం తరపున శ్రీ ఎస్. రామమూర్తిగారు సభికులకు స్వాగతంచెబుతూ శ్రీ రావుగారు, గొప్ప నటుడు, దర్శకుడు, నిర్మాత అని ప్రశంసించారు.

తదుపరి శ్రీ రావుగారు మాటలాడుతూ ఈ విధంగా అన్నారు:

"సినిమాను పరిశ్రమ అనడంకంటె లలితకళ అని చెప్పడం సముచితం. అయితే లలితకళ ఎప్పుడు పరిశ్రమ కానేరదు. పరిశ్రమకొరకు కళను, కళకొరకు పరిశ్రమను పాడుచేయరాదు. కాని దీనిని కళగానే భావించినట్లయితే చాలా త్యాగం చేయవలసి వుంటుందనే భయంతో దీనిని పరిశ్రమగా కూడా చెబుతున్నారు.

1930 కి ముందు "సైలెంటుపిక్చర్సు" ఆడిన రోజులలో నటనాసామర్థ్యానికి, భావప్రకటనకు చాలా ప్రాధాన్యము. అవకాశము ఉండేది. టాకీ వచ్చిన తర్వాత, ఆ సామర్థ్యము కొంతవరకు నశించినదనే చెప్పాలి. మాటలు, పాటలు పరిమితి లేకుండా వుండడంచేత నటన, భావ ప్రకటన దాదాపు మాయమైనవి. టాకీలు వచ్చిన తర్వాత సెక్సీషియనులు, దుస్తులు, సెట్టింగులు, పెట్టుబడి ఖర్చులు, అధికమైనవి. పీటితోపాటు క్లాసుమార్కెటు కూడ ఎక్కువ అయినది. సినిమాకు తగిన కథలు, సంభాషణలు వ్రాయ కవులు ఇంకను లేరనే చెప్పాలి. సాధారణంగా నాటకకర్త సినిమాలకు సంభాషణలు వ్రాయలేరు. పెద్దపెద్ద సమాపాలు సినిమాకు పనికిరావు. దర్శకుడు కథకుని ప్రక్కనజేరి సినిమా టెక్నిక్ విషయం గమనిస్తూ సంభాషణలు వ్రాయించాలి. కొండవీటి చేంద్రాళ్ళవలె సంభాషణలు సాగకూడదు. పండిత పామరులకు నచ్చేటట్లు కథను అల్లాలి. సంభాషణలను తీర్చి దిద్దాలి.

అనుభవము, అభిరుచి, విజ్ఞానము లేనివారు నేడీ పరిశ్రమలో చాలమంది వున్నారు. ప్రభుత్వమిచ్చిన సాంకేతిక శిక్షణ పొందిన కొందరు కొత్తగా వస్తున్నప్పటికీ వారికి ప్రాక్టికల్స్‌లో (ఆచరణలో) అనుభవం బొత్తిగా లేకపోవడంవల్ల సినిమాకు వారు పనికిరాకుండా పోతున్నారు.

సాంఘిక చిత్రాల వైశిష్ట్యాన్ని మనవారింకా గుర్తించలేదు. [illegible] కర్తవ్యము సాంఘిక చిత్రాలలోనే చూడగలుగుతాము. వీటి నిర్మాణ వ్యయం తక్కువ. 11,000 అడుగులలో చక్కని పిక్చర్ తీయవచ్చు. ఈ రాష్ట్రం చలనచిత్రాల విడివి 11,000 అడుగులు మించరాదని చెప్పినవారు నేను తప్ప మరెవ్వరూ లేరనుకుంటాను.

ముడిఫిల్ము నేడు అపురూపమైపోయింది. దీని కోసం నిర్మాతలుపడే ముప్పుతిప్పలు మాటలలో వర్ణించలేను. "బ్లాక్"లో తప్ప ఎక్కడా దొరకడంలేదు. ప్రభుత్వంవారు ముడిఫిల్ము పంపిణీ బాధ్యతను పూర్తిగా వహించాలి."

సినిమా థియేటర్ యజమానుల గొంతెమ్మ కోరికలను వివరించి, చలన చిత్రకళాభివృద్ధికి వారొక ప్రతిబంధకంగా వున్నారన్నారు. ప్రేక్షకులకుకూడా వసుపాయాలు చూపరని పేర్కొంటూ ప్రేక్షకులు ఎవరిసహాయాన్ని అపేక్షించక స్వీయ కృషిపై సంఘటితులై ఉద్యమం ప్రారంభించి సౌకర్యాలు సంపాదించుకోవాలని ఉద్బోధించారు.

కొత్త నటులను తీసుకొనడానికి డిస్ట్రిబ్యూటర్లు ఎలా అడ్డు తగులుతున్నారో వివరించారు.

పిమ్మట అధ్యక్షులు ఉపన్యసిస్తూ శ్రీ వై. వి. రావుగారు "చిన్న విషయాలను నిర్మొహమాటంగా చెప్పినారని" ప్రశంసించారు. నేటి ఆర్థిక దుస్థితిలో ప్రభుత్వం సినిమా పరిశ్రమకు సహాయం చేయలేని "కుండ బద్దలుకొట్టినట్లు" నక్కివేశారు.

సంఘ కార్యదర్శి శ్రీ కె. వెంకటేశ్వరరావు గారి వందన సమర్పణతో సభ సమాప్తమైనది.

కార్మిక నాయకుని నిరాహారదీక్ష

నెల్లూరు, సెప్టెంబర్ 30—

[illegible] సంవత్సరంతో 27వ తేదీన [illegible] జిల్లా వ్యవసాయ [illegible] కార్యదర్శి శ్రీ [illegible] చంద్రారెడ్డిగారు [illegible] నిరాహారదీక్ష కొనసాగిస్తున్నారు.

[illegible] కాంగ్రెసు కార్యదర్శి యస్. వెంకటరెడ్డిగారు [illegible] శ్రీ చంద్రారెడ్డిగారిని [illegible] నిరాహారదీక్షను విరమించవలసినదిగా కోరారు.

[illegible]

రేడియో

(శనివారం, అక్టోబర్ 7).

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7.15 బి. ఎన్. బాలసుబ్రహ్మణ్యం (రికార్డులు): 7.30 షేక్ మస్తాన్ (క్లారొనెట్); 8.0 ఆంగ్లమున వార్తలు; 8.15 శ్రోతలుకోరిన పాటలు (రికార్డులు).

మధ్యాహ్నం 1.0 చిత్రవాణి (రికార్డులు); 1-30 ఆంగ్లమున వార్తలు; 1.40 హిందీలో వార్తలు; 1.50 తెలుగున వార్తలు; 4.0 "బొమ్మరిల్లు" రారండి రారండి—పిలుపుపాట. అక్కపిడతలు—నాటిక, పల్లకీపాట, తపాలసంచి, చిలుక పలుకులు, సెలవు.

సాయంత్రం 5-30 షేక్ మస్తాన్ (క్లారొనెట్); 6.0 ఆంగ్లమునవార్తలు; 6.10 స్థానికప్రకటనలు, 6.20 వాతావరణం: గీతమంజరి (రికార్డులు); 6.30 "గ్రామస్థుల కార్యక్రమం" ఆహారసమస్యా పరిష్కారం: విత్తనాలు—ప్రసంగము, విశేషాలేమిటి? ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 తెలుగునవార్తలు; 7.15 "గ్రామస్థులకార్యక్రమం" సినిమా సంగీతం (రికార్డులు); 7.30 ఉభయకుశలోపరి—శ్రోతల ఉత్తరాలకు జవాబులు: 8.45 మద్రాసు వలె; 9-0 ఆంగ్లమున వార్తలు; 9.15 మద్రాసు వలె; 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 ఎ. వి. చెల్లమ్మాళ్ (గాత్రపాట): 8-0 ఆంగ్లమున వార్తలు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1-0 మహిళాసుండలి కార్యక్రమం; 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 "ఫిలిం సంగీతం" (రికార్డులు): 2-10 మద్రాసు "బి" వలె; 2-15 లోకనాథన్, కల్యాణసుందరం 2-45 కదంబం (రికార్డులు).

211.3, 41.32 మీటర్లలో 4-0 మద్రాసు "బి" వలె.

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు 270.3 మీటర్లలో 5-30 టి. రంగమ్మాళ్ (వీణ); 6-0 ఆంగ్లమునవార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లమున); 6-20 టి. ఎస్. త్యాగరాజన్ (గాత్రపాట); 7-0 గీతమంజరి (రికార్డులు); 7-45 చెంబై వైద్యనాథభాగవతర్ (గాత్రపాట), వి. గోవిందస్వామినాయకర్ (వయొలిన్), ఎస్. వి. ఎస్. నారాయణన్ (మృదంగం), టి. ఎస్. విల్వాద్రి (ఘటం); 9-0 ఆంగ్లమున వార్తలు; 9-30 మద్రాసు "బి" వలె; 10-0 పాశ్చాత్య సంగీతం (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి.

(బి)

270.3, 41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు: 7-15 అరియకుడి రామానుజయ్యంగార్ (రికార్డులు); 7-30 బాలానందం నిర్వహణ: న్యాపతి కామేశ్వరి; 8-0 మద్రాసు "ఎ" వలె.

270.3, 31.28 మీటర్లలో మధ్యాహ్నం 1-0 సినిమాప [illegible] వలె: 1-40 "ఫిలిం సంగీ[illegible] తెలుగున వార్తలు; 2-0 వేణువు (వేల[illegible] విద్వాంసుడు).

270.3, 31.28 మీటర్లలో 4-30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు 60.98 మీటర్లలో 5-30 మద్రాసు "ఎ" వలె; 6-20 "సాయం సంగీతం" (రికార్డులు): 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" ఆహారసమస్యా పరిష్కారం; విత్తనాలు—ప్రసంగము, విశేషాలేమిటి ? ప్రకటనలు, ధరలు, వాతావరణం: 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" సినిమాపాటలు (రికార్డులు); 7-30 వాగ్దేవి: ప్రయాణ విక్రయదారుడు—ప్రసంగం: పి. వి. ఎల్. నరసింహారావు: 7-45 మద్రాసు "ఎ" వలె; 9-30 డి. కె. పట్టమ్మాళ్ (రికార్డులు);9 45 మంజళాల వెంకటేశ్వరరావు—ఎ ఐ ఆర్. ఆర్కెస్ట్రా సహా; 10.0 శాస్త్రీయ సంగీతం (రికార్డులు): 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411.0 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 కర్ణాటక సంగీతం; 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 మధుసూదన భావే (శాస్త్రీయ సంగీత్); 8-40 అక్బరీఖాన్, రోషనారా (రికార్డులు); 9-0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12-30 జాతీకారాయ్, సుబ్బులక్ష్మి (రికార్డులు); 12-50 మహారాష్ట్రమున వార్తలు; 1-0 (రికార్డులు); 1-10 కదంబం (రికార్డులు): 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 నాదస్వరం (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు

సాయంత్రం 5-30 కన్నడమున కార్యక్రమం; 6-0 ఆంగ్లమునవార్తలు; 6-10 సాయంత్రపుటకటలు, 6-20 మధుసూదన్‌భావే (శాస్త్రీయసంగీత్); 6-35 ఆప్ కా ఎత్రసులా—శ్రోతల ఉత్తరాలకు జవాబులు; 6-45 "గ్రామసీమ" గీతావళి, కె. లక్ష్మణరావు; 7-0 తెలుగున వార్తలు;7-15 "గ్రామసీమ" మన వ్యవసాయ సమస్యలు: తగ్గుపంట—ప్రసంగము, ఫ్లాట్‌పారంపైని స్కెచ్, విశేషాలు, మార్కెట్ ధరలు, వాతావరణం: 7-45 కన్నడమున వార్తలు: 8-0 ఉర్దూలో వార్తలు; 8-15 ఉర్దూలో ప్రసంగం; 8-30 కర్ణాటక సంగీతం; 9-0 ఆంగ్లమునవార్తలు; 9-15 హిందీలోవార్తలు; 9-30 ఎ. ఐ. ఆర్. ఆర్కెస్ట్రా; 9-40 రోషన్ ఆరీ (శాస్త్రీయసంగీతం); 10-15 ప్రసారసమాప్తి.

రాష్ట్రీయ సేవాదళంపై రద్దు

మ. అక్టోబర్ 4—

రాష్ట్రీయ స్వయం [illegible] 1948 మార్చి [illegible] తెలిసిన తేదీసి తాము [illegible] మద్రాసు ప్రభుత్వం నే[illegible] ఉపసంహరించింది.


నీ కొత్త బి.ఎస్.ఏ. ను చూచి నీవు గర్వపడెదవు

బి.ఎస్.ఏ. మోడల్ సి. 11. 250 సిసి, చురుకైన, వేగవైనయంత్రము, డీపనులు ఒక కొద్ది ఖర్చుగుము.

నీవు నీ కొత్త బి. ఎస్. ఏ. మోటార్ సైకిల్ మీద ఎక్కినప్పుడు, దాని యొక్క చురుకైన దృశ్యమునకును, దాని బలిష్ఠమైన యంత్రమునకును నీస్నేహితులందరును హర్షింపుదురు. నీవుకూడ హర్షింతువు. సంవత్సరములు గడచిన కొలది నీవు బి. ఎస్. ఏ. యొక్క ననిరతము, నమ్మకమును నీవు గ్రహించెదవు. బి. ఎస్. ఏ. మోటార్ సైకిళ్ల యొక్క బలిష్ఠత, నమ్మకము, చిరకాలమన్నుట, వీటిని ప్రపంచమునందలి అన్ని భాగములలోను ప్రశంసనీయముగా చేసినవి.

BSA మోటారు సైకిల్ కొనుటకు ఇది సమయము

స్టాకిస్టులు:

ది యూనియన్ కంపెనీ (మోటార్సు) లిమిటెడ్

పోస్టుబాక్సు నెం. 331, మౌంటురోడ్డు, మద్రాసు.

బ్రాంచీలు: బెంగుళూరు అండ్ ఉదకమండలము.

బెలూన్లు

నవరాత్రి అష్టకము

మల్టీ కలర్ బెలూనులు విజ్‌లింగ్ డోల్సు, బొమ్మలు, బంతులు, ఇంకా అనేకమైన వివిధ సైజులలో దొరుకును.

వివరములకు ఆంగ్లమున వ్రాయుడు.

ELASTEX మద్రాసు రబ్బరు ఫ్యాక్టరి, 334, తంబుచెట్టి వీధి, మద్రాసు-1.

1950-51 జరుగబోవు విషయములు



ఊరక ఒక పోస్టుకార్డుపై ఒక పువ్వు పేరు, పూర్తివిలాసమును వ్రాశిపంపుడు [illegible]



సౌఖ్యమూ [illegible] పోస్టుద్వారా [illegible]

పండిత దేవదత్‌శాస్త్రి, రాజ్‌జ్యోతిష (ఏ.పి.యం.) కర్తార్పు.

Pt. Dev Dutta Shastri Raj-Jyotishi (A.P.M.), Kartarpur.

నాణ్యతకు చిహ్నము



అశోకా వనస్పతి

రెండుమార్లు శుద్ధిచేసిన నూనె

అశోకాను ఉపయోగించుటవలన మీ వంట చిక్కులన్నియు తీరును. పెగా, ఇది పోషణకరమైనదగుటచే మీ కుటుంబము కంతకును మేలుచేయును.

తయారు చేసినవారు

[illegible] ఫుడ్ ప్రాడక్ట్సు లిమిటెడ్

[illegible] గుంటూరు జిల్లా



నా అనుంగు అ[illegible]

మీలాగే నేను ఒక [illegible] లేదు. నా పెండ్లి అయిన [illegible] ఒకేదారి. [illegible] తగిన అనేక రకములై యున్నవి

HALAKSHMI HALL

Fashion Creators

[illegible] 3368, BANGALORE CITY

BHI SA[illegible]

C/o STANDARD CO

కొరియా యుద్ధం తొలి వార్తలు

పసాన్ రేవు పట్టణానికి సగం దూరంపరకు దక్షిణాత్యుల పురోగతి

టోకియో, అక్టోబర్ 4—

ఉత్తర కొరియా తూర్పు కోస్తాలోని రేవుపట్టణం వన్‌సాన్‌కు సగం దూరానికి పైగా దక్షిణ కొరియన్ సేనలు నేటికి పురోగమించాయి. ఈ రేవు పట్టణంవద్ద ఉత్తరకొరియనులు తప్పక ప్రతిఘటించగలరని అనుకొంటున్నారు.

ఉత్తర కొరియన్ సైన్యాల్ని నాశనంచెయ్యడానికి పెద్దపెట్టున తుది దండయాత్రను ప్రారంభించే నిమిత్తం మిత్రరాజ్య సైన్యాలు సన్నాహపడుతున్నవని అంతకంతకు అధికంగా సూచనలు కానవస్తున్నాయి.

మిత్రరాజ్య సైన్యాలు పూర్తిగా పునర్నిర్మాణమై, సాధన సామగ్రిని సన్నాహ పరచుకోగానే పెద్ద దండయాత్రను ప్రారంభించగలవని, జనరల్ మెకార్థర్‌కు సన్నిహితమైన వర్గంవారు నేటి రాత్రి యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేకరితో చెప్పారు. ఏమైనా, కొలది రోజులలో మాత్రమే ఇది జరగగలదని తోస్తున్నది.

మిత్రరాజ్య సైన్యాల దండయాత్రను ప్రతిఘటించడానికి ఉత్తర కొరియన్లు సిద్ధపడుతున్నారు. ప్యంగ్‌యాంగ్‌కు వాయవ్య, ఈశాన్య దిశలలో గల రైలు మార్గాలలో నేమి, రోడ్లలోనేమి ఉత్తర కొరియన్ల ఏర్పాట్లు ఎక్కువగా జరుగుతున్నవని, అమెరికన్ బాంబర్ వైమానికులు గాలికోట వైమానికులువార్తలు తెచ్చారు.

పశ్చిమ తీరంనుంచి తూర్పు తీరంవరకు ఉత్తర కొరియన్లు నిర్మించుకుంటున్న రక్షణ శ్రేణికి పశ్చిమాన ప్యంగ్‌యాంగ్, తూర్పున వన్‌సాన్ నగరాలు ఆయువు పట్టుగావుండగలవు.

దక్షిణ కొరియన్ సైన్యాలు కోసంగ్‌ను వశపరుచుకొని, ఇంకా ఉత్తరానికి 15 మైళ్ళు పురోగమించాయి. కోసంగ్ పట్టణం 38 వ అక్షాంశ రేఖకు 65 మైళ్ళ దూరంలోవుంది. దక్షిణ కొరియన్ సైన్యాల పురోగమనం "విజయోత్సవం" అన్నట్లు వుందట. ఎందుకంటే, వేంకొలది ఉత్తర కొరియన్లు దక్షిణ కొరియన్ అగ్రదళాలకు సంతోషాతిశయంతో స్వాగత మిస్తున్నారట.

దక్షిణ కొరియన్ అగ్రదళాలను, చాటుమాటునుంచి కాల్పులు చేసే ఉత్తర కొరియన్లు మాత్రం ప్రతిఘటిస్తున్నారు. కాని, వన్‌సాన్‌వద్ద తీవ్ర ప్రతిఘటన చెయ్యడానికి పెద్ద ఉత్తర కొరియన్ సైన్యం సన్నద్ధమైవుంది.

ఉత్తరకొరియాలో ప్యంగ్‌యాంగ్ తరువాత చెప్పదగిన పట్టణం వన్‌సాన్ మాత్రమేనని ఒక అమెరికన్ సైనికోద్యోగి అన్నాడు.

మరొక దక్షిణ కొరియన్ సైన్యం ఉత్తర కొరియా లోపలకు 38 వ అక్షాంశ రేఖనుంచి 30 మైళ్ళవరకు వెళ్లింది. ఈ సైన్యం పేరు దక్షిణ కొరియన్ కాపిటల్ డివిజన్.

దక్షిణ కొరియాలో గెరిలా యుద్ధం

...తున్నాయని వివరించాడు.

ఉత్తర కొరియన్లు నైరుతి కొరియా రేవు మోక్పోను కాళీచేసినప్పుడు అక్కడ అట్టే పెట్టిన గెరిల్లా సైనికులను దక్షిణ కొరియా నౌకా దళం సైనికులు ఏరివేశారట.

మంచూరియా సరిహద్దునుంచి ఉత్తర కొరియాలో "100 మైళ్ళ పొడవుగల కాన్వాయ్ దళం" వస్తున్నదనే వార్తకు ఆధారం లేదని దూర ప్రాచ్యంలోని అమెరికన్ నౌకా కార్యాలయం వారు ప్రకటించారు.

ప్యంగ్‌యాంగ్ రంగంలో "100 శకటాలు" గల ఒక ప్రాంతంపై మిత్రరాజ్య విమానాలు దాడులు జరిపాయి. దానిని బట్టి "100 మైళ్ళ కాన్వాయ్‌దళం" అంటూ వార్తలు బయలుదేరి వుండవచ్చునని ఒక వైమానిక కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

ప్యంగ్‌యాంగ్ రంగంలో మిత్రరాజ్య విమానాలు దాడులు జరిపిన ఫలితంగా పైన పేర్కొన్న 100 శకటాలలో 70 శకటాలు నాశన మయాయట.

మరికొన్ని అమెరికన్ సైన్యాల ఆగమనం

కొరియాలోని మిత్రరాజ్య సైన్యాలకు సహాయంగా మూడవ అమెరికన్ కాల్బలం వచ్చినదని జనరల్ మెకార్థర్ ప్రకటించాడు.

ఇంతకుముందు కొరియాలో ఆరు అమెరికన్ డివిజన్లు, నౌకాదళంసైనికులు, కొందరువిమానదళంసైనికులు వున్నారు.

మంచూరియా సరిహద్దునుంచి ప్యంగ్‌యాంగ్ దిశగావస్తున్న ఉత్తరకొరియన్ కాన్వాయ్‌దళాలపై మిత్రరాజ్య విమానాలు దాడులు జరుపలేకుండా వాతావరణం అడ్డుపడింది.

విశేషంగా చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు ప్యంగ్‌యాంగ్ దిశగా వెడుతున్నవనే వార్తలను గురించి, తైపేలోని నేషనలిస్ట్ సి. ఐ. డి కార్యాలయం ప్రతినిధి సందేహిస్తున్నాడు.

చైనీస్ కమ్యూనిస్టుల నాలవ ఫీల్డ్ ఆర్మీకి చెందిన 55 వ, 56 వ, 57 వ, 38 వ సైన్యాలు యాలూ నదిపై ఉత్తర కొరియన్ తీరంలో ఆన్‌తుంగ్ పటణానికి అభిముఖంగా వున్నాయి [illegible] ఉత్తరకొరి[illegible] [illegible]చ్చారని తమ సి. ఐ. డి. వార్తలు అభ్యుతున్నాయని కూడా పైన పేర్కొన్న ప్రతినిధి అన్నాడు.

20 రోజులలో కొరియా యుద్ధ సమాప్తి?

వాషింగ్‌టన్, అక్టోబర్ 4—

కొరియా యుద్ధం 20 రోజులలో సమాప్తం కాగలదట.

వాషింగ్టన్‌లోని బాధ్యతాయుత వర్గాలవారు కొరియా యుద్ధ సమాప్తి గురించి అనేక విధాలుగా ఇదివరలో ఊహించారు. కాని, ఈ నెల 25 వ తేది లోగానే కొరియా యుద్ధం ముగియగలదని నేడు అంటున్నారు. (రాయ్టర్)

"ఇక రష్యా జాగ్రత్తగా మసలుతుంది"

బెవిన్ అభిప్రాయం

సౌతాంప్టన్, అక్టోబర్ 4—

"రష్యనులు ప్రపంచ యుద్ధానికి ఎదురుచూచేటంత అవివేకులని అనుకోను" అని నేడిక్కడ బ్రిటిష్ విదేశాంగమంత్రి బెవిన్ అన్నాడు.

న్యూయార్క్‌లో పాశ్చాత్య రాజ్యత్రయం విదేశాంగమంత్రుల సమావేశానికి, అట్లాంటిక్ రాజ్యాల కౌన్సిల సమావేశానికి, జనరల్ అసెంబ్లీ ప్రారంభసభకు హాజరైనపిమ్మట "క్వీన్ మేరీ" నౌకలో బెవిన్ తిరిగివచ్చాడు.

పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటన చేస్తూ బెవిన్ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

"రష్యా కొరియన్లను యుద్ధంలోకి గెంటింది. తద్విధంగా ప్రపంచయుద్ధజ్వాలకై నిప్పుపెట్టినదని చెప్పవచ్చు. కాని, కొరియాలో మిత్రరాజ్య సైన్యాల విజయాన్ని చూచిన తరువాత రష్యా "ఇంతకు పూర్వం కంటె వివేకంగా" వుండగలదనుకుంటాను.

"రష్యన్ చరిత్ర చూస్తే, అది సదా తన ప్రాబల్య విస్తరణకే ప్రయత్నిస్తున్నదని తెలుస్తుంది. ఇందుకు మాస్కో నాయకులు ముఖ్యంగా బాధ్యులుగాని, రష్యన్ ప్రజలని అనుకోరాదు."

అంబోన్ ద్వీపంపై పెద్దపెట్టున దాడి

ఇండొనేసియా సైనికవర్గాల ప్రకటన

జకార్తా, అక్టోబర్ 3—

యూనియన్ ప్రభుత్వంపై తిరగబడిన దక్షిణ మొలుకాస్ విప్లవప్రభుత్వం కేంద్రమైన అంబోన్ ద్వీపంపై ఇండొనీసియా యూనియన్ ప్రభుత్వం పెద్దపెట్టున దండయాత్ర ప్రారంభించిందని సైనిక వర్గాలవారు నేటిరాత్రి ప్రకటించారు.

ఇండొనేసియా పదాతి, వాయు, నౌకాసేనలు మొలుకాస్ ద్వీపాన్ని చుట్టు ముట్టినవని, కొన్ని కొన్ని ద్వీపంలో కొన్నిచోట్ల పదాతిసేనలు దొరబడ్డాయని కూడా ఈ వర్గంవారు ప్రకటించారు.

న్యూయార్క్, అక్టోబర్ 3—

[illegible] జరుపుకొంటుంది. అ[illegible] [illegible]యుపదంగా జరగడానికి సహాయం చెయ్యవలసిందిగా ప్రపంచంలోని 750 ఉన్నత విద్యాసంస్థలకు విజ్ఞప్తి చేయబడింది. అందులో బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, అలహాబాదు, లక్నో యూనివర్సిటీలు, కలకత్తాలోని నేషనల్ లైబ్రరీ కలవు.

"వ్యత్యాసాలు పూర్తిగా విస్మరించి ప్రభుత్వంతో సహకరించాలి"

—ప్రజానీకానికి సర్దార్ పటేల్ వినతి

ఔరంగాబాద్, అక్టోబరు 4—

తమ మధ్యగల స్వల్ప విభేదాలను విస్మరించి ప్రభుత్వంతో పూర్తిగా సహకరించి, తాము ఇంత కాలంగా కలవరిస్తున్న సర్వసంపన్నం, సకల భోగయుక్తమైన భారతదేశం నిర్మాణానికి దోహదమివ్వాలని నేడు ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన సభలో ఉపన్యసిస్తూ, ఇండియా డిప్యూటీ ప్రధాని సర్దార్ వల్లభాయిపటేల్ ప్రజానీకానికి వినతి చేశారు. ఈ సందర్భంలోనే సర్దార్ పటేల్ ఇంకా క్రిందివిధంగా అన్నారు:—

"హైదరాబాద్‌ను స్వతంత్రం చేయాలని నేను ఆశించాను దైవ కృపవల్ల ఈ విషయంలో విజయంపొందాను. రాజ్యాంగచట్టరీత్యా హైదరాబాద్ కూడా ఇండియాలో ఒక భాగమైపోయింది. కొద్ది నెలలలోనే హైదరాబాద్‌లో ఎన్నికలు జరుగనున్నవి. ఎన్నికలు మీకు పూర్తిగా కొత్తవే. ఇండియాలోనే ప్రజాస్వామిక విధానం ఆరంభదశలో వున్నది. ఇండియా భవితవ్యమేమి, హైదరాబాద్ భవిష్యత్తేమి ఇప్పుడు మన చేతులలోనే వున్నవి.

జాగీర్దారీల రద్దును గురించి ప్రస్తావించి సర్దార్ పటేల్ ఇలా అన్నాడు:

"జాగీర్దారీ విధానాన్ని పూర్తిగా రద్దుచేయాలని నా ఉద్దేశ్యం. అయితే, శాంతియుతంగా, ఇరువర్గాల మధ్య సామరస్యంతో జాగీర్దారీ విధానాన్ని రద్దుచేయాలని నా అభిప్రాయం. దురాగతచర్యలకు ఒడిగట్టే జమీందారు ఎవరైనా వుంటే, వెంటనే అతనిని మనం తొలగించవలసిందే. అయితే అది రాజ్యాంగ చట్టానికి అనువుగా జరుగవలసిందేగాని, దానికి విరుద్ధమైన చర్యలద్వారా మాత్రం కాదు.

ఇటీవల రాయచూర్‌లో సంభవించిన దౌర్జన్యంలాటి సంగతితెచ్చి ఇలా అన్నాడు:—

"ఇట్టి దారుణ మయినచర్యలకు మనం ఒడిగట్టరాదు. ప్రజలను ఇట్టి అవక్రమార్గాలకు త్రిప్పే వారు దీనవారికి సేవచేయడం లేదన్నది నిస్సందేహం.

అంతేగాక పేదవారి నోట్లో కరక్కాయ కొట్టేవే ఇట్టి మార్గాలు.

"నేడు అత్యంత సమర్థుడైన శ్రీ వెల్లోడీ పరిపాలనకింద హైదరాబాద్ వున్నది. అంతే కాదు ఆయనతో కలసి ప్రజాప్రతినిధులు పరిపాలనా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు ఏ విషయంలో అయినా లోపం వున్నదని భావిస్తే వారివద్దకు మీరు వెళ్ళాలి. వారు తప్పకుండా మీరు చెప్పింది విని మీకు చేకూరిన కష్టాన్ని తొలగిస్తారు: కాని మీరే హింసాత్మక చర్యలకు ఒడిగట్టి మీకు సంభవించిన కష్టాన్ని యీడేర్చుకోడానికి యత్నించడానికి వీల్లేదు. ఏమి జరిగినప్పటికీ, మనం ఎంతటి దారుణమైన బాధలకు గురికావలసి వచ్చినప్పటికీ మనంతట మనమే మన కష్టాలను తీర్చుకోరాదు.

"ఇతోధికంగా ఉత్పత్తి చేయవిడే మనదేశాన్ని ఎదుర్కొంటున్న క్లిష్టసమస్యలను మనం పరిష్కరించ[illegible] ప్రధాన సమస్య ఒక్కటే. ఔరంగాబాద్ జిల్లాలోనే ఒక లక్ష ఎకరాలవరకు బంజరుభూమి వున్నది. సాగుచేయగలవారు లేకనే ఇంతభూమి బంజరుగా పడివున్నది. ఏదో ఒక విధంగా భూమినంతనూ సాగుచేసి తీరవలసిందే.

తమలో తమకుగల విభేదాలను, వర్గకలహాలను పట్టుకొని కూర్చొని కాలాన్ని వ్యర్థపుచ్చడం అవివేకం. ఇప్పుడే మీలో మీకుగల విభేదాలను మీరు విస్మరించాలని నా కోర్కె. దేశానికి సేవచేయాలన్న ఏకైక వాంఛతో మనందరం సమైక్యం కావాలి ప్రాకడం పయితంచేతగాని బాల్యావస్థలో నున్న మన దేశాన్ని సర్వశక్తి సమన్వితంచేసి, అది ప్రగతిశీలమై పరుగులెత్తేటట్టు చేయవలసిన భాధ్యతమనదే మనలోమనం కీచులాడుకుంటూ, మన శక్తినంతనూ దానికే వెచ్చిస్తే మన బాధ్యతను మనం నిర్వర్తించలేము

ఆహార పదార్థాలు తగినంతగా లభ్యం కానందున మనం విధిగా అనుభవించవలసి వచ్చిన రేషనింగ్, కంట్రోల్ మున్నగువాటి సంగతి ఆలోచించండి. నాసిక్ కాంగ్రెసులో ఇందునుగురించి భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చబడినవి.

ముఖ్యంగా పరిగిటెంచ తగినంత మంది కంట్రోల్స్‌పట్ల వైముఖ్యం ప్రదర్శించారు. వారందరూ ఇంతటి విముఖతను ఎందుకు ప్రదర్శించారో నాకు తెలుసు కంట్రోల్స్ విధానం కింద లైసెన్సులు పర్మిట్లు. ఇవ్వ వుండాలి. ఇవి లభించనివారు అక్రమ మార్గాలకు ఒడిగట్టుతున్నారు. వారే లంచాలు రుచి చూపిస్తున్నారు. అవి తినడంమరిగినవారు లంచాలు ఆశిస్తున్నారు. ఈ విధంగా అవినీతి ప్రబలిపోతున్నది. కాని, మనం ఒక్కసంగతి గమనించాలి అధికారులు మనలోని వారేగాని పరాయివారు రారు. వారిలో మంచివారూ వుండవచ్చు. చెడ్డవారూ వుండవచ్చు. ఏమైనా వారందరూ [illegible] వస్తువులను [illegible] అందరం పుచ్చుకోనేనాదెంలో. [illegible] అంతే ఇప్పటికీ [illegible] ప్రజలందరూ పూర్తిగా సహకరించినపుడే ఇట్టి అవినీతి నిర్మూలనం చేయడం సాధ్యంగాగలదు

"ఇతోధికంగా ఉత్పత్తిని సాధించడమే నేటిస్థితికి చక్కని మందు. ఇతోధికోత్పత్తికి శాంతి ప్రధానం అత్యావసరం.

మన సాధనసంపత్తినంతా సక్రమంగా వినియోగించుకోవాలి. [illegible] సూచనలు కానవస్తున్నా. దేశస్థ [illegible] భద్రతలను సంరక్షించాలి [illegible] గ్రీవ ముష్కులపై [illegible] రిందాని. అంతే కాని. ఆవశ్యమైన విషయా[illegible]

"నేను చెయ్యవలసిన పని ఇంకా వుంది"

ఈ సందర్భంలోనే సర్దార్ పటేల్ ఇంకా క్రిందివిధంగా అన్నాడు:—

"నేను ఇంతో [illegible] ఇప్పటికే రామనామ స్మరణతో పొద్దుపుచ్చవలసిన స్థితికి వచ్చానన్నమాట. అలా కృష్ణా రామా అనుకొంటూ నన్ను బ్రతకనివ్వవలసిందని అడగడానికి నాకు హక్కువచ్చింది వయోభారంతో అయినప్పటికీ, నేను అనుకొన్న పని ఇంకా పూర్తి కాలేదని, నా బాధ్యత ఇంకా తీరలేదని నాకు తెలుసు: ఆ పనిని పూర్తిచేసి తీరాలి. ఇండియా అనే ఈ నౌకకు పూర్తిగా భద్రత చేకూరిందని, ఇది ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా ప్రయాణం చేయగలదని గట్టిగా తోచినపుడే నా జీవిత లక్ష్యం ఈడేరినట్లు."

అజంతా యాత్ర

తన కుమార్తె మణిబెన్ పటేల్, హైదరాబాద్ ముఖ్యమంత్రి వెల్లోడీ దంపతులు, మంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావు గారు, ఇంకా అనేక మంది ఉద్యోగులు వెంటరాగా నేడు సర్దార్ వల్లభాయి పటేల్ అజంతా శిల్పకళాఖండాలను సందర్శించాడు.

కారులో సర్దార్ పటేల్ వెడుతూవుండగా ఇరుగు పొరుగు గ్రామాలవారు దారికిరుపైపుల నిలబడి, జయజయ నినాదాలతో ఆయనకు స్వాగతమిచ్చారు.

మొత్తంమీద అజంతా గుహలలో సర్దార్ పటేల్ రెండు గంటలసేపు వున్నారు.

మధ్యాహ్నం వర్దావూ అతిధి గృహంలో ఆయన విందారగించాడు.

దూర ప్రాచ్య దేశాల విభిన్న సమస్యలు

లక్నో మహాసభలో సమగ్ర చర్చ ప్రారంభం

లక్నో, అక్టోబర్ 4—

పసిఫిక్ వ్యవహారాల సంస్థ పదకొండవ సమావేశం సందర్భంలో దూరప్రాచ్య సమస్యలపై చర్చలు జరపడానికి మూడు "గ్రూపు"లు ఏర్పాటు చేయబడినవి.

ఒకటవ "గ్రూపు"వారు: దక్షిణ ఆసియా ఇండియా, పాకిస్తాన్, బర్మా, సమస్యలనుగురించి చర్చిస్తారు. కెనడా ప్రతినిధివర్గం నాయకుడు, బ్రిటిష్ కొలంబియా యూనివర్సిటీలో ప్రొఫెసర్ మిస్టర్ ఎఫ్. హెచ్. సోవర్డు అధ్యక్షుడుగా వుంటాడు.

రెండవ "గ్రూపు"వారు: ఆగ్నేయ ఆసియా (ఇండొనీసియా, థాయిలెండ్, మలయా, ఇండో-చైనా, ఫిలిప్పీన్స్) సమస్యలను గురించి చర్చిస్తారు. ఇండియా ప్రతినిధి శ్రీ ఎ. డి. గోర్వాలా దీనికి అధ్యక్షుడుగా వుంటాడు.

మూడవ గ్రూపువారు: తూర్పు [illegible] కరాచీ యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్, పాకిస్తాన్ ప్రతినిధి ప్రొఫెసర్. హలీమ్ దానికి అధ్యక్షుడుగా వుంటాడు.

ఈ గ్రూపు సమావేశాలు పూర్తిఅయి, వారి నివేదికలు సమగ్రంగా రూపొందించబడిన తరువాతనే తిరిగి బహిరంగ సమావేశం జరుగుతుంది.

ఈ మూడు గ్రూపులు నేడు వేర్వేరుగా సమావేశమై చర్చలు జరుపుకున్నారు.

తూర్పు ఆసియా సమస్యలను చర్చిస్తున్న గ్రూపువారు నేడు ముఖ్యంగా జపాన్‌ను గురించి చర్చించారు. ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం జపాన్ ప్రప్రథమంగా పాల్గొంటున్న అంతర్జాతీయ సమావేశం ఇదే కనక, అనేకమంది సభ్యులు జపాన్ ప్రతినిధులను అనేకప్రశ్నలు అడిగారు. వీటన్నింటికీ వారు సమాధానాలు చెప్పిన పిమ్మట చాలా సుహృద్భావంగా చర్చలు జరిగినవట.

తాము త్వరగా శాంతి సంధి జరగాలని కోరుచున్నట్లు జపాన్ ప్రతినిధులు వివరించారట. ఏ ఒక్క దేశానికి కాకుండా మిత్రరాజ్య సమితికి తమ దేశంలో మిలిటరీ స్థావరా లివ్వడానికి సమ్మతించ గలమని కూడా వివరించారు. యుద్ధానంతరం తమ దేశంలో ప్రజా స్వామిక సూత్రానుగుణంగా అనేక మార్పులు జరిగినవని, చైనాతో సన్నిహితమైన ఆర్థిక సంబంధాలను కలిగి వుండకుండా జపాన్ వుండలేదని కూడా వివరించారు.

జపాన్ కమ్యూనిస్టు పార్టీని గురించి ప్రస్తావిస్తూ గత జనరల్ ఎన్నికలలో పాల్గొన్న [illegible] 20 లక్షల మంది కమ్యూనిస్టులకు వోటు చేశారని, రహస్య సభ్యులు రెండు లక్షల మంది వుంటారని చెప్పారు. జపానులో కమ్యూనిస్టు పార్టీ ప్రస్తుతం నిషేధింపబడింది.

దక్షిణ ఆసియా సమస్యలను చర్చించే గ్రూపువారు ఈ ప్రాంతంలో జాతీయత పూర్వాపరాలను గురించి చర్చించారు. [illegible] దశాభివృద్ధికి [illegible] అని వారు అంగీకరించారు. [illegible] జీవిత ప్రమాణాలను తమ ప్రభుత్వాలు అభివృద్ధి చేయాలనే [illegible] అభిప్రాయం. ఆసియా ప్రజలందరిలోనూ ఒక సాంప్రదాయంగా వుంటున్న [illegible] ఒక నిర్ణయానికి వచ్చారు.

[illegible]

వాణిజ్య వీధి

మద్రాసు, అక్టోబర్ 5—

అమ్మకం సన్ను		రు. అ. పై.
సవరం చిల్లరదర	....	76- 4-0
పొట్లా బంగారం	....	112-12-0
మూసా బంగారం	....	111- 4-0
వెండి పందితులాలు	....	183 12-0
వెండి చిల్లర దర	....	1-14-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ పరకు (కొరమాండల్)		215- 0-0
వేరుశెనగ నూనె బజారు దర		
3% ఎస్. ఎఫ్. ఎ. రెడి	415-0-0	416- 0-0
అక్టోబరు 3%	418-8-0	410- 0-0
నవంబర్ 3%	386-0-0	391- 0-0
నవంబర్, డిసెంబర్	381-0-0	382- 0-0
డిసెంబర్, జనవరి		375- 0-0

ఆముదం

"పరసాలావుపేట్టు" (500 పౌన్లు)	345-0-0	350- 0-0

కొబ్బరినూనె

37½ పౌన్లుగలడబ్బా 1 కి	40.8.9	40.12. 0

పంచదార

మార్‌హౌరా	(2 అందర్)	93- 0- 0
"లోహాట్"	..	91-10- 6
సరయూ"	..	91- 3- 3
"మతి హారియా"	..	92- 0-11
"ఉయ్యూరు"	..	90-12- :
"గాతి"	..	93- 7- 0

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 5—

అమ్మకం సన్ను		రు.అ.పై.
పొట్లా బంగారం	....	111.12-0
వెండి 100-తులం	....	182- 6-0
సవరను	....	75.12-0

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి, అక్టోబర్ 5—

	ఓపెనింగ్ ధరలు	క్లోజింగ్.
టాటా డిఫర్డు	—	1722- 8-0
,, ఆర్డినరీ	—	331- 8-0
డైయింగ్స్	—	932- 8-0
కోహినూర్స్	—	311- 8-0
స్వదేశీ	—	270- 0-0
సెంచరీ	—	243- 4-0
ఇండియా యునైటెడ్	—	11-13-0
,, ,, (డిఫర్డ్)	—	1-14-0
ఆపోలో	—	3- 0-0
బర్మా	—	525- 0-0
సిమెంట్స్	—	170- 4-0
సింధియా	—	13-15-0
ఇండియన్ ఐరన్	—	32 12-0
[illegible] స్టీల్	—	14-2 -0
[illegible]	—	3- 8-0
ఇండియన్ కాపర్	—	2-12-0
ఇండియా స్టీమ్ షిప్	—	7- 9-0
హింద్ మోటార్స్	—	6- 4-0
యుకో బ్యాంక్	—	46- 4-0
బి. బి. షెలాక్	—	1-10-0
బి. ఐ. సి.	—	3 15-0
విక్టోరియాస్	—	2- 0-0
,, (ప్రెఫరెన్స్)	—	4- 0-0

ఢిల్లీమార్కెట్ ధరలు

[గన్పీదర్ బరియామల్, గడోడియా మార్కెట్]

ఢిల్లీ, అక్టోబర్ 4—

నిర్యాతు (84½ పౌనుల) మణుగు 1 కి	రు.	559—
లవంగాలు	..	183—
శొంఠి	..	210—
యాలకులు	..	130—140
వక్కలు	..	89—118
పసుపు (ఈరోడ్)	..	50—51
,, (నిజామాబాద్)	..	46½—
,, (దుగ్గిరాల)	..	46—
లిప్‌టూన్ కొబ్బరి	..	84—88
సగ్గునియ్యం	..	68½—
మిర్చి	..	88—100
జీలకర్ర	..	50—88
ధనియాలు	..	92—110
వాము (కిల్యాణి)	..	88—100
[illegible]	..	40—65
సెంపులు	..	38—43
[illegible]	..	30—70
[illegible]	..	77—80
[illegible]	..	88—140
[illegible]	..	—120
[illegible]	..	150—154

న్యూయార్క్ ప్రత్తి (డిసెంబర్)

న్యూయార్క్, డిసెంబర్ 4—

పేటి ఓపెనింగ్	....	40.30
నట క్లోజింగ్	....	40.40

1950 అక్టోబర్ 6 శుక్రవారం
వికృతి నామ సంవత్సర
భాద్రపద బహుళ దశమి
[illegible] 10-43 గంటలవరకు
పుష్యమీ నక్షత్రం రా॥ 5-41 గంటలవరకు
వర్జ్యం: లేదు

[illegible] ప్రెసిడెంట్ [illegible] 22 న తేదీన [illegible] ప్రకటించబడింది.

రెట్టింపు ప్రయోజనమైన ఆహారం

శిశుత్వంలో పెరుగుదలమీదనే, భావిజీవితంలో ఆతనిదేహస్థితి ఆధారపడియుంటుంది. కనుకనే తల్లి కనక మునుపూ, చన్ను విడప పాలిచ్చి పోషించుచున్నంత కాలమూ శిశువుకు ఆరోగ్యవంతమైన పెరుగుదలనిచ్చే ఆహారం భుజించడం అత్యవసరం. నేడులభించే ఆహారంలో, శరీరాన్ని క్రమపద్ధతిలో పెంచే విటమిన్లు చాలాకొరతగా వున్నాయి. కనుక, తల్లి అధికంగా విటమిన్లు తీసుకోవాలి, లేదా, బిడ్డ అతిబలహీనంగా జన్మిస్తుంది. అటువంటి బిడ్డను పెంచిపోషించడం దుర్లభం. పెద్దవారికికావలసిన 'ఏ.డి.' విటమినులు రోజుకొక అర్ధణా ఖర్చుతో, "ఎమ్.జి.బి." (మద్రాసు గవర్నమెంటు బ్రాండ్) షార్క్ లివర్ ఆయిల్ వలన లభించును. శిశువులకు రోజుకు ఒక కాసీ మాత్రమే అవుతుంది.

మద్రాసు గవర్నమెంటు బ్రాండ్

MADRAS GOVERNMENT MGB BRAND

షార్క్ లివర్ ఆయిల్

పెద్దవారికి - ఖరీదు రోజుకు అర్ధణా

- విటమిన్ 'ఏ': శరీరపు పెరుగుదలను పెంపొందించును, రొంప, ఆటలమ్మ రోగాలు, గాలిరోగాలు మొదలయినవి రాకుండాను, ఒకవేళ వచ్చినా, కోలుకున్నందువల్లా కలిగినగాయాల ద్వారా అంటువ్యాధులు రాకుండాకాపాడును.
- విటమిన్ 'డి': రొద్దికాళ్ల రాకుండాచేయును, ఎముకలు, పండ్లపరువు దృఢంగాపెరిగి పెంపొందేటందుకు, యిది ముఖ్యావశ్యకము.

క్రొవ్వుపదార్థములు: విటమినులను పూర్తిగా జీర్ణముచేసికొనుటకు, శరీరమునకు అవసరంగా శక్తిని కలుగజేసే ఆహారమునిచ్చుటకు, తగిన [illegible]

ఏకామిన్

శిశువు జనించిన క్రొత్తలో, (మద్రాసు [illegible] ఆయిల్‌లో ఉండే క్రొవ్వు [illegible] సుకుమారంగా యుండే జీర్ణశక్తికి అంతగా పడకపోవచ్చును. అట్లయిన, సర్వలమైన ఏకామిన్ ఇవ్వండి, ఏ బాధా యుండదు. రోజుకు కొద్ది చుక్కలు మాత్రమే చాలు.

గవర్నమెంట్ ఆయిల్ ఫ్యాక్టరీ, కాలికట్.
పారిశ్రామిక, వాణిజ్య శాఖ
మద్రాసు ప్రభుత్వము

దక్షిణ భారతదేశమునకు డిస్ట్రిబ్యూటర్లు:
పారీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు.

SISTA'S-GO-6-Telugu

బిడ్డని ఆరోగ్యంగా వుంచును



గ్రైప్ మిక్చర్

పోగొట్టును. [illegible]
గ్రైప్, అజీర్ణము, వాంతులు, పేపులు, జలుబు, సరములు బలహీనత వగైరాలు.
పండ్లు వచ్చేటప్పుడు చాలా అవసరము.
బెంగాల్ కెమికల్ ప్రొడక్ట్సు
ఏజంట్లు. ఎస్. దేశాయిగౌండర్ అండ్ కంపెనీ.
41, [illegible], మద్రాసు.

తైలాంగిరి సూలిని (రిజి.) [illegible] 50 (ఫ్లాము) నాకు [illegible] దానితో [illegible] ఇంగ్లీషు, [illegible]
Brahmachari G. Das,
Sri Sidh [illegible] Ashram,
P.O. [illegible] (U.P.)

రమ్యమగు సంగీతంతో కూడి గగుర్పాటు పొందించు ప్రణయగాధ

ఒక్క పడుచుపిల్లపై ఉన్మత్తులైన గ్రామస్థుల తిరుగుబాటు

ఫేమస్ పిక్చర్సువారి

కమాల్-కి-ఫూల్

తారాగణం:
సురయా ★ అమర్‌నాథ్ ★ రాజ్ మెహరా ★ శకుంతల ★ బద్రిప్రసాద్ ★

డైరెక్టర్: డి. డి. కష్యప్

7-10-50 నుండి ప్రభాత్—మద్రాసు

అతిత్వరలో

ప్రభాత్	— బెంగుళూరు	మారుతి	— బెజవాడ
ప్రభాత్	— మైసూరు	దిల్‌షద్	— హైదరాబాద్

ఇతర కేంద్రములలో విడుదల తేదీకై నిరీక్షించుడు

డిస్ట్రిబ్యూటర్లు: ఫేమస్ పిక్చర్స్, బెంగుళూరు 2.
తంతి: "ఫేమస్ ఫిలిమ్" ఫోను: 2663

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras.

7/10/50

★★★★
Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS THE LARGEST CIRCULA[illegible]D TELUGU DAILY

సంపుటి 13 సంచిక 234
8 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: శనివారం
7-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు 800100

ముఠాదారీ విధానానికి స్వస్తి

మద్రాసు, అక్టోబర్ 6—

తూర్పు గోదావరి, విశాఖపట్నంజిల్లాలలో అమలులోవున్న ముఠాదారీ విధానాన్ని రద్దుచేసి, మురాలను రైత్వారీ కిందకు తేవడానికి మద్రాసు ప్రభుత్వం నిశ్చయించిందని, త్వరలోనే ఒక బిల్లు ప్రతిపాదించబడగలదని నేడు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా రెవిన్యూమంత్రి అన్నారు.

తాజా వార్తలు

లేక్‌సక్సెస్, అక్టోబర్ 6—

38 వ అక్షాంశరేఖను దాటి ఉత్తర కొరియాలో మిత్రరాజ్య సమితి సేనలు ప్రవేశించవచ్చునో లేదో స్పష్టంగా వివరించవలసిందని భద్రతా సంఘాన్ని సర్వసైన్యాధిపతి జనరల్ మెకార్థర్ కోరినట్లు అతి విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది.

“నిజాం కాంగ్రెసులో ఐక్యత నెలకొంటేనే ప్రభుత్వం అప్పగింత”

వర్కర్ల మహాసభలో ఇండియా డిప్యూటీ ప్రధాని సర్దార్ పటేల్ హెచ్చరిక

కమ్యూనిస్టులపట్ల సానుభూతి ఎంతమాత్రం తగదని హితబోధ

అయిదు సంవత్సరాలవరకు దేశంలో ప్రతిపక్షం మాట తలపెట్టవలదని సలహా

సికిందరాబాదు, అక్టోబర్ 6—

“హైదరాబాదు పరిపాలనను వీలైనంత త్వరగా ప్రజల చేతులలో పెట్టడానికి ఇండియా ప్రభుత్వం సిద్ధంగా వుంది. కాని ఇక్కడి కాంగ్రెస్ వారిలో ఐకమత్యం ఏర్పడి, వారు పరిపాలనా బాధ్యతను వహించడానికి తగినంత శక్తిని సంపాదించుకొన్నప్పుడు తప్ప అట్టిది సాధ్యంకాదు” అని నేడిక్కడ జరిగినస్టేట్ కాంగ్రెస్ వర్కర్ల సమావేశంలో మాట్లాడుతూ సర్దార్ పటేల్ ప్రకటించారు.

“ప్రజాస్వామిక విధానంలో ప్రతిపక్ష ముండడం మంచిదే. కాని మనం స్వాతంత్ర్యాన్ని పొంది మూడేళ్లయింది. ఇంతలో మనం ప్రతి పక్షాలను ఏర్పాటుచేయడం శ్రేయస్కరంకాదు, కనుక ఒక ఐదు సంవత్సరాలవరకు మన దేశంలో ప్రతిపక్ష నిర్మాణం మాటను ఎవరూ తలపెటవద్దని హెచ్చరిస్తున్నాను” అని కూడా ఆయన అన్నారు.

నేటి ఉదయం పామంజిల్‌లో ఈ సమావేశం జరిగింది. సుమారు 500 మంది వర్కర్లు అందు పాల్గొన్నారు.

ప్రజాస్వామికానికి ప్రతిపక్షం అవసరమనే సూత్రాన్ని తాను అంగీకరిస్తానని, అయితే మన దేశం వంటి ప్రజాస్వామిక దేశంలో అభివృద్ధి … పక్షాల మాటను ఎత్తు… వ్యతిరేకపార్టీల ధోరణిలో ఆలోచించడం మొదలు పెడితే దేశం అభివృద్ధి కాంచజాలదని కూడా ఆయన విశదీకరించారు.

“ఇప్పుడు మనం చెయ్యవలసింది పని. దేశాన్ని శక్తివంతం, సౌభాగ్యవంతం, సర్వ సౌఖ్య సంకలితం చెయ్యడానికి మనం విశేషంగా కృషి సల్పవలసివుంది” అని ఆయన కాంగ్రెస్ వర్కర్లను ఉద్బోధించారు.

కొద్ది నెలలలో ఎన్నికలు

కొద్ది నెలలలోనే సాధారణ ఎన్నికలు జరుగనున్నవని, కాంగ్రెస్ వారంతా ఐకమత్యం కలిగి ప్రవర్తిస్తే అఖండమైన విజయాన్ని పొందగలరని సర్దార్ పటేల్ వక్కాణించారు.

స్టేట్‌కాంగ్రెస్ అఖిల భారత కాంగ్రెస్‌తో విలీనం కావడం కాలక్రమేణా జరగగలదనీ, తొందరపడవలదనీ ఆయనకాంగ్రెస్‌వారిని హెచ్చరించారు. తమలో తమకు వుండేవిభేదాలను రూపుమాపుకొని ప్రభుత్వానికి అన్నివిధాలా తోడ్పడమన్నారు.

ఎన్నికల తర్వాత ప్రజాప్రతినిధులే హైదరాబాదు పరిపాలనా బాధ్యతను తలదాల్చవలసి వున్నదని, తమలోతాము సామరస్యం సంపాదించుకొని ఏకత్రాటిపై నిలబడకపోతే ఆ తర్వాత వారు విచారపడవలసివస్తుందని తెలియజేశారు.

హైదరాబాద్ కాంగ్రెస్‌లో గల విభేదాలను గురించిచెపుతూ తమలో తాము పేచీలుపడుతుంటే అసలు సంస్థ ఉనికికే మోసం వాటిల్లుతుందన్నారు. ఎన్నో శతాబ్దాలదాస్యంనుంచి మొన్ననే బయటపడ్డామని, దేశాన్ని ఆర్థికంగా, సాంఘికంగా వారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెయ్యవలసి వున్నదని, తీరికలేనంతపని మనకువున్నదని అంటూ, మనలో మనం తగూలాడుకోడానికి తీరిక యెక్కడున్నదని ఆయన ప్రశ్నించారు.

హైదరాబాదు కమ్యూనిస్టులు

హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్‌బలం, పూర్వం, ఇప్పుడు ఎటువంటిదో అందరికీ తెలుసునని చెపుతూ, అది అఖిలభారత కాంగ్రెస్‌తో చేతులుకలిపి నిలబడవచ్చునని, అయితే అంతటి బలం దానికళ్లలో తనకు కనిపించడంలేదని, హైదరాబాదు కాంగ్రెస్ ఇంకా శైశవావస్థలో వున్నదని ఆయన అన్నారు.

హైదరాబాదు నేడు ప్రపంచ విఖ్యాతిని గడించిందని, దానికి కారణం నల్లగొండ, వరంగల్ జిల్లాలలో జరుగుతున్న కార్యక్రమమేనని చెపుతూ, అక్కడ జరుగుతున్న దుర్ఘటనలను తామంతా కలిసి ఆపవలసివున్నదన్నారు.

“సంఘ విద్రోహ శక్తులపట్ల మీలో కొందరికి సానుభూతి వుంటున్నది. మీలో కొందరికి, పోషకులుగా లేదా కనుక్కోవటమే ఒక్కొక్కసారి కష్టం కావచ్చు ఈ లోపాలన్నీ తొలగిపోవాలి కాంగ్రెస్ ఏకైకశక్తిగా బలపడాలి దానిలో అభిప్రాయ భేదాలు, విభిన్నాశయాలకు స్థానం లేదు ఇది మీకు అగ్నిపరీక్ష ఈ పరీక్షలో మీరు గెలవాలి” అని ఆయన అన్నారు

ఇప్పటికే హైదరాబాద్‌లో కాంగ్రెస్ చాల బలాన్ని సమకూర్చుకొన్నదని అంటూ, ఇంకా తక్కిన బలాన్నికూడా సాధించుకొని, సంపూర్ణ శక్తిగల సంస్థగా అది తయారైతే ఎదర రాబోయే మహత్తర బాధ్యతలను అది నిర్వహించగలదన్నారు.

పరిపాలనా బాధ్యతను ప్రజలమీద పెట్టి, ఆ భారాన్ని వదిలించుకోడానికి ఇండియా ప్రభుత్వం

(మిగతా 2 వ పేజీలో)

మెడిటరేనియన్ ప్రాంతంలో కొత్తగా దురాక్రమణ చర్యలు

అట్లాంటిక్ రాజ్యాలపై మాస్కో రేడియో విమర్శ

లండన్, అక్టోబర్ 5—

మధ్యప్రాచ్యంలో దురాక్రమణ చర్యలు జరపడం నిమిత్తం ఒక కొత్త కూటమి ఏర్పడనున్నదనీ, ఈ కూటమిలో టర్కీ, గ్రీస్, యూగోస్లావియాలు కూడా చేర్చుకొనబడుతున్నవనీ మాస్కో రేడియో నేడు ఆరోపించింది.

“ఈ ప్రాంతంలో ఇంపీరియలిస్టులు పెద్ద పెట్టున వేస్తున్న ఎత్తులలో ఈ చర్య తొలిమెట్టు మాత్రమే సూచిస్తుంది. అట్లాంటిక్ ఒడంబడికకు చెందిన పశ్చిమ మెడిటరేనియన్, దక్షిణ యూరపియన్ ప్రాంతాలలో ఇది ఒక భాగం కావచ్చు. దీనికి రాజకీయ కేంద్రం బహుశా రోమ్‌నగరంలోనే ఏర్పాటు చెయ్యబడుతుంది.” అని కూడా మాస్కో రేడియో ప్రకటన తెలుపుతున్నది.

మధ్యధరా ప్రాంతరక్షణలో గ్రీస్ సహకారం

వాషింగ్టన్, అక్టోబర్ 6—

మధ్యధరా ప్రాంతం రక్షణకు అట్లాంటిక్ రాజ్యాలుచేసే ప్రణాళికలతో సహకరించడానికి గ్రీస్ ఆమోదించినట్లు వాషింగ్టన్‌లోని గ్రీక్ రాయబారి నేడు అమెరికా విదేశాంగ శాఖకు తెలియజేశారు.

అట్లాంటిక్ రాజ్యాలకు ఆయుధ సహాయం

కౌన్సిల్ ప్రతినిధుల చర్చ

లండన్, అక్టోబర్ 5—

అట్లాంటిక్ కౌన్సిల్‌లోని 12 రాజ్యాల విదేశాంగ మంత్రుల ప్రతినిధులు మిస్టర్ చార్లెస్ స్పోఫర్డ్ (అమెరికా) అధ్యక్షతను ఈ నెల 17 వ తేదీనుంచి సమావేశాలు ప్రారంభించి అట్లాంటిక్ రాజ్యాల పునరాయుధధారణ కార్యక్రమానికి ద్రవ్య సహాయం సమకూర్చే ప్రణాళికలను సిద్ధంచేస్తారని తెలుస్తున్నది.

బ్రెజిల్‌లో ఎన్నికల ఫలితాలు

మాజీ అధ్యక్షునకు విజయం

కలడే సూచనలు

రయోడిజనీరో, అక్టోబర్ 5—

15 సంవత్సరాలపాటు అధ్యక్షుడుగా వుండి 1945 లో పదచ్యుతినందిన జనరల్ గెట్యూలియో వర్గాస్‌కే మంగళవారంనాటి ఎన్నికలలో ఎక్కువగా వోట్లు వస్తున్న సూచనలు కానవస్తున్నవి.

అనధికార పూర్వంగా ఎన్నికల ఫలితాలను గురించి వచ్చిన వార్తలను బట్టి జనరల్ వర్గాస్‌కు 61,402 వోట్లు, నేషనల్ డెమోక్రాటిక్ యూనియన్ అభ్యర్థి ఎడ్వర్డ్స్ గోమెజ్‌కు 31,214 వోట్లు, ప్రభుత్వ పక్షం అభ్యర్థి క్రిస్టియానో మెక్ మడోకు 22,112 వోట్లు వచ్చినవని తెలుస్తున్నది

ఎన్నికల ఫలితాలు అధికారపూర్వకంగా ప్రకటించడానికి ఒక నెల పట్టుతుంది.

క్వెమోయ్ దీవిపై కమ్యూనిస్టుల కాల్పులు ?

చాంగ్ ప్రతినిధి ప్రకటన

తైపే, అక్టోబర్ 6—

చైనా తీరంలో హాంగ్‌కాంగ్‌కు ఎగువగా 300 మైళ్ళ దూరంలో గల నేషనలిస్టుల దీవి క్వెమోయ్ మీద కమ్యూనిస్టులు కాల్పులు జేశారని నేడు నేషనలిస్టులు ప్రకటించారు

చాంగ్-కై-షేక్ రక్షణ కార్యాలయం ప్రతినిధి క్రిందివిధంగా అన్నారు:

“మంగళవారంనాడు క్వెమోయ్ దీవి మీద చైనీస్ కమ్యూనిస్టులు దానికి ఆరుమైళ్ల ఉత్తరాన గల దీవినుంచి 40 గుండ్లు కాల్చారు. అంతకు ఐదురోజులముందు 100 గుండ్లు కాల్చారు.

క్వెమోయ్ సమీపాన కమ్యూనిస్టుల వశంలో గల దీవిలో వారికి సాయుధమైన 500 పడవలు వున్నాయి”

ఇండో-చైనాలో ఫ్రెంచి సైన్యాల తిరోగమనం

సైగాన్, అక్టోబర్ 5—

చైనా సరిహద్దులో కీలకమైన ఇండో-చైనా పట్టణం కావోబంగ్‌ను కాళీచేసిన ఫ్రెంచి సైనికులు ప్రస్తుతం దానికి ఆగ్నేయ దిశలో 12 మైళ్ళకు పైన వున్నారని నేడు ఫ్రెంచి సైనిక కార్యాలయం వారు ప్రకటించారు

కావోబంగ్‌కు 30 మైళ్ళ దూరాన గల తక్కేమంచి వాయవ్యంగా వెళుతున్న ఫ్రెంచి పారాచూట్ సైనికులు, మొరాకో సైనికులు ఇప్పటికీ హోచిమిన్ సైనికుల ప్రతిఘటన నెదుర్కొంటున్నారు. కావోబంగ్‌నుంచి వస్తున్న నిర్వాసుల మార్గాన్ని కాపాడడానికై వీరు ఒక రక్షణ స్థానంలో వున్నారు.

సైగాన్‌కు నైరుత్యంగా 100 మైళ్ల దూరంలో వున్న మ్యతబీవద్ద, సైగాన్‌కు ఉత్తరాన 12 మైళ్ల దూరంలోవున్న ఆప్తన్‌వద్ద ఫ్రెంచి సైనికులు “అమోఘస్థానిక విజయాలు” పొందారని ఒక ఫ్రెంచి సైనిక కార్యాలయ ప్రకటన తెల్పుతున్నది.

బాల్కన్ రాజ్యాలలో మానవ స్వత్వాల ఉల్లంఘన

లేక్‌సక్సెస్, అక్టోబర్ 5—

శాంతి ఒడంబడికలలోని మానవ స్వత్వాలకు సంబంధించిన సూత్రాలను ఉల్లంఘించినందుకు మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘం నేడు బల్గేరియా, హంగెరీ రుమేనియాలను నిరసించింది.

ఈమూడు బాల్కన్ రాజ్యాలలోను మత విషయకంగాగాని, ఇతరత్రాగాని ప్రజలను హింసించినట్లు నిదర్శనలేవైనా తమ వద్దవుంటే పంపవలసినదిగా కోరుతూ ఆస్ట్రేలియా ప్రతిపాదించిన తీర్మానాన్ని రాజకీయ సంఘం ఆమోదించింది. ఇది ఇప్పుడు జనరల్ అసెంబ్లికి పంపబడుతుంది.

మిత్రరాజ్యసమితి అసెంబ్లీ సభ

అరబ్‌లీగ్‌ను ఆహ్వానించడానికి ఉపసంఘం ఆమోదం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 5—

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలలో పరిశీలకుడుగా పాల్గొనడం నిమిత్తం అరబ్‌లీగ్ కార్యదర్శి అబ్దుల్ రహమాన్ అజ్జాంపాషాను ఆహ్వానించడానికి మిత్రరాజ్యసమితి న్యాయ సమస్యల సంఘం నేడు ఆమోదించింది.

ఇజ్రాయెల్ ఒక్క రాజ్యమే దీనికి ఆక్షేపణ తెలిపింది.

48 రాజ్యాలు అనుకూలంగా వోటు వేశాయి. ఏడు రాజ్యాలు తటస్థంగా వున్నాయి.

కొన్ని రాజ్యాలకు ప్రాతినిధ్యం వహించే సంస్థలను ఆహ్వానించడానికి అనుగుణంగా మిత్రరాజ్య ప్రణాళిలో ఏ సూత్రంలేనందున తాము వోటింగ్‌లో పాల్గొనమని రష్యా ప్రతినిధి అన్నారు.

ఈ ఆహ్వానంతో అరబ్ లీగ్‌ను ప్రాంతీయ సంస్థగా గుర్తించినట్లు కాగలదనే ఇజ్రాయెల్ అభ్యంతరం చెప్పింది.

లాటిన్ అమెరికా రాజ్యాల తరఫున కూడా ఒక పరిశీలకుడు వున్నాడు.

ఈ నిర్ణయాన్ని ఇక జనరల్ అసెంబ్లీ ఆమోదించవలసివుంది.

దేశంలో జరగనున్న ఎన్నికలలో అవినీతి నిరోధానికి చర్యలు

—ఇండియా ప్రభుత్వం తలపెట్టిన కొత్త బిల్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 5—

ఎన్నికలలో వోటర్లచేత తమ వోటును నమోదు చేయించడానికి అభ్యర్థులు కాని, వారి తరపున ఏజెంట్లు కాని ఏవిధమైన బండ్లను అద్దెకు పుచ్చుకోవడం లేదా కిరాయికి కట్టించడం నిషేధిస్తూ, ఎన్నికల నిర్వహణ బిల్లు పాఠంలో కొన్ని క్లాజులు పొందుపరుపబడినట్టు తెలుస్తున్నది.

ఈ బిల్లుపాఠం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలనకు పంపబడింది.

ఈ బిల్లులో ఇంకా క్రింది అంశాలుకూడా పొందు పరుపబడినట్టు తెలుస్తున్నది.

ఈ బిల్లులో జనరల్ ఎన్నికలు నిర్వహింపబడవలసిన తీరు స్టేట్‌కౌన్సిల్ సభ్యుల పదవీకాల పరిమితి, రాష్ట్ర కౌన్సిల్ సభలకాల పరిమితి, అప్పుడప్పుడువచ్చే ఖాళీలను భర్తీ చేయడానికి అవలంబించవలసిన విధానం, ఎన్నికల ఏజెంటుల నియామకం, ఎన్నికల వ్యయం, ఎన్నికల దరఖాస్తులను పూర్తిచేయవలసిన విధానం; వాటిని పరిష్కరించవలసిన పద్ధతి ఎన్నికలలో అవినీతి నిర్వచనం ఆ సందర్భాలలో విధించదగిన శిక్షలు ఈ వివరాలన్ని పొందుపరుపబడి వున్నవి

ఈ బిల్లువల్ల ప్రభుత్వం నిషేధించదలచిన ఒక అంశం ఎన్నికలలో తమ వోటును నమోదు చేయడానికి వోటర్లను తీసుకువెళ్లడానికి అద్దెకుగాని, కిరాయికిగాని, బండను అభ్యర్థిగాని అతని తరపున ఏజెంటుకాని ఏర్పాటు చేయడం.

ఏదైనా అభ్యర్థి తరపున మతంలేదా జాతీయ చిహ్నములైన చరాఖా, జాతీయ పతాకం, గాంధీజీ పేరుతోప్రజ్ఞప్తి చేయడాన్ని కూడా నిషేధించడానికి ఈ చట్టంలో అవకాశం కల్పించబడింది.

అక్రమ విధానాలకు అవినీతి వర్తనలకు బ్రిటన్, కెనడాలలో వలె రెండింటికి గల తేడాను నిర్వచించడానికి ఇందులో ప్రయత్నం జరిగింది

పార్లమెంటరీ నియోజక వర్గం వోటర్ల జాబితాలో పేరు వుంటే ఎవ్వరైనా పార్లమెంటుకు అభ్యర్థిగా నిలబడవచ్చునని, అదే పద్ధతి రాష్ట్రశాసన సభలకు కూడా వర్తిస్తుందని ఇందులో సూచించబడింది అభ్యర్థుల అర్హతలకు సంబంధించి నంతవరకు 1935 చట్టంలోవిఅంశాలే అనుసరణీయములని భావించ బడుతున్నది.

ఇక నామినేషన్, డిపాజిట్లు వీటన్నింటికి సంబంధించినంతవరకు ప్రస్తుత శాసనమే యథాతథంగా చెల్లగలదని భావించబడుతున్నది.

నామినేషన్ పత్రాలలో గుమస్తాల పొరబాటులను సవరించడానికి రిటర్నింగ్ ఆఫీసర్లకు అధికారం ఇవ్వబడింది.

షెడ్యూల్డు జాతుల షెడ్యూల్డ్ ట్రైబ్స్ అభ్యర్థులకు ప్రత్యేకవ్యవస్థ చేర్పాటు బడింది. తగిన అర్హతలున్న పక్షంలో ఈ షెడ్యూల్డ్ జాతి అభ్యర్థులు జనరల్ నియోజక వర్గాలకు నిలబడడానికి కూడా అవకాశం కల్పించ బడింది.

ఈ బిల్లును అనుసరించి విదేశాలలో ఉన్న సైనికులు, ఇండియా ప్రభుత్వోద్యోగులు వారి భార్యలతో సహా తమ వోట్లను పోస్టుద్వారా పంపించడానికి అవకాశం కల్పించబడింది.

గ్రామీణ నియోజక వర్గాలలో ‘డిస్ట్రిబ్యూటెడ్ వోటింగ్’’కు అవకాశం కల్పించబడుతున్నది ఈ పద్ధతి ప్రకారం ప్రతివోటరుకు ఎంతమంది అభ్యర్థులు వున్నారో అన్ని వోట్లు వుంటాయి కాని ఏ వోటరూ కూడా ప్రతి అభ్యర్థికి ఒక వోటు కన్నా ఎక్కువ వేయడానికి అవకాశం లేదు.

ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టం ప్రకారం డిటెయిన్ చేయబడిన వ్యక్తిగాని లేదా ఖైదు శిక్ష విధించబడిన వ్యక్తిగాని లేదా ద్వీపాంతరవాస శిక్ష విధించబడిన వ్యక్తిగాని లేదా చట్ట ప్రకారం పోలీసు నిర్బంధంలోవున్న వ్యక్తిగాని తన వోటును నమోదు చేయడానికి లేదు

ఏదైనా నియోజక వర్గంనుంచి పార్లమెంటుకు, లేదా స్టేట్ కౌన్సిల్‌కు ఎన్నికలు జరగాలని ప్రెసిడెంటు నోటీసులు జారీచేయగలడని రాష్ట్రశాసన సభలకు గవర్నర్ ప్రకటించగలడని పేర్కొనబడింది.

రాష్ట్రశాసన సభకు నూతన రాజ్యాంగం క్రింద తొలిసారిగా ఎన్నికలు ఎలెక్షన్ కమిషన్ ప్రకటించిన తేదీలలో జరుగగలదు

కూర్గు ఆజ్మీర్‌లలో ప్రతిరెండేసి సంవత్సరాలకు స్టేట్ కౌన్సిల్‌కు వంతులప్రకారం ఎన్నికలు జరగాలని సూచించబడింది.

ఇక ఒక ఎన్నికను ఎలెక్షన్ ట్రిబ్యునల్, అవినీతి జరిగిందని రుజువైనప్పుడు రద్దు చేయవచ్చును

ఒకవేళ ఎన్నికలలో ఇద్దరు అభ్యర్థులకు సమానంగా వోట్లు వచ్చినప్పుడు బ్రిటన్‌లోవలె ఎన్నికల ట్రిబ్యూనల్ లాటరీవేసి గెల్చిన అభ్యర్థిని నిర్ణయించవచ్చును, ఎన్నికల ట్రిబ్యునల్ ఉత్తరువులపై పిటిషన్లను రాష్ట్రంలో హైకోర్టుకు ఏది హేను రోజులలోగా దాఖలు చేసుకోవలసి వున్నది

ఇంక ఎన్నికల నేరాలకు సంబంధించి ఒకరి పేరుతో మరొకరు వోటు చెయ్యడం నేరంగా పరిగణింపబడుతున్నది.

ఎన్నికలు జరుగవలసిన తీరును గురించి ఎన్నికల కమిషన్‌తో సంప్రతించి తగు నిర్ణయాలు చెయ్యడానికి ఈ బిల్లుప్రకారం కేంద్రప్రభుత్వానికి అధికార మివ్వబడుతున్నది.

మిత్రరాజ్య సైన్యాలు 38 వ అక్షాంశరేఖ దాటగానే చైనాతో యుద్ధం తథ్యమట

టోకియో, అక్టోబర్ 5—

ఉత్తర కొరియాలో ప్రవేశించడానికి అమెరికన్ సైన్యాలు కేంద్రీకరించబడుతూవుండగా, బ్రిటిష్ కామన్వెల్త్ సైనికులు 38 వ అక్షాంశరేఖపై నూతన స్థానాలకు పంపబడుతున్నాయి ఇదే సమయంలో విశేషంగా ఉత్తర కొరియన్ సైన్యాలు ప్యాంగ్‌యాంగ్‌కు ప్రయాణం కట్టినవి.

జనరల్ మెకార్థర్ తన సైన్యాల్ని చేరవేస్తున్న మధ్య రంగంలో, 38 వ అక్షాంశ రేఖకు కొలది మైళ్ల ఉత్తరాన ఉత్తరకొరియన్‌లు తమ పూర్వపు స్థానాలను కట్టుదిట్టం చేసుకొంటున్నారట.

నేడు బ్రిటిష్ సైనికులు ఉత్తర దిశగా 38 వ అక్షాంశరేఖ సమీపానికి విమానాలలో కొనిపోబడ్డారు బ్రిటిష్ కామన్వెల్తు సైన్యంలోని ఇతర సైన్యాలు రోడ్డుద్వారా వెళ్ళాయి వీటిలో రెండు బ్రిటిష్‌దళాలు, ఒక ఆస్ట్రేలియన్ దళం వున్నాయి

వ్యయప్రయాసలతో కూడిన ఈ చర్యలను బట్టి త్వరలో 38 వ అక్షాంశరేఖ లోపలకు అన్ని సైన్యాలు వెళ్ళాలని జనరల్ మెకార్థర్ ఉత్తరువు చెయ్యవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు ఈ సైన్యాలలో బ్రిటిష్ కామన్వెల్త్ సైనికులు సరిహద్దు సమీపాన ఇదివరకే పునర్నిర్మాణం చెయ్యబడిన అమెరికన్ సైనికులు, త్వరలో సరిహద్దుకు రాగల ఫిలిప్పీన్స్ సైనికులు వుండగలరు

కొరియా యుద్ధ సందర్భంగా మిత్ర రాజ్య సైన్యాలు ఈసారి తీసుకోదగు చర్యగురించి మిత్రరాజ్యసమితి ఒక నిశ్చయానికి రానుండగా, అమెరికన్ సైన్యాలు 38 వ అక్షాంశరేఖను సమీపిస్తున్నాయి.

బ్రిటిష్, అమెరికన్, దక్షిణకొరియన్ సైన్యాల్ని కలుసుకోడానికై ఫిలిప్పీన్స్ దళాలు … ఎగువకు పంపబడగలవని భావించబడుతున్నది ఒక సయాం దళంకూడా అప్పుడే కొరియాచేరింది.

తూర్పుతీరంలో దక్షిణ కొరియన్‌లను ప్రతిఘటిస్తున్న 2,250 మంది ఉత్తర కొరియనులు వెనుకడుగు వెయ్యలేదు. వన్‌సాన్‌కు వెళ్ళే రోడ్డులో చాంగ్‌జన్‌కు ఉత్తరాన మూడుమైళ్ళలో ఈ పోరాటం జరుగుతున్నది. దక్షిణ కొరియన్‌లు అదనంగా కూడా సైనికదళాలను తెచ్చి, యుద్ధ విమానాలు ఉత్తర కొరియనులపై దాడులు జరపాలని కబురుపంపారు

రోడ్లలో నాటబడిన మందుగుండు గనులవల్ల, ముండ్ల తీగెలవల్ల కందకాలవల్ల దక్షిణ కొరియన్‌లకు విశేషంగా ఆటంకాలు కలుగుతున్నవి ఉత్తర కొరియన్‌లు అత్యంతతీవ్రంగా పోరుసాగిస్తున్నారు.

దక్షిణ కొరియాలో ఉత్తర కొరియన్ గెరిలా సైనికులు మరింత విజృంభించారు పదిమందినుంచి 1000 మంది వరకు దళాలుగా విడిపోయి వీరు గత 48 గంటల నుంచి ఇంతకు ముందుకంటె తీవ్రంగా ముట్టడులు జరుపుతున్నారు

ఉత్తర కొరియన్ గెరిల్లాదళాలు ముఖ్యంగా ఆహారపదార్థాలకై గ్రామాలపై ముట్టడులు జరుపుతున్నారట ఏమైనా, మిత్రరాజ్య సైన్యాల సప్లయి మార్గాలకు వీరు ప్రమాదకరమని భావించబడుతున్నది.

ఉత్తర కొరియన్‌లు దాగివున్న ఒక ప్రాంతంలోకి అమెరికన్ గస్తీ సైనికులుగల మోటారు లారీ వెళ్ళి చిక్కుపడ్డది వారిని కాపాడడానికై ఒక పదాతి సైనికదళం, కొన్ని టాంకులు వెళ్ళవలసి వచ్చింది.

అగ్రరంగాలలో మిత్రరాజ్య సైన్యాల వెనుక విధ్వంసకకాండ జరుపబడుతున్నది రోడ్లలో మందుగుండు గనులు నాటబడు తున్నాయి.

ఇప్పటికీ కొన్ని ఉత్తర కొరియన్ దళాలు గ్రామ్య ప్రాంతాలలో తచ్చాడుతున్నాయి వాటిలో ఒక్కొక్క దానిలో 2,000 మందివరకు సైనికులు వున్నారు. 38వ అక్షాంశరేఖ దాటి ఉత్తర కొరియాలోకి పోవాలని వారు ప్రయత్నిస్తున్నారట. కాని, వారిలో అధిక సంఖ్యాకులకు తుపాకులు కూడా లేవట

కొరియన్ అధికారులు ఆహార సమస్యను, నిర్వాసితులకు వసతి సమస్యను పరిష్కరించుకొనడంలో సహాయపడడానికై మిత్రరాజ్యసమితికి చెందిన సివిల్ వుద్యోగులు సోల్‌కు వచ్చారు.

అత్యున్నత చైనీస్ అధికారులను ఉదహరిస్తూ అతడిలా క్రింది విధంగా వివరించారు.—

“మెకార్థర్ సైన్యాలు 38 వ అక్షాంశరేఖను దాటి దాటగానే చైనీస్ సైన్యాలతో యుద్ధం జరపవలసివస్తుందనడంలో సందేహంలేదు.”

కొరియా భావిపట్ల నిన్న మిత్రరాజ్యసమితి రాజకీయసంఘంలో ఆమోదించబడిన ఎనిమిది రాజ్యాల తీర్మానంపై ఈ వ్యక్తి వ్యాఖ్యానంచేస్తూ యిలా అన్నాడు:

‘కొరియాలో తీవ్రతర యుద్ధాన్ని నివారించగల అవకాశాలు సన్నగిల్లినవి దూరప్రాచ్యంలో యుద్ధం కొరియా దాటిపోకుండా వుండేదానివని మాత్రమే ఎవరైనా ఆశించవలసివుంది’

కొరియా యుద్ధంలో తాజా పరిస్థితిగురించిన వార్తలు, కొరియానుగురించిన మిత్రరాజ్యసమితి చర్చలు మున్నగునవి పెకింగ్‌లోని చైనా పత్రికలు గత మూడురోజులనుంచి ప్రకటించకపోవడం చాలా విచిత్రంగా వుంది.

ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి కలుసుకున్న చైనీస్ అధికార వర్గాలవారుగాని, వారి సన్నిహితులుగాని కొరియా సమస్యగురించి వసేమీ చర్చించమన్నారు. దీనినిబట్టి, చైనీస్ నాయకులు అత్యంత ప్రధాన నిర్ణయాలు చేస్తున్నారని …

చైనా ప్రతినిధులు పాల్గొనకుండా కొరియా విషయమై మిత్రరాజ్యసమితి ఎటువంటి నిర్ణయం చేసినా, దానిని చైనా ప్రభుత్వం అంగీకరించదని మాత్రమే అధికార వర్గాలవారు తలపోస్తున్నారు.

మెకార్థర్ ముందడుగు వెయ్యడానికి అనుమతి యిచ్చినట్లేనట

లండన్, అక్టోబర్ 5—

కొరియాపై మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో తీర్మానం చెయ్యడం, జనరల్ మెకార్థర్ 38 వ అక్షాంశరేఖనుదాటి ఉత్తర కొరియానంతను వశపరచుకోవలసిందని ఆదేశం యివ్వడమేనని అనేక బ్రిటిష్ పత్రికలలో వ్యాఖ్యానించబడింది.

జనరల్ అసెంబ్లిలో ఆంగ్లో-అమెరికన్ కూటమి రాజ్యాలు రాజకీయ సంఘంవారి తీర్మానంలోని ధోరణినే అనుసరించగలవని ప్రోగ్రెసివ్ వర్గాలవారు చింతిల్లుతున్నారు.

ఆస్ట్రేలియా, చైల్, హాలెండ్, పాకిస్థాన్, ఫిలిప్పీన్స్‌లతో కొత్త కొరియా కమిషన్‌ను నియమించడమంటే, కొరియాపై అమెరికా ప్రాబల్యాన్ని సుస్థిరం చెయ్యడమన్నమాట అని బాధ్యతాయుతులైన బ్రిటిష్ వర్గాలవారంటున్నారు.

కొత్త కొరియా కమిషన్‌లో ఏడవ స్థానానికి అంగీకరించవలసిందని ఇండియాను బ్రిటన్ కాన్వాస్ చేస్తున్నదని ఇక్కడ భావించబడుతున్నది

మిత్రరాజ్య సైన్యాలు ఉత్తర కొరియాలో ప్రవేశిస్తే....

చైనాతో యుద్ధం తథ్యమట

పెకింగ్, అక్టోబర్ 5-

“కొరియాలో పెద్ద యుద్ధం ఇప్పుడు ఇంతా మించు… తథ్యమైనట్లే కానవస్తున్నది’ అని … వర్గానికి చెందిన ఒక అభిజ్ఞుడు నేడన్నాడు.

ఇండియాను ఇండొనీసియా అనుసరించ వచ్చునట

జకార్తా, అక్టోబర్

ఇండియా ధోరణినే త్వరలో ఇండొనీసియా అనుసరించ వచ్చుననీ, మిత్రరాజ్య 38 వ అక్షాంశ రేఖను దాటడానికి … తెల్పగలదనీ నేడిక్కడ అభిజ్ఞవర్గాల వారి…

కొరియాపట్ల ఇండొనీసియా వైఖరి … దించడానికై ప్రస్తుతం ప్రభుత్వ వర్గాలలో జరపబడుతున్న చర్చల ఫలితం పైన పేర్కొన్నరీతిగా వుండవచ్చునని ఈ వర్గాలవారన్నారు.

మిత్రరాజ్యసమితిలో ఇండియా విధానాన్నే ఇండొనీసియాకూడా అనుసరించడంతో మిత్రరాజ్యసమితిలో తన పాత్రను ప్రారంభించాలని ప్రభుత్వ వర్గాలవారు తలపోస్తున్నారు.

అల్లామామిష్రికి విడుదల

లాహోర్, అక్టోబర్ 5—

ఖాక్సార్ నాయకుడుగా పేరుగాంచిన అల్లామా మిష్రీ నిన్న అరెస్టు గావించబడి, నేడు బెయిలుమీద విడుదల చేయబడినారు.

ఆయన కుమారు లిద్దరూ కూడా విడుదల చేయబడినారు.

సాంగ్లీలోకృష్ణానదీతీరం ప్రక్కన 208 తుపాకి తూటాలు బుధవారంనాడు పోలీసులకు దొరికినవి. ఈ సంగతి కాలేజీలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులు చెప్పగా వారికి దొరికినవి.

"ఉదయ బాల"

పిల్లల మాసపత్రిక భీమవరం

గమనిక

పజిలు నెం. 3 లో 2 అడ్డము 2 నిలువులోను 2 నిలువు 2 అడ్డములోను పడింది కాబట్టి పజిలులో పాల్గొనేవారు గమనించాలి ఇప్పుడు పంపివేసినవారు ఎంట్రీ ఫీ లేకుండా సరిగా ఇంకొక కాగితము వ్రాసి పంపండి.

ముగింపు తేది 20 అక్టోబరువరకు పొడిగించారు. నవంబరు సంచిక ఈనెల 24 వ తేదీకే వెలువడును. ఏ జంట్లు కావలసిన కాపీలకు వెంటనే డబ్బు పంపండి.

సంగీతపు పోటీలు

విశాఖ పట్టణమందు శ్రీ విజయత్యాగరాజ సంగీతసభవారు నవంబరు 18, 19, తేదీలలో ఈ క్రింది సంగీతపు పోటీలుజరిపి సువర్ణపతకములను బహూకరింతురు.

(1) ఫ్రీలగాత్ర సంగీతపుపోటీకి 50 రూ॥ విలువగల జాగర్లపూడి జానకమ్మ సువర్ణపతకము. (2) వీణావాద్య సంగీతపుపోటీకి 50 రూ॥ విలువగల "కత్తిరిశెట్టి బాలకృష్ణ" సువర్ణపతకము (3) గాత్ర సంగీతపుపోటీకి 100 రూ॥ విలువగల త్యాగరాజస్వామి సువర్ణపతకము. దరఖాస్తులకు ఆఖరుతేదీన నవంబరు 3. పోటీల నియమావళియు, యితర వివరములను తెలిసికొనగోరువారు ఈ క్రింది చిరునామాకు వ్రాయ కోరుచున్నాము.

మహారాణీపేట విశాఖపట్నం 1-10-1950 } గోటేటి వెంకన్నపంతులు గౌరవకార్యదర్శి.

విజయసింధూరము
స్త్రీల హిస్టీరియా వ్యాధులకు అమృతము
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ.
ఏలూరు.

అక్టోబరు 7-వ తేదీన వెలువడుతుంది :
సంధ్య అతి నవ్య సాహితీ పత్రిక
వ్యవస్థాపకులు: నంద్యాల కోటిరెడ్డి
సంపాదకులు: అనిసెట్టి : గంగినేని.
ప్రఖ్యాత రచయితల వ్యాసాలుమాత్రమేవుంటాయి
1/8 "డెమ్మీ 64 పేజీలు : విడిప్రతి రు. 0-6-0
సం॥ చందా రు. 9-0-0. అర్ధసంగచందా రు 4/8
ఏజంట్లకు 25% కమీషను యివ్వబడును.
మీ కాపీకై నేడే వ్రాయండి.
మేనేజరు: సంధ్య కార్యాలయం.
నరసరావుపేట

శ్రీ శ్రీ కోన్యుల వరలక్ష్మిగారు, మద్రాసు నగరములో సెప్టెంబరు 18 తేదీని. చిన్నవయస్సులో స్వర్గస్థులైరి. ఈమె భర్త కోన్యుల పున శోత్తముగారు మద్రాసు యింజనీరింగ్ కాలేజీలో పనిచేయుచున్నారు. మద్రాసులో మన వైద్యులందరు ఎంత చికిత్స చేసినను అకాల మరణము తప్పనందుకు ఆమె భర్తగారు. బంధువులు చింతించుచున్నారు. ఆమె ఆత్మకు శాంతి కలుగుగాక!

ప్రకటన

ఆంధ్ర టూరింగులో పెర్మెనెంటు సినిమాలో ఆపరేటరుగా పనిచేయుటకు మావద్ద యిద్దరు లయిసెన్స్ ఆపరేటర్లు వున్నారు. కావలసినవారు యీ దిగువయడ్రసుకు వ్రాయవలెను

Sagi Venkatasubbaraju & Sons.
Sivaramakrishna Palace, Anakapalle.

నోటీసు

(మదరాసు స్టేట్ యెయిడు టు ఇండస్ట్రీస్ 1922—ఆక్టు 5—1923 ప్రకారం)

శ్రీ. ఆతులు పాలిశెట్టి మూర్యం, వమ్మిన [illegible] ప్రొప్రయిటర్లు శ్రీ సత్యనారాయణ ఆఖర్ వర్స్ త్రినీత ఇంజనీరింగువర్క్సు, జూట్ బేలింగుప్రెస్, బొందూరు, చీపురుపల్లి తాలూకా విశాఖపట్నం జిల్లా; వారు ముడిపదార్థముల సేకరణచేయునిమిత్తం గోడవున్లు కట్టుటకు,మరియు వారి వ్యాపార పెట్టుబడినిమిత్తమై మద్రాసు ప్రభుత్వమునకు పైచట్టంమేరకు రూ. 1,40,000 లకు దరఖాస్తు పెట్టియున్నారు. అట్లు యీ పైకం వారికి మంజూరుచేయుటలో ఎవరి కేవిధమైన ఆక్షేపణ ఉన్నయెడల, మద్రాసు ప్రభుత్వపు వాణిజ్య పారిశ్రామిక డైరెక్టరువారికి, యీ ప్రకటన తేదీనుండి ఒక నెలలోపల దరఖాస్తు పెట్టవలెను. [illegible]నము, పూర్తిపేరు, ఆక్షేపణలు వాటి కారణములు వివరముగా తెలుపవలయును.

మద్రాసు ప్రభుత్వ వాణిజ్య పారిశ్రామిక డైరెక్టరువద్ద స్వయముగాకూడా తమ ఆక్షేపణలు విన్నవించవచ్చునని తెలుపడమైనది. ఆక్షేపణున్నచో, వాటిని మద్రాసు కెథిడ్రల్ పోస్టుకు సంబంధించిన మాకీస్ గ్రార్డెన్సులో విచారణ జరుపబడు తేదీ తరువాత ప్రకటింపబడును.

డైరెక్టరు
వాణిజ్య పారిశ్రామికశాఖ
మదరాసు ప్రభుత్వము
మెక్కేన్‌గార్డన్స్ కెథిడ్రల్ పోను, మద్రాసు

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1950 అక్టోబరు 7, శనివారం

ఎక్కడి కెక్కడ?

ప్రజాస్వామ్య సూత్రాలకు కట్టుబడిన ఏ సంస్థలోనైనా ప్రతి సభ్యుడికీ స్వాభిప్రాయాన్ని ప్రకటించేందుకు గాని, ఇతరుల అభిప్రాయాలతో భేదించేందుకుగాని సంపూర్ణమైన స్వేచ్ఛ, హక్కులున్నవి.

వ్యక్తి ఎంత గొప్పవాడైనా బహుజనాభిప్రాయాన్ని పాంటించవలసినవాడే గాని పదుగురిమీద తన నిర్ణయాలను విధించేందుకు వీలులేదు. ప్రజాస్వామికానికీ, నియంతృత్వానికీ ఉన్న ప్రధాన వ్యత్యాసమే ఇది. నియంతృత్వంలో వ్యక్తి స్వాతంత్ర్యం సున్న. స్వాభిప్రాయ ప్రకటనకు అవకాశం శూన్యం. నచ్చినా నచ్చకున్నా ఒకరిచెప్పు చేతలకు పదుగురు లోబడి వుండక తప్పదు.

ప్రజాస్వామికంలో వ్యక్తికి ఈ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ఉన్నమాట వాస్తవమే అయినా ఒక్క షరతుకు మాత్రం అవి లోబడివుంటవి. ఒక సంస్థకు సంబంధించిన సభ్యులందరు ఏ విషయంపైగాని ఒక నిర్ణయానికి వచ్చేవరకు తమతమ అభిప్రాయాలను ప్రకటించేటందుకూ, తమకు అంగీకారంగాని పరాభిప్రాయాలను ఖండించేటందుకూ సంపూర్ణ స్వాతంత్ర్యం వ్యక్తుల కున్నది. బహుజనాభిప్రాయాన్ననుసరించి ఒక నిర్ణయానికి వచ్చిన పిమ్మట మాత్రం ఆ సంస్థకు సంబంధించిన ప్రతి వ్యక్తీ, అతః పూర్వం తన అభిప్రాయం ఎలాఉన్నప్పటికీ, బహుజనాభిమతానికి బద్ధుడై తీరాలి. అప్పటికీ ఆ నిర్ణయం తన అంతరాత్మకు విరుద్ధమని తోచేట్టుంటే ఆ సంస్థనుంచి తాను వైదొలగవలసిందే గాని, అం[illegible] బహుజనాంగీకృతమైన నిర్ణయాలను [illegible]స్వామిక సంస్థ[illegible]న్నిటిపట్లా వర్తించవలసిన సామాన్య ధర్మం ఇది.

పండిట్ నెహ్రూ భారత ప్రభుత్వానికి విదేశాంగమంత్రే గాదు, ప్రధానామాత్యుడు కూడా. భారత వైదేశిక విధానానికి బాధ్యత యావత్తు ఆయనదే. బినప్పటికీ నెహ్రూ కాంగ్రెసువాది కాబట్టి కాంగ్రెసు ఆమోదించినంతవరకే అతని విధానాలకు చెల్లుబడి.

నాశిక్ కాంగ్రెస్ మహాసభ నెహ్రూ వైదేశిక విధానాన్ని నిస్సంకోచంగా, యధాతధంగా అంగీకరించింది. కాంగ్రెస్ ఆమోదముద్ర పడిన తరువాత తిరిగి ఆ విషయమై ప్రతివాదం లేవదియ్యడం కాంగ్రెసువాదుల కెంతమాత్రం పాడికాదు.

బొంబై మేయరు శ్రీ యస్. కె. పాటిల్ గత మంగళవారం బొంబై రోటరీ క్లబ్బులో ప్రసంగిస్తూ ఇండియా ఇటు ఆంగ్లో-అమెరికా వర్గంలోనో, అటు సోవియట్ రష్యా కూటంలోనో చేరవలసిందే గాని మధ్యే మార్గం అవలంబించరాదంటూ నేటి భారత ప్రభుత్వపు వైదేశిక విధానాన్ని తీవ్రంగా విమర్శించారు.

నెహ్రూ విధానం సమంజసమా, అసమంజసమా అన్న విషయం ప్రస్తుతం కాదు. దానిని సమర్థించడం కూడా ఇప్పుడు మాపని కాదు. నెహ్రూ విధానం వివిధ దేశాలలో పెక్కుమంది ప్రాజ్ఞుల ప్రశంసలను పొందుతూ ఉండవచ్చు. ఆంగ్లో-అమెరికనులకు గాని, సోవియట్ రాజ్యవర్గానికి గాని పూర్తిగా తృప్తికరం కాకపోనూ వచ్చు.

ఆ విషయం ఏమైనప్పటికీ, పాటిల్ గారివంటి ప్రముఖ కాంగ్రెస్‌వాది బాహాటంగా భారత ప్రధానామాత్యుని విధానాలను ఖండించవచ్చునా అన్నదే ప్రస్తుత సమస్య.

అందుకోనూ శ్రీ పాటిల్ కేవలం కాంగ్రెస్ ప్రముఖుడేగాదు, బొంబై రాష్ట్ర కాంగ్రెస్‌కమిటీ అధ్యక్షుడుగా, కాంగ్రెస్ వర్కింగ్‌కమిటి సభ్యుడుగా కాంగ్రెస్‌సంస్థలో ఉన్నతాధికార పదవుల నధిష్ఠించి వున్నవాడు. అట్టి వ్యక్తి కాంగ్రెస్ మహాసభ ప్రతినిధులచే ఏకగ్రీవంగా ఆమోదించబడిన నిర్ణయాలను బహిరంగంగా వాదప్రతివాదాలకు, ఖండనమండనాలకు గురి చెయ్యడం కాంగ్రెస్ ప్రతిష్ఠకు గాని, కాంగ్రెస్ కట్టుబాటుకుగాని ఎంతవరకు సహాయకారి కాగలదు?

"అమానుష ప్రజ్ఞావంతుడైన పండిట్ నెహ్రూను విదేశాంగ మంత్రిగా బడయడం ఇండియా అదృష్టమే"నని ఒక చెంప పొగడుతూ, "ఒక దేశంయొక్క వైదేశిక విధానం ఒక్కవ్యక్తి దిద్ది తీర్చగల విషయంకాదనీ, దేశంలో బుద్ధిమంతులైన వారందరూ కలసి నిర్ణయించవలసినదనీ, ఇండియా వైదేశిక విధానంపట్ల దేశంలో ప్రబుద్ధులైనవారు ఉపేక్ష వహించివున్నారనీ, ఈ ఔదాసీన్యమే మరికొంతకాలం కొనసాగేట్టుంటే దేశానికి అనర్థం వాటిల్లగలద"నీ శ్రీ పాటిల్‌గారు వెనువెంటనే హెచ్చరిక చేస్తున్నారు.

నెహ్రూను గురించి శ్రీ పాటిల్‌గారాడిన తొలిపలుకులుపైకి పొగడ్తగా కనిపించినా, అనంతర వాక్యాలతో కలిపి చదివినట్టయితే పై ప్రశంస అప్రస్తుతమే గాక, నిందాగర్భితమని కూడా అనుమానించవలసి వస్తుంది.

నాసిక్ కాంగ్రెసుసభా నిర్ణయాన్ని గురించి, పండిట్ నెహ్రూ విధానాన్ని ఆమోదించిన కాంగ్రెస్ ప్రతినిధులను గురించి, శ్రీ పాటిల్‌గారి అభిప్రాయమేమనీ: ఉదాసీనులు గాన[illegible] తీర్మానానికి తలలూపి[illegible] పాటిల్‌గారి వ్యాఖ్యానమా? [illegible] మహాసభకే న్యూనత నాపాదించటం కాదా అది? అట్టియెడ కుశాగ్రబుద్ధులైన శ్రీ పాటిల్‌గారు కాంగ్రెస్ మహాసభలోనే తామా తీర్మానానికి ఆక్షేపణ తెలియచెయ్యని హేతువేమి?

అంతేకాదు: కాంగ్రెసుచే ఆమోదించబడిన నెహ్రూ వైదేశిక విధానం దేశానికి శ్రేయస్కరం కాదనీ, ఎంత గొప్పవాడైనా పండిట్ నెహ్రూ ఒక్కడు అందుకు అసమర్థుడనీ, యుక్తాయుక్త పరిజ్ఞానం గల వ్యక్తులందరూ ఇందుకు తమ అసమ్మతి ప్రకటించడం అవసరమని కూడా వ్యంగ్యంగా శ్రీ పాటిల్‌గారు దేశీయులకు సూచిస్తున్నారు.

పండిట్ నెహ్రూ నాయకత్వాన్ని గురించి భారత ఉపప్రధాని సర్దార్ పటేల్ నాలుగురోజుల క్రితం చెప్పిన మాటలను ఈ సందర్భంలో శ్రీ పాటిల్‌గారికి జ్ఞాపకం చేస్తున్నాము. తమకూ పండిట్ నెహ్రూకు అభిప్రాయ భేదాలున్నవన్న వదంతులను ఖండిస్తూ సర్దార్ అన్నమాటలివి: "రాజకీయ విషయాలలో ప్రధానామాత్యుని మాటకు ఎదురుండరాదు. బాపు బ్రతికుండగా పండిట్ నెహ్రూను తన అనంతరం తన వారసుడుగా వరించాడు. కాబట్టి, మహాత్ముని సంకల్పాన్ని పాలించడం మన పవిత్ర ధర్మం. మనసారా ఈ సంకల్పాన్ని ఎవరు నెరవేర్చరో అట్టివారు భగవంతుడికి అపచారం చేస్తున్నారు."

పటేల్ గారాడిన పై మాటలకు, పాటిల్‌గారు చేసిన వ్యాజస్తుతికి ఎక్కడి కెక్కడ?

దేశం మొత్తంలో ఈ వారం గాంధిజయంతి జరుపబడింది. ("ఫ్రీ ఇండియా" సౌజన్యంతో)

ఆషామాషీ

ఒక్క గంటలో ముగ్గురో, నలుగురో వరసగా అడిగారు: "నుస్తీగా వున్నదా?" అని నుస్తీ లేదు, పాడూ లేదు. ముక్కున పడిసెమైనా లేదు. తత్త్వతః ఆరోగ్యం అంతంతమాత్రమే అనుకోండి తరచు మంచం పట్టడంకూడా కద్దు కాని, ఇవాళమాత్రం ఏ రోగం, రొష్టూ లేకుండా పీటకోడు చెక్కలానే వున్నాను. అయినా, "నుస్తీ చేసిందా?" అని ఇందరు నన్ను అడగడానికి కారణం లేకపోలేదు. గడ్డం బాగా మాసింది. చెక్కిళ్లపై చెయ్యి వేసుకొంటే, కంబళిని ముట్టుకున్నట్టుగా వుంది. నాలుగురోజుల గడ్డాన్ని మాయనిస్తే, వారం రోజులు బాయలావడి లేచినవాళ్లలా చాలామంది కనబడతారు. ఈ చాలా మందిలో నేనొకడిని.

నిజమే — గడ్డం మాస్తే, బ్రతుకే మాసినట్టుగా వుంటుంది రోగిష్టి కళ ఏర్పడుతుంది. కాని, "నుస్తీ చేసిందా?" అనే పరామర్శ [illegible]. "[illegible]" అనే ప్రశ్నలకు [illegible] "[illegible]" అనే పరిహాసాలను చేయవచ్చుక, గడ్డాన్ని పూర్తిగా పెరగనిస్తే, పెద్దరికం వస్తుందనే నమ్మకం. గడ్డానికీ, గొప్పతనానికీ ఏదో సంబంధం వున్నట్టే తోస్తుంది. గడ్డం పెంచినవారందరుగొప్పవారు కాదనుకోండి.కాని,గొప్పవారిలో చాలామంది గడ్డాలవారు. మన మహర్షులలో జనశ్రుతి ప్రకారం గడ్డం లేనివాడు ఒక్క నారదుడే. ఆయన నిత్యయౌవనుడు. బ్రహ్మకల్పంవరకు "అడ్డాలవాడు"గా వుండేవాడు కనుక, ఆయన గడ్డాలవాడు కాడు, కానేరడు. మహర్షులను విడిచి, మహాత్ములను చూడబోతే వారిలోనూ గడ్డంలేంది బుద్ధ భగవానుడు, గాంధి మహాత్ముడు మాత్రమే నేమో! మన మహాకవులలో వాల్మీకి, వేదవ్యాసుల ముందు ఋషులు, తర్వాతే కవులు, అందువల్ల వారు గడ్డాలవారేనని ఢంకా బజాయించి మరీ చెప్పవచ్చు. తక్కిన వారి విషయమే అనుమానం. అశ్వఘోషుడు బౌద్ధుడు. ఆయనకు గడ్డం వుండడానికి వీలే లేదు నిత్య యౌవ్వనానికి సంబంధించినంతవరకు నారదుని మరపించగల కాళిదాసు మూర్తికి చూస్తూ చూస్తూ గడ్డాన్ని తగిలించలేము భాస, భవభూతి, సౌమిల్యాదులకు కూడా గడ్డాలను తగిలించడం కష్టమే మన నన్నయ, తిక్కన, పోతన, పెద్దన మొదలగువారు వైదిక కర్మనిష్ఠాగరిష్ఠులు కనుక, వారికి గడ్డా లుండేవికావనే అనుకోవాలి వాల్మీకి, వేదవ్యాసుల తర్వాత మనదేశంలో గడ్డం పెంచిన మహాకవి ఒక్క రవీంద్రనాథ టాగోరే కావచ్చు. కాని, విదేశాలకు చెందిన మహాకవులలో హెచ్చుమంది మాత్రం గడ్డాలవారే ముఖ్యంగా గ్రీక్, రోమన్, ఫ్రెంచి, ఇంగ్లీషు, స్పానిష్, రష్యన్, చైనీస్ రచయితలు. సందేహంలేదు — ప్రపంచ మహాపురుషులందరినీ లెక్కకడితే వారిలో గడ్డాలవారిదే మెజారిటీ

గడ్డాలవారందరు గొప్పవారు కాకపోయినా గొప్పవారిలో హెచ్చుమంది గడ్డాలవారు కాబట్టి, వారి ఘనతను ఎంచుకోడానికి గడ్డాన్ని పెంచుకుందామని నాకు అనిపిస్తూ వుంటుంది. కాని, గుండె నిబ్బరం చాలడం లేదు తీరా గడ్డాన్ని పెంచితే, అది ఏ రకమైంది కాబోతుందో అని కొంత బెరుకు కూడావున్నది పిల్లిగడ్డం, పీచుగడ్డం, మేకగడ్డం, దుబ్బుగడ్డం, బవిరిగడ్డం, నల్ల గడ్డం, రాగి గడ్డం, తెల గడ్డం, పొట్టిగడ్డం, పొడుగు గడ్డం— ఈ విధంగా ఎరిమాణ వర్ణాకృతి విశేషాలనుబట్టి ఎన్నో రకాలున్నాయి వీటిలో మొదటి రెండూ చెడ్డ వికారంగా వుంటాయి మేక గడ్డం కొన్ని ముఖాలకు—ముఖ్యంగా కోల ముఖాలకు—అందంగానే వుంటుంది. దుబ్బుగడ్డం, బవిరి గడ్డం మొత్తంపై కొట్టవచ్చినట్టుగా వుంటాయి. తక్కినవాటిని గురించి ఖచ్చితంగా ఏమీ చెప్పలేము. ఏమైనా, గడ్డం అందచందాలు దాన్ని పెంచేవారి ముఖ కవళికలపైన, వారి గుణగణాలపైన ఎక్కువగా ఆధారపడి వుంటాయి. లేకపోతే, గడ్డం అతికించినట్టుగానైనా వుంటుంది, అంద వికారంగానైనా వుంటుంది. కార్ల్ మార్క్స్ గడ్డాన్నే చూడండి, అది ఆయనవలె "తిరగబడండి" అని రంకెవేస్తున్నట్టు వుంటుంది. అబ్రహాం లింకన్ గడ్డం దువ్విన చేనువలె వుండే ఆయన ముఖానికి, ఆడంబర మెరుగని ఆయన ప్రవృత్తికి తగినట్టుగా వుంటుంది. టాల్‌స్టాయ్ గడ్డం ఆయన తలపులవలె ఎంతో ఏపుగలది. కొంతవరకు టాల్‌స్టాయ్ గడ్డాన్ని పోలిందే, బెర్నార్డ్ షా గడ్డం. లెనిన్ కంటి కొవి తళుకుకు ఆయన గడంలోని బిరుకు [illegible] గడ్డం. మేకదాట్లు వేయగల ఆయన చిత్తవృత్తికి అది తగిందే. మన అరవింద యోగిది కూడా మేకగడ్డం. కాని, నా కంటికి అది అతికించినదానిలానే కనబడుతుంది. గడ్డాల సొగసుకు మార్కు లివ్వమంటే నేను వస్తుమార్కు టాగోర్‌కే యిస్తాను ఏ వయస్సుకు తగు గడ్డాన్ని ఆ వయస్సులో ఆయన పెంచారు. ఎప్పటికప్పుడు అది ఆయనకు అందమిచ్చింది. శోభ నిచ్చింది. బెర్నార్డ్ షా అంతటివాడు టాగోర్ గడ్డాన్ని చూచి రవ్వంత అసూయపడ్డాడు. అంతటి చక్కనిగడ్డాన్ని తానెన్నడూ చూచివుండలేదన్నాడు. సీలాంవలె నిగనిగలాడుతూ పట్టుకుచ్చులా ఉన్న ఆయన గడ్డాన్ని (ఇది రవీంద్రుడు వయస్సులో నున్నప్పటిమాట అయివుండాలి) నిమిరి చూడాలని తనకు బుద్ధి పుట్టినట్టు చెప్పారు. గడ్డాలవిషయమై షా 'అథారిటీ', గడ్డంవుంచే ముఖానికి విషవాయుప్రమాద నివారణకవచాన్ని తగిలించుకోవడం కష్టమని యుద్ధసమయంలో ఆయన కొకరు సలహా చెప్పగా, విష వాయువులలో చిక్కి చావనైనా చస్తాను గాని, గడ్డాన్ని గొరిగించ నన్నాడు. మొన్న కాలు విరగగొట్టుకున్నప్పుడు ఆపరేషన్ సందర్భంలో గడం వుండగా మత్తుమందు పుచ్చుకోవడం కష్టమంటే, అయితే ఆపరేషన్ వద్దన్నాడు, తొంభై దాటినా ఇప్పటికీ ప్రతిరోజూ పక్కా అరగంట అద్దంముందు నిలబడి, మీసాలను, గడ్డాలను, చివరి కను బొమలను కూడా దువ్వుతాడు ఆసుపత్రిలో వుండగా నలిగిపోయిందని ఇంటికి రాగానే మీసాల గడ్డాల పోషణను తిరిగి ఆయన ప్రారంభించేవుండాలి.

గడ్డంతత్త్వం తెలియకనే అనుకుంటాను—మననాటకాలలోను, సినిమాలలోను మహర్షులందరికీ బవిరిగడ్డాలనే తగిలిస్తారు. ఇది కుద్దతప్పు. బవిరిగడ్డం వశిష్ఠ బృహస్పతులకే తగు విశ్వామిత్రునికి. లెనిన్‌వలె ఆయన కూడా సృష్టికి ప్రతిసృష్టిచేయడానికి ప్రయత్నించాడు కనుక, లెనిన్ గడ్డాన్ని పోలింది పెట్టాలి దూర్వాసుడికి పెట్టే గడ్డం కణకణ మండే నిప్పు రవలె ఎర్రనిదై వుండాలి. అగస్త్యునిది జెంఘిస్‌ఖాన్ గడ్డం వంటిది కావాలి. పిచ్చుకలు గూళ్లు పెట్టుకోడానికి పనికిరాగల గడ్డమే వేదవ్యాసునికి తగు. వాల్మీకికి తగుపడేది టాగోర్ గడ్డం.

ఇతరులకు ఏయే గడ్డం తగునో తేలికగానే చెప్పివేస్తున్నా. నాకు తగు గడ్డాన్ని గురించి మాత్రం నాకు అన్నీ సందేహాలే, ఇంతకీ గడ్డాన్ని పెంచాలంటె కొంతసాహసమే కాక దానిపట్ల భక్తి శ్రద్ధలు కావాలి ఎదివారవ శతాబ్ది బ్రిటిష్ తత్త్వవేత్త రాజనీతివిదురుడు సర్ థామస్ మోర్‌ను రాజద్రోహ నేరానికి ఉరికంబం ఎక్కిస్తుండగా, "నా గడ్డం ఏమి పాపాన్ని చేసిందయ్యా! దాన్ని తొలగించేవరకు కాస్త నిదానించండి" అన్నాడట, గడ్డం విషయమై ఇంతటి భక్త్యభిమానాలు లేనందునే "నుస్తీ జేసిందా?" అని వరసగా ముగ్గురో, నలుగురో అడిగేసరికి నేను సేఫ్టీ రేజర్‌కు పని చెప్పాను.

—"తత్త్వానంద"

కొరత జిల్లాలలో ధాన్యం ప్రైవేటు అమ్మకం

లేనివారికి తలకు రెండుపౌన్లుచొప్పున ఈ నెలాఖరువరకు రైతులు అమ్ము[illegible]

మద్రాసు, అక్టోబర్ 6—

కొరత ప్రాంతాలైన బళ్లారి, అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు, నార్త్ ఆర్కాటు, సౌత్ ఆర్కాటు, చెంగల్పట్టు, తిరుచిరపల్లి, సేలం, మధుర, కోయంబత్తూరు, నీలగిరి, సౌత్ కెనరా, మలబారు, తిరునల్వేలి, రామనాథపురం, విశాఖపట్నం జిల్లాలలోని గ్రామాల ఉత్పత్తిదారులు తమ గ్రామాలలో లేనివారికి తలకు రెండేసి పౌనుల ధాన్యం చొప్పున ఈ నెలా ఖరువరకు మాత్రమే ప్రవేటుగా అమ్ముకోడానికి ప్రభుత్వం అనుమతించిందనీ, మాసూళ్ల ప్రారంభమైన జిల్లాలలో ఈ లోగాకూడా ఈ విధానం రద్దుచేయ బడగలదనీ, మలబారు జిల్లాలో ఇప్పటికే రద్దుచేయబడినట్లు తెలిసినదనీ నేడు అసెంబ్లీలో ఆహార శాఖామంత్రి మిస్టర్ రోషి విక్టోరియా కొన్ని ప్రశ్నలకు సమాధానంగా వివరించారు.

ప్రస్తుతం కృష్ణాజిల్లాలో ధాన్యంకొరత ఏర్పడినప్పటికీ ఈ విధానం అక్కడ వర్తించదన్నారు

తుని తూర్పు గోదావరి జిల్లాకు చెందినదైనందున విశాఖపట్నంవారు అక్కడనుంచి తమ జిల్లాకు స్వేచ్ఛగా ధాన్యంకొని తీసుకుపోవడానికి వీలుపడదని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారికి జవాబు చెప్పారు. ప్రభుత్వం సేకరించగా తమవద్ద మిగిలిన ధాన్యాన్ని మాత్రమే రైతులు ఈ విధంగా తలకు రెండేసి పౌనుల చొప్పున ఎందరికైనా అమ్ముకోవచ్చునసీ, ఈ విధానం ప్రజలకు ఉపయోగకరంగా వుందని ప్రభుత్వం భావిస్తే మరి కొంతకాలం పొడిగించబడే అవకాశం వుందని మంత్రిగారు చెప్పారు ఇందుమూలంగా గ్రామాలలో రేషనింగ్ ఎత్తివేయడానికి ప్రభుత్వం నిర్ణయించినట్టుగా భావించరాదన్నారు. మిగులు జిల్లాలకు ఈ విధానం వర్తింపచేయవలసిన అగత్యంలేదనీ, అక్కడివారు రెండు పౌనులకు మించకూడా కొనుక్కునే అవకాశాలు వున్నాయనీ చెప్పారు.

గ్రామాలలో రేషనింగ్ ఎత్తివేసే విషయం చర్చించాలనే పక్షంలో త్వరలో సమావేశం కానున్న రాష్ట్ర ఆహార కమిటీలో ఆ విషయం ప్రతిపాదించవచ్చునని మరొక ప్రశ్నకు సమాధానం యిచ్చారు.

ఇంజనీరింగ్ కాలేజీలో షిఫ్ట్ పద్ధతి

మద్రాసు అసెంబ్లీలో మంత్రి జవాబు

మద్రాసు, అక్టోబర్ 4—

నేడు మద్రాసు అసెంబ్లీ ప్రశ్న సమయంలో పబ్లిక్ వర్క్స్ శాఖామంత్రి శ్రీ ఎం. భక్తవత్సలంగారు శ్రీ దిగుమర్తి రామస్వామిగారి ప్రశ్నకు జవాబు చెబుతూ, ఇంజనీరింగ్ కాలేజీలో షిఫ్ట్ పద్ధతిపెట్టడానికి విశ్వవిద్యాలయం అంగీకరించడం లేదని, గిండీ ఇంజనీరింగ్ కాలేజీ భవనాన్ని పొడిగించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని మంత్రి అన్నారు.

కువ్వంనదిని పరిశుభ్రం చేయడానికి ప్రభుత్వం చేసిన ఏర్పాట్లను గురించి శ్రీ భక్తవత్సలంగారు శ్రీ వి. ఎం. రామస్వామిముదలియార్ ప్రశ్నకు సమాధానంగా వివరించారు.

ఢక్కా, అక్టోబర్ 4—

సెప్టెంబర్ 30 వ తేదీతో అఖరైన వాణిజ్య ఒడంబడికను అనుసరించి ఇండియాకు 41 లక్షల మణుగుల జనుమనారను తూర్పు పాకిస్థాన్ పంపించిందని పాకిస్థాన్ జూట్‌బోర్డు అధ్యక్షుడు మిస్టర్ నియాజ్ నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

చెణుకులు

"వచ్చే శీతాకాలంలో బ్లాస్ట్ ముట్టడి!"
—ఒక శీర్షిక.

బెర్లిన్ నగరవాసులకు చలిమంటలు వేసుకోవలసిన అవసరం తప్పుతుందేమో!

★

"అధికోత్పత్తే ఈనాటి ముఖ్యావసరం"
—సర్దార్ పటేల్.

మాటల్లోనే అయితే అవి ఈ పాటికి కోటలు దాటినై!

★

"పాకిస్థాన్ రాజ్యాంగంలో ఫాసిస్టు పోకడలు"
—ఒక శీర్షిక.

పువ్వు పుట్టంగానే పరిమళిస్తుంది!

★

"చైనా సరిహద్దులోని ప్రధాన రక్షణ స్థానాల నుంచి ఫ్రెంచి సైనిక దళాల నిర్గమనం"
—ఒక వార్త.

"ఉత్తిష్ఠంతు భూతపిశాచాః
ఏతే భూమి భారకాః!"

★

"పాకిస్థాన్—అఫ్ఘన్‌స్థాన్ సరిహద్దులలో సంఘర్షణ."
—ఒక శీర్షిక.

మన బంగారం మంచిదైతే. !

★

"ఉత్తర కొరియాలో 55 మైళ్లకు పైగా దక్షిణాదిసేనల పురోగమనం"
—ఒకశీర్షిక.

లక్ష్మమ్మా, విజయలక్ష్మమ్మా ఉభయులూ చంచల స్వభావులే.

★

"జార్జి బెర్నార్డ్‌షా ఆరోగ్యంతో ఆస్పత్రి నుండి స్వగృహానికి చేరిక."
—ఒక వార్త.

శతమానం భవతి . . . .
ఆయుష్యేవేంద్రియేః ప్రతి తిష్ఠతి!

★

"గాంధీజీ ఆత్మశాంతికై కంట్రోల్స్ వెంటనే తొలగించాలి."
—ఒక పౌర ప్రముఖుడు.

గాంధీజీ ఆత్మకు అన్నదాలచే శాంతి జరగవలసినంతటి అవస్థ పట్టిందా! పాపం శాంతించుగాక!

★

"సినిమాను పరిశ్రమ అనడంకంటె లలితకళ అని చెప్పడం సమంజసం"
—శ్రీ వై. వి. రావు.

[illegible]

జర్మన్‌సాంకేతిక శాస్త్రనిపుణులు

భారతీయసంస్థలకు సౌకర్యం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5—

పశ్చిమ జర్మనీ నుంచి సాంకేతికశాస్త్ర నిపుణులను తెప్పించుకొని తమసంస్థలలో నియమించుకోడానికిగాను, సరాసరి ఆ నిపుణులతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుకోడానికి భారతీయ సంస్థలకు అనుమతి నివ్వడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది

ఇంతవరకు భారతీయ సంస్థలకు కావలసిన జర్మన్ సాంకేతిక శాస్త్ర నిపుణులను ఇండియా ప్రభుత్వం పిలిపించి పెట్టుతున్నది.

ఇండియాకు జపాన్ వ్యవసాయ నిపుణులు

టోకియో, అక్టోబర్ 5—

ఇండియా ప్రభుత్వం ఆహ్వానంపై జాపనీస్ వ్యవసాయ నిపుణులు ఇండియాకు వెళ్ళగలరని, నేడు క్యోడో వార్తా సంస్థ ప్రకటించింది

వ్యవసాయ శాఖా మంత్రివర్గంవారు, అటవీ శాఖా మంత్రివర్గంవారు ప్రస్తుతం నిపుణులను ఎన్నుతున్నారు. వీరు ఇండియాలో రెండు సంవత్సరాలు వుంటారు.

జపాన్ ప్రభుత్వ వ్యవసాయ కేంద్రాలలో విద్యాభ్యాసానికై ఇండియా వ్యవసాయం నిపుణులు జపాన్‌కు వస్తున్నారు.

జపాన్ నిపుణుల ఖర్చులను, ఇండియా నిపుణుల ఖర్చులను ఇండియా ప్రభుత్వమే భరించగలదు.

(1 వ పేజీ తరువాయి)

కొందరపడుతున్నదని అంటూ, అయినా ప్రజలు దాన్ని మోయగలరో, లేదో చూచి మరీ ఆభారాన్ని వారిపై పెట్టవలసివున్నదన్నాడు. ప్రజలు దానిని మోయలేకపోతే, ఇంతవరకు ఉభయత్రా జరిగిన కృషి నిరర్థకమై పోగలదన్నాడు.

భాషా ప్రాంతాలు

"హైదరాబాదు మూడు భాషా భాగాలుగా వున్నది ఒకటి ఆంధ్రులది ఒకటి మహారాష్ట్రులది. మూడోది కర్నాటకులది. దురదృష్టవశాత్తు మనలో కొందరికి దేశభక్తి కంటె ప్రాంతీయభక్తి ఎక్కువగా వుంది. ఈ ప్రాంతీయ వ్యామోహాన్ని మనం అతిక్రమించాలి" అని సర్దార్ పటేల్ హెచ్చరించాడు.

ఎన్నికల తర్వాత ఎలాగూ పరిపాలనా బాధ్యత తమమీద పడుతుంది కాబట్టి స్టేట్ కాంగ్రెస్ అందుకు సిద్ధంగా వుండాలని, కుల మత, ప్రాంతీయ మొదలైన సంకుచిత భావాలు తావివ్వరాదని, సర్వశక్తి మంతంగా అభివృద్ధి కావాలని ఆయన హెచ్చరించాడు.

ప్రపంచం పోకడ

నిరుడు బ్రిటిషు ప్రజలు 179 000 మంది న్యూజీలెండ్, దక్షిణాఫ్రికా, కెనడా, ఆస్ట్రేలియా మొదలైన అధినివేశాలకు వలసవెళ్ళినట్టు తెలుస్తున్నది ఇందులో న్యూజీలెండ్‌కు 16,000 దక్షిణాఫ్రికాకు 39,000 కెనడాకు 55,000 ఆస్ట్రేలియాకు 68,800 ఆస్ట్రేలియాలో సంవత్సరానికి లక్షమంది చొప్పున ఇంకా ఎంతమంది బ్రిటిషు ప్రజలకైనా అవకాశ మేగాదు, అవసరంకూడా వుంది, ఆస్ట్రేలియాలో కావలసినంత భూమి వున్నది. కూలీ చౌక వున్నివల్ల వరుమానంనా వాటికీ పెరుగుతున్నది. సిగరెట్లేమిటి, విస్కీఏమిటి, ఆహారానికి సంబంధించిన ప్రతి వస్తువుకూడా ఇంగ్లండులోకంటె చౌక అని బ్రిటిషు ప్రజలకు ఆస్ట్రేలియనులు ఆశపెడుతున్నారు

* * *

1939 మొదలు యుద్ధం ముగిసేలోపల బ్రిటనులో దాదాపు పదిలక్షలమంది బ్రిటిష్ వనితలు వంటవగైరా ఇంటి ఎనులు మానుకొని ఆఫీసులలోను ఫ్యాక్టరీలలోను ఎనులకు కుదురుతున్నారు. సంవత్సరానికి పదివేల పౌనులు వెచ్చించి కార్మిక మంత్రివర్గం వారు ఇంటి పనిపాటలలో బాలికలకు శిక్షణ గరపే విధానాన్ని ఏర్పాటు చేశారు. ఈ విధానంవల్ల ఇప్పటికప్పుడే వెయ్యిమంది బాలికలు వంట పనులు చేసుకొని జీవనం చేయగలుగుతున్నారు. బ్రిటనులో ఇంటి చాకిరీ చేసే 5,00,000 మంది స్త్రీలు పనివాండ్లుగాను వెయ్యిమంది "డిప్లొమా" సంపాదించినవారు ఎంతమందికైనా అవకాశం వుంది. 15,00,000 మంది గృహిణులకు తమ చేతికి అక్కరకు రాగల పనికత్తెల సహాయం అవసరమట.

* * *

యార్క్‌షైర్ ఉన్ని మిల్లులో 12,000 పౌనులు విలువగల ఒక కొత్త యంత్రాన్ని స్థాపించారు ఈ యంత్రంలో విస్సుకు కాలిన, పురుగు కొట్టలేని వస్త్రాన్ని తయారు చేస్తారు. ఈ విధానం అతి రహస్యంగా వుంచబడింది. విమానాలకు ఈ గుడ్డను విశేషంగా ఉపయోగించ వచ్చునట.

* * *

"వాంఛలోక చేతిక్కింది" అనే పేరుగల ఒక నాటకాన్ని లండన్‌లో ప్రదర్శించేందుకై పికాసో అనే నటుడు సర్వం సిద్ధంచేశాడట. కాని నాటకం అసభ్యంగా వున్నదన్న కారణం చేత థియేటర్ల ఏజెంట్లు చాలామంది ఆ నాటకాన్ని బహిష్కరించారు. అందు మూలాన నాటకంలో పాల్గొంటామన్న నటీనటులు 200 మందివిరమించుకున్నారు ఈ నాటకంలో శ్వేతేతర స్త్రీ వేషంలో ఒక వనిత తన శరీరాన్ని మూడు గులాబీ పువ్వులతో మాత్రం మూసిపేసి సర్వంగా రంగస్థలం మీద విహరిస్తుందట.

* * *

పాకిస్తాన్‌కు ఏటేటా 12,00,00,000 సిగరెట్లు సప్లయి చేయడానికి సిరియా ఒప్పందం చేసుకుంది ఇవి సిరియాలో తయారైన సిగరెట్లేనట ఇవిగాక 70,00,000 చదరపు మీటర్ల గ్లాసుపలకను కూడా ఏటేటా సిరియా సప్లయి చేస్తుందట

(గ్లోబ్, లెన్స్, పి.టి.ఐ. వార్తలు)

స్టాలిన్‌తో సమావేశానికి స్టాస్సెన్ యత్నం

పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం అధ్యక్షుడు

వాషింగ్టన్, అక్టోబర్ 6—

ప్రపంచ శాంతి స్థాపనకు ఒక నూతన విధానాన్ని నిర్ణయించడంకోసం స్వయంగా తనతో ఒకసారి సంభాషించవలసినదిగా మార్షల్ స్టాలిన్‌ను తాను కోరానని పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం అధ్యక్షుడు మిస్టర్ హెరాల్డ్ స్టాస్సెన్ విన్న పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నాడు

ఇదివరలోవున్న మిన్నిసోటారాష్ట్రానికిగవర్నర్‌గాను, 1948 లో అధ్యక్షపదవి ఎన్నికలకు రిపబ్లికన్‌పార్టీ తరఫున డ్యూయీతోపాటు ప్రత్యర్థిగాను నిలిచిన మిస్టర్ స్టాస్సెన్ తృతీయ ప్రపంచ సంగ్రామం అవసరంలేకుండా కమ్యూనిజాన్ని నిర్జించే ఏ విధానమైనా తాను ఆమోదిస్తానని మిస్టర్ స్టాస్సెన్ అన్నాడు.

తాను, మరికొందరు అమెరికన్ ప్రజానాయకులు మార్షల్ స్టాలిన్‌ను కలుసుకొనడంకోసమే సోమవారంనాడు ఉత్తరంవ్రాస్తూ ప్రస్తుతపు సోవియెట్ విధానాన్ని మార్చి, ప్రపంచ శాంతిస్థాపనకు, మానవజాతి స్వాతంత్ర్య సంసిద్ధికి కృషిచెయ్యవలసినదిగా కోరానని మిస్టర్ స్టాస్సెన్ అన్నాడు.

వచ్చేనవంబర్‌లో ఆసియా దూరప్రాచ్యాలను తాను సందర్శించనున్నానని, 1947 ఏప్రిల్‌లో తాను మాస్కో వెళ్లినపుడు మార్షల్ స్టాలిన్‌ను కలుసుకొని, ప్రపంచ సమస్యలను గురించి చర్చించానని కూడా ఆయన అన్నాడు.

యుగోస్లావియాకు ప్రపంచ బ్యాంకి అప్పు

మిస్టర్ యూజిన్‌బ్లాక్ ప్రకటన

న్యూయార్క్, అక్టోబర్ 4—

అంతర్జాతీయ బ్యాంకి అధ్యక్షుడు మిస్టర్ యూజిన్‌బ్లాక్, అమెరికన్ సెనెట్ బ్యాంకింగ్ కమిటీ సభ్యుడు సెనెటర్ బర్నెర్‌కు బ్యాంక్ నేడు ప్రపంచ బ్యాంకి పారిస్ సమావేశంనుంచి 'క్వీన్ ఎలిజబెత్' నౌకలో ఇక్కడికి తిరిగివచ్చారు

ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ యుగోస్లావియాకు అప్పు పెట్టడం తమకు ఇష్టమేనని అన్నారు

ఈ ఏడాది యుగోస్లావియాలో వర్షాలు బొత్తిగా పడకపోవడంచేత ఈ అప్పు అవసరమని తాము అభిప్రాయ పడుతున్నట్టు వారు తెలియచేశారు.

"లేనిపోని రభస లేకుండా కమ్యూనిస్ట్ చైనాను మిత్రరాజ్య సమితిలో చేరనివ్వడం మేలు"

—మార్గేట్ సభలో మిస్టర్ బెవిన్ సూచన

మార్గేట్, అక్టోబర్ 6—

"పోరాటం జరిపి సభ్యత్వాన్ని సాధించుకొన డానికి మారుగా కమ్యూనిస్ట్ చైనాను ప్రపంచరాజ్యాల సంస్థలో—మిత్రరాజ్యసమితి–లో చేరనివ్వడమే మే"లని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ నేడు లేబర్‌పార్టీ వార్షిక సమావేశంలో పేర్కొనగానే సభ్యులు హర్షధ్వానాలు చేశారు. ఆ తర్వాత సమావేశం మిస్టర్ బెవిన్ విదేశాంగ విధానాన్ని ఆమోదించింది.

మిస్టర్ బెవిన్ ఇంకా ఇలా అన్నారు:

"దురాక్రమణకు దిగి, పరిస్థితులను తారుమారు చెయ్యక ప్రస్తుత సమస్యలను చైనీస్ రాజకీయ వేత్తలు కొంత ఓర్పుతో జాగ్రతతో పరిష్కరించ డానికి యత్నించేపక్షంలో నూతన ప్రపంచ నిర్మాణానికై కృషిచేస్తున్న మనతో త్వరలోనే వారైనాకూడా చేతులుకలపగలరు"

"ఇండియా పాకిస్తాన్, సింహళం ఇండోనీసియా. ఇంకా ఇతర దేశాలు నీటినే మేము ఆసియాగా పరిగణించి డం లేదు ఈ రాజ్యాలు ఒకేరకం బట్టతో కుట్టబడిన అతుకుల బొంతలాగ వున్నాయి అయితే ఆసియామాత్రం సమగ్ర స్వరూపంతో ప్రభవిస్తున్నది. ఈ పరిణామంలో విప్లవానికిగాని, యుద్ధానికిగాని బలికాకుండా ఆసియాను శాంతియుతంగా ఏ విధంగా ముందుకు నడిపించగలమన్నదే ప్రశ్న.

"చైనా గొప్పదేశం. మిత్రరాజ్యసమితిలో చైనాకు సభ్యత్వమిచ్చి, ప్రపంచాభ్యున్నతికి తగు విధంగా కృషి చెయ్యడగు అవకాశమివ్వాలని బ్రిటన్ కోరుతున్నది. ఆసియా పునరుజ్జీవన పరిణామదశలో నవచైనా అవతరణ ఒక నూతన ఘట్టం.

"చైనానట్ల బ్రిటన్ పెట్టుకొన్న అభిప్రాయంలో కొంతమంది ముందు ఏకీభవించలేదు కాని క్రమేపీ వారు ప్రభుత్వాభిప్రాయంతో ఏకీభవించ గలిగారు.

కొరియా సమస్య

"కొరియా తన స్వశక్తిపై ఆధారపడగలిగే వరకు మిత్రరాజ్యసమితి అజమాయిషీలో వుండడం. సమైక్యస్వతంత్ర దేశంగా అవతరించడం అవసరమని నేను విశ్వసిస్తున్నాను. కొరియాలో శాంతిభద్రతలు పూర్తిగా నెలకొనేవరకు మిత్రరాజ్య సైన్యాలనుఅక్కడ అట్టే పెట్టవచ్చు

"ఉత్తర కొరియనులు కొరియాలో ఉపయోగించిన టాంకులు అక్కడ తయారైనవికావు దక్షిణ కొరియాను నిశ్శేషం చెయ్యడం నిమిత్తం అక్కడకు పంపబడినట్టివి."

ఈ సందర్భంలో బ్రిటన్ స్వయంగా కొంత కృషి చెయ్యడం అవసరం. ఈ పద్ధతిని విమర్శించే వారికి ఇంతకంటె విజ్ఞతాపూర్వకమైన ప్రతిపాదన చెయ్యవలసినదిగా సవాల్ చేస్తున్నాను.

"దురాక్రమణను నిరసిస్తూ, ఇండియా చేసిన ప్రతిపాదన పాంతంగా కొనసాగకపోవడం విచారకరం.

"మిత్రరాజ్యసమితిలో ఇండొనీసియా స్వతంత్రరాజ్యంగా చేరడం ముదావహం. దీనికి హాలెండ్ కూడా తగు చేయూతనిచ్చింది ఇండియా విషయంలో బ్రిటన్ ఏవిధంగా మహత్తర నిర్ణయం చేసినదో, హాలెండ్ కూడా అదేవిధంగా చేసింది

"ఒక దేశం పెద్దదైనంతమాత్రాన దాని సంస్కృతిని, ప్రపంచానికి దానివల్ల కలగదగు ప్రయోజనాన్ని నిర్ణయించలేము ఏ సమస్యలనైనా–అవి చిన్నవే అయినా పెద్దవే అయినా మిత్రరాజ్యసమితి ద్వారానే చర్చించబడడం యుక్తమని నా నమ్మకం."

రష్యాతో సమాధానం కుదుర్చుకొనడానికి చేసిన ప్రయత్నాల వైఫల్యాన్నిగురించి వివరిస్తూ మిస్టర్ బెవిన్ ఇలా అన్నాడు:

'రష్యా మాతో ఈ క్షణంనుంచే కలిసిమెలిసి వర్తించవచ్చు ఇంతకుముందు జరిగినదంతా మేము మరచిపోగలము కాని మమ్ము విస్కృపటమైన ప్రజలుగా భావించమని కోరడానికి మాకు హక్కు కలదు.

"నేను విదేశాంగ మంత్రి పదవిని స్వీకరించి నది మొదలు 1947 వరకు రష్యాతో మైత్రికోసం ప్రయత్నించినాను. మోలటాప్, విషిన్‌స్కీలనుంచి నాకంటె ఎక్కువగా అవమానాలు పొందిన వారు ఎవరు లేరు '

'టర్కీవంటి చిన్న దేశం అయిదు సంవత్సరాలపాటు ఎందుకు ప్రచ్ఛన్న యుద్ధభయంతో సతమతించవలసి వచ్చింది? నిజానికి టర్కీ–రష్యాపై యుద్ధం చెయ్యగలదా? మరి అయిదేళ్లపాటు సైన్యాన్ని సమీకరించుకొని విపరీతమైన వ్యయాన్ని భరించవలసివచ్చిన పని ఏమి?

గ్రీస్‌లోకూడా నిధి విరామాలు లేకుండా పోరు కొనసాగవలసిన అవసర మేమి? మధ్యప్రాచ్యములో యుద్ధం సంభవించకుండా ప్రెసిడెంట్ ట్రూమన్ వారించాడనే నా నమ్మకం మధ్య ప్రాచ్యంలోనే కనక యుద్ధం ప్రారంభమైవుంటే అది ఇండియావరకు వ్యాపించి వుండేది.

బెర్లిన్ బ్లాకేడ్‌ను గురించి ప్రస్తావిస్తూ, ఆ బ్లాకేడ్‌ను ఒక్క కమ్యూనిస్టు అయినా నిరసించలేదని మిస్టర్ బెవిన్ అన్నాడు.

విమర్శకుల ఓటమి

అయిదు అగ్రరాజ్యాల సమావేశాన్ని జరిపించి రష్యాతో మైత్రికి పునః ప్రయత్నం చెయ్యాలని, యాటంబాంబును నిషేధించాలని, 1952 నాటికి అమెరికన్ డాలర్ సహాయంపై ఆధారపడడం విడిచిపోవాలని బెవిన్ విమర్శకులు ప్రతిపాదించిన తీర్మానానికి వ్యతిరేకంగా 48,61,000 వోట్లు అనుకూలంగా 8,81 000 వోట్లు రావడంతో అది వీగిపోయింది.

అంతర్జాతీయ పరిస్థితిపై పార్టీ కార్యవర్గం తయారుచేసిన నివేదికను సమర్పించడంతోనే బిటిషు ప్రభుత్వరక్షణ మంత్రి మిస్టర్ ఇమ్మాన్యుయెల్ షిన్వెల్ నేటి సమావేశాన్ని ప్రారంభించారు.

బ్రిటన్ రక్షణ సన్నాహాలలో ఏమాత్రం ప్రయత్న లోపంచేసినా అదిప్రమాదానికి దారితీయగలదని ఆయన హెచ్చరించాడు.

మిత్రరాజ్యసమితి కార్యక్రమానికి అడుగడుగున అంతరాయాలు కలిగిస్తున్నదని మిస్టర్ షిన్వెల్ రష్యాను తీవ్రంగా విమర్శించాడు.

బ్రిటన్‌లో సైన్య సమీకరణ శాశ్వతంగా వుండబోదని కూడా ఆయన అన్నాడు.

బడుగుదేశాలకు బ్రిటన్ తప్పక సాయపడాలి

బెవాన్ ప్రకటన

మార్గేట్, అక్టోబర్ 4—

"బ్రిటన్‌లో కొత్తగా ఎన్నికలు జరిగినపుడు కార్మికపక్షం ఒక్క మాటమీద నిలబడగలదు. సంపూర్ణమైన ఏకీభావంతో వర్తించగలదు ఇది నేను బాగా యోచించి చెబుతున్న సంగతి'' అని బ్రిటిష్ ప్రభుత్వ ఆరోగ్యశాఖ మంత్రి అనురిన్ బెవాన్ బ్రిటిష్ కార్మిక పక్ష వార్షిక సమావేశంలో నూతన విధానంపై జరిగిన చర్చను ముగిస్తూ అన్నాడు.

"కార్మికపక్షం సభ్యులమధ్య విభేదాలమాట ఎలా వున్నప్పటికీ, కార్యరంగంలో వారు ఒక్క మాటపై నిలిచి, వర్తించడమే ప్రధానం" అని మిస్టర్ బెవాన్ అన్నాడు.

పార్టీ పమైక్యాన్ని గురించి ప్రస్తావించిన సందర్భంలో ప్రపంచంలోని బడుగుదేశాలకు సహాయం చెయ్యవలసిన ఆవశ్యకతను గురించే ఆయన ముఖ్యంగా పేర్కొన్నాడు.

"ప్రపంచంలోని ఇతర ప్రాంతాల ప్రజలకు మనం సహాయం చెయ్యలేకపోయిన పక్షంలో ఆ ప్రాంతాలే యుద్ధాలకు, బీభత్సానికి కేంద్రాలు కాగలవు" అని ఆయన అన్నాడు.

"మనముట్టుకు మనం పోషలికాన్ని తీవ్రంగా అనుష్ఠించడమే కమ్యూనిజాన్ని ప్రతిఘటించడానికి తగిన సాధనం కాగలదు. కమ్యూనిస్టులు కుట్రలకు పాల్పడే దుస్థితికి దిగజారిపోవడం నిజంగా శోచనీయం."

యూరోపియన్ దేశాల ప్రజలమధ్యనేగాక, యూరపియన్ దేశాల ప్రజలకు, వర్ణజాతుల ప్రజలకు మధ్యకూడా సహకారం పొసగడం అవసరమని బ్రిటిష్ ఉపప్రధాని మిస్టర్ హెర్బర్ట్ మారిసన్ అన్నాడు.

వ్యాపారసంస్థలు తమ లాభాలను తగ్గించుకోవాలనికూడా ఆయన హెచ్చరించాడు.

తదుపరి కార్మికపక్షం కార్యవర్గం ప్రతిపాదించిన తీర్మానం వోటుకు పెట్టకుండానే ఏకగ్రీవంగా ఆమోదించబడింది.

మలాన్ ప్రభుత్వ విధానంపై చర్చ

రేపటి సమావేశంలో దక్షిణాఫ్రికా ప్రభుత్వం అవలంబిస్తున్న జాతి విభేద విధానాన్ని నిరసించే తీర్మానంపై చర్చ జరుగుతుంది

బసుటోలాండ్, బెచువానాలాండ్, స్వాజీలాండ్‌లను దక్షిణాఫ్రికాకు వప్పగించవలదని నైరుతి ఆఫ్రికా ప్రతిపత్తిపై అంతర్జాతీయ న్యాయస్థానం ఇచ్చే సలహాను మిత్రరాజ్యసమితిలో సమర్థించవలసినదనీ ఈ తీర్మానం కోరుతున్నది.

బల్గేరియా, హంగరీ రుమేనియాలపై బ్రిటన్ ఫిర్యాదు

లేక్‌సక్సెస్, అక్టోబర్ 4—

బ్రిటిష్ సొలిసిటర్ జనరల్ సర్ ఫ్రాంక్ సొస్కైస్ నేడు ప్రత్యేక రాజకీయ సంఘంలో ఉపన్యసిస్తూ, హంగరీ, రుమేనియా, బల్గేరియా దేశాలు, అంతర్జాతీయంగా తమ బాధ్యతలను విస్మరించి వ్యవహరిస్తున్నందుకు మిత్రరాజ్యసమితి తన ఆగ్రహాన్ని, అసమ్మతిని ప్రకటించవలసిందని విజ్ఞప్తి చేశాడు.

ఈ సందర్భంలో ఈ మూడుదేశాల ప్రభుత్వాలు, తమ తమ అంతర్జాతీయ బాధ్యతలను పూర్తిగా విస్మరించినవని, తమ దేశాలలో ప్రాథమిక పౌరస్వత్వాలు పూర్తిగా మృగ్యమైపోయేటట్లు చేసినవని చెప్పడానికి బ్రిటిష్ ప్రభుత్వానికి ఎట్టి సందేహం లేదని అన్నాడు

శాంతి ఒడంబడిక షరతులను ఈ మూడు బాల్కన్ రాజ్యాలు సరిగా పాటించనందుకు జనరల్ అసెంబ్లీ తన ఆందోళనను ప్రకటిస్తున్నదని ఆస్ట్రేలియా ప్రతిపాదించిన తీర్మానంపై ప్రసంగిస్తూ సర్ ఫ్రాంక్ సొస్కైస్ పైవిధంగా పేర్కొన్నాడు.

సభలో రష్యా ప్రతినిధి మిస్టర్ వి వి సోర్కరోవ్టేటీ ప్రసంగిస్తూ, ఈ మూడు రాజ్యాలపై చేయబడిన ఆరోపణలు సత్యదూరములని, నిరాధారమని అన్నాడు

ఈ మూడు దేశాలపై ఇట్టి ఆరోపణలు చేస్తూ ఈ తీర్మానాన్ని బలపరిచిన అమెరికాను ఉద్దేశించి అమెరికా ఇట్టి ఆరోపణలు చేయడం గురివింద గింజ లోకాన్ని వెక్కిరించినట్టుగా ఉన్నదని అంటూ అమెరికాలో 1 40 00 000 నీగ్రోలు అవమాన పడుతున్నారని అన్నాడు

అంతట చర్చ గురువారంనాటికి వాయిదా వేయబడింది.

చంద్రలోక యాత్ర

ముప్పై సంవత్సరాలలో సాధ్యమట

పారిస్, అక్టోబర్ 4—

లండన్ నుంచి నైజీరియాకు వంపడంకంటె చంద్రమండలానికి ఒక రాకెట్‌ను వంపడం చాలా సులువు అని, భూమండలంనుంచి చంద్రలోకానికి దోవపొడవునా సరళ రేఖవలె ఉండడమే ఇందుకు కారణమని, గుండ్రంగాఉండే భూమ్యుపరితలం మీద ఈ చివరనుంచి ఆ చివరకు ఒక రాకెట్‌ను వంపడం కష్టమని, ఫ్రెంచి ఇంటర్ ప్లానిటరీ అసోసియేషన్ అధ్యక్షుడు మున్స్యూర్ అలెగ్జాండర్ అనాఫ్ ఆంగ్లో అమెరికన్ పత్రికా విలేకరుల విందులో ప్రసంగిస్తూ అన్నాడు.

వచ్చే 30 సంవత్సరాలలో చంద్రలోకంమీద మానవుడు కాలు పెట్టడం సంభవం కావచ్చునని బ్రిటిష్ ఇంటర్ ప్లానిటరీ సొసైటీ అధ్యక్షుడు మిస్టర్ వాలెంటైన్ క్లీవర్ అన్నాడు.

పశ్చిమజర్మనీ అయుధ పునర్ధారణ సమస్య

ఇద్దరు అమెరికన్‌నాయకులసూచనలు

న్యూయార్క్, అక్టోబర్ 4—

పశ్చిమజర్మనీలో ప్రత్యేక సైన్యాన్ని ఏర్పాటు చెయ్యవలసిందని అయితే ఆ సైన్యం పశ్చిమ జర్మనీ ప్రభుత్వం అధికారంక్రింద వుండరాదని ఇద్దరు అమెరికన్ ప్రముఖులు నేడు సూచించారు.

వీరిలో ఒకరు సెనెట్‌బ్యాంకింగ్ కమిటీ ఉపసంఘాధ్యక్షుడు బర్నెట్ మేబ్యాంక్.మరొకరు మాజీ అమెరికన్ యుద్ధమంత్రి మిస్టర్ రాబర్ట్ పాటర్సన్.

మిత్రరాజ్యసమితి పర్యవేక్షణలోనే పశ్చిమ జర్మనీ ఆయుధపునర్ధారణ జరగాలని సెనేటర్ మేబాంక్, ఉత్తర అట్లాంటిక్‌రాజ్యాల సైన్యాలు ఒకభాగంగా మాత్రమే వుండాలని మిత్రరాజ్యసమితి అధ్వర్యమైతే రష్యా వీటో ప్రయోగానికి గురికావలసి వస్తుంటుందని మిస్టర్ పాటర్సన్ అన్నాడు.

"కాశ్మీర్‌లో పాక్ సేనలు దురాక్రమణ చేశాయన్న డిక్సన్ మాట యాదాలాపం"

—పాక్ ప్రధాని ప్రసంగం వివరాలు

కరాచీ, అక్టోబర్ 6—

కాశ్మీర్ సమస్యపై, పాకిస్తాన్ పార్లమెంటులో చర్చను ప్రారంభిస్తూ, సర్ ఓవెన్ డిక్సన్ దౌత్యం విఫలం కావడానికి ఇండియాయే కారణమని పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ అన్నాడు.

ఇండియా పాకిస్తాన్ వివాదాలకు మధ్యవర్తి పరిష్కారమే శరణ్యమనికూడా మిస్టర్ లియాకత్ అలీఖాన్ అన్నాడు.

(ఈ సందర్భంలో లియాకత్ అలీఖాన్ ప్రసంగం సారాంశాన్ని ఆంధ్రప్రభ విన్నవే ప్రకటించింది. —ఎడిటర్)

ప్రతిపక్ష నాయకుడు శ్రీ యస్. సి. చటోపాధ్యాయ లేచి ప్రధాని చెప్పిన ప్రతి అక్షరంతోను తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని చెప్పి సభవారి నందరిని ఆశ్చర్యాంబుధిలో ముంచివేశాడు.

కాశ్మీర్‌లో పాకిస్తాన్ విధానం పూర్తిగా న్యాయమైనదని, సహేతుకమైనదని, ఈ సందర్భంలో తనపక్షంవారందరూ ప్రభుత్వాన్ని పూర్తిగా బలపరచగలరని అన్నాడు.

అయిదు గంటలసేపు జరిగిన ఈ చర్చలో మొత్తం పదహారుమంది సభ్యులు పాల్గొన్నారు. చర్చను పాకిస్తాన్ ప్రభుత్వంలో కాశ్మీర్ వ్యవహారాల మంత్రి మిస్టర్ గుర్మాణీ ముగించాడు.

పశ్చిమ వంజాబునుంచి ఎన్నుకోబడ్డ స్వతంత్ర సభ్యుడు మియా ఇఫ్తికారుద్దీన్ కాశ్మీర్‌లో ప్రభుత్వవాదాన్ని సమర్థించినా, ప్రస్తుతం విధానాన్ని మాత్రం తీవ్రంగా విమర్శించాడు.

కాశ్మీర్ సమస్యపై భద్రతా సంఘం తీసుకోవలసిన ముందు చర్యలను గురించి సర్ ఓవెన్ డిక్సన్ ఏమీ సిఫారసు చేయనందుకు లియాకత్ అలీఖాన్ తన ఆశ్చర్యాన్ని ప్రకటించాడు.

మిస్టర్ లియాకత్ తన ప్రసంగంలో అధికభాగాన్ని ఇండియామీద పాకిస్తాన్ ఆరోపణలను పునశ్చరణ చెయ్యడానికే వినియోగించాడు.

కాశ్మీర్‌లో జరిగిన సంఘటనల పరంపరనంతను సభవారికి ఏకరువుపెట్టుతూ, మిస్టర్ లియాకత్ అలీఖాన్ గత శతాబ్దంగా కాశ్మీర్‌పై "హిందూనిరంకుశ రాజుల" పరిపాలనను పేర్కొని ఈ సందర్భంలో మహారాజా వ్రాసియిచ్చిన యూనియన్ ప్రవేశ పత్రం చెల్లదని చెప్పి, జునాగఢ్, హైదరాబాద్ సంస్థానాలపై ఇండియా చేసిన దురాక్రమణను గురించి ప్రస్తావించాడు.

సైనికంగా విజయం సాధించలేమనే నిస్పృహతో ఇండియాప్రభుత్వం ఎట్టకేలకు కాశ్మీర్ భవిష్యత్తునుగురించి నిర్ణయించవలసిన విధానాన్ని గురించి, పాకిస్తాన్‌తో, మిత్రరాజ్యసమితితో ఒక ఒడంబడిక చేసుకున్నదని కూడా మిస్టర్ లియాకత్ అలీఖాన్ అన్నాడు.

1948 ఆగస్టు 13 వ తేదీని మిత్రరాజ్యసమితి కాశ్మీర్ కమిషన్ తీర్మానం అయినతరువాత కాశ్మీర్ పరిస్థితిలో కొత్త ఏమీ లేదని మిస్టర్ లియాకత్ అలీఖాన్ అన్నాడు.

కాశ్మీర్‌లో నిరంకుశ పాలన క్రింద్ర అణగివడి ఉన్న తమసోదరుల సహాయార్థం 1947 అక్టోబర్‌లో సరిహద్దు జాతులయోధులు కాశ్మీర్‌కు వెళ్ళారని మిస్టర్ లియాకత్ అలీఖాన్ అన్నారు

1947 అక్టోబర్‌నుంచి జారీ కాశ్మీర్ దళాలు, ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వం అమలులో ఉన్నవని మిస్టర్ లియాకత్ అలీఖాన్ అన్నాడు. 1948 వసంతంలో ఇండియా ప్రభుత్వం సాగించిన ముట్టడి ఫలితంగా నిస్సహాయస్థితిలో వడిపోయిన ఆజాద్ కాశ్మీర్ ప్రజల విజ్ఞప్తిని పాటించి, తన హక్కుల రక్షణ కోసం, పాకిస్తాన్ 1948 మే నెలలో కాశ్మీర్‌లో కొంత ప్రాంతాన్ని ఆక్రమించుకున్నదని మిస్టర్ లియాకత్ అలీఖాన్ అన్నాడు. ఈ సంగతులన్నీ ఇండియా ప్రభుత్వానికి తెలుసునని. అవే భద్రతాసంఘానికి, కాశ్మీర్ కమిషన్‌కు కూడా తెలుసునని మిస్టర్ లియాకత్ అలీఖాన్ అన్నాడు.

ఈ సందర్భంలో ఏ నాగరిక ప్రభుత్వమూ అంతర్జాతీయ ఒడంబడికలను త్రోసిరాజని కాలదని, ఆజాద్ కాశ్మీర్ ప్రజల సహాయార్థం పంపబడిన పాకిస్తాన్ సేనలు, వాలంటీర్లు ఉపసంహరింపబడినా ఈ ఒడంబడికను పాటించడానికి ఇండియా నిరాకరించిందని అన్నాడు.

అప్పట్లో ఏర్పడిన ప్రతిష్టంభన నేటివరకు పరిష్కారం కాకుండా ఉండడానికి ఇండియాయే బాధ్యురాలని కూడా మిస్టర్ లియాకత్ అలీఖాన్ విమర్శించాడు.

డిక్సన్ తన దౌత్యాన్ని విశేషమైన శక్తి సామర్థ్యాలతో, అపారమైన ఓపికతో నిర్వహించాడని చెప్పి మిస్టర్ లియాకత్ అలీఖాన్ డిక్సన్ నివేదికలోని ముఖ్యాంశాలను పార్లమెంటుకు వివరించాడు.

' కాశ్మీర్ నదిగడ్డమీదనుంచి ఇండియా సేనల ఉపసంహరణకు, కాశ్మీర్ ప్రభుత్వసేనల రద్దుకు ఇండియా ప్రధాని ఎన్నో అభ్యంతరాలను సూచించాడని, ఇదివరకు భద్రతాసంఘం ఎప్పుడో పరిష్కరించిన సమస్యలను మళ్లీ మొదటికి తోడడానికి ప్రయత్నించాడని చెబుతూ మిస్టర్ లియాకత్ అలీఖాన్ ఇలా అన్నారు:

"దీనిని బట్టి కాశ్మీర్ సంస్థానాన్ని నిస్సైనికం చెయ్యడానికి, ఇదివరలో తాను అంగీకరించిన దానిని అమలు జరపడానికి, కాశ్మీర్ ప్రజలు తమ భవితవ్యాన్ని తామే స్వేచ్ఛగా అమలు జరుపుకోవడానికి అవకాశం కలిగించగలనని చేసిన వాగ్దానాన్నిగాని పాటించడానికి ఇండియా సిద్ధంగాలేదని స్పష్టమవుతున్నది. ఇట్టి పరిస్థితిలో సర్ ఓవెన్ డిక్సన్ లేక్‌సక్సెస్‌కు తిరిగి వెళ్లి తనకు ఎట్టి ఆటంకాలు కలుగుతున్నవో భద్రతా సంఘానికి తెలియపరిస్తే బాగా ఉండేది. కాని అలా చేయకుండా మార్గాంతరాలను అన్వేషించడానికి పూనుకొన్నాడు, ఆ సందర్భంలో కాశ్మీర్‌లో కొంత భాగంలో మాత్రమే ప్లెబిసైట్ జరపాలన్న ప్రతిపాదనను కొంత మంది భారతీయ వర్గాల వారు సుముఖత చూపారు కూడా.

ఈ సందర్భంలో కాశ్మీర్‌లో నిష్పక్షపాతంగా ప్లెబిసైట్ జరగడానికి అవసరమైన హామీలను ఇవ్వడానికి ఇండియా నిరాకరించింది.

కాశ్మీర్ సరిహద్దులలోకి మొదట కొండజాతుల సేనలు ప్రవేశించడం, ఆ తరువాత పాకిస్తాన్ సేనలు ప్రవేశించడం అంతర్జాతీయ నియమావళికి విరుద్ధమని డిక్సన్ చెప్పిన మాటను ప్రస్తావించి మిస్టర్ లియాకత్ అలీఖాన్ ఇలా అన్నాడు:

"కాశ్మీర్‌ను నిస్సైనికం చేసే సమస్యపై ఏర్పడిన ప్రతిష్టంభనను ఎలాగైనా తొలగించాలనే ఆ దుర్మాటో, పాకిస్తాన్ సేనల ఉపసంహరణ ముందుగా ప్రారంభం కావాలని సర్ ఓవెన్ సూచించాడు. ఆ తరువాత జరిగిన చర్చలలో యథాలా

(మిగత 5 వ పేజీలో)

ఆంధ్రజిల్లాలకు సబ్ డిస్ట్రిబ్యూటర్లు:— చంద్రియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు, బకింగ్‌హాంపేట, విజయవాడ.

"శీశ్ మహల్"

నసీమ్ - విగర్ - పుష్పహాన్స్

తారాగణముతో

సొహరాబ్ మోడి

అసమానముగా నటించిన

మినర్వా వారి చిత్రం

"శీశ్ మహల్" సింహద్వారముతో కథ ప్రారంభము. మహల్ వార్షికోత్సవ సందర్భములో బంధు మిత్రాదులకు స్వాగత మిచ్చుచున్న ఠాకుర్ జస్పాల్‌సింగ్. తండ్రి చేయుచున్న ఈ వివరీత ధన వ్యయము సోదరి రంజనతోచేరి బలరాం ఏకాంతంగా విరసన దృష్టితో చూస్తుంటాడు.

జస్పాల్‌సింగుతో చదరంగ మాడుతున్న బొబేజీసింగుయొక్క బుణదాతయిన మహాజన్, రంజనను వివాహమాడ గోరుతున్నట్లు తెలియ జేస్తాడు. ఠాకూర్ వంశస్తుడు కాని వానికి తన కుమార్తె నివ్వడం అసంభవమని సింగు తెలియ జేస్తాడు.

తమ సోదరి నళిని చాలా కష్టాలలో వున్నట్లు ఆమె వద్దనుంచి వచ్చిన జాబువలన తెలుసుకొని రంజనా బలరాములు విచారిస్తుండగా జస్పాల్ సింగు వస్తాడు. విషయం తెలుసుకొని కున్వార్ సాహేబ్‌ను వలెవిన్నడంలో ధనం కాక వంశ గౌరవమే పాటించాలని వారికి చెప్పి, దీపావళి పండుగకు నళినిని సకుటుంబముగా తీసుకరమ్మని బలరాముని ఆదేశించడంతో అన్నా చెల్లెళ్లకు కొంత ఉపశమనం కలుగుతుంది.

నళినీ బలరాం రంజనలు తమలో దర్శించు కొని ఠాకూరు వ్యయం కొంత తగ్గించుకుందేటుగా తమలో పెద్దదైన నళిని ద్వారా చెప్పటానికి నిర్ణ యించు కొంటారు

నళినీ ఈ ప్రస్తావన తీసుకరాగానే ఠాకూరు కొంత అయిష్టత ప్రదర్శిస్తాడు ఇంతలో మునిం వచ్చి ఈమారు దీపావళి సంబరం ఠాకూరు తన శీశ్ మహల్‌లో చేసుకోలేదని మహాజన్ చెప్ప తున్నట్లుగా తెలియజేస్తుంది. [illegible] తుందని ఠాకూరు విర్ధారణంగా తెలుపుతాడు.

దీపావళి మహోత్సవం సంతోషంగా జరుగు తున్న సమయంలో టెలిగ్రాము ద్వారా కున్వార్ సాహేబ్ [illegible] వార [illegible] శీశ్ మహల్ అమ్మకపు వార [illegible] దుర్గా ప్రసాదు [illegible] చెప్పి తప్పక దానిని కొనవలసినదని రూవ వట్టుపట్టుతుంది

సకుటుంబంగా తమ పాతహవేలి చేరిన ఠాకూరు విశ్చలంగా వుంటాడు. మునిం కొంత విచారపడ్తున్న. ఆ సమయంలో బొబేజీవచ్చి ధనబలను వివాహమాడ విశ్చయం చేసుకున్న సుందరముఖ్ యున్నాను విరాకరించాడని తెలియ జేస్తాడు.

పండేములవద్ద రూపా సుందరుడు కలుసు కుంటారు వారి స్నేహం అంతకంతకూ యెక్కు వవుతుంటే దుర్గాప్రసాద్ ఆమెను విరోధిస్తాడు శీశ్‌మహల్ యజమాని కుమార్తె తన భార్య అవు తుందని సంతోషిస్తున్న సుందరముఖ్‌కు రూప తెలియజేస్తుంది ఈ విషయాన్ని అప్పటినుంచి ఉత్తరప్రత్యుత్తరాలు నడుస్తుంటాయి వారికి

పాఠశాలలోని పంతులమ్మ నేనెనైనా తనకు చెలికత్తెగా వుంచుకొంటానని యావకోరగా తండ్రి అంగీకరిస్తాడు. కాని అప్పట వారిలో ఆమెకు యువ్వరూ నచ్చరు పాఠశాలలో ఖాళీ లేని కారణ మున ఉద్యోగంకొరకు బయలుదేరిన రంజన శీశ్‌మహలుకు ఎంపబడుతుంది అక్కడ ఆమెను రూప యెన్నుకుంటుంది.

రూప వివాహం నిశ్చయమైనదని తెలుసుకొని రూపా సుందరుడు లేచి పోవటానికి నిశ్చయించు కుంటారు. ఆరోజు రంజనకు సెలవుదినము.

చిత్రపటం చిత్రించడంలో యెక్కువగా శ్రమ పడుతున్న ఠాకూరు దగ్గుతో బాధపడుతుంటాడు అందుకు రంజన మందుకుగాను ఆ రాత్రి సమ యంలో శీశ్ మహలులోని రూప తల్లివద్దనున్న మందుకొరకు బయలుదేరుతుంది.

మార్గం నగలతో సహా బయలుదేరనున్న సమయంలో రంజన యెదుర్కొంటుంది లంచం ఇవ్వచేస్తుడు. రంజన రూపను లోనికి లాగుకుంది. సకాలంలో తలితండ్రులువచ్చి రంజనను మెచ్చు కొని తమ కారులో ఆమెఇంటికి పంపుతారు

రంజన చేసినమోసం సుందరముఖ్ గ్రహించి ఆమెకు ప్రతీకారంచేయ తలపెడ్తాడు.

రూప వివాహమై తన భర్త గృహానికి వెళ్లి పోతుంది. ఇంకమీద తన అవసరంలేదని రంజన తన గృహానికి మరలుతుంది. కాని దుర్గాప్రసాద్ ఆతని భార్య. రంజన మీదనున్న మక్కువచేత ఆమెను తమ కుమారుడు విక్రమునికి ఇవ్వమని ఠాకూరు సాహెబ్‌ను వెళ్లి కోరుతాడు. కాని, మామూలు కార్మికుని కుమారునికి తన కుమార్తె నివ్వటానికి ఠాకూరు నిరాకరిస్తాడు. దీనికితోడు సుందరముఖ్‌వచ్చి రంజన ఉద్యోగ నేపథ్యముతో విక్రమునితో గడుపుతున్నదని ఠాకూరును రెచ్చ గొట్టాడు. ఠాకూరు కోపంతో కత్తితీసుకుని శీశ్‌మహల్‌కు పోతాడు. కాని అక్కడ ఏదం తెలుస్తుంది. ఈ సంఘటనవలన రోగంతో బాధ పడుతున్న ఠాకూరు పడిపోతాడు చనిపోతూ రంజన హస్తాన్ని విక్రమునికి ఒప్పగిస్తాడు.

కనీసం లక్ష ఎకరాలైనా సాగులోకి తెచ్చే ప్రణాళికలు

కోస్తా జిల్లాలలో అమలుపరచవచ్చునని శ్రీ తిరుమలరావుగారి ఆశాభావం

మద్రాసు, అక్టోబర్ 6—

గుంటూరు, కృష్ణా, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాలలో పర్యటనచేసి నేడిక్కడికివచ్చిన ఇండియా ఆహారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ తిరుమలరావుగారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, తాను ఆ జిల్లాలలోని అధికాహారోత్పత్తి ప్రణాళికలను పరిశీలించి వచ్చానని, ఆ ప్రణాళికలు అమలు జరిగితే సుమారు ఒకలక్ష ఎకరాలభూమి సాగులోకి రాగలదని వెల్లడించారు.

ఆ ప్రణాళికలను అమలుపరచడానికి ఖర్చు కాగల డబ్బుకు తగిన ప్రతిఫలం రాగలదని కాగా దానిని వృథాఖర్చుగా తలంచరాదని ఆయన అన్నారు.

ఆయన మద్రాసుకు రాగానే మద్రాసు రాష్ట్రీ ఆహార శాఖాధికారులను కలుసుకొని మాట్లాడారు వారికి తన పర్యటన సందర్భంలో తాను గమనిం చిన విషయాలను ఎరుకపరిచారు. తాను పరిశీ లించిన ప్రణాళికలను గురించి, వాటి అమలును గురించి అభివృద్ధిని గురించి వారితో ఆయన చర్చించారు.

ఈ విషయాన్ని గురించి పత్రికా విలేకరులతో చెపుతూ, ప్రభుత్వంవారి ప్రధాన సమస్య అధి కాహారోత్పత్తి అని, కొద్దిడబ్బు ఖర్చు చెయ్యడం వల్ల ఎక్కువభూమిని సాగులోకి తేగల ప్రాం తాలలో అధికాహారోత్పత్తి స్కీములు నిర్వహిం చడం తమ లక్ష్యమని, ఈ దృష్టితోనే పై జిల్లాల లోని ప్రణాళికలను తాను పరిశీలించి వచ్చానని శ్రీ తిరుమలరావుగారన్నారు.

తండులేతర ఉపాహారశాల

నేటి సాయంకాలం ట్రాన్స్‌లో మఫిసిల్ బస్ స్టాండ్ దగ్గర మద్రాసు రాష్ట్రీ కన్స్యూమర్సు అసోసియేషన్ వారిచే నడుపబడుతున్న తండు లేతర ఉపాహారశాల (నాన్-రైస్ కాంటీన్)ను శ్రీ తిరుమలరావుగారు దర్శించారు. ఆ సంఘ కార్య దర్శి శ్రీ దళవాయ్, దాలమంది ఇతర ప్రముఖులు మంత్రిగారికి స్వాగతమిచ్చారు.

బియ్యం కాక, ఇతర ఆహార ధాన్యాలతో తయారు చెయ్యబడిన పదార్థాలను మంత్రిగారికి, అతిథులకు వడ్డించారు. వడ్డించబడిన పదార్థాలలో రాగిఅట్లు, కృత్రిమపు బియ్యంతో (మాయ బియ్యంతో) తయారు చెయ్యబడ్డ హల్వా, ఉపమా ముఖ్యమైనవి వేరుసెనగపిండి, కర్రపెండలం పిండికలిపి మాయబియ్యాన్ని తయారుచేసి వాటితో పై పదార్థాలు తయారుచేశారు.

బియ్యంలేని ఈ రోజులలో ఇతర ఆహార ధాన్యాలను, మాయబియ్యాన్ని ప్రచారంలోకితీసుకు వస్తున్న ఆ సంఘంవారి కృషిని శ్రీ తిరుమలరావు గారు ప్రశంసించారు, పదార్థాలు చాలరుచికరం గాను, పేదల అందుబాటులోను వున్నాయన్నారు ఇంకా రుచికరమైన పదార్థాలను తయారుచెయ్యా లని, విశేష ప్రచారం జరగాలని ఆయన సలహా నిచ్చారు.

ఫలాహారశాల సందర్శన

రాష్ట్రీఆహారసంఘ ప్రీల కాలువారు చేపాక్ అతిథి గృహంలో నేటి సాయంకాలం శ్రీ తిరు మల రావుగారిని కలుసుకొని చెన్నపట్నంలో ఒక "నాన్ కేరియట్" కాఫీహోటలును నడిపే విషయమై చర్చించారు. ఆ హోటల్లో ఆహార ధాన్యాలే ఉపయోగించబడవు. వారానికి 1,800 మందికి ఆది ఆహారాన్ని సమకూర్చుతుంది. ఒకొక్కసారి ఆహారం (భోజనం) ఖరీదు ఆరు అణాలు మాత్రమే వుంటుంది.

ఒక్కొక్క భోజనంలో ఇడ్లీలు, దోసెలు, పప్పుభాత్, ఇడియాపం, చపాతీలు, ఉప్మా, కాయగూరలు, మజ్జిగ, వడ్డించ బడతాయి పై పదార్థాలన్నీ కర్రపెండలం, చిల గడం, మినపపప్పు, పెసరపప్పు మొదలైన వాటి తోనే తయారు చెయ్యబడతాయి మొదట ఈ హోటలు ఒక వాన్‌లోనో లేక ఒక ముఖ్య కేంద్ర స్థలంలోనో ప్రారంభించబడుతుంది. భోజనం ఒకటికి మూడు అణాలు చొప్పున ఇవ్వడానికి, తక్కిన మూడణాలు ప్రభుత్వం భరిస్తే బాగుంటుం దని ఈ ప్రణాళికను తయారుచేసిన మిసెస్ క్లబ్‌వాలా మొదలైనవారు సూచించారు.

ఈ సూచనలన్ని శ్రీమతి ముస్తీ సతికి నివేదించగలనని శ్రీ తిరుమలరావుగారు వాగ్దానం చేశారు.

పశ్చిమ గోదావరిలో ఆహార పరిస్థితి

స్థానిక ప్రముఖులతో శ్రీ తిరుమలరావుగారి చర్చ

(మన విలేకరి)

నిడదవోలు, అక్టోబర్ 3—

కేంద్రప్రభుత్వ డిప్యూటీ ఆహారశాఖ మంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు పశ్చిమ గోదా వరి జిల్లా పర్యటన సందర్భంలో నేడు ఉదయం సుమారు 10 గంటలకు నిడదవోలుకు వచ్చారు. స్థానిక కాంగ్రెసు సేవకులు, యువజన కాంగ్రెసువారు, పట్టణ కాంగ్రెసు సంఘంవారు కలిసి స్వాతంత్ర్య భవ నంలో శ్రీ తిరుమలరావు గారికి స్వాగతమిచ్చుటకు సమావేశమైనారు. మంత్రితోకూడ కూడా పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, జిల్లాబోర్డు అధ్య క్షులు శ్రీ మాగంటి సీతారామదాసు, జిల్లాకాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ వడ్లపట్ల గంగరాజుగార్లు,

జిల్లా సప్లయి ఆఫీసరు మొదలగు ఉద్యోగులు వచ్చారు పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ గ్రంధి సూర్యరాజుగారు మంత్రిని పుష్పమాలా లంకృతునిజేసి సంద్గరన మిచ్చారు.

పిమ్మట స్థానిక ఆహారపరిస్థితిపై మంత్రి చర్చ సాగించి పలువురి అభిప్రాయాలను సేక

రించారు స్థానికంగా బియ్యం కంట్రోలుధరకు దొరుకుటలేదనీ, దొరుకుతున్న బియ్యం నాసిరక మనీ, రైతుమొదలుకొని మిల్లరు, చిల్లర వర్తకుల వరకు అంతా బ్లాక్‌మార్కెట్‌లోనే బియ్యం అమ్ముతున్నారని చెప్పగా మంత్రి వీటి నివారణోపాయాలను గురించి సలహాలు అడిగారు. స్థానిక ప్రముఖులు శ్రీయుతులు తాడి మేటి కుటుంబశాస్త్రి ఇవటూరి చెన్నమల్లిఖార్జున రావు, కందికొండ భానుమూర్తి (సోషలిస్టు పార్టీ) గోపరాజు వెంకటానందం (యువజన కాంగ్రెసు) కాశీపట్నపు కొండయ్య, శేషగాయిగార్లు, మిల్లర్సు సంఘాధ్యక్షుడు శ్రీ గోరింట జగపతి రామరాజుగార్లు చర్చలో పాల్గొని అనేక సూచనలు చేశారు, మంత్రి శ్రీ తిరుమలరావుగారు వీటి నన్నింటిని విన్నారు మిల్లర్ల సంఘంవారు, రైతుల వద్ద ధాన్యం సేకరించుటకు తమకు సాధ్యపడుట లేదనీ, ధాన్యం సేకరించే బాధ్యత ప్రభుత్వాది కారులే పెట్టుకోవాలనీ చెప్పారు. పిమ్మట మంత్రి కారులో తణుకు వెళ్లారు.

నిడదవోలు ఫిర్కాలో బుడమ ధాన్యం పంట

65,000 బస్తాలు సేకరణకు సిద్ధంగా వున్నవనీ, అధికారులు తోడ్పడాలనీ మిల్లర్ల విజ్ఞప్తి

నిడదవోలు, అక్టోబర్ 3—

నిడదవోలు ఫిర్కాలోని గ్రామాదులలో సుమారు 64,800 ధాన్యపు బస్తాలు (బుడమ) సేకరణకు సిద్ధంగా వున్నవనీ, రైతులు ధాన్య సేకరణ కొరకు వెళ్లిన మిల్లర్లకు ధాన్యము నిచ్చుటకు నిరాక రించు చున్నారనీ, నక్రమ ధరలకు ధాన్య సేక రణ జరిగేటట్లు ప్రభుత్వాధికారులు తమ సిబ్బం దిని పంపి ధాన్య సేకరణలో తమకు తోడ్పడేటట్లు చూడవలసిందని నిడదవోలు మిల్లర్ల సంఘం అధ్యక్షులు శ్రీ గోరింట జగపతి రామరాజుగారు జిల్లా సప్లయి ఆఫీసరుకు విజ్ఞాపన చేసినట్లు తెలు స్తోంది.

దేశం మొత్తంపై ధాన్యాల కొరత 50 టన్నులు

రాష్ట్రం రెండు టన్నుల చొప్పున అదనంగా పండిస్తే చాలునని శ్రీ తిరుమలరావుగారి సూచన

(మన విలేకరి)

కొవ్వూరు, అక్టోబర్ 4—

కేంద్ర ఆహార, వ్యవసాయ శాఖల ఉపమంత్రి శ్రీ మొసలకంటి తిరుమలరావుగారు నిన్న ఉదయం రాజమండ్రి నుంచి స్టీమ్ లాంచీమీద యిచ్చటికి వచ్చారు.

లాంచీ రేవులో శ్రీయుతులు కోడూరి కృష్ణా రావు, అల్లూరి సత్యనారాయణరాజు (ఎం.ఎల్.ఎ) వడ్లపట్ల గంగరాజు, మాగంటి సీతారామదాసుగార్లు, స్థానిక అధికారులు మంత్రికి స్వాగతమిచ్చారు

తాలూకా కాంగ్రెస్ సంఘం తరపున శ్రీ వేగి వీరన్నగారు మంత్రిని పుష్పమాలాం కృతునిచేశారు.

తదుపరి శ్రీ కోడూరి కృష్ణారావుగారి ఇంట్లో జరిగిన అల్పాహారవిందులో పాల్గొని బోర్డు ఉన్నత పాఠశాల భవనంలో ఏర్పాటుచేయబడ్డ బహిరంగ సభకు శ్రీ తిరుమలరావుగారు వెళ్లారు.

సభకు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు (ఎం. ఎల్. ఏ)గారు అధ్యక్షత వహించారు

పట్టణ కాంగ్రెసుసంఘం, షాప్ - ఎంప్లాయిస్ యూనియన్, బోర్డు ఉన్నతపాఠశాల ఉపాధ్యాయ సంఘాల తరపున మంత్రికి స్వాగతపత్రాలు సమర్పింపబడినవి.

శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజుగారు శ్రీ తిరుమలరావుగారి దేశసేవను ప్రస్తుతిస్తూ ఉపన్య సించిన పిమ్మట శ్రీ తిరుమలరావుగారు తమ ఉప న్యాసంలో ఇలా చెప్పారు:

నేను పండిత ప్రకాండులను, రాజకీయ దురంధరులను, విజ్ఞాన వేత్తలను తయారుచేసిన ఈ గోదావరి గడ్డపై పుట్టి పెరిగిన వాడను నేను హిందూదేశము నలుమూలలా తిరిగినా, ఆంధ్ర దేశములో ముఖ్యంగా ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలలోగల పాడిపంటల సమృద్ధి విజ్ఞాన, వినో దము ఎక్కడా కాంచలేదు గంగా యమునా పరీవాహ ప్రదేశాలలో పండే పంటకన్న ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలలో పండించే పంట అధికమే అయినా, ఈ రోజున మనం బియ్యం బ్లాక్‌మార్కెట్టులో కుంచం రెండు రూపాయల 11 అణాల చొప్పున కొంటున్నా మంటే, ఈనాటి మన నికృష్టావస్థ విదితమవు తున్నది

యున్నాపూర్వపు, భారతదేశం బర్మానుండి సుమారు ఇరవైలక్షల టన్నుల బియ్యాన్ని దిగుమతిచేసుకొనేది. అందుచేత మనం తిన్నంత తిని పారేసినంత పారేసే వాళ్ళము. ఆనిగాత ఆ రోజులలో ప్రజలు జొన్నలు,

ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మొసలికంటి తిరుమల రావుగారు రాజమండ్రి వచ్చినపుడు పురజనులు స్వాగతమిచ్చిన సందర్భంలో తీయబడిన ఫొటో

రాగులనుకూడా తినేవారు, కాని, రోజులు గడిచిన కొలది వరి అన్నంతిని, వన్న బట్టకట్టిన వాడే నాగరికుడుగా చెలామణి అవుతున్నాడు. దేశంలో విపరీతంగా జనాభా పెరుగుతున్నా వేరు ఆ నాగరికుడే డబ్బుకి ఆశపడి ఆహార పదార్థాలను పండించుట మాని, వర్జీనియా పొగాకు, చెఱకు వంట మొదలగు వాణిజ్య పంటలను పండించు తున్నారు.

'కృత్రిమంగా అనండి, లేక వాస్తవికంగా అనండి ఏదైనా దేశంలో ఆహారకొరత ఏర్పడింది. ఈ కొరతను తీర్చే బాధ్యత కేంద్రప్రభుత్వంమీద ఉన్నది. కాబట్టి కేంద్రం విదేశాల దిగుమతులపై ఆధారపడవలసివచ్చింది ఆహారకొరత దేశంలో ఏర్పడుటవల్ల ఈనాడు కంట్రోల్సును విధిగా ప్రభుత్వం అమలు పర్చవలసి వచ్చింది కాని, ప్రస్తుత పరిస్థితులలో ఆహార పదార్థాల కంట్రోల్సును తీసివేసిన ఎడల వాటిధరలు ఏడి ప్రమాణానికి లేచిపోతాయి, కాబట్టి ఆ కంట్రోల్సును ప్రభుత్వం వదలించ దలచుకొనలేదు, ఒకవేళ కంట్రోల్సునే తీసివేసిన వరకు పెద్ద పెద్ద వ్యాపారస్థులు, భూస్వాములు హస్తగతమై వారు ఆడినది ఆట పాడినది పాట అవుతుంది. బ్లాక్‌మార్కెటు చేసినవారిని ప్రభుత్వం శిక్షించదలచుకొన్నప్పుడు వారికి శిక్ష పడకుండా చేయుటకుగాను కాంగ్రెసు ప్రభుత్వంలో పలుకు బడిగల కాంగ్రెసువారు పలువిధాల ప్రయత్నాలు చేస్తున్నారు. మంత్రుల దగ్గరకు రాయబారాలు తీసుకువెళ్లుతున్నారు. ఆ విధంగా వారు ప్రయ త్నించని నాడే బ్లాక్ మార్కెట్టును ప్రభుత్వం అరికట్టగలదని నేను చెప్పుచున్నాను.

'దేశం మొత్తంపై 50 లక్షల టన్నుల ఆహార పదార్థాల కొరత కనిపించు చున్నది ఈ కొరతను పూరించవలెనన్న ఒక్కొక్క రాష్ట్రం రెండేసి లక్షల టన్నుల ఆహారపదార్థాలను పండించితే సరిపోతుంది. ఈ కొరతను తీర్చుటకు గాను తక్కువ కాలంలో ఎక్కువ పంట పండించ గలిగే ప్రణాళికలను గురించి అధికారులతోను, అనధికారులతోను చర్చించుటకుగాను నేను ఈ సందార్భ ఆయా దేరినాను.

"ఈ జిల్లాలో ఇక ఎక్కువగా పండించుటకు సాధ్యమయ్యే చిన్న చిన్న దామలు, చెరువుల మరమత్తు, నూతులను మొదలగునవి కట్టుటకును బాగుచేయించుటకును ప్రయత్నించు చున్నాను.

"మెయిలు" అనే ఇంగ్లీషు దిన పత్రిక నామీద వ్యతిరేక ప్రచారం చేస్తున్నది. స్వాతంత్ర్య సమర సుదినాలలో బ్రిటిషుప్రభుత్వ ముష్కరత్వా నికి మనం పాలుపడుతున్నప్పుడు ఈ "మెయిల్" పత్రిక మనకు, మనస్వాతంత్ర్యోద్యమానికి వెన్ను పోట్లు, మొట్టికాయలు ప్రసాదించినది, అట్టి జాతీయ వ్యతిరేక పత్రిక ఈనాడు ఈ దేశ ప్రజల కష్టసుఖాలను ఎరిగినట్లు, ఆహారపరిస్థితిపై ప్రచారం చేస్తున్నది. అటువంటి అనర్థ ప్రచార ములను నమ్మవలదని నా ప్రార్థన.

మీరు "రామపాద సాగర్" ప్రాజెక్టునుగురించి అడిగినారు ఆ ప్రాజెక్టు కట్టడం ప్రస్తుతం చాలా కష్టం. ప్రభుత్వంవద్దడబ్బులేదు: అదివీలైనప్పుడు ప్రభుత్వం తప్పక చేస్తుంది."

తదుపరి మంత్రి నిడదవోలు వెళ్లారు.

శృంగవృక్షంలో

నిన్న సాయంకాలము శ్రీ తిరుమలరావుగారు శృంగవృక్షం గ్రామం రాగానే పురప్రముఖులు స్వాగత మిచ్చారు. మంత్రి యీ గ్రామంలో హాల్ట్ స్టేషన్ ప్లాట్‌ఫారము సందర్శించి త్వరలో అక్కడ రైళ్లు ఆగగలవని తెలిపారు. మంత్రి యిచ్చటనుంచి భీమవరం వెళ్లారు.

శ్రీ తిరుమలరావుగారికి తుని ప్రజల సన్మానం

తుని, అక్టోబర్ 2—

నిన్న పుదయం సుమారు 11-30 గంటలకు కేంద్ర ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ తిరుమలరావు గారు, జిల్లా సూపరెంటెండెంటు, జిల్లా కలెక్టరు, జిల్లాబోర్డు అధ్యక్షులు, శ్రీ మల్లిపూడి పల్లంరాజు వగైరాలతోసహా తునికివచ్చి రహదారీ బంగాళాలో బసచేశారు. తుని పౌరులు, ఆఫీసర్లు, కాంగ్రెసు వాదులు మంత్రికి స్వాగతమిచ్చారు. రైల్వే బంగాళాలో విందు ఏర్పాటుచేయబడినది.

పిమ్మట 1-20 గంటలకు శ్రీ ఏలేటి నారాయణ మూర్తిగారు రొసగిన అల్పాహారవిందులో పాల్గొని 1-30 గంటలకు పంచాయితీ బోర్డు ఆఫీసుకు వెళ్లారు.

పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు శ్రీ వాదపల్లి కృష్ణంరాజుగారు మంత్రిగారిని పుష్పమాలాలంకృ తులజేసి మంత్రికి వినతిపత్రము సమర్పించారు.

స్వాగత పత్రమునకు సమాధానము చెప్పుచూ, శ్రీ తిరుమలరావుగారు, తునినుంచి రెండుసార్లు జైలుకు వెళ్లినప్పుడు తునిప్రజలు చూపిన ఆదరాభి మానములు మరిచిపోలేదని చెప్పారు.

కంట్రోల్సు తొలగిస్తే వ్యాపారమంతా కొద్ది మంది చేతులలోకిపోయి వారు ప్రజలను యిబ్బంది పెట్టగలరని ప్రభుత్వం భావిస్తున్నదనీ, లంచ గొండితనం, బ్లాక్‌మార్కెట్ లను నిర్మూలించుటకు ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నదనీ అన్నారు.

మధ్యలో ఒకరులేచి ప్రజలను నష్టయి చేయ బడుతున్న బియ్యం ఎంత అధ్వాన్నంగా వున్నదీ

నూలు ఎగుమతులపై ఢిల్లీ ఆంక్షలు

మద్రాసు అసెంబ్లీలో వివరణ

మద్రాసు, అక్టోబర్ 4—

రాష్ట్రంలో నూలుకొరత నివారణకు ప్రభుత్వం తీసుకున్న చర్యలనుగురించి నేడు మద్రాసు అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా పరిశ్రమల శాఖామంత్రి శ్రీ పి. పెరుమాళ్‌స్వామి రెడ్డిగారు కిందివిధంగా సమాధానం యిచ్చారు.

ఈ సందర్భంలో మిల్లులు స్వేచ్ఛగా నూలు అమ్ముకోకుండా కట్టుదిట్టాలు చేయ్యాలనీ, రాష్ట్రంలో అవసరాలు తీరనిదే నూలును పరిమితి లేకుండా ఎగుమతి చేయరాదనీ రాష్ట్రీ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది దానిపై మిల్లులవారు స్వేచ్ఛగా నూలు అమ్ముకునే సౌకర్యం రద్దుచేయ బడింది.

ఎగుమతుల విషయంలో 32 వ లోపు నెంబర్ల గల నూలు రకాలు, ఎనభై, నూరు నెంబర్ల నూలు మారక సౌలభ్యంగల దేశాలకేమి, లేని దేశాలకేమి ఎగుమతి చేయరాదని ఇండియా ప్రభుత్వం నిషేధించింది. ఇతర దేశాలకైనా ఉత్పత్తిలో భాగ్యవంతు మాత్రమే ఎగుమతిచేయా లని పరిమితం చేసింది. 40 వ నెంబరు వరకు నూళ్ల నన్నిటినీ ఎగుమతి నిషేధించాలని రాష్ట్రీ ప్రభుత్వం తిరిగి కోరింది. స్థానికావసరాలు తీరనిదే ఏ దేశానికీ నూలు ఎగుమతి చేయరాదనే విషయమై ఇండియా ప్రభుత్వంనుంచి ఇంకా ఇదమిత్థంగా సమాధానం రాలేదు.

"ఇక్కడి మగ్గాలకు పనికి వచ్చే నూలును మాత్రమే దక్షిణాది మిల్లులలో ఉత్పత్తి చేయించా లని కూడా ఇండియా ప్రభుత్వాన్ని కోరాము రవాణా యిబ్బందులు లేకుండా వుండేనిమిత్తం తక్కువ నెంబర్లను మద్రాసు రాష్ట్రంలోను, పరిసర రాష్ట్రాలలోను గల మిల్లులనుంచే సప్లయి చేయించాలనీ కూడా కోరాము. కాని, మద్రాసులో తక్కువ నెంబర్ల నూలు ఉత్పత్తి తగ్గిపోయినందున ఇది సాధ్యంకాదనీ, ఉత్తర హిందూదేశంనుంచి

(మిగత 7 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

చూడమని నాలుగుపొట్లాల బియ్యం యిచ్చారు. దీనిపై మంచిబియ్యం సప్లయికావడం లేదనే విషయం తమకు తెలుసునసీ, బర్మానుంచి, ఈజిప్టు నుంచీకూడా బియ్యం తెప్పించడానికి తాము ప్రయ త్నించుచున్నామనీ, కష్టకాలంలో ప్రజలు కొంత ఓపిక పట్టాలనీ మంత్రిగారు చెప్పారు.

"భూమి సంస్కరణలు వెంటనే అమలుకావాలి"

నూజవీడుతాలూకా వ్యవసాయకూలీ సభ తీర్మానం

నూజవీడు, అక్టోబర్ 1—

సెప్టెంబరు 27 వ తేదీ నూజవీడుతాలూకా వ్యవసాయకూలీ యూనియన్ ద్వితీయమహాజనసభ మాజీమంత్రి శ్రీ వేముల కూర్మయ్యగారి అధ్యక్ష తన అశోకటాకీసుహాలులో జరిగినది. మహాసభ అధ్యక్షులు కూర్మయ్యగారు ఏలూరునుంచి నూజ వీడుకు 12 గంటలకు వచ్చారు. నూజవీడులో యలమర్రు యస్టేటుబంగళావద్ద నుంచి కూర్మయ్య గారిని పూలమాలలతో అలంకరించి మేళతాళ ములతోపురవీధులలోవూరేగించారు,సభకు దాదాపు 10 వేలమందివచ్చారు. సభను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వల్లగాని గోపాలస్వామిగారు ప్రారంభించారు. అధ్యక్షులు శ్రీ కూర్మయ్యగారు మాట్లాడుతూ నూటికి వ్యవసాయకూలీలు 70 మంది వున్నారనీ, రాబోవు ఎన్నికలలో అందరు తమ ఓటును సక్రమంగా ఉపయోగించుకొని నిజమైన ప్రతినిధు లను ఎన్నుకోవాలనీ చెప్పారు. మద్రాసు ప్రభు త్వము హరిజన దేవాలయచట్టము, జమీందారీ రద్దుబిల్లు మొదలైనవి చేసినందుకు అందరు సంతో షించాలనీ, కుమరప్ప కమిటీవారు సిఫారుచేసిన భూమి సంస్కరణలను కూడా అమలు జరిపిన పేదలకష్టాలు తీరిపోగలవనీ చెప్పారు.

కుమరప్ప కమిటీవారు చేసిన భూమి సంస్క రణ విధానమును వెంటనే అమలు పర్చాలనీ, రాబోవు ఎన్నికలలో వ్యవసాయ కూలీ యూని యన్ అభ్యర్థులనుకూడా శాసనసభలకు కాంగ్రెసు నిర్ణయించాలనీ, జమీందారీలు రద్దుఅయిన తర్వాత బంజరు భూములన్నీ వ్యవసాయ కూలీలకు సాగు కివ్వాలనీ, అడవులలో ఎండుకట్టెలు కొట్టుకుని అమ్ముకొనుటకు వ్యవసాయ కూలీలకు అనుమ తించాలనీ సభలో తీర్మానించారు.

రాత్రి 7-30 గంటలకు సంజీవరావుగారి ఇంటి వద్ద జరిగిన వర్కర్ల సమావేశంలో మద్రాసు శాసన సభకు నియోజక వర్గములనుగూర్చి చర్చించారు

సాయంత్రం నూజవీడు అశోక టాకీస్‌లో తాలూకా ఎరుకల, యానాదుల ద్వితీయ మహాసభ సర్దార్ మరుపిళ్ల చిట్టిగారి అధ్యక్షతన జరిగినది. శ్రీ వేముల కూర్మయ్యగారు సభను ప్రారంభిం చారు. ఎరుకల, యానాదుల కులస్తుల సంఘాలు నెలకొల్పి, వారు అభివృద్ధికివావాలని సంఘంలో వున్న దురాచారాలను తొలగించుకోవాలని, కూర్మయ్యగారు సలహా యిచ్చారు.

అధ్యక్షులు మాట్లాడుతూ, ఇటువంటి వెనుక బడిన జాతులు ఒక సంఘముగా ఏర్పడి ప్రవర్తన మార్చుకొన్నచో తగిన సహాయం చేయగలమని చెప్పారు. తర్వాత శ్రీ డి సంజీవరావుగారు ఉపన్య సించారు.

ఎరుకల సంఘీయులను పోలీసులు అక్ర మంగా బాధించకుండా రక్షణ యివ్వాలని ప్రభు త్వాన్ని కోరుతూ సభలో తీర్మానించారు. సంఘీ యులలో నేరాలు చేసినవారిని పట్టియివ్వడానికి అయిదుగురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని నియమించారు నూజవీడుపట్టణం తాలూకా ఎరు కల సంఘం ఆఫీసును నెలకొల్పడానికి నిర్ణయిం చారు.

శ్రీ కోనూరి నరసింహమూర్తిగారి అభివంద నాలతో సభ ముగిసింది.

కుప్పంగిలోని ఉపాధ్యాయుల శిక్షణ కళా శాలలోని ఆచార్యుడు ప్రొఫెసర్ లియార్ నావోవా గురువారంనాడు జబల్‌పూర్ వచ్చాడు. ఆయన ప్రస్తుతం ఇండియా ప్రభుత్వం నిర్వహిస్తున్న సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆచార్య పదవిని నిర్వహిస్తున్నాడు.

"బర్మానుంచి నేరుగా బియ్యం దిగుమతి చేసుకోవాలి"

మద్రాసు ప్రభుత్వానికి ఏలూరు మున్సిపల్ కౌన్సిల్ సూచన

(మన విలేకరి)

ఏలూరు, అక్టోబర్ 1—

మదరాసు స్టేటులోని ప్రస్తుత ఆహార సమస్యను పరిష్కరించే నిమిత్తం బర్మాదేశం నుంచి నేరుగా బియ్యం దిగుమతిచేసుకొనే అధికారాన్ని కేంద్ర ప్రభుత్వంనుంచి తామే తీసుకోవాలంటూ మదరాసు ప్రభుత్వాన్ని కోరుతూ నిన్న సాయంకాలం చైర్మన్ శ్రీ శిర్ల బ్రహ్మయ్యగారి అధ్యక్షత క్రింద జరిగిన ఏలూరు పురపాలకసంఘ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానించబడింది.

కేంద్రప్రభుత్వ ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు ఏలూరుకు వచ్చి నప్పుడు సన్మానపత్రం సమర్పించడానికి తీర్మానిం చారు.

అస్సాం భూకంపబాధితుల సహాయార్థం 500 రూపాయలు విరాళం మంజూరు చేశారు.

ఇదివరకే ఈ పురపాలక సంఘములో వున్నలు యెక్కువగా నుంచుటచేత స్థానిక గ్రంథాలయ అధికారవర్గంవారు సూచించిన ప్రకారం గ్రంథా లయ పన్ను విధించుటకు అనవసరమని తెలియ జేస్తూ మరొక తీర్మానం చేశారు.

పురపాలకసంఘ ఆరోగ్యశాఖ సిబ్బంది, శాని టరీ ఇన్‌స్పెక్టర్లు, వాక్సినేటర్లు, జనన మరణ రిజిస్ట్రారుల దుస్తులకుగాను చెరి రూ 30 లు ఇచ్చు టకు నిర్ణయించారు లోగడ ఇచ్చిన మొత్తంకాక రూ. 3300 లు ప్రావిడెంటు స్టాఫ్ యూని ఫారంల క్రింద మంజూరు చేశారు.

పురపాలక సంఘానికి చెందిన 7 చెరువులను సంవత్సరమునకు రూ 493 లకు చేపల పరిశ్ర మను వృద్ధిచేయు నిమిత్తము మత్స్యపరిశ్రమ శాఖకు ఇచ్చుటకు అంగీకరించారు.

ఏలూరులోని ఆదివారపుపేట మార్కెట్టును కట్టుటకును, పురపాలకసంఘ భవనమును వృద్ధి చేయుటకును, ఏలూరు మార్కెట్టులో కాలిపోయిన భవనాన్ని మరమత్తు చేయుటకును రూ 1,50,000 లు, మంజూరు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరారు.

ఏలూరు పట్టణంలోని అన్ని వార్డులలోను బ్రాడ్‌కాస్టింగు ఏర్పాట్లు చేయుటకుగాను రు 13,500 లు మంజూరు చేశారు.

పొగాకు మార్కెటింగ్ కమిటీ ఎన్నికలు

ఒంగోలు, అక్టోబర్ 4—

గుంటూరు జిల్లా పొగాకు మార్కెటింగ్ కమిటీ ఎన్నికలను ఒంగోలు, నాపట్ల తాలూకా ఉత్పత్తిదారుల నియోజకవర్గమునకు, తిమ్మ సముద్రంలో సెప్టెంబరు 29 వ తేదీన పోలింగు జరిగి ఒంగోలు సబ్ కలెక్టరు ఆఫీసులో నిన్న వోట్లు లెక్కింపు జరిగింది. కిసాన్ [illegible] అభ్యర్థి శ్రీ పుల్లెల రత్తయ్యగారు గెలుపొందినట్లు ప్రకటించబడింది.

తక్కువ నెంబరు నూలును సప్లయిచేసే విషయం ఆలోచించగలమనీ కేంద్రప్రభుత్వం తెలిపింది.

"రాష్ట్రంలో నూలుకొరత విషయం కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా నచ్చచెప్పిన మీదట ఎక్కువ నూలు కేటాయించే విషయం సానుభూతితో పరి శీలించగలమని ఇండియా ప్రభుత్వం వాగ్దానం చేసింది."

ఎస్. మేనకా సుందరమైన తన చర్మమును రక్షించుటకు

లక్స్ టాయిలెట్ సబ్బును ఎందుకు

ఎన్నుకొనునో చెప్పుచున్నది

సినీమా తారలకు సౌందర్యము నిచ్చు సబ్బు

LTS. 256-193 TL

ఆసియా రాజ్యాల ఆర్థికాభివృద్ధికి షడ్వర్ష ప్రణాళిక

—కామన్‌వెల్త్ మంత్రుల సభచే ఏకగ్రీవామోదం

లండన్, అక్టోబర్ 5—

ఇండియా, పాకిస్థాన్, సిలన్, మలయాలోని బ్రిటిష్‌ప్రాంతాలు, సింగపూర్, సారవాక్, ఉత్తర బోర్నియోలకు సంబంధించిన, షడ్వర్ష ఆర్థిక సహాయ కార్యక్రమాలను పొందుపరచిన నివేదిక పాఠాన్ని కామన్‌వెల్త్ మంత్రుల సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

గత పది దినాలుగా జరుగుతున్న కామన్‌వెల్తు మంత్రుల అనాంతిక సమావేశాలలో జరిగినకృషిని సమీక్షిస్తూ బ్రిటిష్ కోశాంగ శాఖ వేరు చేసిన ప్రకటనలో ఈ అంశం ప్రస్తావించ బడింది

ఈ సమావేశంలో కామన్‌వెల్తు మంత్రులు, కామన్‌వెల్తులో చేరని దక్షిణ ఆసియా, ఆగ్నేయ ఆసియా దేశాల ప్రతినిధులు పాల్గొన్నారని, పది రోజులపాటు జరిగిన ఈ సమావేశాలు నిన్న ముగిసినవని ఈ ప్రకటనలో పేర్కొన బడింది.

ఈ నివేదికను కామన్‌వెల్తు ప్రభుత్వాలు విడి విడిగా చర్చించగలవని, వాటికి ఆమోదమైతే ఈ నివేదికలోని వివరాలు ప్రచురించబడగలవని ఆ ప్రకటనలో పేర్కొన బడింది

ఈ నివేదికలో పేర్కొనబడిన కార్యక్రమం ఆ యా ప్రభుత్వాల ఆర్థిక స్తోమతు దృష్ట్యా కామన్‌వెల్తు మంత్రులు పరిశీలించారని. వీటిని పూర్తిగా ఆరేళ్లూ అమలు జరపాలంటే రెండు ప్రధానమైన అవరోధాలను ఎదుర్కొనవలసి వున్నదని. అమలులో మొదటిది నూతనమైన సాంకేతిక నిపుణుల కొరత, రెండవది పెట్టుబడి లోపంకూడా నని ఈ ప్రకటనలో విస్పష్టంగా పేర్కొనబడింది

ఇందులో మొదటి కొరతను తీర్చడానికి టెక్నికల్ "కోపరేషన్ కౌన్సిల్" నిర్మాణానికి అవసరమైన నియమ నిబంధనావళిని తయారుచేసి ఆమోదించవలసిందిగా ఆ యా ప్రభుత్వాలకు సిఫారసుచేయడానికి కామన్‌వెల్త్ మంత్రులు నిశ్చయించుకున్నారని ఆ ప్రకటనలో పేర్కొన బడింది.

ఈ సందర్భంలో చిత్తు నియమావళిని అనుసరించి ఈ కౌన్సిలులో అన్ని ప్రభుత్వాల ప్రతినిధులు సభ్యులుగా ఉండగలరని, కొలంబో ప్రధాన కార్యస్థానంగా ఉండే ఒక "టెక్నికల్ అసిస్టెన్స్ బ్యూరో" ద్వారా ఈ కౌన్సిల్ కార్యకలాపాలు నిర్వహింపబడగలవని ఆ ప్రకటనలో పేర్కొనబడింది

ఆయా ప్రభుత్వంతో సంప్రతించడానికి, సరియైన సౌకర్యాలు అవశ్యమైన ప్రాంతాలలో శిక్షణ సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి, విదేశాలకు సాంకేతిక విద్యార్థులను పంపడానికి, ఆర్థిక పునర్నిర్మాణ ప్రణాళికలను తయారు చేసుకోవడంలో ఐదుగు దేశాలకు సహాయం చెయ్యడానికి సాంకేతిక నిపుణులకు కావలసిన పరికరాలను సరఫరా చేయడానికి ఈ సంస్థకు అధికారం ఇవ్వబడగలదని ఆ ప్రకటనలో వివరించబడింది.

ఇందుకోసం 1950 జూలై 1 వ తేదీ నుంచి మూడు సంవత్సరాలవరకు 80 లక్షల స్టర్లింగ్‌లను ప్రత్యేకించడానికి కామన్‌వెల్త్ ప్రభుత్వాలు అంగీకరించినవని, ఇతర ప్రభుత్వాలు కూడా చేరినవాడు ఈ మొత్తాన్ని ఇంకా పెంచవచ్చునని ఆప్రకటనలో పేర్కొన బడింది.

ఇండో చైనా, సయాం, బర్మా ఇండొనీషియా దేశాల ప్రతినిధులు కూడా ఈ సంప్రతింపులలో పాల్గొన్న సంగతి ఈ ప్రకటనలో ప్రస్తావించి వీరు కూడా మూడు సమావేశాలకు హాజరైనారని, ఈ ప్రణాళికతో సహకరించడానికి సయాం ప్రభుత్వం సమ్మతించిందని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

పెట్టుబడిలోపం సమస్యను గురించి కూడా కామన్‌వెల్త్ మంత్రులు జాగ్రత్తగా చర్చించారని, ఈ సందర్భంలో కామన్‌వెల్త్ దేశాల ఆదాయం, ఈ ప్రణాళికలు అమలుజరపడానికి దేశ, విదేశాల నుంచి ఎంతెంతవరప్పు రాగలదో ఆ వివరాలన్నింటిని కూడా కామన్‌వెల్త్ మంత్రులు పూర్తిగా పరిశీలించారని. ఆ ప్రకటనలో వివరించబడింది.

ఇప్పుడు తలపెట్టబడిన సహాయ కార్యక్రమ ప్రణాళికను పూర్తిగా అమలు జరపాలంటే అంతర్జాతీయ సంస్థలనుంచి కొంత ఆర్థిక సహాయాన్ని పొందవలసి వున్నదని కామన్‌వెల్తు మంత్రులు అభిప్రాయ పడారని ఆ ప్రకటనలో వివరించ బడింది

సింహళం, ఇండియా, పాకిస్థాన్, మలయా సమస్య, సింగపూర్, ఉత్తర బోర్నియో సారవాక్ ప్రభుత్వాల తరపున అతి జాగ్రత్తగా జరుపబడిన సర్వే నివేదికలు ఆధారంగా కామన్‌వెల్తుమంత్రుల సమావేశంలో ఆమోదించబడిన నివేదిక రచింపబడిందని ఆ ప్రకటనలో పేర్కొనబడింది

ఈ ప్రాంతాల ప్రజల జీవన ప్రమాణాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడానికి ముఖ్యంగా వ్యవసాయాభివృద్ధి, రోడ్లు వగైరా రవాణా సౌకర్యాలను హెచ్చు చేయడానికి, ఆరోగ్యం, విద్యాభివృద్ధి ప్రణాళికలను అమలు జరపడానికి తగు కార్యక్రమాన్ని అవలంబించాలని ఈ నివేదికలో అందుకు అవసరమైన ప్రణాళికలు పొందుపరుపబడినవని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

సెప్టెంబర్ 25 వ తారీఖున ప్రారంభమైన ఈ సంప్రతింపులలో బ్రిటన్, సిలన్, ఆస్ట్రేలియా కెనడా, ఇండియా, న్యూజిలెండ్, పాకిస్థాన్ దేశాల ప్రతినిధులు పాల్గొన్నారని ప్రకటించబడింది

కామన్‌వెల్తు ఆర్థిక ప్రణాళిక

లండన్ సమావేశాలు సమాప్తి

లండన్, అక్టోబర్ 4—

గత పదిరోజులుగా ఇక్కడ జరుగుతున్న కామన్‌వెల్తు మంత్రుల సమావేశం నేటి రాత్రి జరిగిన రహస్య సమావేశంతో సమాప్తమైనది ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మిస్టర్ హ్యూగెట్ స్పెల్ మాట్లాడుతూ సమావేశం చాలా సంతృప్తికరంగా ముగింపు అయిన దన్నారు. అనేక ముఖ్యనిర్ణయాలు జరిగినవని కూడా ప్రకటించారు.

లంక ఆర్థికమంత్రి శ్రీ జె ఆర్ జయవర్ధనే మాట్లాడుతూ సమావేశంలో సాధించిన ఫలితాలను గురించి సంతృప్తి ప్రకటించారు.

"ఈ సమావేశం దిగ్విజయం కావడానికి ఇండియా చాలా సహాయం చేసిందని ఈ సమావేశంలో పాల్గొన్న ఒక ప్రతినిధి గ్లోబ్ విలేఖరికి చెప్పారు. ఆగ్నేయ ఆసియాకు షడ్వర్షప్రణాళికను రూపొందించచేయడంలో ఇండియా ప్రముఖ పాత్ర వహించిందని కూడా ప్రతినిధి తెలియజేశారు. ఇండియా నిపుణులు కనక ఈ సమావేశంలో పాల్గొనని సందర్భంలో నిపుణుల నివేదిక ఇంత చక్కగా రూపొంది వుండేదికాదని, ఆలోచనలోవున్న ప్రణాళికలకు తుదిరూపం ఏర్పడేది కాదనికూడా చెప్పారు.

ఎవరికి వారు ఒడంబడికలద్వారా అమెరికా సహాయానికి ఏర్పాట్లు చేసుకోవాలనే సూచనపై అమెరికన్ ప్రతినిధుల అభిప్రాయాలనుగురించి అడిగిన ప్రశ్నలకు ఆ ప్రతినిధి సమాధానం చెబుతూ, లండన్‌లోని అమెరికన్ రాయబారి కార్యాలయంవారు ఈ విషయాన్ని శ్రద్ధగా గమనించి తమ సంతోషం తెలియజేసినట్టుమాత్రమే చెప్పారు.

కామన్‌వెల్తుకుచెందని ఆసియాదేశాలు, సయాం ఇండోచైనాలోని మూడు రాష్ట్రాలు వచ్చే మూడు నెలలోనూ తమ ప్రణాళికలను కామన్‌వెల్తు నిపుణులకు అందజేయడానికి అంగీకరించినవని తెలుస్తున్నది పరిశీలకులుగా పాల్గొన్న బర్మా, ఇండొనీషియా ప్రతినిధులు, సమావేశం వివరాలను తమ ప్రభుత్వాలకు అందజేస్తారని ఆ మీదటనే తుది నిర్ణయాలు జరగగలవని చెప్పబడుతున్నది.

అక్టోబరు 16 వ తేదీ నుంచి 24 వ తేదీవరకు మిత్రరాజ్యసమితి దినోత్సవాన్ని జరుపవలసిందిగ మిత్రరాజ్యసమితి శాఖకు విద్యార్థుల సంఘం ఇండియాశాఖ గురువారంనాడు ఒక ప్రకటన చేసింది.

(8 వ పేజీ తరువాయి)

ధంగా. ఆతరువాత కాశ్మీరికంగా, 1947 అక్టోబర్‌లో కొండజాతులవారు కాశ్మీర్‌లో ప్రవేశించడం, పిమ్మట 1948 మే నెలలో పాకిస్థాన్ సేనలు ప్రవేశించడాన్ని గురించి కొన్ని అభిప్రాయాలను వెలిబుచ్చారు. అయితే ఇట్టి అభిప్రాయాలను వెలిబుచ్చవలసిందిగా తన్ను భద్రతాసంఘం కోరలేదని, పైగా తాను న్యాయశాస్త్రరీత్యా ఎట్టి విచారణ జరుపలేదని కూడా సర్ ఓవెన్ స్పష్టంగా ప్రకటించారు ఆయన ప్రకటనలోని ఈ అంశాన్ని నేను వెంటనే ఖండించాను. ఆ తరువాత చర్చలలో అప్పుడుగాని, మరెప్పుడుగాని ఈ విషయమై ఆయన ఇంకేమీ చెప్పలేదు "

ఇది మినహా సర్ ఓవెన్ తన కృషిని పట్టుదలతో, ఉపజ్ఞతో కొనసాగించారు కాని ఎప్పటికప్పుడు కొత్త ఆటంకాలను కల్పిస్తున్న ఇండియా ఎత్తులకు ఆగలేకపోయారు ఒక అభ్యంతరాన్ని ఎలాగో దాటుకుపస్తే ఇంకా మరోపది అభ్యంతరాలు తలఎత్తేవి ఈ సందర్భంలో ఇండియా నీతిపేరుతో వేసే ఎత్తులను ఎప్పటికప్పుడు బయలు పెట్టినందుకు ప్రపంచం సర్ డిక్సన్‌కు కృతజ్ఞతాబద్ధమైవున్నది.

కాశ్మీర్ ప్రజలకు విముక్తిని సాధించడానికి పాకిస్థాన్ ప్రయత్నిస్తుండగా వారిని బానిసత్వం" లో త్రొక్కిపట్టి ఉంచడానికి ఇండియా ప్రయత్నిస్తున్నదని, పాకిస్థాన్ మనుగడకు కాశ్మీర్ గుండెకాయ వంటిదని, ఇండియాకు అది సామ్రాజ్య పిపాస కాని అన్యంకాదని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ అన్నాడు

ఈ చర్చ జరుగుతున్న సమయంలో ప్రేక్షకుల గ్యాలరీలన్నీ క్రిక్కిరిసివున్నాయి పాకిస్థాన్‌లో బర్మా రాయబారి, కరాచీలో ఇండియా డిప్యూటీ కమిషనర్ మిస్టర్ ఖాన్‌చంద్ పాకిస్థాన్‌లో ఆస్ట్రేలియా హైకమీషనర్ మిస్టర్ జాన్ ఓప్పోహేమ్‌కూడా ప్రేక్షకుల గాలరీలో ఉన్నారు

కృపలానీని నెహ్రూ సమర్థించ లేదట

విప్లవ ప్రమాదం కలదని ఢిల్లీకి హెచ్చరిక

పాట్నా, అక్టోబర్ 5—

ప్రజలందరూ భావిస్తున్న విధంగా కాంగ్రెసు అధ్యక్ష పదవికి తను పోటీచేసినపుడు తన అభ్యర్థిత్వాన్ని ప్రధాని పండిట్ నెహ్రూ సమర్థించివుండలేదని నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ఆచార్య కృపలానీ వెల్లడించారు.

"శంకర్రావుదేవ్ ఆచార్య కృపలానీల మధ్య ఎవరిని సమర్థించనున్నారు' అని ఒకరు ప్రధానిని ప్రశ్నించగా, ఎవరికి ఎక్కువ వోట్లువస్తే వారిని సమర్థించగలనని ఆ ప్పుడు పండిట్ నెహ్రూ సమాధానమిచ్చారు. తను పోటీకి నిలబడ్డానికి రాజకీయ లక్ష్యాలలోగల విభేదాలే కారణమని పండిట్ నెహ్రూ గుర్తించినందుకే ఆయనకు తను ధన్యవాదాలు సమర్పించానవికూడా ఈ సందర్భంలో కృపలానీ అన్నారు.

"నవరాష్ట్ర' హిందీ దినపత్రిక ఏర్పాటుచేసిన విందులో స్థానిక పత్రికా విలేకరులతో గోష్ఠి జరిపిన ఆచార్య కృపలానీ ప్రస్తుతానికి ఇండో-పాక్ ఒడంబడిక అమలును గురించి ప్రధాని నెహ్రూ చేసిన ప్రకటనతో తాను ఏకీభవిస్తున్నానని. ఆ ఒడంబడికను అమలు జరపవలసినంత పకడ్బందీగా పాకిస్థాన్ అమలు జరపడంలేదని పండిట్ నెహ్రూయే అనేకసార్లు అన్నారని కూడా వివరించారు

నెహ్రూ లియాకత్ ఒడంబడికనుగాని, మరొక ఒడంబడికనుగాని దానివల్ల సమమాదే ఫలితాలను ఇస్తే దాని మంచి చెడు గుణాలను నిర్ణయించాలని చెబుతూ, అలా నిర్ణయించడానికి కొంత వ్యవధి కావాలని మాత్రమే పండిట్ నెహ్రూ కోరుతున్నాడని, అంతేకాని, సర్వదా ఆ ఒడంబడిక జయాపజయాలను నిర్ణయించకుండా తప్పించుకోవాలని ఆయన అభిప్రాయంలేదని అన్నారు.

సుభిక్ష రాజ్యస్థాపన లక్ష్యయుతమైన కాంగ్రెస్ ఆర్థిక తీర్మానం ప్రసక్తితెచ్చి. పరిపాలనా యంత్ర ఇతోధిక సామర్థ్యంతో చిత్తశుద్ధితో వ్యవహరించనిదే ఈ లక్ష్యసాధన అసంభవమని వ్యాఖ్యానించారు ఇప్పుడు పరిస్థితులనుబట్టి ప్రయివేట్ సంస్థలే ప్రభుత్వ సంస్థలకంటె అత్యంత సమర్థంగా నిర్వహించబడుతున్నవన్న సంగతి లోకవిదితమని చెబుతూ, ఈ కారణంచేత పరిపాలనా యంత్రాన్ని మరింత సమర్థనీయంగా నడపవలసిన ఆవశ్యకత కలదని స్పష్టమవుతున్నదని కూడా అన్నారు

పోలీసు రాజ్యం కాదా ?

మరి అట్టి సందర్భంలో అది పోలీసు రాజ్యం కాబోదా అని ప్రశ్నించగా, ఆచార్య కృపలానీ ఈ క్రింది విధంగా సమాధాన మిచ్చారు:—

"సుభిక్ష రాజ్య సంస్థాపనకు పూర్వం పోలీసు రాజ్యం మనకు అవసరం. పోలీసు రాజ్యం ముందు; దాని తరువాతే సుభిక్షరాజ్యం అప్పుడే సుభిక్షరాజ్యం పునాదులు చాలా గట్టిగా వుండగలవు "

సర్వశక్తి సమన్వితమైన ప్రభుత్వం పోలీసుల చేత ప్రజాసేవకానికి సేవచేయగలదని తాను విశ్వసిస్తున్నట్టుకూడా ఈ సందర్భంలో ఆయన అన్నారు.

విప్లవ ప్రమాదం

ప్రస్తుత దేశ పరిస్థితులనుబట్టి అత్యంత దారుణమైన విప్లవం సంభవించగల ప్రమాదం కలదని హెచ్చరిస్తూ అట్టి విప్లవం తనకు సమ్మతికరం కాదని అట్టే సూచనలు కానవస్తూ వుండడం సత్యం కనుకనే ఆ సంగతి తను హెచ్చరించినానని అన్నారు.

డెమొక్రాటిక్ పార్టీ సంస్థాపన యత్నం గురించి ప్రశ్నించగా, కాంగ్రెసు లక్ష్యాలను సాధించడానికి, కాంగ్రెసు సంస్థను పరిశుద్ధంగా వుంచడానికి మాత్రమే తను ఆ పార్టీని స్థాపించదలచినానని ఒకవేళ అందుకుగాను తాను కాంగ్రెస్ నుంచి బహిష్కరించబడే స్థితి రాగలదేమో తాను చెప్పజాలనని వివరిస్తూ, ఇతర పార్టీవలె మార్క్సు సిద్ధాంతాలుగాక గాంధీజీ సిద్ధాంతాలే తన పార్టీకి ప్రాతిపదిక లనికూడా అన్నారు.

మరొకప్రశ్నకు సమాధానమిస్తు తానువర్కింగ్ కమిటీలో నియమించబడే అవకాశమే లేదని అందుచేత వర్కింగు కమిటీలో తను చేరే ప్రశ్న ఉదయించబోదని చెబుతూ, వర్కింగ్‌కమిటీలో చేరకుండా వుంటేనే దేశానికి ఎక్కువ సేవచేయగలనని తన వ్యక్తిగత భావమని కూడా ఆయన అన్నారు.

విద్యార్థుల "బాధోపశమనం"

లక్నో, అక్టోబరు 4—

అస్సాం భూకంప బాధితుల సహాయనిధికి 101 రూపాయలు విరాళ మివ్వడానికి వచ్చి ఏమి చేయాలి తెలియక తటపటాయిస్తున్న విద్యార్థులను ఆనుకొని, వెంటనే వారివద్ద ఆ పైకం తీసుకొని వారికి పండిట్ నెహ్రూ సహాయం చేశారు

అస్సాంనిధికి పంపించేందుకు గాను తనకు 101 రూపాయలను ఆ విద్యార్థి బృందం సమర్పించదలచినట్లు తన కార్యదర్శి చెప్పగా, వారిని కలుసుకోడానికి పండిట్ నెహ్రూ వచ్చారు

ఆయన రాగానే ఆయన మెడలో పూలమాలలు వెసి, తరువాత ఏమిచేయాలో తోచక ఆ విద్యార్థి బృందం తటపటాయించడం ప్రారంభించింది ఇంతలోకే పండిట్ నెహ్రూయే కల్పించుకొని మరి పట్టి వూలదండలేనా ? డబ్బేదీ అని అడిగారు వెంటనే ఆ పర్సును విద్యార్థులు ఇచ్చి, తమ 'బాధ" బాపుకున్నారు

రాజకోట అక్టోబర్ 4—

సౌరాష్ట్ర ప్రభుత్వంలో మాజీ రెవిన్యూమంత్రి శ్యామల్‌దాస్‌గాంధి సౌరాష్ట్ర కాంగ్రెస్ అసెంబ్లీ పార్టీనుంచి తొలగించబడ్డారు

పార్టీనుంచి ఆయన్ని తొలగించాలని కార్యవర్గంవారు చేసిన సిఫారసును నిన్నరాత్రికాంగ్రెస్ అసెంబ్లీ పార్టీ సమావేశంవారు ఆమోదించారు

సరిహద్దు సంఘటనలో ఆఫ్ఘనుల జోక్యం లేదట

-కరాచీ వార్తపై కాబూల్ విమర్శ

న్యూఢిల్లీ అక్టోబర్ 5—

క్రిందటి శనివారంనాడు పాకిస్థాన్ భూభాగంలో అక్రమంగా ప్రవేశించిన ఆఫ్ఘన్ సైనికులతోను కొండజాతులతోను పాక్ సేనలు దేబండి ప్రాంతంలో పోరాటం జరిపినవని కరాచీనుంచి అధికార రీత్యా వెలువడిన ప్రకటనకు ఎట్టి ఆధారం లేదని ఇండియాలో ఆఫ్ఘనిస్థాన్ రాయబారి డాక్టర్ నజీబుల్లా నేడు యిక్కడ ప్రకటించారు.

ఆఫ్ఘనిస్థాన్ సైనిక దళాలు కాని, పాయుధులయిన పౌరులుకాని ఎవ్వరూ పక్తునిస్థాన్ భూభాగాన్ని "దాటలేదనినొక్కి పక్కాణిస్తూ పక్తునిస్థాన్ జాతీయోద్యమంలో ఆఫ్ఘనులజోక్యం కలుగజేసుకుంటున్నారనే నింద వేయడంకోసం పాకిస్థాన్ పైప్రచారం సాగించిందన్నారు.

పక్తునిస్థాన్ సేనలకు పాక్ సేనలకు తరచు సంఘర్షణలు జరుగుతున్నవని పేర్కొంటూ స్వాతంత్ర్యసాధనకు నిరంకుశత్వంనుంచివిముక్తి పొందడానికి ఆందోళన సాగిస్తున్న పక్తునిస్థానీలను పాకిస్థాన్ ప్రభుత్వం అణచివేయడానికి ప్రయత్నించడమే వాటికి కారణమని అన్నాడు.

"మేము యెన్నడు సేనలను గాని సైనిక దళాలనుగాని పంపలేదు మాకు లస్కర్‌లు (పాయుధులైన దుండగీండ్రు) లేరు పైగా పాక్ చర్యలకు ఉద్రేకపడవద్దని కొండ జాతులవారికి నచ్చచెబుతున్నాము పక్తునిస్థాన్ స్వాతంత్ర్య ప్రతిపత్తిని గుర్తించవలసిందని పాకిస్థాన్‌కు నచ్చ జెప్పడానికి కూడా యత్నిస్తున్నాము ఇట్టి గుర్తింపు జరిగిననాడే ఆఫ్ఘన్-పాక్ సామరస్యం పెంపొందగలదని కూడా చెబుతున్నాను' అని కూడా వెల్లడించారు

పాకిస్థాన్ సమస్త ప్రపంచానికి వెల్లడి చేసిన సంగటనపై దర్యాప్తు జరపడానికి ఆఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం ఎల్లప్పుడూ సంసిద్ధమని చెప్పారు.

ఇంకా క్రింది విధంగా అన్నారు:

'విజాన్ని మసుగుపరచడానికి పాకిస్థాన్ ఎంత ప్రచారమైనా సాగిస్తుంది. కొండజాతులు నివసిస్తున్న ప్రాంతంలో పాక్-పక్తునిస్థాన్ సేనలకు సంఘర్షణ జరిగినప్పుడు పాక్ ప్రభుత్వం ఆ సమాచారాన్నే బైటకు పొక్కనివ్వదు పక్తునిస్థాన్ ఆక్రమిత ప్రాంతంలో అట్టి సంఘర్షణలు జరిగినప్పుడు ఆ వార్తలు వ్యాపించకుండా చేయడం పాక్ తరంకాదు. అంచేత ఆఫ్ఘనిస్థాన్ సేనలు, ప్రజలు పక్తునిస్థాన్ విషయాలలో జోక్యం కల్పించుకొన్నారని దుష్ప్రచారం సాగిస్తుంది.

ఆఫ్ఘన్ సైనికులు, పాయుధులైన ఆఫ్ఘన్ కొండజాతులవారు లస్కర్ (పాయుధులైన గుంపు) ఒకటి సెప్టెంబర్ 30 వ తేదీని బెలూచిస్థాన్‌లోని జామినకు ఈశాన్యంగా 30 మైళ్ళ దూరంలో గల దేబండి ప్రాంతంలో పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దుదాటి పాకిస్థాన్ భూభాగంలో ప్రవేశించిన వనీ తమ (పాక్) పదాతిదళం వారిని తరిమికొట్టినన్నదని దేశరక్షణశాఖ నిన్న ఒక ప్రకటన చేసిన విషయం పాఠకులకు విదితమే.

ముట్టడిదారులను తరిమిగొట్టినట్లు పాక్ ప్రకటన

కరాచీ, అక్టోబర్ 6—

క్రిందటి శనివారంనాడు బెలూచిస్థాన్‌లో దురాక్రమణ చేసిన ఆఫ్ఘనిస్థాన్ పాయుధ గుంపును పూర్తిగా తరిమిగొట్టినామని పాక్ దేశరక్షణశాఖ నేడు ప్రకటించింది.

88 కోట్ల రూపాయల ఆస్తిపాస్తులు

తూర్పుబెంగాల్‌లో శరణార్థులు వదిలివేసినారట

కలకత్తా, అక్టోబర్ 6—

తూర్పుబెంగాల్‌లో 87 కోట్ల 81 లక్షల రూపాయల విలువగల ఆస్తిని శరణార్థులు వదలివేసి వచ్చినారని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి సి రాయ్ నేడు వెల్లడించారు ఫిబ్రవరినుంచి సెప్టెంబర్ లోపున 21 లక్షలమంది శరణార్థులు తూర్పుబెంగాల్‌నుంచి పశ్చిమబెంగాల్‌కు వలస వచ్చినారని ఇంతవరకు 2,28 000 కుటుంబాలకు భూములిచ్చి ప్రభుత్వం పునరావాసాలు కల్పించిందనికూడా అన్నాడు.

అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలిస్తూ, పై విషయాలను డాక్టర్ రాయ్ వెల్లడించాడు.

తమ ఆస్తి పాస్తులను తూర్పు బెంగాల్‌లో వదలివేసిరావడం ద్వారా శరణార్థులు పొందిన నష్టానికి తగు పరహారాన్ని ప్రభుత్వం యివ్వదలచిందా అని ప్రశ్నించగా, ఆ సంగతి నిర్ణయించవలసింది ఇండియా ప్రభుత్వమేగాని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కాదని అన్నాడు.

అస్సాం రాష్ట్రానికి ముస్లిముల వలస

పాకిస్థాన్ యెత్తుల వివరణ

షిల్లాంగ్, అక్టోబర్ 6—

అస్సాంనుంచి వచ్చిన ముస్లిం శరణార్థులు ఇంకా ఆరు లక్షలమందిదాకా తూర్పు బెంగాల్‌లో కలరని వ్యవహరిస్తూ తూర్పు బెంగాల్ ప్రభుత్వం జారీచేసిన ప్రకటనను నేడు అస్సాం శరణార్థుల శాఖ మంత్రి ఖండించారు.

ఇట్టి అద్భుత కల్పనలు చేయడానికి తగు హేతువు వున్నదని చెబుతూ, అస్సాం నుంచి వచ్చిన శరణార్థులన్న పేరుతో అనేకమందికి శత్రువారిని అస్సాంకు తిరిగి పంపించడానికి బెంగాల్ ప్రభుత్వం ఎత్తులువేస్తున్నదనీ పనిపాటలు దొరకనివారిని కూడా ఈ సంఘాలలో అస్సాంమీదికి అది పాకిస్థాన్ తోలుతున్నదని కూడా ఆయన అన్నాడు.

అస్సాంనుంచి వలసవెళ్లిన ముస్లిం శరణార్థులు దాదాపు అందరు తిరిగి వచ్చినారని అస్సాం రాష్ట్రానికి చేరిన హిందు శరణార్థులలో మెజారిటీ స్వస్థలాలకు తిరిగి వెళ్ళడానికి సమ్మతించడం లేదనికూడా అన్నాడు

ప్రస్తుతం అస్సాంలో 4,44,432 మంది శరణార్థులు వున్నారని కూడా ఆయన అన్నాడు అసెంబ్లీలోనే ఈ విషయాలను ఆయన వెల్లడించాడు.

దక్షిణ మౌలుకాస్‌పై తీవ్ర చర్యలు

జకార్తా ధృవీకరణ

జకార్తా, అక్టోబర్ 4—

అంబోన్‌లోని దక్షిణ మౌలుకాస్ ప్రభుత్వంపై తీవ్రమైన చర్యలు తీసుకొంటున్న వార్త నిజమేనని ఇండొనీసియన్ ప్రభుత్వం నేడు అధికారపూర్వకంగా ధృవపరిచింది

అంబోన్‌పై తీసుకోబడుతున్న చర్య తమకు ఆందోళన కలిగిస్తున్నట్లు డచ్ ప్రధాని పంపిన సందేశానికి సమాధానంగా ఇండొనీసియా ప్రధాని నజీర్ తిరిగి ఒక సందేశం పంపిస్తూ ఈ చర్యలు అనివార్యమైనవని అన్నాడు

ఇండొనీసియన్ సైనికదళాలు అంబోన్‌దీవి ఉత్తరభాగాన్ని తమ అధీనంచేసుకున్నట్లు ఆ ప్రాంతంనుంచి నేడువచ్చిన ప్రయివేటు వార్తలు తెలుపుతున్నవి.

అంబోన్‌నగరంపై ఇండొనీసియన్ విమానదాడులు ఇండొనీసియన్ నౌకల ముట్టడి జరిగినవని అంబోనీస్ ప్రచండంగా ప్రతిఘటిస్తున్నారనీ ఈవార్తలు సూచిస్తున్నవి

ఇండొనీసియన్ పార్లమెంటులోని అంబొనీస్ సభ్యులు నేటిరాత్రి ప్రయివేటుగా ప్రభుత్వచర్యను సమర్థించారు.

మద్రాసు ప్రభుత్వపు టెక్నికల్ పరీక్షలు

డ్రాఫ్ట్స్‌మన్లు, ఓవర్‌సియర్లు సర్వేయర్లు— 1950సం॥ అక్టోబరు 9-వ తేదీనిస్కూలుప్రారంభమగుచున్నది యస్ యస్ యల్ సి పరీక్షలో తప్పిపోయిన వారినికూడా సంపూర్ణముగా తయారు చేయుదురు 1951 సం॥ ఏప్రిల్ నెలలో జరుగు అన్ని పరీక్షలయందు ఉత్తీర్ణ లగునట్లు సలహా లివ్వబడును వివరములకు:—

సరేశ్ న్యూ ట్యూటోరియల్
466 టంగశాల వీధి మద్రాసు—3

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహావ్యాధులు సెగ సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స క్యాటలాగు ఉచితం
బి వి రెడ్డి అండ్ కో 'కాస్యాశ్రమము
గోపాలపురం తూర్పు గోదావరి జిల్లా





చెన్నపురి

మద్రాసు అక్టోబర్ 6—

మద్రాసు పోర్టుట్రస్టు ఉద్యోగుల వినియోగార్థం నిర్మించబడిన క్రీడా మందిరానికి పోర్టుట్రస్టు అధ్యక్షుడు మిస్టర్ జి పి అలగ్జాండర్ నేటి సాయంకాలం ప్రారంభోత్సవం చేశాడు. ఈ సందర్భంగానే శ్రీ ఏ టి ఏ ఈశ్వర్‌గారు బలప్రదర్శనం చేశారు డాక్టర్ యు శ్రీధరరావు శ్రీ దక్షిణామూర్తి గారలు కండవృద్ధికి చేయదగు వ్యాయామాలను ప్రదర్శించి చూపారు

కంట్రోల్ వస్తువులను సప్లయి చేస్తానని చెప్పి డబ్బు తీసుకొని పారిపోయినాడనే కారణంపై ఎన్. ఆర్ రామలింగం అనే ఆశీర్వాదపురం (జార్జిటౌన్) నివాసిని తిరువళ్లిక్కేణి సబ్-ఇన్‌స్పెక్టర్ సారంగపాణి నిన్న అరెస్టు చేశాడు

కేవలం న్యాయవాదుల కోసం మైలాపూర్‌లో ఈ మాసాంతంనుంచి హిందీ తరగతులు ప్రారంభించబడుతవని తెలుస్తున్నది సోమ బుధ, శుక్ర, శనివారాలలో రాత్రి ఏడు గంటలు మొదలు ఎనిమిది గంటలవరకు హిందీ బోధించబడుతుందట

తిరువళ్ళిక్కేణిలోని హిందీప్రచార విద్యాసమితి కార్యాలయంలో (అక్బర్ న హెబ్ స్ట్రీట్ 21 వ నెంబరు భవనం) సోమ, బుధ, శుక్రవారాలలో కొత్తగా హిందీ నేర్చుకొనే వారికోసం ప్రత్యేక తరగతులు నిర్వహించ బడుతవి.

ఎగ్మూర్ న్యాయవాద సంఘం వారు నేటి సాయంకాలం గాంధిజయంతి జరిపారు పట్టణాలవారు ఖాదీ ఉద్యమ ప్రాముఖ్యాన్ని గుర్తించి తగువిధంగా ప్రోత్సహించాలని అధ్యక్షులు శ్రీ కె రామస్వామి గౌండర్ (ఎగ్మూర్ చీఫ్ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు) ఉద్బోధించారు

ఆల్వార్ పేటలోని శ్రీనివాసగాంధి నిలయంలో ఈ సాయంకాలం బాపూజీ జన్మదినోత్సవం జరుపబడింది. మంత్రి శ్రీ ఎమ్ భక్తవత్సలం అధ్యక్షతను జరిగిన ఈ ఉత్సవంలో సమాచార శాఖ డైరెక్టర్ శ్రీ ఆర్ పార్థసారథి శ్రీమతి వసుమతి రామస్వామి ప్రభృతులు పాల్గొన్నారు గాంధీజీ అష్టాదశసూత్ర నిర్మాణ కార్యక్రమం అనుసరించి మహోజ్జ్వల మహాభారతం నిర్మించడానికి కృషి చేయవలసిందిగా ప్రజానీకానికి సభాధ్యక్షులు ఉద్బోధించారు

మిరపకాయల ఎగుమతి నిషేధం

ఢిల్లీకి మద్రాసు అభ్యర్థన

ఎట్టియాపురం, అక్టోబరు 6—

ఇండియానుంచి మిరపకాయల ఎగుమతిని త్వరలోనే ఇండియా ప్రభుత్వం నిషేధింపగలదన్న ఆశాభావాన్ని మద్రాసు ఆహారశాఖమంత్రి మిస్టర్ రోష్ విక్టోరియా నేడు ఇక్కడ వెల్లడించారు.

మిరపకాయల ధరలు నానాటికి పెరిగి పోతున్నందున, దాని ఎగుమతిని నిషేధించాలని ఢిల్లీని మద్రాస్ అర్థించి నట్టు ఆయన వివరించారు.

[illegible] ప్రయివేటి వ్యాపారం ఎగుమతి చేయటమ్మునని కూడా ఈ సందర్భంలో మిస్టర్ విక్టోరియా చెప్పారు.

చెన్నపురి కార్పొరేషన్

ముస్లింలు, ఇండియన్ క్రిస్టియన్ రిజర్వుసీట్ల రద్దుకు నిర్ణయం

మద్రాసు, అక్టోబర్ 6—

చెన్నపురి కార్పొరేషన్ కౌన్సిల్‌లో ముస్లింలు, ఇండియన్ క్రిస్టియన్‌లకు సీట్లు రిజర్వేషన్‌ను మద్రాసు ప్రభుత్వం రద్దు చేయదలచింది

అయితే రిజర్వు సీట్లకు ఎన్నుకొనబడిన ముస్లింలు, క్రిస్టియన్‌లు, వచ్చే ఎన్నికలవరకు ఆ పదవులలోనే వుండటానికి వీలుగా మద్రాసు సిటీ మునిసిపాలిటీ చట్టాన్ని (1919) కూడా సవరించ దలచింది

మద్రాసుప్రభుత్వం దీనికి సంబంధించిన వర్తమానాన్ని కార్పొరేషన్ కమిషనర్‌కు అందజేస్తూ ఆరు వారాలలో కార్పొరేషన్ కౌన్సిల్ అభిప్రాయాలు తెలియజేయుమని కోరడం జరిగింది కూడా

కమ్యూనిస్టుల విడుదల

మద్రాసు అక్టోబర్ 6—

కమ్యూనిస్టు పార్టీతో తాము పూర్తిగా సంబంధ బాంధవ్యాలను వదులుకున్నట్టు ఈ కింది దిఖెమ్యాలు హామీనిచ్చినందున వారిని విడుదల చేయవలసిందిగా మద్రాసు ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినట్టు ప్రచారశాఖ డైరెక్టర్ నేడు ప్రకటించారు

1 శ్రీ పర్వతనేని వెంకటసుబ్బారావు (గుంటూరు) 2. పూడి అప్పలస్వామి (పశ్చిమ గోదావరి). 3. అల్లాడ వెంకటేశ్వరరావు (కృష్ణా జిల్లా) 4 గుత్తికొండ రామయ్య (కృష్ణాజిల్లా) 5 గంగాదారు బాలకోటయ్య (కృష్ణాజిల్లా). 6. ధర్మవరపు బాలకోటయ్య (కృష్ణాజిల్లా) 7 కోడూరు వెంకటనారాయణ (కృష్ణాజిల్లా) 8 మెరికు కోటిరెడ్డి (కృష్ణాజిల్లా).

కమ్యూనిస్టు పార్టీతో తమ సంబంధ బాంధవ్యాలను తెగతెంపులు చేసుకోగలమని వ్రాసియిచ్చినందున 1 శ్రీ వీరపనేని రంగారావు (కృష్ణా జిల్లా). 2 మలిరెడ్డి అంజిరెడ్డి (కృష్ణా జిల్లా) గారలను పెరోల్ పై విడుదల చేయడానికి ప్రభుత్వం నిర్ణయించినట్టు కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది

మద్రాసు అక్టోబరు 6—

మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు అక్టోబరు ఏడవ తేదీన బయలుదేరి మధుర వెడతారు తొమ్మిదవ తేదీకి తిరిగి మద్రాసు వస్తారు

మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఏడవ తేదీన విజయవాడ వెళ్లి తొమ్మిదవ తేదీకి తిరిగి వస్తారు

కమ్యూనిస్టులు బలిగొన్న తెలుగువారు 68 మంది

—మద్రాసు అసెంబ్లీలో మంత్రి ప్రకటన

మద్రాసు అక్టోబర్ 6—

మద్రాసు ప్రజాశాంతి రక్షణ చట్టం అమలు పరచబడినప్పటినుంచి 1950 జూన్ వరకు విశాఖ ఉభయ గోదావరి కృష్ణ, గుంటూరు నెల్లూరు జిల్లాలలో మొత్తం 68 మందిని కమ్యూనిస్టులు చంపినారని, అదేకాలంలో ఆ జిల్లాలలో మొత్తం 698 మంది డిటెయిన్ చేయబడినారని హైకోర్టు ఉత్తరువుల పర్యవసానంగా నేమి సమగ్ర పరిశీలన ముగీష్ట ఆలోచన చేసిన పిమ్మట నేమి 233 మంది విడుదల చేయబడినారని నేడు అసెంబ్లీలో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు అడిగిన ఒక ప్రశ్నకు మంత్రి శ్రీ మాధవమీనన్ సమాధాన మిచ్చారు

నేటి సమావేశానికి డిప్యూటీ స్పీకర్ శ్రీమతి అమ్మన్నరాజా అధ్యక్షత వహించారు

శ్రీ బి ఎస్ మూర్తిగారు కమ్యూనిస్టు నిర్మూలనకు అవసరమైన చర్యలన్నీ తీసుకొన్నామనే సంతృప్తి ప్రభుత్వానికి వున్నదా?'' అని ప్రశ్నించగా హింసాయుత కార్యక్రమాలను తుదముట్టించడమే ప్రభుత్వాశయమని ప్రభుత్వం తీసుకొన్న చర్యలు ఆ లక్ష్యసాధనకు కొన్ని మార్గాలని అన్నారు

శ్రీమూర్తిగారు నిర్బంధంలో వున్న కమ్యూనిస్టులను కొన్ని చోట్ల నిలువునా కాల్చివేసినారట కదండి?

మంత్రి: లేదండీ;

నిర్బంధంలో వున్న సాంబయ్యపై కాల్పులు

అసెంబ్లీలో ప్రశ్నల వర్షం

మద్రాసు, అక్టోబర్ 6—

ఎరద సాంబయ్య మరణంగురించి నేడు జరిగిన మద్రాసు లెజిస్లెటివ్ అసెంబ్లీ సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు న్యాయశాఖ మంత్రి శ్రీ కె మాధవమీనన్ యిలా సమాధానమిచ్చారు

"ఎరద సాంబయ్య ఒకలూటీకేసులో ముద్దాయి జూన్ 20 వ తేదీన లక్కవరం సబ్ ఇన్‌స్పెక్టర్ దేవులపల్లిలో (పశ్చిమ గోదావరి జిల్లా) అతనిని అరెస్టు చేశాడు లూటీ సామగ్రి దాచినస్థలం చూపుతానని సాంబయ్య సబ్ - ఇన్‌స్పెక్టర్‌ను కృష్ణాపురం గ్రామ పరిసరాలకు గొనిపోయాడు అక్కడే వున్న గొర్ల బావిదికి తీసుకొనిపోయి అమాంతంగా ఖడ్గంతిని సబ్ ఇన్‌స్పెక్టర్‌ను పొడవ ప్రయత్నించాడు అంతట సబ్ఇన్‌స్పెక్టర్ తన ప్రాణం కాపాడుకొనడంకోసం రివాల్వర్ పేల్చి సాంబయ్య ప్రాణాలు తీశాడు సాయంకాలం దాదాపు 5 30 గంటలకు ఈ సంఘటన జరిగింది."

కమ్యూనిస్టు అయిన ఎరద సాంబయ్యను పోలీసులు చంపడానికి కారణమేమని. చంపినప్పుడు అనధికారులు ఎవరైనా ప్రక్కన వున్నారా అని శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు ప్రశ్నించగా మంత్రి పైసమాధానంచెప్పి కాల్పుల సందర్భంలో అనధికారులు ఎవ్వరూ లేరన్నారు

శ్రీ రాఘవయ్యగారు: కమ్యూనిస్టుకిందకు వంగి ఖడం తీసుకొనే అదును వచ్చినప్పుడు ఆయన చుట్టుపక్కల ఎంతమంది రిజర్వు పోలీసులు వున్నారండీ?

జవాబు: ఇద్దరు కాన్‌స్టేబుల్స్

ప్రశ్న: అరెస్టు చేశాక చేతులకు బేడీలు వేయలేదా?

జవాబు: లేదు ఏదో స్థలం చూపిస్తానన్నపుడు సంకెళ్ళు వెయ్యనవసరం లేదు

రజాఖాన్: ఆ కత్తి చెక్కదా, ఇనుపదా?

జవాబు చెక్క ఖడ్గాలు వుంటాయని ఇప్పుడే నండి నేను వినడం

శ్రీ బి ఎస్ మూర్తి ఆ ఖడం యిప్పుడు పోలీసులవద్ద వుంటే మాకు చూపిస్తారండీ?

సమాధానం: వ్యవధి కావాలండీ

సభాధ్యక్షులు: ఇక్కడ కత్తి సాములు పనికి రావని ముందే చెబుతున్నాను (నవ్వు)

శ్రీ రాఘవయ్యగారు: ఒక వార్తాసంస్థ సాంబయ్య చాకు తీశాడని ప్రకటించిందే? మరి చాకు ఎప్పుడు ఖడ్గంగా మారిందో చెబుతారా?

మంత్రి ఆ వార్తాసంస్థ సంగతి నాకు తెలియదు

మిస్టర్ రజాఖాన్: అరెస్టు కాల్పులు పెద్ద మనుష్యు లెవ్వరూ లేనిసమయంలో ఎలా జరిగినవండీ

మంత్రి: జ్యోతిష్కుని అడగండి

మిస్టర్ సలాం: ఈలాంటి కాకమ్మ కథలను ఎలా నమ్మమంటారండీ? పోలీసులు తమమధ్య వున్న ఖైదీలను నిలువునా కాల్చి చంపినప్పుడు అనధికారులతో విచారణ జరిపించుతారండీ?

మంత్రి: మీ విమర్శను ఉపసంహరించుకోవాలి.

మిస్టర్ సలాం: మంత్రిగారు చెప్పేటటువంటి కాకమ్మ కథలను ప్రజలు నమ్మలేకుండా వున్నారనేగా నే చెప్పింది—

సభాధ్యక్షురాలు: కటుకథ అని నిరూపించడానికి ఆధారాలుంటే చెప్పండి అట్టి ఆధారం లేకపోతే ఆరోపణలు చేయకండి

అంతవరకు నిశ్శబ్దంగా వున్న కాంగ్రెస్ సభ్యులు ఉపసంహరించుకోకతప్పదు అని మిన్నుముట్టేటట్టు కేకలు పెట్టారు

శ్రీ రాఘవయ్యగారు కాకమ్మకథ అనడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమా అండీ? తనకు వచ్చిన సమాచారం నిజమని మనస్ఫూర్తిగా, హృదయ పూర్వకంగా విశ్వసించాలని ఎక్కడ వుందో చెబుతారా?

న్యాయశాఖా మంత్రి: ప్రభుత్వం వర్తిస్తున్న ఒక సంఘటనను కాకమ్మ కథ అని అంటే ప్రభుత్వం పచ్చి అబద్ధాలు ఎదుకుతున్న దన్న మాట అదే పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమంటారు

డిప్యూటీ స్పీకర్: అది అలా వుంచండి మీకు (సభ్యునికి)తగినన్ని అధికారాలు లేనప్పుడు ప్రభుత్వం కళ్లకు కట్టినట్టు అన్నివిషయాలూ చెబుతున్నప్పుడు పుటుక్కుని కాకమ్మ కథ అనడం సభ్యంకాదండీ

కమ్యూనిస్టు ప్రమాద నివారణ

ప్రభుత్వం కఠినతర చర్యలు తీసుకోవాలని శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారి సూచన

(మన విలేకరి)

గుంటూరు, అక్టోబరు 2—

అఖిల భారత ధాన్యం ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు, ఆంధ్ర కాంగ్రెస్ లైజాన్ కమిటీ కార్యదర్శి శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు గుంటూరు జిల్లాలోను చుట్టుపక్కల ప్రాంతాలలోను జరుగుతున్న కమ్యూనిస్టుల చర్యలను గురించి క్రింది విధంగా తెలియజేస్తున్నారు:—

గుంటూరు జిల్లాలో రోజు రోజుకు మితిమీరిపోతున్న కమ్యూనిస్టుల దౌర్జన్య చర్యలను గురించిన వార్తలు విని గ్రామాలలోని ప్రజలు భయభ్రాంతు లవుతున్నారు సెప్టెంబర్ 11 వ తేదీని ఒంగోలు తాలూకా మైనంపాడు గ్రామంపై కమ్యూనిస్టులు దాడిచేసి గ్రామ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీరామలింగయ్యగారిని హత్యచేశారు ఇద్దరు కాంగ్రెస్‌వాదుల యిళ్లు తగులబెట్టారు. పదివేల రూపాయిల ఆస్తిని దోచుకున్నారు 22 వ తేదీని వినుకొండ తాలూకా నాయుడుపాలెంపై మరొక దాడి జరిగింది శ్రీ తుమ్మల వీరయ్యగారిని హత్యచేసి, ఆయన తుపాకిని లాక్కున్నాడు అజ్ఞాతవాసంలోవున్న కమ్యూనిస్టుల జాడ పోలీసువారికి తెలియజెయ్యడమే ఆయన చేసిన పాపం. 18 వ తేదీని ఇద్దరు సాయుధ కమ్యూనిస్టులు సర్పారావుపేటకు కొంతదూరంలో జొన్నలగడ్డ వద్ద పోలీసు డిప్యూటీ సూపరెంటెండెంటు నాయకత్వాన వెడుతున్న 15 మంది పోలీసులతో సంఘర్షణకుదిగి తప్పించుకుని పారిపోగలిగారు 25 వ తేదీ రాత్రి పల్నాడు-నిజాం సరిహద్దులోవున్న ఇల్లియంపేట (ఎల్లంపేట) పైదాడిజరిపి సలుగురు పోలీసులను, ఇద్దరు గ్రామస్థులను తీవ్రంగా గాయపరచి ఆరు తుపాకులు, ఒక రివాల్వర్ ఎత్తుకుపోయినారు

"చిత్రమేమిటంటే మంత్రులు, పోలీసు అధికారులు కమ్యూనిస్టుప్రమాదం చాలావరకు అరికట్టబడిందని ప్రజల ధన, ప్రాణ, మాన రక్షణలకు పోలీసులు తీవ్ర చర్యలు తీసుకుంటున్నారని ప్రకటనలు చెయ్యడం, కమ్యూనిస్టులు దాడులు జరపడం దాదాపు ఒకేసారి సంభవిస్తున్నవి.

'ఇటీవల పోలీసు అధికారులు ఇందోన్నత చర్యలు తీవ్రంగా తీసుకున్న తర్వాత కూడా పెక్కుమంది కమ్యూనిస్టులు నిర్బంధ [illegible] తిరిగి దాడులు [illegible] వారు ఆయత్త పరుచుకున్నారు ఎల్లంపేట వద్ద, జొన్నలగడ్డవద్ద పోలీసులకు కమ్యూనిస్టులకు జరిగిన సంఘర్షణలనుబట్టి ప్రభుత్వం తీసుకుంటున్న చర్య ఎంత దుర్బలమైనదో తేటతెల్లం కాగలదు సాయుధ కమ్యూనిస్టు గెరిల్లాలతో ఢీకొనడానికి సామాన్య పోలీసులకు శక్తి లేదన్న సంగతి కూడా సుస్పష్టమై పోయింది, కమ్యూనిస్టు ప్రమాదం ఎంత మాత్రం తగ్గ లేదు కమ్మని తాము ఏ తీరున రక్షించుకో గలమా అని పొలాలోకి గ్రామాలలోనివారు ఆందోళన చెందుతున్నారు ఈ పరిస్థితిలో గూర్ఖాదళాలవంటి శక్తివంతమైన మిలిటరీ దళాలను ఏర్పాటు చెయ్యడం అత్యవసరమని నాకు తోస్తున్నది

"కాంగ్రెస్ సేవకులు కమ్యూనిస్టు ప్రమాదాన్ని నివారించడానికి తీసుకునే చర్యలలో ప్రభుత్వంతో పూర్తిగా సహకరించడానికి సంసిద్ధంగా వున్నారు ప్రభుత్వం అయిదుగురు సభ్యులతో ప్రజారక్షక సంఘాన్ని నియమించడం అవసరమని నా సూచన ఇట్టి సంఘాలను కమ్యూనిస్టుల దాడులకు గురి అయిన ప్రతి గ్రామంలోను ఏర్పాటు చెయ్యడం అవసరం అయిదుగురు సభ్యులలో ప్రభుత్వోద్యోగి ఒకరు అనధికారులు నలుగురు ఉండాలి మరేమి వర్యా లేదనే నిర్లక్ష్యవైఖరిని వహించకుండా ప్రభుత్వం గ్రామీణులు కమ్యూనిస్టు ప్రమాదాన్ని అరికట్టడానికి తీవ్రతర చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.'

రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీలో విభేదాలు

తిరిగి లొంగిపోవడాని కివ్వబడిన గడువు పొడిగింపు

షిల్లాంగ్ అక్టోబర్ 6—

అస్సాంరాష్ట్రంలోని శివసాగర్ డివిజన్‌లోని అడవులలోగల కమ్యూనిస్టుల అజ్ఞాతవాస కేంద్రాలను ఒక వైపున పోలీసులు గాలిస్తు వుండగా మరొకవైపున రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీలో విభేదాలు పుట్టినవని రహస్యపరిశోధక శాఖవారి ద్వారా వచ్చిన సమాచారంవల్ల తెలుస్తున్నది

కొన్ని షరతులతో లొంగిపోవడానికి సిద్ధంగా వున్నానని రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు అస్సాం ముఖ్యమంత్రికి లోగడ తెలియజేశాడు

కాని ఈ సంగతి తెలియగానే ఆ పార్టీలో బహుశక్తివంతమైన 200 మందిగల ఇంకొక వర్గం ఆయన వర్గంపై దాడిచేసి ఆయనను నిర్బుద్ధిణిచేసినట్టు తెలుస్తున్నది

వీరు లొంగిపోవడానికి లోగడ ప్రయత్నం నిర్ణయించిన గడువు పెంచబడింది కాని ఇంతవరకు ఇందువల్ల ఫలితమేమీ కనుపించలేదు అందుచేత రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీపై తుది ముట్టడి ని ప్రారంభించడానికి పోలీసులు ఆయత్తమవుతున్నారు

సమయానికితమ ఇష్టంవచ్చినట్టు నిర్ణయాలు చేయడానికి తగు విశేషాధికారాలతో సయితం అస్సాం పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ కె ఆర్ చౌధరి ఇక్కడి నుంచి బయలుదేరి ఆ ముట్టడి ని నిర్వహించడానికి వెళ్లాడు సంప్రతింపులకై ఆయన లోగడ ఇక్కడికి వచ్చాడు.

చెన్నరాష్ట్రంలో నియోజక వర్గాలు

అసెంబ్లీలో రెండవరోజు చర్చ

మద్రాసు అక్టోబర్ 6—

చెన్నరాష్ట్రంలో నియోజక వర్గాల విభజనను గురించి అసెంబ్లీలో రెండవరోజు చర్చ ప్రారంభమైనది నేడు అనధికార తీర్మానాలమీద చర్చ జరగవలసి వుంది కాని నేటితో ఈ చర్చను ముగింపు చేయాలని ఉద్దేశించి సభా నాయకుడు ప్రతిపాదించిన తీర్మానాన్ని సభవారు ఆమోదించారు

శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు, షెడ్యూలు జాతుల ప్రాతిపదిక ప్రకారం ఆంధ్రదేశంలో అధిక సంఖ్యాకులుగా వున్న యానాదీలకు ప్రాతినిధ్యం యివ్వనందుకు తన విచారాన్ని తెలియజేశారు

మిస్టర్ సీతిసాహెబ్ మైనారిటీలు అధిక సంఖ్యాకులుగా వున్న ప్రాంతాలను చీల్చి మెజారిటీవర్గాల ప్రాంతాలలో చేర్చి తగిన ప్రాతినిధ్యం లేకుండా చేశారని ఆరోపణచేశారు.

శ్రీ బి అనంతాచారిగారు నియోజకవర్గాల విభజనకాన్ని భాషా ప్రాంతాలుగా జిల్లాల విభజనకు ఉపయోగించాలని సూచించారు.

మిస్టర్ సిన్నా ఖలీయుల్ ఖాన్ ఏకసభ్య నియోజకవర్గాలకు తన అసమ్మతి సూచించారు

శ్రీ ఎమ్. సి గోవిందమీనన్ తగినంత చిన్న నియోజకవర్గాలుండా లన్నారు చిన్నచిన్న పార్టీల ఏర్పాటుకు ఇది దక్కని సహాయం చేస్తుందన్నారు

మిస్టర్, ఎమ్. ఎన్ అన్వర్ మైనారిటీవర్గాలపై అపనమ్మకంతో నియోజక వర్గాల విభజన కృత్రిమంగా జరిగిందన్నారు

శ్రీ కె ఆర్ కరంత్ వోటు వేయడానికి స్వేచ్ఛ కలిగించడానికి కొన్ని ఏర్పాట్లు జరగాలన్నారు పెద్ద భూస్వాములు తమ ఇష్టంవచ్చిన వారికి కౌలుదార్లు వోటువేయాలనే నిర్బంధాలు లేకుండా చూడాలన్నారు కొందరు వ్యక్తులను దృష్టిలో వుంచుకొని నియోజకవర్గాలను విభజించడం జరిగిందన్నారు కూడా

తరువాత సమావేశం శుక్రవారం పదకొండు గంటలవరకు వాయిదా వేయబడింది

సప్లిమెంటరి నియోజక వర్గాల జాబితా

మద్రాసు ప్రభుత్వం ప్రకటించ వచ్చునట

మద్రాసు, అక్టోబర్ 6—

నేటి మధ్యాహ్నం మద్రాసు మంత్రివర్గంతో, నియోజకవర్గాల విభజన సలహాసంఘం సమాలోచనలు జరిపింది. తిరిగి అక్టోబర్ 27 వ తేదీన సమావేశం జరపాలని నిర్ణయించబడినట్టు తెలుస్తున్నది

కొన్ని జిల్లాలలో ఇంతకు పూర్వం జరిగిన నియోజకవరాల విభజనను చాలావరకు మార్చివేయగల విధంగా సప్లిమెంటరీ జాబితాప్రకటనను మద్రాసు ప్రభుత్వం నిశ్చయించినట్టు తెలుస్తున్నది

అదిలో [illegible] నియోజకవర్గాల విభజనకు కౌలివోటర్లజాబితా ప్రాతి పదికయని, సప్లిమెంటరీ వోటర్లజాబితాలలో లక్షలాదిగా వోటర్లుచేరినందున వారినికూడా నియోజకవర్గాలలో చేర్చవలసి వున్నందున ఈ మార్పు అనివార్యం కాగలదని తెలుస్తున్నది

నియోజకవర్గ నిర్ణాయక సంఘం

తిరిగి 24 వ తేదీని సమావేశం

మద్రాసు, అక్టోబర్ 6—

మద్రాసు రాష్ట్రీ నియోజకవర్గ నిర్ణాయకసంఘం నేటి ఉదయం లెజిస్లేటివ్ కౌన్సిల్ హాలులో శ్రీ అనంతశయనం అయ్యంగారి అధ్యక్షతను సమావేశమై మలబారు, దక్షిణ కనరా, కోయంబత్తూరు జిల్లాల నియోజకవర్గాల విషయంలో సాక్ష్యం గైకొన్నది

తెలుగు జిల్లాల నియోజక వర్గాల విషయంలో సాక్ష్యాలు తీసుకోవడం దసరా సెలవుల అనంతరం జరగగలదట ఈ సంఘం తిరిగి ఈ నెల 24 వ తేదీని మద్రాసులో సమావేశం కాగలదట.

బొంబాయి రాష్ట్రి నియోజకవర్గ నిర్ణయాలు

అక్టోబరు 12 నాటికి పూర్తికాగలవట

బొంబాయి అక్టోబర్ 6—

మొత్తం దేశంలో నియోజకవర్గ నిర్ణయాలను ముందుగా బొంబాయి రాష్ట్రిమే ముగించగలదని. నిర్ణయాల తుది జాబితాపై రేపు 12 వ తేదీనే సంతకాలు పెట్టగలమని నియోజకవర నిర్ణయ సలహా సంఘాధ్యక్షుడు శ్రీ ఎస్ కె పాటిల్ వెల్లడించారు ఇంత తొందరగా ఈ కర్తవ్యాన్ని ముగిస్తున్నందుకు ఆయనను అభినందిస్తూ ప్రధానమంత్రి నెహ్రూ లేఖవ్రాశాడు

హరిజనులకు ట్రైబులకు సీట్లు ప్రత్యేకించవలసివచ్చిన చోటతప్ప తక్కిన రాష్ట్రిమంతటా ఏకసభ్య నియోజకవరాలే నిర్ణయించబడ్డాయట నియోజకవర్గ నిర్ణయాల సందర్భంలో ఏర్పడిన పేచీలన్నీ సర్దుబాటై పోయాయని శ్రీ పాటిల్ ప్రకటించాడు.

రేడియో

(ఆదివారం, అక్టోబరు 8)

విజయవాడ

367 1 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7.15 మధుర మణి అయ్యర్ (రికార్డులు); 7.30 వినుపీధి మేలుకొలుపు రామచంద్ర అప్పారావు గేయము వేణువు (మొక్కలు వెయ్యేండ్లు—హాస్యరూపకం, రచన: కనువర్తి వరలక్ష్మమ్మ తల్లాపై గబ్‌లోరా—చిత్రజల్లు రామమూర్తి అమ్మ—కథానిక రచన: ఆరవి; 8.0 ఆంగ్లమున వార్తలు 8.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా

మధ్యాహ్నం 1.0 కల్పలత—శ్రోతలు కోరిన పాటలు (రికార్డులు); 1.30 ఆంగ్లమున వార్తలు; 1.40 హిందీలోవార్తలు; 1.50 తెలుగునవార్తలు; 4.0 "పేరంటము" ఇల్లాలి నిత్యజీవితంలో ఇంటాయన జోక్యము: స్నేహితులు—ప్రసంగము ఏడవకు ఏడవకు—జోలపాట, గృహవైద్యము-మందులపెట్టె — ప్రసంగము- వంటఇంటిలో నలుడు—రూపకము.

సాయంత్రం 5.30 నన్నపీన్ మాలతీదేవి (గాత్రపాట); 6.0 ఆంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు, 6.20 గీతమంజరి (రికార్డులు); 6.30 "గ్రామస్థుల కార్యక్రమం" దేవయాని—వీధి నాటకం, 7.0 తెలుగున వార్తలు. 7.15 "గ్రామస్థుల కార్యక్రమం" దేవయాని—వీధినాటకం(భాగము 2), 7.30 నన్నపీన్ మాలతి దేవి (గాత్రపాట); 8.0 మంగళపల్లి బాలమురళీ కృష్ణ (గాత్రపాట). అన్నవరపు రామస్వామి (వయొలిన్); ఎల్లా సోమన్న (మృదంగం); 9.0 ఆంగ్లమున వార్తలు 9.15 గానసుధ (రికార్డులు); 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211.3, 31 28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7.30 ఉదయగానము (రికార్డులు); 8.0 ఆంగ్లమున వార్తలు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.0 శీర్కాళి ఎస్ గోవిందరాజన్, ఎ. జి ఆర్ ఆర్కెస్ట్రా సహా; 1.30 ఆంగ్లమున వార్తలు; 1.40 హిందీలో వార్తలు; 1.50 ఫిలిం సంగీతం (రికార్డులు); 2.10 గానమాలిక (రికార్డులు); 3.0 ని చూడామణి (గాత్రపాట). ఎ సుబ్బయ్య (వయొలిన్). తంజావూరు నారాయణస్వామిపిళ్లై (మృదంగం); 4.30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు);

211.3, 49 30 మీటర్లలో సాయంత్రం 6.0 నుండి 7.0 వరకు 270 3 మీటర్లలో 5-30 మనక్కాల్ ఎస్ నటరాజయ్యర్ (గాత్రపాట); 6.0 ఆంగ్లమున వార్తలు 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, (ఆంగ్లమున); 6.15 తిరువత్తూర్ చెల్లమ్మాళ్ (గాత్రపాట); 6.45 ఎ ఎస్ పంచాపకేశన్ (గాత్రపాట); 7.30 గీతమంజరి (రికార్డులు); 7.45 మద్రాసు "బి" వలె; 9.0 ఆంగ్లమున వార్తలు; 9.30 టి ఆర్ పెరుమాళ్ (గాత్రపాట) [illegible] పాశ్చాత్య సంగీతం (రికార్డులు); 10.30 ప్రసార సమాప్తి.

(బి)

270.3, 41.32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు: 7-15 ఎస్. సి. వసంతకోకిలం (రికార్డులు); 8.0 మద్రాసు 'ఎ' వలె.

270.3, 31.28 మీటర్లలో మధ్యాహ్నం 1.0 మద్రాసు "ఎ" వలె; 1.40 "ఫిలిం సంగీతం" (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు; 2.0 వీణ (నిలయ విద్వాంసుడు); 3.15 ఆటవిడుపు నిర్వహణ: న్యాపతి రాఘవరావు; 3.0 మద్రాసు "ఎ" వలె; 4.0 కదంబం (రికార్డులు); 4.30 మద్రాసు 'ఎ' వలె.

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6.0 నుండి 7.0 వరకు 60.98 మీటర్లలో 5.30 మద్రాసు "ఎ" వలె; 6.15 "సాయం సంగీతం" (రికార్డులు): 6.30 "గ్రామస్థుల కార్యక్రమం" దేవయాని—వీధినాటకం; 7.0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామస్థుల కార్యక్రమం" దేవయాని—వీధినాటకం (భాగము 2); 7.30 మద్రాసు "ఎ" వలె; 7.45 ఎం. ఎ సుందరం (గాత్రపాట); 8.30 వెల్లూర్ ఆర్ కె శ్రీరాములు (వయొలిన్); 9.0 మద్రాసు "ఎ" వలె; 9.45 శ్రోతలు కోరిన పాటలు (రికార్డులు); 10.30 ప్రసార సమాప్తి

హైద్రాబాద్

411.0 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7.15 మహారాజపురం విశ్వనాథయ్యర్ (కర్ణాటక సంగీతం); 8.0 ఆంగ్లమున వార్తలు; 8.15 (రికార్డులు); 8.30 శశికళా అఘాషే (మీరాకే భజన్); 8.45 జాకిర్ అలీ (దాద్రా, గీత్); 9.0 ఉర్దూలోవార్తలు; 9 15 బాలవినోదం నిర్వహణ: అన్నయ్య జంతుప్రదర్శనశాల: పిల్లిజాతి, మృగాలు: ప్రసంగము, బూచివాడు—నాటిక, బాలగోష్ఠి: 9.45 శ్రీ సంసార్.

మధ్యాహ్నం 12.30 (రికార్డులు); 12.50 మహారాష్ట్రిమున వార్తలు; 1.0 ఐచ్ఛికా ప్రోగ్రాం 1.30 ఆంగ్లమున వార్తలు; 1.40 (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు

సాయంత్రం 5.30 మహారాష్ట్రిమున కార్యక్రమం, 6.0 ఆంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు; 6.20 శశికళా అగాషే (భజన్ భావగీత్); 6.35 శ్రోతల పరిచయము—శ్రోతల ఉత్తరాలకి జవాబులు; 6.45 గ్రామసీమ తత్వాలు (ఎలెక్ట్రిక్ రికార్డులు); 7.0 తెలుగున వార్తలు; 7.15 గ్రామసీమ' గ్రామాభివృద్ధి' గ్రామ ఆరోగ్యము—సంభాషణ నాడీజంముని చరిత్ర—పురాణకాలక్షేపము కె వి ఎస్ శాస్త్రి విశేషాలు మార్కెట్ ధరలు వాతావరణం; 7.45 కన్నడమున వార్తలు; 8.0 ఉర్దూలోవార్తలు; 8.15 న్యాయశాస్త్ర సమ్మత స్వత్వాలు — ప్రసంగము ఎన్ కె రావు 8 30 శశికళా అగాషే (శాస్త్రీయ సంగీతం); 8.40 జాకిర్ అలీ (తుమ్రీ ఘజల్) 9.0 ఆంగ్లమునవార్తలు, 9.15 హిందీలోవార్తలు, 9.30 మహారాజపురం విశ్వనాథయ్యర్ (కర్ణాటక సంగీతం); 10.15 ప్రసార సమాప్తి.

భారత మహిళలారా! మీరు
ఆహార
సమస్యా
పరిష్కారానికి
తోడ్పడగలరు

ప్రతిగింజను పొదుపు చేయండి
అధికాహారోత్పత్తి చేయండి
A.C. 136-T6

సుప్రసిద్ధమైన బేట్స్ డన్‌లప్
ప్రస్తుతం ధారాళంగా లభిస్తున్నది


యుద్ధాపూర్వపు బేట్స్‌యొక్క ఈ ఆధునిక స్వరూపం వెనుకటి కన్న శ్రేష్ఠమైనది, దృఢతరమైనది. మరుసటిసారి మీరు టైర్ కొనవలసినప్పుడు శ్రేష్ఠమైన బేట్స్‌నే నిశ్చయంగా కొనండి. కొత్త టైర్‌తోపాటు ట్యూబు కూడా కొత్తది వాడాలన్న విషయాన్ని జ్ఞప్తి ఉంచండి.
మీరు కొనవలసినది కొత్త దృఢతరమైన బేట్స్ డన్‌లప్
DCTX 240



అందమునకు, ఆకర్షణకు ప్రెసిడెంటు స్నో వాడండి
RATHOD TRADING CO.... MADRAS.I.

యం. యస్. యం: యస్. ఐ. ఆర్. రైల్వే గ్రెయిన్ షాపులకు సామగ్రి సప్లయి చేయుటకు

టెండర్లు

ఈ క్రింద కనుపరచిన సామగ్రి సప్లయి చేయుటకు ప్రతిరైల్వేకు ప్రతిసామగ్రికి వేర్వేరుగా సీల్డు టెండర్లు చైర్మన్, జాయింట్ పర్చేజింగ్ బోర్డు, సదరన్‌గ్రూప్, c/o సూపరింటెండెంట్ (జి. యస్.) యం. యస్. యం. రైల్వే పార్కు టౌన్, మద్రాసు. వారిచే 1-11-1950 గం॥ 15 వరకు తీసికొనబడును.

. యం. యస్. యం. రైల్వే గ్రెయిన్ షాపులకు కావలసిన వస్తువులు:

(1) కందిపప్పు.
(2) మినపప్పు.
(3) శనగపప్పు.
(4) నువ్వుల నూనె.
(5) ఉప్పు.
(6) కుసుమ నూనె.

3. ఎస్. ఐ. రైల్వేకు కావలసిన సామగ్రి:—

(1) కందిపప్పు.
(2) మినపప్పు.
(3) నువ్వుల నూనె.
(4) కొబ్బరి నూనె.
(5) ఉప్పు.
(6) శనగపప్పు.

4. టెండరులు పంపదలచుకొనువారు నియమిత టెండరు ఫారములలోనే పంపవలెను. టెండరు ఫారము షెడ్యూల్సులో ఒకొక్కవస్తువుకు. ప్రతి రైల్వేకి రు. 1/-వంతున పేమాస్టరు & కాషియర్ యం. యస్. యం. రైల్వే. పార్కుటవున్, మద్రాసువారికి చెల్లించి పొందవచ్చును. టెండరు ఫారములు. ఇతరులకుమార్చుటకు వీలులేదు దాని డబ్బు తి... ...య్యబడదు.

నోట్సు:— ఈ టెండరు సూపరింటెండ్ (జి. యస్.) యం. యస్. యం. రైల్వేగారిచే జాయింట్ పర్చేజింగ్‌బోర్డు యం. యస్. యం. యస్. ఐ; ఓ. యస్. రైల్వేలతరఫున పిలువబడుచున్నది. ఆమోదింపబడిన టెండరు దారులు ఆయా రైల్వే గ్రయిన్‌షాపుల ఇన్‌ఛార్జి ఆఫీసరుతో సక్రమమైన సప్లయివిషయమై కంట్రాక్టు వ్రాయవలసిన యున్నదని తెలుసుకొనవలెను.

జనరల్ మానేజరు ఆఫీసు,(జి.యస్.) యం. యస్. యం రైల్వేపార్కుటౌన్ మద్రాసు.5-10-50 } చైర్‌మన్. జాయింట్ పర్చేసింగ్ బోర్డు, యం.యస్.యం. (యస్. ఐ; ఓ. యస్. రైల్వేలు.)

రూ. 1,000పొందండి!

సునాయాసంగా ఆర్జించినట్లే మీరు రూపాయలు పొంద గలుగుతారు. నేడే ఈ విలాసా... వ్రాయండి

CALICO SILK CO., Post Box 106, CALCUTTA-1.

కోయంబత్తూరు చీరలు

80 నెం. ప్యాన్సీ అంచులు	గజం 1 టికి	1-6-0
80 నెం.	,,	1-9-0
80 ,, రిబ్బన్ అంచులు	,,	1-13-0
100 ,,	,,	2-4-0
100 ,, కరాచి జరీ అంచులు	,,	3-0-0
100 ,, టికి ముండి	,,	2-12-0

P. S. G. V. CHETTY, 122, Thyagaroya New St., COIMBATORE.

రు. 300/- మొదలు రు. 500/-

సంపాదించ వలెనంటే వివరములకు వ్రాయండి. మీ విరామసమయాల్లో పని చేసి నెలకు రు 300/- మొదలు 500/- వరకు సంపాదించవచ్చును.

SWISS WATCH SUPPLIERS (A.P.M.) Putlighar, AMRITSAR.

కావలెను

రాజమండ్రి ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బను బ్యాంకులో క్యాషియరు పోస్టుకు కావలెను. అభ్యర్థి యస్. యస్. యల్. సి. ప్యాసయి, కోఆపరేటివు సూపర్‌వైజర్సు ట్రయినింగు (9 నెలలు) ప్యాసు అయియుండవలెను. యిది వరకుగల అనుభవము తెలియపరుస్తూ దరఖాస్తులు స్వదస్తూరీని యీ దిగువ వారికి తేది 12-10-50 లోపున పంపవలెను. 40-2-60.

యస్. కామేశ్వరరావు, ప్రెసిడెంటు.

పవర్ ఆఫ్ అటార్నీ రద్దు ప్రకటన

ది 24-4-50 న నేను మా నాన్నగారగు బొప్పన కోటయ్య గారున్నూ నా అన్న దమ్ములగు (1) పరంధ రామయ్య (2) వెంకటరెడ్డయ్యగార్లు మాలో పెద్ద అన్నగారగు సూర్యనారాయణ పేర వ్రాయించి యిచ్చిన పవర్ ఆఫ్ అటార్నీ నాకు సంబంధించినంత వరకు రద్దు చేయడమైనదని యిందు మూలకంగా తెలియజేయడమైనది.

సదరు పవర్ ఆఫ్ అటార్నీ పురస్కరించుకొని బొప్పన సూర్యనారాయణ గారు ఎవరితో ఎట్టి వ్యవహారములు చేసికొన్నను నన్ను బాధించవని యిందు మూలముగా తెలియజేయడమైనది.

పెదపూడి, తెనాలి తాలూకా, గుంటూరు జిల్లా } బొప్పన వీరరాఘవయ్య

నియోజకవర్గ నిర్ణయాలలో కొన్ని మార్పులు

మద్రాసురాష్ట్ర బి. ఎస్. టి. ఫెడరేషన్‌వారి సూచనలు

మద్రాసు. అక్టోబర్ 5—

లోగడ మద్రాసు ప్రభుత్వంవారు నిర్ణయించి ప్రకటించిన నియోజకవర్గాలలో ఈ క్రిందిమార్పులను చేయవలసిందిగా, కోరుతూ, మద్రాసు రాష్ట్ర వెనుకబడిన జాతుల-షెడ్యూల్డు తరగతుల-షెడ్యూల్డు తెగల ఫెడరేషన్‌వారు నేడు రాష్ట్ర డిలిమిటేషన్ సంఘం వారికొక నివేదికను సమర్పించారు. ఫిర్కాలు, తాలూకాలు విభజించనక్కరలేకుండా, ప్రయాణాది సౌకర్యాలను, ప్రజల వాంఛలను దృష్టిలో పెట్టుకొని ఈ మార్పులను సూచిస్తున్నామని వారు తమ నివేదికలో పేర్కొన్నారు.

1. శ్రీ కాకుళం జిల్లా:

ఎనిమిదవ నంబరు పాలకొండ నియోజకవర్గంలో రిజర్వుచేయబడ్డ హరిజనసీటు 9 వ నంబరు పార్వతీపురంలోకి మార్చాలి. పార్వతీపురం నియోజకవర్గంలో గల షెడ్యూల్డు ట్రైబుల సీటును పాలకొండకు మార్చాలి. ఈ మార్పుకు కారణం పాలకొండలో ట్రైబుల జనాభా ఎక్కువ కావడం.

2. తూర్పు గోదావరి:

(ఎ) రామచంద్రపురం తాలూకాలోని వెంకటాయపాలెం, పామర్రు, ఆలమూరు ఫిర్కాలను పామర్రు నియోజకవర్గంగా నిర్మించాలి. వాటిని చీల్చరాదు.

(బి) రాజమండ్రి ఫిర్కా ఒక్కటి రాజమండ్రి నియోజకవర్గంగాను (సి) కాకినాడ ఫిర్కాను కాకినాడ నియోజకవర్గంగాను ఏర్పాటుచెయ్యాలి. (డి) రామచంద్రపురం ఫిర్కా, యండమూరు ఫిర్కా, సోమేశ్వరం ఫిర్కాలోని కొంతభాగం రామచంద్రపురం నియోజకవర్గంగాను, (ఇ) అనపర్తి ఫిర్కా, మండపేటఫిర్కా, సోమేశ్వరం ఫిర్కాలలో మిగిలినభాగం కలిపి అనపర్తి నియోజకవర్గంగాను ఏర్పాటుచేయాలి.

3. పశ్చిమగోదావరి:

(ఎ) కొవ్వూరు నియోజకవర్గంలో రిజర్వుచేయబడ్డ హరిజనసీటును ఏలూరు నియోజకవర్గంలోకి (నెం. 2)మార్చాలి. (ఏలూరు తాలూకాకు ధర్మాజీగూడెం ఫిర్కాను కలపాలి.)

(బి) వుండి, ఆకివీడు, గణపవరం ఫిర్కాలతో వుండి నియోజకవర్గాన్ని ఏర్పరచాలి.

4. కృష్ణాజిల్లా:

(ఎ) రెండవనంబరు విజయవాడ నియోజకవర్గంలో విజయవాడ పట్టణం, విజయవాడ ఫిర్కా చేర్చి దానిని ఏకసభ్య నియోజకవర్గంగా చెయ్యాలి.

(బి) తక్కిన విజయవాడ తాలూకాతో కంచికచెర్ల, పెనుగంచిప్రోలు ఫిర్కాలను కలిపి అక్కడ హరిజనుల కొకసీటు రిజర్వు చెయ్యాలి.

(సి) తిరువూరు తాలూకాతో నూజివీడు ఫిర్కాను, పట్టణాన్ని కలిపి తిరువూరు నియోజకవర్గంగా ఏర్పాటు చెయ్యాలి.

(డి) వీరవల్లి, గన్నవరం ఫిర్కాలతో గోపవరం ఏదులగూడెం ఫిర్కాలను కలిపి గన్నవరం నియోజకవర్గంగా చెయ్యాలి.

(ఇ) వుయ్యూరు, కపిలేశ్వరపురం, పామర్రు ఫిర్కాలను కలిపి వుయ్యూరు నియోజక వర్గాన్ని ఏర్పరచాలి.

5. గుంటూరుజిల్లా:

(ఎ) మంగళగిరి, తాడికొండ ఫిర్కాలు మంగళగిరి నియోజకవర్గంగాను (బి) పెదకాకాని ప్రత్తిపాడు ఫిర్కాలు ప్రత్తిపాడు నియోజకవర్గంగాను (సి) కొల్లిపర, దుగ్గిరాల, కొల్లూరు ఫిర్కాలు కొల్లిపర నియోజకవర్గంగాను (డి) అమృతలూరు, వేమూరు, చెరుకుపల్లి ఫిర్కాలు అమృతలూరు నియోజకవర్గంగాను (ఇ) రేపల్లె, దూళిపూడి, కూచినపూడి, బోడాయపాలెం ఫిర్కాలు రేపల్లె నియోజకవర్గంగాను నిర్ణయించాలి.

1. బాపట్ల, యాజలి, పెదపట్లపూడి ఫిర్కాలు బాపట్ల నియోజకవర్గంగాను 2. పరుచూరు, పొన్నూరు, కాకుమాను ఫిర్కాలు పొన్నూరు నియోజకవర్గంగాను 3. చీరాల, కారంచేడు ఫిర్కాలు చీరాల నియోజకవర్గంగాను. 4. వినుకొండ తాలూకా మొత్తాని కొక నియోజకవర్గంగాను 5. నర్సారావుపేట, కొమ్మలపాడు, రొంపిచర్ల ఫిర్కాలు నర్సరావుపేట నియోజకవర్గంగాను, 6. చిలకలూరుపేట, మార్టూరు అద్దంకిఫిర్కాలు చిలకలూరిపేట నియోజకవర్గంగాను 7. బెల్లంకొండ, అచ్చంపేట, పెదకూరపాడు ఫిర్కాలు ఒక నియోజకవర్గంగాను 8. నాదెండ్ల ఫిరంగిపురం. పెదకూరపాడులో కొంతభాగం ఫిరంగిపురం నియోజకవర్గంగాను 9. సత్తెనపల్లి, అచ్చంపేట పెదకూరపాడులో మిగిలి భాగం సత్తెనపల్లి నియోజక వర్గంగాను 10. బెల్లంకొండ పిడుగురాళ్ళ, కారెంపూడి ఫిర్కాలు పిడుగురాళ్ల నియోజక వర్గంగాను 11. గురజాల, దాచేపల్లి, మాచర్ల, వెల్దుర్తి ఫిర్కాలు మాచెర్ల నియోజకవర్గంగాను నిర్ణయించాలి.

6. పార్లమెంటు స్థానాలు:

జగ్గయ్యపేట, విజయవాడ నగరం, విజయవాడ తాలూకా, వుయ్యూర్, మంగళగిరి, కొల్లిపర, తెనాలి, అమృతలూరు, రేపల్లె నియోజకవర్గాలు కలిపి ఒక ద్విసభ్య నియోజకవర్గంచేసి, అందు హరిజన స్థానం రిజర్వుచెయ్యాలి.

చింతలపూడి, ఏలూరు, తిరువూరు, గన్నవరం నియోజక వర్గాలు ఒక పార్లమెంటు నియోజక వర్గంగా నిర్ణయించాలి.

ఈ మార్పులవల్ల జనసంఖ్య పరిమితిని సరిపుచ్చడానికి ప్రభుత్వం చేసిన ఫిర్కాల విభజన పరిదిద్ద బడడమే గాక, రాక పోకలు, వైశాల్యం, జనసంఖ్య, కాంటిగ్యుటీ మొదలైన అన్నిటి విషయంలోను అనుకూలత లభిస్తుందని, అనవసరంగా తాలూకాలను, ఫిర్కాలను విభజించడమనే లోపం తీరిపోతుందని ఆ నివేదికలో పేర్కొనబడింది.

నివేదిక నేటు రాష్ట్ర ఎలక్షన్ కమీషనర్ శ్రీ ఎస్. వెంకటేశ్వరన్‌కు అందజేయ బడింది.



బళ్ళారి సెంట్రల్ కో-ఆపరేటివ్ స్టోర్సు భవనానికి రెవిన్యూమంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు శంకుస్థాపన చేసినప్పటి చిత్రం. ఈ సందర్భంలో అధ్యక్షతవహించిన మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారినికూడా చిత్రంలో చూడవచ్చు

క్షయవ్యాధి నివారణకు కృషి

నెల్లూరులో శానిటోరియంకు మంత్రి డాక్టర్ రాజన్ శంకుస్థాపన

(మన విలేకరి)

నెల్లూరు. అక్టోబర్ 3—

"ఆంధ్రులకు తెల్లగ అరగ దంచిన బియ్యం తినడం అంటే సరదా, కాని, అది క్షయరోగ వ్యాప్తికి ఈ అరగదంచినబియ్యమే ప్రధాన కారణమని వారికి తెలియదు. దేహానికి బలాన్ని, ఆరోగ్యాన్ని యిచ్చే జీవకణాలు పోయిన తర్వాత దానిలో ఏముంటుంది? కేవలం నిర్జీవ పదార్థం. నెల్లూరు వారు పాలిషుచేసిన బియ్యం తినడం మానుకొనవలెనని నా సలహా, వ్యాధిచికిత్సకంటే వ్యాధి నివారణ మేలుకదా?" అని మద్రాసు ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ నిన్న సాయంకాలం నెల్లూరు దర్గంపేటలో నెల్లూరు వెల్‌ఫేర్ కమిటీ యాజమాన్యాన నిర్మింప బడుతున్న క్షయరోగ వైద్యాలయానికి శంకుస్థాపనచేస్తూ ఉద్బోధించారు.

కమిటీ గౌరవకార్యదర్శి శ్రీమందూరు సుబ్బయ్యగారు మంత్రులను తదితరులను ఆహ్వానిస్తూ యీ క్షయరోగ వైద్యాలయ నిర్మాణం సందర్భంలో భవన నిర్మాణానికి మద్రాసు ప్రోవిన్షియల్ టూబర్ కోసిస్ కమిటీవారు రు 47858-14-8 లు సహాయం చేశారని, నెల్లూరు కమిటీవారు రు 50060-11-8 లు వసూలు చేశారని శ్రీ తిక్కవరపు చిన రామిరెడ్డిగారి సతీమణి రు 25,000/-లు జనాబ్ మహబూబ్ ఖాన్ రు రు. 10,000 లు శ్రీ వేణుగోపాలస్వామివారి నిధినుండి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారు, రు 10,000 లు వాగ్దానం చేశారని ఇండియా ప్రభుత్వం ఆరోగ్యమంత్రి శ్రీమతి రాజకుమారి అమృత కౌర్‌గారు, మద్రాసు గవర్నరు మద్రాసు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నార్ మున్నగు ప్రముఖులు శుభ సందేశాలను పంపినట్లు తెలియచేశారు.

శ్రీరాజన్ తమ ఉపన్యాసంలో యిలాఅన్నారు: మన దేశంలో పేదరికంవల్లనేమి అజ్ఞానం వల్లనేమి, తదితర కారణాలవల్లనేమి క్షయవ్యాధి నలుదెసలా వ్యాపిస్తున్నది. ఈ వ్యాధిని నివారించడానికిగాని, చికిత్స చేయడానికిగాని చాలా పెద్ద ప్రయత్నం జరుగవలసి వున్నది. మనరాష్ట్రంలో వుండే ఆస్పత్రులలో దాదాపు 500 మంది వ్యాధిగ్రస్తులకు మంచి వైద్యసహాయం చేయుటకు అవకాశాలు లేవు. ఈ మహమ్మారినుండి ప్రజలను కాపాడవలెనంటే ప్రభుత్వం, ప్రజలు తమ యావచ్ఛక్తిని సమీకరించాలి. క్షయవ్యాధి అంటే అంత సులభంగా, సమూలంగా పోయేదికాదు.

"చాలామంది క్షయరోగులు పేదవారుగా వుంటున్నారు, ఇటువంటివారి విషయంలో ప్రభుత్వం ప్రజలు ఎక్కువ శ్రద్ధ వహించవలసివుంది. క్షయరోగియయిన కుటుంబ యజమానుడు, తిరుగా తన సంసారాన్ని పోషించుకలిగేంతవరకు వారికి వారి కుటుంబాలకు ద్రవ్య సహాయం అతి ముఖ్యం. ఈ సహాయాన్ని కలుగచేసే రిలీఫ్ సంఘాలు ప్రస్తుత కాలంలో దేశమంతటా కావాలె. ఆస్పత్రులలోపాటు సహాయ సంఘాలు కూడా నెలకొల్పబడాలె.

"నేను ఆరోగ్యమంత్రినే కాకుండా దేవుళ్ళ మంత్రిని కూడా అని, నేను తలచుకుంటే. ఈ దేవతలకు, దేవాలయాలకు సంబంధించిన ద్రవ్యమంతా క్షయరోగ నివారణ కొరకు వినియోగించగలనని. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి వాగ్దానం మేరకు నెల్లూరు వేణుగోపాలస్వామివారి నిధినుండి యివ్వదలచిన రు 10,000 లు మంజూరుచేయగలనని, ఎక్సునర్వీస్‌వారి నిధినుండి కూడా యివ్వగలనని. ఈ మహోత్సవానికి అధ్యక్షత వహించిన శ్రీ గోపాలరెడ్డిగారు అంటున్నారు. కాని దేవాలయాలు, దేవుళ్ళ నా చేతుల్లో వున్నారో లేరో గాని, నేనుమాత్రం దేవుళ్లచేతులో వున్నానని నా విశ్వాసం.

"మనది ప్రజాప్రభుత్వం, మంత్రినైనా చట్టసమ్మతంగా ప్రవర్తించవలసిందే. అందుచేత నా చేతనైనంతవరకు, ఆరోగ్యానికై దేవాలయ ద్రవ్యం చాలామట్టుకు వినియోగిస్తున్నాను. ఆ శ్రీ వెంకటేశ్వర స్వామివారి నిధినుండి వేలకొలది ద్రవ్యం కుష్టురోగుల సహాయార్థం వినియోగింపబడుతున్నది. తిరుపతి యాత్రికులకు ప్రస్తుతం. వారివలని బాధ చాలావరకు తగ్గింది.

"యెక్సు సర్వీస్‌మెన్‌ఫండు సుమారు 2 కోట్ల రూపాయలు వున్నది. అందులోనుండి ప్రతి సంవత్సరం యెక్సునర్వీస్‌మెన్ యెవరైనా వ్యాధిగ్రస్తుడై వచ్చిన యెడల అతనికి వెంటనే. ఒక పడకను ఖాళీచేసియిచ్చే షరతుమీద, కొంత డబ్బు క్షయరోగ వైద్యాలయాలకు ఖర్చు పెడుతున్నాము.

సభకు అధ్యక్షత వహించిన మద్రాసు ఆర్థిక మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు యిలా చెప్పారు:

"కుంటి, గ్రుడ్డి, కుష్టు. మున్నగువారికి చేసిన సేవయే ఉత్తమమైనది.

మనదేశంలో క్షయరోగం వల్ల నిమిషానికి ఒకరు వంతున మరణిస్తున్నారని అంచనావేయబడింది. మన నెల్లూరు వారు నాదగ్గరకువచ్చి క్షయరోగ వైద్యాలయంలో,యెక్కడనైనానరే అవకాశం కలుగచేయుమని కోరితే. నేను సహాయం చేయలేక పోయినాను. యెక్కడా ఖాళీ వుండదు.

"ఈ పరిస్థితులలో యీ ఆస్పత్రి, మండలీయులకు తదితరులకు కూడా సేవచేయగలదని ఆశిస్తున్నాను. జిల్లాలోని భూస్వాములు. ధనికులు విరివిగా విరాళాలిచ్చి ఈ సంస్థను జయప్రదంకావిస్తారని విశ్వసిస్తున్నాను."

మంత్రి శ్రీ యం. భక్తవత్సలం మాట్లాడుతూ మన దేశంలో నూటికి యాభైవంతులమంది క్షయవ్యాధిచే బాధపడుచున్నారని, ఈ వ్యాధికి ప్రథమ దశలోనే చికిత్స చేస్తే సమూలంగా పోతుందని, ఈ వ్యాధి, యెక్కువగా, విద్యార్థులయందు పేదలయందు కనుపడుతున్నదని వక్కాణించారు.

గ్రంథాలయభవనానికి శంకుస్థాపన

దీనికి ముందు, నెల్లూరు శ్రీ గ్రా... యూనియన్ గ్రంథాలయ ఆవరణంలో, స్వర్గీయ దేశా పట్టాభి రామిరెడ్డిగారి జ్ఞాపకార్థం వారి సతీమణి శ్రీమతి సుజాతమ్మగారు నిర్మించదలచిన గ్రంథాలయ భవనానికి శంకుస్థాపన చేస్తూ, గోపాలరెడ్డిగారు, నెల్లూరు జిల్లావారు, అన్ని విషయాలలోనూ రాయలసీమ వారికంటె చాలా వెనుకబడివున్నారని, గ్రంథాలయోద్యమంలో మరీ వెనుకబడివున్నారని, నెల్లూరుజిల్లా అంతటిలో ఒక్క తెనాలి రైలుస్టేషన్‌లో ఖర్చులయ్యే "ఆంధ్రప్రభ" పత్రిక బడాకూ ఖర్చుకావని, యింతవరకు నెల్లూరువారికి పత్రికా పఠనమందు అభిరుచి కలగలేదని, వయోజన ఓటింగు యివ్వబడిన నవభారతంలో ప్రతివాడు తగినంత రాజకీయ జ్ఞానాన్ని ఆర్జింపవలెనని, అది సులభంగా, త్వరితంగా పత్రికా పఠనం వల్ల కలుగుతుందని. స్వర్గీయ పట్టాభిరామారెడ్డిగారు, దానపుదాతలని, ధర్మకార్యములందు, ముఖ్యంగా విద్యాసంస్థలకు సహాయం చేయడం నరదాఅని. వర్తమాన సమాజానికి వారుచేసిన సహాయం అపారమని. వారి పేరు చిరస్మరణీయంగా వుండే నిమిత్తం పఠనమందిరం కట్టించడం యెంతో ముదావహమని చెప్పినారు.

శ్రీ రేబాల లక్ష్మనర్సారెడ్డిగారు వర్ధమానసమాజం రిపోర్టును చదువుతూ, శ్రీ పట్టాభిరామిరెడ్డిగారు వర్ధమాన సమాజానికి 20 సంవత్సరాలు ప్రెసిడెంటుగా పని చేశారని. రు 5000/-విలువగల గ్రంథాలను బహూకరించారని తెలియ పరిచినారు.

రాత్రి నెల్లూరు మున్సిపల్ కౌన్సిలర్లు, రేట్ పేయర్లు రహదారి బంగాళాలో మంత్రి శ్రీ భక్తవత్సలంగారికి, నెల్లూరు పవర్‌లైటు కంపెనీ వారు కంట్రాక్టు ప్రకారం దీపాలుసరిగా వెలిగించకుండా పౌరులను నష్ట కష్టములపాలు చేయుచున్నారని, సుమారు రెండు సంవత్సరాలనుండి నెల్లూరు వీధులలో దీపాలు పెట్టడంలేదని, అంధకార మయమని, వెంటనే పవర్ అండ్ లైటు కంపెనీ జాతీయం చేయబడవలెనని, అందుకు అయ్యేఖర్చు 6 లక్షల రూపాయలు నెల్లూరు పౌరులు వెంటనే జమకడుతారని, తెలియపరుస్తూ ఒక వినతి పత్రాన్ని సమర్పించారు.

మంత్రి శ్రద్ధతో విని జాతీయం చేయడం ఇండియా ప్రభుత్వంవారి చేతులో వున్నదని, వీలయినంత సహాయం చేస్తానని వాగ్దానంచేశారు.

మంత్రి శ్రీ రాజన్‌గారు. గోపాలరెడ్డిగారు మద్రాసునుండి గ్రాండ్‌ట్రంకు ఎక్సుప్రెసులో వచ్చారు. వీరికి స్టేషన్‌వద్ద జిల్లా అధికారులు. స్థానిక కాంగ్రెసు నాయకులు, ఎలువురు పుర ప్రముఖులు స్వాగతమిచ్చారు.

మంత్రి భక్తవత్సలం మదరాసునుండి కారులో విజయం చేశారు.

రాంచీలో అక్టోబర్ 7వ తేదీన వెనుకబడివున్న ముస్లింల బ్రహ్మాండమైన సభ జరుపబోతున్నారు. దాదాపు ఒక లక్ష మంది దానికి హాజరు కావచ్చు బీహారు మంత్రి అన్సారీ ఈ సభకు అధ్యక్షత వహిస్తారు.

కసుకుర్రు కేసులో 37మందిముద్దాయిలకు జరిమానాల విధింపు

పొన్నూరు, అక్టోబర్ 4—

గతసంవత్సరం మేనెల 23 తేదీ రాత్రి పరిసర గ్రామమైన కసుకుర్రులో హరిజన వధూవరుల ఊరేగింపు సందర్భంలో జరిగిన దౌర్జన్యాల ఫలితంగా పొన్నూరు పోలీసువారు పెట్టిన కేసును విచారించి ముద్దాయిలు 37మందికి స్థానిక సబ్‌మేజిస్ట్రేటు మిస్టర్ జె. జాన్ సెప్టెంబరు 21 తేదీన తీర్పు చెప్పుచూ మొత్తం రు. 2,700 లు జరిమానా విధించారు.

శ్రీ కూరపాటి రాజారావు (యం.బి.బి.యస్.) గారికి శ్రీమతి జ్ఞానసుందరమ్మ(యం బి.బి.యస్.) గారికి గత సంవత్సరం మే 23 తేదీన వివాహం జరిగింది. ఆ తేదీన వారు వీధులలో పూరేగింపు జరుపుకోడానికి సవర్ణులు అభ్యంతర పెట్టారు. అందుమీద కొందరుపెద్దలు కలుగజేసుకుని ఉభయపక్షాలను సమాధానపరిచి 24 వ తేదీ రాత్రి పూరేగింపు జరుపుకోడానికి నిర్ణయించారు.

కాని, ఆ రాత్రే వూరేగింపు జరుపుకోడానికి గ్రామంలో కొందరు సమ్మతించినమీదట బ్యాండు వాద్యములతో టాక్సీలో వధూవరులను కూర్చోబెట్టి వూరేగింపు ప్రారంభించారు. గ్రామమధ్యకు పూరేగింపు రాగానే కొందరు కర్రలతోను, లాఠీలతోను వచ్చి దౌర్జన్యంగా ప్రవర్తింపగా పూరేగింపులోనివారు చెల్లాచెదరై పోయారు.

వధువుకు చేతిమీద, వరునకు తలమీద బలమైన గాయాలు, మరికొంతమందికి దెబ్బలు తగిలినవి. పొన్నూరు పోలీసువారు 39 మంది సవర్ణులను అరెస్టుచేసి కేసుపెట్టగా లోగడనే యిద్దరు నిర్దోషులని విడుదలచేయబడినారు.

మిగతా 37 మందికి సబ్-మేజిస్ట్రేటు యిం. పి. కోడు 147, క్రింద ... యిం నుండి 200 రూపాయల వరకు మొత్తం 2,700 లు జరిమానాలు విధించారు. యీ జరిమానాలు చెల్లించుటకు 15 రోజులు ముద్దాయిలకు గడువు యీయబడింది.

ముద్దాయిలు కొంతమంది నేరం ఒప్పుకోలేదు. కొంతమంది నేరంరోజున హాజరులో లేమన్నారు.

అసిస్టెంటు పబ్లిక్‌ప్రాసిక్యూటరు ప్రాసిక్యూషన్ తరఫున ముద్దాయిలతరఫున శ్రీ గోపాలం రాఘవయ్యగారున్నూ (గుంటూరు) వాదించారు.

బెంచి మేజిస్ట్రేట్ల నియామకం

శ్రీయుతులు దాసరి వెంకటసుబ్బారావు చౌదరి, టి. లక్ష్మినారాయణ, కె. లక్ష్మినారాయణ చౌదరి, అబ్దుల్ రవూఫ్, కట్టెంపూడి ప్రకాశరావు. పి. వి. సుబ్బారావు. అంబటి తిరుపతిరాయుడుగార్లను స్థానిక బెంచి కోర్టుకు బెంచిమేజిస్ట్రేట్లుగా ప్రభుత్వంవారు నియమించారు.

వ్యవసాయ సంస్కరణ సంఘంలో కూలీలకు ప్రాతినిధ్యం

పశ్చిమ గోదావరిజిల్లా మహాసభ తీర్మానం

(మన విలేకరి)

ఏలూరు. అక్టోబర్ 3—

పశ్చిమ గోదావరిజిల్లా వ్యవసాయ కూలీ మహాసభ నిన్న మధ్యాహ్నం ఏలూరు శ్రీ కేసరీ టాకీస్ హాలులో మదరాసు అసెంబ్లీ సభ్యులు, హరిజన నాయకులు శ్రీ వి. యస్. మూర్తిగారి అధ్యక్షత క్రింద జరిగినది.

ఆంధ్రకేసరి శ్రీ టంగుటూరు ప్రకాశంపంతులుగారు సభను ప్రారంభోత్సవం చేస్తూ. ఇలా ముచ్చటించారు.

"రెండు రోజుల నుంచి మీ తాలూకాలలో సంచారం చేశాను. వ్యవసాయ కూలీలు ఇవాళ పడుచున్న బాధలను విన్నాను. అందులో జమీందారీ గ్రామాలలో చాలా అన్యాయాలు జరుగుచున్నాయి. అసలు ఈ వ్యవసాయ కూలీలనేవారు ఎవరు? పూర్వం ఇలాంటివారు లేరు. మన పూర్వులు చేసిన కట్టుదిట్టాలను బట్టే దేశం ఇంకా ఈమాత్రమైన నిలిచివుంది. ఒక గ్రామం ఏ విధంగా నిర్మించాలో, గ్రామస్థులు ఎలా నివసించాలో, వ్యవసాయం ఏవిధంగా సాగించాలో వారు చెప్పారు. పొలిమేరలు, బంజరుభూములు, ఉమ్మడి స్థలాలమీద గ్రామస్థులందరికి హక్కువుండేది. అందరు వ్యవసాయంచేసి ఫలితం అనుభవించేవారు. నవనాగరికత బలిసిపోయి. చేతులుమారి ఇవాళ వ్యవసాయ కూలీలని, ఇంకా అనేకపేర్లు అమలులోకి వచ్చాయి. ఇదంతా నేను జమీందారి కమిటీ రిపోర్టులో పూర్తిగా ఉదహరించాను.

"భూమిని ఎవరు దున్నుతాడో భూమి హక్కుదారుడు వాడే మిగతావారు ఏరూపంలోవచ్చినా వాళ్ల పన్నుదార్లుమాత్రమే అవుతారు. జమీందారీల్ల రద్దు చట్టం చేయబడింది, అందులో ఏవో కొన్ని లోపాలుంటే, ఆ లోపాలను ఆధారంగా తీసుకొని ఇప్పుడు ఎక్కడజూచినా బంజరులను, పోరంబోకులను, అడవులను ఆక్రమించుకొని పేదవాళ్లకు అన్నారం లేకుండా చేస్తున్నారు. బందిపోటు దొంగలవలె అడ్డంవచ్చి భూములలో ప్రవేశించి పేదవారిని నానాబాధలు పెటుచున్నారు. కాంగ్రెసువారే ఇల్లా చేయడం వింతగావుంది. ప్రజలు ఇదంతా కనిపెట్టాలి, ముందుజాగ్రత్తగా ఉండాలి, ఇదివరకు తప్పుచేశాము. పెట్టరానివారిని పెట్టాము. ఇన్ని కష్టాలు తెచ్చిపెట్టున్నాము. మా వి. యస్. మూర్తి. వెంకన్న, రాయుడు గంగయ్యగార్లు చాలా గట్టివాళ్లు. మీకోసం పనిచేయడానికి దీక్ష వహించారు. శాంతంగా మీరు నడచుకొని మీ హక్కులకై పాటుబడతారని నమ్ముతున్నాను."

అధ్యక్షులు శ్రీ వి. యస్. మూర్తిగారు ఇలా ఉపన్యసించారు:

"20 రోజుల క్రితం ఈ తాలూకాలలో సంచారంచేసి గ్రామాలలో కష్ట సుఖాలను కనుగొన్నాను. వ్యవసాయ కూలీల అవస్థలు కళ్లార చూచాను.

వ్యవసాయకూలీలు మనుష్యులుగా చూడబడడంలేదు. వారు మృగాలుగా చూడబడుచున్నారు. కాంగ్రెస్ నాయకులనేవారే ఇవాళ వినామీపట్టాలను పొంది-భూములను ఆక్రమించి, అడవులనరికి, పేదలను, హరిజనులను, ఆకేశపాలకు గురిచేస్తున్నారు. ఈ రోజు కాంగ్రెసువారికి ఒక వికృతరోగం అంటుకుంది. మనదే రాజ్యం. మనదే భోజ్యం, ఇతరులకు పూజ్యం, ఎవరు ఎదురాడకూడదు. ఎదురు రాకూడదు, వస్తే చావగొట్టించడం జరుగుచున్నది. తెల్లదొరతనం పోయింది, సంస్థానాధీశులు పోయారు. జమీందారీలు రద్దుఅయినాయి, భూస్వాములు పోతారు. దున్నేవాడిదే భూమి పండించిన వాడిదే పంట. ఆ రోజులు త్వరలోనే వస్తాయి. నిరాశకు తావులేదు. ఇదే నేను మన ఆంధ్రకేసరివద్ద నేర్చు కొన్న పాఠం, అందుచేతనే వారి ననుసరించి ఉండడం. ఆశాజీవికి నిరాశ అనేది ఉండదు. ప్రకాశంగారు ఆంధ్రజాతికి పెట్టనికోట. ఆయన అండ క్రింద 25 కోట్ల

వ్యవసాయ కూలీలకు విముక్తి త్వరలోనే రానున్నది. కేంద్ర ప్రభుత్వం, స్థానిక ప్రభుత్వం వ్యవసాయ కూలీల సంఘాలను స్థాపించారు. వ్యవసాయకూలీల భవిష్యత్తు మీదనే కాంగ్రెసు ఆధారపడిందని గ్రహిస్తున్నారు. కాబట్టి మీరంతా నిరాశ చెందక ఐకమత్యంతో మీ మీ హక్కులను శాంతయుతంగా సంపాదించుకోవాలని ప్రార్థించుచున్నాను."

తరువాత శ్రీయుతులు రాయుడు గంగయ్య, కర్లెం రామస్వామిగార్లుకూడా ఉపన్యసించారు.

మదరాసు అసెంబ్లీ సభ్యులు శ్రీ గొట్టుముక్కల వెంకన్నగారు తీర్మానాలను ఉపపాదించగా శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణ వరప్రసాదరావుగారు బలపరచారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకు ... ఎన్నుకొనబడ్డ సలహా సంఘాన్ని తాత్కాలిక కార్యవర్గంగా వ్యవహరించడానికి అనుమతించాలని వర్కింగ్ కమిటీని కోరుతూ సభలో తీర్మానించారు.

వ్యవసాయ సంస్కరణ సంఘంలో కూలీలకు కూడా ప్రాతినిధ్య మివ్వాలనీ, బంజరు భూములను వ్యవసాయ కూలీ సంఘాలకు సహకార పద్ధతులపై సాగుకు యివ్వాలనీ, వ్యవసాయ కూలీల అభివృద్ధికి తగిన శాఖ నాలు వెంటనే చేయబడాలనీ, కూలీలు సాగుచేసే భూములను రాజకీయ బాధితులకు మంజూరు చేయరాదనీ తీర్మానించారు.

జమీందారీ ప్రాంతాలలో బంజరు. అడవి భూములను ఆక్రమించుకుని పట్టాపొందుతున్నవారి చర్యలను గర్హించి. ఇందుమూలంగా వ్యవసాయదారులకు కలిగిన నష్టాన్ని విచారించడానికి శ్రీ గొట్టుముక్కల వెంకన్నరాయుడు, గంగయ్య, కొమ్మారెడ్డి సూర్యనారాయణగార్లను కమిటీగా ఎన్నుకున్నారు.

గుంటూరు మునిసిపల్ చైర్మన్‌పై చెయ్యబడ్డ ఫిర్యాదులు

న్యాయమైనవి కావట

గుంటూరు, అక్టోబర్ 4—

గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ వి. వి. పున్నయ్యగారిని "ఆంధ్రప్రభ" విలేకరి కలుసుకుని ఆయనపై చెయ్యబడ్డ ఆరోపణలను గురించి ప్రశ్నించగా ఆయన క్రిందివిధంగా తెలియచేశారు:

"నేనంటే గిట్టనివారు కొందరు నాపై ఆరోపణలు చేసినమాట నిజమే. కాని, ఇంతవరకు ప్రభుత్వం ఎట్టి విచారణ జరపలేదు. ప్రభుత్వానికి నాపై ఫిర్యాదు చేసింది కౌన్సిల్‌లోని ప్రతిపక్షానికి చెందిన కొందరు సభ్యులే. ఆ ఫిర్యాదులపై నా అభిప్రాయం తెలియచెయ్యవలసిందని స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ నాకు వ్రాశారు. ఆ ఆరోపణలలో నిజంలేదు.

"రంగారెడ్డిగారిని మునిసిపాలిటీ వకీలుగా నియమించిన విషయమై మినిట్స్ పుస్తకంలో ప్రశ్నలు గాని, సమాధానాలుగాని లేవు.

"సత్రం భూములు, మునిసిపాలిటీ గోదాములు ఎర్రచెరువు, నల్లచెరువులలో చేపలు పట్టుకునే హక్కు విషయాలలో వేలం వెయ్యకుండా పాతకౌలుదార్లకే యిచ్చివెయ్యవలసిందని కౌన్సిల్ తీర్మానం చేసింది, కౌన్సిల్ చర్యను స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టర్ ఆమోదించారు.

"శారదా నికేతనానికి, మునదమ్మ హాస్టల్‌కు డబ్బు మంజూరు చేస్తూ, కౌన్సిల్ ఏకగ్రీవంగా తీర్మానం చేసింది, ప్రభుత్వం ఆమోదించ గలదనే నమ్మకంతో డబ్బు యివ్వబడింది. తర్వాత ప్రభుత్వం ఆమోదిస్తూ తెలియచేసింది. ఆ సంస్థలకు లోగడ డబ్బు యిచ్చిన ఆధారం వున్నది.

"తా సంగీకరించిన ధరలకు లారీలను కొనే హక్కు కౌన్సిల్‌కు వున్నది.

"నా భవనం ప్రస్తుత కౌన్సిల్ ఏర్పాటు కావడానికి చాలా పూర్వమే, అప్పటి మునిసిపల్ అధికారుల అనుమతిలో నిర్మించబడింది. ఇది కేవలం సొంత విషయం. కౌన్సిల్‌కు గాని, చైర్మన్‌కుగాని దీనితో సంబంధంలేదు."



విల్స్ సిజర్సు

ఎంతో హాయిగొలిపే సిగరెట్లు

10 సిగరెట్ల ప్యాకెట్ 1-కి 5¼ అణాలు

స్థానిక పన్నుల సవరణలకు పాత్రమగును.

W. D. & H. O. WILLS, BRISTOL & LONDON.

S 200

దక్షిణదేశ పదాలతో హిందీ సాహిత్య సంపదాభివృద్ధి

పండిట్ రామ్‌నారాయణ్ మిశ్రా సూచన

మద్రాను, అక్టోబర్ 6—

"దక్షిణ భారతీయుల హిందీభాషాభ్యసనం ఎంత వరకు వచ్చిందో మేము చూడదలచాము. మీ భాషలలోని ఉత్తమ పదాలను సేకరించి హిందీని మరింత మృదుమధుర చేయదలచాము. ఉత్తరభారతంలోని విశ్వవిద్యాలయాలలో దక్షిణదేశభాషలను బోధించాలని కూడా మేము కుతూహలపడుతున్నాము" అని నేడు యిక్కడకువచ్చిన హిందీ సద్భావ రాయబారవర్గంలో సభ్యుడు పండిట్ రామ్‌నారాయణ్ మిశ్రా దక్షిణ భారత హిందూస్థానీ ప్రచారసభ (త్యాగరాయనగర్)లో ప్రసంగిస్తూ పేర్కొన్నాడు.

రాయబారవర్గం నాయకుడు శ్రీ చంద్రబాలి పాండే. సభ్యులు శ్రీ బాబా రాఘవదాస్ (యు. పి. ఎమ్. ఎల్. ఏ) పండిట్ రామనారాయణ్ మిశ్రా ఈ సాయంకాలం హిందీ ప్రచారసభను సందర్శించారు. శ్రీమోటూరి సత్యనారాయణగారు వారందరికి స్వాగతమిచ్చారు. తదుపరి జరిగినసభలో ఆయన ప్రసంగిస్తూ, గత 32 సంవత్సరాలలో ప్రచారసభ కృషిని సమీక్షించారు. 1918 లో గాంధీమహాత్ముడే దక్షిణభారతంలో హిందీ ప్రచారోద్యమానికి ప్రారంభోత్సవం చేశారన్నారు. నేడు రాయబారులు పంపిన హిందీ సాహిత్య సమ్మేళనం ఆధ్వర్యానే నాడు హిందీ ప్రచారం ప్రారంభమైన దన్నారు. దక్షిణాత్యులు నేటికి హిందీ ప్రాముఖ్యాన్ని గుర్తించారని చెప్పారు. సాంస్కృతిక, సాహిత్యరంగాలలో దక్షిణదేశస్థులను ఉత్తరాది వారిని మరింత సన్నిహితం చెయ్యడమే యిప్పుడు అందరూ సాగించవలసిన కృషి అని అన్నారు. ఇటువంటి రాయబారాలవల్ల ఉత్తర, దక్షిణ దేశస్థులకు సద్భావం పెంపొందగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

రాయబారవర్గం దక్షిణ భారతంలో (మైసూర్ కొచ్చిన్, తిరువన్కూరులు కూడా కలుపుకొని) రెండు నెలలపాటు పర్యటింస్తుంది. పండితులను కలుసుకొని చర్చలు సాగిస్తుంది.

కాంచీపురం, తిరుచిరపల్లి, మదుర, తంజావూరు, పుదుక్కోట, బెంగళూరు, మైసూరు, లంక సందర్శిస్తుంది.

తమిళనాడులో పర్యటించిన పిమ్మట ఆంధ్రదేశం సందర్శించి అక్కడనుంచి హైదరాబాద్‌కు పయనమౌతుంది.

దిబ్రూగర్‌లో తిరిగి పెద్ద భూకంపం

డి[redacted]గర్, అక్టోబర్ 5—

గతరాత్రి 11 గంటలు అయినపిమ్మట దిబ్రూగర్‌లో అతి తీవ్రంగా భూమి కంపించింది. ఇందుకు ఇండ్లలోవాగు ప్రజలందరూ గబగబా గావికి పరుగెత్తారు.

దాదు 60 సెకండ్లసేపు ఈ సారి భూమికంపించింది. నేటిఉదయం పదిగంటలకుమరొకసారి చిన్న కంపం కలిగింది. ఇటికగోడలు గల ఇండ్లకు చెంగా నష్టం సంభవించింది గాని. గాయాలు కలడం గాని, ప్రాణనష్టం సంభవించడం గాని జరుగ లేదు.

ప్రస్తుతానికి బ్రహ్మపుత్రానది ఉద్ధృతం కొంచెం తగ్గింది. ఇందుమూలంగా దాని కొత్త ఉరవడి కూడా కొంచెంగా తగ్గింది కాని, దిబ్రూగర్ నగరానికి ప్రమాదం ఇంకా పూర్తిగా తొలగిపోలేదు.

గట్లను కొని, నది మధ్య ఇసుక లంకలను మేట వేస్తున్నది.

అబోర్ పర్వతాలలో దీ హాంగ్ నది పొరడలు

కలకత్తా, అక్టోబర్ 5—

అస్సాం రాష్ట్రం నుంచివచ్చిన వార్తలవల్ల అబోర్ పర్వతాలలో పాసియాఘాట్ సమీప ప్రాంతంలో తనమార్గాన్ని దీహాంగ్ నది మార్చుకుంటున్నట్లు తెలుస్తున్నది.

విమానాలనుంచి దిగిన సైనిక దళాలకు చెందిన సాపర్సీ మైనర్స్ పర్యవేక్షణ కింద అబోర్ పర్వత ప్రాంతంలో విమానాలు దిగడానికి అనువైన నవిమాశాశ్రయాన్ని నిర్మిస్తున్నాడు.

బ్రహ్మపుత్ర నదికి ఉపనదులైన దీ హాంగ్, డిబంగ్ నదులు దగ్గర దగ్గరగా వున్న సదమ్ ప్రాంతంనుంచి ఇంతవరకు ఎలాంటి వర్తమానం రానేరాలేదు.

దీహాంగ్‌నదిని పాసీఘాట్ సమీపంలో దాటి సదమ్ ప్రాంతానికి సరఫరాలు చేర్చడానికి పొలిటికల్ ఆఫీసర్ యత్నిస్తున్నారు.

ఇప్పటి కింకా కొన్నిచోట్ల చరియలు విరిగి పడుతూనేవున్నవి.

ఇందులో ఈశాన్య సరిహద్దు అయిన పలాన్ సమీపంలో ఇంకా చిన్న చిన్న భూకంపాలు వస్తూనే వున్నవి.



నర్సీపట్నం పురజనుల సహాయంతో పట్టణ కాంగ్రెసు తయారుచేయించిన బాపూజీ విగ్రహం. సెప్టెంబరు 30 వ తేదీన దీనికి నర్సీపట్నం రిపబ్లిక్ పార్కులో శ్రీ గెడ్డం సన్యాసిరావు(యం.యల్.ఎ.)గారు ప్రతిష్ఠాపనోత్సవం జరిపారు.



గాంధీజయంతి సందర్భంలో "లైటాఫ్ ఖరగ్‌పూర్" సొసైటీవారు విద్యుద్దీప కాంతులతో అమర్చిన బాపూజీ చిత్రం

బాపూజీకి భక్త్యంజలి

రాజమండ్రి, అక్టోబరు 3—

గాంధి మహాత్ముని 82 వ జన్మదినోత్సవం యిచ్చట గాంధీకుటీరంలో జయప్రదంగా జరిపారు. శ్రీ రాళ్లబండి రామమూర్తి గారు గాంధి వాఙ్మయప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వారణాసి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు వైజ్ఞానిక కేంద్రం స్థాపించారు. ఈ సందర్భంలో శ్రీ కస్తూరి రాఘవ రామచంద్ర శాస్త్రిగారికి సన్మానం జరిగింది. పతాకోత్సవం, భారతమాతాసంస్తుతి, వీర సంస్మరణ, గాంధి ఆరాధన జరిపారు. ఈ సందర్భంలో పట్టణంలోను, పరిసర గ్రామాలలోను పతాకోత్సవం, మహాత్మాజీ విగ్రహా ఆవిష్కరణ మొదలగు కార్యక్రమాలు జరిగినవి.

రాష్ట్ర యువజన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ తుమ్మలపల్లి సత్యనారాయణ మూర్తిగారిచే ఆల్కాట్ తోటలోను, హరిజనపేటలోను మహాత్ముని విగ్రహాలు ఆవిష్కరణ గావింపబడినవి. ఆ సభలకు శ్రీ కె. యల్. నరసింహారావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ ముట్నూరి సోమసుందరంగారు సభలనుప్రారంభించారు, శ్రీయుతులు దూడ వీరాస్వామిరెడ్డి, దొమ్మేటి నాగరత్నం, చామకూర శ్రీనివాసరావు, పాలాటి అప్పారావుగార్లు మొదలగు వారు ఉపన్యసించారు.

వీరేశలింగం ఆస్తికోన్నత పాఠశాలలో డాక్టర్ కె. యల్. నరసింహారావు పతాకోత్సవం చేశారు. శ్రీ కంభంపాటి రామశాస్త్రి (తారకం)గారు ఈశ్వరోపాసన చేశారు.

మల్లయ్యపేట గ్రామంలో మహాత్ముని విగ్రహ ప్రతిష్ఠాపన జరిగినది. ఆ సభకు దామెర్ల వెంకటరావుగారు అధ్యక్షత వహించారు. డాక్టర్ శ్రీ నరసింహారావుగారు పతాకారోహణ చేశారు. శ్రీ ముట్నూరి సోమసుందరంగారు విగ్రహ ఆవిష్కరణ చేశారు. శ్రీ అరవ వెంకటస్వామి ఆదుర్తి భాస్కరమ్మ, కాశీభట్ల వెంకటరవణమ్మగార్లు ఉపన్యసించారు.

మహిళా భాసిశిక్షణశిబిరంలో సూత్రయజ్ఞం జరిగింది.

పట్టణంలో, యింకా పలుచోట్ల కార్యక్రమాలు జరిగినవి.

వాయిల్పాడులో

వాయిల్పాడు గ్రామంలోని, పి. వి. పి. బోర్డు హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు గాంధీ జయంతుత్సవమును బోర్డు పాఠశాల ఆవరణంలో జిల్లాకాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శ్రీ సి. రామరెడ్డిగారి అధ్యక్షతక్రింద వైభవంగా జరిపారు. ఉదయం పతాకవందనం జరిగింది. సాయంకాలం మహాత్మా గాంధీ చిత్రపటం ఊరేగించబడింది. ప్రధానోపాధ్యాయులు, శ్రీ పి. యస్. రంగాచారిగారు సదస్యులకు స్వాగతం చెప్పారు. పిమ్మట అధ్యక్షులు గాంధీ నిర్మాణకార్యక్రమ సూత్రములను గూర్చి ఉపన్యసించారు. పల్లెలు బాగుపడగలవని చెబుతూ మాజీ తెలుగు ఉపాధ్యాయుడగు శ్రీ శేషమరాజుగారిచే బహూకరింపబడిన, శ్రీ రాజగోపాలాచారిగారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు పిమ్మట బడిపిల్లలు కోలాటాలు వేశారు. ఉపాధ్యాయుల తరపున నారాయణస్వామిగారు ఉపన్యసిస్తూ, విద్యార్థులు శ్రీ గాంధీ ఉపదేశాలను ఆచరించాలని ప్రబోధించారు. శ్రీ రామానుజాచారిగారి అభివందనములతోను జనగణమన జాతీయ గీత

అంకిశెట్టిపల్లెలో

మదనపల్లెకు సమీపమునవేగల అంకిశెట్టిపల్లె గ్రామమునగల కస్తూరిబాగాంధీ బేసిక్ పాఠశాలవారు గాంధిజయంత్యుత్సవమును పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యం. వి. పొన్నప్ప గుప్తాగారి అధ్యక్షతక్రింద జరిపారు. బాలబాలికలచే పతాక వందనమును జరిపినపిమ్మట అధ్యక్షులు, గాంధి స్వీయచరిత్రను గూర్చి ముచ్చటిస్తూ ప్రజలు, పిల్లలు సదవడికలను, బోధనలను మహాత్ముని ఆచరణలో పెట్టాలని కోరారు. పిదప శ్రీ నూతి రాధాకృష్ణయ్యగారు, శ్రీ వి. కె. రామారావుగారు తదితరులు పువన్యసిస్తూ కస్తూరిబా గ్రామ కేంద్రముక గ్రామసేవికులు చేయు పనిని గూర్చి ప్రశంసిస్తూ కస్తూరిబా గ్రామకేంద్రపు పాఠశాలను నిలుపుకోవలసిన బాధ్యత పల్లె ప్రజలపైన గలదని చెప్పారు. పిమ్మట శ్రీమతి పూర్ణమాంబ గారి అభివందనములతో సభ ముగిసింది.

నగరిలో

గాంధీజన్మదినోత్సవ సందర్భంలో స్థానిక యువజన కాంగ్రెసు సేవాసంఘంవారు గాంధీచిత్రపటాన్ని పూలమాలలతో వైభవంగా అలంకరించి జాతీయగీతాలు పాడుతూ ఊరేగించారు.

స్థానిక స్త్రీజనాభ్యుదయశాఖ భవనంమీద శ్రీమతి ఆనం మీరాబాయిగారు ఉదయం జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీమతి లలితమ్మగారు అధ్యక్షత వహించారు. శ్రీమతి వి. జానకమ్మగారు పువన్యసిస్తూ గాంధీజీ ఆశయాలను మరువక ఆచరణలో పెట్టవలయునని వుద్బోధించారు తర్వాత శ్రీమతి కే. రాధాకృష్ణబాయి ప్రస్తుతం స్త్రీల కర్తవ్యాన్ని గూర్చి, నాసిక్ కాంగ్రెసు నియమావళిని గూర్చి ముచ్చటించారు. సదస్యులకు మిఠాయి పంచి పెట్టబడింది. సాయంత్రం పసిపిల్లలకు గాంధీ జీవితచరిత్రను "మేజిక్ లేంపు" ద్వారా చూపించబడింది.

కంభంలో

కంభంలోని బేస్తార పేటలో గాంధీజీ జయంత్యుత్సవ సందర్భంలో శ్రీ బొంతల సత్యనారాయణ అధ్యక్షతక్రింద గాంధీ మైదానంలో సభ జరిగింది, పూజ, నైవేద్యాలు, మహాసభ, ఊరేగింపులు జరుపబడినవి. పలువురు గాంధీ ఆశయాలను గురించి ప్రసంగించారు. పట్టణమందలి అన్ని పాఠశాలలు, దుకాణములు, కార్ఖానాలు మూసివేశారు.

కొప్పురావూరులో

గుంటూరుతాలూకా కొప్పురావూరులో గాంధీ జయంతి గ్రామవిద్యార్థి కాంగ్రెస్ వారి ఆధ్వర్యాన వైభవంగా జరిగింది. జాతీయ నాయకుల ఫొటోలు మహాత్ముని చిత్రమును పురవీథులందు ఊరేగించారు, తరువాత బాపూజీ శిలా విగ్రహం వద్ద జరిగిన బహిరంగ సభలో శ్రీ కొండూరు హనుమంతరావుగారు, శ్రీ తోట కోటేశ్వర రావుగారు మహాత్ముని లీలలను గురించి: బాపూజీ ఆశయాలతో ముఖ్యమైన హిందీ భాషాప్రాముఖ్యాన్ని గురించి ఉపన్యసించారు.

తరువాత శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి ఆశ

అమరణానికి, శ్రీ నగర్ వరదబాధితులకు, అస్సాం భూకంప బాధితులకు తమ విచారమును తెలియ చేస్తూ తీర్మానము చేశారు. పిల్లలకు పిప్పరమెంట్లు పంచిపెట్టబడిన పిదప శ్రీ కామినేని శివకోటేశ్వర రావుగారి అభివందనముతో సభ జయ ప్రదంగా ముగిసినది.

మదనపల్లెలో

మదనపల్లె పట్టణ, తాలూకా కాంగ్రెస్‌సంఘాల యాజమాన్యాన పంచాయితీబోర్డు ఆవరణలో శ్రీ టి జి గుప్తా (తాలూకా కాంగ్రెస్‌సంఘ అధ్యక్షుడు) గారి అధ్యక్షతక్రింద గాంధిజయంత్యుత్సవము జరుపుటకై బహిరంగసభ జరుపబడినది. శ్రీ డి. మునిస్వామిగారు ప్రార్థన చేశారు. జిల్లా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి శ్రీ నూతి రాధాకృష్ణయ్యగా ఉపన్యసిస్తూ, కాంగ్రెస్‌లో కొంతమంది అవకాశవాదులు, స్వార్థపరులు చేరటంవలన సంస్థయే అపకీర్తి పాలగుచున్నదన్నారు గాంధీజీ చరిత్రలోని కొన్ని ఘట్టాలు చదువుతూ, నిర్మాణ కార్యక్రమ సూత్రముల అనుసరించుకోవాలని చెప్పారు. పిమ్మట శ్రీయుతులు కె రామరెడ్డి(మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు) వి. కె. రామారావు. (యువజన కాంగ్రెస్‌అధ్యక్షుడు) గార్లు తదితరులు ఉపన్యసించారు. అధ్యక్షులు కాంగ్రెస్ సంస్థయే సిద్ధాంతములపైన నడుస్తున్నదో తదితర సంస్థలు వానిపైనే నడుస్తున్నవని. గానకాంగ్రెస్ సంస్థనుపీడ నవసరములేదని దానిని శక్తివంతంగాచేసి ప్రజాసేవ చేయుటయే గాంధీజీ ముఖ్యోద్దేశమని చెప్పారు. శ్రీ రాధాకృష్ణయ్యగారి అభివందనముల తోను, "జనగణమన" జాతీయగీతముతోను సభ ముగిసింది.

స్థానిక కల్చర్ క్లబ్బువారుకూడా గాంధిజయంత్యుత్సవం జరిపారు. భగవద్గీత.తదితరగ్రంథముల నుంచి కొన్ని భాగాలు పఠించారు.

కాళహస్తిలో

గాంధిమహాత్ముని జయంత్యుత్సవం కాళహస్తిలో పట్టణ కాంగ్రెస్‌కమిటీ ఆధ్వర్యాన జరుపబడింది. [illegible] ప్రార్థనలు జరుపబడిన [illegible] మధ్యాహ్న [illegible] ఉత్సవం జరిగింది. పొద్దుకు బహిరంగసభ శ్రీ ఆర్. వెంకటసుబ్బారావు బి. ఎ. బి. యల్. గారి అధ్యక్షతను జరుపబడింది.

శ్రీ పి. సుబ్బరామదాసుగారు సభను ప్రారంభించారు.

శ్రీ కొవ్వలి గోపాలరావుగారు గాంధీజీ సందేశాన్ని గురించి ముచ్చటించారు.

శ్రీ ఏ. వి. నరసింహాచారిగారు మాట్లాడుతూ, బాపూజీ భారతదేశములో రామరాజ్య స్థాపన చేయాలని కలలుగన్నారుగాని వారి తర్వాత రావణ రాజ్యము ఏర్పడిన దన్నారు.

అధ్యక్షులు తమ అంత్యోపన్యాసంలో ఈ నాడు కాంగ్రెసులో పార్టీలు, గ్రూపులు బయలుదేరి, స్వార్థచింతతో అసలు దేశక్షేమం సంగతి మరచి పోవుచున్నా రన్నారు. ఇందువలన ప్రజానీకమునకు కాంగ్రెస్‌లోను, ప్రభుత్వములోను నమ్మకము సన్నగిలి పోవుచున్నదని చెప్పారు. మన పురములోనైన అట్టి వర్గపు విభేదాలను నిర్మూలించి స్థానిక పరిపాలన సక్రమముగా జరిపింప కోరారు.

వందన సమర్పణంతో సభ ముగిసింది.

కాళహస్తి

కాళహస్తిలోనున్న కొత్తడిప్యూటి తహసీల్దార్ శ్రీ సి. హెచ్. కృష్ణదేవరాయపిళ్లై చంద్రగిరి తాలూకా సప్లయి ఆఫీసరుగా బదిలీచేయబడ్డారు ఆయన గౌరవార్థం తాలూకా ఆఫీసు రెవిన్యూశాఖ వారు తేనీటివిందు చేశారు.

అంగరలో

తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురంతాలూకా అంగర గ్రామంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన గాంధీ మహాత్ముని జన్మదినోత్సవం అత్యంత వైభవంగా జరుపబడింది. తూర్పు గోదావరిజిల్లా కాంగ్రెస్ మాజీ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘసభ్యులు, శ్రీ నీరుకొండ వెంకటరామారావుగారిచే గాంధీ మహాత్ముని పాలరాతి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం జరుపబడింది. రామచంద్రపురం తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అనపర్తి సుబ్బారాయుడుగారు పతాకోత్సవం జరిపారు. చుట్టుపట్ల గ్రామాలనుంచి వందలకొలది ప్రజలు వచ్చారు. గొప్ప బహిరంగ సభ జరిగింది సభకు శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు అధ్యక్షత వహించారు. ప్రధమమున శ్రీ నీరుకొండ వెంకటరామారావుగారు గాంధీమహాత్ముని జీవిత ఆశయములగూర్చి ఉపన్యసించారు. తరువాత శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు గాంధీ మహాత్ముని జీవిత విశేషములను గూర్చి, ఆశయముల గూర్చి ఉపన్యసించారు "జనగణమన"తోను జయజయ ధ్వానములతోను సభ ముగిసింది.

ఏలూరులో

గాంధీ మహాత్ముని జన్మదినోత్సవ సందర్భమున శ్రీ జవ్వాది అప్పారావు గుప్తగారి సతీమణి రాజరత్నమ్మగారు తమ గృహమున "సూత్రయజ్ఞం" చేశారు. యజ్ఞంలో సుమారు వందమంది స్త్రీలు పాల్గొన్నారు. 2 వ తేదీ ఉదయం 6-45 గంటల నుండి 3 వ తేదీ ఉదయం 6-45 గంటల

వరకు మహాత్ముని పూజ, గీతా పారాయణం, 'రఘుపతి రాఘవ రాజారాం"సంకీర్తనం, జాతీయ గీతములు, ఉపన్యాసములు చెయ్యబడినవి. మహిళా కాంగ్రెసుసంఘ సభ్యురాండ్రు మ. (ప్రముఖ స్త్రీ రత్నములను ఆయిన శ్రీమతులు మల్భూరి చుక్కమ్మ, ఈదర సుబ్బమ్మగార్లు ఉపన్యసించారు.

బుక్కపట్నంలో

బుక్కపట్టణం హైస్కూలు విద్యార్థులు ఉదయం 7 గంటలకు గాంధీజీ చిత్రపటాన్ని ఊరేగిస్తూ సంకీర్తనం చేశారు. హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు వద్ద జనాబ్ మహబూబ్ అలీఖాన్ సబ్ రిజిస్ట్రార్ జాతీయ పతాకోత్సవం చేశారు. స్కూలు హెడ్ మాస్టర్ గాంధీజీ జీవితవిశేషాలను గురించి చెప్పి క్రమశిక్షణతో విద్యార్థులు మెలగవలెనని హెచ్చరించారు. శ్రీ సత్యసాయిబాబా బోర్డు హైస్కూలు వద్ద విద్యార్థులు ఏర్పాటు చేసిన సమావేశమునకు జనాబ్ మహబూబ్ అలీఖాన్ సాహెబ్. సబ్ రిజిస్ట్రార్, అధ్యక్షత వహించారు.

బహిరంగ సభకు కూడా జనాబ్ మహబూబ్ అలీఖాన్ సాహెబ్ సబ్ రిజిష్టారు అధ్యక్షతను జరిగింది. పతాకోత్సవం జరిగింది. రెండు సభలలో కూడా జిల్లా కాంగ్రెస్ సభ్యులు శ్రీ జి. వి. సత్యనారాయణ శెట్టిగారు, హైస్కూలు హెడ్ మాస్టర్ శ్రీ హనుమంతరావుగారు, శ్రీ డి. యల్. నరగారు, ముష్కిన్‌పాష్ గాంధీ సందేశాన్ని గురించి ఉపన్యసించారు.

గుత్తికొండ గ్రామంపై కమ్యూనిస్టుల దాడి

కరణాన్ని గాయపరచినపిమ్మట తరిమికొట్టబడినారట

పిడుగురాళ్ల, అక్టోబర్ 5—

గుంటూరు జిల్లా కాంగ్రెస్ మాజీ సభ్యులు శ్రీ లంకా సుబ్రహ్మణ్యం గారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు.

"4 వ తేదీ రాత్రి సుమారు 8 గంటలవేళ పిడుగురాళ్లకు ఆరుమైళ్ళలోవున్న గుత్తికొండ గ్రామంపై రమారమి 20 మంది సాయుధ కమ్యూనిస్టులు దాడి చేసి, గ్రామకరణం శ్రీ అక్కిరాజు సీతాకాంతయ్య గారిని తీవ్రంగా గాయపరచారు. అంతట గ్రామస్థులు ఏకమై రిటైర్డు ఫారెస్టు రేంజర్ శ్రీ అక్కిరాజు వ్యాసయ్యగారి వద్దవున్న తుపాకితో ఎదుర్కొనగా దుండగులు పరారైనారట.

పిడుగురాళ్ల పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు

గాయపడ్డ సీతాకాంతయ్యగారి చికిత్సనిమిత్తం పిడుగురాళ్లలోని లోకల్‌ఫండ్ ఆసుపత్రి డాక్టర్‌ను గుత్తికొండకు తీసుకువెళ్లినారు.

బీహార్‌లో నాలుగు గ్రామాలపై జరిమానా

రాంచీ, అక్టోబర్ 4—

శాంతిభద్రతలకు భంగకరంగా ప్రవర్తించిన కారణాన బీహార్ ప్రభుత్వం నాలుగు గ్రామాలపై 5625 రూపాయలు సాముదాయక జరిమానా విధించింది.

భాగల్పూర్ జిల్లాలోని బంకా సబ్ డివిజన్‌లోని ఒక గ్రామంలో ఈమధ్య జరిగిన సంఘర్షణ ఫలితంగా అనేకమంది మరణించడం, గాయపడడం జరిగినందున ఈ జరిమానా విధించబడింది.

1950 అక్టోబర్ 7 శనివారం
వికృతి నామ సంవత్సర
భాద్రపద బహుళ ఏకాదశి
ఏకాదశి రా॥ 11-22 గంటలవరకు
ఆశ్లేష నక్షత్రం రా॥ 6-35 గంటలవరకు
వర్జ్యం : ఉ॥ 7-12 నుండి 8-52 గంటలవరకు.

"సంస్థానం అభివృద్ధికి నిజాం నవాబు ధనం వినియోగించాలి"

—షెడ్యూల్డు కులాల నాయకుని సూచన

సికిందరాబాదు, అక్టోబర్ 5—

హైదరాబాదు షెడ్యూల్డు తరగతుల ఫెడరేషన్ అధ్యక్షుడు- పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ జె. హెచ్. సుబ్బయ్యగారు నిజాంకు ఒక విజ్ఞప్తి చేస్తూ, హైదరాబాదు ప్రభుత్వంతో ఆలోచించి, ఒక ధర్మకర్తల సంఘాన్ని నియమించి, తన సంపద సంతనూ ఆసంఘానికి అప్పగించవలసిందిగా కోరారు. నిజాంధనం అనిదంగా హైదరాబాదు స్టేట్ అభివృద్ధికి వినియోగించ బడాలన్నారు.

నిజామ్‌కు లెక్కలేనంత డబ్బున్నదని. దానిని స్టేట్‌ప్రజాభివృద్ధికి వినియోగించాలని శ్రీసుబ్బయ్యగారు వక్కాణించారు.

న్యాయశాస్త్రాన్ని, న్యాయశాస్త్రం దృష్టిలో సర్వజన సమానత్వాన్ని రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వానికి గలదని ఆయన అన్నారు. అందుకు అమెరికా కోర్టుల తీర్పులను కొన్నిటిని ఉదాహరించారు.

హైదరాబాద్‌కు ఆహారం

హైదరాబాదు స్టేట్‌కు, 1950 అక్టోబర్ మాసానికి 4,500 టన్నుల మిలోను, 4,500 టన్నుల గోధుమను, 2,000 టన్నుల బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం అలాట్ చేసింది.

ఐదులక్షల రూపాయల విరాళం

హైదరాబాద్, అక్టోబర్ 5—

అస్సాం భూకంప బాధితుల సహాయ నిధికి హైదరాబాదు రాజప్రముఖ్ నిజాం ఐదు లక్షల రూపాయలు విరాళ మిచ్చారు.

స్పెషల్ ట్రిబ్యునల్ అధికారాలు

హైదరాబాద్ అడ్వొకేట్ జనరల్ వాదన

హైదరాబాద్, అక్టోబర్ 5—

"మంత్రులపై కేసులో నేరారోపణ చెయ్యబడిన ముగ్గురు ప్రభుత్వోద్యోగులను ముఖ్యమంత్రి పుత్తర్వు ప్రకారం క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ నిబంధనల ననుసరించి విచారించవచ్చునని హైదరాబాద్ అడ్వొకేట్‌జనరల్ శ్రీ వి. రాజంఅయ్యర్ హైదరాబాద్ హైకోర్టు డివిజన్ బెంచికి తెలియజెప్పాడు.

స్పెషల్ ట్రిబ్యునల్ తీర్పును రద్దు చెయ్యవలసిందిగా ఎనిమిదిమంది ముద్దాయిల తరపున హైకోర్టులో పెట్టిన పిటిషన్ విచారణసందర్భంలో ముద్దాయిలతరపున మిస్టర్ మెక్ కన్నా చేసిన వాదనకు జవాబిస్తూ శ్రీ రాజం అయ్యర్ పై విధంగా అన్నాడు:

గవర్నమెంటు సర్వెంట్సు కాండక్టురూల్సు క్రింద ఏ ప్రభుత్వోద్యోగినైనా విచారించవలసిందిగా ఏ కోర్టునైనా అడగడానికి ప్రభుత్వానికి అధికార మున్నదని శ్రీ రాజం అయ్యర్ వెల్లడించాడు. ఈ కేసులో నేరారోపణ చెయ్యబడ్డ ముగ్గురు ప్రభుత్వోద్యోగు లన్నాడు.

ప్రత్యేక న్యాయస్థాన నియామకం భారత రాజ్యాంగ చట్టానికి విరుద్ధం కాదని చెపుతూ,

వరంగల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుని నిరశన వ్రతం

(మన విలేకరి)

ఖమ్మంమెట్టు, అక్టోబరు 5—

వరంగల్‌జిల్లా కాంగ్రెసువారికి, రాష్ట్ర కాంగ్రెసు కమిటీవారికి మధ్య అడ్‌హాక్ కమిటీల నిర్మాణం విషయములో అభిప్రాయభేదాలు యేర్పడినవి. దీనిమూలంగా కాంగ్రెసువాదులు ఒకరి నొకరు తీవ్రంగా విమర్శించుకుంటున్నారు. కొంతమంది పోలీసువారి అండతో ఎదిరి వర్గంవారిని అరెస్టులు కూడా చేయిస్తూ కక్షలు సాధించుకుంటున్నారు. ఈ సందర్భంలో వరంగల్‌పట్టణ కాంగ్రెసు అధ్యక్షులైన శ్రీ రాజలింగంగారు కార్యకర్తల నైతిక ప్రవర్తన అభివృద్ధి కొరకు నిరశన వ్రతం చేస్తున్నట్లు కూడా తెలిసింది. వరంగల్ జిల్లా కాంగ్రెసు తగాదాల విషయంలో వెంటనే హైదరాబాద్ స్టేట్ కాంగ్రెసు హైకమాండువారు జోక్యము కలుగ చేసుకొనవలసినదిగా ప్రజలు అభ్యర్థించుచున్నారు. లేని చోవరి స్థితులు మరింత విషమరూపం దాల్చగలవని భయపడుతున్నారు:

కాంగ్రెస్‌వాది అరెస్టు

చిన్న ఖమ్మం తాలుకా చెర్వు మాధవరంగ్రామవాస్తవ్యులు, ఖమ్మం జిల్లా స్టేటు కాంగ్రెసు డెలిగేటు అయిన శ్రీయుత జూపల్లె రంగారావుగార్ని పోలీసులు అరెస్టు చేసి వరంగల్ సెంట్రలు జెయిలుకు పంపినారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టులతో సహకరించుచున్నాడని ఈయన మీద ఆరోపించబడుతున్నది.

కమ్యూనిస్టు వధ

ఈవారం ఇల్లెందు తాలూకాలో పోలీసులకు, కమ్యూనిస్టులకు జరిగిన సంఘర్షణలో వి. నర్సయ్య అనే కమ్యూనిస్టు కాల్చి చంపబడ్డాడు. అనేక అత్యాచారాలతో ఇతనికి సంబంధం కలదని తెలియుచున్నది.

హైదరాబాదు సప్లయి కమీషనర్

సికందరాబాద్, అక్టోబర్ 5—

ఇంతవరకు హైదరాబాద్ హోమ్ సెక్రటరీగా వున్న శ్రీ శివకుమారలాల్ సప్లయి కమీషనర్‌గా నియమించబడ్డాడు. ఈఉద్యోగం కొత్తగాసృష్టించబడినట్టిది.

అతడు ధాన్యసేకరణ కార్యక్రమంలో జిల్లాలలో తరచు పర్యటించవలసివుంటుంది.

వినిమయ వీథి

మద్రాసు అక్టోబరు 6—

		అమ్మకం నన్ను రు. అ. పై.
నవరం చిల్లరదర	....	78- 6-0
పాట్లా బంగారం	....	113- 0-0
మూసా బంగారం	....	111- 0-0
వెండి పందతులాలు	....	184 0-0
వెండి చిల్లర దర	....	1-14-0

వేరుశెనగ గింజలు

(531 వీసులు) మెషిన్ సరకు		
(కోరమాండల్)	215- 0-0	216- 0-0
వేరుశెనగ నూనె బజారు దర		
3% ఎస్. ఎఫ్. ఎ. రెడి	413-0-0	414- 0-0
అక్టోబరు 3%		405- 0-0
నవంబర్ 3%		382
నవంబర్, డిసెంబర్		3[illegible]- 0-0
డిసెంబర్, జనవరి	373 0-0	374- 0-0

ఆముదం

"నరసారావుపేట" (500 [illegible])	345-0-0	350- 0-0

కొబ్బరినూనె

37½ వీసెలగడప్పా 1 కి	40-8-0	40-12- 0

పంచదార

సూర్‌హొరా	(2 అందర్)	93- 0- 0
"లోహట్"	..	91-10- 6
సరయూ"	..	91- 3- 9
"మహి హోలియా"	..	92- 0-11
"ఉయ్యూరు"	..	90-12- 3
"గౌరి"	..	93- 7- 0

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 6—

		అమ్మకం నన్ను రు. అ. పై.
పాట్లా బంగారం	....	[illegible]
వెండి 100-తులం	....	162- 2-0
సవరను	....	75-14-0

బొంబాయి స్టాక్ ఎక్స్చేంజి

బొంబాయి, అక్టోబర్ 6..

	ఓపెనింగ్ ధరలు	క్లోజింగ్.
టాటా డిఫర్డు	1742- 8-0	1712- 8-0
.. ఆర్డినరీ	331- 0-0	33[illegible]- 0-0
డైయింగ్స్	931- 4-0	936- 4-0
కోహినూర్స్	311- 4-0	311- 8-0
స్వదేశి	270- 4-0	270- 0-0
సెంట్రల్	242- 4-0	240- 8-0
ఇండియా యునైటెడ్	11-13-0	11-13-[illegible]
.. .. (డిఫర్డ్)	1-14-0	1-18-[illegible]
అపోలో	8-0-0	8- 0-[illegible]
బర్మాష్	523- 2-0	—
సిమెంట్స్	170- 4-0	[illegible]
సింధియా	13-15-0	[illegible]
ఇండియన్ ఐరన్		
బెంగాల్ స్టీల్	22-12-0	[illegible]
టాటా కెమికల్	[illegible]	[illegible]
బర్మాశాల్స్	8-6-0	[illegible]
ఇండియన్ కాపర్	2-13-6	2-12-0
ఇండియా స్టీమ్ షిప్	7-9-0	7- 5-0
హిందూ మోటార్స్	6-4-0	6- 4-0
యుకో బ్యాంక్	46-12-0	47- 4-0
బి. బి. సెంట్రల్	—	1- 9 6
బి. ఐ. సి.	8-15-0	8-13-0
విక్టోరియాన్	2-0-0	2- 0-0
.. (ప్రెఫరెన్స్)	4-0-0	4- 0-0

ఢిల్లీమార్కెట్ ధరలు

[జస్వీరర్ సురియామల్, గడోడియా మార్కెట్]

ఢిల్లీ, అక్టోబర్ 5—

నిర్యాసు (84½ పౌనుల)		
	మణుగు 1 కి రు.	560—
లవంగాలు	..	185—
సొంఠి	..	215—
యాలకులు	..	130—140
వక్కలు	..	89—118
పసుపు (ఈరోడ్)	..	50—51
.. (నిజామాబాద్)	..	46½—
.. (దుగ్గిరాల)	..	48—
చిన్‌తూర్ కొబ్బరి	..	84—88
పచ్చబియ్యం	..	69—
మిర్చి	..	88—105
జీలకర్ర	..	60—88
ధనియాలు	..	92—110
పాము(కర్నూలు)	..	88—105
సోంపు	..	40—65
మెంతులు	..	38—43
మామిడివరుగు	..	30—70
గసగసాలు	..	77—78
బాదం	..	88—140
కిస్‌మిస్	..	—120
జీడిపప్పు	..	150—154

న్యూయార్క్ ప్రత్తి (డిసెంబర్)

న్యూయార్క్, డిసెంబర్ 5—

నేటి ఓపెనింగ్	....	40.42
నేటి క్లోజింగ్	....	40.86

"ఎక్కో" కాండ్సు, సాదా హబ్‌కోనులు, సైకిలు స్టీల్ బాన్సు సప్లయర్సు అగు న్యూ హేవన్ స్టీలుబాలు కార్పొరేషన్ వారికి సోల్ డిస్ట్రిబ్యూటరు

ఏజన్సీ షరతులకు, క్యాటలాగుకు ఆంగ్లమున వ్రాయుడు.

The Ranjan Cycle Importing Co.
177, Dr. Vigas St., Kalbadevi Road,
BOMBAY-2. Grams. "INDOLIGHT"

దిగుంటూరు సహకార గృహనిర్మాణ సంఘము, లిమిటెడ్

నెం. 1268

ఈ పై సంఘము 122 గృహములను, మెంబర్ల నివాసమునకు గుంటూరులో నిర్మించుచున్నది ఈ గృహములు, వివిధ నిర్మాణసామగ్రుల కంట్రాక్టు పద్ధతిపైన. కంట్రాక్టులు యిచ్చి నిర్మింపబడును. టెండర్లు పెట్టదలచిన కంట్రాక్టర్లు గుంటూరు జిల్లా కో ఆపరేటివు బ్యాంకునో సంఘములెక్కలో రూ. 5-0-0 చెల్లించి. చలానాతో దరఖాస్తులు సంఘముయొక్క సెక్రటరీగార్కి 15-10-1950 తేదీలోగా సాంబసివపేటలో, క్రిష్టియన్‌కాలేజి వెనుకయున్నవారి ఆఫీసులో దాఖలు చేసుకొనవలెను. పోస్టు ద్వారానైనా పంపవచ్చును.

గుంటూరు 30-9-50 } టి. ఆనందరావు సెక్రటరి

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras.

★★★★
Regd. No. M. 4475 ANDHRA PRABHA, MADRAS

ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 12 సంచిక 40
12 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు: ఆదివారం
8-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 800099

ఆంధ్రదేశానికి రెండు స్కీములు

మద్రాసు, అక్టోబర్ 7—

మద్రాసు మంత్రివర్గం నిన్న సమావేశమై హగరీ రిజర్వాయరు ప్రాజెక్టు ప్రణాళికను, గుంటూరుజిల్లాలో నూతిక్కి, పెద్దపాలెం గ్రామాలవరకు విద్యుచ్ఛక్తి సరఫరా స్కీమును ఆమోదించింది. మొదటి స్కీముకు 93 లక్షలు ఖర్చుకాగా ఎనిమిదివేల ఎకరాలు అదనంగా సాగు అవుతుంది. రెండవదానికి 4,70,200 ఖర్చుకాగా 1,500 ఎకరాలతో ఎక్కువ ఫలసాయం తీయవచ్చు.

బొంబాయి సమ్మె పరిస్థితి

బొంబాయి, అక్టోబర్ 6—

నేడు బొంబాయి మొత్తంపై 22 మిల్లులు పని చేస్తున్నవని, మొదటి షిఫ్టుకు 19,870 మంది కార్మికులు రెండవ షిఫ్టుకు 6,227 మంది హాజరైనారని బొంబాయి ప్రభుత్వం ఈ రాత్రి ప్రకటించింది. హింద్ మాతా సందులో ఒక మిల్లు గుమాస్తాపై కొందరు దౌర్జన్యం జరిపారట.

కొన్ని ప్రాంతాలలో ఊరేగింపులు, సభలు నిషేధించే ఉత్తరువును పోలీసు కమిషనర్ మరి 15 రోజులపాటు పొడిగించారు.

1950-51 లో మద్రాసు ప్రభుత్వం అదనపు వ్యయం 15½ లక్షలు

విశాఖపట్నం జిల్లా విభజనకు, గుంటూరుకు నీటిసప్లయికి కొత్త సొమ్ము కేటాయింపు

జనరల్ అసెంబ్లీకి ఉత్తర కొరియాను ఆహ్వానించాలనే రష్యన్ తీర్మానం వోటమి

—రాజకీయ సంఘం నివేదికపై చర్చ

ఫ్లషింగ్ మెడో, అక్టోబర్ 6—

కొరియా భావి విషయమై జరిగే చర్చలలో పాల్గొనడానికి ఉత్తర, దక్షిణ కొరియన్ ప్రతినిధులను ఆహ్వానించాలనే సోవియట్ ప్రతిపాదన నేడు మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో త్రోసిపుచ్చబడింది.

కొరియా సమస్య సందర్భంగా రష్యన్ వైఖరి సమర్థించబడిన సోవియట్ తీర్మానానికి వ్యతిరేకంగా 41 మంది, అనుకూలంగా ఆరుగురు ఓటు చేశారు.

కొరియా సమస్య విషయమై రాజకీయ సంఘంవారి నివేదికను సమర్పించవలసిందని అసెంబ్లి ప్రెసిడెంట్ నసుల్లా ఎంటిజాం (పర్షియా) రాజకీయసంఘం ప్రతినిధి థార్ థార్సను (ఐస్లెండ్)ను కోరారు.

కొరియా యుద్ధంలో మిత్రరాజ్య సమితి సైన్యం [illegible] కల్పించుకోడానికి బాధ్యులైనవారందరు [illegible] తీర్మానాన్ని [illegible] అన్నారు.

"సాధ్యమైనంత త్వరలో కొరియా సమైక్యత ఏర్పడనే దానికి సర్వ స్వాతంత్ర్య ప్రదానానికి రాజకీయ సంఘంవారి తీర్మానం ప్రథమ కర్తవ్యమనీ, తీర్మానంలోని లక్ష్యం సాధనకే కొరియాలో సైనిక చర్యలు జరుపబడుతున్నాయనీ అతడు వక్కాణించారు, ఇంకా క్రిందివిధంగా వివరించారు:

"నేనిప్పుడు చెప్పిన మాటలను మిత్రరాజ్య సమితి వెలుపల వున్నవారు ఇప్పటికీ విశ్వసించకపోతే, మిత్రరాజ్య సైన్యాలు కొరియాను దాటి కూడా యుద్ధం సాగించగలవని చైనా ప్రభుత్వం గాని, కొరియా పొరుగునగల మరే రాజ్యంగానీ ఇప్పటికీ సంకోచాలు కలిగివున్నట్లయితే, వారి సంశయాలు నిరాధారమైనవని బ్రిటన్ హామీ యిస్తున్నది. కొరియా యుద్ధంలో పాల్గొంటున్న దేశాలలో బ్రిటన్ కూడా ఒకటి కనుక, ఈ హామీ యివ్వగలను. రాజకీయ సంఘంవారి తీర్మానంలోని లక్ష్యాల సాధన పిమ్మట మిత్రరాజ్య సైన్యాలు కొరియాలో ఒక నిమిషంకూడా వుండవు.

"సాధ్యమైనంత త్వరలో కొరియాను ప్రజాస్వామికంగా సమైక్యపరచి, దానికి సంపూర్ణ స్వాతంత్ర్యం యివ్వడమే రాజకీయ సంఘంవారు పంపిన తీర్మాన లక్ష్యం. తీర్మానంలోని లక్ష్యాల సాధనకు అవసరమైనంత కాలంకంటె అక్కడ మిత్రరాజ్య సైన్యాలను వుంచరాదని తీర్మానంలో స్పష్టంగా పేర్కొనబడింది."

రాజకీయ సంఘంలో నిరాకరించబడిన సోవియట్ తీర్మానం ప్రసక్తి తెచ్చి బ్రిటిష్ ప్రతినిధి కెన్నెత్ యంగర్ యిలా అన్నారు:

"ఎనిమిది రాజ్యాల తీర్మానం వంటిదేనని సోవియట్ తీర్మానం పైకి కనిపిస్తుంది. కాని, ఆశయంలోను, ఆచరణలోను రెండు తీర్మానాలకు బోలెడు వ్యత్యాసం వుంది."

కొరియా కమిషన్‌లో ఏడవ స్థానానికి థాయ్‌లెండ్‌ను నియమించవలసిందని బ్రిటిష్ ప్రతినిధి ప్రతిపాదించారు. మిగిలిన ఆరు రాజ్యాలు యివి - ఆస్ట్రేలియా, చైల్, నెదర్లెండ్స్, పాకిస్థాన్, ఫిలిప్పీన్స్, టర్కీ.

కొరియాపై తీర్మానాన్ని ప్రతిపాదించిన ఎనిమిది రాజ్యాలలో ఒకటైన ఫిలిప్పీన్స్ ప్రతినిధి జనరల్ కార్లోస్ రోములో యిలా అన్నారు:

"మిత్రరాజ్యాలు కొరియాను రక్షించాయి. అందుచేత, భావిలో కూడా దాని రక్షణకు, దాని సాంఘిక, ఆర్థిక సమస్యల పరిష్కారానికి మిత్రరాజ్యాలు సహాయపడాలి."

కొరియాలో రెండు విషయాలు జరగవలసి వున్నాయని అమెరికన్ ప్రతినిధి వారెన్ ఆస్టిన్ అన్నారు. కొరియా కమిషన్ సభ్యులు ఉత్తర కొరియా ప్రజల రాజకీయ వాంఛను తెలుసుకోడానికి ఎన్నడూ అవకాశం చిక్కలేదనీ, అందుచేత మిత్రరాజ్యసమితి లక్ష్యాలను ఉత్తరకొరియాలో అమలు జరపవలసి వున్నదని చెప్పారు. రెండవది, శిధిలమైన కొరియా ఆర్థిక వ్యవస్థ పునర్నిర్మాణానికి వెంటనే చర్యలు తీసుకోవడమని చెప్పారు.

ఈ రెండు పనులకూడా ప్రస్తుత తీర్మానం ఉపకరించగలదని వివరించారు.

కొరియన్ కమిషన్‌లో ఖాళీ స్థానానికి సభ్యత్వం

ఇండియా నిరాకృతి ఫలితంగా చాలామందికి నిరుత్సాహం

కొరియా భావిసమస్యను గురించి వ్యవహరించే ఏడురాజ్యాల కొరియన్ కమిషన్‌లో సభ్యత్వాన్ని ఇండియా స్వీకరించలేకపోయినందుకు, అన్ని దేశాల ప్రతినిధులకు మిక్కిలి నిరుత్సాహం జనించింది.

సభ్యత్వాన్ని స్వీకరించకపోవడానికి కారణాలు బి. ఎన్. రావు జనరల్ అసెంబ్లీలో నిస్సందేహంగా వివరించ గలరు.

అయితే ఇండియా ప్రధాన విధానం గురించి సెప్టెంబర్ 26 వ తేదీన బి. ఎన్. రావు జనరల్ అసెంబ్లీలో చేసిన ప్రకటనబట్టి, ఆ కారణాలను ఊహించడం కష్టమైన పని కాదని రాయబారుల వర్గాలకు చెందిన నిపుణులు అంటున్నారు

ఇండియా ప్రతినిధి వర్గంనాయకుడు బి. ఎన్. రావు ఆనాడు క్రిందివిధంగా అన్నాడు:

'కొరియాయుద్ధం విస్తృతం కాకుండా నివారించడానికై గత కొలదినెలలుగా ఇండియా ప్రయత్నించింది. ఇండియా గురించి కొందరికి అపోహలుకూడా కలిగాయి. అందుచేత శాంతి సాధన దృష్ట్యా ఇండియా ప్రయత్నాలకు లోపంవచ్చేలాగ మా ప్రతినిధివర్గంవారు ఎట్టిచర్యను పూనుకోరు

గ్రామోద్ధరణ ప్రణాళికకింద లక్ష 25 వేలు ఖర్చుపెట్టడానికి నిర్ణయం

మద్రాసు, అక్టోబర్ 7—

1950-51 లో మద్రాసు ప్రభుత్వం అదనపు వ్యయం ప్రతిపాదనలను వాటికి సంబంధించిన ఎస్టిమేట్లను ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు అసెంబ్లీలో ప్రతిపాదించారు.

ఈ ప్రతిపాదనలలో 19 డిమాండులతో కూడివున్న 61 కొత్త స్కీములు కలవు. వీటికి ప్రథమంలో 10 లక్షల 75 వేలు తరువాత సాలీనా 16 లక్షలు వ్యయంకాగలదని అంచనా వేయబడింది.

కరక మొత్తం 15 లక్షల 54 వేల రూపాయల అదనపు వ్యయానికి మాత్రమే శాసనసభ ప్రస్తుతం వోటుచేయవలసి వుంటుందని మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు ఈ సందర్భంలో చెప్పారు.

నూతన రాజ్యాంగంలో పేర్కొనబడిన పద్ధతుల ప్రకారం మద్రాసుప్రభుత్వం ప్రథమంగా నేడే అసెంబ్లీలో ఈ సప్లిమెంటరీ బడ్జెట్‌ను ప్రతిపాదించింది.

ఈ సప్లిమెంటరీ ఎస్టిమేట్లలో 61 కొత్త స్కీములు కలవని, మొత్తం 19 డిమాండులుగా వున్నవని అన్నారు, వీటన్నింటికింద ప్రథమంలో 10 లక్షల 75 వేల రూపాయలు, ఆ తరువాత సాలీనా 16 లక్షలు వ్యయం కాగలదని అంచనా వేయబడిందన్నారు.

ఈ అదనపు వ్యయంలో కూడా నూటికి 90 వంతులు ఖర్చు పెట్టుబడుల కాతా కింద జరుగుతున్నదన్నారు. అందులోనూ ముఖ్యంగా విద్యుచ్ఛక్తి ప్రణాళికల కిందను, ముఖ్యంగా తుంగభద్ర ఎలక్ట్రిసిటీ స్కీము కిందను దక్షిణ కెనరా జిల్లాకు సప్లయి చేయడానికి ఏర్పాట్లు, ఇతర విద్యుచ్ఛక్తి సప్లయిల అభివృద్ధి ప్రణాళికలకు హెచ్చు వ్యయం జరుగుతున్న దన్నారు.

అధికాహారోత్పత్తి ప్రణాళికకింద 16 కొత్త ఇరిగేషన్ స్కీములు కూడా కలవని, వీటి కింద దాదాపు 40 లక్షలు వ్యయం కాగలదని ఇది బడ్జెట్‌లో కేటాయించిన మొత్తంనుంచి సరిపెట్టడం జరుగుతుందన్నారు.

దక్షిణ ఆర్కాట్ జిల్లాలో ఎనిమిది లక్షల వ్యయంతో 101 ఆర్టీషియన్ నూతుల ఏర్పాటు జరుగుతుందన్నారు.

రెవిన్యూ శాఖకింద చెప్పదగినఖర్చు, శ్రీవిల్లిపుత్తూరు, శ్రీ రంగం, గుంటూరు మునిసిపాలిటీలకు నీటిసప్లయి స్కీముకు (62 లక్షలు) సంబంధించిందని పేర్కొన్నారు.

గ్రామోద్ధరణ కార్యక్రమాలకుగాను అనధికార సంస్థలకు గ్రాంటులుగా యివ్వడానికి లక్షపాతిక వేలు కేటాయించబడిందని వివరించారు.

లాండు రెవిన్యూ సంస్కరణల దర్యాప్తు సంఘం కింద ఖర్చులు 32½ వేలు. విశాఖజిల్లా విభజనఏర్పాట్లకు 33 వేలు. ఏజన్సీప్రాంతాల సర్వే అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడానికి 31 వేల రూపాయలు కూడా ఈ కొత్త స్కీములలో కలవని వివరించారు.

ఈ ఏడాది అన్ని కొత్త ప్రణాళికలకింద చాలా తక్కువ మొత్తం రెవిన్యూ కాతాలో 46 లక్షలు పెట్టుబడుల కాతాలో 69 లక్షలు మాత్రమే వ్యయం కాగలదు. ఈ సొమ్మును చాలావరకు వ్యయక త్తనంవలను. బడ్జెట్‌లో కేటాయించిన ఇతర పెద్దమొత్తాలనుంచి సరిపెట్టడం జరుగుతుందనికూడా తెలియజేశారు.

సప్లిమెంటరీ ఎస్టిమేట్లను ఆర్థికమంత్రి ప్రతిపాదించిన తరువాత, స్పీకర్ మాట్లాడుతూ అక్టోబర్ 12 వ తేదీన దానిపై చర్చ ప్రారంభం కాగలదని ప్రకటించారు.

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో

నేటి మధ్యాహ్నం సమావేశమైన లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోకూడా సప్లిమెంటరీ ఎస్టిమేట్లను ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు.

శరణార్థులకు పునరావాసాలు కల్పించడం నిమిత్తం త్వరితగతిని బంజరు భూములు సేకరించడానికై ఉద్దేశించబడిన బీహార్ శరణార్థుల పునరావాస భూముల స్వాధీనపు బిల్లును గురువారంనాడు బీహార్ లెజిస్లేటివ్ అసెంబ్లి ఆమోదించింది.

తూముకాలవలో "యాటంబాంబు" ప్రేలుడు!

న్యూయార్క్, అక్టోబర్ 6—

నిన్న నాలుగుసార్లు పెద్దపెట్టున జరిగిన ప్రేలుడు ఫలితంగా బ్రూక్లిన్ ప్రాంతమంతా అదరిపోయినప్పుడు "అమ్మో! యాటంబాంబులు, మందిపోతాం, మందిపోతాం" అని భయభీతులైన స్త్రీలు ఆర్తనాదం చేశారు. భయార్తులైన స్త్రీలు, తమ పిల్లలను [illegible] స్థావరాలలోకి [illegible] ఉండగా ముగ్గురు క్రిందపడిపోయారు. [illegible]

ఎమర్జెన్సీ టెలిఫోన్ ద్వారా 20 పోలీసు కార్లు, మూడు ఎమర్జెన్సీ పోలీసు దళాలు, అగ్నిమాపక [illegible] పిలిపించబడినవి. ఒక వీధి అడుగునుంచి పోయే మురుగుకాలవలో నాలుగుసార్లు ప్రేలుడు సంభవించింది. అప్పుడు ఆ కాలవలను బాగుచేసే మనుష్యులు లోపలికి వెళ్ళడానికి ఏర్పాటు చేయబడిన ద్వారాల మూతలు ఈ ప్రేలుడు అదురుకి అయిదు అంతస్తుల ఎత్తువరకు ఎగిరిపడ్డాయి. ఈ కంతలలోనుంచి నీలంరంగు మంటలు పైకెగసినవి. చుట్టుపక్కల భవనాలలో 308 కిటికీలు ఈ అదురుకు ప్రేలిపోయాయి.

పెద్ద ఆనకట్టల నిర్మాణం

ప్రపంచ మహాసభకు మద్రాసు ప్రభుత్వం తమ ప్రతినిధిని పంపుతుందట

మద్రాసు, అక్టోబర్ 7—

వచ్చే జనవరిలో ఇండియాలో జరుగనున్న పెద్ద డాముల నిర్మాణ ప్రపంచ మహాసభలో పాల్గొనడానికి మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది మహాసభ సందర్భంగా సెంట్రల్ ఇరిగేషన్ బోర్డు విరాళాలకు విజ్ఞప్తి చేసింది మద్రాసు ప్రభుత్వం 50,000 రూపాయలు పంపదలచినట్టు తెలుస్తున్నది

వన్‌సాన్ నౌకాశ్రయానికి 20 మైళ్లలో దక్షిణాదిబలాలు

మరి రెండు పట్టణాలు దక్షిణ కొరియన్‌ల వశం

టోక్యో, అక్టోబర్ 7—

దక్షిణ కొరియన్ సైన్యాలు నేడు టంగ్‌చన్ పట్టణాన్ని వశపరచుకొని, కాన్‌డంగ్-నీ ప్రాంతం వరకు ముందడుగు వేసిన ఫలితంగా, పెద్ద ఉత్తర కొరియన్ నౌకాశ్రయం వన్‌సాన్‌కు 20 మైళ్ళ దూరంలోకి వచ్చాయి.

మూడవ దక్షిణకొరియన్ సైన్యాలు నిన్న పగటివేళ టాంగ్‌జన్‌నుంచి టంగ్‌చన్‌కు ముందడుగు వేశాయి. 38 వ అక్షాంశరేఖకు 60 మైళ్ల దూరంలోవున్న టాంగ్‌జన్‌వద్ద నిన్న ఉత్తర కొరియన్‌లు దక్షిణకొరియన్‌లను తీవ్రంగా ప్రతిఘటించి, విఫలులయారు.

ప్రథమ అమెరికన్ అశ్వికదళం కోల్‌కు ఉత్తరాన ఇమ్‌జిన్ నదిని దాటిందని టోకియోలోని జనరల్ మెకార్థర్ కార్యాలయం ప్రకటించింది.

ఇమ్‌జిన్ నదిని దాటడానికి ప్రయత్నించిన అమెరికన్ సైనికులకు విశేషంగా నష్టాలు కలిగించి, వారిని వెనక్కి గెంటివేశామని నిన్నరాత్రి ఉత్తర కొరియన్ ప్రకటనలో పేర్కొనబడింది.

ఉత్తర కొరియా పరిపాలకులు, అమెరికన్ [illegible] ప్రవృత్తి సిద్ధమైన అసహాయత [illegible] మాత్రమే.

తొలివార్తలు

టాంగ్‌జన్ (కొరియా), అక్టోబర్ 6—

[illegible]లో ముందడుగు వేస్తున్న [illegible] దక్షిణ కొరియన్ డివిజన్ సైనికులు [illegible] పొలిమేరలను సమీపించారు. [illegible] టాంగ్‌జన్‌కు ఉత్తరాన 18 మైళ్ళలో వుంది.

దక్షిణ కొరియన్ సైనికులకు అవరోధం కలిగించడానికై ఉత్తరకొరియన్‌లు నేటిరాత్రి కతహ్ని కాల్పులు చేసి, రోడ్డును విధ్వంసం చేశారు.

నిన్నరాత్రి టాంగ్‌జన్ వద్ద పోరాటం తీవ్రంగా జరిగింది. ఇది 38 వ అక్షాంశ రేఖకు ఉత్తరాన 60 మైళ్ళలో వుంది. ఉత్తరకొరియన్‌ల కతహ్ని స్థావరం నాశనంచెయ్యబడిన పిమ్మట వారు టాంగ్‌జన్‌ను విడిచిపెట్టి వెళ్ళిపోయారు.

గత పదిరోజులలో మూడవ దక్షిణ కొరియన్ డివిజన్ సగటున రోజుకు 14 మైళ్ళ చొప్పున ముందడుగు వేసింది.

దక్షిణ కొరియన్‌లు సూర్యోదయాత్పూర్వం టాంగ్‌జన్ పట్టణంలో ప్రవేశించి పదకొండు ఫిరంగులను, ఆరు మోర్టారు ట్రక్కులను, విశేషంగా పెట్రోలు, మందుగుండు గిడ్డంగులను పట్టుకున్నారు.

టాంగ్‌జన్‌నుంచి దక్షిణ కొరియన్‌లు సరాసరి టంగ్‌చన్‌వరకు వెళ్లారు. ఇక్కడకూడా ఉత్తర కొరియన్‌లు విలంబన యుద్ధాన్ని సాగించగలరని భావించబడుతున్నది.

టాంగ్‌జన్ యుద్ధంలో దక్షిణ కొరియన్‌లకు కలిగిన నష్టాలు అతిస్వల్పం.

పైన పేర్కొన్న ముట్టడుల ఫలితంగా దక్షిణ కొరియన్ అగ్రదళాలు తూర్పు తీరంలో కీలక నౌకాశ్రయం వన్‌సాన్‌కు నేడు 20 మైళ్ళలో వచ్చాయి.

పశ్చిమ తీరాన బ్రిటిష్, అమెరికన్, ఆస్ట్రేలియన్‌దళాలు 38 వ అక్షాంశరేఖను దాటి పెద్ద పెట్టున ముట్టడులు జరపడానికి సిద్ధంగా వున్నాయి.

తూర్పు తీరానికి 20 మైళ్ళ దూరంలోగల ప్రాంతంనుంచి 38 వ అక్షాంశరేఖను దాటి ముట్టడులు జరుపుతున్న దక్షిణ కొరియన్ కాపిటల్ డివిజన్ సైనికులు 1,200 మంది ఉత్తర కొరియన్‌లను చెల్లాచెదరు చేసి, వారి మోటారు దళాలను [illegible].

దక్షిణ కొరియన్ [illegible] పురోగమన మార్గం పొడవునా పెద్ద కందకాలు, రక్షణ స్థావరాలు మున్నగునవి కానవచ్చాయి కాని, ఉత్తర కొరియన్‌లు వాటిని ఉపయోగించుకోడానికి వ్యవధి లేనంత వేగంగా దక్షిణ కొరియన్‌లు పురోగమించారు.

2,00,000 మంది ఉత్తర కొరియన్‌లు నష్టపడ్డారట

నేటివరకు రెండు లక్షల మంది ఉత్తర కొరియన్‌లు నష్టపడ్డారని జనరల్ మెకార్థర్ కార్యాలయంవారు అంచనా వేశారు. మరణించినవారు, గాయపడ్డవారు, ఖైదీలుగా పట్టుబడినవారు కలిపి ఇంతమంది వున్నారట. మిత్రరాజ్య విమానాల దాడులకు నష్టపడిన పౌరుల సంఖ్య దీనిలో చేర్చబడలేదు.

మిత్రరాజ్య సైనికుల చేజిక్కిన ఉత్తర కొరియన్ యుద్ధ ఖైదీలు 49,000 మంది వున్నారనీ వీరిలో 14,000 మంది గత మూడు రోజులలో పట్టుబడ్డారనీ అంచనా వెయ్యబడింది.

యుద్ధ ఖైదీలలో నలుగురు బ్రిటిష్ పౌరులు

లండన్, అక్టోబర్ 6—

ఇదివరలో సోల్ నివాసులైన నలుగురు బ్రిటిష్ పౌరులను ఉత్తర కొరియన్‌లు ప్యాంగ్‌యాంగ్‌కు యుద్ధ ఖైదీలుగా తీసుకొని పోయారని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయప్రతినిధి నేడన్నాడు.

ఈ నలుగురిలో కొరియా బిషప్ కూపర్ కూడా వున్నాడట.

పత్తిని ఆరబెట్టే కొత్త యంత్రం

రష్యన్‌లు కనిబెట్టారట

లండన్, అక్టోబర్ 6—

ప్రత్తిని త్వరత్వరగా ఆరబెట్టడానికి అనువైన "హై ఫ్రీక్వెన్సీ" విద్యుద్యంత్రం ఒకదానిని రష్యన్ వైజ్ఞానికులు కనిపెట్టారట. ఈ యంత్ర సహాయంతో ఇదివరలో నూరు నిముషాలలో ఆరబెట్టే పత్తిని ఇప్పుడు పది నిముషాలలో శుభ్రంగా ఎండబెట్ట వచ్చునట.

ఇండియాకు వైమానిక దళాల రిజర్వు

ఢిల్లీ యోచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 6—

నేషనల్ ఎయిర్‌డిఫెన్స్ రిజర్వు దళాన్ని ఏర్పాటు చెయ్యడానికి ఇండియా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది. పార్లమెంటు నవంబర్ సమావేశంలో ఇందుకు సంబంధించిన శాసనాన్ని ప్రభుత్వం ప్రతిపాదించగలదని తెలుస్తున్నది.

పౌర విమాన సంస్థలలోని వైమానికులు ఇంజనీర్లు టెక్నిషియన్లు వారందరూ కనీసం వైమానిక బలాల ఆజ్ఞలో అయిదు సంవత్సరాలైనా పని చెయ్యాలన్న ప్రతిపాదన[illegible] ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అలాగే ఫ్లయింగ్ క్లబ్బులలో పనిచేసే వారుకూడా కోరబడగలరని తెలుస్తున్నది.

ఇజ్రాయెల్‌పై జోర్డాన్ ఫిర్యాదు

పాశ్చాత్య రాజ్యాల సలహా

అమ్మన్ జోర్డాన్, అక్టోబర్ 6—

ఆగస్టు 28 వ తేదీని ఇజ్రాయెలీ సేనలు రుబెన్ బెర్గ్ విద్యుత్కేంద్రానికి దక్షిణంగా వున్న జోర్డాన్ భూభాగాన్ని ఆక్రమించుకొన్నట్లు జోర్డాన్ బ్రిటన్‌కు ఫిర్యాదు చేసిన సందర్భంలో సైనిక బలప్రయోగంతో నిమిత్తంలేకుండా రాయబారాల ద్వారా శాంతియుతంగా పరిష్కరించుకోవడానికే యత్నించ వలసినదని బ్రిటిష్ ప్రభుత్వం సమాధానమిచ్చినట్లు ఇక్కడి అధికారవర్గాలవారు నేడు అన్నారు.

ఈ సంఘటనపట్ల అమెరికా, ప్రాన్సులు విచారం తెలుపుతూ ఈ పరిస్థితిని చక్కబరుచుకోవలసినదిగా ఇజ్రాయెల్‌కు సలహా ఇచ్చాయి.

బెల్లంపై కూడా కంట్రోల్

చక్కెరతోపాటు ఉత్పత్తి, ధర, పంపిణీలపై ఇండియా ప్రభుత్వానికే పూర్తి అజమాయిషీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 6—

ఒక్క కాశ్మీర్‌కు తప్ప మిగలా రాష్ట్రాలన్నింటికి వర్తించేటట్టుగా బెల్లం, పంచదారల కంట్రోల్ ఆర్డర్‌ను నేడు ఇండియా ప్రభుత్వం ప్రకటించింది.

ఇందుతో 1949 లో జారీచేయబడిన పంచదార నిలవల కంట్రోల్ ఆర్డర్ రద్దు అవుతుంది లోగడ బెల్లం, పంచదారల ఉత్పత్తి, పంపిణీలను గురించి, సొంత ఉపయోగానికి సంబంధించిగాని, లేదా వ్యాపారానికి గాని లోగడ రాష్ట్రప్రభుత్వాలు జారీచేసిన ఉత్తరువులు ఇందుతో రద్దుకాగలవు అయితే, ఇప్పటి ఆర్డర్‌లో పేర్కొనబడని విషయాలు కలిగివున్న వెనుకటి ఉత్తరువులన్నీ యథాతథంగానే వుండగలవని, ఈ ఆర్డర్ తో పాటు జారీచేయబడిన పత్రికా ప్రకటనలో పేర్కొనబడింది

అత్యవసర వస్తువుల చట్టం ప్రకారం బెల్లం పంచదారల పంపిణీకి సంబంధించి లోగడ రాష్ట్ర ప్రభుత్వాలకు వదలివేయబడిన అధికారాలన్నీ ఇప్పుడు ఉపసంహరించుకోబడినవి

అయితే, చెరకుగానుగ ఆడడానికి లైసెన్సులిచ్చే అధికారం, బెల్లం, పంచదార వర్తకులకు లైసెన్సులిచ్చే అధికారం, బెల్లం, కలకండల నిల్వలను సోదాచేసి, అవసరమైతే వాటిని జప్తుచేసే అధికారం తిరిగి ఈ ఉత్తరువుప్రకారం రాష్ట్రప్రభుత్వాలకు అప్పగించ బడింది.

పంచదార చెరకు, పంచదార, బెల్లందరల నిర్ణయాధికారం ఇండియా ప్రభుత్వమే అట్టే పెట్టుకున్నది

అన్నివిషయాలలోను, అందరికి ధారాళంగా సరుకులు ఇవ్వాలనే తలంపుతోనే ఈ ఉత్తరువు జారీచేయబడినట్టు వివరిస్తూ, పంచదార, బెల్లం, కలకండల ఉత్పత్తి, ధరలు, పంపిణీలను పూర్తిగా కంట్రోలుచేయటమే ఈ ఉత్తరువు ముఖ్యోద్దేశ్యమని వివరిస్తూ, దేశం మొత్తంమీద బెల్లం, పంచదార [illegible] ఏక విధానాన్ని అమలుజరపడం అవసరమని ఇటీవల టారిఫ్‌బోర్డు చేసిన సలహాప్రకారమే ఈ ఆర్డర్ జారీ చేయబడిందని కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

వేంకటేశ్వరఆయుర్వేదనిలయము
చింతలూరు.
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా.
ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములు లభించును.
ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలు కలవు.

15,000 కేసులకు పైగా నయమైనవి.
టాన్సినాల్
గొంతుకండలకు కత్తికోత లేని మందు. 40 రోజులకు రు 8-0-0, 20 రోజులకు రు 5-0-0
టాన్సినాల్ లేబరేటరీ మద్రాసు-1.

"గిరిజా" పిల్లల కథ పుస్తకము. 32 పుటలు మూడు రంగుల పైఅట్ట వెల రు 0 2-0 కావలసిన యేజంట్లు క్రింది అడ్రసుకు వ్రాయవలెను.
పిల్లల కార్యాలయము 201, తంబు శెట్టి వీధి, మద్రాసు-1.

AWCO గడియారము, స్విట్జర్లాండు దేశము పనితనము తెలియచేయు ఒక సుందరమైన వస్తువు. మీరు ఇచ్చిన పైకమునకు మంచి విలువ నొసగును.
"Awco" It's Tested
Guaranteed three years.
ASSOCIATED WATCH CO. LTD.
P. O. BOX 3157,
BOMBAY

ప్రకటన

గుంటూరు కృష్ణాజిల్లాలలో కాంటినెంటల్ అయిల్ కంపెనీవారి శ్రేష్ఠమైన కిరసనాయిలు పెట్రోలు, హెస్పీడు డీసెల్ ఆయిలు, లైట్ డీసెల్ ఆయిలు, ల్యూబ్రికేటింగు ఆయిల్సు అమ్ముటకు సబ్‌ఏజెంట్లు, హోల్‌సేల్ డీలర్లు, రీటెయిల్ డీలర్లు కావలెను.
పూర్తి వివరములు:—
దంతం కోటయ్య సన్, హోల్ ఏజెంట్సు, కాంటినెంటల్ అయిల్ కం పేటపాలెము (గుంటూరు జిల్లా) | దంతం కోటయ్య సన్, హోల్ ఏజెంట్సు, ది కాంటినెంటల్ ఆయిల్ కం దుర్గాగ్రహారం. విజయవాడ—2.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1950 అక్టోబరు 8 ఆదివారం

నూతన నియోజకవర్గాలు

నూతన నియోజకవర్గ నిర్మాణ విషయంలో మదరాసు ప్రభుత్వం వారు తాము నిర్ణయించి ప్రకటించిన సూత్ర నిబంధనలను తామే ఏవిధంగా అతిక్రమించారో ఉదాహరణలతో సహా "స్వవచన వ్యాఘాతం" అన్న శీర్షికను ఇటీవలనే ఒక సంపాదకీయంలో విపులంగా చర్చించాము

ఆ సంపాదకీయ వ్యాసానంతరం మేము ప్రకటించిన మా పాఠకుల మరికొన్ని లేఖలేమి, ఈ వారం మదరాసు ఎసెంబ్లీలో సభ్యులనేకులు ఈ విషయంపై చేసిన విమర్శలేమి మా అభిప్రాయాన్ని మరింత బలపరచినవి.

రాష్ట్రంలో ప్రస్తుతం వున్న జిల్లా, తాలూకా, ఫిర్కా విభాగాలను తప్పనిసరిగా అనుసరిస్తూ, గత్యంతరం లేని బహు కొద్ది సందర్భాలలో మాత్రమే అన్యథాకరించడం సర్వ సామాన్య సూత్రంగా నిర్ణయించి, దానిని స్పష్టంగా ప్రభుత్వం వారు తమ మెమొరాండంలో ప్రకటించారు. ఏ సిద్ధాంతమైతే సర్వసామాన్యంగా అనుసరించబడాలని ప్రకటించారో ఆచరణలో చివరకు అదే సిద్ధాంతాన్ని ఉల్లంఘించడం జరిగింది.

తెలుగు జిల్లాలేగాదు, అరవ జిల్లాలేగాదు అన్ని ప్రాంతాలలోకూడా జిల్లాలకు జిల్లాలు, తాలూకాలకు తాలూకాలు, ఫిర్కాలకు ఫిర్కాలు ముక్కచెక్కలు చేయబడినవి. ఈ సంకలన, వ్యవకలన గణితంతో కరి మింగిన వెలగపండు వలెగా కొన్ని ఫిర్కాలు కరిగి పోయినవి. నామరూపాదులు కోలుపోయి కొన్ని తారుమారైనవి. ముక్కచెవులు కోయబడిన శూర్పణఖవలె మరికొన్ని వికలాంగంతో ప్రత్యక్షమైనవి.

వీటన్నిటికీ ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డి గారు అసెంబ్లీలో చెప్పిన సమాధానం ఒక్కటే: "గణితం ప్రకారం నియోజక వర్గాలను ఏర్పరచ వలసి వచ్చినప్పుడు కొన్ని సందర్భాలలో కొన్ని ఫిర్కాలు, తాలూకాలను చీల్చడం అవసరమైంది. ఈ ఫిర్కా, తాలూకా విభజన ఏదో పరిపాలనా సౌకర్యం కోసం ఒకప్పుడు జరిగింది. దానినే దైవనిర్ణీతంగా భావించవలసిన పని లేదు........ప్రజల క్షేమమే ప్రధానంగాని తహసిల్‌దారు అధికారంకింద వుండే తాలూకా పొలిమేరలు ప్రధానం కాదు.........ప్రాంతీయాభిమానాన్ని మరిమరీ పెంచబోకండి!"

ప్రభుత్వం తరపున ఆర్థిక మంత్రి చెప్పిన పై సమాధానానికి, అదే ప్రభుత్వం తరపున అంతకుముందు మెమొరాండంద్వారా ప్రభుత్వం ప్రకటించిన సూత్రాలకూ ఏమిటి సాపత్యం?

గత్యంతరంలేని పరిస్థితులలోతప్ప ఇప్పటి జిల్లా, తాలూకా, ఫిర్కా విభాగాన్ని సర్వసామాన్యంగా అనుసరించాలన్న సూత్రం నిరర్థకమేనా? నిరర్థకమే అయితే మొదట దానినంతగా పాటించవలసిన అవసరం ఎందుకు కలిగింది? పోనీ, అది నిరుపయోగమన్న విషయాన్ని ప్రభుత్వం ఎప్పుడు గమనించింది? గమనించినట్లయితే తన పూర్వాభిప్రాయాన్ని మార్చుకొనడానికి కారణమేమిటి? ఒకప్పుడు అంత ప్రధానంగా ఎంచబడిన సూత్రం అంతలో అంత అప్రధానంగా నిరసించబడడం ఎందుచేత?

పై ప్రశ్నలకు వేటికిగాని ఆర్థిక మంత్రి తృప్తికరంగా ప్రత్యుత్తరించేందుకు యత్నించలేదు.

ప్రయాణ సౌకర్యాలు, పరిపాలనా సౌలభ్యాలమాట అలా వుండగా సాధ్యమైనంతవరకు ఈ జిల్లా, తాలూకా, ఫిర్కా సరిహద్దులను పాటించడంలో ఒక ప్రధాన సూత్రం ఇమిడి వున్నదనే మేము భావిస్తున్నాము.

స్వప్రయోజనాన్ని ప్రోత్సహించే సంకుచితాభిమానాన్ని అరికట్టవలసిందే కాని సహజమూ, స్వాభావికమూ అయిన ప్రాంతీయ, స్థానికాభిమానాలను తెగడవలసిన పని లేదు. దేశక్షేమానికి అడ్డురానంతవరకు అట్టి ప్రాంతీయాభిమానం ప్రజా ప్రతినిధి సభ్యులకు అవసరమేననికూడా చెప్పవచ్చు. ప్రస్తుత నియోజకవర్గాల నిర్మాణమే ఆ భావాన్ని ప్రోత్సహిస్తుంది.

చిరకాలంగా ఏర్పడిన పరస్పర అనుబంధంచేత ఒక ప్రాంతంలో నివసించే ప్రజలు కొందరు వ్యక్తుల పైన గౌరవాభిమానాలు అలవరచుకుంటారు. వారినే తమ ప్రతినిధులుగా శాసనసభలకు అంపవలెనని కాంక్షిస్తారు. ఈ కాంక్ష సహజమూ, నిర్దుష్టమూ. ఈ ప్రాదేశికాభిమానం స్వాభావికమూ, అనింద్యమూ.

చిరకాలానుగతంగా వస్తున్న సరిహద్దులను తారుమారు చెయ్యడంవల్ల ఆ ప్రాంతీయులైన ప్రజలు తమ ఆదరాభిమానాలకు పాత్రులైనవారిని తమ ప్రతినిధులుగా ఎన్నుకునే అవకాశాలు సన్నగిల్లుతవి.

గణితం ప్రకారం నియోజకవర్గాలు ఏర్పాటు చేయవలసివచ్చినా, ప్రస్తుతమున్న జిల్లా, తాలూకా, ఫిర్కా విభాగానికి లోబడి, అది ఎంతవరకు సాధ్యమో ఆ అవకాశాన్ని పూర్తిగా వినియోగించుకున్న పిమ్మటనే, విధిలేని పరిస్థితులలో దానిని అతిక్రమించడం జరగాలి. ప్రస్తుతం ఈ పద్ధతి తలకిందులైంది.

అయినప్పటికీ, సభ్యుల సూచనలను ప్రభుత్వం వారు సానుభూతితో పరిశీలిస్తామని ఆర్థిక [illegible]గారు అన్నారు గనుక, ఈ విషయమై పునర్విచారణ తప్పక జరుగవలెననీ, సాధ్యమైనంత వరకు పూర్వ సరిహద్దుల అతిక్రమణం వాటిల్లకాదనీ, రాష్ట్ర డీలిమిటేషన్ కమిటీ వారు కూడా ఈ విషయమై శ్రద్ధ వహించవలెననీ కోరుతున్నాము.

ఆసియా సహాయానికి కామన్‌వెల్త్ ప్రణాళిక

సమైక్య విదేశాంగ విధానం అవశ్యకత

లండన్, అక్టోబర్ 6—

దక్షిణ ఆసియా రాజ్యాలకు ఆర్థిక సహాయం చేయడానికి సంయుక్త ప్రణాళికలను తయారుచేస్తున్న కామన్‌వెల్త్ రాజ్యాలు, ఇక ముందు సమైక్య విదేశాంగ విధానాన్ని రూపొందించుకోవడానికి అవశ్యం ప్రయత్నించవలసి వున్నదని ఇక్కడి రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

గత జనవరిలో కొలంబోలో ప్రారంభమైన విదేశాంగ మంత్రుల సమావేశం మాదిరిగా ఇప్పటికి పెక్కు సమావేశాలు జరిగాయి ఇప్పటికైనా కామన్‌వెల్త్ అంతటా ఒకే విదేశాంగ విధానం అవలంబించే విషయమై ఇంతవరకు నిశ్చితమైన అభివృద్ధి సాధించబడిందని, ఈ సమావేశాలకు వచ్చిన ప్రతినిధులు ఎవ్వరూ చెప్పలేకపోతున్నారు. ఆర్థిక రంగంలో కొంతవరకు అభిప్రాయభేదాలు ఉన్నా, దక్షిణ ఆసియా రాజ్యాలకు ఆర్థిక సహాయం చేయడానికి సంబంధించినంతవరకు రాజకీయసమస్యలపై తీవ్రమైన, కొంతవరకు పరస్పర విరుద్ధములైన అభిప్రాయభేదాలే కలవని చెప్పవలసి వున్నది. ఉదాహరణకు ఒక్క సంగతి. గతవారం లండన్‌లో జరిగిన సమావేశాలలో ఈ సంయుక్త ప్రణాళికను గురించి "కమ్యూనిజం ప్రణాళిక అని ప్రస్తావించబడినందుకు ఆసియా ప్రతినిధులు తమ అసమ్మతిని సూచించారని ఈ అభిజ్ఞ వర్గాలవారు పేర్కొంటున్నారు

గత వారం జరిగిన చర్చలలో కమ్యూనిజం వ్యాప్తి నిరోధం సమస్యపై ఆసియా రాజ్యాల ప్రతినిధులు వెల్లడించిన అభిప్రాయాలు అంత సంతృప్తికరంగా లేవని తెలుస్తున్నది. ఆగ్నేయ ఆసియాలో బ్రిటిష్ కమిషనర్ జనరల్ మాల్కం మాక్డొనాల్డ్ ప్రసంగిస్తూ బర్మా, థాయ్‌ల్యాండ్, ఇండోచైనాను కమ్యూనిస్టులు స్వాధీనం చేసుకోకుండా మనకు చేతనైన జాగ్రత్తలను తీసుకోవాలని నొక్కివక్కాణించినట్లు కూడా తెలుస్తున్నది

ఇండో-చైనా సమస్యకు సంబంధించి ప్రతినిధులలో విభిన్నాభిప్రాయాలు ఉండడంచేత దక

(మిగతా 7 వ కాలంలో)

కమ్యూనిస్టుపార్టీ విధానాల నిరసన

గుడివాడ తాలూకా గ్రామాలలో మాజీ కమ్యూనిస్టుల ప్రచారం

గుడివాడ, అక్టోబర్ 3—

"కమ్యూనిస్టు పార్టీ హింసా విధానాన్ని అవలంబించక పూర్వం మేము పార్టీలో చేరాము. మమ్ము అరెస్టుచేసిన పిదప కలకత్తాలో జరిగిన పార్టీ సమావేశంలో హింసా విధానాన్ని అవలంబించుటకు తీర్మానించింది. ఆ విధముగా గ్రామాలలో దోపిళ్లు, ఖూనీలు మున్నగు అమానుష కృత్యములు చేసి యిదివరలో ప్రజలకు పార్టీమీదగల సానుభూతిని కోల్పోయింది. మేము పార్టీనుండి రాజీనామా చేసియున్నాము. ఇంక ఎన్నడు మేము ఆ పార్టీలో చేరబోమని కూడ హామీ ఇచ్చుచున్నాము.

"ఇప్పటివరకు దొరకని కమ్యూనిస్టులను పట్టుకొనుటలో ప్రజలతో సహకరించి పని చేయగలమని కూడా మేము వాగ్దానం చేస్తున్నాము. అట్టి కమ్యూనిస్టులకు ఆశ్రయమివ్వక వెంటనే ప్రభుత్వానికి పట్టి యివ్వ వలసినదిగా కోరుతున్నాము." అని ఇటీవలనే పెరోలుపై విడుదల కావింపబడ్డ ఆరుగురు కమ్యూనిస్టు డిటెన్యూలు నిన్న మొన్న కొన్నపాడు, లింగవరం, వెంట్రప్రగడ, తమిరిశ గ్రామాలలో జరిగిన బహిరంగసమావేశాలలో ప్రజలనుద్దేశించి చెప్పారు.

ఆయా గ్రామాలలో జరిగిన బహిరంగ సమావేశాలకు గుడివాడ డి. వై. యస్. పి. శ్రీ పి. యస్. రామచంద్రారెడ్డిగారు అధ్యక్షత వహించారు. స్పెషల్ డి. వై. యస్ పి. శ్రీ పళని స్వామి సమావేశాలలో పాల్గొన్నారు శ్రీ రావి దశరధరామరెడ్డి, కె నాగభూషణంరెడ్డి, [illegible] వెంకటేశ్వరరావు, చల్లపల్లి నారాయణరెడ్డి, కె రామానుజరెడ్డి మలిరెడ్డి రాఘవరెడ్డి గార్లు యిటీవలనే పెరోలపై విడుదల చేయబడ్డారు.

చేపను పడతాడా, లేక....



నాసిక్ కాంగ్రెసు మహాసభ మతతత్వాన్నిగురించి చెసిన తీర్మానంపై అఖిలభారత హిందూమహాసభాధ్యక్షుడు అసంతృప్తిని వెల్లడించాడు ("నేషనల్ హెరాల్డ్" సౌజన్యంతో)

చెణుకులు

"నిజాం కాంగ్రెస్‌లో ఐక్యత ఏర్పడి, పరిపాలనా బాధ్యతను వహించడానికి వారు తగిన శక్తిని సంపాదించుకొంటేనే తప్ప ప్రభుత్వాధికారం వారి చేతులకు ఒప్పగించడానికి వీలుకాదు"
—ఉపప్రధాని సర్దార్ పటేల్.

పూర్వం భారతీయులకు బ్రిటిష్‌వారు చేసిన వాగ్దానాలకూ దీనికీ ఏమిటి తేడా స్వామీ!

★

"అయిదు సంవత్సరాలవరకు దేశంలో ప్రతిపక్షంమాట తలపెట్టవద్దు"
—తిరిగి సర్దార్‌జీయే.

అంతవరకూ అధికారంలో వున్నవారు అంకుశం లేనివారేగా!

★

"ఇండియా ప్రభుత్వం తలపెట్టిన కొత్త బిల్లు ద్వారా ఎన్నికలలో అవినీతినిరోధానికి చర్యలు"
—ఒక వార్త.

సత్యకాలం దాపురిస్తోంది కాబోలు!

★

"మిత్రరాజ్య సైన్యాలు 38 వ అక్షాంశరేఖ దాటగానే చైనాతో యుద్ధం తథ్యమని అభిజ్ఞ ఊహ"
—ఒక వార్త.

కొరియా యుద్ధాన్ని అష్టదిగ్బంధం చేయడానికై మిత్రరాజ్యసమితి తలపెట్టిన తొలి యెత్తు కాబోలు!

★

"చంద్రలోక యాత్ర మువ్వయి సంవత్సరాలలో సాధ్యమట"
—ఒక వార్త.

బుద్ధిమంతులు కొందరప్పుడే కాఫీహోటల్ స్థాపనకై కాఫీ, ఇడ్డెన్ల పాత్రలతో ప్రయాణ సంసిద్ధులు కావచ్చు నేమో!

పశ్చిమజర్మనీ పరిస్థితిపై చర్చలు

లండన్‌లో తిరిగి ఈ నెల 25 వ తేదీ నుంచి ప్రారంభం

లండన్, అక్టోబర్ 6—

పశ్చిమ జర్మనీలోని కంట్రోల్సు పరిస్థితిని పరిశీలించడం కోసం బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి విదేశాంగ మంత్రులు ఏర్పాటుచేసిన పరిశీలక సంఘం ఈ నెల 25 వ తేదీనుంచి తన కార్యక్రమాన్ని పునః ప్రారంభిస్తుందని తెలుస్తున్నది.

పరిశ్రమలపై విధించబడిన నిర్బంధాలు, ఆక్రమణ రాజ్యాల అధికారాలు, [illegible] ప్రణాళికను, తదితర సమస్యలను గురించి ఈ పరిశీలక సంఘ [illegible] విదేశాంగ మంత్రులకు నివేదిస్తుంది.

మిత్రరాజ్యసమితి అసెంబ్లీసభ వచ్చే ఏడు బెర్లిన్‌లో జరపాలి

బెర్లిన్, అక్టోబర్ 6—

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లి 1951 లో బెర్లిన్‌లో సమావేశం కావాలని సూచిస్తూ సాంస్కృతిక రంగంలో స్వాతంత్ర్య సాధనకు కృషి చేస్తున్న సంస్థ నేడు మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వేలీకి ఒక లేఖ వ్రాసింది.

అమెరికన్ కార్మికుల ఫెడరేషన్‌కు, స్వతంత్ర ట్రేడ్ యూనియనుల అంతర్జాతీయ కాన్ఫెడరేషన్‌కు యూరోప్‌లో ప్రతినిధిగా వున్న ఇర్వింగ్ బ్రౌన్ ఈ లేఖపైన సంతకం చేశారు.

(3 వ కాలం తరువాయి)

వత్తరమైన చర్చ జరిగింది. జపాన్‌లో పరిపాలనను గుర్తించడాన్ని ఇండియా తీవ్రంగా విమర్శించింది. అలాగే కమ్యూనిస్టు చైనాను గుర్తించడానికి సంబంధించి కూడా తీవ్రమైన అభిప్రాయాలు వెలిబుచ్చబడ్డాయి

జపాన్ శాంతి సంధి స్వరూప స్వభావాలను గురించి, ఆంగ్లో అమెరికన్ సంబంధాలనుగురించి విభిన్నాభిప్రాయాలు ప్రకటించబడ్డాయట.

ఇట్టి అభిప్రాయభేదాలు తీవ్రంగా ఇంతకాలం సిద్ధాంతాలను ఏకగ్రీవంగా ఆమోదించినా, ఆచరణలోకి వచ్చేసరికి అభిప్రాయ భేదాలుండడంవల్ల అమెరికానుంచి ఆర్థిక సహాయం విశేషంగా లభ్యం కావడానికి అనుకూల వాతావరణం కాదని ఈ అభిజ్ఞ వర్గాలు సూచిస్తున్నవి.

ఇది ఇలా ఉండగా ఆగ్నేయ ఆసియా సహాయార్థం కామన్‌వెల్త్ రాజ్యాల షడ్వర్ష ప్రణాళికను అమలు జరపడానికి కావలసిన డబ్బును గురించి ఆర్థిక నిపుణులు అంచనాలు కట్టడం ప్రారంభించారు ఈప్రణాళికను అమలు జరపడం కోసం 1,600,000,000 లగాయతు 2,000,000,000 స్టర్లింగులు కావాలని అంచనా వేయబడింది మరికొందరి లెక్కప్రకారం ఈ ఇది 'ఇంకా మించిపోయింది.

టైమ్సు, మాంచెస్టర్ గార్డియన్ పత్రికలు ఈ విషయమై సంపాదకీయ వ్యాఖ్యలు ప్రకటించినవి. ఇట్టి బాధ్యతను కామన్‌వెల్త్ ఒక్కటే భరించజాలదని, చివరకు అమెరికా ముందుకు డాలర్ సహాయం చేయవలసివస్తుందని ఆ పత్రికలు సూచించినవి

కామన్‌వెల్త్ ప్రణాళికపట్ల తనకు ఆసక్తి కలదని అమెరికా స్పష్టం చేసిందని, అయితే ఈ ప్రణాళిక ఆచరణ సాధ్యమని రుజువు అయ్యేవరకు అమెరికా ప్రత్యక్ష సహాయం చేయక పోవచ్చునని ఇక్కడి రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు

ప్రస్తుతంలో సమైక్య విదేశాంగ విధానం అత్యవసరమని ఆటలేనిదే కామన్‌వెల్త్ ఆశయాలను అమెరికా పూర్తిగా ఆమోదించక పోవచ్చునని వారు సూచిస్తున్నారు.

ఆషామాషీ

పిల్ల పోయించుకోడానికి వాళ్ల అమ్మను రోజూ గిరిజు పెట్టే మా రెండవ పిల్లవాడు ఇవ్వాళ పిల్ల పోస్తావా, లేదా అని మారాం చేశాడు. "జ్వరం తగిలింది—వద్దురా. బాబూ!" అంటే రాగం తియ్యటం మొదలు పెట్టాడు. "నా నాన్నవు కాదూ, నా బాబువు కాదూ, నామాట వినరా!" అని ఎంత బ్రతిమలాడినా, అంతకంతకు రాగాన్ని హెచ్చు చేసి, ఇంటి పెంకులు ఎగరగొట్టి వేశాడు. సాధకసంబంధ బుద్ధి గలవారని, తమ బుద్ధిని పసివాళ్ల ఈ ప్రవర్తనకు గురించి చెప్పుకుని సరిపెట్టుకుంటాము, కాని, పెద్దవారు మాత్రం అంత స్థిరచిత్తులా? వారి వర్తనైనా వైరుధ్య రహితమా?

పెద్దవారుకూడా ఒకప్పుడు పసివారే, పొత్తిళ్లలో పెరిగినవారే. గర్భానికి [illegible] వర్ణనకర్త మహాకవి [illegible] పెద్దరికం [illegible] ఎంతో [illegible] ఎదొప్పి [illegible] సిగ్గుపడి [illegible] ప్రయత్నిస్తారు. [illegible] ప్రయత్నిస్తారు. పిన్నతనంలో [illegible] అనందించినవారు పెద్దవాడైనాక "భయంలేదు. బాబూ! దగ్గరికిరా, చూడు! ఎంచక్కగా కాలుకుందో! పోనీలే, నేను ముద్దిస్తాను — నా చెయ్యి కట్టుకో" అంటూ పిల్లవాడి వంకరో కాపుకాడు. "భలభల గుఱ్ఱం" అంటూ నాను [illegible] పైకెక్కి స్వారీ చేయలేదు గనుక, తానే గుఱ్ఱమై ఆ ముచ్చట కాస్తా తీర్చుకుంటాడు. లేదా, గోరింటాకు, గచ్చకాయలతోను ఆడిన ఆట మారుగా రూపాయలు, అణా, పైసలతో ఆడతారు; తూనీగలను, గాలిపటాలను యెగరవెయ్యడానికిబదులుగా ఆలోచనలనే తూనీగలుగాను, ఆశలనే గాలిపటాలుగాను చేసుకుంటారు; తోటలోని పేకాకోట చిలుకలవెంట పరుగెత్తడానికి బదులు ప్రతిగా సంఘంలోని పేకాకోట చిలకకై భ్రమపడతారు, బాల్యచాపల్యం చావడం కల్ల. అది ధర్మవేషాలను ధరిస్తుంది—అంతే!

ఈ ధర్మ వేషాలైనా ఒక వయః పరిమితి వరకే. తలనెరసి, నడుంవంగి, సులోచనాలు ముక్కుకొనకు జారేసరికి పసితనం తిరిగి నిజరూపంతోనే బయటపడుతుంది. వృద్ధాప్యం ద్వితీయ శైశవమని షేక్స్‌పియర్ పిచ్చివాడై అనలేదు. అసలు తొలి శైశవంలో కంటే ఈ మలి దానిలోనే చిత్త చాంచల్యం హెచ్చు, ఏమీ తెలియనివారు కనుక పసికందులు ఒకసారి కాకపోతే, మరొకసారైనా చెప్పినమాట వింటారు; తెలిసీ తెలియని మేళం కనుక ముసలివారు పట్టే కుందేటికి మూడేకాళ్లు ఏదైనా సొద మొదలిడితే ఆదే సొద; ఎందుకైనా సణుగుడు మొదలిడితే ఆదే సణుగుడు. బోను బోను వారిముందు ముక్కుగోక్కోవడమే పాపమౌతుంది

శైశవం, దానికి సంబంధించిన చపలచిత్తం, ఆ చపలచిత్తం ధరించే స్వవచన వ్యాఘాతం, పరస్పర విరుద్ధవర్తన మొదలైన వాటి వాసనలు మిగలనిదే అసలు మానవ జీవితమే దుస్తరమైపోతుంది. దుస్సహమైపోతుంది మరీ లేతవయస్సుకాక, మరీ పండు వయస్సుకాక, మధ్య వయస్సులో సున్నప్పుడే బుద్ధి పూర్తి వికాసస్థితిలో వుండేమాట నిజం బుద్ధివికాసానికి తార్కిక దృష్టి ముఖ్యావసరమనడం కూడా నిజం అయినా, ధర్మం నడిపించే దారివెంట ముక్కుకు సూటిగా పడి వెళ్లిచేరవలసింది బ్రహ్మంగారి మాట ఒప్పితే పిచ్చివాళ్ళ అనుమతిని.

"ఇల్లువాకిలి నాది యిల్లాలు నాదనుచు
యేల భ్రమసితివయ్యో మనసా!
కాలుని వలలోను కానకను చిక్కితివి
కడతేరుచే[illegible] వమనసా!
తనతలిదండ్రులు చుట్టాలు తన వారయని నమ్మి
తలపోయకే వెర్రి మనసా!
తనువు విడిచి వెళ్లేనపుడు యెవ్వరు లోసం
తన వెంటరారెరి మనసా!"

అని పోతులూరి వీరబ్రహ్మంగారు చేసిన బోధనలోని తర్కాన్ని కాదన గలమా?

"కంద తెమ్మెలకు నెత్తురు గలిగి తనువు
మూత్రమలములతోనుండు ముద్దరాక
కానుజని నాటను దానగల్ల జెడును
అట్టి [illegible] విధము సరయ వేమ!"

అని వేమనయోగి చేసిన హెచ్చరికలోని తర్కాన్ని కాదనగలమా? అయితే, బ్రహ్మంగారి తత్త్వాలను విని, వేమన శతకాన్ని చదివి, సంసారాన్ని రోసి, సన్యాసులలో కలిసిపోతున్నవా రెందరున్నారు?

తర్కాన్ని ఈ. ఈ. తప్పకుండా పాలించాలంటే, సన్యాసం తప్పినా, ఉన్మాదం తప్పదు. రెండువైపుల పదును గల మేధకు తర్కంతో జరిగే పెళ్లే తరచు పిచ్చిగా మారుతుందని ఆలివర్ వెండెల్ హోమ్సు చెప్పిన మాట బ్రతుకును బాధి వదలిపోయిన తర్వాత చెప్పిన మాటగాని వేరుకాదు.

కొన్నికొన్ని సందర్భాలలో తర్కం తప్పాకుల పోస్తాన్ని మించి పొగలిరిగింది కనుకనే దాన్ని దేవుని నెత్తినే పెట్టడానికి మిస్టర్ గిరీశం ప్రయత్నించాడు. "యేవయ్యా! దేవుడా! నా మనస్సు యిండిపెండెంటుగా సృజించావా? లేక డిపెండెంటుగా సృజించావా?" అనినుండు దానొక ప్రశ్న వేస్తాడట. ఆ తర్వాత "యిండిపెండెంటుగా అయితే, నా యిష్ట మొచ్చిన పనల్లా నేను చేశాను—నువ్వెవరు అడగడానికి? యిలాంటి చిక్కులు పెట్టావంటే హెవెన్‌లో చిన్న నేషనల్ కాంగ్రెస్‌వొకటి లేవదీస్తాను" అని బెదిరిస్తాడట. "లేక, నన్ను డిపెండెంటుగా చేశావు? అప్లాగయితే నువ్వే నాచేత పాపం చేయించావు గనక నీకే ఆ శిక్ష కావలసింది. దేర్ ఫోర్ దలో, నరకానికి దలో" అని ఆజ్ఞ వేస్తాడట.

సందర్భా సందర్భాలు తెలియని, సమయాసమయాలను గుర్తించని తర్కం కేవలం కుక్కమూతి పిందెలను వేస్తుందనితెలియటట్టే, మహాపురుషులైన వారు కూడా అవసరమైనప్పుడు స్వవచనవ్యాఘాతానికేమి, పరస్పర విరుద్ధప్రవర్తనకేమి వెరవరు. పాత మాటనో, పాత చేతనో భూమి తలక్రిందులైనా పట్టుకు ప్రేలాడకూడదనే వారు కొద్ది బుద్ధిగలవారని ఎమర్సన్ చెప్పగా, దాన్ని గాంధీజీ స్వయంగా బలపరిచారు. పిచ్చివాడి వేషంలో యుగంధర మంత్రి పిచ్చివానివలె "అన్నమైతే నేమిరా, మరి సున్నమైతే నేమిరా, అందుచేతనే ఈ పాడుపొట్టకు అన్నమే వేదామురా!" చెప్పిన మాటప్రకారం నడుచుకుంటేనే ఈ జగన్నాటకం నడవడం.

—"తత్త్వానంద"

బ్లాక్ మార్కెటీర్ల చేతులకు సంకెళ్లు

వీధులలో ఊరేగింపు

—గయలో చేయబడిన పరాభవం

పాట్నా, అక్టోబర్ 6—

గయలో లక్షాధికారులైన ఇద్దరు బట్టల, నూలు వ్యాపారస్థులను నిత్యజీవితావసర వస్తువుల చట్టం కింద పోలీసులు అరెస్టుచేసి, చేతులకు బేడీలువేసి, నడిబజారున అందరికీ కనబడే విధంగా కోర్టువరకు నేడు పోలీసులు నడిపించుకొని పోయారు

వీరి నీవిధంగా తీసుకొని వెళుతూ వుండడం చూచి, వేలాది ప్రజలు మూగి, వారిని అవహేళించి, చీవాట్లు వేశారు

వీరిరువురి దుకాణాలను లోగడ పోలీసులు సోదా చేసినపుడు స్టాక్ రిజిస్టర్లలో కానవచ్చిన లోపాలనుబట్టి వారిరువురూ అరెస్టు గావింపబడినారని తెలుస్తున్నది.

ఇదే కారణాలపై గయ వర్తకులు మరొక ఇద్దరు కూడా అరెస్టు గావించబడినారు

గయలో విప్లవం వ్యాపించగా, మరొక ముగ్గురు పెద్ద వర్తకులమీదకూడా కేసులు పెట్టబడినవనీ ఇందులో ఒకడు ముజఫర్‌పూర్ నివాసి అని తెలుస్తున్నది అయితే, ఇప్పుడు ఈ ముగ్గురు వర్తకులు పరారీలో వున్నారు

గత బుధవారం శుక్రవారాలలో మేజిస్ట్రేటులు, పోలీసులు కలిసి జరిపిన సోదాలలో 22,000 దోవతుల జతలు ముజఫర్‌పూర్‌లోని ముగ్గురు బట్టల వ్యాపారుల గిడ్డంగులలో దొరికినవని తెలుస్తున్నది. ఈ 22,000 జతల బట్టలూ మరొక వర్తకునికి అమ్మబడినటుగా లెక్కలలో వ్రాసి వున్నవి ఈ విషయమై [illegible] పిమ్మటగాని అసలు సంగతి తెలలేదు

ముజఫర్‌పూర్‌లోని బట్టల దుకాణాలను సోదా చేయించేందుకుగాను ప్రత్యేకంగా పాట్నానుంచి అక్కడికి పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ మిస్టర్ ఎ. యస్. హమీద్ వెళ్లాడు.

బుధ, గురు వారాలలో పాట్నాలో జరిగిన సోదాలలో మూడువేల జతల దోవతులు, అయిదువందల గజాల గుడ్డలు దొరికినవి. వాటికి లెక్కా డొక్కా లేనందున పోలీసులు వాటిని జప్తు చేశారు. అయితే, ఈ విషయంలో ఇంకా ఎవ్వరినీ అరెస్టు చేయలేదు.

శ్రీ తిరుమలరావుగారు

మద్రాసు, అక్టోబర్ 6—

ఇండియాప్రభుత్వం ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ తిరుమలరావుగారు ఆంధ్రదేశ పర్యటన ముగిసినపిమ్మట నేటి వుదయం విమానంలో ఢిల్లీకి బయలుదేరారు.

విమానాశ్రయంలో ఆయనకు, రీజినల్ ఫుడ్ కమిషనర్ మహబూబ్ మియాన్, మద్రాసు ప్రభుత్వం ఆహారశాఖ కార్యదర్శి కుత్తాలలింగం ఎ. చెంగల్పట్టు కలెక్టర్ ఎస్ రాజగోపాల అయ్యంగారు, చెంగల్పట్టు డి ఎస్ పి బాలకృష్ణ మీనన్‌లు వీడ్కోలు యిచ్చారు.

ఆంధ్రమహాసభ

గుంటూరులో వార్షిక సభ

మద్రాసు అక్టోబర్ 7—

ఆంధ్రమహాసభ 20 వ వార్షిక సభ గుంటూరులో అక్టోబర్ 21 22 23 తేదీలలో శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారి అధ్యక్షతన జరుగుతుంది డాక్టర్ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు ప్రారంభోత్సవం చేస్తారు

అక్టోబర్ 11వ తేదీన చెన్న నగర ఆంధ్రమహాసభ వార్షిక సమావేశం జరుగుతుంది.



పై చెప్పబడినవ్యాధి యెన్ని సంవత్సరములనుంచి యున్ననూ, ఏ వయస్సులోయున్ననూ యెంత బాధావున్నూ సేవించియున్ననూ గ్యారంటీగా బాగు చేయబడును.

పి. సుబ్రహ్మణ్యం.
పరిణామశూలలకు స్పెషలిష్టు.
177, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు.


సుదర్శన్ కంపెని
బ్రాంచీలు:
పట్నంబజారు. గుంటూరు.
గవర్నరుపేట విజయవాడ
గాంధీచౌకు తెనాలి.
మెయిన్ బజారు. భీమవరం

ఇంగ్లీష్ తెలుగు డిక్షనరీ.

నూతన పదములు గల 800 పేజీలపు సకము పూర్తి క్యాలికో బైండు వెల 4/8/- పోస్టేజి ప్రత్యేకం. వ్యాపారస్తులకు కమిషన్ యివ్వబడును వలయువారు: బాలసరస్వతీ బుక్ డిపో, పోస్టుబాక్సు నెం. 3 కర్నూలు.

హేమం ప్రింటింగు ప్రెస్సు

పేర్లు, అడ్రెసులు, పుస్తకాలు, లేబిల్సు, ప్రోగ్రాములు దీని సహాయంతో అందంగా అచ్చువేసుకొనవచ్చును. ప్రతి ఇంట్లోవుండవలెను. ఖరీదు నెం. 1 రు. 1-8-0లు నెం. 2 రు. 2-0-0 లు; శ్రేష్ఠమైనది 3-0-0; స్పెషల్ రు. 5-0-0 లు; ప్యాకింగు పోస్టేజి 14అ॥


మేలురకం జ్యూయల్సుగల చేతి గడియారాలు, 10 సంవత్సరాల గ్యారంటీ, క్రోమియమ్ కేస్ 7 జ్యువెల్స్ 15/-, సుపీరియల్ రు. 16/- సెంటర్ సెకండ్ రు. 17/- లేడీస్ సైజ్ రు. 25/- రెక్టాంగ్యులర్ షేప్, 15 జ్యువెల్స్ రు. 22/- శ్రేష్ఠమైనది రు. 24/- 10 సం. గ్యారంటీ, రోల్డుగోల్డు 15జ్యువెల్స్ రు. 25/- శ్రేష్ఠమైనది రు. 28/- 17 జ్యువెల్స్ రు. 30/- అలారమ్ టైంపీస్ రు. 16/- ప్యాకింగ్, పోస్టేజి అ॥ 14.

IMPERIAL WATCH CO. (P.), Post Box No. 12220, Calcutta 5.

గ్రైపడిల్ వాటర్
★
శిశువుల ఆరోగ్యము కాపాడును.
భారత్ డ్రగ్‌హౌస్ మధురవారి తయారు
★
వివరములకు
గ్యారిజన్ కామర్సు
బకింగుహామ్‌పేట. విజయవాడ.

హోమియోపతిక్ మందులు
డ్రాము :- 10, 12 పైసలు మాత్రమే

బయో-కెమికల్ మందులు, తదితర హోమియో మందులు, హోమియో రోగులకు మా ఫ్యాక్టరీలోనే తయారుచేయ బడుచున్నవి. డాక్టరుల ఆర్డరులు త్వరగా ఖచ్చితముగా పంప బడును.

HOMEO SUPPLY CORPORATION, 112, Bowbazaar St, CALCUTTA-12.

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా తాడేపల్లి పంచాయితీ బోర్డుకు కావలసిన యీ దిగువ సామానులకు సీలు వేసిన టెండర్లు, యక్సిక్యూటివ్ ఆఫీసరు గారిచే తేదీ 16-10-50 వ సాయంత్రం 4 గం॥ల వరకూ తీసుకొనబడును.

1. రబ్బిషు మెటలుతో రోడ్ల రిపేరు చేయుట
2. 1.' 1½', 2' డైయా, సిమెంటు తూములు.
3. 2'×1½' సైజు ఇనుపపెట్టె

ధరావత్తు వగైరా ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో అడిగికొని వలెను

తాడేపల్లి, 6-10-50 } కొండూరి సూరి శాస్త్రి. యక్సిక్యూటివ్ ఆఫీసరు

“దక్షిణ మొలుకాస్‌పై యుద్ధం విరమించండి”

ఇండొనిసియన్ ప్రభుత్వానికి మిత్రరాజ్యసమితి మధ్యవర్తి సంఘం విజ్ఞాపన

జకార్తా, అక్టోబర్ 6—

దక్షిణ మొలుకాస్ రిపబ్లిక్‌పై దండయాత్రను విరమించవలసిందని కోరుతూ మిత్రరాజ్య సమితిచే నియమించబడిన త్రైరాజ్య మధ్యవర్తిత్వ సంఘం నేడు ఇండొనేసియన్ ప్రభుత్వానికి ఒక విజ్ఞాపన చేసింది.

భూమధ్యరేఖకు దక్షిణంగా 200 మైళ్ళ దూరంలోని దక్షిణ మొలుకాస్ ద్వీప సమూహానికి ప్రధాన కేంద్రమైన అంబోన్ దీవిని ఇండొనేసియన్ సైనిక, నౌకా విమానదళాలు చుట్టుముట్టినట్లు మంగళవారంనాడు ఇక్కడకుచేరిన వార్తలు తెలుపుతున్నవి.

కేంద్ర ఇండొనేసియన్ రిపబ్లిక్‌లో చేరడానికి తిరస్కరించి, స్వతంత్రంగా రిపబ్లిక్ ప్రభుత్వాన్ని స్థాపించుకొని, ప్రతిఘటన సాగిస్తున్న ప్రాంతం ఇది ఒక్కటే.

ఇండొనేసియన్ సైనికదళాలు అంబోన్ దీవిలో పెక్కుచోట్ల దిగి దండయాత్ర ప్రారంభించినవని కూడా ఆ తర్వాత వర్తమానం వచ్చినది.

తన మధ్యవర్తిత్వానికి అంగీకరించడంద్వారా శాంతియుత పరిష్కారానికి ఈ తుది సమయంలో నైనా ప్రయత్నించవలసినదని మధ్యవర్తి సంఘం ఇండొనేసియన్ ప్రభుత్వాన్ని కోరుతూ విదేశాంగ మంత్రి మహమ్మద్ రోయెమ్‌కు ఒక లేఖను అందజేసింది.

దక్షిణమొలుకాస్‌లో జరుగుతున్న పోరాటాన్ని ఏవిధంగానైనా తుదముట్టించవలసినదని డచ్ ప్రభుత్వం మధ్యవర్తి సంఘాన్ని కోరుతూ ఇంతకు ముందే ఒక సందేశాన్ని పంపింది.

అంబోన్‌కు తాము స్వయంగా వెళ్లి విప్లవ నాయకులను కలుసుకొని, ఇండొనేసియన్ ప్రభుత్వంతో రాయబారులను అంగీకరించ వలసినదిగా నచ్చ చెప్పడానికి తమకు అవకాశమివ్వాలి. ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించడానికి అనుమతించ వలసినదని కోరుతూ తమ ఇండొనేసియన్ ప్రభుత్వానికి వ్రాసిన లేఖను, ప్రభుత్వం ఇచ్చిన సమాధానాన్ని మధ్యవర్తి సంఘం నేడు ప్రకటించింది.

మధ్యవర్తి సంఘం జోక్యంవల్ల ప్రయోజనం వుండబోదనే తాము భావిస్తున్నామని, పైగా ఈ సమస్య అంతర్జాతీయ ప్రతిపత్తికి గోచరబద్ధదనే ధైర్యం విప్లవకారులకు కలిగించడంద్వారా మరింత ప్రోత్సాహం కలగగలదని ఇండొనేసియన్ ప్రభుత్వం మధ్యవర్తి సంఘానికి సమాధాన మిచ్చింది.

మధ్యవర్తి సంఘం నేడు చేసిన విజ్ఞాపనలో శాంతియుత పరిష్కారానికి దారితీసే తమ సూచన తిరస్కరించబడినందుకు విచారాన్ని వెలిబుచ్చింది.

అంబోన్ శివార్లలో ఇండొనిసియన్ సైన్యం

జకార్తా, అక్టోబర్ 6—

ఇండొనేసియన్ సైనిక దళాలు దక్షిణ మొలుకాస్ రిపబ్లిక్ రాజధాని నగరం అంబోన్ శివార్లను చేరుకొన్నవని ఇక్కడి అధికార వర్గాలవారు నేటి రాత్రి అన్నారు.

ఢిల్లీలో చైనా-టిబెట్ సమాలోచనలు

లాసానుంచి జవాబుపై ప్రతినిధుల నిరీక్షణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 6—

చైనా రాయబారి జనరల్ యువాన్ చుంగ్ హిసిన్‌తో తాము జరిపే సంభాషణలపై పంపిన నివేదికకు ఒకటి రెండు వారాలలో సమాధానం రాగలదనే ఢిల్లీలో వున్న టిబెటియన్ ప్రతినిధి వర్గం తలపోస్తున్నది.

చైనా టిబెట్‌ల భావి సంబంధాలపై ఏ చర్చ చైనా పెకింగ్‌లో జరగడమే శ్రేయస్కరమని చైనీస్ రాయబారి చేసిన సూచన పదిరోజుల క్రితం కాలింపోంగ్‌నుంచి లాసాకు ప్రత్యేకంగా ఒక దూతద్వారా పంపబడింది.

“చైనా-టిబెట్‌ల మధ్య శాంతియుతమైన పరిష్కారం కుదరగలదనే మేము ఆశిస్తున్నామని” ఒక టిబెటియన్ ప్రతినిధివర్గ సభ్యుడు అన్నాడు.

వాణిజ్యవర్గాల ఆశాభంగం

కాలింపోంగ్, అక్టోబర్ 6—

చైనా, టిబెటు ప్రతినిధుల మధ్య జరిగిన శాంతి సంభాషణలలో నిర్దిష్టంగా వారి నిర్ణయం కుదరక పోవడం ఇక్కడి భారతీయ-టిబెటియన్ వాణిజ్య వర్గాలకు ఆశాభంగం కలిగించింది.

ఈ సమస్య ఎటూ తేలకపోవడం ఇండియా టిబెట్‌ల వాణిజ్యానికి నష్టం కలిగించగలదనికూడ వీరు అన్నారు.

దురాక్రమణ చర్యల నిరోధానికి సమష్టి కృషి

చిలీ తీర్మానంపై మిత్రరాజ్య సమితి రాజకీయ సంఘం చర్చ

లేక్‌సక్సెస్, అక్టోబర్ 6—

దురాక్రమణ నిరోధానికి తమ సైనిక శక్తి సంపదలను సమన్వయించుకొని మిత్రరాజ్య సమితి సమష్టిగా కృషి చేయవలెననే చిలీ తీర్మానాన్ని మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘం వచ్చే వారంలో చర్చించ గలదని తెలుస్తున్నది.

దుష్టసూచన!

లండన్, అక్టోబర్ 6—

ఇండియాతో దొంగచాటు రాయబారాలు జరుగకుండా కాశ్మీర్ పరిపాలన బాధ్యతను తాత్కాలికంగా బ్రిటన్‌కు అప్పగించడం మంచిదని లెఫ్టినెంట్ కర్నల్ క్రిష్టాఫర్ బర్ట్‌వుడ్ నేడు “టైమ్సు” పత్రికకు ఒక లేఖ వ్రాస్తూ సూచించాడు. బ్రిటిష్ పరిపాలన క్రింద కాశ్మీర్‌ను మూడు లేక ఐయిదు సంవత్సరాల ధర్మకర్తృత్వంలో ఉంచడానికి అనువైన ప్రణాళికను బ్రిటన్ ప్రతిపాదించడానికి అనువైన తరుణం వచ్చిందని తాను అభిప్రాయ పడుతున్నట్లు ఆయన తన లేఖలో పేర్కొన్నాడు.

“ఇండొనీసియాలోని కల్లోలాల బాధ్యత డచ్ ప్రభుత్వానిదే”

—ప్రెసిడెంట్ సోకర్నో ఆరోపణ

జకార్తా, అక్టోబర్ 6—

“బాండుంగ్, మెకాసార్, అంబోన్‌లలో ఇండొనేసియన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంభవించిన విప్లవాలకు డచ్ వారే బాధ్యు”లని ఇండొనేసియన్ రిపబ్లిక్ అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో నేటి రాత్రి నిందించాడు.

ఇండొనేసియన్ సైన్యం ఐయిదవవార్షికోత్సవం సందర్భాన రేడియోలో ఒకప్రకటనను బ్రాడ్‌కాస్ట్ చేస్తూ డచ్‌వారు ఇండొనేసియాకు రాజ్యాధికారాన్ని అప్పగించిన పిమ్మట తాము ఎదుర్కొన్న పెద్ద చిక్కులన్నిటికీ నెదర్లెండ్సు బాధ్యతలోని డచ్ సేనలే కారణమని ప్రెసిడెంట్ సోకర్నో అన్నాడు.

ఈ సందర్భంలో ఆయన ఇంకా ఈవిధంగా అన్నాడు:

“కలోనియల్ సమస్యల విషయంలో కొంత వరకు పురోగామి దృక్పథం వహించినప్పటికీ దానిని పూర్తిగా వదిలిపెట్టేనే ఇండొనేసియాతో మైత్రి సంభవమనే సంగతి డచ్‌వారు ఇంకా గ్రహించలేదనే తోస్తుంది.

“ప్రాచ్యపాశ్చాత్య దేశాలలో కలకాలం గొప్ప రాజ్యంగా నెదర్లెండ్సు పేరుపొందాలనే డచ్ ప్రజాభిప్రాయాన్ని పట్టుకునే పశ్చిమ న్యూగినీ కోసం నెదర్లెండ్సు ఇప్పటికీ ప్రాకులాడుతున్నది.

“తన సైన్యాన్ని తగు కట్టుబాటులో వుంచు కొనవలసిన బాధ్యత, విధి నెదర్లెండ్సు ప్రభుత్వానిది. దీనిని నెదర్లెండ్సు ప్రభుత్వం కాదనజాలదు. కాని బాండుంగ్, మెకాసార్, అంబోన్‌లలో విప్లవాలు రేగిన సందర్భాన డచ్‌వారు తమ విధ్యుక్తాన్ని నిర్వహించారా?”

యాంబోనులో యుద్ధ విరమణసాధన

త్రైరాజ్య మధ్యవర్తి సంఘం యత్నం

జకార్తా, అక్టోబర్ 6—

దక్షిణ మొలుకాస్‌పై ఇండొనేసియా ప్రారంభించిన యుద్ధచర్యలను విరమింపజేయడగు చర్యలనుగురించి యోచిస్తున్నామని మిత్రరాజ్యసమితిచే నియమించబడిన త్రైరాజ్య మధ్యవర్తిత్వసంఘం నేడు ప్రకటించింది.

డచ్‌ప్రభుత్వం కోరికపై వ్యవహరిస్తున్న ఈ సంఘం దక్షిణ మొలుకాస్‌లోని సైనికపరిస్థితిని తెలియజేయవలసినదిగా ఇండొనేసియన్ ప్రభుత్వాన్ని కోరనుంది.

ఇది కేవలం అంతరంగిక విషయం కనక మధ్యవర్తి సంఘం జోక్యానికి సుముఖత్వం వహించబోమని ఇండొనేసియన్ అధికార వర్గాలవారు అన్నారు.

కొరియాపై బ్రిటన్ తీర్మానం

“డెయిలీ వర్కర్” పత్రిక తీవ్ర విమర్శ

లండన్, అక్టోబర్ 6—

అమెరికా చేతి కీలుబొమ్మగా వ్యవహరిస్తున్న సింగ్మన్ రీ ప్రభుత్వాన్నే కొరియాకు అంతటికీ ఏర్పాటు చెయ్యడాన్ని ఆమోదించేవారే కొరియా సమస్యా పరిష్కారానికి బ్రిటన్ ప్రతిపాదించనున్న తీర్మానాన్ని బలపరచాలని కమ్యూనిస్టు పత్రిక “డెయిలీ వర్కర్” నేడు విమర్శించింది

“బ్రిటన్ తీర్మానానికి ఇండియా వ్యతిరేకిస్తున్న సంగతిని బ్రిటిష్ కార్మికులంతా గమనించాలి ఇండియాకు కమ్యూనిజం పట్ల అభిమానంలేదు. మిత్రరాజ్యసమితిలో చైనాకు ప్రాతినిధ్యంవుంటే, బ్రిటన్ సూచనలకు మరింత ప్రతిఘటన జరిగి వుండేది. ఆసియా అంతటా ఇటువంటి కీలుబొమ్మ ప్రభుత్వాల సంస్థాపనే ఇంపీరియలిస్టుల లక్ష్యమని ఆసియా ప్రజలు గ్రహించకపోరు” అని కూడా ఈ పత్రిక అన్నది.

ఫార్మోజా సమస్య

జనరల్ అసెంబ్లీ ఎజెండాలో చేర్చడానికి నిర్ణయం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 5—

జనరల్ అసెంబ్లీ ఎజెండాలో ఫార్మోజా సమస్యను జేర్చాలని మిత్రరాజ్య సమితి సాధారణ సంఘంవారు నేడు తీర్మానించారు. తీర్మానాన్ని ఏదిమంది బలపరచగా ముగ్గురు ప్రతిఘటించారు.

నేషనలిస్టుచైనా, రష్యాలు రెండూనూ తీర్మానాన్ని ప్రతిఘటించాయి.

ఇండో-చైనాలో మరొక స్థావరంనుంచి ఫ్రెంచిసేనల పలాయనం

వియత్‌మిన్ బలాల కొత్త ముట్టడి ఫలితంగా

సైగాన్, అక్టోబర్ 6—

కమ్యూనిస్టుచైనా, ఇండొచైనాల సరిహద్దులో 36 మైళ్ల రంగాన వియత్‌మిన్ బలాలు కొత్త ముట్టడి ప్రారంభించి మరొక సరిహద్దు స్థానం నుంచి ఫ్రెంచి సైనిక దళాలను తరిమి వేసినట్లు అమెరికా యునైటెడ్ ప్రెస్ విలేకరి తెలుపుతున్నారు.

వియత్‌మిన్ బలాల ముట్టడులను గురించి ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా రాయిటర్ విలేకరి ఈ విధంగా తెలుపుతున్నాడు.

“కమ్యూనిస్టు చైనా సరిహద్దులోని లాంగ్సన్ దగ్గర పెక్కు వియత్‌మిన్ గెరిల్లా దళాలు అనేకచోట్ల ఫ్రెంచిసైనిక స్థావరాలపై ముట్టడులు ప్రారంభించాయి. ఇవి లాంగ్సన్‌కు, హనోయ్‌కు ఉత్తరంగా వున్న డల్‌టేకు మధ్యన 40 మైళ్ళ రంగంలో కొనసాగుతున్నా

పాక్ ముస్లింలీగ్ అధ్యక్షుని రాజీనామా

కార్యవర్గం చర్చ

కరాచీ, అక్టోబర్ 6—

పాకిస్థాన్ ముస్లింలీగ్ కార్యవర్గం నేడు ప్రధాని లియాకత్ అలీఖాన్ ఇంటలో జరిగింది.

అధ్యక్షుడు చౌదరీ ఖలీక్‌జ్జమాన్ రాజీనామా గురించి చర్చ జరిగింది.

అధ్యక్షుని రాజీనామాను ఆమోదించవలసిందిగా అక్టోబర్ 8 వ తేదీన జరుగనున్న ముస్లింలీగ్ కౌన్సిల్‌ను కోరడానికి తీర్మానించబడింది.

అధ్యక్షుని ఎన్నిక సంబంధించిననియమావళిని సడలించాలని కూడా కౌన్సిల్‌ను కార్యవర్గం కోరిందట.

మంత్రి పదవులలో వున్నవారు అధ్యక్ష పదవికి ఎన్నుకొనబడరాని రోగడనిషేధంవున్నది. ఇప్పుడు ఆ నిషేధాన్ని సడలించాలని కార్యవర్గం కోరింది.

ప్రధాని లియాకత్ అధ్యక్షపదవిని అధిష్ఠించడానికి అనువుగా ఈ సవరణను కార్యవర్గం కోరినట్టు తెలుస్తున్నది.

షూమన్ ప్రణాళికలో బ్రిటన్ చేరరాదట

మార్గేట్ సభ నిర్ణయం

మార్గేట్, అక్టోబర్ 6—

యూరపియన్ దేశాల సమైక్యానికి బొగ్గు, ఉక్కు ఉత్పత్తుల సంపిణీకి నిర్దేశింప బడిన షూమన్ ప్రణాళికలో చేరకుండావుండే విధానాన్నే బ్రిటిష్‌లేబర్‌పార్టీ వార్షిక సమావేశం నేడు అధికమైన మెజారిటీతో ఆమోదించింది.

ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా ఒక సభ్యుడు మాత్రమే వోటు వేశాడు.

“పరిశ్రమలను జాతీయం చెయ్యకుండా నిరుద్యోగ సమస్యను పరిష్కరించకుండా యూరప్‌లోని భారీ పరిశ్రమలను సమైక్యం చెయ్యడంవల్ల కార్మికుల జీవన ప్రమాణానికి, నిరుద్యోగ సమస్య పరిష్కారానికి దారితీయ గలదని ఈ సందర్భంలో ఆమోదించబడిన తీర్మానం తెలుపుతున్నది.

ఇండియన్ యూనియన్‌లో లీనం కావడానికి సుముఖంగా వున్నవారందరూ కలసి ఫ్రెంచి ఇంపీరియలిజాన్ని ప్రతిఘటించాలని కారైక్కాల్ నేషనల్ కాంగ్రెసు సభ్యుడొకడు ఇండియాలోని ఫ్రెంచి స్థావరాలలో ఇండియన్ యూనియన్‌లో విలీనానికి సుముఖంగావున్న వారి నుద్బోధిస్తూ గురువారంనాడు ఒక ప్రకటన చేశాడు.

ఆస్ట్రియాలో సమ్మె విరమణ

సమ్మెను రష్యా ప్రోత్సహించినట్లు మిత్రరాజ్య కంట్రోల్ సంఘానికి ప్రభుత్వం ఆక్షేపణ

వియెన్నా, అక్టోబర్ 6—

ఆస్ట్రియాలో సమ్మెచేస్తున్న కార్మికులకు సోవియెట్ ప్రభుత్వం మద్దతు నివ్వడంపట్ల ఆస్ట్రియన్ ప్రభుత్వం అగ్రరాజ్య చతుష్టయానికి ఆక్షేపణ తెలిపిన కొన్ని గంటలకు పిమ్మట రెండు రోజులుగా కొనసాగుతున్న సమ్మె నిన్న విరమించబడింది.

ఆస్ట్రియా అధ్యక్షుడు డాక్టర్ లియోపాల్డ్ ఫియల్ ఆక్రమణ రాజ్యాల కంట్రోల్ సంఘానికి ఒక విజ్ఞాపన చేస్తూ, దేశంలో శాంతి భద్రతలను నెలకొల్పడానికి వీలుగా తమ అధికారాన్ని వినియోగించుకొన నివ్వడానికి, అవసరమైతే సైనిక దళాలను ఉపయోగించడానికి అనుమతి నివ్వవలసినదని కోరాడు.

సోవియెట్ ఆక్రాంత ప్రాంతంలోని పెనిక్టోర్ఫ్ గి పోలీసులను నగరంలోనుంచి బయటకు పంపి వేశాడనీ, పోస్ట్ ఆఫీస్‌ను సమ్మెదారులు వశపరుచుకొనడానికి తోడ్పడ్డాడని డాక్టర్ లియోపాల్డ్ ఫియల్ ఆరోపించాడు.

వియన్నాలోని పాశ్చాత్యరాజ్యాల హైకమీషనర్లు ముగ్గురు నేడు పెక్కుసార్లు కలుసుకున్నారు

ఆస్ట్రియా ప్రభుత్వం తెలిపిన ఆక్షేపణను గురించి చర్చించడంకోసం ఆక్రమణ రాజ్యాల కంట్రోల్ సంఘం రేపు సమావేశం కావచ్చు.

ఇండియాలో పత్రికా స్వాతంత్ర్యం

రాయిటర్స్ జనరల్ మేనేజర్ ప్రశంస

లక్నో, అక్టోబర్ 6—

“ఇండియా పత్రికలకు అపారమైన స్వాతంత్ర్యం కలదు. పత్రికా రచయితలు తమ యిష్టం వచ్చిన విమర్శలు చేయవచ్చు. ప్రభుత్వం జోక్యం కలుగజేసుకొనడం కాని, నిర్బంధం విధించడం కాని జరగలేదు. ప్రజాస్వామిక విధానంలో ఒక భాగమైన పత్రికా స్వాతంత్ర్యంలో ఇండియాకు ఇండియాయేసాటి” అని రాయిటర్స్ వార్తాసంస్థ జనరల్ మేనేజర్ మిస్టర్ క్రిష్టాఫర్ జె చాన్సలర్ నేడు యిక్కడ రోటరీ క్లబ్బులో జరిగిన ఒక సభలో ఉద్ఘాటించాడు.

ఇండియాలోని పత్రికలు ఏ వార్తలనైనా, సంఘటనలైనా ఉన్నవి ఉన్నట్లు కల్పితాలు, దురుద్దేశాలు లేకుండా ప్రచురిస్తవని కూడా ప్రశంసించాడు.

శ్రీ ఉషానాథ్‌సేన్ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, అక్టోబర్ 6—

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా మేనేజింగ్ ఎడిటర్, పత్రికా ప్రతినిధుల సంఘం అధ్యక్షుడు శ్రీ ఉషానాథ్‌సేన్ 71 వ జన్మదినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీ పత్రికా ప్రతినిధులు ఆయన గౌరవార్థం సాయంకాలం సభ జరిపారు.

“వర్గవిద్వేషాన్ని నిషేధించండి”

ట్రిగ్వేలీకి డాక్టర్ దాదు వినతి

జోహానెస్‌బర్గ్, అక్టోబర్ 6—

దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ యూసఫ్ దాదా నేడు ట్రిగ్వేలీకి ఒకతంతి వార్తను పంపుతూ, ప్రపంచశాంతి సుస్థిరం కావలెనంటే ప్రపంచం నలుమూలలనుంచి జాతి విద్వేషాన్ని రూపుమాపాలని మానవ స్వత్వాల ప్రణాళిక సార్థకం చేయబడాలని అన్నాడు.

దక్షిణాఫ్రికా భారతీయ సమస్య జనరల్ అసెంబ్లీలో చర్చకు వచ్చినప్పుడు, ఈ సమస్యపై ఆయా ప్రతినిధులు వ్యక్తంచేసే అభిప్రాయాలను బట్టి మిత్రరాజ్యసమితిలో సభ్యత్వంగల ఒక దేశం ప్రపంచ యుద్ధానికి కారణం కాగల జాతి విద్వేషాన్ని తొలగించడానికి ఏ విధంగా విరుద్ధంగా ఉండగలదో స్పష్టం కాగలదని డాక్టర్ దాదా ఆ తంతిలో పేర్కొన్నాడు.

కొంతై లక్షల మంది ఆఫ్రికనులు, భారతీయులు దక్షిణాఫ్రికాలోని తదితర రంగు జాతుల వారు దక్షిణాఫ్రికాలో అతి తీవ్రమైన బాధ్యహంకార విధానానికి గురియై పెక్కు ఇడుమల పాలవుతున్నారు. నిజం చెప్పాలంటే, మిత్రరాజ్యసమితి జాతి విద్వేష విధానాన్ని నిర్దాక్షిణ్యంగా బహిష్కరించగలదని ప్రపంచంలోని రంగు జాతుల వారందరు ఆతృతతో ఎదురు చూస్తున్నారు.

కానరీ దీవులకు ఫ్రాంకో ప్రయాణం

ఈ నెల 15 వ తేదీ ప్రాంతంలో

మాడ్రిడ్, అక్టోబర్ 6—

పశ్చిమోత్తర ఆఫ్రికా తీరంలో గల స్పానిష్ కానరీ దీవులకు అక్టోబర్ నెల 15 వ తేదీ ప్రాంతంలో వెళ్లాలని జనరల్ ఫ్రాంకో తలపోస్తున్నాడని ఇక్కడి విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

స్పానిష్ యుద్ధ నౌకలు అక్టోబర్ నెల మధ్య ప్రాంతంలోనే విన్యాసాలు జరపగలవు.

మూడు వారాలలో జనరల్ ఫ్రాంకో స్పెయిన్ విడిచి వెళ్ళడానికి ఇది రెండవసారి కాగలదు.

హిమాలయ పర్వతాలలో 12,000 అడుగుల ఎత్తున వున్న బదరీనాథ్ దేవాలయానికి ఎలెక్ట్రిసిటీ ఏర్పాటులు ఈ వారంలో పూర్తి కాగలవు అక్టోబర్ 18 వ తేదీ యు. పి. ఆహారశాఖా మంత్రి దీనికి ప్రారంభోత్సవం జరుపుతాడు.



శ్రీ యోగాశ్రమము
ఇచట శ్రీ యోగీంద్రులవారిచే
ఔషధములు, ఆపరేషన్లు, లేకుండ నిగుప్త-వ్యాధుల విచారణ గావింపబడును.
వివరములు కోరువారు 0-12-0 పోస్టు బిళ్లలు పంపిన ఆశ్రమ నివేదిక పంపబడును.
ఋషికొండ బీచ్ 27 వాల్తేరు



వర్తకులకు రసాయని, మంచికమీషన్
నిమిషాల్లో గుణం
నల్లమందు అలవాటు బాధలను పోగొట్టి
నూతనోత్సాహము ఇచ్చును తులం రు 3-0-0
శాస్త్రీయఆయుర్వేదౌషధములులభించును
శ్రీలక్ష్మీగణపతిఆయుర్వేదనిలయం
కొత్తపల్లి (వయా) పిఠాపురం M.S.M.RY
బ్రాంచిలు — 1 పిఠాపురం, 2 మండపేట, 3 రాజమండ్రి, 4 తణుకు, 5 పెద్దాపురం, 6 తుని, 7 కాకినాడ, 8 పెనుగొండ 9 తాడేపల్లిగూడెం. 10 పాలకొల్లు.

చెన్నరాష్ట్రం లెజిస్లేటివ్ కౌన్సిల్ నియోజకవర్గాలు

ఎన్నిక కావలసిన 36 సీట్లలో తెలుగు జిల్లాలవి 14

మద్రాసు అక్టోబరు 6 —

నూతన రాజ్యాంగంప్రకారం 72 మంది సభ్యులతో మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ నిర్మాణం జరగవలసివుంది వీరిలో 12 మందిని గవర్నర్ నామినేట్ చేస్తారు 24 మంది అసెంబ్లీ సభ్యులచే ఎన్నుకొనబడతారు మిగిలిన 36 మందిలో పట్టభద్రులనుంచి ఆరుగురు ఉపాధ్యాయులనుంచి ఆరుగురు స్థానికసంస్థలద్వారా 24 మంది ఎన్నుకొనబడవలసి వుంటుంది

ఎన్నిక కావలసిన 36 మంది సభ్యులలోనూ తెలుగు జిల్లాలవారు 14 మంది వీరిలో పట్టభద్రులద్వారా ఇద్దరు ఉపాధ్యాయులద్వారా ఇద్దరు స్థానిక సంస్థలనుంచి 10 మంది ఎన్నుకొనబడగలరు.

నవభారత రాజ్యాంగం ప్రకారం కౌన్సిలుకు జరుగనున్న ఎన్నికల సందర్భంగా ఏర్పరచబడిన ఈ నియోజకవరాలు మూడు తరగతులుగావున్నవి

(ఏ) పట్టభద్రుల నియోజకవరాలు

(1) ఉత్తర మద్రాసు నియోజకవర్గం దీనిలో — శ్రీకాకుళం విశాఖపట్టణం ఉభయగోదావరి కృష్ణా గుంటూరు నెల్లూరు చిత్తూరు కడప కర్నూలు అనంతపురం బళ్ళారి జిల్లాలు దీని కిందకు వస్తవి దీనికి రెండు సానాలు కలవు (2) దక్షిణ మదరాసు నియోజకవరం — చెన్నపురి చెంగల్పట్టు ఉత్తర ఆర్కాట్ దక్షిణ ఆర్కాట్ తంజావూరు తిరుచిరపల్లి మధుర రామనాథపురం తిరునల్వేలి సేలం కోయంబత్తూర్ నీలగిరి మలబార్ దక్షిణకనరాజిల్లాలు దీనికి నాలుగు సానాలు కలవు

(బి) ఉపాధ్యాయ నియోజక వరాలు వాటి సానాలు పట్టభద్రుల నియోజక వరాలకు వలనే నిర్ణయించబడినవి

(సి) సానిక సంస్థల నియోజక వరాలు

(1) శ్రీకాకుళం విశాఖపట్టణం తూర్పుగోదావరి నియోజక వరం—సానాలు మూడు 2 పశ్చిమ గోదావరి కృష్ణ గుంటూరు నియోజక వర్గం సానాలు మూడు (3) నెల్లూరు చిత్తూరు నియోజకవరం—సానాలు రెండు (4) దత్తమండలాల నియోజకవరం (బళ్లారి అనంతపురం కర్నూలు కడప జిల్లాలు)—సానాలు రెండు (5) మద్రాసు చెంగల్పట్టు ఉత్తర ఆర్కాట్ నియోజక వరం సానాలు మూడు (6) దక్షిణ ఆర్కాట్ తంజావూరు తిరుచిరపల్లి నియోజకవరం—మూడు స్థానాలు (7) మధుర రామనాథపురం తిరునల్వేలి నియోజకవర్గం—మూడు స్థానాలు (8) సేలం కోయంబత్తూర్ నీలగిరి నియోజక వరం—మూడు స్థానాలు (9) పశ్చిమ తీర నియోజకవరం (మలబార్ దక్షిణ కనరా జిల్లాలు)—రెండు స్థానాలు

ప్రభుత్వం ఇక్రింది వివరాలను ఒక మెమొరాండంలో ప్రకటించింది:

భారత రాజ్యాంగం 171 వ సూత్రం ప్రకారం 1950 ప్రజా ప్రాతినిధ్య చట్టం 10 వ సెక్షన్ ప్రకారం మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్లో 72 సానాలు వుండగలవు వీటిలో 12 సానాలకు అభ్యర్థులను గవర్నర్ నామినేట్ చేస్తారు 24 మందిని మద్రాసు నూతన లెజిస్లేటివ్ అసెంబ్లీ ఎన్నుకొంటుంది 36 మంది నియోజక వరాల ఆధారంగా ఎన్నుకోబడుతారు వీరిలో పట్టభద్రుల నియోజక వరం నుంచి ఎన్నుకోబడేవారు ఆరుగురు ఉపాధ్యాయ నియోజకవరం నుంచి మరి ఆరుగురు సానిక సంస్థల నియోజకవరం నుంచి మిగిలిన 24 మంది ఎన్నుకోబడుతారు కనక ఈ 36 సానాలకే నియోజకవరాలు ఏర్పరచబడినవి

కలెక్టరు నమోదు చేసిన వోటర్ల తొలి జాబితాల ఆధారంగా పైవివరాలు పేర్కొనబడినవి దాలామంది కలెక్టర్లు వోటర్ల సంఖ్యను పేరను పునరాలోచించవలసిన అవసరం లేకుండా ఎంపిందారు మిగిలినవారు యోజకవరాలు నిరయించడానికి వీలుగా తాత్కాలిక జాబితా ఎంపారు వాటిని విశ్వసనీయంగా పరిగణించవచ్చు కూడా

ఉపాధ్యాయుల నియోజక వరాలు పట్టభద్రుల నియోజక వరాలలో ఒక్కొక్కదానికి కేటాయించబడిన ఆరేసి సీటును వోటర సంఖ్యనుబట్టి వివిధ ప్రాంతాల మధ్య పంపిణీ చేయగా ఇలా వచ్చినవి

పట్టభద్రుల నియోజక వరాలు సర్కారు 1 21 రాయలసీమ 0 39 పశ్చిమ కోస్తా 0 58 తమిళనాడు 3 82

ఉపాధ్యాయుల నియోజక వరం సర్కారు 1 62 రాయలసీమ 0 49 పశ్చిమ కోస్తా 0 81 తమిళనాడు 3 82

పై ఆరేసిసీట్లను జనాభా ప్రాతిపదికనుబట్టి విభజించగా ఇలా వచ్చినవి

సర్కార్లు 1 61 రాయలసీమ 0 73 పశ్చిమ కోస్తా 0 62 తమిళనాడు 3 04

ఏ విధంగా ఈ సీట్లను పంపిణీ చేయదలచినప్పటికి సర్కారు రాయలసీమకు కలసి రెండు సీట్లు రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలకు రెండు సీట్లు వచ్చినవి

నూతన రాజ్యాంగంలోని 171 (ఏ) సూత్రం ప్రకారం వీటికి ఎన్నికలు సింగిల్ ట్రాన్సఫరబుల్ వోటుతో ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్ పద్ధతిలో జరగవలసివుంది అందువల ఈ ప్రతి నియోజక వరంలోనూ రెండేసి సీట్లు వుండాలని ప్రభుత్వం చేసిన నిరయిన్ని రాష్ట్ర శాసన సభ ఆమోదించింది

కనక పట్టభద్రుల ఉపాధ్యాయుల నియోజక వరాలను ఉత్తర మద్రాసు నియోజకవరం దక్షిణ మద్రాసు నియోజకవరం అని విభజించి రాయలసీమ సర్కారులకు కలిసి నాలుగు సీట్లు యిచ్చి మిగిలిన రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలకు ప్రత్యేకించడం జరిగింది

స్థానికసంస్థల నియోజకవరాలను గురించి ఈ కింది ఏర్పాట్లు జరిగినవి:—

సానిక సంసల నియోజకవరాలకు గల 24 సీట్లను జనాభా ప్రాతిపదిక ప్రకారం విభజిస్తే సర్కార్లకు 6 43 రాయలసీమకు 2 93 సీట్లు పశ్చిమ కోస్తాకు 2 48 సీట్లు తమిళనాడుకు 12 16 సీట్లు వచ్చినవి వోటర్ల ప్రాతిపదికను బట్టి పంపిణీచేసే సర్కార్లకు 5 47 సీట్లు రాయలసీమకు 3 33 సీట్లు పశ్చిమకోస్తాకు 1 82 సీట్లు తమిళ జిల్లాలకు 13 38 సీట్లు వచ్చినవి

కనక వోటర్లనుబట్టి మొత్తంమీద చూస్తే సర్కార్లు రాయలసీమలకు కలిసి తొమ్మిది సీట్లు పశ్చిమ కోస్తాకు తమిళనాడుకు 13 సీట్లు వస్తవి జనాభా ప్రాతిపదికనుబట్టి చూస్తే సర్కార్లు రాయలసీమకు పది పశ్చిమ కోస్తాకు రెండు తమిళనాడుకు 12 సీట్లు వస్తవి: మొజారు వందాయితీలు పరిసితులనుబట్టి అన్ని జిల్లాలలోనూ సమాన ఫాయిదాలో అభివృద్ధి చెందకపోవడంవల్ల జనాభా ప్రాతిపదికగా ఈసీట్ల విభజన జరిగింది

భారత రాజ్యాంగం ఆరవ షెడ్యూలు ప్రకారం చెన్నరాష్ట్రానికి నిర్ణయించబడిన జనాభా వివరాలివి

ప్రాంతం	జనాభా
సర్కార్లు—	1 45 42 972
రాయలసీమ (చిత్తూరుతోసహా)	66 32 550
తమిళనాడు	2 75 01 188
పశ్చిమకోస్తా	50 10 790

సానిక సంసల పట్టభద్రుల ఉపాధ్యాయ నియోజకవరాల వోటర్ల సంఖ్య జిల్లాలవారీగా దిగువ తెలుపబడింది

(1) సర్కార్లు

శ్రీకాకుళం	175	150	250
విశాఖపట్నం	186	821	432
గుంటూరు	378	1016	952
తూర్పు గోదావరి	366	1123	750
పశ్చిమ గోదావరి	304	715	665
కృష్ణ	255	594	691
నెల్లూరు	186	469	
	1 850	4 888	4 177

(2) రాయలసీమ

అనంతపురం	228	303	244
బళ్లారి	233	433	277
చిత్తూరు	213	436	316
కడప	197	171	177
కర్నూలు	255	222	258
మొత్తం	1 126	1 565	1 272

నియోజకవర్గాల విభజన సలహా సంఘం

ఇండియా ప్రభుత్వం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ నేటి ఉదయం కౌన్సిల్ ఛాంబర్లో రాష్ట్రనియోజక వరాల విభజన సలహా సంఘం సభ్యులను కలుసుకున్నారు రాష్ట్రప్రభుత్వం ఎలక్షన్ కమిషనర్ శ్రీ ఎస్ వెంకటేశ్వరన్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు

ప్రజాప్రతినిధులు శాసనసభ్యులు నియోజక వరాల మార్పులను గురించి చేసిన సూచనలపై వీరు సంప్రతింపులు జరుపుకున్నారు దేశమంతటా ఈ విషయంలో ఒకే విధానం అవలంభించడాన్ని గురించి ముఖ్యంగా వీరు పరిశీలించారు

శ్రీ అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షతను నేడు ఈ కమిటీవారు సమావేశమై తమిళజిల్లాల ప్రతినిధుల సూచనలను రికార్డుచేశారు తిరిగి ఈ కమిటీ సమావేశం 24 వ తేదీన జరుగుతుంది

శ్రీ అనంతశయన అయ్యంగార్ నేటిరాత్రి చిత్తూరు బయలుదేరివెళ్లారు పదవతేదీకి మద్రాసు వచ్చి వెంటనే ఢిల్లీ వెడతారు

ఆ ద్రవిడ జస్టిస్ మండలివారు (చెన్నపురి) ఈ కమిటీవారికి ఒక నివేదికఅందజేస్తూ పల్లెల నియోజక వరాలను బస్తీల నియోజక వరాలను ఏక చేయరాదన్నారు పురపాలక సభలకు ప్రత్యేక నియోజకవర్గాలు వుండాలని సూచించారు

మద్రాసు అక్టోబర్ 6—

పాతనూతుల మరమ్మత్తుకు సబ్సిడీ యివ్వాలనే విషయమై ఆలోచించి అందుకు వినియోగంగా మద్రాసుప్రభుత్వం నిరయించిందని నేటి ఉదయం లెజిస్లేటివ్ అసెంబ్లీలో రెవిన్యూ మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

1948 49 సంవత్సర నాటి నూతుల సబ్సిడీ (పనాలకి ద పాత నూతుల మరమ్మత్తుకు సబ్సిడీలు యిచ్చే విషయమై సముగ్రంగా చర్చించి నిమ్మటనే ఈ నిరయాని ప్రభుత్వం చేసిందని కూడా ఈ సందర్భంలో రెవిన్యూమంత్రి వివరించారు

నూతన నియోజకవర్గాల విభజన ప్రణాళికకు మద్రాసు అసెంబ్లీ సమ్మతి

మద్రాసు అక్టోబరు 6—

నూతన నియోజకవర్గాల విభజనకు మద్రాసుప్రభుత్వం రూపొందించిన ప్రతిపాదనలను మద్రాసు అసెంబ్లి నేడు ఆమోదించింది

సభ్యుల విమర్శలకు సభానాయకుడు మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానంచెబుతూ మనఫిర్కా మన తాలూకా మన జిల్లా అనే స్వస్థలాభిమానాలకు ప్రజలు ఎంత త్వరగా స్వస్తిచెబితే అంత మంచిదని ప్రకటించారు

ప్రతి రాష్ట్రంలోనూ ఏకసభ్య నియోజక వరాలను మాత్రమే ఏర్పాట్లు చేయాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ స్పష్టంగా ఆదేశించడం వలనే చెన్నరాష్ట్రంలో బహుసభ్య నియోజక వరాలు ఏర్పాటు చేయబడలేదని కూడా శ్రీ గోపాలరెడ్డిగారు ప్రకటించారు

ఇంతవరకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం మాత్రమే బహుసభ్య నియోజక వరాలు కావాలని తీర్మానించింది దీనిని ఆ రాష్ట్రశాసన సభ ఆమోదించింది కూడా

ఇండియా ప్రభుత్వం చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ శ్రీ సేన్ నేడు అసెంబ్లి సమావేశంలో పాలొని దర్బారు దొరకలని పరిశీలించారు

నియోజకవరాల విభజన గురించి మద్రాసు అసెంబ్లీలో నేడు మూడవరోజు చర్చ ప్రారంభమైంది

మిస్టర్ ఎమ్ యస్ ఎ మజీద్ డాక్టర్ ఎన్ రామచంద్రరావు శ్రీ వైద్యనాథయ్యర్ ప్రసంగించిన అనంతరం శ్రీ ఎమ్ అప్పారావు మాట్లాడుతూ శాసనసభలలో అధికారం పట్టణవాసులకు ఎక్కువగా చెందిందని గ్రామసులపై ఇంతగా అధికారాన్ని పట్టణవాసులపరం చేయడం మంచిది కాదని అన్నారు

తదనంతరం యస్ యల్ ఆర్ సుబ్రహ్మణ్యం తమిళ జిల్లాల నియోజకవరాలను గురించి ప్రసంగించిన పిమ్మట పళనిస్వామిగౌండర్ ప్రసంగం ప్రారంభించగానే సభ్యులు ఫలహారాలకు లేచారు

ఫలహారాల అనంతరం జరిగి సమావేశంలో శ్రీ వి కూర్మయ్యగారు పీడలు దేశపాలన చేయగలరోలేదా అనన్సమైనపని అంటూ హరిజనుల క్షేమం దృష్ట్యా నియోజక వరాల విభజనకు కొన్ని సూచనలు చేశారు

శ్రీ కడప కోటిరెడ్డిగారు కడపజిల్లాకు హెచ్చు ప్రాతినిధ్యం కావాలన్నారు రాయలసీమకు అసెంబ్లిలో మరొకసీటు వుండాలన్నారు

శ్రీ వీరన్న పడాల్ విశాఖపట్నం జిల్లాలోని గూడెం తాలూకాలోని కొండజాతులకు అసెంబ్లీలో రెండు సీట్లు కేంద్ర ప్రజా ప్రతినిధుల సభకు ఒక సీటు రిజర్వు చేయాలని కోరారు

మిస్టర్ అబ్దుల్ హమీద్ ఖాన్ ప్రజాస్వామికం పేరుతో ఇప్పుడు అధికారంలో వున్నవారే ఎప్పుడూ తిష్ఠవేయడానికి ప్రయత్నించరాదని ... జైన పురికి ఎక్కువ సీట్లు కావాలన్నారు

ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ మహమ్మద్ యిస్మాయిల్ క్యుములేటివ్ వోటింగ్తో బహుసభ్య నియోజకవర్గాలు కావాలన్నారు అనేకమంది మైనారిటీలతోపాటు ముస్లిం మైనారిటీకి ఇది ఎక్కువ సహాయం చేస్తుందనే ఆలోచనతో దీనిని అంగీకరించడంలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు అయితే హిందువులు అధిక సంఖ్యాకులుగా వున్నచోట ముస్లింలు ముస్లింలు ఎక్కువగావున్నచోట హిందువులు ప్రతినిధులుగా రాగల అవకాశాలు వున్నవనిఅంటూ అవకాశాలు అధికారాలంపనిలోనే అసలు చిక్కులు రాగలవని హెచ్చరించారు

శ్రీమతి అమ్మన్న రాజా కేంద్ర ప్రజా ప్రతినిధులసభకు సంబంధించినంతవరకు రెండు సీట్లు కేటాయించి చెన్నపురిని ప్రత్యేకంగా వుంచాలన్నారు

సభానాయకుని సమాధానం

చర్చకు మంత్రి శ్రీ గోపాల రెడ్డిగారు సమాధానం చెబుతూ దాదాపు 40 మంది సభ్యులు చర్చలో పాలొని విమర్శనలతోపాటు కొన్ని సూచనలు చేశారు సభ్యులు తమ జిల్లాల నియోజక వర్గాల విషయంలో ఎన్నికల కమిషనర్కు తగిన సూచనలు పంపించవచ్చున్నారు

కేంద్ర ప్రభుత్వం నిబంధనలు సూచనల ప్రకారం రాష్ట్రప్రభుత్వం వ్యవహరిస్తున్నందున శాసన సభ్యులను సంప్రతించలేదని విమర్శించడం సబబు కాదన్నారు వ్యక్తులు పార్టీలను దృష్టిలో వుంచుకొని నియోజక వరాల విభజన జరిగిందనే ఆరోపణ కూడా నిరాధారమన్నారు

విశాఖ ట్నానికి తగిన ప్రాతినిధ్యంలేదని జనాభాను తక్కువగా అంచనా వేశారని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు చేసిన ఫిర్యాదును గురించి ప్రస్తావిస్తూ మలబార్ నుంచి కూడా ఇలాంటి ఫిర్యాదు వచ్చిందన్నారు ఎన్నికల నిర్ణయంలో పార్లమెంటు చేసిన నియమావళిని రాష్ట్రప్రభుత్వం అనుసరించిందని కేంద్రం జారీచేసిన ఆదరుప్రకారం రాష్ట్రజనాభా 6 42 80 000 అయిన దున ఒక్కొక్క నియోజకవరానికి లక్ష నలభై ఆయిదు వేల జనాభావు దాలనే నిర్ణయం జరిగిందన్నారు అయితే సెన్సెస్ సమోదు కావడంవల్ల రాష్ట్రజనాభా కొన్ని లక్షలు పెరిగి దని కనక నియోజకవరలోని జనాభాకోటా నిరయంలో కూడా మార్పు వచ్చి దన్నారు

ఈ విధానంవల్ల కలుగుతున్న ఫలితాలను గురించి కేంద్రానికి తెలియజేస్తారా అని శ్రీ విశ్వనాథంగారు ప్రశ్నించగా ఒకదఫా రాష్ట్రజనాభాను ప్రెసిడెంటు నిర్ణయించిన తరువాత ఇక చేయగలిగిది ఏమీలేదని వస్తే జనాభా లెక్కల తయారీ వరకు వేచివుండవలసి దేనని అన్నారు

ఫిర్కాలు తాలూకాలు మొదలగు రివెన్యూ ఏరియాలను యథాతథంగా వుంచాలనే యాదంను గురించి ప్రస్తావిస్తూ రివెన్యూ యూనిట్లను విభజించకుండా ఉంచడం సాధ్యం కాదన్నారు ప్రతి నియోజకవర్గంలోనూ గరిష్ఠ కనిష్ఠ జనాభాలను మధ్యకల తేడా తగ్గించడానికి మరింతగా రివెన్యూ డివిజనుల విభజన తప్పదన్నారు

(ప్రభుత్వ ప్రతిపాదనలలో దాదాపు 50 ఫిర్కాలు విభజించబడినవి)

ఉత్తర ప్రదేశ్ లోవలెనే బహుసభ్య నియోజక వరాలను ఏర్పరచాలనే సూచననుగురించి ప్రస్తావిస్తూ తప్పనిసరిగా ఏకసభ్య నియోజక వరాలను ఏర్పాటు చేయాలని చీఫ్ ఎలక్షన్ కమీషనర్ యాచించారన్నారు ఆ రాష్ట్రం మినహా ప్రతిరాష్ట్రం ఏకసభ్య నియోజక వరాలనే ఏర్పాటు చేసుకున్నవన్నారు మైనారిటీలుగా వున్న ముస్లింల విషయంలో ప్రస్తుత తీవ్రపరిసితులలో ఏమీ చెప్పడానికి వీలులేదంటూ నేటి వాతావరణం మారుటకు కొంతకాలం వ్యవధి అవసరమన్నారు అయితే ఏక సభ్యనియోజక వరాలు మైనారిటీలకు మెజారిటీకి కనువిప్పు కలిగించగలవని పేర్కొన్నారు 1951 ఎన్నికల అనంతరం వాతావరణంలో చాలా మార్పురాగలదన్నారు

ఏక సభ్య నియోజక వరంలో ప్రతి సభ్యుడు క్రిస్టియనులు ముస్లింలు ఇతర అన్ని తెగల అభిమానాన్ని చూరగొనవలసి వుటుదన్నారు వయోజన వోటర్లను చేర్చడంవల్ల రాష్ట్ర జనాభా అదనంగా 14 లక్షలు పెరిగిందన్నారు మొదట రెండుకోట్ల 59 లక్షలమంది వోటర్లు వుండగా ఇప్పుడు రెండుకోట్ల 73 లక్షల 45 వేలమంది వోటరు లున్నారు

ఏ ఒక్క ప్రాంతానికి పైచేయి అంటూ యివ్వలేదన్నారు ఒక్కొక్క నియోజకవరం 125 వేలు మొదలు 175 వేల వరకు జనాభా కలిగివున్న దన్నారు నియోజకవరాల జనాభా రాష్ట్రం అంతటా ఒకేవిధంగావుండాలి కాని జిల్లా జిల్లాకు మార్పుచేయడం సాధ్యం కాదన్నారు పరిపాలనా సౌలభ్యం కొరకు ఏర్పరచిన ఫిర్కాలు తాలూకాలు జిల్లాలను దృష్టిలో వుంచుకొని స్వస్థలాభిమానాలు పెంచుకొనడంవల్ల ప్రయోజనమువుండదు అందరూ ఒక్కటేననే అభిప్రాయం పెంపొందాలి ఎన్నికల్ని దేశారు సభ్యుల సూచనలు పరిశీలించడానికి ఇంకా వ్యవధి చాలా వున్నదని, ఎన్నికలు త్వరగా జరగాలని ప్రధాని పండిట్ నెహ్రూ అభిప్రాయపడుతున్నారని వచ్చే వర్షాల అనంతరం రిజర్వుసీట్ల విషయం ఏమౌతుందో చెప్పడానికి వీలులేదని ఎన్నికల నిర్వహణ విధానాన్ని గురించి కేంద్రం తయారు చేసిన బిల్లుపై సభవారి అభిప్రాయం తెలుసుకొనడానికి అవకాశం వున్నదీ లేనిదీ అప్పుడే చెప్పడ సాధ్యంకాదన్నారు

ఆంధ్ర విశ్వవిద్యాలయం

యం యస్ సి (రిసెర్చి) డిగ్రీల బహూకరణ

వాల్తేరు అక్టోబర్ 6—

ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ క్రింది ప్రకటన చేస్తున్నారు —

దిగువ పేర్కొన్న అభ్యర్థులు ఆయా విషయాలపై తమ పరిశోధనా ఫలితాలను వివరిస్తూ ప్రతిపాదించిన థీసిస్లను పరిశీలించి పరీక్షాధికారవరంవారు చేసిన సిఫార్సుల ననుసరించి రిసెర్చి యం యస్ సి డిగ్రీలను యివ్వడానికి నిర్ణయించడమైనది:

కె వి సాంబశివరావు —(యం యస్ సి బాటనీ) ఫస్టుక్లాస్

బి జె యస్ యస్ ఆర్ ఆంజనేయులు (యం యస్ సి జియాలజీ) ఫస్టుక్లాస్

సి రాధాకృష్ణమూర్తి (యం యస్ సి ఫిజిక్స్) ఫస్టుక్లాస్

యస్ అప్పలరాజు (యం యస్ సి కెమిస్ట్రీ) ఫస్టుక్లాస్

కె యల్ నారాయణమూర్తి (యం యస్ సి జియాలజీ) సెకండ్క్లాస్

జె శివరామకృష్ణరావు (యం యస్ సి జియాలజీ) ఫస్టుక్లాస్

ఎ భాస్కరరావు (యం యస్ సి కాజియాలజీ) ఫస్టుక్లాస్

టి వి యస్ యస్ అప్పారావు (యం యస్ సి జియాలజీ ఫస్టుక్లాస్

యస్ వి యల్ నారాయణరావు (యం యస్ సి జియాలజీ) ఫస్టుక్లాస్

ఓ వి వి రాధాకృష్ణమూర్తి (యం యస్ సి జియాలజీ) ఫస్టుక్లాస్

యం సూర్యనారాయణ (యం యస్ సి కెమిస్ట్రీ) ఫస్టుక్లాస్

వి పాండురంగరావు (యం యస్ సి కెమిస్ట్రీ) ఫస్టుక్లాస్

మాయ మెజస్ట్రేట్ చేసిన మోసం

పాట్నా అక్టోబర్ 5—

మోసంచేసి నాలుగువేల రూపాయిలను కాజేసిన ఉదంతం ఒకటి ఇక్కడ బయలుపడింది ఒక యువకుడు డిప్యూటీ మేజస్ట్రేటునని చెప్పి ఫార్లోని ఒక ధాన్య వర్తకుని దగ్గర 4 000 రూపాయిలు ఇవ్వవలసి వున్నదని చెప్పి ... అప్పు పుచ్చుకుని పాట్నా సెక్రటేరియటు వరకు తీసుకు వచ్చి కాగితాలు తెస్తానని చెప్పి లోపలికివెళ్ళి తిరిగిరాలేదట

"మీకు కావలసింది పొందండి లేదంటే బహుమానము రు 1000/-

ఏమి కోరుకున్నా ఇక్కట్టులోవున్నా దుఃఖంలో వున్నా వరే భయపడవద్దు మరియు పోయిన వస్తువులు రాబట్టు కొనేందుకు పరీక్షల్లో ప్యాసైయ్యేందుకు మీ కోరికలు నెరవేర్చుకొనుటకు విరోధిని సాధించేదుకు వెంటనే మా మాజిక్ ఉంగరానికి వ్రాయండి దీనికి మాంత్రిక శక్తులు కలవు విలువ రు 12/ 3 ఉంగరాలు రు 2/4/ ఉంగరం పనిచేయకుంటే రు 1 000/ బహుమానం

Shree Mahamuni Jyotish Ashram
A.R.M. Putli Carm Amritsar

ఆయుర్వేదాచార్య శిష్టాసుబ్రహ్మణ్యశాస్త్రిగారి పంచబాణ రసాయనము (ఇంద్రియ బలమునకు దివ్యౌషధం) 10 రోజులకు 20 మాత్రలు రు 5 0 0 క్యాటలాగు పుచితము
ఆంధ్ర రత్న ఆయుర్వేద నిలయము
బ్రాడిపేట గుంటూరు

ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన
రతిక్రీడయందు సాటిలేని ఆనందమిచ్చును వలుచబడిపోయిన వీర్యము గట్టిపరచును విరాకచెందిన వృద్ధులయందు శక్తి ఉత్సాహము విచ్చును డబ్బా వెల రు 2 8 0
మదనమంజరి ఫార్మసీ
184 వైబాజారురోడ్డు మద్రాసు
బెజవాడ శ్రీనివాస మెడికల్స్టోర్సు పార్కురోడ్డు
రాజమండ్రి ఈశ్వరదాస్ఆకో మెయిన్రోడ్డు
నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ ట్రంకురోడ్డు

సినిమా నటులు!

సినిమా చలన చిత్రములో నటించి నెలకు 100 మొదలు 1500 వరకు సంపాదించ దలచిన మాకు వ్రాయుము ఎక్కువ చదువులేకున్నను సంగీతము నాట్యముల పరిచయము లేకున్నను పరవాలేదు స్త్రీలు పురుషులు వ్రాయవచ్చు ఇంగ్లీషులో వ్రాయండి
డైరెక్టరు
BOMBAY FILM SERVICE
(A P M) Box No 5 Jullunder City

రు. 300/- మొదలు రు. 500/- సంపాదించ వలెనంటే వివరములకు వ్రాయండి మీ విరామసమయాల్లో పని చేసి నెలకు రు 300/- మొదలు 500/- వరకు సంపాదించవచ్చును
SWISS WATCH SUPPLIERS
Putlighar AMRITSAR.

మెన్సు: నిలచిపోయినదా ఋతూదయమును
పేటంటుమందు ఒక రోజులో మామూలు స్రావము కలిగించును చెడచేయదు ఏకారణముచేతనైనను యిక్కట్లు కలిగినపుడు గ్యారంటీ చికిత్స రు 5/ మేలు రు 20/ వి పి 0 14 0
ఉదయుని క్షేమకరమైన జన్మనిగ్రహము తాత్కాలికము రు 3/ శాశ్వతము రు 6/ వి పి 0 14 0
వరిబీజవృద్ధి వరిబీజము బోదకాలు బుడలు వగైరా వ్యాధులకు విషకర్ తైల్ దివాకర్ బతి ఒక వారంలో నివారించును రెండు మందులు రు 6 8 0 వి పి 0 14 0 గ్యారంటీ ఔషధాలు
KAVIRAJ S K CHAKRAVARTY (AP)
126/2 H zra R d C lcutt 26
Sto ki t MILTON & MILLER
1 7 Bro dw y MADRAS
SHAH & CO M ngalo



ఉబ్బసం మందు

వెంటనే జబ్బును పోగొట్టును తాత్కాలిక ఉపశమనం మాత్రమే యిచ్చే యితర మందుల వంటిదిగాదు ఈమందు తీసుకొంటే తిరుగులేదు ఉబ్బసము ఊపిరితిత్తులజబ్బు: కడుపునొప్పి మూలవ్యాధులకునుగూడా ఎంతకాలంగా వున్నా తప్పక పోగొట్టును ధర రూ 12/

కంటిలో పొరలు (ఆపరేషన్ లేకుండా)

ముదిరినా ముదరకున్నా అతి వృద్ధులకును కూడా శాశ్వత పోవును పడక పెటవలసిన పనిలేదు ధర రూ 19/ ఇంగ్లీషుహో వ్రాయండి
Himalaya Chemical Pharmacy,
(A.P.M.) HARDWAR (U P)

అపూర్వమైన గొప్ప విడుదల

7-10-50 నుండి
చిత్రా టాకీస్లో
హాస్యనట చక్రవర్తులు
గోప్ అండ్ యాకూబ్
నటించిన
జె వి ప్రొడక్షన్సువారి
అద్భుతమైన సంగీతముతోకూడిన
మెహర్బానీ
హాలీవుడ్ నిర్మాణము ప్రకారం తయారైన హాస్యరస చిత్రము
బేగంపారా అజిత్ ఇందూ కక్కూ నటించినది
ప్రతిదినము 3 ఆటలు ★ మామూలు ప్రకారం అడ్వాన్సు బుకింగు కలదు
బొంబాయిలో దిగ్విజయంగా 28 వారములు ప్రదర్శింపబడి యిప్పుడు ఢిల్లీలో 8 వ వారం ప్రదర్శింపబడుచున్నది మీరు యీ చిత్రాన్ని చూడకుండా ఉండగలరేమో చూస్తాం!
పైన్పిలిమ్సు (బెంగళూరు) వారివిడుదల



తోటలోనే ప్యాక్ చేయబడిన స్పెన్సర్ ఎర్రమార్కు తేయాకు మీకు తోటలోని అప్పుడు కోసిన ఆకు వలెనే అందుచున్నది
ఏరి, సమకూర్చిన ప్రథమతరగతి నీలగిరి తేయాకు
"స్పెన్సరు కంపెనీ ఇండియా అంతట కలదు"

త్వరలో పూర్ణారోగ్యము పొందాలంటే?
యిదే మార్గము
కన విష గంధకాదులు వెగటు వాంతి వికారములేని దివ్యౌషధము
15 రోజులలో గుణ నివారణ
కుష్ఠు, బొల్లి, సుఖ రోగములకు
గ్యారంటీ చికిత్స
ఇంగ్లీషు తెలుగు తమిళ ... లో తెలియజేయుడు
అమృత పార్మసీ
చర్మరోగ చికిత్సాలయము
బ్రాంచి: — రాజమండ్రి గోదావరి రేవు ఎదుట
హెడ్ ఆఫీసు మారుటేరు ప గో జిల్లా

పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రథమ విడుదల
భీమవరం మారుతిలో
ఆదివారం 8-10 50 నుంచి ఎల్లైడ్ ప్రొడక్షన్సు వారి
"పరమానందయ్య" శిష్యులు
ప్రొడ్యూసర్ డైరెక్టర్ కె శివరావు

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
హెడ్ ఆఫీసు 107 108 బ్రాడ్వే మదరాసు బ్రాంచ్ 11 మంగేశవీధి టి నగర్
వజీకర 4116 వీర్యవృద్ధిని కలిగించును ఫోను 88046
స్పెషల్ మలబార్ చికిత్సలు ద్వారా ఎకిచ్చిన నవరక్కిళి
వాతరోగములకును ఉన్మాదమునకును ప్రత్యేక చికిత్సలు క్యాటలాగు ఉచితముగ పంపబడును

ఆంధ్ర ప్రభ

వివిధవ్యాసానుబంధం

★ కాకతీయులనాటి ఆంధ్ర శిల్పకళా క్షేత్రం-హనుమకొండ ★

మైనంవలె మెత్తబడి, బంగారువలె సాగి దివ్యదర్శన మిస్తున్న నాణెమైన నల్లరాతి రూపాలు

శ్రీ
పి. వి. పతి

కాకతీయులకు రుద్రుడు కులదైవం. శివభక్తులైన కాకతీయ సామ్రాట్టులు తమ రాజధానీ నగరంలో అద్భుతమైన శివాలయాన్ని నిర్మించారు. నేడు ఆ రాజధానీ నగరంలో కాకతీయ మహా వైభవానికి నిదర్శనంగా మిగిలివున్నది ఆ శివాలయం ఒక్కటే. ఈ ఆలయమైనా ఆ తరువాత చెలరేగిన హిందూ-మహమ్మదీయ సంఘర్షణలలో గాయపడి, క్షతగాత్రంతో, వికలాంగంగా నేడు మనకు ప్రత్యక్షమౌతున్నది.

నేడు తెలంగాణమని వ్యవహరించబడుతున్న ప్రదేశం యావత్తు నాటి కాకతీయ రాజ్య భూభాగమే. కాకతీయుల శిల్ప, చిత్ర కళా సౌభాగ్య సంపదలకు తార్కాణంగా అనేక శిథిల దేవాలయాలు తెలంగాణ మంతటా చెల్లాచెదరుగా నేటికీ కంటబడతవి. అనుమకొండయందున్న వెయ్యి స్తంభాలమండపం కాకతీయులనాటి శిల్పకళా విభవాన్ని వేనోళ్ల చాటుతుంది, ఇందులో మూడు దేవాలయాలు ఒక మహామంటపమున్నవి. శివుడు, విష్ణువు, సూర్యుడు ముప్పేరగా మూడు ఆలయాలున్నవి. సింహద్వారం వద్దనున్న తెలుగు కన్నడ శాసనాన్నిబట్టి ఈ దేవాలయ నిర్మాణ కాలాన్ని తెలుసుకోవచ్చు. ఈ శాసనం క్రీస్తుశకం 1163వ సంవత్సరం నాటిది. కాకతీయులు మూడు వందల యేండ్లు రాజ్యపాలనం చేశారు. వారిచే నిర్మించబడిన దేవాలయాలు, రాజప్రాసాదాలు మొదలైనవి నేటికీకూడా ఆనాటి వారి శిల్ప రామణీయకతకు నిదర్శనాలు.

(మరికొన్ని చిత్రాలు 12 వ పేజీలో)



కాకతీయ శిల్పుల చేతిలో నల్లరాయి మైనంవలె మెత్తబడి, బంగారు తీగవలె సాగేది. వారి శిల్పచాతురికి నికషమనదగిన నల్లరాతి ద్వారతోరణం



చిన్న చిన్న మంటపాలతో, అత్తరుదానులవంటి చెక్కడాలతో కనులపండువుగా కనిపిస్తున్న వేయి స్తంభాలగుడి వెలుపలిగో

ఇప్పటి వరంగల్లునుంచి హనుమకొండ శివార్లవరకు వెళ్ళేదారిలో తరచు కానవచ్చే గుట్టలమధ్య, పెద్ద గుండ్లమధ్య, చిన్న చిన్న గుళ్ల గోపురాలతో ముచ్చటకలిగించే పల్లెపట్లు

నాసిక్ కాంగ్రెస్

—జయాపజయాల సమీక్ష

శ్రీ
ఉన్నవ లక్ష్మీనారాయణ

ఏమి కొంప మునుగుతుందో అనుకొన్న నాసిక్ కాంగ్రెస్ మహాసభ గజ శ్రద్ధవలె ముగిసింది. జవాహర్‌లాల్ నెహ్రూ కాంగ్రెస్ తనకు అనుకూలంగా తీర్మానించకపోతే తాను వర్కింగ్ కమిటీలో సభ్యత్వమంగీకరించననీ, ఇండియా రిపబ్లిక్ మత ప్రాతినిధ్యాల కతీత మన్న మూలసిద్ధాంతమే మారిపోయేయెడల తాను ప్రధానిత్వమే అంగీకరించననీ, పాకిస్థాన్, కొరియా సమస్యలపట్ల శానవలంబిస్తున్న పద్ధతినిగురించి స్పష్టమయిన అభిప్రాయం కాంగ్రెసు వెల్లడించి తీరవలసిందనీ వచేవడే చెప్పడంచేత ఏమోవిపత్తురాబోతున్నదని భావిస్తున్న దేశీయు లనేకులు కల్లోలం జెందసాగారు.

ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వా ధ్వాన్నంగా నున్న పసి కేంద్రంలో ఆ ఇద్దరు వ్యక్తులే తేచపోతే దేశం చీలిపోయి విచ్చిన్నమైపోగలదని భయమొందుతున్నారు. పాకిస్తాన్ గొడవ లలా వుండగా బెంగాల్ రాష్ట్ర కమిటీలో కల్లోలాలు. ఆంధ్రలో అంతః కలహాలు. పంజాబులో శిక్కుల అసహాయోద్యమం. హిందూమహాసభ, స్వయంసేవక సంఘం, సోషలిస్టుల సత్యాగ్రహోద్యమాలు. కమ్యూనిస్టుల ఘోరమార్గాలు దేశాన్ని చికాకు పరుస్తుంటే కాంగ్రెస్‌లో అంతః కలహాలవల్ల స్వరాజ్యం అంత్యావికేసని భయపడ్డవారుచాలామందివున్నారు. దానికితోడు కాంగ్రెస్ అధ్యక్షుడుగా టాండన్ ఎన్నికోవన్యాపాలు లేని అలజడి పుట్టించినవి. కాంగ్రెసు చావడమో బ్రతకడమో నాసిక్‌లో తేలిపోతుందని టాండన్ ఒక బాంబును పత్రికలలో విసరేవరకు ఈ రాముడు భీముడై ఏదో అఘాయిత్యం చేయబోతున్నాడనే అనుకున్నాము.

కాని, వర్కింగుకమిటీ విషయ నిర్ణయసంఘంలో పెట్టదలచిన తీర్మానాలన్నీ తు. చ. తప్పకుండా గాంధిమహాత్ముని సిద్ధాంతాలపై నడుస్తూ, ప్రధానమంత్రి వైదేశిక విధానాన్నేగాక దేశపాలనా విధానంలో అవలంబించబడుతున్న పద్ధతులన్నిటినీ కూడ ఏకవాక్యంతో అంగీకరించింది. టాండన్ అధ్యక్షుడుగా నున్నప్పుడు కూడ మూలనుంచి కూడ వ్యతిరేకధ్వనియే వినబడలేదు. అన్నిటికంటె మిన్నగా మన దేశానికి మత ప్రాతినిధ్యాని కతీతమయిన రిపబ్లిక్ తప్ప గత్యంతరమేలేదని స్పష్టీకరించబడినప్పుడు గాంధి మహాత్ముని విధానం భారతీయుల కెల్లరకూ ఎట్లు శిల్యగతమయినదీ స్పష్టపడింది. కాని, ఒక్క విషయం మాత్రం మనం మరచిపోతున్నాము. గాంధి మహాత్ముడు నిషేధించినది మతావేశాలు, ద్వేషాలతో కూడిన మతోన్మాదాన్ని మాత్రమే. గాంధి మహాత్ము డెన్నడూ జీవితాన్ని ఆధ్యాత్మికమని అనాధ్యాత్మికమని అరగోడలుపెట్టి విభజించలేదు. రాజకీయ జీవితంలో నీతికిని పవిత్రతకూ స్థానంలేదని నవీన రాజకీయవేత్తలలో ఆయన చేరడు. ఆయన కోరినది రామరాజ్యంగాని, పట్టిరాజ్యంగాదు. ఐహికాముష్మికాలను ఏర్పరచి వర్తించుచుండడంచేత మనం స్వరాజ్యంవచ్చిన తరువాత దారితెన్నూలేని అగాధంలో బడిపోయినాము.

నాసిక్ కాంగ్రెసులో మనమందరమూ పరిష్కరించి తీరవలెనని కోరిన సమస్య, కాంగ్రెసులోని అంతఃకలహసమస్య. ధరలు పెరిగిపోయినవి. రూపాయలు చిల్లపెంకులు మాత్రం కూడా విలువలేకుండాబోయినవి. తినుబండారాల ధరలు పెరిగినవవి. కూలీ రేటు, కూలీ పెరిగిందవి. ధాన్యపు ధరలు కార్మిక కర్షకనాయకులు మంత్రులను కీలుబొమ్మల జేసి ధరలు పెంచారు. మధ్యరకపు జీతాలవాండ్లంతా నలిగిపోయినారు. ధరలు పెరిగిన అవకాశం చూచుకొని కమ్యూనిస్టులు సోషలిస్టులు కల్లోలాలు పుట్టించారు. కంట్రోలు లేకపోతే ధరలు పెరిగినవి. తీసివేస్తే వస్తువే కనపడక ధరలంతకంటే పెరిగినవి. ఎవ్వరూ కంట్రోల్ ధరకు అమ్మనూలేదు, ఎవ్వడూ కొననూలేదు. రేషన్ షాపులలో వస్తువు అమ్మడం అసలేలేదు. వాటిని బ్లాకుమార్కెట్ ధరలకు హోకర్లచేత అమ్మించడమే. బీదవాడి మొదలు భాగ్యవంతునివరకూ రేషను మాత్రమే తిన్నవాడు ఎవడూలేడు. రేషను విషయంలో, కంట్రోలు విషయంలో ప్రభుత్వంవారి ఉత్తరువు లన్నీ నిరర్థకమే. మహానాయకులు నేరస్థులను కొడతాం, కరుస్తామనడం తప్ప, ఎవరికీ శిక్షలు లేవు. కర్మంకాలక ఎప్పుడయినా ఒక పోలీసు చర్య తీసుకోదలచుకుంటే ఏ కాంగ్రెసు నాయకుడో వచ్చి అడ్డుపడతాడు. నఖశిఖ పర్యంత అవినీతి తప్ప న్యాయమన్నమాట లేదు. అనరాదుగాని కాంగ్రెసు పెద్దలు, పిన్నలూ ఏకరాశికే వచ్చారు. కొందరు వోట్లకోసం, కొందరు సామ్యవాదసిద్ధాంతములమనే పేరుకోసం దుష్టుల నందరినీ విచ్చలవిడిగా దేశంమీదికి తగిలి పూరుకున్నారు. పాపం పండిత నెహ్రూగారి బుద్ధులు కాదనే మాటకూడ అబద్ధమనిపించింది. దేశమంతటా హాహాకారాలు పుట్టినవి. ఇంకా నాయకులు ప్రతిక్రియలకై ప్రతివారు వేసినమందల్లా వికటించడందప్ప, పట్టింది ఒక్కటీ కనపడలేదు. ముఖ్యా రాజకీయాలే దీనికంతకు మూలకారణమని నిర్ధారణచేశారు. అంతే ముఖాగట్టుని చాయుట దెవరు?

ఇంతలోనే కాంగ్రెసు ఎన్నికలు వచ్చినవి. ఈ ఎన్నికలయినా చక్కగా జరిగి ముఖాల కళత్తి వనుకున్నాం. ఇది మొండికాత్యం. ఉదాహరణకు పాతమంత్రులు, కొత్తమంత్రులు, కాబోయే మంత్రులు, వారివారి పక్షాలతో సహా దేశంమీద పడ్డారు. సాధారణంగా పీనల్‌కోడ్డులో ఏశిక్షను వదిలిపెట్టకుండా అచరణకు పెట్టారనే అంటారు. ఇక దానిమీద విచారణకర్తలు బయలుదేరారు. అయితే తక్కువ తిన్నదెవరూ? ఏ ముఖాలోనూ లేకుండా ఎవరున్నారు. నెహ్రూ దీర్ఘంగా యోచించారు. ప్రపంచంలోని ప్రజాస్వామ్య రాజ్యాంగాలనేకం చదివినవాడు. కాంగ్రెసు తరపున అభ్యర్థుల నియమించడం, ఎన్నికలు జరపడం మొదలయిన అధికారాలు రాజకీయాలన్నీ కాంగ్రెసు చేతుల్లోనుంచి తీసివేతామన్నారు. ఎవరిచేతులో పెడదామని ఎపెల్ అడిగారు. మరి పక సంఘానికి అధికారమిస్తామన్నారు. పండిట్‌ను వేరు దానిలో సభ్యుల నెవరినిపెడత మనిపటేల్ మెల్లిగా అడిగాడు.

ఈ సందర్భంలో వెనకటి కథ జ్ఞాపకానికి వస్తుంది. ఏసుక్రీస్తు కాలంలో వ్యభిచారులను

(మిగతా 11 వ పేజీలో)

నింగినుంచి నేలకు రాలే నిప్పుగోళం — ప్రేలుతున్న యాటంబాంబు

యాటంబాంబుల దాడి జరిగితే ఆ విలయంనుంచి మానవాళిని రక్షించ డానికి ఉపాయ మేమీ లేదని పేరుమోసిన వైజ్ఞానికులు పెక్కు మంది ప్రకటించారు. అయినా, ముందుగానే తగు కట్టుదిట్టాలు జాగ్రత్తగా చేసినట్టయితే చాలామందికి ప్రాణాపాయం రాకుండా కాపాడవచ్చునని వివరిస్తూ, తన పౌర రక్షణ శాఖోద్యోగులకోసమని అమెరికా ప్రభుత్వం ఇటీవల ఒక కరపత్రాన్ని ప్రకటించింది. ఆ కరపత్రంలో పొందుపరుపబడిన సాంకేతిక విషయా లన్నింటిని చక్కని భాషలో సామాన్య ప్రజలందరికి అర్థమయ్యేటట్టు "విలియం లారెన్స్" 'న్యూయార్క్ టైమ్స్' పత్రికలో అయిదు వ్యాసాలు వ్రాశారు. "న్యూయార్క్ టైమ్స్" సౌజన్యంతో ఆ వ్యాసాలను "ఆంధ్రప్రభ" వారం వారం ప్రచురిస్తున్నది. ఆ వ్యాస పరంపరలో ఇది రెండవ వ్యాసం. —ఎడిటర్.

ఇటీవల మన ప్రజలలో ఎక్కువ ఆందోళన కలిగిస్తున్న అంశం పిల్ల యాటంబాంబుల సంగతి.

యాటంబాంబులో ఉపయోగించబడే ప్రేలుడు పదార్థం ఒక కిలోగ్రాము యురేనియం 235 లేదా ప్లూటోనియం ఇరవై వేల టన్నుల ట్రైనైట్రోటోలూన్ గల విధ్వంసకశక్తికి తుల్యమై ఉంటుందని ఇదివరకే తెలుసుకున్నాము దీని నిష్పత్తి 20,000000: అని కూడా తెలుసుకున్నాము. ఇట్టి పరిస్థితిలో ఈ పిల్ల యాటం బాంబుల గొడవ రావడంతో ప్రజలు ఎంతో గందరగోళపడుతున్నారు ఈ పిల్ల యాటంబాంబుల బరువు కొంచి పౌనులు మించి ఉండదని. వీటిని దేశంలోకి దొంగతనంగా తరలించుకు రావడం అతి తేలిక అని, వాటిని ఏక కాలంలోనే అన్ని ముఖ్య నగరాలలోను ప్రేల్చడం సుసాధ్యమేనని ప్రజలు భయపడడం ప్రారంభించారు.

ఇంత పచ్చి అబద్ధం, ఇంతకంటె కల్పన వేరొకటిలేదు. చిన్న సైజు "పిల్ల యాటం బాంబుల" నిర్మాణం అసాధ్యమని అమెరికా ప్రభుత్వం ప్రచురించిన కరపత్రంలో అతి స్పష్టంగా పేర్కొనబడింది.

అమెరికా ప్రభుత్వం ఇలా హామీ యివ్వడానికి సహాయకమైన ఆధార సాక్ష్యం కొంత కలదు.

యాటంబాంబును న్యూట్రానుల తోడ్పాటుతో ప్రేల్చవలసివున్నది. అంటే ఈ న్యూట్రానుల తోడ్పాటుతో యురేనియం 235 లేదా ప్లూటోనియం పరమాణువులు, గొలుసుకట్టుగా నిరంతరాయంగా ఒక సెకనులో పదిలక్షోవంతు స్వల్పవ్యవధిలో బిలియన్ ట్రిలియన్ పరమాణువులవంతున విచ్ఛేదమవుతాయి.

పైగా ఈ న్యూట్రానులు సెకనుకు లక్షమైళ్లకు మించిన వేగంతో ప్రయాణంచేస్తూ, కొంత మందంగల ఎట్టి పదార్థంలోనుంచి అయినా అవి చొచ్చుకుపోతూ వుంటాయి, అయితే లోపలి పదార్థం ప్రేలకుండా చేయడానికి చాలినన్ని న్యూట్రానులు బయటికి పారిపోకుండా కట్టుదిట్టం చెయ్యడానికి ఒకేమార్గంవుంది. ఆ బాంబుగర్భంలో ఈ న్యూట్రానులు చొచ్చుకుపోవడానికి వీలు లేనంతగా ప్రేలుడు పదార్థాన్ని చేర్చడమేకాని అన్యంకాదు.

ఈ మొత్తాన్ని ఇంగ్లీషులో "క్రిటికల్‌మాస్" అంటారు. అంటే ఇంతకు తక్కువపదార్థంవుంటే యాటంబాంబు ప్రేలదన్నమాట.

కాని ఒక పద్ధతిలో 'న్యూట్రాన్ రిఫ్లెక్టర్'ను ఏర్పాటుచేయడంద్వారా పైనుంచి పారిపోయే న్యూట్రానుల సంఖ్యను తగ్గించవచ్చు. అందువల్ల ఈ కనీస మొత్తాన్ని కూడా కొంత వరకు తగ్గించవచ్చునని భావన, కాని ఈ తగ్గించడం అంతలెక్కలోకి రాదగినదికాదు.

అలాగే ఒక బాంబులో ఉపయోగించదగిన పదార్థం గరిష్ఠ పరిమితికూడా నిర్ణయమయ్యే ఉంటుంది. ఎందుకంటే ఈ గరిష్ఠ ప్రమాణానికి మించిన మొత్తం ఒకచోటచేరితే దాని అంతట అది వెంటనే బ్రహ్మాండంగా ప్రేలిపోతుంది.

ఈ "కనీసం మొత్తం" ఎంతో అతి రహస్యమైన అంశంగా కాపాడబడుతున్నది. అయినా మాటవరుసకు ఇది పది కిలోగ్రాముల యురేనియం 235 లేదా ప్లూటోనియం అనుకుందాం. అంటే ఇంతకు ఏ కొంచెం తక్కువ అయినా న్యూట్రానులు పారిపోకుండా నిలుపడం గగనమైపోతుంది. అప్పుడు అసలు ప్రేలుడు జరగడానికే అవకాశం లేదు.

ఇది ఇలా ఉండగా పదికిలోగ్రాముల పదార్థాన్ని ఒక్కచోట చేర్చగానే ఈ న్యూట్రానుల సంఖ్య, తనంతతాను అసంఖ్యాకంగా వృద్ధి అవడం ప్రారంభమవుతుంది. మరుక్షణంలో కాదు—ఒక్క క్షణంలో పదిలక్షలోవంతు స్వల్పాతిస్వల్పతమ వ్యవధిలో ఇది ప్రేలిపోవడం ప్రారంభమవుతుంది.

అందుచేత యాటంబాంబును ప్రేల్చాలంటే ఒక కిలోగ్రాము ప్రేలుడు పదార్థాన్ని, తొమ్మిది కిలోగ్రాముల పదార్థంతో, ఒక టైమింగ్ మీట తోడ్పాటుతో బాంబును క్రిందపడవేసిన తరువాత, దగ్గరకు తీసుకువచ్చి కలపవలసి వున్నది.

కావాలంటే. తొమ్మిదేసి కిలోగ్రాములు కల రెండుముక్కలనుకూడా కలపడానికి సిద్ధాంతరీత్యా వీలులేదంత అవకాశం ఉంది. అందువల్ల ఇలాంటి ముక్కలు వీలైనన్ని ఏకకాలంలో సమ్మిళితమయ్యేటట్టు చేసి అనుకున్నదానికంటె బ్రహ్మాండంగా ఈ ప్రేలుడు జరిగేటట్టు చెయ్యవచ్చు. ఈ సందర్భంలో మనం ఒక్క అంశాన్ని మరచిపోకూడదు. ఇంతపెద్ద సమ్మేళనమూ ఒక్క సెకనులో పదిలక్షలు వంతుకల వ్యవధిలో జరిగిపోవాలని, ఆ తరువాత బాంబు దానంతటదే ప్రేలిపోతుందని మనం గుర్తులో ఉంచుకోవాలి

కాగా, ఈ రెండు ముక్కలూ కలుసుకోవడమే బాంబు ప్రేలడానికి ప్రధానం. అందుకు ఒక్క క్షణంలో పదిలక్షల వంతు వ్యవధి చాలు బాంబు ప్రేలడం ప్రారంభమైనతరువాత అన్నిటికన్నా ముందుగా కలుసుకున్న పదార్థాలే ప్రేలుతాయి మిగతా అంతా పరమాణువిచ్ఛేదం జరుగకుండానే తప్తవాయువు రూపంలో పై కెగసిపోతుంది.

ఇలినాస్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేట్ కాలేజీ డీన్ డాక్టర్ లూయీ యన్. రిడినర్ చెప్పినదానినిబట్టి, ("క్రిటికల్ మాస్") బాంబు ప్రేలడానికి కావలసిన కనీస మొత్తానికి రెండు మూడు రెట్లు ఎక్కువ పదార్థాన్ని వినియోగించి యాటంబాంబు నిర్మాణం సాధ్యంకాదని తెలుస్తున్నది

సరేనయ్యా. యాటంబాంబులో కేవలం ఈ ప్రేలుడు పదార్థం మాత్రమే వుండేటట్టయితే అది నిజానికి చాలా చిన్నదిగానేవుండి వుండాలి కాని జపానుమీద ప్రయోగించిన "మామూలు యాటంబాంబు" ప్రేలుడుశక్తే 20,000 టన్నుల ట్రైనైట్రోటోలూన్ విధ్వంసకశక్తికితుల్యంగా వున్న సంగతి మనం తెలుసుకున్నాము. ఇది ఒక కిలోగ్రాము అంటే 2.2 పౌనుల యురేనియం 235 లేదా ప్లూటోనియమ్‌కు సమానం అని కూడా తెలుసుకున్నాము.

వ్యవధి సమస్య

మొత్తంమీద నూరోవంతు పదార్థం మాత్రమే ప్రేలినదనుకుంటే ఈ "క్రిటికల్‌మాస్" కనీస మొత్తం నూరు కిలోగ్రాములు లేదా 220 పౌనులకు మించి వుండడానికిలేదు: ఒకవేళ నూటికి పదివంతుల పదార్థమైనా తప్పక ప్రేలగలదనుకుంటే ఇది పది కిలోగ్రాములు లేదా 22 పౌనులకు మించి వుండనక్కరలేదు.

ఏమైనా బాంబును సమర్థంగా ప్రేల్చవలెనంటే ఎంతో బ్రహ్మాండమైన, అతి సున్నితమైన యంత్రాలు కావాలి దీనినే మరొక మాటలో చెప్పాలంటే, ఏవో కొన్ని "బ్లాక్ బస్టర్స్" ప్రేలుడు తుల్యమైన స్థాయిలో కొన్ని పరమాణువులు మాత్రమే విచ్ఛేదమై ఆ తరువాత 2,000 "బ్లాక్ బస్టర్స్" బాంబుల ప్రేలుడుకు తుల్యమైన విధ్వంసకశక్తి బహిర్గతమయ్యే వరకు ఈ పరమాణువులను నలుముఖాల చెదరిపోకుండా నిలిపివుండాలంటే అందుకు అతి సున్నితమైన, బ్రహ్మాండమైన యంత్రాలు కావాలి.

ఇందులో ముఖ్యంగా కావలసింది. బరువైన "షెల్" అంటే పై తొడుగు. ఇది తేలికరకం అయితే అతి త్వరగా. వెంటనే విచ్చిపోతుంది. రెండవ దానిని "టాంపర్" అంటారు ఇది విశేష సాంద్రత కలిగినదై ఉండాలి. ఆ తరువాత కావలసిన సమయంలో ఈ ప్రేలుడు పదార్థపు ఈ రెండు ముక్కలు ఒకచోట కలుసుకునేటట్టు చేయడానికి ఇంకా వీలులేనంత క్లిష్టమైన యంత్ర నిర్మాణం జరగాలి.

ఈ విధంగా బాంబు ప్రేలడానికి అవసరమైన ఉపాంగాలన్నింటి బరువు ఈ "క్రిటికల్ మాస్"కు అనేకరెట్లు హెచ్చుగా ఉంటుంది. అంటే దీనిని "బి. 29 సయింగ్ ఫోర్ట్రెస్" విమానమే కాని మరొకటి మోయజాలదు. ఇంతే కాదు ఈ "టాంపర్" నిర్మాణానికి, న్యూట్రాన్ రిఫ్లెక్టర్ నిర్మాణానికి విశేష సాంద్రమైన వస్తువులు చాలా కొల్లలుగా కావాలి. పైగా ప్రేలుడు కావలసిన క్షణం, కావలసిన పద్ధతిలో జరిగేటట్టు చెయ్యడానికి ఎంతో సమర్థవంతమైన, అతిక్లిష్టమైన సున్నితమైన యంత్రనిర్మాణ కౌశలం కావాలి. అందుచేత ఇతరులకంటబడకుండా, అతి తేలికగా దొంగతనంగా తరలించుకు రాదగినపిల్ల యాటంబాంబుల నిర్మాణం పూర్తిగా అసాధ్యం.

అయితే ఈ బాంబులను ఓడలద్వారా ఏదేశంలోకైనా దొంగతనంగా తరలించుకురావచ్చు. నౌకాశ్రయాలలోనే ప్రేల్చివేయవచ్చు కాని అనుమానంఉన్న ఈ నౌకలన్నింటిని సోదాచేయడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడం ద్వారా ఇలాంటి ప్రమాదాలను అతితేలికగా అరికట్టవచ్చు.

ఇక్కడ ఒక సంగతి చెప్పవలసివున్నది ప్రేలకుండాఉన్న యాటంబాంబువల్ల మనం "గైగర్ కౌంటర్స్" ద్వారా కనిపెట్టడానికి వీలయ్యేటంత పెద్ద మొత్తంలో రేడియో ధార్మికశక్తిప్రసారంకాదు అందుకోసమే అనుమానం ఉన్న నౌకను, రేవులోకి రానిచ్చేముందు పూర్తిగా సోదా చెయ్యవలసివున్నది.

అంతపెద్ద బాంబు కాదు

ఇతోధికంగా, శక్తివంతంగా ఉండేటట్టు యాటంబాంబును నిర్మించాలంటే దానికి అర్థం ఉన్న సైజుకంటె పెద్ద బాంబును నిర్మించాలని కాదు లేకపోతే మామూలు బాంబులో కంటె ప్రేలుడు శక్తిగల పదార్థపు పరిమాణాన్ని పెంచవలెననడం అంతకంటె కాదు. ఇంతకీ కావలసింది ఇదివరకు ఉన్న పదార్థమే ఇతోధిక శక్తివంతంగా ప్రేలడం జరగడం మాత్రమే.

మాటవరుసకు ఒక్క సంగతి ఆలోచించండి. బాంబులో అమర్చబడిన పది కిలోగ్రాముల పదార్థంలో నూటికి పదివంతులు మాత్రమే ప్రేలిపోయిందనుకోండి అప్పుడు దాని విధ్వంసకశక్తి 20,000 టన్నుల ట్రైనైట్రోటోలూన్‌ను ప్రేల్చడంవల కలిగేదానితో తుల్యంగా వుంటుంది. ఒకవేళ ఏ కారణంచేతనైనా ఈ బాంబు ప్రేలుడు శక్తి నూటికి ఇరవైవంతులు అయిందనుకోండి. అప్పుడు దాని విధ్వంసకశక్తి 40,000 టన్నుల ట్రైనైట్రోటోలూన్‌కు తుల్యంగా ఉంటుంది.

అందుచేత బాంబు సామర్థ్యాన్ని పెంపొందించడమంటే దానిలో ఉపయోగపడే సున్నితమైన యంత్రనిర్మాణం మరింత సున్నితంగా, మరింత పటిష్ఠంగా ఉండేటట్టు నిర్మించడమన్న మాట, అంటే మామూలుగా జరిగేటప్పుడు కన్న ఈ ప్రేలుడు మరికొంచెంహెచ్చు కాలపరిమితి (అంటే ఎంతో ఎక్కువ అనుకునేరు సెకనులో పదిలక్షో వంతు భాగాలు మరికొన్నింటి సేపు) నిలిచి ఉండేటట్టు "టాంపర్" వగైరాలను కట్టుదిట్టంగా ఏర్పాటుచేయవలసి వున్నది అప్పుడు అనేక పరమాణువులు విచ్ఛిన్నం కావడానికి అవకాశం కల్పించడమే కాని అన్యం కాదు

యాటంబాంబును ప్రేల్చడంలో అవశ్యం జరిగితీరవలసిన కార్యక్రమంలో ఇది ఒకటి మనం నమ్మడానికి సైతం వీలులేనంత స్వల్పాతి స్వల్ప వ్యవధిలో ఇంతటి మహత్తరమైన శక్తి ప్రవాహాన్ని విడుదలచేయగలగడం అతి ముఖ్యం. ప్రేలడానికి వీలైన ఒక గ్రాము పదార్థాన్ని పేల్చడం కోసం ఒక సెకనులో పదిలక్షోవంతు వ్యవధికూడా అవసరంలేదు ఇక ఈ పదార్థం విధ్వంసకశక్తి 20 టన్నుల ట్రైనైట్రోటోలూన్‌కు తుల్యం. ఇక ఇట్టిది ఒక కిలోగ్రాము పదార్థాన్ని విచ్ఛిన్నం చెయ్యడానికి ఒక సెకనులో కోటివంతు వ్యవధి చాలు. ఇది 2,000 టన్నుల ట్రైనైట్రోటోలూన్ విధ్వంసకశక్తికి తుల్యం.

దీనిని ఏ విధంగానైనా ఒక సెకనులో పదిలక్షోవంతు వ్యవధి కొంచెం భాగం నిలిపి ఉంచగలిగితే దీని విధ్వంసకశక్తి నలభై వేల టన్నులకు తుల్యమవుతుంది. ఈ విధంగా ఒక్క క్షణంలో పదిలక్షో వంతుకు ఇంకా తక్కువ వ్యవధిని నిలపగలిగితే బాంబు విధ్వంసకశక్తి ఇంకా ఎన్నోరెట్లు పెరుగుతుంది.

ఈ సందర్భంలో అమెరికా ప్రభుత్వం ప్రకటించిన కరపత్రంలో 1945 లో నిర్మించబడిన నమూనా "టి" బాంబుకు సంబంధించిన వివరాలు ప్రకటించబడ్డాయి. అందులో పెద్దపెద్ద బాంబులను ప్రయోగిస్తే ఎలాంటి ఫలితాలు కలుగవచ్చో సూక్ష్మంగా కొంతవరకు వివరించబడ్డాయి ఇందువల్ల ప్రజలలో కలిగిన ఒక అపోహ తొలగడానికి అవకాశం కలిగింది. అదేమంటే రెండురెట్లు శక్తివంతమైన బాంబువల్ల రెండురెట్లు విధ్వంసం కలుగుతుందనే అపప్రథ. నిజానికి ఇది నిరాధారమైన అపనమ్మకం.

యాటంబాంబు ప్రేలినప్పుడు వివిధదశలలో ఎలాంటి ప్రమాదం దాపురించవచ్చునో వివిధ రకాలుగా వివరించబడింది.

మాటవరుసకు దాని విధ్వంసక శక్తి ఫలితము (ఇంగ్లీషులో బ్లాస్ట్ ఎఫెక్ట్) ఘనపరిమాణం (ఇంగ్లీషులో క్యూబ్‌రూట్)లో హెచ్చుతూ ఉంటుంది. అంటే ఏమిటో కాస్త వివరిస్తాను 1945 నమూనా బాంబుకు ఎనిమిది రెట్లు శక్తివంతమైనది అయితే దాని విధ్వంసకశక్తి 1,60,000 టన్నుల ట్రైనైట్రోటోలూన్‌కు తుల్యంగా ఉంటుంది. ఇక దాని విధ్వంసకశక్తి ప్రభావం వ్యాపించగలమేర 8×8×8 లెక్కను పెరుగుతూ వుంటుంది.

అంటే 1,60,000 టన్నుల ట్రైనైట్రోటోలూన్‌ను ప్రేల్చడంవల్ల ఎలాంటి దుష్ఫలితాలు కలుగుతాయో, ఎంతటి బ్రహ్మాండమైన నష్టంకలుగుతుందో దానికి తుల్యంగా ఆస్తినష్టం, ప్రాణనష్టం, 20,000 టన్నుల బాంబును ప్రేల్చినప్పుడు కలుగగల విస్తీర్ణానికి రెట్టింపు వ్యాప్తం కల ప్రాంతంలో కలిగితీరుతుంది.

2,00,00 000 టన్నుల ట్రైనైట్రోటోలూన్ విధ్వంసకశక్తి తుల్యమైన విధ్వంసక శక్తి హైడ్రోజన్ బాంబుకు కలదని అంచనా వేయబడింది. అంటే 1945 నమూనా బాంబుకంటె దీని విధ్వంసకశక్తి వేయిరెట్లు హెచ్చు అన్నమాట. ఇక ఇది ప్రేలడంవల్ల ఆస్తినష్టం, ప్రాణనష్టం కనీసం పదిరెట్లు హెచ్చుగా ఉంటుంది.

ఇంక దివ్యబాంబు దీని ప్రభావం, అనలశక్తి ఎంతఉంటే అంతకు అన్నిరెట్లు హెచ్చుగా ఉంటుంది. అప్పుడు 20,000 టన్నులు కాలికి చెందినబాంబు ప్రేలినప్పటికంటె. రెట్టింపు వ్యాసార్థంకల ప్రాంతం అంతటా దీని విధ్వంసకశక్తి వ్యాపించాలంటె బాంబును మనంనాలుగురెట్లు శక్తివంతంగా నిర్మించవలసివస్తుంది గాని ఎనిమిది రెట్లు కాదు

ఈ సందర్భంలో అమెరికా ప్రభుత్వం ప్రచురించిన కరపత్రంలో యాటంబాంబులు గాలిలో ప్రేలడంవల్ల, నీటిలో ప్రేలడంవల్ల ఎలాంటి ఫలితాలు కనబడతాయో అతిస్పష్టంగా, చాలా దూరం వివరించింది. ఈ ఫలితాలు ఎంత త్వరితగతిని జరిగి పోతాయంటే ఇందుకు సంబంధించిన లక్షణాలన్నింటిని, వాయువేగ, మనోవేగాలతో ఫోటోలు తియ్యగల గొప్ప కెమెరాల తోడ్పాటుతో సైతం గమనించడానికి ఎక్కడా అవకాశం లేకపోయింది.

మొదట్లో ఒక బాంబు, భూమ్యుపరితలానికి 2,000 అడుగుల ఎత్తున గాలిలో ప్రేలిపోయింది. ఇంత స్వల్పవ్యవధిలో స్వల్పవిస్తీర్ణంలో ఇంత పెద్ద మొత్తంశక్తి ప్రవాహం ఒక్కసారిగా, హఠాత్తుగా వెలువడడంతో, ఈ శక్తి మహా సాంద్రంగా ఘనీభవించినట్టవుతుంది. ఈ విరోధాలన్నింటివల్ల ఈ పదార్థం 1000,000 సెంటిగ్రేడ్ డిగ్రీలవరకు వేడెక్కిపోతుంది. ఇంతకీ మామూలుగా విధ్వంసకశక్తి హెచ్చుగా ఉండే బాంబులో ఉష్ణోగ్రతగరిష్ఠప్రమాణం ఎంతో తెలుసా? 5000 డిగ్రీలకు ఎన్నడూ మించదు

బాంబు ప్రేలేసమయానికి ఈ పదార్థం అంతా యాటంబాంబులోని గడులకు మాత్రమేపరిమితమై ఉంటుంది కదా అప్పుడు ఒత్తిడి మన వాతావరణపు ఒత్తిడి శక్తికంటె అనేక లక్షలంతలు రెట్లు హెచ్చుగా ఉంటుంది.

ఇక దాని ఉష్ణోగ్రత అపారం కావడంచేత ఎలెక్ట్రోమేగ్నటిక్ రేడియేషన్లవల్ల కొంత శక్తి పుట్టుతుంది. ఈ శక్తి ప్రసారం ఉష్ణతరంగాలైన; ఇన్‌ఫ్రా-రెడ్ తరంగాల రూపంలో మనకంటికి కనబడే కాంతిరూపంలో అల్ట్రావైలెట్. అపై తరంగాలవరకు ప్రసరించి పోతుంది రేడియేషన్‌లో చాలా భాగాన్ని బాంబును ఆచుట్టుప్రక్కల ఉండే గాలి చాలావరకు పీల్చి వేసుకుంటుంది అందువల్ల ఈ గాలి కూడా జాజ్జ్వల్యమానంగా మండిపోయేటంత వేడెక్కిపోతుంది

ఈ పరిస్థితిలో ఒక సెకనులో ఒక లక్షోవంతు కాలవ్యవధి కొంచెంగడిచిన తరువాత ప్రేలుతూ ఉన్న బాంబు రంగంలోకి ప్రత్యక్షమవుతుంది, నింగినుంచి భూమికి దిగుతున్న నిప్పుముద్దవలె జాజ్జ్వల్యమానంగా కళ్లు మిరుమిట్లు గొలుపుతూ మండిపోతూ ఉంటుంది.

ఇంక ఈ విధంగా విడుదల అయ్యే అపారమైన శక్తి ప్రవాహం ఇతరప్రాంతాలకు వ్యాపించిన కొలదీ. దారిపొడుగునా దీని ప్రభావం సోకినంతమేర గాలి బాగా వేడి ఎక్కిపోతుంది ఈ "నిప్పుముద్ద" పరిమాణం క్షణక్షణానికి పెరిగిపోతూ ఉంటుంది. దాంతో అదేనిష్పత్తిలో ఉష్ణోగ్రత, ఒత్తిడి. ప్రకాశం క్రమక్రమంగా తగ్గిపోతాయి

ఇలాగ ఒక సెకనులో పదివేలోవంతు వ్యవధి గడిచేసరికి ఈ "నిప్పుముద్ద" వ్యాసం నలభై అయిదు అడుగుల మేర వ్యాపించి ఉంటుంది. ఆ చుట్టుపక్కల వాతావరణం 300000 డిగ్రీల సెంటిగ్రేడ్‌వరకు వేడి ఎక్కిపోతుంది ఈ సమయంలో దీని దీప్తి 10,000 గజాల దూరం (దాదాపు 5.8 మైళ్లు) నుంచి చూస్తే మన మధ్యాహ్న సూర్యుని కంటె దాదాపు నూరురెట్లు జాజ్వల్యంగా కనబడింది

ఈ నిప్పుముద్ద పరిమాణం క్షణక్షణానికి పెరిగిపోతుంది. దాదాపు ఒక సెకనులో నెయ్యోవంతు కాలం పదిహేను మిల్లీ సెకన్లు గడిచేసరికి దీని వ్యాసార్థం దాదాపు 300 అడుగుల మేరకు పెరిగిపోతుంది. అప్పటికి వాతావరణం ఉష్ణోగ్రత 5000 డిగ్రీల సెంటిగ్రేడ్‌కు తగ్గిపోయింది. అయితే, దాని గర్భంలో మాత్రం ఉష్ణం ఇంకా చాలా హెచ్చుగానే ఉంటుంది.

నిప్పుముద్ద పరిమాణం ఇంకా పెరుగుతూ ఉన్నకొలది గాలిలో మొదటిసారిగా "షాక్-వేవ్" ప్రారంభమవుతుంది. మొదట్లో ఇది ఆ నిప్పుముద్ద ఉపరితలానికే పరిమితమై ఉంటుంది. కాని వేడిమిమాత్రం 300000 డిగ్రీలకు తగ్గిపోవడంతో ఈ "షాక్-వేవ్" విద్యుద్వేగంతో విస్తరిల్లుతుంది మరొక మాటలో చెప్పాలంటే ఈ "షాక్-వేవ్" ద్వారా, రేడియేషన్‌ద్వారా కంటెకూడా అమిత వేగంతో శక్తిప్రసారం జరిగిపోతుంది.

దీని వ్యాప్తి మొదట్లో సెకనుకు 15000 అడుగుల వేగంతో జరిగినా ఇది కాలక్రమేణా తగ్గిపోతూ ఉంటుంది. కాని నిప్పుముద్దకంటె ఎక్కువ వేగంతో ఇది ముందుకు సాగిపోతుంది. ఇంకొక సెకను గడిచేసరికి ఈ నిప్పుముద్ద పరిమాణం 450 అడుగులవరకు విస్తరిల్లుతుంది ఇదే దీని గరిష్ఠ ప్రమాణమని చెప్పవచ్చు. ఇప్పటికప్పుడే ఈ 'షాక్-ఫ్రంట్' ఆరువందల అడుగులు ముందుకు సాగిపోయిఉంటుంది. మరి పది సెకనులు గడిచేసరికి ఈ నిప్పుముద్ద 1,500 అడుగుల ఎత్తుకు వెళ్లుతుంది ఇక ఈ "షాక్-వేవ్" 12,000 అడుగులు ముందుకుసాగి, గరిష్ఠ నష్టం కలిగించగల ప్రాంతాన్నికూడా దాటిపోతుంది

ఒకవేళ ఈ బాంబు భూమ్యుపరితలానికి 450 అడుగులు ఎత్తుకు లోపుగానే ప్రేలినట్టయితే అలామోగార్డో దగ్గర ట్రినిటోలో జరిగినప్పుడువలె ఈ నిప్పుముద్ద క్రమంగా భూమ్యుపరితలాన్నే తాకవచ్చు అప్పుడు సాంద్రత చాలా తక్కువగా ఉంటుంది కనుక ఇది ఒక "గేస్ బెలూన్"వలె పైకిలేచి, నెమ్మదిగా బయలుదేరి ఒక్క సెకనులో వేగాన్ని వృద్ధిచేసుకుంటూ క్రమంగా గరిష్ఠ వేగాన్ని పొంది సెకనుకు మూడువందల అడుగుల వేగంతో ప్రయాణం చేస్తుంది.

బాంబు ప్రేలిన పది సెకన్లకు ఈ నిప్పుముద్ద తేజస్సు అంతా కరిగిపోయి మ్లానమైపోతుంది. ఇక షాక్-వేవ్" ఉధృతంకూడా తగ్గిపోతుంది అప్పుడు దీని ప్రమాదం ఏమీ ఉండదనికూడా చెప్పవచ్చు దాంతో బాంబు ప్రేలడంవల్ల తక్షణ ఫలితాలు ఏమీ లేకుండాపోతాయి అప్పటికి పరమాణు విచ్ఛేదం జరిగినప్పుడు వెలువడే ప్రాణాంతకమైన గామాకిరణ ప్రసారం, న్యూట్రానుల ప్రసారంకూడా నిలిచిపోతుంది.

బాంబు ప్రేలిన వెంటనే, ఊదా రంగులో ఒక పెద్ద జ్యోతి కనబడింది ముఖ్యంగా రాత్రివేళ లేత సంజ మెరుపుల్లో ఈ నిప్పుముద్దకు కొంతదూరంలో ఇది మరీ స్పష్టంగా కనబడుతుంది. ఈ జ్యోతి కొంతసేపటివరకు అలా కనబడుతూనే ఉంటుంది. అంతేకాదు. ఈ నిప్పుముద్ద అంతర్ధానమైపోయిన తరువాత ఒక్కుమ్మడిగా పైకి ఎగసే సాంద్రమేఘమధ్యంలోకూడా ఈ జ్యోతి స్పష్టంగా కనబడుతూనే ఉంటుంది. గాలిలోని నత్రజని, అమజనిలపై గామా కిరణాల క్లిష్ట రమ ప్రభావంవల్లనే ఇట్టిది సంభవమని విశ్వసించబడుతున్నది.

రైతు నాయకుడు

—శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్య

ఆచార్య **యన్. జి. రంగా**

ఆయనొక కర్మయోగి. రైతుబిడ్డగా పుట్టాడు. రైతై మెట్టాడు. రైతులకుగావే జిల్లాబోర్డు పురపాలకుడుగా, కొంతకాలం అధ్యక్షుడుగా వ్యవహరించి, అందరి మన్ననల పొందారు. వ్యవహారదక్ష అనిపించుకొన్నారు. ఎన్నికలద్వారా పెత్తనం సంపాదించినవారు కూడా నిర్యోగమూలంగా నిష్పక్షపాతంగా, సంతృప్తికరంగా, బోర్డు పరిపాలనను దక్షతగా నడుపగల్గుట సాధ్యమని ఋజువు చేశారు.

ఆ రోజులలో మా ప్రెసిడెంటెక్కడఉన్నా, సంతుష్టిగాని, బోర్డు [illegible] వారి పూరికివెళ్ళితే, ఎప్పుడు కన్పడేవారు? వో మేడలోనా? కుదరొక సుభ్రపదమైన కుటీరమందా? తనయింటికి కొంత దూపుమేరలో రోడ్డున కావలితట్టున గల భూములలో చొక్కా తీసివేసి, కాల్వనో, గట్టునో సరిచేస్తూనో చేలలోగల పసుల చేసునో, నూర్పిళ్లలో, పశువుల ఇరుగుల తోటలనే వుండేవారు. పొరుగూళ్ళనుంచి వచ్చిన పెద్దలే వింతజూచి ఆశ్చర్యపడేవారు. అల్లాగే రైతుపెద్దలైన రాజకీయ సేవకులు నాయకులు వ్యవహరించాలని నాబోధ: ఆ ప్రకారమే అవధరించినవా రీ పెత్తందారు నడుస్తూవుంటే, అటూ యిటూ తోడుకని మరిచెప్పేవరు? ఆపూటిగా పోతున్నవారెవరు? లావుకాక, అతిసన్నంగాక, ఎంతో దేహపరిశ్రమచేస్తూ, ఎల్లకాలం మిలిటరీ తర్ఫీదులో తేలినవారివలె నిటారుగా, నిశితదృగా కనబడేవారెవ్వరు? ఆయనే మన ఈతేరు వెంకట సుబ్బయ్య 1923 నుంచి 1950 వరకు వేరేవిధంగా చెక్కుచెదరని మందహాసంపు మొగం ఆయనదే.

ఆయన బి. ఏ. అందుకు చదువుతూవుండే టప్పుడె నాశిష్యులైనారు. గ్రామీణ ఆర్థిక పరిస్థితులగురించి విచారణలు సాగించుచున్న 1924 25 లో నాతో సహకారం చేసు మొదలిడినారు. పెద్దవల్లపూడి. అప్పాపురం ప్రాజెక్టుల సాధించుటకు నేనుకూడ కృషిచేస్తూవున్న 1926-34 సంవత్సరాలలో నాకు కుడిభుజంగా వున్నారు గుంటూరు జిల్లా ఇరిగేషన్ బోర్డుకు నేను 1926-31 లో అధ్యక్షుడుగా వుంటున్నప్పుడు ఆయన నాకు కార్యదర్శి, కృష్ణా- గోదావరి కమిటీల్‌మెంటు ఆర్థిక విచారణసంఘానికి నేను కార్యదర్శిగా 1928-30 లో వ్యవహరిస్తున్నప్పుడు ఆర్థిక విచారణల జరుపుట కేర్పడిన సహాయ కార్యదర్శులలోవారొక్కరు రైతాంగగణితమందు, ఆర్థికశాస్త్రమందు వారికిగల ప్రవేశం మెండు. 1934 నుంచి 1946 వరకు సాగింపబడుతూవచ్చిన భారతీయ రైతులో విద్యాలయములో తానీ విశ్వవిద్యాలయాలలో పట్టభద్రత పొందు అర్హతకల్గియుండియు, తదితర రైతులలో యువకులలో పెద్దయైవుండి నూతన ఆర్థిక రాజకీయ సూత్రాల నిర్వచనమునందు శ్రద్ధాసక్తి గల్గి, చదువుల పొందుతూ వుండేవారు. ఆదర్శ ప్రాయులైన ప్రజా సేవకులు, రైతాంగసేవ యెలా చేయవలెనో నేను సూచిస్తూ వుండేవాణ్ణి పట్టభద్రులైనవారు గ్రామాలలో నివసించాలని, వ్యవసాయమందు ప్రేమగలిగి, నూతన అభివృద్ధి మార్గములవిధిపంటలపెంచవలెనని బోధించేవాణ్ణి ఆ ప్రకారంగా వ్యవహరించాలని నా తమ్ముడు లక్ష్మీనారాయణ. ఈతేరు వెంకట సుబ్బయ్య గాడులనాశిష్యులందరిలోపూనుకోలేదు వీరిద్దరిలో వెంకటసుబ్బయ్యది పై చేయి. స్వంతంగా వ్యవసాయంచేస్తూ. మహాత్ముని ఆదర్శశిష్యులుగా నడచుకొన్నారు.

1929-30 లో ప్రభుత్వోద్యోగం వచ్చేది. నా కప్పటి ప్రభుత్వంలో కొంత పలుకుబడి కొన్నాళ్ళు వుండేది. అప్పుడే వీ రిద్దరికి పెద్దపెద్ద వుద్యోగాలే రావడానికి అవకాశా లేర్పడినవి.వీరిని చేదురా? అని అడిగాను. బలే, అదే సమయంలో కాంగ్రెసులో తిరిగి చేరి, సత్యాగ్రహోద్యమంలో పాల్గొనాలని తీవ్రంగా ఆలోచిస్తున్నారు. ఆదుంతా వీరిద్దరికి యుదుకయే జీతభత్యములు కోరకనే, నా కెల్లకాలం ఆ యుగములో కార్యదర్శులుగా వుండినవారు వీరేగదా! "మీరు సత్యాగ్రహమందు జేరుతూ. మమ్ము వుద్యోగాలలో పొమ్మందురా" అన్నారు. మీకు పోవాలని వున్నదేమో? నని అడిగితి నన్నాను. ఇన్నాళ్లు మీకు కార్యదర్శులముగా వుండి, యిప్పుడు మీరు అగ్నిలోకి పోతున్నప్పుడు, మేముమాత్రం సౌఖ్యం పొందగోరుదుమా" అన్నారు. అంతకంటె నాకేమికావాలి? అట్లా అన్నిదరువుండి,ప్రపంచపు లాభాలకోరకుండా, నాతోబాటు రైతాంగ సేవ కొరకై అగ్నిలో దుముకుట కిట్లా తెంపుజేసిన యిద్దరు ప్రథమంపు యువకులు వీ రిద్దరే!

తిరిగి 1942 లో కూడా యిట్లే శ్రీ అంజనప్పకూడా నేను సంపాదించి పెట్టిన పెద్ద వుద్యోగాన్ని విసరివేసినారు ఇట్టివారు రైతు కూలీలకు పూజనీయులు గదా?

ఎప్పుడూ తనకొక్క స్థానం కావాలనలేదు వెంకట సుబ్బయ్య. అప్పటినుండి యిప్పటివరకు ఏ పదవికొరకై. కోరికలతో ఎదురు ఎదని పుత్తమ శ్రేణికి జెందిన ప్రజాసేవకులు బహు అరుదుగదా! అట్టివారిలో గణన కెక్కినారే మన వెంకట సుబ్బయ్య: అయినా ఆయన్నే యీ విపరీతపు పోటీ దినాల్లోకూడా పలు బాధ్యతగల స్థానాలు వెతుకుంటూ వచ్చేవి: అన్నిట తృప్తికరంగా నడచేవారు.

1938 లో జిల్లా బోర్డు ఎన్నికలు వచ్చినవి అందరూ మా నియోజకవర్గానికి వెంకటసుబ్బయ్య వుండాలన్నారు. ఆయనకొరకే నేను ప్రచారము చేసితి ఎంతో బలవంతుడైన, అంతకుముందు తన్ను నోడించినవారిని తాను వోడించెను. పద్యులైనతర్వాత అప్పటిఅధ్యక్షులలో సహాకరించవలసి సంపో యిచ్చినాను వుపాధ్యక్షులైనారు.అధ్యక్షులుగా కూడా వ్యవహరించారు. కాంగ్రెసు రాజకీయ వ్యవహారాలలో అనుభవం చాలనందున, ఏదో చిక్కులో పడడం. తనతప్పు లేకుండనే బాధలు దాపరించడం. అందులకు చివరకు సమాధానం జరిగినది.

కాని, ఆ బోర్డుపాలనలో, ఆయనవలె దక్షతతో న్యాయంగా, చురుకుగా వ్యవహరించినవారు బహుకొద్దిమంది అనే ప్రతిష్ఠ పొందారు. అన్ని పెద్ద పెత్తనాలు తాను కోరకయే అందినవి. వాటి నుపయోగించుకొని, మరికొన్ని పెత్తనాలు పొందాలనే కోరిక చెందని కర్మయోగి మన వెంకటసుబ్బయ్య ఆ రోజుల్లో ఎలిమెంటరీ పాఠశాలలు నడిపినంత చురుకుగా తృప్తికరంగా తిరిగి నడుపలేదనే ఎందరో విచారిస్తూవుంటారు.

క్రిందటి నాలుగుసంవత్సరాలనుంచి గుంటూరు జిల్లా మార్కెటింగు కో-ఆపరేటివ్ ఫెడరేషన్‌కు అధ్యక్షులైనారు. సహకార సంఘాలవల్ల ప్రజలకెంతయో సేవచేయగలం. అయితే వాక్కళరతు మాత్రం తృప్తిగా తీరాలి వివాదాలుండరాదు. మరెవ్వరినో వోడించాలనిగాని. మరొక్కరు వోడిస్తారనే భయంగాని కూడదు వెంకటసుబ్బయ్యకు సంబంధించినంతవరకు ఇట్టి బాధలు వుండ

(మిగతా 9 వ పేజీలో)

రస్టన్ ఇంజన్లు పంపులు
1. వి టి హెచ్. సైజు 6/7½ హెచ్. పి. రస్టన్ ఇంజన్లు 8"×8" ఆర్ డిలేవన్ (ఇంగ్లీషు) పంపులు. మా రౌతు గ్రస్టాకునుండి అమ్మకముగుకు సిద్ధముగా నున్నవి.
దయయుంచి వాడు త్వరపడుడు.
జనరల్ ఏజన్సీస్ (సర్కారు) లిమిటెడ్
15/213, మెయిన్ రోడ్డు, రాజమండ్రి.

చెడిన రక్తముచే బాధపడుచుందురా?
అద్భుతంగా రక్తశుద్ధిచేయు ఆయుర్వేద
సరిబాడి సర్పా
సేవించుడు
సాధారణంగా సిఫిలిస్, గనేరియా, గ్లీట్, గౌట్, రుమాటిసమ్. ఎక్జిమా, గజ్జి, పుండ్లు, కురుపులు. దిరుదు; పొక్కులు యివి రక్తమువల్లనే కలిగిపోయి యుంటాయి.
సరిబాడి సర్పా రక్తశుద్ధిచేయునదని అనేక సంవత్సరములుగా ప్రపంచములో ప్రసిద్ధిచెందినది. లివరును శుభ్రముచేసి మలబద్ధకమును పోగొట్టి పుండ్లు, కురుపులు మొదలైనవాటివల్ల చేరుకొనుట ... క్రిములను పోగొట్టిన క్రమముక్రమపరిచి వ్యాధులనుపోగొట్టును
మాణిక్య రస దీర్ఘచర్మ వ్యాధులను మాణిక్య రసతో కలసి సరిబాడి సర్పా సేవించిన సంపూర్ణ సౌఖ్యము కలును.
సాధన ఔపధాలయ
అధ్య - డాక్టర్ జోగేశ్. చంద్రఘోష్, ఎం. ఏ., ఆయుర్వేద శాస్త్రి ఎఫ్. సి. ఎస్.
ఢక్కా
(లండన్) ఎం. సి. ఎస్. (అమెరికా) లోగడ భగల్పూరు కాలేజిలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.
బ్రాంచీలు, ఏజెన్సీలు - ఇండియా, పాకిస్థానులంతటను కలవు.
మద్రాసు బ్రాంచి: 17-ఏ, బ్రాడ్వే.
మైసూరు బ్రాంచి: 115, సంతపేట.
బెంగుళూరు సిటీ బ్రాంచి: సిల్వర్ జూబిలీ పార్కు రోడు.
మద్రాసు రాష్ట్రము దక్షిణ ఇండియా స్టేట్సుకు సోల్ ఏజెంట్లు:
శ్రీ వివాన మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు, రేపల్లె, గుంటూరు జిల్లా.





కమలాంజన్

రమణ అండ్ కో.
అనకాపల్లి * ఎమ్.ఎస్.ఎమ్.ఆర్.

శర్మ ప్రెస్, ఏలూరు.

మావద్ద జ్యోతి రహట్లు, జ్యోతి రకపు గానుగులు, జ్యోతి పొగాకు బేరలు, షెల్లర్లు, చమురు రాట్నములు, ఫిల్టరు ప్రెస్సులు, పప్పురాట్నములు అమ్మకమునకు సిద్ధముగా యున్నవి.

కావలసినవారు ఈదిగువ అడ్రసుకు వ్రాయవలెను.

చోడే సన్యాసిరావు & కో

(ఇంజనీయర్సు), పోస్టు బాక్సు నెం. 67, మెయిన్ రోడ్డు, కాకినాడ.

బహిష్టు

ఏ కారణం వలన ఎంత కాలంగా నిలిచిపో యినా, "చంద్రికా రేవతి"ని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా సులభంగా బహిష్టు అవవచ్చు. అమోఘంగా పని చేస్తుంది. కాంగ్రాట్యులేషనుస్తాము. గవర్నమెంటు రిజిష్టర్డ్, గ్యారంటీడ్ రు. 6-0-0.

"దంపతీ-సఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది. నిరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది రు. 6-0-0. తాత్కాలిక గుణమిచ్చేది రు. 3-0-0.

వి. పి. ఖర్చు 14 అణాలు ప్రత్యేకం.

శక్తి "మదన విలాస్ రసాయన్" వీర్యవృద్ధి, నరాల దౌర్బల్యం, శక్తిహీనత, మందగొట్టుతనం మున్నగువాటిని అత్యద్భుతంగా పారదోలుతుంది. 7 రోజులు ఉపయోగిస్తే దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి. వెల రు. 3-0-0.

KAVIRAJ M KABYATIRTHA,
70, Cornwallis Street, Calcutta-6.



ప్రశ్న మీవిషయ ప్రశ్నలు 5 కి రూ. 2. ఒక సంవత్సర మాసాంత్ర ఫలం రూ. 6. వి. పి. ఖర్చు ప్రత్యేకం. జననకాలం లేక పేరు, సుమారు వయస్సు, వృత్తి, జాబువ్రాయుకాలంలో వివరంగా వ్రాయండి.

జోస్యం, వి. కే. కృష్ణమాచార్య, మద్రాసు 5.

నల్లని శరీరాన్ని తెల్లపర్చును!

భారతదేశ ప్రాచీన శాస్త్రమే, ప్రస్తుతము, అమెరికాలోను, యూరప్‌దేశములోని దేశములలోను జరుగు శాస్త్రీయపరిశోధనలకు మూలాధారం.

ఔషధ శాస్త్రములో ఇంతవరకెన్నాడూ కని విని ఎఱుగని పరిశోధన--హూర్ క్రీము. ఈ క్రీము నల్లని శరీరాన్ని అమృతంగా తెల్లపరచును ముఖానికి కాంతితెచ్చును, సెలుపులు, మచ్చలు, మొటిమలు, వగైరాలు 24 గంటలలో బాగౌటును సువాసన గలది పెద్దబుడ్డీ రూ 5/-. చిన్నబుడ్డీ రూ 3/-. పోస్టేజి 0-12-0 ప్రత్యేకం.

(ఇంగ్లీషులో వ్రాయండి)

AMERICAN TRADING CORPORATION, (A.P.M.)
PULL BANGASH, DELHI.

సిఫిలోకిల్

(నమస్తసవాయి వ్యాధులను నశింపజేయు నిరపాయకరమైన అద్భుతమగు ఔషధరాజము) మరియు రక్తమును శుద్ధిచేసి వీర్యవృద్ధిని, బలమును కలుగజేయును. పథ్యములేదు.

20 రోజులకు 40 బిళ్లలు రూ 6-0-0 } పోస్టేజితో
40 రోజులకు 80 ,, రూ 10-0-0 } సహా

శ్రీ కృష్ణా ఫార్మసీ, ఇన్నిసుపేట, రాజమండ్రి.

సలహా నిచ్చువారు:

డాక్టర్ వి. పాండురంగారావు. ఎల్. ఐ. యమ్.

(బహిష్టు) ఏ హేతువులవలన ఆగిపోయినను, నిరపాయమైన బహిష్టు ప్రవర్తిని (గవర్నమెంటు రిజిష్టర్డు) సేవించినచో ఒక్క రోజులో తిరిగి యథాప్రకారము మొదలు పెట్టును. రు. 5-0-0 సంతాన నిరోధమునకు పర్మతి తాత్కాలికము రూ. 3. ఎల్లకాలము రూ. 6-0-0. వి. పి. అణాలు 14.

(ఒరుబీజము) పిచ్చుకాయవాపు, బూరకాలు ఒరుబీజము, వాతరోగము, వి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మొద్దుబారుట, నొప్పి, వాపు శీఘ్రమే పోవును రు 3. లోనికి మందు రూ. .

KAVIRAJ R N CHAKRAVARTY (A M)
Bhowanipore . . CALCUTTA 25.

స్టాకిస్టు :— మెస్సర్సు అప్పా అండ్ ఎంపెనీ. 286. నేతాజీ సుభాస్‌చంద్రబోస్ రోడ్డు, మద్రాసు

రూపవాణి

రష్యన్ డాక్యుమెంటరీల పుట్టుపూర్వోత్తరాలు

బ్రిటన్, హాలీవుడ్‌లలోవలెగాక, రష్యాలో చలనచిత్ర పరిశ్రమ ప్రారంభమై 31 సంవత్సరాలు మాత్రమే అయినప్పటికీ అది సర్వతోముఖమైన అభివృద్ధిపొందింది. కనకనే ఈనాడు సోవియట్ చిత్రాలు ప్రపంచంలో అత్యుత్తమ చిత్రాలుగా పరిగణించబడుతున్నవి.

ఇటీవల విడుదల చెయ్యబడిన "స్టోన్ ఫ్లవర్", "ఐవాన్ ది టెరిబుల్". "ఎ టేల్ అఫ్ సైబీరియా", "బాటిల్ ఆఫ్ స్టాలిన్‌గ్రాడ్" చిత్రాలను ఇందుకు తార్కాణంగా పేర్కొనవచ్చు.

ఈ 31 సంవత్సరాలలోను సోవియట్ చలనచిత్ర పరిశ్రమాభివృద్ధికి ఫీచర్ చిత్రాలతోపాటు డాక్యుమెంటరీ చిత్రాలుకూడా అనంతంగా తోడ్పడ్డాయి.

సోవియట్ చలనచిత్రాలలో ఎక్కువగా ప్రజల ప్రశంసలను పొందినవి ప్రసిద్ధినందినవి. వీటానికి డాక్యుమెంటరీ చిత్రాలే అని చెప్పవచ్చు. లేదా డాక్యుమెంటరీ చిత్రాలకు సంబంధించిన అంశాల నుంచి రూపొందించబడిన చిత్రాలే అనికూడా చెప్పవచ్చు.

డాక్యుమెంటరీ నిర్మాతలు

డాక్యుమెంటరీ చిత్రాలు ఈనాడు రష్యాఅంతట నిర్మించబడుతున్నాయి. ప్రతి వ్యవసాయకేంద్రం, ప్రతి కర్మాగారం, ప్రతికార్యాలయం, స్టూడియోగా వ్యవహరించి డాక్యుమెంటరీ చిత్రాలను నిర్మిస్తూ వుంటుంది. డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణానికి స్టాలిన్ పంచవర్ష ప్రణాళిక అపూర్వమైన అవకాశమిచ్చింది. ఎన్నో సమస్యల పరిష్కారానికి దారి చూపింది.

సోవియట్ డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాణానికి పేరెన్నికగన్నవారిలో షబ్, వెర్టోవ్ కాఫమన్, బోల్టియాన్‌స్కీ, కోపాలిన్, స్వీలోవా, బెలియయేవ్, వర్లమోవ్, పోసెల్‌స్కీ, పైవనోవ్, సెట్కినా, కార్మెన్, యాసురన్, సెమెనోవ్, శెదెదేవ్, సావ్‌రోవ్, సోఫిన్‌లు కలరు. వీరి లక్ష్యం ఒక్కటే: రష్యా అభివృద్ధి. రష్యా పరిస్థితిని రష్యనుల జీవితాన్ని—రష్యా ఆశయాలను సమగ్రంగా గ్రహించి, చలన చిత్రాలలో దానిని ప్రతిబింబింపజేయడానికే వీరు తమ జీవితాలను ధారపోస్తున్నారు.

యుద్ధప్రభావం

1941 జూన్‌లో నాజీ విమానాలు సోవియట్ భూభాగంపై ఎప్పుడైతే అగ్నివర్షం కురిపించాయో అప్పుడే మొత్తంమీద రష్యన్ చిత్రనిర్మాతలు ముఖ్యంగా డాక్యుమెంటరీ చిత్రనిర్మాతలు యుద్ధరంగాలకువెళ్లి రష్యన్ సైనికుల అప్రతిమ శౌర్య పరాక్రమాలను, అకుంఠిత దేశభక్తిని యథాతథంగా చిత్రించి, ముందుతరాల ప్రజలలో అచంచల ధైర్యవిశ్వాసాలను పెంపొందించగల యుద్ధచిత్రాలను తయారుచేస్తూ వచ్చారు.

ఒకవంక శత్రు శతఘ్నిదళాలు, విమానాలు, టాంకులు భయంకరంగా అగ్నివర్షం కురిపిస్తున్నప్పటికీ లక్ష్యపెట్టకుండా, తయారుచెయ్యబడిన ఈ డాక్యుమెంటరీ చిత్రాలే చివరకు యుద్ధంలో రష్యా విజయాన్ని సాధించడానికి దారితీసినవి.

సోవియట్ డాక్యుమెంటరీ చిత్రనిర్మాణ కౌశలానికి తార్కాణంగా "స్టాలిన్‌గ్రాడ్" యుద్ధ చిత్రాన్ని పేర్కొనవచ్చు.

ఒక్క "స్టాలిన్‌గ్రాడ్ యుద్ధ" చిత్రమే కాదు. "అవర్ మాస్కో"; "మాస్కో దగ్గర జర్మన్ సేనల పరాజయం"; "లెనిన్‌గ్రాడ్ ఇన్ వార్"; "పీపుల్స్ ఎవెంజర్స్"; "బాటిల్ ఫర్ ఓరెల్". "ది స్టోరీ ఆఫ్ అవర్ చిల్డ్రెన్" చిత్రాలు కూడా ప్రపంచ మంతటా ప్రశంసించబడినవి.

నాలుగేళ్లపాటు సాగిన ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామాన్ని 150 మంది కెమెరామన్‌లు పైగా రికార్డ్ చేశారు. ఈ సాహసికచర్యలో పెక్కుమంది తమ ప్రాణాలను కోల్పోయారు కూడా.

1941 జూన్ 22 వ తేదీని జర్మనీ రష్యాపై దండయాత్ర ప్రారంభించగా, మరి ఆయిదురోజులకే యుద్ధ చిత్రాలు రష్యన్ థియేటర్లలో ప్రదర్శింపబడినవన్న ఒక్క అంశమే యుద్ధంలో దిగిన ఒక దేశం ప్రజల జీవితంలో డాక్యుమెంటరీ చిత్రాలు ఎంతటి విపులమైన బాధ్యతను నిర్వహించేదీ తెలియగలదు.

క్రమబద్ధమైన కృషి

సోవియట్ డాక్యుమెంటరీ చిత్రాలకు కేంద్రం మాస్కోలోని డాక్యుమెంటరీ సెంట్రల్ స్టుడియో. ఈ స్టుడియోలో నిపుణులైన నిర్మాతలు, దర్శకులు, ఛాయాగ్రాహకులు అనేకమంది వున్నారు.

ఈ స్టుడియోలో 200 కెమెరాలకు పైగా వున్నాయి. ఈ ఇది సోవియట్ ప్రభుత్వ చలనచిత్ర పరిశ్రమశాఖ మంత్రి ఆధ్వర్యంలో నిర్వహింపబడుతూవుంది. ఈయన క్రింద ఒక దర్శకుడు వున్నాడు. ఈ దర్శకునికి సహాయపడడానికి పెక్కుమంది రచయితలు, నిర్మాతలు, ఆపరేటర్లు వున్నారు.

ఈ మధ్య సోవియట్ చిత్రాలు కొన్ని ఇంగ్లీష్ సబ్ టైటిల్స్‌తో తయారవుతున్నవి. కొన్ని హిందుస్థానీలో "డబ్" చెయ్యబడినవి.

ఇటీవల రష్యాలో తయారైన ఉత్తమ చిత్రాలలో కొన్ని బొంబాయిలో ఇప్పుడు జరుగుతున్న సోవియట్ చలనచిత్ర ప్రదర్శనోత్సవం సందర్భాన చూపబడుతున్నవి.

వాటిలో ఒకటి "అలెగ్జాండర్ నెవెస్కీ." దీనిని సుప్రసిద్ధ రష్యన్ నిర్మాత సెర్గి ఐసెన్‌స్టీన్ తయారు చేశారు.

ఇదిగాక "ది డెత్ ఆఫ్ ప్రొఫెసర్ పీక్ అకో మార్క్", "వన్ డే ఇన్ యు ఎస్ ఎస్ ఆర్." అన్నవి కూడా విడుదల చెయ్యబడినవి.

కొన్ని రష్యన్ చిత్రాలు రంగులలో కూడా తయారైనవి. హాలీవుడ్, బ్రిటన్ అయుంది వచ్చే టెక్నికలర్ చిత్రాలలోని రంగులకు, ఈ చిత్రాలలోని రంగులకు ఎంతో వ్యత్యాసం వుంటుంది.

రష్యన్ రంగుచిత్రాలు కంటికి ఒకవిధమైన చల్లదనాన్ని, ఆహ్లాదాన్నికూడా కలిగిస్తాయి.

సోవియట్ రష్యాలో తయారయ్యే చలన చిత్రాలలో, అవి జానపదగాథలైనా, వినోద చిత్రాలైనా, వాటిలో నాటకీయత, ప్రతి అంగుళంలోను తొణికిసలాడుతూవుంటుంది.

కళాదృష్టిలోనేమి, ప్రయోజన సాధనలోనేమి, జాతీయాశయాలను యథాతథంగా వెల్లడించడంలోనేమి, దేశం సర్వతోముఖ పురోభివృద్ధిని, ప్రజల పరిస్థితిని జీవనవిధానాన్ని చూపించడంలోనేమి సోవియట్ డాక్యుమెంటరీ చిత్రాలు అతి విశిష్టమైన స్థానాన్ని ఆక్రమించుతున్నవి.

("మూవీ టైమ్స్" నుంచి)

చిత్రజగతి

నర్గీస్, భారత్ భూషణ్, జయరాజ్ మొదలైన నటీనటులతో బొంబాయి ఫి. కె. ఫిలిం యూనిట్ వారు "సాగర్" అనే చిత్రం తయారుచేస్తున్నారు. ఈ చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నది జయరాజ్.

బొంబాయి రాజకమల్ కళామందిర్‌వారు "షార్‌దైయిన్" అనే చిత్రం తయారుచెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నారు.

దుర్గఖోటే, బేబీ శకుంతల, ఉషాకిరణ్, ఆంనత్ మరాతేలతో నవయుగ్-విజయ చిత్ర వారు "శ్రీ కృష్ణదర్శన్" అనే పౌరాణికచిత్రం తయారు చేస్తున్నారు.

ఆస్ట్రేలియా పౌను మారకపు రేటు మారబోదట

కాన్‌బెరా, అక్టోబర్ 6—

ఆస్ట్రేలియన్ పౌను మారకంరేటులో మార్పుండబోదని ప్రధానిరాబర్ట్ మెంజీస్ నేడు రేడియోలో ప్రకటించాడు.



వ్యాసపీఠం

మానవుడు దానవుడా?

160 పుటలు, వెల పదణాలు.రచయిత: శ్రీ నోముల అప్పారావుగారు, ప్రచురణ: గ్రంథకర్త, ఆధ్యాత్మిక గ్రంథమాల, కాకినాడ. తూర్పుగోదావరిజిల్లా.

మనుష్యజన్మ ఎంత ఉత్కృష్టమైనదో అంతటి రహస్యం అంతర్లీనమైనది. ఒకప్పుడు దివ్యమైన మాట్లాడుతాడు. మరొకప్పుడు అబద్ధం చెబుతాడు, ఒకప్పుడు పరోపకార చింతతో వ్యవహరిస్తాడు.మరొకప్పుడు పరపీడనకు ఉత్సాహపడుతాడు. ఒకప్పుడు భయ విహ్వలు డవుతాడు. మరొకప్పుడు తెగువను ప్రదర్శిస్తాడు. ఒకప్పుడు అతని దురాశకు అంతు కనబడదు. మరొకప్పుడు అతని నిస్సంగత్వానికి ఆశ్చర్యం కలుగుతుంది. ఒకప్పుడు నవ్వుతాడు. మరొకప్పుడు ఏడుస్తాడు, ఒకప్పుడు ఇతరుల నవ్వును చూచి నవ్వుతాడు.మరొకప్పుడు యితరుల ఏడుపునుచూచి నవ్వుతాడు. ఒకప్పుడు యితరుల ఏడుపు చూచి ఏడుస్తాడు. మరొకప్పుడు ఇతరుల నవ్వునుచూచి ఏడుస్తాడు. వీటిలో మానవునికి సహజమైన గుణంఏది? కృత్రిమలక్షణం ఏది? ఇవన్నీ సహజమే అయితే పరస్పర విరుద్ధమైన ఈ ప్రవృత్తులకు సమన్వయ మెక్కడవున్నది, సమన్వయ సూత్ర తత్త్వమేమిటి? కృత్రిమ లక్షణాలు జన్మతోనే మానవునికి ఎక్కడనుంచి వచ్చినవి? మనుష్యుడుచేసే ప్రతిపని అతనికి సహజమైనదే అయితే మంచి చెడ్డల వివక్షణకు అవకాశమే లేదుగదా? అతడు తన ప్రవృత్తులను దేనిని వదలుకోనక్కరలేదన్నమాటేగా? ఈ విషయాలను అనుభవదృష్ట్యా పరిశీలిస్తే రహస్యం సులభంగా బోధపడుతుంది.

ఎంతటి దుర్మార్గుడయినా ప్రతి మానవుడు తాను చెప్పేది యితరులు నిజమని విశ్వసించాలని, తనమీద యితరులు ఉపకార చింతతో ప్రవర్తించాలని కోరుతాడు. ఇందుకు విరుద్ధంగా వాంఛిస్తాడని భావించలేము. తన్ను తాను ద్వేషించుకునే వాడు, తనకుతాను అన్యాయం చేసుకోగోరేవాడు. తన్నుతాను మోసగించుకోవాలని ఆశించేవాడు ఎవ్వరూ లేరు. ఇదొక్కటేచాలు మంచితనమే మానవునికి సహజగుణమని గ్రహించడానికి. సూటిగా చెప్పినా, వక్రోక్తిగా పలికినా, వేదాంత పరిభాషలో వచించినా, మామూలు మాటలలో ఉపదేశించినా, పౌరాణిక గాథలకు వ్యాఖ్యానం చేసి బోధించినా పిట్టకథలతో ముడిపెట్టి పలికినా, సమస్త పాపరహితమైన పరిపూర్ణస్థితే మానవుని సహజస్థితి అనీ, ఏ కారణంచేతనో సంకుచిత పరిస్థితిలో చిక్కుకున్నాడని, తిరిగి పూర్ణత్వం పొందడమే అతని కర్తవ్యమనీ సమస్త మతాలు బోధిస్తున్నవి. మానవుని సమస్త ఆశయాలలో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఈ భావమే ప్రతిఫలిస్తున్నది.

మానవుడు వ్యక్తిగతంగా శాశపోయినా సామాజికంగా అయినా నిరంతరాభ్యుదయం పొందగల శక్తి అతనియందు గర్భితంగా కలదని వైజ్ఞానికులు వక్కాణిస్తున్నారు.

విశేషవంతంటి మనుష్యజన్మమెత్తిన జీవుడు చదువుకున్న మృగంగానో, శక్తివంతుడైన రాక్షసుడుగానో ప్రవర్తిస్తూ తన మనుష్యత్వాన్ని కోల్పోతున్నందుకు శ్రీ నోముల అప్పారావుగారు ఖేదపడి ఈ గ్రంథం రచించారు. అసత్యం, అధర్మం, అసూయ, హింస, దుఃఖం మానవునికి సహజలక్షణాలు కావని, సత్యం, ప్రేమ, అహింస, ఆనందం మానవునికి స్వతస్సిద్ధమైన గుణాలని ఆయన వివరించి చెప్పారు. మానవుడు ప్రతిరోజూ చేసే పనులలో తనకు నిజమైన అవసరం లేకపోయినా, కేవలం తాత్కాలికమైన కల్పిత సుఖంకోసం ఎంతటి హింసాకాండకు పాల్పడుతున్నాడో గ్రంథకర్త వర్ణించారు. మాంసభక్షణం, బలులు, యజ్ఞాలలోచేసే పశువధ, వేట, ధర్మ విరుద్ధమని గ్రంథకర్త వక్కాణించారు. నాస్తికవాదాన్ని శుష్కవేదాంతాన్ని ఖండించారు గ్రంథకర్త తన ప్రబోధానికి అనుగుణంగా ఉపనిషత్తులు, భగవద్గీత మొదలైన గ్రంథాలనుంచి ప్రమాణాలు ఉదహరించారు గంభీరరచన ఎనిపిస్తుంది. రచనయందు గుంభనగల సామయికాలు ముడిపెంచి బోధిస్తున్నది వారిబలం తక్కువ. సమస్యకు సంబంధించిన ముఖ్యాంశాలను చర్చించలేదు.

అవకాశాలు, ధైర్య సాహసాలు లేకపోవడం వారందరు మంచిగానే ప్రవర్తిస్తారు. అట్టివారందరు మంచివారని భావించడం పొరపాటు, తమ మట్టుకు తాము దుర్మార్గంగా ప్రవర్తించకుండా వుండేవాడు, ఇతరుల దుర్మార్గాన్ని ప్రతిఘటించకుండా కటస్థంగా వుండే దుర్మార్గం వర్ధిల్లడానికి అవకాశమిచ్చినట్టే. కనుక అది కూడా దుర్మార్గమే. సాత్వికనిరోధ మనే పేరుతో, నిప్పులో మిడతలు దూకినట్టుగా దుర్మార్గానికి ఆత్మబలిదానం చెయ్యడం ఉత్తమ లక్ష్యంకాదు. అవశ్యాన్ని నిర్మూలించి సత్యపథాన్ని ప్రతిష్ఠించడమే ఉత్తమలక్ష్యం, ఇందుకు మంచితనం తేజస్వంతం, శక్తిమంతం అయివుండాలి.

మానవుడు పశువులకుచేసే అన్యాయం మాట అటు వుంచుదాం. మానవుడు సాటి మానవునికి చేసే అన్యాయం, మోసం, హింస సంగతి ఏమిటి? పరపీడనం ఎన్నెన్ని రీతులుగా సంఘటిస్తూ పాలకుల జాలి విద్యాధికులచేత ఎంతగా ప్రశంసింపబడుతున్నదో ఉన్న వ్యవస్థను కాయమాయ చెయ్యడానికి చేసే ప్రయత్నమే మనకు వివరీతంగా కనబడుతుంది. ఇందువల్ల కొలది కాలానికి కలిగే కృత్రిమమైన బాధమాత్రం మనకు ఘోరంగా తోస్తుంది, చిరకాలానుగతమైన సంస్థలలో వున్న దారుణమైన క్రౌర్యం మనకు దీనుకట్టినట్టయినా అనిపించదు. మన జడత్వంమేయిందుకు కారణం.

న్యాయంగా వ్యవహరిస్తే బ్రతుకే అసాధ్యమైపోయే పరిస్థితులు ఏర్పడ్డందువల్ల గత్యంతరం లేక అనేకమంది లజ్జతో, వేదనతో అధర్మ ప్రవర్తకు గడంగుతున్నారు.

అధర్మం వర్ధిల్లడానికి అవకాశమిచ్చే అహింస హింసకే. అన్యాయాన్ని రూపుమాపే హింస నిజానికి అహింసే, ఏది హింస, ఏది అహింస అనేవిషయం లక్ష్యాన్నిబట్టి, ప్రయోజనాన్నిబట్టి వుంటుంది, ఈ అంశాలనుగురించి గ్రంథకర్త ప్రస్తావించలేదు.

ప్రవర్తనకు సంబంధించిన విషయాన్ని వివరించేటప్పుడు నాస్తిక వాదాన్ని ఖండించడం అనవసరం. భగవంతుడున్నాడని ఒప్పుకున్నంత మాత్రాన ఒరిగిందేమీలేదు, తాత్త్విక సిద్ధాంతాలు వ్యక్తిగతమైన విషయాలు, అవి ఎంతవరకు ఒంటబట్టినవి, వాటివల్ల తమకుగాని, యితరులకుగాని కలుగుతున్న ఫలితమేమిటి అనేదే ముఖ్యవిషయం.

మానవుని ప్రవర్తనకు సంబంధించిన కొన్ని సామాన్య విషయాలు మాత్రమే బోధించబడ్డప్పటికి, రచన కొంత బాదసప్తు దోరణికోనేవున్నప్పటికి మన దేశంలో అత్యధిక సంఖ్యాకులు మాత్రం విషయాలు కూడా తెలియనివారు, దాదస్తులు కావడంచేత ఈ పుస్తకం ఒకతరగతి వారికి ఉపయోగపడవచ్చు.

పంచవటి

రచన: శ్రీ మాగాపు సత్యానందరావుగారు దొరకుచోటు: శ్రీ ఎమ్. సత్యానందరావుగారు: హిందీపండిట్,ఎస్. ఆర్. ఆర్. వి హైస్కూలు, అనపర్తి. తూర్పు గోదావరిజిల్లా. వెల రూపాయి

ఇదొక చిన్న. చక్కని ఖండకావ్యం, ప్రఖ్యాత హిందీకవి మైథిలీ శరణగుప్త వ్రాసిన "పంచవటి" కావ్యానికి ఇది స్వేచ్ఛానువాదం. శ్రీ వేమూల సత్యనారాయణశాస్త్రిగారు దీనికి పరిచయ వాక్యాలను వ్రాశారు.

తెలుగులో ఉత్తమకావ్యాలుగా పరిగణింపబడుతున్న వాటిలో చాలాభాగం అనువాదాలే, అనువాదం స్వేచ్ఛగా నడిచినప్పుడే దానిలో అనువాదకుని ఉజ్జ్వల ప్రవేశం లభించి, కళాచిత్రణకు అవకాశం దొరికి, రచనకు కావ్యత్వం సిద్ధిస్తుంది. మక్కికి మక్కి అనువాదానికి కావ్యత్వసిద్ధి లేదు మూలం ఒక వస్తువుగా గ్రహించబడి నిర్మించబడినప్పుడే అదికావ్యం అవుతుంది. మనం ఇప్పటికీ ఆరాధిస్తున్న పూర్వకవులంతా ఈ మార్గాన్ని అనుసరించినవారే.

నన్నయ పోతనాదులు సంస్కృత మహార్ణవంలో మునిగి అమూల్యరత్నాలను వెలికితీసి తెలుగుకల్లని అలంకరించినవారు. శ్రీ సత్యానందరావుగారు హిందీ సరోవరంలో జొరబడి ఒక సౌగంధికాన్ని తెచ్చి ఆంధ్రభారతికి ఉపాయనమిచ్చారు హిందీలో చెప్పుకోదగినంత సాహిత్యంలేకపోవచ్చును. కాని ఉపజ్ఞాపూరితుడైన కవికి ప్రధానమైంది కావ్యవస్తువేగాని, దాని మాతృక కాదు.

పంచవటి అనగానే రామాయణం, సీతారామలక్ష్మణుల వనవాసం, దండకారణ్యం, పూర్ణులు, మాయలేడి మొదలైనవన్నీ కన్నుంగటతాయి. పదమూడు సంవత్సరాలకుపైగా వారు ముగ్గురూ అరణ్యాలలో గడిపారు; సీతా శ్రీరామచంద్రులకు ఎలాగో కాలం గడుస్తుంది. పాపం లక్ష్మణుడి కెలా గడుస్తుంది? పగలంతా ఆహారాది సౌకర్యాలు సమకూరుస్తూ, అన్న వదినెలకు సేవ చేస్తాడు, నిజమే. మరి రాత్రులు?

అన్నా, వదినా పర్ణశాలలో నిద్రిస్తూవుంటే, లక్ష్మణుడొక్కడూ బైట ఒక రాతిమీదో, చెట్టు మొదలుమీదో కూర్చుని కావలాకాచేవాడు అప్పుడతని మనఃప్రవృత్తి ఎలావుండేది? ఏమి ఆలోచించేవాడు? ఈ కౌతుక్యమే, ఈ జిజ్ఞాసే ఈ కావ్యసృష్టికి బీజం. బీజమే ఇంత మధురమైంది కావడంవల్ల కావ్యం అతి మధురమయింది. కాగా రసవంతం, రమణీయం అయిన ఈ చిన్ని కావ్యం అందరూ చదివి ఆనందించదగ్గది.

అయితే "తియ్యమామిడిపండుకు చివరజీడి" లాగ నాకు దుస్సహమైన రెండు విషయాలు ఇందులో వుండకపోలేదు. అందులో ఒకటి శూర్పణఖను కురూపిని చెయ్యడం. ఇది మూలంలోదే అయినా కవి దీన్ని కొంత మార్చు చేస్తే బాగుండును. ఇక రెండోది. సీతాలక్ష్మణులపట్ల శ్రీరాముని ప్రవర్తన సీత లక్ష్మణునితో హాస్య మాడుతుంది. దానికి శ్రీరాముడు సంతోషిస్తాడు. వదినా, మరదలు పరస్పరం హాస్య మాడుకోవడం ఉత్తర హిందూస్థానంలో సంప్రదాయమే కట. అందువల్ల అది వారికి సహజంగానే కనిపిస్తుంది. కాని మన తెలుగు సంప్రదాయానికి కడి విరుద్ధం. వదినెతో మరది, మరదితో వదినె హాస్య మాడటం మనకు వెగటు పుట్టిస్తుంది, పైగా ఆ ఘట్టంలో శ్రీరాముని ప్రవర్తన నాకేమాత్రమూ సమర్థనీయంగా లేదు సీతా లక్ష్మణులను చూచి శ్రీరాముడు చెప్పే ఈ పద్యం:

"వదినెయు, మరదియు వినుడనము
కదలక నిలుపుండు నాడు కష్టెదుట మిమున్
ముదమలరగ గనుగొని నా
యెద చల్లబరచుకొనియెద మహనీయముగా."

అనుచు ప్రమోదమ త్తహితి నారముపర్చు
దొరకింత సేపు నా
దిని పులకాంకితుండగుచు రెప్ప
గదల్చక చూచి వారిదే
వదులుగ తెంపుగాబడిన యుందరి
మొక్కలు క్రొత్త క్రొత్త వి
చ్చిన పువుచండమూల పుటికి
చెచ్చెర చల్లెను వారిమీదనే.

చివరి ఈ రెండు పద్యాలూ లేకపోతే కావ్యం సర్వాంగ సుందరంగా వుంటుంది.

మూలంలో ఎలావున్నా, ఏ భాషలో కావ్యరచన జరుగుతున్నదో ఆ భాషా సంప్రదాయాలను గుర్తులో వుంచుకోవడం కావ్యకర్త విధి. మూలాన్ని గుడ్డిగా అనుకరించరాదు.

—భీమన్న

"రైతులకొక మంచివార్త"

మద్రాసు ఆహారోత్పత్తి కమిషన ప్రకటించిన తెలుగు కరపత్రం.

వరిచేలకు అమ్మోనియా సల్ఫేట్, సూపర్ ఫాస్ఫేట్ మొదలగు రసాయనికపు ఎరువులను ఉపయోగించడంవల్ల ఏ విధమైన లాభములు కలుగుతాయో వాటిని రైతులు ఎవిధంగా ఉపయోగించి సంపాదించుకొనవచ్చునో వివరిస్తూ అధికాహారోత్పత్తి ప్రచార కార్యక్రమంలో ఒక భాగంగా మద్రాసు ఆహారోత్పత్తి కమిషనర్ తెలుగులో ప్రచురించిన "రైతులకొక మంచివార్త" అన్న కరపత్రం మాకార్యాలయానికి చేరింది.

భగవాన్ శ్రీరామతీర్థ

(119 పేజీలు. వెల: రూపాయి పన్నెండు అణాలు. రచన: శ్రీ శేశవతీర్థస్వామి. దొరకుచోటు: శ్రీ జానపాటి వాసుదేవరావు, కార్యదర్శి, శ్రీ రామతీర్థ సేవాశ్రమం. పిడుగురాళ పోస్టు, గుంటూరుజిల్లా.)

ఒక్కొక్క మహాత్ముని జీవితం కొన్ని కొన్ని సత్యాలకు స్పష్టనిదర్శనం. లోకోత్తరుల జీవిత చరిత్రలు చదవడంవలనసత్యంబాగా మనస్సుకునాటుకొడమేగాక మనంకూడా సత్యాన్ని సాధించగలమన్న ఆశ, ధైర్యం, నమ్మకం కలుగుతవి. స్వతస్సిద్ధంగావున్న ప్రజ్ఞ సక్రమంగా వికసించడానికి పరిశ్రమఎంతో అవసరం. మహాపురుషులందరు నిర్విరామంగా, దీక్షతో, విందు ఆత్మవిశ్వాసంతో, ధైర్యోత్సాహాలతో పరిశ్రమ చెయ్యడంవల్లనే వారుఅంతటివారు అయినారు. ఈవిషయం శ్రీరామతీర్థస్వామి జీవిత చరిత్రనుబట్టికూడా మనకు తెలుస్తుంది.

రామతీర్థ నిరుపేద కుటుంబంలో పుట్టి పెరిగాడు. ఒకపూట తింటే రెండవపూటకు లేకపోయేది. కటుకోడానికి గుడ్డముక్కైనా కరవయ్యేది. కాలికోసు ఒకటి జారి మురుగు కాల్వలో పడిపోతే ఎవరో దయదలచి ధర్మంచేసేవరకు గతిలేక పోయింది. అయినప్పటికీ ఆత్మ విశ్వాసంతో, దీక్షతో పరిశ్రమచేసి ఉన్నత విద్య అభ్యసించాడు. ఆకలి తీర్చుకోవలసిందని ఎవరైనా రెండణాలు యిస్తే దానితో చమురుకొనుక్కొని దీపంవెలిగించుకొని తెల్లవార్లు చదువుకోడానికి అవకాశం లభించిందిగదా అని సంతోష పడేవాడు. తీవ్రమైన నిరుత్సాహపరిస్థితులలో అతడు ప్రదర్శించిన విశ్వాసం, ఆనందంచూస్తే ఆశ్చర్యం కలుగుతుంది.

రామతీర్థస్వామి జీవితంలో చిన్న తనంనుంచి చివరవరకు రుల్లురుల్లుమనే ఘట్టాలు ఎన్నో వున్నవి. అతని జీవితమంతా రణరంగమే: రణం ఎవరితో? అజ్ఞానంతో, అంధకారంతో, అసురప్రవృత్తితో, ఆయన ప్రయోగించిన ఆయుధాలు జ్ఞానం,విశ్వాసం,పరిశ్రమ.పొందినవరితంఅనిర్వచనీయమైన దివ్యానందం, అమరత్వం. రామతీర్థస్వామి జీవిత చరిత్ర పఠించడంవల్ల ఎంతటి నిస్పృహలో వున్నవారికి కూడా ఉత్తేజం కలుగుతుంది. చిన్నవారు, పెద్దవారు, స్త్రీ, పురుషులు శ్రీరామ తీర్థస్వామి జీవిత చరిత్ర చదివి విశేష ప్రయోజనం పొందవచ్చు.

ఇంగ్లీషు భాషతెలియని తెలుగువారి ప్రయోజనం కొరకు శేశవ తీర్థస్వామి రామతీర్థస్వామి జీవితగాధ తెలుగున రచించారు. ఈయన ఇదివరలో స్వామిబృహజ్జీవితం ప్రకటించారట.అనేక మందికి అందుబాటులో వుండడంకోసం ఈ చిన్న పుస్తకం రచించారు. ఈ గ్రంథంలో స్వామి ఛాయాచిత్రాలు మూడువున్నవి. వీటిలో రెండు ఆశ్రమ స్వీకారం చేసిన తరువాత తీసినవి. మామూలు మాటలతో కథలు చెప్పుకుంటున్నట్టుగా స్వామి జీవితగాధ చెప్పబడింది. ఈ పుస్తకం చదివిన వారికి స్వామి బృహజ్జీవితం కూడా చదవాలనే ఆసక్తి కలుగగలదు.

గీతా ప్రవచనము

ఆచార్య వినోబాభావే హిందీరచనకు శ్రీ వేమూరి ఆంజనేయశర్మగారి ఆంధ్రాను వాదం. మూడవ భాగం. 142 పుటలు. వెల రూపాయి ఎనిమిదణాలు. ప్రకాశకులు: వినయాశ్రమం (వయా) పొన్నూరు.

ఈ పుస్తకంలో భగవద్గీతలోని కడపటి ఆరు. అధ్యాయాలలోని విషయం ఏ అధ్యాయానికి ఆ అధ్యాయం వేర్వేరుగా మొదటి రెండుభాగాలలో వలె చెప్పబడింది. లోగడ "ఆంధ్రప్రభ"లో మొదటి రెండుభాగాలపై ప్రచురించబడ్డ సమీక్ష ఈ పుస్తకానికి కూడా చాలావరకు వర్తిస్తుంది.

14 వ అధ్యాయంలో చాతుర్వర్ణ విభాగాన్ని గురించి చేసిన ప్రశంస, 15 వ అధ్యాయంలో వేదానికి యిచ్చిన నిర్వచనం, 16వ అధ్యాయంలో భారతదేశంలో అహింసా ధర్మం పొందిన క్రమవికాసాన్ని గురించి చేసిన సమీక్ష, 17 వ అధ్యాయంలో యజ్ఞ కర్మకు చేసిన వ్యాఖ్యానం, "ఓమ్ తత్సత్"కు చెప్పిన అర్థం వివాదాస్పదమే అయినా గమనింపదగ్గ అంశాలు. వినోబావిమర్శ గాంధీ భక్తులకు సహేతుకంగా కనబడవచ్చు. అమాయిక ప్రజలలో గాంధీ మతాన్ని ప్రచారం చెయ్యడానికి బాగా ఉపయోగపడవచ్చు. కాని, స్వచ్ఛమైన ఆధ్యాత్మిక చింత గలవారికి, విశాలమైన సత్యదృష్టిగలవారికి విపరీతంగా, వింతగా తోచడంలో ఆశ్చర్యంలేదు.

సమాజం యెడ వ్యక్తి అవలంబించవలసిన వైఖరికి సంబంధించిన కొన్ని అంశాలను పామరులకు తెలియచెప్పడానికి ఆచార్యుడు భగవద్గీతను బహు నేర్పుగా ఉపయోగించుకున్నాడు.

—సీతారామబ్రహ్మం.

స్త్రీ జనకల్పవల్లి

(గ్రంథకర్త,-మల్లంపల్లి భైరవమూర్తి, ప్రకాశకులు; కొండా శంకరయ్య సికింద్రాబాద్, వెల 4-0-0.

ఇది బహుజనోపయుక్తమైన వైద్య గ్రంథం. తెలుగు భాషలో శాస్త్రగ్రంథాలు బహుకొద్ది, ఉన్న వాటిలో తేటతెల్లమైన శైలిలో వచన రూపంగా వ్రాసినవి అంతకన్న అరుదు. పాశ్చాత్య విజ్ఞానుసారంగా చక్కని చిత్తరువులతో గర్భోత్పత్తి మొదలైన ముఖ్యాంశాలను గురించి స్త్రీపురుషులకు బోధపరచేది, ఈ పుస్తకంలోని మొదటిభాగం. రెండవభాగంలో, గర్భిణీవ్యాధులు, గర్భరోగాలు, స్తనరోగాలు, బాలరోగాలు వివరంగా వర్ణించబడి వున్నవి. స్వయంగా ఎవ్వరూ, ఏకాగ్రంలోను ఉగ్గ్రంథాలను పఠించే అవకాశం, ఉత్సాహం చూపించని రోజులివి. కనక శ్రీ జనకల్పవల్లి నేటి శ్రీ జనానికి వరప్రసాదమని చెప్పవచ్చు. అక్కడక్కడ కొన్ని చికిత్సలు నవనాగరికులకు వెగటు కల్గించేటట్టు పాతధోరణిలో వ్రాయబడ్డా, మొత్తంమీద చెప్పిన చికిత్సలు శాస్త్రీయములుగానే కనబడుతున్నాయి.

కాలేజీలలో హిందీ బోధన

మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షునితో హిందీ సద్భావ సంఘంవారి చర్చ

మద్రాసు, అక్టోబర్ 6—

హిందీ సాహిత్యసమ్మేళనంచే సంఘటితమైన హిందీ సద్భావ సంఘం వారు నేడు మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్‌ను కలుసుకొని కాలేజీలలో హిందీ బోధనకు వుండదగు సదుపాయాలను గురించి చర్చించారు.

మద్రాసు విశ్వవిద్యాలయం యాజమాన్యం క్రిందగల 41 కాలేజీలలో ఇంటర్మీడియేట్ తరగతిలో హిందీ ద్వితీయ భాషగా బోధించబడుతున్నదని, 15 కాలేజీలకు మాత్రమే ఇట్టి సదుపాయం లేదని డాక్టర్ మొదలియార్ రాయబారవర్గ సభ్యులకు తెలియజేశాడు. బి. ఏ. తరగతి వున్న 43 కాలేజీలలో ఇరవైమూడింటికి అట్టి సదుపాయం వున్నదని వెల్లడించారు.హిందీ భాషాధ్యయనాన్ని ఇతోధికంగా ప్రోత్సహించాలని రాయబారవర్గ సభ్యులు చెప్పగా తన అభిమతం కూడా అదేనని డాక్టర్ మొదలియార్ వ్రాక్కుచ్చారు.

మేయర్‌తో ముచ్చట్లు

హిందీ సద్భావ సంఘంవారు నేటి ఉదయం మద్రాస్ మేయర్ డాక్టర్ పి. వి. చెరియన్‌ను కలుసుకొన్నారు. కార్పొరేషన్ స్కూళ్లలో హిందీ బోధించబడుతున్న విధానాన్ని ఇతర వివరాలను మేయర్ వెల్లడించారు. కార్పొరేషన్ విద్యాశాఖాధికారి శ్రీ సుందరవదేలు కూడా ఆ గోష్ఠిలో పాల్గొన్నారు.

అనంతరం సద్భావసంఘసభ్యులు ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారిని కలుసుకొన్నారు.

పండితులతో గోష్ఠి

మద్రాసు, అక్టోబర్ 7—

దక్షిణ భారత సాహిత్యకులు నిన్న సాయంకాలం సౌకార్పేటలోని సంతాన ధర్మ కన్యాపాఠశాలలో జరిపిన సమావేశానికి హిందీ సద్భావ సంఘంవారు కూడా హాజరైనారు. సభాధ్యక్షులు విద్యా శాఖామంత్రి శ్రీ. మాధవమేనన్ రాయబారవర్గంవారికి స్వాగతం చెబుతూ, బ్రాహ్మణ,బ్రాహ్మణేతర ద్వేషమే హిందీ ప్రతికూలోద్యమానికి దారితీసిందని చెప్పారు.

శ్రీ గిడుగు సీతాపతిగారు ప్రసంగిస్తూ హిందీని జాతీయభాష చేయడానికి ఆంధ్రులు అభ్యంతరం పెట్టరేదన్నారు.

హిందీ దక్షిణదేశపు భాషలకు సోదరిలని ఇరుగు పొరుగునే వుంటుందని. ఏ భావల వికాసానికి అడ్డురాదని శ్రీ మోటూరి సత్యనారాయణ గారు వక్కాణించారు.

శ్రీ పి. సూర్యనారాయణమూర్తిగారి వందన సమర్పణతో సభ సమాప్తమైనది.

గుంటూరులో "పూల్" పద్ధతిని బియ్యం అమ్మకం

గుంటూరు, అక్టోబరు 6—

ఈ నెల ఒకటవ తేదీనుంచి గుంటూరుపట్టణంలో "పూల్" పద్ధతిని బియ్యం పంపకంచేసే ఏర్పాటు అమలులోకి వచ్చింది. ఈ విధానంకింద బోకువర్తకుల అవసరం లేకుండా చిల్లర అంగళ్ళవారే బియ్యం "పూల్" చేసి ప్రజలకు విక్రయిస్తున్నారు. ఇందువల్ల ప్రజలకు వెనుకటికంటె బియ్యం చౌకగా దొరకగలదట.



● మిక్కిలి చల్లదనము
● మిక్కిలి ఆహ్లాదకరము
● మిక్కిలి పరిశుభ్రము

మంచిచర్మమనగా సౌందర్యము మంచిచర్మము కాంతినిచ్చు విశ్వయముగాయగును.

కాంతి టాయిలెట్ సబ్బు



స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

SHILPI   SOM-88-Telugu

సేల్సు డిపోలు

బెంగుళూరు పేట.	మదరాసు.	దేవాంగిరి.	మదుర.
ఆర్కాట్ శ్రీనివాచారిరోడ్డు.	14. స్ప్రింగర్సు వీధి. బ్రాడ్వే	మండి పేట.	నెం. 13. నార్తుచిత్తై స్ట్రీట్.
విశాఖపట్టణం.	హైదరాబాద్ (దక్కన్)	మెంగుళూరు.	కొచ్చిన్.
20/12. థాంప్సన్ వీధి.	4 2 బ్లాక్ 4. సారహె ఉస్మాని సుల్తాన్‌బజార్.	20/165. నిరేష్ వాలయ్య రోడ్డు.	కల్వెట్టి రోడ్డు.

అమృతాంజనం

జ్వరమునకు
జండు
మలేరియా
మిక్స్చర్
ఉపయోగించండి

ఈ క్రిందివారివద్ద దొరుకును
1. మందవల్లి అప్పారావు అండ్ సన్స్. నిడదవోలు.
2. లక్ష్మి అండ్ కంపెనీ, బెంగళూరు రోడ్, బళ్ళారి.
3. సత్తెనపల్లి మెడికల్ స్టోర్సు, సత్తెనపల్లి.
4. ఆయుర్వేదిక్ అల్లోపతిక్ కన్సరన్, నర్సారావుపేట.
5. దుర్గా అండ్ సన్స్, కర్నూలు.
6. ఇందిర, మెడికొ & సర్జికల్ హాలు. అనంతపురం.
7. వి. రాఘవయ్య శెట్టి, ఆదోని.
ZANDU

ఇండియా ప్రభుత్వ విదేశాంగ విధానం

మాజీ ఆర్థిక మంత్రి విమర్శ

అమెరికాకూటమిలో చేరడం అవసరమని వివరణ

మద్రాసు, అక్టోబర్ 5—

ప్రపంచ రాజకీయ రంగంలో అమెరికన్ కూటమిలో ఇండియా చేరాలని, ఈ విధంగా ఇండియా విదేశాంగ విధానం ప్రపంచానికంతకూ స్పష్టంకావాలని ఇండియా మాజీ ఆర్థిక మంత్రి శ్రీ ఆర్. కె. షణ్ముఖం చెట్టి ఉద్ఘాటించారు.

లక్ష్మీపురం యువజన మండలి వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించిన సందర్భంలో ఉపన్యసిస్తూ పైవిధంగా శ్రీ షణ్ముఖంచెట్టి పేర్కొన్నారు.

ఒక దేశం విదేశాంగ విధానంపైనే ఆర్థిక విధానం ఆధారపడి వుండగలదని వివరిస్తూ వారి శ్రామికంగా ఇండియా అభివృద్ధిగాంచడానికి అవసరమైన డాలర్లను సమకూర్చడానికి వీలైన పరిస్థితులను కల్పించాలని ఆయన ఈ సందర్భంలో వ్రాక్కొన్నారు.

ప్రపంచం నేడు రెండు కూటాలుగా విభజించబడి వున్నదని చెబుతూ, ఆ రెండు వర్గాలలోను చేరకుండా తటస్థంగా ఇండియా వుండాలనడంవల్ల రెండు వర్గాలు దానిని నమ్మజాలవని, అనాడే అది రెండు వర్గాల విశ్వాసాన్ని కోల్పోగలదని ఆయన అన్నాడు.

సోవియెట్ ఇంపీరియలిజమే ప్రపంచానికి అమిత ప్రమాదకరమైనదని గుర్తించి రష్యన్ కూటమి దరికి ఇండియా చేరరాదని కూడా అన్నాడు. కొరియా సమస్యపట్ల పండిట్ నెహ్రూ ఇటీవల చేసిన ప్రకటనలను విమర్శిస్తూ, 38 వ అక్షాంశ రేఖను "మిత్రరాజ్యసమితి సేనలు" దాటరాదని పండిట్ నెహ్రూ అనడం మంచిది కాదని, మిత్రరాజ్యసమితి తరపున జరుగుతున్న దురాక్రమణ నిరోధకచర్యను ఆమోదించి అది జరుగవలసిన విధానాన్ని విమర్శించతగదని అన్నాడు.

తదనంతరం ఇండియా పార్శ్రామికాభ్యున్నతి ఆవశ్యకతను వివరిస్తూ ఇండియాకు కావలసిన భారతయంత్రసామగ్రిని, పెట్టుబడిని ఇవ్వగలిగింది ఒక్క అమెరికాయే అని అందుచేతదీనితో మరింత సాన్నిహిత్యం అవసరమని సూచించాడు. సందర్భవశాత్తు వ్యవసాయ సంస్కరణల సిఫారసులను ప్రస్తావించి స్వయంపోషకమైన గ్రామీణ వ్యవస్థానిర్మాణ లక్ష్యమే అభ్యుదయకరమైనది కాదని, పారిశ్రామికాభివృద్ధికి అది ప్రతిబంధకమని అన్నాడు.

భూమి సంస్కరణల పన్నహాలను వివరిస్తు మద్రాసు రాష్ట్రంలో ఇందుకై ఒక సంఘం నియమించబడి నందున వ్యవసాయోత్పత్తి తగ్గిపోయిందని అన్నాడు.

అమెరికాతో సాహాటంగా ఇండియా చేరడమే దానికి శ్రేయస్కరమని హెచ్చరించాడు.

ధన కనక వస్తువాహనాలు

బ్యాంకీలు-వాటి నిర్వహణ పద్ధతి

వర్తక వ్యాపారాలు చేసేవారు, డబ్బు కలవారు, ఉద్యోగస్తులు, ఈ రోజులలో ఎక్కువగా బ్యాంకీలమీద ఆధార పడుతున్నారు.

అసలు బ్యాంకీ అంటే ఏమిటి? అది ఏమిటి చేస్తుంది? వీటిలో ఎన్ని రకాలున్నవి? వడ్డీ వ్యాపారస్తునికి, దీనికి భేదం ఏమిటి? అనే విషయాలనుగురించి తెలిసివుండటం చాలా అవసరం.

బ్యాంకీని కూడా ఒక రకమైన షావుకారుకింద జమ కట్టవచ్చు, నమ్మకం, విశ్వాసం అడిగినప్పుడు సొమ్ము చెల్లించడం అనేవి బ్యాంకింగ్‌లో ప్రధాన సూత్రాలు.

ప్రతి బ్యాంకీ రెండు పనులు నిర్వహిస్తుంది. ఒకటి డిపాజిట్లు తీసుకోవడం, రెండు అప్పులు పెట్టి వ్యాపారం నడిపించడం.

రోజువారీ ఖర్చులు, అత్యవసర ఖర్చులు పోను, అదనంగా డబ్బు మిగిలివున్నవారందరికీ బ్యాంకీలలో ఖాతా వుంటున్నది. అంటే తన అదనపు డబ్బును కోరినప్పుడు తీసుకొనడానికి వీలుగా ఒక బ్యాంకీలో డిపాజిటు చేస్తారన్నమాట.

ఈ డిపాజిట్లు రెండు రకాలుగా వుంటవి.

ఇష్టం వచ్చినప్పుడు తీసుకొనడానికి అనువుగా డిపాజిట్ చేస్తే దానిని డిమాండ్ డిపాజిట్ అంటారు.

కొంతకాలంవరకు సొమ్ము అవసరం రాదనే పూచీతో డిపాజిట్ చేసిన మొత్తాన్ని టైమ్ డిపాజిట్ అంటారు.

ఈ రెండు రకాల డిపాజిట్లద్వారా ప్రజలవద్దవున్న అదనపుడబ్బు బ్యాంకీలలో చేరుతుంది.

పూర్వపు రోజుల్లో దొంగల భయంవల్ల బ్యాంకీలలో సొమ్ము దాచుకొనడం జరిగేది. ఇలా దాచిపెట్టినందుకు బ్యాంకీలకే కొంత సొమ్ము యిచ్చేవారు. కాని ఈనాడు డిపాజిట్ చేసినవారికి-అందులోనూ టైమ్‌డిపాజిట్లు చేసినవారికి మాత్రమే—బ్యాంకీలవారే వడ్డీ చెల్లిస్తున్నారు.

అయితే ఈ డిపాజిట్ సొమ్మును బ్యాంకీలు ఏమిటిచేస్తవి? దీనిమీద సంపాదన ఏమైనా వుంటుందా?

డిమాండు డిపాజిట్లు సొమ్ము ఏరోజుకు ఆ రోజే కావలసి రావచ్చు, అందువల్ల టైమ్ డిపాజిట్ల సొమ్మును ఇతరులకు అప్పుగా పెట్టడం జరుగుతుంది, దీనిమీద వడ్డీకూడా తీసుకుంటారు.

ఒకరు మోటారుకార్ల వ్యాపారం చేస్తున్నారు. కారు సామానులు కొనడానికి అయిదువేల రూపాయలు అవసరంగా కావలసివచ్చింది. వెంటనే తనను విశ్వసించే బ్యాంకీవద్దకు పోయి అప్పు కావాలని కోరాడు. వారు తగిన పూచీలు తీసుకొని ఈయనకు అప్పు పెట్టారు. ఆ బ్యాంకీ నూటికి ఆరు రూపాయలు వడ్డీ తీసుకుంటున్నదనుకుందాం. మూడు నెలలలో ఈ సొమ్ము తిరిగి యిచ్చివేయగలనని వాగ్దానం చేసినందున ఆ వడ్డీని మినహాయించుకొని 4925 రూపాయలు యిస్తారు.

ఇలా ముందుగానే వడ్డీ మినహాయించుకోవడాన్ని "డిస్కౌంట్" అంటారు.

ఇందులో గమనించవలసిన మరొక విషయం ఏమంటే ఈ డబ్బును నగదుగాకూడా ఆ బ్యాంకి యివ్వదు. ఈయన ఆ సొమ్మును తమవద్ద డిపాజిట్ చేసినటు వ్రాసి, చెక్కు పుస్తకాలు యిస్తారు. అంటే ఈ సొమ్ము మేరకు తాను చెల్లించవలసిన బిల్లులను చెల్లగట్టడానికి అవకాశం కలిగిస్తారన్నమాట.

ఈవిధంగా బ్యాంకీలు వ్యాపారం చేస్తవి.

తన పాజిటర్లందరికీ చెల్లించడానికి కావలసిన సొమ్మును నగదురూపంలో ఎక్కువగా బ్యాంకీలు నిల్వచేయవు. కాని డిపాజిటర్ల రోజువారీ సరాసరి వాడకం మేరకు సొమ్ము నిల్వలో వుండాలని, ప్రభుత్వం శాసనం చేసింది దీనినే రిజర్వు అంటారు. ప్రతి బ్యాంకికి ప్రభుత్వం బాంకీలో—అది రిజర్వుబాంకీ కావచ్చు లేదా ఫెడ్రల్‌బ్యాంకీ కావచ్చు- ఒక ఖాతావుండి కొంతసొమ్ము అక్కడ సెక్యూరిటీలరూపంలో వుంచుతారు వీటితో రిజర్వు బ్యాంకీ, ఫెడ్రల్‌బ్యాంకీకూడా వ్యాపారంపడుపుతవి.

ఇక్కడ మరొక అనుమానం రావచ్చు. ప్రతి బ్యాంకీ ప్రతి ఒక్కరికీ అప్పులు పెడుతుందా? విశ్వాసం, నమ్మకం, అడిగినప్పుడు సొమ్ము చెల్లించడం అనేవి బ్యాంకీలు నడపడంలో ప్రధానసూత్రాలని ముందే తెలుసుకున్నాం.

ప్రస్తుతం అనేక రకాల బ్యాంకీలున్నవి వీటిని ముఖ్యంగా నాలుగురకాలకింద జమకట్టవచ్చు,

(1) కమ్మర్షియల్ బ్యాంకీలు:— వీటిని మనం వ్యాపార బ్యాంకీలు అనుకుందాం, వ్యక్తులకు వ్యాపార సంస్థలకు ఇది సహాయం చేస్తవి వారి డిపాజిట్లు తీసుకొనడం, అప్పులు పెట్టడం, వీరి చెక్కులకు సొమ్ము యివ్వడం మొదలగు పనుల ద్వారా ఇవి సహాయం చేస్తవి. కమ్మర్షియల్ బ్యాంకీలన్నింటికి సామాన్యంగా చెకింగ్ అకౌంట్లు వుంటవి.

సేవింగ్స్ బ్యాంకీలు-పొదుపరితనాన్ని పెంపొందించడానికి, దీర్ఘ కాలిక ఋణాలు పెట్టడానికి యిని ప్రయత్నిస్తవి చిన్న మొత్తాలు డిపాజిట్ చేయడాన్ని ప్రోత్సహించి వడ్డీలు చెల్లిస్తవి. మామూలు ఈ బ్యాంకీలు తమ డిపాజిట్లను బాండుల రూపంలోనూ, తనఖాలుగానూ వుంచి, వీటిమీద వచ్చే లాభాలను డిపాజిటర్లకు వడ్డీగా చెల్లిస్తవి.

ట్రస్టు కంపెనీలు:— కొందరు వ్యక్తులు, లేదా ఎస్టేటుకు ట్రస్టీలుగా పనిచేయాలని శాసనం ద్వారా ఆదేశించబడతవి. ఇవి కూడా ఆ వ్యక్తులు లేదా ఎస్టేట్లసొమ్మును వ్యాపారానికివినియోగిస్తూ దినదరకు కమ్మర్షియల్ బ్యాంకీలుగా మార్పు చెందడంకద్దు.

ఇన్‌వెస్టుమెంట్ బ్యాంకీలు:— పెద్ద పెద్ద వ్యాపార సంస్థలు, పురపాలక సంఘాలు, రాష్ట్ర ప్రభుత్వాల బాండులను, సొంతలను అమ్మిపెట్టడం వీటిపని ఈ విధంగా ఆయా సంస్థలకు కావలసిన ఆర్థిక సహాయం సమకూర్చి పెట్టడం కద్దు

ఇన్ని రకాల బ్యాంకులు వ్యాపారం చేస్తున్నప్పుడు, ప్రతి రోజూ ఏ బ్యాంకి ఎంత వ్యాపారం చేసిందీ లెక్కతీయడం కద్దు ఒక బ్యాంకీ చెక్కు మరొక బ్యాంకిలో "క్యాష్" కావడం (సొమ్ము చెల్లించబడటం) కద్దు, ఈ చిక్కులన్నీ ఏ రోజుకారోజు పరిష్కారం చేసుకొనడానికి ప్రతి నగరంలోనూ "క్లియరింగ్ హౌస్" ఏర్పాటు చేస్తారు.

నగరంలో వున్న బ్యాంకీల ప్రతినిధులందరూ సాయంకాలం ఒకచోట సమావేశమై, ఏ బ్యాంకీ చెక్కులు ఎవరికి, ఎంత మొత్తానికి వచ్చిందీ నిల్వతీస్తారు. తరువాత ఎవరు ఎవరికి యివ్వవలసి వుంటే వారికి సొమ్మును "చెక్"ల ద్వారా ముట్టచెప్పడం జరుగుతుంది.

ప్రతి ఒక్కరు తన డబ్బును ఒక బ్యాంకీలో డిపాజిట్ చేయడానికిముందు, ఆ బ్యాంకీ ఆర్థికస్థితిని, మార్కెట్‌లో దానికి గల పలుకుబడిని తెలుసుకొనడానికి ప్రయత్నిస్తారు. ప్రతి బ్యాంకీ కూడా తన ఆర్థిక ప్రతిపత్తిని గురించి ఇన్ని రోజుల కొకపర్యాయం ప్రకటన చేయాలని ప్రభుత్వాలు శాసనాలు చేసినవి ఈ ప్రకటనను "బ్యాంక్ స్టేట్ మెంట్"అంటారు బ్యాంకీ ఆస్తులు,అప్పులు, దాని ఆర్థికస్థితిని వివరంగా దానిలో పేర్కొనబడి వుంటుంది.

—నరసింహారావు

లండన్ గ్యాస్ కంపెనీ కార్మికుల సమ్మె

సోమవారం విరమణకు నిర్ణయం

లండన్, అక్టోబర్ 5—

సమ్మె చేస్తున్న లండన్ గ్యాస్ కంపెనీల వర్తులు 21 రోజుల సమ్మెను ముగించి సోమవారం నాడు తిరిగి పనిలోకి వెళ్లడానికి నేటి రాత్రి నిర్ణయించారు. ఈ సమ్మె ఫలితంగా నగరంలోని పెక్కు ప్రాంతాల ప్రజలు గ్యాస్‌లేక ఇబ్బంది పడ్డారు.

అనధికార పూర్వకంగా సాగిన ఈ సమ్మెలో 1400 మంది కార్మికులు పాల్గొన్నారు. సమ్మె చేసిన కార్మికుల నాయకుడు నేటి ఉదయం మేజస్ట్రేటు కోర్టులో శిక్షించబడిన పిమ్మట కార్మికుల సమావేశమై సమ్మెలో పాల్గొన్నవారిని శిక్షించమని మాటయిచ్చి, బోనస్ విషయంలో సంప్రతింపులకు అవకాశంయిచ్చేపక్షంలోనే సమ్మె విరమించబడగలదని నిర్ణయించారు.

సాముదాయిక జరిమానాలు

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఆమోదం

కలకత్తా, అక్టోబర్ 5—

రాష్ట్రంలో మతసామైక్యతా రక్షణకు, శాంతి రక్షణకుగాను సాముదాయిక జరిమానాలను విధించడానికి ప్రభుత్వానికి అధికార మిస్తున్న బిల్లును నేడు అసెంబ్లి ఆమోదించింది.

మహాసూతికావాత గజాంకుశము

ఈమందుతో 122 పేజీల అనుపానదీపిక పంపబడును

రు. 45-0-0; రు ½. 23-0-0; రు ¼. 12-0-0; రు 1/8. 6-4-0; రు 1/16. 3-4-0
మందునకు ఆర్డరు యిచ్చువారు రు 1-0-0 అడ్వాన్సుగా పంపవలెను.
0-2-0 స్టాంపు పంపిన ఉచిత సలహా పొందగలరు.

శ్రీ రామచంద్రాయుర్వేదాశ్రమమ్
రాజవైద్య: నరసింహం పంతులు, హెచ్. వి. వి. అండ్ సన్సు
రామచంద్రపురం, తూ॥ గోదావరి జిల్లా, బ్రాంచి: అనపర్తి

పై మందులు ఉపయోగించినవా రిచ్చిన అనేక యోగ్యతా పత్రములలోకొన్ని:—

అయ్యా! తమరు పంపించిన "మహాసూతికావాత గజాంకుశము" వి. పి.-తీసుకొంటిని. అనేక వ్యాధులలో వుపయోగించగా గొప్ప సుగుణములు చూపి ఆయుర్వేదమునకు వన్నెదెచ్చినది.

5-2-1934 సిలోన్ — చిట్టాప్రగడ నరసింహారాయశర్మ.

లక్ష్మీపోలవరం కాపురస్థులు రాజవైద్య హెచ్. వి. వి నరసింహంపంతులుగారిచే తయారుకా. "మహాసూతికావాత గజాంకుశము" అను మందుయొక్క మహత్తర గుణ వర్ణింపనలవికాదు సుమారు 8 మాసముల క్రితము నా భార్యకు అతి నిరోచనములు కలిగి జీవన నిరాశ కలిగినప్పుడు వీరి ఔషధరాజము సేవించగా చాల అద్భుతంగా పని చేసినది. నుండియు పై ఔషధరాజమును మాయిల వేల్పుగా భావించుచుంటిమి.

20-8-32 గోపాలపురం — బి. విశ్వనాధము. ఓవర్‌సీర్, పి. డబ్ల్యు. డి

నేను రాజ్యవైద్య హెచ్. వి. వి. నరసింహపంతులుగారిని 1924 సంవత్సరమునుంచి ఎరుగుదుంటిని. వారి మందులన్నియు శాస్త్రప్రకారముగను మిగుల అనుభవముతోను, తయారుచేయించుటవల్ల ఎటువంటి గడ్డు వ్యాధులనైనను నిమిషములలో కుదుర్చుననుటకు సందియములేదు. పై మందులలో "మహాసూతికావాత గజాంకుశము" యొక్క సుగుణములు నేను స్వయముగా చూచియుంటిని. దీనికి సాటియగు ఔషధరాజమును ఆయుర్వేదమున తయారుచేయించుట మిగుల కష్టసాధ్యమని చెప్పగలను.

29-4-1936 రాజమండ్రి — బి. మాధవవరావు. తహశీల్దారు

అందమునకు వర్చస్సునకును
రవి ట్రాన్స్పరెంటు గ్లిజరైన సోప్ వాడండి
సోల్ ఏజెంటు
THE NEW STAR & CO. Tondiarpet, (No 6, Bus Terminus), MADRAS-21

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్
హెడ్డాఫీసు:—విజయవాడ
బ్రాంచీలు.—గవర్నరుపేట [విజయవాడ], నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి.
సీజన్ డిపాజిట్లు
వందరూపాయలకుపైన ఎంత మొత్తమైననూ వడ్డికి అంగీకరించబడును.
సంవత్సరమునకు నూటికి రు. 4-0-0 యివ్వబడును.
రు. 10,000 లు అంతకుపైన మొత్తములకు ప్రత్యేక రేట్లులు యివ్వబడును.
యం. సూర్యనారాయణ, మేనేజింగు డైరెక్టరు.

శతమూలికాదిలేహ్యము
40. తు-రు. 18-0-0.
లోహాభ్రక సింధూరముతో సహా; 5 భస్మములతో తయారు చేయబడిది.
ఈ లేహ్యము, స్త్రీ పురుషాదుల సమస్త సుఖవ్యాధులవలన కలుగు బాధలను, శరీరమున బయలుదేరు పొడలు (మచ్చలు), మరియు మూత్రముతో గలసిపోయెడి ఉదకమేహము మొదలగు 20 మేహములను, 18 కుష్టువులను, స్త్రీల ఋతుశూల, కుసుమ, మూఢగర్భము, నష్ట సంతానము, గర్భవిచ్ఛిత్తు, జన్మించిన శిశువు 4 మాసములు మొదలు 4 సంవత్సరములలోపల నష్టపోవుట, ఇట్టి దోషము లన్నిటినిమాన్పి దక్కని సంతానముల కలుగజేయును. ఈ లేహ్యమును జీవితాశ వదలుకొనిన రోగులు సేవించి, పూర్ణారోగ్యమును పొందియున్నారు
మా బ్రాంచి ఆఫీసులు లేని చోట్ల బ్రాంచీలు ఇవ్వబడును.
శ్రీ భుజంగరావు వైద్యశాల
హెడ్డాఫీసు: తాళ్ళరేవు తూ॥ గోదావరి.


తేలుమందు [రిజిష్టర్డు]
నిముషాల్లో గుణం
4 బిళ్లల గ్రాట్టం - 0-4-0
32 " - 1-8-0 [ఖర్చులు వేరు]
తేలుమందు డిపో [రిజిష్టర్డు] పిఠాపురం
ఏజెంటు:— సీతారామ జనరల్ స్టోర్సు, బరంహంపురం అండ్ సికిందరాబాదు

కొక్కోకము
24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు. 1-8-0, పోస్టుఖర్చులు అ 6. రు 1-14-0 మనియార్డరు చేయవలెను. వి. పి. లేదు. జై హింద్ బుక్ డిపో, అరుణాచల మొదలివీధి, 26 ఫీటు మద్రాసు.

నారసింహ లేహ్యము
(బంగారు చేరినది)

మేహములు, నిశ్శక్తి, నిస్సత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, పాలుమాలిక మొదలగువానిని నివారించి మిక్కిలి బలమును, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది 2 డబ్బీలు బాలుసు. 20 తులములు డబ్బి రు. 3-4-0. వి. పి. చార్జి ప్రత్యేకం.
పి. సి. ఏ. అండ్ కంపెనీ, ఆయుర్వేద వమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

గనోక్వెల్
అన్ని పెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మసీ రాజమండ్రి

మెషీనుపై తయారుచేయబడిన
అన్ని రకముల వాడ్యముయిన
"లక్ష్మీ బ్రాండ్"
అల్యూమినియం పాత్రసామానులు దొరుకును. వివరాలకు దయచేసి క్రిందివారినుకు వ్రాయుడు.
ది మహాలక్ష్మి మెటల్ వర్క్సు, విజయవాడ 2.

కుష్టు-బొల్లి
మొదలగు సమస్త మహాచర్మ సుఖవ్యాధులకు చికిత్స గ్యారంటీ.
రు. 1,000లు. బహుమానం.
మా "అసాధ్య కుష్టురోగసంహారిణి" గుణమేదనిబుజువుచేయువారికి
వివరములకు కేట్లాగు ఉచితము
జయరామ్ అండ్ కో. (రిజిష్టర్డు) వసలపూడి. రామచంద్రపురం తా॥ తూ॥ గో॥ జిల్లా.

గ్రహస్థితి :

కన్యలో సూర్య, బుధ, శుక్ర, శని, కేతువులు; వృశ్చికంలో కుజుడు; కుంభంలో గురువు; మీనంలో రాహువు, సింహం, కన్య, తుల, వృశ్చికాలలో, చంద్రుడు.

* * *

ఈ వారంలో 11, 12 తేదీలలో బంగారం ధర ముందు వెనకల కన్నా తగ్గుతుంది.

* * *

వేరుసెనగపప్పు ధర ఈ వారం పెరుగుతుంది. నూనె ధర కూడా తేజీగాగల సూచన లున్నవి.

తారాబలం-చంద్రబలం

[అక్టోబరు 8 వ తేదీ ఆదివారంనుంది అక్టోబరు 14 వ తేదీ శనివారంవరకు]

మేషం [అశ్వని, భరణి, కృత్తిక 1 వ పా.]

ఈ వారం అశాంతి యెక్కువ. అనుకొనని వ్యవహారపు చెడదలు వచ్చిపడుతవి. ధనవ్యయం యెక్కువ, అందుకు తగిన ప్రయోజనం, తృప్తి కనబడవు, అధికారులవల్ల నెరవేరవలసిన కొన్ని ముఖ్యకార్యాలు, సులభమైనవే అయినా, వాటికి మెన్నో ఆటంకాలు యేర్పడుతవి. వృత్తిలో స్తిమితంగా కూర్చుని, అభివృద్ధికి ప్రయత్నించటానికి విఘ్నాలు యేర్పడుతవి. శరీర ఆరోగ్యం బాగుండదు, ఎప్పటికప్పుడు క్రొత్త క్రొత్త మార్పులు యేర్పడుతూ వస్తవి. కుటుంబంలో కూడా చిక్కులు యెక్కువగానే వుంటవి ఆస్తి కొనడం, యెక్కువ డబ్బు కావలసిన భారమైన పనులు పైనపెట్టుకొనడం పనికిరాదు. ప్రయాణాలలోకూడా శ్రద్ధ అవసరం. 12, 13 లలో శుభవార్త, కొద్ది అనారోగ్యం, సాధుజనసహవాసం.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి. మృగశిర 1, 2 పాదాలు]

మీ ఆలోచనలు చాలావరకు ఈ వారం ఫలిస్తవి, డబ్బు యిబ్బంది వుండదు. విశేషం డబ్బు, మనుష్యుల పలుకుబడి అవసరమైన పెద్దపనులు యెక్కువ శ్రమలేకుండా నెరవేరుతవి. సంఘంలో పెద్దగౌరవం దక్కుతుంది. వ్యవహారాల అనుకూలతవల్ల పెద్దధనం, ఆస్తిమొదలయినవి లభిస్తవి. దూరప్రయాణాలు ఎక్కువ. అధికారులసహాయంవల్ల, మీకు అసాధ్యంగా కనబడిన పనులు, సులభంగా నెరవేరుతవి. వృత్తి, ఉద్యోగాలలో మీరు కోరకుండానే అభివృద్ధివస్తుంది. బంధువర్గంతో ఇదివర కేర్పడిన విరోధాలు యీ వారం చాలావరకు సమసిపోతవి. నగలు, వస్త్రాలు మొదలయినవి కొని, హాయిగా కుటుంబంలో ఆనందం అనుభవిస్తారు. 13, 14 లో ప్రయాణాలు; సంఘ గౌరవం, తీర్థక్షేత్ర దర్శనం.

మిథునం [మృగశిర 3, 4, పా. ఆరుద్ర. పునర్వసు 1, 2, 3 పాదాలు]

కాలం చాలా అనుకూలంగానే వుంది. పదిమంది మీమీద ఆదరాభిమానాలు కలిగి, మీకు అవసరమయిన శీఘ్ర సాయం చేస్తారు. యీ వారం స్థిరాస్తికొనటం, కాల్పానాలు, యంత్రాలు స్థాపించుట, నీళ్లపంపులు, భావులు మొదలయినవి యేర్పాటు చేయటం, ఈ ప్రయత్నాలు నేరవేరుతవి. శరీరారోగ్యం విషయం శ్రద్ధగా వుండండి. ఇతరుల ప్రోత్సాహంవల్ల దూరదేశ ప్రయాణాలు సాగే సూచనలున్నవి వృత్తి, వ్యాపారాలలో అనుకూలత యెక్కువ. బంధుమిత్రుల రాకపోకలు అధికం. ఒక బంధువు గురించి అసంతృప్తికరమయిన వార్తలు తెలుస్తవి మీరు వస్త్రాలు, నగలు, మొదలయిన అలంకా

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి. ఆశ్లేష.]

అలక్ష్యంగా ఇష్టంవచ్చినట్లు విజృంభించి విహరించటానికిది సమయంకాదు. గ్రహబలం అంతగా అనుకూలంగాలేదు డబ్బుసహాయంసరిగా దొరకదు. ఎంతో ఉత్సాహంతో సహాయంచేయటానికి ముందుకువచ్చిన మిత్రులుకూడా ఈ సమయంలో ఏమిచేయలేరు. పనులు నెరవేరకపోయినా ప్రయాణాలు తప్పవు. ధైర్యం, పట్టుదల విడువవద్దు. మీ ఆలోచనలు నెరవేరే మంచి రోజులు చాలా దగ్గరలోనే వున్నవి. ఇంట్లో స్త్రీల ఆరోగ్యంకూడా బాగుండదు. ఇతరుల కీయవలసిన డబ్బు విషయంలో ఈ వారం కొంత సర్దుబాటు జరిగినా, ఒత్తిడి తగ్గదు. 12, 13 లలో అప్పుల కోసం ధనవ్యయం, అధైర్యం. త్రిప్పట.

సింహం: [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

పరిస్థితులు బాగుపడుతున్నట్లు కనబడుతూనే యింకా యెక్కువ చిక్కులలోకి లాగేసూచనలు కనబడుతున్నవి. అందువల్ల, క్రొత్త బాధ్యతలేవీ పైన పెట్టుకోవద్దు. కొందరు కూటలనేర్పుతో నెత్తికెక్కి, స్వారీచేయటానికి ప్రయత్నిస్తారు. ఈవారం యెంతో డబ్బు చేతికి వచ్చినట్లు కనబడుతుంది. కాని, అది యెట్లా హరించిందీ తెలియకుండా పోతుంది. వ్యవహారాలలో అనుకూలత కలిగేసూచనలు తెలుస్తవి; కాని ఆలస్యం యెక్కువ. ఈ వారం స్థిరాస్తికొనడం వృత్తి విషయంగా యంత్రాలయాలు స్థాపించటం మొదలయిన పనులు పైనపెట్టుకోవద్దు ఇంట్లో స్త్రీమూలంగా ఈ వారం ధనవ్యయం యెక్కువ. ప్రయాణాలు యెక్కువగాచేసినా ప్రయోజనం కనబడదు అధికారులవల్ల మంచిమాటలు వింటారు. 13 14 లో దండగ ఖర్చులు; త్రిప్పట, మిత్రసహాయం.

కన్య [ఉత్తర 2, 3, 4 పా. హస్త. చిత్త 1, 2 పా]

మీరు ఈ వారం చాలా హుషారుగా వుండాలి. పెక్కు లాభకరంగా కనబడే పనులలో ప్రవేశించబోయే ముందు తగినంతగా ఆలోచించి దిగడం మంచిది. స్థిరాస్తి మొదలయినవి కొన్నా, వృత్తి ఉద్యోగాలలో మార్పులకోసం ప్రయత్నించినా వాటివల్ల తగినంత ప్రయోజనం లేకపోగా, లేనిపోని వ్యవహారపు ఇబ్బందులు తలయెత్తగలవు మిత్రులు కూడా విరోధులవుతారు. మిమ్ములను ద్వేషించే వారే మీ వల్ల సహాయం కోరి మరింత బాధిస్తారు. కోర్టు వ్యవహారాలలో అనుకూలత తక్కువ, డబ్బు తగు మాత్రం చేతికి వస్తుంది, కాని, దానిని సుఖంగా అనుభవించగలగడం అనుమానమే, ఇంటిలోనివారి అనారోగ్యం కూడా ఈ వారపు చిక్కులలో ఒకటి. 11, 12, 13 లలో ధనలాభం, శుభవార్త, విందు భోజనాలు.

తుల [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ. 1, 2, 3 పా.]

ఈవారం చాలా హుషారుగా వుండాలి. ఈ వారం ధనాదాయం మధ్యమంగా వున్నా ఖర్చులు మాత్రం చాలా అధికంగా అవుతవి. మరొక విశేషం యేమిటంటే, ప్రతి ఖర్చు చాలా అవసరమయినదిగాను, అసంతృప్తి పడకూడనిదిగానూ కనబడుతుంది. కోర్టు వ్యవహారాలలో ధనవ్యయం యెక్కువ. అనుకూలతకు అవకాశాలు తక్కువ. దేహారోగ్యం చాలా జాగ్రత్తగా చూచుకోవాలి. ఇతరుల బాధ్యతలు పైన వేసుకొనడం పనికిరాదు. నగలు, స్థిరాస్తి మొదలయినవి కొనే ఆలోచనలు ఈ వారం పనికిరావు. బంధుమిత్రుల వల్ల సహాయం కలుగుతుందని నమ్మవద్దు. సాహసవృత్తులలో దిగవద్దు. అప్పులిస్తే తిరిగిరావు. 10, 11 లలో సహాయం చేసి, అసంతుష్టి, త్రిప్పట విరోధాలు, అనారోగ్యం.

వృశ్చికం [విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ]

గతవారంకన్నా ఈ వారం యెక్కువగా బాగుండే సూచనలున్నవి. పోగొట్టుకొన్న ధనం దొరుకుతుంది. నమ్ముకొన్నవారెవరూ సాయం చేయకపోయినా, దైవబలంవల్లనే ఈ వారం అన్నివిధాలా అనుకూలంగా వుంటుంది. కోర్టు వ్యవహారాలలో జయప్రదంగా వుంటుంది. మీ ఆలోచనలు నెరవేరడానికి తగిన హంగులన్నీ క్రమంగా సమకూరుతవి. కుటుంబంలో సంతోషకార్యాలు నెరవేరుతవి. ఈ వారంలో దక్షిణ దిక్కునుంచి ధనలాభం, శుభవార్త వస్తని ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా వుండాలి నగలు మొదలైన అలంకారాలు కొనగలరు. 10, 11, 12 లలో స్వజనంలో గౌరవం, ధనలాభం, ప్రయాణాలు.

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

గతరెండుమూడు వారాలకన్నా ఈ వారం చాలావరకు బాగుండే సూచనలు కనబడుతున్నవి. మీరు ప్రతిపనిలోనూ ప్రవేశించబోయే ముందు నిదానంగా ఆలోచించి దిగటం మంచిది, లేకపోతే చిక్కులు ఎర్పడుతవి మిత్రుల కోసమైనా, శక్తికిమించి డబ్బు ఖర్చుచేయటం మంచిదికాదు ఈ వారం వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధిమార్గం కనబడుతవి మీరు ప్రయాణాలు నెరవేరి, వాటివల్ల అనుకూలత, లాభంకలుగుతుంది. స్థిరాస్తి గొనటం క్రొత్తగా పెట్టుబడులు పెట్టి ధనార్జన ప్రయత్నాలు చేయడం, ఈ పనులలో దిగటం మంచిదికాదు. పుణ్యకార్యాలు నెరవేరును. 10, 11 లలో అప్పుడినుంచి ఆశాంతికరవార్త, సోటివారిలో గౌరవం, పుణ్యకార్యాలు.

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం. ధనిష్ఠ, 1, 2 పా.]

ధైర్యంతో, గాంభీర్యం చెడకుండా పట్టుకొని, కార్యసాధన చేసుకొనడానికి అనుకూలమైన కాలం. ఈ వారం డబ్బు యిబ్బంది అంతగా వుండదు. అప్పులు తగినంత సహాయం చేస్తారు. ఈ వారంలో అధికారులవల్ల అనుకూలత కలగకుండా చేయాలని కొందరు ప్రయత్నించినా, దైవానుకూలత బాగా వుండడంవల్ల, సహాయం లభించి తీరుతుంది. విలాస, ఆనంద సౌఖ్యాలు పుణ్యకార్యాలు—అన్నీ నెరవేరుతవి. స్థిరాస్తి కొనగల సూచనలున్నవి. 10,11,12 లలో ఇతరులకు సాయం చేయబోయి చిక్కులలో పడతారేమోనని తోస్తుంది. కనుక హుషారుగా వుండండి; ప్రయాణాలు.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు.]

ఈ వారం యోగదాయకమైనదే. ఇంతకు ముందు చిక్కులు పడుతూవచ్చిన అనేక ముఖ్యకార్యాలు యీవారంలో సులభంగా నెరవేరగలసూచనలు కనబడుతున్నవి. డబ్బు యిబ్బంది కూడా చాలాభాగం తొలగుతుంది. దూరప్రయాణాలు చేస్తారు వాటివల్ల అన్నివిధాలా ఉపయోగకరంగా వుంటుంది. బంధు, మిత్రులలో మర్యాద యెక్కువ అవుతుంది. వృత్తి, ఉద్యోగాలలో నిమిత్తం, మనశ్శాంతి లభిస్తవి. వారం ఆరంభంలో జీర్ణకోశంప్రాంతంలో అనారోగ్యం కనబడి ఉపశమిస్తుంది. కుటుంబ, లౌకిక ఆనందాలు అనుభవించగలుగుతారు. వాహన, గృహలాభాలు కలిగేసూచనలున్నవి. వ్యవహారరంగంలో అనుకూలంగానే వుంటుంది. 9, 10, 11 లలో అనారోగ్యం: చిన్న వివాదాలు; సంఘంలో గౌరవం వున్నవి.

మీనం [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి]

గతంలోని కొన్ని నెలల పాటు విడవకుండా బాధించిన అనేక చిక్కులు ఈ వారం తొలగిపోతవి ఖర్చులు లోగడకన్నా యెక్కువగా తగ్గకపోయినా, అందుకు యిబ్బంది పడవలసిన అవసరం లేకుండా డబ్బు సర్దుబాటు జరుగుతుంది అధికారులవంటి హోదా గలవారివల్ల నుంచి చికాకు కలిగించే ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతవి వృత్తి, వ్యాపారాలలో క్రొత్త అభివృద్ధికి అవకాశాలు కనబడుతవి అయితే, ఆ ప్రయత్నాలు కార్యరూపం పొందడానికి కొంత ఆలస్యం ఎట్టుతుంది. కొద్ది శ్రమతో విశేష లాభం రాగల ప్రయత్నాలు ఇతరులతో కలిసి కొనసాగించటం మంచిది. 12 13. 14 లో త్రిప్పట నిలకడ లేని ఆలోచనలు, పిల్లలకు అనారోగ్యం.

—పాతూరి సుబ్బరాయశాస్త్రి,
147, మింట్ స్ట్రీట్, మద్రాసు.

రిజిష్టర్డు అనాస ఆముదము రిజిష్టర్డు
(రిజిష్టర్డు పేటెంట్ నెం 108076 రు)
అనేక మూలికలుచేర్చి తయారుచేయబడినది.
చంటిబిడ్డలకు దీనిని ప్రతిదినము పుట్టిననాటినుండి వాడినచో, దగ్గు, ఉబ్బసము, కడుపులోని బల్లలు, మిడసరము, అజీర్ణము, మున్నగు సమస్త అనాస వ్యాధులు పోవుటయేగాక రాకుండ కాపాడును.
నకిలీలనుచూచి మోసపోవద్దు.
వర్తకులకు, వైద్యులకు మంచి కమిషన్ యివ్వబడును.
వైద్యశాస్త్రి. ఈశ్వర సత్యనారాయణ శర్మ అండ్ సన్,
వైద్యవిద్వాన్. వెంకట సూర్యనారాయణ శర్మ,
శ్రీ శర్మద వైద్యశాల, శ్రీకాకుళము

నపుంసకత్వం
నరముల దుర్బలత్వము పోగొట్టుటకు
శుక్రశక్తి ఉత్సాహము, బలము, శక్తి, వీర్యము, ధర
పెద్దసైజు రు 8-చిన్నసైజు 4/- వి.పి. 0-14-0
అన్నిరకముల ఆయుర్వేద మందులు లభించును.
DACCA OUSHADHALAY LTD., (A M)
56-C Beadon St, Calcutta-3
ఆంధ్ర దత్తమండలాలకు సోల్ ఏజెంట్లు:—మెస్సర్సు శాస్త్రి డిస్పెన్సరీ-బ్రంకులోపు, నెల్లూరు.
ఏజెంట్లు:—మెస్సర్సు ధనలక్ష్మి అండ్ కంపెనీ, తెనాలి.


Madorina is THE Watch
కారణమేమనగా—
ప్రతి మెడోరినా గడియారము స్విట్జర్లాండు దేశపు అద్భుతమైన పనితన ముతోకూడి, సరియైనకాలమును తెలుపుచు శాశ్వత వుపయోగముతో, మీ సొమ్మునకు సరియైన క్రయము నిచ్చును.
NO 5120
Waterproof 17 Jewels shock resistant, all steel Rs. 152/-
Sole Agents
RUSI LIMITED
RATAN BAZAR, MADRAS

చక్కని శిరోజములకు!
ప్రెసిడెంటు వెజిటబుల్ హేర్ ఆయిల్
RATHOD TRADING CO.
SOWCARPET — MADRAS.1

ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము
క్రీ. శ. 1800 వరకు
కర్త: శ్రీఖండవల్లి లక్ష్మీరంజనం, ఎం. ఎ.
ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆంధ్ర శాఖాధ్యక్షులు
శ్రీసురవరం ప్రతాపరెడ్డి బి.ఎ.బి.ఎల్.
ఇందు గద్య, పద్య, శతక, యక్షగాన, గేయ వాఙ్మయ వివరణం తెలంగాణ రచయితలతో సహా కవుల సంగ్రహచరిత్ర వర్ణింపబడినది.
350 పేజీలు 3 రూపాయలు మాత్రమే
ఆంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్ బజారు, హైద్రాబాదు

Perfect HAIR CARE with CASTOROL
ఆముదము పరిశుభ్రపరుపబడిన ఆముదముతో మనోహరమైన సువాసనతో తయారైన తలనూనెవాడి నచో ఒత్తుగా వెంట్రుకలు పెరుగును.
A CALCHEMICO PRODUCT
మద్రాసు ఆఫీసు: 6/149, బ్రాడ్వే, మద్రాసు.

ప్రకటన

ఇందువల్ల యావన్మందికి తెలియజేయడ మేమనగా కుప్పం పంచాయతీ బోర్డువారు 26-9-50 తేదీన జరిగిన మీటింగులో 13 వ తీర్మానములో పంచాయతీ బోర్డు పనులు చేయుటకు గాను కంట్రాక్టర్లను నియమించ వలసినదిగా తీర్మానించినారు. కాబట్టి 25-10-50 తేదీలోగ కంట్రాక్టర్లుగా చేరవలసినవారు పంచాయతీబోర్డు ఆఫీసుకు రూ 1/- పీజుకట్టి ఎక్సిక్యూటివ్ ఆఫీసరు గారికి ఎంపుకో వలయును ఇతర షరతులు ఆఫీసులో తెలుసుకో వలయును

పంచాయతీబోర్డు ఆఫీసు, కుప్పం — ఎస్. నరసింహులు, ఎక్సిక్యూటివ్ ఆఫీసరు

బ్రిటిష్ పరిపాలనవల్ల ఇండియాకు కీడుతోపాటు కలిగిన మేలు లేదా?

“బ్రిటిష్ పరిపాలనలో భారతీయ సంస్కృతి” అన్న శీర్షికకింద బ్రిటిష్ వారి అధికారంలో వుండగా ఇండియా పొందిన లాభనష్టాలను వివరిస్తూ, లాభమే చేకూరిందని పేర్కొంటూ “సంజయ” వ్రాసిన వ్యాసాన్ని 1950 జూన్ 11 వ తేదీన “ఆంధ్రప్రభ” ప్రచురించింది. ఈ వ్యాసం తొలిసారిగా జూన్ 4 వ తేదీన “నేషనల్ హెరాల్డ్”లో ప్రచురించబడింది. దానిపై ఆ వ్యాసాన్ని, ఆ వ్యాసకర్తను విమర్శిస్తూ జూన్ 28 వ తేదీనాటి “న్యూటైమ్స్” (రష్యన్) వారపత్రికలో సోవియెట్ రచయిత బెరెష్ కాఫ్ ఒక వ్యాసం వ్రాశాడు. దానికి సమాధానంగా తిరిగి “సంజయ” వ్రాసిన రెండు వ్యాసాలలో మొదటిదాన్ని అక్టోబర్ ఒకటవ తేదీన ప్రచురించాము. రెండవ దానిని నేడు ప్రచురిస్తున్నాము —ఎడిటర్.

“సంజయ”

ఇండియాను సోవియెట్ ఆసియాతో నేను పోల్చి చూచివుండవలసిందని కామ్రేడ్ బెరెష్‌కాఫ్ అభిప్రాయం. అతడు వ్రాసిన దిది:

“ఇటీవలి ఇండియా చరిత్రను గురించి సంజయ వ్రాస్తూ, న్యాయదృక్పథాన్ని కనపరుస్తున్నట్లు ప్రయత్నిస్తున్నాడు. సోవియెట్ ఆసియాలో రష్యా సాధించిన విజయాలతో ఇండియాలో బ్రిటిష్ పరిపాలన పోల్చదగినది కాదనడం నిజమనీ, అయితే సోవియెట్ కమ్యూనిజాన్ని ఇండియాలో బ్రిటిష్ పరిపాలనతో తను పోల్చడం లేదనీ సంజయ అంటున్నాడు.

“అవును, నిజమే. ఈ రెండింటినీ ఎందుకు పోల్చాలి? 30 సంవత్సరాల క్రిందట రష్యాలోని అనేక ఆసియన్ ప్రాంతాలు నామరూపాలు లేనివి. జారిస్టు రాక్షసులు, స్థానికంగావున్న పెట్టుబడిదారులు, ఆ ప్రాంతాల ప్రజలను పీడించేవారు.”

ఇండియాను సుమారు 1757 ప్రాంతంనుంచి 1947 వరకు పరిపాలన సాగించిన బ్రిటిష్ ఇంపీరియలిజం గురించి నేను చర్చిస్తున్నాను. సుమారు 190 సంవత్సరాల పాలన గురించి చర్చిస్తున్నా నన్నమాట.

రష్యన్ విప్లవం 1917 లో జరిగింది. 1757 నుంచి 1917 వరకు ఆసియాలో సోవియెట్ ప్రాంతాలకు ఒక నామరూపాలు లేని కారణం చేత, వాటిలో పరిపాలనతో 1917 వరకు ఇండియాలో బ్రిటిష్ పరిపాలనను పోల్చడానికి వీలు లేదుగదా.

కాబట్టి, గత 30 సంవత్సరాల పరిపాలననే సరిపోల్చవచ్చుగాని, రెండు దేశాల విభిన్న కళలను పోల్చరాదు. అల్లాగైతే, కామ్రేడ్ బెరెష్‌కాఫ్ రోమ్ సామ్రాజ్యాన్నిగాని, గ్రీక్ సిటీ స్టేట్స్‌నుగాని రష్యాతో పోల్చవచ్చు.

1917 పిమ్మట

కాని, 1917 పిమ్మట కాలం మాట యేమిటి? 1917 తరువాత ఇండియాలో బ్రిటిష్ పరిపాలన, ఆసియాలోని సోవియెట్ ప్రాంతాలలో రష్యన్ పరిపాలన వరకనే జరిగిన మాట నిజంగదా. అటువంటప్పుడు ఆ రెండింటిని ఎందుకు పోల్చరాదు?

నేను ఇంపీరియలిజం ఏజంటు ననికూడా కామ్రేడ్ బెరెష్‌కాఫ్ ఆరోపణ చేశాడు. విదేశీయులైన పెట్టుబడిదారులను ప్రస్తుతిస్తూ వ్యాసాలను వ్రాస్తానన్నాడు. గత మూడు సంవత్సరాలలో నేను వ్రాసిన వ్యాసాలు చూస్తే ఈ ఆరోపణలో గల న్యాయం తెలియగలదు.

“హెరాల్డ్” పత్రికలో 1948 మార్చి 28 వ తేదీన చెకోస్లొవాకియాలో విషమస్థితిని గురించి వ్రాస్తూ, సోవియెట్ ప్రభుత్వంపై ప్రెసిడెంటు ట్రూమన్ చేసిన ఆరోపణలలో అధికభాగం పచ్చి అబద్ధాలని పేర్కొన్నాను.

మిస్సోరీలో ఇచ్చిన ఉపన్యాసంద్వారా ప్రెసిడెంటు ట్రూమన్ మిత్రరాజ్యసమితిని ఇంచుమించు విధ్వంసపరచదలచినట్లని విమర్శించాను. సోవియెట్ వ్యతిరేక కూటమిలో చేరవలదని ఇండియా ప్రజలను హెచ్చరించాను కూడా.

“స్లీగ్రోలనిగాని, ఆసియా వాసులనిగాని, మంగోలియనులనిగాని, టర్కులనిగాని, టార్టార్లనిగాని జాతివిద్వేషాలు లేని దేశం రష్యా ఒక్కటే. భగవంతునిబిడ్డ లందరికీ సమాన హక్కులుగల నాగరికత వున్నచోటు ట్రూమన్ దృష్టిలో ఎట్టిదైనప్పటికీ, అది నాలుగు కాలాలపాటు వుండవలసిందే” అని వ్రాశాను.

యూరప్‌ను సమైక్యం చెయ్యాలన్న విన్‌స్టన్ చర్చిల్ ప్రలాపాలను 1948 మే 16 వ తేదీన మరొక వ్యాసంలో దుమ్ము దూర్పారపట్టాను. “రష్యాను అతి దారుణంగా తిట్టిపోసేవాడు సయితం, దానిలో జాతివిద్వేషాలు వున్నవనలేడు. ఈ ఒక్క విషయం నేను రష్యాను హర్షించడానికి చాలు” అని దానిలో ఉదహరించాను.

యుద్ధోన్మాదులపై విమర్శ

యుద్ధోన్మాదుల చర్యలను విరసిస్తూ 1948 జూన్ 6 వ తేదీన మూడవ వ్యాసం వ్రాశాను. ప్రపంచంలోని కాపిటలిస్టు రాజ్యాలను దానిలో తీవ్రంగా విమర్శించాను.

బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు మిత్రరాజ్య సమితిలో చేసిన ఆరోపణ ఫలితంగా మిత్రరాజ్య సమితి విచ్ఛిన్నం కాగలపరిస్థితికి వచ్చిందని 1948 అక్టోబర్ 4 వ ఒక వ్యాసం వ్రాశాను. దానిలో క్రింది విధంగా పేర్కొన్నాను కూడా.

“అగ్రరాజ్య పంచకంమధ్య ఎట్టి విభేదాలు రాకోవనే హామీమీదనే మిత్రరాజ్యసమితి స్థాపించబడింది. ఈ అయిదు అగ్రరాజ్యాలకు భద్రతా సంఘంలో శాశ్వత సభ్యత్వం కలదు.”

అదే వ్యాసంలో, అమెరికాలో తృతీయ ప్రపంచ యుద్ధానికై జరుగుతున్న ప్రచారానికిగల కారణాలను తర్కించాను కూడా. దానిలో “ప్రపంచ యుద్ధం తనకు అత్యంత లాభదాయకమని అమెరికన్ కాపిటలిజం గుర్తించింది” అని విమర్శించాను.

గత ప్రపంచ యుద్ధంలో అమెరికన్ పారిశ్రామికులు అత్యధిక లాభాలు చేసుకున్నారని ఋజువు చెయ్యడానికి నేను అంకెలను కూడా ఉదహరించాను. ఆయుధాలను పునర్నిర్మాణం చెయ్యడంవలన, యుద్ధాన్ని కల్పించడంవలన తాము మూటలు కట్టుకోవచ్చునని ఆశిస్తున్నవారే బ్రిటన్, అమెరికాలలో యుద్ధప్రచార కారకులని వక్కాణించాను.

నేను 1948 అక్టోబర్ 17 వ తేదీన వ్రాసిన వ్యాసంలో, సోవియెట్ వ్యతిరేక కూటమి స్థాపనకు విన్‌స్టన్ చర్చిల్ చేసిన ప్రయత్నాల్ని బట్టబయలు చేశాను.

చైనా అంతర్యుద్ధం

1948 నవంబర్ 21 వ తేదీని చైనా అంతర్యుద్ధంపై వేరొకవ్యాసం వ్రాశాను చాంగ్‌కై-షేక్ పతనం తృతీయ ప్రపంచ సంగ్రామావకాశాలను తగ్గిస్తుందని నేను వ్యాసంలో పేర్కొన్నాను. ప్రపంచం మొత్తంపై సోషలిజం నెలకొనే పూర్వమే న చైనా అవతరిస్తుందని ప్రాచ్యదేశీయుడిగా నేను ఆ కాంక్షిస్తున్నట్టుగా వాడా పేర్కొన్నాను. రష్యన్ బోల్షివిస్టులు సాధించిన విజయాలను నేను కించపరచడంలేదు రష్యన్ సంస్కృతిలో కొంత మొరటుదనం నాకు కానవచ్చింది. అదే నాకు గిట్టలేదనికూడా వెల్లడించాను.

1949 జనవరి రెండవతేదీని ఇండొనేషియాపై ఒక వ్యాసంవ్రాస్తూ, ఆగ్నేయ ఆసియాలో ఇంపీరియలిజం తిరిగి తలయెత్తుతున్నదని ఆసియా రాజ్యాలను హెచ్చరించాను. అమెరికా ఇంపీరియలిస్టుదేశాలకు మాత్రమే సహాయం చేస్తుందనికూడా స్పష్టంచేశాను.

1949 మార్చి ఆరవతేదీని “సోవియెట్ ప్రతికూల సమీకరణ” అనే శీర్షికకింద ఒక వ్యాసంవ్రాస్తూ సోవియెట్ ప్రతికూల కక్షలకింద ఇండియా పాకిస్థాన్‌లను చేర్చేఉద్దేశంతో కాశ్మీర్ సమస్యను త్వరగా పరిష్కారం చేయాలని బ్రిటిష్ ప్రభుత్వం కుతూహల పడుతున్నట్లు పేర్కొన్నాను. తరువాత మరొకవ్యాసం వ్రాస్తూ సోవియెట్ ప్రతికూలమండలితో చేతులుకలపవద్దని ఇండియా ప్రభుత్వాన్ని హెచ్చరించాను. “సోవియెట్ విధానం లోప భూయిష్టమైనా అభ్యుదయపథంపైనే అది పురోగమిస్తుంది. దానిని ధ్వంసం చేయడంలో పశ్చిమరాజ్యాలకు తోడ్పడంవల్ల ఇండియాకు ఒరిగే దేమీలేదు.”

కొరియా యుద్ధం ప్రారంభమైన కొద్దివారాల ముందే రష్యాపై పాల్‌హాఫ్‌మన్ చేసిన విమర్శలను నేను ఖండించాను. ఫ్రెంచి విప్లవంపై బర్క్ వెల్లడించిన అభిప్రాయాలవలెనే అవి వున్నవని చెప్పాను.

ఇక మొన్నటివ్యాసంలో కొరియా ప్రజలు తమ వ్యవహారాలను తామే యితరుల ప్రమేయం లేకుండా పరిష్కరించుకోవాలని తెల్పాను. భద్రతా సంఘం తీర్మానం అక్రమమన్నాను. దక్షిణ కొరియాను గుర్తించే అధికారం మిత్రరాజ్య సమితికి లేదన్నాను, భద్రతాసంఘం తీర్మానాన్ని బలపరుస్తూ నెహ్రూ ప్రభుత్వం వోటుచేయడం సయితం విరసించాను.

పసిఫిక్‌తీరంలో సైనిక నౌకా స్థావరాలు ఏర్పరచుకునే సంకల్పంతో కమ్యూనిస్టుబూచిచూపి అమెరికా మోసగిస్తున్నదని — స్పష్టంచేశాను. అమెరికా ఆశయం ఆసియా రాజ్యాలకు, ఇండియాకు అశనిపాతం.

కామ్రేడ్ బెరెష్‌కాఫ్ నేను వెలిబుచ్చిన అభిప్రాయాలలో అక్కడక్కడ తనకు పనికివచ్చే భాగాలను ఏరుకుని వలసరాజ్య విధానాన్ని సమర్థిస్తున్నట్లు ఆరోపించాడు. నా ఉద్దేశ్యాలను, ఆశయాలను వాస్తవికాభిప్రాయాలను ప్రస్తావించకుండా కావాలనే వదలివేశాడు.

ప్రపంచంలో అధిక దేశాలు ఆర్థికంగా వెనుకబడివుండడానికి ఇంపీరియలిజమే ప్రధాన కారణమని నేను పదేపదేచెప్పాను. కాని నా మిత్రుడు ఈ విషయమై ఎక్కడా ప్రస్తావించలేదు. ప్రజాసామాన్యాన్ని కొల్లకొట్టడమే బ్రిటిష్ పాలనకు పునాదియని వక్కాణించాను. ఇదికూడా ఆయన ఎక్కడా ఉదహరించలేదు. పశ్చిమ దేశాల వలస రాజ్యవిధానమే నేడు పెక్కుచోట్ల పెద్దపరిశ్రమలు లేకపోవడానికి కారణమని నొక్కిచెప్పాను. నాస్నేహితుడు ఈమాటైనా ప్రస్తావించలేదు. ఇది వ్యాసరచనలో దుష్టవిధానం కాకపోతే ఎట్టిది దుష్టవిధానమో ఎవరైనా నిర్వచించగలరా?

ఒక రచయిత వుద్దేశాన్ని అపార్థం చేసి ప్రదర్శించడానికి ఇంతకన్న ఉదాహరణ అక్కరలేదు. ఈ దేశంలో ఏర్పడే ప్రతీ ఆర్థిక రాజకీయ దుర్దశకు బ్రిటిష్‌వాళ్లే కారకులనీ, వాళ్లని ఆడిపోసుకోవడం మన రాజకీయ నాయకులలో కొందరికి అలవాటైపోతున్నందువల్ల దానిని సరిదిద్దే వుద్దేశంతోనే నా వ్యాసం వ్రాశాను. ఎందుకంటే ప్రతిదానికీ బ్రిటిష్ వాళ్లని తిట్టడంలో దేశానికి నష్టమేగాని లాభం లేదు. స్వాతంత్ర్య పోరాట సమయంలో ప్రజలకు కాంగ్రెస్ ఎట్టి వాగ్దానాలను చేసిందో, ఆ వాగ్దానాలను నెరవేర్చకుండా వుండడానికి భారతీయ పెట్టుబడిదారులకు ఈ “బ్రిటిష్ వాళ్ల తప్పు” ఒక సాకు కాగలదు. కనుక ఇతరులపై నేరారోపణచేసే మనస్తత్వాన్ని మనం మన నాయకులకు అలవాటు కానివ్వరాదు.

నా యీ ఉద్దేశాన్ని అర్థం చేసుకోక, మన కామ్రేడ్ బెరెష్‌కాఫ్ నే నేదో బ్రిటిష్ పెట్టుబడిదారుల మోచేతికింది నీళ్లుతాగేవాణ్ణిగా చిత్రించడం దుర్మార్గం.

పాత పురాణం

రష్యాలో పీటర్ ది గ్రేట్ పరిపాలన ఎంత పాత పురాణమో, ఇండియాలో బ్రిటిష్ పరిపాలన ఈనాడు అంతే పాత పురాణం. రష్యా అభివృద్ధికి పీటర్ ది గ్రేట్ పాటుపడ్డాడని నేడు ఏ బోల్షివిక్ రచయితో వ్రాశా డనుకుందాం; అంతమాత్రం చేత ఆ రచయిత ‘రాజరికాన్ని’ కీర్తించే వాడే అవుతాడా? మళ్లీ ఆనాటి రాజరికాన్ని పునస్థాపించడానికి యత్నించేవాడే అవుతాడా?

రష్యాను ఆధునిక దేశంగా చెయ్యడానికి అప్పుడు … పంథాను పీటర్ అనుసరించాడని వ్రాసిన రష్యా చరిత్రకారులను నేను ఎరుగుదును మన కామ్రేడ్. ఆ చరిత్రకారు లందరూ విప్లవ వ్యతిరేకులని, తిరిగి రష్యాలో జార్ ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి యత్నించే ద్రోహులని అంటా డనుకొంటాను.

భారత చరిత్రలోని ఒక గత ఘట్టాన్ని సింహావలోకన చేసిన వ్యాసం గురించి ఇంత గందరగోళం ఎందుకో?

రష్యాకు, ఆంగ్లో-అమెరికన్ దేశాలకు మధ్య జరుగుతున్న ప్రచ్ఛన్న యుద్ధం ఇరువర్గాలలోను ఎంతటి ఘోరమైన విద్వేషాన్ని కల్పించివున్నదో కామ్రేడ్ బెరెష్‌కాఫ్ వ్యాసం రూఢి పరుస్తున్నది.

అమెరికా సెనేటర్ మెక్ కార్తీ తన వుద్దేశాలతో ఏకీభవించని ప్రతివాళ్లని కమ్యూనిస్టులతో లెక్క గడుతున్నాడు. అదేవిధంగా రష్యాలో కామ్రేడ్ బెరెష్‌కాఫ్ తన వుద్దేశాలతో ఏకీభవించని వాళ్లను సామ్రాజ్య వాదుల తాబేదార్లంటున్నాడు. ఈ అమెరికా రష్యా వ్యక్తు లిద్దరూ ఒకళ్లకొకళ్లు ప్రతిరూపాలు.

రష్యా కొక సలహా

ప్రపంచంలో యుద్ధోన్మాదులు కొందరు యావత్ప్రపంచాన్ని మూడవ యుద్ధంలో కూలద్రొయ్యడానికి కుట్రలు జరుపుతున్నారు. వారికి ప్రతిచోటా కావలసినంతమంది తాబేదార్లున్నారు అట్టివాళ్లు ఇండియాలోకూడా వున్నారు. మరో ప్రక్క ప్రపంచశాంతిని కాపాడడానికి హృదయపూర్వకంగా ప్రయత్నిస్తున్నవారు చాలమందివున్నారు. ఇండియాలో రష్యాపై అమెరికా చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రతిఘటించే కార్యం ఎంత క్లిష్టమౌతున్నదో ఇక్కడ వివరించడం అనవసరం. అయితే, ఒక్క విషయంమాత్రం చెప్పాలి. ఇండియాలో కమ్యూనిజం అంటే ఒక మహాభూతమని ఆంగ్లో-అమెరికన్ వర్గాలు చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రతిఘటిస్తున్న పత్రికలలో “నేషనల్ హెరాల్డ్”పత్రికే ప్రధానమయింది.

సోవియెట్‌రష్యా నాగరికత ఒక భూతంకాదని, అది ఎంతో అభ్యుదయకరమయిందని, దానిని పడగొట్టడానికి జరిగే కుట్రలలో ఇండియాపాల్గొనరాదని నేను ఎన్నో వ్యాసాలు వ్రాశాను నా రచనాశక్తిని రష్యా నాగరికతను సమర్థించడానికే ఎక్కువగా వినియోగించాను. గత కొద్ది వారాలలోను నేను వ్రాసిన వ్యాసాలను పరికిస్తే, కొరియా ప్రజలకు తమ సమస్యలను తామే పరిష్కరించుకునే స్వాతంత్ర్యం ఇవ్వాలని, విదేశీయుల జోక్యం పనికిరాదని నే నెంత తీవ్రంగా వాదించానో తెలుస్తుంది.

న్యూ టైమ్స్ పత్రిక

న్యూ టైమ్స్ పత్రిక ప్రవర్తన ఎలాంటిది? గత మూడు సంవత్సరాలనుంచీ నేను వ్రాస్తున్న వ్యాసాలను తాను చదవలేదని కామ్రేడ్ బెరెష్ కాఫ్ సాకు చెప్పవచ్చు. అయితే “న్యూ టైమ్స్” పత్రికా సంపాదకుడు కూడా అదే సాకు చెప్పి తప్పించుకోగలడా? “నేషనల్ హెరాల్డ్” పత్రికను అతడు చదువుతుండడం లేదా?

నా వ్యాసాన్ని, కామ్రేడ్ బెరెష్ కాఫ్ వ్యాసాన్ని ఒక నిష్పాక్షిక న్యాయస్థానం ముందు పెట్టి, వారి తీర్పును శిరసావహించడానికి సిద్ధం కమ్మని న్యూ టైమ్స్ సంపాదకుణ్ణి కోరుతున్నాను.

[నేషనల్ హెరాల్డ్ సౌజన్యంతో]

శ్రీ వెంకట సుబ్బయ్యగారు

(6 వ పేజీ తరువాయి)

నేరవు. కనుకనే మార్కెటింగు ఫెడరేషన్ ఎన్నో గండాలు గడుస్తూ, ప్రభుత్వాల శీతకన్నుకు గురికాకుండా, మెట్టపైరుల రైతులకు కొంతగానైనా సేవచేయగల్గుతున్నది. అందువల్లనే రెండో మాటు, మొదటి పర్యాయంవలెనే పోటీలేకుండా వెంకటసుబ్బయ్య ఎన్నుకోబడిరి.

రైతు వుద్యమంలో కూడా - వివాదాలు కలుగక పోలేదు. ఆయా సమయాలలో, మధ్యస్థపు పెద్ద వెంకటసుబ్బయ్యగారే. వాక్కుమారు గుంటూరు జిల్లా కిసాను కాంగ్రెసునకు అధ్యక్షులు. ఆ రోజుల్లో కమ్యూనిస్టులతో … వారికికూడ నొప్పి పుట్టనీరీతి, స్వచ్ఛంద రైతాంగ సేవకులకు బలం కలిగేటట్టు వ్యవహరింపగలిగినాడు.

హరిజనసేవయం దాయన కెంతో ఆసక్తి. 1933 లో మహాత్ముడు హరిజనసేవ వుద్యమంగా కాంగ్రెసువారందరిచేత చేయించడానికై విరళ వ్రతం సాగిస్తున్నప్పుడు, నాతోకూడా, బాపట్ల సంగోలు తాలూకాలలో తీవ్రంగా ప్రచారంచేసి, వెంకటసుబ్బయ్య ఎన్నో బావులు తెరిపించారు.

రైతు రక్షణ యాత్రలను 1933, 34, 35, 36, 37, 38 సంవత్సరాలలో నేనే వ్యయంగా గుంటూరుజిల్లాలో నడిపించాను. అప్పు డెల్లా నా తదితర తమ్ములతోబాటు, వెంకటసుబ్బయ్య, తన ఊతేరు, అప్పికట్ల, గుడిపూడి రైతులతో గుంటూరు కలెక్టరు ఆఫీసుకు యాత్రలు సాగించారు.

జమీన్‌రైతు వుద్యమమందు ఆయనకు శ్రద్ధ. 1930—34 కేంద్ర అసెంబ్లీ ఎన్నికలలో నాతో కలిసి ప్రచారంచేస్తూ, నెల్లూరుజిల్లా, కందుకూరు డివిజన్‌లోవున్న వెంకటగిరి జమీందారీ రైతుల కష్టాలు తెలుసుకున్నారు. అప్పటినుంచి జమీన్ రైతులసేవయందు శ్రద్ధచేస్తూ, గుంటూరుజిల్లాలో శ్రీ నాగినేని వెంకయ్యగారితో సహకరిస్తూ వచ్చారు.

తన వూరికి పేరుప్రతిష్ఠ యెందరో తీసుకు రాగల్గుతున్నారు. అయితే, తమ వూరివారినందరి నొక్కత్రాటిపై కొన్ని సంవత్సరాలైన నడుపగలుగువారు బహు అరుదు. అన్ని చదువులు పొందినవారు, గ్రామాలలో స్థిరనివాసం పొందువారె తక్కువ. వారిపై గ్రామస్థులంతా అభిమానం వుంచడం మరీతక్కువ. వెంకటసుబ్బయ్యగారు మాత్రం 1924 నుంచి యిప్పటివరకు తన గ్రామస్థుల నందరి నొక్కటిగా నడుపగలిగారు. అదె గొప్ప విశేషం.

అంతమాత్రమేగాక తన బంధువులతో, స్నేహితులతో విండిన అప్పికట్ల, గుడిపూడి, భర్తిపూడి, మర్రిపూడి గ్రామాలవారందరినీ వారిలోవారికి వివాదాలున్నప్పటికీ పార్టీతో రైతుకాంగ్రెసు, రైతు ఉద్యమములందు ఒక్కదారిన నడువగల్గు సానికసేవావ్రతం సాగించగలిగారు. ఎందరి కిట్టిభాగ్యం సంప్రాప్తం కాగలదు?

ఆయన ప్రసిద్ధ వుపన్యాసకులుగారు వ్యవహర్తయగును. మనసిచ్చి వ్యవహరిస్తారు కోపతాపాల నెరుగునేమో. ప్రదర్శించుట మాత్రము అరుదు.

ప్రజాసేవ, సహకారోద్యమం ద్వారా, ఎంత వరకు, ఎటుల చేయనగునో తెలుసు. కనుకనే, ఆసియాఖండపు సహకారోద్యమ సభను, ప్రపంచ ఆహార సంఘంవారు 1949 లో జరుపుతుండగా, దానికి భారత ప్రభుత్వ ప్రతినిధిగా, అఖిల భారత రైతు సమ్మేళనం ద్వారా వెంకటసుబ్బయ్య వెళ్లారు. అంతటి సభలో తన చక్కని … ముక్తమైన అనుభవపూర్వకమైన సలహాల నిచ్చి గణన కెక్కారు. ప్రపంచ ఆహారసంఘపు సహకారి పెద్ద మినర్ మిస్టర్ అనువారు ప్రశంసిస్తూ నాకు వ్రాశారు.

అంతటి ప్రఖ్యాతి సంపాదించివచ్చినా తిరిగి తన ఊతేరునందలి పొలాల్లోనికే, వ్యవసాయానికే ఉత్సాహులై వచ్చారు. తన గ్రామీణసేవకే చెవియొగ్గిరి, మనసిచ్చిరి. గొప్పగొప్ప పట్టణాలకు ప్రశస్తికల్గించినవారిని లెక్కెట్టుకుంటున్నాము గ్రామాలకు పేరు, ప్రశస్తిలిగించినవారో? అందరు గ్రామస్థులచే ఇదుగో మా నాయకులని పిలిపించుకోగలిగినవారో? అట్టి అరుదైన నాయకశ్రేణికి చెందిన మన వెంకటసుబ్బయ్య. ఆయన ఇంటిపేరు గోగినేనివారు. కాని ఆయన్ను “ఊతేరు వెంకటసుబ్బయ్య” అని ఎందరో పిల్చుటకు నేర్చుకొన్నారు. అంతటిపేరు తన గ్రామానికి సంపాదించి పెట్టారు. వారు ధన్యులు! వారి … ధన్యులే.

వెంకటసుబ్బయ్య … ఎంతో మరుగని, తికమకలు పడని దేశభక్తుడు. ఎంత … వడదేవాడో, అంత మాటిగా ప్రవర్తించుకొన్న సంఘసేవకుడు. ఎంత విద్యాధికుడో అంత వినయభూషణుడు. తన జీవిత సేవాధర్మ రస్తా తేల్చుకొన్న పిమ్మట, తన నాయకుణి నిర్ణయించుకొన్న తర్వాత, అరమరలేకుండా తిరుగుమాట నెరుగక, తన కందించిన సేవాధర్మ దివిటీని అందినంత దూరం అందరికీ విజ్ఞాన ప్రచార మొనర్చడానికై, కష్టనివారణ కల్పించుటకై భక్తిపూర్వకంగా వెల్గించుచూ, పైకి తనుకెల్లతూవచ్చిన యోధుడు.

ఆయన నా తమ్ముడని, శిష్యుడని తోడి సేవకులని, ప్రాణప్రదమగు తోడునీడయని తలంచుకొని, చెప్పుకొని యుప్పొంగుతుండేవాడిని.

నాసిక్ కాంగ్రెసు మహాసభ పూర్తిచేసుకొని సెప్టెంబరు 23 వ తేదీన విడుదలోలు చేరేసరికి ఇట్టి ఆదర్శ సేవకులు అపాయ్యపే మరణించినారనే పిడుగంటి వార్త వచ్చేసరికి ఇక చెప్పతరమా నాబాధ. దుఃఖం!! ఎలాగ మరొక్కరట్టి వీరులు దొరికేది! ఇన్ని సంవత్సరాలనుంచి భారత రైతాంగ విద్యాలయంలో తర్ఫీదైన వేలకొలది పటభద్రులలో కెల్ల శ్రేష్ఠులైన ఈ సోదరులు యిటుల అంతర్ధానమైపోయిరే!

ఆయనచే సేవించబడ్డ, ప్రేమించబడ్డ రైతు కూలీల దుఃఖమును నివారించు టెటు? మనమంతా ఆయన కోరుకున్నా రైతు కూలీ ప్రజారాజ్యసిద్ధికై మరింత శ్రద్ధాసక్తులతో కృషిచేస్తూ ఆయన ఆత్మకు శాంతి, ఆయన కృషికి ఫలితం సాధించుదాము.

సస్యశ్యామలం

సాంకేతిక, ధనసాయం లభిస్తే ఇండియాలో ఉత్పత్తుల పెంపు తథ్యమట

లండన్, అక్టోబర్ 5— సాంకేతిక శాస్త్ర ప్రవీణులు కావలసినంతమంది దొరికి, కావలసినంత పెట్టుబడి, అవసరమైన యంత్రసామగ్రి కూడా లభ్యమైతే, ఇండియాలో వ్యవసాయ ఉత్పత్తి, చాలా పెరుగగలదని, ఒక్క జనపనారే నూటికి 50 వంతుల వరకు, నూనె విత్తులు నూటికి 30 వంతుల వరకు, ఆహార పదార్థాలు నూటికి ఎనిమిది వంతులవరకు, ఉత్పత్తి పెరగడం తథ్యమని భావించబడుతున్నదని బ్రిటిష్ ఆర్థికమంత్రి హ్యూ గైట్‌స్కెల్ పత్రికా విలేకరులతో అన్నాడు.

ఆగ్నేయ ఆసియాకు కామన్‌వెల్త్ సహాయం గురించి చర్చించడానికై జరిగిన సభకు ఆయన అధ్యక్షత వహించాడు. అన్ని అవకాశాలు వుంటే లంకలలో నాగు అయ్యోమూయి రచించు కొగలదట.

వస్తుగుణప్రకాశిక
గ్రంథకర్త: భిషగ్వర, పీటూరి వాసుదేవశాస్త్రిగారు
ద్వితీయముద్రణము - 320 నూతన విషయములతో - 1196 పేజీలు-గ్లేజుకాగితము-క్యాలికోబైండు. ఇందు వస్తువుల స్వరూపము, గుణములు, వివరణముల ప్రయోగములు చక్కగ నిరూపింపబడినవి. వెల రు 8-0-0 పోస్టేజి రు 1-0-0
సరస్వతీ ఇంగ్లీషు-తెనుగు పాకెట్టు డిక్షనరీ
ద్వితీయముద్రణము - సుమారు 17000 ఇంగ్లీషు పదములకు సులభమగు తెలుగు అర్థములు - బాలబాలికలకుమిక్కిలి ఉపయోగకరము గ్లేజుకాగితము - క్యాలికోబైండు. వెల రు 4-0-0 పోస్టేజి రు 0-8-0
ఆంధ్రరచయితలు
గ్రంథకర్త: మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు
19 వ శతాబ్దములో జన్మించిన నూరుగురు ప్రసిద్ధాంధ్ర రచయితల జీవిత - రచనా సమీక్షలుగల మనోహర గ్రంథము. వెల రు 6-0-0 పోస్టేజి రు 0-12-0
పబ్లిషర్స్: అద్దేపల్లి అండ్ కో, సరస్వతీ పవర్ ప్రెస్, రాజమంద్రి

కె. రంగప్పాగారి ప్రపంచ ప్రసిద్ధమైన మూడు అగరువత్తి రత్నములు
ఉత్సవాలకు, పూజలకు బాగా ఉపయోగించతగిన అత్యుత్తమరకానికి చెందినవి


వివరాలకు: మైసూరు ప్రభాత్ పెర్‌ఫ్యూమరీ వర్క్సు పో. బా. నెం. 47 · బెంగుళూరు సిటీ.

నమ్మకమైన నీలగిరి తైలం


పీటో కంపెనీ, 16, జోన్స్ స్ట్రీట్, మద్రాసు.

“ఆహారోత్పత్తి అనగా పోను పోను బీదరికం, అజ్ఞానం, పౌష్టికాహారలోపం, హెచ్చు ధరలు—వీటి నిర్మూలనకై సాగించే యుద్ధం అన్నమాటే” —జవహర్‌లాల్ నెహ్రూ.

వ్యర్థమైనట్టి, పురాతనపు వ్యవసాయ విధానాలంగా ఆహార సమస్యా పరిష్కారం ఎన్నటికీ సాధ్యపడదు. వేగముగా ఎక్కువ మిత వ్యయంతో పనిచేసే పద్ధతులు, యంత్ర సామగ్రి అందుకు అత్యవసరం ఇట్టి పద్ధతులు, ఇట్టి యంత్ర సామగ్రి లభింపచేయునది:—

యంత్రాల ద్వారా పూర్తిగా వ్యవసాయం చేయుటకు వీలయిన ఫెర్గుసన్ విధానమే.

ఈ ఫెర్గుసన్ విధానం మిక్కిలి శక్తివంతమైన, ఒక తేలిక ట్రాక్టర్‌పై ఆధారపడివున్నది. దీనిని ఏ ప్రదేశంలోనైనా నడపవచ్చును, తిప్పవచ్చును. ఫెర్గుసన్ వారి పరికరాలతో దీనితోనైనా … ఒకే భాగంగా ఏర్పడి పనిచేస్తుంది. దీనిని నడపడానికి యంత్రాలను గురించిన తెలివితేటలు అనవసరం. ఒక చిన్న పనిముట్టుతో అన్ని విధములుగాను దీనిని అడించవచ్చును.

ఏడీ భూములలో బరువైన ట్రాక్టర్లు దిగబడుటకు కారణమైన అదనపు బరువు లేకుండా, ఫెర్గుసన్ విధానముకంటె ఎక్కువ బలాలును శక్తి లభిస్తుంది. కాగా లోతుగా దున్నడం కూడా సాధ్యపడును. ఈ ట్రాక్టరు మీదగాని లేక దిగువలోగాని వున్న పనిముట్లను చేతితో సులభముగా త్రిప్పి అడించుటకు తగిన పదుపాయములు గలవు. అంతేగాక, ఫెర్గుసన్ డీలర్ సర్వీస్ వారు మరమ్మతులు చేస్తూ పొలాలలోకే వచ్చి సలహా లిస్తుంటారు.

కొన్ని కొన్ని యాదృచ్ఛముల భూమితో ఫెర్గుసన్ విధానం మూలంగా వాస్తవంగా ఆహారోత్పత్తి పది రెట్లు వరకు అధికం చేయవచ్చు. సేద్యం చేసే ప్రతి ఎకరంలోను స్వల్ప వ్యయంతో అధికాహారోత్పత్తి చేయడానికి ఇది రైతులకు తోడ్పడుతుంది.

ఫెర్గుసన్‌తో అతిచౌకగా అధికాహారోత్పత్తి చేయండి.
FERGUSON
హారీ ఫెర్గూసన్ లిమిటెడ్., 11 ప్యాలెస్‌రోడ్డు, బెంగుళూరు.



అమెరికా విండ్ ఛార్జర్ గాలి సహాయముచేతనే ఎలెక్ట్రిక్ కరంటు ఉత్పత్తిచేసి బ్యాటరీలు ఛార్జి చేయించుకోవచ్చును. ఇది గాలివల్ల తిరుగుచూ కరంటు ఉత్పత్తిచేయు (విసనకఱ్ఱ) యంత్రము. విరామంలేకుండా బ్యాటరి ఛార్జి చేయుటవల్ల 6 వోల్టు బ్యాటరీ నుంచి రేడియో, ఎలెక్ట్రిక్ లైట్లు, తదితరమైనవి సులభముగా ఉపయోగించుకొన వచ్చును

ది యేరో రేడియో కంపెనీ

న్యూ భారత్ బిల్డింగ్సు. జనరల్ పాటర్సురోడ్డు, మౌంటురోడ్డు, మదరాసు-2.



సోల్‌డిస్ట్రిబ్యూటర్లు: ఎస్. జగన్నాథ్ & కో. అబిడ్ రోడ్, హైదరాబాద్. (దక్కన్)

యుద్ధమునకు పూర్వముండు ధరలే !

2000 వాచీలుమాత్రమే యున్నవి. చిన్నది వాజారైనవి, 5 సంవత్సరములు గ్యారంటీ !



సెపెండ్ సెకండ్ డిజైన్ ఎవరెడీ కేస్ రూ. 19/- కర్విలేని రోల్డుగోల్డు రూ.23/- సెంటర్ సెకండ్ రేడియం డయల్ రూ 27/- 15 జ్యువెల్సు రేడియండయల్ (10 సం॥ గ్యారంటీ) రూ. 39/- గోల్డెన్ పేను రూ. 56/- స్వాన్ కలము రూ. 12/8.

UNITED WATCH CO. (A.P.)
Post Bag No, 6715. Calcutta-7.

"ఎకో" కా అర్థం. సాదా హబ్‌కోసము. సైకిల్ స్టీల్ బాల్సు సప్లయర్సు అగు న్యూ హేవన్ స్టీలుబాలు కార్పొరేషన్ వారికి సోల్ డిస్ట్రిబ్యూటరు. ఏజన్సీ షరతులకు, క్యాటలాగుకు అంగ్లమున వ్రాయుడు.

The Ranjan Cycle Importing Co.
177, Dr Vigas St, Kalbadevi Road, BOMBAY-2 Grams: "INDOLIGHT"

కావలెను

అమెరికా ఫౌన్‌టెన్ కలాలు నెలకు రు. 300/- మొదలు 800/- వరకు జీతము లేక కమీషన్ పద్ధతిపై విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. సాంపిల్సుకు, ఉచిత ఏజెన్సీ షరతులకు వ్రాయండి.

ROYAL CORPORATION (AM)
Qutab Road, DELHI.

నోటీసు

(మదరాసు స్టేట్ ఎయిడు టు ఇండస్ట్రీస్ ఆక్టు 1922—ఆక్టు 5—1923 ప్రకారం)

శ్రీయుతులు పాలిశెట్టి సూర్యం, పమ్మిన సూర్యం, ప్రొప్రయిటర్లు శ్రీ సత్యనారాయణ ఆయిల్ మిల్సు త్రినిత ఇంజనీరింగువర్క్సు, జూట్ బేలింగుప్రెస్, పొందూరు, చీపురుపల్లి తాలూకా విశాఖపట్నం జిల్లా; వారు ముడిపదార్థములు సేకరణచేయునిమిత్తం గోడవున్‌లు కట్టుటకు, మరియు వారి వ్యాపార పెట్టుబడినిమిత్తమై మద్రాసు ప్రభుత్వమునకు పైరట్టంమేరకు రూ. 1,40,000 లకు దరఖాస్తు పెట్టియున్నారు. అట్లు యీ పైకం వారికి మంజూరుచేయుటలో ఎవరి కేవిధమైన ఆక్షేపణ లున్నయెడల, మద్రాసు ప్రభుత్వపు వాణిజ్య పారిశ్రామిక డైరెక్టరువారికి, యీ ప్రకటన తేదీ నుండి ఒక నెలలోఎల దరఖాస్తు పెట్టవలెను విలాసము, పూర్తిపేరు, ఆక్షేపణలు వాటి కారణములు వివరముగా తెలుపవలయును

మద్రాసు ప్రభుత్వ వాణిజ్య పారిశ్రామిక డైరెక్టరువద్ద స్వయముగాకూడా తమ ఆక్షేపణలు విన్నవించవచ్చునని తెలుపడమైనది. ఆక్షేపణ లున్నచో, వాటిని మద్రాసు కెథీడ్రిల్ పోస్టుకు సంబంధించిన మాకిస్ గ్రార్డెన్సులో విచారణ జరుపుదురు తేదీ తరువాత ప్రకటింపబడును.

డైరెక్టరు
వాణిజ్య పారిశ్రామికశాఖ
మదరాసు ప్రభుత్వము
మెక్కేన్స్‌గార్డన్స్ కెథీడ్రల్ పోస్టు మద్రాసు.

చెన్నపురి

మద్రాసు, అక్టోబర్ 7—

జార్జిటౌన్ హిందూస్థానీ ప్రచార ఫిర్కాసమితి జరుపుతున్న హిందీప్రచార సప్తాహం తుదిరోజు సమావేశం అక్టోబర్ ఎనిమిదవతేదీ ఆదివారం సాయంకాలం నాలుగుగంటలకు గోఖలేహాలులో జరుపబడుతుంది. చర్చామండలి ద్వితీయ వార్షికోత్సవం కూడా అప్పుడే జరుపబడుతుంది మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఏ. ఎస్.పి అయ్యర్ అధ్యక్షత వహిస్తారు, పండిట్ రామనారాయన్ మిశ్రా ప్రధానోపన్యాసమిస్తారు. శ్రీ చంద్రబాలిపాండే, శ్రీ బాబారాఘవదాసు ఉపన్యసిస్తారు. "జవానీకి భూల్" (యవ్వనపు పొరపాటు) అనే హిందీ సాంఘిక నాటకం కూడా ప్రదర్శించబడుతుంది.

• • •

తాంబరంలోని భారత వైమానిక దళ కేంద్రంలో నేటి నుంచి 17 వ తేదీ వరకు వైమానికదళం వారు క్రీడోత్సవం జరుపుతున్నారు 17 వ తేదీ సాయంకాలం ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు యివ్వబడుతవి.

• • •

ఆరునెలల క్రితం లాల్‌గుంట ప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించిన కారణంగా నిలుపనీడ లేకపోయిన 525 కుటుంబాలవారికి కుటుంబానికి నాలుగున్నర రూపాయల వంతున ప్రభుత్వం మంజూరు చేసింది. ఉత్తరమండలం తహసీల్దార్, సిటీ కౌన్సిలర్ శ్రీ ఏ కె. మనవాలన్ గత రెండు రోజులలో 350 కుటుంబాలకు డబ్బు యిచ్చివేశారు. వారికి కార్పొరేషన్ ఇరవెయ్యేసి రూపాయల వంతున మంజూరుచేసి ఉచితంగా ఇండ్ల స్థలాలు కూడా యిచ్చిన విషయం పాఠకులకు విదితమే.

• • •

శ్రీ అడివి బాపిరాజు

మద్రాసు, అక్టోబర్ 7—

కాశ్యపరాజు కట్టించిన సింహగిరి దుర్గం (సింహాళం) లోని కుడ్యచిత్రాల ప్రతికృతులు తీయడం నిమిత్తం మద్రాసుప్రభుత్వం అభ్యర్థనపై సుప్రసిద్ధ చిత్రకారుడు, కవుడు శ్రీ అడవి బాపిరాజుగారు త్వరలో మద్రాసునుంచి పయనం కానున్నారు వీరు చిత్రించే ప్రతిరూపాలు మద్రాసు మ్యూజియంలో వుంచబడుతవి.

ఆంధ్రాయూనివర్సిటీ

లా పరీక్షాఫలితాలు

వాల్తేరు, అక్టోబర్ 6—

1950 సెప్టెంబరులో ఆంధ్రాయూనివర్సిటీ యాజమాన్యాన జరిగిన పరీక్షలలో దిగువ పేర్కొన్న నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనట్టు ఆంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు:—

లా ప్రిలిమినరీ పరీక్ష

5, 9.

1 వ భాగంలోనే ఉత్తీర్ణులైనవారు

1 మాత్రమే.

రెండవ భాగంలోనే ఉత్తీర్ణులైనవారు

2, 3, 4, 6.

7, 8 రిజిస్టర్ నెంబర్లుగల విద్యార్థుల ఫలితాలు తరువాత ప్రకటించబడగలవు.

లా ప్రథమ పరీక్ష

ఫస్టు క్లాసు: ఎవరు లేరు.
సెకండ్ క్లాసు: 17 మాత్రమే.
థర్డ్ క్లాసు: 11, 12, 14, 19, 20, 22, 23, 24.

బి. యల్. డిగ్రీ పరీక్ష

ఫస్టు క్లాసు: ఎవరు లేరు.
సెకండ్ క్లాసు: 31 మాత్రమే.
థర్డ్ క్లాసు: 25, 26, 27, 28, 32, 33, 34, 36, 37 38, 39, 40, 41, 42, 43, 44 45

35 వ నెంబరు విద్యార్థి ఫలితం తాత్కాలికంగా నిలుపుదల చెయ్యబడింది.

బొంబాయి రాష్ట్రంలో ప్రభుత్వ భాష

బొంబాయి, అక్టోబర్ 5—

దేవనాగరి లిపిలో హిందీయే ప్రభుత్వభాష యని వివరిస్తూ, బొంబాయి ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

నవ రాజ్యాంగంలోని 343 సూత్ర ప్రకారం ఈ నిర్ణయం జరిగిందని కూడా ఈ ప్రకటనలో వివరించబడింది

ఇందువల్ల ప్రాథమిక విద్యాలయాలలోను సెకండరీ స్కూల్స్‌లోను హిందీబోధన దేవనాగరి లిపి ద్వారానే జరగాలని నిర్ణయించబడిందని కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

అస్సాం భూకంపనిధికి ఆంధ్రుల విరాళాలు

(మన విలేకరి)

ఏలూరు, అక్టోబర్ 5—

నిన్న సాయంకాలం ఏలూరులో జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ మాగంటి సీతారామదాసుగారి అధ్యక్షత క్రింద జరిగిన అత్యవసర జిల్లాబోర్డు సమావేశంలో అస్సాం భూకంప బాధితుల నివారణ సహాయార్థం 1,000 రూపాయలు మంజూరు చేయ తీర్మానించారు.

కాకినాడ మున్సిపాలిటీచే వెయ్యిన్నూటపదార్లు విరాళం

కాకినాడ, అక్టోబర్ 6—

కాకినాడ మున్సిపల్ కౌన్సిల్‌వారు అస్సాం భూకంపబాధితుల సహాయ నిధికి రు 1,116 లు విరాళంగా మంజూరుచేశారు.

'ధనవంతులనుదోచి, పేదలకు పంచడం మన లక్ష్యం కాదు'

ప్రజా సామాన్యం సంపాదనశక్తిని అభివృద్ధిపరచడమే కాంగ్రెస్‌వారి కర్తవ్యమని సర్దార్ వల్లభాయ్ పటేల్ హితవచనం

హైదరాబాద్, అక్టోబర్ 6—

హైదరాబాద్ ముస్లింలు పాకిస్తాన్ పత్రికల ప్రచారానికి మోసపోకూడదని, దేశవిభజన తర్వాత ఏర్పడిన మతవిద్వేషాలు ఆరిపోతున్నవని ముస్లింలు స్వదేశహితంకోసం తక్కిన మత వర్గాలవారితో పాటు పాటుపడాలని సర్దార్ వల్లభాయి పటేల్ నేడు స్టేట్ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగించిన సందర్భంలో ప్రబోధించాడు. (సర్దార్ పటేల్ ప్రసంగంలోని కొన్ని భాగాలు నిన్న ప్రకటించబడ్డాయి తక్కిన భాగాలను ఇక్కడ ప్రకటిస్తున్నాము —ఎడిటర్.)

నాన్ ముల్కీల ఉద్యోగుల సంగతిని ప్రస్తావించి ఉపప్రధాని క్రింది విధంగా అన్నాడు

"ముల్కీలని, నాన్‌ముల్కీలని మీలో కొందరు అంటుంటారు. ఉద్యోగులలో ముల్కీలనేతప్ప ఇతరులను నియమించకూడదని, మీ వాదం భారతదేశం నేడు ఒక్కటేననీ, అన్ని రాష్ట్రాల పరిపాలన విధానం కేంద్రంతో సంబంధం కలిగి వుందని మీరు గ్రహించాలి. మనం బ్రిటిష్ ప్రభుత్వాన్ని భారతదేశంనుంచి తరిమివేయగానే, మన దేశంలోవున్న బ్రిటిష్ ఉద్యోగులు కూడా దాని వెంట వెళ్లిపోయారు. ఆ ఖాళీలను నేటి వరకు పూరించలేక పోతున్నాము శతాబ్దాల మన బానిసతనంమూలంగా బ్రిటిష్ ఉద్యోగులకు మన దేశంలో ఒక విశిష్టమైన గౌరవం వుండేది. వారు వెళ్లిపోయిన వెంటనే మన ఉద్యోగులు వారిలాగా ప్రవర్తించలేక పోవడం సహజమే. దీని ఫలితంగా అధికారపదవులపట్ల లోగడకల గౌరవ మర్యాదలు తక్కువయ్యాయి, ఆ గౌరవమర్యాదలు అవసరం లేదనుకున్నా, వారు వెళ్లిపోయిన తర్వాత ఏర్పడిన ఖాళీలనుమాత్రం పూర్తిచేలేక పోతున్నాం. కాగా ఇంతవరకు అధికారపదవుల విషయం తగిన విధానం లేకపోతున్నది. ఇంతలో దేశవిభజన జరిగింది, దానివల్ల అధికార పదవులలో వున్న ముస్లింలు కూడా మనకు దూరమైనారు, దేశవిభజన అయిన కొంత కాలానికి విదేశాలలో రాయబారులకు నియమించవలసి వచ్చింది. ప్రతిచోటికి కొందరు మంచి ఉద్యోగులను పంపవలసివచ్చింది. అప్పుడు కొంతమంది మాత్రమే అధికారులు మిగిలిపోయారు. దేశంలో వారిపైనే పరిపాలన నిర్వహణ ఆధారపడవలసి వచ్చింది. వీరితో కొంతమందిని కొన్ని సంస్థానాల యూనియన్‌ల పరిపాలనా సమస్యను తీర్చడానికి పంపక తప్పింది కాదు. అలాంటప్పుడు, హైదరాబాద్‌కు పెడుదలనివారిని పంపదలచినా, పంపలేని స్థితిలో వున్నాము. పంపుదామంటే అదనంగా ఉద్యోగులేరీ? మీరు పదిపోయేవరకు మీ కళ్లమీద [illegible] కొవ్వడమే మా అభిప్రాయం. అధికారులదరూ మందివారని వేసనను [illegible] కాదు. కొందరు పున్నరుద్యోగులను ఏరి పంపాము. వారు మీకు సేవ చేయడానికి ప్రయత్నిస్తున్నారు. వారికి మీకు అభిప్రాయభేదాలు వుండవచ్చుగాక కాని, హైదరాబాద్ పరిపాలన పటంకుండా దానిని శక్తివంతంగా చేయడమనేది, అందరి లక్ష్యం కావాలి, మీరు మీవరకు మీ సంస్థను బలపరుచుకోండి.

"తెగేవరకు లాగకండి"

"సిద్ధాంతానికి సంబంధించిన వాదోపవాదాల కిది సమయంకాదు, ఉదాహరణకు మధ్యనిషేధాన్నే కాను కోరింది. దాన్ని అమలులో పెడితే సంస్థానానికి వచ్చేరాబడి ఎంతో తగ్గుతుంది. డబ్బులేనప్పుడు గ్రామసీమల అభివృద్ధి కార్యక్రమాన్ని మీరు ఎలా తలపెడుతారు. కనుక ఈ విషయాన్ని గురించి కూడా స్టేట్ కాంగ్రెస్ ఆలోచించాలి. వరంగల్, నల్లగొండ జిల్లాలలో ఒకసిద్ధాంతం ఆచరణలో పెడుతుండడం మీరు చూస్తున్నారుగా. ఈ రెండు జిల్లాలలోను కమ్యూనిస్టులు అపూర్వ విజయాలు సాధించారని అంటారు, ఆ విజయం భూమి పంపకం అన్నమాట, వారు ఆ పంపకాన్ని ఎలాచేశారో మనకు తెలిసిన విషయమే ఆ పద్ధతినే భారత దేశానికంతకూ వర్తింపజేయాలని మీరు భావించరనుకుంటాను. భారతదేశంలోని భూమినంతా సమంగా పంచడం నాకు కూడా ఇష్టమే. పంచిన భూమి ఎంత, ఎందరికి పంచాలి అనే సంగతివిముందుగా విచారించాలి భూమి లేనివారికి భూములు పంచుతామని కొందరంటారు. భూమి లేనివారు కోట్ల సంఖ్యలో వున్నారు, పంచదగినభూమి ఎంత వుంది? మనం జమీందారీలను స్వాధీనపరచుకొనడానికి వెనుకాడకూడదు కాని, సంస్థానాధీశుల విషయంలో ఎలా ప్రవర్తించామో, జమీందారీల విషయంలో కూడా ఆ విధంగానే ప్రవర్తించాలి. ధనవంతుల ధనాన్నిదోచి పేదలకు పంచడం మన లక్ష్యంకాదు పేదల సంపాదనాశక్తిని అభివృద్ధిపరచడం మన లక్ష్యం. కొందరి దగ్గరవున్న సంపదను కొల్లగొట్టి పేదలకు పంచడంవల్ల పేదల పేదరికం కొంచెం కూడా తొలగిపోదు ఇంతేకాక దీనివల్ల బంగారుగుడ్లు బాతును చంపుకొనడం అవుతుంది మృతప్రాయమైన మనదేశం కొత్తరక్తం, కొత్తజీవం పోస్తేనే గాని లేచి నిలబడదనే సంగతిని మీరు గ్రహించాలి గత యుద్ధం తర్వాతి పరిస్థితులు సంవత్సరాల విదేశీ దోపిడి భారతదేశపు రక్తాన్ని పూర్తిగా పీల్చివేశాయి. ఒకరు నిలవ వేసుకున్న డబ్బును స్వాధీనపరచుకొనడంవల్ల ఆ దారిద్ర్య సమస్య తీరదు ఆ డబ్బును మీకు రెండు రోజులలో ఖర్చుపెట్టి వెనకగొంగళి వేసినచోటనే వున్న సామెతగా వుండిపోతారు వున్న నిలవ డబ్బంతా పంచిపెట్టడంవల్ల నిజానికి పరిస్థితి మరింత విషమిస్తుంది,

"ఈ ఆర్థికక్లేశాలకు సంజీవ నౌషధం అధికోత్పత్తే వ్యవసాయంలో కానివ్వండి పరిశ్రమలలో కానివ్వండి దానిపైనే మనం దృష్టి కేంద్రీకరించాలి

గోదావరి, తుంగభద్రవంటి పెద్ద ప్రాజెక్టులను నిర్మించవలసివుంది. ఈ రెండు ప్రాజెక్టులకు డబ్బు, కార్మికులు కావాలి, ఇవి పూర్తికాగానే ధాన్యం ఇతోధికంగా పండుతుంది. మనం శ్రద్ధ తీసుకోవలసిన పరిశ్రమలు కూడా వున్నవి. ఇవన్నీ ప్రభుత్వం ఆధీనంలో జరుగుతున్నవి. కాని, వాటి నిర్వహణ సమర్థులకు అప్పగించబడలేదు. మనం వాటిని నిర్వహించలేము ప్రభుత్వానికి గ్రామసీమలే వెన్నెముక. బొంబాయి రాష్ట్రంలోని కొన్ని గ్రామాలను హైదరాబాదుకు బదిలీ చేసినప్పటి సంగతి మీకు తెలిసిందే.

"ఆజంతాలో కొందరు నా వద్దకు రాయబారం వచ్చారు, మరల తమ గ్రామీణులను బొంబాయి రాష్ట్రంలో చేర్చాలని వారు కోరారు ఆ గ్రామం వారు హైదరాబాదు సంస్థానంక్రింద వుండడం లాభదాయకమని మేము అనుకున్నాము. కాని, వారికి అసంతృప్తి కలిగినట్టుంది. అసంతృప్తిని మానుకొని, సంతృప్తి పడాలి,

"నిర్మాణాత్మకంగా పని చేసే అవకాశం గ్రామీణులకు చాలా వుంది. మనమెంతో వెనుకబడి వున్నాము. పునాది సరిగా లేనప్పుడు మెరమెచ్చులు ఏమి చేసినా లాభంలేదు. కాగా, మానాకిదౌర్బల్యాన్ని పోగొట్టుకోవాలని కోరుతున్నాను రానున్న బాధ్యతను నిర్వహించడం కోసం మీరు అన్ని శక్తులను సంపాదించుకొనగలరని ఆశిస్తున్నాను.

ముస్లిములకు సలహా

"అదృష్టవశాత్తు ప్రస్తుతం మత విద్వేషం అణగారింది. ప్రారంభంలో ఇది దుర్భరంగా వుండేది. భగవదనుగ్రహంవల్ల పరిస్థితి ఇప్పుడు సానుకూలపయింది. భారత పౌరులందరూ సరిసమానులుగా చూడడం మన విధానం. అందరికి సమానావకాశాలు కల్గించాలి. దీనికి కాంగ్రెస్ వారెంతో పాటుపడవలసివుంది. పాకిస్తాన్ రేడియో వినడంవల్ల, పాకిస్తాన్ పత్రికలు చదవడంవల్ల ఇక్కడికి ముస్లింలకు లాభంలేదు. ఇటీవల పశ్చిమ పంజాబ్ గవర్నర్ లాహోరులో ప్రసంగిస్తూ భారతదేశంలోని మూడుకోట్ల ముస్లిముల భద్రత కూడా తమ బాధ్యత అని అన్నాడు. ఈమాటలకు ముస్లింలు మోసపోరాదు, భారత విభజనవల్ల తమకు ఎంత నష్టం కలిగిందో మరువరాదు. వారికి ఆత్మవిశ్వాసం లేకపోవడంవల్ల, భయ సందేహాలు మనసులో పొడుకొనడంవల్ల మతు చాలా అగచాట్లు వచ్చాయి, వారు వీటి నుంచి విడివడేటట్టు చేయడం మన పని. దేశవిభజన మూలంగా ఒక మతం మరొక మతం [illegible] దూరం

స్వరాజ్యం జన్మహక్కని ప్రబోధించిన తొలిప్రవక్త

లోకమాన్యునికి సర్దార్ పటేల్ జోహార్లు

సికిందరాబాద్, అక్టోబర్ 6—

హైదరాబాద్ మహారాష్ట్ర మండల్ వారి యాజమాన్యాన నెలకొల్పబడనున్న తిలక్ స్మారక భవనానికి నేడు శంకుస్థాపన జరిపిన సందర్భంలో సర్దార్ పటేల్ ప్రసంగిస్తూ. దేశాన్ని శక్తివంతంగాను, సౌఖ్యసంపదలతో తులతూగేటట్టుగాను చేయడానికి ప్రతివారు పాటుపడాలని హెచ్చరించాడు.

ముఖ్యమంత్రి శ్రీ ఎం. కె వెల్లోడి, ఆయన సతీమణి పెక్కుమంది ప్రముఖులు ఉత్సవంలో పాల్గొన్నారు. సర్దార్ పటేలు తన కుమార్తె మిస్ మణిబెన్ పటేల్‌తోపాటు హాజర్సున్నస్థలం లోకమాన్య బాలగంగాధరతిలక్, మహాత్మా గాంధీ మన్నగు నాయకుల చిత్రాలతో సుందరంగా అలంకరించబడింది.

శంకుస్థాపన చేసినపిదప సర్దార్ పటేల్ క్రింది విధంగా ప్రసంగించాడు:—

"హైదరాబాద్ మహారాష్ట్ర మండల్‌వారు లోకమాన్యుని స్మారక భవనం నెలకొల్పడానికి ఇష్టపడుతున్నారని, శంకుస్థాపన నాచే చేయించదలచారని శ్రీ గాడ్గిల్ నాతో అన్నారు. స్వరాజ్యం మా జన్మ హక్కు దానిని తప్పక సాధిస్తామనే మహా మంత్రాన్ని ఉపదేశించిన అ లోకమాన్యుని స్మారకోత్సవంతో పాల్గొందామనే ఉత్సాహంకొద్దీ శంకుస్థాపనకు అంగీకరించాను.

"లోకమాన్యుడు పరమపదించిననాడు, ఆయనకు చౌపాతిలో ఉత్తర క్రియలు జరిగిననాడు గాంధీజీ స్వరాజ్యం మన జన్మహక్కనేనినాదంతో లోకమాన్యుని ఆదర్శం కోసం పాటుపడతానని ప్రతిజ్ఞ చేశాడు."

"లోకమాన్యుని ఆశయాలు దేశాన్ని శక్తివంతం, సుఖవంతం చేయాలనే ఆశయాలు సిద్ధింపజేట్టు పాటు పడడమే నిజమైన ఆయన సంస్మరణ ఈ ఆశయసిద్ధికోసం, మహారాష్ట్రులు మాత్రమేకాక, హైదరాబాద్ వారందరూ జాతి మత వివక్షత లేక సమష్టిగా కృషి చేయ్యాలి. ఈ విధంగా మనం లోకమాన్యుని నామధేయాన్ని చిరస్థాయి చేయగలము"

సభా ప్రారంభంలో ఆరోగ్య, స్థానిక స్వపరిపాలన శాఖల మంత్రి శ్రీ ఫూల్‌చంద్‌గాంధీ సర్దార్ పటేల్‌కు స్వాగతం చెబుతూ స్మారక భవన నిర్మాణం కోసం 31 ఏండ్ల క్రితమే సంస్థాన మహారాష్ట్ర మండలి డబ్బు సేకరించిందనీ అప్పటి ప్రభుత్వం అనుమతించనందున స్మారక భవన స్థాపన సాధ్యం కాలేదని అన్నాడు.

సర్దార్ పటేల్‌కు సాయంకాలం ముఖ్యమంత్రి శ్రీ ఎం కె వెల్లోడి, తక్కిన మంత్రులు విందు ఇచ్చారు.

నిజాం నవాబు బేరార్ రాజకుమారుడు నిజాం సోదరుడు సాహెబ్‌జా బహదూర్ సైన్యోద్యోగులు హైకోర్టు జడ్జీలు సుప్రీంకోర్టు జస్టిస్ శ్రీ మెహర్‌చంద్ ఖన్నా, స్వామి రామానందతీర్థ, స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దిగంబర్‌రావ్ బిందు మున్నగువారు ఈ విందుకు ఆహ్వానించబడ్డారు.

శ్రీ ప్రకాశం పబ్లిక్‌హాల్ నిర్మాణం

విరాళాలకు విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టోబర్ 4—

శ్రీ పొనుగుపాటి నాగభూషణంగారు క్రింది విధంగా విజ్ఞప్తి చేస్తున్నారు:

"ఆంధ్రదేశమునకు కూడలియగు విజయవాడ నగరంలో ప్రకాశంపబ్లిక్‌హాలు నిర్మించే వుద్దేశంతో ఇదివరలో నిర్మాణసంఘం ఏర్పడింది. ఈ హాలు అయిదువేల ప్రజ కూర్చునుటకు అనువుగా ఆధునిక ఏర్పాట్లతో నిర్మించుటకును, ఈ హాలునందు నాట్యచార్య శ్రీ యడవల్లి సూర్యనారాయణ రావుగారిపేరు చిరస్మరణీయంగా నుండులాగున స్టేజి ఏర్పాట్లు చేయుటకును. ఈ హాలు ఆవరణంలో అనుబంధములుగా అమరజీవులగు కలియుగభీమ కోడెరామమూర్తిగారి జ్ఞాపకార్థముగ ఆరోగ్యవిధులతో అతిధివసతిగృహమున్ను, బ్రహ్మర్షి రఘుపతి వెంకటరత్నం ప్రభృతుల జ్ఞాపక చిహ్నంగా లైబ్రరీని నెలకొల్పడానికి సంకల్పింపబడి ఇందులకు వలయు ప్రాథమిక పనులన్నియూ పూర్తికాబడినవి. అన్ని ప్రాంతాలలోని బ్యాంకులయందు ఖాతాలు ఏర్పాట్లు చేయబడెను. కాని, ఈ ప్రయత్నంవలన ఆంధ్రకేసరి కంచు విగ్రహ ఏర్పాటుకు అంతరాయం కలుగునని విగ్రహ ప్రతిష్ఠాపక సంఘమువారు అభిప్రాయపడుటవలన తాత్కాలికంగా పబ్లిక్ హాలు ప్రయత్నమును విరమించి కంచు విగ్రహ ప్రయత్నమునకు తోడ్పడవలసి వచ్చినది.

"ఇప్పటికి కంచు విగ్రహం పూర్తియైనందున పబ్లిక్‌హాలు ప్రయత్నమునకు ఉపక్రమించుట యుక్తమని పలువురు కోరుచున్నందున రాబోవు నవంబరు నెల నుండి పని ప్రారంభించుటకు నిశ్చయించితిమి. ఈ హాలు నిర్మాణమునకు కనీసము ఆరు లక్షల రూపాయలు కావలసియుండునని అంచనా వేయబడినది. ఈ మహాప్రయత్నమును నిర్వహించుటకు పలుకుబడిగల నిర్మాణసంఘము ఏర్పడినది, ఈ కార్యనిర్వహణకు అన్ని ప్రాంతాలలోని ఆంధ్ర మహాశయులు తదితర దాతలు విరివిగా విరాళముల నొసగి ఈ ప్రయత్నం విజయవంతముగ నెరవేరుటకు తోడ్పడవలయునని కోరుచున్నాము"

మద్రాసు రాష్ట్రంలో ధాన్యసేకరణ

సెప్టెంబరు 30 తో అంతమైన వారం వివరాలు

మద్రాసు, అక్టోబరు 6—

సెప్టెంబర్ 30 వ తేదీతో అంతమైనవారంలో మద్రాసురాష్ట్రమంతటా అంతకు ముందుకంటె మొత్తం 950 టన్నులు ఎక్కువగా ధాన్య సేకరణ జరిగింది.

సెప్టెంబరు చివరివారంలో మొత్తం ధాన్యసేకరణ 11,372 టన్నులు. అంతకు ముందువారంలో 10 422 టన్నులు. మలబార్, తిరునల్వేలి జిల్లాలలో ఈ 950 టన్నుల ధాన్యం ఎక్కువగా సేకరించబడ్డాయి.

సెప్టెంబరు 30 వ తేదీన నిలవవున్న ధాన్యం 71,180 టన్నులు. అందుకు ముందువారంలో నిలవవున్న ధాన్యం 69,061 టన్నులు.

జిల్లాలవారిగా టన్నులలో ధాన్య సేకరణ వివరాలు యివి:

తూర్పు గోదావరి 146; గుంటూరు 557, కృష్ణా 332, నెల్లూరు 270, తంజావూరు 269, పశ్చిమ గోదావరి 234 మలబార్ 4,872; తిరునెల్వేలి 3,317.

సెప్టెంబర్ 23 తో ఆఖరైన వారంలో మలబార్‌లో 4,377 టన్నులు, తిరునల్వేలిలో 1,050 టన్నులు సేకరించబడ్డాయి

అక్టోబర్ 5 వ తేదీనాటికి చెన్నపట్టంలో నిల్వగల బియ్యం వివరాలు ఇవి:

ఉప్పుడు బియ్యం 3,790 టన్నులు; పచ్చి బియ్యం 5,360 టన్నులు, ఇవి 35 రోజులకు సరిపడగలవు

సవరణ

నిన్నటి "ఆంధ్రప్రభ" నాల్గవపేజీ మూడవ కాలంలో ఆహారధాన్యాల కొరతకు సంబంధించిన వార్తశీర్షికలో "50 లక్షల టన్నులు" అనడానికి బదులు 50 టన్నులు" అని. రెండు లక్షల టన్నుల చొప్పున అనడానికి బదులు "రెండు టన్నుల చొప్పున" అని పొరబాటుగా ముద్రించబడింది. —ఎడిటర్

లంక నుంచి ఇండియాకు బియ్యం సరఫరా: త్వరలోనే మరి 5,000 టన్నులు

మదరాసు, అక్టోబర్ 6—

లంకనుంచి ఇండియాకు త్వరలోనే మరి 5,000 టన్నుల బియ్యం పంపబడగలవని అక్కడి ఇండియా హై కమీషనర్ శ్రీ వి. వి. గిరిగారు మదరాసు వచ్చివున్న సందర్భాన ఇండియా యునైటెడ్‌ప్రెస్ విలేకరితో అన్నారు:

ఆహారపరిస్థితి క్లిష్టరూపం ధరించివున్న సమయంలో ఇండియాకు సాధ్యమైనంతవరకు సహాయం చెయ్యడానికి లంకప్రభుత్వం సిద్ధంగా వున్నదనీ, మున్ముందు ఇంకా ఎక్కువగా తోడ్పడడానికి ఆదుర్దాపడుతున్నదని ఆయన అన్నారు [illegible] కాలానికి పూర్వం గోధుమలు ఇతర ఆహారధాన్యాలులేక లంకలో ఇబ్బంది ఏర్పడినప్పుడు ఇండియా చేసిన సహాయానికి లంక ప్రతిసహాయం చేస్తున్నది." అని శ్రీ గిరిగారు అన్నారు.

ఆహార పరిస్థితిలో సంభవించిన చిక్కుల నధిగమించడంలో లంకనుంచి సహాయంపొందే విషయమై తాను ఇండియా ప్రభుత్వంతోను, మదరాసు ప్రభుత్వంతోను సంప్రతింపులు సాగిస్తున్నానని కూడా ఆయన అన్నారు.

"దిగుమతులను నిలిపివేయవలదు"

ఢిల్లీకి బొంబాయి ప్రభుత్వం సూచన

పూనా, అక్టోబర్ 6—

దేశంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి విశేషంగా కొనసాగి, ప్రకృతి విపర్యయాలఫలితంగా సంభవించే చిక్కులను ఎదుర్కొనగలగడానికి వీలుగా ఆహార ధాన్యాలను నిలవ చేసుకొనగలిగేవరకు విదేశాలనుంచి ఆహార ధాన్యాల దిగుమతులను నిలిపివేయవలదని బొంబాయి ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి సూచించినట్లు సివిల్ సప్లయి శాఖామంత్రి శ్రీ దినకరరావు దేశాయ్ నేడు ఇక్కడ జరిగిన రాష్ట్రీయ అసెంబ్లి సమావేశంలో వెల్లడించాడు.

ఆహార ధాన్యాలపై కంట్రోల్స్ తొలగించవలసిందని కోరుతూ, అనధికార పూర్వకంగా ప్రతిపాదించబడిన తీర్మానానికి సమాధానమిస్తూ ఆహారం విషయంలో దేశాన్ని 1952 నాటికి స్వయంపోషకం చేసి, విదేశాలనుంచి ఆహార ధాన్యాల దిగుమతిని నిలిపివేయడానికి ఇండియా ప్రభుత్వం తీవ్రమైన కృషి చేస్తున్నదనీ, అయితే ముందు ఉత్పత్తులను హెచ్చించి, సమధికంగా ధాన్యాలను నిలవచేసుకోకుండా దిగుమతులను నిలిపివేయడం ప్రమాదకరం కాగలదని బొంబాయి ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి సూచించిందని శ్రీ దేశాయ్ అన్నాడు. కంట్రోల్ ను తొలగించదగు సమయం ఇంకా ఆసన్నంకాలేదని దేశంలో సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థ నెలకొనవలెనంటే, కంట్రోల్స్ సమగ్రంగా కొనసాగడం అవసరమని కూడా ఆయన అన్నాడు.

మంత్రి ప్రకటనను పిమ్మట తీర్మానం ఉపసంహరించుకొనబడింది బంజరుభూములనుసాగుబడిలోనికి గొనిరావడానికి ఒకరైతు సైన్యాన్ని ఏర్పాటు చెయ్యవలసినదని కీర్తిశేషుడైన యూసఫ్ మెహెర్‌అలీ ప్రతిపాదించిన తీర్మానం చర్చకు రాగా సోషలిస్ట్ సభ్యుడు శ్రీ పురుషోత్తందాస్ త్రికమ్‌దాస్ ప్రసంగిస్తూ, విద్యార్థులతోను, కర్షకులతోను, భూమిలేని రైతులతోను ఈ"రైతుసేనను" ఏర్పాటు చెయ్యనగునని, ఇది ప్రయివేటు కృషి వల్లగాక ప్రభుత్వ ప్రయత్నంవల్లనే సాధ్యపడగలదనీ అన్నాడు.

ఈ సూచన ఆచరణలో పెట్టడం అసాధ్యమని శ్రీ విజయకుమార్ త్రివేది (కాంగ్రెస్) అన్నాడు.

అస్సాం అసెంబ్లీలో ఆహార సమస్యపై చర్చ

షిల్లాంగ్, అక్టోబరు 5—

అస్సాం అసెంబ్లీలో ఆహార సమస్యపై నేడు చర్చ పునః ప్రారంభమైనప్పుడు ప్రతిపక్ష నాయకుడు మహమ్మద్ సాదుల్లా ప్రసంగిస్తూ, ఆహార విషయంలో ఏర్పడివున్న క్లిష్ట పరిస్థితిని తొలగించడానికి ప్రభుత్వం తీవ్రమైన కృషిని కొనసాగించాలనీ, అశ్రద్ధకు, అలక్ష్యానికి అవకాశం లేదనీ అన్నాడు.

బర్మానుంచి సరాసరిగా బియ్యం తెప్పించుకొనడం విషయమై బర్మా ప్రభుత్వంతో ఒడంబడిక చేసుకొనడానికి అనుమతించవలసినదిగా సాదుల్లా సూచించాడు కూడా.

కలకత్తా మీదుగా ఆహారధాన్యాల దిగుమతి

సెప్టెంబర్ నెలలో కలకత్తామీదుగా 55,764 టన్నుల ఆహార ధాన్యాలు దిగుమతి అయినవనీ, గత తొమ్మిది మాసాలలోను ఇంత ఎక్కువగా ధాన్యం దిగుమతి జరగలేదని తెలుస్తున్నది.

అక్టోబర్ నెలలో సెప్టెంబర్‌నెల దిగుమతుల కంటె మరి 5,000 టన్నుల ధాన్యం ఎక్కువగా దిగుమతి కావచ్చు.

ఈ నెలలో వచ్చే 11 ఓడలలోను రెండు ఓడలు థాయ్‌లెండునుంచి బియ్యాన్నిగొని వస్తాయి మిగిలినవి ఆస్ట్రేలియా, అర్జెంటీనా అమెరికాల నుంచి గోధుమపిండిని మిలోను తెస్తాయి.

ప్రత్యేక ప్రాంతాలలో ధాన్యాల పంట

న్యూఢిల్లీ, అక్టోబర్ 6—

ఆహార ధాన్యాల అధికోత్పత్తి కార్యక్రమం వరంగా కేంద్రప్రభుత్వ ఆహారశాఖ మంత్రివరం దేశంలో ముందుగా నాలుగుచోట్ల ఆహారధాన్యాలను ప్రత్యేకంగా పండించడానికి ఏర్పాటుచేసింది.

బొంబాయి, మాల్వా, మైసూర్-తిరువాన్కూర్ కొచ్చిన్, రాజస్థాన్‌లలో ఈ ప్రాంతాలు ఎన్నుకొనబడ్డాయి

మాల్వా, రాజస్థాన్‌లలో గోధుమ, మైసూర్ బొంబాయిలలో జొన్న మొదలైనవి పండించబడతాయి

తిరుపతి సబ్‌జైలులో ఖైదీ నిరాహారదీక్ష

తిరుపతి, అక్టోబర్ 5—

తిరుపతి సబ్-జైలులోవున్న శ్రీరాములురెడ్డి అనే రిమాండ్ ఖైదీ మూడురోజులుగా ఆహారం తినుకొనడం లేదని తెలుస్తున్నది తాను సెంట్రల్ జైలునుంచి విడుదలైవచ్చి వెంటనేతిరిగి ఎందుకు అరెస్టుచేయబడిందీ కారణం తెలపాలనీ, జిల్లా కలెక్టరును చూచి మాట్లాడాలని అంతవరకు తాను భోజనంచేయనని ఈఖైదీ అంటున్నాడట.

రేడియో

(సోమవారం, అక్టోబరు 9)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7.15 పి జయవంతీదేవి (రికార్డులు); 7.30 శిస్తు గోరీంతిశాస్త్రి (వీణ); 8.0 అంగ్లమున వార్తలు 8.15 గీతావళి ఎస్ రేణుక,

మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం: 1.0 చిత్రవాణి రికార్డులు; 1.30 అంగ్లమున వార్తలు; 1.40 హిందీలో వార్తలు; 1.50 తెలుగున వార్తలు; 2.0 క్లారినెట్ (నిలయవిద్వాంసుడు); 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం: 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

సాయంత్రం 5.30 చీరాల వెంకటేశ్వర్లు (గాత్రపాట); 6.0 అంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6.20 భావగీతాలు ఎస్. రేణుక రావే చందమామ—ఏడిద కామేశ్వరరావు గగనతారలారా—బి. గోపాలం; 6.30 "గ్రామస్థుల కార్యక్రమం" పౌర మర్యాదలు; తీర్థాలలో, తిరునాళ్ళలో—ప్రసంగం, నవ్యకావ్య పఠనము రచన, రాయప్రోలు. విశేషాలేమిటి; ప్రకటనలు, ధరలు, వాతావరణము; 7.0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామస్థుల కార్యక్రమం" గీతావళి, 7.30 కారాంతం (రికార్డులు): 7.45 సంగీత సంప్రదాయ ప్రసంగం: కల్పనా సంగీతము—ప్రసంగం, 8.0 చీరాల వెంకటేశ్వర్లు (గాత్రపాట); 8.30 శిస్తు గోరీంతి (వీణ), 9.0 అంగ్లమున వార్తలు 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఏ)

211 3, 31 28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7.30 కాంతిమతి శంకరనారాయణన్ (గాత్రపాట), 8.0 అంగ్లమున వార్తలు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం అంగ్లమున వార్తలు; 1.40 హిందీలో వార్తలు 1.50 పిలింసంగీతం (రికార్డులు); 2.10 మద్రాసు "బి" వలె,

211.3 41,32 మీటర్లలో 4.30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు);

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 6.0 నుండి 7.0 వరకు 270 3 మీటర్లలో 5.30 ఏ. జ్ఞానలక్ష్మి (గాత్రపాట); 6.0 అంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (అంగ్లమున); 6.20 ఎమ్ కె. కనకాంబాళ్ (వీణ); 7.0 గీతమంజరి (రికార్డులు); 7.15 జోహారాబాయ్ (రికార్డులు); 8.0 మద్రాసు "బి" వలె; 8.30 టి. ఎ వెంకట్రామయ్యర్ (గాత్రపాట) 9.0 అంగ్లమున వార్తలు; 9.30 మద్రాసు "బి" వలె; 10.0 సినిమాసంగీతం (రికార్డులు); 10.30 ప్రసార సమాప్తి.

(బి)

270.3, 41.32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7.10 తుర్దె ఉయూర్ రాజగోపాల శర్మ (రికార్డులు); 7.40 మద్రాసు "ఏ" వలె

270.3, 31.48 మీటర్లలో మధ్యాహ్నం కార్మికుల కార్యక్రమం; 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1.0 సినిమా పాటలు (రికార్డులు); 1.30 మద్రాసు "ఏ" వలె; 1.40 "ఫిలిం సంగీతం" (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు; 2.0 క్లారినెట్ (నిలయ విద్వాంసుడు).

270 3, 31 38 మీటర్లలో 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం. 4.30 మద్రాసు "ఏ" వలె;

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 5.0 నుండి 7.0 వరకు 60.98 మీటర్లలో 5.30 మద్రాసు "ఏ" వలె; 6.20 "సాయం సంగీతం" (రికార్డులు); 6.30 "గ్రామస్థుల కార్యక్రమం" పౌర మర్యాదలు; తీర్థాలలో, తిరునాళ్లలో—ప్రసంగము నవ్యకావ్య పఠనము రచన; రాయప్రోలు. విశేషాలేమిటి; ప్రకటనలు. ధరలు, వాతావరణము, 7.0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామస్థుల కార్యక్రమం" గీతావళి; 7.30 అంత్ర సమ్మేళనము; 8.0 రుక్మిణి రాజగోపాలన్; 8.30 మద్రాసు "ఏ" వలె, 9.15 రామేశ్వరం పోయినా—స్కెచ్; 9.30 జి. శ్రీనివాసన్. ఎస్, కోమలవల్లి (వయొలిన్ యుగళము) 10.0 మద్రాసు "ఏ" వలె; 10.30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411.0 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7.15 ఎమ్, సీతారామానుజాచారి (కర్ణాటక సంగీతం); 8.0 అంగ్లమున వార్తలు; 8.10 వయొలిన్ (నిలయ విద్వాంసుడు); 8.30 సుశీలా కుందే (గీత్, భజన్); 9.0 ఉర్దూలో వార్తలు,

మధ్యాహ్నం 12.30 రంగభూమి (రికార్డులు) 12.50 మహారాష్ట్రమున వార్తలు; 1.0 మహిళా సమాజం నిర్వహణ: లలితాదేవి, అవ్యక్త భావాలు—నాటిక, రచన; ఎమ్ వి. ఎన్. సత్యనారాయణరావు, సంఘసేవ- ప్రయోజన విద్య—ప్రసంగము, సంగీతము (రికార్డులు); 1.30 అంగ్లమున వార్తలు; 1.40 జానపద గీతాలు (రికార్డులు) 1.50 తెలుగున వార్తలు

సాయంత్రం 5.30 కన్నడమున కార్యక్రమం; 6.0 అంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు; 6.20 మాధవరావు (ఖ్యాల్ పూరియ); 6.35 సుశీలా కుందే (గీత్); 6.45 గ్రామసీమ" భూపరెడ్డిగూడెం ఎల్లైజలతో ఇష్టాగోష్ఠి; 7.0 తెలుగున వార్తలు; 7.10 'గ్రామసీమ' పాండవ సందేశము—హరికథా కాలక్షేపము విశేషాలు. వాతావరణం; 7.45 కన్నడమున వార్తలు; 8.0 ఉర్దూలో వార్తలు; 8.15 హైదరాబాద్ కే ఆదివాసీ కొండారెడ్డి—ఉర్దూలో ప్రసంగము 8.30 ఎమ్ సీతారామానుజాచారి (కర్ణాటక సంగీతము); 9.0 అంగ్లమునవార్తలు; 9.15 హిందీలోవార్తలు; 9.30 అప్‌కీ పసంద్ (రికార్డులు); 10.15 ప్రసార సమాప్తి

చెన్నపురి కలరా ప్రాంతమని ప్రకటన

కొలంబో, అక్టోబర్ 5—

మద్రాసు కలరా ప్రాంతమని ప్రకటించి, అక్కడినుంచి లంకకు ఆహార పదార్థాల దిగుమతిని లంకప్రభుత్వం నిషేధించింది.

5వ పేజీ తరువాయి

నాసిక్ కాంగ్రెస్

అందరూ రాళ్లతో కొట్టేవారట. ఒకరోజు కొందరు పెద్దలు ఒక వ్యభిచారిని ఏసుదగ్గరకు పట్టుకొని వచ్చి ఈ వ్యభిచారిని రాళ్లతో కొట్టకూడదా అని అడిగారట. అందుకాయన 'ఓః తప్పకుండా కొట్టండి. కాని, వ్యభిచారులు కానివారు మాత్రమే మొదట కొట్టండి" అన్నారట. అంతట వచ్చిన ప్రజలందరు జారారట. అయితే, "ఇంత కాంగ్రెసులో న్యాయస్థులే లేరంటారా? అని మీ రడుగవచ్చు. పటేల్ అభిప్రాయం "ఇట్లాగే జరుగుతుంటే, అనుభవంమీద కొన్నాళ్ల కయినా బాగు పడక పోతారా" అనే కావచ్చు. ఈ ముఠా రాజకీయాలలోకి దింపి వారినికూడా చెడగొట్టడ మెందుకని కొందరి అభిప్రాయం.

ఈ సమస్య పటేల్, నెహ్రూలకే తేలలేదు. [illegible] ఈ మహాసభలో ఏ సంఘంలోకూడ తిన్నగా చర్చకు వచ్చినట్లే లేదు. తరువాత వర్కింగ్ కమిటియో, స్థాయీసంఘమో తెలుస్తుందన్నారు.

ఇప్పుడు నాసిక్ కాంగ్రెసులో వివిధ సమస్యల గురించి పర్యవసాన మేమిటి? నాయకులలో గలిగిన భేదాలు పరిష్కార మయినవా? నెహ్రూ, పటేల్‌గార్లతో తక్కిన అగ్రనాయకులు ప్రధాన విషయాలలో సహకరింతురా?

మతముల ప్రాతినిధ్యానికి అతీతమయిన ప్రజా రాజ్యాన్ని లౌకిక సంకల్పం ఆదర్శప్రాయంగా మన రాజ్యాంగచట్టంలో నిర్వచించుకున్నాము. ప్రత్యేక ప్రాతినిధ్యంవల్ల మహమ్మదీయులకే లాభం. ఆ ఏర్పాటు లేనందున వారి జనాభాకు మించిన ప్రాతినిధ్యం వారు సంపాదించలేరు. అమాత్రంకూడ రాకపోవచ్చు. వచ్చినవారుకూడ హిందువులకు వ్యతిరేకంగా నుండజాలరు. అన్ని రాష్ట్రాలలోను, కేంద్రంలోను ఈ స్థితే వుండక తప్పదు. ప్రత్యేక మతప్రాతినిధ్యం లేనిచో మైనారిటీ మతసంఘాలకు మతాతీతమైన ప్రభుత్వమే క్షేమకరం. కనుక, నాసిక్ మహాసభలో మన లౌకికరాజ్య మతాభిమానముల కతీతమయిన ప్రభుత్వమే వుండవలెనని ఏకగ్రీవంగా అంగీకరించడం సమంజసముగనే వున్నది. ఇందులో హిందూమహాసభవారు చూపిన ఔదార్యంగాని, వేరే త్యాగంగాని ఏమీలేదు.

పాకిస్తాన్ విభజనకు అనుగుణించినదువల్ల కలిసివుండుటకై జిన్నాను ఒప్పించడానికి శాసన సభలలోను, ఉద్యోగాలలోను వారికి అదన ప్రాతినిధ్యం. కేంద్రంలో సమానాధికారాలు మొదలుకొని విశేషతరం బాధపడుతూ వుండవలసివచ్చింది. హైదరాబాద్ సమస్య ఇంత తేలికగా తేలివుండేది గాదు. కాశ్మీర్ విషయం ఈ విధంగా [illegible] విభజనవల్ల [illegible] మాట మాత్రమే కాని, [illegible] నా వేయి సంవత్సరముల [illegible] న మత శాంతి తిరిగి నెలకొనుతుంది.

గాంధీజీ ఈ సందర్భంలో ఒక పొరపాటు మాత్రం చేశారు. విభజన అంగీకరించినపిదపనే ఆ పొరపాటు ఇంగ్లీషువారు విడిచిపోతే చాలునని మాత్రమే అంగీకరించి వుంటారు. ఇంగ్లీషువారు విడిచి [illegible] తిరిగి కలిసిపోదామనే ప్రచారం [illegible]. జిన్నా ఇది కలిసెట్టి పాకిస్తాన్‌లో కొట్లాటలు [illegible] అయితే [illegible] సిద్ధాంతానికి సార్థకత మొదలైన దౌర్జన్య చర్యలు ప్రారంభించారు. గాంధీజీ ఈ పొరపాటు చేయని యెడల ఈ దౌర్జన్యాలు జరిగివుండవు. గాంధీజీ ఇది కలిసెట్టి తనప్రచారం విరమించారు. నెహ్రూజీ కూడ తిరిగి రెండుభాగాలు ఏకంగానవడం వనికిరాదని స్పష్టంగా చెప్పివేశారు. అందువల్ల భారత ప్రభుత్వం మత ప్రాతినిధ్యానికి అతీతంగా వుండాలని తేలిపోయింది. టాండన్ కూడ ఈ విషయాన్ని తమ అధ్యక్షోపన్యాసంలో స్పష్టంగానే చెప్పారు. కాని, నిర్వాసితులను గురించి, విభజనకు సంబంధించిన ఇతర విషయాలను గురించి నెహ్రూతో టాండన్ ఏకీభవించలేదని వారి ఉపన్యాసం స్పష్టపరుస్తూనే వున్నది.

వచ్చే సంవత్సరం శాసన సభలకు ఎన్నికలు జరిగి, నెహ్రూ, పటేల్ నాయకత్వం క్రిందనే కేంద్ర ప్రభుత్వమే వుంటే కాంగ్రెసువారితో సహకారం చేస్తుందా అనే విషయం ఇంకా తేలలేదు. తాను వర్కింగ్ కమిటీలో సభ్యుడుగా నుండనని నెహ్రూ చెప్పివేశారు. పటేల్ సంగతి అంతే నంటున్నారు. ఇక తక్కినవారు ఎటయినా ఒకచే వర్కింగ్ కమిటీ ఏర్పాటు విషయంలో తనతో సంప్రతింపులు జరగడానికి తానంగీకరించానన్నారు. తలలు కూడకనే వర్కింగ్ కమిటీ నిర్ణయించకుండానే అంతా వెళ్ళిపోయినారు. పైగా కృపాలినీ గాంధీజీ సిద్ధాంతాల మీద క్రొత్త పార్టీ ఏర్పరుస్తానంటున్నారు. ఇప్పుడు గాంధీజీ సిద్ధాంతాలను కాదన్న దెవరు? ఆచరణలో పెట్టేవారే లేరు గాని. ఇది రాబోయే ప్రెసిడెంటుపదవికి ప్రచారమే కావచ్చు.

ఇప్పుడు తేలిన పర్యవసానమేమి? ఏ పార్టీవారు ఏమయిపోయినా కాంగ్రెసులో అంతఃకలహాలు, ముఠా రాజకీయాలు పోయి అవినీతి నశించి కాంగ్రెసు విధానం ఏమయినా అమలులో పెడతారా? ఆ అవకాశం ఏమీ కనపడదు. నెహ్రూ పటేల్లు కాంగ్రెసు కమిటీలో వుండేటట్లు కనపడదు. మొన్న టాండన్ చెప్పినదాన్ని పట్టి చూస్తే కమిటీ ఇంతలో ఏర్పడేటట్లే కనుపడదు. నెహ్రూ కమిటీలో వుంటారా అని అంటే అది ఆయనే నిర్ధారణ చేసికోవలసిన విషయమన్నారు. అంటే తాను చేసేది ఏమీ లేదన్నమాట. సమరసంగా కాంగ్రెసూ, కేంద్ర ప్రభుత్వం కలిసి పని చేసే అవకాశాలు విరుటికనపడినంతకూడ ఇప్పుడు లేవు. ఇక రాష్ట్రాల సంగతి చెప్పవలసిందే లేదు.

ఇక తేలిందేమిటి? కేంద్రంలోను, రాష్ట్రాలలోను ముఠాలన్నీ మామూలుగానేవున్నవి. అందరూ పదహారణాల గాంధీ సిద్ధాంతులే. వర్కింగ్ కమిటీ లేదు. శాసన సభలకు ఎన్నికల పోటీలేదు. కొన్ని రాష్ట్ర కమిటీలు రద్దుకూడా అయినవి. ఏ ముఠాకు ఆ ముఠా కాంగ్రెసుకు అభ్యర్థులను నిలుపుకొని ఎన్నికలు జరుపుకోవచ్చునని మాత్రమే నాసిక్ కాంగ్రెసు తేల్చింది.

మద్యనిషేధ చట్టాన్ని అతిక్రమించినవారికి కఠినతర శిక్షలు

—మద్రాసు ప్రభుత్వం తలపెట్టిన కొత్త బిల్లు

మద్రాసు అక్టోబర్ 7—

మద్యనిషేధ చట్టాన్ని అతిక్రమించిన వారికి కఠిన తరమైన శిక్షలు విధించడానికి వీలుగా ఒక బిల్లును ప్రతిపాదించ డానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మద్య నిషేధ శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు మద్రాసు అసెంబ్లీ నేటి సమావేశంలో ప్రకటించారు.

ఈ విషయమై మద్రాసు ప్రభుత్వంతో ఇంకా సంప్రతించలేదని, కొన్ని సందర్భాలలో ఇట్టి సంప్రతింపులు అవసరంలేదని కూడా ఆయన శ్రీ నాగరాజమోహిగార్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ అన్నారు.

అసెంబ్లి సమావేశానికి స్పీకర్ శ్రీ జె. శివషణ్ముగంపిళ్లై అధ్యక్షత వహించారు.

శ్రీ సంజీవ రెడ్డిగారు ఇంకా ఇలా అన్నారు.

మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధ శాసనాన్ని ఇంతలో పూర్తిగ సవరింతబోవడం లేదు. కాని అక్కడక్కడ కొన్ని సవరణలను ప్రతిపాదించ దలచుకున్నది.

అవసరమైతే ఇండియా ప్రభుత్వంతో సంప్రతించడానికి మాకేమీ సంకోచంలేదు. కాని అన్ని సందర్భాలలోను చిటికి మాటికి ఇండియా ప్రభుత్వంతో సంప్రతించ నవసరంలేదు.

మరొక సభ్యుడు అడిగిన ప్రశ్నకు శ్రీ సంజీవరెడ్డిగారు ఇలా జవాబు చెప్పారు:

ప్రస్తుతంలో మద్యనిషేధ శాసనానికి కొన్ని సవరణలు అవసరమని నేనూ అంగీకరిస్తాను. సాధ్యమైనంత త్వరలో - బహుశా అసెంబ్లి వచ్చే సమావేశంలో ఈ సవరణలను ప్రతిపాదించడానికి ప్రభుత్వం ఆలోచించగలదు.''

ఒకవేళ కేంద్రప్రభుత్వంతో సంప్రతిస్తే మద్యనిషేధాన్ని రద్దు చేయవలసిందని కేంద్రప్రభుత్వం సిఫారసు చేయవచ్చునని మద్రాసు ప్రభుత్వం భయపడుతున్నదా? అని మిస్టర్ హమీద్‌ఖాన్ అడిగిన ప్రశ్నకు జవాబుచెబుతూ అట్టి భయమేమీ లేదని, అవసరమైనప్పుడల్లా కేంద్రప్రభుత్వంతో తప్పక సంప్రతించ గలమని శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

మిస్టర్ సలాం అడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ మద్య నిషేధ చట్టాన్ని అతిక్రమించినప్పుడు కొన్ని జామీను ఇవ్వదగిన నేరాలను జామీను ఇవ్వదగని నేరాలుగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఒక సవరణను ప్రతిపాదించ దలచుకున్నదని శ్రీ సంజీవరెడ్డిగారు వివరించారు.

శ్రీ ముసుస్వామి పిళ్లేగారు అడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ టానిక్కులు, టింక్చర్ల అమ్మకం మందులషాపులకు మాత్రమే పరిమితమై ఉన్నదని గ్రామసీమలలో అక్రమసారాయి బట్టీలు లేవని శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

శ్రీ వెంకటసుబ్బయ్యగారు అడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ మద్యనిషేధచట్టం క్రింద తమకు ఇచ్చిన ప్రత్యేక లైసెన్సులను ఏ కంపెనీ అయినా దుర్వినియోగం చేసే పక్షంలో ప్రత్యేకమైన సవరణ ఏమీ అవసరం లేకుండానే, ఆయా కంపెనీలకు ఇచ్చిన లైసెన్సులను రద్దుచేయవచ్చునని శ్రీ సంజీవరెడ్డిగారు అన్నారు.

మిస్టర్ సలాం అడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ మద్రాసులో పైగా కొందరు మద్యనిషేధ వ్యతిరేకవాదులు హైకోర్టులో దావా వేశారని, అదేదో తేలినతరువాతనే ప్రభుత్వం ఈవిషయమై ఒక నిర్ణయానికి రాగలదని శ్రీ సంజీవ రెడ్డిగారు అన్నారు.

బొంబాయిలో మద్యనిషేధ నేరాలు

సంఖ్య ఎక్కువవుతున్నదట

బొంబాయి, అక్టోబర్ 7—

బొంబాయి రాష్ట్రంలో మద్యనిషేధ చట్టాన్ని అతిక్రమించిన నేరాల సంఖ్య నానాటికి హెచ్చు అవుతున్నట్టు అధికారుల లెక్కలను బట్టి తెలుస్తున్నది.

మొన్న సెప్టెంబర్ ఆఖరువారంలో, విశాల బొంబాయి పోలీసులు 306 కేసులు పట్టుకున్నారు. 105 మందిని అరెస్టు చేశారు. 75 గాలన్ల దొంగ సారాయిని జప్తు చేశారు. 4945 గాలన్ల వాష్‌ని రెండు గాలన్ల స్పిరిట్‌ను పట్టుకున్నారు.

బొంబాయిప్రభుత్వం ఆర్థికశాఖ మాజీ సెక్రటరీ వి. వెంకటప్పయ్యగారు రిజర్వుబాంకిలోని బాంకింగ్ ఇన్‌స్పెక్షన్, డెవలప్‌మెంట్ శాఖల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పదవిని స్వీకరించారు.

క్రమేపీ లంక నుంచి భారతీయులకు స్వస్తి

సేనానాయకే విధానంపై శ్రీ రాజలింగం ప్రకటన

కొలంబో, అక్టోబర్ 6—

ఇదివరలో ఏమైనా హామీలు ఇచ్చివున్నా, వాగ్దానాలుచేసివున్నా వాటిని లక్ష్యపెట్టక లంకలోని భారతీయులను క్రమేపి వెళ్లగొట్టడమే లంక ప్రభుత్వ విధానమని సింహళ భారతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. రాజలింగం ఇటీవల లంక ప్రధాని సేనానాయకే చేసిన ప్రకటనపై వ్యాఖ్యానించిన సందర్భంలో అన్నాడు.

ఈ సందర్భంలో శ్రీ రాజలింగం ఇంకా ఇలా అన్నాడు.

"లంకలోని భారతీయుల సంతతివారు లంక పౌరసత్వం కోసం దరఖాస్తు చేసేగడువు 1951 ఆగస్టు [illegible] తేదీవరకు పొడిగించబడింది. పెక్కుమాసాలకు పూర్వం వచ్చిన దరఖాస్తులే ఇంతవరకు పరిష్కారం కాలేదు. ఈ పరిస్థితిలో అప్పటివరకు వచ్చే దరఖాస్తులు 1952 మార్చినెల లోపుగా పరిష్కారం కావడం సందేహాస్పదం.

"అక్షరజ్ఞానం గలవారి పౌరసత్వ దరఖాస్తులను ఇంకా మంజూరు చెయ్యకపోవడం, లంకలోని ఉద్యోగాలన్నీ సింహళీయులకే ఇవ్వాలనడం రాజకీయంగా బెదిరించడంవినా తదన్యం కాజాలదు.

"జాతీయత కారణంగా లంకలో ఎవరినైనా ఉద్యోగాలనుండి తొలగించడానికి మేము అంగీకరించబోము.

"ఇదివరలో వలసవచ్చివున్నవారి యోగక్షేమాల దృష్ట్యా ఉద్యోగాల విషయంలో గాని, క్రొత్తగా వలసవచ్చేవారి విషయంలోగాని ఏవైనా నిర్బంధాలు విధించినా ఇది వరలనుండివచ్చి స్థిరపడివున్నవారి వృత్తి, వ్యాపారాలకు గాని, రాజకీయంగా ఇండియా వెళ్లి రాగోరేవారి విషయంలోగాని నిర్బంధాలు ఏమీ కూడదు.

ముస్లిములలో బహుభార్యాత్వ నిషేధం

బొంబాయి అసెంబ్లీలో సవరణబిల్లు త్రోసివేత

పూనా, అక్టోబర్ 6—

హిందూబహుభార్యాత్వ నిషేధచట్టాన్ని (1946) అన్ని వర్గాలకు వర్తింప చేయడం నిమిత్తం ఆ చట్టాన్ని సవరించడానికై సిద్ధపరచబడిన అనధికార బిల్లును నేడు బొంబాయి లెజిస్లేటివ్ అసెంబ్లీలో స్పీకర్ మిస్టర్ జి. ఎస్. పిరోదియా త్రోసిపుచ్చారు.

నిన్నటి సమావేశంలో శ్రీ ఎస్. ఎల్. కరందికర్ ఈ బిల్లును ప్రథమ పరిశీలనకు ప్రతిపాదించగా ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ ఏ. ఏ ఖాన్ రెండు అభ్యంతరాలు తెల్పారు.

అసలు చట్టాన్ని అన్నివర్గాలకు వర్తింపచేయడానికి ఈ బిల్లు ఉద్దేశించబడిందని పేర్కొంటూ, ఇది శాసన సంప్రదాయాలకు విరుద్ధమని ఆయన అన్నాడు. భారతరాజ్యాంగం ముస్లిములకు యిచ్చిన రక్షణలను ఈ బిల్లును భగ్నంచేస్తున్నదని విమర్శించాడు.

మొదటి ఆక్షేపణను స్పీకర్ నేడు ఆమోదించి అనధికార బిల్లును త్రోసిపుచ్చారు. రెండవ ఆక్షేపణ సరియైనది కాదని విశదించేశారు. "ఇస్లాం బహుభార్యత్వానికి సమ్మతిస్తుందేకాని విధిగా ఉండాలని శాసించలేదని పేర్కొంటూ, ముస్లిములలోనైనా, మరెవరిలోనైనా ప్రభుత్వం ఉత్తమ సంస్కరణలు ప్రవేశపెట్టడానికి రాజ్యాంగం అవకాశమిస్తుందని తెలియజేశారు.

దూరప్రాచ్య దేశాల సమస్యలు

పసిఫిక్ మహాసభలో చర్చ

లక్నో, అక్టోబర్ 6—

పసిఫిక్ సంబంధాల మహాసభ పత్రికా ఉపసంఘం ఆధ్వర్యాన నేడు పత్రికా విలేకరుల గోష్ఠి జరిగింది. ఒకసారి సయాం సైనికులు, నావికుల మధ్య ఏవో అంతరంగిక సమస్యలపై అభిప్రాయభేదాలువచ్చినవని అప్పుడు శాంతి భద్రతల సంరక్షణ కోసం పోలీసు సహాయం కోరగా, సైనికుల స్వంత వ్యవహారాలలో తాము జోక్యం కలిగించుకోమని పోలీసులు నిరాకరించారని, ఈ సమావేశంలో ప్రకటించబడింది. అయితే కొట్లాటలవల్ల రాజకీయ కలహాలు ఏమీ ఉత్పత్తిల్లలేదని, కాని, సయాంలో రాజకీయంగా గాని, ఆర్థికంగా గాని సౌష్ఠవ పరిస్థితి ఏర్పడలేదని ఈ కమిటీ సభ్యులు ఈ విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు. సయాంలో రాజరికాన్ని బలపరచడంవల్ల రాజకీయంగా సుస్థిర పరిస్థితి ఏర్పరచవచ్చునని వారు అభిప్రాయపడుతున్నారు.

సయాం సమస్యలపై రౌండు టేబుల్ చర్చలు ప్రారంభమైనవని ఈ కమిటీసభ్యులు తెలియపరిచారు. సయాంలో జాతీయోద్యమం లేదని అక్కడి ప్రజలలో కమ్యూనిస్టులు కూడ లేరని ఒక కమిటీ సభ్యుడు అన్నాడు. అయితే సయాంలో కొంతవరకు చైనీస్ వ్యతిరేక ఉద్యమం కలదని ఈయన అన్నారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"ఇందుకు కారణం ఇక్కడచైనీయులే వ్యాపారం అంతా గుత్తకు కొన్నారు. పైగా వడ్డీ వ్యాపారులు వీరిలో చాలా హెచ్చు. ఇక్కడ అసలు భూమి సమస్య లేనేలేదు. అందుచేత సయాంలో జాతీయోద్యమం ఏదీ లేదు.

యుద్ధానికి పూర్వంకంటే ఇప్పుడు అక్కడ ధరలు దాదాపు పదిరెట్లు పెరిగిపోయాయి, అందువల్ల ఆర్థికంగా పెక్కు చిక్కులు ఏర్పడ్డాయి. చిత్రం ఏమిటంటే ఫ్యూడల్ పద్ధతి అమలులో ఉన్న ప్రాంతాలలో పరిస్థితి ప్రశాంతంగా ఉండడం.

ఇంకా జపాన్ పరిస్థితిని ప్రస్తావించి, ఆ కమిటీ ఇట్లు తెలియచేసింది:

"అమెరికా ఇంతవరకు జపాన్‌కు 20 కోట్ల డాలర్లను అప్పుపెట్టింది. ఇందులో నాలుగోవంతు ఆక్రమణ సేనలకోసం ఖర్చుపెట్టబడింది. జపాన్ రాజ్యాంగం విషయాలను గురించి చర్చ జరిగింది, కాని ఇదికొంతవరకు ఆక్రమితరాజ్యాలకు అసంతృప్తికరంగా ఉన్నది, ఇప్పుడు అది ఆక్రమణ రాజ్యం ఆదేశానుసారం సవరింపబడుతున్నది.

అయినా అది సంతృప్తికరంగానే అమలు జరుగుతున్నది. జపాన్ తన ఆర్థిక సమస్యలను జాగ్రత్తగా పరిష్కరించుకోవలసివున్నది. అమెరికా సహాయం 40 కోట్లనుమించదు, అక్కడితో అది ఆగిపోతుంది. జపాన్ తిరిగి పారిశ్రామికంగా అభివృద్ధి చెందవలసివున్నది. అప్పుడు ఆ సరుకుల విక్రయాలకు మార్కెట్లను చూచుకోవలసివున్నది.

జపాన్, చైనాల మధ్య ఏవో మాదిరిగా ఆర్థిక, సాంఘిక, రాజకీయ సంబంధాలు నెలకొనవలెనని, ఇది అత్యవసరమని ఈ సమస్యలను చర్చించిన రౌండ్ టేబిల్ వర్గం అభిప్రాయపడుతున్నది. అందుచేత దూర ప్రాచ్య దేశాలలో శాంతి భద్రత [illegible] అయినా చైనా [illegible] నెలకొనేట్టు ఆసియా రాజ్యాలు అధనంగా కృషిచేయవలసి వున్నది.

లక్నోసభలో ప్రాచ్య, పాశ్చాత్య ప్రతినిధుల విభిన్న దృక్పథాలు

(మన విలేకరి)

లక్నో, అక్టోబర్ 6—

పసిఫిక్ సంబంధాల మహాసభ నేటి సమావేశంలో ఆయా సమస్యలపై ఆసియా రాజ్యాల ప్రతినిధులు, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, కెనడా దేశాల ప్రతినిధుల మధ్య అభిప్రాయ భేదాలు కలిగాయి. వియత్‌నాం, మలయాల సమస్యలను గురించి తీవ్రమైన చర్చజరిగింది.

వియత్‌నాం ప్రతినిధులు ప్రసంగిస్తూ బావోడై ప్రభుత్వమే తమ దేశంలో ప్రస్తుతానికి కమ్యూనిజం వ్యాప్తిని అరికట్ట గలదనే అభిప్రాయాన్ని ప్రకటించారు. ప్రస్తుతం వియత్‌నాంలోకల రెండు ప్రభుత్వాలలోను బావోడై ప్రభుత్వమే కొంచెం మెరుగు అని వారు వాదించారు.

ఇంకా బావోడై ప్రభుత్వాన్ని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, కెనడా ప్రతినిధులు గట్టిగా సమర్థించడం చూస్తే అక్కడ కమ్యూనిజం వ్యతిరేకోద్యమాన్ని బలపరచడమే వారి అభిమతం కాని ఆగ్నేయ ఆసియా సమస్యలను పరిష్కరించడంపట్ల అంత ఆసక్తిలేనట్టు కనబడింది. అయితే ఆసియా రాజ్యాల ప్రతినిధులు వారి అభిప్రాయాలను తీవ్రగా ప్రతిఘటించారు. ఇప్పటికంటె ఉత్తమమైన విధానాలను అవలంబించి ఈ బడుగుదేశాలు ప్రజాస్వామ్యపథం వెంట పురోగమించడానికి తోడ్పడాలని వారు వాదించారు. ఈ దేశాలలో జాతీయోద్యమాలను కమ్యూనిస్టు విప్లవాలుగా భావించడం చాలా పొరపాటు అని వారు హెచ్చరించారు. దూర ప్రాచ్య దేశాలలో కమ్యూనిజం పలుకుబడిలో అభివృద్ధి చెందుతున్నదన్న అంశాన్ని వారు ఖండించారు. జాతీయోద్యమాలను సరిగా అర్థం చేసుకొని వారిని ప్రజాస్వామ్య కూటంలో చేర్చుకొని ప్రోత్సహించ వలెనా లేదా అవి కమ్యూనిస్టుల పలుకుబడిలోకి పోవచ్చునని వారు హెచ్చరించారు.

అలాగే మలయా సమస్యలపై జరిగిన చర్చలలో కూడా ఈ అభిప్రాయ భేదాలు ప్రతిబింబించాయి. మలయాలో కమ్యూనిస్టు బందిపోటుల ప్రోత్సాహంతో అరాజకచర్యలు జరుగుతున్నాయని బ్రిటిష్ ప్రతినిధులు అంటే, అక్కడ ఇట్టి చర్యలకు పూనుకున్నవారు సామ్రాజ్య వాదాన్ని రోసిన జాతీయవాదులేకాని కమ్యూనిస్టులు కాదని ఆసియారాజ్యాల ప్రతినిధులు వాదించారు.

పాకిస్తాన్‌లో కమ్యూనిజం వ్యాప్తిని గురించి చర్చ జరిగినప్పుడు పాకిస్తాన్‌లో ఇన్‌ఫ్లేషన్ చాలా హెచ్చుగా ఉన్నందువల్ల అక్కడ కమ్యూనిజం పెరగడానికి అవకాశం కలుగుతుందని అభిప్రాయం ప్రకటించబడింది.

పశ్చిమ పాకిస్తాన్‌లో కంటె తూర్పు పాకిస్తాన్‌లో ఎక్కువ ఇబ్బందిగా ఉన్నదని,

(మిగత 4 వ కాలంలో)

(4 వ కాలం తరువాయి)

ఈ పరిస్థితిని చక్కబరచడం కోసం వెంటనే వ్యవసాయ సంస్కరణలను అమలు జరిపి ధరలు తగ్గించడానికి కృషి చెయ్యాలని పేర్కొనబడింది.

బర్మాలో పదివేలమంది కమ్యూనిస్టు లున్నారని, లంకపార్లమెంట్ దిగువసభలో నూటికి 33 మంది కమ్యూనిస్టులున్నారని, ఇండొనీసియాలో కమ్యూనిస్టులు అంకొకచోట లేకపోలేదు గాని వారి సంఖ్య అంత గణనీయంకాదని, ఫిలిప్పీన్స్‌లో మొత్తం 700 లక్షల మందిలోను 1½ లక్షల మంది కమ్యూనిస్టులని, వియత్‌నామ్‌లో నూటికి అరవైవంతుల ప్రాంతం హొచిమిన్ పాలనలో ఉన్నారని, 40000 మంది హొచిమిన్ సైనికులకు కమ్యూనిస్టు చైనాలోశిక్షణ గరపబడుతున్నదని చర్చలలో తేలింది.

ఈ సమావేశం ఎట్టి తీర్మానాలను ఆమోదించదని, మిత్రరాజ్యసమితికి ఎట్టి సిఫారసులు చేయబోదని, అయితే ఇక్కడి చర్చ వివరాలన్ని అడిగిన వారికి తెలుపగలమని ఈ సమావేశం అధ్యక్షుడు [illegible] అన్నాడు. నేటి సభకు ఇద్దరు ఇండొనేసియన్ ప్రతినిధులు వచ్చారు. [illegible] బడింది కాని ఇంతవరకు ఆ దేశం [illegible] ప్రతినిధి ఎవరూ రాలేదు.

అస్సాం అడవులలో రివల్యూషనరీ కమ్యూనిస్టులు

అణచి పారవేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

షిల్లాంగ్, అక్టోబర్ 6—

శివసాగర్ డివిజన్‌లో దాగివున్న కమ్యూనిస్టులకోసం గాలిస్తున్న పోలీసు దళంతో కమ్యూనిస్టులు ఘర్షణకు తలపడడమే జరిగితే, పోలీసులకు సహాయంగా సైనికదళాలను పిలిపించవలసిన అవసరం కలుగవచ్చునని నేడు అసెంబ్లీలో అస్సాం ముఖ్యమంత్రి శ్రీ విష్ణురాం మెధీ ప్రకటించారు.

శివసాగర్ డివిజన్‌లోని అడవులలో దాగివున్న కమ్యూనిస్టులకోసం పోలీసులు గాలిస్తున్నారన్న సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీవారే ఈవిధంగా దాగివున్నారని కూడా పాఠకులకు విదితమే. వారు దాగివున్న ప్రాంతాన్ని పోలీసులు చుట్టుముట్ట గలిగినారని, ఒకవేళ ఆ పోలీసుదళాన్ని దాగివున్న కమ్యూనిస్టులు ప్రతిఘటించగల పక్షంలో సైనికదళాలను పిలిపించవలసిన పరిస్థితి రావచ్చునని నేడు అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెల్లడించారు.

శివసాగర్, నర్సీ ప్రాంతాలలో సైనికచర్యల వల్ల ప్రజానీకం పొందుతున్న కష్టాలను గురించి చర్చించాలని కోరుతూ, ప్రతిపక్ష నాయకుడు ప్రతిపాదించిన అడ్జర్నమెంట్ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ పై విధంగా అస్సాం ముఖ్యమంత్రి వెల్లడించారు.

కమ్యూనిస్టుల కల్లోలం, హింసాత్మక చర్యల నిరోధానికై కృషి చేస్తున్నవారిలో ఇంతవరకు సైనికులు లేనేలేరని, కల్లోలిత ప్రాంతాల నుంచి దాటి, ప్రక్కనే వున్న నాగపర్వతాలలోనికి "బందిపోటులు" పారిపోకుండా సరిహద్దులో మాత్రం అస్సాం రైఫిల్సుదళానికి వారు కావలా వున్నారనికూడా ఈ సందర్భంలో శ్రీ విష్ణురాం మెధీ వివరించారు.

(అస్సాం రైఫిల్సుదళం సైనికశాఖ కిందకు రాదు—ఎడిటర్) ప్రజలపై సైనికుల దమనకాండ మితిమించి సాగిన దని ప్రతిపక్షనాయకుడు చెబుతున్నారు కాని, ఇంతవరకు అట్టి సంఘటన ఒక్కటైనా జరిగినట్లు ప్రభుత్వానికి వర్తమానం రాలేదని, పైగా పోలీసు చర్యలను ప్రజలలో అత్యధిక సంఖ్యాకులు సమర్థిస్తున్నారని కూడా అస్సాం ముఖ్యమంత్రి ఈ సందర్భంలో అన్నారు.

శివసాగర్ సబ్ డివిజన్‌లో ఇంతవరకు [illegible] ఎనిమిది మంది హత్య గావించబడినారని, ఈ ఎనిమిది మంది కాంగ్రెసు వాదులేనని వివరిస్తూ, ఈ దాడులలో దోచుకోబడిన సంపద మరింతగా హింసాత్మక చర్యలను సాగించే నిమిత్తమై కమ్యూనిస్టుపార్టీ సామగ్రిగా వినియోగించబడినదని శ్రీ మెధీ అన్నారు.

అంతట అడ్జర్నమెంట్ ప్రతిపాదనను స్పీకర్ త్రోసివేశారు.

శివసాగర్ కల్లోలప్రాంతాలకు ఆగష్టు 16 న చేరిన అస్సాం ప్రభుత్వం ప్రకటించింది, కమ్యూనిస్టులపై చర్యలు ప్రారంభించింది. ఇంతవరకు దాదాపు 400 మంది అరెస్టు గావింపబడినారు.

కమ్యూనిస్టులకు చైనా సహాయం [illegible] కలదని ప్రభుత్వానికి [illegible] అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానంగా నేడు ముఖ్యమంత్రి శ్రీ మెధీ అన్నారు.

అంతట మిస్టర్ ఓ. తల్లియా మోర్గే ఇలా ప్రశ్నించారు:—

"వారికి చైనీస్ తుపాకులు ఎలా లభించినవో చెప్పగలరా?"

శ్రీ మెధీ:— గత మహాసంగ్రామం సమయంలో సైనికులు నాగపర్వతాలలో ఆగి ఆయుధాలను పడవేశారు. అక్కడినుంచే కమ్యూనిస్టులు ఆయుధాలను తెచ్చుకున్నారని భావించబడుతున్నది.

ఈ సమాచారాన్ని ముఖ్యమంత్రి వెల్లడించ కుండరాదని మరొక సభ్యుడు చేసిన ఆరోపణకు బదులు చెపుతూ, ఈ సంగతి అందరికి తెలిసిందే నని దానిని దాచిపెట్టవలసిన అవసరం లేదని కూడా ముఖ్యమంత్రి అన్నారు.

1950 అక్టోబర్ 8 ఆదివారం
వికృతినామ సంవత్సర
భాద్రపద బహుళ ద్వాదశి
ద్వాదశి రా॥ 11.52 గంటలవరకు
మఖ నక్షత్రం రా॥ 6.52 గంటలవరకు
వర్జ్యం: ఉ॥ 6.44 నుండి 8.21 గంటలవరకు
తిరిగి రా॥ 2.46 నుండి 4.22 గంటలవరకు

ఢిల్లీమార్కెట్ ధరలు

[ఇన్ఫర్ మతియామల్, గడోడియా మార్కెట్]

ఢిల్లీ, అక్టోబర్ 5—

మిర్యాలు (84½ పౌనుల) మణుగు 1 కి	రు.	560—
లవంగాలు	..	185—
గోంది	..	215—
యాలకులు	..	130—188
వక్కలు	..	99—118
పసుపు (కసౌర్)	..	50—51
.. (నిజామాబాద్)	..	46½—
.. (దుగ్గిరాల)	..	48—
తిస్‌టూర్ కొబ్బరి	..	85—88
సగ్గుబియ్యం	..	59—
మిర్చి	..	88—105
జీలకర్ర	..	58—87
ధనియాలు	..	92—110
వాము (కర్నూలు)	..	55—60
సోంపు	..	40—65
మెంతులు	..	38—43
మామిడివరుగు	..	60—70
గసగసాలు	..	77—78
బాదం	..	88—140
కిస్‌మిస్	..	—120
జీడిపప్పు	..	150—154

న్యూయార్క్ ప్రత్తి (డిసెంబర్)

న్యూయార్క్, డిసెంబర్ 6—

నేటి ఓపెనింగ్	....	41.06
నేటి క్లోజింగ్	....	40.78

ఆగ్నేయ ఆసియా రాజ్యాలలో ఆరోగ్యరక్షణ కార్యక్రమాలు

ప్రపంచ ఆరోగ్యసంస్థ 46 లక్షల డాలర్లు ఖర్చుపెట్టవచ్చునని డాక్టర్ మణి సూచన

మద్రాసు, అక్టోబర్ 6—

1951 సంవత్సరంలో ఆగ్నేయ ఆసియా రాజ్యాలలో ఆరోగ్య రక్షణ కార్యక్రమాలకు వినియోగించడం నిమిత్తం ప్రపంచ ఆరోగ్య సంస్థకు చెందిన ఆగ్నేయ ఆసియా సంఘానికి 46,64,000 డాలర్లు ప్రత్యేకించబడినవని ఆ సంఘం డైరక్టర్ డాక్టర్ సి. మణి నేడు మీనంబాకం విమానాశ్రయంలో "ఆంధ్రప్రభ" విలేకరికి తెలియజేశారు. క్షయనివారణకోసం ఒక కేంద్రం 1951 లో మద్రాసులో స్థాపించబడవచ్చునని కూడా ఆయన తెలియజేశారు.

డాక్టర్ మణి లంకనుంచి నేడే ఇక్కడకు వచ్చారు.

విపణి వీధి

మద్రాసు, అక్టోబర్ 7—

అమ్మకం వస్తు		రు. అ. పై.
సవరం బిల్లరకట	—	76. 4.0
పొట్లా బంగారం	—	112-12.0
మూసా బంగారం	—	111. 4.0
వెండి పలకలు	—	158. 8.0
వెండి తిల్లర ఖర	—	1-14.0

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) మెషిన్ వలచు (కోరమాండల్)	212. 8.0	213. 8.0
వేరుశెనగ నూనె బజారు ధర		
3% ఎస్. ఎస్. ఏ. రెడి		410.0.0
అక్టోబరు 3%	408. 0.0	404. 0.0
నవంబర్ 3%		388. 8.0
డిసెంబర్	376. 0.0	377. 0.0
నవంబర్, డిసెంబర్	378. 0.0	379. 0.0
డిసెంబర్, జనవరి	374. 0.0	375. 0.0

ఆముదం

"పళపాలారుపేట్టు" (500 పౌన్లు)	355.0.0	360. 0.0
తిరువళ్లూరు		350. 0.0

కొబ్బరినూనె

37½ పౌన్లకు 1 కి	40.12.0	41. 4.0

పంచదార

మారిషస్	(2 అందర్)	90. 0. 0
"కోహాట్"	..	91.10. 0
సరయూ"	..	91. 0. 0
"మత హోరియా"	..	90. 0.11

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 7—

అమ్మకం వస్తు		రు.అ.పై.
పొట్లా బంగారం	....	111.14.0
వెండి 100-తులాలు	....	182. 8.0
సవరను	....	75.12.0

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి, అక్టోబర్ 7—

	ఓపెనింగ్ ధరలు	క్లోజింగ్.
టాటా డిఫర్డ్	1705. 0.0	1716. 0.0
.. ఆర్డినరీ	388. 0.0	380. 8.0
డైయింగ్స్	935. 0.0	936.12.0
కోహినూర్స్	311. 0.0	312. 0.0
స్వదేశి	268. 0.0	269. 8.0
సెంట్రల్	245. 0.0	247. 0.0
ఇండియా యునైటెడ్	11.11.6	11.12.0
.. .. (డిఫర్డ్)	1.13.6	1.13.0
అపోలో	8.0.0	8. 0.6
అక్కాక్	521. 4.0	521. 4.0
సిమెంట్స్	169.12.0	169.12.0
సింధియా	14. 4.0	14.10.0
ఇండియన్ ఐరన్	2?. 7.0	30. 8.0
బెంగాల్ స్టీల్	31. 4.0	31. 1.0
టాటా కెమికల్స్	31.1.0	3?. 1.0
బర్మా కార్ప్స్	8.5.0	8. 4.0
ఇండియన్ కాపర్	2.12.6	2.11.6
ఇండియా స్టీమ్ షిప్	—	7. 7.0
హిందూ మోటార్స్	6.4.0	6. 4.0
యూకో బ్యాంక్	47. 4.0	46. 8.0
బి. బి. పెట్రోల్	—	1. 9.9
బి. ఐ. సి.	3.15.0	3.12.0
విక్టోరియా	2.0.0	2. 3.0
.. (ప్రెఫరెన్స్)	4.0.0	4. 0.0
బింకో	—	301.14.0







హనుమకొండలో వేయి స్తంభాలగుడి అని తరచు వ్యవహరించబడుతున్న త్రిమూర్తుల-శివ, విష్ణు, సూర్యుల - ఆలయం. ఇది కాకతీయుల కాలంలో క్రీస్తుశకం 1260 ప్రాంతాన నిర్మించబడింది. గుడి మధ్యనవున్న మహామంటపంలో అతి సుందరంగా ఒకేరాతిలో చెక్కబడిన నంది విగ్రహాన్ని చూడవచ్చు



అప్పటి శిల్పులు తాము కోరిన రూపలావణ్యాలు తమ శిల్పాలలో తొణికిసలాడడానికి పెక్కు రకాల రాళ్ళను ఉపయోగించేవారు. విగ్రహాలకు స్తంభాలకు, రాణివాసపు యవనికలకు నల్లని రాతిని మలిచారు. దుండగుల దాడికి గురియయిన ఆ అపూర్వ శిల్పాలలో కొన్ని.







బంగారు పనిఆనో, రత్నాల తాపడమనో భ్రమపడేరు! హనుమకొండ శివాలయపు స్తంభమిది. మామూలు నల్లరాయే. కాకతీయ శిల్పుల చేతిలోపడి ఈ దివ్యదర్శన మిస్తున్నది

ఎడమవైపు కింది రెండు చిత్రాలలో మొదటిది:— కాకతీయ శిల్పులు అద్దాల నిగనిగలు తెచ్చిన నల్లరాతిలో చెక్కిన నంది, శంకరుని వాహనం, కాకతీయుల ఇలువేల్పు. నీలాకాశంక్రింద, రమణీయ పర్వత దృశ్యాల మధ్యన నంది సగర్వంగా తలపైకెత్తి చూస్తున్నట్లు లేదూ?

రెండవది:— తెలంగాణాలోని తక్కిన కొన్ని శాసనాలలాగే కాకతీయ పరిపాలననాటి స్వర్ణయుగాన్ని వర్ణించే వేయి స్తంభాల గుడి శాసనం

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras.

Regd. No. M. 3938 ANDHRA PRABHA MADRAS

★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 235

6 పేజీలు వెల :: ఒక అణా ::

మద్రాసు: సోమవారం 9-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

హరిజనులకు సహాయం

మద్రాసు, అక్టోబర్ 8—

సవర్ణ హిందువులకు హరిజనులకు మధ్య రాగల క్రిమినల్ కేసులలో హరిజనులకు—వాదిగావున్నా, ప్రతివాదిగావున్నా—న్యాయవాది ఖర్చులను ప్రభుత్వమే భరించి సహాయంచేయాలని నేడు మద్రాసు ప్రభుత్వం నిర్ణయించింది. ఏ కేసులలో ప్రభుత్వం సహాయంచేయదగునో లేదో నిర్ణయించి, అందనాయవేసిన సంగతి ప్రభుత్వానికి సిఫారసుచేసి, ప్రభుత్వామోదానంతరం ఆ సహాయాన్ని ఏర్పాటుచేసే అధికారం జిల్లా కలెక్టర్లకు యివ్వబడగలదు.

లియాకత్ అలీఖాన్

పాకిస్థాన్ ముస్లింలీగ్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నిక

కరాచీ, అక్టోబర్ 8—

పాకిస్థాన్ ముస్లింలీగ్ అధ్యక్షుడుగా ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్, చౌదరి ఖలీకుజ్జమాన్ స్థానే ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

కాశ్మీర్ సమస్యను గురించి లీగ్ వర్కింగ్ కమిటీ గత రాత్రి చర్చించినప్పుడు ప్రధాని లియాకత్ అలీఖాన్ కూడా హాజరయ్యారు.

ఉత్తరకొరియా ప్రవేశానికి మెకార్థర్‌కు మిత్రరాజ్యసమితి అనుమతి

కొరియా భవితవ్య సమస్యపై ఎనిమిది రాజ్యాల తీర్మానానికి జనరల్ అసెంబ్లీ ఆమోదం

వ్యతిరేకంగా రష్యన్ కూటమి వోటు

ఇండియాతోపాటు 7 రాజ్యాలు వోటు చేయలేదు

వాషింగ్‌టన్, అక్టోబర్ 7—

ఉత్తర కొరియన్ సైన్యాల్ని తరుమడానికి జనరల్ మెకార్థర్ తన సైన్యాలను 38 వ అక్షాంశరేఖ లోపలకు పంపడానికి మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ నేటిరాత్రి అనుజ్ఞ యిచ్చింది. ఇది, ఎనిమిది రాజ్యాల తీర్మానాన్ని 47 వోట్లతో జనరల్ అసెంబ్లీవారు ఆమోదించగా కలిగిన ఫలితం. వోటింగులో ఏడు రాజ్యాలు పాల్గొనలేదు. సోవియెట్ యూనియన్ కూటమిలోని రాజ్యాలు మాత్రమే తీర్మానాన్ని ప్రతిఘటించాయి. వోటింగులో పాల్గొనని రాజ్యాలలో ఇండియాకూడా కలదు.

నిశ్చయంగా పేర్కొనకపోయినా, సూచనగానైనా ఉత్తర కొరియాను మిత్రరాజ్య సైన్యాలు ఆక్రమించుకోవాలని ఈ తీర్మానంద్వారా ఆదేశించబడుతున్నదనీ, కాగా, విపత్కర పరిస్థితులు రాగలవనీ ఇండియా హెచ్చరించింది.

[ఇండియా హెచ్చరికను వేరుగా ప్రచురిస్తున్నాము—ఎడిటర్]

వోటింగులో పాల్గొనని ఇతర ఆరు రాజ్యాలివి— ఈజిప్టు, సౌదీ అరేబియా, యెమెన్, యూగోస్లావియా, ఇండొనేసియా, లెబనాన్.

సమైక్య, స్వతంత్ర కొరియాను స్థాపించడానికి ఉద్దేశించబడిన ఈ పథకంలో క్రింది విషయములు చెయ్యబడ్డాయి.

ఒకటి— కొరియా అంతటా శాంతిభద్రతలు నెలకొనడానికై సముచిత చర్యలు తీసుకోవడం (దీనికి 48 రాజ్యాలు అనుకూలంగా, అయిదురాజ్యాలు వ్యతిరేకంగా వోటుచేశాయి. ఏడు రాజ్యాలు వోటింగులో పాల్గొనలేదు.)

రెండు— కొరియాలో సమైక్య, స్వతంత్ర, ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని స్థాపించడానికై మిత్ర రాజ్య సమితి ఆధ్వర్యాన ఎన్నికలు మున్నగు చర్యలు తీసుకోవడం (52 రాజ్యాలు అనుకూలంగా, అయిదు రాజ్యాలు ప్రతికూలంగా వోటు చేశాయి. అన్ని రాజ్యాలు వోటుచేశాయి.)

మూడు— శాంతిస్థాపనకు, ఎన్నికలను జరపడానికి, సమైక్య ప్రభుత్వ స్థాపనకు ఉత్తర, దక్షిణ కొరియాలలోని అన్ని వర్గాలవారు, అన్ని సంస్థల ప్రతినిధులు సహకరించడం (51 రాజ్యాలు అనుకూలంగాను, అయిదు రాజ్యాలు ప్రతికూలంగాను వోటు చేశాయి. రెండు రాజ్యాలు పాల్గొనలేదు.)

నాలుగు— ఈ పథకంలోని లక్ష్యం సాధనకై అవసరమైనంత కాలానికి మించి మిత్రరాజ్య సైన్యాలు కొరియాలో వుండకపోవడం (48 రాజ్యాలు అనుకూలంగాను, అయిదు రాజ్యాలు ప్రతికూలంగాను వోటుచేశాయి. అయిదు రాజ్యాలు వోటు చెయ్యలేదు.)

అయిదు— కొరియా ఆర్థిక పునరుద్ధరణకై అవసరమైన చర్యలన్నింటినీ తీసుకోవడం (51 రాజ్యాలు అనుకూలంగా వోటుచేశాయి. ప్రతికూలంగా ఏ రాజ్యం వోటు చెయ్యలేదు. అయిదు రాజ్యాలు పాల్గొనలేదు.)

ఆరు— ఆస్ట్రేలియా, చిలీ, హాలెండ్, పాకిస్థాన్, ఫిలిప్పైన్సు, టర్కీ, థాయ్‌లెండ్‌లతో కొత్త కొరియన్ కమిషన్‌ను నియమించడం (46 రాజ్యాలు అనుకూలంగాను, నాలుగు రాజ్యాలు ప్రతికూలంగాను వోటు చేశాయి. ఒకరాజ్యం వోటు చెయ్యలేదు.)

కొరియన్ ప్రజల బాధానివారణకు, పునరుద్ధరణకు ప్లానులను తయారు చేయవలసిందని ఆర్థిక, సాంఘిక సంఘంవారిని ఈ తీర్మానం కోరుతున్నది. ఆర్థిక, సాంఘిక సంఘంవారు తమ ప్లానులను గురించి మూడు వారాలలో జనరల్ అసెంబ్లీకి నివేదికను పంపాలని కూడా తీర్మానంలో పేర్కొనబడింది.

కొరియానుంచి విదేశీ సైన్యాలన్నింటిని తొలగించాలనే సోవియెట్ తీర్మానం త్రోసివేయబడింది. సోవియెట్ తీర్మానానికి అనుకూలంగా అయిదుగురు, ప్రతికూలంగా 48 మంది వోటు చేశారు, ఏడుగురు వోటింగులో పాల్గొనలేదు.

అధిక సంఖ్యాక రాజ్యాలు ఆమోదించిన పథకానికి తాను ఎందుకు వ్యతిరేకంగా వోటుచేశాడో సోవియెట్ ప్రతినిధి మాలిక్ వివరిస్తూ యిలా అన్నారు:

"మిత్రరాజ్యసైన్యాలు కొరియాను సంపూర్తిగా ఆక్రమించుకోడానికి ఈ పథకం అనుమతిస్తున్నది కనుక, దానిని నేను ప్రతిఘటిస్తున్నాను. కొరియా సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలని ఈ తీర్మానంలో ఎక్కడా పేర్కొనలేదు."

కొరియా కమిషన్‌లో స్థానానికి ఇండియా నిరాకృతి

(మన విలేకరి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 7—

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన ఎనిమిది రాజ్యాల తీర్మానంలో పేర్కొనబడిన ప్రకారం ఏడురాజ్యాల కొరియన్ కమిషన్‌లో చేరరాదని ఇండియా ప్రభుత్వం నిశ్చయించుకున్నది.

లేక్‌సక్సెస్‌లోని ఇండియా ప్రతినిధివర్గంవారు ఈ నిశ్చయాన్ని మిత్రరాజ్యసమితికి అందజేశారని తెలుస్తున్నది.

కొత్తకొరియా కమిషన్‌లో ఖాళీగావున్న ఏడవ స్థానానికి ఇప్పుడు థాయ్‌లెండ్ నియమింపబడింది.

ఇండియా ప్రభుత్వనాయకులు సుదీర్ఘంగా చర్చించుకున్న పిమ్మట సంపూర్ణమంత్రివర్గ సమావేశంలో కొరియా సమస్యదృష్ట్యా అంతర్జాతీయ పరిస్థితులను సమగ్రంగా సింహావలోకనం చెయ్యబడ్డ పైన పేర్కొన్న ఫలితంగా నిశ్చయానికి వచ్చారట.

పండిట్ నెహ్రూ పదేపదే చెప్పినట్లు, కొరియా యుద్ధం విస్తృతం కాకుండా చెయ్యాలని ఇండియా ప్రయత్నిస్తూ వచ్చింది. అమెరికా మున్నగు కొన్ని రాజ్యాలు ఇండియాగురించి అపోహలు కూడా పడ్డాయి. కొరియా సమస్యా పరిష్కారానికి కమ్యూనిస్టు చైనా ప్రభుత్వాన్ని మిత్రరాజ్య సమితి గుర్తించాలని, మిత్రరాజ్య సైన్యాలు 38 వ అక్షాంశరేఖను దాటరాదని ఇండియా వక్కాణించింది.

ఇండియా ప్రయత్నాలు ఫలించకపోయినా, దాని చిత్తశుద్ధి సర్వత్రా హర్షించబడ్డదని పరిశీలకులు అన్నారు. ఇండియా తీర్మానానికి అవసరమగు 20 వోట్లుకూడా రావంటూ బ్రిటిష్, అమెరికన్ పత్రికలు జోస్యం చెప్పాయి. కాని, ఇండియా తీర్మానానికి అనుకూలంగా 24 వోట్లు, ప్రతికూలంగా 31 వోట్లు వచ్చాయి. మిగిలినరాజ్యాలు తటస్థంగా వున్నాయి. ఇండియా తీర్మానాన్ని 24 రాజ్యాలు బలపరచడంచేత, బ్రిటిష్, అమెరికన్ పత్రికల జోస్యం ఒట్టి తప్పు అని తేలింది. కాబట్టి ఇండియా శాంతిప్రయత్నాలను అంగీకరించదగు ఎక్కువరాజ్యాలు బలపరుస్తున్నాయని ఇక్కడ భావించబడుతున్నది.

స్టర్లింగ్ ప్రతిపత్తి పెరుగుదల

విలువలో మార్పు తథ్యమని ఊహలు

లండన్, అక్టోబర్ 7—

ప్రపంచ మార్కెట్‌లో స్టర్లింగ్ ప్రతిపత్తి చాలావరకు పెరిగింది. స్టర్లింగ్ విలువ పునఃనిర్ణయం కాగలదనే ఆశతో అనేకమంది ధనికులు స్టర్లింగ్‌ను విపరీతంగా కొంటున్నారు. మార్కెట్‌లో స్టర్లింగ్ విలువ అధికారికంగా నిర్ణయించిన మారకం రేటుకంటె హెచ్చుగావున్నందున స్టర్లింగ్‌లు కావాలనే వారు చాలామంది మార్కెట్‌లో కలరని పారిస్, బ్రస్సెల్సు, జెనీవా, హేగ్, న్యూయార్కులనుండి వచ్చిన వార్తలవల్ల ధ్రువపడుతున్నది.

శాంతిసాధన మార్గం కాదని సోవియెట్ రష్యా ప్రతినిధి తీవ్ర హెచ్చరిక

వాషింగ్‌టన్, అక్టోబర్ 7—

కొరియా భావిపై జనరల్ అసెంబ్లీవారు తుది నిర్ణయం చెయ్యనున్న తరుణంలో రష్యన్ ప్రతినిధి విషిన్‌స్కీ హెచ్చరిస్తూ, జనరల్ అసెంబ్లీ పథకం "శాంతి సాధక పథకం" కాదనీ, అది తన లక్ష్యాన్ని సాధించలేదనీ అన్నారు.

విషిన్‌స్కీ ఇంకా క్రిందివిధంగా హెచ్చరించారు:

"జనరల్ అసెంబ్లీవారు నిర్ణయించనున్న పథకం వాస్తవిక దృక్పథం కలదని మాకు చెబుతున్నారు. అలాగకాదు. ఆ పథకం [illegible] వివరం కాకమానదు. దానిని అమలు జరపడం అసాధ్యంకాగల అవరోధాలువున్నాయి.

"జనరల్ అసెంబ్లీవారి పథకానికి పెద్ద అవరోధం కొరియన్ ప్రజాభీష్టానికి దానివల్లగల అవమతి. సుమారు మూడు కోట్లమంది ప్రజలుగల దేశాన్ని ఆక్రమించుకోవడం సులభమైనపనికాదు. ప్రజాభీష్టానికి విరుద్ధంగా, దేశంలో శరణాగతితో తుల్యమైన షరతులను వారిపై విధించడం తేలికకాదు.

"కొరియాభావిపై జనరల్ అసెంబ్లీవారు తీర్మానం చేసిన ఫలితంగా కొరియా యుద్ధం మరింత విషమ స్వరూపం దాల్చగలదు."

విషిన్‌స్కీ ఉపన్యాసానికి ముందు పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధివర్గాల నాయకులు మాట్లాడుతూ, కొరియా పొరుగు రాజ్యాలు మిత్రరాజ్య సైన్యాలను గురించి భయసందేహాలు చెందవలసినపనిలేదని హామీ యిచ్చారు. అవసరమైన కంటె ఒకరోజు కూడా మిత్రరాజ్య సైన్యాలు కొరియాలో వుండవన్నారు.

పాశ్చాత్యరాజ్యాల హామీని విషిన్‌స్కీ ప్రస్తావించకుండా క్రిందివిధంగా అన్నారు:

"కొన్ని పాలితవారికి శాంతి స్థాపనపథకం పెనుభూతంలాగ కనిపిస్తున్నది. ప్రపంచయుద్ధంలో మానవకోటి నాశనంకావడం వారికి అభీష్టం. ప్రపంచ యుద్ధంవస్తే తమకు లాభాలు రాగలవని వారిఆశ.

"అధికసంఖ్యాకులు ఆమోదించిన తీర్మానానికి, సోవియెట్ తీర్మానానికి తేడాలు వ్యత్యాసం వున్నమాట నిజం. కాని, కొరియా సమస్యా పరిష్కారానికై ఒక ఉపసంఘాన్ని నియమించాలనే ఇండియా ప్రతిపాదన త్రోసివేయబడవలసినదికాదు. ఉపసంఘ నియామకానికి ప్రస్తుత తీర్మానాన్ని చేసిన ఎనిమిది రాజ్యాలు ఎందుకు అంగీకరించలేదు? కొరియా సమస్యా పరిష్కారానికై మధ్యేమార్గాన్ని అవలంబించరాదని ఆస్టిన్ ఎందుకు అనాలి?

"ఇప్పుడువున్న కొరియన్ కమిషన్ సభ్యులు, కొరియాలో అమెరికా ప్రాబల్యానికి మాత్రమే పాటుపడ్డారు. అమెరికా చేతిలో కీలుబొమ్మల్లాగ వారు ప్రవర్తించారు. అందుచేత కొరియా కమిషన్‌నివేదిక పూర్తిగా నిరాకరించబడవలసినట్టిది."

రష్యన్ ప్రతిపాదన మాత్రమే సముచితమైనదనీ, ఆచరణ సాధ్యమైనదనీ విషిన్‌స్కీ వివరించారు.

తూర్పు జర్మనీ ప్రభుత్వానికి స్టాలిన్ శుభాకాంక్షలు

తొలి రిపబ్లిక్ వార్షికోత్సవ సందర్భంలో

లండన్, అక్టోబర్ 8—

తూర్పు జర్మనీ రిపబ్లిక్ ప్రథమ వార్షికోత్సవం సందర్భాన మార్షల్ స్టాలిన్ ఆ ప్రభుత్వంనాయకులకు శుభాకాంక్షలను తెలుపుతూ, ఒక సందేశం పంపించినట్లు మాస్కో రేడియో నేటిరాత్రి ప్రకటించింది.

తూర్పుజర్మనీప్రధాని హెర్ ఒట్టో గ్రోటోవోల్‌కు పంపినసందేశంలో మార్షల్ స్టాలిన్ ఇలా అన్నారు:

"జర్మన్ ప్రజలకు, రిపబ్లిక్ ప్రభుత్వానికి, మీకు నా మనఃపూర్వకాభివందనాలు, స్వతంత్ర సమైక్య శాంతిప్రియమైన దేశంగా జర్మనీ అవతరణకు మీరుచేసే కృషి ఫలించగలదనే నా ఆశ."

తూర్పుజర్మన్ రిపబ్లిక్ వార్షికోత్సవ సందర్భాన సోవియెట్ విదేశాంగమంత్రి ఆండ్రీవిషిన్‌స్కీ, అధ్యక్షుడు నికోలాస్ షెవెర్నిక్‌లు కూడా స్వయంగా శుభాకాంక్షలు అందజేశారు.

రష్యన్‌లకు కొత్త జెట్ విమానాలు

లండన్, అక్టోబర్ 8—

రష్యాకు మూడు కొత్తరకాల "జెట్" విమానాలు కలవని "జేన్స్ ఆల్ వరల్డ్ ఎయిర్‌క్రాఫ్ట్" పత్రిక ప్రకటించింది.

ఈ బాంబర్లు యాటంబాంబులను సైతం తీసుకుపోగల సామర్థ్యం కలవని వార్తా విపులీకరిస్తున్నారు.

అంతర్జాతీయ విమానయాన సమస్యలపై "జేన్స్" పత్రిక ప్రామాణికమైన వ్యాసాలను ప్రకటిస్తూ ఉంటుంది. కనీసం రెండు రష్యన్ ఫైటర్ విమానాలైనా శబ్దంకంటె వేగవంతంగా ప్రయాణం చేయగలిగి ఉండవచ్చునని ఈ పత్రిక ప్రసంగించింది.

ఆహారధాన్యం సరఫరాలు

మాస్కో, అక్టోబర్ 8—

ధాన్యం సరఫరాల విషయమై బ్రిటిష్ ప్రభుత్వం సోవియెట్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నదని ఇక్కడి బ్రిటిష్ రాయబార కార్యాలయం ప్రతినిధి నేడు అన్నారు.

బ్రిటిష్ ప్రభుత్వ ఆహార శాఖా మంత్రిత్వశాఖకు చెందిన ఒక ప్రతినిధి ఈ సంప్రదింపులనిమిత్తం మాస్కోకు వచ్చివున్నారని చెబుతూ ఈ ప్రతినిధి అన్నారు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 8—

అఖిల భారత కాంగ్రెస్ సంఘం విదేశాంగ శాఖ కార్యదర్శి యన్. వి. రాజకుమార్ నేడు ఒక ప్రకటనచేస్తూ, గోవా విముక్తికోసం స్వాతంత్ర్యోద్యమాన్ని ప్రారంభించవలసిందని గోవా ప్రజ అందరికి [illegible] చేశారు.

బ్లాక్‌మార్కెటీర్లకు జైలుశిక్ష

మద్రాసు ప్రభుత్వం ఆలోచనలపై ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజా వివరణ

మద్రాసు, అక్టోబర్ 8—

బ్లాక్‌మార్కెటింగ్ మున్నగు సంఘ విద్రోహచర్యలను నివారించడానికి, విచారణ లేకనే డిటెన్షన్ మున్నగు శిక్షలను ఏవిధంగా విధించాలనే విషయమై మద్రాసు ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజాగారు నేడు మెమోరియల్ హాలులో సమావేశమైన పాలవ్యాపారుల మహాసభలో తెలిపారు.

బీహార్‌లో ఇటీవల ఇద్దరు బ్లాక్‌మార్కెట్ చేసిన కోటీశ్వరుల చేతులకు బేడీలు తగిలించి వీధులలో ఊరేగించడం విషయమై ముఖ్యమంత్రి ప్రస్తావించి, విచారణలేకనే డిటెన్షన్ జరపడం తప్ప మరేదీ వారిని బ్లాక్‌మార్కెట్ వ్యాపారంనుండి మళ్ళించదని, వారికి తగిన గుణపాఠం కాగలదని ఆయన అన్నారు.

అధికారికంగా ఈ విషయమై ప్రకటనచేయడం ఇదే తొలిసారి. ఆయన ఇంకా క్రింది విధంగా అన్నారు:—

"బ్లాక్ మార్కెటింగ్ నిరోధానికి కేంద్ర ప్రభుత్వం చేసిన శాసనం ప్రజలు ఎరిగిందే. రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయమై ఎలా చర్యలు తీసుకోవాలో ఆలోచిస్తున్నవి. అన్ని రాష్ట్రాలకంటె బీహార్ ఈ విషయంలో ముందంజవేసింది.

"ప్రపంచంలో ఏ మూలమూలలోనో యుద్ధం జరిగితే ప్రజలు అంతగా పట్టించుకోరు. కాని [illegible] యుద్ధం కొనసాగాలని [illegible] లాభం సంపాదించాలని [illegible] ప్రజలను మాత్రమే కాక, భగవంతుని కూడా [illegible] చేస్తారు. ఏవిధంగా పెద్ద పెద్ద దేవాలయాలకు [illegible] పూజలు, ముడుపులుచెల్లించే వారంతా భగవంతుని కూడా కొంచెం [illegible] వారి పాపాలను కడుక్కొ[illegible] వారి నమ్మకం.

"తనను [illegible] అందరూ ఏకగ్రీవంగా బ్లాక్‌మార్కెటీర్లకు తెలిసేవరకు, వారిని సంఘం బహిష్కరించేవరకు, ప్రభుత్వంతో సహకరించేవరకు బ్లాక్‌మార్కెట్‌ను తొలగించే ఆశలేదు."

పాల ఉత్పత్తిపై అమ్మకంపన్ను తొలగించే విషయమై ఆలోచిస్తామని ఆయన అన్నారు.

సమావేశానికి శ్రీ టి. వి. కాయలింగ మొదలియార్ అధ్యక్షత వహించారు.

కరాచీ, అక్టోబర్ 7—

పాకిస్థాన్ ముస్లింలీగ్ గతరాత్రి సమావేశమై కాశ్మీర్ సమస్యపై అనుసరించవలసిన విధానాన్ని గురించి చర్చించింది.

పాకిస్థాన్ ప్రధాని ఇంటిలో ఇది రెండు గంటలసేపు సమావేశమైంది.

ట్రూమన్‌తో చర్చలకు స్టాలిన్ సంసిద్ధత?

అలాస్కాలో కలుసుకొనడానికి తయారట

లండన్, అక్టోబర్ 8—

మార్షల్‌స్టాలిన్ ప్రెసిడెంట్ ట్రూమన్‌తో సంభాషించడానికి ఇష్టపడుతున్నట్లు తెలుస్తున్నది.

అలాస్కాలో ట్రూమన్‌తో సంభాషించడానికి తాను సిద్ధంగావున్నట్లు వాషింగ్టన్‌కు సూచించాడని కూడా ఒక బ్రిటిష్‌పత్రిక నేడు ప్రకటించింది.

టర్కీ-బల్గేరియా సరిహద్దు మూసివేత

టర్కిష్ శరణార్థుల రాకను వారించడానికి అంకారా చర్య

అంకారా, అక్టోబర్ 8—

టర్కీ ప్రభుత్వం ఉత్తరువుపై టర్కీ - బల్గేరియాల సరిహద్దు నేటి ప్రాతఃకాలం మూసివేయబడినట్లు ఒక అధికార టర్కిష్ సైనికవర్గంద్వారా తెలిసిందని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా రాయిటర్ విలేకరి వ్రాస్తున్నారు.

సరిహద్దు మూసివేతకు ఎవరైనా అడ్డుపడితే కాల్చివేయవలసిందని కూడా టర్కిష్ ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

బల్గేరియాలో నివసిస్తోయున్న 2,50,000 మంది టర్కీలను దేశంనుంచి బహిష్కరిస్తామని బల్గేరియా బెదిరించడ మూలంగా ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితి ఈ చర్యతో తీవ్రమైంది.

"ప్రయాణానుమతి పత్రాలతో టర్కీకి వలస వచ్చేవారిని రానిస్తున్నాము. కాని ఒకేసారి వేలకు వేలుగా వస్తే వచ్చే సందర్భంలో సరిహద్దును తాత్కాలికంగా మూసివేయడానికి మేము నిర్ణయించుకోవలసి వున్నది" అని టర్కీ దేశీయ మంత్రి మిస్టర్ రుక్నోటిన్ అన్నారు.

సరిహద్దు దగ్గరకు చిన్న కొన్నివందలమంది శరణార్థులు వచ్చారట.

టర్కీజాతికి చెందిన ముస్లిములను తిరిగి టర్కీకి రానివ్వవలసినదని బల్గేరియా ప్రభుత్వం ఈనెల ఆరవతేదీన కూడా కోరింది.

ఇదివరలో కోరినపుడు శరణార్థుల రాకకు గడువు పెటరాదని, వారు తమతోపాటు తమ మూటముల్లె తెచ్చుకొనడానికి అనుమతించవలసినదని టర్కీ ప్రభుత్వం కొన్ని షరతులు పెట్టింది. దీనితో టర్కీ తన వారలను దేశంలోనికి తిరిగి రానివ్వడానికి ఇష్టపడడంలేదని బల్గేరియా నెపం పెట్టింది.

కాంగ్రెస్ అధ్యక్షుడు

మంగళవారం ఢిల్లీవచ్చి, వర్కింగ్‌కమిటీ నిర్మాణం విషయమై చర్చిస్తాడట

అలహాబాద్, అక్టోబర్ 7—

కాంగ్రెసు అధ్యక్షుడు బాబూ పురుషోత్తమదాస్ టాండన్ అక్టోబర్ 10 వ తేదీన ఢిల్లీ వెళుతున్నారు. అక్కడ కాంగ్రెసు అగ్రనాయకులతో మూడు, నాలుగురోజులపాటు సమాలోచనలు జరిపిన పిమ్మట వర్కింగ్‌కమిటీ సభ్యుల పేర్లు ఆయన ప్రకటించగలడట. ఈ సంగతి నేడు ఆయనే పత్రికా విలేకరులకు చెప్పారు. [illegible] భావస్వాతంత్ర్యాన్ని [illegible] వర్కింగ్ కార్యకర్తలను ఆయన [illegible].

మద్రాసు, అక్టోబర్ 8—

రిజర్వుబ్యాంకి గవర్నర్ శ్రీ బి. రామారావుగారు రేపు రిజర్వుబ్యాంకి డైరెక్టర్ల సమావేశంలో పాల్గొనడానికి నేడు ఇక్కడికి వచ్చారు.

సమితికి ఇండియా హెచ్చరిక

38 వ అక్షాంశరేఖను దాటడం ముప్పును కొనితెచ్చుకోవడమేనని శ్రీ బి. యన్. రావు స్పష్టీకరణ

వాషింగ్‌టన్, అక్టోబర్ 8—

మిత్రరాజ్య సైన్యాలు 38 వ అక్షాంశరేఖను దాటి ఉత్తర కొరియాలో ప్రవేశించి, అక్కడ శాంతిభద్రతలు నెలకొనేవరకు వుండాలంటూ ఎనిమిది రాజ్యాలు తీర్మానం చేసిన సూచనను ఆమోదించడమే సంభవిస్తే ఉత్తర కొరియనుల ప్రతిఘటన చాలరోజులపాటు కొనసాగడమేగాక, యుద్ధం ఇతర ప్రాంతాలకుకూడా వ్యాపించి, తీవ్రతరపరిణామాలు ఏర్పడవచ్చునని ఇండియా ప్రతినిధి వర్గ నాయకుడు శ్రీ బి. ఎన్. రావు నేడు మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీని హెచ్చరించారు.

కొరియా సమస్యా పరిష్కారానికి ఎనిమిది రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానంపై మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ చర్చసాగిస్తున్న సమయంలో ప్రసంగిస్తూ, తీర్మానంలోని పెక్కుభాగాలతో ఇండియా సంపూర్ణంగా ఏకీభవిస్తున్నదని చెప్పి శ్రీ బి. ఎన్. రావు ఇంకా ఈ విధంగా అన్నారు:

"తీర్మానంలోని "బి" క్లాజుతో మాత్రమే మేము ముఖ్యంగా ఏకీభవించజాలకున్నాము. "ఇంతకు ముందు [illegible] సాధించడానికి అవసరమైనంతవరకు తప్పితే మిత్ర రాజ్య సైన్యాలు కొరియాలోని ఏ ప్రాంతంలోను వుండరాదని ఈ క్లాజు తెలుపుతున్నది.

"దీని ఫలితంగా ఉత్తరకొరియనుల ప్రతిఘటన చాలరోజులపాటు కొనసాగడానికి అవకాశం ఏర్పడవచ్చును. చివరకు యుద్ధం ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించవచ్చునని మా ప్రభుత్వం భయపడుతున్నది.

"మాభయం నిరాధారమైనదే కావచ్చు. అయితే, ఏ ప్రభుత్వమైనా తనకు లభించిన రిపోర్టులను బట్టి అనుగుణంగానే పరిస్థితులను పరిశీలించి, తాను అవలంబించదగు విధానాన్ని నిర్ణయించుకోవలసివుంది. ఈ అభిప్రాయంతోనే ఎనిమిదిరాజ్యాల తీర్మానాన్ని మేము పరిశీలించాము. నేను పైన పేర్కొన్న భాగం ఫలితంగా తీవ్రతరపరిణామాలు ఏర్పడవచ్చునని భయపడుతున్నాము.

"మా ప్రతినిధులకు మరొక సందేహం కూడా పీడిస్తున్నది. కొరియా యుద్ధం ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా వారించడానికి ఇండియా ఇటీవల తీవ్రమైన కృషిని ప్రారంభించినది. ఎవరు ఏ విధంగా అనుకున్నా, తుదకు అపోహపడినా దూరదృష్టిలో శాంతిసాధనావశ్యకతదృష్ట్యా ఇండియా ఇంకనూ ఈ కృషిని కొనసాగించవలసి వున్నది. కాగా, తీర్మానంలోని సూచనలను అంగీకరించడం ఈ కృషికి భంగకరం కాగలదనే మా ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

"కొరియావిషయంలో ఇండియాకు ఎట్టి నిర్దిష్ట విధానం లేదని ఈమధ్య కొందరు ఆరోపిస్తూ వచ్చారు. అసెంబ్లీ రాజకీయ సంఘ సమావేశంలోనే మా వైఖరిని నేను స్పష్టీకరించాను.

"ఇప్పుడు మరొకసారి కూడా ఆ వైఖరిని వివరించగోరుతున్నాను.

"ఒకటి ప్రథమంగా జనరల్ అసెంబ్లీ కొరియా విషయంలో తన లక్ష్యాలను స్పష్టం చెయ్యాలి.

ఆ లక్ష్యాలలో మొదటిది: నిర్నిబంధమైన ఎన్నికలద్వారా స్వతంత్ర సమైక్య దేశంగా కొరియా అవతరణ.

రెండవది: కొరియా ఆర్థిక పునర్నిర్మాణం.

ఈ రెండు అంశాలపైన జనరల్ అసెంబ్లీ సంపూర్ణంగా ఏకీభవిస్తున్నది. ఈ రెండు అంశాలు కూడా అయిదురాజ్యాల తీర్మానంలోను, ఎనిమిది రాజ్యాల తీర్మానంలోను కూడా పేర్కొనబడినవి.

"కాగా, ఈ రెండు లక్ష్యాలను కూడా నేటివరకు [illegible] ప్రతినిధులు ఏకగ్రీవామోదంతో ప్రకటించవచ్చు. లేదా ఏ రాజ్యాలు ప్రాతికూల్యం వెలిబుచ్చకపోయినా దీనిని ప్రకటించవచ్చు. దీనికి పిమ్మట మిత్ర రాజ్య సైన్యాలు ఉత్తరకొరియాలో పురోగమించడానికి ముందుగా ఒక గడువును నిర్ణయించి, ఆ గడువు లోపుగా యుద్ధం విరమించవలసిందిగా ఉత్తర కొరియన్ బలాలను ఆదేశించవచ్చు. ప్రస్తుత పరిస్థితిలో ఉత్తర కొరియనులు ఈ ఆదేశాన్ని మన్నించడం సర్వవిధాల సంభవం.

ఈ ఆదేశానికి ఉత్తరకొరియనులు అంగీకరించేపక్షంలో మనం ప్రకటించిన లక్ష్యాలను అమలు జరపడానికి పూనుకోవచ్చు. అంగీకరించని పక్షంలో, పరిస్థితులనుపరిశీలించి మరొక మార్గాన్ని నిర్ణయించవచ్చు.

"కొరియా భవితవ్య నిర్ణయానికై ఇండియా ప్రతిపాదనలు సూచనలు. సాధ్యమైనంతవరకు [illegible] ఒక పరిష్కార మార్గాన్ని నిర్ణయించడం నిమిత్తం ఒక ఉపసంఘాన్ని నియమించవలసినదిగా ఇండియా అసెంబ్లీ రాజకీయ సంఘంలో ఒక ప్రతిపాదనచేసింది.

"ఈ ఉపసంఘం చెయ్యదగు కృషికి [illegible] అయిదు రాజ్యాల తీర్మానంలోని ఒక ప్రతిపాదన పేర్కొనగోరుతున్నాము.

"కొరియా సమైక్యం కావించబడినపుడు మిత్రరాజ్యసమితిలో దానికి సభ్యత్వమివ్వడాన్ని గురించి యోచించాలనే ఈ ప్రతిపాదన [illegible]. ఈ ప్రతిపాదనను రాజకీయసంఘం ఆమోదించింది. దీనికి అనుకూలంగా 18 రాజ్యాలు, వ్యతిరేకంగా పదిరాజ్యాలు వోటుచేసినవి. 31 రాజ్యాలు తటస్థంగా వుండిపోయినవి. ఈ ప్రతిపాదన మరల ఇప్పుడు చర్చిస్తున్న ఎనిమిది రాజ్యాల తీర్మానంలోను లేదు.

"చివరకు, ఇండొనేసియాతో ఏకీభవించి మనం ఆమోదించిన ప్రతిపాదన వర్తకంలోనే ఇదికూడా వున్నది. దీనినే ఉపయుక్తంగా మార్చి తీర్మానంగా రూపొందించవచ్చు. తుది ఘట్టంలో ఏ [illegible] దీనిని ప్రతిపాదించకపోయిన పక్షంలో దీని ప్రస్తావనకే ఇక అవకాశం ఉండదు. ఉపసంఘం చెయ్యదగు కృషిని విపులీకరించడానికి ఈ ఒక్క కార్యాలుం చాలు.

"యుద్ధంలో పట్టుదల, పరాజయంలో [illegible], విజయంలో ఔదార్యం, శాంతిలో సహృద్భావం ప్రదర్శించవలసినదని ఒక గొప్ప యుద్ధనాయకుడు చెప్పినట్టు నాకు జ్ఞాపకం. మనం ఇప్పుడు ప్రదర్శించవలసినది ఈ సుహృద్భావమే.

"పరాజితులైన శత్రువులపట్ల ఔదార్యం చూపడమంత తెలివితక్కువ పని మరొకటిలేదని భావించే వారు కూడా లేకపోలేదు.

"కొరియాను మిత్రరాజ్య బలాలు బలాత్కారం ఆక్రమించుకోవాలని ఎవరూ అనడంలేదు. దేశం సమైక్యమై, శాంతిభద్రతలు నెలకొనగానే వాటిని ఉపసంహరించుకోవాలనే అంటున్నారు. ఆ సైన్యాల ఉపసంహరణలో కొరియనులు తమవ్యవహారాలను తామే చూసుకోదగు పరిస్థితి [illegible]. మిత్రరాజ్య సైన్యాలు వెళ్ళిపోయిన పిమ్మట, సమితిలోని రాజ్యాలు చేసిన ఉపకృతికి కొరియనులు కృతజ్ఞులై వుండేటట్లు చూడాలి. కాగా ఈ సైనికచర్యలు అవసరాన్నిమించి ఒక్కరోజు అయినా ఎక్కువగా జరగకుండా [illegible] తక్కువ ప్రాణాలకే పరిమితంగా జరిగేటట్లు జాగ్రత్త వహించడం ఎంతైనా అవసరం."

కొరియా యుద్ధం:

ఉత్తర కొరియనుల తీవ్ర సన్నాహాలు

క్యాసంగ్ పట్టణం అమెరికన్ సైన్యాల వశం

టోకియో, అక్టోబర్ 7—

[illegible] అమెరికన్ సైన్యాలు 38 వ అక్షాంశరేఖకు రెండుమైళ్ళ దూరానికి వెళ్ళి క్యాసంగ్ పట్టణాన్ని స్వాధీనపరుచుకున్నాయి. సోలుకు ఉత్తరాన [illegible] గల క్యాసంగ్ పట్టణం, ప్యాంగ్‌యాంగ్‌కు వెళ్ళే రాజమార్గంలో వుంది.

ఉత్తర కొరియనులు తమ ప్రధాన సైన్యాల్ని 38 వ అక్షాంశరేఖ లోపల [illegible] కేంద్రీకరిస్తున్నారని [illegible] అమెరికన్ విమానదళాల వైమానికులు అన్నారు.

ఆశ్చర్యంకాదు! నిజం!!

ఇంతవర కెప్పుడూ ఆంధ్రదేశంలో ఇలాంటి పత్రిక వెలువడలేదు!

అటువంటి పత్రిక ఇప్పుడొస్తుంది....అదే....!

అంజలి

ఎడిటర్ రతిపతి పి.సుందరం

(విజ్ఞాన కథల సినిమా పత్రిక)

విడిప్రతి 8 అణాలు సం॥ చందా 6 రూ.

★ నీతిబోధకములైన కథలతో, కథలకు అనువగు ఫోటోలతో, సినిమా విషయాలతో, అసలు రతిపతిగారి సమాధానాలతో త్రివర్ణ ముఖచిత్రంతో సర్వాంగ సుందరంగా వెలువడుతుంది.

ప్రథమ సంచిక ఈనెల 25 వ తారీఖునాటికే వెలువడుతుంది. ఏజెంట్లులేని అన్నిచోట్లా పలుకుబడిగల ఏజెంట్లు కావాలి. వివరాలకు వెంటనే వ్రాయండి.

పాఠకులకు మీకు కలిగే సందేహాలను రతిపతిగారికి ఈనెల 15 వ తేదీలోగా వ్రాసి ఈ సంచికలో సమాధానం పొందండి. మీ కాపీ కోసం ఇప్పుడే మీవూరి ఏజెంటుతో చెప్పి వుంచండి. మిగతా వివరాలకు:

మేనేజరు అంజలి
11, కుమరప్పమేస్త్రీ వీధి, మదరాసు 1

టెండరు నోటీసు

పశ్చిమ గోదావరికో ఆపరేటివు మార్కెటింగు ఫెడరేషనుకు సుమారు ఏబదివేల రూపాయల కిమ్మతు గల బిల్డింగును కట్టుటకు అనుభవము, పేరు ప్రతిష్ఠలు గల కంట్రాక్టర్లు టెండర్లు దాఖలు చేయగోరబడుచున్నారు. టెండర్లు అక్టోబరు 20 వ తేదీ అయిదుగంటలలోపుగాని, అంతకుముందుగాని ఈ క్రిందివారికి అందునట్లు పంపబడవలెను. టెండర్లు ది 22-10-1950 తేదీ మూడుగంటలకు పరిష్కారము చేయబడును. టెండరు ఫారములు మొదలయినవి ఫెడరేషను ఆఫీసులో ఇయ్యబడును.

ఏలూరు, ది 6-10-1950 } కలగర నాగభూషణ చౌదరీ, బి. ఏ. బి. యల్.
ప్రెసిడెంటు, పశ్చిమ గోదావరి కో ఆపరేటివు మార్కెటింగు ఫెడరేషను లిమిటెడ్, ఏలూరు.

ప్రకటన

జయపూరు స్టేటులోని పారిశ్రామికశాలలు నడపుటకు కంపెనీల నుండిగాని, వ్యక్తుల నుండి గానీ దరఖాస్తులు అంగీకరించబడును.

(1) మంగళూరు పెంకులమోస్తరు రూఫింగు, సీలింగు, రిడ్జింగు, ఫ్లోరింగు, పొగగూండ్లు మొదలైనవి తయారుచేయు టైల్ ఫ్యాక్టరీ 1

(2) పిట్టరుప్రెస్, పంపుతోకూడిన క్రష్షుఆయిల్ పప్పుపెల్లడు, క్రిల్లింగు యంత్రముతో కూడా గలది (దినమందు ఎనిమిదిగంటల పనిచేసిన 60 నుంచి 70 డబ్బాల నూనెను దింప గలదు).

వీట్లను నడిపింపగోరువారు వారి ఆఫీసర్లతో 1950 సం॥ అక్టోబరు 25 తేదీలోగా దరఖాస్తు వ్రాస్తూ, కవరుపై "దివాన్ జయపూర్ సంస్థానము జయపూరు (కోరాపుట్ జిల్లా - ఒరిస్సా) అని వ్రాసి పంపవలెను.

గోపీనాథ్ బెహారా,
దివాన్ జయపూరు

భీమవరం డి॥ మునసబు కోర్టులో

రాజమండ్రి డి. యం. పి. ఎస్. సి 583/48

వాది చేబోలు రాధాకృష్ణారావు. ప్రతివాది నందుల వెంకట సుబ్రహ్మణ్యం నా॥ సికింద్రాబాదు. ఈ డిక్రీ బాకీగాను వాది మీ తాలూకు సిరాస్తిని వేలం వేయించమని దరఖాస్తు దాఖలు చేసియున్నందున అందుకు మీకు ఏమయినా ఆక్షేపణలుయుంటే 10-10-50 తేదీని పగలు 10 గంటలకు పై కోర్టు వారి ఎదుట హాజరయి మనవి చేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు సదరు పిటీషను సదరు తేదీని విచారణ కాబడును.

(సం) ఎన్. గున్నేశ్వరరావుగారు,
వాది తరపు అడ్వకేటు

కావలెను

క్రొత్తగా మేము దిగుమతిచెసికొన్న రకరకాల ఫౌన్ టెన్ కలాలు చేతి గడియారాలు, ఇండియా అంతటా విక్రయించేందుకు నెల 1కి రూ. 300/- మొదలు 500/- అలవెన్సు లేక కమీషన్ పై ఏజెంట్లుకావలెను. పాంపిట్లు: షరత్తులు, వగైరాలు వెంటనే వ్రాయండి.

LAWRENCE BROTHERS,
71, Nagdevi, Cross Lane (A.P.M.),
BOMBAY-3.

రాకడ: పోకడ

అక్టోబర్ 7—

రాష్ట్రపతి డాక్ట[illegible] పట్టాభి సీతారామయ్యపంతులుగారు నేటి వుదయం విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు.

ఇండియా చీఫ్ ఎలక్షన్ కమీషనర్ శ్రీ సుకుమార్ సేన్ నేటివుదయం విమానంలో నాగపూర్ కు పయనమై వెళ్ళారు.

కాంచీ (సింహళం)లో జరిగిన ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రాంతీయ మహాసభకు హాజరైన బర్మా రాయబారవర్గం నాయకురాలు ఆంగసాన్ సతి, ఇంకొక ముగ్గురు సభ్యులు నేడు మద్రాసు వచ్చారు.

నెల్లూరు రాత్రి శ్రీ టంగుటూరి ప్రకాశంగారు ఒంగోలుకు, మంత్రులు శ్రీ కల్లూరి చంద్రమౌళి, శ్రీ కాళ సీతారామరెడ్డిగారలు మధురకు, శ్రీ మాధవమీనన్ ఈరోడుకు వెళ్లారు.

మద్రాసు జనాభాలో సగంమంది వోటర్లు

మద్రాసు, అక్టోబర్ 7—

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ నియోజక వర్గాల ప్రతిపాదన సందర్భంలో మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన మెమొరాండంలో చెన్నరాష్ట్రం జనాభా 5,42,87,500 అని పేర్కొనబడింది. అసెంబ్లీలో నియోజక వర్గాల సమస్యపై చర్చకు సభానాయకుడు సమాధానం చెబుతూ, రాష్ట్రంలోకల వోటర్లు 2,73,45,000 అని ప్రకటించారు. కనక చెన్నరాష్ట్రజనాభాలో సగంమంది మాత్రమే వచ్చే ఏడాది ఎన్నికలలో పాల్గొనగలరన్నమాట.

1951 మేనెల నాటికి జనరల్ ఎన్నికలు

తథ్యంగా జరగడానికై ఇండియా ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నదట

న్యూఢిల్లీ, అక్టోబర్ 7—

నూతన రాజ్యాంగ చట్టంప్రకారం 1951 ఏప్రిల్, మేనెలల నాటికి జనరల్ ఎన్నికలు విధిగా జరిగేటట్లు చెయ్యడానికై, ఇండియా ప్రభుత్వం "ప్రజా ప్రతినిధుల చట్టాన్ని," దానికి సంబంధించిన షరతులను సవరించడానికి నిశ్చయించినదనీ, తద్విధంగా నియోజకవర్గాల సరిహద్దుల మార్పులు జరిగేలోగా తొలివోటర్లపట్టికలను ప్రకటించడానికి సౌకర్యం చెయ్యదలచిందనీ తెలుస్తున్నది.

నియోజకవర్గాలు నిర్ణయంకావడంలో విలంబన కాగలదు కనుక ఇప్పుడు సంపూర్తి అవుతున్న వోటర్ల పట్టికలు ప్రకటించబడజాలవు. 1951 మే నాటికి ఎన్నికలు జరగడానికి ఇదొక్కటే చిక్కు అని భావించబడుతున్నది.

అందుచేత, "ప్రజాప్రతినిధులచట్టం" సవరించబడడం అవసరమని తలపోస్తున్నారు.

చెన్నపురిలో దొంగరేషన్ కార్డులు

జులై, ఆగస్టు నెలలలో 1,112 కార్డుల జప్తు

మద్రాసు, అక్టోబర్ 7—

జులై నెలలో రేషనింగ్ ఉద్యోగులు చెన్ననగరంలో జరిపిన సోదాల ఫలితంగా 251 దొంగ రేషన్ కార్డులు, ఆగస్టులో 861 రేషన్ కార్డులు పట్టుబడ్డాయని ఆహారశాఖామంత్రి మిస్టర్ జె. యల్. పి. రోష్ విక్టోరియా మద్రాసు అసెంబ్లీ నేటి సమావేశంలో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు అడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెప్పారు.

దొంగ రేషన్ కార్డులను పట్టుకోవడానికి ప్రభుత్వం అనేక విధానాలను అవలంబిస్తున్నదని చెబుతూ, పరిపాలనాసౌలభ్యం దృష్ట్యా ఇతర వర్గాలను వివరించడం వాంఛనీయం కాదని ఆహార మంత్రి అన్నారు. అయినా గత మార్చి మాసంలో మద్రాసు నగరంలో రేషన్ కార్డు దారులకు కొంత కార్డులు ఇచ్చేటప్పుడు 9000 కార్డులను రద్దుచేసినేశామని కూడా ఆయన తెలియపరచారు.

ఇట్టి వేలాది చేసినా వారికార్డులను రద్దు చేశామని శ్రీ నాగరాజమొనిగర్ అడిగిన ఒకప్రశ్నకు జవాబు చెప్పారు.

చెడ్డపేరుపడిన దుకాణాల పికెటింగ్

మద్రాసు ప్రభుత్వానికి సూచన

మద్రాసు, అక్టోబరు 8—

బ్లాక్ మార్కెట్ వ్యాపారాన్ని సాగిస్తున్న దుకాణాలవద్ద పికెటింగ్ చేయదలచిన కాంగ్రెసువాదులకు రక్షణచేకూర్చాలని శ్రీ యం. కన్నియప్పన్, (యం. ఎల్. ఎ.) టి. చెంగల్వరాయన్ల నాయకత్వాన ఒక రాయబారవర్గం నేడు మద్రాసు ముఖ్యమంత్రిని, మద్యనిషేధ శాఖామంత్రిని కలుసుకొని అర్థించింది.

ఈ రాయబార వర్గం ఒక మెమోరాండాన్ని కూడా సమర్పించింది. అత్యవసర వస్తువులధరల పెరుగుదలను నిరోధించేదుకై తగు సలహాలివ్వడానికి అనధికారులతో ఒక సంఘాన్ని నియమించాలని కూడా ఈ మెమొరాండంలో పేర్కొనబడింది.

చెన్నపురి కాంగ్రెసు పంచాయితీ, జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు యువజన మండలి మున్నగు సంస్థల తరపున ఈ రాయబార వర్గం ముఖ్య మంత్రి తదితర అధికారులను కలుసుకున్నది.

చెన్నపురిలోని అనేక ప్రాంతాలలో కొత్తగా మందుల దుకాణాలు అనేకం వెలసినవనీ, వీటిలో కొన్ని సారాయి కలసివున్న మందులను అమ్ముతున్నవనీ, ఇట్టి దుకాణాలను జాగ్రత్తగా తనిఖీ చేయాలనికూడా వీరు అర్థించారు.

1940 సంవత్సరానికి పూర్వంగాని, లేదా 1942 సంవత్సరానికి పూర్వంగాని మందుల వ్యాపారం చేసివుండనివారికి కొత్తగా లైసెన్సు లివ్వరాదనికూడా ఈ రాయబార వర్గంవారు హెచ్చరించారు.

మద్యనిషేదం అతిక్రమణ కేసులను పట్టుకొనేందుకై కాంగ్రెసు వాదులనుండి సేకరించబడిన స్పెషల్ పోలీసులకు అప్పగించవలెనని కూడా ఈ రాయబారవర్గంవారు అర్థించారు.

సంఘ విద్రోహకరశక్తుల నిర్మూలనకు ఇండియా దీక్ష

హైదరాబాద్ సభలో పటేల్ వివరణ

భారతీయ ముస్లిముల బాధ్యతల గురించి సలహా

హైదరాబాద్, అక్టోబర్ 7—

ఇండియా డిప్యూటీప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ నేటిసాయంకాలం హైదరాబాద్, సికిందరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ వారు తనకు సన్మానపత్రం సమర్పించిన సందర్భంలో ప్రసంగిస్తూ, ఇండియన్ యూనియన్ ముస్లింల పాత్రను పునరుద్ఘాటించాడు. హైదరాబాద్ సంస్థానంలోని కల్లోలిత ప్రాంతంలో దౌర్జన్యాలు చేస్తున్న సంఘ విద్రోహులను, దుండగులను రూపుమాపడానికి ఇండియా ప్రభుత్వం కృతనిశ్చయమై వున్నదని నొక్కి వక్కాణించాడు.

ఆయన ఇంకా క్రిందివిధంగా అన్నాడు:—

"ఇండియన్ యూనియన్ ముస్లింలు కాశ్మీరులో వున్న తమ సోదరులకు కాశ్మీర్ ఇండియన్ యూనియన్ లో చేరడంవల్ల కలిగే లాభాలను గురించి నచ్చచెప్పాలి. తాము సమానహక్కులు అవకాశాలు అనుభవిస్తున్న మత ప్రసక్తిలేని ప్రజాస్వామ్య పౌరులుగా భారత ముస్లింలుభావించుకోవాలి. అయినప్పుడు ఇండియా ప్రభుత్వ విధానాలు తమ విధానాలుగానే వారు అనుకోవాలి.

కమ్యూనిస్టుల దౌర్జన్యాలు

"ఇండియా కమ్యూనిస్టులు సిద్ధాంతంపేరిట అమాయక ప్రజలకు కష్టనష్టాలు కలిగిస్తూ, ఖూనీలుచేస్తు "కమ్యూనిజానికే" తలవంపులు తెస్తున్నారు. ఇండియా కమ్యూనిస్టులు ఇతర దేశాల కమ్యూనిస్టులకంటే, ముఖ్యంగా రష్యా కమ్యూనిస్టులకంటే భిన్నులు, వీరు చైనా కమ్యూనిస్టులను అనుసరించ దలచారు. కాని అది కేవలం పొరపాటు. అమాయకులను చంపడం, లూటీలుచేయడం, హింసించడం ప్రపంచంలో మరెక్కడా లేదు.

"పాత హైదరాబాద్ ప్రభుత్వపు పోలీసువారు రక్కిన ఉద్యోగులు సంస్థాన కమ్యూనిస్టులతో చేతులు కలుపుతున్నారని నా విశ్వాసం.

కార్పొరేషన్ ఎన్నికలు

"సంస్థాన ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి పంపిన హైదరాబాద్ కార్పొరేషన్ బిల్లును ఇండియా ప్రెసిడెంటు ఆమోదించవలసి వుంది. ఈ చట్టం అమలుకురాగానే హైదరాబాద్ సికిందరాబాద్ పౌర పరిపాలక సంఘాలకు ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు వయోజన నియోజకాధికారం మేరకు జరుగగలవు. గనుక తమకు ఇష్టమైన ప్రతినిధిని ఎన్నుకొనడానికి హైదరాబాదు పౌరులకు అవకాశం కలుగగలదు. పౌరపరిపాలన విషయంలో వారికిది శిక్షణ కాగలదు. ఈ అనుభవంతో, వచ్చే సంవత్సరం దేశమంతటా జరుగనున్న సాధారణ ఎన్నికలలో ప్రముఖ పాత్రవహించడానికి అవకాశం కలుగగలదు. అప్పుడు వారు సంస్థాన శాసనసభకు, ఇండియా పార్లమెంటుకు తమ ప్రతినిధిని ఎన్నుకోవచ్చు. దానివల్ల పరిపాలన బాధ్యతను [illegible] నిజాం ప్రజలక్కూ [illegible] కూడా తీరగలదు.

"గతాన్ని మరచిపోవాలని హిందువులను, విదేశభావాన్ని వదలుకోవాలని ముస్లింలను నేను అభ్యర్థిస్తున్నాను. వారు, భుజంభుజంకలిపి చేతులు చేతులుకలిపి, సంస్థాన అర్థికస్తోమతకు పాటుపడాలి. సంస్థానంలోని వివిధ వర్గాలలో శాంతి భద్రతలను నెలకొల్పాలనికూడా వారిద్దరినీ నేను కోరుతున్నాను."

ఇండో-పాక్ సంబంధం

సర్దార్ పటేల్ ఇటీవల ఇండియా పాకిస్తానులకు జరిగిన ఒడంబడికలను ప్రస్తావించి, రెండు దేశాల నిర్వాసితులు మరల స్వగృహాలకు వెళ్లిపోయే అవకాశం కలిగించడమే ఆ ఒడంబడికకు తుదిపరీక్ష వంటిదని, ఈ విషయంలో భారతదేశం తనకు చేతనైనదంతా చేస్తున్నదని, పాకిస్తాన్ ప్రభుత్వం ఎలా ప్రవర్తించినా, భారతప్రభుత్వం మాత్రం ఆ ఒడంబడికల షరతులను అమలుపెట్ట నిశ్చయించిందని ఇటీవల తను కలకత్తా సభలో పునరుద్ఘాటించానని అన్నాడు. మీర్ లాయిక్ ఆలీ పరారీని ప్రస్తావించి ఆయన క్రింది విధంగా అన్నాడు.

"మహాత్మా గాంధీ నిర్యాణంపట్ల కొందరు హిందువులుసంతోషపడి తినుబండారాలుపంచిపెట్టినట్లే లాయిక్ ఆలీ పరారీపట్ల కూడా సంతోషం ప్రకటించిన ముస్లింలు లేకపోలేదు. లాయిక్ ఆలీ పరారీపట్ల ఇండియా ముస్లింలు అసంతృప్తి ప్రకటించవలసింది."

నాసిక్ లో జరిగిన అద్భుతం

సర్దార్ పటేల్ నాసిక్ కాంగ్రెస్ మహాసభను ప్రస్తావించి క్రింది విధంగా అన్నాడు:—

"నాసిక్ కాంగ్రెస్ నుగురించి పెక్కుమంది పెక్కు విధాలుగా అనుకున్నారు. కాని, నాసిక్ లో జరిగిన విషయాలువారిభయాలను, అనుమానాలనుపూర్తిగా సత్యదూరం చేశాయి.

"మన కాంగ్రెస్ అధ్యక్షుడు ఇటీవల కలకత్తా మైనారిటీ వర్గాలను గురించి చెప్పిన విషయాలు కూడా మీరు చదివేవుంటారు. పాకిస్తాన్ లో ఏమి జరిగినా, ఇండియా మతప్రసక్తిలేని దేశంగనుక, ప్రతి ముస్లిమును సరిసమానంగానే చూస్తుందని స్పష్టంగా అన్నాడు.

"పాకిస్థాన్ వారు మత సమస్య ప్రసక్తేలేనిరీతిగా ఏర్పాట్లు జరుపుతున్నారు. హిందువులను, సిక్కులను వెళ్లగొట్టడం పొరపాటని పాకిస్థాన్ క్రమంగా గ్రహిస్తుందని నా ఆశయం.

"మీర్ లాయిక్ ఆలీ నేడు తిరిగివచ్చినా సంతోషమే. తాను పరుగెత్తిపోతే ఇతరులకు బాధ కలుగదని ఆయన భావించాడు. తాను అనుకున్న విధానమే హైదరాబాద్ ముస్లిములకు శ్రేయస్కరమని రక్షించబడుతుందని ఆయన భావించాడు. కాని, ఆ పద్ధతి సరైనదికాదని కాలం నిరూపించింది. అలాగే హైదరాబాద్ నుంచి వెళ్ళేవారు కూడా స్వేచ్ఛగా వెళ్ళవచ్చు.

"మనం భారతదేశపు అనుగులిద్దలం కావ దానికి గ్రామసీమలను పునరుద్ధరించాలి. మతవిద్వేషాన్ని రూపుమాపాలి. జాతీయభాషను నేర్చుకోవాలి. ఇతర ప్రాంతీయభాషలకు వాటి స్థానం వుండగలదు. కాని, జాతీయభాషకు గౌరవస్థానం తప్పదు.

గ్వాలియర్ కొల్పులు

"మధ్యభారత్ కొల్పుల సంగతి మీకుతెలుసు. విద్యార్థులకువున్న కష్టాలు ఉపేక్షింపదగినవి. కాని ఈ అదనుగా కాంగ్రెస్ ప్రతికూల పక్షాలన్నీ వారితో చేతులుకలిపి, కొల్పులవరకు పరిస్థితులను దేకిందాయి, కనుకనే, నేను మీకు తగు హెచ్చరిక చేయడానికి వచ్చాను. మీరు పరిపాలక విధానంలో కొంత అనుభవంకలిగిన మీదటనే ఎక్కడ నిలువదొక్కుకోవాలో తెలుస్తుంది. నేను నీరసించి పోతున్నాను గనుక, సంస్థానం గ్రామాలకు వెళ్ళలేకపోతున్నాను. నల్లగొండ, వరంగల్ జిల్లాలకు వెళ్లి అక్కడి అమాయకుల హృదయాలలో నా సందేశాలను హత్తుకొన జేసేవాడిని. గ్రామీణులకు వారి కర్తవ్యాన్ని జ్ఞాపక పరచేవాడిని. నేను మీహితంకోసమే రెండుమాటలు చెప్పడానికి వచ్చాను. నా సలహా ప్రకారం మీరు ఎంత త్వరగా నడచుకొంటే అంత త్వరగా ఆహారం మున్నగు సమస్యల పరిష్కారానికి పూనుకో వచ్చును."

చరిత్రాత్మకమైన ఫతే మైదానంలో ఈ సమావేశం జరిగింది. దాదాపు లక్షమంది సమావేశంలో పాల్గొన్నారు. ఉపప్రధాని దాదాపు 60 నిమిషాలపాటు హిందూస్తానీలో ప్రసంగించాడు. ప్రజలు ప్రశాంతంగా విన్నారు.

హైదరాబాద్, సికిందరాబాద్ మునిసిపాలిటీలు సర్దార్ పటేల్ కు సన్మానపత్రాన్ని నగిషీచెక్కిన రజతపేటికలో సమర్పించారు. హైదరాబాద్ సంస్థాన హిందీప్రచార్ సభకూడా సన్మాన పత్రం సమర్పించింది.

సన్మానపత్రాన్ని హైదరాబాద్ మునిసిపల్ వర్కర్లు శ్రీమతి ప్రేమలతా గుప్త పఠించింది, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దిగంబర్ రావు అధ్యక్షత వహించాడు.

20 లక్షల నిధి

బొంబాయి, అక్టోబర్ 8—

సర్దార్ పటేల్ 75 వ జన్మదినోత్సవ సందర్భంలో 20 లక్షల నిధిని సమర్పించడానికి గుజరాత్ రాష్ట్ర కాంగ్రెస్ సంఘం నిర్ణయించింది. బొంబాయి నగరం దీనికోసం మూడులక్షల నిధిని సేకరించాలని కూడా నిర్ణయించింది.

ఇండియా వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ ఆర్. జి. సరాయియా అధ్యక్షతన ప్రముఖులతో నిధి సేకరణ సంఘం నెలకొల్పబడింది.

మాజీ మంత్రివర్గం కేసు వాయిదా

హైదరాబాద్ మాజీ మంత్రివర్గం కేసు హైదరాబాద్ హైకోర్టులో విచారణలో వున్న కారణంగా విచారణ ఈ నెల 16 వ తేదీకి వాయిదా వేయబడిందని స్పెషల్ ట్రిబ్యునల్ నేడు ప్రకటించింది.

సర్దార్ పటేల్ ప్రయాణపు ఖర్చు

సర్దార్ పటేల్ హైదరాబాదుకు రావడంవల్ల 1,50,000 రూపాయలు ఖర్చయినట్టు పత్రికలు ప్రకటించిన వార్త నిరాధారమని, యింకా ఖర్చు లెక్కపెట్టలేదని అయినా పైన పేర్కొన్నంత వుండదని నిజాం ప్రభుత్వం నేడు ప్రకటించింది.

కంపోస్టు ఎరువులు

పట్టణాలలోని మురుగును, పెంటను తప్పనిసరిగా ఎరువులుగా ఉపయోగించాలనే షరతుతో మునిసిపల్, టౌను కమిటీల చట్టాన్ని నిజాం ప్రభుత్వం సవరణ చేసింది.

హైదరాబాద్ లో వ్యయకర్తనం

కొన్ని ప్రభుత్వశాఖల రద్దుకు సూచన

హైదరాబాద్, అక్టోబర్ 5—

ప్రభుత్వ పరిపాలనా సామర్థ్యం కొరవడకుండా కొన్ని శాఖల వ్యయాన్ని తగ్గించుటకు తగు సూచనలు చేయడం నిమిత్తం నియమించబడిన ప్రత్యేకసంఘం నివేదికను అందజేసింది. ఆ నివేదిక మేరకు మూడుకోట్ల రూపాయలు పొదుపు కాగలదట. ఈ నివేదికను అమలుపరిస్తే ఒక్క పోలీసు శాఖలోనే దాదాపు కోటి రూపాయలు పొదుపు కాగలదట.

మరిముగ్గురు తెలంగాణా కమ్యూనిస్టుల కాల్చివేత

హైదరాబాద్, అక్టోబర్ 5—

పోలీసులకు కమ్యూనిస్టులకు గత నెల 18 వ తేదీన కోదాడ ప్రాంతంలో జరిగినసంఘర్షణలో వద్ద పేరయ్య, (పాలెయన్నారం) దల [illegible] (బిక్షమయ్య), గురవయ్య (కొపుగల్లు) అనే ముగ్గురుదుండగులు కాల్చివేయబడ్డారు.

ఎ. ఐ. సి. సి. సమావేశం

నియమావళి సవరణకై మూడు నెలలలో జరగగలదట

న్యూఢిల్లీ, అక్టోబర్ 7—

నాసిక్ మహాసభ తీర్మానించిన ప్రకారం కాంగ్రెసు నియమావళిలో అవసరమైన మార్పులను చేయడానికిగాను ఆల్ ఇండియా కాంగ్రెసుకమిటీ డిసెంబర్ నెలాఖరుకుగాని, లేదా జనవరి నెల ప్రారంభంలోగాని సమావేశం కాగలదని తెలుస్తున్నది.

ఇందుకు ఎ. ఐ. సి. సి సమావేశ స్థలంగాని, తేదీగాని నిర్ణయించబడకపోయినప్పటికీ, కాశికి ఏడుమైళ్ళదూరంలో వున్న చారిత్రక ప్రసిద్ధి గాంచిన సారనాథ్ దేవళంవద్ద ఈ సమావేశాన్ని జరుపుకోవలసిందిగా ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీద్వారా కాశీనగర కాంగ్రెసు సంఘం ఆహ్వానం పంపించినట్టు తెలుస్తున్నది.

శాంతి, భద్రతల సంరక్షణ

నిజాం ప్రజలకు సర్దార్ పటేల్ వీడ్కోలు సందేశం

హైదరాబాద్, అక్టోబర్ 8—

సంస్థాన ప్రజలకు ప్రభుత్వ శాసనాలపట్ల, రాజ్యాంగవిధానంపట్ల గౌరవాదరాలు కలిగించడానికి, సంపూర్ణ ప్రజాస్వామ్యాంగంతోవున్న ప్రజలకు అవసరమైన పౌరధర్మ పరిజ్ఞానం, పౌరబాధ్యతా నిర్వహణజ్ఞానం ఏర్పడడానికి తగిన పరిస్థితులను కలిగించాలని భారత ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ హైదరాబాద్ ప్రజలకు ఇచ్చిన వీడ్కోలు సందేశంలో పత్రికలవారిని కోరాడు.

సంస్థాన ప్రజలు చిత్తశుద్ధితో, సమైక్యంతో పాటుపడితే, నవభారత రాజ్యాంగం నిర్దేశించిన ఆశయాల సంసిద్ధి విషయంలో ఇతర రాష్ట్రాలతో పాటు ముంగలు వేయగలరని సర్దార్ పటేల్ తన సందేశంలో ఆశించాడు.

హైదరాబాద్ ప్రజలు తనపట్ల ప్రదర్శించిన ప్రేమాభిమానాలకు, ముఖ్యంగా రాజప్రముఖుడు, హైదరాబాద్ ప్రభుత్వం, స్టేట్ కాంగ్రెస్ చూపిన ఆదర గౌరవాలకు సర్దార్ పటేల్ కృతజ్ఞత తెలిపాడు. కల్లోలిత ప్రాంతాలైన నల్లగొండ, వరంగల్ జిల్లాలో యదాపూర్వ పరిస్థితులు నెలకొల్పడంలో నిజాం ప్రజలు ప్రభుత్వంతో సమర్థంగా తోడ్పడాలని ఆయన కోరాడు.

సర్దార్ పటేల్ ఐదురోజులపాటు సంస్థానంలో వున్నమీదట నేడు ఉదయం ప్రత్యేక విమానంలో బొంబాయికి బయలుదేరాడు. నిజాం నవాబు, ముఖ్యమంత్రి శ్రీ ఎం. కె. వెల్లోడి, బేరార్ యువరాజా, నిజాంనవాబు సోదరుడు నవాబ్ బసాలత్ జా, స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దిగంబరరావ్ బిందూ బేగంపేట విమానాశ్రయంలో సర్దార్ పటేల్ కు వీడ్కోలు ఇచ్చారు. సర్దార్ పటేల్ విమానం ఎక్కడానికి ముందు, గూర్ఖా సైనికదళాల వందనాన్ని స్వీకరించారు.

బొంబాయికి ఆగమనం

బొంబాయి, అక్టోబర్ 8—

సర్దార్ పటేల్ హైదరాబాద్ సంస్థానంనుంచి ప్రత్యేక విమానంలో ఉదయం 10 గంటలకు ఇక్కడికి వచ్చారు. ఆయనవెంట ఆయన కుమార్తె మిస్ మణిబెన్ పటేల్, కార్యదర్శి శ్రీ శంకర్ వచ్చారు.

బొంబాయిరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బి. జి. ఖేర్, మేయర్ శ్రీ ఎస్. కె. పాటిల్, పోలీసు కమీషనర్ మిస్టర్ జోకిం ఆల్వా, విమానాశ్రయాల కంట్రోలర్ రాణాశంషేర్ జంగ్ బహదూర్, శ్రీ ఆర్. డి. బిర్లా, శ్రీ దయాభాయి పటేల్ మున్నగు ప్రముఖులు శాంతాక్రుజ్ విమానాశ్రయంలో ఆయనకు స్వాగతమిచ్చారు.

సర్దార్ పటేల్ నేడు బిర్లాభవనంలో విశ్రమించి రేపు ఉదయం ఢిల్లీకి బయలుదేరుతారు.

సర్వీసు ఈనాముల చట్టం

మరి రెండు బిల్లులతో మద్రాసు అసెంబ్లీ ఆమోదం

మద్రాసు, అక్టోబర్ 7—

మద్రాసు స్టాంపుచట్టం సవరణబిల్లు, మద్రాసు వంశపారంపర్యపు గ్రామోద్యోగుల చట్టం సవరణ బిల్లు, మద్రాసు సహాయం పొందుతున్న సంస్థల సవరణబిల్లును అసెంబ్లీ నేడు ఆమోదించింది.

ప్రస్తుతం స్వాధీనపు తనఖాలకు ఒకరకం స్టాంపుడ్యూటీ, అస్వాధీనపు తనఖాలకు మరొకరకం డ్యూటీ విధించబడుతున్నది. ఒకవ్యక్తి తనఖాపెట్టినప్పుడే మరొకరికి కౌలుపత్రం వ్రాస్తే హెచ్చు స్టాంపు డ్యూటీ విధింపబడుతున్నది కాని ముందు కౌలుకుయిచ్చి, ఆ తరువాత తనఖా చేసిన సందర్భంలో ప్రస్తుత చట్టంప్రకారం హెచ్చుడ్యూటీ విధించడానికి చిక్కులు కలవట. అంటే కౌలుకు యివ్వడం, తనఖా పెట్టడం ఒకే సమాజరగని సందర్భంలో శాసనరీత్యా స్టాంపు డ్యూటీ విధించడానికి వీలులేనందున, కొందరు దానిని సావకాశంగా తీసుకొని ప్రభుత్వానికి న్యాయంగా రావలసిన రివెన్యూను రాకుండా చేస్తున్నారు. ఈలోటు లేకుండాచేయడానికి స్టాంపుచట్టం సవరణబిల్లు రూపొందించబడింది.

శ్రీ వైద్యనాథ అయ్యర్, శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఈ బిల్లుకు తమ విముఖత్వం తెలియజేశారు; మామూలు తనఖాలనుకూడా స్వాధీనపు తనఖాలుగా పరిగణించడానికి ప్రయత్నిస్తున్నట్లున్నారు, చివరకు బిల్లు ఆమోదింపబడింది.

సర్వీసు ఈనాములు

తరువాత గ్రామాధికారులచట్టం సవరణబిల్లును రివెన్యూమంత్రి ప్రతిపాదించారు. ఇది సర్వీసు ఈనాములకు సంబంధించివుంది. 1942 జులై 14 తరువాత ఎప్పుడైనా వృత్తి పనులవారి స్వాధీనంలోకల్లు భూములకు మాత్రమే ఈ బిల్లు వర్తిస్తుందని తరిక. ఈ భూములనుకొన్నవారి హక్కులను రక్షించవలసిన అవసరం అంటూ లేదని బిల్లుపై జరిగిన చర్చలో రివెన్యూమంత్రి చెప్పారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, రామనాడ్ జిల్లాలలోని అనేక కేసులలో ఈ బిల్లు సహాయపడగలదన్నాడు. ఇప్పుడువున్న హక్కులకు ఎలాంటి భంగం రాకుండా చూడటం జరిగిందని, కాగా విచారణలోవున్న కేసులు, ఇకముందు రాగల కేసులను దృష్టిలో వుంచుకొని ఈ బిల్లు రూపొందించబడిందన్నారు. దానిపై జరిగిన చర్చలో శ్రీ వైద్యనాథ అయ్యర్, శ్రీ మునిస్వామిపిళ్ళై, శ్రీ విశ్వనాథం, శ్రీ డి. వి. రామస్వామి, శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ ఎల్. ఎన్. గోపాలస్వామిగార్లు పాల్గొన్నారు.

శిస్తుమాత్రమేకాక భూమికూడా సర్వీసు ఈనాములలో చేరివున్నదనడం న్యాయమని, దీనికెగిన ఏర్పాటు ఈ బిల్లులో జరిగిందనికూడా రివెన్యూమంత్రి చెప్పారు. ఈ బిల్లు ప్రకటించిన తేదీనాటికి విచారణలోవున్న కేసులు, అప్పీళ్లు, ఇకముందువచ్చే కేసులుకూడా ఈ బిల్లుప్రకారం సవరించబడిన చట్టం ప్రకారమే విచారించబడి, తీర్పులు చెప్పబడగలవని రివెన్యూమంత్రి ప్రకటించాడు. పిమ్మట మంత్రి శ్రీ మాధవమీనన్ సహాయసంస్థల ఆస్తుల చట్టం సవరణ బిల్లును ప్రతిపాదించారు.

ప్రభుత్వ సహాయం పొందుతున్న విద్యాసంస్థలు తాలూకు భవనాలను, ఆ సంస్థల మానేజిమెంటువారు ట్రాన్స్ ఫర్ చేయకుండా చేయడానికి అసలు ఈ చట్టం చేయబడింది. కాని, కొన్ని సందర్భాలలో కొన్ని సంస్థల మేనేజిమెంట్ వారు ఈ చట్టం లక్ష్యాన్ని త్రోసిరాజనడానికి గాను, ఇతరులలో కొన్ని డిక్రీలు ఏర్పాటు చేసుకొన్న ఫలితంగా ఈ సంస్థల భవనాలు కోర్టు వేలానికి రావడం జరుగుతున్నది. కోర్టులు ఏ విధంగాను ఈ భవనాల విషయంలో ప్రభుత్వం అనుమతి లేకుండా అమ్మడం, వేలవేయడం, డిక్రీ యివ్వడం చేయరాదని నిర్దేశిస్తూ ఈ బిల్లు రూపొందింపబడింది. ప్రభుత్వం ఈ సందర్భంలో చేసిన నిర్ణయాలను కోర్టులలో ప్రశ్నించరాదనే క్లాజును తొలగించాలని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు సూచించిన సవరణ ఆమోదించబడింది.

ఆజాద్ కాశ్మీర్ లో నిరంకుశ పాలన

శ్రీనగర్, అక్టోబర్ 7—

ఆజాద్ కాశ్మీర్ లోని నిరంకుశ పరిస్థితులను వివరిస్తూ ఇటీవల రావాలి కోటలో సమావేశమైన అఖిల జమ్ము, కాశ్మీర్ ముస్లిం మహాసభ "ఆజాద్ కాశ్మీర్ లో ప్రజాస్వామ్యం హత్య" అన్న శీర్షికతో ఒక కరపత్రాన్ని ప్రకటించింది.

చౌదరి అబ్బాస్ ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వాధినేత అనీ, ఆయనా, ఆయన అనుచరులూ నాయకులమని చాటుకుంటూ "ముస్లిం కాన్ఫరెన్స్" ను పూర్తిగా విచ్ఛేదం చేశారని ఆ కరపత్రంలో ప్రకటించబడింది.

పాకిస్తాన్ లో ప్రవేశించిన తరువాత చౌదరీ అబ్బాస్ రాష్ట్రం ముస్లిములలో రాష్ట్రాభిమానం నిర్తనాలను నాటాడని ఆ కరపత్రంలో నిరసించబడింది.

ఆజాద్ కాశ్మీర్ లో పౌరస్వత్వాలు ధ్వంసం చేయబడ్డాయనీ, పోలీసులసంఖ్య రెట్టింపుచేయబడిందనీ, సర్దార్ ఇబ్రాహింను చౌదరి అబ్బాస్ హిట్లర్ పద్ధతిని కుట్రచేసి తిరుగుబాటు ద్వారా తొలగించాడనీ, ఆజాద్ కాశ్మీర్ ప్రాంతంలో యూసఫ్ షా, ఇబ్రాహిమ్ లు రాజానాయని విశేషాజ్ఞ జారీ చేయబడినవని, రాజకీయ ఖైదీలు అమానుషంగా బాధింపబడుతున్నారని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

రేడియో

(మంగళవారం, అక్టోబర్ 10)

విజయవాడ

367.1 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7-15 ఎస్. వి. సుబ్బయ్యభాగవతర్ (రికార్డులు); 7.30 కె. వి. రెడ్డి (వయొలిన్); 8.0 అంగ్లమున వార్తలు; 8.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా.

మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1.0 చిత్రవాణి (రికార్డులు); 1-30 అంగ్లమున వార్తలు; 1.40 హిందీలో వార్తలు; 1.50 తెలుగున వార్తలు; 2.0 సితార్ (నిలయవిద్వాంసుడు); 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

సాయంత్రం 5.30 దేవరకొండ సీతాలక్ష్మి (గాత్రపాట); 6.0 అంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6.20 గీతమంజరి (రికార్డులు); 6.30 "గ్రామస్థుల కార్యక్రమం" దానిగ నుంటకైన—జనపదరాజగేయం, వ్యవసాయగోష్ఠి, విశేషాలేమిటి: ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామస్థుల కార్యక్రమం" గీత గోవిందం గోష్ఠిగానం; 7.30 నాదస్వరం (రికార్డులు); 7.45 ఆంధ్రదేశ జానపదగేయాలు కూర్పు, సమర్పణ: ఆదిపెద్ది సుబ్బారావు; 8.0 సిరదాని — నాటిక. రచన: పూటుకూరి సత్యనారాయణ; 8.30 కె.వి. రెడ్డి (వయొలిన్); 9.0 అంగ్లమున వార్తలు; 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7-30 కె. లక్ష్మి; 8.0 అంగ్లమున వార్తలు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.0 మహిళామండలి కార్యక్రమం; 1.30 అంగ్లమున వార్తలు; 1.40 హిందీలో వార్తలు; 1.50 ఫిలింసంగీతం (రికార్డులు); 2.10 మద్రాసు "బి" వలె.

211.3 41.32 మీటర్లలో 4.30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 5.0 నుండి 7.0 వరకు 270.3 మీటర్లలో 5.30 ఎస్. దక్షిణామూర్తి (వయొలిన్); 6.0 అంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (అంగ్లమున); 6.20 మ్మమాడై సుందరం (గాత్రపాట); 7.0 గీతమంజరి (రికార్డులు); 7.45 కుంభకోణం రాజమాణిక్యం పిళ్ళై (వయొలిన్), తంజావూరు ఆర్. రామమూర్తి (మృదంగం), తిరుచ్చివలె; 9.0 అంగ్లమున వార్తలు; 9.15 హిందీపాఠము; 9.30 మద్రాసు "బి" వలె; 10.0 వాద్యసంగీతం (రికార్డులు); 10.30 ప్రసార సమాప్తి.

(బి)

270.3, 41.32 మీటర్లలో ఉదయం [illegible] తెలుగున వార్తలు; 7-15 చూడామణి (రికార్డులు); 7.30 మద్రాసు "ఎ" వలె.

270.3, 31.28 మీటర్లలో మధ్యాహ్నం 12.0 కార్మికుల కార్యక్రమం; 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1.0 సినిమా పాటలు (రికార్డులు); 1.30 మద్రాసు "ఎ" వలె; 1.40 "ఫిలిం సంగీతం" (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు; 2.0 సారంగి (నిలయ విద్వాంసుడు); 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

270.3, 31.28 మీటర్లలో 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4.30 మద్రాసు "ఎ" వలె;

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 5.0 నుండి 7.0 వరకు 60.98 మీటర్లలో 5-30 మద్రాసు "ఎ" వలె; 6.20 "సాయం సంగీతం" (రికార్డులు); 6.30 "గ్రామస్థుల కార్యక్రమం" దానిగ నుంటకైన—జనపదరాజగేయం, వ్యవసాయగోష్ఠి, విశేషాలేమిటి: ప్రకటనలు, ధరలు, వాతావరణము; 7.0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామస్థుల కార్యక్రమం" గీతగోవిందము—గోష్ఠిగానము; 7.30 సంస్కృతిసాధన: చరిత్ర—చర్చ, మల్లంపల్లి సోమశేఖరశర్మ, భావరాజు వెంకటకృష్ణరావు; 7.45 మద్రాసు "ఎ" వలె; 9.30 టి. ఆర్. మూర్తి (గాత్రపాట); 10.0 మద్రాసు "ఎ" వలె; 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411.0 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7.15 ఎమ్. వి. సంపత్ కుమార్; 8.45 డి. కె. పట్టమ్మాళ్ (రికార్డులు); 8.0 అంగ్లమున వార్తలు; 8-10 సి. భీమశంకరరావు (ఖ్యాల్); 8.30 భగవాన్ రావ్ (గీత్, భజన్); 8.45 మహమ్మద్ యాకూబ్ (తుమ్రీ, ఘజల్); 9.0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12.30 (రికార్డులు); 12.50 మహారాష్ట్రమున వార్తలు; 1.0 (రికార్డులు); 1.10 వాద్య సంగీతం (రికార్డులు); 1-30 అంగ్లమున వార్తలు; 1.40 (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు.

సాయంత్రం 5.30 మహారాష్ట్రమున కార్యక్రమం; 6.0 అంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు; 6.20 సి. భీమశంకరరావు (భజన్); 6.35 భగవాన్ రావు (సూరదాస్, మీరాకే భజన్); 6.45 "గ్రామసీమ" గీతావళి; సి. రామకృష్ణశర్మ; 7.0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామసీమ" అధికాహారోత్పత్తి; మద్రాస్ రాష్ట్రములో—ప్రసంగము, పద్యావళి: సి. రామకృష్ణశర్మ, విశేషాలు, మార్కెట్ ధరలు, వాతావరణం; 7.45 కన్నడమున వార్తలు; 8.0 ఉర్దూలో వార్తలు; 8.10 నేటి హైదరాబాద్ ప్రాజెక్టులు—ప్రసంగం; 8.30 షహర్ కీ సైర్, మహరాజ్ గంజ్—ప్రత్యక్ష సమీక్ష (ఎలెక్ట్రికల్ రికార్డులు); 8.40 భగవాన్ రావ్ (భజన్); 8.50 భీమశంకరరావు (తుమ్రీ); 9.0 అంగ్లమున వార్తలు; 9.15 హిందీలో వార్తలు; 9.30 పులోమ — నాటిక. రచన: రావూరి సత్యనారాయణ; 9-5 భీమశంకరరావు (కర్ణాటక సంగీతం); 10-15 ప్రసార సమాప్తి.

దురాక్రమణ నిరోధానికి మిత్రరాజ్యసమితికి శాశ్వత శాంతి సైన్యం

—బ్రిటన్ మద్దత్తుతో అమెరికా సూచన

ఫ్లషింగ్ మెడో, అక్టోబర్ 7— దురాక్రమణ ఎక్కడ జరిగినప్పటికీ ప్రతిఘటించడమే నిమిత్తం ప్రపంచ విస్తృతమైన ఒక శాంతిసైన్యాన్ని నిర్మించి, సిద్ధంగా అట్టేపెట్టడానికి అమెరికా రూపొందించిన ఒక ప్రణాళిక నేడు వెల్లడించబడింది. ఈ పథకానికి బ్రిటన్, ఫ్రాన్సులు తమ ఆమోదాన్ని తెలిపినవట కూడా.

వీటో ప్రయోగం మూలంగా భద్రతాసంఘం కార్యకలాపాలు స్తంభించిపోయినపుడు దురాక్రమణ ప్రతిఘటన నెదుర్కొనడంలో జనరల్ అసెంబ్లీకి ఎక్కువగా అధికారా లివ్వాలన్న అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ అచిసన్ తీర్మానంపై అసెంబ్లీ రాజకీయసంఘం సోమవారంనాడు చర్చజరిపే సమయంలో ఈ ప్రణాళిక ప్రవేశపెట్టబడుతుంది.

బ్రిటన్ ఫ్రాన్సులేగాక, అమెరికా తలపెట్టిన ఈ కొత్త ప్రణాళిక ప్రతిపాదనలో చేతులుకలపడానికి మరి నాలుగు రాజ్యాలుకూడా తమ సంసిద్ధతను తెలిపాయి. అవి కెనడా, టర్కీ, ఫిలిప్పీన్స్, ఉరుగ్వేలు.

సోమవారం లోపుగా మరి రెండు రాజ్యాలు కూడా ఈజాబితాలో చేరవచ్చునని ఇక్కడసూచించబడుతున్నది.

యునైటెడ్ స్టేట్స్ ప్రతిపాదించబోతున్న ఈ ప్రణాళిక ఉన్నదున్నట్లుగా ఆమోదించబడక పోవచ్చునని, మిస్టర్ అచిసన్ ఆదిలో సూచించిన చతుస్సూత్ర ప్రణాళిక పరిమితులను మించనంతవరకు సవరణలుగాని, మార్పులుగాని ప్రతిపాదించబడవచ్చునని ఒక అమెరికన్ ప్రతినిధి అన్నారు.

"ప్రపంచంలో ఎక్కడైనా దురాక్రమణ ప్రమాదం సంభవించినపుడు వీటో మూలంగా భద్రతాసంఘం చర్య తీసుకొనడం అసాధ్యమైన పరిస్థితిలో జనరల్ అసెంబ్లీ తొమ్మిది మొదలు 14 రాజ్యాలవరకు వుండగల ఒక విచారణ సంఘాన్ని నియమించి దురాక్రమణ ప్రమాదం సన్నిహితమైన ప్రాంతానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించి రావలసినదిగా ఆదేశించడానికి అమెరికన్ ప్రణాళిక అధికారమిస్తుంది.

"ఆ తర్వాత ఆ ప్రాంతంలో శాంతిస్థాపనకు మిత్రరాజ్యసమితి నిర్ణయించదగు చర్యం సమర్థనవడంలో ఎంతవరకు తోడ్పడగలిగేదీ కోరడానికి జనరల్ అసెంబ్లీకి అధికారం వుండాలని ఈ ప్రణాళిక సూచిస్తుంది.

కోరిన వెంటనే సమకూర్చడానికి వీలుగా ప్రతి రాజ్యం తన జాతీయ సైన్యంలో కొంతభాగాన్ని ప్రత్యేకంగా మిత్రరాజ్యసమితికోసం అట్టే పెట్టాలని, ఇటువంటి చర్య ఆ సందర్భంలో ప్రభుత్వాలు కోరదగు సహాయం విస్తృతం నిమిత్తం కొందరు సైనిక నిపుణులతో ఒక సంఘాన్ని ఏర్పాటుచెయ్యవలసినదిగా సమితి కార్యదర్శిని కోరాలని కూడా ఈ పథకం నిర్దేశిస్తుంది.

ఈ ప్రణాళికప్రకారం పదిమొదలు పన్నెండుగు రాజ్యాలుగల మరొక సంఘం సమితి సభ్యత్వంగల రాజ్యాలు దురాక్రమణ చర్యల నిరోధానికి సమష్టిగా తీసుకోగల చర్యలను పరిశీలించడం కోసం నియమించబడుతుంది. ఈ సంఘం 1951 సెప్టెంబర్ మొదటితేదీ లోపుగా మిత్రరాజ్య సమితికి "శాంతిసైన్య నిర్మాణంలో" లభించదగు సమప్రాపకాలను పరిశీలించి భద్రతా సంఘానికి జనరల్ అసెంబ్లీకి నివేదిస్తుంది

జనరల్ అసెంబ్లీని 24 గంటల నోటీస్ తో ప్రత్యేకంగా సమావేశపరచవచ్చు.

నిపుణుల సంఘంలో ముగ్గురు మొదలు అయిదుగురువరకు సభ్యులుంటారు. వీరు సమితి సభ్యత్వంగల రాజ్యాల సైన్యాలనుంచి వ్యక్తిగతమైన సమర్థత దృష్ట్యా ఎన్నుకొనబడతారు.

ఈ ప్రణాళికను రాజకీయసంఘంలో ప్రవేశపెట్టినపుడు అమెరికన్ విదేశాంగశాఖ సలహాదారు మిస్టర్ జాన్ ఫాస్టర్ డ్యూలెస్ అమెరికాకు ప్రాతినిధ్యం వహిస్తారు.

మిత్రరాజ్యసమితికి కొత్త కార్యదర్శి

భద్రతాసంఘం చర్చ

ఫ్లషింగ్ మెడో, అక్టోబర్ 7— మిత్రరాజ్యసమితికి కొత్త కార్యదర్శిని ఎన్నుకొనడం విషయమై చర్చించడానికి భద్రతాసంఘం సోమవారంనాడు ప్రయివేటుగా సమావేశమౌతుంది.

ప్రస్తుతంలో కార్యదర్శిగావున్న మిస్టర్ ట్రిగ్వీలీ వచ్చే ఫిబ్రవరిలో తన పదవినుంచి విరమించుకొనవలసివుంది.

గత డిసెంబర్ లో మిస్టర్ ట్రిగ్వీలీ ఒక ప్రకటనచేస్తూ తాను తిరిగి అభ్యర్థిగా నిలబడబోనని అన్నారు.

అంబోన్ పై దండయాత్ర

ఒకటి రెండు రోజులలో పూర్తి కావచ్చునట

జకార్తా, అక్టోబర్ 7— ఒకటి రెండు రోజులకు లోపుగానే ఇండోనేసియా సైన్యాలు దక్షిణ మొలక్కాస్ రిపబ్లిక్ కేంద్రమైన అంబోన్ దీవి దండయాత్రను పూర్తి చెయ్యవచ్చునని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు నేటి రాత్రి అన్నారు.

అంబోనీస్ తుది సైనికునివరకు పోరాడుతున్నారనీ, అయితే, ఆయుధాలలోను, సంఖ్యలోను గల ఇండోనేసియనులదే ఆధిక్యమైనందున రాజధానీ నగరానికి కొన్నిమైళ్లదూరంలో చేరుకొన్నారనీ కూడా వీరు అన్నారు.

మరి మూడుదీవులు ఇండొనీసియనుల వశం

జకార్తా, అక్టోబర్ — ఇండొనేసియన్ సేనలు సెప్టెంబర్ 28 వ తేదీన అంబోన్ దీవిపై దాడి జరిపి, దీవి ఉత్తరభాగంలో ముఖ్యస్థానాలను తమ అదుపులో పెట్టుకొన్నారని ఇండొనేసియన్ ప్రభుత్వ రక్షణ శాఖ మంత్రివర్గం నేడు అధికారపూర్వకంగా ప్రకటించింది.

బురు, కిటార్, బండాదీవులు కూడా ఇండోనేసియన్ సైన్యాల స్వాధీనమైనవని, ఈ దండయాత్ర సందర్భాన ఇండొనేసియన్ సైనికోద్యోగి లెఫ్టినెంట్ కర్నల్ సోయడిర్డ్జో సహా 20 మంది మరణించారనీ, అంబోనీస్ పెక్కుమంది మరణించారని ఈ ప్రకటన తెలుపుతున్నది.

ఈ చర్యలలో ఇండొనేసియన్ నౌకలు, విమానాలు పాల్గొన్నవని కూడా ఈ ప్రకటన సూచిస్తున్నది.

ది గుంటూరు సహకార గృహనిర్మాణ సంఘము, లిమిటెడ్

నెం. 1268

ఈ పై సంఘము 132 గృహములను, మెంబర్ల నివాసమునకు గుంటూరులో నిర్మించుచున్నది ఈ గృహములు, వివిధ నిర్మాణసామగ్రుల కంట్రాక్టు పద్ధతిపైన, కంట్రాక్టులు ఇచ్చి నిర్మించబడును. టెండర్లు పెట్టదలచిన కంట్రాక్టర్లు గుంటూరు జిల్లా కో ఆపరేటివు బ్యాంకులో సంఘముపేరుతో రూ. 5-0-0 చెల్లించి, చలానాతో దరఖాస్తులు సంఘముయొక్క సెక్రటరీగార్కి 15.10.1950 తేదీలోగా పొందవలసి చేటలో, క్రిష్టియన్ కాలేజి వెనుకయున్నవారి ఆఫీసులో దాఖలు చేసుకొనవలెను. పోస్టు ద్వారాకైనా పంపవచ్చును.

గుంటూరు 30-9-50

టి. ఆనందరావు, సెక్రటరి

నరసూస్ ప్రఖ్యాతిగాంచిన కాఫీ

ACE-6TG

హైడ్రొజన్ బాంబు తాత!

న్యూయార్క్, అక్టోబర్ 7— పరమాణు విచ్ఛేదానికి సంబంధించిన కృషిలో ప్రొఫెసర్ ఫెర్మి "యాంటీ-యాటం" అనే మరొక అంశాన్ని కనుగొన్నారు. యాటంబాంబు నిర్మాణ రహస్యాన్ని కనుగొన్న ఈ మేధావి ప్రస్తుతం చికాగో విశ్వవిద్యాలయంలో ఆచార్యుడు.

ఈ "యాంటీ-యాటం" పరమాణు కణంనుంచి హైడ్రొజన్ బాంబు ప్రేలినప్పటికంటె దాదాపు నూరురెట్లు హెచ్చుగా శక్తి వెలువడవచ్చునని భావించబడుతున్నది.

ఈ "యాంటీ-యాటం" పరమాణు గర్భంలో కలవని ఊహించబడుతున్న "మీసాను"ల తరగతికి చెందినదట.

శక్తి ప్రసరణకు సంబంధించినంతవరకు ఈ "యాంటీ-యాటం" పరమాణువుకు సరిగ్గా వ్యతిరేకమైనదట. పరమాణువుకేసి, అనివార్యంగా, నిరంతరాయంగా ఆకర్షింపబడుతూ ఉండే "శుద్ధశూన్యాని"కి (ఇంగ్లీషులో వాక్యూమ్) ఇది ప్రతిబింబమట.

ఇవి రెండూ ఒకదాని దగ్గరకు మరొకటి ఆకర్షించబడి కలిసిపోయినపుడు అందువల్ల 2000,000,000 ఎలెక్ట్రాన్ వోల్టులశక్తి విడుదల అవుతుందని వైజ్ఞానికులు భావిస్తున్నారు.

ఆఫ్ఘనిస్థాన్ పై పాకిస్థాన్ ఆరోపణలు—లియాకత్ ఆలీఖాన్ ప్రకటన

కరాచీ, అక్టోబర్ 7— పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ నేడు పాకిస్థాన్ పార్లమెంటులో ఒక అవ్యవధి ప్రశ్నకు జవాబు చెబుతూ పాకిస్థాన్, అఫ్ఘనిస్థాన్ సంబంధాలు ఏమీ వృద్ధిచెందలేదని, విశేషించి విషమించినవని అన్నాడు.

ప్రభుత్వాధీనంలోఉన్న అఫ్ఘన్ రేడియో, పత్రికలు ఇదివరకే పాకిస్థాన్ మీదచెరిగే విషం పెరుగుతున్నవని ఇప్పుడు వాటి ధోరణి మరీ పట్టపగ్గాలు లేకుండా ఉన్నదనికూడా మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ అన్నారు.

అవి ప్రజలలో ఉద్రేకాలను, యుద్ధాభిలాషను దాహోటంగా రేకెత్తిస్తున్నవని చెబుతూ మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ ఇలా అన్నారు.

"ఈ విరసమైన ప్రచారం గత ఆగస్టులో కాబూల్ లో జషన్ ఉత్సవాల సందర్భంలో మిన్నుముట్టింది. ఆ సందర్భంలో అఫ్ఘనిస్థాన్ రాజ ప్రధాన మంత్రి, తదితర రాజకీయ మర్యాదలన్నింటిని మంటగలిపి పాకిస్థాన్ కు వ్యతిరేకంగా ప్రచారంచేస్తూ ఉపన్యసించారు. ఉత్సవాలు జరిగిన వేదికయందు "పఖ్తూనిస్థాన్" పతాకాలు ఎగురవేయబడినవి. పాకిస్థాన్ కు వ్యతిరేకంగా ఉండే కరపత్రాలను విమానాలు వెదజల్లాయి.

ఈ విరసమైన వ్యతిరేక ప్రచారాన్ని మానవలసిందిగా అఫ్ఘనిస్థాన్ ప్రభుత్వాన్ని ప్రోత్సహించడానికి చాలాసారులు ప్రయత్నించాము. కాని లాభంలేకపోయింది. ఈ సందర్భంలో పాకిస్థాన్ పంపిన అసమ్మతి లేఖలను నిరాకరించడమో, బుట్టదాఖలు చేయడమో జరిగింది.

అఫ్ఘనిస్థాన్ ను ఆర్థికంగా దిగ్బంధనలో పెట్టారని అఫ్ఘనిస్థాన్ తరపున దేశ విదేశాలలో ప్రచారం చేయబడుతున్నది. అది సర్వాబద్ధం. దీనికి సంబంధించిన అసలు వివరాలు ఇవి:

"1921 ఆంగ్లో-అఫ్ఘన్ ఒడంబడికను అనుసరించి, 1923 ఆంగ్లో అఫ్ఘన్ వాణిజ్య ఒడంబడికను అనుసరించి అఫ్ఘనిస్థాన్ కు కొన్ని రవాణా సౌకర్యాలు కలవు. అఫ్ఘన్ ప్రభుత్వం తమ్ము ఎంతగా రెచ్చగొట్టినా లెక్కచేయకుండా పాకిస్థాన్ ప్రభుత్వం ఈ ఒడంబడిక షరతులను పూర్తిగా పాటించింది. ఇందుకు భిన్నంగా జరిగిందని ఒక్కసారైనా అఫ్ఘనిస్థాన్ ప్రభుత్వం ఋజువు చేయలేకపోయింది. ఇలా ఉండగా అఫ్ఘనిస్థాన్ కు అనేక విధాల సహాయం చెయ్యడానికి పాకిస్థాన్ సిద్ధపడింది. ఒక్క సంగతి చూడండి. మన విదేశ మారకం ఖర్చుపెట్టి, ఒక పాకిస్థాన్ సంస్థ ద్వారా దేశం అంతటా 16 పెట్రోల్ టాంకర్లను, అఫ్ఘనిస్థాన్ పెట్రోలు దిగుమతి చేసుకోవడానికి వీలుగా నిర్మిస్తున్నాము. పెషావర్ లో మరి ఆరు టాంకర్ల మరమ్మతుకు అవకాశం కల్పించబడింది. అఫ్ఘన్ పెట్రోల్ లారీ డ్రైవర్లకు, క్లీనర్లకు, ప్రత్యేకంగా "మల్టీ ఎంట్రీ వీసా"లను పాకిస్థాన్ ప్రభుత్వం మంజూరు చేసింది."

ఆఫ్ఘనిస్థాన్ ప్రత్యారోపణలు

ఫ్లషింగ్ మెడో, అక్టోబర్ 8— వాయవ్య సరిహద్దులో ఉన్న పఠాను జాతుల వారిని తన చెప్పుచేతులలో ఉంచుకోవడంకోసం ఆటవికులైన వారిపై పాకిస్థాన్ ప్రభుత్వం నేడు యుద్ధం చేస్తున్నదని వాషింగ్టన్ లోని అఫ్ఘన్ రాయబారి కార్యాలయం ప్రతినిధి హమీద్ అజీజ్ నేడు ఒక ప్రకటనచేశారు. ఈయన మిత్రరాజ్య సమితిలో అఫ్ఘన్ ప్రతినిధివర్గం నాయకుడు కూడా.

వాయవ్య సరిహద్దు ప్రాంతంలో తాము అవలంబిస్తున్నదమన నీతిని కప్పిపుచ్చుకోవడం కోసమే పాకిస్థాన్ అఫ్ఘనిస్థాన్ దండయాత్ర చేసిన దంటున్నదని ఈయన విమర్శించారు. పాకిస్థాన్ ప్రాంతంపై అఫ్ఘన్ సేనలు దాడిచేశాయన్నవార్త సత్యదూరమని ఈయన ఖండించారు. స్వాతంత్ర్యప్రియులైన పఠానులు స్వాతంత్ర్యాన్ని కోరుతున్నారని ఆయన అన్నాడు.

బ్రిటిష్ ప్రభుత్వం పఠానులకు ఏటా 4000000 డాలర్లు లంచం ఇచ్చేదని అయినా అప్పుడప్పుడు ఇపీఫకీర్ వంటి వారిని అణచడానికి సైనిక దాడులు జరుపవలసివచ్చేదని ఆయన ప్రస్తావించారు.

ఈ సంప్రదాయం ఇలాఉండగా తాము పఠానులకు ఎట్టిలంచం ఇవ్వ నక్కరలేక పోయిందని, సైనికదాడులు అవసరం లేకపోయిందని పైగా తాము ఆస్పత్రులు, పాఠశాలలు కట్టించబోతున్నందుకు పఠానులు ఎంతో కృతజ్ఞులై ఉన్నారని అమెరికా పర్యటనలో పాక్ ప్రధాని ప్రకటించాడని చెబుతూ ఇదిఅంతా అబద్ధమని, పాకిస్థాన్ ఈ కొండజాతులవారిని బలప్రయోగంతో తనచేతిక్రింద అట్టేపెట్టుకొంటున్నదని మిస్టర్ అజీజ్ ప్రకటించారు.

దానిపై పాకిస్థాన్ అధికారులు ఇంకా ఎట్టి వ్యాఖ్య చేయలేదు. (యు పి ఎ)

టిబెట్ లో చైనీస్ కమ్యూనిస్ట్ సేన ప్రవేశం?

హాంగ్ కాంగ్, అక్టోబరు 7— చైనీస్ సైన్యాలు ఇదివరకే ఉత్తర టిబెట్ లో ప్రవేశించాయని నేడొక కమ్యూనిస్టు ప్రభుత్వ ప్రకటన తెల్పుతున్నది.

చైనీస్ కమ్యూనిస్టు పార్టీ సింకియాంగ్ బ్రాంచి కార్యదర్శి వాంగ్ చెన్ చేసిన ఒక ప్రకటనను న్యూ చైనా వార్తాసంస్థ పత్రికలకు యిచ్చింది. వాంగ్ చెన్ ప్రకటనలో క్రిందివిధంగా వివరించబడింది:

"గత సంవత్సరంలో ప్రజాసైనికులు అనేక ఇతర జాతులకు చెందిన మిత్రసైనికుల సహకారంతో సింకియాంగ్ రాష్ట్రాన్ని విముక్తి చేశారు. ఈ సైనికులే ఉత్తర టిబెట్ లో కూడా ప్రవేశించారు."

"అనేక ఇతరజాతులకు చెందిన మిత్రసైనికులు" అంటూ పదప్రయోగం చెయ్యబడడంచేత సింకియాంగ్ రాష్ట్రంలోగల విఘర్, కజక్ మున్నగు కొండజాతులవారు సైన్యాలలో చేర్చబడినట్లు ఇక్కడ నమ్మబడుతున్నది. అందుచేత, రష్యన్ సైనికులు కూడా కలరని అర్థం కాదట.

చైనీసు కమ్యూనిస్టులు రష్యన్ సైనికులను ఉపయోగిస్తారంటే చాలా మంది పరిశీలకులు నమ్మడంలేదు. ఎందుకంటే, రష్యన్ సైనికులను ఉపయోగిస్తే ప్రస్తుత పరిస్థితి సందర్భంగా వ్యవహరించడం తమకు చేతకాక పోయిందని చైనీస్ కమ్యూనిస్టులు అంగీకరించినట్లు కాగలదట.

భద్రతాసంఘానికి టర్కీ ఎన్నిక

పోటీ నుంచి లెబనాన్ విరమణ

ఫ్లషింగ్ మెడో, అక్టోబర్ 7— భద్రతాసంఘంలో స్థానానికి పోటీనుంచి లెబనాన్ నేడు విరమించుకొనడంద్వారా ప్రతిష్టంభన తొలగింది. తత్ఫలితంగా టర్కీ ఎన్నుకోబడింది: జనవరినుంచి భద్రతాసంఘంలో మధ్యప్రాచ్య రాజ్యాల స్థానాన్ని టర్కీ ఆక్రమించగలదు.

గతవారంలో టర్కీ, లెబనాన్ల మధ్య పోటీ జరగగా పన్నెండుసార్లు వోటింగు జరిగింది. కాని, ఈ రెండింటిలో దేనికి ఎన్నికకు అవసరమైనన్ని వోట్లు రాలేదు.

నేడు కొరియా భావిపై ఎనిమిది రాజ్యాల తీర్మానం ఆమోదించబడిన పిమ్మట భద్రతా సంఘంలో స్థానానికి టర్కీ, లెబనాన్ లమధ్య 13 వ సారి తిరిగి పోటీ జరుపబడింది. ఇప్పుడు కూడా టర్కీకి మూడింట రెండువంతుల వోట్లు రాలేదు.

పిమ్మట, అరబ్ రాజ్యాలు సంప్రతింపులు జరుపుకోడానికై తిరిగి వోటింగును వాయిదా వెయ్యవలసిందని ఈజిప్టు కోరింది. సంప్రతింపుల పిమ్మట లెబనాన్ పోటీనుంచి విరమించానని ప్రకటించింది.

బెర్లిన్, పశ్చిమ జర్మనీల మధ్య నావల రాకపోకలు

బెర్లిన్, అక్టోబర్ 6— బెర్లిన్, పశ్చిమ జర్మనీల, మధ్య నావల రాకపోకల విషయంలో బ్రిటిష్, సోవియట్ అధికారులు విధించిన రవాణా నిర్బంధాలు తొలగించబడడంతో పెక్కు రవికీ స్థానాల దగ్గర నిలబడి పోయివున్న నావలు తిరిగి నేటినుంచి యథాపూర్వకంగా రాకపోకలు ప్రారంభించాయి

గురువుకే పంగనామాలు!

కొలంబో, అక్టోబర్ 8— లంకప్రధాని మిస్టర్ డి. ఎస్. సేనానాయకే దక్షిణసింహళంలోని ఒకపట్టణంలో ప్రసంగిస్తుండగా, ఒక ప్రముఖ బౌద్ధ భిక్షువు లేచి, లంక బౌద్ధమతప్రచురమైన ద్వీపం కనుక మతప్రచారానికి కూడా ఒక మంత్రిని నియమించడం అవసరమనికోరాడు. ఆభిక్షువు వాదంలోని లోపాలను సూచిస్తూ మిస్టర్ సేనానాయకే క్రింది విధంగా అన్నారు:-

"క్షమించండి. గౌతమబుద్ధుడు రాజకొడుకు. అయినా, ఆయన తన మత ప్రచారాన్ని ప్రభుత్వం తోడ్పాటులేకనే జరిపాననడం మహాస్థవిరులు మరచిపోయారు.

"బౌద్ధమతం రాజమతంగా ఒక శాసనం చేయవలసిందని తండ్రిని గౌతముడు అడిగివుంటే మతప్రచారం ఎంతసులభంగా జరిగేది!

"కాని, గౌతముడు దుర్గమ మార్గాన్నే కోరుకున్నారు."

డాలర్ప్రాంతంతో స్టర్లింగ్ దేశాల వ్యాపారం

కొన్నినిబంధనలు సడలింపబడగల సూచన

వాంకూవరు, అక్టోబరు 7— వాణిజ్యశాఖ మంత్రి మిస్టర్ క్లియరెన్స్ డీహోవ్ నేడిచ్చట మాట్లాడుతూ కెనడా వ్యాపారము మీద స్టర్లింగ్ ప్రాంతంలోకల తీవ్ర నిబంధనలు త్వరలో పోగల వన్నాడు బ్రిటన్ తదితర స్టర్లింగ్ దేశాలు హెచ్చుగా డాలర్లు సంపాదించుకొనగల అవకాశం కలదన్నాడు కూడా.

డాలర్ దేశాలనుంచి సరుకుల కొనడాన్ని నూటికి 25 వంతులకు తగ్గించాలని గత ఏడాది బ్రిటన్ ప్రకటించింది. కెనడాకు కూడా ఈ వ్యాపారము కోత వర్తింపచేయడం జరిగింది.

బ్రిటన్ డాలర్లు, బంగారం రిజర్వులు పెరిగినవి కనక ఈ నిబంధన తొలగించాలని కెనడా, అమెరికాలు కలిసి, బ్రిటన్ కు విజ్ఞప్తి చేసినవని ఒట్టావా అధికారులు తెలియజేశారు.

బంగారం, డాలర్ నిల్వలు

బ్రిటన్ లో చాలాతక్కువగావున్నవని ఆర్థికమంత్రి ప్రకటన

లండన్, అక్టోబర్ 8— బ్రిటిష్ ఆర్థిక వ్యవహారాలమంత్రి మిస్టర్ హ్యూ గైట్ స్కెల్ లండన్ మేయరు మొన్న నగర వ్యాపారస్థులకు, బ్యాంకర్లకు చేసిన విందు సందర్భంలో ఉపన్యసిస్తూ ఆధునిక ప్రమాణాల ప్రకారం ఏవిధంగా చూచినప్పటికీ, బ్రిటన్ బంగారం, డాలర్ రిజర్వులు ఈ మధ్యను కొంతవరకు అభివృద్ధి చెందినా, చాలా తక్కువ ప్రమాణంలో వున్నవని చెప్పక తప్పదన్నాడు.

సింధియా

మద్రాసు రంగూన్ లమధ్య రెగ్యులర్ సర్వీస్

S.S. "ENGLESTAN"

10-1950 ప్రయాణము కానున్నది

సికాకొవిపోవును. మొదటి

పోరు

కామన్ వెల్త్ ప్రణాళికతో అమెరికా చతుస్సూత్ర కార్యక్రమానికి ముడి

వాషింగ్టన్, అక్టోబర్ 8— ఆగ్నేయ ఆసియాకు కామన్ వెల్తు రాజ్యాలు రూపొందించిన 500 కోట్ల డాలర్ల ఆర్థిక ప్రణాళికను యునైటెడ్ స్టేట్స్ చతుస్సూత్ర ప్రణాళికతో జతపరచడం సుసాధ్యమేనని అధికారవర్గాలు భావిస్తున్నవి.

అయితే కామన్ వెల్తు ఆర్థిక ప్రణాళికను సమగ్రంగా పరిశీలించేవరకు తాము ఏవిధమైన నిర్ణయాలను చెప్పలేమని కూడా వారు పేర్కొంటున్నారు.

అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి మిస్టర్ మైకెల్ మెక్డర్మట్, పైప్రణాళిక వివరాలు సేకరించడానికి కృషి జరుగుతున్నదని నేడిచ్చట తెలియజేశారు.

జరుగుబాటు పురోభివృద్ధికి వినియోగించడానికిగాను 850 లక్షల డాలర్లను యునైటెడ్ స్టేట్సు ప్రత్యేకించింది. [illegible] కామన్ వెల్త్ ప్రణాళిక అమెరికా [illegible] వచ్చునని తలంచబడుతున్నది.

అదిగాక ఆగ్నేయ ఆసియా ఆర్థిక సహాయానికిగాను అమెరికా సాలీనా 950 లక్షల డాలర్లు ఖర్చు చేస్తున్నది. కనక ఒకవేళ అమెరికా చతుస్సూత్ర ప్రణాళిక, కామన్ వెల్త్ ఆర్థిక ప్రణాళిక ఒక దాని కొకటి జతపరచడం జరగకపోయినప్పటికి, కనీసం సమన్వయంగా రెండు ప్రణాళికలను అమలు పరచవచ్చునని తలంచబడుతున్నది.

ఆసియాకు మార్షల్ ప్రణాళిక

"సర్వ స్వతంత్ర ప్రతిపత్తికి భంగం కలిగిస్తుంది"

లక్నో సమావేశంలో తీవ్రచర్చ

లక్నో, అక్టోబర్ — మార్షల్ ప్రణాళికను ఆసియా స్వాగతిస్తుందా? ఈ ప్రశ్న నేటి పసిఫిక్ వ్యవహారాల గ్రూపు సమావేశాలలో తీవ్ర వాదోపవాదాలకు గురి అయినది.

నాలుగు ఆసియా రాజ్యాలు, ఇండియా, పాకిస్థాన్, బర్మా, ఇండోనేసియాలు దీనికి సమాధానం ఇది:

"విదేశ సహాయంలో దానికిగల షరతులు స్థానికంగా సర్వ స్వతంత్ర ప్రతిపత్తికి భంగం కలిగించగలదేమో అని ఆసియా రాజ్యాలు మానిస్తున్నవి."

గ్రూపు సమావేశాల చర్చల నివేదికలు వారంనాటికి బహిరంగ సభలో అందజేయబడుతుంది.

జపాన్ శాంతి సంధి, జపాన్ భద్రత, సాయుధంచేయడం, ఫార్మోజాలో అమెరికా నాలకు సంబంధించిన సమస్యలపై ఇండియా అమెరికా ప్రతినిధులమధ్య పూర్తి అభిప్రాయభేదం కలదని, తూర్పు ఆసియా గ్రూపులో స్పష్టపడింది. చైనా జపాన్ సమస్యలను గురించి వీరు ముఖ్యంగా నేడు చర్చలు జరిపారు.

ఈ చర్చలలో ఒక ఇండియా ప్రతినిధి చెప్పాడట.

జపాన్ ను కనక శాశ్వతమైన అమెరికా మిలిటరీ కేంద్రంగా చేయాలనే ఎట్టి ప్రయత్నమైనా ఆసియాలో దురభిప్రాయానికి కారణమౌతుంది. అమెరికన్ ఇంపీరియలిజానికి సంబంధించిన ఉద్దేశ్యం కలిగిస్తుంది.

దీనికి సమాధానంగా అమెరికన్ ఇలా చెప్పారు -

జపాన్ భద్రతకు కావలసినంత మిత్రరాజ్యాల మిలిటరీ ఏర్పాట్లు ద్యును కనక శాశ్వతమైన మిలిటరీ కేంద్రాలు నెలకొల్పవలసిన అవసరాన్ని అమెరికా పరిశీలించవచ్చు.

దక్షిణ ఆసియా గ్రూపువారు ఇండియా, పాకిస్తాన్, లంకల ఆర్థిక అవసరాలు, అక్కడి జాతీయ తత్వంవల్ల ఆదేశాలలోని విదేశీయులకు కలుగుతున్న సమస్యలు. ఈ దేశాలకు ఆర్థిక సహాయాలను గురించి చర్చించారు. హెచ్చు జనాభా, ఆహార ధాన్యాల కొరతను ముఖ్యంగా దృష్టిలో వుంచుకొని ఈ సమస్యలను పరిశీలించారు. ఈ చర్చల సందర్భంలో ఈ కింది విష

కదైనా ప్రభుత్వం వున్నదికనక దీనిని గుర్తించడం కమ్యూనిజం వ్యాప్తికి సహాయం చేయడమే కాగలదని మరొకతర్కం వాదన.

కొరియా సంఘర్షణ ముగింపు అయిన వెంటనే ఫార్మోజానుంచి అమెరికా వెళ్లిపోతుందని అప్పుడు చాంగ్ - మావోలు ఇరువురు చూచుకొనడంలో అమెరికా ఏమాత్రం కలగజేసుకొనవదని అమెరికా ప్రతినిధులు వాదించారు.

చైనాతో రాజకీయాలు సంబంధాలు కలిగివుండాలనే వాంఛను జపాన్ ప్రతినిధులు వెలిబుచ్చారు. జపాన్ విదేశవాణిజ్యంలో నూటికి 80 వంతులు చైనాతో జరుగుతున్నది. వర్తకరీత్యానే కాకుండా సాంస్కృతికరీత్యా రెండుదేశాల మధ్య చిరకాలంగా కల సంబంధాలు మరింత హెచ్చుకావడం అవసరం. ఈ అభిప్రాయాలలో అందరూ ఏకీభవించారు. కెనడా ప్రతినిధి మరీ తీవ్రంగా ఈ విషయాన్ని నొక్కి వక్కాణించారు.

విశాఖ నౌకా నిర్మాణ కేంద్రం కార్మిక సంఘం ఎన్నికలు

గాంధీగ్రామ్, అక్టోబరు 5—

ఈ నెల 4 వ తేదీన గాంధీగ్రాం పట్టాభి పొక్కులో సర్దార్ గౌతు లచ్చన్న, ఎం. ఎల్. ఏ. గారి అధ్యక్షతను సింధియా షిప్‌యార్డ్ కార్మిక సంఘం సాంవత్సరిక మహాజన సభ జరిగింది సభకు సుమారు మూడువేలమంది కార్మికులు హాజరయారు.

ముందుగా యీ సవత్సరానికి ప్రతి డిపార్టుమెంటునుంచి యూనియన్ సభ్యులు యెన్నుకున్న జనరల్ కౌన్సిల్ సభ్యుల జాబితాను ప్రధానకార్యదర్శి శ్రీ సూరిశెట్టి సాంబశివరావు బాక్జీగారు చదివి వినిపించి యీసభ్యులే తమలోనుంచ కొంతమందిని మేనేజింగు కౌన్సిలు సభ్యులను యెన్నుకోగలరన్నారు. తర్వాత యూనియన్ యెన్నికల కార్యక్రమం ప్రారంభమయింది

నూతన సంవత్సరానికి యూనియన్ అధ్యక్షులుగా సర్దార్ గౌతులచ్చన్నగారినే యేకగ్రీవంగా యెన్నుకున్నారు.

ఉపాధ్యక్షులిగా శ్రీ సూరిశెట్టి సాంబశివరావ్ బాక్జీగారిని, ప్రధాన కార్యదర్శిగా శ్రీ కె నాయుడు గారినీ, సహాయ కార్యదర్శులుగా శ్రీ యుతులు గోపాలకృష్ణమిశ్రో, యం. బాపునాయుడు గార్లను కోశాధికారిగా శ్రీ యం యస్. పాత్రుడుగారిని యెన్నుకున్నారు.

గత సంవత్సరం కార్మిక సంఘం తాలూకు జమాఖర్చుల నివేదికను కార్యదర్శి శ్రీ సాంబశివ రావ్ బాక్జీచదివి ప్రవేశ పెట్టగా దానిని సభ్యులంతా యేకగ్రీవంగా ఆమోదించారు

అధ్యక్షులు సర్దార్ లచ్చన్నగారు ప్రస్తుతం యీనౌకా నిర్మాణకేంద్రాన్ని బాధిస్తోన్న క్లిష్టసమస్యలగురించి, కరువుభత్యంగురించి సవిస్తరంగా ఉపన్యసించారు.

తొందరకుపోయి ప్రాణం మీదికే తెచ్చుకున్న వ్యక్తి

(మన విలేకరి)

నర్సారావుపేట, అక్టోబరు 5—

శ్రీ సత్యనారాయణ ట్రాన్స్‌పోర్టింగ్ లిమిటెడ్ వారికి చెందిన యం. ఏ. జి. 1522 నెంబరుబస్సు ఒంగోలునుంచి వస్తూ గుడిపాడువద్ద ఆగగా బూపా గాలయ్య అనే పదిహేడేళ్ల యువకుడు పొలం త్వరగా వెళ్లాలనే వుద్దేశంతో బస్సు బయలుదేరేటప్పుడు ఎవరికీ తెలియకుండా వెనక విచ్చెనమీద ఎక్కి తన పొలం సమీపంలో దూకే సరికి ప్రమాదంగా గాయపడ్డాడు.

బాటిపోయే వారి కేకలతో బస్సులోని వారు ప్రమాదం సంగతి తెలుసుకుని వెనక్కువచ్చి గాయపడ్డ వ్యక్తిని నర్సారావుపేటలోని గవర్నమెంటు ఆసుపత్రికి తీసుకువచ్చారు. పోలీసులు గాలయ్య నుండి మరణ వాఙ్మూలాన్ని రికార్డు చేసుకున్నారు.

సక హరిజనులపై లీసు కాల్పులు

ఇద్దరికి ప్రమాదస్థితి

(మన విలేకరి)

గుంటూరు, అక్టోబర్ 5.

సెప్టెంబర్ 28 వ తేదీ రాత్రి తాడికొండలో పొ...

అనుదిన సమస్యలు; పరిష్కార మార్గాలు —"ఆంధ్రప్రభ" పాఠకుల సలహాలు

చిత్తూరు జిల్లా అన్‌ట్రైండు టీచర్ల అవస్థలు

చిత్తూరు జిల్లాలోనే సుమారు ఐదు వందల మంది మూడవఫారం (లేక 8 వతరగతి)ప్యాసైన టీచర్లు అవస్థలు పడుతున్నారు, జిల్లాలోగాని జిల్లావెలుపలగానీ వీరికి స్థానమిచ్చే ఎయిడెడ్ పాఠశాలలు లేవు దీనికి తగ్గట్టు సాధ్యమైనంత మట్టుకు ఎయిడెడ్ పాఠశాలలలోగూడా ట్రైండు టీచరే వుండే విధంగా చూడాలని మేనేజర్లకు సలహాలివ్వబడినవి

ప్రభుత్వం ఆదే పనిగా రెండు సంవత్సరాలు తర్ఫీదు యిస్తున్నపుడు దానికిముందు ఏడాదిసర్వీసు ఎందుకో అర్థం కాదు. సర్వీసు కావాలనుకున్నపుడు ప్రతిబడిలోనూ ఒక అన్‌ట్రైండు వుండాలనైనా సూచించాలి

ఇక జిలాబోర్డు ఈ విషయంలో బహు జాగ్రత్తగా తప్పుకుంటున్నది ట్రైనింగ్ పొందిన టీచర్లు జిల్లాబోర్డుకు ఎంతగానో అవసరమున్నపుడు ఆ టీచర్లను తర్ఫీదు చేసుకొనేబాధ్యత గూడా దానిమీద వున్నది. నిజానికి అన్‌ట్రైండు టీచర్లకు జిల్లాబోర్డులో చోటులేదు.

కనుక జిల్లాబోర్డు గూడా తన బాధ్యతను ధర్మాన్ని గుర్తించి ప్రతి సంవత్సరం కనీసం తనకు అదనంగా కావలసిన ఉపాధ్యాయులకు ఒక్క సంవత్సరం సర్వీసుయిచ్చి ట్రైనింగు స్కూలుకు పంపుకోవాలి. లేదా ఈ ఏడాది సర్వీసు అనవసరమనైనా ప్రభుత్వానికి నచ్చచెప్పాలి.

—కె. సభా,

రాయలపేట.

కర్నూలు జిల్లాలో పోస్టల్ సౌకర్యాలకు ఆటంకాలు

కర్నూలునుంచి నంద్యాలకు-ఆళ్లగడ్డ - మార్కాపురం కంభం, ప్రాంతాలకు పోయే వుత్తరాలు వగైరా కర్నూలు ఆళ్లగడ్డ బస్సులో పంపే ఏర్పాట్లుచేస్తే కర్నూలునుంచి- నన్నూరు, పాణ్యం చేరగలవు. అచట పోస్టాఫీసులు వున్నాయి నంద్యాలని నంద్యాలలో యిచ్చి, ఆ సబ్ ఆఫీసులోనే కంభం మార్కాపురం ప్రాంతాలకుపంపేవి యివ్వవచ్చు. అచటనుండివారిని ఆరోజు రైలులో పంపవచ్చు. ఆళ్లగడ్డ, శిరువెళ్ల, యర్రగుంట్ల వుత్తరాలు సరాసరి ఆబస్సులోనే ఆయా గ్రామలకు యివ్వవచ్చు. ఈ పనిచేస్తే, నంద్యాల-ఆళ్లగడ్డమధ్య నడిచే ఉపాబస్సు స్థానే కర్నూలు-ఆళ్లగడ్డ ఉపాబస్సు నడుస్తుంది. ఇవ్ని గ్రామ ప్రజలకు పోస్టలు సౌకర్యం సక్రమంగా కలుగ జేసినవా రవుతారు.

పాణ్యంనుంచి, కోవెలకుంట్ల, బొను, వుత్తరాలు కర్నూలునుండి వచ్చే వుత్తరాలు, యివన్నీ నడిచే విధంగా నడుపుతూనే, పాణ... ప్రాంతాలకుపోయే న... నుంచి ...

సొసైటీలద్వారా ఎరువుల అమ్మకం

ప్రభుత్వం రైతుకు ఎరువులనిమిత్తం అప్పుఇస్తూ సొసైటీలలో మాత్రమే కొనుటకు అనుమతించారు అదీగాక, సొసైటీలకు ఎగుమతి దిగుమతి ఖర్చులు, యితర ఖర్చులు వాటి యిష్టం వచ్చినట్లు ఆమోదించారేగాని, బస్తాకు ఒక స్థిరమైనరేటు నిర్ణయించలేదు అందువల్ల 16 రూపాయల విలువగల నూరు పౌనుల పైబడిన అమోనియా బస్తా ఖరీదు ఈ సొసైటీలలో రు 19-8-0 లకు అమ్ముతున్నది. పోనీ ధర హెచ్చుకదా అని సరుకు రైతుకు తూచి పాలు మదరాయిస్తున్నారా అంటే, దీని ప్రస్తావనే లేదు; కాగితపు సంచులలో అమోనియా రావడంవల్ల, ఎగుమతీ దిగుమతులలో సరిగా లేకపోవడంవల్ల రద్దుగాపోవడం చేతనో, లేక కూలీలలోగాని ఎడవ ఆసామీలు, కాజేయడంవలనో గాని, సొసైటీవారిచ్చిన ప్రతి బస్తాలోను తరుగువస్తున్నది.

అధికాహారోత్పత్తికై ఒక ప్రక్క ప్రభుత్వం ఎదుగెత్తి దాటుతూ, రైతుకు మేలు చేయాలని ప్రజాప్రతినిధులతో కూడిన సొసైటీల ద్వారా సక్రమంగా అమ్మకం జరుగుతుందని ఈ సొసైటీలకు యిస్తే "కంచేయే చేసు మేసినట్లు" జరుగుతున్నది. ప్రజాప్రతినిధుల సంస్థలే రైతు నష్టకష్టాలు, ఆలోచించక ధర అధికంగావేసి, బస్తాలో తరుగు కింది రైతుకు ముదరా యివ్వక పోవడంవల్ల ప్రభుత్వం చేసిన మేలును సొసైటీలే రైతులచే మరిసింప జేస్తున్నాయి అనక తప్పదు; కనుక ప్రభుత్వం వెంటనే ఈ అన్యాయం గమనించి గతంలోవలెనే ఎరువుల సరఫరాగాని, వ్యవసాయ పరికరములుగాని వ్యవసాయశాఖ డిపోల ద్వారానే రైతులకు సప్లయి చేసిన అన్ని విధాల శ్రేయస్కరం.

—అల్లూరి జానకిరామరాజు,

చింతలపల్లి.

బి. ఎన్. రైల్వే ప్రయాణీకుల ఇబ్బంది

బెంగాల్ నాగపూర్ రైల్వేలో హౌరా నుంచి మదరాసువెళ్లే ప్యాసింజరు బండ్లలో స్టేషన్ మాస్టర్లు ప్రయాణీకులను చాలా ఇబ్బందులు పరుస్తున్నారు. వారు తమవెంట తీసుకువెళ్లిన సామానుకు తూనికవేయక ఇష్టానుసారం నిర్ణయించి రూపాయిలు వసూలు చేస్తున్నారు. అందుకు క్యాష్‌మెమొ కూడా ఇవ్వడంలేదు. ఇటువంటి కేసులు మందసారోడ్, బారువ రైల్వే స్టేషనులలో విపరీతంగా జరుగుతున్నవి. ప్రయాణికులు తమ... తీసుకువెళ్ళిన సామానుకు కు... వసూలు ...

సహకార గృహ నిర్మాణ సంఘాలు

మన రాజధానిలో ఇండ్లకొరత నివారణకు ప్రభుత్వం సహకార గృహనిర్మాణ సంఘాల ద్వారా పూనుకోవడం ముదావహం, మద్రాసు ఏలూరు, కొవ్వూరు బెజవాడ బందరు మున్నగు అనేక పట్టణాలలో ఈ సంఘాలు పనిచేస్తున్నవి, ప్రభుత్వాధికారంతో ఖాళీ నివేశన స్థలాల సేకరణ, ఇనుము, సిమెంటు మున్నగు వస్తువులు కంట్రోలు ధరలకు సప్లయి, గృహనిర్మాణానికి అవసరమైన వస్తువులు కంట్రోలు ధరలకు సప్లయి. గృహనిర్మాణానికి అవసరమైన పరపతిని స్వల్పవడ్డీకి దీర్ఘ కాలపు వాయిదాలపై అందచేయడం మున్నగు విధుల నిర్వహణ ఈ సంఘాల నిబంధనలలో ముఖ్యంగా పేర్కొనబడినవి.

ఈ సంస్థల నిబంధనలను అమలుపరచుటలో ఈ సంఘాలసభ్యులకు ఒసగవలసిన స్థలాల నిర్ణయంలో అసలు సహకారం సిద్ధాంతాలను ఈ సంఘాల స్థాపనోద్దేశాన్ని విస్మరించబడడం విచారకరం, వీలైనంత ఎక్కువమందికి గృహ వసతిని కల్పించాలనే ఆశయంతో స్థాపింపబడిన ఈ సంఘాలలో వీలైనంత తక్కువ మందికి ఇండ్లవసతి కలిపించే విధంగా 2500 గజాలవరకు కూడ స్థలాలు ప్రత్యేకించే అవకాశం కలిగించడం చేత తామే ఎంతవరకైనను ఇండ్లు నిర్మించుకొనగలిగిన శ్రీమంతులు ఇదివరకే గృహవసతులు గల వీరు పలువురు లాభసాటి బేరంక్రింద స్థలాలను సేకరించడం జరుగుతోంది, ప్రభుత్వ సహాయసహకార తోడ్పాటులు అవసరమైనది మధ్యతరగతి, పేదప్రజానీకానికే కాని, శ్రీమంతులకు కాజాలదు గదా?

ప్రభుత్వం నిజంగా ఇండ్లవసతి కొరత నివారణకే ఈ ప్రణాళికను అమలుజరుపదలచినట్లయితే, వీలైనంత ఎక్కువమందికి ఈ సంఘాలు ఉపకరించేలాగు 750 గజాలకుమించి స్థలాలు ప్రత్యేకించబడరాదని ఆదేశించాలని లోగడ ఇండ్లుగలవారికి ఈ సంఘాలలో ప్రవేశమివ్వబడరాదను నిబంధనను ఖచ్చితంగా అమలుజరుపాలని కోరుతున్నాను"

—జి. సత్యనారాయణరావు,

అవనిగడ్డ.

స్టోర్సు ఏర్పాట్లలో లోపం

రైతులకు కావలసిన ఎరువులు. యితరవనిముట్లు సంపకం వ్యవసాయశాఖవారు... చేసి, సహకార సంఘాలకు ... కాని, సహకారోద్యోగులు ... గ్రామ... వ్యవహరించి న్యాయంగాను. ధర్మ... అనేక ...లు తప్పవు ఇప్పటికే ... స్టోర్సులకు ...పులు, యినుప సామానులు అప్పజెప్పవలని ...గా నిర్ణయమైనట్లు తెలుస్తున్నది. ఆ నిర్ణయం ...కే పార్టీకి సంబంధించిన స్టోర్సులకే జరిగినదని ...డా అనుకుంటున్నారు.

అలాగాక ఒక్కొక్క ఫిర్కాలో రెండేసి ...ర్సుల చొప్పున నిర్ణయించి రెండు వర్గాలవారికి ...ప్తి కలిగించ ప్రయత్నించడం ధర్మం. ...లాచేయనియెడల ఒక పార్టీవారుపూర్తిగా నష్టం ...ము లపాలుగావలసివస్తుంది ...ంపకములో స్టోర్సువారికి ...త్తనము లేకపోయినను, రెవెన్యూ అధికారులో, వసాయాధికారులో, పర్మిట్లిచ్చి నప్పటికి ...పార్టీవారికి మాత్రమే యిచ్చి, రెండవ పార్టీకి యివ్వకుండుట, లేక వాయిదా వేయుట, ...రికి త్రిప్పత్రిప్పి సరుకు అయిపోయిన దనుట ...గడం తథ్యం.

...ర్కాకు రెండేసి స్టోర్సు నిర్ణయించిన ఏ వర్గం ఆ వర్గంవారి స్టోర్సునుంచి సరుకు పొంద... అందువల్ల రెండు పార్టీలకు తృప్తికల్గించ...ను. లేక అధికారులు తమ యిచ్చవచ్చినట్లు ...క్కకు సూటిగా నిర్ణయాలు జరిపితే, "దేవుడు ...చ్చినా పూజారి వరమివ్వడన్నట్లు" పర్మిట్లు ...ందించినను తమ పార్టీ కానివారికి సవిముట్లు ...టు దుస్తరం.

...తిగ్రామం నిక్కచ్చిగా రెండు పార్టీలుగా ... జరిగిపోయి వుంది దీన్ని యెవ్వరు ...కేరనుకుంటాను. గ్రామాలలోని పార్టీల ...యిరువర్గాలు తృప్తిపడేలాగ చేయవలె ...పై విధాన మవలంభించక తప్పదు లేదా ...ర ఉద్యమానికే తీరనికళంకం తెచ్చిపెట్టి...

...యింతటనైనా పైసూచనలు అవలంభించి ...హకారము పొందుటకు, సహకారోద్య...ద్ధికి తోడ్పడవలసిందిగా ప్రభుత్వానికి వా...

—నాదెండ్ల వెంకటేశ్వరరావు,

కుర్రావారిపాలెం.

...హిందీ మహావిద్యాలయం ...తరగతులు

అంగలూరు, అక్టోబర్ 1—

...శ్రీ ...వి సుబ్రహ్మణ్యంగారు యిలా ...

...నుంచి గాంధీపురం(అంగలూరుపోస్టు) ...కోని గాంధీ ఆశ్రమంలో ప్రాథమిక ...లు భాషావిశారద ప్రవీణవరకు హిందీ ...గి తె ప్రారంభింపబడుతున్నవి శ్రీ దుర్గా ...ప్రధానాధ్యాపకులుగా పనిచేస్తున్నారు ...ముగుశవాద్యశాస్త్రిగారి పూర్ణసహకారంతో ...మహావిద్యాలయం నడుపబడుతున్నది ...హిందీ పరీక్షలతో పాటు ...ఎనిమిదవ తరగతి పరీక్ష ఇప్పించ... ఏర్పాట్లు చెయ్యబడినవి. వసతి ...కర్యం పొందగలము, కాబట్టి విద్యా... చేరగోరు విద్యార్థులు వెంటనే వచ్చి ...దుతున్నాను."

బి. ఓ. యల్. డిగ్రీ పరీక్షలు

ఇటీవల జరిగిన మద్రాసు యూనివర్సిటీ ఆకడమిక్ సమావేశంలో శ్రీ కనకరాజయ్యర్ ప్రతిపాదించిన, బి ఓ యల్. డిగ్రీ పరీక్ష విషయమైన ప్రతిపాదనకు వారు మిక్కిలి అభినందనీయులు. ప్రస్తుతం భారతావనిలో విద్యావ్యాప్తికై తగుశ్రద్ధ కలిగి రాజధానిలో నూతన కళాశాలలు స్థాపించబడినవి. ఇంకను కళాశాలలు స్థాపించబడనున్నవి, ప్రభుత్వమువారు ప్రాథమిక, ఉన్నత విద్యల అర్హత గలిగిన ఉపాధ్యాయులు యూనివర్సిటీ పరీక్షలకు, బి ఏ. యం. ఏ. లకు కూర్చొనుటకు వీలుకలిగించి వున్నారు. 1946 సంవత్సరంలో భాషా ఉపాధ్యాయులు పొద్దు 2 వి. సబ్జక్టులకు పోకుండగనే బి ఓ యల్. పరీక్షలలో కృతార్థులయ్యే అవకాశం ప్రస్తుతం రద్దయినది. ఇందువలన బి. ఓ యల్, పరీక్షలకు ప్రారంభించిన పండితులకు నిరుత్సాహ మేర్పడినది కావున నింది కేటువారు పండితులయెడ ఆదరణ భావంతో మరల విద్వాన్ పరీక్షలకు కూర్చో నక్కర లేకుండానే బి ఓ. యల్. డిగ్రీ పరీక్షలకు ప్రయివేటుగా కూర్చునే సదుపాయం కలుగజేస్తారని ఆశిస్తున్నాను.

—బిట్రా భావనారాయణ.

మద్రాసు.

తాడిపత్రి మునిసిపల్ కౌన్సిల్ భవనం

జిల్లాకలెక్టరుచే శంకుస్థాపన

తాడిపత్రి, అక్టోబర్ 4—

చిన్న అనంతపురం జిల్లాకలెక్టరు శ్రీ వి. వివేకానందమూర్తిగారు తాడిపత్రి మునిసిపల్ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేశారు. సాయంత్రం కలెక్టరుగారి గౌరవార్థము శ్రీ కర్నాటి రంగయ్యశెట్టి అల్పాహారవిందు ఏర్పాటుచేశారు.

జిల్లాకలెక్టరుగారికి తాడిపత్రి పురపాలక సంఘంవారు సన్మానపత్రం సమర్పిస్తూ ఆఫీసుభవనం లేక పురపాలక సంఘం గత 30 సంవత్సరాలుగా పడుతున్న యిబ్బందులను వివరించారు. ప్రస్తుతం నిర్మించనున్న భవనంకు రు 70,000 లు ఖర్చు కాగలదన్నారు,

తాడిపత్రి తాలూకా రెడ్‌క్రాస్‌సంఘం కార్యదర్శి శ్రీ యస్. పి. సుబ్బారావుగారు శిశుసంరక్షణ సంఘపు వార్షిక నివేదికను చదివారు. ఇంతవరకు తమదగ్గర నిల్వయున్న సొమ్ము రు 1161-6 8 లు నిల్వవుండినీ, యీ స్వల్ప మొత్తంతో శిశు సంరక్షణ ... ప్రజలిద్దరు సభ్యులుగా చేరి విరాళాలు యివ్వాలనీ కోరారు.

తరువాత . జిల్లాకలెక్టర్‌గారు మాట్లాడుతూ, రెడ్‌క్రాస్ సంఘం అధ్యక్షులుగా తమకు ఈ సంఘంతో సంబంధంకలదనీ, దాని అభివృద్ధికి శక్తికొలది సహాయపడెదమనీ సెలవిచ్చారు. పురపాలక సంఘంవారి సన్మానానికి ధన్యవాదాలు అర్పించి ప్రతి మునిసిపల్ కౌన్సిలర్ ప్రజల ఆరోగ్య విద్యావిషయాలలో శ్రద్ధవహించాలని గ్రామసౌభాగ్యమునకు పాటుపడవలెనని హెచ్చరించారు, తర్వాత పిల్లలను బాగా పోషించిన తల్లులకు కలెక్టరుగారు వస్త్రాలు పంచారు, శ్రీ కర్నాటి రంగయ్యగారు, మునిసిపల్ కోటీలకు స్వీపర్లకు వస్త్రములు ఉచితముగా కలెక్టరుగారిచే పంచి పెట్టించారు, వందన సమర్పణతో సభ ముగిసింది.

ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభ

పార్లమెంటరీబోర్డు ఏర్పాటు

విజయవాడ, అక్టోబర్ 2—

ఆంధ్రరాష్ట్ర హిందూమహాసభ కార్యవర్గం నిన్న యిచ్చట సమావేశమైనది, శ్రీ గుమ్మిడిదల వేంకటసుబ్బారావుగారు అధ్యక్షత వహించారు రాష్ట్రసభ తరఫున యెన్నికల కార్యక్రమం నేర్పరచుటకు శ్రీ జి వి. సుబ్బారావుగారు అధ్యక్షులుగను, శ్రీ జి. వి. ఆంజనేయశర్మగారు సమావేశకర్తగను ఒక రాష్ట్ర పార్లమెంటరీ బోర్డును ఏర్పరచిరి. శ్రీయుతులు యం వి. నరసింహాచారిది రామసుబ్బయ్యచౌదరి. యస్. నారాయణదార్యులు, గుంటూరు రాజా కె లక్ష్మీనారాయణ శర్మగార్లు పై సంఘ సభ్యులు.

మదరాసు ప్రభుత్వంవారి నియోజకవర్గ కేటాయింపు పద్ధతులను సభవారు చర్చించి అయ్యవి సహజపరిస్థితుల కనుగుణముగ లేవనీ, నిరంకుశంగాను, అధికారములోనున్నవారి కనుకూలముగాను ఉన్నవని తీర్మానించారు,

హోసూరు తాలూకాలో రైతు కాంగ్రెసు పంచాయితీల స్థాపన

హోసూరు, అక్టోబర్ 2—

పూర్తిగా తెలుగుప్రాంతమైన సేలంజిల్లాలోగల హోసూరుతాలూకా గ్రామాలలో రైతుకాంగ్రెస్ పంచాయితీల నిర్మాణం చురుకుగా కొనసాగింపబడుతున్నది ఇప్పటికి తొగెరి, మదగొండపల్లి, ఇచ్చంగూరు, కోటూరు, జక్కేరి, ముద్దుగానపల్లి, పంచాక్షిపురం, పంజపల్లి, నెల్లూరు, బళ్లపల్లికొత్త కొండపల్లి బేగేపల్లి వగైరా మొత్తం 31 గ్రామాలలో రైతు కాంగ్రెస్ పంచాయితీలు నిర్మించబడి కార్యవర్గసభ్యులు, అధ్యక్ష, కార్యదర్శులు ఎన్నుకోబడ్డారు తాలూకా సంఘసభ్యులుకూడా ఎన్నుకోబడ్డారు

హోసూరు తాలూకా రైతుసంఘం ముద్దగానపల్లిగ్రామంలో కార్యాలయం ఏర్పరచుకుని పని సాగిస్తున్నది.

కొత్త రాజ్యాంగంలో హరిజన క్రైస్తవుల సాధక బాధకాలు

ఏలూరు, అక్టోబర్ 8—

ఏలూరులోని ఏ. యం యస్. మిషన్ కాంపౌండ్‌లో సెప్టెంబర్ 28 వ తేదీన ఆంధ్ర యూనివర్శిటీ సెనేట్ సభుడు మిస్టర్ బాలాది ఇమ్మనియేల్ అధ్యక్షతన క్రైస్తవ నాయకుల సమావేశమై కొత్త రాజ్యాంగంలో క్రైస్తవుల సాధక బాధకాలను విచారించి ఆర్థిక, సాంఘిక పరిస్థితుల దృష్ట్యా హరిజన క్రైస్తవులకు ఇతర హరిజనులకు యిచ్చే సౌకర్యాలన్నీ వర్తింపచేస్తూ బి ఓ ను సవరించాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

క్రైస్తవులకు ప్రత్యేక నియోజకవర్గాల రద్దు చేయబడినందున సంయుక్త నియోజకవర్గాలలోనే లక్షజనాభాకు ఒకస్థానం చొప్పున క్రైస్తవ అభ్యర్థులను నియమించ వలసినదిగా కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డును కోరారు,

తమ కష్ట సుఖాలను ప్రభుత్వానికి నివేదించే నిమిత్తం మద్రాసుకు ఒక రాయబారవర్గాన్ని పంపడానికి నిర్ణయించారు.

అక్టోబరు 20, 21 తేదీలలో ఏలూరులో ఆంధ్ర రాష్ట్ర క్రైస్తవ మహాసభను జరపడానికి నిర్ణయించారు.

కుప్పం రైతులకు విద్యుచ్ఛక్తిసరఫరా

మైసూరు ముఖ్యమంత్రి వాగ్దానం

కుప్పం, అక్టోబరు 1—

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. సి. రెడ్డిగారు ఈ నాడు కుప్పంనకు విచ్చేశారు. చిత్తూరుజిల్లా కలెక్టర్ శ్రీ సి. రామచంద్రన్ జిల్లాబోర్డుఅధ్యక్షులు శ్రీ ఎన్- పి. చెంగల్వరాయనాయుడుగార్లు, తదితర ఉన్నతోద్యోగులు, పురప్రముఖులు మంత్రిగారికి స్వాగత మిచ్చారు.

కుప్పం పంచాయితీ బోర్డు అధ్యక్షులు శ్రీ వి రాధాక్రిష్ణన్‌గారి గృహమునందు మంత్రిగారికి విందు జరిగింది తదుపరి స్థానిక ప్రసూతి గృహంలో ఒక క్రొత్త కట్టడంకు మంత్రిగారు శంకుస్థాపనచేశారు. శ్రీ డి రామబ్రహ్మంగారు పంచాయితీ బోర్డు తరుపున స్వాగతపత్రం సమర్పించారు.

తదుపరి ముఖ్యమంత్రిగారు మురుగన్ టాకీసులో జరిగిన కుప్పం జమీన్ రైతు సంఘ మహాసభకు ప్రారంభోత్సవం చేశారు. కుప్పం తాలూకా కాంగ్రెసు సంఘం, జమీన్ రైతు సంఘం స్వాగతపత్రాలను సమర్పించారు. క్రిష్ణగిరి నుండి బూమగూరు మార్గముగా కె జి. ఎఫ్‌కు బస్సు సౌకర్యాలను మైసూరు ప్రభుత్వంవారు కల్పించాలనీ, మైసూరు ఎలక్ట్రిసిటీని, సరిహద్దులలోయున్న మదరాసు స్టేటు గ్రామాలకు పొడిగించి రైతులకు సహాయపడాలనీ వాటిలో కోరారు.

ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, కంగుంది జమీందారీ మదరాసుప్రభుత్వ స్వాధీన మైనందులకు సంతోషంతెలిపి ఇకముందు ఆహార ధాన్యాల ఉత్పత్తికి ఇతోధికంగా కృషిచేయాలన్నారు.

మదరాసు ప్రభుత్వముతో సంప్రదించి... ... కె జి ఎఫ్ బస్సుల ఏర్పాటు చేస్తామనీ, ఇచ్చటివారికి కావలసిన విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి కృషిచేస్తామని వాగ్దానం చేశారు.

తదుపరి శ్రీ రెడ్డిగారికి శ్రీ వి వెంకటరత్నం, శ్రీ జి రాజగోపాల్ చెట్టిగారు తేపేటి విందు చేశారు.

శ్రీ కె. సి రెడ్డిగారు కారులో కోలారుకు పయనమై వెళ్లారు,

హరిజన వసతిగృహాలకు భూముల మంజూరు

హాస్టల్ మేనేజర్ల సంఘం తీర్మానాలు

(మనవిలేకరి)

విజయవాడ, సెప్టెంబర్ 29—

ఆంధ్రరాష్ట్ర హరిజన హాస్టలు మేనేజర్ల సంఘ సమావేశం ఈ నెల 22వ తేదీ సాయంత్రము 5 గంటలకు శ్రీ మోకా మీరయ్యగారి అధ్యక్షతన శ్రీ అంజనీదేవి ఆదిమాంధ్ర బాలికా వసతి గృహము ఆఫీసులో జరిగినది. శ్రీయుతులు నరేంద్ర వెంకటసుబ్బయ్య, ఆళ్ల చలమయ్య, దాసరి సంజీవరావు, మాతంగి లక్ష్మయ్య జి వెంకటరెడ్డి, సక్కూచిన వెంకయ్య, వేముల రామానుజయ్య, ఆళ్ల రామకోటయ్యగారలు హాజరైనారు దిగువ తీర్మానములు ఆమోదింపబడినవి.

ప్రస్తుతము ఆహారపదార్థముల ధరలు విపరీతముగా పెరిగినందున ప్రభుత్వమువారు హాస్టలు విద్యార్థులకు ఒక్కొక్కరికి నెలకు యిచ్చు రు 15 లు చాలవు కాబట్టి ఒక్కొక్క విద్యార్థి బోర్డింగుకు నెలకు రు 20 లు ఇప్పించవలయుననీ, పాత హాస్టలుకు ఈ సంవత్సరము 50% గ్రాంటు యిప్పించవలయునని కోరారు.

ప్రభుత్వంచే సబ్సిడీ పొందుచూ నడుపబడుతున్న హరిజనహాస్టల్స్ అన్నింటికి, హరిజనులకు గవర్నమెంటువారు యిప్పించుచున్న యిండ్ల స్థలములవలెనే, హరిజన హాస్టలుకు గూడా ఒక ఎకరమునకు తక్కువ గాకుండ. స్థలమిప్పించవలెనని అర్థించారు.

ప్రభుత్వం హరిజనులకు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమములో ముఖ్యమగు భాగము హాస్టలు నిర్వహణయే కాబట్టి, రాష్ట్ర జిల్లా హరిజన సంఘాలలో హరిజన హాస్టలు మేనేజర్లకు ప్రాతినిధ్య మిప్పించవలయునని, అట్టి రాష్ట్ర, జిల్లా కమిటీలలో హాస్టలు మేనేజర్లను యిద్దరిని నామినేటు చేయవలయునని సూచించారు.

హరిజన హాస్టలు మేనేజింగు కమిటీలలో ప్రభుత్వం చే నామినేటు చేయబడు సభ్యులను హరిజన సేవాసంఘపు హాస్టలువలెనే మూడవ వంతు సభ్యులను మాత్రమే నామినేటు చేయవలయునని విజ్ఞప్తి చేశారు.

నోటీసు

(మదరాసు స్టేట్ యెయిడు టు ఇండస్ట్రీస్ ఆక్టు 1922—ఆక్టు 5—1923 ప్రకారం)

శ్రీయుతులు పాలిశెట్టి సూర్యం, పమ్మి సూర్యం, ప్రొప్రయిటర్లు శ్రీ సత్యనారాయణ ఆయిల్ మిల్సు త్రిజీత ఇంజనీరింగువర్క్సు, జూట్ బేలింగుప్రెస్, పొందూరు, చీపురుపల్లి తాలూకా విశాఖపట్నం జిల్లా, వారు ముడిపదార్థములు సేకరణచేయునిమిత్తం గోడవున్‌లు కట్టుటకు, మరియు వారి వ్యాపార పెట్టుబడినిమిత్తమై మద్రాసు ప్రభుత్వమునకు పైచట్టంమేరకు రూ. 1,40,000 లకు దరఖాస్తు పెట్టియున్నారు. అట్లు యీ సైకం వారికి మంజూరుచేయుటలో ఎవరి కేవిధమైన ఆక్షేపణ ఉన్నయెడల, మద్రాసు ప్రభుత్వపు వాణిజ్య పారిశ్రామిక డైరెక్టరువారికి, యీ ప్రకటన నుండి ఒక నెలలోపల దరఖాస్తు పెట్టవలెను, విలాసము, పూర్తిపేరు, ఆక్షేపణలు వాటి కారణములు వివరముగా తెలుపవలయును.

మద్రాసు ప్రభుత్వ వాణిజ్య పారిశ్రామిక డైరెక్టరువద్ద వ్యయముగాకూడా తమ ఆక్షేపణ విన్నవించవచ్చునని తెలుపడమైనది. ఆక్షేపణలున్నచో, వాటిని మద్రాసు కెథిడ్రిల్ రోడ్ సంబంధించిన మాకిన్ గ్రార్డెన్సులో విచారణ జరుపుదురు. తేదీ తరువాత ప్రకటింపబడును.

డైరెక్టరు

వాణిజ్య పారిశ్రామికశాఖ

మదరాసు ప్రభుత్వము

మెక్కేన్‌గార్డన్స్, కెథిడ్రల్ రోడ్డు, మద్రాసు

రూ. 1,000 పొందండి!

సునాయాసంగా ఆర్జించినట్లే మీరు ధ...లు పొంద గలుగుతారు. నేడే ఈ విలాసానికి వ్రాయండి—

CALICO SILK CO., Post Box 10
CALCUTTA-1.

The only shop for fitting Waterproof Watch Glass by Machine

చౌదరి అండ్ కో.

పార్కురోడ్డు : విజయవాడ.

అన్నిరకముల గడియారములు

1 సం॥ గ్యారంటిపై రిపేరు చేయబడును.

ఉచితము

మా ఫౌంటెన్ కళాలు, స్విస్ తయారు 1950మాడలు గడియారాలు ప్రచారంలోకి తెచ్చేదానికి మేము పదివేల డైరీ క్యాలెండరులు ఉచితముగా ఇవ్వదలచినాము. వెంటనే మాకు వ్రాసి డైరీని పొందండి

SWISS WATCH SUPPLIERS (A.P.M.)
Putlighar, Amritsar

నెరిసిన వెంట్రుకలకు ఔషధము

రంగు వేయనక్కరలేదు. ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమై యుండిన రు. 2-8-0. 3 at a time Rs. 6-8-0 మధ్యరకమై యుండిన రు. 3-8-0. 3 bottles at a time Rs. 9. పూర్తిగా యుండిన రు. 5/- 3 at a time Rs. 12/-.

Vijoy Laboratories (N 125)
P. O. Manoharpur (Singhbhum)

ఉబ్బసం మందు

వెంటనే జబ్బును పోగొట్టును. శాశ్వతమైన వుపశమనం మాత్రమే యిచ్చే యితర మందు వంటిదిగాదు ఈ మందు తీసుకొంటే తిరుగులేని ఉబ్బసము. ఊపిరితిత్తులజబ్బు; కడుపునొప్పి మూలవ్యాధులకునుగూడా ఎంతకాలంగా వున్నా తప్పక పోగొట్టును. ధర, రూ. 12/-.

కంటిలో పొరలు

(ఆపరేషన్ లేకుండా)

ముదిరినా, ముదరకున్నా, అతి వృద్ధులకు కూడా తప్పక పోవును. పడక పెట్టవలసిన పనిలేదు. ధర. రూ. 12/-. ఇంగ్లీషులోనే వ్రాయండి.

Himalaya Chemical Pharmacy,
(A.P.M.), HARDWAR (U.P.).

రైతు సోదరులారా: 3/5 హా. వ. "విస్కోన్‌సిన్" "Wisconsin" కిరోసిన్ ఇంజనులకు మీ ఆర్డర్లు బుక్కుచేయండి. స్టాకులో సిద్ధముగానున్నవి. 2½" పంపు.అవుట్‌ఫిట్ కూడా సప్లయి చేయబడును. 60 అడుగుల ఎత్తునకు యివి గంటకు 9000 గాలనుల నీరు తోడగలవు. మార్కెట్టులో అతి చౌకలయినవి. చాలాకాలము పనిచేయగలవి ఇతర వివరములకు

THE BRITISH & EASTERN ENGINEERING COMPANY,
16, General Patters Road, Madras-2.
Grams BRITEAST Phone, 84229

కావలెను

25% కమీషనుపై ప్రతీవూరా ఏజంట్లు కావాలి నెలకు రు 150 వరకు సంపాదించవచ్చు, నేడే కార్డు వ్రాయండి

INDIAN CORPORATION (A.P.)
UPPADA, East Godavari Dt

ఎరువుల వారోత్సవం

ప్రొద్దుటూరులో

ప్రొద్దుటూరు, అక్టోబర్ 2—

ప్రొద్దుటూరు మునిసిపల్ కమిషనర్ శ్రీ డి బి. వెంకట్రామన్‌గారు నేటి ఉదయం హైస్కూల్ భవనంలో కంపోస్టు ఎరువుల వారోత్సవం జరుపబడింది. ఎరువు సత్తువ తగ్గిపోకుండా చెయ్యడం కోసం తీసుకోదగు జాగ్రత్తలనుగురించి, భూములకు ఎరువులను సక్రమముగా వుపయోగించి యెక్కువగా పంటను పండించవలసిన పద్ధతులను గురించి చెప్పారు

శ్రీ వి. శేషాద్రిగారు చెత్త, చెదారం మున్నగు పదార్థంలోనుంచి ఏవిధంగా ఎరువును తయారు చెయ్యవచ్చునో తెలియజేశారు. వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటర్ శ్రీ సూర్యనారాయణ మూర్తిగారు ఎరువును తయారుచేసే విధానాన్ని గురించి, దాని వుపయోగాన్ని గురించి చెప్పారు.

కంపోస్టు ఎరువు ఉపయోగాన్ని గురించి, శ్రీ వెంగళాయ శర్మగారు ప్రసంగించారు.

బొల్లవరం, రామేశ్వరం, మోడమీదపల్లె కేంద్రాలలో ఎరువును తయారు చేసే ప్రదర్శనలకు సభ్యులందరునువచ్చి కార్యక్రమాన్ని జయప్రదంగా చెయ్యవలసిందిగా ప్రధానోపాధ్యాయులు శ్రీ యస్ యస్ రామస్వామిగారు పిలుపిచ్చారు

ఏలూరులో

ఏలూరు పురపాలక సంఘం యాజమాన్యాన రెండవతేదీ ఉదయం కౌన్సిల్ హాలులో పశ్చిమ గోదావరి జిల్లాకలెక్టర్ మిస్టర్ జే. పి. యల్ గ్విన్ కంపోస్టు వారోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించారు పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ శీర్ల బ్రహ్మయ్యగారు వనకోత్సవం చేశారు.

జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవంచేస్తూ గాంధీ మహాత్ముని జన్మదినోత్సవ సంవత్సరంలో కంపోస్టు వారం జరుపవలసిందిగా మన మద్రాసు ముఖ్యమంత్రి ఆదేశించడం సమంజసంగా వున్నదన్నారు. ఆయన ఈ సందర్భంలో పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఛైర్మన్ శ్రీ శీర్ల బ్రహ్మయ్యగారు ముఖ్యమంత్రి పంపిన సందేశాన్ని తెలుగులో చెప్పి కంపోస్టును ఎరువుగా మార్చవలసిన అవసరాన్నిగూర్చి ముచ్చటించారు.

జిల్లా జడ్జి శ్రీ ఏ. డి. తులసీరాం మొదలియార్, డిప్యూటి డైరెక్టర్ శ్రీ కచ్చపచ్చేశ్వరన్, జిల్లా స్పెషల్ వ్యవసాయశాఖాధికారి శ్రీ సి. హనుమంతరావు, జనాబ్ యం యం అడవీసాహెబ్, జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ వీరభద్రస్వామి, మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ గోపాలన్ నాయుడుగార్లు ముచ్చటించారు.

వైస్‌ఛైర్మన్ డాక్టర్ దుగ్గిరాల రాజశేఖరరావుగారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది.

ఒంగోలులో

2 వ తేదీ వుదయం ఒంగోలు తాలూకా ఆఫీసులో తహసీల్దార్ శ్రీ యం. జయానందంగారు జాతీయ జెండాను ఎగుర వేశారు. అనంతరం ఉండ్ర సుబ్బయ్యగారి పొలాలో, ఎరువులు తయారు చేసే విధానాన్ని తహసీల్దార్, సప్లయి ఆఫీసర్, తదితర వుద్యోగులు చూపించారు.

మొదట 20 ఘనగజముల గుంటను త్రవ్వి, అందులో పచ్చి ఆకులువేసి, అందుపై మట్టి పోశారు. అది ఏవిధంగా ఎరువుగా మారుతుందో తెలియజేస్పారు.

రేపల్లెలో

రేపల్లె తాలూకా తహసీల్దార్ శ్రీ యం సుబ్రహ్మణ్యంగారు రెండవతేదీని కంపోస్టు వార ప్రారంభోత్సవ సందర్భంలో పట్టణంలోని అధికార అనధికార ప్రముఖులను, తాలూకా ఆఫీసులో సమావేశపరచారు. జిల్లా మునసబు శ్రీ వి. రామిరెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. ప్రారంభంలో తాలూకా ఆఫీసు మీద జాతీయ జెండాను ఎగురవేశారు తహసీల్దార్ సమావేశ ప్రాముఖ్యాన్ని గురించి చెప్పారు ఎరువులు యెక్కువగా తయారుచేసే కొత్తపద్ధతులను గాంధీజయంత్యుత్సవ విశేషాన్ని గూర్చి అధ్యక్షులు శ్రీకాండూరి సీతారామయ్యగారు, శ్రీ దావలి శ్రీకృష్ణయ్యగారు, శ్రీ యస్. బాలకృష్ణ మూర్తి గారు. (అడిషనల్ డిమాన్‌స్ట్రేటర్) ఉపన్యసించారు. ఈ రెండవతేదీని తాలూకాలోని అన్ని ఫిర్కా కేంద్రాలలోను ఈ కార్యక్రమం జరుపబడింది.

బాపట్లలో

మద్రాసు ప్రభుత్వం ఆదేశానుసారం ఇక్కడ "కంపోస్టు" వారోత్సవం ప్రారంభించబడింది బాపట్లతాలూకా ఆఫీసులో తహసీల్దార్ శ్రీ యం లింగేశ్వరరావుగారి అధ్యక్షతను సభ జరిగింది ఎరువులను తయారు చేసే విధానాన్ని, వాటి ఉపయోగాలను పూర్తిగాపొందవలసినతీరును ఆయన తెలియజేస్పారు. తాలూకాలోని గ్రామాలను ఒక్కొక్క అధికారికి ప్రత్యేకంగా నిర్దేశించి ఎరువులను తయారు చేసే ప్రచారం సాగించడానికి ఏర్పాట్లు జేశారు

బిళినికొండలో

మదనపల్లెకు సమీపంలో వున్న బిళినికొండ గ్రామంలో కంపోస్టు ఎరువు వారోత్సవం జరిగింది మదనపల్లి తహసీల్దార్ శ్రీ రంగస్వామి పిళ్ళై అధ్యక్షతను ఉత్సవ కార్యక్రమం ప్రారంభించబడింది. బిళినికొండ కోఆపరేటివ్ సొసైటి కార్యదర్శి శ్రీ వెంకటనరసప్పగారు సదస్యులకు స్వాగతం చెప్పారు. వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటర్ శ్రీ హెచ్ సూర్యనారాయణ రావుగారు ఉపన్యసిస్తూ ఈ కంపోస్టు ఎరువులను తయారుచేసే విధాన్ని కంపోస్టు ఎరువు ప్రాశస్త్యాన్ని గూర్చి ఆయన చెప్పారు. పిమ్మట హెల్త్ ఇన్‌స్పెక్టరు శ్రీ శ్రీనివాసులుగారు మాట్లాడుతూ కంపోస్టు ఆరోగ్య విషయమునకే గాక, ఎరువుల అభివృద్ధికరమై పంటలభివృద్ధికికూడా ఉపయోగకరమనిచెప్పారు పిమ్మట అధ్యక్షులు ఉపన్యసిస్తూ, ఎరువువదార్థములను వృధాపోగొట్టక ఒకచోట చేర్చినచో అది అభివృద్ధి చెందుటయేగాక అధిక ఆహారోత్పత్తికి అది ఉపయోగ పడగలదని చెప్పారు పిమ్మట కంపోస్టు తయారుచేసే ఎల్లాలను పరిశీలించారు తేనీటివిందురోను, శ్రీ వెంకట నరసప్పగారి అభివందనాలతో కార్యక్రమం ముగిసింది.

నూనెవారిపల్లెలో

రాజంపేట సివారులోని నూనెవారిపల్లె గ్రామంలో కంపోస్టు వారోత్సవం రాజంపేట పంచాయితీబోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ చక్రవర్తిగారి అధ్యక్షతను జరుపబడింది.

శ్రీ. యం. శ్రీనివాసుల నాయుడుగారు ద్రవ్యంటినగుంట కంపోస్టు అను ఎరువులచే పింపబడింది ఈ సందర్భంలో అధ్యక్షులు ఉపన్యసిస్తూ "ప్రభుత్వం సూచనలను అనుసరించి ఎరువులకు రైతులే తయారు చేసుకున్నచో చైనా, జపాన్ దేశాలవలె మనంకూడా ధాన్యం సమృద్ధిగా పండించుకొని ఆహారం కొరత లేకుండా చేసుకోవచ్చునని శ్రీయుతులు మద్దిపట్ల రంగయ్యనాయుడు శ్రీనివాసులనాయుడుగార్లు వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటరుకూడా ప్రసంగించారు.

రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు సమావేశం

ధర్మవరంలో వ్యవసాయ పరిశోధక కేంద్రం ఏర్పాటు చెయ్యడానికి నిర్ణయం

బళ్లారి, అక్టోబర్ 3—

రాయలసీమ డెవలప్‌మెంటుబోర్డు నాల్గవసమావేశం హాస్పేటలో మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ హోలాహర్వి సీతారామ రెడ్డి గారి అధ్యక్షతను జరిగింది.

పరిశ్రమలశాఖ డైరెక్టర్ శ్రీయం. టి. రాజు గారు, పశుసంరక్షణశాఖ జాయింట్ డైరెక్టర్ మేజర్ మురారి, హైవేస్ చీఫ్ ఇంజినీర్ శ్రీ యం యస్. తిరుమల అయ్యంగార్, డెవలప్‌మెంటు కమిషనర్ మిస్టర్ జోసఫ్ రెడ్డి, అనంతపురం సర్కిల్ సూపరెంటెండింగ్ ఇంజినీర్ మిస్టర్ డి. పి జోగ్, కో-ఆపరేటివ్ సొసైటీల అడిషనల్ జాయింటు రిజిస్ట్రార్ శ్రీ కె ముద్దుకృష్ణ నాయుడు గారు, వ్యవసాయశాఖ డిప్యూటి డైరెక్టర్ శ్రీ ఆర్ సూర్య నారాయణ రావు గారు, శ్రీ అనంతా చారి (యం. యల్. ఏ) గారు, శ్రీ పి పార్థసారథి గారు (కోడూరు), శ్రీ యం. సుబ్బా రెడ్డి గారు (నంద్యాల) శ్రీ ఆర్. నాదముని రెడ్డి గారు, (చిత్తూరు), శ్రీ కె. వి నారాయణ రెడ్డి గారు (ప్రొద్దుటూరు), సమావేశానికి హాజరైనారు.

రాయలసీమలో విస్తారంగా వున్న ఎర్రనేలలో నేటివరకు పరిశోధన జరగనే లేదని, ఈ పని యేనాడో జరిగివుండవలసిందని 1951-52 ప్రణాళికలలో ఈ కార్యక్రమాన్ని చేర్చవలసిందని చెయ్యబడ్డ సూచనలపై చర్చ జరిగింది, రాయలసీమ అభివృద్ధికి పదేళ్ళపాటు ఏటా నాలుగువేల రూపాయలు ఖర్చు అవుతుందని, మొత్తం అయ్యే ఖర్చు 1,09,000రూపాయలు అని తెలియజెయ్యబడింది.

కొంత చర్చ జరిగిన పిమ్మట ధర్మవరంలో వ్యవసాయ పరిశోధక కేంద్రాన్ని స్థాపించడానికై నిర్ణయించారు. ఇందు నిమిత్తం ఒక గెజిటెడ్ సూపరెంటెండెంట్లు, ఒక మేనేజర్‌ను, పరిశోధనలో సహాయం చెయ్యడం నిమిత్తం మరి ముగ్గురిని నియమించవచ్చునని వారు సూచించారు.

రాయలసీమలోని పాలిటెక్నిక్ స్కూళ్లలో చదువుతున్న విద్యార్థులందరు పేదవారే కనుక వారందరికి స్టయిఫండు యివ్వవచ్చునని డెవలప్‌మెంటు కమిషనర్ సూచించారు. అయిదేళ్లవరకు వారందరికి స్టయిఫండు యివ్వడానికి అమోదించారు.

అనంతరం రాయలసీమలోని ప్రతిజిల్లాకు ఒక పారిశ్రామిక పాఠశాలను నెలకొల్పడం అవసరమన్న విషయాన్ని గురించి చర్చించారు ఇప్పుడు వున్న స్కూళ్ల ప్రయోజనం పూర్తిగా పొందిన తర్వాత ఆ విషయం ఆలోచించవచ్చునని నిర్ణయించారు.

రాయలసీమలో 15 ప్రాంతాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చెయ్యడానికి లోగడ నిర్ణయించబడ్డప్పటికీ యింతవరకు రెండు ప్రాంతాలకు మాత్రమే ఈ ప్రణాళిక అమలు జరుపబడిందనీ మిగిలిన 13 ప్రాంతాలకేగాక, ఎలక్ట్రిక్‌లైను సమీపంలో వున్న గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా ఏర్పాటు చెయ్యాలనీ తీర్మానం చేశారు.

కోళ్ళను పెంచడానికి హిందూపురం (అనంతపురం జిల్లా)లో ఒక ఫారం ఏర్పాటు చెయ్యడానికి ఆమోదిస్తూ మరొక తీర్మానం చేశారు.

హరిజనులకు గృహవసతికల్పించాలనీ పెన్నా నదిపై కల్విపల్లివద్ద లోగడ కొంత నిర్మించి నిలిపివేసిన వంతెన పని త్వరలో పూర్తి చెయ్యాలని తీర్మానాలు చేశారు

కడపజిల్లాలో వరదలవల్ల పాడైపోయిన రోడ్ల మరమ్మత్తులకు అయిదులక్షల రూపాయలు మంజూరు చేశారు. ప్రాజెక్టు ప్రాంతంలోని రోడ్ల అభివృద్ధి, నిర్వహణ బాధ్యత పూర్తిగా వహించడానికి తీర్మానించారు. తక్కిన ప్రాంతాలనుంచి రోడ్లను పరిశీలించి అత్యంత ముఖ్యమైన వాటినే అభివృద్ధికి సిఫార్సు చెయ్యవలసిందిగా హైవేస్ శాఖవారిని కోరారు.

మొక్కలను ఉచితంగా పంచిపెట్టి, మొక్కల పెంపకంలో ఏటా పోటీలు ఏర్పాటుచేసి, రెండు బహుమతులు నిర్ణయించి, పండ్ల మొక్కలను పెంచడానికి ప్రోత్సాహం కలిగించడానికి తీర్మానించారు

బోర్డు సమావేశం తిరిగి నవంబరు ఆరవ తేదీని జరుగుతుంది.

భైరవతిప్ప ప్రాజెక్టు

వెంటనే నిర్మించాలని రెవిన్యూ మంత్రికి మెమోరాండం

బళ్లారి, అక్టోబర్ 3—

శ్రీయుతులు యన్. యం శాస్త్రి, హెచ్. లింగారెడ్డి, జి నాగభూషణం, ఆర్. యస్. బసవన గౌడు, యన్. పంజీవరావు కె యల్. నరశింగ రావు గార్లతో కూడిన ఒక రాయబారవర్గం, రెవిన్యూ మంత్రి శ్రీ సీతారామ రెడ్డిగారిని, నిన్న మధ్యాహ్నం కలుసుకొని, భైరవతిప్పప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని కోరుతూ నివేదికను సమర్పించారు. ఆ ప్రాజెక్టు అనంతపురం, బళ్లారి జిల్లాలలో గల, రెండు తాలూకాలకు ప్రయోజనకారిగా వుండునని వివరించారు మంత్రిగారు, సావధానముగా ఆలకించి, ప్రాజెక్టు విషయమై అన్ని పరిశోధనలు పూర్తియైనావ్పు మంత్రివర్గంచే పరిశీలింపబడుతున్నదని, త్వరలోనే నిర్మాణం ప్రారంభింపబడుననీ ఆ తాలూకా ప్రజలకు ప్రాజెక్టువల్లా ఉపకరించగలదనే అంశం తాము పూర్తిగా గ్రహించినామని చెప్పారు.

ఏలూరులో వ్యవసాయ కూలీల మహాసభ జరిగినప్పటి చిత్రం

తెలుగునాడు

రాజమహేంద్రవరం

ఇక్కడ మార్కండేయస్వామి దేవాలయంలో గత సెప్టెంబరు 30 వ తేదీనుండి యీ నెల 3 వ తేదీవరకూ శ్రీ బూరాడ గున్నేశ్వరశాస్త్రిగారు శతావధానం జయప్రదంగా జరిపారు. శ్రీయుతులు అమరవాది నీలకంఠ, యజ్వసిద్ధాంతి, కస్తూరి రాఘవరామ చంద్రశర్మ, జంధ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రిగార్లు సభలకధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో నిన్న సాయంత్రం ఆలయ కమిటీవారు పౌరుల తరపున వసూలుకాబడ్డ 116 రూపాయలూ నూతన వస్త్రాలూయిచ్చి శతావధానిగార్ని సత్కరించారు. శ్రీమతి బత్తుల కామాక్షమ్మ చింతపెంట వెంకటరమణయ్య ప్రభృతులు కవిగారి ప్రతిభను గురించి మాట్లాడారు. శ్రీ పోతాప్రగడ మల్లికార్జునరావుగారి అభివందనలతో సభా కార్యక్రమం జయప్రదంగా పూర్తిఅయింది ఇందుకు తగిన ఏర్పాట్లన్నీ శ్రీ రంప శంకరశాస్త్రిగారు జరిపించారు.

కాళహస్తి

కాళహస్తిలో బీదల సహాయార్థం 1945 సంవత్సరంలో స్థాపించబడ్డ ధాన్యసంపత్ సంఘం అప్పుడు వసూలుచేసిన విరాళాలలో 3,000 రూపాయలు శ్రీ కాళహస్తి ఈశ్వరదేవాలయంకు విద్యుద్దీపాలు ఏర్పాటు చెయ్యడం నిమిత్తం విరాళమివ్వడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. 90 రూపాయలు అయిదణాల ఏడుదమ్మిడీలు హరిజన బీద విద్యార్థులకు పలకలు, పుస్తకాలు కొనియివ్వడానికి తీర్మానించారు.

గుడివాడ

గుడివాడ కళాశాల తెలుగు సారస్వత సంఘ ప్రారంభోత్సవం ఇటీవల కళాశాలా భవనంలో వైభవంగా జరిగింది. విద్యార్థులు, అధ్యాపకులు, పలువురు పురప్రముఖులు సభలో పాల్గొన్నారు. ప్రఖ్యాత రచయిత కృష్ణా పత్రికా సహాయ సంపాదకులు అయిన శ్రీ రావూరు వెంకట సత్యనారాయణరావుగారు ప్రారంభోత్సవం చేశారు. కళాశాల ఆంధ్రాధ్యాపకులు శ్రీ యర్రోజు మాధవాచార్యులుగారు సభకు అధ్యక్షత వహించారు.

విజయవాడ

విజయవాడ ఇస్లాం పేటలో ఫ్రీ ఇండియా యంగ్‌మన్స్ అసోసియేషను వారు సర్దార్ శ్రీ ముడుపిళ్ళ చిట్టిగారితో తెలుగు, ఉర్దూ ఇంగ్లీషు భాషలు నేర్పే రాత్రి పాఠశాలభవనాన్ని ప్రారంభోత్సవం జరిపించారు. తేనీటివిందు అనంతరం యువకవిరాజు శ్రీ పిల్లా వెంకటరత్న కవిగారు సభను ప్రారంభించారు హిందూ-మహమ్మదీయ యువజనులంతా యీ అసోసియేషన్ రూపంలో సామరస్యాన్ని పెంపొందించుకొని భాషాసేవకు ఉపక్రమించడం ముచ్చటగా వుందని శ్రీ చిట్టి గారు చెప్పారు. 13 వ వార్డు మ్యునిసిపల్ కౌన్సిలర్లు మిస్టర్ బెస్సీ, మిస్టర్ హకీం సాహెబు (అడ్వకేట్) జి. కొండలరావు, అబ్దుల్ ఖాదరు సువర్ణరాజుగార్ల ఉపన్యసించిన పిమ్మట ఎం, ఏ లతీఫ్ అభివందనములతో సభ ముగిసింది

సత్తెనపల్లి

శ్రీ అన్నం వెంకట నారాయణగారి అధ్యక్షతను సెప్టెంబరు 30 వ తేదీన జరిగిన పంచాయితీబోర్డు సాధారణ సమావేశంలో అస్సాం భూకంప నిధికి 500 రూపాయలు మంజూరు చేశారు గ్రామ మధ్యమున గంట స్తంభం నిర్మించాలనీ లైబ్రరీ భవన శంకుస్థాపనకు మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారిని ఆహ్వానించాలనీ నిర్ణయించారు.

ఒంగోలు

స్థానిక థియొసాఫికల్ సంఘ యాజమాన్యాన, డాక్టరు బిసెంటు వర్ధంతి జరిగింది శ్రీయుతులు భీమరాజు శ్రీవిశ్వాసరావు, పి. బాలాజీరావు గార్లు మరికొందరు డాక్టరు బిసెంటు మనదేశమునకు చేసిన సేవను గూర్చి ఉపన్యసించారు.

లేపాక్షి

లేపాక్షి ఉన్నతపాఠశాల సారస్వతసంఘం ప్రారంభోత్సవం జిల్లాకలెక్టరు శ్రీ సి వివేకానంద మూర్తిగారి అధ్యక్షతను గత 29 వ తేదీన పాఠశాలభవనంలో జరిగింది. విద్వాన్ సూర్యనారాయణశర్మగారు సంస్కృత సాహిత్యతురీలను శ్రీ విద్వాన్ యం రామారావుగారు ఆంధ్ర సారస్వతమును గురించి ఉపన్యసించారు. శ్రీ కల్లూరు సుబ్బరావుగారు నవ్యాంధ్రసాహిత్య రీతులను వివరించారు సారస్వతసంఘం అవసరాన్ని గురించి అధ్యక్షులు వివరించినపిమ్మట ప్రధానోపాధ్యాయుని వందనసమర్పణతో సభముగిసింది

పోలవరం

పోలవరం తాలూకాలోగల చేనేత కార్మికులు యావన్మంది అక్టోబర్ 1వ తేదీన శ్రీ మంత్రిప్రగడ పేర రాజారావుగారి అధ్యక్షతను సమావేశమై నూలుకోటాల సరఫరాయందుగల యిబ్బందులను గురించి చర్చించి ఒక తాలూకా సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు ఆంధ్రరాష్ట్ర వెనుకబడిన జాతుల కార్యవర్గ సభ్యులు శ్రీ గుమ్మళ్ల సుబ్బారావుగారిని ఈ సంఘానికి అధ్యక్షులుగాను శ్రీ ద్వారం మహాసందేశ్వరంగారిని కార్యదర్శిగాను అయిదుమందిని సభ్యులుగను ఎన్నుకొన్నారు.

కొవ్వలి

ఇక్కడ ఉన్నత పాఠశాలా ప్రధానోపాధ్యాయులగు శ్రీ బొచ్చా సత్యనారాయణ చౌదరి బి యిడి గారు కొవ్వూరు హైస్కూలునకు బదిలీ చెయ్యబడినసందర్భంలో వారికి హైస్కూలు కమిటీవారు ఈ నెల మూడవతేదీన వీడ్కోలు సన్మానం జరిపారు సమావేశమునకు శ్రీ అచంట రాధాకృష్ణమూర్తిగారు అధ్యక్షత వహించారు హైస్కూలు కమిటీ వారి తరపున శ్రీ వడ్లపట్ల వెంకట్రామయ్య చౌదరి, వుపాధ్యాయ సంఘం తరపున శ్రీ మద్దినేని శ్రీరాములు చౌదరి, విద్యార్థి సంఘం తరపున శ్రీ వల్లభనేని రాజారామమోహనరావు చౌదరిగార్లు, శ్రీవిద్యార్థినుల తరపున శ్రీమతి వడ్లపట్ల ప్రమీలాదేవి శ్రీని 'సత్యనారాయణగారి గుణగణాలను ప్రశంసించారు. పిమ్మట అల్పాహారవిందు జరిగింది.

తిరుపతి

తిరుపతి పురపాలక సంఘోన్నత పాఠశాల విద్యార్థుల తల్లితండ్రుల సంఘ సమావేశం శ్రీ తాళపాకం శేషాచార్యులవారి అధ్యక్షత క్రింద అక్టోబర్ ఒకటవ తేదీన జరిగింది. అందులో డా॥ పి. టి జగన్నాధరావుగారిని సంఘము తరపున, పాఠశాల సలహా సంఘ సభ్యులుగా యెన్నుకొన్నారు. డాక్టర్ జగన్నాధరావుగారు శ్రీ ఇద్దపుల్లయ్యగారు పాఠశాల అభివృద్ధి చెందుటలో అందరు శ్రద్ధవహించవలయునన్నారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. దేవాశీర్వాదంగారు వందనములు సల్పిరి.

మాచవరం

గత సంవత్సరం ముఖబుదురు శవారు మాచవరంలో గ్రామ పంచాయతి కోర్టుకు యెన్నికలు జరిగి తొమ్మిదిమంది సభ్యులు యెన్నుకోబడినారు అక్టోబర్ 5 వ తేదీన రివెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీ హనుమంతరావుగారి అధ్యక్షతన అధ్యక్ష యెన్నిక జరిగింది. శ్రీయుతులు వేజండ్ల నాగయ్య, యండూరి చల్లయ్యగార్లకు తీవ్రపోటీ జరిగింది అనంతరం శ్రీ వేజండ్ల నాగయ్యగారు అధ్యక్షులుగా యెన్నికయినట్లు ప్రకటించబడింది

నూతనాధ్యక్షుని గౌరవార్థం శ్రీ ... వెంకయ్య (బాపట్ల తాలూకా కిసాన్ ... అధ్యక్షుడు)గారు తేనీటి విందు చేసి శ్రీ నాగయ్యగారిని అభినందించారు.

బాపట్ల

బాపట్ల పంచాయతీబోర్డువారు నిర్మించిన పఠనాలయ గ్రంథాలయ భవనం ప్రారంభోత్సవం అక్టోబర్ 2 వ తేదీ సాయంత్రం శ్రీ మంతెన వెంకటరాజు (యం. ఎల్. ఏ)గారు జరిపారు ఈ సందర్భంలో పంచాయతీబోర్డు పార్కులో బహిరంగసభ జరిగింది. శ్రీ కనమల దేవదానం, (పంచాయతీబోర్డు అధ్యక్షుడు) సభాధ్యక్షత వహించారు శ్రీ వెంకటరాజుగారు మాట్లాడుతూ గ్రంధాలయ పఠనమందిరాల ప్రయోజనాన్ని అవుసరాన్ని వివరించారు శ్రీయుతులు ముప్పలనేని మాణిక్యాలరావు, వేదాంతం వాసుదేవరావు, వెలగపూడి సుబ్బారావు పంతులు, మాచవపెద్ది శాశిదానుపంతులు, ఇతర పురప్రముఖులు ఉపన్యాసాలు చేశారు. అక్టోబర్ ఒకటవతేదీ రాత్రి మెయిలు రైలు బండిలో దొంగతనంగా బియ్యపుమూటలను రవాణా సాగించుచున్న అయిదుగురిని, దొంగతనంగా బియ్యాన్ని రవాణా చేయుటను అరికట్టుటకు ప్రత్యేక డిప్యూటీ తహశీల్దార్ శ్రీ జి మనోహన్ అరెస్టుచేసి, సబ్‌జెయిలులో పెట్టారు

కమ్యూనిస్టు కల్లోలిత ప్రాంతాల పరిస్థితి

శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారి పరిశీలన

గుంటూరు, అక్టోబర్ 3—

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ లైజాన్ కమిటీ కార్యదర్శి శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు, ఎల్లాడు, వినుకొండ, సత్తెనపల్లి, నర్సరావుపేట తాలూకాలలో కమ్యూనిస్టుల దాడులకు గురి అయిన ప్రాంతాలలో రెండు రోజులు పర్యటన చేశారు. సత్తెనపల్లి తాలూకా కాంగ్రెస్ కార్యాలయంలోను, పిడుగు రాళ్ళ, జూలకల్లు దుర్గి, వినుకొండ తాలూకా కాంగ్రెస్ కార్యాలయాలలోను కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా కృషి చేస్తున్న కాంగ్రెస్ సేవకులను అనేకమంది గ్రామస్థులను శ్రీ లక్ష్మీనారాయణగారు కలుసుకుని పరిస్థితులను గురించి చర్చించారు కమ్యూనిస్టు ప్రమాద నివారణకు గ్రామాలలో కొత్తగా ఏయే ఏర్పాటులు జరిగినవో, పోలీసులు మునుపటికంటె అదనంగా ఏయే బందోబస్తుచర్యలు తీసుకున్నారో శ్రీ లక్ష్మీనారాయణగారు అడిగి తెలుసుకున్నారు ఆయన పోలీసు ఉన్నతాధికారులను సాడా కలుసుకొని తీసుకోదగు చర్యలనుగురించి చర్చించారు

కమ్యూనిస్టు ప్రమాదాన్ని నిర్మూలించడానికి ప్రజలను రక్షించడానికి తీసుకోవలసిన అన్ని చర్యలు తీసుకోబడుతున్నవని పోలీసు డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ లక్ష్మీనారాయణగారితో చెప్పి పోలీసులకు ప్రజాసహాకారం యితోధికంగా కావాలని అన్నారట.

హరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

వంగాయగూడెం సభలో శ్రీ కూర్మయ్యగారి వివరణ

ఏలూరు, అక్టోబర్ 1—

ఏలూరు వంగాయగూడెంలో నిన్న హరిజన దినోత్సవం క్రిందివిధంగా జరిగింది

ఉదయం ఏలూరు తాలూకా తహసీల్దారు శ్రీ పి వి రెడ్డినాయుడు, జిల్లా హరిజన వెల్‌ఫేర్ ఆఫీసరు శ్రీ టి వి కృపాదానంగార్ల యాజమాన్యం క్రింద సవర్ణ, హరిజన బాలబాలికలు కలిసిన ఊరేగింపు జరిగింది, శ్రీ గోపాలస్వామి ఆలయంలో ప్రార్థనలు తరువాత ఆటపాటల పోటీలు జరుపబడినవి.

సాయంకాలం హరిజనవాడయైన వంగాయగూడెంలో గొప్ప బహిరంగసభ జరిగింది జిల్లా కలెక్టరు మిస్టర్ జె పి. ఎల్. గ్విన్ సభకు అధ్యక్షతవహించారు.

ఉదయం ఆటపాటల పోటీలలో విజయం పొందిన హరిజన బాలబాలికలకు బహుమతులు ఒసంగబడినవి.

తరువాత శ్రీ వేముల కూర్మయ్యగారు ఉపన్యసిస్తూ, హరిజనాభివృద్ధికై మదరాసు ప్రభుత్వం చేసిన, చేస్తున్న కృషిని సమీక్షచేశారు. సాంఘికంగా హరిజనులు చాలామట్టుకు సవర్ణులతో పాటు పౌరస్వత్వ హక్కులను స్వేచ్ఛగా అనుభవిస్తున్నారనే చెప్పవచ్చునని, దేవాలయాలలోను, కాఫీ హోటళ్లలోను, నూతులలో నీళ్ళు తోడుకొనుటలోను, ఏ విధమగు ఆటంకాలు లేక సవర్ణులతోపాటు సమానంగా చూడబడుచున్నారనీ, ఆర్థికంగా మాత్రం ఇంకా హరిజనులు చాలా చిక్కులనెదుర్కొంటున్నారనీ, రాజకీయ బాధితులకు భూముల విచ్చుటవల్ల అదివరకు హరిజనుల అనుభవ భుక్తంలో ఉన్న పొలాలను ఊడలాగి కాంగ్రెసు నాయకుల కిచ్చుచున్నారనీ, హరిజనుల అభివృద్ధికై పాటుపడసిన కాంగ్రెసు నాయకులే యిటువంటి కృత్యాలకు గడంగుట శోచనీయమనీ, ముఖ్యంగా గుంటూరు, కృష్ణా, పశ్చిమ, తూర్పు గోదావరి జిల్లాలలో ఇట్టి పనులు విశేషంగా జరుగుచున్నాయని చెప్పారు

ఇదివరకు జిల్లాలకు అధికారులుగనున్న కలెక్టర్లు ఈ కాంగ్రెసు పెద్దలకు, శాసన సభ్యులకు లోబడిపోయి వారు ఏమిచేయమంటే అది చేయుడానికి సిద్ధపడ్డారనీ, ఈ సంగతి ప్రభుత్వ దృష్టికి తీసుకురాగానే ప్రభుత్వంకూడా ఇందలి సత్యాన్ని గుర్తించి నిష్పాక్షికంగా ప్రవర్తించే ఐ. సి. యస్. ఆఫీసర్లను ఈ నాలుగు జిల్లాలకు కలెక్టరుగా నియమించడానికి సంకల్పించిందనీ, దాని ఫలితంగానే ఈ సభకు అధ్యక్షత వహించినవారు ఈ జిల్లా కలెక్టరుగా రావడం సంభవించిందనీ, త్వరలోనే మిగతా ముఖ్య జిల్లాలకు కూడా ఐ సి. యస్. ఆఫీసర్లు నియమించబడుతారనీ, వారు అందరిని సరిసమానంగా జూచి, కాంగ్రెసు నాయకులమనీ, శాసన సభ్యులమనీ చెప్పుకొను మోమాటలకు తావియ్యక, న్యాయము ప్రసాదింపగలరని హరిజనులంతా కొంతకాలం ఓపిక పట్టాలనీ సలహా యిచ్చారు.

శ్రీ నక్కా చినవెంకయ్యగారు ఉపన్యసిస్తూ స్థానికంగా హరిజనుల యిబ్బందులను వివరించి తమ సహకారసంఘం ద్వారా వ్యవసాయ పనిముట్లు సంపాదించుకుందాలనీ, 7 ఎకరాల నివేశ స్థలమును ప్రభుత్వంవారు అక్వైయిర్ చేసి వెంటనే గ్రామస్థులకు ఇప్పించాలనీ కోరారు.

శ్రీ కొడుమంచి రామమూర్తిగారు హరిజనుల ఇక్కట్లనుగూర్చి ముచ్చటించి రేషన్ షాపులలో ఇస్తున్న బియ్యం బాగా లేదన్నారు.

జిల్లా నేషనల్ సేవింగ్సు ఆఫీసరు శ్రీ కె. భుజంగరావుగారు కాయకష్టంమీద ఆధారపడే హరిజనులు ముఖ్యంగా పొదుపును అలవాటు చేసుకొని తమ కష్టకాలంలో పనికివచ్చునట్లు తమ సంపాదనలో కొంతభాగమును ఎట్లు దాచుకొనవలెనో విశదీకరించారు

శ్రీ మంగలంపల్లి చంద్రశేఖర్, వకీలు జయ సూర్యనారాయణ జి వెంకటరెడ్డిగార్లు మాట్లాడిన పిమ్మట జిల్లా హరిజన వెల్‌ఫేర్ ఆఫీసరు శ్రీ టి యస్. కృపాదానంగారు మొత్తం ఉపన్యాసాలను సమీక్ష చేశారు.

అధ్యక్షులు కలెక్టరు తమకు చేసిన గౌరవమునకు ధన్యవాదము అర్పించి, ప్రభుత్వమునకు జాతి, మత, కుల విచక్షతలు లేవనీ, హరిజనులు ప్రభుత్వంయిచ్చే ప్రత్యేక సదుపాయాలను విరివిగా ఉపయోగించుకొని ఎక్కువగా విద్యావంతులు కావాలనీ హితబోధ చేశారు తనకు అందజేయబడిన అర్జీలను పరిశీలించి శక్తికొలది పూర్తి సహాయం చేయగలమని వాగ్దానం చేశారు

శ్రీ నక్కా చినవెంకయ్యగారి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసినది.

ఏజన్సీ ప్రాంతాలలో కొత్త పోస్టాఫీసులు

జంగారెడ్డి గూడెం, అక్టోబర్ 2—

కంకరరోడ్డు కూడా లేదనే పాటుతో నేటి వరకూ పోస్టలు సదుపాయములు లేక ఇబ్బంది ఎదుర్కొను ప్రజల సౌకర్యార్థం యీ గ్రామంకు 6 మైళ్ల దూరంలోవున్న బుటాయగూడెం లోను 14 మైళ్ళ దూరంలోవున్న దొరమామిడి లోను ఈ నెల మొదటి తేదీనుండి రెండు పోస్టాఫీసులు స్థాపించబడినవి, జయప్రదముగ పనులు జరుగుచున్నవి

పెనుగుదురు

తూర్పుగోదావరిజిల్లా, కాకినాడతాలూకా, పెనుగుదురు గ్రామంలో ఈ నెల 4 వ తేదీన కాకినాడ సబ్ డివిజనల్ పోష్టల్ యిన్‌స్పెక్టర్ శ్రీకూనవులి నరసింహశర్మగారు కొత్తగా పోస్టాఫీసును స్థాపించినారు ఈ పోస్టాఫీసు క్రింద పాతర్లగడ్డ గ్రామం కూడా చేర్చబడినది

బళ్లారిలో ఎనిమిది దుక్కుల వర్షం

బళ్లారి అక్టోబర్ 7—

నిన్న బళ్లారిలోను పరిసర ప్రాంతాలలోను ఎనిమిది దుక్కుల వర్షం కురిసింది సుమారు 20 నిమిషాల కాలంలో మూడు దుక్కుల వర్షం కురిసింది.

ఆంధ్ర విశ్వవిద్యాలయ రజతోత్సవం

కార్యకర్తల సంఘం నియామకం

వాల్తేరు అక్టోబరు 1—

1951 వ సంవత్సరానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం స్థాపించబడి 25 సంవత్సరాలు పూర్తి అవుతవి. 1951 వ సంవత్సరం డిసెంబరునెలలో స్నాతకోత్సవం జరిగేవారంలో విశ్వవిద్యాలయ రజతోత్సవం జరుపడానికి నిర్ణయించబడింది. ఈ సందర్భంలో గత జూన్ 16, 18 తేదీలలో జరిగిన సిండికేటు సమావేశంలో ఉత్సవ కార్యభారం వహించడానికి దిగువసభ్యులతో ఒకసంఘం నియమించబడింది.

ప్యాట్రన్: మద్రాసు గవర్నర్ భావనగర్ మహారాజా శ్రీ సర్ కృష్ణకుమార సింహ్‌జీ.

వైస్ ప్యాట్రన్: మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి. యస్. కుమారస్వామిరాజా

అధ్యక్షుడు జయపురం మహారాజా, ప్రోఛాన్సలర్ డాక్టర్ విక్రమ దేవవర్మగారు

ఉపాధ్యక్షులు: మద్రాసు విద్యా శాఖామంత్రి శ్రీ కె. మాధవ మీనన్, ఆర్థిక శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు, రెవిన్యూమంత్రి శ్రీ హోలాహర్వి సీతారామరెడ్డిగారు, స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు, మద్య నిషేధ శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు, డాక్టర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు (మైసూరు విశ్వవిద్యాలయం ప్రోఛాన్సలర్), సర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ (రష్యాలోని ఇండియా రాయబారి), హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి రాజమన్నార్, శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ (ఇండియా పార్లమెంటు డిప్యూటీస్పీకర్), శ్రీ ఆర్. బి రామకృష్ణరాజు (మద్రాసు లెజిస్లేటివు కౌన్సిల్ అధ్యక్షులు), డాక్టర్ పట్టాభిసీతారామయ్య గారు, శ్రీ టంగుటూరి ప్రకాశంగారు (యం యల్. ఏ.), ఆచార్య యన్ జి. రంగా (ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్ష), శ్రీ వి. రామకృష్ణగారు, (యం. ఏ. సి. ఐ ఇ ఐ సి యస్.) శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిగారు, శ్రీ గుంటూరు నరసింహారావుగారు (యం, యల్. సి) ఆంధ్రా ఛేంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు), శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు, బొబ్బిలి రాజా, విజయనగరం రాజా, పిఠాపురం రాజా మునగాల రాజా.

కార్యదర్శి, కోశాధికారి: డాక్టర్ వి. యస్. కృష్ణ (వైస్ ఛాన్సలర్).

సభ్యులు:- శ్రీయుతులు యస్ బి. పి. పట్టాభి రామారావు ఉయ్యూరు కుమారరాజా శ్రీయం. ఆర్. అప్పారావు బహదూర్, లక్కరాజు సుబ్బారావు కె వి. రమణయ్యనాయుడు, యం. వి. కృష్ణరావు, యస్. పార్థసారధినాయుడు, డాక్టర్ ఏ ఎల్ నారాయణ, లెఫ్టినెంటు కర్నల్ యం వి. రమణమూర్తి, అయ్యదేవర కాళేశ్వరరావు (యం యల్. ఏ), కుమార్ విద్యాధరసింగ్ దేవ్, శ్రీమతి అమ్మన్న రాజా (యం యల్. ఏ), ప్రొఫెసర్ కె రంగధామరావు (యూనివర్సిటీ కాలేజిప్రిన్సిపాల్) కె. వి గోపాలస్వామి (రిజిస్ట్రార్), యన్ యం. వై. శాస్త్రి (మునిసిపల్ కమిషనర్- బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్,) జె సత్యనారాయణ (సెక్రటరీ, ఆంధ్రా ఛేంబర్స్ ఆఫ్ కామర్స్), శ్రీమతి గుమ్మిడిదల దుర్గాబాయమ్మ, పి. యస్. నారాయణ ప్రసాద్, డాక్టర్ యం. వి రాధాకృష్ణరావు, జి వి. కృపానిధి, సి. వి. హనుమంతరావు (ఇండియన్ రివ్యూ సంపాదకుడు), యస్. శంభుప్రసాద్ (ఆంధ్రపత్రిక సంపాదకుడు), నార్ల వెంకటేశ్వరరావు ("ఆంధ్రప్రభ" సంపాదకుడు), న్యాపతి నారాయణమూర్తి ("విజయప్రభ" సంపాదకులు), శ్రీమతి వి. కామేశ్వరమ్మ, శ్రీమతి కడప రామసుబ్బమ్మ, దివాన్ బహద్దూర్ జి వి. శ్రీహరిరావు నాయుడు, కాటూరి వెంకటేశ్వరరావు ("కృష్ణా పత్రిక" సంపాదకుడు), కర్నల్ టి పి) రాజన్ (ఇండియా ప్రభుత్వం మిలిటరీసలహాదారు గార్లు

అస్సాం భూకంపనిధికి భూరి విరాళం

బందరు, అక్టోబర్ 2—

దివితాలూకా కోసూరు గ్రామపంచాయితీ బోర్డు ప్రెసిడెంట్ శ్రీ గుత్తికొండ వెంకటేశ్వరరావుగారు మరికొందరు గ్రామకాంగ్రెస్ పంచాయితీ సభ్యులు కలిసి గ్రామాధికారుల తోడ్పాటుతో నెల గత 23 వ తేదీని అస్సాం భూకంపనిధి సహాయార్థం గ్రామంలోని టూరింగుసినిమా హాలులో "శ్రీ కృష్ణ తులాభారము" నాటక ప్రదర్శనం ఏర్పాటు చేశారు

వసూలైన టిక్కెట్ల ధనము యావత్తూ రు. 1758-12-0 అస్సాము భూకంప నిధికిగాను ఢిల్లీకి ప్రధానమంత్రి నిధికి నిన్ననే మనియార్డర్ చేశారు నాటక ప్రదర్శనమునకు అయినఖర్చులు సుమారు 5 0/- యీ వసూళ్లనుండిగాక ఇతరత్రా సర్దుబాటు చేయబడినవి.

పిడుగు ప్రమాదం

కోసూరుగ్రామంలో గత నెల 28 వ తేదీన పొలములో మొక్కజొన్న కోసుకొనుటకు వెళ్ళిన దళవతిరావు వెంకటరాజు అను 23 ఏళ్ళ యువకుడు సాయంకాలము 6 గంటలకు పిడుగుపడి మరణించెను బంధువులకు యీ దుస్సంఘటన మరునాడు సాయంకాలంవరకు తెలియలేదు.

ఇంజన్లద్వారా సాగు సౌకర్యం

విజయవాడ, అక్టోబర్ 4—

ఆంధ్ర రాష్ట్ర రైతు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు యిలా తెలుపుతున్నారు

అధిక ఆహారోత్పత్తి అవసరమైన యీ తరుణంలో అనవసరంగా సముద్రమునకు పోవు నీటితో ఇంజన్లద్వారా సాగు చేసుకొనే సౌకర్యం కావలెనని వివిధ ప్రాంతాలనుంచి ప్రజలు కోరుతున్నారు "ఈ విషయమై పి డబ్ల్యు. డి. వారిని ఆలోచించి సహాయముచేయుటకు రాష్ట్ర రైతుకాంగ్రెస్ సంసిద్ధంగా వున్నది అట్టి సౌకర్యములు కావలసిన వారు ఏయే కాల్వలనీటితో ఎంత విస్తీర్ణం సాగుకాగలదోవివరములు తెలుపగోరుచున్నాము."

చూడండి! చదవండి!!
నేను లోకమునకు వెలుగునై యున్నాను; నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు గలవాడై యుండునని యేసు క్రీస్తు చెప్పెను. యోహా. 8; 12. ఈ లోకములో మనము పాపమను చీకటిలో చిక్కుబడి పరలోకపు త్రోవతప్పియుండగా, ఈసువర్తమానం ఎంతో ఆదరణ కలిగిస్తుంది. యోహా. 8; 12.

డెంటానిక్
ఆంటి-సెప్టిక్ పండ్లపొడి
ప్రతినిత్యం వాడడానికి శ్రేష్ఠమైనది.

పండ్లకు కాంతినిచ్చును
చిగుళ్లకు బలమునిచ్చును
నోటి దుర్వాసన పోగొట్టును
సువాసన కలిగించును
BENGAL CHEMICAL
Calcutta Bombay Kanpur
ఏజెంట్లు:-యస్ దేశాయిగౌండర్ & కో
41 బందరు వీధి, మద్రాసు.

బహిష్ఠు ఆగినదా! దేవీపిల్సు (రిజిస్టర్డ్)
ఏకారణమువల్లనైనను, యెన్ని నెలలుగా ఆగిన బహిష్ఠును గ్యారంటీగాను వెంటనే జారీ చేయును. నకిలీమందులు సేవించి మోసపోకండి. ధర రు 8/8 స్పెషల్ రు. 10/8 పోసుఖర్చు వేరు.
గర్భనిరోధం! సంతానము కోరని వారికి (స్పెక్ పిల్సు)
12 రోజులు సేవించిన శాశ్వతముగా 8 నం. లకు గర్భము కలుగదు. బహిష్టు అవుతుంటారు. (స్పెక్ జెల్లి) పెంపరిగా సంతానం కలుగదు. పిల్సు రు. 12/-, జెల్లి రు. 8/8/- (పోస్టేజీవేరు.
SEENU & COMPANY,
Post Box No 1638 (A) Madras-1.
(బ్రాంచి: 134, సీరంగూన్ రోడ్డు, సింగపూర్)
Ceylon Agent—
New Colombo Medical Stores, Colombo-11.

స్వల్ప పెట్టుబడిచే గొప్ప లాభాలను ఆర్జించే కుటీర పరిశ్రమలు
ప్రారంభించుడు
ఇటీవల ప్రచురించియుండు "మ్యాన్యూఫాక్చర్ ఇండస్ట్రీ" పుస్తకములో దాదాపు 70 విధములైన పరిశ్రమలు, సలహాలు, ముడిపదార్థాలు ... చోట్లు అమ్మకమునకు సంబంధించిన లాభముల గణనలు, యింకాయెన్నో కలవు.
వెల రూ. 3-2-0, పోస్టేజి అ. 0-7-0.
వివరములకు ఆంగ్లములో వ్రాయుడు
THE INDUSTRIAL BOOK PUBLISHING CO.,
P.B. No.: 1205.
(APM.), 1543, Lajpat Market, DELHI.

ఉచితము
ప్రసిద్ధిచెందిన బ్లాక్ ఆయిల్ నెం. 555 ను



దీనిని వాడడంవల్ల నెరసిన కురులు శాశ్వతంగా నల్లపడతాయి జుట్టు రాలిపోవడం ఆపడమే కాకుండా అందమైన నిడుపాటి ఉంగరాల జుట్టు పెరగడానికి తోడ్పడుతుంది బట్టతలను నివారించును మెదడుకు చల్లదనాన్ని చేకూర్చుతుంది సువాసన కలది ఒక సీసా వెల రూ. 1-15-0 లు పూర్తికోర్సు మూడు సీసాలు రూ 5-0-0 లు ఈ నూనెనుగురించి ప్రజలలో ప్రచారం చేసేందుకై మేము ఒక అందమైన ఫ్యాన్సీ గడియారాన్ని రెండు అమెరికన్ రోల్డుగోల్డు ఉంగరాలు, ఒక లాకెట్ చెయిను. ఒక సీసా కొనేవారికన్ని, మూడు సీసాలు కొనేవారికి 4 అందమైన ఫ్యాన్సీ చేతిగడియారాలు. 4 గాజులు 2 వుంగరాలు, పంపబడును. మీకు నచ్చక పోతే సొమ్ము వాపసు చేస్తాము
NAVJIWAN PHARMACY (APM)
Azadnagar, Amritsar,

మీకు కావలసింది పొందండి
లేదంటే బహుమానము రు 1000/-



ఏమి తోచకున్నా, ఇక్కట్టులో వున్నా, దుఃఖంలో వున్నా సరే భయపడవద్దు. మరియు పోయిన వస్తువులు రాబట్టు కొనేందుకు, పరీక్షల్లో ప్యాసైయ్యేందుకు, మీ కోరికలు చెల్లించుకొనుటకు, విరోధిని సాధించేందుకు, వెంటనే మా మాజిక్ ఉంగరానికి వ్రాయండి. దీనికి మాంత్రిక శక్తులు కలవు. విలువ అ 12/- 3 ఉంగరాలు రు 2/4/- ఉంగరం పనిచేయకుంటే రు 1,000/- బహూమానం
Shree Mahamuni Jyotish Ashram
A.R.M. Putli Garh, Amritsar.

రెండెడ్ల బండికి అగ్ని ప్రమాదం

పెద్దాపురం, సామర్లకోట మార్గమధ్యంలో సంఘటన

(మనవిలేకరి)

పెద్దాపురం, అక్టోబరు 3—

కాకినాడ నుంచి సామర్లకోట మీదుగా 40 కిరసనాయిలు డబ్బాలతో పెద్దాపురం వస్తున్న ఒక రెండెడ్లబండి మార్గ మధ్యంలో శ్రీ పాండురంగ స్వామి ఆలయం సమీపాన పరశురామ ప్రీతి అయింది.

బండిలో ఉన్న డబ్బాలలో నుంచి కిరసనాయిలు కారిపోతున్నదనే అనుమానంతో బండికి తగిలించి వున్న దీపపు బుడ్డి వెలుతురులో నుంచి సైకిలీని బండిఆసామి డబ్బాలను పరిశీలిస్తుండగా దురదృష్టవశాత్తు డబ్బాలపైగల కిరసనాయిలు చుక్కలకు దీపం అంటుకొనగా భగ్గుమన్నది. చూస్తుండగానే విప్పంటుకున్న డబ్బా నుంచి మంటలు రోడ్డుప్రక్క చెట్టుమీదికి కూడా ఎగప్రాకినవి. ఎలాగో బండి యెద్దు కాడి త్రాళ్లను త్రెంచుకొని ప్రక్కకు తప్పుకున్నాయి.

బండి ఆసామిమాత్రం ప్రాణరక్షణకై పదిగజాల దూరంవరకు పారిపోయి కాలుతున్న తన బండిని చూస్తూ అసహాయుడై కూర్చున్నాడు

కొంతసేపటికి వార్త తెలిసి పెద్దాపురం అగ్ని మాపకదళంవారు కారుమీద వచ్చి, అతి కష్టం మీద ఇసుకను, రసాయనిక ద్రవ్యాన్ని, పిమ్మట నీటిని చల్లి ప్రజ్వలిస్తున్న మంటలను చల్లార్చి మండబోతున్న చెట్టుకొమ్మల విప్పును ఆర్పి అధిక ప్రమాదాన్ని నివారించారు

ఒకచక్రం యిరుసు తప్ప బండి అంతా కాలిపోయింది. బండిలోగల కిరోసిన్ డబ్బాలన్నీ ఒక్క చుక్క నూనె మిగలకుండా అగ్నిదేవుని దాహం తీర్చాయి. బ్రతుకంతా అంధకారమయమైనట్లు భావించుకొని దేవిడిగా దుఃఖిస్తున్న బండి ఆసామిని పెద్దాపురానికి చేర్చేసరికి పుణ్యపుఋషులైన పలుగురు పెద్దమనుష్యులకు పెద్దలు దిగివచ్చారు.

ఈ సంఘటన మూలంగా పెద్దాపురం, సామర్లకోటలమధ్య నిరంతరాయంగా జరుగుతూండే బండ్లు, మోటార్ల రాకపోకలకు దాదాపు రెండు గంటలసేపు అంతరాయం కలిగింది.

కృష్ణ కాలువలో పడవ ప్రమాదం

(మన విలేకరి)

చీరాల, అక్టోబర్ 3—

కృష్ణకాలువలో గత శుక్రవారంనాడు జరిగిన ప్రమాదాన్నిగురించి ఈరోజున ఒకవార్త బోటు ప్రయాణీకులలో ఒకరివల్ల తెలుస్తున్నది. గుంటూరు వాస్తవ్యు (కృష్ణా పడమటి డివిజను, పి. డబ్ల్యు. డి.శాఖ) మినర్ హెడ్ సేడివిడ్, జూనియర్ అసిస్టెంటు ఇంజనీర్ కెప్టెన్ డి అంబ్రూస్, కొడవలూరు పెన్షన్ ఆఫీసర్ పి. పట్టాభి సీతారామయ్యగారు, చీరాల పి. డబ్ల్యు డి. కంట్రాక్టర్ యన్. వరదయ్యగార్లు స్టీమ్ బోటులో కొమ్మమూరు కాలువ (కృష్ణాకాలువ) లో గత శుక్రవారంనాడు ప్రయాణం చేస్తుండగా, బోటు తల్లకిందై సఱుగురు అప్పినప్పు మునిగిపోయారు కాని, అదృష్టవశాత్తు అగురు ఈదుకొని ఒడ్డుచేరినారు. వారందరు క్షేమంగా వున్నారు.

ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ తిరుమలరావుగారు కొవ్వూరు వచ్చినపుడు పశ్చిమ గోదావరిజిల్లా నాయకులు స్వాగతమిచ్చిన సందర్భంలో తీయబడిన ఫోటో

బీదా, బిక్కీ సౌకర్యంకోసమే కంట్రోల్సు అమలుజరపడం

డిప్యూటీ మంత్రి శ్రీ తిరుమలరావుగారి వివరణ

ప్రభుత్వంతో పూర్తి సహకారానికి ప్రజానీకానికి విజ్ఞప్తి

ఏలూరు, అక్టోబరు 5—

ఇండియా ప్రభుత్వ ఆహార ఉపమంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు నిన్న సాయంకాలం పశ్చిమ గోదావరిజిల్లాలో ఇతర గ్రామాల పర్యటన ముగించుకొని ఏలూరుకు వచ్చారు.

సాయంకాలం మునిసిపల్ ఆఫీసు ఆవరణలో పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ శీర్ల బ్రహ్మయ్యగారు మంత్రిని పుష్పమాలాలంకృతులుగ చేసి సన్మాన పత్రం సమర్పించారు సన్మాన పత్రంలో ధాన్య సేకరణ సందర్భంగా ఆడనపు జిల్లాలలో జరుగుతున్న అన్యాయాలను వివరించారు.

సత్వర ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి పూనుకొనాలని కోరారు.

రామపాద సాగర ప్రాజెక్టు నిర్మాణం విరిసివేయడం అన్యాయమని సూచించారు.

జిల్లా యువజన కాంగ్రెస్ సంఘం, ఏలూరు మిల్లరుల అసోసియేషన్, ఏలూరు బియ్యం పూల్ వర్తకుల సంఘాల తరఫున శ్రీ తిరుమలరావు గారికి స్వాగతపత్రాలు సమర్పింపబడినవి.

చైర్మన్ శ్రీ శీర్లబ్రహ్మయ్యగారు పురపాలక సంఘ సభ్యులను మంత్రిగారికి ఎరుక పరచిన పిమ్మట జరిగిన సభకు మదరాసు అసెంబ్లీ సభ్యులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు అధ్యక్షత వహించారు. శ్రీ సత్యనారాయణరాజుగారు తమ తొలిపలుకులలో శ్రీ మొసలికంటి తిరుమలరావుగారిని సభ్యులకు ఎరుకపరుస్తూ, వారి గుణగణాలను శక్తిసామర్థ్యాలను ప్రశంసించారు. జిల్లాలో కొల్లేరు స్కీము, యెర్రకాలువ, ఉప్పుటేరు మొదలగు స్కీములను త్వరగా పూర్తిచేయడానికి మంత్రిగారు కంకణం కట్టుకొన్నారని తెలిపారు.

స్వాగతపత్రాలకు సమాధానమిస్తూ శ్రీ తిరుమలరావుగారు ఇట్లా ఉపన్యసించారు.

"కంట్రోళ్లు రద్దుచేసితే నిస్సహ్యం అందరికి లభిస్తాయని కొందరి అభిప్రాయం. ఇది ఎంత వరకు సమంజసమో మనమంతా ఆలోచించాలి. కంట్రోళ్ళను తీసివేస్తే దేశానికి ముప్పు ఉన్నదని నేను ఘంటాపథంగా చెప్పుచున్నాను.

దేశం నాలుగు మూలలలోను తినడానికి తిండి లభించేటట్లు ప్రభుత్వం చూడాలి ప్రభుత్వానికి దేశమంతా ఒకటే అందుచేత ఒక ప్రాంతంలోవున్న అధిక నిల్వల ధాన్యమును లేని తరుగు ప్రదేశాలకు పంపి ప్రజలను రక్షించవలసిన అవసరం ప్రభుత్వమున కున్నది. ప్రభుత్వం కంట్రోళ్ళను అమలుపరచడం ఎంత ఖరీదైనా కొనుక్కొనే ధనికులకోసం కాదు. అనకాంలేక సస్తుండవలసిన బీదవారికోసం అని మనమంత గ్రహించాలి.

"నేటి కొరతకు మన అలవాటులో కలిగిన మార్పు కూడా ఒక కారణం.

"మన దేశం 6 కోట్ల టన్నుల బియ్యం పండే దేశం. ఇలాంటి దేశంలో ప్రతిఏడు మనకు 60 లక్షల టన్నుల బియ్యం లోటు వస్తున్నది. ఇందుకోసం 30 కోట్ల రూపాయల నష్టం భరిస్తూ 140 కోట్ల రూపాయల ఆహార పదార్థాలను ప్రభుత్వం దిగుమతి చేస్తోంది. ఒక వైపు అవినీతి, రెండవ వైపు వరుకుతక్కువ అయినప్పుడు కంట్రోల్సు తీసివేస్తే జరిగేదేమిటి?

"వ్యాపారస్థులు ఏకమై ధరలు పెంచివేస్తే నష్టపడేదెవరు? బీదవాడేకదా? కాబట్టి కంట్రోళ్ళు తీసివేయడంవల్ల దేశానికి ముప్పున్నదని మీరంతా గ్రహించాలి కంట్రోళ్ళు అమలుజరపడంలో లోపాలుంటే మనంఅంతా కలిసి సవరించుకోవాలి.

"ప్రభుత్వం బర్మానుంచి 175 లక్షలటన్నులు, ఈజిప్టునుంచి 145 లక్షల టన్నులు, నేపాల్ నుంచి 75 వేల టన్నుల బియ్యం దిగుమతి చేసుకొనడానికి ప్రయత్నిస్తున్నది.

"అధిక ఆహారోత్పత్తికిగాను కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పులిచ్చి అనేక ప్రణాళికలను అమలు జరుపుటకు తోడ్పడుతున్నది. ఇక రెండుసంవత్సరాలలో మనకు గల ఆహార కొరత తీరిపోవచ్చును.

"ఇక మీ జిల్లాలోగల చిన్నచిన్న ప్రాజెక్టుల నిర్మాణ విషయంలో ఆయా అధికారులతో నేను మాట్లాడినాను యెర్రకాలువ ప్రాజెక్టు కొల్లేరు, ఉప్పుటేరు మొదలగు స్కీముల విషయమై నేచేయదగినదంతా చేయడానికి ప్రయత్నిస్తాను. 50 వేల ఎగాయితు ఒకలక్ష టన్నుల బియ్యం వచ్చే మార్గాలు చూపిస్తే ఆ ప్రాజెక్టులకు నేను డబ్బు ఇప్పిస్తాను. దేశం ఆహార విషయంలో స్వయం సమృద్ధిని సాధించుకొన్నకాదు. ఈ కంట్రోళ్ళకు అవసరం వుండదని మనవిచేయుచున్నాను.

"రామపాదసాగరప్రాజెక్టు మనదేశంలోనిర్మాణం చేయబోయే పెద్దస్కీములలో ఒకటిగా వున్నది, కాని, దానిని పూర్తిగా వదలివేయబడలేదు. దాని నిర్మాణమున కగుఖర్చు 130 కోట్ల రూపాయలు అని అంచనా వేయబడినది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను బట్టి తాత్కాలికంగా ఆపుచేయబడినది.

"మనుష్యులకువలెనే దేశానికి కూడా జాతకమంటూ ఉంటుందని నానమ్మిక. జాతక రీత్యా ఆంధ్రదేశానికి మంచిరోజు లింకా రాలేదు. మన ఆంధ్రనాయకులలో ఒకరిమాటకు మరియొకరి మాటకు పొత్తు కుదరక పోవడం చేత ఆంధ్రరాష్ట్రం రాలేదు. ఆంధ్రరాష్ట్ర నిర్మాణం, మన చేతులలో ఉన్నపని. అచిరకాలంలోనే హైదరాబాదు సంస్థానంలోగల 9 తెలుగు జిల్లాలతోకూడిన ఆంధ్రరాష్ట్రం ఆవిర్భవించగలదని నమ్ముచున్నాను"

వైస్ చైర్మన్ డాక్టర్ దుగ్గిరాల రాజశేఖరరావుగారి వందన సమర్పణతో సభ సమాప్తి చెందినది రాత్రి శ్రీ తిరుమలరావుగారి గౌరవార్థము పశ్చిమ గోదావరిజిల్లా మర్చెంట్సు అసోసియేషన్ అధ్యక్షులు, పురపాలక సంఘ సభ్యులు అయిన శ్రీ కట్టా సుబ్బారావుగారు తమ గృహమున విందు చేశారు శ్రీ తిరుమలరావుగారు గత రాత్రి మెయిల్లో మదరాసుకు వెళ్లారు.

జిల్లాబోర్డు సన్మానం

శ్రీ తిరుమలరావుగారికి నిన్న సాయంకాలం పశ్చిమ గోదావరి జిల్లాబోర్డు తరఫున, ఏలూరులో బోర్డుభవనంలో సన్మాన పత్రం సమర్పింపబడింది వారి గౌరవార్థమై జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ మాగంటి సీతారామదాసుగారు జిల్లా సభ్యులు అల్పాహార విందిచ్చారు.

తరువాత మంత్రిగారు జిల్లాజడ్జి శ్రీ పి. డి తులసీరాం మొదలియారుగారి బంగళాకేగి ఆవరణలో స్వయంగా జడ్జిగారు పెట్టిన ఆహారవర్ధాల పంటలను, తోటను చూచి ఆనందించారు.

నవంబరు నెల మధ్యలో రాజ్ కోటలో గృహ, గ్రామీణ పరిశ్రమలకు, వ్యవసాయ పరిశ్రమలకు సంబంధించిన ఒక ఎగ్జిబిషన్ జరుగనున్నది.

అంధులకు సైకిలు ముచ్చట

తీర్చడానికి క్లబ్ స్థాపన

లీడ్స్, అక్టోబర్ 8—

అంధులకు సైకిలుత్రొక్కే ముచ్చట తీర్చడానికి, తాను స్వయంగా అంధురాలైన మిసెస్ బార్లెట్స్ పాయర్ ఒక క్లబ్బును స్థాపించనున్నది.

ఆవిడ ఇదివరకు ఎప్పుడూ సైకిలు త్రొక్కలేదు కాని, అంధులు సైతం సైకిలు త్రొక్కే ముచ్చటను ఎందుకు తీర్చుకోరాదని ఆవిడ అభిప్రాయం ఇద్దరికోసం ప్రత్యేకంగా నియమించబడే సైకిలుమీద ముందు కళ్లున్నవాడొకడు "హాండిల్ బార్" ను కంట్రోలు చేస్తూవుంటే ఈ "అంధుడు" వెనకాల కూర్చొని సైకిలును త్రొక్కుతాడట. ఈ క్లబ్బులో చేరడానికి అప్పుడే దాదాపు డజనుమంది అంధులు ముందుకు వచ్చారు.

బెంగుళూరు విమాన కంపెనీ సమ్మె

విరమణకై కార్మికుల నిర్ణయం

(మన విలేకరి)

బెంగుళూరు, అక్టోబర్ 7—

బెంగుళూరులో హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఫ్యాక్టరీ కార్మికులసమ్మె నేటితో విరమించబడినట్లు అధికార పూర్వకంగా ప్రకటించ బడింది. రేపు ఆదివారంనాడు సెలవు కనుక సోమవారం నుంచి ఫ్యాక్టరీ కార్మికులందరూ పనిలోకి రాగలరని భావించబడుతున్నది.

నేటి సాయంత్రం బెంగుళూరు కార్పొరేషన్ సరిహద్దులకు వెలుపల కార్మికసంఘం సర్వసభ్య సమావేశంలో జరిగిన నిర్ణయమే దీనికి కారణం, ఇంతటితో 18 రోజులనుంచి జరుగుతున్న సమ్మె విరమించబడ గలదు.

[illegible] బట్టల మిల్లు కార్మికుల సమ్మెకూడా విరమించ బడగలదట

బొంబాయి, అక్టోబర్ 7—

షోలాపూరునుంచి బొంబాయి బట్టల మిల్లు కార్మికులసమ్మె విరమించబడగలదని సూచనలు కానవస్తున్నవి.

రేపు సాయంత్రం బాద్రాలో టెక్స్ టైల్ మిల్లు కార్మికుల సమావేశం జరుగబోతున్నది ఈ సమావేశంలోనే సమ్మె విరమణకు అనుకూలంగా వారు తీర్మానించవచ్చునని భావించబడుతున్నది.

లేబర్ అప్పిలేట్ ట్రిబ్యూనల్ సోమవారంనాడు తీర్పు చెప్పగలదు ఈ తీర్పులో 1949 సంవత్సరానికిగాను ఇతర భత్యాలు, అలవెన్సులులేకుండా మూడు నెలల జీతాన్ని కార్మికులకు బోనస్ ఇవ్వాలని ట్రిబ్యూనల్ ప్రకటించగలదని కార్మికులు ఆత్మ దైర్యంగా వున్నారు ఇందువల్ల ఇంతకాలంగా సాగిస్తున్న సమ్మెను జయప్రదంగా విరమించ వచ్చునని వారు ఆశిస్తున్నారు.

శ్రీమతి శకుంతలా దేవి

బ్రిటిష్ టెలివిజన్ లో ప్రతిభా ప్రదర్శనం

లండన్, అక్టోబర్ 7—

బెంగుళూరు వాస్తవ్యురాలు గణిత శాస్త్రంలో నిధి, మహామేధావిని మిస్ శకుంతలాదేవి గురువారంనాడు టెలివిజన్ ద్వారా తన ప్రతిభా విశేషాలను బ్రిటిష్ ప్రజలకు విదితం చేసింది

అర్బుదాలు, నిర్బుదాలకు 4 వ ఘాతమూలం, అయిదవ ఘాతమూలం అడిగితే తడుముకోకుండా మూడు క్షణాల్లో సరియైన సమాధానాలు చెప్పి ప్రేక్షకుల మెప్పును పొందింది. మూడు సందర్భాలలో మాత్రం ఇచ్చిన అంకెలలో తప్పు ఉండడం చేత, ఏమీ సమాధానం చెప్పకుండా ఊరుకుంది. మారుమాట లేకుండా పృచ్ఛకుడు ఈమె వాదాన్ని ఒప్పుకున్నాడు.

ఆ తరువాత ఏ సంవత్సరంలో, ఏ తేదీ, ఏ రోజు అవుతుందో చెప్పడానికి తాను కనిపెట్టినసూత్రాన్ని పేర్కొని 1910, 1945, 1958 సంవత్సరాలలో కొన్ని తేదీలు ఏయే రోజులైనవో తెలియపరిచింది

శరణార్థుల స్థిరాస్తి అమ్మకం సౌలభ్యం

కరాచీ, అక్టోబర్ 7—

శరణార్థుల స్థిరాస్తి అమ్మకం, బదిలీలకు సంబంధించి ప్రస్తుతం అమలులోగల నిబంధనల గడువు అక్టోబరు 10వ తేదీతో అంతం కాగలదు కనుక ఆ గడువును మరొక ఆరు మాసాలవరకు పెంచుతూ నేడు పాకిస్తాన్ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు: నిర్ణయించడానికి మద్రాసు ప్రభుత్వం సమ్మతి

న్యూఢిల్లీ, అక్టోబరు 7—

చెన్నరాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలను నిర్ణయించడానికి ఆమోదించి, ఆ సంగతి ఇండియా ప్రభుత్వానికి మద్రాసు ప్రభుత్వం తెలియజేసింది.

వ్యవసాయ కార్మికులకు కనీసవేతన విధానాన్ని అమలుపరచడానికి పంజాబు, అస్సాం వింధ్య ప్రదేశ్, కూర్గు, మణిపూర్ రాష్ట్రాలుకూడా ఆమోదించినవి

కార్మికుల కనీస వేతన నిర్ణాయక చట్టాన్ని కేంద్ర ప్రభుత్వమే తయారుచేసినప్పటికీ దీనిని అమలు జరిపే విషయంలో రాష్ట్రప్రభుత్వానికే స్వాతంత్ర్య మివ్వబడింది

బెంగాల్, బొంబాయి, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి పెద్దరాష్ట్రాలు ఇంతవరకు ఆ స్కీము అమలుకు ఇంకా ఆమోదించలేదు.

ఇండియా ప్రభుత్వం 1948 వ సంవత్సరంలో చేసిన కనీసవేతనచట్టంలో వ్యవసాయ కూలీలకు కనీస వేతనాన్ని 1950 వ సంవత్సరం మార్చినెల లోగా నిర్ణయించాలని పేర్కొనబడింది

వ్యవసాయకూలీలకు సంబంధించినవరకు ఈ చట్టాన్ని అమలు జరపడం అత్యవసరమని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నది

ఇందుకు అవసరమైన లెక్కలను సేకరించడానికిగాను 800 గ్రామాలలో ఇండియా ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నది.

ఈ చట్టాన్ని అమలుజరపడానికి ఆమోదించిన వాటిలో చెన్నరాష్ట్రం కొత్తది. ప్రస్తుతం మద్రాసు ప్రభుత్వం 84 గ్రామాలలో ఇందుకు అవసరమైన లెక్కలను సేకరిస్తున్నది

ప్రతి గ్రామానికి నెలకు రెండురోజులు వెళ్లి వ్యవసాయ కూలీల స్థితిగతుల విచారణలో తగు సహాయం చేయవలసిందని రెవిన్యూ ఇన్ స్పెక్టర్లను ఆదేశించవలసిందిగా కలెక్టర్లకు ఉత్తరువులు జారీ చేయబడినవి ఈ విచారణలో సేకరించబడగల లెక్కలు వ్యవసాయ కూలీల కనీస వేతనాన్ని నిర్ణయించడానికి మాత్రమే గాక గ్రామీణ ఆర్థిక వ్యవస్థా స్వరూప నిర్ణయానికి ఉపకరించగలదట

ప్రతిపక్షం- ప్రజాస్వామ్యం పూర్తిగా వర్ధిల్లడానికి అత్యవసరమని జయప్రకాశ్ నారాయణ్ ఉద్బోధ

తణుకు, అక్టోబరు 4—

గడచిన మూడున్నర సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలన విస్మృతిపాతంగ సింహావలోకనం చేస్తే ప్రజాస్వామ్యం నిర్విఘ్నంగా అమలు జరుగుటకు బలమైనప్రతికూల రాజకీయపక్షంఏర్పడడం ఎంతైనా అవసరం ఉందని ప్రతిరాజకీయవేత్త అంగీకరించక తప్పదని తణుకు పురమందిరంలో పట్టణ సోషలిస్టుపార్టీ యాజమాన్యాన జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో అఖిల భారత సోషలిస్టునాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్ఘాటించారు. సభకు సుమారు అయిదువేల మందికి పైగా ప్రజలు పల్లెటూళ్లనుండి వచ్చారు

ఆంధ్ర సోషలిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తన సతీమణి శ్రీమతి ప్రభావతీదేవిగార్లతో ఆ త్రిలినుండి తణుకు విచ్చేసిరి. మార్గమధ్యమున రేలంగిలో ప్రజలు రు 116/- లు యిచ్చి అక్కడ సోషలిస్టుపార్టీ ఆఫీసుకు ప్రారంభోత్సవం జరిపించారు వెల్పూరులోకూడా జయప్రకాశ్ ను బ్యాండుమేళాలతో ఊరేగించి రు 116/- యిచ్చి సత్కరించారు.

తరువాత తణుకులో జరిగిన బహిరంగసభలో తాలూకా సోషలిస్టుపార్టీ తరఫున కామ్రేడ్ యర్రమిల్లి నరసింహారావుగారు ఘనమైన స్వాగతం చెప్పుచు ప్రజలందరు సోషలిస్టు కార్యక్రమం అవలంబించుటకు సిద్ధముగా ఉన్నారని నుడివారు. తణుకు ప్రజలు రు 200 లు. శ్రీ ముళ్లపూడి తిమ్మరాజుగారు రు 116 లు. పాలంగి గ్రామస్థులు రు 20 లు. సత్యవాడ గ్రామస్థులు రు 15 లు యిచ్చారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సన్మానపత్రాలకు సమాధానంచెప్పి కాంగ్రెసు ప్రభుత్వంలో సామాన్యప్రజల దుస్థితిని వర్ణించి రాబోవు ఎన్నికలలో అందరూ సోషలిస్టుపార్టీకి ఓటువేయాలని కోరారు. కమ్యూనిస్టుల దుష్కృత్యాలను నిరసించారు. శ్రీ చల్లా సూర్యనారాయణశర్మగారు జయప్రకాశ్ ప్రభృతులకు విందుచేశారు.

అందువలన మన దేశంలో బలీయమైన ప్రతిపక్షంగా సోషలిస్టు పార్టీని నిర్మించి వచ్చే ఎన్నికలలో దాని విజయానికి మీ వోటును, మీ శక్తిని వినియోగించాలని కోరారు, కమ్యూనిస్టు పార్టీవలె సాయుధ విప్లవంద్వారా ప్రభుత్వంను వశపరుచుకొనవలెనని అభిప్రాయపడరాదనీ, మన దేశానికి సాయుధవిప్లవంతో అవసరంలేదనీ వివరం చేశారు

ఈ సభకు డబ్ల్యు బి. వి. కాలేజీ ప్రిన్సిపాల్ గారు అధ్యక్షత వహించారు తాలూకా సోషలిస్టు పార్టీ తరపున రు. 630 జయప్రకాశ్ నిధికి సమర్పించారు.

పెనుగొండలో

సోషలిస్టు నాయకుడు కామ్రేడ్ జయప్రకాశ్ నారాయణ్ దంపతులు 5 వ తేదీ వుదయం యిచ్చటికి రాష్ట్ర సెక్రటరీ అన్నపూర్ణయ్య గారితో విచ్చేసినారు. యినుము పనిముట్ల సహకార సంఘంవారు వారికి విందుచేశారు. పిమ్మట సంత మార్కెట్టులో గొప్ప బహిరంగసభ జరుపబడెను పెనుగొండ పిర్కా పౌరుల తరఫున శ్రీ తంగిరాల కృష్ణానంద తిలక్ గారు స్వాగత పత్రం సమర్పించారు హార్డ్ వేర్ వర్కర్సు కో ఆపరేటివ్ సొసైటీ తరపున సంచరత్నాలు సమర్పించిన పిమ్మట జయప్రకాశ్ ఉపన్యసిస్తూ కాంగ్రెసు కమ్యూనిస్టు విధానాలను విమర్శించి రాబోవు ఎన్నికలలో ప్రజలందరు సోషలిస్టు పార్టీకే ఓటు చేయాలని కోరారు.

నర్సాపురంలో

శ్రీ జయప్రకాశ నారాయణ సతీ మణి ప్రభావతీ దేవితోను, శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారితోను కలిసి మొగలినుండి మాపట్టణం నిన్న మధ్యాహ్నం వచ్చారు. యిక్కడనుంచి ఈ జిల్లా పర్యటన ప్రారంభించారు. మధ్యాహ్నం పుష్పాల వారి దేవిడీవద్ద బహిరంగసభ జరిగింది, ఆ సభలో తాలూకా, పట్టణ సోషలిస్టు పార్టీవారు, స్థానిక తపాలా ఉద్యోగుల సంఘంవారు స్వాగత పత్రాలు శ్రీ జయప్రకాశ్ కు సమర్పించారు

స్వాగత పత్రాలకు సమాధానాలిస్తూ ప్రస్తుత రాజకీయ పరిస్థితులను జయప్రకాశ్ సమీక్షచేస్తూ, ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వం ప్రజలకు యెట్టి ఉపకారముల చేయలేకపోవుటయేగాక, ఉద్యోగులు లంచగొండులైనారని, ఆహార దినుసుల పంపకంలోనైతేనేమి జమీందారీ రద్దువిధానంలోనైతేనేమి చాల లోపములున్న కారణంవల్ల ప్రజలకు ఏమీ ఉపయోగకరముగా లేవని అందువల రానున్న ఎన్నికలలో సోషలిస్టు ప్రతినిధులను ఎక్కువగా శాసన సభలకు పంపమని హెచ్చరిక చేశారు

కమ్యూనిస్టుల విద్రోహకరసంఘాలను నిరసిస్తూ, మన వోటును మనము సద్వినియోగం చేయుటం మూలకముగానే పరిస్థితులను చక్కబెట్టుకోవలసిందనికూడా చెప్పారు రైతులకు ప్రస్తుతం ప్రభుత్వం యిస్తున్న ఋణాల సందర్భంలో నూటికి పది రూపాయల చొప్పున అధికార్లు లంచంగా మినహాయించుకొన్నట్లు తనతో చాలమంది చెప్పినందువల్ల ఈ దుస్థితి తొలగేట్లుయత్నం ప్రజలే చేయవలసిందని చెప్పారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కు సోషలిస్టుపార్టీ వారు రు 400 లు పార్టీ నిధిక్రింద యిచ్చారు వీరంతా ఇక్కడనుండి ఆచంట వెళ్లారు

జిన్నూరులో

జిన్నూరు, అక్టోబర్ 3—

3 వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు శ్రీ జయప్రకాశ్ నారాయణ సతీ సమేతంగా నర్సాపురం నుంచి యిచ్చటకు వచ్చారు ఆయనను జిన్నూరు సోషలిస్టు పార్టీవారు బండ్ల సంఘంవారు శ్రీ జయప్రకాశ్ నిధికి 116 రూపాయలు బహూకరించారు. శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇంగ్లీషులో ఉపన్యసించారు ఆయన ఉపన్యాసాన్ని శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు తెలుగులోకి అనువదించారు

'ఇండియాలో సాయుధ విప్లవం అవసరం?'

భీమవరం సభలో శ్రీ జయప్రకాశ్ అభిభాషణ

భీమవరం, అక్టోబర్ 6—

సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ సతీసమేతంగా నిన్నమధ్యాహ్నం రెండు గంటలకు యిచ్చటకు వచ్చారు. శ్రీ రామకృష్ణ ప్రకృతి చికిత్సాలయంవారు, మ్యునిసిపల్ కౌన్సిలర్ శ్రీ గన్నాబత్తుల గోవిందరావుగారు శ్రీ జయప్రకాశ్ దంపతులు అల్పాహార విందులు చేశారు

సాయంకాలం ఐదుగంటలకు మ్యునిసిపల్ కౌన్సిల్ ఏర్పాటుచేసిన సమావేశంలో అధ్యక్షుడు శ్రీ గ్రంధం వెంకయ్య నాయుడుగారు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కు సన్మానపత్రం సమర్పించారు.

తరువాత కాలేజీ మైదానంలో యేర్పాటు చెయ్యబడిన బహిరంగ సభలో శ్రీ జయప్రకాశ్ ఉపన్యసించారు స్వాతంత్ర్యం వచ్చిన పిమ్మట బీదప్రజల ఆర్థిక, సాంఘికాభివృద్ధికి కృషి చెయ్యడంలేదనీ, యిప్పుడు కాంగ్రెస్ పెట్టుబడిదార్ల, పర్గాల గుప్పిట్లో చిక్కుకున్నదనీ చెప్పారు

కమ్యూనిస్టుపార్టీ దోపిడీలు, లూటీలు హత్యలు, గృహదహనాలు, మున్నగు అమానుష కృత్యాలకు పూనుకున్నదనీ, వీటిని అణచుటకు కాంగ్రెస్ ప్రభుత్వం అమాయక ప్రజలమీద, ముఖ్యంగా కమ్యూనిస్టులు కానివారిమీద తన బలాన్ని ప్రయోగించుతున్నదనీ, ఆయన చెప్పారు ప్రభుత్వ వ్యతిరేకపక్షం లేనికారణంగా నిరంకుశత్వం ప్రబలిపోతున్నదన్నారు

ఈ సమయంలో మూడవ పార్టీగా సోషలిస్టు పార్టీ అవసరం ఎక్కువైనదనీ సోషలిస్టు పార్టీ అధికారంలోనికి రాగానే పెట్టుబడులు మొదలుగా స్వదేశ సంస్థానాలను, పెట్టుబడిదారీ విధానాన్ని రద్దుచేసి వ్యావసాయిక విప్లవం సాధించడానికి పూనుకుంటుందని చెప్పారు.

బ్లాక్ మార్కెట్టీరకు బెయిలు నిరాకరణ

గయ, అక్టోబర్ 7—

నిన్న బ్లాక్ మార్కెట్ వ్యాపారం సాగిస్తున్నారన్న ఆరోపణపై చేపలకు బేడీలువేసి నడి బజారులో నడిపించి కోర్టువరకు గొంపోబడిన ఉన్నతాధికారులైన ముగ్గురు వర్తకులను బెయిలు మీద విడుదలచేయడానికి గయ జిల్లా మేజస్ట్రేటు నిరాకరించాడు.

ఇండియానుంచి ముతక నూలు ఎగుమతి బంద్

ఇండియా ప్రభుత్వం విశదీకరణ

అహమ్మదాబాద్, అక్టోబర్ 7—

30 వ నెంబర్, అక్కడినుంచి కింది నెంబర్ గల నూలు ఎగుమతులు నిలిపివేయబడినవని అమెరికా నుంచి దిగుమతి అయిన పత్తి నుంచి తీయబడిన 66,000 బేళ్ళ నూలు చేనేత మగ్గాలకు సరఫరా చేయబడుతున్నదని అహమ్మదాబాద్ లో బట్టల ఫ్యాక్టరీలకు ఇండియా ప్రభుత్వం పారిశ్రామిక సరఫరా శాఖ తెలియజేసింది.

నూలు సరఫరా లేనందున కొన్ని ఫ్యాక్టరీలు మూసివేయవలసిన అవస్థ వచ్చిందని ఇక్కడి మిల్లులు తెలియజేయగా, అందుకు సమాధానంగా సప్లయి శాఖ పై విషయాన్ని తెలియజేసింది.

చెన్నరాష్ట్రానికి నూలు కోటా హెచ్చింపు

కమీషనర్ వాగ్దానం

మద్రాసు, అక్టోబరు 7—

చెన్నరాష్ట్రంలో నూలు సరఫరా తగినంతగా లేనందున ఏర్పడిన క్లిష్టపరిస్థితుల నివారణకై రాష్ట్రానికి నిర్ణయించబడిన అడ్ హాక్ నూలుకోటాను పెంచగలమని ఇండియా టెక్స్ టైల్ కమిషనర్ శ్రీ టి పి భారత్ హామీ నిచ్చాడు.

నేటి ఉదయం కంట్రోల్సు కమోడిటీస్ డైరెక్టర్, శ్రీ యస్. శివరామ్ తో చర్చించిన అనంతరం పై విధంగా శ్రీ భారత్ హామీ నిచ్చాడు.

చెన్నరాష్ట్రంలో ప్రస్తుతం నూలు సరఫరా పరిస్థితిని, బట్టల సరఫరా పరిస్థితిని టెక్స్ టైల్ కమీషనర్ కు శ్రీ శివరామ్ వివరించినాడని, ఆ సమస్యలో ఇప్పుడెంతటి తీవ్రరూపం దాల్చిందీ కూడా ఆయన స్పష్టం చేసినాడని తెలుస్తున్నది.

ప్రస్తుతం చెన్నరాష్ట్రంలో ఏర్పడిన గడ్డుపరిస్థితిని పూర్తిగా తొలగించడానికి అవసరమైనంత నూలు కోటాల కేటాయించడానికి వీలులేదని ఇండియా మొత్తంమీద నూలు సరఫరా పరిస్థితి కటకటగా వుండడమే దీనికి కారణమని టెక్స్ టైల్ కమిషనర్ వివరించినాడట.

ప్రస్తుతం చెన్నరాష్ట్రానికి 30,000 బేళ్ల నూలు కావాలని అంచనా వేయబడింది.

అదనంగా కావలసివున్న ఈ బేళ్లలోకనకుచేతనైనంత ఎక్కువకోటాను పంపించగలనని టెక్స్ టైల్ కమీషనర్ హామీ నిచ్చినట్లు తెలుస్తున్నది.

నూలు ధరల నిర్ణయం

మద్రాసు ప్రభుత్వం ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 6—

నూలు అమ్మకంలో లాభార్జన మేరకు ప్రభుత్వం క్రింది విధంగా పునర్నిర్ణయించింది:

(1) ప్రభుత్వంచే నియమితుడైనవారు, లేక [illegible] టెక్స్ టైల్ కమిషనర్ నిర్ణయించే ఫ్యాక్టరీ వద్ద రేటుపై నూటికి రూ. 1-8-0 (2) లైసెన్సు పొందివున్న వర్తకులు నూటికి రూ. 7-13-0 (3) మిల్లుఖనిడి పే. డిపోలు మార్కెట్ నెంబరు నూటివిని తక్కినవాటికి రూ 6-4-0 నూరవ నెంబరు మాటకు యితే రూ 12-8-0 అదనంగా వేసి ధర నిర్ణయించవచ్చు.

డిపోలు తప్ప తక్కిన వారు రవాణాఖర్చులు, అమ్మకం పన్ను కూడా విధించవచ్చు అయితే ఎట్టి సందర్భంలోనూ నూలుధర (లాభం, ఖర్చులు, అమ్మకం పన్ను కలుపుకొని) ఫ్యాక్టరీవద్ద ధరకంటె నూటికి రూ 12-8-0 మించరాదు

అక్టోబర్ ఒకటవ తేదీ మొంది ఈ ధరలు అమలులోకి వచ్చినవట.

ముఖ్యమంత్రితో హిందీ రాయబారుల చర్చ

మద్రాసు యూనివర్సిటీలో ప్రత్యేకశాఖకు వినతి

మద్రాసు, అక్టోబర్ 7—

హిందీ సాహిత్య సమ్మేళనం పరిషజ్జన ఇక్కడికి వచ్చిన సుహృద్భావ రాయబారవర్గం వారు నేటి ఉదయం మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామి రాజాగారిని కలుసుకోగా, దక్షిణాదిన హిందీకి మంచి భవిష్యత్తు కలదని ఆయన చెప్పినట్లుగా తెలుస్తున్నది.

దక్షిణాదిన హిందీ ప్రచారం సమస్యగురించి ముఖ్యంగా రాయబారవర్గం ముఖ్య మంత్రితో చర్చించినట్లు తెలుస్తున్నది.

ఈ సందర్భంలోనే వీరు తమిళనాడులో హిందీ వ్యతిరేకోద్యమం గురించికూడా చర్చించినట్లు తెలుస్తున్నది ఆ ఉద్యమాన్ని అంత లెక్కించవలసిన అవసరంలేదని ముఖ్యమంత్రి చెప్పినట్లు తెలుస్తున్నది.

సాయంత్రం విద్యా శాఖ మంత్రి శ్రీ కె. మాధవమీనన్ ను కలుసుకొని మద్రాసు యూనివర్సిటీలో హిందీ శాఖను ప్రారంభించాలని వారు కోరినట్లు తెలుస్తున్నది.

న్యూయార్క్ ప్రత్తి (డిశెంబర్)

న్యూయార్క్, డిశెంబర్ 7—

నేటి ఓపెనింగ్	....	40 81
నేటి క్లోజింగ్	...	40 79

1950 అక్టోబర్ 9 సోమవారం

వికృతినామ సంవత్సర

భాద్రపద బహుళ త్రయోదశి

ద్వాదశి రా॥ 10-12 గంటలవరకు

పుబ్బ నక్షత్రం పా॥ 6-46 గంటలవరకు

వర్జ్యం : రా॥ 1-46 మంచి 3-2' గంటలవరకు

తక్షణమే డెలివరీ!

దట్టమైన, విశ్వసనీయమైన, తక్కువ ఖర్చులో మెరీన్ డీజెల్ పవర్ నీకు కావలసినచో ఇదిగో— జనరల్ మోటార్స్ మెరీన్ డీజెల్ ఇంజన్లు ... సిలిండర్ యూనిట్లలో

నాణ్యపు విలువ తగ్గింపుకు పూర్వమున్న ఖరీదుకే

బొంబాయిలోని స్టాకునుండి లభించగలవు.

పూర్తి వివరములకు వ్రాయుడు:

జనరల్ మోటార్స్ ఇండియా లి.

ఫాక్ లేరి రోడ్, సివ్రి, బొంబాయి

GM GENERAL MOTORS DIESEL POWER

తక్కువ స్థలము పట్టకుండ, దట్టమైన డీసెల్ పవర్

గవర్నమెంటు రిజిష్టరు నెం. 45 అపూర్వ కానుక

రూ. 20,000 పైగా తప్పక గెలువండి

ప్రతి సరియైన సొల్యూషన్ కు	రూ 1000	గ్యారంటి.
ప్రతి మొదటి రెండు వరుసలు సరియైన సొల్యూషన్ కు	రూ 150	,,
ప్రతి మొదటి వరుస సరిఅయిన సొల్యూషన్ కు	రూ. 75	,,
ప్రతి మొదటి రెండు అంకెలు సరిఅయిన సొల్యూషన్ కు	రూ. 3	,,

సభ్యులకు: కరెక్టుగా రాబడిన సొల్యూషన్సుకు సంబంధములేకుండా పై బహుమతులు యివ్వబడును

ముగింపు తేది 21-10-50 ఫలితములు 2-11-50

ప్రవేశరుసుము :— ఒక్క ఎంట్రీకి రు. 1-0-0.

6 ఎంట్రీలకు రు. 5-0-0; 15 ఎంట్రీలకు రు. 10-0-0

45

ఈ గళ్లలో అంకెలువేసి, నిలువుగా, అడ్డముగా, అయిమూలలుగా ఏటు కూడినా 45 వచ్చేటట్లు ఉండవలెను ప్రతి అంకె ఒకమారే వాడవలెను మా కరెక్టు సొల్యూషన్ ది హిందూ బ్యాంకు కరూర్ లిమిటెడ్, బెంగళూరు సిటీలో డిపాజిట్టు చేయబడియున్నది. మనియార్డరు రశీదులు పోషరు ఆర్డరుతో ఎన్ని ఎంట్రీలైననూ తెల్లకాగితముపై వేసి పంపవచ్చును. అంకెలు, మీ పేరు, చిరునామా పెద్ద అక్షరములతో వివరముగా ఇంగ్లీషులో వ్రాయండి. మేనేజరు తీర్మానము ఆఖరు చట్టబద్ధమైనది. ఇతర నిబంధనలు మునుపటివలెనే

COMPETITION, NO. 4

GOLD MINE (A)

Neelakanta Buildings, Subendar Chatram Road, Bangalore City

"Indian Express" Press, Old Madras NARLA VENKATESWAR RAO at the Edited, Printed and Published by Club Compound, CLUB HOUSE Mount Road, Madras

10-10-50

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS ★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 236
8 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: మంగళవారం
10-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు 800097

సాంకేతిక శాస్త్రాల బోధనకై ప్రత్యేక విశ్వవిద్యాలయం

లాహోర్, అక్టోబర్ 8 — సాంకేతిక శాస్త్రాలను బోధించేందుకై ప్రత్యేకంగా ఒక యూనివర్సిటీని స్థాపించడానికి పాకిస్థాన్‌లో సన్నాహాలు జరుగుతున్నవి. రావల్పిండిలోనే ఈ విశ్వవిద్యాలయం అవతరించవచ్చు.

మాస్కోలోని ప్రసిద్ధ నృత్య కళా కేంద్రం

శ్రీ రాధాకృష్ణన్ సందర్శన

మాస్కో, అక్టోబర్ 7 — మాస్కోలోని ఇండియా రాయబారి శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారు తమ కుమారునితోను రాయబారి కార్యాలయోద్యోగులతోను నిన్న ప్రపంచ ప్రసిద్ధమైన సోవియట్ నృత్యకళా కేంద్రాన్ని దర్శించారు.

సరిహద్దు దాటి, ఉత్తర కొరియాలో అమెరికన్ సేనల ప్రవేశం

రెండుగంటలసేపు పురోగమనానంతరం ఉత్తరాదివారి తీవ్ర ప్రతిఘటన

బ్రిటిష్, ఆస్ట్రేలియన్ సైనిక దళాలు కూడా 38 వ అక్షాంశరేఖను దాటినట్టు వివరణ

వన్‌సాన్‌లో దాక్షిణాత్యుల ప్రవేశం

టోకియో, అక్టోబర్ 8 — అమెరికన్ సేనలు నిన్న తొలిసారిగా కొరియా పశ్చిమ కోస్తాకు సమీపాన క్యాసాన్ దగ్గర 38 వ అక్షాంశరేఖను దాటినవి. అమెరికన్ దళాలతోపాటు బ్రిటిష్, ఆస్ట్రేలియన్ సైనికులుకూడా ఈ పురోగమనంలో పాల్గొంటున్నారు.

రెండు గంటలపాటు అప్రతిహతంగా ముందుకు దూసుకపోయిన అమెరికన్ దళాలను ఉత్తర కొరియనులు ప్రచండంగా ప్రతిఘటిస్తున్నారు.

దక్షిణ కొరియనులు ఉత్తర కొరియా తూర్పు తీరంలోని వన్‌సాన్‌లో ప్రవేశించినట్లు యుద్ధరంగంనుంచి ఇక్కడకు చేరిన వార్తలు తెలుపుతున్నవి. అయితే, ఈ వార్తలు ఇంకా ధ్రువపడలేదు. అమెరికన్ సేనలు సరిహద్దుదాటినవని ప్యంగ్‌యాంగ్ రేడియోకూడా నేడు ప్రకటించింది.

క్యాసాన్ దగ్గర సరిహద్దు దాటిన అమెరికన్ సైనికదళాలపై ఉత్తర కొరియనులు ఎదురుముట్టడిని జరుపుతున్నారని, శుక్రవారంనాడు వన్‌సాన్, చున్‌చన్ రంగాలలో ఆరు మిత్రరాజ్యసమితి విమానాలు కూల్చివేయబడినవని కూడా ఈ ప్రకటన సూచిస్తున్నది.

తక్షణమే లొంగిపోవలసినదిగా ఉత్తర కొరియనులను హెచ్చరిస్తూ మెకార్థర్ సేనాని నేడు ఒక ప్రకటన చేశారు.

["ఆ ప్రకటనను విడిగా ప్రచురిస్తున్నాము—ఎడిటర్.]

అమెరికన్ ప్రథమ అశ్వికదళానికి చెందిన గస్తీదళాలే 38 వ అక్షాంశ రేఖను దాటి పురోగమిస్తున్నవి.

శరణాగతులు కావలసినదిగా ఉత్తర కొరియన్లను హెచ్చరిస్తూ మెకార్థర్ సేనాని ప్రకటన చేసిన నాలుగు రోజులకు పిమ్మట 38 వ అక్షాంశ రేఖను దాటి ముందుకు పోవడానికి మెకార్థర్ సేనానికి అధికారమిస్తూ మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానించిన కొన్ని గంటల అనంతరమే ఇవి సరిహద్దు దాటినవి.

బ్రిటిష్, ఆస్ట్రేలియన్ సైనికులు సోల్ నగరానికి ఉత్తరంగా కేంద్రీకరించబడుతున్నారని ఒక బ్రిటిష్ సైన్య ప్రతినిధి అన్నారు.

వన్‌సాన్ పట్టణానికి దక్షిణంగా పది మైళ్ళ దూరంలోని మంద్రి నదీతీరంలోని ఉత్తర కొరియన్ రక్షణశ్రేణులపై దక్షిణ కొరియనులు ముట్టడి ప్రారంభించడంతోనే వన్‌సాన్ యుద్ధం ప్రారంభమైంది.

ఉత్తర కొరియాలో ప్యంగ్‌యాంగ్‌కు తరువాత పెద్ద పట్టణం ఇదే.

ఉత్తర కొరియన్ బలాలు ఈ పట్టణానికి ఉత్తర, పశ్చిమ దిశలలో ఉపసంహరించబడుతున్నట్లు మిత్రరాజ్యాల పర్యాలోకన వైమానికులు తెలుపుతున్నారు.

వన్‌సాన్‌కు వెలుపల కొన్ని మైళ్ల దూరంలోని మైదానం దగ్గర ఒక ఉత్తర కొరియన్ దళం శతఘ్నులను, టాంకు విధ్వంసక శతఘ్నులను ఏర్పాటు చెయ్యడంవల్ల దక్షిణ కొరియనులు హప్ కాం దగ్గర తొమ్మిది గంటలపాటు ఆగవలసి వచ్చింది. దక్షిణ కొరియన్‌లు ఉత్తరాది సేనల టాంకు విధ్వంసక శతఘ్నులను నాలుగింటిని ధ్వంసంచేసి, రెండింటిని వశపరచుకున్నారు.

గత 48 గంటలలోను మిత్రరాజ్య సైన్యాలు మరి 1,000 మంది ఉత్తరకొరియనులను ఖైదీలుగా పట్టుకొన్నవని, దీనితో ఇప్పటికి ఖైదీలుగా చిక్కినవారి సంఖ్య 60,000 అని మెకార్థర్ సేనాని ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

ఇంతవరకు ఉత్తర కొరియనులనుంచి పట్టుబడిన యుద్ధసామగ్రిలో 158 టాంకులు—చాలామట్టుకు రష్యాలో తయారైనవి. 250 శతఘ్నులు, 440 మరతుపాకులు, కొన్నివేల రష్యన్ లేక జాపనీస్ తుపాకులు కలవనికూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

ఉత్తర కొరియన్ సైనిక కార్యాలయం ప్రకటన

ఉత్తర కొరియన్ ప్రజాసైన్యం అన్ని రంగాలలోను సంఖ్యలో తమకంటె అధికంగా వున్న అమెరికన్ సిమ్మన్‌రీ సైన్యాలతో భీషణ రక్షణ యుద్ధాలను చేస్తున్నవని, యుద్ధరంగాల పరిస్థితిలో ముఖ్యమైన మార్పు లేమీలేవని ఉత్తర కొరియన్ సైనిక ప్రధాన కార్యాలయం వార్తను ఉటంకిస్తూ మాస్కో రేడియో నేడు ప్రకటించింది.

కొరియాకు సహాయం

కొరియాకు వెంటనే గోధుమ, బార్లీ, చక్కెర, ఉప్పు, వస్త్రాలు, మందులు సాయం చెయ్యవలసినదని శరణార్థి సంఘంలోని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ వారెన్ ఆస్టిన్ నిన్నరాత్రి వషింగ్‌టన్‌నుంచి మిత్రరాజ్యసమితి రేడియోలో ఒక విజ్ఞాపన చేశారు.

సోల్‌లోని బ్రిటిష్ పౌరులు

ప్యంగ్‌యాంగ్‌కు కొనిపోబడినారట

లండన్, అక్టోబర్ 8 — ఇదివరలో సోల్‌నగరాన నివసించే నలుగురు బ్రిటిష్ పౌరులు మిత్రరాజ్య సైన్యాల పునః ప్రవేశానికి కొన్ని వారాలకు ముందుగానే ప్యంగ్‌యాంగ్‌కు కొనిపోబడినారని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయ ప్రతినిధి అన్నారు.

వీరి పేర్లు బిషప్ కూపర్, సాల్వేషన్ సైన్యానికి చెందిన కమాండర్ లార్డ్, హంట్, క్లేర్ అని కొరియాలోని బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ ఏ. పి. ఆడంస్ తెలియజేశాడని కూడా ఈ ప్రతినిధి అన్నారు.

కొరియా ప్రజలకు ఆరోగ్య విషయమై సహాయం చెయ్యడానికి ప్రపంచ ఆరోగ్యసంస్థ కొన్ని అయిదు జట్టులను నియమించినట్లు ఆ సంస్థ ఆగ్నేయ ఆసియాశాఖ నేడు ప్రకటించింది.

మిత్రరాజ్యసమితికి పాకిస్థాన్ ముస్లింలీగ్ కార్యవర్గం వినతి

కరాచీ, అక్టోబర్ 8 — కాశ్మీర్‌లో సాధ్యమైనంత త్వరలో నిష్పాక్షికమైన స్వతంత్రమైన ప్లెబిసైట్‌ను ఏర్పాటుచేయవలసిందని పాకిస్థాన్ ముస్లింలీగ్ కార్యవర్గం మిత్రరాజ్యసమితికి విజ్ఞప్తిచేసింది.

కాశ్మీర్ సమస్యపై డిక్సన్ నివేదికను తీవ్రంగా విమర్శిస్తూ ముస్లింలీగ్ కార్యవర్గం తయారుచేసిన తీర్మానం నేడు జనరల్ కౌన్సిల్ ఆమోదానికి ప్రతిపాదించబడగలదు. లియాఖత్ అలీఖాన్ కూడా ఈ సమావేశానికి హాజరవుతారు.

అనంతరం వర్కింగ్ కమిటీ చేసిన ఈ తీర్మానాన్ని లీగ్ కౌన్సిల్ ఆమోదించింది.

పాకిస్థాన్ ముస్లింలీగ్ కౌన్సిల్ సభలో రభస

లీగ్ పార్లమెంటరీ బోర్డు అధ్యక్షుడుగా కూడా లియాకత్ ఆలీ వ్యవహరించగలడట

కరాచీ అక్టోబర్ 8 — చౌదరి ఖలీకుజ్జమాన్‌స్థానే పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ పాకిస్థాన్ ముస్లిం లీగ్ అధ్యక్షుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డాడు. (ఈ వార్తను "ఆంధ్రప్రభ" నిన్ననే ప్రకటించింది. ఎడిటర్.)

అగస్టు 13 వ తేదీని కరాచీలో తన ఇంటిముందు కొంతమంది శరణార్థులు ప్రదర్శనలు జరిపినందుకు అసమ్మతి సూచకంగా చౌదరి సాహెబ్ పాకిస్థాన్ లీగ్ అధ్యక్ష పదవికి రాజీనామా ఇచ్చిన సంగతి పాఠకులకు విదితమే.

నేటి ఉదయం జరిగిన పాకిస్థాన్ ముస్లిం లీగ్ జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంలో పంజాబ్ ముస్లిం లీగ్ మాజీ అధ్యక్షుడు మియా అబ్దుల్ బారీని బలవంతంగా వేదికమీదనుంచి దింపివేయవలసి వచ్చింది. అప్పుడు మూడు నిముషాల సేపు సభలో కలకలం జరిగింది.

లీగ్ కౌన్సిల్ నేటి సమావేశానికి చౌదరి ఖలీకుజ్జమాన్ హాజరుకాలేదు. ముస్లిం లీగ్ ఉపాధ్యక్షుడు మౌలానా అబ్దుల్లా అల్కాఫీ అధ్యక్షత వహించాడు. ఈ సమావేశానికి పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తు అధ్యక్షుడు తమీజుద్దీన్ అక్రంఖాన్ కేంద్రప్రభుత్వ మంత్రులు రాష్ట్రాలప్రధానులు లియాకత్ అలీఖాన్‌తోసహా 400 మంది సభ్యులు హాజరయ్యారు.

మంత్రులు ముస్లింలీగులో పదవులను నిర్వహించరాదని ఉన్న లీగ్ నియమావళిని ముందుగా ఈ జనరల్ కౌన్సిల్ సవరించింది. అందువల్ల ఏకకాలంలో పాకిస్తాన్ ప్రధాని పదవిని, ముస్లిం లీగ్ అధ్యక్షపదవినికూడా నిర్వహించడానికి మిస్టర్ లియాకత్ అలీఖాన్‌కు అవకాశం కలిగింది. లీగ్‌కు ఇప్పుడు అధ్యక్షుడుగా ఎన్నుకోబడినందున మిస్టర్ లియాకత్ అలీఖాన్ ఎక్స్ అఫిషియో హోదాలో లీగ్ పార్లమెంటరీ బోర్డుకు అధ్యక్షుడుగా వ్యవహరిస్తారుకూడా.

ఈ సవరణను ప్రతిపాదించబడి, బలపరచబడి ఆమోదించబడినట్లు అధ్యక్షుడు ప్రకటించిన వెంటనే మిస్టర్ అబ్దుల్ బారీ వేదికమీదకు వచ్చి తాను ఈ సవరణను ప్రతిఘటించ దలచుకున్నానన్నారు. అంతట మిస్టర్ బారీ ఇట్లు చేయడానికి వీలులేదని అధ్యక్షుడు రూలింగ్ ఇచ్చాడు. వెంటనే సభలో కొంత కలకలం జరిగింది. పెద్ద పెట్టున వివాదాలు జరిగాయి అంతట ముస్లింలీగ్ నేషనల్ గార్డులు బారీని బలవంతంగా వేదికమీదనుంచి బయటకు తీసుకుపోయారు.

చివరకు ఎల్లాగైతేనేమి ఈ సవరణను ప్రతిఘటించడానికి మిస్టర్ బారీకి అవకాశం ఇవ్వబడింది. ఈ సవరణను తిరిగి వోటుకు పెట్టగా అధిక సంఖ్యాకులచే ఆమోదించబడింది అయిదుగురు మాత్రం వ్యతిరేకంగా వోటు చేశారు

ఈ సవరణను ప్రతిఘటిస్తూ మిస్టర్ బారీ ఇలా ఉపన్యసించాడు.

"పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీ

(మిగతా 2 వ పేజీలో)

బందరులో బియ్యం నిండుకొన్నవట — ఇప్పటికి మూడురోజులుగా

బందరు, అక్టోబరు 8 — బియ్యం సప్లయి కానందున నిన్న కృష్ణాజిల్లా ముఖ్య పట్టణమైన బందరులో చిల్లరగా బియ్యం అమ్మే దుకాణాలన్నీ మూతపడి వున్నాయి.

మొన్న శనివారంతో అంతమైన వారంలో కూడా ప్రజలకు అయిదు రోజుల బియ్యం మాత్రమే సప్లయి చేశారు.

జిల్లాలో ఇతధాన్యం సేకరించే అవకాశాలు ఏమీ కనపడనందున పశ్చిమ గోదావరి జిల్లానుంచి కృష్ణాజిల్లాకు కొంత బియ్యం పంపడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

ఇండో-పాకిస్థాన్ వివాదాలు

పరిష్కారకు ప్రతిపాదనకు పాకిస్థాన్ ముస్లింలీగ్ ఆమోదం

కరాచీ అక్టోబర్ 8 — ఇండియా, పాకిస్థాన్ దేశాలు రెండూ తమ వివాదాలను పరిష్కరించుకోవడానికి పాకిస్థాన్ ప్రభుత్వం చేసిన సూచనను బలపరుస్తూ పాకిస్థాన్ ముస్లింలీగ్ సెంట్రల్ కౌన్సిల్ నేడు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

మిస్టర్ లియాకత్ అలీఖాన్ అధ్యక్షత వహించారు.

ఆ తీర్మానంలో ఇలా ఉంది. "విభిన్నమైన గడువులోగా, ఇండియా, పాకిస్థాన్‌ల మధ్య ఏర్పడిన వివాదాలు సంప్రతింపుల ద్వారా గాని, మధ్యవర్తి ద్వారాగాని పరిష్కారం కాని యెడల అట్టి వివాదాలు ఒక నిష్పాక్షికమైన పరిష్కారానికి ప్రతిపాదించబడాలని పాకిస్తాన్ ప్రభుత్వం చేసిన సూచన ప్రపంచశాంతికి ఎంతో ప్రధానమైనది."

న్యూఢిల్లీ, అక్టోబర్ 8 — పశ్చిమ బెంగాల్, అస్సాం, తూర్పు బెంగాల్ రాష్ట్రాలలో ముస్లిం, హిందూశరణార్థులు వదలివేసి వచ్చిన ఆస్తులపరిపాలనగురించి చర్చించేనిమిత్తమై ఇండో-పాక్ మైనారిటీ మంత్రులు విశ్వాస్, మాలిక్‌లు అక్టోబర్ 12 వ తేదీన కలకత్తాలో సమావేశం కానున్నారు. ఈ సమావేశాలలో నిర్ణయాలు జరుగగానే పాటి ప్రకారం ఉభయ కేంద్ర ప్రభుత్వాలు ఆర్డినెన్సులను ప్రకటించగలవు.

కొరియా కమీషన్‌లో సభ్యత్వాన్ని ఇండియా నిరాకరించినందుకు ఆశ్చర్యం

న్యూయార్క్, అక్టోబర్ 8 — మిత్రరాజ్యసమితి సైన్యాలు కొరియాలో 38 వ అక్షాంశరేఖను దాటి పురోగమించడానికి ఇండియా తీవ్రంగా ప్రతిఘటించడమేమి, కొత్త కొరియన్ కమిషన్‌లో సభ్యత్వం స్వీకరించడానికి అది నిరాకరించడమేమి పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధివర్గాలలో చాలామందికి విశేషంగా ఆశాభంగం కలిగించిందనీ, ఇటీవల మిత్రరాజ్యసమితి చరిత్రలో వచ్చిన సంఘటనలలో మరేదీ కూడా వారికి ఇంతటి ఆశాభంగాన్ని కలిగించివుండదని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు.

పైకి ప్రకటించక పోయినప్పటికి ఈ వైఖరి కొన్ని వర్గాలవారికి అసంతృప్తిని కలిగించక పోలేదని కొందరు రాజకీయ పరిశీలకులు అంటున్నారు

కడచటి క్షణం వరకుకూడా ఆసియాలోని నాన్-కమ్యూనిస్టు రాజ్యాలలో అగ్రగణ్యమైన ఇండియా కొరియా కమిషన్‌లో చేరడం ద్వారా మిత్రరాజ్యసమితి తలపెట్టిన కొరియా "సమైక్యీకరణ" కార్యక్రమం ప్రతిష్ఠను ఇనుమడింపజేయగలదనే పూర్తిగా ఆశించ బడుతూ వచ్చింది.

కొత్త కొరియన్ కమిషన్‌లో ఇండియాకు సభ్యత్వమివ్వ బడక పోయినట్టయితే. ఇండియాకు సభ్యత్వం గల పాత కొరియా కమిషన్ కంటె ఈ కొత్త కమిషన్ కమ్యూనిస్టు పరాల నిశిత విమర్శలకు ఎక్కువగా గురి కాగలదని కూడా గుర్తించబడింది.

న్యూఢిల్లీ, అక్టోబర్ 8 — రాజస్థాన్ నిర్వృతి ప్రాంతంలోవున్న సిరోహీ సంస్థానంలో వున్న సంస్థానాధీశుని తొలగించి ఆ పదవిని కుమారునికి పట్టం కట్టబడిందని ఇండియా పెసిడెంట్ నేడు అధికారరీత్యా ప్రకటించారు.

తొలగించబడిన సంస్థానాధీశ్వరుని పేరు శ్రీ తేజ్‌సింగ్‌జీ బహదూర్. గద్దెనెక్కిన ఆయన కొడుకుపేరు శ్రీ అభయసింగ్‌జీ.

తూర్పు పంజాబులో పంటల నష్టం

దాదాపు 30 కోట్లరూపాయలని అంచనా

లాహోర్, అక్టోబర్ 8 — ఈ మధ్యను వరదలవల్ల తీవ్రనష్టానికి గురి అయిన సైల్‌కోట, గుజరాత్, గుజరన్‌వాలా ప్రాంతాలలో 35 మంది మరణించారని. లక్ష ఇండ్లు పూర్తిగా ధ్వంసమైనవని. 11 వేల పశువులు పీటివాలు ఆయినవని నేడిచ్చట తెలియ వచ్చింది.

ఈ జిల్లాలోని 400 గ్రామాలు దాదాపు తుడిచిపెట్టుకు పోయినవని, ఒక్క సైల్‌కోట్ జిల్లాలోనే దాదాపు 300 గ్రామాలు నామరూపాలు లేకుండా పోయిందని తెలియవచ్చింది.

తూర్పు పంజాబులోని 16 జిల్లాలలోను 11 జిల్లాలలో దాదాపు 10 వేల గ్రామాలు, 50 లక్షల ప్రజలు, ఈ వరద దెబ్బకు లోనైనారని కూడా తెలుస్తున్నది. చేలమీద పంట నష్టం దాదాపు 30 కోట్ల రూపాయలని కూడా తెలియవచ్చింది.

ఉత్తర కొరియన్ సైన్యాలకు మెకార్థర్ అంత్య సందేశం

తక్షణం యుద్ధం విరమించి లొంగిపోని పక్షంలో సైనికచర్యలు జరపక తప్పదని హెచ్చరిక

టోకియో, అక్టోబరు 8 — "తక్షణమే యుద్ధం విరమించి లొంగిపోవలసిందని. అలా లొంగిపోవని పక్షంలో మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ గత శనివారంనాడు చేసిన నిర్ణయాలను అమలు జరపడానికి అవసరమైన సైనికచర్యలను తాను తీసుకొనవలసి వుంటుందనీ ఉత్తర కొరియన్‌లను హెచ్చరిస్తూ మెకార్థర్ సేనాని నేడొక ప్రకటన చేశారు.

కొరియాలో పరిస్థితులను చక్కబరచడానికి ఎట్టి చర్యలు అవసరమని తోస్తే, వాటిని తీసుకోవడానికి మెకార్థర్ సేనానికి అధికార మిచ్చే ఒక తీర్మానాన్ని మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ క్రిందటి శనివారంనాటి రాత్రి ఆమోదించింది.

బ్రిటన్, మరి ఏడు రాజ్యాలు ఆమోదించిన ఈ తీర్మానాన్ని సోవియట్ కూటమి వ్యతిరేకించింది.

ఈ తీర్మానం ఆమోదించబడిన వెంటనే దాని పాఠాన్ని జనరల్ అసెంబ్లీ మెకార్థర్ సేనానికి కేబుల్‌ద్వారా అందజేసింది.

స్వతంత్ర సమైక్య దేశంగా కొరియా అవతరణను లక్షించిన ఎనిమిది రాజ్యాల తీర్మానం స్వతంత్ర ప్రజాస్వామిక ప్రభుత్వ స్థాపనకు వీలుగా ఎన్నికలు సహా, అవసరమైన చర్యలు తీసుకొనడానికి మెకార్థర్ సేనానికి అధికారమిస్తుంది. ఈ తీర్మానంలో సూచించబడిన లక్ష్యాలను నెరవేర్చడానికి అవసరమైనన్ని మిత్రరాజ్య సైన్యాలు మాత్రమే కొరియాలో వుండాలనికూడా ఈ తీర్మానం నిర్దేశిస్తుంది.

ఈ తీర్మానం పాఠాన్ని గురించి తెలుపుతూ మెకార్థర్ సేనాని ఉత్తరకొరియన్ ప్రభుత్వ ప్రధానికి ఒక అంత్య సందేశం అందజేశారు.

ఈ అంత్య సందేశం టోకియో. సోల్ రేడియోలనుంచి నేటిరాత్రి రెండు గంటలకు బ్రాడ్ కాస్ట్ చెయ్యబడింది.

ఈ సందేశంలో మెకార్థర్ సేనాని ఈ విధంగా పేర్కొన్నారు.

"జన నష్టంగాని, ఆస్తి నష్టంగాని ఇంకా సంభవించకుండా మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ నిర్ణయాలను అమలుజరిపే సందర్భంలో తక్షణమే యుద్ధం విరమించి శరణాగతులు కావలసినదిగా మిమ్ము మీ నాయకత్వంక్రింద కొరియాలోనున్న మీ బలాలను ఆదేశిస్తున్నాను.

"సమైక్య కొరియా పునర్నిర్మాణ పునః ప్రతిష్ఠాపనలకై మిత్రరాజ్యసమితి సమస్త చర్యలను తీసుకొనగలదని. మీయెడల న్యాయ దృష్టితో వర్తించగలదని మీకు హామీ ఇస్తున్నాను. సమైక్య స్వతంత్ర ప్రజాస్వామిక ప్రభుత్వ సంస్థాపనలో సహకరించవలసినదిగా ఉత్తర కొరియనులను అందరను కోరుతున్నాను.

"దీనికి మీరు ఉత్తర కొరియన్ ప్రభుత్వం తరపున వెన్వెంటనే సమాధాన మీయనిపక్షంలో, మిత్రరాజ్యసమితి నిర్ణయాలను అమలు జరపడానికి అవసరం కాగల సైనిక చర్యలను నేను వెంటనే తీసుకొనక తప్పదు."

దక్షిణ మొలుకాస్ సమస్య

త్రైరాజ్య సంఘ మధ్యవర్తిత్వానికి ఇండొనీసియా సమ్మతించవచ్చు

జకార్తా, అక్టోబర్ 7 — ఇండొనీసియా తన నిశ్చయాన్ని మార్చుకొని దక్షిణ మొలుకాస్‌లో తిరుగుబాటుదారు స్థాపించిన రిపబ్లిక్‌కు మధ్య ఏర్పడినవివాదం పరిష్కారంసందర్భంలో మిత్రరాజ్యసమితి నియమించిన త్రైరాజ్య సంఘ మధ్యవర్తిత్వానికి అంగీకరించవచ్చునని నేడిక్కడ ప్రభుత్వ వర్గాలవారు సూచిస్తున్నారు.

గడచిన అయిదు మాసాలుగా కొనసాగుతున్న ఈ వివాదాన్ని కోరితే మధ్యవర్తిత్వం నెరపి పరిష్కరించగలమని త్రైరాజ్య సంఘం చేసిన ప్రతిపాదనను ఇండొనీసియా ప్రభుత్వం లోగడ త్రోసి పుచ్చింది.

"తిరుగుబాటు" రిపబ్లిక్ రాజధాని అంబోన్‌ను ఆక్రమించుకొనే నిమిత్తం ఇండొనీసియన్ ప్రభుత్వ సేనలు అయిదు నెలల నుంచి తిరుగుబాటు సేనలతో పోరాడు తున్నవి. ఈ విషయంలో త్రైరాజ్య సంఘం జోక్యం కలుగజేసుకోవడం వల్ల ఎట్టి ప్రయోజనం వుండబోదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది కూడా.

దక్షిణ మొలుకస్ తిరుగుబాటు దార్లపై "కఠిన చర్యలు" తప్పనిసరిగా తీసుకోవలసి రావడం శోచనీయమేనని నేటి రాత్రి ప్రభుత్వం ప్రకటించింది. ఈ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవడమే తన అభిమతమనికూడా ప్రభుత్వం ఆ ప్రకటనలో స్పష్టీకరించింది. అయితే, తిరుగుబాటుదార్లు అవలంబించిన వైఖరి ఫలితంగా ఆ శాంతియుత ప్రయత్నాలు విఫలమైనాయి.

అంబోన్ ప్రజలతో పోరాడడం తన ఉద్దేశం కాదని, తిరుగుబాటుదార్ల పరిపాలన క్రింద వుండడంవల్ల కలిగే ప్రమాదాలనుంచి వారిని తప్పించడమే తన అభిమతమనికూడా ప్రభుత్వం ప్రకటనలో వివరించబడింది.

నిజాంలో ప్రముఖులైన కొందరు కమ్యూనిస్టుల కాల్చివేత

—గంగులు, గొల్లేగాడు, పుల్లయ్య దళాలవారు

(మన విలేకరి)

మధిర, అక్టోబర్ 9 — గతవారం మధిర తాలూకా డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి. డి. కోటేశ్వరరావుగారు యీ తాలూకా రాజాపురం అడివిమీద దాడి జరుపగా, కమ్యూనిస్టులకు, పోలీసువారికి జరిగిన సంఘర్షణలో, వెంకటస్వామి, జోగప్ప అనే కమ్యూనిస్టులు చండ్రగొండ నివాసి అయిన మరొకరు మొత్తం ముగ్గురుని హతులైనారు. వీరు సోమయ్య గంగులు గొల్లేగాడు ముఠాలకు చెందినవారట. వీరు అనేక హత్యలలో లూటీలలో పాల్గొన్నారని కూడా తెలుస్తున్నది.

కలకోట గ్రామంలోగల స్పెషల్ క్యాంపు పోలీసువారు, బ్రాహ్మణపల్లి గ్రామంమీద 7 వ తేదీ దాడి జరపగా మల్లారం గ్రామవాసి కొంగర అప్పయ్య అనే ప్రముఖ కమ్యూనిస్టు పారిపోతుండగా కాల్చి చంపారు. ఇతడు పారేపల్లి పుల్లయ్య దళానికి చెందిన ముఖ్య సహచరుడని తెలుస్తున్నది.

తుమ్మలపల్లి రహస్య స్థావరంపై దాడి

గత వారంలో ఖమ్మం తాలూకా డెప్యూటీ పోలీసు సూపరింటెండెంటు తుమ్మలపల్లి గ్రామంపై దాడి జరిపి మల్లెల వెంకటేశ్వర్లు అనే ప్రముఖ కమ్యూనిస్టు పార్టీ నాయకుని రహస్య స్థావరాన్ని ముట్టడించగా కొన్ని వందల తుపాకి తూటాలు మందు గుండు సామాను రైల్వే టెలిఫోన్ సెక్షన్ స్టీలు మిషనులు అనేక కమ్యూనిస్టు పార్టీ తెలుగు పుస్తకాలు రష్యాలో ప్రచురింపబడిన యింగ్లీషు పుస్తకములు పోలీసువారు స్వాధీనమైనవి.

ఖమ్మంపట్టు కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి అరెస్టు

శ్రీ టి.వి. శ్రీనివాసరావు డిప్యూటీ పోలీసుసూపరింటెండెంటు 8 వ తేదీన కమ్యూనిస్టు పార్టీ ఖమ్మం పట్టణ కార్యదర్శి శ్రీ జి ఆదినయ్యను అరెస్టు చేశారు. లోగడ యితనిని వరంగల్ జిల్లా రిలీఫ్ కమిటీవారు విడదల చేశారు.

వి. వేణాద్రి (కోమట్లగూడెం) కంచెర్ల అగయ్య కణితి మంగయ్య (తూటికుంట్ల) అనే వారిని. అరెస్టు చేసి వరంగల్ సెంట్రల్ జైలుకు పంపారు. వీరు కమ్యూనిస్టు పార్టీ సభ్యులని యీ తాలూకాలో జరిగిన అరాచకములలో పాల్గొన్నారని తెలుస్తున్నవి.

కోటపాడు గ్రామంమీద దాడిజరిపిన కమ్యూనిస్టు పార్టీవారుచేసిన అనేక హత్యలలో లూటీలలో పాల్గొనిన మహమ్మదు మస్తాను అను ప్రముఖ కమ్యూనిస్టును అరెస్టుచేసి వరంగల్ సెంట్రలు జైలుకు పంపారు.

జోహన్నెస్‌బర్గ్, అక్టోబర్ 8 — దక్షిణాఫ్రికా భారతీయకాంగ్రెస్ కొత్త అధ్యక్షుడు డాక్టర్ దాదూ నేడు ఒక ప్రకటనచేస్తూ, తమ్ము దక్షిణాఫ్రికా యూనియన్ నుంచి పంపించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు చూచి భారతీయులు భయపడరని ఆరుమూరైనా సరే యూనియన్‌లో ఉండడానికే నిశ్చయించుకున్నారని జాతిప్రాంతాల బిల్లును తుదివరకు ప్రతిఘటించగలరని అన్నాడు.

తాజావార్తలు

కలకత్తా, అక్టోబర్ 9 — పాకిస్తాన్ మంత్రిపదవికి రాజీనామా ఇచ్చిన శ్రీ జోగేంద్రనాథ్ మండల్ ఇండియా ప్రధాని నెహ్రూ, ఉప ప్రధాని పటేల్, డాక్టర్ అంబేద్కర్ రాష్ట్రపతి టాండన్‌లతో సంప్రతించడానికి వచ్చే వారం ప్రారంభంలో ఇక్కడినుంచి న్యూఢిల్లీకి బయలు దేరుతున్నాడు.

శ్రీ బొర్డొలాయ్ భార్యా బిడ్డలకు ఆర్థికసహాయం

అస్సాం అసెంబ్లీ ఆమోదం

షిల్లాంగ్, అక్టోబర్ 7 — ఇటీవల మరణించిన అస్సాం ముఖ్యమంత్రి శ్రీ గోపీనాథ బార్డొలాయ్‌సతి శ్రీమతి సరలాదేవికి కుటుంబ పోషణకుగాను, పదివేల రూపాయల విరాళానికి అస్సాం అసెంబ్లీ ఆమోదించింది.

శ్రీ ... తాలూక్‌దార్ ఇందుకు సంబంధించిన తీర్మానాన్ని ప్రతిపాదించాడు. శ్రీ గోపీనాథ్ బార్డొలాయ్ తుది ఘడియవరకు దేశానికి సేవచేసినాడని, ఆయన కుటుంబంలో ఇప్పుడు సంపాదనపరులు ఎక్కువలేరని, పైగా ఆయన ... చాలా తక్కువయిందని, అందుచేత ఈ సహాయం అవసరమైనదని ఈ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ శ్రీ తాలూక్‌దార్ అన్నాడు.

ప్రభుత్వం తరపున ఈ తీర్మానాన్ని ముఖ్యమంత్రి శ్రీ విష్ణురామ్ మేధీ ఆమోదించాడు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 9 — ఇండియా డిప్యూటీ ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ ఇండోర్, హైదరాబాద్‌లలో పర్యటన చేసిన అనంతరం నేడు బొంబాయినుంచి తిరిగి ఇక్కడికి వచ్చారు. నేటి ఉదయం 7-15 కు బొంబాయినుంచి ప్రత్యేక విమానంలో సర్దార్ బయలుదేరి ఇక్కడికి వచ్చారు.



వ్యాపారములకు సోల్ స్టాకిస్టులు:
ముల్లర్ అండ్ ఫిప్స్ (ఇండియా) లి.
క్వీన్ మాన్షన్స్, బాస్టన్ రోడ్డు, బొంబాయి

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1950 అక్టోబరు 10, మంగళవారం

మాటలు - చేతలు

ఆపదలో ధైర్యం, అభ్యుదయంలో ఓర్పు, యుద్ధంలో విక్రమం, యశస్సుపై అభిరుచి—ఇవి ఉత్తమ లక్షణాలుగా మన పెద్దలు పేర్కొన్నారు.

మిత్రరాజ్యసమితిలో అమెరికా ప్రతినిధి మిస్టర్ వారన్ ఆర్. ఆస్టిన్ ఇటీవల జనరల్ అసెంబ్లీ రాజకీయ సంఘంలో మాట్లాడుతూ పై ఉదారాశయాలనే తమ మాటలలో ఇలా వ్యక్తం చేశాడు: "విజయం కలిగినప్పుడు దానికై ఉప్పొంగడంకంటె ఆ మహదవకాశాన్ని ఆత్మసమర్పణకు వినియోగించుకోవాలి. పగ తీర్చుకునే తలంపుపోయి బాధ్యత వహించడానికి ఉద్యుక్తులు కావాలి. ప్రతీకారాన్ని గురించి యోచించక త్యాగబుద్ధిని ప్రదర్శించాలి. సువిశాలమైన ఈ దృష్టితో, శాశ్వత శాంతి సంస్థాపనకై మనం ఏ రాజకీయ చర్యకైనా తలపెట్టాలి."

ఇండియా ప్రతినిధి శ్రీ బి. యన్. రావు సైతం ఒక మహాయోధుని (బహుశా మిస్టర్ విన్స్టన్ చర్చిల్ కావచ్చు) వాక్యాలను ఉదాహరిస్తూ, కొరియా సమస్యనుగురించి మిత్రరాజ్యసమితి ఎసెంబ్లీ చర్చలో ఈ క్రింది విధంగా విజ్ఞప్తి చేశారు: "యుద్ధంలో వజ్ర సంకల్పం, పరాజయంలో ధీరత్వం, విజయంలో ఔదార్యం, శాంతి సమయంలో సౌమనస్యం": ఇవి సర్వులకూ ఆదర్శ గుణాలు. వీటిలో ప్రస్తుతం మనం అవలంబించవలసింది మూడవ ఆదర్శాన్ని.

మూడు నెలలు సాముచేసి మూల నున్న ముసలమ్మను పొడిచేశాడన్నట్టు, అమెరికనులు తమ అపార బలసంపదలతో, అనల్పమైన ఆయుధ సామగ్రితో, ఇంకా మరికొన్ని ఉపగ్రహ రాజ్యాల పక్కబలంతో మూడు నెలలు హోరాహోరి పోరాడి, ఏమైతేనేమి గట్టిగా గుప్పెట్లోకి సైతం చాలనట్టి ఉత్తర కొరియన్ సైన్యాలను 38 వ అక్షాంశరేఖ అవతలికి నెట్టివేయగలిగారు.

రొమ్ము చరిచి సగర్వంగాచెప్పుకో దగిందేమీ లేకపోయినా, మొత్తం మీద ఇది అమెరికనుల విజయమే. కొరియా యుద్ధం పూర్వాపరాలను గమనిస్తూవచ్చిన వారెవ్వరుగానీ ఈ పర్యవసానాన్ని ఎప్పుడూ శంకించలేదు. అయితే, ఉత్తరకొరియన్ సైన్యాలను దక్షిణకొరియా సరిహద్దులు దాటించిన తరువాత, మిత్రరాజ్యసమితి లక్ష్యం అంతటితో నెరవేరింది కాబట్టి, అనవసరంగా యుద్ధాన్ని పెరగనీకుండా, సత్వరశాంతిస్థాపనకై ప్రయత్నం చేయబడుతుందనీ, మరొక ప్రపంచ సంగ్రామానికి దారితీయగల కారణాలు ఏవి వున్నా అవన్నీ వారించబడతవనీ శాంతిప్రియులైన దేశాల ప్రజలందరు ఆశించారు.

అందుకే, ఆదిలో ఉత్తర కొరియాను దురాక్రమణ దోషానికి గురిచేసిన ఇండియా సైతం కొరియా యుద్ధాన్ని తుదముట్టించే తలంపుతో ఉపసంఘ నియామకానికి సమితి జనరల్ అసెంబ్లీలో ఒక రాజీ తీర్మానాన్ని ఉపపాదించింది. ఇండియా గాక, మరి 23 రాజ్యాలు ఈ తీర్మానాన్ని బలపరచినవి. రష్యాను, దాని ఉపగ్రహరాజ్యాలను మినహాయించి నప్పటి ఆఫ్ఘనిస్థాన్, అర్జెంటీనా, బర్మా, డెన్మార్క్, ఈజిప్ట్, ఇరాన్, ఇరాక్, ఇండోనేసియా, నార్వే, స్వీడన్, సిరియా మొదలైన స్వతంత్ర్య రాజ్యాలెన్నో ఇండియా వైఖరిని ఆమోదించాయనడం సుస్పష్టం.

అయినా, ఇండియా సదుద్దేశాన్ని అనుమానించడంలేను అని అంటూనే అమెరికా, బ్రిటను, ఫ్రాన్సులు తదితర అనుయాయి రాజ్యాల ఆసరాతో ఇండియా తీర్మానాన్ని ఓడగొట్టినవి.

అమెరికా పక్షంగా అధిక సంఖ్యాక బలంతో మిత్రసమితి జనరల్ అసెంబ్లీ ఆమోదించిన కడపటి తీర్మానం ప్రకారం 38 వ అక్షాంశ రేఖను అతిక్రమించి ఉత్తర కొరియాలో యుద్ధం సాగించేందుకు ఇంతకాలంగా ఉవ్విళ్లూరిన జనరల్ మెకార్థర్‌కు 'జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ' ఇవ్వబడింది.

అమెరికా ప్రతినిధి మిస్టర్ వారన్ ఆస్టిన్ లోగడ ప్రకటించిన ఉదారాశయాలు గాలికి పోయినవి. శ్రీ బి. బి. యన్. రావు విజేతృ రాజ్యాలకు చేసిన విజ్ఞప్తిని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు వగైరా దేశాల ప్రతినిధులు ఈ చెవిని విని, ఆ చెవిని వదిలి వేశారు.

ఏకారణంచేత నైతేనేమి, కొరియా సరిహద్దులమీదవున్న చైనా, రష్యాలు ఇప్పటివరకు కొరియా యుద్ధంలో చెయిజేసుకోకుండా పైదొలగి వున్నాయి. ఇప్పుడు ఉత్తర కొరియా మీదకూడా అమెరికా యుద్ధం సాగించేట్టుంటే తమ ఇరుగు పొరుగుల ప్రమాదాన్ని వారించేటందుకైనా ఆ రెండు దేశాలు తలపడవని చెప్పగలవా రెవ్వరు?

మిత్రరాజ్యసమితి సభ్యత్వం అధర్మంగా చైనాకు నిరాకరించడం చేత, దేశ పరిత్యాగం చేసిన ఛాంగ్ కై షేక్‌ను శిఖండిగా పెట్టుకొని నాటకం ఆడుతుండడంచేత, ఫార్మోజాపై చైనాకు గల న్యాయమైన హక్కులను తృణీకరించడంచేత అమెరికా ఈవరకే చైనాకు చేయవలసినంత అపకృతిచేసి, న్యాయపక్షపాతుల సద్భావాన్ని పూర్తిగా కోలుపోయింది. ఇక, ఇప్పుడు ఉత్తర కొరియాను ఆక్రమించడం చైనాతో కయ్యానికి కాలు దువ్వడం, రష్యాను యుద్ధానికి కవ్వించడం కాక మరేమిటి?

ఇరుగు లేదు పొరుగు లేదు తన కేవిధమైన సంబంధంలేనిది ఉత్తర, దక్షిణ కొరియాల సంఘర్షణలో అమెరికా ఉత్తర కొరియా మీద కలియబడగాలేనిది, తమకు అన్ని విధాల సన్నిహితంగా వున్న ఉత్తరకొరియా అమాంతం మింగివేయ బడుతుంటే చైనాగాని రష్యాగాని గుడ్లు మిటకరించి చూస్తూ వూరుకుంటవని అనుకోవడం భ్రమ కాదా?

రష్యా ప్రస్తుతం తాను వెనకగా వుండి ఇతర దేశాలను ముందుకు తోస్తున్న దేగాని, ముగ్గులోకి రావడానికి సిద్ధంగా లేదనీ, మిత్రరాజ్యసమితి సభ్యత్వం కోసం ఆరాటపడుతున్న చైనా కొరియా యుద్ధంలో పాల్గొనేందుకు సాహసించడం అసంభవమనీ అమెరికా తలంపుకావచ్చు. కాని, వ్యక్తికివలెనే దేశాలకు కూడా వాటి ఓర్పుకు కొంత పరిమితి వుంటుంది. తెగిందాకా లాగేట్టుంటే ఎంత దుర్బల దేశమైనా తిరగబడేందుకు సంశయించదు. రష్యా, చైనాలను అట్టి దుర్బల దేశాలకింద జమకట్టడానికైనా వీలు లేదు.

అందుచేత, మూడు నెలలక్రితం అమెరికా కొరియా యుద్ధంలో దిగినప్పటికంటె కూడా, ప్రస్తుతం మిత్రరాజ్యసమితి తీర్మాన ఛాయను అమెరికా తలపెట్టుతున్న చర్యవల్ల మరొక ప్రపంచ సంఘర్షణకు దోహదం జరుగుతున్నది. అట్టి మహోత్పాతాన్ని వారించేందుకై మిత్రరాజ్యసమితి చేజిక్కిన మహదవకాశాన్ని ఇండియా తీర్మానాన్ని ఆమోదించక పోవడంద్వారా చేజేతులా జారవిడిచింది.

వేలంచేసిన చిన్నపిల్లలను చక్కదిద్దడానికై నిర్వహించబడే స్కూళ్ళ చీఫ్ ఇన్‌స్పెక్టర్ 1949 సంవత్సరంలో ఆ స్కూళ్ళ నిర్వహణపై నివేదిక సమర్పిస్తూ వాటికి ప్రభుత్వం ధనసహాయం చేయడం చాలా అవసరమని పేర్కొన్నారు.



దక్షిణాఫ్రికాలో వర్ణ జాతులవారికి మలాన్ ప్రాతినిధ్య మిస్తున్న స్థానం ("నేషనల్ హెరాల్డ్" సౌజన్యంతో)

ఆపామాపి

"చచ్చి చెడి, దాయంగల విన్నపాలు" అన్నంత పని జరిగినమీదట సంపాదించ గలిగిన క్రీడాభిరామం ప్రతిని విన్న చదువుతుండగా, కృతిపతి వంశవర్ణనలోనే ఒక చోట కొంత తికమకపడ్డాను. ఈ వర్ణన వివరిస్తున్నట్టు క్రీడాభిరామ కర్త వల్లభరాయుడేనా? అయితే, "మర్త్యమాత్రుండె వల్లభామాత్యవరుడు" అని తనను గురించి తానేగొప్ప చెప్పుకుంటాడా? స్వాతిశయం కవులలో హెచ్చుగా కానవచ్చే వాక్యమే అనుకోండి. స్వోత్కర్షను చేసుకొనని కవులను వేళ్లపై లెక్కించవచ్చునుకోండి. అయినా, ఏ కవైనా "మర్త్యమాత్రుండె వల్లభామాత్యవరుడు" అని ఇంతగా రొమ్ము విరుస్తాడా? ఇంతగా జుట్టు విరబోసుకుంటాడా? ఇంతగా కట్లు త్రెంచుకుంటాడా? క్రీడాభిరామం వల్లభరాయని కృతికాదని శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి గారు బల్లగుద్ది చెప్పడానికి మొదటి కారణ మిదే. అయితే, వేటూరివారు శ్రీనాథుని తరపున వకాల్తా పుచ్చుకున్నారని, కవి సార్వభౌముని సహాయాన్ని క్రీడాభిరామకర్త వకాల్తో కూడ్తో పుచ్చుకున్నా, కృతిమాత్రం వల్లభరాయ స్వకపోలకల్పితమని వాదించే పండితోద్దండులు పెక్కు లున్నారు. ఏమైనా, కృతికర్తృ ప్రశంసలోనే వచ్చిన కొంత అడ్డంది, ఎన్నటికి తెగని ఈ కాడు.

దాభిరామం పన్నెండవ పద్యంలో "పన్నగాలంకార పన్నీరజధ్యాన సన్నుతాత్ముండు పోచన్న కారి" అనేది మూడవ పాదం. "పన్నగాలంకారుడు" అంటే పాములే అలంకారాలుగా గల శివుడని తెలుస్తూనే వుంది. అసమ్మట "పన్నీరు" ప్రసక్తి ఎందుకు వచ్చిందనేదే నా ప్రాణానికి కొరకరాని కొయ్య అయింది. శబ్దరత్నాకరాన్ని శరణువేడగా "హిమాంబువు" అని ముక్తసరిగా ఒక ముక్క చెప్పి ఆపైన పలకలేదు, వులకలేదు. చల్లదన మివ్వవలసిన పన్నీరు బుర్రకు ఇలా వేడి యెక్కిస్తున్నదేమని అనుకొంటుండగా, చిన్నవాడు హైస్కూల్‌లోతెలుగు పాఠాలు చెప్పినపండితు లొకరు చుట్టపుచూపుగా రావడం "పత్ అంటే పాదాలు కావా!" అనడం తటస్థించింది. అప్పుడుగాని పన్నీరు ప్రసక్తి ఇక్కడ పని లేదని, పత్ + నీర + జ పన్నీరజమని బోధపడలేదు.

మన ప్రబంధకవు లంటే ఇందుకే నాకు మొదటినుంచీ తలనొప్పి. యతిప్రాసలపైన, యమకాలపైన చూపించే మోజులో పాతికో, పరకో మాత్రమే నిక్కువమైన కవితమీద వీరు చూపిస్తారు. కొందరైతే యతిప్రాసలే, యమకాలే కవిత్వమని భ్రమపడతారు. పద్యాన్ని చదువుతుంటే మేలుజాతి గుర్రం కదను తొక్కినట్టుగా వుంటుంది. కాని, తీరా పనంసు చెయ్యబోతే అది దాణాదండుగ కుంటి గుర్రమై దక్కా వూరుకుంటుంది. మచ్చుకు క్రీడాభిరామం కృతిపతి వంశ వర్ణనలోని ఒక పద్యాన్నే చూడండి. "అంభోజభూభామారత్న పయోధరద్వయతట ప్రాలంబ నైపథ్య ముక్తా మాణిక్య విభాభిరూప్య పద వాక్య ప్రౌఢ సాహిత్య విద్యా మాహాత్మ్య విలాస సమ్మదిత విద్వన్మానసుందు"— కొల్లేటి చేంతాడుతో పోటీచేస్తున్న ఈ సమాసంతో ఒక పద్యం దాదాపుగా సరిపెట్టబడింది. దీన్ని ఈకకు ఈక, తోకకు తోకలాగిచూస్తే, తేలింది ఆతగా డెవడో మంచి మాటకారి అని మాత్రం. ఈ భాగ్యానికి ఇంతగా మన ప్రాణం తియ్యడం దేనికి? మనకు కావలసినవి మాటలమూటలే అయితే, అమరకోశాలు లేవా? ఆంధ్రనామ సంగ్రహాలు లేవా? కవిని నేను కోరేది తన సమాసాల వడగళ్ళతో నాతలను బొప్పికట్టించమని కాదు, నా గుండెను కదిలించమనీ, నన్ను కరిగించమనీ. కవితధ్వని ప్రధానమైనదని పెద్దలనడం నే నెరుగుదును. అయితే, వారు "ధ్వని" అన్నప్పుడు "స్ఫురణ" (సజెషన్) నే ఉద్దేశించారు కాని, పదాడంబరాన్నీ కాదు, సమూహార్పులనూ కాదు. "దుర్వారోద్యమ బాహా విక్రమ రసాస్తోక ప్రతాపస్ఫురద్గర్వాంధ ప్రతివీర నిర్మథన విద్యా పారగుల్ మత్సుతుల" అని తన అయిదుగురు భర్తల ప్రతాపాన్నిగురించి చెప్పి ద్రౌపది కీచకుని బెదిరించ డానికి ప్రయత్నించిన ఘట్టాన్ని పోలినదానిలో నూటికో కోటికో ఒక సమాసం యుక్తభావాన్ని స్ఫురింపజేస్తే చేయవచ్చు. కాని, "పదాలపై నా అధికారం చూడు!" అనేది నా మట్టుకు కవిత్వం కాదు; "నీగుండెపై నా రాజ్యాన్ని చూడు" అని చెప్పగలిగించే కవిత్వం.

కవిత మహా సున్నితమైన ప్రాణి. దానిపై పాండిత్యపు బరువుపడితే, అది అన్నదబ్బిలా నేలకు అంటుకుపోతుంది. ఇందువల్లనే కావచ్చు, పాండితిని పెద్దపులిని చూచినట్టు చూచే జానపద గేయకర్తల అల్లిబిల్లి పదాలలోనే నాకు ఎక్కువ కవిత్వం కనబడుతుంది. ఆ సందర్భాన్నిబట్టి "విశాంతరదంత పీడనరటదాస్యరంగవికట భృకుటీచటుల ప్రవృత్త వర్తనఘటనా ప్రకారభయదస్ఫురణా పరిణద్ధ మూర్తియై" అని తిక్కనవాడిన సమాసంలో కవిత్వం పుట్టిపడుతున్నదని పెద్ద లెవరైనా చెబితే, వారి పెద్దరికాన్ని కాదనలేక నేను తలవూదవచ్చుగాని, భీమసేనుని అవహించిన కోపాగ్నికి పెయిరెట్లు తీవ్రత గల తుపాను కింగ్ లీర్ మనస్సులో చెలరేగడాన్ని షేక్స్పియర్ ఎంతటి చిన్నమాటలతో—"బ్లో, విండ్స్, అండ్ క్రాక్ యువర్ చీక్స్! రేజ్, బ్లో!" మొదలైన పొడి మాటలతో వర్ణించలేదా అది చప్పున జ్ఞాపకానికి వస్తుంది. తిక్కనార్యుడైనా "కదు బసిఁడి, పీఁ రొకటిగా దవునా నెఱుఁగండు, ముందరెమ్మెడ నొకపాటెఱుంగఁ, డెసియెంతయుఁ గోమలి, మెచ్చుదైన నే గుసుమగ విల్లుగాని తనకుంగల యాకటి ప్రొద్దెఱుంగడు" అని కుంతీదేవి సహదేవుని ద్రౌపదికి "నిల్లడపెట్టి" వచ్చుడు ఎంతటి పొడి మాటలతో ఎంతగా గుండెను కరిగించలేదని కూడా జ్ఞాపకం వస్తుంది.

ప్రబంధాలలో అక్కడొక పంక్తిలోను, ఇక్కడొక పద్యంలోను పెల్లుబికే కవిత్వం నాకు జానపద గేయాలలోని ప్రత్యక్షరంలోను దివ్యదర్శన మిస్తుంది, ఒక ప్రబంధం నాకొక యెత్తు;

"ఏరువాకొచ్చింది ఏరువాకమ్మ
"ఏట్లసదులూ పొంగి వెంబడె వచ్చాయి
నల్లమేఘాలలో నాట్య మాడింది
కొండ గట్టులమీద కులుకులాడింది
ఇసుక నదిలోదూరి బుసలుకొట్టింది
పాడుతూ కోయిలా పరువులెత్తింది
ఆడుతూ నెమలి అలసిపోయింది
నవ్వుతూ మా అయ్య బువ్వ తిన్నాడు
ఏరువా కొచ్చింది ఏరువాకమ్మ
ఏట్ల నదులూపొంగి వెంబడే వచ్చాయి"
అనే పాట ఒక్కటీ ఒక యెత్తు

పెద్ద నామాత్యుని మనుచరిత్ర తాళపత్ర గ్రంథ రూపంలో వుండగా, చెదపట్టి పోయి మనకు దక్కకుండా పోయినా నేను విచారించి వుండే వాడిని కానుగాని, తొలకరికి పడుచు పిల్ల—

"తొలకరి ఒక మబ్బు తొంగి చూచింది
మబ్బులో ఒక మెరుపు మెరసిపోయింది
పెరటిలో ఒక జల్లు కురిసివెలిసింది
జల్లులో నా మనసు జారిపోయింది
ఏ కొమ్మమీదనో ఎండ తాన పిట్ట
ఏటి త్రోవలుపట్టి ఎగిరి పోయింది
ఏరు వాకనాటి కేదారి దాటింది
ఎదురుచూచి గుండె చెదిరిపోయింది
పిట్ట పిట్టా ముద్దు పెట్టుకున్నాయి
గోవులన్నీ యిల్లు జేరుకున్నాయి
ఏసీగాలికి చిలుక లెగిరిపోయాయి
ఎందుకో నా ఆశ లెగిరిపోయాయి".

అని పావను తలచుకొని పాడుకునే పాట కాల గర్భంలో కలిసిపోతే మాత్రం ఎంతో విచారపడేవాడిని.

దొక్కశుద్ధి లేనివాడని లోకం నన్ను అను కున్నా మానాగేగాని జోలపాటలలోను, రోకటిపాటలలోను, ఇతర జానపద గేయాలలోను కనబడే కవిత్వంలో నూరోవంతైనా ప్రబంధాలలో నాకు కనబడదు. కవితా, పాండిత్యాలలో కలకాలానికి కవితకే నా వోటు.

"స్టర్లింగ్ విలువ పెంచడం జరగదు"

బ్రిటిష్ అర్థికమంత్రి ప్రకటన

న్యూయార్క్, అక్టోబరు 8— యునైటెడ్ స్టేట్సులో వుండగానే స్టర్లింగ్ విలువను పెంచడాన్ని గురించి సంప్రతింపులు జరపడం అంటూ వుండదని బ్రిటిష్ ఆర్థిక వ్యవహార మంత్రి మిస్టర్ హ్యూ గైట్ స్కెల్ వేడిచ్చట నొక్కి వక్కాణించాడు.

అమెరికా, కెనడా అధికార వర్గాలతో సంప్రతింపులకుగాను ఈయన లండన్ నుండి విమానం మీద బయలుదేరి యిచ్చటకు వచ్చిన వెంటనే పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన ఇలా అన్నాడు:-

"పౌండు విలువ పెంచాలనే ఉద్దేశ్యం లేదు. కనక నేను వచ్చినపని సందర్భంలో దీనిని గురించి చర్చలు జరగవనికూడా అనుకుంటున్నాను. ఒకవేళ దానిలో అనుమానం ఎవరికైనా వుంటే, ఇంగిత జ్ఞానంతో ఒక్క క్షణం ఆలోచించమని వారికి నేను సలహా చెబుతున్నాను. ప్రస్తుతం స్టర్లింగ్ విలువ పెంచడం బ్రిటన్‌కు ఎంత నష్టమో వారు గ్రహించగలరు కూడా."

కొన్ని నెలల కిందటనే తన కార్యక్రమం నిర్ణయింపబడిందని, బ్రిటన్‌కు సంబంధించిన విదేశ అర్థిక వ్యవహారాలకు మాత్రమే తన అధికారపరిధి పరిమితమై వున్నదనికూడా తెలియజేశాడు.

ఇండియాకు ఉక్కు దిగుమతులు

కొరియా యుద్ధంవల్ల తగ్గుదల

న్యూఢిల్లీ అక్టోబరు 7— కొరియాయుద్ధం, దానివల్ల అమెరికా, యూరపులలో ఆయుధసమీకరణ ప్రారంభంకావడంవల్ల ఇండియాకు ఉక్కుదిగుమతులు దెబ్బతిన్నవి. ఈ ఏడాదికి నిర్ణయించిన రెండులక్షల టన్నులకోటా పూర్తిగా చేరకపోవచ్చునని నేడిచ్చట చెప్పబడుతున్నది.

ఇండియాలో ఈ ఏడాది జరగవలసిన ఉక్కు ఉత్పత్తి 10 లక్షల టన్నులు కొరియాయుద్ధానికి పూర్వమే ఈ కోటా నిర్ణయించబడింది.

1949 లో నాలుగుటన్నుల ఉక్కు అమెరికా బ్రిటన్, బెల్జియం, కెనడాలనుంచి దిగుమతి జరిగింది. కాని ఇకముందు ఈ దిగుమతులను ప్రమాణంగా అంగీకరించడానికి వీలులేదట. 1948 లో 218 వేల టన్నులు మాత్రమే దిగుమతి జరిగింది.

విదేశ నాణ్యాల కొరతవల్ల, అమెరికా ఉక్కుధర హెచ్చుగా వుండటంవల్ల 1950 లో ఉక్కు దిగుమతి హెచ్చుగా జరగగల అవకాశంలేదని కేంద్రప్రభుత్వం వాణిజ్య శాఖ తెలియజేస్తున్నది.

1951 లో మొదటి మూడు నెలలో దిగుమతికి ఉక్కు కోటా నిర్ణయించడానికిగాను కేంద్రప్రభుత్వం పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రతినిధులు గత వారంలో సమావేశమై సంప్రతింపులు జరిపారు.

ఉక్కు సప్లయి తక్కువగావున్నా ఆధికాహారోత్పత్తి కార్యక్రమాలకు 70 వేల టన్నులు దిగుమతి చేయాలని తీర్మానించారు. ఆతరువాత శరణార్థుల గృహవసతికి 1848 టన్నులు దిగుమతి చేయాలనుకున్నారట.

రక్షణశాఖకు యెనిమిదివేల టన్నులు రైల్వేలకు 71 వేలు, వారిశ్రామికశాఖకు 27 వేలు ఉక్కు కంపెనీలకు 5 వేల టన్నులు వస్తాయంటారు.

మొత్తంమీద అన్ని రాష్ట్రాల కోటాలను తగ్గించడం జరిగిందని, అసలు 10.158 టన్నులు కావాలని కోరగా 38.5 టన్నులు మాత్రమే మంజూరు చేశారని తెలుస్తున్నది.

డిసెంబర్ రెండు, మూడు తేదీలలో ఢిల్లీలో జరగనున్న ఆల్ ఇండియా వ్యాపార్తికుల సంపాదకుల మహాసభకు అధ్యక్షుని సంఘాధ్యక్షునిగా అక్టోబర్ 8 వ తేదీన శ్రీ దేవదాసు గాంధీ ఎన్నుకొనబడినారు.

చెణుకులు

"ఏలూరు పట్టణంలో 23 వ డు కాగుపోతులకు రోడ్డు మరమ్మతు పని చేయవలసిందిగా శిక్ష విధించారు."

—ఒక వార్త.

రోడ్డు మరమ్మతేగాని కాగుపోతుల మరమ్మతు కాదన్నమాట!

★

"కాశ్మీరులో జనవాక్య నిర్ధారణను త్వరలో జరపాలని భద్రతాసంఘానికి పాకిస్థాన్ ముస్లింలీగ్ అభ్యర్థన"

—ఒక వార్త.

రోజులు గడిచినకొద్ది పాకిస్థాన్ ఆడిన కపట నాటకం బయట పడిపోతుం దన్న భయంచేతనా?

★

"వేరు శనగనుంచి ఉన్ని తయారుచేయవచ్చు"

—ఒక వార్త

అప్పుడిక వనస్పతికి వ్యాప్తి చెప్పవచ్చు!

★

బొంబాయిలో 60 వేల దొంగరేషన్ కార్డులు.

—ఒక శీర్షిక

కార్డు కొక మనిషి చొప్పున కనీసం 60 వేల మంది పెద్ద మనుష్యు లున్నారన్న మాట!

★

"50 సంవత్సరాలలోపల మానవుడు మండలానికి చేరుకోగలడని పారిస్‌లో సమావేశమైన 50 మంది శాస్త్రవేత్తలు నిర్ణయించారు.

—ఒక వార్త.

అలాగు విలుకాని వేడివూపులకు గురియైన విరహజనులు మాత్రం ఆ చాయలకు పోరేమో!

★

"నర, వానరాలలో ఎవరు గొప్ప?"

—ఒక శీర్షిక.

ఒక అక్షరం ఎక్కువ కాబట్టి వానరమే గొప్ప!

★

"టర్కీకి భద్రతాసంఘసభ్యత్వం"

—ఒక శీర్షిక.

టోపీపై టోపీ!

★

"సంస్థానం అభివృద్ధికి నిజాం నవాబు ధనం వినియోగించాలి"

—శ్రీ జె. హెచ్. సుబ్బయ్యగారు.

సర్దార్ పటేల్ సిద్ధాంతం ప్రకారం పేదలకు ధనమిస్తే మూడు నిమిషాలలో అప్పు చేసుకుంటారు. అందుచేత ధనవంతుడి దగ్గరనే ధనం వుండాలి.

డాలర్ మార్కెట్ ఎగుమతులకు సబ్సిడీలు

బ్రిటిష్ ప్రభుత్వం కొత్త ప్రణాళిక

లండన్, అక్టోబర్ 9— డాలర్ మార్కెట్లకు ఎగుమతులు చేసేవారికి చేయగల సహాయాన్ని గురించి బ్రిటిష్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది. ఉత్తర అమెరికా మార్కెట్‌లో ఎక్కువగా సరుకులు అమ్మడానికి ఇది ఉద్దేశించబడింది.

దీనిప్రకారం, అమెరికా, కెనడాలకు సరుకులు ఎగుమతి చేసేవారు, తమ సరుకులు హెచ్చుగా అమ్మడానికి చేసే ప్రయత్నాలలో నష్టం రాకుండా గ్యారంటీ ఇవ్వడం జరుగుతుంది. ఇదొక రకమైన "ఇన్సూరెన్సు" అని ఒక అధికారి దీనిని గురించి వ్యాఖ్యానిస్తూ చెప్పాడు.

అంటే ఉత్తర అమెరికా మార్కెట్లలో సరుకుల అమ్మకానికి వచ్చే లాభనష్టాలలో ఎగుమతిదారులకు, ప్రభుత్వానికి వాటా యుండగల దన్నమాట. ఈ పథకం ప్రకారం వచ్చే అయిదు సంవత్సరాలలోనూ ఉత్తర అమెరికా మార్కెట్‌లో దాదాపు 580 లక్షల డాలర్లు సంపాదించవచ్చునని, ఇందులో 40 లక్షల డాలర్లకు మాత్రమే బ్రిటిష్ ప్రభుత్వం హామీ ఇవ్వగలదని కూడా తెలుస్తున్నది. ఈ పథకాన్ని ప్రస్తుతం 20 బ్రిటిష్ కంపెనీలు అనుసరిస్తున్నవి.

స్టర్లింగ్ ప్రాంతం బంగారం, డాలర్ నిల్వలు జూన్ నుండి సెప్టెంబరు నాటికి 8840 లక్షల డాలర్ల వరకు పెరిగినవని బ్రిటిష్ కోశాంగశాఖ నేటి రాత్రి ప్రకటించింది. సెప్టెంబరు 30 వ తేదీ నాటికి నిల్వ 275.0 డాలర్లు. సంవత్సరం క్రిందట స్టర్లింగ్ విలువ తగ్గించినప్పుడు నిల్వ 18.400 లక్షల డాలర్లు మాత్రమే. స్టర్లింగ్ ప్రాంతం డాలర్ నిల్వలు వచ్చే మూడు నెలలలోనూ మరికొంతవరకు పెరగగలవని అధికారవర్గాలు భావిస్తున్నవి.

(1 వ పేజీ తరువాయి)

ఖాన్ పాకిస్థాన్ ముస్లిం లీగ్ అధ్యక్ష పదవిని చేపట్టి స్వీకరించి ఈ రెండు పదవులను ఏక కాలంలో నిర్వహించడమంటే పాకిస్థాన్‌లో ప్రజాస్వామ్యానికి గోరీ కట్టినట్టే కాక అన్యంకాదు." మాజీ వ్యాపారమంత్రి మిస్టర్ లియాకత్ అలీఖాన్ ప్రధానమంత్రి తనను, పాకిస్థాన్‌ను, ముస్లింలీగ్‌ను మున్ముందు తేడా ఏమీ లేదని తన దృష్టిలో ఇవి రెండూ ఒకటే అని అన్నారు.

సుహ్రావర్దీ వాఖ్య

అఖిల పాకిస్థాన్ అవామీ ముస్లింలీగ్ అధ్యక్షుడు మిస్టర్ లియాకత్ అలీఖాన్ ఎన్నికపై వ్యాఖ్యానిస్తూ ఇది "విధిలేక జరిగిన సంఘటన. ముస్లింలీగ్ శవప్రాయమై పోయింది. అది ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది. దీనికి అధ్యక్షునిగా ఎన్నుకోబడటంవల్ల ప్రజల దృష్టిలో మిస్టర్ లియాకత్ అలీఖాన్ గౌరవ ప్రతిష్ఠలు తగ్గిపోగలవు. ప్రభుత్వం "తొందరకి ఎరిగింది అతిశయిస్తుంది" అన్నారు.

సపత్ లోషన్
తామర, తీట, దురదలకు ఇంకా పలువిధములైన చర్మవ్యాధులకు మందు:
ప్రతిచోట లభించును
SAPAT & CO.,
113, Cavel St., (100),
BOMBAY-2

సినీమా సామగ్రి

ప్రివోస్ట్ మాగ్నస్
ఇంపెరో అల్ఫా
స్టూడియో లైట్స్
మోవియోలా
ప్రింటర్
కన్వర్టర్స్
మీ థియేటర్‌కు కావలసిన సమస్త సామగ్రి
ఉత్తర ప్రత్యుత్తరాలు పూర్తిగా ఇంగ్లీషులోనే

Agents for S.E.M.
make CINEMA CARBONS

XACA (INDIA) LTD.,
Lohar Chawl, Gopal Nivas,
Bombay-2.
టెలిగ్రాములు: "XACA" బొంబాయి.
ఆంధ్ర జిల్లాలకు సబ్ ఏజెంట్లు:
వైర్‌లెస్ సేల్స్ అండ్ సర్వీస్, గుంటూరు.

'హిందూరాజ్య' స్థాపననినాదం అత్యంత ప్రమాదకరమని కాంగ్రెస్ అధ్యక్షుని ఉద్బోధ

అలహాబాద్, అక్టోబర్ 8—

"హిందూ రాజ్" అన్న నినాదం అత్యంత ప్రమాదభరితమైనదని, ఆ నినాదంతో మోసపోవలదని నేటి సాయంత్రం ఇక్కడ జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ ప్రజానీకాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు బాబూ పురుషోత్తమదాస్ టాండన్ హెచ్చరించారు.

ప్రజానీకాన్ని మోసగించి, వారిని తప్పుడుమార్గాన్ని పట్టించడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని, వారి యెత్తులలో పడిపోవలదనికూడా ఈ సందర్భంలో ఆయన ఉద్బోధించాడు.

ఏదో ఒక మతం మీద గాని, లేదా ఒక మత గ్రంథంమీద గాని ఆధారపడి వుండగల ప్రభుత్వం అది ఎట్టిదైనా, ఆశాప్రదం కాజాలదని వివరిస్తూ, ఈ విషయంలో పాకిస్థాన్‌ను మనం అనుసరించడం అసంభవమని ఆయన తెగవేసిచెప్పారు.

ఇస్లాం సూత్రాలు ప్రాతిపదికగా ముస్లిం రాజ్య సంస్థాపనమే తన ఆశయమని పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. ఘోరమైన తప్పిదాన్ని చేసిందనికూడా కాంగ్రెసు అధ్యక్షుడు విమర్శించాడు.

ఈ బహిరంగ సమావేశానికి దాదాపు 50 వేల మంది ప్రేక్షకులు హాజరైనారు.

దేశంలోని వివిధ మతవర్గాలమధ్య అత్యంత సన్నిహితత్వం అత్యవసరమని కాంగ్రెసు అధ్యక్షుడు గట్టిగా నొక్కిచెప్పారు.

ఎలాంటి అమర్యాదకు, చిన్నతనానికి, కష్టాలకు లోనుకాకుండా ఇండియాలో ప్రతి ముస్లిం జీవించేటట్టు చూడవలసిన బాధ్యత ప్రతి హిందువుకు కలదని హెచ్చరిస్తూ, ఇండియాలో నివసిస్తున్న ముస్లిములు ఇది తమ మాతృదేశమని భావించి, దాని అభ్యుదయానికై కృషి చేయడం అవసరమనికూడా బాబూటాండన్ ఉద్బోధించాడు.

భారతీయ సంస్కృతికి, సంప్రదాయాలకు అనుగుణంగా ఇండియా భవితవ్యాన్ని రూపొందించాలని మాత్రమే ఆదినుంచి తాను కోరుతున్నానని వివరిస్తూ, అయితే, గుడ్డిగా వెయ్యి సంవత్సరాలక్రితం రచించబడిన గ్రంథాలను అనుసరించాలని తన భావంకాదని, కాలపరిస్థితులను గమనించడం అవసరమని, ఏ పని అయినా సహేతుకమా లేదా అన్న ప్రశ్నకు దాగల సమాధానంపైనే ఆదినుంచి భారతీయ సంప్రదాయాలు వుంటున్నవనీ, శాస్త్ర పురాణాలలో ఉల్లేఖించబడినంతమాత్రంచేత, అది సమంజసమో, అసమంజసమో తర్కించి, నిర్ధారించకుండా ఆ పనిని చేయడానికి వీలులేదనికూడా ఈ సందర్భంలో బాబూ టాండన్ అన్నారు.

భారతీయసంస్కృతికి, మతాలకూ ఎంతమాత్రం సంబంధంలేదని వివరిస్తూ, ఆ సంస్కృతి స్వీకారం హిందువులూ, ముస్లిములు విభిన్న మతవర్గాలకు చెందినవారు కాజాలరనీ, పైగా వారందరూ ఏక కుటుంబీకులుగానే పరిగణించబడగలరని విశదీకరిస్తూ దేశ విభజన ప్రసక్తి తెచ్చి, కాంగ్రెసు అధ్యక్షుడు కిందివిధంగా పేర్కొన్నారు:—

"దేశ విభజనానంతరం పరిస్థితులు ఎలా పరివర్తనం చెందగలవో, మన నాయకులు సరిగా ఊహించలేకపోయినారు. విభజనను నేను ఏకాకిగా ప్రతిఘటించాను. నామాటవిన్నవారే లేరు. ఆదినుంచి ముస్లిం లీగ్‌ను దువ్వి, దానిని పెంచి పెద్దచేసిన బ్రిటిష్‌వారు ఇండియాను సర్వదా కల్లోలితం చేయడానికిగాను పొడిచిన తుదిపోటే దేశ విభజన.

"1916 వ సంవత్సరంలో ప్రత్యేక నియోజక వర్గవిధానాన్ని ఆమోదించి, కాంగ్రెస్ తొలిసారిగా తప్పుచేసింది. దేశవిభజనను ఆమోదించడం రెండవ తప్పిదం.

"రాజకీయ పరిస్థితులవల్ల విభజనకు ఆమోదించినామని ఇప్పుడు చెబుతున్న కొంతమంది నాయకులతో నేను ఏకీభవించలేను. అయితే, ఇంతమాత్రంచేత వారి చిత్తశుద్ధిని నేను శంకించడం లేదు.

"ఆ ఊహ తప్పిదమేఅయినా, అప్పుడు దేశాన్ని ఎదుర్కుంటున్న సమస్యలన్నింటికి పరిష్కారం దేశ విభజన ఒక్కటే కాగలదన్న ఉద్దేశ్యంతోనే వారు విభజనకు సమ్మతించారు.

లక్షలాదిప్రజలు స్వగృహాలను వీడి, శరణార్థులు కావడానికి దేశవిభజనయే కారణమని వివరిస్తూ, ఇండియాకువచ్చినశరణార్థులపట్ల సానుభూతి ప్రదర్శించడం అవసరమని ఆయన ఉద్బోధించాడు. ఈ సందర్భంలోనే శరణార్థులకు సహాయం చేయడానికిగాను పన్ను విధించాలనికూడా తిరిగి కాంగ్రెసు అధ్యక్షుడు సూచించాడు.

కాశ్మీర్‌పట్ల దృఢచర్య

తదనంతరం కాశ్మీర్ సమస్య ప్రసక్తితెచ్చి, కాశ్మీర్ విషయంలో ఇంకా కొంచెం దృఢమైన చర్యను ఇండియా ప్రభుత్వం తీసుకోవడం అవసరమని, కాశ్మీర్ సమస్యపట్ల మిత్రరాజ్యసమితి ప్రదర్శించిన వైఖరి ఉత్సాహకరమైనది కానే కాదని అన్నాడు.

కాశ్మీర్‌లో పాకిస్థాన్ దురాక్రమణకు ఒడిగట్టినట్టు మిత్రరాజ్యసమితి ప్రతినిధిగావచ్చిన సర్ ఓవన్‌డిక్సన్ పేర్కొన్న సంగతి వివరించి, ఇప్పటికీ పాకిస్థాన్ దురాక్రమణకు ఒడిగట్టిందని అనడానికే మిత్రరాజ్యసమితి వెనకాడుతున్నదని విమర్శించాడు.

కొరియా సమస్యను గురించి ముచ్చటిస్తూ అదికూడా అనేకవిధాల కాశ్మీర్ సమస్యను పోలిన దేనని, దక్షిణ కొరియా పై దాడిచేసింది తనుక వెంటనే ఉత్తరకొరియా దురాక్రమణకు ఒడిగట్టిందని మిత్రరాజ్యసమితి నిందించదని, ఈ రెండు సమస్యలపట్ల సమితి విధానానికి గల తేడాను గమనించడం అవసరమనికూడా అన్నాడు.

విదేశాంగ విధానంపై అభిప్రాయం మార్పు

ప్రపంచరాజ్య కమిటీలు రెండింటిలో, దేనిలో చేరకుండా స్వతంత్రంగా వుండాలన్నది ఇండియా ప్రభుత్వాశయమని. ఆ విధానాన్ని నాసిక్‌లో తను పూర్తిగా సమర్థించినానని చెబుతూ, పూర్తిగా తటస్థ వైఖరిని అవలంబించడంవల్ల ప్రమాదం సంభవించగలదని తనకిప్పుడు తోస్తున్నదని ఈ సందర్భంలో బాబూ టాండన్ అన్నాడు.

ఏనాటికైనా ఇండియా తప్పక రష్యాతో చేరుతుందనే అభిప్రాయం పాశ్చాత్య రాజ్యాలకు కలిగించడానికి పాకిస్థాన్ యత్నిస్తున్నదని చెబుతూ, కాశ్మీర్ సమస్య ఇప్పటికీ మిత్రరాజ్యసమితిలో అలాగే పడివుండడానికి ప్రధానమైన కారణాలలో ఇది ఒకటని, కాశ్మీర్ సమస్య పట్ల మిత్రరాజ్య సమితి పక్షపాత వైఖరిని ప్రదర్శిస్తున్నదని ఘంటాపథంగా తను చెప్పగలనని కూడా ఆయనన్నాడు.

తదనంతరం దేశాన్ని ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలను గురించి ముచ్చటిస్తూ గ్రామాలలో ఖాదీ ఉత్పత్తిని ప్రోత్సాహించినట్టయితే, ఇప్పుడు దేశాన్ని ఎదుర్కొన్న సమస్యలు చాలాభాగం వాటంతటవే ఇట్టే పరిష్కారం కాగలవని అన్నాడు.

కంట్రోల్స్ నిరర్థకమైనవని తేలిందని వాటిని ప్రతిఘటించేవారు చాలామందికలరని చెబుతూ, నిత్యజీవితావసర వస్తువులపైన మాత్రమే కంట్రోల్సునువుంచి, మిగతావాటిపై కంట్రోల్సును రద్దు చేయాలని ప్రభుత్వానికి సలహాయిచ్చారు.

స్వాతంత్ర్యసంసిద్ధితో తమ పైబడిన బాధ్యతలను ప్రజలు గుర్తించాలని హెచ్చరిస్తూ కష్టార్జితమైన స్వాతంత్ర్యరక్షణకు ప్రజలు ఇతోధికంగా శ్రమించాలని అన్నాడు.

ఈ బహిరంగసభలో హిందువుల సంస్థలుగాని ముస్లింల సంస్థలుగాని మొత్తం ఇంచైదాకా కాంగ్రెస్ అధ్యక్షునికి పూలమాలలువేసి స్వాగత పత్రాలు సమర్పించి సత్కరించినవి.

కాంగ్రెసుసంస్థ పునీకరణకు కృషి

మధ్యాహ్నం 200 మంది కాంగ్రెసువర్కర్లు పాల్గొన్న సభలో ఉపన్యసిస్తు, స్వల్పవివాదాలతో పొద్దుపుచ్చవలదని సలహానిస్తు, కాంగ్రెసు సంస్థనుంచి అవినీతిపరులను తొలగించి దానిని పునీతంచేసేందుకు తన శక్తికొలది కృషి చేయగలనని కాంగ్రెసుఅధ్యక్షుడు అన్నాడు.

అంతకుముందుగా అలహాబాద్ పురపాలక సంఘం టాండన్‌కు పౌర సన్మానం చేసింది. సన్మాన పత్రానికి సమాధానమిస్తూ వికలాంగులైన భిక్షకులకు ఆవాసం కల్పించి, నగరంలో భిక్షాటన వృత్తికి అవకాశం లేకుండా చేయవలసిందని పురపాలక సంఘంవారికి ఆయన సలహానిచ్చారు.

మధ్యాహ్నం విద్యార్థుల సమావేశంలో ఉపన్యసిస్తూ సంఘంలో గల బాదస్తపు ఆచారాలను రూపుమాపేందుకు ప్రయత్నించాలని. అనువంశికంగా వస్తున్న ఆచారాలను మంచి చెడుగులను విమర్శించి చూడకుండావాటిని యథాతథంగా పరిగ్రహించడం మంచిది కాదని అందుచేత ప్రతి ఆచారాన్ని వెనకముందులు ఆలోచించి పరిగ్రహించవలసి వుంటుందని సలహానిచ్చారు.

విద్యార్థిదశలోనే ప్రతిమనిషి వికసించాలని, అది ఒక్కటి తప్ప మరొక లక్ష్యంలేమీ విద్యార్థికి వుండరాదని టాండన్ అన్నాడు.

ఢిల్లీలో సన్మానానికి ఏర్పాటు

న్యూఢిల్లీ, అక్టోబర్ 8—

ఈ సారి కాంగ్రెసుఅధ్యక్షుడు బాబూటాండన్ ఇక్కడికి వచ్చినపుడు ఆయనకు సన్మానం జరపడానికి ఢిల్లీ రాష్ట్రకాంగ్రెసుసంఘం నిర్ణయించింది.

అక్టోబర్ 11 వ తేదీన కాంగ్రెసు అధ్యక్షుడు ఇక్కడికివచ్చినపుడే ఈసన్మానం జరుగుతుంది.

ఆయుధ పునర్ధారణవల్ల ఆర్థిక సమస్యలు

సమైక్యంగా పరిష్కరించుకోడానికి 18 రాజ్యాల సంకల్పం

పారిస్, అక్టోబర్ 7—

ఆయుధ పునర్ధారణకు సంబంధించిన ఆర్థిక సమస్యల పరిష్కారానికి సమైక్యంగా కృషి చెయ్యడానికి 18 యూరోపియన్ దేశాలు అంగీకరించినవి.

మార్షల్ ప్రణాళిక సంస్థ పాలకవర్గం నేటి సమావేశంలో ఇన్‌ఫ్లేషన్ నివారణకు, ముడిపదార్థాల వినియోగానికి నిపుణుల నివేదికలను వెంటనే తయారుచేయవలసిందని కోరింది.

తమ తమ సంపదలను ఒకచోట చేర్చడానికి ఇవి అంగీకరించలేదు. కాని, అవసరమైనప్పుడు వీటిని పూర్తిగా వినియోగించుకోవడానికి సమైక్య కృషి చెయ్యడానికి అంగీకరించినవని ఈ సంస్థ సెక్రెటరీ జనరల్ మిస్టర్ రాబర్టు మార్జొలిన్ ప్రకటించారు.

జర్మనీ, ఆస్ట్రియా, బెల్జియం, డెన్మార్క్, ఫ్రాన్సు, గ్రీసు, ఐర్లాండ్, ఐస్‌లాండ్, ఇటలీ, లగ్జెంబర్గ్, నెదర్లాండ్స్, నార్వే, పోర్చుగల్, బ్రిటన్, స్వీడన్, స్విట్జర్లాండ్, టర్కీ, ట్రీస్టులు ఇందుకు అంగీకరించాయి.

కొరియా సమైక్య సాధనకు బ్రిటిష్ ప్రభుత్వం వాదం

శుద్ధ మోసంగా తోస్తుందని డీ వెలరా ప్రకటన

లింకన్, అక్టోబర్ 7—

ఐర్లండులో ప్రతిపక్ష నాయకుడు ఈమన్ డీవెలరా నేడు ఇక్కడ ప్రసంగిస్తూ సమైక్య కొరియా కావాలని బ్రిటన్ చెప్పినప్పుడు ఐరిష్ ప్రజలకుఅది వట్టిదగాకోరుమాటవలె కనబడుతున్నదని విమర్శించాడు. సమైక్య ఐర్లండ్ ఉద్యమం కోసం ఆయన దేశవిభజన వ్యతిరేక మండలివారి ఆహ్వానంపై ఇక్కడకు వచ్చారు.

1919 లో డీవెలరా లింకన్ జైలునుంచే మరి ఇద్దరితో తప్పించుకు పోయాడు. ఈజైలును చూడడానికి ఆయన అధికారుల అనుమతి పొందాడు. తాను బ్రిటన్‌కు మిత్రుడననే భావిస్తున్నానని ఆయన అన్నాడు.

డీవెలవెరా ఇంకా ఇలా అన్నారు:

"కొరియా సమైక్య సాధనే తమ లక్ష్యమని బ్రిటిష్ విదేశాంగ మంత్రి మిస్టర్ బెవిన్ చేసిన ప్రకటన బ్రిటిష్ రాజనీతి వేత్తల సహజ ధోరణి లోనేవున్నది. బ్రిటిష్ రాజకీయ నాయకులు ఇటువంటిమాటలు ఎంత కాలంనుంచో చెబుతున్నారు. అయితే ఒక చోటుకు ఇవి వర్తించి. మరొక చోటుకు వర్తించకపోవడం ఐరిష్ ప్రజలకు దగా కోరుతనంగా మోసంగా కనిపిస్తుంది.

ఐర్లెండ్‌లో సగం భాగాన్ని ఆక్రమించుకొని వున్నంతకాలం బ్రిటన్ పట్ల విరోధభావం కొనసాగుతూనే వుంటుంది. ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగానే వారు మా దేశాన్ని ఆక్రమించుకొన్నారు.

"ఐరిష్ ప్రజల సుహృద్భావమే బ్రిటన్‌కు పాటిలేని అండదండలు కాగలవు.

"ఏ పరరాజ్యమైనా ఐర్లండ్‌ను ఆక్రమించుకొంటే బ్రిటన్ చిక్కులో పడగలదు. లేదా ఏ పరరాజ్యమైనా బ్రిటన్‌ను ఆక్రమించుకొంటే, ఐర్లెండ్‌ను కూడా కబళించక మానదు.

"ఐర్లెండ్‌కు స్వాతంత్ర్య మివ్వడం బ్రిటన్‌కు మేలు కాగలదు."

త్వరలోనే కొరియా సమస్యా పరిష్కారం

ట్రిగ్వీలీ ఆశాభావం

ఫ్లషింగ్‌మెడో, అక్టోబర్ 7—

కొరియా యుద్ధం త్వరలోనే ముగిసి, తత్ సమస్య శాంతియుత పరిష్కారంపట్ల మిత్రరాజ్య సమితి తన దృష్టిని కేంద్రీకరించదగు అవకాశం ఏర్పడగలదనే తాను ఆశిస్తున్నానని మిత్రరాజ్య సమితి కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వీలీ నేడు సమితి రేడియోలో ప్రకటించాడు.

కొరియా భవితవ్య నిర్ణయానికై ఎనిమిది రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని జనరల్ అసెంబ్లీ ఆమోదించగానే చేసిన ఈ ప్రకటనలో యుద్ధం మూలంగా కొరియాలో ఏర్పడ్డ విధ్వంస సమస్యలను, విద్వేషాన్ని మచ్చుమాపడానికై మిత్రరాజ్యసమితి రాజకీయంగా ఆర్థికంగా అవసరమైన చర్యలను గైకొనవలసి వుంటుందని, ముందు తీసుకోనదగు చర్యలకు మిత్రరాజ్యసమితిలోని రాజ్యాలన్నీ యత్నించవలెనని మిస్టర్ లీ అన్నాడు.

ఇప్పటికి సమితిలో సభ్యత్వంగల 20 రాజ్యాలు 1,50,00,000 డాలర్ల విలువ మేరకు సహాయం వాగ్దానం చేశాయని ఇంకా చాలా సహాయం అవసరమనికూడా ఆయన అన్నాడు.

కొరియా తీర్మానంపై వోటు వెయ్యని రాజ్యాలు

ఏడుకాదు-ఎనిమిది

ఫ్లషింగ్ మెడో, అక్టోబర్ 7—

కొరియా సమస్యపై మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించబడిన ఎనిమిది రాజ్యాల తీర్మానంపై వోటువెయ్యక తటస్థంగా వుండిపోయినరాజ్యాలు ఏడుగాక ఎనిమిదిఅని సమితిఉద్యోగులు సరిచూచిన పిమ్మట అధ్యక్షునిచే ప్రకటించబడింది.

ఆ రాజ్యాలు ఇవి: ఇండియా, ఈజిప్టు, సౌదీ అరేబియా, ఎమెన్, యూగోస్లావియా, ఇండొనీసియా, లెబనాన్, సిరియా.

దీనితో అనుకూలంగా వోటు వేసినవి 47 రాజ్యాలు; వ్యతిరేకంగా వోటువేసినవి అయిదు రాజ్యాలు; తటస్థంగావున్నది ఎనిమిది రాజ్యాలు అని తేలుతున్నది.

దక్షిణ కొరియాలో ఎన్నికలు జరపడం అవసరం కాదట

ప్రెసిడెంట్ సింగ్మన్ రీ ప్రకటన

సోల్, అక్టోబర్ 7—

ఉత్తర కొరియాలో దక్షిణ కొరియన్‌ల వశమైన ప్రాంతాలలో ఎన్నికలుజరిపి, సోల్ అసెంబ్లీలోని ఉత్తర కొరియన్ ఖాళీస్థానాలను భర్తీ చెయ్యాలని ప్రెసిడెంట్ సింగ్మన్ రీ నేడు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేకరితో అన్నాడు. ఆతడింకా క్రింది విషయాలు పేర్కొన్నాడు:

"దక్షిణ కొరియాలో ఎన్నికలు జరపనవసరం లేదు. కొరియాలో నా ప్రభుత్వంమాత్రమే న్యాయంగానెలకొల్పబడ్డది. దీనిని మిత్రరాజ్యాలు ఇదివరకే గుర్తించాయి కూడా 38 వ అక్షాంశరేఖలోపల న్యాయంగా ఎన్నుకోబడే ప్రతినిధుల స్థానాలు నేషనల్ అసెంబ్లీలో ఖాళీగా వుంచబడ్డాయి. అందుచేత, ఉత్తర కొరియాలో మాత్రమే ఎన్నికలు జరపడం ముఖ్యం.

"కొరియా అంతటా జనరల్ ఎన్నికలను జరపాలని మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ తీర్మానంలో పేర్కొనబడింది. ఉత్తరకొరియాలో మాత్రమే ఎన్నికలను జరపాలని నేను మిత్రరాజ్య సమితిని కోరదలచాను. అక్కడికే మిత్రరాజ్య పరిశీలకులను పంపవలసిందని కోరగలను."

"పాకిస్థాన్ పాలనలో హిందువులు బ్రతకలేరు"

రాజీనామా పెట్టిన జోగింద్రనాథ్ మండల్ ప్రకటన

కలకత్తా, అక్టోబర్ 8—

పాకిస్థాన్ అవతరించినప్పటినుంచి నేటివరకు దాని కేంద్ర ప్రభుత్వంలో న్యాయ, కార్మిక శాఖలమంత్రి శ్రీ జోగేంద్రనాథ్ మండల్ నేడు తన పదవికి రాజీనామా యిచ్చాడు.

పాకిస్థాన్‌లో, ముఖ్యంగా తూర్పు బెంగాల్‌లో, మైనారిటీలపట్ల అవలంబించబడుతున్న విధానానికి అసమ్మతి సూచకంగా ఆయన తన పదవిని పరిత్యజించాడు.

చికిత్సకోసం శ్రీ జోగేంద్రనాథ్ మండల్ రెండు వారాల క్రితం కలకత్తాకు వచ్చాడు.

మంత్రిపదవికి తాను ఎందుకు రాజీనామా ఇవ్వవలసివచ్చిందో వివరిస్తూ 8000 మాటలు కల ఒక పెద్దలేఖను, పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్ పేర వ్రాశాడు.

ఆ లేఖ నేడు పత్రికలలో ప్రచురణార్థం విడుదల చేయబడింది. దానిలోని అంశాలు యివి.

"నా మనస్సులో ఎంతోకాలం ఎంతో మధన పడ్డ తరువాతనే, హిందువులు పాకిస్థాన్‌లో సుఖంగా బ్రతికి బట్ట కట్టజాలరని, వారందరూ తప్పనిసరిగా మతాంతరులై పోవడమో లేదా దేశం నుంచి లేచిపోవడమో తప్ప వారికి గత్యంతరం లేనందున, వారి భవిష్యత్తు అంధకార బంధురంగా ఉన్నదని విశ్వసించుకోవలసివచ్చింది.

పాకిస్థాన్ కేంద్ర ప్రభుత్వంలో మంత్రిగా ఉండడంవల్ల నేను హిందువులకు ఎట్టి ఉపకారం చేయలేనప్పుడు, మంత్రిగా మరికొంతకాలం పదవిలో ఉండి, పాకిస్థాన్‌లో హిందువులు తమ ఆస్తిపాస్తులకు, ధన మాన ప్రాణాలకు, మతానికి ఎట్టి హానిలేకుండా నిశ్చింతగా, సుఖంగా, హాయిగా బ్రతుకగలరని, బ్రతుకుతున్నారని పాకిస్థాన్‌లోని హిందువులకు, విదేశాలవారికి ఒక భ్రమను కల్పించజాలను. అందుకు నా అంతరాత్మ అంగీకరించదు.

అగ్రజాతులకు చెందిన హిందువులు, రాజకీయ చైతన్యంగల నిమ్నజాతులు అసంఖ్యాకంగా ఇప్పటికే తూర్పు బెంగాల్‌నుంచి ఇతర ప్రాంతాలకు తరలిపోయారు. దురదృష్టవశాత్తు తూర్పుబెంగాల్‌లో ఆ మాటకువస్తే పాకిస్థాన్‌లోను ఇంకా నివసిస్తున్న అభాగ్య హిందువులందరూ అంచెలంచెలుగా, ఒక నిర్దిష్ట కార్యక్రమం ప్రకారం ఇస్లాంలోకి బలవంతంగా మతాంతరీకరించబడడమో లేదా పూర్తిగా దేశనిర్వాసితులు చేయబడడమో జరుగుతున్నది.

మీ వంటి విద్యావంతుడు, సంస్కృతీ సంపన్నుడు, అనుభవశాలి, సదసద్వివేక సంస్కారం కల ప్రతిభాశాలి; యావత్తు మానవజాతికి ప్రమాదకారణమై, సర్వ సౌభ్రాతృత్వం, సమానత్వం, సౌజన్యం వగైరా ఉత్తమ సిద్ధాంతాలకు మూలచ్ఛేదనంగా పరిణమించగల "ఇస్లామిక్ రాజ్య స్థాపన" సిద్ధాంతాన్ని గట్టిగా బలపరచడం, ప్రచారం చెయ్య[illegible] చాలా ఆశ్చర్యకరం. [illegible] కలు చూపించినా, ఎంత [illegible] బెదిరించినా, మా జన్మభూమిలో "క్రిమికీటకాల" కన్నా నికృష్టంగా చూడబడడానికి పాకిస్థాన్ హిందువులు అంగీకరించజాలరు. నేడు—ఇప్పటికే చాలమంది చేసినట్టు—వారు తమ కొంపా, గోడూ వదలిపెట్టి భయాందోళనలతో దేశంనుంచి వెళ్లిపోవచ్చు. కాని రేపు మాత్రం దేశం ఆర్థిక వ్యవస్థలో వారు తమ హక్కులు తమకు సుస్థిరం కావాలని పట్టుబట్టక మానరు.

కాలగర్భంలో ఏమి దాగివున్నదో ఎవ్వరికి ఎరుక?"

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ అలీఖాన్‌కు శ్రీ జోగేంద్రనాథ్ మండల్ వ్రాసిన ఈ లేఖలో హెచ్చు భాగంలో ఢిల్లీ ఒడంబడికకు పూర్వం తూర్పుబెంగాల్ పరిస్థితులు, ఆ ఒడంబడిక తరువాత యావత్తు పాకిస్థాన్‌లోని హిందువుల పరిస్థితులు సోదాహరణంగా, సవివరంగా పేర్కొనబడినవి.

వృధా కంఠశోష

ఆ లేఖలో శ్రీ మండల్ ఇంకా ఇలా వ్రాశాడు:

"మైనారిటీ వర్గాల కడగండ్లను బాపవలసిందని అధికారులను ఎన్నిసార్లు ప్రార్థించినా ఒక్క సందర్భంలో అయినా తగు చర్య తీసుకొని వారి ఇక్కట్లను బాపడం జరగలేదు.

పాకిస్థాన్ అవతరణ జరిగిన నాటినుంచి తూర్పు బెంగాల్ మంత్రివర్గంలోకి యిద్దరు నిమ్నజాతుల ప్రతినిధులను చేర్చడానికి నేను ఎన్నిసార్లో ప్రయత్నం చేశాను ఇది అంతా అప్పట్లో తూర్పు బెంగాల్ ప్రధాని క్వాజానజీ ముద్దీన్‌తో మీతో, తూర్పుబెంగాల్ ప్రస్తుత ప్రధానితో నేను జరిపిన విఫల రాయబారాలగాధ తప్పమరేమి.

ఎట్టకేలకు ఎలాగో అలాగ, ఒక నిమ్నజాతి ప్రతినిధిని తూర్పుబెంగాల్ మంత్రివర్గంలోకి తీసుకోడానికి క్వాజా నజీ ముద్దీన్ అంగీకరించాడు, ఆ సమయంలో లియకత్ ఆలీఖాన్ కూడా అక్కడే ఉన్నారు. అప్పుడు ఒకనెల రోజులలోగా ఈ వాగ్దానం అమలు జరుగకపోతే నేను నామంత్రి పదవికి రాజీనామా ఇవ్వవలసివస్తుందని నేను పెట్టిన షరతుకు మీరు ఉభయులూ కూడా, సమ్మతించారు. కాని; అప్పట్లో మీరు ఆమాటలను బహూశా మనస్ఫూర్తిగా చెప్పలేదనుకుంటాను. క్వాజానజీ ముద్దీన్ తన మాటను నిలబెట్టుకోలేదు.

ఆతరువాత కొంత కాలానికే నూరుల్ అమీన్ ముఖ్యమంత్రి అయ్యాడు నేను ఈ విషయమై ఆయనతో కూడా రాయబారాలు జరిపాను.

కాని ఆతరువాత కూడా నాకృషి సఫలం కాలేదు ఈవిధంగా పెక్కుసార్లు ఆశాభంగానికి గురియైన తరువాత తూర్పు బెంగాల్ మంత్రివర్గంలోకి నిమ్నజాతుల ప్రతినిధిగా ఒక మంత్రిని నియమించాలనే అభిమతం మీకు గాని, నూరుల్ అమీన్‌కుగాని లేదని నేను విశ్వసించుకోవలసి వచ్చింది.

నిమ్నజాతులకు అన్యాయం

బెంగాల్ విభజనకు పూర్వం మిస్టర్ సుహ్రావర్దీ సంయుక్త బెంగాల్‌కు ముఖ్య మంత్రిగాఉండేవాడు. అప్పట్లో నిమ్నజాతుల హక్కులు సౌకర్యాలకు ఎట్టి భంగం రానివ్వమని ఆయన హామీ ఇచ్చాడు. కాని దేశవిభజన జరిగిన నాటినుంచి ఏవిషయంలోనూ కూడా నిమ్నజాతులకు మేలు. న్యాయంచేకూరలేదు. వారికిగల ప్రత్యేక హక్కులు సౌకర్యాలు రద్దుచేయబడినవి.

తూర్పు బెంగాల్ ప్రభుత్వం ఏవిధంగా అసమర్థంగా ఉన్నదో నేను మీకు తెలియపరిచాను పోలీసు పరిపాలనపై నేను అతితీవ్రమైన ఫిర్యాదులు ఎన్నో చేశాను. అతి క్షుద్రకారణాలను పురస్కరించుకొని పోలీసులు ప్రజల మీద కొనసాగించిన అతిదారుణమైన అత్యాచారాలను గురించి మీకు తెలియపరిచాను. హిందువులకు వ్యతిరేకంగా తూర్పు బెంగాల్ ప్రభుత్వం కావాలని అవలంబిస్తున్న విధానాలను గురించి మీకు తెలియ పరచడానికి నేను ఏమీ సంకోచించలేదు. ముఖ్యంగా పోలీసు అధికారులు, కొంత మంది ముస్లిం నాయకులు అవలంబిస్తున్న హిందు వ్యతిరేక వైఖరిని గురించికూడా మీకు తెలియ పరిచాను:

అంతట శ్రీ జోగేంద్రనాథ్ మండల్ ఈ ఏడాది మొదట్లో, తూర్పు బెంగాల్‌లో జరిగిన పెక్కు సంఘటనలను గురించి ప్రస్తావించి. గత ఫిబ్రవరిలో మార్చిలో ఈ సంఘటనలు జరిగిన వెంటనే తూర్పు బెంగాల్‌లోపర్యటించి తానుస్వయంగా గమనించిన అంశాలను పేర్కొని.

గత ఫిబ్రవరి 10 వ తేదీని ఢాకాలో ప్రారంభమైన కొట్లాటలకు అయిదు ప్రధాన కారణాలను పేర్కొన్నారు. అవిఇవి. (1) కాల్షిరా, నాచోల్ వ్యవహారాలకు సంబంధించిన రెండు అడ్‌జర్న్‌మెంటుతీర్మానాలు త్రోసివేయబడిన తరువాత అసమ్మతిసూచకంగా అసెంబ్లీనుంచి హిందువుల ప్రతినిధులు వాకవుట్ చేసినందుకు హిందువులను శిక్షించదలచుకోవడం

2. లీగ్ పార్లమెంటరీ పార్టీలో సుహ్రావర్దీ ముఠాకు, నజీముద్దీన్ ముఠాకు అభిప్రాయ భేదాలు నానాటికీ తీవ్రతరం కావడం.

3. హిందువులు- ముస్లిములు కలిసి తూర్పు పశ్చిమ బెంగాల్‌ల సమైక్యతకు ఉద్యమం ప్రారంభించవచ్చుననే భయంతో తూర్పుబెంగాల్ మంత్రివర్గం, ముస్లిం నాయకులు ఎంతో ఆందోళనచెందుతున్నారు. ఇలాంటిది జరుగకుండా నిరోధించాలని వారు సంకల్పించుకున్నారు.

అందుచేత తూర్పు బెంగాల్‌లో పెద్దఎత్తున మత కల్లోలం ప్రారంభిస్తే పశ్చిమ బెంగాల్‌లో సైతం దాని ఫలితాలు కానరాగలవని అక్కడి ముస్లింలు దంపబడతారని, ఉభయ బెంగాల్ రాష్ట్రాలలోను ఇట్టి మతకల్లోలాలు చెలరేగడంవల్ల వీటిని సమైక్యం చెయ్యాలనే ఉద్యమం అసలు ప్రారంభం కాకపోవచ్చునని వారు తలంచారు.

(4) తూర్పు బెంగాల్‌లో బెంగాలీ ముస్లింలకు, తదితర ముస్లింలకు మధ్య వైమనస్య భావం నానాటికి వృద్ధి చెందుతున్నది. దీనిని అరికట్టడానికి ఒక్కటే ఉపాయంవున్నది. అది తూర్పు బెంగాల్‌లో హిందువులు ముస్లింల మధ్య పరస్పర విద్వేషాన్ని పెంపొందించడం, పైగా దీనికి భాషా సమస్య కూడా ముడి పెట్టబడివున్నది.

(5) పాకిస్థాన్ రూపాయి విలువను తగ్గించక పోవడంవల్ల ఏర్పడిన పరిస్థితి, ఇండో- పాకిస్థాన్ వాణిజ్య ప్రతిష్టంభనవల్ల తూర్పు బెంగాల్ ఆర్థిక వ్యవస్థ, పల్లెలలోను బస్తీలలోను కూడా గట్టిదెబ్బ తిన్నది. హిందువులకు వ్యతిరేకంగా ఏదో మిషపై "జీహాద్"ను ప్రోత్సహించడం ద్వారా ముస్లిం ప్రజా సామాన్యం మనస్సులను ఆర్థిక సంక్షోభం నుంచి మరలించాలని ముస్లిం లీగ్ సభ్యులు ప్రభుత్వాధికారులు ఆశించారు."

తూర్పుబెంగాల్‌లో తన పర్యటన ఫలితాలను వివరిస్తూ ఆ లేఖలో శ్రీ మండల్ ఇలా వ్రాశాడు:

"ఒక్క బారిసాల్ జిల్లాలోనే హీనపక్షం 2500 మంది మరణించారు. ఢక్కాలోను, తూర్పు బెంగాల్‌లోను జరిగిన కల్లోలం ఫలితంగా దాదాపు 10000 మంది వరకు మరణించి ఉంటారని భావించబడింది. ఇదంతాచూస్తూ నేను ఊరుకోవలసి వచ్చింది. నిజంగా నేను ఎంతో చింతానిమగ్నుడనైనాను తమ ఆస్తులను, తమ సర్వస్వాన్ని తమ బిడ్డలను కోల్పోయిన స్త్రీల హాహాకారాలు, ఆర్తనాదాలు విని విని నా హృదయం తరుక్కుపోయింది. నాగుండె చెరువైంది. అయినా నేను పైకి నిశ్చలంగానే ఉన్నట్టు కనబడ్డాను.

"ఢిల్లీ ఒడంబడికను చిత్తశుద్ధితో అమలు జరపడంలేదు"

మార్చి రెండవవారంలో తూర్పుబెంగాల్‌నుంచి హిందువుల వలస పెద్ద ఎత్తున ప్రారంభమైంది. అప్పటి పరిస్థితిలో, ఇంకా ఇలా కొంతకాలం పాటు జరిగితే హిందువు లందరూ ఇండియాకు వలస వెళ్లిపోవడం తథ్యమనిపించింది. పరిస్థితి ఎంతో విషమించింది. యావత్తు జాతికి ఈ విపత్తు తప్పదు కాబోలునా భగవంతుడా అనిపించింది. ఇంతలో ఏప్రిల్ 8 వ తేదీని ఢిల్లీ ఒడంబడిక కుదిరింది. అప్పటికి ఈ ఆపద తొలగిపోయింది. భయగ్రస్తులై ప్రాణాలు అరచేత పెట్టుకున్న హిందువులలో హరించిపోయిన మనోనిబ్బరాన్ని పునరుద్ధరించడానికి నేను ఢాకా, బారిసాల్ ఫరీద్‌పూర్, ఖుల్నా, జెస్సోర్ జిల్లాలలో విశేషంగా పర్యటించాను. ఢిల్లీ ఒడంబడిక షరతులను తూర్పు బెంగాల్ ప్రభుత్వం, ముస్లిం నాయకులూ మనస్ఫూర్తిగా అమలుపరచడానికి కృషి చేయగలరని నేను ఆశించాను. కాని, కాలం గడిచే సరికి ఢిల్లీ ఒడంబడికను అమలు జరపడానికి తూర్పు బెంగాల్ ప్రభుత్వం కాని, ముస్లిం నాయకులుకాని చిత్తశుద్ధితో కృషి చేయడం లేదనే

(మిగతా 5 వ పేజీలో)

ఆరోగ్య శాస్త్ర నిపుణులు చెప్పేచున్నారు...

"జాతీయ అభివృద్ధి ప్రజలయొక్క ఆరోగ్యము, క్షేమముల మీద ఆధారపడియున్నది"

జాతియొక్క భవిష్యత్తు తల్లుల ఆరోగ్యము మీద ఆధారపడియున్నది—బిడ్డల జననమునుంచి వారిని కాపాడుట తల్లి తండ్రుల కర్తవ్యము. సూతికా జ్వరముయొక్క భయంకరమైన ఫలితములు మీ డాక్టరునకు తెలుసును; గర్భిణీ స్త్రీలు పలుమార్లు ఈ కష్టమును గుర్తించరు, మరియు అందువలన గొడ్రాలితనము కల్గునని వారికి తెలియదు. చర్మమునందుగాని, గర్భాశయమార్గమునందుగాని గాయమేర్పడిన, అది, అంటుజాడ్యములను, సూతికా జ్వరమును కల్గించుటకు తెరువబడిన ద్వారమువంటిది.

ఎల్లప్పుడు "డెట్టాల్"ను అందు బాటులోనుంచుకొనుడు

"డెట్టాల్" అను క్రిమి సంహారిణి ఈ క్రిములను నాశనము చేసి మిమ్ములను భయంకర వ్యాధులనుండి రక్షించునని మీ డాక్టరు నమ్మును. అతని సలహా తీసికొని ఎల్లప్పుడు "డెట్టాల్"ను అందుబాటులో నుంచుకొనుడు. అతని వృత్తి ఆదర్శముల ననుసరించి మిమ్ములను మీ సంసారమునందలి ప్రతి వారిని అంటుజాడ్యముల భయమునుండి రక్షించుకొనుటకు ఎల్లవేళల "డెట్టాల్"ను వాడుడు.

స్త్రీల ఆరోగ్య రక్షణకు:—

మున్నికష్టి సార్థకముగా పనిచేయగలదు గనుక "డెట్టాల్" స్త్రీల ఆరోగ్య రక్షణకు ఆదర్శమైనది. అది శరీరమునకు నొప్పిని కల్గించకుండ క్రిములను చంపును. "స్త్రీలకు ఆధునిక ఆరోగ్య రక్షణ" (మాడర్న్ హైజీన్ ఫర్ ఉమెన్) అను ఉచితముగా పంపబడు పుస్తకము కొరకై వ్రాయుడు.

'DETTOL'

అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్, పోస్టు బాక్సు నెం. 664, కలకత్తా.

DBI-7

కుస్తీ పోటీలు - వ్యాయామ ప్రదర్శనం

ప్రొద్దుటూరులో దక్షిణ భారత కుస్తీపోటీలు, వ్యాయామప్రదర్శనములు అక్టోబరు 14వ తేది మొదలు 21వ తేదివరకు జరుపబడును. గెలుపొందినవారికి వెండి గదలు, వెండి [illegible] యివ్వబడును.

వివరములకు:

ప్రొద్దుటూరు, కడపజిల్లా. — పి. కృష్ణారెడ్డి. ఆర్గనైజరు.

మీరు మెక్లీన్‌తో నేడు పళ్లు తోముకున్నారా?



నోటిని పరిమళభరిత మొనర్చి దుర్వాసనను నివారిస్తుంది

ఆమ్లాలను విరిచివేసి మీ ఇగుళ్లను సంరక్షిస్తుంది

పళ్లమీది మరకలను తొలగించి వాటిని ధవళతర మొనర్చుతుంది

మీరు మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టు వాడినప్పుడు మీ దంతాలకు, చిగుళ్లకు అధిక రక్షణ నొసగడంతో పాటు ముఖాన్ని పరిమళ భరిత మొనర్చుకోవచ్చు. అందుకే కోట్ల కొలది ప్రజలు మెక్లీన్స్ తప్ప మరి దేనినీ వాడరు. నేడే మెక్లీన్స్ కొనండి!



తెలుగు జిల్లాలకు కొత్త స్కీములు

1950-51 అదనపు వ్యయ ప్రతిపాదనలలోని కొన్ని వివరాలు

మద్రాసు, అక్టోబర్ 7—

నిన్నను ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు అసెంబ్లీలో ప్రతిపాదించిన 1950-51 మద్రాసు ప్రభుత్వం సప్లిమెంటరీ ఎస్టిమేట్లలో ఆంధ్ర ప్రాంతాలకు సంబంధించిన ఈ క్రింది కొత్త స్కీములున్నవి:—

విద్యుచ్ఛక్తి సప్లయికి సంబంధించినవి:—

హాస్పేట మునిసిపల్ విద్యుచ్ఛక్తి సంస్థను స్వాధీనంచేసుకొనడానికి ప్రభుత్వం ఆమోదించి, లక్షన్నర రూపాయలకు మించకుండా ఖర్చు జరపడానికి ఉత్తరువులు జారీ చేసింది. ఈ ఏడాది లోనే ఈ సంస్థను స్వాధీనం చేసుకుంటారట.

తుంగభద్ర వంతెన నిర్మాణం పూర్తి అయిన తరువాత విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి, దాని ఉపయోగానికి గాను చీఫ్ ఇంజనీర్ ప్రణాళికను ప్రభుత్వం ఆమోదించింది. దానికింద ఈ ఏడాది 6½ లక్షలు వ్యయంకావచ్చునని అంచనా జరిగింది.

ఆంధ్రా సిస్టంనుంచి గుంటూరుజిల్లాలోని నర్సారావుపేట, ఒంగోలుప్రాంతాలకు 1130 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి సప్లయిచేయడానికి ఏడులక్షల 80 వేల రూపాయలతో ఒకస్కీమును ప్రభుత్వంమంజూరు చేసింది. దాని కింద ఈ ఏడాది రెండు లక్షలు వ్యయం కాగలదని అంచనా జరిగింది.

తూర్పు గోదావరిజిల్లాలో గ్రామోద్ధరణ కార్యక్రమానికి నిర్ణయించిన రాజమండ్రి ఫిర్కాలోని కడియం, కడియపులంక, బుర్రిలంక, వీరవరం, దుళ్ల, మురమండ, వేడగురుపాడు, కాతేరు గ్రామాలకు విద్యుచ్ఛక్తి సప్లయిస్కీమును ప్రభుత్వం ఆమోదించింది. దీనికింద ఈ ఏడాది లక్ష రూపాయలు వ్యయం కావచ్చని తలంచబడుతున్నది.

మదనపల్లి, దాని చుట్టుపట్ల గ్రామాలు, ఆరోగ్యవరంలోని ఆరోగ్య కేంద్రానికి విద్యుచ్ఛక్తి సప్లయి ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తరువు చేసింది. దానికింద ఈ ఏడాది మూడులక్షలు వ్యయం కాగలదని అంచనా జరిగింది.

ఇరిగేషన్‌కు సంబంధించిన కొత్త స్కీములు:—

కృష్ణా జిల్లాలోని దివి తాలూకా గొల్లపాలెం గ్రామానికి చెందిన 1010 ఎకరాలకు ఇరిగేషన్ ఏర్పాట్లు దానికింద రు 1,65,336 వ్యయం కాగలదు.

మొగల్తుర్రు ఆడవి కాల్వలను అభివృద్ధిచేసి ఎల్. బి. చెర్ల మరి మూడు గ్రామాలకు (పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపూర్ తాలూకా) చెందిన 3021 ఎకరాలకు నీటి సప్లయి. వ్యయం రు. 3,23,000.

అనంతపురంజిల్లా కళ్యాణదుర్గ తాలూకాలోని

(మిగత 5 వ కాలంలో)

భారతీయులకు స్వాతంత్ర్యానుభూతి

"అంటరాని తనం, మత విద్వేషం అడుగంటి నప్పుడే"

గాంధీనగర్ శంకుస్థాపన సందర్భంలో సర్దార్ పటేల్ ఉద్బోధ

సికిందరాబాద్, అక్టోబర్ 7—

ఇండియానుంచి మతతత్వం- అస్పృశ్యతలు సంపూర్ణంగా అదృశ్యమైనపుడే అది నిజంగా స్వాతంత్ర్యాన్ని పొందగలదని నేటిఉదయం హైదరాబాద్‌లో గాంధి భవన్‌కు శంకుస్థాపనోత్సవం జరుపుతూ, ఇండియా డిప్యూటీ ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ ఉద్ఘాటించాడు.

ఈ ఉత్సవానికి నగరంలోని అనేక మంది ప్రముఖులు, హత్య గావించబడిన "ఇమ్రోజ్" పత్రికాసంపాదకుడు షోయబుల్లాఖాన్ తల్లిదండ్రులు కూడా హాజరైనారు.

మతతత్వం, అస్పృశ్యతలను విడనాడనివారు స్వాతంత్ర్యార్హులుకారని స్పష్టంగా పేర్కొంటూ ఇండియాకు బలమల్లా గ్రామాలేనని, గ్రామాల అభ్యుదయమే ఇండియా అభ్యుదయమని గాంధీజీ తన జీవితకాలమల్లా బోధించి వున్నారని వివరిస్తూ గ్రామాల స్వయంసమృద్ధతా సాధనకు చర్ఖానుమించిన సాధనం వేరొకటిలేదనికూడా ఈ సందర్భంలో సర్దార్ పటేల్ అన్నాడు.

గాంధిజీ సంస్కరణ చిహ్నంగా నిర్మించబడుతున్న భవనానికి శంకుస్థాపన జరిపే అవకాశం తనకు లభించినందుకు సంతోషాన్ని వెలిబుచ్చుతూ అనేక స్వానుభవాలు ఉదహరించి, శిథిలమైన ప్రాంతాలను ఢిల్లీలో తను చూచిన సంగతి ఉపహరించి, అది ఎంతటి రాష్ట్రీయమైనదైనా మనం నిర్మించేది శాశ్వతంకాదని, ప్రతిమనిషి ఏ లక్ష్యాల సాధనకు కృషిచేస్తాడో, ఏ లక్ష్యాలను చేస్తాడో అది శాశ్వతంగా వుండగలదని అన్నాడు.

గాంధీజీ ఉపదేశించిన సిద్ధాంతాలు ఆయన పేరును చిరస్థాయి చేసిందని, ఆయన పేరును స్వప్రయోజనానికి ఉపయోగపరచుకొనడం తగదని అన్నాడు.

సభ ప్రారంభంలో రెవిన్యూ శాఖామంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు సర్దార్ పటేల్‌కు స్వాగతం చెబుతూ, నేడు స్టేట్ కాంగ్రెస్ ముందుకన్న సమైక్యంతో మెలగుతున్నదని, ప్రస్తుతం స్టేట్ కాంగ్రెస్ సభ్యత్వం 12 లక్షలని అన్నారు.

గాంధీ భవన నిర్మాణానికి నాలుగు లక్షల రూపాయలు వ్యయం కాగలదట.

న్యూఢిల్లీ, అక్టోబర్ 8—

1950 మార్చి ఒకటవ తేదీవరకు ఒక్క అస్సాంలో తప్ప ఇండియాలోని తదితర ప్రాంతాలన్నింటిలోను గల షెడ్యూల్డు జాతులవారు 161,58,000 మంది అని తేలింది. అస్సాంలో గత మాసంలోనే సేకరించబడిన లెక్కల ప్రకారం ఇండియా మొత్తంలో షెడ్యూల్డు తరగతుల సంఖ్య 1,76,73,000 అని తేలింది.

బ్లాక్‌మార్కెటీర్లపై బీహార్ సాగిస్తున్న "మెరుపు యుద్ధం"

పాట్నా, అక్టోబర్ 8—

గత కొన్ని రోజులుగా, రాష్ట్రం మొత్తంమీద పోలీసులు బట్టల వ్యాపారస్థుల దుకాణాలమీద, గిడ్డంగులమీద, ఇండ్లమీదదాడిచేసి సోదాచేయగా దాదాపు లక్ష గజాల గుడ్డ, 21,000 జతల ధోవతులు, చీరెలు పట్టుబడినవని ఇంతవరకు అందిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఈ సోదాలకు సంబంధించిన పూర్తి వార్తలు ఇంకా రాలేదు. దాదాపు 60 మందికిపైగా అరెస్టు చేయబడ్డారు. 107 మందిమీద ప్రాసిక్యూషన్ కేసులు పెట్టబడినవి.

మాంఘీర్, భగల్పూర్, ఛాప్రా తదితర ప్రాంతాలలో ఇంకా సోదాలు జరుగుతూనే వున్నవి.

పాట్నా జిల్లాలో అయిదువేల గజాలగుడ్డ, 1600 జతల ధోవతులు, చీరెలు 7 పట్టుబడినవి. 20 మంది వర్తకులపై తగు చర్యలు తీసుకొనబడినవి.

ముజఫర్ పూర్‌లో 89 దుకాణాలు సోదా చేయబడినవి. దాదాపు 12 వేల జతల ధోవతులు, చీరెలు పట్టుబడినవి, ఖాతాలో చేర్చని గుడ్డ 40 వేల గజాలు పట్టుబడింది. దొంగ నిల్వలు చేసినందుకు 32 మంది వస్త్రాల కంట్రోల్ ఆర్డరును అతిక్రమించి నందుకు 22 మంది ప్రాసిక్యూషన్ చేయబడ్డారు.

దర్భాంగలో నాలుగువేల జతల ధోవతులు, చీరెలు, నాలుగువేల గజాల గుడ్డ పట్టుబడింది. అయిదుగురు వర్తకులు ప్రాసిక్యూట్ చేయబడ్డారు. మరి అయిదుగురు కనిపించకుండా పోయారు.

బెరొసారాయ్‌లో 773 జతల ధోవతులు చీరెలు పట్టుబడినవి. మాంఘీర్‌లో 500 జతల ధోవతులు చీరెలు, అయిదువేల గజాలు గుడ్డ పట్టుబడింది.

బెరొసరాయ్‌లో 772 జతల ధోవతులు, చీరెలు నిల్వలో వుండవలసివుండగా కనిపించలేదు. సహర్సాలో 200 గజాల గుడ్డ, 12 జతల ధోవతులు చీరెలు పట్టుబడినవి.

హజారీబాగ్‌జిల్లాలో ఆరువేలగజాలగుడ్డ పట్టుబడింది. కోదారాంలో వెయ్యిగజాలగుడ్డ పట్టుబడింది. నిల్వలో వుండవలసిన 200 జతల ధోవతులు, చీరెలు కనిపించలేదు.

పూర్నియాలో 300 జతల ధోవతులు, చీరెలు పట్టుబడినవి. 13 మంది ప్రాసిక్యూట్ చేయబడ్డారు.

ఛాప్రాలో పెద్ద వర్తకుడు అరెస్టు

ఛాప్రాలోని ఒక ప్రసిద్ధవర్తకుని పోలీసులు శుక్రవారంనాడు అరెస్టుచేసి, నడిపించుకొని స్టేషన్‌కు తీసుకొనివచ్చి, కొట్టులో పెట్టారు. ఇతను బ్లాక్‌మార్కెట్ చేశాడట.

ధోవతులకు కంట్రోల్ ధరకంటె హెచ్చు సొమ్ము కావాలని ఈ వ్యాపారి ఒకరిని కోరగా, ఆతను వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు వెంటనే మార్కుచేసిన కొన్ని రూపాయి నోట్లను ఇచ్చి, ఆ ధోవతులను హెచ్చు ధరకు కొనమని [illegible] పంపించారు. ధోవతులు కొన్న వెంటనే పోలీసులు వెళ్ళి, గల్లా పెట్టెను సోదాచేసి, ఆ నోట్లు పట్టుకొన్నారు.

ప్రధానమంత్రి హెచ్చరిక

బీహారు ప్రధాన మంత్రి శ్రీ కృష్ణ సిన్హా నేడు బేలీ పార్కులో వెనకబడిన ముస్లిం తరగతుల సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ బ్లాక్‌మార్కెటీర్లకు, అధిక లాభాలు తీసేవారికి, దొంగ నిల్వలు చేసే వారికి తీవ్రమైన హెచ్చరిక చేశారు. వీరు తనక తమ సంఘ వ్యతిరేక చర్యలకు స్వస్తి చెప్పని సందర్భంలో ప్రభుత్వం ప్రజలు కలిసి వీరిని తుడిచిపెట్ట గలరన్నారు.

సాంఘిక వ్యవస్థలో తీవ్రమైన మార్పులు జరుగుతున్నవని, సంఘ జీవితంలో విప్లవజ్వాలలు రేకెత్తినవని, పరిస్థితులకు అనుగుణంగా మార్పు చెందనిచో ప్రమాదం తప్పదని కూడా చెప్పారు.

బీహారు వాణిజ్యమండలిలోని వస్త్రాల సంఘం వారు నేటి తమ వార్షిక సమావేశంలో రాష్ట్రం మొత్తంమీద బట్టల దుకాణాలపై జరుగుతున్న పోలీసు దాడులను గురించి తమ నిరసన తెలియజేశారు. ఇలా చేయడంవల్ల బట్టల వ్యాపారం దెబ్బ తింటుందని ప్రభుత్వానికి హెచ్చరికచేశారు.

పోలీసులు చాలా దురుసుగా ప్రవర్తిస్తున్నారని వ్యాపారస్థులను అవమాన పరుస్తున్నారని, ఆరోపిస్తూ, వెంటనే పోలీసుల అధికారాలనుతగ్గించవలెనని సందర్భంలోప్రభుత్వంతో ఈ సంఘంవారుసహకరించి సాంఘిక వ్యతిరేకులను శిక్షింప చేయడంలో తోడ్పడగలమన్నారు.

బీహారులోని ప్రముఖవ్యాపారస్థుడు శ్రీ పి. డి. ఖైతాన్ బ్లాక్‌మార్కెటీర్లను "ఆర్థికంగా చంపివేయడానికిబదులు" క్రిమినలు శిక్షలువిధించడం తగదని నేడొక ప్రకటనచేశారు.

ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకుంటూన్నందువల్ల సజాయితీగల వ్యాపారస్థులు చాలాబెదరిపోతున్నారన్నారు. ధాన్యాలు మొదలగునవి గ్రామాలలో గుప్తపరచడం జరుగుతుందని, కేపిటలిస్టులకి ఏజంట్లుగా గ్రామాలు పనిచేయగల ప్రమాదం వుందని. దానిపై ప్రభుత్వోద్యోగులు కాంగ్రెస్ సేవకులలో లంచగొండితనం పెరిగిపోగలదని కూడా ఈయన హెచ్చరిక చేశాడు.

మద్రాసు, అక్టోబరు 7—

మంత్రి శ్రీ చంద్రమౌళిగారు, మంత్రి శ్రీ సీతారామిరెడ్డిగారు నేటిరాత్రి మధుర వెళ్లారు.

మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేటిరాత్రి విజయవాడ వెళ్లారు.

శ్రీ టి. ప్రకాశంగారు నేటిరాత్రి ఒంగోలు వెళ్లారు

మంత్రి శ్రీ మాధవమీనన్ నేటిరాత్రి ఈరోడ్ వెళ్లారు.

బర్మా ప్రభుత్వం మహోద్యానవనశాఖా డైరెక్టరు శ్రీమతి అంగ్‌సాన్ కలకత్తానుంచి నేడిచ్చటకు వచ్చారు

నెల్లూరుజిల్లా గ్రామంపై కమ్యూనిస్టుల దాడి

అసెంబ్లీలో ప్రశ్నోత్తరాలు

మద్రాసు, అక్టోబర్ 7—

న్యాయశాఖా మంత్రి శ్రీ మాధవమీనన్ మద్రాసు అసెంబ్లీ నేటి సమావేశంలో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు అడిగిన ఒక ప్రశ్నకు జవాబు చెబుతూ ఆగస్టు 27వ తేదీని 12 మంది (కమ్యూనిస్టులుగా భావింపబడుతున్న) ఒకగుంపు నెల్లూరు జిల్లాలో పోతవరంగ్రామంలో పొట్లపల్లి గురవ్వగారి ఇంటిపై దాడిచేసి ఇంట్లో ఆస్తిని దోచుకొని చివరకుదానికి నిప్పు అంటించారని, తమతో ఆయుధాలను తీసుకువచ్చి అందరినీ బెదిరించారని, ముందుగా పోలీసులకు ఎట్టి వర్తమానం తెలియదని అన్నారు.

శ్రీ డి. వి. రామస్వామిగారి ప్రశ్నకు జవాబు చెపుతూ గురవ్వనాయుడు పోలీసులకు, అసెంబ్లీ సభానాయకుడికి ఒకవారంరోజులు ముందుగా ఒక బహిరంగసభలో తెలియ పరిచినమాట సత్యదూరమని అన్నారు.

శ్రీ రాఘవయ్యగారు అడిగిన మరొక ప్రశ్నకు జవాబుచెబుతూ అజ్ఞాతవాసంలో వున్న నెల్లూరు జిల్లా ఆత్మకూరు తాలూకా కమ్యూనిస్టు శ్రీ కొండయ్యగారు 1950 ఆగస్టు 12 వ తేదీని మద్రాసులో అరెస్టు చేయబడినారని జూన్ మూడవ తేదీనుంచి ఈయనపై డిటెన్షన్ ఉత్తరువు అమలులో ఉన్నదని ఇదే కాకుండా 1949 జూన్‌లో ఆత్మకూర్ పోలీసులచే మరి 71 మందితో కలిసి ఈయనపై ఒక చార్జిషీటు దాఖలు చేయబడిందని, ఈయన దొరకనందున నెల్లూరు సబ్ డివిజనల్ మేజిస్ట్రేటు ఒక జామీను లేని వారంటును జారీచేశాడని ప్రస్తుతం కడలూర్ సెంట్రల్ జైలులో నిర్బంధంలో ఉన్నాడని, ఆయనమీద డిటెన్షన్ ఉత్తరువు జారీ చేయబడినందున, మేజిస్ట్రేటు ముందు చర్యలను విరమించివేశారని తెలియచేశాడు.

శ్రీ డి. వి. రామస్వామిగారి ప్రశ్నకు జవాబు చెబుతూ శ్రీ కొండయ్య కమ్యూనిస్టుపార్టీనుంచి రాజీనామా ఇచ్చి పార్టీ విధానాలను బహిరంగంగా నిరసించినట్టయితే ఆయనను [illegible] చేయు దాన్ని గురించి ప్రభుత్వం [illegible] అన్నారు.

నెల్లూరులో ఆయుర్వేద డిస్పెన్సరీలు

డాక్టర్ రాజన్, శ్రీ కమతం షణ్ముగంగారి ప్రశ్నకు జవాబు చెబుతూ నెల్లూరుజిల్లాలో 28 డిస్పెన్సరీలున్నవని యునాని డిస్పెన్సరీ, నాలుగు ఇంగ్లీషు వైద్యం రూరల్ డిస్పెన్సరీలు ఉన్నవని తెలియజేశారు.

వైద్య విద్యార్థులు

సర్దార్ వేద రత్నం పిళ్లై అడిగిన ప్రశ్నకు డాక్టర్ రాజన్ జవాబు చెబుతూ 1950 లో మొత్తం స్థానిక ఆంధ్రా మెడికల్ కళాశాలలనుంచి 275 మంది వైద్య విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని అందులో 146 మంది ఉత్తీర్ణులైనారని సగటున ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వం 900 రూపాయలు ఏడాదికి ఖర్చు పెట్టుతున్నదని, అన్నారు.

గుంటూరు జిల్లాలో మద్యనిషేధం

ప్రజాసహకారం లభించడంలేదట

గుంటూరు, అక్టోబర్ 5—

గుంటూరుజిల్లా మద్యనిషేధ సలహా సంఘ సమావేశం 1 వ తేదీని జిల్లాకలెక్టర్ ఆఫీసులో కలెక్టర్ శ్రీ యస్. అరుల్‌దాస్ అధ్యక్షతను జరిగింది.

గత మూడు మాసాలలో జరిగిన మద్యనిషేధ కార్యక్రమాన్ని గురించి ప్రొహిబిషన్ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ డి. వి. సుబ్బారావుగారు నివేదికను చదివారు. దానిలో యిలా వున్నది.

"గడచిన మూడునెలలలో 978 మందితో సంబంధించిన 950 కేసులు పట్టబడినవి, పోలీసు వారు 9,129 గ్యాలన్ల వాష్, పట్టుకొన్నారు. 145 గ్యాలన్ల సారా, 300 గ్యాలన్ల దొంగ సారాయి పట్టుకోబడినవి. ఒకటిన్నరతులం గంజాయి, ఒకటింబావు తులం నల్లమందుకూడా జప్తు చెయ్యబడినది. ఈ లెక్కల వివరాలనుబట్టి గుంటూరుజిల్లాలో ఇతర ప్రాంతాలకంటె మద్య నిషేధచట్టం ఎక్కువ ఫలప్రదంగా వున్నదని తెలుస్తున్నది.

"మద్యనిషేధచట్టం మంచిదనే పైకి అందరు చెబుతారు. కాని, నేరాలను నివారించడంలో మద్య నిషేధ శాఖోద్యోగులతో ప్రజలు సహకరించడం లేదు. ప్రజా సంస్థలవల్ల కాంగ్రెస్ సంఘాలవల్ల లభిస్తున్న సహకారం కూడా పూజ్యమే. కేవలం నేరస్థులకు శిక్షలు విధించి చట్టాన్ని సార్థకం చెయ్యడం దుస్సాధ్యమైన పని."

జనరల్ మెకార్థర్ ఉత్తర కొరియా వారిని శరణుపొందమని ఉత్తరువు చేసినప్పటినుంచి చైనా ప్రభుత్వం అమెరికా రేడియో ప్రచారాలను ఆటకాయిస్తున్నదని లండన్ వార్త.

విపణి వీధి

మద్రాసు, అక్టోబర్ 9—

అమ్మకం వస్తు		రు. అ. పై.
సవరం చిల్లరధర	....	76- 6-0
పాట్లా బంగారం	....	112-10-0
మూసా బంగారం	....	111- 4-0
వెండి వందతులాలు	....	164- 8-0
వెండి చిల్లర ధర	....	1-14-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ వరకు (కొరమాండల్)	212- 0-0	210- 0-0
వేరుశెనగ నూనె బజారు ధర		
3% ఎస్. ఎఫ్. ఎ. రెడీ		410-0-0
అక్టోబరు 3%		405- 0-0
నవంబర్ 3%		384- 8-0
నవంబర్, డిసెంబర్		378- 0-0
డిసెంబర్, జనవరి		374- 0-0

ఆముదం

"సరసాలావుపేట్టు" (500 పౌన్లు)		359- 0-0
తిరుపత్తూరు	340-0-0	345- 0-0

కొబ్బరినూనె

37½ పౌన్లుగలడబ్బా 1 కి	40- 0-0

పంచదార

మార్‌హోరా	(2 అందర్)	93- 0- 0
"లోహట్"	..	91-10- 6
సరయా"	..	91- 3- 3
"మతి పోలియా"	..	92- 0-11

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 9—

అమ్మకం వస్తు		రు.అ.పై.
పాట్లా బంగారం	....	111.12.0
వెండి 100-తులాలు	....	182. 1.0
సవరను	....	76.11.0

ఢిల్లీమార్కెట్ ధరలు

[జస్సీరర్ కుతియామల్, గడోడియా మార్కెట్]

ఢిల్లీ, అక్టోబర్ 7—

గుర్మాలు (84½ పౌనులు)	మణుగు 1 కి రు.	540—
లవంగాలు	..	180—182
సొంఠి	..	215—
యాలకులు	..	135—
చక్కాలు	..	88—118
పసుపు (ఈరోడ్)	..	—51
.. (నిజామాబాద్)	..	46½—
.. (దుగ్గిరాల)	..	48—
తివ్‌తూర్ కొబ్బరి	..	8[illegible]—89
పగ్గువియ్యం	..	8[illegible]—
మిర్చి	..	88—10[illegible]
జీలకర్ర	..	60—87
ధనియాలు	..	88—110
వాము (కన్నాలు)	..	55—60
సోంపు	..	40—60
సొంతులు	..	38—43
మామిడిపలుకు	..	78—
గసగసాలు	..	—78
బాదం	..	88—140
కిస్‌మిస్	..	—120
జీడిపప్పు	..	150—140

1950 అక్టోబర్ 10 మంగళవారం

వికృతి నామ సంవత్సర

భాద్రపద బహుళ చతుర్దశి

చతుర్దశి రా॥ 9.4 గంటలవరకు

ఉత్తర నక్షత్రం పా॥ 6.16 గంటలవరకు

వర్జ్యం: రా॥ 2-14 నుండి 3.46 గంటలవరకు

(1 వ కాలం తరువాయి)

పిల్లిగుంట్ల చెరువు మరమ్మతుకు రు 1,95,660.

గుంటూరుజిల్లాలోని, పల్నాడు తాలూకాలోని ఆత్మకూరు చెరువుమరమ్మతుకు రు 2.03,100.

కర్నూలుజిల్లాలో డోన్‌తాలూకాలోని గూటవల్లి చెరువుమరమ్మతుకు రు. 1.19,242.

విశాఖపట్నంజిల్లాలో విజయనగరం ఎస్టేటులో రౌతపల్లం గ్రామంలో గోస్తనీనది అనకట్టకు, పోలిపల్లికాల్వకింద మంచి పాగు ఏర్పాట్లకు రు. 4,55,376.

నెల్లూరుజిల్లాలోని పొదిలితాలూకా శివరాయునిపేటగ్రామంలోని శేషురడ్డి చెరువు మరమ్మతుకు రు 1,10,590.

సివిల్ వర్కుల కింద కల స్కీములు:—

గుంటూరు పురపాలక సంఘానికి, దాని సమీపంలోని నలపాడు, గారపాడు, తక్కెలపాడు గ్రామాలకు నీటి సప్లయికి 1942 లో ప్రభుత్వం స్కీము మంజూరు చేసింది. 1950 జులైలో తిరిగి ఈ ప్రణాళికలో మార్పులు జరగగా దానిని కూడా ప్రభుత్వం ఆమోదించింది. దానికి రు. 77,67,000 లు ఖర్చు కాగలదని అంచనా జరిగింది, దానిలో పురపాలక సంఘం, ప్రభుత్వం నుంచి 23 లక్షల 65 వేలు అప్పు తీసుకొని మొత్తం 27 లక్షల 40 వేలు యివ్వడానికి, గ్రామాలకు ఏర్పాట్లకుగాను జిల్లాబోర్డు రు. 66,700. యివ్వడానికి సమ్మతించింది. మిగిలిన రు 49, 60, 300 ప్రభుత్వం గ్రాంటుద్వారా యివ్వవలసి వుంటుంది.

విజయనగరం ఎస్టేటుకుచెందిన విజయనగరంలోని రెండు ఆసుపత్రులు, సింహాచలంలోని డిస్పెన్సరీని కొన్ని షరతులకు లోబడి ప్రభుత్వ నిధుల నుంచి నడపబడాలని ఉత్తరువు జరిగింది.

బాపట్ల వ్యవసాయ కళాశాలలో గాన్స్‌పౌడర్స్ ఏర్పాటుకు, దాదాపు 22 వేల రూపాయలవ్యయం

ఏజన్సీ ప్రాంతాల సమస్యల పరిశీలన, ప్రణాళికలు తయారుచేయడానికి అవసరపు సిబ్బంది వగైరాలకు రు 31,200.

కృష్ణాజిల్లాలో కమ్యూనిస్టు బెడద నివారణకు అవసరపు ఏర్పాట్ల కింద మొత్తం వ్యయం. రు 2,76,000. దీనిలో ఇప్పుడు రు 1,00,000 కేటాయించ బడింది.

దక్షిణ ఇండియా కంతటు ఒకే ఒక దినపత్రిక

హిందీ మిలాప్

(లాహోరునందు 1929 లో స్థాపింప బడినది)

హైదరాబాదు

నుండి మన ముఖ్య పండుగ దినమగు

విజయదశమి తే 20 అక్టోబరు 1950 దినాడు ప్రచురింప బడును.

దక్షిణ ఇండియా అంతటా ఏజెంట్లు, కరెస్పాండెంట్లు కావలెను.

వివరములకు:—

DAILY HINDI MILAP,

Mukramjahi Road, Hyderabad Dn. (A. A.).

పరీక్షయందు జయం వస్తే అతనికంటె ఎక్కువ ఆశ మరొక విద్యార్థికి వుండలేదు—ఆ జయము సాధించుటకు పట్టుదలలో ఎక్కువ శ్రమ పడినవారును వుండలేదు. ఆయను పరీక్షలందు తేర్గడ లేక ఎక్కువ పరిశ్రమ చేయ కొనుచుండెను. ఏకాగ్రచిత్తము లేక చదివినది జ్ఞాపకముంచుకొనలేక పోవుటచే ఎక్కువ పరిశ్రమకూడ లాభము లేక పోయెను. విచారుడాయెను. స్నేహితు డొకడు "క్రుషన్" అని సలహా యిచ్చెను.

గంటలకొద్ది చదువుచూ, పరిశుభ్రమైన గాలి, దేహపరిశ్రమ యివి లేకుండుటచే పిత్తకోశము, మూత్రాశయం మొదలగు యింద్రియ ములచురుకుదనము తగ్గును. లోనిమలిన్యము సరిగా బయట పడక రక్తమును మలినంచేసి, ప్రతి యింద్రియపు శక్తి బుద్ధి శక్తులను బాధించును. జయముపొందగలదని ఎంచదగినవారుకూడ ఓడిన వారగుదురో ఉత్తీర్ణత డిగ్రీలు సంపాదించు ప్రయత్నములో ఆరోగ్యము చెడిన కళలు విలపించే తప్పుగా ఎన్నబడును.

కూర్చుండియే ఎక్కువవేళ గడుపవలసి శరీర చురుకుదనము లేనందున దేహమందలి చేరిన అశుభత బాధించుచుండిన ఈనాడే క్రుషన్ ఆరంభించుడు. క్రుషన్ నందలి లవణములు ఆరు విధాలుగా పనిచేసి మీ బాధయొక్క మూలకారణమునే తొలగించును. పిత్తకోశము, మూత్రాశయము మొదలగు యింద్రియములు బాగునది, నిరుత్సాహము, అశ్రద్ధక దేహములు వదులును. వాటి చురుకుదనము శక్తిమరలి ఉత్సాహముతో మీ పనులు చేయగలుగుదురు. క్రుషన్ కెమిస్టుల వద్ద వ్యాపారస్థులవద్ద, రూ. 1-10-0కు దొరుకును.

ఇ. గ్రిఫిత్స హ్యూజస్ లి. మ్యాంఛిస్టరు, ఇంగ్లండు వారిచే క్రుషన్ తయారుకాబడి కార్ అండు కో. లి. బొంబాయి, కలకత్తా, మద్రాసు వారిచే అమ్మబడు చున్నది.

మీరుకూడ ఈ క్రుషన్ సేవనానుభవము పొందవచ్చును!

మెథిల్ శాలిసిలాస్ చేరిన మరకలుకాని

ఐయోడాన్

ఆయింట్‌మెంటు.

వాపు, బెణుకు, పురుగు కాటు, కత్తిగాటు, పుండ్లు, బొబ్బలకు.

బాధపెట్టేచోటును ముందుగా శుభ్రపరచి ఐయోడాన్‌తో మృదువుగా తోమవలెను. అది వెంటనే చర్మములోనికి ఇంకి బాధతొలగించును

తయారుచేయువారు

మౌంట్ మెట్టూర్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్. మద్రాసు-20

మెనేజింగు ఏజెంట్లు:

మౌంటు ఫార్మసీ లిమిటెడ్

మౌంటు రోడ్డు : : మద్రాసు-2

P. S. M. 5



25 పండ్ల సేవ

పిదానము, అభ్యుదయముగల యాజమాన్యముతో ఏడాది యేడాదికి చేకూరిన గమనీయాభివృద్ధి ప్రజా విశ్వాసాన్ని చూరగొని, 'ఆంధ్రా' యందు పాలసీదార్లలో నమ్మకాన్ని బలపర్చింది. ప్రఖ్యాతి వహించి, విజయశిఖరం కొద్ది పెద్దకంపెనీలతో ఈనాడు 'ఆంధ్రా' సమానమైనది.

స్వల్ప ప్రీమియమ్ రేట్లు, సుకరమైన పాలసీ షరతులు, మీ వ్యక్తిగత అవసరాలకు అనువుగా క్రమమైన ఇన్సూరెన్సు ప్రణాళిక మొదలయిన అతీత సౌకర్యాలను 'ఆంధ్రా' యొక్క ప్రత్యేక రకపు విధానము మీకు కలుగజేస్తుంది.

ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

హెడ్ ఆఫీసు మచిలీపట్నం.

ప్రస్తుత వ్యాపారం	...	రు. 7½	కోట్లు
ఆస్తులు	...	రు. 1½	కోట్లకు పైన

నిర్వహించుచున్న వ్యాపారం: జీవితము.అగ్ని.సముద్రయానము.మోటారు.

మద్రాసు బ్రాంచి:—ఆంధ్రా ఇన్స్యూరెన్సు బిల్డింగ్సు, తంబుచెట్టిపేట, మద్రాసు. మరియు:—అనంతపూరు, బెంగుళూరు, బెజవాడ, బరహంపూరు (గంజాంజిల్లా). ఏర్నాకుళం, గుంటూరు, సికిందరాబాదు (దక్కన్). తిరువాన్నూరు నేటు, వాల్తేరు వగైరాలు.

రాజీనామా

(3 వ పేజీ తరువాయి)

అంశం నాకు క్రమంగా బోధపడడం ప్రారంభించింది.

ఢిల్లీ ఒడంబడికలో పేర్కొనబడిన సిబ్బందిని నియమించడంలోనే కాకుండా, వాటిని అమలు పరచడానికి కూడా ఎంతో విలంబన చేసింది. ఎంతో తాత్సారం చేసింది. ఢిల్లీ ఒడంబడిక కుదిరిన వెంటనే వ్యవసాయాలకు తిరిగివచ్చిన హిందువులకు, వారు లేనప్పుడు ముస్లిం శరణార్థులు ఆక్రమించుకున్న భూములు, ఇళ్లు వగైరా ఆస్తులు వెంటనే స్వాధీనంచేయబడలేదు.

ఇది ఇలా ఉండగా ఢిల్లీ ఒడంబడిక ప్రకారం తూర్పుబెంగాల్ మంత్రివర్గంలో మైనారిటీల ప్రతినిధిగా నూరుల్ అమీన్ డి.యన్. బరోరీని నియమించడంతో, నూరుల్అమీన్ మంత్రివర్గం ఢిల్లీ ఒడంబడికను సక్రమంగా అమలు జరుపగలం అనే ఆశకూడా నాకు అంతరించి పోయింది. నిజానికి మిస్టర్ బరోరీ తనకే కాని ఇంక ఎవ్వరికీ ప్రాతినిధ్యం వహించడు.

ఈ నియామకాన్ని చూడగానే నూరుల్ అమీన్ ఈ విషయంలో చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదనే కాకుండా ఢిల్లీ ఒడంబడిక ప్రధాన సూత్రాలకే ఎసరు బెట్టదలచాడని నాకు అనిపించింది.

ముస్లిం లీగ్ నాయకులు తూర్పు బెంగాల్ మంత్రివర్గం, ఉభయులూకూడా హిందువులందరినీ రాష్ట్రంనుంచి తరిమివెయ్యడానికి ప్రయత్నిస్తున్నారని నేను అనేక సందర్భాలలో మీకు స్పష్టం చేశాను. ఈ సందర్భంలో ఈ విధంగా హిందువులందరిని పాకిస్థాన్ నుంచి తరిమివెయ్యాలనే విధానం పశ్చిమ పాకిస్థాన్ లో జయప్రదంగా పూర్తిఅయింది. ఇంక తూర్పు బెంగాల్ లో పూర్తికావస్తున్నదని మీకు చెప్పవలసివున్నది.

ఇంక ఢిల్లీ ఒడంబడిక ఫలితంగా తూర్పు బెంగాల్ లో హిందువుల ప్రస్తుత పరిస్థితిని గురించి, భవితవ్యాన్ని గురించి రెండు ముక్కలు చెప్ప దలచుకున్నాను. ప్రస్తుతంలో వారి పరిస్థితి చాలా అసంతృప్తికరంగా వున్నది. అంతే కాదు. వారి భవిష్యత్తు గాఢాంధకార బంధురంగా వున్నది. తూర్పు బెంగాల్ హిందువులకు ఆత్మవిశ్వాసం కలుగలేదు. హిందువులలో ఇతర ప్రాంతాలకు వలసవెళ్లిన చాలా మంది, ముఖ్యంగా నిమ్నజాతులకు చెందిన వ్యవసాయదారులు తూర్పు బెంగాలుకు తిరిగివస్తున్నారు. అయినా వారిలో ఆత్మవిశ్వాసం తిరిగి నెలకొన్నట్లు లేదు. కాని, దీనివల్ల ఒక్కసంగతి స్పష్టమవుతున్నది: పశ్చిమ బెంగాల్ లో, అస్సాంలో వారికి పునరావాస సౌకర్యాలు లభించలేదని శరణార్థులుగా బ్రతుకు వెళ్లబుచ్చడం దుర్భరం కావడంవల్లనే వారు స్వస్థానాలకు తిరిగి వస్తున్నారన్నమాట ఖాయం.

ఇండియా పాకిస్థాన్ లకు మధ్యగల పెక్కు వివాదాలను పరిష్కరించడానికే ఢిల్లీ ఒడంబడిక ఉద్దిష్టమైంది. కాని ఇందులో ఇంతవరకు ఒక్కటీ పరిష్కారం కాలేదు. విశేషించి మత విద్వేష ప్రచారం భారతీయ వ్యతిరేక ప్రచారం పాకిస్థాన్ దేశ విదేశాలలో పూర్తిగా కొనసాగిస్తున్నది. యావత్తు పాకిస్థాన్ లోను కాశ్మీర్ దినోత్సవాన్ని పాకిస్థాన్ ముస్లింలీగ్ జరపడం ఇందుకు ఒక మంచి ఉదాహరణ.

తూర్పుబెంగాల్ నుంచి హిందువులు నిరంతరాయంగా వలస వెళ్ళడానికి ప్రధాన కారణాలు ఇవి: హిందువులను ఆర్థికంగా వెలివెయ్యడం, హిందువుల ఇండ్లను మొత్తంగా ఆక్రమించుకొని దమ్మిడీ అయినా అద్దె చెల్లించకపోవడం. ఇంక అన్సార్ల హడావుడి చెప్పతరంకాదు. వాళ్లు హిందువుల ధన మాన ప్రాణాలకు పెద్ద మహమ్మారివలె దాపరించారు. యావత్తురాష్ట్రంనుంచి వీరినిగురించి నాకు లెక్కలేనన్ని ఫిర్యాదులు చేరాయి. విద్యా విషయాలలో తరచు జోక్యం కలిగించుకోవడం.

ఇంక పశ్చిమ పాకిస్థాన్ లో పరిస్థితి ఇక్కడ దేశవిభజన తరువాత పశ్చిమ పంజాబులో విరిగిపోయిన దాదాపు లక్షమంది నిమ్నజాతులలో అధిక సంఖ్యాకులు ఇప్పటికీ బలవంతంగా మతాంతరీకరించబడ్డారు. అపహృతులైన నిమ్నజాతి బాలికలు ఎంతమంది పునరుద్ధరించబడ్డారని నేను ఇందుకు సంబంధించిన ఒక ఉద్యోగిని ప్రశ్నించగా "అఛూత్"లు అంటే అస్పృశ్యులు "హిందువులు" కారని జవాబిచ్చాడు.

ఇంక సింధు రాష్ట్రంలో పాకిస్థాన్ రాజధాని కరాచీ నగరంలో నివసిస్తున్న బహుస్వల్పసంఖ్యాకులైన హిందువులగతి ఎంతో అధ్వాన్నంగా శోచనీయంగావున్నది. పాకిస్థాన్ లో హిందువులకు స్వేచ్ఛ ఏమీ లేదని నేను చెప్పినప్పుడు అది అతిశయోక్తి కాదు. సత్యదూరం కాదు. నిరాధారం కాదు. కడిగి వడపోసిన నగ్న సత్యం. సర్వ సమానత్వం న్యాయం"నటులు, సర్వప్రజలపట్ల సమహితత్వం, సౌభ్రాతృత్వం, సహనం, వగైరా మహాదాదర్శాలన్నీ హిందువులకు సంబంధించినంతవరకు ఏట గలిసినవనే చెప్పవలసివున్నది. మైనారిటీలకు సంబంధించినంతవరకు నా సలహా ఎన్నడూ పాటించబడలేదు. నా సలహాలను, సూచనలను తూర్పు బెంగాల్ ప్రభుత్వం కావాలని పెడచెవిని పెట్టింది.

ఇంతేకే పాకిస్థాన్ లో భావస్వాతంత్ర్యం అనేది లేనేలేదు. అది వట్టి మృగతృష్ణ. ప్రభుత్వాన్ని ఏమాత్రం విమర్శించినా, లేక ఒక రాజకీయ పక్షాన్ని కొత్తగా స్థాపించినా, దానిని సహించడమంటూ లేనేలేదు. దీనికి ఉదాహరణ ఖాన్ సోదరుల నిర్బంధమే"

సోవియెట్ పరిషత్తుచే డార్విన్ రచనల ప్రచురణ

లండన్, అక్టోబరు 7—

మొక్కలు వగైరా స్థావర సృష్టి వికాసాన్ని గురించి ఛారెస్ డారిన్ చేసిన రచనలను సోవియెట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తు గ్రంథమాలలో ప్రచురించిందని నేడు "టాస్" ప్రకటించింది.

ఛారెస్ డార్విన్ రచనలను సంపూర్ణంగా 12 సంపుటాలుగా ప్రచురించడానికి సోవియెట్ పరిషత్తు సంకల్పించింది.

ఆదివారంనాడు బ్రెజిల్ ప్రెసిడెంట్ ఎన్నిక జరిగింది అనధికారవర్గాల అంచనా ప్రకారం లేబర్ అండ్ సోషల్ ప్రొగ్రెసివ్ పార్టీ నాయకుడు జనరల్ వర్గస్ ఎన్నుకొనబడగలడని రాయిటర్ వార్త.

ఇండియాలో విలీనమైన సంస్థానాల తపాల శాఖలు

—ఏప్రిల్ నుంచి ఉద్యోగులకు జీతాల హెచ్చింపు

అంబాలా, అక్టోబర్ 8—

ఇండియాలో విలీనం చేయబడిన సంస్థానాలలోని తంతి, తపాలాశాఖ ఉద్యోగులకు వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ఇండియా ఉద్యోగులకువలెనే జీతభత్యాలు యివ్వబడుతవని నేటి సాయంకాలం యిక్కడ అఖిలభారత తంతి, తపాలాశాఖ కార్మిక సంఘం తృతీయ మహాసభను ప్రారంభించిన సందర్భంలో ఇండియా రహదారుల శాఖామంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్ వెల్లడించారు.

ఉద్యోగుల వేతన ప్రమాణాలను పునర్నిర్ణయించడంవల్ల వారి సమస్యలు పరిష్కారం కాజాలవని పేర్కొంటూ, దేశ ఆర్థిక స్థితిని అభివృద్ధి పరచాలని. అది వృద్ధిచెందిననాడు ప్రజా సామాన్యం స్థితి, కార్మికుల, ఉద్యోగుల స్థితి శాశ్వతంగా చక్కబడిపోగలదని చెప్పారు.

"మన దేశం సంపదలకు పుట్టినిల్లు. అయితే అవన్నీ పారిశ్రామిక శిథిలముల వజ్రముష్టిలో చిక్కుకొని వున్నవి. వాటన్నింటిపై ప్రభుత్వానికి సంపూర్ణాధికారం వుండిననాడే దేశఆర్థికస్థితి అభివృద్ధి చెందగలదు. గత మూడేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అనేక సమస్యలను ధైర్యంగా ఎదుర్కొని పరిష్కరించ కలిగినవి. ఇప్పుడు ఒక్క ఆర్థిక సమస్యే పెనుభూతమై నిలిచివున్నది. ఆర్థిక సమస్యలపై నాసిక్ కాంగ్రెస్ చేసిన తీర్మానాలను ప్రజలు, కాంగ్రెసువారు హృదయపూర్వకంగా అమలుపరిస్తే నేటి దుస్థితి తప్పక తొలగిపోయి కార్మికులు, సామాన్య ప్రజలు కూడా గడ్డుకాలాన్ని దాటవేస్తారు. మీ (తంతి తపాలా శాఖోద్యోగుల) కష్టాలను కూడా మేము గుర్తించి వున్నాము. అయితే మీ సౌఖ్యంకోసం హెచ్చరికలు చేసేటప్పుడు దేశ ఆర్థికదుస్థితిని గమనించవలసిందిగా కోరుతున్నాను. ఇప్పటి ఆర్థికస్థితిలో ప్రభుత్వం తమకు చేతనైన సహాయం తప్పక చేస్తుందని హామీ యిస్తున్నాను" అని కూడా ఆయన వక్కాణించారు

ఉద్యోగులు సహనం వహించాలని ఉద్బోధిస్తూ తమ సమస్యల పరిష్కారంకోసం కాంగ్రెస్ తరఫున నాయకులను దేవురించరాదని. అధికారులతోనే స్వయంగా రాయబారాలు జరపాలని చెప్పారు.

ఇండియాలో విలీనం చెయ్యబడిన సంస్థానాలలోని తంతి తపాలాశాఖ ఉద్యోగులకు వచ్చే ఏప్రిల్ నుంచి ఇండియా ఉద్యోగుల వేతన ప్రమాణం నిర్ణయించబడుతుందని వెల్లడించారు.

ఇండియా రహదారులశాఖ డిప్యూటీ మంత్రి మిస్టర్ ఖుర్షీద్ లాల్, తంతి తపాలా శాఖ డైరెక్టర్ జనరల్ శ్రీ కృష్ణప్రసాద్ పంజాబ్ సర్కిల్ పోస్టుమాస్టరు జనరల్ మేజర్ లోచన్ సింగ్ ఇండియా మొత్తం పైనుంచి ప్రతినిధులు మహాసభకు వచ్చారు.

ఇంతకు పూర్వం సన్మాన సంఘాధ్యక్షులు మిస్టర్ వి. ఎ. వారి సభాసదులకు స్వాగతం చెప్పారు.

తంతితపాలాశాఖ పనివారలకు పార్లమెంటులో ప్రాతినిధ్య మివ్వడం అత్యవసరమని మహాసభాధ్యక్షుడు శ్రీ ఎ. పి. ఘటసీహామ్ వక్కాణించారు. ఇండియా ప్రభుత్వం తలపెట్టిన కార్మిక వ్యవహారాల బిల్లు, ట్రేడ్ యూనియన్ బిల్లు సమష్టి సమాలోచనలద్వారా తగవులు తీర్చుకొనే అవకాశాలను భగ్నంచేసిన వన్నాడు. ఒక దెంప సమ్మెచేసే హక్కు కార్మికులకిస్తూ మరొక దెంప పారిశ్రామిక వివాదాలను పరిష్కారం చేయడానికి కావన తీర్మాన సంఘాలను నియమించడానికి వీలైన బిల్లులు అమలు పరచవలసిందని సూచించారు.

తదుపరి లండన్ లోని బ్రిటిష్ పోస్టుఆఫీసు ఇంజినీరింగ్ యూనియన్, నార్వే, బెల్జియం, ఫ్రాన్సు, ఇండొనీసియా, స్విట్జర్లాండు మున్నగు దేశాల తపాలాశాఖ పనివారల సంఘాలు పంపిన సందేశాలు చదువబడినవి.

లంక భారతీయుల కడగండ్లు

మిస్టర్ సేనానాయికే ప్రకటనపట్ల శ్రీ గిరిగారి హర్షం

మద్రాసు, అక్టోబర్ 8—

లంక భారతీయ కాంగ్రెస్ నాయకులు తమను స్వయంగా కలుసుకొని తమ కష్ట నిష్ఠూరాలను చెప్పుకోవచ్చునని మిస్టర్ డి. ఎస్. సేనానాయికే (లంక ప్రధాని) ఇటీవల చేసిన ప్రకటనపట్ల శ్రీ వి. వి. గిరి గారు (లంకలో ఇండియా హైకమీషనర్) హర్షం ప్రకటించారు. "సింహళ భారతీయ కాంగ్రెసు నాయకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో గలరని ఆశిస్తున్నాను. అంతర సమస్యల పరిష్కారానికి బైటివారి జోక్యం వుండరాదనే ఆదినుంచీ నా అభిప్రాయం. లంక భారతీయులు లంక ప్రభుత్వమూ అన్య దేశాల జోక్యం లేకుండా తామే సమస్యలను తమ పరిష్కరించుకొంటే నాకంటె మిన్నగా ఆనందం పొందే వారెవ్వరూ వుండ రనుకుంటాను" అని కూడా అన్నారు.

శ్రీ గిరి గారు స్వంత పనిపై ఇటీవలనే మద్రాసు వచ్చారు.

లండన్ కు రాధాకృష్ణన్ ఆగమనం

లండన్, అక్టోబర్ 8—

అక్స్‌ఫర్డ్ విశ్వ విద్యాలయంలో పరంపరగా ఉపన్యాసాల నిచ్చేనిమిత్తం మాస్కోలోని ఇండియా రాయబారి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారు రష్యానుంచి నేడిక్కడకు వచ్చారు, ఆయన ఒక చెకోస్లోవాక్ విమానంలో ప్రాగ్ గుండా ఇక్కడచేరారు.

బొంబాయి ట్రాంవే బస్సు కార్మికుల సమ్మె

ఒడంబడిక తర్వాత ఉపసంహరణ

(మన విలేకరి)

బొంబాయి, అక్టోబర్ 8—

బొంబాయి ట్రాన్స్‌పోర్టు కార్మికులనుంచి రాబట్ట వలసిన డబ్బును 600 మంది బస్సు కండక్టర్ల నుంచి సెప్టెంబరునెల జీతంలోనే మొత్తంగా రాబట్టడానికి కంపెనీ పూనుకొన్నందువల్ల జరిగిన, బస్సు, ఎలక్ట్రిక్ రవాణా కార్మికులసమ్మె ఉభయులకూ ఒడంబడిక కుదరడం కారణంగా నేడు ఉపసంహరించుకొన బడింది. దాదాపు 4000 మంది సమ్మెలో పాల్గొన్నారు. సంఘ కార్యదర్శి మిస్టర్ కాశీంఅలీ నాయకత్వాన 12 మంది కంపెనీ యజమానుల వద్దకు రాయబారం జరిపారు.

చైనాతో టిబెట్ సంబంధ బాంధవ్యాలు

పెకింగ్ కు త్వరలోనే ప్రతినిధి వర్గం ప్రయాణం

కాలింపాంగ్, అక్టోబర్ 8—

టిబెట్, చైనాలమధ్య భావిసంబంధ బాంధవ్యాలవిషయమై సంప్రతింపులు జరిపేనిమిత్తం షెపాన్ షకాపా నాయకత్వంక్రింద బయలుదేరిన టిబెట్ ప్రతినిధి వర్గానికిచెందిన ఇద్దరు సభ్యులు త్వరలోనే పెకింగ్ కు వెళ్లవచ్చునని ఇచ్చటి అభిజ్ఞ వర్గాలద్వారా తెలుస్తున్నది.

టిబెటన్ ప్రతినిధి వర్గానికి, పెకింగ్ ప్రభుత్వాధికారులకు మధ్య అధికార రీత్యా సంప్రతింపులు ప్రారంభం కావడానికి తగు ఏర్పాట్లను చేయడానికి వీరు ముందుగా బయలుదేరి వెడుతున్నారనీ. ప్రతినిధి వర్గ నాయకుడు షకాపా, సంయుక్త ప్రతినిధివర్గ నాయకుడు ఖెన్ చున్ యాలోప్‌లాసా నుంచి కడపటి ఉత్తరువులు అందిన తరవాత పెకింగ్ కు బయలు దేరగలరనీ ఈ వర్గాలవారే నిన్నరాత్రి విశదంచేశారు.

గడచిన వారంలో ఢిల్లీలో పూర్తి ఆయన ప్రాథమిక సంభాషణలలో పెకింగ్ కు బయలుదేరి వెళ్లవలసిందిగా టిబెటన్ ప్రతినిధి వర్గంవారికి ఇండియాలోని చైనీస్ రాయబారి సలహాయిచ్చాడు.

ఇండియా ప్రభుత్వం పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ ఆదివారం నాడు ఢిల్లీ నుంచి కలకత్తా వచ్చారు.

నెహ్రూకు దలైలామా లేఖ

టిబెట్ రీజెంటు, మంత్రులు కూడా విడిగా ఉత్తరాలు వ్రాశారట

న్యూఢిల్లీ, అక్టోబరు 8—

టిబెట్ బాలరాజు దలైలామా ప్రధాని పండిట్ నెహ్రూకు ఒక "అంతరంగిక" లేఖ పంపించాడు. ఆ లేఖను ఇక్కడకు తీసుకొనివచ్చిన టిబెట్ వాణిజ్య శాఖామంత్రి మిస్టర్ ఎల్. చేవాంగ్ పండిట్ నెహ్రూకు టిబెట్ రీజెంటు, మంత్రి వర్గం పంపిన మరి రెండు లేఖలుకూడా తనవద్ద కలవని తెలియజేశాడుగాని, సీలు వేయబడిన ఆ లేఖలలోగల విషయాలను గురించి విశదం చేయడానికి మాత్రం నిరాకరించాడు.

దలైలామాకు ప్రస్తుతం వయసు 16 ఏళ్లు. ఆయనకు 18 సంవత్సరాలునిండి రాజ్యాధికారం సంపూర్ణంగా అప్పగించ పెట్టబడేవరకు టిబెట్ కు రీజెంటే పరిపాలకుడుగా వుంటాడు. కాషాగ్ అనే టిబెట్ మంత్రివర్గంలో నలుగురు సభ్యులు గలరు.

మిస్టర్ చేవాంగ్ ముగ్గురు సభ్యులతోకూడిన టిబెటన్ వాణిజ్యరాయబార వర్గానికి నాయకుడుగా ప్రస్తుతం ఢిల్లీకి వచ్చాడు. ఈ రాయబారవర్గంలో తక్కిన ఇద్దరు సభ్యులలోను ఒకరు మిస్టర్ ఎల్. టి. సూర్ఖాంగ్. ఇతడు టిబెట్ వాణిజ్య శాఖలో ప్రజాసామాన్య ప్రతినిధి. రెండవ సభ్యుడు మిస్టర్ జె. యూథాక్. ఇతడొక ప్రభుత్వోద్యోగి. ఈ రాయబారవర్గానికి దుబాసి.

టిబెట్ ప్రభుత్వ శాఖలలో ప్రతిదానికి ఒక మఠాచార్యుడు. ఒక ప్రజాసామాన్య ప్రతినిధి నాయకులుగా వుంటారు. అయితే, ప్రతివిషయంలోను మఠాచార్యునిదే పైచేయిగా వుంటుంది.

ఇండియాద్వారా విదేశాలకు, ముఖ్యంగా బ్రిటన్, అమెరికాలకు, సుమారు 10 లక్షల మణుగుల ఉన్నిని ఎగుమతి చేసుకోడానికి ఇతోధిక సౌకర్యాలను ప్రసాదించవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని కోరేనిమిత్తం తాము ముఖ్యంగా ఇక్కడికి వచ్చామని మిస్టర్ చేవాంగ్ విశదం చేశారు.

ఆయన ఇంకా యిలా అన్నారు:

"మా దేశంలో ఉన్ని ప్రధానంగా ఉత్పత్తి అవుతుంది. మా వాణిజ్యం ముఖ్యంగా ఉన్నిపైనే ఆధారపడి వున్నది.

"విదేశాలనుంచి మాకు అత్యవసరమైన వస్తువుల దిగుమతులకు ఉన్ని ఎగుమతులే మాకు ఆధారం."

తమకు అత్యవసరమైన వస్తువులేవో మాత్రం ఆయన పేర్కొనలేదు. (గ్లోబ్)

40 వేలకు పైగా కోతుల వధ

అధికాహారోత్పత్తి కార్యక్రమంలో భాగం

న్యూఢిల్లీ, అక్టోబర్ 9—

1949-50 సంవత్సరంలో అధికాహారోత్పత్తి కార్యక్రమం ప్రారంభించబడినప్పటి నుంచి ఇంతవరకు ఒరిస్సాలో 39,000 కోతులు, పంజాబులో 2,147 కోతులు వధించబడినవని అధికారులకు చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

అస్సాంలో లక్షమంది అబోర్ జాతివారు గల్లంతు అయినారట

—భూకంపంవల్ల కలిగిన నష్టం వివరాలు

గౌహతి, అక్టోబర్ 8—

ఆగస్టు 15 వ తేదీన సంభవించిన భూకంపంవల్ల అబోర్ కొండలలో మూడింట రెండు వంతులు, అస్సాంలో ఇతర ప్రాంతాలతో సంబంధం లేకుండా విడిపోయినవి. ఈ ప్రాంతాలలోకల దాదాపు లక్షమంది కొండ జాతుల ఆచూకీ తెలుసుకొనడానికి జరిగిన ప్రయత్నాలన్నీ ఇప్పటికీ విఫలమైనవి.

అబోర్ కొండలలోని కేంద్రకార్యాలయం పాసీఘాట్ నుంచి వచ్చిన వార్తలనుబట్టి ఈ ప్రాంతంలోని కొన్ని కొండలు భూమిలోనికి కుంగిపోయి బ్రహ్మాండమైన అగాధాలు ఏర్పడగా, కొన్నిచోట్ల కొత్తకొండలు బయలుపడినవని తెలుస్తున్నది.

భూకంపం సంభవించినప్పుడు బ్రహ్మాండంగా పొంగినదీహాంగ్ నది. పాసీఘాట్ గుండా అయిదు వందలగజాల వెడల్పున మైలుదూరంవరకు పొరవేసుకొని ప్రవహిస్తున్నది.

ఈ పట్టణాన్ని చూచి ఇప్పుడే తిరిగి వచ్చిన ప్రెస్ ట్రస్ట్ అఫ్ ఇండియా విలేకరి ఆ నది పొంగు ఒక అడుగు వరకు తగ్గిందనీ, ఇంకా నాలుగు అడుగులు తగ్గితేనే కాని, మామూలు స్థితిలో నదీ ప్రవాహం జరగదని చెబుతూ, ప్రవాహ వేగం వల్లను, సుడులు వేయడంవల్లను దానిని దాటడం సులభం కాకుండా వున్నారు. ఈ నది గంటకు 30 లేక 40 మైళ్లవేగంతో ప్రవహించిందని ఆప్రాంతంవారు చెప్పారు.

పాసీ ఘాట్ ఇంకా అస్సాంనుంచి వేరు పడివున్నది. విమానాలమీద ఆహారం సప్లయి జరుగుతున్నది. డాక్టర్లు, నర్సులు, సైనికులు, సిగ్నలర్స్ పారాచూట్ల మీద యిక్కడకు పంపించబడుతున్నారు.

భూకంపం జరిగిన తరువాత ఈ ప్రాంతంలోని కుక్కలకు చావు మూడింది. నది దేవతలను ఉపశమింపచేసి, నదీ ప్రవాహాలను తగ్గించ చేయడానికి కుక్కలను బలి యివ్వాలని కొండ జాతులు విశ్వసించడంవల్ల, అనేక కుక్కలను నరికి, దీహాంగ్ నదిలో పారవేయడం జరిగింది.

భూకంపం సందర్భంలో, కొండలు విరుచుకొని పడటంవల్ల మిష్మీ గ్రామం ఒక గుట్టగా తయారైనది. 100 మంది వీటి కింద పడి మరణించారు

మిష్మీ కొండలలోని పెద్ద గ్రామం దాంబుక్ లోనివారి స్థితి 45 రోజులకుగాని తెలియరాలేదు. ఇక్కడి జనాభా అయిదు వేలు.

గవర్నరు సలహాదారు శ్రీ రుస్తుంజీతోపాటు ప్రెస్ ట్రస్ట్ అఫ్ ఇండియా విలేకరి విమానంమీద పాసీఘాట్, సాదియాలకు వెళ్లివచ్చారు. ఎగువ అస్సాంలోని నదుల పొంగు తగ్గిపోయిందనీ. అయినా ప్రజలు వీటిపట్ల చాలాభీతి కనపరుస్తున్నారని ఆ విలేకరి చెప్పారు.

ఆగస్టు 15 తరువాత దాదాపు 50 రోజులవరకు ఈ ప్రాంతం పరిస్థితి ఎలా వున్నదీ తెలియలేదు. అస్సాం రైఫిల్సు దళంవారు ఇక్కడొక విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయడంవల్ల శ్రీ రుస్తుంజీ అక్కడకు వెళ్లడానికి వీలుకలిగింది. అస్సాంలోని ఇతరప్రాంతాలకు పాసీఘాట్ కు రాకపోక సంబంధాలు ఏర్పాటు చేయడానికి రైఫిల్స్ దళం వారు తీవ్రంగా కృషిచేస్తున్నారు.

వాయువ్య అస్సాంలోని వెయ్యి చదరపుమైళ్ళ ప్రాంతం, భూ కంపంవల్ల అనేక మార్పులకు గురి అయిందని. రికార్డులు తయారుచేయడానికి కొత్త మ్యాప్లు తయారు చేయవలసి వుంటుందని ఈ విలేకరి వ్రాస్తున్నారు.

అబోర్ కొండలలోని కొన్ని వాలు ప్రాంతాలు కత్తిరించివేయబడినట్టు కపిపిస్తున్నవనీ, అక్కడినుంచి పూర్తి సమాచారం సేకరించడానికి దాదాపు నెల రోజులు పట్టవచ్చునని కూడా ఆ విలేకరి తెలియజేశారు.

సుబన్ సరీ వరదలలో దాదాపు 150 మంది కొట్టుకొనిపోయారని. మరి కొంతమంది కొండచరియలలో చిక్కుకొని పూడ్చిపేయబడ్డారని కూడా తెలియజేశారు.

ఈ కొండలమధ్యగల అనేకవందల గ్రామాల స్థితి తెలియడానికి మరికొన్ని నెలలు పడుతుందని కూడా వివరించారు. ఈ ప్రాంతాలలోని 2500 ధాన్యం గాదెలు పూర్తిగా చెడిపోయినవనీ, అక్కడకు వెంటనే ఆహారధాన్యాల సప్లయి జరగవలసివుందనీకూడా పేర్కొన్నాడు.

టీ తోటలకు కోటిరూపాయలు నష్టం

ఇండియన్ టీ ఎసోసియేషన్ వారికి వచ్చిన సమాచారాన్ని బట్టి భూకంపంవల్ల అస్సాంలోని టీ తోటలకు, అక్కడి భవనాలకు సంభవించిన నష్టం కోటి రూపాయలకు మించిందని తెలుస్తున్నది అంతకుముందు వచ్చిన వార్తలనుబట్టి మూడు నాలుగు కోట్ల రూపాయల నష్టం అని అంచనా జరిగింది.

చెన్నరాష్ట్రం అసెంబ్లీలో రాయలసీమకు ప్రాతినిధ్యం

శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం 54 సీట్లు కావాలని లెజిస్లేటివ్ కౌన్సిలర్ సూచన

మద్రాసు, అక్టోబరు 9—

నూతన నియోజక వర్గాల విభజన సందర్భంలోనైనా శ్రీబాగ్ ఒడంబడికను అమలు పరచడానికి పూనుకొని త్వరగా ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి పునాదులు వేయాలని, నేడు లెజిస్లేటివ్ కౌన్సిల్ లో నియోజక వర్గాల విభజన సమస్యపై చర్చలో శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాయలసీమ జనాభా 66,32,000 ప్రభుత్వం రూపొందించిన ప్రకారం రాయలసీమకు మద్రాసు అసెంబ్లీలో 45 సీట్లు (అరుసెర్వుట్ల తరగతులతో సహా) వచ్చినవి. కాని లక్షపాతిక వేలకు ఒక ప్రతినిధి వుండాలనే సూత్రం రాయలసీమ జిల్లాలకు వర్తింపచేస్తే మొత్తం 54 సీట్లు రాగలవు.

...న్ని ప్రభుత్వం గుర్తించి, ... ఐదిన ...పట్ల సుహృద్భావంతో వ్యవహరించేటట్లు చూడాలని శ్రీ సూర్య నారాయణ రావు మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారికి విజ్ఞప్తి చేశారు.

శ్రీ బాగ్ ఒడంబడికను చేసుకున్న రాజకీయ పార్టీ అధికారంలో వున్నది కనక ఆ ఒడంబడిక ఈ విధంగా కొంతవరకైనా అమలు జరిగేటట్లు చూడవలసిన బాధ్యత ఆంధ్రరాష్ట్రోద్యమ ప్రధాకుల మీద వున్నదని కూడా ఆయన అన్నారు. ఇప్పుడు కనక ఇలా జాగ్రత్తపడితే నూతనరాష్ట్రం అవతరణకు కొన్నిచిక్కులైనా తొలగిపోగలవని కూడా విజ్ఞప్తి చేశారు.

చెన్న రాష్ట్రంలో నూతన నియోజక వర్గాల విభజనను గురించి మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ లో నేడు చర్చ ప్రారంభమైనది. శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజుగారు అధ్యక్షత వహించారు.

ప్రభుత్వం రూపొందించిన ప్రతిపాదనలను పరిశీలించాలని ఆర్థిక మంత్రి శ్రీ గోపాల రెడ్డిగారు తీర్మానాన్ని ప్రతిపాదించారు. చర్చలకు తాను సమాధానం చెప్పగలనని మాత్రమే ఆయన ఈ సందర్భంలో చెప్పారు.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావు గారు చర్చను ప్రారంభిస్తూ బహుసభ్య నియోజకవర్గాల ఏర్పాటుకు, శాసనరీత్యా ఎలాంటి చిక్కులు లేవన్నారు. ఈ విషయంలో ఎలక్షన్ కమిషనర్ సూచనలను రాష్ట్ర ప్రభుత్వం అనుసరించవలసిన అవసరం లేదన్నారు. బహుసభ్య నియోజక వర్గాలను ఏర్పాటు చేసిన సందర్భంలో తాలూకా, ఫిర్కా, జిల్లా సరిహద్దులను యథాతథంగా వుంచడం సుసాధ్యమన్నారు. బస్తీలకు, ప్రత్యేక ప్రాతినిధ్యం వుండాలని, ప్రాంతీయ ప్రాతినిధ్యం కూడా అవసరమని సూచించారు.

రాయలసీమ వెనుకబడిన ప్రాంతమని దానికి హెచ్చు ప్రాతినిధ్యం వుండాలని రాయలసీమ నియోజకవర్గాల జనాభా లక్షపాతికవేలు మాత్రమే వుండేటట్లు చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇలా అయితే ఇప్పటివరకే 45 సీట్లు కాక, మరితొమ్మిది సీట్లు అదనంగా రాగలవని అన్నారు. ఈ విధంగా నయినా శ్రీబాగ్ ఒడంబడికలోని ఒక షరతును అమలుపరచడానికి, ఆ ఒడంబడికను చేసిన పార్టి ఇప్పుడు పూనుకోవాలని అప్పుడే రాయలసీమ వాసులకు భద్రత కలుగుతుందని తెలియజేశారు.

నూతన అసెంబ్లీ నిర్మాణం జరిగినప్పుడు ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్నిగురించి ఒక తీర్మానం ప్రతిపాదించబడవచ్చుననీ. అప్పుడు ఇంక తమకు అభ్యుదయం అంటూ వుండదని అంటూ ఇప్పటికైనా శ్రీబాగ్ ఒడంబడికను అమలుపరచిన గౌరవం దక్కించుకొని, రాష్ట్ర అవతరణ సుగమం కాగలిగేటట్లు చూడమని ఆర్థికమంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఏకసభ్య నియోజకవర్గాలతో తనకొక స్కీమును అందజేయుమని ఆర్థికమంత్రి శ్రీ సూర్యనారాయణరావుగారిని కోరారు

అవసరమైనచోట్ల బహుసభ్య నియోజక వర్గాలను అనుసరించడం జరిగితే ఏ ప్రజాశక్తి అయినా అయిలు ఒప్పుకొంటుందని అంటూ తానొక స్కీము యివ్వడానికి ప్రయత్నించగలనని చెప్పారు

తాడిపత్రి తాలూకా జనాభా లక్షనలభై వేలు ఉన్నప్పుడు ఎందువల్ల ఒకే నియోజకవర్గాన్ని ఏర్పాటు చేశారని ప్రశ్నించారు.

కౌన్సిల్ సభ్యత్వంలో ఉపాధ్యాయులకు పట్టభద్రులకు రాష్ట్రం అంతా ఒకే నియోజకవర్గంగా భావించి రిజర్వేషన్ పద్ధతి అమలుజరపాలని సూచించారు.

శ్రీమతి మోనా హెన్స్‌మన్ ఏకసభ్య నియోజక వర్గాలను సమర్థించారు. మహిళలకు తగిన ప్రాతినిధ్యం కలిగించాలని "మొగవారికి" అమె విజ్ఞప్తి చేసింది. రాయలసీమకు హెచ్చు ప్రాతినిధ్యం వుండాలని శ్రీ ...రావుగారు చేసిన వాదనసే, మహిళలకు... వర్తింపచేస్తూ ఆమె ఉపన్యసించారు. ఆంధ్రరాష్ట్రోద్యమాన్ని గురించి ప్రచారం చేస్తున్న ఆర్థికమంత్రి మహిళల తరపున కూడా ప్రచారం చేయాలని ఆమె నవ్వుతూ అన్నారు.

శ్రీ ఎస్. వి. ఆదిత్యన్ ఏకసభ్యనియోజకవర్గాలను సమర్థించారు.

శ్రీ అత్మకూరి గోవిందాచార్యులుగారు బహుసభ్య నియోజకవర్గాలు ఎందువల్ల వుండరాదని ప్రశ్నించారు. పశ్చిమగోదావరిలో నియోజకవర్గాల విభజన చాలా ఎగుడుదిగుడుగా జరిగిందన్నారు. రాకపోకల సౌకర్యాలనైనా గమనించకుండాకొన్ని నియోజక వర్గాలను ఏర్పాటుచేశారన్నారు.

ఇంతలో సభవారు ఫలహారాలకు లేచారు.

'ఆధునిక ప్రపంచ చరిత్రలో గాంధీజీ ప్రభావం అనన్యం'

మలయన్ చైనీస్ నాయకుని జోహార్లు

సింగపూర్, అక్టోబర్ 7—

మలయాలోని చైనీస్ నాయకుడు డాటోతాన్ చెంగ్ లోక్ ఈ నెల రెండవ తేదీని గాంధీ జయంతి సందర్భాన జరిగిన సమావేశంలో ప్రసంగిస్తూ ఆధునిక ప్రపంచ చరిత్రలో గాంధీజీ ఆధ్యాత్మిక శక్తి ప్రభావాలు అపూర్వమని ఉగ్గడించారు.

1916 నుంచి ప్రజాసేవకే జీవితాన్ని అంకితం చేసిన డాటోతాన్ మలయన్ చైనీస్ సంఘానికి అధ్యక్షుడు.

"తన ఆధ్యాత్మిక శక్తి ప్రభావంచే గాంధీజీ కోటానుకోట్ల ప్రజలలో చైతన్యోత్తేజాలను ప్రజ్వరిల జేశారు. బక్క పలచని శరీరం బోసినోరు—వింత అలవాట్లు కల ఆయన ఈ శతాబ్ది ప్రథమార్ధభాగంలో అవతరించిన మహాపురుషులలో ఒకరని నిశ్చయంగా చెప్పవచ్చు"నని కూడా డాటోతాన్ అన్నాడు.

గ్వాలియర్ లో మరల కళాశాలల పని ప్రారంభం

గ్వాలియర్, అక్టోబర్ 9—

ఇక్కడి విక్టోరియా కాలేజి, సయాజీరావ్ ఇంటర్ మీడియేట్ కాలేజి, వి. సి హైస్కూలు 10 వ తేదిన మరల తెరవ బడుతాయని మధ్యభారత ప్రభుత్వం నేడు ప్రకటించింది

విద్యార్థులు స్ట్రైక్ చేయడంవల్ల ఈ విద్యాసంస్థలు గడచిన నెల 20 వ తేదీనుంచి మూసివేయడం ఆంధ్రపత్రిక పాఠకులకు విదితమే

ఇండియా గవర్నమెంటు

డిస్పోజల్స్

1950 అక్టోబరు నెలకు వేలం ప్రోగ్రాము.

అన్యథా తెలిపిన తప్ప వేలములన్నియు ఉదయం 10 గంటలకు ప్రారంభమగును.

వరుస నంబరు	తేది	వేలముజరుగు స్థలము	స్టోర్సు వివరం	వేలం పాడువారు
1.	16-10-50	218 పెట్రోలియం కంట్రాక్టు ప్లాటూన్ కందియార్పేట.	కాస్వేటి ఆర్మర్డ్ కార్ 34 ఆ. ఓ. జార ల్సు: మరియు 4 ఆ. ఓ. లు. ఇ. కొత్త.	మెసర్సు ముర్రే అండ్ కో, మద్రాసు.
2.	16-10-50	పార్కింగ్ సబ్ డిపో, బెంగుళూరు.	కాస్వేటి ఆర్మర్డ్ కార్ కు తయారు స్పేర్సు పామగ్రులు.	మెసర్సు గార్ అండ్ కో, మదరాసు.
3.	17-10-50	వెహికల్ డిపో బెంగుళూరు.	మిగిలిపోయిన బండ్లు	,,
4.	17-10-50	పార్కింగ్ సబ్ డిపో ఆవడి.	కాస్వేటి ఆర్మర్డ్ కార్ కు తయారు స్పేర్సు పామగ్రులు.	మెసర్సు గార్ అండ్ కో మదరాసు.
5.	24/25-10-50	వెహికల్ డిపో, ఆవడి	మిగిలిపోయిన బండ్లు	మెసర్సు ముర్రే అండ్ కో.
6.	26-10-50	ఆర్డినెన్స్ డిపో, ఆవడి	మిగిలిపోయిన జంక్ సామాను, ఓవరాలు క్లాతులు, ఆకొళ్లు, సొంత బాను మరి ఇతర సెక్స్ షైర్ అయిటములు.	మెసర్సు గార్ అండ్ కో, మదరాసు.
7.	25/26-10-50	ఆర్. ఐ. యన్. విశాఖపట్నం.	మిగిలిపోయిన స్క్రాప్ క్లాతులు, బోర్డులు, సట్లు, రిబెట్లు, లెడ్ యుజర్లు, క్రేన్సు మొదలైనవి.	మెసర్సు ముర్రే అండ్ కో. మదరాసు.
8.	26-10-50 (నెం. 7 వేలం ఐన తరువాత)	స్టేషన్ వర్క్‌షాపులు ఇ. యం. ఇ. విశాఖపట్నం.	సార్వేటి లారీ 3 టన్నులు ఫోర్డు, 15 కట్ ట్రక్కులు.	,,
9.	27-10-50	విశాఖపట్నం పోర్టు.	మిగిలిపోయిన బోట్ (పడవ)	,,
10.	27-10-50 (నెం. 9 వేలం ఐన తరువాత)	సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ, విశాఖపట్నం.	మిగిలిపోయిన మరలు (స్క్రూలు)	,,
11.	27-10-50 సాయంత్రం 3 గంటలకు	సివిల్ ఏరోడ్రోమ్ విశాఖపట్నం.	మిగిలిపోయిన ఫోర్డుసన్ ఫైర్ టెండరు మరియు క్రేన్.	,,
12.	27-10-50	3 ఇ. డి. ఆవడి.	మిగిలిపోయిన ఆటో లిట్ యేరో ఇంజన్ స్పేర్సు, కార్డేజ్ మొదలైనవి.	మెసర్సు గార్ అండ్ కో, మదరాసు.
13.	28-10-50	ఇ. యస్ డి. ఆవడి.	మిగిలిపోయిన [illegible] విద్యుత్ పరికరాలు [illegible] వేర్ రకములు.	
14.	31-10-50	యస్. యస్. డి. ఆవడి.	మిగిలిపోయిన మోటారు సైకిళ్లు, నాన్ రిటర్న్ బాక్సులు, ప్లాస్టిక్, ఫాబ్రికేటెడ్ స్టీల్ రకములు, స్టీల్ బారోలు, ఫర్నిచర్ మొదలైనవి.	

నోటు :- (1) పై అమ్మకములు కారణములు తెలుపకుండనే రద్దుకాబడవచ్చును.

(2) వేలము తేదీకి రెండు రోజులుముందు స్టోర్సులను సదరు స్థలములవద్ద తనిఖీచేసుకొనవచ్చును.

(3) మిగిలిన వివరములు ఆయా వేలందారులనుండి తెల్సుకొనవచ్చును.

ప్రకటించినది

(డెప్యూటీ డైరెక్టర్ (సప్లయిస్ అండ్ డిస్పోజల్సు)

యునైటెడ్ యిండియా లైఫ్ బిల్డింగ్సు, ఎస్ప్లనేడ్, మద్రాసు

AO/RCDM/59

★ మద్రాసు కార్పొరేషన్ ★

మద్రాసు పబ్లిక్ హెల్తు అక్టు (నెం 111 ఆఫ్ 1939)లోని సెక్షన్ 90(1) (బి) ప్రకారం జారీచేయ బడిన ప్రకటన

మద్రాసు పట్టణములో స్థానిక వ్యవహార సంస్థ అగు మద్రాసు కార్పొరేషన్ కౌన్సిలువారు, మద్రాసు పబ్లిక్ హెల్తు అక్టు (నెం 3 ఆఫ్ 1939) (ఇదప్పట అక్టు అని వ్యవహరింపబడినది) లోని 90 సెక్షన్ ప్రకారం పబ్లిక్ హెల్తు డైరెక్టరు యొక్కయు; టౌను ప్లానింగు డైరెక్టరు యొక్కయు, అనుమతిపొంది తే 22-8-1950 దిన జరిగిన కౌన్సిలు సమావేశములో, ప్రజల ఎటుక నిమిత్తమై, మద్రాసు పబ్లిక్ హెల్తు అక్టులోని నెం 89 నిబంధన ప్రకారం, యీ పట్టణములో యీ క్రింద ప్రచురించిన షెడ్యూలు, దాఖలా ప్రదేశములు పూర్తిగా ప్రజలు నివసించుటకై ప్రత్యేకింపబడినట్లు ప్రకటించుటకుగాను తీర్మానించిరి.

ఈ ప్రకటనపట్ల ఎవరికైననూ ఆక్షేపణవున్న యెడల యీ నోటీసు ప్రకటింపబడిన తేదీ లగాయతు 6 వారములలోగా మద్రాసు కార్పొరేషన్ కమీషనరుగారికి వ్రాతమూలకముగా తన ఆక్షేపణలు తెలుపుకొనవలెను. సదరు కాలపరిమితికి తరువాత వచ్చిన ఆక్షేపణలు గమనింపబడవు.

చిత్తు నోటీసు కాపీలు, షెడ్యూలు మద్రాసులోని కార్పొరేషన్ వాల్టాక్సు రోడ్డు అండ్ బిల్డింగ్సు ఓవర్సీయర్సు ఆఫీసులవున్న అన్ని మునిసిపలి డివిజన్ లలోను, రిప్పన్ బిల్డింగ్సులోవున్న టౌను ప్లానింగు అసిస్టెంటు ఇంజనీరు ఆఫీసులోను, ఆఫీసు పనిచేయు గంటల్లో చూచుకొనవచ్చును.

రిప్పన్ బిల్డింగ్సు తే 28-9-50 — యస్. ఇ. డి. మాసిలామణి, కమీషనర్ ఇన్ఛార్జి.

మద్రాసు పబ్లిక్ హెల్తు అక్టు (నెం. 111 ఆఫ్ 1939) లోని నెం. 89 సెక్షను ప్రకారం ప్రకటించబడిన

ప్రతికన

మద్రాసు పట్టణములో స్థానిక వ్యవహారసంస్థ అగు మద్రాసు కార్పొరేషన్ కౌన్సిలువారు మద్రాసు పబ్లిక్ హెల్తు అక్టు (నెం 3 ఆఫ్ 1939)(ఇందులో యీ అక్టు అని వ్యవహరింపబడు చున్నది) లోని 90 ప్రకారం పబ్లిక్ హెల్తు డైరెక్టరు యొక్కయు, టౌను ప్లానింగు డైరెక్టరు యొక్కయు అనుమతి పొంది తే ....దిన జరిగిన కౌన్సిలు సమావేశములో, మద్రాసు పబ్లిక్ హెల్తు అక్టులోని నెం. 89 నిబంధన ప్రకారం, భారత ప్రభుత్వము వారి సంబంధించినట్టియు, ఈ నోటీసుకు జత పర్చిన ఏ. బి అండ్ డి. షెడ్యూలులో వివరించబడిన రీ సర్వే నెంబర్లు తాలూకు భూములలోనున్న ఆవరణలు, అందుకు సంబంధించిన ప్రదేశములు తప్ప, యీ నోటీసుకు జతపర్చిన "బి" షెడ్యూలులో కనుబరిచిన సరిహద్దులలోని ప్రదేశములు, ప్రత్యేకించబడినవి.

జారీ చేయబడిన తర్వాత పొందు ఫలితము సెక్షన్ 92 లోని, నిబంధనలో అవని ప్రజలకు తెల్పడమైనది.

3. మరియు మద్రాసు పబ్లిక్ హెల్తు అక్టు: మద్రాసు సిటీ మునిసిపల్ అక్టు ప్రకారం కార్పొరేషన్ అధికారులకు సంక్రమించిన హక్కులకు భంగము కలుగచేయకుండా షెడ్యూలు "ఏ" లో పమూదుపర్చిన భూముల మీదనున్న కట్టడములు వాటి తాలూకు ఖాళీ ప్రదేశాలలో పారిశ్రామిక అభివృద్ధికి అనగా ఫ్యాక్టరీ వర్కుషాపు ఏర్పాటు చేయుటకుగాని లేక ఆక్షేపణీయమైన వ్యాపారము జరుపుకొనుటకుగాని షెడ్యూలు "సి" లో నమూము పర్చిన భూముల మీదనున్న కట్టడములు వాటి తాలూకు ఖాళీ ప్రదేశాలలో క్రొత్తగా 20 హా. ప. కు మించని ఎలెక్ట్రికల్ మిషనరీ స్థాపనగాని, ఫ్యాక్టరీ, వర్కుషాపు ఏర్పాటుచేయుట లక ఆక్షేపణీయమైన వ్యాపారము జరుపుకొనుటకుగాని మద్రాసు సిటీ మునిసిపల్ అక్టులోని 288 మొదలు 289 డి వరకు గల నిబంధనలకు లోబడి ఉత్తరువులు యిచ్చుటకు అంగీకరించెదమని ప్రకటించుటకు కౌన్సిలువారు తీర్మానించినారు.

షెడ్యూలు 'ఏ'

డివిజన్ నెం. (1) — వివరములు (2)

1. పెరబూరులోని రీ సర్వే నెం 713 714, తండియార్పేటలోని రీ సర్వే నెం 3835, 3844, 3846 మొదలు 3867, 3874, మొదలు 3881 3884 మొదలు 3890, 3892, 3903, 4037, 38 3.. 41/1 అండ్ 2. 4.. 46, 47/2, 48, 49, ../1, 2, 3, 4052, 4055, మొదలు 40..9, 4061 టౌను ప్లానింగు స్కీము 2, ..3 ప్రకారం తండియార్పేటలో ప్రత్యేకించబడిన ప్రదేశములు.
2. రీ సర్వే నెం. 4 రీ సర్వే నెం. 3057, 3058 (కొంతభాగము — పట్ డివిజన్ నెం. 1, 3, 10 అండ్ 16 లు గాక).
   ఉత్తరం: అమ్మన్ కోయిల్‌వీధి.
   తూర్పు: సముద్రపుగట్టు.
   ...: రైల్వే చివరరోడ్డు.
   పడమర: తూర్పు మాడా చర్చివీధి. తాండవమూర్తి చెట్టివీధి, తూర్పు మాడా చర్చివీధి.
3. రీ సర్వే నెం. 1017/145, 1021, 1022/1 అండ్ 2, 1023/1, 46, 52 అండ్ 53, 1027/4 అండ్ 13, 1075/2 అండ్ 31, 1081, 1082/12 అండ్ 1084.
5. తండియార్పేట 1, 2 ఏరియాల టౌను ప్లానింగు స్కీములు, తండియార్పేట రైల్వే అపెక్టెడ్ ఏరియా 2 టౌను ప్లానింగు స్కీములో చూపిన ప్రకారం.
6. పెరంబూరు నార్తు ఏరియా టౌను ప్లానింగు స్కీము, వ్యాసార్పాడి నెం. 1, 2, 3 ఏరియా టౌను ప్లానింగు స్కీములలో చూపిన ప్రకారం.
7. జార్జిటౌను రీ సర్వే నెం. 603 తండియార్పేట రైల్వే అపెక్టెడ్ ఏరియా నెం. 1 టౌను ప్లానింగు స్కీములో కనుపరిచిన ప్రకారం.
8.
9. జార్జిటౌను రీ సర్వే నెం. 668.
10. జార్జిటౌను రీ సర్వే నెం. 2243.
11.
12.
13.
14.
15.
16. జార్జిటౌను రీ సర్వే నెం. 7877, 7878.
17. వేపేరీలో రీ సర్వే నెం. 1289, 1290, 1291.
18. ఎలిఫెంట్‌గేటు ఓవర్‌బ్రిడ్జికి ఉత్తరంగావున్న రీ సర్వే నెం. 1279, 1280/1 అండ్ 2 వేపేరీలోని 1282/5 అండ్ 6, 1286 హార్నెస్ అండ్ సాడిల్ కర్మాగారం ఏరియా టౌను ప్లానింగు స్కీములో కనుపరిచిన ప్రకారం.
19. పెరంబూరు రీ సర్వే నెం. 203, 204, 205, 218 (భాగము) 219, 220, 222 (పెరంబూరు బారెక్సు లేనుకు సంబంధించి క్రొత్తగా వేయదలచిన న్యూ బారెక్సురోడ్డు ఉత్తరం) పురుషవాకం రీ సర్వే నెం. 279, 2801, 2802, 2803, 2811 (భాగము) పెరంబూరు బారెక్సు సందుకు సంబంధించి క్రొత్తగా వేయదలచిన న్యూ బారెక్సు రోడ్డుకు ఉత్తరము, పెరంబూరు హైరోడ్డు ఎక్సుటెన్‌షన్ టౌను ప్లానింగు స్కీములో చూపిన ప్రకారం
20. సెంబియం రీ సర్వే నెం. 1 మొదలు 21 వరకు.
21. కిల్‌పాక్ గార్డన్ టౌను ప్లానింగు స్కీములో కనుపరిచిన ప్రకారం; కిల్‌పాక్ గార్డన్ వర్దర్ ఎక్సుటెన్‌షన్ టౌను ప్లానింగు స్కీము; పురుషవాకం వాయవ్యమూలటౌనుప్లానింగు స్కీము
22. షినాయునగరం టౌన్‌ప్లానింగు స్కీములోను ఉత్తర పూనమల్లి హైరోడ్డుటౌను ప్లానింగుస్కీము, కిల్‌పాక్ గార్డన్ ఫర్దర్ ఎక్సుటెన్‌షన్ టౌనుప్లానింగు స్కీము; చేత్‌పట్ ఏరియా టౌను ప్లానింగు స్కీములో కనుపరిచిన ప్రకారం.
23. పురుషవాకం వాయవ్యమూల టౌను ప్లానింగు స్కీములో చూపిన ప్రకారం.
24. పురుషవాకం వాయవ్యమూల టౌను ప్లానింగు స్కీములో చూపిన ప్రకారం.
25.
26.
27.
28.
29. మంగంబాకం; రీసర్వే నెం 2 3. 10. 11, 13, 14, 15, 17, 18, 20, 21, 22 తిరువళ్ళిక్కేణి రీ సర్వే 3181, 3182, 3183, 3194, 3195,
30.
31. లబ్బీవీధి పొడుగునా రెండు వైపులా లోపలికి పొమ్మకొనివచ్చిన ప్లాట్లు.
32.
33. నుంగంబాకం తూర్పు టౌను ప్లానింగు స్కీములోను, జగన్నాథపురం ఏరియా టౌను ప్లానింగు స్కీము. పూనమల్లి హైరోడ్డు టౌను ప్లానింగు స్కీములో చూపిన ప్రకారం.
34. నుంగంబాకం మధ్య ఏరియా టౌను ప్లానింగు స్కీము. నుంగంబాకం 1 అండు 2 భాగముల ఏరియా టౌను ప్లానింగు స్కీము నుంగంబాకం ఉత్తర ఏరియా టౌను ప్లానింగు స్కీము. ఎగ్మూరు హారింగ్‌టన్ రోడ్డు ఏరియా టౌన్ ప్లానింగు స్కీములలో చూపబడిన ప్రకారం.
35. సర్వే నెం. 158, 159, 160 (భాగం) 161, 162 మొదలు 166, 169 మొదలు 172; 173 (భాగము) 174 175, 181, భాగము, 182 మొదలు 184 నాటిగ్రామం (సైదాపేటజోన్ మ్యాపులో చూపిన ప్రకారం) పశ్చిమ మాంబళంలోని ఉత్తర ఏరియా టౌను ప్లానింగు స్కీము. పశ్చిమ మాంబళం లోని దక్షిణ ఏరియా టౌను ప్లానింగు స్కీములలో చూపిన ప్రకారం.
36. త్యాగరాజనగర్ టౌను ప్లానింగు స్కీములో చూపిన ప్రకారం.
37. తిరువళ్ళిక్కేణి రీసర్వే నెం. 314, 315, 318, 320, 321, 322, ఆయర్ వెళక్ ఏరియా టౌను ప్లానింగు స్కీము, లాయిడ్సురోడ్డు ఏరియా టౌనుప్లానింగు స్కీములో చూపిన ప్రకారం.
38.
39. ట్రిప్లికేను రీ సర్వేనెం. 9, 97.
40.
41.
42.
43. రాయపేట తూర్పు ఏరియా టౌను ప్లానింగు స్కీములో చూపిన ప్రకారం
44. మైలాపూరు ఉత్తర ఏరియా టౌను ప్లానింగు స్కీము, సంస్కృతకళాశాల ఏరియా టౌను ప్లానింగు స్కీములలో చూపిన ప్రకారం.
45. మైలాపూరు తూర్పు ఏరియా టౌను ప్లానింగు స్కీములో కనుపరచిన ప్రకారం.
46. మైలాపూరు తూర్పు ఏరియా టౌను ప్లానింగు స్కీము, మైలాపూరు పశ్చిమ ఏరియా టౌను ప్లానింగు స్కీము, మైలాపూరు తేనాంపేట ఏరియా టౌను ప్లానింగు స్కీము. కెథిడ్రల్ దక్షిణ ఏరియా టౌను ప్లానింగుస్కీములలో చూపిన ప్రకారం.
47. త్యాగరాయనగరం టౌను ప్లానింగు స్కీములో కనుపరచిన ప్రకారం.
48. ఈకాడుతంగల్ పూర్తిగ్రామం: సిటీ హద్దులలో చేరిన అడయారునదికి దక్షిణంగావున్న అలందూరు గ్రామములోని భాగములు: ఈ క్రింద హద్దులలోనున్న అడయారు జమీందారి భాగములు.
   ఉ॥ అడయారునది.
   తూ॥ అలందూరురోడ్డు.
   ద॥ మద్రాసు సిటీ హద్దులు.
   ప॥ అలందూరు గ్రామము.
   తూర్పు సరిహద్దు.
   మరియు ఈ హద్దుల మధ్యగల ప్రదేశమున్ను.
   ఉ॥ ఆర్నికన్ వీధి ఉత్తర చివరనుండి పైకి గుర్తించబడిన లైను.
   తూ॥ రైల్వేభూములు.
   ద॥ అడయారునది.
   ప॥ అలందూరురోడ్డు (సైదాపేట జోన్ మ్యాపులో చూపిన ప్రకారం.)
   యీ హద్దుల మధ్యగల ప్రదేశమున్ను
   ఉ॥ అడయారునది.
   తూ॥ రైల్వేలైనులు.
   ద॥ సిటీ పరిహద్దులు.
   ప॥ అలందూరురోడ్డు.
   పై హద్దులలోని ప్రదేశమును.
49. ఉ॥ అడయారునది.
   తూ॥ ద॥ మౌంటురోడ్డు.
   ప॥ రైల్వేలైనులు.
   పై హద్దులలోని ప్రదేశమున్ను.
50. మైలాపూరు దక్షిణ ఏరియా టౌను ప్లానింగు స్కీము, మైలాపూరు ఆగ్నేయమూల ఏరియా టౌను ప్లానింగు స్కీములలో కనుపరచిన ప్రకారం.

షెడ్యూలు 'బి'

డివిజన్ నెంబరు (1) — డివిజన్‌యొక్క సరిహద్దులు (2)

1. ఉ॥ మునిసిపల్ సరిహద్దు తూ॥ సముద్రము ద॥ కోక్రేన్ కాల్వ, బకింగుహాంమ్ కాల్వ, మనలిరోడ్డు, ఉత్తరం కత్తివాకం రోడ్డు మీదుగా వైద్యనాథ మొదలివీధి, ద॥ ఎలయ మొదలివీధి పొడుగు, రెటకూలి సందు, కనకపల్లి వీధి, తాండవరాయ గ్రామణి వీధి, ద॥ సూర్యనారాయణచెట్టి వీధి, ఫ్లాగ్‌స్టాఫ్ వీధి పొడుగున ప॥ మునిసిపల్ సరిహద్దు.
2. ఉ॥ ఫ్లాగ్‌స్టాఫ్‌వీధి, తూ॥ సముద్రము ఇబ్రహీం సాహెబు వీధి ప॥ మన్నారు స్వామి ..., సూర్యనారాయణచెట్టి వీధి.
3. ఉ॥ తాండవరాయ గ్రామణి వీధి. తూ॥ సూర్యనారాయణచెట్టి వీధి, మన్నారుస్వామి కోయిల్ వీధి. ద॥ జార్జిటౌను గోడలైను (ఇబ్రాహీం సాహెబ్‌వీధి.) ప॥ మణేగారు సత్రంరోడ్డు గొల్లవారి అగ్రహారంరోడ్డు.
4. ఉ॥ కనకపల్లి వీధి అండ్ తాండవరాయ గ్రామణి వీధి.
   తూ॥ మణేగారు సత్రంరోడ్డు, గొల్లవారి అగ్రహారం రోడ్డు.
   ప॥ తిరువత్తియూరు హైరోడ్డు.
   ద॥ పాత జైలురోడ్డు.
5. ఉ॥ రెట్టకూలిసందు — ఎలియ మొదలి వీధి పొడుగున — వైద్యనాథ మొదలి వీధి — కత్తివాకం హైరోడ్డు పొడుగున, మనలిరోడ్డు.
   తూ॥ తిరువత్తియూరు హైరోడ్డు.
   ద॥ పెరంబూరుకు పోవు యం. యస్. యం. రైల్వే.లైను,
   ప॥ బకింగ్‌హాం కాల్వ.
6. ఉ॥ మునిసిపల్ హద్దులు. కోక్రేన్ కాల్వ
   తూ॥ బకింగుహాం కాల్వ-రాయపురంలో రైల్వే లైనుతో కలియువరకూ.
   ద॥ యం. యస్. యం. రైల్వే లైనూ.
   ప॥ పిరువల్లూరు. సెంబియం రివిన్యూ గ్రామాల తూర్పు హద్దులో.
7. ఉ॥ పెరంబూరుకు పోవు యం. యస్. యం. రైల్వే లైనూ.
   తూ॥ మింటువీధి. తిరువత్తియూరు హైరోడ్డు.
   ద॥ పెద్దునాయక్ వీధి.
   ప॥ వాల్‌టాక్సు రోడ్డు, బేసిన్ బ్రిడ్జి పొడుగునా గల బకింగు హాంము కాల్వ.
8. ఉ॥ పెద్దునాయక్ వీధి.—బేసిన్ బ్రిడ్జి రోడ్డు, వాల్‌టాక్సు రోడ్డు పొడుగునా.
   తూ॥ మింటు వీధి.
   ద॥ తిరుపల్లి వీధి.
   ప॥ బకింగుహాం కాల్వ.
9. ఉ॥ పాతజైలు వీధి.
   తూ॥ పోర్చుగీస్ చర్చి వీధి.
   ద॥ పారిస్ వెంకటాచలయ్యర్, సాంబయ్యర్ వీధి. ఇంకా పుత్తరంగా వున్న నాటు పిళ్లారి కోయిల్ వీధి. తాతా ముత్తియప్పన్ వీధిగుండా మింటు వీధిలో కలియువరకూ.
   ప॥ మింటువీధి.
10. ఉ॥ పాత జెయిల్ వీధి.
   ద॥ పారిష్ వెంకటాచలయ్యర్ వీధి.
   తూ॥ పోప్‌హామ్సు బ్రాడ్వే.
   ప॥ పోర్చుగీస్ చర్చి వీధి.
11. ఉ॥ ఇబ్రహీం సాహెబు వీధి.
   తూ॥ అంగప్ప నాయక్ వీధి.
   ద॥ మన్నడి వీధి.
   ప॥ పోప్‌హామ్సు బ్రాడ్వే.
12. ఉ॥ ఇబ్రహీం సాహెబు వీధి.
   తూ॥ సముద్రము.
   ద॥ స్ప్రింగు హావెన్‌రోడ్డు, ఉత్తర బీచ్ రోడ్డు, చైనాబజారు గుండా.
   ప॥ అంగప్ప నాయకన్ వీధి.
13. ఉ॥ మన్నడి వీధి.
   తూ॥ అంగప్ప నాయక్ వీధి, ఉత్తర బీచ్ రోడ్డు, స్ప్రింగు హావెన్ రోడ్డు. సముద్రము.
   ద॥ కూవమ్ నది.
   ప॥ పాప్‌హామ్సు బ్రాడ్వే, ఎస్‌ప్లనేడ్ రోడ్డు, వాలాజా రోడ్డు కూవంనది.
14. ఉ॥ పారిష్ వెంకటాచల అయ్యర్‌వీధి.
   తూ॥ పాప్ హామ్సు బ్రాడ్వే.
   ద॥ చైనా బజారు రోడ్డు.
   ప॥ వరదా ముత్తప్పన్ వీధి.
15. ఉ॥ పారిష్ వెంకటాచలయ్యర్‌వీధి కొరకు సాంబయ్యర్ వీధి, అక్కడనుండి దక్షిణంగా నాటు పిళ్లారి గుడి వీధి, తాతా ముత్తప్పన్ వీధి గుండా మింటు వీధిలో కలియు వరకు.
   తూ॥ వరదా ముత్తప్పన్ వీధి.
   ద॥ చైనాబజారు రోడ్డు.
   ప॥ మింటు వీధి.
16. ఉ॥ తిరుపల్లి వీధి.
   తూ॥ మింటువీధి.
   ద॥ చైనాబజారు రోడ్డు.
   ప॥ బకింగ్‌హాం కాల్వ.
17. ఉ॥ స్ట్రాహాన్సు రోడ్డు, డీమెల్లోస్‌రోడ్డు.
   తూ॥ సైడన్ హామ్సురోడ్డు.
   ద॥ హంటర్సు రోడ్డు; చూలై బజారురోడ్డు
   ప॥ పెరంబూరు బారెక్సు రోడ్డు. వేదవినాయగర్ రోడ్డు.
18. ఉ॥ యం. అండ్ యస్. యం. రైల్వే లైను.
   తూ॥ బకింగ్‌హాం కాల్వ.
   ద॥ ఎలిఫెంటుగేటురోడ్డు, డీమెల్లోస్‌రోడ్డు, స్ట్రాహాన్సు రోడ్డు.
   ప॥ పెరంబూరు బారక్సురోడ్డు, గంటక్ రోడ్డు.
19. ఉ॥ యం. అండ్ యస్. యం. రైల్వే లైను.
   తూ॥ గంటక్ రోడ్డు, పెరంబూరు బారెక్సురోడ్డు.
   ద॥ స్ట్రాహాన్సు రోడ్డు, కోనూరు హైరోడ్డు
   ప॥ అయనావరం, చిన్న సెంబరంబాకం, పిరువల్లూరు రెవిన్యూ గ్రామాల తూర్పు హద్దులు.
20. ఉ॥ సిటీ లిమిట్సు.
   తూ॥ సెంబియం. పిరువల్లూరు రెవిన్యూ గ్రామాల తూర్పు సరిహద్దులు.
   ద॥ యం. అండ్ యస్. యం. రైల్వే లైను.
   ప॥ సిటీ లిమిట్సు.
21. ఉ॥ యం. యస్. యం. రైల్వే
   తూ॥ పిరువల్లూరు. చిన్న సెంబరంబాకం, అయనావరం, రెవిన్యూ గ్రామాల తూర్పు హద్దులు - క్రొత్త అవడిరోడ్డు దక్షిణ భాగంవరకు.
   ద॥ ఓటేరి నుల్లా. కొత్త అవడి రోడ్డు.
   ప॥ సిటీ లిమిట్సు.
22. ఉ॥ పురుషవాకం హైరోడ్డు, మాదవాకం చెరువురోడ్డు. ఓటేరినుల్లా, క్రొత్తమిలిటరీరోడ్డు, క్రొత్త అవడిరోడ్డు పొడుగునా.
   తూ॥ ప్లవర్సురోడ్డు, మిల్లర్సురోడ్డు.
   ద॥ పూనమల్లి హైరోడ్డు.
   ప॥ సిటీ లిమిట్సు.
23. ఉ॥ కోనూరుహైరోడ్డు.
   తూ॥ బ్రిక్‌లిన్‌రోడ్డు; వెంకటమ్మ సమాధి వీధి; కందప్పమొదలి హైరోడ్డు,
   ద॥ పురుషవాకం హైరోడ్డు.
   ప॥ మాదవాకం చెరువురోడ్డు; అయినావరం రివెన్యూగ్రామం యొక్క తూర్పు హద్దు.
24. ఉ॥ స్ట్రాహాన్సురోడ్డు.
   తూ॥ వేదవినాయగర్‌రోడ్డు; పెరంబూరు బారెక్సురోడ్డు.
   ద॥ పురుషవాకం హైరోడ్డు.
   ప॥ కందప్ప మొదలి హైరోడ్డు; వెంకటమ్మ సమాధివీధి; బ్రిక్‌లినురోడ్డు.
25. ఉ॥ పురుషవాకం హైరోడ్డు; హంటర్సు రోడ్డు.
   తూ॥ రండల్సు రోడ్డు.
   ద॥ పూనమల్లి హైరోడ్డు.
   ప॥ ప్లవర్సు రోడ్డు అండ్ మిల్లర్సు రోడ్డు
26. ఉ॥ ఎలిఫెంటుగేటు బ్రిడ్జి రోడ్డు, చూలై బజారు రోడ్డు, హంటర్సు రోడ్డు.
   తూ॥ బకింగ్‌హాం కాల్వ.
   ద॥ పూనమల్లి హైరోడ్డు.
   ప॥ రండల్సు రోడ్డు.
27. ఉ॥ చైనాబజారు రోడ్డు.
   తూ॥ నైనప్ప నాయకన్ వీధి.
   ద॥ రాసప్పచెట్టివీధి.
   ప॥ బకింగ్‌హాం కాల్వ.
28. ఉ॥ చైనాబజారురోడ్డు.
   తూ॥ ఎస్ప్లనేడు రోడ్డు; వాలాజా రోడ్డు.
   ద॥ కూవంనది.
   ప॥ నైనప్పనాయకన్ వీధి; రాసప్పచెట్టి వీధి; బకింగ్‌హాం కాల్వ.
29. ఉ॥ కూవంనది.
   తూ॥ మౌంటురోడ్డు,
   ద॥ మౌంటురోడ్డు; బ్లాకర్సురోడ్డు; డామ్సు రోడ్డు.
   ప॥ బిన్నీస్‌రోడ్డు, కూవంనది; సామి నాయకన్ వీధి.
30. ఉ॥ కూవంనది.
   తూ॥ సామినాయకన్‌వీధి.
   ద॥ కూవంనది.
   ప॥ కూవంనది.
31. ఉ॥ పాంథియన్‌రోడ్డు.
   తూ॥ దక్షిణ కూవంనది.
   ద॥ దక్షిణ కూవంనది.
   ప॥ మార్షల్సురోడ్డు.
32. ఉ॥ పూనమల్లి హైరోడ్డు.
   తూ॥ బకింగ్‌హాంకాల్వ; కూవంనది: పాంథియన్‌రోడ్డు: మార్షల్సురోడ్డు.
   ద॥ కూవంనది,
   ప॥ గంగురెడ్డిరోడ్డు, తూర్పు స్పర్‌టాంకు రోడ్డు, స్పర్‌టాంకు రోడ్డు (కాసామేజర్‌రోడ్డు కూడలి నుండిన్నీ కూవం నదివరకు తూర్పు-పడమట)కూవంనది;
33. ఉ॥ పూనమల్లి హైరోడ్డు.
   తూ॥ గంగురెడ్డి రోడ్డు; తూర్పు స్పర్ టాంకురోడ్డు, స్పర్‌టాంకు రోడ్డు (కాసా మేజర్ రోడ్డు సంధింపునుండి కూవం నది వరకు) కూవంనది. బిన్నీస్ రోడ్డు.
   ద॥ మౌంటు రోడ్డు.
   ప॥ నుంగంబాకం హైరోడ్డు; మాక్‌నికాల్సురోడ్డు.
34. ఉ॥ పూనమలి హైరోడ్డు.
   తూ॥ నుంగంబాకం హైరోడ్డు; మాక్‌నికాల్సురోడ్డు.
   ద॥ కోడంబాకం రోడ్డు.
   ప॥ మునిసిపలి హద్దులు.
35. ఉ॥ పూనమల్లి హైరోడ్డు.
   తూ॥ అమింజికరై, అగరంవారి తూర్పు హద్దులు; పులియూరు (లేక్‌వ్యూరోడ్డు లెవల క్రాసింగువరకు) గల ఉత్తర తూర్పు పరిహద్దులు.
   ద॥ లేక్‌వ్యూవీధి కోడంబాకం రోడ్డు; ఎరికరై రోడ్డు.
   ప॥ సిటీ హద్దులు.
36. ఉ॥ కోడంబాకం హైరోడ్డు.
   తూ॥ నుంగంబాకం హైరోడ్డు; మౌంటు రోడ్డు.
   ద॥ శ్రీత్యాగరాయరోడ్డు, భాష్యంచెట్టిరోడ్డు, నాగేశ్వరరావు రోడ్డు; దొరస్వామి రోడ్డు.
   ప॥ పులియూరు రివిన్యూ గ్రామం తూర్పు హద్దు.
37. ఉ॥ పుద్సు రోడ్డు.
   తూ॥ వెస్టు కాట్‌రోడ్డు, రాయపేట బజారు రోడ్డు: రాయపేట హైరోడ్డు: మౌబ్రేస్ రోడ్డు.
   ద॥ సెయింటుజార్జి కెథిడ్రల్ రోడ్డు,
   ప॥ మౌంటురోడ్డు.
38. ఉ॥ జనరల్ పాటర్సురోడ్డు; బోజేగం సాహెబ్‌వీధి; బుర్రాసాహెబ్ వీధి.
   తూ॥ కుప్పుముత్తు మొదలివీధి; ఫకీర్ సాహెబ్‌వీధి; జానిజాన్ ఖాన్ బహదర్ వీధి.
   ద॥ పీటర్సు రోడ్డు,
   ప॥ వెస్టు కాట్ రోడ్డు,
39. ఉ॥ కోక్రేన్ కాల్వ; బకింగ్‌హాంకాల్వ; కూవంనది.
   తూ॥ సముద్రమూ.
   ద॥ వాలాజారోడ్డు: ట్రిప్లికేను హైరోడ్డు: పైక్రాఫ్ట్సురోడ్డు; ఫకీర్ సాహెబ్ వీధి, కుప్పుముత్తువీధి; బుర్రాసాహెబ్ వీధి. బోజేగంవీధి; జనరల్ పాటర్సు రోడ్డు; పుద్సురోడ్డు.
   ప॥ మౌంట్‌రోడ్డు: కూవంనది.
40. ఉ॥ వాలాజా రోడ్డు.
   తూ॥ సముద్రమూ.
   ద॥ పైక్రాఫ్ట్సురోడ్డు.
   ప॥ ట్రిప్లికేను హైరోడ్డు.
41. ఉ॥ పైక్రాఫ్ట్సు రోడ్డు.
   తూ॥ సముద్రము.
   ద॥ ఐస్‌హౌస్ రోడ్డు.
   ప॥ తులసింగ పెరుమాళ్ గుడి వీధి; వీరరాఘవ ముదలి వీధి.
42. ఉ॥ పైక్రాఫ్ట్సు రోడ్డు,
   తూ॥ వీరరాఘవ మొదలివీధి; తులసింగ పెరుమాళ్ గుడి వీధి.
   ద॥ ఐస్‌హౌస్ రోడ్డు.
   ప॥ జాఫీ ఖాన్‌ఖాన్ బహదర్ వీధి.
43. ఉ॥ పీటర్సు రోడ్డు, ఐస్‌హౌస్ రోడ్డు; డాక్టర్ బెసెంటు రోడ్డు.
   తూ॥ సముద్రము.
   ద॥ ఎడ్వర్డు ఎలియెట్సు రోడ్డు.
   ప॥ మౌబ్రేస్ రోడ్డు, రాయపేట బజారు రోడ్డు, రాయపేట హైరోడ్డు.
44. ఉ॥ ఎడ్వర్డ్సు ఎలియెట్ రోడ్డు.
   తూ॥ సముద్రము.
   ద॥ రోసరీ చర్చి రోడ్డు. కచ్చేరి రోడ్డు. లజ్ చర్చి రోడ్డు.
   ప॥ మౌబ్రేస్ రోడ్డు.
45. ఉ॥ కచ్చేరి రోడ్డు. రోసరీ చర్చి రోడ్డు.
   తూ॥ సముద్రము.
   ద॥ ఎలపాత మాడా కోయిల్ రోడ్డు. కాల్వ కూడలినుండి, డూమింగ్ కుప్పం. (మందవల్లి, మాదాగుడి వీధికిపైగా.)
   ప॥ బకింగ్‌హాం కాల్వ.
46. ఉ॥ సెయింట్ జార్జి, కెథిడ్రల్‌రోడ్డు.
   తూ॥ మౌబ్రేస్‌రోడ్డు, లజ్ చర్చిరోడ్డు; బ్రాడిస్‌రోడ్డు; బకింగ్‌హాం కాల్వ.
   ద॥ సెయింట్ మేరీస్ రోడ్డు; డామియర్సు రోడ్డు.
   ప॥ మౌంటురోడ్డు.
47. ఉ॥ దొరస్వామిరోడ్డు; నాగేశ్వరరావురోడ్డు భాష్యంచెట్టిరోడ్డు; సర్ త్యాగరాయ రోడ్డు.
   తూ॥ } మౌంటురోడ్డు.
   ద॥ } ,,
   ప॥ దక్షిణ ఇండియా రైల్వే లైను.
48. ఉ॥ ఎల్క్ రెరోడ్డు. కోడంబాకం రోడ్డు: లేక్‌వ్యూవీధి.
   తూ॥ దక్షిణ ఇండియారైల్వే లైను.
   ద॥ } సిటీ హద్దులు.
   ప॥ }
49. ఉ॥ అడయూర్‌నది; (దక్షిణ ఇండియా రైల్వే వంతెన. నుండి మర్మలాంగ్ వంతెన వరకు డామియర్సు రోడ్డు. మౌంటురోడ్డు,
   తూ॥ గవర్నమెంటు ఫారం గ్రామం యొక్క తూర్పు హద్దులు అడయారు నది, బకింగ్‌హాం కాల్వ.
   ద॥ సిటీ లిమిట్సు.
   ప॥ దక్షిణ ఇండియా రైల్వే లైను.
50. ఉ॥ డామియర్సు రోడ్డు. సెయింట్ మేరీస్ రోడ్డు. మందవల్లి వీధి, మాడా చర్చి వీధి.
   తూ॥ సముద్రము.
   ద॥ సిటీ లిమిట్సు.
   ప॥ బకింగ్ హాం కాల్వ, అడయారునది, గవర్నమెంటు ఫారము గ్రామమునకు తూర్పు హద్దులు.

షెడ్యూలు "సి"

డివిజన్ నెం. (1) — వివరములు (2)

1. తండయార్పేటలోని ఆర్. యస్ నెం. 4147 నుంచి 4150, 4106 నుంచి 4109, 3660, 3664, 3665 తండయార్పేట ఏరియాలో నెం. 2, 3, స్కీములపై అంగళ్లు యుంచుటకు రిజర్వు చేసిన ప్రదేశములు. తిరువత్తియూరు హైరోడ్డు తూర్పు దిక్కులో తాండవరాయ గ్రామం వీధినుండి సిటీ లిమిట్లవరకు.
2. రీసర్వే నెం. 3086 నుంచి 3091, 3092 భాగం (తండయార్పేట 3093 పడమటగాను, రీసర్వే నెం. 3085/1 యొక్క ఈశాన్యమూలను కలుపు గీతకున్నూ, మరియు వాయవ్యమూల రీసర్వే నెం. 3093 తండయార్పేటకు దక్షిణంగాను) మన్నారుసామి గుడివీధి తూర్పు ప్రక్కన బ్రన్‌టన్ కాటన్సు రోడ్డు నుండి కటముండవం రోడ్డువరకు.
3. తండయార్పేట రీసర్వే నెం 80 881 మరియు 882/2, 1005 మరియు 1006, 3018 నుంచి 3025 సిమెట్రీకొడు నుండి బార్పరు వీధివరకు మన్నారుసామి గుడి వీధి ఎడమటి దిక్కు పొడుగున.
4. తండయార్పేట రీసర్వే నెం. 1115 1123/1, 1123/1 మొదలు 2, 1125 1127, 1128, 1206 నుంచి 1210, 1256, 1257, 1317, 1318, 1388, 1389 1491 నుంచి 1501 వరకు, 1 03 నుంచి 1518 వరకు, 1684 1686, 1687, 1690, 1692, 1693, 1695 భాగం (1695/ ఎ అండ్ బి తప్ప) 1716/1 నుంచి 5, 1718 నుంచి 1720, 2518, 2519, 2521 నుంచి 2529 మరియు 2539 వరకు
   తిరువత్తియూరు హైరోడ్డుకుతూర్పుగా రైల్వే భూములనుండి తాండవరాయ గ్రామణి వీధి వరకు, మణేగారు సత్రంరోడ్డు పడమట భాగము ప్రక్కనుండి చాంద్రపిళ్లయారు గుడి వీధి మొదలు నారాయణప్ప నాయకన్ వీధిలో యుండు మార్కెట్టువరకు.
5. తండయార్పేట రీసర్వే నెం. 1751/1, 1970 అండ్ 1971 తిరువత్తియూరు హైరోడ్డు పడమట—అమ్మన్‌గుడ వీధి నుండి అరణి గంగా వీధివరకు—తండయార్పేట రైల్వే వారికి సంబంధపడిన ఏరియా నెం. 1 మరియు 11 స్కీముల ప్రకారం.
6. రీసర్వే నెం. 353, పెరంబూరు. పెరంబూరు ఉత్తరపు ఏరియా టవున్ ప్లానింగు స్కీము ప్రకారం. మరియు వ్యాసరపాడి ఏరియా 1, 2, మరియు 3. టవున్ ప్లానింగు స్కీముల ప్రకారం.
7. రీసర్వే నెం. 2, 573, 596, 599, 600, 602, 604, జార్జిటవున్. ఆర్. యస్. నెం. 1282/3 అండ్ 7 వేపేరి (ఉత్తరపు శ్రేణి పెద్దునాయకన్ వీధికి దక్షిణపు ఎల్లగా యుండునది) టంకశాల వీధి పడమటి దిక్కున పెద్దు నాయకన్ వీధి మొదలు బేసిన్ బ్రిడ్జి రోడ్డువరకు.
   తండయార్పేట రైల్వేకు సంబంధించిన టవున్ ప్లానింగు స్కీము ఏరియా నెం. 1. వాల్‌టాక్సు రోడ్డు తూర్పునను, యిరు ప్రక్కలను.
8. రీ సర్వే నెం. 1277. వేపేరి. రీ సర్వే నెం. 120, 125 భాగం (125/ఎ అండ్ బి మినహా) 126 భాగం (126/సి పడమటి) 124 భాగం (124/ఎ మినహా) జార్జి టవున్ రీ సర్వే నెం. 1283/3 భాగం 1282/2 భాగం, 1282/1 భాగం మరియు 1281 భాగం, వేపేరి. తిరుప్పళ్ళి వీధికి దక్షిణపు హద్దుగాయుండు ఉత్తరపు శ్రేణియు, పెద్దునాయకన్ వీధికి దక్షిణపు హద్దుగా యుండు దక్షిణపు శ్రేణియు టంగశాల వీధినుండి వాల్‌టాక్సు రోడ్డు వరకు అమ్మన్‌కోవిల్ వీధిలో యిరుప్రక్కలను.
   టంగశాలవీధి పడమట తిరుప్పళ్ళి వీధి మొదలు పెద్దునాయకన్ వీధి వరకు— వాల్‌టాక్సు రోడ్డుకు యిరుప్రక్కలను— పెద్దునాయకన్ వీధి మొదలు కుప్పు అయ్యర్ వీధి వరకు. మరియు అమ్మన్ కోవిల్ వీధి మొదలు తిరుప్పళ్ళి వీధి వరకు వాలిటాక్సు రోడ్డుకు తూర్పు దిక్కున.
9. జార్జి టవున్. రీ సర్వే నెం. 668/ భాగం, 671, 672, 1577, 1578, 1580, నుంచి 1583, 1626 1743 నుంచి 1745, 6265 నుంచి 6269, 6310 నుంచి 6316, 6365 నుంచి 6369 పోర్చుగీసు చర్చి వీధి మొదలు టంగశాల వీధి వరకుగల అమ్మన్ కోవిల్ వీధిలో యిరు ప్రక్కలను—తాతా ముత్తియప్పన్ వీధి నుండి పాతజైలు వీధి వరకుగల టంగశాల వీధి తూర్పు దిక్కునను—
10. పారిష్ వెంకటాచలయ్యర్ వీధి మొదలు జేవియర్ వీధి వరకు గల పాప్‌హామ్సు బ్రాడ్వేలోను—బ్రాడ్వే మొదలు పెద్దయార్ కోవిల్ వీధి వరకు గల జాలియా వీధిలోను—బ్రాడ్వే మొదలు పోర్చుగీస్ చర్చి వీధి వరకుగల పారిష్ వెంకటచలయ్యరు వీధి ఉత్తర పార్శ్వమునను—
11. జార్జి టవున్, రీసర్వే నెం. 2348, 2349, 2481 నుంచి 2485, 2555, 2559, 2620 నుంచి 2625, 3058, 3127 నుంచి 3131, 3186 నుంచి 3192, 3203, 320. 3207, 3208, 3265 నుంచి 3. 3274 నుంచి 3280 మరియు మన్నడి వీధి మొదలు ఇబ్రహీం సాహెబు వీధి వరకుల పాప్‌హామ్సు బ్రాడ్వే పొడుగునా.
12. ఆర్. యస్. నెం. 2699 నుంచి 27.. 3814 నుంచి 3821, 3830 నుంచి 3841 3864 నుంచి 3884, 4070 నుంచి 40.. 4095, 4099, 4100 నుంచి 410.. 4105, 4107, నుంచి 4112, 4114 నుం.. 4127, 4129 నుంచి 4134, 413.. 4145, 4146 నుంచి 4151, 4193 4208, 4210, 4214 నుంచి 4219 నుంచి 4225; 4227, 4232, మొదలు 4239; 4241 మొ.. 4246, 4248 మొదలు 4255, 4257, 4258, 4260, 4266, 4269 నుంచి 4273, 4275 4280, 4282 నుంచి 4284, 4286 4289, 4294, 429.., 4297, 4300, 4301, 4303 నుంచి 4310, 4311, 4314 నుంచి 4318, 4319, 4322 నుంచి 4326, 4327, 4330 నుంచి 4337, 4339 నుంచి 4367 43.. బి, మినహా) 11688 నుంచి 11706 నుంచి 11709 జార్జిటవున్
13. ఆర్. యస్. నెం. 4552 నుంచి 4.. 4610 నుంచి 4614, 4687 నుంచి 4.. 4719 నుంచి 4723, 4824 నుంచి 4.. 4860 నుంచి 4888, 4890 నుంచి 4.. 4915 నుంచి 4937, 4939, 4.. 4949, 4953, 4955 నుంచి 4.. 5085, 5086, 5089, 5090, 5.. నుంచి 5163, 5243, నుంచి 52.. 5318 నుంచి 5320, 53.. 5381, 5382, 5384 నుంచి 53.. 5645 నుంచి 5656, 11465 ను.. 11474 11476 నుంచి 11495, 1149.. 11502 నుంచి 11516, 11518 నుం.. 11522, 115.4 నుంచి 11526, 11529 నుంచి 11532, 11535 నుంచి 11553, 11545 నుంచి 11550, 11554, 11556, నుంచి 11580, 11582 నుంచి 115.. 11586 నుంచి 11588, 11592 ను.. 11622, 11625 నుంచి 11658, 1166.. 11662, 11665, 11667, 11669 ను.. 11675, 11677 నుంచి 11682, మరి.. 4372 నుంచి 4411 జార్జిటవున్‌లో స్టేట్ బజారు నుండి మన్నడి వీధివరకుయుం.. పాప్‌హామ్సు బ్రాడ్వే.
14. రీసర్వే. నెం. 5657 నుంచి 56.. 5679, 5675, నుంచి 5677, 56.. 5682, నుంచి 5688, 5694 ను.. 5696, 5891 నుంచి 5905, 110.. నుంచి 11088, 11091, నుంచి 110.. 11094 నుంచి 11110, 11113 111.. 11123 నుంచి 11178, 11180 నుం.. 11191, 11194, 11197 నుంచి 1124.. 11382 నుంచి 11401, 11403 నుం.. 11414, 11416 నుంచి 11420, 114.. నుంచి 11432, 11435, 11437 నుం.. 11442, 11444 నుంచి 11461 మరియు 11463, జార్జిటవున్‌లో చైనాబజారురోడ్డు నుంచి పారిష్ వెంకటాచలయ్యరు వరకుయుండు బ్రాడ్వే ఇద్రియన్ మొదలు ఆండర్‌సన్ వీధివరకుయు చైనాబజారు ఉత్తరమున — గోడవున్ వీధి మొదలు బ్రాడ్వేవరకుయుండు ఆదెప్ప నాయకన్ వీధి యిరుప్రక్కలను, గోడవున్ వీధి నుంచి ఆదెప్ప నాయకన్ వీధివరకు గల అన్నాపిళ్లె వీధి యిరుప్రక్కలను.
15. రీ సర్వే నెం. 10549 ను.. 10559, 10591 నుంచి 10594, 105.. 10598 నుంచి 10604, 10618 ను.. 10621, 10623 మొదలు 10638, 106.. మొదలు 10652, 10675 మొద.. 10679, 10681 మొదలు 10723, 107.. నుంచి 10739, 10741, 10742, 10.. 10975 నుంచి 10977, 11016 ను.. 11045, 11048 నుంచి 11072 జార్జి టవున్‌లో టంగశాలవీధి మొదలు గోడవున్ వీధివరకు గల ఆదెప్పనాయకన్ వీధి యిరుప్రక్కలను, చైనాబజారురోడ్డు నుంచి ఆదెప్ప నాయకన్ వీధివరకు గల టంకాల వీధిలోను, గోడవున్ వీధి నుంచి టంగశాల వీధివరకు గల అన్నాపిళ్లె వీధి యిరుప్రక్కలను,
16. రీ సర్వే. నెం. 7880, 7881, 826.. నుంచి 8296 జార్జిటవున్. 1277 భాగం (వాల్‌టాక్సు రోడ్డు—బకింగ్‌హామ్ కాలవ మధ్యను. 1282/ భాగం, తిరుప్పళ్లి వీధి దక్షిణపుహద్దుగాయుండు దక్షిణపు శ్రేణియు చైనాబజారు ఉత్తరపు హద్దుగా యుండు ఉత్తరపు శ్రేణియు) వేపేరి.
   వాల్‌టాక్సురోడ్డునుండి టంకశాలవీధి గల (ఉత్తరము) చైనాబజారురోడ్డున బజారునుంచి తిరుప్పళ్లి వీధివరకుగల టంగశాలవీధియందు—వాల్‌టాక్సురోడ్డునుండి, టంగశాలవీధివరకుగల రమజాన్ వీధి కిరుప్రక్కల—

(మిగతా 7 వ పేజీలో)

చెన్నపురి

మద్రాసు, అక్టోబర్ 8—

మద్రాసులో రెడీమేడ్ దుస్తులు తయారుచేసే వర్తకులు క్రిందటి గురువారంనాడు వి. టి. హెచ్. ఫ్యాక్టరీలో సమావేశమై ఒక సంఘాన్ని ఏర్పరచుకొన్నారు. దీనికి శ్రీ జి. ఎన్. మూర్తిగారు అధ్యక్షులుగాను, శ్రీ చిన్నాజీరావు, శ్రీ అనంతరామన్‌గారలు ఉపాధ్యక్షులుగాను, శ్రీ ఎమ్. దినకరరావు, శ్రీ కె. గంగాజాన్ సంయుక్త కార్యదర్శులుగాను, శ్రీ యస్. ఆర్. ఖండ్కే కోశాధికారిగాను ఏకగ్రీవంగా ఎన్నుకోబడినారు. ఈ నియమావళి తయారుచేయడానికి కూడా ఏర్పాట్లు చేయబడినవి. నాటి సమావేశానికి శ్రీ ఓ. ఆర్. ఖండ్కే అధ్యక్షత వహించారు.

• • •

నిన్న సాయంకాలం లేడీ ముత్తియచెట్టియార్ హైస్కూలులో నగర హెడ్‌మాస్టర్లు సమావేశమై సెకండరీ స్కూల్సులో ఆంగ్ల భాషా బోధన ప్రణాళికను పునర్నిర్ణయించే విషయమై చర్చ సాగించారు. ద్వితీయభాషా, తృతీయభాషలున్న ఇంగ్లీషుకు ఒకటవ, రెండవ, మూడవ ఫారమ్‌లలో ఎక్కువ పీరియడ్‌లు ప్రత్యేకించవలసిన అవసరం లేదని దక్షిణ భారత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్. నటరాజన్ వక్కాణించారు. మద్రాసు డి. ఇ. ఓ మధుర డివిజనల్ ఇన్‌స్పెక్టర్ క్రింద పనిచేయాలని ప్రభుత్వం ఇటీవల ఉత్తరువు చేయడంవల్ల నగర పాఠశాలలకు ఆవశ్యకమైన పనులు చాలా ఆలస్యంగా జరుగుచున్నవని, అంచేత ఆయన (మద్రాసు డి. ఇ. ఓ) ప్యాబ్లిక్ డైరెక్టర్ క్రింద పనిచేసేటట్లు గా ప్రభుత్వం ఉత్తరువు చేయాలని సభవారు ఒక తీర్మానం చేశారు.

• • •

మద్రాసు ఆంగ్లో ఇండియన్‌ల సంఘం 71 వ వార్షికోత్సవం నిన్న సాయంకాలం ఎగ్మూర్‌లోని మెమోరియల్ హాల్‌లో జరుపబడింది. సంఘాధ్యక్షుడు మిస్టర్ సి. హెచ్. మార్షల్ అధ్యక్షతను జరిగిన ఈ ఉత్సవంలో మిస్టర్ ఎఫ్. ఫెర్నాండెల్, మిస్టర్ వి. హెచ్. ముల్ల ప్రభృతులు పాల్గొన్నారు. నగరంలో నివసించిన యూరోపియన్‌లకు కూడా ఈ సంఘంలో సభ్యత్వం కలదన్న విషయం పాఠకులకు విదితమే.

• • •

మైలాపూర్ లేడీస్ క్లబ్బువారు నేటి సాయంకాలం గాంధీ జయంతి జరిపారు. ముఖ్యమంత్రి సమావేశాధ్యక్షులు శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా భారతజాతీయోద్యమంలో మహిళామణులు వహించిన ప్రముఖపాత్రను వివరించారు.

1951 లో జనాభా లెక్కలు

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

మద్రాసు, అక్టోబర్ 8—

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి. ఎస్. కుమారస్వామిరాజా గకరాత్రి అలిండియా రేడియో మద్రాసు కేంద్రంనుంచి ఉపన్యసిస్తూ 1951 జనాభా లెక్కల తయారీలో ప్రజలంతా సహకరించాలని, అన్ని వివరాల విషయంలో గత దఫాకంటె ఈసారి మరింత కచ్చితంగా సేకరించడం జరుగుతుందని తాను విశ్వసిస్తున్నానని ఆయన ఇలా అన్నారు:—

"జనాభా లెక్కల తయారీ సందర్భంలో సేకరించబడే వివరాలు ముందు ముందు చాలా ఉపయోగించగలవు. జాతీయ ప్రణాళికలకు ఇవి ఆయువుపట్టు కాగలవు. ప్రభుత్వానికిగల కర్తవ్యనిర్వహణంగా ఉపయోగింపబడటానికి ఇలాంటి వివరాలు చాలా అవసరం. దీనిలో పార్టీలకు, పార్టీ రాజకీయాలకు అవకాశంలేదు. ఎవరికి వారు తమకు సంబంధించిన వివరాలను తెలియజేయడం ద్వారా, ప్రభుత్వ ప్రణాళిక ఉపయోగాన్ని సంపూర్ణ దృష్టితో పరిశీలించడానికి అవకాశం ఏర్పడుతుంది.

ఇరా "విదేశాలలో లేని మరొక విశేషం మనకు లైనుంది. అదేమంటే రాష్ట్రప్రభుత్వానికి దమ్మిడీయైన్నా ఖర్చు లేకుండా జనాభా లెక్కలు సేకరించడం; ఈ లెక్కలను సేకరించేవారు వాటిని పరిశీలించేవారు ఉచితంగా ఈ పనికి పూనుకోవడమే దీనికి కారణం, ఇది నిజంగా మనకు గర్వకారణం.

"ఇదివరకు వలెనే ఇప్పుడు కూడా, జిల్లా కలెక్టరు, వారి క్రింది ఆఫీసర్లదే పూర్తి బాధ్యత. అయి ప్రజలు వారితో సహకరించినప్పుడే చక్కని ఫలితాలు సాధించవచ్చు."

ఆహారపదార్థాలపై అమ్మకం పన్ను రద్దు

అవసరమని ఆంధ్ర వాణిజ్య మండలి సూచన

మద్రాసు, అక్టోబర్ 8—

ఆహార పదార్థాలపైన, జీవితావసర వస్తువులపైన, చెన్నరాష్ట్రం నుండి ఎగుమతి చేయబడే వాటిపైన అమ్మకం పన్నును రద్దుచేయవలసిందని కోరుతూ మద్రాసు ప్రభుత్వానికి ఆంధ్ర వాణిజ్య మండలి నేడొక మెమోరాండం సమర్పించింది.

ఇందుకు గల కారణాలను వివరిస్తూ త్వరలో ఆర్థికమంత్రి అధిపత్యాన సమావేశం కానున్న వాణిజ్య సంఘాల సలహా సంఘం తాను కోరిన విధంగా అమ్మకం పన్నును రద్దుచేస్తూ సలహా ఇగలదని కూడా తాను ఆశిస్తున్నట్లు ఈ మెమోరాండంలో పేర్కొన్నారు.

బెంగుళూరులో వున్న హెడ్‌మాస్టర్ల రిజిష్ట్ ఆఫీసును మూసివేయడానికి ఇండియా ప్రభుత్వం చేసిన నిర్ణయానికి నిరసన తెలుపుతూ ఆ ఆఫీసును అక్కడనుంచి, మద్రాసులో మిగిలిన ఆఫీసులుకూడా పెట్టాలని కోరుతూ ఇండియా ప్రభుత్వానికి ఆంధ్ర వాణిజ్యమండలి నేడొక లేఖను పంపింది.

"లెవీ విధానం ద్వారా ధాన్యసేకరణ దుస్తరం": ఆహారమంత్రి ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 7—

ఆహారశాఖమంత్రి రోషీ విక్టోరియా నేడు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఆహార పరిస్థితిపై జరిగిన చర్చకు జవాబు చెబుతూ, ధాన్యసేకరణకు కోయంబత్తూరు జిల్లాలో అనుసరించిన 'లెవీ' పద్ధతివల్ల, అంత సంతృప్తికరమైన సత్ఫలితాలు కలుగలేదని స్పష్టంచేశారు.

ఇట్టి పద్ధతి సంతృప్తికరంగా అమలు జరుగగలదనే విశ్వాసంలేకుండా దీనిని రాష్ట్రమంతటా అమలు జరుపడంవల్ల ఎట్టి సత్ఫలితాలూ చేకూరబోవని తాను భావిస్తున్నట్లు ఆయన తెలియపరిచారు.

గత సెప్టెంబర్‌లో కౌన్సిల్ సమావేశమైనప్పుడు రాష్ట్రం ఆహార పరిస్థితిని గురించి చర్చించాలని ఆహారశాఖమంత్రి మిస్టర్ రోషీ విక్టోరియా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

ఇండియా ప్రభుత్వం 1950 సంవత్సరానికి తలపెట్టిన ఆహారప్రణాళికతో రాష్ట్రప్రభుత్వం ఏకీభవించకుండా ఎలాగో ఒకలాగ వెంటనే ఒకలక్ష అన్నుల బియ్యాన్ని రాష్ట్రానికి దిగుమతిచేయించాలని, ఇందుకు మద్రాసు ప్రభుత్వానికి కేంద్రంనుంచి ప్రత్యేకంగా అనుమతిని సంపాదించాలని 1951 లెవీ ప్రణాళికను వెంటనే తయారుచేసి రాష్ట్రశాసనసభల ఆమోదానికి ప్రతిపాదించాలని శ్రీ వి. నారాయణస్వామి నాయుడుగారు ఒక సవరణను ప్రతిపాదించారు.

కౌన్సిల్ నేటి సమావేశంలో ఆహార మంత్రి తీర్మానాన్ని శ్రీ నారాయణస్వామి నాయుడుగారి సవరణను ఏకకాలంలో చర్చించింది.

శ్రీ పి. వీరభద్రస్వామి, డాక్టర్ యస్. గురుపాదం ప్రభృతులు ప్రసంగించారు.

ఆహారశాఖమంత్రి మిస్టర్ రోషీవిక్టోరియా శ్రీ నారాయణస్వామినాయుడు గారి సవరణను ప్రతిఘటించారు. ఈ సవరణను ఆమోదించడంవల్ల ఇండియాప్రభుత్వం ప్రత్యేకించిన బియ్యంకోటాను పుచ్చుకోవడానికి నిరాకరించడమేనని, ఈ సవరణలో అసంబద్ధమైన అంశాలున్నవని, అవి రాష్ట్రశ్రేయస్సుకు విరుద్ధం కాగలవని విమర్శించారు.

ఇండియాప్రభుత్వం 1943 నుండి అమలు జరుపుతున్న జేనిక్ ప్రణాళికను మనం నిరాకరిస్తూ ఇతర రాష్ట్రాలు కూడా ఇదేవిధానం అవలంబించవచ్చునని అందువల్ల విదేశాలనుంచి ఆహారంధాన్యాలను ఖరీదు చెయ్యడం ఇండియా ప్రభుత్వానికి సాధ్యం కాకపోవచ్చునని మిస్టర్ రోషీ విక్టోరియా హెచ్చరించారు.

ఆహారశాఖమంత్రి సమాధానం విన్నతరువాత శ్రీ నారాయణస్వామిగారి సవరణను కౌన్సిల్ త్రోసిపుచ్చింది.

ఆ తరువాత "లెవీ పద్ధతి"లో ధాన్యసేకరణ జరపాలని శ్రీ నారాయణస్వామి నాయుడుగారు ఇంకొక సవరణను ప్రతిపాదించారు.

దీనిపై జరిగిన చర్చలో అబ్దుల్ లతీఫ్ ఫరూకీ పాల్గొన్నారు.

దీనిపై జరిగిన చర్చకు ఆహారశాఖమంత్రి జవాబు చెబుతూ కోయంబత్తూరు జిల్లాలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన లెవీపద్ధతి విఫలమైందని అంత సంతృప్తికరమైన ఫలితాలు కలుగలేదని అన్నారు.

ఇటీవల బర్మా ప్రభుత్వంతో ఇండియా కుదుర్చుకున్న ఒడంబడిక వల్ల 1,70,000 టన్నుల బియ్యం దిగుమతి కాగలవని అందులో మద్రాసు రాష్ట్రానికి చాలా కోటా రావచ్చునని అన్నారు.

రాష్ట్రంలో ధాన్యసేకరణ విధానాన్ని ఒక్కక్షణంలో మార్చడం కష్టమని ప్రజలకు అనవసరమైన ఇబ్బంది కలుగకుండా ప్రభుత్వం తగు జాగ్రత్త తీసుకొంటున్నదని ఆహారశాఖమంత్రి అన్నారు.

ఈ చర్చలో శ్రీ మిస్టర్ కె. టి. యం అహమ్మద్ ఇబ్రహిం, శ్రీ జయరామరెడ్డి, శ్రీ ఆర్. సూర్యనారాయణరావు ప్రభృతులు పాల్గొన్నారు. నారాయణస్వామినాయుడుగారి సవరణ వీగిపోయింది.

ధాన్యసేకరణకు ధరలను తగ్గించడానికి రాష్ట్రప్రభుత్వం కృషిచెయ్యాలని శ్రీ నారాయణస్వామి నాయుడుగారు మూడవ సవరణను ప్రతిపాదించారు. దీనిపైజరిగిన చర్చలో మిస్టర్ అహ్మద్ ఇబ్రాహిం, డాక్టర్ లక్ష్మణస్వామి మొదలియార్ పాల్గొన్నారు. ఈ మూడవ సవరణకూడా వీగిపోయింది. అంతట ఆహారపరిస్థితిపై చర్చ ముగిసిందని ప్రకటించి కౌన్సిల్ ఉపాధ్యక్షుడు సమావేశాన్ని సోమవారం 4 గంటలకు వాయిదా వేశారు.

రైలుబండినుంచి ఖైదీ పరారీ

ఇద్దరు పోలీసుల సస్పెన్షన్

(మన విలేకరి)

గూడూరు, అక్టోబర్ 4—

గూడూరు సబ్ జైలులో శిక్షఖైదీగావున్న పశ్చిమ గోదావరి జిల్లా పూళ్ళవాస్తవ్యుడు కళ్లి వెంకటేశ్వరరావును ఒక కేసులో సాక్ష్యం నిమిత్తం విజయవాడ సబ్ మేజిస్ట్రేటు కోర్టులో హాజరుపరిచి తిరిగి తీసుకు వస్తుండగా సెప్టెంబరు 29 వ తేదీ మద్రాసుకుపోయే 32 వ నెంబరు ప్యాసెంజరు బండినుంచి బిట్రగుంట, అల్లూరు స్టేషన్లమధ్య దూకి పరారీ అయినాడు. ఈ కారణంగా అతని వెంటవున్న వెంకటసుబ్బయ్య (నెం 2343) రామదాసు (నెం. 2528) అనే కానిస్టేబిల్సును ఉద్యోగంనుంచి తాత్కాలికంగా తొలగించబడ్డారు.

ఇండియా నుంచి సింగపూర్‌కు భారత్ ఎయిర్‌వేస్ కంపెనీ వారు ప్రారంభించిన విమానయానమార్గంలో తొలిసారిగా సింగపూర్ వెళ్ళిన విమానం తిరిగి సోమవారం వునమ్ అక్కడి నుంచి కలకత్తాకు బయలు దేరింది.

నూలు సరఫరా ప్రాంతీయ సలహాసంఘాలు

చేనేతవారి ప్రాతినిధ్యం విషయమై అసంతృప్తి

గుంటూరు జిల్లా సభలో అధ్యక్షుని ఆరోపణలు

(మన విలేకరి)

విదుద్రోలు, అక్టోబర్ 7—

గత నెల 30 వ తేదీన గుంటూరులో గుంటూరు జిల్లా చేనేత కాంగ్రెస్ సర్వసభ్య సమావేశం శ్రీ ఆకురాతి రంగనాయకులుగారిఅధ్యక్షతన జరిగింది. నలుకు జిల్లా అన్ని ప్రాంతాలనుంచి సుమారు 150 మంది ప్రతినిధులు హాజరయ్యారు. గుంటూరుజిల్లా చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ అక్కల కోటయ్యగారు ప్రభుత్వం అక్టోబర్ 1 వ తేదీనుంచి అమలుపరచనున్న అనధికార నూలుపంపక విధానాన్ని వివరించారు.

జిల్లాకు వస్తున్న నూలును చేనేత పారిశ్రామికులకు సమంగా కంట్రోలు ధరలకు సరఫరాచేయడానికి ప్రాంతీయ నూలు సలహా సంఘాలను ఏర్పాటుచేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందని, ఈ నూలు సలహాసంఘాలలో నూలువర్తకులకు, మాస్టర్ వీవర్సుకు, చేనేత పారిశ్రామికులకు ప్రాతినిధ్యం వుంటుందని, అయితే యే వర్గమునకెంత ప్రాతినిధ్యం వుండాలన్న విషయాన్ని ప్రభుత్వం సూచించివుండలేదని, అందు చేనేత కాంగ్రెస్ సూచించినమీదట నూలు సలహా సంఘాలను 9 మంది సభ్యులతో యేర్పాటు చేయుటకును, అందులో రెండు స్థానాలు నూలు వర్తకులకు, రెండు స్థానాలు మాస్టరువీవర్సుకు, అయిదు స్థానాలు చేనేత పారిశ్రామికులకు ఇవ్వడానికి, సంఘాలకు చేనేత ప్రతినిధులను అధ్యక్షులుగా నియమించడానికి జిల్లా కలెక్టర్ అంగీకరించాడని చెప్పారు.

నూలు సలహాసంఘాల నియామకం సందర్భంలో జిల్లా చేనేత కాంగ్రెస్ సూచించిన పేర్లను చేనేత ప్రతినిధులుగా అంగీకరించవలసిందని చేసిన సూచనను జిల్లా కలెక్టర్ త్రోసివేశారు. కొన్ని స్వీయప్రాబల్యంకోసం చేనేత ఉద్యమాన్ని బలహీనపరచాలనే ఉద్దేశంతో వ్యవహరిస్తున్న కొందరు శాసనసభ్యులు అనవసర జోక్యం కల్పించుకొని కొందరు తమ్మునిస్తులను నూలు సలహా సంఘాలలో చేనేత ప్రతినిధులుగా నియమింపజేయడానికి తీవ్రప్రయత్నాలు చేస్తున్నారని కూడా ఆయన అన్నారు. ఈ కారణాలవల్లనే ఇప్పటి కేర్పడిన నూలు సలహా సంఘాలు చాలవరకు కలుగూరగంపగా వున్నాయని, అట్టి సంఘాలు ఎంతవరకు వాటి బాధ్యతలను సంతృప్తికరంగా నిర్వహించగలవో చూడవలసివున్నదని చెబుతూ, అసలు నూలు పంపకానికి యేర్పాటు చేయబడే సంఘాలలో చేనేత పారిశ్రామికుల ప్రతినిధులను రాష్ట్రం మొత్తంలో కాలుకలిగి పని చేస్తున్న చేనేత పారిశ్రామికుల సంఘం సూచనల ప్రకారం తీసుకోవాలని లోగడ టెక్స్టయిల్ కమిషనర్ స్పష్టంగా సలహానిచ్చివున్నారని, ఆ సూచనలను అమలుపరచవలసిందని ప్రభుత్వం జిల్లా కలెక్టర్లను ఆదేశించిందని, అది ఆచరణకు రాలేదని, అందువల్ల అనుభవం లేని వ్యక్తులతో పార్టీ ప్రాబల్యంకోసం ఏర్పాటు చేయబడుతున్న నూలు సలహా సంఘాలవల్ల చేనేత పారిశ్రామికులకు న్యాయం జరుగుతుందన్న ఆశ లేదని అయినప్పటికీ చేనేతవారికి అపకారం జరుగకుండా చేనేత కాంగ్రెస్ సేవకులు దీక్షతో కృషిచేయాలని వుద్బోధించారు.

తరువాత రాజాలత్తుని గురుమూర్తి బూదాటి ఆడెయ్య, తడవా వెంకటసుబ్బయ్యగార్లు మాట్లాడారు.

జిల్లాలో దిగువ కేంద్రాలలో నూలుసలహా సంఘాలను నిర్మించాలని జిల్లా కలెక్టర్‌ను కోరుతూ తీర్మానించారు:— 1. చీమకుర్తి. 2. వరపర్ల, 3. ఈతముక్కల. 4. అమ్మనబ్రోలు. 5. వందిళ్ల పల్లి, 6. వేటపాలెం, 7. ఆంధ్రపేట. 8 చీరాల. 9. పేరాల. 10. ఈపురుపాలెం. 11. పొన్నూరు. 12. భట్టిప్రోలు. 13. రేపల్లె. 14. తెనాలి 15. మంగళగిరి. 16. గుంటూరు. 17. ఫిరంగిపురం. 18. వత్తినవల్లి. 19. మాచర్ల. 20. మాచవరం. 21. నరసరావుపేట, 22. చిలకలూరిపేట, 23. వినుకొండ.

ఈ కేంద్రాలకు జరవరచబడవలసిన గ్రామాల పేర్లను, చేనేత ప్రతినిధుల పేర్లను సూచిస్తూ, ఈ సూచనలను అమలుపరచవలసిందిగా జిల్లా కలెక్టర్‌ను కోరుతూ మరొక తీర్మానం ఆమోదించింది.

శ్రీ ఆకురాతి ఆంజనేయులుగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్

సిమ్లా, అక్టోబర్ 7—

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్, గవర్నర్ చందూలాల్ త్రివేది, ముఖ్యమంత్రి డాక్టర్ గోపీచంద్ భార్గవాలతో కలిసి నంగల్, భక్రానా నెత్తు ప్రాంతాలను సందర్శించారు.

రేడియో

(బుధవారం, అక్టోబరు 11)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7.15 రాజం పుష్పవనం (రికార్డులు); 7.30 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి (గాత్రపాట); 8.0 ఆంగ్లమున వార్తలు; 8.15 వేదుల నరసింహాచార్య (గీతావళి), బవవరాజు అప్పారావు గేయాలు.

మధ్యాహ్నం 1.0 చిత్రవాణి (రికార్డులు); 1.30 ఆంగ్లమున వార్తలు; 1.40 హిందీలో వార్తలు; 1.50 తెలుగున వార్తలు; 4.0 గానసుధ (రికార్డులు).

సాయంత్రం 5.30 అవివిళ్ళ బాలాత్రిపుర సుందరమ్మ (వీణ); 6.0 ఆంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6.20 వేదుల నరసింహాచార్య (భావగీతాలు); 6.30 "గ్రామస్థుల కార్యక్రమం" గ్రామాభివృద్ధి—పిర్లా అభివృద్ధికాఖవారి ప్రసంగం, ఓయి చెల్లెలా—జానపద గీతం, విశేషాలేమిటి; ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామస్థుల కార్యక్రమం" అంగద రాయబారము (భాస్కర రామాయణం)—పురాణ కాలక్షేపం; 7.30 తారాపథము(రికార్డులు); 7.45 మద్రాసు "బి" వలె; 8.0 మద్దులపల్లి లక్ష్మీనరసింహశాస్త్రి (గాత్రపాట); 8.30 అనివిళ్ళ బాలాత్రిపుర సుందరమ్మ (వీణ); 9.0 ఆంగ్లమున వార్తలు; 9.15 గానసుధ (రికార్డులు); 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7.30 ఆర్. ఎన్. రంగప్ప (వీణ); 8.0 ఆంగ్లమున వార్తలు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 12.30 ఎస్. పి. గోమతి (గాత్రపాట); 1.30 ఆంగ్లమున వార్తలు; 1.40 హిందీలో వార్తలు; 1.50 పిలింసంగీతం (రికార్డులు); 2.10 మద్రాసు "బి" వలె.

211.3 41.32 మీటర్లలో 4.0 పి. మహాలింగం వి. సుబ్రహ్మణ్యం (గాత్రపాట); 4.30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 6.0 నుండి 7.0 వరకు 270.3 మీటర్లలో 5.30 ఎడ్వర్డ్ పాల్ (గిటార్); 6.0 ఆంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లమున); 6.20 లలిత, కల్యాణం; 7.0 ఎ. వి. బాలసుబ్రహ్మణ్యం; 7.30 అంతర సమ్మేళనం; 8.0 సులోచనా పట్టాభిరామన్ (గాత్రపాట); 8.30 మనక్కాల్ ఎస్. శివరాజయ్యర్ (గాత్రపాట); 9.0 ఆంగ్లమున వార్తలు; 9.30 మద్రాసు "బి" వలె; 10.30 ప్రసార సమాప్తి.

(బి)

270.3, 41.32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7.15 మధుర మణి అయ్యర్ [illegible]; 7.30 మద్రాసు "ఎ" వలె.

270.3, 31.28 మీటర్లలో మధ్యాహ్నం 12.0 కార్మికుల కార్యక్రమం; 12.30 మద్రాసు "ఎ" వలె; 1.0 సినిమా పాటలు (రికార్డులు); 1.30 మద్రాసు "ఎ" వలె; 1.40 "పిలిం సంగీతం" (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు; 2.0 గోటు వాద్యం (విజయ విద్వాంసులు); 2.15 ఎన్. కల్యాణి (వయొలిన్ గాత్రపాట).

270.3, 31.28 మీటర్లలో 4.0 మద్రాసు "ఎ" వలె.

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6.0 నుండి 7.0 వరకు 60.98 మీటర్లలో 5.30 (ఎ) వలె 6.20 "సాయం సంగీతం" (రికార్డులు); 6.30 "గ్రామస్థుల కార్యక్రమం" గ్రామాభివృద్ధి—పిర్లా అభివృద్ధికాఖవారి ప్రసంగం, ఓయి చెల్లెలా—జానపద గీతం విశేషాలేమిటి; ప్రకటనలు, ధరలు, వాతావరణము; 7.0 తెలుగున వార్తలు; 7.1 "గ్రామస్థుల కార్యక్రమం" అంగద రాయబారము (భాస్కర రామాయణం) పురాణ కాలక్షేపం 7.30 మద్రాసు "ఎ" వలె; 7.45 రాష్ట్ర పరిపాలనా విషయాలు—ప్రసంగం; 8.0 ఆప్పాజీ—చరిత్రాత్మక రూపకము. నిర్వహణ: పండిట్ రావ్ అర్డ్ థియేటర్స్; 9.0 మద్రాసు "ఎ" వలె; 10.30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411.0 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7.15 పి. హెచ్. సత్యనారాయణరాజు (కర్ణాటక సంగీతం); 7.45 నాగయ్య, ఘంటసాల (రికార్డులు); 8.0 ఆంగ్లమున వార్తలు, 8.15 అంబదాస్ ఆప్టే (ఖ్యాల్ బిల్వల్); 8.35 కాశర్ సుల్తానా (తుమీ, గీత్); 8.50 మల్హార్ రావ్ (భజన్); 9.0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12.30 సంగీత్ లోక్ (రికార్డులు) 11.50 మహారాష్ట్రమున వార్తలు; 1.0 హేమంతకుమార్, జగ్‌మోహన్ (రికార్డులు); 1.10 గానామృతం (రికార్డులు); 1.30 ఆంగ్లమున వార్తలు; 1.40 వాద్య సంగీతం (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు.

సాయంత్రం 5.30 అవ్వోంకా ప్రోగ్రాం—పిల్లల కార్యక్రమం; 6.0 ఆంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు; 6.20 మల్హార్ రావ్ (భజన్); 6.30 తాజ్‌వర్ సుల్తానా (గీత్ ఘజల్); 6.45 "గ్రామసీమ" తుకారామ్ భజన; 7.0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామసీమ" ఎత్తుపైఎత్తు నాటిక, రచన: కె. నరసింహమూర్తి, ఎయొలిన్ (రికార్డులు); విశేషాలు, మార్కెట్ ధరలు, వాతావరణం; 7.45 కన్నడమున వార్తలు; 8. ఉర్దూలో వార్తలు; 8.30 మల్హార్ రావ్ (భజన్); 8.40 అంబదాస్ ఆప్టే (ఖ్యాల్ కేదార్); 8.50 తాజ్‌వర్ సుల్తానా (పూలిబ్ కీ ఘజలిన్); 9.0 ఆంగ్లమున వార్తలు; 9.15 హిందీలో వార్తలు; 9.30 త్రోతల కోరికలు (రికార్డులు); 10.15 ప్రసార సమాప్తి.

పశ్చిమ బెంగాల్ గవర్నరు డాక్టర్ కైలాసనాథకట్జూ తూర్పుబెంగాలి క్లబ్బు ఉపన్యసిస్తూ సాంస్కృతికంగా తూర్పు పశ్చిమ బెంగాలు రెండూ ఒకటేనని చాటించారు.

మద్రాసు కార్పొరేషన్

(4 వ పేజీ తరువాయి)

ఉత్తరము—క్రెబిల్ యస్ లేసిన్ వీధి.
తూర్పు— "
దక్షిణము—రమణన్ వీధి.
పడమట—వాల్‌టాక్సురోడ్డు.

ఈ మధ్యగల ప్రదేశము.

వాల్‌టాక్సురోడ్డు కిరుప్రక్కలను. తిరువళ్ళి వీధినుండి అన్నాపిళ్లెవీధి వరకుగల వాల్‌టాక్సురోడ్డు తూర్పుశ్రేణియందును, మరియు ఎలిఫెంట్‌గేటువీధినుండి చైనాబజారురోడ్డువరకు.

17. పురశవాక్కం. రీ సర్వే. నెం. 1030/1, 2075, నుంచి 2091, 2093, నుంచి 2101, 2103 నుంచి 2107 2109 నుంచి 2125, ఆర్. యస్. నెం. 1319 నుంచి 1321, 1324, నుంచి 1364, 1367, నుంచి 1369, వేపేరి.

వేపేరి హైరోడ్డునుండి స్ట్రాహన్స్‌రోడ్డు వరకు గల పెరంబూరు బారక్సురోడ్డు తూర్పుశ్రేణియు.— వేదవినాయకర్ రోడ్డు నుండి సైడెన్ హామ్సురోడ్డువరకు గల హంటర్సురోడ్డు మరియు చూళై హైరోడ్డు ఉత్తరపుశ్రేణియు

18. టవున్‌ప్లానింగు స్కీములో నమూదుపరచియుండు హారసెన్ సాదిల్‌ఫ్యాక్టరి ఏరియా

19. పెరంబూరు బారక్సురోడ్డు నుండి కుక్సురోడ్డువరకుగల స్ట్రాహన్సురోడ్డులో ఉత్తరపుశ్రేణి పొడుగున పెరంబూరు హైరోడ్డు ఎక్సుటెన్షన్ టవున్ ప్లానింగు స్కీము ప్రకారం.

20. ఉత్తరము—జగన్నాధరాజవీధి.
తూర్పు—చిన్నస్వామిరాజవీధి.
దక్షిణము—విఘ్నేశ్వరుడిగుడి. గుంటకు.
దక్షిణముగా యుండు సందున్ను.
పడమట—యస్. నెం. 340, 341, 343. పెరవల్లూరు.
ఈ మధ్యలో వుండు ప్రదేశము.
సర్వే నెం. 34/10 బి. పెరపల్లూరు.
ఉత్తరము—పేపరుమిల్సురోడ్డు.
తూర్పు—ఫాక్సన్ వీధి.
దక్షిణము—రంగస్వామినాయుడువీధి.
పడమర—మార్కెట్టు వీధి.

వీట్ల మధ్యయుండగల స్థలము.
సర్వే నెం. 107. కొండియం.
సర్వే నెం. 25, 26 27 తిరువల్లూరు.
ఫాక్సన్‌వీధి నుండి సుందరరాజ పెరుమాళ్ వీధివరకుగల పేపర్ మిల్సు రోడ్డు యిరుప్రక్కలను.

21. ఉత్తరము—కొన్నూరు హైరోడ్డు.
తూర్పు—గుంటకు పడమటి హద్దువరకు యుండు ఉత్తరమునుండి దక్షిణమువరకు వున్నసందు.
దక్షిణము—వట్టు మున్సొంగన్ వీధి.
పడమట—పాలవయల్ వీధి.

వీట్ల మధ్యయుండగల స్థలము

మేడవాకం గుంటరోడ్డు నుండి పాలవాయల్‌వీధి వరకు యుండగల కొన్నూరు హైరోడ్డుకు ఇరుప్రక్కలను—కిల్‌పాకు గార్డన్ ఏరియా టవున్ ప్లానింగు స్కీము ప్రకారం—కిల్‌పాక్‌గార్డన్ వర్ధర ఎక్సుటెన్షన్ స్కీములోని మరియు పురశవాక్కం ఉత్తర పడమర ఏరియా టవున్ ప్లానింగు స్కీము.

22. చిన్నకుదల్‌గ్రామం పడమటి హద్దునుండి సాతనిటి లిమిట్సువరకు గల పూనమల్లి హైరోడ్డు షెనాయ్‌నగర్ టవున్‌ప్లానింగు స్కీము ప్రకారం—కిల్‌పాక్‌గార్డన్ వర్ధర ఎక్సుటెన్షన్‌టవున్ ప్లానింగు స్కీము మరియు, చేట్‌పట్ ఏరియా టవున్ ప్లానింగుస్కీము. పూనమల్లి హైరోడ్డు ఉత్తరపు టవున్ ప్లానింగు స్కీము

23. మిల్లర్సురోడ్డు నుండి కందప్ప మొదలివీధివరకు యుండగల పురశవాక్కం హైరోడ్డు (ఉత్తరము)నను — పురశవాక్కం ఉత్తర, పడమటి ఏరియా టవున్ ప్లానింగు స్కీము ప్రకారం.

24. కందప్ప మొదలి వీధి నుండి పెరంబూరు బారక్సురోడ్డువరకుయుండు పురశవాక్కం హైరోడ్డు ఉత్తరపుశ్రేణియు — పెరంబూరు బారక్సురోడ్డు నుండి కుక్సురోడ్డు వరకుయుండు స్ట్రాహన్సురోడ్డు దక్షిణపుశ్రేణియు — పురశవాక్కం ఉత్తర పడమటి ఏరియా టవున్ ప్లానింగు స్కీము ప్రకారం.

25. రీ సర్వే నెం. 40 పురశవాక్కం రీ సర్వే నెం. 606 వేపేరి. పూనమల్లి హైరోడ్డు నుండి ఒర్మ్సురోడ్డువరకు యుండగల రండాల్స్‌రోడ్డు (పడమట).

మిల్లర్స్‌రోడ్డు నుండి రితర్‌డన్‌రోడ్డువరకు యుండగల పురశవాక్కం హైరోడ్డు (దక్షిణం) రితర్‌డన్‌రోడ్డు నుండి రండాల్స్ రోడ్డువరకు యుండగల వేపేరి హైరోడ్డు యిరుప్రక్కలను.

రితర్‌డన్‌రోడ్డు నుండి రండాల్స్‌రోడ్డు వరకు యుండగల హంటర్సురోడ్డు మరియు చూళై బజారురోడ్డుకు దక్షిణపుశ్రేణి కిరుప్రక్కలను.

26. వేపేరిలో రీసర్వేనెం 156,159,175నుంచి 179, 181 నుంచి 188, 190 నుంచి 200, 202 నుంచి 212, 215 నుంచి 220, 223 నుంచి 226, 229 నుంచి 248, 251 నుంచి 271, 273 నుంచి 284, 286 నుంచి 289, 291 నుంచి 300, 515, 516, 733, 992 993, 997 నుంచి 999, 1002, 1006 1007, 1010, 1011, 1013, 1016, 1019, 1024, 1026 1027, 1030 నుంచి 1034, 1114 నుంచి 1126, 1146 నుంచి 1159, 1 166, 1169, 1170, 1172, 1177 నుంచి 1180, 1 89 నుంచి 1198/2 మరియు 4, 1234 నుంచి 1237, 1239 నుంచి 1247, 1255, 1259, 1260, 1262 1264, 1267/1 మరియు 2, 1268/1 నుంచి 3, 1269/1 నుంచి 7.

సైడెనుహామ్స్ రోడ్డునుండి రండాల్స్ రోడ్డువరకు యుండగల పూనమల్లి హైరోడ్డు (ఉత్తరం) రండాల్స్ రోడ్డునుండి సైడెన్‌హామ్సు రోడ్డు వరకు యుండగల వేపేరి హైరోడ్డుకు యిరుప్రక్కలను.

రండాల్స్ రోడ్డునుండి సైడెన్‌హామ్స్ రోడ్డు వరకు యుండగల చూళై బజారు రోడ్డులో దక్షిణపు శ్రేణియు

పూనమల్లి హైరోడ్డు నుండి మేక్‌ఫార్ సందు వీధి వరకు యుండగల వీరాసామి పిళ్లై వీధి మరియు పెరియన్న మేస్త్రి వీధులకు ప్రక్కలను—

27. రీ సర్వే నెం. 1272 భాగం 1275/2 అండ్ 3, (రావప్పశెట్టి వీధికి ఉత్తరపు హద్దుగా యుండు ఉత్తరపు శ్రేణి, చైనాబజారు రోడ్డుకు ఉత్తపు హద్దుగా యుండు దక్షిణపు శ్రేణి).

రీ సర్వే నెం. 8867 నుంచి 8869, 8876 నుంచి 8878, 8880, 8881, 8883, 8887 నుంచి 8890, 8893 నుంచి 8896, 8899, 8900, 8903, 8904, 8906, నుంచి 8908, 9131 నుంచి 9134, 9136, 9149 నుంచి 9178, 9251, 9253, 9257 నుంచి 9278 9282 నుంచి 9291 9296 నుంచి 9310, 9479 నుంచి 9492 జార్జిటవున్. వాల్‌టాక్సురోడ్డునుండి తంగశాల వీధివరకు యుండు చైనాబజారు రోడ్డు (దక్షిణము వాల్‌టాక్సురోడ్డు కిరుప్రక్కలను, వాల్‌టాక్సు రోడ్డు పడమట శ్రేణి.

28. వేపేరి రీ సర్వే నెం 1212 భాగం(రావప్పశెట్టి వీధికి ఉత్తరపు హద్దుగా యుండు దక్షిణపు శ్రేణి).

జార్జిటౌనులో రీసర్వే నెం. 9499 నుండి 9511, 9071 నుండి 9174, 9626 నుండి 9628, 9685, 9686 9689, 9774 9819, 9820, 9915, 9916, 10233 10234, 10236 నుండి 10276, 10286 నుండి 10289, 10291 నుండి 10316, 10359 నుండి 10383, 10278 నుండి 10285 10387 నుండి 10387, 10385, 10386, 10388 నుండి 10412, 10414 నుండి 10417, 10419 నుండి 10436, 10438 నుండి 10448, 10450 నుండి 10462, 10464 నుండి 10491, 10493 నుండి 10507, 10509, 10521, 10523 నుండి 10527, 10529 నుండి 10542.

ఉత్తరము—రాసప్పశెట్టివీధి.
దక్షిణము—జనరల్ ఆస్పత్రి రోడ్డు.
తూర్పు—ఈ విదింగుబజారురోడ్డు
పడమట—తంగశాలవీధి.
వీట్లమధ్య యుండగల స్థలము వాల్‌టాక్సు రోడ్డుకు యిరుప్రక్కలను.

29. రీసర్వే నెం. 6 మరియు 9 నుంగంబాకం. రీసర్వే నెం. 3197 3198 3200 నుండి 3213, 3215 నుంచి 3222 3224 నుండి 3234, 3276, 3279, 3282, 3285 నుంచి 3287 తిరువళ్లిక్కేణి మౌంటురోడ్డు నుండి తూర్పు కూవంనది ప్రక్క రోడ్డువరకు యుండగల బాలర్సు రోడ్డు కిరుప్రక్కలను.

బ్లాకర్సురోడ్డునుండి స్వామినాయకన్ వీధి వరకును, మరియు స్వామినాయకన్ వీధి నుండి నాపియర్ పార్కు వరకును యుండగల కూవంనది రోడ్డు; గురవప్పశెటి వీధి నుండి బాండ్సురోడ్డు వరకు యుండగల తింగన్న శెట్టివీధి కిరుప్రక్కలను. బ్లాకర్స్ రోడ్డుసహా.

30. రీసర్వే నెం. 311, 345; 732, 734 మరియు 735 చింతాద్రిపేట, అరుణాచల నాయకన్ వీధినుండి లాట్రిడ్జి వరకు యుండగల అయ్యా మొదలివీధి కిరుప్రక్కలను. కూవంనది రోడ్డునుండి స్వామినాయకన్ వీధివరకు యుండగల అరుణాచల నాయకన్ వీధి కిరుప్రక్కలను కూవంనది రోడ్డుసహా.

31. రీసర్వే నెం. 1371 నుండి 1378 ఎగ్మూరు. హారిస్‌బ్రిడ్జినుండి పోలీసు కమీషనర్ ఆఫీసురోడ్డు సంధివరకు యుండగల హారిస్‌రోడ్డు కిరుప్రక్కలను

32. రీసర్వే నెం 45 మరియు 54 వేపేరి. రీసర్వే నెం. 641 ఎగ్మూరు. హాల్సురోడ్డు నుండి స్పర్‌టాంకురోడ్డు వరకు యుండగల ఎగ్మూరు హైరోడ్డు (యిరుప్రక్కలను). సైడెన్‌హామ్సురోడ్డు నుండి రండాల్స్‌రోడ్డువరకు యుండు పూనమల్లి హైరోడ్డు (దక్షిణం), పోలీసు కమీషనర్ ఆఫీసురోడ్డు నుంచి వానల్సు రోడ్డువరకుయుండు గాంధీ ఇర్విన్‌రోడ్డు దక్షిణపు శ్రేణి

33. రీసర్వే నెం 465/2 అండు 4, ఎగ్మూరు హారింగ్‌టన్‌రోడ్డు నుండి జగన్నాధపురం స్కూలువీధివరకు యుండు నికాల్సురోడ్డు తూర్పుశ్రేణి — నుంగంబాకం తూర్పు ఏరియా టవున్‌ప్లానింగు స్కీము, జగన్నాధపురం, టవున్‌ప్లానింగు స్కీము మరియు పూనమల్లి హైరోడ్డు ఏరియా టవున్‌ప్లానింగు స్కీముల మేరకు.

34. రీసర్వే నెం. 384 నుండి 389, 391 నుండి 398 మరియు 407 నుంగంబాకం, నుంగంబాకం సెంట్రల్ ఏరియా టవున్ ప్లానింగు స్కీము, నుంగంబాకం పడమర 1-2 భాగములు టవున్‌ప్లానింగు స్కీములు, నుంగంబాకం ఉత్తరపు టవున్ ప్లానింగు స్కీము, ఎగ్మూరు హారింగ్‌టన్‌రోడ్డు ఏరియా టవున్ ప్లానింగు స్కీముల మేరకు.

35. పడమటి హద్దుగాయుండు చిన్న కుదల్ గ్రామం నుండి పాతి సిటీ లిమిట్సువరకు యుండు పూనమల్లి హైరోడ్డు—రైల్వే పట్టాలనుండి సిటీ లిమిట్సువరకు యుండు ఆర్కాటురోడ్డు కిరుప్రక్కలను-పడమటి మాంబలం ఉత్తర పడమటి మాంబలం, దక్షిణ ఏరియా టవున్ ప్లానింగ్ స్కీములు మరియు సైదాపేట జోన్ మాపు మేరకు—

36. త్యాగరాయనగర్ టవున్‌ప్లానింగ్ స్కీము మేరకు.

37. ఆర్. యస్. నెం. 271 నుండి 286, 324 నుండి 341 మైలాపూరు. పీటర్సు రోడ్డు నుండి లాయిడ్సు రోడ్డువరకు యుండు రాయపేట బజారు రోడ్డు పడమటి శ్రేణి పెయ్యదీపాల ఏరియా మరియు లాయిడ్సురోడ్డు ఏరియా టవున్‌ప్లానింగ్ స్కీముల మేరకు.—

38. ఆర్. యస్. నెం. 375 భాగం. తిరువళ్లిక్కేణి (లార్డ్ గోవిందాస్ రోడ్డుకు పడమట) పెన్సుకాట్ రోడ్డునుంచి జాఫిజాన్ ఖాన్ వీధి వరకు యుండగల పైక్రాఫ్ట్సు రోడ్డు కిరుప్రక్కలను—పైక్రాఫ్ట్సు రోడ్డు నుండి పీటర్సు రోడ్డువరకు యుండగల పెన్సుకాట్ రోడ్డు తూర్పుశ్రేణి—

39. ఆర్. యస్. నెం. 3, 4, 5, 8, 9, 10, 11, 12, 13, 93, 94, 96, 102, నుంచి 109, 111, 112, 114, నుంచి 118, 233, 234 (కిరై ఆదిద్రావిడ వీధి పడమటి భాగములు) 239, 240, 242 నుంచి 250, 253, 254, 256 నుంచి 272, 274 నుంచి 277, 279 నుంచి 283, 284, 289, 291 నుంచి 312, 49, 50, 52, నుంచి 57, 59 నుంచి 61, 76, (ముక్తరుద్దాసా వీధి నుంచి అనూలిఖాన్ వీధివరకుయుండు సందుకు తూర్పు) ఆర్. యస్. నెం. 154, 155, 157, 658, 663 నుంచి 667, మరియు 671, తిరువళ్లిక్కేణి—వాలాజా రోడ్డునుండి వల్లభ అగ్రహారం వీధి వరకు యుండు ఎల్లిస్ రోడ్డు కిరుప్రక్కలను, వాలాజా రోడ్డు నుండి పైక్రాఫ్ట్సురోడ్డువరకు యుండు తిరువళ్ళిక్కేణి హైరోడ్డు (పడమట) కుప్పుముత్తు ముదలివీధినుండి తిరువళ్లిక్కేణి హైరోడ్డువరకు యుండు పైక్రాఫ్ట్సురోడ్డు (ఉత్తరం)

40. ఆర్. యస్ నెం 2716 నుంచి 2718, 2721, 2722, 2724, 273, 2744 (హిందూ హైస్కూలు మూలవరకు) 2745, 2749, 2751, 2752, 2770 భాగం (ఆర్. యస్. నెం 2766 ఉత్తర పడమర కొననుండి తూర్పుభాగం మినహా, మరియు ఆర్. యస్. నెం. 2768 (నైఋతి మూల) తిరువళ్లిక్కేణి, వాలాజా రోడ్డునుండి పైక్రాఫ్ట్సురోడ్డువరకు యుండు తిరువళ్లిక్కేణి హైరోడ్డు, తిరువళ్లిక్కేణి హైరోడ్డునుండి బెల్సురోడ్డువరకు యుండు వాలాజారోడ్డు దక్షిణపు శ్రేణియు.—తిరువళ్ళిక్కేణి హైరోడ్డునుండి బెల్సురోడ్డు వరకు యుండు పైక్రాఫ్ట్సు రోడ్డు ఉత్తరపు శ్రేణి.

41. పెద్దవీధినుండి బకింగ్‌హామ్ కాలవవరకు పైక్రాఫ్ట్సురోడ్డు (దక్షిణము.)

42. ఆర్. యస్. నెం. 674 నుంచి 676, 700, 702 నుంచి 706, 736 నుంచి 745 777 నుంచి 780 782 నుంచి 794, 818, 820 నుంచి 825, 847 నుంచి 850, 858, 929, 931, తిరువళ్లిక్కేణి, జాఫిజాన్‌ఖాన్ వీధినుండి పెద్దవీధి వరకుయుండు పైక్రాఫ్ట్సురోడ్డు (దక్షిణము)

43. ఆర్. యస్. నెం. 1127/25, 1128 మైలాపూరు పీటర్సు రోడ్డునుండి లాయిడ్సు రోడ్డువరకు యుండు రాయపేట, బజారు రోడ్డు తూర్పుశ్రేణి. వెంకటాచల మొదలి వీధినుండి బకింగ్‌హామ్ [illegible] వరకు యుండు లాయిడ్సురోడ్డు కిరుప్రక్కలను. రాయపేట ఏరియా టవున్ ప్లానింగు స్కీము మేరకు.

44. ఆర్. యస్. నెం. 991, 992, 1003 2-3, 1004/భాగం (10 4/1, మినహా) 2074 నుండి [illegible] 2086, 2094 నుండి 2100, 2102 [illegible] 2109, 2112 నుండి 2114, 2122 [illegible] 2127, 2151, 2153, నుండి 2158, 2160 నుండి 2 63, 2331, మైలాపూరు మైలాపూరు ఉత్తరపు ఏరియా, మరియు సంస్కృత కాలేజి ఏరియా టవున్‌ప్లానింగు స్కీముల మేరకు.

45. బ్రాడీస్‌రోడ్డు బకింగ్‌హామ్ కాలవ నుండి లజ్ చర్చిరోడ్డు వరకు తూర్పుశ్రేణియు, బ్రాడీస్ రోడ్డునుండి వెంగలవీర పిళ్లారి గుడి వీధివరకు యుండగల కచ్చేరి రోడ్డు, 3345 నుండి 3361 మైలాపూరు మైలాపూరు తూర్పు ఏరియా టవున్ ప్లానింగ్ స్కీముమేరకు—

46. బకింగ్‌హామ్ కాలవనుండి లజ్ చర్చిరోడ్డు వరకు యుండు బ్రాడీస్ రోడ్డు పడమటి శ్రేణి—మైలాపూరు తూర్పు ఏరియా, మైలాపూరు పడమటి ఏరియా, మైలాపూరు తేనాంపేట ఏరియా, మరియు సెంట్రల్ రోడ్డు ఏరియా టవున్ ప్లానింగు స్కీముల మేరకు—

47. సైదాపేట జోన్ మాపు త్యాగరాయనగర్ టవున్ ప్లానింగు స్కీముల మేరకు—

48. సైదాపేట సర్వే నెం. 77. సైదాపేట జోన్ మాపు మేరకు—

49. ఉత్తరం—మౌంటురోడ్డు.
తూర్పు—వెల్లాదారిరోడ్డు.
దక్షిణం—రేస్‌కోర్సు రోడ్డు.
పడమర—మౌంటురోడ్డు.
వీట్ల మధ్యన యుండు [illegible]

50. ఇలియట్స్ బీచ్‌రోడ్డునుండి సిటీలిమిట్సు వరకు యుండు లాటిస్ బ్రిడ్జి రోడ్డు కిరుప్రక్కలను—మైలాపూరు దక్షిణము మరియు మైలాపూరు దక్షిణ తూర్పు ఏరియా టవున్ ప్లానింగ్ స్కీములతో ప్రత్యేకింప బడినవి.

షరా: ఈ రోడ్ల సందర్భములో ఆయా ప్రదేశములలో దుకాణములు పెట్టుటకు పుత్తరువుల ఎటువంటివోట [illegible] ఆయా రోడ్ల ప్రక్కల [illegible] ప్రకారం ప్రత్యేకింపబడి, [illegible] నేడుగా ఆ రోజుకు 16, [illegible] గందిగా [illegible].

సి. నరసింహం
10.12. [illegible]

పి. రామరావు
14.9 50

అసిస్టెంటు టవున్ ప్లానింగ్ [illegible]

(మిగతా 8 వ పేజీలో)

మద్రాసు కార్పొరేషన్

(7 వ పేజీ తరువాయి)

షెడ్యూలు 'డి'

...న్ నెం.	వివరములు
(1)	(2)
1.	
2.	తండియార్పేట రీసర్వే. నెం. 702 మొదలు 710 వరకు; 800 మొదలు 808 వరకు.
3.	
4.	
5.	
6.	
7.	
8.	
9.	
10.	
11.	
12.	జార్జిటౌను రీసర్వే నెం. 3823 మొదలు 3827. 4212. 11717 మొదలు 11720. 11722. 11723/1 అందు 2 సముద్ర తీరపు ముందుభాగంలో సర్వేగాని ప్రదేశాలు.
13.	జార్జిటౌనులోని రీసర్వే నెం. 11724; 11725 సర్వేగాని తీరపు ముందు ప్రదేశములు, యేటవాలు ప్రదేశములు.
14.	
15.	
16.	
17.	
18.	వేపేరిలోని రీసర్వే నెం. 1736 లో భాగము, (వేపేరిలో రీసర్వే నెం. 1736/2 తుపడమట) 1738 మొదలు 1754; 1756, 1757.
19.	ఈ దిగువ పరిహద్దులలోని ప్రదేశము; ఉ॥ పెరంబూరు హైరోడ్డు. తూ॥ పెరంబూరుచెరువు గట్టురోడ్డు. ద॥ పెరంబూరు చెరువు వీటి పడిక ప్రదేశాలు. ప॥ చిన్న సెంబరంబాకం యొక్క తూర్పు హద్దులు.
19.	సెంబియంలోని నెం. 129. 162 మొదలు 174. పెరువల్లూరు సర్వే నెం 1. 2. 38 మొదలు 253; 260 మొదలు 262. 379 మొదలు 382 వరకు. అయనావరం శ్రోత్రియం తాలూకు యీ కిందిపరిహద్దులలోని ప్రదేశములు ఉ॥ అయనావరం శ్రోత్రియం యొక్క ఉత్తర హద్దులు. తూ॥ పెరవల్లూరులోని సర్వే నెం. 376 యొక్క దక్షిణమూలను, పడమటావు తునికి కలువులైను — సిటీ మ్యాపులో చూపిన ప్రకారం పొడిగింపబడిన లైను. ద॥ యం. అండ్ యస్. యం. రైల్వే భూములు. ప॥ సిటీ పరిహద్దులు. అయనావరం శ్రోత్రియంలో యీ క్రింద నిర్ణయింపబడిన పరిహద్దులలోని భాగములు; ఉ॥ యం. అండ్ యస్. యం. రైల్వే భూములు. తూ॥ పెరంబూరు హైరోడ్డు లో క్రిందివంతెన వద్దనుండి పెరంబూరు క్వారీజి వర్కుషాపుకు పోవురోడ్డు. ద॥ పెరంబూరు హైరోడ్డులోరైల్వే క్రింది వంతెన వద్దనుండి క్వారేజి వర్కుషాపుకు. కాన్ స్టేబిల్ రోడ్డుకు పోవురోడ్డు. ప॥ సిటీ హద్దులు. న్యూ ఆవడి రోడ్డుకు దక్షిణంగానున్న అయనావరంలో ఒకభాగం; ముల్లం, నడువక్కం, చిన్నకూడల్ గ్రామాలు మొత్తం; సిటీ లిమిట్సులో చేర్చబడిన తిరుమంగళం జమీన్ భాగములు, పూనమల్లి హైరోడ్డుకు ఉత్తరంగావున్న అరంబాకం, ఆగిరం వాడలోని భాగములు,
23.	
24.	
25.	
26.	వేపేరి రీసర్వే 634.
27.	
28.	జార్జిటవున్ లోని 11378. 10116.
29.	
30	
31.	ఎగ్మూరులోని 1601.
32	ఎగ్మూరు 1626 రీసర్వే నెం. 810
33	నుంగంబాకంలోని రీసర్వే నెం. 96.
34.	
35.	
36	
37.	
	వేపేరిలోని రీసర్వే నెం. 13. 16. 19. 28. 29 మరియు 30.

ఏం.

వి. నరసింహం 12. 12.
(నకలుకు నకలు) కమిషనరు
పి. రామారావు.
అసిస్టెంటు ఇంజనీరు, టౌను ప్లానింగు.

లేక అట్టిమిషనులు స్థాపించుటకుగాని 20 హా. ప. పైగల ఎలక్ట్రిక్ మోటార్ల నడుపుటకై కట్టడములు నిర్మించుటకుగాని, స్థాపించుటకుగాని అంగీకరింపబడదు.

ఈ ప్రకటనపట్ల ఎవరికైననూ ఆక్షేపణ వున్న యెడల. యీ నోటీసు ప్రకటింపబడిన తేదీ లగాయతు 3 నెలలలోగా మద్రాసు కార్పొరేషన్ కమీషనరుగారికి వ్రాతమూలకముగా తన ఆక్షేపణలు తెలుపుకొనవలెను.

పైని చెప్పిన కాలపరిమితికి తరువాత వచ్చిన ఆక్షేపణలు గమనింపబడవు.

ఈ దిగువకనిన షెడ్యూలుల కాపీలు మద్రాసులోని కార్పొరేషన్ తాలూకు(రోడ్డు అందు బిల్డింగు) ఓవర్సీయర్ల ఆఫీసులువున్న అన్ని మునిసిపల్ డివిజనులలోను, రిప్పను బిల్డింగ్సులోవున్న టౌను ప్లానింగు అసిస్టెంటు ఇంజనీరు ఆఫీసులోను. ఆఫీసు పనిచేయు గంటలలో చూచుకొనవచ్చును.

రిప్పన్ బిల్డింగ్సు } యస్. ఇ. డి. మానిలామణి.
తే28-9-50 ది. } కమిషనర్-ఇన్-ఛార్జి

షెడ్యూలు "సి"

డివిజన్ నెం.	వివరములు
(1)	(2)
1.	తండయార్పేటలోని ఆర్. యస్. నెం. 4147 నుంచి 4150. 4106 నుంచి 4109. 3660. 3664. 3665 తండయార్పేట ఏరియాలో నెం. 2. 3. స్కీములపై అంగళ యుంచుటకు రిజర్వు చేసిన ప్రదేశములు. తిరువత్తియూరు హైరోడ్డు తూర్పు దిక్కులో కాండవరాయ గ్రామం వీధినుండి సిటీ లిమిట్లవరకు.
2.	రీసర్వే నెం 3085 నుంచి 3091. 3092 భాగం (తండయార్పేట 3093 పడమటగాను. రీసర్వే నెం. 3085/1 యొక్క ఈశాన్యమూలను కలుపు గీతకున్నూ మరియు వాయవ్యమూల రీసర్వే నెం. 3093 తండయార్పేటకు దక్షిణంగాను) మన్నారుసామి గుడివీధి తూర్పు ప్రక్కన బ్రన్ టన్ కాటన్సు రోడ్డు నుండి కల్ మండపం రోడ్డువరకు.
3.	తండయార్పేట రీసర్వే నెం. 80. 881 మరియు 832/2. 1005 మరియు 1006. 3018 నుంచి 3025 సిమెట్రిరోడ్డు నుంచి బార్పరు వీధివరకు మన్నారుసామి గుడి వీధి పడమటి దిక్కు పోవుగున.
4.	తండయార్పేట రీసర్వే నెం. 1115. 1123/1. 1123/1 మొదలు 2. 1125. 1127. 1128. 1206 నుంచి 1210. 1256. 1257. 1317. 1318. 1388. 1389 1491 నుంచి 1501 ..., 1503 నుంచి 1518 వరకు. 1684. 1686. 1687. 1690. 1692. 1693. 1695 భాగం (1695/ ఎ అండ్ బి తప్ప) 1716/1 నుంచి 5. 1718 నుంచి 1720. 2518. 2519. 2521 నుంచి 2529 మరియు 2539 వరకు. తిరువత్తియూరు హైరోడ్డుకుతూర్పుగా రైల్వే భూములనుండి కాండవరాయ గ్రామణి వీధి వరకు, మణిగారు సత్రంరోడ్డు పడమట భాగము ప్రక్కనుండి కాంద్రపిళ్లయారు గుడి వీధి మొదలు నారాయణప్ప నాయకన్ వీధిలో యుండు మార్కెట్టువరకు.
5.	తండయార్పేట రీసర్వే నెం. 1761/1. 1970 అండ్ 1971 తిరువత్తియూరు హైరోడ్డు పడమట—అమ్మన్ గుడి వీధి నుండి అరణి గంగా వీధివరకు—తండయార్పేట రైల్వేవారికి సంబంధపడిన ఏరియా నెం. 1 మరియు 11 స్కీముల ప్రకారం.
6.	రీసర్వే నెం. 853. పెరంబూరు. పెరంబూరు ఉత్తరపు ఏరియా టవున్ ప్లానింగు స్కీము ప్రకారం. మరియు వ్యాసరపాడి ఏరియా 1. 2. మరియు 3. టవున్ ప్లానింగు స్కీముల ప్రకారం.
7.	రీసర్వే నెం. 2. 573. 598. 599. 600. 602. 604. జార్జిటవున్. ఆర్. యస్. నెం. 1282/3 అండ్ 7 వేపేరి (ఉత్తరపు శ్రేణి పెద్దునాయకన్ వీధికి దక్షిణపు ఎల్లగా యుండునది) టంకశాల వీధి పడమటి దిక్కున పెద్దు నాయకన్ వీధి మొదలు బేసిన్ బ్రిడ్జి రోడ్డువరకు. తండయార్పేట రైల్వేకు సంబంధించిన టవున్ ప్లానింగు స్కీము ఏరియా నెం. 1. వాల్ టాక్స్ రోడ్డు తూర్పునను, యిరుప్రక్కలను.
8.	రీసర్వే నెం. 1277. వేపేరి. రీసర్వే నెం. 120. 125 భాగం (125/ఎ అండ్ బి మినహా) 126 భాగం (126/బి పడమటి) 124 భాగం (124/ఎ మినహా) జార్జి టవున్. రీసర్వే నెం. 1283/3 భాగం 1282/2 భాగం. 1282/1 భాగం మరియు 281 భాగం, వేపేరి. తిరుప్పళ్ళి వీధికి దక్షిణపు హద్దుగాయుండు ఉత్తరపు శ్రేణియు, పెద్దునాయకన్ వీధికి దక్షిణపు హద్దుగా యుండు దక్షిణపు శ్రేణియు. టంగశాల వీధినుండి వాల్ టాక్సు రోడ్డు వరకు అమ్మన్ కోవిల్ వీధిలో యిరుప్రక్కలను. టంగశాలవీధి పడమట తిరుప్పళ్ళి వీధి మొదలు పెద్దునాయకన్ వీధి వరకు—వాల్ టాక్సు రోడ్డుకు యిరుప్రక్కలను—పెద్దునాయకన్ వీధి మొదలు కుప్పు అయ్యర్ వీధి వరకు. మరియు అమ్మన్ కోవిల్ వీధి మొదలు తిరుప్పళ్ళి వీధి వరకు వాల్ టాక్సు రోడ్డుకు తూర్పు దిక్కున.
9.	జార్జి టవున్. రీసర్వే నెం. 668/ భాగం, 671. 672. 1577. 1578. 1580. నుంచి 1583. 1626 1743. నుంచి 1745. 6265 నుంచి 6269. 6310 నుంచి 6316. 6365 నుంచి 6369 పోర్చుగీసు చర్చి వీధి మొదలు టంగశాల వీధి వరకుగల అమ్మన్ కోవిల్ వీధిలో యిరుప్రక్కలను—తాతా ముత్తియప్పన్ వీధి నుండి పాతిజెయ వీధి వరకుగల టంగశాల వీధి తూర్పు దిక్కునను —.
10.	పారిష్ వెంకటాచలయ్యారు వీధి మొదలు. జేపియర్ వీధి వరకు గల పాప్ హామ్సు బ్రాడ్వేలోను—బ్రాడ్వే మొదలు పెదారి యార్ కోవిల్ వీధి వరకు గల జాలిమున్ వీధిలోను—బ్రాడ్వే మొదలు పోర్చుగీస్ చర్చి వీధి వరకుగల పారిష్ వెంకటాచలయ్యారు వీధి ఉత్తర పార్శ్వమునను—.
11.	జార్జి టవున్. రీసర్వే నెం 2348. 2349. 2481 నుంచి 2485. 2555. 2559 2620 నుంచి 2625. 3058. 3127 నుంచి 3131. 3186 నుంచి 3192. 3203. 3206. 3207. 3208. 3265 నుంచి 3272. 3274 నుంచి 3280 మరియు 2724 మన్నడి వీధి మొదలు ఇబ్రహీం సాహెబు వీధి వరకుల పాప్ హామ్సు బ్రాడ్వే పొడుగునా.
12	ఆర్. యస్. నెం. 2699 నుంచి 2701. 3814 నుంచి 3821. 3830 నుంచి 3841. 3864 నుంచి 3884. 4070 నుంచి 4093. 4095. 4099. 4100 నుంచి 4103. 4105. 4107. నుంచి 4112. 4114 నుంచి 4127. 4129 నుంచి 4131. 4133. 4145. 4146 నుంచి 4151. 4193 నుంచి 4208. 4210. 4214 నుంచి 4217. 4219 నుంచి 4225; 4227. 4232. 4234 మొదలు 4239; 4241 మొదలు 4246. 4248 నుంచి 4253. 4255. 4257. 4258. 4260. నుంచి 4266. 4269 నుంచి 4273. 4275 నుంచి 4280. 4282 నుంచి 4284. 4286 నుంచి 4289. 4294. 4295. 4297. 4298. 4300. 4301. 4303 నుంచి 4307. 4310. 4311. 4313 నుంచి 4316. 4318. 4319. 4322 నుంచి 4324. 4326. 4327. 4330 నుంచి 4335. 4337. 4339 నుంచి 4367 4354/ ఎ. బి. మినహా) 11688 నుంచి 11704. 11706 నుంచి 11709 జార్జిటవున్.
13.	ఆర్. యస్. నెం. 4552 నుంచి 4558. 4610 నుంచి 4614. 4687 నుండి 4691. 4819 నుంచి 4822. 4824 నుంచి 4858. 4860 నుంచి 4888. 4890 నుంచి 4913. 4915 నుంచి 4937. 4939. 4947 4949. 4953. 4955 నుంచి 4973. 5085. 5086. 5089. 5090. 5157 నుంచి 5163. 5243. నుంచి 5246. 5318 నుంచి 5320. 5342. 5381. 5382. 5384 నుంచి 5386. 5645 నుంచి 5658. 11465 నుంచి 11474. 11476 నుంచి 11495. 11497. 11502 నుంచి 11516. 11518 నుంచి 11522. 11524 నుంచి 11526. 11529 నుంచి 11532. 11535 నుంచి 11553. 11545 నుంచి 11550. 11554. 11556. నుంచి 11580. 11582 నుంచి 11581. 11586 నుంచి 11588. 11592 నుంచి 11622. 11625 నుంచి 11658. 11660. 11662. 11665. 11667. 11669 నుంచి 11675. 11677 నుంచి 11682. మరియు 4372 నుంచి 4411 జార్జిటవున్ లో చైనా బజారు నుండి మన్నడి వీధివరకుయుండు పాప్ హామ్సు బ్రాడ్వే.
14.	రీసర్వే. నెం. 5657 నుంచి 5673. 5679. 5675. నుంచి 5677. 5680. 5682. నుంచి 5688. 5694 నుం. 5696. ...ది. 5995. 110 నుంచి 11... నుంచి 11094. 11094 ... 0. 11113. 11121. 11125 నుంచి 11178. 11180 నుంచి 11191. 11194. 11197 నుంచి 11244. 11382 నుంచి 11401. 11403 నుంచి 11414. 11416 నుంచి 11420. 11424 నుంచి 11432. 11436. 11437 నుంచి 11442. 11444 నుంచి 11461 మరియు 11463. జార్జిటవున్ లో చైనాబజారురోడ్డు నుంచి పారిష్ వెంకటాచలయ్యారు వీధి వరకుయుండు బ్రాడ్వే ఇండియన్ వీధి మొదలు అండర్ సన్ వీధివరకుయుండు చైనాబజారు ఉత్తరమున — గోడవున్ వీధి మొదలు బ్రాడ్వేవరకుయుండు ఆదెప్ప నాయకన్ వీధి యిరుప్రక్కలను. గోడవున్ వీధి నుంచి ఆదెప్ప నాయకన్ వీధివరకు గల అన్నాపిళ్లె వీధి యిరుప్రక్కలను.
15.	రీసర్వే నెం. 10549 నుంచి 10559. 10591 నుంచి 10594. 10596. 10598 నుంచి 10604. 10618 నుంచి 10621. 10623 మొదలు 10638. 10640 మొదలు 10652. 10675 మొదలు 10679. 10681 మొదలు 10723. 10725 నుంచి 10739. 10741. 10742. 10972. 10975 నుంచి 10977. 11016 నుంచి 11045. 11046 నుంచి 11072 జార్జి టవున్ లో టంగశాలవీధి మొదలు గోడవున్ వీధివరకు గల ఆదెప్పనాయకన్ వీధి కిరుప్రక్కలను, చైనాబజారురోడ్డు నుండి ఆదెప్ప నాయకన్ వీధివరకు గల టంగశాల వీధిలోను. గోడవున్ వీధి నుండి టంగశాల వీధివరకు గల అన్నాపిళ్లె వీధి కిరుప్రక్కలను.
16.	రీసర్వే. నెం. 7880. 7881. 8280 నుంచి 8296 జార్జిటవున్. 1277 భాగం. (వాల్ టాక్సు రోడ్డు—బకింగ్ హామ్ కాల్వ మధ్యను. 1282/ భాగం. తిరుప్పళ్లి వీధికి దక్షిణపుహద్దుగాయుండు దక్షిణపు శ్రేణియు) చైనాబజారు ఉత్తరపు హద్దుగాయుండు ఉత్తరపు శ్రేణియు) వేపేరి. వాల్ టాక్సురోడ్డునుండి టంకశాలవీధివరకు (ఉత్తరము) చైనాబజారురోడ్డున - చైనా బజారునుంచి తిరుప్పళ్లివీధివరకుగల-టంగశాలవీధియందు—వాల్ టాక్సురోడ్డునుండి. టంగశాలవీధివరకుగల రమణన్ వీధి కిరుప్రక్కల— ఉత్తరము—బెవిల్ యన్ బేసిన్ వీధి. తూర్పు— .. దక్షిణము—రమణన్ వీధి. పడమట—వాల్ టాక్సురోడ్డు. ఈ మధ్యగల ప్రదేశము, వాల్ టాక్సురోడ్డు కిరుప్రక్కలను. తిరుప్పళ్లివీధినుండి అన్నాపిళ్లెవీధి వరకుగల వాల్ టాక్సురోడ్డు తూర్పు శ్రేణియందును, మరియు ఎలిఫెంట్ గేటువీధినుండి చైనాబజారురోడ్డువరకు.
17.	పురశవాక్కం. రీసర్వే. నెం. 1039/1. 2075. నుంచి 2091. 2093. నుంచి 2101. 2103 నుంచి 2107 2109 నుంచి 2120. ఆర్. యస్. నెం. 1319 నుంచి 1321. 1324. నుంచి 1364. 1367. నుంచి 1369. వేపేరి. వేపేరి హైరోడ్డునుండి స్ట్రాహన్సు రోడ్డు వరకు గల పెరంబూరు బారక్సురోడ్డు తూర్పుశ్రేణియు — వేపవినాయకర్ రోడ్డు నుండి సైడెన్ హామ్సురోడ్డువరకు గల హంటర్సురోడ్డు మరియు మూర్తై హైరోడ్డు ఉత్తరపుశ్రేణియు
18.	టవున్ ప్లానింగు స్కీములో నమూదుపరచి యుండు హారనెన్ సాదిరి ఫ్యాక్టరి ఏరియా
19	పెరంబూరు బారక్సురోడ్డు నుండి కుక్సు రోడ్డువరకుగల స్ట్రాహన్సురోడ్డుకు ఉత్తరపుశ్రేణి పొడుగున పెరంబూరు హైరోడ్డు ఎక్సుటెన్షన్ టవున్ ప్లానింగు స్కీము ప్రకారం.
20.	ఉత్తరము—జగన్నాధరాజవీధి. తూర్పు—చిన్నస్వామిరాజవీధి. దక్షిణము—విఘ్నేశ్వరునిగుడి. గుంటకు. దక్షిణముగా యుండు సందున్ను. పడమట—యస్. నెం. 340. 341. 343. పెరవల్లూరు. ఈ మధ్యలో వుండు ప్రదేశము. సర్వే నెం. 34/10 బి. పెరవళ్లూరు. ఉత్తరము—పేపరుమిల్సురోడ్డు. తూర్పు—ఫాక్సన్ వీధి. దక్షిణము—రంగస్వామినాయుడువీధి. పడమర—మార్కెట్టు వీధి. వీట్ల మధ్యయుండగల స్థళము. సర్వే నెం. 107. సెంబియం. సర్వే నెం. 25. 26. 27 శిరువళ్లూరు. ఫాక్సన్ వీధి నుండి సుందరరాజ పెరుమాళ్ వీధివరకుగల పేపర్ మిల్సు రోడ్డు యిరుప్రక్కలను.
21.	ఉత్తరము—కొన్నూరు హైరోడ్డు. తూర్పు—గుంటకు పడమటి హద్దువరకు యుండు ఉత్తరమునుండి దక్షిణమువరకు వున్న సందు. దక్షిణము—పట్టు ముత్యాలగన్ వీధి. పడమట—పాలవయల్ వీధి. వీట్ల మధ్యయుండగల స్థళము మేడవాకం గుంటరోడ్డు నుండి పాలవాయల్ వీధి వరకు యుండగల కొన్నూరు హైరోడ్డుకు యిరుప్రక్కలను—కిల్ పాకు గార్డన్ యేరియా టవున్ ప్లానింగు స్కీము ప్రకారం — కిల్ పాక్ గార్డన్ ఫర్ దర్ ఎక్సుటెన్షన్ స్కీము. మరియు పురశవాక్కం ఉత్తర పడమర యేరియా టవున్ ప్లానింగు స్కీము.
22.	చిన్నకుడల్ గ్రామం పడమటి హద్దునుండి పాతసిటీ లిమిట్సువరకు గల పూనమల్లి హైరోడ్డు షెనాయ్ నగర్ టవున్ ప్లానింగు స్కీము ప్రకారం— కిల్ పాక్ గార్డన్ ఫర్ దర్ ఎక్సుటెన్షన్ టవున్ ప్లానింగుస్కీము మరియు, చేట్ పట్ ఏరియా టవున్ ప్లానింగుస్కీము. పూనమల్లి హైరోడ్డు ఉత్తరపు టవున్ ప్లానింగు స్కీము.
23.	ముల్లర్సురోడ్డు నుండి కందప్ప మొదలి వీధివరకు యుండగల పురశవాక్కం హైరోడ్డు (ఉత్తరము)నను వాక్కం ఉత్తర, పడమటి ఏరియా టవున్ ప్లానింగు స్కీము ప్రకారం.
24.	కందప్ప మొదలి వీధి నుండి పెరంబూరు బారక్సురోడ్డువరకుయుండు పురశవాక్కం హైరోడ్డు ఉత్తరపుశ్రేణియు — పెరంబూరు బారక్సురోడ్డు నుండి కుక్సురోడ్డు వరకుయుండు స్ట్రాహన్సురోడ్డు దక్షిణపు శ్రేణియు) — పురశవాక్కం ఉత్తర పడమటి ఏరియా టవున్ ప్లానింగు స్కీము ప్రకారం.
25.	రీసర్వే నెం. 40 పురశవాక్కం రీసర్వే నెం. 656 వేపేరి, పూనమల్లి హైరోడ్డు నుండి చర్చిరోడ్డువరకు యుండగల రండాల్సురోడ్డు (పడమట). మిల్లర్సురోడ్డు నుండి రితర్ డన్ రోడ్డువరకు యుండగల పురశవాక్కం హైరోడ్డు (దక్షిణం) రితర్ డన్ రోడ్డు నుండి రండాల్సు రోడ్డువరకు యుండగల వేపేరి హైరోడ్డు యిరుప్రక్కలను, రితర్ డన్ రోడ్డు నుండి రండాల్సురోడ్డు వరకు యుండగల హంటర్సురోడ్డు మరియు మూర్తై బజారురోడ్డుకు దక్షిణపు శ్రేణి కిరుప్రక్కలను.
26.	వేపేరిలో రీసర్వే నెం.156.159.175నుంచి 179. 181 నుంచి 188. 190 నుంచి 200. 202 నుంచి 212. 215 నుంచి 220. 223 నుంచి 226. 229 నుంచి 248. 251 నుంచి 271. 273 నుంచి 284. 286 నుంచి 289. 291 నుంచి 300. 515. 516. 731. 992. 993. 997 నుంచి 999. 1002. 1006. 1007. 1010. 1011. 1013. 1016. 1019. 1024. 1026. 1027. 1030 నుంచి 1084. 1114 నుంచి 1125. 1146 నుంచి 1159. 1163. 1169. 1170. 1172. 1177 నుంచి 1180. 1189 నుంచి 1198/2 మరియు 3. 1234 నుంచి 1237. 1238. నుంచి 1247. 1255. 1259. 1260. 1262. 1264. 1267/1 మరియు 2. 1268/1 నుంచి 3. 1269/1 నుంచి 7. సైడెన్ హామ్సు రోడ్డునుండి రండాల్సు రోడ్డువరకు యుండగల పూనమల్లి హైరోడ్డు (ఉత్తరం) రండాల్సు రోడ్డునుండి సైడెన్ హామ్సు రోడ్డు వరకు యుండగల వేపేరి హైరోడ్డుకు యిరుప్రక్కలను. రండాల్సు రోడ్డునుండి సైడెన్ హామ్సు రోడ్డు వరకు యుండగల మూర్తై బజారు రోడ్డులో దక్షిణపు శ్రేణియు. పూనమల్లి హైరోడ్డు నుండి మేక్ ఫార్సందు వీధి వరకు యుండగల వీరాసామి పిళ్లై వీధి మరియు పెరియన్న మేస్త్రి వీధులకు ప్రక్కలను—
27.	రీసర్వే నెం. 1272 భాగం 1275/2 అండ్ 3, (రాసప్పశెట్టి వీధికి ఉత్తరపు హద్దుగా యుండు ఉత్తరపు శ్రేణి. చైనా బజారు రోడ్డుకు ఉత్తరపు హద్దుగా యుండు దక్షిణపు శ్రేణి). రీసర్వే నెం 8867 నుంచి 8869. 8876 నుంచి 8878 8880. 8881. 8883. 8887 నుంచి 8890. 8893 నుంచి 8896. 8899. 8900. 8903. 8904. 8906. నుంచి 8908. 9131 నుంచి 9134. 9136. 9149 నుంచి 9173. 9241. 9253. 9257 నుంచి 9278 9282 నుంచి 9291 9296 నుంచి 9310. 9479 నుంచి 9492 జార్జిటవున్. వాల్ టాక్సురోడ్డునుండి టంగశాల వీధివరకు యుండు చైనాబజారు రోడ్డు (దక్షిణము) వాల్ టాక్సురోడ్డు కిరుప్రక్కలను. వాల్ టాక్సు రోడ్డునందు పడమట శ్రేణి.
28.	వేపేరి రీసర్వే నెం. 1272 భాగం(రాసప్ప శెట్టి వీధికి ఉత్తరపు హద్దుగా యుండు దక్షిణపు శ్రేణి). జార్జిటౌనులో రీసర్వే నెం. 9499 నుండి 9511. 9571 నుండి 9574. 9626 నుండి 9628. 9685. 9686. 9689. 9774. 9819. 9820. 9915. 9916. 10233. 10234. 10236నుండి10276. 10286నుండి 10289. 10291 నుండి 10336. 10359 నుండి 10383. 10278 నుండి 10285. 10337 నుండి 10357. 10385. 10386. 10388 నుండి 10412. 10414 నుండి 10417. 10419 నుండి 10436. 10438 నుంచి 10448. 10450 నుండి 10462. 10464 నుండి 10491. 10493 నుండి 10507. 10509. 10521. 10523 నుండి 10527. 10529 నుండి 10542. ఉత్తరము—రాసప్పశెట్టివీధి. దక్షిణము—జనరల్ ఆస్పత్రి రోడ్డు. తూర్పు—ఈ పిపింగుబజారురోడ్డు. పడమట—తంగశాలవీధి. వీట్లమధ్య యుండగల స్థలము వాల్ టాక్సు రోడ్డుకు యిరుప్రక్కలను.
29.	రీసర్వే నెం. 6 మరియు 9 నుంగంబాకం. రీసర్వే నెం. 3197. 3198 3200 నుంచి 3213. 3215 నుంచి 3222. 3224 నుంచి 3234. 3278. 3279. 3282. 3285 నుంచి 3287 తిరువళ్లిక్కేణి మౌంటురోడ్డు నుండి తూర్పు కూవంనది ప్రక్క రోడ్డువరకు యుండగల వాలర్సు రోడ్డు కిరుప్రక్కలను. బ్లాకర్సురోడ్డునుండి స్వామినాయకన్ వీధి వరకును, మరియు స్వామినాయకన్ వీధి నుండి నాపియర్ పార్కు వరకును యుండగల కూవంనది రోడ్డు; గురవప్పశెట్టి వీధి నుండి వాలర్సురోడ్డు వరకు యుండగల శింగన్నశెట్టివీధి కిరుప్రక్కలను. బ్లాకర్సు రోడ్డుసహా.
30.	రీసర్వే నెం. 311. 345; 732. 734 మరియు 735 చింతాద్రిపేట. అరుణాచల నాయకన్ వీధినుండి లాక్ బ్రిడ్జి వరకు యుండగల అయ్యా మొదలివీధి కిరుప్రక్కలను. కూవంనది రోడ్డునుండి స్వామినాయకన్ వీధివరకు యుండగల అరుణాచల నాయకన్ వీధి కిరుప్రక్కలను కూవంనది రోడ్డుసహా.
31.	రీసర్వే నెం. 1375 నుంచి 1378 ఎగ్మూరు. హారిస్ బ్రిడ్జినుండి పోలీసు కమీషనర్ ఆఫీసురోడ్డు సంధింపువరకు యుండగల హారిస్ రోడ్డు కిరుప్రక్కలను.
32.	రీసర్వే నెం. 45 మరియు 54 వేపేరి. రీసర్వే నెం. 601 ఎగ్మూరు. హాల్సురోడ్డు నుండి స్పర్ టాంకురోడ్డు వరకు యుండగల ఎగ్మూరు హైరోడ్డు (యిరుప్రక్కలను). సైడెన్ హామ్సురోడ్డు నుండి రండాల్సురోడ్డువరకు యుండు పూనమల్లి హైరోడ్డు (దక్షిణం). పోలీసు కమీషనర్ ఆఫీసురోడ్డు నుండి పానల్సు రోడ్డువరకుయుండు గాంధీ ఇర్విన్ రోడ్డు దక్షిణపుశ్రేణి.
33.	రీసర్వే నెం. 465/2 అందు 4. ఎగ్మూరు. హారింగ్ టన్ రోడ్డు నుండి జగన్నాధపురం మ్యాక్సువీధివరకు యుండు నికాల్సురోడ్డు తూర్పుశ్రేణి— నుంగంబాకం తూర్పు ఏరియా టవున్ ప్లానింగు స్కీము, జగన్నాధపురం, టవున్ ప్లానింగు స్కీము మరియు పూనమల్లి హైరోడ్డు ఏరియా టవున్ ప్లానింగు స్కీముల మేరకు.
34.	రీసర్వే నెం. 384 నుండి 389. 391 నుండి 396 మరియు 407 నుంగంబాకం. నుంగంబాకం సెంట్రల్ ఏరియా టవున్ ప్లానింగు స్కీము, నుంగంబాకం పడమర 1-2 భాగములు టవున్ ప్లానింగు స్కీములు. నుంగంబాకం ఉత్తరపు టవున్ ప్లానింగు స్కీము. ఎగ్మూరు హారింగ్ టన్ రోడ్డు ఏరియా టవున్ ప్లానింగు స్కీములు మేరకు.
35.	పడమటి హద్దుగాయుండు చిన్న కుడల్ గ్రామం నుండి పాత సిటీ లిమిట్సువరకు యుండు పూనమల్లి హైరోడ్డు—రైల్వే పట్టాలనుంచి సిటీ లిమిట్లవరకు యుండు ఆర్కాటురోడ్డు కిరుప్రక్కలను-పడమటి మాంబళం. ఉత్తర పడమటి మాంబళం, దక్షిణ ఏరియా టవున్ ప్లానింగ్ స్కీములు మరియు సైదాపేట జోన్ మాపు మేరకు—
36.	త్యాగరాయనగర్ టవున్ ప్లానింగ్ స్కీము మేరకు.
37.	ఆర్. యస్. నెం. 276 నుంచి 286. 323 నుంచి 341 మైలాపూరు. పీటర్సు రోడ్డు నుండి లాయిడ్సు రోడ్డువరకు యుండు రాయపేట బజారు రోడ్డు పడమటి శ్రేణి. వెయ్యిదీపాల ఏరియా, మరియు లాయిడ్సురోడ్డు ఏరియా టవున్ ప్లానింగ్ స్కీముల మేరకు.—
38.	ఆర్. యస్. నెం. 375 భాగం. తిరువళ్లిక్కేణి (లాస్ గోవిందాస్ రోడ్డుకు పడమట) వెస్టుకాట్ రోడ్డునుంచి జానీజాన్ ఖాన్ వీధి వరకు యుండగల పైక్రాఫ్ట్సు రోడ్డు కిరుప్రక్కలను—పైక్రాఫ్ట్సు రోడ్డు నుంచి పీటర్సు రోడ్డువరకు యుండగల వెస్టుకాట రోడ్డు తూర్పుశ్రేణి —
39.	ఆర్. యస్. నెం. 3. 4. 5. 6. 9. 10. 11. 12. 13. 93. 94. 96. 102. నుంచి 109. 111. 112. 114. నుంచి 118. 233. 234. శెట్టి అదిద్రావిడ వీధి పడమటి భాగము; 239 240 242 నుంచి 250 253. 254. 256 నుంచి 272. 274 నుంచి 277. 279 నుంచి 283. 284. 289. 291 నుంచి 312. 49. 50. 52. నుంచి 57. 59 నుంచి 61. 78. (ముత్తుకృష్ణాపిళ్లె వీధి నుంచి అనూర్ ఖాన్ వీధివరకుయుండు సందుకు తూర్పు) ఆర్. యస్ నెం. 154. 155. 157. 658. 663 నుంచి 667. మరియు 671. తిరువళ్లిక్కేణి—వాలాజా రోడ్డునుండి వల్లభ అగ్రహారం వీధి వరకు యుండు ఎల్లిస్ రోడ్డు కిరుప్రక్కలను, వాలాజా రోడ్డు నుండి పైక్రాఫ్ట్సురోడ్డువరకు యుండు తిరువళ్లిక్కేణి హైరోడ్డు (పడమట) కుప్పుముత్తు ముదలివీధినుండి తిరువళ్లిక్కేణి హైరోడ్డువరకు యుండు పైక్రాఫ్ట్సురోడ్డు (ఉత్తరం) ఆర్. యస్. నెం 2718 నుంచి 2719. 2721. 2722. 2724. 2730. 2744 (హిందూహైస్కూల్ మూలవరకు) 2745. 2749. 2751. 2752. 2770 భాగం (ఆర్. యస్. నెం. 2766 ఉత్తర పడమర కొననుండి తూర్పుభాగం మినహా. మరియు ఆర్. యస్. నెం. 2768 (నైరుతి మూల) తిరువళ్లిక్కేణి, వాలాజా రోడ్డునుండి పైక్రాఫ్ట్సురోడ్డువరకు యుండు తిరువళ్లిక్కేణి హైరోడ్డు. తిరువళ్లిక్కేణి హైరోడ్డునుండి బెల్సురోడ్డువరకు యుండు వాలాజారోడ్డు దక్షిణపు శ్రేణియు.—తిరువళ్లిక్కేణి హైరోడ్డునుండి బెల్సురోడ్డు వరకు యుండు పైక్రాఫ్ట్సు రోడ్డు ఉత్తరపు శ్రేణి.
41.	పెద్దవీధినుండి బకింగ్ హామ్ కాలవవరకు పైక్రాఫ్ట్సురోడ్డు (దక్షిణము.)
42.	ఆర్. యస్. నెం. 674 నుంచి 676. 700. 702 నుంచి 706. 736 నుంచి 745. 777 నుంచి 780. 792 నుంచి 794. 818. 820 నుంచి 825. 847 నుంచి 850. 853. 929. 931. తిరువళ్లిక్కేణి. జానీజాన్ ఖాన్ వీధినుండి పెద్దవీధి వరకుయుండు పైక్రాఫ్ట్సురోడ్డు (దక్షిణము)
43.	ఆర్. యస్. నెం. 1127/25. 1128 మైలాపూరు. పీటర్సు రోడ్డునుండి లాయిడ్సు రోడ్డువరకు యుండు రాయపేట బజారు రోడ్డు తూర్పుశ్రేణి. వెంకటాచల మొదలి వీధినుండి బకింగ్ హామ్ కాలవ వరకు యుండు లాయిడ్సురోడ్డు కిరుప్రక్కలను, రాయపేట ఏరియా టవున్ ప్లానింగు స్కీము మేరకు.
44.	ఆర్. యస్. నెం. 991. 992. 1003. 2-3. 1004/భాగం. (1004/1. మినహా) 2074 నుంచి 2077. 2079 నుంచి 2083/ 2086. 2094 నుంచి 2100. 2102 నుంచి 2109. 2112 నుంచి 2114. 2122 నుంచి 2127. 2151. 2153. నుంచి 2158. 2160 నుంచి 2163. 2381. మైలాపూరు మైలాపూరు ఉత్తరపు ఏరియా. మరియు సంస్కృత కాలేజి ఏరియా టవున్ ప్లానింగు స్కీముల మేరకు.
45.	బ్రాడీస్ రోడ్డు బకింగ్ హామ్ కాలవ నుండి లజ్ చర్చిరోడ్డు వరకు తూర్పుశ్రేణియు. బ్రాడీస్ రోడ్డునుండి చెంగల్ నీర్ పిళ్లారి గుడి వీధివరకు యుండగల కచ్చేరి రోడ్డు, 3348 నుండి 3361 మైలాపూరు. మైలాపూరు తూర్పు ఏరియా టవున్ ప్లానింగ్ స్కీముమేరకు—
46.	బకింగ్ హామ్ కాలవనుండి లజ్ చర్చిరోడ్డు వరకు యుండు బ్రాడీస్ రోడ్డు పడమటి శ్రేణి—మైలాపూరు తూర్పు ఏరియా. మైలాపూరు పడమటి ఏరియా. మైలాపూరు తేనాంపేట ఏరియా, మరియు శేక్సియర్ రోడ్డు ఏరియా టవున్ ప్లానింగు స్కీముల మేరకు—
47.	సైదాపేట జోన్ మాపు. త్యాగరాయనగర్ టవున్ ప్లానింగు స్కీముల మేరకు—
48.	సైదాపేట సర్వే నెం. 77. సైదాపేట జోన్ మాపు మేరకు—
49.	ఉత్తరం—మౌంటురోడ్డు. తూర్పు—వెల్లాలారిరోడ్డు. దక్షిణం—రేస్ కోర్సు రోడ్డు. పడమట—మౌంటురోడ్డు. వీట్ల మధ్యన యుండు స్థళము—
50.	ఇలియట్సు బీచ్ రోడ్డునుండి సిటీలిమిట్ల వరకు యుండు లాటిన్ బ్రిడ్జి రోడ్డు కిరుప్రక్కలను—మైలాపూరు దక్షిణము మరియు మైలాపూరు దక్షిణ తూర్పు ఏరియా టవున్ ప్లానింగ్ స్కీములలో ప్రత్యేకింప బడినవి.

షరా: ఈ రోడ్ల సందర్భములలో ఆయా ప్రదేశములలో దుకాణములు పెట్టుటకు వుత్తరువులు ఎటువంటిచోట జారీచేయబడునవిన ఆయా రోడ్డు ప్రక్కల యీ షెడ్యూలు ప్రకారం ప్రత్యేకింపబడి, మరియు నేరుగా ఆ రోడ్లకు 150 అడుగులలో అందుబాటు గలదిగా యుండవలెను.

సి. నరసింహం
10-12. కమీషనరు
పి. రామారావు
14-9-50
అసిస్టెంటు టవున్ ప్లానింగ్ ఇంజనీరు

మద్రాసు కార్పొరేషన్

మద్రాసు సిటీ మునిసిపల్ ఆక్టు (1919 లోని సెక్షన్ 281 (సి)).

ప్రకారం ప్రకటింపబడిన

నోటీసు

మద్రాసు కార్పొరేషనువారు తే 22-3-50 ది సమావేశములో ప్రకటించుటకు తీర్మానించి యుందు పట్ల ప్రకటించుట యేమనగా:

మద్రాసు కార్పొరేషన్ టౌనుప్లానింగు అండ్ ఇంప్రూవ్ మెంటు స్టాండింగు కమిటీవారి ప్రత్యేక అనుమతిలేనిదే, ఈ దిగువ కనిన షెడ్యూలు ఎనేకముల్లో ఎలెక్ట్రిక్ పవరుతో నడుపబడని ... కట్టడములు నిర్మించుటకు గాని.

ఇప్పుడు! రుజువైనది. భోజనమయిన వెంటనే దంతములను శుభ్రము చేయుటకు

కాల్గేట్

డెంటల్ క్రీమును వాడినచో అది దంతక్షయమును ఆపుటకు సహాయపడును!



కాల్గేట్ ను పరిశోధనవిధముగా ఉపయోగించినచో దంతక్షయమును ఆపుటకు ఎట్లు సహాయపడునో ఎక్స్ రేపటము చూపించుచున్నది. భోజనమయిన వెంటనే కాల్గేట్ తో దంతములను శుభ్రము చేయుచున్నయెడల దంతక్షయము ప్రారంభించకపూర్వమే దానిని ఆపుటకు సహాయపడగలదని దంతశాస్త్రము రుజువు చేయుచున్నది. ప్రఖ్యాతి వహించిన దంతవైద్యుల పర్యవేక్షణనుసరించి ఒకజట్టు కళాశాల విద్యార్థులు. విద్యార్థినులు భోజనమయినవెంటనే కాల్గేట్ డెంటల్ క్రీముతో శుభ్రము చేసిరి. రెండవజట్టువారు మామూలుపద్ధతిగా దంతధావనచేసిరి. సలహానుసరించి కాల్గేట్ ను వాడిన వారిలో చాలామందికి దంతములలోని తొర్రలు ఆశ్చర్యకరముగా తగ్గినవి. దంతక్షయముగూడా బాగాతగ్గినది. రెండవ జట్టువారిలో మిక్కిలి త్వరితముగా దంతపు తొర్రలు వృద్ధిచెందినవి. కాల్గేట్ ను వాడుటవల్ల దంతక్షయము ఆగిపోవునని గాని లేక అంతకు పూర్వమున్న తొర్రలను పోగొట్టుటకు సహాయపడునని గాని గ్యారంటీ యివ్వుటలేదు. కాని భోజనమయిన వెంటనే కాల్గేట్ ను వాడుటయే దంతక్షయమును తగ్గించుటకు సహాయపడు రుజువైన మార్గము.



కాల్గేట్- వారి సువాసనయైన క్రీము

దంతధావన చేయు వస్తువు దుర్గంధమునుగూడా పోగొట్టుటకు ఎట్లన్నను కాల్గేట్ ను వాడినచో దంతక్షయమును అపుటకు సహాయపడును; కాల్గేట్ టైలెన్ టూత్ బ్రష్ ను కొనుడు.



టైలెన్ బ్రష్ ...

రైతు సోదరులారా! 3/5 హా. ప. "విస్ కోన్ సిన్" "Wisconsin" కిరోసిన్ ఇంజనులకు మీ ఆర్డర్లు బుక్కు చేయుండి. స్టాకులో సిద్ధముగానున్నవి. 2½" పంపు-అవుట్ తో కూడా సప్లయి చేయబడును. 60 అడుగుల ఎత్తునకు యివి గంటకు 9000 గాలనుల నీరు తోడగలవు. మార్కెట్టులో అతి చౌకయినవి, చాలాకాలము పనిచేయగలవి. ఇతర వివరములకు

THE BRITISH & EASTERN ENGINEERING COMPANY,
16, General Patters Road, Madras-2.
Grams: BRITEAST: Phone: 84229.

రు. 100 బహుమానం

(గవర్నమెంటు రిజిష్టర్డు)

తెల్ల వెంట్రుకలను అంత మొందించండి! రంగులు వాడకండి. మా ఆయుర్వేద సువాసన "సెంట్రల్ మోహిని ఆయిల్" 60 ఏళ్లవరకూ నల్లగా ఉంచును. ఇది మీ దృష్టిని వృద్ధిపరచి తలనొప్పిని కుదుర్చుతుంది. కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రు. 2-8-0 తో ఒక సీసా మూడు ఒకసారి 6-8-0) కొనండి. హెచ్చు తెల్లబడితే 3-8-0 పెద్ద (మూడు ఒకసారి 9-0-0) కొనండి. తలంతా తెల్లబడితే రు. 5-0-0 సీసా (మూడు ఒకసారి రు. 12) కొనండి. ఇది అబద్ధమని రుజువుచేసిన వారికి రు. 100 బహుమానం. పూర్తి విశ్వాసానికి అణాన్నర స్టాంపు పంపి గ్యారంటీ తీసుకోవండి.

Bharat Kalyan Aushadhalaya,
Post Bag No. 6725, Calcutta.

స్టాకు సిద్ధంగా యున్నది

3½ హెచ్. పి.	లిస్టర్సు.
6. హెచ్. పి.	లిస్టర్సు.
6. హెచ్. పి.	యూనివర్సు.
5 మరియు 7½. హెచ్. పి.	రస్టను (వర్టికల్)
10 మరియు 12. పి. బి హెచ్	యూనిఫ్లోసు.

వలయువారు త్వరపడుడు.

ఏ కో ఇంజనిరింగు కంపెనీ

2. ఎర్రబాలుచెట్టివీధి.
మదరాసు 1.
'Grams: "AECOINCO".

20/22. హెచ్. పి. "రస్టన్" హారిజంటల్ ఆయిల్ యింజను. "క్రొత్తది"
ట్రాక్టర్ యింజనీరింగు కంపెనియందు దొరుకును
3/7, Broadway, MADRAS.
Phone 2715. Grams: "TRACTORS."



"Indian Express" Press Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras. Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the

11/10/50

No. M. 3938. ANDHRA PRABHA, MADRAS *** THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 237
8 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: బుధవారం
11-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 800096

జపాన్ సముద్రంలో రష్యన్ నౌక

టోకియో, అక్టోబర్ 9—
నిన్న జాపనీస్ దీవి తూర్పు హొక్కైడోకు మూడు మైళ్ళదూరంలోకి ఒక సోవియెట్ పెట్రోల్ నౌక వచ్చి, జాపనీస్ చేపల పడవను పట్టుకున్నదట. నెమూరో ద్వీపకల్పంనుంచి దానిని చూసిన గ్రామస్థులు ప్రభుత్వాధికారులకు ఫిర్యాదు చేశారు.

సెలవు

అక్టోబర్ 11వ తేదీ బుధవారం మహాలయఅమావాస్య. "ఆంధ్రప్రభ" కార్యాలయానికి సెలవు. అందుచేత, 12వ తేదీగల పత్రిక వెలువడదు. పునర్దర్శనం అక్టోబర్ 13 వ తేదీ శుక్రవారం.
—మేనేజర్.

రష్యన్ విమానాశ్రయంపై అమెరికన్ విమానాల దాడి- వాషింగ్టన్‌కు మాస్కో నిరసన

సోవియెట్-కొరియా సరిహద్దులోపల 62 మైళ్లలో జరిగిన సంఘటన

రష్యన్ నోట్‌ను స్వీకరించడానికి అమెరికన్ రాయబారి నిరాకరణ

లండన్, అక్టోబర్ 10—
రెండు అమెరికన్ యుద్ధ విమానాలు రష్యా-కొరియా సరిహద్దు నతిక్రమించి, సుమారు 62 మైళ్లలో గల సోవియెట్ విమానాశ్రయంపై అక్టోబర్ 8 వ తేదీన దాడి చేశాయని నేడు మాస్కో ప్రకటించింది. సుఖయా రెచ్కా వద్ద గల విమానాశ్రయంపై అవి మర తుపాకులతో కాల్పులుచేసి, దానికి ప్రమాదం కలిగించాయని సోవియెట్ అసమ్మతిలో పేర్కొనబడింది.

సోవియెట్ అసమ్మతిని స్వీకరించడానికి మాస్కోలోని అమెరికన్ రాయబారి అలన్‌కర్క్ నిరాకరించి, రష్యన్ ఫిర్యాదును మిత్రరాజ్య సమితికి పంపుకోమన్నారు.

సోవియెట్ విమానాశ్రయంపై కాల్పులు చేసినవి, "షూటింగ్ స్టార్" విమానాల తరగతికి చెందిన ఫైటర్లని తెల్పబడింది.

ఈ సంఘటనపట్ల రష్యా "తీవ్ర అసమ్మతి" తెల్పుతున్నదని, దాడి జరపడానికి బాధ్యులైనవారిని అమెరికన్ ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని ఇట్టి దాడులకు అమెరికన్ ప్రభుత్వంమీదనే సంపూర్ణ బాధ్యత కలదని మాస్కో ప్రకటించిన అసమ్మతి నోటులో హెచ్చరించబడింది.

రష్యన్ అసమ్మతి గురించి నేడు వెల్లడించిన టాస్ వార్తాసంస్థ ఇంకా క్రింది వివరాలు తెల్పుతున్నది:—

"ప్రథమ సోవియెట్ డిప్యూటీ విదేశాంగ మంత్రి ఆండ్రీగ్రోమికో నిన్న సోవియెట్ రష్యా అసమ్మతిని అమెరికన్ రాయబారి కార్యాలయం సహాయదారుడు డబ్ల్యు బార్బోరుకు అందజేశారు."

... అసమ్మతిలో క్రింది వివరాలు ఉదహరించబడ్డాయి:

"రష్యన్ విమానాశ్రయంపై అమెరికన్ విమానాలు దాడిచేసిన సంగతి గురించి వాషింగ్టన్‌కు తెలుపుదు చెయ్యవలసిన అవసరం కలదని మాస్కో తలపోస్తున్నది.

అక్టోబర్ 8 వ తేదీన సాయంత్రం 4-17 నిమిషాలకు (కొరియా టైము) "షూటింగ్‌స్టార్" తరగతికి చెందిన రెండు అమెరికన్ ఫైటర్ విమానాలు రష్యా సరిహద్దును అతిక్రమించి నేలబారుగా వచ్చి, సుఖయారెచ్కా ప్రాంతంలో సముద్రతీరానగల సోవియెట్ విమానాశ్రయంపై కాల్పులు చేశాయి. ఈ ప్రాంతం రష్యా-కొరియా సరిహద్దుకు 100 కిలో మీటర్ల (సుమారు 62 మైళ్ళ) దూరంలో వుంది. అమెరికన్ విమానాలు మరతుపాకులతో కాల్పులు చేశాయి. తత్ఫలితంగా విమానాశ్రయంలోని సాధనసామగ్రికి ప్రమాదాలు జరిగాయి."

మిస్టర్ బార్బర్ వాదం బొత్తిగా నిరాధారమైనదని మున్యూర్ గ్రోమికో సూచించారు. సోవియెట్ విమానాశ్రయంపైన అమెరికా వైమానిక దళానికి చెందిన విమానాలు కాల్పులు సాగించిన విషయమే సోవియెట్ ప్రభుత్వం అందజేసిన లేఖలో పేర్కొనబడింది కాని ఇతర విమానాల విషయం కాదని ఆయన సూచించారు. ఇతరులను రెచ్చగొట్టే ఇలాంటి చర్యలకు బాధ్యత అమెరికా ప్రభుత్వం ఆధీనంలోగల అమెరికా సైనిక శాఖవారే వహించాలని ఆయన పేర్కొన్నారు.

స్థానిక కాలమానం ప్రకారం వాషింగ్టన్‌లో రాత్రి పన్నెండుగంట అయ్యేముందు వరకు సోవియెట్ ప్రభుత్వం పంపిన అసమ్మతిలేఖ తమకింకా చేరలేదని విదేశాంగ శాఖాధికారులు అన్నారు.

రష్యన్ ప్రభుత్వం అందచేసిన అసమ్మతి లేఖను స్వీకరించడానికి మాస్కోలోని అమెరికా రాయబారి నెల రోజులలోగా రెండుసార్లు నిరాకరించారు.

కొరియా సమీపంలో ఒక రష్యన్ బాంబర్ విమానాన్ని కూల్చివేసినందుకు తమ అసమ్మతి లేఖను అమెరికన్ రాయబారి మిస్టర్ అలాన్ కర్క్‌కు అందజేయడానికి సోవియెట్ విదేశాంగ మంత్రి మున్యూర్ విషిన్‌స్కీ గతనెలలో అయిదుసార్లు ప్రయత్నించారు.

ఇలాంటి లేఖను అందజేయవలసినది మిత్రరాజ్య సమితికి కాని తమకు కాదని మిస్టర్ కర్క్ తిరిగి చెప్పారు. ఈ సందర్భంలో మిస్టర్ కర్క్ తన విధిని సరిగా నిర్వహించారని ఒక అమెరికా విదేశాంగశాఖ ప్రతినిధి అన్నారు.

వచ్చే ఎన్నికలను సోషలిస్టుపార్టీ బహిష్కరిస్తుందా?

శ్రీ అశోక మెహతా సూచన

కాన్పూర్, అక్టోబర్ 9—
ఇండియా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అశోక మెహతా నేడిక్కడ పి. టి. ఐ. విలేకరితో మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణ విషయంలో ప్రభుత్వం ప్రస్తుత విధానాన్ని మార్చుకోకపోతే, దేశంలో గల ఇతరపార్టీలు (అందులో సోషలిస్టుపార్టీ ఒకటి కావచ్చు) రాబోయే ఎన్నికలను [illegible] ఎన్నికలు జరిగింపన్నారు.

[illegible] ... పార్టీలకు చెందిన సమస్య ... పేర్కొన్నారు.

... పార్లమెంటులో ఆమోదించబడే ప్రజా ... అనుసరించి జరగవలసివున్న ... ఇప్పటి పార్లమెంటులో ఇతర పార్టీలకు ప్రాతినిధ్యంలేదని కనీసం అట్టి చట్టంచేయబడే ముందు ఇతర పార్టీలతో ఆలోచించే వుద్దేశమైనా ప్రభుత్వానికి వున్నట్టు కనిపించడని శ్రీ మెహతా అన్నారు.

ఇదే విధానం చివరివరకు అవలంబించబడితే అధికారంలో గల పార్టీవారి సదుద్దేశాన్ని అనుమానించవలసివుంటుందని, కాగా ఇతర పార్టీలు కొన్ని ఎన్నికలను బహిష్కరించే స్థితి ఏర్పడ వచ్చునని అన్నారు.

నెహ్రూ, రాజేన్‌బాబుల కాశ్మీర్ యాత్ర

న్యూఢిల్లీ, అక్టోబర్ 9—
ఇండియాప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఈ నెలాఖరుకు కాశ్మీర్ వెళ్లగలరని తెలుస్తున్నది. అక్టోబర్ 28 వ తేదీన ఢిల్లీనుంచి బయలుదేరి శ్రీనగర్ వెళ్లి, రెండు రోజులు వుండివస్తారు.

నవంబరులో ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ కూడా శ్రీనగర్ వెళ్లి, కాశ్మీర్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో ఉపన్యసించి, మూడురోజులు అక్కడ వుండి తిరిగివస్తారు.

నవంబరు 9 వ తేదీన ఇక్కడినుంచి బయలుదేరి వెళ్లి 12 వ తేదీకి తిరిగివస్తారు.

పండిట్ నెహ్రూవద్దకు రాయబారం

తంతి. తపాలాశాఖ ఉద్యోగుల నిర్ణయం

అంబాలా, అక్టోబర్ 9—
[illegible] సమ్మెచేయడంపై నిర్వహించబడిన బ్యాలట్‌లో పాల్గొన్నందుకుగాను సస్పెండుచేయబడిన 52 మంది పనివారలను తిరిగి పనిలోకి తీసుకొనవలసిందని కోరడం నిమిత్తం పండిట్ నెహ్రూ వద్దకు రాయబారం వెళ్ళిన అఖిల భారత తంతి తపాలా శాఖ పనివారల సంఘం మహాసభ నేడు ఏకగ్రీవంగా తీర్మానించింది. సంఘాధ్యక్షుడు శ్రీ వి. వి. తులసీరామ్ రాయబారవర్గానికి నాయకత్వం వహిస్తాడట.

డిస్మిస్‌లో వుంచబడిన మాజీ ఉద్యోగులను యథాస్థానాలలో నియమించాలని మహాసభ తీర్మానించింది కూడా.

అమ్మన్, జోర్డాన్, అక్టోబర్ 8—
... స్పెయినుతో ఒక మైత్రి ఒడం...

మిత్రరాజ్య సమితిలో ఇండియా వైఖరికి ఐన్‌స్టీన్ హర్షం

న్యూయార్క్, అక్టోబర్ 9—
మిత్రరాజ్యసమితిలో ఇటీవల ఇండియా అనుసరిస్తున్న విధానాన్ని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన శాస్త్రవేత్త ప్రొఫెసర్ ఐన్‌స్టీన్ హర్షించినట్టుగా ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నారు.

వేదాంత తత్వవేత్తగా, గణితశాస్త్ర పారంగతుడుగా ప్రపంచం మొత్తంమీద ప్రసిద్ధిగాంచిన ప్రొఫెసర్ ఐన్‌స్టీన్‌తో మిత్రరాజ్యసమితిలోని ఇండియా శాశ్వత ప్రతినిధి శ్రీ బి. యన్. రావు కలుసుకొని రెండుగంటలసేపు మాట్లాడారు.

ఈ సందర్భంలో జనరల్ అసెంబ్లీలో కొరియా భవితవ్య తీర్మానంపై ఇండియా వోటు చేయకుండావుండడం అత్యంత సమంజసమైనదని, కొరియా సమస్యపట్ల పండిట్ నెహ్రూ అవలంబించిన వైఖరి హర్షనీయమైనదని ప్రొఫెసర్ ఐన్‌స్టీన్ తన అభిప్రాయాన్ని వెల్లడించినట్టు తెలుస్తున్నది.

కొరియాలో విజయం పొందినట్టు హర్షనాదాలు చేయడానికి ఇంకా తగు జాగ్రత్త అవసరమని భావించబడుతున్నా, కొరియా యుద్ధరంగంలో ఆకస్మిక సంఘటనలు సంభవించగల ... హెచ్చరించబడు ... రాజకీయంగా మిత్రరాజ్య సమితి గెలిచిందనే ... ఆందరిలోను కానవస్తున్నది.

మిత్రరాజ్యసమితి దర్బారులో సర్వసాధారణంగా అమెరికాను, ముఖ్యంగా జనరల్ మెకార్థర్‌ను కమ్యూనిస్టు దేశాలు దుయ్యబట్టినవి. అయినప్పటికీ, మిత్రరాజ్యసమితిలోని మెజారిటీ కొరియాలో దుర్యగ్రెకొనేందుకుగాను అమెరికాకు, జనరల్ మెకార్థర్‌కు "పచ్చలైట్" చూపించినవి.

మిత్రరాజ్యసమితికి ఇతోధిక ప్రాబల్యం

ప్రపంచంలో ఏ మూలనైనా దురాక్రమణ జరిగిన 24 గంటలలోగా దానిని ప్రతిఘటించగలట్టుగా మిత్రరాజ్యసమితికి శాశ్వత శాంతిసైన్యం ఏర్పాటు చేసే విషయమై ముఖ్యంగా ఇప్పుడు మిత్రరాజ్య సమితి దృష్టి కేంద్రీకరించబడివున్నది.

తాను ప్రతిపాదించిన ప్రణాళికలో ప్రాథమిక సూత్రాలకు భంగకరంగా లేనంతవరకు సవరణలకు తన సంసిద్ధతను అమెరికా తెలియజేసింది.

బహుశా ఈసారి అమెరికాను ఇండియా సమర్థించవచ్చు. పాశ్చాత్యరాజ్యాలు అనేకం మిత్రరాజ్యసమితికి శాశ్వత సైన్య నిర్మాణానికి సుముఖత్వాన్ని వెల్లడించినవి.

ఈ సమస్యపై రోగడ చిలీ ప్రతిపాదించిన తీర్మానంకంటె అమెరికన్ ప్రతిపాదనయే ఉత్తమంగా వున్నది.

మొత్తంమీద కొరియా సమస్య అమెరికా విజయంపైనే చాలావరకు ఆధారపడి వుండవచ్చు.

యుద్ధానికి రష్యా 1960 వరకు సిద్ధం కాలేదట

న్యూయార్క్, అక్టోబర్ 9—
ప్రపంచ రాజ్యాలలో యుద్ధ విమానాలు, టాంకులు, సబ్‌మెరీన్‌లు అధికంగాగల రాజ్యం సోవియెట్ రష్యా అయినప్పటికీ తాము ప్రస్తుతంలో యుద్ధానికి తయారుగా లేమని రష్యనులు తలపోస్తున్నారు. అందుచేత, ఆసియాలో అయినా సరే, యూరప్‌లో అయినాసరే, మరే ప్రాంతంలో అయినా సరే యుద్ధంతో రష్యాకు జోక్యంలేకుండా తప్పించుకొడానికి స్టాలిన్ ప్రయత్నించగలడు.

రష్యన్ సమస్యలపై కూలంకష పరిజ్ఞానంగల అమెరికన్ ప్రముఖులలో ఒకరైన ఎడ్వర్డ్ రేమండ్ "యునైటెడ్ నేషన్స్ వరల్డ్" పత్రిక అక్టోబర్ సంచికలో వ్రాశారు. 1960 నాటికి రష్యా యుద్ధానికి సిద్ధం కాగలదని స్టాలిన్ అంచనా వేసుకున్నాడని కూడా ఇతడు పేర్కొన్నాడు. (గ్లోబ్)

ఇండియా, పశ్చిమ జర్మనీలమధ్య వాణిజ్యం

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 9—
ఇక్కడ ఆరురోజులుగా పశ్చిమ జర్మనీ, ఇండియా ప్రభుత్వ ప్రతినిధుల మధ్య జరుగుతున్న వాణిజ్య సంభాషణలు నేడు విజయవంతంగా ముగిశాయి. ఈ ఉభయ దేశాలమధ్య పరస్పర వాణిజ్యాలు పరిస్థితి ఇకటాగా అభివృద్ధిపొందగలదని అభిజ్ఞవర్గాలలో భావించబడుతున్నది.

శ్రీ సి. దేశముఖ్

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 9—
ఇండియా ఆర్థికమంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ అక్టోబర్ 13 వ తేదీన ఇక్కడికివచ్చి, 15 వ తేదీన ఇక్కడినుంచి ఢిల్లీ వెళతారు.

అంబోయినా దీవిలో పెద్ద భూకంపం

జకార్తా, అక్టోబర్ 9—
అంబొనీస్ తిరుగుబాటుదారులతో ఇండొనీసియా సైన్యాలు పోరాడుతున్న అంబోయినా దీవిలో నేటి ఉదయం ఒక బలమైన భూకంపం సంభవించింది.

70 అడుగుల ఎత్తువరేది, సముద్రపు తరంగాలు దీవి తీర ప్రాంతాలను ఊడిచిపెట్టాయట. కాని, ఇంతవరకు నష్టాలను గురించిన వివరాలు తెలియరాలేదు.

ఈ భూకంపం గురించి బొంబాయిలోని కొలాబా అబ్జర్వేటరీ, బోస్టన్‌లోని వెస్టన్ కేంద్రాలు ముందుగానే సూచించాయి.

దొంగకు మరొక దొంగ తోడు

కేప్ రాష్ట్రంలో వర్ణజా[తి]వారి ప్రాతినిధ్యంపై మలాన్, హావెంగాలమధ్య ఒడంబడిక జరిగిందట

ప్రెటోరియా, అక్టోబర్ 9—
దక్షిణాఫ్రికా యూనియన్ పార్లమెంటులో కేప్ రాష్ట్రంలోని శ్వేత, శ్వేతేతర జాతులకు ప్రత్యేక ప్రాతినిధ్యం యివ్వడం విషయమై ప్రధాని డాక్టర్ మలాన్‌కు, ఆఫ్రికానర్ పార్టీ నాయకుడు, ఆర్థిక మంత్రి అయిన మిస్టర్ హావెంగాకు మధ్య ఒడంబడిక కుదిరినట్టు తన రాజకీయ విలేకరి పంపిన వార్తను, "క్యాంప్ డెయిలీ మెయిల్" పత్రిక నేడు ప్రకటించింది.

[illegible] కేప్ రాష్ట్రానికి ... శ్వేతేతర జాతులకు ప్రత్యేక ప్రాతినిధ్యం ... సమస్య జరుగుతున్న సంభాషణలకు సంబంధించి వెలువడే అనధికార వార్తలు, బయలుదేరే వదంతులకు ఎట్టి ప్రాముఖ్యం యివ్వవలదని నేటిరాత్రి ప్రధాని మలాన్, ఆర్థిక మంత్రి హావెంగా కూడా ఒక సంయుక్త ప్రకటనద్వారా ప్రజలకు హెచ్చరిక చేశారు.

"క్యాంప్ డెయిలీ మెయిల్" విలేకరి ఇంకా క్రిందివిధంగా వివరించారు:

"ప్రత్యేకంగా తయారుచేయబడగల నల్లజాతుల వోటర్ల పట్టికలో పేర్కొనబడే వోటర్లు అసెంబ్లీకి, సెనేట్‌కు, కేప్ రాష్ట్రం లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు తమ తరఫున శ్వేతజాతీయులను ప్రతినిధులుగా ఎన్నుకోడానికి ... వచ్చే పార్లమెంటు సమావేశంలో ... చట్టాన్ని సవరించవేయడానికి రెండు పక్షాల నాయకులు కూడా సమ్మతించారు.

నిన్న గురువారంనాటిరాత్రి జరిగినరహస్య ...లో డాక్టర్ మలాన్ మిస్టర్ హావెంగాల ఒడంబడిక కుదిరింది. ఆ మర్నాడు ఈ ... గురించి ... ఆర్థిక శాఖామంత్రి మిస్టర్ ... కేప్ ... పార్టీ కార్యవర్గ సభ్యుడు, న్యాయవాది ... మిస్టర్ స్టీఫెన్ నెయూ కలిసి ...

"ఈ ఒడంబడిక ... ఆమిత ప్రాముఖ్యం వున్నా దానికేమీ సందేహం లేదు."

బీదర్ జిల్లాలో తిండి కరవు

హుటాహుటిగా 4,000 బస్తాల ధాన్యం రవాణా

సికిందరాబాద్, అక్టోబర్ 10—
ఆహారధాన్యాల కొరత మిక్కుటంగా వున్న బీదర్ జిల్లాకు నిజాం ప్రభుత్వం నేడు 4,000 పల్లాల (బస్తాల) ఆహారధాన్యాలు హుటాహుటిగా రవాణా చేసిందని తెలుస్తున్నది.

ఈ జిల్లాలో ఆహార పరిస్థితి భయానకంగా లేనప్పటికీ, ఎవరూ ఆహార ధాన్యాలు లేక దిక్కుపడకుండా అధికారులు తగు చర్యలు తీసుకున్నారు. ఇప్పుడు పంపినధాన్యం నవంబర్ మధ్యవరకు సరిపోతుంది.

ఇండియా ప్రభుత్వం కేటాయించిన 12,000 టన్నుల ధాన్యం అందేవరకంలో సంస్థానంలోని ఆహారపు ధాన్యాల నిల్వలు రెండు నెలలవరకు సరిపోగలవు.

వచ్చే నవంబర్ నెలకు కేటాయించిన ధాన్యం ఎంతో తెలీదు. కాని, బహుశా 10,000 టన్నులకు తక్కువ వుండదని తెలుస్తున్నది.

ఈ ధాన్యంతోను, ధాన్య సేకరణవల్ల లభించే ధాన్యంతోను సంస్థానం ఈ సంవత్సరం గట్టు పరిస్థితిని దాటగలదని భావించబడుతున్నది.

శ్రీ మోరే విడుదల

నిషేధకర చర్యలు కారణంగా రోగడ అరెస్టు చేయబడ్డ ఔరంగాబాద్ జిల్లా నిమ్నజాతి సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బి. ఎస్. మోరే నిజాం ముఖ్యమంత్రివద్దకు రాయబారం పంపడం కారణంగా విడుదల చేయబడ్డారు.

బాబూ టాండన్‌కు ఢిల్లీలో పౌరసన్మానం

... అక్టోబర్ 10—
కాంగ్రెస్ ... అలా పురుషోత్తమ దాస్ టాండన్ ... నెహ్రూ ఇక్కడికి వచ్చారు. కాంగ్రెస్‌... తిరావు మున్సిపా... లో ఆయనకు ... వారు ... సత్కార ... ప్యాలెస్ ... 'సిసిమ' ఆజాద్ మైదా... ఏర్పాటు చేసింది.

పరిశ్రమలకు ప్రభుత్వ ఆర్థిక సహాయం

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రశ్నలు

మద్రాసు, అక్టోబరు 10—
పరిశ్రమలకు ఆర్థికసహాయం ప్రభుత్వం సరాసరిగా చేయాలా లేక రాష్ట్ర పారిశ్రామిక ఆర్థిక సహాయ సంస్థ ద్వారా జరగాలా అనేవిషయం ప్రస్తుతం ఆలోచనలో వున్నదని, అవసరమైతే దానిని గురించి త్వరలో ప్రకటన జరగగలదని పరిశ్రమల మంత్రి శ్రీ పెరుమాళ్‌స్వామిరెడ్డిగారు నేడు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో చెప్పారు.

ఒకే పరిశ్రమకు, పారిశ్రామిక ఆర్థికసహాయ సంస్థ, ప్రభుత్వం సహాయం చేయకుండా వుండటానికి తగిన ఏర్పాట్లు జరగాలని సభ్యులు సూచించగా అలాంటి ప్రమాదంగాని అవకాశం లేదన్నారు.

ఈ విషయంలో పరిశ్రమల బోర్డువారు కొన్ని సూచనలు చేశారని వాటిని ప్రభుత్వం పరిశీలిస్తున్నదనికూడా చెప్పారు.

మద్రాసుకు ధనసహాయం

మద్రాసు, అక్టోబర్ 10—
ముందు చాలా పెద్ద పెట్టుబడులు అవసరమై మున్ముందు మంచి ఆదాయం యివ్వగల ప్రణాళికలను అమలుపరచడానికి కొంత ధనసహాయం చేయవలసిందని రిజర్వుబ్యాంకి గవర్నర్ శ్రీ బి. రామారావుగారిని ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేడు అ... అన్ని రాష్ట్రాలు తలపెట్టే పెట్టుబడి ... ధనసహాయం చేయడమే రిజర్వు... ముఖ్యమని ఆయన వెల్లడించినట్లు తెలుస్తున్నది.

ఉత్తర కొరియన్ సైన్యాల ప్రతిఘటన ఫలితంగా అమెరికన్ పురోగతి బంద్

టోకియో, అక్టోబర్ 9—
అమెరికన్ సైనికులు 38 వ అక్షాంశరేఖ మధ్యభాగం లోపలకు రెండున్నర మైళ్ల దూరం ముందడుగు వేసిన తరువాత ఉత్తర కొరియన్ సైనికులు మహోగ్ర ప్రతిఘటనచేసిన ఫలితంగా, అమెరికన్‌ల పురోగమనం బంద్ అయింది.

ఉత్తర కొరియాలో ప్రవేశించిన ప్రథమ అమెరికన్ అశ్వికదళానికి సహాయంగా పెద్ద మిత్రరాజ్య సైన్యాల కాన్వాయ్ దళాలు, శతఘ్నులు వెళ్ళాయి. గతవారం యుద్ధంలో ప్రతిష్టంభన యేర్పడినప్పుడు ఉత్తర కొరియన్‌లు నిర్మించుకున్న బలీయ రక్షణశ్రేణులను విచ్ఛేదించడానికి ఈ అదనపు సైన్యాలు రేపు వుదయం యుద్ధరంగానికి వెళ్ళగలవట.

సరిహద్దుకు 80 మైళ్ళలోపలగల కొరియా తూర్పుతీరంలో కీలక నౌకాశ్రయం వన్‌సాన్ వద్ద కూడా ఉత్తర కొరియన్‌లు నేడు తీవ్ర ప్రతిఘటన చేస్తున్నారు.

దక్షిణ కొరియన్‌లు తూర్పుతీరంలో 120 మైళ్ళు పురోగమనం జరిపిన పిమ్మట, నేటి రాత్రి వన్‌సాన్ శివార్లపై ముట్టడి జరిపారు.

వన్‌సాన్ వద్ద, 38 వ అక్షాంశరేఖ మధ్యభాగంవద్ద వున్నవే, ఉత్తర కొరియన్‌ల తుది రక్షణ శ్రేణులని అంటున్నారు.

తూర్పు తీరంలో చిన్నాంపోనుంచి నిన్నటివరకు 70 మైళ్ళ పొడవున ఉత్తర కొరియన్ సైన్యాలు కేంద్రీకరించబడినవని మిత్రరాజ్య వైమానికులు వార్తలు తెచ్చారు. మిత్రరాజ్య సైన్యాలు ఒకవేళ పశ్చిమతీరాన దిగినప్పటికీ ప్యాంగ్‌యాంగ్‌కు ప్రమాదంరాకుండా చేసుకోడానికి ఉత్తర కొరియన్‌లు ఈ జాగ్రత్తలు వహించారట.

"శరణాగతి అవుతారా? మీ సైన్యాల్ని నాశనం చెయ్యమన్నారా?" అంటూ జనరల్ మెకార్థర్ చేసిన తాజా హెచ్చరికను కూడా ఉత్తర కొరియన్‌లు ఇంతవరకు పెడచెవిని పెట్టారు.

అమెరికన్ సైన్యాలు 38 వ అక్షాంశరేఖను [illegible] సమయంలో ఒక అసోసియేటెడ్ సైనిక కార్యాలయం ప్రతినిధి, కొరియా యుద్ధం ఈ నెలాఖరుకు సమాప్తం కాగలదన్నారు.

ఉత్తర కొరియన్‌లు [illegible] కాగల రీతిగా జనరల్ మెకార్థర్ ఒకటి. [illegible] అకస్మికంగా ముట్టడులు జరపవచ్చునని భావించబడుతున్నది.

జనరల్ మెకార్థర్ "శరణాగతి హెచ్చరికకు" సమాధాన మన్నట్టు ఉత్తర కొరియనులు ఆకస్మికంగా ప్రతిఘటన ప్రారంభించారు.

ప్రథమ అమెరికన్ అశ్విక దళానికి తూర్పుగా వున్న మరొక అమెరికన్ సైన్యం హ్యేదన్‌లో పోరాటం జరుపుతున్నది. ఈ పట్టణం 38 వ అక్షాంశరేఖ లోపల ఎనిమిది మైళ్ల దూరంలో వుంది.

వన్‌సాన్ పొలిమేరలపై ముట్టడులు జరుపుతున్న దక్షిణ కొరియన్‌లు నగరంలో ప్రవేశించారనీ, ఉత్తర కొరియన్‌లు నగరాన్ని విడిచి పారిపోతున్నారనీ కూడా వార్తలు వచ్చాయి. కాని, ఇవి ఇంతవరకు ధ్రువపడలేదు.

వన్‌సాన్ అనేక రహదారులకు జంక్షన్. అందుచేత ఇది దక్షిణకొరియన్‌ల వశమైనట్లయితే మెకార్థర్ సైన్యాలు తూర్పు, దక్షిణ దిశలనుంచి ప్యాంగ్‌యాంగ్‌పై ద్విముఖ దండయాత్ర జరపడానికి వీలుకాగలదు.

...యంలోనే ఉత్తరకొరియన్‌లు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు.

జనరల్ మెకార్థర్ హెచ్చరిక టోకియో, సోల్ రేడియోలనుంచి బ్రాడ్‌కాస్టు చెయ్యబడిన 11 గంటలపిమ్మట జరిగిన ప్యాంగ్‌యాంగ్ బ్రాడ్‌కాస్ట్‌లో మెకార్థర్ హెచ్చరికగురించి ప్రస్తావన కూడా చెయ్యబడలేదు. పైగా, అమెరికన్ సైన్యాల వెనకభాగాలలో ఉత్తర కొరియన్ గెరిల్లా సైనికులు తీవ్రంగానిబ్బంధించారని అది పేర్కొన్నది.

నిన్న ప్యాంగ్‌యాంగ్‌పై ఒక అమెరికన్ విమానం పడగొట్ట బడినదని కూడా దానిలో పేర్కొనబడింది.

"శరణాగతి" హెచ్చరికకు ఉత్తరకొరియనుల అలక్ష్యం

టోకియో, అక్టోబర్ 9—
ఉత్తరకొరియన్‌లు శరణాగతి కావలసిందని మెకార్థర్ చేసిన హెచ్చరికను ప్యాంగ్‌యాంగ్ రేడియో పెడచెవిని పెట్టింది. ప్యాంగ్‌యాంగ్ రేడియోనుంచి బ్రాడ్‌కాస్ట్ జరుగుతున్న సమ...

చైనాప్రభుత్వం వైఖరి

ఇంకా వెల్లడి కాలేదట

పెకింగ్, అక్టోబర్
కొరియా యుద్ధం తాజా పరిస్థితులపట్ల ప్రభుత్వం ఎట్టి అభిప్రాయాన్ని వెల్లడించకుండా మౌనం వహించింది. 38 వ అక్షాంశరేఖను తనసైన్యాలు దాటివెళ్ళాలని జనరల్ మెకార్థర్ ఉత్తరువుచేసి ఇప్పటికి రెండురోజులైనప్పటికీ, పెకింగ్ అధికారులు అభిప్రాయాన్ని [illegible]ంగా వుంచబడ్డాయని. పెకింగ్‌లోని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నారు.

కొరియాయుద్ధ పరిస్థితిగురించి ఉన్నత ప్రభుత్వాధికారు లెవరు కూడా చర్చించడానికి ఇష్టపడటంలేదు. ఉత్తర కొరియన్‌ల సహాయానికై బలీయమైన చైనా సైన్యాలు వెళ్ళనవనే ప్రబలవదంతులు ఎంతవరకు నిజమో తెలుసుకొనడం కూడా అసాధ్యంగా వుంది.

పెకింగ్‌లోని ఉత్తర కొరియన్ రాయబారి కార్యాలయం వారు కూడా ఒక్కమాట అయినా చెప్పడంలేదు.

కొరియాయుద్ధ వార్తలను పెకింగ్‌లోని చైనీస్ భాష పత్రికలు ప్రచురించడంలేదు. కాని, మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ఆమోదించబడిన ఎనిమిది రాజ్యాల తీర్మానాన్ని అవి గట్టిగా విమర్శిస్తున్నాయి.

కమ్యూనిస్టు ప్రభుత్వం పత్రిక "పీపుల్స్ డెయిలీ" క్రింది విధంగా వ్రాసింది:—

"కొరియన్ ప్రజలు వీరోచితంగా చివరివరకు పోరాటం సాగించగలరు. దురాక్రమణ పరులను ప్రతిఘటించడంలో 47 కోట్ల చైనా ప్రజలు కొరియన్ సోదరుల అండను వుండగలరు."

శ్రీనగర్‌కు వరదప్రమాద నివారణ

శ్రీనగర్, అక్టోబర్ 9—
శ్రీనగర్‌కు వరద ప్రమాదాన్ని అరికట్టే నిమిత్తమై పంచవర్ష ప్రణాళిక ప్రకారం నిర్మించబడుతున్న వరద కట్టనిర్మాణం ప్రారంభమైంది.

శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు రాజమండ్రి



మాయొక్క ప్రసిద్ధములగు 250 రకముల మందులను, అనుభూత మందులను, గ్రంథములను మావద్దను, మా ఏజంట్లు అందరివద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును. 15 రోజులకు సరిపోవు 8 డా. సీసా 1-8 రు. 3-0-0 లు.

N.B.— [illegible]

NOREXA
Watches
Offer Outstanding Value
at popular prices

Ref. No. 7204
Rolled gold stainless steel back 15 Jewels, at Rs.100/

★ అద్భుతమైన రీతి.
★ ఉన్నతమగు కాలము తెలియచేయుట.
★ శ్రేష్ఠమైన స్విట్జర్లాండు దేశపు పనితనం

Trust Awco It's Tested
Guaranteed three years
ASSOCIATED WATCH CO. LTD.
P. O. BOX 3157.
BOMBAY

మదరాసు కార్పొరేషన్ సైదాపేట
రజాక్ మార్కెట్టు రుసుములు
వసూలుచేయు

వేలం నోటీసు

సైదాపేటలో కార్పొరేషన్ కూరగాయల మార్కెట్టులో టెంపరరీ స్టాల్సు రుసుములు 1-11-50 నుండి 31-3-51 వరకు వసూలు చేయగల హక్కులను, రిప్పన్ బిల్డింగ్సు రివిన్యూ ఆఫీసరు ఆఫీసువద్ద 1950 సం॥ అక్టోబరు 16 వ తేదీ సాయంత్రం 3 గంటలకు బహిరంగమైన వేలం వేయబడును.

ఇతర వివరములకు, షరతులకు కార్పొరేషన్ రివిన్యూ ఆఫీసరువారికి దరఖాస్తు పెట్టుకొన వచ్చును.

రిప్పన్ బిల్డింగ్సు మదరాసు 6-10-50 } యస్. ఇ. డి. మాసిలామణి కమీషనర్-ఇన్-చార్జి.

ప్రకటన

గుంటూరు తాలూకా మాదల్ల గ్రామములో బోర్డు పారిశ్రామిక పాఠశాలయున్నది. తెనాలి తాలూకా పెద్దపూడి గ్రామములో "శ్రీ చదలవాడ కుటుంబ జాతీయ బోర్డు పారిశ్రామిక పాఠశాల" లో యున్న పనిజేయుటకు యోగ్యతగల ఉపాధ్యాయులు (Instructors) ఏవుణతగల పనివారు ఈ దిగువ నుదహరించినవారికి 16-10-50 వ తేదీ లోపుగా దరఖాస్తులు పంపుకొనవచ్చును.

బోధనా విషయములు — తరిఫీదు కాలము.

1. కొయ్యపని:— పీటలు, కుర్చీలు తయారుచేయుట, వడ్రంగము (ప్రధానము) పేముపని, గుండీలు వగైరా తయారుచేయుట (అనుబంధముతో) 4 సం॥లు
2. రాతి చెక్కుడు పాలిష్ చేయుట (ప్రధానము) రాతితో, సిమెంటుతో విగ్రహములు తయారుచేయుటయు వస్తువులు (అనుబంధముతో) 3 సం॥లు
3. అల్యూమినియము లోహముతో పాత్రలు, పోతపోయుట లేక తయారుచేయుట. 2 సం॥లు
4. కుట్టుపని. దుస్తులు తయారుచేయుట (ప్రధానము) కుషన్లు తేసుపని. (అనుబంధముతో) 2 సం॥లు
5. మోటారుబండ్లు వగైరా నడపుట (Driving) (ప్రధానము) యినుప కమ్మరము. (అనుబంధముతో) 1. సం॥లు
6. వస్త్రు, రాగి, ఇత్తడితో, పనిముట్లు తయారుచేయుట. 1. సం॥లు

విద్యా విషయక, టెక్నికల్ యోగ్యతలు, వయస్సు, కులము, వివరములు తమ దరఖాస్తులలో తెలుపవలెను. గవర్నమెంటు పారిశ్రామిక పాఠశాలలో అమలులోనున్న వేతనములుగాని, లేక పారిశ్రామిక డిపార్టుమెంటు వారిచే నిర్ణయించబడు జీతములు, అలవెన్సులు దరఖాస్తుదారుల యొక్క లోగడ అనుభవము, యోగ్యతలు ననుసరించి యివ్వబడును. యెక్కువ నిపుణత్వము యోగ్యత గలవారు ప్రప్రథమములో నియామకము చేయబడుదురు.

విద్యార్థులు యేయే తరగతులలో చేరదలచుకున్నది, కులము, వృత్తి, వయస్సు, విద్యా యోగ్యతల వివరములతో వారి దరఖాస్తులు కూడ 16-10-50 తేదీలోపుగా పెట్టుకొనవలయును. బోధనావిషయముల తరిఫీదు కాలపరిమితి మదరాసు పారిశ్రామిక శాఖాధికారుల తుది నిర్ణయమునకు లోబడియుండును.

యితర గ్రామములనుండి వచ్చు బీద విద్యార్థులకు భోజన వసతులు ఏర్పాటు చేయబడును.

గుంటూరు జిల్లా బోర్డు ఆఫీసు, తేదీ.7-10-50 } (సం॥) వల్లూరి రామయ్య, అధ్యక్షుడు.

ప్రకటన

...ట్నం జిల్లా నెల్లిమర్లలో మా దిన ...ంధ్ర ప్రభ, ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ...ంట్లు కావలెను.

మేనేజరు, ఆంధ్ర ప్రభ.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1950 అక్టోబరు 11, బుధవారం

మండల్ రాజీనామా

"తూర్పు బెంగాలునుంచి హిందువులు యావన్మందిని తరిమివేసే ఉద్దేశంతోనే తూర్పు బెంగాలు మంత్రివర్గమేమి, ముస్లింలీగునాయకులేమి బుద్ధిపూర్వకంగా కొన్ని విధానాలను అవలంబిస్తున్నారని ఇదివరకు నేను మీతో చెప్పివున్నాను. హిందువులను పీల్చి పిప్పిచేసి పాకిస్థాన్‌నుంచి వెడలతరిమే విధానం పశ్చిమ పాకిస్థాన్‌లో సంపూర్ణంగా ఫలించింది. తూర్పు పాకిస్థాన్‌లో పూర్తికావస్తున్నది.

"విభజన జరిగిన తరువాత పశ్చిమ పంజాబులో వుండిపోయిన షెడ్యూల్డ్ జాతిప్రజలు దాదాపు లక్షమందిలో అత్యధిక సంఖ్యాకులు ఇస్లాంమతంలోకి మార్చివేయబడ్డారు. ముస్లిములచే అపహరించబడిన కొందరు షెడ్యూల్డ్ జాతి బాలికల గతి ఏమైనదని ఆ శాఖకు సంబంధించిన ఒక అధికారిని ప్రశ్నించగా 'అచూతులు (షెడ్యూల్డ్ జాతి ప్రజలు) హిందువులు కారు' అని అతడు సమాధానం ఇచ్చాడు.

"ఇండియా, పాకిస్థానుల మధ్య ఏర్పడివుండే అనేక సమస్యలను, సంఘర్షణలను పరిష్కరించడానికి గాను అనుకూల వాతావరణం కల్పించేటందుకే ఢిల్లీ ఒడంబడిక ఉద్దేశించబడింది. కాని, పాకిస్థానంలోనూ, ఇతర దేశాలలోనూ, మతద్వేష ప్రచారం, ఇండియాపై విరుద్ధ ప్రచారం విశృంఖలంగా సాగిపోతున్నవి. పాకిస్థానం అంతటా ఇటీవల జరపబడిన 'కాశ్మీర్ దినోత్సవం' ఈ విద్వేష ప్రచారానికి ప్రబల నిదర్శనం."

"హిందువులపై ఆర్థిక బహిష్కరణం; హిందువుల ఇండ్లను మొత్తంగా వశపరచుకొని వారికి ఇంటి బాడుగలనైనా ఇవ్వకపోవడం; హిందువుల విద్యకు ఆటంకం కల్పించడం; హిందువుల మనుగడ వారి సంరక్షణకు ఉపద్రవకారులు "అన్సారుల" ప్రవర్తన, తూర్పు బెంగాలునుంచి హిందువులు పారిపోవడానికి పై వివరించినవి కొన్ని ముఖ్య హేతువులు."

"పాకిస్థాన్‌లో పౌరహక్కులనేవి పూజ్యం. ప్రభుత్వంపైన ఏవిధమైన విమర్శగాని, మరొక రాజకీయపక్ష నిర్మాణంగాని ఎంతమాత్రం సహించబడదు."

• • •

పైన ఉల్లేఖించిన వాక్యాలు పాకిస్థాన్‌యెడల అనుమానం, అసహనం కనబరిచే ఏ హిందూమహాసభ నాయకుడో ఆడినవి కావు. పాకిస్థాన్ ప్రజల చిత్తవృత్తులను గాని, పాకిస్థాన్ ప్రభుత్వ పరిపాలనా విధానాలను గాని చక్కగా గుర్తించలేని ఏ సామాన్య పౌరుడి నోటనో వెలువడిన మాటలు కావు.

పాకిస్థాన్ పుట్టింది మొదలుకొని నిన్నా నేటివరకు పాకిస్థాన్ ప్రభుత్వంలో న్యాయ, కార్మిక శాఖల మంత్రిపదవిని చలాయించిన వాడు, పాకిస్థాన్ నిర్మాత మహమ్మదాలీ జిన్నాకు నమ్మినబంటు, పాకిస్థాన్ మంత్రివర్గంలో ఒక్కగాను ఒక్క హిందువు, శ్రీ జోగేంద్రనాథ మండల్ తన మంత్రిపదవికి రాజీనామా దాఖలు చేస్తూ పాక్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖానుకు వ్రాసిన లేఖలోని కొన్నిభాగాలే పై నుదహరించినవి.

యుద్ధమప్పుడు సంయుక్త బెంగాల్ మంత్రివర్గంలో ఖ్వాజా నాజిముద్దీన్‌తోబాటు బెంగాలు మంత్రివర్గంలో పనిచేసి, ఇండియా విభజనకు పూర్వం, అనంతరం కూడా ముస్లిం లీగుతో కలిసి పనిచేసిన హిందువు శ్రీ జోగేంద్రనాథ ... ముస్లిం లీగుతో ... ... వ్వాలు పట్టు

అలాంటి పాకిస్థాన విశ్వాస పాత్రుడికి, జిన్నా భక్తితత్పరుడికి చివరకు ఇంతటి ఆశాభంగం కలిగిందంటే పాకిస్థాన్ పరిపాలనా విధానాలపై, పాకిస్థాన్ నాయకుల రుజువర్తనపై అంతకంటె తీవ్రమైన అభిశంసన వేరే ఏమి ఉంటుంది?

ఎంతటి నిరాశతో, ఎంతటి హృదయావేదనతో శ్రీ మండల్ పై లేఖను పాక్ ప్రధానికి వ్రాసినాడో ఈ క్రింది వాక్యాలనుబట్టి గ్రహించవచ్చు: "అహర్నిశలు దీర్ఘకాలం ఎంతో తీవ్రసంఘర్షణకు లోనై, చిట్టచివరకు ఈ నిర్ణయానికి వచ్చినాను. హిందువులు జీవించడానికి పాకిస్థాన్‌లో తావులేదు. హిందువులు చివరకు మహమ్మదీయులలో కలిసిపోయైనా పోవాలి, లేదా అంతరించాలి. ఇంతే తప్ప వారి భవిష్యత్తుకు మరి మార్గం లేదు."

తూర్పు బెంగాలులో తాము స్వయంగా పర్యటన చేసి వచ్చిన పిమ్మట అప్పటి హిందువుల కడగండ్లనుగురించి శ్రీ మండల్ సాధికారంగా వెల్లడించిన వివరాలు వాటికి బాధ్యతగల ఏ ప్రభుత్వానికి గాని సిగ్గుచేటు.

ఢిల్లీ ఒడంబడికకు పూర్వం పాకిస్థాన్ ప్రభుత్వ విధానాలు, లీగు నాయకుల చర్యలు ఏ విధంగా ఉండినప్పటికీ, ఆ ఒడంబడికను అనుభవంలోకి తేవడంలో పాక్ నాయకులు చిత్తశుద్ధిని కనుపరుస్తారనీ, పాకిస్థాన్‌లోని హిందువుల హృదయాలలో విశ్వాసాన్ని నెలకొల్ప గలుగుతారనీ, తద్వారా ఇండో-పాకిస్థాన్ సంబంధాలు సమరసమైన ధోరణిలో వచ్చునని ఆశించినవారు లేకపోలేదు. అట్టి ఆశావాదులకు శ్రీ జోగేంద్రనాథ మండల్‌గారి ... మాత్రమే గాక, ... ఉంది.

పాకిస్థాన్ ప్రభుత్వం మైనారిటీలపట్ల అవలంబిస్తున్న పాశవిక విధానాన్ని భారతప్రభుత్వం ఇండియాలోని ముస్లిములయెడల అనుసరించకపోవచ్చు. కాని, పాకిస్థాన్ తన అవివేకంచేత, ఒక్క రొక్కడుగా ఇండియాలోని మిత్రులందరను పోగొట్టుకుని తుదకు ఇండియా సద్భావాన్ని, ప్రపంచసానుభూతిని కూడా కోల్పోవడం తథ్యం.

ఇండియా పౌరస్వత్వం బిల్లు

కొన్ని విశేషాల వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 9.— ఇండియా పౌరస్వత్వం బిల్లు ప్రస్తుతం కేంద్రప్రభుత్వం పరిశీలనలోవుంది. ప్రకారం ఇండియా పౌరస్వత్వం పొందడానికి మూడు ముఖ్య షరతులు నిర్ణయించబడినవి.

పుట్టుక, వంశపారం పర్యగావచ్చే హక్కు, దేశస్థుడుగా ప్రభుత్వంచే గుర్తించబడటం; రిజిస్ట్రేషన్ అనేవేఇవి.

నూతన రాజ్యాంగంలో పేర్కొనబడని తరగతి పౌరులకు సంబంధించేదిగా అసలు ఈ బిల్లు తయారుచేయబడింది. ఇండియాలో జన్మించిన లేదా నూతన రాజ్యాంగం అమలులోనికి వచ్చిన తరువాత 21 సంవత్సరాల వయస్సు వచ్చినవారికి ఈ బిల్లుద్వారా పౌరస్వత్వం సిద్ధిస్తుంది. నూతన రాజ్యాంగంలో ఇది పేర్కొనబడలేదు.

భారతీయులు కాని మహిళలు, భారతీయులను వివాహం చేసుకున్న సందర్భంలో వారికి రిజిస్ట్రేషన్‌ద్వారా పౌరస్వత్వ ప్రతిపత్తి కలిగించడానికి ఈ బిల్లులో ఏర్పాటుచేయబడింది.

నూతన రాజ్యాంగంలో పేర్కొనబడిన కాలపరిమితి తర్వాత పాకిస్థాన్ నుంచి ఇండియాకు వచ్చిన కొన్నితరగతుల శరణార్థులకుకూడా పౌరస్వత్వవసతి కలిగించబడుతున్నదట.

రిజిస్ట్రేషన్ ద్వారాను, ప్రభుత్వం గుర్తించడం వల్లను పౌరస్వత్వం కలిగించబడిన వారి పౌరస్వత్వాన్ని తొలగించడానికి స్థానికాధికారులకు అధికారం యివ్వబడింది.

విదేశభారతీయులు తమకు భారతీయ పౌరసత్వం అవసరంలేదనడానికి కూడా ఈ బిల్లుద్వారా అవకాశం కలిగించబడుతున్నది. అంత మొదలగు దేశాలలోని భారతీయుల కోసం ఇది ఉద్దేశించబడినదట.

... పౌరస్వత్వంవంటి వివాదాస్పదమైన సమస్యలను కూడా ఈ బిల్లు తుది స్వరూపం తయారు ... వడానికి ముందుగా పరిష్కరించబడవలసివుంది. ... పార్లమెంటు బడ్జెటు సమావేశాలలో ఇది చర్చకు ... కూడా.

విరిగిన కాలు



లక్నోలో పండిట్ హృదయనాథ్ కుంజ్రూ అధ్యక్షతన జరుగుతున్న పసిఫిక్ రాజ్యాల సంబంధాల మహాసభలో నవచైనా పాల్గొనడంలేదు

("నేషనల్ హెరాల్డ్" సౌజన్యంతో)

పంటరాగానే తిరిగి యిచ్చే పద్ధతిని కృష్ణాజిల్లాకు వెయ్యి టన్నుల బియ్యం దిగుమతి

—స్థానికాధికారులకు రాష్ట్రప్రభుత్వం ఉత్తరువు

(మన విలేకరి) విజయవాడ, అక్టోబర్ 10.— కృష్ణా జిల్లాలో ఆహారధాన్యాల కొరత మూలంగా ప్రస్తుతం ఏర్పడిన విషమ పరిస్థితులను పరిష్కరించే నిమిత్తం అవసరమైన బియ్యం ఇతర ప్రాంతాలనుంచి దిగుమతి చేసుకొనవలసినదిగా స్థానిక ఆహారశాఖ అధికారులను మద్రాసుప్రభుత్వం ఆదేశించింది.

ఈ నూతన ఉత్తరువుల ఫలితంగా కృష్ణాజిల్లా ... వినియోగం నిమిత్తం సుమారు వెయ్యి టన్నులకుపైగా బియ్యం దిగుమతి చేసుకోబడుతుంది. దీనిలో 200 టన్నులకుపైగా బర్మాబియ్యం కేంద్రప్రభుత్వం వారినియ్యం "పూల్" నుండి ... గోదావరి ... నుంచి ... దిగుమతి చేసుకొన... రాగానే తిరిగి ... జిల్లాకు దిగుమతి చేసుకుంటున్నారు... ఇలా దిగుమతిచేసుకునే బియ్యంలో స్థానిక ... మొత్తాలను కూడా చేర్చి ... డిసెంబర్ వరకు నెట్టుకుపోవచ్చునని, తర్వాత ఆధారంతో లోగడ జిల్లానుండి బియ్యం ఎగుమతి చేసిన తర్వాత దిగుమతుల ద్వారా సరిదిద్దబడవచ్చునని అధికారవర్గాలలో భావిస్తున్నారు.

విశాఖ జిల్లాలో ఆహార పరిస్థితి

ఉపవాసాలుచేసి చావుకు సిద్ధపడుతున్నారని శ్రీ గౌతు లచ్చన్నగారి వివరణ

విశాఖపట్టణం, అక్టోబర్ 9.— శ్రీ గౌతు లచ్చన్న (యం. యల్. ఏ.) గారు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:

"ఈ నెల 1, 2 తేదీలలో నేను విశాఖ జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వి. వి. రమణ గారితో కలిసి విశాఖ జిల్లాలోని శృంగవరపుకోట, వీరవల్లి, యలమంచిలి, అనకాపల్లి తాలూకాలలో పర్యటనచేసి స్వయంగా విచారించగా ఈ తాలూకాలలోని ప్రజలు ఉపవాసాలుచేసి చావుకు సిద్ధపడుతున్నట్లు తెలిసింది.

"మేము పర్యటన చేసిన తాలూకా అన్నింటిలో వారానికి యిచ్చే రేషన్ ఒకరోజుకు కూడా తిన్నగా చాలడం లేదు. గ్రామాల పరిస్థితి మరీ అధ్వాన్నంగా వున్నది. మిశ్రమ ఆహారం తీసుకునే వారికి యివ్వవలసిన మూడు ఔన్సుల బియ్యం వర్తకులు యివ్వకుండా తమ వద్దనే వుంచుకుంటున్నారు. జొన్నలు, గోధుమ యివ్వడం కూడా కొత్తగా మానివేశారు. పైన చెప్పిన తాలూకా పట్టణాలలో యిచ్చే రేషన్ విశాఖపట్నంలోను, భీమునిపట్నంలోను యిస్తున్న రేషన్ కంటె తక్కువ. ముందుముందు పరిస్థితులు భయంకరంగా విషమించగలవని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

"రేషన్ డిపో యజమానులు కొందరు రేషన్ కార్డులమీద బియ్యం యివ్వడం మానివేసి సేరు రూపాయి, రూపాయి పావలా చొప్పున అమ్ముతున్నారు. ఇంతటి హెచ్చు ధరలకు ప్రజలు కొనలేక తల్లడిల్లుతున్నారు.

"అధికారులు అనేకసార్లు ధాన్యం సేకరించి రైతులను బియ్యపిటి ఆధరుగించకూడా ... పోయినారట. ... ఈ తాలూకాలలో ధాన్యం ... ఉన్నది. రేషనింగ్ అధికారులు రేషన్ ... చాలినంతగా ఆహార ధాన్యాలను ... ఉంలేదు ఇందువల్ల ప్రజలను ... ఉపాయాంతరం పోడడంలేదు. ... మిదిచాల ఎంత కూడా పండేటట్లు ... (శ్వసహించి యిక్కడి పరిస్థి... ఇంచి, చాలినంత ధాన్యం ... చేయవల

సిందిగా కోరుతున్నాను. ఇక్కడి ఉద్యోగుల జులుంను, బ్లాక్ మార్కెట్టు వ్యాపారాన్ని అరికట్టడానికికూడా వెంటనేతగుచర్య తీసుకోవడం అత్యవసరం."

గ్రామాలలో రేషనింగు

పాలూరు, అక్టోబ...

శ్రీకాకుళం జిల్లా కలెక్టరు విశాఖ జిల్లా విభజనానంతరం ప్రప్రథమంగా గత 27 వ తేదీన పాలూరువచ్చి ఇచ్చట ఆహార పరిస్థితులు ధాన్యసేకరణ విధానము గురించి స్థానికాధికారులతో చర్చించినారు.

కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కూనిశెట్టి వెంకట నారాయణదొర ప్రభృతులు కలెక్టరును పాలూరు తాలూకా ఆఫీసులో కలుసుకొని ఇచ్చట మొత్తివేసిన క్రిమినల్ కోర్టును పునరుద్ధరించవలసినదని కోరారు.

దక్షిణ విశాఖజిల్లా నుండి పాలూరు తాలూకాను శ్రీకాకుళం జిల్లాగా మార్చినందున ఇంక ఈ ప్రాంతము ఆహారవిషయంలో మిగులు ప్రాంతంగా ఉండగలదనీ ఆ కారణమున గ్రామాలలో రేషనింగును రద్దుపరచవలసినదనీ కోరినారు.

అంతతో ఒక రేషనుకార్డు హోల్డరు ప్రస్తుతం స్థానిక డిపోలలో అరుఔన్సుల ప్రకారం సప్లయి చేస్తూన్న బియ్యంను కొద్దిపాటి మచ్చుచూపి ఇవి పాలూరులో సప్లయి చేస్తున్న రేషన్ బియ్యమనీ, వీటి ధర సేరు ఏడు అణాల మూడు పైసలు అనీ ఫిర్యాదు చేసినాడు. విజయనగరం 7 అణాల 3 పైసలకు సేరు చొప్పున అమ్ముతున్న బియ్యంలో సగానికిపైగా దాన్యం మట్టిబెడ్డలు వుంటున్నాయి.

కలెక్టరుపై విషయములన్నీ సావధానంగా విని తగిన చర్యలు తీసుకుందుమని చెప్పినారు.

పాలూరు తాలూకా క్రిమినల్ కోర్టు పీటిషన్‌పైన్సు తీసిమాసి సాలీనా పదిహేను వందలకుపైగా కేసులున్నవనీ, ఇచ్చట త్వరలో కోర్టు పునస్థాపనకు యేర్పాట్లు చేస్తామన్నారు.

312 బస్తాల బియ్యం జప్తు

తాడేపల్లి గూడెం, అక్టోబర్ 8.— నిన్న తాడేపల్లి గూడెం తహసీల్దారు శ్రీ యమ్. కనకరాజుగారు, ఫిర్కా సప్లయి ఆఫీసరు, టి. యస్. ఓ. రెవిన్యూ యిన్స్పెక్టర్, గ్రామమునసబు, కరణాలతో, యీ వూరిలోని బియ్యం వ్యాపారుల కొట్లుపైదాడిచేసి, నక్కా సోమన్న, దివివెంకట్రామయ్య, గొట్టుముక్కల నరసరాజు, యమ్. రంగారెడ్డిగార్ల కొట్లలో 312 బస్తాల బియ్యం, స్వాధీనపరచు కొన్నారు.

స్థానికబోర్డు హైస్కూలు హైస్కూలుకమిటీవారు యింతవరకు వాగ్దానం చేసినట్లు రు.0,000 ఖర్చు చేసి నూతన భవనం ఏర్పాటుచేశారు. ఇప్పుడు బాలురసంఖ్య 756 కు వృద్ధిచెందినందున భవనం చాలడంలేదు. అవసరమైన భవనాలను జిల్లాబోర్డు వారు నిర్మించాలని కమిటీకోరింది.

26 బస్తాలబియ్యం పోలీసుల స్వాధీనం

కర్లూరు సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ యం. రామయ్య గారు గత శనివారం ... సమయం ... లారీల మీద వెళుతున్న మూడుబండ్లు, 26 మూటల బియ్యమును స్వాధీనపరచుకొన్నారు. ఈ సందర్భంలో మొత్తం ఏడుగురిని అరెస్టుచేశారు.

అస్సాం భూకంపం, వరదలు

రోజురోజుకు వస్తున్న వార్తల వివరాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 9.— అస్సాంలో లోగడ సంభవించిన భూకంపం వరదలమూలంగా ఏర్పడిన నష్టాల వివరాలు రోజురోజుకు అధికంగా ఇక్కడికి చేరుతున్నాయి. ఈ వార్తలు అతి హృదయవిదారకంగా వుంటున్నాయి.

ఇప్పటికీ వరదల, వానల ఉధృతం తగ్గలేదు, అడపా దడపా భూమికంపిస్తూనేవున్నది. ప్రయాణ సౌకర్యాలు లేవు. నదుల్ని దాటడం ప్రమాదకరంగానే వున్నది.

సాదియా సరిహద్దులో విజాం ఘాట్ దగ్గర అర్జాయ్ గ్రామం పూర్తిగా తుడిచిపెట్టుకు పోయిందట. మిష్మీ కొండలలో మరణించిన వారి సంఖ్య 600 వరకు పెరిగింది, ఇంకా ఎగువ భాగంలో మృతులసంఖ్య ఇంకా దారుణంగా వుండగలదని తలంచబడుతున్నది.

అర్జాయ్‌కి మూడురోజుల ప్రయాణంలో వున్న దంబక్‌గ్రామం ఏమయిందో ఆగస్టు 15 నుంచి తెలియదు. ఆ గ్రామం జనాభా 5,000.

ఈ ప్రాంతంలో ప్రభుత్వం అనేక సహాయ... ... ప్రాంతమంతా, ముఖ్యంగా దిబ్రూగఢ్‌కు మైళ్ళలోగల నేపాలీ కుంటీ ప్రాంతంలో వ్యాపించి వున్నాయి. ఇండియా సైనికదళాలు ఈ విషయంలో అమూల్యమైన సేవను చేస్తున్నాయి.

షిల్లాంగ్‌లో భూకంపం

నేటి అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో ఒక నిమిషంపాటు తీవ్రంగా భూమి కంపించింది.

బ్రహ్మపుత్రానది కోత

బ్రహ్మపుత్రానది దిబ్రూగఢ్ పట్టణం దక్షిణభాగాన్నికోసి, పట్టణంలో ప్రవేశిస్తున్నది. ఇప్పటికి ఆరు ప్రభుత్వ భవనాలు నదీగర్భంపాలైనాయి. అందువల్ల 12 లక్షల రూపాయలు ప్రభుత్వానికి నష్టం వచ్చింది.

ఈ నది రోజుకు ఏడు అడుగుల చొప్పున కోస్తూన్నది.

భూకంపం తర్వాత మట్టం పెరిగిన డీ హాంగ్ నది పాశీఘాట్‌లోకి 600 గజాల మేరకు (ఒక మైలు పొడవున) చొచ్చుకు వచ్చింది. దీనివల్ల 12 పక్కా భవనాలు కొట్టుకుపోయాయి.

సింగపూర్ బియ్యం

అస్సాం భూకంప సహాయ నిధికి విరాళంగా సింగపూర్ 75 టన్నుల బియ్యాన్ని పంపింది.

గవర్నర్ సహాయ నిధి

అస్సాం గవర్నర్ ఏర్పరచిన భూకంప సహాయ నిధికి అక్టోబర్ 6 వ తేదీ వరకు వచ్చిన మొత్తం రు. 11,67,108-10-4.

నెహ్రూ సహాయ నిధి

అస్సాం భూకంప బాధితుల సహాయార్థం పండిట్ నెహ్రూ ఏర్పరచిన నిధికి అక్టోబరు 5 వ తేదీవరకు వచ్చిన మొత్తం రు. 3,78,402-10-3

సిక్కింలో వరదలు

తీస్తానది వరదలవల్ల ఉత్తర సిక్కింలో చాల నష్టం ఏర్పడినట్లు న్యూఢిల్లీకి వార్తలు వస్తున్నాయి. ప్రాణనష్టం, ఆస్తినష్టం కూడ అధికంగా సంభవించాయట.

మధ్యభారత్ మంత్రివర్గం

ఇండోర్, అక్టోబర్ 9.— మధ్యభారత్ ముఖ్యమంత్రిగా ఎన్నుకొనబడిన శ్రీ తక్‌మల్ జెయిన్ నేడు ఢిల్లీనుంచి ఇక్కడికి తిరిగిరాగానే పత్రికా విలేకరితో మాట్లాడుతూ రేపు గ్వాలియర్‌లో మంత్రివరసభ్యుల జాబితాను రాజప్రముఖ్‌కు సమర్పించగలనని అన్నాడు.

తూర్పు బెంగాల్‌లో మైనారిటీ మంత్రుల పర్యటన

ఖుల్నా (తూర్పు బెంగాల్), అక్టోబర్ 7.— కింపటిదారి కర్లోలానికి గురియైన ఖుల్నా జిల్లాలో పర్యటనచేయా ఇండియా, పాకిస్థాన్ల మైనారిటీ మంత్రులు విశ్వాస్, మాలిక్ లు నేడు యిక్కడికి వచ్చారు.

బెరాహట్ సబ్ డివిజన్‌లో వారియిద్దరు పర్యటన చేశారు.

చెణుకులు

"త్రిప్పుట చేయనిస్తేనే ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందుతుంది."

—ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డి.

ఆ లెక్కను ప్రస్తుతం మద్రాసు ప్రభుత్వాన్ని మించిన ప్రజాస్వామ్య ప్రభుత్వం లేకపోవచ్చు.

★

"గతం జ్ఞాపకం పెట్టుకోవడం అవసరమా?"

—శ్రీ గోపాలరెడ్డిగారే.

ముఖ్యంగా రాజకీయవేత్తలకు ముమ్మాటికీ అవసరం కాదు.

★

"పాకిస్థాన్‌లో హిందువుల మనుగడ అసాధ్యమని తేలిన కారణంగా పాకిస్థాన్ మంత్రివర్గం నుండి మండల్ రాజీనామా"

—ఒక శీర్షిక.

"స్వానుభవమిది తెల్పుచున్నాను వినుడు...."

—చింతామణిలో సుబ్బిశెట్టి.

★

"దొంగవ్యాపారస్థులకు విచారణలేని విర్బంధమే తగిన శిక్ష."

—చెన్నరాష్ట్ర ముఖ్యమంత్రి

కుక్కకాటుకు చెప్పుదెబ్బ మోస్తరుగా?

★

"శ్రీబాగ్ ఒడంబడికను ప్రభుత్వం వట్టయితే ఎన్నికల తరువాత ఆంధ్రులకు దారి సుకరమౌతుంది."

—శ్రీ ఆర్. సూర్యనారాయ...

కడచేయిరా దోరబిపోయి దల్లిగా ... దిగారన్నమాట!

★

"పశ్చిమ గోదావరి జిల్లాను ప్రభుత్వం తల్లి తండ్రి లేని పిల్లడుగా చేసేశారు"

—శ్రీ గోవిందాచారిగారు.

తల్లికంటె, తండ్రికంటె ముఖ్యులైన ... ర్యులవా రుండగా ఏమి కొరత?

★

"అగ్రరాజ్యాలకు వెయ్యండవి ఉత్తరకొరియను లకు జనరల్ మెకార్థర్ హెచ్చరిక."

—ఒక వార్త.

చేసినా చెయ్యకపోయినా, ఉత్తర, దక్షిణ కొరియనుల స్థితి మొత్తంమీద నవ్వాపీ నవ్వాపీ దాడు... కుంటె బూదిద రాబుకుందన్న సామెత కాలేదూ?

★

"బెంగుళూరు వాస్తవ్యురాలు మిస్ శకుంతలా దేవి గణితశాస్త్ర ప్రావీణ్యాన్ని ప్రదర్శించి బ్రిటన్‌లో టెలివిషన్ ప్రేక్షకులను దిగ్భ్రాంతులను చేసింది."

—ఒక వార్త.

కంబురోమంది...స్త్రీ... శిక్షం ...?

★

... సభలో ... అధ్యక్షులు శ్రీవిపేశారు.

అయితే, ఇకముందు ... "ఏక పత్నీవ్రతమూ అన్యమత కాదోయి!

బ్రిటన్‌లో ఉక్కు పరిశ్రమ

వచ్చే ఫిబ్రవరిలో జాతీయం కాగలదని ప్రభుత్వప్రకటన

లండన్, అక్టోబర్ 9.— బ్రిటన్ ప్రభుత్వం దేశంలోని ఉక్కు పరిశ్రమపై కంట్రోల్‌ను 1951, ఫిబ్రవరి 15 వ తేదీని స్వాధీనం చేసుకోగలదని సప్లయి శాఖ కార్యాలయం నేటిరాత్రి ప్రకటించింది.

వచ్చే సంవత్సరం జనవరి ఒకటవ తేదీ అనంతరం 12 మాసాలలోగా ఎప్పుడైనా ఉక్కు పరిశ్రమ జాతీయం గావించబడడానికి అధికారమిస్తున్న 1949 వ సంవత్సరపు "ఇనుము ఉక్కు చట్టం" ప్రకారం కాపీ తేదీని నిర్ణయించినట్లు ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడింది.

క్రిందటి నెలలో కామన్స్‌సభలో కన్సర్వేటివ్‌ల అభిశంసన తీర్మానం ప్రభుత్వపక్షంచే ఆరు వోట్ల మెజారిటీతో ఓడించబడడంతో ఈ చట్టం పార్లమెంటు ధ్రువీకరణను పొందింది.

బొంబాయి స్టాక్ ఎక్స్‌ఛేంజి

బొంబాయి, అక్టోబర్ 10.—

	ఓపెనింగ్ ధరలు	క్లోజింగ్.
టాటా డిఫర్డ్	1707- 8-0	1712- 8-0
.. ఆర్డినరీ	327- 0-0	328- 8-0
డైయింగ్స్	930- 0-0	938-12-0
కోహినూర్స్	309- 8-0	310- 0-0
స్వదేశీ	206- 0-0	207- 0-0
సెంచురీ	241- 8-0	242- 0-0
ఇండియా యునైటెడ్	11- 9-6	11- 9-6
.. .. (డిఫర్డ్)	1-12-6	1-12
అపోలో	3-0-0	2-
బర్మాస్	406- 4-0	408- 2-
సిమెంట్స్	168-12-0	169- 4-0
సింధియా	14- 5-0	14- 7-6
ఇండియన్ ఐరన్	30- 0-0	30- 4-0
బెంగాల్ స్టీల్	21- 5-0	21- 6-0
టాటా కెమికల్	31-2-0	12- 5-0
బర్మా షెల్స్	3-4-0	3- 3-0
ఇండియన్ కాపర్	2- -0	2-10-6
ఇండియా స్టీమ్ షిప్	7- 0-0	7- 6-0
ప్రీమియర్ మోటార్స్	6-2-6	6- 2-6
యూకో బ్యాంక్	—	46
బి. బి. స్ప్రౌట్	—	1
బి. ఐ. సి.	8-12-0	
విక్టోరియా	2-0-0	
.. (ప్రిఫరెన్స్)	4- -0	
సింకో		

సహజ సౌందర్యం

వేలకొలది స్త్రీలు ప్రతిదినం కామినియా 'ఆయిల్' ఉపయోగించి వారి శిరోజ సౌందర్యాన్ని పెంపొందింపజేసుకుంటున్నారు. అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది. మెదడును చల్లపరుస్తుంది. బుద్ధి నైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్
రిజిస్టర్డు
ఉచిత సాంపిల్ సీసాకు ఒకఅణా స్టాంపు పంపండి

ఆటో దిల్ బహార్
రిజిస్టర్డు
మనోహరమైన పరిమళ ద్రవ్యం

స్త్రీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్ సీసాకు 4 అణాలస్టాంపు పంపండి.
అంతటా పెర్ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుచుండి.
హోల్ ఏజెంట్లు.
ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

"పేదపిల్ల"

మల్లాదివారి సాంఘిక నాటకము
వెల 1.4.0   పోస్టేజి ప్రత్యేకము
కొలదిప్రతులు మాత్రమే గలవు. వలయువారు
మల్లాది సత్యనారాయణ, పాలకొల్లు, వెస్టు గోదావరి డిస్ట్రిక్టు అని వ్రాయవలెను.
త్వరలో "సంస్కార కళా ఫిలిమ్స్" వారిచే వెండితెరకొక అపూర్వ కానుక మల్లాదివారి "పేదపిల్ల"

బార్వర్రు బ్రిడ్జి రోడ్డు ఏరియా ఇంప్రూవ్‌మెంట్ స్కీము

1945 సం॥ మ ... ఇంప్రూవ్

నోటీసు

... ఇంప్రూవ్‌మెంటు ట్రస్టుబోర్డు క్రింద నమూదు పరచియుండు షెడ్యూలు డివిజన్‌లో కొంతభాగం అభివృద్ధి చేయు ఒక స్కీము తయారుచేసి యిందుమెంట ప్రకటించబడినది.

ఇందులకు సంబంధించిన యావత్తు వివరములు ఏయొక్క రుసుములేక, సెలవురోజులలో తప్ప, ఆఫీసు 60, గోవతి నారాయణసామి రోడ్డు, త్యాగరాయనగరం, మద్రాసు-17 లో 11 గం॥ మొదలు 5 గం॥లు వరకు చూచుకొన వచ్చును

(ఎ) స్కీముకు సంబంధించిన చిత్తుక్లానులు.
(బి) స్కీముకు సంబంధించిన మాప్ (ప్లాన్ నెం 1.)
(సి) కొనుటకు నిర్ణయింపబడ్డ భూమి వివరం.
(డి) అదనపు పన్ను విధించ దగియుండు భూముల స్టేటుమెంటు వివరములు.
(3) పై నాలుగింటి ఏ. మొదలు డి. వరకుగల దస్తావేజుల నకళ్లు కోరువారు రు. 4-8-0. బోర్డు చేర్మన్ వారికి చెల్లించి పొందవచ్చును. స్కీముకు సంబంధమైన 2. ప్లాను కోరువారు ప్లాను ఒకటికి రు. 3/8/0 చెల్లించవలెను.

షెడ్యూలు

ఉత్తరమున పీటర్సురోడ్డు, తూర్పున బార్వర్రు బ్రిడ్జిరోడ్డు, దక్షిణమున లాయడ్సురోడ్డు, పడమట వెంకటాచలమొదలివీధి. ఈ మధ్యగల భూములు తే 21 సెప్టెంబరు 1950 వ మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టుతాలూకు ట్రస్టీల బోర్డు తరపున యీ ప్రకటన జారీచేయబడినది.

ఎ. రాఘవరెడ్డి.
చేర్మన్.
తే 21.9 50   సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు.

తంతి: CONVENIENT   ఫోన్: 55220
కే. అబ్దుల్లాభాయ్ & కో.,
319, లింగిచెట్టి వీధి, టి. జి. మద్రాసు 1
గింజలు, ధాన్యము నలగగొట్టు యంత్రములు. యస్ కె. యఫ్ బాల్ బేరింగులు, షాఫ్టులు, పుల్లీలు హల్లర్ స్క్రీన్లు, టైర్ బోల్టులు, పుల్లీబ్లాకులు తదితరమైన వాట్లకు, పై వారి సలహాపొందండి.

కాలెండర్లు
¼ డెమ్మీ పంచాంగం.
రం. వి: నూరు రు 400
... రాజమండ్రి.

బహిరంగ ఏలము

46 సంవత్సరపు-మద్రాసు పార్కు-ఫేర్, పందెములు, మరియు ఎగ్జిబిషన్.

దక్షిణ హిందూస్థానంలో యస్. ఐ. ఎ. ఎ. లిమిటెడ్ వారిచే జరుపబడి గొప్ప ఆకర్షణశక్తి కల్గునది.

1950 సం॥ డిసెంబరు 23-వ తేదీనుండి 1951 సం॥ జనవరి 14 వ తేదీ వరకు.

గేట్లవద్ద రుసుముల వసూలుచేయు హక్కులును, లోపల వసూలుచేయదగినవియు. యితర సర్వ హక్కులకు 1950 సం॥ అక్టోబర్ 15 వ తేదీ ఉదయం 10 ఘం॥ మదరాసు పీపుల్సు పార్కు యస్. ఐ. ఏ. ఏ. గ్రవుండ్సులో బహిరంగమైన ఏలము వేయబడును.

బి. చిట్టిబాబు,
జనరల్ అండ్ ఎస్టేటు ఆక్షనర్, బ్రాడ్వే, మదరాసు.

టెండరు
సత్తెనపల్లి పంచాయతీ బోర్డు

25 గ్యాలనుల నైటు సాయిలు డ్రమ్ములు 8 సప్లయిచేయుటకు సీలువేయబడిన టెండర్లు నేటి నుండి ది 24-10-1950 వ తేదీ సాయంకాలము 3 ఘంటలవరకు యీ దిగువ సంతకము చేసిన వారిచేత తీసుకొనబడును. రు 25/-లు ధరావత్తు చెల్లించి టెండరు పంపవలెను.

ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనవచ్చును.

సత్తెనపల్లి ది 6-10-50. } సం. కె. వెంకటచలం. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ప్రకటన

జయపూరు స్టేట్‌లోని పారిశ్రామికశాలలు నడపుటకు కంపెనీలనుండిగాని, వ్యక్తులనుండిగాని దరఖాస్తులు అంగీకరింపబడును.

1) మంగళూరు పెంకులమోస్తరు రూఫింగు, సీలింగు, రిడ్జింగు, ఫ్లోరింగు, పొగగూండ్లు మొదలైనవి తయారుచేయు. టైల్‌ఫ్యాక్టరీ 1
(2) ఫిల్టరుప్రెస్, పంపుతోకూడిన ట్రుప్పుఆయిల్ ఎక్సుపెల్లరు, క్రిల్లింగుయంత్రముతో కూడా గలది. దినమందు (8 గంటలు పనిచేసిన 60 నుంచి 70 డబ్బాల నూనెను దింపగలదు)

వీటను నడిపింపగోరువారు వారి ఆఫీసర్లతో 1950 సం॥ అక్టోబరు 25-వ తేదీలోగా దరఖాస్తు వ్రాస్తూ, కవరుపై "దివాన్, జయపూర్ సంస్థానము. జయపూరు (కోరాపుట్ జిల్లా - ఒరిస్సా)" అని వ్రాసి పంపవలెను.

గోపీనాథ్ బెహారా,
దివాన్, జయపూరు.

ప్రకటన

బందరు పాత రామన్నపేటలోవున్న శ్రీ వేణుగోపాలకృష్ణా రైసుమిల్లును 1-12 50 సం॥ లగాయతు 30-11-52 వరకు అద్దెకు ఇవ్వడమునకు ది 12-10.50 గురువారం సాయంత్రం 5 ఘంటలకు సదరు మిల్లుహాలువద్ద వేలం వేయబడును. ఆఖరుపాట మాకు తృప్తికరముగా వున్న యెడల కొట్టివేయబడును. పాటషరతులు పాటకాలమందు చెప్పబడును.

శ్రీ వేణుగోపాలకృష్ణా రైసుమిల్లు కమిటీ
జిల్లా నరశింహం, 7-10-50.

వేలము

రెండస్తులమేడ యిల్లు నెం. 5. పోర్చుగీసు చర్చి వీధి. జి. టి. మదరాసు. 1950 సం॥ అక్టోబర్ నెల 14-వ తేదీ సాయంత్రం 5 ఘం॥ వేలము వేయుదురు. బిల్డింగుకు గారేజి, ఎలెక్ట్రిక్ లైట్లు, ఫ్లష్‌అవుట్ మొదలైనవి కలవు. ఆస్పత్రులకు, స్కూళ్లకు, బస్సు, ట్రాములు అందుబాటులో యుండుస్థలము. ఈ వేలము సొంతదారునియు. ది మైలాపూర్ హిందూ పర్మనెంటు ఫండు లిమిటెడ్ వారియు సమ్మతిపై జరుగుచున్నది. వేలము జరుపువారు: బి. చిట్టిబాబు, జనరల్ అండ్ ఎస్టేటు ఆక్షనరు, 1/1 పెరియన్న మేస్త్రి వీధి, బ్రాడ్వే, మదరాసు.

ప్రకటన

విజయవాడలో నాగేశ్వరరావుపంతులు రోడ్డును బిసెంటు రోడ్డునుంచి శివరావు వీధివరకు బెసెంటు కాంక్రీటు వేయుటకు టెండరు దరఖాస్తులు అంగీకరించబడును. టెండరుకు సంబంధపడిన దరఖాస్తులు, దస్తావేజులు, యితర వివరములు గల పెట్టెకు మునిసిపల్ ఖజానాలో రు 6/- చెల్లించి ఆఫీసు పనిచేయు రోజుల్లో మునిసిపల్ ఇంజనీరు ద్వారా పొందవచ్చును. 1-11-50 సాయంత్రం 4 ఘం॥ లకు తరువాత టెండర్లు అంగీకరించబడవు.

పనియొక్క మతింపు.	రూ 86,000
ఆరంభపు డిపాజిట్టు.	రూ. 2,150/-
తదనంతరపు డిపాజిట్టు.	రూ. 2,150/-

మునిసిపల్ ఆఫీసు. విజయవాడ. 3-10-50 } యం. ఏ. రహమాన్, కమీషనరు.

ఆస్త్మా నివారిణి

చిత్రకోట్ గుటల హన్సురాత్ మూలికలు ఎల్లరచేతను మన్ననలుపొంది ప్రపంచ ప్రఖ్యాతి గాంచినఔషధరాజము శరత్ పౌర్ణమినాడు అనగా తే 25-10-50 దిని యొక మోతాదు సేవించవలెను. ఉత్తర ప్రత్యుత్తరములు ఆంగ్లములోగాని, హిందీలోగాని వ్రాయవలెను.

SHRI MAHATMA TIYAGI BABA
ANSUIYA ASHRAM
Chitrakot (Banda) U P

అమెరికన్ ప్రణాళికలోని 'కొన్ని అంశాలకు' రష్యా సమ్మతి

మిత్రరాజ్యసమితికి ఇతోధిక ప్రాబల్యసాధన సమస్యపై విషిన్‌స్కీ విశదీకరణ

లేక్‌సక్సెస్, అక్టోబర్ 9.—

మిత్రరాజ్యసమితికి ఇతోధిక ప్రాబల్యాన్ని చేకూర్చే నిమిత్తం అమెరికా ప్రతిపాదించిన ప్రణాళికలోని కొన్ని అంశాలతో తాను ఏకీభవిస్తున్నానని సోవియెట్ విదేశాంగమంత్రి ఆండ్రీ విషిన్‌స్కీ నేడు ప్రకటించాడు.

నేడు మిత్రరాజ్యసమితి రాజకీయసంఘంలో మిస్టర్ జాన్ ఫాస్టర్ డ్యూలెస్ (అమెరికా విదేశాంగశాఖకు రిపబ్లికన్ సలహాదారు) అమెరికన్ ప్రణాళికను ప్రతిపాదించిన పిమ్మట ఉపన్యసిస్తూ ఆయన పై విధంగా విశదం చేశాడు.

మిష్యూర్ విషిన్‌స్కీ ఇంకా క్రిందివిధంగా వివరించాడు:

"అమెరికన్ ప్రణాళికకు సోవియెట్ ప్రభుత్వం కొన్ని సవరణలను, దిద్దుబాటులను సమర్పించదల్చుకున్నది.

"కనుక, అమెరికన్ ప్రణాళిక మొత్తంపై సాధారణ చర్చను జరపబూనడంకంటె రాజకీయ సంఘం ఆ ప్రణాళికలోని నాలుగు ప్రధాన శీర్షికలపైన చర్చను కేంద్రీకరించాలని సూచిస్తున్నాను."

అమెరికన్ ప్రణాళికలోని నాలుగు ప్రధాన శీర్షికలు ఇవి:

(1) దురాక్రమణ జరిగినప్పుడు దానిని నివారించడానికి భద్రతాసంఘం తగు చర్యలను తీసుకోడానికి వీలులేకుండా వీటో ప్రయోగించబడే పక్షంలో 24 గంటల వ్యవధిలో జనరల్ అసెంబ్లీ సమావేశం జరిపించడానికి ఏర్పాటు.

(2) ప్రపంచంలో దురాక్రమణ ఎక్కడెక్కడ జరుగుతున్నదో ఎప్పటి కప్పుడు కనిపెట్టి వెంటనే జనరల్ అసెంబ్లీకి చెప్పడానికి మిత్రరాజ్యసమితిచే ఒక పరిశీలక సంఘస్థాపన.

(3) కొత్తగా ఉపద్రవకర పరిస్థితి ఏదైనా ఏర్పడగల పక్షంలో వెంటనే మిత్రరాజ్యసమితి చర్యతీసుకొనడానికి అనువుగా దాని వినియోగం కొరకు సాయుధసేనలకు శిక్షణ నిచ్చి సిద్ధంగా వుంచవలసిందిగా సభ్యరాజ్యాలను కోరడం.

(4) సమష్టి రక్షణ సమస్యను గురించి కూలంకషంగా పరిశీలించే నిమిత్తం ఒక ఉపసంఘస్థాపన.

అమెరికన్ ప్రణాళికను ప్రతిపాదిస్తూ మిస్టర్ డ్యూలెస్ కొత్తగా విపరీత విపత్కరపరిస్థితి ఏర్పడినప్పుడు దానిని భద్రతాసంఘం సమర్థంగా ఎదుర్కొనడానికి అగ్రరాజ్యాల వీటో అధికారం అంతరాయమై నిలుస్తున్నదని పేర్కొంటూ ఇంకా క్రిందివిధంగా విశదీకరించాడు:

"దురాక్రమణ జరిగినప్పుడు కనిపెట్టి చెప్పడానికి ఒక సమర్థమైన పరిశీలకసంఘాన్ని గాని, ప్రపంచ ప్రణాళికలో పేర్కొనబడినట్లు ఒక అంతర్జాతీయ సైన్యాన్నిగాని భద్రతాసంఘం ప్రత్యేక అగ్రరాజ్యాలకు గల ప్రత్యేకమైన హక్కు అనే వాదాన్ని అమెరికా ఆమోదించజాలదు.

"సంగతి సందర్భాలను చక్కగా గుర్తించిన ప్రపంచాభిప్రాయమే ఈ బాధ్యతను నిర్వహించవలసి వున్నది. అట్టి ప్రపంచాభిప్రాయాన్ని తెల్పగల సంస్థ జనరల్ అసెంబ్లీ ఒక్కటే అని మా అభిప్రాయం.

"విపరీత విపత్కర పరిస్థితి ఏర్పడగలపక్షంలో ప్రపంచం జనాభాలో మూడింట రెండువంతులు బాధ్యతారహితంగా ప్రవర్తించగలదనే భయం అమెరికాకు ఎన్నడూ లేదు."

పిమ్మట, సోవియెట్ విదేశాంగమంత్రి మిష్యూర్ విషిన్‌స్కీ ఉపన్యసిస్తూ "అమెరికన్ ప్రణాళికలోని కొన్ని అంశాలతో" తాను ఏకీభవిస్తున్నానని, కొన్నింటి విషయంలో సోవియెట్ యూనియన్ సవరణలను, దిద్దుబాటులను ప్రతిపాదించగలదని ప్రకటించాడు.

తరవాత. సోవియెట్ రష్యా సమాధానమార్గంలోకి వస్తున్నదని కొన్ని ప్రతినిధివర్గాలలో ఆశాభావం రేకెత్తే సమయంలో మిష్యూర్ విషిన్‌స్కీ ఇలా అన్నాడు:

"ఏమైనా, సుస్థిర శాంతి సాధించబడాలనే సూత్రంతో మాత్రమే నేను ఏకీభవిస్తున్నానే గాని, అమెరికన్ ప్రణాళిక ధోరణిని నేను ఆమోదిస్తున్నానని భావించకూడదు.

"ఈ ప్రణాళిక మొత్తంపై సాధారణ చర్చ జరగడంకంటె దానిలోని నాలుగు ప్రధాన శీర్షికలపైన చర్చ కేంద్రీకరించబడాలని నా అభిప్రాయం."

కాని, అధ్యక్షుడు డాక్టర్ రాబర్టో యుర్దానేటా (కొలంబియా) సాధారణ చర్చ కొనసాగించబడాలని రూలింగు నివ్వడంతో చర్చ ప్రారంభమైంది. దానిని సోవియెట్ ప్రతినిధి ఇంక ప్రతిఘటించలేదు.

బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ కెన్నెత్ యంగర్ కూడా అమెరికన్ ప్రణాళికను సమర్థిస్తూ ఉపన్యసించిన పిమ్మట చిలీ ప్రతినిధి దాదాపు అన్ని విషయాలలోను అమెరికన్ తీర్మానాన్ని పోలినదే వేరొక తీర్మానాన్ని ప్రవేశపెట్టాడు.

అయితే, ఈ తీర్మానంలో అంతర్జాతీయ రాజకీయ రంగంలో వచ్చే పరిణామాలను పరిశీలించే బాధ్యత లిటిల్ అసెంబ్లీకి వుండాలని అదనంగా ప్రతిపాదించబడింది.

హవనాలోని డొమినికన్ లెగేషన్‌పై దాడి ప్రమాదం

హవానా (క్యూబా), అక్టోబర్ 8.—

నేడిచ్చటి డొమినికన్ లెగేషన్ వద్ద కల్లోలాలేమీ చెలరేగకుండా ఒక క్యూబన్ సాయుధ సైనిక దళం కాపలా వుంచబడింది.

డొమినికన్ రిపబ్లిక్‌నుంచి బహిష్కరించబడిన వారు నేడు ఇచ్చటి డొమినికన్ లెగేషన్‌పై దాడి జరపడానికి కుట్ర పన్నుతున్నారని క్యూబన్ ప్రభుత్వం తనకు తెలియపరచినట్లు ఇచ్చటి డొమినికన్ ఛార్జిడీ ఎఫైర్స్ సీనార్ బెర్నార్డినో నిన్నరాత్రి తెలియజేశాడు.

అశోకునికి పూర్వపు జైన విగ్రహం

ఆగ్రాజిల్లాలో దొరికిందట

ఆగ్రా, అక్టోబర్ 7.—

అశోకచక్రవర్తికాలానికి, అంతకు ముందుకాలానికి చెందిన మూడు పాలరాతి దిగంబర జైనవిగ్రహాలు ఆగ్రాజిల్లా కంతార్ గ్రామం త్రవ్వకాలలో దొరికాయి.

ఈ మూడు విగ్రహాలలో రెండు అశోకుని కాలానికి చెందినవి. మూడింటి ఎత్తు 4½ అడుగులు. ఇవి మూడూ అక్కడక్కడ శిథిలమై వున్నవి.

వీటిని జైనక్షేత్రమైన షౌరీపురాకు తీసుకొనివెళ్లారు. ఇక్కడ 800 ఏండ్లనాటి 20 జైనవిగ్రహాలు భద్రపరచబడ్డాయి.

డచ్ ప్రభుత్వం ధోరణిపై ఇండొనీసియా ఖండన

అంబోన్ యుద్ధ విరమణకై పంపిన తంతిలో మొరటుతనం, అమర్యాద కానవస్తున్నదని వివరణ

జకార్తా, అక్టోబర్ 9.—

అంబోన్ దీవిలో యుద్ధవిరమణ జరగాలంటూ డచ్ ప్రధాన మంత్రి విలియమ్ డ్రీస్ ఇటీవల పంపిన తంతిలోని పదప్రయోగం "మొరటుగా" వున్నదనీ, "దానిలోని అమర్యాదపూర్వకమైన ధోరణి ఇండొనీసియన్ ప్రజల మనస్సుకు బాధ కలిగిస్తున్నది" అనీ నేటిరాత్రి ఇండొనీసియన్ పార్లమెంటు ఒక తీర్మానం చేసింది.

ఇండొనీసియన్ సాయుధ బలాలు సెప్టెంబర్ 28 వ తేదీ రాత్రి అంబోన్ దీవిపై దండయాత్ర ప్రారంభించిన పిమ్మట డచ్ ప్రధాన మంత్రి డ్రీస్ పైన పేర్కొన్న తంతిని పంపాడు. తమకు సర్వస్వాతంత్ర్యం కలదంటూ ప్రకటించి, జకార్తా ప్రభుత్వాధికారాన్ని ధిక్కరించిన దక్షిణ మొలుక్కాస్ రిపబ్లిక్ ప్రభుత్వం ఈ అంబోన్ దీవిలో కలదు.

ఇండొనీసియన్ పార్లమెంటులోని మితవాద పక్షం సభ్యుడు డాక్టర్ లతుహార్‌హారీ ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాడు. ఇతడి జన్మస్థానం అంబోన్.

హేగ్ రౌండ్ టేబుల్ ఒడంబడికను రద్దుచెయ్యాలంటూ కమ్యూనిస్టుపార్టీవారు ప్రతిపాదించిన తీర్మానాన్ని ... తీర్మానాన్ని పార్లమెంటువారు త్రోసిపుచ్చారు. ఇండొనీసియా నుంచి డచ్‌వారిని గెంటివెయ్యాలనీ, డాక్టర్ డ్రీస్ తంతి తాత్పర్యం ఇండొనీసియా అంతరంగిక వ్యవహారాలలో డచ్‌వారు జోక్యం కలిగించుకొనడమనీ కూడా కమ్యూనిస్టు తీర్మానంలో పేర్కొనబడింది.

నేడు మిత్రరాజ్యసమితికి సమాధానం పంపగలరట

అంబోన్‌లో యుద్ధవిరమణ జరగాలనీ, అంబోన్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకొడానికి ఇంకా ప్రయత్నాలు జరగాలనీ అక్టోబర్ 6 వ తేదీన మిత్రరాజ్యసమితి ఇండొనీసియన్ కమిషన్‌వారు అక్టోబర్ 6 వ తేదీన వ్రాసినలేఖకు ఇండొనీసియన్ విదేశాంగమంత్రి రేపు సమాధానం పంపగలడని నేటిరాత్రి అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

ఇండొనీసియన్ కమిషన్ ప్రతినిధి నేడు ఈ ... మహమ్మద్ రోయెమ్‌తో చర్చించాడట.

"ఉత్తర కొరియా అనుసరించిన విధానమే పాకిస్థాన్‌పట్ల అవసరం"

—షేక్ అబ్దుల్లా ఉద్ఘాటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 9.—

ఉత్తర కొరియా దురాక్రమణను అరికట్టినట్లే కాశ్మీర్‌లో పాకిస్థాన్ దురాక్రమణను అరికట్టడం అవసరమని కాశ్మీర్ ప్రధాని షేక్ మహమ్మద్ అబ్దుల్లా నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో ముచ్చటిస్తూ మిత్రరాజ్యసమితిని హెచ్చరించాడు.

1947 లో కాశ్మీర్‌పై దండయాత్ర సాగించడంతో అంతర్జాతీయ ధర్మసూత్రాలకు భంగం కలిగిందని సర్ ఓవెన్ డిక్సన్ వంటి న్యాయమూర్తి నిస్సందిగ్ధంగా చెప్పడంవల్ల, మిత్రరాజ్యసమితి ఉత్తర కొరియా విషయంలో ఏవిధంగా ప్రవర్తించిందో ఆ విధంగానే పాకిస్థాన్ విషయంలో ప్రవర్తించవలసిందనే హేతువాద పురస్సరమైన తీర్మానానికి రావాలని మనం ఒత్తిడి చేయాలి. 38 వ అక్షాంశ రేఖను దాటినందుకు ఉత్తర కొరియాను నేడు శిక్షిస్తున్నట్లు కాశ్మీర్ సరిహద్దును దాటినందుకు పాకిస్థాన్‌ను శిక్షించ గోరడంలేదని, పాకిస్థాన్ సేనను 38 వ అక్షాంశ రేఖలోగా తొలి సరిహద్దు వెనుకకు వెళ్లాలని కోరుతున్నామని అన్నాడు. అబ్దుల్లా ఇంకా క్రిందివిధంగా అన్నాడు:-

"పాకిస్థాన్‌లోను, దాని ఆక్రమణలో వున్న కాశ్మీర్ ప్రాంతంలోను నేడు ఎన్నో గూఢపుతాజీలు జరుగుతున్నవి. "ఆజాద్ కాశ్మీర్" నాయకుడని చెప్పబడే ఇబ్రహీంఖాన్ నిర్బంధంలో వున్నాడని శ్రీనగర్‌కు వచ్చిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

ఉద్యమానికి చెందిన కొంతమంది, ఆ ప్రాంతంలోని ప్రజలు అక్కడి యథార్థపరిస్థితులను తెలుసుకుంటున్నారు.

"పాకిస్థాన్ నాయకుల రచ్చకెక్కు ఉపన్యాసాలకు జవాబు చెప్పడం అనవసరమని నా అభిప్రాయం. భారతప్రభుత్వం పాకిస్థాన్ ఎత్తుగడలన్నిటినీ ఎదుర్కొనడానికి సిద్ధంకావడం అవసరమైనప్పటికీ, కాశ్మీర్‌పైన ప్రతి పాకిస్థాన్‌వాదూ చేసే ప్రకటనలకు జవాబు చెప్పనవసరంలేదు. మన పరిస్థితిని, భావాలను స్పష్టపరచవలసిన అవసరం వచ్చినప్పుడల్లా మనం అలా స్పష్టపరచవలసిందే. ఆ పనిని పండిట్ నెహ్రూ చేస్తున్నాడు.'

జలియన్‌వాలాబాగ్‌లో ఎనిమిదవ తేదీన బహిరంగసభ జరిపేసిన నందుకు ఇండియా: జనరల్ మోహన్‌సింగ్ ... ంచాడు

టిబెట్‌లో చైనీస్‌సేనల ప్రవేశం?

ఇండియా ప్రభుత్వానికి ఎట్టి సమాచారం చేరలేదట

న్యూఢిల్లీ, అక్టోబర్ 9.—

ఉత్తర టిబెట్‌పై తన సైన్యాలు దండయాత్ర ప్రారంభించినట్లు కమ్యూనిస్టు చైనా చేసిన ప్రకటనకు సంబంధించి తమకెట్టి సమాచారం అందలేదని నేడిచ్చట అధికారవర్గాలవారు విశదం చేస్తున్నారు.

ఒక ఇండియా ప్రభుత్వ ప్రతినిధికి, టిబెటన్ ప్రతినిధివర్గంవారికి, ఇచ్చటి చైనీస్ రాయబారి కార్యాలయంవారికి పెకింగ్‌లో ప్రభుత్వాధ్వర్యం క్రింద పనిచేస్తున్న న్యూచైనా న్యూస్ ఏజెన్సీ ప్రకటించిన ఈ వార్తను గురించి తెల్పగా వారు దానిని ధ్రువపరచలేదు, ఖండించనూలేదు.

వాయవ్య చైనానుంచి టిబెట్‌కు రోడ్డు

హాంగ్‌కాంగ్, అక్టోబర్ 8.—

"అత్యంత క్లిష్ట పరిస్థితులలో అసమాన ధైర్యసాహసాలతో పనిచేస్తున్న" కమ్యూనిస్టు సైనిక దళాలు చింఘై రాష్ట్రం నుంచి ఉత్తర టిబెట్‌కు మోటారుకారులు ప్రయాణం చేయడానికి వీలుగా ఒక గట్టిరోడ్డును నిర్మిస్తున్నట్టు వాయవ్య చైనాలో ఒక చైనీస్ సేనాని నేడు విశదం చేశాడు.

చైనీస్ సేనలు ప్రవేశించినట్లు కొద్దిరోజుల క్రిందట ఒక కమ్యూనిస్టు ఉద్యోగి చెప్పిన ప్రాంతం ఇదే.

బ్యాంగ్‌కాక్, సింగపూర్, ఇండొనీసియాలకు వెళుతూ ఆగాఖాన్ 1951 జనవరి రెండవ వారంలో రంగూన్ వస్తారని తెలియుచున్నది.

రేడిస్వెత్ గడియారాలు

మెరిడియన్ రోల్డు గోల్డు. 20 మైక్రోనులువి.



ఆకర్షణకు, క్రమంగా గంట చూపుటకు

మాడల్ నెం 432: 15 జ్యూయల్సు ఆంటి మాగ్నెటిక్ — శిల్కు పట్టతో రు. 132/- ‖ మాడల్ నెం. 434 15 జ్యూయల్సు ఆంటి మాగ్నెటిక్ శిల్కు పట్టతో రు. 132/-
మాడల్ నెం.430:15 జ్యూయల్సు రు.115/- పట్టలేకుండా: స్టీల్ బ్రాస్‌లెట్‌తో రు.120/-
పెద్ద గడియారాల వర్తకులందరివద్ద లభించును. లేకుంటే మాకు వ్రాయండి.

మెరిడియన్ వాచ్ కంపెనీ
269, హారన్బీ రోడ్డు, బొంబాయి.

ఈ అద్భుతమైన
PEPS

ఊపిరి తిత్తుల బాధలు, దగ్గులు శీతలము, చలి జ్వరమును నిర్మూలించును



పెప్సు మాత్రలు చప్పరించు. నీ వూపిరితిత్తులలోనికి, అన్ని గాలి నాళముల గుండా, యీ మందు సారము ప్రవేశించును. అందువలనే పెప్సు దగ్గును వెంటనే నిల్పగలుగుచున్నది. విషక్రిముల చంపి, గుండె, గొంతు నొప్పుల తగ్గించి, పడిశము బాధనుండి విహారించును.

PEPS

పెప్స్ ఆంటిసెప్టిక్ త్రోట్ అండ్ చెస్ట్ టేబ్లెట్సు రొమ్ము, శ్వాసకోశముల నివారణకు అమోఘమయిన మందు.
సెల్లింగ్ ఏజంట్లు: మెసర్సు దాదా అండ్ కో, నైనియప్పనాయక్ స్ట్రీట్, జి. టి. మద్రాసు.

సింధియా

మద్రాసు   రంగూన్‌లమధ్య   రెగ్యులర్ సర్వీస్

S.S. "ENGLESTAN"

పై ప్యాసింజరు స్టీమరు 14-10-1950 ప్రయాణము కానున్నది

మద్రాసునుండి రంగూనుకు ప్రయాణీలను, సరకులను తీసికొనిపోవును. మొదటి రెండవ తరగతులలోను, డెక్కుమీదను కావలసినంత వసతులు కలవు. ప్యాస్‌పోర్టు పొంది, ప్రయాణము చేయదలచిన ప్రయాణీకులు టిక్కెట్లుకు. ఇతర వివరములకు ఈ క్రిందివారికి వ్రాయగోరడమైనది.

14-10-1950 తేది మధ్యాహ్నం 3 గంటలకు ఓడలో ప్రవేశించవలెను.

K. P. V. SHAIK MOHAMED ROWTHER & CO.,
41, Linghi Chetty Street, MADRAS.
తంతి: "జలనాథ్" మద్రాసు. ఫోను నెం. "4972"
డెక్ ప్యాసింజరు బ్రోకర్లు:-ఓ.యస్. సతాక్ తంబి మారికార్ అండ్ కంపెనీ.
ఫోను: 4728. 25, ఎఱ్ఱబాలు చెట్టి వీధి, జి. టి. మద్రాసు.

1950-51 జరుగబోవు విషయములు

ఊరక ఒక పోస్టుకార్డుపై ఒక పుష్పపేరు, పూర్తివిలాసమును వ్రాసిపంపుడు. మేము రు. 1-4-0 లకు (పోస్టేజివేరు) మీకు 12 నెలలలో జరుగబోవు వ్యాపారములలో లాభనష్టములు, మార్పులు, ప్రమోషనులు, పుట్టుకలు, పెండ్లిళ్ళు, సౌఖ్యములు తదితర విషయములు. వాని ఎదుర్కొనుటకు మార్గములు పోస్టుద్వారా పంపెదము.



పండిత దేవదత్‌శాస్త్రి, రాజ్‌జ్యోతిష (ఏ.పి. యం) కర్తార్‌పూర్ (ఇ.పి.)
Pt. Dev Dutta Shastri Raj-Jyotishi (A.P.M.), Kartarpur (E.P.)

కుస్తీ పోటీలు - వ్యాయామ ప్రదర్శనం

ప్రొద్దుటూరులో దక్షిణ భారత కుస్తీపోటీలు, వ్యాయామప్రదర్శనములు అక్టోబరు 14వ తేది మొదలు 21వ తేదివరకు జరుపబడును. గెలుపొందినవారికి వెండి గదలు, వెండి కప్పులు బహుమానములు యివ్వబడును.

వివరములకు:

ప్రొద్దుటూరు కడపజిల్లా   పి. కృష్ణారెడ్డి

ఉచితము

ప్రసిద్ధిచెందిన బ్లాక్ ఆయిల్ నెం. 55 రు



దీనిని వాడడంవల్ల నెరసిన కురులు శాశ్వతంగా నల్లబడతాయి. జుట్టు రాలిపోవడం ఆపడమే కాకుండా అందమైన నిగుపాటి ఉంగరాల జుట్టు పెరగడానికి తోడ్పడుతుంది. బట్టతలను నివారించును. మెదడుకు చల్లదనాన్ని చేకూర్చుతుంది. సువాసన కలది. ఒక సీసా వెల రూ. 1-15-0 లు. పూర్తికోర్సు మూడు సీసాలు రూ. 5-0-0 లు. ఈ నూనెనుగురించి ప్రజలలో ప్రచారం చేసేందుకై మేము ఒక అందమైన స్వ్యాస్ గడియారాన్ని, రెండు అమెరికన్ న్యూగోల్డు ఉంగరాలు, ఒక లాకెట్ చెయిను. ఒక సీసా కొనేవారికిన్ని, మూడు సీసాలు కొనేవారికి 4 అందమైన స్వ్యాస్ చేతిగడియారాలు, 4 గాజులు 2 వుంగరాలు. పంపబడును. మీకు నచ్చక పోతే సొమ్ము వాపస చేస్తాము.

NAVJIWAN PHARMACY (APM)
Azadnagar, Amritsar,

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, నిరపాయమైన ఋతు ప్రవర్తిని (గవర్నమెంటు రిజిస్టర్డు) సేవించినచో ఒక్క రోజులో తిరిగి యధాప్రకారము మొదలు పెట్టును. రు. 5-0-0 సంతాన నిరోధమునకు వర్తుతి శాశ్వాలికము రూ. 3. ఎల్లకాలము రూ. 6-0-0. వి. పి. అణాలు 14.

(ఒరుబీజము) పిద్సకాయవాపు, బూరకాలు ఒరుబీజము, వాతరోగము, వి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మొద్దుబారుట, నొప్పి, వాపు, శ్రమమే పోవును. రు. 3. లోనికి మందు రూ. 2.

KAVIRAJ R. N. CHAKRAVARTY (A. M.)
Bhowanipore :: CALCUTTA 25
స్టాకిస్టు:— మెస్సర్సు అప్పా అండ్ సంపెనీ, 286, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ రోడ్డు, మద్రాసు.

నేనే

వేలాది ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తోన్నది నేనే. వైద్యులకు విశ్రాంతినిస్తోన్నది నేనే. వర్తకులకు లాభంతోపాటు నమ్మకమగు వస్తువమ్మేదరన్న కీర్తినిస్తోన్నది నేనే. పిల్లలకు పుట్టినప్పటి నుండి ఆరోగ్యమభివృద్ధి చేస్తోన్నది నేనే. వ్యాధి నివారణ, నిరోధము, బలవర్ధకము కలిగించేది నేనే. మూలికలతో ఆయుర్వేద వైద్యపద్ధతి నిదువద్రవద్ధ్రాయమున తయారైనదినేనే. అన్ని అంగళ్ళలోను 1.4½.0 సొమ్ముల పేకింగులో దొరికేది

జె. డబ్ల్యు. డిపోవారి
గ్రైప్‌టానిక్
పోర్తరులు - విక్రయదార్లు:
వి. యస్. నారాయణ సన్స్,
H.O. కాకినాడ.
బ్రాంచిలు:— విజయవాడ, అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం

బ్రాండు
వార్నిష్ రంగు

ఇండియా వార్నిష్ అండ్ ఎనామెల్ కంపెని లిమిటెడ్ వారిచే తయారైనది.



"యస్" బ్రాండు వార్నిష్ రంగు లోపలిభాగమునకు రంగువేయుటకు ఆదర్శమైనది. ఆరినప్పుడు గ్లాసువలె మెరయుచుండును. వాడుటకు సిద్ధముగా కలుపబడినవి. ఆకర్షణీయమగు అనేక రంగులలో లభించును.

● త్వరగా ఆరును.
● మన్నికైన పైపూత.

ఒక కోటు దట్టంలో లభించును.
ప్రతిచోటను విక్రయదారులున్నారు.
వర్తక వివరములకు స్యారీ కంపెనీ సెక్రెటరీలకు ప్రెసిడర్లకు వ్రాయుడు.
స్యారీ అండ్‌కో లిమిటెడ్
పోస్టు బాక్సు. 12 మద్రాసు. పోస్టు బాక్సు. 172 న్యూఢిల్లీ. పోస్టు బాక్సు. 208 కలకత్తా.
బొంబాయి డిస్ట్రిబ్యూటర్లు
గ్రీవ్స్ కాటన్ అండ్‌కో లిమిటెడ్
పోస్టు బాక్సు. 91 బొంబాయి.

వ్యవహార మార్తాండ
దస్తావేజుల సాగర్

312 పేజీలు 200 మతలబులు. 1950 జనవరి వాటికి వుండు స్టాంపు యాక్టు. ఫీజులు. '50 సం||లో ప్రింటుఅయినది. ఒక్కొక్క రకమునకు 10-12 విధములు వ్రాయు నమూనాలు దీనికి సాటి మరి ఒకటి ఆంధ్రదేశములో లేదు. వెల రు. 3-4-0 పోస్టేజి 0-9-0

కరింశెట్టి శ్రీరామకనకం
ప. గో. జిల్లా.

చెన్నపురి

మద్రాసు, అక్టోబర్ 9—

టిక్కెట్టులేకుండా ప్రయాణం చేసిన నేరానికి నేటిఉదయం శాంబరంస్టేషన్‌లో 110 మంది కస్టడీలోకి తీసుకోబడినారు. స్టేషన్‌లో అక్రమంగా ప్రవేశించిన నేరానికి మరి 35 మంది నిర్బంధింపబడినారు.

* * *

పమిట మరుగున 140 ఫౌంటెన్‌పెన్నులు, నాలుగు చేతిగడియారాలు దాచిన అంగలక్ష్మి, పొన్నమ్మ అనే ఇద్దరు వడతులను ఎగ్మూర్ రైల్వేపోలీసులు నేటిఉదయం అరెస్టు చేశారు. వారు ఆ వస్తువులను పుదుచ్చేరినుంచి అధికారుల అనుమతిలేకుండా తెచ్చినట్లు భావించబడుతున్నది.

* * *

లయోలాకాలేజీ హిందీ పరిషత్తుకు హిందీ సద్భావరాయబారంవారు నేటిసాయంకాలం ప్రారంభోత్సవం చేశారు. కాలేజి ప్రిన్సిపాల్ రెవరెండ్ జెరోమ్ డిసౌజా అధ్యక్షత వహించారు. హిందీ భాషాధ్యయనంపట్ల దక్షిణ భారతీయులు చూపుతున్న శ్రద్ధాసక్తులను ప్రశంసిస్తూ శ్రీ చంద్రబాలిపాండే ప్రసంగించారు. హిందీద్వారా భారతదేశం సమైక్యాన్ని సాధించవచ్చునని పండిట్ రామ్‌నారాయణ్ మిశ్రా వక్కాణించారు. రాయబారవర్గం వారు ఉదయం ప్రెసిడెన్సీ కాలేజీలో హిందీ పరిషత్తుకు ప్రారంభోత్సవం చేశారు. మధ్యాహ్నం షాహుకార్‌పేటలోని పంతాన ధర్మశిక్షా పాఠశాలను, జార్జిటౌన్‌లోని జైనమహిళా సమాజాన్ని సందర్శించారు.

* * *

అనారోగ్య కారణాలవల్ల హిందీ సద్భావసంఘం వారితో చర్చలు సాగించలేకున్నానని ద్రావిడ కజగంనాయకుడు శ్రీ ఇ. వి. ఆర్. రామస్వామి నాయకర్ నేడు ప్రకటించారు.

* * *

అక్టోబర్ 11 వ తేదీ బుధవారం మహాలయ అమావాస్య సందర్భంగా హైకోర్టు బీచ్, తిరువళ్లిక్కేణి బీచ్, మైలాపూర్ బీచ్, సాంథోమ్ బీచ్‌లలో సముద్రస్నానం చేసేవారికి ప్రమాదం వాటిల్లకుండా కార్పొరేషన్ తగు సన్నాహాలు చేసింది. తెల్లవారుజాము ఐదుగంటలు మొదలు ఉదయం 11 గంటలలోపు స్నానాలు ముగించుకోవలసిందని, సముద్రంలో చాలా లోతుకు పోవలదని కార్పొరేషన్ ఆరోగ్యశాఖాధికారి హెచ్చరిస్తున్నారు.

* * *

హిందీ సద్భావ సంఘం వారి గౌరవార్థం నేటి సాయంకాలం గోఖలే హాలులో హిందీ సాహిత్య సంఘం నాట్యసమితివారు సంగీత, నృత్య, నాటక ప్రదర్శనలు జరిపారు. సద్భావసంఘం నాయకుడు అఖిల భారత హిందీ సాహిత్య సమ్మేళనం అధ్యక్షుడు శ్రీచంద్రబాలిపాండె అధ్యక్షత వహించారు. ఆసందర్భంగా మంత్రి శ్రీసి.యమ్. భక్తవత్సలంమాట్లాడుతూ దక్షిణ భారతంలో హిందీ వ్యాప్తికి కొద్దిమంది మాత్రమే వ్యతిరేకిస్తున్నారని అనతికాలంలో అదికూడా రూపుమాసి పోగలదని వక్కాణించారు.

స్పెషల్ ట్రిబ్యునల్‌కు విరుద్ధంగా దరఖాస్తు

నిజాం హైకోర్టులో విచారణ

సికిందరాబాద్, అక్టోబర్ 8

లాయక్ అలీ మంత్రివర్గం కేసును విచారించే చేస్తున్న స్పెషల్ ట్రిబ్యునల్‌కు [illegible] దాఖలు చేసు అధికారంలేదని వి[illegible] హైకోర్టులో జరిగిన ఉన్న దరఖాస్తు [illegible] విందుకులపక్షం న్యాయవాది మిస్టర్ వి[illegible] జె. ఎం. మెక్‌కెన్న వాదిస్తూ, భారత రాజ్యాంగము 14 వ సూత్రానికి ప్రతికూలంగా స్పెషల్ ట్రిబ్యునల్ నిబంధనలను సమర్థించే అధికారం హైకోర్టుకు లేదని అన్నారు. అలా సమర్థించడం శాసనాలుచేసే అధికారంగల శాసనసభకు సంబంధించిన అధికారాలలో జోక్యంకలిగించుకొనడమని అన్నారు.

స్పెషల్ ట్రిబ్యునల్ నిబంధనలవల్ల తన కక్షిదారులకు తటస్థరీత్యా రక్షణలు కలిగించుకొనే అవకాశం పోయిందని, భారత రాజ్యాంగానికి ప్రతికూలంగావున్న ట్రిబ్యునల్ నిబంధనలు హైకోర్టు పూర్తిగా త్రోసివేయవలసిదేకాని, కొన్నిటిని త్రోసివేసి, కొన్నిటిని సమర్థించే అవకాశం లేదని, ఒక్క విరుద్ధమైన నిబంధనలను చట్టంగా మార్చగల అధికారం శాసనసభ. కాని, హైకోర్టుది కాదని, కాగా, ఆ నిబంధనలు చెల్లవని హైకోర్టు ప్రకటించాలని మిస్టర్ మెక్‌కెన్నా వాదించారు. ఇంతటితో ఈరోజు విచారణ ముగిసింది.

సారస్వత సమావేశం

హైదరాబాద్ అక్టోబరు 8—

ఆంధ్ర సారస్వత పరిషత్తు పద్మానరెడ్డి హాస్టల్ భవనంలో జరిగిన సమావేశం రెండవరోజు శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారు తిక్కననుంచి ప్రబంధ యుగం వరకు సాహిత్యంలో వచ్చిన పరిణామాలను గురించి ప్రసంగించారు.

ఈ సమావేశానికి హైదరాబాద్ ప్రభుత్వ కార్మిక శాఖ మాత్యులు శ్రీ వల్లూరి బసవరాజుగారు అధ్యక్షత వహించారు.

ఈ సమావేశంలో హైదరాబాద్‌లోని ప్రముఖ రచయితలు, సారస్వతాభిమానులు, పెద్దలు పాల్గొన్నారు.

రెండు రోజులు జరిగిన ఈ సమావేశం జయప్రదంగా ముగిసింది.

పరిషత్తు ప్రధాన కార్యదర్శిగారగు శ్రీ పురిజాల హనుమంతరావుగారి కృతజ్ఞతలతో సభ ముగిసింది.

శ్రీ వల్లూరి బసవరాజు గారు

మధిర అక్టోబర్ 8—

ఈ నెల మూడువ వారంలో హైదరాబాద్ ప్రభుత్వం కష్టమ్సు, అబ్కారీ శాఖామంత్రి. శ్రీ వల్లూరి బసవరాజుగారు మధిరకు రానున్నారని విశ్వసనీయంగా తెలుస్తున్నది. ఈ తాలూకా, పరిసర ప్రాంతముగుటవల్ల, కస్టమ్సు ఆబ్కారీ శాఖలకు సంబంధించిన వివిధ సమస్యలను, స్థానిక అధికార అనధికారులతో వీరు చర్చిస్తారట.

తెలంగాణా కొండలలో దుర్గమ కమ్యూనిస్టు స్థావరాలు

విమానంలో పర్యవేక్షణ జరుపగా, గుట్టు బైటపడిందని పోలీస్ డిప్టీ కమిషనర్ ప్రకటన

హైదరాబాద్, అక్టోబర్ 8—

హైదరాబాద్ అధికారులు అసాధారణ చర్యల కారణంగా నల్లగొండ, వరంగల్ జిల్లాలలో దౌర్జన్య చర్యలు పూర్తిగా అణగారి పోయినట్లేనని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి తెలుపుతున్నారు.

కల్లోలప్రాంతం స్పెషల్ కమిషనర్ కాప్టెన్ బి. నంజప్ప నాయకత్వాన ఆరునెలల క్రితం ప్రత్యేక పోలీసుదళాలు నియమించబడి నప్పటినుంచి వందలకొలది దుండగులను వారి రహస్య స్థావరాలనుంచి కదిపి, పట్టుకొని నిర్బంధించడం జరిగింది.

గడచిన కొన్ని నెలలుగా అధికారులు ఈ జిల్లా మారుమూలలనుంచి వందలకొలది తుపాకులు, పిస్తళ్ళు, బల్లాలు, కత్తులు, చేతి బాంబులు నాటుబాంబులు దుండగులతో జరిగిన సంఘర్షణలలో పోలీసుల చేతికొచ్చాయి.

ఈ విధంగా పట్టుబడ్డ ఆయుధాలు సర్దార్ వల్లభాయి పటేల్ గతవారం వచ్చినప్పుడు ప్రదర్శించబడ్డాయి. ఈ ఆయుధ ప్రదర్శనంలో మామూలు తూటా తుపాకులు, ఉత్తమతరగతి రైఫుల్స్, రేడియో, ప్రసారకయంత్రాలు, రకరకాల బాంబులు, రివాల్వర్లు, కత్తులు, కెమేరాలు కలవు.

రైలుపట్టాల ఫిష్‌ప్లేట్లు తొలగించి, రైళ్ళను పడగొట్టడానికి ఉపయోగించే సాధనాలు, సైనికుల, పోలీసుల దుస్తులుకూడా ఈ ప్రదర్శనంలో కలవు.

పట్టుబడిన ఆయుధాలు, ఉన్నుల కొలది సాహిత్యం ఫొటోలు మున్నగు వాటివల్లను, పట్టుబడిన వారినుంచి తెలుస్తున్న విషయాలవల్లను, కల్లోలప్రాంతంలో కట్టుదిట్టమైన దుండగుల పార్టీ ఒకటి కలదని, గ్రామసీమలలో ఆది దౌర్జన్యాలు కొనసాగించడానికే కృతనిశ్చయమైనట్లు తెలుస్తున్నదని కల్లోలప్రాంతం డిప్టీ కమిషనర్ శ్రీ టి. వి. ఆర్. మీనన్ అన్నారు.

ఈ పార్టీకి పంచమాంగదళం కలదని, కారడవిలో వున్న పార్టీ ప్రధాన కార్యాలయానికి, కార్యాచరణసాగిస్తున్న దళాలకు మధ్య వుత్తర ప్రత్యుత్తరాలు సాగించడానికి గూఢచారులు కూడా కలరని ఆయన అన్నారు.

ఆయన ఇంకా క్రింది విధంగా అన్నారు:—

"ఈ కల్లోల ప్రాంతాలలోని రహస్య స్థావరాలను కనిపెట్టడం కోసం ఇటీవల కాప్టెన్ నంజప్ప విమానంలో పర్యవేక్షణ జరుపగా, ఒక కొండమీద చాలా ఎత్తున కొన్ని డేరాలు కనిపించాయట. స్త్రీలు, పురుషులు, శిశువులు నివసిస్తున్న చిహ్నాలు కనిపించాయట.—

"కాని, మేము ఈ సంగతిని పసిగట్టినట్టు ఆ పార్టీ మేధావులకు తెలియవచ్చిం[illegible] మరొక్కమారు పరిశీలన [illegible] ప్రధాన కార్యాలయం క[illegible] [illegible]ండి.

"దుండగుల గ్రామాల్లో హోంగార్డ్స్ నెలకొల్పే కార్యక్రమం కూడా చక్కగా సాగుతున్నది ప్రస్తుతం దాదాపు 500 గ్రామాలలో హోంగార్డ్స్ దళాలు వున్నాయి. పోలీసు శాఖలాదళాలు క్రమంగా ఉపసంహరింపబడుతున్నవి. ఈ ప్రాంతాల గ్రామీణుల చిత్తస్థైర్యంకూడా క్రమంగా పెరుగుతున్నది.

"ప్రభుత్వం ప్రకటించిన వ్యవసాయ సంస్కరణలు కూడా, ఈ కల్లోల ప్రాంతాల భూస్వాములకు, రైతులకు తమ భూముల విషయమై వున్న భయసందేహాలు పోగొడుతాయి. వ్యవసాయ సంస్కరణల అమలుకు ముందుగా, ప్రభుత్వం నిర్ణయించిన నిర్దిష్ట కాలంనుండి సేద్యం చేస్తున్నవారికి ఆ భూమిపై యాజమాన్యం ఇవ్వబడుతుంది. దౌర్జన్యవాదుల చట్ట సమ్మతమైన యజమానులను వెళ్ళగొట్టి వారి భూములను భూములులేని రైతులకు నిరంకుశంగా పంచిపెట్టడం కారణంగా ఈలాటి వ్యవసాయ సంస్కరణలు చేయవలసి వచ్చింది."

కమ్యూనిస్టులనుంచి పట్టుకున్న వస్తువులు

"చెంబు బాంబు"లతో సహా వివిధ ఆయుధాల అపూర్వప్రదర్శనం

సికిందరాబాద్, అక్టోబర్ 8—

తెలంగాణా కమ్యూనిస్టులనుంచి పట్టుకున్న ఆయుధాలు మున్నగువాటితో కల్లోలప్రాంతపు స్పెషల్ కమిషనర్ కాప్టెన్ వి. నంజప్ప ఏర్పాటు చేసిన అసాధారణ ప్రదర్శనాన్ని సర్దార్ పటేల్ నిన్న చూచారు.

నల్లగొండ, వరంగల్ జిల్లాలలో కమ్యూనిస్టులనుంచి పట్టుకున్న అన్ని వస్తువులు వున్నవి. చార్టులు, రేడియో ప్రసారక యంత్రాలు, రిపీటర్లు, యుద్ధరంగపు టెలిఫోన్ సెట్లు, టోపీలు, అద్దకాల అచ్చులు — కలవు.

ఆయుధాలలో ఇటలీ తుపాకులు, స్టెన్ తుపాకులు, రివాల్వర్లు, పెట్రోలు తూటాలు, మందుగుండ్లు, చెంబు బాంబులు, (మామూలు ఆవరణకు మారుగా చెంబు ఉపయోగించిన బాంబులు). డిటోనేటర్లు. చేతి బాంబులు మున్నగునవి కలవు.

కమ్యూనిస్టుల రహస్య స్థావరాలలో దొరికిన సారస్వతంలో, సైక్లోస్టైల్ యంత్రాలు, పలకలు, బలపాలు, ఎక్సర్‌సైజ్ పుస్తకాలు, భూగోళ పుస్తకాలు, "న్యూటైమ్స్" "సోవియట్ వరల్డ్", "చైనా డైజెస్ట్", "మార్క్సిస్ట్ గ్లానరీ" మున్నగు పుస్తకాలు కలవు.

ప్రథమ చికిత్సకు వుపయోగించే మందుపెట్టెలు కూడా ఈ ప్రదర్శనంలో అమర్చబడ్డాయి.

ఈ ప్రదర్శనాన్ని కాంగ్రెస్ కార్యకర్తలకు చూపించాలని సర్దార్ పటేల్ సలహాఇచ్చారు.

నిజాం కాంగ్రెస్ వాదులలో అవినీతి

నిరసనగా శ్రీ ఎం.ఎస్. రాజలింగంగారి నిరశనదీక్ష

వరంగల్లు, అక్టోబర్ 8—

విశాలాంధ్ర మహాసభ కార్యదర్శి, హైదరాబాదు కాంగ్రెసు యువనాయకులు, వరంగల్లు సిటీ కాంగ్రెసు వుపాధ్యక్షుడు శ్రీ ముదిగొండ సిద్ధవీర రాజలింగంగారు నిరశనవ్రతం ఆరంభించిఆరోజులైంది. శ్రీ రాజలింగంగారి ఆరోగ్యాన్ని డాక్టర్ టి యస్. మూర్తిగారు, డాక్టర్ యస్. నాగభూషణరావుగారు జాగ్రత్తగా చూస్తున్నారు.

శ్రీ రాజలింగంగారి ప్రకటన

ఉపవాసకారణాలను వివరిస్తూ శ్రీ ముదిగొండ సిద్ధవీర రాజలింగంగారు క్రింది విధంగా వేదొక ప్రకటన చేశారు.

"నేను ప్రజాసంస్థలలో పెచ్చుపెరిగిన అవినీతిని గురించి పండిట్ నెహ్రూజీ పెద్దలు ప్రతిరోజు చెబుతూ నేవున్నారు. అయినా దేశం యీ విషయాన్ని యెంతవరకు గుర్తిస్తున్నది. అనే అనుమానం అప్పుడప్పుడు కల్గుతూనేవుంది. నా ఉపవాసం, కనీసం నా చుట్టూవున్న ప్రజలలో నన్నా తగు భావోద్దీపనం కలుగజేయగలదని విశ్వసిస్తున్నాను.

"నేను ప్రజాసంస్థలలో నిర్మాణాత్మక దృష్టి నశిస్తూ వుంది. అవి అవినీతి కేంద్రాలుగా మారిపోతున్నాయి. ప్రజాహితకోసం చేయబడిన నియమావళులు సంస్థలలోని అనధికారుల అణచివుంచడానికి వుపయోగింపబడుతున్నవి. లోటి కార్యకర్తను తన కార్యక్రమంలో ముందంజ వేయనీకపోవడమే దేశానికి సేవచేస్తున్నట్లుగా భావించేవారు కూడా కల్పిస్తు న్నా రు. వీరికి దుష్ప్రచారం కుతంత్రాలు మామూలు విషయాలు. మెజారిటీ పేరుతో మైనారిటీలను సంస్థలలోను బయట అణచే దోండే అధికంగా కల్పిస్తున్నది. అధికారుల మన్నన బడయడానికి తమకున్న వ్యక్తిత్వాన్ని, సంఘ ప్రాతినిధ్యాన్ని మరచి వ్యవహరించడ పొతున్నది. డబ్బుకై ఆత్మను అమ్ముకొని అధికార ప్రాబల్యానికి ప్రాకులాడుట మనం చూస్తూనే వున్నాము.

"అలాగే సంస్థలను పోషించే వణువురిలో స్వార్థం పెరగడంవల్ల ఈ సంస్థలు లిమిటెడ్ కంపెనీ, కార్పొరేషన్ [illegible] మారే పరి[illegible] అయా పక్షముల గత కర్తవ్యాన్ని విలుపుకొ పురికి పరిపాటై పోయింది.

"ఇట్టి దశలను ప్రపంచాన్నంతా ఒకట్టిమారు మార్చగలమనే విశ్వాసం లేనప్పటికీ నాకు సంబంధించిన ఓరుగల్లులోని కార్యకర్తలలో, నాయకులలో, దాతలలో ఇట్టి లోపాలు ప్రవేశించామో వాటిని గురించి ఆత్మ పరిశోధన చేసుకొని తమను తాము చక్కదిద్దుకోవాలనే భావాన్ని కలిగించడమే నా ఉపవాస ముఖ్యోద్దేశం."

నల్లగొండ వరంగల్ నిమ్నజాతుల అభివృద్ధి

ఇద్దరు ప్రత్యేకాధికారుల నియామకం

సికిందరాబాద్, అక్టోబర్ 8—

వరంగల్, నల్లగొండ జిల్లాలలోని హరిజనులు మున్నగు వెనుకబడిన జాతుల పునరుద్ధరణకోసం ఇద్దరు ప్రత్యేక సంఘ సేవాధికారులు నియమించబడ్డారు.

వెనుకబడిన జాతులవారికి వ్యవసాయం నిమిత్తం భూములు మంజూరుచేయడం, తక్కావి అప్పులు ఇవ్వడం గ్రామపాఠశాలలు విద్యాసౌకర్యాలు, నివేశన స్థలాల మంజూరు మున్నగు వాటిని గురించి ఈ శాఖ తగు ప్రయత్నాలు చేస్తున్నది.

నవంబర్ నెలలో 3,000 మంది నిర్వాసుల రాక

నవంబర్ మొదటి వారంలో దాదాపు మూడువేల మంది తూర్పు బెంగాల్ నిర్వాసులు హైదరాబాద్ సంస్థానానికి రానున్నారు. ఈ సంస్థానానికి 50,000 మంది నిర్వాసులను ఢిల్లీ పంపనుండడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

వీరి ఏర్పాట్లను పర్యవేక్షణ చేయడానికి ఒక ప్రత్యేకోద్యోగి నియమించబడుతాడు.

"హైదరాబాద్ టుడే" పత్రిక ఆపివేత

హైదరాబాదు ప్రభుత్వం ప్రచురణ శాఖ డైరెక్టర్ ప్రకటిస్తున్న "హైదరాబాద్ టుడే" పత్రిక ఆపివేయబడింది.

ఉత్తర భారతీయుల బహిష్కరణ

ద్రావిడ కజగం నిర్ణయం

మద్రాసు, అక్టోబర్ 8—

"ద్రావిడనాడు"లో బట్టల వ్యాపారం చేస్తున్న ఉత్తర భారతీయుల దుకాణాల ముందు పికెటింగ్ చేయడానికి నేడు యిక్కడ సమావేశమైన చెన్న రాష్ట్ర ద్రావిడ కజగం కార్యవర్గం తీర్మానించింది. ఔత్తరాహులు నడుపుతున్న హోటళ్ళకు, బీమా కంపెనీలకు, బ్యాంకీలకు, రేషన్ దుకాణాలకు సయితం చిల్లి గవ్వయినా యివ్వవద్దని ప్రజానీకాన్ని ఉద్బోధించింది.

30 సంవత్సరాల సేవ

అభివృద్ధి విశేషాలు

● 1949లో ఈ కంపెని వ్యాపారం 106% పెరిగింది.
● సంవత్సరం క్రితం ఈ కంపెనీయొక్క చెల్లింపబడిన మూలధనం రూ. 5,50,000 లుండింది. నేటిది 12,00,000లు మించింది. అంటే 118% పెరిగింది.
● ఈ కంపెనీ తన వ్యాపారాన్ని భారత దేశమంతటా అన్ని ముఖ్య నగరాల కూడి స్థరింపజేసింది.

ఈ కంపెనీ విస్తరణకు పటుతరమైన కార్యక్రమం ఏర్పరచుకొనుండి. మంచి హోదా, పలుకుబడికలవారు దయచేసి వ్రాయండి.


క్రెసెంట్ ఇన్‌ష్యూరెన్సు భవనం, మద్రాసు.


క్రెసెంట్ ఇన్‌ష్యూరెన్సు భవనం, గామ్‌దేవి, బొంబాయి


హెడ్డాఫీసు:—క్రెసెంట్ ఛేంబర్సు, బొంబాయి.

ది క్రెసెంట్ ఇన్‌ష్యూరెన్సు కం. లి.

(స్థాపితం 1919.)
హెడ్డాఫీసు: క్రెసెంట్ ఛేంబర్సు, టామరిండ్ లేన్, ఫోర్టు, బొంబాయి.
NAS. 504

మద్రాసు బ్రాంచి:—
క్రెసెంటు ఇన్‌ష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్
క్రెసెంటు ఇన్‌ష్యూరెన్సు బిల్డింగ్సు
167. మౌంటు రోడ్డు, మద్రాసు

విశాఖపట్నం బ్రాంచి:—
క్రెసెంటు ఇన్‌ష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్
ఉడ్‌యార్డు వీధి, విశాఖపట్నం

పేద జనులకు

తలనొప్పి, జ్వరము, పండ్లనొప్పి, [illegible] నొప్పి. నొప్పి మరియు నరములనొప్పినుండి శీఘ్రనివృత్తి. ప్రథమ చికిత్సకు "అనాసిన్" మాత్రల పొట్లము రెండణాలకే దొరుకును. సరసమైన నిరపాయమైన, తప్పక గుణమునిచ్చు చురుకైన యీ మందుమాత్ర మెరుపువంటి అత్యవసర సమయములందును సంజీవివలె పనిచేయును. శాస్త్రప్రకారముగా తగిన మోతాదులలో చేర్చబడిన ఫినాసిటిన్, క్వినైన్, కాఫిన్ మరియు ఎసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్ "అనాసిన్" ను అత్యున్నత బాధనివారిణిగ చేయుచున్నవి. బాధ పడువారికందరికి తొందరగాను, సులభముగాను, నిశ్చయముగాను ఉపశమనమును కల్గించును. నేటినుండే "అనాసిన్" వల్ల తొలగించుకొనిన సేవు తప్పక లేవటి మందు "అనాసిన్" వే కొనగలరు.



అనాసిన్
TRADE MARK REGISTERED
బిళ్లలు

12 మాత్రల ట్యూబులయందు. 50 మాత్రల సీసాలందు. 2 మాత్రల పాకెట్లులందు

ఇండియాలో తయారుచేయువారు: జియోఫ్రీమానర్సు అండ్ కంపెనీ లి. బొంబాయి 1 వైట్‌హాల్ ఫార్మసికల్ కంపెనీ, న్యూయార్క్, యు.యస్.ఏ. వారివద్దనుండి లైసెన్సుపొందబడినది.

Stronachs

ట్రక్కు, బస్సు యజమానులారా!

ఎక్కువ సమర్థత

అధిక లాభములు



5 విశేష లక్షణములు

ప్లస్ ఫైవ్

సూపర్ ఇండియా

ట్రక్కు,బస్ టైర్లనువాడుడు

● వెడల్పును, బరువును గల అడుగు భాగము.
● బలిష్టమైన ప్రక్క భాగములు.
● దిట్టమగు ప్రక్క భాగపు రిబ్బులు.
● క్రొత్త రబ్బరు ఫ్లెక్స్ అర్థిభారము.
● నూటికి 10 పాళ్లవరకు ఎక్కువ గాలి నింపుకొను అవసరం.

ఎరుపు చుట్టు గీతను గుర్తింపుడు

ఢిల్లీలో దారుణ అగ్నిప్రమాదం

వందలాది దుకాణాలు, భవనాలు భస్మీపటలం

కోటి రూపాయలకుపైగా నష్టం వాటిల్లిందట

న్యూఢిల్లీ, అక్టోబర్ 9—

ఢిల్లీ నగరంలో బహుళ జనసమ్మర్దం గల సర్దార్ బజారులో రాత్రి ఎనిమిది గంటలకు అగ్నిప్రమాదం సంభవించి సుమారు కోటిరూపాయల విలువగల ఉన్నివస్తువులు తగులబడిపోయాయి.

వందలకొలది శరణార్థుల దుకాణాలు, ఇతర భవనాలుకాక ఒక బ్యాంకి, ఒక పోస్టాఫీసు కూడ కాలిపోయాయి.

ఒక భవనం తగలబడుతూ కూలి పడిపోవడం వల్ల ఇద్దరు పిల్లలు, నలుగురు పెద్దవాళ్లు, ఒక అగ్నిమాపకదళం భటునితోసహా గాయపడ్డారు.

ప్రాణాపాయం విషయంలో అర్ధరాత్రివరకు వివరాలేమీ తెలియరాలేదు. అయితే, కొంతమంది బిడ్డలు మండుతున్నఇళ్లల్లో చిక్కుపడిపోయి వుండవచ్చునని అనుకొంటున్నారు.

చాలమంది బిడ్డలు అగ్నిమాపకదళంవారిచే రక్షించబడ్డారు.

నగరంలో గల 11 అగ్నిమాపక యంత్రాలు కూడ మంటలతో హోరాహోరీగా పోరాడినప్పటికీ అర్ధరాత్రివరకు అగ్ని అదుపులోకి రాలేదు. ఆ ప్రాంతం అంతా అగ్నిమాపకయంత్రాలు చిమ్మిన నీరు మోకాటిలోతున నిల్చింది.

రాత్రి ఒంటిగంటకు అగ్ని అదుపులోకి రేవడి, ఇతర ప్రాంతాలకు వ్యాపించగలదనే భీతి తగ్గింది.

ఈ ప్రాంతంలో అగ్ని కాహుతి అయిన భవనాలు మాత్రం రేపటిపాయంకాలంవరకు పొగలు చిమ్ముతూనే వుండగలవని అగ్నిమాపక దళాధిపతి శ్రీ శర్మ అన్నారు. ఇంతటి ప్రళయ భీకరమైన అగ్నిప్రమాదం లోగడ సంవత్సరాలలో ఎప్పుడూ సంభవించి వుండలేదన్నారు.

ఆప్రాంతంనిండా గుట్టలుపడివున్న బూడిదనంతా తవ్వియెత్తితేనేకాని అసలు యెవరైనా మరణించారేమో చెప్పడం కష్టం. అక్కడి భవనాలన్నీ ఇక కూలగొట్టబడవలసినట్టివే.

మంటలు చెలరేగినప్పుడు వాటికి 50 గజాల సమీపంలోకి కూడ అగ్నిమాపకులు పోలేకపోయారు.

ఇళ్లు, షాపులు అంటుకొని ప్రజలు ఏడుస్తుంటే, దుర్మార్గులు కొందరు బయలుదేరి వున్న షాపులను, ఇళ్ళను దోచుకోవడం సాగించారు.

మంటలతో నిండివున్న ఆ బజారు చుట్టూ పోలీసులు పహరాయిస్తున్నారు.

ఒక అత్తరు, అగరు దుకాణం అంటుకొని మొత్తం వాతావరణాన్ని సువాసనలతో నింపివేసింది. వందలకొలది అత్తరు సీసాలు బజారులో దొర్లసాగాయి.

స్త్రీలు, పురుషులు, బిడ్డలు మహాభీకరంగా పరుగులెత్తడం సాగించారు. కొందరు స్త్రీలు మూర్ఛపోయారు. మండుతున్న ఇళ్లలోనుంచి ఏడ్రస్తున్న బిడ్డలను తెచ్చుకోడానికి ముసుగులు చూపిన సాహసం వర్ణింప శక్యంకాదు.

రావిచెట్టు [illegible] 50 ఏ[illegible] ఒక [illegible] శ్రీ రాయనం శేషగిరి కాలంవరకు జనంతో కిటకిట[లాడే] బజారు అర్థరాత్రివేళకు మండుతున్న శ్మశానమైపోయింది.

బట్టలబేళ్ళు, బోకు గోదాముల దగరనుంచి, పత్రికాముద్రణాలయాలవరకు అన్నీ భస్మమైపోయాయి.

ఇళ్ళు కాలిపోయి ప్రజలు నిలువనీడలేక వీధుల ప్రక్క అల్లాడు తున్నారు. సమీప వీధులన్నీ అగ్నినుంచి రక్షించబడ్డ సామానులతో మూలుగుతున్నాయి.

కౌన్సిల్ ప్రశ్నోత్తరాలు

మద్రాసు, అక్టోబర్ 9—

[నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో పెక్కువిషయాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు చెప్పిన సమాధానాలను క్రింద సంగ్రహంగా ప్రకటిస్తున్నాము—ఎడిటర్]

చెన్నపురిలో విద్యుచ్ఛక్తి సదుపాయాలు

శ్రీ ఎమ్. భక్తవత్సలం: చెన్న నగరంలో కొత్తగా విద్యుచ్ఛక్తి సదుపాయాలు కలుగజేయడానికి క్రింది వరుసక్రమంప్రకారం ప్రాధాన్యం చూపబడుతుంది:

చికిత్సాలయాలు, వైద్యశాలలు, మందుల దుకాణాలు, ప్రభుత్వభవనాలు, పోస్టు ఆఫీసులు, ఇళ్లలో కూడా ఆఫీసునుసులుచూచుకొనె గెజెటెడ్ ఆఫీసర్లు, 250 రూపాయలు అంతకు మించిన బేసిక్ జీతం గల నాన్‌గెజెటెడ్ ఆఫీసర్లు, సూపరింటెండెంట్లు, సీనియర్ సూపరింటెండెంట్లు, ప్రభుత్వేతర సంస్థలలో ప్రజోపయోగకర పనులు నిర్వర్తిస్తూ 500 లేక అంతకుమించి జీతం తెచ్చుకొంటున్నవారు, హిందూ, మెయిల్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, దినమణి, ఆంధ్రప్రభ వంటి పత్రికల సంపాదకులు, ఉపసంపాదకులు, 250 రూపాయలు అంతకుమించి పింఛను పుచ్చుకొంటున్నవారు, కొత్తవసతి భవనాలు, విద్యాసంస్థలు, విద్యార్థి వసతిగృహాలు, ధర్మాదాయ సంస్థలు, దేవాలయాలు, మసీదులు, చర్చీలు శరణార్థులు.

పోలీసు శాఖ ఉద్యోగాలు

డాక్టర్ రాజన్: మద్రాసు పోలీసు సర్వీసు ప్రత్యేక నియమావళిలో ఈ మధ్య పెద్ద మార్పులేవీ చేయబడలేదు. రాష్ట్ర పోలీసు ఆఫీసర్లను ఇండియన్ పోలీసు సర్వీసుకు ప్రమోట్ చేయడానికి నియమావళి నిర్ణయించబడడం విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది

రాష్ట్రప్రభుత్వంలో పెద్ద పదవులు

డాక్టర్ రాజన్: చెన్నరాష్ట్రంలో ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీసు ఉద్యోగులు 55 మంది పనిచేయడానికి 1948 లో నిర్ణయించబడింది ఇటీవల మరి 33 మందినినియమించడానికి అనుమతించబడింది.

మద్యనిషేధం అమలు

శ్రీ పీలం సంజీవరెడ్డిగారు: మద్యనిషేధ కార్యక్రమాలను ఎక్సయిజ్‌శాఖ నిర్వహిస్తున్న జిల్లాలలో పోలీసుశాఖకు ఆ కార్యభారం అప్పగించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది. మద్రాసులో మద్యనిషేధం అమలులో శిక్షణ పొందినవారు [illegible] పోలీసుశాఖలో [illegible] వారు.

చక్కెరమిల్లు యజమానుల అభ్యర్థన

శ్రీ సి. పెరుమాళ్‌స్వామిరెడ్డి: పవర్ ఆల్కహాల్ ఉత్పత్తిగురించి దక్షిణ భారత చక్కెరమిల్లు యజమానుల సంఘం చేసిన అభ్యర్థనలు ఇండియా ప్రభుత్వం పరిశీలనకు పంపబడినవి.

రాష్ట్ర కార్మిక సంఘం

శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు: చెన్నరాష్ట్ర కార్మిక సలహాసంఘంలో తమిళ కాంగ్రెస్ ప్రతినిధివుండి ఆంధ్ర, కేరళ కాంగ్రెస్ ప్రతినిధులు లేకపోవడంవల్ల వెలితి కనబడుతున్నదని భావిస్తే ప్రభుత్వం ఈ విషయమై తప్పక ఆలోచించి తగు ఏర్పాట్లు చేస్తుంది.

లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆర్థిక బిల్లులు

అధ్యక్షునిచే కొత్తవిధానం ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 9—

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆర్థిక బిల్లులను చర్చించడానికి, ఆమోదించడానికి కొత్త విధానాన్ని అధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు ప్రకటించారు.

ఆర్థిక బిల్లులు ఇతర బిల్లులవలెనే మూడుసార్లు కౌన్సిల్‌లో కూడా ప్రతిపాదించబడాలన్నది, ఇందులో మొదటి షరతు. రెండవసారి ప్రతిపాదనలో బిల్లులోని క్లాజులలోగాని, ఇతరంగాగాని ఏవయినా సవరణలు ఆమోదించబడిన పక్షములో తిరిగి ఆ బిల్లును అసెంబ్లీకి పంపించాలని కోరుతూ తృతీయ ప్రతిపాదన జరగాలి. అట్టి సవరణలేమీ ద్వితీయ ప్రతిపాదనలో జరగనప్పుడు ఒకే దఫా తృతీయ ప్రతిపాదన జరగవచ్చు.

ఇండో-పాక్ ప్రతినిధుల సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 9—

ఇండియా, పాకిస్థాన్ ప్రభుత్వాల తరపున, సెక్రటరీ హోదాగల ఉద్యోగులు త్వరలో సమావేశం కాగలరని తెలుస్తున్నది.

ఈ సమావేశం ఎక్కడ, ఏ రోజున జరిగేదీ, దానిలో చర్చించబడే విషయాలు వివరిస్తూ త్వరలోనే అధికార ప్రకటన వెలువడగలదు.

బొంబాయిబట్టలమిల్లుల కార్మికుల సమ్మె

బోనస్ యివ్వాలన్న తీర్పు ఖాయం

(మన విలేకరి)

బొంబాయి, అక్టోబర్ 9—

బొంబాయి టెక్స్‌టైల్ మిల్లుల కార్మికులకు బోనస్ యిచ్చే సమస్యపై మిల్లు యజమానుల రాష్ట్రీయ మజ్దూర్ సంఘం కూడా ఇండస్ట్రియల్ కోర్టు తీర్పుపై ట్రిబ్యూనల్‌కు చేసినఅప్పీళ్లలో నేడు తీర్పు యివ్వబడింది.

1949వ సంవత్సరంలో నష్టం వచ్చిన నాలుగు మిల్లులు గాక మిగతావన్నీ కార్మికులకు రెండు మాసాల జీతం బోనస్‌గా యివ్వాలని ఇండస్ట్రియల్‌కోర్టు యిచ్చిన తీర్పును ఇది ఖాయపరచింది. ఈ ట్రిబ్యునల్‌ను ఇండియా ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

రెండునెలల జీతం బోనస్‌గా యివ్వాలని ఇండస్ట్రియల్ కోర్టు తీర్పు చెప్పగా, మూడు నెలల జీతం బోనస్ యివ్వాలని కోరుతూ కార్మికుల తరపున మజ్దూర్ సంఘం, అసలు కార్మికులకు బోనస్‌లనే యివ్వజాలమని అందుచేత ఆ తీర్పును రద్దుచేయాలని కోరుతూ యజమానుల సంఘం అప్పీళ్లు దాఖలు చేసినవి.

ఇప్పుడు ఈ ట్రిబ్యునల్ ఇచ్చినతీర్పుపై తాను అనుసరించవలసిన వైఖరిని మజ్దూర్ సంఘం వచ్చే బుధవారంనాడు నిర్ణయిస్తుంది. బట్టల మిల్లుల కార్మికులసమ్మె ఇంకా సాగడమో లేక ఆనాటితో అంతం కావడమో అప్పుడు గాని తేలదు.

ఇండస్ట్రియల్ కోర్టు తీర్పుపై జరిగిన అప్పీళ్ళపై నేడు ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పుపై కార్మికుల అభిప్రాయాన్ని వెల్లడించడానికి సోషలిస్టు కమ్యూనిస్టు నాయకులెవ్వరూ సమ్మతించలేదు.

ఈ సమ్మె రెండు పార్టీల ఆధ్వర్యాన జరుగుతున్నదన్న సంగతి అందరికీ తెలిసిందే. సమ్మెనిర్వాహకసంఘం మాత్రమే ప్రభుత్వంపై తన అభిప్రాయాన్ని ప్రకటించడానికి అధికారం కలిగివున్నదని చెబుతూ, తాము ప్రత్యేకంగా చెప్పవలసిందేమీ లేదని అన్నారు.

ఆ తీర్పును మార్పు చేయడానికి ఇంకా చేయ[illegible] సంఘం భావిస్తున్నది.

ట్రిబ్యునల్ తీర్పుపై ఉభయపక్షాల అసంతృప్తి

బొంబాయి, అక్టోబర్ 9—

టెక్స్‌టైల్ మిల్లు కార్మికులకు బోనస్ విషయమై ఇండస్ట్రియల్‌కోర్టు లోగడ ఇచ్చిన తీర్పుపై దాఖలయిన అప్పీళ్ళపైన లేబర్ అప్పిలేట్ ట్రిబ్యూనల్ నేడు ఇచ్చిన తీర్పు కార్మికులకు, యజమానులకు కూడా అసంతృప్తి కలిగించింది.

ట్రిబ్యూనల్ ఇచ్చిన తీర్పును అమలుజరుపగలరో లేదో తెలుపవలసిందని యజమానులను అడుగగా, తమకు ఇంకా నేరోజులు వ్యవధి కలదని యజమానుల ప్రతినిధి అన్నారు.

సోమవారంనాటికి సమ్మె నిర్వాహక సంఘ సమావేశం నిర్ణయించబడిందిగాని, మొత్తంమీద సమస్యను కార్మిక సంఘం సర్వసభ్య సమావేశానికి ప్రతిపాదించాలని అది నిర్ణయించిందని, బుధవారంనాడు ఈ సమావేశం జరుగగలదని ప్రకటించబడింది.

సమ్మె వ్యతిరేకసంఘమైన రాష్ట్రీయ మిల్లు మజ్దూర్ సంఘ కార్యదర్శి అంబేడ్కర్ సూత్రాల విషయమై కార్మికులకు సుముఖంగానే తీర్పువున్నప్పటికీ, మొత్తంమీద ఇది కార్మికులకు నష్టదాయకమే నని అన్నారు.

ఇక కార్మికులు పనిలో ప్రవేశించవచ్చునని కూడా ఆయన అన్నారు.

బొంబాయి ప్రభుత్వ ప్రతినిధి కూడా ఇట్టి అభిప్రాయాన్ని వెల్లడించారు.

కార్మికనాయకుడు శ్రీ యస్. యమ్. జోషీ తీర్పుపట్ల చాలా అసంతృప్తి వెలిబుచ్చారు.

అక్కడనుంచి సోషలిస్టు నాయకుడు శ్రీ అశోక్ మెహతా నేపాళ ప్రకటనచేస్తూ ట్రిబ్యూనల్ తీర్పును బట్టి కార్మికులు తిరిగి పనిలో ప్రవేశించకపోవచ్చునని వివరిస్తూ ప్రధాని పండిట్ నెహ్రూ వెంటనే బొంబాయి వెళ్లి, సమ్మె విషయమై జోక్యం కలిగించుకొని కార్మికులకు న్యాయంచేకూర్చాలని అర్థించారు.

నూనెగని కథనం

(మన విలేకరి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 9—

బొంబాయినుంచి నూనెగనులను గురించి విచిత్రమైన కథ ఒకటి వెలువడింది.

బొంబాయి కినారు అయిన కాందివిలీలో నివసిస్తున్న ఒక సింధు శరణార్థి, కాందివిలీలో నూనెగనులు కలవని తనకు తెలిసిందని చెబుతూ, నూనెగని వున్న ప్రాంతంలోని మట్టి అని ఒక ముద్దను ఇండియాప్రభుత్వం వర్క్సు గనుల శాఖకు పంపించారు.

దానిని ఇండియాప్రభుత్వం తాలూకు భూగర్భ శాస్త్ర పరిశోధక శాఖవారి కార్యాలయానికి పంపగా, అక్కడ వారు పరీక్షించి, ఆ మట్టి ముద్దలో నూనె కలదని నిర్ధరించారు. అంతట ఇండియా ప్రభుత్వం తాలూకు సీనియర్ జియాలజిస్టు (భూగర్భ శాస్త్రజ్ఞుడు) బొంబాయివెళ్లి తను ఆ ప్రాంతాన్ని పరిశీలించడానికి వస్తున్నానని, అక్కడ హాజరుకావలసిందని ఆ సింధుశరణార్థికి కబురు పంపారు. కాని ఆ శరణార్థి అయిపులేడు. అయినప్పటికీ, ఆ శరణార్థి పంపిన లేఖలో పేర్కొన్న కాందివిలీ ప్రాంతభూభాగాన్ని ఆ శాస్త్రజ్ఞుడు పరిశీలించగా అక్కడ నూనె దొరకలేదు.

తుదకు ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో ఆ ప్రాంతంలో కొంతకాలం పెట్రోలు నిలవచేయబడివున్నట్టు తెలుసుకొని, ఢిల్లీలో పరిశోధించబడిన మట్టిలో నూనె జీరలు వుండడానికి ఇదే కారణమని ఆయన రిపోర్టు వ్రాశారు.

ఆటుపిమ్మట ఆదిలో ఈ సంగతిని ఇండియా ప్రభుత్వానికి తెలియపరిచిన ఆ శరణార్థి ఢిల్లీ వచ్చి, తను శాంపుల్‌గా పంపిన మట్టి కాందివిలీలోనిది కాదని, అంతదాకా పప్తే అసలు బొంబాయి రాష్ట్రంలోదే కాదని, తనకు లక్ష రూపాయల బహుమతినిస్తేనేగాని అది ఎక్కడిదీ చెప్పబోనని షరతు పెట్టి భీష్మించుకొని కూర్చున్నాడు.

పాకిస్థాన్‌నుంచి కట్టుబట్టలతో లేచి వచ్చిన లక్షలాది శరణార్థులలో తాను ఒకడినని, తనకు కావలసినంత పెట్టుబడిని ఇండియా ప్రభుత్వం పెట్టితే తానే ఆ గనిని త్రవ్వించి సొంతంగా వ్యాపారం చేసుకోగలనని కూడా అతడు అంటున్నాడు.

తీనర్ నదిపై కటింబోనమ్ వంతెనకు తొమ్మిదవ తేదీన కేంద్ర ఎర్గీ మంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ ప్రారంభోత్సవం చేశారు.

బెంగుళూరు విమాన కంపెనీ సమ్మె విరమణ

బెంగుళూరు, అక్టోబర్ 9—

హిందూస్థాన్ ఎయిర్ క్రాఫ్ట్ కంపెనీ కార్మికులు నేడు సమ్మె విరమించి, అందరూ పనిలో ప్రవేశించారు. బేషరతుగా నేడు దాదాపు ఆరువేల మంది కార్మికులు పనికి వచ్చారు. కార్మికుల వాంఛితాలను గురించి పరిశీలించగలమనీ, నివ్వరినీ శిక్షించ బోమని యజమానుల తరఫున హామీ యివ్వబడింది. 18 రోజులు సమ్మె నడిచింది.

ఆసియా వైజ్ఞానిక సమైక్యతకు విదజేశాలు చేసిన కృషిని గురించి అక్టోబ[illegible]వ తేదీన న్యూఢిల్లీ కళాకేంద్రంలో చర్చ[illegible]నుంది. ఇండియా లంక, ఇండొనేసియా, [illegible]సాన్, బర్మా, థాయ్‌లెండ్, చైనాలు దా[illegible]లవి.



ఫ్యాక్టరీ-తరిఫీదుపొందిన సర్వీసు మెన్....ఫ్యాక్టరీ అంగీకరించిన పరికములనే....ఫ్యాక్టరీ అంగీకరించిన పద్ధతులలపై....అసలైన ఫోర్డు భాగాలను ఉపయోగించుటచే....మా ఫోర్డుడీలర్లు మీ ధన్నాని నిల్వచేయగలరు ; ఎంతో మేలుగా సేవచేయగలరు.

మొటిమల నివారణ

మొదటి సారి

[illegible]మెసరితే, మొటిమలన్నీ అద్భుతంగా పోతాయి. నేటిరాత్రి నిక్సోడర్మ్ ను (NIXODERM) ఉపయోగించండి. మీ చర్మం తిరిగి మృదువుగా, పరిశుభ్రంగా తయారౌతుంది. క్రొత్తగా సృష్టించబడిన ఈ నిక్సోడర్మ్ (NIXODERM) చర్మంమీదనివసించి, మొటిమలు తురుపులు, పుండ్లు, తీట, తామర, వాపుమున్నగు వాటికి కారణభూతమైన క్రిములను సంహరిస్తుంది. మీ చర్మములో సూక్ష్మరంధ్రాలలో నివసించే సూక్ష్మ క్రిములను, మీరుపారదోలినప్పుడే మీకు చర్మవ్యాధులనుంచి విముక్తికలుగుతుంది. కాబట్టి, నేడే మీకెమిస్టునుండి నిక్సోడర్మ్ (NIXODERM) ను సంపాదించండి. నిక్సోడర్మ్ (NIXODERM) మొటిమలను పోగొట్టి, మీ చర్మాన్ని మృదువుగా, పరిశుభ్రంగా చేయగలదన్న పూచీపైఅమ్మబడుతుంది. గుణం కనిపించనిచో, ఖాళీ ప్యాకేజిని తిప్పి పంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది.

Nixoderm చర్మవ్యాధులకు **నిక్సోడెర్మ్**

నల్లని శరీరాన్ని తెల్లపర్చును!

భారతదేశ ప్రాచీన శాస్త్రమే, ప్రస్తుతము, అమెరికాలోను, యూరపుదేశములోని దేశములలోను జరుగు శాస్త్రీయపరిశోధనలకు మూలాధారం. ఔషధి శాస్త్రములో ఇంతవరకెన్నాడూ కని విని ఎఱుగని పరిశోధన--హూర్ క్రీము. ఈ క్రీము నల్లని శరీరాన్ని అద్భుతంగా తెల్లపరచును. ముఖానికి కాంతితెచ్చును, నలుపుదు, మచ్చలు, మొటిమలు, వగైరాలు 24 గంటలలో పోగొట్టును మంచిసువాసన గలది. పెద్దబుడ్డీ రూ 5/-, చిన్నబుడ్డీ రూ 3/-, పోస్టేజి 0-12-0 ప్రత్యేకం. (ఇంగ్లీషులో వ్రాయండి)

AMERICAN TRADING CORPORATION, (A.P.M.) PULL BANGASH, DELHI.

యుద్ధమునకు పూర్వముండు ధరలే!

200 [illegible]చీలుమాత్రమే యున్నవి. చిన్నది నాజూకైనది, 5 సంవత్సరములు గ్యారంటీ!



వెస్టెండ్ సెకండ్స్ డిజైన్ ఎవరెడై ఫిట్ కేస్ 19/- కల్తిలేని రోల్డుగోల్డు రూ. 23/- [illegible]ఖర్ సెకండ్సు రేడియం డయల్ రూ 27/- [illegible]ల్సు రేడియం డయల్ (10 సం॥ గ్యారంటీ) గోల్డెన్ కేసు రూ. 56/- స్ట్రాప్ 12/8.

[illegible]ED WATCH CO. (A.P.) No. 6715. Calcutta-7.

చిత్రకూట్ ఆస్త్మా నివారిణి

ప్రపంచము నలువైపులను ప్రసిద్ధిచెందిన శాశ్వత గుణమునిచ్చునది. 25-10-50 తేది పౌర్ణమిరాత్రి యొక మోతాదు సేవించవలెను.

తక్షణమే అంగ్లమున వ్రాయుడు.

SHRI MAHATMA YOGI BABA AYURVEDIC BUTI BHANDAR, P. O Chitrakot, U. P.

LOOK! 6 YDS SAREE Rs 3/12 only



వరసమైన దరల్లో మా వద్ద అందమైన రకాల్లో కంటికింపైన రంగులో శిల్కు-నూలు చీరలు లభించును, వి. పి. పి. ద్వారా పంపబడును. పోస్టేజి ప్యాకింగ్ 0-12-0 మాత్రమే అధనం.

నమ్మకమైన రంగులు

101 నూలు చీర సాదాలేక రంగుది	రు. 3-12-0
102 నూలు చీర 6 గజాల రంగుది జరీ అంచుగలది	రు. 6-8-0
103 నూలు చీర 9 గజాల రంగుది లేక సాదా	రు. 9-0-0
104 శిల్కు చీర 6 గజాల సాదా రంగు	రు. 7-4-0
105 శిల్కు చీర పూలుప్రింటు చేయబడినది	రు. 8-8-0

స్పెషల్

రెండు చీరలు ఒకేదఫా ఆర్డరు యిస్తే పోస్టు, ప్యాకింగు ఉచితము.

మూడు చీరలు ఒకేదఫా ఆర్డరు యిస్తే పోస్టు, ప్యాకింగు ఉచితమే కాకుండా ఒక సెంటు సీసా ఉచితం.

ATTRACTIVE GIFT MART
23/7, Girgaum, BOMBAY-4.
ADAPEX

హెరాం ప్రింటింగు ప్రెస్సు



పేర్లు, అడ్రసులు ఉత్తరాలు, లేబిల్సు, ప్రోగ్రాములు దీని సహాయంతో అందంగా అచ్చువేసుకొనవచ్చును. ప్రతి యింటిలో వుండవలెను. శ్రేష్ఠమైనది ఖరీదు 3-0-0; స్పెషల్ రు. 5-0-0 లు ప్యాకింగ్ పోస్టేజి 14 అ॥

జ్యూయల్స్‌గల మేలురకం రిష్టువాచీలు

క్రమమైన మంచి టైము చూపునది. గట్టిపనితనము నమ్మకమైనవి. అందమైనది. ప్రతి గడియారం 5 సం. లు గ్యారంటీ. క్రోమియంకేసు రు. 13/- మేలురకం, 4 జ్యూవెల్స్ రు. 14/- లేడీస్ సైజు రు. 16/- గోల్డు ప్లేటెడ్ రు. 20/- రెక్టాంగులర్ బ్రైట్ క్రోమ్ 6 జ్యూవెల్స్ గలది రు. 28/- మేలురకం 7 జ్యూవెల్స్ రు. 28/- రెక్టాంగులర్ రోల్డుగోల్డు (కేసు 10 సం॥ లు గ్యారంటీ. రు. 46/- 15 జ్యూవెల్స్ రు. 60/- ఖానుపిసు రు. 14/- పోస్టేజి ప్రత్యేకం. ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

[illegible]TAL FANCY STORES. (SCE 20T) Joy Mitra Street. Calcutta.—5.

శాస్త్రము

[illegible] గ్రంథము. 260 పుటలు [illegible] 1-8-0 నేడే [illegible] పంపండి. వి. పి. లేదా [illegible] ఫొటో కంపెనీ, జి. టి. మద్రాసు.

పియర్స్‌యొక్క సుందరమైన పిల్లల ప్రపంచము

సౌందర్యమైన స్త్రీగానగుటకు సన్నాహముచేయుచున్నది

ఈ చిన్న బాలికయొక్క చర్మమును పియర్స్ తప్ప వేరే సబ్బు ఎందుకు ముట్టుకొనకూడదో ఆమె తల్లికి తెలుసును—ఇది ఎందు చేతనంటే పియర్స్‌యొక్క స్వచ్ఛదనము, నిర్మలత్వము మరియు చర్మమునకు పుష్టినిచ్చే గుణము సున్నితమైనటువంటియు, లేతయైనటువంటియునైన ఆమె చర్మమును ముందుముందువచ్చు సంవత్సరములంతా క్రొత్తగాను, స్వచ్ఛముగాను, అందముగాను ఉంచును. ప్రపంచమంతాలోని కుటుంబములలోవలె ఆమె కుటుంబములో తరతరములుగా పియర్స్ సబ్బు వాడబడుచున్నది.

పియర్స్ సబ్బు



తరాలకొలది సౌందర్య స్త్రీలచే వాడబడుచున్నది

TG. 57-172-55 TL

సూపర్

పవర్ బ్యాటరీలు

కారుకు బ్యాటరీ హృదయం వంటిది



అనేక కార్లు, ట్రక్కులు ఇప్పట్లో రొమ్ము నొప్పిచేత బాధపడుచున్నవి. వీటి నివారణమునకు సూపర్ పవర్ బ్యాటరీలు ఉపయోగించండి. సులభముగా బయలు దేరుటకు, కాంతిగల లైట్లకు గ్యారంటీ గలది.

Manufacturers :
POWER BATTERIES (India)
(Prop. Parekh Battery Service)
New Queens Road, Opposite "ROXY," BOMBAY-4.

లిప్టన్స్

హిమాలయన్ బ్లెండ్



టీ నే

ఎల్లప్పుడూ ఉపయోగించండి

ఇది టీ ప్రియులచే కోరబడుచున్నది

LTX-186TG

ఎన్‌టడోన్

నొప్పులను, తీపులను క్షణములో పోగొట్టును

ఎన్‌టడోన్ దాల ప్రశస్తమైనది తలనొప్పి, సాధారణ జలుబు, ఇన్‌ఫ్లుయన్‌జా, స్త్రీలు ఋతుసమయాల్లో పడేబాధలు, న్యూరల్‌జియా, కీళ్ల నొప్పులు, జ్వరములు, చెవ్వు, కండ్లు, గొంతు, పండ్లనొప్పి గుండెదడ మొదలగు వ్యాధులకు దివ్యౌషధము. వీట్లకు కలుగు పలుమారు బాధలు నిర్మూలించి సంతోషింప జేయును.

స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్.
సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
స్టాండర్డు ప్రాడక్ట్సు లిమిటెడ్.,
79 ఎ అంట్ బి. కందుదాస్ వీధి, మదరాసు 1

చూడండి! చదవండి !!

నేను లోకమునకు వెలుగునై యున్నాను; నన్ను వెంబడించువాడు చీకటిలో నడువక జీవపు వెలుగు గలవాడై యుండునని యేసు క్రీస్తు చెప్పెను. జెహ. 8; 12. ఈ లోకములో మనము పాపమను చీకటిలో చిక్కుబడి పరలోకపు జ్యోతిస్సియుండగా, ఈవర్తమానం ఎంతో ఆదరణ కలిగిస్తుంది. జెహ. 8; 12

ఇనుప మర మేకులు
మేము తయారు చేస్తాము
వివరములకు:
ఏ. బాలకృష్ణ అయ్యర్ & కంపెనీ,
పి. బి. నెం. 41. ఎర్నాకులం. (కొచ్చిన్)

రూ. 1,000 పొందండి!
సునాయాసంగా ఆర్జించినట్లే మీరు రూపాయలు పొంద గలుగుతారు. నేడే ఈ విలాసానికి వ్రాయండి—
CALICO SILK CO., Post Box 106, CALCUTTA-1.

ఉబ్బసం, శ్వాసకాసకు నూతనౌషధ సృష్టి

పగర్పు, గురక, ఊపిరి నొప్పితో కూడుకున్నట్టు ఉబ్బసం, శ్వాసకాస మీ శరీరానికి విషప్రాయమై, ఆరోగ్యాన్ని చెడగొట్టి, గుండెను దుర్బలపరుస్తాయి. ఒక ప్రసిద్ధవైద్యుడు కనిపెట్టిన మెండాకో (MENDACO) ఔషధం 3 నిమిషంలో రక్తం ద్వారా అంతటా వ్యాపించి, త్వరలో బాధను అణచివేస్తుంది. ఔషధం సేవించిన మొదటిరోజునే శ్వాసనాన్ని అణచివేసే కఫం కరిగిపోతుంది. అందువలన సులభంగా ఊపిరి పీల్చవచ్చును. రాత్రుల్లు హాయిగా నిద్రపడుతుంది. పొడుములను కాల్చి పొగపీల్చడంగాని, ఇంజక్షనులుగాని అవసరంలేదు. భుజించునప్పుడు రుచి రహితమైనట్టి, మనోహరమైన మెండాకో (MENDACO) ఓబ్లెట్లు లేవిస్తే, ఇదివరలో ఎన్ని సంవత్సరాలుగా ఉబ్బసం, మీరు శ్వాసకాసతో బాధపడుతున్నప్పటికీ, క్షణంలో ఆ బాధ నివారణ కాగలదు. మెండాకో (MENDACO) 24 గంటలలో మీరు సులభంగా శ్వాసపీల్చడానికి వీలుపడేలాగ చేస్తుంది. మీ ఉబ్బసాన్ని 8 రోజులలో సంపూర్ణంగా పోగొట్టుతుందని పూచీ, గుణం కనిపించనిచో, ఖాళీప్యాకెజినిపంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది. మీకెమిస్టునుండి నేడే మెండాకో (MENDACO) సంపాదించండి. ఇది మీకు హామీ ఇస్తుంది. ఉబ్బసాన్ని, శ్వాసకాసను, జ్వరాన్ని నివారిస్తుంది.

Mendaco
మెండాకొ

కేవలము ఆశ్చర్యకరమగు సుఖానుభవమును మీకు ఇచ్చునది

కొల్గేట్ టాల్కమ్ పౌడర్

ప్రకాశవంతమగు చర్మం

ప్రతిసారి స్నానము చేసినప్పుడు కాల్గేట్ టాల్కమ్ పౌడరును మీ శరీరముమీద చల్లుడు, శిరస్సునుంచి పాదములవరకు మెత్తగా రుద్దుడు. వెంటనే మీకు ఆశ్చర్యకరమగు దర్శనము, ఉల్లాసము చేకూరి గొప్పదిప్పర్యం తను హాయిగానుండును.

సంతోషకరమైన

కాల్గేట్ టాల్కమ్ పౌడరు చర్మముమీద ఎక్కువగా యున్న చెమ్మను పోగొట్టును—చర్మమును మేలి మరియు ఘర్షణనుండి కాపాడును—లోపలయున్న మెత్తని చర్మ సౌఖ్యానుభవమును కలిగించును.

నిలచియుండు

దెబ్బగా కాల్గేట్ టాల్కమ్ పౌడరును వాడుడు. దీని యొక్క సుగంధ పరిమళము గంటలకొలంది యుండును— సౌందర్యము, సువాసన, ఆకర్షణ ఇవి మీయందు నిస్సందేహముగా వుండగలవు.

వీటిలో ఒక శ్రేష్ఠమైన కాల్గేట్ టాల్కమ్ పౌడరు డబ్బాను నేడే కొనుడు.

ఛార్మిస్ . ఎక్లాట్ . ఫాన్‌శన్

"ప్రజలు తమ అసంతృప్తిని కార్యరూపంలో ప్రదర్శించాలి"

సోషలిస్టుపార్టీని బలపరచవలసిందిగా శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రబోధం

(మన విలేకరి)

ఏలూరు, అక్టోబర్ 8—

"ఇంట, బయట, ఈ నాడు కాంగ్రెసు ప్రభుత్వాలు కలుష భూయిష్ఠమయ్యాయని, కౌన్సిళ్లలో, క్లబ్బులలో, పార్కులలో, పాఠశాలలలో, బస్సులలో, బార్ అసోసియేషన్‌లలో, సినిమాలలో ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఈ తీవ్ర విమర్శనలతో సంతృప్తిపడమేనా? లేక ప్రజానీకం ఏకమై కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ పక్షంగా నిలువబడి ప్రభుత్వాలను కైవశంచేసుకోవడమా? అనేదే ఈనాడు దేశంలో తేల్చవలసిన ప్రశ్న. దీనికి ప్రజలు యిచ్చే సమాధానం మీదనే భారతదేశ భవిష్యత్తు ఆధారపడి ఉన్నది" అంటూ అఖిల భారత సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్నరాత్రి ఏలూరులో పేరయ్య కోనేరు పార్కులో జరిగిన గొప్ప బహిరంగ సభలో ఉద్ఘాటించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ పశ్చిమ గోదావరి జిల్లా పర్యటన ముగించుకొని ఇక్కడికి సాయంకాలం 5 గంటలకు రావలసినవారు రాత్రి 9 గంటలకు వచ్చారు. సుమారు పదివేల మంది ప్రజలు నాలుగు గంటల కాలం అతి ఓపికతో నిరీక్షించి రాత్రి 12 30 గంటల వరకు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉపన్యాసాన్ని శాంతంగా విన్నారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు ఏలూరు తాలూకా, పట్టణ సోషలిస్టు పార్టీ సంఘాలు స్వాగతమిచ్చి సన్మాన పత్రాలను సమర్పించాయి. ఏలూరు సన్మాన సంఘంవారు, దెందులూరు, కొవ్వలి గ్రామస్థుల తరపున మొత్తం రూ. 546 నిధిని సమర్పించారు. ఏలూరు కేంద్ర కార్మిక సంఘంవారు బొంబాయి చేనేత కార్మికుల సమ్మె సహాయార్థం నూరు రూపాయలను సమర్పించారు.

సోషలిస్టు నాయకుడు తన ఉపన్యాసంలో ఇలా చెప్పారు.

"కష్టజీవుల నివారణోపాయము అని ఏర్పడిన కాంగ్రెసు, ఇవాళ పండితనెహ్రూ యాజమాన్యాన ఏర్పడ్డ కాంగ్రెసు ప్రభుత్వాలు స్పష్టంగా ధనిక వర్గములను ప్రోత్సహిస్తూ బలపరచుచున్నాయి. వారి కనుగుణంగా వుండే చట్టాలే చెయ్యబడుచున్నాయి. స్వాతంత్ర్య సమరంలో కాంగ్రెసు పేరువింటే కొన్ని ఆమడల దూరం ఉండి, బ్రిటిష్ ప్రభుత్వంకు అండయై యుండినవారే ఇవాళ గాంధీటోపీలను తగిలించుకొని, ఖద్దరు ధరించి, మతం మార్చుకొని స్వార్థపరులై కాంగ్రెసులో చేరిపోయారు. కాంగ్రెసుపేరు తమ స్వార్థాలకై ఉపయోగించుకొంటున్నారు. అధికారాలకొరకు, పదవులకొరకు, పర్మిట్లు లైసెన్సులకోసం, బస్సురూట్లకోసం కాంట్రాక్టులాడుచున్నవారు ఎక్కువై పో కాంగ్రెసు కలుష భూయిష్టమై

"ఇంకా ముప్పదియే [illegible] ఆర్థికస్థాయి వున్నా కష్టజీవు[illegible] ఇదంతా గమ[illegible] మారా[illegible] కాంగ్రెసుమీద ఆశలు పెట్టుకోవడం మరింత నిరాశకు లోనుగావడం కలుగుతుందని నా హెచ్చరిక.

"అయితే ఇప్పుడు చెయ్యవలసిన పని యేమిటని మనమంతా ఆలోచించాలి. ప్రస్తుత కాంగ్రెసు విధానాలు, పరిపాలన నచ్చకపోతే మీరు ప్రభుత్వాన్ని మార్చి మీ ప్రభుత్వాన్ని స్థాపించుకోవడం కంటే వేరు తరుణోపాయం లేదు. ధరలు తగ్గించవలెనన్నా, లంచగొండితనం, బ్లాక్ మార్కెట్టు, అవినీతి నిర్మూలించవలెనన్నా అందుకు ప్రభుత్వం పూనుకోవాలి. దేశంలో నూటికి 95 వంతులు గ్రామికులు. కాని, నేడు వారికి ప్రభుత్వాధికారం లేదు. ఈ 95 వంతుల ప్రజానీకం ఏకమై ఎందుకు తమ ప్రభుత్వాని స్థాపించకూడదని నేను అడుగుతున్నాను? మనకొక రాజ్యాంగ మున్నది. దానిప్రకారం భారతదేశంలో 18 కోట్ల మంది వయోజనులకు తమ ఇష్టవచ్చిన ప్రభుత్వాన్ని సాంపిచుకొనే అధికారం వున్నది. ఆ పని చెయ్యలేకపోవడానికి వారికి పౌష్ఠవమైన రాజకీయపక్షం లేకపోవడమే కారణం. విధానాలు ఏమైనప్పటికీ ప్రభుత్వాన్ని మార్చాలంటే కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ పక్షంగా, నిర్మాణాత్మకమైన రాజకీయ పక్షం అత్యవసరం. కేవలం వ్యక్తిగతంగా, ఈ లోపాలను సవరిద్దడం సాధ్యం కాదు. అందుచేత పార్టీని నిర్మించుకొని ప్రజల సహకారంతో ప్రస్తుత ప్రభుత్వాన్ని మార్చు చెయ్యాలి. ఇది తప్ప గత్యంతరం మనకు లేదు. దేశంలో ఇప్పుడున్న పార్టీలను గురించి కొంత ఆలోచిద్దాము.

కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం అనర్థదాయకం

"కమ్యూనిస్టుపార్టీ దేశసమస్యా పరిష్కారానికి చూపిన, చూపుతున్న విధానాలను గూర్చి మీకు నేనుచెప్పనక్కరలేదు. ఆ పార్టీ విధానాలకు గురిఅయినవారు ముఖ్యంగా ఆంధ్రులు. అరాజకం, హత్యలు, దోపిడీలు, దహనాలు ఆ విధానాలలో ముఖ్యాంగాలు. ఈ రోజున అసంతృప్తులైన ప్రజానీకాన్ని హత్యలుచేయమని గృహాలు తగులపెట్టమని, రైళ్లను పడగొట్టమని, కమ్యూనిస్టు పార్టీ కోరుతున్నది. కాని, దీనివల్ల ఈ పంథావల్ల సాంఘికవిప్లవం రాబోదు సరిగదా ప్రజలు అనేక విధములుగా హింసింపబడ్డారు. వీరివల్లనే పోలీసులు కూడా ఇష్టంవచ్చినట్లు ప్రజలపై ప్రవర్తించారు.

"కొన్ని ప్రత్యేక పరిస్థితులలో ప్రభుత్వాన్ని బలవంతంగా కూలద్రోయడానికి విప్లవములు అవసరమని నేను అంగీకరిస్తాను. కాని, ఇవాళ మన దేశంలో అట్టి పరిస్థితులులేవు. జార్ చక్రవర్తి రష్యా పరిస్థితులుగాని, ఛాంగ్‌కేషేక్ దుష్పరిపాలన స్థితిగతులు గాని మన దేశంలో లేవు

"అందుచేత హింసా పూరితమైన విప్లవాలకు ఇండియాలో తావులేదు. మన దేశంలో పరిస్థితులు జర్మనీలో హిట్లర్ పాలన క్రింద గాని ఇటలీలో ముసలోనీ పాలన క్రింద గాని ఉన్న లేవు ఉంటే హింసాత్మకమైన విప్లవం ఒక్కటే మార్గమని అంగీకరించ వచ్చు, అంతకంటె గత్యంతరంలేదు కాబట్టి మన దేశంలో ఆ పరిస్థితులు లేనప్పుడు విప్లవమునకు తావు లేదు. ఫాసిజం అంటే మన కేమో తెలియనే తెలియదు. కాంగ్రెసు పాలనలో పౌరస్వత్వ హక్కులు కుంచించబడిన మాట వాస్తవమే. ప్రివెంటివ్ డిటెన్‌షన్‌లు, ప్రజారక్షణ చట్టాలు, 144 వ సెక్షను ఉన్న మాట వాస్తవమే. అయినప్పటికి దేశంలో ప్రతిపక్షాలు వ్యవహరించడానికి వీలు గలదు. వాక్‌స్వాతంత్ర్యం, సభాస్వాతంత్ర్యం, హింసాత్మకమగు చర్యలు పురికొల్పకుండ వుంటే హరించబడలేదు. అందుచేతనే ఈ నాడు దక్షిణ ఇండియాలో కమ్యూనిస్టుపార్టీనిషేధించబడి వున్నప్పటికీ ఉత్తర ఇండియాలో నిషేధింపబడ లేదు. అందుచేత దేశ సమస్యల పరిష్కారానికి విప్లవాత్మకమైన కమ్యూనిస్ట్‌పార్టీ పంథా పనికిరాదు.

సోషలిస్టుపార్టీయే శరణ్యం

"మూడవశక్తిమైన సోషలిస్టుపార్టీ కాంగ్రెసుకు ప్రత్యామ్నాయ రాజకీయపక్షంగా స్థాపించబడినది, ఆ పార్టీ కార్యక్రమాన్ని పరిశీలిద్దాము ప్రస్తుత కాంగ్రెసు విధానాలతో అసంతృప్తులైన ప్రజలను సోషలిస్టుపార్టీ తన పతాకం క్రిందకు ఆహ్వానిస్తున్నది. మీరందరూ సోషలిస్టుపార్టీలో చేరి దానిని మీ పార్టీగా చేసికొని దాని విధానాలను రూపొందించి, దానిద్వారా మీ ప్రభుత్వాన్ని స్థాపించుకోమని మనవిచేస్తున్నది. గ్రామికుల రాజ్యాన్ని స్థాపించుకోమని కోరుతున్నది. ఇందు కోసమే నేను ఇప్పుడు దేశంలో సంచారం చేయుచున్నాను.

"అయితే సోషలిస్టుపార్టీ ఏమిచేస్తుందని మీరు అడుగవచ్చు. దేశంలో నేడు వున్న దారిద్ర్యమును నివారించడానికి, సాంఘికసమస్యలను పరిష్కరించడానికి, రైతుసమస్యలను, వ్యవసాయ భూసంస్కరణలను చక్కబెట్టడానికి, భాగ్యవంతులు ఇంకా భాగ్యవంతులుగ కాకుండా ఉండుటకును, నిరుపేదలు ఇంకా నిరుపేదతనంలో మునిగిపోకుండ వుండుటకును, ధరలపెంపును అరికట్టి ఉత్పత్తిదారుల సంపాదన భాగ్యములను సమానముగ పంచిపెట్టుటకు ప్రయత్నిస్తాము పండిట్ నెహ్రూ సోషలిస్టుల సంపదనీ విధానం అర్థశూన్యమని భారతదేశంలో భాగ్యమేలేదు పంచిపెట్టడానికని ఒకమూలచెబుతూ, భాగ్యాన్ని అధికముగ ఉత్పత్తిచేయాలని కోరుతున్నారు. ఆయన చెప్పినది పూర్తిగా నిజంకాదు. అయితే, అసత్యం కంటె అర్ధసత్యాలను చెప్పడం ఎక్కువప్రమాదకరం సంపూర్ణ అసత్యములు మనల్నెన్నో మోసపుచ్చజాలవు. సగము సత్యములే ప్రమాదకరములు ఉత్పత్తి తగ్గుటవల్ల ఉంటుటచేతనే దేశంలో [illegible] కారణం [illegible] ఉత్పత్తిదారుల ఫలితాలను అనుభవించు విధానం లేకపో తమ కొంతైనా తాము కష్టపడుతున్నామని, అనుభవించగలమని నమ్మిననాడే అధికోత్పత్తికి ఆస్కారం వుంటుంది. అనాడే దక్కని సంపత్తి కూడ గలదు. భాగ్యమును సంపాదించినవారు ఆ భాగ్యమును సమానముగ అనుభవించి, పంచిపెటాలి. అందుచేత ప్రస్తుత విధానంలోని వైపరీత్యాన్ని తొలగిస్తే కాని దారిద్ర్య సమస్యను పరిష్కరించుటకు తావులేదు.

"మీరంతా సోషలిస్టు పార్టీలో చేరి, దీనిని మీ పార్టీగా నెంచి, గ్రామికుల రాజ్యస్థాపనకై సహకరించాలని కోరుచున్నాను. అయితే సోషలిస్టు పార్టీ తన కార్యక్రమాన్ని అమలు జరుపుతుందని హామీ ఏమిటని మీకు సందేహం కలగడం సహజమే, కాంగ్రెసు యిక ముందు ఏ విధమైన మంచి చెయ్యగలదన్న ఆశ లేదు. అందుచేత సోషలిస్టుపార్టీకి రాబోవు ఎన్నికలలో ఒక అవకాశమిచ్చి చూడాలని మిమ్ములను కోరుచున్నాను. జైహింద్."

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సపరివారంగా ఈ రోజు ఉదయం నూజివీడుకు వెళ్లారు. అక్కడ నుంచి విజయవాడకు వెళ్తారని తెలియవచ్చినది.

ఓటు బలంతో కోరిన ప్రభుత్వం

నెలకొల్పడం సాధ్యమని రాజోలులో జయప్రకాశ్ ఉద్ఘాటన

రాజోలు, అక్టోబరు 2—

"స్వరాజ్యం రావడంతో, మన కాంగ్రెస్ కేవలం పెట్టుబడిదార్ల సంస్థగా మారిపోయింది. దానిని పరిదిద్దలేక, దానినుండి విడిపోయాము. కాంగ్రెస్‌వల్ల మీద ప్రజానీకం సౌకర్యాలు ఆశించ నక్కరలేదు. స్వరాజ్యం సంపాదించిన కాంగ్రెస్ వేరు. ప్రస్తుతం పరిపాలన సాగిస్తూవున్న కాంగ్రెస్ వేరు" అని అఖిల భారత సోషలిస్టు నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ నేను రాజోలులో జరిగిన బహిరంగసభలో చేసిన ఉపన్యాసంలో వక్కాణించారు.

సభకు సుమారు వేయిమంది వచ్చారు. జయప్రకాశ్, ఆంగ్లంలో ఉపన్యసించగా శ్రీ అన్నపూర్ణయ్యగారు తెలుగున తర్జుమాచేసి చెప్పారు ఉపన్యాస క్రమంలో సోషలిస్ట్‌పార్టీ నిర్మాణావశ్యకతను గురించి సోషలిస్ట్ నాయకుడు యింకా యిలా అన్నారు:

"మనం మన వోట్లతో ప్రభుత్వాన్ని మార్చగల రాజ్యాంగ విధానం మనకువుంది. ఆదరణ యోగ్యమైన ప్రజా స్వామ్య సిద్ధాంతాల ద్వారా, కాంగ్రెస్ మార్గాన, నాను న్న ఎన్ని [illegible] సోషలిస్టుపార్టీ పాల్గొంటుంది. దానిని, చేయ [illegible] రూపొందించవలసినవిధి మీపై [illegible] రాజ్యాంగ వ్యతిరేకంగా నడిచే ప్రభుత్వాన్ని [illegible] ప్రజలకు ఉన్నది. అందువల్ల [illegible] కాంగ్రెస్ సంస్థను, బలపరచడం మానివేసి, సోషలిస్టుపార్టీ వర్యులను బలపరచవలసినదిగా మిమ్ములను కోరుతున్నాను."

రేడియో

(గురువారం, అక్టోబర్ 12)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు: 7-15 వి. వి. శరకోపన్ (రికార్డులు); 7-30 రాయప్రోలు జానకిదేవి (గాత్రపాట); 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా.

మధ్యాహ్నం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 చిత్రవాణి (రికార్డులు); 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు; 2-0 వయొలిన్ (నిలయ విద్వాంసుడు); 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

సాయంత్రం 5-30 రాయప్రోలు జానకీదేవి (గాత్రపాట); 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 గీతమంజరి (రికార్డులు); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" జయ జయ భారత — జాతీయగీతం, వ్యవసాయగోష్ఠి, విశేషాలేమిటి? ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" నాటికాగీతావళి; 7-30 వాద్యసంగీతము (రికార్డులు); 7-45 ఉపనిషదుపాఖ్యానము ప్రసంగము; 8-0 పెత్తనం— స్కెచ్; 8-15 మద్రాసు వలె; 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 గీతమంజరి (రికార్డులు); 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఏ)

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 కె. ఎమ్. అబ్దుల్ మజీద్ (గాత్రపాట); 8-0 ఆంగ్లమున వార్తలు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1-0 మహిళామండలి కార్యక్రమం; 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 ఫిలిం సంగీతం (రికార్డులు); 2-10 మద్రాసు "బి" వలె

211.3 41 32 మీటర్లలో 4-30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు 270.3 మీటర్లలో 5-30 ఎస్. కె. దొరైస్వామిపిళ్ళె (నాదస్వరం); 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లమున); 6-20 కమల, విమల; 7-0 క్లారినెట్ (నిలయ విద్వాంసుడు); 7-45 గీతమంజరి (రికార్డులు); 8-0 మద్రాసు "బి" వలె; 8 15 రాగం, తానం, పల్లవి, మునిసి సుబ్రహ్మణ్యం (గాత్రపాట), ఆర్. ఎస్. గోపాలకృష్ణన్ (వయొలిన్): కోయంబత్తూర్ ఎస్. రామస్వామి (మృదంగం); 9-0 ఆంగ్లమున వార్తలు; 9-30 మద్రాసు "బి" వలె: 10-0 పాశ్చాత్య సంగీతం (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి.

(బి)

270.3, 41.32 మీటర్లలో ఉదయం 7-0 [illegible] కార్యక్రమం; 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 శాస్త్రీయ సంగీతం (రికార్డులు); 1-30 మద్రాసు "ఏ" వలె; 1-40 "ఫిలిం సంగీతం" (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు; 2-0 ద్విలిబా (నిలయ విద్వాంసుడు); 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

270.3, 31.28 మీటర్లలో 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు 60.98 మీటర్లలో 5-30 మద్రాసు "ఏ" వలె; 6-20 సాయం సంగీతం" (రికార్డులు); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" జయ జయ భారత—జాతీయగీతం, వ్యవసాయ గోష్ఠి, విశేషాలేమిటి? ప్రకటనలు, ధరలు, వాతావరణము; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" నాటికా గీతావళి; 7-30 వినోద వ్యాపారములు: నాటకములు— ప్రసంగము, డాక్టర్ గోవిందరాజులు వెంకట సుబ్బారావు 7-45 మద్రాసు "ఏ" వలె; 8-0 కర్ణాటక జానపదగేయాలు; 8-15 మద్రాసు "ఏ" వలె 9-30 తాళ్లకుడి అయ్యస్వామి (గాత్రపాట); 10-0 సినిమాపాటలు (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411.0 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 కె వరలక్ష్మి (కర్ణాటకసంగీతం); 7-45 ఎమ్. ఎస్. సుబ్బులక్ష్మి (రికార్డులు); 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 ఎస్. ఎల్. ఎన్. శాస్త్రి (వయొలిన్‌పై రాగయుగళం); 8-30 అబ్దుల్ అజీజ్ (ద్రా. ఘజల్); 8-45 షావోనాచటోపాధ్యాయ(గీత్, భజన్); 9-0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12-30 (రికార్డులు) 12-50 మహారాష్ట్రమున వార్తలు; 1-0 శ్రీ సంసార్— స్త్రీల కార్యక్రమం; 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 గానసుధ (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు.

సాయంత్రం 5-30 బాలవినోదం—నిర్వహణ అన్నయ్య; 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 అబ్దుల్ అజీజ్ (ద్రా. ఘజల్); 6-35 షావోనా చటోపాధ్యాయ (గీత్); 6-45 "గ్రామసీమ" పల్లెపాటలు జి. సూర్యం 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామసీమ" శకునాలు—హాస్యరూపకం, పద్యావళి విశేషాలు. మార్కెట్ ధరలు, వాతావరణం; 7-45 కన్నడమున వార్తలు; 8-0 ఉర్దూలో వార్తలు; 8-15 సంసార్‌చక్ర ఉర్దూలో ప్రపంచవార్తా సమీక్ష. 8-30 శాస్త్రీయ సంగీతంనుంచి జానపదగీతం వరకు; 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 హిందీలో వార్తలు; 9-44 షావోనా చటోపాధ్యాయ (గీత్, భజన్); 10-0 అబ్దుల్ అజీజ్ (ద్రా:); 10-10 ప్రసార సమాప్తి.

దేవాలయ పరిశుభ్రతకు

గోద్రేజ్ కిండ క్రిమిసంహారకం, చికిత్సా గుణములుగల వేపనూనె లక్షణములు గలది.

నెం. 1. "వత్రి". కిండ బర్కిన్ బాత్ షేవింగ్ స్టిక్
నెం. 2. శాండల్ (సీం) షేవింగ్ "రౌండ్"

నూటికి నూరుపాళ్ళు పరిశుద్ధమైన దనియు జంతువుల క్రొవ్వు చేరలేదనియు గ్యారంటీ యివ్వబడినది.

శుభ్రతకు దైవత్వమునకు దగ్గరసంబంధంకదా ఆచార నియమములతో శుభ్రముగా స్నానము చేయుటకు మనము పరిశుభ్రమైన సబ్బునేవాడవలెను. సబ్బులోఏదోవుండవచ్చును కానిగోద్రేజ్ యొక్క అన్ని టాయిలెట్టుసబ్బులలోను గోద్రేజ్ చందన సబ్బులోగూడ స్వచ్ఛమైన, మేలైన మూలికా తైలములు, ఎసెన్సులు ధారాళముగా వాడబడినవి. ఏవిధమగు జంతుక్రొవ్వు రాయలేదు. గోద్రేజ్ చందనపు సబ్బు స్వచ్ఛమైన మైసూరు చందనతైలముతో తయారు చేయబడినది అది హాయినిగొల్పి, చల్లనిమనోహరమగు సువాసనగల నురుగును పుట్టించును.

Godrej Sandal
గోద్రేజ్ శాండల్
(చందన)
టాయిలెట్ (మస్తు) సబ్బులు

ఇతర చందన సబ్బులకంటె తక్కువ ఖరీదులో ఎక్కువ మేలైన సబ్బు

గోద్రేజ్ సోప్సు. లిమిటెడ్. —సేల్సు డిపార్టుమెంటు. —బొంబాయి: ఏ. ఓ. బాకట్ సర్కిల్, మద్రాసు: 164, బ్రాడ్వే. హైద్రాబాదు: 1289, అబిడ్ రోడ్డు.



ఒంటె మరియు దాని మూపురము

ఒంటె క్రొవ్వుపదార్థమును కూడబెట్టుకొనేటందుకై తన మూపురమును వాడును. ఇందువలన దానికి శక్తినిచ్చే ఈ క్రొవ్వుపదార్థముయొక్క నిలువను బట్టి ఆహారములేకుండ చాల దూరము ప్రయాణము చేయగలదు. ప్రకృతియొక్క అద్భుత ఏర్పాట్లలో ఇది ఒకటి. శరీర శక్తికి క్రొవ్వుపదార్థము ఎంతముఖ్యమో ఇది తెలియజేయుచున్నది. మనుష్య శరీరము సంబంధించినవరకు అది సాధారణముగా క్రొవ్వుపదార్థమును కొద్దిగా నిలువచేసినప్పటికి క్రొవ్వుపదార్థముయొక్క వాడకము శక్తినేకాకుండా శక్తి విటమినులకూడ నిర్మించును. అయితే ఇతర ఆహారపదార్థముల కంటె క్రొవ్వుపదార్థము ఎక్కువ ముఖ్యమని దీనిఅర్థముకాదు. నిజమేమిటంటే ఇతర ఆహారపదార్థములైన ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, విటమినులు మరియు లోహములు ఎంత ముఖ్యమో క్రొవ్వుపదార్థము అంత ముఖ్యము. ఇండియాలో ఒక్కొక్కని క్రొవ్వుపదార్థముయొక్క సరాసరి వాడకము ఒకదినమునకు ¼ ఔన్సుకు వచ్చుచున్నది. అయితే సామాన్య ఆరోగ్యమునకు మరియు బలమునకు 2 ఔన్సులు అవసరము. కాబట్టి ఇంక ఎక్కువ క్రొవ్వుపదార్థమును వాడుటకు అవశ్యకమున్నది. అత్యుత్తమమైన క్రొవ్వుపదార్థములలో వనస్పతి ఒకటి. ఇది ఆరోగ్యకరమైనది, పోషకమైనది మరియు స్వచ్ఛమైనది. శాకనూనెలు శుభ్రముగా చేయబడి ముద్దరూపులో అది తయారుచేయబడుచున్నది. ఇందువలన దానిరుచి అభివృద్ధిచెందును. అన్నివిధములైన వంటలకు వనస్పతి యుక్తమైనది. దాని రుచి ఇంపుగానుండును, చూపుటకు అది దివ్యముగా నుండును మరియు చాలకాలము క్రొత్తగా నుండును. దాని మట్టుకు సీలుచేయబడిన డబ్బాలలో అమ్మబడుటచే అది మరినము లేకుండ సురక్షితముగానుండును.

వనస్పతి

ఆరోగ్యమునకు, సౌకర్యమునకు మరియు మితవ్యయమునకు

వనస్పతి మేన్యుఫేక్చరర్సు అసోసియేషన్ ఆఫ్ ఇండియావారిచే ప్రచురింపబడినది

V. 21-169 TL

లివర్‌జన్
అన్ని జీర్ణకోశ సంబంధమగు వ్యాధులకు
A SPW PRODUCT
★ స్టాండర్డు ఫార్మస్యూటికల్‌వర్క్సు, లి. సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
స్టాండర్డు ప్రాడక్ట్సు లిమిటెడ్
79. ఎ. శ్రీ వి. కందులప్పవీధి. మద్రాసు.1



సైకిలు భాగములలో 95% వరకు అన్నియు ఒకేచోట తయారగుచున్నవి.

శ్రేష్ఠమై తక్కువ ఖరీదులో ఇప్పుడు అమ్ము సైకిళ్లలో లభించునది హింద్ సైకిలే

ఉత్తమమైన పట్టము, ఫిట్టింగులతో అనేక విధములుగు సైకిళ్ల ప్రత్యేకముగా తయారగుచున్నవి. ఇందులో స్త్రీలు గూడా ఉపయోగింతు సైకిళ్ల గలవు.

HIND India's Own

హింద్ సైకిల్స్ లిమిటెడ్

ఫ్యాక్టరీ: 250 వర్లీ, బొంబాయి 18. ● అమ్మకపు ఆఫీసు: ఇంపీరియల్ బ్యాంక్ ఎవెన్యూ

ప్రత్తికొండ తాలూకాను ఒకే నియోజక వర్గం చేయాలి

పౌరసభలో తీర్మానం

పత్తికొండ, అక్టోబర్ 3—

శాసనసభా నియోజక వర్గాల విభజనలో పత్తికొండ తాలూకాకు జరిగిన అన్యాయమును గురించి చర్చించుటకుగాను 2 వ తేదీన జిల్లా బోర్డు మాజీ సభ్యులు శ్రీ బొమ్మరెడ్డి లక్ష్మీపతి నయ్యగారి అధ్యక్షతక్రింద పౌర మహాజనసభ జరిగింది.

మద్రాసు శాసనసభకు కర్నూలుజిల్లాలో నియోజకవర్గ విభజన ప్రజాస్వామిక సూత్రాలకు విరుద్ధంగానున్నదనీ, కర్నూలు (ఎ), కర్నూలు (బి) లను కలిపి ప్లూరల్ నియోజకవర్గంగా విభజిస్తూ ఒక సామాన్య స్థానమును, ఒకరిజర్వుస్థానమును నిర్ణయించుటవల్ల తగిన ప్రాతినిధ్యము నియోజకవర్గ విస్తీర్ణము ననుసరించి వుండుటకు వీలుపడదనీ, కావున శాసనసభలో కర్నూలు తాలూకాలోని సామాన్య స్థానమును కూడా కర్నూలు (బి)లో కలపడం సరికాదనీ, పత్తికొండ తాలూకాను ప్రత్యేకంగా ఒక సామాన్య నియోజకవర్గంగా ఏర్పాటుచేయాలనీ, సభ ఏకగ్రీవంగా తీర్మానించారు.

పలమనేరులో బియ్యం కొరత

పలమనేరు, అక్టోబర్ 5—

పలమనేరు రేషన్ దుకాణములకు కావలసినంత ఆహారధాన్యములను అధికారులు సప్లయి చేయనందున రేషన్ దుకాణం సగంరోజు పనిచేస్తూ వుండినందున ప్రజలు చాలా యిబ్బందులు పడుచున్నారు. ఇప్పుడు యిస్తున్న బియ్యం నాసనకొడుతూ రోగాలు తెచ్చేవిగావున్నవని ప్రజలు ఆందోళన పడుతున్నారు.

వృత్తిపన్ను హెచ్చింపు

పలమనేరు పంచాయతీ బోర్డువారు వృత్తిపన్ను రేట్లను గత ఏప్రిల్ 1వ తేదినుండి హెచ్చింపగలరని ప్రజలకు తెలియజేసిన పిదప ఈ గ్రామ హైస్కూలు, పార్లమెంటరీ స్కూలు ఉపాధ్యాయుల అసోసియేషన్‌వారు వృత్తిపన్ను రేట్లను హెచ్చింపకూడదని తెలియజేస్తూ పంపుకొన్న విజ్ఞప్తులకు బోర్డు సభ్యులు 30 తేది ప్రత్యేక సమావేశంలో త్రోసిపుచ్చారు.

పంచాయతీబోర్డుసభ్యులు శ్రీ కోటలింగప్ప శెట్టిగారు తనసభ్యత్వపదవిని పునరుద్ధరించవలసినదిగా కోరుతూ పంపుకొన్న అర్జీ ఆమోదింప బడినది. [illegible] పంచాయతీబోర్డు తరఫునుండి అప్పుపెట్టి చేసేది లేదు. మిల్లు వద్దనుంచి సప్లయి, ఎద్దుల సంతరోడ్డుకు 4700/- రూపాయల ఖర్చుతో కాలురోడ్డు నిర్మించటానికి తీర్మానించారు.

పల్లె

[illegible]రుల జోహార్లు

మదనపల్లి, అక్టోబర్ 1—

మదనపల్లి థియసాఫికల్ కళాశాలవారు బిసెంటు భవనంలో శ్రీ బి. ఆర్. కుమార్ (ప్రిన్సిపాల్)గారి అధ్యక్షతక్రింద డాక్టర్ అనిబిసెంటు స్మారకదినోత్సవాన్ని జరిపారు. ఆచార్య ఇ. యస్. సుబ్రహ్మణ్యంగారు మాట్లాడుతూ, బిసెంటుదే మ్యాడ్రిడ్‌లో 1924 సంవత్సరం ఏర్పాటు చెయ్యబడిన నేషనల్ కన్‌వెన్షన్‌వంటిదే మన [illegible]రాజ్యాంగ పద్ధతిని తయారుచేసిన రాజ్యాంగ పరిషత్తు అన్నారు. ముఖ్యంగా విద్యావ్యాప్తికై ఆమె చేసినసేవ అపారమైనదని చెప్పారు. అధ్యక్షులు ఉపన్యసిస్తూ బిసెంటు ఉపన్యాసంనుంచి కొన్ని సంగ్రహాలను చదివి, హిందూదేశం ప్రపంచమునకంతటికి ఆధ్యాత్మికంగా ముందంజవేయగలదని ఆమె నమ్మినదని చెప్పారు. పిమ్మట శ్రీ వి. నంజుండప్పగారు, యం. వి. పాపన్న గుప్తగార్లు డాక్టరు బిసెంటు రాజకీయ రంగాలలోను, విద్యావ్యాప్తికి చేసిన సేవను గురించి ఉపన్యసిస్తూ స్వాతంత్ర్యమును వాంఛను మన దేశంలో గాంధీజీకి ముందు పెంపొందింపజేసిన విదేశస్త్రీ ఆమెయే నని చెప్పారు. పిమ్మట ఇ. యస్. సుబ్రహ్మణ్యంగారి అభివందనాలతో సభ ముగిసింది.

తిరుపతి నూలుసలహా సంఘం

తిరుపతి, అక్టోబర్ 3—

తిరుపతి నూలుసలహాసంఘం గతవారంలో శ్రీ [illegible] శ్రీనివాసులుగారి (టెక్స్‌టైల్ యిన్‌స్పెక్టర్ చంద్రగిరి) అధ్యక్షతన సమావేశమై క్రింది వారిని సభ్యులుగా యెన్నుకోవడ మైనది.

శ్రీ వి. సి. గోవిందశెట్టి. (అధ్యక్షుడు) దామా వెంగయ్యశెట్టి. జి. జయరామయ్య, షేకు చిన్నలాల్ సాహెబు, మేకలత్తూరు అరుణాచలం మొదలి. కొమార్ల మునిసామి మొదలి. జలకం కన్నయ్యశెట్టి. కర్నాతల సామిశెట్టి.

మహాత్ముని జయంతి

—తెలుగుసీమ కైమోడ్పులు

ప్రొద్దుటూరు, అక్టోబరు 4—

గాంధీ జయంతుత్సవ సందర్భంలో ప్రొద్దుటూరు పట్టణ వీధులగుండా మహాత్ముని చిత్రపటము పూరేగింపబడింది.

పిమ్మట బస్సుస్టాండు మైదానమందు శ్రీ గాడిదర్ల మధ్వమునిరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది.

శ్రీమతి యశోదమ్మగారు బాపూజీని గురించి గీతములు పాడినారు.

శ్రీ బి. రామారెడ్డిగారు, ప్రస్తుత పరిస్థితులను గురించి ఉపన్యసించారు.

మరికొందరు వ్యక్తులు మహాత్ముని జీవితములోని విశేషములను తెలియజేశారు

శ్రీ మధ్వమునిరావుగారు మహాత్ముని జీవితమును, సిద్ధాంతములను, ఆదర్శములోని ప్రత్యేకతను గురించి ముచ్చటించారు. ప్రజలు ఆర్థికముగను, సాంఘికముగను, పారమార్థికముగను అభివృద్ధి పొందడానికి మహాత్ముని అమరసందేశాన్ని తు. చ. తప్పకుండా ఆచరించడం అవసరమని సూచించారు.

పత్తికొండలో

గాంధీమహాత్ముని జన్మదిన మహోత్సవం పత్తికొండ తాలూకా కాంగ్రెస్ కార్యాలయంలో, పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ యం. రామసుబ్బయ్య గారి అధ్యక్షత క్రింద జరిగింది. "రామ్‌ధున్"తో సభాకార్యక్రమం ప్రారంభమైంది. అధ్యక్షులు శ్రీ యం. రామసుబ్బయ్యగారు, శ్రీయుతులు డి. వి. రత్నం, శ్రీ వి. నారాయణప్ప, ఇంద్రావతి పత్రికా సంపాదకులు శ్రీ వసం. శంకరశర్మగార్లు మహాత్మా గాంధీ జీవిత చరిత్ర, భారతజాతీయ చరిత్ర అని, సర్వకాల, సర్వావస్థలలో మహాత్మాజీ బోధలు జ్ఞానదీపికలని చెప్పారు.

కోవెలకుంట్లలో

కోవెలకుంట్ల తాలూకా గుల్లదుర్తి గ్రామంలో గ్రామ కాంగ్రెసు ఆధిపత్యాన మహాత్ముని జన్మదినోత్సవం మహా వైభవంగా జరుప బడింది. శ్రీ భూమానంద భారత స్వాములవారు సాయంత్రం జెండా ప్రతిష్ఠాపన చేశారు. రాత్రి బహిరంగ సభ జరిగింది, శ్రీ భూమానంద స్వాములవారు మాధవ—మానవ సేవల సంబంధాన్ని గురించి, మహాత్ముని నిర్మాణ కార్యక్రమాన్ని గురించి ఉపన్యసించారు. కర్నూలు జిల్లా నేషనల్ సేవింగ్స్ స్కీము ఆర్గనైజర్ శ్రీ. పి. రంగరావుగారు దేశీయ ఆర్థికాభివృద్ధిని గురించి అధిక ఆహారోత్పత్తిని గురించి ముచ్చటించారు.

అనంతపురంలో

మహాత్మా గాంధీజీ జయంతి సందర్భంలో అనంతపురం పురపాలక గ్రంథాలయంలో జరిగిన "టార్చ్" పత్రిక వార్షికోత్సవ సభకు [illegible] ప్రిన్సిపాల్ శ్రీ యం. నాయప్పగారు అధ్యక్షత వహించారు. అధ్యక్షులు మహాత్ముని చిత్రపటాన్ని ఆవిష్కరించారు. శ్రీ యం. రామరావ్‌గారు మహాత్ముని పవిత్రజీవితంలోని కొన్ని అమూల్య ఘట్టాలనుపరించి ప్రసంగించారు. రామనాథన్‌గారు "టార్చ్"పత్రిక మహాత్ముని ఆదర్శాలకు అనుగుణంగానడిచి వెలుగు ప్రసాదించగలదనిఆశించారు. అనంతరం ఈమని వెంకట్రామశర్మగారు, కూడా మాట్లాడారు. పత్రిక సంపాదకుడు శ్రీ జి. యస్. శేషగిరిరావు వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది. సమావేశమునకు మునిసిపల్ కమిషనర్ చైర్మన్ శ్రీ పప్పూరి రామాచార్యులవారు, జిల్లా వ్యవసాయ శాఖ ఆఫీసర్ మున్నగు పురప్రముఖులు పలువురు హాజరైనారు.

ఆదవానిలో

మహాత్ముని జయంతి సందర్భంలో ఆదవాని పట్టణ కాంగ్రెస్ యాజమాన్యాన, శ్రీ బి. హనుమాన్‌సింగ్ అధ్యక్షతను మునిసిపల్ మైదానంలో సాయంత్రం జరుపబడిన బహిరంగసభలో డి. సి. సి. కార్యదర్శి శ్రీ హెచ్. వెంకటేశ్వరరావుగారు మహాత్ముడు పాటుబడి సంపాదించిన స్వాతంత్ర్యాన్ని ఎట్లు ప్రజలు కాపాడుకొనవలెను అనే విషయమును గురించి ఉపన్యసించిరి. తరువాత, స్థానికోన్నత పాఠశాలా ప్రధానాంధ్ర పండితులు విద్వాన్ పడకండ్ల గురు రాజాచార్యులవారు, బాపూజీ గుణగణములను గురించి ముచ్చటించారు.

బళ్లారిలో

సర్కిల్ కాంగ్రెసు కమిటీ ఆధ్వర్యాన, గాంధీ జయంతి ఉత్సవ సందర్భమున, వి. డి. ఎ. వి. మైదానంలో జరిగిన బహిరంగసభలో, మంత్రులు, శ్రీయుతులు హెచ్. సీతారామరెడ్డి. ఎన్. సంజీవరెడ్డి, శ్రీ కల్లూరు సుబ్బారావుగారు ఉపన్యసించినారు. ప్రాతఃకాలమున సాంబమూర్తి మైదానంలో శ్రీ బేకూరు సుబ్రహ్మణ్యంగార్లు (కర్ణాటకజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షులు) పతాక వందనం జరిపినారు. సాయంకాలము మహాత్మా గాంధీ చిత్రపటమును పురవీధుల నలంకరించి ఊరేగించారు. స్మృతియజ్ఞం శ్రీ హనుమచ్ఛాస్త్రిగారి ఆధ్వర్యాన, సాంఘిక ప్రభుత్వం సెకండరీ ట్రైనింగ్ స్కూలులోను, ప్రధానోపాధ్యాయుడు, శ్రీ యం. వి. యస్. యల్. అవధాని గారి ఆధ్వర్యమున, డాక్టర్ లక్ష్మీదేవి అధ్యక్షతన జూనియర్ సర్టిఫైడ్ స్కూలునందును, జరుపబడినది.

నంద్యాలలో

గాంధిమహాత్ముని జన్మదినోత్సవం నంద్యాల పట్టణ కాంగ్రెసు యాజమాన్యాన సోమవారంనాడు పీపిల్సు అసోసియేషన్‌లో శ్రీ జి. వెంకటరెడ్డి (యం. యల్. ఏ.) గారి అధ్యక్షతను జరిగింది. గాంధీ జీవిత చరిత్రను గురించి, భారతదేశ స్వాతంత్ర్య సంపాదనకు ఆయన చేసిన కృషిని గురించి డాక్టర్ శైవ. సుబ్రహ్మణ్యశర్మ, శ్రీ కేవనూరు రామరావు, శ్రీ రాయసం శేషగిరిరావు, శ్రీ డి. కె. సాగరాజరావుగార్లు ఉపన్యసించారు.

నంద్యాల పురపాలక సంఘ భవనం

నిర్మాణానికయ్యే ఖర్చులో సగం గ్రాంటుగా ఇవ్వాలని అభ్యర్థన

(మన విలేకరి)

నంద్యాల, అక్టోబర్ 3—

స్థానిక పురపాలకసంఘ అత్యవసర సమావేశం శుక్రవారంనాడు చైర్మన్ శ్రీ దేశాయి కుప్పురావుగారి అధ్యక్షతను జరిగినపుడు పురపాలక సంఘభవనముపై అంతస్తును నిర్మించడానికి ప్రభుత్వం ఆమోదించిన రు 50,000 లలో సగం మొత్తమును గ్రాంటుగాను, మిగత మొత్తమును 25 సంవత్సరం వాయిదాలుగా తీర్చుకునే ఋణంగాను యివ్వవలెనని ప్రభుత్వమును కోరుచు తీర్మానించారు. అస్సాం భూకంప బాధితులకు రు 116, కలరావ్యాధి నివారణకుగాను కార్యాలయ లైటు డీజల్ నూనెకు రు 610 లు, జిల్లా మెడికల్ లెండింగు గ్రంథాలయానికి రు 25, మంజూరుచేశారు. ఢిల్లీలో రానున్న స్థానిక సంస్థల మహాసభకు శ్రీ వి. గంగప్ప, శ్రీ ఆర్. బలరాంసింగ్, శ్రీ కె. నాగిశెట్టి, శ్రీ జి. నరసింహులు, యస్. యం. రహ్మతుల్లాగార్లను ప్రతినిధులుగా పంపుటకు నిర్ణయించారు. సెప్టెంబరు 30 వ తేదీనుండి ప్రారంభమయ్యే అర్ధసంవత్సరమున పట్టణంలో 34 పెట్రొమాక్స్ లైట్లను వెలిగించడానికి తీర్మానించారు.

డాక్టర్ బిసెంట్ జయంతి

స్థానిక దివ్యజ్ఞాన సమాజ యాజమాన్యమున [illegible] అసోసియేషన్ ఆవరణలో బిసెంటు జయంతి ఆదివారంనాడు శ్రీ రాయసం శేషగిరి రావుగారి అధ్యక్షతను జరుపబడింది. సమాజం అధ్యక్షులగు శ్రీ మన్నె మునుస్వామయ్యగారు బిసెంటమ్మ జీవితములోని కొన్ని ముఖ్య ఘట్టములను పేర్కొని, ఆమె దేశమునకు, సమాజమునకు చేసిన సేవను ప్రస్తుతించారు.

శాంతి విజ్ఞప్తిపై సంతకాలు

కమలాపురం, అక్టోబరు 4—

కడపజిల్లా కమలాపురం తాలూకాలో సెప్టెంబరు 30 వ తేదీకి మొత్తం 115 గ్రామాలలో స్టాక్‌హోమ్ శాంతి విజ్ఞప్తిపై 21,828 సంతకాలు సేకరించబడ్డాయి. తాలూకాలో 40 మంది శాంతి కార్యకర్తలు దళాలుగా విడిపోయి పనిచేస్తున్నారు. వీరిలో ఏడుగురు మహిళలుకూడ వున్నారు. సంతకాలు చేసినవారిలో 35 మంది గ్రామమున్సబులు, 13 మంది కరణాలు, 90 ప్రాథమికోపాధ్యాయులు, 11 హైస్కూలు టీచర్లు, 9 మంది డాక్టర్లు, 1 రైల్వే స్టేషన్ మాస్టరు, 1 అసిస్టెంటు స్టేషన్ మాస్టరు, 28 మంది రైల్వే వర్కర్లు, ఇద్దరు బ్రాంచిపోస్టుమాస్టర్లు, 12 మంది కాంగ్రెసు పంచాయితీ మెంబర్లు, 5 గురు యితర కాంగ్రెసు వాదులు, ఇద్దరు జిల్లాబోర్డు మెంబర్లు, ఇద్దరు పంచాయితీబోర్డు ప్రెసిడెంట్లూ వున్నారు. శాంతి నిధికిగాను 500 రూ. వసూలయింది.

లారీ ప్రమాదంవల్ల ఒకని మరణం

ప్రొద్దుటూరు, అక్టోబర్ 6—

ఈ నెల 4 వ తేదీన కలసపాడువద్ద ఒక లారీ చెట్టుకు ఢీకొన్న సందర్భంలో లారీ క్లీనర్ అచ్చటనే మరణించాడు. మరి యిద్దరికి తీవ్రమైన గాయాలు తగిలినవట. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.

న్యాయ, కార్యనిర్వాహక శాఖల విభజన

కర్నూలుజిల్లా ప్రజల యిబ్బందులు

కోవెలకుంట్ల, అక్టోబర్ 4—

కర్నూలుజిల్లా కాంగ్రెసు సంఘప్రధాన కార్యదర్శి శ్రీ కె అంకిరెడ్డిగారు యిలా వ్రాస్తున్నారు.

"గత ఆగస్టునెలలో కర్నూలుజిల్లాలో న్యాయ కార్య నిర్వాహక శాఖల విభజన అమలులోనికి వచ్చింది. ఈ సందర్భంలో కోవెలకుంట్ల, బనగానపల్లి తాలూకాలను డోన్ మునిసిఫ్ మాజిస్ట్రేటు కోర్టు అధీనంచేశారు. డోన్‌కోర్టునకు తాలూకా కేంద్రమైన కోవెలకుంట్ల పట్టణంనుంచి ఒకవ్యక్తి వెళ్లాలంటే చాలావ్యయప్రయాసలకులోను కావలసి వస్తున్నది.

"వాయిదానాటికి ఒకరోజు ముందే సాయంకాలం 4 గంటలకు బస్సులో కోవెలకుంట్లనుంచి నంద్యాలకు బయలుదేరి పెళ్లి ఆ రాత్రి అంతా నంద్యాలలో గడిపి తెల్లవారుజామున 4 గంటల రైలులో డోన్‌కు వెళ్లవలసి వస్తుంది. ఆరోజు అక్కడ వాయిదా చూచుకొని రాత్రి 9 గంటలకు బయలుదేరి 10-30 గంటలకు నంద్యాలచేరి రాత్రి అంతా నంద్యాలలో గడిపి మూడవనాడు ఉదయం 9 గంటలకు స్వస్థలం చేరుకోవలసి వస్తున్నది.

"ఇదే కోర్టు నంద్యాలలోవుంటే పని చూచుకుని సాయంకాలనికే ఇంటికి చేరడానికి వీలవుతుంది. ఒక క్షణం కూడా వ్యర్థం కాకుండా ఉత్పత్తికి పూనుకోవలసిన రైతులు మూడు రోజుల కాలం వ్యర్థం చేయవలసి రావడమే కాక ఎంతో వ్యయప్రయాసలకులోను కావలసి వస్తున్నది.

"డోన్‌నందు కోర్టు పెట్టకముందే యిట్టి అవకష్టము యున్నదని ప్రభుత్వమునకు ప్రజాసంస్థలు వ్యక్తులు మొరపెట్టుకొన్న ఫలితం లేకపోయింది.

కోర్టుల నిర్మాణ సందర్భంలో రహదార్లు, రాకపోకల సౌకర్యాలు చూడనందున కోవెలకుంట్ల, బనగనపల్లి, నందికొట్కూరు తాలూకాల ప్రజలు ఈ విభజన మూలమున సంతోషమునకు బదులు కష్టములు పాలగుచున్నారు.

"కావున యిప్పటికైనా కోవెలకుంట్ల, బనగనపల్లి తాలూకాలను నంద్యాల కోర్టునకును, నందికొట్కూరు తాలూకాను కర్నూలు కోర్టునకును, పత్తికొండ తాలూకాను డోన్ కోర్టునకును, కలుపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాము."

సంస్కృత పరీక్షా ఫలితాలు

చిత్తూరు, అక్టోబర్ [illegible]—

సంస్కృత భాషా ప్రచారిణీసభ (చిత్తూరు)చే గత ఆగస్టునెలలో వివిధ కేంద్రాలలో జరుపబడిన సంస్కృత పరీక్షలలో క్రింది అంకములుగల విద్యార్థులుత్తీర్ణులయిరని పరీక్షమంత్రి తెలుపుచున్నారు:

పరిచయ పరీక్ష

ప్రథమశ్రేణి:— 311. 313. 339. 343. 345. [illegible] 358. 359. 364. 366. [illegible] 371. 372. [illegible] 382. 383. 386. 387. 393. [illegible] 402. 403. 405. 407. 410. 411. 412. 422. 426. 427. 428. 450. 454. 455. 460. 461. 478 479. 483. 490. 492. 497.

ద్వితీయశ్రేణి:— 308. 309. 310. 312. 326. 329. 331. 333. 335. 336. 338. 342 344. 347. 348. 350. 354. 355. 356. 357 361. 362. 365. 374. 375. 377. 378. 381 384. 388. 390. 395. 396. 398. 399 400. 401. 404. 406. 408. 409. 414. 415. 417. 418. 419. 420. 421. 425. 445. 446 451. 452. 453. 463. 476. 477. 481. 482. 486.

అభిజ్ఞ పరీక్ష

ప్రథమశ్రేణి:—340. 3.6. 363. 392. 430. 434. 437. 338. 439 440. 441. 442. 467. 470. 471. 472. 473. 474. 498. 504. 505. 509. 511. 515.

ద్వితీయశ్రేణి:—314. 315. 317. 318. 341. 391. 431. 432. 435. 436. 499. 501. 502. 503. 506. 507. 508. 512. 513. 516.

సమర్థ పరీక్ష

ప్ర. శ్రేణి:—443.

ద్వి. శ్రేణి:—324. 325.

పరిచయ పరీక్షలో 371 వ నెంబరు కలవారు, అభిజ్ఞలో 346 వ నెంబరు కలవారును, సమర్థలో 443 వ నెంబరు కలవారు సర్వ ప్రథములుగా నుత్తీర్ణులయిరి. వారికి వార్షికోత్సవ సందర్భమున తగు బహుమతు లొసగబడును.

బళ్లారి జిల్లాలో దొంగ సారా బట్టీలు

ఇటీవల 1,15,000 గ్యాలన్ల ఊట స్వాధీనం

బట్టీలు పెట్టేవారు మాత్రం పోలీసులకు చిక్కడంలేదట

బళ్లారి, అక్టోబర్ 2—

"మద్య నిషేధ శాఖ సిబ్బంది, స్థానిక పోలీసువారు కలసి, తమకు ఎన్ని ఇక్కట్లు కలిగినా చట్టాన్ని అమలు జరపడానికి తీవ్రకృషి చేస్తున్నారని, చిన్న కలెక్టర్ జి. రామిరెడ్డిగారి అధ్యక్షతను సమావేశమైన జిల్లా మద్య నిషేధ సలహా సంఘ సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్ అధికారి శ్రీ జె. సి. దాస్‌గారు ప్రకటించారు.

జిల్లా సూపరింటెండెంటుగారగు అల్వారు నాయుడుగారు, సబ్‌కలెక్టర్ యస్. భగవాన్‌దాస్‌గారు, రివెన్యూ డివిజనల్ ఆఫీసరు యస్. వి. నరసారెడ్డిగారు. యం. గోవిందదాసు యం.ఎల్.ఎ. జిల్లాకాంగ్రెసు సంఘకార్యదర్శి (ఆంధ్ర), హెచ్. వెంకటేశ్వరరావుగారు, జిల్లాకాంగ్రెసు సంఘకార్యదర్శి (కర్ణాటక), హెచ్. బసవనగౌడుగారు, ఇ. డి. మార్టిన్‌గారు, సర్కిల్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు డి. హెచ్. వెంకోబరావుగారు సమావేశానికి హాజరైనారు.

జె. సి. దాస్‌గారు తమ నివేదికలో, ఆగస్టు మాసంలో మొత్తం 30 దాడులు జరిపి 11,521 గ్యాలన్ల ఊట, 69 గ్యాలన్ల సారాయి, 63 పరికరాలు పట్టుకున్నామనీ, ఏడు దాడులలో తాము స్వయంగాపాల్గొన్నామన్నారు. లోగడ శ్రీ డి. హెచ్. వెంకోబరావుగారి సహకారంతో జిల్లాకలెక్టర్ ఆధ్వర్యాన జరిపిన దాడి ఫలితం కూడా ఈ జాబితాలో చేర్చబడినదని చెప్పారు. మొత్తం 287 కేసులు దాఖలుచేయబడినవనీ, అందులో 130 కేసులు పోలీసువారుపెట్టినవనీ, తెలిపారు. బట్టీలు పెట్టేవారిని పట్టుకొనడం కష్టంగా వుందనీ, పోలీసులను దూరంనుంచి చూచి దోషులు పరికరాలు విడిచి పారిపోతున్నారని పేర్కొన్నారు.

ఆలూరులో ప్రొహిబిషన్‌గార్డు పైన, దౌర్జన్యం చేయడం, పెట్టీ ఆఫీసరు రాజారాంగారిని రాత్రివేళ బెదిరించడం జరిగిందన్నారు. ఈ కృషిలో సహకరించిన, సంఘసభ్యులగు శ్రీ డి. హెచ్. వెంకోబరావు, తెక్కలకోట అసిస్టెంట్ తాలూకా వర్గాలు ఆఫీసరు శ్రీ ఏ. పుల్లయ్య, శ్రీ బి. హనుమప్ప నాయక్‌గార్లను అభినందించారు. 214 మంది గార్డ్సను మంజూరు చేయగా 20 మందినిమాత్రం తాము చేర్చుకొనగలిగినామని పేర్కొన్నారు. గార్డ్సు జీతాలు హెచ్చిస్తేనేగాని తగినంతమంది దొరకరని సభ్యులు సూచించారు.

శ్రీ యం. గోవిందాసు యం. యల్. ఎ గారు, యెమ్మిగనూరు సమీపమునందున్న గుడేకల్లు గ్రామంలో, ఇటీవల రెండవసారిగా జరిగిన దౌర్జన్యం విషయమై ప్రస్తావించారు. డి. హెచ్. వెంకోబరావుగారు, స్థానిక కృష్ణాసైకిల్ ఎక్సైజ్[illegible]తరకు స్పిరిట్ అమ్మకం లైసెన్సు [illegible]కు కారణం అడిగారు. జిల్లా [illegible]ర్యదర్శి (ఆంధ్ర) హెచ్. వెంక[illegible]దాని పట్టణంలో, ప్రభుత్వ[illegible] తరుచు పరిశీలించే కేంద్రంలో ఇంకా సారాయి అమ్మబడడానికి హేతువేమని అడిగారు.

మద్యనిషేధ చట్టాన్ని అమలు[illegible]కంలో వివిధశాఖల ఉద్యోగులు పరస్పరం [illegible]రించాలని కోరబడింది.

అధికోత్పత్తి కృషి

జిల్లా ధాన్యం ఉత్పత్తి సంఘం, జిల్లాకలెక్టర్ ఆధ్వర్యమున, కలెక్టరేటులో, సమావేశమై కొల్లారు గ్రామానికి చెందిన హగరీనది కాలువ, బడిపురమ్మల్ విభాగాన్ని రద్దుపరచి, పబ్లిక్ వర్క్సు శాఖవారికి అప్పగించి, వాటి మరమ్మతు, నీటిసరఫరా యావత్తు వారి అధీనంలోనుంచి, కజేకల్లు వ్యాపారాల, గ్రామాలలో అనుసరింప జేసినటుల, నీటి పన్నును విధించాలని తీర్మానించారు.

సమావేశం ప్రారంభమున, శ్రీ మల్లన్నగారు నివేదికను సమర్పిస్తూ, వ్యవసాయ డిపార్టుమెంట్ వారు, మాసాంతంవరకు జేసినకృషిని వివరించారు. చెరువుల మరమ్మతు ప్రణాళికల విషయమై తెల్పుచుండగా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు మిస్టర్ జె. సి. డేవిడ్, కొళగల్లు చెరువు మరమ్మతుకుగాను మంజూరు గాబడిన 32,000 రూప్యములలో అప్పుడే 3,500 రూపాయలు వెలవుజేసినారని దెల్పారు. భూములు కోసుకు పోకుండా ఒడ్డుపేసే ప్రణాళికలో, ఆలూరు, హారి ప్రాంతంలో 10,525 ఎకరాల భూమి సర్వేజేయబడినదనీ, ప్రభుత్వ ఉత్తరువుల నిమిత్తం వేచియున్నామనీ చెప్పారు.

శ్రీమతి షిపాలీరాయిగారికి వీడ్కోలు

స్థానిక పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. కె. రాయిగారు ప్రమోషన్ తీసుకొని స్వస్థలమైన కలకత్తాకు పయనమై వెళ్తున్న సందర్భంలో ఆయన భార్య శ్రీమతి షిపాలీ రాయిగారికి బళ్ళారి గిల్డ్ ఆఫీసు సర్వీస్, వుమెన్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటుల తరఫున సభ జరిపి వీడ్కోలు యిచ్చారు. ఈ సభకు పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనాబ్ కె. యం. హాస్పేన్ అధ్యక్షత వహించారు. శ్రీమతులు లూవినాన్ సతీమణి, ముత్తన్న సతీమణిగార్లు శ్రీమతి షిపాలీరాయిగారి సాంఘిక సేవను ప్రశంసిస్తూ ఉపన్యసించారు.

మునిసిపల్ హైస్కూలు ఆవరణంలో ప్రత్యేకంగా అమర్చబడిన నాటకశాలలో పత్రికా విలేకరి శ్రీ టి. వి కృష్ణరావుగారి కొమార్తె కుమారి ఇందిరాణిచే నృత్యం. శ్రీమతి రాజశేఖర్ సతీమణిచే సంగీతం అనార్ ఆర్కెస్ట్రావారితో ప్రదర్శించబడినవి.

విషం కలిసిన సారాయి త్రాగిన నలుగురి మరణం

ప్రొద్దుటూరు, అక్టోబరు 7—

జమ్మలమడుగుతాలూకా పెద్దముడియం గ్రామములో 5 వ తేదీన నలుగురు సారాయిని త్రాగి మరణించినట్లు తెలుస్తున్నది. సారాయిలో విషం కలిసినట్లు అనుమానించబడుతున్నది. శవ పంచాయితీ జరిగిన పిమ్మట జమ్మలమడుగు ఆసుపత్రికి శవాలను పరీక్ష నిమిత్తం తీసుకు వచ్చారు.

ఈ విషయమై పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు.



ప్రఖ్యాతి గాంచినవి.
30 సంవత్సరములుగా,
ఖాట్టింగు, టెల్లింగులు, పంపులు, బోల్టులు, నట్టులు, హాల్డర్లు సాధారణ ఇంజనీరింగు విడిభాగములు పనిముట్లు
జనరల్ హార్డువేర్.
ఏ. మహమద్ & కంపెనీ,
313, లింగి చెట్టివీధి, మద్రాసు.
తంతి: WELL KNOWN — ఫోను: 2773.

Quick RELIEF

NOPAIN

అన్నిరకముల నొప్పులకు "నోపెయిన్" మీద ఆధారపడవచ్చును. ఒక ట్యూబు ఎప్పుడు మీదు ఉంచుకోండి

A CALCHEMICO PRODUCT

మద్రాసు ఆఫీసు: టెలిఫోను, నెం 2658

కుట్టుపని స్వబోధిని (తెలుగు)

"Self Tailoring and Cutting Teacher"

కొత్త పద్ధతిలో కత్తరించి కుట్టు పాఠములు గలది. ప్రతి దర్జీవారికి, స్త్రీలకు ముఖ్యము. 92 పేజీలు 36 పటములుగల పుస్తకము అణా 12 పోస్టుకర్చులు అణా 6.— మహరాజ పుస్తకశాల అరుణాచల మొదలి వీధి. 26 బీటు. మదరాసు.

కుష్టు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు. సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం జి. వి. రెడ్డి అండ్ కో., "వాక్సాన్యాశ్రమము" గోపాలపురం. తూర్పు గోదావరి జిల్లా.

ఉచితము



మా ఫౌంటెన్ కలాలు, స్విస్ తయారు 1950మోడలు గడియారాల ప్రచారంలోకి తెచ్చేదానికి మేము పది వేల డైరీ క్యాలెండరులు ఉచితముగా ఇవ్వదలచినాము. వెంటనే మాకు వ్రాసి డైరీని పొందండి.

SWISS WATCH SUPPLIERS (A.P.M.)
Putlighar, Amritsar

జంషెడ్‌పూర్‌లో బట్టల దుకాణాలకు సీళ్లు

జంషెడ్‌పూర్, అక్టోబర్ 9.—

దొంగ నిల్వలను, అధిక లాభాలను అరికట్టడానికి బీహారు ప్రభుత్వం తీవ్రచర్యలు తీసుకొంటున్నది. జంషెడ్‌పూర్‌లో చాల బట్టల కొట్లకు గోదాములకు సీళ్లు వెయ్యబడ్డాయి. అత్యవసర సరఫరాలచట్టం క్రింద చాలమంది ప్రముఖ వ్యాపారస్తులు అరెస్టు చెయ్యబడ్డారు.

ప్రభుత్వం స్థాపించిన "సరస ధరల" దుకాణాలు ఇప్పుడు ప్రజలకు బట్టను సరఫరాచేస్తున్నాయి.

దర్భాంగా, లాహెరి సరాయ్‌లలో పోలీసు సోదాల అనంతరం ఐదుగురు ప్రముఖ వ్యాపారులు అరెస్టు చెయ్యబడ్డారు. వారు నిర్బంధంలో వుంచబడతారు.

గయలో బట్టల దొంగనిల్వదారులు మరి ముగ్గురు అరెస్టు గావించబడ్డారు.

అదే నేరానికి నేటి సాయంత్రం ముజఫర్‌పూర్ పోలీసులచే 13 మంది డీలర్లు అరెస్టు చెయ్యబడ్డారు. మరి 12 మందిమీద వారంట్లు పెండింగులో వున్నాయి.

అరెస్టు కాబడినవారికి జామీను నిరాకరించబడింది.

అస్సాంలో దొంగనిల్వదారుల జాబితా

కరీంగంజ్, అక్టోబర్ 9.—

పేరుపొందిన దొంగనిల్వదారుల, అధికలాభాలపరుల జాబితాలను అస్సాం ప్రభుత్వం తయారు చేస్తున్నది. కఠినమైన చర్యలు తీసుకోడానికి ప్రభుత్వం సిద్ధపడుతున్నది.

సత్యాగ్రహులు చెల్లించిన జరిమానా వాపసు

మద్రాసు ప్రభుత్వం ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 9.—

మద్రాసు ప్రభుత్వం క్రిందివిధంగా ప్రకటిస్తున్నది:

1940-41 సంవత్సరంలో వ్యక్తి సత్యాగ్రహోద్యమంలో పాల్గొన్న వారివద్ద, 1942 ఆగస్టు ఉద్యమం నడిపినవారివద్ద వసూలుచేసిన జరిమానాను వాపసుచేయవలసిందిగా 1946 జులై నాలుగవ తేదీని ప్రభుత్వం ఉత్తరువు చేసింది.

1940 పిమ్మట జరిమానాలు చెల్లించినవారు కొన్ని వివరాలు తెల్పుతూ జిల్లామేజిస్ట్రేట్‌లకు కాని, పోలీసు కమిషనర్‌కు కాని దరఖాస్తులు పెట్టుకోవాలని కూడా ప్రకటించింది.

అయితే యిప్పుడు అర్జీదారులు తెల్పిన వివరాలను, అధికార పత్రాలలోని విషయాలను సరిచూచి డబ్బు వాపసుచేయడం సాధ్యంకాకుండా వున్నది. అందుచేత 1951 జనవరి ఒకటవ తేదీలోగా తిరిగి అర్జీలు పెట్టుకోవలసిందని, ఆ తర్వాత చేరేది ఆమోదించబడవని ప్రభుత్వం తెల్పుతున్నది.

బీహార్‌లోని రాంచీజిల్లాలోగల చితిలోని వృత్తి విద్యా శిక్షణ కేంద్రంలో ఆదివారంనాడు గవర్నర్ ఈనే ప్రసంగిస్తూ "విజ్ఞానరంగంలో కృషి, కృషిలో విజ్ఞానసాధన" గ్రామీణ విశ్వవిద్యాలయాలకు ప్రాథమిక సూత్రాలు కావలసినవని ఉద్బోధించారు.

శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమకు ప్రాతినిధ్యం

ప్రధాని పండిట్ నెహ్రూ విముఖత్వం

నియోజకవర్గాల విభజనపై లెజిస్లేటివ్ కౌన్సిల్ చర్చకు సమాధానమిస్తూ శ్రీ గోపాలరెడ్డి వివరణ

మద్రాసు, అక్టోబరు 10.—

రాయలసీమ వెనకబడిన ప్రాంతమని నూతన రాజ్యాంగం ప్రకారం వెయిటేజి యివ్వడం సాధ్యంకాదని మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రకటించారు.

శ్రీబాగ్ ఒడంబడికను గుర్తించి, రాయలసీమకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని రాజ్యాంగపరిషత్తు కాంగ్రెస్‌పార్టీలో డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు చెప్పగా, సమాన ప్రాతినిధ్య సూత్రానికి ఇది విరుద్ధమని పండిట్ నెహ్రూ వ్యతిరేకించడం జరిగిందని కూడా ఆయన ఈ సందర్భంలో బహిరంగ పరిచారు.

ఇంక రాయలసీమకు హెచ్చు ప్రాతినిధ్యం కావాలంటే జనాభాను హెచ్చు చేసుకొనడానికి ఆ ప్రాంతంవారు ప్రయత్నించాలనికూడా నవ్వుతూ అన్నారు.

లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు పట్టభద్రులు ఉపాధ్యాయుల నియోజక వర్గాల ఏర్పాటుకు రాష్ట్రంఅంతటినీ ఒకే నియోజకవర్గంగా గుర్తించవలసిన అవసరం లేదని, తెలుగు ప్రాంతాలకు తగినప్రాతినిధ్యం కలిగించడానికి రాష్ట్రం అంతటినీ రెండు భాగాలుగా విభజించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం రాయలసీమకు తప్పకుండా ఒక సీటు రాగలదని కూడా అన్నారు.

చెన్నరాష్ట్రం నూతన నియోజక వర్గాల విభజన ప్రణాళికను గురించి నిన్నను లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ప్రారంభమైన చర్చను అందినంతవరకు ఆంధ్రప్రభ నిన్ననే ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే. [మిగిలిన చర్చ వివరాలను నేడు ప్రచురిస్తున్నాం—ఎడిటర్]

ఫలహారాల అనంతరం జరిగిన కౌన్సిల్ సమావేశంలో శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యులుగారు మాట్లాడుతూ తూర్పు గోదావరిలో మూడు జనరల్ సీట్లను ఏర్పాటుచేసి, పశ్చిమ గోదావరిలో ఒక్కటి మాత్రమే వుంచాలని అంటూ పశ్చిమ గోదావరి ఒక హరిజన సీటును ట్రాన్స్‌ఫర్ చేయాలన్నారు.

శ్రీ కె. టి. ఎమ్. మహ్మద్ ఇబ్రహీం ప్రాంతాన్నిబట్టి నియోజక వర్గాల విభజన సూత్రాలను సవరించాలన్నారు: శ్రీ ఎన్. రంగారెడ్డిగారు నూతన రాజ్యాంగం గుర్తించని కొన్ని విషయాలను నియోజకవర్గాల విభజన సందర్భంలో ప్రభుత్వం గుర్తిస్తున్నదని ఆరోపించారు. డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్‌గారు ఏకసభ్య నియోజకవర్గాలువున్నా కులాలనుబట్టి [illegible] ఫలితాలు నిర్ణయించబడడం తథ్యమని కూ[illegible]టించారు.

మిస్టర్ ఉప్పిసాహెబ్, శ్రీ ఎమ్. [illegible], శ్రీ రామన చెట్టియార్, శ్రీ జయరాం రెడ్డిగార్లు మాట్లాడిన తరువాత మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు చర్చకు సమాధానమిస్తూ ఈ కిందివిషయాలు తెలియజేశారు:-

బహుసభ్యనియోజకవర్గాలు వుండాలా, ఏకసభ్యనియోజకవర్గాలు వుండాలా అనే విషయాన్ని చర్చించే సందర్భంలో ఇతరదేశాల అనుభవాలను గుర్తించాలి. దేశం అంతటికీ జరిగే ఏర్పాట్లను దృష్టిలోవుంచుకొని ప్రభుత్వం ఏకసభ్యనియోజక వర్గాలను ఏర్పాటు చేసింది.

అసలు మనది మైనారిటీల దేశం, మెజారిటీ అనబడే హిందువులలో కూడా అనేక తెగలవారున్నారు. కనక మెజారిటీ, మైనారిటీ అనే ప్రసక్తి లేదు. కాగా రాజకీయాలకు సంబంధించినంతవరకు మైనారిటీ, మెజారిటీ అనే భేదం కనిపిస్తుంది. గతాన్ని విస్మరించి నూతన మార్గంలో ఆలోచనలు కొనసాగించాలి. కమ్మవారు, రెడ్లు, వన్యకుల క్షత్రియులు, క్రిస్టియనులు, ముని[illegible] అనేవారికోసం మేము ప్రత్యేకంగా నియోజక వర్గాలను ఏర్పాటు చేయడంలేదు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం భద్రతదృష్టితో ఆలోచించాలి.

జిల్లా, తాలూకా, ఫిర్కాల సరిహద్దులను యథాతథంగా వుండాలనే దృష్టితోనే నియోజక వర్గాల విభజన జరిగింది. మొత్తం 1200 ఫిర్కాలలోనూ దాదాపు 40 ఫిర్కాలను మాత్రమే విభజించడం జరిగింది.

రాకపోకల సౌకర్యాలు లేని నియోజక వర్గాలలో అభ్యర్థులకు చిక్కులు కలుగవచ్చునేమోకాని ప్రజలకు ఎలాంటి చిక్కులు వుండవు. ప్రతి గ్రామానికి పోలింగ్‌బూతు ఏర్పాటు జరుగుతుంది. అభ్యర్థుల దృష్టితో కాకుండా ప్రజలను దృష్టిలో వుంచుకొని ఈ ప్రతిపాదనలు రూపొందించబడినవి.

కోయంబత్తూరు, మధురవంటి పెద్ద[illegible] తగు ప్రాతినిధ్యం యివ్వడానికి ప్ర[illegible] [illegible] హరిజనులు, సెడ్యూల్డు [illegible] [illegible]ర్వుచేయాలని రాజ్యాంగంలో వున్నది కాని [illegible]జకవర్గాలు రిజర్వుచేయాలని పేర్కొనబడలేదు. హరిజనులకు ఒక నియోజక వర్గాన్ని రిజర్వు చేయడం అంటే దానిలోని ఇతరులకు ప్రాతినిధ్యం లేకుండా పోగల ప్రమాదం వుంది.

మహిళలు అధిక సంఖ్యలో ఎన్నిక కావడానికి వివిధ రాజకీయపార్టీలు కృషి చేయగలవని విశ్వసిస్తున్నాను. ఇదే విధంగా కార్మికులకు కూడా జరగాలన్నారు.

తరువాత ప్రభుత్వం ప్రతిపాదన ఆమోదింపబడింది. సభ రేపటికి వాయిదాపడింది.

అనురాధపురం అశోకుని నాటిదా?

లంకలో మరొక మహాబలిపురం

మద్రాసు, అక్టోబర్ 10.—

లంకకు ప్రాచీన రాజధాని అయిన అనురాధపురంలో మౌర్యసంప్రదాయ వాస్తుశిల్పాలు కనిపించడంవల్ల, అది అశోకుని కాలానికి చెందివుంటుందని ప్రముఖ వాస్తుశాస్త్రజ్ఞుడు శ్రీ వి. ఎం. నరసింహన్ నేడు గ్లోబ్ విలేకరితో అన్నారు.

లంకకు మరొక ప్రాచీన రాజధాని అయిన పొలన్నరువాలో బౌద్ధారామాలమధ్యను చోళ, పాండ్య సంప్రదాయాలకు చెందిన దేవాలయాలు కనిపిస్తున్నవని, కాండీకి సమీపంలోవున్న నలందా శిథిలాలలో ఒకేరాతిలో మలిచిన మహాబలిపురం రథాలవంటి నిర్మాణాలు, కంచి, పట్టడకల్లు పట్టణాలలోని దేవాలయాలవంటి దేవాలయాలు కలవని లంకలో కనిపించే ప్రాచీనతమ ద్రావిడ శిల్పాలు "గడిగే"మందిరంలో (కాండీ)కాన వస్తున్నవని ఆయన అన్నారు.

లంకలో వైష్ణవమతంకూడా ఒకప్పుడు వ్యాపించివుండేదని పొలన్నరువాలో ఒక శిథిలదేవాలయం ఉత్తరద్వారంవద్ద ఒక సుందర విష్ణువిగ్రహం కలదని. ఇది క్రీస్తుశకం 10 వ శతాబ్దిదని అన్నారు.

కొలంబోలోని శ్రీ కైలాసనాథేశ్వర దేవాలయంలో ప్రాచీన చోళ సంప్రదాయానికి చెందిన రెండు నటరాజ విగ్రహాలు కలవని, ఇవి బహుశా వేదారణ్యం ప్రాంతంనుంచి లంకకు చేరివుంటాయని లంకలోని తిరుకేతీశ్వరం గ్రామంలో పల్లవ సంప్రదాయపు ఒక విచిత్ర గణేశవిగ్రహం కనిపించిందని అన్నారు.

ఇండియాకు అదనపు బియ్యం

పంపే విషయమై ఇంకా లంక నిర్ణయానికి రాలేదట

కొలంబో, అక్టోబర్ 9.—

అదనంగా అయిదువేలటన్నుల బియ్యాన్ని పంపవలసిందిగా ఇండియా ప్రభుత్వం పంపిన అభ్యర్థనపై లంక ప్రభుత్వం ఇంకా తుది నిర్ణయానికి రాలేదని ప్రభుత్వ ప్రతినిధి నేడు వెల్లడించారు.

ఇటీవలనే ఇండియాకు పదివేల టన్నుల బియ్యాన్ని లంక పంపింది.

విపణి వీధి

మద్రాసు, అక్టోబర్ 10.—

అమ్మకం వస్తు		రు. అ. పై.
నవరం చిల్లరధర	....	76- 4-0
పాట్లా బంగారం	....	112-12-0
మూపా బంగారం	....	111- 4-0
వెండి వందతులాలు	....	183-12-0
వెండి చిల్లర ధర	....	1-14-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ వరకు (కోరమాండల్)	208- 0-0	210- 0-0
వేరుశెనగ నూనె బజారు ధర		
3% ఎస్. ఎఫ్. ఎ. రెడీ		415- 0-0
అక్టోబరు 3%	407- 0-0	412- 0-0
నవంబర్ 3%		392- 0-0
నవంబర్, డిసెంబర్	383- 0-0	385- 0-0
డిసంబర్, జనవరి		375- 0-0

ఆముదం

"వరసాలాపేట్టి" (500 పౌన్లు)		350- 0-0
తిరుపత్తూరు	340-0-0	345- 0-0

కొబ్బరినూనె

37½ పౌన్లుగలడబ్బా 1 కి	40- 0-0

పంచదార

మార్‌హౌరా	(2 అందర్)	93- 0- 0
"లోహట్"	,,	91-10- 0
"సరయా"	,,	91- 3- 3
"మడి హౌరియా"	,,	92- 0-11
"తియ్యారు"	,,	90-12- 3
"గౌరి"	,,	93- 7- 0

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 10.—

అమ్మకం వస్తు		రు.అ.పై.
పాట్లా బంగారం	....	111- 0-0
వెండి 100-తులాలు	....	183-10-0
నవరను	....	75-10-0

న్యూయార్క్ ప్రత్తి (డిశెంబర్)

న్యూయార్క్, డిశెంబర్ 9.—

నేటి ఓపెనింగ్	....	40.92
నేటి క్లోజింగ్	....	39.88

1950 అక్టోబర్ 11 బుధవారం
వికృతి నామ సంవత్సర
భాద్రపద మహాలయ అమావాస్య
అమావాస్య రా॥ 7-28 గంటలవరకు
హస్త నక్షత్రం పా॥ 5-14 గంటలవరకు
వర్జ్యం: రా॥ 12-49 నుంచి 2-20 గంటలవరకు

మద్రాసు మంత్రులు

మద్రాసు, అక్టోబర్ 9.—

మద్రాసు మంత్రులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు విజయవాడనుంచి, శ్రీ హెచ్. సీతారామ రెడ్డిగారు మధురనుంచి, శ్రీ ఏ. బి. షెట్టి మంగళూరునుంచి నేడు చెన్నపురికి తిరిగి వచ్చారు.

పిల్లల దగ్గు అపాయకరము గావచ్చును!

అలక్ష్యముగా చూడబడిన దగ్గు బాలకోలము [illegible] యొందు బ్రాంకైటిస్‌గా మారవచ్చును. మీ బిడ్డయందు దగ్గు చిహ్నములు మొట్టమొదట అగుపడగానే లిక్విఫ్రూటాను ఇవ్వండి. అది ఓషధుల నుండి తయారుచేయబడిన దగ్గుమందు. అది కఫము, శ్లేష్మమును వదలగొట్టుటకు మొదలుపెట్టి, [illegible], శ్వాసనాళముల వాపును తగ్గించును.

MO/LQ. 8-318 TL.

అమ్మకము

42, 46 మోడల్ ట్రక్కులు రెండు, 8 కార్లు స్టూడియో బేకర్ మోడల్ 37, ఫోర్డు 12, హెచ్. పి. మోడల్ 36, ప్లిమత్ మోడల్ 35, ఇవి సెకండ్‌హాండు వి. అయినా బాగాపనిచేయు స్థితిలోయున్నవి. వివరములకు:—

శ్రీ యన్. దుర్గారావు,
కేరాఫ్ వెంకట్ లైమ్ వర్క్సు, కాటిరి, యం. సి.

మీకు కావలసింది పొందండి
లేదంటే బహుమానము రు 1000/-

ఏమి కోరతున్నా, ఇక్కట్టులో వున్నా, దుఃఖంలో వున్నా వడే భయపడవద్దు. మరియు పోయిన వస్తువులు రాబట్టు కొరకెందుకు, పరీక్షల్లో ప్యాసైయ్యెందుకు, మీ కోరికలు చెల్లించుకొనుటకు, విరోధిని సాధించేటకు, వెంటనే మా మాజిక్ ఉంగరానికి వ్రాయండి. దీనికి మాంత్రిక శక్తులు కలవు. విలువ రు. 12/-. 3 ఉంగరాలు రు. 2/4/-. ఉంగరం పనిచేయకుంటే —

Shre[illegible] Jyotish [illegible]anram
A.R.M. Putli Garh, Amritsar.

త్వరలో వస్తూంది!

ఈ సంవత్సరపు మహోన్నత చిత్రం...

పక్షిరాజా వారి

నాగయ్య.. లలిత.. పద్మిని
శాము... బాలయ్య... దొరరాజ్
కాళీ యన్.రత్నం...స్వామినాథన్
సీతారత్నం....గోపాల కృష్ణన్
కుమారి రాజం...జానకి... జ్ఞానం

డైరెక్షన్... కె.రామనాథ్

ఉమ్రియా రిలీజ్..

Edited, Pnted an Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras.

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS ★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 231
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: బుధవారం
4-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

ఆదివారం ప్రభావం

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) ఇండోర్, అక్టోబర్ 2—

నేటి ఉదయం కస్తూరిబా గ్రామ్‌కు సర్దార్ పటేల్ శంకుస్థాపన మహోత్సవాన్ని జరిపిన సందర్భంలో ప్రెసిడెంట్ ప్రసాద్, ప్రధాని నెహ్రూల శుభసందేశాలు రానేలేదు. వారిరువురూ సందేశాలను టపాలో పంపించారు. కాని, అన్ని చోట్ల వలెనే, ఇక్కడ కూడా ఆదివారంనాడు టపా బట్వాడా లేనందున అవి సమయానికి అందనేలేదు.

రష్యాలో స్థానిక సోవియెట్లకు ఎన్నికలు

లండన్, అక్టోబర్ 1—

రష్యా ఫెడరేషన్‌లోను, బైలో రష్యాలోను, యుక్రెయిన్‌లోను డిసెంబర్ 17 వ తేదీని స్థానిక సోవియెట్లకు ఎన్నికలు జరుగగలవని మాస్కో రేడియో నేడు ప్రకటించింది

అఖిలభారత మహిళా మహాసభ అలహాబాద్ శాఖ అక్టోబర్ 2 వ తేదీన కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యశాఖా మంత్రి రాజకుమారి అమృత్ కౌర్‌కు స్వాగత మిచ్చింది

ఉత్తర కొరియన్‌ల సహాయానికి చైనీస్ సేనల ఆగమనం?

మంచూరియా సరిహద్దులను దాటివచ్చునని హాంగ్‌కాంగ్ పత్రిక కథనం

చైనీస్ కమ్యూనిస్టులకు, అమెరికన్‌లకు సంఘర్షణ అనివార్యమని పెకింగ్‌లో ఊహలు

హాంగ్‌కాంగ్, అక్టోబర్ 3—

చైనీస్ కమ్యూనిస్టుల నాల్గవ కాల్బలం మంచూరియానుంచి యాలూనదినిదాటి ఉత్తర కొరియాలోకి వెళ్ళిందని, హాంగ్‌కాంగ్‌లోని నేషనలిస్టుల పత్రిక "హాంగ్‌కాంగ్ టైమ్స్" నేడు ప్రకటించింది.

కొరియా — మంచూరియా సరిహద్దులో చైనీస్ కమ్యూనిస్టులు 2,00,000 మంది సైనికులను కేంద్రీకరించారని యునైటెడ్‌ప్రెస్ ఆఫ్ అమెరికా విలేఖరి టోకియోనుంచి తెల్పుతున్నారు.

యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేకరి ఇంకా క్రింది వివరాలు తెలియజేస్తున్నారు:

"ఉత్తర కొరియన్‌లకు సహాయపడగలమంటూ ఇదివరలో చైనీస్ కమ్యూనిస్టులు బెదిరిస్తూవచ్చారు. తమ బెదిరింపులకు తర్కంగా సైన్యాలను ఉత్తర కొరియా సరిహద్దులో కేంద్రీకరించారు కాని, కమ్యూనిస్టులు కేవలం బుకాయిస్తున్నారని మాత్రమే మిత్రరాజ్య సైనికాధికారు లంటున్నారు."

తైపే (ఫార్మోజా) నుండి వచ్చిన వార్తను ఉదహరిస్తూ, "హాంగ్‌కాంగ్ టైమ్స్" పత్రిక క్రింది విధంగా పేర్కొన్నది:

"మంచూరియా - కొరియా సరిహద్దుగానున్న యాలూనదిని దాటి వెళ్ళిన చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలకు ఒంటికంటి జనరల్ లిన్‌పావో నాయకత్వం వహిస్తున్నారు. మంచూరియన్ పట్టణం ఆన్‌తుంగ్‌కు అభిముఖంగా ఉత్తర కొరియాలో గల సిన్వీజేవద్ద చైనీస్ సేనలు కేంద్రీకరించబడుతున్నాయి."

కొరియా యుద్ధ సందర్భంగా ఆన్‌తుంగ్‌పై అమెరికన్ విమానాలు దాడులు జరిపాయని కమ్యూనిస్టు చైనా అనేకపర్యాయాలు ఆరోపణచేసింది.

కమ్యూనిస్టు చైనా ప్రధాని చౌ-ఎన్-లై నిన్న ఉపన్యసిస్తూ అమెరికాను హెచ్చరించడంలో క్రొత్తలేదని. "అమెరికన్ దురాక్రమణ" గురించి ఇదివరకునుంచి చేస్తున్న విమర్శలవంటివే ఇదికూడా చేశాడని మెకార్థర్ కార్యాలయంలోని అభిజ్ఞవర్గాలవా రన్నారు.

చౌ ఎన్-లై అమెరికాను హెచ్చరించడం, 38 వ అక్షాంశరేఖను మిత్రరాజ సైన్యాలు సమీపించడం కాకతాళీయ న్యాయంగా మాత్రమే జరిగాయనికూడా వారు తలపోస్తున్నారు. అతడి ఉపన్యాసం నిస్సందేహంగా చాలా రోజుల క్రితం తయారు చెయ్యబడిందన్నారు.

కొరియా సరిహద్దులో కేంద్రీకరించబడిన వంటున్న సైన్యాలు, యుద్ధంలో చైనాజోక్యం కలిగించుకోడానికి దారినిచ్చే లేవనికూడా పరిశీలకు లంటున్నారు.

అమెరికన్, చైనీస్ సైన్యాలు నిధిగా సంఘర్షించ గలవట

పెకింగ్, అక్టోబర్ 2—

"ఉత్తర కొరియాలో అడుగుపెట్టడానికి ప్రయత్నిస్తున్న జనరల్ మెకార్థర్ సైన్యాలు చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలతో సంఘర్షించడక తప్పదని నేడు పెకింగులోని రాయబారుల వర్గాలలో భావించబడుతున్నది" అని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి ఎం. శివరాం వ్రాస్తున్నారు.

వార్షికోత్సవాలతో ఇంకా కోలాహలంగావున్న చైనా రాజధాని పెకింగ్‌లో, ఉద్రిక్తపూర్వక వాతావరణం మాడవలు కానరాక పోయినప్పటికీ దూర ప్రాచ్యంలో సంఘటనలకు సంబంధించిన అతి ముఖ్య నిర్ణయాలు నేపథ్యంలో జరుగుతున్నవని మొత్తం మీద భావిస్తున్నారట.

విదేశాల దురాక్రమణను చైనాప్రజలు ఎంత మాత్రం సహించబోరని తమ పొరుగురాజ్యంపై దండయాత్ర జరిగినప్పుడు తమకు పట్టనట్టుగా వుండజాలరని చైనీస్ ప్రధాని చౌ-ఎన్-లై నిన్న చేసిన హెచ్చరికను రాయబారుల వర్గాలలోని అభిజ్ఞులు ఈ సందర్భంలో ముఖ్యంగా ఉదహరిస్తున్నారు. కొరియా యుద్ధంవల్ల ఈ సారి రాగల పరిణామాలను గురించి చర్చించుకుంటూ చౌ-ఎన్-లై హెచ్చరికను విన్నవించ రాదంటున్నారు.

"మన పొరుగు రాజ్యం మీద ఎవరైనా ముట్టడి జరిపినట్లయితే మనం చర్య తీసుకోవలసి వుంటుంది అందుకు సిద్ధంగా వుండండి" అంటూ సర్వ సైన్యాధ్యక్షుడు జనరల్ చూటే తన సైన్యాలకు యిచ్చిన సందేశం కూడా ముఖ్యంగా గమనించ వలసినదని చెబుతున్నారు

ఉత్తర కొరియన్‌లు శరణాగతి కాకపోతే ఉత్తర కొరియాను ఆక్రమించ గలమని జనరల్ మెకార్థర్ చేసిన హెచ్చరికకు చౌ-ఎన్-లై, జనరల్ చూ-టేల ప్రకటనలు సందేహానికి తావు లేని సూటి సమాధానాలని భావించాలని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు

తటస్థ పరిశీలకులు ప్రస్తుత ఉపద్రవకర పరిస్థితికి ఆందోళన చెందుతున్నారు. చైనాకు అమెరికా బద్ధవిరోధి అని కమ్యూనిస్టు చైనా నాయకులు రాజకీయసలహాసంఘంలో ప్రకటించడంబట్టి అమెరికన్ విధానంపట్ల చైనా వహిస్తున్న వైఖరి స్పష్టపడుతున్నదని కూడా అంటున్నారు

చౌ-ఎన్-లై ఇంకా ఇలా అన్నాడు:

"యాభైకోట్లమంది ప్రజలుగల చైనాకు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం లభించకుండా ఎవరు ప్రయత్నించినా, చైనా ప్రజల ప్రయోజనాలను నమ్ముచేసి, దానితో నిమిత్తంలేకుండా దూరప్రాచ్య సమస్యల్ని నిరంకుశంగా పరిష్కరించడానికి ఎవరు ప్రయత్నించినా వారి బుర్ర ఎగరగలదు"

కొరియా యుద్ధ విరమణకై రష్యా ప్రతిపాదన

లేక్‌సక్సెస్, అక్టోబర్ 2—

కొరియాలో తక్షణమే యుద్ధాన్ని విరమించివేసి, మిత్రరాజ్యసమితి సేనల నుపసంహరించి, ఉత్తర, దక్షిణ కొరియా ప్రభుత్వాలు రెండూ కలిసి ఎన్నికలు జరిపించాలని, ఆ ఎన్నికలను చైనా, రష్యాలకు ప్రాతినిధ్యంకల మిత్రరాజ్యసమితి కమిషన్ పరిశీలించవలసినదని రష్యా నేడు తీర్మానంలో అర్థించింది.

ఉత్తర, దక్షిణ కొరియా ప్రభుత్వంలో కలిసి ఎన్నికలు జరిపి, రాజకీయ ప్రభుత్వాన్ని ఏర్పరిచే వరకు ప్రస్తుతపు ఉత్తర కొరియా శాసన సభ్యులు దక్షిణ కొరియా శాసన సభ్యులు కలిసి ఎన్నుకొనగల తాత్కాలిక ప్రభుత్వమే అధికారాన్ని నిర్వహించాలని కూడా పేర్కొనబడింది

కొరియా భవితవ్యం

సోవియెట్ రష్యా విడిగా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించగలదట

లేక్‌సక్సెస్, అక్టోబర్ 2—

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ రాజకీయ సంఘంలో నేడు సోవియెట్ రష్యా విదేశాంగ మంత్రి మిస్టర్ విషిన్‌స్కీ మాట్లాడుతూ కొరియా భవితవ్యం గురించి తాను కూడా వేరొక తీర్మానాన్ని ప్రతిపాదించగలనని వివరించాడు.

నేడు కొరియా సమస్యపై చర్చను ప్రారంభిస్తూ సమైక్య కొరియా సంస్థాపనా కార్యక్రమాన్ని

(మిగతా 3 వ కాలంలో)

(5 వ కాలం తరువాయి)

పరిశీలించేందుకై ఇతోధిక శక్తివంతమైన మిత్రరాజ్య సమితి కమిషన్ నియామకాన్ని ఆర్డిస్టూ అష్ట రాజ్యాలు ప్రతిపాదించిన తీర్మానాన్ని తీవ్రంగా విమర్శించాడు.

కొరియాలోని మిత్రరాజ్య సైనిక దళంతో కమిషన్ సంప్రతిస్తూ వుండాలనడంవల్ల సమస్తాధికారాన్ని ఆ సైనిక దళానికే కట్టబెట్టినట్టు కాగలదని అన్నాడు.

"ఇతర రాజ్యాల ప్రతినిధివర్గాలు కలిసి వస్తే కొరియా భవితవ్యంగురించి తాను వేరొక తీర్మానాన్ని ప్రతిపాదించగలనని చెబుతూ, శాంతి కాముకులైన ప్రజలపై అమెరికన్ విమానాలు జరుపుతున్న అమానుష దండయాత్రలను తక్షణం అరికట్టాలని కోరుతూ వేరొక తీర్మానాన్ని రష్యా ప్రతిపాదించగలదని కూడా ఆయన అన్నాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ ఇండియాకు ప్రయాణం కావలెనని సూచన

చికాగో, అక్టోబర్ 2—

దూరప్రాచ్య వ్యవహారాల నిపుణుడు ఓవెన్ లాటిమోర్ నేడిచ్చట ఉపన్యసిస్తూ స్వతంత్ర ఆసియా మన్ననను పొంది, నైతిక బలాన్ని పెంపొందచేసుకొనడానికిగాను ప్రెసిడెంట్ ట్రూమన్ ఇండియాకు ప్రయాణమై వెళ్లి పండిట్ నెహ్రూను కలుసుకోవాలని సూచించాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ ఒక సమావేశాన్ని ఏర్పాటుచేసి యూరపు, ఆసియాస్వాతంత్ర్యదేశాల ప్రతినిధులను ఆ సమావేశానికి ఆహ్వానించాలని కూడా ఆయన సూచించాడు.

"అమెరికన్ ప్రెసిడెంట్ ఇండియాకు బయలుదేరివెళ్లడం చారిత్రక సంఘటనకాగలదు. అని యూపై పశ్చిమ రాజ్యాల ఇంపీరియలిజానికి అమెరికా స్వస్తి చెప్పగోరుతున్నదనడానికి ఇది చక్కని తార్కాణం కాగలదు. ఆసియాలో పోలీసు రాజ్యాలను అమెరికా నెలకొల్పదలంచిందని సోవియట్ యూనియన్. ఆయా దేశాల కమ్యూనిస్టు

(మిగతా 5 వ పేజీలో)

పూలమొక్కలపై నెహ్రూ ప్రేమ

న్యూఢిల్లీ, అక్టోబర్ 2—

తనను చూచే ఆతుర్దాలో పూల మొక్కలను కూడా లక్ష్యం చేయకుండా వాటిని తొక్కుకుంటూ, త్రోసుకు వస్తున్న జనాన్ని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు మందలించాడు.

పండిట్ జవాహర్ లాల్ నెహ్రూ గాంధీ జయంతిసందర్భంగా రాజ్‌ఘాట్‌లో ఒకగంట సేపు సూత్రయజ్ఞం చేసి వస్తుండగా, ఆయన దర్శనంకోసం జనం మూగ సాగారు క్రింద అందమైన పూలమొక్కలు ఉన్నవని కాని, తాము సరైనదారిలో నడవడం లేదని కాని, తెలుసుకొనకనే వారు ముందుకు త్రోసుకొని వస్తున్నారు. ఇదిచూచి పండిట్ నెహ్రూ దరిని పూవు వంటి హృదయం కమిలి పోయింది. పూల మొక్కలు తొక్కుతూ వరుగెత్తుకొని వస్తున్న ఒక వ్యక్తి రెట్ట ఎట్టుకుని "దోవచూచి నడవడం నేర్చుకోవయ్యా! పూల మొక్కలమైనా నడవడం!" అని గట్టిగా అదలించాడు.

అందరూ విస్తుపోయి, ఆయన మాటలు వినడానికి మరింత దగ్గరగా మూగారు

కొరియా యుద్ధం, ఇరుగు పొరుగు దేశాలకు ప్రాకవచ్చునని పండిట్ నెహ్రూ ఆందోళన

"పోరాటం మరి కొంతకాలం సాగితే కొరియా సర్వనాశనం తప్పదు"

న్యూఢిల్లీ, అక్టోబర్ 2—

కొరియా యుద్ధం ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపించగల భయం ఇటీవలి సంఘటనలవల్ల మరల జనిస్తున్నదని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ గాంధీ జయంతి సందర్భంలో జరిగిన బహిరంగసభలో అన్నాడు. కొరియా ఇరుగు పొరుగున రష్యా, చైనాలవంటి పెద్ద దేశాలు వుండడంవల్ల పరిస్థితి మరింత క్లిష్టంగా పరిణమించిందని ఆయన అన్నాడు.

కొరియా యుద్ధం త్వరలో అంతంగాకపోతే, కొరియా పూర్తిగా విధ్వంసమైపోగలదని, ఇప్పటికే సగం దేశం పాడయిందని, పోరాటం ఇంకా కొనసాగితే, శాంతి సంప్రతింపులు కొరియాప్రజల శవాలమీదే జరుగవలసి వుంటుందని పండిట్ నెహ్రూ ఆవేదనపడ్డాడు.

విదేశాంగ వ్యవహారాలను, మత, ఆర్థిక విషయాలనుగురించి ఇటీవల నాసిక్ కాంగ్రెస్ ఆమోదించిన మూడు తీర్మానాలను భారతీయులు ఆచరణలో పెట్టాలని పండిట్ నెహ్రూ హెచ్చరించాడు.

ఈ తీర్మానాలు మూడూ భారతజాతి దృఢసంకల్పానికి ప్రత్యక్షరూపాలని, కాంగ్రెస్ నిర్ణయించిన ఈ మార్గాన్ని ప్రజలు అనుసరించే పక్షంలో, అది వెలలోగా దేశపు రూపే మారిపోగలదని, ప్రస్తుతం క్లిష్టంగా కనిపిస్తున్న పెక్కు సమస్యలు సులభంగా పరిష్కరింపబడగలవని అన్నాడు.

నాసిక్ కాంగ్రెస్‌కు కొన్ని రోజులక్రితం తను చేసిన ప్రకటనలోని అంశాలను నాసిక్ కాంగ్రెస్ ఆమోదించినందుకు సంతోషిస్తున్నానని, ఆ సమయంలో శ్రద్ధ చూపిన కాంగ్రెస్ డెలిగేట్లు తీర్మానాలనుకూడా అమలు పరచడానికి పూనుకుంటారని ఆశిస్తున్నానని అన్నాడు. ఆయన ఇంకా క్రిందివిధంగా అన్నాడు;

'నామటుకు నేను కాంగ్రెస్ అనతికి కట్టుబడి నడుస్తాను వాటికి కట్టుబడనివారు నేను నడిచిలో వుండవలసిన అవసరమే లేదు.

గాంధీజీపై విదేశాలలో ఎక్కువ గౌరవం

"గాంధీజీతోపాటు నివిచేసే అవకాశం ఆయన సహచరులకు లభించడం విశేషం కాని, ఇప్పుడు మనం ఆయన పేరునే మరచిపోయామని, మన దేశంకంటే విదేశీయులే ఆయనను ఎక్కువగా ప్రేమిస్తున్నారని చెప్పడానికి సిగ్గుపడుతున్నాము

"గాంధీజీ జీవితవిధానం, ఆయన సిద్ధాంతాలు, వాటికోసం ఆయన బలికావడం అన్ని కాలాలకు నిలిచేవి భారతీయులు గాంధీజీని విస్మరించక, ఆయనసిద్ధాంతాలను అనుసరించేపక్షంలో తమ చిక్కులన్నిటినీ తొలగించుకో గలరని నేను విశ్వసిస్తూ చెబుతున్నాను.

ఇండో-పాక్ సంబంధం

"గడచిన మూడు సంవత్సరాలుగా ఇండియా-పాకిస్థాన్‌లు పరస్పర వినాశకరంగా ప్రవర్తిస్తున్నవి మారకం విస్తృతి మున్నగువాటిని గురించి ఒడంబడికలు కుదరనందున ఉభయదేశాలమధ్య వాణిజ్య వ్యాపారాలు స్తంభించిపోయాయి ఉభయదేశాలమధ్య ఇంకా పరిష్కారం కాని వివాదాలెన్నో ఉన్నవి మారకపు రేటుకు సంబంధించి సంతవరకు భారత ప్రభుత్వం పాకిస్థాన్ పై జరిగనం ఇంకా వేచివుంటుంది. ఈ వివాదాలన్ని సమసిపోయే కాలం వస్తుందని నా విశ్వాసం. ఆ కాలం కోసం అందరూ కృషిచేయడం అందరి కర్తవ్యం.

"నిర్వాసుల ఆస్తిపాస్తుల సమస్య ఎంత త్వరగా పరిష్కరిస్తే ఉభయ దేశాలకూ అంత మేలు ఈ విషయమై పెక్కు సమావేశాలు జరిగాయి, కాని, ఇంతవరకు సమాధానం కుదరలేదు

"పంజాబు కాలువనీటి సమస్య మరొకటి ఈ సమస్య ఇండియా పాకిస్థాన్‌లు చెరి ఇద్దరు న్యాయవాదులతో నియమించిన ట్రిబ్యునల్‌తో పరిష్కరించుకోవాలని భారతప్రభుత్వం సూచించింది. కాని, పాకిస్థాన్ ఇంతవరకు జవాబివ్వలేదు

"ఇండో-పాకిస్థాన్ సమస్యల పరిష్కారానికి యుద్ధమే శరణ్యమని కొందరు వాదిస్తారు దాని వల్ల మరికొన్ని సమస్యలు, చిక్కులు పుట్టుకు రావడం తప్ప మరేమీ జరుగదు"

"నిర్వాసుల పునరావాసం కోసం కొత్తపన్ను వుండదు"

నిర్వాసుల సమస్యను మరల ప్రస్తావించి ఆయన క్రిందివిధంగా అన్నాడు:-

"నిర్వాసుల పునరావాసంకోసం ప్రభుత్వం శాయశక్తులా కృషిచేస్తున్నది తమకోసం ఎక్కువేమి చేయడంలేదని నిర్వాసులు, వారి మిత్రులు ఆక్షేపిస్తున్నారు ఇది నిజమేకావచ్చు నిర్వాసులకు తగిన ప్రతిఫలం ఇవ్వడంకోసం ప్రత్యేకమైన పన్ను విధించాలని కొందరి సూచన ఈ సూచన ఆచరణయోగ్యం కాదు మనదేశం అంతటిపన్ను చెల్లించజాలదు ఈ ఆర్థిక సహాయం కొన్ని సమస్యలలో అవసరమైనా, అదే ముఖ్యమైన విషయం కాదు నిర్వాసులను జాతి నిర్మాణ కార్యకర్మంలో నియమించడమే ఇప్పటి సమస్య. ఉత్పత్తి కార్యక్రమం మాత్రమే లక్షలకొలది నిర్వాసులకు పునరావాసం కల్పించగలదు

"నిర్వాసులసమస్య భారత దేశంలోనే కాదు. జర్మనీని రెండుముక్కలు చేయడంవల్ల నేడు పశ్చిమ జర్మనీలో దాదాపు కోటిమంది నిర్వాసులున్నారు కాగా, నిర్వాసులసమస్య ఆర్థికసమస్య గనుక దారిద్ర్యసమస్యవలెనే, వ్యవసాయం ఇతోధికంచేసి ఉత్పత్తిని అధికం చేయడం, ఎక్కువ కార్ఖానాలను నెలకొల్పి వాటిలోకూడా ఉత్పత్తిని హెచ్చుచేయడం. మున్నగు కార్యక్రమంపై పరిష్కరించబడవలసి వున్నది.

"అందరూ అధికోత్పత్తికి పూనుకొన్నప్పుడే దేశం సమృద్ధంగా వుండగలదు, ఒకరిద్దరు శ్రీమంతులు వుండడంవల్ల మాత్రమే దేశం ఐశ్వర్యవంతం కాదు అమెరికా ప్రజలు సమష్టిగా పాటుపడుతున్నారు. గనుకనే ఆ దేశం ఐశ్వర్యవంతంగావుంది. ప్రజలందరూ అధికోత్పత్తి కొనసాగిస్తే మనదేశపు సమస్య కూడా తీరిపోతుంది."

"ప్రత్యేక శిక్కురాష్ట్రం కావాలనడం పిల్లతనం"

"భారతదేశంలో ప్రత్యేకంగా శిక్కురాష్ట్రాన్ని నెలకొల్పాలనకోరడం "పూర్తిగా పిల్లతనం ఆ విధంగా కోరేవారికి దేశవిభజన కష్టాలు తెలియవు. ప్రపంచ చరిత్రకూడా తెలీదు

"విచ్ఛిన్నకర వాంఛలు కోరేవారందరూ దేశశత్రువులు. అలాంటి వాంఛలు, కాంగ్రెస్‌తో

(మిగతా 2 వ పేజీలో)

పరీక్షలో కొత్త ఫక్కీ

మీరట్, అక్టోబర్ 3—

ఇక్కడి హైస్కూలు మూడు నెలల పరీక్షలలో కొత్తపద్ధతి అవలంబించబడింది.

పరీక్షలకు ఎనిమిది రోజులకు ముందే ప్రశ్నలు విద్యార్థులకు తెలుపుతారు. ప్రతి విద్యార్థి నూటికి 50 మార్కులు సంపాదించితీరాలి.

విద్యార్థులకు పరీక్షలంటే వున్న భయాన్ని, అనవసరపు వ్యయాన్ని తగ్గించడానికి ఈ విధానం అవలంబించబడిందట.

వర్కింగ్ కమిటీ నిర్మాణం

ఇంకా తుదినిర్ణయం చెయలేదని శ్రీ టాండన్ వివరణ

హౌరా, అక్టోబర్ 3—

నేటిరాత్రి కలకత్తానుండి లక్నో వెడుతున్న రాష్ట్రపతి టాండన్‌ను హౌరా స్టేషన్‌లో పత్రికా విలేకరులు కలుసుకుని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో ఎవరెవరు వుండగలరని ప్రశ్నించగా ఈ విషయమై ఇంతవరకు తుదినిర్ణయం చేయలేదని ఆయన వెల్లడించారు సరిగా ఏ తేదీన నూతన కార్యవర్గ సభ్యుల పేర్లను ప్రకటించగలనో కూడా చెప్పలేనన్నారు.

ప్రభుత్వపు ఆహార సలహా సంఘాలలో చేరడానికి నిజాం సోషలిస్టుల నిర్ణయం

హైదరాబాద్, అక్టోబర్ 2—

హైదరాబాద్ సోషలిస్టుపార్టీ గత వారం జరిపిన అత్యవసర సమావేశంలో, రాజధానిలోను, జిల్లాలలోనుకల ఆహారసలహాసంఘాలలోను, ఉప సంఘాలలోను కొన్ని షరతులకు లోబడి చేరడానికి నిర్ణయించింది.

(1) ఆహార సలహాసంఘాల అధికారాలను హెచ్చించాలని. (2) సలహాసంఘం అధికారాలు పెంచడానికి, వాటి సలహాలను అధికారులు ఆచరణలో పెట్టడానికి వీలుగా నియమనిబంధనలలో మార్పులు చేయాలని (3) ఈ నియమనిబంధనలు అన్ని జిల్లాలలోను ఒకే విధంగా వర్తించాలని, (4) కేంద్రసలహాసంఘంలోను ఇతరత్రా కూడా సోషలిస్టుపార్టీకి తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని షరతులు సూచించబడ్డాయి

హైదరాబాద్ సంస్థానంలోని వివిధ రాజకీయ పక్షాలతో త్వరలో "న్యాయమైన ఎన్నికల మహాసభ జరపడానికి కూడా సోషలిస్టుపార్టీ కార్యనిర్వాహక సంఘం నిర్ణయించింది

ఆస్‌బెస్టాస సిమెంటు షీట్లు

"హైదరాబాద్ ఆస్‌బెస్టాస్ సిమెంటు ప్రొడక్ట్సు కంపెని లిమిటెడ్" సనాతనగర్, వారిచే తయారుచేయబడు ఆస్‌బెస్టాస్ సిమెంటు షీట్లు "ఆంధ్రదేశమునకు సర్వ హక్కులుపొందిన యేజంట్లుగా" ఏర్పాటుకాబడితిమని సంతోష పూర్వకముగా తెలియజేయుచున్నాము ఈ వ్యాపారములో అనుభవముగల స్టాకిస్టుల నుండి వ్యాపారవిచారణలకై ఎదురుచూచుచున్నాము. మూసద్ది స్టాక్కు సిద్ధముగానున్నవి

"యం. యస్. సి. రెప్రజన్‌టేషన్సు."

ప్రొప్రయిటర్లు,

ది మైసూరు షిప్పింగు కంపెని,

ఫోను 2068 31-ఎ. నార్తుబీచ్‌రోడ్డు, పి. బి 1206, మదరాసు

చంద్రమండలానికి టెలిఫోన్ ఏర్పాటు!

లండన్, అక్టోబర్ 2—

లండన్‌లో ముందు సంవత్సరం జరగగల వస్తుప్రదర్శనలో ప్రేక్షకులు "చంద్రమండలానికి టెలిఫోన్" చెయ్యడానికి వీలుగా ఒక రేడియో టెలిస్కోప్ నిర్మించబడుతున్నది. ఒక మీటర్ నొక్కినట్లయితే 4,77,720 మైళ్ళలోవున్న చంద్రమండలానికి రేడియో వేవ్‌లు వెళ్ళి, రెండున్నర సెకండ్‌లలో తిరిగిరాగలవు. ఈ వేవ్‌లు ఒక పెద్ద కాథోడ్‌ట్యూబ్‌లో కనిపిస్తాయి.

జోగేంద్రమండల్

కలకత్తా, అక్టోబర్ 2—

పాకిస్థాన్ కార్మికమంత్రి శ్రీ జోగేంద్రనాథ మండల్ నేడు పత్రికావిలేకరి ఇంటర్వ్యూచేయగా, తాను విశ్రాంతి తీసుకొనడం అవసరమని డాక్టర్లు సలహా చెప్పినందున, కనీసం తాత్కాలికంగానైనా తన పోర్టుఫోలియోను మీరొకరికి అప్పగించాలని ప్రధాని లియాకత్ అలీఖాన్‌ను తను కోరానని చెప్పాడు.

తన రాజీనామా వదంతిని గురించి ఏదీ చెప్పడానికి ఆయన నిరాకరించాడు. త్వరలోనే ఒక ప్రకటన చేయగలనని అన్నాడు.

శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు రాజమండ్రి



మాయొక్క ప్రసిద్ధములగు 250 రకముల మందులను, అనుభూత మందులను, గ్రంథములను మావద్దను, మా ఏజంట్లు అందరి వద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును. 15 రోజులకు సరిపోవు 8 ఔ॥ సీసా 1-8 రు. 3-0-0 లు.

N·B:-మాకు ఆంధ్ర దేశమందు సుమారు 100 ఏజన్సీలు కలవు.

చూడండి! చదవండి!!
వేనే రక్షింపబడగోరేవారికి ద్వారమును (34)ః వాద్వారా ఎవడైన ప్రవేశించిన ఎడల వాడు రక్షింపబడును 60) నశించిన వారిని వెదకి రక్షించుటకై వచ్చితిని (105) నన్ను నమ్మినవారికొరకు ప్రాణము పెట్టుదును (122)గనుక నా పిలుపునిందే మీరు రక్షింపబడుదురు తెయన్‌ఒ 10 ః 9-12

వధువు కావలెను
వెలకు 170/- సంపాదిస్తూ. 48 సం॥ వయస్సుగల తెలుగు బ్రాహ్మణ బ్రహ్మచారికి (గ్రాడ్యుయేటుకు) 20 సం॥లు పైబడిన తెలుగు వధువు కావలెను బాల్యవితంతువైనా ఎరవాలేదు వెంటనే వివాహంబరముగా పెండ్లి పూర్తి కావలెను వివరములకు పోస్టుబాక్సు 451 ఆంధ్రప్రభ మద్రాసు.

గవర్నమెంటు ఆఫ్ ఇండియా
డిస్పోజలుస్
వేలముల రద్దుప్రకటన
క్రింద నమూదువరచిన ప్రదేశములలో ఆయా తేదులందు వేలములు జరుగునట్లు యిదివరకు ప్రకటించిన మేరకు జరుపబడవని తెలియజేయడమైనది.
1. పార్వేతి సబ్‌డిపో-బెంగుళూరులోను.
2. వెహికల్ డిపో-బెంగుళూరులోను.
1950 అక్టోబరు తే 16, 17 దులు.
ప్రకటించ బడినది
(డెప్యూటీ డైరెక్టర్ సప్లయిస్ అండ్ డిస్పోజలుస్)
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు, ఎస్ప్లనేడ్, మద్రాసు.
AC/RCDM/60.

బాపట్ల పంచాయితీ బోర్డు
వేలం నోటీసు
బాపట్ల పంచాయితీ బోర్డుకు చెందిన కార్టు, బస్ స్టాండ్లలో ది 1-10-50 మంచి 31-3-51 వరకూ ఫీజులు వసూలు వరచుకొనే హక్కు ది 16-10-50 తేదీ సాయంకాలము 4 గంటలకు, సదరు పంచాయితీబోర్డు ఆఫీసువద్ద, సదరుబోర్డు ఎగ్జిక్యూటివు ఆఫీసరువారిచే బహిరంగ వేలము వేయబడును వివరములకు, పాటదారులు బాపట్ల పంచాయితీ బోర్డు ఎగ్జిక్యూటివు ఆఫీసరువారికి వ్రాసి తెలుసుకోవచ్చును.
జె. ఎలీషారావు.
ఎగ్జిక్యూటివు ఆఫీసరు

కావలెను
విశాఖపట్నం మునిసిపల్ ఆఫీసులో, క్రింద కనుపరచిన ఉద్యోగములకు దరఖాస్తులు 25-10-50 తేదీ లోపుగా అంగీకరింపబడును
(1) వాటర్‌వర్క్సు ఇంజినీయరింగు సూపర్ వైజరు-జీతం 100-5-150-10-180.
(2) టవున్ ప్లానింగు ఆఫీసరు. జీతం రు 140-5-180.
మునిసిపల్ ఆఫీసు, విశాఖపట్నం 7-10-50 — ఆర్. లక్ష్మీపతి, మునిసిపల్ కమిషనర్

ప్రకటన
SCALE ICE చేపలను పాకింగుచేసి సరఫరా చేయుటకు చాలా ప్రశస్తమైనది వాటిని శుభ్రముగాయుంచి మీ ఖర్చులను, రైలు చార్జీలను తగ్గించును.
వివరములకు
E M ALLCOCK AND MOHATTA LTD
19 British Indian Street Calcutta

యఫ్ ఇ టి. పూల అండ్ కూరగాయల విత్తులు గ్యారంటీ. మేలురకం 12 రకముల పాకెట్లు వి పి ద్వారా రు 1/12/0 మాత్రమే ఎఫ్ ఇ టి. కంపెనీ పోస్టుబాక్సు నెం 1470 మద్రాసు

కావలెను:— ఇండియాలోని పేరుగాంచిన గొప్ప క్రాస్‌వర్డు పోటీ ఎంట్రీలు (వారపు) చందాదార్లు కావలెను. రు 10 000/-లు బహుమానములు ప్రతివారము ఇవ్వబడుచున్నవి మీ ఎంట్రీ 0-4-0 మాత్రమే ఏజెంట్లు వసూలుదార్లు ప్రతి వూరిలో కావలెను ఈ దినమే యంత్రి పారములకువ్రాయండి
R M D C Crosswords 2 Residency Road Bangalore

ప్రాగ్, అక్టోబర్ 9—
ప్రపంచ ఐస్‌హాకీ పోటీలో పాల్గొనే జెకోస్లోవాకియా జట్టులోని ఆరుగురికి అనేకసంవత్సరాల మొదలు 15 సంవత్సరాలవరకు శిక్షవిధించబడినట్లు తెలుస్తున్నది
రిపబ్లిక్‌ను నిందించడం విదేశాలకు పారిపోవ యత్నించడం పోలీసులపై దాడి చేయడం మున్నగునేరాలు వీరిపై మోపబడినవి.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక
1950 అక్టోబరు 13 శుక్రవారం

సర్దార్ సలహా

ఇండియాలోని తక్కిన సంస్థానాల చరిత్ర అంతా ఒకయెత్తు హైదరాబాదుది ఒక యెత్తు.

హైదరాబాదుకు రజాకర్ పీడ తొలిగించి, భారతదేశంతో సంఘటిత పరచడంలో ఇండియా ఉపప్రధాని సర్దార్ పటేల్ చూపిన సాహసమేమి, చాణక్యమేమి, సమయజ్ఞతయేమి రాజనీతి విశారదునిగా ఆయన కీర్తిప్రతిష్ఠలను ఇనుమడింపజేసినవి.

రజాకర్ నిరంకుశత్వం నుంచి విముక్తమైనదో లేదో, హైదరాబాదులో కమ్యూనిస్టు కిరాతకం విజృంభించింది. కమ్యూనిస్టుల దౌష్ట్యాన్ని అణచివేసి, కల్లోల పరిస్థితిని ఛక్కజేసి, సుస్థిరమైన పరిపాలనను స్థాపించేందుకుగాను ఈ రెండు సంవత్సరాలుగా ఇండియా ప్రభుత్వం చేసిన కృషిని ఎవ్వరూ కాదనలేరు.

పోలీసు చర్య అనంతరం ఇండియా ఉపప్రధాని హైదరాబాదును వీక్షించడం ఇది రెండవతూరి. ఈసారి సర్దార్ పటేల్ సంస్థానంలో ఐదు రోజులు మకాంచేసి సంస్థాన వ్యవహారాలను స్వయంగా పరిశీలించి, తమ వీడుకోలుకు ముందు హైద్రాబాదు ప్రజల కిచ్చిన సందేశం గమనించదగింది.

ఉపప్రధాని అన్నమాట లివి: ''హైదరాబాదుకు రావడంలో నా ప్రధానోద్దేశాలేమిటో వాటిని గురించి విపులంగా, స్పష్టంగా మీకు నేను తెలియజేసే వున్నాను. హైదరాబాదు పరిపాలనలో జరిగిన మార్పులకు హైదరాబాదు తన అర్హతను స్థాపించుకొనవలసి వున్నది. తన పరిపాలనను సౌష్ఠవమైన పద్ధతులమీద నిర్మించుకొనవలసి వున్నది. తన రాజకీయ సంస్థలను కాలోచితంగా రూపొందించుకొనవలసి వున్నది. అప్పుడుగాని హైదరాబాదు భవిష్యత్తును సాహసంతో ఎదుర్కొనేందుకు సిద్ధంగా వుండజాలదు.''

అట్టి పరిణతికి సంస్థానాన్ని తెచ్చేటందుకై తాముకూడా శాయశక్తుల సాయపడగలమని సర్దార్ పటేల్ చెప్పినప్పటికీ, సర్దార్ మాటలలో హైద్రాబాదు ప్రజలకు సలహాయేగాక కఠినమైన హెచ్చరిక కూడా ఇమిడి వున్నదని గ్రహించడం కష్టం కాదు.

సైనిక పరిపాలనతో ఆరంభమై, కేంద్ర ప్రభుత్వాధికారుల ఏలుబడికి కొంతకాలం లోనై, ప్రస్తుతం హైద్రాబాదులో ద్వంద్వ పరిపాలనా విధానం అమలు జరపబడుతున్నది.

ప్రజా ప్రతినిధులు కొందరు ప్రభుత్వంలో మంత్రులుగా ప్రవేశించినప్పటికీ, సంస్థాన పరిపాలనా బాధ్యత భారత ప్రభుత్వ సంస్థాన మంత్రివర్గం మీదనే వున్నదనడం సత్యదూరం కాదు.

నేడు కేంద్రంలో అధికారం చలాయించేది పరప్రభుత్వం రాదన్న ఒక్క భేదంతో ప్రస్తుతం హైదరాబాదులో ఉన్న ద్వంద్వ ప్రభుత్వానికిన్నీ వెనుక బ్రిటిషు హయాంలో రాష్ట్రాలలో అమలునందుండిన ద్వంద్వ పరిపాలనకున్నూ ఆట్టే భేదం లేదు ప్రజా ప్రతినిధులుగల శాసనసభలు ఉండడంచేత, నేటి హైదరాబాదు ద్వంద్వ ప్రభుత్వంకంటె నాటి బ్రిటిష డయార్కీ విధానమే మెరుగని కూడా చెప్పవచ్చు.

సాధ్యమైనంత త్వరలో హైదరాబాదు పరిపాలనను హైదరాబాదు ప్రజల హస్తగతం చేయడమె భారత ప్రభుత్వ సంకల్పమనీ, సంస్థాన ప్రజలు పరిపాలనా బాధ్యతను వహించగలరా లేరా అన్న విషయమై భారత ప్రభుత్వం తృప్తి చెందవలెనని సర్దార్ పటేల్ అన్నారు.

బాధ్యత యావత్తూ ప్రజాయత్తం కానట్టి ద్వంద్వ ప్రభుత్వ విధానం ద్వారా ప్రజల, ప్రజాప్రతినిధుల అర్హతానర్హతలను పరీక్షించడం దుస్తరమైన విషయం. వెనుకటి బ్రిటిషు డయార్కీ విధానానికి వర్తించే ఆక్షేపణలన్ని అంతకంటె అధికంగానే నేటి విధానానికి వర్తిస్తాయి కాబట్టి సంపూర్ణ స్వపరిపాలనార్హతను నిర్ణయించేందుకు ఇది గీటురాయి కారాదు, కాజాలదు.

స్వపరిపాలనార్హత అన్నప్పుడు స్టేట్ కాంగ్రెసుతో సంపూర్ణంగా ఐకమత్యం వుండాలనీ మంత్రులకూ తక్కిన కాంగ్రెసు వాదులకూ విభేదా లుండరాదనీ, సంస్థానంలోని తెలుగు, కన్నడ, మహారాష్ట్ర ప్రజలలోను, హిందూ మహమ్మదీయులలోను పూర్తిగా ఏకీభావం పొసగవలెననీ, ఒకవేళ భారత ఉపప్రధాని ఉద్దేశమైనట్లయితే,— ఈ ఆశయస్ఫూర్తికై సంస్థాన ప్రజలందరు శక్తివంచనలేక కృషి చేయవలెనని వాంఛించని వారెవ్వరుండరు—కాని, అసాధ్యమైన ఇట్టి షరతులు కొన్ని విధించి, ఇందు మూలంగా సంస్థాన ప్రజలకు స్వపరిపాలనా బాధ్యతను నిరాకరించడం మాత్రం సబబు కాదు.

ఇండియాలో ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వాలన్నింటి చరిత్ర అనింద్యమని గాని, వాటిలో ఐకమత్యం మూర్తీభవించి వున్నదనిగాని చెప్పేటందుకు వీలులేదు. ఆమాటకొస్తే, ఐకమత్యం విషయంలో కేంద్రప్రభుత్వంకూడా ఆక్షేపణకు అతీతంగా లేదు. అంత మాత్రాన వాటి స్వపరిపాలనార్హతను శంకిస్తున్నామా? కనక హైదరాబాదు విషయంలో నైనా కేంద్రప్రభుత్వం వారు రాజకీయ సంస్కరణలను అమలుజరపడంలో సంకుచిత వైఖరిని ప్రదర్శించ నక్కరలేదు.

స్థిరమైన, సౌష్ఠవమైన ప్రభుత్వం నెలకొనేందుకు గాని, ప్రజాప్రతినిధులు ప్రభుత్వంతో సన్నిహిత సంబంధం కలిగివుండేందుకు గాని, ప్రజాసామాన్యంతో ఐకమత్యం పొసగేందుకుగాని, ఒక టేమిటి, హైద్రాబాద్ సమస్యలన్నిటికీ శాశ్వత పరిష్కారం ఒకటేకద్దు ఇదివరలో స్టేట్‌కాంగ్రెస్ తీర్మానించినట్టు నిజాము అధికారంనుంచి తొలగించి, సంస్థానాన్ని భాషాప్రయుక్తంగా విడదీసి, ఆయా భాషా ప్రాంతాలతో చేర్చి పాలించడ మొక్కటే మార్గం. ఇది ఎంత త్వరలో జరిగితే దేశానికి అంత మేలు.

బొంబాయి టెక్స్‌టైల్ కార్మికుల సమ్మె

ఇంకా కొనసాగించడానికి సమ్మె నిర్వహణసంఘం నిర్ణయం

బొంబాయి, అక్టోబర్ 11—
58 రోజుల నుంచి సాగుతున్న బొంబాయి టెక్స్‌టైల్ కార్మికుల సమ్మె ఇంకా కొనసాగవలసిందేనని సమ్మె నిర్వహణసంఘం నేడు నిర్ణయించింది ఈ సమ్మెను నడిపిస్తున్నది సోషలిస్ట్ మిల్ మజ్దూర్ సభ అన్న విషయం 'ఆంధ్ర ప్రభ' పాఠకులకు విదితమే.

సోమవారంనుంచి సమావేశాలు జరుపుతున్న సమ్మె నిర్వహణసంఘం నేటిఉదయం జరిగిన అయిదుగంటలసేపు సమావేశమై ఈ నిర్ణయం చేసింది

సమ్మెను కొనసాగించవలసిందిగా కార్మికులకు సలహానిస్తూ, ఒక చిన్న తీర్మానం రూపొందించబడిందట. దానిని బొంబాయికి 11 మైళ్ల దూరంలో కల బంద్రాలో నేటిసాయంత్రం జరుగగల కార్మికుల సమావేశంలో ఈ తీర్మానం ప్రతిపాదించబడుతుంది

ఇంతవరకు సోషలిస్టు మజ్దూర్‌సభతో కలిసి పోరాడిన గిర్ని కామ్‌గార్ యూనియన్ (కమ్యూనిస్టుల ఆధీనంలో వున్నసంస్థ) కార్మికులను రేపు పనిలోకి వెళ్ళవలసిందిగా సలహా యివ్వదలచినట్టు తెలుస్తున్నది.

అమెరికన్ "సభ్యత"

కొరియా యుద్ధంలో ఖైదీలుగా పట్టుబడిన ఉత్తర కొరియన్ సైనికులను వివస్త్రులుగా వేసి, నిర్బంధ సైనిక శిబిరాలకు అమెరికన్‌లు తీసుకొనివెళుతున్నారు. (''శంకర్స్ వీక్లీ'' సౌజన్యంతో)

ఆషామాషీ

దండు నడిపిస్తున్న మాసిడోనియన్ దండనాయకుడు ఫిలిప్‌కు మార్గమధ్య ప్రదేశమొకటి మజిలీచెయ్యడానికి మహా ప్రశస్తమైందిగా కనబడిందట వెంటనే ఆయన "నిలు దహో;'' అన్నాడట ఈ మాట కాకపోతే, తమ గ్రీక్ భాషలో మరొక మాట అన్నాడనుకోండి. సర్వసేనాని ఏ భాషలో "ఖడేరావ్" అన్నప్పటికీ సైన్యాలన్ని 'హాల్ట్' కావలసిందే అయినా, ఫిలిప్ ఉత్తర్వు ప్రకారం అక్కడ మజిలీచెయ్యడం జరగనే లేదు కారణం. సైన్యాలకు కావలసిన సంభారాన్ని మోసుకువస్తున్న గాడిదలకు అక్కడ మేత లేకపోవడం అంతట ఫిలిప్ "గాడిదల సౌకర్యం ప్రకారం బ్రతకవలసిన బ్రతుకు. ఇదేమి బ్రతుకయ్యా! వెధవ బ్రతుకు!!" అన్నాడట

ఆవేమి పాపం చేసుకున్నవోగాని, భూమి పుట్టిననాటినుంచీ గాడిదలంటె అందరికీ లోకువే! వాటి పేరే ఒక తిట్టు! బుద్ధిలేనితనానికి 'గాడిద' అన్నిభాషలలోను పర్యాయపదమైపోయింది అది ఎన్ని బరువులు మోసిపెడితే నేమి? ఎంతగా అరవ చాకిరి చేసిపెడితేనేమి? ఎంత ఓర్పెని, కూర్మిని, ఎంత నెమ్మదిని, వివానాన్ని చూపిస్తే మాత్రమేమి? అంతా బూడిదలో పోసిన పన్నీరే విని మాటే చిన్నే, దాని మంచే గాడిదకు ఇన్ని తిప్పలు తెచ్చిపెడుతున్నది మెత్తనివారినిచూస్తే, ఎవరికైనా మొత్త బుద్ధి అవుతుంది కాదటండీ! ఎగోత్రికునివలె ఏసికీ మాటికీ హూంకారం చేస్తే, గాడిదకు ఎవరూ దరిరాని దక్కున్నన్నమాటే దక్కేది. గాడిద దృష్టినుంచి ఆలోచించి దానియెడ సానుభూతి చూపించిన కవి 'అ..నమాటను దప్పిన గాడిద కొడుకంచు దిట్టగా విని, అయ్యో పీడా నాకొడుకని గాడిద యేడ్చెనుగదన్న మన నన్నా:' అని చెప్పిన మహామహు డొక్కడే.

అయితే, "నలుగురితో నారాయణ'' అన్నట్టు, ఫిలిప్ గాడిదలను నాలుం తిట్టినా దని ఆయన మాటలకు అర్థం చెప్పుకోరాదు "ఇంత ఘనుడనైన నా సంకల్పానికి ఏ క్షుద్రప్రాణుల కారణంగానో, ఏ క్షుద్రవిషయాల కారణంగానో విఘ్నం జరుగునా'' అన్న అహంభావమే ఆయనచేత ఆమాటలను అనిపించింది ఎలవన్నాలు గల వారందరికీ ఇట్టి అహంకృతి కొద్దిగానో, గొప్పగానో వుండనే వుంటుంది అహం బలిసినందునే కైలాసగిరిని యెత్తడానికి రావణాసురుడు పూనుకున్నాడు. అహం దన్ను గప్పినందునే నాటికి అడ్డంగా తగిలిన హనుమంతుని తోకను ఎడమకాలితో నెట్టివెయ్యడానికి భీమసేనుడు ప్రయత్నించాడు.

మనం వెనుక్కు తిరిగి పొరజూస్తామో గాని, మన బ్రతుకు ఎందంగాలోవే ప్రాణులపైనో వస్తువులపైనో చాలావరకు ఆధారపడి వుంటుంది దీన్ని నేను వ్రాస్తున్నది పెన్సిల్ ముక్కతో ఈ పెన్సిల్ ముక్క అయిపోతే మరొకదాన్ని వెనుక్కొనేవరకు ఈ వ్యాసాన్ని ఆపివెయ్యాలి ఒక్కసారి ఆపివెస్తే, మళ్ళీ ఇది నడుస్తుందో, లేదో ఆ బ్రహ్మకే ఎరుక! మధ్యలో ఎవరైనా తెగిన వ్యాసాన్ని అతికించడం అటుంచి అటు వాయిదా పడుతుంది(?) ఇందువల్ల ఈ వ్యాసాన్ని వ్రాస్తున్నసన్న నా అహంకారం బండారంయావత్తూ నా చేతిలోని ఈ పెన్సిల్ ముక్కపైనే ఆధారపడి వున్నదన్నమాట!

ఈ విశ్వంలో వాస్తవానికి ఏదీ క్షుద్రం కాదని గుర్తించి, అందుకు అనుగుణంగా జీవితాన్ని గడపగలిగితే, ఆ జీవితం ధన్యమే అవుతుంది కాని, ఇందుకు మారుగా క్షుద్రవిశ్వాసాల ప్రకారం బ్రతుకును వెళ్ళబుచ్చడమే ఎక్కువగా కనబడుతుంది మనలో పెక్కుమంది నిత్యజీవిత రథానికి క్షుద్రవిశ్వాసాలే చక్రాలు నిద్రమంచంనుంచి లేస్తూనే గోవునో, పుణ్య స్త్రీనో చూస్తే శుభం, పిల్లినో విధవనో చూస్తే అశుభం. వాకిట్లో నిలుచుండగా మంచంపైనుంచి కాలు కింద పెట్టబోతుండగా ఎవరైనా పుటుక్కున ఒకటి తుమ్మితే చేటు. రెండు తుమ్మితే గ్రుడ్డిలో మెల్ల, చెంబు చేతబుచ్చుకుని అవతలికి వెళుతుంటే నూనె ఎదురుగా వస్తే, కీడు, నక్కను తొక్కితే మేలు, తిరిగివచ్చి, దంత ధావనకు చూరులోని వేపపుల్లలకు తడుములాడుతుండగా ఆరికిడికి బెదిరిన బల్లి జారి పైనపడుతూ కుడి ముంజేతిని తాకితే పీడ, ఎడమ ముంజేతిని తాకితే కీర్తి కాలకృత్యాలు తీర్చుకుని, కార్యార్థియై ఇల్లు కదలగా. ఒంటి బ్రాహ్మణుడు యెదురొస్తే, కార్యభంగం, కోమటి యెదురైతే కోటి లాభాలు ఈ క్షుద్ర విశ్వాసాలకు పారమే లేదు చివరికి గడ్డం గీకించుకోవాలన్నా, బుర్ర దెక్కించుకోవాలన్నా, తిథి వార నక్షత్రాలు చూడాలి. అందుకు మంగళ, శుక్ర వారాలు పనికిరావు చవితి, అష్టమి, చతుర్దశి పనికిరావు అమావాస్య పనికిరాదు తిథి వార నక్షత్రాలు కుదిరినా, గృహిణి గర్భంతో వుండరాదు, మైలరోజులు కారాదు ఇంకేమేమో కారాదు పొరుగూరుకు ప్రయాణం పెట్టుకున్నా, నూతన వస్త్రాలో, ఆభరణాలో ధరించాలన్నా, ఇన్ని పట్టింపులూ తప్పవు

ఒక్క మనదేశంలోనే కాక, దేశదేశాలలోనూ ఇట్టి క్షుద్ర విశ్వాసాలు మూఢమతులపై రాజ్యాన్ని చేస్తూనే వుంటాయి. పదమూడు కీడు సూచించే సంఖ్య అని పాశ్చాత్యుల నమ్మకం భోజనానికి పదముగ్గురు కూర్చోవలసి వస్తే ఒకరు తగుతారు, లేదా, చివరికి బల్లదైనానరే పద్నాల్గవవానిగా కలుపుకుంటారు ఇళ్ళనరవలో తమది పదమూడవది కావడం తటస్థిస్తే, దానికి "12-ఎ" అని నంబర్ వేయించుకుంటారు చేతిలో అద్దం పగలరాదని, నిచ్చెనకింద నడవరాదని, ఒక అగ్గిపుల్లతో ముగ్గురు సిగరెట్లను ముట్టించుకోరాదని, టేబుల్‌పై ఇనుక బోర్ల పడరాదని—వారిలోనూ క్షుద్ర విశ్వాసాలకు అంతులేదు

ఇవి తగవని క్షుద్ర విశ్వాసాలను ఎంతగా ఖండించినా వాటి ప్రాబల్యం తగ్గదు. అవి లొంగేది ప్రచార బలానికి కాదు, పరిస్థితుల ప్రాబల్యానికి రైళ్ళలో,బస్సులలో,విమానాలలో ప్రయాణాలు వచ్చిన తర్వాత ఇస్సును వర్జ్యం వున్నదని, శుభముహూర్తం ఇంకా కుదరదని కూర్చునేవారికోసం అవి ఆగుతవా? తల చెడిన మనిషి ఎదురొచ్చిందని ఫ్యాక్టరీకో, ఆఫీసుకో లేటుగా వెడితే పైవారు ఊరుకుంటారా?

అయితే పరిస్థితులు బలీయమై వెనకనుంచి ఒక తాపు తన్నేవరకు పాతదారినే నడవక, ప్రయత్నపూర్వకంగా క్షుద్ర విశ్వాసాలను ఏదిలించుకొన గలవారే విజ్ఞులని మెప్పు పొందగలుగుతారు.

ఏమైనా, గార్దభాన్ని క్షుద్రజీవిగా యెంచిన మాసిడోనియన్ దండనాథుడైనా క్షంతవ్యుడు కాగలడుగాని, గాడిదకూస్తే చేస్తున్న పని మానుకునేవాడు మాత్రం క్షంతవ్యుడు కానేరడు.

నవీన పద్ధతులపై ఉత్పత్తి సాగినప్పుడే మన దేశానికి మోక్షం

—పండిట్ నెహ్రూ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 12—
ఇటీవల జరిగిన వైజ్ఞానిక పరిశోధనల ఫలితాలవల్ల పూర్తి ప్రయోజనం పొందుతూ, అధునాతన పద్ధతుల ప్రకారమే మనం ఉత్పత్తి సాగించాలనీ, లేనిపక్షంలో ఇతర దేశాలపోటీతో మనం నెగ్గలేమనీ ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ వక్కాణించారు.

భారతీయ వ్యవసాయ పరిశోధక సంస్థలో ఆలిస్ ఛాల్మర్స్ ఫామిసిపాండమెనాలు పండిట్ నెహ్రూకు నేడొక ట్రాక్టరును బహూకరించారు ఆయన దానిని స్వీకరించి, వ్యవసాయశాఖ వినియోగార్థం వెంటనే వ్యవసాయశాఖామంత్రి కె ఎమ్ మున్షీకి దానిని అప్పగించేశారు ఈ సందర్భంలో ప్రసంగిస్తూ ఆయన ఇంకా కిందివిధంగా అన్నారు:-

'అయితే మితిమీరిన ఉత్పత్తిచేసి తన్మూలంగా అనేకమంది నిరుద్యోగం లభ్యమయ్యేట్టు చెయ్యడంకూడా మంచిదికాదు సౌష్ఠవమైన పంథాలో నడవవలసి వుంటుంది

'పెద్దపెద్ద ట్రాక్టర్లతోను దాకీయం చాలకోను వ్యవసాయం ప్రారంభించడం మన దేశానికి శ్రేయస్కరం కాదు. చౌకగా లభించే చిన్నచిన్న ట్రాక్టర్లు అంటే నాకు పూర్తి యిష్టం తగినవానికి తగిన శిక్షణ గరిపేపుకుంటే ఆయువంటి ట్రాక్టర్లు ఇండియాలో ఇదిముందు ఎక్కువగా వినియోగించే అవకాశమున్నది అవి కావాలో ఉత్పత్తికి కార్యక్రమానికి ఇండియా నేడు అత్యధిక ప్రాముఖ్యం మివ్వవలసివున్నది ఇటువంటి సమయాలలో ఆహార పదార్థాలనిమిత్తం ఇతర దేశాలపై ఆధారపడటం ప్రమాదకరం

1951 వ సంవత్సరాంతానికిగాని 1952 వ సంవత్సరం మార్చికిగాని వ్యవసాయ ఉత్పత్తి సాధించాలని మనం ప్రతిజ్ఞచేశాం ఆ ప్రతిజ్ఞకి అనుగుణంగానే మనం కృషిచేస్తూ వచ్చాం ఇంతలో పెద్ద ప్రమాదం వచ్చింది వరదలు వచ్చాయి ఇందువల్ల మనకున్న ఆహార పదార్థాలు చాలావరకు నిరుపయోగమై పోయినాయి కాని, ఈ గడ్డురోజులను మనం చాలావరకు గడిపేశాం, ఇకముందు కూడా, ప్రభుత్వానికి, ప్రజలకు యిబ్బంది లేకుండా మనం నెట్టుకు పోగలమనే నా ఆశ. ఎన్ని చిక్కులు కలిగినా కూడా వ్యవసాయ సమృద్ధి సాధనకై మనం చేసే ప్రయత్నాలు సన్నగిల్లరాదు

ఎక్కువ పంట పండేటట్టు చెయ్యడం ఎలాగన్నదే మన ముఖ్యసమస్య ఎంత ఎరువుకు ఎక్కువ పంటవో తెలియడంలేదు'

ప్రధాని వెంట శ్రీ మున్షీకూడా వచ్చారు. వ్యవసాయశాఖ కార్యదర్శి మిస్టర్ కె ఎల్. పంజాబీ వారికి స్వాగత మిచ్చారు వ్యవసాయ పరిశోధక సంస్థలో ఉత్పత్తిచెయ్యబడ్డ ఉపకరణాలను కొన్నింటిని ప్రధాని నెహ్రూ పరిశీలించారు.

ముఖ్యంగా జంటనాగళ్లను ఆయన ఎక్కువగా పరిశీలించారు కొంతసేపు ప్రధాని నెహ్రూ వాటిని నడిపించారు

ఇదివరలో ప్రధాని పండిట్ నెహ్రూకు బహూకరిస్తూ ఈ చిన్నయంత్రం ఒక జీవిత విధానాన్ని ఒక సిద్ధాంతాన్ని సూచిస్తుందని శ్రీ పాశ్చాత్య సచేతల అన్నారు.

చెణుకులు

''రష్యన్ విమానాశ్రయంపై అమెరికన్ విమానం దాడి''
—ఒక వార్త

మనుషులే కాదు, విమానాలే కాదు గర్వాలు అంత పొగరు పెంచుకోవడం అనేక ప్రమాదాలకు కారణం కావచ్చు!

★

''వచ్చే ఎన్నికలను సోషలిస్టుపార్టీ బహిష్కరిస్తుందా?''
—ఒక శీర్షిక

అవనేజరిగితే మరొక ఐదేండ్లవరకు దేశంలో ప్రతికూల పక్షం వుండరాదన్న సర్దార్ కోరిక ఫలించిందన్నమాటే!

★

''దొంగకు దొంగ తోడు''
—ఒక శీర్షిక.

ఈడూ, జోడూ కూడా కుదిరితే ఇక అడగాలా?

★

''నెహ్రూ, రాజేన్ బాబుల కాశ్మీర్ యాత్ర''
—ఒక శీర్షిక

రాజసాన మేదైనా తొలగాలంటే కాశీయాత్ర మేలుగాని కాశ్మీర్ యాత్ర ఎందుకు?

★

''1960 వరకు రష్యాకు యుద్ధానికి సిద్ధం కాలేదని ఎర్ల్‌సవర్త్ రేమండ్ అనే అమెరికన్ నిపుణుడి అంచనా''
ఒక వార్త.

అయితే, సర్టిఫికెట్ అమెరికా కొట్టేసిందన్న మాట!

★

''శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమకు ప్రాతినిధ్యం ఇచ్చేటందుకు పండిట్ నెహ్రూ ఆక్షేపణ''
—ఒక వార్త.

దేముడు వరం ఇచ్చి వుండొచ్చు. పూజారి అనుగ్రహించొద్దూ?

★

''యోగీంద్రనాథ్ మండల్ కనుపిస్సు''
—ఒక శీర్షిక

యోగీంద్రులు గనక దీర్ఘకాలం యోగనిద్ర పరవశులై వుండివుండాలి!

★

''మన పెండ్లికి ముందు నీవు నన్ను "రాజేశ్వరి! నా భాగ్యదేవతా!" అనే వాడివికదూ''
''నిజమే, నాకూ జ్ఞాపకం వుంది''
''ఇప్పుడు ఏమిటి సంబోధించవు ఎందుచేత?''
''అంతటి ఆత్మనిగ్రహం అలవరచుకున్నా నన్నమాట''

(1 వ పేజీ తరువాయి)

వ్యతిరేకంగా 11 వోట్లు వచ్చాయి, 10 రాజ్యాలు తటస్థం వహించాయి.

ప్రస్తుతం రాజకీయ సంఘం మాజీ ఇటాలియన్ కాలనీలు ట్రిపోలిటానియా, సైరనీకా ఫెజ్జాన్‌ల వ్యవహారాలను గురించి చర్చిస్తున్నది ఈ మూడు కాలనీలు కలిపి 1952 సంవత్సరారంభంనాటికి లిబియా అనే పేరుతో సర్వస్వతంత్ర రాజ్యంగా స్థాపించబడాలని అసెంబ్లీ ఆదేశించిన సంగతి పాఠకులకు విదితమే.

లిబియా సలహాసంఘంలో బ్రిటన్, ఈజిప్టు, ఫ్రాన్సు పాకిస్థాన్,అమెరికా, సైరనీకా,ట్రిపోలిటానియా, ఫెజ్జాన్‌ల ప్రతినిధులు, లిబియాలోని మైనారిటీ వర్గాల ప్రతినిధులు సభ్యులుగా వున్నారు. స్వతంత్ర లిబియా నిర్మాణ సందర్భంలో సలహానిచ్చే నిమిత్తం ఈ సంఘం నియమించబడింది.

రష్యా సూచనకు పోలెండ్ సమర్థన

నేటిరాత్రి జరిగిన సమావేశంలో లిబియానుంచి విదేశీయ సేనలు ఉపసంహరించుకోవాలనే సోవియట్ ప్రతిపాదనను పోలెండ్ సమర్థించింది.

బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికాలు లిబియానుంచి తమసేనలను ఉపసంహరించుకొని, అచ్చట గల తమ సైనికస్థావరాలను ఎత్తివేసేవరకు లిబియా స్వాతంత్ర్య సమస్యను గురించి చర్చించడం నిరుపయోగకరమే కాగలదని ఆయన స్పష్టం చేశారు.

అమెరికా సహాయంతో బ్రిటన్, ఫ్రాన్సులు లిబియాను, అచ్చటి ప్రజాభిప్రాయాన్ని లక్ష్యపెట్టకుండా మూడు ముక్కలుగా వుంచడానికి యత్నిస్తున్నవని వివరించారు.

సౌదీ అరేబియా ప్రతినిధి అహమ్మద్ అబ్దుల్ జబార్ కూడా రష్యా తీర్మానాన్ని సమర్థించారు.

పోలీసుదళాల నిర్మాణానికి సంబంధించి డాన్నెరుతో అభిప్రాయభేదాలు ఏర్పడిన కారణంగా పశ్చిమజర్మనీ దేశీయవ్యవహారాలమంత్రి డాక్టర్ గస్టావ్ హీనిమన్ అడెనోర్ మంత్రివర్గంనుంచి తన పదవికి రాజీనామా చేసినట్టు ఒక జర్మన్ ఉద్యోగి తెలియజేశారు.

ఉచితము

(ప్రసిద్ధిచెందిన ... ఆయుర్ నెం ... రు)

మీలన్ను వాడినంతు నెరసిన జుట్టు శాశ్వతంగా నల్లబడతాయి జుట్టు రాలిపోవటం ఆగుటమే కాకుండా అందమైన నిగనిగలాడే ఉంగరాల జుట్టు పెరగడానికి తోడ్పడుతుంది ... వివరించును మెదడు చల్లదనాన్ని చేకూర్చుతుంది సువాసన ... ఒక సీసా వెల రూ 1-10-0 లు మూడు కోర్సు మూడు సీసాలు రూ 5-0-0 లు ఈ నూనెనుగురించి ప్రజలలో ప్రచారం చేసేందుకై మేము ఒక అందమైన ఫ్యాన్సీ గడియారాన్ని రెండు అమెరికన్ న్యూగోల్డు ఉంగరాలు ఒక లాకెట్ చెయిను ఒక సీసా కొనేవారికిచ్చి, మూడు సీసాలు కొనేవారికి 4 అందమైన ఫ్యాన్సీ చేతిగడియారాలు 4 గాజులు 2 వుంగరాలు, ఎంచబడును మీకు నచ్చక పోతే సొమ్ము వాపసు చేస్తాము

NAVJIWAN PHARMACY (APM)
Azadnagar, Amritsar,

—ఐదు ప్రశ్నలు—

5 ప్రశ్నలు వ్రాసి కవరులో వుంచి సీళ్లవేసి పంపిన దేవీ మహామహిమచే సరియైన ఫలితములు వ్రాసి పగల గొట్టని మీ సీళ్ళ కవరుతో సహా వి పి చేయుటకు రు 2 0.0

శుక్రవాడి జోతిష్యమందిరం - బెంగుళూరు 2

రూ. 1,000 పొందండి!

మునాయాసంగా ఆర్జించినట్లే మీరు రూపాయలు పొంద గలుగుతారు నేడే ఈ విలాసాకి వ్రాయండి—

CALICO SILK CO Post Box 106, CALCUTTA-1

శాశ్వత నివారణ

అతి మూత్రము

"మధురాణి" ఉపయోగించిన దీర్ఘమైన అతి మూత్ర వ్యాధికూడా నయమగును డాక్టర్లు వదలిపెట్టిన కేసుల కూడా చక్కగా నివారించినది మూత్రంలో చక్కెరవున్నా అతి దాహంగా వుంటున్నా, శరీరంమీద వాపు-లున్నా, రాచరణం పుటమరించినా. "మధురాణి వాడవలెను మొదటి రోజే గుణమిచ్చు. వ్యాధిని పూర్తిగా పోగొట్టును 11-4-0 పోస్టేజి ప్రత్యేకం ఇంగ్లీషులో వ్రాయండి

Himalaya Chemical Pharmacy,
(A.P.M.), HARDWAR (U.P.).

బిడ్డని ఆరోగ్యంగా వుంచును



గ్రైప్ మిక్స్చర్

అజీర్ణము, వాంతులు, బేదులు,
జలుబు, నరముల బలహీనత వగైరాలు
పోగొట్టును రానియదు
ఈ మందు పండ్లువచ్చేటప్పుడు చాలాఅవసరము.

బెంగాల్ కెమికల్ ప్రాడక్ట్సు
ఏజంట్లు ఎస్. బెహరా ... అండ్ కంపెనీ.
41 బందరువీధి మద్రాసు



ప్రకటన

విశాఖపట్నం జిల్లా ... గ్రామాల ... దినపత్రికలు ఆంధ్రప్రభ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అమ్ముటకు ఏజంట్లు కావలెను

మేనేజరు, ఆంధ్రప్రభ

దురాక్రమణ నిరోధానికి అంతర్జాతీయ సైన్య నిర్మాణం

మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో అమెరికన్ ప్రణాళికపట్ల రష్యా ప్రాతికూల్యం; ఇండియాతోసహా అనేక రాజ్యాల సమర్థన

లేక్‌సక్సెస్ అక్టోబర్ 11—

సభ్య రాజ్యాలన్నీ తమ జాతీయ సైన్యాలలో కొంతభాగాన్ని దురాక్రమణను ప్రతిఘటించే నిమిత్తం మిత్రరాజ్యసమితి ఆధ్వర్యంక్రింద పనిచేయడానికి కేటాయించాలని నిన్న రాజకీయ సంఘంలో అమెరికా చేసిన ప్రతిపాదనను సోవియెట్ విదేశాంగమంత్రి మిస్టర్ ఆంద్రీ విషిన్‌స్కీ గట్టిగా ప్రతిఘటించారు.

నేటి సమావేశంలో ఇండియా ప్రతినిధి శ్రీ బి ఎన్ రావు అమెరికన్ తీర్మాన పాఠంలో మాటలు ఇంకా సుస్పష్టంగా వుండాలని సూచించారు.

సోవియెట్ వాదానికి అంగీకరించినట్లయితే దురాక్రమణచర్యలకు స్వస్తి చెప్పడం జనరల్ అసెంబ్లీకి ఎన్నటికీ సాధ్యంకాదని కెనెడియన్ విదేశాంగ మంత్రి మిస్టర్ పియర్సన్ స్పష్టం చేశారు.

జనరల్ అసెంబ్లీకి గల అధికారాలను ఇతోధిక ప్రాబల్యాన్ని చేకూర్చి అది దురాక్రమణను సమర్థంగా రూపుమాపు గలిగేటట్లు చేసే నిమిత్తం సభ్యరాజ్యాల సేనలలో ఒక అంతర్జాతీయ సైన్యం నిర్మించబడాలనే అచిసన్ ప్రణాళికపై జరిగిన చర్చ సందర్భంగా ఉపన్యసిస్తూ మిస్టర్ విషిన్‌స్కీ నిన్న పై విధంగా ప్రతిఘటిస్తూ ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నారు.

"అయితే, ప్రపంచంలో రాజకీయంగా మహోపద్రవకర పరిస్థితి ఏర్పడగల ప్రాంతాలపై ఒక కన్నువేసివుంచే నిమిత్తం ప్రత్యేకంగా ఒక పరిశీలకసంఘాన్ని నియమించాలనే ప్రతిపాదనతో నేను ఏకీభవిస్తున్నాను.

"కాగా, ప్రపంచ శాంతిభద్రతల పరిరక్షణ సమస్యను గురించి చర్చించే నిమిత్తం అగ్రరాజ్య పంచక సమావేశం జరగాలని ప్రతిపాదిస్తూ నేను వేరే ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టబోతున్నాను

"ప్రస్తుతం ప్రతిపాదింపబడిన అచిసన్ ప్రణాళిక కేవలం భద్రతాసంఘాన్ని దుర్బలం చేయడానికి మాత్రమే ఉపకరించగలదని నేను గట్టిగా చెప్పగలను భద్రతాసంఘాన్ని దుర్బలం చేయడంవల్ల మిత్రరాజ్యసమితికి ఇతోధిక ప్రాబల్యం ఎన్నటికీ చేకూరబోదు

"ఏడురాజ్యాలు కలిసి ప్రవేశపెట్టిన ఈ అచిసన్ ప్రణాళిక ఎలాగైనా వీటో సమస్యను త్రోసిరాజనడానికి ఉద్దేశించబడిందని స్పష్టమౌతూనే వున్నది

ఇట్టి ప్రతిపాదనపట్ల ప్రపంచప్రజానీకము పూర్తిగా త్రోసిపుచ్చినట్లే కాగలదు.

అమెరికా అన్యరాజ్యాలన్నింటినీ తనకు కీలుబొమ్మలుగా చేసుకోవడానికి తన అధికారాన్నంతను వినియోగిస్తున్నందునే మైనారిటీ వరం వీటోను ప్రయోగించడం తప్పనిసరి అవుతున్నది ఆత్మగౌరవంగల ఏరాజ్యమైనా అవసరమైతే 100 సార్లయినా వీటోను ప్రయోగించి తీరుతుంది

"ఇప్పుడు భద్రతాసంఘానికి గల సమస్తాధికారాలను జనరల్ అసెంబ్లీకి అప్పగించడానికై ఈ ప్రతిపాదన చేయబడుతున్న దనడానికెట్టి సందేహంలేదు మిత్రరాజ్యసమితి అనే భవనానికి భద్రతా సంఘమే పునాది. పునాదినే తీసివేస్తే భవనం కూలిపోకుండా ఎలా నిలుస్తుంది?"

అచిసన్ ప్రణాళికను అమెరికా బ్రిటన్, ఫ్రాన్సు, కెనడా టర్కీ, ఫిలిప్పీన్స్, ఉరుగ్వేల పేరుతో అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ అచిసన్ నిన్న రాజకీయ సంఘంలో ప్రవేశపెట్టారు.

యూగోస్లావియా, పెరూ బ్రాజిలు ప్రణాళికను బలపరిచాయి

కెనడా సమర్థన

నేటి రాజకీయ సంఘసమావేశంలో సోవియెట్ వాదానికి సమాధానం చెబుతూ కెనడా విదేశాంగ మంత్రి మిస్టర్ పియర్సన్ ఇలా అన్నారు:

"గడచిన వారంలో సోవియెట్ ప్రతినిధి కొరియా నుంచి మిత్రరాజ్యసమితి సేనలు ఉపసంహరించుకోబడాలని సిఫారసు చేయవలసిందిగా జనరల్ అసెంబ్లీని కోరారు ఆయనే ఇప్పుడు కమ్యూనిస్టు దండయాత్రను ప్రతిఘటించే నిమిత్తం కొరియాకు మిత్రరాజ్యసమితి సేనలను పంపవలసిందిగా జనరల్ అసెంబ్లీ సిఫారసు చేయడం ప్రపంచ ప్రణాళిక విరుద్ధమనీ కొరియానుంచి మిత్రరాజ్యసమితి సేనలను ఉపసంహరించుకోవలసిందిగా సిఫారసు చేయడం న్యాయశాస్త్ర సమ్మతమనీ మనకు నచ్చచెప్పడానికి ప్రయత్నిస్తున్నారు.'

నేడింకా ఇండియా, ఈక్వెడార్, ఈజిప్టు ఇరాక్ పాకిస్తాన్ మున్నగు అనేక రాజ్యాలు అమెరికన్ ప్రణాళికను సమర్థించాయి

ఈజిప్టు అచిసన్ ప్రణాళికకు మూడు సవరణలను ప్రతిపాదించింది కూడా

ఇండియా సూచన

నిన్నటి ఇండియా ప్రతినిధి శ్రీ బి ఎన్ రావు ఉపన్యసిస్తూ ఇలా అన్నారు.

'ఈ తీర్మానం ప్రపంచ ప్రణాళికకు సవరణగా ప్రతిపాదింపబడినదా? అనే మూల సమస్యను గురించి నే నిప్పుడు చర్చించబోవడం లేదు

మన మిప్పుడు ప్రణాళికలోని సూత్రాలను గురించేకాకుండా వాటికిసంబంధించిన ప్రతి చిన్న విషయాన్ని గురించి నాడా అత్యంత శ్రద్ధగా చర్చించవలసి వున్నది

కనుక తీర్మాన పాఠంలోని ప్రతి అక్షరం ఎవరు పరిశీలించినప్పటికీ ఒకే అర్థం ద్యోతకమయ్యే విధంగా ప్రయోగించబడాల్సి వున్నది

ఈ విధంగా చూచినట్లయితే అమెరికన్ తీర్మానంలోని మొదటిభాగంలోని మాటలు సుస్పష్టంగా వుండడానికి వాటిని మార్చడం అవసరం

"ఆ భాగంలో, 'శాశ్వతసభ్యత్వంగల రాజ్యాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంవల్ల భద్రతా సంఘం తన బాధ్యతను నిర్వహించజాలక పోయినట్లయితే' అనే మాటలు సుస్పష్టమైన అర్థాన్ని ద్యోతకం చేయడంలేదు"

అంతట రాజకీయసంఘ సమావేశం రేపటికి వాయిదావేయబడింది

అగ్రరాజ్యపంచకం చర్చలు జరగాలని సోవియెట్ సూచన

—మిత్రరాజ్యసమితి చర్చల వివరాలు

లేక్‌సక్సెస్ అక్టోబర్ 11—

"అంతర్జాతీయ శాంతిభద్రతల రక్షణ సమస్యను" గురించి చర్చించే నిమిత్తం "అగ్రరాజ్యపంచక సమావేశం" జరగాలని నేడు సోవియెట్ యూనియన్ అధికారరీత్యా ప్రతిపాదించింది.

నేడు ఈ విషయమై జనరల్ అసెంబ్లీ సభ్యులందరకు పరిశీలనార్థం అందజేసిన తీర్మానంలో, భద్రతాసంఘం ఆధ్వర్యంక్రింద వినియోగించబడేనిమిత్తం సభ్యదేశాలు తమ సాయుధ సైనికదళాలను పంపేదకముందే ఈ అగ్రరాజ్య పంచక సమావేశం జరపబడాలని రష్యా సూచించింది

అగ్రరాజ్య పంచకంలోని రాజ్యాలు ఇవి బ్రిటన్, రష్యా, అమెరికా, ఫ్రాన్సు, చైనా.

ప్రస్తుతం మిత్రరాజ్యసమితిలో చైనా స్థానాన్ని చైనీస్ నేషనలిస్టు ప్రభుత్వ ప్రతినిధి ఆక్రమిస్తున్నాడు చైనా తరఫున నేషనలిస్టు ప్రభుత్వానికి బదులుగా చైనీస్ కమ్యూనిస్టు ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వుండాలని కొన్నిమాసాలుగా రష్యా పట్టుబడుతున్నసంగతి పాఠకులకు విదితమే

జనరల్ అసెంబ్లీ సభ్యులందరకు పరిశీలనార్థం అందజేయబడిన రష్యన్ ముసాయిదా తీర్మానం పాఠం ఈ క్రిందివిధంగా వున్నది —

'ప్రపంచదేశాల శాంతిభద్రతల పరిరక్షణకై భద్రతాసంఘంలోనికి ఆయిదు అగ్రరాజ్యాలుకలిసి సమిష్టిగా చర్య తీసుకోనవలసిన ఆగత్యాన్ని గుర్తిస్తూ సోవియెట్ యూనియన్ ఇలా సిఫారసు చేస్తున్నది:

ప్రపంచ ప్రణాళికలోని 43 వ ఆర్టికిల్‌కు అనుగుణంగా జరగగల ఒడంబడికలరీత్యా సభ్యరాజ్యాలు భద్రతాసంఘం ఆధ్వర్యంక్రింద వినియోగార్థం సాయుధబలాలను పంపకపూర్వమే అగ్రరాజ్యాల పంచకం మధ్య సంప్రతింపులు జరగాలని విధిస్తున్న ప్రణాళికలోని 106 వ ఆర్టికల్ ప్రకారం భద్రతాసంఘంలో శాశ్వత సభ్యత్వంగల ఆ అగ్రరాజ్య పంచకం (రష్యా, అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు చైనాలు) మధ్య సమావేశం జరగాలి

"ఆ సమావేశంలో, అంతర్జాతీయ శాంతిభద్రతల రక్షణకు అవసరంకాగల చర్యను భద్రతాసంఘం తరఫున సమిష్టిగా తీసుకొనేనిమిత్తం ప్రణాళికలోని ఆ 106 వ ఆర్టికల్‌కు అనుగుణంగా అగ్రరాజ్యాలు సంప్రతింపులు జరపాలి '

ఇండొనీసియాతో ఇండియా మైత్రి

దృఢతరమైనదని మన రాయబారి ప్రకటన

సింగపూర్, అక్టోబర్ 8—

ఇండియా ఇండొనీసియాల మధ్య సంబంధ బాంధవ్యాలు అతి మైత్రీపూర్వకంగా వున్నాయనీ ఇండొనీసియాను ప్రధాని పండిట్ నెహ్రూ సందర్శించడంవలన ఇవి దృఢతరం అయినవని ఇండియా రాయబారి డాక్టర్ పి సుబ్బరాయన్ నేడిక్కడ అన్నారు

[illegible] సుబ్బరాయన్ గత [illegible] వ్యాపారం [illegible]

ఇండియా, ఇండొనీసియాల [illegible] వాణిజ్య [illegible]

[illegible] 30 000 [illegible] జనాభా లెక్కలు తియ్యడానికి ఇండియా [illegible] రాజ్యాలలో [illegible] డాక్టర్ సుబ్బరాయన్ అన్నారు

ఇండియాలోకి జనపనార దిగుమతులు

పాకిస్తాన్ ... ఎగుమతి ... మంజూరు
(మా విలేఖరి)

కలకత్తా అక్టోబర్ 9—

[illegible] ఇండియాకు [illegible] జనపనార 10 లక్షల మణుగులు [illegible] ఇంకా రెండు లక్షల మణుగులు [illegible] ఇండియా [illegible]

అది అలావుండగా తూర్పు బెంగాల్‌లోని జనపనారనంతా జ్యూట్ బోర్డే మణుగు 28 రూపాయల చొప్పున కొంటున్నదట తన దగ్గర జనపనార కొనే వాళ్ళకు మణుగుకు ఐదురూపాయల చొప్పున ఎగుమతి పర్మిట్లను అమ్ముతున్నదట ఈ విధానం వల్ల ఇండియాకు జనపనార దిగుమతి అయ్యే అవకాశాలు ఏర్పడ్డాయని తలంచబడుతున్నది.

న్యూఢిల్లీ అక్టోబర్ 9—

హిందూమహాసభ కేంద్ర పార్లమెంటరీ బోర్డులో అశుతోష లహిరీ (అధ్యక్షుడు) తేజ్ నారాయణ్ (ఢిల్లీ), ప్రొఫెసర్ ఓంప్రకాశ్ (పంజాబ్) ఎం ఎ గణపతి (మద్రాస్), యన్ ఆర్ దాతేలు సభ్యులుగా నియమించబడినట్లు అధ్యక్షుడు డాక్టర్ యన్ బి ఖరే నేడొక ప్రకటన చేశారు

జాతివిచక్షణ విచారణ సంఘ సమావేశం

1951 లో జరిపించడానికి కృషి

లేక్‌సక్సెస్. అక్టోబర్ 9—

జాతివిచక్షణానివారణ, మైనారిటీల రక్షణ సమస్యలపై 1951 లో వాటి విషయమై నియమించబడిన ఉపసంఘ సమావేశం జరపబడకుండా చేసుకున్న నిశ్చయాన్ని గురించి పునరాలోచించుకొని మార్చుకొనవలసిందిగా ఆర్థిక సాంఘిక సమస్యల సంఘాన్ని కోరడానికి జనరల్ అసెంబ్లీకి చెందిన సాంఘిక సమస్యల సంఘం మొన్న నిశ్చయించిందని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు

జాతివిచక్షణ విచారణ సంఘ సమావేశాన్ని 1951 లో జరిపించవలసిందిగా కోరడానికి అనుకూలంగా 28 వోట్లు, ప్రతికూలంగా 10 వోట్లు వచ్చాయి తొమ్మిది రాజ్యాలు తాటస్థ్యం వహించాయి ఈ తీర్మానాన్ని హెయిటి ప్రతినిధి ప్రవేశపెట్టగా అది క్యూబా ప్రతినిధి ప్రతిపాదించిన సవరణతో ఆమోదించబడుతుంది.

జాతివిచక్షణ విచారణ సంఘ సమావేశం క్రిందటిసారి 1950 జనవరిలో జరిగింది. సంఘ సమావేశాన్ని తిరిగి 1952 లో జరిపించడానికి మిత్రరాజ్యసమితి ఆర్థిక సాంఘిక సమస్యల సంఘం నిశ్చయించింది.

యూరోపు రక్షణ ఏర్పాట్లు

జర్మన్ సేనలు పాల్గొనగల తరుణం ఇంకా రాలేదని షూమన్ ప్రకటన

మెజ్, అక్టోబర్ 9—

ఫ్రెంచి విదేశాంగమంత్రి మిస్టర్ షూమన్ నిన్న ఇక్కడ ఒక సభలో ప్రసంగిస్తూ యూరోపు రక్షణ కార్యక్రమంలో జర్మని సైనికదళాలు పాల్గొనదగిన తరుణం ఇంకా రాలేదనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. మెజ్ వాణిజ్య ప్రదర్శనంలో ఉపన్యసిస్తూ ఐక్యమత్య రక్షణ ఏర్పాట్లలో జర్మని తప్పక పాల్గొనవలసివున్నదని కూడా అన్నారు

వ్యవసాయ శాఖలోని మేస్త్రీల గోడు

మంత్రివర్గపు రాయబారం

మద్రాసు అక్టోబర్ 10—

[illegible]

[illegible]

వర్కింగ్ కమిటీలో చేరడానికి నేటికీ నెహ్రూ విముఖత్వం?

న్యూఢిల్లీ అక్టోబర్ 11—

కొత్త కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో చేరడానికి పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ఇప్పటికీ విముఖులుగా వున్నట్లు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరికి తెలియవచ్చింది వర్కింగ్ కమిటీలో నియమించబడగల సభ్యులలో అత్యధిక సంఖ్యాకులు నాసిక్ కాంగ్రెసు తీర్మానాలను ఆమోదించినవారైతే [illegible] తాను చేరబోనని ఆయన స్పష్టంగా చెప్పాడట

ఏమైనా ఎవరెవరిని నియమించాలనే విషయమై శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ ఇంకా తుది నిర్ణయం చెయ్యలేదు కనక, వారిపేర్లు ప్రకటించడానికి ఇంకా ఒకటి రెండు రోజులు ఆలస్యమైతే కావచ్చు కాంగ్రెస్ అగ్రనాయకులతో కలిసికోవడంలోనే శ్రీ టాండన్ నేడు ఎక్కువసేపు గడిపారు ఆయన నేటి ఉదయం సర్దార్ పటేల్‌ను రెండుసార్లు కలిసికొన్నారు వారుభయులు అన్ని విషయాలను గురించి కూలంకషంగా చర్చించుకొన్నారట

అగ్రనాయకులమధ్య జరుగుతున్న సంప్రతింపులు ప్రస్తుతం క్లిష్టదశలో వున్నప్పటికీ విభేదాలను తొలగించడానికి మరొక ప్రయత్నం జరుగుతున్నదని తెలుస్తున్నది ఈ సందర్భంలో పండిట్ నెహ్రూ, ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ కూడా ఒకసారి సమావేశం కావచ్చునని తెలుస్తున్నది

వర్కింగ్‌కమిటీలో చేరడానికి సర్దార్‌వల్లభాయ్ పటేల్ శ్రీ జగ్‌జీవన్‌రామ్ పండిత్ గోవింద వల్లభ్‌పంత్, సమ్మతించారు. శ్రీ సి రాజగోపాలాచారిగారు, మౌలానా ఆజాద్, శ్రీమతి సుచేతా కృపలానీ, డాక్టర్ పి సి ఘోష్ మిస్టర్ కిద్వాయ్ శ్రీ హరేకృష్ణ మెహతాబ్‌లు మాత్రం పండిట్ నెహ్రూ చేరితే తప్ప చేరమని తెలియజేశారట

కొత్త వర్కింగ్‌కమిటీలో కిందివారిని కూడా చేరమని కోరుతున్నట్లు తెలుస్తున్నది:

శ్రీ సిద్ధినాథ్ శర్మ (అస్సాం). శ్రీ సుల్యఘోష్ (పశ్చిమ బెంగాల్) విశ్వనాథ దాస్ (ఉత్కళ్) గురుముఖ్‌సింగ్ ముసాఫిర్ (తూర్పు పంజాబ్) శ్రీ కళా వెంకటరావుగారు (ఆంధ్ర) శ్రీ ఎస్ కె పాటిల్ (బొంబాయి). సేఠ్ గోవిందదాస్ (మహాకోసల). శ్రీ కామరాజనాడార్ (తమిళనాడు). శ్రీ జె నిజలింగప్ప లేక శ్రీ హనుమంతయ్య (కర్ణాటక). శ్రీ గోకుల్‌భాయ్‌భట్ (రాజస్థాన్). శ్రీ బలవంతరాయ్ మెహతా (గుజరాత్). శ్రీ మోహన్‌లాల్ గౌతమ (యు పి). శ్రీమతి లీలావతి మున్షి లేక శ్రీమతి పూర్ణిమా బెనర్జీ

మంగళవారంనాటి మంతనాలు

న్యూఢిల్లీ అక్టోబర్ 10—

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ టాండన్ నేటి సాయంత్రం సర్దార్ పటేల్‌తో గంటన్నరసేపు సంభాషించారు ఆయన సర్దార్ పటేల్ ఇంటినుంచి బయటికి వస్తున్నప్పుడే పండిట్ నెహ్రూ తన కారులో ఎక్కుతున్నారు. సర్దార్ పటేల్ వద్ద నుంచి శ్రీ టాండన్ రాజాజీ వద్దకువెళ్లి ఆయనతో మాట్లాడారు. పండిట్ నెహ్రూనుకూడా చూడాలని శ్రీ టాండన్ తలపోస్తున్నాడట

శ్రీ టాండన్ పత్రికా ప్రతినిధులకు కింది విషయాలను తెలియజేశారు.

"అక్టోబర్ 14 వ తేదీలోపల నేను ఢిల్లీ విడిచి వెళ్లను కొత్త వర్కింగ్‌కమిటీలో నియమించబడగలవారిపేర్లను ఆ లోపలనే ప్రకటించాలని నా ఆశయం"

అభిమాన విషయంగా వ్యవసాయశాస్త్రం

హైస్కూళ్ళకు ఒరిస్సా ప్రభుత్వ ప్రణాళిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 9—

విద్యార్థులలో వ్యవసాయాభిరుచిని కలిగించే నిమిత్తం హైస్కూళ్లలో అభిమానవిషయంగా వ్యవసాయశాస్త్రాన్ని ప్రవేశపెట్టడానికి ఒరిస్సా ప్రభుత్వం ఆలోచిస్తున్నదని తెలుస్తున్నది

సెప్టెంబర్ 15 వ తేదీతో అంతమైన 15 రోజులలోను మద్రాసు రాష్ట్రంలో 119 ఎకరాల బంజరుభూమి వ్యవసాయ కృషి నిమిత్తం మంజూరు చేయబడిందని, 1,878 ఎకరాలబంజరు భూమిని ప్రభుత్వపు ట్రాక్టర్లు బుల్డోజర్లు దున్ని, చదునుచేశాయని ఒక ప్రకటనలో పేర్కొనబడింది.

ఆసియాలో అమెరికా, రష్యాల పలుకుబడి

లక్నో సభలో చర్చలు

లక్నో అక్టోబర్ 11—

దూరప్రాచ్యంలో రష్యాపలుకుబడి, కమ్యూనిస్టు వ్యాప్తిపోరాటం, ఆసియారాజ్యాలకు ఆర్థిక సహాయం మిత్రరాజ్యసమితి ప్రత్యేక సంస్థలు ఇక్కడ నిర్వహించ వలసిన పాత్రనుగురించి పసిఫిక్ వ్యవహారాలసంస్థ గ్రూపు సమావేశాలలో చర్చలు ప్రారంభం కావడంతో. లక్నో సదాకార్యక్రమంలో ద్వితీయఘట్టం ప్రారంభమైనది.

ఆసియాలో, అమెరికా సోవియట్ రష్యాల పలుకుబడి పెరగడాన్ని ఆసియా ప్రజలు గుర్తించి తమ తీవ్ర నిరసనను తెలియచేస్తున్నారని ఒక ఇండియన్ ప్రతినిధి చెప్పాడట. ఒక ప్రాంతంపై ఆధిపత్యం చెలాయించాలనే వాంఛ రష్యాకు కనక వుంటే దానిని తీవ్రంగా వ్యతిరేకించడం జరుగుతుందనికూడా చెప్పారు

రాజకీయప్రాబల్యం పొందడానికిగాను ఆసియాలోని పెక్కు ప్రాంతాలలో తమకు ఆర్థికంగా శ్రద్ధ [illegible] ఒక అమెరికా ప్రతినిధి అన్నారు

[illegible]

[illegible] కాంగ్రెసు అధ్యక్షుడుగా శ్రీ [illegible]

క్రొత్తగా ప్రవేశపెట్టుచున్నాము

జామా ఆయిల్



ఒక డజను సీసాలుగల క్రొత్తప్యాకింగులలో నిలువగలదు

"జామా ఆయిల్" అని ఎంబోజ్ చేయబడిన సీసాలు చక్కగా చూచి మీరు అవసరమైనపుడు ... బజారు దగ్గరలకు జామా ఆయిల్ శ్రేష్ఠం అమ్మబడును

అమర్‌చంద్ శోభాచంద్
ఫార్మస్యూటికల్స్, కెమికల్స్ ... మందుల డీలరు, 89, నైనియప్ప నాయక్ వీధి, పార్కుటౌను, మద్రాసు 3

శ్రేష్ఠత, పనితనము, స్వల్ప ఖర్చు,
ఈ మూడు గుణములు పనిచేయు కాలములో ఈ క్రొత్తగా తయారైన హెవీడ్యూటీ యస్. యస్. హెచ్. పి.
వరుణ సెంట్రిఫ్యూగల్ పంపుల్లో
కానవచ్చే గొప్ప గుణాలు.



మోటారుతో జతపర్చుటకుగాని బెల్టుతో పనిచేయుటకు ఫాస్టపుల్లీతో జత పర్చుటకుగాని వీలుగానుండును. 80 అడుగుల ఎత్తులకు, 1450 ఆర్. పి. యం. తో యీ క్రింది పరిమాణాల్లో పనిచేయుటకు లభించును.

2"×1½". 2½"×2". 3"×2½" 4"×3"

FORGE AND BLOWER COMPANY,
Hasanbhai Compound Sarangpur AHMEDABAD-2
N B Please correspond in English



బిన్నీ మిల్లువారు • SANFORIZED • (శాన్ఫొరైజ్డ్) ట్రేడ్ మార్కును వాడుటకు రిజిస్టరు అయియున్నారు

ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ, లిమిటెడ్.
మేనేజింగ్ ఏజంట్లు బిన్నీ & కంపెనీ (మద్రాసు) లి.

నేషనల్ ఇండియన్



లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్

స్వర్గీయ సర్ రాజేంద్రనాథ్ ముఖర్జీ, కె.సి.ఐ.ఇ., కె.సి.వి.ఓ. వారిచేత స్థాపించినది.

ప్రాస్పెక్టస్, ఏజన్సీ కావలెను, యీ దిగువ అడ్రస్సుకు వ్రాయుడు:

మేనేజరు
9 లాల్‌బజారు, మర్కంటైల్ బిల్డింగ్స్, కలకత్తా

హెడ్ ఆఫీసు మర్కంటైల్ బిల్డింగ్సు 9 లాల్ బజారు, కలకత్తా
బెజవాడ ఆఫీసు ... రోడ్డు, బెజవాడ మద్రాసు ఆఫీసు 331, తంబుచెట్టివీధి, జి టి మద్రాసు
టుటికారిన్ ఆఫీసు 233, గ్రేట్ కాటన్ రోడ్డు, టుటికారిన్
హైదరాబాదు ఆఫీసు 1101 సుల్తాన్ బజార్ హైదరాబాద్ (దక్కన్)

చైనా హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

క్రమణ యుద్ధం మొదటినుంచి చైనా పత్రికలు అతి తీవ్రమైన ముప్పుగానే పరిగణించింది. కొరియాలో దాడులు జరుపుతున్న అమెరికన్ సేనలు పెక్కు సందర్భాలలో చైనా సరిహద్దులను ఉల్లంఘించి చైనా ప్రజలపై చైనా స్థావరాలపై బాంబులు వెయ్యడమే కాకుండా, మహా సముద్రాలలో స్వేచ్ఛగా ప్రయాణం చెయ్యడానికి, నౌకలు నడుపుకోడానికి చైనా పౌరులకు గల అంతర్జాతీయ హక్కులను కూడా భంగపరిచింది."

నవచైనా హెచ్చరిక: బ్రిటిష్ ప్రజల వైఖరి

లండన్, అక్టోబర్ 11—

కొరియాలో అమెరికా దాని అనుయాయి రాజ్యాలు దురాక్రమణకు పూనుకున్నట్లు విరుచిస్తూ ఏది రోజులలోగా రెండుసార్లు నవచైనా చేసిన హెచ్చరికనుబట్టి కొరియా సమస్యపై పెకింగ్ ఎంత పట్టుదలగా ఉన్నదో బ్రిటిష్ ప్రజలు గ్రహించాలని చెప్పవలసి వున్నదని ఇండియా యునైటెడ్ ప్రెస్ లండన్ విలేకరి వ్రాస్తున్నారు.

ఈ విషయంలో నవచైనా ఇప్పటికీ బూకరిస్తున్నదనే బ్రిటిష్ విదేశాంగశాఖ భావిస్తున్నది.

ఈ సందర్భంలో నవచైనా కొరియా ప్రజలను సైనికంగా బలపరుస్తున్నదే కాని, మిత్రరాజ్య సమితితో అది యుద్ధానికి దిగకపోవచ్చునని తాము భావిస్తున్నట్లు బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ అచిసన్ ఉభయులూ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూకు తెలియపరచినట్లు అభిజ్ఞవర్గాలనుంచి అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

చెన్నాపురాని. విదేశాంగమంత్రి మిస్టర్ చౌ ఎన్-లై పెకింగ్‌లో ఇండియా రాయబారి సర్దార్ పణిక్కర్‌కు ఇవ్వగా ఇండియా ప్రభుత్వం లండన్ వాషింగ్టన్‌లకు అందచేసిన ప్రకటనకు మిస్టర్ అచిసన్, మిస్టర్ బెవిన్‌ల జవాబు సారాంశమే ఇది అని కూడా వీరు తెలియచేస్తున్నారు.

ఓవర్ సీస్ సంపాదకుడయిన హాంకాంగ్‌లో సర్ ఎస్లర్ డెన్నింగ్ హాంగ్ కాంగ్‌కు, అక్కడి నుంచి బహుశా పెకింగ్‌కు వెళ్ళవచ్చును. నవచైనాతో ఒక సమాధానం కుదుర్చుకోడానికి బ్రిటన్ తొలి చర్య తీసుకోగలదని భావించబడుతున్నది. ఈ సందర్భాలలో సర్ ఎస్లర్ ఆగమనానికి చైనా ఓసటువంటి వేది వుండగలదని భావించబడుతున్నది.

అంతర్జాతీయ బ్యాంకిలో చైనా ఆస్తిపాస్తులు

కమ్యూనిస్టు చైనా హక్కులు

లండన్, అక్టోబర్ 10—

అంతర్జాతీయ బ్యాంకిలో చైనా ఆస్తిపాస్తులన్నీ తనకు రావలసి వున్నదని కమ్యూనిస్టు చైనా కోరినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ సందర్భంలో సెంట్రల్ బ్యాంకి ఆఫ్ చైనా గవర్నర్, అంతర్జాతీయ బ్యాంకి అధ్యక్షుడు మిస్టర్ యూజిన్ బ్లాక్‌కు ఒక తంతివార్తను పంపుతూ, అంతర్జాతీయ బ్యాంకిలో చైనా హక్కులను అన్యులు భిరదంగా కాపాడవలసిన పూచీ మీదే అని హెచ్చరించాడు.

అక్రమంగా ఈ డబ్బును ఇతరులకు ఇవ్వడం వల్ల కలిగే నష్టాన్ని రాబట్టుకోవడానికి చైనా పీపుల్స్ బ్యాంకికి హక్కు కలదని ఆ తంతివార్తలో హెచ్చరించబడింది.

అమెరికాలోని చైనా పౌరులను అక్రమంగా అరెస్టు చేయడంపట్ల నాంకింగ్‌లోని దాదాపు 150 మంది చైనా సైంటిస్టులు మిత్రరాజ్యసమితికి ప్రెసిడెంట్ ట్రూ ఎన్‌కు మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ట్రిగ్వేలీకి తంతివార్తలు పంపినట్లు నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

పోలీసుశాఖ వ్యయం

అదనపు మొత్తం కావాలని మంత్రి కోరగా మద్రాసు అసెంబ్లీ సభ్యుల విమర్శ

మద్రాసు, అక్టోబర్ 12—

1950-51 మద్రాసు ప్రభుత్వం అదనపు వ్యయ ప్రతిపాదనలపై అసెంబ్లీలో నిన్న చర్చ ప్రారంభమైనది.

పోలీసు సిబ్బందికింద వ్యయం పెరిగిపోవడాన్ని గురించి కొందరు సభ్యులు తీవ్రంగా విమర్శచేశారు.

ఈ వారం ప్రారంభంలో ఆర్థిక మంత్రి ప్రతిపాదించిన సప్లిమెంటరీ ఎస్టిమేట్లపై నేటి ఉదయం అసెంబ్లీ సమావేశంలో బేగం అమిరుద్దీన్ చర్చను ప్రారంభిస్తూ గత ఏడాది కంటె చాలా తక్కువ మొత్తాలను అదనపు వ్యయం ప్రతిపాదనలలో ఆర్థిక మంత్రి చేర్చినందుకు తన సంతోషం తెలియజేశారు. రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు రెండూ ఖర్చు తగించవలసిన అవసరం వుండగా మద్రాసు ప్రభుత్వం ఇంతవరకు ఈ విషయంపై శ్రద్ధ వహించనందుకు తన నిరసన తెలియజేశారు. ప్రభుత్వం రెవిన్యూలో చాలా మొత్తం "కేంద్ర కార్యాలయాలలోనే ఖర్చు జరుగుతున్నది" అని అంటూ అసలు రెవెన్యూ బోర్డును రద్దుచేయాలని అంటూ వుండగా, రైత్వారీ ప్రాంతాలలో కిస్తుల మదింపుకు అనవసరంగా అయిదవ సభ్యుని రెవిన్యూ బోర్డుకు చేర్చడం సబబు కాదన్నారు.

పోలీసు సిబ్బందికింద వ్యయం విపరీతంగా పెరిగిపోవడాన్ని గురించి విమర్శిస్తూ, మనది పోలీసు రాజ్యమా? సుభిక్ష రాజ్యమా?" అని ప్రశ్నించారు రాష్ట్ర శాసనసభలకు ఆర్థిక స్థాయీ సంఘం నెలకొల్పడం అవసరమని సూచించారు.

శ్రీ ఎన్ ఎస్ వరదాచారిగారు పోలీసు సిబ్బందివంటి ఆదాయం రాని శాఖల కింద జరిగే వ్యయానికి కొంత పరిమితి ఏర్పాటు చేయాలన్నారు మిగిలిన శాఖలకు అసెంబ్లీ సభ్యులతో స్థాయీ సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు పోలీసు జరిగే వ్యయం విషయంలో ప్రభుత్వం హెచ్చు జాగ్రత్త వహించాలని కోరారు.

మిస్టర్ ఎమ్ ఏ సలాం ప్రభుత్వం ఖర్చు తగించాలన్నారు బొంబాయి ప్రభుత్వం పదివేల మంది అదనపు ఉద్యోగులను తగ్గించడాన్ని గుర్తించాలన్నారు పోలీసు సిబ్బందిని పెంచి నంతమాత్రంతో కమ్యూనిస్టు బెడద నివారణ కాదని అంటూ కొన్ని చోట్ల కానిస్టేబుళ్ళను రిక్రూట్ చేయడం చాలా కష్టం అవుతున్నదని అంటూ, గుంటూరు మునిసిపాలిటీకి గ్రాంటు మంజూరు చేసినందుకు తన సంతోషం తెలియజేశారు. లెజిస్లేటర్ సెక్రెటేరియట్ ఉద్యోగుల పెరిగేనాలలో కలబేధాలను తొలగించాలన్నారు.

శ్రీ కె ఆర్ కరంత్, బ్లాక్ మార్కెట్ చేస్తున్నవారికి డిటెన్షన్ చట్టం వర్తింపచేయడానికి తన సమ్మతి తెలియజేస్తూ కోర్టులో నేరం బుజావు చేయకుండా ఏ ఒక వర్గంమీద ప్రభుత్వం దెబ్బ తీసినా ప్రమాదం రాగలదని హెచ్చరించారు బ్లాక్ మార్కెట్ నిర్మూలన పేరుతో పోలీసు దమనసీతి పెరగకుండా చూడాలన్నారు.

మిస్టర్ మహబూబ్ అలీబేగ్ ప్రభుత్వంజమా ఖర్చుల పరిశీలనకు స్థాయీ సంఘం నియమించవలెనని సూచించారు.

సర్దార్ వేదరత్నం పిళ్లై ప్రభుత్వం ఖర్చుతగించకొనడం లేదన్నారు చాలామంది అమ్మకం పన్ను ఎగవేస్తున్నారని ఆరోపించారు.

శ్రీ జి. సన్యాసిరావుగారు విశాఖపట్నం జిల్లా కష్టసుఖాలను వివరించి చెప్పారు.

ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ మహ్మద్ ఇస్మాయిల్ రెవెన్యూ సంస్కరణల కమిటీ సూచనలను అమలుపరచడానికి ప్రభుత్వానికి అవకాశం వుంటుందా అని ప్రశ్నించారు.

ఇంతటితో చర్చసమాప్తమైనది ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానం చెప్పడం ప్రారంభించారు.

మధ్యభారత్‌లోని పంచదార మిల్లులు ఈసారి 26 లక్షల చెరకును మాత్రమే గ్రానుగాడుతాయని గ్వాలియర్ నుంచి తెలుస్తున్నది.

డాలర్ విలువ తగ్గింపు

బ్రిటిష్ వర్గాల ధోరణి

"పౌండు-డాలర్ విలువలలో హెచ్చు వేరా లేకుండా చేయడానికి మార్గం"

లండన్, అక్టోబర్ 11—

డాలర్ స్టర్లింగ్ విలువల మధ్య కల తేడాను సరిదిద్దడానికి స్టర్లింగ్ విలువను పెంచడంకంటె డాలర్ విలువను తగ్గించవలసి వుంటుందని బ్రిటిష్ ఉన్నతాధికారివర్గాలు పూర్తిగా విశ్వసిస్తున్నవి.

స్టర్లింగ్ చాలా చౌకగా వున్నదని, డాలర్ చాలా గిరాకీగా వుందని వీరు గుర్తిస్తున్నారు గత ఏడాది స్టర్లింగ్ విలువను, తదితర కరెన్సీల విలువను తగ్గించడాని జరిగిన ఒత్తిడి ఫలితంగా డాలర్‌కు వేసు ఇంతగా గిరాకీ హెచ్చిందని కూడా వీరు విశ్వసిస్తున్నారు.

బ్రిటిష్ ఆర్థిక వ్యవహారాలమంత్రి మిస్టర్ హ్యూగెట్ స్కెల్ ప్రస్తుతం వాషింగ్టన్‌లో వుండటాన్ని బట్టి, స్టర్లింగ్ విలువ పెంచడం తథ్యమనే వదంతులు ప్రారంభమైనవి.

అలాంటిది తాము తలపెట్టబోవటం లేదని ఆయన ప్రకటించారు. బ్రిటన్‌లో బంగారం, డాలర్ నిల్వలు గత ఏడాదికంటె రెట్టింపు పెరిగినా, ఇప్పటికి ఇంకా అయిదు రెట్ల వరకు పెరగాలని కూడా చెప్పారు.

ఈ అభిప్రాయంతో లండన్ బ్యాంకి గవర్నర్ మిస్టర్ కెమిరాన్ కాంబోల్డు కూడా అంగీకరిస్తున్నాడు.

ఇప్పటివలె తువ్పతివృద్ధిగా డాలర్ల ఆదా జరిగినా, అంత మొత్తం రిజర్వు చేయడానికి కొన్ని సంవత్సరాలు పడుతుంది.

స్టర్లింగ్‌ను సులభంగా మార్చుకొనడానికి అవకాశాలు కలిగించడానికైనా, డాలర్ వరుసల కొనుగోలుపై గల నిబంధనలు సడలించడానికైనా బ్రిటిష్ రిజర్వు దాదాపు 700 కోట్లు మొదలు 1,000 కోట్ల వరకు పెరగవలసి వుంటుందని ప్రభుత్వవర్గాలు విశ్వసిస్తున్నవి.

మోజమ్ హుస్సేన్ విచారణ

నిజాం మాజీమంత్రి విచారణ

సికిందరాబాద్, అక్టోబర్ 11—

"లాయిక్ అలీ మంత్రులకేసు"లో ముద్దాయి, నిజాం మాజీమంత్రి మిస్టర్ అబ్దుర్ రహీం విన్న నల్లగొండ, మెదక్ స్పెషల్ జడ్జి విచారిస్తున్న ఒక హత్యకేసులో డిఫెన్సు తరఫు సాక్షిగా విచారించబడినారు.

నల్లగొండ మాజీ తాలూకుదార్ మోజమ్ హుస్సేన్ 20 మంది హిందువులను హత్యచేసిన సందర్భంగా ఆ కేసు పెట్టబడి విచారించబడుతున్న విషయం పాఠకులకు విదితమే.

మరి ఇద్దరు నిజాం కమ్యూనిస్టుల కాల్చివేత

అప్పరాజుపల్లి అడవులలో పోలీసు చర్య

సికిందరాబాద్ అక్టోబర్ 11—

వరంగల్లు జిల్లా మహబూబాబాద్ తాలూకా అప్పరాజుపల్లి సమీపానగల అడవులలో అక్టోబర్ ఎనిమిదవ తేదీని దుండగులకు, పోలీసులకు సంఘర్షణ జరిగినదని పోలీసు కాల్పులవల్ల ఇద్దరు మరణించారని తెలుస్తున్నది.

వారివద్ద ఒక తుపాకి, కమ్యూనిస్టు గ్రంథాలు దొరికినవట.

విలాస వస్తువులపై అమ్మకం పన్ను హెచ్చింపు

మద్రాసు, అక్టోబర్ 10—

ఆభరణాలు, సెంట్లు, క్రీములు, టాయిలెట్ వస్తువులు (సబ్బులేనా) మున్నగు విలాస వస్తువులపై అమ్మకం పన్ను హెచ్చించాలని నేడు యిక్కడ సమావేశమైన రాష్ట్ర అమ్మకం పన్ను సలహాసంఘం తీర్మానించింది. ఈ నిర్ణయం అమలుకావడానికి వీలుగా మద్రాసు అమ్మకంపన్ను చట్టం సవరించబడుతుంది.

ఫోటోగ్రాఫులు, చిత్రపటాలు, వజ్రాలు, దంతసామగ్రి, ఆయుధాలు, గ్రామఫోన్ రికార్డులు, జంత్రవాద్యాలు వాటి భాగాలు, బాణసంచా, సిగరెట్ కేసులు, ఫౌంటెన్‌పెన్నులు రాతపల్లు ముస్సుకు విలాస వస్తువులుగా పరిగణించబడుతవి.

అమెరికాలో ఇండియన్ కంపెనీ కింద వున్న డాలర్ల విలువను వానిని ఇండియా రిజర్వు బ్యాంకికి అమ్మినందువల్ల వచ్చిన అసలు విలువకు మధ్య కల తేడాపై ఆదాయం పన్ను విధించవచ్చునని చున్నీలాల్ మెహతా కంపెనీకి చెందిన ఒక కేసులో బొంబాయి హైకోర్టు తీర్పు చెప్పింది.

కొరియా యుద్ధం

(1 వ పేజీ తరువాయి)

వోన్సాన్‌కు ఉత్తరాన 15 మైళ్ళలోగల హ్యంగ్ యాంగ్‌ను నాలా దక్షిణ కొరియా [illegible] పట్టుకున్నారని న్యూయార్కు రేడియో ప్రకటించింది.

చైన పేర్కొన్న మూడు పటశాలలతో యేర్పడ్డ రంగంనుంచి మిత్రరాజ్య సైన్యాలు ముట్టడి పెట్టిన జరిగిగలదని భావించబడుతున్నది.

ఇది యిలా వుండగా నాలుగు దక్షిణ కొరియన్ డివిజన్‌లు వన్‌సాన్‌నుంచి ఉత్తర కొరియన్ రాజధాని వ్యంగ్ యాంగ్ దిశగా గల రోడ్డుపై వస్తున్నాయి బహుశా, వ్యంగ్‌యాంగ్‌పై అంతిమ తెర ముట్టడి జరపడానికి ఇవి వస్తూ వుండాలి.

వ్యంగ్‌యాంగ్‌పై పెద్ద పెట్టున ముట్టడికి పశ్చిమతీరంలో కూడా మిత్రరాజ్యబలాలు కేంద్రీకరించబడుతున్నాయి మిత్రరాజ్య సైన్యాల ప్రచండ దండయాత్రను ప్రారంభించనున్నాయని టోకియోలోని అమెరికన్ సైనిక కార్యాలయ ప్రతినిధి విన్న సూచించాడు.

వ్యంగ్‌గాంగ్ స్వాధీనమైనదని మెకార్తర్ ప్రకటనలో పేర్కొనబడింది. ఇది, 38 వ అక్షాంశ రేఖకు 30 మైళ్ళ ఉత్తరాన, తూర్పు తీరానికి 8 మైళ్ళ పశ్చిమానవుంది.

ప్యాక్సన్ ఆక్రమణ

తొలి వార్తలు

టోకియో, అక్టోబర్ 11—

అమెరికన్‌ల కంటె కూడా ముందడుగు వేస్తూ బ్రిటిష్ ఆస్ట్రేలియన్ సైనికులు నేడు పశ్చిమ తీరంలో ప్యాక్సన్‌ను వశపరచుకున్నారు. ఇది వ్యంగ్‌యాంగ్‌కు వెళ్ళే రోడ్డుకూ 38 వ అక్షాంశ రేఖకు తొమ్మిదిమైళ్ళ దూరంలో వుంది.

ఈ రంగంలో అమెరికన్‌లు బ్రిటిష్, ఆస్ట్రేలియన్ సైనికులకు నాలుగుమైళ్ళు వెనకబడ్డారు.

వ్యంగ్‌యాంగ్‌రోడ్డుకు ఉభయపార్శ్వాలలో గల ఉత్తరకొరియన్ రక్షణశ్రేణులపై ముట్టడులు జరుపుతున్న అమెరికన్ సైనికులు ముందడుగు వెయ్యడం దుర్ఘటమయేటంతగా ఉత్తర కొరియన్‌లు ప్రచండ ప్రతిఘటన చేస్తున్నారు.

అయితే, అమెరికన్‌లకు ఇతరప్లానులు వున్నందున ముందడుగు వెయ్యడానికి వారు పెద్దప్రయత్నమేమీ చెయ్యలేదని ఒక సైనిక కార్యాలయ ప్రతినిధి అన్నారు.

ఉత్తర కొరియాలో అత్యుత్తమమైన వన్‌సాన్ విమానాశ్రయాన్ని అమెరికన్ విమానాలు అప్పుడే ఉపయోగించడం ప్రారంభించాయి విమానాశ్రయాన్ని ఉపయోగిస్తున్నామని కబురు రాగానే అయిదవ అమెరికన్ విమానదళాధ్యక్షుడు మేజర్ జనరల్ ఎర్ల్ పార్ట్రిడ్జ్ కాల్పుల సైన్యాధ్యక్షుడు వాకర్ అక్కడకు విమానంలో వెళ్లారు.

మూడు పట్టణాలు దక్షిణ కొరియన్‌ల స్వాధీనం

మధ్యరంగంలో దక్షిణ కొరియన్ సైనికులు చోర్వన్, కుంహో, వ్యంగ్‌గాంగ్ పట్టణాలను పట్టుకున్నారని నేటిరాత్రి న్యూయార్కు 'టైమ్స్' పత్రిక రేడియో బ్రాడ్‌కాస్టులో పేర్కొనబడింది.

శరణాగతి కావలసిందని ఉత్తర కొరియన్‌లకు మెకార్తర్ చేసిన తుదిహెచ్చరికను ఉత్తరకొరియన్ ప్రధాని కిమ్-ఇల్-సేన్ త్రోసిపుచ్చాడని కూడా న్యూయార్కు రేడియో వార్తలు తెల్పుతున్నాయి.

అమెరికన్‌లు 38 వ అక్షాంశరేఖాపోపల ముందడుగు వేస్తున్నారని మొన్నటి ఉత్తర కొరియన్ సైనిక కార్యాలయ ప్రకటనలో అంగీకరించబడింది.

నిన్న వెలువడిన ప్రకటనలో "ఉత్తరకొరియాలో అమెరికన్‌ల పురోగమనం బంద్ చెయ్యబడింది' అని వున్నది.

కొరియా యుద్ధం ఇప్పట్లో ముగియదట

వాషింగ్టన్, అక్టోబర్ 11—

"కొరియా యుద్ధం ముగియడానికి ఇంకా చాలా కాలం పట్టగలదు' అని ఒక అమెరికన్ రక్షణ కార్యాలయం ప్రతినిధి అన్నాడు.

అనేకమంది ఉత్తర కొరియన్ సైనికులు శరణాగతి అవుతున్నప్పటికీ, వారు మూకుమ్మడిగా శరణాగతి కాగల సూచన లేవీ కానరావడంలేదని కూడా అతడు వివరించాడు.

వైశాల్యంలో దక్షిణ కొరియాకంటె ఉత్తర కొరియా పెనదనీ, దానిలో దక్షిణకొరియాలోకంటె ఎక్కువగా కొండలున్నాయనీ అందుచేత గెరిల్లా సైనిక చర్యలకు ఉత్తర కొరియా మిక్కిలి అనుకూలమైనదనీ రక్షణ కార్యాలయ ప్రతినిధి చెప్పాడు.

సోల్‌లో అమెరికన్ సైనికుల అత్యాచారాలు

మాస్కో, అక్టోబర్ 10—

ఉత్తర కొరియన్‌లు దక్షిణ కొరియాలో టాంకులు మున్నగువాటితో క్రమమద్దంగా యుద్ధం సాగిస్తున్నారని "ప్రావ్డా" విలేకరి [illegible] వ్యంగ్‌యాంగ్‌నుంచి తెల్పుతున్నారు.

సోల్ నగరవాసులు యమయాతన లనుభవిస్తున్నారని ప్రతిరాత్రి నగరంనుంచి శరణార్థులు ప్రవాహంగా వెళ్ళిపోతున్నారని నగరంలో స్త్రీలను అమెరికన్‌లు మానభంగపరుస్తున్నారనికూడా అతడు తెల్పుతున్నాడు.

(యు పి ఏ)

పెద్దాపురం, అక్టోబర్ 4—

పెద్దాపురం తాలూకా, సిరిపురం, గొనేడ గ్రామములలో వరిచేలకు మిడత దాసిడ్ పురుగులు నాశనముచేస్తుండగా కీటకశాస్త్రజ్ఞుడు శ్రీ ఎ రామమోహనరావు బి యస్ సి (ఏజి) గారు స్థానిక అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటర్ శ్రీ మోహనరావు బి ఎస్‌సి ఏజి గారలు సిబ్బందితో వెళ్ళి 'గమెక్సిన్".' గుసరాజ్ 5/0" మందులను చల్లి మిడతలు, పురుగులను చంపినందున మిగత చేలకువ్యాపించకుండ అరికట్టినారు.

బ్లాక్‌మార్కెట్ నిరోధానికి సత్యాగ్రహం

ఆంధ్రా కాంగ్రెస్ సేవాదళం బోర్డు యోచన

మద్రాసు అక్టోబర్ 10—

బ్లాక్‌మార్కెట్‌ను అంతగొండితనాన్ని ఎదుర్కొనడానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ బోర్డువారు త్వరలోనే సత్యాగ్రహోద్యమం కార్యక్రమాన్ని నిర్ణయించబోతున్నారు.

విజయవాడలో సమావేశమౌతున్న ఈ బోర్డు అత్యవసర సమావేశంలో ఈ కార్యక్రమంపై చర్చ జరుగుతుంది.

బోర్డు కార్యదర్శి శ్రీ జి రంగన్న (ఎమ్ ఎల్ ఎ) గారు ఈ విషయాన్ని తెలియచేస్తూ ఆంధ్రదేశంలో కమ్యూనిస్టు ఉద్యమం, సేవాదళాల నిర్మాణసమస్యలను గురించికూడా చర్చ జరగగలదన్నారు.

ఆగ్నేయ ఆసియా పర్యటన చేస్తున్న ఇండియా వాణిజ్య సంఘంవారు పదవతేదీకి రంగూన్ వస్తున్నారు.

శ్రీ రాజలింగం గారి ఉపవాస విరమణ

వరంగల్ అక్టోబర్ 8—

సాధిక వారం పైమీదట ఈరోజు వరంగల్ నగర కాంగ్రెస్ ఉపాధ్యక్షులగు శ్రీ యం యస్ రాజలింగంగారు ఒక గ్లాసు పండ్లరసమును పుచ్చుకొని తమ నిరాహారదీక్ష విరమించారు సాయంత్రం శ్రీ కాళోజి నారాయణరావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సమావేశంలో అవినీతి నిర్మూలనకు కృషిచేయడానికి తీర్మానించారు. శ్రీ హరిరావుగారు ఉపన్యసిస్తూ గవర్నమెంటువారు కంట్రోలు తొలగించితే చీకటి బజారు కొనసాగదన్నారు. ఈ సభలో పట్టణంలోని అన్ని రాజకీయపక్షాలవారు పాల్గొన్నారు. శ్రీ రాజలింగంగారు కొంచెం అస్వస్థతగా వున్నారు.

ఇండియాలోని ముస్లింలందరూ మతంతో సంబంధంలేని ప్రజాస్వామికవిధానంలో పౌరులందరితో సమానాధికార, సమానావకాశాలను అనుభవిస్తున్నారని ఇండియన్ యూనియన్‌లోనే చేరివుండడానికి కాశ్మీర్ నిర్ణయించు కున్నందుకు వారు సంతసిస్తున్నారని వివరిస్తూ ఆదివారంనాడు మద్రాసునుంచి వైస్రాయికౌన్సిల్ మాజీ సభ్యుడు సర్ మహమ్మద్ ఉస్మాన్ ఒక ప్రకటనచేశారు.

ఆంధ్రరాష్ట్రకాంగ్రెస్‌పై శ్రీ శివయ్యగారి దావాలో జిల్లా మునసబు తీర్పు

(మన విలేకరి)

గూడూరు, అక్టోబరు 10—

గూడూరు కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అమరా లక్ష్మీ శివయ్యగారు తనకు జిల్లాబోర్డు సభ్యత్వ దరఖాస్తు డిపాజిట్టుకు సంబంధించిన పైకం వాపసు చెయ్యవలసిందని కోరుతూ నెల్లూరు జిల్లా మునసబు కోర్టులో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘం మీద వేసిన దావా ఈ రోజున వారికి అనుకూలంగా డిక్రీ అయింది శ్రీ అమరా లక్ష్మీ శివయ్య [illegible] మూడు మాసాలక్రిందట రాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి ఐక్యూ నోటీసు పంపిన సంగతి, తరువాత దావా వేసిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

ఈ నెల పన్నెండవ తేదీ గురువారం ఉత్తర బెంగాల్, అస్సాం ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శుల జరిపే సమావేశంలో మైనారిటీల ఆస్తుల రక్షణకోసం చట్టం చేయాలనే విషయం ముఖ్యదర్శులు జరుగుతాయని కలకత్తా వార్త.

★ ★ ★ 2వ వారం ★ ★ ★

ఆంధ్రదేశంలో ఆబాలగోపాలాన్ని పరమానందంలో ముంచుతున్న

మొదలు తెలుగు హాస్యరస చిత్రం

ఈ దిగువ కేంద్రములలో చూడండోయ్ !!!

విజయవాడ - గుంటూరు - తెనాలి - నెల్లూరు - కాకినాడ - రాజమండ్రి - భీమవరం

సికింద్రాబాద్ - హైదరాబాద్ - వరంగల్

ది 14-10-50

సరస్వతీ పిక్చర్ పాలెస్ - విశాఖపట్టణం మరియు విజయనగరం

ది 20-10-50 బెంగుళూరు - మైసూరు

అతి త్వరలో— ఏలూరు, మచిలీపట్టణం, గుడివాడ, బళ్ళారి, గుంతకల్, కడప, కర్నూల్, అనంతపూర్

మద్రాసులోకూడా చూస్తారు

కథ: తాపీ ధర్మారావు నాయుడు ★ ఫోటోగ్రఫీ: బి సుబ్బారావు, బి.ఏ. ★ ఆర్ట్: ఎస్ వి యస్. రామారావు ★ సౌండ్: రాధ

మ్యూజిక్: ఓగిరాల దక్షిణామూర్తి

డిస్ట్రిబ్యూటర్లు:

ఆంధ్ర అండ్ సీడెడ్ జిల్లాలకు — ప్రీమియర్ ఫిలిమ్స్ లిమిటెడ్, విజయవాడ

మైసూర్: - - - - తిల్లం పిక్చర్స్ సర్క్యూట్, మైసూర్

నైజామ్: - - - - ప్రీమియర్ పిక్చర్స్, సికిందరాబాద్

బొంబాయి - - - - అలైడ్ పిక్చర్స్ కార్పొరేషన్

గుంతకల్ — హుబ్లీ — షోలాపూర్ — రంగూను

ఇతర వివరములకు: అలైడ్ ప్రొడక్షన్సు మద్రాసు-17.

13-10-50 నుండి ప్రారంభము

హాస్యముచే కడుపుబ్బ నవ్వించు చిత్రము

నల్గురు హాస్యనట చక్రవర్తులు మొట్టమొదటిసారిగా ఏకంగా నటించినది.

మీర్జా ముషాఫ్, ముక్రి, మున్షీ సునకా, ఘదో అద్వానితో

నిగర్ సుల్తానా, అమర్‌నాధ్,

శ్యామదులారి, కక్కూ మరియు మజ్‌హార్

దౌల్త్ - నైంయ్యా



యస్. యమ్. యూసఫ్

స్వంత తవిళీ ఆదరణక్రింద తీయబడిన చిత్రము

సాగర్ టాకీస్ — మదరాసు

(ప్రతిదినం 3 ఆటలు)

కెంపేగౌడ — బెంగుళూరు సిటీ

లైట్ హౌస్ — కోయంబత్తూరు

అతిశీఘ్రములో రహత్ మహల్ — హైదరాబాదు

గెయిటీ — తిరుచినాపల్లి

తేది 14-10-50 ది నుండి విడుదల

సరస్వతి టాకీస్ — సేలం

జనరల్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్సు కంపెనీవారి రిలీస్

1950-51 జరుగబోవు విషయములు





ఊరక ఒక పోస్టుకార్డుపై ఒక పుష్పం పేరు. పూర్తివిలాసమును వ్రాసిపంపుడు మేము రు 1-4-0 లకు (పోస్టేజివేరు) మీకు 12 నెలలలో జరుగబోవు వ్యాపారములలో లాభనష్టములు, మార్పులు, ప్రమోషనులు ఎదురులు, పెన్షన్లు సౌఖ్యములు తదితర విషయములు. వాని ఎదుర్కొనుటకు మార్గములు పోస్టుద్వారా పంపెదము

పండిత దేవదత్ శాస్త్రి, రాజ్‌జ్యోతిష (ఏ పి యం) కర్తార్‌పూర్ (ఇ పి)

Pt. Dev Dutta Shastri Raj-Jyotishi (A.P.M.), Kartarpur (E.P.)

List of 1st & 2nd prize winners names for contest No 35 —(1) T K Menon, Tirupanithura (2) S S Singh, Reyal Jamshedpur (3) G Choudhry Bangalore (4) S R Prasad Bisu, (5) M V P Raman Mayavaram (6) L V Rao, Chitaldrug (7) Velayutham Kumbakonam (8) Md Syed Bihar (9) Srivatsava Kanpur (10) Sivaniyam, Travancore (11) G N Reddy, Karimnagar (12) R P Gounder, Coimbatore (13) M T Nayakam, Mayavaram (14) Md S Hoda, Champaram (15) G R Sukhani Kangra (16) S S Bahadur, Poona (17) P S Rao, Vijayawada (18) S R Chopra, Meerut (19) A V N Reddy, Hyderabad (20 Dwarkanath, Kashmir (21) J S Narayanan, Lucknow (22) V K K Ammal, Vellakinar, & (23) Kapur, Madras-16 and 35 others also were awarded (2nd Prize winners) (1) G Dharan, Chetty Hosadurga (2) Omprakash Gupta, Dehra Dun & (3) G Najak, Cuttack and 44 persons were awarded 3rd prize and 7 persons 5th prize

'The full particulars will be published in the Rainbow" dated 10-10-50

RAINBOW COMPETITIONS

KEY & NO 35 46 to 61=24

49	54	50	61
59	52	56	47
60	51	55	48
46	57	53	58

For The Premier Bank of India Ltd.

V Ramamurthy

గెలవండి! రూ. 25,000 గెలవండి!

గవర్నమెంటు రిజిస్టర్డ్ కంపెనీ నెం. 249 :: పోటీ నెం. 37

దీనియొక్క సీలు అన్సరు (ది ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) లో ఉంచబడినది మా సీలు అన్సరుతో సరిపోయే కరెక్ట్ సొల్యూషను మొదటి బహుమతి రూ 12,000 మొదటి రెండువరుసలు కరెక్టుగా ఉన్నవారికి రెండవ బహుమతి రూ 7,000 మొదలు వరుస కరెక్టుగా పంపినవారికి మూడవ బహుమతి రూ 3,000 మొదటి మూడు సంఖ్యలు కరెక్టుగా పంపినవారికి నాలుగవ బహుమతి రూ 2,000, మొదటి రెండు సంఖ్యలు కరెక్టుగా నున్నవాటికి అయిదవ బహుమతి రూ 1,000 వరుస క్రమమున యివ్వబడును

పోస్టు ముగింపు తారీఖు 27-10-50 ఫలితము: 11-11-50

ప్రవేశరుసుము 1 చతురముకు రూ 1/-, 6 చతురములకు రూ 5/-

కనుపరచిన చతురములలో 48 మొదలు 63 వరకు గల అంకెలను వాటిని నిలువు అడ్డము ఏ మూలగా కూడినా మొత్తం మెటుదూరినా 222 రావలెను ప్రవేశరుసుము మనియార్డరు ద్వారాగాని, లేక క్రాస్‌చేసిన పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవచ్చును ఒక అంకెను ఒకేసారి వాడవలెను [illegible] ఏకరూపమైన పోటీ వివరములు [illegible] Rainbow అనే ఇంగ్లీషు పత్రికలో చూడవచ్చును [illegible] మీ విలాసము చక్కగా వ్రాయవలెను

222

THE RAINBOW COMPETITION NO 37 306 (1), Mint Street, Madras-1

ఇండో-పాక్ వివాదాల సముచిత పరిష్కారం
—కరాచీ లేఖకు ఢిల్లీ సమాధానం

న్యూఢిల్లీ అక్టోబర్ 11—

"యుద్ధంలోకి పోకని ఇండియా, పాకిస్థాన్‌లు ఒక సంయుక్త ప్రకటన చెయ్యడం సముచితమన్న ప్రతిపాదనగురించి మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ ఇటీవల వ్రాసిన లేఖకు ఇండియా ప్రభుత్వం సమాధాన మిస్తూ, సకల సమస్యలను సంప్రతింపులద్వారా పరిష్కరించుకోడమే తన అభిమతమైనప్పటికీ, ఇలా పరిష్కరించుకోడానికి కాలపరిమితిని నిర్ణయించడం కాని, అన్ని వివాదాల విషయంలోను ఏకైక విధానాన్ని నిర్దేశించడంకాని తనకు నచ్చలేదని స్పష్టంచేసింది.

లోగడ తాను చేసిన వివిధ సూచనలనుగురించి ఇండియా ప్రభుత్వం ఈ లేఖలో విశదీకరిస్తూ, యుద్ధానికి దిగబోమని ప్రకటన చేసినంతమాత్రం చేతనే ఎంతో మేలు కలగగలదనీ ఉభయదేశాల మధ్య గల వివాదాలు తొలగిపోవడానికి అది ఒకే విధంగా ఉపకరించగలదనీ, ఉభయదేశాలలోను గల భయసంశయాలు విచ్ఛిన్నమైపోయి వివాదాలను సౌహార్ద పూర్వకంగా పరిష్కరించుకోడం అప్పుడు సాధ్యమౌతుందనీ తెలియజేసిందట.

ఇతర వివరాలను వేటినీ పొందుపరచకుండా మూలంగా ఒక ప్రకటనచేసినంతమాత్రంచేత ప్రయోజనమేమీ కలుగబోదనీ, అట్టి ప్రకటనతోపాటు ఆయా వివాదాలను తీర్మానించుకోడానికి విస్పష్టమైన విధానాలను కూడా నిర్ణయించడం అవసరమనీ పాకిస్థాన్ సూచించింది. వివాదాలన్నిటినీ సంప్రతింపులద్వారా పరిష్కరించుకోడానికి ముందుగా ప్రయత్నించాలనీ, ప్రకటన చేసిన రెండు నెలలలోపల తేలని వివాదాలను మధ్యవర్తులద్వారా పరిష్కరించుకోడానికి మరిరెండు నెలలపాటు ప్రయత్నించాలనీ, అప్పటికీ విడని చిక్కులను పరిష్కర్త తీర్పుమూలకంగా తేల్చుకోవాలనీ పాకిస్థాన్ ప్రభుత్వం పేర్కొన్నది. ఇండియా ప్రభుత్వం దీనికి సమాధానమిస్తూ ఇలా పేర్కొన్నదట.

"సంప్రతింపులద్వారాను మధ్యవర్తులద్వారాను సమస్యలను పరిష్కరించుకోడంకాని, ఆ ప్రయత్నాలు విఫలమైనప్పుడు, పరిష్కర్త తీర్పుద్వారా వాటిని తీర్మానించుకోడంకానీ ఇండియా ప్రభుత్వానికి సమ్మతమే. అయితే, ఈ పరిష్కార యత్నంలో ఇదమిత్థమైన కార్యవిధానాన్ని నిర్ణయించడంకానీ ఇప్పుడున్న వివాదాల విషయంలోను, ఇకముందు ఏర్పడగల వివాదాల విషయంలోను ఏకైక విధానాన్ని నిర్ణయించడంకానీ ఇండియా ప్రభుత్వానికి యిష్టంలేదు ప్రస్తుతమున్న వివాదాలు అనేకరకాలుగా వున్నవి

"కాల్వల నీటిసంబంధమైన సమస్యను గురించి, శరణార్థుల ఆస్తిపాస్తుల సమస్యను గురించి కోర్టులలో విచారణ జరిపించాలనుకొంటే జరిపించవచ్చు. అందువల్ల ఇతర ప్రయత్నాలు విఫలమైన పక్షంలో న్యాయవిచారణ సంఘం తీర్పు మూలకంగా వాటిని పరిష్కరించుకోడానికి ప్రయత్నించవచ్చు కాని పూర్తిగా రాజకీయాలకు సంబంధించినట్టి సమస్యల విషయంలో మాత్రం అటి విధానం పొసగదు కాశ్మీర్ సమస్య ఇందుకొక ఉదాహరణ. ఉభయ ప్రభుత్వాలకు ఆమోదయోగ్యం కాగల విధంగా మాత్రమే ఇట్టి సమస్య పరిష్కరించబడాలి ఏ రెండు నెలలో పూర్తిఅయిన వెంటనే ఇక మారుమాట లేకుండా సంప్రతింపులను వెంటనే విరమించెయ్యాలని ముందుగానే నిశ్చయించుకోవడం వల్ల జరగవలసిన న్యాయం పూర్తిగా జరగదు పరిష్కర్త తీర్పును అనివార్యం చెయ్యడం ఒక విధంగా శక్తి వినియోగించడం వంటిది అన్ని వివాదాల విషయంలోను పరిష్కర్తను ఆశ్రయించడం సముచితం కాదు"

ఇండియా పాకిస్థాన్‌ల మధ్య ప్రస్తుతం అపరిష్కృతంగా వున్న ముఖ్య సమస్యలు నాలుగు— కాశ్మీర్ సమస్య, కాల్వల నీటి పంపకం సమస్య శరణార్థుల ఆస్తిపాస్తుల సమస్య, ఇండియా పాకిస్థాన్ రూపాయల మారకం రేటు సమస్య. కాల్వల నీటికి సంబంధించిన వివాదాలను శరణార్థుల ఆస్తిపాస్తులకు సంబంధించిన ఆస్తిపాస్తుల వివాదాలను ఐదుగురు జడ్జీలు వుండగల విచారణసంఘం ద్వారా పరిష్కరించుకోవాలని ఇండియా ప్రభుత్వం ఇదివరకే సూచించింది ఇద్దరు జడ్జీలను ఇండియా ప్రభుత్వం ఇద్దరు జడ్జీలను పాకిస్థాన్ ప్రభుత్వం నియమించవలసి వుంటుందన్నమాట ఈ నలుగురూ కలిసి ఏకగ్రీవంగా ఒక వ్యక్తికి [illegible] రాలేకపోయిన పక్షంలోను [illegible] ఏకాభిప్రాయానికి రాలేకపోయిన పక్షంలోను ఉభయప్రభుత్వాలు తిరిగి ఆలోచించుకోవాలి. మార్గాంతరం అన్వేషించవలసి వుంటుంది తక్కిన వివాదాలమాట కాశ్మీర్ సమస్యను గురించి భద్రతా సంఘం ఎలాగూ పరిశీలిస్తూనే వున్నది ఇక రూపాయిమారకం విషయంలో అంతర్జాతీయ ద్రవ్యనిధి పరిశీలన జరుపుతున్నది.

హిందూమహాసభకు ప్రత్యక్ష యువజనసంఘం
యువకులందరు సైన్యంలో చేరాలని ఢిల్లీసభ తీర్మానం

న్యూఢిల్లీ, అక్టోబర్ 1—

అఖిలభారత హిందూమహాసభ యాజమాన్యం కింద రెండురోజులపాటు ఇక్కడ జరిగిన హిందూ మహాసభలో హిందూయువకులందరూ [illegible] సైన్యంలో చేరాలంటూ ఒక తీర్మానం [illegible] ఆమోదించబడింది

హిందూ మహాసభ [illegible] యువకులందరినీ సమీకరించడానికి [illegible] 'హిందూ జవాన్ సభ' అన్న పేరుతో ఒక సంస్థను స్థాపించాలన్నదిగూడా ఈ తీర్మానాలలో ఒకటి

దొంగవ్యాపార రంగం మూలవిరాట్టుల మెడకే ఉచ్చు బిగింపు—ఢిల్లీ ఆలోచన

మద్రాసు, అక్టోబర్ 11—

గుమాస్తాలను, ఏజెంట్లను కాక, నేరుగా దొంగవ్యాపారులనే నిర్బంధించడానికి తాము అధికారం పొందాలని, ఇందునిమిత్తం ఒక చటంకాని, ఒక ఆర్డినెన్సుకాని జారీచేయాలని ఇండియాప్రభుత్వం తలపోస్తున్నట్లు నిన్న యిక్కడ తెలియవచ్చింది.

ఇంతవరకు పెక్కు సందర్భాలలో దొంగ వ్యాపారులకింద జీతాలకు పనిచేసే ఏజెంట్లు, గుమాస్తాలు మాత్రమే శిక్షలకు గురికావడం, దొంగ వ్యాపారానికి ప్రధానులైన వర్తకులు తప్పించుకొనిపోయి దర్జాగా కమువులో నీరు కదలకుండా తిరిగి వ్యాపారం కొనసాగించడం జరుగుతున్నందున ఇట్టి చర్య అవసరమైనదట "చిన్న చేపలను వలలో వేసుకొని" ప్రయోజనంలేదని "మూలపురుషులకు ముప్పుతెస్తే" తప్ప దొంగ వ్యాపారానికి దొంగ నిల్వలకు స్వస్తిచెప్పబడదని ఢిల్లీ దృఢంగా విశ్వసిస్తున్నదట. ఇప్పటి చట్టం అసలు నేరస్థులను పట్టుకోడానికిగాని, తగినంత శిక్ష చెప్పడానికిగాని అనువుగా లేదట అందుచేతనే దొంగ వ్యాపారులను నిర్బంధించాలని ఢిల్లీ సంకల్పించింది

ఈ విషయాలన్నిటిని కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియపరచగా, మద్రాసు, మరికొన్ని ప్రభుత్వాలు ఈవరకే తమ సమ్మతిని ప్రకటించినట్లు తెలుస్తున్నది.

ఏ యే తరగతులవారిని నిర్బంధించాలనే విషయం 'అగ్రజాలు" నిర్ణయిస్తారట.

బిహారులో ధాన్యం దాచిన వర్తకులందరి అరెస్టు
—లక్షాధికారులనుకూడా విడవలేదట

పాట్నా, అక్టోబర్ 12—

బీహారు రాష్ట్రంలోని అన్ని పెద్దపెద్ద ధాన్యం వర్తకుల దుకాణాలపై, గిడ్డంగులపై నేటి ఉదయం జిల్లా అధికారులు పోలీసుల సహాయంతో ఒక్కుమ్మడిగా దాడిచేసి, దొంగనిల్వ చేసిన ధాన్యాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు.

ప్రభుత్వం ఉత్తరువుల ప్రకారం అక్టోబరు నాలవతేదీన బట్టల బ్లాక్‌మార్కెటీర్లపై దాడిజరిపిన వెంటనే ధాన్యం దొంగనిల్వలు చేసినవారిపై కూడా పోలీసులు దెబ్బతీయగలరనే విషయం చాలా రహస్యంగా వుంచబడింది

ఎక్కువగా ధాన్యాన్ని దొంగనిల్వ చేసినవారిపై డిఫెన్స్ చట్టం ప్రకారం, కొద్దిగా నిల్వలు చేసినవారిపై అత్యవసర సరుకుల సప్లయి అధికారాలచట్టం ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకొనడం జరుగుతుందని భావించబడుతున్నది

పెద్దగా ధాన్యం దొంగనిల్వచేసినవారి పట్టికలను ముందుగా బీహారు పోలీసులు తయారుచేశారు వీటిని ఆధారంగా తీసుకొని ఒక్కదఫాగా దాడులు జరుపబడినవి.

పాట్నాలోని 70 దుకాణాలు గిడ్డంగులపై దాడులు జరిగినవి ఇక్కడికి అయిదు మైళ్ల దూరంలోఉన్న దినపూర్‌లో ఒక వర్తకుని గిడ్డంగిపై దాడిచేయగా, కాతాలో నమోదుకాకుండా వున్న 700 మణుగుల ధాన్యాదులు పట్టుబడినవి

ముజఫర్‌పూర్‌లో ఏనుగుల ధాన్యం వర్తకులను పోలీసులు అరెస్టు చేశారు

పాట్నాలో వంద మణుగుల ఆహారధాన్యాలు, దినపూర్‌లో దాదాపు 700 మణుగులకుపైగాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు

రాష్ట్రం అంతటా ఇంకా సోదాలు జరుగుతూనే వున్నవి

గయలోని ఒక పెద్దవ్యాపారి భూస్వామివద్ద దాదాపు రెండువేల మణుగుల బియ్యం పట్టుబడినవి

ఛాపాలో వెయ్యిమణుగుల బియ్యం, గోధుమలు పిండి శివాన్‌లో 100 మణుగులు పట్టుబడినవి ఛాపాలో ఇద్దరు పెద్ద వర్తకులు సివాన్‌లో అయిదుగురు వర్తకులు అరెస్టుచెయ్యబడ్డారు

పురిలియాలో వెయ్యి మణుగుల ధాన్యం పట్టుబడింది

దియోగర్, మధుపూర్, జీసిదీలో దొంగ నిల్వలు చేసినవారు తమ ధాన్యాన్ని రహస్యస్థావరాలకు తరలించారని, వీరి గిడ్డంగులలో ఒక్కగింజ కూడా పట్టుబడలేదని తెలుస్తున్నది

ఇద్దరు లక్షాధికారుల అరెస్టు

తప్పించుకు తిరుగుతున్న ఒక బట్టల వ్యాపారునికి చెందిన పరదేశ వస్త్రాలు, ముజఫర్‌పూర్‌లోని పెద్ద ధాన్యం వర్తకుని గిడ్డంగిలో పట్టుబడినవి

అరెస్టు చేసినవారి చేతులకు సంకెలవేసి తాళ్లతోకట్టి పోలీసు కారులో తీసుకొనివెళ్లి జైలులో పెట్టారు

వారంటులు జారీ చేయబడి ఇంతవరకు తప్పించుకు తిరుగుతున్న ముగ్గురు పెద్ద వర్తకులు (వీరిలో ఇద్దరు లక్షాధికారులు) నేడు ముజఫర్‌పూర్ సబ్ డివిజనల్ కోర్టులో హాజరైనారు [illegible] స్థానిక జైలులో ఏర్పాటుచేశారు

పోలీసులకు కనిపించకుండా తిరుగుతున్న 15 మంది బట్టల వ్యాపారస్తులపైనా అరెస్టు వారంటులు జారీచేయబడినవి

పనివేళలలో బట్టల దుకాణాలన్నీ తీసివుంచాలని, మూసివేసిన దుకాణాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని, వీటిలోని వస్త్రాలను ప్రభుత్వం ఏజన్సీలద్వారా అమ్మించడం జరుగుతుందని జిల్లా మేజిస్ట్రేటు నేడు ప్రకటించారు కూడా

అరెస్టు వారంటులు జారీ చేయబడి ఇంతవరకు తప్పించుకు తిరుగుతున్న లక్షాధికారి అయిన ఒక బట్టల వ్యాపారి [illegible] స్వాధీనం [illegible] ఉత్తరువులు జారీచేశారు ఈ వర్తకుని [illegible] స్వాధీనం చేసుకున్నారు.

ఛాపా ప్రముఖ వ్యాపారస్తుడు లక్షాధికారి అయిన [illegible] బెయిల్ నిరాకరించబడింది

ప్రముఖ హెచ్చరిక

బ్లాక్‌మార్కెట్ [illegible]

[illegible] గ్రహం చేయవలసిన అవసరం లేదనీ, అలా చేయడం శాసనరీత్యా శిక్షార్హమైన నేరం కాగలదని వివరణ జరిగింది

అయితే ప్రజలందరూ అధికారులకు విశ్వసనీయమైన సమాచారం అందజేస్తే, వెంటనే తగు చర్యలు తీసుకొనబడగలవని కూడా ఈ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేయబడింది.

దానిపై బీహారు సోషలిస్టు పార్టీ తుది నిర్ణయం ఏమిటో ఇంకా ప్రకటించడం జరగలేదు

పశ్చిమ బెంగాలులో

కలకత్తా, అక్టోబర్ 10—

పశ్చిమ బెంగాలులో బ్లాక్‌మార్కెట్ చేస్తున్న, అధిక లాభాలు తీస్తున్న బట్టల వర్తకుల పట్టికలను పోలీసులు తయారు చేస్తున్నారనీ, వాటిని త్వరలోనే ప్రభుత్వానికి అందచేస్తారని తెలుస్తున్నది డిఫెన్స్ చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటారు కంట్రోలుధరకు మించిన ధరకు బట్టలను అమ్మినప్పుడు ప్రాసిక్యూట్ చేయడానికి తగిన శాసనాధికారం లేదని పోలీసులు చెబుతున్నారు

కలకత్తాలో బట్టల సప్లయి నానాటికి క్లిష్టస్థితికి వస్తున్నది

నగరంలోని 180 చిల్లర దుకాణాలలోనూ బట్టల కొరతగావున్నా చిల్లవ్యాపారస్తులు రోడ్ల ప్రక్కన యిష్టంవచ్చినధరకు బట్టలు అమ్ముతున్నారు

శరణార్థుల సముద్ధరణ
పాకిస్థాన్‌లో అదనపు పన్నుల విధింపు

కరాచీ, అక్టోబర్ 9—

కోటిమంది శరణార్థుల సముద్ధరణకు నిధి సేకరణకు అదనపు పన్నులు విధించడానికి ఉద్దేశించిన బిలును పాకిస్థాన్ డిప్యూటీ ఆర్థికమంత్రి నేడు పార్లమెంటులో ప్రతిపాదించారు.

ఈ బిల్లు శాసనం అనుమతించడం జరిగితే 1951 మార్చి 31 నాటికి 210 లక్షల రూపాయలు రెవిన్యూ రాగలదని అంచనా వెయబడింది

వచ్చే ఆర్థిక సంవత్సరానికి కూడా ఈ బిలును బడ్జెటులో చేర్చి అనుసరించాలని ప్రభుత్వం ఉద్దేశించిందని కూడా డిప్యూటీ ఆర్థికమంత్రి డాక్టర్ మహమ్మద్ హుస్సేన్ బిల్లును ప్రతిపాదిస్తూ చెప్పారు

ఆదాయాలు, మద్యాలు, మోటారు స్పిరిటు, సిగరెట్లు, సినిమాలు, వినోదాలు, ఎగుమతి దిగుమతి సైతాలు [?], మోటారు బండ్లమీద ఈ బిల్లు ప్రకారం అదనపుపన్ను విధించడం జరుగుతుంది

న్యాయవాదులు, ఆదాయం పన్ను ప్రాక్టిషనర్లు [illegible] ఏజెంట్లు, కంట్రాక్టర్లు మీద పన్నులు విధిస్తారు

పత్రికలలో ఎడ్వర్‌టైజ్‌మెంటుమీద నూటికి అయిదు పంతులు పన్ను విధించబడుతుంది కూడా

శ్రీ కోటంరాజు రామారావుగారు
పాట్నా కోర్టులో కేసు కొట్టివేత

పాట్నా, అక్టోబర్ 9—

బి బి లైట్ రైల్వే మాజీ జనరల్-మేనేజర్ ఖాన్ [illegible] శ్రీ కోటంరాజు రామారావుగారు దాని [illegible] పాట్నా మున్సిపల్ మేజిస్ట్రేటు [illegible]

కామన్‌వెల్తు ఆర్థిక ప్రణాళిక
న్యూజిలెండ్ విదేశాంగమంత్రి అభిప్రాయం

లండన్, అక్టోబర్ 9—

[illegible]

ఆసియాలో జాతీయవాదం
లక్నో సమావేశాలలో చర్చ ముగింపు

లక్నో అక్టోబర్ 9—

"ఆసియాలో జాతీయత-అంతర్జాతీయంగా దాని ఫలితాలను" గురించి సమగ్రంగా చర్చించిన పసిఫిక్ వ్యవహారాల సంస్థ గ్రూప్ సమావేశాలవారు తమ నివేదికలను సర్వ ప్రతినిధిసభకు అందజేయడంతో లక్నో సమావేశాల కార్యక్రమం సగం సమాప్తమైనది.

గత వారం రోజులనుంచి గ్రూపు సమావేశాలలో జరిగిన చర్చల సారాంశాన్ని నివేదికలు మాపొందించి నేడు పరిశీలించడం జరిగింది ఇంకా వీటిపై చర్చగాని, వోటింగ్ కాని ఏకాభిప్రాయప్రకటనగాని జరగలేదు

దక్షిణ ఆసియాకు సంబంధించిన నివేదికను బ్రిటిష్‌ప్రతినిధి మిస్టర్ మారిస్ జింకిన్ తయారు చేశారు దక్షిణ ఆసియాలో ప్రభుత్వాలు, రాజకీయాలు సుస్థిరంగా వున్నా, ఆర్థిక క్లిష్టత నానాటికి తీవ్రమౌతున్నదని, ఈ ప్రాంతం మొత్తం మీద జనాభా పెరుగుదల సాలీనా 50 లక్షలని అంచనా వేయడం జరిగింది, జనాభాతోపాటు వ్యవసాయోత్పత్తులు పెంగలేదని నిరూపించబడింది. విదేశీయ ఆర్థిక సహాయం, సాలీనా 50 కోట్ల డాలర్ల వరకు అవసరమని వివరణ జరిగింది మిత్రరాజ్యాల సమితిద్వారా కాని కామన్‌వెల్తు సంఘంద్వారా కాని ఈ సహాయం జరిగితే, రాజకీయంగా ఎలాంటి అనుమానాలకు తావు కలగదన్నారు.

తూర్పు ఆసియా నివేదికను బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ రాబర్ట్స్ తయారుచేశారు. దీనిలో చైనా, జపాన్‌లను గురించి ఎక్కువగా చర్చ జరిగింది చైనా ప్రతినిధులు ఎవ్వరూ ఈ సమావేశానికి హాజరుకానందున వాస్తవిక పరిస్థితులు పూర్తిగా తెలియలేదని దానిలో అంగీకరించబడింది అందువల్ల నవచైనా తన జాతీయతను నిలబెట్టుకుంటుందా మాస్కో అనుయాయిగా వుంటుందా అనే సమస్యను గురించి చర్చ జరిపారు మిత్రరాజ్య సమితిలో చైనా ప్రవేశాన్ని గురించి ఆయా ప్రభుత్వాల విధానాలను ఆయా దేశాల ప్రతినిధులు బలపరిచినందున ఏకాభిప్రాయం కుదరలేదు

జపాన్‌ను గురించి కూడా ఇది మిద్దమైన విరుద్ధాభిప్రాయాలు [?] జరగలేదు జపాన్ శాంతిసంధి త్వరగా జరగాలని, చీనా - జపాన్‌ల మధ్య సన్నిహిత సంబంధాలు నెలకొనాలనే సూచనలు జరిగినవి

వియత్నాం ప్రతినిధులు తాము స్వతంత్రాన్ని కోరుకున్నామని [illegible] ఏంకో అమెరికన్ నమూనా [illegible] కమ్యూనిస్ట్ పీడ విరగడ అయిన తరువాత జావో [illegible] ప్రజలకు భక్తి ప్రపత్తులు కలుగుతవని, [illegible] సైన్యాలను తరలించడం శక్యమని వీరు విశ్వసిస్తున్నారు

ఈ విధంగా మూడు గ్రూపు సమావేశాలు ముగింపు కావడంతో పసిఫిక్ వ్యవహారాల సంస్థ సమావేశాలలో మొదటి దశ పూర్తి అయింది.

శ్రీ మండల్ రాజీనామా పట్ల శ్రీ రాజభోజ్ హర్షం

పూనా, అక్టోబర్ 9—

పాకిస్థాన్ మంత్రివర్గంనుంచి శ్రీ జోగేంద్రనాథ్ మండల్ రాజీనామా ఇచ్చినందుకు తాను అధికంగా సంతోషిస్తున్నానని అఖిలభారత షెడ్యూల్డు కులాల ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ పి ఎన్ రాజభోజ్ ప్రకటించారు

తూర్పు పాకిస్థాన్‌లో హిందువులు ఎన్ని [illegible] గురి అవుతున్నారో ఇప్పటికైనా [illegible] గుర్తించవలసి వున్నదని [illegible]

[illegible]

194 అంగుళాల వీల్‌బేస్ ప్రత్యేక బస్సు చట్టము



"194 అంగుళాల వీల్‌బేస్‌గల ఫోర్డు స్పెషల్ బస్‌చట్టము" మామూలు బస్సుల్లోకంటె రెండింతల ప్రయాణీకుల స్థలము వుండేటట్లు బస్సుల బాడీలు కట్టేందు కనుకూలంగా నిర్మింప బడినది.

ప్రతి ఒక ప్రయాణానికి ఇదివరకటికంటె రెండింతల ప్రయాణీకులను తీసుకువెళ్లి ప్రయాణపుకాలము, ఖర్చులు తగ్గించండి.

జార్జి ఓక్స్ లిమిటెడ్.
హెడ్ ఆఫీసు—మద్రాసు
బ్రాంచిలు — [illegible]
సేలములో సర్వీసు స్టాలు
[illegible]
దక్షిణ ఇండియా అంతటా పేరుగన్న ఫోర్డువర్తకులు



విల్స్ సిజర్స్
ఎంతో హాయిగొలిపే సిగరెట్లు
10 సిగరెట్ల ప్యాకెట్ 1-కి 5¼ అణాలు
స్థానిక పన్నుల సవరణలకు పాత్రమగును.
W D & H O WILLS, BRISTOL & LONDON
S.200

ఆయుర్వేదాశ్రమం లిమిటెడ్, మదరాసు 17.

ఇండో-చైనాలో తీవ్ర యుద్ధం: సైగాన్‌కు మూడు మైళ్లలో వియత్‌మిన్‌ల ముట్టడి

సైగాన్, అక్టోబర్ 12—

వియత్‌మిన్ గెరిల్లాలు సైగాన్‌కు ఆగ్నేయంగా మూడుమైళ్ల దూరంలోని పెట్రోల్ గిడ్డంగులపై పెక్కు మోర్టార్ బాంబులను ప్రయోగించారనీ అయితే వాటివల్ల అంతనష్టం కలగలేదని ఇక్కడి విశ్వసనీయవర్గాలవారు నేడు పేర్కొన్నారు

గెరిల్లాలు విసిరిన ఒక భాస్వరం బాంబు షెల్ కంపెనీ పెట్రోల్ గిడ్డంగి దగ్గరగా పడ్డదట

ఫ్రెంచి యూనియన్ బలాలు మూడు గంటల పాటు తీవ్రంగా పోరాడిన పిమ్మట సైగాన్ ఉత్తరంగా 30 మైళ్ళ దూరంలోని ఒక స్థావరంనుంచి గెరిల్లాలను తరిమివేశామని ఒక ఫ్రెంచి సైనిక ప్రతినిధి నేడుఅన్నాడు

ఈ పోరాటంలో ఫ్రెంచివిమాన శతఘ్నిదళాలు కూడా పాల్గొన్నవనీ కనీసం 130 మంది వియత్‌మిన్‌లు నిహతులై వుండవచ్చునని ఇతడు అన్నాడు.

ముఖ్యంగా కొచిన్ చైనాలో విప్లవ కారులు అత్యధికంగా వచ్చిపడ్డారని క్రిందటివారంలోకంటె ఈ వారంలో ఫ్రెంచిబలాల పరిస్థితి కొంత మేలనీ ఈ సైనికప్రతినిధి అన్నాడు

ఉత్తర టోన్‌కింగ్ డెల్టాలో వరిపండే ప్రాంతంలోనికి రహస్యంగా చొరబడిన వియత్‌మీన్ గెరిల్లాలలో 230 మంది నిహతులైనారని.హనీన్ దీవిపై జరిగిన మరొక ముట్టడిలో 100 గురు గెరిల్లాలు నిహతులైనారనీ, మధ్య వియత్‌నామ్ ఉత్తర భాగంలోని డాంగ్‌హోయ్ దగర గెరిల్లాలకు మరికొంత నష్టం సంఘటించబడినదనీ కూడా ఫ్రెంచి సైనిక ప్రతినిధి అన్నాడు.

హనిన్ దీవి హైఫాంగ్‌రేవు పట్టణానికి ఉత్తరంగా వున్నది.

చైనా ఇండో చైనాలోని పరిహద్దు దగ్గర ఇక్వత ప్రాంతంలో గతవారాంతాన ప్రజ్వరిల్లిన పోరాటం ఇంకా కొనసాగుతున్నదీ లేనిదీ ఈ ప్రతినిధి చెప్పలేకపోయినాడు.

ఈ పరిహద్దు పోరాటం సందర్భంలోనే దట్‌కే నుంచి ఉపసంహరించబడిన 3,000 మంది ఫ్రెంచి సైనికులు వచ్చిపడ్డారు

ఫ్రెంచి సైనికులు విశేషంగా నష్టపడ్డారని ఫ్రెంచి సైనిక కార్యాలయప్రకటనకూడా ఒప్పుకున్నది.

తాము నష్టపడుతూనే ఫ్రెంచిబలాలు వియత్‌మిన్‌లకు అపారనష్టం కలిగించాయనికూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

ఈ ప్రాంతంలో తాత్కాలికంగా యుద్ధవిరమణ విషయమై సంప్రతించడానికి ఇదివరకు అను కున్నప్రకారం ఫ్రెంచి రెడ్‌క్రాస్ ప్రతినిధులు నేడు వెళ్ళారుకాని వియత్‌మిన్ ప్రతినిధులు రాలేదని ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం నేడు మరొక ప్రకటనలో తెలిపింది

థాయ్‌నుగ్యెన్ నుంచి ఫ్రెంచి సైన్యాల ఉపసంహరణ

సైగాన్, అక్టోబర్ 12—

హనాయ్‌కు ఉత్తరంగా 40 మైళ్ళ దూరంలోని వియత్‌మిన్ సైనిక రాజధాని థాయ్‌నుగ్యెన్ నుంచి ఫ్రెంచి బలాలు ఉపసంహరించబడినవని ఫ్రెంచి సైనిక ప్రధాని కార్యాలయం నేడు ప్రకటించింది.

ఫ్రెంచివారు ఈ నగరాన్ని క్రిందటి వారంలో పెట్టుకున్నరు.

వెంటనే వియత్‌మిన్‌లు ముట్టడికి దిగకపోవచ్చు

సైగాన్, అక్టోబర్ 12—

డాంగ్‌ఖే. పాషా, హోవాంగ్ సుప్రెలనుంచి ఫ్రెంచి బలాలు ఉపసంహరించుకొన్నప్పటికీ హోచిమిన్ సైన్యాలు వెన్వెంటనేగాక ఆ తర్వాత పెద్దపెట్టున ముట్టడులుజరపవచ్చుననీ. అందుకోసమే సరిహద్దు ప్రాంతంలోని సైనిక స్థావరాలపై ముట్టడులు జరిపిస్తున్నాడనీ పరిశీలకులు అంటున్నారు.

డాంగ్‌రై-షే సైన్యంనుంచి చైనీస్ కమ్యూనిస్టులు వశపరుచుకున్న అమెరికన్ ఆయుధాలను వియత్‌మిన్‌లు, అమెరికా సహాయం చేసిన ఆయుధాలను ఫ్రెంచి యూనియన్ సైనికులు కూడా ఉపయోగిస్తున్నారు

తక్కువ సైన్యంతో విస్తృతమైన పరిహద్దు ప్రాంతాన్ని కాపాడుకొనడం కష్టం కనకనే ఫ్రెంచి సేనలు ఉపసంహరించబడినవనీ. దీనిలో సైనికంగా ప్రాధాన్యం ఏమీలేదనికూడా పరిశీలకులు సూచిస్తున్నారు. (గ్లోబ్)

టోన్‌కిన్ డెల్టాలో పర్యటనకు ఫ్రెంచి ఉద్యోగుల పయనం

ఇండోచైనాలోని సోవియెట్ రాజ్యాల వ్యవహారాల శాఖామంత్రి ముష్యార్ జీన్‌లెటోర్నూ మొరాకోలోని ఫ్రెంచి రెసిడెంట్ జనరల్ ఆల్ఫన్‌సో జాయిన్ వచ్చేవారంలో వియత్‌మిన్ గెరిల్లాల ముట్టడి ప్రమాదం సంభవించిన టోన్‌కిన్ డెల్టాలో పర్యటన జరుపుతారనీ.ఇండోచైనాలో వీరు పదిరోజులపాటు వుంటారనీ ఇక్కడి ఫ్రెంచి రాజకీయవర్గాలవారు నేడు అన్నారు.

సైగాన్‌లో సమ్మె

ఆంగ్లో. డచ్. అమెరికన్ పెట్రోల్‌కంపెనిల డిపోలలో ఇక్కడ పనిచేస్తున్న కొన్ని వందల మంది కార్మికులు నేడు సమ్మె చేశారు

అమెరికా ఆయుధ సహాయం

ఫ్రెంచివారు అమెరికానుంచి కోరిన ఆయుధ సహాయం వచ్చే ఏడు లేక ఎనిమిది మాసాలలోను అందజేయడానికి వీలుగా సహాయ కార్యక్రమం నిర్ణయించబడ్డదని అమెరికన్ సైనిక ప్రతినిధివర్గానికి కొత్తగా నాయకుడుగా నియమించబడిన బ్రిగేడియర్ జనరల్ ఫ్రాన్సిస్ జి బ్రింక్ నేడు అన్నాడు

ఇండో-చైనాలోని ఫ్రెంచి హైకమీషనర్ ముష్యూర్ లియోన్ పిగ్నాన్‌ను ఫ్రెంచి సేనాని జనరల్ మార్సెల్ కార్పెంటియర్‌ను ఈయన నేటి ఉదయం కలుసుకొని సంభాషించాడు.

వియత్‌మిన్‌లకు చైనీస్ కమ్యూనిస్టులనుంచి ఆయుధ సహాయం అందుతున్న మాట నిజమేనని ఇండోచైనాలోని ఫ్రెంచి రాయబారి మిస్టర్ డోనాల్డ్ ఆర్ హీత్ నేడు అన్నాడు

అమెరికా చేస్తున్న ఆయుధ సహాయం ఫ్రెంచి హైకమీషనర్‌ద్వారా గాక, ఆయా దేశాలకే నేరుగా అందజేయబడుతున్నదని కూడా ఈయన అన్నాడు

ఇండో-చైనాలో ఫ్రెంచిసేనలు దెబ్బతింటున్నప్పటికీ అమెరికా సైనికసహాయం ఇప్పుడు అందజేయబడుతున్నదానికంటె ఇంకా వేగంగా అందజేయడానికి వెన్వెంటనే ఏ నిర్ణయం జరగబోదనీ ఫ్రెంచిసేనలు ఇంకా ఎక్కువగా పరాజయాల నెదుర్కొంటే ఆగ్నేయ ఆసియా రాజ్యాలు ఆయుధసహాయం చేసే కార్యక్రమంలో కొంత మార్పు మాత్రం జరగవచ్చుననీ వాషింగన్‌లోని అమెరికన్ ప్రభుత్వవర్గాలవారు అన్నారు

వియత్‌నామ్ సైన్య నిర్మాణం

ఉత్తర ఇండో-చైనాలో వియత్‌మిన్ ముట్టడుల వలనగా ప్రమాదం సన్నిహితమైన టోన్‌కిన్ రాష్ట్ర ప్రాంతాలలో పర్యటనకు త్వరలోనే బయలుదేరనున్న వియత్‌నామ్ ప్రధాని తాకవాన్ హ్యూ నేడు ఇక్కడ ఒక ప్రకటనచేస్తూ ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో ఫ్రాన్సుకు పంపిన వియత్‌నామ్ సైన్యపునర్నిర్మాణానికి వియత్‌నామ్‌కు ప్రత్యేక సైన్యనిర్మాణానికి తాము ప్రయత్నిస్తున్నామని అన్నాడు.

వియత్‌నామ్ సైన్యంలో ముందుగా 12 పటాలాలు వుండగలవనీ. ఆ తర్వాత 25 పటాలాలకు హెచ్చించబడగలదనీ కూడా వియత్‌నామ్ ప్రధాని అన్నాడు.

'వియత్‌నామ్‌కు సముజ్వల భావి'

భావోద్రే విశ్వాసం

కాన్స్, అక్టోబర్ 11—

ఫ్రాన్సునుంచి ఇండో-చైనాకు తాను త్వరలో బయలుదేరివెళుతున్నానని వియత్‌నామ్ ప్రభుత్వనాయకుడు బావోడై నేడు అన్నాడు

వియత్‌నామ్ భావిపట్ల తనకు అపరిమిత విశ్వాసం కలదని వియత్‌నామ్ కంబోడియా లావోస్‌లతో ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటుచెయ్యడానికై పైరుతి ఫ్రాన్సులోని పావ్‌దగ్గర సమాలోచనలు జరుగుతున్నవనికూడా ఆయనఅన్నాడు

జార్జిరాజు ట్రెయిన్‌ను కూలద్రోయడానికి కుట్ర?

లండన్, అక్టోబర్ 9—

జార్జిరాజు స్కాట్లెండ్‌నుంచి లండన్‌కు సొంత ట్రెయినులో ప్రయాణం చేస్తూవుండగా దారిలో ఒకచోట రైలుపట్టా వగిలిపోయివున్నట్లు రైల్వే అధికారులు ముందుగానే తెలుసుకోగలిగినందున ఆ ట్రెయిన్ మరొక మార్గానికి పట్టించబడింది రాజదంపతులు ఎలిజబెత్ రాకుమారి, ఆమె ఇద్దరు బిడ్డలతోసహా సురక్షితంగానే లండన్ చేరి బాల్మోరల్ కోటకు వెళ్లారు అయితే, వారి ట్రెయిన్ 16 నిమిషాలు ఆలస్యంగా వచ్చింది

తెల్లిచెర్రీ, అక్టోబర్ 10—

బొంబాయికి కలపను గొనిపోతున్న ఒక నాటుఓడ మొన్న ఆదివారంనాడు కుంభవృష్టిగా వర్షంతో సహా వీచిన ప్రబల ఝంఝామారుతాహతికి గురియై తట్టుకొనలేక ఇక్కడకు రెండు మైళ్ల దూరంలో సముద్రంలో తలక్రిందులై తుత్తునియలుగా వగిలిపోయినట్లు ఇక్కడ చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

జపాన్ శాంతిసంధిపై రష్యా, అమెరికాల చర్చ

డీన్ అచిసన్ ప్రకటన

దూరప్రాచ్య ఎలయో సంఘంలోని ఇతర రాజ్యాలతో సహా మంతనాలు

వాషింగ్టన్ అక్టోబర్ 11—

సోవియెట్ యూనియన్ ప్రతినిధులతో దూరప్రాచ్య మిత్రరాజ్య సలహాసంఘంలోని ఇతర ప్రతినిధులతోను జపాన్ శాంతి ఒడంబడిక విషయమై యునైటెడ్ స్టేట్స్ చర్చిస్తున్నదనీ విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ అచిసన్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నాడు

ప్రెసిడెంట్ ట్రూమన్ అనుమతించిన మీదటనే మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలోని అమెరికన్ ప్రతినిధివర్గం ఈ సంభాషణలను కొనసాగిస్తున్నదని రష్యా ప్రతినిధులతోను, దూరప్రాచ్య మిత్రరాజ్య సలహాసంఘంలోని ఇతర ప్రతినిధులతోను ఈ సందర్భంలో తానే మాట్లాడినాననీ మిస్టర్ అచిసన్ అన్నాడు

ఇటీవల వర్షాభావంవల్ల ఏర్పడ్డ విపత్కర పరిస్థితి మూలంగా యుగోస్లావియాకు అమెరికా ఆహార ధాన్యాలను పంపడం అవసరమైందనీ అట్లాంటిక్ రాజ్యాల సైన్యంలో పశ్చిమ జర్మనీ సైన్యాన్ని చేర్చుకొనడం అమెరికాకు సమ్మతమేననీ మిస్టర్ అచిసన్ అన్నాడు

ఇటీవల న్యూయార్క్ బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి విదేశాంగ మంత్రులు జర్మనీ సైన్యం' విషయమై చేసినసూచన గురించి ఈ మాసాంతంలో అట్లాంటిక్ రాజ్యాల రక్షణ మంత్రులు చర్చించగలరని ఆయన అన్నాడు.

ఆగ్నేయ ఆసియా దేశాల సహాయానికి కామన్వెల్త్ రాజ్యాల షష్ఠవర్షప్రణాళికతో అమెరికా సహాయ కార్యక్రమం సమన్వయించబడగలదని మిస్టర్ అచిసన్ అన్నాడు

ట్రూమన్, మెకార్థర్ సమావేశాన్ని గురించి వ్యాఖ్యానించడానికి నిరాకరిస్తూ, శరణాగతికి ఉత్తర కొరియనుల నిరాకరణ తనకు ఆశాభంగం కలిగించిందనీ, మెకార్థర్ సందేశాన్ని పాటించడం వారికి శ్రేయస్కరమై వుండేదని మిస్టర్ అచిసన్ అన్నాడు.

జపాన్ శాంతి ఒడంబడిక విషయమై అమెరికన్ ప్రతినిధివర్గ సభ్యుడు మిస్టర్ జాన్ ఫాస్టర్ డ్యూలెస్ సంభాషణలు కొనసాగిస్తున్నాడని కూడా అమెరికన్ విదేశాంగ మంత్రి అన్నాడు.

తూర్పు జర్మనీలో ఎన్నికలు

గుర్తించడానికి పాశ్చాత్యరాజ్యాల తిరస్కృతి

ఫ్రాంక్‌ఫర్ట్, అక్టోబర్ 11—

ఆదివారంనాటి తూర్పు జర్మనీ ఎన్నికలను గాని, ఆ ఎన్నికలమూలంగా తూర్పుజర్మనీ ప్రజలకు ప్రాతినిధ్యం వహించగల అధికారం తూర్పుజర్మనీ ప్రభుత్వానికి లభించగలదనే వాదాన్నిగాని తాము గుర్తించబోమని రష్యన్ సేనాని జనరల్ చుస్‌కోవ్‌కు తాము తెలియజేసినట్లు జర్మనీలోని బ్రిటిష్ అమెరికన్, ఫ్రెంచి హైకమీషనర్లు నేడు ప్రకటించారు.

ఈ సందర్భంలో అమెరికన్ హైకమీషనర్ మిస్టర్ జాన్ మెక్‌క్లోయ్ సోవియెట్ సేనానికి లేఖ వ్రాస్తూ, ఎన్నికలలో ఒకే ఒక వోటర్ల జాబితా తయారు చెయ్యడం మూలంగా తూర్పు జర్మనీలో ప్రజాస్వామిక పార్లమెంటరీ ప్రభుత్వ స్థాపనకు అవకాశం వుండదనీ, జర్మనీలో ప్రజాస్వామిక ప్రభుత్వ స్థాపనకు, సమైక్య సాధనకు పోట్లాడం దగ్గర, ఇతర చోట్ల జరిగిన అంతర్జాతీయ ఒడంబడికలకు ఇది భిన్నమని అన్నాడు.

ఈ లక్ష్యాలకు విరుద్ధంగా వర్తించడంవల్ల సంభవించే పరిణామాల బాధ్యతను రష్యాయే పూర్తిగా వహించాలని మిస్టర్ మెక్‌క్లోయ్ హెచ్చరించాడు

మొత్తంమీద జర్మనీ కంతటికి ఒకే పార్లమెంటును ఏర్పాటుచెయ్యవలసిందిగా అగ్రమణ రాజ్యాలను కోరుతూ, పశ్చిమ జర్మనీ పార్లమెంటు సెప్టెంబర్ 14 వ తేదీని ఆమోదించిన తీర్మానాన్ని పంపుతూ పశ్చిమ జర్మనీ ఛాన్సెలర్ డాక్టర్ ఎడెన్యూవర్ హైకమీషనర్లకు అందజేసిన ఒకలేఖ ప్రతికూడా అందజేశాననీ దీనివల్ల పశ్చిమ జర్మనీ ప్రజల అభిమతం స్పష్టపడగలదనీకూడా అమెరికన్ హైకమీషనర్ తెలియ జేశాడు

జర్మనీ అంతట ఎన్నికలు జరిపి, రాజ్యాంగ పరిషత్తును నిర్మించాలనీ, వేర్వేరు మండలాల మధ్య ప్రయాణంపై ఎట్టి నిర్బంధాలు వుండరాదనీ, డాక్టర్ ఎడెన్యూవర్ తనలేఖలో సూచించాడు.

యుద్ధ పరిస్థితి తొలగింపుపై పశ్చిమ జర్మనీతో చర్చ

జర్మనీకి తమకు మధ్య ఏర్పడినట్లుగా ఇదివరలో ఏర్పడ్డ యుద్ధ పరిస్థితిని తొలగించడం విషయమై చర్చ నిమిత్తం ప్రతినిధులను పంపవలసినదిగా బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు పశ్చిమ జర్మన్ ప్రభుత్వ న్యాయశాఖ మంత్రిని కోరాయి

ఈ సందర్భాన ముందుగా జర్మనీయే యుద్ధ పరిస్థితికి సంబంధించిన శాసనాలను రద్దు చెయ్యవలసి వున్నదట.

పశ్చిమ యూరప్ రక్షణకు సైన్యం

పశ్చిమ యూరప్ రక్షణకు పశ్చిమ జర్మనీ సైన్యాన్ని ఏర్పాటు చెయ్యడం విషయమై లాంఛనంగా పాశ్చాత్యరాజ్యాలు కోరినమీదటనే పశ్చిమ జర్మనీ పార్లమెంటు ఏ నిర్ణయాన్ని అయినా చెయ్యవలసి వుంటుందనితాను అగ్రరాజ్యత్రయానికి తెలిపినట్లు డాక్టర్ఎడెన్యూవర్ నేటిరాత్రి ప్రకటించాడు

యుద్ధానికిపూర్వం జర్మనీ విదేశాలనుంచిచేసిన 350 కోట్ల మార్కుల ఋణాన్ని తాము తీర్చడానికి అంగీకరిస్తామని పశ్చిమ జర్మనీ ప్రభుత్వం ప్రకటించింది

దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెసు ప్రధానకార్యస్థానం దర్బాన్‌నుంచి జోహానెస్‌బర్గ్‌కు మార్చబడింది.

టిబెట్‌లోకి చైనా సేనలు ప్రవేశించినవట

—యాభైమైళ్లు చొచ్చుకువచ్చినట్టు వార్తలు

(మనవిలేకరి)

కలకత్తా, అక్టోబర్ 12—

టిబెట్‌పై చిన్న ఎత్తున "దండయాత్ర"ను ప్రారంభించి, సరిహద్దులో ప్రవేశించి, 50 మైళ్ళ మేరవరకు అప్పుడే చైనీస్ కమ్యూనిస్టు సేనలు ఆక్రమించుకొన్నవని, మూడురోజులనుంచి ఈ "ముట్టడి" జరుగుతున్నదని ఇక్కడికి వచ్చిన అతి విశ్వసనీయమైన వార్తలవల్ల తెలుస్తున్నది.

టిబెట్‌కు అతి ప్రబల స్థావరమైన చాండోకు వాయవ్యదిశగా తప్పుకొని వెళ్ళడమే ఉద్దేశ్యంగా చైనీస్ కమ్యూనిస్టు సేనలు పురోగమిస్తున్నవని కూడా సైనో- టిబెటన్ పరిహద్దునుంచి వచ్చిన వార్తలవల్ల తెలుస్తున్నది.

అయితే, ప్రస్తుతం పెకింగ్‌లో టిబెటన్ ప్రతినిధి వర్గానికి, నవచైనా ప్రభుత్వానికి మధ్య జరుగుతున్న రాయబారాలు విఫలం కాగలవనే భావంతో కమ్యూనిస్టులు టిబెట్‌పై పెద్ద పెట్టున దండయాత్ర సాగించడం తథ్యమనడానికి తగు సూచనలు కానవస్తున్నవట.

సైనో-టిబెటన్ పరిహద్దుమ చైనీస్ సేనలు డాచేపరికి టిబెట్ సేనాని మేజర్ యాపోషో.దేష్ లైగ్ ప్రతిఘటించి, అతి ధైర్యసాహసాలతో మొదటకమ్యూనిస్టు దళాన్ని సరిహద్దు దాటేవరకు తిప్పికొట్టినాడనీ అయితే తదనంతరం అతడు ప్రమాదానికి లోనై మరణించినాడనీ, అటుపిమ్మట తిరిగి కమ్యూనిస్టు సేనలు సరిహద్దును జొచ్చుకొని వెళ్లగలిగినవని తెలుస్తున్నది అటుపిమ్మట అక్కడి టిబెట్ సైనికదళం వంగతి ఏమిటో తెలియలేదు. ఈ దళంలోని సైనికులలో కొందరు కమ్యూనిస్టు సైన్యాలలో కలిసిపోయివుంటారని భావించబడుతున్నది.

పెకింగ్‌కు మరొక రాయబార వర్గం

కాలింపాంగ్ అక్టోబర్ 9—

ఇండియాకు వెళ్లే టిబెట్ రాయబారవర్గ నాయకుడు మంగోనర్ థాంగ్ డిపాన్ నాయకత్వాన ఒక రాయబారవర్గం త్వరలోనే పెకింగ్‌కు వెళ్లగలదని తెలుస్తున్నది.

మిత్రరాజ్య సమితి కార్యదర్శి పదవి

కాలంపొడిగింపుకు రష్యా అసమ్మతి

లేక్‌సక్సెస్, అక్టోబర్ 11—

మిత్రరాజ్యసమితి జనరల్ సెక్రెటరీపదవీకాలాన్ని పొడిగించే విషయమై నిర్ణయించడానికి నేడు రహస్యంగా జరిగిన భద్రతాసంఘ సమావేశంలో ట్రిగ్వీలీ పదవీకాలాన్ని పొడిగించేందుకు రష్యా అభ్యంతరం చెప్పినట్లు తెలుస్తున్నది

అసలు కార్యదర్శి పదవీ కాలాన్ని పొడిగించడమనేదే సిద్ధాంతరీత్యా తనకు నచ్చదని అందుచేతనే ఆ ప్రతిపాదనను తను ప్రతిఘటిస్తున్నట్లు రష్యా ప్రతినిధి జేకబ్ మాలిక్ వివరించాడు గాని, ట్రిగ్వీలీని ప్రత్యేకంగా ఆయన విమర్శించలేదట

యుగోస్లావియా ప్రతినిధి మాత్రం ట్రిగ్వీలీ పదవీ కాలాన్ని మూడు సంవత్సరాలవరకు పెంచవచ్చునని సూచించినారట.

మరొకరి పేరు ప్రతిపాదించబడలేదనీ, ఈ విషయమై భద్రతాసంఘం ఎటి నిర్ణయానికి రాకుండా, వీటో అధికారానికి అవకాశంలేకుండా వుండగలదు కనుక ఈ విషయమై అంతిమ నిర్ణయాన్ని చేసేందుకు జనరల్ అసెంబ్లీకే ప్రతిపాదించాలని సిఫారసు చేయాలని భద్రతాసంఘం తీర్మానించినట్లు తెలుస్తున్నది

ట్రిగ్వీలీ పదవీకాలం అయిదు సంవత్సరాలు వచ్చే ఫిబ్రవరి మాసంతో పూర్తికాగలదు.

బడుగు దేశాలకు ఆర్థిక సహాయం

మిత్రరాజ్యసమితికి బ్రిటన్ వైఖరి వివరణ

లేక్‌సక్సెస్, అక్టోబర్ 10—

బడుగు దేశాల సహాయానికి రూపొందించబడు ప్రతి ప్రణాళికలోనూ, తన ప్రధాన బాధ్యత, తనపై ఆధారపడిన ప్రాంతాలకు సహాయం చేయడంతో ప్రారంభం కాగలదని బ్రిటన్ నేడు మిత్రరాజ్య సమితికి చెప్పింది

లార్డ్ ఆర్మోర్ ఈ విషయాన్ని ఆర్థిక ఉపసంఘంలో నొక్కి వక్కాణిస్తూ, బ్రిటన్ ఈ నిదానాన్ని అనుసరిస్తున్నప్పటికీ యుద్ధం సమాప్తమైన తరువాత కామన్‌వెల్తులో లేనిదేశాల ఆర్థిక పునరుద్ధరణకు, అభ్యుదయానికి 90 కోట్లస్టర్లింగ్‌ల వరకు సహాయం చేసిందని ప్రకటించాడు

కామన్‌వెల్తు వ్యవహారాల శాఖ డిప్యూటీ మంత్రి మిస్టర్ ఆర్మోర్ ఈ విషయాన్ని వివరిస్తూ బ్రిటన్ మరికొంత ఆర్థిక సహాయం చేయడానికి శాంతవ్యవధి కావలసివుటుందన్నాడు 19 వ శతాబ్దంలోవలె ఈ నాడు విదేశాలనుంచి ప్రయివేటుగా పెట్టుబడులు పెట్టడం సాధ్యంకాదని అంటూ బడుగుదేశాలకు ఆర్థిక సహాయం చేయడాన్నిగురించి మిత్రరాజ్యసమితి ఆలోచించాలని సూచించాడు.

యుగోస్లావియాకు సైనిక సహాయ సమస్య

అగ్రరాజ్యత్రయ సమావేశంలో చర్చించబడనేలేదట

లండన్, అక్టోబర్ 10—

యుగోస్లావియా అధినేత మార్షల్ టిటోకు సైనిక సహాయం అందజేయడానికి అగ్రరాజ్యత్రయం అంగీకరించినట్లు వెలువడిన వార్తలు కేవలం నిరాధారమైనవని నిన్న బ్రిటిష్ విదేశాంగ శాఖ ఖండించింది.

యుగోస్లావియాకు సైనిక సహాయం అందజేయడానికి ఇటీవల అగ్రరాజ్యత్రయం సూత్రప్రాయంగా అంగీకరించినట్లు వెలువడిన వార్త పూర్తిగా సత్యదూరమైనదని నిన్న వాషింగ్టన్‌లో కూడా ఒక ప్రభుత్వాధికారి స్పష్టంచేశాడు.

క్రిందటినెల న్యూయార్క్‌లో జరిగిన సమావేశంలో బ్రిటన్ ఫ్రాన్సు అమెరికాల విదేశాంగ మంత్రులు ఈ సమస్యను గురించి అసలు చర్చించనేలేదని అతడు వివరం చేశాడు కూడా.

(యు. పి. ఎ)

అమెరికాలో ఈ సంవత్సరం పత్తిపంట తగిందని తాజా అంచనాలవల్ల తెలుస్తున్నది ఈ సంవత్సరం 98 60 000 బేళ్ల మాత్రమే పత్తి ఉత్పత్తి అయ్యేటట్లు తాజా అంచనాలవల్ల తేలింది. గత సంవత్సరం 99,82,000 బేళ్లు ఉత్పత్తి అయింది.

రేడియో

(శనివారం, అక్టోబరు 14)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 అనంతలక్ష్మి శఠకోపన్ (రికార్డులు). 7-30 జొన్నవిత్తుల వెంకటసుబ్బారావు (గాత్రపాట). 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 శ్రోతలు కోరిన పాటలు (రికార్డులు)

మధ్యాహ్నం 1-0 చిత్రవాణి (రికార్డులు). 1 30 ఆంగ్లమున వార్తలు 1-40 హిందీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు, 4-0 'బొమ్మరిల్లు" పిలుపుపాట. పుస్తకాలపూజ—నాటిక ప్రకృతి నా పుస్తకం—పాట మహావీర—ప్రసంగం, చిలుకపలుకులు సెలవు

సాయంత్రం 5-30 జొన్నవిత్తుల వెంకటసుబ్బారావు (గాత్రపాట), 6-0 ఆంగ్లమునవార్తలు, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6-20 గీతమంజరి (రికార్డులు). 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" బంగారు తెనుగునేల: మెరక భూములు—ప్రసంగం, కత్తిమీదసాము—యెంకిపాట, విశేషాలేమిటి? ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల, కార్యక్రమం" సినిమా సంగీతం (రికార్డులు); 7-30 ఉభయకుశలోపరి—శ్రోతల ఉత్తరాలకి జవాబులు; 7-45 మద్రాసు వలె 9-0 ఆంగ్లమున వార్తలు, 9-15 గానసుధ (రికార్డులు), 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211 3. 31 28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం, 7-30 కుంభకోణం కమల (గాత్రపాట); 8-0 ఆంగ్లమున వార్తలు.

211 3. 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1-0 మహిళామండలి కార్యక్రమం; 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు, 1-50 ఫిలిం సంగీతం (రికార్డులు); 2-10 మద్రాసు "బి' వలె; 2-10 కె గోపాలకృష్ణన్ (గాత్రపాట). 2-45 కదంబం (రికార్డులు).

211 3 41 32 మీటర్లలో 4-0 మద్రాసు 'బి' వలె.

211 3. 49 30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు. 270 3 మీటర్లలో 5-30 ప్రమీలాదళం: (వీణ): 6-0 అంగ్లమున వార్తలు, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లమున); 6-20 చిత్తూరు రామచంద్రన్ (గాత్రపాట); 7-0 గీతమంజరి (రికార్డులు) 7-45 ముడికొండాన్ వెంకట్రామయ్యర్ (గాత్రపాట). ఆర్ కె వెంకట్రామశాస్త్రి (వయొలిన్), కల్పాతి రామనాదన్ (మృదంగం), 9-0 అంగ్లమున వార్తలు, 9-30 మద్రాసు 'బి' వలె 10-0 పాశ్చాత్య సంగీతం (రికార్డులు). 10-30 ప్రసార సమాప్తి.

(బి)

270 3. 41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 పాత్తూర్ ఎ జి సుబ్రహ్మణ్యం (రికార్డులు); 7 30 బాలానందం నిర్వహణ. న్యాంతి కామేశ్వరి; 8-0 మద్రాసు 'ఎ' వలె.

270 3. 31 28 మీటరలో మధ్యాహ్నం 1-0 సినిమా సంగీతం (రికార్డులు); 1-30 మద్రాసు "ఎ వలె, 1-40 'ఫిలింసంగీతం" (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు; 2-0 వేణువు, (విజయ విద్యాంసుడు).

270 3. 31 28 మీటర్లలో 4-30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 60 98 మీటర్లలో 5-30 మద్రాసు "ఎ" వలె ; 6-20 సాయం సంగీతం" (రికార్డులు): 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" బంగారు తెనుగునేల: మెరకభూములు—ప్రసంగము. కత్తిమీద సాము—యెంకిపాట, విశేషాలేమిటి? ప్రకటనలు. ధరలు, వాతావరణము, 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" సినిమా సంగీతం (రికార్డులు); 7-30 నూనెగింజలు అమ్మకం—ప్రసంగం, 7-45 మద్రాసు "ఎ" వలె; 9-30 మహారాజపురం విశ్వనాధయ్యర్ (రికార్డులు); 9-45 కె వి జానకి (ఎ. ఐ ఆర్ ఆర్కెస్ట్రాసహా 10-0 కాఫ్రీయ సంగీతం (రికార్డులు): 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411.0 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 వి. పి రామమూర్తి, 7-45 ఆట్లూరి వెంకటేశ్వరరావు (మృదంగం); 8-0 ఆంగ్లమున వార్తలు, 8-15 గులామ్‌సిద్దిక్‌ఖాన్ (ఖ్యాల్ అసావేరి); 8-30 సంయోగితా హోర్డికర్ (వ్రాఖాలి), 8-45 భయ్యాలాల్ సావ్‌నేరీ (ధ్రువ. భజన్); 9-0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12-30 (రికార్డులు) 12.50 మహారాష్ట్రమున వార్తలు; 1-0 ఎమ్. ఎస్ సుబ్బులక్ష్మి (రికార్డులు); 1-10 భావగీతాలు (రికార్డులు). 1-30 అంగ్లమున వార్తలు; 1-40 జంత్రసమ్మేళనం (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు.

సాయంత్రం 5-30 కన్నడమున కార్యక్రమం 6-0 అంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 గులామ్ సిద్దిక్ ఖాన్ (తుమ్రీ), 6-30 సంయోగితా హోర్డికర్ (భజన్); 6 35 ఎస్ కాంత్ర మిరా—శ్రోతల ఉత్తరాలకి జవాబులు; 6-45 'గ్రామసీమ" కన్యకాపరమేశ్వరి కథ (రికార్డులు); 7-0 తెలుగున వార్తలు; 7-15 గ్రామసీమ" భారతంలో ఆదర్శపాత్రలు శ్రీ కృష్ణుడు—ప్రసంగము. కాశీ తవ్వ—పైప్, విశేషాలు. మార్కెట్ ధరలు. వాతావరణం; 7.45 కన్నడమున వార్తలు; 8-0 ఉర్దూలో వార్తలు. 8-15 హిందీ సాహిత్యకా భావప్రకాశ్ వీరరస—హిందీలో ప్రసంగం, 8 30 వి. పి రామమూర్తి (కర్ణాటక సంగీతం); 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 హిందీలో వార్తలు, 9-30 గులామ్ సిద్దిక్‌ఖాన్ (ఖ్యాల్ యమన్); 9-45 భయ్యాలాల్ సావ్‌నేరీ (భజన్ ఘజల్); 10 0 సంయోగితా హోర్డికర్ (ఖ్యాల్ మరువిహాగ్); 10-15 ప్రసార సమాప్తి.

శుభప్రదమైన శుక్రవారం 13-10-50 ప్రారంభము ★ అశోక్ టాకీస్ మదరాసు

రోజుకు 3 ప్రదర్శనములు

3 గం॥ 6-15 గం॥ 9-30 గం॥

ఈ సంవత్సరపు అద్భుతమైనదియు. చూచి ఆనందించ దగినదియు. మనోరంజకమైన చిత్రము,

ఫిల్మిస్థాన్ వారి

నిర్దోష్

రెహానా, శ్యామ్ కుల్‌దీప్ ఓంప్రకాశ్ నటించినది-

డైరెక్టర్... నజాం నక్వీ

పేద స్త్రీయు, ధైర్యముగల యువతి కుబేరునితో కులుకుగు యువకుని చేబట్టిన సొగసైన ప్రణయగాధ—బాక్సాఫీసు వద్దరాలు ముందుగానే రిజర్వు చేసుకోవచ్చును



మీ దంతములను తోముకొనుట సగము పని మాత్రమే...



...మీ ఇగుళ్లకిచ్చే ప్రతిదిన సంరక్షణ దానిని పూర్తిచేయును!

మీ దంతములు ఎంత దృఢముగానున్నప్పటికీ వాటిని ఉంచుకొనుచున్న ఇగుళ్లు బలహీనముగాయియుతే లేక వ్యాధిచెందినట్లయితే అవి నాశనముచెందును జాగ్రత్తగా నుండకండి: గిబ్స్ ఎస్ ఆర్. టూత్‌పేస్టును రోజుకు రెండుసారులు వాడండి ఇగుళ్లను దృఢముగాను, ఆరోగ్యకరముగాను ఉంచుటకు దంతవైద్యులు వాడే సోడియం రిసినోలిమేట్ ఇందులో యున్నది మరియు గిబ్స్ ఎస్ ఆర్. మీ దంతములను దృఢముగాను, తళతళమని మెఱసేటంత తెల్లగానుకూడ ఉంచును!

గిబ్స్ ఎస్.ఆర్. టూత్‌పేస్ట్

దంతములను తళతళమని మెఱసేటట్టుగాను, ఇగుళ్లను ఆరోగ్యకరముగాను ఉంచుటకు ప్రత్యేకముగా తయారుచేయబడినది

GSR 63-109 55 TL

ధరలు తగ్గించబడ్డవి

మా ఖాతాదార్లకు, డీలర్లకు సహాయము చేయుటకై :

కాలిసన్

(CALLESEN)

క్రూడ్ ఆయిల్ ఇంజను

హారిజాంటల్ 8 హెచ్. పి

మరియు

వర్టికల్ 8 & 25 హెచ్ పి.





కోల్డు స్టార్టు

స్టడీ

కాంపాక్టు

డీలర్లకు స్పెషల్ ధరలు

రమ ఆర్డర్లకు త్వరపడుడు

ట్రాన్స్-ఓషానిక్ లిమిటెడ్

1/163 మౌంట్‌రోడ్డు, మదరాసు—2

'Grams "CINAECO" 'Phone 86353



ప్రకటన

జయపూరు స్టేటులోని పార్శ్రామిక కాలనీ నడపుటకు కంపెనీలనుండిగాని. వ్యక్తులనుండిగాని. దరఖాస్తులు అంగీకరించబడును.

(1) మంగళూరు పెంకుల మోస్తరు రూఫింగు, సీలింగు, రిడ్జింగు ఫ్లోరింగు, పొగగూండ్లు మొదలైనవి తయారుచేయు, టైల్‌ఫ్యాక్టరీ 1.

(2) పిల్లరుప్రెస్, పంపుతోకూడిన క్రుష్ను ఆయిల్ ఎక్స్‌పెల్లరు. క్రిబ్లింగుయంత్రముతో కూడా గలది దినమునకు (8 గంటలు పనిచేసిన 60 మంది 70 తబ్బాల నూనెను దింపగలదు.)

వీటిని నడిపింపగోరువారు వారి అభ్యర్లతో 1950 సం॥ అక్టోబరు 25.వ తేదీలోగా దరఖాస్తు వ్రాస్తూ, కవరుపై "దివాన్, జయపూర్ సంస్థానము జయపూర్ (కోరాపుట్ జిల్లా-ఒరిస్సా)" అని వ్రాసి పంపవలెను.

గోపీనాథ్ బెహేరా,
దివాన్, జయపూరు.



చెన్నపురి

మద్రాసు, అక్టోబర్ 10—

అఖిలభారత హిందీ సాహిత్య సమ్మేళనంచే పంపబడిన హిందీ సద్భావ రాయబారవర్గం చెన్నపురిలో తన కార్యక్రమం పూర్తిచేసుకున్నదని. ఇక కర్ణాటక, కేరళ, తమిళ దేశాలు సందర్శించి ఆంధ్రకు రానున్నదని దక్షిణభారత హిందీప్రచారసభ ప్రధానకార్యదర్శి శ్రీ మోటూరి సత్యనారాయణగారు ప్రకటిస్తున్నారు. రాయబారవర్గం తమ పర్యటన సందర్భంలో హిందీప్రచార కేంద్రాలను, సందర్శిస్తారని పేర్కొంటూ హిందీ భాషాభిమానులు, ప్రచారకులు వారికి సర్వవిధాలా సహాయం చేయవలసిందని విజ్ఞప్తి చేస్తున్నారు.

* * *

ఆంధ్ర భారత హరిజన సంఘం (సౌకార్పేట) ఆధ్వర్యాన అక్టోబర్ 14 వ తేదీ శనివారం గాంధీజీ జన్మదినోత్సవం జరుపబడుతుంది. సాయంకాలం ఆరు గంటలకు శ్రీ బి. హనుమంతరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరుపబడుతుంది. శ్రీయుతులు వి. పున్నారావుగారు. వి. యల్. శాస్త్రిగారు. జి. చెంచయ్యగారు. సి. హెచ్. పరదయ్యగారు ఉపన్యసిస్తారు. ఉదయం తొమ్మిది గంటలకు బాలబాలికలకు పాలు పంచి పెట్టబడును. రాత్రి 8 గంటలకు బీదలకు అన్నదానం చేయబడుతుంది.

"పాల వర్తకంపై అమ్మకం పన్ను తొలగించాలి"

ప్రభుత్వానికి చెన్నపురి పాలవారి సభ అభ్యర్థన

మద్రాసు, అక్టోబర్ 8—

మద్రాసు పాలవారి మహాసభ మధ్యాహ్న సమావేశంలో, పాల వర్తకంపై అమ్మకం పన్నును తొలగించాలని. ఎక్సుగ్రాసాన్ని కంట్రోలుచేసి, చౌక ధరలకు సహకార సంస్థలద్వారా సరఫరా చేయాలని. రైలు మీద పాలను సరఫరా చేసేవారికి పాలు రైలులో చెడిపోకుండా భద్రపరిచే సౌకర్యాలు కలిగించాలని, బొంబాయిలోవలె చెన్నపురిలో కూడా క్షీరోత్పత్తి కేంద్రం నెలకొల్పాలని కోరుతూ తీర్మానాలు చేయబడ్డాయి.

బిడిపిల్లలకు దన్నాపాల సరఫరాను ఆపివేయాలని, పాలపొడిని నిషేధించాలని, వట్టిపోయిన ఆవులను చంపడం అరికట్టాలని, జబ్బుపడిన పశువుల చికిత్సకు పశువైద్యశాలలో తగిన పాకలు ఏర్పాటుచేయాలని ఆహార శాఖ మంత్రి క్రింద ప్రత్యేక క్షీరశాఖను నెలకొల్పాలని తీర్మానించబడింది.

తీర్మానాలు చేయడానికి ముందు పబ్లిక్‌వర్క్సు శాఖమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలంగారు మద్రాస్ కోఆపరేటివ్ మిల్క్ సప్లయి యూనియన్ లిమిటెడ్ చెయిర్మన్ శ్రీ పి. శాయిలింగ మొదలియార్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

పండిట్ నెహ్రూ, మహాత్మా గాంధీ, శ్రీ సి రాజగోపాలాచారి, శ్రీమతి కస్తూర్బా, డాక్టర్ బెసెంట్, డాక్టర్ సి నటేశ మొదలియార్‌గార్ల చిత్రపటాలుకూడా ఆవిష్కరించబడ్డాయి.

హిందీ సద్భావ రాయబార వర్గం

పత్రికా రచయితలతో గోష్ఠి

మద్రాసు, అక్టోబర్ 10—

అఖిలభారత హిందీ సాహిత్య సమ్మేళనం పక్షానపై కొద్దిరోజుల క్రితం యిక్కడకు వచ్చిన హిందీ సద్భావ రాయబారవర్గం మొన్న దక్షిణభారత జర్నలిస్టుల ఫెడరేషన్ కార్యాలయం సందర్శించి 15 ఏళ్లలోగానే హిందీని జాతీయభాష చేయడంపై పత్రికా రచయితలతో ఇష్టాగోష్ఠి జరిపారు. దక్షిణ భారతీయులు హిందీ బోధనను ఆశిలో అనుకొన్నంతగా ప్రతిఘటించడం లేదని శ్రీమతి కాంచన లత (రాయబారవర్గ సభ్యురాలు) గోష్ఠిలో వెల్లడించింది. ఉత్తర భారతీయులఎడల ద్వేషమే హిందీ ద్వేషానికి కారణభూతమైనదని, ఇదైనా చెప్పుకో దగినంతగా లేదని పేర్కొన్నది.

హిందీని జాతీయభాష చేయడంలో ఎట్టి నిర్బంధం అనుసరించబడదని రాయబార వర్గం వారు విస్పష్టంచేశారు.

నిన్న సాయంకాలం గోఖలేహాలులో జరిగిన పిక్నిక్ హిందీప్రచార వారోత్సవానికి హిందీసద్భావ సంఘంవారు హాజరైనారు.

హిందీ సాహిత్యసంఘం మహిళాసమితివారు త్యాగరాయనగర్‌లోని కో-ఆపరేటివ్ సొసైటి హాలులో సద్భావసంఘంవారి గౌరవార్థం సభ జరిపారు.

పచ్చయప్ప విద్యా సంస్థలు

హిందువులు కానివారికికూడా ప్రవేశార్హత

మద్రాసు హైకోర్టు ఉత్తరువు

మద్రాసు, అక్టోబర్ 10—

పచ్చయప్ప ధర్మ నిధులద్వారా నిర్వహించబడుతున్న విద్యాసంస్థ లన్నింటిలోనూ భారతీయ పౌరులందరూ (కుల, మత, వర్ణ, భాషాభేదం లేకుండా) చేరి ఇంకమీదట చదువుకొనడానికి వీలు కలుగుతుంది.

పచ్చయప్ప ట్రస్టు నిర్వహణ నియమావళి సవరణకుగాను అడ్వొకేట్ జనరల్ హైకోర్టులో దాఖలు చేసిన అర్జీపై కోర్టువారు జారీచేసిన ఉత్తరువుల ఫలితమే ఇది.

ప్రస్తుతం ఈ సంస్థలలో హిందువులకు మాత్రమే ప్రవేశార్హత వుంది. ఇకమీదట హిందువులు కాని వారికికూడా ప్రవేశార్హత కలిగించాలనే దృష్టితో ఈ అర్జీ దాఖలుచేయబడింది.

హైకోర్టులో శ్రీ పతంజలి శాస్త్రిగారి చిత్రపటం

శ్రీ పి. వి. రాజమన్నార్‌గారిచే ఆవిష్కరణ

మద్రాసు, అక్టోబర్ 10—

"ఫెడరల్ కోర్టులోనేమి, సుప్రీంకోర్టులోనేమి మద్రాసునుంచి ముగ్గురు జడ్జీలు నియమింపబడినారంటే విశేషంగా మనం గర్వించవలసిన విషయం. నవరాజ్యాంగం అమలుపరచబడుతున్న ఈ తరుణంలో విజ్ఞానఖని. సరళస్వభావుడు. సచ్చరిత్రుడు అయిన మిస్టర్ జస్టిస్ పతంజలిశాస్త్రివంటి ఉద్దండులు సుప్రీంకోర్టు న్యాయమూర్తి పదవులను అలంకరించినుండడం కూడా ఒక భాగ్యవిశేషమే" అని నిన్న సాయంకాలం మద్రాసు హైకోర్టులో ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నార్ గారు శ్రీ పతంజలిశాస్త్రిగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ వక్కాణించారు.

"శ్రీ శాస్త్రిగారు ఒకసారి ఇంగ్లీషు లా జర్నల్‌లోని వసిష్ఠ పలుకులను వివరిస్తూ, ఉత్తమన్యాయాధిపతి విద్వత్తు, హుందాతనం, మర్యాద పాటింపు కమ పొంది వుండాలన్నారు. శాస్త్రిగారిలో ఈ వాటిగూ మూర్తీభవించివున్న వనడం నిర్వివాదము" అని కూడా నొక్కి చెప్పారు.

శ్రీ పతంజలి శాస్త్రిగారు న్యాయవాదిగా శ్రీ పేరి నారాయణమూర్తిగారివద్ద పొందిన శిక్షణ గురించి శ్రీ అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ వివరించారు.

ఈ ఉత్సవానికి శ్రీ పి. వెంకటరమణరావు నాయుడుగారు శ్రీ పి. ఎస్. రామారావుగారు, హైకోర్టు జడ్జీలు, ఉన్నతోద్యోగులు హాజరైనారు.

మిశ్రపు, ఎరువుల తయారీ అమ్మకాలు

మద్రాసుప్రభుత్వం ఉత్తరువు

మద్రాసు, అక్టోబర్ 11—

దీర్ఘకాలంనుంచి ఎరువుల వ్యాపారం చేస్తున్న సంస్థలు మాత్రమే మిశ్రపు ఎరువులను తయారుచేసి అమ్మకానికి పంపాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయానుసారం "మద్రాసు ఎరువుల వాణిజ్యం, ధరల కంట్రోల్ ఉత్తరువు"ను (1950) జారీచేసింది.

ఈ ఉత్తరువు ప్రకారం ఎరువుల వ్యాపారం చేసే సంస్థలు మిశ్రపుఎరువుల తయారీకి, అమ్మకానికి ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకోవాలి. వ్యవసాయశాఖ డైరెక్టర్‌ద్వారా రసాయనికపు ఎరువుల సంపాదనానికి ఆ దరఖాస్తులను సమర్పించుకోవాలి. ఉత్పత్తిచేసే ఎరువులను, అవి పనికివచ్చే పంటల వివరాలను దరఖాస్తులో పేర్కొనాలి. రైతులకు, సహకారసంఘాలకు తప్ప మధ్యదళారు లెవ్వరికి ఎరువులు సప్లయిచేయమని లైసెన్సులు పొందివున్న వర్తకుల వద్ద ముందే పూచీకత్తు తీసుకోవాలి.

ఎరువులను ఉత్పత్తిచేసే సంస్థలు సూచించిన ధరలను వ్యవసాయశాఖ డైరెక్టర్ పరిశీలించి సముచితమైన రేట్లు నిర్ణయిస్తారు. ఇవి "డిపో వద్ద ధరలు" గా పరిగణించబడుతవి. లైసెన్సులు పొందివున్న వర్తకులు వీటిపై అదనంగా నూటికి ఐదురూపాయలవరకు (రవాణా ఖర్చులు, అమ్మకం పన్ను కాక) వసూలు చేయవచ్చు.

కర్నూలు సమీపంలో విమాన ప్రమాదం

వైమానికుడు సురక్షితంగానే వున్నాడట

మద్రాసు, అక్టోబర్ 11—

మద్రాసునుంచి పూనాకు ఇండియన్ ఎయిర్ ఫోర్సు ప్రయాణం చేస్తున్న హార్వర్డు విమానం నేటిఉదయం పదకొండుగంటలకు కర్నూలు స్టేషన్‌కు ఎడమగా రెండు మైళ్ళలో ఉన్న ఒక పొలంలోకి, ఇంజన్ చెడిపోయినందున బలవంతంగా క్రిందికి దిగవలసివచ్చింది. ఈ విమానాన్ని నడుపుతున్న స్క్వాడ్రన్ లీడర్ రాధాకృష్ణన్ నిరపాయంగా, సురక్షితంగా క్రిందకు దిగారు. విమానం రెక్కలు, ప్రొపెల్లరు కొంచెంగా దెబ్బతిన్నాయి. ఈ విమానాన్ని నడుపుతున్న వైమానికుడు రైలులో నేటిమధ్యాహ్నం పూనాకు బయలుదేరాడు. ఈ విమాన ప్రమాదం సంగతి పూనాలోని ఇండియన్ ఎయిర్ ఫోర్సు ప్రధాన కార్యాలయానికి తెలుపబడింది.

వోటర్ల జాబితా బిల్లు

మద్రాసు మంత్రివర్గం అభిప్రాయాలు

మద్రాసు, అక్టోబర్ 11—

పార్లమెంటులో ప్రతిపాదించడం నిమిత్తం ఇండియా ప్రభుత్వం సిద్ధపరచిన వోటర్ల జాబితా బిల్లు చిత్తుపాఠంపై మద్రాసు మంత్రివర్గం నిన్నసాయంకాలం సెక్రటేరియట్‌లో చర్చ సాగించింది. ప్రత్యేకంగా ఈ బిల్లును పరిశీలించడం నిమిత్తం జరిగిన ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ పి ఎస్. కుమారస్వామి రాజా అధ్యక్షత వహించారు.

బిల్లులోని కొన్ని సెక్షన్లపై కొన్ని సూచనలు చేయడానికి మంత్రివర్గం నేడు నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

దీనికి అవి త్వరలోనే సమర్పించబడుతవని కూడా తెలుస్తున్నది.

మద్రాసు, అక్టోబర్ 10—

ఈ సీజాది ఒక్క రాయలసీమలోనే అదనంగా లక్ష ఎకరాలలో ప్రత్తి పండించబడుతున్నదని. ఇందుకు కారణం ప్రత్తి ధరలు పునర్నిర్ణయించడం, సకాలంలో వర్షాలు పడడమేనని మద్రాసు ప్రభుత్వం వ్యవసాయ శాఖ డైరెక్టర్ శ్రీ ఆర్. ఎం. సుందరం నేడు "ఆంధ్రపత్రిక" విలేకరికి ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు.

తెలుగునాడు

రాజమండ్రి

ఇటీవల యిచ్చట తుపాకితో కాల్చబడినందున ఆకస్మాత్తుగా మరణించిన రిజర్వు పోలీసు జమేదారు జనతరెడ్డి అప్పారావుగారి కుటుంబసహాయార్థమై శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారు తన జట్టుతో వెంకటేశ్వరమహాత్మ్య నాటకాన్ని ప్రదర్శించి ఐదువేల రూపాయలు వసూలుచేసి ఇచ్చారు. శ్రీయుతులు గాదిరెడ్డి నరసింహారావు, రాజాన బసవరాజు, ఆకపు నాగరాజుగార్లు మున్నగువారు అనేకమంది ఇందుకు కృషిచేశారు. మునిసిపల్ చైర్మన్ డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావుగారు వసూలుకాబడిన మొత్తాన్ని ప్రేక్షకుల సమక్షంలో ఆ కుటుంబీకులకు సమర్పించారు.

నందిగామ

నూతనంగా త్రవ్వబడిన మునిమేరు ప్రాజెక్టు క్రింది కాలువ నందిగామ సబ్‌డివిజన్ ఇంజనీరుగారిచే ఈ నెల 3 వ తేదీన సాగుకు తెరువబడినది. నందిగామ తాలూకా కాంగ్రెసు కార్యదర్శి దమ్మాలపాటి వెంకటప్పయ్యగారు పశ్చిమ కృష్ణా జిల్లా రైతు కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ కొడాలు వెంకటేశ్వర్లుగారు, నందిగామ వ్యవసాయ శాఖ డిమాన్‌స్ట్రేటరు మొదలగు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భమున కావా లక్ష్మీనారాయణగారు తేపిటివిందు చేశారు. నూతనంగా తెరువబడిన ఈ కాలువక్రింద 2 వేల యకరాల భూమి వల్లపుసాగు అవుతుంది. ఈ భూమి ఒడ్డు మిట్టలు సరిచేసి వెంటనే వల్లపుసాగు చేయుటానికి వీలుగా వ్యవసాయశాఖవారు ఒక బుల్‌డోజరు కాంక్షను చేశారు.

రేణిగుంట

చిత్తూరు జిల్లాబోర్డు సభ్యులు జనాబ్. ఇమామ్ సాహెబ్ రేణిగుంట పంచాయతీబోర్డు ఉపాధ్యక్షులుగా యెన్నుకోబడ్డారు.

వెోరి

ఇప్పటికి సుమారు యిరవైఐదు సంవత్సరాల క్రితం ఈ గ్రామంలో బాలురకు, బాలికలకు వేర్వేరుగా స్థాపించబడివున్న ప్రాథమిక పాఠశాలలను యేకంచేసి ప్రాథమికోన్నత పాఠశాలగా మార్చుతూ జిల్లావిద్యాశాఖాధికారి ఉత్తరువు పంపారు.

నెల్లిమర్ల

ఈ నెల 1 వ తేదీన నెల్లిమర్లలో విజయనగరం మ్యునిసిపల్ వాటర్‌వర్క్సు పనివారల సమావేశం శ్రీ పనుమర్తి వెంకటసుబ్బారావు బి. ఎ. బియల్‌గారి అధ్యక్షతను జరిగింది. విజయనగరం మ్యునిసిపల్ వాటర్‌వర్క్సు పనివారల సంఘాన్ని నిర్మించి డాక్టరు కె. వి. వెంకటరావు గారిని అధ్యక్షులుగాను, జనాబ్ కలీల్ షరీఫ్‌ను ఉపాధ్యక్షులుగాను, శ్రీ అప్పలస్వామిని కార్యదర్శిగాను, మరి ఐదుగురు సభ్యులను ఎన్నుకొన్నారు.

ప్రొద్దుటూరు

ప్రొద్దుటూరు వస్తుశాలను మేజిస్ట్రేటు, శ్రీ పి. శేషగిరి రావుగారు ప్రొద్దుటూరు వడుకు. నేతపని వారల సహకార సంఘంలో సేల్స్‌మెన్ కె. చెల్లప్ప. మేనేజరు యస్. నాగప్ప గార్లపై గల కేసును విచారించి ముద్దాయిలు నిర్దోషులని తీర్పు చెప్పారు. ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరపున మొత్తం 27 మంది సాక్షులు విచారించబడ్డారు. మేజిస్ట్రేటు కేసు రుజువుకాలేదని నిర్ణయించి ముద్దాయిలను విడిచిపెడుతూ తీర్పు చెప్పారు ముద్దాయిల తరపున శ్రీయుతులు కె. ఫణిరావు. వి. నారాయణ రెడ్డిగార్లు వాదించారు.

ద్రాక్షారామ

ఈ గ్రామ పంచాయతీబోర్డు ప్రెసిడెంటుపై కొందరు బోర్డుసభ్యులు చేసిన ఆరోపణలగురించి జిల్లా పంచాయితీ ఆఫీసరు ఈ నెల 4 వ తేదీని యిక్కడకువచ్చి విచారణచేశారు.

మద్రాసు శాసనసభలు

మద్రాసు, అక్టోబర్ 10—

ప్రస్తుతం జరుగుతున్న మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ కౌన్సిల్ సమావేశాలు ఈ నెల 17 వ తేదీతో సమాప్తం కాగలవు. మరల నవంబర్ 13 వ తేదీనుంచి ఉభయ శాసనసభల సమావేశం ప్రారంభం కాగలదు.

వ్యక్తులు నిర్వహించే ప్రాథమిక పాఠశాలలు

ప్రభుత్వం షరతులు

మద్రాసు, అక్టోబర్ 11—

వ్యక్తుల ఆధ్వర్యంకింద వుండే ప్రాథమిక పాఠశాలల నిర్వహణ నియమావళిని మద్రాసు ప్రభుత్వం సవరించింది. ఈ సవరణల ప్రకారం ప్రాథమిక పాఠశాలల యజమానులు కొద్దో. గొప్పో చదువుకున్నవారై వుండాలి. విద్యావ్యాప్తిని నిరంతరం కాంక్షించేవారై వుండాలి. వారి నివాసం పాఠశాల వున్న గ్రామం లేక పట్టణం ఒకే తాలూకాకు చెందివుండాలి.

ఆంధ్రబాలానంద సంఘం

దసరా పోటీలు

మద్రాసు, అక్టోబర్ 8—

ఆంధ్రబాలానంద సంఘం నిర్వాహకులు శ్రీ ఎన్. రాఘవరావుగారు క్రిందివిధంగా ప్రకటిస్తున్నారు:-

"దసరాపండుగ సందర్భంగా ఆంధ్ర బాలానంద సంఘ యాజమాన్యాన ఈ దిగువ పోటీలు జరుపబడుతవి. 1. వ్యాసరచన. 2. చిత్ర లేఖన. 3 సంగీతం. 4. హాస్య వేషధారణ. 5. నాటికలు. పోటీలలో 15 ఏళ్ళలోపల బాలబాలికలే పాల్గొనవలెను. పోటీలు ఈ నెల 18 వ తేదీని సెంట్ మేరీస్ హాలులో జరుగును 19 వ తేదీన బాలానంద సంఘ సభ్యులచే నాటిక, నృత్య. వినోద ప్రదర్శనాలు జరుపబడుతవి. పోటీలలో గెలిచిన వారికి బహుమతులు ఇవ్వబడుతవి. వివరాలు 'బాల' కార్యాలయం 180, రాయపేట హైరోడ్డు నుంచి తెలుసుకొనవచ్చు."

మద్రాసు, అక్టోబర్ 10—

శాసనసభ ఆమోదించిన 1950 మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్ట్ బిల్లు నేడు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో చర్చకు వచ్చింది

ఈ బిల్లుపై చర్చ ఉపక్రమించబడే ముందు, మద్రాసు కన్‌సాలిడేటెడ్ ఫండ్ బిల్లు, మద్రాసు స్టాంపు (సవరణ) బిల్లు గ్రామాధికారుల వారసత్వం బిల్లు ఏవిధమైన చర్చ లేకుండానే ఆమోదించబడ్డాయి.

కర్నూలులో గాంధీ మెమోరియల్ హాస్టల్ నిర్మాణ కృషి

సర్దార్ పటేల్ ఆశీర్వాదం

హైదరాబాద్, అక్టోబర్ 10—

కర్నూలులో హరిజనుల నిమిత్తం హరిజన సేవా సంఘంవారు నిర్మించనున్న గాంధీ మెమోరియల్ హాస్టల్‌కు శంకుస్థాపన జరుపవలసిందని హాస్టల్ నిర్మాణ సంఘ సభ్యులు జనాబ్ అబ్దుల్‌గఫూర్ (చాంద్ టాకీస్ ప్రొప్రైటర్), శ్రీయుతులు ఇల్లూరు ఎల్లయ్య (బాలసరస్వతి బుక్‌డిపో ప్రొప్రైటర్), పి. రామస్వామి (ఇండియా పార్లమెంట్‌లో హైదరాబాద్‌సభ్యుడు), విద్వాన్ డి. వి. సుబ్బాశాస్త్రి (హాస్టల్ నిర్మాణ సంఘ కార్యదర్శి), ఉప్పేపల్లి గిడ్డయ్య (మునిసిపల్ కౌన్సిలర్, హనుమాన్ కో-ఆపరేటివ్ సొసైటి అధ్యక్షుడు), ఎస్. మల్లి రెడ్డి (మాజీ జిల్లా బోర్డుఅధ్యక్షుడు, మునిసిపల్ కౌన్సిలర్ హాస్టల్‌లో ఒక గది నిర్మాణానికి 5,000 రూపాయలు విరాళం ఇవ్వడానికి వాగ్దానం చేసినవారు) ఎస్. కె. లింగం. (జిల్లా హరిజన సేవక సంఘకార్యదర్శి) గారలు సర్దార్ నాగప్ప (ఎం. ఎల్. ఎ. జిల్లా హరిజనసేవక సంఘాధ్యక్షుడు) గారి నాయకత్వాన ఈ నెల ఏడవ తేదీన లేక్‌వ్యూ భవనంలో భారత ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్‌ను కలుసుకొని అభ్యర్థించారు.

కార్యాంతరంవల్ల తాను రాలేనని సర్దార్ పటేల్ వారికి తెలియపరచి, శంకుస్థాపనకు తెచ్చిన శిలలో ఒకదానిని ఆశీర్వదించి వారికి అప్పగించారు. ఆ శిలనే సర్దార్ పటేల్ స్వయంగా శంకుస్థాపన చేసినట్లు భావించి హాస్టల్ నిర్మాణానికి నిర్మాణ సంఘంవారు పూనుకుంటున్నారు.

బెంగుళూరు, అక్టోబర్ 10—

అక్టోబర్ 21 వ తేదీని మైసూర్‌లో జరుగనున్న కేంద్ర ఆహార పరిశోధక సంస్థ ప్రారంభోత్సవానికి హాజరు కావలసిందని తనకు పంపిన ఆహ్వానాన్ని ఆమోదించలేకుండావున్నానని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ సంస్థాపన ప్రభుత్వానికి సమాధానమిచ్చినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఆంధ్రజిల్లాలకు సబ్ డిస్ట్రిబ్యూటర్లు:— చంద్రియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు, బకింగ్‌హాం పేట- విజయవా

"మతం మానవ కల్పితమే"

దానిని గుడ్డిగా అనుసరించడం ప్రమాదకరమని బాబూ పురుషోత్తమదాస్ టాండన్ హెచ్చరిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 11 —

కాంగ్రెస్ అధ్యక్షుడు బాబూ పురుషోత్తమదాస్ టాండన్ నేడు ఢిల్లీ కాంగ్రెస్‌కమిటీవారిచ్చిన సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ, మతాన్ని రాజకీయాలకు దూరంగా వుంచవలసిందిగా ప్రజలను విజ్ఞప్తి చేశాడు. ఒక్క ఇండియా మాత్రమేకాక, ఏ దేశమైనా గాని, ఏదో ఒక ప్రత్యేక మతం ఆధారంగా తన రాజకీయాలను నడపదలచుకొంటే, ఆ దేశం సర్వనాశనం కాక తప్పదన్నాడు.

మత, సాంఘికాది విషయాలలో మేధాశక్తికి సహేతుకత్వానికి ప్రధానస్థానం యివ్వాలని, మతోద్రేకానికి, ఉన్మాదానికి పాలుపడగూడదని హెచ్చరిస్తూ, ఆచార వ్యవహారాదులు వ్యక్తిగతాభిరుచు లవంటివి వుంటాయని, అవి మొత్తంమీద మానవుని మేధశ్శక్తిని హేతువాదాన్ని నాశనం చేసే పరిస్థితి కల్పించబడరాదని టాండన్‌జీ ఉద్ఘాటించాడు.

కళ్ళు మూసుకుని మన మొక చోట నిలబడిపోకూడదని, కాలంతోపాటు మనంకూడా మారవలసివున్నదనీ సహేతుకంగా మనం మనబుద్ధిబలాన్ని ఉపయోగించి నప్పుడే మనం కాలానుగుణంగా పురోగమించగలమని వక్కాణించాడు.

"మత గ్రంధాలే మనకు తుదిప్రమాణం కాదు వాటిని వ్రాసిన వారు కూడా మనుష్యులే పూర్వకాలంలో మునులు, మేధావంతులు వాటినివ్రాశారు వారి మేధస్సును, భావనాబలాన్ని ఉపయోగించి ఆ పవిత్ర గ్రంధాలను వారు నిర్మించారు అందువల్ల ఆగ్రంధాలను గుడ్డిగా అనుసరించాలని ఇప్పుడు బుద్ధికి స్వతంత్ర యోచనకు తావులేదని అనడంకంటె పిచ్చితనం మరొకటి వుండదు ఈనాడుకూడా మనం మన బుద్ధిబలాన్ని ఉపయోగించవలసివున్నది

పాత మతగ్రంధాలకు అర్థం చెప్పుకోవడంలో మన ధీశక్తిని ఉపయోగించడం ఇప్పుడు చాల అవసరం అంతేగాక, ప్రస్తుత పరిస్థితులననుసరించి మానవజీవితాన్ని ముందుకు నడిపించుకు పోయేటందుకు క్రొత్త మార్గాలను అన్వేషించవలసిన అవసరం కూడా ఎంతో వుంది' అని ఆయన ఉద్బోధించాడు.

వివిధ మతాచారాలను, సంప్రదాయాలను గురించి విపులంగా చర్చిస్తూ, పూజా పురస్కారాలవంటి చిన్న చిన్న విషయాలలో కూడా ప్రజలు తమ వివేకాన్ని విజ్ఞతను ప్రదర్శించాలని టాండన్‌జీ అన్నాడు. ప్రతి మతాచారాన్ని, సిద్ధాంతాన్ని "హేతువాదం అనే పరీక్షకు గురిచేయాలనీ పరీక్షలో నెగ్గిన ఆచారాలనే మనం అనుసరించాలనీ, పరీక్షకు నిలవలేనివాటిని త్రోసిపుచ్చాలేగాని గుడ్డిగా వాటిని నమ్మరాదని ఆయన అన్నాడు.

"అలా కాక, పవిత్రాని చెత్తనంతా పవిత్రమైనదనియెంచి పూజిస్తుంటే, అలా పూజించేమతస్థులు తమ వివేక విజ్ఞానాలను నాశనం చేసుకొన్నవారవుతారు అట్టిమతం పనికిమాలినదై పోతుంది. అట్టి వ్యర్థ మతసిద్ధాంతాలను రాజకీయాలలోకూడ ప్రవేశపెడితే ఆ పనికిమాలినతనం ఒక్కమతంతోనే ఆగక దేశాన్నికూడా ఆవేశించి దానిని సర్వనాశనం చేస్తుంది" అని ఆయన వివరించాడు.

పాకిస్తాన్ దుష్టపంధా

"పాకిస్తాన్ ఏమిచేస్తున్నది? లేక, ఏమి చెయ్యడం లేదు? అనే విషయంమీద ఆధారపడి మన రాజకీయవిధానాలను రూపొందించుకోవాలని ఎవరైనాఅంటే అట్టివారిబుద్ధి చాల ప్రమాదకరమైన పెడదారులుపట్టిపోతున్నదని మనం విచారపడవలసివుంది

పాకిస్తాన్ అవలంబించే లాంటి విధానాన్నే మనం కూడా అవలంబించాలనడం అజ్ఞానం, పాకిస్తాన్ దగ్గరనుంచి మనం నేర్చుకోవలసింది ఏమీ లేదు. దాని రాజకీయాలు ఒక ప్రత్యేక మతగ్రంథాన్ని అనుసరించి వున్నాయి. అది చాల తప్పుడు పంథా, దానివల్ల సంభవించే ప్రమాదాలను మనం ప్రత్యక్షంగా రుచిచూచి వున్నాం దాని దారుణ విష ఫలితాలను మనం అనుభవించి వున్నాం ఇంకా క్రొత్తవిషయాలను శ్రీ జోగేంద్రనాథ్ మండల్ మన కండ్లయెదుట చిత్రించాడు

పాకిస్తాన్‌లో హిందువులైనవారు బ్రతకడం అసాధ్యమని శ్రీ మండల్ వెల్లడించాడు ముస్లింలీగ్ నాయకులు పెదజల్లిన విషానికి అది సహజఫలితం మతంమీద రాజకీయాలను నడపడం వల్ల ఏర్పడిన పాపఫలం అది"

టాండన్‌జీ ఇంకా ఇలా అన్నాడు:

"అందువల్ల మనం ఎంతో జాగ్రత్తగా వ్యవహరించాలి మనం వివేకానికి విజ్ఞతకు, హేతువాదానికి ప్రాధాన్యం ఇవ్వాలి మత న్యాయంలంకారాదు ఇండియాలో మతాన్ని అనుసరించి రాజకీయాలను నడపాలంటే సాధ్యం కాదు కాదు

ఎందుచేతనంటే హిందువులంతా ఒక్కమతధర్మాన్ని అనుసరించరు మతాన్ని రాజకీయాలలోకి ప్రవేశపెడితే ముందు వివిధశాఖల హిందువులమధ్యనే అంతర్యుద్ధం సంభవించగలదు"

"సంస్కృతి స్థాణువు కాదు"

సంస్కృతి గురించి మాట్లాడుతూ అది ఒక స్థాణువో నిర్జీవమైన శిలాఖండమో నిలవ నీటితో నాచుపట్టిపోయిన అంధకూపమో కాదని అది ఎల్లప్పుడు ఎడతెగకుండా ప్రవహించే వాహిని వంటిదని టాండన్‌జీ అన్నాడు ఆ నదిలో విహారాలు సల్పడానికి తమ తమ శక్తి కొలదీ దాని ప్రవాహాన్ని వేగవంతం చెయ్యడానికి అన్ని కులాలవారికి సమానమైన హక్కు కలదన్నాడు

ఇండియాలో ఒకే ఒక సంస్కృతి వున్నదని, కుల మత విభేదాలు లేకుండా అందరూ దానినే అనుసరిస్తున్నారనీ అది అందరి సొత్తు అని కూడా ఆయన వక్కాణించాడు

"సంస్కృతి (జీవన ధర్మం) అంటే సంకుచిత మతాచారాలు కాదు మత విశ్వాసాలు ఎవరివి వారికి వుండవచ్చు, కాని, జీవిత ధర్మాన్ని (సంస్కృతిని) అనుసరించేటప్పుడు అది హిందువులకైనా, ముస్లింలకయినా సరే ఏకైక భారతీయ సంస్కృతే అవుతుంది భారతీయ సంస్కృతి ప్రతి భారతీయుడికి జీవగర్ర."

సంకుచిత మతదృష్టి

కమ్యూనలిజం(మతతత్వవాదం)గురించి మాట్లాడుతూ, మత విభేదాలు పోవాలని అంటే అసలు మతమే పోవాలని అర్థంకాదని ఆయన వివరించాడు. ఎవరి మతాచారాలను వారు అవలంబించే సందర్భాలలో కూడా మంచి చెడ్డల వివేచనన్ని, హేతువిచారాన్ని ప్రదర్శించాలని అలా ప్రదర్శించలేనివారు కపీసం తమ నమ్మకాలను తామేవుంచుకోవాలిగాని వాటిని రాజకీయాలలో దూర్చి మొత్తం సమాజాన్ని విషకలుషితం చెయ్యగూడదని టాండన్‌జీ హెచ్చరించాడు మతవిభేదపు బుద్ధి అడ్డంగుండా మానవ సమస్యలను పరికించగూడదన్నాడు.

తననే కొందరు కమ్యూనలిస్టు (మతతత్వవాది)గా పేర్కొన్నారని అంటూ, అట్టివారు తనను అర్థంచేసుకోలేదని టాండన్‌జీ అన్నాడు

"మతంమీద ఆధారపడి రాజకీయాలు నడవాలని వాదించేవారికి నేను ప్రాణ శత్రువును, మతగ్రంథాలలో వ్రాయబడివున్నదంతా పరమ సత్యమని, అది ఎన్నటికీ మారదని నమ్మడం శుద్ధ బుద్ధితక్కువఅని అనడానికికూడ నేను జంకను ఇండియా సనాతనవాదాన్ని పట్టుకుని వ్రేలాడే ముసలిదేశమని చరిత్ర రుజువు చెయ్యడానికి పూనుకొన్నది. కాని అది నిజంకాదు మన దేశం కాలాన్ని అనుసరించి ఎలా మారుకొంటూ వచ్చిందో మన స్మృతులే మనకు నిదర్శనం, ఈ సత్యాన్ని మన ఛాందసపండితులు ఇప్పటికైనా గ్రహించవలసివుంది

ఇండియాలో అనేక మతాలున్నాయి ఒక్కొక్క మతంలో అనేక శాఖోపశాఖలున్నాయి అయితే, వాటన్నిటిని అనుసంధించి నడిపే ఒక శక్తివుంది భారతీయ సంస్కృతి అని నేను పేర్కొన్నదదే అది వివిధ మతపూలను హారంగా గుచ్చివుంచే దారంలాంటిది,

తర్వాత శరణార్థుల అవస్థలనుగురించి ప్రస్తావిస్తూ వారు దేశవిభజనవల్ల గుర్తింపు నరకయాతనలను అనుభవిస్తున్నారని, వారికి పునరావాసాలను కల్పించడం ప్రభుత్వ కర్తవ్యమని టాండన్‌జీ పేర్కొన్నాడు వారికి పునరావాసాలను కల్పించడానికి, నష్టపరిహారాన్ని చెల్లించడానికి కొన్ని వందల కోట్ల రూపాయలు అవసరమౌతాయని అంచనావేస్తూ ఆ ధనాన్ని ప్రభుత్వం ఎలాగో ఒకలాగున సంపాదించాలన్నాడు.

విద్యార్థులను గురించి మాట్లాడుతూ ఇండియా భవిష్యత్తు విద్యార్థులమీదనే ఆధారపడివున్నదని, ముసలివాళ్లు మూఢవిశ్వాసాలతో మూలుగుతూ వుంటారని యువచైతన్యంతో విద్యార్థులు దేశాన్ని ఉజ్వలతరం చెయ్యాలని, కుల మత వర్గవిభేదాలను పూర్తిగ విడిచిపెట్టి ఏకైక భారతజాతి ఉద్భవానికి విద్యార్థులు కృషి సల్పాలని ఆయన సలహా యిచ్చారు

నెహ్రూ హత్యకై జరిగిన కుట్ర

వివరాలు చెప్పడానికి బొంబాయిమంత్రి నిరాకరణ

పూనా, అక్టోబర్ 12 —

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను హత్య చేయడానికి జరిగిన కుట్ర వివరాలు చెప్పడానికి బొంబాయి హోం మంత్రి నిరాకరించారు. నేడు బొంబాయి అసెంబ్లీలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని పండిట్ నెహ్రూను హత్య చేయడానికి ఒక కుట్ర జరిగిందని డిప్యూటీ ప్రధాని సర్దార్ పటేల్ చేసిన ప్రకటన సంగతి తమకు తెలియదనీ ఆ కుట్ర జరిగింది బొంబాయి రాష్ట్రంలోనే అన్న సంగతి నిజమేనని అయితే కుట్ర వివరాలు వెల్లడించడం క్షేమంకాదనీ హోంశాఖ మంత్రి అన్నాడు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ భోపత్కర్, కేల్కర్, తదితరులు గత ఏప్రిల్‌లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా హింసాత్మక చర్యలు జరపడానికై సాగించబడిన కుట్రలో భాగం కలదన్న ఆరోపణపై డిటెన్యూ చేయబడినారని వారందరూ ఇప్పుడు విడుదల గావించబడినారని కూడా అన్నారు.

రాష్ట్రీయ స్వయంసేవకసంఘం చర్యల ఫలితంగానే గాంధిమహాత్ముని హత్య జరిగిందని ఈ సంవత్సరం జులైలో అహమ్మదాబాదులో జరిగిన పత్రికా విలేకరులగోష్ఠిలో తాను అనలేదనికూడా ఈ సందర్భంలో మంత్రి దేశాయ్ అన్నాడు.

భారత మహిళాసభ

వార్షిక సమావేశం జనవరిలో మైసూరులో

నవంబర్‌లో ఆంధ్రశాఖ వార్షిక సమావేశం

మద్రాసు అక్టోబర్ 11—

భారత మహిళాసభ ఆంధ్రశాఖ ఆర్గనైజేషన్ కమిటీ కన్వీనర్ శ్రీమతి వి. కామేశ్వరమ్మగారు ఇలా వ్రాస్తున్నారు.

అఖిలభారత మహిళాసభ 1951 జనవరి నెల ఆఖరులో మైసూరులో జరుగుతుంది. శ్రీమతి హన్నాసేను అధ్యక్షురాలుగా ఎన్నుకోబడిరి ఆంధ్ర రాష్ట్రంలో విశాఖపట్నం, కృష్ణాజిల్లాలలో తప్ప తక్కిన అన్ని జిల్లాలలోను జిల్లా సంఘాలు ఏర్పరచబడినవి రాష్ట్రసభ నవంబర్‌లో జరగగలదు సభ ఎప్పుడు ఎక్కడ జరిగేది త్వరలోనే ప్రకటించబడగలదు ఈలోపుగా కొత్తగా ఏర్పరచిన జిల్లా సంఘ కార్యదర్శులు వారి జిల్లాలలో రెండువందలకు తక్కువకాకుండా సభ్యులను చేర్పించవలెనని కోరుతున్నాను రాష్ట్ర సభలో స్థాయి సంఘ సభ్యురాలి ఎన్నిక జరిగేవరకు శ్రీమతి కడప రామసుబ్బమ్మగారు స్థాయిసంఘ సభ్యురాలుగా వుండగలరు కాబట్టి ఉత్తర ప్రత్యుత్తరాలన్నీ ఆమెకు వ్రాయగోరుచున్నాను ఆమె చిరునామా శ్రీమతి కడప రామసుబ్బమ్మ, కడప.

కిరోసిన్ కంట్రోల్ ఉత్తరువు రద్దు

మద్రాసు అక్టోబర్ 11—

మద్రాసు కిరోసిన్ కంట్రోల్ ఉత్తరువును (1947) ప్రభుత్వం రద్దు చేసింది

హరిజనులకు సాంఘికంగా వున్న అనర్హతలను తొలగించడానికి, వక్ర పరిమితిని నిర్ణయించడానికొక శాసనం చేయాలని రాజస్థాన్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది

రాత్రులందు కలుగు హింసయా?

ఈరీతి తొలగించుకొనుడు

రాత్రులయందు కడుపునొప్పిచే అంబుదేదా అపవట్టి హింస ననుభవించెదరా మరియు నిదురపట్టుట అసాధ్యమా? అనేక పుదరసంబంధమైన వేదనలకు అవసరమైన ఆసిడే కారణమని వైద్యనియమితవిషయము కనుకనే అజీర్ణము అన్నాశయ సంబంధమైన వేదనము, ఆసిడిటీ, హృదయమంట ఇతర పుదర వేదనలే మీ నిద్రను చెడుచున్న ఈ రీతి పుపశమనము పొందవచ్చు ఒక సీసా 'బిస్‌మాగు' మీ పెట్టెలో దగ్గిర వుంచుకొని ఒక టీస్పూనెడు (4 లేక 5 మాత్రలు) కొంచెము నీళ్లలో తీసుకొనుము తక్షణమే కడుపునందలి అనవసరపు ఆసిడు యొక్క దుష్పరిణామమును తొలగించి పుచ్చిన పుదర పొరలకు శమనము కలుగచేయును మెడదెగకుండ పుపశమనముచేయు ఈ 'బిస్‌మాగు' డోజును కొన్నిరోజులు తప్పక భోజనానంతరము తీసుకొనుడు

"బిస్‌మాగు" ఎట్లు బాధనుండి శమనము తెచ్చును

అనేక పుదర సంబంధమైన వేదనలకు ముఖ్యకారణమైన అనవసరపు ఆసిడ్ యొక్క దుష్పరిణామమును "బిస్‌మాగు" మొదట తొలగించును తక్షణమే నొప్పిని పుపశమనము కలుగజేసిన తరువాత "బిస్‌మాగు" నందలి ఇతర ఔషధములు పనిచేయ నారంభించును ఇటువంటి ఆసిడ్ మరియొకటి పుచ్చిన పుదరమును బాగుగా పనిచేయును

పొడిగాను మాత్రలుగాను అమ్మబడును



'బిస్‌మాగు' తక్షణమే అజీర్ణమును పోగొట్టును

"బిస్‌మాగు" యిది జెన్నెమోనర్సు వారి ఏజన్సు

పశ్చిమ మొలుక్కాస్‌లో యుద్ధ విరమణకు ఇండొనీసియా తిరస్కృతి

—విశేషాధికారాలకు విచారణసంఘం విజ్ఞప్తి

జకార్తా అక్టోబర్ 11—

దక్షిణ మొలుకాస్, ఇండొనేసియాల వివాద పరిష్కారానికి వీలుగా తమకు విశేషాధికారాన్ని ఇవ్వవలసిందిగా మిత్రరాజ్యసమితి నియమించిన విచారణ సంఘం భద్రతాసంఘాన్ని కోరిందని ఇండొనీసియన్ప్రధాని మహమ్మద్ నసీర్ నేటిరాత్రి పార్లమెంటులో వెల్లడించాడు.

అంబోన్‌లో శాంతి సాధనకు తాము ప్రయత్నించగలమంటూ చేసిన ప్రతిపాదనలను ఇండొనీసియా తిరస్కరించినట్లు భద్రతా సంఘానికి నివేదించగలమని విచారణ సంఘం (కమిషన్) నేడు ప్రకటించిన పిదప కొన్ని గంటలకే మహమ్మద్ నసీర్ ఈ సంగతిని పార్లమెంటు సమావేశంలో పేర్కొన్నాడు

ఇండొనీసియా దక్షిణ మొలుకాస్‌ల వివాద పరిష్కారం విషయమై తాముచేసిన కృషిని వివరిస్తూ భద్రతాసంఘానికి విచారణసంఘం పంపనున్న నివేదిక ఒకే సమయంలో లేక జకార్తాలో రేపు ప్రచురించబడవచ్చు

దక్షిణ మొలుకాస్‌లు యుద్ధం విరమించవలసినదిగా కోరుతూ తాముచేసిన విజ్ఞాపనను తిరస్కరిస్తూ ఇండొనీసియన్ విదేశాంగమంత్రి డాక్టర్ మహమ్మద్ రోయెమ్ పంపినలేఖ సారాన్ని మిత్రరాజ్యసమితి విచారణ సంఘం నేడు ప్రకటించింది

దక్షిణ మొలుకాస్ సమస్యను పరిష్కరించడంలో తుదిబాధ్యత ఇండొనీసియన్ ప్రభుత్వానిదేనని డాక్టర్ రోయెమ్ ఈ లేఖలో తెలియజేశాడు

ఇండొనీసియన్ బలాలు అంబోన్ దీవిఉత్తర భాగాన్ని ఆక్రమించుకొన్నవనీ, అక్కడి ప్రజలు ఇండొనీసియన్ సైనికులకు సుస్వాగత మిచ్చారనీ డాక్టర్ రోయెమ్ అన్నాడు

అంబోన్ దీవిముట్టడి తృప్తికరంగా కొనసాగుతున్నదనీ, ఈ సైనికచర్యలు త్వరలోనే జయప్రదంగా ముగియగలవనడానికి సందేహం ఏమీ లేదనీ డాక్టర్ రోయెమ్ అన్నాడు.

విచారణ సంఘం కోరిక మన్నించడంవల్ల ఇతరుల సహాయం లేకుండా తన అంతరంగిక సమస్యనే ఇండొనీసియా పరిష్కరించుకొనలేకపోయిందనే భావం వ్యాపించవచ్చుననీ, గత ఆరు మాసాలలోను మాజీ డచ్‌సైనికులు నియంతృత్వాధికారం సాగిస్తూ ప్రజలను అణచివేస్తున్నారనీ ఇండొనీసియన్ విదేశాంగమంత్రి అన్నాడు.

తమసేనలను అదుపులో పెట్టుకొనలేకపోయిన డచ్‌వారే అంబోన్ యుద్ధానికి బాధ్యులని ఆయన ఆరోపించాడుకూడా.

విచారణ సంఘం డాక్టర్ రోయెమ్‌కు ఇచ్చిన సమాధానాన్నికూడా ప్రచురిస్తూ తమ ప్రతిపాదన రాజీకి అవకాశమిస్తున్నదని, తుదినిర్ణయం చేసుకొనేఅధికారం ఇండొనీసియన్ ప్రభుత్వానిదే అనీ అన్నది

ఈ పరిస్థితులలో తమ కృషి విఫలమైనట్లు భద్రతా సంఘానికి తాము నివేదించి జోక్యం కలిగించుకొనవలసినదిగా కోరకతప్పదని కూడా విచారణ సంఘం అన్నది

మధ్యప్రాచ్య, ఆగ్నేయ ఆసియా రాజ్యాలకు ఆర్థిక సహాయం

పరిశీలనకై ఇండియాకు అమెరికన్ సెనేటర్ రాక

బొంబాయి, అక్టోబర్ 10—

మధ్యప్రాచ్య రాజ్యాలకు, ఆగ్నేయ ఆసియా రాజ్యాలకు మార్షల్ ప్రణాళిక క్రింద జరుపదగు ఆర్థికసహాయం గురించి అమెరికన్ సెనేట్‌కు సిఫార్సు చేసేందుకై ఆయా రాజ్యాలలో పర్యటన చేస్తున్నానని ఇండియాకువాడా ఇందు నిమిత్తమే తను వచ్చినానని నిన్న ఇక్కడికి వచ్చిన సెనేటర్ క్లాడ్ పెప్పర్ అన్నాడు

సెనేట్ చే నియమించబడిన మధ్యప్రాచ్య రాజ్యాల విదేశాంగ వ్యవహారాల పరిశీలక సంఘానికి సెనేటర్ పెప్పర్ అధ్యక్షుడు

ప్రపంచ శాంతిసాధనలో ఇండియా దాని సరసన గల రాజ్యాలు చేయగల కృషిని తాను గుర్తించినానని కూడా అన్నాడు

మధ్యభారత్‌లో కొత్త మంత్రివర్గం

గ్వాలియర్, అక్టోబర్ 12—

మధ్యభారత్ నేడు శ్రీ తఖత్‌మల్ జయిన్ ముఖ్యమంత్రిగా నూతన మంత్రివర్గం ఏర్పడింది రాజప్రముఖ్ మహారాజ్ సింధియా నేడు జైవిలాస్ భవనంలో మంత్రులచే ప్రమాణాలను స్వీకరించాడు

మద్రాస్ లెజిస్లేచర్‌లో గెజెటెడ్ పదవులు

మద్రాసు, అక్టోబర్ 11—

మద్రాస్ లెజిస్లేచర్‌కు సంబంధించిన గెజెటెడ్ ఉద్యోగాలకు అభ్యర్థులను ఎన్నుకొనడంలో పబ్లిక్ సర్వీసు కమిషన్ అనుసరించవలసిన విధానాన్ని ప్రభుత్వం పునర్నిర్ణయించింది ఇకమీదట ఈ ఉద్యోగాలను ఎన్నుకొనేటప్పుడు [illegible] అసెంబ్లీ స్పీకర్ [illegible] కౌన్సిల్ [illegible] ఎంపిక సమయంలో [illegible] చైర్మన్ కమిషన్ సభ్యులతోపాటు [illegible] పరిశీలించవచ్చు కాని, మార్కులు వేసే అర్హత వారికి వుండదట.

గోవాలో సత్యాగ్రహోద్యమం

కాంగ్రెస్‌కమిటీ ఏర్పాటు

బెలామ్ అక్టోబరు 11—

1951 జనవరి 26 వ తేదీకి ముందుగా గోవాలో అహింసాయుత సత్యాగ్రహోద్యమాన్ని ప్రారంభించాలని ఈమధ్యను ఇక్కడ సమావేశమైన గోవా కాంగ్రెస్‌కమిటీ తీర్మానించింది

ఏ తేదీన సత్యాగ్రహం ప్రారంభించాలో నిర్ణయించి కార్యక్రమం తయారు చేయడానికి గాను ముగ్గురు సభ్యులతో ఒక కార్యాచరణ సంఘాన్ని కూడా నియమించడం జరిగింది.

గోవా నెషనల్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వి. ఎన్. లవాండే నేడు ఈ విషయాన్ని ప్రకటిస్తూ ఆలిండియా కాంగ్రెస్ కమిటీ విదేశాంగ వ్యవహారాల శాఖా కార్యదర్శి డాక్టర్ రాజకుమార్ ఈ సందర్భంలో గోవా ప్రజలకు చెప్పిన సలహాకు తమ సంతోషం తెలియజేశారు.

గోవాలోని అన్నివర్గాలవారు తమ విభేదాలను విస్మరించి సత్యాగ్రహోద్యమంలో పాల్గొనాలని కూడా ఆయన ఈ సందర్భంలో విజ్ఞప్తిచేశారు

పోర్చుగల్ ఫాసిస్టు పరిపాలననుంచి విముక్తి పొందడానికి ఈ సత్యాగ్రహం ప్రత్యక్షచర్యగా ప్రజలు గుర్తించాలని కూడా అన్నారు.

గోవా నేషనల్ కాంగ్రెస్ అత్యవసర సమావేశం వచ్చే నెలలో బొంబాయిలో జరగగలదని ఆ కమిటీవారు ప్రకటించారు కూడా

ఇండియాలోని ఫ్రెంచి స్థావరాలు

బొంబాయి, అక్టోబర్ 11—

ఇండియాలోని ఫ్రెంచి స్థావరాలను వెంటనే ఇండియన్ యూనియన్‌కు అప్పగించ పెట్టాలనే తీర్మానం అక్టోబర్ 17వ తేదీన పారిస్‌లో ప్రారంభం కానున్న ఫ్రెంచి నేషనల్ అసెంబ్లీలో చర్చకు వస్తున్నది.

ఆ అసెంబ్లీలో ఫ్రెంచి ఇండియా ప్రతినిధి మిస్టర్ లాంబర్టు సర్వానే ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడానికి నోటీసిచ్చాడు, ఆయన పారిస్‌కు వెళుతూ నేడు బొంబాయివచ్చి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఫ్రెంచి స్థావరాలలో రెఫరెండం జరపడంవల్ల తీవ్రపరిస్థితులు ఏర్పడగలవని కనక సరాసరి వీటి అధికారాన్ని ఢిల్లీకి స్వాధీనం చేయడం మంచిదని తాను అభిప్రాయపడుతున్నట్టు చెప్పారు

కార్మికులపట్ల మద్రాసు ప్రభుత్వం శ్రద్ధ

మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారి వివరణ

మధుర, అక్టోబర్ 9—

రాష్ట్రంలోని కార్మికులకు న్యాయం కలిగించడము మాత్రమే కాక, పరిశ్రమలు సంపూర్ణంగా అభివృద్ధి పరచడం పెట్టుబడిదారులకు కార్మికులకు మధ్య సామరస్యం కలుగజేయడం కూడా రాష్ట్ర ప్రభుత్వం ఆశయమని కార్మిక శాఖామంత్రి శ్రీ హెచ్ సీతారామ రెడ్డిగారు భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు తమిళనాడు శాఖ ద్వితీయ వార్షికోత్సవానికి నిన్న ప్రారంభోత్సవం జరుపుతూ అన్నారు

దేశం సుభిక్షం కావడానికి ఉత్పత్తి అధికం కావాలని పెట్టుబడిదారులకు కార్మికులకు ప్రభుత్వానికమధ్య సామరస్యం వున్నప్పుడే అది సాధ్యమని ఆయన అన్నాడు

ఇండియాకు అమెరికన్ పత్తి

కనీసం లక్ష టన్నులు దిగుమతి కావచ్చునట

బొంబాయి అక్టోబరు 11—

కొత్త పత్తి పంటలో చరా వ్యాపారానికి అనుమతిని వచ్చే వారంలో ఇండియా ప్రభుత్వం ప్రకటించనుందని తలంచబడుతున్నది

సెంట్రల్ కాటన్ [illegible] సలహా సంఘ సమావేశం శనివారంనాడు బొంబాయిలో జరుగనుంది అప్పుడు దానికి సంబంధించిన ప్రకటన జరగగలదని తలంచబడుచున్నది

ఇండియాకు ఒక్కొక్కటి [illegible] పౌనుల బరువు కల 75 వేల లేదా 110 వేల బేళ్ళ అమెరికన్ పత్తి ఎగుమతి కావచ్చునని వర్తకులు తలుస్తున్నారు గత సీజను [illegible] దిగుమతి జరిగింది

[illegible] సిరోహీలో 1600 ఎకరాల పంట నష్టమైందని తెలుస్తున్నది.

బులియన్ వీధి

మద్రాసు అక్టోబర్ 12—

అమ్మకం ఎన్ను		రు అ పై
సవరం చిల్లర ధర	...	76-4-0
పాటా బంగారం	..	11-6-0
మూనా బంగారం	.	100-8-0
వెండి వందతులాలు		183-12-0
వెండి చిల్లర ధర	.	1-14-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ సరకు (కోరమాండల్)		210-0-0
వేరుశెనగ నూనె బజారు ధర		
3½ ఎస్ ఎఫ్ ఎ రెడీ	414-0-0	415-0-0
అక్టోబరు 3½		408-0-0
నవంబర్ 3½	388-0-0	389-0-0
నవంబర్ డిసెంబర్	381-0-0	382-0-0
డిసెంబర్, జనవరి		370-0-0

ఆముదం

"నరసారావుపేట (500 పౌ॥)	3[illegible]-0-0	350-0-0
తిరుపత్తూరు		340-0-0

కొబ్బరినూనె

37½ పొన్నాగలడబ్బా 1 కి	40-0-0

పంచదార

మార్‌హౌరా	(2 అంధర్)	93-0-0
లోహట్"	..	91-10-6
సరయా"	..	91-3-3
'మజహోలియా"	..	92-0-11
ఉయ్యూరు'	..	90-12-

బొంబాయి మార్కెట్

బొంబాయి అక్టోబర్ 12—

అమ్మకం సన్ను		రు అ పై
పాట్లా బంగారం	...	110-4-0
వెండి 100-తులం	...	18[illegible]-3-0
సవరను	....	75-8-0

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి, అక్టోబర్ 12 —

	ఓపెనింగ్ ధరలు	క్లోజింగ్
టాటా డిఫర్డు	1722-8-0	1718-12-0
.. ఆర్డినరీ	330-8-0	330-0-0
కెయింగ్స్	932-8-0	936-4-0
కోహినూర్స్	311-0-0	311-0-0
స్వదేశీ	271-8-0	273-0-0
సెంచురీ	244-8-0	243-0-0
ఇండియా యునైటెడ్	11-13-6	11-13-0
.. .. (డిఫర్డ్)	1-13-6	1-13-9
అపోలో	2-15-0	2-15-6
బర్మాస్	49[illegible]-12-0	502-8-0
సిమెంట్స్	169-4-0	169-0-0
సింధియా	14-10-0	14-6-0
ఇండియన్ ఐరన్	30-6-0	30-3-0
బెంగాల్ స్టీల్	21-8-0	21-7-6
టాటా కెమికల్స	13-0-0	13-0-6
బర్మాకార్ప్స్	3-0-0	3-2-6
ఇండియన్ కాపర్	2-1[illegible]-0	2-11-6
ఇండియా స్టీమ్ షిప్	7-8-0	7-9-0
హిండ్ మోటార్స్	6-3-6	6-2-0
యూ[illegible] బ్యాంక్	46-[illegible]-0	46-8-0
ఓ టి స్పిన్నర్	—	1-9-9
ఓ ఐ సి	8-13-0	8-12-0
విక్టోరియాస్	2-12-0	1-2-0
.. (ప్రెఫరెన్స్)	3-12-0	4-0-0
వింకో	—	—

ఢిల్లీమార్కెట్ ధరలు

[బస్సీధర్ ఖరియామల్ గడోడియా మార్కెట్]

ఢిల్లీ అక్టోబర్ 11—

మిర్యాలు (84½ పౌనుల)

		మణుగు 1 కి రు
మిర్యాలు		561—
లవంగాలు	..	180—
శొంఠి	..	210—215
సూలాఖలు	..	100—
ఏలకులు	..	88—100
పసుపు (ఈరోడ్)	..	—48
.. (నిజామాబాద్)	..	47—48
.. (దుగ్గిరాల)	..	46—
తిప్టూర్ కొబ్బరి	..	84—88
సగుబియ్యం	..	60—
మిర్చి	..	88—10
జీలకర్ర	..	60—87
ధనియాలు	..	8[illegible]—100
జీడి(కన్నాలు)	..	4[illegible]—55
సోంపు	..	42—68
ఎండులు	..	38—43
మామిడివప్పులు	..	30—70
నాగినాలు	..	70—
బాదం	..	87—140
కిస్మిస్	..	—100
ఎరుసుల్లా	..	18—100

న్యూయార్క్ ప్రత్తి (డిశెంబర్)

న్యూయార్క్ డిసెంబర్ 11—

నేటి ఓపెనింగ్	38 90
నేటి క్లోజింగ్	[illegible] 67
నిన్నటి ఓపెనింగ్	38 63
నిన్నటి క్లోజింగ్	39 70

1950 అక్టోబర్ 13 శుక్రవారం
విక్రమ నామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ విదియ
విదియ ఉ॥ [illegible]-16 గంటలవరకు
స్వాతి నక్షత్రం ఉ॥ 2-42 గంటలవరకు
వర్జ్యం రా॥ (4) ఎంది [illegible]-1 గంటలవరకు

రాజస్థాన్‌లో ప్రముఖస్థానమును పొందుచున్న విద్యాసంస్థలలో హిందీ ప్రవేశ పేజీలను గురించి దర్యాప్తు జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం ముగ్గురు సభ్యులతో ఒక కమిటీని నియమించింది

హడ్సన్ స్టాండర్డ్‌ను ఉపయోగించినారు

-మీరు కూడా దీనినే కోరుదు

స్టాండర్డ్

అధిక అధిక కార్లు, ట్రక్కులు స్టాండర్డ్ బ్యాటరీలు మాత్రమే మూలోపకరణముగా ఉపయోగింపబడుచున్నవి— స్టాండర్డ్ బ్యాటరీలు యోగ్యమైనవిగా వుండికొరవలసినవి ఇదియే నిదర్శనము! ప్రత్యేకముగా స్టాండర్డ్‌నే ఉపయోగించే వారిలో ఇవ్వరు మీరు కూడా చేరినారు

ఆస్టిన్-క్రిస్లర్-డిసోటో-డాడ్జ్-ఫోర్డ్-ఫియట్-హడ్సన్-హిందూస్థాన్ ఇంటర్‌నేషనల్-ప్లిమత్.

స్టాండర్డ్ బ్యాటరీస్ లిమిటెడ్
43 ఫోర్బ్స్ స్ట్రీట్, ఫోర్ట్, బొంబాయి 1



డిస్ట్రిబ్యూటర్లు అడిసన్ & కంపెనీ లిమిటెడ్,
158 మౌంట్ రోడ్, మదరాసు 2
బ్రాంచిలు బెంగళూర్, వెల్లింగ్టన్ (నీలగిరి) & కోయంబత్తూరు.

కావలెను

మేము క్రొత్తగా దిగుమతిచేసికొన్న అనేకరకాల ఫౌంటెన్ కలాలు, చేతి గడియారాలు ఇండియా అంతటా విక్రయించుటకు వెలకు రూ 800/- మొదలు 100/- అలవెన్సు లేక కమీషన్‌పై ఏజెంట్లు కావలెను సాంపిల్సు, షరతులు, వగైరాలకై వెంటనే వ్రాయండి

BANSAL & BROTHERS,
Kothi Mem, (A P M), DELHI-6

ఉచిత పుస్తకము

అనేకరకాల ఎంబ్రాయిడరీ పనులకు నమూనాలుగల పుస్తకము ధర రూ 3-0-0 పోస్టేజి 0-7-0 ఎంబ్రాయిడరీ మిషను రూ 3-8-0 పోస్టేజి 0-14-0 ఇంగ్లీషులో వ్రాయండి

DEEN BROTHERS ALIGARH-17.

ఆంస్ట్రాంగ్ సిడ్లి

ఆయిల్ ఇంజనులు 8 అం॥ 16 హెచ్‌పి



దీనిపై ఆధారపడువారు ఎప్పటికిలోటులేదు సక్రమ కార్య నిర్వహణలో అత్యున్నతమైనది వ్యయం అతి స్వల్పము

అధిక వివరాలకు వ్రాయండి

సోల్ ఏజంట్లు

కె. ఎస్. నవ్‌జీ అండ్ కంపెనీ

178 179 బ్రాడ్వే, మద్రాసు-1.

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the Indian Express Press, Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras.

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS ★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 239
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: శనివారం
14-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు 800095

తరుగుజిల్లాలకు సౌకర్యం

మద్రాసు, అక్టోబర్ 13—

గ్రాసంలోపల రెండు పౌనులవరకు పర్మిట్ లేకుండా ఆహార ధాన్యాలు అమ్ముకోడానికి ఇంతవరకు యివ్వబడిన సౌకర్యాన్ని తాలూకా వరకు పెంచుతూ నేడు మద్రాసు ప్రభుత్వం ప్రకటించింది. అక్టోబర్ 31 వ తేదీవరకు తరుగుజిల్లాలైన అనంతపురం, బళ్ళారి, కడప, కర్నూలు, చిత్తూరు, విశాఖపట్నంజిల్లాలకు, కొన్ని తమిళజిల్లాలకు మాత్రమే ఇది వర్తిస్తుంది.

యు. పి. కాంగ్రెస్ రభస

తిరుగుబాటుదార్లను మరల కాంగ్రెస్‌లోకి తీసుకొనడానికి ప్రయత్నాలు

(మన విలేకరి)

అలహాబాద్, అక్టోబర్ 12—

యు. పి. కాంగ్రెస్ తిరుగుబాటు దారులతో సామరస్యపూర్వకంగా ఒడంబడిక జరుపుకొని వారిని మరల కాంగ్రెస్ సంస్థలోకి చేర్చుకొనడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు బాబు పురుషోత్తమదాస్ టాండన్‌కు అభ్యంతరంలేదని అయనకు అతిసన్నిహిత వర్గాలనుంచి తెలుస్తున్నది.

కొందరు యు. పి. శాసన సభ్యులు ఈ విషయమై శ్రద్ధచూపుతున్నారు. వీరు, మరికొందరు ప్రముఖ కాంగ్రెస్ వాదులతోపాటు, తిరుగుబాటుదార్లను కలుసుకొని మరల కాంగ్రెస్ ప్రవేశం విషయమై సూచిస్తారట.

యు. పి. కాంగ్రెస్ వాదుల రభసను పండిట్ నెహ్రూ [illegible] చేస్తున్నారని, విభేదాలు ఏదో విధ [illegible] యూనికి పూనుకోవాలని అభిప్రాయ [illegible] వి తెలుస్తున్నది.

ఉత్తర కొరియన్ "స్టాలిన్‌గ్రాడ్"పై ముట్టడి ప్రారంభం

ప్యాంగ్‌యాంగ్‌కు ఆయువుపట్టువంటి కమ్యూనిస్ట్ రక్షణ శ్రేణులు ఛేదించబడుతున్నవి

నెహ్రూ లేకుండానే వర్కింగ్ కమిటీ నిర్మాణం సంభవం

న్యూఢిల్లీ, అక్టోబర్ 13—

కొత్త కాంగ్రెసు వర్కింగ్ కమిటీ నిర్మాణం విషయమై ఏర్పడిన ప్రతిష్టంభనను పరిష్కరించేందుకై అగ్రనాయకులు ఇంకా ప్రయత్నిస్తూనే వున్నప్పటికీ, ఇంతవరకు వారి ప్రయత్నం ఫలించలేదని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా తెలుపుతున్నది.

గత రాత్రి పండిట్ నెహ్రూకు కాంగ్రెసు అధ్యక్షుడు టాండన్ ఒక లేఖ వ్రాసినాడని, దానికి నేటి మధ్యాహ్నంవరకు సమాధానం రానేలేదనికూడా తెలుపుతున్నది.

లోగడ చేసుకొన్న నిర్ణయాన్ని మార్చుకొని, కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ సభ్యత్వాన్ని స్వీకరించి, తనతో సహకరించవలసిందిగా ఈ లేఖలో పండిట్ నెహ్రూను అధ్యక్షుడు టాండన్ కోరినాడట. ఈ ఉత్తరం నేటి ఉదయం పండిట్ నెహ్రూకు అందజేయబడింది గాని, మధ్యాహ్నం ఒంటిగంటవరకు దీనికి పండిట్ నెహ్రూ సమాధానం అధ్యక్షునికి అందనేలేదు.

తన నిర్ణయాన్ని పండిట్ నెహ్రూ మార్చుకొనని పక్షంలో ఆయనతోపాటు వర్కింగ్ కమిటీకి, పాతకాపులైన రాజాజీ, మౌలానా ఆజాద్‌లు [illegible] కూడా కొత్త వర్కింగ్ కమిటీలో చేరబోరని తెలుస్తున్నది.

ఈ విధంగా జరిగడమే సంభవించగలపక్షంలో ఈ క్రిందివారు వుండగలరని తెలుస్తున్నది:

(1) బాబా పురుషోత్తమదాస్ టాండన్ (2) సర్దార్ పటేల్, (జగజీవనరామ్, (4) ప్రఫుల్ల చంద్రసేన్, (5) పండిట్ గోవిందవల్లభపంత్, (6) ద్వారకా ప్రసాద్ మిశ్రా, (7) బాబు సంపూర్ణానంద్, (8) యస్. కె. పాటిల్, (9) ఆచార్య యన్. జి. రంగా, (10) సిద్ధనాదశర్మ, (11) విశ్వనాదదాస్, (12) మోహన్‌లాల్ గౌతమ్ (13) కళా వెంకటరావు, (14) కామరాజనాదార్, (15) హనుమంతయ్య, (16) సర్దార్ ప్రతాపసింగ్, (17) డాక్టర్ కిచ్లు (18) జయనారాయణ వ్యాస్, మరొక నేషనలిస్ట్ ముస్లిం.

(యు. పి. ఐ)

పండిట్ నెహ్రూ చేరకపోవడం ఖాయమేనట

(మనవిలేకరి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 12—

కాంగ్రెసు వర్కింగ్‌కమిటీలో చేరేవిషయమై, ఇప్పటికీ పండిట్ నెహ్రూ వైఖరి మారనేలేదని, తను వర్కింగ్‌కమిటీలో చేరబోనుగాని, పూర్తిగా సహకరించగలనని, నాసిక్ కాంగ్రెసు మహాసభ సమయంలోనే కాంగ్రెసు అధ్యక్షునికి ప్రధాని పండిట్ నెహ్రూ చెప్పినాడని, ఇప్పటికీ, ఆయన అదేమాటమీద వున్నాడని అతి విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీలో తను చేరకుండావున్న కారణాన్ని వివరిస్తూ, పండిట్ నెహ్రూ ఒక ప్రకటన చేయగలడని భావించబడుతున్నది.

పండిట్ నెహ్రూ కావలెనంటే, తన పదవికి రాజీనామా చేయడానికి తను సిద్ధంగా వున్నట్టు కాంగ్రెసు అధ్యక్షుడు బాబు టాండన్ చెప్పినట్టు కూడా ఈ వర్గాలద్వారా తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ వర్కింగ్ కమిటీలో చేరడానికి అవకాశం కల్పించే నిమిత్తమై రఫీఅహమ్మద్ కిద్వాయ్‌ని కమిటీలో వేయడానికి సర్దార్ పటేల్ చేత, అధ్యక్షుడు టాండన్‌చేత వొప్పించడానికి కొంతమంది ప్రయత్నంచేస్తున్నారని కూడా తెలుస్తున్నది. కిందటిసారి ఢిల్లీలో వర్కింగ్‌కమిటీ నిర్మాణంగురించి సంప్రతింపులు జరిగినపుడు, అన్నివిషయాలపైన సమాధానం కుదురుతూ వుండగా, ఒక్క రఫీ అహమ్మద్ కిద్వాయ్ విషయమై భేదాభిప్రాయాలు పొడసూపడం, అందుమూలంగా ఆ సంప్రతింపులు విఫలం కావడం సంభవించిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

కాంగ్రెసు అధ్యక్షుడు బాబు టాండన్, ఢిల్లీనుంచి బయలుదేరి వెళ్ళేలోగా వర్కింగ్ కమిటీ సభ్యులపేర్లు ప్రచురించబడగలవని తెలుస్తున్నది.

ఇప్పుడు ఏర్పడిన ప్రతిష్టంభనా పరిష్కారానికి కృషి జరుగుతున్నట్టుకూడా అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

ఈ సమస్యను పరిష్కరించడానికై గతరాత్రి ప్రెసిడెంట్ ప్రసాద్, సర్దార్ పటేల్ ప్రయత్నించి చూశారని, అన్నటికీ వారికృషి ఫలించలేదని తెలుస్తున్నది. తరువాత నెహ్రూ, రాజేంద్రప్రసాద్‌లు కూడా ఈ సంగతి మాట్లాడినట్లు తెలిసింది.

అయితే, ఇంతవరకు సరాసరి పండిట్ నెహ్రూతో కాంగ్రెసు అధ్యక్షుడు టాండన్ సంభాషించడంలేదు. వర్కింగ్ కమిటీలో చేరవలసిందిగా తను కోరినప్పుడు అందుకు పండిట్ నెహ్రూ నిరాకరించాడు కనుక, తిరిగి ఆయన వర్కింగ్ కమిటీలో చేరడానికి సుముఖంగా వున్నాడని నమ్మకంగా తెలిసేవరకు సరాసరి ఆయనతో మాట్లాడ్డం కాంగ్రెసు అధ్యక్షునికి అంతగా ఇష్టంలేదని ఆయనకు సన్నిహితవర్గాలవారు చెబుతున్నారు.

తను వర్కింగ్ కమిటీలో చేరకపోయినప్పటికీ, తాను పూర్తిగా సహకరించగలనని పండిట్ నెహ్రూ హామీ యిచ్చివున్నందున పైగా ప్రత్యేక ఆహ్వానంపై వర్కింగ్‌కమిటీ సమావేశాలకు హాజరుకాగలనని కూడా ఆయన చెప్పివున్నందున పండిట్ నెహ్రూ చేరకపోయినా, వర్కింగ్‌కమిటీని ఏర్పాటుచేయవచ్చునని ఇప్పుడు అధ్యక్షుడు టాండన్ భావిస్తున్నాడని మరికొందరు అంటున్నారు.

నగరం పతనం తథ్యమని అగ్రరంగాల వార్తలలో సూచన

టోకియో, అక్టోబర్ 13—

ఉత్తర కొరియన్ "స్టాలిన్‌గ్రాడ్" నగరం కమ్యూనిస్ట్ రక్షణశ్రేణులను నేడుమిత్రరాజ్య సైనికులు ఛేదిస్తున్నారు. ఇది 38వ అక్షాంశరేఖలోపలవున్నెండు మైళ్ళలో, ప్యాంగ్‌యాంగ్‌కు ఆయువు పట్టువంటిది. కమ్యూనిస్ట్ నగరంపతనం తథ్యమని అగ్రరంగాల నుంచి వచ్చిన వార్తలు తెల్పుతున్నాయి.

ప్రథమ అమెరికన్ అశ్వికదళం 38 వ అక్షాంశరేఖను దాటినప్పుడే ఉత్తర కొరియన్లు కమ్యూనిస్టు విశేషంగా సైన్యాల్ని పంపి బందోబస్తులు చేసుకున్నారు.

ప్యాంగ్‌యాంగ్‌పై మిత్రరాజ్య సైన్యాల ముట్టడిని నిరోధించడానికి కమ్యూనిస్ట్‌రంగంలోని ఉత్తర కొరియన్లు ప్రాణాలొడ్డి పోరుసాగిస్తున్నారు. ప్యాంగ్‌యాంగ్ దక్షిణానఉత్తరకొరియన్లు నూతన శ్రేణులను స్థాపించుకోడానికి వ్యవధికోసం కూడా వారు ప్రతిఘటన చేస్తున్నారు.

ముందుగుండు గనులు పాటబడిన ప్రాంతాలను దాటుకొని, అక్కడక్కడగల రక్షణ స్థావరాలలోని ఉత్తర కొరియన్లను చుట్టుముట్టి, వారిని నాశనం చేస్తూ పెద్దరకం అమెరికన్ టాంకులు, ఉత్తర దళాలు నేరు కమ్యూనిస్ట్ దక్షిణాన కొలది మైళ్ళలోకి వచ్చాయి.

కమ్యూనిస్ట్ సప్లయిమార్గం విచ్ఛేదం

గత 24 గంటలలో 1,400మంది ఉత్తర కొరియన్లు యుద్ధఖైదీలుగా పట్టుబడ్డారనీ, వీరితో కలిపి యుద్ధఖైదీలసంఖ్య ఇంతవరకు 60,000 మంది అయినదనీ జనరల్ మెకార్థర్ కార్యాలయం నేడు ప్రకటించింది.

ప్రథమ అమెరికన్ అశ్వికదళం సైనికులు కమ్యూనిస్ట్ సప్లయి మార్గాన్ని తెగగొట్టారనీ, మరి కొన్ని దళాలు నగరాన్ని దక్షిణదిశనుంచి ముఖాముఖీగా ముట్టడిస్తున్నాయనీ కూడా మెకార్థర్ ప్రకటన ధ్రువపరచింది.

తొలివార్తలు

టోకియో, అక్టోబర్ 12—

మిత్రరాజ్య సైన్యాలు నేడు ప్యాంగ్‌యాంగ్ దిశగా మరొక అడుగు ముందుకు వేశాయి. ఉత్తర కొరియన్ల ప్రతిఘటన దుర్బలమవుతున్నదట.

38 వ అక్షాంశరేఖకు 80 మైళ్ళ లోపలగల ప్యాంగ్‌యాంగ్ రక్షణకై తుది ప్రచండ ప్రతిఘటన జరపడానికై మొత్తంమీద ఉత్తర కొరియన్ సైన్యాలు పెనుగులాడుతున్నవని తెలుస్తున్నది.

క్యాసంగ్-ప్యాంగ్‌యాంగ్ రోడ్డుమంది 8500 మంది ఉత్తర కొరియన్లు పశ్చిమ దిశగా వెనుకడుగు వేస్తున్నారని మిత్రరాజ్య పర్యాలోచన వైమానికులు అంటున్నారు. ఉత్తర కొరియనులు "ప్రాణాలు తెగించి, హోరాహోరీగా" ప్రతిఘటిస్తున్నారని ఇంతకుముందు తెలియవచ్చినప్పటికీ, ఇప్పుడు వారిశక్తి నీరసిస్తున్నట్లు వైమానికులు చెబుతున్నారు.

క్యాసంగ్‌నుంచి ముట్టడి జరుపుతున్న మిత్రరాజ్య సైన్యాల కుడిపార్శ్వంలోవున్న బ్రిటిష్ పటాలం 38 వ అక్షాంశరేఖకు 18 మైళ్ళ లోపల కలదని తెలియవచ్చింది. క్యాసంగ్‌కు ఇంకా ఉత్తరాన 12 మైళ్లలోగల సిబ్యన్ మీదకు బ్రిటిష్ సైనికులు ముట్టడి జరుపుతున్నారట.

హాన్‌పో ఆక్రమణ

ఏడవ అమెరికన్ అశ్వికదళ సైనికులు హాన్‌పో పట్టణాన్ని పట్టుకున్నారు. ఇది ప్యాంగ్‌యాంగ్ రోడ్డులో 38 వ అక్షాంశరేఖకు 18 మైళ్ళ లోపల. కమ్యూనిస్ట్‌కు ఉత్తరంగా అయిదు మైళ్ళలో వుంది.

అమెరికన్ అశ్వికదళం సైనికులు హాన్‌పోను వశపరుచుకున్నందున, కమ్యూనిస్ట్‌ను కాపాడుతున్న అనేకవేలమంది ఉత్తర కొరియన్లను పూర్తిగా వేరుపరచి నట్లయింది. ప్యాంగ్‌యాంగ్ యుద్ధం ప్రారంభం కావడానికి పెద్దఆటంకం ఈకమ్యూనిస్ట్ రంగమే కావచ్చు.

కాని, ప్యాంగ్‌యాంగ్ దక్షిణాన ఉత్తర కొరియన్ సైన్యాలు దుర్భేద్యరక్షణశ్రేణులు నిర్మించుకొంటున్నట్లు తెలుస్తున్నందున, మిత్రరాజ్య సైన్యాలకు ఒకగంట వ్యవధికూడా అమూల్యంగా వుంటున్నది.

ప్యాంగ్‌యాంగ్ రక్షణ సన్నాహాలను పూర్తిచేసుకోడానికై కమ్యూనిస్ట్‌వద్ద ఉత్తర కొరియన్లు తీవ్ర ప్రతిఘటన తలపెట్టారట.

"ఉత్తర కొరియన్లకు ఎంతమాత్రం వ్యవధి యివ్వరాదు. కరవేగంతో అమెరికన్లు పురోగమించడం అతిముఖ్యం," అని ఒక అమెరికన్ సేనాని అన్నాడు.

"ధాన్యాదుల రవాణాపై నిషేధాల తొలగింపు సాధ్యపడబోదు"

—మద్రాసు అసెంబ్లీలో మంత్రి ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 12—

విశాఖపట్టణం జిల్లాలో గోధుమలు, జొన్నలు మొదలైన ఆహారధాన్యాల నిల్వలు చాలాతక్కువగా వున్నాయని, ఇతర ప్రాంతాలనుంచి వాటిని దిగుమతి చేసుకోవడం సమయానికి సాధ్యపడలేదని, అందువల్ల కొన్నిచోట్ల రేషన్‌ను 12 ఔన్సులకు పెంచడం అసాధ్యమయిందని నేటి అసెంబ్లి సమావేశంలో ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ జి. సన్యాసిరావు గారడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆహారశాఖామంత్రి శ్రీ రోషి విక్టోరియా వెల్లడించారు.

అయితే, అవసరమైనధాన్యంకోటాను అలాట్ చెయ్యడం, ధాన్యాన్ని ఇతర ప్రాంతాలనుంచి సరఫరా చెయ్యడం మొదలైన చర్యలు తరుసరి తీసుకోబడ్డాయని కూడా ఆయన అన్నాడు.

ఈ సందర్భంలో ఇంకా వివరాలు ప్రకటిస్తూ, 1947 మే నెల 25 వ తేదీనుంచి 1949 మార్చి 5 వ తేదీవరకు ఆ మధ్యకాలంలో మన చెన్నరాజధానిలో మొత్తంమీద ఇవ్వబడ్డ రేషన్ సరాసరి 8, 10 ఔన్సులమధ్య వున్నదని ఆయన అన్నాడు. దానిని తర్వాత 12 ఔన్సులకు పెంచామని, దానికి కారణం అప్పటివరకు అమ్ముడుపోకుండావున్న పెమోలినాగోధుమరవ్వను విలియా చెయ్యదలచడమేనని ఆయన పేర్కొన్నాడు.

అయితే, జిల్లాలో ఆహారధాన్యాల రవాణాపైగల నిషేధాన్ని రద్దుచెయ్యగలరా అని శ్రీ టి. విశ్వనాథంగారు ప్రశ్నించగా, అలా రద్దుచెయ్యడం క్షేమకరం కాదని, రద్దుచేస్తే, జిల్లాలో అన్ని ప్రాంతాలకు ఆహారధాన్యాలు అందుతున్నాయా, లేదా అని చూడడానికి అదనపుసిబ్బందిని ప్రభుత్వం నియోగించవలసివుంటుందని మంత్రి జవాబిచ్చాడు.

1950 ఆగస్టు 9 వ తేదీ రాత్రి కమ్యూనిస్టులు దాడిచేసి దాగంరెడ్డి కొండారెడ్డిగారిని ఇల్లాలతో పొడిచి చంపారని శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారి ప్రశ్నకు న్యాయశాఖామంత్రి శ్రీ మాధవమీనన్ సమాధానమిచ్చాడు.

ఆ విధంగా కమ్యూనిస్టుల చేతిలో చనిపోయిన కొండారెడ్డిగారి కుటుంబానికి ప్రభుత్వం ఏమైనా నష్టపరిహార మిచ్చిందా అని శ్రీ సర్దార్ నాగప్పగారు ప్రశ్నించగా, ఇవ్వలేదని, నష్టపరిహారాన్ని కోరుతూ అర్జీ ఏదీ రాలేదని మంత్రి అన్నాడు.

ఒక్క ప్రభుత్వోద్యోగులు నష్టపడితేనేనా, లేక అధికారేతర ప్రజలు నష్టపడితేకూడ ప్రభుత్వం పరిహారమిస్తుందా అని మిస్టర్ సలాం ప్రశ్నించగా, నష్టపరిహారం ఆయా కేసుల అర్హతలను బట్టివుంటుందని మంత్రి సమాధానమిచ్చాడు. అధికారేతరులకుకూడ నష్టపరిహారమిచ్చిన సందర్భాలు కలవన్నాడు.

కమ్యూనిస్టు హత్యాకాండకు బలిఅవుతున్న అధికారేతరులలో అధికసంఖ్యాకులు కమ్యూనిస్టులను ప్రభుత్వానికి పట్టియివ్వడానికి ముందుకు వస్తున్న ప్రజాసేవకులేనన్న విషయం ప్రభుత్వానికి తెలుసునా అని శ్రీ అల్లూరి సత్యనారాయణ ప్రశ్నించగా ఆ ఆరోపణ మొత్తానికి చెల్లదని అటువంటి సందర్భాలు కొన్ని వుంటే వుండవచ్చునని కేవలందోపిడియే పరమార్గంగా కమ్యూనిస్టులు కొంతవరకు భాగ్యవంతుల ఇళ్ళపై దాడి జరుపుతున్నారని శ్రీ మాధవమీనన్ అన్నాడు.

ఢిల్లీ అగ్నిప్రమాదం కారణం విచారణ

న్యూఢిల్లీ, అక్టోబరు 10—

నిన్న సదాబజాదులో సంభవించిన అగ్నిప్రమాదం గురించి విచారించవలసిందిగా ఢిల్లీ ప్రభుత్వం నేడు ఉత్తరువులు జారీచేసింది.

నేరేడుపల్లిపై కమ్యూనిస్టుల దాడి

నెల్లూరు జిల్లాలోని నేరేడుపల్లి గ్రామంపై

ఇండియాకు అమెరికన్ జొన్నలు

4,27,000 టన్నులు ఖరీదు చేయబడినవట

వాషింగ్టన్, అక్టోబర్ 12—

అమెరికాలో అదనంగా వున్న 4,27,000 టన్నులజొన్నలను ఇండియా ఖరీదు చేయబోతున్నదని, ఆహారధాన్యాల రేషనింగ్ భగ్నం కాకుండా చేసుకోడానికి ఇండియాకు ఈధాన్యం చాలాఅవసరమైనదనికూడా ఆర్థిక సహకార నిర్వహణ శాఖ నేడు ప్రకటించింది.

ఇందుకు కావలసిన ధనసహాయాన్ని అమెరికాయే చేస్తుందనికూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది.

1,84,04,236 అమెరికన్ డాలర్లను ఇండియా ఇస్తుంది. పైనాకోసం కేటాయించబడిన సొమ్ములోంచి ఆర్థికసహకార నిర్వాహణ సంస్థ 46,00,000 డాలర్ల నిస్తుంది.

ఈ రెండింటి మధ్యగల తేడాను, సరుకు అప్పగించబడేనాటికి ధరలలో రాగల తేడానుకూడా అమెరికా ప్రభుత్వమే ముందు చెల్లిస్తుంది.

త్వరలోనే ఈ సరుకు ఎగుమతి చేయబడగలదు. అయితే, మొత్తం ఈ జొన్నలు ఖరీదు ఎంత అయ్యేదీ ఉద్యోగులు చెప్పలేకుండా వున్నారు. ఈ జొన్నలను రేషనింగ్‌ద్వారా ప్రజలకు ఇండియా ప్రభుత్వం పంచిపెట్టుతుంది.

ఈ విధంగా ఇండియాకు ఆర్థిక సహాయ నిర్వహణసంఘం పెట్టగల ఒత్తిడిని తీర్చేందుకు ఇండియా వేరే నిధిని ప్రారంభించడం గాని లేదా ఆదాయం ప్రకారం ఆ నిధి వినియోగాన్ని పరిశీలించేందుకై అమెరికన్-ఇండియన్ సంయుక్త విధులుగల పర్యవసాయ సంఘమేదీ ఏర్పాటు చేయబడబోదని అధికార ప్రతినిధి అన్నాడు.

ఇండియాకు దీర్ఘకాలిక ప్రణాళికపై సహాయం సంపాదనకు ఇది నాందికాదని, ఏంతమాత్రం దీనికి మరొకదానితో సంబంధం లేదని కూడా ఆర్థిక సహాయ నిర్వహణసంస్థ ప్రతినిధి అన్నాడు.

బియ్యాన్ని ఇండియాకు లంక పంపజాలదట

కొలంబో, అక్టోబర్ 11—

ఇంకా అయిదువేల టన్నుల బియ్యాన్ని అప్పు ఇవ్వవలసిందిగా ఇండియా అడిగిందని, అయితే అది లంకకు సాధ్యంకాదని లంక ఆహారశాఖ మంత్రి లంకలోని ఇండియన్ హైకమిషనర్‌కు తెలియజేశాడు. ఇటీవలనే ఇండియాకు పదివేల టన్నుల బియ్యాన్ని లంక పంపించింది.

స్విస్ ప్రెసిడెంట్‌తో శ్రీ దేశముఖ్ చర్చలు

బెర్న్, అక్టోబర్ 12—

ఇండియా ఆర్థిక శాఖామంత్రి శ్రీ చింతామణి దేశముఖ్ నిన్న ఇక్కడ స్విట్జర్లెండ్ ప్రెసిడెంట్ మాక్స్ పెటిట్ పియరీని, స్విస్ ఆర్థిక మంత్రి ఎర్నెస్ట్ నాబ్స్‌ను కలుసుకొని సంభాషణలు జరిపాడు.

తమ ఉభయ దేశాలకు సంబంధించిన ఆర్థికాది సమస్యలను గురించి తాము చర్చించామని సంభాషణల అనంతరం శ్రీ దేశముఖ్ విశదం చేశారు.

శ్రీ దేశముఖ్ మొన్న మంగళవారం నాడు ఇక్కడకు వచ్చాడు. నేడు ఇక్కడనుంచి జెనీవాకు బయలుదేరి వెల్లాడు. అక్కడ నుంచి ఆయన కెయిరో మీదుగా బొంబాయికి తిరిగి వెడతాడు.

శ్రీనగర్, అక్టోబర్ 13—

కాశ్మీర్‌లో పెద్దభూఖండాల నిషేధంబిల్లుపై కాశ్మీర్ యువజనా సంతకం పెట్టడంతో నిన్ననే అదిచట్టమైనదని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నేడు వెల్లడించారు.

ఈ చట్టం రేపు గెజట్‌లో ప్రకటించబడుతుంది.

"తెలంగాణా సమేతంగా తక్షణమే ఆంధ్రరాష్ట్రం"

—నిజాం సోషలిస్టు నాయకుని అభ్యర్థన

సికిందరాబాద్, అక్టోబర్ 12—

"ప్రతి ఆంధ్రుడూ—ఏ రాజకీయ పక్షానికి చెందిన వాడైనా—అన్నిసమస్యలకన్న, ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యనే ప్రధానంగా భావిస్తున్నాడు. ఆంధ్రరాష్ట్రోద్యమాన్ని ఇక అణచిపెట్టలేము" అని ఇటీవల శ్రీ జయప్రకాశ్‌తోపాటు ఆంధ్ర దేశ పర్యటన చేసివచ్చిన శ్రీ బి. ఎస్. మహాదేవ్‌సింగ్ నేడొక ఇంటర్వ్యూలో అన్నాడు.

ఆయన ఇంకా క్రిందివిధంగా అన్నాడు:— "ఆంధ్రరాష్ట్ర వాంఛ ప్రేళ్ల పాతుకుని బలంగా వున్నది. పరిపాలన సౌలభ్యంకోసం కొత్త రాష్ట్రాలు నెలకొల్పడానికి ఇండియా సోషలిస్టుపార్టీ ఎప్పుడూ అనుకూలమే. ప్రత్యేక ఆంధ్రరాష్ట్ర నిర్మాణానికి సోషలిస్టుపార్టీ విముఖం కాదు.

"తెలంగాణా ఎనిమిది జిల్లాలను కూడా దానిలో ఆంధ్రరాష్ట్రంలో చేర్చాలని నా సూచన. హైదరాబాద్ సంస్కృతి తక్కిన భారతదేశ సంస్కృతి కంటెను భిన్నమైనదనడం సత్యదూరం. సంస్థానవిచ్ఛిన్న కరణను స్వార్థపరులు మాత్రమే ప్రతిఘటిస్తారు. దురదృష్ట వశాత్తు స్వార్థపరులు నేడు బలంగా వున్నారు. స్వార్థపరుల ఆట కట్టడానికి సోషలిస్టుపార్టీ నిరంతరం కృషిచేస్తుంది."

ఉత్తర కొరియా పాలన

సింగ్మన్‌రీ ప్రభుత్వం ద్వారాగాక మిత్రరాజ్యసమితి ఆధ్వర్యంలోనే కొనసాగాలని ఏడు రాజ్యాల ఉపసంఘం నిర్ణయం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 11—

ప్రెసిడెంట్ సింగ్మన్‌రీ నాయకత్వంలోని దక్షిణ కొరియన్ ప్రభుత్వాధికారం ఉత్తర కొరియాకుకూడా వ్యాపించడాన్ని మిత్రరాజ్యసమితి నియమించిన ఏడురాజ్యాల ఉపసంఘం వ్యతిరేకించగలదని ఇక్కడి అధికారవర్గాలవారు నేడు వెల్లడించారు.

ప్రెసిడెంట్ సింగ్మన్‌రీ ప్రభుత్వాధికారం దక్షిణ కొరియాకే పరిమితమై వుండాలన్న ఆస్ట్రేలియా ప్రతిపాదనను ఏడురాజ్యాల ఉపసంఘం నేడు ఆమోదించింది.

ఉపసంఘంలోని ఆస్ట్రేలియా, చిలీ, టర్కీ, ఫిలిప్పీన్స్, పాకిస్థాన్, థాయ్‌లెండ్‌ల ప్రతినిధులు నేటి ఉదయం రహస్యంగా సమావేశమై మొత్తంమీద కొరియా కంతటికీ ఒకే ఒక ప్రభుత్వం స్థాపించబడేవరకు మిత్రరాజ్య సైన్యాలు ఆక్రమించుకొనే ఉత్తరకొరియన్ ప్రాంతాలపై మెకార్థర్ సేనాని ఆజమాయిషీలో మిత్రరాజ్యసమితే తాత్కాలికంగా పరిపాలన కొనసాగించాలనీ, సింగ్మన్‌రీ ప్రభుత్వాధికారం దక్షిణ కొరియాకే పరిమితమై వుండాలని ఆస్ట్రేలియా ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించింది.

ఆస్ట్రేలియా తీర్మానం ఇంకా ఈవిధంగా సూచిస్తున్నది:

మిత్రరాజ్యసైన్యాలు ఉత్తరకొరియాలో విముక్తి కలిగించిన ప్రాంతాలలో సివిల్ ప్రభుత్వాలను స్థాపించవలసినదిగా మెకార్థర్ సేనానికి సిఫారసు చెయ్యాలి.

యుద్ధంలోపాల్గొన్న వేర్వేరు మిత్రరాజ్యసమితి రాజ్యాలకు చెందిన ప్రభుత్వోద్యోగులే ఈ సివిల్ ప్రభుత్వాల నిర్వహణకు నియమించబడాలి.

ఈ తీర్మానంలోని సూత్రాలను అమలు జరపడానికి తాను తీసుకొంటున్న చర్యలను గురించి ఎప్పటికప్పుడు తెలియజేయవలసినదిగా మెకార్థర్ సేనానిని కోరాలి.

ఉపసంఘం నిర్ణయాలు మెకార్థర్ సేనానికి మిత్రరాజ్యసమితి వర్గాలద్వారా అందజేయబడ్డాయి.

ఉపసంఘం రేపు జరిపే సమావేశంలో మిత్రరాజ్య సైన్యాల ప్రతినిధిగా అమెరికన్ ప్రతినిధి మిస్టర్ వారెన్ ఆస్టిన్ సమావేశమై ఉత్తర కొరియన్ ప్రాంతాల పరిపాలనపై సైనికాధికారుల అభిప్రాయాలను వివరిస్తాడని అనుకొంటున్నారు.

ప్రెసిడెంట్ ట్రూమన్, మెకార్థర్ సేనాని ఈ వారాంతంలో సమావేశమైన పిమ్మటగాని కొరియా పరిపాలన సమస్యపై అమెరికా విధానం రూపొందదని అమెరికన్ వర్గాలవారు సూచిందారు.

ఇండియా వైఖరిపై వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 12—

మిత్రరాజ్యసమితి ఆధ్వర్యాన కొరియాలో ప్రజాభిమతానికి అనుగుణంగా నిర్నిబంధమైన ఎన్నికల ద్వారా సమైక్య స్వతంత్ర ప్రభుత్వ స్థాపనకు ఇండియా ఎన్నడూ విముఖంగా వుండబోదని ఇక్కడి విదేశాంగశాఖ ప్రతినిధి నేడు అన్నాడు.

ఉత్తర కొరియాలో మిత్రరాజ్య సైన్యాలు ప్రవేశించడానికి ముందు ఉత్తర కొరియన్లను యుద్ధం విరమించి సమితి కార్యకలాపాలలో సహకరించవలసినదిగా ఒక ప్రతిపాదన చెయ్యవలసినదనే ఇండియా సూచించిందని కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

ఉత్తర కొరియాకు రష్యా సహాయం

కిమ్-ఇల్-సెన్ సందేశం

లండన్, అక్టోబర్ 12—

కొరియా సమైక్యతా సాధనోద్యమానికి, స్వాతంత్ర్యసముపార్జనకు సోవియట్ రష్యా ఇంతకాలంగా చేస్తున్న సహాయానికి ఉత్తర కొరియా అధినేత కిమ్-ఇల్-సెన్ ధన్య[illegible] చాడు.

రష్యాతో రాజకీయ సంబంధబాంధవ్యాల ద్వితీయవార్షికోత్సవసందర్భంలో మార్షల్ స్టాలిన్‌కు పంపిన సందేశంలో పైవిధంగా కిమ్-ఇల్-సెన్ తన కృతజ్ఞతలు తెలియజేస్తున్నందుకు సమాధానమిస్తూ ఉత్తర కొరియాకు మార్షల్ స్టాలిన్ ఆశీర్వదించారు. స్టాలిన్ సందేశాన్ని నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రచురించింది.

కిమ్-ఇల్-సెన్ సందేశం పాఠమిది:

"స్వలాభాపేక్ష లేకుండా, నిస్వార్థ చింతనతో ఆర్థిక, సాంస్కృతిక సహకారం గురించి గత సంవత్సరం మార్చినెల జరిగిన ఒడంబడిక ప్రకారం సోవియట్ రష్యా చేసిన అపూర్వ సహాయం ఫలితంగానే కొరియన్ ప్రజలు, రిపబ్లికు అభివృద్ధిపరచుకోగలిగారు. ఇందుకు మేము సర్వదా కృతజ్ఞులం.

"అది పెద్ద రాజ్యమా, చిన్నరాజ్యమా అనే విచక్షణ లేకుండా ప్రతి దేశంలోను ప్రజాస్వామికాభ్యుదయం, స్వాతంత్ర్యాలే ప్రధాన లక్ష్యంగా నిర్వహించబడుతున్న సోవియట్ యూనియన్ విదేశాంగవిధానం అనవసరంగా ఇతరుల విషయంలో జోక్యం కల్పించుకొనే అమెరికాసైన, దాని తొత్తు అయిన సింగ్మన్‌రీ ముఠాపైన కొరియన్ ప్రజలు సాగిస్తున్న పోరాటంలో అంతిమవిజయం మాదేనన్న విశ్వాసం బలపడింది.

"మేము సాగిస్తున్న ఈ ధర్మయుద్ధంలో సోవియట్ యూనియన్ ఆధిపత్యాన ప్రపంచంలోని ప్రజాస్వామ్య ప్రజానీకమంతా మా అండనే, కలదని విశ్వసిస్తున్నాము.

ఇందుకు సమాధానంగా మార్షల్ స్టాలిన్ పంపిన శుభాకాంక్షలు, సర్వదాశాంతి నాకాంక్షించే సోవియట్ ప్రజలు అభిప్రాయాన్ని పూర్తిగా ప్రతిబింబిస్తున్నదని కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా నేడు వ్యాఖ్యానించింది.

సెక్రటరీ జనరల్‌గా ట్రిగ్వేలీ ఎన్నికపై రష్యా వీటో

భద్రతా సంఘంలో తిరిగి ప్రతిష్టంభన

లేక్‌సక్సెస్, అక్టోబర్ 12—

మిత్రరాజ్యసమితి జనరల్ సెక్రటరీగా తిరిగి మళ్ళీ ట్రిగ్వేలీని ఎన్నుకోడానికి సుముఖంగా కూడా రహస్యంగా జరిగిన భద్రతాసంఘం సమావేశంలో అత్యధిక సంఖ్యాకులు, వోటుచేయగా, ఆ తీర్మానాన్ని రష్యా వీటో చేసినట్టు తెలుస్తున్నది.

నిన్న జరిగిన భద్రతాసంఘ సమావేశంలో ట్రిగ్వేలీ ఎన్నికను రష్యా ప్రతిఘటించగా, ఈ సమస్యను మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లికి సంపించాలని భద్రతాసంఘంలోని పాశ్చాత్య రాజ్యాల ప్రతినిధులు తీర్మానించుకున్నారు. కార్యదర్శి పదవిని పొడిగించేందుకు నియమావళిలో అవకాశంలేదు కనుక, తిరిగి ట్రిగ్వేలీ ఎన్నిక న్యాయశాస్త్రానికి విరుద్ధంకాగలదని రష్యా ప్రతినిధి జేకబ్ మాలిక్ సమావేశానంతరం ప్రకటించాడు.

కార్యదర్శి పదవికి మరొకరి పేరు సూచించబడలేదు. కనుక ఏమిచేయవలసి వుంటుందని ప్రశ్నించగా, నియమావళి ప్రకారమే కార్యదర్శి ఎన్నిక జరగాలని ఆయన అన్నాడు.

నేడు రహస్యంగా జరిగిన భద్రతా సంఘ సమావేశంలో కార్యదర్శి పదవికి పోలిష్‌విదేశాంగ మంత్రి మెండిలూసిరును రష్యాప్రతినిధి ప్రతిపాదించాడని, అందుపై వోటింగ్ జరగగా ట్రిగ్వేలీకి సుముఖంగా మెజారిటీ వోట్లు వచ్చిన అనంతరం, ఆ తీర్మానాన్ని రష్యా వీటోచేసిందని తెలుస్తున్నది.

ఈ విధంగా భద్రతా సంఘంలో కార్యదర్శి పదవిని గురించి ప్రతిష్టంభన ఏర్పడింది కనుక, ఈ సమస్య ఇప్పుడు జనరల్ అసెంబ్లికి ప్రతిపాదించబడగలదని, అప్పుడు అది నియమావళికి అనుగుణంగా కొందుమూడు సంవత్సరాలవరకు ట్రిగ్వేలీ పదవిని పొడిగించగలదని అభిజ్ఞులు అంటున్నారు.

లండన్, అక్టోబర్, 11—

దక్షిణాఫ్రికా ప్రభుత్వం లండన్‌లో జారీచేసిన 50 లక్షల స్టర్లింగ్ పౌనుల ఋణపత్రాల అమ్మకం ప్రారంభించిన అయిదు నిముషాలలో ముగించబడింది. కావలసిన దానికంటే ఎక్కువగానే డబ్బు దొరికిందని వెస్టుమినిస్టర్ బ్యాంకి ప్రకటించింది

"గ 7 చీరలు"

U.H.T. SAREES COLOUR GUARANTEED

గ్యారంటీ రంగులలో తయారుచేస్తున్నాము. ధరలు వివరములకు వ్రాయండి:
UNITED HANDLOOM TEXTILES,
11|34, Teppakulam Street, Coimbatore.

" కాపుసేవ "
తెంగ (బలిజ) మాసపత్రిక. ఎడిటర్-శెట్టిపల్లి వెంకటస్వామినాయుడు. ప్రతి కాపు, తెలగ, బలిజ, ఒంటరి, సంఘీయుడు చదువవలసిన పత్రిక.
వివరాలకు:
కాపుసేవ - మారీసుపేట, తెనాలి.

టెండరు నోటీసు

జగ్గయ్యపేట పంచాయతీబోర్డు

జగ్గయ్యపేట పంచాయతీబోర్డు లిమిట్సులో యున్న గ్రావెల్ రోడ్లు మరమ్మతుచేయుటకు టెండర్లు పిలువబడుచున్నవి. టెండర్లు ది 20-10-50 తేదీ సాయంత్రం గంటలవరకు యీ దిగువ సంతకం చేసినవారిచే తీసుకొనబడును. పదరు పనులయొక్క యెస్టిమేట్ల మొత్తము విలువ రు 1,675-0-0 లు. టెండరు కండిషనులు వగైరా ఆఫీసు పనిచేయుకాలములో ఆఫీసు నుండి పొందవచ్చును.

(సం.) యం. నరసింహారావు,
10-10-1950. ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

టెండరు నోటీసు

1950-51 సంగ లో మిగిలిన కాలమునకు ఈ మునిసిపాలిటీకి నెలకు సుమారు 65 టిన్నులు చొప్పున తెలుపు కిర్సనాయిలు సప్లయి చేయుటకు ది 25-10-1950 మధ్యాహ్నం 4 గంటలవరకు సీల్డు టెండర్లు కమీషనరుగారిచే తీసుకొనబడును. ఒక రూపాయి చెల్లించినమీదట విధులు, షెడ్యూలు మున్సిపల్ ఆఫీసునుండి పొందవచ్చును. ది 25-10-50 ని మధ్యాహ్నం 4-30 గంటలకు వచ్చిన టెండర్లు ఇక్కడకు వచ్చిన కంట్రాక్టర్ల సమక్షమున తెరువబడును.

మున్సిపల్ ఆఫీసు, పాలకొల్లు, ది 7-10-50. } జి. నాగరత్నం, కమీషనర్.

ప్రకటన

జంగారెడ్డిగూడెంలో 9-8-1950 తేదీనుండి "ఆంధ్రప్రభ", ఇండియన్ ఎక్స్‌ప్రెస్" దైనిక పత్రికల ఏజన్సీ ప్రారంభించబడినది. నేటికి 200 పేపర్లు మూలమూలలనుండి ప్రతి గ్రామమునకు ప్రతిదినం బస్సులద్వారా, సైకిళ్ళద్వారా ప్రజలకు సప్లయి చేయబడుచున్నది.

ప్రస్తుత రోజులలో దినపత్రికలు చదువనివారు వుండరు. వారి సౌకర్యార్థం యీ ఏజెన్సీ పాటు పడుచుండును. దీనితోపాటు బాల, చందమామ, చిత్రాంగి, శ్రైరాణి, రేరాణి, తెలుగు సినిమా, ఫిల్మ్ ఇగైరా యెన్నెన్నో మేగజైనులుగూడ సప్లయి చేయబడును. వలయువారు ఈ క్రింది అడ్రసు వారితో తెలుసుకొనవచ్చును:

	రేటు	ఇతర గ్రామంలో
నెలకందా ఆంధ్రప్రభ	2-2-0	2-4-0
,, ఎక్స్‌ప్రెస్	2-15-0	3-2-0

మేగజైనులు అట్టమీద ఉండు ఖరీదు. ఏజెంట్లుగా పనిచేయువార్కి మంచి కమీషన్ ఇవ్వబడును.

యస్. యస్. చారి,
ఏజెంటు,
ఆంధ్రప్రభ అండ్ ఇండియన్ ఎక్స్‌ప్రెస్,
జంగారెడ్డిగూడెం.

బహిరంగ వేలం నోటీసు

సుమారు 1,000 (వెయ్యి) దేవదారు చెక్క పెట్టెలు (టీల్ వుడ్ బాక్సెస్) మా మిల్లు ఆవరణ మందు 25-10-1950 (బుధవారం) సాయంకాలం 3 గంటలు లగాయతు బహిరంగంగా లాట్లుగా వేలం వేయబడును. వివరములు మాకు వ్రాసి తెలిసికొనవచ్చును.

ది హేమలత టెక్స్టైల్స్ లిమిటెడ్,
పెదకాకాని, గుంటూరుజిల్లా.

మీరు ఈ రేడియో కొనేటప్పుడు శ్రేష్ఠమైంది కొంటున్నారు

అతి మన్నికగల కారణంతో తయారైనది, విదేశాలనుండి వచ్చే ఉత్తమమైన రేడియోలతో తీసిపోనిది.

నేషనల్ ఎకో ప్రముఖ్

జనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి కలకత్తా మద్రాసు ఢిల్లీ

సప్లయిలలో ఏదైనా ఆటంకములున్నయెడల, జనరల్ రేడియో అండ్ అప్లయన్సెస్ లిమిటెడ్. 1/18 మౌంటురోడ్డు మద్రాసు. వారి సహాయము కోరుడు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1950 అక్టోబరు 14, శనివారం

పంచవర్ష ప్రణాళికలు

జీవన ప్రమాణం హెచ్చాలన్నా, వస్తూత్పత్తి అధికం కావాలన్నా కాల పరిమితి గల ఒక నిర్దిష్ట ప్రణాళిక ననుసరించి వ్యవసాయంగానీ, పరిశ్రమలుగానీ అభివృద్ధి చెందాలి.

ఇండియా మొత్తంమీద వివిధ రాష్ట్రాలలోని వ్యవసాయ, పారిశ్రామిక సమస్యలను సమగ్రంగా పరిశీలించి, సాధ్యాసాధ్య విచారణచేసి, వాటి నిర్వహణకుగాను తగిన ప్రణాళికలను నిర్ణయించేటందుకే నేషనల్ ప్లానింగ్ కమిషన్ ఇటీవల నెలకొల్పబడింది.

కేంద్ర ప్రభుత్వానికి, వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకూ సంబంధించి 1951-52 మొదలుకొని ఐదు సంవత్సరాలలో పూర్తి కాదగిన ప్రణాళికలను తయారు చేసేటందుకూ, రెండేసి, మూడేసి సంవత్సరాలుగా రెండు అంచెలమీద వాటిని పూర్తిచేసేందుకూ విర్ణయించబడింది.

ధరల పెరుగుదలను అరికట్టి, సాధ్యమైనంతవరకు వాటిని తక్కువ ప్రమాణానికి తేగలిగినటువంటివన్నీ తక్కువ వ్యవధిలో ఆహార, ముడి పదార్థాల ఉత్పత్తిని ఎక్కువ చేయగలిగినటువంటి విధానాలకే ప్రాముఖ్యం ఈయబడుతుందని కమిషన్ సూచించింది.

ప్రస్తుతం ఉండే పరిమితమైన ఆర్థిక సంపత్తిని బట్టిగాని, సాంకేతిక, పరిపాలనానుకూల్యాలను బట్టిగాని, ఎలాంటి విధానాలను నిర్వహించడంవల్ల సద్యఃఫలితం చేకూరుతుందో అలాంటివాటినే మొదట అమలు జరపడం ఉచితమని కూడా కమిషన్ పేర్కొన్నది.

ఆయారాష్ట్రాల ప్రత్యేక పరిస్థితులకు అనుగుణ్యమైన ప్రణాళికలను వేర్వేరుగా తయారు చేసినప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యావత్తు సాధ్యమైనంతవరకు ఒకే దృక్పథాన్ని అవలంబించడం దేశానికి శ్రేయస్కరమనడంలో కూడా ఎంతమాత్రం సందేహం లేదు.

స్థూలంగా కమిషన్ చేసిన పై సూచనలు నిరాక్షేపణీయాలని చెప్పవచ్చు. కాని, ఎక్కడెక్కడ ఏ పరిశ్రమలను, ఏ విధంగా అభివృద్ధి చేయ సంకల్పించారో ఆ వివరం తెలిస్తేనే తప్ప, ఈ సామాన్య సూత్రాలను గురించి ఆపే విమర్శించదగిం దేమీ వుండదు.

ఈ సందర్భంలో ఒక్క విషయం మాత్రం మేము చెప్పదలిచాము. రాష్ట్రాలలో గాని, రాష్ట్రాలకు సంబంధించిన వేర్వేరు ప్రాంతాలలో గాని ఎక్కడైతే పారిశ్రామికాభివృద్ధి లోపించి వుంటుందో, అభివృద్ధికి అవకాశాలు ఎక్కడైతే తగుపాటిగా నైనా కనిపించుతవో, ముఖ్యంగా అలాంటి ప్రాంతాలకే ప్రాధాన్యం ఇవ్వడం అవసరం.

సీటి పారుదల, విద్యుచ్ఛక్తి విధానాల విషయంలో దీర్ఘకాల ప్రణాళికల అవసరాన్ని కమిషన్ గుర్తించింది. ఇండియాలోని నదుల నీటిలో ఏటేట వ్యవసాయపు పనులకు వినియోగించబడుతున్న నీరు నూటికి ఆరువంతులకు తక్కువేనసీ, దేశంలో ఉత్పత్తికాదగిన విద్యుచ్ఛక్తిలో నూటికి రెండువంతులకు మించి ఉత్పత్తి జరగడంలేదనీ కమిషన్ రెండు అంశాలను ఉదహరించింది.

వేర్వేరు ప్రాంతాలలో మొత్తం 135 ప్రాజెక్టులు ప్రస్తుతం అమలు జరపబడవలసి వున్నవనీ, వీటి నిర్వహణకు 590 కోట్ల రూపాయలు ఖర్చు చేయబడవలసి వున్నవనీ, వీటివల్ల 130 లక్షల యకరాలభూమి సాగుబడి కిందికి వస్తుందనీ, 20 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి జరుగుతుందని కమిషన్ నివేదించింది.

పై ప్రాజెక్టులలో ఈ రాష్ట్రానికి సంబంధించిన రామపాదసాగర్, కృష్ణా - పెన్నారు ప్రాజెక్టులు చేరి వున్నవో లేవో చెప్పలేము.

తెలుగు ప్రాంతంలో ప్రవహించే కృష్ణా, గోదావరీ నదుల నీరు నూటికి మూడు వంతులైనా పూర్తిగా వ్యవసాయానికి వినియోగపడడం లేదు. రామపాదసాగర్, కృష్ణా - పెన్నారు ప్రాజెక్టులవల్ల ఒక్క చెన్నరాజధానిలోనే 52 లక్షల యకరాలకుపైగా భూమి సాగుబడిలోకి వస్తుంది. ప్రస్తుతం ఇండియాలో ఏర్పడిన బియ్యం కరువు చాలాభాగం ఈ రెండు ప్రాజెక్టుల మూలంగానే తీరవచ్చు.

ఆహార ధాన్యాలు సమృద్ధిగా పండడమేగాక, వేరుశనగ, చెరుకు, పత్తి, పొగాకు మొదలైన వ్యాపార పైరులను పండించేటందుకు కూడా చాలినంతభూమి చేతికిందకు రాగలదు. వీటివల్ల రమారమి 30 కోట్ల రూపాయలకు మించిన ఆదాయం లభిస్తుంది. ఒక్క రామపాదసాగర్ ద్వారానే 2½ లక్ష కిల్లోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అయ్యేందుకు అవకాశముంది.

కాబట్టి, పంచవర్ష ప్రణాళికలతో బాటు, పై ప్రాజెక్టులనుకూడా అత్యవసరమైన దీర్ఘకాల ప్రణాళికలకింద పరిగణించి వెంటనే వాటిని అమలులో పెట్టేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు శ్రద్ధ వహించాలని కోరుతున్నాము.

చెణుకులు

"మెకార్థర్‌తో సమాలోచనకు ప్రెసిడెంట్ ట్రూమన్ పయనం"
—ఒక వార్త.

మహమ్మద్ కొండ దగ్గరకు రాకపోతే కొండే మహమ్మద్ దగ్గరకి పోవాలి!

★

"అమెరికన్ దురాక్రమణను ఇకెంతమాత్రం వహించమని పెకింగ్ ప్రభుత్వం హెచ్చరిక"
—ఒక శీర్షిక.

అరిచే కుక్క కరవదన్న సామ్యం అన్నిటా వర్తిస్తుందా?

★

"నాసిక్ కాంగ్రెస్ తీర్మానాలను ఇండియా ప్రధాని నెహ్రూ కేంద్ర ప్రభుత్వం శాఖలకు అన్నిశాఖల అధికారులకు అందజేశారు."
—ఒక వార్త.

కాంగ్రెస్ ప్రెసిడెంట్ టాండన్‌జీచేత ప్రభుత్వోద్యోగులకు రోజూ కొన్ని గంటలు క్లాసులు కూడా ఏర్పాటు చేస్తారా?

★

"ఇల్లెండు తాలూకాలో కమ్యూనిస్టుల ఘాతుక కృత్యం."
—ఒక శీర్షిక.

"కాదు కాదు, ఘాతుక మృగాల నిత్యకృత్యం!"

★

"సరెండర్" ఐన కమ్యూనిస్టు యస్. పి. మల్లికార్జున శర్మ మరణం. పోలీసువారే దహన సంస్కారాలు చేశారట!
—ఒక వార్త.

శరణాగతుడికి మోక్షంకూడా ప్రసాదించారన్న మాట!

★

"వర్కింగ్ కమిటీలో చేరడానికి పండిట్ నెహ్రూ విముఖత్వం."
—ఒక వార్త.

అల్లుడు అలక పానుపు దిగకపోతే పెండ్లివారికి భోజనాల ప్రాప్తి వుండదేమో!

ఆహారపరిస్థితి అత్యంత ఆందోళనకరంగా వున్నదని మాజీ ఆహార శాఖామంత్రి, ప్రస్తుతపు అస్సాం గవర్నర్ ప్రకటించాడు. ఈ విషయం తెలుసుకోడానికి ఆయన అస్సాం వెళ్ళవలసిన పనిలేదు.
("శంకర్స్ వీక్లీ" సౌజన్యంతో)

విశాఖ, శ్రీకాకుళం జిల్లాల అభివృద్ధి

ప్రత్యేక సంఘాన్ని నియమించాలని ప్రభుత్వానికి శాసనసభ్యుల విజ్ఞప్తి

మద్రాసు, అక్టోబర్ 12—

విశాఖ,శ్రీకాకుళంజిల్లాల శాసనసభ్యులు ప్రముఖ కాంగ్రెస్ నాయకులు మద్రాసు ముఖ్య మంత్రి, పబ్లిక్‌వర్క్సు, ఆర్థిక, ఆహారశాఖ మంత్రుల వద్దకు రాయబారం వెళ్ళి "విశాఖమొత్తం జిల్లా" సర్వతో ముఖాభివృద్ధికి కృషిచేసే నిమిత్తం "డెవలప్‌మెంట్ బోర్డు" ను నియమించాలని కోరారు. ఒక మెమొరాండం కూడా సమర్పించారు.

వర్షాభావం మూలాన విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో జొన్నపంట పోయిందని, వరినాటడం కూడా చాలావరకు నిలిచిపోయిందని, సన్నకారు రైతు పెద్ద రైతు అనే విచక్షణ లేకుండా అధికారులు ధాన్యం తరలించుకుపోతున్నారని రాయబారవర్గ సభ్యులు మంత్రులకు తెలియపరచారు. ఎన్నేటు భూములో వెంటనే ఇరిగేషన్ సదుపాయాలు కలుగజేయడానికి శ్రద్ధ తీసుకోబడలేదని పేర్కొంటూ విశాఖ, శ్రీకాకుళం జిల్లాలు రాయలసీమకంటె వెనుకబడివున్నవని నొక్కి వక్కాణించారు. ఇరిగేషన్ సదుపాయాలను వృద్ధిచేసినట్లయితే ఈ జిల్లాలు మిగులు ప్రాంతాలు కాగలవన్నారు. ఇప్పుడు వీటిని "కొరత ప్రాంతాలు"గా ప్రకటించి తత్ఫలితాల విశ్వగల అధికాహారోత్పత్తి ప్రణాళికలను అమలుపరచవలసిందని అభ్యర్థించారు. ధాన్యసేకరణ కార్యక్రమం వెంటనే విరిపివేసి బైట ప్రాంతాలనుంచి తిండిగింజలు తెప్పించమని కోరారు. ఈ కార్యక్రమాలన్నీ నిర్వహించడానికి "డెవలప్‌మెంట్ బోర్డు"ను నిర్మించవలసిందిగా అభ్యర్థించారు.

రాయబారవర్గంలో క్రింది సభ్యులుకలరు:

శ్రీ జి. వి. అప్పారావు (విశాఖజిల్లా కాంగ్రెస్ కార్యదర్శి), శ్రీ బెండి కూరన్న, శ్రీ జి. సీతారామస్వామి (ఎమ్. ఎల్. ఏ.), శ్రీ వి. సత్యనారాయణ రాజు (ఎమ్. ఎల్. ఏ) శ్రీ కె. వీరన్నపదల్ (ఎమ్. ఎల్. ఏ). శ్రీ డి. వి. రామస్వామి (ఎమ్. ఎల్. ఏ.) శ్రీ జి. కుమారస్వామి (ఎమ్. ఎల్.ఏ) శ్రీ జి. సన్యాసిగారు(ఎమ్.ఎల్. ఏ.), శ్రీ రొక్కం రామమూర్తి. (ఎమ్.ఎల్. ఏ.). శ్రీ ఎల్. ఎల్. దాస్, శ్రీ జి. చంద్రయ్యనాయుడుగారలు.

జూట్ మిల్లు కార్మికుల వాంఛితాలు

ఏలూరు జూట్ మిల్లు కార్మికసంఘం తరపున శ్రీ కేలం అప్పలస్వామి, శ్రీ ఆముదాల అప్పలస్వామి ప్రభృతులు ఆంధ్ర జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొట్టు లచ్చన్నగారి నాయకత్వాన కార్మికశాఖా మంత్రి శ్రీ హెచ్. సీతారామ రెడ్డిగారి వద్దకు రాయబారం వెళ్లి జూట్ మిల్లు కార్మికుల జీత భత్యాలను పెంచాలని, వియ్యం రేషన్ హెచ్చు చేయాలని కోరుతూ ఒక మెమొరాండం సమర్పించారు. కార్మికుల వాంఛితాలు చాలాకాలంనుంచి మన్నించబడకుండా వున్నందున వెంటనే వాటిని ట్రిబ్యునల్ పరిష్కారానికి పెట్టాలని కూడా కోరారు.

లిబియా భవితవ్యం

ఆడ్‌హాక్ రాజకీయ సంఘంలో రష్యా ఆరోపణలకు బ్రిటన్ జవాబు

లేక్‌సక్సెస్, అక్టోబర్ 12—

మిత్రరాజ్యసమితి ఆడ్ హాక్ రాజకీయ సంఘంలో నేడు లిబియా భవితవ్యంపై తిరిగి చర్చ కొనసాగించబడినప్పుడు, లిబియా ఎదిగా లనా భాగం చదువ్యమతంగా స్థాపించబడిగల లిబియన్ ప్రభుత్వానికి శ్రీఘ్రంగా అప్పగించ బడుడమే బ్రిటన్ అభిమతమని బ్రిటిష్ ప్రతినిధి సర్ గ్లాడ్విన్ జెబ్ వివరించాడు.

జకార్తానుంచి అమెరికన్ సైనిక ప్రతినిధుల నిర్గమనం

జకార్తా, అక్టోబర్ 11—

మిస్టర్ జాన్‌మెల్బీ నాయకత్వంలో ఇండొనేషియాకు వచ్చివున్న అమెరికన్ సైనికరాయబార వర్గం నేడు బాంగ్‌కాక్‌మీదుగా వాషింగ్టన్‌కు తిరిగి వెడుతున్నది.

ఇండొనేసియన్ అధికారులతో వీరు జరిపిన సంభాషణల పర్యవసానం వెల్లడికాకపోయినప్పటికీ, వీరి సంభాషణలు ఫలించలేదనే చాలామంది అనుకొంటున్నారు.

అమెరికానుంచి ఆయుధాలను కొనుక్కొనడానికి ఇండొనేసియా ప్రభుత్వం సమ్మతిస్తూనే వున్నప్పటికీ తన స్వతంత్ర విదేశాంగ విధానానికి అనుగుణంగా ఏ ఆగ్నేయ ఆసియా ఒడంబడికలో గాని చేరడానికి విముఖంగా వున్నది. అటువంటి ఒడంబడికమూలంగా ఏవైనా చిక్కులు కలగవచ్చునని ఇండొనేసియా జంకుతున్నట్లు అభిజ్ఞవర్గాలవారు అన్నారు.

సముద్రం పోటువల్ల రెండు పట్టణాలు నష్టం

జకార్తా, అక్టోబర్ 11—

మూడురోజుల క్రితం సముద్రం పోటువల్ల రెండుగ్రామాలు తుడుచుకు పోయినవని 75 లక్షల గిల్డర్లు (సుమారు 95,00,000 రూపాయల) నష్టం సంభవించివుంటుందని ఆంటోయినా రేడియో నేడు ప్రకటించింది.

డచ్ రక్షణమంత్రి రాజీనామా

బడ్జెట్ చర్చలపట్ల అసంతృప్తి ఫలితంగా

హేగ్, అక్టోబర్ 12—

డచ్ రక్షణ, నౌకామంత్రి మిస్టర్ విల్లెం ఎఫ్ షోకింగ్ యుద్ధ నౌకశాఖల ఉపమంత్రులు జూలియానా రాణికి తమ పదవుల నందజేశారు.

తాత్కాలికంగా అధికారంలో వుండవలసిందని రాణి వారిని కోరింది.

1950 వ సంవత్సరపు రక్షణ, నౌకా శాఖల బడ్జెట్లపై పార్లమెంటులో జరిగిన చర్చలలో తన విధానంపట్ల విశ్వాసం స్ఫురించకపోవడమే తన రాజీనామాకు కారణమని మిస్టర్ విల్లింగ్ షోకింగ్ అన్నాడు.

టిబెట్‌లో చైనీస్ కమ్యూనిస్టుల ప్రవేశం

సమాచారాన్ని తెలుపాలని పెకింగ్ ఎంబసీకి ఢిల్లీ ఆదేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 11—

టిబెట్‌పై చైనీస్ కమ్యూనిస్టులు దండయాత్ర జరిపినట్లు ఇక్కడకు వస్తున్న వార్తల నిజానిజాలను వెంటనే తెలుపవలసిందిగా ఇండియా ప్రభుత్వం పెకింగ్‌లోని తనరాయబారికి ఆదేశించినట్లు తెలియవస్తున్నది.

ఢిల్లీలోని చైనా రాయబారి కార్యాలయంగాని, టిబెట్ ప్రతినిధులుగాని ఈ వార్తను ధృవపరచ లేకున్నారు.

ఇది బహుశా ఏ శరదృతువులో జరిగించివుండవచ్చునని ఇక్కడి అధికార వర్గాలవారు యోచిస్తున్నారు. ఇంతవరకు లభించిన నివేదికలనుబట్టి టిబెట్‌లో చైనీస్ కమ్యూనిస్టులు ఇప్పుడు దాడి జరిపినట్లే నిశ్చయమౌతున్నదని "స్టేట్స్‌మన్" పత్రిక సంపాదకీయ వ్యాసంలో వ్రాసింది.

బొంబాయి సమ్మె

(8 వ పేజీ తరువాయి)

మిల్లు కార్మికుల సమ్మెను ఇంకా మరి కొంత కాలం జరపాలని కోశలిస్టు మిల్ మజ్దూర్ సభ నిర్ణయాన్ని సమర్థించడానికే కమ్యూనిస్టుల యాజమాన్యం క్రింద ఉన్న గిర్నీ కామ్‌గార్ యూనియన్ ఇక్కడ నేటి సాయంత్రం జరిపిన సభలో నిర్ణయించుకొన్నది.

ఈ సందర్భంలో కార్మికుల సమైక్యతను విచ్ఛిన్నం చేయగల ఎట్టి నిర్ణయాలను తమంతాము చేయబోమని హామీ ఇస్తూ, సమ్మె పరిస్థితిని గురించి సమైక్యంగా సంయుక్త పరిశీలన జరుపవలసిందని సోషలిస్టు మిల్ మజ్దూర్ సంఘం నాయకులకు విజ్ఞప్తి చేయబడింది.

ఇంతవరకు అరెస్టు చేయబడిన కార్మికులను, శరవిరక్షలను వెంటనే విడుదల చేయవలసిందని, పరిపై విశేషాజ్ఞలను రద్దుచేయవలసిందని, కార్మికులతో సరాసరిగా రాయబారాలు జరిపి ఈ వివాదాన్ని పరిష్కరించడానికి ప్రయత్నించవలసిందని ఈ తీర్మానంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయబడింది.

సమ్మెదారులకు సహాయం చేయడంకోసం ప్రపంచ కార్మిక సమాఖ్య పదివేల రూపాయలను, పోలిష్ బట్టల మిల్లుల కార్మికుల సమాఖ్య 13000 రూపాయలను పంపినట్లు ప్రకటించబడింది.

కార్మికులకు అంతర్జాతీయ లేడీస్ గార్మెంట్స్ యూనియన్, ఫ్రీ ట్రేడ్ యూనియన్ కమిటీ 2000 డాలర్లు విలువగల ఆహారపదార్థాల పార్సెళ్లను అందచేయగలదని తెలుస్తున్నది.

బొంబాయి సమ్మెదారులకు సహాయం చేయవలసిందని అశోక మెహతా చేసిన విజ్ఞప్తికి ఫ్రీ ట్రేడ్ యూనియన్ కమిటీ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ న్యూయార్క్‌నుంచి పంపిన జవాబు గురువారం నాడు వచ్చినట్లు తెలుస్తున్నది.

రేపు అధికారులు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానానికి అసమ్మతి సూచకంగా ఒక రోజు సమ్మె చెయ్యాలని హెచ్. యం. ఎస్. నేవల్ డాక్‌యార్డ్ కార్మికులు నిర్ణయించుకున్నారు.

నాగపూర్‌లో సమ్మె ప్రారంభం

నాగపూర్, అక్టోబర్ 12—

నాగపూర్‌లోని రెండు బట్టల మిల్లులలోని, టెక్నికల్, ఆర్టిస్ట్ కార్మికులు, తమకు సక్రమమైన వేతనాలు రావాలని, నాగపూర్ టెక్స్‌టైల్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఆర్. యస్. రూయికర్ ఆదేశంపై నేడు సమ్మెచేశారు.

జోర్డాన్ మంత్రివర్గం రాజీనామా

అమ్మాన్ (జోర్డాన్), అక్టోబర్ 12—

తన మంత్రివర్గం సమర్పించిన రాజీనామాను జోర్డాన్‌రాజు అబ్దుల్లా ఆమోదించినట్లు నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది.

నూతన ప్రభుత్వాన్ని ఏర్పరచవలసిందిగా అబ్దుల్లారాజు మాజీ ప్రధాని సయ్యద్‌పాషా ముఫ్తీని కోరాడు కూడా.

క్రొత్త మంత్రివర్గంలో వుండే సభ్యులపేర్లు వచ్చే ఆదివారంనాడు ప్రకటించబడవచ్చునని తెలుస్తున్నది.

(3 వ పేజీ తరువాయి)

సమస్యల సంఘాధ్యక్షుడు మిస్టర్ హెర్నాండ్ శాంటా క్రజ్ (చిలీ) ఒకరు.

ఇదివరలో శ్రీ రామస్వామిమొదలియార్ ఈ సంఘానికి రెండుసార్లు అధ్యక్షపదవిని నిర్వహించారు. అప్పుడు ఆయన తనశక్తి సామర్థ్యాలను చక్కగా ప్రదర్శించి మిత్రరాజ్య సమితి వర్గాల గౌరవాభిమానాలను చూరగొన్నాడు.

కొరియా పునరుద్ధరణ కార్యక్రమం పూర్తి కావడానికి కనీసం మూడు సంవత్సరాలు పట్టవచ్చుననీ, అందుకు ఏడెనిమిది కోట్ల డాలర్ల మొత్తం వ్యయం కాగలదనీ తెలుస్తున్నది.

ఐక్యరాజ్య మిత్రరాజ్య సమితి సెక్రటరీ-జనరల్ పదవికి శ్రీ రామస్వామి మొదలియార్ పేరు సూచించబడిందికూడా.

తాజావార్తలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 13—

కాంగ్రెసు అధ్యక్షుడు బాబూ టాండన్ నేటి ఉదయం వ్రాసిన లేఖను నేటి సాయంత్రం సమావేశం పంపుతూ వర్కింగ్ కమిటీలో చేరజాలనని పండిట్ నెహ్రూ స్పష్టంగా తేల్చి చెప్పినట్లు తెలుస్తున్నది.

క్రొత్త వర్కింగ్ కమిటీ సభ్యుల పేర్లు రేపు ప్రకటించబడవచ్చు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

మద్రాసు, అక్టోబర్ 13—

[మద్రాసు అసెంబ్లీ నేటి సమావేశంలో సభ్యులడిగిన కొన్ని ముఖ్య ప్రశ్నలకు మంత్రులిచ్చిన జవాబులను క్లుప్తంగా ఈ క్రింద ప్రకటిస్తున్నాం—సం.)

హరిజన పోలీసులు

మంత్రి గోపాలరెడ్డిగారు:—నెల్లూరు జిల్లాలో పోలీసు జవానులుగా పని చేస్తున్న హరిజనుల సంఖ్య 84. గత ఐదు సంవత్సరాలలోను ఆ జిల్లానుంచి పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్లుగా సెలక్టు చేసుకోబడిన హరిజనులు ఇద్దరు.

ఎక్కువ మంది హరిజనుల్ని పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్లుగా నియమించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. అయితే తగిన అర్హతలు గల అభ్యర్థులు లభించడం లేదు. అర్హతలలో హరిజనులకు కొన్ని మినహాయింపులు, సౌకర్యాలు కూడ కలిగించబడివున్నాయి. అట్టి కనీసపు అర్హతల నైనా వారు సంపాదించుకోవాలి. ట్రైనింగు కాలంలో వారికి స్టైఫండు ఇవ్వబడుతున్నది.

ఆయుర్వేద వైద్యకళాశాల

మంత్రి డాక్టర్ రాజన్:—మద్రాసులోని భారతీయ వైద్య కళాశాలకోసం, దానికి సంబంధించి వుండేహాస్పిటల్‌కోసం భవనాలనురు14,10,000ల ఖర్చుతో స్వయంగా నిర్మించడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

సుమారు 14 ఎకరాల నేలలో ఒక మూలికా వనాన్ని పెంచడానికి తీర్మానించింది.

మద్రాసు, మంగళూరు, తంజావూరు, ఏలూరు లలో గ్రామ వైద్యుల తర్ఫీతుకోసం శిక్షణకేంద్రాలను ప్రారంభించింది. అప్పుడే అందులో మొదటి జట్టుగా 165 మంది గ్రామ వైద్యులు తర్ఫీతు పొందారు.

విజయవాడలోని శ్రీ వెంకటేశ్వర ఆయుర్వేద కళాశాల, ధర్మవైద్యశాల సంఘానికి ఏటా రు. 1500 లు గ్రాంటును మంజూరు చేసింది.

రాష్ట్రంలో రోడ్లు

మంత్రి శ్రీ భక్తవత్సలం :- రాష్ట్రంలో 1950 జూలై మొదటి తేదీ నాటికి వున్న సిమెంట్ రోడ్ల పొడవు 150 మైళ్లు, అస్ఫాల్టు రోడ్ల పొడవు 626 మైళ్లు.

అందులో మద్రాసుకు ఉత్తర భాగంలో 84 మైళ్ల సిమెంటు రోడ్లు 73 మైళ్ల అస్ఫాల్టు రోడ్లు. మద్రాసుకు పడమర భాగంలో 66 మైళ్ల సిమెంటు రోడ్లు, 471 మైళ్ళ అస్ఫాల్టు రోడ్లు. మద్రాసుకు దక్షిణభాగంలో 50 మైళ్ల సిమెంటు రోడ్లు, 82 మైళ్ల అస్ఫాల్టు రోడ్లు.

ఇందులో సిమెంటురోడ్లే మొత్తంమీద పదుకైనవి. రాష్ట్రం అంతటిలో ఆ రోడ్లనుసమాన స్థాయికి తెచ్చెయ్యాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

మునిసిపాలిటీలలోని రోడ్లకు, ఆ మునిసిపాలిటీలు కొంత ఖర్చును భరిస్తే, సిమెంటు కాంక్రీటు పొయ్యడానికి ప్రభుత్వం పూనుకొంటుంది. రోడ్లకు సిమెంటు కాంక్రీటు పొయ్యడానికి ఆ రోడ్లపై వుండే రవాణారద్దీనిబట్టి ముందువెనుకలు నిర్ణయించబడతాయి.

ఒక్కమైలుకు సిమెంటు కాంక్రీటు పొయ్యడానికి, రోడ్డు వెడల్పునుబట్టి రు 50 వేల నుంచి రు 90 వేల వరకు ఖర్చవుతుంది.

స్టేట్‌లో వైద్యశాలలు

మంత్రి శ్రీ షెట్టి :- మద్రాసు స్టేట్‌లో మొత్తం 544 ఆయుర్వేద వైద్యశాలలు, 140 సిద్ధ వైద్యశాలలు, 22 యునాని వైద్యశాలలు వున్నాయి.

గ్రామవైద్యశాలలకు సహాయం చేసే నిమిత్తం 1949-50 లో ప్రభుత్వం ఖర్చుచేసిన డబ్బు రు. 2,10,595.

ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షలు

మంత్రి శ్రీ మాధవమీనన్ :- 1950 మార్చిలో జరిగిన ఎస్. ఎస్. ఎల్. సి. పరీక్షకు కూర్చున్న మొత్తం విద్యార్థుల సంఖ్య 62,018, అందులో 37,538 మంది కాలేజీ విద్యకు అర్హులు కారేదు.

ఎస్. ఎస్. ఎల్. సి. పద్ధతిలో స్కూలు ఫైనల్సుకు ప్రాముఖ్యతలేదు. కాలేజీలో చేరి చదవడానికి ఒకవిద్యార్థి అర్హుడా, కాడా అనేది మాత్రమే పరీక్షలో నిర్ణయించబడుతుంది. కొన్ని నిబంధనలనుబట్టి అట్టినిర్ణయం జరుగుతుంది. నిబంధనలను మించిన కొన్ని చిక్కు సందర్భాలలో, యూనివర్సిటీ మోడరేషన్ కమిటీలు తుది నిర్ణయించేస్తాయి. మోడరేషన్ కమిటీల నిబంధనలు ప్రతియేటా మారుతూ వుంటాయి.

ఇంగ్లీషులో కావలసిన మార్కులు రాని విద్యార్థులసంఖ్య చాల అధికం.

షెడ్యూల్డు ట్రైబులకు సౌకర్యాలు

మంత్రి శ్రీ పరమేశ్వరన్:- హరిజనుల విషయంలో లాగే ఎరుకల, సుగాలీ, మాజీ నేరస్థ జాతులు, దొమ్మర, పిచ్చిగుంట, నక్కల, పాముల బుడబుక్కల మొదలైన షెడ్యూల్డ్ ట్రైబుల విద్యార్థులకు 10 సంవత్సరాలవరకు పూర్తిజీతంమినహాయింపు సౌకర్యం కలిగించబడుతుంది.

"హరిజన క్రైస్తవు" లనే ఒకకులం వున్నదనడం సత్యంకాదు.

బనగానపల్లి తాలూకాలో పన్నుల తగ్గింపు

బనగానపల్లి తాలూకాలో సక్రమమైన సర్వే, సెటిల్‌మెంట్లు జరిగేవరకు ప్రాంతీయ రైతువారీ తాలూకాలంలోట్ల ననుసరించి భూములపై పన్నులు తగ్గించబడ వచ్చునని రెవిన్యూబోర్డు సలహా నిచ్చిందని. ఆ సలహాను ప్రభుత్వం ఆమోదించిందని శ్రీ ఎన్. వెంకటసుబ్బయ్యగారు అడిగిన ప్రశ్నకు జవాబుగా రెవిన్యూమంత్రి శ్రీ సీతారామ రెడ్డిగారు అన్నారు. ఈ పన్నులతగ్గింపువల్ల ఆ తాలూకా రైతులకు రు. 61,000 లాభం కలుగగలదన్నారు.

మెకార్థర్‌తో తన చర్చలు ప్రపంచశాంతి స్థాపనకు దోహదమివ్వగలవట

—ప్రెసిడెంట్ ట్రూమన్ ఆశాభావం

సెయింట్ లూయీ (మిస్సోరీ), అక్టోబర్ 12—

ఈ వారాంతాన జనరల్ మెకార్థర్‌తో తను జరపగల చర్చలు "ప్రపంచ శాంతికి" దోహద మీయగలవని ఆశిస్తున్నానని ప్రెసిడెంట్ ట్రూమన్ నిన్నరాత్రి ఇక్కడ ఉపన్యసిస్తూ పేర్కొన్నాడు. వీ రుభయుల సమావేశ స్థలం నేడు కూడా రహస్యంగానే వుంచబడింది. అయితే, పసిఫిక్‌లోని వేక్‌దీవిలో వీరి చర్చలు జరగవచ్చునని కొందరు వైట్‌హౌస్ అధికారులు గట్టి సూచనలు చేశారు.

పసిఫిక్‌లో జనరల్ మెకార్థర్‌ను కలుసుకోడానికై ప్రెసిడెంట్ ట్రూమన్ నేటిరాత్రి యిక్కడ నుంచి బయలుదేరాడు.

దూరప్రాచ్య సమస్యలన్నింటిమీద వీరు చర్చలు జరపగలరని భావించబడుతున్నది.

"కొరియా యుద్ధం తుదిఘట్టం గురించి చర్చించగలము" అని మంగళవారం నాడు ట్రూమన్ చేసిన ప్రకటనలో పేర్కొనబడింది. కాని, ఫార్మోజాపట్ల అమెరికన్ విధానం గురించి కూడా ట్రూమన్, మెకార్థర్‌లు చర్చించగలరని ఇక్కడ తలపోస్తున్నారు.

ప్రెసిడెంట్ ట్రూమన్‌కు, జనరల్ మెకార్థర్‌కు ఫార్మోజాపట్ల ఇదివరలో బహిరంగంగా అభిప్రాయభేదాలు కలిగాయి. చైనీస్ కమ్యూనిస్టులకు ఫార్మోజా వశం కాకుండా అమెరికా జోక్యం కలిగించుకోవాలని మెకార్థర్ వాదన చేశాడు.

ప్రెసిడెంటు ట్రూమన్ తన యిష్టానుసారం చేసే యెడల, చాంగ్-కై-షేక్ నేషనలిస్టు ప్రభుత్వాన్ని అమెరికా విడనాడడం సంభవమని వాషింగ్టన్‌లోని పరిశీలకులు తలపోస్తున్నారు.

ట్రూమన్, మెకార్థర్‌లు ఎక్కడ సమావేశం కాగలరో అతి రహస్యంగా వుంచబడి నప్పటికీ, వేక్ దీవిలో ఇది సంభవ మని కొందరు వైట్‌హౌస్ అధికారులు గట్టి సూచనలు చేశారు. హవాయి, హాంగ్‌కాంగ్‌ల మధ్య విమాన మార్గంలో వేక్ దీవి వుంది. గత యుద్ధంలో జపాన్‌వారికి ఇది దుర్గమ స్థావరం.

ప్రెసిడెంట్ ట్రూమన్ విమానం వెంట మరొక విమానంలో పత్రికావిలేకరులు, రేడియో విలేకరులు, ఫోటోగ్రాఫరులు మొత్తం 38 మంది వెళుతున్నారు.

ట్రూమన్, మెకార్థర్‌లు పసిఫిక్‌లో 45,000 టన్నుల బరువుగల "మిస్సోరీ" యుద్ధనౌకపై సమావేశం కావచ్చునని కూడా నేడు వాషింగ్టన్‌లోని పరిశీలకులు తలపోస్తున్నారు. వీరు వేక్ దీవిలో కలుసుకోవచ్చుననే సూచనలు తెలిసిన పిమ్మట, "మిస్సోరీ" యుద్ధనౌకమీద సమావేశమవుతారనే ఊహలు బయలుదేరాయి.

హవాయి దీవులకు వేకదీవి 2,000 మైళ్ళ పశ్చిమాన వుంది. వేక్ దీవిలో కొన్ని గుడిసెలుతప్ప మరేవీ లేవట. అందుచేత, ట్రూమన్ - మెకార్థర్ సమావేశస్థలానికి వెళుతున్న సుమారు 100 మందికి ఈ గుడిసెలు ఉపయోగపడజాలవు గనుక "మిస్సోరీ" నౌకమీద వీరు కలుసుకోగలరని ఊహించబడుతున్నది.

"మిస్సోరీ" నౌకమీద చర్చలు జరపడం ట్రూమన్‌కు, మెకార్థర్‌కు కూడా చాలా ఇష్టమట. ఎందుకంటే, 1945 సెప్టెంబర్ 2 వ తేదీన దానిమీదనే జపాన్‌వారి శరణాగతి పత్రంమీద మెకార్థర్ సంతకం చేశాడు. ప్రెసిడెంట్ ట్రూమన్ స్వగ్రామం గల రాష్ట్రం మిస్సోరీ. ఆ నౌకకు "మిస్సోరీ" పేరు వున్నందున, దానిపై సమావేశం కావడం ట్రూమన్‌కు యిష్టమట.

చర్చలనుగురించి మరికొన్ని ఊహలు

తన ప్రయాణానికి పూర్వం ప్రెసిడెంట్ ట్రూమన్ చేసిన ప్రకటననుగురించి పరిశీలకులు తర్జన భర్జన చేస్తూ, కొరియా యుద్ధం తుదిఘటం గురించిన సంపూర్ణ బాధ్యత మెకార్థర్‌పై కలదని ట్రూమన్ భావిస్తున్నాడని చెప్పారు. ముఖ్యంగా, సంయుక్త, స్వతంత్ర, ప్రజాస్వామిక కొరియా స్థాపన మెకార్థర్ విధులలో వొకటి అని ట్రూమన్ తలపోస్తున్నాడని అంటున్నారు.

కొరియా భావిపై ట్రూమన్ ఇదివరలో చేసిన ప్రకటనల ధోరణిని ఆయన తాజా ప్రకటన మార్పు చేస్తున్నది.

మెకార్థర్‌తో చర్చించగలనని ట్రూమన్ పేర్కొన్న సమస్యలు న్యూయార్క్‌లో మిత్రరాజ్య సమితివారు నిర్ణయించవలసినట్టివి. కొత్త కొరియా కమిషన్‌ను నియమించిన జనరల్ అసెంబ్లీలో ఈ సంగతి గతవారం సూచించబడింది.

జనరల్ మెకార్థర్‌తో ట్రూమన్ తన ప్రెసిడెంట్ హోదాతో చర్చలు జరుపుతాడా? మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం గల ఒక ముఖ్యరాజ్యం నాయకుడుగా చర్చలు జరుపుతాడా? లేక, అమెరికన్ సర్వసైన్యాధ్యక్షుని హోదాతో చర్చలు జరుపుతాడా? ఈ మూడు విషయాలను ట్రూమన్ ప్రకటన స్పష్టం చెయ్యలేదు.

దూరప్రాచ్య వ్యవహారాలపై ఇద్దరు అమెరికన్ నిపుణులు డాక్టర్ ఫిలిప్ జెస్సప్, డీన్ రస్క్‌లు ట్రూమన్ పరివారంలో వున్నారు. అందుచేత, మొత్తంమీద దూరప్రాచ్య వ్యవహారాల పరిష్కారం గురించి, జపాన్ శాంతి ఒడంబడిక గురించి ట్రూమన్, మెకార్థర్‌లు ఉభయులు చర్చించవచ్చునని వాషింగ్టన్‌లో ఊహిస్తున్నారు.

"జనరల్ మెకార్థర్ విధ్యుక్తధర్మానికి సంబంధించిన విషయాలనుగురించి ఆయనతో చర్చించగలను" అని ట్రూమన్ తన ప్రకటనలో పేర్కొనడంచేతను, రాజకీయ సమస్యలు మెకార్థర్ విధులకు సంబంధించినవి కాకపోడంచేతను వారుభయులు బహుశా యుద్ధతంత్ర సమస్యలను గురించి చర్చించగలరని కొందరంటున్నారు.

ఏమైనా, వారి సమావేశం ఫలితంగా నవంబర్ 7 వ తేదీన అమెరికన్ కాంగ్రెస్‌కు జరగగల ఎన్నికలలో డెమోక్రాట్‌లకు విజయం కలగగలదని రాజకీయ వర్గాలవారు తలపోస్తున్నారు. మెకార్థర్, ట్రూమన్‌లకు భేదాభిప్రాయాలు కలవంటూ రిపబ్లికన్‌లు ప్రచారం చెయ్యలేకుండా ఈ సమావేశం ఉపయోగపడగలదట.

ట్రూమన్‌కు మెకార్థర్ చెప్పగల విషయాలు

టోకియో, అక్టోబర్ 12—

కొరియాలో ఉత్తర కొరియన్‌లు వెనక్కి గెంటివెయ్యబడినట్లే, ఆసియా అంతటా కమ్యూనిస్టులను పారద్రోలడానికి మిత్రరాజ్యాలు సైనిక చర్యలను జరపాలని జనరల్ మెకార్థర్ ట్రూమన్‌కు చెప్పగలడని నేడు విశ్వసనీయ వర్గాలద్వారా యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేకరికి తెలియవచ్చింది.

మెకార్థర్ ఇంకా క్రింది విషయాలను పేర్కొనగలడట:

"మిత్రరాజ్యసమితి పోలీసుదళం స్థాపనకు అమెరికా దారితీయాలి. శాంతిరక్షణకు అవసరమైన సందర్భాలలో ఈ పోలీసుదళం వినియోగించబడగలదని భావిలో దురాక్రమణ జరపదలచిన వారికి మిత్రరాజ్యసమితి వెంటనే హెచ్చరిక చెయ్యాలి."

ట్రూమన్‌తో విదేశాంగమంత్రి డీన్ అచిసన్ రావడంలేదని మెకార్థర్ నిరుత్సాహపడ్డాడట.

ప్రెసిడెంట్ ట్రూమన్ అమెరికన్ సర్వసైన్యాధ్యక్షుడు కూడా. అందుచేత, తన పై అధికారి సమావేశం జరపడానికి రమ్మని ఆజ్ఞాపించాడు గనుక మెకార్థర్ వెళుతున్నాడట.

ఫార్మోజా భావి విషయమై ట్రూమన్ అడిగితేనేగాని మెకార్థర్ తన అభిప్రాయాలను చెప్పడు. అయితే, ట్రూమన్ అడగగల ప్రశ్నలకన్నింటికీ మెకార్థర్ సంపూర్ణంగా, నిస్సంకోచంగా ప్రత్యుత్తర మీయగలడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ అవకాశం యిచ్చినట్లయితే మెకార్థర్ ఈ క్రింది విషయాలను ముఖ్యంగా చెప్పగలడట:

(1) ప్రపంచ శాంతి రక్షణకు యూరప్ ఎంత ముఖ్యమో ఆసియా కూడా అంత ముఖ్యం. ప్రపంచ సమస్యల సందర్భంగా ఆసియా ప్రాధాన్యం అంతకంతకు హెచ్చుతున్నది.

(2) ఇంతవరకు కమ్యూనిస్టుల ప్రాబల్యంలో పడని ఫార్మోజా, ఇండో-చైనా మున్నగు దేశాల రక్షణకు ఏదో ఒక చర్య తీసుకోక తప్పదు.

(3) ఆసియాకు నాయకత్వం వహించవలసిన విధి అమెరికాపై కలదు. అమెరికా ఈ నాయకత్వాన్ని వహించకపోతే దుష్ఫలితాలు రాగలవు. అప్పుడు అమెరికా శక్తి సామర్థ్యాలను ప్రపంచం శంకించగలదు.

(4) అనేక ఆసియారాజ్యాలు ప్రజాస్వామిక రాజ్యాల పక్షాన వుండడానికి అభిలషిస్తున్నాయి. అయితే, వాటిస్వాతంత్ర్యాన్ని కాపాడగలమంటూ హామీ వుండాలి.

ఆసియాపట్ల అమెరికా భావి విధానంపై ఈ సంభాషణల ఫలితం గట్టిగా పనిచేయగలదని ఇక్కడి రాజకీయ వర్గాలవారు తలపోస్తున్నారు.

ఫిలిప్పీన్స్ ఆహ్వానానికి ట్రూమన్ నిరాకరణ

మనిలా, అక్టోబర్ 12—

జనరల్ మెకార్థర్‌తో సమావేశం జరపడానికి పసిఫిక్‌కు వచ్చినప్పుడు ఫిలిప్పీన్స్‌ను దర్శించవలసిందని ప్రెసిడెంటు క్విరినో పంపిన ఆహ్వానాన్ని ప్రెసిడెంట్ ట్రూమన్ స్వీకరించలేదు.

ప్రెసిడెంట్ క్విరినోకు పత్రికల శాఖా ప్రతినిధి నేటిరాత్రి పై విషయాన్ని వెల్లడించాడు. "ఫిలిప్పీన్స్‌కు రావడంకంటె ట్రూమన్‌కు అమెరికాలో ముఖ్యమైన పనులున్నాయి" అని అతడన్నాడు.

నెహ్రూతో ట్రూమన్ సమావేశం జరపాలని లాటిమోర్ పునరుద్ఘాటన

షినెక్‌టాడీ (న్యూయార్క్), అక్టోబర్ 10—

ఇండియావెళ్లి పండిట్ నెహ్రూతో ప్రెసిడెంట్ ట్రూమన్ సమావేశం జరపాలని దూరప్రాచ్య వ్యవహారాల నిపుణుడు ఓవెన్ లాటిమోర్ తిరిగి సూచించాడు. "నెహ్రూతో ట్రూమన్ సమావేశం జరపడంవలన, ఆసియా [illegible]లను గురించి అమెరికా అత్యంత శ్రద్ధ వహిస్తున్నదనే అభిప్రాయాన్ని కలిగించగలము" అని కూడా నిన్న రాత్రి ఇక్కడ ఉపన్యసిస్తూ లాటిమోర్ అన్నాడు.

ధరలలో మరొకమారు తగ్గింపు

భోజనపు పళ్లెములు, సాదా పళ్లెములు ధరలు 1—9—1950 నుండి తగ్గింపబడినది.

మెరుగు గ్యారంటీ ఇవ్వబడును

స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రలు



ప్రతి ఇంటికి, హోటలుకు, హాస్టలుకూ హాస్పిటలుకు ఫలహారశాలకు కావలసిన పూర్తిసామగ్రి.

మిక్కిలి అందమైనవి, అయినా సరసమైనవి, ఆరోగ్యకరమైనవి. ఎక్కువ కాలము మన్నును.

ఆంధ్ర జిల్లాలకు ఏజెంట్లు:-

శ్రీ ప్రభు ఏజెంసీస్.

కాంపేట, రాజమండ్రి.

టెండరు నోటీసు

ది 10-12-50 మొదలు 31-3-51 వరకు, లేక పట్టణంలోనికి విద్యుత్ దీపములు వచ్చేవరకు, ఏది ముందైన అంతవర్కు 30, లేక ఎక్కువ స్థలములలో పెట్రోమేక్సులైట్లతో యీ పట్టణంలో దీపములు వెలిగించుటకు ది. 3-11-1950 మధ్యాహ్నం 4 గంటలవర్కు కమీషనరుగారిచే సీల్డు టెండర్లు తీసుకొనబడును. ఆ లైట్లకు అయ్యే స్పిరిటు, లైట్ల ఖరీదు, లైట్ల మరామత్తులు వగైరా అన్నియు టెండరరే భరించవలయును. లైటింగు స్తంభములు, కిరసనాయిలు మాత్రమే మునిసిపాలిటీ సప్లయి చేయును. లైటింగు విధానములో తెలియపర్చిన ప్రకారం ఆ రోజులలో, ఆ గంటలలో లైటింగు యుండ తీరవలయును. ఇతర విషయములు మున్సిపల్ ఆఫీసునుండి తెలిసికొనవలయును. వచ్చిన టెండర్లు ది. 3.11.50 వ మధ్యాహ్నం 4-30 గంటలకు ఇక్కడకు వచ్చిన కంట్రాక్టర్ల సమక్షమున తెరువబడును.

మున్సిపల్ ఆఫీసు. పాలకొల్లు. 7-10-50. — జి. నాగరత్నం, కమీషనర్.

రాజస్థాన్ శరణార్థుల సహాయనిధి కొరకై శోభనాచల వారి

లక్షమ్మ కథ

వెల్లతులో తేదీ. 15-10-50. ఉదయం 10 గంటలకు ప్రదర్శింపబడును.

వసుధైక ప్రభుత్వ స్థాపనావశ్యకత్వం

కోపెన్‌హేగన్‌లో మిస్టర్ చర్చిల్ వివరణ

కోపెన్‌హేగన్, అక్టోబర్ 11—

మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్ నేడిక్కడ ఉపన్యసిస్తూ వసుధైక ప్రభుత్వం త్వరితగతిని సంస్థాపించబడాలని, దానికి సోవియెట్ యూనియన్ ఒక మూలస్తంభంగా వుండాలని ఉద్బోధించాడు.

మిస్టర్ చర్చిల్ రెండురోజుల క్రిందట ఇక్కడకు వచ్చాడు. ఇక్కడనుంచి నేడు బయలుదేరే ముందు ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ, ఆయన ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నాడు:

"సాధ్యమైనంత శీఘ్రంగా వసుధైకప్రభుత్వం స్థాపించబడితే తప్ప, ప్రపంచశాంతి భద్రతలు రక్షించబడి, మానవకోటి అభ్యుదయం పొందగలడం సందేహాస్పదమే.

"అమెరికా, రష్యా, బ్రిటిష్ కామన్‌వెల్తు, సమైక్య యూరప్ ప్రపంచశాంతి మందిరానికి నాలుగు మూలస్తంభాలుగా నిలువగలవు."

ఫ్రాన్స్ పునరాయుధధారణకు చెందిన ఆర్థిక సమస్యలపై చర్చ

న్యూయార్క్, అక్టోబర్ 11—

ఫ్రాన్సు ఆయుధ పునర్ధారణకు సంబంధించిన సమస్య ఆర్థిక సమస్యలను గురించి చర్చించడం నిమిత్తం ఫ్రెంచిప్రభుత్వ రక్షణమంత్రి ముష్యూర్ జూలెస్ మోష్ వాషింగ్టన్‌కు బయలుదేరివెడుతూ నేడు ఇక్కడకు వచ్చాడు.

రేపటినుంచి వాషింగ్టన్‌లో ప్రారంభమయ్యే ఈ చర్చలలో ఫ్రెంచి రక్షణ ఆర్థికశాఖామంత్రులు అమెరికన్ విదేశాంగ, రక్షణ కోశాంగమంత్రులు పాల్గొంటారు.

'తన ధోరణిని మార్చుకొన్నట్లు రష్యా ముందు నిరూపించాలి'

అగ్రరాజ్యపంచకం మధ్య చర్చను ప్రతిపాదించిన విషిన్‌స్కీకి బ్రిటిష్ ప్రతినిధి జవాబు

లేక్‌సక్సెస్, అక్టోబరు 12—

అగ్రరాజ్యాలతో రష్యా సంప్రతించగోరే పక్షంలో తన పూర్వపు వైఖరిని మార్చుకొన్నట్లు ఏదో ఒక విధంగా నిరూపించవలెనని బ్రిటిష్ ఉప విదేశాంగమంత్రి మిస్టర్ కెన్నెత్ యంగర్ నేడు మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘసమావేశంలో పేర్కొన్నాడు.

అంతర్జాతీయ శాంతిభద్రతల రక్షణ సమస్యను గురించి చర్చించడంనిమిత్తం అయిదు అగ్రరాజ్యాలు సమాలోచనలు జరపాలంటూ సోవియెట్ విదేశాంగమంత్రి ముష్యూర్ విషిన్‌స్కీ నిన్న చేసిన ప్రతిపాదనకు సమాధానంగానే మిస్టర్ యంగర్ పైన పేర్కొన్న సూచన చేశాడు.

దురాక్రమణ నెదుర్కొనడంలో భద్రతాసంఘం "వీటో" ప్రయోగం మూలంగా తగు చర్యలు తీసుకొనడానికి అవకాశంలేని పరిస్థితిలో జనరల్ అసెంబ్లీ అధికారాలను వినియోగించుకొనడానికి ఏడు రాజ్యాలు సూచించిన పథకానికి వ్యతిరేకంగానే ముష్యూర్ విషిన్‌స్కీ ఈ ప్రతిపాదన చేసినట్లు భావించబడుతున్నది.

మిస్టర్ యంగర్ ఈ సందర్భంలో ఇంకా ఇలా అన్నాడు:

"విభేదాలను తొలగించుకొనడం నిమిత్తం చిత్తశుద్ధితో వ్యవహరిస్తున్నట్లుగా సోవియెట్ ప్రతినిధి ఏదో ఒక విధంగా నిరూపించడం అవసరమని నేను భావిస్తున్నాను.

"సంప్రతింపులు ఇదివరకటి ధోరణిలోనే సభ కోవని మేము భావించదగు నిదర్శనను చూపవలసినదిగా సోవియెట్ ప్రతినిధిని కోరడానికి మాకు అధికారమున్నది."

ఏడు రాజ్యాల ప్రణాళిక మిత్రరాజ్యసమితి ప్రధాన లక్ష్యమైన అయిదు అగ్రరాజ్యాల ఏకీభావ సూత్రాన్ని విఫలం చేసిందని, విషిన్‌స్కీ వలెనే శాంతి రక్షణకు పరిశీలక సంఘాలు నియమించాలన్న సూచనను తాను సమర్థిస్తానని యుక్రెయిన్ ప్రతినిధి ప్రొఫెసర్ ఏ. ఎం. బారానోవస్కీ అన్నాడు.

ఏడు రాజ్యాల ప్రణాళికను తాము సమర్థిస్తున్నామని బొలీవియా, మెక్సికో, వెనిజులాల ప్రతినిధులు ప్రకటించారు.

భద్రతా సంఘం అధికారాన్ని తగ్గించి, మిత్రరాజ్య సమితిలో కొన్ని రాజ్యాలకు ప్రాబల్యం సంఘటించడానికి మాత్రమే ఈ తీర్మానం నిర్దేశించబడిందని బైలో రష్యన్ ప్రతినిధి ముష్యూర్ కిజ్మా కిస్సిలేవ్ అన్నాడు.

శాంతి పరిరక్షణకు పరిశీలకులను నియమించాలనే సూచనను తానుకూడా సమర్థిస్తానన్నాడు.

సమావేశం రాత్రి ఎనిమిదిగంటలకు వాయిదావేయబడింది.

కొమింటాంగ్ ప్రభుత్వ ప్రతినిధికి ఉద్వాసన

రష్యా ప్రయత్నం వైఫల్యం

కొరియా సముద్ధరణ సమస్యపై ఆర్థిక సంఘంలో చర్చ

లేక్‌సక్సెస్, అక్టోబర్ 12—

నేడిక్కడ మిత్రరాజ్యసమితి ఆర్థిక సాంఘిక వ్యవహారాల సంఘ సమావేశంలో ఆ సంఘంలో నేషనలిస్టు చైనా ప్రాతినిధ్యానికి స్వస్తి చెప్పబడాలని కోరుతూ సోవియెట్ రష్యా ప్రతిపాదించిన తీర్మానం వీగిపోయింది. ఈ తీర్మానాన్ని బ్రిటన్ బలపరచింది కూడా.

యుద్ధబాధితులైన కొరియా ప్రజానీకానికి అందజేయవలసిన సహాయాన్ని గురించి చర్చించే నిమిత్తం ప్రస్తుతం ఈ సమావేశం జరుగుతున్నది.

సోవియెట్ తీర్మానానికి వ్యతిరేకంగా 11 వోట్లు అనుకూలంగా ఏడువోట్లు మాత్రమే వచ్చాయి.

మిత్రరాజ్యసమితి శాఖా సంఘాలలో నేషనలిస్టు చైనా ప్రతినిధికి ఉద్వాసన చెప్పించడానికి ప్రతిపాదించబడిన సోవియెట్ తీర్మానం వోడించబడినప్పుడల్లా ఆ సంఘ సమావేశంనుంచి సోవియెట్ ప్రతినిధి నిరసన సూచకంగా లేచి వెళ్లిపోవడం పరిపాటి. అయితే తన తీర్మానం వీగిపోయినప్పటికీ నేటి సమావేశంనుంచి మాత్రం సోవియెట్ ప్రతినిధి వెళ్లిపోలేదు.

నేటి సోవియెట్ తీర్మానాన్ని ఇండియా, పాకిస్థాన్, బ్రిటన్, డెన్మార్క్, పోలెండ్, చెకోస్లొవాకియాలు సమర్థించాయి.

కమ్యూనిస్టు చైనా ప్రతినిధిని ఆహ్వానించాలని ప్రతిపాదిస్తున్న సోవియెట్ తీర్మానంలోని రెండవ భాగంపై వోటింగు తీసుకొనగా దానికి వ్యతిరేకంగా 11 వోట్లు, అనుకూలంగా ఆరువోట్లు మాత్రమే వచ్చాయి. డెన్మార్క్ తటస్థ్యం వహించింది.

పిమ్మట, మిత్రరాజ్య సమితి సెక్రెటరీ-జనరల్‌కు ఆంతరంగిక ప్రతినిధిగా మూడుమాసాల పాటు కొరియాలో పరిస్థితులను పరిశీలించి వచ్చిన కర్నల్ ఆల్‌ఫ్రెడ్ కాట్జిన్ అక్కడ జరిగిన దారుణ విధ్వంసాన్ని, అచ్చటి ప్రజానీకానికి ప్రస్తుతం అవసరమైన ఆహారాది సహాయ స్వరూపాన్ని గురించి సభవారికి స్వయంగా నివేదించాడు.

కొరియా ప్రజానీకానికి సత్వరంగా సహాయం అందజేయబడవలసివున్నందున ఈ విషయమై సమైక్య సైనిక ప్రధాన కార్యాలయానికి సమర్పించబడిన సహాయ ప్రణాళికను ప్రాతిపదికగా ఆమోదించవలసిందిగా ఆయన సిఫారసు చేశాడు.

కొరియా పునరుద్ధరణ కార్యక్రమ వ్యవహర్త

శ్రీ రామస్వామి మొదలియార్ నియామకం సంభవమట

లేక్‌సక్సెస్, అక్టోబర్ 12—

మిత్రరాజ్య సమితి అమలు జరపగల కొరియా పునరుద్ధరణ కార్యక్రమానికి వ్యవహర్తగా నియమించబడడానికి "మిక్కిలి అర్హులు"గా పరిగణించబడుతున్నవారిలో శ్రీ ఎ. రామస్వామి మొదలియార్ పేరు ఆర్థిక సాంఘిక సమస్యల సంఘ ప్రతినిధివర్గాలలో విశేషంగా వినబడుతున్నదని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు.

శ్రీ రామస్వామి మొదలియార్ ఈ సంఘానికి ప్రస్తుతం ఉపాధ్యక్షుడుగాపనిచేస్తున్నాడు. విస్తృతం చేయబడిన సాంకేతిక సహాయ సంస్థకు డైరెక్టర్ జనరల్ పదవిని స్వీకరించవలసిందిగా మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వేలీ ఇటీవలనే శ్రీ రామస్వామి మొదలియార్‌ను కోరగా స్వీకరించజాలనని ఆయన తెలియజేసిన సంగతి పాఠకులకు విదితమే.

కొరియా పునరుద్ధరణ కార్యక్రమ వ్యవహర్తగా శ్రీ రామస్వామిమొదలియారే నియమించబడాలని గట్టిగా సూచిస్తున్నవారిలో ఆర్థిక సాంఘిక

(మిగతా 2 వ పేజీలో)

బొంబాయి సమ్మెదార్లపై పోలీసుల తుపాకి కాల్పులు

—ఇద్దరి మరణం: 20 మందికి గాయాలు

(మన విలేకరి) బొంబాయి, అక్టోబర్ 12—

అపెలెట్ ట్రిబ్యునల్ తీర్పుకు వ్యతిరేకంగా పరేల్ జక్షన్‌లో ప్రదర్శనాలు చేస్తున్న కొంతమంది కార్మికులను చెదరగొట్టడంకోసం ఒక పోలీసు ఉద్యోగి జరిపిన రివాల్వరు కాల్పుల ఫలితంగా ఇద్దరు మరణించారు.

ఈ తుపాకి కాల్పులు, లాఠీదెబ్బలు, బాష్పవాయు ప్రయోగంవల్ల 20 మంది గాయపడ్డారు. ఈ సందర్భంలో పదిమందికి మించి అరెస్టుచేయబడ్డారు. మొత్తంమీద పోలీసులు పదిసార్లు కాల్చారు.

ఇక్కడినుంచి కార్మికులను తరిమివెయ్యడం కోసం పోలీసులు పెక్కుసార్లు లాఠీఛార్జీ చేశారు. 30 సార్లు బాష్పవాయుప్రయోగం చేయవలసి వచ్చింది. అక్కడ గుమికూడుతున్న గుంపులను బెదరించి చెదరగొట్టడంకోసం పోలీసులు నాలుగైదుసార్లు గాలిలోకి తుపాకులు ప్రేల్చారు.

సాయంత్రం అయిదు గంటలనుంచి రాత్రి చాలా ప్రొద్దుపోయేవరకు పరేల్ జంక్షన్ వాతావరణమంతా ఉద్రిక్తంగా ఉంది. ఈ వీధి వీధిఅంతా పోలీసు బందోబస్తుతో నిండిపోయింది. అక్కడక్కడ బ్రహ్మాండంగా నినాదాలు చేస్తున్న కార్మికులను చెదరగొట్టడంకోసం పోలీసులు నాలుగు ప్రక్కలా రోడ్లమీదకు బాష్పవాయువు బాంబులను చాలాదూరంవరకు ప్రేల్చారు.

పరేల్‌లోని కమ్‌గార్ మైదానంలో ఎవ్వరూ సభలు, ప్రదర్శనలు జరుపరాదని బొంబాయి ప్రభుత్వం నిషేధాజ్ఞను విధించింది. ఈనిషేధాజ్ఞను ట్రిబ్యునల్ తీర్పుకు వ్యతిరేకంగా సోషలిస్టులు ఉల్లంఘించగలరని ప్రకటించబడడంతో ఈ ప్రాంతానికి లారీలనిండుగా పోలీసులు హుటాహుటిగా వచ్చిపడ్డారు. మధ్యాహ్నం మూడు గంటలనుంచే పోలీసు బందోబస్తు తీవ్రతరమైంది.

సోషలిస్టులు ప్రకటించిన వేళకుముందే సాయుధులైన పోలీసులు మైదానాన్ని స్వాధీనం చేసుకొని, చెదురుచెదురుగా ఆ ప్రాంతాలకు వచ్చే కార్మికులను ఎప్పటికప్పుడు తరిమివేశారు. ఈగుంపులు మైదానంలోని ముఖ్యరహదారిద్వారా వెళ్లారు. ఇది మైదానానికి 50 గజాలదూరంలో ఉన్నది. అక్కడనుంచి దోవను పోయేట్రాములు, బస్సులమీద రాళ్లు విసరడం ప్రారంభించారు. ఈ విధంగా వారు విసిరిన కొన్ని రాళ్లు, గుండు సూదులతో నింపబడిన ఒక నాటుబాంబు పోలీసుల మధ్యకు విసరబడింది. పోలీసులు లాఠీఛార్జీ చేసినా, బాష్పవాయువును ప్రయోగించినా గుంపులు కదలక పోయేసరికి పోలీసులు ప్రజలను భయపెట్టడం కోసం గాలిలోకి ఆరుసార్లు కాల్పులు సాగించారు.

గుంపులను చెదరగొట్టడానికి ప్రజలమధ్యకు వెళ్ళిన ఒక పోలీసు ఉద్యోగి ఆత్మరక్షణకోసం ఒకసారి రివాల్వర్‌ను ప్రేల్చాడు. ఈ సందర్భంలో ఇద్దరికి రివాల్వర్ గాయాలు తగిలాయి. ఆ తరువాత వారు మరణించారు. ఈ సంఘటనల ఫలితంగా 12 మంది పోలీసులతోసహా మొత్తం 20 మంది గాయపడ్డారు.

మూడుగంటల తరువాత ఈ ప్రాంతంలో శాంతిభద్రతలు నెలకొల్పబడినవి. ఎట్టి దుస్సంఘటనలు జరుగకుండా నివారించడం కోసం పోలీసులు రాత్రి పదిగంటల తరువాత కూడా తమ స్థానాలలో ఉండనే ఉన్నారు.

సోషలిస్టు నాయకుని ఖండన

సోషలిస్టు మిల్లు మాజ్‌దూర్ సభ కార్యదర్శి శ్రీ రాజా కులకర్ణి నేడు క్రింది ప్రకటన చేశారు:

మహాసభ వాలంటీర్లు అపిలెట్ ట్రిబ్యునల్ తీర్పుకు వ్యతిరేకంగా కమ్‌గార్ మైదానంలో సభలపై విధించబడిన నిషేధాజ్ఞను ధిక్కరించారు. ఈ సందర్భంలో అక్కడ గుమిగూడిన గుంపులను చెదరగొట్టే ప్రయత్నంలో పోలీసు ఉద్యోగులు అకారణంగా కాల్పులు సాగించారు.

ఇతర పద్ధతులు అనేకం ఉండగా పోలీసులు తుపాకికాల్పులవంటి కిరాతకపు పద్ధతులను అవలంబించడం శోచనీయం. ఈ కాల్పుల ఫలితంగా ఒక అమాయకుడైన కార్మికుడు మరణించాడు. దోవను పోయే ఒక యువకుడు మరణించాడు. ఇది నిజంగా శోచనీయం."

కమ్యూనిస్టుల మద్దతు

బొంబాయి, అక్టోబరు 12—

గత రెండు మాసాలుగా జరుగుతున్న బట్టల

(మిగతా 2 వ పేజీలో)

అతి త్వరలో వస్తూంది!

టి.యన్.టి. వారి

అదృష్టదీపుడు

సూర్యకుమారి... పద్మ.. శర్మ

ముక్కామల.. సీత... చిట్టి..

కుటుంబరావు..

నటించినది

డైరెక్టర్ ఎస్. సౌందరరాజన్

విజయదశమికి ఆంధ్ర & దత్తమండలాలలో విడుదల

See it on DEEPAVALI DAY

THE SEASONS GREATEST BOX OFFICE HIT

it has music to delight you drama to entertain you Romance to thrill you

ARKAYS PICTURES

DEVAMANOHARI

STARRING: P.BHANUMATHI HONNAPPA BAGAVATHAR B.S.SAROJA KALI.N.RATNAM

★ ఆర్కేస్ పిక్చర్సు "దేవమనోహరి" ★

★ పి. భానుమతి ★ బి. యస్. సరోజ ★ సి. హొన్నప్ప భాగవతర్ నటించినది

పూర్ణా పిక్చరువారి విడుదల





R. GOR. 14-485 TL.



రు. 10/- లు రొఖము డిపాజిటు చెల్లించగల ఏజెంట్లు కావలెను. ఏజంట్లు: శ్రీ ఊ. పి. ఎస్. బానక్, పి. బి. నెం. 519 మదరాసు. శ్రీ బి. ఎమ్. సామి. 344, వంటిపేరి. మైసూరు.



CBP. 15-118 TL.

చెన్నపురి

మద్రాస్, అక్టోబర్ 12—

మద్రాను మహాజనసభలో (మౌంటురోడ్డు) హిందీ కాలేజీ కోర్సుకు అక్టోబర్ 14 వ తేదీ సాయంకాలం ఆరుగంటలకు శ్రీ హరిహరశర్మగారు ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీ మునగాల పట్టాభిరామయ్యగారు (ఎమ్. ఎల్. ఏ). శ్రీ వేదరత్నం పిళ్లె ప్రభృతులు ఉపన్యసిస్తారు.

• • •

రు 1-12-0 కు అమ్మవలసిన ధోవతులను రెండేసి రూపాయలకు అమ్మిన నేరానికి హెచ్. రహీమతుల్లా అనే అతనికి మూడవ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు 500 రూపాయల జరిమానావిధించాడు.

• • •

సింగపూర్‌నుంచి ఓడలో నిన్నసాయంకాలం మద్రానువచ్చిన నారాయణఅయ్యర్ అనే ఎర్నాకులం నివాసి హార్బర్‌నుంచి బైటకు రాకమునుపే మరణించాడు. ఓడ దిగుతున్నప్పుడే అతడు చాలా నీరసంగా వున్నాడని, కస్టమ్స్ అధికారుల పరీశీలనానంతరం ఒకటి రెండు సారులు దోకు వచ్చి కస్టమ్స్ షెడ్‌లో పడిపోయినాడని తిరిగి స్పృహ రాలేదని తెలుస్తున్నది.

• • •

త్యాగరాయనగర్ యువజన సంఘం గాంధి పురంలో నడుపనున్న వయోజన రాత్రిపాఠశాలకు క్రిందటి మంగళవారంరాత్రి 8-30 గంటలకు శ్రీ బి. ఎస్. మూర్తిగారు ప్రారంభోత్సవంచేశారు. ప్రజలు విద్యావంతులు కావిదే ప్రజాస్వామ్యం వర్థిల్లజాలదని, వెనుకబడిన తరగతులు శీఘ్రగతిని విద్యార్జన చేయడానికి ప్రభుత్వం సకల సదుపాయాలు కలుగచేయాలని మూర్తిగారు వక్కాణించారు. తదుపరిపాఠశాలలో చేరిన 30 మంది యువజనులకు పలకా బలపములు పంచిపెట్టారు.

లొంగిపోగా, జైలులో వుంచిన కమ్యూనిస్టు ఆకస్మిక మరణం

మద్రాసు, అక్టోబర్ 13—

గత మాసంలో పోలీసు కమీషనర్ శ్రీ ఎ. వి. పాత్రోకు లొంగిపోయిన గుంటూరు జిల్లా కమ్యూనిస్టు శ్రీపతి పండితారాధ్యుల మల్లిఖార్జున శర్మ (ఈమని) గుంటూరులోని స్పెషల్ పోలీసు క్యాంపులో వుంచబడిన పిమ్మట ఆకస్మాత్తుగా మరణించినాడని తెలుస్తున్నది.

మద్రాసునుంచి ఆయనను గుంటూరు తీసుకొని వెళ్లి, ముందు వదలివేసి, తిరిగి మళ్లీ అరెస్టుచేసి గుంటూరులోని స్పెషల్ క్యాంపు జెయిలుకు తీసుకొని వెళ్లినారని, అక్కడి నుంచి గుంటూరు ఆసుపత్రికి తీసుకొని వచ్చినారని, అక్కడ ఆయన మరణించగా, అప్పుడే సహన సంస్కారాలనుకూడా పోలీసువారే జరిపి, అంతా పూర్తిఅయినాక ఆ సంగతి ఆయన బంధువులకు తెలియజేసినారని తెలుస్తున్నది.

జైళ్ల సంస్కరణ మహాసభ

మద్రాసు, అక్టోబర్ 13—

చెన్నరాష్ట్ర జైళ్ల పరిశీలకుల సంఘంవారు నవంబర్ నాలుగవ, ఐదవ తేదీలలో చెన్నపురిలో "జైళ్ల సంస్కరణ మహాసభ" జరపడానికి నిశ్చయించారు. శ్రీ మాగంటి బాపినీడుగారి అధ్యక్షతను జరుగనున్న ఈ సభలో ప్రభుత్వంచే నియమించబడిన జైళ్ల సంస్కరణల సంఘం జారీ చేసిన ప్రశ్నావళిపై ప్రధానంగా చర్చ సాగించబడగలదని తెలుస్తున్నది.

బ్యారన్ రేకుల సప్లయి

నవంబర్ ఆఖరులోగా పర్మిట్లు యివ్వడానికి సరుకుల కంట్రోల్ డైరెక్టర్ అంగీకారం

మద్రాసు, అక్టోబర్ 11—

సర్కారు జిల్లాలలో ఈ సంవత్సరం అదనంగా కావలసిన బ్యారన్ రేకులు రైతులకు సకాలంలో సరఫరా చేసే విషయమై అఖిలభారత పొగాకు ఉత్పత్తిదారుల సంఘకార్యదర్శి శ్రీ బాదిన సుబ్బారావుగారు ఇటీవల మద్రాసు ప్రభుత్వ కంట్రోల్డు కమోడిటీస్ డైరెక్టర్ శ్రీ శివరామన్ గారిని వారి కార్యాలయంలో కలుసుకొని చర్చించారు. ఈ చర్చలలో తూర్పుగోదావరి జిల్లా పొగాకు రైతుల సహకార సంఘాధ్యక్షులు శ్రీ వీరుకొండ రామారావుగారు కూడా పాల్గొన్నారు.

వివిధ జిల్లాలనుంచి రైతులు పంపుకొన్న దరఖాస్తులకు రేకులు తప్పకుండా సరఫరా చేయవలసిందిగా కేంద్రప్రభుత్వం పంపిన ఉత్తరువు ననుసరించి దరఖాస్తులన్నీ ఆయాప్రాంతీయ కోల్ యిన్స్పెక్టర్లకు పరిశీలన నిమిత్తం పంపినామని డైరెక్టర్ శ్రీ శివరామన్‌గారు చెప్పారు. చురుకుగా కార్యక్రమం ముగించవలసిందిగా క్రింది ఉద్యోగులకు ఉత్తరువులు పంపుతామని కూడా చెప్పారు.

బ్యారనులు కట్టడం నిమిత్తం కేంద్రప్రభుత్వం వారిచ్చిన 500 టన్నులున్నూ, వ్యవసాయశాఖ వారి కోటానుంచి బ్యారన్‌లకొరకు ప్రత్యేకించబడిన 2,000 టన్నులున్నూ నవంబర్ ఆఖరుకల్లా రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, ఒంగోలు కేంద్రములకు చేర్పించాలనీ, దరఖాస్తులను పరిశీలించి అవసరమైన రైతులకు పర్మిట్లు యివ్వడంకూడా నవంబర్‌లోగానే పూర్తికావాలనీ శ్రీ సుబ్బారావుగారు కోరారు.

మొత్తం కోటాలో రెండువంతులు తెల్లరేకులు, ఒకవంతువల్ల సాదారేకులు కావలసివుంటుందని సూచించగా డైరెక్టర్‌గారు అంగీకరించి ఆ విధంగానే ఇండెంటు పంపిస్తామన్నారు.

రైతులు కొత్తబ్యారను పూర్తిచేసి గ్రామాధికారి లేక పంచాయితీబోర్డు అధ్యక్షునితో సర్టిఫై చేయించి కోల్ ఇన్‌స్పెక్టర్‌కు వ్రాతపూర్వకంగా తెలిపితే వారంరోజులలోగా బొగ్గుకార్డు యివ్వబడగలదని చెప్పారు.

ఆగ్రా రిటైర్డ్ అడిషనల్ కమీషనర్ శ్రీ రాం కిషోర్ సింగ్ ఈ నెల 8 వ తేదీన ఆయన నౌకరుచే పొడిచి చంపివేయబడ్డాడని బెనారస్ వార్త.

అమ్మకం పన్ను అప్పీలు కోర్టు

సవరణ బిల్లులో ప్రతిపాదించబడగలదని అసెంబ్లీలో శ్రీ గోపాలరెడ్డిగారి ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 12—

వచ్చే నెలలో జరిగే అసెంబ్లీ సమావేశంలో అమ్మకపన్ను చట్టానికి పది, పన్నెండు సవరణలవరకు ప్రతిపాదించదలచివున్నామనీ, అప్పుడు మాంసం దుకాణాలను, పాలవర్తకాన్ని అమ్మకంపన్నునుంచి మినహాయించే విషయం ఆలోచించబడగలదని, అమ్మకంపన్ను నేరాల అప్పీలుకు ఒక ప్రత్యేక న్యాయస్థానాన్ని ఏర్పాటుచేసే విషయంకూడా అప్పుడే ఎత్తుకోబడగలదని ఆర్థిక శాఖామంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేడు అసెంబ్లీలో 1950-51 సప్లిమెంటరీ బడ్జెట్ ప్రతిపాదనపై జరిగిన చర్చకు సమాధానం చెపుతూ వెల్లడించారు.

ఈ సప్లిమెంటరీ బడ్జెట్‌పై చర్చకు ఇంకా ఎక్కువకాలాన్ని ప్రత్యేకించలేకపోయినందుకు విచారాన్ని తెలుపుతూ, అసలు సప్లిమెంటరీ బడ్జెట్‌పై శాసనసభలో చర్చ జరగడమనే ఆచారం లోగడనే ప్రవేశపెట్టబడిందని, సభ్యుల అభిప్రాయాలను ప్రభుత్వం ప్రతిపక్షంలోను గ్రైకొంటున్నదనడానికి ఇది మంచి తార్కాణమని శ్రీ గోపాలరెడ్డిగారన్నారు.

సప్లిమెంటరీ బడ్జెట్ ప్రతిపాదనా విధానాన్ని గురించి చేయబడిన విమర్శలకు సమాధానం చెపుతూ, చిల్లర ఖర్చులకోసం ప్రత్యేకించబడే కోటి రూపాయల మొత్తాన్ని మించిగాని, లేక ఇదివరకే మంజూరుచెయ్యబడ్డ గ్రాంటులకు మించిగాని ప్రభుత్వం ఖర్చుపెట్టదలిస్తే అప్పుడు ముందుగానే శాసనసభ ఆమోదాన్ని పొందవలసి వుంటుందని శ్రీ గోపాలరెడ్డిగారన్నారు. ముఖ్య ప్రణాళికలనిర్వహణకు ఇబ్బంది లేకుండా, వీలైనవిధంగా ప్రభుత్వం ఖర్చును తగ్గించుకోడానికి శాసనసభ ఆమోదం అక్కరలేదన్నారు. తాము ఇప్పుడు ఖర్చును తగ్గించుకొన్నందువల్ల మూడు కోట్ల రూపాయలు మిగిలిందని, ఈ మొత్తం ఇతర బాపతుల కార్యక్రమాలపై ఖర్చు పెట్టుకోవచ్చునని ఆయన వెల్లడించారు. ప్రతిఖర్చుకు ముందేశాసనసభ ఆమోదంపొందడం అసాధ్య మన్నారు.

రిట్రెంచిమెంటు విధానాన్నిగురించి చెపుతూ, ఎక్కువమంది ఉద్యోగులను ఉద్యోగాలనుంచి తొలగించకుండా, వీలైనంత ఎక్కువగా ఖర్చును తగ్గించుకోవడం ప్రభుత్వ విధానమని, అదే పద్ధతిని మూడుకోట్లు మిగల్చగలిగామని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆయవ్యయాలలో సభ్యులు శ్రద్ధ తీసుకుంటున్నందుకు సంతోషాన్ని ప్రకటిస్తూ, అయితే పోలీసు శాఖపై వ్యయాన్ని తగ్గించడం సాధ్యం కాదని ఆయన అన్నారు. దానికి దేశంలోని నేటి పరిస్థితులే కారణ మన్నారు.

ఇరిగేషన్ మహాసభకు రు 50 వేలు ఇవ్వడం వల్ల నష్టమేమీ లేదని, అది ప్రపంచ మహాసభ అని, ప్రపంచం అన్నిదేశాలనుంచి ప్రముఖులు ప్రవీణులు ఆ సభకు వస్తారని, దానివల్ల మన ఇంజనీర్లకు ఎంతో అనుభవం కలుగుతుందని, మనం ఏ ఇంజనీరునైనా అటువంటి అనుభవంకోసం విదేశాలకు పంపితే అంతకంటె ఎంతో ఎక్కువ ఖర్చుకాగలదని శ్రీ గోపాలరెడ్డిగారన్నారు.

స్టేండింగ్ ఫైనాన్సు కమిటీ (ఆర్థికస్థాయి సంఘం) నియామకం బండికి ఐదోచక్రంలా నిరర్థకమని, అవసరమని తోచినప్పుడు సలహాసంఘాలు నియమించబడగలవని ఆయన అన్నారు.

కౌన్సిల్‌లో చర్చలు

నేడుజరిగిన మద్రాసులెజిస్లేటివ్ కౌన్సిల్‌సమావేశంలో 1950-51 సప్లిమెంటరీ బడ్జెట్ ప్రతిపాదనపై చర్చ జరిగింది.

భూసంస్కరణల సంఘనియామక విషయంపై మాట్లాడుతూ, ఆసంఘంలో వ్యవసాయకూలీలకు, కౌలుదార్లకుకూడా ప్రాతినిధ్యంవుండివుంటే ఎంతో ఉచితంగా వుండేదని శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారన్నారు.

లెజిస్లేచర్ సెక్రటేరియట్ ఉన్నతోద్యోగుల జీతాలు వేరుగా వున్నందుకు ఆయన ఆశ్చర్యాన్ని ప్రకటించారు. దానికి శ్రీ గోపాలరెడ్డిగారు జవాబిస్తూ డిప్యూటీ సెక్రటరీల జీతాలకు ఒక ప్రత్యేక స్కేలు లేదని, వారు తమ జీతాలకుపైని రు 200 లు అలవెన్సు మాత్రం తీసుకుంటారని తెలియజేశారు.

గ్రామాభివృద్ధి కార్యక్రమం ఒకేడిపార్టుమెంట్ క్రింద వుండాలని. సమర్థంగా జరిగించబడాలని అంటూ, ప్రత్యేక సాయుధపోలీసుల బలాన్ని పెంచినందుకు శ్రీ సూర్యనారాయణ రావు గారు ప్రభుత్వాన్ని ప్రశంసించారు.

పంటచేలకోత పరిశోధనలను వ్యవసాయశాఖకే అప్పగించక ప్రత్యేకాధికారులను నియమించడాన్ని, ఆహారోత్పత్తికి ప్రత్యేక ప్రచారకోద్యోగిని నియమించడాన్ని ఆయన విమర్శించారు.

బళ్ళారిజిల్లా గ్రామాలలో పారిశుద్ధ్యంకోసం ప్రభుత్వం కృషిచెయ్యాలని శ్రీ వి. భీమారావుగారన్నారు.

పారిశ్రామిక సంస్థలు అభివృద్ధి పొందుతున్నాయని, వాటితోపాటు వాటి పర్యవేక్షణకు ఉద్దేశించబడ్డ ప్రభుత్వ సిబ్బంది సంఖ్య పెరగాలని, కార్మిక వివాదాల న్యాయస్థానాల సిబ్బంది సంఖ్య కూడ పెరగాలని శ్రీ పి. ఆర్. కె. శర్మ అన్నారు. ప్రభుత్వోద్యోగుల అలవెన్సులు పెంచబడాలన్నాడు.

కష్టాలు భరించలేక కాస్త సణుగుకునే ప్రతి దురదృష్టవంతుణ్ణీ కమ్యూనిస్టుకింద లెక్కకడుతున్నారని విమర్శిస్తూ, కమ్యూనిజం వృద్ధి పొందడానికి గల కారణాలను ప్రభుత్వం తొలగించాలని మిస్టర్ అబ్దుల్‌లతీఫ్ ఫరూకీసాహెబ్ అన్నాడు.

హాస్పిటళ్లకు ఎవరైనా విరాళాలిస్తే వాటిని తీసుకోడానికే ప్రభుత్వం ఎంతో కాలయాపన చేస్తున్నదని. ఈ విషయంలో గల నిబంధనలు సడలించబడాలని మిసెస్ క్లబ్‌వాలా అన్నది.

ఉత్తర ఇండియా ప్రజలపట్ల, హిందీ భాషపట్ల తమిళనాడులోని ద్రావిడకజగంవారు చేస్తున్న వ్యతిరేక ప్రచారాన్ని అరికట్టాలని డాక్టర్ శ్రీనివాసన్ కోరారు.

గోపాలరెడ్డిగారి జవాబు

చర్చకు సమాధానం చెపుతూ, సప్లిమెంటరీ మొత్తంమీద సభవారు అంగీకరించినందుకు శ్రీ గోపాలరెడ్డిగారు సంతోషాన్ని వెలిబుచ్చారు.

ప్రభుత్వోద్యోగులకు ఇంటి అద్దె, అధిక ధరల అలవెన్సులను పెంచే విషయం ప్రభుత్వాలోచనలో వున్నదన్నారు.

వచ్చే సంవత్సరం పెద్ద ప్రణాళికల నిర్వహణ కోసం 20 కోట్ల రూపాయలు అధికంగా కావలసి వస్తుందని చెపుతూ, ఇప్పుడున్న ప్రణాళికలనే సాగించడానికి మనకు డబ్బు చాలదని శ్రీ గోపాలరెడ్డిగారన్నారు. వచ్చే సంవత్సరం తుంగభద్రా, లోయర్‌భవానీ ప్రాజెక్టులకే ఎక్కువ డబ్బు కావలసి వున్నదని, అదంతా ఎలావస్తుందో తెలియడం లేదని ఆయన అన్నారు.

ద్రావిడకజగంకాని, మరొకటికాని సంఘవిద్రోహ శక్తులు విజృంభించడాన్ని ప్రభుత్వం సహించదని, పౌరులకు తగిన పోలీసు రక్షణను ఇస్తుందని ఆయన హామీ ఇచ్చాడు.

లెజిస్లేచర్ సెక్రటేరియట్‌ను తక్కిన సెక్రటేరియట్‌తో సమానస్థాయిలో వుంచాలన్న సూచనకు సమాధానమిస్తూ, లెజిస్లేచర్ సెక్రటేరియట్‌కు సంపూర్ణమైన వసిలేదని, అయినా ఇతర సౌకర్యాలు కలిగించే విషయంలో ప్రభుత్వం ఆలోచించగలదని ఆయన అన్నారు.

ఫిషరీస్ (చేపల) డిపార్టుమెంటు కార్యక్రమం అభివృద్ధి చెయ్యబడుతుందన్నారు. ఆహారాన్వేషణ పోషకం కాగలదన్నారు. కృష్ణాజిల్లాలో పోలీసుల కృషిని ప్రశంసించారు.

గత మూడు, నాలుగు నెలలనుంచీ ఆ జిల్లాలో కమ్యూనిస్టు అల్లర్లు తగ్గిపోయాయన్నారు కమ్యూనిస్టు విపత్తును సమూలంగానాశనం చెయ్యడానికి పోలీసులను బలపరచవలసి వున్నదన్నారు.

తర్వాత సభ శుక్రవారం 12 గంటలవరకు వాయిదా వెయ్యబడింది.

ఫిలిప్పీన్స్‌కు ఒంగోలు ఆవుల ఎగుమతి

మద్రాసు, అక్టోబర్ 10—

34 ఆబోతులతో సహా 199 ఒంగోలు పశువులు అమెరికన్ నౌక "బ్రూక్లిన్ హైట్" పై ఈ వారాంతంలో ఫిలిప్పీన్స్‌కు ఎగుమతి చేయబడినవి.

ఈ విధంగా ఎగుమతి చేయబడగల మొత్తం 404 పశువులోను తొలిబట్టుకు చెందినవే యివి. మిగిలినవి ఈ నెల 25 వ తేదీని ఓడ ఎక్కించబడగలవని తెలుస్తున్నది.

ఫిలిప్పీన్స్‌లో ఇట్టివి ఒంగోలు జాతి పశువులు 10,000 కలవని ఫిలిప్పీన్స్ పశు పోషణ శాఖా డైరక్టర్ డాక్టర్ ఫెరిల్స్ అన్నాడు. ఈయన నేడు విమానంలో ఫిలిప్పీన్స్‌కు బయలుదేరి వెళ్లాడు.

వెనకబడిన కులాల విద్యార్థులకు అధిక ధనసహాయం

ఫెడరేషన్ రాయబారంవర్గానికి మంత్రి శ్రీ పరమేశ్వరన్ హామీ

మద్రాసు, అక్టోబర్ 10—

మద్రాసురాష్ట్ర వెనకబడిన కులాల, షెడ్యూల్డు కులాల, షెడ్యూల్డు ట్రైబుల ఫెడరేషన్ కార్యవర్గం నిన్న ఇక్కడ సెక్రటేరియట్ ఆవరణలో సమావేశమైంది. అధ్యక్షుడు శ్రీ వేములకూర్మయ్యగారు రాజాలనందున శ్రీ వి. ఎమ్. ఘటికాచలంగారు అధ్యక్షత వహించారు. శ్రీ కె. పట్టాభిరామయ్య, శ్రీ వి. భీమన్న, శ్రీ టి. నాగేశ్వరరావు మొదలైనవారు హాజరైనారు.

వెనకబడిన కులాలవారి సాంఘిక, ఆర్థిక, విద్యా విషయాల అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించినమీదట, శ్రీ ఏ. సుబ్రహ్మణ్యం ఎమ్. ఎల్. ఏ. గారి నాయకత్వంక్రింద వారు హరిజనాభివృద్ధి శాఖామంత్రి శ్రీ వి. పరమేశ్వరన్‌గారిని దర్శించి, వెనుకబడిన కులాల విద్యార్థులకు ఎక్కువగా ధనసహాయం చెయ్యాలని కోరారు. ప్రతిసంవత్సరమూ విద్యార్థుల సంఖ్య పెరుగుతున్నదని, దానితోపాటు ప్రభుత్వం ఇచ్చే ధనం కూడా పెరగాలని వారు మంత్రికి విన్నవించారు. తమకు సాధ్యమైన సహాయం చెయ్యగలమని మంత్రి హామీనిచ్చారు.

ఫ్యాక్టరిల నియమావళి

మద్రాసు, అక్టోబర్ 11—

ఫ్యాక్టరీలలో ప్రమాదం సంభవించినప్పుడు ప్రమాదబాధితులు 48 గంటలలోగా తిరిగి పనిలో ప్రవేశించలేనిస్థితిలో ఉంటే ఆవిషయమై యజమానులు ప్రభుత్వాధికారులకు ప్రమాదం జరిగినప్పటినుంచి మూడురోజులలోగా విధిగా తెలియపరచడం నిమిత్తం మద్రాసు ఫ్యాక్టరీల నిర్వహణ నియమావళిని ప్రభుత్వం సవరించదలచి చిత్తునిబంధనలను నేడు ప్రకటించింది. 1951 జనవరి 15వ తేదీ పిమ్మట వాటిపైచర్చసాగగలదని తెలుస్తున్నది.

బీహారురాష్ట్రానికే ధాన్యాగార మనదగిన చంపారన్ జిల్లాలో కూడా కరువు వ్యాపించిందని, మామూలు బియ్యం మణుగు 32 రూపాయలు అమ్ముతున్నదని పట్నా వార్త.

స్థానిక సంస్థలలో సీట్ల రిజర్వేషన్ రద్దు

మునిసిపాలిటీల చట్టం సవరణకు మద్రాసు అసెంబ్లీ ఆమోదం

మద్రాసు, అక్టోబర్ 12—

మునిసిపల్ కౌన్సిల్స్‌లో షెడ్యూల్డు జాతులు, ఆంగ్లో-ఇండియన్‌లు ఈ ఇద్దరికి మినహా మిగతావారికి కొన్ని స్థానాలను ప్రత్యేకించే పద్ధతికి స్వస్తిచెబుతూ స్థానిక స్వపరిపాలన మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ప్రతిపాదించిన మద్రాసు జిల్లా, మునిసిపాలిటీల చట్టం సవరణ బిల్లును అసెంబ్లీ నేటి సమావేశంలో ఆమోదించింది.

ఈ బిల్లుపైజరిగిన చర్చకు శ్రీ చంద్రమౌళిగారు జవాబుచెబుతూ 1952నవంబర్‌లోగారాష్ట్రమంతటా మునిసిపల్ ఎన్నికలు జరుగగలవని, జనసంఖ్య నియోజకవర్గాలనుప్రవేశపెట్టేవిషయమై ప్రభుత్వం ఆలోచించగలదని హామీఇచ్చారు. ఈబిల్లును ప్రతిపాదిస్తూ ఈ ఏడాది నవంబర్ 1 వ తేదీ నాటికి రాష్ట్రంలో 73 మునిసిపాలిటీలను పునర్నిర్మించవలసివున్నదని, 1947 చట్టం ప్రకారం ఆయా కులాలవారికి ప్రత్యేకస్థానాలతో ఎన్నికలుజరపడం నవరాజ్యాంగానికి విరుద్ధమని భావించబడినందున ఈ సవరణ అవసరమైందని వివరించారు. ఈ సందర్భంలో కొత్త ఎన్నికలను వయోజన నియోజకాధికారం ప్రాతిపదికగా జరపాలని ప్రభుత్వం నిశ్చయించిందని, 1951 ఫిబ్రవరి నాటికి ఇందుకు అవసరమైన వోటర్ల పట్టీలు తయారుకాగలవని ప్రభుత్వం భావిస్తున్నదని, ఇతర ఏర్పాట్లకు మరికొంత విలంబన జరుగగలదని, అందుచేత ప్రస్తుతం కౌన్సిల్స్ గడువును 1952 నవంబర్ వరకు పెంచడానికి ప్రభుత్వానికి అధికారం కావలసివున్నదని కూడా స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి వివరించారు.

దీనిపై జరిగిన చర్చలో శ్రీ యల్. యస్. గోపాలస్వామి, బేగంఅమీరుద్దీన్, మిస్టర్ యం. ఏ. సలాం, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు, మిస్టర్ అబ్దుల్ హమీద్‌ఖాన్, మిస్టర్ రజాఖాన్, శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు, మిస్టర్ చిన్న కాజిర్, శ్రీ యస్. యమ్. ఆర్. సుబ్బరామన్, శ్రీ యస్. యస్. వరదాచారి, డాక్టర్ డి. యస్. రామచంద్రరావు, శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ డి. వి. రామస్వామిగార్లు పాల్గొన్నారు.

చర్చకు మంత్రి చంద్రమౌళిగారు జవాబు చెబుతూ, అల్పసంఖ్యాక వర్గాల శ్రేయస్సును ఆలోచించే ప్రభుత్వం ఈ సవరణ బిల్లును ప్రతిపాదించిందని అన్నారు.

ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్‌పై మిస్టర్ సలాం అడిగిన ప్రశ్నకు జవాబుచెబుతూ, కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వానికి ఈ సందర్భంలో పంపిన ఆదేశాలన్నింటిని, అవి రహస్యమైనవి కాకపోతే సభవారికి అందజేయడానికి తనకు ఏమీ అభ్యంతరం లేదని శ్రీ చంద్రమౌళిగారు అన్నారు.

అంతట ఈ సవరణ బిల్లును చర్చించాలన్న తీర్మానం ఆమోదించబడింది.

అంతట ఈ బిల్లును శాసనంగా ఆమోదించాలనే తీర్మానాన్ని చంద్రమౌళిగారుప్రతిపాదించారు. దీనిపై జరిగిన చర్చలో శ్రీ విశ్వనాథంగారు, శ్రీ కాళేశ్వరరావుగారు, మిస్టర్ అబ్దుల్ హమీద్ ఖాన్‌బేగం అమీరుద్దీన్, మిస్టర్ యస్. యం. అన్వార్, యల్. యస్. గోపాలస్వామి, ప్రతిపక్ష నాయకుడు మహమ్మద్ ఇస్మాయిల్ ప్రభృతులు ప్రసంగించారు.

చంద్రమౌళిగారు చర్చకు సముచితరీతిని జవాబుచెప్పిన తరువాత ఈ బిల్లు శాసనంగా ఆమోదించబడింది.

అంతట సీక్కర్ అసెంబ్లీ సమావేశాన్ని శుక్రవారం ఉదయం 11 గంటలకు వాయిదావేశారు.

పిల్లలను ఎత్తుకుపోయిన గజదొంగ అరెస్టు

గుంటూరు, అక్టోబర్ 11—

పిల్లలను ఎత్తుకు పోవడంలో ఆరితేరిన మాజేటిసుందరరావు (వయస్సు 42 సంవత్సరాలు) నిన్న ఉదయం పదేళ్ల బాలికను మోసగించి ఎత్తుకుపోతున్న సమయంలో అరెస్టు చెయ్యబడ్డాడు.

అతడు ఆ అమ్మాయి యింటికివెళ్లి, తాను తాను పిల్లతండ్రి పనిచేస్తున్న జిల్లా కోర్టులోనే ఉద్యోగిగా వున్నానని చెప్పినాడట, కొత్తబట్టలు కొనిపెడుతానని చెప్పి అమ్మాయిని బజారువైపు తీసుకు వచ్చి, మాయమాటలు చెప్పి పిల్ల వొంటిమీదవున్న వస్తువులు వొలుచుకుని తన సంచిలో వేసుకున్నాడట. సరిగా ఆ సమయానికి పిల్లతండ్రి ఎదురుగా వచ్చాడు.

ఆయనను చూడగానే దొంగ పారిపోవడానికి ప్రయత్నించాడుగాని, లాభం లేకపోయింది. అతనిని పట్టుకొని పోలీసులకు అప్పగించాడు.

గుంటూరు, కృష్ణా, గోదావరి, కడపజిల్లాలలో గత పదేళ్ళగా అతడు ఎంత మంది పిల్లలనో ఈ విధంగా అపహరించినట్లు అతనిపై కేసులు వున్నవట.

బందరు తాలూకాలో ఊరేగింపులపై నిషేధం

బందరు, అక్టోబర్ 12—

బందరు పట్టణంలోగాని, బందరు తాలూకాలోగాని, హిందువులుగాని, ముస్లిములుగాని ఊరేగింపులు జరపగోరేటట్టయితే ముందుగా లైసెన్సులు పొందాలని మద్రాసు పోలీసుచట్టం 30 వ సెక్షన్ కింద బందరు డివిజన్ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు ఉత్తరువు జారీచేశాడు.

ఈ ఉత్తరువు వెంటనే అమలులోకి వస్తుంది. పదిరోజులవరకు అమలులో వుంటుంది.

దసరా, పీర్లపండుగుల సందర్భంలో కొట్లాటలు జరగకుండా నివారించడం కోసం పై ఉత్తరువు జారీచేయ్యబడింది.

వచ్చేవారంలో అమెరికా విదేశాంగ మంత్రి డీన్ అచిసన్‌తో సంభాషించడానికి అవకాశమిప్పించవలసిందిగా ఈజిప్ట్ విదేశాంగ మంత్రి కోరినాడని వాషింగటన్ వార్త.



ఆహార విషమస్థితిని ఎదుర్కొండి

అధికాహారోత్పత్తి చేయండి

AC. 137-T6

నేటినుండి ప్రారంభము --- స్టార్ టాకీసులో
రోజు 3 ఆటలు గం|| 2-30, 6-30, 9-30
★
మొదటిసారి తెరపై
నర్తుల పవిత్రవృత్తి చూపు చిత్రము
— మంజూరు —
NEW THEATRES' Manzoor
తారాగణం: భారతి ★ అసిత్‌బరాన్ ★ చంద్రావతి
సంగీతం: పంకజ్‌మల్లిక్



తయారుచేయువారు:
ది ఈస్ట్ ఏష్యాటిక్ కంపెనీ(ఇండియా)లిమిటెడ్, మద్రాసు
EAZ-17-TG

దేశం మొత్తంమీద అమలు కాగల పంచవర్ష పథకాలు

నవంబరు నెలాఖరుకు పూర్తికాగలవట

అధికాహారోత్పత్తికి ప్రాధాన్య మివ్వాలనీ, కొన్నింటిని మాత్రమే ప్రస్తుతం తలపెట్టాలనీ ప్లానింగ్ కమిషన్ సూచనలు

న్యూఢిల్లీ, అక్టోబరు 12—

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిమిత్తం రూపొందించబడుతున్న పంచవర్ష ప్రణాళికలు నవంబరు నెలాఖరుకు పూర్తి కాగలవనీ, వచ్చేసారి బడ్జెట్ సమావేశాలు జరిగినప్పుడు కేంద్ర, రాష్ట్ర శాసన సభలలో అవి ప్రతిపాదించబడేటట్టుగా ప్లానింగ్ కమిషన్ తీసికొంటున్న వివిధ చర్యలు కూడా ఆ లోపల పూర్తికావచ్చుననీ తెలియవస్తున్నది.

తొలి అర్ధసంవత్సరంలో జరిగిన కృషిని ప్లానింగ్ కమిషన్ సమీక్షిస్తూ, కొన్ని విషయాలను నేడు ప్రకటించింది. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తమ తమ పంచవర్ష ప్రణాళికలను, రెండు ఘట్టాలలో అమలుపరచడానికి వీలుగా రూపొందించాలని ప్లానింగ్ కమిషన్ అభ్యర్థించిందట. మొదటి రెండుసంవత్సరాలు ఒక ఘట్టం; తరువాతి మూడు సంవత్సరాలు మరొక ఘట్టం. మొదటి ఘట్టం 1951-52 వ సంవత్సరంతో ప్రారంభమౌతుంది.

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు ఇదివరలో తలపెట్టిన అభివృద్ధి ప్రణాళికలను, దేశంలోని ఆర్థిక వ్యవస్థను యెదుర్కొంటున్న ముఖ్యసమస్యలను మూడు నెలలపాటు పరిశీలించిన మీదటనే, ప్లానింగ్ కమిషన్ పైవిధంగా అభ్యర్థించింది. ఆయా రాష్ట్రాలలోని ప్రత్యేక పరిస్థితులకు అనుగుణంగా రాష్ట్రప్రభుత్వాలు ఈ ప్రణాళికలను రూపొందించవలసి వుంటుంది. కాని, ప్లానింగ్ సమన్వయ విషయంలో, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దాదాపు ఒకే దృక్పథాన్ని అవలంబించేటట్టయితే, దేశాభ్యుదయం నిమిత్తం వెచ్చించే ధనంవల్ల ఎక్కువ ప్రయోజనం కలగవచ్చునని భావించబడింది. ఇటీవల లండన్‌లో జరిగిన కామన్‌వెల్త్ సమావేశం పరిశీలనకై షష్ఠవర్ష ప్రణాళిక నొకదానిని ప్లానింగ్ కమిషన్ రూపొందించింది. దానిని సిద్ధపరచేటప్పుడే, కేంద్ర ప్రభుత్వ శాఖలతో సంప్రదించింది. దేశంలోకల సాధనసంపత్తిని గురించి కూడా పరిశీలన జరిపింది. ప్లానింగ్ కమిషన్ చేసిన సూచన ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలుకూడా తమకు గల సాధనసంపత్తిని గురించి పరిశీలన జరిపి, వచ్చే ఆయిదు సంవత్సరాలలోను జరగగల కృషిని గురించి తమ అభిప్రాయాలను కూడా సిద్ధపరుస్తున్నవి. ఇన్‌ప్లేషన్ను అరికట్టాలంటే, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్లకు సమన్వయం కుదరాలన్న అంశం గుర్తించబడింది.

ఈ కారణాలవల్లనే, మనకున్న సాధన సంపత్తిని బహు జాగరూకతతో వినియోగించుకోవాలనీ, సాధ్యమైనంతవరకు అభివృద్ధి పరచుకోవాలనీ, ప్రాజెక్టులను జాగ్రత్తగా ఎన్నుకోవాలనీ కమిషన్ నొక్కి వక్కాణిస్తున్నది. ధరలను తగ్గించడం కూడా చాలా అవసరమే. కాని, ఇది క్రమేణా జరగవలసిన కార్యం. సమన్విత పద్ధతుల ప్రకారం. వివిధవస్తువులధరలను తగ్గించుకొంటూ రావాలి. ఇన్‌ఫ్లేషన్‌ను తగ్గించే ఆర్థిక విధానాన్ని, ద్రవ్య విధానాన్ని అవలంబిస్తూ, అధికోత్పత్తిని సాధించడానికి మరొక పక్క చర్యలు తీసికొంటూ, ఈధరలను తగ్గించడానికి ప్రయత్నించవలసి వుంటుంది.

అందువల్ల, తొలి పంచవర్ష ప్రణాళికలో, ప్రస్తుతం అత్యవసరంగా తప్పనిసరిగా కార్యాలను నిర్వర్తించాలని మాత్రమే కాక, దేశంలోని సాధనసంపత్తిని పెంపొందించడానికి ఎక్కువమంది సాంకేతిక విషయజ్ఞులను తయారు చెయ్యడానికి, సాధ్యమైనంతత్వరలో ఆహారపదార్థాలను, ముడిపదార్థాలను ఇతోధికంగా ఉత్పత్తి చెయ్యడానికి ఉపకరించగల పథకాలను కూడా అమలుపరచాలని ప్లానింగ్ కమిషన్ సూచిస్తున్నది. దీర్ఘకాలానంతరం కాని ఫలప్రదంకాని ఇతర ప్రణాళికలకంటే, ఇటువంటి పథకాలకే ఎక్కువ ప్రాధాన్యమివ్వాలి ఉన్నసొమ్ము చాలా తక్కువ. కాబట్టి, అధికోత్పత్తి సాధనకు ఉపకరించగల ప్రణాళికలను మాత్రమే ఎన్నుకోవలసి వుంటుంది. సంఘసేవకు ఉపయోగించే పథకాలను నిర్ణయించేటప్పుడుకూడా ఇప్పటి పరిస్థితి అధ్వాన్నంగా వున్నదో, ఒక మాదిరిగావున్నదో పరిశీలన జరిపి, మరీ అధ్వాన్నంగా వున్నప్పుడు మాత్రమే వాటిని తలపెట్టాలి.

ప్రణాళికల నిర్ణయంలో జాగ్రత్త వహించడమే కాక, ఉన్న సాధనసంపత్తిని, సాంకేతిక నిపుణులను, ఇతర సిబ్బందినికూడా అతి ముఖ్యమైన ప్రణాళికల నిమిత్తం మాత్రమే వినియోగించుకోవడానికి ప్రయత్నించాలి. సుసాధ్యమైన లక్ష్యాలను మాత్రమే పెట్టుకొని, వాటిని సాధించడానికి ప్రయత్నించాలి. తగిన సాధనసంపత్తిలేకుండా తలకుమించిన బరువునెత్తుకోడంకంటె, ఇటువంటి కార్యక్రమంవల్ల మన ఆర్థిక వ్యవస్థకు ఎక్కువ మేలు కలుగుతుంది. నిజానికి సాధన సంపత్తిని పెంపొందించుకోక పూర్వం, ఇప్పటి కార్యకలాపాలకంటెఎక్కువ పెట్టుకొని నిభాయించుకోలేము కొన్నికొన్ని సందర్భాలలో ఇప్పటి కార్యకలాపాలను కొనసాగించడమే దుస్తరమౌతుంది కూడా.

ఇండియాలోని ప్రస్తుత పరిస్థితులను బట్టి, ఇప్పటి సాధనసంపత్తితోనే ఎక్కువ ప్రయోజనం పొందవచ్చునని ప్లానింగ్ కమిషన్ భావిస్తున్నది. ఇప్పటికంటె ఎక్కువ కార్యదక్షత వుండేటట్టు చెయ్యడంవల్లనేమి, ఇతోధిక ప్రజాసహకారం పొందడంవల్లనేమి, అనధికార సంస్థలవద్దనుంచి ఆర్థికంగాను, ఇతర విధాల ఎక్కువ సహాయం పొందడంవల్లనేమి, ఇప్పటికంటె సత్ఫలితాలు పొందవచ్చునని భావించబడుతున్నది. ఎక్కువ పెట్టుబడి పెట్టడంవల్ల కలిగే ఫలితాలతోపాటు, ఈ మేలునుకూడా పొందడమే పంచవర్ష ప్రణాళికల లక్ష్యం.

ఈ ప్రణాళిక, ప్రయివేటు వ్యక్తుల యాజమాన్యంకిందగల పరిశ్రమలకు, ప్రభుత్వాధీనంలో వున్న పరిశ్రమలకుకూడా వర్తిస్తుంది. ప్రభుత్వాధీనంలో వున్న పరిశ్రమలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలోను, స్థానికాధికారుల ఆధీనంలోను వుండగల పరిశ్రమలన్నమాట. మొదటగా, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలచే మాత్రమే విస్పష్ట ప్రణాళికలను రూపొందింపజేస్తున్నారు. కాని, దేశాభ్యుదయసాధనలో స్థానికాధికారులు కూడా అతిముఖ్యమైనపాత్రవహించవలసివున్నదనే విషయాన్ని ప్లానింగ్ కమిషన్ గుర్తించింది. సక్రమ పద్ధతులలో నిర్వహించబడుతున్న పరిశ్రమలలో చాలా భాగం ప్రయివేటు వ్యక్తుల యాజమాన్యం కిందవున్నవి. ప్రభుత్వాధీనంలో వున్న పరిశ్రమల విషయంలో వున్నంతగా ఈ ప్రయివేటు పరిశ్రమల విషయంలో ప్లానింగ్‌కు ప్రాముఖ్యంలేదు. అయినప్పటికీ ప్రయివేటు పరిశ్రమల విషయంలో ప్లానింగ్ చాలా క్లిష్ట సమస్యగానే వుంటుంది. పెట్టుబడుల కంట్రోల్, లైసెన్సింగ్, విదేశ మారకం, ఎగుమతి దిగుమతుల కంట్రోల్, ధరలపైన, ఉత్పత్తి పంపిణీలపైన కంట్రోల్ మున్నగు పరోక్ష పద్ధతుల ద్వారా మాత్రమే ఈ ప్లానింగ్ సాధ్యమౌతుంది. అయితే, ఈ ద్వివిధములైన పరిశ్రమల విషయంలోను అవలంబించబడే పద్ధతుల మధ్య సమన్వయం కుదరాలి. వాటిది ఏక లక్ష్యం కావాలి.

ఆయా పరిశ్రమలను యెదుర్కొంటున్న కష్టతర సమస్యలను గురించి ప్లానింగ్ కమిషన్ చాలా సార్లు పరిశీలించివున్నది, పారిశ్రామిక కార్మిక సహకారంతో ప్రతి పరిశ్రమకు సంబంధించిన ప్రతిపాదనలు చర్చించబడతాయి.

వ్యవసాయం

వ్యవసాయం ప్రయివేటు వ్యక్తులకు సంబంధించిన విషయమే అయినప్పటికీ దీనియెడల ప్రభుత్వానికి ప్రత్యేకమైన బాధ్యత వున్నది. అధికోత్పత్తి సాధన సహకారపద్ధతులపై వ్యవసాయం, వ్యక్తుల ఆధీనంలో వుండగల భూములకు గరిష్ఠ ప్రమాణాన్ని నిర్ణయించడం, గ్రామాలలో బహుళ ప్రయోజన సాధక సహకార సంఘాలను నెలకొల్పడం మున్నగు ప్రాథమిక సమస్యలపై కూడా ప్లానింగ్ కమిషన్ పరిశీలన జరిపింది. త్వరలోనే ఈ విషయాలపై కమిషన్ తన అభిప్రాయాలను ప్రకటించవచ్చు. వ్యవసాయోత్పత్తిని అధికతరం చెయ్యడాని కి ప్లానింగ్ కమిషన్ పంచవర్ష ప్రణాళికను తయారు చేస్తూ, వ్యవసాయక రంగంలో, దీర్ఘకాలికమైన పథకాలను అమలు పరచవలసిన ఆవశ్యకతను గురించి నొక్కి వక్కాణించింది.

ఇరిగేషన్ సౌకర్యాల విషయంలోను, విద్యుచ్ఛక్తి ఉత్పత్తి విషయంలోను దీర్ఘకాలికప్రణాళికలకు చాలా ప్రాధాన్యమున్నది.

ఇండియాలోని నదులనీటిలో ఆరవవంతుకంటె తక్కువమాత్రమే. ప్రస్తుతం వినియోగించబడుతున్నది. దేశంలో హైడ్రో-ఎలక్ట్రిసిటీని ఉత్పత్తి చెయ్యడానికి ఎన్నో అవకాశాలున్నాయి. కాని, వున్న అవకాశాలలో నూటికి రెండువంతులను మాత్రమే మనం వినియోగించుకోగలుగుతున్నాం. ప్రస్తుతం, దేశంలోని వివిధ ప్రాంతాలలో, 135 ప్రాజెక్టులు తలపెట్టబడి వున్నాయి. వీటికి మొత్తం 590 కోట్ల రూపాయల వరకుఖర్చు కావచ్చునని అంచనా వెయ్యబడింది. ఈ ప్రణాళికలవల్ల 1,30,00,000 లక్షల ఎకరాలు సాగులోకి వస్తవి. 20 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది.

15 సంవత్సరాల లోపల సాధించవలసిన అభివృద్ధిని గురించి. రాష్ట్ర ప్రభుత్వాలు పరిశీలించాలని ప్లానింగ్ కమిషన్ సూచించింది. ఇరిగేషన్ అభివృద్ధి నిధి నొకదానిని నెలకొల్పే విషయమై పరిశీలన జరపవలసిందనికూడా కమిషన్ సూచించింది. అయితే ఈ నిధి మురిగిపోకుండా వుండాలి. ఈ నిధికి ఏటా కొంతసొమ్మును కడుతూ వుండాలి. ప్రభుత్వాదాయంనుంచి, అభివృద్ధి పన్నునుంచీ ఈ మొత్తాన్ని కట్టవచ్చు.

కుటీర పరిశ్రమలు

వ్యవసాయ సమస్యలతో సన్నిహిత సంబంధం కలవే. కుటీర పరిశ్రమలకు సంబంధించిన సమస్యలు. వీటిని పరిష్కరిస్తే తప్ప, గ్రామాలలో తీవ్రతరమౌతున్న నిరుద్యోగసమస్య పరిష్కారం కాదు. ఈ కుటీర పరిశ్రమల సమస్య చాలా క్లిష్టమైనది. ఇప్పటివరకు ఈ విషయంలో ప్రాథమిక కార్యకలాపం మాత్రమే ముగిసింది. వీటినిగురించి త్వరలోనే చర్చ జరగవలసివున్నది.

పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు గృహవసతిని కల్పించే విషయానికి ప్లానింగ్ కమిషన్ ఎక్కువ ప్రాముఖ్యమిస్తున్నది. పారిశ్రామిక ప్రాంతాలలోని కార్మికుల గృహపరిస్థితులు ఇటీవల చాలా అధ్వాన్నంగా మారుతూ వచ్చాయి. ఈ మధ్య ఉత్పత్తి పడిపోవడానికి ఇది చాలావరకు కారణం, ఇది దీర్ఘకాలిక ప్రణాళికలద్వారా తీరవలసిన సమస్యలు. యజమానులు ప్రభుత్వం. కార్మికులు కూడా సహకరిస్తేనే కాని ఇది పరిష్కారంకాదు. అందువల్ల కార్మికశాఖలో సంప్రదించి ప్లానింగ్‌కమిషన్ ఈ విషయంలో కొన్ని ప్రతిపాదనలు చేసింది. అయితే, దేశం మొత్తంమీద —ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో గృహాల కొరత చాలా వున్నది, ఆ సమస్యను గురించి కూడా ప్లానింగ్ కమిషన్ పరిశీలిస్తూనే వున్నది.

ప్లానింగ్ కమిషన్ ఆధ్వర్యాన వలంటీర్ దళం

ప్రభుత్వ ప్రణాళికలను గురించి ప్రజానీకంలో ప్రచారం చేసేనిమిత్తం ప్లానింగ్ కమిషన్ ఆధ్వర్యాన ఒక వలంటీర్‌దళం యేర్పాటు చెయ్యబడుతుందట. ఈ సందర్భంలో సంఘసేవాసంస్థల సహకారంకూడా ఆపేక్షించబడుతుందిట. ఈ వలంటీర్‌దళాన్ని నిర్మించే నిమిత్తం, ఆలిండియా కాంగ్రెస్‌కమిటీ తాలూకు ఆర్థిక రాజకీయశాఖల కార్యదర్శి శ్రీ కె. మిత్రా స్పెషల్ డ్యూటీమీద ప్లానింగ్ కమిషన్‌లో నియమించబడ్డారు.

పల్లెలలో పనిచేసే డాక్టర్ల జీతాల హెచ్చింపు

త్వరలో ఉత్తరువులు

మద్రాసు, అక్టోబరు 12—

గ్రామాలలో పనిచేసే డాక్టర్ల జీతాలను హెచ్చు చేస్తూ ప్రభుత్వం అతిత్వరలో ఉత్తరువులు జారీ చేయనున్నదని నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ టి. ఎస్. ఎస్. రాజన్ వెల్లడించారు. ప్రభుత్వమేమి, స్థానికసంస్థలేమి నడుపుతున్న వైద్యశాలల జాబితాను సభ్యులకు అందజేశారు. వీటిలో 15ం వైద్యశాలలకు సిబ్బందితక్కువగా వున్నదన్నారు. రెండుతరగతులుగావున్న సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లను ఒకే తరగతిగా చేసినట్టయితే చాలామంది ఈ వుద్యోగాలకు రాగలరన్నారు. 1951—52 సంవత్సరంలో ఈ విషయమై పరిశీలన జరగగలదన్నారు.

కేంద్ర ప్రభుత్వం పారిశ్రామిక విధానం

ఢిల్లీనుంచి త్వరలో పూర్తి ప్రకటన

(మన విలేకరి)

న్యూఢిల్లీ, అక్టోబరు 12—

పారిశ్రామిక విధానం, కంట్రోల్స్, అభివృద్ధి ప్రణాళికలను గురించి ఇండియా ప్రభుత్వం త్వరలోనే ఒక ముఖ్య ప్రకటనచేస్తుందని అభిజ్ఞవర్గాలవల్ల తెలుస్తున్నది.

దేశంలోని ప్రముఖ పారిశ్రామిక వేత్తలతో సంప్రదించిన మీదట ప్రభుత్వం తన ప్రణాళికల తుది స్వరూపాన్ని తయారు చేసున్నదని, అధికోత్పత్తి సాధనకు ఉన్నతాధికార కమిటీ స్థాపన సత్యమని విశ్వసించబడుతుంది.

కార్మికుల ప్రతినిధులతో ఒక సలహాసంఘాన్ని, పారిశ్రామిక వేత్తల ప్రతినిధులతో మరొక సంఘాన్ని కూడా ఇండియా ప్రభుత్వం నియమించి వివిధ సమస్యలపై వీరి సలహా తీసుకుంటుందట.

వీటికి సంబంధించిన తుది నిర్ణయాలు నవంబరు 14 వ తేదీలోగా జరుగుతవి.

ఏ పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలనే విషయాన్ని సలహాలు తీసుకొనడానికి కేంద్రం పారిశ్రామిక సలహా సంఘాన్ని కూడా నెలకొల్పడం జరుగుతుందట.

పరిశ్రమల అభివృద్ధి కంట్రోలు బిల్లు ఇంకా పార్లమెంట్ ముందువున్న సంగతి పాఠకులకు విదితమే.

చౌక ధరలకు కూరగాయల పంపిణీ

ప్రభుత్వం ఆలోచన

మద్రాసు, అక్టోబరు 12—

ప్రభుత్వానుమతి పొందిన చిల్లర దుకాణాల ద్వారా చౌక ధరలకు కూరగాయలు అమ్మించే విషయమై తాను దీర్ఘంగా ఆలోచిస్తున్నానని సివిల్ సప్లయిస్ డైరెక్టర్ శ్రీ ఎన్. ఎస్. అరుణాచలం నేడు యిక్కడ వెల్లడించారు. మిరపకాయలధర తగ్గింపడం గురించి కూడా ఆలోచిస్తున్నాననీ. ఈ సందర్భంగా త్వరలో వర్తక ప్రముఖులతో చర్చ జరపనున్నాననీ కూడా తెలియజేశారు. కూరగాయల వర్తకంతో మధ్యదళారీలను తొలగించి ప్రభుత్వం యాజమాన్యాన పండనేరుగా చిల్లర దుకాణాలకు చేరవేసినట్లయితే ధరలు తగ్గగలవని ప్రభుత్వం ఆశిస్తున్నదట.

"కర్నాటకకేసరి" అని ప్రఖ్యాతుడైన 80 ఏండ్ల వృద్ధ కాంగ్రెసు నాయకుడు శ్రీ గంగాధర్ దేశపాండేను పూనా పౌరులు ఈ నెల 9 వ తేదీన సన్మానించారు.

రేడియో

(ఆదివారం, అక్టోబర్ 15)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 మహారాజపురం విశ్వనాథయ్యర్ (రికార్డులు); 7-30 "విసుపీడి" విరహ తోరణము—కృష్ణశాస్త్రిగేయము, చండీశ్వరుడు—కథానిక, రచన; కవికొండల వెంకటరావు. ఇంద్రధనస్సు రికార్డులతో కూర్చిన కథ (రికార్డులు); 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా.

మధ్యాహ్నం 1-0 శల్పంత శ్రోతలు కోరిన పాటలు (రికార్డులు); 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలోవార్తలు; 1-50 తెలుగునవార్తలు; 4-0 "పేరంటము" శక్తి—స్తుతి జనాభాలెక్కం తయారీ—వాటి ఆవశ్యకత—ప్రసంగం. నృత్యగీతం—వాద్యగోష్ఠి. పద్యపఠనము—(దేవి భాగవతమునుండి). వనితాలోకము.

సాయంత్రం 5-30 ఎమ్. రంగనాయకమ్మ (గాత్రపాట); 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 గీత మంజరి (రికార్డులు); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-30 ఎమ్. రంగనాయకమ్మ (గాత్రపాట); 8-0 దాలినర్తి పిచ్చహరి (నాదస్వరం); 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 గానసుధ (రికార్డులు); 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఏ)

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7-30 ఉదయగానము (రికార్డులు); 8-0 ఆంగ్లమున వార్తలు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.0 కె. వి. అఖిల—ఎ. బి. ఆర్. ఆర్కెస్ట్రా సహా; 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 ఫిలింసంగీతం (రికార్డులు); 2-10 గానమంజరి (రికార్డులు); 3-0 నాగరకోయిల్ కె. మహదేవన్ (గాత్రపాట), టి. ఆర్. పాప (వయోలిన్). పాలఘాట్ కె. కుంజామణి (మృదంగము); 4-30 పాశ్చాత్యసంగీతం (రికార్డులు).

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 6.0 నుండి 7.0 వరకు; 270.3 మీటర్లలో 5-30 ఎస్. అనంతకృష్ణన్; 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం (ఆంగ్లమున); 6-15 వై. దేవకి (గాత్రపాట); 6-45 తిరువడి వి. వి. రామచంద్రన్ (గాత్రపాట); 7-30 గీతమంజరి (రికార్డులు). 7-45 మద్రాసు "బి" వలె; 9.0 ఆంగ్లమున వార్తలు; 9-30 కె. ఆర్. జయరామయ్యర్ (గాత్రపాట), 9-4. పాశ్చాత్య సంగీతం (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి.

(బి)

270.3, 41.32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7-15 మైకం సరస్వతి (రికార్డులు); 8.0 మద్రాసు "ఏ" వలె.

270.3, 31.28 మీటర్లలో మధ్యాహ్నం 1.0 మద్రాసు "ఏ" వలె; 1-40 "ఫిలింసంగీతం" (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు; 2-0 వీణ (విజయ విద్యారణ్యుడు); 2.15 అటనిరుప్తు నిర్వహణ: న్యాపతి రాఘవరావు; 3-0 మద్రాసు "ఏ" వలె; 4.0 కదంబం (రికార్డులు); 4-30 మద్రాసు "ఏ" వలె.

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6.0 నుండి 7.0 వరకు; 60.98 మీటర్లలో 5-30 మద్రాసు "ఏ" వలె; 6.15 "సాయంసంగీతం" (రికార్డులు); 6.30 "గ్రామస్థుల కార్యక్రమం", 7.0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; 7.30 మద్రాసు "ఏ" వలె; 7-45 దమయంతి నటరాజన్ (గాత్రపాట); 8-15 తిరుపలంగాడు సుందరేశయ్యర్ (వయోలిన్); 9.0 మద్రాసు "ఏ" వలె; 9-45 శ్రోతలు కోరిన పాటలు (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411.0 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 డి. శ్యామల; 7-45 టి. కె. సరోజిని; 8-0 ఆంగ్లమునవార్తలు; 8-15 టి. కె. సరోజిని (వయొలిన్); 8-30 వామన్‌రావ్ సదోలేకర్ (ఖ్యాల్); 8-50 కాంతారంజన్ (గిట్); 9-0 ఉర్దూలో వార్తలు; 9-15 "బాలవినోదం" నిర్వహణ: అన్నయ్య. వ్యాయామ విధానము—ప్రసంగము, బాలసంఘం—నాటిక. రచన: ఎ. ఆర్. కృష్ణ. బాలగోష్ఠి.

మధ్యాహ్నం 12-30 (రికార్డులు) 12-50 మహారాష్ట్రమున వార్తలు; 1-0 ఐచ్ఛిక ప్రోగ్రాం; 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 వేణుగానం (రికార్డులు); 1-50 తెలుగునవార్తలు

సాయంత్రం 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం; 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 వామన్‌రావ్ సదోలేకర్ (సాంద్రా సావనీ కల్యాణ్); 6.35 శ్రోతల పరిచయము—శ్రోతల ఉత్తరాలకి జవాబులు; 6-45 "గ్రామసీమ" పాటల కదంబం (ఎలెక్ట్రికల్ రికార్డులు); 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామసీమ" ప్రఖ్యాత ప్రదేశాలు: సారనాథ్—ప్రసంగము, కె. వెంకటాచారి, కృష్ణరాయబారం—పురాణకాలక్షేపం. ఎమ్. లక్ష్మీకాంతం. విశేషాలు. మార్కెట్‌ధరలు. వాతావరణం; 7.45 కన్నడమున వార్తలు; 8.0 ఉర్దూలో వార్తలు; 8-15 సాహిత్యములో సామాజిక జీవితము: కాకతీయుల కాలంలో—ప్రసంగము; 8-30 కాంతారంజన్ (దాద్రా); 9.0 ఆంగ్లమున వార్తలు; 9-15 హిందీలో వార్తలు; 9-25 వామన్‌రావ్ సదోలేకర్ (ఖ్యాల్); 9-30 డి. శ్యామల, టి. కె. సరోజిని; 10-15 ప్రసార సమాప్తి.

ఇండియా ప్రభుత్వం విద్యార్థి వేతనంపై పెకింగ్‌లోని నేషనల్ ఆర్ట్ కాలేజీలో మూడు సంవత్సరాలు చిత్రకళాభ్యాసం చేసిన మిస్ జయా అప్పాసామి చిత్రపటాల ప్రదర్శనాన్ని వాషింగ్‌టన్‌లో ఇండియా రాయబారి కార్యాలయము సెప్టెంబరు 25 వ తేదీని ఏర్పాటు చేసినట్టు వాషింగ్‌టన్ వార్త.

హిమాలయాలలోని పువ్వులయొక్క చల్లని పరిమళమువలె ఆనందకరమైనది



తల్లడనమునిచ్చేటటువంటి హిమాలయా బుకే టాయిలెట్ పౌడర్ హిమాలయాలలో పెరుగు పువ్వులవలె సువాసనగానుండును, అది మీ చర్మమును విల్కువలె మృదువుగానుండేటట్టుచేయును; మరియు దీర్ఘకాలము ఉండునటువంటి ధావి పరిమళము మిక్కలి ఆనందకరముగానుండును.

హిమాలయా బుకే
టాయ్‌లెట్ పౌడర్
మరియొక దివ్యమైన ఇరాస్మిక్ సరకు

HBT. 1-172-55 TL.

పండు, మీ జీవితం ఆఖరివరకు ఫలితం చెప్పును



పితురార్జితం, స్వార్జితం, యితర ఆస్తి సంప్రాప్తయోగం, సంతాన సంప్రాప్తం, బంధుమిత్ర శత్రుకారణములు, భూములు, గృహయోగ లక్షణములు, విద్య వుద్యోగ వివరం, వ్యాపారము లేక యితర వృత్తులు, ధనజాతకమూ, ఋణజాతకమూ, భుక్తిసార్థకయోగమూ, దేశాంతరప్రఖ్యాతి, స్థానం మార్పు వివరములతో తీరుమానం అంత్యం కాలం వరకు భూత భవిష్యత్ వర్తమానంలో తెలుసుకొనగోరితే వెంటనే ఒక కార్డుపై మీకు యిష్టమగు ఒక పండు పేరున్ను, మీ యింటిపేరు, తండ్రి పేరు. మీ పేరు సుమారు వయస్సువేసి, (ఆడవారికి పెనిమిటిపేరు) కార్డు వ్రాసి పైలాసాస్తూ మీసరియగు అడ్రసుతో పంపితే 3 రోజులలో మీ జాతకమువ్రాసి పంపుతాము. యిందుకు ఛార్జీ వి. పి. తో సహా రు. 3-12-0 లు మే... పంపే భోగట్టా సరిలేనిచో పైకమువాపస్సు. పరీక్షించి చూడుడు. నవగ్రహశాంతిగల సబకట్టు వశీకరం

కొందరికి దుష్టనవగ్రహమువల్ల దశమధ్యంకలిగి విద్యభిన్నం, ఉద్యోగ చిక్కులు, వ్యాపారనష్టములు, జాయింట్ అపకారం, లావాదేవీ ఋణకారణం సర్కార్ వ్యవహార చిక్కులు, ఆటంకములు, వృత్తులు చెడిపోవడం, బంధువులలో యితరులలోచేసేపనులలో శత్రువులు, స్త్రీ వ్యతిరేకములు, అనవసరఖర్చులు, త్రిప్పట.యింట్లోవారికి శరీరదోషములు, సుఖంపోషణ తగ్గి, వివాదములు, గృహవృద్ధితగ్గుట యిలాంటి ఖర్మదోషములు గలవారికి యీ మళయాళసమ్మందం అమరియాత్‌వల్ల 41 రోజులు సాధనతో తయారుచేయబడిన బీజ అక్షరములుగల నవగ్రహశాంతిగలసబకట్టు వశీకరం. పైదోషములకుగాను 3 సంవత్సరములు గ్యారంటీగా శాంతిపర్చి పనిచేయును యిందుకు ఛార్జి కాయత్తు వి పి తో సహా రు. 7-10-0 లు. ఆడవారికి గ్రహ రక్తకా పేరి దోషముకు.పస్పు మొగపిల్లవారికి, ఆపిల్లలకు మోహిని దోషముకు, సంతతినష్టములకు, బాలగ్రహాలకు గ్యారంటీ తావీజులు వున్నవి. కోరేవారికి వివరములు తెల్పుతాము. యం. ఇబ్రహీం ఖాన్, అస్ట్రాలజర్,

పొత్తూరువారితోట - గుంటూరు (యం. అండ్ యస్. యం. రైల్వే)

MAHAMAD IBRAHIM KHAN ASTROLOGER Pathurivari Thota, GUNTUR.

ప్రజల సబ్బు

వృత్తతైలపు సబ్బుల పరిశోధనకును, వృత్తతైలపు సబ్బులను తయారుచేయుటకును, ప్రప్రథములు గోద్రెజ్‌వారు. ముప్పదేండ్ల పరిపక్వమైన అనుభవమును సవలరించుకొని, ఎన్నికగన్నది "చావి" బ్రాండ్ స్నానపు సబ్బు. ఈ సబ్బు మృదుమధురమైన సువాసనకలిగి, బీద వానికి కూడ అందుబాటులో నుండి సామాన్యస్థితి గలగృహస్థునకు తనకు తన కుటుంబమును పరిశుభ్రముగను, ఆరోగ్యవంతముగను ఉంచగల ఆనందమును సమకూర్చుచున్నది.

భాగ్యవంతులకు కూడ ఆహ్లాదకరమైనది

యితర సబ్బులవలె ఉపరిద్రవ్యములు కలిపి పెద్దదిగాను, బరువుగాను చేయబడలేదు నూటికి నూరుపాళ్లు శుద్ధమైన సబ్బు.

మీరందరూ ఒకొక్కరాక పెట్టె నేడే కొని తృప్తి పొందండి.



నూతన సుగంధ
పూరితమగు ప్రత్యేకముగా ఎన్నబడిన రంగు సబ్బుబిళ్లలు డజను రూ. 3/4- పన్ను అదనము.

Turkish Bath Regd. Godrej

గోద్రెజ్ రిజిస్టర్డు టర్కిష్ బాత్



గోద్రెజ్‌వారి శ్రేష్ఠమైన ఇతర ప్రొడక్టులు
షేవింగ్ స్టిక్ — షేవింగ్ రౌండు
గ్లిసరిన్ — తలనూనె

పూచీగా నూటికి నూరుపాళ్లు శుద్ధమైనది. జంతువుల క్రొవ్వు చేరిలేదు

వేసవి ఉష్ణములో చల్లగా నెమ్మదిగానుండుటకు
కాల్గేట్
ప్రిక్లీ హీట పౌడరును వాడుడు



నేడే ఒక డబ్బా తీసుకొనుడు

ధర ప్రకటన

WOODWARD'S "GRIPE WATER"

ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్ యొక్క సవరింపబడిన చిల్లరధర ఈక్రింద చెప్పబడిన విధముగానున్నది.

సీసా ఒక్కంటికి 2 రూపాయలు
(అక్కడక్కడ అమలులోనున్న స్థానిక సుంకములు ఈ ధరకు చేర్చబడవు)

దీనికంటె ఎక్కువగా నివ్వకండి

మీరు ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్‌ను కొనునప్పుడు



ఈ క్రేడ్ మార్కు కొరకు ప్రతి సీసాపైన చూడండి

దీనితో పోలినవియుంటాయి, జాగ్రత!

WW. 1-117 TL — W. WOODWARD LTD., LONDON, ENGLAND

మాసీ - హారిస్
ట్రాక్టర్లు & పనిముట్లు

మద్రాసు, హైదరాబాదు, మైసూరు, తిరువాన్కూరు అండు కొచ్చిన్ సంస్థానములకు సోల్ రిప్రజెంటేటివులు.

రాలీస్ ఇండియా లిమిటెడ్

డేర్ హౌస్ - ఎస్ప్లనేడ్ - మద్రాసు-1.

పోస్టుబాక్సు నెం. 153 :: ఫోను: 3981 :: తంతి: "రాలీ"

★

కర్నూలు, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి, జిల్లాలకు

సబ్ డిస్ట్రిబ్యూటర్లు :

మెస్సర్సు వినపాముల సీతారామయ్య & కంపెని

పార్కు రోడ్డు :: విజయవాడ

తంతి:— "మేగనట్"

ది మద్రాసు కో-ఆపరేటివ్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటి లిమిటెడ్

గవర్నమెంటు ఎస్టేటు, మౌంటురోడ్డు, మద్రాసు.

గాంధినగరు (అడయారు) లోని షాపులు కట్టుకొనుటకు స్థలము విక్రయము.

గాంధినగరములోని షాపులు కట్టుకొనుస్థలము విక్రయములకు సీలువేసిన టెండర్లను 31-10-50వ తేదీ సాయంకాలము 3 గం॥ లోగా సెక్రటరీగారివద్ద దాఖలు చేయవలయును.

స్థల విక్రయనిబంధనలు ప్లాను వగైరాలు గల ఒకసెట్టు రూ. 3/- (మూడు రూపాయలు) చెల్లించి సొసైటీ ఆఫీసులో పనిచేయు కాలమున పొందవచ్చును.

మద్రాసు. కె. వెంకటస్వామి నాయుడు,

10-10-50. ప్రెసిడెంటు.

ఆఖరుదఫా తగ్గింపు ధరలు

మావద్ద నిల్వవుండె అసలు స్విస్ లీవర్ గడియారాలను మా ఖాతాదార్లకు మిక్కిలి చౌకధరలో 31-10-50 తేదీ వరకుమాత్రమే విక్రయింప నిశ్చయించినాము. అన్ని 15, 17 జ్యూవెల్సుగల వాచీలకు 5 సంవత్సరములు, తదితర వాచీలకు 3 సంవత్సరములు గ్యారంటీ. ప్రతివాచీతో ఒక గ్యారంటీ సర్టిఫికేటు, ఒకస్ట్రాపు ఒక వెల్వెటుపెట్టె ఉచితముగా పంపబడును. వాచీలు వి. పి. పార్సెలు ద్వారా పంపబడును. ప్యాకింగు, పోస్టేజి, సేల్సు టాక్సు ఉచితము.



ఉచిత బహుమతులు:—రెండువాచీలకు ఒకేమారు ఆర్డరు యిచ్చి ఒకేప్యాకింగులో పంపబడు వాటిలో ఒక అమెరికన్ ప్లాస్టిక్ టార్చిలైటు, లేక అమెరికన్ ఫౌంటెన్ పేనా (బంగారురంగుపై కాగంతో) ఉచితముగా పంపబడును. అదేవిధము 3 వాచీలకు ఒక పాకెట్ వాచి, 4 వాచీలకు ఒక ఆఫీసు టేబిల్ క్లాకు ఉచితముగా సప్లయిచేయబడును.





క్యాటలాగ్ నెం.	రౌండుసైజు 10½	జ్యూవెల్సు	ధర రు. అ.
507	క్రోమ్ స్టీల్‌బ్యాక్	5 జ్యూ.	20-0
508	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5 „	23-0
509	పూర్తి రోల్డుగోల్డు	5 „	26-0
510	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7 „	30-0
511	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7 „	33-0
512	పూర్తి రోల్డుగోల్డు	7 „	36-0
570	క్రోమ్ స్టీల్‌బ్యాక్	15 „	38-0
571	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15 „	43-0
572	20 మైక్రోమ్ గోల్డుతో	15 „	53-0
573	క్రోమ్ స్టీల్‌బ్యాక్	17 „	58-0
574	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	17 „	63-0
575	20 మైక్రోమ్ గోల్డుతో	17 „	73-0

క్యాటలాగ్ నెం.	పలుచదరం సైజు 7¾	జ్యూవెల్సు	ధర రు. అ.
555	క్రోమ్ స్టీల్‌బ్యాక్	5	33-0
556	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	36-0
557	పూర్తి రోల్డుగోల్డు	5	39-0
558	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	39-0
559	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	42-0
560	పూర్తి రోల్డుగోల్డు	7	45-0
610	క్రోమ్ స్టీల్‌బ్యాక్	15	50-0
611	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	55-0
612	పూర్తి రోల్డుగోల్డు	15	60-0
613	20 మైక్రోమ్ గోల్డుతో	15	65-0
614	క్రోమ్ స్టీల్‌బ్యాక్	17	60-0
615	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	17	67-0



వాటర్‌ప్రూఫ్, షాక్‌ప్రూఫ్

సెంటరు సెకండు రేడియం సైజు 8¾

636	క్రోమ్ స్టీలుబ్యాక్	15	85-0
637	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	90-0
638	20 మైక్రోమ్ గోల్డు	15	95-0
639	క్రోమ్ స్టీల్‌బ్యాక్	17	105-0
640	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాకు	17	110-0
641	20 మైక్రోమ్ గోల్డు	17	115-0



లేడీస్ సైజు 5¼

660	క్రోమ్ స్టీల్‌బ్యాక్	5	40-0
661	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	43-0
662	పూర్తి రోల్డుగోల్డు	5	46-0
663	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	45-0
664	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	48-0
665	పూర్తి రోల్డుగోల్డు	7	51-0



చదరం సైజు 10½

537	క్రోమ్ స్టీల్‌బ్యాక్	5	29-0
538	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	32-0
539	పూర్తి రోల్డుగోల్డు	5	35-0
540	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	33-0
541	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	36-0
542	పూర్తి రోల్డుగోల్డు	7	39-0
588	క్రోమ్ స్టీల్‌బ్యాక్	15	45-0
589	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	50-0
590	20 మైక్రోమ్ గోల్డు	15	55-0
643	ఆల్‌ప్రూఫ్ పూర్తి స్టీలు సెంటరు సెకండుతో	17	125-0



ఆఫీసు టేబిల్‌క్లాక్ (నెం. 681)

681	ఆఫీసు టేబిల్‌క్లాక్ చదరపు షేపు ఫ్యాన్సీడైలు, పూర్తి క్రోమ్‌డైలు 3½"	20-0
682	అలారమ్ టేబిల్‌క్లాకు డైలు 4"	19-0
683	అలారమ్ టేబిల్‌క్లాక్ పూర్తి క్రోమ్‌కేసు రేడియోడైలు డైలు 4"	21-0
684	మిదన అలారమ్ టేబిల్‌క్లాక్ ఫ్యాన్సీ రేడియండైలు డైలు 2¼"	35-0

SWISS WATCH Co.,

23, Sadashiv Lane, Post Box No. 3552, BOMBAY-4.

నిజాం ప్రభుత్వం ఖర్చు తగ్గింపు

పెద్ద ఉద్యోగుల జీతనాతాలలో కొంత కోతకు వ్యయకర్తన సంఘంవారి సిఫారసు

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) సికిందరాబాద్, అక్టోబర్ 12—

శ్రీ ఎ. డి. గోర్వాలా (ఐ. సి. ఎస్.) అధ్యక్షతను నెలకొల్పబడిన వ్యయకర్తన సంఘం సిఫార్సులను హైదరాబాద్ మంత్రివర్గం పరిశీలిస్తున్నదని, ఈ సిఫార్సులు ఇండియా ప్రభుత్వం సంస్థానశాఖకుకూడా తెలియజేయబడినవని నేడు తెలుస్తున్నది.

ఈ వ్యయకర్తన సంఘంలో శ్రీ గోర్వాలాకాక నవాబ్ ఆజం జంగ్ బహద్దర్ (మాజీ విద్యాశాఖ మంత్రి), శ్రీ జె. హెచ్. సుబ్బయ్య (నిమ్నజాతి సమాఖ్య అధ్యక్షుడు), శ్రీ మందుముల నరసింగరావు (రైయత్ పత్రిక సంపాదకుడు), రాయ్ దిల్ సుఖ్‌రాం, శ్రీ యిల్లెందుల రామచంద్రరావు గార్లు ఐదుగురుమంది సభ్యులు. ఈ సంఘం జూలై 12 వ తేదీన పని ప్రారంభించి నేడు సమాప్తి చేసింది. మొత్తం 92 మంది అధికారుల అనధికారుల అభిప్రాయాలు సేకరించింది. ఈ దర్యాప్తుకు ఇంతవరకు అయిన వ్యయం దాదాపు 10,000 రూపాయలు.

అబ్కారీశాఖ రాబడి, సంస్థానపు మొత్తం సాలుసరి రాబడిలో మూడవవంతు గనుక, మద్యనిషేధాన్ని అమలుపరచరాదనీ, ప్రభుత్వ కార్యకలాపం వెన్వెంటనే జరుగడానికి వీలుగా ప్రభుత్వశాఖల వికేంద్రీకరణ అవసరమనీ, 700-1,400 గ్రేండులోవున్న ప్రభుత్వ కార్యదర్శుల సంఖ్య తొమ్మిదింటికి తగ్గించాలని ఈ సంఘం సూచించినట్టు తెలుస్తున్నది.

ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లకు చెల్లిస్తున్న 200 రూపాయలు, చీఫ్ సెక్రెటరీకి చెల్లిస్తున్న 300 రూపాయల అదనపు అలవెన్సును రద్దుచేయాలనికూడా సూచించినట్టు తెలుస్తున్నది.

రద్దు, తగ్గింపు

వ్యయకర్తన సంఘం సూచించిన మరికొన్ని వివరాలివి:—కార్మిక, గ్రామ పునర్నిర్మాణశాఖల కార్యదర్శి పదవులను, ప్రధాన సాంకేతిక సలహాదారుని పదవి అబ్కారీ డిప్టీ కమీషనర్, రిజిస్ట్రేషన్, స్టాంపుల ఇన్‌స్పెక్టర్ జనరల్ పదవులను రద్దు చేయాలి. చీఫ్ ఇంజనీర్ల సంఖ్యను తగ్గించాలి. పబ్లిక్ వర్క్సు, ప్రజారోగ్య శాఖలకు సామాన్య (సాంకేతిక నిపుణులు కాని) కార్యదర్శులను నియమించాలి.

అమీరా, స్టేట్ గారేజీ శాఖలను రద్దుచేయాలి.

గ్రామాలలో మాల్యా పటేల్ (రెవెన్యూ అధికారులుగల గ్రామాధికారులు) పదవులను రద్దు చేయాలి. ఇంట్రోతుల సంఖ్యను తగ్గించాలి మంత్రుల సిబ్బందిని తగ్గించాలి. 800-1,500 400-800, 300-600 రూపాయల జీతంగల మొదటి తరగతి, రెండవ తరగతి ఆఫీసర్ల జీతాలు, 700-1400, 400-700, 300-500 కు తగ్గించాలి. ఇంటి అద్దె అలవెన్సును తగ్గించాలి. అన్ని శాఖలలోను నిరవసానమైన గ్రేడులు అమలుపరచాలి. పాతశాఖల కిచ్చే గ్రాంటులను తగ్గించాలి.

క్లాస్ గెజెటెడ్ అఫీసర్ల జీతం కోతనుగురించి వ్యయకర్తనసంఘం సూచించలేదు.

ముఖ్యమంత్రికి 1,200 నుంచి 2,000 వరకు మొత్తంగా ఇచ్చే నెలసరి అలవెన్సును, స్పెషల్ ట్రిబ్యునల్ ఖర్చును తగ్గించాలి.

హైదరాబాద్ సంస్థానంలో జీతాలు ఇండియా నాణెములలో చెల్లించాలి, 1951 ఏప్రిల్‌నుంచి ఇండియా రూపాయినే చలామణీ చేయాలి.

దక్కన్ ఎయిర్ వేస్‌ను ప్రభుత్వం స్వాధీన పరచుకొని నడపాలి, దీనితో విమాన యానం, కంపెనీని తొలిసారిగా జాతీయం చేయడం కాగలదు, న్యూఢిల్లీలో వున్న "హైదరాబాద్ భవనాన్ని" బొంబాయిలోవున్న "నేపియర్ భవనాన్ని", ఉదక మండలంలో వున్న "స్నోడన్ భవనాన్ని" అమ్మివేయాలి, హైదరాబాద్ కమర్షియల్ కార్పొరేషన్‌ను ప్రభుత్వం స్వాధీనపరచుకొని. 8½ కోట్ల పెట్టుబడిని ఉపసంహరించుకోవాలి. ప్రస్తుతం 5½ కోట్ల రూపాయలవరకు పెరిగిన పోలీసు ఖర్చును తగ్గించాలి.

అన్యప్రాంతాలలోవున్న ధనం

హైదరాబాద్ సంస్థానానికి వెలుపల వున్న వారివద్ద వున్న సంస్థానపు డబ్బును వివరాలను వ్యయకర్తన సంఘం సూచించింది. పాకిస్తాన్ ఆర్థిక మంత్రి మిస్టర్ ఘులాం మహమ్మద్ వద్ద ఐదు లక్షలు, ఆయన అల్లునివద్ద 20 లక్షలు నవాబ్ మహమ్మద్ జవ్వుల్లావద్ద ఐదు లక్షలు హైదరాబాద్ మాజీ స్థానికశాఖ కార్యదర్శి తకీవుద్దీన్ వద్ద 80 లక్షలు, లాయిక్ అలీ కాలంలో మొయిన్ నవాజ్ జంగ్ పేర విదేశాలలో వున్న డబ్బును కూడా వ్యయకర్తనసంఘం సూచించింది.

స్టేట్ బ్యాంకి లాభాలు

1950 సెప్టెంబర్ 30 వ తేదీతో సమాప్తమైన ఆర్థిక సంవత్సరంలో హైదరాబాద్ స్టేట్ బ్యాంకికి 25 లక్షల రూపాయలు లాభాలు వచ్చాయని తెలుస్తున్నది.

1949 లో స్టేట్ బ్యాంకి 18 లక్షలు గడించింది. దీనిలో ఆరు లక్షలు కరాచీలోని స్టేట్ బ్యాంకి శాఖకు వచ్చింది.

మతసంస్థల ప్రతినిధుల సమావేశం

హైదరాబాద్ ప్రభుత్వంలో మత శాఖను రద్దు చేయడం కారణంగా పుట్టిన్నమైన పరిస్థితిని చర్చించడానికి పెక్కు మతవర్గాల ప్రతినిధులు సమావేశమైనారు. భారత రాజ్యాంగంలోని 26 వ సూత్రంమేరకు తమ మత సంస్థల శ్రేయస్సును రక్షించడానికి ఒక స్థాయీసంఘాన్ని నెలకొల్పుటకు నిశ్చయించారు.

తనను విడుదల చేయాలని రజ్వీ అర్జీ

హైకోర్టులో బీబీ నగర్ దురంతం కేసు ముద్దాయిల మరికొన్ని అర్జీలు

సికిందరాబాద్, అక్టోబర్ 11—

షోయిబుల్లా హత్యకేసు సందర్భంగా యావజ్జీవ కారాగారశిక్ష ననుభవిస్తున్న కాశీం రజ్వీ నేడు హైదరాబాదు హైకోర్టులో మూడు అర్జీలు దాఖలుచేస్తూ, క్రింది కోర్టు (స్పెషల్ ట్రిబ్యునల్) చెప్పిన శిక్షలను రద్దుచేసి తనను విడుదలచేయవలసిందిగా కోరాడు. బీబీనగర్ దురంతంకేసు ముద్దాయిలు ఆరుగురు కూడా అట్టి అభ్యర్థనలనే చేస్తూ అర్జీలు పెట్టుకొన్నారు. న్యాయమూర్తులు వాటిని విచారించడానికి నిర్ణయించారు. ఏతేదీని విచారణ ప్రారంభించవలసిందీ ఇంకా నిర్ణయించలేదు.

తమను విచారించి శిక్షవేసే అధికారం స్పెషల్ ట్రిబ్యునల్‌కు లేదని అర్జీదారులు తమ అర్జీలలో పేర్కొన్నారు.

ట్రిబ్యునల్ తమకు సమాన రక్షణ యివ్వక భారత రాజ్యాంగం 14 వ సూత్రాన్ని ధిక్కరించిందని, ట్రిబ్యునల్ శిక్షలు రద్దుచేసి తమను విడుదల చేయవలసిందని వారు అభ్యర్థించారు.

నిజాం సోషలిస్టు పార్టీ నవ విధానం

నవంబర్ 27 వ తేదీన కార్యనిర్వాహక సభలో చర్చలు

సికిందరాబాద్, అక్టోబర్ 12—

హైదరాబాద్ సోషలిస్టు పార్టీ విధానాన్ని, కార్యక్రమాన్ని ఆంధ్రదేశంలో పర్యటనచేస్తున్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌తో శ్రీ వి. ఎన్. మహాదేవ్‌సింగ్ జరిపిన చర్చలదృష్ట్యా పునర్నిర్ణయించడంకోసం నవంబర్ 25 వ తేదీన కార్యనిర్వాహకవర్గం సమావేశం కానున్నది.

సంస్థాన ప్రభుత్వ విధానాలపట్ల, ముఖ్యంగా ఆహార సంఘాలపట్ల నిజాం సోషలిస్టుపార్టీ అవలంబించవలసిన వైఖరిని గురించి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సలహాలు తీసుకొనివచ్చానని నేడిక్కడికి మరలివచ్చిన శ్రీ మహాదేవ్‌సింగ్ అన్నాడు.

మరుగుదొడ్లు నెలకొల్పడానికి నిశ్చయం

షోలక్‌పూర్ (హైదరాబాద్‌లోఒకపేట) తాత్కాలికంగా మరుగుదొడ్లు ఏర్పాట్లు చేయడానికి ఆవార్డు సోషలిస్టుపార్టీ నిర్ణయించింది. గడచిన ఏడేండ్లుగా షోలక్ పూర్ వార్డువారు మరుగుదొడ్లకోసం మునిసిపాలిటీ వారిని కోరుతున్నారు. కాని, ఇంతవరకు మునిసిపాలిటీ అధికారులు వినిని చేసుకోలేదట.

20 మంది ప్రముఖ నిజాం కమ్యూనిస్టుల కాల్చివేత

—తొమ్మిది రోజులలోపల జరిగిన చర్య

సికిందరాబాద్, అక్టోబర్ 12—

ఈ నెల తొమ్మిది రోజులలోను 20 మందికి పైగా ప్రముఖ కమ్యూనిస్టు దళనాయకులు విహతులైనారు.

నల్లగొండజిల్లా కొంగరాలకుంట గ్రామంలో ఈ నెల 9 వ తేదీన పోలీసులకు కమ్యూనిస్టులకు జరిగిన సంఘర్షణలో యర్ర వరవయ్య లేపాటి ఆయన దళానికిచెందిన మరి ఆరుగురు మరణించారు.

కామన్నపేట సమీపంలోని మాడకొండను ఈ నెల 6 వ తేదీని పోలీసులు గాలిస్తున్నప్పుడు మరొక దళనాయకుడు వంపత్తు ముత్తయ్య కాల్చి చంపబడ్డారు.

ఈ నెల 2 వ తేదీన భువనగిరితాలూకా హరియాల కొండలలో మరి యిద్దరు ప్రముఖులు కాల్చివేయబడ్డారు.

ఎనిమిదిమంది కాల్చివేత

నల్లగొండజిల్లా జనగామతాలూకాలో ఏడుగురు కమ్యూనిస్టులు ఈ నెల 9 వ తేదీన కాల్చి చంపివేయబడ్డారు.

ఆ రోజుననే కమ్యూనిస్టులు ఇల్లెందుతాలూకా తిమ్మరావుపేట గ్రామంపై దాడిచేసి గొండి నిద్దయ్య అనే కీద రైతును చంపివేశారు. ఆయన భార్యను కొట్టి హింసించారు. రెండిండ్లను కాల్చివేశారు.

డిటెయిన్ చేయబడిన కమ్యూనిస్టులు

సికిందరాబాద్, అక్టోబర్ 12—

1,550 మంది కమ్యూనిస్టు లింకనూ డిటెన్షన్‌లో వున్నారని తెలుస్తున్నది.

1950 మే, జూన్ నెలల మధ్య దాదాపు 4,000 మంది డిటెన్యూలు వుండేవారు. వారిలో రివిజన్ కమిటీ సిఫార్సుల మేరకు పలువురు విడుదల చేయబడ్డారు. తక్కినవారి నేరాలను కూడా ఈ కమిటీ ఇక రెండు నెలలలో దర్యాప్తు చేస్తుంది.

కొత్తగా డిటెయిన్ చేయబడినవారు చాలకొద్దిమంది. గడచిన కొన్నినెలలుగా 25 మందికన్న ఎక్కువమంది డిటెయిన్ చేయబడలేదు.

25 గ్రామాలపై మూడులక్షల సాముదాయిక జరిమానా

నల్లగొండజిల్లాలోని 25 గ్రామాలపై విధించబడిన 3,11,040 రూపాయల సాముదాయిక జరిమానాలో ఇంతవరకు 3,02,776 రూపాయలు వసూలు చేయబడ్డాయని తెలుస్తున్నది

కమ్యూనిస్టుల తుడిచివేత

నిజాం, మద్రాసు పోలీసు అధికారుల చర్చలు

ఖమ్మంమెట్టు, అక్టోబర్ 12—

తెలంగాణాలోను, నిజాం సరిహద్దు ప్రాంతాలలోను కమ్యూనిస్టులను అణచివేయడానికి తీసుకుంటున్న చర్యలను సమన్వయ పరచడం విషయమై మద్రాసు, నిజాం ఉన్నత పోలీసు అధికారులు నేడిక్కడ చర్చలు జరిపారు.

మద్రాసు, హైదరాబాద్ పోలీసు డిప్యూటి ఇన్‌స్పెక్టర్ జనరల్సు శ్రీ కె. నంబియార్, శ్రీ కోశ్, బ్రిగేడియర్ మోశే, మునగాల స్పెషల్ఆర్మ్డ్ పోలీసు సూపరింటెండెంటు శ్రీ రెడ్డి, తెలంగాణ స్పెషల్ పోలీసు కమిషనర్ కెప్టెన్ నంజప్ప కృష్ణ, నల్లగొండ, ఖమ్మంమెట్టు జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల దుండగాలు చాలవరకు అదుపులోకి వచ్చినట్టు ఈ చర్చలవల్ల తెలుస్తున్నది.

మంత్రి శ్రీ బసవరాజుగారు

హైదరాబాద్ అటవీ శాఖామంత్రి శ్రీ వలూరి బసవరాజుగారు ఈ నెల 17 వ తేదీన సింగరేణి కాలరీస్ పర్యటించగలరని విశ్వసనీయంగా తెలుస్తున్నది. సింగరేణి కాలరీస్‌లో అటవీ శాఖోద్యోగుల శిక్షణాలయానికి ప్రారంభోత్సవం జరుపుతారని కూడా తెలుస్తున్నది.

మంత్రాలపూడి అడవులలో ఇద్దరు కమ్యూనిస్టుల వధ

పోలీసులతో జరిగిన సంఘర్షణ సందర్భంలో

(మన విలేకరి)

గుంటూరు, అక్టోబర్ 11—

పల్నాడు తాలూకాలోని గురజాలకు సమీపంలోవున్న మంత్రాలపూడి అడవులలో నిన్న రాత్రి మూడుగంటలవేళ పోలీసులతో జరిగిన సంఘర్షణలో ఇద్దరు కమ్యూనిస్టులు మరణించినట్లు యిక్కడికి వార్తవచ్చింది. మందు దట్టించిన ఒక తుపాకి, ఒక బల్లెం, ఆయుధాలు స్వాధీనం చేసుకోబడ్డవి. దుండగులు సైన్‌తుపాకులు ఉపయోగించారట. చనిపోయినవారెవరో ఇంకా గుర్తించబడలేదు.

నిజాం కమ్యూనిస్టు ఖైదీల పరారీకి కారకులు

ముగ్గురి అరెస్టు

సికిందరాబాద్, అక్టోబర్ 11—

గడచిన మేలో హైదరాబాద్ హైకోర్టులో పోలీసుల బారినుంచి ఇద్దరు కమ్యూనిస్టునాయకులు తప్పించుకుపోయిన సంఘటన సందర్భంగా పోలీసులు ఒక ఉపాధ్యాయుని, ఒక పోలీస్ కానిస్టేబిల్‌ను, ఒక మాజీ హవల్దార్‌ను నేడు అరెస్టు చేశారు. వీరికి కమ్యూనిస్టులతో సంబంధం కలదని, పరారీకి ఒకరోజుముందు వీరు ఖైదు కిటికీలను బైటనుంచి కోసివేసినారని ఏర్పాటుపై తెలియవచ్చింది.

నేడు అరెస్టు చేయబడిన కానిస్టేబిల్ ఖైదీలు పరారైనరోజున హైకోర్టుకు కావలాకాస్తున్నాడట.

రాయచూర్ దోపిడీలో 46 మంది అరెస్టు

దౌర్జన్యం, పితూరీ నేరాల క్రింద త్వరలో విచారణ

సికిందరాబాద్, అక్టోబరు 12—

గడచినెల రాయచూర్‌లో జరిగిన సర్కార్ ధాన్యంగిడ్డంగి దోపిడీలో 46 మంది అరెస్టు చేయబడ్డారు. దోపిడీ దౌర్జన్యం, పితూరీ నేరాలక్రింద త్వరలో వీరి విచారణ జరుగగలదు.

నిజాం హోంశాఖ మంత్రి రెండురోజులపాటు రాయచూరులోవుండి కాల్పులు జరిగిన స్థలాన్ని, గోదాములను, కాల్పులలో మరణించినవారి ఇండ్లను పరిశీలించాడు. పరిస్థితి అదుపులోకి వచ్చిందని ఆయన అన్నాడు.

పోలీసు కాల్పులలో ముగ్గురు మరణించడం, 10 మందికి గాయాలు తగలడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

ఈ విషయమై దర్యాప్తు జరపడానికి విచారణ సంఘాన్ని నియమించే విషయమై ప్రభుత్వమింకా నిర్ణయించలేదు.

జిల్లాలలో ఆహార పరిస్థితి

అన్ని జిల్లాలలోను ఆహార పరిస్థితి, పంటల పరిస్థితి చాలా సంతృప్తికరంగా వున్నదని, ఇక్కడికి వార్తలు వస్తున్నవి.

ఆదిలాబాదు జిల్లాలో జొన్న, పత్తి పంటలు బాగున్నవని, రాబీ నాటుకోసం ఏర్పాట్లు జరుగుతున్నవని తెలుస్తున్నది. అన్ని జిల్లాలనుంచి పంటల విషయమై ఇలాటి వార్తలే వస్తున్నవి.

విపణి వీధి

మద్రాసు, అక్టోబర్ 13—

అమ్మకం వన్ను		రు. అ. పై.
నవరం చిల్లరధర	....	76- 4-0
పాట్లా బంగారం	....	111- 4-0
మూపా బంగారం	....	109- 8-0
వెండి పంచకులాలు	....	183- 8-0
వెండి చిల్లర ధర	....	1-14-0

వేరుశెనగ గింజలు

(581 పౌనులు) సెషిన్ వరకు (కొరమాండల్)	209- 0-0	210- 0-0
వేరుశెనగ నూనె ఉగాదు ధర		
3% ఎస్. ఎస్. ఎ.	410- 0-0	412- 0-0
అక్టోబరు 3%	407- 0-0	408- 0-0
నవంబర్ 3%		387- 0-0
నవంబర్, డిసెంబర్		382- 0-0
డిసెంబర్, జనవరి		375- 0-0

ఆముదం

"వరపాలాపుపేట్టు" (500 పౌన్లు)	345-0-0	350- 0-0
తిరుపత్తూరు		340- 0-0

కొబ్బరినూనె

37½ పౌన్లుగలడబ్బా 1 కి	40- 0-0

పంచదార

మూర్ హౌరా	(2 ఆంధర్)	93- 0- 0
"లోహట్"	..	91-10- 6
"కరయా"	..	91- 8- 3
"మక పోలియా"	..	92- 6-11
"తయ్యారు"	..	90-12- 3
"గారి"	..	93- 7- 0

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 13—

అమ్మకం వన్ను		రు. అ. పై.
పొట్లా బంగారం	....	110- 4-0
వెండి 100 తులాలు	....	182-10-0
వనరకు	....	75- 6-0

బొంబాయి స్టాక్ ఎక్స్చేంజి

బొంబాయి, అక్టోబర్ 13—

	ఓపెనింగ్ ధరలు	క్లోజింగ్
టాటా డిఫర్డు	1728-12-0	1723- 8-0
„ ఆర్డినరి	331- 4-0	330- 0-0
డైయింగ్సు	938-12-0	937- 8-0
కోహినూర్సు	312- 0-0	311- 0-0
స్వదేశీ	273- 0-0	273- 0-0
సెంట్రల్	243- 0-0	241- 8-0
ఇండియా యునైటెడ్	11-13-0	11-13-6
„ „ (డిఫర్డు)	1-13-9	1-13-6
అపోలో	2-15-6	2-15-6
బర్మాష్	505- 0-0	505 0-0
సిమెంట్సు	170- 0-0	168-12-0
సింధియా	14- 8-0	14- 9-0
ఇండియన్ ఐరన్	30-11-0	30- 7-0
బెంగాల్ స్టీలు	21- 9-0	21- 0-0
టాటా కెమికల్	13-0-0	13- 0-0
బర్మా కార్సు	3- 2-6	3- 2-0
ఇండియన్ కాపర్	2-11-6	2-12-0
ఇండియా స్టీమ్ షిప్	7- 9-0	7- 8-0
హిందు మోటార్సు	6-2-0	6- 2-0
యుకో బ్యాంక్	—	46- 0-0
వి. బి. సెంట్రల్	—	—
బి. బి. సి.	1-12-0	8 12-0
విక్టోరియా	1-12-0	1-13-0
„ (ప్రిఫరెన్సు)	4- 0-0	3 12-0
ఏన్లే	—	254-0-0

ఢిల్లీమార్కెట్ ధరలు

[జస్పిరర్ ఖరియామల్, గడోడియా మార్కెట్]

ఢిల్లీ, అక్టోబర్ 12—

గుర్యాలు (84½ పౌనులు) ముణుగు 1 కి రు. 570—

లవంగాలు	..	180—
గోంధి	..	207—212
యాలకులు	..	135—140
చక్కెర	..	88—115
పసుపు (ఈరోడ్)	..	—48
„ (నిజామాబాద్)	..	46—
„ (దుగ్గిరాల)	..	468—
కిస్‌మర్ కొబ్బరి	..	85—88
నగ్గుబియ్యం	..	58—60
మిర్చి	..	85—90
జీలకర్ర	..	70—90
ధనియాలు	..	80—105
వాము (కర్నూలు)	..	26—55
సోంపు	..	40—65
సొంతులు	..	38—44
మామిడివడుగు	..	30—70
గసగసాలు	..	75—77
బాదం	..	95—140
కిస్‌మిస్	..	100—140
జీడిపప్పు	..	1 5—150

1950 అక్టోబర్ 14 శనివారం

వికృతినామ సంవత్సర

ఆశ్వయుజ శుద్ధ తదియ

తదియ ప॥ 12-52 గంటలవరకు

విశాఖ నక్షత్రం ప॥ 12-55 గంటలవరకు

వర్జ్యం : పా॥ 4-38 నుంచి 6-7 గంటలవరకు

ఆసియా యువజన మహాసభ

న్యూఢిల్లీ, అక్టోబర్ 12—

వచ్చే శరదృతువులో ఇండియాలో ఆసియా యువజన ప్రదర్శనాన్ని జరుపవలసిందిగా మిత్రరాజ్యసమితిని ఇండియా ప్రభుత్వం ఆహ్వానించింది.

మలయా, సింగపూర్, బర్మా, లంక, పాకిస్తాన్, థాయిలెండ్ ఫిలిప్పీన్సు, ఇండియా, ఇండోనేషియాల ప్రతినిధులు ఇందులో పాల్గొనవచ్చు.

శిరోజములను చక్కగాదువ్వి అందముగా అగుపించుటకు దీనిని నిత్యవిధిగా చేసుకొనుడు

తలలో దినమంతయూ చేరిన మురికిని తీయుటకు టాంకో షాంపూతో కడుగుము.

వెంట్రుకలు దట్టముగా పెరుగుటకు ఉత్తేజన మిచ్చే టాంకో కొబ్బర తలనూనెతో బాగుగా రుద్దుడు. నూనె దండిగా అంటించుట అనావశ్యకము.

శుభ్రముగా, మనోహరముగా అగుపించుటకు దువ్వెనతో, తరువాత బ్రష్‌తో దువ్వుడు.

కేశ ఆరోగ్య మునకు జంట సహకారులు

టాంకో కొబ్బర తలనూనె మరియు షాంపూ

ది టాటా ఆయిల్స్ కంపెనీ, లిమిటెడ్

ఖురానె షరీఫ్

తెలుగుతర్జుమా వ్యాఖ్యాన సహితము

మౌల్వీ ఎమ్. అబ్దుల్‌గఫూర్‌గారిచే వ్రాయబడినది, రాయల్‌సైజు, గ్లేజుకాగితము. పూర్తి 30 కాండములు. పేజీలు 1860, రెండు సంపుటములు అట్టబైండు. వెల రూ. 8/-

జగత్ ప్రవక్త

హజరత్ మహమ్మద్‌వారి సంపూర్ణచరిత్రము, గ్లేజుకాగితము, అట్టబైండు వెల రూ. 2/- అడ్వాన్సు రూ. 1/- పంపవలెను. వలయువారు :

వైస్ ప్రిన్సిపాల్

అరబీకాలేజి, కర్నూలు.

కోకిలా అగరువత్తులు

REGD KOKILA TRADE MARK

రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు

N.K. సుబ్బయ్యశెట్టి & సన్సు

కోకిల బిల్డింగ్, బెంగళూరు 2

కుషు ★ బొల్లి

వగైరా మేహవ్యాధులు, సెగ, పవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స : క్యాటలాగు ఉచితం. బి. వి. రెడ్డి అండ్ కో., "వాన్కూరాశ్రమము" గోపాలపురం, తూర్పు గోదావరి జిల్లా.

విజయ సింధూరము

స్త్రీల హిస్టీరియా వ్యాధులకు అమృతము

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ.

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras.

★★★★
Regd. No. M. 4475 ANDHRA PRABHA, MADRAS
ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 12 సంచిక 41
12 పేజీలు వెల :: :: రెండణాలు
మద్రాసు: ఆదివారం 15-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు 80748

ఏప్రిల్ 10_జనరల్ ఎన్నికలు

("ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి) కటక్, అక్టోబర్ 13—
ఇండియా మొత్తంలో జనరల్ ఎన్నికలు జరపడానికి 1951 ఏప్రిల్ పదవతేదీ తాత్కాలికంగా నిర్ణయించబడినట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కొరియా పునరుద్ధరణ కార్యక్రమం వ్యవహర్త

రామస్వామి మొదలియార్ పేరు సూచించబడిందట

న్యూయార్క్, అక్టోబర్ 13—
కొరియా పునరుద్ధరణ కార్యక్రమం వ్యవహర్తగా ఉండటానికి సమర్థుడని ఏ. రామస్వామి మొదలియార్ పేరును మిత్రరాజ్య సమితి ఆర్థిక, సాంఘిక సమన్వయ కౌన్సిలు వర్గాలలో చర్చిస్తున్నారు.
ఈ కౌన్సిలుకు రామస్వామి మొదలియార్ ప్రస్తుతం ఉపాధ్యక్షుడు.

ఉత్తర కొరియాలో కొంతభాగం ఆక్రమణకు చైనా యోచన?

రష్యన్, చైనీస్ సరిహద్దులవద్ద అమెరికన్ నౌకలచే ఉత్తర కొరియన్ నౌకాశ్రయాల నాశనం

కొత్తచోట సైన్యాల్ని దించడానికి యత్నమట

టోకియో, అక్టోబర్ 13—
మిత్రరాజ్య యుద్ధనౌకలు, విమానాలు ఉత్తర కొరియా తూర్పు, పశ్చిమ తీరాలలో మంచూరియా, సైబీరియా సరిహద్దులకు కొలదిమైళ్ళలో గల స్థావరాల మీద ప్రచండంగా అగ్నివర్షం కురిపించాయి.

యుద్ధనౌకలు ఈశాన్య దిశగా కొరియా తీరంపై కాల్పులు చేయడం బట్టి, మిత్రరాజ్య సైన్యాలు దిగగలవనీ, ప్యాంగ్‌యాంగ్ దిశగా ముట్టడులు జరుపుతున్న సైన్యాలతో సహకారంగా ఎగువనుంచి పోరు సాగిస్తాయనీ వదంతులు బయలుదేరాయి.

ఉత్తర కొరియాలో మంచూరియా సరిహద్దు సమీపాన యాలూ నదివద్ద గల ప్రాంతను చైనీస్ కమ్యూనిస్టులు ఆక్రమించుకోదలచారంటూ ధ్రువపడని వార్తలు చేరిన సమయంలో, బలీయమైన మిత్రరాజ్య యుద్ధనౌకలు కొరియా తూర్పుతీరంలోని నౌకాశ్రయాలపై భీషణంగా కాల్పులు జరిపాయి. విమానాలు వాటిపై బాంబులను గుప్పించాయి.

చోంగ్‌జిన్ నుంచి దక్షిణాన 120 మైళ్ల వరకు గల స్థావరాలమీద మొత్తం 37 నౌకలు ముట్టడి జరిపాయి. వీటిలో బ్రిటిష్, ఆస్ట్రేలియన్ నౌకలు, అమెరికన్ యుద్ధ నౌకలన్నిటిలో పెద్దదైన 45000 టన్నుల "మిస్సోరీ" వున్నాయి.

గాలికోట విమానాలు కొరియా—మంచూరియా సరిహద్దుకు 20 మైళ్ళ సమీపందాకా వెళ్లి నాన్మి ఉంగ్‌మీద బాంబులు వేశాయి.

మిత్రరాజ్య యుద్ధనౌకల కాల్పులకు చోంగ్‌జిన్ పట్టణం సర్వనాశనమైంది. ఇది సోవియెట్ సరిహద్దుకు 49 మైళ్లలోవుంది. ఉత్తర కొరియన్ లకు రష్యన్ సప్లయిలు వచ్చేమార్గంలోని కనీసం మూడొక రెండురేవులు, రైలుమార్గాలు జంక్షన్లు కూడా నాశనం చెయ్యబడ్డాయి.

వన్‌సాన్ నుంచి మంచూరియన్ సరిహద్దు వరకు తీరంలో 275 మైళ్ళ మేరను విమానాలు గాలించి, 30 ఉత్తరకొరియన్ పడవలను ముంచివేశాయి.

ఉత్తర కొరియాలో యాలూనదిమీద గల ఇరుకు భూభాగాన్ని చైనీస్ కమ్యూనిస్టులు ఆక్రమించుకోబోతున్నారనే వదంతులు ఈ క్రింద పేర్కొన్న కారణాలచేత బయలుదేరి వుంటాయని పరిశీలకులు తలపోస్తున్నారు

ఒకటి—ఉత్తర కొరియన్‌ల హైడ్రో-ఎలక్ట్రిక్ యంత్రాలను ఏమాత్రం అమెరికన్‌ల అదుపాటులో లేకుండా చెయ్యాలని చైనీస్ కమ్యూనిస్టుల తలంపు. కొరియాలోని అనేక ఆధునిక పరిశ్రమలకు ఇవి ఎలక్ట్రిసిటీని సప్లయిచేస్తాయి

రెండు—ఉత్తర కొరియన్ ప్రభుత్వం తలదాచుకోడానికి ఆస్కారం వుండాలని చైనీస్ కమ్యూనిస్టులు వాంఛిస్తున్నారు

జనరల్ మెకార్థర్ ప్రధానసైన్యాలు క్యాసంగ్ నుంచిముందడుగు వెయ్యడంలో విలంబన చెయ్యాలని ఉత్తర కొరియన్‌లు చేస్తున్న ప్రతిఘటన చేటిదాకా కొంతవరకు ఫలించింది.

ఇతర రంగాలలోని సైన్యాలతో పోటీపడుతూ, నేడు నగరానికి 60 మైళ్ళలోకి వచ్చాయి.

ఇది యిలా వుండగా, ప్యాంగ్‌యాంగ్‌కు వెళ్ళే పెద్ద రోడ్డుపోగల కూమ్చన్ నగరంలో-లిటిల్ స్టాలిన్ గ్రాడ్-నిన్న అమెరికన్‌లు ప్రవేశించి, దానిని స్వాధీన పరచుకున్నారు.

దక్షిణ కొరియన్ సైనికులు ఇప్పుడు కొరియన్ ద్వీపకల్పం మధ్య, ప్యాంగ్‌యాంగ్ ఆగ్నేయ దిశలో వున్నారు బ్రిటిష్ అమెరికన్ సైనికుల కంటెవారు ప్యాంగ్‌యాంగ్‌కు సమీపంగావున్నారు.

కూమ్చన్ రంగంలో ఉత్తర కొరియన్‌లు ఆత్మబలిదానానికి సిద్ధపడి ప్రతిఘటన జరుపుతున్నందున, ప్యాంగ్‌యాంగ్ దిశగా బ్రిటిష్ అమెరికన్ సైన్యాల పురోగమనంలో విలంబనం కలిగింది

ప్యాంగ్‌యాంగ్‌పై ముప్పేట ముట్టడి

ఉత్తర కొరియన్ రాజధానిపై మిత్రరాజ్య సైన్యాలు ముప్పేట ముట్టడి జరపడానికి ప్రయత్నిస్తున్నాయి.

కూమ్చన్ రంగంనుంచి బ్రిటిష్, అమెరికన్ సైన్యాలు, ఇదన్ నుంచి దక్షిణ కొరియన్ సైన్యాలు తూర్పునుంచి మరికొన్ని దక్షిణ కొరియన్ సైన్యాలు ... ముట్టడి ... చేస్తున్నాయి.

ఎవరిదో తెలియని ఒక విమానం నేటి ఉదయం వేగంగా వచ్చి, ఇన్‌చన్‌లోని అమెరికన్ యుద్ధనౌకపై దాడిచేసిందని, జనరల్ మెకార్థర్ కార్యాలయం ప్రకటించింది.

కూమ్చన్ పతనం

టోకియో, అక్టోబర్ 14—
ఉత్తర కొరియన్ రాజధానిపై ముట్టడి జరపడానికి దక్షిణ కొరియన్ సైన్యాలు

ఉత్తర కొరియాకు మహాపద్రవం

సంభవించనున్నదని ప్రధాని కిమ్-ఈర్-సేన్ ప్రకటన

శాన్‌ఫ్రాన్సిస్కో, అక్టోబర్ 13—
ఉత్తర కొరియాకు మహోపద్రవం సంభవించనున్నదని ఉత్తర కొరియన్ ప్రజలను ప్రధాని కిమ్-ఈర్-సేన్ హెచ్చరించినట్లు పెకింగ్ రేడియో బ్రాడ్‌కాస్ట్‌లో తెల్పబడింది.

కిమ్-ఈర్-సేన్ తన ప్రకటనను బుధవారం నాడు ప్యాంగ్‌యాంగ్‌లో చేశాడట.

ఉత్తర కొరియన్‌లు పరాజయం పొందుతున్నారని ఆయన ఒప్పుకొనడానికి ఇదే ప్రథమమని ఇక్కడి పరిశీలకులు అంటున్నారు.

ఉత్తర కొరియన్‌లు ప్రతి అంగుళంమేరకు పోరాటం జరుపుతున్నప్పటికీ వెనుకడుగు వెయ్యక తప్పలేదనీ, తమ మాతృదేశానికి ఇప్పుడు అత్యంత ప్రమాదకరపరిస్థితి యేర్పడ్డదనీ, ఉత్తర కొరియాప్రధాని అన్నాడు.

అమెరికా గూఢచారులు

—ఆసియాలో విశేషంగా కలరట

పెకింగ్, అక్టోబర్ 13—
ఆసియా మొత్తంలో అమెరికా గూఢచారిదళాలు పని చేస్తున్నవని, నవచైనాను చుట్టుముట్టి వుండడమేగాక, కొరియానుంచి ఇండియాకు మార్గాలను బంధించినవని నవచైనా ప్రభుత్వం పత్రిక "పీపుల్స్ డైలీ" నేడు ఆరోపించింది, చైనీస్ ప్రజలందరు అప్రమత్తులై వ్యవహరించాలని కూడా హెచ్చరించింది.

ఇండో_చైనాకు సాధ్యమైనంత త్వరలో ఆయుధాల రవాణా

—ఫ్రాన్సుకు అమెరికా వాగ్దానం

వాషింగ్టన్, అక్టోబర్ 13—
ఇండో చైనా యుద్ధంలో క్లిష్ట పరిస్థితి నెదుర్కొంటున్న ఫ్రెంచి సేనలకు తొందరగా ఆయుధాల నందించడానికి సర్వవిధాల యత్నించగలమని యునైటెడ్ స్టేట్స్ ఫ్రాన్సుకు అభయమిచ్చినట్లు నేడు ఇక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

ఫ్రాన్సు ఆయుధ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని గురించి ఫ్రెంచి, అమెరికన్ మంత్రులు నేడు సంభాషణలు జరిపిన సమ్మతి యునైటెడ్ స్టేట్స్ విదేశాంగ శాఖ సంగ్రహంగా వెలువరించినప్రకటనలోనే ఈ సంగతి తెలిపినది.

చర్చకు సంబంధించిన ఏ ఇతర అంశాల ప్రసక్తి ఈ ప్రకటనలో లేదు.

నేటి సంభాషణలలో ఫ్రెంచిప్రభుత్వ ఆర్థిక మంత్రులు జూలెస్ మోష్, మారిపెటిలు అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ ఆచిసన్, రక్షణమంత్రి జనరల్ జార్జి మార్షల్, కోశాంగ మంత్రి మిస్టర్ జాన్ స్నైడర్‌లు పాల్గొన్నారు

సమావేశంలో ఫ్రెంచి ఆర్థికమంత్రి 1951 బడ్జెట్ పరంగా ఆయుధ పునర్నిర్మాణ కార్యక్రమంలో ఉత్పన్నమైన సాధకబాధకాలను వివరించగా, అమెరికన్ అధికారులు వాటిని శ్రద్ధగా పరిశీలించి తగువిధంగా వ్యవహరించగలరని అచిసన్,

ఇండోచైనాలోని ఫ్రెంచివారికి ఇతర అసోసియేట్ రాజ్యాలకు ఆయుధ సామగ్రిని తొందరగా అందజేయడానికి యునైటెడ్‌స్టేట్స్ సర్వవిధాల యత్నిస్తున్నదని రక్షణ మంత్రి మార్షల్ ఫ్రెంచి మంత్రులకు తెలియజేశారు

ఇండో-చైనాకు త్వరితంగా ఆయుధాలను రవాణా చెయ్యవలసినదిగా అమెరికాను కోరుతూ ఫ్రెంచి ప్రభుత్వం విజ్ఞాపన చేసిన సందర్భంలో పేర్కొన్న జనరల్ మార్షల్ పైన పేర్కొన్న విధంగా ఫ్రెంచి మంత్రులకు హామీ ఇచ్చాడు.

ఇండోచైనాకు పంపే ఆయుధ సామగ్రిలో తేలిక బాంబర్ విమానాలను శతఘ్నులను సైనిక శకటాలను, నావలను కూడా చేర్చవలసినదని ఫ్రెంచి రక్షణ మంత్రి మిస్టర్ మార్షల్‌ను కోరాడు

1951 లో 317 కోట్ల డాలర్ల విలువగల యుద్ధ సామగ్రిని సరఫరా చెయ్యవలసినదిగా ఫ్రాన్సు అమెరికాను కోరినట్లు అమెరికన్ ఉద్యోగులు నేటి రాత్రి అన్నారు

ఇది చాలా పెద్ద మొత్తమని, అయితే రక్షణ పథకాలను తీర్చడం నిమిత్తం కొంత ద్రవ్యం కేటాయించబడగలదనీ ఫ్రెంచి మంత్రులకు తెలియజేయబడిందనీ వీరు సూచించారు

యుద్ధం ప్రారంభమైన పిదప ఎన్నడు కని విని ఎరుగనంత తీవ్రసమరం సాగించిన మీదట ... శనివారంనాడు థట్‌కే చేరుకోగలిగారని, ఈ చర్యలో చాలామంది నష్టపడ్డారని ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది

"ఇండో-చైనాలో సైనిక పరిస్థితి ఫ్రెంచి సైన్యాల అదుపులోనికి వచ్చినట్లే" అని ఇండో-చైనాలోని అసోసియేట్ రాజ్యాల కాకామంత్రి ముష్యూర్ జీన్ లెటోర్నూ నేటిరాత్రి అన్నాడు.

ఇండో-చైనా పరిస్థితిపై ఫ్రెంచి ప్రభుత్వ మంత్రులు జరిపిన సమావేశానికి పిమ్మట పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ, చైనా పరిహద్దు ప్రాంతంలోని స్థావరాలనుంచి మూడురోజులుగా ఫ్రెంచి సైనికుల ఉపసంహరణ క్రమబద్ధంగా ఏ చిక్కులూ లేకుండా కొనసాగింపబడి అదనపు బలాలు కొలది వారాలలోనే ఇండో-చైనాకు చేరగలవనీ ఆయన అన్నాడు.

థట్కే నుంచి ఫ్రెంచి బలాల ఉపసంహరణ

సైగాన్, అక్టోబర్ 13—
కమ్యూనిస్ట్ చైనా సరిహద్దులోని థట్‌కే నుంచి ఫ్రెంచి సైనిక దళాలు తొందరగా ఉపసంహరించుకొంటున్నవని, ఇండో-చైనాలో

వర్కింగ్‌కమిటీ నిర్మాణంలో చిక్కులు_తొలగించడానికి రాజాజీ పథకం

(మన విలేకరి) న్యూఢిల్లీ, అక్టోబర్ 14—
నూతన విధానం అవలంభించడం ద్వారా కొత్త కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్మాణం విషయమై ఏర్పడిన చిక్కులను తొలగించడానికి శ్రీ రాజగోపాలాచారిగారు సరికొత్త పథకాన్ని రూపొందించి సంప్రతింపులు ప్రారంభించారని తెలుస్తున్నది.

తాము వర్కింగ్ కమిటీలో చేరజాలనని స్పష్టపరుస్తూ పండిట్ నెహ్రూ నిన్నను రాష్ట్రపతి పురుషోత్తందాస్ టాండన్‌కు ఒకలేఖవ్రాయడంతో కొత్త వర్కింగ్‌కమిటీ నిర్మాణం విషయంలో పూర్తి ప్రతిష్టంభన ఏర్పడింది.

ఆ తరువాతనే రాజాజీ నూతన పథకాన్ని తయారుచేసి సంప్రతింపులు ప్రారంభించారనీ పండిట్ నెహ్రూ వర్కింగ్ కమిటీలో చేరడాన్ని గురించి ఆయనకు ఇంకా ఆశ వున్నందునే ఈ ప్రయత్నాన్ని కొనసాగిస్తున్నారని చెప్పబడుతున్నది

గత రాత్రి బాబూ టాండన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఒకరిద్దరు స్నేహితులు, నూతన దృక్పథంలో వర్కింగ్ కమిటీ నిర్మాణ సమస్యను గురించి సంప్రతింపులు ప్రారంభించ వచ్చునని చెప్పిన విషయం ఈ సందర్భంలో గమనించవలసివుంది

రాజాజీ నూతన పథకంపై నేటి ఉదయం నుంచి ఆలోచనలు ప్రారంభమైనవి.

ఒకటి రెండు రోజులలోనూ తన వర్కింగ్ కమిటీ సభ్యుల పేర్లు ప్రకటింపబడవచ్చునని కూడా విశ్వసించబడుతున్నది

సర్దార్ పటేల్ జగ్జీవనరాం, పండిట్ పంత్‌గార్లు వర్కింగ్ కమిటీలో వుండగల మంత్రుల కోటాలో తప్పక వుండగలరని మిగిలినవారిలో చాలామంది రాష్ట్ర కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు వుంటారని చెప్పబడుతున్నది.

మౌలానా అబ్దుల్‌కలాం ఆజాద్‌స్థానే డాక్టర్ ... సభ్యత్వం ఇస్తారట

మహిళా సభ్యురాలు ఒక్కరు కూడా వుండక పోవచ్చునట

(మిగతా 5 వ కాలంలో)

(3 వ కాలం తరువాయి)

కాంగ్రెస్ కార్యదర్శులుగా శ్రీ కళావెంకట రావు శ్రీ మోహనలాల్ గౌతమ నియమింపబడటం తథ్యమనికూడా విశ్వసించబడుతున్నది.

పంజాబు, బీహారు, అస్సాం, ఒరిస్సా, ఆంధ్ర తమిళనాడు రాజస్థాన్ రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులతోపాటు శ్రీ ద్వారక ప్రసాద్‌మిశ్రా, శ్రీ ప్రఫుల్లసేన్, శ్రీ సంపూర్ణానంద్‌లేదా హఫీజ్ మహ్మద్ ఇబ్రహీం, కూడా వుండగలరని తెలుస్తున్నది

కొత్త వర్కింగ్ కమిటీలో సభ్యులుగా వుండగల 15 మంది సభ్యులనుగురించి అనలు ఏకాభిప్రాయం కుదిరిందట కాని రఫీఅహ్మద్ కిద్వాయ్ పేరు సూచించబడటంతో ప్రతిష్టంభన ప్రారంభమైనది సెప్టెంబర్ ఆఖరు వారంనుంచి, ఈ విషయమై అయిదుగురు అగ్రనాయకుల మధ్య తీవ్రమైనచర్చలు జరిగినవి

చివరకు, రాష్ట్రపతి టాండన్ పండిట్ నెహ్రూ వర్కింగ్ కమిటీలో చేరాలని ఆహ్వానిస్తూ నిన్నను ఒకలేఖ వ్రాశారు పండిట్ నెహ్రూ అత్యంత రాన్నిబటి శ్రీ విశ్వనాథ దాస్ పేరును తొలగించడానికి సమ్మతిస్తూ, తాను అత్యంతరం చెబుతున్న ఒక్కపేరు చేర్చాలని ఎట్టిఎటమండా వుండాలని ఆ లేఖలో బాబూ టాండన్ పేర్కొన్నారట

దానికి పండిట్ నెహ్రూ మృదు మధురంగా కొన్నిమాటలలో సమాధానం చెబుతూ వర్కింగ్ కమిటీకి బయటవుండి, దేశానికి, కాంగ్రెస్‌సంస్థకు హెచ్చుసేవచేయగలనని తలపోస్తున్నాననీ రాష్ట్రపతితో తాను మిగతా విషయాలలో పూర్తిగా సహకరించగలననీ తెలియజేశారట

అంతకుముందు శ్రీ రాజగోపాలాచారిగారు కూడా శ్రీ టాండన్‌కు ఒక లేఖ వ్రాశారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది రఫీ సాహెబ్‌ను వర్కింగ్ కమిటీలో చేర్చుకొనవలసిందని కోరుతూ ఒక పురాణకథను సాదృశ్యంగా రాజాజీ ఉదాహరించారట. గరళం మింగినశివునికి పలె చేయడానికి శ్రీ టాండన్ నిరాకరించారట.

వర్కింగ్ కమిటీ నిర్మాణం విషయంలో ఏకాభిప్రాయం కుదరనప్పుడు, పదవీ విరమణ చేసి, విశ్రాంతి తీసుకొనడమే మేలని తాను భావిస్తున్నట్టు ... రాజాజీ ఈ లేఖలో వ్రాశారట

పండిట్ నెహ్రూలేఖ చేరిన తరువాత శ్రీ టాండన్ నేటి మధ్యాహ్నం సర్దార్ పటేలును కలుసుకున్నారు.

తొందరపడవలదని ట్రూమన్ మెకార్థర్‌కు చెప్పవచ్చునని ఊహలు

—సమావేశం వేక్ దీవిలో జరుగుతుందట

హోనోలులూ, అక్టోబర్ 14—
జనరల్ మెకార్థర్‌తో ఈ వారాంతాన తన సమావేశం ఉత్తర పసిఫిక్‌లోని వేక్ దీవిలో జరగగలదని ప్రెసిడెంటు ట్రూమన్ నిన్న రాత్రి ఇక్కడ ధ్రువపరిచాడు.

జనరల్ మెకార్థర్ జపాన్‌లోని హనీడా విమానాశ్రయంనుంచి నేటి ఉదయం వేక్ దీవికి బయలుదేరాడని టోకియో వార్త తెల్పుతున్నది.

తన సమావేశం వేక్ దీవిలో జరగ గలదని ప్రెసిడెంటు ట్రూమన్ హోనోలులూలో జరిగిన సభలో ఉపన్యసిస్తూ అన్నాడు.

ప్రెసిడెంటు ట్రూమన్ సెయింట్ లూయీ నుంచి బయలుదేరిన తరువాత హోనోలులూలో కొలదిసేపు ఆగాడు ట్రూమన్ గౌరవార్థం యివ్వబడిన విందులో ప్రసంగిస్తూ, "శాంతి స్థాపనకై అమెరికన్‌లు ఎంత ఆతృతపడుతున్నారో, ఉక్కుతెర లోపలగల రాజ్యాల ప్రజలు కూడా అంత ఆతృతపడుతున్నారు" అని పేర్కొన్నారు.

"యుద్ధం అనివార్యమని నేను అనుకోవడం లేదు" అని కూడా ట్రూమన్ చెప్పాడు. ఇంకా క్రింది విధంగా ఉపన్యసించాడు.

"సుస్థిర శాంతిస్థాపనమే నా ప్రధాన లక్ష్యం, అమెరికన్ విధానం ప్రపంచ పరిస్థితులమీదనేమి ప్రపంచశాంతి స్థాపనకేమి పనిచేస్తున్నందున దానిని గురించి నేను ప్రపంచానికి వివరం చెయ్యడం అవసరం"

అక్టోబర్ 24 వ తేదీన మిత్రరాజ్య సమితిలో తను చెయ్యదలచిన ఉపన్యాసం ప్రసక్తి తెచ్చి, శాంతిస్థాపన జరగగలందుకై అమెరికన్ అభిమతాలను గురించి తను వక్కాణించవలసి వున్నదన్నాడు.

ప్రపంచ శాంతి కాపాడబడగలదని మనసార ఆశిస్తున్నాననీ, సుస్థిర శాంతి సాధనకంటె తనకు మరొక ఆశయమేదీ లేదనికూడా ట్రూమన్ వివరం చేశాడు.

ప్రెసిడెంట్ ట్రూమన్ పరాసరి వేక్‌దీవికి ఇక్కడినుంచి నేటి అర్ధరాత్రి బయలుదేరగలడు

జనరల్ మెకార్థర్‌తో కూడా ఆయన వైద్యుడు లెఫ్టెనెంట్ కర్నల్ పి. కెనడా, అంగరక్షకుడు కర్నల్ లారీ బంకర్, దక్షిణ కొరియా ప్రభుత్వంలో ఆయన ప్రత్యేక ప్రతినిధి జాన్ ముక్కియోలు వెడుతున్నారు

లండన్ వర్గాల ఊహలు

లండన్, అక్టోబర్ 13—
కొరియాపై మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వారి తీర్మానాన్ని పురస్కరించుకొని మెకార్థర్ తొందరపాటు ఎడుతాడేమోనని ట్రూమన్ తలపోసి ఆయన విగ్రహంతో చర్యలు తీసుకోవాలని స్వయంగా ఆదేశించడానికి అమెరికన్ ప్రెసిడెంటు వెడుతున్నాడని లండన్ రాజకీయవర్గాలలో విశ్వసించబడుతున్నది

పసిఫిక్‌లో యుద్ధం విస్తృతంకాగల ప్రమాదం కలదు అటువంటి సందర్భంలో ముఖ్యంగా అమెరికా ఒకటే ఆ ప్రమాదాన్ని ఎదుర్కోవలసి వస్తుంది. అందుచేత, వీటిని దృష్టిలో వుంచుకొని మెకార్థర్‌ను వారించాలని ట్రూమన్ ప్రయత్నించగలడట

చైనాతోగాని, రష్యాతోగాని యుద్ధం సంభవించే పక్షంలో అమెరికాయే మొదటి దెబ్బను కాచుకోవలసివస్తుంది.

యుద్ధ తంత్రరీత్యా కీలకమైన ఈ ప్రశ్నల దృష్ట్యా, చైనాతోగాని, రష్యాతోగాని సంఘర్షణ రాకుండా తప్పించుకోవలసిందని మెకార్థర్‌కు ట్రూమన్ సలహా యివ్వగలడట. జనరల్ అసెంబ్లీ తీర్మానం ద్వారా మెకార్థర్‌కు ఎట్టి అధికారాలు సంక్రమించిన వున్నప్పటికీ, అమెరికన్ ప్రయోజనాలను ఆకాంక్షించి మెకార్థర్ దుందుడుకు చూపరాదని ట్రూమన్ చెప్పగలడని ఇక్కడి రాజకీయ పరిశీలకులు తలపోస్తున్నారు

రాజకీయ పరిశీలకులు ఇంకా క్రింది విధంగా భావిస్తున్నారు:

ఉత్తర కొరియా సరిహద్దుకు చాలా దూరంలో వలనే మిత్రరాజ్య సైన్యాలను అపివుంచవలసిందని మెకార్థర్‌తో ట్రూమన్ చెప్పగలడు. మంచూరియా రష్యా సరిహద్దులకు తగినంత ఎక్కువ దూరంలో మెకార్థర్ సైన్యాలు ఆగిపోవాలన్నమాట తద్వారంగా చేస్తే "సంఘర్షణలు" రాగల అవకాశాలు తగ్గిపోగలవు

"కాని, అవిధంగా చేసినట్లయితే, కొరియా ఉత్తరాదిలో గల భారీ పరిశ్రమలు, ఎలక్ట్రిసిటీ యంత్రాలు యథాతథంగా ఉత్తర కొరియన్‌ల వశంలోనే వుండిపోతాయి

ప్రెసిడెంటు ట్రూమన్ పైన పేర్కొన్న రీతిగా మెకార్థర్‌కు సలహాయిస్తే తిరిగి అమెరికాలో ట్రూమన్‌కు వ్యతిరేకంగా ప్రచారాన్ని చెయ్యడానికి రిపబ్లికన్‌లకు అవకాశం చిక్కుతుంది కొరియాలో అనుసరించబడుతున్న ట్రూమన్ విధానాన్ని వారు విమర్శించగలరు.

ఉత్తర కొరియన్‌లు రష్యా చైనాలనుంచి అపారంగా సప్లయిలు పొందుతూ తెరిపిలేని గెరిల్లా యుద్ధాన్ని సాగిస్తారని రిపబ్లికన్‌లు అంటారు.

"కొరియా యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొనడం సంభవించగా చైనా, రష్యాల భావి విధానం ఏమైనప్పటికీ ఉత్తర కొరియన్‌లను చిత్తుచెయ్యవచ్చు. కాని, ఇంతవరకు వారు శరణాగతి కాగలమని సూచనలు చెయ్యలేదు

"మిత్రరాజ్య సైన్యాలు ఉత్తర కొరియాను పూర్తిగా ఆక్రమించుకొనడంతో కొరియాసమస్య పరిష్కారం కాబోదు.

(మిగతా 2 వ పేజీలో)

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము

చింతలూరు
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా

ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములు లభించును.

ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలు కలవు.

స్త్రీల సమస్తవ్యాధులకు
స్త్రీసుధ
సేవాడుడు

శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి ... రాజమండ్రి

బేషరతుగా సమ్మె విరమణకు టెక్స్‌టైల్ కార్మికుల నిర్ణయం

బొంబాయి, అక్టోబర్ 14—
రెండు నెలల నుంచి సాగుతున్న బొంబాయి టెక్స్‌టైల్ కార్మికుల సమ్మెను బేషరతుగా విరమించెయ్యాలని సోషలిస్టు మిల్‌మజ్దూర్ సభ తాలూకు సమ్మె నిర్వహణ సంఘం నిన్న రాత్రి నిర్ణయించింది, ఈ నిర్ణయం రేపు నాయిగాంలో జరుగగల కార్మికుల సమావేశంలో ధృవపరచబడగలదట.

విని ఆనందించండి!
శ్రీమతి ఏ. వి. సరస్వతి పాడిన

N 28678
(హాస్యం)
ఆంధ్ర ప్రేమ మార్కు
కల్లబొల్లి మాటలు

N. 28667
శ్రీ యం. యస్. రామారావు
తాజ మహల్
పల్లె పిల్ల

HIS MASTER'S VOICE
"హిస్ మాస్టర్స్ వాయిస్"

ఛాయ అక్టోబర్ 15 (మాస పత్రిక)
మహోత్సవం కావాల్తే మానవహృదయాల్ని కదిల్చే "ఛాయ" చూడో. సంచిక 1 అణా. ఏడాదికంతా 1/— రూపాయి. అందరి ఏజెంట్ల వద్ద దొరకును. లేదా వెంటనే చందాదారుల కండి.
ఛాయఆఫీసు: 131టి. హెచ్. రోడ్, మద్రాసు 21.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1950 అక్టోబరు 15, ఆదివారం

సవతిబిడ్డ కారాదు

చరిత్ర ప్రసిద్ధమైన అజంతా గుహలను గురించి భారత ఉపప్రధాని సర్దార్ పటేల్ ఈ మధ్యనే ఔరంగాబాదులో మాట్లాడుతూ "యావత్ప్రపంచాన్ని ఎంతో గొప్పగా ఆకర్షించిన అజంతా గుహలను నేనింతవరకు సందర్శించవలేదు. వాటినితిలకించకపోవడం మహాపాపంగా భావిస్తున్నాను" అని వక్కాణించారు.

అజంతా, ఎల్లోరా గుహలను వీక్షించిన పిమ్మట, అందలి చిత్ర, శిల్పకళా రామణీయకతకు ముగ్ధులై, జగన్మోహనమైన ఆ కళావిశేషాలను కాంచుతున్న కాస్సేపు భగవత్సాన్నిధ్యంలో ఉన్నట్లు తనకు తోచిందని అన్నారు. అంతేగాక, వాటి సంరక్షణకు, ఫిలిం తీయించేటందుకుకూడా కొన్ని ముఖ్యమైన సూచనలు చేశారు.

భారతదేశంలోని ప్రాచీన కళోత్కృష్టతను గురించీ, వర్తమాన ప్రజా జీవితంలో కళల ప్రాముఖ్యతను గురించీ ఇండియా ప్రభుత్వ వైఖరి సర్దార్ వల్లభాయ్ వెల్లడించిన అభిప్రాయానికి ప్రతిబింబ మయ్యేటయితే అంతకంటె కోరదగింది ఏముంటుంది?

ప్రాచీన భారతవర్షం ప్రపంచం నలువైపులకూ విస్తరింప జేసుకొన్న సామ్రాజ్యం కళా సామ్రాజ్యమేగాని రాజకీయ సామ్రాజ్యం కాదు. నేల నాలుగు చెఱగులకు భారతజాతి తన దివ్య సందేశాన్ని అందజేసింది పరమోత్కృష్టమైన ఈ కళల మూలంగానే. నేటికైనా, స్వతంత్ర భారత జాతి తిరిగి విశ్వవిఖ్యాతి నార్జించవలెనంటే, కోల్పోయిన తన ఆత్మను తిరిగి బడయవలెనంటే, జీర్ణమైయున్న పురాతన శిల్ప, చిత్ర కళావశిష్టాలను రక్షించుకోవడమూ, ఆ సంప్రదాయానుగుణ్యంగా కొత్తవాటిని సృష్టించి, పోషించుకొనడమూ చాలా అవసరం.

ఈ దృష్టితో చూస్తే, భారత ప్రభుత్వ పురాతత్వ శాఖవారు ఇండియాలోని పురాతన శిల్పచిత్ర కళావిహ్నాల పరిపోషణకై రు 14 లక్షలు వెచ్చించబూనడం సంతోషించదగిన విషయం.

తాజ్‌మహల్, గోల్‌గుంబజ్, ఎలిఫెంటా, కాన్హేరీ గుహలు, తంజావూరు బృహదీశ్వరాలయం చిత్రాలు, కోనరక్ దేవాలయం, మహాబలిపురం దేవళాలు మొదలైనవి ఈ విధానం కిందికి రాగలవని ప్రకటించబడింది.

చెన్న రాష్ట్రానికి సంబంధించినంత వరకు తంజావూరు, మహాబలిపురాలు ఈ స్కీములో చేరడం ఎంతో వహమే. కాని, ఆంధ్రప్రాంతానికి చెందిన హంపి, నాగార్జునకొండ, లేపాక్షి వుండవల్లి మొదలైన ప్రసిద్ధకళాక్షేత్రాల ప్రశంసగాని, నిజాం ప్రాంతంలోని కొండాపురం, పణిగిరి, ఒరంగల్లులలోని చారిత్రిక ప్రసిద్ధిగన్న విశేషాలుగాని, భారత ప్రభుత్వం వారి పై ప్రకటనలో లేకపోవడం ఆశ్చర్యంగా తోచక మానదు.

ఆంధ్రదేశంలో లభించిన అతి ప్రాచీన కళాఖండాలు కొన్నింటికి ఈవరకే స్థానభ్రష్టత్వం పట్టింది. మిగిలివున్నవైనా ఆలనాపాలనా లేక క్రమంగా కాలగర్భంలో కలిసిపొయ్యే స్థితిలోవున్నవి. నాగార్జున కొండ గోడును విచారించే నాథుడు లేడా? నకనకలాడు లేపాక్షి చిత్రకళను సముద్ధరించే దక్షుడు రాడా? ప్రజల ఉపేక్షకు ప్రభుత్వంవారి అలక్ష్యంకూడా తోడైతే ఇక అడగవలసిన పనిలేదు.

ఈ విషయంలోనైనా ఆంధ్రదేశం భారత ప్రభుత్వానికి సవతిబిడ్డగా పరిణమించరాదని మాకోరిక.

భాష ఏం పాపంచేసింది?

చిరకాల దాస్యంచేత ఆంగ్లేయులన్నా, ఆంగ్ల సంప్రదాయాలన్నా, ఆంగ్ల భాషన్నా భారతీయులకు విముఖత్వమేగాక, అసహ్యం జనించడం కూడా వింతకాదు.

ఆంగ్లేయుల ఏలుబడి కిందవుండి భారతీయులు ఆత్మగౌరవాన్ని కోల్పోయిన సందర్భంలో స్వజాత్యాభిమానాన్ని ప్రోత్సహించేందుకై పాలకులైన ఆంగ్లేయులపట్ల ఈ అసహనం కొంత ఉపకరించి ఉండవచ్చు.

కాని, స్వతంత్రులమైన పిమ్మట, ఆంగ్లేయులను గాని, వారి సంప్రదాయాలనుగాని ద్వేషభావంతో చూడవలసిన అవసరం ఎంతమాత్రంలేదు.

ముఖ్యంగా ఆంగ్లభాషనుగురించి మన దేశంలో ప్రస్తుతం కొందరు చూపే వైఖరి ఎంతమాత్రం సమర్థనీయం కాదు. ఆంగ్లభాష ఒకప్పుడు రాబర్ట్ క్లైవ్, జనరల్ డయ్యరుల భాష అయివుండవచ్చు. కాలం మారింది. ప్రస్తుతం ఆంగ్లభాష షేక్స్‌పియర్, బెర్నార్డ్‌షా ప్రభృతుల భాషగా మాత్రమే పరిగణించ బడదగింది.

రమారమి రెండు శతాబ్దాలు ఇండియా ఆంగ్లేయులపాలనకు లోబడి వుండడం ఎంతటి దేశానర్థకమో, రాజకీయ కారణంగానైనా ఇండియనులు ఆంగ్లభాషను అభ్యసించడం అంతటి ఔపకారికమని అంగీకరించాలి. ఒక కీడులోనుంచి ఒక మేలు సమకూరడం అన్న దానికిది చక్కని తార్కాణ.

అందుచేతనే "నా జాతీయ భాషను, నా మాతృభాషను నేనెంత గాఢంగా ప్రేమించి నప్పటికీ, వాటికింకా పరిపుష్టతను కలిగించేటందుకు, వానిని పునరుజ్జీవింప చేసేటందుకు ఆంగ్ల భాష కూడా మన దేశంలో వుండాలని కోరుతాను. విశాలమైన బాహ్యప్రపంచంతో సంబంధం కలిగివుండేందుకు కూడా ఇంగ్లీషు అవసరం." అన్న ఆహారమంత్రి శ్రీ మున్షీగారి మాటలను మేము బలపరుస్తాము.

ప్రపంచ ప్రధాన భాషలలో ఒక్కొక్కదానికి ఒక్కొక్క సౌలభ్యం, ఒక్కొక్క విశిష్టత ఉన్నవి. ఆధునిక శాస్త్రవిజ్ఞానాన్ని అలవరచుకొనాలన్నా, విజ్ఞానాభివృద్ధి గాంచిన పశ్చిమ ప్రపంచంతో సన్నిహిత సంబంధం కలిగివుండాలన్నా, దైవప్రేరితంగా మనకు లభ్యమైన ఆంగ్ల విద్య అనే ఈ ఉపకరణాన్ని తుప్పు పట్టనీకుండా ఉపయోగించు కొనడం అవసరమే. శ్రీ మున్షీగారన్నట్లు ఇంగ్లీషు కేవలంఒక ఆంగ్లేయులసొత్తు కాదు; బ్రిటిషువారి సొత్తుకాదు. అమెరికనులు, కెనడియనులు మొదలైన వారందరిదీ ఆంగ్లభాషే. అందుచేత, రాజకీయ కారణాలవల్ల జనించిన రాగద్వేషాలు ఈ భాషాభ్యసనానికి మనకిప్పుడు అడ్డురాగలరాదు. ప్రకృత పరిస్థితులు, ప్రజల అక్కరలు, విజ్ఞానావశ్యకతలు వీటినిబట్టి ఇండియాలో ఆంగ్లభాషకు—దేశభాషలకు హానికరం కానటి—సమున్నత స్థానం ఏర్పరచటం చాలా అవసరం.

భద్రతాసంఘంలో పాలస్తీనా సమస్య

సోమవారంనాడు చర్చకురాగలదట

లేక్‌సక్సెస్, అక్టోబర్ 13— పాలస్తీనా యుద్ధ విరమణ ఒడంబడికలు భగ్నంగావింపబడినట్టు ఇజ్రాయల్, అరబ్ రాజ్యాలు పరస్పరం చేసుకున్న ఫిర్యాదులను గురించి చర్చించే నిమిత్తం సోమవారంనాటిరాత్రి భద్రతాసంఘసమావేశం జరగగలదని నేటిరాత్రి ఇక్కడ ప్రకటించబడింది.



జనరల్ మెకార్థర్ నాయకత్వాన మిత్రరాజ్యసమితి సేనలు 38 వ అక్షాంశరేఖ దాటి ఉత్తర కొరియాలో ప్రవేశించినవి.
("నేషనల్ హెరాల్డ్" సౌజన్యంతో)

తిరిగి రష్యా, అమెరికాల సహకారానికి విజ్ఞప్తి

—సోవియెట్ ప్రతినిధి విషిన్‌స్కీ ప్రసంగం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 13— ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో వలె సహకారం నెరపే విధానాన్ని తిరిగి అవలంబించవలసినదిగా సోవియట్ విదేశాంగమంత్రి ముష్యూర్ ఆంద్రీ విషిన్‌స్కీ యునైటెడ్ స్టేట్స్‌కు నేడు విజ్ఞాపన చేశాడు. అమెరికా పూర్వపు విధానాన్ని పునరవలంబించడంతో "పరిస్థితులు మారగల"వని ముష్యూర్ విషిన్‌స్కీ వాగ్దానం చేశాడుకూడా.

మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి విశేషాధికారం సియవలెనన్న ఏడురాజ్యాల తీర్మానంపై సమితిరాజకీయ సంఘంలో చర్చ జరుపుతున్న సందర్భంలో ప్రసంగిస్తూ "సమస్యలకైనా రాజకీయాలను ముట్టడి పెట్టడమే గదా ఈ అనర్థాలకన్నిటికీ మూలకారణం?" అనిప్రశ్నించాడు.

"యుద్ధకాలంలో పొసగిన సహకారం యుద్ధం ముగియగానే కరకుతనంగా మారింది. ముఖ్యంగా ఈ మార్పు అమెరికా విధానంలోనే సంభవించింది." అని ఆయన అన్నాడు.

అమెరికా దృక్పథం

మిత్రరాజ్యసమితి సమిష్టి రక్షణ విధానాన్ని ప్రయోజనకరం కాగల విధంగా రూపొందించలేకపోయినట్లయితే అవి సైనిక ఒడంబడికలపై ఆధారపడడం అనివార్యం కాగలదని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ జాన్ ఫాస్టర్ డ్యూలెస్ ప్రకటించాడు.

ప్రపంచ రాజ్యాలకు ప్రాతినిధ్యం వహించే మిత్రరాజ్యసమితివంటి సంస్థల నిర్ణయాలుగాని, ఏకాభిప్రాయాలుగాని అటువంటి ఒడంబడికలను రద్దు చెయ్యజాలవని, భద్రతాసంఘం వీటో ప్రయోగం మూలంగా వైఫల్యం పొందిన సందర్భాలలో దురాక్రమణ నిరోధానికి తగు చర్యలు తీసుకొనే అధికారం జనరల్ అసెంబ్లీకి ఇవ్వాలన్న సప్త రాజ్య ప్రణాళికను ఆమోదించ వలసినదనే యునైటెడ్ స్టేట్స్ కోరుతున్నదనీ మిస్టర్ డ్యూలెస్ అన్నాడు.

అగ్రరాజ్య పంచకం మధ్య ఏకీభావమే మిత్రరాజ్యసమితికి పునాది అన్న సోవియెట్ విదేశాంగ మంత్రి విషిన్‌స్కీ వాదానికి సమాధానమిస్తూ మిస్టర్ డ్యూలెస్ ఇలా అన్నాడు:

"భద్రతాసంఘంలో శాశ్వత సభ్యత్వం గల అయిదు అగ్రరాజ్యాల మధ్య ఏకీభావంవుండాలన్న సూత్రంమే మిత్రరాజ్య సమితి సంస్థాపనకు ప్రాతిపదిక కాదు. దురదృష్టవశాత్తు అగ్రరాజ్యాల మధ్య నేడు ఏకీభావమనేదేలేదు."

రష్యా వినతి

యుద్ధానంతరం కొన్ని రాజ్యాలు అంతర్జాతీయ సమస్యలను రాజకీయాలను ముడి పెట్టడం వల్ల సత్ఫలితాలు కలగలేదని సోవియట్ విదేశాంగ మంత్రి విషిన్‌స్కీ అన్నాడు.

యుద్ధకాలంలోవలె పరస్పరం సహకారం నెరపుకొనే విధానాన్నే తిరిగి ఎందుకు అవలంబించరాదని ఆయన ప్రశ్నించాడు:

"ఈపని అమెరికాచేస్తే, పరిస్థితులు మారగలవని నేను విశ్వసిస్తున్నాను" అని విషిన్‌స్కీ అన్నాడు.

బ్రిటిష్ ఉపవిదేశాంగ మంత్రి కెన్నెత్ యంగర్‌ను కూడా ఉద్దేశించే ఆయన ఈమాట అన్నట్లు కనిపించింది.

"ప్రతిమార్గంలోను అవరోధాలు కల్పించకుండా వుండడానికి మీరు సుముఖత్వం చూపితే-ఒడంబడికకు రావచ్చు—కాని అసలు మీరు ఏమాటా వినకపోతే ఎలా?"అని ఆయన ప్రశ్నించాడు.

ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ మరణానంతరం యునైటెడ్ స్టేట్స్ అవలంబించిన నూతన విధానాన్ని గురించి సవివరంగా చర్చిస్తూ సోవియెట్ విదేశాంగమంత్రి ఈ విధంగా అన్నాడు:—

"ఇదివరలో మిత్రత్వంసాగిన ఒక రాజ్యంపట్ల కరకుదనంవహించే ఈ విధానం శాంతికి దోహదమివ్వదు. సహకార పూర్వకంగానేగాని [illegible] మూలంగా అగ్రరాజ్యాల మధ్యనైనా, చిన్న రాజ్యాల మధ్యనైనా సామరస్యం కుదరదు.

"బలప్రయోగానికే రష్యా బెదరగలదని అమెరికన్ అధికారుల అభిప్రాయం ఇది గొప్ప పొరపాటు. రష్యా-[illegible] రాజ్యానికి [illegible] ఎన్నటికీ రాబోదు.

"రష్యాపట్ల తన కరకు తనాన్ని బలపరిచే ఉద్దేశంతోనే అమెరికా ప్రపంచమంతటా సైనిక స్థావరాలను నిర్మించుకొనబూనినది.

"ప్రపంచశాంతి భద్రతలను నెలకొల్పడానికి అవసరమైన చర్యలను తీసుకొనడం రష్యాకు కూడా సమ్మతమే."

"ఏడురాజ్యాల తీర్మానంలోని కొన్నిసూత్రాలను మేము కూడా సమర్థించాము కాని మీ అభిప్రాయాలతో మాత్రం ఏకీభవించలేము. అవి అభిప్రాయాలుకావు. అపోహలు" అని విషిన్‌స్కీ మిస్టర్ డ్యూలెస్‌ను ఉద్దేశించి అన్నాడు.

రష్యా ఎప్పుడు సహకారాన్నే నెరపుతూ, తన భాగస్థులతో విభేదాల సందర్భాన "తుదితగవు" పరిష్కారానికి సన్నద్ధమౌతూ వస్తున్నదని ఆయన అన్నాడు.

అగ్రరాజ్యాల ఏకీభావమే మిత్రరాజ్యసమితికి ప్రాతిపదిక అని తాను అనలేదని, మిత్రరాజ్యసమితికి భద్రతా సంఘం పునాది అనీ దురాక్రమణ నిరోధక చర్యలను నిర్ణయించే అధికారం భద్రతా సంఘానికి కలదనే తాను అన్నాననీ విషిన్‌స్కీ అన్నాడు.

అమెరికా వలెనే బ్రిటన్ కూడా వీటో విషయమై మూగనోము పట్టినది. తమ సామ్రాజ్య విస్తరణ ప్రయత్నాలకు వీలుగా ఎప్పుడో ఒకప్పుడు వీటోను ప్రయోగించడమే ఈ మూగనోము అంతర్యమై వుండవచ్చునని ఆయన బ్రిటిష్ ఉపవిదేశాంగ మంత్రి మిస్టర్ కెన్నెత్‌యంగర్‌ను ఉద్దేశించి అన్నాడు.

38 వ అక్షాంశ రేఖనుదాటి ఉత్తర కొరియాలో పురోగమించడం రాజ్య విస్తరణకాంక్ష కాక మరేమి కాగలదని ప్రశ్నించాడు.

ఏడురాజ్యాల తీర్మానంలోని వేర్వేరు అంశాల పరిశీలనకు, సవరణల పరిశీలనకు సమావేశం రేపటికి వాయిదా వేయబడింది.

వేర్వేరు సవరణ ప్రతిపాదనల దృష్ట్యా ఏడు రాజ్యాల తీర్మానం సవరించబడగలదని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ డ్యూలెస్ అన్నాడు.

దురాక్రమణ నెదుర్కొనడానికి మిత్రరాజ్య సమితి సభ్యత్వంగల రాజ్యాలు ప్రత్యేకంగా సైన్యాలను అట్టేపెట్టాలనీ, సమష్టిచర్యలనిర్ణయానికి ఒక సంఘాన్ని నియమించాలనీ సూచించే భాగాలను తీర్మానంనుంచి తొలగించడానికి వీలుగా రష్యా కొన్ని సవరణలను సిద్ధం చేసింది.

ఈ ప్రతిపాదనలను వివరిస్తూ జనరల్ అసెంబ్లీ సమావేశానికి 24 గంటల నోటీస్ చాలదనీ, రెండువారాల వ్యవధి వుండాలనీ, భద్రతా సంఘం గాని, సమితి సభ్యత్వంగల రాజ్యాలలో మెజారిటీ నిర్ణయంవల్ల గాని సమావేశాలు జరగాలనీ కూడా విషిన్‌స్కీ అన్నాడు.

జనరల్ అసెంబ్లీకి విశేషాధికారాలు

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి విశేషాధికారాలు సమకూర్చబడాలన్న ఏడురాజ్యాల తీర్మానాన్ని ఇజ్రాయల్ సూత్రప్రాయంగా సమర్థిస్తుందని, శాంతికి ప్రమాదం సన్నిహితమైనపుడుగాక సంభవించినపుడే ఏడురాజ్యాల తీర్మానం ఆచరణలోనికి రావలెనని తాను ఒక సవరణను ప్రతిపాదించ గోరుతున్నామనీ ఇజ్రాయిలీస్ ప్రతినిధి మిస్టర్ అబాఎబన్ అన్నాడు.

(1 వ పేజీ తరువాయి)

"పైన పేర్కొన్న పెద్దసమస్య దృష్ట్యా ఏకాభిప్రాయాన్ని కుదుర్చుకోడానికి ట్రూమన్, మెకార్థరులు సమావేశమవుతున్నారేగాని, అమెరికన్ అంతరంగిక రాజకీయాలలో ట్రూమన్‌కు పైచెయ్యివుండాలనీ, లేదా కొరియా యుద్ధం తుది ఘట్టం గురించి చర్చించాలని మాత్రం కాదు"

రాజకీయ తంత్రం

ఓమహా (నెబ్రాస్కా), అక్టోబర్ 13— రిపబ్లికన్ సెనేటర్ కెన్నెత్‌వెరీ నేడు ప్రెసిడెంట్ ట్రూమన్‌ను విమర్శిస్తూ యిలా అన్నాడు:

"జనరల్ మెకార్థర్‌ను కలుసుకోడానికి ప్రెసిడెంట్ ట్రూమన్ వెళ్లడం అమెరికన్ అంతరంగిక రాజకీయాలలో కుతంత్రం మాత్రమే. [illegible] ఎన్నికలలో డెమోక్రాటులకు [illegible] రాజకీయ [illegible] తప్పించడానికి ట్రూమన్ ప్రయత్నం"

ప్రాచీన క్షేత్రాల, భవనాల పరిరక్షణ

పురాతత్వశాఖ కృషి

న్యూఢిల్లీ, అక్టోబర్ 13— పురాతన భవనాల, క్షేత్రాల సంరక్షణకు భారత ప్రభుత్వం పురాతత్వశాఖ 14 లక్షల వ్యయంతో ఒక ప్రణాళికను సిద్ధపరచింది.

ఈ పరిరక్షణ ప్రణాళికలో తాజ్‌మహల్, బీజాపూర్‌లో వున్న గోల్ గుంబజ్, పశ్చిమ భారతంలోని ఎలిఫెంట్, కన్హేరి గుహలు, తంజావూరు బృహదీశ్వరాలయంలోవున్న కుడ్య చిత్రాలు, కోణార్క దేవాలయం, మహాబలిపురం రథాలు మున్నగునవి కలవట.

చరిత్రప్రసిద్ధమైన చిత్తోడ్‌దుర్గం మరమ్మత్తుకు కూడా పురాతత్వశాఖ పూనుకుంటుందట.

చిత్తోడ్‌దుర్గం ఒక కొండశిఖరంమీద నిర్మించబడింది. దీని నిడివి 3½ మైళ్లు. ఈ దుర్గంలో పెక్కు సుందర దేవాలయాలు, రాజప్రాసాదాలు, శిఖరాలు, సుప్రసిద్ధ జైనస్తంభం, కీర్తిసంభం కలవు. ఈకీర్తిస్తంభం ఎత్తు 122 అడుగులు. ఈ స్తంభం అంతస్థులలో అపూర్వ శిల్పాలున్నవి.

గోల్‌గుంబజ్ ప్రపంచంలోని గుమ్మటాలన్నిటికంటె పెద్దది.

సాంస్కృతిక సంబంధ బాంధవ్యాల పునరుద్ధరణ సంఘాన్ని నెలకొల్పుకోడానికి ఇరాన్, టర్కీ, [illegible] మధ్య ఒడంబడిక కుదిరిందని బాగ్దాద్‌లో శుక్రవారంనాడు ప్రకటించబడింది.

చెణుకులు

"క్రిపాలానిని తీసుకోకపోతే నెహ్రూ వర్కింగ్ కమిటీలో చేరరట" —ఒక వార్త.

వెనకటికి ధర్మరాజు స్వర్గానికి వెళ్లడంలోకూడా ఇలాంటి చిక్కే ఎదురొచ్చింది కదూ?

★

"ప్రతి ఆంధ్రుడూ—ఏ రాజకీయ పక్షానికి చెందినా—అన్నిటికంటె ఆంధ్రరాష్ట్ర నిర్మాణ సమస్యనే ప్రధానంగా భావిస్తున్నాడు".

—సోషలిస్టు నాయకుడు శ్రీ మహదేవ్ సింగ్.

"అహం" కంటె కూడానా?

★

"యు. పి. తిరుగుబాటువర్గము తిరిగి కాంగ్రెసులోకి తీసుకొనడానికి ప్రయత్నాలు" —ఒక వార్త.

ఆరంభ శూరత్వం తప్పితే, తగాదాలొచ్చినప్పుడు ఆంధ్రులవలె రాష్ట్రశ్రేయస్సునైనా సరే త్యాగంచేసి, చివరవరకూ వాటిని కొనసాగించే చాకచక్యం యు. పి. లకు లేదన్నమాట!

★

"స్థానిక సంస్థలలో సీట్ల రిజర్వేషన్ రద్దు" —ఒక శీర్షిక.

ఇకమీసట సభ్యులు నిద్రపోయేందుకు అవకాశం లేదు కాబోలు!

★

"ఫిలిప్పీన్సుకు ఒంగోలు ఆవులు." —ఒక శీర్షిక.

ఏ మూలంగానో ఓమూలంగా చుట్టరికం కలుపుకోవడం మంచిదే!

★

"అచిరకాలంలో సమైక్య ప్రభుత్వం స్థాపించబడాలని కోపెన్‌హేగన్‌లో మిస్టర్ చర్చిల్ అభిభాషణ." —ఒక వార్త.

ఆ ప్రభుత్వానికి మిస్టర్ చర్చిలే నాయకుడుగా వుండాలా?

★

"తన ధోరణిని మార్చుకున్నట్లు రష్యా ముందుగా నిరూపించాలి." —బ్రిటిష్ విదేశాంగ ఉపమంత్రి.

లెంపకాయలు వేసుకుంటే చాలుతుందా? గుంజీళ్లు కూడా తియ్యాలా?

★

"తనను గూర్చి తనకుతన్న మరొక వ్యక్తిని గూర్చి వేరే మానవుడికి ఎంతమాత్రం తెలియదు." —బెర్ట్రండ్ రస్సెల్.

తన్ను తాను తెలుసుకోడంకంటె మించిన విషయం ఏముంది?

ఉత్తర కొరియా ఆక్రమణకు యునైటెడ్ స్టేట్స్ ప్రణాళిక

మిత్రరాజ్య ఉపసమితి సమావేశంలో అమెరికన్ ప్రతినిధి జాన్‌రాస్ వివరణ

లేక్‌సక్సెస్, అక్టోబర్ 13— మిత్రరాజ్య సైన్యాలు ఉత్తర కొరియాను ఆక్రమించుకొనే సందర్భంలో అనుసరించడానికి ఒక తాత్కాలిక ప్రణాళికను అమెరికా సిద్ధంచేసి మిత్రరాజ్య ఉపసమితి సమావేశంలో నేడు ప్రతిపాదించింది.

అమెరికన్ ప్రతినిధి మిస్టర్ జాన్‌రాస్ ఈ కార్యక్రమాన్ని వివరిస్తూ మూడు ఘట్టాలలో ఉత్తర కొరియా ఆక్రమణ జరగగలన్నాడు.

ఈ పథకం మెకార్థర్ సేనానికి, కొరియాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ జాన్ మ్యూకియోకు అందజేయబడింది.

ప్రెసిడెంట్ ట్రూమన్, మెకార్థర్ సేనాని జరిపే సంభాషణ దీనిపైన కూడా చర్చ జరగవచ్చు.

మిత్రరాజ్య ఉపసమితిలో ఈ ఆక్రమణ కార్యక్రమాన్ని మిస్టర్ జాన్‌రాస్ సూచిస్తూ ఈ విధంగా అన్నాడు.

"మొదటి ఘటం. దేశంలో శాంతి భద్రతలు నెలకొనేవరకు మిత్రరాజ్య సైన్యాల ఆక్రమణ కొనసాగాలి.

దీనినిబట్టి మెకార్థర్ సేనానికే సర్వాధిపత్యం వుండగలదని, సివిల్ ప్రభుత్వాధికారం శాంతి భద్రతల పరిరక్షణకు, రాష్ట్రీయ స్థానిక ప్రభుత్వాల సంస్థాపనకు మాత్రమే పరిమితం కాగలదని విదితమౌతుంది.

రెండవ ఘట్టం ఎన్నికలు జరిగి, దేశమంతటి పరిపాలనకు ఒకే ఒక ప్రభుత్వం నెలకొల్పబడే వరకు కొనసాగుతుంది.

ఈ ఘట్టంలో మిత్రరాజ్య సమితి నియమించే విచారణ సంఘం సలహాను తీసుకొంటూ, రాజకీయ ఆర్థిక కార్యకలాపాలకు మెకార్థర్ సేనాని అవకాశమిస్తాడు.

మూడవ ఘట్టంలో సమైక్య కొరియా పరిపాలనాధికారాన్ని జాతీయ ప్రభుత్వం స్వీకరించి మిత్రరాజ్యసమితి విధులను నిర్వహించడానికి అవసరమైనంత తక్కువ సైన్యం తోడ్పాటుతో పరిపాలన సాగిస్తుంది.

కొరియన్‌లు మినహా మిగిలిన మిత్రరాజ్య సైన్యాలన్నిటి ఉపసంహరణతో ఈ ఘట్టం ముగుస్తుంది.

ఈ ప్రణాళికను నెరవేర్చడానికి మిత్రరాజ్య సైన్యాల అధికారి మినహా, కొరియాలో మిత్రరాజ్యసమితి చర్యను సమర్థించిన రాజ్యాల ఉద్యోగులు ఎన్నుకొనబడతారు

కొరియన్ ప్రజలకు సహాయం అందజేసే కార్యక్రమం మిత్రరాజ్యసమితి సహాయక సంఘాలు నిర్వహిస్తాయి.

ఈ పథకాన్ని ఉపసమితి సమావేశంలో ప్రవేశపెట్టడానికి పూర్వం కొరియాలో సైనిక స్థావరాలను సేకరించడం తమ అభిమతం కాదంటూ ప్రెసిడెంట్ ట్రూమన్ చేసిన ప్రకటనను మిస్టర్ రాస్ చదివాడు.

ఉత్తర కొరియా ఇప్పుడున్న పరిపాలన వ్యవస్థ విశేషంగా మార్చబడదనీ, దేశం ఆర్థికవ్యవస్థ ఛిన్నాభిన్నం కాకుండా సాధ్యమైనంత తక్కువ మార్పులను చెయ్యడమే ఆక్రమణ విధానంలోని ప్రధానాంశమనీ లేక్‌సక్సెస్‌లోని అమెరికన్ ప్రతినిధి వర్గంవారు సూచించారు

సింగ్మన్ రీకి పరిమితాధికారం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 13— సింగ్మన్‌రీ ప్రభుత్వాధికారాన్ని దక్షిణ కొరియాకుమాత్రమేపరిమితంచేస్తూ మిత్రరాజ్యసమితిచే నియమించబడిన ఏడురాజ్యాల ఉపసంఘం ఆమోదించిన తీర్మానం పాఠం నేటి రాత్రి ప్రకటించబడింది.

ఈ తీర్మానాన్ని తొలుత ప్రతిపాదించినది ఆస్ట్రేలియన్ ప్రభుత్వ విదేశాంగమంత్రి మిస్టర్ పెర్సీ స్పెండర్.

ఈ ఉపసంఘం ఇప్పుడు కొరియాలో వున్న మిత్రరాజ్యసమితివిచారణసంఘంసభ్యులను కొత్త సంఘం సభ్యులు వచ్చేవరకు అక్కడనే వుండ వలసిందనీ, ఈ సంఘం ఏవైనా సంఘటనలు జరిగితే తమకు నివేదించవలసిందనీ కోరుతూ వేరు మరొక తీర్మానాన్ని ఆమోదించింది.

దక్షిణ కొరియన్ మంత్రుల సమావేశం

సోల్, అక్టోబర్ 13— కొరియా విషయంలో మిత్రరాజ్యసమితి చేసిన కొత్త సిద్ధాంతాలను గురించి చర్చించడం నిమిత్తం దక్షిణ కొరియన్ ప్రభుత్వం నేడు అత్యవసర సమావేశం జరిపింది.

ఈ సందర్భంలో దక్షిణ కొరియన్ ప్రభుత్వం రేపు ఒక ప్రకటన చెయ్యవచ్చునని యెంచుతున్నారు.

ప్రెసిడెంట్ సింగ్మన్‌రీ ప్రభుత్వాధికారాన్ని దక్షిణ కొరియాకు మాత్రమే పరిమితం చేసేవిధంగా మిత్రరాజ్య సమితి తీర్మానించడం తొందరపాటు కాగలదని దక్షిణ కొరియన్ ప్రభుత్వోద్యోగులు నేడు అన్నారు.

టెండరు నోటీసు

కొండపల్లి పంచాయితీ బోర్డు ఏరియాలోని మహాత్మా గాంధీ రోడ్డు పైన (1) సిమెంటురోడ్డు వేయుటకును (2) సదరు రోడ్డుకు సిమెంటు కాంక్రీటు డ్రెయినేజీ కట్టుటకున్ను అనుభవము గల కంట్రాక్టరులనుండి బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే టెండర్లు సీలువేసిన కవర్లలో ది 15-11-50 వరకు తీసికొనబడును.

టెండరుదారు టెండరుతో ఒక రూపాయి టెండరు ఫీజు చెల్లించ వలెను. టెండరు అంగీకరించబడిన వెంటనే రూ. 500/- డిపాజిటు చెల్లించి వెంటనే ఎగ్రిమెంటు వ్రాయవలసియుండును. రెండు పనిపేట్లు షుమారు విలువ రూ. 6,000/- ఆరు వేల రూపాయిలు మాత్రం.

కొండపల్లి 15-10-50 — యర్రు సత్యనారాయణ రావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

ప్రకటన

ఇందు మూలముగా యావన్మందికి తెలియ జేయున దేమన, మా తండ్రి ఉప్పులూరి బావన్న కుమారుడు వెంకన్న పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు తాలూకా కొవ్వూరు కాపురస్థుడు మనస్థిమితము లేక పరారి అయినాడు. అతనికి మతిస్థిమితము లేని సావకాశము తీసుకొని, ఎవరైనా క్రయాలు గాని, ప్రోనోటులు గాని, తనఖాలు గాని వ్రాయించుకొన్న వెనక ముందు తేదీలవి చెల్లవేరవు. వాటికి బాధ్యులము కాము. మాకు ఎట్టి ఋణములు లేవు.

కొవ్వూరు 7-10-50 — ఉప్పులూరి వీరన్న వ్రాలు. యా సత్యనారాయణ, బావన్న. వెంకట్రావు మైనరు అయినందున సంరక్షకుడు [illegible] వీరన్న వ్రాలు.

టెండరు నోటీసు

తోట్లవల్లూరు పంచాయితీబోర్డు

తోట్లవల్లూరు పంచాయితీబోర్డు ఎక్జిక్యూటివ్ ఆఫీసరుగారివద్దను, యీ దిగువపనులకు 24-10-50 వ తేదీ సాయంత్రం నాలుగుగంటలవరకు సీల్డు టెండర్లు ఎస్టిమేటు మొత్తంలోనూటికి రు 2-8-0 ల చొప్పున అర్నెస్టు డిపాజిట్టు చేసినవారు టెండర్లు దాఖలు చేసుకోవచ్చును.

పనుల వివరములు, షరతులు వగయిరా పంచాయితీబోర్డు ఆఫీసునుండి పొందవచ్చును.

1. పంచాయితీరోడ్లకు పయిర్లువగైరా. మట్టిపని
2. పంచాయితీ రోడ్లకు యినుకవేయుట.
3. పంచాయితీ బావులకు ప్లాట్ ఫారములు వగైరా మరమ్మతులు.
4. పంచాయితీ తాలూకు రోడ్లుకల్వర్టులు మరమ్మతు చేయుట.

పంచాయితీబోర్డు తోట్లవల్లూరు 12-10-50 — సం॥ పి. వెంకట్రామయ్య, ఎక్జిక్యూటివ్ ఆఫీసరు

అమ్మకము

500 బస్తాలు (బస్తాకు 84. మద్రాసుపళ్లు) కూకుడుకాయలు కాళహస్తిలో డెలివరీకి తయారు. వలయువారు:— ఆర్. నటరాజన్. 2. లజ్ మైలాపూరు. మదరాసు

ప్రకటన

గుంటూరుజిల్లా. అమ్మనబ్రోలులో మా దిన పత్రికలు ఆంధ్రపత్రిక, ఇండియన్ ఎక్స్‌ప్రెస్. తన సొంత ఖాతాపై అమ్ముటకు 15-10-50 నుండి శ్రీ దాశరం రామయ్యగారిని నియమించడ మైనది.

—మేనేజరు.

విధవ్యాసానుబంధం

భారతావనిని సస్యశ్యామలం చేస్తున్న నదీనదాలు

శ్రీ పి. వి. పతి

ప్రవహిస్తున్న జలం — ఈ రెండు పదములు వినగానే ఈ రెండింటిలో వెల యేమి. ప్రవాహాల తంత్రీనాదాన్ని యిచ్చేస్తాయి. మహానదుల ప్రవాహంగా ప్రవాహాంగాలైనా పునీత భూమి, గాలి నిప్పు మానవుని కి జీవనాధారమైనంత కూడా ఎలా ప్రాణావసరమో అన్నీ ఏమి కూడా మానవునికి అలా ప్రాణావసరమైనవే.

నదిని కొందరు దేవతగా పూజిస్తారు. మరి కొందరు తండ్రిగా ఆరాధిస్తారు. యుక్తమైన ఆదినుండి నదిని మానవుడు భక్తిప్రపత్తులు ప్రదర్శిస్తూనే వున్నాడు. మానవునికి ప్రకృతి ప్రసాదించిన వరప్రసాదాలలో ముఖ్యమైనది— ప్రవాహం.

నది పుట్టినచోటును, అది ప్రవహించే ప్రాంతాన్ని దానిమూలంగా వికసించే నాగరికతను, దాని ఎడ్డు తటములలో జీవించే ప్రజలను ఆ ప్రవాహంలో దాగివుండే గర్భితశక్తిని, దాని సౌంద పరిసరములను చూచి ఏమేమి వ్యాఖ్యానించారో ప్రతి సారి ఉదాహరించడం అంత మంచిపనికాదు. మన నదులనుగురించి మన ప్రాచీన గ్రంథాలలో ఎంతో వర్ణించబడి వుంది. విదేశీయులు నదులను గురించి ప్రస్తావించడం వేరికి మనదేశానికి చిరకాలంగా ఎన్నోమంది కొత్తుచుతిరిగిన విద్వాంసులు వచ్చారు ఇక్కడి పరిస్థితులనుగురించి తమ అభిప్రాయాలను తాము జరిపిన పరిశోధనల ఫలితాలను ప్రతిభాపూర్వకంగా వర్ణిస్తూవచ్చారు. ఆ ఎనులన్నీ మహోద్భుతంగా వున్నమాట వాస్తవమే. ప్రస్తుతంమాత్రం అటువంటి విదేశీయులలో ఇద్దరు ప్రముఖులు చెప్పిన పలుకులను ఇక్కడ ఉదాహరిద్దాము. అందులో ఒక ఆయన అరబ్బీ ఎండీకు

హిమాలయోన్నత శిఖరాలనుంచి గంగానది భూతలానికి జాలువారే హృషీకేశ

...ప్పి మనం గమనిస్తే నదీ చరిత్రను సింహావలోకనంచేసిన వాళ్ళమౌతాం.

ఇండియాలోని పెక్కు మహానదులకు హిమవత్కృతమైన కొండకోనలె జన్మస్థానాలు. సహస్రాబ్దాలనుండీ ఇవి పుణ్యనదులుగా పరిగణించబడుతున్నాయి. కొండలనుంచి సముద్రంవరకు ఇవి ప్రయాణిస్తూ, మార్గమధ్యంలోవున్న భూభాగాన్ని అన్నింటినీ సారవంతంచేస్తూ వుండవి. తాత్త్వికుల వలెనే నదులకుకూడా పక్షపాతం వుండదు. జీర్ణమై శిథిలమైన నగరాలలో ప్రవహించినట్లుగానే ఎవి నవమై కళకళలాడుచున్న పట్టణాలనుండికూడా ప్రవహిస్తాయి. అడవులమధ్యగా ప్రవహించినట్లే నివసనస్థలాల విస్తరించినది వంతెనలకిందుగా కూడా ప్రవహిస్తూవుంటాయి. భారతీయ నాగరికతకు సంస్కృతికి వ్యాఖ్యానమైన మన పుడమికి ప్రాణప్రదమైన ఈ నదులన్నీ మన పూర్వీకులు ఇంతగా భక్తిని చూపించేవారంటే ఆశ్చర్యం ఏమున్నది? పురాణాలకాలం మొదటినుండీ మన నదీనదాలన్నీ పావనములై వున్నవి. ఈ పుణ్యనదీ తోయాలలో స్నానం మొదలుకొని, తీర్థయాత్రలు కలిసి ఉపాసనం చిరకాలం కిందటనే ప్రారంభమయింది.

మనదేశానికి వచ్చిన విదేశీయులు ఇక్కడి దైన ఆల్బేరునీ — ఈయన 11 వ శతాబ్దంలో ఇండియాకు వచ్చాడు. రెండవవ్యక్తి ఫ్రెంచి ప్రముఖుడైన ఎ. బార్త్. 70 సంవత్సరాలక్రిందట 1880 వ సంవత్సరంలో తొలిసారిగా ఆయన ఇండియాకువచ్చి పరిశోధనలు జరిపి 'ఇండియాలోని మతాలు' అనే ఉద్గ్రంథాన్ని ప్రకటించాడు. అల్బేరుని విజ్ఞానశాస్త్రాలు పరిశీలించడానికి మన దేశం వచ్చాడు. మధ్యయుగంనాటి మన విజ్ఞానశాస్త్రాలనుగురించి, కళలనుగురించి, ఆచార సంప్రదాయాలనుగురించి ఆయన పరిశోధనలు సలిపాడు. ఆయన గ్రంథాలు ఆంగ్లభాషలోకూడా ప్రచురించబడినవి. హైందవుల మతసిద్ధాంతాలను గురించి, విశ్వాసాలనుగురించి ఆయన చాలా వ్రాశాడు. మేరువు పర్వతాన్నిగురించి, దాని గంగానదులనుగురించి, ఇండియాలోని ఇతర పర్వతాలనుగురించి వ్రాశాడు. అనేక విశేషాలు తెలియజేశాడు. ఈ పర్వతములలోనే అనేక పుణ్యనదులు పుట్టుచున్నవి. వాయుపురాణంలోని శ్లోకాలను ఆయన ఉదహరించాడు. ఈ శ్లోకాలబట్టి కృష్ణా తుంగభద్ర కావేరినదులు ఒకే పర్వతశ్రేణిలో పుట్టుచున్నట్లు తెలుస్తుంది. ఎ. బార్త్ తీర్థయాత్రలు పరించి ముఖ్యంగా వర్ణించాడు. ఆయన చేసిన అద్భుతవర్ణనలను సంగ్రహింప ప్రయత్నిస్తే దాని సొగసు చెడుతుంది కనుక దానినికూడా పూర్తిగా పేర్కొంటాను.

'మహాత్ముల త్యాగాలచే, ఈశ్వర సాన్నిధ్యంచే పునీతమైన ఇటువంటి తీర్థాలను యాత్రికులు దర్శిస్తూ పోతూవుంటారు. ఇతర విధాల దైవాన్ని కొలవడంకంటె యాత్రలవలనే ఎక్కువ పుణ్యం వస్తుందని మహాభారతంలో పేర్కొనబడింది. మనువు ముఖ్యంగా కురుక్షేత్రాన్ని (ఢిల్లీ ఎగువ ప్రాంతం) గంగానదిని మాత్రమే పేర్కొన్నాడు. కాని, భారతవర్షంలోని పవిత్రస్థలాలన్నీ మహాభారతంలో వర్ణించబడినాయి. ఆరోజులలోనే హైందవులు తమకుగల భక్తి ప్రపత్తులతో దుర్గమమైన హిమాలయాల మీదుగా కైలాసంలోని పవిత్ర సరస్సులవద్దకు దారి తీస్తూ వుండేవారు. తర్వాత పురాణాలలో, మరి ఇతర పుణ్యక్షేత్రాలుకూడా పేర్కొనబడ్డాయి. దేవాలయాలతో ఇతర ప్రత్యేక తరలతో అవి ఇప్పటికీ పుణ్యక్షేత్రాలుగానే పరిగణించబడుతున్నవి. దాదాపు ఈ పురాణాలన్నిటిలో కూడా హైందవుల పుణ్యక్షేత్రాలకు సంబంధించిన వివరాలు వర్ణనలు గాథలు కనబడుతూనే వుంటాయి. మహాత్మ్యాలని వ్యవహరించబడే ఈ గాథలే యాత్రికులకు ఉత్తేజనకరములని చెప్పాలి.

టిబెట్‌లోని మానసరోవరం మొదలు దక్షిణాదిన రామేశ్వరంవరకు, గుజరాత్‌లోని ద్వారక మొదలు ఒరిస్సాలోని జగన్నాథం వరకు మనదేశం మొత్తంపై ఎన్ని తీర్థాలున్నవో లెక్కలేదు. కాని అన్నింటికంటె గంగానదికి ఆధిక్యమిస్తారు. ఇతర నదులతోపాటు గంగానదికూడా ఋగ్వేదంలో పేర్కొనబడింది. మెసిడోనియన్ శకంమొదలు ఇది భారతదేశంలో పుట్టిన సంస్కృతులన్నిటికీ మూలమయింది. హిమాలయాలలోని గంగోత్రి వద్ద గంగావతరణం జరిగిందంటారు. అక్కడనుంచి అది సాగర్ దీవి వద్ద సముద్రంలో చేరేవరకు ... మైళ్లు ప్రయాణంచేసి, మార్గ మధ్యంలోవున్న అనేక ప్రదేశాలను పునీతం చేస్తుంది. జీవితంలో ఎప్పుడో ఒకప్పుడు గంగమ్మ తల్లిని చూచి అక్కడ స్నానంచేసి, పాపాల నుంచి విముక్తి పొందాలని ప్రతిహైందవుడు ఆరాటపడతాడు. బదిరీనాథ్‌వద్ద గంగానది మంచుకొండలనుంచి విడివడి, ప్రవాహరూపం దాలుస్తుంది హరిద్వారంవద్ద. అది భూమార్గం పడుతుంది ప్రయాగవద్ద అది యమునతో చేరుతుంది. ఈ మూడు పవిత్ర స్థలాలను, తర్వాత కాశీని సందర్శించి, స్వర్లోకం పొందాలని చాలామంది కుతూహలపడుతూవుంటారు. కాశీలో దాదాపు 2000 దేవాలయాలున్నవి. అయిదు లక్షల విగ్రహాలున్నవి. ప్రాచీన కాలంలోను నవీన కాలంలోనుకూడా ఇది అతిముఖ్యమైన యాత్రాస్థలం.



నర్మదానదికి వింతసోయగం కూరుస్తున్న పాలరాతి గట్లు

ఎప్పుడూ యాత్రికులు 30,000 కు తక్కువ వుండరు. సుమారమైన వివిధ ప్రాంతాలనుంచి వారు వస్తారు వృద్ధులు, కాయలా మనుష్యులు. చావడానికి సిద్ధంగా వున్నవారు ఎలాగో ఒకలా అక్కడకు చేరుకొంటారు. ఇక్కడ మృతిపొందిన వారికి ఇక్కడ దహన సంస్కారం జరిగినవారికి ముక్తి కలుగుతుందని నమ్మకం. నర్మద కావేరి గోదావరి, కృష్ణ తుంగభద్ర మొదలైన ఇతర నదులకు కూడా ఇంత ప్రాముఖ్యం వున్నది. ముఖ్యంగా గోదావరిని "దక్షిణాదికి గంగానదిగా" పరిగణిస్తారు. గంగకు వలెనే యమునకుకూడా పుణ్యతీర్థాలున్నవి. వేలకొలది భక్తులు అక్కడకు చేరుకొంటూ వుంటారు. ఇదే వార్త వర్ణన.

ఇక మన కర్మకాండలోను మన పవిత్ర గ్రంథాలలోను ఈ నదుల ప్రసక్తి తరుచుగా వస్తూనే వుంటుంది. గంగ, యమున, గోదావరి, సరస్వతి నర్మద, సింధు, కావేరి, మొదలైన నదులపేర్లు ప్రార్థనలలో వస్తూనే వుంటాయి. జగన్నాథ పండితరాయల "గంగాలహరి" చాలామందికి పరిచితమే అయివుంటుంది. ఈ పుణ్యనదులను, ఇతర విధాల కీర్తించిన వారు ఇంకా అనేకమంది వున్నారు.

(మరికొన్ని చిత్రాలు 12 వ పేజీలో)

విజయనగర సామ్రాజ్యం వెలిసిన తుంగభద్రాతీరం
ప్రస్తుతం ఆనకట్ట కడుతున్నది ఇక్కడనే



హిమాలయాల... ఉన్నది అయిన "మైన్యా" నవి ఒడ్డున వున్న సుందర దేవాలయం

క్రీస్తుపూర్వపు మాలవ రాజుల నాణెములు

నాగపూర్, అక్టోబర్ 13 —

నర్మదానది గట్టుపై వున్న జామునియా గ్రామంలో (హోషంగాబాద్ జిల్లా) క్రీస్తుకు పూర్వం రెండవ శతాబ్దానికి చెందిన అపూర్వమైన రెండు నాణెములు లభించాయి. ఈ నాణెములు రెండు ఇదివరకు దొరకలేదు గనుక పెక్కు చరిత్రాంశాలను తెలుసుకొనడానికి అవకాశ మిస్తున్నవి.

ఈ రెండు నాణెములలో ఒకటి దీర్ఘచతురస్రాకారమైనది. దీనిమీద మాలవ రాజుల రాజచిహ్నమైన ఏనుగు, ఒక త్రికోణాకార చిహ్నం "స్వస్తిక" గాథ చెక్కబడి వున్నవి. రెండవ నాణెం క్రీస్తుశకం రెండవ శతాబ్దిలో వున్న మాలవరాజు భూమిదత్తుని కాలానికి చెందింది.

బ్రిటన్‌లో న్యూస్ ప్రింట్ కొరత

తిరిగి రేషనింగ్

లండన్ అక్టోబర్ 13 —

పత్రికలను అచ్చువేయడానికి ఉపయోగించబడే న్యూస్ ప్రింట్ నిల్వలు గణగణా తగ్గిపోయి వుండడంచేత, ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో అమలుజరుపబడిన రేషనింగ్ విధానాన్ని తిరిగి అమలులో పెట్టుకోడానికి బ్రిటిష్ పత్రికలు నిర్ణయించినవి.

ఇప్పుడు వున్నంత తక్కువగా న్యూస్ ప్రింట్ నిలవలు ఇంతకుముందు ఎన్నడూ లేవని న్యూస్ ప్రింట్ కంపెనీలు ప్రకటించినవి. ఇకమీద స్థితి కను దానికి గల ప్రచారాన్నిబట్టి వారానికి కొన్ని టన్నులు కేటాయించబడగలవు.

ఇందువల్ల బ్రిటన్‌లోని పత్రికలు దాదాపు అన్నీ రోజుకు ఆరు పేజీలకు మించి ప్రచురించడానికి వీలుండదు.

విద్యార్థి అవధాన ప్రదర్శనం

ప్రొద్దుటూరు, అక్టోబర్ 9 —

మదనపల్లి కళాశాలవిద్యార్థి శ్రీ సి. వి. సుబ్బన్న (వయస్సు 18 సంవత్సరాలు) నిన్న సాయంత్రం అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో అష్టావధానం చేశారు. అవధాన ప్రదర్శనకు స్థానికప్రముఖులు పలువురు హాజరైనారు.

శ్రీయుతులు నారాయణరాజు, సుబ్బరాజు, సానా సుబ్బన్న, కె. కృష్ణయ్యగార్లు వారిని ప్రజ్ఞావిశేషాలను ఎకంపించారు.

పఠితుల అవ్యక్తతవహించిన బ్రహ్మశ్రీ రాజశేఖర శతావధానిగారు విద్యార్థికి బహుకోస్సుల నొసంగు పంచరత్నాలు చదివారు.

త్వరలోనే కామన్‌వెల్త్ రక్షణ మంత్రుల సమావేశం

మధ్యప్రాచ్య రక్షణ సమస్యపై చర్చ సంభవమంట

లండన్ అక్టోబర్ 12 —

తపదేశాల రక్షణ విధానానికి సంబంధించిన సమస్యలను గురించి చర్చించడానికి అత్యంతసమీపంలో కామన్‌వెల్త్ రక్షణ మంత్రుల సమావేశం జరగగలదని నేడిక్కడ తెలుస్తున్నది. అయినా, ఈ సమావేశం ఎరినా ఏ తేదీన, ఎక్కడ జరిగేదీ వివరాలు ఇంకా తెలియలేదు.

ఏమైనా గడచిన మేనెలలో జరిగిన కామన్వెల్తు దేశాల సర్వాధికారుల ప్రధానమంత్రుల సమావేశంలో చర్చించబడిన సమస్యలను గురించే ఇప్పుడు జరగబోయే రక్షణ మంత్రుల సమావేశంలో చర్చ కొనసాగించబడగలదని మాత్రం తెలుస్తున్నది.

ఈ విషయమై యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి ఇలా వ్రాస్తున్నారు.

మధ్యప్రాచ్యం రక్షణ సమస్యను గురించి ఎటువంటి నిర్ణయానికి రాలేక పోయినట్లు, అంతప్రముఖ్యాలలో సంప్రదింపులు జరుగబోతున్నది.

మధ్యప్రాచ్య రక్షణార్థం తమ సేనలను ... [illegible] ... గురించి చర్చించడానికి లండన్‌లో ఒక సమావేశం జరగవచ్చునట.

ఈ సందర్భంలో బ్రిటన్ ఇండియా ఆఫ్రికా మూలాను తెలుసుకొన్నారో, లేదో ఇంకా స్పష్టంగా తెలియడంలేదు.

"భాయి తాంగే"

పూనా, అక్టోబర్ 11 —

నేను బొంబాయి లెజిస్లేటివ్ అసెంబ్లీలో సభ్యుడు ఎస్. ఏ. తాంగేను అతని మంత్రి శ్రీ వి. ఎం. మహారాష్ట్ర "భాయి తాంగే" అని సంబోధించాను.

ప్రభుత్వం నిచ్చింది తగింపుపై చేయించిన విమర్శలకు ఆయన (మంత్రి) సమాధానమిస్తూ తోటా "శ్రీ" అనేపదం సంపదతో బాగుకొన్నది. "మిస్టర్" బూజునా సంప్రదాయాన్ని సూచిస్తుంది. అంచేత గౌరవనీయుడైన తాంగేను "భాయి తాంగే" అని సంబోధించాను.

ఇండియన్ రేడియాలజీ సంఘాధ్యక్షుడు డాక్టర్ ఎస్. సి. సేన్ అమెరికా రేడియాలజీ కాలేజీ ఫెలోగా ఎన్నుకొనబడినారు.

రీటా తలవెంట్రుకలను పెంచును



రీటా కురుళ్ళకు బలమునిచ్చి నిగనిగలాడు విడుపాటి కురులను పెంచే అద్భుతమైన హెయిర్ టానిక్. తల వెంట్రుకలు రాలుట, నెరయుట, చుండు, బట్టతల మొదలైన కురుల వ్యాధులను రీటా అమోఘమైనది మీరు కూడ నేటినుండియే రీటా వాడుడు.

రీటా
ప్రతిచోటా దొరుకును
రీటా హెయిర్ టానిక్

మార్గో సబ్బు

బాధపలేని వేప నూనెతో ప్రత్యేకంగా తయారైంది దీని మృదువైన, ఆరోగ్యకరమైన నురుగు, మురికిని, శరీరము పైని వాటి రోగ కారణమైన పురుగులను ఎత్తివేసి, చర్మము చక్కగా శుభ్రపరుచును. ఆ విధంగా చర్మాన్ని మృదువుగాచేసి అందంగాచేస్తుంది ఈ సబ్బు మనోహరమైన సువాసన గలిగి, ఎంతటి మృదువైన శరీరానికిగూడా వాడ తగినది.

A CALCHEMICO PRODUCT

మద్రాసు ఆఫీసు 6/149 బ్రాడ్వే, మద్రాసు

హోల్ డిస్ట్రిబ్యూటర్లు: ఎస్. జగన్నాథ్ & కొ. అబిడ్ రోడ్, హైదరాబాద్, (దక్కన్)

కావలెను

విశాఖపట్నం మునిసిపల్ ఆఫీసులో, క్రింద కనపరచిన ఉద్యోగములకు దరఖాస్తులు 25-10-50 తేదీ లోపుగా అంగీకరింపబడును.

(1) వాటర్‌వర్క్సు ఇంజినీయరింగు సూపర్ వైజరు-జీతం. 100-5-150-10-180.

(2) టవున్ ప్లానింగు ఆఫీసరు. జీతం రు 140-5-180.

మునిసిపల్ ఆఫీసు, విశాఖపట్నం 7-10-50 } ఆర్. లక్ష్మీపతి, మునిసిపల్ కమీషనర్

కావలెను:— ఇండియాలోని పేరుగాంచిన గొప్ప, (కాస్‌వర్డు పోటీ సంస్థకు (వారపు) చందాదార్లు కావలెను రు 10,000/-లు బహుమానములు ప్రతివారము ఇవ్వబడుచున్నవి మీ ఖర్చు 0-4-0 మాత్రమే ఏజెంట్లు, చందాదార్లు ప్రతిపూరిలో కావలెను ఈ దినమే యంట్రీ ఫారములకువ్రాయండి

R M D C Crosswords 2 Residency Road Bangalore

ప్రకటన

గుంటూరు జిల్లా అద్దంకిలో మా దిన పత్రిక ఆంధ్రప్రభ ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లను తన సొంతఖాతాపై అమ్ముటకు 15-10-50 నుండి శ్రీ బోజనపల్లి లక్ష్మీరామయ్యగారిని నియమించడమైనది.

మేనేజరు.

ప్రకటన

ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయునదేమన మా తండ్రి గారు పాళం రామస్వామి పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరు తాలూకా దేవరపల్లి నివాసు రామన్న వాలేం గ్రామ కాపురస్థుడు కొంతకాలమునుండి మతిస్థిమితము లేక ఎవరికి అయి తిరుగుచున్నారు వారికి మధ్యవర్తులు చెప్పినప్రకారం కొంత సొమ్ము ఉదర పోషణకి యిచ్చినాము మాకు ఉన్న ఆస్తి వారి మూడవ కుమారునకు ఏ విధమైనగాని యివ్వాలని దురుద్దేశము గలిగి యున్నారు మేము అభ్యంతరం పెట్టినాము వారిచే ప్రామిసరీనోటులుగాని క్రయాలు గాని, తనఖాలుగాని వ్రాయించు కొన్న మేము బాధ్యులము కాము

రామన్నపాలెం 20-9-'50 } పాళం వెంకటస్వామి వికాని, పాళం సాహేబు వికాని

ప్రకటన

మంచి కండిషన్‌లో యుండు స్టుడీ బేకర్ మోటారు ఇంజను అమ్మకమునకు సిద్ధంగా యున్నది. వలయువారు క్రింది విలాసమునకు వ్రాయుడు.

పావులర్ ట్రాన్స్‌పోర్టు
49, యునైటెడ్ ఇండియా కాలని కోడంబాకం మదరాసు

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras.

ప్రయివేట్ పరిశ్రమలకు సంపూర్ణ ప్రోత్సాహం

—శ్రీ హరేకృష్ణ మెహతాబ్ హామీ

కటక్, అక్టోబర్ 13—

ప్రయివేట్ పరిశ్రమలకు పూర్తిగా ప్రోత్సాహం లభించగలదని ఇండియా పారిశ్రామిక మంత్రి శ్రీ హరేకృష్ణమెహతాబ్ హామినిస్తూ పరిశ్రమలను జాతీయం చేయడం గురించి పదేపదే అనర్థంగా మాట్లాడుతున్నవారి ధోరణిని ఖండించారు.

ప్రయివేట్ పరిశ్రమలపట్ల దేశంలో విశ్వాసాన్ని నెలకొల్పడం; ప్రయివేట్ పారిశ్రామిక వేత్తలకు దిగుమతి లైసెన్సులివ్వడం, అవసరమైన పక్షంలో కొన్ని పరిశ్రమలకు హామీలుకూడా యివ్వడం—ఈ మూడు విధాలుగా ప్రయివేట్ పరిశ్రమలకు ప్రోత్సాహమివ్వబడగలదని కూడా ఈ సందర్భంలో శ్రీ మెహతాబ్ వక్కాణించారు.

ప్రాంతీయంగా పరిశ్రమలు వృద్ధి పొందాలి, అనగా ఒక్కొక్క ప్రాంతం ప్రాతిపదికగా అన్ని పరిశ్రమలు వృద్ధిపొందిస్తూ దేశం మొత్తంమీద అన్ని పరిశ్రమలు వ్యాపించాలనికూడా ఈ సందర్భంలో ఆయన సూచించారు ఆర్థికంగా కంట్రోలును చలిగి వుండాలన్న ప్రాతిపదికపై గాక మరొక విధంగా పరిశ్రమలను జాతీయం చేయాలని ప్రభుత్వం ఎన్నడూ భావించి వుండలేదని వివరిస్తూ, ఈ సమస్యపై మొన్న జరిగిన నాసిక్ కాంగ్రెసు మహాసభ కూడా ఒక తీర్మానాన్ని చేసిందని, పరిశ్రమలను జాతీయంచేసే విషయమై అది ప్రత్యేకంగా కొత్త విషయమేదీ చెప్పలేదని వివరించారు.

ఒరిస్సా వాణిజ్య మండలిసభలో ఉపన్యసిస్తూ ఈ విషయాలను శ్రీ హరికృష్ణ మెహతాబ్ వెల్లడించారు.

ప్రయివేట్ పరిశ్రమలకు సకల విధాల ప్రోత్సాహం లభించగలదని తెలియచేసి ఆయన చెప్పారు పరిశ్రమలను జాతీయం చేయడం గురించి విరివిగా అందరూ ప్రసంగిస్తూ వుండడంవల్లనే దేశంలో పరిశ్రమలు వృద్ధి గాంచలేదనడం సత్యంకాదని కూడా అన్నారు.

లోగడ ఒక వర్గానికి చెందినవారివద్దనే ధనం మూలుగుతూ వుండదని, అతడు పరిశ్రమలకు కావలసిన పెట్టుబడులను స్వీకరించడం తేలికగా వీలయ్యేదని, ఇప్పుడు దేశంలోవున్న మిగులు ధనమెంతో అనేక వర్గాలలో విస్తరించబడి వున్నందున ఇప్పుడు పెట్టుబడిని సేకరించడం చాలా కష్టంగా వున్నదని అన్నారు

పరిశ్రమలను జాతీయం చేయాలన్న ప్రసక్తి వల్ల పెట్టుబడిదారులకు భయాందోళనలు కలుగుతున్నమాట నిజమేగాక, పరిశ్రమలకు ఎలాంటి ఆందోళనలేదనీ, పరిశ్రమలన్నీ చక్కగా అభివృద్ధిగాంచుతున్నవని చెబుతూ ఒరిస్సా రాష్ట్రాన్ని ఇందుకు దృష్టాంతంగా సూచించారు

పరిశ్రమలకు రక్షణ గురించి ముచ్చటిస్తూ, ఇందునుగురించి పదే పదే నొక్కిచెప్పడం మంచిదికాదని సలహానిచ్చి, అల్యూమినమ్ పరిశ్రమకు 50 లక్షలవరకు సబ్సిడీ యివ్వబడుతున్న సంగతి వెల్లడించారు

ఈ సందర్భంలోనే పరిశ్రమలను జాతీయం చేయడం పదేపదే వ్యర్థ ప్రసంగాలు జరుగుతున్నందుకు విచారాన్ని వెల్లడించి. ఈ విధంగా పదేపదే ఈ సంగతి ఉటంకించబడుతున్నందున విదేశాలలోని కేపిటలిస్టులకు భయ సందేహాలు పొడసూపుతున్నవని అన్నాడు. రెండు మూడు సంవత్సరాలలో పరిస్థితులన్నీ సుస్థిరం కాగలవని విశ్వాసాన్ని వెల్లడించి క్రమేపీ పరిస్థితులు చక్కబడుతున్నవనడం ఖాయమే నని అన్నాడు

ప్రాంతీయంగా పరిశ్రమలు వృద్ధి పొందవలసిన అవసరాన్ని వివరిస్తూ దేశం సమగ్రంగా అభివృద్ధి గాంచడానికి ఇది అత్యవసరమని వికేంద్రీకరణ విధానికి ప్రస్తుతం ఇందులో ప్రభుత్వం పరిశ్రమల పట్ల లనుసరిస్తున్న విధానానికి ఎంతమాత్రం భేదం లేనేలేదని అన్నాడు

ప్రజలకు ఎక్కువగా ప్రతిరోజూ అవసరమవుతూ వుండే వస్తువుల ఉత్పత్తికి సంబంధించిన పరిశ్రమలను ప్రయివేట్ పారిశ్రామిక వేత్తలకు వదిలివేస్తా, ఇనుము, ఉక్కు మున్నగు భారీ పరిశ్రమలనే ప్రభుత్వం స్వయంగా నిర్వహించగలదని అన్నాడు

25,00,000 టన్నుల ఇనుమును ఉక్కును ఇండియా దిగుమతి చేసుకుంటున్నదని కొరియా యుద్ధంవల్ల అన్నిదేశాలలోను ఇనుము ఉక్కు విల్వలు దాచివేయబడుతున్నవి కనుక ఈ రెండూ ఇండియాకు లభించడంలేదని కావలసినదానిలో కనీసం సగమైనా విదేశాల నుంచి ఇండియాకు దిగుమతికావడం ఈ సంవత్సరం దుర్లభం కావచ్చునని ఈ రెండింటిని ఉత్పత్తి చేయగల ఫ్యాక్టరీని నిర్మించడానికి 30 కోట్ల రూపాయలు కావలసివున్నవని. ఏదో ఒక విధంగా ఈ డబ్బు సంపాదించి, రెండుకాకపోయినా, ఏదో ఒకదానినైనా ఉత్పత్తి చేయవలసివున్నదని అన్నాడు

ఇండియాలో నాసిరకం సరుకులను తయారుచేసి, ఆ విధంగా విదేశాలలో ఇండియా వస్తువులకు చెడ్డ పేరు తెస్తున్న పారిశ్రామిక వేత్తల సంగతి ప్రస్తావించి వస్తువులు మేలు రకానివైతేనే విదేశాలలోనే కాకుండా స్వదేశంలోకూడా అవి ఎక్కువగా చెలామణి కాగలవని అన్నాడు

ఈ సందర్భంలోనే పర్మిట్లు సంపాదించి వాటిని అమ్ముకొనేవారు, బ్లాక్ మార్కెటీరు అక్రమనిల్వదారులు, పారిశ్రామిక వేత్తలు కాజాలరని వారు కేవలం దళారీలని పారిశ్రామిక వేత్తలంటే శ్రమపడి ఉత్పత్తిని సాగించే వారేనని వారేనని అన్నాడు

పర్మిట్లకోసం తనదగ్గరకు చాలామంది వచ్చినారని, వారి సంగతి ఆరాతీస్తే చాలా మంది పెట్టుబడిదారులు కానేకారనీ, కేవలం దళారీలేననీ పర్మిట్ సంపాదించి దానిని అమ్మకొని తిరిగా డబ్బు సంపాదించడానికి వచ్చినవారేననీ ఈ విధంగా పర్మిట్లకోసం వచ్చేవారిని శిక్షించాలని తను ఎట్టుఎట్టగలనని కూడా అన్నారు

ఇది చాలా హేయమైన విషయమని ఇంత తేలికగా డబ్బు సంపాదించడానికి అలవాటుపడడానికి అవకాశం వుండడంవల్ల చిత్తశుద్ధితో పరిశ్రమను నడిపేవారుగాని, నిజాయితీగా వ్యాపారంచేసేవారుగాని కనుపించని పరిస్థితి కలుగవచ్చునని కూడా ఈ సందర్భంలో శ్రీ హరేకృష్ణ మెహతాబ్ వాదించారు

మిత్రరాజ్యసమితి సెక్రటరి - జనరల్ పదవి

రామస్వామి మొదలియారు సంగతి విషిన్‌స్కీ ఆలోచించనే లేదట

లేక్‌సక్సెస్, అక్టోబర్ 11—

మిత్రరాజ్యసమితి సెక్రటరీ- జనరల్ పదవికి మిస్టర్ ట్రిగ్వేలీ తిరిగి నియమించబడరాదని తాను అభ్యంతరం తెల్పడానికి గల కారణాలను రష్యా సమయం వచ్చినప్పుడు విశదీకరించగలదని సోవియెట్ విదేశాంగమంత్రి ఆంద్రి విషిన్‌స్కీ నేడు ఏ టి ఐ రాయిటర్ విలేకరికి తెలియజేశాడు.

మిస్టర్ లీ పదవీకాలం పొడిగించ బడాలనే ప్రతిపాదనను రష్యా ప్రతిఘటించిందని ఆయన కులాసాగా మాట్లాడుతూ వికదం చేశాడు. ఆ విధంగా పదవీ కాలాన్ని పొడిగించడం ప్రపంచ ప్రణాళికకు పూర్తిగా విరుద్ధమని ఆయన స్పష్టం చేశాడు.

మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యాలయ భారాన్ని నిర్వహించడానికి ఎవరూ నియమించబడక పోయినట్లయితే ఏమి జరుగుతుంది? అని ప్రశ్నించగా ముష్యూర్ విషిన్‌స్కీ చిరునవ్వుతో, "అలాగైతే చాలా కష్టమే" అన్నారు.

ఈ సమస్యపై భద్రతాసంఘంలో ప్రతిష్టంభన ఏర్పడడమే సంభవిస్తే దానికి తన బాధ్యత ఏమీ లేదని ఆయన వివరించాడు.

మిస్టర్ లీ పదవీకాలాన్ని ఇంక పొడిగించరాదని రష్యా వాదించడానికి కొరియా యుద్ధంపట్ల సెక్రటరీ-జనరల్ అవలంబిస్తున్న వైఖరే కారణం కాగలదా? అని ప్రశ్నించగా, "ఈ విషయమై ప్రస్తుతం ఇంతకంటె వేరేమీచెప్ప జాల"నని ఆయన అన్నాడు

శ్రీ ఎ. రామస్వామి మొదలియార్ సెక్రటరీ జనరల్ పదవిని పొందడానికి గల అవకాశాలనుగురించి ఏమైనా ఆలోచించారా? అని ప్రశ్నంగా ఆవిషయాన్నిగురించి తానే మీ ఆలోచించలేదని ముష్యూర్ విషిన్‌స్కీ తెలియజేశాడు.

యూరప్‌లో ఆర్థిక సమస్యల పరిశీలనకై మిత్రరాజ్యసమితి నియమించిన సంఘం కార్యదర్శి మిస్టర్ గన్నార్ మిర్డాల్ మిత్రరాజ్యసమితికి సెక్రటరీ-జనరల్ అయే అవకాశమేమైనా వున్నదా? అనే ప్రశ్నకు ఆయన సంతృప్తికరంగా సమాధానం చెప్పలేదు.

పశ్చిమ బెంగాల్ డిటెన్యూలు

83 మందిని విడుదలకు హైకోర్టు ఉత్తరువు

కలకత్తా, అక్టోబర్ 13—

పశ్చిమ బెంగాల్ జెయిలులో నిర్బంధంలో వున్న డిటెన్యూలలో 83 మందిని విడుదల చేయాలని, వారి డిటెన్షన్ అక్రమమని నేడు న్యాయమూర్తులు శ్రీ ముఖర్జీ శ్రీ గుహాగారలున్న కలకత్తా హైకోర్టు స్పెషల్ బెంచి తీర్పు చెప్పింది.

ప్రివెంటివ్ డిటెన్షన్ ఉత్తరువు ప్రకారం డిటెయిన్ చేయబడిన 185 మంది డిటెన్యూలు దాఖలు చేయబడిన హెబియస్ కార్పస్ దరఖాస్తుపై ఈ తీర్పు ఇవ్వబడింది.

ఇండియా ఎగుమతి వాణిజ్యాభివృద్ధి

న్యూఢిల్లీ, అక్టోబర్ 13—

ఈ సంవత్సరం మొదటి ఏడుమాసాలలోను కరెన్సీ మారకం సౌలభ్యంగల దేశాలతోను, సౌలభ్యంలేని దేశాలతోను కూడా ఇండియా ఎగుమతి వాణిజ్యం బాగా పెరిగిందని, గత సంవత్సరంలో 17 కోట్ల 44 లక్షలు లోటురాగా, ఈ సంవత్సరం 3 కోట్ల 42 లక్షలు మిగులు తేలిందని నేడు ఇండియా ప్రభుత్వం వాణిజ్యశాఖ ప్రకటించింది

రాకడ: పోకడ

మద్రాసు అక్టోబర్ 12—

రిజర్వుబ్యాంకి గవర్నర్ శ్రీ బి రామారావు నిన్న విమానంలో బొంబాయికి బయలుదేరి వెళ్ళారు.

లండన్‌లో ఇండియా హైకమిషనర్ శ్రీ వి కె కృష్ణమేనన్ గిరిగారు నేడు విమానంలో కొలంబోకు పయనమై వెళ్ళారు.

టిబెట్‌పై చైనా దండయాత్ర

వార్త సత్యదూరమని ఢిల్లీలోని టిబెట్ ప్రతినిధుల ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 12—

చైనా-టిబెట్ భావి సంబంధాలను గురించి ఇండియాలోని చైనా రాయబారితో చర్చలు జరపడానికి ప్రస్తుతం ఢిల్లీకి వచ్చిన టిబెట్ ప్రతినిధివర్గానికి చెందిన మిస్టర్ త్సెపాన్ షకాబ్పా, మిస్టర్ త్సెదాంగ్ కెంచుంగ్, ఉభయులూ నేడు ఒక ప్రకటన చేస్తూ టిబెట్‌పై చైనా సేనలు దాడి చేసినట్లుకాని లేదా, చైనా సేనలు టిబెట్‌లో ప్రవేశించినట్లుకాని తమకేమీ సమాచారం తెలియలేదని అన్నారు

ఈ వార్తే కనక నిజమైతంటే ఆ సంగతి తమ ప్రభుత్వం తమకు తప్పకుండా తెలియపరచే వుండేదని, తమ ప్రభుత్వంతో తాము ప్రతిరోజూ సంప్రతిస్తూనే ఉన్నామని వీరు ప్రకటించారు

ఇక్కడ చైనా రాయబారితో తాము జరిపిన సంప్రతింపుల ధోరణిబట్టి ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనికే చైనా ప్రభుత్వం కోరుతున్నదని తమకు తెలుసునని, ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకో గలమనే తాము ఆశిస్తున్నట్లు వీరు ఆ ప్రకటనలో స్పష్టంగా పేర్కొన్నారు

ఇక్కడ చైనా రాయబారితో తమ సంప్రతింపులను కొనసాగించడం విషయమై వీరు తమ ప్రభుత్వం వలహా కోసం వేచి వున్నారు పెకింగ్‌కు వెళ్లి చైనా ప్రభుత్వంతో సంప్రతింపులు జరపవలసిందని వారిని టిబెట్ ప్రభుత్వం కోరినప్పటికి ఆ విషయమై వీరు ఇంకా ఎట్టి నిర్ణయం చేసినట్లు లేదు

ఇప్పట్లో జరుగక పోవచ్చునని పెకింగ్ అభిజ్ఞుల సూచన

పెకింగ్, అక్టోబర్ 13—

టిబెట్ విముక్తి ఉద్యమం గత వద్దెనిమిది మాసాలుగా చైనాలో దినదినాభివృద్ధి పొందుతున్నది. అయితే దీనిని గురించి అధికారులు ఏమీ చెప్పకుండా ఊరుకున్నారు.

టిబెట్ సమస్యపై పీపుల్స్ ప్రభుత్వం ముందు ఎత్తు ఏమిటో చర్చించడానికి పెకింగ్ అధికారులు నిరాకరిస్తున్నారు

అయితే టిబెట్ "విముక్తి" కోసం చైనా ప్రభుత్వం వెంటనే సైనిక చర్యలకు పూనుకోబోదని తెలుస్తున్నది.

కాని గత కొలది మాసాలుగా, సరిహద్దు రాష్ట్రాలనుంచి కొంతమంది చైనా పౌరులు రహస్యంగా టిబెట్‌లో ప్రవేశిస్తున్నా, దాని సరిహద్దులలో పెద్ద సైనిక సంచలనం ఏమీ కనబడడం లేదు. అయినా టిబెట్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించగలమని చైనా ప్రభుత్వం ఆశిస్తున్నట్లు, చైనా ప్రధాని జనరల్ చౌ-ఎన్-లై గత ఆక్టోబర్‌లో చేసిన ప్రకటనను బట్టి ఇంతలో ఎట్టి సైనిక చర్య జరుగబోదని తటస్థులైన అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

ఇలా ఉండగా చైనా పత్రికలవారు కార్మికులు "టిబెట్ విముక్తి" ఉద్యమాన్ని గట్టిగా సమర్థిస్తున్నారు.

జర్మనీదేశం మొత్తానికి ఎన్నికలు

రష్యా కొత్త పథకం

బెర్లిన్, అక్టోబర్ 12—

మొత్తంమీద జర్మనీకంతటికీ ఎన్నికలు జరపడానికి అవకాశమిచ్చే ఒక ప్రణాళికను తాము సిద్ధంచేశామని, ఆ ప్రణాళికపై అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు ప్రత్యేకంగా జరపదగు సమావేశంలో చర్చ జరగగలదని తూర్పు జర్మనీలోని సోవియెట్ అధికారులు నేడు అన్నారు.

మొత్తంమీద జర్మనీకంతటికీ ఒక ప్రభుత్వాన్ని స్థాపించే సందర్భంలో పాశ్చాత్య రాజ్యాలు ముందుగా జర్మనీని విభజించే తమ విధానాన్ని వర్జించాలని, యూరప్‌లో శాంతిస్థాపనకు జర్మనీలో సమైక్య ప్రభుత్వ స్థాపన ముఖ్యమని ఒక సోవియెట్ ఉద్యోగి నేడు అన్నాడు.

తూర్పు బెర్లిన్‌లో ఎన్నికలు

బెర్లిన్, అక్టోబర్ 12—

బెర్లిన్ నగరం అంతటికీ ఎన్నికలు జరపడానికి అనుకూలంగా 7,50,000 మంది తూర్పు బెర్లిన్ పౌరులలోను 3,75,000 మందికి పైగా వోటు వేశారని పశ్చిమ బెర్లిన్ మేయర్ ఎర్నెస్ట్ రూటర్ నేడు ప్రకటించారు

తూర్పు జర్మనీలో పెకింగ్ రాయబారి

తూర్పు జర్మనీలో కమ్యూనిస్ట్ చైనా మొదటి రాయబారి జనరల్ చిపింగ్‌ఫీ నేడు అధికార రీత్యా ప్రెసిడెంట్ హెర్ విల్హెల్మ్ పీక్‌నుకలుసుకొన్నాడు జనరల్ చిపింగ్‌ఫీ నిన్ననే తూర్పు బెర్లిన్‌కు వచ్చాడు.

అమెరికన్ ఉద్యోగులపై ఇద్దరు జర్మనుల ఫిర్యాదు

ఫ్రాంక్‌ఫర్ట్, అక్టోబర్ 12—

రష్యా తరపున గూఢచారులుగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించబడిన ఇద్దరు జర్మనులు నేడు అమెరికన్ హైకమీషన్ కోర్టులో వాదిస్తూ అమెరికను గూఢచారిశాఖ ఉద్యోగులు తమ్ము బెదరించి గూఢచారులమని ఒప్పుకొనేటట్లు నిర్బంధించారని ఫిర్యాదు చేశారు

హైకమిషనర్లకు ఎడెన్యువర్ ఫిర్యాదు

బాన్, అక్టోబర్ 12—

ఫ్రెంచి హైకమీషనరు ఆంద్రే ఫ్రాంకాయిస్ పోన్సెట్ ఉపన్యాసం మూలంగా దేశీయ వాణిజ్య మంత్రి డాక్టర్ గవాన్ ఏ హైన్‌మన్ రాజీనామాపై మంత్రివర్గంతో తాను చర్చలు జరపడానికి చిక్కు ఏర్పడ్డదని పశ్చిమ జర్మనీ ఛాన్స్‌లర్ డాక్టర్ ఎడెన్యువర్ పాశ్చాత్య రాజ్యాల హైకమీషనర్లతో ఫిర్యాదు చేశాడు.

పండిట్ నెహ్రూ స్వతంత్రదృక్పథం

అమెరికన్ విదుషీమణి ప్రశంసా వాక్యాలు

కాన్పూర్, అక్టోబర్ 12—

అంతర్జాతీయ వ్యవహారాలపట్ల అనుసరించవలసిన విధానాల విషయంలో ప్రధాని పండిట్ నెహ్రూ "ఎట్టదలతో స్వతంత్ర దృక్పథాన్ని" ప్రదర్శిస్తున్నందుకు మిసెస్ వేరా ఎమ్ డీన్ ఆయనను విశేషంగా ప్రశంసించింది.

ఈమె న్యూయార్క్ విదేశాంగ విధానసంఘానికి డైరెక్టర్ లక్నోలో జరుగుతున్న పదకొండవ పసిఫిక్ వ్యవహారాల సభకు డెలిగేట్‌గా వచ్చింది.

నేడు కాన్పూర్ రోటరీ క్లబ్‌లో ఉపన్యసిస్తూ మిసెస్ డీన్ పండిట్ నెహ్రూ ప్రతిభావిశేషాలను కొనియాడి, అమెరికా, రష్యాలమధ్య నేడుకాకపోతే రేపైనా సామరస్యం కుదరడం తథ్యమని తాను గాఢంగా విశ్వసిస్తున్నానని వికదం చేసింది

"న్యూయార్క్ టైమ్స్" విమర్శ

న్యూయార్క్, అక్టోబర్ 12—

ప్రస్తుతం ఇండియా నుంచి వస్తున్న వార్తలు అమెరికన్లకు, ముఖ్యంగా అమెరికాలోని ఇండియా మిత్రులకు మిక్కిలి బాధాకరంగా వుంటున్నవని నేడు "న్యూయార్క్ టైమ్స్" పత్రిక తన సంపాదకీయంలో పేర్కొన్నది

కొరియా విషయంలో పండిట్ నెహ్రూ విధానాన్ని విమర్శిస్తూ ఆ పత్రిక ఇంకా క్రింది విధంగా వ్రాసింది:

"పండిట్ నెహ్రూ ఆసియాకు ప్రతినిధిగా మాట్లాడుతున్నాడు సదుద్దేశంతో కూడినదైనప్పటికీ ఆయన అనుసరిస్తున్న విధానంలో దూరదృష్టి మృగ్యం అది భీరుత్వాన్ని చాటుతున్నది.

"అయితే పండిట్ నెహ్రూ తన తప్పును దిద్దుకోడానికి వెనుదీసేటంతటి స్వాతిశయం గలవారు కాదు ఎప్పటికైనా సత్యపరిస్థితిని గ్రహించగల సమర్థుడే. కాని, ఈలోగా, ఆయన తన ప్రస్తుత విధానాల ఫలితంగా ఆసియా జాతీయతకు, స్వాతంత్ర్యానికి ఉపద్రవకర పరిస్థితిని తెచ్చిపెడుతున్నారు.

అమెరికా అన్యుల మెప్పునుగాని, దయాదాక్షిణ్యాలనుగాని, కృతజ్ఞతనుగాని కోరడం లేదు అయితే, ప్రపంచం తనను సరిగా అర్థం చేసుకోవాలని మాత్రమే అది వాంఛిస్తున్నది"

ఇండియా వైఖరికి "న్యూస్టేట్స్‌మన్" సమర్థన

లండన్, అక్టోబర్ 13—

కొరియా భవితవ్యాన్ని గురించి ఇండియా ప్రదర్శిస్తున్న భయ సందేహాలతో తాను కూడా ఏకీభవిస్తూ నేడు వామపక్ష పత్రిక, "న్యూస్టేట్స్ మన్" ఇంకా క్రిందివిధంగా వ్రాసింది:

"38 వ అక్షాంశరేఖను అతిక్రమించి తన సైన్యాలను పురోగమింప జేయడానికి జనరల్ మెకార్థర్‌కు అనుజ్ఞ నివ్వడానికి ముందు జనరల్ అసెంబ్లీ ఇండియా తెల్పిన భయ సందేహాలను ప్రమాదాలను గురించి కూలంకషంగా చర్చించవలసింది. లేదా, మెకార్థర్ సేనలు ఉత్తర కొరియాలోకి పురోగమించడానికి కొన్ని షరతులనైనా విధించి వుండవలసింది.

"ఏవో అవ్యక్తపు వాగ్దానాలను చేయడంతప్ప మెకార్థర్ సైన్యాలు ఉత్తర, దక్షిణ కొరియాలను ఆక్రమించుకొని కూర్చునేటట్లు చేయడం తన సంకల్పం ఎంతమాత్రం కాదని మిత్రరాజ్యసమితి చైనా మున్నగు ఆసియా రాజ్యాలకు స్పష్టమైన హామీ నివ్వలేదు

"స్పెక్టేటర్" ప్రశంస

కమ్యూనిస్టు చైనాను బహిష్కరించ బూనడం కోరి మహోపద్రవాన్ని కొని తెచ్చుకొన్నట్లే కాగలదని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ ప్రకటించిన వైఖరి నిర్దుష్టంగా వున్నదని కన్సర్వేటివ్ వార పత్రిక "స్పెక్టేటర్" నేడు తన హర్షాన్ని ప్రకటించింది

అంటార్కిటిక్ కేంద్రం సందర్శనకు బ్రిటిష్ వైజ్ఞానికుల పయనం

లండన్, అక్టోబర్ 12—

నార్వేజియన్ పోలార్ ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ ప్రొఫెసర్ హారోల్డ్ తో కలిసి ఇద్దరు బ్రిటిష్ వైజ్ఞానికులు అంటార్కిటిక్ ప్రాంతంలోని క్వీన్స్ మాడ్స్ ల్యాండ్‌లో బ్రిటిష్ నార్వేజియన్, స్వీడిష్ ఎక్స్‌పెడిషన్ కేంద్రమైన 'మాడ్‌హామ్' ను ఈ శీతకాలంలో సందర్శించగలరని తెలుస్తున్నది.

వారిలో ఒకాయన పేరు మిస్టర్ బ్రియాన్ రాబర్ట్స్ ఈయన కేంబ్రిడ్జిలోని స్కాట్‌పోలార్ రిసర్చి కేంద్రానికి చెందినవాడు రెండవవాడు బ్రిటిష్ నౌకాదళానికి చెందిన లెఫ్టినెంట్ ఫాస్టర్.

వీరు నవంబర్ 15 వ తేదిన ఆస్లో నుంచి బయలుదేరుతారు.

బీహార్ కాంగ్రెసు అధ్యక్షుడు

పాట్నా, అక్టోబర్ 13—

బీహార్ కాంగ్రెస్ అధ్యక్షునిగా శ్రీ లక్ష్మీనారాయణసాహూ తిరిగి నేడు ఎన్నుకొనబడినారు శ్రీ లక్ష్మీనారాయణ సాహూకు అనుకూలంగా 210 వోట్లు, ఆయనతో పోటీచేసిన వైద్యనాథ చౌధరికి 104 వోట్లు వచ్చినవి

కిందటిసారి సెప్టెంబర్‌లో జరిగిన బీహార్ కాంగ్రెస్ వార్షిక సమావేశంలో సాహూ ఎన్నుకొనబడినాడు. అప్పుడు ఆయనకు 286 వోటు ప్రత్యర్థికి 48 వోట్లు వచ్చినవి. అందుపై రాష్ట్రి కాంగ్రెసు ప్రతినిధుల వర్కింగ్ కమిటీకి ఫిర్యాదుచేయగా ఈ ఎన్నికల రద్దుచేసి, కొత్తగా తిరిగి ఎన్నిక జరగాలని అది తీర్మానించింది.

(యు. పి. ఐ)

త్వరలో విడుదల! ★ ★ ★ ★ ★

ప్రొడ్యూసర్, డైరక్టరు:
బి. ఏ. రామానందం
వివరములు:
ఆంధ్ర, సీడెడ్, కర్నూల్, చిత్తూర్, శ్రీరాధాకృష్ణ ఫిల్ముస్, రాజమండ్రి.
రవి పిక్చర్సు, రాజరత్నం బిల్డింగ్సు, రాజమండ్రి.

పాతవాటికి క్రొత్త టైర్లు

ఏనుగు మార్కు

రిబిల్టు టైర్లు

మీ పాత టైర్లు చాల విలువగలవి మూలపడవేయక మాకు వప్పజెప్పండి, క్రొత్తవిగా తయారుచేసి స్వల్ప ధరలకు యిప్పించెదము

గ్యారంటి గల పనితనము

దక్కన్ టైర్ రిట్రెడింగు కంపెనీ.

డిస్టిలరి రోడ్డు, రాణిగంజ్ సికిందరాబాదు — గౌలిగూడ, చామన్ హైదరాబాదు.

తలనొప్పులూ బాధలూ, జలుబులూ వుండవు.

ఇటువంటి తలనొప్పులు, జలుబులు, మరే బాధలూ మీ శెలవుదినాల ఆనందాన్ని చెడగొట్టలేవు మీ జేబులోనో, సంచిలోనో కొన్ని 'ఆస్ప్రో' బిళ్లల్ని ఎప్పుడూ ఉంచుకొనండి, కొన్ని నిముషాల్లో మీ బాధలు గుణముఖం పట్టుతాయి తయారుగా ఉండండి— ఈనాడే 'ఆస్ప్రో' కొనండి.

1½ అణాలకు 3 బిళ్లలు 15 అణాలకు 30 బిళ్లలు

గవర్నమెంటు రిజిష్టరు నెం. 682 — అపూర్వ కానుక

రూ. 20,000 పైగా తప్పక గెలువండి

ప్రతి సరియైన సొల్యూషన్‌కు	రూ 1000	గ్యారంటీ.
ప్రతి మొదటి రెండు వరుసలు సరియైన సొల్యూషన్‌కు	రూ 200	,,
ప్రతి మొదటి వరుస సరిఅయిన సొల్యూషన్‌కు	రూ 100	,,
ప్రతి మొదటి రెండు అంకెలు సరిఅయిన సొల్యూషన్‌కు	రూ 30	,,

వసూళ్లకు కరెక్టుగా రాబడిన సొల్యూషన్సుకు సంబంధములేకుండా పై బహుమతులు యివ్వబడును.

ముగింపు తేది 28-10-50 — ఫలితములు 2-11-50

ప్రవేశరుసుము.— ఒక్క ఎంట్రీకి రు. 1-0-0.

6 ఎంట్రీలకు రు 5-0-0, 15 ఎంట్రీలకు రు. 10-0-0, 60 ఎంట్రీలకు రు 35.

62

ఈ గళ్లల్లో 8 మొదలు 23 వరకు అంకెలువేసి, నిలువుగా అడ్డముగా, ఐమూలగా ఎటు కూడినా 62 వచ్చేటట్లు ఉంచవలెను ప్రతి అంకె ఒకమారే వాడవలెను మా కరెక్టు సొల్యూషన్ "ప్రీమియరు బ్యాంకు ఆఫ్ ఇండియా లిమిటెడ్ మద్రాసు లో డిపాజిట్టు చేయబడియున్నది మనియార్డరు లేక క్రాసుచేయని పోస్టలు ఆర్డరుతో ఎన్ని ఎంట్రీలైనను తెల్లకాగితముపై వేసి పంపవచ్చును అంకెలు, మీ పేరు చిరునామా, పెద్ద అక్షరములతో వివరంగా వ్రాయండి ఈ విషయములో ఉత్తరప్రత్యుత్తరాలు చేయరాదు మేనేజరు తీర్మానము అందరు చట్టబద్ధమైనది. కొ సొల్యూషన్‌కు 0-4-0 పంపవలెను

COMPETITION NO. 8

VIJAYALAKSHMI (A)
1/1 PERIANNA MAISTRY ST MADRAS 1.

"విజయలక్ష్మి"

కాంపిటేషన్ నెం 5 యొక్క కీ సొల్యూషన్

Key solution of COMPETITION No. 5.

20	11	14	5
13	6	19	12
9	18	7	16
8	15	10	17

We hereby certify that the above is the solution in original deposited with us by "VIJAYALAKSHMI" on 5-9-50 in a sealed cover which was opened in our presence to-day and that a copy of the above solution has been lodged with the Bank.

For The Premier Bank of India Lt
V Ramamurthy Agent 19-9-50

మెన్సు: నిలచిపోయినదా "రుతురాదయని"

పేటంటుమందు ఒక రోజులో మామూలు క్రమము కలిగించును చెడ్డచేయదు ఏకారణముచేతనైనను యిక్కట్టు కలిగినను గ్యారంటీ చికిత్స.

రు 6/- మేలు రు 20/- వి పి 0-14-0.

ఆస్మా, దగ్గు, జలుబు, శ్వాసనాళముల వ్యాధులు రోజు "న్యాస్ ఇన్హా" వాడిన శాశ్వతముగా నివారణయగును గ్యారంటీగలది.

రు 4/- వి. పి. పి ఖర్చు. 0/14/0

KAVIRAJ S K CHAKRAVARTY (A.F)
126/2 Hazra Road Calcutta-26,
Stockist MILTON & MILLER,
157 Broadway : : MADRAS.
SHAH & CO Mangalore.

హైదరాబాద్ లేఖ

నిజాం స్టేట్ కాంగ్రెస్ వైఖరిలో మార్పు

ఇండియా ప్రభుత్వం పరిశ్రమ సరఫరాశాఖల మంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ ఇటీవల ఇక్కడికి వచ్చినప్పుడు, గుడ్డల కంట్రోలు నిబంధనలు తీవ్రతరంగా అమలు జరుగుతున్నందుకు చాలా సంతోషించారు బట్టల వర్తకుల సమావేశంలో ప్రసంగిస్తూ, బట్టల వ్యాపారులు బట్టల మిల్లు యజమానులు ఇక్కడవున్న వ్యవహారం మరెక్కడా చూడలేదని అన్నారు

ఇది ముమ్మాటికీ నిజం. హైదరాబాద్ మిల్లులు ఒకటి రెండు మినహా, అన్నీ బట్టల వ్యాపారంతో సహకరిస్తూ పనిచేస్తున్నవి కంట్రోల్సు ప్రారంభం కాగానే, బట్టల వ్యాపారులు తమ వ్యాపారాన్ని ప్రశంసనీయంగా సంఘటిత పరచుకున్నారు. సంస్థానంలోని బట్టల వ్యాపారులందరూ (అంటే సికిందరాబాద్ బట్టల వ్యాపారులందరూ) టోకు వర్తకం డిపోను ప్రారంభించింది. ప్రతి తాలూకాలోను దానిశాఖలను నెలకొల్పారు ఈ టోకు వర్తకుల వర్తకాన్నిబట్టి వాటా మొత్తం నిర్ణయించబడింది ఈ పద్ధతివల్ల కంట్రోల్సువున్నప్పటికీ ప్రతి వ్యాపారస్తుడు వ్యాపారవు విస్తృతినిబట్టి లాభాలు పొందుతున్నారు కొనుగోలుదార్లకుఅమ్మడానికి వీరు 50 చిల్లర డిపోలనుకూడా నెలకొల్పారు చిల్లర బట్టల వర్తకుల సంఘం ఆమోదించిన చిల్లర వర్తకులకుకూడా వారు గుడ్డలను సరఫరాచేస్తారు

హైదరాబాద్ సంస్థానంలో పరిశ్రమలన్నీ ఒకేచోట లేనందుకుకూడా శ్రీ మెహతాబ్ సంతోషం ప్రకటించారు చక్కెర, పేపరు, నూనె, యంత్రాలు, యంత్రపరికరాలు, గుడ్డ, మూలు మున్నగు పరిశ్రమలు సంస్థానంలో తలా ఒకచోట వున్నవి. ఒక కేంద్రంనుంచి విద్యుచ్ఛక్తి సరఫరా లేనందున, వేర్వేరుగా విద్యుచ్ఛక్తిపై ఆధారపడడంవలనో, ముడిసరుకులు ఆయా ప్రాంతాలలో సులభంగా దొరకడంవలనో ఈ వికేంద్రీకరణ సహజంగా జరిగివుంటుంది కాని, ప్రస్తుతం కొత్తగా ప్రవేశపెట్టబోయే విధానంప్రకారం కొన్ని హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టులన్నీ కొన్ని థర్మల్ ప్రణాళికలతో ముడిపెట్టబడి అన్ని కార్ఖానాలకు సమానంగా విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతుందట

హైదరాబాద్ పారిశ్రామికులు ఇంకా పెక్కు బట్టల మిల్లులు పెట్టి సంస్థానంలో దొరికే ప్రత్తిని ఉపయోగించి భారతదేశానికి కావలసిన వస్త్రోత్పత్తిని జరుపాలని శ్రీ మెహతాబ్ ఇచ్చిన సలహా సంగతి మాత్రమే యూనియన్ ప్రజలు తెలుసుకోవాలి

కాంగ్రెస్ అధికార స్వీకరణానంతరం

కాంగ్రెస్ క్రమంగా పటుకలిని. అధికారాన్ని సంపాదిస్తున్నంత మాత్రాన ఆ అధికారాన్ని వినియోగించడం నేమీ కాదు వారు మంత్రివర్గంలో ప్రవేశం దొరికేవరకు మంత్రివర్గాన్ని విస్తరించాలని ఆందోళన చేశారు. నిజాం నవాబు గద్దె దిగాలి దింపాలి. కాంగ్రెస్ ప్రతినిధులకు అధికారాన్ని అప్పగించాలి, రాజ్యాంగ సభను నెలకొల్పాలి, ఇండియన్ యూనియన్ నుంచి వచ్చిన అధికారులందరినీ పంపించి వేయాలి, ముల్కీ అధికారులకు పైపదవులు అప్పగించాలి, ఒకే రాత్రిలో తీవ్రసంస్కరణలద్వారా కమ్యూనిస్టులను అణచివేయాలి తీవ్ర సంస్కరణలు జరపాలని తీర్మానాలు చేశారు.

తీర్మానాల తర్వాత, గడచిన జూన్ 12 తేదీ నుండి నలుగురు కాంగ్రెస్ నాయకులు మంత్రివర్గంలో చేరడంతో ప్రభుత్వం ఎదుర్కొంటున్న సమస్యలను స్టేట్ కాంగ్రెస్ కూడా గ్రహించడం వల్ల దాని అభిప్రాయాలుకూడా కొత్తగా మారుతూన్నాయి.

వికారాబాద్‌లో జరిగిన సమావేశంలో అధికారరీత్యా ఆమోదించిన తీర్మానాలనుబట్టి, సంస్థానాన్ని భాషాప్రయుక్తంగా మూడు ముక్కలు చేయడం, ప్రజాప్రభుత్వాన్ని నెలకొల్పడం, స్థానిక స్వపరిపాలనా సంస్థలను నెలకొల్పడం రాజరికానికి స్వస్తి చెప్పడం (ఈ విషయమై ప్రత్యేక తీర్మానమేమీ చేయలేదు) స్టేట్ కాంగ్రెస్ లక్ష్యాలు కాని, నిజానికి నిజాం నవాబు సమస్య వదలిపెట్టబడింది భారత రాజ్యాంగాన్నిబట్టి రాజప్రముఖుడుగా నిజాం నవాబు అధికారాలు తగ్గించబడడంవల్ల ప్రస్తుతం ముందులాగా ఆయన మీద విద్వేషం కలిపించరు వెంటనే ప్రజా ప్రభుత్వం స్థాపించాలనే సమస్య కూడా క్రమంగా వీగిపోతున్నది. వచ్చే ఎన్నికలలో తమ బలం పూర్తిగా నిరూపిత మయ్యేవరకు స్టేట్ కాంగ్రెస్ వేచి వుండడానికి సిద్ధంగా వుంది సంస్థాన విభజన కూడా ఈ సమస్యపైనే ఆధారపడివుంది భాషాప్రయుక్త రాష్ట్రాలు నెలకొనేవరకు సంస్థాన విచ్ఛిన్నీకరణ మాటే అసంగతమని స్టేట్ కాంగ్రెస్ నాయకులంటున్నారు సంస్కరణలను అమలుపరచడం కంటే, వాటికోసం ఆందోళన జరపడం సులభమని గ్రహింపు వచ్చింది హైదరాబాద్ సంస్థానం అభివృద్ధిపొందడానికి కనీసం 10 సంవత్సరాలు కావాలని రెవిన్యూ శాఖామంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు మొన్న ఒక బహిరంగసభలో అంగీకరించారు ఎన్నికలవరకు తను తన కర్తవ్యాన్ని యథాశక్తి నిర్వహించి తర్వాత వచ్చే మంత్రివర్గానికి అప్పగిస్తానని ఆయన అన్నారు

స్థానికాధికారుల విషయంలోకూడా కాంగ్రెస్ వర్గాల వైఖరి కొంత మారినట్లు తెలుస్తున్నది. ఇంతవరకు అణచిపెట్టబడిన స్థానిక ముస్లిమేతరులను ఉన్నత పదవులలో నియమించాలని ఆందోళన జరిగింది కాని, అలా ఉన్నత పదవులలో నియమించినంతమాత్రాన ప్రయోజనం వుండదని ప్రస్తుతం గ్రహించబడింది ఇది హైదరాబాద్ హిందువులకు నిరాశాజనకంగా వుండవచ్చునేమో కాని, ఉన్నత పదవుల నియామకంలో ముల్కీలు కావాలనే సమస్యను వదలుకోడం ఉచితమని స్టేట్ కాంగ్రెస్‌వారు ప్రస్తుతం భావిస్తున్నట్లు కనిపిస్తున్నది పరిపాలన విస్తృతంగా వుండడం ముఖ్యం గనుక, దొరికితే హైదరాబాద్ వారిని, దొరకనప్పుడు ఇతర ప్రాంతాలవారిని నియమించడం ఉచితమని వారి అభిప్రాయం

ఈ విషయమై భిన్నాభిప్రాయాలు ఒకటి రెండు నేను విన్నాను కేంద్ర మంత్రివర్గం విషయంలో సర్దార్ పటేల్, పండిట్ నెహ్రూలు పదేపదే చెప్పినట్లు నాయకులు సహకరిస్తున్నప్పుడు కొన్ని సమస్యలపై అభిప్రాయభేదం తప్పదు ఇక్కడ ముఖ్యవిషయాలు లేకపోయినా రెవిన్యూ అధికారాలు కార్యనిర్వహణాధికారాలుగల అధికారులను అదుపులో పెట్టుకొనడం విషయంలో అభిప్రాయభేదాలు కలిగాయట

మంత్రివర్గంలో ఒక హరిజనుని నియమించాలని మరొక వైపు ప్రచారం సాగుతున్నది కాంగ్రెస్‌కు చెందని శ్రీ జె హెచ్ సుబ్బయ్యను (ఈయన డాక్టర్ అంబేడ్కర్ అనుయాయి) నియమిస్తారో కేంద్ర ప్రభుత్వంవలె ఒక కాంగ్రెస్ హరిజనుని ఒక కాంగ్రెసేతర హరిజనుని నియమిస్తారో ఇంకా చూడవలసివుంది. కాని, హరిజనుని నియమించాలనే ఉద్యమం మాత్రం బలపడుతున్నది కనుక, గుర్తించక తప్పదనుకుంటాను

గుమాస్తా తెచ్చిపెట్టిన చిక్కు

1848 నాటి సంగతి రెవరెండు డాక్టర్ మర్ఫీని సికిందరాబాద్ పెద్ద చర్చిలో పెద్ద పాదిరీగా పోప్ నియమించారు.

ఆదే సమయంలో పోర్చుగల్ రాజు గోవా ఆర్చిబిషప్‌ను భారత ద్వీపకల్పానికి క్రైస్తవ మతాధికారిగా నియమించారు.

సికిందరాబాద్ కంటోన్మెంటులోని ఒక చర్చి ఎవరికి చెందాలనే విషయంపై పేచీ రాగా, ఈ అధికారాల సంగతి 1848 లో బయట పడింది మిలిటరీ మేజిస్ట్రేటు, సికిందరాబాద్ సేనాపతి ఈ సంగతిని విచారణ జరుపుతుండగానే ఈ చర్చికోసం పితూరీ జరిగింది స్థానిక క్రైస్తవులు, గోవా ప్రజలు గోవా చర్చి వైపు. క్వీన్సు రెజిమెంట్ ఐరిష్ సైనికులు ఈస్టిండియా కంపెనీ [illegible] మరొకవైపు చేరి పోట్లాడడం ప్రారంభించారు వీరిద్దరి మధ్య ఆ చర్చి ఎవరికీ దక్కకుండా [illegible].

ఈ పితూరీలో రెజిమెంట్‌లోని ఐరిష్ సైనికులు ఎలా చేరారో సైనికాధికారులకు బోధపడలేదు ఎంతోవిచారణ జరుపగా, కొందరు ఐరిష్ పాదిరీలు ఐర్లెండ్ సైనికులను ఆహ్వానించారని తెలిసింది ఐరిష్ పాదిరీలు, మత ప్రచారకులు కంటోన్మెంటులోని ఐరిష్ సైనికులతో సంబంధం పెట్టుకోరాదని మద్రాసు ప్రభుత్వం నిర్ణయించి వారు వెంటనే హైదరాబాద్ సంస్థానం నుంచి వెళ్ళిపోవాలని ఉత్తరువు చేసింది తర్వాత రెసిడెంటు జోక్యం కారణంగా ఆ ఉత్తరువు 'ఐరిష్ బిషప్పు సికిందరాబాదుకు రాగూడదని' మార్చబడింది.

ఆ ఉత్తరువు జారీచేయబడిన తర్వాత చూచేసరికి ఐరిష్ పాదిరీ ఆ ప్రాంతంలో తిరగవచ్చునని, కాని తన చర్చిలో ప్రవేశించి మతబోధ చేయరాదని వుండటం అందరూ ఆశ్చర్యపడ్డారు ఉత్తరువులోని ఈ మాటలను తొలగించడానికి మూడేండ్లు పట్టింది.

ఆసియా పునర్నిర్మాణ పథకాల పరిశీలనకు ప్రత్యేక సంఘం

—కొలంబో ప్రణాళికలోని విశేషాలు

లండన్, అక్టోబర్ 13—

ఆగ్నేయ ఆసియాకు కామన్‌వెల్తు ఆర్థిక ప్రణాళికను అమలు పరచడంలో, కార్యక్రమ పరిశీలనకు ప్రత్యేకంగా ఒక అంతర్జాతీయ సంస్థను నెలకొల్పడం జరగాలని కామన్వెల్తు ఆర్థిక నిపుణులు రూపొందించిన నివేదికలో సూచించబడిందట.

అధికారరీత్యా కొలంబో ప్రణాళిక అని పిలువబడుతున్న ఈ నివేదిను కామన్‌వెల్తు దేశాల ప్రభుత్వాలు ప్రస్తుతం పరిశీలిస్తున్నవి

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేకరి అక్కడిరిదిలో ఈ నివేదికలోనివిశేషాలనుగురించి ఇలా తెలియజేస్తున్నారు:—

ఈ కార్యక్రమ పరిశీలక సంఘంలో, కామన్‌వెల్తు ఆర్థిక ప్రణాళికలకు ఆర్థిక సహాయంచేస్తున్న దేశాలు, ఆర్థిక సహాయం పొందుతున్న దేశాల ప్రతినిధులు సభ్యులుగా వుంటారు, ప్రణాళికలకు సంబంధించిన సమష్టి సమస్యలపై చర్చలు జరిపి ఎప్పటికప్పుడు జరిగిన పనినిగురించి నివేదికలు తయారు చేయడం వీరి కర్తవ్యమట.

లండన్‌లో గతనెలలో సమావేశమైన కామన్‌వెల్తు మంత్రులు కొలంబో ప్రణాళికను రూపొందించిన సంగతి పాఠకులకు విదితమే

ఇండియా, పాకిస్తాన్, లంక, మలయాలు వేర్వేరుగా తయారుచేసిన షడ్వర్ష ప్రణాళికలను సమన్వయపరచి కొలంబో ప్రణాళికను రూపొందించారు దీనికి 183 కోట్ల పౌనులు కావాలని అంచనా జరిగింది

అయితే ఆగ్నేయ ఆసియాలోని కామన్‌వెల్తుకు చెందిన దేశాలుకూడా తమ ప్రణాళికలను అందజేసిన తరువాత దీనిలో సమన్వయపరచడానికి తగిన ప్రాతిపదికలు కూడా ఇప్పుడే దీనిలో చేర్చబడినవి అయితే ఈ ప్రణాళికలు కూడా చేర్చబడిన తరువాత పై కమిటీ పేరు దాని నిర్మాణ సూత్రాలలో మార్పు జరగవలసి వుంటుందని ఈ నివేదికలో పేర్కొనబడిందికూడా 'ఇతర దేశాలు ఈ ప్రణాళికలను అమలుపరచడానికి తగిన ఆర్థిక సహాయం చేయగలమని తెలియజేసినప్పుడు, ఈ నివేదికలో చాలా మార్పులు అవసరం కావచ్చు.

ఆర్థిక సహాయం చేయగల విదేశాలు దానిని పొందుతున్న దేశాలు పేటి కని "చేరాలి" అప్పు కొనడం జరిగినా, అప్పుయిస్తున్న, అప్పు తీసుకుంటున్న దేశాల ప్రతినిధులతోకూడిన ఒక కమిటీనికూడా ఏర్పాటుచేస్తారు ఆగ్నేయఆసియా ఆర్థిక ప్రణాళికలను గురించిన చర్చాసంఘంగా ఇది వ్యవహరిస్తుంది విదేశాల ఆర్థిక సహాయం ఏవిధంగా జరిగేదీ తెలిస్తేనేగాని ఈ కమిటీ నిర్మాణం ఎలా జరిగేది స్పష్టంకాదు, అప్పుయిచ్చే దేశాలు, అప్పుతీసుకొనే దేశాలు దీనిలో ప్రతినిధులుగా వుండటం సముచితమని తలంచబడింది

కామన్‌వెల్తు ఆర్థిక ప్రణాళికకు విదేశ ఆర్థిక సహాయానికి అయిదు మార్గాలుకలవని తలంచబడింది.

(1) విదేశ ఆర్థిక సహాయం కావలసిన ప్రతి దేశానికి విదేశాలలోగల ఆస్తులను వినియోగించడం ఉదాహరణ స్టర్లింగ్ నిల్వలు

(2) ఆగ్నేయ ఆసియాలోని ప్రయివేటు వ్యాపారాలను, విదేశీయ పెట్టుబడి దారులనుంచి వ్యక్తిగతంగా పెట్టుబడులు పొందడం

(3) ఆగ్నేయ ఆసియాలోని ప్రభుత్వాలకు విదేశాల వ్యక్తులనుంచి ప్రయివేటు అప్పులు

(4) ప్రపంచ బ్యాంకివంటి అంతర్జాతీయ సంస్థల సహాయం

(5) విదేశ ప్రభుత్వాలనుంచి ఆగ్నేయ ఆసియా దేశాల ప్రభుత్వాలు అప్పులు తీసుకొనడం

ఈ ప్రణాళిక ప్రకారం ఇండియా, పాకిస్తాన్, లంక ప్రభుత్వాలు తమ స్టర్లింగ్ నిల్వలనుంచి మొత్తం 248 లక్షల స్టర్లింగ్‌లను వాడుకొనగలవని అంచనా జరిగింది. ప్రణాళికలు అమలుజరిగే ఆరు సంవత్సరాల మొత్తంమీద ఈ దేశాల స్టర్లింగ్ నిల్వలు క్రమక్రమంగా వాడుకోవడం జరిగి, అంతర్జాతీయంగా ఆర్థిక ప్రతిపత్తిని తమ కరెన్సీల పొత్తునాన్ని నిలబెట్టుకొనగలిగిన మేరకు మాత్రమే మిగల్చడం జరుగుతుందని భావించబడుతున్నది

ఆగ్నేయ ఆసియాలో విదేశీయ పెట్టుబడిదారులు పరిశ్రమలు ప్రారంభించడం అనే దానిని గురించి సులభంగా ఊహించడానికి వీలులేదు ఇది అనేక ఇతర కారణాలమీద ఆధారపడి వుంటుందని తలంచబడింది.

ఇతర దేశాలలో ప్రయివేటుగా అప్పులు చేయడానికి బ్రిటన్‌లో తగిన అవకాశాలు లేవని, కాగా ఇతరదేశాల విషయం పరిశీలించవలసి వుంటుందని పేర్కొనబడింది.

ఇంక ప్రపంచ బ్యాంకినుంచి సహాయం పొందడం కూడా అనుమానాస్పదంగానే భావించబడుతున్నది ఈ మధ్య జరిగిన సంఘటనల దృష్ట్యా ఈ బ్యాంకే సహాయం పొందడానికి తగు కృషి జరగవలసివుంది.

ఇంక ఒక ప్రభుత్వం మరొక ప్రభుత్వం నుంచి అప్పు తీసుకొనడం అనేది చాలా ముఖ్యమైన విషయమని ఈ విధంగా ప్రణాళికల ప్రాథమిక దశలో చాలా సహాయం పొందవచ్చునని ఆశించబడుతున్నది

అమెరికానుంచి సరాసరిగా సహాయం పొందడాన్ని గురించి ఈ నివేదికలో పేర్కొనక పోయినప్పటికి, వాస్తవానికి ఈ ప్రణాళికల దిగ్విజయానికి ఇది 'ఆయువుపట్టు' అని నిపుణులు భావిస్తున్నారు.

1951 జూలైనుంచి కామన్వెల్తు ఆర్థిక ప్రణాళిక అమలు జరపడం ప్రారంభం కాగలదని, కనీసం మార్చినాటికైనా అమెరికా ప్రభుత్వం ఈ విషయంలో తుది నిర్ణయానికి రాగలదని కూడా విశ్వసించబడుతున్నది

స్టర్లింగ్ నిల్వలుకాక విదేశాలనుంచి పొందవలసిన ఆర్థిక సహాయం 839 లక్షల పౌనులు అంచనా వేయబడింది

ఇందులో ఇండియాకు 608లక్షలు, పాకిస్తాన్‌కు 120 లక్షలు, లంకకు 41 లక్షలు, మలయా సింగపూర్ ఉత్తర బోర్నియో సారావాక్‌లకు 61 లక్షల పౌనులు కావలసివుంటుందట

కామన్‌వెల్తులో లేని దేశాల అవసరాలు అంచనా వేయబడలేదు [illegible] చిన్న దేశాలు కనుక [illegible] తక్కువగా వుంటవని తలంచబడింది

ఇటీవల మధ్యభారత రాజధాని గ్వాలియర్‌లో జరిగిన విజ్ఞాన ప్రదర్శనల సందర్భంగా [illegible] 12 మంది విద్యా [illegible] విజయాల గావించబడినారు.

దూర ప్రాచ్య రాజకీయ సమస్యలు

లక్నో సమావేశం చర్చల సారాంశం

లక్నో, అక్టోబర్ 12.—

అంతర్జాతీయ పరిణామాలకు కారణభూతమై దూరప్రాచ్యంలో వివాద గ్రస్తంగావున్న కాశ్మీర్, కొరియా, వియత్‌నాం, ఫార్మోజా, న్యూగినియా సమస్యలను గురించి పసిఫిక్ వ్యవహారాల సంస్థ రాజకీయ ఉపసంఘంలో పూర్తి చర్చలు జరిగినవి

కాశ్మీర్‌ను గురించి సమగ్రమైన చర్చలు జరిగినవి చర్చలు మొత్తంమీద కాశ్మీర్ సమస్యపట్ల వివిధ దేశాల ప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ వహించారు ఇండియా - పాకిస్తాన్ ప్రతినిధులు తమ వాదనలో కొత్తగా చెప్పిన విశేషాలేమీ లేవు వీరి వాదనలను విన్నతరువాత, పరిశీలకులుగాను మధ్యస్థులుగానువున్న విదేశాలవారు తేల్చిన సారాంశమిది —

కాశ్మీర్ వివాదంవల్ల ఇండియా-పాకిస్తాన్‌లలోని మిత్రులమధ్య తీవ్రమైన నిరుత్సాహం ఏర్పడింది.

ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య వివాదాస్పదమైన అన్ని సమస్యలకు మూలకారణం కాశ్మీర్ వివాదం.

కాశ్మీర్ వివాదంవల్ల రెండు దేశాలు రక్షణ బలాలకు హెచ్చు సొమ్మును ఖర్చుచేస్తున్నవి కనక ఈ వివాదం ఎంత త్వరగా పరిష్కారం జరిగితే ఈ దేశాలు ఆర్థికంగా అంత పురోభివృద్ధి చెందుతవి

న్యాయ సూత్రాలు ప్రాతిపదికగా కాశ్మీర్ సమస్యా పరిష్కారం సాధ్యంకాదు రాజకీయంగా పరిష్కారావకాశాలను పరిశీలించాలి దీనికిగాను రెండు దేశాలు కొన్ని విషయాలలో రాజీపడి, చివరకు సంస్థాన విభజనకు అంగీకరించాలి ఇది ఒక పరిశీలకుని అభిప్రాయం.

కాశ్మీర్ విభజన, దానిని అమలుపరచడం విషయమై చర్చ జరిగినప్పుడు వివిధదేశాల ప్రతినిధులు విభిన్నాభిప్రాయాలను ప్రకటించారు

ఈ చర్చలలో ఒక ఇండియా ప్రతినిధి జోక్యం కలిగించుకొని రెండు సూచనలు చేశారు

(1) ఏకరక్షణ విధానం ప్రాతిపదికగా ముందు ఇండియా - పాకిస్తాన్ - కాశ్మీర్‌లతో ఒక కాన్-ఫెడరేషన్ ఏర్పాటు చేయడం. ఆ తరువాత ఈ సూత్రాన్ని బర్మా లంకలకు వర్తింపచేయడం.

(2) ప్లెబిసైట్ నిర్వహణకుగాను కాశ్మీర్‌ను అయిదు ప్రాంతాలుగా విభజించడం, ప్లెబిసైట్ ఫలితాలను బట్టి తుది నిర్ణయాలు చేయడం.

ఇది చాలామంచి సూచన అని, దీనిని అమలు పరచడంవల్ల కాశ్మీర్ విభజనవల్ల ఉత్పన్నమయ్యే దుష్పరిణామాలను తప్పించుకొనవచ్చునని మెజారిటీ సభ్యులు చెప్పారు.

కొరియా సమస్య

నేటి చర్చలలో ముందు కొరియాను గురించి చర్చ జరిగింది. కొరియాలోని జాతీయ శక్తులను బలపరచాలని ఒక ఆసియా ప్రతినిధి చెప్పారు సోవియట్ యూనియన్, కొరియా, చైనాలలో యుద్ధాన్ని కోరుతున్నదని, మరొకరు ఆరోపించారు కొరియా పునరుద్ధరణ బాధ్యత జపాన్‌పై హెచ్చుగా వున్నదని మరొకరు చెప్పారు న్యూజిలెండు ప్రతినిధి ఈ అభిప్రాయాన్ని బలపరుస్తూ అందువల్లనే జపాను మిత్రరాజ్య సమితిలో వెంటనే చేర్చుకొనాలన్నారు.

ఫార్మోజా భవితవ్యం

ఫార్మోజా భవితవ్యాన్ని గురించి ఆ తరువాత చర్చ జరిగింది ఫార్మోజాపై జపాన్‌కు ఏ విధమైన అభిమానం లేదని జపాన్ ప్రతినిధిచెప్పారు చాంగ్ కై షేక్‌ను కీలుబొమ్మగా ఇక్కడ నిలబెట్టినట్లు సవచైనా నాయకులు భావిస్తున్నారని మరొక ప్రతినిధి చెప్పారు ఫార్మోజా భవితవ్యాన్ని గురించి తమకు హెచ్చు శ్రద్ధ కలదని ఫిలిప్పీన్ ప్రతినిధి చెప్పారు ఫార్మోజా కనక కమ్యూనిస్టు చైనా ఆధ్వర్యంకిందవుంటే, ఫిలిప్పీన్స్ రక్షణకు దినదిన గండం ఏర్పడగలదన్నారు 1941 నాటి అనుభవం దీనికి తార్కాణమని వివరించారు కూడా ఫార్మోజాను మిత్రరాజ్యసమితి పరిశీలనలో వుంచవచ్చునని ఒక ఇండియా ప్రతినిధి వివరించారు ఫార్మోజాసమస్య జపాన్‌తో సంధిచేసుకొనడంతో ముడి పడివున్నదని అంటూ ఫార్మోజా సమస్య జపాన్ సంధికి సంబంధించినదని తమ ప్రభుత్వాలు వాదించకపోవచ్చునని బ్రిటన్ అమెరికా ప్రతినిధులు తెలియజేశారు.

ఇండో-చైనా వివాదం

యుద్ధతంత్రరీత్యా ఇండోచైనా కీలకప్రాంతం కనక, కమ్యూనిస్టుల చేతికి దీనిని అందనుండా చేయవలసి వుంటుందని ఫ్రెంచి ప్రతినిధి నొక్కి వక్కాణించారు గ్రీసులో అనుసరించిన ఎత్తు ఇక్కడ కూడా అనుసరించ వచ్చును కాదా అని, హోచిమిన్ జాతీయ వాదాన్ని బలహీనం చేయగల శక్తులు స్థానికంగా ఏవయినా కలవా అని ఇండియన్ ప్రతినిధిఒకరుప్రశ్నించగా ఫ్రెంచి ప్రతినిధి పూర్తి సమాధానం చెప్పలేదు అమెరికా సహాయం తమకు అవసరమని వియత్‌నాం ప్రతినిధి వివరించారు తమకు తాము అమెరికా ఎలాంటి చర్య తీసుకొనదని [illegible] రాజ్యసమితి ఆదేశాన్ని అది శిరసావహిస్తుందని అమెరికన్ ప్రతినిధి పేర్కొన్నారు

ఆర్థిక సమస్యలపై చర్చ

ఆర్థిక సమస్యలపై చర్చలు జరిపే ఉపసంఘంవారు కృషి రాజ్యాలతో ఆర్థిక సంబంధాలు కలిగి వుండటంలో దూరప్రాచ్య దేశాల దృక్పథాలను గురించి నిన్న చర్చించారు

రష్యన్ దండయాత్ర లేకుండా చేయడానికిగాను తన దేశం ఏ దేశంతోనైనా సంబంధం పెట్టుకొనవచ్చని పాకిస్తాన్ ప్రతినిధి ప్రకటించారు

విదేశాల కేపిటలిస్టులతో సంబంధం పెట్టుకొనరాదని తమ ప్రభుత్వం విశ్వసించిందని ఇండొనేసియా ప్రతినిధి ప్రకటించారు

అమెరికా ఆర్థిక సహాయం పొందుతూ అంతర్జాతీయ వ్యవహారాలలో తటస్థంగా వుండటంలో తప్పులేదని ఇండియా ప్రతినిధి వాదించారు

కమ్యూనిజం బెడద జపాన్‌కు వుండని రీతిగా అమెరికన్ పెట్టుబడులు పెట్టడానికి తాము అంగీకరించగలమని జపాన్ ప్రతినిధి వివరించారు

అమెరికన్ ప్రజల మన్నన పొందిన కారణంతో ఆసియాకు అమెరికా ఆర్థిక సహాయం చేస్తుందని ఒక అమెరికన్ ప్రతినిధి వివరించారు

కౌన్సిల్ ప్రశ్నోత్తరాలు

మద్రాసు, అక్టోబర్ 13 —

[నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో పెక్కు విషయాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు చెప్పిన సమాధానాలను క్రింద సంగ్రహంగా ప్రకటిస్తున్నాము — ఎడిటర్]

విమాన సర్వీసు

శ్రీ హెచ్ సీతారామరెడ్డిగారు విమానసర్వీసు నడిపే ఆలోచన ప్రభుత్వానికి లేదు లాభాలు గడించే ఉద్దేశంతో "హనుమాన్"ను కొనలేదు కాబట్టి దానికి సంబంధించిన లాభనష్టాలను ఎక్కడా వ్రాయలేదు మొదట ఈ విమానాన్ని అమ్మివేదామనుకొన్నాము కాని వేలంవేసే ఎక్కువ డబ్బు వస్తుందని భావించి తుదకు పాట పెట్టడానికే నిర్ణయించాము

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఎస్. ఎస్. ఎల్. సి పరీక్షలు

శ్రీ కె మాధవమీనన్ ఎస్. ఎస్ ఎల్ సి పరీక్షలకు ఆంధ్ర, మద్రాసువిశ్వవిద్యాలయాలు ఒకే విద్యాప్రమాణం (స్టాండర్డు) నిర్ణయించిన వని కొంటాను మద్రాసుకంటె ఆంధ్ర ఎస్ ఎస్ ఎల్ సి తక్కువ స్థాయిలో వున్న దనుకోను ఒక వేళ వున్నదని సభ్యులు భావించేటట్లయితే ఉభయ విశ్వవిద్యాలయాలలో ఒకే ప్రమాణం వుండడం మా అభిమతమని విశ్వవిద్యాలయాధికారులకు తెలియజేస్తాము

క్వీన్ మేరీస్ కాలేజీలో ప్రవేశం

శ్రీ కె మాధవమీనన్, క్వీన్‌మేరీస్ కాలేజీలో ప్రవేశానికి దరఖాస్తులు పంపుకోడానికి గడువు పొడిగించబడింది ఎస్ ఎస్. ఎల్ సి రిజిస్టర్లు విద్యార్థులకు చేరకముందే దరఖాస్తులు పెట్టుకోడానికి గడువు ముగిసేలోపం ఇకమీదట వుండబోదు.

అధ్యాపకుల జీతాలు

శ్రీ కె మాధవమీనన్, ప్రభుత్వంనుండి ధన సహాయం పొందే కాలేజీలలోని అధ్యాపకుల జీతభత్యాలు, ఉద్యోగనియమాలు విశ్వవిద్యాలయం పరిశీలకసంఘం నిర్ణయిస్తూ వుంటుంది.

ఆంధ్ర విశ్వవిద్యాలయం కిందవుండి ప్రభుత్వం సహాయం పొందుతున్న కాలేజీలలో ఆ నిర్ణయాలు పాటించబడినవనే ప్రభుత్వం విశ్వాసం మద్రాసు విశ్వవిద్యాలయం తమ పరిశీలక సంఘం నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది ఆంధ్ర విశ్వవిద్యాలయం సమర్పించలేదు నివేదికను అందజేయవలసిందని కోరడానికి ప్రభుత్వానికి ఎట్టి అభ్యంతరంలేదు.

కమ్యూనల్ జి. ఓ.

శ్రీ కె మాధవమీనన్: ఉద్యోగాల విషయంలో కమ్యూనల్ జి. ఓ ను అమలుపరచవలదని ఇండియా ప్రభుత్వం నుంచి మద్రాసు ప్రభుత్వానికి ఆదేశంకాని, సూచనకాని రాలేదు ఇటువంటి విషయాలు రహస్యమైనవిగా పరిగణించబడుతూ వుండడంచేత యిప్పుడు యిక్కడ వెల్లడించడానికి వీలులేదు రాజ్యాంగ సూత్రాలకు అనుగుణంగా వివిధవర్గాలకు స్థానాలు పునర్నిర్ణయించ వలసిందని మీరు కోరేపక్షంలో ప్రభుత్వం ఆ విషయమై ఆలోచిస్తుంది

లాయిక్ అలీ మంత్రుల కేసుపై హైకోర్టులో అర్జి

వచ్చే బుధవారంనాటికి విచారణ వాయిదా

సికిందరాబాద్, అక్టోబర్ 10 —

లాయిక్ అలీ మంత్రుల కేసును స్పెషల్ ట్రిబ్యునల్ విచారించడం చట్టవిరుద్ధమని హైదరాబాద్ హైకోర్టులో పెట్టుకోబడిన అర్జీని డివిజన్ బెంచి నేడు విచారించి అక్టోబర్ 18వ తేదీకి తదుపరి విచారణను వాయిదా వేశారు అర్జీని ఫుల్ బెంచి విచారణకు పంపే విషయమై ఈ మధ్యకాలంలో ఆలోచిస్తామని న్యాయమూర్తులు వెల్లడించారు

అర్జీదారుల తరపున న్యాయవాది శ్రీ వి జె ఎమ్ [illegible] నేడు తమ వాదాన్ని [illegible] స్పెషల్ ట్రిబ్యునల్ అధికారాన్ని విస్తృతం చేయడానికి మిలిటరీ గవర్నర్ చట్టరీత్యా స్వయంగా ఉత్తరువు చేయాలని, అయితే అడ్వొకేట్ జనరల్ దాఖలు చేసిన అధికార పత్రం హోంశాఖ డిప్యూటీ కార్యదర్శి సంతకం చేసినట్టిదని పేర్కొన్నారు

అస్సాం భూకంప బాధితులకు సహాయం

మెదక్ జిల్లా సివిల్ అడ్మినిస్ట్రేటర్ కెప్టెన్ టి ఆర్ [illegible] అధ్యక్షతన స్థానిక ఉద్యోగులు, అధికారుల సమావేశమై ప్రభుత్వోద్యోగులు అస్సాం భూకంప బాధితుల నిధికి కనీసం ఒకరోజు జీతం విరాళ మివ్వడానికి నిశ్చయించారు

నిధి సేకరణ నిమిత్తం తాలూకా సంఘాలు కూడా నెలకొల్పబడ్డాయి

చంద్రాయన పరిశ్రమలకు 1951 మార్చి 31 తర్వాత కూడా ప్రభుత్వ రక్షణ అవసరమా అనే విషయమై వివిధ వర్గాల అభిప్రాయ సేకరణకు ఇండియా టారిఫ్ బోర్డు ఒక ప్రశ్నావళిని పంపిణీచేసిందని బొంబాయి వార్త



స్వస్తిక్

దట్టని కేశములకు

పరిమళ ఆముదము

పర్ ఫ్యూమ్ కాస్టరాయిలు

స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్, బొంబాయి

SHILPA SOM-57 Telugu

సేల్సు డిపోయి

బెంగుళూరు సిటి.	మదరాసు.	దేవాంగిరి.
ఆర్కాట్ శ్రీనివాసాచారిరోడ్డు.	14 లింగప్ప వీధి, బ్రాడ్వే.	మండి పేట.
మధుర	విశాఖపట్టణం	కొచ్చిన్.
నెం 18, నాయుడుచెట్టి లేన్	20/125, చాంబ్సన్ వీధి	కల్వెట్టి రోడ్డు.
హైదరాబాద్ (దక్కన్)		మంగుళూరు.
వి 2, బ్లాక్ 4, షాహేరాహె ఉస్మాని సుల్తాన్‌బజార్.		20/165 నరేష్ నాయక్ రోడ్డు.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు

హెడ్ ఆఫీసు 107-108 బ్రాడ్వే మదరాసు   బ్రాంచ్ 11 మంగేశవీధి, టి నగర్.

ప్రాణసుధ   4116   ఫోను 88046

బలహీనతను పోగొట్టును జ్ఞాపకశక్తిని వృద్ధిపొందించును.

స్పెషల్ మలబార్ చికిత్సలు - ధారా పిళిచ్చల్, నవరక్కిళి

వాతరోగములకును ఉన్మాదములకును ప్రత్యేక చికిత్సలు, క్యాటలాగు ఉచితముగ పంపబడును

ఆలసింపకుడు

మీ సర్వరోగములను నివారించే శ్రీ రాఘవేంద్ర యోగిక్స్ మంజరిని సంప్రదించుడు [illegible] వెల 1-12-0 పోస్టుబిళ్ళలు పంపబడును

శ్రీ యోగాశ్రమము,
[illegible]

అమృతాంజనం

జ్వరమునకు జండు మలేరియా మిక్స్చర్ ఉపయోగించండి

ఈ క్రిందివారివద్ద దొరుకును
1. మందవల్లి అప్పారావు అండ్ సన్స్. విడదవోలు.
2 లక్ష్మీ అండ్ కంపెనీ, బెంగళూరు రోడ్, బళ్ళారి
3 నత్తెనపల్లి మెడికల్ స్టోర్సు, నత్తెనపల్లి.
4. ఆయుర్వేదిక్ అల్లోపతిక్ కన్సరన్, నర్సారావుపేట.
5. దుర్గా అండ్ సన్స్, కర్నూలు.
6. ఇందిర, మెడికొ & సర్జికల్ హాలు, అనంతపురం.
7. శి. రాఘవయ్య శెట్టి, ఆదోని.
ZANDU

విజయ సింధూరము
స్త్రీల హిష్టీరియా వ్యాధులకు అమృతము
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ.



4 బళ్ళల గాజుం-0-4-0 [ఇర్చులు నేగు]
32 -1-8-0
తేలుమందు డిపో [రిజిష్టర్డు] పిఠాపురం
ఏజెంటు:— సీతారామ జనరల్ స్టోర్సు, బరంహంపురం అండ్ సికిందరాబాదు

కొక్కోకము
24 ఛిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు. 1-8-0. పోస్టుఖర్చులు అ 6 రు 1-14-0 మనియార్డరు చేయవలెను వి పి లేదు జై హింద్ బుక్ డిపో, అరుణాచల మొదలివీధి, 26 బీటు మద్రాసు

నారసింహ లేహ్యము
(బంగారు చేరినది)
మేహములు, ఏక్కాళ, విస్సస్తువ, శుక్లనష్టము, అతిమూత్రము, పాలుమాలిక మొదలగువానిని నివారించి మిక్కిలి బలము, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది



2 డబ్బిలు దొరుకును 20 తులములు డబ్బి రు 3-4-0 వి. పి. ఛార్జి ప్రత్యేకం
పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా

మెషీనుపై తయారుచేయబడిన అన్ని రకముల వాణ్యమయిన
"లక్ష్మీ బ్రాండ్"
అల్యూమినియం పాత్ర సామానులు దొరుకును వివరాలకు దయచేసి క్రింది వారికి వ్రాయుడు.
ది మహాలక్ష్మీ మెటల్ వర్క్సు,
విజయవాడ 2.

కుష్టు-బొల్లి
మొదలగు సమస్త మహాచర్మ దుష్టవ్యాధులకు చికిత్స గ్యారంటీ.
రు. 1,000లు బహుమానం.
మా వద్ద కుష్టురోగ సంహారిణి గుణములేదని బుజువు చేయువారికి
వివరములకు కేటలాగు ఉచితము
...రామచంద్రపురం తా॥ గో॥ జిల్లా

ప్రజల హక్కులకు భద్రతకలిగించడమే ప్రతి ప్రభుత్వంయొక్క ప్రధాన కర్తవ్యమని సర్వసామాన్యంగా అంగీకరించబడింది. ప్రజల హక్కులకు రక్షణ కలిగిస్తూ స్వాతంత్ర్యాను భూతిని వారు పొందేటట్లు చేయడం ద్వారా ప్రభుత్వం తన కర్తవ్యాన్ని నిర్వహిస్తుంది.

ప్రతి ప్రభుత్వం తన ప్రజలకు అనేక సదుపాయాలు చేస్తుంది పుష్టికరమైన ఆహారం, ఆరోగ్యకరమైన గృహవసతి, శ్రేయోదాయకమైన సాంఘిక వినోదాలు, పనిపాట్లకు అనువైన ఏర్పాట్లు, విశ్రాంతికి అవకాశం. వ్యక్తిగతమైన భద్రత చేకూర్చడం అనేవి ఈ సదుపాయాలలో ముఖ్యమైనవి.

నేటి ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వానిది అగ్రస్థానం రహదారులు, వార్తాసౌకర్యాలు, జలమార్గాలు, పంటకాలువలు రేవులు మొదలగు నవన్నీ ప్రభుత్వం ఆజమాయిషీకింద వుంటున్నవి వారి గ్రామికాభ్యుదయానికి సంబంధించిన ఆ దేశ "సర్వీసు"లను ప్రభుత్వం నడుపుతున్నది. డబ్బు చెలామణి, పరపతి ఏర్పాట్లుకూడా ప్రభుత్వం కంట్రోల్‌లో వున్నవి; ఒకే రకమైన తూనికలు కొలతలు అమలు జరుపుతున్నది అన్నింటికంటె విదేశాలతో రకరకాల సంబంధాలను కలిగివుంటున్నవి. వీటన్నింటిని ప్రభుత్వం నిర్వహించే ఆర్థిక విధులన్నారు

వైజ్ఞానిక సంబంధమైన విధులుకూడా కొన్ని వున్నవి. విద్యావ్యాప్తి, సాంఘిక సదుపాయాలు (ఆటలు, పాటలు, సినిమాలు, టెలివిజన్, వార్కులు వగైరా) దీనికింద చేరతవి.

ప్రభుత్వం వీటన్నింటిని నిర్వహించడానికి చాలా డబ్బుకావాలి. పూర్వకాలంలో ప్రభుత్వ వ్యవహారాలకు డబ్బు అవసరం అంత వుండేది కాదు ప్రతిపౌరుడు తనశక్తినిబట్టి ప్రభుత్వానికి సేవచేసేవాడు. కాని ఈ నాడు "పన్నులు చెల్లించడం" అదే దానికి ప్రాధాన్యం వచ్చింది.

ప్రభుత్వానికి అనేక రకాలుగా 'రివెన్యూ' (ఆదాయం) వస్తుంది పన్నులు విధించడం, దార్జీలు వసూలుచేయడం. స్పెషల్ అసెస్‌మెంటులు అనేవి ముఖ్యమైనవి.

అందరితోపాటు కాకుండా ప్రత్యేక సదుపాయంగా కొన్ని లాభాలు పొందుతూ వున్నప్పుడు ప్రభుత్వానికి చెల్లించే సొమ్మును "ఫీ" అంటారు. కారు లైసెన్సులు, కోర్టునావాలు మొదలగునవి దీనికి ఉదాహరణ.

కొత్తరోడ్లు వేసినా, నూతనంగా రవాణా సదుపాయాలుచేసినా, వాటి సమీపంలోకల ఆస్తుల మీద స్థానిక సంస్థలు (మునిసిపాలిటీలు) అదనపు చార్జీలు విధిస్తవి వీటిని స్పెషల్ అసెస్‌మెంట్సు అంటారు. అదనపు సదుపాయాలకోసం జరిగిన ఖర్చును ఇలా రాబడతారు. తంతి తపాలా ఏర్పాట్లకు మనం చెల్లించే డబ్బుకూడా ఈ తరగతికింద చేరుతుంది.

ప్రభుత్వ వ్యవహారాలకు కావలసిన సొమ్మును రాబట్టడానికి గాను అనుమతిక కాని ఆదాయం మినహాయించి ప్రభుత్వం వసూలుచేసే సొమ్మును "పన్ను" (టాక్సు) అన్నారు ఆదాయంపన్ను, ఆస్తిపన్ను, అమ్మకం పన్ను వగైరాలు దీనికి ఉదాహరణ

ధన కనక వస్తువాహనాలు

బడ్జెట్ తయ్యారీ—కొన్ని సూత్రాలు

ఈ విధంగా ప్రభుత్వానికి వచ్చిన ఆదాయాన్ని సక్రమంగా ఖర్చుచేయడానికి తగిన ఏర్పాట్లు చేయడమే "బడెట్ తయ్యారీ" అన్నారు ప్రతి బడ్జెట్ లోనూ, గత ఏడాది ఆదాయవ్యయాలు పేర్కొనబడి, వచ్చే ఏడాది ఆదాయవ్యయాలు అంచనాలు వివరింపబడి వుంటవి

సామాన్యంగా ప్రభుత్వం బడ్జెట్లు ఈ కింది విషయాలకు ఉద్దేశించబడివుంటవి:

(1) ఒక ఏడాదిలో వచ్చే రెవిన్యూ అంచనా ఏ కాలాలకింద ఎంతవస్తుంది. ముందుగా నిర్ణయించడం.

(2) ప్రభుత్వంలోని ప్రతి శాఖకు కొంత సొమ్మును కేటాయించి. ఆ మేరకు మాత్రమే ఆశాఖ వ్యయం పరిమితం చేయడం.

(3) పెట్టుబడికి తగినట్టు ఆదాయం తీస్తూ, ప్రభుత్వం అవసరాలకు తగినంత రెవిన్యూను మాత్రమే వసూలుచేయడం.

(4) ప్రభుత్వ వ్యయంలో అనవసరపు ఖర్చులు, మితిమీరిన వ్యయం జరగకుండా చూడటం.

ఇలా బడ్జెట్ తయారుచేయడానికిముందు ప్రభుత్వంలోని ప్రతిశాఖ తన ప్రణాళికలను ఆర్థిక శాఖకు అందజేస్తుంది. వీటన్నింటిని ఒకచోట చేర్చి ఆదాయం ఎంత? ఖర్చుఎంత? అనే విషయం ముందు తేల్చుకుంటారు ఆదాయం చాలనప్పుడు అదనపుపన్ను ప్రతిపాదనలనుగురించి ఆలోచనలు చేస్తారు. లేదా వివిధశాఖల వ్యయం తగ్గిస్తారు చివరకు దీనిని శాసనసభలకు అందజేయడం జరుగుతుంది.

ఈ సంవత్సరంలోనే మన మద్రాసు ప్రభుత్వం ఆర్థిక వ్యవహారాలనుగురించి కూడా సూక్ష్మంగా తెలుసుకుందాం:—

మన ప్రభుత్వానికి మూడు రకాల శాఖలున్నవి ఒకటి: రెవిన్యూ శాఖ. రెండు: పెట్టుబడులశాఖ. మూడు: అప్పులు—అడ్వాన్సుల శాఖ

వైద్యం, విద్య, ప్రజాసౌకర్యాలు, శాంతిభద్రతలు కాపాడటం, ప్రభుత్వం పన్నులు వసూలు చేయడం మొదలగువాటి ఖర్చులన్నీ రెవిన్యూ శాఖలో చేరుస్తారు ఈ శాఖను పరిపెట్టడంలో మొదటిసూత్రం ఏమంటే ఏ సంవత్సరం వచ్చే ఆదాయాన్ని ఆ సంవత్సరానికి సరిపెట్టుకోవడం;

శాశ్వతంగా ప్రభుత్వానికి ఆదాయం రాగల పనులకింద జరిగేఖర్చును పెట్టుబడుల శాఖలో చేరుస్తారు కొత్త ఇరిగేషన్ ప్రాజెక్టులు, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులు దీనికి ఉదాహరణ ఋణాల ద్వారా సమకూరిన ఖర్చును కూడా పెట్టుబడుల శాఖలో చేర్చారు ఏ ఏడాది కా ఏడాది ప్రభుత్వం ఆదాయంనుంచి మాత్రమే ఈ శాఖకింద ఖర్చు చేయవలసిన అవసరంలేదు. ప్రజలనుండి అప్పులు చేసి కూడా పెట్టుబడులు పెట్టవచ్చు ఇలా ఏర్పరచిన "అప్పులు" అప్పుచేసిన మొత్తాలకు పూర్తిగా వుంటవి వాటిమీద అనంతరం వచ్చే ఆదాయంనుంచి వడ్డీలు చెల్లించడానికి వీలుకలుగుతుంది ఈ శాఖకింద నూరుకోట్లరూపాయలు ఖర్చు పెట్టడానికి ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధపరచింది

స్థానికసంస్థలకు, పరిశ్రమలకు, విద్యాసంస్థలకు ప్రభుత్వం చేసే సహాయాన్ని అప్పులు—అడ్వాన్సుల శాఖలకింద చేరుస్తారు

ఈ మూడు శాఖలకింద జరిగే ఖర్చు కాక, రెవిన్యూ రిజర్వు ఫండు 34 కోట్ల రూపాయలు వుంది సాలీనా కొంత మొత్తాన్ని వెనక వేయడంద్వారా ఈ నిధిని ఏర్పాటుచేసి ఇది కేంద్రప్రభుత్వం బాండులు, సెక్యూరిటీలలో నిల్వ చేయడం జరుగుతుంది.

ఒక్కొక్క రాష్ట్రి ప్రభుత్వం తన బడ్జెట్‌ను ఈవిధంగా సరిపెట్టుకుంటుంది.

ప్రభుత్వ వ్యయం ఆదాయానికి మించినప్పుడు "తరుగు బడ్జెట్" అంటారు ఈ లోటును భర్తీ చేయడానికి ఒక్కొక్క ప్రభుత్వం ఒక్కొక్క విధానాన్ని అవలంబిస్తుంది.

కొత్తగా పన్నులు విధించడం; ఖర్చు తగ్గించడంతోపాటు మార్కెట్‌లో అప్పుచేయడం కూడా జరుగుతుంది

ఈ అప్పు దీర్ఘకాలమైనది కావచ్చు; తాత్కాలికమైనది కావచ్చు అప్పు యిచ్చినవారికి ప్రభుత్వం బాండులు యిస్తుంది. దీనిమీద వడ్డీ యిస్తుంది నిర్ణీతకాలానికి వీటిని వగదు చేసుకొనడానికి వీలుంటుంది.

మార్కెట్‌లో ప్రభుత్వం అప్పుచేయడం మంచిదికాదని, ఇలాచేయడం ప్రజల పరపతిపై దెబ్బకొట్టడమేనని కొందరివాదన. అదనపుపన్నుల ప్రతిపాదన కొంతకాలం వాయిదావేయడానికే అప్పుచేయడం అన్యాయమని మరికొందరి విమర్శ పన్నులద్వారా వచ్చే సొమ్మునుంచి ఈ బాకీలు తీర్మానంచేస్తారు. కనక అదనపుపన్నులు విధించినా అప్పులు తీసుకున్నా ఒక్కటేగదా అని ఇంకా కొందరి భావన.

మనది ప్రజాప్రభుత్వం రాజ్యాంగసూత్రాల ప్రకారం శాసనసభలు, మంత్రివర్గం, న్యాయశాఖలు వ్యవహరిస్తవి మనకు, మన ఆస్తులకు మన అభివృద్ధికిగల సౌకర్యాలకు తగినరక్షణ కలిగించడం వారి బాధ్యత కనక ప్రజలు ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలను గురించి ఎంత ఎక్కువగా తెలుసుకుంటే, ప్రభుత్వం ధోరణి అంతత్వరగా మారుతుంది.

—నరసింహారావు

అభివృద్ధి ప్రణాళికల నిర్వహణకు అవసరమైన ద్రవ్యం

ప్రజలచే నిర్బంధపూర్వకంగా ఆదా చేయించినప్పుడే లభ్యమౌతుందని సూచన

బొంబాయి, అక్టోబర్ 11—

విశేషమైన పెట్టుబడులు పెట్టకుండా, ప్రభుత్వ వ్యయంలో బాగా పొదుపరితనం చేసినప్పుడే ఇండియా ఆర్థికాభివృద్ధికి సాధ్యమౌతుందని ఇండియా రిజర్వ్‌బ్యాంకి ఆర్థిక సలహాదారు డాక్టర్ బి కె మదన్ పేర్కొన్నారు.

రిజర్వ్‌బ్యాంకి బులెటిన్‌లో, "యుద్ధానంతరం ఇండియాలో అనుసరింప బడుతున్న ద్రవ్య విధానాలు" అన్న విషయంగురించి ఒక వ్యాసం వ్రాస్తూ డాక్టర్ మదన్ ఇలా అన్నారు:—

యుద్ధానంతరం ద్రవ్యలోపం యేర్పడినందువల్లనే ఇన్‌ఫ్లేషన్ హెచ్చిపోవడం జరిగింది ఎగుమతులకంటె దిగుమతులు విశేషంగా పెరిగిపోవడంవల్ల, ఇన్‌ఫ్లేషన్ కొంతవరకు తగ్గింది కాని, ఈ పరిస్థితి ఇప్పుడు తొలగిపోతున్నది అందువల్ల, చిత్తశుద్ధితో ప్రభుత్వానికి ఋణమిచ్చే వారివద్దనుంచి అప్పుతెచ్చుకోడం మినహా, ఇతర విధానాలు అవలంబిస్తే ఆర్థిక వ్యవస్థకు ప్రమాదకరంగా పరిణమిస్తుంది.

"బడ్జెటులో లోటు వచ్చినప్పుడు ప్రభుత్వం సాధారణంగా ముగ్గురివద్దనుంచి అప్పుతీసికొంటూ వుంటుంది బ్యాంకులు, రిజర్వ్ బ్యాంకి, ఇతర పెట్టుబడిదారులు, రిజర్వ్‌బ్యాంకి వద్దనుంచి ఋణం తెచ్చుకోడంవల్ల ఇన్‌ఫ్లేషన్ విపరీతంగా హెచ్చుతుంది బ్యాంకులనుంచి తెచ్చుకొన్నప్పుడు కొద్దిగా ఇన్‌ఫ్లేషన్ కలుగుతుంది ఇతర పెట్టుబడిదార్ల వద్ద ఋణం చేసినప్పుడు ఇన్‌ఫ్లేషన్ కలగదు

"ఇండియాలో అపారమైన సాధన సంపత్తి వున్నమాట వాస్తవమే కాని బజారులో తలకు వచ్చే ఆదాయాన్ని చూస్తే, చాలా తక్కువగా వుంటుంది.

"ఎక్కువ పన్నులు విధించడం వలను ప్రభుత్వవ్యయంలో పొదుపరితనం చెయ్యడం వల్లను ఎక్కువ డబ్బును నిర్బంధపూర్వకంగా నిల్వ చేయించ గలిగితేనే ఇనఫ్లేషన్ను అరికట్టి ఆర్థిక పరిస్థితిని కుదుటబడచెయ్యడం సాధ్యమౌతుంది"

బ్రిటన్‌కు చర్చిల్ పునరాగమనం

న్యూమార్కెట్, అక్టోబరు 12—

డెన్మార్కులో మూడు రోజులుగడిపిన పిమ్మట మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్ నేడు విమానంలో ఇక్కడకు తిరిగి వచ్చారు.



రిజిస్టర్డు అనాస ఆముదము రిజిస్టర్డు
(రిజిస్టర్డు పేటెంట్ నెం 108076 డు)
అనేక మూలికలుచేర్చి తయారుచేయబడినది.
చంటిబిడ్డలకు దీనిని ప్రతిదినము పుట్టిననాటినుండి వాడినచో, దగ్గు, ఉబ్బసము, కడుపులోని బల్లలు, మిడసరము, అజీర్ణము, మున్నగు సమస్త అనాస వ్యాధులు పోవుటయేగాక రాకుండ కాపాడును.
నకిలీలనుచూచి మోసపోవద్దు.
వర్తకులకు, వైద్యులకు మంచి కమిషన్ ఇవ్వబడును
వైద్యశాలా: ఈశ్వర సత్యనారాయణ శర్మ అండ్ సన్
వైద్యవిద్వాన్. వెంకట సూర్యనారాయణ శర్మ,
శ్రీ శర్మద వైద్యశాల, శ్రీకాకుళము

వసంతకుసుమాకరము

అతిమూత్రము, మధుమేహము, సర్వప్రమేహములను పోగొట్టును
మావద్ద శాస్త్రీయముగా తయారుచేయబడిన ఔషధములు లభించును.
పొన్నమండ రామమోహనరావు
ప్రొప్రయిటరు: ఆయుర్వేద వైద్యశాల
కొరంగి (తూర్పుగోదావరిజిల్లా)

శతమూలికాదిలేహ్యము
40 తు-రు. 18-0-0
లోహభస్మక సింధూరముతో సహా; 5 భస్మములతో తయారు చేయబడిది.
ఈ లేహ్యము. స్త్రీ పురుషాదుల సమస్త సుఖవ్యాధులవలన కలుగు బాధలను, శరీరముకు బయలుదేరు పొడలు (మచ్చలు), మరియు మూత్రముతో గలసిపోయెడి ఉదకమేహము మొదలగు 20 మేహములను, 18 కుష్ఠములను, స్త్రీల ఋతుదోషములు, కుసుమ, మూఢగర్భము, వట్టి సంతానము, గర్భవిచ్ఛిత్తి జన్మించిన శిశువు 4 మాసములు మొదలు 4 సంవత్సరములలోపల చచ్చిపోవుట, ఇట్టి దోషము లన్నిటినిమాన్చి దక్కని సంతానము కలుగజేయును ఈ లేహ్యమును జీవితాశ వదలుకొనిన రోగులు సేవించి, పూర్ణారోగ్యమును పొందియున్నారు
మా బ్రాంచి ఆఫీసులు లేనిచోట్ల బ్రాంచీలు యివ్వబడును.
శ్రీ భుజంగరా వైద్యశాల
హెడ్డాఫీసు: తాళ్ళరేవు తూ॥ గోదావరి.

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్
హెడ్డాఫీసు:—విజయవాడ
బ్రాంచిలు.—గవర్నరుపేట [విజయవాడ], నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి.
సేవింగ్స్ డిపాజిట్లు
వందరూపాయలకుపైన ఎంత మొత్తమైననూ వడ్డికి అంగీకరించబడును.
సంఃనకు నూటికి రు. 4-0-0 యివ్వబడును
రు. 10,000 లు అంతకుపైన మొత్తములకు ప్రత్యేక రేట్లు యివ్వబడును.
యం. సూర్యనారాయణ,
మేనేజింగు డైరెక్టరు.



అందమునకు వర్చస్సునకును
రవి ట్రాన్స్‌పరెంటు గ్లిజరైన సోప్ వాడండి
సోల్ ఏజెంట్లు
THE NEW STAR & CO. Tondiarpet, (No 6, Bus Terminus). MADRAS-21

నపుంసకత్వం



నరముల దుర్బలత్వము పోగొట్టుటకు
శుక్రశక్తి ఉత్సాహము, బలము, శక్తి, వీర్యము. ధర పెద్దసైజు రు 6. చిన్నసైజు 4/- వి పి 14-0
అన్నిరకముల ఆయుర్వేద మందులు లభించును
DACCA OUSHADHALAY LTD., (A M)
56-C Beadon St Calcutta-1
ఆంధ్ర దత్తమండలాలకు హోల్ ఏజెంట్లు:— మెస్సర్సు శాస్త్రి డిస్పెన్సరీ-ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఏజెంట్లు:— మెస్సర్సు ధనలక్ష్మీ అండ్ కంపెనీ, తెనాలి

తారాబలం-చంద్రబలం

[అక్టోబరు 15 వ తేదీ ఆదివారంనుంచి అక్టోబరు 21 వ తేదీ శనివారంవరకు]

గ్రహస్థితి :

కన్యలో బుధ, శుక్ర, శని, కేతువులు; సూర్యుడు 16 వరకు కన్యలో 17 నుంచి తులలో; వృశ్చికంలో కుజుడు; కుంభంలో గురుడు మీనంలో రాహువు; వృశ్చిక, ధను, మకర కుంభాలలో చంద్రుడు.

ఈ వారంలో బంగారం ధర యెక్కువ రోజులు మందిలో వుంటుంది.

వేరు సెనగపప్పు ధర ఇప్పుడు వున్నదానికన్నా మందిరాదు. విలకడగా వుంటుంది నూనెవిషయం కూడా అంతే.

మేషం [అశ్విని, భరణి, కృత్తిక 1 వ.పా.]
ఈవారం గ్రహబలంలో అంతగా అనుకూలత నున్నట్లులేదు దేహారోగ్యం బాగుండదు. పైత్యాది వ్యాధులవల్ల జీర్ణశక్తిలో లోపంయేర్పడుతుంది వ్యవహార సందర్భాలలో చిక్కులు పేచీలు యెక్కువ అవుతవి మీరు రాజీగా వ్యవహరించదామన్నా ఎదుటివారు దారికిరారు కుటుంబంలో శాంతి, సౌఖ్యాలు తక్కువగా కనబడుతవి. డబ్బు విషయంలో చాలా జాగ్రత్తగావుండాలి. ఖర్చులు యెక్కువ వృత్తి వ్యాపారాలలోదిగితే నష్టాలు వస్తవి. వృత్తి వ్యాపారాలలో క్రొత్త మార్పుం కోసం ప్రయత్నించటంకన్నా, వున్నవాటి ఎట్ల శ్రద్ధగా ఉంచేమంచిది ఆప్తబంధువులలో ఒకరిని గురించి అశుభకరవార్త తెలుస్తుంది. 20,21 లలో డబ్బువస్తుంది. అధికారులవల్ల అనుకూలవార్త, వృత్తిలో శ్రమ అధికం

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పాదాలు]
గతవారమంత అనుకూలత కనబడదు స్వంత మనుష్యులలోనివారు కలహిస్తారు వారికి మీరు చేసినసహాయం, శ్రమ, అంతా వృధాఅయిపోయినదని తోచేటట్లు చేస్తారు మనస్సుకు ఆలోచనలతో క్షణమైనా తీరిక వుండదు డబ్బు పరిస్థితికూడా సక్రమంగా నడవదు. మీకు రావలసివున్న డబ్బు చేతికిరాదు, డబ్బుతో అవసరం, ఒత్తిడి యెక్కువ కావటంవల్ల మీరు అప్పులు చేయవలసిన అవసరం ఏర్పడుతుంది ప్రయాణాలు అనుకొన్నట్లు కొనసాగవు సిరాస్తి విషయమై వ్యవహారాలు యేర్పడవచ్చు నగలు మొదలయిన విలువగల విలాసవస్తువులు కొనే ప్రయత్నాలు అనుకూలిస్తున్నట్టే కనబడుతూ ఆలస్యం అవుతవి సంఘంలో గౌరవం పెరుగుతుంది 18, 19 లలో త్రిప్పట; కొద్ది అనారోగ్యం; దట్టాన్యాపారంవంటి పనులలో యిబ్బందులు

మిథునం [మృగశిర 3, 4, పా ఆరుద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు]
ఈవారం మీరు వృత్తి ఉద్యోగాల విషయమై దగు శ్రద్ధ చూపండి. దేవుని దయవల్ల తగినంత తొందరలోనే మీరనోపా. ఆదాయం పెరుగుతది. ఇతరులు చేస్పే ఆలోచనలను విరామంగా విని, మీరు ఆలోచించి వ్యవహరించడం మంచిది కాని, తొంద పడవాదు కొందరు మీ లాభంకోరి సలహా చెబుతున్నట్టే కనబడినా కల్యహరమ్యం చేసి మీకు యిబ్బందులు కలిగేటట్లు చేయవచ్చు ఎది మందిలో గౌరవ ప్రతిష్ఠలు పెరుగుతవి బంధుపరంపల్ల శుభ సంతోష కార్యాలలో సహాయం లభిస్తుంది. అధికారులవల్ల విశేషంగా అనుకూలత

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి. ఆశ్లేష]
ఈ వారం మీ ఆలోచనలకు ఆటంకాలు యేర్పడతవి డబ్బు యిబ్బంది యెక్కువ అవుతుంది. మీ డబ్బు మీ అప్పుల చేతిలో ఉండి పోవటంవల్ల మీకు సమయంలో సహాయానికి రాదు. ఈ వారం త్రిప్పట యెక్కువ అనుకొన్న పని ఒక్కటీ సక్రమంగా, సకాలంలో నెరవేరదు. మీ వల్ల లాభం పొందడానికి పనులు నెరవేర్చుకోటానికి మీ చుట్టూ చాలామంది చేరుతారు కాని మీకు అవసరమయినప్పుడు అదుకొనే వారు కనబడరు, వృత్తి, ఉద్యోగాలలో పెరుగుదల వచ్చే లక్షణాలున్నవి, ఇప్పుడున్న స్థితికి మెరుగైన మార్పులు వస్తవి కుటుంబంలో సంతోష కార్యాలు నెరవేరుతవి. పిల్లల ఆరోగ్యం కాస్త చికాకు పెడుతుంది 16, 17 లలో అనారోగ్యం, డబ్బు యిబ్బంది; కుటుంబంలో అశాంతి.

సింహం: [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా]
ఈ వారం కొంత అనుకూలంగా కనబడుతుంది అంతమాత్రంచేత యేవో పెద్ద లాభకరమయిన మార్పులు వస్తవని యెదురుచూడండి అయితే ఇంతవరకుపెంటాడుతూవస్తున్నచిక్కులు చికాకులు కొంతవరకు తగ్గుతవి. డబ్బు ఖర్చు తగ్గదు కాని, అవసరాలకు తగినట్లు కొంతవరకు డబ్బు సంపాదన అవుతుంది. వృత్తి ఉద్యోగాలలో హోదాలో పెరుగుదల వస్తుంది అయితే, ధనాదాయంలో విశేషంగా పెరుగుదలరాదు ప్రయాణాలు యెక్కువ బంధుమిత్రులకోసం విశేషంగా డబ్బు ఖర్చవుతుంది. ఆస్తి వృద్ధిచేసుకొనడం, వాహనాలు కొనటం, యంత్రశాలలు మొదలయినవి స్థాపించడం యిటువంటివి నెరవేర్చగలుగుతాయి వస్తువులు, వస్త్రాలు కొనగలుగుతారు అధికారులవల అనుకూలత వుంటుంది 17 18 19 లలో వస్తువులు పోవడం; అనారోగ్యం, ఆస్తికై డబ్బుఖర్చు.

కన్య [ఉత్తర 2, 3, 4 పా హస్త, చిత్త 1 2 పా]
పైకి బాగున్నట్టే కనబడినా లోలోపల చిక్కులు అంతా బాధిస్తూనే వుంటవి మీ ఆలోచనల ప్రకారం మీరు వ్యవహరించు కొంటూ పోవటానికి కొంతమంది అడ్డుతగులుతారు అందువల్ల మీకు చాలా చికాకుగా వుంటుంది ఈ వారం డబ్బు ఖర్చులు యెక్కువ వ్యవహారాలలో అనుకూలత కలిగే అవకాశాలు కనబడుతున్నా. వివరమయినంతవరకు మీరుగా వ్యాజ్యాలకు కోర్టులకు పోవద్దు, మనశ్శాంతి చెడుతుంది. విలువయిన వస్త్రాలు, నగలు, స్థిరాస్తి- ఇవి వృద్ధి చేసుకోనేటందుకు ఈ వారం అనుకూలమయినది. ఇతరులతో కలిసి ధర్మకార్యాలు, వృత్తి ధనార్జన సంస్థలు ఆరంభించగలు తారు 16, 17 లలో ప్రయాణాలు, బంధుమిత్ర సహవాసం; ధనలాభం.

తుల [చిత్త 3, 4 పా, స్వాతి, విశాఖ. 1, 2, 3 పా]
ఈ వారం అంతగా అనుకూలమైనది కాదు ధనాదాయం సరిగా వుండదు ఖర్చులు అధికం. చేతికిమించి యెంతడబ్బు ఖర్చుపెట్టినా అందుకు తగినతృప్తి, ప్రయోజనంకనబడవు పిల్లలఆరోగ్యం సరిగా వుండదు. ఈ వరంలో కోర్టు, కచ్చేరీలలోని వ్యవహారాలలో డబ్బు ఖర్చేగాని, అనుకూలత తక్కువ. స్థిరాస్తివగైరాలు అమ్మటం, మార్పటం మొదలయిన పనులకు అనుకూలత వుంటుంది దట్టావ్యాపారంవంటి సాహసవృత్తులలో దిగితే చిక్కులలో పడతారు. బంధుమిత్రులవల్ల అనుకూలత తక్కువ వగలు, వస్త్రాలు మొదలయిన వస్తువుల విషయంలో జాగ్రత్తగా ఉండకపోతే పోవడం జరుగవచ్చు. 20, 21 లో. సంఘంలో గౌరవవృద్ధి; అధికారులవల్ల అనుకూలత; ధనలాభం

వృశ్చికం [విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ]
గ్రహబలం యెక్కువ అనుకూలంగా వుంది. ఈ వారం మీ వృత్తి ఉద్యోగులలో క్రొత్త మార్పులు రాగల అవకాశాలున్నవి. మీ విరోధులు చేసే కుట్రలు, కల్పించే ఆటంకాలు మీకు అప్పుడప్పుడు చికాకు కలిగించినా, మీరు వాటిన్ని టినీ ఎదుర్కొని, జయించి మీ కార్యక్రమాన్ని ముందుకు సాగించగలరు మీరు యిప్పుడు ప్రారంభించే ప్రయత్నాలు, యిప్పుడే విశేషమైన లాభాన్ని యివ్వకపోయినా కొంచెంకాలంతర్వాత తగినంతగా లాభమిస్తవి బంధుమిత్రుల రాకపోకలతో మీ యిల్లు ఈ వారం రెండవభాగంలో యెక్కువ సందడిగా వుంటుంది 15,16,17 లలో ప్రయాణాలు, గాయాలు; కార్యానుకూలత.

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]
గ్రహబలం చాలావరకు అనుకూలంగానే ఉన్నది. ఈ వారంలో ధనాదాయం బాగానే వుంటుంది బంధుమిత్రుల విషయంలో ఎక్కువవ్యయం చేస్తారు. ఆకోవనలు ఘోరవాదాలవల్ల ఒకటికి రెండింతలుగా డబ్బు ఖర్చు కావడం, అనవసరంగా శ్రమపడ్డం జరుగుతుంది ఏమైన ధైర్యం మాత్రం విడువవద్దు సాధ్యమయినంతవరకు వ్యాపారాలలోను వ్యవహారాలలోను, యితరులతో పోటీకి దిగవద్దు వుణ్య. సంతోషకార్యాలు జరుగుతవి నగలు మొదలయిన విలాసవస్తువులు కొనే ప్రయత్నాలు వద్దు. 18, 19 లలో కుటుంబంలో చికాకులు; వివాదాలు, డబ్బుకష్టం. విశేషంగానే అవుతుంది వృత్తి ఉద్యోగాలలో అభివృద్ధికి అవకాశాలు యెక్కువగా కనబడుతవి. ఈ వారంలో అనుకోకుండా దూరప్రయాణాలు

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం, ధనిష్ఠ, 1, 2 పా]
పట్టుదలతో పనులు సాధించుకొవగలుగుతారు ఈ వారంలో వృత్తి, వ్యాపార సందర్భాలుగా ముఖ్యమైన దూరప్రయాణాలు నెరవేరుతవి డబ్బు ఆదాయంలో ఈ వారంలో విశేషంగా మార్పు రాకపోయినా, కొద్ది రోజులలో పెద్ద అభివృద్ధి రావటానికి సూచనలు కనబడుతవి. కుటుంబంలో ఇదివరకున్న అశాంతి చాలాభాగం తగ్గుతుంది శుభ, సంతోష కార్యాలు నెరవేరగల అవకాశాలు కంటి యెదుట తెలుస్తవి. బంధుమిత్రుల సహాయంవల్ల స్థిరాస్తి మొదలయిన లాభములు కలుగుతవి వాహనాలు కొనడానికి యీ వారం అనుకూలమయినది శత్రుబాధ తగ్గుతుంది 20, 21 లో ధన ఆదాయం; అధికారుల సహాయం, శుభవార్త.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు]
కష్టసుఖాలు కలగావులగంగా, కలిసి పెనవేసుకొనే ఉంటవనే విషయం మరవవద్దు, వ్యవహార రంగంలో చాలా అనుకూలంగా వుంటుంది ఇంతవరకు అసాధ్యంగా తోచిన పెద్ద పేచీవ్యవహారాలను సులభంగా సాధించగలరు. వృత్తిలో, యింతకుముందున్న దానికన్నా మరికొంత స్థిమితం కనబడుతుంది. కోరకుండానే మిత్రుల సహాయం లభిస్తుంది కుటుంబంలో కాస్త శాంతితగ్గుతుంది. తెలియకుండా ఖర్చులు ప్రయాణాలు వచ్చి ఎదురవని విధిలేక ఈ ఖర్చులు మొదలైనవి భరించవలసివస్తుంది. అయితే, భగవంతుని దయవల్ల అందుకుతగిన డబ్బు సరఫరా సులభంగా జరుగుతుంది 18, 19. లలో దొంగభయం అనారోగ్యం, త్రిప్పట.

మీనం [పూర్వాభాద్ర 4 పా ఉత్తరాభాద్ర రేవతి]
ఈ వారం వృత్తిలో కొంత అభివృద్ధికరంగా వుంటుంది. పుణ్య, ధర్మ కార్యాలకై విశేషంగా ఖర్చులు అవుతవి. అనుకూలమయిన ప్రయాణాలు సెంపేముతవి వృధా కలహాలు రాగల సూచన వున్నవి. కాబట్టి తగినటు జాగ్రత్తగా ఓర్పుకలిగి కలహాలు రాకుండా చూసుకోండి కోర్టు కచేరీలలో ఈ వారం అనుకూలం తక్కువ ఆడంబరాలకు పోవద్దు బంధు, మిత్రుల అనుకూలత బాగానే ఉంటుంది. స్థిరాస్తి వాహనాలు మొదలయినవి కొనే ప్రయత్నాలు కొంత ఆలస్యంగా నెరవేరుతవి పిల్లల మూలంగా ఆనందం, మనశ్శాంతి అనుభవించ గలుగుతారు 17, 18 19 లలో పుణ్యకార్యాలు, మంచి వారి సహవాసం, సోదా పెరుగుదల

—పాకూరి సుబ్బరామశాస్త్రి.
147, మింట్‌స్ట్రీట్, మద్రాసు.

యాటంబాంబు ప్రేలినప్పుడు వాతావరణంలో కలిగే మహాసంక్షోభం

యాటంబాంబుల దాడి జరిగితే ఆ విలయంనుంచి మానవాళిని రక్షించడానికి ఉపాయ మేమి లేదని పేరుమోసిన వైజ్ఞానికులు పెక్కుమంది ప్రకటించారు అయినా, ముందుగానే తగు కట్టుదిట్టాలు జాగ్రత్తగా చేసినట్టయితే చాలామందికి ప్రాణాపాయం రాకుండా కాపాడవచ్చునని వివరిస్తూ, తన పౌర రక్షణ శాఖోద్యోగులకోసమని అమెరికా ప్రభుత్వం ఇటీవల ఒక కరపత్రాన్ని ప్రకటించింది. ఆ కరపత్రంలో పొందుపరుపబడిన సాంకేతిక విషయాలన్నింటిని చక్కని భాషలో సామాన్య ప్రజలందరికి అర్థమయ్యేటట్టు "విలియం లారెన్స్" 'న్యూయార్క్ టైమ్స్' పత్రికలో కొన్ని వ్యాసాలు వ్రాశారు. "న్యూయార్క్ టైమ్స్" సౌజన్యంతో ఆ వ్యాసాలను "ఆంధ్రప్రభ" వారం వారం ప్రచురిస్తున్నది ఆ వ్యాస పరంపరలో ఇది మూడవ వ్యాసం. —ఎడిటర్.

— మిస్టర్ —
విలియం లారెన్స్

యాటంబాంబు ప్రేలగానే ఎట్టి ఫలితాలు కనుబడ్తాయనే విషయానికి సంబంధించిన వివరాలను అమెరికా ప్రభుత్వం ప్రచురించిన కరపత్రంలో పొందుపరచడం చాలా సహేతుకమైన పని

ఇప్పుడు బ్రతికున్నవాళ్ళలో యాటంబాంబు ప్రేలినప్పుడు ఎలాంటి ఫలితాలు కలుగుతాయో స్వయంగా చూచినవాళ్లు అరుదు అందుచేత అసలు యాటంబాంబు ప్రేలినప్పుడు ఎలా ఉంటుందో ప్రజలందరూ తెలుసుకోవడం ఎంతో అవసరం అప్పుడే విపరీత విపత్కర పరిస్థితి ఏర్పడితే ఆ సమయంలో సమయోచితంగా వ్యవహరించడం ఎలాగో ప్రజలకు తెలుస్తుంది ముఖ్యంగా యాటంబాంబుల దాడినుంచి భయం లేకుండా ఆత్మరక్షణ చేసుకోగలుగుతారు

యాటంబాంబు ప్రేలినప్పుడు ఆ దృశ్యం ఎంతో మనోహరంగా ఉంటుంది ఒక్క సెకనులో అత్యల్పమైన వ్యవధిలో, ఆశ్చర్య దిగ్భ్రాంతులైన ప్రజలు ఆ దృశ్యాన్ని చూచి ఆత్మరక్షణకు అనువైన అమూల్యమైన ఆ స్వల్ప వ్యవధిని కోల్పోవచ్చు అరసెకనులో ఆ అరవయ్యో లక్షోవంతు వ్యవధె చాలు. బ్రతికి బటకట్టడానికి లేక పోతే పరలోకయాత్ర చేయడానికి యాటంబాంబు ప్రేలినప్పుడు చావడం, బ్రతకడం అంతలో ఉంది

అందుచేత యాటంబాంబు ప్రేలినప్పుడు ఎలాంటి పరిస్థితి ఏర్పడుతుందో ముందుగా తెలుసుకోవడంవల దిగ్భ్రాంతి, ఆశ్చర్యం కొంత తగ్గుతుంది పౌర రక్షణ సమర్థంగా ఏర్పాటుచేయాలంటే వారిని రాబోయే ఆపదను ఎదుర్కోవాలని మానసికంగా సంసిద్ధం చెయ్యడం కూడా అత్యవసరం భౌతికంగా వారికి రక్షణ కల్పించడం ఎంత అవసరమో మానసికంగా సంసిద్ధం చేయడంకూడా అంతే అవసరం మానసికంగా సంసిద్ధులుకాని ప్రజలు అదురుకు, అకారణ భయానికి లోనై హిస్టీరియా దెబ్బతగిలి ప్రాణాలను కోల్పోవచ్చు అదే సంభవిస్తే ఇతరత్రా మనం చేసిన రక్షణ ఏర్పాట్లు చాలావరకు వమ్ము కావచ్చు. చెల్లా చెదరై పోవచ్చు

ఇంతే కాదు ప్రేలుడు జరిగినప్పుడు అది యాటంబాంబు ప్రేలుడో లేక మామూలు ప్రేలుడో నిర్ధారించడం సామాన్యులందరికి తెలియదు. అవసరం యాటంబాంబు ప్రేలుడు జరిగినప్పుడు అది పొరపాటున సామాన్యమైన ప్రేలుడుగా భావిస్తే అందువల్ల ఎంతో ప్రాణనష్టం అనవసరంగా కలుగవచ్చు

అలాకాకుండా మామూలు టి.యన్.టి బాంబు లేక సామాన్యమైన చిచ్చుబాంబు ప్రేలినప్పుడు, అది యాటంబాంబు ప్రేలుడు అని భావించడంవల్ల ప్రజలలో లేనిపోని భయాందోళనలు వ్యాపించవచ్చు అందువల్ల ఆయా నగరాలలో పౌరజీవనం అంతా గందరగోళమై పోవచ్చు.

యాటంబాంబు ఎంత ఎత్తులో ప్రేలినది అన్న అంశాన్నిబట్టి ఆ ప్రాంతం వ్యవహార స్వభావాలను బట్టి బాంబు ప్రేలిన వెంటనే చుట్టుప్రక్కలంతా దుమ్ము దూరులం వీస్తుంది వీటితోపాటు 'షాక్‌వేవ్' నుంచి ఉద్భవించే వాయుగుండం (ఇంగ్లీషులో 'ఎయిర్ బ్లాస్ట్') వల భూమ్యుపరితలం నుంచి ఆకాశమెత్తున దూళి మేఘాలు వేస్తాయి. ఒక పెద్ద దుమ్ముపొర మనల నందరినీ కప్పివేసినట్లుంది.

మొదట్లో క్రమక్రమంగా పైకి లేచే "విస్ఫుమ్మద" ఈ దూళి కణాలను ఎంతో పైకి తీసుకు వెళ్లుతుంది ఇలా కొంతకాలం అయ్యేసరికి భూమ్యాకర్షణ శక్తి ప్రభావంవల, వాటివాటి పరిమాణాలనుబట్టి, ఈ దూళికణాలు దరకరగా క్రిందపడడం ప్రారంభిస్తాయి ఆ తరువాత క్రమక్రమంగా, క్షణక్షణ ప్రవృద్ధమానమైన పొగ తెర పైకి లేస్తూ ఉంటుంది. ఇందులో నీటి బిందువులుంటాయి (ప్రేలిన పదార్థాలతోపాటు రేడియో ధార్మిక శక్తిగల భస్మాలు, అక్సిదము, ఆక్సైడ్), కాస్తో కూస్తో చెత్త చెదారం ఇవన్నీ చేరి ఉంటాయి ఇవి ఎంతెంత ఉంటాయంటే ఈ బాంబు ప్రేలుడు ఎంత ఎత్తునుంచి జరిగింది అనే అంశాన్నిబట్టి అది నిర్ధారణ అవుతూ ఉంటుంది.

యాటంబాంబును ప్రేల్చిన వెంటనే అలామోగోర్డోలో 40 000 అడుగుల ఎత్తుకు, నాగసాకిలో 60 000 అడుగుల ఎత్తుకు కుక్కగొడుగు రూపంలో పెద్ద మేఘం పైకి లేచింది.

మొదట్లో ఈ మేఘం గంటకు రెండువందల మైళ్ళ వేగంతో బయలుదేరి 48 సెకనులలో 10,000 అడుగుల దూరానికి వ్యాపించిపోయింది ఒకటిన్నర నిముషంలో 15,000 అడుగుల దూరం వ్యాపించింది దీని వేగం గంటకు 50 మైళ్ళకు తగ్గిపోయింది. రెండు నిముషాల ముప్పైఆరు సెకనులలో 20,000 అడుగులకు వెళ్ళింది. అప్పుడు గంటకు ముప్పైమూడు మైళ్ళ వేగం. 25,000 అడుగుల దూరాన్ని నాలుగు నిముషాల ముప్పైఆరు సెకన్ల కాలంలో అధిగమించగలిగింది. అప్పుడు దాని వేగం గంటకు ఇరవైమైళ్ల మాత్రం. చివరకు దీని వేగం గంటకు పన్నెండుమైళ్ల మాత్రమే అయినప్పుడు ఎనిమిది నిముషాల ముప్పై సెకన్‌లలో 30,000 అడుగుల దూరాన్ని అధిగమించింది.

యాటమిక్ మేఘం ఈ విధంగా ఆకాశంలో ఎంత ఎత్తుకు వెళ్ళగలదనేది యాటంబాంబు ప్రేలినప్పుడు అభివ్యక్తమయ్యే ఉష్ణయామమైన శక్తినిబట్టి, వాతావరణం ఉష్ణోగ్రతనుబట్టి నిర్ణయమవుతూ ఉంటుంది ఈ ఉష్ణయామమైన శక్తి ఎంత హెచ్చుగా ఉంటే ఈ మేఘంమీద దాని ఒత్తిడి పీడన అంత హెచ్చుగా ఉంటుంది అందుచేతనే అది ఎంతో ఎత్తుకు ఎగసిపోగలుగుతుంది

భూమ్యుపరితలంనుంచి వాతావరణం ఎంత ఎత్తువరకు వ్యాపించిఉంటో, అంత ఎత్తువరకు ఈ మేఘం ఎగసిపోగల అవకాశం లేకపోలేదు

రేడియో ధార్మిక శక్తిగల ఈ మేఘం, వాతావరణపు ఉష్ణోగ్రత ఒకసారి తగ్గి తిరిగి హెచ్చడం ప్రారంభించే ప్రాంతాన్ని దాటి వెళ్ళగలిగితే కొంతవరకు ఈ 'కుక్కగొడుగు' రూపంలో మనకు ప్రత్యక్షమవుతుంది

ఇందుకు కారణం లేకపోలేదు వాతావరణంలో ఈ ప్రాంతాన్ని "ఇన్‌వర్షన్ లేయర్" అంటారు ఈ ప్రాంతంలో గాలిలో సర్వసాధారణంగా చలనం ఏమీ ఉండదు అందువల్ల రేడియో ధార్మిక శక్తిగల ఈ యాటమిక్ మేఘంలోని కొన్ని కణాలు అడ్డంగా అటూఇటూ వ్యాప్తిచెందుతాయి అంతే ఆ సమయంలో పైకి పోజాలవన్న మాట అయినా యాటంబాంబు ప్రేలినప్పుడు అత్యుజ్వలమైన తాపక్రమంతో ఎగసివచ్చే వాయుగోళంవల్ల ఈ మేఘంలో అధికభాగం ఈ "ఇన్‌వర్షన్ లేయర్"ని దాటిపోతుంది

ఇలా కొంతదూరం పోయేసరికి ఈ వాయుగోళం సాంద్రత, దాని పరిసరాలలో ఉన్న సహజ వాయువు సాంద్రత ఇంచుమించు సమానంగా ఒకటైపోతుంది అంటే "స్ట్రాటోస్ఫియర్" పీఠస్థలికి చేరేసరికి అంటే 40,000లేదా 60 000 అడుగుల ఎత్తుకు వెళ్లేసరికి వాతావరణం ఉష్ణోగ్రతలో సాధారణంగా ఏమి మార్పు ఉండదు. చలనం కూడా ఏమీ ఉండదు. అప్పుడు ఈ రేడియో ధార్మికశక్తిగల మేఘపుంశక్తి అనేకమైళ్ళ పర్యంతం వ్యాపిస్తుంది అప్పుడే యాటంబాంబు ప్రేలినప్పుడు సర్వదా కననే ఈ "కుక్కగొడుగు" రూపంలో ఈ మేఘం మనకు ప్రత్యక్షమవుతుంది

ఈ విధంగా దీని రూపకల్పన తుది ఘట్టంలో పడుతుంది. ఈ దశలో ఈ మేఘం దాదాపు గంట, గంటన్నరసేపు కనబడుతూ ఉంటుంది అంటే ఏ ప్రభంజనపాతానికో ఇది చెదిరిపోయి అటూ ఇటూ, చుట్టూ వాతావరణంలోకి కొట్టుకుపోయేవరకు మన కంటబడుతూనే ఉంటుంది ఈమేఘంలోని రేడియో ధార్మికశక్తిగల ఈలోహ-ఆక్సిదం కణాలు, ధూళి కణాలను ఢీకొన్నప్పుడు అవి వాటిలో కలిసిపోతాయి ఈ రేడియో ధార్మిక కణాలకన్నా ధూళి రేణువులు సహజంగా పెద్దవని వైజ్ఞానికుల భావన, అందువల్ల ఈ దూళిరేణువులకు కూడా కొంతవరకు రేడియో ధార్మికశక్తి సంక్రమిస్తుంది. ఈ బాంబు ప్రేలడంవల్ల కలిగే ఉద్ధృతం కొంత తగ్గినతరువాత, ఈ విధంగా రేడియో ధార్మిక శక్తిగల ధూళిరేణువులు భూమ తలం చెందుతాయి ఈ లక్షణాన్ని 'ఫాల్-అవుట్' అంటారు.

ఈ లక్షణం ఎంతవరకు వ్యాపిస్తుందనేది ఎంత ఎత్తున ఈ యాటంబాంబు ఏ పరిస్థితిలో ప్రేలినదనే దానిపై ఆధారపడి ఉంటుంది, అంతేకాదు ఆయుగున ఉన్న తలంస్వభావం వాతావరణ పరిస్థితిపై కూడా ఇది ఎక్కువగా ఆధారపడి ఉంటుంది ఈ బాంబు ఒక కొంత ఎత్తు దాటి ప్రేలితే ఈ లక్షణం మనకు అంతగా కనిపించకపోవచ్చు ఇందుకు కారణం బయటినుంచి వచ్చి ఈ మేఘంలో కలవగల ధూళిరేణువులు లేకపోవడమే

ఇంతకీ ఈ "ఫాల్-అవుట్" దానికిగల రేడియో ధార్మిక శక్తినిబట్టి నిర్ణయమవుతూ ఉంటుంది చాలా అసాధారణమైన పరిస్థితిలో మాత్రమే, భూమికి చేరగానే దానికిగల రేడియో ధార్మికశక్తి ప్రాణాంతకంగా పరిణమించవచ్చు

హిరోషీమా, నాగసాకీల అనుభవాన్నిబట్టి ఈ ప్రేలుడు 2,000 అడుగుల ఎత్తున జరిగింది అందువలనో ఏమో రేడియో ధార్మికశక్తి గల ఈ ఫాల్-అవుట్" ఫలితమైన మరణాలు బొత్తిగా లేకపోయాయి

ఒకవేళ ఈ బాంబు భూమికి అతి సమీపంలో ప్రేలినదనుకోండి అప్పుడు ఈ బాంబును ప్రేల్చడంవల్ల అర్థికంగా అనుకున్నంత మహత్ఫలితాలు కనబడకపోవచ్చును కాని, భూ ఉపరితలానికి సమీపంలో ఉండే దూళి, రేణువులు, చెత్త, చెదారం అంతా ఈ రేడియో ధార్మికశక్తిగల మేఘంలోకి ఆకర్షితములు కావచ్చు అప్పుడు ఈ "ఫాల్-అవుట్" నిజంగా ప్రాణాంతకంగా పరిణమిస్తుంది.

ఈ "ఫాల్-అవుట్"లో ముఖ్యంగా నీటిబిందువులు ఉంటాయి అయితే యాటంబాంబు నీటికి కొంచంపైన ప్రేలినప్పుడు మాత్రమిట్టిదిసాధ్యం. ఇంక ఆ నీటిలో పిసరంత ఉప్పుకూడా కలిసిందా ఈప్రమాదం గోరంతలు కొండంతలు అయిందన్నమాటే.

యాటంబాంబు ప్రేలినప్పుడు, అందువల వాతావరణంలో ఎలాంటి మార్పులు కలుగుతాయి అని అమెరికా వైజ్ఞానికులు కొంతవరకు తర్జనభర్జన చేశారు ఇంక నీటిమీద నీటికి సమీపంలో బాంబు ప్రేలితే వాతావరణంలో బ్రహ్మాండమైన మార్పులు రావచ్చునని వారు ఊహించారు కాని ఆచరణలో అలాంటి ఫలితాలు ఏమీ కనబడలేదు

ఇంతవరకు లభ్యమైన సాక్ష్యాన్ని అంతనీ జాగ్రత్తగా పరిశీలిస్తే యాటంబాంబు ప్రేలడంవల్ల వాతావరణంలో అంత పెద్ద మార్పు ఏమీ ఉండబోవచ్చునని ధృవపడింది అంటే [illegible] వానలు కురిపించడానికి యాటంబాంబులు ప్రేల్చడానికి అవకాశం లేదు.

ఒక్క బికినీ దగ్గర మాత్రమే జలాంతర్భంలో యాటంబాంబు ప్రేల్చబడింది ఇక్కడ ఒక పెద్ద ఉప్పునీటి తుఫానులో దాదాపు 200 అడుగులలోయ నీటిలో ఇది ప్రేల్చబడింది ఇప్పుడు గమనించిన విధానాలను బట్టి నీటిలో యాటంబాంబును ప్రేల్చడంవల్ల ఎలాంటి మార్పులు కలుగుతాయో కొంతవరకు తెలుసుకోవడానికి అవకాశం కలిగింది అయితే ఈ మార్పులు అక్కడి నీరు లోతునుబట్టి ఆ నీటిలో యాటంబాంబు ఎంత లోతులో ప్రేలింది అన్నదానినిబట్టి మారుతూ ఉంటాయి

యాటంబాంబు నీటిలో ప్రేలినప్పుడు గాలిలో పలెనే పెద్ద నిప్పుగోళం ఏర్పడుతుంది అప్పుడు ఆ చుట్టుప్రక్కల ఉన్న నీరు అంతా జాజ్వల్యంగా మెరిసిపోయింది ఈ మెరుపును దేనితోనైనా పోల్చాలంటే అది ఈ "నిప్పుగోళం" "స్పెక్ట్రమ్"లో ప్రత్యక్షమయ్యే మెరుపుతో అది తుల్యంగా ఉంటుందని చెప్పాలి

మొత్తంమీద తీవ్రమైన కాంతిని మారమైన 'గ్రవుండ్‌గ్లాస్'తో చూస్తే ఎలా ఉంటుందో కనబడుతుంది, అయితే బాంబు ప్రేలడంవల ఈ తయ్యనీటిలో కలిగిన సంచలనం అందువల్ల హెచ్చు అయి అంతా అలకల్లోలంగా కనబడుతుంది. ఇందువల్ల ఈ నిప్పుగోళాన్ని సరిగా చూడడానికి అవకాశం లేకపోయింది ఇంక జాజ్వల్యమానమైన దాని మెరుపు ఒక సెకనులో కొన్ని వేలో వంతు స్వల్పవ్యవధిలో మాత్రమే ఈ నిప్పుగోళానికి చెందిన ఉష్ణవాయువులు జలోపరితలానికి రాగానే అంతర్థానమైపోయింది, అప్పుడే కదా మరి ఈ తప్తవాయువులు పైకి వచ్చి చల్లబడిపోయేది.

ఇంక ఈ వాయుగోళం గబగబా అతివేగంగా విస్తరిల్లుతూ ఉంటుంది, ఇందులో అవిరి. దానిని విశ్లేషణ చెయ్యగా లభ్యమయ్యే రేడియో ధార్మికశక్తిగల ఉదజని, అమ్లజని, ప్రేలగా మిగిలిన పదార్థం ఉంటాయి, అప్పుడు "షాక్-వేవ్" వ్యాప్తి ప్రారంభమవుతుంది

ఈ షాక్-వేవ్' గమనం ఎలా ఉంటుందో మనం చూడవచ్చు విమ్మకు నీరెత్తినట్టు ప్రశాంతంగా ఉండేచోట చకచకా పైకిలేచినచ్చే ఒక వలయం మనకు కనబడుతుంది. అయితే ఇది చుట్టూ ఉన్నవాటికంటె ఎక్కువ నలగా ఉన్నట్టు కనబడుతుంది. ఈ వలయాన్ని వైజ్ఞానిక పరిభాషలో 'స్లిక్' అంటారు షాక్-వేవ్ ప్రాబల్యం జలోపరితలంమీద కొంతవరకు కనబడుతూ ఉంటుంది కనుక నీటిమీద అలల ఉధృతం కొంత తగ్గుతుంది బుల్లిబుల్లి అలలు ఏర్పడతాయి అందువల్ల ఎటి కల్లోలం లేనటి ప్రశాంతంగా కనబడే నీటిమీద మనకు ఈ "స్లిక్" వలయం స్పష్టంగా కనబడుతుంది

ఈ 'షాక్'లో కొంతభాగం జలోపరితలాన్ని చీల్చుకొని గాలిలోకి చొరబడుతుంది. అందువల్ల తడిగాలి కొంతవరకు కుదించబడుతుంది దాని వెనకనే "రక్షన్-వేవ్" బయలుదేరుతుంది అందువల గుండ్రని అవిరిమేఘం ఏర్పడడానికి అనుకూల పరిస్థితి కలుగుతున్నది దీనినే క్లౌడ్-చాంబర్ ఎఫెక్టు" అంటారు

బికినీలో జలగర్భంలో యాటంబాంబు ప్రేలినప్పుడు నీరు చాలాపైకి ఉవ్వెత్తుగా పెద్దస్తంభ రూపంలో ఎగసింది ఆ వెను వెంటనే ఇది ఏర్పడింది ఇది అప్పుడు పుష్పమాలాలంకృతమైన బ్రహ్మాండమైన తెల్లని ఇర్పీ టోపీ' ఆకారంలో కనబడింది

ఇంక ఈ వలయం (స్లిక్) కనబడినవెంటనే బాంబు ఎక్కడ ప్రేలిందో సరిగా ఆ చోటున నీరు పాయలిప్పిపోయింది. అయా ఇలా ఉవ్వెత్తుగా పైకి లేచింది దీనికి "స్ప్రే డోమ్' అంటారు జలోపరితలంమీద 'బ్లాస్ట్ వేవ్" ఫలితమే ఇది అని చెప్పవచ్చు. ఇంక ఈ నీరు గంటకు ఎంత వేగంతో పైకి ఎగసిందీ అంటే షాక్-వేవ్ ఒత్తిడి ఎంత హెచ్చుగా ఉంటే ఈ వేగం సైతం అదే నిష్పత్తిలో హెచ్చుగాఉన్నదని చెప్పవలసివున్నది అంటే బాంబు సరిగా ప్రేలిన చోట దీని ఒత్తిడి గరిష్ఠతమమని చెప్పవచ్చు.

ఇంతకీ ఇందువల్ల ఈ బాంబు పేలినచోట నీరు దూరంగా ఉన్నదానికంటె ఎక్కువ వేగంతో ఎక్కువ సేపు పైకి ఎగసింది ఇందువల్ల నీరు పైకి ఎగసిన కొలదీ ఈ స్ప్రే డోము' అంచులు మరీ నిటారుగా ఉండేవి ఇది ఇంకా పైకి పోలేదంటే అందుకు కారణం భూమ్యాకర్షణ శక్తి వాతావరణంలోని వాయువు ఈ రెండింటికల నిరోధకశక్తి ప్రభావమే కాని అన్యంకాదు

పౌరరక్షణ సన్నాహాలు

అని నిరంతరాము ప్రధాని అట్లీ ప్రకటన

లండన్ అక్టోబర్ 12—

బ్రిటిష్ ప్రధాని అట్లీ ఎన్నికల [illegible] 'పౌర రక్షణ' [illegible] దేశమంతటా పౌరరక్షణ వాలంటీర్లను పెంచుకోవడానికి ప్రభుత్వం తలపెట్టిన ఉద్యమం ఆ రోజున అట్లీ ప్రసంగంతో ప్రారంభమయింది.

ఉప్పునీళ్ల ఉపయోగం

వాషింగ్టన్, అక్టోబర్ 13—

యాటంబాంబు ప్రేలినప్పుడు వెంటనే గ్లాసెడు ఉప్పునీళ్లను త్రాగవలసిందని అమెరికా పబ్లిక్ హెల్త్ సర్వీస్ ప్రజలందరికి సలహా ఇచ్చింది

షాక్-ట్రీట్‌మెంటు లో 'ప్లాస్మా'వల్ల ఎలాంటి సత్ఫలితాలు కలుగుతాయో ఇందులో దీనివల్ల అలాంటిమేలు చేకూరగలదని వివరించబడింది

పెద్దఎత్తున పౌరులందరికి ప్రమాదం కలిగినప్పుడు ఈ "ఉప్పునీళ్ల" చికిత్సను తప్పకుండా చేయడంవల్ల సత్ఫలితాలు కలుగగలవని ప్రముఖవైద్యులు కొందరు "హెల్త్ సర్వీస్" కు తెలియజేశారట

మిత్రరాజ్యసమితి తీర్మానాలపై ఇండియా వైఖరి

బ్రిటిష్, అమెరికన్ పత్రికల వ్యాఖ్యలు

(మన విలేకరి)

న్యూఢిల్లీ అక్టోబర్ 13—

38 వ అక్షాంశరేఖను అధిగమించడానికి సభ్యరాజ్య తీర్మానానికి సంబంధించిన మిత్రరాజ్య సమితి తీర్మానాలపై, ఇండియా అవలంబించిన ధోరణిని విమర్శిస్తూ అమెరికన్ బ్రిటిష్ పత్రికలు చేసిన విమర్శలు చదివితే మిత్రరాజ్యసమితిలో ప్రపంచాధిపత్యంకోసం ఆయా కూటాలవారు వేస్తున్న ఎత్తులలో ఇండియా ఎంతటి క్లిష్టమైన, అతి సున్నితమైన వైఖరిని అవలంబించవలసివస్తున్నదో అవగాహన అవుతున్నది

"న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్" ఇండియా వైఖరిని విమర్శిస్తూ ఒక సంపాదకీయం వ్రాసింది కాని అందులో రష్యన్— పాశ్చాత్య కూటాల జీవిత విధానఘర్షణమధ్య తృతీయ మార్గాన్ని చూపుతున్న పండిట్ నెహ్రూ శక్తిసామర్థ్యాలను ఆ పత్రిక ప్రశంసించింది.

"బాల్టిమోర్ సన్" పత్రిక లేక్‌సక్సెస్ విలేకరి తన పత్రికకు ఒక వార్తనుపంపుతూ ఇండియాకు పోటీగా ఆసియా నాయకత్వంకోసం ఆరాటపడుతున్న పాకిస్థాన్, కొరియా కమిషన్ అధ్యక్షపదవిని ఎగరేసుకుపోవచ్చునని బెదిరించారు.

కొరియా యుద్ధంలోకి కమ్యూనిస్టుచైనా ప్రవేశించవచ్చునని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ భయపడినట్టు కనబడుతున్నాడని అభిజ్ఞులనుండి తనకు తెలుస్తున్నదని "న్యూయార్క్ టైమ్స్" లేక్‌సక్సెస్ విలేకరి తన పత్రికకు ఒకవార్త పంపించారు

ఆసియా పడిగద్దమీద అమెరికన్, బ్రిటిష్ సేనలు పోరాడుతూవుండగా భారతీయులు చూస్తూ ఊరుకున్నారని, ఆసియా ఖండం, అమెరికా బ్రిటన్‌ల సొంతముల్లె కాదని, అది ఆసియా ప్రజలదేనన్న సంగతి వారికి తెలుసునని లండన్ "డెయిలీ వర్కర్" పత్రిక వ్రాసింది.

ఇండియా వైఖరివల్లనే పాకిస్థాన్ మిత్రరాజ్యసమితికి నైతికసహాయం చేయకుండాపోయిందని వాషింగ్టన్ 'స్టార్' పత్రిక విలేకరి వ్రాశాడు

పాకిస్థాన్‌ప్రభుత్వం అవసరమైతే ఒక పూర్తి డివిజన్‌ను కొరియాకు పంపడానికి మొదట్లో ఇష్టపడిందని, అయితే ఇండియా వైఖరివల్లనే అటిది సాధ్యంకాలేదని కూడా ఆ విలేకరి వ్రాశాడు. దీనినిబట్టి అమెరికాలో పాకిస్థాన్ ఎట్టి ప్రచారం చేస్తున్నదో స్పష్టం కాగలదు

పాకిస్థాన్ పార్లమెంటులో కొరియా సమస్యపై చర్చ

ప్రభుత్వ విధానానికి ఆమోదం

కరాచీ అక్టోబర్ 11—

కొరియా సమస్యపై మిత్రరాజ్య సమితి తీర్మానాన్ని బలపరుస్తూ తన ప్రభుత్వం అనుసరించిన వైఖరిని పాకిస్థాన్ ప్రభుత్వం నెటిరాత్రి ధ్రువపరచింది ప్రభుత్వ వైఖరికి అనుకూలంగా 40 వోట్లు, వ్యతిరేకంగా రెండువోట్లు వచ్చాయి

ప్రభుత్వ తీర్మానాన్ని ప్రతిఘటిస్తూ మియా ఇఫ్తికారుద్దీన్ ఉత్తర కొరియా దురాక్రమణ జరుపలేదని, కొరియా ప్రజలు ఉత్తర, దక్షిణ కొరియాల సమైక్యాన్ని వాంఛిస్తున్నందున అది దక్షిణ కొరియాపై దండయాత్ర జరపడం న్యాయమేనని వాదించారు

ప్రధాని లియాకత్ అలీఖాన్ మొదటినుంచీ కూడా అమెరికన్ ఇంపీరియలిస్టు విధానానికి అనుకూలుడుగా ఉన్నాడనీ అసలు పాకిస్థాన్ కొరియా వ్యవహారంలో జోక్యం కలుగజేసుకోకుండా వుండవలసిందనీ ఆయన తీవ్రంగా విమర్శించారు కూడా

మిస్టర్ లియాకత్ అలీఖాన్ మియా ఇఫ్తికారుద్దీన్ వాదాన్ని ఖండించారు

హాంగ్‌కాంగ్ అక్టోబర్ 11—

ఆయుధాలను అక్రమంగా విని యోగించిన వారికి బాంబులు చేత బాంబులు అక్రమంగా కలిగి ఉన్న వారికి మరణదండన విధించడానికి అవకాశముగా హాంగ్‌కాంగ్ గవర్నర్ సర్ అలెగ్జాండర్ గ్రంథం ఎమర్జెన్సీ నిబంధనలు జారీ చేశారు.

ఇండియాలోని బ్రిటిష్ హైకమిషనర్ సర్ ఆర్చిబాల్డ్ నై సతీ సమేతంగా [illegible] అలహాబాదు చేరారు.



వస్త్రములలో ఏదైనా ఆటంకముదున్నయెడల, జనరల్ రేడియో అండ్ అప్లయన్సెస్ లిమిటెడ్ 1/18 మౌంటురోడ్డు మద్రాసు వారి సహాయము కోరుడు.

ప్రఖ్యాతిగాంచిన కొడనాడ్ తోటలలో పెంచబడి, ప్యాక్ చేయబడినది.

K.T.E CONGOU
ఈ శ్రేష్ఠమైన నీలగిరి తేయాకుకు క్రొత్తగా ప్యాక్‌చేయబడిన తేయాకువలెనే సౌష్ఠవము, సువాసన కలదు.
SOLE AGENTS THROUGHOUT INDIA
SPENCER & CO LTD, MADRAS

ఇంగ్లీషు తెలుగు డిక్షనరీ.
13 వేల పదములు గలిగి 800 పేజీలపుస్తకము కాలికో బైండు వెల 4/8/- పోస్టేజి ప్రత్యేకం, వ్యాపారస్తులకు కమీషన్‌యివ్వబడును కలయవారు బాలసరస్వతీ బుక్ డిపో, పోస్టుబాక్సు నెం 3 కర్నూలు

గాంధీ హోమియో హాల్
మేజిస్ట్రేటు కోర్టువద్ద, కాకినాడ.
అనేక యోగ్యతాపత్రములుపొంది చౌకఅయిన మా 72 రకముల హోమియో సిద్ధౌషధములను అన్నివ్యాధులకు ఉపయోగింపుడు.
అంతటా స్టాకిస్టులు కావలెను



ఆంధ్రసాహిత్య చరిత్ర సంగ్రహం
క్రీ శ 1800 వరకు
కర్త శ్రీఖండవల్లి లక్ష్మీరంజనం, ఎం ఏ ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్ర శాఖాధ్యక్షులు
పీఠిక శ్రీసూరవరం ప్రతాపరెడ్డి బి ఏ బి ఎల్
ఇందు గద్య పద్య కవుల యుగా[illegible] వాఙ్మయ వివరణం తెలంగాణ రచయితల విశేష [illegible]
350 పేజీలు 3 రూపాయలు మాత్రమే
ఆంధ్ర బుక్‌హౌస్ సుల్తాన్ బజారు హైదరాబాదు

వస్తుగుణప్రకాశిక
గ్రంథకర్త భిషగ్వర, వీటూరి వాసుదేవశాస్త్రిగారు
ద్వితీయముద్రణము - 320 నూతన విషయములతో - 1196 పేజీలు-గ్లేజు కాగితము-క్యాలికో బైండు ఇందు వస్తువుల స్వభావము, గుణములు, వివరణములు ప్రయోగములు చక్కగ నిరూపించబడినవి. వెల రు 8-0-0 పోస్టేజి రు 1-0-0

సరస్వతీ ఇంగ్లీషు-తెనుగు పాకెట్టు డిక్షనరీ
ద్వితీయముద్రణము - సుమారు 17000 ఇంగ్లీషు పదములకు సులభమగు తెలుగు అర్థములు - బాలబాలికలకుమిక్కిలి ఉపయోగకరము గ్లేజు కాగితము - క్యాలికో బైండు వెల రు 4-0-0 పోస్టేజి రు 0-8-0

ఆంధ్రరచయితలు
గ్రంధకర్త మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు
19 వ శతాబ్దములో జన్మించిన నూరుగురు ప్రసిద్ధాంధ్ర రచయితల జీవిత - రచనా సమీక్షలుగల మనోహర గ్రంథము వెల రు 6-0-0 పోస్టేజి రు 0-12-0

పబ్లిషర్స్: అడ్డేపల్లి అండ్ కో., సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.

డిస్ట్రిబ్యూటర్లు గోవిందరామ్ బ్రదర్సు అండ్ కంపెనీ.
284 మింటువీధి, మద్రాసు.

చెడిన రక్తముచే బాధపడుటెందుకు?
అమృతంగా రక్తశుద్ధిచేయు ఆయుర్వేద
సరిబాడి సర్సా
సేవించుడు
సాధారణంగా సిఫిలిస్, గనేరియా, గ్లీట్ గౌట్, రుమాటిజమ్, ఎక్జిమా, గజ్జి, పుండ్లు, కురుపులు చిడుము, పొక్కులు యివి రక్తముతోనే కలిసిపోయి యుంటాయి
సరిబాడి సర్సా రక్తశుద్ధిచేయుటవని అనేక సంవత్సరములుగా ప్రపంచములో ప్రసిద్ధిచెందినది లివర్‌ను శుభ్రము చేసి మలబద్ధకమును పోగొట్టి పుండ్లు కురుపులు మొదలైనవాటిని చేయు క్రిములను పోగొట్టి రక్తమును శుభ్రపరచి వ్యాధులను పోగొట్టును
మాణిక్యరస దీర్ఘచర్మ వ్యాధులకు మాణిక్య రసతో కలసి సరిబాడి సర్సా సేవించిన సంపూర్ణ సౌఖ్యము కలుగు
సాధన ఔషధాలయ
అధ్య - డాక్టర్ జోగేష్ చంద్రఘోష్ ఎం ఏ. ఆయుర్వేద శాస్త్రి ఎఫ్ సి ఎస్
ఢక్కా
(లండన్) ఎం సి ఎస్ (అమెరికా) లోగడ భగల్పూరు కాలేజీలో కెమిస్ట్రీ ప్రొఫెసరు

బ్రాంచీలు, ఏజెన్సీలు - ఇండియా పాకిస్థానులంతటను కలవు
మద్రాసు బ్రాంచి: 17-ఏ. బ్రాడ్వే
మైలాపూరు బ్రాంచి 115, సంతపేట
బెంగుళూరు సిటీ బ్రాంచి సిల్వర్ జూబిలీ పార్కు రోడు
మద్రాసు రాష్ట్రము దక్షిణ ఇండియా స్టేట్సుకు సోల్ ఏజెంట్లు:
శ్రీ నివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు రేపల్లె గుంటూరు జిల్లా.

పురుషులకు రసాయని, మంచికమిషన్
నిమిషాల్లో గుణం
నల్లమందు అలవాటు బాధలను పోగొట్టి
నూతనోత్సాహమునిచ్చును తులం రు 3-0-0
శాస్త్రీయఆయుర్వేదౌషధములులభించును
శ్రీలక్ష్మీగణపతిఆయుర్వేదనిలయం
కొత్తపల్లి (వయా) పిఠాపురం M.S.M.RY
బ్రాంచిలు — 1 ఏలూరు 2 మండపేట 3 రాజమండ్రి. 4 తణుకు 5 ఏలూరు 6 తుని 7 కాకినాడ, 8 పెనుగొండ 9 తాడేపల్లిగూడెం 10 పాలకొల్లు.



సుపర్సున్ కంపెని
బ్రాంచీలు:
ఎల్యూరురోడ్డు గుంటూరు
గవర్నరుపేట విజయవాడ
గాంధీచౌకు తెనాలి
మెయిన్ రోడ్డు భీమవరం

మావద్ద జ్యోతి రహాట్లు, జ్యోతి చెరకు గానుగలు, జ్యోతి పొగాకు బేరనులు, షెల్లర్లు, చమురు రొట్టెముకు, పిల్లరు ప్రెస్సులు, పప్పురాట్నములు అమ్మకమునకు సిద్ధముగా యున్నవి

కావలసినవారు ఈదిగువ అడ్రసుకు వ్రాయవలెను

చోడె సన్యాసిరావు & కో

(యింజనీయర్సు), పోస్టు బాక్సు నెం 67, మెయిన్ రోడ్డు, కాకినాడ

బిహాపు

కారణం వలన ఎంత కాలంగా వీలిచిపోయినా, దుంపకి రెడవి"వి ఉపయోగిస్తే, 24 గంటలలో విరపాయంగా యిరుంగా బిహాపు అవవచ్చు. అమోఘంగా పని చేస్తుంది కాంట్రాక్టువాసితయ్యాము గవర్నమెంటు రిజిస్టర్డు, గ్యారంటీడ్ రు 6-0-0

"దంపత్-సఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది నిరపాయమైనది, శాశ్వత గుణ మిచ్చేది రు 6-0-0 తాత్కాలిక గుణ మిచ్చేది రు 3-0-0

వి పి ఖర్చు 14 అణాలు ప్రత్యేకం

శక్తి "మదన విలాస్ నారాయణ" వీర్య వృద్ధి, నరాల దౌర్బల్యం, శక్తి హీనత, మందగొట్టుతనం మున్నగువాటిని ఆత్యద్భుతంగా పారదోలుతుంది 7 రోజులు ఉపయోగిస్తే చాలు దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి. వెల రు 3-0-0

KAVIRAJ M KABYATIRTHA
70, Cornwallis Street Calcutta-6

ప్రశ్న మీవివిధప్రశ్నలు 1కి రూ 2 ఒక సంవత్సర ఫలితాలు రూ 6 వి పి ఖర్చు ప్రత్యేకం జననకాలం లేక పేరు సుమారు వయస్సు వృత్తి ఉద్యోగ యుకాలంతో వివరంగా వ్రాయండి.

జోస్యం వి. కే కృష్ణమాచార్య, మద్రాసు 5.

సిఫిలోకిల్

(నమ నవనాయి వ్యాధులను నశింపజేయు నిరపాయకరమైన అద్భుతమగు ఔషధరాజము) మరియు రక్తమును శుద్ధిచేసి వీర్యవృద్ధిని, బలమును కలుగజేయును సత్యములేదు

20 రోజులకు 40 బిళ్లలు రూ 6-0-0 } పోస్టేజితో
40 రోజులకు 80 .. రూ 10-0-0 } సహా

శ్రీ కృష్ణా ఫార్మసీ, ఇన్నీసుపేట, రాజమండ్రి

సలహా విచ్చువారు:
డాక్టర్ వి పాండురంగరావు, ఎల్. ఐ యమ్

యుద్ధమునకు పూర్వముండు ధరలే!
2000 వాచీలుమాత్రమే యున్నవి ఎన్నది సాజూ కైనవి 5 సంవత్సరములు గ్యారంటీ!



వెస్టెండ్ వెంకటన్ డిజైన్ ఎవరరెడీ 9ట్ కేస్ రూ 19/- కరిగిలేని రౌండుగొల్డు రూ 23/- పెంబర్ పెకెండు రేడియం డయల్ రూ 27/- 15 జుయల్సు రేడియండయల్ (10సంగ్యారంటీ) రూ 39/- గ్రౌండ్ కేసు రూ 36/- ఫ్రాన్ కలము రూ 12/3

UNITED WATCH CO (AP)
Post Bag No 6715 Calcutta-7

ఆయుర్వేదాచార్య
శిష్టాసుబ్రహ్మణ్యశాస్త్రిగారి
పంచబాణ రసాయనము
(ఇంద్రియ బలమునకు దివ్యౌషధం)
10 రోజులకు 20 మాత్రలు రు 5-0-0
క్యాటలాగు పంపెదము
ఆంధ్ర రత్న ఆయుర్వేద నిలయము
బ్రాడీపేట గుంటూరు

లెప్పర్ క్యూర్

రిజిస్టర్డు

ఎప్పు, బొల్లి త్వరలోనే నివారణ

లక్ష్మీ అండ్ కో

హెడ్డాఫీసు - వాల్తేరు ఆర్.యస్. పోస్టు

రూపవాణి

ఫిల్ములలో "కంటిన్యూయిటీ"

ఫిల్ము నిర్మాణం బహు జటిలమైనది ఎన్నో కథ వ్రాసేటప్పుడు—దానిని షూటింగ్ కు ముందు స్క్రిప్టుగా తయారు చేసేటప్పుడు—షూటింగ్ జరిగేటప్పుడు—షాట్ చెయ్యబడిన ఫిల్మును లేబరేటరిలో డెవలప్ చేసి రషెస్ చూసేటప్పుడు—తప్పులుంటే రీ టేక్స్ తీసుకొనడాన్ని ఆ తర్వాత ప్రాసెసింగ్ కు, ఎడిటింగ్ కు—పరిశీలనగా చూసేవారికి ఇది ఎంత జటిలమైనదో వ్యక్తమౌతుంది

ఈ నిర్మాణ ఘట్టాలలో వేర్వేరుశాఖలున్నాయి ఒకటి సెట్టింగులు—మరొకటి మౌల్డింగులు—వేరొకటి కాస్ట్యూమ్స్ (వేషాలకు కావలసిన దుస్తులు) మరొకటి ప్రోపర్టీ—అంటే నటీనటులు ఉపయోగించే వస్తు పరికరాలు జాగ్రత చేసేశాఖ ఇంకొకటి మేకప్ వేరొకటి ఎడిటింగ్ తమురి సంగీతం ఇలాగే ఎన్నో శాఖలు—వాటి నిర్వాహకు దర్శకులు—సహాయదర్శకులు వుంటారు

వీరి పేర్లన్నీ మనం తరచుగా చిత్రాలలోని క్రెడిట్ టైటిల్సులో చూస్తూనే వుంటాం.

ఈ విధంగా చిత్రనిర్మాణంలో ముఖ్యమైన విభాగాలలో మరొకటి వుంది అది కంటిన్యూయిటీ"

కంటిన్యూయిటీ అంటే—ఒక దృశ్యానికి—ఆ తరవాత దృశ్యానికి కథాక్రమంలో—సంభాషణలలో—వేషధారణలో—కట్టుబొట్టు మొదలైన వాటలో క్రమం చెడి, రసాభాస కాకుండా చూడడం.

బ్రిటన్ లోను, హాలీవుడ్ లోను ఈ "కంటిన్యూయిటీని చూస్తూ వుండడానికి యువతులు నియమించబడుతారు వీరిని కంటిన్యూయిటీ గరల్స్" అంటారు

మనదేశంలో తరుచుగా, సర్వసాధారణంగా సహాయ దర్శకుడే దీనికి బాధ్యత వహించవలసి వుంటుంది కనక వీరిని కంటిన్యూయిటీ' అసిస్టెంట్లు అని అనవచ్చు

అయితే వీరి బాధ్యత మాత్రం అపారం ప్రతి దృశ్యాన్ని జాగ్రతగా పరిశీలిస్తూ—ఆ దృశ్య విశేషాలను డైరీలో నోట్" చేసుకొంటూ—ఒక సెట్ మీద అలంకరణ ఏ విధంగా వుందో—అదే సెట్ మీద మళ్ళీ షూటింగ్ జరిగేటప్పుడు ఆ అలంకరణ మారకుండా—వేషధారణలో తప్పులు జరగకుండా—క్రమం చెడకుండా చూస్తు వుండడం సులభమైన పనికాదు

బ్రిటన్ లోని పైన్ వుడ్ స్టుడియోస్ లో మిస్ కోలీ పలిస్ అనే యువతి 'కంటిన్యూయిటీ గరల్ గా ఎన్నో చిత్రాలలో పనిచేసి పేరుప్రఖ్యాతులు సంపాదించుకొంది

ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలాన "ఉమెన్స్ సర్వీస్"లో పనిచేసిన మిస్ విల్లిస్ సైన్యం నుంచి తగ్గించబడిన తర్వాత ఒక ఫిలిం కంపెనీలో కార్యదర్శినిగా చేరింది

మూడునెలలపాటు కార్యదర్శినిగా పనిచేసిన పిమ్మట ఆమె "అసిస్టెంట్ కంటిన్యూయిటీ గరల్ 'గా వాటుగు చిత్రాలలో పనిచేసింది

తరువాత "బోయర్ యుద్ధానంతరం జరిగిన ఒక కథతో తయారు చెయ్యబడిన సౌత్ ఆఫ్రికన్ స్టోరీ' అనే చిత్రానికి తాను స్వయంగా 'కంటిన్యూయిటీ గరల్ 'గా పనిచేసింది

కొన్నివందలమంది "ఎక్ స్ట్రా)లు"—చిరవేషధారులు నటించిన ఈ చిత్రంలో కంటిన్యూయిటీ చూచేవరికి "తల ప్రాణంతోకకు" వచ్చిందని చెప్పింది

'కంటిన్యూయిటీ గరల్" బాధ్యతను ఆమె ఈ విధంగా వివరించింది:

మనచిత్రం తయారు చెయ్యడానికి ముందు దర్శకుడు, నిర్మాత, టెక్నీషియనులు జరిపే స్క్రిప్టు' సమావేశంలో పాల్గొని "నోట్స్' తీసుకొంటుంది తరువాత సెట్టింగుల ప్లానులను చూస్తుంది వాటి విషయమై ఆర్ట్ డైరెక్టర్ తో సంప్రతిస్తుంది తదనంతరం కాస్ట్యూమ్స్ శాఖాధికారితో సమాలోచనలు జరుపుతుంది

కాస్ట్యూమ్స్ శాఖనే వార్డ్ రోబ్ డిపార్టుమెంట్ అని కూడా పేర్కొంటారు

'సౌత్ ఆఫ్రికా స్టోరీ' చిత్రానికి రాబర్ట్ వెస్టర్బీ స్క్రిప్టు వ్రాశారు. దేహాలిలోను, జోహన్స్ బర్గ్ దగ్గరగా వున్న రెగ్స్ బర్గ్ రాక్స్ లోను ఈ చిత్రానికి సంబంధించిన ప్రధాన దృశ్యాలు తీయబడినవి

ఈ చిత్రంలోని నటీనటులు కొందరు బ్రిటన్ నుంచి దక్షిణాఫ్రికాలో బంగారు గనులు కల దెర్కాన్సు డార్ప్ కు గొనిపోబడినారు.

గ్రాహామ్స్ టౌన్ పరిసరప్రాంతంలో 'లొకేషన్' (షూటింగు స్థలం) ఏర్పాటు చెయ్యబడింది ఈ స్థలం చేరుకొనడానికి రోజుకు ఇరవైమంది రెండు గంటల ప్రయాణం చెయ్యవలసి వచ్చేది.

సూర్యుడు మధ్యాహ్నం 2 1/2 గంటలకే పశ్చిమాన వాలిన ఎడల నటీనటులు మధ్యాహ్నానికి పూర్వమే ఫిలిం షూటింగ్ పూర్తిచేసుకోవలసివుండేది

దానివల్లనే చిత్రంలో ఎక్కడో విషమైన విభాగంలో మొదటి ఆశ్చర్యకరంగా అనేక సాహసాల నెరపు హాంగు సాగించే ప్రయాణానికి సంబంధించిన సౌత్ ఆఫ్రికన్ స్టోరీ చిత్రంలో డెన్నిస్ ప్రయిస్, జాక్ హాకింగ్స్ వెర్నాన్ లీయు ప్రధాన పాత్రలు ధరించారు.

ఈ చిత్రానికి డెవిడ్ మెక్ నాల్ దర్శకుడు షూటింగ్ ప్రారంభమైన మొదటిరోజులు మిస్ విలిస్ కెమెరాకు దగ్గరగా ఒక ముఖ్యమైన వేమమని కూర్చుంది స్క్రిప్టు ప్రతిని నోట్సు ను చేతి పట్టుకొని నోట్సు వ్రాసుకొనేది

ఒక దృశ్యంలో డోజిని చేత ధరించిన నటుడు దాని తరువాత దృశ్యంలో మంకసులతో ధరించవలసి వచ్చింది

అంతకుముందుకోజున ఒక దృశ్యంలో చేతిలో రాబర్టు చేతిలో వున్న పటీ—మరునాటి ఆ దృశ్యంలో హ్యాండ్ బాగ్ ను మరచిపోవచ్చు

ఒక దృశ్యంలో ఒకచోట వున్న కుర్చీ—మరునాటి దృశ్యంలో చోటు మారితే—అసందర్భంగా కనిపిస్తుంది ఇటువంటి పొరపాట్లు ఏవి జరగనంత బాగా కంటిన్యూయిటీ అలర్టుగా గాపాడుతూ

ఇటువంటి పొరపాటు జరగకుండా అవసరమంతా వుండవలసిగాక—ఈ అసిస్టెంటు ఏ రోజున షూటింగ్ జరిగితే ఆనాటి షూటింగ్ వివరాలను—ప్రతి 'షాట్' తీయబడిన టైము ను—ఏమేమి జరిగినదీ 'కంటిన్యూయిటీ షీట్స్ లోను తన డైరీలోను నోట్ చేసుకొంటూ వుండాలి

ఏ దృశ్యం షూటింగ్ నిలిచిపోయినది ఏ దృశ్యంలో ఏ నటీనటులు ఏ పొజిషన్ లో వున్నది, ఆ దృశ్యంలో రికార్డయిన సంభాషణలు సహా తీరిక సమయాలలో నోట్ చేసుకోవాలి

బ్రిటిష్ హాలీవుడ్ స్టుడియోలలోని కంటిన్యూయిటీ గరల్స్ ఈ వివరాలను మూడేసి కాపీలుగా తయారు చేసి టైపు చేస్తారు

రంగయ్య ఈ సీక్వెన్స్ లో కూర్చు ఎడమ వైపుగా నిలబడ్డాడు నెత్తిన టోపీ లేదు షర్టు పై గుండీ పెట్టలేదు కాళ్లకు ఆకు చెప్పులు మాత్రమే ఉన్నాయి—సుశీల రంగయ్యకు కుడి చేతి పైపున—కుర్చీకి ఆనుకొని నిలబడి వుంది తెలిపిరి, వాయిల్ జాకెట్ ధరించింది కుర్చీ ముందు—టేబిల్ పై నవేస్ వుంది—అందులో మందార పువ్వులున్నాయి"—ఈ విధంగా వుంటుంది కంటిన్యూయిటీ షీట్స్ లో.

ఔట్ డోర్ షూటింగ్ లో తయారైన దృశ్యం తృప్తికరంగా లేకపోతే స్టుడియోలోనే అదే దృశ్యం సెట్టింగులు ఏర్పాటుచేసి రీటేక్" తీస్తారు ఔట్ డోర్ దృశ్యం ఫోటోగ్రాఫ్ లను బట్టే గాక—కంటిన్యూయిటీ షీట్ వివరాలు, కంటిన్యూయిటీ అసిస్టెంట్ తో సంప్రతింపులుకూడా ఈ రీటేక్ సందర్భాన నిర్మాతలు వినియోగించుకొంటూ వుంటారు

కంటిన్యూయిటీలో పొరపాట్లు ప్రేక్షకుల అపహాస్యానికి, రసాభాసకు అవకాశమిస్తాయి

మన భారతీయ చిత్రాలలో కంటిన్యూయిటీపట్ల శ్రద్ధవహించని సందర్భాలు అనేకాలు

ఒక నటి లేక నటుడు వర్షంలో తడిసిముద్దయి నాలుగడుగులు వెయ్యకుండానే ఆరిపోయిన దుస్తులలో ఎక్కుణ్ణుంచో ఆకాశం మీదినుంచి ఊడిపడ్డ దువ్వెన్నతో నున్నగా తలదువ్వుకొని కనిపిస్తాడు

ఇక సాంఘిక చిత్రాలలోని గడియారాల దృశ్యాలలో జరిగే పొరపాటు మితేలేదు ఒక దృశ్యంలో 12-15 చూపే గడియారం తరవాత దృశ్యానికి రెండు, మూడు నిమిషాలకంటె ఎక్కువపట్టని పరిస్థితిలో పావుగంట—లేక అరగంట తేడా చూపుతుంది

వేషధారణలో కూడా అంతే భక్త ప్రహ్లాదలో జి వరలక్ష్మి ప్రహ్లాదుడు వేషంలో పూజామందిరానికి వెళ్లేటప్పుడు ధరించిన అంగీ—మందిరం చేరేసరికి నల్లనిరంగు ధరిస్తుంది

'జీవితం' చిత్రంలో వైజయంతిమాల పావురాలను పట్టుకొని పాటపాడినప్పుడు కూడా ఆమె దుస్తులు అసహజంగా మారిపోతాయి

అదే చిత్రంలో అరవ పుస్తకం చదివి తెలుగు పుస్తకాన్ని రామచంద్రన్ పైకి గిరవాటువేస్తుంది పుస్తకం తెలుగు కూడా మారిపోతుంది

మొదటిరాత్రి" చిత్రంలో దాను మామతో తగువుపడి ఇల్లు విడిచిపోయిన మంజు మెట్టువున్న ఒక గట్టు దగ్గరకువచ్చి—దానుకొనహా ఇంటికి వచ్చిన దారిని దక్షిణంగా వెళ్ళడానికిబదులు—ఉత్తరదిశగా వెళ్ళినట్లు చూపిస్తారు

జెమినివారి 'అపూర్వసహోదరులు"చిత్రంలో తమ్ముడి కుడిదెబ్బమీద కత్తితో పొడిస్తే నాటకం చూసివచ్చే అన్న 'అమ్మో' అని ఎడంచెయ్యి పట్టుకొంటాడు.

ఇటువంటి పొరపాట్లు చిత్రం రసవిద్ధి భంగం కలిగిస్తాయి కనక జాగ్రతవహించడం ఎంతైనా అవసరం. (కానరైన్ పాల్వ్యాసం ఆధారంగా)

—రాధాకృష్ణ.

చిత్రజగతి

ఎ వి ఎమ్ ప్రొడక్షన్స్ వారు ... చిత్రాన్ని ... నిర్మించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు శ్రీరామ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తారు

* * *

మెహబూబ్ నిర్మిస్తున్న ఎంచరంగుల చిత్రం "ఆన్ "ను తమిళంలో భాషాంతరీకరణ చెయు టకు సన్నాహాలు జరుగుతున్నట్లు తెలుస్తున్నది

* * *

నేషనల్ పిక్చర్స్ వారు ఏ వి ఎమ్ స్టూడియోలో ఎరశక్తి అనే చిత్రాన్ని తెలుగు తమిళ భాషలలో నిర్మిస్తున్నారు జూనియర్ శ్రీరంజని, కొత్తనార శివాజి గణేష్ ప్రధాన భూమికలు నిర్వహిస్తున్న ఈ చిత్రానికి కృష్ణన్ పంజు దర్శకత్వం వహిస్తున్నారు

"నిరోష్"

ఫిల్ముస్తాన్ వారి కొత్త హిందీ చిత్రం "నిర్దోష్" క్రిందటి శుక్రవారం నుంచి మద్రాస్ అశోక్ టాకీసులో ప్రదర్శించబడుతున్నది రేహానా ఇస్రైప్ ష్యామ్, కె ఎన్ సింగ్ మున్నగువారు నటించిన ఈ చిత్రానికి నజామ్ నక్వి దర్శకుడు

ఏక్ థీ లడ్కీ

ప్రొడ్యూసర్ డైరెక్టర్ రూప్ కె షోరి నిర్మించిన ఏక్ థీ లడ్కీ" చిత్రం మదరాసులోని కృష్ణా టాకీస్ కాసినో థియేటర్ లలో ప్రదర్శించబడుతున్నది

ఈ చిత్రంలో మీనా, మోతిలాల్ ప్రధాన భూమికలు నిర్వహించారు

మీనా బాగాపాడింది మోతీలాల్ అభినయాన్ని గురించి ప్రత్యేకించి చెప్పనక్కరలేదు కాశ్మీర రమణీయ ప్రకృతి దృశ్యాలు చిత్రానికి మరింత వన్నె తెచ్చినవి

షేక్స్ పియర్ నాటకాలు

ఇండియాలో ప్రదర్శనా లివ్వడానికి ఒక బ్రిటిష్ కంపెనీ వస్తున్నదట

లండన్, అక్టోబర్ 12—

షేక్స్ పియర్ రచించిన నాటకాలను ఇండియా పాకిస్తాన్ లలో మొత్తం 16 నగరాలలో ప్రదర్శించే నిమిత్తం ఒక చిన్న బ్రిటిష్ నాటక సంఘం నవంబర్ నాలుగవ తేదీకి న్యూ ఢిల్లీ చేరుతున్నది

ఈ సంఘం ఓం ప్రథమంగా నవంబర్ ఎనిమిదవతేదీని న్యూఢిల్లీలో నాటక ప్రదర్శనలను ప్రారంభిస్తుంది అక్కడ వారంరోజులు ప్రదర్శనాలిచ్చిన పిమ్మట క్రమంగా ఆగ్రా కాన్పూర్, అలహాబాద్, లక్నో, కలకత్తా ఢాకా (తూర్పు పాకిస్తాన్), మద్రాసు హైదరాబాద్ నాగపూర్, బొంబాయి పూనా, కరాచి, లాహోర్, రావల్పిండి పెషావర్ నగరాలకు కూడా వెళ్ళి, షేక్స్ పియర్ నాటకాలను ప్రదర్శిస్తుంది.

గాంధిజి లేఖలు

సినిమా తీస్తారట

అహమ్మదాబాదు, అక్టోబర్ 11—

జనరల్ స్మట్స్ ను కౌంట్ లియో టాల్ స్టాయ్ కి గాంధీజీ స్వదస్తూరీని వ్రాసిన లేఖలను ఒక విపులు అమెరికానుంచి తనతో తీసుకువచ్చిన మైక్రోఫిలిం మిషీన్ సహాయంతో ఫిలిమ్ తీయడానికి సన్నాహాలు జరుగుతున్నవి

ఎందుకోనమని సబర్మతీ హరిజన ఆశ్రమంలో ఆయిపెటెలో దాచి ఉంచిన ఈ ఉత్తరాలు ఢిల్లీకి తీసుకు వెళ్ళబడినవి

దక్షిణాఫ్రికాలో వున్ననాటినుంచి గాంధీజీ వ్రాసిన ఉత్తరాల ప్రతులన్నీ సేవాగ్రాంలో సబర్మతి ఆశ్రమంలో భద్రంగా కాపాడబడుతున్నవి

ఈ ఉత్తరాలు, తదితర సాధనసామగ్రి ఆధారంగా శ్రీ ప్యారీలాల్ గాంధీజీ జీవిత చరిత్రను రచిస్తున్నందున సేవాగ్రాంలో భద్రపరచబడిన గాంధీజీ లేఖలు వెంటనే ఫిలిమ్ తీయబడతవని తెలుస్తున్నది

రీసెర్చి లేబరేటరిలు

ఆధునిక పరిశ్రమలకు సహాయ పడడానికి దేశంలో ఏర్పాటుచెయ్యబడిన పరిశోధనాలయాలను గురించి ఇండియా ప్రభుత్వపు ఫిలిమ్స్ డివిజన్ వారు తయారుచేసిన రిసెర్చి ఎయిడ్స్, ఇండస్ట్రీ అనేపేరు చిత్రం నిన్నటినుంచి దేశం అంతట ప్రదర్శించబడుతున్నది ఢిల్లీలోని నేషనల్ ఫిజికల్ లేబరెటరి రోడ్ రిసెర్చి ఇన్ స్టిట్యూట్, లక్నోలోని మైనింగ్ రిసెర్చి ఇన్ స్టిట్యూట్ ధనబాద్ లోని నేషనల్ ఫ్యూయెల్ రిసెర్చి ఇన్ స్టిట్యూట్, జంషెడ్ పూర్ లోని నేషనల్ మెటలర్జికల్ లేబరెటరి మున్నగువాటిని గురించి ఈ చిత్రం వివరిస్తుంది.

లక్నోలో పసిఫిక్ వ్యవహారాలసంస్థ సభ

ఇటీవల జరిగిన పసిఫిక్ లక్నోలో ప్రారంభించిన పసిఫిక్ వ్యవహారాల సంస్థ సమావేశ దృశ్యాలతో ఇండియన్ న్యూస్ రివ్యూ ఒక షార్ట్ చిత్రాన్ని విడుదల చేసింది ... మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లి సమావేశ దృశ్యాలు కూడా దీనిలో వున్నవి

డాక్టర్ బి. వి. కేస్కర్ కు శ్రీ బి. ఎ. రావు విందు

న్యూయార్క్, అక్టోబర్ 13—

ఇండియా ఉప విదేశాంగ మంత్రి డాక్టర్ బి వి కేస్కర్ గౌరవార్థం మిత్రరాజ్య సమితిలో ఇండియా ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ బి ఎన్ రావు నిన్నరాత్రి చేసిన విందుకు మిత్రరాజ్య సమితిలోని ప్రతినిధులంతా హాజరైనారు

... బ్రిటిష్ ప్రతినిధి ... పాకిస్తాన్ విదేశాంగమంత్రి జఫ్రుల్లాఖాన్ కూడా కలరు

"సోవియట్ భూమి"

సచిత్ర తెలుగుపక్ష పత్రిక

మద్రాసు, అక్టోబర్ 9—

ఇండియాలో టాస్ ఏజన్సీ ప్రతినిధివే ఇంగ్లీషులో ప్రచురించబడుతున్న సోవియట్ లాండ్ పత్రికకు అనుగుణంగా 'సోవియట్ భూమి' అనేపేరుతో అక్టోబర్ ఒకటవతేదీన వెలువడిన ... మా కార్యాలయానికి అందింది ప్రతి 20 తేదీలలో ఈ పత్రిక ప్రచురించబడుతుంది

సోవియట్ ప్రజల జీవితాన్ని సమగ్రంగా చిత్రిస్తున్న (1) సోవియట్ దేశం వివిధ జాతుల సౌభాగ్యం (2) వెనుకబడ్డ జాతులు అపార ... (3) ... నిర్మాతలు ... (4) ... వ్యవసాయ క్షేత్రంలో ... అనే ... వ్యాసాలు ఈ సంచికలో వున్నవి

దీనికి సంవత్సరం చందా ... మూడు రూపాయలు ... వివరాలకు ... కానింగ్ రోడ్, ...

... కార్యాలయానికి వచ్చి ... వ్రాయవలసినదిగా ...

అస్సాంలో కమ్యూనిస్టుల కుట్ర మొగ్గలోనే త్రుంచివేత

—ఇంతవరకు 336 మంది అరెస్టు

శివసాగర్, అక్టోబర్ 12—

శివసాగర్ సబ్ డివిజన్ లో రెవెల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ దౌర్జన్యవాదుల యుద్ధకాలాన్ని అణచివేయడానికి పూనుకున్న అస్సాం, పోలీసులు, అస్సాం రైఫిల్సు దళంవారు 18 రోజులుగా 336 మందిని అరెస్టు చేశారని, రెండు ఐదొ బెటాలియనులు, రెండు రైఫిల్సును, 163 తోటాలను స్వాధీనపరచుకున్నారని తెలుస్తున్నది అరెస్టు చెయబడినవారిలో రెవెల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ నాయకులు భగేన్ బర్బరువా, 25 మంది బాలికలు కలరు భగేన్ బర్బరువా ప్రముఖుడైన 32 ఏండ్ల యువకుడు. కళాశాలలో శిక్షణపొందినవాడు.

బర్బరువా తన యితర సహచరులతో ఒక అడవిలో నుండగా 18వ తేది సాయంకాలం పోలీసులు కనుగొనబడుచున్నారు

రెవెల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీవారు వదిమందిని ఖూనిచేసి దాదాపు రెండులక్షల ఆస్తిని దోపిడీ చేయగా, ఆగస్టు 4వ తేదీనుంచి పోలీసు దర్యాప్తు ప్రారంభమైనవి లూటీ చేయబడిన రెండు లక్షలరూపాయలలో అరవైవేల ఆస్తి ఇదివరకే తమకు దొరుకుబడిందని, ప్రముఖ రెవెల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ నాయకులందరిని అరెస్టు చేశామని పోలీసులు అంటున్నారు

అస్సాంలో తెలంగాణా" స్థాపనకు వీరందరు పూనుకున్నారని పోలీసులు అంటున్నారు

శివసాగర్ సబ్ డివిజను వెళ్లకున్న రోజ్లను పంతెలలను పోలీసులు అస్సాం రైఫిల్సు దళం వారు కాపలా కాస్తున్నారు అనుమాన మున్న ఎందరను మనుష్యులను తనిఖీ చేస్తున్నారు

రెవెల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీలో చీలికలు బయలుదేరాయని ఒక పక్షంవారు దౌర్జన్య వాదాన్ని బలపరిస్తే మరొక పక్షంవారు దౌర్జన్యాన్ని ఖండించలేదని ప్రముఖ నాయకులను అరెస్టుచేసి దర్యాప్తుచేసిన పోలీసు అధికారులు తెలుపుతున్నారు

అరెస్టుకాని మరికొందరు చిన్న చిన్న ముఠాలుగా పారిపోయారని, వారిని సంపూర్ణ లేక అరెస్టు చేయడం సాధ్యం కాదని పోలీసు అధికారుల అంటున్నారు

ఈ విధంగా నిన్న దిబ్రూగర్ జిల్లాలోని ఒక గ్రామంలో జరిగిన ఒక సంఘటనలో ఒక పోలీసు సబిన్ స్పెక్టర్ కాల్చి చంపబడ్డాడు.

అక్కడికి అదనపు పోలీసు దళాలు పంపబడ్డాయి పోలీసులు కొన్ని ఇండ్లను ముట్టడిచేసి వున్నారు

శివసాగర్ సబ్ డివిజన్ లోని నాలుగు లక్షల ప్రజలకు క్రమంగా భయం తొలగి విశ్వాసం చేకూరుతున్నది

దౌర్జన్యవాదులను అణచివేయుటలో ప్రజలు తోడ్పడుతున్నారు

గౌహతికి 55 మైళ్లలో వున్న బెర్ నోకర్ లో శ్రీ గురురాం ఎర్మన్ అనే కాంగ్రెస్ వాది నిన్నరాత్రి కాల్చి చంపబడ్డాడు ఆయన వయస్సు 30 సంవత్సరాలు హంతకులు రెవెల్యూషనరి కమ్యూనిస్టు పార్టి సభ్యులని అనుమానించబడుతున్నారు కాని ఇంకను ఎవరూ పట్టుబడలేదు

ప్రభుత్వోద్యోగుల దుస్తులు

మద్రాసు అక్టోబర్ 13—

మద్రాసు హైకోర్టులో పనిచేసే క్రింది ఉద్యోగుల వేషధారణ విషయంలో లోగడ చేయబడ్డ కొన్ని నిబంధనలను గురించి నేడు కౌన్సిల్ సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ, హైకోర్టు వుత్తర్వు ప్రతిని తాము పరిశీలించామని అటువంటి వుత్తర్వు దేనిని ప్రభుత్వం చెయ్యదలచలేదని శ్రీ మాధవమీనన్ ప్రకటించారు

ప్రభుత్వోద్యోగులు తమ యిష్టంవచ్చినవిధంగా వేషధారణను చెయ్యవచ్చునని 1937 లోనే ప్రభుత్వం ప్రకటించిందని జ్ఞాపకం చేస్తూ మహ్మదీయులకు తగినరీతిగామాత్రంవారు వేషాల్నిధరించాలని ఆయన అన్నారు అంతేగాని పలానారీతిగా మాత్రమే వస్త్రాలను ధరించాలని తమ ఉద్యోగులను ప్రభుత్వం నిర్బంధించదన్నారు

బ్రిటన్, ఫ్రాన్సులతో నేపాల్ ఒడంబడికలు

న్యూ ఢిల్లీ అక్టోబర్ 13—

సెప్టెంబరు 22 వ తేదీన ఖాట్మండూలో దాని లెజిస్లేటివ్ అసెంబ్లి సమావేశానికి ప్రారంభోత్సవము జరుపుతూ బ్రిటన్, ఫ్రాన్సులతో ఒడంబడికలు చేసుకొనేందుకై రాయబారాలు జరుగుతున్నవని నేపాల్ యువరాజా వెల్లడించారు

చెన్నపురి

మద్రాసు అక్టోబర్ 13—

చెన్నపట్నంలో సెకెండ్ సెంగలమకు ప్రత్యక్షంగా సాక్ష్యానికి కెన్సుమ్డ్రాంది పోలీసులు ప్రత్యేకమైన ఏర్పాట్లుచేశారు నేడే మునుగేశన్, బాబూ అనే ఇద్దరిని అరెస్టుచేసి మూడు పైకిళ్ళుపట్టుకొన్నట్లు తెలుస్తున్నది.

• • •

ప్రఖ్యాతం ఇండియాలో పర్యటిస్తున్న బ్రిటిష్ సేన వైద్య శాస్త్రజ్ఞుడు అక్టోబర్ 19 వ తేదీని మద్రాసు రానున్నారు 20 వ తేదీని వారికి పౌరసన్మాన చేయబడుతుంది

• • •

ఇండియా ప్రభుత్వంలో పోర్టు ఫోలియోలేని మంత్రి శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారి ఢిల్లీనుంచి విమానంలో అక్టోబర్ 19 వ తేదీని చెన్నపురి రానున్నారు అక్టోబర్ 20 వ తేదీని తిరుపతి సందర్శించి మరునాడు బెంగుళూరుకు బయలుదేరి వెళతారు 24 ఉదయం చెన్నపట్నానికి తిరిగివస్తారు ఆ రోజు 3 పై యం సి ఏ బాలమందిరం సందర్శిస్తారు సాయంకాలం హైకోర్టులో శ్రీ కె పి లక్ష్మణరావుగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు మరునాడు తిరువాయూర్ లో బిమ్మో కార్మికసంఘం నూతన భవనానికి ప్రారంభోత్సవం చేస్తారు, 26 ఉదయం ఢిల్లీకి తిరిగి వెళతారు

ఆంధ్ర మహిళాసభలో దసరా ఉత్సవాలు

మద్రాసు అక్టోబర్ 14—

వచ్చే బుధ, గురు శుక్రవారాలలో మైలాపూర్ (చెన్నపురి) లోని ఆంధ్రమహిళాసభలో దిగువ కార్యక్రమం ప్రకారం దసరా ఉత్సవాలు జరుగబడుతవి

ప్రతిరోజు ఉదయం 8 30 నుంచి 10-30 వరకు బొమ్మలకొలువు పేరంటము, దేవీపూజ. సాయంత్రం 5 30 నుంచి వినోద కార్యక్రమాలు. బుధవారం సాయంత్రం 5-30 గంటలకు పద్మ రాండ్రచే కృష్ణతులాభారం నాటక ప్రదర్శనం గురువారం సాయంత్రం 5-30 గంటలకు సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, ఇంటర్ మీడియేట్ విద్యార్థినులచే నాటక ప్రదర్శన పోటీలు. శుక్రవారం నాడు 5-30 గంటలకు ఇంగ్లీషు, హిందీ ఆమిక విద్యార్థినులచే నాటకప్రదర్శనాలు. కళాశాల విద్యార్థినులచే నృత్యగాన ప్రదర్శనాలు. బహుమతుల సమర్పణ సభ్యురాండ్రకు, విద్యార్థినులకు వేర్వేరుగా ఆటలపోటీలు; హిందీ, తెలుగు భాషలలో సభ్యురాండ్రకు, విద్యార్థినులకు కలిపి వక్తృత్వపు పోటీలు, సంగీతపు పోటీలు యీ మూడురోజులకు ముందుగనే జరుపబడుతవి. వాటిలలో పాల్గొనదలచినవారు తక్షణం సభకు వచ్చి వివరములు తెలిసికొని తమ పేర్లను పోటీలపట్టీలో చేర్పించుకొనవలసిందని మహిళాసభ కార్యదర్శినులు శ్రీమతి జమునాబాయి, శ్రీమతి దర్భమంటమ్మగారలు కోరుతున్నారు

క్రొత్త రెక్సోనా సబ్బు!

★ క్రొత్త ధర, ఇదివరకుకంటె తక్కువ
★ క్రొత్త ఆకారము, ఇదివరకుకంటె మేలైనది
★ ఆనందకరమైన పరిమళము

రెక్సోనాలోని కేడిల్ ముఖమును స్వచ్ఛముగను, మృదువుగను మరియు అందముగను చేయును

రెక్సోనామాత్రమే కేడిల్ తోగూడిన సబ్బు

RP 65-206 TL

హెరాంబ ప్రింటింగు ప్రెస్సు

పేరు, అడ్రెసులు, పుస్తక రాలు, లేబిల్సు ప్రోగ్రాములు దీని సహాయంతో అందంగా అచ్చువేసుకొనవచ్చును ప్రతి ఇంటిలో వుండవలెను ఖరీదు నెం 1 రు 1-8-0లు నెం 2 రు 2-0-0 లు శ్రేష్ఠమైనది 3-0-0 స్పెషల్ రు 5-0-0 లు, ప్యాకింగు పోస్టేజి 14అణాలు



స్విస్ మేడ్ జ్యూయల్సుగల చేతి గడియారాలు. 10 సంవత్సరాల గ్యారంటీ, క్రోమియమ్ కేస్ 5 జ్యూవెల్సు 16/-, ఇంపీరియల్ రు 17/-. సెంటర్ సెకెండ్ రు 19/- లేడీస్ సైజ్ రు 23/- రెక్టాంగ్యులర్ షేప్ 7 జ్యూవెల్సు రు 26/- శ్రేష్ఠమైనది రు 28/- 10 సం గ్యారంటీ, రోల్డుగోల్డు 7 జ్యూవెల్సు రు 30/- శ్రేష్ఠమైనది రు 38/- 15 జ్యూవెల్సు రు 40/- అలారమ్ టైంపీస్ రు 10/- ప్యాకింగ్, పోస్టేజి అణా 14

IMPERIAL WATCH CO (P)
Post Box No 1220 Calcutta 5

ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన

రతిక్రీడయందు పాటిలేని ఆనందమిచ్చును పటుచెడిపోయిన వీర్యము గట్టిపరచును విరాళచెందిన వృద్ధులయందు శక్తి ఉత్సాహము నిచ్చును డబ్బా వెల రు 2-8-0

మ ద న మ ం జ రి ఫా ర్మ సీ
184 చైనాబజారురోడ్డు మద్రాసు
బెజవాడ-శ్రీనివాస మెడికల్ హాల్సు పాతర్రోడ్డు
రాజమండ్రి-ఈశ్వరదాస్ అండ్ కో, మెయిన్ రోడ్డు
నెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ ట్రంకురోడ్డు

సి ని మా న టు లు!

మీరు చలన చిత్రములో నటించి నెలకు 100 మొదలు 1000 వరకు సంపాదించదలచిన మాకు వ్రాయుము ఎక్కువ చదువులేకున్నను అనుభవము, వాక్యములు ఎరిగియుండ లేకున్నను పరవాలేదు స్త్రీలు, పురుషులు వ్రాయవచ్చు
ఇంగ్లీషులో వ్రాయండి
డైరెక్టరు

BOMBAY FILM SERVICE,
(A.P.M) Box No 5, Jullunder City

రు. 300/- మొదలు రు. 500/- సంపాదించ వలెనంటే వివరములకు వ్రాయండి. మీ విరామసమయాల్లో పని చేసి నెలకు రు 300/- మొదలు 500/- వరకు సంపాదించవచ్చును.

SWISS WATCH SUPPLIERS
(A.P.M.) Putlighar, AMRITSAR.

కావలెను

అమెరికా ఫౌంటెన్ కలాలు నెలకు రు 800/- మొదలు 800/- వరకు పీకము లేక కమీషన్ పద్ధతిపై విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. పంపిల్సుకు ఉచిత ఏజెన్సీ షరతులకు వ్రాయండి.

ROYAL COPPORATION (A M)
Qutab Road DELHI

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను విరహాయమైన ఋతు ప్రవర్తిని (గవర్నమెంటు రిజిస్టర్డు) సేవించినచో ఒక్క రోజులో తిరిగి యథాప్రకారము మొదలు పెట్టును రు 5-0-0 సంతాన విరోధమునకు వర్తితి తాత్కాలిక ఉా 3. ఎల్లకాలము రూ 6-0-0 వి. పి అణాలు 14

(ఒరుబీజము) పిచ్చుకాయవాపు, బూరుకాలు ఒరు బీజము, వాతరోగము, వి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మోస్తరురుట, నొప్పి, వాపు శ్రీఘ్రమే పోవును. రు 3 లోనికి మందు రూ. 2

KAVIRAJ R N. CHAKRAVARTY (A M)
Bhowanipore CALCUTTA 25
స్టాకిస్టు:— మెస్సర్సు అప్పా అండ్ ఎంపెనీ, 286, నేతాజీ సుభాష్ చంద్రబోస్ రోడ్డు, మద్రాసు

మీకు కావలసింది పొందండి
లేదంటే బహుమానము రు 1000/-



ఏమి కోరుచున్నా. ఇక్కట్టులో నున్నా దుఃఖంలో వున్నా నరే భయం డబ్బు మరియు పోయిన వస్తువు రాబట్టు కొనేందుకు ఎరిషిల్లో వ్యాపార్యేందుకు. మీ కోరికలు చెల్లించుకొనుటకు, విరోధిని సాధించేందుకు, వెంటనే మా మాణిక్ ఉంగరానికి వ్రాయండి దీనికి మాంత్రిక శక్తులు కలవు విలువ రు 12/- 3 ఉంగరాలు రు 2/4/- ఉంగరం పనిచేయకుంటే రు 1,000/- బహుమానం

Shree Mahamuni Jyotish Ashram
A.R M Pu ll Carm, Amritsar

★ మహిళలకు కల్పవల్లి

ప్రసూతి—శిశుపోషణ రచయిత డాక్టర్ కొమర్రాజు అచ్చమాంబ వెల రు 2-8-0 దొరకు చోటు — కొమర్రాజు వినాయకరావు 22/180 రామచంద్రరావు రోడ్డు సూర్యారావుపేట బకింగ్ హాంపేట (పి ఒ) విజయవాడ

పాశ్చాత్య దేశాలతో పోల్చి చూచినప్పుడు, ప్రసూతి శాస్త్రానికి మన దేశంలో జరుగుతున్న ప్రచారం అతి స్వల్పం స్త్రీ ఎక్కువగా నివసిస్తున్న ఈ మన దేశంలో స్త్రీల ఆరోగ్యం గురించి, యోగక్షేమాలను గురించి శ్రద్ధాసక్తులు తీసికోక పోవడంలో ఆశ్చర్యం లేదు నారిని పోషిస్తున్న తండ్రులో, భరిస్తున్న భర్తలో శ్రద్ధతీసికోక పోవడమే కాదు—తమ విషయంలో తామే శ్రద్ధ వహించని చాలామంది భారతీయ మహిళలు, లోపల వున్న శరీర బాధలను గురించి బయటకు చెప్పకుండా మింగేస్తూ, లోలోపలనే కృంగి, కృశించి పోవడం వారికి పరిపాటి

మనదేశంలో 15 సంవత్సరాలనుండి 30 సంవత్సరాలలోపు వయస్సుగల స్త్రీలే ఎక్కువగా చనిపోతున్నారని, ప్రసూతిసమయంలో కలిగే ప్రమాదాలే ఇందుకు చాలావరకు కారణమనీ చెప్పబడుతున్నది ఇందుకు ప్రభుత్వం పూనుకొని విశేష సౌకర్యాలు కల్పించవలసినమాట వాస్తవమే విదేశాలలో—ముఖ్యంగా రష్యాలో ప్రభుత్వం తీసుకొనే శ్రద్ధాసక్తుల మూలంగానే ఇటువంటి ప్రమాదాలు చాలావరకు నివారించబడుతున్నాయి మన ప్రభుత్వం కూడా అనతికాలంలో ఈ విషయమై తగు కృషి జరుపగలదనడంలో సందేహంలేదు. కాని, ప్రజలు కూడా-ముఖ్యంగా స్త్రీలు ప్రసూతి శాస్త్రానికి సంబంధించిన వివిధ విషయాలను చక్కగా తెలిసికొని, తమ జాగ్రత్తలు తాము వహిన్నప్పుడు మాత్రమే ప్రభుత్వ కృషి కూడా ఫలిస్తుంది సాధారణంగా చాలామందికి చాలా చిన్న చిన్న విషయాలే తెలియక, నానా చిక్కులు పడుతూ వుంటారు ఉదాహరణకు— స్త్రీకి గర్భస్రావం అవుతుందనుకోండి అప్పుడామె చాలా బలహీనంగా వుంటుంది మామూలుగా ప్రసవించినప్పుడు కలిగే నీరసంకంటె ఈ స్రావాత్యం ఘటనవల్ల మరింత బలహీనత కలుగుతుంది

పైపెచ్చు, గర్భస్రావం జరిగిన తర్వాత, తిరిగి అదే క్రమంగా గర్భోత్పత్తి జరుగుతూ వుంటుంది కాని, దానిని దారణచేసే గర్భాశయానికివుండను అందువల్ల వెంటవెంటనే తిరిగి గర్భస్రావం జరుగుతూవుంటుంది ఈ బలహీనతను పోగొట్టి, తిరిగి ఆమెను యథాపూర్వ పరిస్థితి కల్పించడానికి తగిన పౌష్టికాహారం చెయ్యాలి ఈ విషయం తెలియక, తిని తిరుగుతున్నవారికిముందు లేమిబడి మెసలకుండా వుంటారు గర్భస్రావాలు తరుచు జరుగుతుంటే, ఏ ధాతు వైద్యులవద్దకో పరుగులిస్తారు

భారతీయ మహిళా జీవనాన్ని నరక కూపంగా మారుస్తున్న ఈ అజ్ఞానాన్ని పటాపంచలుచేసే పుస్తకంతో డాక్టర్ అచ్చమాంబగారు రచించిన ఈ చిన్న గ్రంథం పత్రికలో విశ్వాగలదనడంలో సందేహంలేదు. శాస్త్ర విజ్ఞానంతోపాటు డాక్టర్ వృత్తిలో తాము పొందిన అనుభవాన్ని కూడా వారు జోడించినందువల, ఈ పుస్తకం మరింత ప్రయోజనకరంగా తయారయింది. విషయ వివరణ విషయబోధ చిలకకు చెప్పినట్టుగా, మామూలుగా మాట్లాడుకొనే మాటలలో జరిగింది ఇంక సులభంగా అర్థంకావడానికి చాలా బొమ్మలను కూడా ముద్రించారు శిశుపోషణ విషయంలో ఇవ్వబడిన సలహాలు అమూల్యములు. స్త్రీలకు ఇటువంటి పుస్తకం ఒకటి కొని పెడితే చాలు — పురుషులు మహోపకారం చేసిన వారౌతారు.

నాస్తిక గీతాలు

నాస్తిక ప్రచురణాలయంవారి ప్రచురణ కుసుమం వెల 0-4-0. శ్రీ గుర్రాడ అప్పారావుగారు శ్రీ నార్ల వెంకటేశ్వరరావుగారు, శ్రీ శరత్ శ్రీ చిరంజీవి, శ్రీ బి వి నరసింహారావు మున్నగు వారి గీతాలు కొన్ని దీనిలో పొందుపరచబడినాయి సంఘంలో జరుగుతున్న అన్యాయాలను ఈ గీతాలు తూర్పారపడుతున్నాయి. విగ్రహారాధన వంటి మూఢవిశ్వాసాలను ఖండిస్తున్నాయి మానవుణ్ణి మానవుని నుంచి దూరంచేసే కృత్రిమ కుల మత విభేదాలను విరవిస్తున్నాయి; ప్రపంచంలో సౌహార్దం వెలివిరియాలనీ మానవకోటి సుఖించాలనీ విఖలలోకం వాసించాలనీ ఆశిస్తున్నాయి పవిత్రమైన ఈ ఆశయాలతో నాస్తికులే కాక ఆస్తికులు ఒజేయువారు కూడా పూర్తిగా ఏకీభవిస్తారనడంలో సందేహంలేదు కాని, వాటికి నాస్తికగీతాలని ఏల నామకరణం చేశారో ఈ శీర్షిక ఏవిధంగా సముచితమైనదో దురూహ్యంగా వున్నది

ఆస్తిక్యం గురించి మాత్రమే కాక, "ఆస్తిక్య" శబ్ద నిర్వచనంలోకూడా భిన్నాభిప్రాయా లున్నవి అలాగే నాస్తిక్యం గురించి 'నాస్తిక్య' శబ్ద నిర్వచనం గురించి కూడా అభిప్రాయభేదాలు వున్నవి పీరిక్కడ ఏ అర్థంలో "నాస్తిక" శబ్దం వుపయోగించారో తెలియదు 'నాస్తికత్వం' ఒక జీవిత విధానమని మాత్రం తొలియిబుకులో పేర్కొన్నారు

మొత్తంమీద నాస్తికవాద ప్రచారం నిమిత్తం ఈ ప్రచురణ జరిగిందని చెప్పుకోవచ్చు కాని కేవలం ప్రచారం జరిగినంత మాత్రంచేత ఏదో ఒక వాదాన్ని పొప్పుకొన్నంత మాత్రంచేత మన సమస్యలు తీరవు మతంమార్చుకొన్నంతమాత్రంచేతనే మేం కలుగుతుందనుకోడం అవివేకం కేలరిగి వాత పెట్టాలన్నట్టు, ఆయా సమస్యల లోగుట్టును మెరిగి తగు విధంగా, కార్యాచరణ దీక్షతో యెదుర్కొన్నప్పుడే అవి తీరిపోయి మానవాళి సుఖిస్తుంది

నాస్తికులకుకాని ఆస్తికులకుకాని సత్యదృష్టి ప్రధానం ఆధారం. దానిని విడనాడనంతవరకు ఆస్తికులైనా, నాస్తికులైనా వచ్చేలేదు ఇంతకూ ఈ గీతాలన్నీకూడా, నాస్తికుల మన్ననలనేకాక ఆస్తికుల ప్రశంసలనుకూడా పొందగలవనడంలో అతిశయోక్తి లేదు

ఆంధ్ర రైల్వేలు

రచయిత, వావిలాల గోపాలకృష్ణయ్య.

వల్లి శర్మ సూర్యదేవర సంజీవరాయుడు; ప్రధాన కార్యదర్శి ఆంధ్రదేశ రైలు ప్రయాణీకుల సంఘం, విజయవాడ

ఇండియా ప్రభుత్వం రైల్వేలను "జోనులు"గా విభజించడానికి ప్రయత్నిస్తున్న తరుణంలో ఆంధ్రదేశం అభివృద్ధికి ఈ విభజన ఏవిధంగా జరగాలో సూచిస్తూ ఆంధ్రదేశరైల్వే ప్రయాణీకుల సంఘం ప్రచురించిన పుస్తకం ఇది రైల్వేల పునర్వర్గీకరణను గురించి "విజయప్రభ", "ఆంధ్రప్రభ" ఆంధ్ర పత్రికల సంపాదకీయ వ్యాసాలు, ఆంధ్ర రైల్వేలను గురించి సోదాహరణంగా శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు రచించిన వ్యాసం ఈ గ్రంథంలో సంపుటీకరించబడినవి. ఆంధ్రలో రైలుమార్గాల పటంకూడా ఇందులో చేర్చబడింది.

"ఇంగ్లీషు భాష శాశ్వతంగా వుండాలి"

శ్రీ మున్షీ సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 12—

ఢిల్లీలోని బ్రిటిష్ కౌన్సిల్ ఏర్పాటుచేసిన ఇంగ్లీష్ పత్రికలు, పుస్తకాల ప్రదర్శనానికి నేడు ప్రారంభోత్సవం జరుపుతూ ఇండియాలో ఇంగ్లీష్ భాషను అలక్ష్యం చేయడం తగదని, జాతీయ భాషపైన, మాతృభాషపైన అందరివలెనే తనకు కూడా మక్కువ వున్నప్పటికీ ఇండియాను సర్వశక్తిసమన్వితం చేయడానికి ప్రపంచంతో ఇండియా సంబంధ బాంధవ్యాలను దృఢతరం చేయడానికి ఇండియాలో సర్వదా ఇంగ్లీషు వుండాలని తన అభిప్రాయమని ఆహారశాఖామంత్రి శ్రీ కె యం మున్షీ ఉద్ఘాటించారు.

విశ్వ విద్యాలయాలపై ఢిల్లీకి విశేషాధికారాలు

త్వరలో పార్లమెంటులో బిల్లు ప్రతిపాదన సంభవం

(మన విలేకరి)

అలహాబాద్, అక్టోబర్ 10—

విశ్వవిద్యాలయాలపై తనకు గల అధికారాలను మరింత పటుతరం చేసుకోవాలని ఇండియా ప్రభుత్వం వాంఛిస్తున్నదని, త్వరలో ఇందుకోసం పార్లమెంటులో ఒక బిల్లుకూడా ప్రతిపాదించ దలచిందని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

కొన్ని విశ్వవిద్యాలయాలు ఇటీవల అనర్హులకు కూడా డాక్టరేట్ మున్నగు గౌరవ బిరుదులు నివ్వడం మొదలైన విషయాలను ప్రభుత్వం గమనించి మంచిచెడ్డలులేనట్టు ప్రవర్తించే అధికారాలు వాటికి వుండగూడదని అభిప్రాయపడుతున్నది

జకార్తా, అక్టోబర్ 12—

ఇండొనీసియా-ఇండియాలకు మధ్య రేడియో టెలిఫోన్ ఏర్పాటు చేసిన తర్వాత తొలిసారిగా ప్రెసిడెంట్ సోకర్నో నిన్న ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను పిలిచి శుభాకాంక్షలను తెలిపారు.

ఈ టెలిఫోన్ సర్వీస్ ప్రారంభదశలో రోజుకు ఉదయం ఒక గంటసేపు పనిచేస్తూ వుంటుంది.

ఎంత ఉల్లాసము!

హమాము సబ్బుయొక్క అద్భుతమైన నురుగుతో మీ శరీరమును చురుకు గొలుపుకు వవన్నతి మూసెలు అధికముగా నున్నందున శరీరముమీది మాలిన్యమును తీసివేసి తళతళ మెరసేటట్లు చేయును. కమ్మని వాసనగల హమామునబ్బుతో స్నానానంతర ఉల్లాసము మిమ్ములను ఎంత చురుకుగా చేయును! ఈ సబ్బు ప్రతియొకరికి ప్రియమైన దనుటలో ఆశ్చర్యములేదు నేడే హమామును కొనుడు ప్రతి చోట దొరకును.

హ మా ము

ది టాటా ఆయిల్ మిల్స్ కం|| లి||
చిన్న పిల్లలు అన్నిచోట్ల దొరుకును

ఆంధ్రదేశంలో సభలు, సన్మానాలు



ఈ నెల 8, 9 తేదీలలో ఒంగోలులో ఆంధ్రరాష్ట్ర పోసల్ అండ్ టెలిగ్రాఫ్ వర్కర్స్ యూనియన్ మహాసభ జరిగినపుడు తీయబడిన ఫోటో

ఇటీవల ఆంధ్రదేశంలో జరిపిన పర్యటన సందర్భంలో డిప్యూటీమంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు గుంటూరు వచ్చినప్పుడు నగర పత్రికారచయితలు ఆయనకుచేసిన సన్మానం ఫోటో



కర్నూలుకో నిర్మింపబడనున్న గాంధి మెమోరియల్ హాస్టల్ శంకుస్థాపన శిలను సర్దార్ వల్లభాయ్‌పటేల్ 7 వ తేదీని హైదరాబాద్‌లో ఆశీర్వదించి హాస్టల్ నిర్మాణ సంఘానికి అందజేసినప్పటి చిత్రం.

ఒంగోలులో ఖరీదుచేయబడి, ఫిలిప్పీన్సుకు ఎగుమతి చేయబడుతున్న మేలుజాతి ఎద్దులు, ఆవులు, గత బుధవారంనాడు మద్రాసు హార్బరులో ఓడ నెక్కుతున్నపుడు తీయబడిన ఫోటో

ఆంధ్రదేశంలో పర్యటిస్తున్న సోషలిస్టు నాయకుడు జయప్రకాశ్ నారాయణ్ సతీ సమేతంగా భీమవరం వచ్చినపుడు, శ్రీ రామకృష్ణా ప్రకృతి చికిత్సాలయాన్ని సందర్శించిన సందర్భంలో తీయించుకున్న ఫోటో

మంచి వస్త్రాలు ధరించువారు తళతళలాడే షూలనే తొడుగుతారు

తళ్ళుగా మెరుగుపెట్టిన బాగా పుంతలబడిన పాదరక్షలే ప్రతివారి ఆదరణకు అతి తగినవి. ... కీవీ పాలిష్ ... పాదరక్షలు ... చిరకాలం మన్నిక కలిగి వుంటాయి.

కీవీ రకాలు:—కీవీ డార్క్ టాన్, బ్లాక్, టాన్, మిడిల్ టాన్, బ్రౌన్, మహోగనీ-ట్రాన్స్‌పేరెంట్ (న్యూట్రల్) మరియు బ్లూ—బ్లాక్ రంగులు.



కీవీ
పాలిష్ చేస్తూనే
పోషిస్తుంది

డిస్ట్రిబ్యూటర్లు —ఆర్. ఏ. గుడ్‌నర్ అండ్ కంపెనీ.
నెం 10, ఆర్మీనియన్ వీధి జి టి మద్రాసు-1.



ఫ్లింట్ (ఇసుక), గార్నెట్, ఎమెరీ, సిల్కార్బ్ అబ్రాక్సైట్ పేపర్, గుడ్డ, డిస్కులు, రోల్సు బెల్టులు షీట్లు మొదలైనవి

అజాక్స్ ప్రోడక్ట్స్ లిమిటెడ్
106, ఆర్మీనియన్ స్ట్రీట్, మద్రాస్
సోల్ సెల్లింగ్ ఏజెంట్లు ముయిర్‌హెడ్ అండ్ సన్స్

మైసూరు స్టేటు మినహాయించి దక్షిణ ఇండియాకు సెల్లింగ్ ఏజెంట్లు: మెస్సర్సు హాక్స్ (మద్రాసు) లిమిటెడ్. పురుషోత్తం బిల్డింగ్సు, మౌంటురోడ్డు మద్రాసు
ఫోను నెం 86164 — — — తంతి: "ఆరన్యా"

'పౌరస్వాతంత్ర్యాల భంగపాటుకు కమ్యూనిస్టుల చర్యలే కారణం'

మన రాజ్యాంగ విధానం ప్రజాస్వామికమైనదేనని బందరు సభలో శ్రీ జయప్రకాశ్ వివరణ

(మన విలేకరి)

బందరు, అక్టోబర్ 10—

అఖిలభారత సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పదిదినములుగా ఆంధ్రదేశ సంచారము చేస్తూవున్నరాత్రి గం 8.0 లకు బందరు వచ్చారు.

మున్సిపలు పార్కులో ఏర్పాటు చేయబడిన బహిరంగసభలో సమావేశమైన వేలాది జనము నుద్దేశించి ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గూర్చి యిలా చెప్పారు. "స్వాతంత్ర్య సమరానికి పూర్వము కాంగ్రెసు మహాసంస్థ ఏ విధముగా జాతీయసంస్థగా పని చేసింది-తరువాత రాజకీయసంస్థగా పరిపాలనా తంత్రము చేపట్టిన తరువాత ఏ విధముగా స్వార్థపరుల చేతిలో కీలుబొమ్మయై క్రమేపీ తన ఆదర్శములకూ, ప్రజాదరణకూ కూడా దూరమగుచున్నది-ఇదే అదనుగా పరాయి ప్రభుత్వం అండదండలతో భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశమునకు విజాతీయము, అనవసరమూ అయిన దారుణ హింసాకాండను రేపెటి కల్లోలము కలిగించి ఆ సందులో తన ప్రాబల్యమును స్థాపించ నెంచి ఏవిధముగా చివరకు విఫల మనోరథమైనదీ. ప్రభుత్వము సరిదిద్దలేని కరువు కాటకాలవల్లా, కమ్యూనిస్టు అరాచక కార్యక్రమము వల్లా, దానిని అణచే ఆ తురుతో ప్రభుత్వాలు సాగించే ప్రతిహింసాకార్యక్రమాలవల్ల ప్రజా సామాన్యము ఏ విధముగా పడరాని ఇక్కట్లకు గురియైనదీ విపులముగా వర్ణించి, "ఈ బాధల కన్నిటికీ తరుణోపాయము భారత సోషలిస్టు పార్టీలో చేరి దానిని బలపరచి కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా తమ్ము ప్రభుత్వములో నిల్పుట ఒక్క 'ఓనవి' పార్టీ ప్రధాన సూత్రాలను, కార్యక్రమాలను వివరించారు.

జయప్రకాష్ ఉపన్యసించు చున్నంత సేపు మహాత్మా గాంధీ కి స్వరాజైన ఆయన పత్ని శ్రీమతి ప్రభావతీదేవి రాట్నముపై నూలు తీయుచునే యుండెను. ఆంధ్ర సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు ఉపన్యాసమును తెలుగులోనికి తర్జుమా చేశారు. స్థానిక సోషలిస్టు నాయకుడు శ్రీ అంబటిపూడి సోమానదాసిగారు సభకు అధ్యక్షత వహించారు. యీయన స్థానిక సోషలిస్టుపార్టీ ఇచ్చిన స్వాగత పత్రము చదివారు పార్టీనిధికి రు 1304 4.0 సమర్పింపబడినది. కార్యక్రమము యావత్తూ ఎట్టి వ్యాప్తమైన మున్సిపలు వైర్లెస్ కాస్టింగు ద్వారా ప్రచారము చేయబడి సభకు వచ్చినవారే గాక పురజనులు ఏ ప్రాంతమువారు ప్రాంతంలోనే వినే అవకాశము కలిగింది.

కాంగ్రెసు నైతికంగా పతనమై కేవలం, పెట్టుబడి దారుల, భూస్వాముల, సంస్థానాధీశ్వరుల చేతులలో కీలుబొమ్మగా పనిచేస్తోందనీ, కాంగ్రెసు పరిపాలనాయంత్రాన్ని మరమ్మతుచేయడం ఎవరి తరముకాదనీ, దానిస్థానంలో అభ్యుదయ పంథాను అనుసరించగల మరోరాజకీయ పార్టీని పిండాలని ఆయన చెప్పారు.

కమ్యూనిస్టుల దౌర్జన్యవిధానాన్ని విశితంగా విమర్శిస్తూ ఇలా అన్నారు

"నైజామ్ లో కల్లోలం వ్యాపింపచేసి కొంత భూభాగం చేజిక్కించుకొని 'రెడ్ పాకెట్' నొకదానిని స్థాపించి పరిపాలనసాగించి క్రమేపీ వృద్ధి పొందుతామని కమ్యూనిస్టుల పథకం ఈ పథకం తాడుమాలై తెలంగాణాలోనూ, తెలుగుజిల్లాలలోనూ తమకు నిలువనీడ లేకపోగా వీరిప్పుడు తమకార్యక్రమాన్ని అస్సాము రాష్ట్రానికి మార్చి అక్కడ మరిది పరాయి ప్రభుత్వపక్షాన ఎందమాంగదకముగా అమరారు

"అస్సాముకున్న భూగోళ పరిస్థితులు తెలిసినవారు వీరి కృత్రిమాలోచన ఎంతవరకు పోతోందో ఊహించగలరు.

"ఈనాడు అనేకవిధాలుగా పౌరస్వాతంత్ర్యం కుంచింపబడుతోంది అందుకుకమ్యూనిస్టులే ప్రబలకారకులు అయినా రెండు మూడు రాష్ట్రాలలో తప్ప ఆ పార్టీ నిషేధింపబడలేదు మన రాజ్యాంగ చట్టములో కూడా కొన్ని లోపాలున్నా మొత్తంమీద ప్రజాస్వామికపంథాను నడిచింది 21 సం॥ నిండిన ప్రతివారికి వోటింగు హక్కు ఉన్నది. 18 కోట్ల ప్రజలు అచిరకాలంలో తమ భావిపాలకులను నిర్ణయించుకోవలసివుంది సాయుధ విప్లవము నేటి భారతదేశ పరిస్థితులలో అవసరములేదు, నెగనూ నెగదు"

తర్వాత సోషలిస్టుపార్టీ విధానాలను వివరించి రాబోవు ఎన్నికలలో అందరు తమ పార్టీని బలపరచాలని ఆయన కోరారు

నిన్న బెజవాడనుంచి బయలుదేరిన శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కపిలేశ్వరపురం, ఆముదాల, గొల్లపల్లి, పెంజెండ్రగ్రామాలలో పార్టీ సభ్యులను కల్పుకుని, పామర్రు, ఎంకురు, పెదసన, చల్లపల్లి గ్రామాలలో బహిరంగసభలలో ఉపన్యసించారు అన్నిచోట్లనూ పార్టీ నిధికి చందా సమర్పింపబడింది.

ఈ ఉదయం బంటుమిల్లి మీదుగా కైకలూరు తాలూకా వెళ్ళుతూ పెడనలో ఆగి బహిరంగసభలో ఉపన్యసించారు.

గుడ్లవల్లేరులో

నేటిసాయంత్రం నాలుగున్నర గంటలకు గుడ్లవల్లేరు గ్రామంలో శ్రీ పాతూరి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉపన్యసించారు స్థానిక బట్టల వర్తకులసంఘంగారు సన్మానపత్రం సమర్పించి సమ్మెచేస్తున్న బొంబాయి బట్టలమిల్లుకార్మికుల సహాయార్థం రు 25 లు విరాళంగా యిచ్చారు

మొత్తం ఫిర్కాలో రు 636 లు జయప్రకాశ్ నిధికి కానుకగా సమర్పించబడింది

నందిగామలో

కామ్రేడ్ జయప్రకాశ్ నారాయణగారు ఈ నెల 8 వ తేది సాయంత్రం నందిగామవచ్చి బహిరంగసభలో ఉపన్యసించారు కామ్రేడ్ మద్దూరు అన్నపూర్ణయ్యగారు వారి ఉపన్యాసాన్ని తెలుగులో అనువదించారు రాష్ట్రకమిటీసభ్యులు కామ్రేడ్ గుత్తి రాజారావు, జిల్లాసోషలిస్టుపార్టీ కార్యదర్శి కామ్రేడ్ పాటూరి వెంకటేశ్వరరావుగారలు కూడా వీరితో వచ్చారు సుమారు 50 గ్రామాలనుంచి ప్రజలు శ్రీ జయప్రకాశ్ సందేశం వినడానికి వచ్చారు వివిధ గ్రామాలవారు తాలూకా సోషలిస్టు పార్టీ ద్వారా నూటపదహార్లు రూపాయలు. కోనాయపాలెం గ్రామంతరపున చేకూరు రామయ్యగారు యాభై రూపాయలు. కొండవటికల్లు గ్రామముల వాసిరెడ్డి వెంకటసుబ్బయ్యగారు ఎదిరూపాయిలను, పార్టీనిధికి విరాళమిచ్చారు

పరిటాలలో

అఖిలభారత సోషలిస్టుపార్టీ నాయకులగు కామ్రేడ్ జయప్రకాశ్ నారాయణ్ గారు 7 వ తేదీ రాత్రి 8 గంటలకు పరిటాలగ్రామం వచ్చారు శ్రీ కంకణాల సుబ్బయ్యగారు వారికి స్వాగతం యిచ్చిపార్టీనిధికి రు 116 లు సమర్పించారు బహిరంగసభ అనంతరం శ్రీసుబ్బయ్యగారిచ్చిన అల్పాహారవిందులో పాల్గొని శ్రీ జయప్రకాశ్ ఇచ్చటినుంచి కొండపల్లికి వెళ్లారు.

అమలాపురంలో

అఖిల భారత సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ తన సతీమణి శ్రీమతి ప్రభావతీ దేవితోను, ఆంధ్రరాష్ట్ర సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారితోను కలిసి 3 వతేదీ ఉదయం 10 గంటలకు బొబ్బర్లంకకు వచ్చారు. అక్కడనుంచి ఆయన ఆత్రేయపురం వెళ్లారు అక్కడ సభలో శ్రీ జయప్రకాశ్ నారాయణకు శ్రీ ముదునూరు సూర్యనారాయణరాజుగారు ఆహ్వాన సంఘం తరపున 116 రూపాయల పర్సు బహూకరించారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అక్కడనుంచి సపరివారంగా కొత్తపేటకు వెళ్లారు అక్కడి సినిమాహాలులో ఏర్పాటు చేయబడ్డబహిరంగ సభలో ఆయన ఉపన్యసించారు. ఆహ్వాన సంఘం తరఫున శ్రీ యం. రామకృష్ణరాజుగార్లు సోషలిస్టునాయకునికి 116 రూపాయలు, బంగారు ఉంగరం బహూకరించారు.

మధ్యాహ్నం శ్రీ జయప్రకాశ్ నారాయణ అంబాజీపేటకు వెళ్లారు అక్కడ తన కోసం ఆతరంగా ఎదురు చూస్తున్న 3000 మంది సమావేశమైన సభలో ఉపన్యసించారు. ఆయనకు నూటపదహార్లు రూపాయలు బహూకరించబడినవి

అంబాజీపేటనుంచి సాయంత్రం 7-30 గంటలకు శ్రీ జయప్రకాశ్ పరివారంతో అమలాపురం వచ్చారు

అధ్యక్షులు శ్రీ నల్లారెడ్డి నాయుడుగారు, స్థానిక బోర్డు హైస్కూలు విద్యార్థులు శ్రీ జయప్రకాశ్ కు సన్మానపత్రాలు సమర్పించారు. కోనసీమ ట్రాన్స్ పోర్టు వర్కర్ల సంఘంవారు సోషలిస్టునాయకునికి 116 రూపాయలు సమర్పించారు స్థానికవర్తకుడు శ్రీ కె సత్యనారాయణ మూర్తిగారు 58 రూపాయలు సమర్పించారు.

2 వ తేదీ ఉదయం శ్రీ జయప్రకాశ్ సపరివారంగా ముమ్మిడివరం వెళ్లి అక్కడ బహిరంగ సభలో ఉపన్యసించారు.

" రష్యన్ ప్రజల జీవిత విధానం అస్వాభావికమైనది "

విజయవాడ సభలో శ్రీ జయప్రకాశ్ విమర్శ

విజయవాడ అక్టోబరు 10—

"ఇండియాలో కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమం మరొక విదేశప్రభుత్వం యాజమాన్యాన నిర్వహించబడుతున్నది అందుచేత ఆ పార్టీ పంచమాంగదళంగా వ్యవహరిస్తున్నది. దాని కార్యక్రమం మన దేశానికి ఉపద్రవకరమైనది కమ్యూనిస్టుపార్టీని బలపరచినంత అపాయకరం వేరు కోరుకున్నట్టే అని నిన్న సాయంత్రం విజయవాడలోని గాంధీజీ మునిసిపల్ హైస్కూల్ ఆవరణలో జరిగిన పెద్ద బహిరంగసభలో ఉపన్యసిస్తూ అఖిలభారత సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ హెచ్చరించారు సభకు శ్రీ గుత్తి రాజారావుగారు అధ్యక్షత వహించారు నగర సోషలిస్టుపార్టీ ఆధ్వర్యాన ఈ సభ ఏర్పాటుచెయ్యబడింది

జయప్రకాశ్ నారాయణ్ హనుమాన్ పేట, నందిగామ, తిరువూరు గన్నవరం తాలూకాలలోని పెక్కు గ్రామాలలో పర్యటనచేసి నిన్న సాయంత్రం పొద్దుపోయి వచ్చారు ప్రతిచోట ఆయనకు ప్రజలు ఘనంగా స్వాగతమిచ్చారు వివిధ గ్రామాలవారు మొత్తం సుమారు మూడువేల రూపాయలు ఆయనకు నిధి సమర్పించారు

శ్రీ జయప్రకాశ్ ఈ ఉదయానికి వచ్చినతర్వాత స్థానిక యస్ ఆర్ ఆర్ అండ్ సి వి ఆర్ కాలేజీ విద్యార్థుల సంఘంలో ప్రసంగించారు కాలేజీ వైస్ ప్రిన్సిపాల్ శ్రీ యం రాఘవాచార్యగారు జయప్రకాశ్ దంపతులకు స్వాగతమిచ్చారు తనకు సమర్పించిన స్వాగతపత్రానికి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సమాధానం చెబుతూ ప్రస్తుత దేశపరిస్థితులను గమనించవలసిందిగా విద్యార్థులను హెచ్చరించారు

వ్యక్తులలో సంస్కారం, నైతికగరిమ లేకుండా కేవలం బాహ్యవస్తువులలోను ఆర్థిక రాజకీయ రంగాలలోను మార్పులు తీసుకురావడానికి చేసే ప్రయత్నం వ్యర్థమేనని సోషలిస్టు పార్టీవారు అనుభవంచేత తెలుసుకున్నారని ఆయన చెప్పారు



టంగుటూరులో డిప్యూటీ కలెక్టర్ ఎ కృష్ణస్వామి దంపతుల ఆధ్వర్యాన కింబర్లు వారానికి ప్రారంభోత్సవం జరిగినప్పటి చిత్రం

ఇట్టి పోరాటాలు రష్యావారు కూడా చేస్తుండడం చేత, ప్రజలు నైతికాభివృద్ధి కలగకపోవడం చేత ఆ దేశంలో పోలీసురాజ్యం ఏర్పడే సూచనలు గోచరిస్తున్నవన్నారు లాభాలకాంక్షే అవినీతికి పట్టుకొమ్మ అని హెచ్చరించారు. రష్యాలో ప్రజలు ధర్మనిష్ఠకు శక్తిహీనులై దుర్బలులైనారని, వారు అస్వాభావికమైన జీవిత విధాన మవలంబిస్తున్నారని సోషలిస్టునాయకుడు వక్కాణించారు

అనంతరం జరిగిన బహిరంగసభలో శ్రీ జయప్రకాశ్ నారాయణకు విజయవాడ పౌరులు వెయ్యి నూటపదహార్లు విజయవాడ సోషలిస్టు యువజన లీగ్ వారు నూటపదహార్లు నిధిని సమర్పించారు ఆంధ్రా పవర్ సిస్టం ఎంప్లాయీస్ యూనియన్ వారు, ఆంధ్రా సోషల్ లీగ్ వారు, ఆంధ్రా పోస్ట్ మెన్ అండ్ లోయర్ గ్రేడ్ స్టాఫ్ యూనియన్ వారు యం యస్. యం రైల్వే ఎంప్లాయీస్ యూనియన్ వారు సోషలిస్టునాయకునికి పూలమాలలువేసి సన్మానపత్రాలు సమర్పించారు, సభకు 20 వేల మందికి పైగా హాజరైనారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తన ఉపన్యాసంలో కాంగ్రెస్ వల్ల మన పరిస్థితులు ఇకముందు చక్కబడగలవని ఆశించడం కుదరదని తెలియజేస్తూ అని వక్కాణించారు చైనానుచూచి హింసాకాండ నవలంబించి అధికారంలోకి రావచ్చునని భావించడం కేవలం భ్రమ అని వచించారు శాంతి పద్ధతిని, సంఘీభావంతో, వోటు ప్రభావంతో మనం కోరిన ప్రభుత్వాన్ని నిర్మించుకోగల శక్తి మనకు కలదని ఆయన ప్రబోధం చేశారు, సోషలిస్టు ప్రభుత్వ వ్యవస్థలో నెలకు నూరురూపాయలు కనీస వేతనంగాను, గరిష్ఠ పరిమితి వెయ్యి రూపాయలుగాను ఉండగలదని శ్రీ జయప్రకాశ్ హామీ యిచ్చారు. భూమి 12½ యకరాలకు తక్కువ ఎవరికీ వుండదని, 30 యకరాలకు మించి వుండదనీ ఆయన చెప్పారు భారతదేశం భవిష్యత్తు సోషలిస్టుపార్టీపైనే ఆధారపడివున్న సంగతి గ్రహించి ఆ పార్టీని బలపరచవలసిందిగా ఆయన ఉద్బోధించారు

నిడదవోలులో

నిడదవోలు, అక్టోబర్ 6—

భారత సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేటి మధ్యాహ్నం 12 గంటలకు కొవ్వూరునుంచి ఇచ్చటికి వచ్చారు, సుమారు పదివేలమంది ప్రజలు వారి దర్శనంకొరకు మండు టెండలో ఉదయం పదిగంటల లగాయతు వేచి వున్నారు

నిడదవోలు పట్టణ యువజన కాంగ్రెసు తరపున శ్రీ గోపరాజు వెంకటానందంగారు స్వాగతపత్రం సమర్పించారు స్థానిక పత్రికా రచయితల సంఘం తరపున శ్రీ ఇలకుర్తి నారాయణమూర్తిగారు స్వాగతపత్రం సమర్పించారు పిమ్మట స్థానిక పత్రికారచయిత గ్రంథకర్త శ్రీ గోపరాజు వెంకటానందంగారు తాము రచించి, శ్రీమతి ప్రభావతీదేవిగారికి అంకితమిచ్చిన "జయప్రకాశ్ నారాయణ్ జీవితం అనే పుస్తకాన్ని జయప్రకాశ్ కు సమర్పించారు. శ్రీ తియ్యర్ల జగన్నాథంగారు జయప్రకాశ్ నారాయణ్ కు ఒక చలువ కళ్లజోడు, ప్రభావతిదేవిగారికి ఒక వెండి కుంకుమభరిణ సమర్పించారు పిమ్మట షేక్ నాగూర్ సాహెబ్ నిడదవోలు ఫిర్కాలోని ప్రజలు జయప్రకాశ్ కిచ్చిన నిధియని 304 రూపాయలు, నాలుగణాలు సమర్పించారు.

పిమ్మట శ్రీ జయప్రకాశ్ నారాయణ్ స్వాగతపత్రములకు క్రిందివిధంగా సమాధానం చెప్పారు

'కాంగ్రెసువారు తాము సమర్పించిన స్వాగతపత్రంలో పండిట్ నెహ్రూతో నన్ను కలియవలసిందని కోరారు ఆ శుభసమయంకోసమే నేనూ ఎదురుచూస్తున్నాను, కానీ, ఈ కలయిక నాకు, నెహ్రూకు మధ్యకాదు, అది సులువుగానే జరుగుతుంది ఈ కలయిక కాంగ్రెసు, సోషలిస్టుల మధ్య జరిగితేనేగాని మే మిద్దరం కలిసివుండానికి సాధ్యపడదు నెహ్రూ కాంగ్రెస్ సారథి కాంగ్రెస్ వల్లను భారతప్రభావి నేను సోషలిస్టుపార్టీ వారిని. ఈ రెండు సంస్థల దృక్పథాలు, విధానాలు ఉత్తర ధృవం దక్షిణ ధృవంలాయున్న తేడా వున్నది కాంగ్రెస్ తోకలిసి యున్న ప్రభుత్వంలో వున్నా కాంగ్రెస్ విధానాన్ని మార్చడం సాధ్యంకావటాలు. నేను కాంగ్రెసులో ప్రవాసంలో వెళ్లిగిన అనంతర ప్రతికి మేమునాకా గురికావలసివచ్చేది అయినా, కుల తత్వవాదులను దేశద్రోహులను ఎదుర్కొనడంలో దేశం అవసరాలదృష్ట్యా, నెహ్రూ పటేల్ ప్రభృతులతో చేతులు కలపడానికి మాకేమీ అభ్యంతరం లేదు' తరువాత ఆయన దేశపరిస్థితులను సమీక్షించి సోషలిస్టుపార్టీ కార్యక్రమాన్ని గురించి చెప్పారు

సభాధ్యక్షులు శ్రీ కండికొండ భానుమూర్తిగారి వందనములతో సభ ముగిసింది

మధ్యాహ్నం గౌరీశంకరవిలాస సత్రంలో పార్టీ ఆధ్వర్యాన విందు ఏర్పాటుచెయ్యబడింది అందు ప్రముఖ వ్యక్తులను కాంగ్రెసు సోషలిస్టు పార్టీలవారు పాల్గొన్నారు సాయంత్రం 5 గంటలకు జయప్రకాశ్ నారాయణ్ తన బృందంతో తాడేపల్లిగూడెం వెళ్లారు

తాడేపల్లిగూడెంలో

6 వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు యిచ్చటికి నిడదవోలునుంచి రావలసిన శ్రీ జయప్రకాశ్ నారాయణ్ దారిపొడుగునా ప్రతిగ్రామంవద్ద ప్రజలు స్వాగతాలు యివ్వడంచేత సాయంత్రం 5.30 గంటలకుగాని రాలేకపోయారు ఆయనతో కూడ ఆయన సతీమణి శ్రీమతి ప్రభావతిదేవి ఆంధ్రరాష్ట్ర సోషలిస్టుపార్టీ కార్యదర్శి మద్దూరి అన్నపూర్ణయ్య పశ్చిమకార్యదర్శి కె యస్ తిలక్ గార్లు వచ్చారు

బహిరంగసభకు శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు అధ్యక్షతవహించారు శ్రీ జె పి నారాయణ దంపతులకు స్థానిక సోషలిస్టుపార్టీ కార్యదర్శి పరదా బ్రహ్మానందం ఆయన సతీమణి పుష్పమాలలువేసి స్వాగతమిచ్చారు. తదుపరి తాలూకా సోషలిస్టుసంఘం న్యాయవాదసంఘం, మోటారువర్కర్ల అసోసియేషన్ లవారు, మరికొందరు వ్యక్తులు జయప్రకాశ్ కు స్వాగతపత్రాలు ఇచ్చి పుష్పమాలలు సమర్పించారు

సోషలిస్టు నిధికి తాడేపల్లిగూడెం సోషలిస్టు పార్టీ 185 రూపాయలు, కాగుపాడు, దేవరకొండ పాడు కలసి 116 రూపాయలు, అశోకా ఐస్ ఫ్యాక్టరీవారు 25 రూపాయలు, పెరసి 326 రూపాయలు జయప్రకాశ్ కు సమర్పించారు శ్రీ జయప్రకాశ్ తనపై యిప్పటి ప్రజలు చూపిన ఆదరాభిమానాలకు తెలుగుభాషలో కృతజ్ఞత తెలిపారు తదుపరి వారి ఇంగ్లీషు ఉపన్యాసాన్ని శ్రీ కె యస్. తిలక్ తెలుగులోకి అనువదించారు సభకు ఆయిదువేల మందికిపైగా వచ్చారు.

కొవ్వూరులో

అఖిలభారత సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ 6 వ తేదీ వుదయం సతీసమేతంగా యిచ్చటికి వచ్చారు ఆహ్వానసంఘం తరపున శ్రీయుతులు కవివారపు విశ్వనాథ శర్మ, దోనేపూడి సూర్యనారాయణ, కొమరగిరి సూర్యనారాయణగార్లు ఆయనకు స్వాగత మిచ్చారు.

గాంధీ చౌకులో శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య (ఆంధ్ర సోషలిస్టు నాయకులు) గారి అధ్యక్షతను గొప్ప బహిరంగ సభ జరిగింది

ఆహ్వానసంఘం తరపున శ్రీ కవివారపు విశ్వనాథ శర్మగారు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కు రు 388-12.0 లు, దొమ్మేరు గ్రామపు ప్రజలు తరపున రు 20 లు జయప్రకాశ్ నిధికి సమర్పించారు.

మోరిలో

మోరిగ్రామంలో జరిగిన బహిరంగసభలో 5,000 మంది ప్రజలు పాల్గొన్నారు

రాజోలుతాలూకా సోషలిస్ట్ పార్టీ, జగన్నపేట హిందీ ప్రచారక సమితి, మోరి చేనేత పారిశ్రామికుల తరపున శ్రీ జయప్రకాశ్ కు విజ్ఞాపన, స్వాగతపత్రాలు సమర్పించబడ్డాయి. ఆహ్వానసంఘం వారు జయప్రకాశ్ నిధికి నాలుగువందలు, అస్సాం భూకంప బాధితుల సహాయనిధికి యాభైయేమిది రూపాయలు, బొంబాయి మిల్లు కార్మికుల సమ్మెలో పాల్గొన్న వ్యక్తుల సహాయార్థం 58 రూపాయలు సమర్పించినట్టు శ్రీ అన్నపూర్ణయ్యగారు ప్రకటించారు

"మీ తాలూకాలో కూడ పేదప్రజలు అనేక కష్టాలకు లోనయ్యారని, జిల్లాబోర్డు ఎన్నికలలో సోషలిస్టు అభ్యర్థిని బలపరచినందుకే కాంగ్రెసు వ్యక్తులమనుకొనే కొందరు స్వార్థపరులు కత్తి కట్టి దరిద్రులను హింసించారని శ్రీ అన్నపూర్ణయ్యగారు నాకు అనేకసార్లు వ్రాశారు సోషలిస్టుపార్టీ కూడ మీ కష్టాలను అంతమొందించడానికి కృషి చేసిన సంగతి మీ కందరకూ ఎరితమే ఇకముందు కూడా కృషిచేస్తుంది" అని శ్రీ జయప్రకాశ్ చెప్పి తమ పార్టీ కార్యక్రమాన్ని వివరించారు.

"ధాన్యసేకరణకు తోడ్పాటు"

వ్యవసాయ కూలీలకు విజ్ఞప్తి

నూజివీడు, అక్టోబర్ 8—

కృష్ణాజిల్లా ఆహార సంఘం సభ్యులు శ్రీ డి ...రు క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు

"నూజివీడు రేషన్ డిపోలలో మనిషికి 6 బొట్ల లెక్కను, 2 బొట్ల గోధుమలు 2 బొట్ల ఎర్ర బియ్యం, 2 బొట్ల ... బియ్యం ఇస్తున్నారు ఈ మూడు రకాలు ఎలాగు వంటచేయాలో తెలియక పేదలు చాలా తికమకలు పడిపోతున్నారు అందులో ఎర్ర బియ్యము నీళ్లలో పోసిన పిండి అగుచున్నవి ఈ పరిస్థితులలో వ్యవసాయ కూలీలు నానా ఇబ్బందులు పడుచున్నారు

రైతులు ధాన్యసేకరణలో నాలుగు ... మినహాయించి మిగిలిన ధాన్యమిస్తున్నారు కాని, పాలేరులు మాత్రం రైతులు ధాన్యమిచ్చే పద్ధతి ఉన్నది, కూలీలకు రోజువారి డబ్బురూపంగానే కూలి యిస్తే తిరిగి వారికి బస్తా 30 రూపాయల ధరలో అమ్ముతున్నారు ఇప్పటికి ముసునూరు ... ఫిర్కాలనుంచి బస్తా 30 రూపాయల చొప్పున నూజివీడు తూర్పుభాగాలవారు ఇక్కడికి వారు తెస్తూనే వున్నారు, ఆ ఫిర్కాలో ... ధాన్యము తీసుకొని వచ్చి రూపాయికి ఒకటిన్నర శేరు వంతున అమ్ముచున్నారు

కొన్ని గ్రామాలలో రైతులు హరిజనుల ఇండ్లలో ధాన్యము దాచివేస్తున్నట్లుగా తెలుస్తున్నది గనుక వ్యవసాయ కూలీలు అందులో ముఖ్యంగా హరిజనులు ... గ్రామాలలో ... ధాన్యం సేకరించడానికి వచ్చిన ఉద్యోగులకు తెలియజేసి ఈ జిల్లాను ఆహార కొరత లేకుండా చేయవలెనందులకు విజ్ఞప్తి చేయుచున్నాను."

రేడియో

(సోమవారం, అక్టోబరు 16)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 6 55 ప్రాతఃస్మరణము 7-0 తెలుగున వార్తలు 7 1.. ఎమ్ ఎస్ సుబ్బలక్ష్మి (రికార్డులు) 7-30 బెహరా రాజారావు (వీణ). 8-0 ఆంగ్లమున వార్తలు 8-15 గీతావళి ఎర్రి సత్యవతి

మధ్యాహ్నం 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం, 1-0 చిత్రవాణి (రికార్డులు). 1 30 ఆంగ్లమున వార్తలు 1-40 హిందీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు, 2-0 క్లారినెట్ (విలయ విద్వాంసుడు); 4-0 ప్రాథమికపాఠశాలా విద్యార్థుల కార్యక్రమం

సాయంత్రం 5-30 ఎ లక్ష్మణరావు (గాత్రపాట) 6-0 ఆంగ్లమున వార్తలు, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-20 బుచ్చిరాజు గేయాలు: వత్రి సత్యవతి, మామిడిచెట్టు లేమావి చిగురు 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" వృషిసంపద; బాటలపై—ప్రసంగము నవ్య కావ్యపఠనము నవ్యకావ్యపఠనము; వేంగీక్షేత్రం రచన విశ్వనాథ. విశేషాలేమిటి; ప్రకటనలు ధరలు, వాతావరణము 7-0 తెలుగున వార్తలు 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-30 తారాపథము (రికార్డులు). 7-45 ఆంధ్రపంచ్యతి నిరీత శప్తులు, సామాజిక జీవితము—ప్రసంగం 8-0 ఎ లక్ష్మణరావు (గాత్రపాట) 8-30 బెహరా రాజారావు (వీణ); 9-0 ఆంగ్లమున వార్తలు; 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211.3, 31 28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7-30 లక్ష్మీసూర్యనారాయణ్ (రికార్డులు): 8-0 ఆంగ్లమున వార్తలు.

211 3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 ఫిలింసంగీతం (రికార్డులు). 2-10 మద్రాసు 'బి' వలె.

211.3, 41 32 మీటర్లలో 4-30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు)

211 3, 49 30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు, 270 3 మీటర్లలో 5-20 బాలా సద్మనాభన్ (గాత్రపాట). 6-0 ఆంగ్లమున వార్తలు, 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆంగ్లమున); 6-20 ఆర్ రామానుజయ్యంగార్ (వీణ); 7-0 గీతమంజరి (రికార్డులు). 7-50 ముఖేష్ (రికార్డులు) 8-0 మద్రాసు "బి వలె 8 30 మన్నార్ గుడి ఎన్ నాగరాజయ్యర్ పాట, 9.0 ఆంగ్లమున వార్తలు, 9.15హిందీవార్తలు 9-30 మద్రాసు బి" వలె 10-30 ప్రసార సమాప్తి.

(బి)

270 3, 41 32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 బి ఎన్ బాలసుబ్రహ్మణ్యం (రికార్డులు). 7-30 మద్రాసు "ఎ" వలె.

270 3, 31 28 మీటర్లలో మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం, 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం: 1-0 గీతమాలిక (రికార్డులు). 1-30 మద్రాసు ఎ వలె; 1-40 "ఫిలింసంగీతం" (రికార్డులు). 1.50 తెలుగున వార్తలు; 2-0 క్లారినెట్ (విలయ విద్వాంసుడు), 2-15 మద్రాసు "ఎ వలె

270 3 31 28 మీటర్లలో 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం. 4-30 మద్రాసు 'ఎ' వలె.

270.3, 60 98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 60 98 మీటర్లలో 5-30 మద్రాసు "ఎ" వలె; 6.20 "సాయంసంగీతం" (రికార్డులు): 6-30 "గ్రామస్థుల కార్యక్రమం". వృషిసంపద బాటలపై—ప్రసంగం, నవ్యకావ్యపఠనం: వేంగీక్షేత్రము—రచన: విశ్వనాథ విశేషాలేమిటి? ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-0 తెలుగున వార్తలు; 7-15 'గ్రామస్థుల కార్యక్రమం, గీతావళి. 7-30 జంత్రసమ్మేళనము 8-0 కె ఆర్. లక్ష్మి (గాత్రపాట); 8-30 మద్రాసు 'ఎ వలె, 9.15 ఎవరివంక చూడుం: —స్కెచ్, 9 30 పి వక్కిరిస్వామి (వయొలిన్): 10.0 ఫిలిం సంగీతం (రికార్డులు) 10-30 ప్రసార సమాప్తి

హైద్రాబాద్

411 0 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 ఎ. ఆర్. వెంకట్రామన్ 7-40 బి ఎస్ రాజయ్యంగార్ (రికార్డులు), 8-0 ఆంగ్లమునవార్తలు, 8-10 వయొలిన్ (విలయ విద్వాంసుడు); 8-30 ... 9-0 ఉర్దూలో వార్తలు

మధ్యాహ్నం 12-30 (రికార్డులు) 12-50 మహారాష్ట్రమున వార్తలు, 1-0 మహిళాసమాజం కార్యక్రమం, 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 కృష్ణగానం(రికార్డులు); 1-50 తెలుగునవార్తలు

సాయంత్రం 5-30 కన్నడమున కార్యక్రమం 6-0 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 ... 6-45 గ్రామసీమ టి ఎస్ చంద్రశేఖరన్ (వేణువు), 7-0 తెలుగున వార్తలు, 7-15 గ్రామసీమ' కోయవాడు—నాటిక రచన: డి రామేశ్వరరావు రామదాసు కీర్తనలు—వాన్ రామరాజు విశేషాలు, మార్కెట్ ధరలు, వాతావరణం, 7-40 కన్నడమున వార్తలు, 8-0 ఉర్దూలో వార్తలు, 8-15 ... 9-0 ఆంగ్లమున వార్తలు, 9-15 ... వార్తలు, 9-30 ... (రికార్డులు). 10-15 ప్రసార సమాప్తి.

ట్యాంకుల ఆవశ్యకత తెలుసుకున్న చిన్నచిన్న ... కాని ట్యాంకు ప్రాంతీయ ... అనేకం మూలపడవలసిన ప్రమాదం ఏర్పడుతున్నదని ఇండియా వర్తక మండలివారు కేంద్ర ప్రభుత్వానికి ఒక మెమొరాండం పంపించారు.

ఫిలిప్సు

బైసికిల్ కలిగి ఉన్నందుకు మీరు గర్వించవచ్చును



రమ్యమైన ఆకారం, సుఖప్రయాణం, దీర్ఘకాలం మన్నిక—ఇవే ఫిలిప్స్ లక్షణాలు. సైకిల్ల ఉత్పత్తికళలో బహుకాలానుభవంగల నిపుణులైన పనివారిచే బ్రిటన్ లోని శ్రేష్ఠమైన ఉక్కుతో తయారైన ఈ సైకిల్లోని ప్రతిభాగమూ ఎంత మోటు ఉపయోగానికైనా అనేక సంవత్సరాల పాటు ఆగునట్లు డిజైను చేయబడినది. విద్యుత్తంగా పనిచేస్తుంది గనుకను, సుఖంగా సాఫీగా ప్రయాణం చేయడానికి సాటిలేనిది గనుకను, నిస్సందేహంగా ఫిలిప్స్ సైకిల్ మీరు కొనదగిన అత్యుత్తమమైన బైసికిల్ ఎల్లప్పుడూ ఫిలిప్స్ నే కొనండి—దీర్ఘకాలం మన్నికకు ఇది ముచితమైనది

బ్రిటిష్ ఉక్కుతో నిర్దిష్టంగా తయారైనది

జగద్విఖ్యాతి గాంచినది

KP 28 T8

J. A. PHILLIPS & CO. LTD., BIRMINGHAM, ENGLAND

త్వరలో పూర్ణారోగ్యము పొందాలంటే?

యిదే మార్గము

రస, విష, గంధకాగులు, వెగటు, వాంతి వికారముచేని దివ్యౌషధము.

15 రోజులలో గుణ నిరూపణ

కుష్ఠు, బొల్లి, సుఖ రోగములకు

గ్యారంటీ చికిత్స

ఇంగ్లీషు తెనుగు, తమిళం, ఒరియా భాషలలో కేటలాగులుచితం.

అమృత ఫార్మసి

చర్మరోగ చికిత్సాలయము

బ్రాంచి:— రాజమండ్రి. గోదావరి స్టేషను ఎదుట

హె. ఆ. మారుటేరు, ప. గో. జిల్లా

TILLEY REGD.



లాంపులు, రేడియేటర్సు

సాదా కిరోసిన్ వాడవచ్చును

మేలు రకం చౌక ధర

తిన్నగా పొగపోవును, తేలికగా వుపయోగించును, బలమైన ఒత్తి, వేడిమి కాచు గ్లాసు, ఇత్తడి మీద నవీన పద్ధతులతో పాలిష్ చేసిన స్టీలుతో పూర్తిచేయబడినది

గ్యాలన్ X 246 300 క్యాండిల్ పవరు 12 గంటలు 1½ పింటుతో వెలుగును

బ్రిటిష్ తయారు

THE TILLEY LAMP COMPANY LTD

HENDON, ENGLAND

MR G K CHATTERJEE, P O Box 599 Calcutta, 29

కృష్ణాజిల్లాలో వైద్య, విద్యాసౌకర్యాలు

1949-50 సంవత్సరం జిల్లాబోర్డు పరిపాలనానివేదికలో వివరణ

బందరు, అక్టోబర్ 7—

అక్టోబర్ 5 వ తేదీన జరిగిన కృష్ణాజిల్లాబోర్డు సాధారణ సమావేశంలో 1949-50 సంవత్సరం పరిపాలనా నివేదిక ఆమోదింపబడినది. వివేదిక కాలంలో బోర్డు దాదాపు 7 మాసములు జిల్లా కలెక్టరు పాలనక్రిందను 5 మాసములు ఎన్నుకొనబడిన బోర్డు పరిపాలనక్రిందను ఉంది.

జిల్లాబోర్డు పరిరక్షించుచున్న 7రోడ్లపొడవు 833 మైళ్లు. నివేదిక కాలంలో 74 మైళ్ల పొడవు గల క్రొత్తరోడ్లు వేయబడినవి. వాటిరోడ్ల పరిపోషణకు రు 4,91,816-లు ఖర్చు చేయబడినది.

ప్రాథమిక విద్య:—బోర్డుపరిపాలన క్రిందగల 604 ప్రాథమిక పాఠశాలలలో నూ 56,364 విద్యార్థులు చదువుతున్నారు. ఈసంవత్సరంలో 54 స్కూళ్లు క్రొత్తగా తెరువబడినవి. 9 స్కూళ్లు మూసివేయబడినవి. 13 స్కూళ్లు క్రొత్తగా తెరువబడి నాయి. 1,782 ఉపాధ్యాయులు పనిచేశారు. ప్రాథమిక విద్యాశాలలో విద్యార్థికి సగటున సాలీనా రు 23-12-6 ఖర్చయినది.

ఉన్నత విద్య

38 హైస్కూళ్లను, 4 మిడిల్ స్కూళ్లను గలవు. విద్యార్థుల మొత్తము సంఖ్య 16,128. వీరిలో బాలికలు 1,666. 1949 మార్చిలో స్కూల్ పైనల్ పరీక్షలో 1,499 మంది హాజరుకాగా 609 మంది మాత్రం ఉత్తీర్ణులైనారు.

హైస్కూళ్లలో సగానికి స్వంత భవనాలున్నవి. ప్రస్తుతం క్రొత్త భవనాలకు పైన అవకాశం లేదు. ఈ సంవత్సరములో బోర్డు విద్యకోసం రు 1,49,419/లు వికరవ్యయం చేసినది. సగటున విద్యార్థికి రు 67-6-7 ఖర్చు అయినది.

వైద్యసహాయం

బోర్డు యాజమాన్యమున వివిధ రకముల వైద్యశాలలు మొత్తము 80 ఉన్నవి. ఒక్కొక్క వైద్యశాలయంక్రింద 8½ చదరపు మైళ్ల విస్తీర్ణం, 20,000 జనాభా ఉన్నట్లు లెక్క తేలినది.

రోగికి ఒక్కొక్కరికి రు 0-3-8 చొప్పునబోర్డుకు వ్యయమగుచున్నది. అర్హతగల మెడికల్ ప్రాక్టీషనర్లు దొరకనందున కొన్ని ఆసుపత్రులు మూతపడినవి. 9 ప్రసూతి - శిశు సంరక్షణ కేంద్రములు సంతృప్తికరంగా పనిచేసినవి. విషూచి - మశూచి మలేరియా వగైరా వ్యాధులు కొన్నిచోట్ల కొంత జననష్టము కలిగినవి. ఆరోగ్యశాఖవారు సంతృప్తికరంగా నివారణ ప్రయత్నాలు చేశారు.

రోడ్ల సంరక్షణకుగాను దాదాపు 100 మైళ్ల పొడవున చెట్లు నాటబడెను. అందుకైన వ్యయం రు 7,402-0-0. సంత చెరువు మూలమున వచ్చిన ఆదాయం రు 8,227-0-0.

ఆర్థిక పరిస్థితి:—బోర్డునకు అన్ని అక్కౌంట్ల క్రింద వసూలైన మొత్తము రు 55,28,879. ఈ బోర్డు చేసిన ఖర్చులు రు 51,45,048.

పంచాయతీ బోర్డులు:—19 మేజరు పంచాయతీల ఆర్థిక పరిస్థితి సంతృప్తి కరంగానున్నది. ఇవిగాక 186 మైనరు పంచాయతీలు ఉన్నవి.

తీర్మానాలు

జిల్లా హెల్తాఫీసరు డాక్టర్ సూచనపై జిల్లాలోని క్రింది గ్రామాలలో పశువుల వృద్ధి కొరకు ఆబోతులను కొని బాధ్యులైన గ్రామస్థులవద్ద ఉంచుటకు అంగీకరించారు. వ్యయంలో కొంత భాగం గవర్నమెంటు గ్రాంటు ఇస్తుంది. జగ్గయ్యపేట - ఘంటసాల - మునునూరు - కొయ్యూరు పాడు - మూలపాడు - తోట్లవల్లూరు - పెనుకంచిప్రోలు - గోపవరం - వీరవనేనిగూడెం - ముదునూరు - విస్సన్నపేట - బోయకొండ - చింతలపాడు - నందివాడ - ముదినేపల్లి - రావిచర్ల - కపిలేశ్వరపురం. మిస్టర్ అప్పికట్ల జోసెఫ్ పత్యాన్ని రెండవసారి పునరుద్ధరిస్తూ తీర్మానించారు.

గన్నవరం శ్రీ సరోజినీదేవి హరిజన హాస్టలుకు రు 700/- విరాళం, ఇచ్చారు. బోర్డు వల్లూరు స్కూలుకు రు 7510/- కిమ్మతు చేయు అంచనాలను గ్రామకమిటీ ఏర్పాటు చేయుటకు, అందులో రు 4,900/- బోర్డు భరించుటకు అంగీకరించబడింది. మాచికొండ హైస్కూలుకు శ్రీ విపురావుగారి రేడియోను, గోగినేని బ్రదర్సు ఏజన్సీవారు గడియారం దానం చేయగా అంగీకరించారు. బోర్డు సెకండరీ స్కూళ్ల ఉపయోగార్థము దినపత్రికలు, వార-పక్ష-మాసపత్రికలు కొనుటకు ఆయా స్కూళ్ళ జనాభాబట్టి రు 100/-నుండి రు 5'/-వరకు మంజూరు చేశారు.

గన్నవరం తాలూకా మంతెన గ్రామస్థులు స్కూలునిమిత్తం యీవరకే కట్టబడియున్న రు 25,000/— కిమ్మతుచేయు ఇల్లు బోర్డు వశం చేసుకొనడానికి బోర్డు ఆమోదించింది.

మండపల్లి పంచాయతీ బోర్డును రద్దుచేసే విషయంలో విచారించి నివేదిక పంపుటకు శ్రీయుతులు మిరెడ్డి వెంకట సుబ్బారావురెడ్డి, గుడివాడ రామచంద్రరావు, అల్లూరి వెంకటసుబ్బయ్యగార్లను కమిటీగా నియమించారు.

టెండరు నోటీసు

జగ్గయ్యపేట పంచాయతీబోర్డు

జగ్గయ్యపేట పంచాయతీబోర్డు లిమిట్సులో యున్న గ్రావెల్ రోడ్లు మరమ్మతుచేయుటకు టెండర్లు పిలువబడుచున్నవి. సదరు టెండర్లు ది 20-10-50 తేదీ సాయంత్రం 4 గంటలవరకు యీ దిగువ సంతకం చేసినవారిచే తీసుకొనబడును. పదరు పనులయొక్క యెస్టిమేట్ల మొత్తము విలువ రు 1,675-0-0. టెండరు కండీషనులు వగైరా ఆఫీసు పనివేయుకాలములో ఆఫీసునుండి పొందవచ్చును.

(సం) యం. నరసింహారావు

10-10-1950 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

రూ. 1,000 పొందండి!

సునాయాసంగా ఆర్జించినచో మీరు రూపాయలు పొంద గలుగుదురు. నేడే ఈ విలాసమునకు వ్రాయండి—

CALICO SILK CO., Post Box 106, CALCUTTA-1

శ్రీకాకుళంజిల్లాలో క్షామ సూచనలు

ప్రభుత్వం తక్షణ సహాయానికి విజ్ఞప్తి

చెక్కలి, అక్టోబర్ 6—

గతవారం రోజులలో ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసు సంఘ కార్యదర్శి శ్రీ కొల్లి హరికృష్ణ చౌదరిగారు, జిల్లా ఇరిగేషన్ సంఘ కార్యదర్శి శ్రీ రత్నాల రామచంద్రరావు చౌదరిగారు శ్రీకాకుళం జిల్లాలోని ఇచ్ఛాపురం, సోంపేట, చెక్కలి, నరసన్నపేట తాలూకాలలో పర్యటన చేశారు. వారు స్వయంగా చూచిన విషయాలను క్రింది విధంగా తెలియజేస్తున్నారు —

"ఆయా తాలూకాలలో గత రెండు మాసాలనుంచి వర్షాలు లేనందువల్ల వరినాట్లు ఎండిపోయినవి. చెక్కలి తాలూకాలో సాగులో సగం వంతు భూమి ఉబాలేక కొట్టుపడి వున్నది. నాట్లు ఎడినచోట వర్షాలులేక ఎండిపోతున్నవి. ఇకమీదట వర్షముపడినా నాట్లు కుళ్ళిపోవునే గాని ఎట్టి ప్రయోజనం వుండదు. జిల్లాలో పగటున వానగిరాలు ఎంత కూడా పండే సూచనలు లేవు. ప్రజలలో సంక్షోభం ప్రబలుతున్నది. ఎక్కువగానం కూడా లభించడం దుర్లభమని తోస్తున్నది. వచ్చే ఏడాది పంటకు విత్తనాలు లభ్యంకాని దురవస్థ సంభవించినది. ఇప్పటి క్షామపరిస్థితికి ప్రస్తుత వాతావరణం మరింత దోహదం చేస్తోంది. పెరుగుతెనగపంట పదునులేక భూగర్భంలోనే నశించిపోతున్నది. ప్రభుత్వం వెంటనే పరిశీలన జరిపి కరువు ప్రాంతంగా ప్రకటించి కరువు పనులక్రింద నీటివాగుల మరమ్మత్తులుచేసి తద్వారా పీడిత ప్రజలకు కూలీ కల్పించి శాశ్వత క్షామనివారణకు వంశధార నది ప్రాజెక్టు నిర్మాణం చేయించవలెనని కూలీ కల్పించి క్షామ నివారణకు పూనుకోవలసిందిగా ప్రభుత్వాన్ని అర్థించుచున్నాము.

"పూర్తిగా పంట నష్టపడ్డ రైతులకు ఉచితంగా విత్తనాలు, ఎరువులు సప్లయిచేసి వచ్చేపంటకు ప్రోత్సహించవలసిందిగా కోరుచున్నాము.

"ముఖ్యంగా చెక్కలి తాలూకాలో పంటలు చాలావరకు నష్టపోయినందున శిస్తు వసూళ్లు నిలుపుదల చెయ్యాలి. సహకార పరపతి సంఘాల ద్వారా రైతులు పుచ్చుకొన్న అప్పులు తీర్చడం నిమిత్తం రైతాంగానికి ఒక సంవత్సరం అదనంగా గడువు యివ్వవలెనని కోరుచున్నాము. పరిస్థితులు పూర్తిగా విషమించకముందే తగిన చర్య తీసుకొని పై సూచనల ప్రకారం తగు నివారణ కార్యక్రమములు చేయించవలయునని ప్రభుత్వాన్ని కోరుచున్నాము."

గన్నవరంలో బియ్యానికి యిబ్బంది

గన్నవరం, అక్టోబర్ 10—

శ్రీ తుర్లపాటి వెంకట కుటుంబరావుగారు యిలా వ్రాస్తున్నారు:

"ఒక నెలనుంచి ఇక్కడ రేషన్ డిపోలలో బియ్యం సక్రమంగా లభించడంలేదు. రేషన్ డిపోలకు వారానికి రెండు రోజులు సరసగా బియ్యం రావడం లేదు. వచ్చిన బియ్యం కోటా స్వల్పంగా వుండడంచేత, ముందు వెళ్ళినవారికి మాత్రమే రేషన్‌బియ్యం లభించడం, ఆలస్యంగా వెళ్ళినవారికి లభించకపోవడం జరుగుతున్నది. బియ్యం సరిగా లభించకపోవడం చేత బియ్యం కొనుగోలుదార్లు ఎన్నో అగచాట్లకు పాల్పడవలసి వస్తున్నది.

"క్రొత్త పంట వచ్చేవరకు ఎలా జరుగుతుందో నని ప్రజాసామాన్యం ఆందోళన చెందుతున్నారు. ఆరు బొమ్మల బియ్యమే సరిపోక నానా అగచాట్లు పడుతుండగా, అవి కూడా సరిగా లభించకపోవడంచేత బియ్యం కొనుగోలుదార్లు అనేక కష్టాలకు పాల్పడవలసి వస్తున్నది.

"అధికారులు ఇక్కడ రేషన్ డిపోలకు బియ్యం సరిగా సరఫరా జరిగేటట్లు చూడాలని కోరుతున్నాము."

31 బస్తాల వడ్లు జప్తు

నగరి, అక్టోబర్ 11—

నగరికి సమీపంలో కంత్రిగ గ్రామం నుంచి చిత్తూరుకు దొంగతనంగా ఏడు రెండెద్దులబళ్లలో 31 బస్తాల వడ్లు రవాణా చెయ్యబడనున్నట్లు తెలిసి అసిస్టెంట్ తాలూకా సప్లయి ఆఫీసర్ శ్రీ నారాయణప్పగారు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీ తిరువెంగటయ్యగారు నగరి గ్రామమునసబు శ్రీ ఎన్. జి. పెరుమాళ్ మొదలిగార్లు ఎట్టకొని ధాన్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

ధాన్యం బస్తాలను గడ్డిమోపులక్రింద దాచి తీసుకొని వెళ్ళడానికి ప్రయత్నం జరిగిందట.

పామర్రులో రేషన్‌షాపుల మూసివేత

పామర్రు, అక్టోబరు 10—

శ్రీ కోగంటి దుర్గామల్లికార్జున రావుగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

"పామర్రులో బియ్యం అమ్మేకొట్లు మూడు మాత్రమేవున్నవి. రెండు రోజులనుంచి మూడు దుకాణాలు మూసివెయ్యబడే వున్నవి. పేదసాదలు పెక్కుమంది బియ్యంకోసం రోజూ దుకాణానికి వచ్చి నిస్పృహతో వెళ్లిపోతున్నారు. బియ్యం దుకాణాలకు ఎప్పుడు వచ్చేదీ ఎవరూ చెప్పడంలేదు. బియ్యం వచ్చేవరకు గ్రామస్థులు ఏమి తినవలసి నదీ తెలియడంలేదు."

తణుకు తాలూకాలో ధాన్యసేకరణ

(మన విలేకరి)

తణుకు అక్టోబరు 10—

తణుకుతాలూకా సప్లయి ఆఫీసరు శ్రీ టి. వి. సుబ్బారావుగారు ఫిర్కా సప్లయి ఆఫీసరు మహమ్మదు నిజాముద్దీన్, పెరవలి ఫిర్కా సప్లయి ఆఫీసరు పేక్ ఎసాపగారంతో వుండ్రాజవరం గ్రామంలోనే సుమారు 600 ధాన్యం బస్తాలు సేకరించారు. తాళ్లపాలెం శ్రీ వి. విర్రిలింగం తాలూకా సప్లయి ఆఫీసరు శ్రీ టి. వి. సుబ్బారావు గార్లు అండవల్లిగ్రామంలో సుమారు 372 ధాన్యం బస్తాలు సేకరించారు.

పర్మిట్టులేకుండా రవాణా అయ్యే 3 వడ్ల బళ్ల బియ్యం 60 బస్తాలు తరిమిపట్టుకొన్నారు.

అప్పాంపేట విరాళం

తణుకు పంచాయతీబోర్డు అధ్యక్షుడు శ్రీ ముళ్ళపూడి తిమ్మరాజుగారి అధ్యక్షతను సమావేశమయి అప్పాం పేటకి రు 250 విరాళమివ్వుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు.

"వ్యవసాయ సంస్కరణలను తప్పక అమలుపరుస్తాము"

నవంబర్ మాసాంతానికి ప్రత్యేక సంఘం తొలి నివేదికను సమర్పించగలదని మద్రాస్ అసెంబ్లీలో మంత్రి వెల్లడింపు

మద్రాసు, అక్టోబర్ 13—

వ్యవసాయ సంస్కరణలసంఘం తన తాత్కాలిక నివేదికను నవంబర్ మాసాంతంలోగాను, తుది నివేదికను మరి మూడునెలలలోను ప్రభుత్వానికి సమర్పించనున్నదని నేడు మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో మంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు వెల్లడించారు.

వ్యవసాయ సంస్కరణ చాలా చిక్కులతో కూడిన సమస్యని ఆయన పేర్కొంటూ భూస్వాములకు, కౌలుదారులకూ, వ్యవసాయదారులకు, రైతులకూ సద్భావం పొంగడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేయగలదని నొక్కి వక్కాణించారు. వ్యవసాయకూలీల ప్రయోజనాలు కూడా పరిరక్షింపబడగలవని హామీ యిచ్చారు.

రెవిన్యూ సంస్కరణల సంఘం నిర్మాణానికైన వ్యయంక్రింద 32,500 రూపాయలు మంజూరు చేయవలసిందని తాను చేసిన ప్రతిపాదనపై చర్చజరిగిన సందర్భంలో మంత్రి పైవిషయాలు తెల్పారు. "మంత్రుల, ప్రభుత్వాధికారుల, ప్రధాన కార్యాలయోద్యోగుల ఖర్చుక్రింద ఈ మొత్తాన్ని జమకట్టాలని మంత్రి ప్రతిపాదించారు.

ఈ మొత్తం, మరి 17 డిమాండులకు సంబంధించిన 15,21,900 రూపాయలు కూడా అసెంబ్లీ మంజూరు చేసింది.

రెవిన్యూ సంస్కరణల సంఘంకోసం డబ్బు ఖర్చు పెట్టడం సముచితమా కాదా అనే విషయంపై చర్చ జరపడం నిమిత్తమేమి, ప్రభుత్వ విధానం సమగ్రంగా తెలుసుకోవడానికేమి కేంద్ర పేర్కొన్న సభ్యులు తీర్మానాలు ప్రతిపాదించారు: శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు, శ్రీ కె. ఆర్. కరంత్, శ్రీ ఎమ్. జి. నటేశ చెటియార్, మిస్టర్ హెచ్. ఎస్. హుస్సేన్, అబ్దుల్ సలాం, మహబూబ్ అలీబేగ్.

సంస్కరణల సంఘం ఏనాటికి తమ కార్యక్రమాన్ని పూర్తి చేయగలదో, ఎప్పటికి చట్టం అమలులోకి రాగలదో మంత్రి చెప్పి వుండవలసింది అని శ్రీ కరంత్ విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో ప్రధాన భాగమైన భూమి సంస్కరణలను ఇప్పటివరకు అమలు పరచలేదని ప్రభుత్వానికి జ్ఞాపకంచేసి ప్రజల అసంతృప్తిని వివరించారు.

అసలు ఈ సంఘాన్నే నియమించవలసినపని లేదని, కౌలుదార్లకు సహాయంచేయాలని ప్రభుత్వం మనసారా తలచివుంటే కుమరప్ప కమిటీ సిఫారసులనే అమలుపరచి వుండేదని శ్రీ ఎస్. నాగప్పగారు విమర్శించారు.

సంస్కరణల సంఘం ధనికవర్గాలకు ప్రాతినిధ్యంవహిస్తున్నదని మిస్టర్ హెచ్. ఎస్. హుస్సేన్ ఆరోపించారు. కౌలుదార్లగోడు ఆలకించే వారు ఒక్కరూ సంఘంలో లేరన్నారు. సంఘ కార్యక్రమాలు ఒక్కటే వెల్లడి కావడంలేదని అంతా మాయగావుందని అన్నారు.

సీలైన్డింగలకు వాయిదాలు వేయడంకోసమే చెక్కు సమస్యలను ప్రత్యేక సంఘాల పరిష్కారానికి పెడుతున్నారని మిస్టర్ ఎమ్. ఏ. సలాం ఆరోపించారు. కాంగ్రెసులో ధనిక భూస్వాములదే పై చేయిగా వున్నదని చెప్పారు.

జమీందారీల రద్దు అనంతరం కూడా రైతుకు సొంతు భూమి యివ్వలేదని, మధ్యదళారులకు, పట్టాదారులకు "పట్టంగట్టినా"రని మిస్టర్ మహబూబ్ అలీబేగ్ విమర్శించారు.

వ్యవసాయదారులలో అనిర్వచనీయమైన అసంతృప్తి ఆందోళన ద్యోతకమౌతున్నదని శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు వక్కాణించారు. కమిటీలను ఏర్పాటు చేయడంతో కాలం గడపక వ్యవసాయ సంస్కరణల గురించి ప్రభుత్వం అభిప్రాయం, విధానం సుస్పష్టం చేయాలని ఉద్ఘాటించారు. రైతులలో ఒక విధమైన ధైర్యం కలుగజేయాలని హెచ్చరించారు.

ఇప్పుడు కొద్దో గొప్పో భూమి సంస్కరణలు అమలుపరచి రైతులకు మేలుచేస్తేనప్పు వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌వారు తలయెత్తుకు తిరగలేరని శ్రీ అన్నాప్రగడ కామేశ్వరరావుగారు హెచ్చరించారు.

మంత్రి హామీ

ప్రజలకు మేలు చేయగల వ్యవసాయ సంస్కరణలను అమలు పరచాలని ప్రభుత్వం హృదయపూర్వకంగా కాంక్షిస్తున్నదని, ఎంతటి ప్రశయం వచ్చినా వాటిని అమలుపరిచి తీరుతుందని సభ్యుల విమర్శలకు సమాధానాలిచ్చిన సందర్భంలో మంత్రి వక్కాణించారు.

సంస్కరణల సంఘాన్ని నియమించేటప్పుడే అట్టి నియామకానికి గల ఆవశ్యకతను ప్రభుత్వం స్పష్టంచేసిందని యిప్పుడు ఆ సంఘాన్ని నియమించవలసిన పనేలేదని విమర్శించడంలో అర్థం లేదని వక్కాణించారు.

ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నారు.

వ్యవసాయ సంస్కరణల సంఘం వంపిన ప్రశ్నావళికి ఒక్క భూస్వాములేకాక అన్ని వర్గాలవారు సమాధానాలంపారు. సంస్కరణలు అమలు పరచడంలో ఆలస్యంచేయాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఎన్నడూలేదు. అదిలో సెప్టెంబర్ 30 వ తేదికి నివేదిక సమర్పించవలసిందిగా కోరినాము. కాని ప్రజల అభ్యర్థనను పాటించి ప్రశ్నావళికి సమాధానాలు చేరడానికి గడువు పొడిగించ వలసివచ్చింది.

తన పనిని త్వరగా ముగించుకోవాలని సంఘ

బ్లాక్‌మార్కెటీర్లపై తగు చర్యలు

తమ ప్రభుత్వం పరిస్థితులను శ్రద్ధగా పరిశీలిస్తున్నదని మద్రాసు ముఖ్యమంత్రి వివరణ

మద్రాసు, అక్టోబర్ 13—

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామి రాజాగారు నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ బ్లాక్‌మార్కెటీర్లకు సంబంధించినంతవరకు రాష్ట్రంలో పరిస్థితిని ప్రభుత్వం శ్రద్ధగా గమనిస్తున్నదని, అపరాధులు పట్టుబడ్డప్పుడు వారిపై తగు చర్య తీసుకోబడగలదని అన్నారు.

విలేకరుల అడిగిన మరొక ప్రశ్నకు జవాబు చెబుతూ బ్లాక్‌మార్కెట్ వ్యాపారం చేసేవాళ్ళు జాబితా తనదగ్గర ఉన్నా తాను దానిని బయట పెట్టజాలనని అన్నారు.

రాష్ట్రంలో ఆహార పరిస్థితిని గురించి ప్రస్తావించి ఇప్పుడు బాగా వర్షాలు కురిస్తే రేషన్ బియ్యం కోటాను హెచ్చుచేసే సంగతిని గురించి వచ్చే ఫిబ్రవరిలో ఆలోచించ గలమని ఆయన అన్నారు.

బర్మానుంచి ప్రయివేటు వర్తకులు బియ్యాన్ని దిగుమతి చేసుకోవడానికి సంబంధించినంతవరకు, ఇటీవల ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ తిరుమలరావుగారు వచ్చి వెళ్లిన తరువాత పరిస్థితి ఏమైనా మారిందా అన్న ప్రశ్నకు జవాబు చెబుతూ శ్రీ కుమారస్వామి రాజాగారు ఇలా అన్నారు:—"ఈ విషయాన్ని గురించి ఏదో నిర్ణయం చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిది.

అవసరమైతే ఇందుకు సంబంధించిన సమాచారం అంతనీ కేంద్ర ప్రభుత్వానికి మద్రాసు ప్రభుత్వం తెలియపరుస్తుంది. ఇంతకుమించి ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం చేయగలిగిందేమీలేదు."

ఇటీవల మద్రాసు మంత్రివర్గం సమాలోచించిన ఎన్నికల బిల్లులో కొత్త సంగతులు ఏమీలేవు. చాలావరకు పాతకాలపు నియమావళే ఇందులో పొందుపరచబడింది."

బీహారు ప్రభుత్వం తీవ్రకృషి

పాట్నా, అక్టోబర్ 13—

బ్లాక్‌మార్కెటింగును అక్రమ నిలవలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల వల్ల బీహారులో సత్ఫలితాలు కలుగుతున్నట్లు తెలుస్తున్నది.

చిన్న పోలీసులు ముజఫర్ పూర్‌లో ఒక వర్తకుని ఇంటిపై దాడిచేసి నాలుగు గదులలో దాచబడిన బట్టల బేళ్లను స్వాధీనం చేసుకున్నారు.

ఆహార ధాన్యాలను అక్రమంగా నిలవచేసినందుకు సాహెబ్ గంజ్‌లో ఒక కోటీశ్వరునితో పాటు మరి అయిదుగురు ధాన్యం వర్తకులను పోలీసులు అరెస్టు చేశారు.

వీరికి జామీనులు నిరాకరించ బడినట్లు ఆ ప్రాంతంనుంచి వస్తున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది. వీరిలో ఒకరు కాంగ్రెస్ సంఘం మాజీ కార్యదర్శి కూడా.

గయలో మరొక కోటీశ్వరుడైన బట్టల వర్తకుడు పారిపోయాడు. అరవైవేల రూపాయలుగల ఈయన దరాస్తిని పోలీసులు జప్తు చేశారు.

పాట్నా బట్టల వర్తకుల వింత వినతి

పాట్నా, అక్టోబర్ 12—

పాట్నాలోని బట్టల వర్తకులందరూ నేడు సమావేశమై కంట్రోల్ నియమావళిని ఉల్లంఘించారని కొందరు వర్తకులపై పెట్టబడిన కేసులను ఉపసంహరించుకోవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అందరికి, అనంతరం సంఘం కార్యక్రమాన్ని అంకితంచేస్తారు.

జమీందారి ప్రాంతాల గురించి కూడా ఇప్పుడే ఎందుకు విచారణ జరిపించడం లేదని శ్రీ నటేశ మొదలియార్ విమర్శించారు. అయితే ఒక విషయం గమనించాలి. జమీందారీల రద్దు చట్టం ప్రకారం జమీలు రైత్వారీ భూములుగా మార్చబడతవి. అప్పుడు వాటిలో సంస్కరణలు అమలుపరచడం గురించి ఆలోచించాలి అంతేకాని ఇప్పటికిప్పుడే జమీలలో సంస్కరణలు అమలుపరచడం మాటలలో చెప్పినంత తేలికైన పనికాదు.

ఇప్పటి పట్టాదారులలో నూటికి 94 మంది చిన్న పట్టాదారులు. వీరిలో నూటికి24 మంది రూపాయలోపు, 18 మంది 10 రూపాయలలోపు, 12 మంది 10 రూపాయలకు పైన, 30 రూపాయలలోపు శిస్తుచెల్లించేవారు. ఇదంతా చిక్కులతో కూడుకున్న పని. ఈ విషయమై ప్రభుత్వం సమగ్రంగా పరిశీలించి భూస్వామికి కౌలుదారుకూ, వ్యవసాయ దారుకూ రైతుకూ సద్భావం పొంగడానికి తగు చర్యతీసుకొంటుంది. వ్యవసాయ కూలీల విషయంలో కూడా ప్రభుత్వం అశ్రద్ధ వహించదు. వారి ప్రయోజనాలను కూడా ప్రభుత్వం పరిరక్షించగలదు. మీరందరు సహనం ప్రదర్శించవలసిందిగా కోరుతున్నాను.

అటుపిమ్మట పై డిమాండులు ఆమోదించబడినవి.

సప్లిమెంటరీ ఇరిగేషన్ డిమాండులపై చర్చ

మద్రాసు, అక్టోబర్ 13—

మద్రాసు అసెంబ్లి నేటి ఉదయం సమావేశమైనప్పుడు పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ భక్తవత్సలంగారు సప్లిమెంటరీ బడ్జెట్‌లో రెవిన్యూ డిమాండ్ క్రింద ఇరిగేషన్ శీర్షికతో 100 రూపాయలు మంజూరు చేయవలసిందని ప్రతిపాదించారు.

వచ్చే జనవరిలో ఢిల్లీలో జరుగగల అనకట్టల నిర్మాణానికి సంబంధించిన ఇంజనీర్ల అంతర్జాతీయ కాంగ్రెస్ ఖర్చుల క్రింద 50,000 రూపాయలకు సంబంధించినదే ఈ డిమాండ్ అని వివరించారు. ఈ సభ సందర్భంలో ఇరిగేషనల్ కెనాల్స్, సాయిల్ మెకానిక్స్, హైడ్రాలిక్ రిసెర్చి, వరదల కంట్రోల్, వగైరా సమస్యలకు సంబంధించిన అంతర్జాతీయ నిపుణుల సమావేశాలు, ఇంటర్నేషనల్ పవర్ కాన్ఫరెన్సు కూడా ఢిల్లీలో జరుగగలవని ఈ సందర్భంలో శ్రీ భక్తవత్సలంగారు వివరించారు.

ఈ డిమాండ్‌కు మిస్టర్ మహబూబ్ అలీబేగ్, శ్రీ యస్. నాగప్ప మిస్టర్ అబ్దుల్ సలామ్ గారు ఒక్కొక్క రూపాయికోత తీర్మానం ప్రతిపాదించడానికి అనుమతి ఇవ్వబడింది.

తనకోత తీర్మానంపై ప్రసంగిస్తూ ఇట్టి అంతర్జాతీయ సమావేశాల ప్రయోజనమేమిటో ప్రభుత్వందగ్గరనుంచి సవివరంగా తెలుసుకోవడమే తన అభిమతమని మిస్టర్ మహబూబ్ అలీబేగ్ అన్నారు.

శ్రీ నాగప్పగారు ప్రసంగిస్తూ ప్రభుత్వ కృషికి అడ్డుపడడం తన అభిమతంకాదని, ఈ సమావేశాలు ఎంతవరకు ఇంజనీర్లు, తక్షణమే ఇరిగేషన్ సౌకర్యాలు కావలసివున్న రాయలసీమ, నెల్లూరు, గుంటూరు జిల్లాలవారికి వుండదమే తన అభిమతమని అన్నారు.

మిస్టర్ యం. ఏ. సలాం ప్రసంగిస్తూ మన రాష్ట్ర ప్రభుత్వం తలపెట్టిన వివిధ ప్రణాళికల పరిశీలనకు ఎంత మంది విదేశ నిపుణులను రాష్ట్రానికి ఆహ్వానించదలచుకున్నారో, అందుకు ఎంత ఖర్చు అవుతుందో ఆ వివరాలను తాను తెలుసుకోదలచినానని అన్నారు.

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు ప్రసంగిస్తూ పెద్ద పెద్ద ప్రణాళికల కంటె చిన్న వాటిపై హెచ్చుగా మన దృష్టిని కేంద్రీకరించడం మంచిదని అన్నారు.

శ్రీ యన్. యస్. వరదాచారిగారు ప్రసంగిస్తూ దక్షిణాది ఇంజనీర్లు ఈ అంతర్జాతీయ సభలలో పాల్గొనవలసివున్నదని అన్నారు.

శ్రీపివర్తి వెంకటసుబ్బయ్యగారు ప్రసంగిస్తూ ఇటి అంతర్జాతీయ సమావేశాలను ఇండియాలో జరపడంపట్ల తమ హర్షాన్ని ప్రకటించారు.

అబ్దుల్ హమీద్‌ఖాన్ ప్రసంగిస్తూ ఇట్టిసభలకు కేంద్ర ప్రభుత్వము ఖర్చులను భరించడం మంచిదని సూచించారు.

శ్రీ కాశేశ్వరరావుగారు ప్రసంగిస్తూ ఇటి అంతర్జాతీయ సమావేశాలు ఢిల్లీలో జరగడం

(మిగత 6వ కాలంలో)

1950 అక్టోబర్ 15 ఆదివారం

వికృతినామ సంవత్సర ఆశ్వయుజ శుద్ధ చవితి

చవితి వ 10-18 గంటలవరకు

అనూరాధ నక్షత్రం వ 11-10 గంటలవరకు

వర్జ్యం: సా 4-15 నుండి 5-44 గంటలవరకు

(4 వ కాలం తరువాయి)

అరుదు అని, ఇటీవలనే రాష్ట్ర ప్రభుత్వం నైతం పాలొనదగినంత కృషిని తాను చేయడం సముచితమని అన్నారు.

సభవారు ఫలహారాలకు లేచేవేళకు శ్రీ కాశేశ్వరరావుగారి ప్రసంగం పూర్తికాలేదు.

ఫలహారానంతరం అసెంబ్లి తిరిగి సమావేశమైనప్పుడు శ్రీ కాశేశ్వరరావుగారు తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రామపాదసాగర్ నిర్మాణాన్ని వివరంగా వాయిదావేసి నప్పటికి మద్రాసు రాష్ట్రం ప్రధాన సమస్య ఇప్పటికీ ఆహారమేనని, ఇందుకోసం ఆంధ్రదేశంలో ఇరిగేషన్, హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవలసివున్నదని అన్నారు.

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ భక్తవత్సలంగారు చర్చకు జవాబు చెబుతూ ప్లానింగ్‌కు సంబంధించినంతవరకు ఈ రాష్ట్రం అవసరాలకు తగినంత ప్రాధాన్యం ఇవ్వబడేటట్లు రాష్ట్ర ప్రభుత్వం తగు శ్రద్ధవహించకలదని అన్నారు.

రామపాదసాగర్ ప్రాజెక్టును గురించి ప్రస్తావించి బ్రహ్మాండమైన దాని నిర్మాణ వ్యయం చూచి ఇండియా ప్రభుత్వం దిగ్భ్రమ చెందిందని, రేపు ఢిల్లీలో సమావేశమయ్యే అంతర్జాతీయ ఇంజనీర్లు ఇంత గొప్పప్రాజెక్టును మనకు ఇండియా ప్రభుత్వానికి అందుబాటులో వుండేటంత తక్కువ వ్యయంలో నిర్మించడం ఎలాగో సూచించగలరని తాము ఆశిస్తున్నామని కూడా శ్రీ భక్తవత్సలంగారు అన్నారు.

ఈ అంతర్జాతీయ మహాసభకు 50 వేల రూపాయలు ఖర్చుపెట్టడం సముచితం కాదన్న వాదాన్ని ప్రస్తావించి, ఈ మహాసభకు హాజరు కావడంవల్ల మన ఇంజనీర్లకు, మన ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించి పెక్కు నూతన విషయాలు తెలియగలవని శ్రీ భక్తవత్సలంగారు సమర్థించారు.

ఈఅంతర్జాతీయ సమావేశాన్ని ఇండియాలో జరుపగలమని సెంట్రల్ ఇరిగేషన్‌బోర్డు "ఆహ్వానించిందని" ఇందులో మద్రాసుతోపాటు ఇతర రాష్ట్రాలన్నీ కూడా పాల్గొనగలవని ఆయన అన్నారు.

ఈ సమావేశానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమర్థులైన ఇంజనీర్లు ప్రతినిధులుగా పంపబడగలరని చెబుతూ ఎవరో ఒక సభ్యుడు కోరినట్లు కేవలము రాయలసీమ, గుంటూరు, నెల్లూరుజిల్లాలకు సంబంధించిన వారినే ప్రతినిధులుగా పంపగలమని హామీ ఇవ్వడం సాధ్యం కాదని ఆయన అన్నారు.

మన రాష్ట్రానికే ప్రత్యేకమైన ఇంజనీరింగ్ సమస్యలను గురించి నిపుణులతో మన ఇంజనీర్లు చర్చించగలరని ఆయన అన్నారు.

విదేశాలనుంచి వచ్చిన ఇంజనీరింగ్ నిపుణులు మన రాష్ట్రంలో తుంగభద్ర ప్రాజెక్టు ప్రాంతాన్ని, కావేరి అనకట్ట ప్రాంతాన్ని సందర్శించగలరని ఆయన అన్నాడు.

పబ్లిక్‌వర్క్సు మంత్రి ఉపన్యాసం విన్నతరువాత సభ్యులు తమ సవరణలన్నీ ఉపసంహరించుకోబడినవి. అనంతరం డిమాండు ఆమోదించబడింది.

పాటియాలా, తూర్పు పంజాబు సంస్థానాల యూనియన్‌లో కోతులను చంపినవారికి బహుమతులివ్వడానికి నిశ్చయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది.

విపణి వీధి

మద్రాసు, అక్టోబర్ 14—

అమ్మకం వస్తు		రు. అ. పై.
నవరం బిల్లరధర	....	76-4-0
పాట్లా బంగారం	....	111-8-0
మూసా బంగారం	....	109-4-0
వెండి పలకలు	....	183-8-0
వెండి బిల్లర ధర	....	1-14-0

వేరుశెనగ గింజలు

(681 పౌనులు) పెషల్ వరకు		
(కోరమాండల్)	209-0-0	210-0-0
వేరుశెనగ నూనె బజారు ధర		
3% ఎస్. ఎస్. ఎ. రెడి		410-0-0
అక్టోబరు 3%		406-0-0
నవంబర్ 3%		385-0-0
నవంబర్, డిసెంబర్		380-0-0
డిసెంబర్, జనవరి	370-0-0	371-0-0

ఆముదం

"వరపాలావుపేట్టు" (500 పౌన్లు)		315-0-0
తిరువత్తూరు	335-0-0	340-0-0

కొబ్బరినూనె

37½ పౌనుగలడబ్బా 1 కి	40-4-0	40-8-0

పంచదార

మార్‌హౌరా (2 అండర్)		93-0-0
"లోహట్"	..	91-10-6
"సరయా"	..	91-8-3
"మతి హౌరియా"	..	92-0-11
"ఉయ్యూరు"	..	90-12-3
"గౌరి"	..	93-7-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 13—

అమ్మకం వస్తు		రు. అ. పై.
పాట్లా బంగారం	....	110-4-0
వెండి 100-తులాలు	....	182-10-0
నవరసు	....	75-6-0

ఢిల్లీమార్కెట్ ధరలు

[బస్సిరర్ హరియామల్, గడోడియా మార్కెట్]

ఢిల్లీ, అక్టోబర్ 13—

మిర్యాలు (84½ పౌనుల)		
	మణుగు 1 కి	రు. 550—
లవంగాలు	..	188—
కొంత	..	214—
యాలకులు	..	130—148
చక్కెర	..	88—118
పసుపు (ఈరోడ్)	..	49—58
.. (నిజామాబాద్)	..	46—
.. (దుగ్గిరాల)	..	47—
తిప్పూర్ కొబ్బరి	..	85—88
వగ్గుబియ్యం	..	69—
మిర్చి	..	75—11
శీకాకాయ	..	70—88
ధనియాలు	..	85—105
వాము (కర్నూలు)	..	45—55
సోంపు	..	40—65
మెంతులు	..	40—45
మామిడివరుగు	..	30—70
గసగసాలు	..	75—77
బాదం	..	95—140
కిస్‌మిస్	..	144—
జీడిపప్పు	..	148—152

న్యూయార్క్ ప్రత్తి (డిశెంబర్)

న్యూయార్క్ డిసెంబర్ 13—

నేటి ఓపెనింగ్	....	38 66
నేటి క్లోజింగ్	....	38.54

విజయదశమికి ఆంధ్ర & దత్తమండలాలలో విడుదల

★ ఆర్కేస్ పిక్చర్సు "దేవమనోహరి" ★

★ పి. భానుమతి ★ బి. యస్. సరోజ ★ సి. హొన్నప్ప భాగవతర్ నటించినది

పూర్ణా పిక్చరువారి విడుదల

"వింధ్య హిమాచల యమునా గంగా ఉచ్ఛల జలధి తరంగా..."







(1) కావేరీ తీరంలో వీలాటి రేవు. (2) గోదావరిలో స్నానమాడడానికి నాసిక్ వచ్చిన యాత్రికులు (3) శివ సముద్రం వద్ద కావేరీ జలపాతం. (4) మాహూలీ వద్ద కృష్ణా తీరంలోవున్న మహా వట వృక్షం. (5) తల కావేరి (కావేరి పుట్టిన చోటు) (6)ప్రయాగలో త్రివేణీ సంగమ దృశ్యం. (7) గోకులంలో యమునానది స్నానఘట్ట కుడ్యం. (8) గంగలో క్రుంకులిడి కాశీవిశ్వేశ్వరుని సేవకు వెళ్లుతున్న భక్త జనం.

(వ్యాసం 5 వ పేజీలో)





Regd. No. M. 3938. ANDHRA PRABHA. MADRAS ★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపటి సంచిక
13 240
6 పేజీలు వెల ::
:: ఒక అణా
మద్రాసు: సోమవారం
16-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 80742

పెకింగ్‌కు వాషింగ్టన్ పరిగణన?

లండన్, అక్టోబర్ 14—

జనరల్ మెకార్థర్‌తో సంభాషించడానికి వెళ్ళిన ప్రెసిడెంట్ ట్రూమన్ కమ్యూనిస్టు చైనాను అమెరికా పరిగణించడానికి తగు ప్రాతిపదికలను తయారుచేయగలడని ట్రూమన్ వెంట పసిఫిక్‌కు వెళుతూవున్న "డైలీ మెయిల్" విలేకరి వ్రాస్తున్నాడు. దూరప్రాచ్యాన్ని స్థిరీకరింపజేయడమే తన లక్ష్యమని, అందుచేత పెకింగ్‌కు కోపంరాగల పని చేయరాదని మెకార్థర్‌కు ట్రూమన్ చెప్పగలడట. (గ్లోబ్)

ఇండియానుంచి అమెరికాకు ప్రత్తి ఎగుమతి

వాషింగ్టన్, అక్టోబర్ 14—

అమెరికా ప్రభుత్వం వ్యవసాయికాల ప్రత్తిని ఖరీదుచేయ దలచుకున్న దేశాలలో జాబితాలో ఇండియా పేరుకూడా చేర్చబడింది.

1951 మార్చి 31 వ తేదీతో అంతమయ్యే మొదటి ఎనిమిది మాసాలకు ఆయా దేశాలనుంచి ఇంతంత ప్రత్తిని దిగుమతిచేసుకోవాలని అమెరికా ప్రభుత్వం కొన్ని కోటాలను నియమించింది. అయితే ఈ సందర్భంలో ఇండియాకోటా ఎంతో ప్రకటించబడలేదు. ఇది ఇంకా నిర్ణయింపాలేదని వ్యవసాయశాఖ, ప్రత్తి కొనుగోలు సంపూర్ణత మిస్టర్ క్లోవిస్ వాకర్ అన్నారు.

వచ్చే ఎన్నికలలో పోటీచేయడానికి బీహారురాష్ట్ర ఫార్వర్డ్‌బ్లాక్ కార్యవర్గం ఆమోదించింది.

వేక్ దీవిలో ట్రూమన్, మెకార్థర్ మంతనాల సమాప్తి

కొరియా సమస్యపై జరిగిన చర్చలపట్ల అమెరికన్ ప్రెసిడెంట్ సంతృప్తి

నెహ్రూగాని, ఆయన దూతగాని సెక్రటరీ జనరల్ పదవిని స్వీకరించాలని రష్యా వాంఛ

లేక్‌సక్సెస్, అక్టోబర్ 14—

మిత్రరాజ్యసమితి సెక్రెటరీజనరల్‌గా పండిట్ నెహ్రూగాని, ఆయన దూతగాని నియమించ బడడం రష్యాకు సమ్మతంకాగలదని సోవియెట్ ప్రతినిధి ముష్కూర్ ఆమెజాన్ అరుష్యూవియన్ నేడు ప్రయివేటుగా పేర్కొన్నారు.

పండిట్ నెహ్రూ దూతలుగా తరుచు పేర్కొనబడుతున్నవారిలో ప్రసిద్ధ భారతీయ ఆర్థిక వేత్త సర్ ఏ రామస్వామిముదలియార్ ఒకరు.

ఈ సంగతి ఎలావున్నప్పటికీ ట్రిగ్వేలీ ఉద్యోగకాలపరిమితి మరొక టరమ్-పూర్తిగా అయిదేళ్లు-పొడిగించబడడం సర్వవిధాల సంభవమైనట్లుగానే నేడు కనిపించింది.

ముష్కూర్ లీనే సమితి సెక్రటరీ జనరల్‌గా తిరిగి ఎన్నుకోవాలన్న ప్రతిపాదనను గురువారం నాడు భద్రతా సంఘసమావేశంలో రష్యా వీటో చేసింది. అయితే ఆయనపట్ల అభిమానులుమాత్రం ఆదిలో అయిదేళ్ళపాటు ఈ పదవికి నియమించినది జనరల్ అసెంబ్లియే కావడంవల్ల భద్రతాసంఘం సిఫారసుతో నిమిత్తం లేకుండానే అసెంబ్లీ స్వయంగా ఉద్యోగకాలపరిమితిని పొడిగించవచ్చునని మరొకరినినియమించవలసినదిగా భద్రతాసంఘం సూచించనంతవరకు ఆదిలో చేసిన సిఫారసే చెల్లుతుందని వాదిస్తున్నారు.

ట్రిగ్వేలీ పదవీకాలపరిమితి పొడగించబడడం పట్ల బ్రిటన్, అమెరికాలు మిక్కిలి సుముఖంగా వున్నవి.

ఈ ఉద్యోగ కాలపరిమితిని ఒకటి రెండు సంవత్సరాలుమాత్రమే పొడిగించనగునని చెరు సూచించినప్పటికీ మూడు, లేక అయిదేళ్ళ వరకు పొడిగించవలసినదిగ ట్రిగ్వేలీ ఎట్టుఎట్టు తున్నాడట. ఏమైనప్పటికీ సెక్రెటరీ జనరల్‌ను నియమించే సందర్భంలో వచ్చే బుధవారం లోపుగానే జనరల్ అసెంబ్లీ సమావేశమై ఒకనియామకం చెయ్యవలసివుంటుంది. (యు పి ఐ)

సమీప ప్రాచ్యంలో యుద్ధాన్ని రెచ్చగొట్టాలని రష్యా యత్నిస్తున్నదట

పాశ్చాత్యరాజ్య రాజకీయ వర్గాలలో ఆందోళన

లండన్, అక్టోబర్ 14—

కొరియాయుద్ధం తనకు అనుకూలంగా పరిణమించనందున, సమీప ప్రాచ్యదేశాలలో యుద్ధాన్ని ప్రేరేపించడానికి రష్యా ప్రయత్నిస్తున్న సూచనలు కలవని రాజకీయవర్గాలవారు అంటున్నారు.

ఆఫ్ఘనిస్థాన్‌పై సోవియెట్ పలుకుబడి చల్లగా వ్యాపిస్తున్నదని, తత్ఫలితంగా పాకిస్థాన్ సరిహద్దులో ఏదో ఏదో సంఘర్షణలు జరుగుతున్నవనీ వారు పేర్కొంటున్నారు.

కర్తుకులు తిరుగుబాటు జరపగా వారిని అణచి పాకిస్తాన్ "ఎకపాయింగా" ప్రవర్తించిన కూడా సోవియెట్ బ్రాడ్‌కాస్టులో గతవారం ఆరోపించబడింది.

అధికార రీత్యా తెలిసినంతవరకు పాకిస్థాన్‌పై రష్యా ఆరోపణ చెయ్యడానికి ఇదే ప్రథమం.

ఆఫ్ఘనిస్థాన్ పరిహద్దులో సంఘర్షణను "కర్తుకుల విప్లవం" అని మాస్కో రేడియో పేర్కొని, పశ్చిమోత్తర పరిహద్దులలోని కొండజాతివారు ఈ తిరుగుబాటులో చేరవలసిందనికూడా కోరింది.

రాజకీయ వర్గాలవారు ఇంకా క్రింది విషయాలు చెబుతున్నారు.

పర్షియా, ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్ పరిహద్దులలో గల ప్రాంతాలలో రష్యా తన కార్యక్రమాన్ని రగిలించక్ష ఎట్టుదలగా అమలు జరుపుతున్నది తూర్పు యూరప్‌లోగాని, ఇండోచైనాలోగాని కుతకుతలాడుతున్న ప్రమాదంకంటె ఎక్కువగా కాకపోయినా, కనీసం అంతగాను ఈ ప్రాంతాలలో ప్రమాదం ఏర్పడుతున్నదని అట్లాంటిక్ ఒడంబడికలోని రాజ్యాలు ఆందోళన చెందుతున్నవి.

ప్రపంచంలో ఏ ప్రాంతంకంటెకూడా యుద్ధతంత్రరీత్యా పర్షియా ముఖ్యమైనది. పర్షియాపై ప్రాబల్యంగల రాజ్యం మధ్యప్రాచ్య దేశాలన్నింటినీ కంట్రోలు చెయ్యగలదు.

పర్షియాను గుప్పిటలో పెట్టుకున్న రాజ్యం పశ్చిమాన టర్కీని, అరబ్ రాజ్యాలను, ఇజ్రాయిల్‌ను విరుచుకుపడగలదు. తూర్పున ఆఫ్ఘనిస్థాన్, పాకిస్థాన్‌లను విరుచుకుపడగలదు.

"పర్షియన్ సింధుశాఖలో ఆ రాజ్యం సబ్‌మెరీనుల వుంచి సముద్ర మార్గాలకు చిక్కు కలిగించగలదు. పైగా, ఇండియాకుగల భూతలమార్గంలో పర్షియావుంది గనుక, ఇండియా రక్షణకుకూడా అది కీలకం" (యు పి ఏ)

రష్యా-పర్షియా వాణిజ్య చర్చలు భగ్నమైనవా?

టెహరాన్, అక్టోబర్ 14—

గత రెండుమాసాలుగా జరుగుతున్న రష్యా-పర్షియా వాణిజ్య సంప్రతింపులలో అనుకోకుండా అభిప్రాయభేదాలు కలిగాయని అభిజ్ఞులైన విశ్వసనీయవర్గాలనుంచి తెలుస్తున్నది.

ఈ రెండు దేశాలమధ్య పెద్ద వాణిజ్య ఒడంబడిక జరగడం తథ్యమని గతవారంలో అందరూ భావించారు. కాని ఆ సంప్రతింపులు తాత్కాలికంగా భగ్నమైనట్లు తెలుస్తున్నవి.

ఈ తర్కకమంతా పర్షియా ప్రభుత్వం స్థాపించిన అయిదు కంపెనీలద్వారా జరగాలని ఎట్టుబట్టినందువనే ఈ పరిస్థితి ఏర్పడినట్లు తెలుస్తున్నది. ఈ సంప్రతింపులు భగ్నంకావడానికి పూర్వం, ఉభయదేశాలమధ్య వాణిజ్యం ప్రారంభమైన తరువాత పర్షియా బంగారానికి సంబంధించిన సమస్యలను గురించి చర్చించడానికి ఒక సంయుక్త కమిషన్‌ను నియమించడానికి రష్యా చేసిన ప్రతిపాదనను పర్షియా ప్రభుత్వం ఆమోదించారు.

ఢిల్లీరాష్ట్రం 1951 2 బడ్జెటును ఈ నెల ఏ తేదీ ఉదయం సలహాసంఘం చీఫ్ కమిషనర్‌కు అందజేసింది. మొత్తం 126 లక్షలలో 60 లక్షల 30 వేలు పోలీసు శాఖకు కేటాయించబడింది.

పాకిస్థాన్-పశ్చిమ జర్మనీ వాణిజ్య సంధి

నేడు జరుగ గలదట

కరాచీ, అక్టోబర్ 14—

పాకిస్థాన్ - పశ్చిమ జర్మనీలు త్వరలో కొత్త వాణిజ్యపు ఒడంబడికను సోమవారం జరుపుకుంటాయని పశ్చిమ జర్మనీ వాణిజ్య రాయబార వర్గనాయకుడు డాక్టర్‌వాన్ షెర్బెణిండబర్ నేడు అన్నారు.

పాకిస్థాన్—జర్మనీల వాణిజ్యపు ఒడంబడిక సెప్టెంబర్ 30 వ తేదీతో సమాప్తమైంది.

ఈ ఒడంబడిక మెరకు పశ్చిమ జర్మనీ పాకిస్థాన్‌కు నౌకలు, బొగ్గు, ఇంజన్లు రైలు పెట్టెలు సిమెంట్, సెంకులు దిగుమతి చేస్తుంది. పాకిస్థాన్ జనుము, ప్రత్తి, గోధుమ, చర్మాలు, ఎండుఎండ్లు ఎగుమతి చేస్తుంది.

కంకినార మిల్లుముందు కార్మికుల గుంపు

పోలీసులచే బాష్పవాయుప్రయోగం

కలకత్తా, అక్టోబర్ 15—

గత శుక్రవారం చౌబీస్ పరగణా జిల్లాలోని కంకినారాలో ఒక జనుము నార మిల్లు ఎదుట గుమిగూడిన 800 మంది కార్మికులను పోలీసులు బాష్పవాయువుతో చెదరగొట్టారు.

వారిజీతం బాకీల పరిష్కారం చేయాలని కార్మికులు గుమిగూడారట. ఈ సందర్భంలో 11 మంది అరెస్టు చేయబడ్డారు.

పశ్చిమ పంజాబ్ వరదలలో కలిగిన నష్టం

కరాచీ, అక్టోబరు 14—

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ నేడు పాకిస్థాన్ రాజ్యాంగ సభలో ప్రసంగిస్తూ ఇటీవల పంజాబ్‌లో వచ్చిన వరదలలో దాదాపు 1,000 మంది మరణించారని అన్నారు.

10 వేల ఎకరాల సురక్షణగా 600 చదరపు మైళ్ళ భూభాగంలో పంటలు మునిగి పోయాయని అన్నారు.

ఇక, ఇండో-చైనాపై ఎక్కువగా దృష్టిని కేంద్రీకరించగలరట

వేక్‌దీవి, అక్టోబర్ 15—

దూరప్రాచ్యంపట్ల అమెరికన్ విధానాన్ని గురించి చర్చించుకున్న తరువాత, ప్రెసిడెంట్ ట్రూమన్, జనరల్ మెకార్థర్‌లు నేడు వేక్ దీవినుంచి వెళ్ళిపోయారు.

ప్రస్తుతం కొరియాకు పంపబడుతున్న అమెరికన్ ఆయుధాలనేమి, ఇతర సాధన సామగ్రినేమి ఇండో-చైనాకు మరలించడం గురించి ట్రూమన్, మెకార్థర్‌లు చర్చించి వుంటారని వాషింగ్టన్‌లో భావించబడుతున్నది.

నేటి మధ్యాహ్నం (వేక్ దీవి టైము) ప్రెసిడెంటు ట్రూమన్ హోనోలులూకు, జనరల్ మెకార్థర్ టోకియోకు తమ విమానాలలో బయలుదేరారు.

కొరియా యుద్ధం గురించి, కొరియా పట్ల అమెరికన్ భావి విధానం గురించి జనరల్ మెకార్థర్‌తో జరిపిన చర్చలు తనకు సంతృప్తికరంగా వున్నవని ప్రెసిడెంటు ట్రూమన్ చెప్పినట్లు రేడియో విలేకరులు పేర్కొన్నారు.

భవిష్యత్తుపట్ల నాకు విశ్వాసం కలదు" అని ట్రూమన్ ఉపహరించాడట.

నేటి వుదయం 6-30 నిమిషాలకు ట్రూమన్ ఇక్కడకు వచ్చిన కొంది సేపటికే, విశిష్టమైన వేక్‌దీవి ఆగ్నేయ కొసలోగల లేత ఎరుపురంగు కాంక్రీట్ భవనంలోకి వెళ్ళి మెకార్థర్‌తో సమావేశం ప్రారంభించారు.

సైనిక, రాజకీయ సలహాదారులను వెంటబెట్టుకొని వచ్చిన ట్రూమన్, జనరల్ మెకార్థర్‌తో ఈ చరిత్రాత్మక సమావేశానికై వాషింగ్టన్ నుంచి 7 800 మైళ్ళ దూరం ప్రయాణం చేసి వచ్చారు.

ప్రెసిడెంట్ ట్రూమన్ ఇక్కడకు రావడానికి 12 గంటలు ముందుగా జనరల్ మెకార్థర్ వచ్చారు.

ట్రూమన్, మెకార్థర్‌లు కలుసుకోడానికి ఇదే ప్రథమం. ఇరువురు ఆప్యాయత చూపుకొంటూ కరస్పర్శ చేసుకున్నారు. అదే సమయంలో సైనికులు మిలిటరీ మర్యాదప్రకారం వందన సమర్పణ చేశారు.

పిమ్మట, ట్రూమన్, మెకార్థర్‌లు ఒక పాత చెవర్లెట్ సెడన్ కారులో పైన పేర్కొన్న శిబిర భవనానికి వెళ్ళారు.

ఉభయులు చర్చించిన సైనిక రాజకీయ సమస్యలలో కొరియా యుద్ధం తుదిఘట్టం, ఐక్య, స్వతంత్ర, ప్రజాస్వామిక కొరియా స్థాపన ముఖ్యంగా గలవట.

కొరియా నుంచి అమెరికన్ సైన్యాల్ని ఎప్పుడు పశ్చిమ యూరప్‌కు పంపడానికి వీలు కాగలదో తెలుసు వాలని మెకార్థర్ ఆతృతగా వున్నాడని ఇదివరకే విదితమైన విషయం.

జపాన్ ఒడంబడికను గురించి కూడా వీరుభయులు చర్చించి వుంటారని భావించబడుతున్నది.

హోనోలులూకు, టోకియోకు వేక్ దీవి సమాన దూరంలో వున్నందున ట్రూమన్, మెకార్థర్‌ల సమావేశం దానిలో ఏర్పాటు చెయ్యబడింది. పసిఫిక్‌లో అమెరికన్ ప్రయాణిక విమానాలు మార్గమధ్యంలో వేక్ దీవిలో ఆగుతూ వుంటాయి.

వేక్ దీవి- మధ్యసైనా ఒక చెట్టులేదు. దీవి అంతా కోరల్ ఇసుకమయం.

విమానాలు వచ్చినప్పుడు మాత్రమే ఈ దీవిలోని ప్రజలందరికి ఉత్సాహం కలుగుతూ వుంటుంది. కొద్దిమంది అమెరికన్ ఉద్యోగులు కూడా వున్నారు.

సోమవారం రాత్రికి శాన్‌ఫ్రాన్సిస్కో చేరాలని ప్రెసిడెంటు ట్రూమన్ ప్లాను వేసుకున్నారు. అమెరికన్ విధానం గురించి మంగళవారం నాడు ట్రూమన్ ఒక ముఖ్యమైన ఉపన్యాసం చెయ్యగలరు. మెకార్థర్‌తో జరిపిన చర్చలను గురించి కూడా ఆయన దానిలో పేర్కొనగలడట. బుధవారం ఉదయానికి ట్రూమన్ వాషింగ్టన్ చేరుకోగలరు.

ఇండో-చైనాకు ఆయుధ సహాయం

వాషింగ్టన్, అక్టోబర్ 14—

అమెరికానుంచి కొరియాకు వెడుతున్న ఆయుధసామగ్రి మున్నగువాటిని ఇండో-చైనాకు మళ్ళించడం గురించి ట్రూమన్, మెకార్థర్‌లు చర్చించగలరని ఇక్కడ అభిజ్ఞ వర్గాలవారు తలపోస్తున్నారు.

ఈ వారంలో ఇక్కడ ఇండోచైనాకు ఆయుధాల సప్లయిగురించి అమెరికన్ ప్రభుత్వంలో ఫ్రెంచి మంత్రులు చర్చిస్తున్న సంగతి వారికులకు ఎరితమే. ఆయుధాలు సమృద్ధిగా పంపవలసిందని ఫ్రెంచి ప్రభుత్వం కొంతకాలంగా అమెరికాను కోరుతున్నది.

ఇండో-చైనాకు, ఇతర ఆగ్నేయ ఆసియా రాజ్యాలకు ఆయుధాల సప్లయికై అమె

కొరియా యుద్ధం:

ప్యాంగ్‌యాంగ్ వైపుగా మిత్రరాజ్య సైన్యాల ఉధృత పురోగమనం

రాజధానికి 55 మైళ్ళలో దక్షిణకొరియన్ల విజృంభణ

టోకియో అక్టోబర్ 14—

కొరియాలో కొడవలి ఆకారంగా ఎశ్చిమదిశగా విస్తరించిన మిత్రరాజ్య సైన్యాలు నేడు ప్యాంగ్‌యాంగ్ దిశగా ముందుకు వేగాలు తమరాజధాని నగరంవద్ద అంతిమ ప్రతిఘటన సాగించడానికి ఉత్తర కొరియనులు సన్నాహాలు చేసుకొంటున్నట్లు ఇక్కడకు వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

మిత్రరాజ్య సైన్యాల శ్రేణి ఇప్పుడు క్యాసంగ్ నుంచి కొరియా తూర్పు కోస్తాలోని వన్‌సాన్ వరకు వ్యాపించివుంది.

మిత్రరాజ్య సైన్యాల పురోగతి ప్రతిరంగంలోను మహోద్రుతంగా కొనసాగుతున్నదని యుద్ధరంగంనుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నాయి.

ఉత్తర కొరియన్ల రక్షణశ్రేణిలోని కీలకపట్టణం కుమ్సన్ నుంచి అమెరికన్ బ్రిటిష్ కామన్వెల్తు సైన్యాలు ముందుకు చొరబడుతున్నాయి.

కుమ్సన్ నేడే అమెరికన్ సైన్యాల కైవసమయింది.

ఇన్‌చన్ నుంచి వాయువ్యదిశగా పురోగమిస్తున్న దక్షిణ కొరియన్ సైనిక దళాలు ఉత్తర కొరియా రాజధాని నగరం ప్యాంగ్‌యాంగ్‌కు 60 మైళ్ళ దూరంలో వున్నాయి.

వన్‌సాన్ నుంచి పశ్చిమదిశగా చొచ్చుకుపోతున్న ఇతర దక్షిణ కొరియన్ దళాలు ప్యాంగ్‌యాంగ్‌కు పోయే రహదారిలోని యాంగ్‌పోరీని వశపరచుకున్నాయి.

యాంగ్ పోరు వన్‌సాన్‌కు 18 మైళ్ళ దూరంలో వుంది.

మధ్య రంగంలోని దక్షిణ కొరియన్ సైనికులు పశ్చిమ దిశగా ప్యాంగ్ యాంగ్ వైపుగా పురోగమిస్తూ రాజధాని నగరానికి 55 మైళ్ళ దూరంలో చేరుకొన్నారు.

మరొక దక్షిణ కొరియన్ సైనికదళం 19 గంటలలో 18 మైళ్ళ దూరం పురోగమించి వన్‌సాన్‌కు పుత్తరంగా 30 మైళ్ళ దూరంలోని యోంగ్ హంగ్‌ను ఎట్టుకొన్నాయి.

ఉత్తర, పశ్చిమ దిశలలో దక్షిణ కొరియన్ సైనికులు గంటకు మైలుదూరం వంతున ముందుకు చొరబడుతున్నారు.

కుమ్సన పడిపోయింది కనక మిత్రరాజ్యాల టాంకు ఎదాతి లారీల దళాల సోరి నుంచి వ్యాపించిన రాజమార్గంగుండా ప్యాంగ్ యాంగ్ వైపుగా తిరిగి పురోగమనం ప్రారంభించారు.

బ్రిటిష్ రాయల్ నౌకాదళానికి చెందిన కమాండోలు 38 వ అక్షాంశరేఖకు ఆవల కొరియాతూర్పు తీరంలోని స్థావరాలపై తొలిసారిగా దాడి జరిపి ఒక రైల్వే సొరంగాన్ని, ఒక వరఫరా మార్గాన్ని ఛేదించాయి.

ఉత్తరకొరియనుల నష్టాలు

ఉత్తర కొరియనులో యుద్ధానికి సిద్ధంగా వున్న ఉత్తరకొరియన్ సైనికుల సంఖ్య 68 000 కు మించదని ఒక్క అమెరికన్ గూఢచారిశాఖ ఉద్యోగి అన్నాడు.

జూన్ 25 వ తేదీనుంచి అక్టోబర్ నెల 12 వ తేదీ వరకు 2,48,000 మంది ఉత్తర కొరియన్ సైనికులు నష్టమైనారని, వీరిలో 60,000 మంది ఖైదీలని ఈ ఉద్యోగి అన్నాడు.

పూసాన్ నుంచి మిత్రరాజ్య సైన్యాలు ముందుకు చొరబడ నారంభించిన తర్వాత ఇప్పటికి ఆరు ఉత్తర కొరియన్ డివిజన్లు రూపుమాపబడినవని కూడా ఈ ప్రతినిధి అన్నాడు. ఉత్తర కొరియన్ గెరిల్లాలు పెద్దపెట్టున చర్యలు జరుపుతున్న సూచనలు ఇంకా కానరాలేదు.

ఉత్తర కొరియన్ సైనిక కార్యాలయం ప్రకటన

గత గురువారంనాడు మిత్రరాజ్య సైన్యాలు క్యాసంగ్‌కు పశ్చిమంగా మూడు మైళ్ళవరకు వెనుకకు తరిమివేయబడినవని సెప్టెంబర్ 20 వ తేదీ నుంచి అక్టోబర్ 10 వ తేదీలోపుగా 36 మిత్రరాజ్య విమానాలు కూల్చివేయబడినవని ఉత్తర కొరియన్ సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

తాజావార్తలు

టోకియో, అక్టోబర్ 15—

వేక్‌దీవిలో ప్రెసిడెంట్ ట్రూమన్‌తో సంప్రతించిన తరువాత జనరల్ మెకార్థర్ నేటి మధ్యాహ్నం 3 58 నిమిషాలకు టోకియోకు తిరిగి వచ్చారు.

కొరియా జపాన్ ఫిలిప్పిన్ ప్రాంతాలతో సహా దూరప్రాచ్య సమస్యలను గురించి ప్రెసిడెంట్ ట్రూమన్‌తో తాను చర్చించానని ఆయన అన్నారు.

* * *

టోకియో అక్టోబర్ 15—

మిత్రరాజ్య సైన్యాలు కాలిమార్గం గుండా త్వరితగతిని పురోగమిస్తూ ప్యాంగ్‌యాంగ్‌కువాయవ్యమార్గంలో నేడు 50 మైళ్ళదూరం చేరుకున్నవి.

రికన్ కాంగ్రెస్‌వారు ఇంతవరకు 35 00,00,000 డాలర్లను మంజూరు చేశారు.

విన్న ప్రారంభమైన ఫ్రాంకో - అమెరికన్ సమావేశంవారికి సమర్పించబడిన లెక్కలను అధికారులు పరిశీలిస్తున్నారు.

టిబెట్‌పై చైనా దండయాత్ర

వార్త నిరాధారమని టిబెట్ సీనియర్ ఉద్యోగుల ప్రకటన

కాలింపాంగ్ అక్టోబర్ 14—

ప్రస్తుతం కాలింపాంగ్‌లో ఉన్న ఒక టిబెట్ ప్రభుత్వం ఉన్నతోద్యోగి ఒకరు ఇండియా ప్రెస్ ట్రస్ట్ విలేకరితో సంభాషిస్తూ టిబెట్‌పై చైనా సేనలు దండయాత్ర చేయనే లేదని ఒక చైనా సైనికదళం లాసాలో ప్రవేశించిన దన్న వార్త సత్యదూరమని ఆయన గట్టిగా నొక్కి వక్కాణించాడు. ఈ ఉన్నతోద్యోగి ఓ సీనియర్ మత గురువు. ఈ ఇద్దరూ ఇటీవలే లాసా నుంచి ఇక్కడకు వచ్చారు.

అయితే ఇటుగా ఈ దండయాత్రవార్తలు లేదా టిబెట్‌లోకి చైనాపారులు ప్రవేశించగారా వదంతులు పొక్కడానికి కారణం గత కొంది మాసాలుగా, పశ్చిమ చైనా నుంచి పంచన్ లామా అనుచరులు "సన్యాసుల" వేషంలో విశేషంగా టిబెట్‌లోకి రావడమే కావచ్చునని వారు అన్నారు.

ప్రస్తుతంలో టిబెట్ ప్రభుత్వ సేనలు, ఈ పంచన్‌లామా సేనలమధ్య ఎట్టి సంఘర్షణ జరుగలేదని, జరుగబోవని చెబుతూ తామందరూ త్వరలో పెకింగ్‌లో జరిగే సంప్రతింపులు ప్రశాంతంగా ముగియగలవనే ఆశిస్తున్నామని ఆయన అన్నాడు.

లాసాలో ఎట్టి "విపరీతం" జరగడానికి అవకాశం లేదని అది అతి జాగ్రత్తగా సంతోషంగా సంరక్షించబడుతున్నదని కూడా వారు అన్నారు.

ఢిల్లీనుంచి పెకింగ్‌కు ఎప్పుడు వెళ్లాలనేది ఢిల్లీలోని టిబెట్ ప్రతినిధి వర్గ నాయకుడు మిస్టర్ షక్పా నిర్ణయించవలసి వున్నదని వీరు అన్నారు.

యు. పీ. అసెంబ్లీ బై-ఎలెక్షన్లు

రెండింటిలో కాంగ్రెసు ఓటమి

లక్నో, అక్టోబర్ 15—

ఈ నెలలో యు పి అసెంబ్లీకి జరిగిన బై-ఎలక్షన్ల తొమ్మిదింటిలోను అయిదింటిలో కాంగ్రెసు అభ్యర్థులు గెలిచారు. ఇంకా రెండు బై-ఎలెక్షన్ల ఫలితాలు ప్రకటించబడవలసి వున్నవి ఫలితాలు ప్రకటించబడిన నెప్పుడు బై ఎలెక్షన్లలోను అయిదింటిలో కాంగ్రెసు పార్టీ, ఒకటి సోషలిస్టు పార్టీ, ఒకటి పోటీ కాంగ్రెసు పార్టీ గెలిచింది.

కొత్త వర్కింగ్ కమిటీ నిర్మాణానికి టాండన్ తుది ప్రయత్నాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 14—

కొత్త కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుల పేర్లను నేడు ప్రకటించగలరని తలంచబడిన రాష్ట్రపతి బాబూ పురుషోత్తమదాస్ టాండన్, వర్కింగ్ కమిటీ నిర్మాణం విషయంలో ఇంకా ప్రయత్నాలను కొనసాగిస్తూనే వున్నారు.

శ్రీ టాండన్ గత రాత్రి సర్దార్ పటేల్‌ను కలుసుకొని సుదీర్ఘ సంభాషణలు జరిపారు. పండిట్ నెహ్రూ లేఖను గురించి కూడా వీరు చర్చించుకున్నారట.

పండిట్ నెహ్రూ తనకు లేఖ వ్రాశారని "వర్కింగ్ కమిటీలో చేరడానికి తన ఆశక్తత తెలియజేస్తూ సహకరింపడానికి వాగ్దానం చేశా"రనే విషయాన్ని శ్రీ టాండన్ నేడు ధృవపరచారు.

మౌలానా ఆజాద్‌కు కూడా తాను లేఖ వ్రాశానని ఇంకా సమాధానం రాలేదని, మరొక "రిమైండర్" కూడా పంపించానని శ్రీ టాండన్ చెప్పారు కూడా.

మౌలానా ఆజాద్ నుంచి ఏ క్షణంలోనైనా సమాధానం రావచ్చునని తలంచబడుతున్నది.

పండిట్ నెహ్రూ తన నిర్ణయాన్ని మార్చుకొనేటట్లు చేయడానికి తీవ్రమైన కృషి జరుగుతున్నదనియూడా అభిజ్ఞవర్గాలు తెలియజేస్తున్నవి.

నెహ్రూ చేరకపోవడం అర్థం

ఆదివారంనాడు పత్రికా విలేకరుల సమావేశంలో కొత్త వర్కింగ్‌కమిటీ సభ్యులపేర్లను ప్రకటించగలనని రాష్ట్రపతి బాబూ పురుషోత్తందాస్ టాండన్ నేటిరాత్రి పత్రికా విలేకరులతో చెప్పారు.

కొత్త వర్కింగ్‌కమిటీ నిర్మాణం విషయంలో గత రాత్రి ఏర్పడిన ప్రతిష్టంభన ఎందరు ఎంతగా కృషిచేసినా, పరిష్కారం గాకుండానే వుండిపోయింది.

శ్రీ రాజగోపాలాచారిగారు చేసిన తుదిప్రయత్నం ఫలితంగా, నేటి ఉదయం శ్రీ రాజగోపాలాచారిగారు రఫీసాహెబ్ ఇంటికివచ్చి సంప్రతింపులు జరిపారు.

నిన్న సాయంకాలం శ్రీ పురుషోత్తందాస్ టాండన్ కూడా సర్దార్ పటేల్ భవనానికి వెళ్లి ముఖ్యమైన సంభాషణలు జరిపారు.

ఆయన సర్దార్ పటేల్ భవనంనుంచి తిరిగి రాగానే ఒక సీలుకవరును రఫీఅహ్మద్ కిద్వాయ్‌కు పంపించినారు. ఈ లేఖ వివరాలు తెలియనప్పటికీ ఈ కింది సూచన దానిలో వున్నట్లు తెలుస్తున్నది.

మిస్టర్ కిద్వాయ్ వర్కింగ్ కమిటీ సభ్యుడుగా లేక పోయినప్పటికీ అన్ని వర్కింగ్ కమిటీసమావేశాలకు ప్రత్యేకంగా ఆహ్వానాలు పంపించడం జరుగుతుందని శ్రీ టాండన్ ఈ లేఖలోసూచించారట.

ఇలా చేయడంవల్ల పండిట్ నెహ్రూ తనవైఖరి మార్చుకొనడానికి వీలుకలుగుతుందని తలంచబడుతున్నదని రాష్ట్రపతి సన్నిహితవర్గాల ద్వారా తెలియ వస్తున్నది.

అయితే శ్రీ టాండన్ చేసిన పై రాజీసూచనను మిస్టర్ కిద్వాయ్ ఆమోదించడం లేదట.

'పండిట్ నెహ్రూ కొత్త వర్కింగ్ కమిటీలో చేరడానికి సంబంధించినంతవరకు తుది నిర్ణయం జరిగినట్టుగానే భావించవచ్చు' అని శ్రీ టాండన్‌తో సన్నిహితంగా వుండే ఒకరు చెప్పారు. కనక పండిట్ నెహ్రూ మొదటినుంచి కనపరుస్తున్న ధోరణిలో మార్పు వుండబోదన్నమాట.

వర్కింగ్ కమిటీలో చేరమని శ్రీ టాండన్ మౌలానా ఆజాద్‌కు పంపించిన ఆహ్వానానికి కూడా ఇంకా సమాధానం రాలేదని తెలుస్తున్నది.

దేశం మొత్తంలో జనరల్ ఎన్నికలు

ఏప్రిల్‌లో జరగడానికి వీలుండ దేమోనని సంశయం

(మన విలేకరి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 14—

నవభారత రాజ్యాంగంప్రకారం తొలిసారిగా ఏప్రిల్ 10 వ తేదీన జనరల్ ఎన్నికలు జరగాలని తాత్కాలికంగా ఇండియాప్రభుత్వం నిర్ణయించింది. ఆ సంగతి అన్నిరాష్ట్రాలకు తెలియపరచి, ఆతేదీని దృష్టిలో వుంచుకొని, ఆనాటికి ఎన్నికలు జరిగేటట్లు చూడవలసిందని ఎలెక్షన్ కమిషనర్ తన కిందిఉద్యోగులకు తెలియపరచినాడని తెలుస్తున్నది.

ఈ కారణంచేతనే ఈసారి జరుగనున్న పార్లమెంట్ సమావేశంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన బిల్లు ప్రతిపాదించబడనున్నది. వోటర్లజాబితాలు పూర్తికాకముందే నియోజక వర్గాల విభజన కార్యక్రమాన్ని పూర్తిచేయడం పేరుదని ఆ దిశగచేడానికి ఇదే హేతువు.

అయితే ఇంత ప్రయత్నం జరుగుతున్నప్పటికీ ఏప్రిల్‌నాటికి దేశం మొత్తం జనరల్ ఎన్నికలు జరగడం అసాధ్యమని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

కొత్తకాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ ఏర్పడిన అనంతరం వీలయితే తొలి సమావేశంలో గాని, లేకపోతే రెండవ సమావేశంలోగాని ఈసమస్యను గురించి చర్చించగలరని తెలుస్తున్నది.

బొంబాయి సమ్మె విరమణ కారణం

శ్రీ అశోక్ మెహతా సలహాయేనట

బొంబాయి, అక్టోబరు 15—

సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అశోక్ మెహతా సలహాపై బొంబాయి బట్టలమిల్లు కార్మికుల సమ్మె ఉపసంహరణ నిశ్చయం జరిగిందని సమ్మె నిర్వహణ సంఘానికి సన్నిహితులుగా వున్నవారినుంచి తెలుస్తున్నది.

కాన్పూర్‌నుంచి గురువారంనాడు ఇక్కడికి తిరిగి వచ్చిన శ్రీ అశోక్ మెహతా సమ్మె సమితితో చర్చలు జరిపి, కార్మికుల హితదృష్టితో అన్ని విషయాలు వివరించాడట.

అప్పిలేట్ ట్రిబ్యునల్ రెండునెలల బోనస్ ఇవ్వాలని తీర్పుచెప్పినది మొదలు సమ్మె మానివేయాలనేవారు ఎక్కువయారని తెలుస్తున్నది.

సమ్మెవల్ల దేశానికి 23 కోట్ల గజాల గుడ్డ, ఐదుకోట్ల 70 లక్షల పౌనుల దారం నష్టమైందట. 2,25,000 కార్మికులకు నాలుగుకోట్ల రూపాయల రాబడిపోయింది. 24 కోట్ల వ్యాపారం నష్టమైంది.

నిన్న 57 మిల్లులు పని ప్రారంభించాయని దాదాపు 73,510 మంది కార్మికులు పనిలో ప్రవేశించారని ప్రభుత్వ ప్రచురణశాఖ డైరెక్టర్ ప్రకటించాడు.

నిన్న రెండు షిఫ్టులోను దాదాపు 65 000 మంది కార్మికులు పనికి వెళ్లారని మిల్ మజ్దూర్ సభ తొలిసారిగా అంగీకరించింది.

మీరు ఇంకా చూడలేదా!

మన ప్రఖ్యాత హాస్యనటుడు ★ ప్రొడ్యూసరు—డైరెక్టరు

"శివరావు"

"పరమానందయ్య" శిష్యులు

ఆంధ్ర నైజాము జిల్లాలలో ఏ తెలుగు, అరవ, హిందీ చిత్రము పొందని,

మీ ఆదరాభిమానములను పొందుచున్నది

MILLING MACHINES at Attractive prices!

Different sizes & types at

READY STOCK

HASAMBHOY JETHA
3-2, OPP BYCULLA GOODS DEPOT, 3-2
PAREL ROAD, BOMBAY 27.

సోనాల్

సమస్త చర్మ వ్యాధులను నివారించును.

వివరములకు

గ్యారిజన్ కామర్సు

బకింగహామ్ పేట. విజయవాడ

కావలెను

క్రొత్తగా మేము దిగుమతిచేసికొన్న రకరకాల ఫౌన్‌టెన్ కలాలు, చేతి గడియారాలు ఇండియా అంతటా విక్రయించేందుకు నెల 1 కి రూ 300/- మొదలు 500/- అలవెన్సు, లేక కమీషన్‌పై ఏజెంట్లు కావలెను. సాంపిల్సు: షరతులు. వగైరాల వెంటనే వ్రాయండి

LAWRENCE BROTHERS,
71, Nagdevi, Cross Lane (A-P.M.),
BOMBAY-3.

హిందీ నేర్చుకోండి:

"Self Hindi Teacher" చదవండి. ఉపాధ్యాయుడు లేకనే సులభముగా నేర్చుకొనవచ్చును. ఖరీదు రూ. 3/- పోస్టేజి అణాలు 0-7-0. ఆర్డర్లు ఇంగ్లీషులో పంపవలెను.

DEEN BROTHERS ALIGARH-17

యం. & యస్. యం. రైల్వే

మదనపల్లి టవున్ - అవుట్ ఏజన్సీ

మదనపల్లి టవున్‌లో యం. యస్. యం రైల్వే అవుట్ ఏజన్సీ ఆఫీసు ప్రారంభించుటకు టెండరు దరఖాస్తులు అంగీకరింప బడును.

అంగీకరించ బడ్డ కంట్రాక్టరు 1950 సం॥ డిసెంబరు నెల 1 వ తేదీ నుండి పని ప్రారంభింప వలయును.

నిబంధనలకు, యితర వివరములకు, క్రింద సంతకముచేసినవారి వద్ద రు 10. చెల్లించి అప్లికేషన్ తీసుకొనవచ్చును టెండరుదారు ఈ రైల్వే పే మాస్టరు అండ్ క్యాషియరు వద్ద రు 1000/- చెల్లించిన డూప్లికేటు రశీదున్ను, అప్లికేషన్ ఫారంతో జత పరచియుండు. ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును పూర్తిచేసి పంపవలెను

ఈ రైల్వే జనరల్ మానేజరు, టెండరుదార్లను పరిశీలించి ఎన్నుకొందురు. వారి పుత్తరవు ఆఖరు. చట్టబద్ధమైనది.

నిరాకరించ బడ్డ టెండరుదార్ల సైకం వాపసు చేయుచూ అంగీకరించ బడ్డ వారి సైకం డిపాజిట్టులో, వారి పని పూర్తియగు వరకు వుంచుకొన బడును.

1950 సం॥ అక్టోబరు 25-వ తేదీలోగా సీలు వేసిన టెండర్లు పంపుకొనుచూ, టెండరుకవర్లపై "అవుట్ ఏజన్సీ ఆఫీసు మదనపల్లిటవున్" అనివ్రాసి పంపుకొనవలెను

"పై తేదీకి తరువాత వచ్చు టెండర్లు డిపాజిట్టు, ఇన్‌కంటాక్సు 'క్లియరెన్సుసర్టిఫికేట్లు లేనివి టెండర్లుగాని అంగీకరించబడవు

మద్రాసు-3 } కె. యల్. క్రాఫోర్డు
27-9-50 } చీఫ్ కమ్మర్షియల్ మేనేజరు

న్యూయార్క్ ప్రత్తి (డిశెంబర్)

న్యూయార్క్, అక్టోబర్ 14—

నేటి ఓపెనింగ్	....	38 50
నేటి క్లోజింగ్	....	38 12

1950 అక్టోబర్ 16 సోమవారం

వికృతినామ సంవత్సర

ఆశ్వయుజ శుద్ధ పంచమి

పంచమి ఉ॥ 7-45 గంటలవరకు

షష్ఠి తె॥ 5-20 గంటలవరకు

జ్యేష్ఠ నక్షత్రం ఉ॥ 9-30 గంటలవరకు

వర్జ్యం: సా॥ 5-3 మంది 6-33 గంటలవరకు

"ఇండియా సాధించవలసినది అనల్పం" - ప్రెసిడెంట్ ప్రసాద్ ఉద్ఘాటన

బ్లాక్‌మార్కెటీర్లను నిరోధించడం ప్రజల విద్యుక్తధర్మమని ఉద్బోధ

అహమదాబాదు, అక్టోబర్ 14—

స్వార్థంకంటె దేశశ్రేయస్సు ప్రధానమైనట్టిదిగా చూచుకొని, స్వరాజ్యాన్ని "సురాజ్యం"గా రూపొందించవలసిందిగా నేడిక్కడ లాల్ దర్వాజా మైదానంలో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ ప్రజలను ఉద్బోధించారు. అందుకు ఇంకా కొంచెం అధికంగా త్యాగాలు చెయ్యాలన్నారు. గత మూడు సంవత్సరాల పరిపాలనలోను దేశాభ్యుదయంకోసం జరిగిన కృషి స్వల్పమయింది కాదన్నారు.

స్వాతంత్ర్యం లభించిన యీ మూడేళ్ళలోను మనం నిర్దిష్టమైన కొంత అభ్యుదయ కార్యక్రమాన్ని నిర్వహించగలిగామని, అయితే ఒక్క ప్రభుత్వమేకాక ప్రతి స్త్రీ ప్రతి పురుషుడుకూడా దేశశ్రేయస్సుకు పాటుపడవలసి వున్నదని ఆయన వక్కాణించారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"అధికధరలు, బ్లాక్‌మార్కెట్ మొదలైన సాంఘిక విద్రోహచర్యలనుగురించి విమర్శిస్తున్నవారున్నారు. అట్టి విమర్శకులు తమ బాధ్యతను తాము గుర్తించడంలేదు. ఈ విషయంలో ప్రభుత్వానికెంత బాధ్యతవున్నదో ప్రజలకుకూడా అంతే బాధ్యతవున్నది. ఈటువంటి సంఘద్రోహశక్తులను ఎదుర్కొని పోరాడడంలో ప్రజలు ప్రభుత్వానికి తోడ్పడినట్టయితే ఎంతో శీఘ్రంగా దేశం పురోగమించగలదు. ప్రజలు తమ విధుల్ని తాము నిర్వహించుంటే, ప్రభుత్వం తన కర్తవ్యాన్ని తాను నిర్వహించగలదు. ప్రజలు ప్రభుత్వం కలిసి పనిచేస్తే దేశం "సురాజ్యం" వేపు పురోగమించగలదు.

"మనదేశం సరిహద్దులలో జరుగుతున్న సంఘటనలను గురించి చాలమంది ఆందోళన పడుతున్నారు. మనది ధర్మసంధా. దేశంలోగాని, దేశం వెలపలగాని అశాంతి లేకుండాచూడడమే మన ఆదర్శం. అదే గాంధీజీ మనకు బోధించింది. ఆయన బోధనలను అనుసరించిన కార్యక్రమం ద్వారానే మనం స్వరాజ్యాన్ని పొందాం. అదే ఆదర్శాన్ని మనం అనుసరిస్తున్నాం. మనకు దురాక్రమణ వుద్దేశాలు లేవు. శాంతే మన ఆశయమని ఈ విషయంలో నేను ప్రకటిస్తున్నాను."

దేశంలో అతివేగంగా జరుగుతున్న మార్పులను గురించి చెపుతూ, ఇరవై సంవత్సరాలక్రితం నాటికి, ఇప్పటికీ గల తేడాను అంచనా వెయ్యడం కూడా అసాధ్యమని డాక్టర్ రాజేంద్రప్రసాద్ అన్నారు. గాంధీజీ దక్షిణాఫ్రికానుంచి ఇండియాకు వచ్చినప్పటినుంచి జరిగిన వివిధ ఉద్యమాలనుగురించి సింహావలోకనంచేస్తూ, స్వాతంత్ర్యం లభించినప్పటినుంచి ఇంతవరకు ప్రజా ప్రభుత్వం సాధించిన అభివృద్ధిని ఆయన వివరించారు.

మనం బ్రిటిష్‌పరిపాలనలో అలవాటుచేసుకొన్న ప్రభుత్వ దూషణం దురలవాటుగా తయారయిందని అంటూ, ఇప్పుడు ప్రజలే ప్రభుత్వం. ప్రభుత్వమే ప్రజలు కనుక విమర్శతగ్గించుకోవాలి. ఇప్పుడు ప్రభుత్వంలో కలుగుతూవుండే లోట్లను మాత్రమే కాక అదిచేస్తూవుండే మంచిపనులనుకూడా మనం గుర్తించవలసివున్నదని ప్రెసిడెంట్ ప్రసాద్ అన్నారు.

"నేను మీలో ఒకణ్ణి మీలో బలహీనతవుంటే అదే బలహీనత నాలోను వుంటుంది. నేను బలంగా, మంచిగావుండాలంటే మీరుబలంగా, మంచిగా వుండాలి. బ్లాక్‌మార్కెట్‌ను గురించి ఆలోచించండి. అది ఏదో ఒకవ్యక్తి చేసేపనికాదు. అనేకమంది కలిసి చేసేపని అది. ఆరు బొమ్ముల రేషన్ చాలదని, మరొక ఆరుబొమ్ముల బియ్యాన్ని మరొకచోట కొనేవ్యక్తి బ్లాక్‌మార్కెట్టును ప్రోత్సహించినవాడు కావడంలేదా? ఇదేదృష్టితో అన్ని సమస్యలను మనం పరిశీలించుకోవలసివుంది. అప్పుడే మన బాధ్యతలను మనం గుర్తించుకోగలుగుతాం. మన కర్తవ్యాన్ని మనం నిర్వహించుకోగలుగుతాం." అని ఆయన ఉద్బోధించారు.

ఇంతవరకు ఇండియా ప్రభుత్వం నిర్వహించిన అభివృద్ధి ప్రణాళికలను గురించి మాట్లాడుతూ, దేశంలోనుంచి దారిద్ర్యాన్ని పారద్రోలవలసినపని ఒక్కటే కడుకఠినమైనట్టిదని, ఆ పని ఇంకా చెయ్యబడవలసే వున్నదని ఈ కృషిలో ప్రజలంతా ప్రభుత్వానికి తోడ్పడాలని ప్రెసిడెంట్ ప్రసాద్ కోరారు. తనను సన్మానించిన అహమదాబాదు కార్పొరేషన్ వారికి, అహమదాబాదు జిల్లాబోర్డువారికి ఆయన కృతజ్ఞత తెలిపారు.

"స్వాతంత్ర్యం వచ్చింది గాని, బాపూజీ రాలేదు"

సబర్మతీ ఆశ్రమంలో ప్రెసిడెంటు ప్రసాద్ అశ్రుతర్పణం

అహమదాబాద్, అక్టోబర్ 14—

సబర్మతీ ఆశ్రమానికివెళ్లి, అందు 1930 పూర్వం గాంధీజీ నివసించివున్న ఒక గదిని దర్శించడంతోనే పూర్వస్మృతులు హృదయాన్ని కలచి, డాక్టర్ రాజేంద్రప్రసాద్ కన్నీరు జలజల ప్రవహించగా ఆపుకోలేక కొంతసేపు రోదించారు.

చాలాకాలం తర్వాత ఇప్పుడు డాక్టర్ ప్రసాద్ ఈ ఆశ్రమానికివచ్చారు. గాంధీజీ నివసించిన గదిలోకివెళ్లి, ఆయనకూర్చునేచోట కూర్చున్నారు. గాంధీజీ పూర్వస్నేహితుడు డాక్టర్ ఖరే కుమార్తె మాధురీ బహెన్ ప్రార్థనచేసింది. అప్పుడు గాంధీజీ జ్ఞాపకంవచ్చి, ఆపుకోలేని భావావేశంతో, చెక్కిళ్లపై కన్నీరుకాలువ గట్టగా డాక్టర్ ప్రసాద్ దుఃఖించారు. పదిహేను నిమిషాలదాకా ఆయన తనమూలాను ఖంబాలించుకోలేక పోయారు.

చాలమంది కాంగ్రెస్ నాయకులు, బొంబాయి ముఖ్య మంత్రి ఖేర్ సహా ఎంతో ఆవేదన పొందారు. ప్రతి విషయాన్ని సాధారణ దృష్టితోచూచే పత్రికా విలేకరులుకూడా ఆ సమయంలో తాము తేబురువాళ్లతో కళ్లు ఒత్తుకోవలసి వచ్చింది

ఆశ్రమాధిపతి శ్రీ పరీక్షిత్ మజుందార్ ఆశ్రమవాసులతో కొన్ని మాటలను చెప్పవలసిందిగా డాక్టర్ రాజేంద్రప్రసాద్‌ను కోరగా ఆయన ఉద్రిక్త మనస్కుడై కొద్ది నిమిషాలదాకా మాట్లాడలేక పోయాడు.

ప్రెసిడెంట్ ప్రసాద్‌కూడా సబర్మతీ ఆశ్రమానికి సంబంధించినంతవరకు ఆశ్రమవాసులలో ఒకడిక్రింద లెక్కఅని అంటూ. ఆశ్రమంలో 750 మంది వున్నారని, అందులో 300 మంది హరిజనులని శ్రీ మజుందార్ తెలియజేశారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ మాట్లాడుతూ, పూర్వస్మృతులు హృదయానికి తట్టి తనను దుఃఖంలో ముంచాయని తమ నాయకుడు తమ మధ్య లేని విచారంలో తాను విమగ్నుడై పోయానని, బాపూజీ భౌతికమూర్తి మనకు కనిపించకపోయినా ఆయన ఆత్మ, హృదయం జీవించేవున్నాయని అన్నారు.

32 సంవత్సరాల క్రితం కొద్ది గుడిసెలతో ప్రారంభమైన ఈ ఆశ్రమం ఇంతగా వృద్ధినందినందుకు సంతృప్తిని ప్రకటిస్తూ దండి యాత్రకు బైలుదేరుతూ, స్వాతంత్ర్యం సాధించిగాని తాను తిరిగి ఆశ్రమానికిరానని గాంధీజీ శపథం చేశారని అయితే స్వాతంత్ర్యమైతే వచ్చిందిగాని, బాపూజీ తిరిగి రాలేదని ఆయన వాపోయారు.

ఆశ్రమాన్నిగురించి చెబుతూ హరిజనసేవ బాపూజీకి ప్రాణప్రదమైనట్టిదని, "హరిజన" అనే శబ్దం ఇండియాలో విరివి వున్నంతకాలం హరిజన సేవను పట్టుదలలో మనం నిర్వహించాలని, దాని కెంతో తపస్సు కావలసి వున్నదని ఆయన వక్కాణించారు.

గాంధీజీకి బాలభటుల భక్త్యంజలి

మహబూబ్‌నగర్‌లో సప్తాహం

మహబూబ్‌నగర్, అక్టోబరు 13—

స్థానిక బాలభట సంఘంవారు ఈ నెల 1 వ తేదీనుంచి 8 వ తేదీ వరకు గాంధీ జయంతి సప్తాహం, గ్రామ సముద్ధరణ, స్కౌటు వారం ఒకేమారు జరిపారు. ఈ ఉత్సవాలలో ప్రతి దినమూ 3,300 బాలబాలికలే గాక, స్థానిక కాంగ్రెసు నాయకులు, పుర ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

1 వ తేదీన బాలభట విన్యాసాలతో సప్తాహం ప్రారంభమయింది జిల్లా విద్యాధికారి స్కౌటు కమీషనర్ శ్రీ ఎ వి. రామచంద్రరావు గారు ప్రారంభోత్సవం జరిపారు. 2 వ తేదీన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ వల్లెల్ల హనుమంతరావుగారు పతాక ప్రతిష్ఠను గావించారు. జిల్లాకాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కె అచ్యుతారెడ్డి, (బి ఏ యల్ యల్ బి) వ్యవసాయ ప్రదర్శనం ప్రారంభించారు తక్కిన రోజులలో వ్యవసాయం, పశుపోషణ సంఘసేవ, వయోజనవిద్య, గ్రామాభ్యుదయం, సర్వోదయం, ఆరోగ్యం నూతన రాజ్యాంగం, వోటర్ల విధులు హైదరాబాద్ రైతుచట్టం (1950), గాంధీజీ సూత్రాలు, నిర్మాణ కార్యక్రమం అంశాలపై ఉపన్యాసాలు జరిగాయి 7 వ తేదీన అస్పృశ్య సహాయార్థం నాటకం ప్రదర్శింపబడింది 8 వ తేదీన పోటీలు ప్రదర్శనాలు జరిగాయి.

నిమ్మట బహిరంగ సభకు జిల్లాకలెక్టరు శ్రీ సి శేషగిరిరావుగారు అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ పి వి ఆర్ కృష్ణారావుగారి నివేదిక అధ్యక్షుడు పారితోషిక ప్రదానం చేసి బాలభటులు అనంతరం వహించిన వారు గ్రామోద్ధరణకు చేసే కృషి దేశాభ్యుదయానికెట్లు తోడ్పడునో వచించారు ఈ సభకు హైదరాబాదు ఇన్‌ఫర్మేషన్ బ్యూరో అసిస్టెంటు డైరక్టరు శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రిగారుకూడ హాజరైనారు.

జిల్లా కాంగ్రెసు సమితి చరఖా జయంతి సప్తాహం

ఈ జిల్లా కాంగ్రెసు సమితి ఆధ్వర్యమున 82 రోజుల సర్వోదయ కార్యక్రమానంతరం, 2 వ తేదీనుంచి 8 వ తేదీవరకు చరఖా జయంతి సప్తాహం జరిగింది. 7 వ తేదీ సాయంకాలం సమితి అధ్యక్షులు శ్రీ హనుమంతరావుగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది "ఖద్దరు ధారణ" "స్త్రీల సంఘసేవ" "మత సామరస్యం" "బ్రహ్మచర్యం" గాంధీజీ ఆర్థిక సూత్రాలు అను విషయాలపై పలువురు ప్రసంగించారు

కేప్‌టౌన్ విద్యార్థికి "వీసా" నిరాకరణ

కేప్‌టౌన్, అక్టోబర్ 14—

ఇండియా ప్రభుత్వం విద్యార్థి వేతనం ఇచ్చిన కేప్‌టౌన్ విశ్వవిద్యాలయంలోని ఒక రంగుజాతి విద్యార్థికి ఇండియాకు రావడానికి డాక్టర్ మలాన్ ప్రభుత్వం పాస్‌పోర్టును నిరాకరించింది అయితే, దక్షిణాఫ్రికా ప్రభుత్వం హోంశాఖ ఇందుకు ఎట్టి కారణాన్ని తెలియపరచనే లేదు.

హిందువులు కాకపోయినప్పటికీ, అమిత ప్రాబల్యం కలిగివున్నవారికి సభ్యత్వమివ్వడానికి హిందూమహాసభ నిర్ణయించింది. అయితే, ఇట్టివారు మహాసభలో చేరడానికి పూర్వంవారు సమస్తాన్ని త్యాగం చేయాలా?

("శంకర్స్ వీక్లీ" సౌజన్యంతో)

ఆషామాషీ

హామిష్ హ్యామిల్టన్ కంపెనీ లండన్‌నుంచి పంపిన పుస్తకాల కేటలాగ్స్ ప్రొద్దున పోస్టులో వచ్చింది దాన్ని కాసేపు తిరగవేసి, ఒక నిట్టూర్పుతో అవతలపెట్టాను.

ఒక్కొక్కరు ఒక్కొక్క కారణానికి నిట్టూరుస్తారు. ఒక్కరే వేర్వేరు సమయాలలో వేర్వేరు కారణాలకు నిట్టూరుస్తారు. ఏవైనా కష్టాలు చుట్టుకుంటే నిట్టూర్పు, వాటినుంచి బయటపడితే నిట్టూర్పు. ఏదైనా బాధ కలిగితే నిట్టూర్పు, అది ఉపశమిస్తే నిట్టూర్పు. ఏ ప్రమాదమైనా కలుగుతుందని భయం తోస్తే నిట్టూర్పు ఆ భయం నిరాధారమైందని తేలిపోతే నిట్టూర్పు మొత్తంమీద గుండెబరువుకు, నిట్టూర్పుకు చాలా లంకె వున్నదని చెప్పాలి గుండె బరువెక్కినా, ఆ బరువుతగ్గినా, రెండింటికీ ఒక్కటే సిగ్నల్. అది,—నిట్టూర్పు. కాని, "ఎయిర్‌రెయిడ్ వార్నింగ్"కు, "ఆల్ క్లియర్ సిగ్నల్"కు వున్నట్టు స్థాయిభేదం కొంత వుంటుంది.

నిట్టూర్పుకు కారణాలు నానావిధాలైనా మనకవులు. ముఖ్యంగా ప్రబంధకవులు, దానికి తరచు విరహవేదనతోనే లంకె పెడతారు, విరహావస్థలో పడినవారికి హారం భారమౌతుందట; ఆహారం కారమౌతుందట. మందమారుతం మహాతాపాన్ని కలిగిస్తుందట; పండువెన్నెల కేవలం నిప్పుల్ని చెరుగుతుందట ఈ ఘోర తాపోద్వేగాన్ని భరించలేక మూర్ఛిల్లిపోతారట. అప్పుడు తామరతూండ్లతోను, ఎర్ర కలువలతోను, పన్నీటితోను, పచ్చకర్పూరం కలిపిన ఎర్రని గంధంతోను శైత్యోపచారాలు చెయ్యాలట. మూర్ఛ మునిగే విరహులు ఆ పట్టానికి పూర్వోత్తర భాగాలలో ఏకధాటిగా నిట్టూరుస్తారట.

ఏకధాటిగా కాకపోయినా, విగుర్చిన ఒక నిట్టూర్పును నేను పెద్దగానే విగుర్చాను. అయితే, విరహవేదనతో నా నిట్టూర్పుకు ఎంత మాత్రం సంబంధంలేదు సుమండీ! నాకు కలిగింది వేరొక వేదన. దాన్ని ఒక వేదనగా చాలామంది అంగీకరించక పోవచ్చు హీనపక్షం మొక దిక్కుగానైనా అది వారి అంగీకృతిని పొందకపోవచ్చు రేషన్‌బియ్యం దొరక్కపోవడం, రేసులలో డబ్బు పోగొట్టుకోవడం, అప్పులు మోపుకావడం, అద్దెకొంపనుంచి లేచిపొమ్మనడం, సినిమాకు టిక్కెట్టు దొరక్కపోవడం, సేఫ్టీరేజర్ బ్లేడ్లు కరువుకావడం మొదలైనవాటిని తప్ప మరొకదాన్ని చిక్కుగా ఈనాడు బహుళ జనులు వొప్పుకపోవచ్చు. అందుకే నా నిట్టూర్పు కారణాన్ని బయటపెట్టడానికి తటపటాయిస్తున్నాను

ప్రొద్దుటి పోస్టునాకుతెచ్చినకేటలాగ్ మొదటి పేజీలో "వరల్డ్ విదిన్ వరల్డ్" అనే పేరుతో స్టీఫెన్ స్పెండర్ కొత్తగా వ్రాసి ప్రచురించిన ఆత్మకథకు సంబంధించిన భోగట్టావుంది. ఆత్మకథ సాధారణంగా ఆత్మీయుల కథలతో—పిత్రు, పితామహ, ప్రపితామహ కథలతో—ప్రారంభమౌతుంది ఎలాగో ఈ వంశవృక్ష మహారణ్యాలను ఛేదించుకుని బయటపడేసరికి కృతికర్త జననం, శైశవ కౌమార యౌవనాది వివిధావస్థల మహోద్యమాలలో చిక్కుబడి తిరిగి దారి తప్పుతాము వ్యక్తుడైన తర్వాత ఎవరేమి చేశారనేదే ఆత్మకథలను చదవడంలో మనం ఎక్కువగా తెలుసుకోగోరేది అయినా ఆ పుట్టానికి రాకముందే పుస్తకంలో చాలాసగమైనా సరిపెట్టబడుతుంది, అప్పటికే విసుగుపుడితే, మిగతా సగాన్నీ మనం చదివేదే లేదు ఆత్మకథను వ్రాస్తున్న వ్యక్తి మహాపురుషుడైతే, ఈ ప్రమాదం రాదనుకోండి. ప్రాముఖ్యంలోకి వచ్చిన నాటినుంచీ అట్టి వ్యక్తి జీవితం మనకు తెలిసేవుంటుంది అందువల్ల ఆయన విషయంలో ప్రఖ్యాతికి రాకపూర్వపు విశేషాలనే మనం తెలుసుకోగోరతాము ఈ విషయాన్ని గుర్తించే కావచ్చు, గాంధీజీ తన ఆత్మకథను 1921 తో ఆపివేశారు. ఆ తర్వాత తన జీవితం లోకైకవేద్యం గనుక. తాను ప్రత్యేకించి వ్రాయవలసింది లేదన్నారు.

కాని, ఆత్మకథలను వ్రాసే వారందరు మహాపురుషులు కారు. అటువారి పుట్టుపూర్వాలను గురించి మనం శ్రద్ధ తీసుకోడానికి ముందు వారినిగురించి మనకు శ్రద్ధ యేర్పడాలి స్టీఫెన్ స్పెండర్ ఈ సత్యాన్ని హృద్గతం చేసుకుని, తన జీవితగాథను కొసనుంచి ఆదికి వ్రాశాడట ఆయన మరొక కొత్తపోకడ కూడా పోయాడట. ఆత్మకథలలోని జననం, శైశవం, విద్యాభ్యాసం, వివాహం, ఇత్యాది ప్రకరణ విభాగానికి స్వస్తి చెప్పి, స్నేహం, ప్రేమ కవిత, రాజకీయాలు, నానాదేశ సందర్శనం మొదలైన శీర్షికలకింద తన జీవితచరిత్రను వివరించాడట ఇంతగా కొత్తపోకడలో నడవడమే కాక, ఈ ఆత్మకథకో వర్జీనియా వుల్ఫ్, టి యస్ ఇలియట్, లేడీ మొరెల్, డబ్ల్యు. హెచ్ ఆడెన్, క్రిస్టఫర్ ఇషర్‌వుడ్ మొదలైన సుప్రసిద్ధ ఆధునిక రచయితల "మూర్తి కల్పనలు" కలవట ఈ పుస్తకాన్ని కొని చదవడం ఎప్పుడెప్పుడా అని మనస్సు రెపరెపలాడింది.

మహోత్సుకతతో కూసిన ఈ మనస్సుతో కేటలాగ్ మొదటి పేజీని తిప్పివేసి, రెండవదాన్ని చూచాను. దానిలో ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్‌నుగురించి జాన్ గంథర్ వ్రాసిన పుస్తకం ప్రకటన కానవచ్చింది. గంథర్ పుస్తకాల ప్రాశస్త్యాన్ని కొత్తగా నాకు వివరించవక్కర లేదు. ఆయన 'ఇన్‌సైడ్' పుస్తకాలన్నీ నేను చదివినవే, సూక్ష్మంలో మోక్షాన్ని చూపించడంలో, మోక్షాన్ని సూక్ష్మంలో యిమడ్చడంలో ఆయనకు ఆయనే సాటి. అందువల్లనే యూరప్, ఆసియా, లాటిన్ అమెరికా, యునైటెడ్ స్టేట్సులను సోలిన మహాఖండాల అసంఖ్యాక సమస్యలను అయిదారేసి వందల పేజీలలోకి కుదించ గలిగాడు పైగా, ఆయన జనాభా లెక్కలలో కవిత్వం చూపిస్తాడు, ఎగుమతి దిగుమతులలో సంగీతం వలికిస్తాడు; వస్తువుల, సుంకాలలో రసం వొలికిస్తాడు. దేశనాయకులను గురించి సమ్మోహనంగా వ్రాస్తూ, దేశ సమస్యలను విప్పి చెప్పడాన్ని ఒక కళగా తీర్చి దిద్దాడు. ఆయన ఒక ఖండాన్నిగురించి వ్రాసిన పుస్తకాన్ని చదవడం, ఆ ఖండంలో పర్యటన, రెండేళ్ళు పర్యటనచేసి వచ్చినవానితో సమానం.

పైగా, ఈసారి గంథర్ గ్రంథం ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్‌ను గురించి. ఈ యుగం మహాపురుషులలో ఫ్రాంక్లిన్ డెలానో రూజ్‌వెల్ట్ తప్పక గణనకు వస్తాడనడం నిర్వివాదం బాలన సర్వ్యాయం వైట్ హౌస్‌లో ప్రవేశించి, నాలుగేళ్లు నిండకుండానే వెళ్ళిపోయాడుగాని, మరి నాలుగు సర్యాయాలు ప్రెసిడెంట్ పదవికి పోటీ చేసినా, ఆయనకు బహుళా తిరుగుండేదికాదు ఆయనపట్ల ప్రజల అనురాగం అంతటిదే! ఆయనలో ఏదో వశీకరణ శక్తివున్నట్టు. ప్రబల విరోధులైనా సముఖంలో సాధువులై పోయేవారు. కావడానికి కేపిటలిస్ట్ వ్యవస్థా సంరక్షకుడు. అయినా, కేపిటలిజం కోరలు పెరికివేయడానికి ప్రయత్నించాడు. డబ్బున్నవానిదే రాజ్యమైన దేశంలోనైనా డబ్బులేనివారు కూడు గుడ్డలకు మొగంవాచి, మలమలమాడి చావనక్కరలేదని తన "న్యూ డీల్"ద్వారా నిరూపించడానికి కృషిచేశాడు ద్వితీయ ప్రపంచ మహాసంగ్రామ సందర్భంలో తన చతుస్సూత్ర ప్రణాళికలో "దారిద్ర్యం నుంచి విముక్తిని" ఒక సూత్రంగా చేర్చాడు నిస్సందేహంగా రూజ్‌వెల్ట్ మహాపురుషుడే. కాని, ఆయనకు చరిత్రలో లభించే స్థానం ఎవరి సరసన? గాంధీ, లెనిన్‌ల సరసనా? చర్చిల్, స్టాలిన్‌ల సరసనా? అమెరికా ప్రెసిడెంట్‌లలో ఆయన జార్జివాషింగ్టన్, అబ్రహాం లింకన్‌ల కోవలో చేరగలడా? లేక, ఒకమెట్టు కిందనే వుండిపోగలడా? సమకాలికులు సమకాలికులకు విలువ కట్టడం కష్టం ఆ సమకాలికులు మహాపురుషులైతే, ఆ పని మరింత కష్టం కనుక ప్రపంచ చరిత్రలో రూజ్‌వెల్ట్ స్థానాన్ని భావి చరిత్రకారుడు తప్ప నిర్ణయించలేదేమో! అయినా, రూజ్‌వెల్ట్ జీవితంపై గంథర్ ఏమి తీర్పు చెప్పాడో తెలుసుకోవలసిందే ఈ పుస్తకాన్ని కూడా తప్పక కొని చదవాలని తొందరపడుతూ కేటలాగు మూడవపేజీపైకి కన్ను పోనిచ్చాను

ఫ్రెంచి నవలా సాహిత్యాన్ని సమీక్షచేసే పుస్తకమొకటి కొత్తగా వెలువడిందన్న వార్తను నాకు ఆ పేజీ అందజేసింది. కొత్త దృక్పథం నుంచి స్టెండాల్, బాల్జాక్, ఫ్లోబెర్, ప్రూస్ట్ మొదలైన ఏడుగురి రచనల సమగ్ర పరిశీలన ఈ గ్రంథంలో కలదట ఈ నవలాకారులలో కొందరు నాకు పరిచితులే ఒకసారి పరిచయమైనతర్వాత యేళ్లూ పూళ్లూ గడిచినా, మరి వీరిని మరచిపోలేము కూడా వీరిలో పెద్ద తలకాయ స్టెండాల్. అయితే, అది మారుపేరు. తల్లిదండ్రులు పెట్టిన అసలు పేరు హెన్రీ బెయిల్ రాతకోతలకు తానై "స్టెండాల్" అని ఒక చిన్న పట్టణం పేరును తగిలించుకున్నాడు. "లాటరీలో నేనొక టిక్కెట్టు కొనుక్కున్నాను దానికి పెద్ద బహుమానం రాబోతున్నది; అదేమిటంటే, 193 లో నా పుస్తకాలకోసం ప్రపంచం విరగబడ్తాం" అని ఆయన నూరేళ్లకు పూర్వం చెప్పుకొన్నాడు ఆ ప్రకారమే నూరేళ్లనాడు లేని ఖ్యాతి ఈనాడు ఆయనకు వచ్చింది ఆయనను మించిన నవలాకారుడు ఫ్రెంచి వారిలో మరి లేడని సర్వే సర్వత్రా పోయిన పది, పదిహేను సంవత్సరాలలోనే గుర్తించబడింది.

స్టెండాల్ ప్రస్తుతం అగ్రతాంబూలాన్ని అందుకొంటున్నా బాల్జాకైనా సామాన్యుడు కాడు, దేశదేశాల నవలాకారులలో హేమాహేమీలే ఆయన రచనలను చూచి, వరవడిపెట్టుకున్న కాలం వున్నది.

ఆయన రచనలకంటె కూడా ఆయన జీవితం నన్ను ఎక్కువగా ఆకర్షిస్తుంది. న్యాయవాది వృత్తికి శిక్షణ పొంది, దానిలో పనేమిటా చేరననడం, గ్రంథకర్తగా రాణించడానికి పదేళ్ల అష్టకష్టాలు పడడం, పేరు ప్రఖ్యాతులు రావడంతో పాత కష్టాలన్నీ తీరినవనుకుంటే, సులభ ద్రవ్యార్జన ప్రలోభానికి లోనై "స్పెక్యులేషన్"కు దిగడం, అందులో వచ్చిన నష్టాలను పూడ్చుకోవాలని గ్రంథ ముద్రణ, ప్రచురణ మొదలైన వ్యాపారాలలో వేలు పెట్టి, మరింత అప్పులపాలు కావడం—ఆయన జీవితమే ఒక చిత్రకథ

ఫ్లోబెరైనా దిగ్గజంలాంటివాడే. మా... లో నన్నుపోగారు పరిణతం ఎక్కువగా చూపించేవారు కనుక ఇప్పటివారు ఆయన కవి బ్రహ్మ కాదని, విశ్వకర్మ మాత్రమేనని విరవిస్తారుగాని, ఫ్లోబెర్ సృష్టించిన "మదాం బోవరీ" మానసికశాస్త్రంలో మహామహులైనవారికే వెలుగుదారి చూపించింది. ఇట్టి మహారచయితలను గురించిన పుస్తకాన్ని కొనకపోవడమేమిటి? చదవకపోవడమేమిటి?

ఏదే ఆ పేజీని ముగించి, మరొక దానికి వెళుతుండగా "అప్పో సప్పో చేసి, ఈ పుస్తకాలన్నింటిని కొన్నా వీటినన్నింటిని చదవగలనా" అని సందేహం తోచింది ఈమధ్య కొన్న గంథర్ పుస్తకాన్ని అక్కడక్కడ తిరగవేయడమే తప్ప ఆసాంతం చదవనే లేదని గుర్తుకు వచ్చింది బాల్జాక్ నవలలో ఇంకా విప్పిచూడని పుస్తకాల బీరువాలో నుంచి మూలుగుతున్నట్టు వినబడింది. చదవాలని. తెలుసుకోవాలనీ అంతులేని ఆసక్తి తప్ప అందుకు తగు విరామం ఈ జీవితాని కెక్కడిదని ఏవ్వా తోచింది ఆ నిస్పృహనుంచి వెలువడిందే ఈ నిట్టూర్పు

తత్త్వా

ఆహార సంఘాలలో సోషలిస్టులకు సభ్యత్వం

ముఖ్యమంత్రి శ్రీ వెల్లోడితో శ్రీ మహాదేవ్‌సింగ్ చర్చలు

సికిందరాబాద్, అక్టోబర్ 14—

హైదరాబాద్ సోషలిస్టుపార్టీ చెయిర్మన్ శ్రీ బి. ఎస్. మహాదేవ్‌సింగ్ నిన్న నిజాం ముఖ్యమంత్రి శ్రీ ఎం కె వెల్లోడీని కలుసుకొని, ప్రభుత్వం నియమించిన ఆహార సంఘాలలో సోషలిస్టుపార్టీ ప్రాతినిధ్యం విషయమై చర్చలు జరిపారు.

ఆహార సంఘం అధికారాలను విస్తృతంచేసే దృష్టిలో వాటి నియమ నిబంధనలను మార్చడంలో తనకు అభ్యంతరంలేదని శ్రీ వెల్లోడి అన్నారు. ఆహారశాఖ మంత్రి నిజామాబాద్‌నుంచి రాగానే, ఆయన చర్చించి తుది నిర్ణయం తెలియజేస్తానని శ్రీ వెల్లోడి అన్నారట.

లాయిక్ ఆలీ మంత్రివర్గం దరఖాస్తు

నిజాం హైకోర్టు ఫుల్‌బెంచ్ విచారణకు నిర్ణయం

సికిందరాబాద్, అక్టోబర్ 14—

స్పెషల్ ట్రిబ్యునల్ చేస్తున్న లాయిక్ అలీ మంత్రివర్గం కేసులో విచారణను నిలిపివేయాలని నిజాం హైకోర్టు దాఖలు చేసుకున్న దరఖాస్తుపై నేడు డివిజన్ బెంచి తీర్పుచెప్పింది. ఈ కేసులో రాజ్యాంగానికి సంబంధించిన విషయాలు వున్నందున హైకోర్టు ఫుల్‌బెంచి విచారణ చేయవలసి వుంటుందని ఆ తీర్పులో వివరించబడింది.

హైదరాబాద్‌లో సైకిల్ రిక్షావారి ప్రదర్శనం

లైసెన్సులు తగ్గించినందుకు నిరసన

హైదరాబాద్, అక్టోబర్ 14—

సైకిల్ రిక్షాలకు ఏటేటా ఇస్తున్న లైసెన్సులలో మూడోవంతే ఈ సంవత్సరం ఇవ్వడానికి హైదరాబాద్ సిటీ మునిసిపాలిటీ చేసిన నిర్ణయానికి నిరసనగా, నేడు సైకిల్ రిక్షావాలాలు ప్రదర్శనాలు జరిపారు. దీనివల్ల టాంగావాలాలకు గిరాకీ యెక్కువైంది, బస్సు స్టాండులలో ప్రయాణీకులు బారులు తీరి క్యూలో నిలుచుకున్నారు.

ప్లేగు వ్యాప్తి

సెప్టెంబర్ నెలలో ప్లేగుమూలంగా 41 మంది మరణించారు

విజయవాడ ప్లీడర్ అకస్మాత్తుగా గల్లంతు

(మనవిలేకరి)

విజయవాడ, అక్టోబర్ 14—

విజయవాడలోని పెద్ద అడ్వోకేట్లలో ఒకరైన శ్రీ చెరుకుపల్లి వెంకటప్పయ్యగారు నిన్న అకస్మాత్తుగా అంతర్ధానం కావడంవల్ల నగరంలో అత్యంత సంచలనం బయలుదేరింది. మాచవరంలో తమ కొత్తగా కట్టిస్తున్న ఇంటిని చూడ రావడానికై నిన్న ఉదయం శ్రీ వెంకటప్పయ్యగారు ఇంటినుంచి బయలుదేరి వెళ్ళారట; తిరిగి ఆయన ఇంటికి చేరనే లేదట

నిన్న సాయంత్రం రవీస్ కాలువగట్టు ప్రక్కన శ్రీ వెంకటప్పయ్యగారి కళ్ళజోడు చెప్పులు కనుపించినవట.

ఆయనకోసం అనేకమంది గాలిస్తున్నారు. కాని, ఇంతవరకు ఏమాత్రం జాడ తెలియనేలేదు.

మొకారో. సుల్తాన్ సర్ సాలెహేబిన్ గాలిబ్ అల్ కెయిటి ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను కలుసుకొనే నిమిత్తమై బొంబాయినుంచి, అక్టోబర్ 13 వ తేదీన ఢిల్లీకి ప్రయాణమై వెళ్లారు.

పశ్చిమ యూరప్ రక్షణకు బలీయ సైన్యం ఆవశ్యకత కలదని చర్చిల్ హెచ్చరిక

బ్లాక్‌పూల్, అక్టోబర్ 14—

కొరియాలో మిత్రరాజ్య సైన్యాలు ఈ మధ్య విజయాలు పొందడంబట్టి. "మనకు భద్రత కలదనే భ్రమలోపడి, ప్రమత్తులుగా వుండరాదు" అని కన్సర్వేటివ్‌పార్టీ నాయకుడు విన్‌స్టన్ చర్చిల్ నేడిక్కడ హెచ్చరించాడు.

కన్సర్వేటివ్‌పార్టీ వార్షిక సమావేశం ముగింపు సందర్భంగా చర్చిల్ ఉపన్యసిస్తూ ఇంకా క్రింది విధంగా అన్నాడు.

కొరియాలో జరిగిన సంఘటనలను బట్టి ప్రపంచశాంతికి ఇతోధికంగా బలీయమైన పునాది యేర్పడింది. బ్రిటన్, అమెరికా, కెనడాల సంపూర్ణ సహకారంతో యూరపియన్ సైనిక నిర్మాణానికి సమయంరావచ్చు

దక్షిణ కొరియాపై సోవియెట్ దురాక్రమణ ఫలితంగా, మనకు ఉపద్రవం తేగల ప్రమాదాలను యూరపియన్ నాగరకతకు సంభవించగల అరిష్టాలను అనేకమంది గుర్తించగలిగారు.

"కొరియాలో యుద్ధపరిస్థితి మనకు అనుకూలంగా తారుమారు అయినందుకు మనమంతాసంతోషించవచ్చు యూరప్‌లో మనకు రాగల ప్రమాదాలతో పోల్చినట్లయితే దూరప్రాచ్యంలో ప్రమాదాలు అతి స్వల్పమైనవి అందుచేత, ప్రపంచంలో స్వతంత్ర ప్రజాశక్తులు దూరప్రాచ్యంలో మాత్రమే కాక, యూరప్‌లో కూడా ప్రమాద నివారణకు శ్రద్ధవహించగలవని మనం ఆశించక తప్పదు.

"ఇటి విషమ సమయంలో పార్టీరాజకీయాలను పట్టుకొని ప్రాకులాడడం ప్రమాదకరం. ఎన్నికలను దృష్టిలో వుంచుకొంబూదీర్ఘ కాలంప్రచారం సాగించుకొంటూ వుండడం బ్రిటన్‌కు శ్రేయస్కరంకాదు. ప్రభుత్వం సదా సమస్త ప్రజల దీర్ఘకాలిక శ్రేయస్సు గురించి శ్రద్ధవహిస్తూ వుండాలి

"ముమ్ముందు ఇప్పటికంటె క్లిష్టపరిస్థితులు ఏర్పడగలవని ప్రతివారికి విదితమవుతూంటే మనం ఇదివరకు లాగే పార్టీ రాజకీయాలలో కొట్టుమిట్టాడుతున్నాం ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయా. ఎన్నికల తేదీ ఎప్పుడు వస్తుందా అని ఒక సంవత్సరం క్రిందటినుంచే వున్నాం.

"ఈ విధంగా వుంటే, మన చిరకాల అనుభవం ఫలితంగా ప్రపంచానికి మార్గదర్శకంగావుండజాలము. ఇట్టి అవ్యవస్థకంటె మనకు దుర్భరమైనది మరేదీవుండదు

"అయినప్పటికీ, ఇట్టి అవ్యవస్థను పొడిగిస్తూ మనపై భారాన్ని ఇతోధికంగా చేస్తూ వుండడమే ప్రధాని అటీ విధానం.

"కమ్యూనిస్టు దురాక్రమణ విరోధానికి తామే కృతిమంతులమని సోషలిస్టులు వక్కాణిస్తున్నారు ఇదంతా వట్టిబూటకం; యూరప్‌లో కమ్యూనిజం ముందు నిలబడలేకుండా వున్నవారు ఎల్లప్పుడు సోషలిస్టులే."

పిమ్మట, బ్రిటిష్ సోషలిస్టులు ధనాన్ని దుర్వ్యయం చేస్తున్నారని చర్చిల్ విమర్శించాడు.

మలాన్ హావెంగా ఒడంబడిక - వివరాలు

ప్రిటోరియా, అక్టోబర్ 13—

కేప్‌లోని రంగుజాతుల వోటర్లకు యూరోపియనుల ప్రాతినిధ్యం వహించే ప్రత్యేకఏర్పాట్లతో నేషనలిస్టు పార్టీనాయకుని హోదాలో దక్షిణాఫ్రికా ప్రధాని డాక్టర్ డేనియల్ మలాన్, ఆఫ్రికానర్ పార్టీ నాయకుని హోదాలో ఆర్థికమంత్రి మిస్టర్ యన్. సి. హావెంగా, పరస్పరం ఒక ఒడంబడిక కుదుర్చుకున్నారని నేటి రాత్రి అధికారరీత్యా ప్రకటించబడింది ఈ ఒడంబడిక కేప్ రాష్ట్రంలోని ఒకానొక మిశ్రజాతిప్రజలకు వర్తిస్తుంది వీరిది ఇటు యూరోపియన్‌లకు. అటు ఆఫ్రికన్‌లకు చెందని ఒక ప్రత్యేక జాతి.

ఈ ఒడంబడిక ననుసరించి దక్షిణాఫ్రికా అసెంబ్లీకి నలుగురు ప్రతినిధులను సెనెట్‌కు ఒక ప్రతినిధిని కేప్ ప్రావిన్షియల్ కౌన్సిలుకు ఇద్దరిని ఎన్నుకోవడానికి వీరికి హక్కు లభిస్తున్నది. ఇప్పటి ఒడంబడిక ఫలితంగా రంగుజాతులవారి హక్కులకు ఏమీ భంగం కలుగలేదని. ఇది దక్షిణాఫ్రికా చట్టానికి ఏమీ విరుద్ధం కాదని. ఇది డాక్టర్ మలాన్, హావెంగా ఈ ఉభయులకూ సంతృప్తికరంగా ఉన్నదని నేటి ప్రకటనలో పేర్కొనబడింది.

ప్రత్యేక నియోజక వర్గాలకు సంబంధించిన శాసనాన్ని ప్రభుత్వం పార్లమెంటు వచ్చే సమావేశంలో ప్రతిపాదించగలదని ఆ ప్రకటనలో పేర్కొనబడింది "ఆంధ్రప్రభ" ప్రత్యేక విలేకరి ఇలా వ్రాస్తున్నారు:

"ఈ ఒడంబడికవల్ల దక్షిణాఫ్రికాలోని తొమ్మిది లక్షలమంది రంగుజాతుల భవిష్యానికి గట్టిదెబ్బ తగిలిందనే చెప్పవచ్చు ఇందువల్ల గతకాలంగా యూరోపియనులతో సరిసమానస్థాయిలో వోటు వేయడానికి వారికిగల హక్కు కాస్తా దీంతో తుడిచిపెట్టుకు పోయింది.

ఒకప్పుడు యూరోపియనులతో సమాన హక్కులను సాధించి పెటగలనని చెప్పిన హావెంగా ఇప్పుడు ఇట్టిపని చేసినందుకు రంగుజాతులవారు నిరాశోపహతులయ్యారు ఇప్పుడు వారు దక్షిణాఫ్రికాలో శ్వేతజాతుల ప్రాబల్యం కోసం జరుగుతున్న రాజకీయ జూదంలో వీరి భవిష్యం పణంగా ఒడ్డబడింది. "కేప్‌రాష్ట్రం పార్లమెంటులో ఇప్పటివరకు వీరికిగల పలుకుబడి ప్రాధాన్యం ఒడంబడికవల్ల పూర్తిగా ధ్వంసమైపోయింది.

ఈ ఒడంబడిక కుదుర్చుకోవడం ద్వారా హావెంగా చేసిన పనివల్ల దక్షిణాఫ్రికా రాజ్యాంగంలోని ప్రత్యేక క్లాజులకు భిన్నంగావడమేకాకుండా ఆయన మొదటినుంచీ అవలంబిస్తున్న హెర్ట్‌జాగ్ తత్వానికికూడా విఘ్నం వచ్చింది మరొకమాటలో చెప్పాలంటే దక్షిణాఫ్రికాలో యూరోపియనేతరుల హక్కులను రక్షించడానికి కంకణం కట్టుకున్న జనరల్ స్మట్స్ వాదానికి సైతం ఇది పెద్ద దెబ్బ దీంతో యూరోపియనేతరుల భవిష్యాన్ని సుఖాన్ని మిస్టర్ హావెంగా జాత్యహంకార దేవతకు బలి ఇచ్చారని చెప్పవచ్చు ఇందువల్ల దక్షిణాఫ్రికాలో ముందుముందు శాంతిభద్రతలకు భంగం కలిగినా కలుగవచ్చు.

ఇంతేకాదు, ఈ ఒడంబడిక మిత్రరాజ్యసమితి ప్రణాళికకు విరుద్ధం ఇందువల్ల రంగుజాతుల వారు రెచ్చకొట్టబడ్డారు కాగా వారు భారతీయులు, ఆఫ్రికనులు తదితర దళిత జాతులతో కలిసి త్వరలో సహాయ నిరాకరణోద్యమాన్ని కొనసాగించవచ్చు

రెవరెండ్ స్కాట్ అమెరికా ప్రయాణం

లండన్, అక్టోబర్ 14—

మిత్రరాజ్య సమితిలో నైరుతి ఆఫ్రికావాసుల తరఫున వాదించిన దక్షిణ ఏశా మతాధికారి రెవరెండ్ మైకేల్‌స్కాట్ జనరల్ అసెంబ్లి ప్రతినిధులకు నైరుతి ఆఫ్రికా సమస్యపై సలహాచెప్పడంకోసం నేడు ఇక్కడినుంచి విమానంలో బయలుదేరి లేక్‌సక్సెస్‌కు వెళుతున్నాడు.

ఈ సందర్భంలో మిత్రరాజ్యసమితి నైరుతి ఆఫ్రికా ప్రజల ప్రతినిధులను పిలిపించాలని అక్కడి వాస్తవ పరిస్థితుల పరిశీలనకు ఒక మిత్రరాజ్యసమితి కమిషన్‌ను పంపాలని మిస్టర్ స్కాట్ జనరల్ అసెంబ్లీకి సూచించనున్నాడు

ఈ సందర్భంలో మిత్రరాజ్యసమితి ఆదేశాన్ని దక్షిణాఫ్రికా నిరాకరించిన సంగతి పాఠకులకు విదితమే.

వేలి ముద్రలు

రోగనిదానానికి మూలం

లండన్, అక్టోబర్ 14—

వేలిముద్రలను చూచి దొంగలను అపరాధ పరిశోధకులు పట్టుకో గలిగినట్టే, ఆ వేలిముద్రలను చూచే రోగనిదానం చేయడంకూడా త్వరలోనే సంభవమని తెలుస్తున్నది

లండన్‌లోని స్కాట్లెండ్ యార్డ్‌లాబూరు వేలిముద్రల నిపుణుడు ఫ్రెడ్ చెరిల్ విజ్ఞానశాస్త్రపు పత్రికలో ఒక వ్యాసం వ్రాస్తూ నాలుగేండ్ల నుంచి తను డాక్టర్ సహాయంతో జరిపిన పరిశోధనల ఫలితంగా వేలి ముద్రలనుబట్టి రోగనిదానం సాధ్యమని ధ్రువపడిందని అన్నాడు.

తూర్పుజర్మనీలో ఎన్నికలు నేడే

బెర్లిన్, అక్టోబర్ 14—

తూర్పు జర్మనీలో రేపు ఎన్నికలు జరిగిన పిమ్మట దేశాన్ని ఆదర్శ సోవియెట్ రాజ్యంగా రూపొందించడానికి వీలుగా దాని రాజ్యాంగ విధానం మార్చివేయబడగలదని తూర్పు జర్మన్ సుప్రీంకోర్టు అధ్యక్షుడు హెర్‌కర్ట్ షూమన్ నిన్న రాత్రి తూర్పు బెర్లిన్‌లో పేర్కొన్నాడు

కొలదిమంది ప్రభుత్వ నాయకులకు విస్తృతాధికారాలు ఇవ్వబడగలవనీ, వీరికి ప్రభుత్వ ప్రజా పోలీసుదళాలు తోడ్పడుతూ వుండగలవనీ ఆయన అన్నాడు.

రేపటి ఎన్నికల ఫలితాలు వచ్చే శనివారం నాటివరకు అధికారపూర్వకంగా ప్రకటించబడవు అయితే పార్లమెంటులోని స్థానాల విభాగాన్ని గురించి కమ్యూనిస్టు ప్రాబల్యంగల ప్రభుత్వ విధానాలను సమర్థించే రాజకీయపక్షాలమధ్య ఒడంబడిక కుదిరింది.

రేపటిఎన్నికలలో 1,40,00,000 మంది జర్మనులు పాల్గొంటారు వీరు తూర్పుజర్మన్ పార్లమెంటుకు 400 మంది ప్రతినిధులను ఎన్నుకుంటారు.

ఎన్నికల బూటకం

వాషింగ్టన్ అక్టోబర్ 13—

తూర్పు జర్మనీలో జరుగుతున్న ఎన్నికలు ప్రజాభిప్రాయాన్ని యథాతథంగా నిరూపించడానికి అవకాశ మీయకపోవడంవల్ల వాటిని వట్టి బూటకంగానే పేర్కొనవచ్చునని అమెరికన్ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది.

శ్రీమతి శకుంతలాదేవి

ప్రతిభా ప్రదర్శనాన్ని ఒక లండన్ కంపెనీ ఫిలిమ్ తీసిందట

లండన్, అక్టోబర్ 13—

గణితశాస్త్రంలో నిరుపమ ప్రజ్ఞానిధి శ్రీమతి శకుంతలాదేవి నిన్న రాత్రి, పత్రికా విలేకరులు అడిగిన పెక్కు చిక్కు ప్రశ్నలకు తడుముకోకుండా జవాబులుచెప్పి వారలను చకితులను చేసినప్పుడు ఒక కంపెనీ ఫిలిమ్ తీసింది.

జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు శ్రీమతి శకుంతలాదేవి జవాబులుచెబుతూ కొన్ని గణితశాస్త్ర సిద్ధాంతాలను ఉపయోగిస్తూంటానని, కావాలని ఎప్పుడూ గుణించినదిలేదనిఅన్నది కొందరుఇచ్చినఆరికెలు తప్పు అని తనకు తోచినందునే తాను వాటిని తప్పు అని చెబుతూ ఉంటానని, తనకు జ్ఞాపకశక్తి అసలే లేదని కూడా ఆమె అన్నది

ఈమె బ్రిటన్‌లో ఇంకా రెండు వారాలుండి ఇండియాకు తిరిగి వెళ్ళి మద్రాసు యూనివర్సిటీలో గణితశాస్త్రంలో కృషి చేయదలచుకొంటున్నది ఒకసారి అమెరికాను కూడా సందర్శించ దలచుకున్నది.

ఇండో-చైనా యుద్ధం:

చైనా సరిహద్దులోని స్థానాలనుంచి ఫ్రెంచి బలాల ఉపసంహరణ

సైగాన్, అక్టోబర్ 14—

చైనా సరిహద్దులోని సైనికస్థావరం దక్కేలో వున్న ఫ్రెంచి సైనికులు చాలమంది సురక్షితంగా నేడు నాదామ్‌కు చేరుకొన్నట్లు ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

నాదామ్ దక్కేకు ఆగ్నేయంగా 27 మైళ్ళ దూరంలో వుంది.

దక్కేచుట్టూ వియత్‌మిన్‌సేనలు విశేషంగా కేంద్రీకరించబడివున్నందువల్లనే ఫ్రెంచిబలాలు అక్కడనుంచి ఉపసంహరించుకొనవలసివచ్చింది అయితే క్రిందటివారంలో కావోబాంగ్‌ను ఖాళీచేసిపోతూ వియత్‌మిన్‌లు దాడునపొంచి జరిపిన ముట్టడిలో చిక్కుకొని. నాలుగురోజులపాటు భయంకరంగా యుద్ధంచేసి సుమారు 2800 మంది సైనికులను నష్టపడిన ఫ్రెంచిదళం దుర్గతి వీరికి పట్టలేదు.

నష్టపడగా మిగిలిన 700 మంది ఫ్రెంచి సైనికులు దక్కేకు ఆగ్నేయంగా 40 మైళ్ళదూరంలోని లాంగ్‌సన్‌ను చేరుకొన్నారని ఒక ఫ్రెంచి సైనిక ప్రతినిధి అన్నాడు.

దక్కేరంగంలో గాయపడినవారిని బయటకు గొనిరావడం విషయమై రెడ్‌క్రాస్ సంస్థ ఉద్యోగులు వియత్‌మిన్ నాయకులతో సంప్రతిస్తున్నారు.

హైఫాంగ్‌కు ఆగ్నేయంగా నిన్న ఫ్రెంచి వియత్‌మిన్ బలాలకు మధ్య జరిగిన సంఘర్షణలో 100 మంది వియత్‌మిన్‌లు. సైగాన్‌చుట్టూ జరిగిన మూడుసంఘర్షణలలోను "కొన్ని వందల మంది వియత్‌మిన్‌లు" నిహతులైనారనికూడా ఈ ప్రతినిధి అన్నాడు.

ఇండోచైనాయుద్ధంలో నూతనఘట్టం

మొరాకోలో ఫ్రెంచి ప్రెసిడెంట్ జనరల్‌గా వున్న జనరల్ జూయన్ రేపు ఇండోచైనాకు బయలుదేరి వెళ్ళడంలో ఇండోచైనా యుద్ధంలో కొత్తఘట్టం ఏర్పడినట్లు చెప్పవచ్చు

ఇండోచైనాలోని ఫ్రెంచిసేనాని జనరల్ మార్సెల్ కార్పెంటియర్‌తో జనరల్ జూయిన్ యుద్ధపరిస్థితినిగురించి చర్చిస్తాడు.

ఉత్తరాఫ్రికానుంచి అదనపు సేనలు

పారిస్, అక్టోబర్ 14—

ఇండోచైనాలో పోరాడుతున్న ఫ్రెంచి సైన్యాలకు సహాయం చెయ్యడం నిమిత్తం మెడగాస్కర్ నుంచి ఉత్తరాఫ్రికానుంచి అదనపు సైన్యాలు పంపబడుతున్నవని ఇక్కడి ప్రభుత్వ వర్గాలవారు నేడు అన్నారు

హనోయ్‌కి ఇంతలో ప్రమాదం సంభవించదని అక్కడకు ఈశాన్యంగా 90 మైళ్ల దూరంలోని దాంగ్‌సాన్‌ను తప్ప, చైనా సరిహద్దులోని మిగిలిన స్థావరాలన్నిటినుంచి ఫ్రెంచి సైనిక దళాలు ఉపసంహరించబడ తప్పదనికూడా వీరు అన్నారు

రష్యాహృదయంలో మార్పు కార్యరూపంలో కనబడాలి

డ్యూలెస్ సూచన

లేక్‌సక్సెస్, అక్టోబర్ 14—

తన విధానాన్ని రష్యా మార్చుకొనివుంటే, ఎప్పుడు మార్చుకొన్నదీ కార్యరూపేణా నిరూపించవలసి వుంటుందని మిత్రరాజ్య సమితిలోని అమెరికన్ ప్రతినిధివర్గ సభ్యుడు మిస్టర్ జాన్ ఫాస్టర్ డ్యూలెస్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నాడు

యుద్ధకాలంలోవలె అమెరికా సహకారపూర్వక విధానాన్ని తిరిగి అవలంబించవలె నంటూ సోవియెట్ విదేశాంగమంత్రి మున్యూర్ ఆంద్రీ విషిన్‌స్కీ చేసిన ప్రతిపాదనపై వ్యాఖ్యానించిన సందర్భంలోనే మిస్టర్ డ్యూలెస్ పైవిధంగా అన్నాడు.

కొరియా యుద్ధం పేరుచెప్పి యునైటెడ్ స్టేట్స్ బలిష్ఠమౌతున్నదని రష్యాకు ఇది నచ్చక పోయి వుండవచ్చునని మిస్టర్ డ్యూలెస్ అన్నాడు

"అమెరికా తన రక్షణ సన్నాహాలను వదులుకోవాలని విషిన్‌స్కీ అభిప్రాయం ఈ సన్నాహాలు అనగత్యమని రష్యా మాటలవల్లగాక చేతలవల్ల నిరూపించాలి అమెరికా ఈ విధంగా బలపడవలసిన పరిస్థితిని రష్యాయే కల్పించింది అని కూడా మిస్టర్ డ్యూలెస్ అన్నాడు.

విషిన్‌స్కీ విజ్ఞాపన

రష్యా దురాక్రమణ విధాన వైఫల్యానికి తార్కాణం

లండన్, అక్టోబర్ 14—

యుద్ధకాలపు సహకారపూర్వకవిధానాన్ని పునరావలంబించవలసినదిగా విషిన్‌స్కీ చేసిన విజ్ఞాపన రష్యా దురాక్రమణ విధాన వైఫల్యానికి తొలి తార్కాణంగా పేర్కొనవచ్చునని బ్రిటిష్ విదేశాంగశాఖ ఉద్యోగులు నేడు అన్నారు

విషిన్‌స్కీ విజ్ఞాపన మూలంగా పాశ్చాత్య రాజ్యాలు తమ రక్షణవిషయమై ప్రయత్న లోపం చెయ్యరాదని వీరు హెచ్చరించారుకూడా.

యూరోపియన్ చెల్లింపుల సంఘం

లండన్, అక్టోబర్ 13—

యూరోపియన్ చెల్లింపులసంఘం స్థాపన కోసం తాను వాగ్దానంచేసిన 6500 లక్షల డాలర్లను అమెరికా ప్రభుత్వం ఇంకా చెల్లించలేదని లండన్‌లో నేడు తెలియవచ్చింది

ఈ మొత్తం అంతటి ఒక్కసారి నగదుగా చెల్లించకుండా ఎప్పుడు గావలంటె అప్పుడు తీసివాడుకోవడానికి వీలుగా అమెరికా ప్రభుత్వం తగుఏర్పాట్లు చేయగలదని తెలుస్తున్నది.

అంతే పేమెంట్స్ యూనియన్ అధికారులు తెచ్చుకొని వాడు కునేవరకు ఈ డబ్బు అంతా యూరోపియన్ గవర్నర్లసంఘం అధీనంలో లేకుండా అమెరికా ప్రభుత్వం వద్దనే ఉండగలదన్న మాట.

మలయాలోని చైనీయులపట్ల బ్రిటిష్ హింసాత్మకవిధానం —పెకింగ్ ఆరోపణ

లండన్, అక్టోబర్ 13—

మలయాలోని చైనీస్ ప్రజలపట్ల హింసాత్మక విధానాన్ని అవలంబిస్తున్నదని కమ్యూనిస్టు చైనా నేడు బ్రిటన్‌ను నిందించింది.

ఈ సందర్భంలో పెకింగ్ ప్రభుత్వం నిందారోపణలను విన్ స్టా న్యూచైనా న్యూస్ ఏజన్సీ ప్రకటించిన మూడు వర్తమానాలు నేడు లండన్ చేరినవి.

"మలయాలోని చైనీస్ పట్ల బ్రిటిష్ కలోనియల్ హింసావిధానం" అనే శీర్షికపై ప్రచురించబడిన మొదటి నివేదిక ఈ దౌర్జన్య పూరిత చర్యలను చైనీయులు ఇక సహించరని. ఈ చర్యల పరంగా ఏర్పడే పరిణామాల బాధ్యతను బ్రిటిష్ ప్రభుత్వమే పూర్తిగా వహించవలసి వుంటుందని పేర్కొన్నది.

ఆర్థికంగా ప్రజలను దోచుకొనే విధానాన్ని అనుసరించడమేగాక చైనీస్ ప్రజలను విచారణ లేకుండానే నిర్బంధించడం, హత్యచెయ్యడం. హింసించడం మొదలైన అమానుష చర్యలు జరుపుతున్నదని అన్నది.

రెండవ వర్తమానంలో చైనీయులచే మలయాలో నడుపబడుతున్న రెండు పత్రికలను బ్రిటిష్ అధికారులు మూసివేయడమేగాక, వర్తక వ్యాపారులను అరెస్టుచేశారనికూడా ఆరోపించబడింది

మూడవ నివేదికలో ఒక సోవియెట్ పత్రిక ప్రచురించిన వ్యాసంలోని కొన్ని భాగాలు ఈ విధంగా పేర్కొనబడినవి.

"మలయాలోని బ్రిటిష్ కలోనియల్ అధికారులు తమ ఆగ్రహాన్ని ఇప్పుడు అక్కడి చైనీస్ ప్రజలపై చూపుతున్నాయి గత కొంది మాసాలలోను మలయాలోని చైనీస్ ప్రజలు ఎన్నోవిధాల హింసించబడ్డారు

"ఈ చర్యలు మలయా ప్రజలలోను, ఇతర దేశాల ప్రజలలోనుకూడా బ్రిటన్‌పట్ల ఏవగింపును కలిగిస్తున్నవి"

మార్షల్ స్టాలినుకు మావోసే-టుంగ్ ధన్యవాదాలు

లండన్, అక్టోబర్ 13—

చైనీస్ పీపుల్స్ రిపబ్లిక్ తొలి వార్షికోత్సవ సందర్భంలో స్నేహపూర్వకంగా అభినందనాలు అందజేసినందుకు ధన్యవాదాలు అర్పిస్తూ చైనీస్ కమ్యూనిస్టు నాయకుడు మావ్‌సే-టుంగ్ ఒక టెలిగ్రామ్ పంపించాడని టాస్ వార్తాసంస్థ ద్వారా తెలియవచ్చింది

సోవియెట్ విదేశాంగ మంత్రి ఆంద్రీ విషిన్స్కీకి కమ్యూనిస్టు చైనా విదేశాంగ మంత్రి చౌఎన్ లై కూడా ఇటువంటి టెలిగ్రామే పంపించాడు.

ఇండియా-టిబెట్ వ్యాపారం

దారి మరమ్మత్తు కావడంతో మరల త్వరలో ప్రారంభం

కలింపోంగ్, అక్టోబర్ 12—

హిమాలయ పర్వతాల అడివారంలో సముద్రపు మట్టానికి 3,600 అడుగుల ఎత్తునవున్న కలింపోంగ్ త్వరలో టిబెట్‌కు ఇండియా సరకులను తీసుకొనివెళ్ళే కంచరగాడిదల ఓంట్రలతో అడగుర్రాల సకిలింపులతో, వ్యాపారుల గుంపులతో చూడ ముచ్చటగా వుండగలదని ఇక్కడవున్న ప్రెస్‌ట్రస్టు అఫ్ ఇండియా విలేకరి తెలుపుతున్నాడు.

సిలిగురినుంచి కలింపోంగ్‌కు, ఆమీద గాంగ్‌టోక్‌వరకు రోడ్ల మరమ్మత్తు త్వరలో పూర్తి కావడంతోను, రియాంగ్-రెల్లిలమధ్య మోకుల దారికూడా సిద్ధం కావడంతోను టిబెట్. సిక్కిం, భూటాన్‌లకు. చేరవేయడానికి అవకాశం లేక ఇక్కడ నిలచిపోయిన సరకు ఇకమీద సరావరి రవాణా కాగలదు

ఇండియా టిబెట్-పశ్చిమ చైనా వ్యాపారానికి కేంద్రమైన కలింపోంగ్ వరదలు కారణంగా రాకపోకలు ఆగిపోయి, వ్యాపారం ఎడిపోవడంవల్ల కళాకాంతులు తగ్గివున్నది. వరదలవల్ల కంచరగాడిదలు, గుర్రాలు తిరిగేదారికూడా ధ్వంసమైంది

తొమ్మిదిమైళ్ళపొడవు రియాంగ్-రెల్లిలమధ్యన మోకులదారి మరమ్మత్తు అస్సాం రైల్వే ఇంజనీరు పర్యవేక్షణక్రింద ప్రారంభమైంది ఈ నెలాఖరులోగా పూర్తవుతుంది.

కామనవెల్త్ విశిష్టత

మిస్టర్ గోర్డన్‌వాకర్ వివరణ

లండన్, అక్టోబర్ 12—

బ్రిటిష్ ప్రభుత్వంలో కామన్‌వెల్తు సంబంధాల మంత్రి మిస్టర్ గోర్డన్ వాకర్ నేడు రాయల్ ఎంపైర్ సొసైటీలో ప్రసంగిస్తూ ఆసియా రాజ్యాలు పాశ్చాత్య రాజ్యాలపై కత్తికట్టినట్లు ప్రపంచానికి పెద్ద ముప్పు తప్పదని హెచ్చరించాడు

ప్రాచ్య, పాశ్చాత్య రాజ్యాలమధ్య పరస్పర స్నేహం, సామరస్యం పెంపొందగలవడానికి కామన్‌వెల్త్ కొత్త ఆశలను కలిగిస్తున్నదని ఆయన అన్నాడు.

లిబియాకు తాత్కాలిక ప్రభుత్వం

మార్చిలోగా స్థాపించాలని అష్టరాజ్య తీర్మానం

మిత్రరాజ్యసమితి అడ్‌హాక్ రాజకీయ సంఘంలో చర్చలు

లేక్‌సక్సెస్, అక్టోబర్ 13—

లిబియాను సమైక్యపరిచే నిమిత్తం అసలు ఎట్టి చర్యలను తీసుకొని వుండలేదని పాలక రాజ్యాలైన బ్రిటన్, ఫ్రాన్సులపై నేడు ఇరాక్ ప్రతినిధి డాక్టర్ ఫాధిల్ జమాలీ నిందారోపణ చేశాడు.

నేడు అడ్‌హాక్ రాజకీయ సంఘంలో లిబియాలో మిత్రరాజ్యసమితిచే నియమింపబడిన కమిషనర్ సమర్పించిన నివేదికపై జరిగిన చర్చ సందర్భంలో ఉపన్యసిస్తూ ఆయన పైవిధంగా విమర్శించాడు.

ఆయన ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నాడు:

"లిబియా సమైక్యీకరణను తాము ప్రోత్సహిస్తున్నట్లు నిరూపించుకొనవలసిన బాధ్యత పాలక రాజ్యాలపై వున్నది.

"లిబియాకు రాజ్యాంగ పరిషత్తును స్థాపించడంలో ఇంక ఎంతమాత్రం జాగు జరగకూడదు.

పిమ్మట సిరియా ప్రతినిధి మాట్లాడుతూ జనరల్ అసెంబ్లీ తీర్మానం ప్రకారం లిబియాలో చట్టసమ్మతంగా స్థాపించబడగల స్వతంత్ర ప్రభుత్వానికి రాజ్యాధికార ప్రదానం గావించడానికి వెంటనే తగు చర్యలను తీసుకోవలసివున్నదని సిరియా, లెబనాన్, ఇండియా, పాకిస్థాన్, బర్మా, ఇండొనీషియా మున్నగుదేశాల విషయంలోవలెనే లిబియాలో కూడా ఒక తాత్కాలిక ప్రభుత్వాన్ని నియమించి, దానికి రాజ్యాధికార ప్రదానం గావించాలనీ స్పష్టం చేశాడు.

పాకిస్థాన్ ప్రతినిధికూడా ఇలాగే లిబియా సమైక్యీకరణంపట్ల పాలకరాజ్యాల ప్రతికూలవైఖరిని, మిత్రరాజ్యసమితి కమిషనర్ నిర్లక్ష్య వైఖరిని విమర్శించాడు.

పిమ్మట, అన్యజాతి మైనారిటీల సభ్యులు లేకుండా ఒక "జాతీయ పరిషత్తు" స్థాపించడానికి "21 మంది సభ్యులసంఘం" ఏకగ్రీవంగా నిర్ణయించినట్లు తెల్పుతూ తనకు ట్రిపోలిటానియా నుంచి అప్పుడే ఒక కేబుల్ అందిందని లిబియా కమిషనర్ మిస్టర్ పెల్ట్ ప్రకటించాడు.

సైరెనీకా, ట్రిపోలిటానియా, ఫెజాన్‌లలోని ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 21 మంది సభ్యులతో, లిబియాకు నూతన రాజ్యాంగాన్ని రూపొందించే నిమిత్తం ఒక "జాతీయ పరిషత్తు"ను స్థాపించడానికి పైసంఘం నియమించబడింది.

మూడు మండలాలకు ఒక్కొక్కదానికి ఇరవై మంది చొప్పున "జాతీయ పరిషత్తు"లో మొత్తం 60 మంది సభ్యులు వుండాలని కూడా ఆ సంఘం నిర్ణయించిందనీ, దీనితో అది తన కార్యభారాన్ని దాదాపు పూర్తిచేసిందని కూడా మిస్టర్ పెల్టు నివేదించాడు.

అంతట, 1951 మార్చి ఒకటవ తేదీలోగా మొత్తం లిబియాకు ఒక తాత్కాలిక ప్రభుత్వం స్థాపించబడాలని కోరుతూ లెబనాన్, ఈజిప్టు ఇండొనీసియా, ఇరాక్, పాకిస్థాన్ సౌదీ అరేబియా, సిరియా, యెమెన్‌లు కలిసి కొత్తగా ఒక సంయుక్త తీర్మానాన్ని ప్రతిపాదించాయి

దానితో అడ్‌హాక్ రాజకీయసంఘ సమావేశం రేపటికి వాయిదా వేయబడింది

డాక్టర్ హటా ఎన్నిక

ఇండొనీసియన్ రిపబ్లిక్ ఉపాధ్యక్షుడుగా

జకార్తా, అక్టోబర్ 14—

ఇండొనీసియన్ పార్లమెంటు నేడు అత్యధికమైన మెజారిటీతో మాజీ ప్రధాని డాక్టర్ మహమ్మద్ హటాను రిపబ్లిక్‌కు ఉపాధ్యక్షుడుగా ఎన్నుకొంది.

అధ్యక్షుడు డాక్టర్ సోకర్నో.

అమెరికాకు యూగోస్లావ్ లోహాల ఎగుమతి

అమెరికన్ కంపెనీతో టిటో ప్రభుత్వం ఒడంబడిక

బెల్‌గ్రేడ్ అక్టోబర్ 13—

యూగోస్లావియాలో లభ్యమయే యుద్ధ పరిశ్రమలకు పనికివచ్చే లోహాలలో అత్యధికభాగాన్ని 1951 వ సంవత్సరం పొడుగునా అమెరికాకు ఎంపించడానికి నేడు బెల్‌గ్రేడ్ ప్రభుత్వం అంగీకరించింది.

మార్షల్ టిటో ప్రభుత్వం ఫిలిప్స్ బ్రదర్స్ అనే న్యూయార్కు కంపెనీతో పైవిధంగా ఒక ఒడంబడిక చేసుకున్నది 1942 లో రష్యా, యూగోస్లావియాల మధ్య సంబంధ బాంధవ్యాలు తెగినప్పటినుంచి కూడా ఈ కంపెనీయే యూగోస్లావ్ వస్తువులను విశేషంగా దిగుమతి చేసుకొంటున్నది

పై ఒడంబడిక ప్రకారం యూగోస్లావియా 1951 లో అమెరికాకు దాదాపు రెండుకోట్ల డాలర్ల విలువగల సీసం, రాగి, ఆంటిమనీ, క్రోమ్ ఇనుము కాక తక్కిన లోహాలను ఎగుమతి చేయవలసివున్నది.

చలన చిత్రాల్లోకి నిన్ను తప్పక తీసికొంటారు

లోగడ అనుభవమున్నా లేకపోయినా. మీరు ధనము క్రింద రు 250/- చెల్లించగలవారు. మూడు సంవత్సరాలవరకు అగ్రిమెంటు వ్రాసి యివ్వగలవారు. యీనెల 24 మొదలు 28 తేదీవరకు వరుసగా 5 దినములు జరుగు సెలెక్షన్ ఇంటర్వ్యూలకు రాగోరతమైనది చెల్లించిన సొమ్ము అగ్రిమెంటు కాలమైన తర్వాత వాపసు ఇవ్వబడును

భారతదేశపు చలనచిత్ర చరిత్రలో "అనుభవములేని క్రొత్తవారికి" తగిన వసతి కల్పించుట ఇదే ప్రథమము ఈ మంచి తరుణాన్ని జారవిడువకుడు. 1950 అక్టోబరు 24 మొదలు 25 తేదీలు మరువకండి మీకు పై షరతులు అంగీకారమైతే, వెంటనే అగ్రిమెంటు వ్రాసి, మీరు చలనచిత్రములో ఉద్యోగం సంపాదించవచ్చును

153, Thomas Street. Coimbatore
CO-ORDINATED CINE PRODUCTIONS,

గమనిక: ఇతర పూర్వమంది. ఇంటర్వ్యూకు సెలెక్షనుకు వచ్చే మెంబర్లకు అనుకూలంగా రైల్వే స్టేషన్‌వద్ద మోటారుకారున్నూ ఇంకా ఇతర వసతులున్నూ ఏర్పాటు చేయబడినవి.

మెరీన్ ఇంజన్లు

నాణ్యపు విలువ తగ్గింపుకు పూర్వమున్న ఖరీదుకే ఇప్పుడు లభించును!

ఇదిగో, ప్రతియొక రకపు చిన్న, పెద్ద నావకు దట్టమైన, నమ్మకమైన, తక్కువ ఖర్చులో డీసెల్ పవర్-జనరల్ మోటార్స్ మెరీన్ డీసెల్ ఇంజన్లు! మితవ్యయమునకు, భద్రతకు, నమ్మకమునకు పేరొందిన

పూర్తి వివరములకు వ్రాయుడు-

GM DIESEL POWER

జనరల్ మోటార్స్ ఇండియా లిమిటెడ్, బొంబాయి.

ఇండియా గవర్నమెంటు

డిస్పోజల్స్

1950 అక్టోబరు నెలకు వేలం ప్రోగ్రాము.

అన్యథా తెలిపిన తప్ప వేలములన్నియు ఉదయం 10 గంటలకు ప్రారంభమగును.

వరుస నంబరు	తేదీ	వేలముస్థలము	స్టోర్సు వివరం	వేలం పాటదారు
1.	16-10-50	219 పెట్రోలియం కంట్రాక్టు ప్లాటూన్ తండియార్పేట.	కార్బైడ్ అన్‌సర్వీసబుల్ 34 ఖాళీ డ్రమ్ములు, మరియు 4 ఖాళీ యింకు కాన్లు	మెసర్సు ముర్రే అండ్ కో. మద్రాసు.
2.	16-10-50	పార్సెల్ వర్ డిపో. బెంగుళూరు.	కార్బైడ్ అన్‌సర్వీసబుల్ మరియు స్క్రాపు సామగ్రులు	మెసర్సు గాలి అండ్ కో. మద్రాసు.
3.	17-10-50	వెహికిల్ డిపో బెంగుళూరు	మిగిలిపోయిన బండ్లు	..
4.	17-10-50	పార్శ్వల వర్ డిపో ఆవడి	కార్బైడ్ అన్‌సర్వీసబుల్ మరియు స్క్రాపు సామగ్రులు	మెసర్సు గాలి అండ్ కో. మద్రాసు.
5.	24/25-10-50	వెహికిల్ డిపో, ఆవడి	మిగిలిపోయిన బండ్లు	మెసర్సు ముర్రే అండ్ కో.
6.	26-10-50	ఆర్డినెన్సుడిపో, ఆవడి	మిగిలిపోయిన బస్తా క్లాతులు, బెల్టులు ఓవరాలు బ్లవుసులు, జాకెట్లు, పాంటలూన్ మరియు ఎంజెల్ సెక్స్ బైల్ ఇత్యాదులు	మెసర్సు గాలి అండ్ కో. మద్రాసు.
7.	25/26 10-50	ఆర్ ఐ యన్. విశాఖపట్నం.	మిగిలిపోయిన స్పార్ ప్లాసులు, బోలులు, పట్టు రిపెట్లు రేడియేటర్లు, క్రేన్సు మొదలైనవి	మెసర్సు ముర్రే అండ్ కో. మద్రాసు.
8.	26-10-50 (నెం 7 వేలం ఐన తరువాత)	కీషన్ వర్క్‌షాపులు ఇ. ఏం ఇ విశాఖపట్నం.	కార్బైడ్ లాకి 3 టన్నులు బోర్డు, 15 cwt స్క్రాపు.	..
9.	27 10-50	విశాఖపట్నం పోర్టు	మిగిలిపోయిన బోటు (పడవ)	..
10.	27-10-50 (నెం 9 వేలం ఐన తరువాత)	సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీ. విశాఖపట్నం	మిగిలిపోయిన పడవ (స్క్రాపు)	..
11	27-10-50 సాయంత్రం 3 గంటలకు	సివిల్ ఏరోడ్రోమ్ విశాఖపట్నం.	మిగిలిపోయిన స్టోర్సు నన్ పైర్ సెంటరు మరియు క్రేన్.	..
12.	27-10-50	3 ఇ డి. ఆవడి.	మిగిలిపోయిన ఆక్సిజన్ ఇంజన్ స్పేర్సు, కార్బైడ్ మొదలైనవి.	మెసర్సు గాలి అండ్ కో. మద్రాసు.
13.	28 10-50	ఇ. యమ్ డి ఆవడి.	మిగిలిపోయిన స్టోర్సు విద్యుత్ పాత్రికేట్ హార్డు వేర్ రకములు.	..
14.	31-10-50	యమ్ యస్. డి. ఆవడి.	మిగిలిపోయిన మోటారు సైకిలు, వాన్ రిటర్నులు, వాల్వులు, ప్లాన్‌జన్, ఫాబ్రికేటెడ్ స్టీల్ రకములు, షీట్ బారోలు, షర్మిదర్ మొదలైనవి.	..

నోటు:- (1) పై అమ్మకములు, కారణములు తెలుపకుండనే రద్దుకావచ్చును.
(2) వేలము తేదీకి రెండు రోజులముందు స్టోరులను సరకు స్థలమువద్ద తనిఖీచేయవచ్చును
(3) మిగిలిన వివరములు ఆయా వేలందారులనుండి తెలుసుకోవచ్చును

ప్రకటించినది
(డెప్యూటీ డైరెక్టర్ (సప్లయిస్ అండ్ డిస్పోజల్సు)
యునైటెడ్ యిండియా లైఫ్ బిల్డింగ్సు, ఎస్‌ప్లనేడ్, మద్రాసు
AC/RCDM/59

శ్రీ ప్రభాకర శాస్త్రిగారి పవిత్రాస్థికలు

కడలిలోను, కావేరిలోను నిక్షేపం

మద్రాసు, అక్టోబరు 14—

కీర్తి శేషులు శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రిగారి పవిత్రాస్థికలు ఈ నెల 8 వ తేదీన ఇక్కడ సముద్రంలో (తిలక్ ఘాట్‌లో) ఆయన కుమారుడు శ్రీ ఆనందమూర్తిచే నిక్షేపించబడ్డాయి శ్రీ కంఠంపాటి సత్యనారాయణ శ్రేష్ఠిగారు మున్నగు ఆయన శిష్యులు, మిత్రులు ఈ నిక్షేపకర్మలో పాల్గొన్నారు

శ్రీ శాస్త్రిగారి యోగాచార్యులు మాస్టర్ వెంకాసామిరావుగారి సతీమణి శ్రీమతి వెంకమ్మగారి ఆదేశం ప్రకారం మరికొన్ని అస్థికలను కుంభకోణంలో కావేరినది భగవద్ఘట్టంలో శ్రీ ఆనందమూర్తి 11 వ తేదీ మహాలయామావాస్యనాడు నిక్షేపకర్మ జరిపాడు ఈసందర్భంలోను శ్రీ కంఠంపాటి సత్యనారాయణశ్రేష్ఠిగారు మున్నగు శిష్యులు, మిత్రులు పాల్గొన్నారు.

సంస్కృత భాషకు విజయం

మద్రాసు, అక్టోబరు 13—

మద్రాసు రాష్ట్రంలో సంస్కృత భాషాధ్యయనానికి తగినంత ప్రోత్సాహాన్ని ఇస్తున్నామని నేటి కౌన్సిల్ సమావేశంలో మంత్రి శ్రీ మాధవమీనన్ వెల్లడించారు

సంస్కృతం రెండవ భాషగా విద్యనభ్యసించిన విద్యార్థులకు ప్రభుత్వోద్యోగాల సందర్భంలో కలుగుతున్న ఇబ్బందులను ప్రభుత్వం తొలగించిందని ఆయన ప్రకటించారు.

ప్రభుత్వోద్యోగాల నియామకం విషయంలో అభ్యర్థి రెండవభాషగా సంస్కృతాన్ని అభ్యసించి వున్నట్టయితే మాతృభాషాపరిజ్ఞానం వున్నవాడేనని గుర్తించబడేవిధంగా నిబంధనలలో మార్పు చేయబడిందన్నారు.

నరసన్నపేటకు కాలేజి

శ్రీ మాధవమీనన్ వద్దకు రాయబారం

మద్రాసు అక్టోబరు 14—

శ్రీకాకుళం జిల్లా నరసన్న పేటలో ఒక కాలేజీ నెలకొల్పే సంకల్పంతో, ఏర్పాటుచేయబడిన సంఘం తరపున శ్రీ ఎల్ లక్ష్మణదాస్ (సంఘ కార్యదర్శి) శ్రీ గౌతు లచ్చన్న (ఎమ్ ఎల్. ఏ). శ్రీ కె బసవరాజు (సంఘసభ్యుడు), శ్రీ టి రాఘవదాసు (సంఘసభ్యుడు) శ్రీ పి సంగంనాయుడు (ఎమ్ ఎల్ ఏ) శ్రీ వీరభద్రరావు (ఎమ్ ఎల్ ఏ), శ్రీ ఎన్ వి రమణాజీ (ఎమ్ ఎల్ ఏ), గారలు నేడు విద్యాశాఖ మంత్రి శ్రీ కె మాధవ మీనన్‌ను కలుసుకొని 14 హైస్కూళ్ళు 20 లక్షల జనాభాకల శ్రీ కాకుళం జిల్లాకు ఒక కాలేజీ ఏర్పాటుచేయడం అత్యావశ్యకమని చెప్పారు జిల్లా అంతటలో కాలేజీకి నరసన్నపేట అనువైనదని, 30 ఎకరాల ఏక ఖండం కూడా ఆపట్టణంలో కాలేజీకోసం నిర్ణయించబడి వున్నదని తెలియజేశారు. తమసంఘం దాదాపు 2,00,000 రూపాయలనిధి పోగుచేయదలచిందని వెల్లడించారు

విద్యాశాఖ డైరెక్టర్‌తో సంప్రతించి తగుచర్య తీసుకొంటానని మంత్రి సమాధానమిచ్చినట్లు తెలుస్తున్నది.

రెండులక్షల ఖరీదుచేసే నల్లమందు

చెన్నపురిలో జప్తు

మద్రాసు, అక్టోబరు 14—

రెండు లక్షల రూపాయల ఖరీదు చేయగల నాలుగుమణుగుల నల మందు గత సాయంత్రం కొడంబాకంలోని ఒక ఇంటిలో పోలీసులు పట్టుకున్నారు ఈ సందర్భంలో ఉత్తర హిందూస్థాని వారు అబ్దుల్ అజీజ్ (పెషావర్) మహమ్మద్ అలీ (ఢిల్లీ), జి యస్ భాసాల్ హుస్సేన్ (ఉజ్జయినీ) అరెస్టు గావించబడినారు

ఈ నల్లమందు గోనె సంచులలోపెట్టి వంట ఇంటికి పొగపోయేందుకు గాను వుండే చిమ్నీలో దాచిపెట్టినారట

చెన్న నగరాభివృద్ధి సంఘం బిల్లు

లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదం

మద్రాసు అక్టోబరు 13—

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లి ఇదివరలో ఆమోదించిన చెన్న నగరాభి వృద్ధి సంఘం బిల్లును ఎట్టి సవరణ లేకుండా మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ నేడు ఆమోదించింది తదనంతరం కౌన్సిల్ సమావేశం అక్టోబరు 16 వ తేదీ ఉదయం 11 గంటలకు వాయిదా వేయబడింది

ఉద్యోగులు

మద్రాసు, అక్టోబరు 13—

గుంటూరు ట్రెజరి డిప్యూటి కలెక్టర్ శ్రీ వి. ఆర్. కృష్ణస్వామిగారికి రెండు నెలల సెలవు మంజూరు చెయ్యబడింది.

మిస్టర్ జి అబ్దుల్ సత్తార్ సెలవునుంచి తిరిగి రాగానే చెంగల్పట్టు కలెక్టర్‌గాను, అడిషనల్ జిల్లా సెషన్సుజడ్జిగాను శ్రీ ఎస్. రాజగోపాల అయ్యంగార్ స్థానే పని చేస్తారు. ఉద్యోగ విరమణానంతరం శ్రీ అయ్యంగార్ పింఛను పుచ్చుకొంటారు

మిస్టర్ ఎస్ ఏ. ఎమ్ బుఖారి మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజిలో ఇస్లాం మతాధ్యాపకునిగా పూర్వి నాలుగేండ్లపాటు నియమించబడినారు.

"విప్లవ సాధనలో చైనాను ఇండియా అనుసరించడం అసంభవం" - జయప్రకాశ్ ఉద్ఘాటన

(మన విలేకరి)

గుడివాడ, అక్టోబరు 13—

"కమ్యూనిస్టుపార్టీ విప్లవం ద్వారా అతి శీఘ్రగతిని విజయం చేకూర గలదని చెబుతున్నది ఇది గమ్యస్థానానికి దగ్గరిదారి అంటున్నది రాత్రిపూట గ్రామాలపై దాడిచేసి, హత్యలు, గృహదహనాలు. లూటీలుచేసి గ్రామప్రజానీకాన్ని హింసించడం విప్లవమా? ఇది గూండాయిజము మాత్రమే ఇది ఆత్మహత్య చేసుకోడం వంటిదే ఇందుకు వారు చైనాలో కమ్యూనిస్టుపార్టీ అధికారంలోకి వచ్చినచైనాన్ని ఉదాహరించవచ్చు చైనా పరిస్థితి వేరు అది మన దేశానికి అనుకూలించదు ద్వితీయ ప్రపంచ సంగ్రామానంతరం రష్యా తన చేజిక్కిన మంచూరియాను చైనా కమ్యూనిస్టుల కైవసం చేసింది మంచూరియా మిలిటరీకి, ఆయుధ సామగ్రికి బలీయమైన కేంద్రం దానికితోడు చాంగ్ కై-షేక్ ప్రభుత్వ పరిస్థితులుకూడా వారి కనుకూలించినవి అందువల్లనే అక్కడ వారు హింసాత్మక విప్లవంద్వారా సఫలీకృతులైనారు కాని, ఇక్కడి పరిస్థితులు వేరు నేడు ఆసియాఖండంతటికీ బలిష్ఠమైన సేన మన నెహ్రూ ప్రభుత్వమునకు గలదు కాన ఇచట హింసాత్మక విప్లవంద్వారా ప్రభుత్వాన్ని ఏమీ కూలద్రోయ జాలరు" అంటూ పదవ తేదీ సాయంకాలం రహదారీ బంగళావద్ద పట్టణ, తాలూకా సోషలిస్టు పార్టీల యాజమాన్యాన జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో మూడున్నర గంటలకుపైగా చేసిన ఉపన్యాసంలో అఖిల భారత సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్ఘాటించారు.

సభకు చుట్టుపట్ల గ్రామాలనుంచి 15 వేలకుపైగా ప్రజలు అరుదెంచారు మధ్యాహ్నంనుంచి జయప్రకాశ్ రాకకు వేనవేల ప్రజలు ఎదురుచూచారు.

ఆంధ్ర సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు సభకు అధ్యక్షత వహించారు శ్రీ జయప్రకాశ్ సతీసమేతంగా నిన్న సాయంకాలం 6.30 గంటలకు ముదినేపల్లి, గుడ్లవల్లేరు సభలలో ఉపన్యసించి యిచ్చటకు వచ్చారు వారికి రహదారీ బంగళావద్ద ఘన స్వాగత మిచ్చారు

గుడివాడ పురపాలక సంఘం తరఫున ఉపాధ్యక్షులు శ్రీ మూల్పెద్ల రామారావుగారు జయప్రకాశ్ దంపతులను పుష్పమాలాలంకృతులను చేసి సన్మానపత్రం సమర్పిస్తూ వారి దేశసేవను కొనియాడారు శ్రీజయప్రకాశ్‌కు పట్టణ సోషలిస్టు పార్టీ తరఫున 1,284 రూపాయలు సమర్పించారు. అప్పికట్లగ్రామం తరఫున 116 రూపాయలు. పెంజెండ్ర రూ 288/-లు గుడివాడ ఫ్రెండ్స్ అండ్ కో తరఫున రూ 100/-లు ఇంకను పలు గ్రామాలవారు నగదుగాను, ఉంగరాలు, పెన్నులు కానుకగా సమర్పించారు

జయజయ ధ్వనుల మధ్య శ్రీ జయప్రకాశ్ ఉపన్యసించుచూ తన్ను సన్మానించిన పురపాలక సంఘంవారికిని, కానుకలు సమర్పించిన దాతలకు తమకృతజ్ఞత తెలియచేస్తూ తమకు యిచ్చిన నిధిలో మూడువంతులు ఆంధ్రాలో సోషలిస్టుపార్టీ నిర్మాణానికై వినియోగింప బడుననీ, పాతికవంతు కేంద్ర సంఘానికి చెందుననీ, తెలియ చేశారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తన ఉపన్యాసంలో హింసాత్మక దర్శ్యలకు మనదేశంలో తావు లేదని నేడు దేశంలో ప్రజారక్షణ చట్టాలు ప్రివెంటివ్ డిటెన్‌లు 144 సెక్షన్‌లు వున్నప్పటికీ ప్రతిపక్షం తన కార్యక్రమాన్ని కొనసాగించుకోడానికి అవకాశమున్నదని, రాజ్యాంగం ప్రకారం వయోజన ఓటింగ్‌ద్వారా ఎన్నికలుజరిపి మనకు యిష్టమైన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోడానికి వాక్కుగలదనీ చెప్పారు. ఒకవేళ ఎన్నికలలో దౌర్జన్య చర్యలద్వారా సక్రమ పద్ధతిని ఓటుచేయుటకు వీలు లేకుండా చెయ్యవచ్చునని భయపడనవసరం లేదని, అట్టి పిరికి పందలు హింసాత్మకంగా ప్రభుత్వాన్ని ఎటు ఎదుర్కొనగలరని ప్రశ్నించారు ఈ సందర్భంలో ఆయన యిలా చెప్పారు —

"కాంగ్రెసును అధికారంలోకి పంపినవారు మీరే గదా! అది దుర్వినియోగ మగుచున్నపుడు మీరు ఎందుకు వారిని అధికారంలోనుంచి దింపజాలరు? కాంగ్రెసు ప్రభుత్వాన్ని దూషించినంత మాత్రాన మీ అసంతృప్తి పోదు దానికి నిర్మాణమార్గం మిచ్చిన పుడే సాఫల్యం- ఇంక ఏడెనిమిది మాసాలలో ఎన్నికలు జరుగనున్నవి వానిలో సోషలిస్టు పార్టీని ఎంచి ప్రజాస్వామ్యబద్ధములతో సర్వస్వతంత్ర ప్రజారాజ్యాన్ని నిర్మించండి. ఇందుకై సోషలిస్టు పార్టీ సుస్థిరమైన సామాజిక వ్యవస్థ నిర్మాణానికై త్రియాత్మక ప్రణాళిక సమర్పించుటకు సిద్ధముగ ఉన్నది"

మీరంతా సోషలిస్టుపార్టీలో విరివిగా సభ్యులుగా చేరి దీనిని మీ వాకిటకెంచి ప్రజారాజ్య స్థాపనకై మాతో సహకరించండి వచ్చే ఎన్నికలలో మీరంతా పాల్గొని సోషలిస్టు పార్టీకే ఓటు చేసి సర్వతంత్ర స్వతంత్ర ప్రజారాజ్య నిర్మాణమునకై కృషిచేయ విజ్ఞప్తిచేస్తున్నాను

ఆంధ్రరాష్ట్రనిర్మాణం విషయమై మాట్లాడుతూ కాంగ్రెసు ఎప్పుడో భాషాప్రయుక్త రాష్ట్ర నిర్మాణానికై తీర్మానించినప్పటికిని ఎందుకు వాయిదా వేసిందో తమకు అర్థంకావడంలేదని సోషలిస్టుపార్టీ అధికార స్వీకరణానంతరం భాషాప్రయుక్తంగా హైదరాబాదును విడగొట్టి, తెలంగాణాను ఆంధ్రలో చేర్చి విశాలాంధ్ర రాష్ట్ర నిర్మాణానికై తప్పక పూనుకొంటుందని తెలియచేశారు

రాత్రిపదిగంటలకు మహాసభసమాప్తమయింది

గుంటూరుజిల్లా పర్యటన ప్రారంభం

తెనాలి, అక్టోబరు 11—

కృష్ణా జిల్లా పర్యటన పూర్తిచేసుకొని శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌గారు సతీ సమేతంగా 11 వ తేదీ ఉదయం మంగళగిరి నుంచి గుంటూరు జిల్లా పర్యటన ప్రారంభించారు వారితో శ్రీ చక్రధర్ (అఖిలభారత సోషలిస్టుపార్టీ కార్యదర్శి పక్షము). శ్రీయుతులు మద్దూరి అన్నపూర్ణయ్య భూపతి కోటేశ్వరరావుగార్లు వారా వున్నారు!

మంగళగిరి రహదారీ బంగళాలో అల్పాహారము తీసికొని శ్రీ నృసింహస్వామి దేవళం యెదుట శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉపన్యసించారు ఆయనకు మంగళగిరి సోషలిస్టుపార్టీవారు 600 రూపాయలు ఎర్రబాలెంవారు 116 రూపాయలు నీరుకొండవారు 25 రూపాయలు సమర్పించారు అచటినుంచి సోషలిస్టు నాయకులు సపరివారంగా దుగ్గిరాలకు 11 గంటలకు వెళ్లారు

దుగ్గిరాల రైలుస్టేషన్‌వద్ద ప్రత్యేకంగా నిర్మింపబడ్డ వేదికవద్ద శ్రీ సన్నపునేని వెంకట్రావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడింది శ్రీ జయప్రకాశ్‌కు దుగ్గిరాల సోషలిస్టు పార్టీ వారు 1,116 రూపాయలు నిధిని సన్మాన పత్రాన్ని పెదవల్లి వారి సోషలిస్టుపార్టీవారు సన్మాన పత్రాన్ని కిసాన్ పంచాయతి లేబర్ సంఘం వారు సన్మానపత్రాలను సమర్పించారు

దుగ్గిరాలలో సభ ముగించుకొని తూములూరు గ్రామం వెళ్లారు తూములూరు గ్రామంలో వేలకొలది ప్రజలు వర్షంలో శ్రీ జయప్రకాశ్ రాకకై వేచివున్నారు శ్రీవన్ ఆత్తోట కార్మిక సంఘం వారు 116 రూపాయలు నిధిని సమర్పించారు తూములూరివద్ద హిందీ విద్యార్థులు సోషలిస్టు పార్టీ వారు సన్మాన పత్రాలతోపాటు 650 రూపాయలు నిధిని సమర్పించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సన్మాన పత్రాలనిధికి కృతజ్ఞత తెలుగులో తెలుపుతూ తెలుగు భాషా పరిజ్ఞానం లేమికి విచారం తెలియజేశారు.

పిమ్మట కాంగ్రెసు పరిపాలనలో ప్రజలు అన్నోదకాలకు బాధపడుచుయేగాక, సాంఘిక అసమానత్వంవల్ల ఆర్థికంగా దేశంలోని ప్రజలు యిక్కట్లు పడుతున్నారని, దీని నంతమొందించుటకు దౌర్జన్య రహితమైన ప్రజాస్వామిక సిద్ధాంతములతో గూడిన పార్టీస్థాపన అవసరమని వక్కాణించారు. కమ్యూనిస్టులు జరుపుతున్న హింసా కాండ వల్ల ప్రజలు రాత్రిళ్లు కమ్యూనిస్టుల భయంతోను పగలు మలబారు పోలీసుల భయంతోను ఆందోళన చెందుతున్నారనీ, కమ్యూనిస్టు పంథా విప్లవానికి మారుగా అరాచకం తీసికొని వచ్చుచున్నదని చెప్పారు దీనికి గాను ప్రజలు సోషలిస్టు సిద్ధాంతాలను బలపరచి ఆ పార్టీ వారిని ఎలెక్షన్లలో గెలిపించినచో ప్రస్తుత అనిష్టాకర పరిస్థితులు తొలగిపోగల వన్నారు మధ్యాహ్నం 2 గంటలకు గుంటూరు వెళ్ళారు.

"కాంగ్రెసును రద్దు చేయడం మంచిది"

గుంటూరు, అక్టోబరు 12—

"1947 వ సంవత్సరం ఆగస్టు 15 వ తేదీకి పూర్వం కాంగ్రెస్‌కు నేటి కాంగ్రెస్‌కు హస్తిమశకాంతరమున్నది. నేటి కాంగ్రెస్ వారిలో పలువురు స్వప్రయోజన పరులు రజోభావరతం లేనివారు పరపీడన పరాయణులు గాంధీ మహాత్ముడు చివరి రోజులలో పదేపదే హెచ్చరించినటుగా కాంగ్రెస్ లక్ష్యం నెరవేరినందున ఆసంస్థను రద్దుచేసివుంటే ఎంతో బాగుండేది" అని నిన్న రాత్రి గుంటూరు పట్టణంలోని గాంధీ పార్కులో జరిగిన పెద్ద బహిరంగసభలో ఉపన్యసిస్తూ అఖిల భారత సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చెప్పారు

శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ గుంటూరు జిల్లాలోని పెక్కు ప్రాంతాలలో పర్యటన చేసి నిన్న సాయంత్రం యిక్కడికి వచ్చారు. ఆయన వెంట శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు వున్నారు సోషలిస్టు నాయకుడు పట్టణానికి రాగానే పోస్ట్ మెన్ అండ్ లోయర్ గ్రేడ్ యూనియన్‌వారు ఆయనకు స్వాగతమిచ్చి తేనీటి విందు చేశారు. పిమ్మట యూనియన్ అధ్యక్షుడు శ్రీ బి సోమయాజులు యూనియన్ తరఫునసన్మానపత్రం సమర్పించారు

అనంతరం శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తన కోసం అయిదుగంటల నేటినుంచీ ఆత్రంగా గాంధీపార్కులో ఎదురుచూస్తున్న పదివేలమంది సభకు వెళ్లారు. మునిసిపల్ కౌన్సిల్ తరఫున చైర్మన్ శ్రీ వి వి పున్నయ్యగారు పౌరసన్మానం చేశారు ప్రభుత్వశక్తికి బలీయమైన ప్రతిపక్షాన్ని స్థాపించవలసిన ఆవశ్యకతను గురించి శ్రీ పున్నయ్యగారు యాచించారు.

గుంటూరు పట్టణం సోషలిస్టుపార్టీ తరఫున శ్రీ జయప్రకాశ్‌కు 1200 రూపాయలు సమర్పించబడినవి

శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ తన ఉపన్యాసంలో కమ్యూనిస్టుపార్టీ విధానాన్ని తీవ్రంగా ఖండించారు కాంగ్రెస్ ప్రభుత్వంపై దేశానికి మోక్షంలేదని విమర్శించారు. ఏనాటికైనా సోషలిస్టు ప్రభుత్వ వ్యవస్థవల్లనే పేదప్రజానీకానికి మంచి రోజులు రాగలవని వక్కాణించారు సోషలిస్టుపార్టీ అధికారంలోకి వస్తే రాజ్‌ప్రముఖ్ ఉపరాజ ప్రముఖ్‌లు తొలగింపబడగలరనీ భారీపరిశ్రమలు జాతీయం చెయ్యబడగలవనీ భాషాప్రయుక్తరాష్ట్ర నిర్మాణం జరగగలదనీ, వేతనాలలో, భూమి పంపకంలో పేదలకు న్యాయం జరగగలదనీ చెప్పారు.

ఈ సభ జరగడానికి ముందు శ్రీ జయప్రకాశ్ ఏకాదండయహాలులో జరిగిన విద్యార్థుల సభలో ఉపన్యసించారు ఆయనకు విద్యార్థులు 500 రూపాయలు బహూకరించారు.

బాపట్లలో

బాపట్ల, అక్టోబరు 13 —

అఖిలభారత సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు ఇక్కడకు గుంటూరునుంచి 12 గంటలకు వచ్చారు ఆయన వెంట శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య. తెనాలి మునిసిపల్ చైర్మన్ శ్రీ సన్నపునేని వెంకటరావు. శ్రీ భూపతి కోటేశ్వరరావు, జయప్రకాశ్ నారాయణ్ సతీమణి శ్రీమతి ప్రభావతిదేవిగార్లు ఇతరనాయకులు వచ్చారు

వారికి బాపట్ల పురమందిరపు ఆవరణంలో సన్మానం ఏర్పాటు చెయ్యబడింది శ్రీ బుచ్చికోండం వెంకట లక్ష్మీనారాయణరావుగారు పురజనుల తరఫున జయప్రకాశ్‌కు 705 రూపాయలు సమర్పించారు ఆ సమయమున జరిగిన బహిరంగసభకు శ్రీ ముంతెన పున్నరాజు (పట్టణ సోషలిస్టు పార్టీ కార్యదర్శి)గారు అధ్యక్షత వహించారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మాటలాడుతూ జాతీయ పోరాటం నాటి కాంగ్రెసుకు నేటి కాంగ్రెసుకు ఏమీ సంబంధంలేదని, కాంగ్రెసు పెట్టుబడిదారుల ప్రోత్సహించనటి సంస్థ మారినదని. కాంగ్రెసు పోరాట సమయంలో జేసిన వాగ్దానాలు ఆచరణలో పెట్టడంలేదని, భూమి పంపకం చేయలేదని, ధనిక వర్గంను తొలగించుటకు పూనుకొనలేదని భారీ పరిశ్రమలు జాతీయం చేయలేదని విమర్శించారు. కాంగ్రెసుకు ఎదుర్కొను మరొక సంస్థ యేర్పడవలెనని అట్టిది సోషలిస్టుపార్టీయే అని దానిని బలపరచవలెనని చెప్పారు

కమ్యూనిస్టుల పంథా హింసా పూరితమైనదనీ, వారి హింసాకాండ కృష్ణ, గుంటూరుజిల్లాలవారికి తెలిసినదేనని కమ్యూనిస్టుల బాధ తొలగించుటకు ప్రభుత్వం పోలీసులను ప్రయోగించినారని, ఈ రెండు శక్తులమధ్య ప్రజలు రాపిడి పెట్టబడుతున్నారని కమ్యూనిస్టు పంథాద్వారా కూలీరాజ్యస్థాపన భారతదేశంలో జరిగే పనికాదని హెచ్చరించారు 18 కోట్ల వోటర్లలో పెట్టుబడిదారుల ఓట్లు 50 లక్షలకు మించి యుండవని కాన ప్రజాసామాన్యం కాంగ్రెసుపై వ్యామోహం వదలి సోషలిస్టు పార్టీలో చేరి శాంతియుతంగా ఎన్నికలలో కాంగ్రెసును జయించి, నిజమైన ప్రజా రాజ్యమును సాధించవచ్చునని అప్పుడు పెట్టుబడిదారులు, జమీందారులు తొలగిపోవుటేగాక, ధనికవర్గపు ప్రభావము కానరాని ప్రజారాజ్యం ఏర్పాటు కాగలదని వక్కాణించారు

శ్రీ భూపతి కోటేశ్వరరావుగారు ఉపన్యసించిన తరువాత తర్జుమాచేశారు శ్రీ బెండపూడి నారాయణరావుగారి వందనాలతో సభ ముగిసింది జయప్రకాశ్ నారాయణ్ గారు, వారి బృందం చీరాలకు బయలుదేరి వెళ్ళారు

ఒంగోలులో

ఒంగోలు అక్టోబరు 14—

అఖిల భారత సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తన సతీమణి శ్రీమతి ప్రభావతిదేవి ఆంధ్రసోషలిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగార్లతో కలిసి నిన్న సాయంత్రం ఒంగోలువచ్చారు

ఒంగోలు మునిసిపల్ కౌన్సిల్‌వారు శ్రీ సోషలిస్టు నాయకునికి పౌరసన్మానం చేశారు సన్మానపత్రాన్ని చైర్మన్ శ్రీ ధారా గోపాలశాస్త్రిగారు చదివారు కొండగుళ్ళవద్ద బహిరంగ సభ జరిగింది సభలో శ్రీ జయప్రకాశ్ ఉపన్యసిస్తూ కమ్యూనిస్టుల రాజ్యాధికారాన్ని చేజిక్కించుకోవాలని వారు అవలంబిస్తున్న విధానాన్ని తీవ్రంగా ఖండించారు కాంగ్రెస్ పరిపాలనా విధానాన్ని ఆయన విమర్శించారు ఎల్లకాలం ఈ విషమ పరిస్థితులలో చిక్కుకొని కాంగ్రెస్‌నే అంటిపెట్టుకుని వుండడమా, ఏది ఏమైనా సరేనని లేక మరొక బలీయమైన రాజకీయ పక్షాన్ని నెలకొల్పి, ప్రస్తుత ప్రభుత్వాన్ని తొలగించి దేశ పరిస్థితులను చక్కబెట్టడమా? అని ప్రశ్నించారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంయెడ తమకు గల అసంతృప్తిని ఎవరిమట్టుకు వారు లోలోపల అణచుకొని వుండే ప్రయోజనం లేదని, ప్రజలందరు సంఘీభవించి తమ అసంతృప్తిని నిర్మాణాత్మకమైన, శక్తివంతమైన రూపంలో ప్రకటించాలని ఆయన ఉద్బోధించారు

శ్రీ భూపతి కోటేశ్వరరావుగారు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉపన్యాసాన్ని తెలుగులోకి అనువదించారు.

రేపల్లెలో

రేపల్లె అక్టోబరు 13—

నిన్న మధ్యాహ్నం 12 గంటలకు రావలసిన శ్రీ జయప్రకాశ్ సాయంత్రం 4 గంటలకు ఇచ్చటికి సపరివారంగా వచ్చారు హైస్కూలు మైదానంలో అప్పటి కప్పుడే పరిసర గ్రామాలనుంచివచ్చి వేచివున్న వేలాది జనం మధ్యలో క్రొత్త పద్ధతులలో 21 అడుగుల యెత్తున సభావేదిక నిర్మింపబడినది. దీనిక మొత్త జెండాలతో ఆకర్షణీయంగా అలంకరింపబడినది

శ్రీ జయప్రకాశ్ దంపతులు, శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు సభా వేదిక నలంకరించినమీదట మాతృస్తవం జరిగింది నాయకులను పుష్పమాలలంకృతులను చేశారు.

మహాసభకు శ్రీ మన్నే పల్లి శ్రీరాములుగారు అధ్యక్షత వహించారు.

అనంతరం పురజనులు, హైస్కూలు విద్యార్థులు జయప్రకాశ్‌కు స్వాగతపత్రాలు సమర్పించారు కార్యకర్తలు 500 రూపాయలు సమర్పించారు. శ్రీ జయప్రకాశ్ పౌరులు విద్యార్థులు సమర్పించిన సన్మానాలకు తెలుగులోనే ధన్యవాదాలు సమర్పించారు. అనంతరం ఆయన ఇంగ్లీసులో చేసిన ఉపన్యాసాన్ని శ్రీ భూపతి కోటేశ్వరరావుగారు తెలుగులోకి అనువదించారు ఉపన్యాసవేదిక మీదకు వచ్చినప్పటినుంచి సభాముగింపువరకు శ్రీ జయప్రకాశ్ ఉపన్యసిస్తున్నంతసేపు ఆయన సతీమణి శ్రీమతి ప్రభావతిదేవిగారు రాట్నం వడికారు శ్రీమతి ప్రభావతీదేవి బహూకరించిన ఒక చిలపను ఇచ్చారు

శ్రీ జయప్రకాశ్ తన ఉపన్యాసంలో క్రింది విధంగా చెప్పారు —

నేడు మన దేశాన్ని చాలా సమస్యలు ఎదుర్కొన్నవి, దేశంలో అవినీతి పెరిగింది క్రమశిక్షణ తరిగింది, ఇంకా బ్లాక్‌మార్కెట్టువ్యాపారం అందగొందితనం విచ్చలవిడిగా సాగుతున్నవి మనం చేసినత్యాగాలకు తగిన ఫలితం రావటం లేదు కాంగ్రెస్‌వారు మన కష్టాలను తొలగిస్తారని వారిని మన ప్రతినిధులుగా పంపుకున్నాము గాని మనం ఆశించినంత ప్రయోజనం కలగలేదు ఏమైనాసరే కాంగ్రెస్‌వార్ని బలపరచక తప్పదనే వారు లేకపోలేదు కాంగ్రెస్‌ను ఇప్పుడు రైళ్ళలోను, క్లబ్బులలోను, కాఫీ హోటళ్ళలోనూ విమర్శలు చేస్తున్నారు పీటిపత్ని ఫలితం లేదు ఈ పరిస్థితి ఒక క్రమశిక్షణతో నిర్మాణాత్మకంగా ప్రజలు చేయాలి'

అనంతరం శ్రీ జయప్రకాశ్ సపరివారంగా తెనాలికి వెళ్లారు

గోనెపల్లిలోకూడా సభ జరిగినది. స్వాగతపత్రాలు సమర్పించి జయప్రకాశ్‌కు 460 రూపాయలు ఇచ్చి యున్నారు.

గాంధీజీకి భక్త్యంజలి

—ఆంధ్రదేశంలో మరికొన్ని సభలు

ఖర్గపురం అక్టోబరు 5—

ఖర్గపురంలో "గ్రామరక్షణదళం"(సివిల్ డిఫెన్స్ పార్టీ) ఆధ్వర్యాన గాంధీజయంతి అక్టోబర్ 2 వ తేదీన పెద్దఎత్తున జరుపబడింది ఉదయం గ్రామరక్షణదళ కార్యదర్శి డా॥ చింతల వీరభద్రరావుగారి నాయకత్వమున రెండువందల వలంటీర్లతో, పలువురు పురజనులతో పెద్ద ఊరేగింపు జరుపబడింది తరువాత బహిరంగ సభ జరుపబడ్డది ఆ మహాసభకు స్థానిక పోలీసు ఆఫీసర్లు స్థానిక ఆంధ్ర ప్రముఖులు పలువురు హాజరయి పూజ్య బాపూజీని గూర్చి ప్రసంగించారు. మధ్యాహ్నం డాక్టర్ వీరభద్రరావుగారు గ్రామరక్షణదళం తరఫున పోలీసు ఆఫీసర్లకు ఆంధ్ర ప్రముఖులకు తేనీటి విందుచేశారు రాత్రి తెలుగు విద్యాపీఠం బాలికలు 'బాపూజీ' బుర్రకథ చెప్పారు శ్రీ పేరి శ్రీరామమూర్తిగారి అభివందనలతో నాటి కార్యక్రమం ముగిసింది.

పోలవరంలో

ఉదయం స్వరాజ్యాశ్రమం వద్దనుండి మహాత్ముని పటము మంగళవాయిద్యాలతో పట్టణమంతయు ఊరేగింపు జరుపబడింది. అనంతరం స్వరాజ్యాశ్రమంలో ఇండియాపార్లమెంటు సభ్యులు శ్రీ పుసులూరి కోదండరామయ్యగారిచే జాతీయ పతాక వందనోత్సవం చెయ్యబడింది వారి అధ్యక్షతనే బహిరంగసభ జరిగింది తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పి రంగాచార్యులుగారు ఉపన్యసించారు

ఆశ్రమంలోనే మధ్యాహ్నం శ్రీ పెంటపాటి గంగరాజుగారి సతీమణి అధ్యక్షతను బహిరంగసభ(మహిళలకు) జరిగింది సభలోపలువురు పాల్గొని జయప్రదంగా నడిపించారు గానసభలు ప్రహసనప్రదర్శనములు, హరికథా కాలక్షేపములు జరిగినవి ప్రజలు ప్రభుత్వోద్యోగులు పలువురు ఉత్సవములలో పాల్గొని జయప్రదము గావించిరి ఎదుపుల నిర్మాణకార్యక్రమం కూడా స్వరాజ్యాశ్రమంలోను దంటు రామిరెడ్డిగారి యింటివద్ద జరిపారు. ఆ సందర్భమున శ్రీ కోదండరామయ్యగారు మున్నగు ప్రముఖులకు, ప్రభుత్వోద్యోగులకు శ్రీ రామి రెడ్డి గారు అల్పాహార విందుచేశారు

ఖమ్మంమెట్టులో

గాంధీ జయంతి సందర్భంలో ఖమ్మంమెట్టులో అక్టోబరు 2 వ తేదీ తెల్లవారుజామున చరఖా జయంతి కార్యకర్తలు ప్రభాతభేరి జరిగారు స్థానిక హైస్కూలు హెడ్‌మాస్టర్ జెండా వందనం చేశారు.

తరువాత ఖమ్మం పౌరులు, అధికారులు విద్యార్థులు, బాలికలు మొదలగు వారంతా పూరేగింపుచేసి బీటుబజారు లో ఉన్న గాంధీ శిలా విగ్రహం వద్దకు చేరుకొని సమష్టి ప్రార్థనలు రాంధన్ శ్రీ సింహాద్రిగారు చేయించినారు ప్రార్థనలలో హిందువులు, ముస్లిములు, క్రైస్తవులు మొదలగు వారంతా పాల్గొన్నారు

10 గంటలకు శ్రీ వరకుమాంగారిచే గీతాపారాయణం చేయించబడినది

11 గంటనుండి సాయంత్రం 4 గంటలవరకు సూత్రయజ్ఞం జరుపబడినది సూత్రయజ్ఞములో స్త్రీలు, పురుషులు దాదాపు 200 మందికి పైగా పాల్గొన్నారు.

సాయంత్రం హైస్కూలు ఆవరణలో చరఖా జయంతి పక్షిన శ్రీ కొల్లిపాక వెంకటకృష్ణరావుగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది. గాంధీ జయంతిని పురస్కరించుకొని, శ్రీ సింహాద్రిగారు 82 రోజులపాటు చరఖాజయంతిని సాగిస్తూ వున్న వివరాలను సభికులకు తెలియపర్చారు ప్రముఖులు శ్రీ కొమరగిరి నారాయణరావు పండిత రుద్రదేవు, హీరాలాల్ మోర్యా, కాళ్లూరి రామానుజస్వామి హైస్కూలు హెడ్‌మాస్టర్ మొదలగు వారు గాంధీ జీవిత విశేషాలను గురించి చరఖా ప్రాధాన్యతనుగురించి వివరించారు శ్రీ సింహాద్రిగారి అభివందనంతో సభ ముగిసినది తదనంతరము శ్రీ వెంకటరాజుగారు బుర్రకథ చెప్పారు.

హిందూపురంలో

హిందూపురం సేవామందిరంలో గాంధీ మహాత్ముని జయంత్యుత్సవం వైభవోపేతంగా జరుపబడింది. ప్రాతఃకాలం సాంఘిక ప్రార్థన చేశారు 8 గంటలకు సేవామందిరం ధర్మకర్త-కార్యదర్శి శ్రీ యం గోవిందరెడ్డిగారు పతాకోత్సవం చేశారు ఈ సందర్భంలో మహాత్ముడు సూచించిన నిర్మాణ కార్యక్రమాన్ని నిర్వహించడానికి అందరు పూనుకోవలసిందిగా ఆయన ఉద్బోధించారు

గుంటూరులో

గాంధీ మహాత్ముని జయంత్యుత్సవం గుంటూరు పట్టణమంతటా సముచిత వైభవంగా జరుపబడింది. అనేక భవనాలపై జాతీయ పతాకలు ప్రతిష్ఠింపబడినవి, గుంటూరు పత్రిక కార్యాలయంలో జరిగిన ఉత్సవానికి శ్రీ పి అదినారాయణ గుప్తగారు అధ్యక్షతవహించారు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు, ఇండియా పార్లమెంటు సభ్యుడు జనాబ్ షేక్ గాలిబ్ సాహెబ్, గుంటూరు పత్రికా సంపాదకుడు శ్రీ జి [illegible] ప్రభృతులు ప్రసంగించారు అనంతరం శ్రీ ఎస్ పూర్వప్రజ్ఞాచార్యులుగారు గాంధీజీ జీవితాన్నిగురించి తాను వ్రాసిన గ్రంథములో నుంచి కొన్ని పద్యాలు చదివారు

నందిగామలో

నందిగామ తాలూకా వ్యవసాయకూలీ యూనియన్ తరఫున శ్రీ సలకాల తిరుపతయ్యగారు గాంధీ హరిజనవాచనాలయ హాల్ తరఫున శ్రీ పేముల వెంకటకేశవరావుగారు బాపూజీ జన్మదినోత్సవము మహా వైభవోపేతంగా జరుపబడినది ఉదయం 7 గంటలకు గాంధీజీ హరిజనవాచనాలయంవద్ద శ్రీ వే కేశవరావుగారు తాలూకా వ్యవసాయకూలీ యూనియన్ కార్యాలయంవద్ద డాక్టర్ [illegible] గారిచే జెండా ప్రతిష్ఠాపన జరుపబడింది అనంతరం బాలికలకు మిఠాయిలు పంచిపెట్టబడింది సాయంత్రం నాలుగు గంటలకు గాంధీజీ హరిజన హాస్టల్ విద్యార్థులచే పరుగు పోటీలు జరుపబడినవి అనంతరం వ్యవసాయకూలీ కార్యాలయమువద్ద నుండి గాంధీజీ చిత్రపటమును పూలమాలలతోను జాతీయ జాపుటాలతోను అలంకరించబడి హరిజనుల బ్యాండు వాయిద్యములతో విద్యార్థుల జాతీయ గేయములతో జీపు కారు పైన పూరేగించారు తాలూకా కాంగ్రెసు ప్రముఖులైన శ్రీ బండి తిరుపతయ్యగారి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.వ్యవసాయకూలీకార్యాలయము వద్ద ఇందిరా నెహ్రూబాలకం బాలికలచే నెహ్రూ జీవిత చరిత్ర బుర్రకథ చెప్పబడింది

గుంతకల్లులో

గాంధీ మహాత్ముని జన్మదిన మహోత్సవం గుంతకల్లులో స్థానిక కాంగ్రెస్ సంఘంవారి ఆధ్వర్యమున జరుపబడింది ఉదయం 6 గంటలకు గాంధీ చౌకు సందుగల గాంధీ శిలా విగ్రహమునకు పూజలు చేశారు, జాతీయపతాక ప్రతిష్ఠించబడింది. సాయంత్రం 5 గంటలకు రాణి చత్రము వందు శ్రీ డి బళిరెడ్డిగారి అధ్యక్షతను బహిరంగ సభ జరుపబడింది శ్రీ యం. కొండారెడ్డిగారు, శ్రీ జి ఆర్. లింగంగారు, 3 ఆంజనేయులు గారు శ్రీ జె శంకర్‌లాల్ గారు గాంధీజీ జీవితమును గురించి వారి ఆశయాలను గురించి ఉపన్యసించారు కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ సి రాం సుబ్బయ్యగారి వందన సమర్పణతో సభ సమాప్తిగావించబడెను

మహాత్ముని జన్మదిన సందర్భంలో సార్వజనిక మహిళాభ్యుదయ సంఘం ఆర్గనైజర్ శ్రీమతి సి మాణిక్యమ్మగారిచే ఏర్పాటుచేయబడిన సభకు అనంతపురం డిప్యూటి కలెక్టర్ శ్రీ యల్ యం నాగగంగారు అధ్యక్షత వహించారు. రెవరెండ్ శ్రీ ఆరోగ్యయ్య గారు, శ్రీయుతులు జి ఆర్ లింగంగారు, సి బాలసుబ్బయ్యగారు, కె పురుషోత్తం రావుగారు టి యస్ గుప్త, శ్రీమతి జయమ్మ పద్మరాజు శ్రీ బాపూజీ జీవితాన్ని గురించి, స్త్రీ కర్తవ్యాన్నిగురించి ఉపన్యసించారు ఆర్గనైజర్ శ్రీమతి సి మాణిక్యమ్మగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

తిరుపతిలో

తిరుపతి సేవాకుటీర్‌లో గాంధీజీ జయంతి వైభవంగా జరిగింది కుటీర సభ్యులు సూత్రయజ్ఞం చేశారు సాయంత్రం శ్రీ పి రాఘవాచారి అధ్యక్షత క్రింద సభజరిగింది. అందులో శ్రీయుతులు యం, గోపాలాచారి ఇర్ల పుల్లయ్య. డేవిడ్ సుబ్రహ్మణ్య శర్మ డి. వి. టి జగన్నాథరావుగారు గాంధీజిని గూర్చి ఉపన్యసించారు శ్రీ వి ఆర్. ఆచార్య తామువ్రాసిన పుస్తకమును, గాంధీజీ స్మృతికి అంకితం చేశారు

తిరుమల, రేణిగుంట, చంద్రగిరిలో కూడా గాంధీ జయంతి వైభవంగా జరిగింది

మధిర తాలూకాలో

మధిర, అక్టోబరు 5—

మధిర తాలూకా రాయపట్నం మకుటవల్లె, సిరిపురం, గొల్లపూడి, నాగారప్పాడు, మర్లపాడు సిద్ధినేనిగూడెం, అల్లినగరం, బనిగండ్లపాడు, మామునూరు, రేమిడిచర్ల, కలకోట మొదలగు గ్రామాలలో గాంధీజయంతి ఉత్సవాలు అతి వైభవంగా జరిగాయి మధిర తాలూకా తహశీల్దారు శ్రీ యుతులు నరసింహారావు తాలూకా ప్రెసిడెంట్ చెరుకుమిల్లి [illegible] కిసాన్ కాంగ్రెసు కార్యదర్శి గుర్రాం వెంకటరెడ్డి గారు మున్నగువారు సభలకు అధ్యక్షతవహించారు

ఇతర చోట్ల

దిగువ పేర్కొన్న గ్రామాలలో గాంధీజయంత్యుత్సవాలు వైభవోపేతంగా జరుపబడ్డట్లు మా కార్యాలయానికి వార్తలు వచ్చినవి (—ఎడిటర్)

రాజమండ్రి, గూడూరు, బాపట్ల, చీరాల, తెనాలి, యలమంచిలి, వాస్ట్రేన్‌పేట్, ముంటవాలెం, విజయనగరం, భీమునిపట్టణం, ఒంగోలు, సోంపేట కలకత్తా తాడేపల్లిగూడెం, [illegible], దేవాలయాపూరు, కాకినాడ, తిరువళ్ళూరు. పెదదబోలు రాజానారం (పొద్దుటూరు తాలూకా), కమలాపురం, [illegible] (కాకినాడ తాలూకా), గొల్లల, పొందూరు (విశాఖజిల్లా). [illegible] (విశాఖజిల్లా) బంగారుపేట, పేట్నూరు ([illegible] తాలూకా) నూకలవారిపాలెం, వత్సవాయి కొత్తూరు ఎలమనేరు చిట్యాల (కొవ్వూరు తాలూకా), ఆదవాని, మంటపాంబపాలెం, పెనుగొండ, రావికమతం, బత్తంగి, గోవన్నపాలెం మురమండ, వద్దిపర్రు, [illegible], విద్యావనం ([illegible]), మానుకోట, [illegible] (ఖమ్మంమెట్టు తాలూకా) [illegible], హనుమకొండ, [illegible] (వరంగల్లు జిల్లా). [illegible], అనుమలాపురం ([illegible] తాలూకా) [illegible] వెంకటగిరి [illegible], మధిర, సూర్యారావుపాలెం, [illegible] (ఒంగోలు తాలూకా). [illegible], [illegible] (ఎల్లమంచిలి తాలూకా). [illegible], ఉత్తరావల్లి (బొబ్బిలి తాలూకా) నర్సీపట్నం. రంగంపేట ([illegible] తాలూకా)

[ఆంధ్రదేశంలో అక్టోబర్ రెండవతేదీన జరిగిన గాంధిజయంత్యుత్సవాల వివరాలు ఈనాటివరకు మా కార్యాలయానికి చేరినప్పటికీ స్థలాభావం కారణంగా ఇంతవరకు వానిని ప్రచురించలేకపోయినందుకు చింతిస్తున్నాము ఈ కారణంచేతనే ఇక జయంతికి సంబంధించిన వార్తలు ఇక ప్రచురించబోము —ఎడిటర్]

ప్రాంతీయ ధాన్య సేకరణ

అసెంబ్లీలో ప్రస్తావన

మద్రాసు అక్టోబర్ 14—

(ప్రాంతీయ పోలింగ్) పద్ధతిలో ధాన్యసేకరణ జరిపించాలనే ప్రతిపాదన ప్రభుత్వం ఆలోచనకు లేదని మంత్రి మిసెస్ రోస్ విక్టోరియా నేడు అసెంబ్లి సమావేశంలో చెప్పారు తంజావూరు జిల్లాలో లెవీపద్ధతి ప్రవేశపెట్టాలనిగాని ధాన్యసేకరణ పద్ధతిలో మార్పు తేవాలనే యోచనగాని లేదన్నారు.

రేడియో

(మంగళవారం, అక్టోబరు 17)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 6-55 ప్రాతఃస్మరణము 7-0 తెలుగున వార్తలు; 7-10 ఎస్ జి కిట్టప్ప (రికార్డులు); 7.30 వెంకమామిడి వీరరాఘవయ్య (వయోలిన్); 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా)

మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 చిత్రవాణి (రికార్డులు). 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 నాందిలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు; 2-0 సితార్ (వినయ విద్వాంసుడు); 2-15 ఉన్నతపాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథమికపాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

సాయంత్రం 5-30 హరి అమృతరామశాస్త్రి (గాత్రపాట); 6.0 ఆంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం. 6-20 గీతమంజరి (రికార్డులు); 6.30 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; 7.30 వాద్యస్వరం (రికార్డులు);7.45 కవి కావ్యము స్వీయకవితా పఠనం. శ్రీరంగం నారాయణబాబు 8-0 చిత్రాంగద— నాటిక. రచన: "అమరేంద్ర"; 8-30 వెంకమామిడి వీరరాఘవయ్య(వయోలిన్) 9-0 ఆంగ్లమున వార్తలు; 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211.3, 31 28 మీటర్లలో ఉదయం 7.0 ప్రాతఃస్మరణం; 7-30 జి రంగస్వామి: 8-0 ఆంగ్లమున వార్తలు.

211 3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.0 మహిళామండలి కార్యక్రమం 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 నాందిలో వార్తలు, 1-50 ఫిలింసంగీతం (రికార్డులు); 2-10 మద్రాసు 'బి' వలె 4.30 పాశ్చాత్యసంగీతం(రికార్డులు).

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7.0 వరకు, 270 3 మీటర్లలో 6-30 తిరువెన్నూర్ వీరరాఘవన్ (వయోలిన్); 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం. వాణిజ్యవార్తలు (ఆంగ్లమున); 6-20 పేటం జి దీక్షిత్ (గాత్రపాట); 7-0 గీతమంజరి (రికార్డులు); 7-45 తిరువీళిమిళై సుబ్రహ్మణ్యపిళ్ళె (నాదస్వరం). విద్వత్సంగీతం టి ఎస్ [illegible] (డోలు); తరువాత 9.0 ఆంగ్లమున వార్తలు, 9 15 హిందీ వార్తలు 9-30 మద్రాసు 'బి' వలె. 10.30 ప్రసార సమాప్తి

(బి)

270 3, 41.32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7-10 ఎస్. వి వసంతకోకిలం (రికార్డులు). 7-30 మద్రాసు"ఎ"వలె.

270 3, 41.28 మీటర్లలో మధ్యాహ్నం 12.0 కార్మికుల కార్యక్రమం. 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం: 1.0 గీతమాలిక (రికార్డులు), 1-30 మద్రాసు "ఎ" వలె 1.40 'ఫిలింసంగీతం" (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు, 2-0 నాటకం (వినయ విద్వాంసులు); 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం. 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం. 4-30 మద్రాసు "ఎ" వలె

270 3, 60.98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7.0 వరకు, 60 98 మీటర్లలో 5-30 మద్రాసు "ఎ" వలె ; 6-20 'సాయంసంగీతం" (రికార్డులు); 6-30 'గ్రామస్థుల కార్యక్రమం"; ఈ [illegible] — భక్తిగేయం, వ్యవసాయగోష్ఠి, [illegible] ప్రకటనలు, ఎరువు, వాతావరణం; 7-0 తెలుగున వార్తలు, 7-15 "గ్రామస్థుల కార్యక్రమం [illegible] — [illegible], 7-30 [illegible] — [illegible], [illegible] 7-45 మద్రాసు "ఎ" వలె 8 31 [illegible] (గాత్రపాట) 10-0 మద్రాసు 'ఎ' వలె 10-30 ప్రసార సమాప్తి

హైదరాబాద్

411 0 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు, 7-10 [illegible] 7-40 [illegible] (రికార్డులు), 8-0 ఆంగ్లమున వార్తలు, 8-10 [illegible] (ఫిడేల్), 8-40 [illegible] ([illegible]), 9.0 ఉర్దూలో వార్తలు

మధ్యాహ్నం 12-30 [illegible] (రికార్డులు); 12-50 [illegible] వార్తలు; 1-0 [illegible] (రికార్డులు) 1-1 [illegible] (రికార్డులు); 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 [illegible] (రికార్డులు), 1-50 తెలుగున వార్తలు

సాయంత్రం 6-30 [illegible] కార్యక్రమం 6-0 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు, 6-20 [illegible] (కవిత్వం, [illegible]), 6-30 [illegible] ([illegible]), 6-45 [illegible], 7-0 తెలుగున వార్తలు 7-15 [illegible] — [illegible], [illegible], [illegible], 7-45 [illegible], 8-0 [illegible] వార్తలు, 8-15 [illegible] — [illegible], [illegible] — [illegible]; 8 30 [illegible] — నాందిలో [illegible] (ఎలెక్ట్రిక్ రికార్డులు), 8-40 నాయుడ్‌రావ్ [illegible] ([illegible]): 9.0 ఆంగ్లమున వార్తలు; 9-15 హిందీలో వార్తలు; 9-30 కృష్ణవేణి — [illegible] రచన [illegible] 10-0 [illegible] ([illegible]), 11-15 ప్రసార సమాప్తి

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి సి. రాయ్ [illegible] తూర్పు బెంగాలు శరణార్థులు 200 మందికి [illegible] వివిధ సాంకేతిక వృత్తులలో సాయంచేయడానికి ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

కాంగ్రెసువాదుల హత్యకు కమ్యూనిస్టుల సన్నాహం

కుట్ర విఫలమై 17 మంది అరెస్టు

(మన విలేకరి)

రేపల్లె, అక్టోబరు 12—

అజ్ఞాతవాసంలో వున్న కొంతమంది కమ్యూనిస్టులు ఈ నెల 8 వ తేదీన ఇసుకపల్లి గ్రామంపై దాడిచెయ్యడానికి సన్నాహం చేస్తున్నట్లు ముందుగా తెలుసుకుని స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. వరదరాజాగారు సబ్‌ఇన్‌స్పెక్టర్లు శ్రీ శేషగిరిరావు, శంకరయ్యగార్లు పోలీసుల సహాయంతో కమ్యూనిస్టుల స్థావరాలకు వెళ్ళి 17 మందిని అరెస్టుచేశారు వారివద్ద ఏడునాటుబాంబులు ఒక యస్. బి. యం. ఎల్. తుపాకి, ఎనిమిది బరిసెలు ఒక కత్తి టార్చిలైట్లు ఒక గాస్ మాస్కు పట్టుబడినవి.

కమ్యూనిస్టులు కాకిదుస్తులు ధరించి వున్నారని ఒకరు సబ్‌ఇన్‌స్పెక్టరు దుస్తులు ధరించివున్నారని వారివద్ద మూడుపుత్తరాలు కూడా దొరికినవని తెలుస్తున్నది. ఈ తాలూకాలో 19 మంది కాంగ్రెస్‌వారిని హత్యచెయ్యాలని, ఒక లక్షి రూపాయల ఆస్తిని దోపిడిచెయ్యాలని వారు ప్లాను వేసుకున్నట్లు వారివద్ద దొరికిన కాగితాలనుబట్టి తెలియవచ్చినది. అరెస్టు చెయ్యబడ్డవారిలో చాలా కాలంనుంచి అజ్ఞాతవాసంలోవున్న ప్రముఖ కమ్యూనిస్టులు గొగినేని సుబ్బారావు, మేకా నాగయ్యగార్లుకూడా వున్నారు.

నెల్లూరు జిల్లాలో నూలు సలహా సంఘాలు

కలెక్టరుకు జిల్లా చేనేత మహాసభ సూచనలు

నెల్లూరు, అక్టోబరు 10—

నెల్లూరు జిల్లాలో నూలు సలహాసంఘాల నియామకాన్నిగురించి చర్చించే నిమిత్తం నిన్న జిల్లా చేనేత కాంగ్రెసు అత్యవసర మహాసభ శ్రీ తిరుసీథుల రామకృష్ణయ్య అధ్యక్షతను జరిగింది.

ఉదయం జరిగిన ప్రతినిధుల సభలో నూలు పంపక సౌలభ్యం దృష్ట్యా జిల్లాను 22 కేంద్రాలుగా విభజించి ప్రతి కేంద్రానికి 9 మంది సభ్యుల చొప్పున ఎన్నుకోబడినారు

మధ్యాహ్నం జరిగిన మహాసభకు జిల్లాలోని వివిధ ప్రాంతాలనుంచి 1000 మంది చేనేత పారిశ్రామికులు హాజరయ్యారు శ్రీ ప్రగడ కోటయ్యగారు మహాసభను ప్రారంభించినారు నూలు రేషనింగ్ స్కీమును గురించి, ప్రభుత్వపు నూలు పంపిణీ విధానము గురించి ఆయన ఒక గంటకుపైగా ఉపన్యసించినారు

తొమ్మండుగురు సభ్యులతో ప్రాంతీయ నూలు సలహా సంఘాలు ఏర్పరచాలనీ, వీటిలో నూలు షాపుదారులు యిద్దరు, మూడ్గరు పీసర్లు యిద్దరు జిల్లా చేనేత కాంగ్రెస్ నియమించిన చేనేత పారిశ్రామికుల ప్రతినిధులు అయిదుగురు సభ్యులుగా వుండాలనీ, పై సలహా సంఘమునకు చేనేత పారిశ్రామికుల ప్రతినిధిమాత్రమే అధ్యక్షుడుగా నియమించబడాలనీ కోరుతూ తీర్మానించినారు

నెల్లూరుజిల్లాకు వచ్చు నూలుకోటాను జిల్లాలోని వివిధ చేనేత ప్రాంతీయ సలహా సంఘాల సమన్వయపరచుటకును తాత్కాలికంగా ఉద్భవించే వివిధ సమస్యలపై ప్రభుత్వానికి సలహా యివ్వడానికి 9 మంది సభ్యులతో కూడిన జిల్లా నూలు సలహా సంఘాన్ని యేర్పాటు చేయాలని కూడా కలెక్టరును కోరారు

జిల్లాలో క్రింది 22 కేంద్రాలలో నూలు సలహా సంఘాలు నియమించాలని సూచించారు:—

1. వెంకటగిరి. 2 బంగారుపేట. 3 సూళ్లూరుపేట. 4 గూడూరు. 5 చెన్నూరు. 6 పొదలకూరు. 7 మనుబోలు. 8 నెల్లూరు సెంట్రల్. 9 నెల్లూరు యీస్టు. 10 కోవూరు. 11 బుచ్చిరెడ్డిపాలెం. 12. తలమంచి. 13. కావలితాలూకా 14. ఆత్మకూరు పోర్. 15 ఆత్మకూరు వార్ 16 ఉదయగిరి. 17 వింజమూరు. 18 కనిగిరి 19 దర్శి తాలూకా. 20. పొదిలి తాలూకా 21. కందుకూరు యీస్టు. 22 కందుకూరు వెస్ట్

పై వివరించిన 22 ప్రాంతీయ నూలు సలహా సంఘాలకు ఈ మహాసభలో ఎన్నుకోబడిన వ్యక్తులను మాత్రమే సభ్యులుగా నియమించాలనీ. అవకాశవాదులు, బ్లాక్‌మార్కెట్‌దార్లు సలహా సంఘాలలో ప్రవేశించడానికి చేసే ప్రయత్నాలకు తావీయకూడదని జిల్లా కలెక్టరును కోరుతూ తీర్మానించారు

అయితే ఈ సభలో జిల్లా అడ్‌హాక్ కమిటీ మెంబర్లుగా శ్రీ పిచ్చిక సుబ్రహ్మణ్యం (ప్రెసిడెంటు), సలమోతు గోపాలకృష్ణయ్య. (ట్రెజరర్) తిన్నడి మహదేవయ్య. ఆడిపూడి బలరామయ్య. చెంగా రామదాసు. దుద్దు కామేశ్వరం, రామనాధం కోటయ్య. మదిరి గురవయ్య బొడిచర్ల వాసయ్య గారు మెంబర్లుఎన్నుకోబడ్డారనీ. రెండు, మూడుసార్లు ఓటింగు పెట్టినప్పటికీ వీరికే మెజారిటీ వచ్చిందనీ అయినప్పటికీ పైవారిపేరు మినిట్స్‌లో నమోదు చేయబడకుండానే సమావేశం విరమించబడిందనీ. కోవూరు వీవర్స్ అసోసియేషన్ ప్రెసిడెంటు జిల్లా కలెక్టరుకు ఒక విజ్ఞాపన పంపినట్లు తెలియచేస్తున్నారు.

భద్రాచలం తాలూకాకు తపాలా సౌకర్యాలు

భద్రాచలం, అక్టోబర్ 7—

భద్రాచలంలో ఈతాలూకా ప్రజలసౌకర్యార్థం క్రొత్తగా బ్రాంచి పోస్టాఫీసు సెప్టెంబరు 30వ తేదీన స్థాపించబడింది. శ్రీ దూర్వాసుల గంగన్న (రాజమండ్రి) డివిజనల్ ఇన్‌స్పెక్టరు గారు దిగువ గ్రామాలలో బ్రాంచి పోస్టాఫీసులను నెలకొల్పినట్లు తెల్పుస్తున్నది

గుమ్మలపాడు ఉంటూరుపట్నం లియమలాయపాలెం, ఎంపి నారాయణం, వాలకర్ల పడిలేరు రింగంపేట గాదరాడ కానవరం, తోకాసి వెలుగుబంద. వెలిచేరు. కోలమూరు గాదెలపాలెం, ఉత్తరతిరుపతి రాజాపురం, పూసుమూడి, లక్ష్మీపోలవరం, చినకొండపూడి పద్దెగూడెం.

నేరేడుపల్లి గ్రామస్థుని హత్యకు సంబంధించిన కమ్యూనిస్టుల అరెస్టు

కనగిరి, అక్టోబర్ 12—

ఆగను 9 తేదీన నేరేడుపల్లిలో కొండారెడ్డిని హత్యచేసిన కమ్యూనిస్టుల జట్టులో చేరిన బోడి నాగయ్య. సంగటి చిన్నయ్య పూజా వాలయ్య అను పోలీసు సర్కిల్ యిన్‌స్పెక్టర్, సబ్‌యిన్‌స్పెక్టర్ ఈ నెల 6 తేదీని ముదుగుమ్మి దగ్గర సేరంటాల బోడువద్ద అరెస్టుచేశారు వారివద్ద కమ్యూనిస్టు సంస్థకు సంబంధించిన కొన్ని కాగితాలుకూడా దొరికినవి కనిగిరి సబ్‌జైలులో వుంచబడ్డారు మిగిలిన కమ్యూనిస్టులను పట్టుకోడానికి పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు

పశ్చిమ గోదావరిజిల్లా సంక్షేమనిధి

తణుకులోని మాతా, శిశుసంరక్షణశాలకు 6.000 రూపాయల విరాళం

(మన విలేకరి)

ఏలూరు, అక్టోబర్ 10—

పశ్చిమ గోదావరి జిల్లా సంక్షేమనిధి సంఘ సమావేశం నిన్న సాయంకాలం జిల్లా కలెక్టర్ శ్రీ జె. ఏ. ఎల్. గ్విన్‌గారి అధ్యక్షతక్రింద జరిగింది.

తణుకు గ్రామంలో ఉన్న మాతా శిశుసంరక్షణ కేంద్రమునకు క్షేమనిధినుంచి 6 000 రూపాయలు విరాళంక్రింద యివ్వడానికి తీర్మానించారు

పశ్చిమ గోదావరిజిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఆర్ యస్. కేశవరావ్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బంధ్యాల లక్ష్మన్న గార్లు క్షేమనిధి సంఘ సభ్యులుగా కో-ఆప్ట్ చేయబడ్డారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఆర్ వి రామారావు నాయుడుగారు ప్రధాన కార్యదర్శిగను, ఏలూరు ఇంపీరియల్ బ్యాంకి ఏజెంటుగారు యక్స్ అఫీషియో కోశాధికారిగను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

ఎలెక్ట్రికల్ వర్కర్స్ సమావేశం

నిన్న సాయంకాలం హిందూ యువజన సంఘ భవన ఆవరణలో శ్రీ దీరం వెంకటచలపతిరావుగారి అధ్యక్షతక్రింద ఏలూరులోని ఎలెక్ట్రికల్ వర్కర్స్ సమావేశమై "ఏలూరు ఎలెక్ట్రికల్ వర్కర్స్ యూనియన్"ను స్థాపించుకోడానికి నిర్ణయించి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

క్షయరోగ నివారణ కృషి

పశ్చిమగోదావరిజిల్లా క్షయరోగ నివారణసంఘ సమావేశం నిన్నసాయంకాలం జిల్లాకలెక్టర్ శ్రీ జె ఏ ఎల్. గ్విన్‌గారి అధ్యక్షతక్రింద జరిగింది

సంఘకార్యదర్శి డాక్టర్ ఆర్. ఎస్. కేశవరావుగారు "సీల్ సేల్సు" ప్రచార ఉద్దేశాలనుగూర్చి సభ్యులకు ఎరుకపరచి జిల్లాకు 3 లక్షల సీల్సును సంపాదించవలసినదిగా ఆర్డరివ్వాలనియు, జిల్లాలోని ఆఫీసర్లంతా ఈ ప్రచారమునకు చేయూతనిచ్చి సీల్సు అమ్మకానికి తోడ్పడాలని కోరారు

ఏలూరు భీమవరం, నర్సాపురం రెవిన్యూడివిజన్లలో ఒక్కొక్క డివిజన్‌కు 80,000 చొప్పున, కొవ్వూరు డివిజన్‌కు 45,000 చొప్పున సీల్సు పంచిపెట్టాలని కమిటీవారు తీర్మానించారు.

డాక్టర్ వై. సూర్యనారాయణరావుగారిని రాష్ట్ర క్షయరోగ నివారణ సంఘ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

అస్సాం నిధికి విరాళం

జిల్లా కలెక్టర్ శ్రీ జే ఏ ఎల్ గ్విన్‌గారి అధ్యక్షతక్రింద నిన్న సాయంకాలం జరిగిన పశ్చిమ గోదావరి జిల్లా బ్రాంచి గిల్డ్ ఆఫ్ సర్వీస్ సమావేశంలో అస్సాం భూకంపనిధి సహాయార్థమై రూ 300 విరాళమును, ఏలూరు గవర్నమెంటు హెడ్ క్వార్టర్సు హాస్పటలుకు లౌడ్ స్పీకర్ పెట్టను ఇవ్వడానికి తీర్మానించారు.

చంద్రశేఖరంగారికి బందరులో సన్మానం

బందరు, అక్టోబర్ 13—

వినోద ప్రదర్శనాలు జరపడంలో ప్రసిద్ధిచెందిన శ్రీ వి చంద్రశేఖరంగారికి బందరులో గతవారంలో సత్కారం చేశారు. చింతకుంటపాలెం పౌరుల తరపున శ్రీ కృష్ణరాయ గ్రంథాలయ నిర్వాహకులు. వారిని సన్మానించిన సందర్భంలో, శ్రీచంద్రశేఖరంగారు వినోద ప్రదర్శనం జరిపారు ప్రదర్శనం శ్రీ పేమూరి నారాయణరావుగారి గృహావరణంలో జరిగింది.

ఆయనతోపాటు శ్రీమతి లక్ష్మీకాంతం, ఇతర సహచరులు కూడా ఈ ప్రదర్శనంలో పాల్గొని ప్రేక్షకులను ఆనందపరచారు పాతకాలపు సుదీర్ఘ నాటకాలతో ప్రజానీకము విసుగెత్తివున్నారనీ, ఎక్కడో నాటకశాలలలోను సినీమాహాళ్ళలోను. కాక గ్రామీణుల గృహాల మధ్యనే ఇటువంటి చిన్న చిన్న ప్రదర్శనాలను యేర్పాటుచెయ్యడం వల్ల వారిలో కళాభిరుచిని కలిగించడానికి ఎక్కువ వీలుంటుందనీ శ్రీ చంద్రశేఖరంగారు పేర్కొన్నారు

తరువాత ఆంధ్రా సైంటిఫిక్ కంపెనీలో కూడా శ్రీ చంద్రశేఖరంగారు ఒక ప్రదర్శనం జరిపారు

ఆంధ్రలో సోషలిస్టు పార్టీనిధి

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 6—

జయప్రకాష్ ఆంధ్రదేశ పర్యటనలో వసూలైన నిధిలో 100 కి 70 వంతులు ఆంధ్రదేశ సోషలిస్టు పార్టీ అభివృద్ధికే వినియోగింపబడుతుందని మిగిలిన 30 వంతులు అఖిలభారత కేంద్ర సోషలిస్టుపార్టీ నిధితో కలుపబడుతుందనియు జె ఏ నాయర్ చెప్పారు.

తెలుగునాడు

రామచంద్రపురం

రామచంద్రపురంలోని శ్రీ సత్యనారాయణ ఎయిడెడ్ హయ్యర పాఠశాలవారి యాజమాన్యాన స్కూలు ఆవరణలో ఈ నెల 7 వ తేదీన తల్లిదండ్రుల వార్షిక సమావేశం జరిగింది. సభకు శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రిగారు అధ్యక్షత వహించారు పాఠశాల విద్యార్థులు శ్రీ హనుమచ్ఛాస్త్రిగారి "బేజవాడా" అనే నాటిక ప్రదర్శించారు విద్యార్థులందరూ పది సంవత్సరాలకు లోపువారే అయినా చాలా చక్కగా ప్రదర్శించారు నాటకానంతరం జూనియర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీ శ్రీరామ శర్మగారు నిర్బంధ విద్యావిధాన ప్రయోజనాలు, అవసరముల గురించి ప్రసంగిస్తూ, దీనికి తల్లిదండ్రుల తోడ్పాటే అవసరమని చెప్పారు

శింగరాయకొండ

శింగరాయకొండ పంచాయతీబోర్డు సభ్యుల యెన్నిక సెప్టెంబర్ 19 వ తేదీన జరిగింది మంది సభ్యులు యేకగ్రీవంగా యెన్నుకొనబడ్డారు 7 వ తేదీన జరిగిన సభ్యుల సమావేశంలో శ్రీ శికాకొల్లు సుబ్బారావుగారు ప్రెసిడెంటుగాను, శ్రీ అడుసుమిల్లి యల్లమందగారు వైస్‌ప్రెసిడెంటుగాను యేకగ్రీవంగా యెన్నుకొనబడ్డారు.

గూడూరు

గూడూరు బజారులో ప్రతి సంవత్సరం జరుగుతున్న శ్రీ శారదా నవరాత్రి మహోత్సవాలకు శ్రీ బొన్నలూరు వీరరాఘవ రెడ్డిగారు తన తండ్రి శ్రీ చెంగా రెడ్డిగారి స్మారక చిహ్నంగా బజారులో 2,500 రూపాయల ఖర్చుతో ఒక మండిరాన్ని శ్రీ శారదాదేవి పేరట దానం చేశారు మందిర నిర్వహణకు అయిదుగురితో ఒక ట్రస్టును ఏర్పాటుచేశారు.

రాజమండ్రి

ఇచ్చట గవర్నమెంటు ఆర్ట్సుకాలేజి సోషల్ సర్వీస్‌లీగ్‌వారు సుమారు యిరువది మంది బృందంతో హెచ్. దక్షిణామూర్తి శెట్టి రామానుజరావుగార నాయకత్వాన గత శనివారం యిచ్చట పరిసర గ్రామమగు కాతేరులో మ్యాజిక్ దీపం సహాయంతో ఆరోగ్య విషయాలనుగురించి వుపన్యసించారు.

• • •

ఈ నెల 8 వ తారీఖున డాక్టరు గరిగిపాటి రాజారావుగారి అధ్యక్షతను ఆహ్వానసంఘ సమావేశమై, ఆంగమ యువజన తృతీయ మహాసభను రాజమండ్రిలో నవంబరు 11. 12 తేదీలలో శ్రీ గరికపాటి కాశీవిశ్వనాథం దేవర బి. యే.. బి ఎల్. (గుంటూరు)గారి అధ్యక్షతను జరుపుటకును, శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారిని ఆహ్వానించుటకును తీర్మానించారు.

హిందూపురం

హిందూపురంలో లారీ యజమానుల సంఘం ఏర్పడినది. ఈ సంఘానికి మిస్టర్ సి వర్‌గీస్ చాందీ అధ్యక్షులుగను, శ్రీ పి హనుమంతరావుగారు కార్యదర్శిగాను, శ్రీ యం సి. శంకర్ కోశాధికారిగాను మరి యిరువురు కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడినారు.

పెదకోట

శ్రీకాకుళం జిల్లాలోని పెదకోట, మోదుగువలస, జగన్నాధపురం, యంబరాం, బొడవలస, పాముదొరపేట, బసవరాజుపేట గ్రామాలకు కలిపి శ్రీకాకుళం పోస్టల్ ఇన్‌స్పెక్టర్‌గారు గత నెల 30 వ తేదీన పెదకోటలో ఒక బ్రాంచి పోస్టాఫీస్ నెలకొల్పారు ఇకనుంచి పైగ్రామాలకు ఉత్తరాలు చిరునామాలు పెదకోట పోస్టుఅని వ్రాయాలి

కోవెలకుంట్ల తాలూకాలో బియ్యం కరవు–పేదల పాట్లు

(మన విలేకరి)

కోవెలకుంట్ల అక్టోబరు 13—

కోవెలకుంట్ల తాలూకాలో బియ్యం నిలువలు అయిపోయినట్లు తెలుస్తున్నది ప్రభుత్వం యింతవరకు సప్లయి చేయలేదు ధంసకము చేస్తున్న కోవెలకుంట్ల కో-ఆపరేటివ్ స్టోర్సులో బియ్యం నిలవలేనందున వెంటనే సప్లయి చేయవలసినదిగా కర్నూలుజిల్లా కలెక్టరుకు తంతికూడా యిచ్చినట్లు తెలుస్తున్నది తాలూకా సప్లయి ఆఫీసరు కూడా బియ్యం సప్లయి వెంటనే చేయవలసినదిగా జిల్లా సప్లయి ఆఫీసరుకు తెలిపినట్లుగా కూడ తెలియుచున్నది

ఉన్న 15 బస్తాల బియ్యం కోవెలకుంట్ల పట్టణంలో రేషన్‌షాపులలో ఈ వారం రేషన్ కార్డులకు బియ్యం రేషనులో నాలుగవ వంతుమాత్రం యిస్తున్నారు ఇంతకు ముందే తగ్గించి యిస్తున్న 6 ఔన్సుల బియ్యంరేషన్ చాలక ప్రజలు చాలా యిబ్బంది ఎదురుండగా ఈ వారం నాలుగవ భాగమిచ్చిన యేవిధంగా చాలునో తెలియడం లేదు ఎందుకు పూర్తిరేషన్ యివ్వక యీ విధంగా పంచుచున్నారని సోర్సువారిని అడుగగా, తమ దగ్గర 15 బస్తాల బియ్యం మాత్రమే వున్నవని పట్టణంలో సక్రమంగా రేషన్ ప్రకారం యిచ్చిన 60 బస్తాలబియ్యం కావలసియున్నదనియు అందువల్ల నాలుగోవంతుమాత్రం ఇస్తున్నామని ఇంతలో ప్రభుత్వంపంపితే మిగతరేషన్ యిస్తామని తెలియజేస్తున్నారు.

బీద ప్రజలు ఆహార ధాన్యం దొరకక చాలా యిబ్బంది పడుతున్నారు. దసరా, మొహరం పండుగలు కూడా సమీపిస్తున్నవి. బియ్యం వెంటనే ప్రభుత్వంవారు సప్లయి చేయనిపక్షంలో రేషనుపై ఆధారపడిన బీద ప్రజానీకం ఆకలిచే మాడి చావవలసి వస్తుంది.

పట్టణంలో అపుడే బియ్యం లేవని గోల బయలుదేరింది. బియ్యం దర విపరీతంగా పెరిగినది. పడి 1 కి రూ 1-6-0 నుండి 1-8-0 వరకు కూడా పెరిగింది. ఈ దరకు ప్రజలు కొనలేక, ఉన్నడబ్బుకు కొన్న బియ్యం చాలక అర్థ ఆకలితో మాడవలసి వస్తున్నది.

తూర్పు గోదావరి జిల్లా వర్షాభావం

మండపేట, అక్టోబరు 8—

సుమారు నెలరోజులపైనుంచి ఈ ప్రాంతం వర్షం లేక ప్రజలు చాలా బాధపడుతున్నారు వరిచేలు బాగా ఎండిపోయి బీటలువారి ఎర్ర బారిపోతున్నాయి. ఇక పైనైనా వర్షాలు కురవక పోతే ఈ సంవత్సరం పంటలకు చాలా నష్టం సంభవిస్తుందని రైతులు చాలా ఆందోళన చెందుతున్నారు వర్షాల కోసం ప్రజలు చాలా తహ తహ ఎదురుచూస్తున్నారు

గోకివాడ కాల్వ దుస్థితి

పిఠాపురం డివిజన్‌లోని గోకివాడ గ్రామమునకు నీరు ప్రవహించే పంట కాల్వ గత అక్టోబర్‌లోని తుపానుకు గండ్లు పడియున్నవి వానిని బాగుచేయుటకు రెవిన్యూ డిపార్టుమెంటువారు మరమ్మత్తులు చేయలేదు పూడ్చిన పొలములకు నీరులేక ఫలోన్ముఖమునకు వచ్చి ఎండి పోవుచున్నవి ప్రభుత్వము తక్షణం మరమ్మత్తు చేయనిచో సుమారు ఆరువందల యెకరాల పంట వృధాగా నష్టపోవునని రైతులు ఆందోళన పడుచున్నారు.

నగరి అక్టోబర్ 12—

పళిపట్టు గ్రామంలోని కోఆపరేటివ్ రేషన్ దుకాణంలో ధాన్యం పంచుచున్నందున నెలపూర్తిగా దుకాణం మూసివేశారు. ప్రజలు తిండి గింజలు దొరకనందున చాలా యిబ్బంది పడుతున్నారు.

బెల్లంపై కంట్రోలు పట్ల అసమ్మతి

రాష్ట్రచెరుకు ఉత్పత్తి దారుల సంఘాధ్యక్షుని ప్రకటన

అనకాపల్లి అక్టోబర్ 11—

ఆంధ్రరాష్ట్ర చెరుకు ఉత్పత్తిదారుల మహాసభ అధ్యక్షుడు శ్రీ వి. వి. రమణగారిలా తెలియజేస్తున్నారు.

బెల్లం ధరలను, రవాణాను కంట్రోలుచేస్తూ ఇటీవల ప్రకటింపబడిన ఆర్డినెన్సు చెరుకు ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు కూడా నష్టం కలిగిస్తుంది చక్కెర సంపకంలో ప్రభుత్వం ఇంతవరకు అనుసరిస్తున్న విధానంవల్ల బెల్లంధరలపై దాని ప్రభావం ప్రజలకు చక్కగా తెలిసేవున్నాయి

ఈ సంవత్సరం ఎక్కువగా చక్కెర దిగుమతి చేసుకోవాలని నిర్ణయించబడడమే కాక, దేశంలో కూడా చెరుకుపంట బాగా వున్నందున ప్రభుత్వం చక్కెరపై కంట్రోల్ ఎత్తివేయగలదని భావించుతున్న సమయంలో అందుకువిరుద్ధంగా అనవసరమైన ఆర్డినెన్స్‌వచ్చింది దీనిమూలంగా ఇకముందు ప్రజలకు బజారులో బెల్లంకూడా దొరకని పరిస్థితి సంభవిస్తుంది. కొద్దిమంది బ్లాక్‌మార్కెట్టర్లకు మాత్రం లభించవచ్చు ప్రభుత్వం ఈసందర్భంలో తన విధానాన్ని పునరాలోచించి ఆర్డినెన్సును రద్దు చేయాలని కోరుతున్నాను ""

ఎనిమిదేళ్ల బాలుని పిడేలు కచ్చేరి

పెక్కాలి రాజాచే పతక ప్రదానం

విజయనగరం, అక్టోబర్ 5—

శ్రీ విజయరామగాన కళాశాలలో గణపతి నవరాత్రిఉత్సవ సందర్భమున జరిగిన సంగీత కచ్చేరిలలో గతనెల 25 వ తేదీ సాయంకాలం ద్వారం నరసింగరావుగారి కుమారుడు దుర్గాప్రసాదరావు అనే ఎనిమిదేళ్ల బాలుడు ఒక గంట పిడేలు కచ్చేరిచేసి పెద్ద సభలో ప్రేక్షకుల నానందపరచారు ఈ సందర్భంలో శ్రీ రాజా జగన్నాథదేవు వర్మగారు (పెక్కాలి రాజా) బాలునికి నవరత్నముల పతకంతో కూడిన బంగారు గొలుసును బహూకరించగా దానిని సంగీత కళానిధి ప్రొఫెసర్ ద్వారం వెంకటస్వామినాయుడుగారు తమ ఆశీర్వచనములతో సభికుల హర్షధ్వనులు చేయుచుండగా బాలుని మెడలో వేశారు

రేపల్లె తాలూకా పంచాయతీ మహాసభ

(మన విలేకరి)

రేపల్లె, అక్టోబర్ 11—

రేపల్లె తాలూకా పంచాయతీబోర్డుల అధ్యక్షులు నిన్న మధ్యాహ్నం ఇక్కడ డిప్యూటీ పంచాయతీ ఆఫీసరుగారి ఆఫీసులో శ్రీ చిరువెళ్ల కోటయ్యగారి అధ్యక్షతను సమావేశమై తాలూకా ద్వితీయ పంచాయతీ మహాసభను జరుపుటకు ఆహ్వాన సంఘాన్ని నియమించినారు ఆహ్వాన సంఘానికి శ్రీ కామరాజుగడ్డ వెంకటసుబ్బారావు పంతులుగారిని అధ్యక్షులుగాను, కార్యదర్శిగా శ్రీ వెలపూడి నాగయ్య చౌదరిగారిని కోశాధికారిగా శ్రీ పసుపులేటి కోటయ్య నాయుడుగారిని, మరి కొందరు సభ్యులను నియమించినారు మహాసభను యీ నెలాఖరులోగా జరుపుటకును మహాసభాధ్యక్షులుగా శ్రీ కల్లూరి చంద్రమౌళిగారిని స్థానికశాఖ మంత్రి ఆహ్వానించుటకు నిర్ణయించారు.

ఏజెన్సీ ప్రాంతంలో శ్రీ మలయప్పన్ పర్యటన

కృష్ణాదేవిపేట, అక్టోబర్ 4—

ఆంధ్రా ఏజెన్సీ స్పెషల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ఆర్. ఎస్ మలయప్పన్ తమ విభాగంలో కలిసి గొలుగొండ తాలూకా ఏజెన్సీలోని కంటారం గ్రామం కొండలలో బంగారంగని అని చెప్పబడే ప్రదేశాన్ని చూచారు ఇంకా అనేక ఆటవిక ప్రజల గ్రామాలను, ఏటివనరులను చూచారు కొంతశింగినుండి కృష్ణాదేవిపేటకు వచ్చు బండిదారివెంట బురదలో నడిచివచ్చారు.

గూడెం తాలూకా ఏజెన్సీలోని ధారకొండ జలపాతాన్ని, అనేక సెలయేళ్లను, ఆటవిక గ్రామాలను దర్శించారు. కొయ్యూరు ముఠాలోని నడింపాలెం గ్రూపును కొయ్యూరుగెడ్డను, మంప గ్రూపులోని కిందవానిపాలెం గ్రామ పొలిమేరలోని ముగ్గు క్వారీలను చూచారు. ఈ ముగ్గు పింగాణీ సామాన్లు, గాజుసామానులు చేయుటకు పనికి వస్తుందన్నారు

తరువాత మంప గ్రూపులోని రేవళ్ళగ్రామం గుండా క్రొత్త రేవళ్ళ గ్రామంవెళ్లి, మదేరుగెడ్డకు డాము నిర్మించేచోటును చూచారు ఈ డాము నిర్మించుటవల్ల లాగరాయిపాడు గ్రామాదుల పౌరులు కోరిరి ఈ పర్యటనలో ఆంధ్రమన్య సర్వకక్ష సామరస్య సమితి అధ్యక్షుడు శ్రీ సువర్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీ చోడి మల్లికార్జున, బోడుబంది వెంకటస్వామి మున్నగువారు శ్రీ మలయప్పన్‌గారితో వున్నారు, మరొకసారి వచ్చి మంపగ్రూపును, బొడ్లగొందివద్ద డాం నిర్మించవలసిన స్థలమును, కొయ్యూరు గ్రూపులోని గుర్లపల్లి ప్రదేశమును దర్శించెదమని శ్రీ మలయప్పన్ చెప్పారు.

శ్రీ మలయప్పన్ కృష్ణాదేవిపేట మకాంలో వుండగా మలేరియా నిర్మూలనకు పాలుడ్రిన్‌వంటి మందిరకపుణ్యరం మాత్రలను, షేక్ పెల్ప్‌ను, కలరా మొదలగు అంటురోగములకు, దయేరియా మిక్స్చర్ మొదలగు ఔషధములుగల ప్రథమచికిత్స పరికరాలను, ఎపురోగములకు ఫస్ట్ ఎయిడ్ బాక్సులు ఆంధ్రా ఏజెన్సీలోని ప్రతి గ్రామోద్యోగివద్దను, చదువుకుబడిగల పెద్దమనుష్యులవద్దను, ఉపాధ్యాయులవద్దను వుంచి వారికి తగిన శిక్షణ యిచ్చి ప్రజలకు అవసర సమయాలలో ఉచితంగా సరఫరా చేయించాలనీ, సర్వే సెటిల్‌మెంటు అయిన ఏజెన్సీ ప్రదేశంలో కనీసం గ్రూపుకొక రేడియో పెట్టాలనీ. ఒకే డివిజన్‌లో ఏ డిపార్టుమెంటులోనైనా స్కూలుస్థానుండి పై అధికార్లను రెండేండ్లకంటె హెచ్చు కాలం వుండరాదనీ, "అరణ్యవాసి" సంపాదకుడు, ఆంధ్రమన్య సర్వకక్ష సామరస్య సమితి అధ్యక్షుడును అయిన శ్రీ యస్ సువర్ణ కుమార్‌గారు కోరగా, శ్రీ మలయప్పన్ అంగీకరించారు.

ఈ పర్యటన ముగించుకొని తూర్పు గోదావరి జిల్లా యల్లవరం తాలూకా ఏజెన్సీలోని వెద్దంగి ముకాంకు శ్రీ మలయప్పన్ వెళ్ళారు.

పెడన అభ్యుదయసమితి వార్షికోత్సవం

పెడన, అక్టోబర్ 3—

ఇచ్చటి అభ్యుదయ సమితి ప్రథమ వార్షికోత్సవం నిన్న గాంధీజయంతి ఉత్సవంతోపాటు జరుపబడినది ఉదయం 9 గంటలకు కొల్లూరి పుల్లయ్యగారి ధర్మసత్రంలో శ్రీ హరి సోదరుల అంత్రగాత్ర సమ్మేళనం ఏర్పాటుచేయబడినది సాయంకాలం జరిగిన బహిరంగ సభకు శ్రీ కొడాలి ఆంజనేయులుగారు అధ్యక్షతవహించి గాంధీజీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

సమితి కార్యదర్శి శ్రీ ఎనుమర్తి సూర్యనారాయణశాస్త్రి సంవత్సర నివేదికను సమర్పిస్తూ, గాంధీజీ పుట్టిన రోజునే సమితిని స్థాపించుటలోగల ఉద్దేశములను సభాసదులకు వివరించి సమితి రాజకీయ వాతావరణమునకు దూరంగా వుంటూ ఇతర రంగాలలోనే కృషి చేస్తున్నదన్నారు సమితిలోని గ్రంథాలయ శాఖ. క్రీడాశాఖ నాటకశాఖల అభివృద్ధిని వివరించారు తరువాత శ్రీ ఊటుకూరు రామచంద్రరావుగారు గ్రామసీమలలో గ్రంథాలయముల ఆవశ్యకతను గురించి. శ్రీ చిట్టా బాలకృష్ణశాస్త్రిగారు, ప్రపంచ చరిత్రలో గాంధీజీ స్థానాన్ని గురించి, శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామిగారు ప్రాచీన సాహిత్యాన్నిగురించి ఉపన్యసించారు

సభానంతరము సమితి సభ్యులు శ్రీ నార్ల వెంకటేశ్వర రావుగారు రచించిన "ఏకాభిప్రాయము" అనే నాటికను ప్రదర్శించారు తెరయెత్తేసమయానికి సభాంగణము దాదాపు రెండువేల మంది ప్రేక్షకులతో కిటకిట లాడిపోయింది. పాత్రధారులు రంగస్థలానికి కొత్తవారైనా నాటికను అత్యద్భుతంగా ప్రదర్శించారు ప్రదర్శనం అరగంటలో పూర్తి అయింది అయినా తర్వాతకూడా ప్రేక్షకులెవరూ అక్కడినుంచి కదలలేకపోయినారు ప్రదర్శనము పూర్తి అయిందని చెప్పువారికి నమ్మకం కలుగలేదు!

పోలవరం ఫిర్కాలో అభివృద్ధి కార్యక్రమం

పోలవరం, అక్టోబరు 5—

కన్నాపురంలోని సమాజిక శిక్షణశిబిరం కార్యక్రమం పూర్తి అవడంతో నూరు సమకు పోటీలు జరిగి గెలుపొందినవారికి బహుమతులు యివ్వబడ్డాయి మొత్తం 40 మంది ఈ శిబిరంలో శిక్షణ పొందారు వీరందరికి వీడ్కోలు యిచ్చిన సందర్భంలో కోయ, భరత నాట్య ప్రదర్శనాలు జరిగాయి

గత నెల 27 వ తేదీన పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ అధ్యక్షతను జరిగిన ఫిర్కా అభివృద్ధి కమిటీ సమావేశంలో రూరల్ వెల్‌ఫేర్ ఆఫీసర్ శ్రీ బాలకృష్ణగారు పోలవరం ఫిర్కాలో అమలుజరిగిన వివిధ కార్యక్రమాలను వివరించారు. శ్రీ సూరంటి వావిసెట్టి (యం ఎల్ ఎ) గారు ఒంగోలు వారోత్సవ ప్రాముఖ్యాన్ని గురించి ఉపన్యసించారు

పోలవరం, కొండుగోల పాటిసీమ, గూటాల కొత్తపాటిసీమ గ్రామాలను కలెక్టర్ సందర్శించి, అచ్చటి అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించారు

అనార్కలి నాటక ప్రదర్శన

మహిళాబేసిక్ శిక్షణకేంద్రం సహాయార్థం

విజయవాడ, అక్టోబర్ 9—

ఇక్కడ దుర్గా కళామందిరంలో గత రాత్రి మద్రాసు సెక్రటేరియట్ ఆంధ్ర సంఘంవారు ఆర్థిక శాఖామంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి అధ్యక్షతక్రింద "అనార్కలి" నాటకాన్ని ప్రదర్శించారు

వేలకొలది ప్రేక్షకులతో హాలు కిటకిటలాడిపోయింది స్థలంచాలక అనేక వందలమంది ద్వారాల దగ్గర నిలబడి ప్రదర్శనాన్ని తిలకించారు. ప్రదర్శనానికి హాజరైన ప్రముఖులలో రివెన్యూబోర్డు సభ్యులు శ్రీ కుడ్వా జిల్లా కలెక్టరు శ్రీ నాయక్. శాసన సభ్యులు శ్రీ కాకేశ్వరరావుగార్లు కలరు

ప్రదర్శనం అద్భుతంగా జరిగింది వందరంగుల వెలుగునీడలతో, ప్రదర్శనం జరుగుతున్నంతసేపు. నాట్యరంగం విరియబూసిన ఉద్యానవనశోభతో రమణీయమై చూపట్టింది పాత్రధారు లందరు తమ నటనచాతుర్యాన్ని ప్రదర్శించారు.

నాటకం కృష్ణజిల్లా. తిరువూరు ని ఆంధ్ర మహిళా బేసిక్ శిక్షణకేంద్రం సహాయార్థం ప్రదర్శించబడింది ఆంధ్ర సర్వోదయసంఘం యాజమాన్యాన ఈ శిక్షణ కేంద్రం నిర్వహించబడుతున్నది

ఈ నాటక ప్రదర్శనవల్ల రు 31 వేలు వసూలైనవి, మరొక 10 వేలు వసూలుకావలసివున్నాయి

ప్రదర్శనానికి అధ్యక్షత వహించిన శ్రీ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ, నాటకకళను అభ్యాసంగా ఉపాసిస్తూ, ప్రజాసంస్థలకు సేవచేస్తున్న సెక్రటేరియట్ ఆంధ్రసంఘంవారి సేవానిరతిని ప్రశంసించారు. గాంధీజీ ఆదర్శాలను స్వీకరించి, ఆ సున అనుగుణంగా ప్రజాసేవ చెయ్యడానికి పూనుకొన్న శ్రీమతి దమయంతి, లీలావతీదేవి గార్లను ఎంతో కొనియాడారు.

తిరువూరు బేసిక్‌శిక్షణకేంద్రం ఆంధ్రనారీలోకానికి చేస్తున్న సేవను ప్రశంసిస్తూ, ఈ కేంద్రానికి అవసరమైన ధన సహాయాన్ని ప్రభుత్వం చేయగలదని వాగ్దానం చేశారు.

ఏలూరుకు నాటకశాల

నిర్మించాలని మ్యునిసిపల్ కౌన్సిల్‌కు విజ్ఞప్తి

ఏలూరు, అక్టోబరు 5—

ఏలూరు కళామండలివారు శ్రీ పగడాల హరి ప్రసాదరావుగారి అధ్యక్షతను సమావేశమై ప్రతి పట్టణంలోను పురపాలక సంఘం ఒక నాటక శాలను నిర్మించాలని కోరుతూ ఆంధ్ర నాటక కళాపరిషత్తు చేసిన తీర్మానానికి సంతోషమును వెలిబుచ్చుతూ, కళాభిమానులందరు పరిషత్తు ప్రయత్నాలకు దోహదమివ్వాలని అర్థించారు.

ఏలూరు పురపాలకసంఘంవారు దాదాపు రెండు సంవత్సరాలనాడు ఒక నాటకశాలను నిర్మించవలెనని తీర్మానించారేగాని ఇంతవరకు ఆ తీర్మానాన్ని అమలుపరచేదుకు ఏవిధమైన ప్రయత్నమూ చేయలేదనీ. కనీసం ఇప్పుడైనా ఆంధ్రనాటక కళాపరిషత్తు తీర్మానము ననుసరించి వెంటనే నాటకశాల నిర్మాణప్రయత్నమును కొనసాగించాలని మరొక తీర్మానంలో కోరారు.

డాక్టర్ పాలకోడేటి రాజారావుగారి మృతి

రాజమండ్రి, అక్టోబర్ 7—

స్వర్గీయ డాక్టర్ పాలకోడేటి గురుమూర్తిగారి జేష్ఠపుత్రుడు డాక్టర్ పి. రాజారావు (యం. బి బి. యస్) గారు గతరాత్రి ఆకస్మికంగా ఇన్నీసుపేటలోని తన గృహంలో మరణించారు. ఆయన వయస్సు 37 సంవత్సరాలు ఈయన పినతండ్రి శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావుగారు. భార్య నలుగురు పుత్రులు. ఇద్దరు సోదరులు. యిద్దరు సోదరీమణులు దుఃఖంలో వున్నారు.

శ్రీ రాజారావుగారు రాజమండ్రి క్రికెటు క్లబ్బుకు కార్యదర్శిగా కొంతకాలం పనిచేసి ఈ పట్టణంలో క్రికెట్టుఆట అభివృద్ధి గాంచుటకు చాలావరకు కృషి చేశారు ఫుట్‌బాల్, హాకీ ఆటలలో గూడా ఆయన విశేష శ్రద్ధవహించి పనిచేశారు.

ఆయన మృతికి సంతాప సూచకంగా హిందూ సమాజం, కాస్మాపాలిటన్ క్లబ్బు ఆరోజు మూసివేయబడినవి.

సభలు: సమావేశాలు

సోంపేట తాలూకా రైతుకాంగ్రెస్ మహాసభ ఈ నెల 20, 21 వ తేదీలలో జరుగుతుందనీ. మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి యస్ కుమారస్వామి రాజాగారు సభను ప్రారంభిస్తారనీ తాలూకా సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తెలియజేస్తున్నారు

* * *

శ్రీ ప్రకాశం ఎమ్.హెచ్. ఎర్మాలు సంఘ సభ్యుల సమావేశం ఈ నెల 15 వ తేదీ ఆదివారం సాయంత్రం 5 గంటలకు విజయవాడలో దివ్యజ్ఞాన సమాజభవనంలో జరుగుతుంది

* * *

ఉత్తర విశాఖజిల్లాకాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్ కార్యవర్గాలు, అన్ని తాలూకా పట్టణ కాంగ్రెస్ కిసాన్ కాంగ్రెస్ సంఘాల అధ్యక్ష, కార్యదర్శుల సంయుక్త సమావేశం ఈ నెల 23 వ తేదీని వుదయం 8 గంటలకు శ్రీకాకుళంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో జరుగుతుంది జిల్లాబోర్డు ఎన్నికలనుగురించి, నాటిసాయంత్రమే జరుగనున్న ఆహారసంఘ సమావేశంలో ప్రవేశపెట్టనెంచుకున్న తీర్మానాలను గురించి చర్చిస్తారు.

* * *

గుంటూరుజిల్లా రాజకీయబాధితుల సమావేశం ఈ నెల 17 వ తేదీ వుదయం 11 గంటలకు శ్రీ బాడిన సుబ్బారావుగారి అధ్యక్షతను తాలూకా కాంగ్రెస్ కార్యాలయంలో జరుగుతుంది రాజకీయ బాధితులకు భూములను మంజూరు చెయ్యడంలో జరుగుతున్న విలంబననుగురించి, ఇందుకు తీసుకోదగు చర్యలగురించి చర్చిస్తారు.

సర్వహక్కులుగల డిస్ట్రిబ్యూటర్లు.

కె. యస్. శివజీ అండ్ కంపెనీ

178/179 బ్రాడ్వే. మదరాసు 1.

మదరాసుసిటీ స్టాకిస్టులు.

మెసర్సు ఇ యం అబ్దుల్లా అండ్ కో.
మెసర్సు అల్యూమినియం అండ్ గాస్‌వేర్ ఎంపోరియం.
మెసర్సు యస్ సి షా.
మెసర్సు యస్ ఇబ్రాహిం అండ్ కో.
మెసర్సు కానందక్కూ అండ్ కో.

చూడండి: చదవండి!!
వేవే రక్షింపబడగోరేవానికి ద్వారమును (34); దాద్వారా ఎవడైన ప్రవేశించిన ఎడల వాడు రక్షింపబడును 65) వశించిన వారిని వెదకి రక్షించుటకై వచ్చితిని (105) నన్ను నమ్మినవారికొరకు ప్రాణము పెట్టుదును (122) గనుక నా పిలుపువింటే మీరు రక్షింపబడుదురు జెయన్ 10 : 9-12

The only shop for fitting Waterproof Watch Glass by Machine

చౌదరి అండ్ కో.

పార్కురోడ్డు విజయవాడ.

అన్నిరకముల గడియారములు

1 సం॥ గ్యారంటిపై రిపేరు చేయబడును.

నెరిసిన వెంట్రుకల ఔషధము
రంగు పూయనక్కరలేదు ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును తెలుపు కొంచమే యుండిన రు. 2-8-0 3 at a time Rs 6-8-0 మధ్యరకమై యుండిన రు. 3—8—0, 3 bottles at a time Rs. 9 పూర్తిగా యుండిన రు 5/- 3 at a time Rs. 12/-.
Vijoy Laboratories (N 125)
P O Manoharpur (Singhbhum)

18 క్యారెట్లు రోల్డుగోల్డు ఆభరణాలు 10 సం॥ గ్యారంటీ—400 ల సరికొత్త రకాలు—ఉంగరాలు, కాలర్ పిన్నులు, గాజులు, హారాలు, కఫ్ బటన్లు, నగలు — అన్ని బంగారు వన్నె గలవి. కేట్లాగు ఏజంటు వరకులకు వ్రాయండి.
N. Krishnappia & Co,
Jewellers,
Kadri Road, Mangalore.

ఛాలెంజ్!— ఇండియాలోని పేరుగాంచిన గొప్ప క్రాస్‌వర్డు పోటీ సంస్థకు (వారపు) చందాదార్లు కావలెను రు 10 000/-లు బహుమానములు ప్రతివారము ఇవ్వబడుచున్నవి. మీ ఖర్చు 0 4-0 మాత్రమే ఏజెంట్లు, చందాదార్లు ప్రతి ఊరిలో కావలెను ఈ దినమే యంట్రీ ఫారములకువ్రాయండి
R M D C Crosswords, 2, Residency Road, Bangalore

బహిష్టు ఆగినదా! దేవీపిల్సు (రిజిస్టర్డ్)
ఏకారణముచేతనైనను. యెన్ని నెలలుగా ఆగిన బహిష్టును గ్యారంటీగాను వెంటనే జారీ చేయును. నకిలీమందులు సేవించి మోసపోకండి. ధర రు 8/8 స్పెషల్ రు. 10/8 పోస్టుఖర్చు వేరు.
గర్భనిరోధం! సంతానము కోరని వారికి (స్పెక్ పిల్సు)
12 రోజులు సేవించిన శాశ్వతముగా 8 సం. లకు గర్భము కలుగదు. బహిష్టు అవుతుంటారు. (స్పెక్ జెల్లి) కొంతవరకే సంతానం కలుగదు. పిల్సు రు 12/- జెల్లి రు. 6/8/- (పోస్టేజివేరు.
SEENU & COMPANY,
Post Box No 1638 (A) Madras-1.
(బ్రాంచి: 134 పీరగాన్ రోడు, సింగపూర్)
Ceylon Agent — New Colombo Medical Stores Colombo-11.

స్వల్పకాలిక పంటలుచేతికి వస్తున్నందున తిరువళ్ళూరు, తిరుచినాపల్లి, మధుర, దక్షిణ ఆర్కాట్, చెంగల్పట్టు జిల్లాలలో బియ్యంకొరత కొంతవరకు తీరగలదని మద్రాసు ప్రభుత్వం ఆశిస్తున్నట్లు తెలుస్తున్నది.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

మద్రాసు, అక్టోబర్ 14—

[నేడు జరిగిన మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లి సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నల విషయాలపై మంత్రులు చెప్పిన సమాధానాలను క్రింద సంగ్రహంగా ప్రకటిస్తున్నాము. —ఎడిటర్.]

నెల్లూరులో హరిజన ఉద్యోగులు

శ్రీ హెచ్ సీతారామరెడ్డిగారు: అప్పర్ డివిజన్ గుమాస్తాగాని, డిప్యూటీ తహసీల్దార్‌గాని నియమించడానికి నెల్లూరు జిల్లాలో ఒక్క హరిజన గుమాస్తా అయినా లేకపోయినారు. అప్పర్ డివిజన్ గుమాస్తాలుగా నియమించే సందర్భంలో 1949, 1950 సంవత్సరాలకు సిద్ధపరచబడిన జాబితాలు ఇంకా ఆమోదించబడలేదని నెల్లూరు కలక్టర్ తెల్పినారు. నియామకాలు చేసేటప్పుడు కులమత విచక్షణ లేకుండా అభ్యర్థులందరి యోగ్యతలు పరిశీలించబడుతవి.

నాటకాలపై నిషేధం

శ్రీ కె మాధవమీనన్:-ప్రభుత్వానుమతి లేనిదే నాటకాలు ప్రదర్శించరాదనే నిషేధం కృష్ణాజిల్లా మొత్తంపై అమలు పరచబడింది. ఈ నిషేధాన్ని ఇప్పట్లో తొలగించే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. జిల్లాలో నిజంగా పరిస్థితులు అభివృద్ధి చెందినట్లయితే నిషేధం రద్దుచేసే విషయమై ఆలోచిస్తాము

మోతడకలో పోలీసుల అత్యాచారాలు

బాధ్యులైనవారిపై చర్యతీసికోవాలని శ్రీ కూర్మయ్యగారి ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 14—

గుంటూరుకు 12 మైళ్లదూరంలో గల మోతడక గ్రామంలో ఇటీవల జరిగిన పోలీసు అత్యాచారాలను గురించి వివరిస్తూ శ్రీ వేములకూర్మయ్యగారు మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి కుమారస్వామిరాజాగారికి ఒక మెమోరాండం సమర్పించారు. ఈ విషయమై తగుచర్య తీసుకోగలమని శ్రీ కూర్మయ్యగారికి ముఖ్య మంత్రి హామీ ఇచ్చారు.

మెమోరాండంలో శ్రీ కూర్మయ్యగారు ఈ క్రింది విధంగా పేర్కొన్నారు.

"మోతడకలో పోలీసులు అత్యాచారాలు జరిపారన్న వార్తను విన్న తర్వాత, మరికొందరితో కలిసి అక్టోబర్ 11 వ తేదీన ఆగ్రామం వెళ్లాను. ఆగ్రామంలోని పెద్దలైన రైతులు కొంతమందితో కలిసి మేము హరిజనవాడకు వెళ్లాము. అక్కడ హరిజనులందరు తమ కష్ట గాథలను తెలియజేశారు. వారు వారి క్రింది ముఖ్య విషయాలను తెలియజేశారు:—

"మోతడక గ్రామంలో దొంగ సారాయి తయారు చేస్తున్నారని ఎవరో కంచర్ల వీరయ్య అనే వ్యక్తి మలబార్ స్పెషల్ పోలీసులకు తెలియజేసి, వారిని తీసికొచ్చారట. వారు వచ్చి, ముందు పవర్తులయిళ్లను, తర్వాత ముగ్గురి హరిజనులయిళ్లను సోదాచేశారుకాని, దొంగ సారాయి ఎక్కడ కనబడలేదు. అనంతరం వారు యిరువురు హరిజనులను తమ "వాన్" వద్దకు తీసికెళ్లి, వారి వద్దనుంచి 40 రూపాయలను తీసికొని, వదిలిపెట్టేశారట. ఇది గ్రామ మునసబుకుకూడా తెలుసు. ఒక అరగంట సేపు గడచిన తర్వాత కంచర్ల వీరయ్య (పవర్తుడు) తిరిగి మలబారు పోలీసులను తీసికొచ్చి, అక్కడ వున్న హరిజనులందరినీ కొట్టవలసిందని వారిని కోరాడు. అలాగే వారు కొట్టడం మొదలు పెట్టారు. ఈ లోపల హరిజనులలో విద్యావంతుడైన ఒక యువకుడు అడ్డుగా వచ్చి "వారిని కొట్టవద్దని" ప్రార్థిస్తూ, ఆయన కాళ్ళమీదపడ్డాడు. పోలీసులు అతని కూడా కొట్టారు తల పగిలింది, స్పృహతప్పి పడిపోయాడు. తమ నాయకుడు చనిపోయినాడని భావించి, హరిజనులు ఆ గందరగోళంలో పోలీసులపై రాళ్లు రువ్వారు. వారు వెంటనే కాల్పులు సాగించారు. ఇరువురికి గాయాలు తగిలినాయి మొన్ననే వారు ఆసుపత్రి నుంచి బయట కొచ్చారు.

"గ్రామంలో దొంగసారాయి తయారవుతున్న మాట వాస్తవమే ననీ అది తాగడానికి పోలీసులు తరచు అక్కడకు వస్తూవుంటారనీ, గ్రామస్థులందరు ఏకగ్రీవంగా చెబుతున్నారు. ఆ గ్రామస్థులందరితోను నేను మాట్లాడిన తర్వాత నాకు తెలిసినదిది—మామూలుగా దొంగ సారాయి కాగజాలిశే పోలీసులు అక్కడకు వెళ్లారు. ఈ మధ్య జరిగిన కాంగ్రెస్ పంచాయతీ ఎన్నికలలో, గ్రామంలో వున్న ఏ ఒకవర్గాన్ని బలపరచకూడదని గ్రామంలోని హరిజనులు ఒక్కమాటమీద నిలబడ్డారట. ఇందువల్ల ఒకవర్గంవారు, మలబార్ పోలీసుల ద్వారా హరిజనులపై కసి తీర్చుకోవాలని చూశారు. రెండు పార్టీలలో పెద్దపార్టీ శ్రీ చంద్రమౌళిగారిది చిన్న పార్టీ రంగాగారిది. హరిజనులలోమాత్రం ఇంతవరకు పార్టీలు లేవు కాని. ఈ మధ్యమాత్రం ఎలాగో చంద్రమౌళిగారివర్గం హరిజనులలో పది కుటుంబాలనుమాత్రం తమ వైపుకు త్రిప్పుకోగలిగారు పోలీసు అత్యాచారాలు జరిగిన తర్వాత తక్కిన 70 కుటుంబాలవారు రంగావర్గాన్ని బలపరుస్తున్నారట. పోలీసు అత్యాచారాలను గురించి నేను సంవత్సరం కిందట మీకు తెలియజేశాను. ఆంధ్రదేశం మొత్తంమీద పరిస్థితులు యిలాగే వున్నాయి. బ్రిటిష్ పాలనకాలంలో పోలీసులకు ఇచ్చిన అధికారాలవల్ల ఇప్పుడు వారు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారు పగలు పోలీసులతోను, రాత్రి కమ్యూనిస్టులతోను యాతన పడలేక గ్రామస్థులు తల్లడిల్లిపోతున్నారు. మీరు నాతో వచ్చేపక్షంలో ఈ ప్రాంతాలకు మిమ్మల్ని తీసికెళ్లి ఈ వివరాలు వినిపించగలను. లోగడ మీరు జారీచేసిన ఉత్తరువుల ఫలితంగా, హరిజనులపై పోలీసుల అత్యాచారాలు కొంతవరకు తగ్గినాయి. మీరు తిరిగి గుంటూరు జిల్లా మెజిస్ట్రేట్‌కు, గుంటూరు జిల్లాపోలీసు సూపరింటెండెంట్‌కు తగు వుత్తరువులు జారీచేసి మోతడక గ్రామంలో జరిగిన అత్యాచారాలకు బాధ్యులైన వారిపై తగుచర్యలు తీసికొనేటట్లు చూడాలి."

పసిఫిక్ సమస్యలపై లక్నోలో చర్చలు సమాప్తి: అధ్యక్షుడు కుంజ్రూ సంతృప్తి

లక్నో అక్టోబర్ 14—

పసిఫిక్ వ్యవహారాలసంస్థ పదకొండవ సమావేశం నేడిచ్చట సమాప్తమైంది ఈదఫా సమావేశం 1953 లో జపాన్‌లోకాని ఫిలిప్పీన్స్‌లోకాని జరుగుతుంది.

గత 12 రోజులుగా లక్నో యూనివర్సిటీలో జరుగుతున్న ఈ సమావేశంలో కెనడా, ఫ్రాంసు, ఇండియా, జపాన్, న్యూజిలెండ్, పాకిస్థాన్, ఫిలిప్పీన్స్, యునైటెడ్ కింగ్‌డం, యునైటెడ్ స్టేట్స్ నుంచి వచ్చిన నూరుగురు ప్రతినిధులు, ఆస్ట్రేలియా, బర్మా, లంక, మలయా, నెదర్లాండ్స్, వియట్‌నామ్‌ల నుంచి వచ్చిన అతిథులు మిత్రరాజ్యసమితి అనుబంధసంస్థల పరిశీలకులు ఈ సమావేశాలలో పాల్గొని దూరప్రాచ్యంలో జాతీయత, అంతర్జాతీయంగా దాని పరిణామాలను గురించి సమగ్రంగా చర్చలు జరిపారు.

వీరిలో చాలా మంది ప్రతినిధులు నేడు లక్నో నుంచి బయలుదేరివెళ్లారుకూడా వీరిలో మిస్టర్ ఆర్థర్ గ్రీనిచ్ జోన్స్ మిస్టర్ క్రిస్టఫర్ డాసలర్, మిస్టర్ హెరాల్డ్ ఫిషర్, శ్రీ ఎమ్ ఆర్ మసానీ వున్నారు

1953లో జరగవలసిన సమావేశం జపాన్‌లోనా ఫిలిప్పీన్స్‌లోనా అనే విషయం ముందు ముందు నిర్ణయం జరుగుతుంది.

పసిఫిక్ వ్యవహారాల సంస్థ నూతన కార్యవర్గ సభ్యులుగా ఈ కిందివారు ఎన్నుకొనబడిరి

అధ్యక్షుడు మిస్టర్ ఎ హెచ్ డీన్ (అమెరికా

ఉపాధ్యక్షులుగా ఈ కిందివారు ఎన్నుకొనబడ్డారు

సర్ జార్జి శాన్సన్, ప్రొఫెసర్ గాడ్గిల్ మిస్టర్ ఎల్. హేవర్, ప్రొఫెసర్ ఇ. మాకిన్స్, మిస్టర్ హలీం మిస్టర్ పాల్ నగ్గియార్, డాక్టరు బెనిట్ శ్రీ ఎస్. కితాసీ

రాక్‌ఫెల్లరు సంఘంవారు సాలీనా యిచ్చే విరాళాలు మరి రెండు సంవత్సరాలపాటు యివ్వడానికి నిర్ణయం జరిగిందని సమావేశం ఆఖరుకు ప్రకటించబడింది.

లక్నోసభ అధ్యక్షుడు పండిట్ హృదయనాథ్ కుంజ్రూ నేటి సమావేశంలో మాట్లాడుతూ వివిధ దేశాలవారు తమ అభిప్రాయాలను సమగ్రంగా ప్రకటించినందుకు తన సంతోషం తెలియజేశారు. మిత్రరాజ్యసమితిని ఇండియా పూర్తిగా బలపరచగలదని వివరించారు.

ఈ సంస్థ జనరల్ సెక్రెటరీ డాక్టర్ హాలెండ్ మాట్లాడుతూ ఈ సంస్థ కార్యక్రమం ఇకనుంచి ప్రారంభంకాగలదన్నారు ఇక్కడ జరిగిన చర్చల సారాంశాన్ని ప్రాంతీయ సంఘాలు ప్రచారం చేయాలని విజ్ఞప్తిచేశారు

డాక్టర్ అప్పాదొరై చర్చలనుగురించి పర్యాలోకనచేస్తూ దూరప్రాచ్యదేశాలు రాజకీయ, స్వాతంత్ర్యంకంటె ఆర్థిక సమానత్వం హెచ్చుగా కోరుతున్న వన్నారు. చిరకాలంగా బ్రిటన్‌తో సంబంధం వున్న దేశాలు దూరప్రాచ్యంలో ఎక్కువగా వున్నందున బ్రిటన్ వైపుకే అవి మొగ్గు చూపడం సహజమన్నారు. ఇండియా పాకిస్థాన్‌లపై అమెరికన్ పత్రికల విమర్శలనుగురించి ప్రస్తావిస్తూ, తమతో చేతులుకలపనివారు తమకు వ్యతిరేకులనేధోరణికి అమెరికన్లు స్వస్తి చెప్పాలన్నారు.

మిస్టర్ మెకాడా (బ్రిటన్) మాట్లాడుతూ ఈ సమావేశం ఆర్గనైజర్లకు అభినందనాలు తెలియజేశారు.

సంస్థ అధ్యక్షపదవిని నిర్వహిస్తున్న సర్ జార్జి శాన్సమ్, (బ్రిటన్) సభవారికి అభివందనలు తెలియజేశారు.

మిస్టర్ ఎడ్గర్ మాకిన్స్ (కెనడా) ఇండియా ఉపసంఘంవారిని అభినందించారు.

లక్నో యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ ఆచార్య నరేంద్రదేవ్ తన ఆతిథ్యాన్ని స్వీకరించినందుకు సభవారికి అభివందనాలు తెలియజేశారు.

తరువాత అధ్యక్షుడు పండిట్ కుంజ్రూ, సమావేశం సమాప్తమైనట్టు ప్రకటించారు. 12 రోజులపాటు జరిగిన ఈ సమావేశాలలో ఏవిధమైన తీర్మానాలుమాత్రం జరగలేదు.

శ్రీ సంపూర్ణానంద్ వీడ్కోలు

యు పి విద్యాశాఖామంత్రి శ్రీ సంపూర్ణానంద్ నేటి సమావేశంలో ఉపన్యసిస్తూ, ఆసియా ఏనాటికైనా శాంతిదూత కాగల అవకాశం కలదన్నారు ఆకలిమంటలు, అనాథులతో నిండి వున్న ఆసియా ప్రపంచశాంతికి ప్రమాదం తెచ్చిపెట్టగలదని కూడా హెచ్చరిస్తూ ఆర్థికాభ్యుదయ సాధనకు విదేశాలు తమకు సహాయం చేయాలన్నారు కలోనియలిజం ఇంపీరియలిజం నామ రూపాలు లేకుండా పోయేనంతవరకు ఆసియా వాసులకు పశ్చిమరాజ్యాలపై కలఅనుమానాలు తొలగవన్నారు ఆత్మగౌరవం నిలబెట్టుకోవడానికి ఈనాడు ఆసియాఖండంఅంతటా పోరాటాలు జరుగుతున్నవన్నారు

పిరికి కండలేని మహా వీరుడు

శ్రీ విఠల్‌భాయి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ డాక్టర్ ప్రసాద్ ప్రశంస

అహమదాబాద్, అక్టోబర్ 14—

ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నేడు వుదయం ఇక్కడ మంగళ్‌దాస్ స్మారక భవనం ఎదుటవున్న వేదికపై కీర్తిశేషుడు శ్రీ విఠల్‌భాయి పటేల్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ఆయన దేశానికి చేసిన అపార సేవను ప్రశంసించారు.

డాక్టర్ ప్రసాద్ ఢిల్లీనుంచి నేడు వుదయం విమానంలో ఇక్కడికి వచ్చారు. విమానాశ్రయంలో ఉన్నత ప్రభుత్వాధికారులు, కాంగ్రెస్ నాయకులు ఆయనకు స్వాగతమిచ్చారు రాష్ట్ర రైఫిల్స్ దళంవారు సైనిక వందనం చేశారు

శ్రీ విఠల్‌భాయ్ పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం తనకు కలగడం అదృష్ట విశేషమని, భారత స్వాతంత్ర్య సమరంలో అపార సేవచేసిన శ్రీవిఠల్‌భాయి నేడు మనతోపాటు దాని ఫలమనుభవించడానికి లేకపోవడం విచారకరమని భారతదేశం తన ఆదర్శాన్ని సిద్ధింపజేసుకొన్నందుకు స్వర్గంలోవున్న ఆయన ఆత్మసంతోషిస్తుందని డాక్టర్ ప్రసాద అన్నారు.

శ్రీ విఠల్‌భాయి పిరికి కండలేని మహావీరుడని ఆయన న్యాయదృష్టిని ప్రతిపక్షులు కూడా ప్రశంసించేవారని, ఆయనకు కాంగ్రెస్‌తో అభిప్రాయ భేదాలున్నప్పటికీ కాంగ్రెస్ ఎడల ఆయన భక్తిశ్రద్ధలు అచంచలమైనవని ఇండియా ప్రెసిడెంట్ అన్నారు

జాతీయ సమరంలోను, శాసన రంగంలోను ఆయన అపారకృషిని కూడా ప్రెసిడెంట్ ప్రసాద్ వివరించారు.

డిటెన్యూకు డిటెన్షన్ కారణాల వివరణ

సుప్రీంకోర్టులో వాదోపవాదాలు

న్యూఢిల్లీ, అక్టోబరు 13—

డిటైన్ చేయబడినవారికి అందజేయబడిన డిటెన్షన్ కారణాలు, డిటైన్ చేసిన అధికారికి తగు అర్జీ దాఖలు చేసుకొనడానికి తగినంత సమగ్రంగా వుండనప్పుడు ఆ డిటెన్యూ విడుదల చేయబడటానికి హక్కు కలిగి వున్నాడా?

పంజాబు డిటెన్యూ జగజిత్‌సింగ్ పెట్టిన హెబియస్ కార్పస్ అర్జీ సందర్భంలో ఈ విషయం సుప్రీం కోర్టులో నేడు చర్చకు వచ్చింది

డిటెన్షన్ కారణాలను డిటెన్యూకు తెలియజేయాలి. ఆకారణాలు అధికారులకు అప్పీలు చేసికొనడానికి తగినటుగా కనిపించాలనే విషయాలనుగురించి అడ్వొకేట్ జనరల్‌ను జడ్జీలు అనేక ప్రశ్నలు అడిగారు

మైనారిటీలపట్ల పాకిస్థాన్ విధానం

మండల్ ప్రవర్తనతో మారబోదని ప్రధాని లియాకత్ ఆలీ ప్రకటన

కరాచీ అక్టోబరు 14—

పాకిస్థాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ నేడు పాకిస్థాన్ పార్లమెంటులో ప్రసంగిస్తూ, ఇండియా పత్రికలలో ప్రకటించినటు జోగేంద్రనాథ్ మండల్ రాజీనామా తనకు అందక పోయినప్పటికీ ఆయన మంత్రి పదవిని వదలుకున్నట్టే భావించవలసి వుందని అన్నాడు

పాకిస్థాన్ మంత్రివర్గంలో వున్న ఒకే ఒక హిందూ మంత్రి శ్రీ జోగేంద్రనాథ్ మండల్ ఈ నెల 7 వ తేదీన కలకత్తానుంచి తన పదవికి రాజీనామా పత్రాన్ని లియాకత్ అలీకి పంపాడు పాకిస్థాన్‌లో హిందువులు వసించే అవకాశంలేదని మతం మార్పు, లేక మరణం ఈ రెండింటి మధ్య వారి జీవితం దుఃఖమయంగా వుందని ఆ రాజీనామా పత్రంలో వివరించాడు

శ్రీ మండల్ తన రాజీనామా పత్రంలోచేసిన ఆరోపణలు నిరాధారమైనవని, ఆయన ప్రవర్తన ఇండియా పాకిస్థాన్‌లలోని మైనారిటీలకు అపారనష్టం కలిగించిందని, ఒక వ్యక్తివైఖరిలో మారినా అల్ప సంఖ్యాకులఎడల తనదేశం విధానం మాత్రం మారబోదని మిస్టర్ లియాకత్ అలీఖాన్ అన్నాడు.

"ఇటీవల నేను ఆయనతో సంభాషించినప్పటి నుంచి ఆయన ప్రవర్తనసరిగా లేదు అయినా ఆయన నాలుగేండ్లనుంచి నా సహచరుడుగా వున్నందున నేను అనుమానించడం తగదనుకుని, పూర్వంవలె విశ్వాసంతోనే వున్నాను" అని లియాకత్ అలీఖాన్ అన్నాడు

అక్టోబర్ 21 వ తేదీ సాయంత్రం మూడుగంటలకు నరిసీపట్నంలో విశాఖపట్నంజిల్లా వారి జన సేవకసంఘం కార్యవర్గసమావేశం జరుగుతుంది.

పాకిస్థాన్ ఆర్థికాభివృద్ధి

75 కోట్ల రూపాయలతో ప్రణాళికలు

కరాచి అక్టోబర్ 14—

75 కోట్ల రూపాయలతో పాకిస్థాన్ ప్రభుత్వం కొన్ని అభివృద్ధి ప్రణాళికలను తయారుచేసి ఆర్థిక సహాయానికి ప్రపంచ బ్యాంకికి పంపించింది వీటిని పరిశీలించడానికి ఏడుగురు ప్రపంచ బ్యాంకి పరిశీలకులు రేపు కరాచీకి వస్తున్నారు వీరు ఆరు వారాలపాటు పాకిస్థాన్‌లో వుంటారు.

పోలీసు కాల్పులవల్ల మరణించిన కమ్యూనిస్టు

కాకినాడ సంఘటనపై అసెంబ్లీలో ప్రశ్నలవర్షం

మద్రాసు అక్టోబర్ 14—

పోలీసు కాల్పులవల్ల మరణించిన కె నాగభూషణం అనే కమ్యూనిస్టు ఖైదీగురించి నేడు మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లి సమావేశంలో శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు ప్రస్తావించారు.

వారి ప్రశ్నలకు మంత్రి శ్రీ కె మాధవమీనన్ సమాధానమిస్తూ, నాగభూషణం కాకినాడజిల్లామేజిస్ట్రేటు జారీచేసిన వారంటుపై అరెస్టు చెయ్యబడి కోరంగి పోలీసు స్టేషన్‌లో వుంచబడినాడని ఆగస్టు 26 వ తేదీ ఉదయం కాలకృత్యాలకు బైటకుకొనిపోగా అమాంతం దట్టమైన పొదలో దూరి తప్పించుకుపోవడానికి ప్రయత్నించాడని కాల్పులు అనివార్యమైనవని తెలియజేశారు పోలీసులు కాల్పులుచేయగా ఆయన మరణించాడని తెలియజేశారు

కొన్ని గ్రామాలలో ని కమ్యూనిస్టులను ప్రభుత్వం చంపివేసిందనే పాపం ప్రజలలో కలదని, ఆ విషయమై ప్రభుత్వం ఒక ప్రకటన చేయగలదా? అని మిస్టర్ సలాం ప్రశ్నించారు

'ఇటువంటి అభిప్రాయం వున్నట్లు తెలియదు బహుశా సభ్యుడే అట్టి భావాన్ని కలుగజేయదలచాడేమో నని మంత్రి సమాధాన మిచ్చారు.

మిస్టర్ సలాం అభ్యంతరం

ప్రశ్నోత్తరాల సమయానంతరం మిస్టర్ సలాం మంత్రి సమాధానానికి ఆక్షేపణ తెల్పాడు సభ్యునికి ఒక ఉద్దేశం వున్నట్లు మంత్రి ఆరోపించడం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధమని, ఒక్క స్పీకరే అట్టి విమర్శ చేయగలడని పేర్కొంటూ రూలింగ్ యివ్వవలసిందని స్పీకర్ శ్రీ జి శివషణ్ముగంపిళ్ళెను అభ్యర్థించారు

మంత్రి అట్టి సమాధానం చెప్పినపుడే ఈ ఆక్షేపణ తెల్పివుంటే బాగుండేదని ఇప్పటి కిప్పుడే రూలింగ్ యివ్వకపోయినా అధికార పత్రాలలో నేటి అసెంబ్లి కార్యక్రమాలను చదివి ఆలోచిస్తానని స్పీకర్ చెప్పాడు

లంచాలు మెక్కడంలో మేటి మేధావులు

శానిటరీ ఇన్‌స్పెక్టర్ల విచిత్ర ఆదాయం

లాహోర్, అక్టోబర్ 14—

శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు అలవెన్సులతో కలిసి మొత్తం నెలసరి జీతం 90 రూపాయలే అయినా ప్రస్తుతం లాహోర్‌లో ఆ పదవిలో వున్న ప్రతి వక్కరికి నెలకు దాదాపు 5,690 రూపాయల వరకు ఆదాయం వస్తున్నదని లాహోర్ మేయర్ వెల్లడించారు గత శుక్రవారంనాడు పత్రికా విలేకరులతో ముచ్చటించిన సందర్భంలో లాహోర్ మేయర్ ఈ సంగతి వెల్లడిస్తూ పాకీ ఉద్యోగం చేసే ప్రతి ఒక్కరూ నెలకు అయిదు రూపాయలు ఇన్‌స్పెక్టర్‌కు యివ్వాలనే మామూలుచట్టంకంటె తీవ్రంగా అమలులోవున్నదని. ఈ విధంగా పాకీ పనివారు ఇచ్చేమామూళ్ళను శానిటరీ ఇన్‌స్పెక్టర్లందరూ భాగాలు వేసుకొని పంచుకొంటారనికూడా అన్నారు

ఇలాగేకాకుండా దొంగమస్తరువేసి అసలు ఎన్నడూ నియమించడమే జరుగని పాకీపనివారు పనికి వస్తున్నట్టు మస్తరువేసి, ఆ దొంగపేర్లతో జీతాలను వారు వసూలుచేసుకుంటూవుంటారని, కాగితం ఆధారం కనపడకుండా, అతి తెలివిగా శానిటరీ ఇన్‌స్పెక్టర్లు సాగిస్తున్న ఈ దుష్కృత్యాన్ని అరికట్టడం అసాధ్యమనికూడా మేయర్ అన్నాడు.

కల్లూరు సమీపంలో నిజాం పోలీసుల దాడి

రెండు తుపాకులు, కమ్యూనిస్టు సాహిత్యం స్వాధీనం

(మన విలేకరి)

ఖమ్మంమెట్టు, అక్టోబర్ 13—

డిప్యూటీ పోలీస్ సూపరెంటెండెంట్ శ్రీ టి వి శ్రీనివాసరావు, మిస్టర్ మహ్దూం హుసేన్ (పోలీసు ఇన్‌స్పెక్టర్)గారలు గతవారంలో కల్లూరువద్ద జరిపిన దాడిలో రెండు డబుల్‌బేరల్ తుపాకులు కమ్యూనిస్టు పార్టీ సాహిత్యం, మరి కొన్ని ముఖ్య పత్రాలు దొరికినట్టు తెలుస్తున్నది

ఇక్కడ పోలీస్‌వారు గత రెండు రోజుల నుంచి విన్న జరిగిన పోలీస్ అధికారుల సమావేశం పర్యవసానంగా హడావుడిగా విధి విరామం లేకుండా కార్లమీద తిరుగుతున్నారు

శ్రీ ఎం. కె. వెల్లోడి

హైదరాబాద్ ముఖ్య మంత్రి శ్రీ యం కె వెల్లోడి ఈ నెం 20 వ తేదీన ఖమ్మంమెట్టు పట్టణానికి రానున్నట్లు అధికారరీత్యా తెలుస్తున్నది, ముఖ్య మంత్రి ఇక్కడ పురప్రముఖులచే నిర్మించబడిన ప్రజూల వైద్యశాలకు ప్రారంభోత్సవం జరుపగలరు

ఈ పట్టణంలో నూతనంగా ఏర్పాటుచేయబడిన ఎలక్ట్రిక్ వర్క్సుకు 'జూబ్లీ పార్క్'లో ఏర్పరచిన రేడియో హౌసుకూడా ప్రారంభోత్సవం జరుపుతారు. 30 వ తేదీన తాలూకాలో పర్యటిస్తారు

టిబెట్ రాయబారవర్గ నాయకుడు మిస్టర్ ఎల్ టి సుప్‌ఖంగ్ దర్జాయూ టిబెట్ ...టిబెట్ మంత్రులు నిర్ణయించి తెచ్చిన మూలు ఉత్తరాలను భారత ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూకు ఈ నెల 13 వ తేదీన న్యూఢిల్లీలో అందజేశారు.

కాయకష్టం చేసే కార్మికులకు అదనంగా 4 ఔన్సుల రేషన్

—అసెంబ్లీలో మంత్రి ప్రకటన

మద్రాసు అక్టోబర్ 14—

కాయకష్టంచేసే కార్మికులకు అదనంగా నాలుగు ఔన్సుల రేషన్ యివ్వబడుతుంది. నంద్యాల పట్టణంలో 225 మందికి అదనపు రేషన్‌కార్డులు యివ్వబడినవి కూడా.

అదనపురేషన్ యివ్వడాన్ని గురించి విపరీతంగా ప్రచారంచేసినా ఎవరూ అర్జీలు పెట్టుకొనకపోవడంవల్ల కర్నూలుకో అదనపురేషన్ కార్డులు ఎవ్వరికీ యివ్వడం జరగలేదట

నేటి అసెంబ్లి సమావేశంలో శ్రీ ఎన్ నాగప్పగారు అడిగిన ఒక ప్రశ్నకు ఆహారశాఖామంత్రి మిస్టర్ రోష్ విక్టోరియాపై సమాధానాన్ని తెలియజేస్తూ ఈ క్రింది విశేషాలనుకూడా వివరించారు

ఈ విషయం కార్మికులకు తెలియజేయడానికి టాంటాం వేశారు అంతేకాని రేషనింగ్ అధికారులు స్వయంగా తగిన దర్యాప్తుచేసి, రేషన్ కార్డులు యివ్వడం చాలా చిక్కులతోకూడిన సంగతి

ఈ విషయంలో ఇంకా ఏమి చేయవలసివుంటుందనే సంగతి ముందు ముందు అవసరాన్ని బట్టి ప్రభుత్వం పరిశీలిస్తుంది.

జిల్లా కలెక్టర్ల సమావేశం

రాష్ట్రిఆహార పరిస్థితులను గురించి సంప్రతింపులు జరపడానికి అక్టోబర్ 24, 25, 26 తేదీలలో జిల్లా కలెక్టర్ల సమావేశం చెన్నపురిలో జరుగుతుంది

రాష్ట్ర ఆహార సలహా సంఘం

అక్టోబర్ ఆఖరువారంలో సమావేశం

మద్రాస్, అక్టోబర్ 14—

రాష్ట్రి ఆహార సలహాసంఘం అక్టోబర్ 27, 8 తేదీలలో జరుగుతుంది

ఎనిమిది ఔన్సుల బియ్యం రేషన్ యివ్వడాన్ని గురించి ఈ సమావేశంలో పరిశీలనలు జరుగుతుండట కూడా.

ఆహారస్వయం పోషకత్వం

మద్రాసు ప్రభుత్వం అభిప్రాయాల వివరణ

మద్రాసు అక్టోబర్ 14—

ఆహార శాఖామంత్రి మిస్టర్‌రోష్ విక్టోరియా నేడు అసెంబ్లి సమావేశంలో సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఆహార స్వయంపోషకత్వం చేకూర్చడానికి నిర్ణయించిన కాలపరిమితిసరిపోతుందనిరాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు 1952 నాటికి ఆహార స్వయం పోషకత్వం ఏర్పరచడానికి కృషిచేస్తున్నారన్నారు ఒకవేళ ఆనాటికి చెన్నరాష్ట్రం కోటామేరకు అధికోత్పత్తి జరగని సందర్భంలో విదేశాలనుంచి ఢిల్లీ అదనపుధాన్యాలు దిగుమతి చేయదనే సూచనను ఆయన విమర్శిస్తూ ఈ ఏడాది కూడా అంచనా వేసినదానికంటె హెచ్చుధాన్యాలను దిగుమతి చేసిందని అన్నారు కనక 1952 తరువాత కూడా అవసరాన్నిబట్టి ఢిల్లీ అదనపు ధాన్యాదుల దిగుమతికి ఏర్పాటు చేయగలదన్నారు

మిస్టర్ అబ్దుల్ మజీద్, మిస్టర్ మహమూద్ అలీబేగ్, శ్రీ గోవిందస్వామి అడిగిన ప్రశ్నలకు ఆహారశాఖ మంత్రి సమాధానం చెబుతూ ఆహార స్వయంపోషకత్వానికి మద్రాసు ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు

1952 నాటికి ఆహారస్వయంపోషకం సాధించడానికి కృషి జరుగుతుందని, ఒకవేళ అది సాధ్యం కాని సందర్భంలో దీనిగడువు పొడిగింపు సమస్య ఆలోచించ బడుతుందన్నారు.

1940-50 సంవత్సరానికి అధికాహారోత్పత్తికి నిర్ణయించిన కోటా పూర్తి కాలేదని, రాష్ట్రి మొత్తంమీద ఉత్పత్తి మాత్రం పెరిగిందని కూడా ఆహారశాఖ మంత్రి ప్రకటించారు

కాలం కలిసివస్తే ఈ ఏడాది ఉత్పత్తి గత సంవత్సరం కంటె మూడురెట్లు పెరగడానికి అవకాశం కలదని కూడా అన్నారు

ఆహారోత్పత్తి కార్యక్రమాలను పరిశీలించడానికి కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులెవ్వరూ చెన్నరాష్ట్రంలో లేరని కూడా వివరించారు

మలబార్ కౌలుదారిబిల్లు

పరిశీలనకు జాయింట్ సెలక్టు కమిటీ నియామకం

మద్రాసు అక్టోబరు 14—

మలబార్ కౌలుదారీచట్టం సవరణ బిల్లును అసెంబ్లి, లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యులతో కూడిన జాయింట్ సెలక్టుకమిటీ పరిశీలనకు పంపించాలని మంత్రి శ్రీ మాధవమీనన్ చేసిన ప్రతిపాదనను అసెంబ్లి నేడు ఆమోదించింది

రెవిన్యూసంస్కరణల కమిటీ సూచనలు, ఈ బిల్లులో వున్న సంస్కరణలకు సంబంధించినంతవరకు అమలు జరిగవని మంత్రి శ్రీ మాధవమీనన్ అన్నారు

మలబార్‌లోని కౌలుదారులకు తగిన రక్షణ కలిగించడానికిమాత్రమే ఈ బిల్లు ఉద్దేశించబడిందనికూడా ఆయన చెప్పారు

జాయింటు సెలక్టు కమిటీలో మొత్తం 30 మంది సభ్యులు వుంటారు వీరిలో అసెంబ్లి సభ్యులు 20 మంది వీరిలో శ్రీ హెచ్ సీతారామరెడ్డి, శ్రీ కె బ్రహ్మానందరెడ్డి శ్రీ వి అనంతాచారి శ్రీ కె రాజారాం నాయుడు శ్రీమతి జ్యోతిమాణిక్యమ్మ కూడా వున్నారు

ఈ పేర్లను సభవారు ఆమోదించారు అవసరాన్నిబట్టి ఇతర ప్రాంతాలలోకూడా ఈ కమిటీ సమావేశాలు జరపడానికి సభవారు ఆమోదించారు

తర్వాత సమావేశం సోమవారానికి వాయిదా పడింది.

పంజాబ్ రైతురక్షణ బిల్లు

దెబ్బలాటల మధ్య ఆమోదం

సిమ్లా అక్టోబర్ 13—

పంజాబ్ అసెంబ్లీ నేడు పంజాబ్ రైతురక్షణ బిల్లును ఆమోదించినమీదట గవర్నర్ ఉత్తర్వు మేరకు వాయిదా వేయబడింది

ఈ బిల్లుపై కలిగిన అభిప్రాయభేదాలతో ఇద్దరు శాసనసభ్యులు ఉద్రేకం పట్టలేక కొట్టుకున్నారు మరొక సభ్యుడు విడిపించడానికి వెళ్ళినా లాభం లేకపోయింది

పంజాబ్ అసెంబ్లీ నియోజకవర్గ నిర్ణయ సంఘం ఈనెల 25 లోపుగా తన నివేదికను అసెంబ్లీకి అందజేస్తుందని శ్రీ భీమసేన్ సాచార్ నేడు అసెంబ్లీలో అన్నాడు

మధిర, అక్టోబరు 5—

మధిర తాలుకా సివిల్ అసిస్టెంటు పరిపాలనాధికారి శ్రీ టి పద్మనాభరావుగారు యిల్లెందు తాలూకాకు బదిలీ అయినట్లు తెలియుచున్నది కల్లోలిత ప్రాంతమైన యీ తాలూకాలో పరిపాలనను చక్కగా సమర్థించి యిక్కడి పరిస్థితులు పూర్తిగా తెలిసినవారు గాబట్టి వీరిని యిక్కడ యింకొక సంవత్సరము వుంచుట అవసరమని ఉన్నతాధికారులకు ప్రజలు విజ్ఞప్తులు పంపినట్లుకూడ తెలుస్తున్నది

పాకిస్థాన్ రూపాయి మారకంరేటు సమస్య

నవంబర్‌లోగా అంతర్జాతీయ ద్రవ్యనిధి నిర్ణయం

బొంబాయి అక్టోబర్ 13—

ఇండియా ప్రభుత్వం ఆర్థిక శాఖామంత్రి శ్రీ చింతామణి దేశ్‌ముఖ్ నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ, పాకిస్థాన్ రూపాయి మారకం విలువ తగింపు విషయమై అంతర్జాతీయ ద్రవ్యనిధి నవంబర్‌లో తుదినిర్ణయం చేయగలదని తెలిపారు

నవంబరుకు కూడా ఆ నిర్ణయం జరగకపోతే అంతర్జాతీయ ద్రవ్యనిధి అధికారులకు తెలియజేయవలసిందని, నిధిలోని ఇండియా ప్రతినిధికి సూచనలివ్వబడ్డాయని ఆయన అన్నాడు

శ్రీ దేశ్‌ముఖ్ జెనీవానుంచి నేడు విమానంలో ఇక్కడికి వచ్చారు

బొంబాయి ఆంధ్ర సారస్వత పరిషత్తు

బొంబాయి, అక్టోబర్ 13—

హైదరాబాద్ ఆంధ్ర సారస్వత పరిషత్తు బొంబాయి శాఖ ఎడిస్ గాంధీ జయంత్యుత్సవం కామాటిపురం పురపాలక పాఠశాల భవనంలో జరిగింది

బొంబాయి పరిషత్తు కార్యాధ్యక్షులు శ్రీ డి. నరసింహంగారు సభకు అధ్యక్షత వహించారు

హైదరాబాద్‌నుంచి ప్రత్యేకంగా వెళ్ళిన శ్రీమతి సంగం లక్ష్మీబాయమ్మగారు బాపూజీ జీవితంలోని వివిధ ఘట్టాలను సరళమైన భాషలో తెలియజేశారు

బొంబాయి పద్మశాలి ఐక్యమండలివారు శ్రీమతి సంగం లక్ష్మీబాయిగారిని గౌరవించారు. ఆ ప్రాంతంలోని తెలుగు సోదర సోదరీమణులు ఉత్సాహంతో ఈ సమావేశంలో పాల్గొన్నారు.

కలకత్తానుంచి దూరప్రాచ్యానికి కొత్తగా విమానయానం ఏర్పాటు చేసిన భారత్ ఎయిర్‌వేస్‌కు చెందిన తొలి విమానం గత శుక్రవారం సింగపూర్ వెళ్లి 9వ తేదీ సోమవారం మధ్యాహ్నం కలకత్తాకు తిరిగి వచ్చింది

Zam-Buk వాచి బాధపెట్టుచున్న, పాదముల నొప్పి తగ్గించును

నొప్పిని వాపును వెంటనే మాన్పును జాంబక్ తైలములో ఔషధ నూనెలు పుష్కలముగా కలవు అవి చర్మము లోపలికి బాగ యింకును నొప్పి, మంట, వాపులను జాంబక్ పోగొట్టును జాంబక్ ప్రతిదినము మీ పాదములకు రుద్దండి. అందువల్ల అవి ఎప్పుడు బాధలేకుండా వుంటాయి జాంబక్ కాలిమీది బొబ్బలను, నిరుసుడవాన్ని తేలికగా తగ్గించును చర్మవ్యాధులు పాదముల జబ్బులు, కీటకముల కాట్లు, బొబ్బలు, కాలుడు పుండ్లు, దెబ్బలు మూలవ్యాధి మున్నగు వాటి కన్నిటికి జాంబక్ గొప్ప చికిత్స జంతువులక్రొవ్వు చేరలేదని గ్యారంటీ ఇవ్వబడును

జాంబక్—చర్మవ్యాధులకు ప్రపంచములో గొప్ప తైలము.
ఏజంట్లు దాదా అండ్ కంపెనీ, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు.

కావలెను

ప్రసిద్ధిచెందిన భీమా కంపెనీ తరపున హైదరాబాద్ స్టేటు యందంతటను పనిచేయుటకు స్పెషల్ ఏజంట్లు, ఇన్స్పెక్టర్లు, ఆర్గనైజర్లు కావలెను. ఆకర్షణీయమైన జీతం & కమీషన్ యివ్వబడును

పూర్వానుభవం, పలుకుబడిగల వారే దరఖాస్తు పెట్టుకోవలెను

బ్రాంచి మేనేజరు:
స్టర్లింగు జనరల్ ఇన్ష్యూరెన్సు కంపెనీ లిమిటెడ్
పేరీరా బిల్డింగు
అబ్బుపోర్డు వీధి. — సికిందరాబాదు (దక్కన్).

పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)
పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును
డాక్టరు పిల్లా పాపయ్యపాత్రుడు & బ్రదర్,
11, దక్షిణ మాడవీధి, మైలాపూరు, మదరాసు
కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల మాడువీధి | తిరుచినాపల్లి బ్రాంచి: 15 పుళ్ళయనికె ఏరి, తెప్పకుళం. P. O

రూ. 10,000 ఖరీదు చేయగల గడియారాలు ఉచితం



మా జవాని-వాసన్" (రిజిష్టర్డు)ను సర్వదా వాడితే అవసరముగా పెరుగుతూ శరీరానికి అందంతెగించే వెంట్రుకలు రాకుండా పోతాయి తిరుగా పుట్టమరించవు ఈ మందు వాడినందువలన ప్రమాదంలేదు ఒక సీసా క్రయము రు 1-15-0. మూడు సీసాలు రు 5-0-0

ఈ మందును ప్రచారములో పెట్టేందుకై 12 సం॥ లు అందానికి మన్నికకు గ్యారంటీగల అందమైన ఫ్యాన్సీ చేతి గడియారాన్ని ఉచితంగా ఇవ్వదలచినాము అందుతో కూడా రెండు అమెరికన్ న్యూగోల్డు రింగులు లాకెట్‌గల ఒక గొలుసు ఒక సీసాకొనే వారికి పంపుతాము మూడు సీసాలుకొంటే, పైన చెప్పినమాదిరి గడియారాలు 4, గాజులు 4 ఉంగిరాలు 2 లాకెట్ సమేతము లాకెట్‌గల ఒక గొలుసు పంపుతాము. నచ్చకపోతే ఖరీదు వాపసు ఇవ్వబడును

NAVJIWAN PHARMACY (A P M) Azad Nagar AMRITSAR

Edited Printed and Published by Club Compound CLUB HOUSE ... NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old ... Road, Madras.

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS ★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 241
8 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు : మంగళవారం
17-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు ఫోను 4483

వెలుతురు వేగం
—పాత అంచనాలో కొద్ది తప్పు కలదట

లండన్ అక్టోబర్ 15—

కాంతి సెకనుకు 1,86,271 మైళ్ల వేగంతో ప్రయాణం చేస్తుందని వైజ్ఞానికలోకం ఇప్పటివరకూ విశ్వసిస్తున్నది. ఇప్పుడు ఆ అంకె తప్పని, నిజానికి కాంతి సెకనుకు 1,86,282 మైళ్ల వేగంతో ప్రయాణం చేస్తుందని బ్రిటిష్ నేషనల్ ఫిజికల్ లేబరేటరీలో వైజ్ఞానిక పరిశోధనలు కొనసాగిస్తున్న డాక్టర్ ఎస్సెన్ నిర్ధరించారు. ఇందువల్ల ఇకోదికంగా సున్నితమైన రాడార్ యంత్రాలను నిర్మించడమే కాకుండా, పరమాణు శక్తి, ఖగోళ విజ్ఞానం, రేడియో పరిశోధనలలో మరింత సున్నితంగా, సూక్ష్మతమంగా లెక్కలు కట్టడానికి కూడా అవకాశం కలుగగలదని భావింపబడుతున్నది

గ్రీక్ ప్రధాని అమెరికా ప్రయాణం

ప్రస్తుతానికి వాయిదా వేయబడిందట

ఏథెన్స్, అక్టోబర్ 14—

గ్రీస్ రాజు పాల్, పరిపమేతంగా శ్వరలోనే అస్వస్థులై వెళ్ళనున్నందున తాను అమెరికా ప్రయాణాన్ని ప్రస్తుతానికి వాయిదా వేశానని గ్రీక్ ప్రధాని సోఫోకిల్స్ వెనిజిలోస్ నేడు ప్రకటించారు.

నెహ్రూ, ఆజాద్ సమేతంగా కొత్త కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ

వెంకటరావుగారికి కార్యదర్శి పదవి, ఆచార్య రంగాకు సభ్యత్వం

రాజాజీ, ఆజాద్‌ల కృషి ఫలితంగా ఎట్టకేలకు రాజీ కుదిరిందట

న్యూఢిల్లీ, అక్టోబర్ 16—

పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, శ్రీ రాజగోపాలాచారి, మౌలానా అబుల్‌కలాం ఆజాద్‌లతో సహా మొత్తం ఈ కింది 20 మంది సభ్యులతో కొత్త కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నియమించబడినట్టు కాంగ్రెస్ అధ్యక్షుడు బాబూ పురుషోత్తందాస్ టాండన్ నేడొక ప్రకటన చేశాడు.

(1) శ్రీ పురుషోత్తందాస్ టాండన్ (అధ్యక్షుడు)
(2) సర్దార్ వల్లభాయ్ పటేల్ (కోశాధిపతి)
(3) పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ
(4) మౌలానా అబుల్‌కలాం ఆజాద్
(5) శ్రీ సి. రాజగోపాలాచారి
(6) శ్రీ జగ్‌జీవనరాం
(7) పండిట్ గోవిందవల్లభపంత్
(8) శ్రీ ఎస్. కె. పాటిల్
(9) శ్రీ కామరాజనాడార్
(10) సర్దార్ ప్రతాప్‌సింగ్‌కైరన్
(11) శ్రీ ఎన్. జి. రంగా
(12) శ్రీ అతుల్యఘోష్
(13) శ్రీ డి. సిద్ధేశ్వర శర్మ
(14) శ్రీ లక్ష్మీనారాయణ సుధాంశు
(15) శ్రీ బి. ఎస్. హీరే
(16) సేఠ్ గోవిందదాస్
(17) శ్రీ గోకులలాల్ ఆసవ
(18) శ్రీమతి పుష్పామెహతా
(19) శ్రీ కళా వెంకటరావు (కార్యదర్శి)
(20) శ్రీ మోహనలాల్ గౌతమ (కార్యదర్శి)

ఈ కమిటీలోని ఒకే ఒక మహిళా సభ్యురాలు గుజరాత్ మాజీ విద్యాశాఖమంత్రిణి శ్రీమతి పుష్పా మెహతా అలిండియా కాంగ్రెస్ కమిటీలోగల కొద్దిమంది మహిళా సభ్యులలోనూ ఈమె ఒకరు.

పండిట్ నెహ్రూ ప్రకటన

నాసిక్ కాంగ్రెస్ కొన్ని విధానాలను నిర్ణయించింది. కొన్ని విషయాలను ధృవపరచింది. నేను వర్కింగ్ కమిటీలో వుండటం ద్వారా వీటిని అమలుపరచడం సులభమని తలంచిన సందర్భంలో నేను కమిటీలో వుంటాను. అలా కాక కమిటీలో లేకుండా, బయటవుండి సహకరించడంద్వారా వీటిని అమలుపరచడం సులభమని అనుకున్నపక్షంలో నేను కమిటీలో చేరను. ఒకవేళ వర్కింగ్ కమిటీలో వున్నా, బయటవుండటం ద్వారా కాంగ్రెస్‌కు ఎక్కువ సహాయం చేయగలనని భావించగలిగినప్పుడు, బయటికి వచ్చివేస్తాను."

కొత్త కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో తాను చేరడానికి గల కారణాలను వివరించమని పత్రికా విలేకరుల సమావేశంలో అడిగిన ప్రశ్నలకు పండిట్ నెహ్రూ సమాధానం చెప్పడానికి నిరాకరించి, చివరకు పై విషయాన్ని చెప్పారు.

ఆయన ఇంకా ఇలా అన్నారు:—

"నేను వర్కింగ్‌కమిటీలో చేరినా చేరకపోయినా, దానికి కొంత ప్రాముఖ్యంవుంది. నేను అనుకుంటున్న ప్రాముఖ్యత ఏమంటే దేశంలో కాంగ్రెస్ సంస్థ, ప్రభుత్వాలు కొన్ని విధానాలను అనుసరించవలసివుంది. నాసిక్ కాంగ్రెస్ కొన్ని విధానాలను నిర్ణయించింది. అవి అటు కాంగ్రెస్ సంస్థకు, ఇటు ప్రభుత్వాలకు వర్తిస్తవి. ప్రభుత్వంలో వెవుండి కాకుండా కాంగ్రెస్ సంస్థ ద్వారాను కడితరంగా దేశంలోను వాటిని చక్కగా అవలంబింప చేయడం ఎలాగ అనేదే ఇప్పుడు నాకు వచ్చిన పరీక్ష."

నాసిక్ తీర్మానాలు చిత్తశుద్ధితో అమలుపరచబడగలవని రాష్ట్రపతి మీకు చెప్పారా? అని ఒక విలేకరి ప్రశ్నించగా ఇలా చెప్పారు.

"రాష్ట్రపతి నాకు ఆ విషయం చెప్పవలసిన అవసరంలేదు. కాంగ్రెస్ నిర్ణయించిన విధానాలను ఆయన అమలుపరుస్తారు. ఒకవేళ ఆయన అలా చేయడో, కాంగ్రెస్ ఆదేశాలను అతిక్రమించినవాడు కాగలడు."

రాజాజీ, మౌలానా ఆజాద్‌ల కృషి ఫలితం

నిన్నను రాజధానిలో దీనికి సంబంధించిన వ్యవహారాలన్నీ ఎంతో విచిత్రంగా చకచకా సాగిపోయినవి.

ఉపయోన ప్రధాని ఇంటివద్ద తీవ్ర సమాలోచనలు జరిగినవి. మధ్యాహ్నం సర్దార్ పటేల్ భవనంలో "అగ్ర సందేశ" సమావేశం జరిగింది.

మౌలానా ఆజాద్‌కు శ్రీ టాండన్ పంపించిన ఆహ్వానాన్ని అంగీకరించాలా లేదా అనే సమస్యపై ఉదయం చర్చలు కేంద్రీకృతమైనవి. మౌలానా ఆజాద్, వర్కింగ్‌కమిటీలో చేరడానికి ఇష్టపడుతూ పండిట్ నెహ్రూ తన సమ్మతిని తెలియజేయనంతవరకు తన సమ్మతిని తెలియజేయడానికి విముఖత్వం తెలియజేశారు.

సాయంకాలానికి శ్రీ రాజగోపాలాచారి, మౌలానా ఆజాద్ కృషి ఫలితంగా, ఈ ప్రతిష్టంభనాపరిష్కారానికి మరొక "అగ్ర సందేశ" సమావేశం ఏర్పాటుచేయబడింది.

శ్రీ టాండన్, పండిట్ నెహ్రూ, సర్దార్ పటేల్, శ్రీ రాజగోపాలాచారి, మౌలానా ఆజాద్ ఈ సమావేశంలో పాల్గొని, చివరకు కొత్త వర్కింగ్‌కమిటీలో చేరడానికి పండిట్ నెహ్రూ సమ్మతిని పొందిందారు. దాదాపు 90 నిమిషాలసేపు ఈ సమావేశం జరిగింది.

శ్రీ కిద్వాయ్ సూచన

కొత్త వర్కింగ్ కమిటీ నిర్మాణం విషయంలో ఏర్పడిన ప్రతిష్టంభన తొలగడానికి, ప్రధాన కారణం, మిస్టర్ రఫీ అహ్మద్ కిద్వాయ్ సౌహార్దంతో చేసిన సూచన అని విశ్వసించబడుతున్నది.

వర్కింగ్ కమిటీ నిర్మాణం సందర్భంలో ఏర్పడిన ప్రతిష్టంభనతో తన ప్రసక్తి వుండటానికి తాను యిష్టగించ నందున, తన పేరును వర్కింగ్‌కమిటీ సభ్యుల పేర్ల పట్టికనుంచి మినహాయించవలసిందని కోరుతూ మిస్టర్ రఫీ అహ్మద్ కిద్వాయ్ శ్రీ టాండన్‌కు నిన్నను ఒకలేఖవ్రాశారు. ఈ లేఖ పూర్తి పాఠాన్ని పండిట్ నెహ్రూకు కూడా అందజేశారు.

వర్కింగ్ కమిటీలో చేరడానికి పండిట్ నెహ్రూను ఎలా ఒప్పించగలిగారని విలేకరులు అడిగిన ప్రశ్నకు శ్రీ టాండన్ ఇలా సమాధానం చెప్పారు:—

"పండిట్ నెహ్రూతో మాట్లాడి వర్కింగ్ కమిటీలో చేరడం మంచిదని నచ్చచెప్పి ఆమోదింపచేయడానికి మౌలానా ఆజాద్ బాధ్యత స్వీకరించారు."

అన్ని వర్కింగ్‌కమిటీసమావేశాలకు ప్రత్యేకంగా ఆహ్వానింపబడుదురని శ్రీ కిద్వాయ్‌కి గత రాత్రి మీరు వ్రాసిన లేఖలో సూచించారటగా? అని అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ ఆ భాగానికి సంబంధించిన వార్త తప్పు అన్నారు. కాని వెంటనే ఆ విషయాన్ని గురించి వివరిస్తూ తాను శ్రీ కిద్వాయ్‌కి వ్రాసిన లేఖలో ఇదొక భాగంగా వుందన్నారు.

కాంగ్రెస్ కార్యదర్శులు ఎందరు? వారిపేర్లు ఏమిటి అనే విషయాన్నిగురించి తా నింకా నిర్ణయించుకొన లేదన్నారు

క్రమశిక్షణ సమస్య

ఇక ముందు కాంగ్రెస్‌లో క్రమశిక్షణ కర్చి

(మిగతా 8 వ పేజీలో)



మన పంచాంగం ప్రకారం ఈనెల 8 వ తేదీన వచ్చిన గాంధీజీ జన్మదినోత్సవ సందర్భంగా రాజఘాట్‌లో గాంధీ సమాధివద్ద జరిగిన ప్రత్యేక ప్రార్థనలో, గీతాపారాయణం చేస్తున్న ప్రెసిడెంట్ ప్రసాద్

కెనడా, అమెరికాల పద్ధతిపై ఉభయదేశాల కమిషన్

ఇండో-పాక్ వివాదాల పరిష్కారానికి నెహ్రూ సూచన

కాశ్మీరులో యుద్ధం మన ప్రక్కనుంచి ప్రారంభంకాదని హామీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 16—

కాశ్మీర్ సమస్యకు సంబంధించినంత వరకు యుద్ధానికి దారితీసే ఎట్టి చర్యను ఇండియా జరపదని, అయితే అవతలిప్రక్కనుంచి దురాక్రమణ జరిగితే మాత్రం ఊరుకొనేది లేదని ఇండియా ప్రధాన మంత్రి పండిట్ నెహ్రూ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ వక్కాణించారు.

పాకిస్తాన్ ప్రధానమంత్రి మిస్టర్ లియాకత్ అలీఖాన్‌కు, తనకు మధ్య "సంయుక్త నిర్యుద్ధ ప్రకటన"కు సంబంధించి జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను గురించి ప్రస్తావించి పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"ఇండియా పాకిస్తాన్ దేశాలు రెండూ తమ మధ్య యుద్ధం లేకుండా వివిధ సమస్యలను పరిష్కరించుకోడానికి ఒక నిర్యుద్ధ ప్రకటనను చెయ్యాలని ఇండియా సూచించింది. తమ మధ్య గల వివిధ వివాద సమస్యలను పరిష్కరించుకోడానికి యుద్ధం సాధనంకాదని ఇండియా పాకిస్తాన్‌కు తెలియజేసింది. ఇప్పుడున్న సమస్యలను దుగాని ముందుఏర్పడబోయే సమస్యలనుగాని యుద్ధప్రమేయం లేకుండా, శాంతి పద్ధతులద్వారా పరిష్కరించుకోవాలని ఇండియా కోరిక. అందుకు ప్రపంచంలో అందరిచేతా గుర్తించబడిన సంప్రదింపులు, మధ్యవర్తిత్వం, పరిష్కర్తృత్వంవంటి మార్గాలున్నాయి. ఉభయ దేశాల పరస్పరాంగీకారంతో గాని; లేక ఉభయుల విశ్వాసానికి పాత్రమైన ఒక అంతర్జాతీయ సంఘం ద్వారాగాని అట్టిశాంతి మార్గాలను అవలంబించ వచ్చునని ఇండియా సలహాచేసింది.

"అయితే ఈ నిర్యుద్ధ ప్రకటనవల లాభమేమీ వుండదని పాకిస్తాన్ భావిస్తున్నది. అట్టి ప్రకటన అస్పష్టంగా వుంటుందని, అట్లుగాక ప్రతి వివాద సమస్యా పరిష్కారానికి ఒక కాలపరిమితిని నిర్ణయించుకొని, ఆ కాలపరిమితిలోపల ఆ సమస్యను పరిష్కరించుకోవాలని పాకిస్తాన్ సూచించింది. అయితే అనేక స్వభావాల సమస్యల పరిష్కారానికి ఒకే రకమైన పద్ధతిని అవలంబించడం లాభకరంకాదని మేము సూచించాం. కొన్నిసమస్యలు న్యాయశాస్త్ర సంబంధమైనవి. కొన్నికాదు. వాటిన్నిటికి ఒకే పద్ధతిని అనువర్తింప చెయ్యడం కష్టం. అదీగాక ఒక కాలపరిమితిని నిర్ణయించుకొని, ఇచ్చితంగా దాని ప్రకారం నడవడమూ కష్టతరమేనని మేము పాకిస్తాన్‌కు చెప్పాం."

నిర్వాసితుల ఆస్తులు, కాలువనీటి పంపకం

యుద్ధం లేకుండా వివాదాలను పరిష్కరించుకుందామని ఉభయదేశాలు కలిసి నిర్యుద్ధ ప్రకటన చేసుకునే సాధ్యాలున్న విషయాన్ని అలా వుంచి ఇప్పుడు ఇండియా, పాకిస్తాన్‌ల మధ్యగల వివాదాలలో రెండు ముఖ్యమైన వాటిని పరిష్కరించుకునే నిమిత్తం ఇండియా కొన్ని సూచనలను చేసిందని పండిట్ నెహ్రూ వెల్లడించారు. ఆ రెండు సమస్యలలో ఒకటి నిర్వాసితుల ఆస్తి సమస్య. రెండోది కాలువ నీటి పంపకం. ఇండియానుంచి ఇద్దరు, పాకిస్తాన్ నుంచి ఇద్దరు, మొత్తం నలుగురు న్యాయమూర్తులతో ఒక ట్రిబ్యునల్‌ను నిర్మించి, దానికి ఈ పై రెండు సమస్యలను అప్పగిద్దామని, ఆ ట్రిబ్యునల్ ఇచ్చేతీర్పు ఎట్టిదైనాసరే దానికి కట్టుబడివుంటుందని కూడ ఇండియా తెలియజేసిందని ఆయన అన్నారు.

ప్రముఖులైన న్యాయమూర్తులు నిష్పక్షపాత దృష్టితో సమస్యలను పరిశీలిస్తారు. ఒకవేళ వారు కూడా ఒక అంగీకారానికి రాలేక పోతే అప్పుడు వేరు విధానాలను ప్రభుత్వమే సూచిస్తుంది. తమ వివాదాలను పరిష్కరించుకోడానికి ఇంతకంటె ఏ రెండు స్వతంత్ర దేశాలు తీవ్రమయిన చర్యలు గైకోజాలవని, మన ప్రతిపాదన న్యాయమైనది వాస్తవికమైనదని పండిట్ నెహ్రూ అన్నారు. ఈ మన విధానం ఆమోదించబడితే రెండు దేశాలమధ్యగల తీవ్ర పరిస్థితి కొంత సడలగలదన్నారు. పాకిస్తాన్ ప్రధాన మంత్రి ఇవ్వగల జవాబు కోసం ఎదురు చూస్తున్నానన్నారు.

పండిట్ నెహ్రూ ఇంకా క్రింది విధంగా అన్నారు:—

"విజానికి మా వివాదాలను మూడోవారికి నివేదించడం మాకిష్టంలేదు. ముఖ్యంగా ఈ పరిస్థితిలో ఏ సమస్యనైనా మూడవవారి పరిశీలనకు పంపే ఎలాటి ప్రతిపాదననైనా మేము ప్రతిఘటిస్తాము. ప్రత్యేక పరిస్థితులు ఏర్పడితే విదేశ పరిశీలకులతో ఒక ట్రిబ్యునల్‌ను నెలకొల్పుకోవచ్చు. కాని ఇలాంటి ట్రిబ్యునల్‌ను నెలకొల్పుకొనడం ఇండియా పాకిస్తాన్‌లను అస్వతంత్రంచేసి, వాటి గౌరవ ప్రతిష్ఠలకు కళంకం ఆపాదించడమే కాగలదు. స్వతంత్రదేశాలు రెండు అలాటి ఏర్పాట్లు చేసుకొనడం నేను కని, విని ఎరుగను.

ఉభయ దేశాలు సంబంధబాంధవ్యాలు స్నేహసౌహార్దపూరితంగా వుండడానికి భారతదేశం పాకిస్తాన్‌కు చేసినన్ని అత్యుదార ప్రతిపాదనలు ఏ రెండు దేశాల సంబంధం విషయంలోనూ ఏ దేశమూ చేసినట్టు నాకుతెలీదు. వేటి విధాల పరిష్కారానికి కెనడా, యునైటెడ్‌స్టేట్స్ ఆఫ్ అమెరికాలు ఉభయ దేశీయ అంతర్జాతీయ కమిషనును నెలకొల్పుకున్నాయి. అలాటి కమిషనను నెలకొల్పుకొన దానికి భారతదేశం సంసిద్ధమే. కెనడా అమెరికా కమిషనులో ఆ రెండు దేశాలు తమకు ఇష్టమున్న ప్రతినిధులను నియమింపు కుంటాయి. విదేశీయులను దిగుమతి చేసుకోవు. ఇండియా-పాకిస్తాన్‌లు అలాటి ఉభయ దేశీయ కమీషనను నెలకొల్పుకొనవచ్చు.

పాకిస్తాన్ మనతో సహకరించక పోయినా, కనీసం కాశ్మీర్ విషయంలోనైనా ఇండియా "నిర్యుద్ధ ప్రకటన"ను చేస్తుందా అని ఒక విలేకరి ప్రశ్నించగా, మనమంతా గాంధీజీ సిద్ధాంతాలను అకుంఠితదీక్షతో అనుసరించగల సమర్థులమైతే తప్ప అటువంటి ప్రకటనను చెయ్యజాలమని పండిట్ నెహ్రూ అన్నారు.

అయితే కాశ్మీర్ విషయంలో మాత్రం మన మీదకు దండయాత్ర వస్తేతప్ప మనమే ముందుగా యుద్ధానికి తలపడడం జరగదని ఆయన హామీ నిచ్చారు.

కాలువనీటి పంపకం వివాదను హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం పరిశీలనకు పంపడానికి పాకిస్తాన్ ముఖ్యంగా వున్నదని, అది ఇండియాకు ఆమోదకరమేనా అని ఒక విదేశ విలేకరి ప్రశ్నించగా, అంతదూరంలో గల హేగ్ కోర్టు ఇక్కడి ఈ వివాదను ఎలా పరిష్కరించగలదో తనకు అనూహ్యంగా వున్నదని పండిట్ నెహ్రూ అన్నారు. మన ఉభయ దేశాల న్యాయమూర్తులయితేనే ఈ వివాదను సంతృప్తికరంగా పరిష్కరించగలరన్నారు. ఇటువంటి సమస్యను ఒక బైటి మధ్యవర్తికి అప్పగిస్తే పరిష్కారం సులభం కావడానికి బదులు కష్టతరం చెయ్య బడగలదన్నారు.

ఎన్నికలకు రంగు పెట్టెలు

కమిషనర్ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 14—

ఇండియా నూతన రాజ్యాంగం ప్రకారం జరిగే ఎన్నికలలో వోటరు, తాము ఎన్నుకొన దలచిన అభ్యర్థి పేరుకు ఎదురుగా బాలెట్ కాగితం మీద గుర్తు పెట్టవలసిన అవసరం లేకుండా, తమ అభ్యర్థికి చెందిన బాలెట్ పెట్టెలో "వేస్తే" సరిపోతుంది

ఎలక్షన్ కమిషన్ ఆమోదించిన ఈ పద్ధతి ప్రకారం ఒక్కొక్క అభ్యర్థికి ప్రత్యేకమైన రంగు, గుర్తు కలిగిన బ్యాలెట్ పెట్టెలు నిర్ణయింపబడతవి. తాము కోరుతున్న అభ్యర్థికి చెందిన రంగు పెట్టెలో వోటర్లు తమ బాలెట్ కాగితాలను వేస్తారు

మద్రాసువంటి రాష్ట్రాలలో అసెంబ్లీ ఎన్నికలకు ఈ పద్ధతి తప్పనిసరిగా అనుసరించబడుతుంది కనుక, ఇండియాలో అధిక సంఖ్యాకులుగా వున్న నిరక్షరాస్యులు వోటు వేయడంలో పొరపాటు జరగగల అవకాశం వున్నందున, చెల్లని వోట్లు ఎక్కువకాకుండా చేయడానికి ఈ పద్ధతినే దేశం అంతటా అవలంబించాలనే నిర్ణయానికి రావడం జరిగింది

చెరగని "సిరా" గుర్తు

వోటింగ్‌లో మోసం జరగకుండా చూడటానికిగాను తగిన పరిశోధనలు ఢిల్లీలోని నేషనల్ ఫిజికల్ లాబొరేటరీలో జరుగుతున్నవి.

వోటర్లకు చెరగని సిరాగుర్తు వేయడానికిగాను డాక్టర్ ఎస్. సిద్దికి ప్రస్తుతం ఈ పరిశోధనలు కొనసాగిస్తున్నది

వోటింగ్‌లో మోసం జరగకుండా చేయడానికి ఎలక్షన్ కమిషన్ చేస్తున్న ఆలోచన ఇది:—

వోటింగ్ సందర్భంలో పోలింగ్ బూతువద్దకు వచ్చిన ప్రతివోటరుకు బాలెట్ కాగితం యివ్వడానికి ముందు వ్రేలుమీద కాని, అరచేతిమీద కాని చెరగని సిరా గుర్తు వేస్తారు.

వోటు వేయడానికి వచ్చిన ప్రతివోటరు వేళ్ళను చేతిని ముందుపరిశీలించి, ఆ తరువాతనే బాలెట్ కాగితం యిస్తారు.

ఇలాచేయడంవల్ల ఒక్కొక్కరు అనేకదఫాలు వోటు చేయకుండా నివారించడం సుసాధ్యమని తలంచబడుతున్నది.

డాక్టర్ సిద్దికి కనిపెట్టిన ఈ "సిరా" గుర్తు రబ్బరుతో ఎంత చెరిపినా చెరగదట. నీళ్ళతో ఎంత కడిగినా మాసిపోదట. నల్లని "మార్కు" మాత్రం కనిపిస్తూ వేవుంటుందిట. ఈ గుర్తు అనేక రోజులువుంటుందట కూడా.

ఈ "సిరా"ను అప్పుడే కొందరికి ఉపయోగించి, ప్రయోగాలు కూడా చేసిచూడడం జరుగుతున్నది

పూనా ఆనాది విద్యార్థి గృహ సావకులు శ్రీ విష్ణు గంగాధర కేట్కర్ 16 వ తేదీన పూనాలో కాలధర్మం నొందారు. గత రెండు సంవత్సరాల నుంచి ఆయన వ్యాధిగ్రస్తులుగా వున్నారు. వయస్సు 83 సంవత్సరాలు.

ఇండో-చైనా యుద్ధం:

నాచాంనుంచి ఫ్రెంచి సైనికుల నిర్గమనం

చైనా సరిహద్దు చేరువనున్న మరొక సైనిక స్థావరం

సైగన్, అక్టోబర్ 16—

ఇండో చైనా-చైనా సరిహద్దుకు దగరగావున్న నాచామ్‌ను ఖాళీచేశామని ఫ్రెంచి సైన్యం నేడు ప్రకటించింది

నాచాం ఇండో-చైనా-చైనా సరిహద్దుకు చేరువనున్న ఫ్రెంచి సైనికస్థావరాలలో ఒకటి

దీనితో ఫ్రెంచి సైన్యాలు గత నెలలో నాలుగు స్థావరాలను ఖాళీచేసినట్లు అవుతున్నది

కావోబాగ్, డాన్‌డాంగ్‌లకు మధ్య 60 మైళ్ల సరిహద్దు పొడుగునవున్న అన్ని స్థావరాలనుంచి ఫ్రెంచిసేనలు ఉపసంహరించుకొన్నట్లే అని ఒక ఫ్రెంచి సైనిక ప్రతినిధి నేడు అన్నాడు.

నాచామ్‌ను ఖాళీచెయ్యడానికి ముందు గాని, వెనుకగాని వియత్‌మిన్‌లతో అంత ఎన్నదగిన పోరు జరగలేదని కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

ఇజ్రాయల్ ప్రభుత్వం రాజీనామా

కొత్త మంత్రివర్గాన్ని నిర్మించవలసిందని తిరిగి బెన్‌గూరియన్‌కే పిలుపు

లండన్, అక్టోబర్ 16—

ఇజ్రాయల్ ప్రభుత్వం నేటిరాత్రి రాజీనామా ఇచ్చిందని జెరూసలెం రేడియో ప్రకటించిన ఒక వార్తవల్ల తెలుస్తున్నది.

ఈ ప్రభుత్వాన్ని ప్రధాని డేవిడ్ బెన్‌గూరియన్ 1949 మార్చిలో ఏర్పాటు చేశారు.

ఈ మంత్రివర్గం ముఖ్యంగా వామపక్షానికి చెందిన మపాయ్ పార్టీ, యునైటెడ్ రెలిజియస్ ఫ్రంట్ పార్టీల మిశ్రమ మంత్రివర్గం. ఇందులో ప్రోగ్రెసివ్, సెఫార్డ్ పార్టీల ప్రతినిధులు ఒక్కొక్కరు కూడా ఈ ప్రభుత్వంలో మంత్రులుగా ఉన్నారు

తన మంత్రివర్గం ఎందుకు రాజీనామా ఇవ్వవలసివచ్చిందో ప్రెసిడెంట్ వీజ్మన్‌కు బెన్‌గూరియన్ తెలియపరిచాడట. వెన్నవీరి ఉభయుల మధ్య ఒక గంటసేపు సమావేశం జరిగింది

ఆ తరువాత ప్రెసిడెంట్ వివిధ రాజకీయ పక్షాల నాయకులను కలుసుకున్నాడు.

పిమ్మట నూతన ప్రభుత్వాన్ని ఏర్పర్చవలసిందని ప్రెసిడెంట్ వీజ్మన్ మిస్టర్ బెన్‌గూరియన్‌నే కోరినట్టు జెరూసలెం రేడియో ప్రకటించింది.

వేసవి విరామం తరువాత నేడు సమావేశమవుతున్న ఇజ్రాయెల్ పార్లమెంటు ఈ సమావేశంలోనే డాకర్ బెన్‌గూరియన్ తన కొత్త మంత్రులపేర్లను

(మిగత 8 వ కాలంలో)

(7 వ కాలం తరువాయి)

సమర్పించగలడని చెప్పడానికి ఆధారం ఏమీలేదు

పార్లమెంటు రేపటి సమావేశం తన మంత్రివర్గం రాజీనామా కారణాలను ప్రధాని బెన్‌గూరియన్ వివరించగలడని అసెంబ్లీస్పీకర్ జెరూసలెం నుంచి గతరాత్రి ఒక ప్రకటన చేశాడు.

మిత్రమ మంత్రివర్గాన్ని మరింత విస్తృతం చెయ్యడానికి ప్రస్తుతం రాజీనామా చేసిన మంత్రివర్గంలోని "మత వరాల" ప్రతినిధులు అంగీకరించక పోవడమే ఈ రాజీనామాకు కారణమని అభిజ్ఞ వర్గాలనుంచి తెలుస్తున్నది.

ప్రభుత్వం రాజీనామా ఇచ్చివదన్న ప్రకటన వెలువడిన వెంటనే "టెల్ ఆవీవ్ నగరంలో విపరీత విపత్కర పరిస్థితి ఏర్పడినట్టు ప్రభుత్వం నిన్నరాత్రి ప్రకటించింది. సేనలు పరిశీలనకు పంపబడినవి.

వేంచేయండి.

అందమునకు
చందమునకు
సౌకర్యమునకు
ఆకర్షణకు



నవనాగరికతకు తగిన అనేక రకములు
ప్రదర్శింపబడి యున్నవి

చిల్లర టోకు వ్యాపారం చేయబడును.

ప్లానులు, బ్లూ ప్రింటులు

పురుషోత్తమరావు, ఇంజనీరు.

పొన్నూరు. గుంటూరుజిల్లా

ది తాడిపత్రి కో-ఆపరేటివు హౌస్‌బిల్డింగ్ సొసైటి లిమిటెడ్., నెం. డి. 541-

అనంతపురం జిల్లా.

టెండరు నోటీసు

పై సొసైటీవారు మెంబర్ల నివాసమునకు తాడిపత్రిలో, సంజీవనగరమందు నిర్మించుచున్న 89 ఇండ్లలో ప్రక్కతిము ఫి2. బి1. బి. మరియు సి. డిజైనుల ఇండ్లను దాదాపు రెండులక్షల రూపాయల అంచనా ఎస్టిమేటుగల 30 ఇండ్లు కట్టించుటకుగాను రిజిష్టర్డు కంట్రాక్టర్లవద్దనుండి సీల్డు టెండర్లు 15-11-50 తేదీ సాయంకాలము 4 గంటలవరకు తాడిపత్రిలో సొసైటీ ఆఫీసునందు తీసికొనబడును సొసైటీలో రు 25/-లు చెల్లించి కంట్రాక్టర్లు రిజిష్టరు చేయించుకొనవలయును టెండర్లకు సంబంధించిన యావత్తు వివరములు (Tender Documents Schedules, etc) రు 2/- చెల్లించి సొసైటి ఆఫీసునందు పొందవచ్చును పై డిజైనుల "బ్లూ" ప్రింట్లు (Blue Prints), డిజైను 1-8 రు 1-4-0 ప్రకారం ఆఫీసులో చెల్లించిన సప్లయి చేయబడును. పోస్టేజి ప్రత్యేకం

టెండర్లు దాఖలుచేయు కంట్రాక్టర్లు దావాపు ఎస్టిమేటు మొత్తం రెడులక్షల రూపాయలపై రు 100 కి రు 2½ చొప్పున రు 5000/-లు యీ సొసైటి కరెంటు అకౌంటులో తాడిపత్రి కో-ఆపరేటివు టౌన్‌బ్యాంకులో చెల్లించి సదరు చలాను టెండరునకు జతపరచవలయును

ఇండ్లుకట్టుట యం. డి. యస్. యస్. ను అనుసరించి వుండవలయును. సిమెంటు, ఇనుము సొసైటివారిచే సప్లయిచేయబడును

షెడ్యూలులో కనుపరచిన ప్రతి పూర్తిపనికి ఎదురుగ (against finished items of work) రేట్లు కంట్రాక్టర్లు తెలుపవలయును

16-11-50 తేదీ వుదయం 9 గంటలకు తాడిపత్రిలో సొసైటీ ఆఫీసులో టెండర్లు తెరువబడును

తాడిపత్రి 13-10-50 } (సం) ఎ. సి. అబ్దుల్‌ఖాదర్ సాహెబ్ ప్రెసిడెంటు.

తాడిపత్రి కో ఆపరేటివు హౌస్ బిల్డింగ్ సొసైటి లిమిటెడ్

ప్రకటన

మహారాజ రాజశ్రీ జిలా కోర్టు వకీలు ముత్తవల్లి వెంకటేశ్వర్లు పంతులుగారు.

వంగరాయి తాలూకా మద్దిపాటి గ్రామ కాపురస్థులు భారతుల రామమూర్తి మాకు యిచ్చిన యిన్‌స్ట్రక్షన్సు ప్రకారం మీకు తెలియజేయునది ఏమనగా:—

మీ 26-8-1950 తేదీన దర్శి లక్ష్మన్నారాయణ, అలవర్తి వెంకట సుబ్బయ్య మద్దినేని వీరయ్య, కారుమంచివీర రాఘవయ్య, కొల్లా భద్రయ్య, కంది మళ్ల భాగయ్య, గిర్నెపూడి యాసాకు వగయిరాలు భారతుల రామమూర్తిని పట్టుకొనిపోయి బెదిరించి అక్రమ జైదీగా చేసి వారియొక్క వంతకము లను తెల్ల కాగితములమీద పైపు కాగితములమీద ప్రింటింగు పేపర్లుమీద తీసుకొన్నారనియు అందులో ఒకటి వకాల్తు మీద ఒకదానిపైన ఓ. యస్. 150/50 నంబరున అన్నరు వ్రాసి దాఖలు చేసినట్లు తెల్పినదిఅని అట్టిపేపరు రామమూర్తిని బయిండు చేయజాలవు. సదరు విషయము అందరికి తెలియగలందులకు ప్రచురించమని యిన్‌స్ట్రక్షన్సు యిచ్చినారు గనుక ప్రచురణ నిమిత్తం పంపడమైనది

వకీలు

నర్సరావుపేట. 12-10-50

అంతర్జాతీయ ఇంజనీరింగ్ సమావేశాలు

ఇండియాలో జనవరి నెలలో జరపడానికి ఏర్పాట్లు

న్యూఢిల్లీ, అక్టోబరు 15—

వచ్చే జనవరిలో ఇండియాలో సమావేశం కానున్న నాలుగు అంతర్జాతీయ ఇంజనీరింగ్ సమావేశాలలోను దాదాపు 400 మంది విదేశీయ, దేశీయ ఇంజనీర్లు పాల్గొంటారని తెలియబడుతున్నది వీటిలో మూడు సమావేశాలు, జనవరి రెండవ వారంలో న్యూఢిల్లీలోను: నాలవ తేదీ జనవరి మొదటివారంలో బొంబాయిలోనూ జరుగుతుంది

అదే సమయంలో న్యూఢిల్లీలో ఇంటర్నేషనల్ ఇంజనీరింగ్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తారు

రెండు సమావేశాలకు పండిట్ నెహ్రూ, మిగిలిన సమావేశాలకు వర్క్సు మైన్సు శాఖామంత్రి శ్రీ ఎన్. గాడ్గిల్ ప్రారంభోత్సవం చేస్తారు.

ఖైదీచే మరొకఖైదీ హత్య

సికింద్రాబాద్, అక్టోబర్ 14—

సికింద్రాబాద్ సెంట్రల్ జెయిలులో విచారించబడవలసివున్న ఒక ఖైదీని ఆదేస్థితిలోనున్న మరొకఖైదీ హత్యచేసినట్టు తెలుస్తున్నది

మంచినీటి విషయమై తగాయిదా వచ్చిందనీ అంతట కె. ఎం. రహీంఖాన్ అనే ఖైదీ మరొ కవిని కొట్టగా, అతడు మరణించినాడని తెలుసున్నది.

ఆంధ్రప్రభ

అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక

1950 అక్టోబరు 17, మంగళవారం

వేక్ దీవి చర్చలు

కొండ మహమ్మద్‌వద్దకు వెళ్లనపోతే, మహమ్మదే కొండవద్దకు వెళ్లాలట జనరల్ మెకార్థర్‌తో మంతనాల నిమిత్తం ప్రెసిడెంట్ ట్రూమన్ వేక్ దీవికి వెళ్లిరావడం ఈ సూత్రాన్ని అనుసరించే కావచ్చు

పోయిన పదమూడేండ్లలో మెకార్థర్ స్వదేశానికి ఒక్కసారైనా వెళ్లలేదట. ఈసారి వెడితే, ప్రెసిడెంట్‌గానే వెళ్లాలని ఆయన కొక కోర్కె వున్నదేమో కూడా: కిందటిసారి ప్రెసిడెంట్ పదవికి ఎన్నికలు జరిగినప్పుడు రిపబ్లికన్ పార్టీకి అభ్యర్థి కావడానికి ఆయన గట్టి ప్రయత్నమే చేశాడు. అయితే, అది ఫలించలేదు.

ఇట్టి దేదో తప్ప మంతనాల నిమిత్తం మెకార్థర్ వాషింగ్టన్‌కు స్వయంగా వెళ్ళి రాకపోవడానికి వేరొక కారణం కనబడదు కొరియా రంగంనుంచి ఇంతలో కదలడానికి వీలులేనందునే వాషింగ్టన్‌కు ఆయన వెళ్ళలేదనుకోడానికి, వేక్ దీవివరకు వెళ్ళనే వెళ్ళాడు. ఇందువల్ల కొరియా రంగాన్ని విడిచివెళ్ళడం జరగనే జరిగింది. అయినప్పుడు మరొక రెండు, మూడు రోజులు గైర్‌హాజరు కావడంవల్ల కొంప మునిగిపోయేది కాదు గదా?

ఏమైనా అమెరికా ప్రెసిడెంట్ అమెరికన్ సేనానిని కలుసుకొనడం నిమిత్తం స్వదేశతీరాలను దాటి వెళ్ళడం, ఇదే మొదటిసారి అనుకుంటాము. అయితే, పూర్తిగా బెట్టు చెడరాదని కాబోలు, కొండవద్దకే వెళ్ళక, దాన్ని కొంతదూరం ఎదురు రప్పించడం జరిగింది.

ఈ విషయమై ఇక్కడింత విపులంగా ప్రస్తావించడానికి ప్రధాన కారణ మొకటి లేకపోలేదు. ఈనాడు మిత్రరాజ్యసమితి సర్వసేనానిగా చెల్లుబడి అవుతున్నా, మెకార్థర్ ఇంకా అమెరికన్ ప్రభుత్వ సేవలోనే వున్నాడు జపాన్‌లోని అమెరికన్ ఆక్రమణ సేనలకు నేటికీ ఆయనే సర్వాధిపతి. అమెరికా తరపున నేటికీ ఆయన జపాన్ పరిపాలనకు బాధ్యత వహిస్తున్నాడు. ఇందువల్ల కొరియా రంగంలో మిత్రరాజ్యసమితి సేనలకు సర్వాధిపత్యాన్ని వహిస్తున్నా, మెకార్థర్ అమెరికన్ ప్రభుత్వం కొలువులో వున్నట్టే పరిగణించాలి

అమెరికన్ ప్రభుత్వానికి జనరల్ మెకార్థర్ ఈనాటికీ తాబేదారు కాగా, మార్షల్ స్టాలిన్ ఒక స్వతంత్ర దేశానికి ప్రధాని. ప్రపంచాన్ని ప్రస్తుతం కలవరపెడుతున్న వివాదగ్రస్త విషయా లన్నింటిని గురించి చర్చించడంనిమిత్తం తాను, అమెరికా ప్రెసిడెంట్ కలుసుకోవడం క్షేమం కాగలదని ఆయన సూచించాడు.

ఈ చర్చ నిమిత్తం అమెరికా ప్రెసిడెంట్ తనవద్దకు రావాలని మార్షల్ స్టాలిన్ అనలేదు యూరప్‌లో ఎక్కడైనా తాము సమావేశం కావచ్చు నన్నాడు. అయినా, ప్రెసిడెంట్ ట్రూమన్ మాత్రం తనతో స్టాలిన్ సమావేశాన్ని కోరితే, అది వాషింగ్టన్‌లోనే జరిగి తీరాలన్నాడు. తమ తాబేదారును ఖాతరు చేసినపాటిగానైనా, ఒక స్వతంత్ర దేశపు ప్రధానిని అమెరికా ప్రెసిడెంట్ ఖాతరు చెయ్యలేదనే కదా, దీని తాత్పర్యం:

అయితే, స్టాలిన్‌ను కలుసుకొనటంవల్ల కలిగితే ప్రపంచ యుద్ధ ప్రమాదమే కలుగుతుంది తప్ప, మిస్టర్ ట్రూమన్ ప్రెసిడెంట్ గిరికి వచ్చే ముప్పేమీ లేదు ఇక మెకార్థర్‌తో పేచీవస్తే ప్రతిపక్షం (రిపబ్లికన్ పార్టీ)తోనే కాక, స్వపక్షం (డెమొక్రాటిక్ పార్టీ)తోనే చిక్కులు రావచ్చు స్వపక్షీయుడై వుండికూడా రక్షణశాఖ మంత్రి లూయీ జాన్సన్ మెకార్థర్ వైపుకు మొగ్గు చూపుతున్నాడని, ఈ ఎధ్యనే ఆయన రాజీనామాను పుచ్చుకోవలసి వచ్చింది. ఇక ప్రతిపక్షంవారు మెకార్థర్‌ను వీరాధి వీరుడని శూరాతిశూరుడని ప్రశంసిస్తున్నారు. ఆయనను సమర్థించకపోవడం పిరికితనంతో కాగలదని ప్రచారం చేస్తున్నారు తక్కిన విషయాలన్నింటిలో ఎన్ని విభేదాలున్నా, విదేశాంగ విధానంలో మాత్రం ప్రభుత్వం, ప్రతిపక్షం కొన్నేళ్లుగా సమష్టి విధానాన్ని అనుసరిస్తున్నది. ఈమధ్య దీనికి విఘాతం కలిగింది. పైగా, నవంబరులో కాంగ్రెస్‌కు ముఖ్యమైన ఎన్నికలు జరగబోతున్నవి. మెకార్థర్‌తో మతభేదాలను వెంటనే తొలగించుకొనకపోతే, ఆయనను కాదని ప్రభుత్వం రష్యాకు దోసి లొగ్గుతున్నదని గగ్గోలుపెట్టి రిపబ్లికనులకు ఎన్నికలో విజయాన్ని పొందవచ్చు. ఇట్టి పెక్కు కారణాలను పురస్కరించుకునే స్టాలిన్‌తో సమావేశానికి యూరప్ ప్రయాణానికి నిరాకరించని ప్రెసిడెంట్ ట్రూమన్ వేక్ దీవికి వెళ్ళివచ్చాడు.

వేక్‌దీవి సమావేశం పట్టుమని నూరు నిమిషాలైనా, జరిగిందో లేదో: సమావేశానంతరం ప్రెసిడెంట్ ట్రూమన్ చేసిన ప్రకటనలో కొరియా పునర్నిర్మాణాన్ని గురించి, జపానుతో శాంతిసంధిని గురించి, పసిఫిక్‌లో శాంతి, భద్రతల రక్షణను గురించి తామిద్దరిమధ్య చర్చ జరిగినట్లు, అన్ని విషయాలపై పరిపూర్ణమైన ఏకాభిప్రాయం వ్యక్తమైనట్లు పేర్కొనబడింది.

ప్రెసిడెంట్ సూచించిన మూడు విషయాలలో మొదటి రెండింటిని గురించి చర్చ జరపడం నిమిత్తం పెద్ద ప్రయాణాన్ని చేసి రావలసిన అగత్యమే లేదు. కాగా, మూడవ విషయమై— పసిఫిక్‌లో శాంతి భద్రతల రక్షణ విషయమై—ఏమి నిర్ణయాలకు వచ్చినారనేదే లోకం తెలుసుకొనగోరే సంగతి.

పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించరాదని, చైనా నడిగడ్డపై ఏనాటికైనా దండయాత్రకు ఫార్మోజాను స్థావరంగా నిలుపుకోవాలని, రష్యాతో అమీ, తుమీ ఆసియాలోనే తేల్చుకోవాలని మెకార్థర్‌కు కొన్ని స్థిర విశ్వాసా లున్నాయి. ఈ విశ్వాసాల ప్రేరేపణతోనే ఆయన ఫార్మోజా అమెరికన్ స్థావరం కావాలని ఆమధ్య ఒక సందేశమిచ్చి ప్రెసిడెంట్ ట్రూమన్‌నే పబ్లిక్‌గా ఏవాట్లుతిన్నాడు. ఈ సంఘటన తర్వాతనైనా, మెకార్థర్ వైఖరిలో అంతగా మార్పు వచ్చినట్టు లేదు ఇప్పుడిక ఉభయుల మధ్య పరిపూర్ణమైన ఏకాభిప్రాయం వెల్లివిరిసిందంటే, మెకార్థర్ దారికి ట్రూమన్ వచ్చాడా, లేక ట్రూమన్ దారికి మెకార్థర్ వచ్చాడా? ఈ విషయం ట్రూమన్ ప్రకటనద్వారా స్పష్టం కావడమేలేదు.

కమ్యూనిజం నుంచి విముక్తి!



దక్షిణ కొరియా రక్షణార్థం మిత్రరాజ్యసమితి యాజమాన్యాన జరిగిన యుద్ధంలో దాని రాజధాని అయిన సోల్‌లోనే 30 వేల మంది పౌరులు చంపబడినట్టు వార్త వచ్చింది. ("శంకర్స్ వీక్లీ" సౌజన్యంతో)

చైనా యువకుల సమస్యలు

ఆగ్నేయాసియాకు కనువిప్పుకావాలని హెచ్చరిక

మద్రాసు, అక్టోబర్ 10—

చైనా దేశంలోని యువకులకు పట్టిన దుర్గతి ఇతర ఆగ్నేయ ఆసియాదేశాల యువకులకు పట్టకూడదని కోరేపక్షంలో వారు ఆ పరిస్థితులకు మూలకారణ మైనవాటిని కూకటివ్రేళ్లతో పెరికివేయడానికి ప్రయత్నించాలికాని, తాత్కాలికమైన సర్దుబాట్లతో సమాధానపడకూడదని వై. ఎం. సి. ఏ. ఆగ్నేయాసియా సంఘ కార్యదర్శి డాక్టర్ ఎస్. సి. లెయాంగ్ నిన్న సాయంకాలం వై. ఎం. సి. ఏ. భవనంలో జరిగిన బహిరంగ సభలో హెచ్చరించాడు. డాక్టర్ లెయాంగ్ "ఆగ్నేయాసియా యువకులు" అనే విషయంపై ప్రసంగించాడు.

జస్టిస్ ఎ. ఎస్. పి. అయ్యర్ అధ్యక్షత వహించారు.

డాక్టర్ లెయాంగ్ తన ప్రసంగంలో చైనా యువకుల పరిస్థితిని గురించి క్రింది విధంగా అన్నాడు —

"చైనాలో మూడు రకాల యువకులున్నారు. గ్రామ సీమలలోని యువకులు పేదలు పెక్కుమంది రైతుబిడ్డలు కొన్ని సంవత్సరాలుగా చైనా-జపాను యుద్ధం, అంతర్యుద్ధం ఆ తర్వాత ఏర్పడిన పరిస్థితులు మున్నగు కారణాలవల్ల వారి భూములు పెద్ద జమీందార్లకు పద్దీవ్యాపారులకు, దొంగలకు సంక్రమించాయి: చైనా ప్రజలు కర్మ సిద్ధాంతాన్ని ఒకప్పుడు నమ్మినవారు కనుక ఈ జన్మలో కాక పోయినా వచ్చే జన్మలో నన్న సుఖపడుతామనుకొనే వారు కాగా కర్షకుల విష్కరియసల సంఘ సేవకులు కార్యకర్తలు ఎంత ప్రయత్నించినా మంచి పరిస్థితులు రాకపోయాయి ఈ పరిస్థితులు కమ్యూనిజం ప్రచారానికి వ్యాప్తికి దోహద మిచ్చాయి

"రెండవ రకం యువకులు కార్మికులు. వీరు తరచు నగరంలో వుండేవారు. కిశీలు లేనందున మామూలు కాయకష్టంచేస్తూ అవినీతికిపాల్పడుతూ జీవయాత్ర కొనసాగిస్తున్నారు

"మూడోరకం యువకులు మధ్య తరగతివారు వారికి అన్ని సౌకర్యాలు కలవు కాని యుద్ధాలవల్ల విద్యా స్థాయిపడి పోయింది ఒకటి చదువుకొని మరొక వుద్యోగానికి వెళ్లడంవల్ల, వాంఛానుగుణంగా ఉద్యోగాలు దొరకనందునవారు కూడా సుఖంగా లేరు మధ్యతరగతి వారిలో పెక్కుమంది కమ్యూనిజాన్ని నమ్ముతున్నారు జంగ్‌కైషేక్ ప్రభుత్వం తన అభివృద్ధి నిరోధక చర్యలతో కమ్యూనిజం వ్యాప్తికి దోహద మిచ్చిందని వారంటున్నారు.

"ప్రపంచంలో నేను రెండు రాజకీయ శిబిరాలు నెలకొన్నవి సచ్చరిత్ర, శీలం కలవారు వై. ఎం. సి. ఏ. వంటి సంస్థలు తయారుచేయాలి శాంతి స్థాపన లక్ష్యం లేకపోతే, ఆదర్శనుద్ది లేకపోతే మంచి సభ్యులున్న సంస్థ చెడ్డదికాగలదు లక్ష్యశుద్ధివుంటే మంచి వ్యక్తులు లేకపోయినా సంస్థ మంచిది కాగలదు.

భారతీయ యువకుల పరిస్థితి

సిదప అధ్యక్షుడు శ్రీ ఎ. ఎస్. పి. అయ్యర్ ప్రసంగిస్తూ చైనా, ఇండియాలు రెండు మాత్రమే దారిద్ర్యభార ననుభవిస్తున్న పెద్ద దేశాలని ఇంగ్లండులో దారిద్ర్యం వున్నప్పటికి, అది మన దేశంలోని మధ్యతరగతి ప్రజల స్థాయివంటిదని వాగరిక దేశంలో వాక్స్వాతంత్ర్యం వుండాలని మీద తనంపుండరాదని గొప్ప దేశంలో పుట్టిన ప్రతి యువకుడు శారీరకంగాను, మానసికంగాను, ఆర్థికంగాను కనీసపు స్థాయిని అందుకోవాలని చైనాను గురించి ఉపన్యాసకుడు చెప్పినదంతా ఇండియాకు కూడా వర్తించగలదని, ఇండియా చైనాల ఇతోధిక సహకారం నెలకొనే అవకాశాన్ని ఎదురు చూస్తున్నానని అన్నాడు

శ్రీ రత్నస్వామి ధన్యవాదాలతో సభ సమాప్తమైంది.

తైపే, అక్టోబర్ 15—

ఫార్మోజానుంచి ఉత్తరువులు పొందుతున్న చైనీస్ నేషనలిస్టు గెరిల్లాలు దక్షిణ చైనాలోని క్వాంగ్‌టుంగ్ రాష్ట్రంలో కమ్యూనిస్టు సేనలను ఇంకా ముప్పుతిప్పలు పెడుతున్నారని నేషనలిస్టు సేనాని జనరల్ చింగ్ నాన్‌ఫీ నేడిక్కడ తెలియజేశాడు

చైనా నడిగడ్డనుంచి ఇటీవలనే హాంగ్‌కాంగ్ ద్వారా తిరిగివచ్చిన ఈ సేనాని అక్కడ గెరిల్లాలు కమ్యూనిస్టు రోడ్డు రైలు రవాణా మార్గాలపై ఎడతెగకుండా దాడులను కొనసాగిస్తున్నారని వివరించాడు కూడా

కమ్యూనిస్టు గూఢచారులని అనుమానించబడిన మువ్వురు వ్యక్తులను నేషనలిస్టు చైనా తుపాకి దళం కాల్చి వేసిందనీ వారిలో ఒక ఉపాధ్యాయుడు కూడా వున్నాడనీ నేడిక్కడ తెలుస్తున్నది

మరొక ఎనిమిదిగురు కమ్యూనిస్టులుగా అనుమానించబడిన వ్యక్తులకు ఒకటి మొదలు 15 సంవత్సరాల వరకు జైలు శిక్షలు విధించబడ్డాయికూడా

కాశీ, అక్టోబరు 15—

బల్లియాజిల్లాలోని రావూరుగ్రామంలో మొన్న 12 వ తేదీని సుమారు 50 మంది బందిపోటు దొంగలు ఒక జమీందారు ఇంటిని ముట్టడించి రు 80 వేల రొక్కం మరి రు 40 వేల నగలు దొంగిలించుకుపోయారు ఆ గ్రామస్థులు ఆ దొంగలను తరముగా జరిగిన పోరాటంలో సుమారు ఒక 80 మందివరకు గాయపడ్డారని, ఒకదొంగ కొంత సొత్తుతో సహా పట్టుబడ్డాడని తెలుస్తున్నది.

"ప్రకృతి వైద్యమే సర్వోత్కృష్టమైనది"

అఖిలభారత ప్రకృతి వైద్యులసభలో టాండన్ ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబర్ 14—

కాంగ్రెస్ అధ్యక్షుడు బాబూ పురుషోత్తమదాస్ టాండన్ అఖిలభారత ప్రకృతి వైద్యుల మహాసభలో ఉపన్యసిస్తూ, రోగనివారణకు ప్రకృతి వైద్యమే సర్వోత్కృష్టమైనదని, దానిని అనుసరించవలసిందని ప్రజలందరకు విజ్ఞప్తి చేశాడు.

సక్రమంగా జీవించడంవల్ల పెక్కు రోగాలు రాకుండా చేసుకోవచ్చునని, ఇంకా అనేక రోగాలను నివారించవచ్చుననికూడా బాబూటాండన్ అన్నాడు.

రోగం వచ్చినప్పుడు మందు వేసుకోకుండా వుంటే త్వరలోనే ప్రకృతిసిద్ధంగా రోగనివారణ జరుగగలదని ఇది తన స్వానుభవమని బాబూ టాండన్ అన్నాడు.

ప్రజలకు టీకాలు వెయ్యడాన్ని, ఇంజక్షన్లు ఇవ్వడాన్ని బాబూటాండన్ తీవ్రంగా నిరసించాడు గాంధీ స్మారకనిధికి వసూలు చేసిన డబ్బును ప్రకృతి వైద్యప్రచారానికి ఉపయోగించడం మంచిదని ఆయన సూచించాడు.

ఈ సభకు వైస్సరాజ కృష్ణంరాజుగారు అధ్యక్షత వహించారు

ఈ సభలో ప్రకృతి వైద్యాన్నిగురించిప్రచారం చెయ్యడానికి తోడ్పడవలసిందని, ప్రకృతి వైద్య విశ్వవిద్యాలయాన్ని స్థాపించవలసిందని వనస్పతిని నిషేధించవలసిందని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించబడింది.

శరణార్థుల సముద్ధరణ

త్వరలో తగుచర్యలు గైకొనాలని శ్రీ టాండన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 15—

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ గౌరవార్థం అఖిలభారత శరణార్థి సంఘం వారు ఏర్పాటుచేసిన స్వాగతసభలో ఆయన ప్రసంగిస్తూ, శరణార్థుల పునరుద్ధరణ శీఘ్రంగా జరిగిపోవాలని పునరుద్ఘాటించాడు ఆయన ఇంకా క్రింది విధంగా అన్నాడు

"ఈ సమస్య చాలా క్లిష్టమైనది. దానిని పరిష్కరించడం ఒక ప్రభుత్వానికి మాత్రమే సాధ్యమయ్యే పనికాదు, ప్రజలు—ముఖ్యంగా శరణార్థులు కానివారు ఇందుకు విరివిగా విరాళాలిచ్చి తోడ్పడాలి దేశంలోకల రాజకీయ పరిణామాల మూలంగానే శరణార్థుల సమస్య పుట్టన్నమయిందనీ, కనక దానిని పరిష్కరించే బాధ్యత ప్రభుత్వానిదేననీ చెప్పి ఆ విషయాన్ని ప్రభుత్వం చేత వొప్పించగలిగినందుకు హర్షిస్తున్నాను.

"నాసిక్ కాంగ్రెస్‌లో శరణార్థులను గురించి చెయ్యబడ్డ తీర్మానంలో ఈ విషయం ఇంకా స్పష్టంగా వున్నది, అనేకమంది శరణార్థులు ఇంతవరకు తెరువులేకుండా యాతనలు పడుతున్నారని ఆ తీర్మానం పేర్కొంటున్నది శరణార్థుల ఆస్తిపాస్తుల సమస్య కూడా తక్షణం పరిష్కారం కావాలని పేర్కొనబడింది ప్రభుత్వం ఈ విషయంలో వెంటనే చర్య తీసుకోవాలి"

పాకిస్తాన్ పంజాబ్‌లో రెండు దిన పత్రికల ప్రచురణపై నిషేధం

లాహోర్, అక్టోబర్ 15—

జమాతే ఇస్లాంపార్టీకి సంబంధించిన క్వాసిక్ టస్‌నీమ్ అనే రెండు దిన పత్రికలను పిన్న పాకిస్తాన్ పంజాబ్ ప్రభుత్వం నిషేధించింది. అవి రెండూ ఒక సంవత్సరం వరకు ఇక ప్రకటించబడగూడదు

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా వ్యాసాలను ప్రకటించడమే క్వాసిద్ పత్రిక నిషేధించబడడానికి కారణమట

క్వాసిద్, టస్‌నీమ్ పత్రికలు రెండూ నిజానికి ఒకే పత్రికఅట ఒకే పత్రికకు అవి రెండు పేర్లట ఒక పేరుగల దానిమీద చర్య జరపబడితే రెండో పేరుతో ఆ పత్రికే ప్రకటించబడడానికి వీలుగా రెండు డిక్లరేషనులను ఆ పత్రికాధిపతులు పెట్టుకొని వున్నారట

ఒక పత్రికా ప్రచురణను నిషేధిస్తే అది రెండవ పేరుతో ప్రచురించబడుతుంది కాబట్టి, రెంటినీ బహిష్కరించవలసి వచ్చిందని ఒక ఉన్నతాధికారి వెల్లడించాడు.

అక్టోబరు 1, 22 తేదీలలో చింద్వారా (మధ్య ప్రదేశ్) లో జరిగే శరణార్థుల సమావేశానికి డాక్టర్ చొయిత్‌రాం గిద్వాని అధ్యక్షత వహిస్తాడు

లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం

పదిమంది సభ్యులు మాత్రమే హాజరు

మద్రాసు, అక్టోబర్ 16—

నేటి ఉదయం లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం ప్రారంభమైనప్పుడు చాలా తక్కువమంది సభ్యులు సభకు హాజరుకావడంతో 'కోరం' కావాలంటే ఎంతమంది సభ్యులు వుండాలనే ప్రశ్న ఉత్పత్తి అయింది.

చైర్మెన్ వచ్చునప్పటికి పదిమందికంటె తక్కువగాను అయిదుగురుకంటె ఎక్కువమంది సభ్యులు సభలో వున్నారు.

'కోరంబెలు' కొట్టడంతోనే ఇద్దరు మంత్రులు శ్రీ పెరుమాళ్‌సామి రెడ్డి మిస్టర్ రోషీ విక్టోరియా, అసెంబ్లీనుంచి హడావిడిగా సభలోనికి వచ్చారు చైర్మెన్‌తోసహా పదిమంది సభ్యులు సభలో వున్నారు "కోరం పరిపోయింది"

మద్రాసు పశువైద్య కళాశాల

కౌన్సిల్‌లో ప్రస్తావన

మద్రాసు, అక్టోబర్ 16—

ప్రాంతీయ ప్రాతిపదిక, కుల ప్రాతిపదికపై పశువైద్య కళాశాలలో విద్యార్థులకు సీట్లు కేటాయించబడినవని శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారి ప్రశ్నకు ఆహార శాఖామంత్రి నేటి కౌన్సిల్ సమావేశంలో సమాధానం చెప్పారు.

ఇతర కాలేజీల విషయంలో రాష్ట్రాన్ని అయిదు భాగాలుగా విభజించి, ఈ విషయంలో రెండు మూడు ప్రాంతాలుగా మాత్రమే భాగించడానికికారణంఏమిటిఅని అదేసభ్యుడు ప్రశ్నించగా ఈ దఫా సెలక్షన్ నాటికి అలా చేయడానికి ప్రయత్నం జరుగుతుందన్నాడు.

పశుగణాభివృద్ధి

ప్రతి జిల్లాలోనూ పశుగణాభి వృద్ధి కేంద్రాన్ని ఏర్పాటుచేయాలనే యోచన ప్రభుత్వం విరమించలేదని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఎ. బి. శెట్టి శ్రీ సూర్యనారాయణరావుగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ఇప్పటికి అయిదుకేంద్రాలు పని చేస్తున్నవని మరి రెండు త్వరలో ప్రారంభించబడగలవని వివరించాడు. కర్నూలు జిల్లాలో కూడా ఒకటి త్వరలో ప్రారంభించబడుతుం దన్నారు.

మేలురకం పశుగణాభివృద్ధికి కృత్రిమ విధానాలద్వారా సంతానోత్పత్తిప్రయోగాలు గుంటూరు, కోయంబత్తూరు కళాశాలలోకూడా చేయబడుతున్నవన్నారు.

భూములకు బదులు రొక్కం

రాజకీయ బాధితులకు యివ్వాలని అసెంబ్లీలో శ్రీ కాశేశ్వరరావుగారి సూచన

మద్రాసు, అక్టోబర్ 13—

రాజకీయ బాధితులకు భూములు యివ్వడంలో చాలా చిక్కులు వస్తున్నందున నగదు రూపంలో సహాయం చేసే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తుందా? అని నేటి అసెంబ్లి సమావేశంలో శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావుగారు ప్రశ్నించారు.

ప్రభుత్వానికి అట్టి ఉద్దేశం లేదని మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు సమాధానమిచ్చారు.

శ్రీ కె. ఆర్. కరంత్ రాజకీయ బాధితులకు భూములు యిచ్చేముందు రాష్ట్రం పట్ల కాని, దేశంపట్ల కాని భక్తి విశ్వాసాలు కలిగివుండాలని కాక కాంగ్రెస్ ఎడ ఎల్లప్పుడు నిరంతరం గౌరవాభిమానాలు వుండివుండాలనె షరతు పెడుతున్నారట నిజమేనా?

మంత్రి: సమాధానానికి వ్యవధి కావాలి

మలయాలో రైల్వేలపై విప్లవకారుల ముట్టడులు

సింగపూర్, అక్టోబర్ 14—

మలయాలోని రైల్వేలపై విప్లవకారుల ముట్టడులు ఈసంవత్సరం హెచ్చినవని నిన్న సుధ్యాహ్నం మెంటాకా, జెమూస్‌ల మధ్యవిప్లవకారులు పట్టాలు తొలగించడం మూలంగా ఒక రైలు పట్టాలు తొలగిందనీ అయితే ఎవరు నష్టం చెందలేదని మలయాలోని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియావిలేకరి వ్రాస్తున్నారు.

చెణుకులు

"చాలా జిల్లాలో రాజకీయబాధితులకు భూములు స్వాధీనం కానందున రొక్కం ఇచ్చే మరొక ప్రత్యామ్నాయ ప్రణాళికను ప్రభుత్వం వారు ఆలోచిస్తారా?

—శ్రీ అయ్యదేవర కాశేశ్వరరావుగారు.

భూదాన గోదాన సువర్ణదానాలు మూడూ వుంటే ముచ్చటగా వుంటుంది?

★

"కాంగ్రెస్‌పట్ల భక్తి విశ్వాసాలతో వున్నంతకాలమే రాజకీయ బాధితులకు భూమి వుంటుందన్న షరతు ఏమైనా వుందా?"

—శ్రీ కరంత్‌గారి ప్రశ్న.

షరతులు పెడితే దానఫలం దక్కుతుందండీ?

★

'మామాలు ధూమ్రామిగా మారిన మాజీ కాశ్మీర్ మహారాజా'

—ఒక శీర్షిక.

మహారాజా: వలాయన్తే మళ్ళానాంతు కాగలరు?

"గుడివాడలో ఏనుగుల దాణాకు ఉపయోగించే బియ్యం సప్లయి"

—ఒక శీర్షిక.

బియ్యంతోబాటు ఏనుగులు కూడా సప్లై కావచ్చునేమో?

★

"పంజాబ్ ఎసెంబ్లీసభ్యులు ఇరువురు బాగ్బాదం చేసి చేసి చివరకు లాబీలో ముష్టియుద్ధానికి దిగారు"

—ఒక వార్త.

మాటలకంటె చేతలు ప్రధానమని ప్రత్యక్షంగా రుజువుచేసి చూపించారన్నమాట:

"మంత్రిగారి ఉత్సవానికి ఆటంకం కలిగించినట్లేని నేరానికి గోవాడ మునసబు బర్తరఫ్"

—ఒక శీర్షిక

మంత్రికి అడ్డుకగలడం రాబ్బు మెచ్చు అంటే అడ్డం తియ్యమనడం కదూ?

★

ఈ రాష్ట్రం ఎంతకాలంలో ఆహారస్వయం సమృద్ధిని పొందుతుందో చెప్పగలరా?"—అసెంబ్లీలో శ్రీ రాఘవమీనన్‌గారి ప్రశ్న.

"ప్రస్తుతం చెప్పేటందుకు వీలులేదు"

—ఆహారమంత్రి జవాబు

ఐతే, 1951 సంవత్సరాంతానికి ఇండియా స్వయంసమృద్ధంగా వుండాలన్న పండితజీ ప్లాను ఎక్కడికి అన్నమాటేనా?

★

"గురకపెట్టడంలో ప్రపంచంలోకెల్లా అమెరికాదే అగ్రతాంబూలం"

—ఒక వార్త.

కుంభకర్ణుణ్ణి కుందేలుగా కొలుస్తారేమో.

★

"స్వతంత్రభారతం సాధించిన విషయం వ్యక్తం కాదు"

—ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్.

కావచ్చు, కాని, సాధించవలసింది ఇంకే లేదనుకునేవారిమాట?

★

"మిత్రరాజ్యసమితి సభ్యులు నిర్దయరి ప్రభుత్వం తిరస్కృతి."

—ఒక వార్త

ఏకు మేకు అవడం అంటే ఇలాంటిదేనేమో.

★

"బొంబాయి గడ్డం మిల్లు కార్మికుల సమ్మె విరమణ".

—ఒక శీర్షిక.

"స్వస్తిః ప్రజాభ్యః పరిపాలయన్తాం, లోకాః సమస్తాః సుఖినో భవన్తు"

★

"మెక్‌ఆర్థర్‌తో మంతనాలు ముగించి ట్రూమన్ అమెరికాకు తిరుగు ప్రయాణం"

—ఒక శీర్షిక.

వలు పెదిపెసు మించినప్పుడు పెదిమె పిల్లకు లొంగక తప్పుతుందా?

★

"మోటదక గ్రామంలో దొంగపోరా తయారవుతున్నమాట వాస్తవమెననీ, అది తాగడానికి పోలీసులు తరచు అక్కడకు వస్తూవుంటారనీ, గ్రామస్థులంతా ఏకగ్రీవంగా చెబుతారు

—శ్రీ వేముల కూర్మయ్య

హాలాహలాన్ని తాగి ఎరమేశ్వరుడు ప్రపంచాన్నుద్ధరించినట్టు నిషేధింపబడిన సారాను తుడిచిపెట్టి లోకసంగ్రహం చేదామనుకొన్నారేమో

★

"కొత్త వర్కింగ్ కమిటీలో పండిట్ నెహ్రూ వుంటాడు."

—నేటి వార్త.

లేకపోతే, నవ్వులేని వవ్వుత్నం కాదూ?

రాకడ. పోకడ

మద్రాసు అక్టోబర్ 16—

ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజా నేటి ఉదయం తిరుచ్చినుంచి తిరిగి వచ్చారు.

మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు నేటి ఉదయం కడపనుంచి తిరిగి వచ్చారు

* * *

మంత్రి శ్రీ సీతారామ రెడ్డిగారు 18 వ తేదీకి బెంగుళూరు వెళతారు 24 వ తేదీకి మద్రాసు వస్తారు

హైదరాబాద్ లేఖ
సర్దార్ పటేల్ గరడి

హైదరాబాద్ ప్రభుత్వాన్ని బలపరచడానికి, సుస్థిర పద్ధతులమీద నడపడానికి లోగడ అనేక మాసాలుగా చేయబడుతున్న ప్రయత్నా లన్నిటికంటె సర్దార్ పటేల్ తన ఐదు రోజుల పర్యటనలోను ఎక్కువ చేశాడని చెప్పవచ్చు. ఎంతో శ్రద్ధ, ఎన్నో ఎంపకరణలు ఎంతో కాలంగా చెయ్యలేని ఎన్నో ఈ ఐదు రోజులలోను ఆయన నిర్వహించారు.

ఇంతకు పూర్వం మాసాల క్రితం ఒకసారి సర్దార్ పటేల్ హైదరాబాదుకు వచ్చారు. అప్పుడు ఆయన వచ్చింది మిలిటరీ గవర్నర్ ఏలుబడిలో క్రింద హైదరాబాద్ ప్రభుత్వం ఎలా నడుస్తున్నదో చూడడానికి మాత్రం. పోలీసుచర్య అయిపోయిన రోజులవి. భారత ప్రముఖ నాయకుడు సర్దార్ జీకి ఉద్రిక్తమైన స్వాగతం ఇయ్యబడింది నాడు. హైదరాబాద్ కాంగ్రెసులో అంతర్విభేదాలు రాష్ట్ర స్థాయిలో వున్న సమయ మది. హైదరాబాద్ మంత్రివర్గంలో కాంగ్రెస్ వారి చేరిక అప్పటికి ఒక ఆదర్శమాత్రంగా వున్న విషయమే గాని త్వరలో సాధ్యమయ్యే వాస్తవికంగా వుండివుండ లేదు.

ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారివున్నాయి. నేడు సర్దార్ పటేల్ వచ్చింది మిలిటరీ గవర్నర్ ప్రభుత్వం గల హైదరాబాద్ సంస్థానంలోకి కాదు. కాంగ్రెస్ మంత్రులు గల ఒక మాదిరి ప్రజా ప్రభుత్వం గల హైదరాబాద్ లోకి. అయితే-స్థానిక కాంగ్రెస్ వర్కర్ల సభలో మాట్లాడుతూ ఆయన వెల్లడించినట్లు ఇరవై మాసాల నాడు వుండిన ఉత్సాహం ఈ నాడు కనబడలేదు. ప్రభుత్వాన్ని అనేక ఇతర సమస్యలు ఎదుర్కొంటున్నాయి. మంత్రివర్గంలో అభిప్రాయభేదాలు పొసగడంలేదని పుకారుగా వుంది. ఇంకా ఏవో, ఏవో సమస్యలు క్లిష్టపరిస్థితులు. ఊహాగానాలు విరుద్ధ్యాహం, విస్త్రీకమాత్రమే హైదరాబాదులో నే దాయకతకు కానవచ్చాయి.

స్టేట్ కాంగ్రెస్ కు హెచ్చరిక

వీటానికి వీటన్నింటిని సర్దార్ పటేల్ క్షణంలో తేల్చివేశారు. హైదరాబాద్ లోవున్న ఒకే ఒక రాజకీయపక్షం సమైక్యంగాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్వహణ బాధ్యతను స్వీకరించదగు స్తోమత దానికిలేదని కచ్చితంగా సర్దార్ వల్లభాయి పటేల్ వెల్లడించారు. హైదరాబాద్ నాయకులకు ప్రభుత్వాన్ని నిర్వహించేందుకు తగు అనుభవంలేదని కూడా ఆయన కుండబద్దలుగొట్టినట్టు చెప్పారు. మధ్యభారత్ వలె, హైదరాబాద్ సంస్థానంకూడా నాయకులమధ్య కలతలతో సతమతమవుతూ పరువు పోగొట్టుకుంటున్నది. కుక్కలు చింపిన విస్తరివలె కారాదన్నదే ఆయన అభిప్రాయం. ఆ సంగతి ఆయన తెగవేసి చెప్పారు. నిజాం పోలీసుకు తగు శిక్షణలేదని, అంతకంటె అనుభవమూలేదని అందుచేత కొత్తవారిని చేర్చుకొని, వారికి శిక్షణ పూర్తి అయ్యేవరకు ఆగివుండక తప్పదని వాదించారు. గైర్ముల్కీలువచ్చి తమ భవిష్యత్తును అడ్డుకొనుచున్నారని, వారుపోతే తామే అన్ని బాధ్యతలను నిర్వహించగలమని చెప్పుకుంటున్న ముల్కీ ఉద్యోగులను కూడా ఈ విధంగానే హెచ్చరించారు.

హైదరాబాద్ సంస్థానాన్ని దక్కించుకోవడానికి ఇతరప్రాంతాల నుండి ఈ మధ్య లోగడ పంపిన ఉద్యోగులనందరినీ అప్పుడు పంపడానికి నిజంగా ఇండియాకు ఎంతమాత్రం ఇష్టంలేదని వారిలో ఒక్కరిని కూడా ఆ తరుణంలో పంపడానికి ఎంతమాత్రం వీలులేక పోయినా హైదరాబాద్ సంస్థానం శ్రేయస్సును మాత్రమే ఆశించి ఆ విధంగా వారి నందరినీ పంపించిందని చెప్పారు.

ఇండియాలోని ఇతర ప్రాంతాలలో నేటి హైదరాబాద్ లో కూడా ఎన్నికలు జరుగగలవని, అంతకుముందు జరుగబోవని తేల్చి చెప్పారు.

లాయిక్ అలీ పారిపోయినందుకు ఎంతో సంతసించి, విందులను వయితం చేసుకున్న ద్రోహులను కూడా ఆయన తీవ్రంగా హెచ్చరించాడు. పాకిస్థాన్ లో జరుగుతున్న సమస్త విషయాలను వివరించి — దాని విజయ్యహూవాన్ని హైదరాబాదు ముస్లింలకు చూపించాడు. ఆయన ఈ ఉపన్యాసమిచ్చిన మూడవరోజునే, పాకిస్తాన్ కేంద్ర మంత్రివర్గంనుంచి జోగేంద్రనాథ్ మండల్ రాజీనామా చేశాడు. ఆయన రాజీనామాలో సర్దార్ పటేల్ చెప్పిన ప్రతి అంశం రుజువైంది.

సంస్థానంనుంచి వెళ్ళుతూ జర్నలిస్టులకు ఆయన ఇచ్చిన సందేశం కూడా చిరస్మరణీయమైనది.

అనేక రాయబారవర్గాలకు దర్శనమిచ్చారు. వారు చెప్పినదంతా విన్నారు. వారి అభ్యర్థనలన్నీ అర్థించారు.

తుదకు ఒకనాడు తెల్లవారుముందే హైదరాబాద్ నగరంలోనికివచ్చి ప్రజల అనరాభిమానాలను గైకొన్నారు.

సంస్థాన ప్రజల కనువిప్పు

ఎన్నికల విమ్మట, ఆయన స్వంతంగా పరిపాలనా బాధ్యతను వహించగల సామర్థ్యం పొందివుంటేనే తప్ప ఇప్పటి ప్రభుత్వ వ్యవస్థలో మార్పు వుండదని సర్దార్ జీ ఐదురోజుల పర్యటన పర్యవసానంగా సంస్థాన ప్రజానీకం గుర్తించింది. ప్రజలు పరిపాలనాభారం వహించేశక్తి పొందలేకపోతే ఎవ్వరూ సానుభూతి చూపవలసిన పనిలేదనేవిషయం వేరేచెప్పనవసరంలేదు. ముల్కీ ఆఫీసర్ల ఆటకట్టినటుకూడా తోస్తుంది. కేవలం సామర్థ్యం గణనలోకి తీసుకుంటే ముఖ్యంగా ఇండియానుంచి వచ్చిన అనుభవశాలురైన ఉద్యోగులతో పోల్చి చూసుకుంటె ప్రతి "ముల్కీ" ఆఫీసర్ మిన్న అని చెప్పడానికి వీలులేదు.

సర్దార్ జీ నిజంగా హైదరాబాద్ ప్రభుత్వానికి మద్దతు చేకూర్చే ఉద్దేశంతోనే యిక్కడకు వచ్చి నట్లయితే ఆయన ఆ కార్యంలో కృతకృత్యులైనారనే చెప్పకతప్పదు. ఆయనపై ఎన్నోపై ఎన్నో ఆశలు పాలవని అనేకమంది గ్రహించారు.

ఆయనతో గోష్ఠి జరిపిన కాంగ్రెసు నాయకులు ముక్తసరిగానే మాట్లాడి తమ అభిప్రాయాలను వెల్లడించారు. నిజంగా వారు సంపూర్ణ బాధ్యత వహించవలసి వున్నది. ఇందుకు పటేల్ సుగమ మార్గం చూపారుకూడా. త్వరలో నూతన పరిపాలక సంఘాలు నెలకొన నున్నవని ఆయన తెలియజేశారు. నవ హైదరాబాదులో మొట్టమొదట పాలిగా జరిగే ఎన్నికలు మునిసిపల్ ఎన్నికలని స్పష్టం చేశారు. "మునిసిపల్ ఎన్నికలలో అపజయం సంపాదించండి. శాసనసభ ఎన్నికలకు శుభ సూచకం కావాలని" కూడా నాయకులకు స్పష్టం చేశారు.

రాజకీయరంగంలో సత్ప్రవర్తన అలవరచుకొన

వలసిందని ఆయన మాటిమాటికి సూచించారు. ప్రజాభిమానం పొందితేనా నిచ్చే పదవి" అని హెచ్చరించారు. "హైదరాబాదు ప్రజలు సంస్థానాన్ని సామర్థ్యంగా పరిపాలించగలరనే నమ్మకం నాకు కలిగిన మరుక్షణంలోనే పరిపాలనా భారాన్ని వారికే అప్పగించివేస్తాన"ని స్పష్టంగా చెప్పివేశారు.

ఒకేచోట పెక్కు స్మారక భవనాలా?

సర్దార్ పటేల్ హైదరాబాద్ నగరంలోవున్న మూడురోజులలోను రెండు పెద్ద భవనాలకు శంకుస్థాపన జరిపారు. రెండూ స్మారక భవనాలే. ఒకటి తిలక్ స్మారకం, మరొకటి గాంధీ స్మారకం.

మొదటిది మహారాష్ట్ర మండలి యాజమాన్యాన జరిగింది. శంకుస్థాపనోత్సవం చాలా కచ్చితంగా జరిగింది. క్షణం గడిస్తే మునిగిపోతుందేమో అన్నంత కచ్చితంగా జరిగింది—పెద్దలమీద పని ముగిసింది. ప్రతివారు తమ పనిని గ్రహించి ప్రవర్తించారు. ఇద్దరు మాత్రమే ప్రసంగించడానికి అవకాశమివ్వబడింది. వీరిలో మొదటివారు మంత్రి శ్రీ ఫూల్ చంద్ గాంధీ, రెండవవారు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎస్. వి. వాయక్. సభలు సమావేశాలు ఎలా జరుపాలో బ్రిటిష్ వారి నుంచి మనలో కొందరైనా కనీసం నేర్చుకున్నారని నేను సంతృప్తిపడ్డాను.

తిలక్ స్మారక భవన శంకుస్థాపనసందర్భంలో ఒకేచోట ఇన్ని స్మారక భవనాలా అని అంటున్న ఒకరిమాట విని మాత్రం విచారం కలిగింది. రామకోటిలో నెలకొల్పబడనున్న మూడంతస్తుల తిలక్ స్మారకభవనం నివేశస్థలం ఎదుటే సరోజినీదేవి స్మారక భవనం నిర్మింపబడుతున్నది. తిలక్ స్మారక భవన శంకుస్థాపనోత్సవానికి వచ్చిన వారు పలువురు నిజానికి సరోజినీదేవి స్మారక భవనం నెలకొల్పే స్థలంలోనే కూర్చున్నారు. సరోజినీదేవి స్మారక భవనాన్ని హైదరాబాద్ మహిళానవజీవన్ మండలివారు నెలకొల్పనున్నారు. నిర్మించబడనున్న ఈ రెండు స్మారక భవనాలకు రెండు వందల గజాలలోపుగానే చిన్నవైనప్పటికి మరి రెండు భవనాలు—బ్రహ్మ మందిరం దివ్యజ్ఞాన మందిరం—వున్నవి. వీటికి 100 గజాలలో మరొకహాలు రెడ్డి విద్యార్థి వసతి గృహం వున్నది. ఒకేచోట ఇన్ని హాల్సును గురించిగూర్చడం కొంత ఆలోచించవలసిన సంగతే.

గాంధీ స్మారక భవనం సంగతి వేరు. ఇది ముకర్రం జాహి మార్కెటురోడ్డులో ఏడేకరాల

పారిశ్రామిక ప్రదర్శనం జరిగే స్థలంలో నిర్మించబడుతుంది. మూడంతస్తుల భవనమట. ఈ భవనంలో స్టేట్ కాంగ్రెస్ కార్యాలయం నెలకొల్పబడుతుంది. దీనికి విశాలమైన ఆవరణ కూడ వుంటుంది. బహిరంగ సభలు సమావేశాలు జరపడానికి ఈ భవనం వినియోగించబడుతుంది.

ఈ భవనంలో శిల్పులు మరొకపనికూడా చేశారు. ఇది నిజంగా మెచ్చుకోదగింది. హైదరాబాద్ లో పెద్దమైదానం ఒకటే కలదు. దానిలో అతిథులకు పిమెంటు పందిరి, ఉపన్యాసకులకి వేదిక నిర్మించబ్డాయి. దీనిపేరు ఫతేమైదాన్.

అయితే నిజాము ఏర్పాటు చేసే సభలు మున్నగునవి, సైనిక విన్యాసాలు జరుగుతూ వుంటాయి.

మరొక మంచి మైదానం

సంస్థాన కాంగ్రెస్ భవనం 'గాంధీభవన్'కు ఒక బాల్కనీ నిర్మించగలరు. ప్రదర్శనాల మైదానం వైపు ఇది నిర్మించబడుతుంది.

ఫతేమైదాన్ కంటె పెద్దదైన కాంగ్రెస్ మైదాన్ లో ఏకకాలంలో అనేక లక్షల మంది కూర్చొనడానికి చోటువుంది. బహుశాఇది "గాంధీమైదాన్" కావచ్చు. తద్విధంగా "గాంధీభవన్"కు సార్థకమైన మైదానం కాగలదు. ఎప్పుడైనా ఇక్కడ ఆలిండియా కాంగ్రెస్ కమిటీ సమావేశం ఏర్పాటు చెయ్యబడగలదంటేకూడా నేను ఆశ్చర్యపడను.

హైదరాబాద్ లోగాని, సికిందరాబాద్ లోగాని టౌన్ హాల్ అని చెప్పదగిందేదీలేదంటే ఈ పెద్ద మైదానం ఎంత ఉపయుక్తంకావాలని నా అభిప్రాయమో వ్యక్తంకాగలదు.

హైదరాబాద్ లో 'టౌన్ హాల్' అనే పేరుతో వున్నది ప్రభుత్వ భవనం. దానిని జాగ్రత్తగా అటే పెట్టుతూ వుంటారు. రద్దు చెయ్యబడిన హైదరాబాద్ లెజిస్లేటివ్ అసెంబ్లీ గ్యాలరీలు కొంది సంవత్సరాలుగా దానిలో ఎడివున్నాయి.

దీని సమీపంలోనే మరొకటివున్నది. దానిపేరు "జూబిలీ దర్బార్ హాల్" ఇది ప్రభుత్వం శాలూకు విందులు మున్నగువాటికి తప్ప మరెందుకూ కాదని దాని పేరును బట్టే తెలుస్తున్నది.

సికందరాబాద్ లో ఒక టౌన్ హాల్ మాత్రమే వుంది. దీనిపేరు 'జంషేడ్ హాల్' ఇది ప్రయివేటు మేనేజిమెంటులోవుండి కుర్చీలు వగైరా లేకుండానే అద్దెకివ్వబడుతూవుంటుంది.

అందుచేత సికందరాబాద్ లో ఏదైనా సభలుగాని సమావేశాలుగాని ఉత్సవాలుగాని వై. ఎం. సి. ఏ

హాల్లోనో జారు హ్యాట్స్ హోటల్లోనో మరొకచోటనో జరుగుతూ వుంటాయి. వీటిలో ఏ ఒక్కదానిలోకూడా యిమారు 500 మందికంటె ఎక్కువపట్టరు.

పైన వివరించిన కారణాల వల్ల ఈ స్టేట్ కాంగ్రెస్ మైదానం సుహృద్వాదం కాగలదు.

హైడ్రో ఎలక్ట్రిసిటీ

హైదరాబాద్ సంస్థానం విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యడానికి హైదరాబాద్ ప్రభుత్వం ఎంతో ప్రణాళికను ప్రారంభించనున్నది. హైడ్రో-థర్మల్ స్కీమును అమలు జరుపుతున్నది.

ఈ స్కీమును మూడు దశలలో పూర్తి చెయ్యాలని ప్లానుచేశారు.

ఇందుకై ప్రభుత్వాధికారులతో పారిశ్రామిక వేత్తలతో, ఎంజనీయర్లతో ఈ స్కీము నిర్వహణకై ఒక పవర్ కో ఆర్డినేటివ్ కమిటీ నియమించబడింది.

ప్రథమదశలో మూడు ప్రాజెక్టులు నిర్మింపబడగలవు. ఒకటి, నిజాంసాగర్ హైడ్రో ప్రాజెక్టు (13,000 కిలో వాట్స్); రెండు రామగుండం థర్మల్ స్కీము (37,000 కిలో వాట్స్). మూడు హైద్రాబాద్ థర్మల్ ఎక్స్ టెన్షన్ (12,500 కిలో వాట్స్).

నిజాం సాగర్ లో పవర్ హౌస్ నిర్మాణం ఈనాటికి సాగిపోతున్నది. నిజాం సాగర్ కు హైద్రాబాద్ కు మధ్యవేసే 66 కిలోవాట్ల ట్రాన్స్ మిషన్ పైను కావలసిన సాధనసామగ్రి ఏ రోజైనా రావచ్చు. సర్వేపని పూర్తి అయింది.

1952వ సంవత్సరానికి పని పూర్తం కావచ్చునని అంచనా వెయ్యబడింది. రామగుండం కలని ఏర్పాటు అయింది. బాయిలర్లు, విద్యుచ్ఛక్తి ఉత్పాదకయంత్రం నెలకొల్పబడే కార్యక్రమం జరుగుతున్నది. ఈపనికూడా 1952వ సంవత్సరానికి ముగియవచ్చు. హుస్సేన్ సాగర్ పవర్ స్టేషన్ అభివృద్ధిచెయ్యడంద్వారా హైదరాబాద్ నగరాభివృద్ధి ప్రణాళిక అమలుపరచబడుతున్నది. 5000 కిలోవాట్స్ ప్లాంటు దిగుమతి అయింది. దీనిని స్థాపించే పనికూడా 1950వ సంవత్సరానికి పూర్తి అవుతుంది. మరొక 7,500 కిలోవాట్స్ టర్బో ఆల్టర్నేటర్ నుకూడా నెలకొల్పి 75,000 పౌనుల బాయిలర్ను యిస్తున్న పవర్ హౌస్ లో ఏర్పాటు చెయ్యాలనే ప్రణాళిక మరొకటి.

నిజాంసాగర్ స్కీమును అమలు జరపడానికి 181 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. రామగుండం స్కీముకు 351 లక్షల రూపాయలు అవుతుంది. హైదరాబాద్ నగరాభివృద్ధి ప్రణాళిక కింద ప్లాంటు ఏర్పాటుకు యిప్పటికిప్పుడే 43 లక్షల రూపాయలు ఖర్చు అయింది. మరి 27 లక్షలు ఎక్స్ టెన్షన్ లకు ఖర్చు కాగలదు.

స్కీము రెండవదశలో జరగవలసినవి తుంగభద్రానదిద్వారా హైడ్రో ఎలెక్ట్రిసిటీ ఉత్పత్తి. ఈ కార్యక్రమంలో మొట్టమొదట జరగవలసిన పని 22,500 కిలోవాట్స్ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయడం. ఈ [illegible] 4వ సంవత్సరానికి పూర్తికావచ్చు. 1961వ సంవత్సరంవరకు సాగవచ్చు. ఈ పనులు మొత్తం 20 లక్షల రూపాయలు ఖర్చుకాగలవు.

తుంగభద్రప్రణాళిక ఇంకా కార్యక్రమాన్ని రూపొందించే దశలోనే వుంది. ప్రస్తుతం ప్రణాళికకు సంబంధించిన సమాచారాలను ఆయారు చేయడం ఇరిగేషన్ కు సంబంధించిన పలులపుమాత్రం కొనసాగించడంలోను హైదరాబాదు ప్రభుత్వం నిమగ్నమై వున్నట్లు తెలుస్తున్నది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి సంబంధించిన పనులు బహుశా ఈ ఏడు కాదంటే ఇంకో సంవత్సరం ప్రారంభించబడతాయి.

ఔరంగాబాదు ప్రాంతానికి కావలసిన విద్యుచ్ఛక్తినిమిత్తం ఒక థర్మల్ స్టేషను నిర్మించడం ఈ ప్రణాళికలో మూడవదశగా వుంటుంది. ఇందుకోసం ఒక్కొక్కటి 1000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేయగల మూడు థర్మల్ యంత్రాలు నెలకొల్పబడతాయి. మొదటి రెండు కార్యక్రమాలు ముగిసేవరకు ప్రస్తుతానికి ఔరంగాబాద్ కు సంబంధించిన ఈ కార్యక్రమం నిలుపు చేయబడింది. కాని ఈ విషయంలో ఎరిశోధనలు మాత్రం కొనసాగుతూనే వున్నాయి.

1952 నాటికి ఈ అభివృద్ధి ప్రణాళిక ఫలితంగా హైదరాబాదు, జిల్లాకు పూర్తిగాను, మహబూబ్ నగర్, మెదక్, కరీంనగర్, ఆదిలాబాదుజిల్లాలలో కొన్ని భాగాలకు విద్యుచ్ఛక్తి లభిస్తుంది. 1954లో రాయచూరుజిల్లాకు, మహబూబ్ నగర్ లో మిగిలిన భాగానికి విద్యుచ్ఛక్తి లభిస్తుంది. 9150లో ఔరంగాబాద్ కు భీర్, పర్భనీ బీదర్, ఉస్మానాబాద్ జిల్లాలో కొన్నిభాగాలకు విద్యుచ్ఛక్తి సప్లయి చేయడానికి శ్రద్ధవహించబడుతుంది. 1956 ఉస్మానాబాద్ బీదర్ జిల్లాలలో మిగిలినప్రాంతానికి గుల్బర్గా కొంతభాగానికి విద్యుచ్ఛక్తి సప్లయి అవుతుంది. 1957లో నాందేడ్ జిల్లాకు పూర్తిగాను, ఆదిలాబాదులో సగానికి నిజామాబాదులో కొన్ని భాగాలకు మెదక్ లో మిగిలిన భాగాలకు విద్యుచ్ఛక్తి లభిస్తుంది. 1959 నాటికి వరంగల్ నల్గొండ జిల్లాలకు పూర్తిగా విద్యుచ్ఛక్తి సప్లయి చెయబడుతుంది.

ఈ హైడ్రో ఎలెక్ట్రిక్ థర్మల్ కేంద్రాలను కలుపుతూ ప్రత్యేకంగా ఒక విద్యుత్సరఫరా కేంద్రం నెలకొల్పబడుతుంది. 1960 నాటికి సంస్థానంలో ఎక్కడ బడితే అక్కడ విద్యుచ్ఛక్తి లభించడం మూలంగా ఎన్నో భారీ పరిశ్రమలు, చిన్న పరిశ్రమలుకూడా నెలకొల్పబడడానికి అవకాశం వుంటుందని భావించబడుతున్నది. అప్పుడు సంస్థానం సనిపాటులకు కొరతలేకుండా కళకళలాడుతూవుంటుంది.

దేవగిరి దుర్గంలో విందు

రెండు మూడు వారాల ఈ మధ్య ఇక్కడకు వచ్చిన ఇద్దరు కేంద్ర ప్రభుత్వ మంత్రుల గౌరవార్థం జరిగిన ఈ విందు అన్నింటికీ తల్మానికంటే 64 సంవత్సరాల క్రిందట దౌలతాబాద్ (దేవగిరి) కోట కొమ్మపై జరిగిన (అంతకంటె "జరగని" అంటె సరిగా వుంటుందేమో) ఒక విందు సంగతి జ్ఞప్తికివస్తున్నది.

ప్రాచీనమైన ఈ దౌలతాబాద్ హిందూ దుర్గం, చుట్టూవున్న విశాలమైన మైదాన భూముల మధ్య ఉవ్వెత్తుగా మొలిచినట్టు వుండే ఒక కొండపై అత్యద్భుతంగా నిర్మించబడింది. 1886లో భారతదేశానికి వైస్రాయిగా వున్న లార్డు డఫెరిన్ పతి సమేతంగా ఈ కోటను దర్శించడానికి వచ్చాడు. వారు ఉభయులు కొండఎక్కి కోటను చూశారు. ఆ సన్నివేశాన్ని గురించి లేడీ డఫెరిన్ ఇలా వర్ణించింది.

'కోటను చేరడానికి మేము భూగర్భంలో నిర్మించబడిన సొరంగమార్గంగుండా, ఉవ్వెత్తుగా, ఇరుకుగా వున్న సోపానాలను ఎక్కి పైకి వెళ్ల వలసి వచ్చింది. ఎలాగో శ్రమపడి పైకి వెళ్లాము. కాళ్ళు తీపులు పుట్టాయి. ఆయాసంతో, విస్త్రాంతితో అక్కడవున్న ఒక ఫిరంగి మీద చతికిలబడ్డాము. అంతపెద్ద ఫిరంగిని అక్కడికి ఎలాగ చేర్చారోగాని చెప్పా. అది మాకు పెద్ద ఆశ్చర్యం వేసింది.

"ఆ ఎత్తు నుంచి చుట్టూ మనోహరంగా కనిపిస్తున్న ప్రకృతి సౌందర్యాన్ని తిలకించిన పిమ్మట మళ్ళీ మెల్లగా మెట్లుదిగి క్రిందికి బయలుదేరాము. అయితే, అక్కడ మా గౌరవార్థం విందుకోసం చక్కగా అలంకరించబడివున్న పెద్ద పెద్ద బల్లలు కుర్చీలు, అవీచూసి విస్మృహతో విచూస్తుకుంటూ దిగిరావలసివచ్చినందుకుమనస్సు చివుక్కుమనకపోలేదు. అంత ఎత్తున విందుకు ఏర్పాటులు చేయబడడం మానవచరిత్రలో బహుశా అదే ప్రథమం అనుకుంటాను కూడా.

"దురదృష్టవశాత్తు అక్కడవున్న సిబ్బందికి అదిలో యివ్వబడిన ఉత్తరువులు సరిగా వ్యక్తిరేకంగా తిరిగి ఉత్తరువులు పంపబడ్డాయి. విందుకోసం కాచపాత్రలు, పింగాణీ కప్పులు, పాపట్లు, వెండి గిన్నెలు వువ్వులు అన్నీ కొండపైన అమర్చబడివుండగా, భోజనపదార్థాలన్నీ మాత్రం కొండ క్రింద వుండిపోయాయి. కొండదిగువనే మేము విందు ఆరగించాలని వ్రాసిపెట్టివుంటే తప్పుతుందా? అసలే ఆకలితో మాకు కడుపు దహించుకుపోతోంది. ఎక్కడైనా ఇంతతిండి దొరుకుతుందా అని ఆవురావురుమంటూ లేని ఓపిక తెచ్చిపెట్టుకుని గబగబ కొండదిగివచ్చాము. "విందు విడిచిపెట్టలేదు లెండి."

"పతనానికి కారకులే పతిత జనోద్ధరణకు కంకణం కట్టుకోవాలి"

—ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ ఉద్బోధ

దోహద్ అక్టోబర్ 15—

నేటి ప్రభుత్వం వెనుకబడిన తరగతుల అభ్యుదయంకోసం కంకణం కట్టుకొని వున్నదని, ఈ తరగతుల దుస్థితికి ఏ ప్రజలైతే కారణమో ఆ ప్రజలే ముందుకువచ్చి వీరి అభివృద్ధికి తోడ్పడవలసి వున్నదని ఇక్కడ నేటి సాయంకాలం జరిగిన భిల్ల సేవామండలి రజతోత్సవ సందర్భంలో మాట్లాడుతూ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ ప్రసాద్ పక్కాణించారు.

ఈ వెనుకబడిన జాతుల ప్రజలను అన్ని విధాలా ఇతర ప్రజలతో సమాన స్థాయిలోకి తేవడానికి ప్రభుత్వం పట్టుదలతో కృషి చేస్తున్నదని, అందువల్ల ఈ ఆదివాసి సేవారంగంలో పనిచేసే వర్కర్లు అసహాయ బాధులుగా వ్యవహరించవలసిన అవసరం లేదని ప్రెసిడెంట్ ప్రసాద్ అన్నారు.

ఆదివాసులకు జనసంఖ్య ననుసరించి ప్రత్యేక ప్రాతినిధ్యమున్నది. 10 సంవత్సరాలవరకు వారికి ప్రభుత్వ సహాయం లభిస్తుంది. అందువల్ల ఈ పది సంవత్సరాలలోను వారిని అన్ని విధాల ముఖ్యంగా విద్యావిషయంలో, తక్కిన ప్రజలతో సమానమైన స్థాయికి తీసుకురావడానికి వర్కర్లు కృషిచెయ్యాలి" అని కూడా ఆయన ఉద్బోధించారు.

వెనుకబడిన ఈ తరగతుల ప్రజలను ఉద్ధరించే బాధ్యత ప్రతి వ్యక్తిమీద వున్నదని, అందువల్ల పూర్వం భారత ప్రజలు ఈ దీన జాతుల విషయంలో చేసిన దోషానికి ప్రాయశ్చిత్తంగా ఇప్పుడు వీరి అభివృద్ధికి కృషిచేయవలసి వున్నదని ఆయన వక్కాణించారు.

సేవా మండలి సేవ

ప్రెసిడెంట్ ప్రసాద్ ఇక్కడికి రాగానే భిల్ల సేవా మండలిని దానికి సంబంధించిన ఇతర సంస్థలను దర్శించి, ఆదివాసుల అభివృద్ధికోసం జరుగుతున్న కృషిని ప్రశంసగా పరిశీలించి సంతృప్తిని ప్రకటించారు.

అక్కడ వేలకొలది వెనుకబడిన జాతుల ప్రజలు పంచమహల్ కొండలనుండి ఆదివాసులు గుంపులు గుంపులుగా చేరి ప్రెసిడెంట్ ప్రసాదును దర్శించారు. వారితో సంభాషించడానికి ఆయనకు ఆరోగ్యం చిక్కనివ్వలేదు.

భారతీయ ఆదిమజాతి సేవకసంఘ కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆదివాసుల అభివృద్ధికి జరుపవలసిన కృషిని గురించి ఆ సమావేశంలో చర్చించబడింది.

తర్వాత కస్తూర సేవక సంఘ [illegible] [illegible] [illegible]

[illegible]

రజతోత్సవ సభలో మండలి [illegible]

శ్రీ ఎల్. ఎమ్. శ్రీకాంత్ మాట్లాడుతూ 1919-1922 మధ్య పంచమహల్ కొండలప్రాంతంలో సంభవించిన క్షామాన్ని జ్ఞప్తికి తెచ్చి ఆదివాసుల దుస్థితిని గురించి ఈ భిల్ల సేవా మండలిస్థాపన, చేస్తున్న కృషి గురించి విపులంగా చెప్పారు.

ఈ మండలి ఇప్పుడు 85 పాఠశాలలను నడుపుతున్నది. 11 ఆశ్రమాలను నిర్వహిస్తున్నది. 10 ప్రచారక కేంద్రాలను నడుపుతున్నది. 3,500 మంది విద్యార్థులకు సహాయ పడుతున్నది.

అనారోగ్య కారణంగా శ్రీ తక్కర్ బాబా ఈ రజతోత్సవానికి హాజరుకాలేక పోయినందుకు శ్రీకాంత్ విచారాన్ని వెలిబుచ్చారు.

తక్కర్ బాబా సేవానిరతి

బొంబాయి ముఖ్య మంత్రి శ్రీ బి. జి. ఖేర్ మాట్లాడుతూ 25 సంవత్సరాలక్రితం అప్పటి ప్రభుత్వంకాని, ప్రజాసంస్థలుకాని ఆదివాసుల అభివృద్ధివైపు తమ దృష్టిని సారించలేదని అన్నారు. దేశం జనాభాలో నిర్లక్ష్యం చెయ్యడానికి వీలులేనంత మంది ఆదివాసులు గలరని, అయితే వారి ఆచార వ్యవహారాలు తక్కిన నాగరిక ప్రజల ఆచార వ్యవహారాలతో భేదించివుండడంవల్ల వారు ఎక్కడివారక్కడనే వుండిపోయినట్లారని అంటూ శ్రీ తక్కర్ బాబా ఔదార్యంవల్ల సేవానిరతివల్ల ఈ భిల్ల సేవామండలి ఏర్పడి నాటినుంచి ఆదివాసులను ఇతర ప్రజలతో సమానమైన వారినిగా చెయ్యడానికి కృషి చేస్తున్నదని వెల్లడించారు.

ఈ మండలి దేశంలోని ఇతర సంస్థలకు మార్గదర్శకం అవుతుందన్నారు.

అసెంబ్లీ ప్రయాణం

రజతోత్సవం ముగిసిన తర్వాత ప్రెసిడెంట్ ప్రసాద్ భిల్ల సేవామండలి సభ్యులతో కన్యాశ్రమంలో విందారగించారు. ఆ తర్వాత ఒక భిల్ల నృత్య ప్రదర్శనాన్ని తిలకించారు.

తరువాత ఆయన అసెంబ్లీకు [illegible]

[illegible]

[illegible]

ప్రధానితో కాంగ్రెసు అధ్యక్షుని సంబంధ బాంధవ్యాలు

బాబూ టాండన్ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 15—

కాంగ్రెస్ ప్రభుత్వానికి వారధ్యం వహిస్తున్న ప్రధాన మంత్రి కాంగ్రెస్ అధ్యక్షుని మార్గదర్శకత్వం కింద ఏల వ్యవహరించకూడదని, నేటి సాయంత్రం శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ గౌరవార్థం జరిగిన స్వాగతసభలో ఒక వక్త ప్రశ్నించారు. దానికి శ్రీ టాండన్ ఇలా బదులు చెప్పారు.

"ఎందుకి నలహాయిచ్చే హక్కు కాంగ్రెస్ అధ్యక్షునికి వున్నమాట వాస్తవమే. కాంగ్రెస్ విధానానికి ఆ విధంగా అన్వయం చెప్పినా చెప్పవచ్చు. కాని వాస్తవ పరిస్థితిని మాత్రం ఎవ్వరూ విస్మరించలేరు. దైనందిన పరిపాలనలో కాని, ప్రధాని నిత్య వ్యవహారాలలో కాని, కాంగ్రెస్ అధ్యక్షుడు జోక్యంచేసికొనడాలకు అదికేవలంఅసాధ్యం.

"అయితే కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రధాని, కాంగ్రెస్ ఆదేశ విధానాలను పాలించవలసివున్న విషయం విస్పష్టమే."

తక్కువగా వున్నారని, అది చాల విచారకరమైన విషయమని, అయినప్పటికి భిల సేవామండలి వంటి సంస్థలు చేస్తున్న ప్రజాసేవ అద్భుతమైనదని పేర్కొన్నాడు. ఈ మండలి సేవ యితర సంస్థలకు మార్గదర్శకం కాగలదని ఆశిస్తున్నానన్నాడు. కష్టనష్టాలతో కుంగిపోయే ప్రజలకు ఇటువంటి ప్రజా సేవాసంస్థలే ఆశాజ్యోతులుగా వుంటాయన్నాడు.

మూర్తీభవించిన సేవాస్వరూపమని శ్రీ తక్కరు బాబాదీన జనసేవను ఆయన కొనియాడాడు. ఆయన జీవితంలోని ప్రతిక్షణమూ ప్రజాసేవలో పునీతమయిందన్నాడు.

ప్రెసిడెంట్ ప్రసాద్ గుజరాత్ పర్యటన

ఆదిమజాతి సేవాసంఘ సందర్శన

దోహద్, అక్టోబర్ 15—

మహమ్మదాబాద్ నుంచి ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాదు నేటి మధ్యాహ్నాం రెండు గంటలకు దోహద్ చేరారు. అలా బంగాళా నుంచి ఆయన కారులో దోహద్ నగరంనుంచా ప్రయాణం చేసి భిల సేవామండలి కన్యాశ్రమానికి వెళ్ళారు. దారిలో ఆయన అనేక సంస్థలవారు పుష్పహారాలంకృతుని గావించారు.

ఆదిమజాతి సేవక సంఘం 1948లో స్థాపించబడింది. ఆ సంఘానికి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షులు శ్రీ ఎ. వి. తక్కర్ బాబా కార్యదర్శి [illegible] [illegible] [illegible] కార్యదర్శులు.

(మిగతా 4వ పేజీలో)

దీపావళికి అపూర్వ కానుక!

దీపావళి పండుగ సమయానికి మేలురకం గడియారాలు చాలా చౌకధరలో యిస్తున్నాము. ఈ తగ్గింపు ధరలు తే 10 నవంబరు 1950 వరకే 15, 17 జ్యూయల్సు గల గడియారాలు 5 సం॥లున్నూ యితర గడియారాలు 3 సం॥లున్నూ గ్యారంటీ యివ్వబడును. ప్రతి గడియారంతో ఒక గ్యారంటీ సర్టిఫికేటు, అందమైన స్ట్రాపు, వెల్వెట్ పెట్టె ఉచితంగా యివ్వబడును. పోస్టు చేయుటకుముందు, సమయువేసి మంచి స్థితిలో వుండునట్లుచేసి, వంపుతాము. వి. పి. పార్సిలు ద్వారా కూడా పంపబడును. ప్యాకింగు, పోస్టేజి, సేలుటాక్సు ఉచితము

రెండు గడియారాలు ఒకేదఫా ఆర్డరు యిస్తే ఒక అమెరికన్ గోల్డుటాప్ ఫౌంటెన్ పెన్ కలము, ఒక పెన్సిలున్నూ, 3 గడియారాలు ఆర్డరిస్తేఒకపాకెట్ వాచి షాక్ ప్రూఫ్ రేడియం డైయలుకలది లేక అలారముతో జపాన్ టేబి టైమ్ పీస్ న్నూ, 4 గడియారాలు ఆర్డరిస్తే పెద్దసైజ్ ఇంగ్లీషు అలారం టైమ్ పీస్ ఉచితంగా యివ్వబడును



క్యాటలాగు నెం.		జ్యూయల్సు	ధర రు. అ.
404	క్రోమ్ స్టీల్ బ్యాక్	5	20.0
405	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	5	23 0
406	పూర్తి రోల్డుగోల్డు కేసు	5	26 0
407	క్రోమ్ స్టీల్ బ్యాక్	7	30 0
408	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	7	33 0
409	పూర్తి రోల్డుగోల్డు కేసు	7	36.0
465	క్రోమ్ స్టీల్ షాక్ ప్రూఫ్	15	43.0
466	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	15	48 0
467	గోల్డు 20 మైక్రోన్సు	15	53.0



క్యాటలాగు నెం.		జ్యూయల్సు	ధర. రు. అ.
410	క్రోమ్ స్టీల్ బ్యాక్	5	22.0
411	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	5	25.0
412	పూర్తి రోల్డుగోల్డు కేసు	5	28.0
413	క్రోమ్ స్టీల్ బ్యాక్	7	34.0
414	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	7	37.0
415	పూర్తి రోల్డుగోల్డు కేసు	7	40.0
468	క్రోమ్ స్టీల్ బ్యాక్	15	48.0
470	గోల్డు 20 మైక్రోన్సు	15	63.0
471	సీల్ బ్యాక్ రోల్డుగోల్డు	17	70.0



క్యాటలాగు నెం.		జ్యూయల్సు	ధర రు. అ.
420	క్రోమ్ స్టీల్ బ్యాక్	5	26.0
421	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	5	29 0
422	పూర్తి రోల్డుగోల్డు కేసు	5	32.0
423	క్రోమ్ స్టీల్ బ్యాక్	7	31.0
424	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	7	34 0
425	గోల్డు 20 మైక్రోన్సు	7	37 0
472	క్రోమ్ స్టీల్ బ్యాక్	15	55.0
473	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	15	60 0
474	గోల్డు 20 మైక్రోన్సు	15	70.0



426	క్రోమ్ స్టీల్ బ్యాక్	5	30.0
427	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	5	33.0
428	పూర్తి రోల్డుగోల్డు కేసు	5	36.0
429	క్రోమ్ స్టీలుబ్యాక్	7	34 0
430	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	7	37.0
431	పూర్తి రోల్డుగోల్డు కేసు	7	40.0
475	క్రోమ్ స్టీలుబ్యాక్	15	59.0
476	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	15	64.0
477	గోల్డు 20 మైక్రోన్సు	15	74.0



498	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	15	[illegible]
499	పూర్తిరోల్డుగోల్డు కేసు	15	55.0
499	షాక్ ప్రూఫ్, అప్ టిక్ గ్లాస్ 20 గోల్డు మైక్రోన్సు	15	70.0
500	షాక్ ప్రూఫ్ డస్టుప్రూఫ్ ఫ్లాట్ షేప్ రెక్ టెంగులర్ రెండు, 20 మైక్రోన్సుగోల్డు	15	75.0
507	వాటర్ ప్రూఫ్ అన్ని విధాలగట్టిది పాట్ షేపు పూర్తి స్టీల్	17	100



444	క్రోమ్ స్టీలుబ్యాక్	5	33.0
445	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	5	36 0
446	పూర్తి రోల్డుగోల్డు కేసు	5	39.0
447	క్రోమ్ స్టీలుబ్యాక్	7	39 0
448	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	7	4[illegible] 0
449	పూర్తి రోల్డుగోల్డు	7	4[illegible] 0
483	క్రోమ్ స్టీలుబ్యాక్	15	[illegible]
484	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	15	[illegible]
485	పూర్తిరోల్డుగోల్డుకేసు	15	60.0
486	గోల్డు 20 మైక్రోన్సు	15	6[illegible].0
487	గోల్డు 20 మైక్రోన్సు స్టీలుబ్యాక్ అప్ టిక్ గ్లాసు	15	68 0



456	క్రోమ్ స్టీలుబ్యాక్	[illegible]	3[illegible].0
457	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	[illegible]	38.0
458	పూర్తి రోల్డుగోల్డు	5	41.0
45[illegible]	క్రోమ్ స్టీలుబ్యాక్	7	41.0
460	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	7	44.0
461	పూర్తి రోల్డుగోల్డు కేసు	7	47 0
488	క్రోమ్ స్టీలుబ్యాక్	15	[illegible]2.0
489	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	15	[illegible]7 0
490	పూర్తి రోల్డుగోల్డుకేసు	15	62.0
491	గోల్డు 20 మైక్రోన్సు	15	[illegible]7 0
492	గోల్డుకేసు 20 మైక్రోన్సు అసిక్ గ్లాసుతో	15	70



508	క్రోమ్ స్టీల్ బ్యాక్	15	8[illegible].0
509	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	15	9[illegible].0
510	20 మైక్రోన్సుగోల్డు	15	9[illegible].0
511	క్రోమ్ స్టీల్ బ్యాక్	17	10[illegible].0
512	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	17	110.0
513	20 మైక్రోన్సుగోల్డు	17	11[illegible].0
	ఫ్లాట్ షేపు సైజు 10½		
501	క్రోమ్ స్టీల్ బ్యాక్	15	59.0
502	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	15	66 0
503	20 మైక్రోన్సుగోల్డు	15	72.0
504	క్రోమ్ స్టీల్ బ్యాక్	17	79.0
505	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	17	8[illegible].0



514	క్రోమ్ స్టీలుబ్యాక్	5	39.0
515	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	5	42 0
539	పూర్తిరోల్డుగోల్డు (బోమియో)	5	45.0
517	క్రోమ్ స్టీలుబ్యాక్	7	42 0
518	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	7	4[illegible] 0
519	పూర్తి రోల్డుగోల్డు కేసు	7	48 0
527	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	15	61 0
528	గోల్డు 20 మైక్రోన్సు	15	68 0
529	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	17	[illegible] 0
530	నాలిక్ 9 క్యారట్ల గోల్డుకేసు	15	9[illegible].0
531	[illegible] 18 క్యారట్ల గోల్డుకేసు	15	118 0
5[illegible]	[illegible]	[illegible]	[illegible]



521	క్రోమ్ స్టీలుబ్యాక్	5	40.0
521	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	5	43.0
522	పూర్తి రోల్డుగోల్డు కేసు	5	46.0
52[illegible]	క్రోమ్ స్టీలుబ్యాక్	7	45 0
524	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	7	48 0
525	పూర్తి రోల్డుగోల్డుకేసు	7	51.0
5[illegible]	రోల్డుగోల్డు స్టీల్ బ్యాక్	15	63.0
533	గోల్డు 20 మైక్రోన్సు	15	68 0
534	రోల్డుగోల్డు స్టీలుబ్యాక్	17	70 0
5[illegible]	గోల్డు 20 మైక్రోన్సు	17	80 0
506	వాటర్ ప్రూఫ్ అన్ని విధాలగట్టిది పూర్తి స్టీల్ రేడియం డైయలు	17	125.0



549	అలారం టేబిల్ క్లాక్, రెక్ టెంగులర్ సెకండు బ్లాక్ రేడియం	3½	24.0
546	ఇంగ్లీష్ అలారం బేస్ మాడల్	4'	23 0
545	స్విస్ అలారం రేడియం బేస్ మాడల్	2½'	27.0
544	స్విస్ అలారం రేడియం	3	24.0
548	స్విస్ స్లీపింగ్ అలారం రేడియం	2'	27.0
547	ఆఫీస్ టేబిల్ క్లాక్ స్క్వేరు	3	20.0
550	బేబీ టైమ్ పీసు (అలారం లేదు)	2'	15.0
551	ప్యాకెట్ గడియారం సాదా డైయల్		18.0
552	ప్యాకెట్ గడియారం షాక్ ప్రూఫ్ రేడియం డైయల్ సెకండుతో		2[illegible].0

★★★ PHILLIPS WATCH CO. • POST BAG NO. 6751, BOMBAY, 22. ★★★

టిబెట్‌పై చైనీస్ కమ్యూనిస్టుల దాడి

ఇంతవరకు ధ్రువపడలేదట

న్యూఢిల్లీ, అక్టోబర్ 15—

టిబెట్‌పై చైనా దండయాత్ర జరిపినట్లు వెలువడిన వార్తలు నిజమనిగాని, కాదనిగాని లాసా, పెకింగ్‌లలోని ఇండియా ప్రతినిధులు ధృవపరచలేదని ఇండియా ప్రభుత్వం నేడు ప్రకటించింది.

తూర్పు టిబెట్‌లోని టిబెటియన్ సైనికులకు, చైనీస్ దళాలకు మధ్య సంఘర్షణ జరిగినట్లు సూచించే వర్తమానం ఏదీ రాలేదనీ, గత జులై మాసంలో కంవా విప్లవకారులపై ఒక టిబెటియన్ ఉద్యోగి కొందరు సైనికులతో ముట్టడి జరిపించి విహతుడైన సంఘటనకే ఈ వార్త సంబంధించినది కావచ్చునని ఈ ప్రకటన తెలియజేస్తున్నది. (యు. పి. ఐ)

భీమా వ్యాపారాభివృద్ధి ఆవశ్యకత

డాక్టర్ బి. నటరాజన్ వివరణ

మధుర, అక్టోబర్ 15—

కేవలం నెల జీతాలు తెచ్చుకొనేవారివద్దనేకాక, హెచ్చు కూలీ సంపాదిస్తున్న కార్మికులు, గ్రామాలలోని పెద్దపెద్ద ఆర్జనపరులవద్ద భీమా వ్యాపారం ద్వారా సొమ్ము రాబట్టడానికి కృషి జరగాలని మధుర భీమాసంస్థలసంఘం సమావేశానికి అధ్యక్షతవహిస్తూ మద్రాసు ప్రభుత్వం ఆర్థిక సలహాదారు డాక్టర్ బి. నటరాజన్ చెప్పారు.

"అమ్మడానికి అదనంగా వ్యవసాయపదులు కలవారి వద్దనే ఈనాడు అదనంగా డబ్బు వుంది యుద్ధానంతరం కూలీ రేటు పెరిగినందున కార్మికుల చేతిలో కూడా హెచ్చు మొత్తాలు చేరినవి కనుక కేవలం మధ్యతరగతులకేకాక, వీరిలో కూడా భీమావ్యాపారం వ్యాపింపచేయడం అత్యవసరం" అని కూడా ఆయన అన్నారు

భీమా ప్రీమియంలకింద ఈనాడు వస్తున్న ఆదాయాన్ని వచ్చే మూడుసంవత్సరాలలోను రెట్టింపుచేయడానికి ప్రయత్నిస్తే అదనంగా 75 కోట్ల రూపాయలు దేశంలో పొదుపు కాగలవని, వాటిని అభివృద్ధి ప్రణాళికలకు ఉపయోగించవచ్చునని కూడా ఆయన వివరించారు

1951 సంవత్సరానికి సింగపూర్ కు 1,35,00,000 స్ట్రెయిట్ డాలర్ల లోటు రాగలదని అక్టోబర్ 13 వ తేదీన బడ్జెటు ప్రతిపాదిస్తు ఆర్థిక మంత్రి వెల్లడించారు.

(8 వ పేజీ తరువాయి)

కొండజాతి, ఆదిమజాతి ప్రజల ఆర్థిక, సాంఘిక రాజకీయ అభ్యుదయంకోసం పాటుపడడమే ఈసంఘం ఆదర్శం.

ఆదివాసి ప్రజల అభివృద్ధికోసం పని చేస్తున్న 23 వివిధ సంఘాలు ఈ కేంద్ర సంఘానికి అనుబంధించబడి వున్నాయి. ఆంధ్ర, గుజరాత్, అస్సాం రాష్ట్రాలలో ఈ సంఘం తరఫున 25 హాస్టళ్లు స్థాపించబడ్డాయి హైస్కూళ్లలోను, ఇంకా క్రింది తరగతులలోను చదువుతున్న ఆదివాసి బాలబాలికలకు స్కాలర్షిప్పులు ఇవ్వబడుతున్నాయి

ఈ భారతీయ ఆదిమజాతి సేవక సంఘం కార్యవర్గ సమావేశంలో ప్రెసిడెంట్ ప్రసాద్ నేటి సాయంకాలం పాల్గొన్నారు.

ఆయన దోహద్‌కు బైలుదేరి వెళ్లేమార్గంలో ఆయనను బరోడా స్టేషన్‌లో వేలకొలది ప్రజలు, అధికార అనధికార ప్రముఖులు దర్శించి పుష్పమాలలర్పించారు.

ప్రెసిడెంట్‌కు సుస్తీ

ప్రెసిడెంట్ ప్రసాద్ కొంచెం సుస్తీగా వున్నారు. అందువల్ల ఆయనకు కొందరు వైద్య కలగజేయవద్దని పర్యటనలో ఆయనను అనుసరించి వున్న బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ బి జి ఖేర్ వేదికమీది ప్రజలకు ఒక విజ్ఞప్తి చేశారు.

గుజరాత్ కాంగ్రెస్ సేవాదళ విన్యాసాలు

ప్రెసిడెంట్ ప్రసాద్ సమక్షంలో

మహమదాబాద్, అక్టోబర్ 15—

ఇండియా ప్రెసిడెంటు డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేటి ఉదయం అహమదాబాద్‌నుంచి ప్రత్యేక రైలులో ఇక్కడికి వచ్చారు. రాగానే ఆయన గుజరాత్ కాంగ్రెస్ సేవాదళ వాలంటీర్ల విన్యాసాన్ని దర్శించారు. అరక్ నదీ సైకతంలో ఆ వాలంటీర్లు ప్రెసిడెంట్ ప్రసాద్‌కు స్వాగతమిచ్చి ఆయనకు సైనికవందనం చేశారు

గుజరాతులోని వివిధ జిల్లాలనుండీ వచ్చిన వాలంటీర్లు, తమతమ జిల్లాలలో గ్రామ పరిశ్రమల మూలకంగా తయారయ్యే ప్రశస్త వస్తువులను ప్రెసిడెంట్‌కు కానుకగా తెచ్చారు అందులో మారక్‌నుంచి చందనపేటిక వెదురు పూ సజ్జ విల్లమ్ముల మతకల్లోల సందర్భంలో చనిపోయిన ఇద్దరు యువక వీరుల ఫోటోలు మొదలైనవికలవు

గుజరాత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కళ్యాణ్‌జీ దేశాయ్ 1930 మొదలునుండీ సేవాదళం చరిత్రను వివరించి, వారికి ఉపదేశవాక్యాలు పలుకవలసిందిగా ప్రెసిడెంట్ ప్రసాద్‌ను కోరారు.

చీపుళ్లు, రాట్నాలు, ఇతర నిర్మాణ కార్యక్రమ చిహ్నాలను ధరించివున్న సేవాదళ వాలంటీర్లను చూచి ప్రెసిడెంటు చాల సంతోషించారు. మన దేశానికి నిస్వార్థంగా సేవచేసే యువకులు అసంఖ్యాకంగా కావలసి వున్నారని అంటూ, పట్టినే తమాషాకోసం జరిగే విన్యాసాలను తాను చాలా దర్శించివున్నానని. కాని ఈ సేవాదళం నిర్మాణం, ఆదర్శంకూడా వేరుగా వున్నాయని, దేశాభ్యుదయానికి ఈ సేవాదళం అధికంగా తోడ్పడగలదని ఆశిస్తున్నానని ఆయనఅన్నారు స్వాతంత్ర్యాన్ని సాధించామని. అయితే దానిని ప్రజల అభివృద్ధికి ఉపయోగించామో, లేదో అనే విషయాన్ని భవిష్యత్తే నిర్ణయిస్తుందని అంటూ, దేశానికి స్వార్థత్యాగులు సహనశీలురు, సత్ప్రవర్తనులు అయిన యువకులు కావలసివున్నారని ఆయన అన్నారు.

బొంబాయి మిల్లులు తిరిగి యథాప్రకారంగా పనిచేస్తున్నవట

కార్మికులంతా పనిపాటలలో ప్రవేశించిన ఫలితం

బొంబాయి, అక్టోబర్ 16—

63 రోజులనుంచి సాగుతున్న సమ్మెను విరమించెయ్యాలని సోషలిస్టు మిల్ మజ్దూర్‌సభ నిర్ణయించడంతో, బొంబాయిలోని టెక్స్‌టైల్ మిల్లులన్నీ నేటి ఉదయంనుంచి తిరిగి యథాప్రకారంగా పనిచెయ్యడం మొదలుపెట్టినాయి కార్మికులందరు పనిపాటలలో ప్రవేశించారు మూడునెలల బోనస్ ఇవ్వాలన్న అంశంపై ఆగస్ట్ 14 వ తేదీన సమ్మె ప్రారంభించబడినప్పుడు, బొంబాయిలో కల 62 టెక్స్‌టైల్ మిల్లులలోను చాలాభాగం మూసివెయ్యబడినాయి కాని చివరి రెండు వారాలలోను మాత్రం కార్మికులు క్రమంగా పనులలోకి రావడంతో మిలులు మామూలుగా పనిచెయ్యడం మొదలుపెట్టాయి

కాంగ్రెస్‌చే నెలకొల్పబడిన రాష్ట్రీయ మిల్ మజ్దూర్ సభ ఈ సమ్మెను ప్రతికూలించింది కమ్యూనిస్టుల ఆధ్వర్యం కిందగల గిర్నీ కామ్‌గర్ యూనియన్ మాత్రం సమ్మెను సమర్థించింది.

పారిశ్రామిక ప్రాంతంలో సమావేశాలపై విధించబడిన నిషేధాన్ని ఉల్లంఘించడానికి మిల్ మజ్దూర్ సభ ప్రయత్నించింది కల్లోలాన్ని నిరోధించడానికి పోలీసులు లాఠీచార్జి జరిపి, తుపాకులు కాల్చినప్పుడు 12 మంది చనిపోయారు 200 మందికి పైగా గాయపడ్డారు ఈ గాయపడ్డవారిలో పోలీసులు కూడా వున్నారు

ఈ సమ్మెమూలంగా, ఆరుకోట్ల పనిగంటలు నష్టమైనవనీ 1,20,000 బేళ్ల వస్త్రాలు. నేతవాలయాలలో కార్మికులకు ముట్టగల రెండుకోట్ల రూపాయలు నష్టమైనవని అనధికారరీత్యా అంచనా వెయ్యబడుతున్నది. గడచిన 25 సంవత్సరాలలోను ఇంత దీర్ఘకాలం సమ్మె జరగడం ఇదే రెండవసారి.

కార్మికులకు శ్రీ అశోకమెహతా ఉద్బోధ

(మన విలేకరి)

బొంబాయి, అక్టోబర్ 15—

పరేల్‌లోని కామ్‌గర్ మైదానంలో నిన్న 40,000 మందికిపైగా మిల్లు కార్మికులు సమావేశమై, రేపు ఉదయం నుంచి తిరిగి పనిపాటలలోకివెళ్లాలని ఏకగ్రీవంగా తీర్మానించారు 63 రోజుల నుంచీ సాగుతున్న టెక్స్‌టైల్ సమ్మె, దాంతో విరమించబడింది.

కమ్యూనిస్టుల ఆధ్వర్యం కిందవున్న గిర్నీ కామ్‌గర్ యూనియన్ను పోషలిస్టులు నిర్లక్ష్యం చేసినప్పటికీ, అది మాత్రం సమ్మెఎట్ల సాగుతుందో చూస్తూనే వున్నది ఈ కామ్‌గర్ యూనియన్ కూడా ఇప్పుడు సమ్మెను విరమించడానికి నిర్ణయించింది.

కామ్‌గర్ మైదానంలో ఇటీవల ఎన్నడు ఇంత బ్రహ్మాండమైన సభ జరగలేదు. అయితే ఇది మామూలు సమావేశంవలెలేదు. కార్మికుల ముఖాలలో ఆతృత, వేదన గోచరిస్తున్నవి. నవరాత్రులలో పండగ చేసికోడానికి ఎంతో డబ్బు అవసరం. త్వరలో దీపావళి కూడా వస్తున్నది ఇటువంటి సమయంలో, చేత కాసులేక కార్మికులు దాలా అవస్థపడుతున్నారు

కార్మికుల సంక్షేమంకోసం తమ పార్టీ పనిచేస్తుందని శ్రీ అశోకమెహతా మాట యిచ్చారు "మీరు రెండు నెలలపాటు ధైర్యంగా పోరాడారు ఇక, మిగిలిన పోరాటాన్ని సోషలిస్ట్ పార్టీకి వదలిపెట్టండి, బొంబాయి కార్మికుల ఘోష-దేశం మారుమూలలకూడా ప్రతిధ్వనించింది. కాంగ్రెస్ నాయకులు ఎక్కడకు వెళ్లినా, ప్రజల ప్రశ్నవరంపరను యెదుర్కొవలసి వచ్చింది టెక్స్‌టైల్ కార్మికులకు అన్యాయం జరిగేటట్టయితే మాత్రం సోషలిస్టుపార్టీ మిన్నకుండదు అట్టి అన్యాయం ఆది ప్రతిఘటించి తీరుతుంది కార్మికులపట్ల ప్రదర్శించే పైశాచిక వైఖరిలో యజమానులు కనికిట్టుకోడానికి యత్నించకూడదని హెచ్చరిస్తున్నాము" అని శ్రీ అశోకమెహతా ఉపన్యసించారు.

డాక్టర్ లోహియా మాట్లాడుతూ ఇలా అన్నారు:

"ఈ సమ్మెవల్ల ఒక్క బొంబాయి కార్మికులలో మాత్రమేకాక, దేశం మొత్తం మీద కార్మిక వర్గంలో, ఇతర మధ్యతరగతి ప్రజలలో నవచైతన్యం కలిగింది బోనస్ విషయమేకాక, మిల్లు యజమానులు సంపాదిస్తున్న లాభాల విషయం కూడా ఈ సమ్మెలో ప్రాముఖ్యం వహించింది. ఇకముందు, కార్మికుల వేతనాల స్థాయి హెచ్చించబడేటట్లుగా సోషలిస్టుపార్టీ ప్రయత్నించవలసివుంటుంది

శ్రీ మహాజని మాట్లాడుతూ, రేపు మిల్లులకు తిరిగి వెళేటప్పుడు ఎవ్వరమైన విన్నపం హక్కు తావివ్వవద్దని కార్మికులను ఉద్బోధించారు

కార్మికులు చేసిన తీర్మానంలో ఇలా వున్నది

"సమ్మె విరమించబడింది కనుక ఇక కార్మికుల వాంఛితాల విషయమై పరిశీలన జరగగలదని ఆశిస్తున్నాం కార్మికులపై ఎగతీర్పుకావే తలంపుతో ఎవ్వరూ ప్రవర్తించ కూడదని హెచ్చరిస్తున్నాం సమ్మె సందర్భంలో అరెస్టు చెయ్యబడ్డవారినీ డిటెయిన్ చెయ్యబడ్డవారినీ ప్రభుత్వం వెంటనే విడుదల చెయ్యాలి. పారిశ్రామిక వివాదాల సంఘం వారు యివ్వమన్న బోనస్సును వెంటనే చెల్లించి, కార్మికుల కష్టవిముక్తులను తొలగించాలి"

సమ్మె విరమింప బడినందుకు మిల్లు యజమానుల ప్రతినిధులు సంతృప్తి ప్రకటిస్తూ, సమ్మెమూలంగా కార్మికులు, యజమానులు, దేశము కూడా చాలా నష్టపోయారనీ లాభాలు కూడా చాలా తగ్గినందువల్ల 1950 వ సంవత్సరానికి బోనస్ యిచ్చే అవకాశాలు తక్కువగా వున్నాయని చెప్పారు.

పంటలకుపడే తెగుళ్ల నివారణకై బ్రిటిష్‌వారు చేస్తున్న కృషిలో వారితో సహకరించడానికిగాను ప్రత్యేకంగా చేయబడిన ఏర్పాట్లతో మధ్యప్రాచ్యానికి, ఆఫ్రికాకు అమెరికన్ ట్రక్కులు వెళ్లనున్నవట.

పత్రికా స్వాతంత్ర్యం: ప్రాథమిక స్వత్వాలు

ధరావతులను స్వాధీనం చేసుకొనే అధికారం రాష్ట్రప్రభుత్వాలకు లేదని బీహార్ హైకోర్టు తీర్పు

పాట్నా, అక్టోబర్ 14—

హింసాకృత్యాలను ప్రేరేపించే పత్రికను ఏ ప్రింటింగ్ ప్రెస్ అయినా ముద్రించే పక్షంలో ఆ ప్రెస్ కట్టిన ధరావత్తును స్వాధీనం చేసుకోడానికి రాష్ట్ర ప్రభుత్వాలకు అధికార మిస్తున్న ఇండియన్ ప్రెస్ చట్టంలోని నిబంధన రాజ్యాంగ విరుద్ధం కనక అది చెల్లనేరదని పాట్నా హైకోర్టు ఫుల్ బెంచి నిన్న తీర్పు యిచ్చింది

ఫుల్ బెంచిలోవున్న ముగురు జడ్జీలు వేర్వేరుగా తీర్పు యిచ్చారు. మిస్టర్ జస్టిస్ సర్జూ, ప్రసాద్, మిస్టర్ జస్టిస్ రామస్వామి ఏకాభిప్రాయం ప్రకటించారు మిస్టర్ జస్టిస్ శీరర్ మాత్రం వీరితో ఏకీభవించలేదు

పురూలియాలోని భారత ప్రెస్‌లో హింసాకృత్యాలను ప్రేరేపించే కరపత్ర మొకటి ముద్రించబడిందన్న ఆరోపణపై 2,000 రూపాయలు ధరావత్తు కట్టవలసిందిగా కోరుతూ, ఆ ప్రెస్ యజమానురాలు శ్రీమతి శైల బాలాదేవికి బీహార్ ప్రభుత్వం ఉత్తరువు జారీచేసింది, 1931 వ సంవత్సరపు ఇండియన్ ప్రెస్ చట్టంలోని 4 (1) (ఎ) సెక్షన్‌కింద ఈ ఉత్తరువు జారీచెయ్యబడింది ఆ సెక్షన్ నిరాజ్యాంగరీత్యా చెల్లనేరదని శ్రీ శైలబాల హైకోర్టులో దరఖాస్తు పెట్టింది

ఈ సెక్షన్ వాక్స్వాతంత్ర్యాన్ని, ప్రకటన స్వాతంత్ర్యాన్ని ప్రసాదిస్తున్న ప్రాథమిక స్వత్వాలకు విరుద్ధంగా వున్నదని మిస్టర్ జస్టిస్ సర్జూప్రసాద్, మిస్టర్ జస్టిస్ రామస్వామి తీర్పుయిచ్చారు.

ప్రాథమిక స్వత్వాలకు సంబంధించిన విషయంలో ఇది పైకోర్టుకు అప్పీలు చేయదగినది. అందువల్ల ఈ విషయాన్ని తాము సుప్రీంకోర్టుకు తెలియజేస్తున్నామని శ్రీ ప్రసాద్ పేర్కొన్నారు.

పత్రికా స్వాతంత్ర్యం విషయంలో విస్పష్టనిబంధనలేమీ రాజ్యాంగంలో లేవనీ. ఏదేశంలోను, ఏకాలంలోను కూడా పత్రికలకు స్వాతంత్ర్యం లేదనీ, ప్రస్తుతమున్న చట్టం చెల్లదని ప్రకటించడంవల్ల విధ్వంసక శక్తులను నిరోధించే ఆయుధాన్ని ప్రభుత్వంవదమంచి పూడలాగినట్టవుతుందనీ మిస్టర్ జస్టిస్ శీరర్ పేర్కొన్నారు.

కాశ్మీర్ వరద బాధితుల సహాయనిధి

ప్రెసిడెంట్ ప్రసాద్ విరాళం

న్యూఢిల్లీ, అక్టోబర్ 16—

కాశ్మీర్‌లో ఇటీవల వరదలవల్ల నష్టపడినవారి సహాయార్థం కాశ్మీర్ ముఖ్య మంత్రి మిస్టర్ షేక్ అబ్దుల్లా గతవారం న్యూఢిల్లీలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు ఈ కమిటీ ప్రారంభించిన సహాయనిధికి ఇండియా ప్రెసిడెంటు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రూ 600 లు విరాళంగా యిచ్చారు.

ప్రధాని పండిట్ నెహ్రూ కూడా ఈ నిధికి రూ. 500 లు విరాళ మిచ్చారు.

ఇతర దాతలలో రాయ్ బహాదూర్ జానకీదాస్ అనే ఢిల్లీ వర్తకప్రముఖుడు రూ. 2,500 లు విరాళం యిచ్చారు

మద్యనిషేధంవల్ల కలిగిన సత్ఫలితాలు

మద్రాసు ప్రభుత్వానికి క్రైస్తవ సేవాదళం అభినందనలు

విజయవాడ, అక్టోబర్ 11—

నేటి మధ్యాహ్నం శ్రీ ఆలేటి కోటయ్యగారి అధ్యక్షతను హరిజన, క్రైస్తవ సేవాదళంవారు సమావేశమై, క్రైస్తవులకు కూడా హరిజనులతో సమాన సౌకర్యాలు కలిగించాలని కోరుతూ తీర్మానించారు

మద్యపాన నిషేధం అమలు జరిపి అనేకమంది హరిజన కుటుంబాలు సుఖంగా జీవించే అవకాశం కల్పించినందుకు మద్రాసు ప్రభుత్వాన్ని అభినందించుచూ మరొక తీర్మానంచేశారు.

కార్మిక నాయకుడు శ్రీ జగ్‌జీవన్‌రామ్‌గారిని వ్యవసాయకూలీల బిల్లు వెంటనే ఆమోదింపజేయవలసినదిగా కోరారు.

ఒరిస్సాలో పంటనష్టం

కటక్, అక్టోబర్ 16—

ఒరిస్సాలో వర్షాలు లేకపోవడంవల్ల పంటలు పాడైనాయని అదనంగా పండుతుందనుకున్న సుమారు 1,20,000 టన్నుల పంటకు ఇప్పుడు అస్కారంలేదని తెలుస్తున్నది, ఈ అదనపుపంట లేకపోతే పోయింది. మొత్తం రాష్ట్రాన్ని ఈ అనావృష్టి లోటు ప్రాంతంగా మారుస్తుందేమో వనే భయం కూడా ఇప్పుడు కలుగుతున్నది. గత మూడు వారాలనుంచి ఒక్క చినుకైనా వాన కురవలేదు

చెన్నపురి ఆంధ్ర మహాసభ దసరా మహోత్సవం

చెన్నపురి ఆంధ్రమహాసభ దసరా మహోత్సవాలు ఈ నెల 17 వ తేదీ మొదలు కొని 19 వ తేదీవరకు విక్టోరియా పబ్లిక్ హాలులో జరుగును

17 వ తేదీ సాయంత్రం 'కేరళ సిస్టర్స్' నృత్య ప్రదర్శనం 18 వ తేదీ సాయంత్రం ప్రగతి కళా సాంధ అనే రెండు నాటికల ప్రదర్శనం 19 వ తేదీ ప్రకాశరావు, దీక్షితులలోని "పేరిగాడి దిబ్బారు" అల్లీ ముఠా గేయ నాటికల ప్రదర్శనం 20వ తేదీ జనరల్‌బాడీ సమావేశం.

శ్రీ మండల్ ప్రచారం

పశ్చిమ బెంగాల్‌ను రెచ్చగొట్టలేదని డాక్టర్ రాయ్ వివరణ

మద్రాసు, అక్టోబర్ 15—

శ్రీ జోగేంద్రనాద్ మండల్ పాకిస్థాన్ మంత్రిపదవికి రాజీనామా ఇవ్వడం, పాకిస్థాన్ లో మైనారిటీల దౌర్జన్యాల గురించి ఆయన చేసిన ప్రకటన పశ్చిమ బెంగాలులో ఎంతమాత్రమూ అలజడి కలిగించలేదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మైనారిటీ ఒడంబడికను పూర్తిగా అమలుపరచడానికే నిశ్చయించిందని బెంగుళూరుకు వెళ్లుతూ మీనంబాకం విమానాశ్రయంలో ఆగిన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి. సి. రాయ్ పత్రికా ప్రతినిధులతో అన్నాడు.

మైనారిటీ మంత్రుల నియామకం విషయమై పాకిస్థాన్ విమ్నజాతి సమాఖ్య ప్రతినిధిగా తాను చేసిన సలహా తిరస్కరింపబడినందువలనే శ్రీ మండల్ రాజీనామా యిచ్చివుంటాడని డాక్టర్ రాయ్ అన్నాడు.

తన ప్రభుత్వం బ్లాక్‌మార్కెట్ వ్యాపారం సందర్భంగా గత ఆరునెలలో జిల్లాలలో 3,000 మందిని, కలకత్తాలో 1,800 మందిని అరెస్టు చేసిందని ఆయన అన్నాడు.

కమ్యూనిస్టు వర్గాలు బెంగాల్‌లో ఆజాగారిపోలు వహించాయని అన్నాడు. ఈ సారి తన రాష్ట్రంలో జమాముపంట ముందుకన్న ఎక్కువని అన్నాడు.

తమ దక్షిణాదికి రావడం మద్రాసు, మైసూరు రాష్ట్రాలలో తూర్పు బెంగాల్ నిర్వాసుల పునరావాసం విషయమై చర్చించడానికే నని అన్నాడు.

విమానాశ్రయంలో ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డి, ఎలెక్షన్ కమిషనర్ శ్రీ వెంకటరామన్ మున్నగువారు బెంగాల్ ముఖ్యమంత్రికి స్వాగతమిచ్చారు.

డాక్టర్ రాయ్ వెంటనే బెంగుళూరుకి బయలుదేరాడు.

మద్రాసు రాష్ట్రంలో 10,000 నిర్వాసులకు పునరావాసం కల్పించబడుతున్నదని తెలుస్తున్నది

మైసూరులో 2,000 నిర్వాసకుటుంబాలకు పునరావాసం

మద్రాసు, అక్టోబర్ 16—

తూర్పుబెంగాల్ నిర్వాసులకు విశాఖపట్టణం జిల్లాలోని గూడెం ఏజన్సీలలోను, మలబార్ జిల్లాలోని వైనాడు తాలూకాలోను పునరావాసం కల్పించడానికి మద్రాసు ప్రభుత్వం లోగడ నిర్ణయించింది ఈ ప్రణాళిక వివరాలను గురించి బెంగాల్ ముఖ్యమంత్రి డాక్టర్ బి సి. రాయ్ బెంగుళూరునుంచి తిరిగి వచ్చినప్పుడు ఈ నెల 27 వ తేదీన మద్రాస్ ప్రభుత్వప్రతినిధులతో చర్చిస్తాడని తెలుస్తున్నది.

నిర్వాసులకు వోటింగ్ హక్కు

డాక్టర్ రాయ్ నిన్న విమానంలో బెంగుళూరికి వెళ్లుతూ మీనంబాకం విమానాశ్రయంలో కొంతసేపు ఆగడం, అప్పుడు ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు మున్నగువారితో ముచ్చటించారు.

డాక్టర్ రాయ్ విమానం దిగగానే, చెన్నరాష్ట్రంలో ఎన్నికల ఏర్పాట్లు ఎలావున్నవని ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారిని ప్రశ్నించారు "ఎన్నికలు ఎప్పుడు జరిగినా మేము సిద్ధమే" అని శ్రీ రెడ్డిగారన్నారు

పిదప, పశ్చిమ బెంగాల్ నియోజకవర్గాల విభజనను గురించి శ్రీ గోపాలరెడ్డిగారు డాక్టర్ రాయిని ప్రశ్నించారు

వోటర్ల జాబితాలలో తమపేళ్లు కూడా చేర్చాలని నిర్వాసులు ఆతురపడుతున్నందున నియోజకవర్గాల విభజనలో కొంత చిక్కు ఏర్పడింది. నిర్వాసులకు వోటింగుహక్కును గురించి కేంద్రప్రభుత్వం నవంబర్‌లోగా ఒక నిర్ణయానికి రాగలదని ఆయన అన్నారు.

పిదప డాక్టర్ రాయ్ విమానాశ్రయం ఫలాహారశాలలో అల్పాహారం పుచ్చుకున్నారు.

మైసూరు ప్రభుత్వం 2,000 నిర్వాసుల కుటుంబాలకు పునరావాసం కల్పించడానికి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

పండిట్ నెహ్రూ విమర్శకు శిఖ్ఖు నాయకుని జవాబు

న్యూఢిల్లీ, అక్టోబర్ 16—

పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ శిఖ్ఖులయధార్థ పరిస్థితులు తెలియనందువనే వారి వాంఛలను విరసిస్తున్నాడని శిరోమణి అకాలీదళ్ అధ్యక్షుడు పార్లమెంటుసభ్యుడు సర్దార్ హుకుంసింగ్ ఇటీవల ఒక ప్రకటన చేశారు,

పండిట్ జవాహర్‌లాల్‌నెహ్రూ శిఖ్ఖుల వాంఛలను సహేతుకంగా పరిశీలించక, ప్రత్యేక రాష్ట్రం కోసం ఆంగలార్చని విమర్శించడం పరిపాటిని. తూర్పు పంజాబ్ సరిహద్దులను భాషాసంస్కృతుల ఆధారంగా సవరించవలెననే వాంఛ తప్ప ప్రత్యేక రాజ్యవాంఛ శిఖ్ఖులకు లేదని, ఆయన అన్నాడు.

రంగవల్లి చిత్రలేఖకునికి సన్మానం

మద్రాసు అక్టోబర్ 16—

ఇక్కడ రాజాజీహాలులో 21 రోజులపాటు రాంగోళ్ళతో చిత్రలేఖనాన్ని ప్రదర్శించిన చిత్రలేఖకుడు శ్రీ ఆచారికు నేడు 5,000 రూపాయల నిధి బహూకరించబడింది

హైదరాబాద్ నియోజక వర్గాలు

ఎలెక్షన్ కమీషనరుకు విభజన సలహాసంఘం నివేదిక

హైదరాబాద్, అక్టోబర్ 15—

హైదరాబాద్ నియోజకవర్గాల విభజనసంఘం తన కార్యకలాపాన్ని ముగించి ఇండియా ఎలెక్షన్ కమీషనరుకు తన నివేదికను అందజేసింది,

ఈ నివేదిక ప్రకారం సంస్థాన శాసనసభకు 175 మంది సభ్యులు ఎన్నుకోబడుతారు. పార్లమెంటుకు 25 మంది ఎన్నుకోబడుతారు,

సంస్థాన శాసనసభకు ప్రతినిధులను ఎన్నుకొనడంకోసం. 27 త్రిసభ్యనియోజకవర్గాలు, (వీటిలో 25 నిమ్నజాతులకు, ఆదివాసులకు ప్రత్యేకించబడుతాయి) 18 ద్విసభ్యనియోజకవర్గాలు, (వీటిలో కొమ్మిది నిమ్నజాతులకు ఆదివాసులకు ప్రత్యేకించబడుతాయి) 58 ఏకసభ్యనియోజకవర్గాలు ఏర్పాటు చేయబడ్తాయి

పార్లమెంటుకు ఎన్నుకోబడే 25 మంది సభ్యులలో 13 మంది తెలుగుప్రాంతంనుంచి, ఏడుగురు మరాఠ్వాడానుంచి, ఐదుగురు కర్నాటక ప్రాంతంనుంచి ఎన్నుకోబడాలని సూచించబడింది.

డిపెన్యూల వర్గీకరణ

1908 హైదరాబాద్ డిపెన్షన్ షరతుల ఉత్తరువు అనే కొత్త ఉత్తరువును నిజాం ప్రభుత్వం నేడు అమలుపరచింది.

ఈ ఉత్తరువు ప్రకారం డిపెన్యూలు వారి ఆరోగ్యం, విద్య, అంతస్తు, జీవనపద్ధతి మున్నగువాటినిబట్టి రెండు తరగతులుగా వర్గీకరించబడుతారు.

డిపెన్యూల దుస్తులు. నివాసం, ఇంటర్వ్యూలు ఉత్తర ప్రత్యుత్తరాలు మున్నగునవి కారుణ్య దృష్టితో ఏర్పాటు చేయబడినవి.

పాకిస్తాన్ ప్రాజెక్టులు

పరిశీలనకు ప్రపంచ బ్యాంకి నిపుణుల ప్రయాణం

వాషింగ్టన్, అక్టోబర్ 13—

పాకిస్థాన్ ప్రభుత్వం రూపొందించిన ఆర్థిక ప్రణాళిక క్రింద అనేక ప్రాజెక్టులను పరిశీలించడానికిగాను ప్రపంచ బ్యాంకి నిపుణులతో కూడిన ఒక ప్రతినిధివర్గంవారు పాకిస్థాన్‌కు బయలుదేరుతున్నారని నేడొక ప్రకటన జరిగింది

నేడిక్కడనుంచి విమానంమీద బయలుదేరుతున్న ఈ ప్రతినిధి వర్గం ఆరువారాలపాటు పాకిస్థాన్ అంతటా పర్యటన చేస్తారు.

పాకిస్థాన్ ప్రభుత్వం ఆహ్వానంమీద బయలుదేరుతున్నవారు ఇరిగేషన్ వ్యవసాయం హైడ్రో-విద్యుచ్ఛక్తి, థర్మల్ పవర్, ప్రాజెక్టులు రైల్వేలు ఓడరేవుల అభివృద్ధి సమస్యలు. పత్తి మిర్యాలు జనపనార, ఉన్ని, పరిశ్రమలు, వార్తా సౌకర్యాలకు సంబంధించిన ప్రణాళికలను సమగ్రంగా పరిశీలించగలరని తెలుస్తున్నది.

(5 వ పేజీ తరువాయి)

దానికి ట్రూమన్ పసిఫిక్ ప్రాంతానికి వస్తాడన్న వార్త దూరప్రాచ్యంలో అందరికీ విశేష ఉత్సాహాన్ని కలిగించకపోదు.

ఈ సందర్భంలో ప్రెసిడెంట్ ట్రూమన్ పసిఫిక్‌యాత్ర, పసిఫిక్ ప్రాంతంలో శాంతిభద్రతల రక్షణ జరిగితీరాలని ఆసియాఖండం స్వతంత్రంగా వుండితీరాలని అమెరికా ప్రభుత్వం కృతనిశ్చయాన్ని వ్యక్తపరుస్తున్నదని చెప్పవచ్చు.

ట్రూమన్‌కు విజయం

వేక్‌దీవి సంప్రతింపులపై అభిజ్ఞుల వ్యాఖ్య

హోనలూలూ అక్టోబర్ 15—

వేక్‌దీవినుంచి అమెరికాకు తిరిగివెడుతూ ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు హవాయ్‌కి చేరుకున్నారు.

ప్రెసిడెంట్‌తోపాటు వెళ్లిన ప్రత్యేక విలేకరులు నేడు పొద్దున్న హోనలూలూకు తిరిగివచ్చారు ట్రూమన్, ఆయన సలహాదారులు 7,500 మైళ్ల దూరం ప్రయాణం చేసివచ్చిన తరువాత జరిగిన ఈ సమావేశం ఇంత స్వల్పవ్యవధిలో ముగిసిపోవడం వీ రందరికీ ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించింది. అసలు ఈ సమావేశంలో ట్రూమన్ ప్రభుత్వ విధానాలకు, మెకార్థర్ దూరప్రాచ్య విధానాలకు గల భేదాలను గురించి సుదీర్ఘమైన చర్చలు జరుగగలవని అందరూ భావించారు.

ఫార్మోజాకు సంబంధించినంతవరకు ప్రభుత్వ విధానాన్నే జనరల్ మెకార్థర్ అంగీకరించి వుంటాడని అభిజ్ఞులు భావిస్తున్నారు.

ఫార్మోజా సమస్యపై ఈ ఇరువురికీ అభిప్రాయభేదాలు అంకురించిన సంగతి పాఠకులకు విదితమే.

ఫార్మోజా సంగతిగురించి ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటనలో ఏమీ పేర్కొనబడకపోయినప్పటికీ, విదేశాంగ వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవడం తాము సహించలేనని ట్రూమన్ మెకార్థర్‌కు చెప్పివుండవని భావించడానికి అవకాశం లేదని, ఈ సందర్భంలో ప్రెసిడెంట్, తన సలహాదార్లతో ద్వారా తోమాట ఫార్మోజాలో అమెరికా జోక్యం కలిగించుకోవాలని మెకార్థర్ వాదాన్ని అంగీకరించడంవల్ల వచ్చే ఇబ్బందులను గురించి జనరల్ మెకార్థర్‌కు వచ్చి చెప్పి ఉంటాడని కూడా వారు భావిస్తున్నారు.

మెకార్థర్ ప్రభుత్వ విధానాన్ని ఆమోదించడనే వార్తే నిజమైనట్లయితే అది ఒక క్లిష్ట సమస్యను పరిష్కరించడంలో ట్రూమన్ సాధించిన ప్రతిభకు నిదర్శనంగా, ఆయన గౌరవం తప్పక ఇనుమడించగలదని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు

సోమవారం పొద్దున్నే ప్రెసిడెంట్ ట్రూమన్ శాన్‌ఫ్రాన్సిస్కోకు వెళ్లి బుధవారంనాటికి వాషింగ్టన్ చేరుకుంటారు.

రేడియో

(బుధవారం, అక్టోబర్ 18)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 6.55 ప్రాతఃస్మరణం; 7.0 తెలుగున వార్తలు; 7.15 పీలమ్మా కాదంబి (వీణ, గాత్రం రికార్డులు); 7.30 వి శ్రీనివాసన్ (గాత్ర పాట); 8.0 అంగ్లమున వార్తలు; 8.15 ధర్మవరపు బాబూరావు, గీతావళి

మధ్యాహ్నం 1.0 చిత్రవాణి (రికార్డులు); 1.30 అంగ్లమున వార్తలు; 1.40 హిందీలో వార్తలు; 1.50 తెలుగున వార్తలు; 4.0 గానసుధ (రికార్డులు).

సాయంత్రం 5.30 కవిరాయని జోగారావు (వీణ); 6.0 అంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6.20 ధర్మవరపు బాబూరావు (భావగీతాలు); 6.30 "గ్రామస్థుల కార్యక్రమం"; 7.0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామస్థుల కార్యక్రమం"; కమీపూజ (భారతం) పురాణ కాలక్షేపము; 7.30 వారావళము (రికార్డులు); 7.45 సూచనలు: వేల. వాతావరణం— ప్రసంగము వి. రామయ్య; 8.0 వి శ్రీనివాసన్ (గాత్రపాట); 8.30 కవిరాయని జోగారావు (వీణ) 9.0 అంగ్లమున వార్తలు; 9.15 ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు: సీతాకల్యాణం—(విజయ విద్యాంసులు; 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7.30 ఎ. ముత్తయ్య (వీణ); 8.0 అంగ్లమున వార్తలు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 12.30 ఎస్. నటరాజన్ (వయోలిన్); 1.30 అంగ్లమున వార్తలు; 1.40 హిందీలో వార్తలు; 1.50 ఫిలింసంగీతం (రికార్డులు); 4.30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 6.0 నుండి 7.0 వరకు, 270 3 మీటర్లలో 5.30 ప్రమీలారావు; 6.0 అంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (అంగ్లమున); 6.20 కె వి జానకి; 7.0 జి వి లక్ష్మయ్య (వీణ); 7.30 ఆంధ్ర సమ్మేళనం; 8.0 టి. ఎస్. విజయలక్ష్మి (గాత్రపాట), 9.0 అంగ్లమున వార్తలు; 9.15 "వంటచెరుకు"—ప్రసంగం ఇంగ్లీషులో—ప్రొఫెసర్ అనంత వైద్యనాథన్, 10 0 శాస్త్రీయ సంగీతం (రికార్డులు), 10.30 ప్రసార సమాప్తి

(బి)

270 3, 41.32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7.15 ఎస్. వి సుబ్బయ్య భాగవతర్ (రికార్డులు).

270 3, 31 8 మీటర్లలో మధ్యాహ్నం 12.0 కార్మికుల కార్యక్రమం; 1.0 గీతమాలిక (రికార్డులు), 1.40 "ఫిలిం సంగీతం" (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు; 2.0 గోటువాద్యం (విజయ విద్యాంసులు); 2.15 హరికేశ నలూర్ ఎన్. వైద్యలింగం (గాత్రపాట); 4.0 పి ఎ పుష్ప

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6.0 నుండి 7.0 వరకు; 60 98 మీటర్లలో 6 20 "సాయంసంగీతం" (రికార్డులు); 6.30 "గ్రామస్థుల కార్యక్రమం" ప్రజారోగ్యము మురికిపీరు పరిశుభ్రత—ప్రసంగం, దలివలి చెమ్మెక్క— పాట, విశేషాలేమిటి: ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7.0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామస్థుల కార్యక్రమం"; కమీపూజ (భారతం)— పురాణ కాలక్షేపం: 7.45 ఆదరించవలెనా: అన్నదానము – చర్చ, పాల్గొనువారు: ఎన్ జి ఆచార్య, వి అమ్మన్నరాజా. 8.0 సాయుజ్యము—సంగీతరూపకము; 9.30 ఏలూర్ రాయప్ప (క్లారినెట్); 10.30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411.0 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7.15 విజయ విద్యాంసులు (వయోలిన్ యుగళము);8.0అంగ్లమునవార్తలు,8.15 కమలాబాయ్ పోతదార్ (ఖ్యాల్ జౌన్‌పురి); 8.35 కన్హయాలాల్ (దాద్రా); 8.45 ఖ్యాల్‌పే గీతక్ (రికార్డులు); 9.0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12.30 కిరనేకి గాయకీ (రికార్డులు); 1.0 (రికార్డులు); 1.10 (రికార్డులు); 1.30 అంగ్లమున వార్తలు; 1.40 రామభజన (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు

సాయంత్రం 5.30 బచ్చోంకా ప్రోగ్రాం; 6.0 అంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు; 6.20 భవానీ సింగ్ (భజన్); 6.30 కమల్‌బాయ్ పోతదార్ (ఖ్యాల్, పూరియ) 6.45 "గ్రామపీమ" వి. లలిత: కర్ణాటక సంగీతం; 7.0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామపీమ" అనుమానం—నాటిక. రచన: కె నరసింహమూర్తి. అధికాహారోత్పత్తి—సంభాషణ: విశేషాలు. మార్కెట్ ధరలు, వాతావరణం; 8.15 "నేటి హైదరాబాద్" —ప్రసంగం 8 30 భవానీ సింగ్ (భజన్, గీత్) 8.40 కమల్‌బాయ్ పోతదార్ (ఖ్యాల్, బాగేశ్రీ); 9.0 అంగ్లమున వార్తలు; 9.15 హిందీలో వార్తలు; 9.30 శ్రోతల కోరికలు (రికార్డులు); 10.15 ప్రసార సమాప్తి.

ముస్లింలిగ్ మనుగడ

మిస్టర్ ఇస్మాయిల్ అభిప్రాయం

కాలికట్, అక్టోబర్ 15—

ముస్లింలు తమ హక్కులను ముస్లిం లీగ్ ద్వారానే రక్షించుకొనగలరు కనక ముస్లిం లీగ్ స్వతంత్ర సంస్థగా వుండక తప్పదని అఖిలిండియా ముస్లింలీగ్ అధ్యక్షుడు మిస్టర్ మహ్మద్ ఇస్మాయిల్ నేడిక్కడ బహిరంగ సభలో ఉపన్యసిస్తూ చెప్పారు

ముస్లింలీగ్‌ను ఒకరాజకీయ సంస్థగా వుంచడం కూడా ప్రభుత్వ శ్రేయస్సు దృష్ట్యా అవసరమని దీనికోమత సమస్య అనేది లేదనికూడా అన్నాడు

ప్రభుత్వ విధానాలను ముస్లింలీగ్ బలపరుస్తున్నా ప్రభుత్వాన్ని విమర్శించగల హక్కు నూతన రాజ్యాంగం ప్రకారం తమకు కలదని కూడా ఆయన వివరించారు.

రూ. 1,000 పొందండి!

సునాయాసంగా ఆర్జించవలెనంటే మీరు రూపాయలు పొంద గలుగుతారు వేడే ఈ విలాసాకి వ్రాయండి —

CALICO SILK CO., Post Box 106, CALCUTTA-1.



డిజైన్ పుస్తకము

అనేక రకాల ఎంబ్రాయిడరీ పనులకు నమూనాలుగలవు ధర రూ 3-0-0 పోస్టేజి 0-7 ఎంబ్రాయిడరీ మిషను రూ 3-8-0 పోస్టేజి 0-14-0 ఇంగ్లీషులో వ్రాయండి.

DEEN BROTHERS, ALIGARH-17.

రు. 100 బహుమానం

(గవర్నమెంటు రిజిస్టర్డు)

తెల్ల వెంట్రుకలను అంత మొందించండి: రంగులు వాడకండి మా ఆయుర్వేద మహానన "సెంట్రల్ మోహిని ఆయిల్" 60 ఏళ్లదాకా నల్లగా ఉంచును ఇది మీ దృష్టిని వృద్ధిపరచి తలనొప్పిని కుదుర్చుతుంది. కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రు 2-0-0 లో ఒక సీసా మూడు ఒకసారి 5-8-0) కొనండి. హెచ్చు తెల్లబడితే 3-0-0 పెద్ద (మూడు ఒకసారి 9-0-0)కొనండి. తలంతాతెల్లబడితే రు 5-0-0లది(మూడుఒకసారి రు 12) కొనండి ఇది అబద్ధమని ఋజువుచేసినవారికి రు 100 బహుమానం పూర్తి విశ్వాసానికి అణాస్టాంపు పంపి గ్యారంటీ తీసుకొనండి.

Bharat Kalyan Aushadhalaya, Post Bag No 6725, Calcutta.

స్టాకు సిద్ధంగా యున్నది

3½ హెచ్. పి.		లిస్టర్సు
5. హెచ్. పి.		లిస్టర్సు.
6 హెచ్ పి.		యూనివర్సు.
5 మరియు 7½ హెచ్ పి		రస్టన్సు (పర్కిన్స్)
10 మరియు 12 పి. బి హెచ్		యూనిఫోమ్సు.

సంయుతారు త్వరపడుడు.

ఏకో ఇంజనీరింగు కంపెనీ

2. ఎల్లిబాలుచెట్టివీధి. మదరాసు 1.

'Grams "AECOINCO"

"గ 7 చీరలు"



గ్యారంటీ రంగులలో తయారుచేస్తున్నాము. ధరలు వివరములకు వ్రాయండి.

UNITED HANDLOOM TEXTILES, 11/34, Teppakulam Street, Coimbatore

మిత్రరాజ్యసమితి సమష్టి సైన్య నిర్మాణ తీర్మానం

సవరణలతో జనరల్ అసెంబ్లీ ఆమోదం తథ్యమట

లేక్‌సక్సెస్, అక్టోబర్ 15—

ప్రపంచంలో దురాక్రమణను ప్రతిఘటించే నిమిత్తం మిత్రరాజ్యసమితి సభ్యదేశాల సాయుధబలాలతో ఒక అంతర్జాతీయ సైన్యం నిర్మించబడాలనే "అచిసన్ ప్రణాళిక", ఈ వారాంతంలో సవరించబడిన రూపంలో జనరల్ అసెంబ్లీ ఆమోదాన్ని తప్పక పొందగలదని నేడిక్కడ రాజకీయ పరిశీలక వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

తగువిధంగా సవరించబడిన ఈ ఏడు రాజ్యాల తీర్మానం పాఠం నేడిక్కడ ప్రకటించబడింది.

రాజకీయ సంఘంలో ఈ తీర్మానంపై చర్చ జరిగిన సందర్భంలో అనేకరాజ్యాల ప్రతినిధి వర్గాలు సూచించిన సవరణలు దీనిలో పొందుపరచబడ్డాయి. అయితే, దీనిలోని ముఖ్యమైన క్లాజులుమాత్రం మార్చబడలేదు.

ఈ ఏడు రాజ్యాలతీర్మానంప్రకారం మిత్రరాజ్యసమితిలో సభ్యత్వంగల ప్రతిరాజ్యంకూడా మిత్రరాజ్యసమితి దురాక్రమణను సమర్థంగా ఎదుర్కొన గలిగేనిమిత్తం తన అధికారాలలో కొంత భాగాన్ని దానికి అప్పగించవలసి వున్నది.

ఏ ప్రాంతంలో నైనా విపత్కర పరిస్థితి ఏర్పడ గల పక్షంలో దానిని గురించి చర్చించే నిమిత్తం అవసరమైతే 24 గంటలలో జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశం ఏర్పాటుచేయ బడ గలవి వున్నది.

మిత్రరాజ్య సమితి ఆధ్వర్యం క్రింద అంతర్జాతీయ సైన్య నిర్మాణానికై సభ్య దేశాలన్నీ తమ జాతీయ సైన్యాలలో కొంత భాగాన్ని కేటాయించాలని విధిస్తున్న తీర్మాన భాగం కొంత మార్పు చేయబడింది.

రాజకీయసంఘంలో ఉపన్యసించిన ప్రతినిధులలో 38 మందికిపైగా ఈ ఏడు రాజ్యాల తీర్మానాన్ని తాము బలపరచగలమని అప్పుడే తెలియజేశారు ఈ వారాంతంలో చేయబడిన సవరణలతో తీర్మానంపై అంతకుముందు బయలుదేరిన విమర్శలు కొన్ని తొలగిపోయాయి అందుచేతనే, జనరల్ అసెంబ్లీలో ఈ తీర్మానం ఆమోదించబడడానికి అవసరమైన మూడింట రెండువంతుల మెజారిటీ వోట్లు తప్పకరాగలవనే పరిశీలక వర్గాలలో విశ్వసించబడుతున్నది.

సవరించబడిన తీర్మానంపై రాజకీయసంఘంలో రేపు అంతంవారీగా చర్చ ప్రారంభమౌతుంది.

తీర్మాన పాఠం

వివిధరాజ్యాలు ప్రతిపాదించిన సవరణలు పొందుపరచబడిన పిమ్మట తీర్మాన పాఠం క్రింది విధంగావున్నది.

"భద్రతాసంఘంగాని జనరల్ అసెంబ్లీగాని సిఫారసు చేసినప్పుడు మిత్రరాజ్యసమితి సైన్యంగా వినియోగించబడే నిమిత్తం సమితిలో సభ్యత్వంగల ప్రతి రాజ్యం కూడా తన జాతీయ సైన్యంలో కొంత భాగాన్ని ఎప్పుడు కోరితే అప్పుడు తన రాజ్యాంగ చట్టానికి అనుగుణంగా పంపే నిమిత్తం తగు శిక్షణ నిచ్చి, సాయుధ సమాయత్తంగా వుంచాలి భద్రతాసంఘం గాని, జనరల్ అసెంబ్లీ గాని చేయగల సిఫారసు ప్రపంచ ప్రణాళికలోని 51 వ ఆర్టికల్ ప్రకారం ఆత్మ రక్షణకుగాని, సమష్టి రక్షణకుగాని ఇట్టి సేనలకుగల హక్కు కేమీ భంగం లేని పద్ధతిని వుండాలని జనరల్ అసెంబ్లీ సభ్య రాజ్యాలకు సిఫారసు చేస్తున్నది"

"సాయుధ సమాయత్తం" అనేమాట ఈజిప్టు సూచన ననుసరించి పొందు పరచబడింది స్వీడన్, మెక్సికో, పెరూ మున్నగు అనేక దేశాలు "తమ రాజ్యాంగ చట్టాన్ని అనుసరించి" అనే పదాలు చేర్చబడాలని ప్రతిపాదించాయి

సమష్టి చర్యల సంపుష్టావనకు సంబంధించి మరొక ముఖ్యమైన సవరణ చేయబడింది. సమష్టి చర్యల సంఘం నియమించబడాలనే సూచనను ఆదిలో ఆస్ట్రేలియా విమర్శించింది గాని. ఇప్పుడు సవరించబడిన రూపంలో దానిని ఆమోదించగలదని తెలుస్తున్నది

వాస్తవంగా శాంతికి భంగకరంగా దురాక్రమణ జరిగితే తప్ప సభ్య రాజ్యాలను తమ సేనలను పంపవలసిందిగా మిత్రరాజ్యసమితి కోరరాదని యూగోస్లావియా, ఇజ్రాయల్ చేసిన సూచనలు ఆమోదించబడ్డాయి తీర్మానం మొదటి రూపంలో "శాంతికి భంగకరమగల ప్రమాదం ఏర్పడినప్పుడు"అని కూడా ఉదాహరించబడింది.

కొత్త తీర్మానం ప్రకారం భద్రతాసంఘంలో కనీసం ఏడుగురు సభ్యులుగాని, మిత్రరాజ్య సమితిలో అత్యధిక సంఖ్యాకమైన దేశాలుగాని కోరినట్లయితేనే 24 గంటలలోగా జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశం జరపబడుతుంది

విమానం ఇంజన్‌లో రెండులక్షల రూపాయలు

ముగ్గురు అమెరికన్ వైమానికుల అరెస్టు

పారిస్, అక్టోబర్ 14—

ఓర్లీ విమానాశ్రయంలోని ఒక విమానంలో 2,00,000 రూపాయలు కట దొరికిన సందర్భంలో ముగురు అమెరికన్ వైమానికులను ఫ్రెంచి పోలీసు అధికారులు అరెస్టుచేసి జైలులో పెట్టారు. అయితే వారు ఆ రెస్సుని దొంగతనంగా ఇతరదేశాలకు చేరవేసేవారుమాత్రం కాదు.

దొంగతనం చేశారని అరెస్టైనవారికం విదేశీ మారక నిబంధనలను ఉల్లంఘించారని వారిపై నేరారోపణ చేయబడింది.

వీరందరూ ట్రాన్స్‌వరల్డ్ ఎయిర్‌లైన్ సేవ జిల్ మెకానిక్ చెకింగ్ సిబ్బందికి చెందినవారు

రాజస్థాన్ పాకిస్థాన్ సరిహద్దులలో జరిగే నేరాలను గురించి చర్చించడానికి రాజస్థాన్ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ మిశ్ర కచ్ సంపాదాలను ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ వి పౌవర్ ఈ నెల 14 వ తేదీన కరాచీ వెళ్లారు.

"బొందిలో ప్రాణం వుండగా పోరాటం మానము"

చెక్ శాంతి సంఘానికి ఉత్తర కొరియా సందేశం

ప్రాగ్, అక్టోబర్ 15—

"అంతిమ విజయసాధనకై మా బొందెలో ప్రాణం వున్నంతవరకు పోరు తీరుతాము" అని ఉత్తర కొరియా చెకొస్లోవాకియా శాంతిసంఘానికి మిస్టర్ జిరీ హైనెక్ ద్వారా అందజేసిన సందేశం ద్వారా తెలియజేసింది

మిస్టర్ జిరీహైనెక్ చెక్ శాంతిసంఘ సభ్యులలో ఒకరు ఈయన ఇప్పుడు కొరియాను సందర్శిస్తున్నారు.

కొరియా యుద్ధం తొలి వార్తలు

ప్యాంగ్‌యాంగ్‌కు 40 మైళ్లలో మిత్రరాజ్య సేనల విజృంభణ

ఉత్తర కొరియాలో అయిదింట ఒక వంతు భూభాగం తమ వశమైనట్లు మెకార్థర్ ప్రకటన

టోకియో, అక్టోబర్ 15—

ఉత్తర కొరియన్ రాజధానీనగరం ప్యాంగ్‌యాంగ్ వైపుగా చొచ్చుకపోతున్న మిత్రరాజ్య అగ్ర సైనికదళాలు నేడు నగరానికి 40 మైళ్ళ దూరంలోని కీలక రోడ్ జంక్షన్ సువాన్ శివార్లను చేరుకొన్నట్లు యుద్ధరంగంనుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

మిత్రరాజ్య బలాలు విస్తృతవలయాకారంలో ప్యాంగ్‌యాంగ్ వైపుగా పురోగమిస్తున్నవి. బ్రిటిష్ అమెరికన్ దళాలు చిన్న పట్టణమన్న కుమ్సన్ నుంచి వాయవ్యదిశగా విజృంభిస్తున్నవి.

దక్షిణ కొరియన్ సైనికులు ఇన్‌చన్ నుంచి ఉత్తర దిశగా పురోగమిస్తూ పెక్కుమంది ఉత్తర కొరియన్లను ఖైదీలుగా పట్టుకొన్నారనీ, వీరు ఉత్తరకొరియన్ల ప్రతిఘటన నెదుర్కొనవలసి లేదనీ నేడు మెకార్థర్ సేనాని ప్రధాన కార్యాలయం ప్రకటించింది.

38 వ అక్షాంశరేఖకు ఉత్తరంగా 12 మైళ్ల దూరంలోని కుమ్సన్ రంగంలో ఉత్తరకొరియనుల క్రమబద్ధ ప్రతిఘటన పూర్తిగా సమసిపోయిందని, నిన్న అన్ని రంగాలలోను 4,000 మంది ఉత్తరకొరియనులు ఖైదీలుగా పట్టుబడడంతో ఇంతవరకు చిక్కిన ఉత్తరకొరియన్ యుద్ధఖైదీల సంఖ్య 60,000 కు పెరిగిందని కూడా మెకార్థర్ సేనాని ప్రధాన కార్యాలయం ప్రకటన తెల్పుతున్నది.

ప్రెసిడెంట్ ట్రూమన్‌తో సంభాషించి తిరిగి వచ్చిన పిమ్మట మెకార్థర్ సేనాని ఒక ప్రకటన చేస్తూ తన బలాలు అప్పుడే ఉత్తరకొరియాలో అయిదింట ఒకవంతు భూభాగాన్ని ఆక్రమించుకొన్నవని అన్నాడు.

మిత్రరాజ్య విమానాలు వరుసగా మూడవ రోజునకూడా కొరియా పశ్చిమకోస్తాను సినాన్‌జు ప్రాంతంపై దాడిజరిపి, దక్షిణదిశనుంచి ప్యాంగ్‌యాంగ్‌కు వ్యాపించిన రోడ్లను ధ్వంసంచేసినవి ఈ ప్రాంతంలోనే మిత్రరాజ్యబలాలు కొత్తగా ఓడలనుంచి దిగి ముట్టడి ప్రారంభించగలవను కొంటున్నారు.

ప్యాంగ్‌యాంగ్‌కు తూర్పున 23 మైళ్ల దూరంలోని ఫాండుంగ్‌దగ్గరలో రైల్వేస్టేషనులపైన, సైనిక స్థావరాలపైన మిత్రరాజ్య విమానాలు రాకెట్లను ప్రయోగించినవి.

శరణాగతి కావలసినదిగా ఉత్తర కొరియన్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తూ మిత్రరాజ్య విమానాలు నిన్న నేడు కూడా కరపత్రాలను విరజిమ్మినవి.

ఒక దక్షిణ కొరియన్ డివిజన్ ఉత్తర కొరియాలోని పారిశ్రామిక కేంద్రం హామ్‌హంగ్‌కు దక్షిణంగా 29 మైళ్ల దూరంలోని యోంగ్‌హంగ్‌లో ప్రవేశించింది.

యాంగ్‌హంగ్ చేరుకొనడానికి దక్షిణకొరియన్ సైనికదళం గాలకు మైదున్నర వంతున పురోగమించింది.

దక్షిణకొరియన్ సైనికదళాలు జపాన్‌కోస్తాకు చేరదగివున్న అంటునగరాలు హామ్‌హంగ్, హంగ్‌నామ్‌లను పట్టుకొనడానికే ప్రయత్నిస్తున్నవి

దక్షిణ కొరియన్లు శనివారంనాడు 490మంది ఉత్తరకొరియన్ సైనికులను ఖైదీలుగా పట్టుకున్నారు

పశ్చిమ రంగంలో యోంగ్‌పోదు వైపుగా పురోగమించిన దక్షిణ కొరియన్, అమెరికన్ ప్రథమ ఆశ్వికదళాలు పన్‌సాన్‌నుంచి పశ్చిమ దిశగా వ్యాపించిన రోడ్డుపైన ఉత్తర కొరియన్ల తీవ్ర ప్రతిఘటన నెదుర్కొన్నవి

యోంగ్‌యాంగ్‌ను కాపాడుకొనడం నిమిత్తం 75 ఉత్తరకొరియన్ లారీలు, కార్లుకలం కాన్వాయి ఒకటి పరిపోన్‌నుంచి పెనుతున్నట్లు మిత్రరాజ్య పర్యాలోకన వైమానికులు అన్నారు.

కొరియా తూర్పు కోస్తాలోని క్యానంగ్‌కు ఉత్తరంగా మిత్రరాజ్య సైన్యాలను ఉత్తర కొరియన్ టాంకు, విమానదళాలు ఎదుర్కొని అధిక నష్టం సంభవిస్తున్నవని ప్యాంగ్‌యాంగ్ రేడియో నేడు అన్నది.

"ఉత్తర దిశగా తిరోగమించడం యుద్ధం పూర్తి అయినట్లే" అని ఒక ఉత్తరకొరియన్ సేనాని తమకు ఆదేశించినట్లు నిన్న దక్షిణ కొరియాలో ఖైదీగా చిక్కిన ఒక ఉత్తర కొరియన్ సైనికుడు అన్నాడు.

విజయానికి పిమ్మట గెరిల్లా వ్యతిరేక చర్యలు

జనరల్ హార్డింగ్ సూచన

టోకియో, అక్టోబర్ 15—

మిత్రరాజ్య బలాలు విజయం సంపాదించిన పిమ్మట కొరియాలోని బ్రిటిష్ సైనిక దళాలు సరిహద్దు ప్రాంతంలో గెరిల్లా నిర్మూలనచర్యలకు వినియోగించబడవచ్చునని దూరప్రాచ్యంలోని బ్రిటిష్ భూతల దళాధిపతి జనరల్ సర్ జాన్‌హార్డింగ్ నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో అన్నాడు.

సరిహద్దు అంటే మంచూరియా సరిహద్దు అనే తన తాత్పర్యమన్నాడు.

కొరియాలో కామన్వెల్తు సైన్యాలున్న రంగాన్ని రెండు రోజులపాటు పర్యవేక్షించి నేడు ఇక్కడకు వచ్చాడు

బ్రిటిష్ దళాల రవాణాన్ని ఇటుపైన నిర్ణయించవలసిన బాధ్యత మిత్రరాజ్య భూతలదళాల నాయకుడు జనరల్ వాకర్, మెకార్థర్‌ల దని ఆయన అన్నాడు

ఇండో-చైనాలో ఫ్రెంచివారు ఎదుర్కొంటున్న పరాజయాలు కొరియాలో సంభవిస్తున్న విజయాల ప్రధానాన్ని కొంతవరకు తగ్గించివేయవచ్చునని ఆగ్నేయ ఆసియా రక్షణదృష్ట్యా ఇండో-చైనా ఆయువుపట్టువంటి ప్రాంతమనీ కూడా జనరల్ హార్డింగ్ అన్నాడు.

మిత్రరాజ్యసమితి ఉపసంఘ నిర్ణయం

రీ ప్రభుత్వం తిరస్కృతి

టోకియో, అక్టోబర్ 15—

38 వ అక్షాంశరేఖకు దక్షిణంగావున్న ప్రాంతానికే తమ అధికారాన్ని పరిమితంచేస్తూ మిత్రరాజ్యసమితి చేసిన నిర్ణయాన్ని డాక్టర్ సింగ్మన్‌రీ ప్రభుత్వం నిన్న తిరస్కరించినట్లు నేడు సోల్ నుంచి ఇక్కడకు చేరినవార్తలు తెలుపుతున్నవి

కనీసం మొత్తం కొరియా అంతట ఎన్నికలు జరిపించేవరకు సింగ్మన్ రీ ప్రభుత్వాధికారాన్ని దక్షిణకొరియాకు మటుకే పరిమితం చెయ్యడానికి మిత్రరాజ్యసమితి నియమించిన ఏడురాజ్యాల ఉపసంఘం గత గురువారంనాడు చేసిన నిర్ణయాన్ని గురించి చర్చించడం నిమిత్తం దక్షిణ కొరియన్ మంత్రివర్గం నిన్న అత్యవసర సమావేశం జరిపిన సందర్భంలోనే ఈ నిర్ణయం జరిగింది

ఏడురాజ్యాల ఉపసంఘం ఆమోదించిన తీర్మానం పాఠం తమకు ఇంకా చేరవప్పటికీ, ఇది దురదృష్టాత్మక సంఘటన అని దక్షిణ కొరియన్ ప్రభుత్వ సమాచారశాఖ డైరెక్టర్ హెలెన్‌కిమ్ అన్నాడు.

"మిత్రరాజ్యసమితి ఉపసంఘం ఈ తీర్మానాన్ని తలపెట్టినందుకు, రహస్యంగా ఆమోదించడం విచారకరమని, ఈ చర్య నైతికంగా, కేవలం అనమంజసమైనట్టిదనీ దక్షిణ కొరియన్ ప్రభుత్వం ప్రకటించింది.

"మిత్రరాజ్యసమితి ఆధ్వర్యంలో ఎన్నికలు జరగడం తమకు సమ్మతమేననీ ఇంతవరకు తాము, మిత్రరాజ్యసమితి విచారణ సంఘం అత్యంత సౌహార్దంతో వర్తించిన సందర్భంలో ఈ నిర్ణయానికి అవసరమే లేదని కూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది

దక్షిణ కొరియన్ ప్రభుత్వం ఈ ప్రకటన చెయ్యడానికి పూర్వం అమెరికన్ సేనాని జనరల్ వాకర్‌తో ఇద్దరు మంత్రులు సంభాషించడం గమనార్హమని పరిశీలకులు సూచించారు.

కొరియాయుద్ధంలో జాపనీస్ సైనికులు లేరు

టోకియో, అక్టోబర్ 15—

కొరియాయుద్ధంలో దక్షిణ కొరియనులు కాని, అమెరికనులుగాని జాపనీస్ సైనికులను ఉపయోగిస్తున్నారనే ఆరోపణ నిజంకాదని, నరపరాకోసం మిత్రరాజ్యసమితి వినియోగించిన జాపనీస్ నౌకలలోని నావికులు తప్ప జాపనీస్ ఎవరుకూడా యుద్ధంలో పాల్గొనడమే లేదనీ మెకార్థర్ సేనాని ప్రతినిధి నేటిరాత్రి అన్నాడు.

అమెరికాలో జన్మించిన కొందరు జాపనీస్ అమెరికన్ సేనలతోకూడా వున్నారనీ అయితే వారికి సంపూర్ణమైన అమెరికన్ పౌరసత్వం వుందనీ కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

మిత్రరాజ్య సమితిలో చైనా ప్రాతినిధ్య సమస్య

ఫిలడల్ఫియా సభలో ఇండియా వైఖరిని వివరిస్తూ బి. యస్. రావు ప్రసంగం

ఫిలడెల్ఫియా, అక్టోబర్ 14—

మిత్రరాజ్యసమితిలో ఇండియా శాశ్వత ప్రతినిధి శ్రీ బి. యన్. రావుగారు అమెరికన్ ఫ్రెండ్స్ సర్వీసు కమిటీ ఏర్పాటుచేసిన చర్చలో ప్రసంగిస్తూ, మిత్రరాజ్యసమితిలో కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వం ఇవ్వవలెనని తమ వాదాన్ని పునరుద్ఘాటించారు

ఈ చర్చలో మిస్టర్ రాయ్ రాథర్, అమెరికా యుద్ధ సమాచారశాఖ మాజీ డిప్యూటీ డైరెక్టర్ మిస్టర్ జేమ్స్ వర్బాంగ్, ఫ్రెండ్స్ కమిటీ గౌరవ కార్యదర్శి మిస్టర్ క్లారెన్స్ పికెట్ ప్రభృతులు పాల్గొన్నారు

ఈ సందర్భంలో శ్రీ బి. యన్ రావుగారు ప్రసంగిస్తూ ఒక్కడైనా చిత్తశుద్ధితో కృషిచేసి శాంతి స్థాపనకు తనవంతుకు ఉపయోగించడం సాధ్యమేనని మహాత్మాగాంధీ విశ్వాసమే మిత్రరాజ్య సమితిలో ఇండియాకు పట్టుగొమ్మ అయిందని అన్నారు.

1947లో బెంగాల్‌లో మతకలహాలు జరిగినప్పుడు గాంధీజీ ఏకాకిగా శాంతిసాధనకు ఎట్టి మహత్తర కృషిని సాగించినది శ్రీ రావుగారు వివరించారు

ఆయన ఇంకా ఇలా అన్నారు

"తన వైఖరి న్యాయము. సహేతుకమూ అయిన నాడు చిత్త శుద్ధితో కృషిచేస్తే ప్రతివారు విజయం పొందగలరనే మాట నిశ్చయం వ్యక్తులకు ఏది వర్తిస్తుందో దేశాలకూ అదే వర్తిస్తుంది ఈ ఆశతోనే. ఈ విశ్వాసంతోనే మిత్రరాజ్యసమితిలో ఇండియాకు ప్రాతినిధ్యం వహించి మా కర్తవ్య నిర్వహణకు ప్రయత్నిస్తున్నాము

ఇతర దేశాలవలెనే ఇండియా కూడా పొరపాట్లు చేయవచ్చు ప్రస్తుతం ఇండియా అల్పసంఖ్యాక వర్గాలలో చేరవుళ్ళా ఆ దేశం చిత్తశుద్ధిని గురించి ఎవ్వరూ శంకించరాదు. అల్పసంఖ్యాకులుగా ఉండడం ఈ రోజులలో అంత తేలికకాదు.

అదృష్టవశాత్తు ఇది స్వేచ్ఛకు అలవాలమైన కాపు. అందుచేతనే అప్పుడప్పుడు కొన్ని అపోహలు కలిగినా నేటికీ మా అభిప్రాయాలను స్వేచ్ఛగా వెల్లడించగలుగుతున్నాము

మిత్రరాజ్యసమితిలోకి పెకింగ్ ప్రభుత్వాన్ని చేర్చుకునే సమస్యపై ఇండియా వైఖరిని గురించి పెక్కు అపోహలు ప్రబలి వున్నాయి. ఇవి మరి కొంతకాలంవరకు వుండవచ్చుకూడా.

4750 లక్షలమంది చైనా ప్రజలకు. వారిని పాలించే ప్రభుత్వాన్ని గుర్తించకుండా, దానిద్వారాకాకుండా మిత్రరాజ్యసమితి ప్రణాళికలో హామీ ఇవ్వబడిన మానవస్వత్వాలను ప్రసాదించగలదు

కొరియాలోనేమి చైనాలోనేమి, ఇండోచైనాలోనేమి లేక దూరప్రాచ్యంలో మరెక్కడనైనా పాత పద్ధతులనే పట్టుకు వ్రేలాడేవారు ప్రజాస్వామికవాదులని, వారిని ప్రతిఘటించేవారిని కమ్యూనిస్టులని భావించడం పొరపాటు"

ఆసియాలో వాస్తవ పరిస్థితుల పరిశీలనకు అమెరికాసంస్థలు పరిశీలకులను పంపాలని శ్రీ రావుగారు సూచించారు.

ఇండో-చైనా యుద్ధంలో విజయ సాధన

ఫ్రాన్స్ ఒంటరిగ్గాసాధించడం కష్టమట

మార్సెయిల్స్, అక్టోబర్ 15—

ఫ్రెంచి సోషలిస్టుపార్టీ సెక్రెటరీ జనరల్ ముష్యూర్ గై మోలెట్ నేడు ఒకప్రకటన చేస్తూ, ఇండో చైనాలో వియత్‌మిన్ గెరిల్లాలను ఫ్రాన్సు ఒంటరిగా నిర్జించి, విజయాన్ని సాధించడం కష్టసాధ్యమని అన్నాడు.

"కొరియా యుద్ధంలో ప్రవేశించకుండా మావ్ సె టుంగ్‌ను వెనుకకులాగిన భయ సందేహాలు ఇండోచైనా విషయంలో వుండకపోవచ్చు పైగా కొరియాలో సంభవించిన అపజయానికి పరిహారంగా రష్యా మరొకచోట విజయాన్ని సాధించగోరవచ్చు ఇది బహు జాగ్రతగా యోచించవలసిన విషయం" అని ఆయన అన్నాడు

విదేశాలనుంచి అందే సహాయంతో ఫ్రాన్సు ఇండోచైనా సమస్యను పరిష్కరించలేక పోయినట్లయితే దానిని అంతర్జాతీయ సమస్యగా భావించి, అంతర్జాతీయంగా పరిష్కరించే మార్గాన్నే నిర్ణయించాలి' అని కూడా ముష్యూర్ మోలెట్ అన్నాడు.

ఉత్తరకొరియాపై సింగ్మన్‌రీకి అధికారం

ఇవ్వరాదు ఇవాట్ సూచన

కాన్‌బెరా, అక్టోబర్ 15—

ఉత్తర కొరియన్ ప్రజలే తమ ప్రభుత్వాన్ని ఎన్నుకోవాలని, ఉత్తర కొరియాపై సింగ్మన్‌రీ ప్రభుత్వాధికారం విధించబడకుండా వారించాలనీ మాజీ ఆస్ట్రేలియన్ విదేశాంగమంత్రి మిస్టర్ హెర్బర్ట్ ఇవాట్ నేడు ఇక్కడ పేర్కొన్నాడు

విదేశీయుల రాకపై అమెరికా నిర్బంధాలు

అగమ్యపరిస్థితికి దారితీసినవట

వాషింగ్టన్, అక్టోబర్ 14—

అమెరికాకు రానున్న విదేశీయుల ప్రయాణానుమతి పత్రాలను అమెరికన్ ప్రభుత్వం రద్దు చెయ్యడంవల్ల అగమ్య పరిస్థితి ఏర్పడ్డది. వచ్చే వారం న్యూయార్కులో జరుగనున్న ప్రపంచ వైద్యసంస్థ నాలుగవ సమావేశానికి హాజరు కావలసిన 50 మంది ప్రతినిధుల ఎగ్జిట్ వీసాలు నిలిచి పోయినవని తెలుస్తున్నది

వేలమైళ్ల ప్రయాణం, రెండుగంటల మంతనం: వేక్ దీవి చర్చల సరళి

వేక్‌దీవి, అక్టోబర్ 15—

కొరియా సమస్యను గురించి, జపాన్ శాంతి సంధిని గురించి, మొత్తంమీద పసిఫిక్ ప్రాంతం రక్షణను గురించి తాను జనరల్ మెకార్థర్‌తో సంప్రతించానని, ఈ సంప్రతింపులు సంతృప్తికరంగా, కడు ఉపయోగకరమైన ధోరణిలో జరిగినవని, ప్రెసిడెంట్ ట్రూమన్ తమ సంప్రతింపుల అనంతరం ప్రకటించారు.

ఈ సంప్రతింపులు బహుశా రెండు గంటలకు మించి జరగకపోవడం అందరికీ ఎంతో ఆశ్చర్యాన్ని కలిగించిందని చెప్పవచ్చు.

ఈ సంప్రతింపులు ముగిసినవెంటనే ట్రూమన్ మెకార్థర్‌లు ఎవరిదోవను వారు వెంటనే వేక్‌దీవి నుంచి బయలుదేరివెళ్లారన్న వార్తను ఆంధ్రప్రభ నిన్ననే ప్రకటించింది. —ఎడిటర్

ప్రెసిడెంట్ ట్రూమన్ ఈ సందర్భంలో ఒక ప్రకటనచేస్తూ, ఆయా సమస్యలపై తాముభయులూ ఇంచుమించుగా ఏకాభిప్రాయులై ఉండడమే ఈ సమావేశం అనుకోకుండా ఇంత స్వల్ప వ్యవధిలో ముగియడానికి కారణమని అందువల్లనే, సాధ్యమైనంత త్వరలో జపాన్‌కు తిరిగి వెళ్లాలన్న జనరల్ మెకార్థర్ అభిమతాన్ని చెల్లించడానికి వీలుగా చర్చలు త్వరితగతిని ముగియడానికి వీలుకలిగిందని పేర్కొన్నాడు.

వాషింగ్‌టన్‌లోని ప్రభుత్వ విధానాలకు, కొరియాలోయుద్ధతంత్రానికిమధ్య పరస్పర సమన్వయం విశేషంగా వున్నందునవే ఈ చర్చలు ఇంత సుగమంగా జరగడానికి అవకాశం కలిగిందని కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటించాడు.

ఈ సమన్వయాన్ని దర్శించ సందర్భంలో జనరల్ మెకార్థర్ విశేషంగా మెచ్చుకున్నాడట

చర్చల సందర్భంలో తన నాయకత్వం క్రింద మిత్రరాజ్యసమితి సేనలు చూపుతున్న విశేష సామర్థ్యాన్ని అవక్రపరాక్రమాన్ని జనరల్ మెకార్థర్ ప్రెసిడెంట్ ట్రూమన్‌కు స్పష్టంగా తెలియపరిచాడట.

ఈ ప్రాంతం అంతటను శాంతి భద్రతలనే సత్వరమే నెలకొల్పడానికి, మిత్రరాజ్య సమితి తీర్మానాన్ని అనుసరించి, తక్షణమే తీసుకోవలసిన చర్యలనుగురించి పని పూర్తి అయిన వెంటనే కొరియానుంచి అమెరికాసేనల ఉపసంహరణను గురించి వీ రుభయులూ చర్చించారట.

శాంతియుతంగా కొరియా పునర్నిర్మాణానికి సంబంధించిన ప్రధాన సమస్యను గురించి తాము చాలాసేపు చర్చించామని, ఇందుకోసం అమెరికా ప్రభుత్వం సాధ్యమైనంత హెచ్చుగా తోడ్పడదలచిందని ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటించాడు.

మిత్రరాజ్యసమితి పోరాడుతున్న శాంతిస్థాపన లక్ష్యాలు పూర్తిగా నెరవేరవలెనంటే ఈ గడ్డు సమస్యను సక్రమంగా పరిష్కరించవలసి వున్నదని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"సంయుక్త సైనిక దర్యల వల్ల లభించిన అపూర్వ విజయాన్ని నైతిక, భౌతిక పునర్నిర్మాణం ద్వారా సుస్థిరం చేయవలసివున్నది ఇది ముఖ్యంగా కొరియను దేశీయులు సాధించుకో గలిగినది ఈ విషయంలో ఇతరుల కన్న వారే, స్వశక్తిమూన్ని చక్కగా పాటించగలరు అయినా, తమ విద్యావిధానాన్ని పునర్నిర్మించుకొని పునరుద్ధరించుకోవడం వంటి ప్రధాన సమస్యల పరిష్కారానికి, ఇతర సమస్యల పరిష్కారానికి అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అందచేయడం ద్వారా కొరియన్ ప్రజలకు మిత్రరాజ్యసమితి విశేషంగా తోడ్పడగలదు."

ఈ విషయంలో జనరల్ మెకార్థర్ తనకు చెప్పినది కొరియా ప్రజలు సుఖశాంతులతో సుఖంగా బ్రతకడానికి, దేశంలో ప్రశాంతి నెలకొల్పడానికి తీసుకొన్న చర్యలు, తనకు బాగా వచ్చినవని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

ఈ సంభాషణల సందర్భంలో జపాన్ భవిష్యత్తును గురించి మెకార్థర్ అభిప్రాయాలను తాను అడిగి తెలుసుకున్నానని, ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

త్వరలో జపాన్‌తో కుదుర్చుకోవలసిన శాంతి సంధినిగురించి ప్రాథమిక రాయబారాలు జరుపుతున్న సంగతి ఇదివరకే ప్రకటించామని చెబుతూ, శాంతి సుఖాలతో తులతూగే నవజపాన్ తప్పక ఆవిర్భవించగలదని జనరల్ మెకార్థర్, తాము విశ్వసిస్తున్నామని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

"యావత్తు పసిఫిక్ ప్రాంతంలో శాంతి భద్రతల రక్షణ కృషిలో మిత్రరాజ్య సమితికి అమెరికా ఏవిధంగా తోడ్పడగలదో తనకు వివరించవలసిందని కూడా జనరల్ మెకార్థర్‌ను కోరినానని ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటించాడు.

ఈ సందర్భంలో ఆయా సమస్యలపై జరిగిన ఆయా సమస్యలపై జనరల్ మెకార్థర్‌తో తాను జరిపిన సంప్రతింపులు ఎంతో సంతృప్తికరంగా కడు ఉపయోగకరంగా ఉన్నవని జనరల్ మెకార్థర్‌ను కలుసుకోవడం, ఆయనతో సంభాషింపులు జరపడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెబుతూ ప్రెసిడెంట్ ట్రూమన్ ఇంకా ఇలా అన్నాడు.

"ముందుముందు ఎట్టి కష్టాలు ప్రమాదాలు ఎదుర్కొనవలసి వున్నవో మాకు తెలుసు అయితే మాకుగల మూడు అపూర్వ లక్షణాల తోడ్పాటుతో వాటిని అధిగమించగలమనే విశ్వాసం కూడా మాకు కలదు. 1. శాంతి లక్ష్యంపట్ల అచంచల విశ్వాసం 2. మిత్రరాజ్యసమితిలో శాంతికాముకులైన సోదర దేశాలతో సమైక్యం. 3 మా దృఢ నిశ్చయం నానాటికి పెరుగుతున్న మా బలసంపదలు."

చైనా: ఆగ్నేయ ఆసియా

ఫార్మోజా భవితవ్య సమస్య, చైనాతో అమెరికా సంబంధాలు, ఇండోచైనాలో యుద్ధంవంటి ప్రధాన సమస్యలను గురించి ప్రెసిడెంట్ ట్రూమన్ తన ప్రకటనలో ప్రస్తావించలేదు. అయితే వాటిని గురించి ప్రెసిడెంట్ ట్రూమన్ జనరల్ మెకార్థర్‌తో ప్రయివేటుగానైనా సంప్రతించి ఉంటాడని అభిజ్ఞులు భావిస్తున్నారు.

మంగళవారంనాడు శాన్ ఫ్రాన్సిస్కోలో అమెరికా విదేశాంగ విధానాన్ని వివరిస్తూ ట్రూమన్ చెయ్యగల ప్రసంగంలో ఈ సమావేశానికి సంబంధించిన వివరాలు కొన్ని తెలియగలవని తెలుస్తున్నది

ప్రెసిడెంట్ కార్యదర్శి చార్లెస్ రాస్ ఈ సమావేశం సామరస్య వాతావరణంలో సంతృప్తికరంగా జరిగిందని, ఇంత స్వల్ప వ్యవధిలో ఇంత విశేష కృషి జరగడం ఆశ్చర్యకరమని అన్నాడు."

ఈ సంప్రతింపులు జరుగుతున్నంతసేపు జనరల్ మెకార్థరే ఎక్కువగా మాట్లాడాడని, ఆయనను ట్రూమన్ పెక్కు ప్రశ్నలు వేశాడని, మెకార్థర్, ట్రూమన్‌లు ఉభయులూ పరస్పరం తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా తెలియచేసుకున్నారని తెలుస్తున్నది

వేక్ దీవిలో సివిల్ ఏరోనాటిక్స్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయంకోసం నిర్మించబడ్డ ఒక అంతస్థు మేడలోని ఒకగదిలో ట్రూమన్-మెకార్థర్‌ల సమావేశం జరిగింది. ఈ సందర్భంలో పది చిన్న బల్లలు ఒకచోట చేర్చి ఒక పెద్ద బల్లగా తయారుచేస్తే దానిదగ్గర కూర్చొని వారుభయులూ చర్చలు జరిపారు

ఈ సమావేశం జరగడానికి కొంచెం ముందు, ఆ తరువాత గల స్వల్ప విరామసమయంలో ప్రెసిడెంట్ ట్రూమన్ గాలికిదెబ్బతిన్న చిన్నకుటీరంలో సుఖాసీనులై విశ్రాంతి తీసుకున్నారు. దీనికి "వేక్ దీవిలోని వైట్‌హౌస్" అని ఎవరో ఛలోక్తిగా పేరు పెట్టారు కూడా. అమెరికాకు ప్రెసిడెంటు అయిన తరువాత ట్రూమన్ ఇంత చిన్న ఇంటిలో అడుగు పెట్టడం ఇదే తొలిసారికావచ్చు అందులో ఉన్న రెండు గదులలోను ఒకటి పడకగది క్రింద, ఇంకొకటి కూర్చునే గది క్రింద మార్చబడినవి.

ప్రెసిడెంట్ ట్రూమన్ వెంట మిస్టర్ ఆవిరెల్ హారిమన్, సైనిక శాఖామంత్రి మిస్టర్ ఫ్రాంక్ పేస్, జనరల్ ఓమార్‌బ్రాడ్లీ, రేర్ అడ్మిరల్ ఆర్థర్ హాడ్‌ఫోర్డ్, జనరల్ మెకార్థర్ వెంట ఆయన రాజకీయ సలహాదారు, కొరియాలో అమెరికా రాయబారి ఈ సమావేశంలో పాల్గొన్నారు.

జనరల్ మెకార్థర్‌తో సంప్రతింపులు జరప

(మిగతా 4 వ పేజీలో)



భూమి, ఆకాశము, నీటిలో ఎక్కడైనాసరే బాలు, రోలరు బేరింగులు కలిపిగాని, లేక విడివిడిగాగాని, వాడబడేచోట్ల, చక్కగా పనిచేయుటకు, ఖర్చులు తక్కువగుటకు మార్‌ఫెక్ గ్రీసులు వాడబడుచున్నవి.

CALTEX

మార్‌ఫెక్

Stronachs

వేలం ప్రకటన

గెనాలా కి॥ మునసబుకోర్టు స్మా. ఓ. ఎస్. 246/47 దావాలో కోర్టువారి వుత్తరువుల ప్రకారము ది 5-11-50 వుదయము 11-గంటలకు లగాయతు కృష్ణాజిల్లా నందిగామ తాలూకా లింగాల గ్రామములోని యీ దిగువ ఉదహరించిన మిలు బహిరంగముగా మిలు ఆవరణలో వేలము వేయబడును. కొనదలిచేవారి ఇన్‌స్పెక్షను నిమిత్తము ది 1-11-50 లగాయతు మిల్లు తెరచియుంచబడును.

కృష్ణాజిల్లా జగ్గయ్యపేట సబ్ రిజిస్ట్రారు యిలాకా లింగాలగ్రామములోని … సర్వే నెం 1/1 ఈ కొత్త సర్వే నెం 88/1 రు యీ 13-70/14-18 లో యీ 2-0 భూమికి హద్దులు తూర్పు లోకల్ ఫండు రోడ్డు, దక్షిణం మునియేరు మెయిన్ ఛానల్, పడమర, వుత్తరం ఈ నెంబరులోని మిగతా భూమి ఈ హద్దులమధ్య స్థాపించబడియున్న శ్రీ జయలక్ష్మి రైస్ అండ్ గ్రౌండ్ నట్ మిల్లున్ను మిల్లుకుసంబంధించిన కట్టడములు, షెడ్డులు మిషనరీ యింజను బాయిలరు, బాపుట సహా 16 హార్సుపవరు 1673/68368 బ్రిటానియా బాయిలరు, 14 హార్సుపవరు రోపీ పోర్టబు ఇంజను 13196 అందుకు సంబంధించిన రెంష పెల్టు మూడు హల్లరు వగైరా- మిగతా వివరములు యీ క్రింది అడ్రసుకు వ్రాసి తెలుసుకొనవలయును.

యం. ఏ. హకీం,
అడ్వకేటు రిసీవరు, ఇస్లాంపేట, విజయవాడ

కడప జిల్లా కోఆపరేటివ్ బ్యాంకి లిమిటెడ్, కడప

మోటారు జీపు వేలం అమ్మకము

తే 22-10-50 దీ సాయంత్రం 4 గంటలకు బ్యాంకి ఆవరణములో నెం యం యస్ పి 8378 జీపు బహిరంగ వేలంలో విక్రయించబడును కొనదలచినవారు హాజరుకావలెను. ఇతర వివరములు బ్యాంకులో తెలిసికొనవచ్చును

అసిస్టెంటు సెక్రెటరి

నోటీసు

ఆదవాని మ్యూచియల్ బెనిఫిట్ పర్మనెంట్ ఫండ్ లిమిటెడ్, ఆదవాని.

78 వ పీరియడ్సు అంత్యమున రొటేషన్ ప్రకారం ఐదుగురు డైరెక్టరుల ఎన్నిక జరుపబడును.

ఈ పదవులకు ఇష్టముగలవారు ఈ సంఘ రూల్సు ప్రకారము కావలసిన క్వాలిఫికేషనులు (షేర్లు రెకరింగు డిపాజిట్లు) పొంది 1950 సం॥ అక్టోబరు నెం 28 తేదీ శనివారము సాయంకాలము 5 గంటలలోగ అర్జీలు ఆఫీసులో అందచేయవలయును.

ఆదవాని. 9-10-50 (సం) పి క్రిష్ణారావు, సెక్రెటరీ

బాలచంద్ర

(పిల్లల విజ్ఞాన విచిత్ర మాసపత్రిక)
విడి ప్రతి 0-5-0 సాలుచందా 3-12-0

అక్టోబరు సంచిక 20 వ తారీఖున మీ పూరి ఏజంటువద్ద చందమామ సైజులో త్రివర్ణముఖ చిత్రముతో, పజిల్సు, పాటలు, సూర్యప్రభ రేరాజు పజిల్సులో గెలుపొందినవారి పేర్లతో వెలువడుతుంది. ఏజంటులేనిచోట ఏజంట్లుకావాలి

బాలచంద్ర పబ్లికేషన్సు, ఉప్పాడ, తూర్పు గోదావరి జిల్లా. స్వతంత్రా కార్పొరేషన్ తరఫున 25% కమీషనుపై పెర్మెనెంటు ఏజంట్లు కావలెను వివరములకు

(Dept 31 Puzzles) Swatantra Corporation (Regd), UPPADA, East Godavari Dt (S India),

స్వతంత్రా కార్పొరేషన్ తరఫున 25% కమీషనుపై IV, V, VI ఫారము స్కూలు పిల్లలు ఏజంట్లుగా కావలెను వివరములకు

(Dept 26 Puzzles) Swatantra Corporation (Regd), Uppada East Godavari Dt (S India)

త్వరలో వెలువడ బోతుంది

"విద్యార్థి"

వెల 0-4-0 సాలుచందా రూ 3-0-0

జ్యోతి సైజులో 40 పేజీలు పజిల్సు విద్యార్థుల కష్టసుఖములు … గురించి, స్కూలుపరిస్థితులు గ్రామ… మిలిటరీ స్కూలు… ఉత్తరములతో ఇంకా అనేకమైన విషయములతో వెలువడబోతుంది స్కూలుపిల్లలకు మంచినీతిని బోధిస్తూవుంటుంది … ప్రతిఫలా 20%పై ఏజంట్లు కావలెను.

విద్యార్థి కార్యాలయం,

ఉప్పాడ తూర్పు గోదావరి జిల్లా

అమ్మకము

రెండు చక్రముల క్రొత్త రబ్బరు పెట్టు బిగించిన ట్రక్కు కెపాసిటీ 1½ యూనిట్ వలయువారు యం. బి. ఎస్సన్, 1/1 జనరల్ సామినాయక్ వీధి, తిరువల్లిక్కేణి. మదరాసు

ఆంధ్రరాష్ట్ర చెడుగుడు టోర్నమెంట్సు

(హద్దుటూరులో (కృష్ణాజిల్లా)
ది 26-10-50 తేది ప్రారంభము
అప్లికేషన్లు ఈ దిగువ అడ్రసుకు పంపవలెను
హెడ్‌మాస్టరు … శర్మ
అగ్రహారం, ప్రొద్దుటూరు, కంకిపాడు పోస్టు

చెన్నపురి

మద్రాసు, అక్టోబరు 17—

కృష్ణాంపేట ఆదిఆంధ్ర యువజనసంఘం వారు నేటి సాయంకాలం 6-0 గంటలకు కృష్ణాంపేటలోవున్న కస్తూర్బాగాంధి ఎలిమెంటరీస్కూలులో వయోజన విద్యావారోత్సవం ప్రారంభిస్తారు విద్యాశాఖాధికారి శ్రీ ఎస్ డి సుందరపతి … ఈ ఉత్సవానికి అధ్యక్షత వహిస్తారు వయోజన విద్యా కేంద్ర … శ్రీ పి కృష్ణ మూర్తి గారు ప్రసంగిస్తారు

• • •

మైలాపూర్లోవున్న వైశ్యా ఛారిటీస్ … ఆలయంలో దేవీ నవరాత్ర్యుత్సవాలు ప్రారంభమైనవి పూజ పాటకచ్చేరి, జరుగుతున్నవి

బందరులోని ప్రసూతి వైద్యశాలకు మరొక భవనం నిర్మాణం

జిల్లాకలెక్టర్ దంపతులచే శంకుస్థాపన

బందరు అక్టోబరు 13—

బందరు గవర్నమెంటు ఆసుపత్రికి అనుబంధమైన సూర్యావతిమహంతి ప్రసూతి ఆసుపత్రికి ఏర్పాటుచేయదలచిన మరొకభవనానికి నిన్నపుదయం శంకుస్థాపన మహోత్సవము జరిగింది భవన నిర్మాణానికి రాష్ట్రసంక్షేమనిధిసంఘం కృష్ణాజిల్లా శాఖవారు 50,000 రూపాయలు మంజూరు చేశారు

జిలాసంఘం అధ్యక్షురాలు శ్రీమతి శీలానాయక్ భర్త శ్రీ పి యం నాయక్ (జిల్లా కలెక్టరు) తోకలిసి పీటలమీద కూర్చొని శాస్త్రోక్తంగా పూజచేశారు

అనంతరం నూతనభవనానికి శంకుస్థాపన జరిగింది ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించిన కృష్ణాజిల్లా జడ్జి శ్రీ యం. కన్నబాబుగారు తన మాతృమూర్తిని సాక్షాత్కరింపజేసుకుని తన్మయులై క్రింది విధంగా చెప్పారు

"ఈ శుభ సమయాన నా మాతృమూర్తి సాక్షాత్కరిస్తున్నది నా కళ్లలో ఆమె చూపులు ఆమె కళ్లలో నా చూపులూ లీనమైనవి

ఈ నాటి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం ఆ మాతృమూర్తి అనుగ్రహంవల్లనే కలిగింది ఈ స్థలంలో ఒకప్రసూతి ఆసుపత్రి వున్నది అది చాలక మరో భవనం కడుతున్నారు ఈ ఆసుపత్రిలో ప్రసవింపనున్న స్త్రీలు సుఖప్రసవమై కొంతకాలం విశ్రాంతి తీసుకొని తమ యిళ్లకు వెడుతారు,

"ఇదంతా నిజమే కాని, కొంచెం తరచి చూచినచో ఈ పనిలో ప్రచ్ఛన్నంగా అనంత రహస్య మొకటి కలదని తెలియగలదు. ఇది మాతృ మందిరం. ఇక్కడ జరుగునది మాతృపూజ మన జీవితంలో సంకట సమయాలలో నెనెవరివి? అనే ప్రశ్న వేసుకుంటే ప్రప్రథమంలో మన కన్నులకు సాక్షాత్కరించేది మాతృ మూర్తి అస్థి మాంసాలతో మన యెదుట కనుపించే ఈ మాతృమూర్తి ఆది దైవతమైన "జగన్మాత" ప్రతిబింబమే

"ఈ నాడే నూతన భవనమునకు పునాది వేయట మంటే అనంతమైన ఆమె పూజా విధానంలో, ఆమె పాదపద్మముల మీద మరొక పూజా గుచ్ఛమును వుంచుతున్నామన్నమాట జగన్మాతకావికి ఆదిదంపతులు మూలకారకులు. ఈ నాటి కార్యక్రమం కూడా మాతృమూర్తి చేతి మీదుగనే జరిగిపోయింది తండ్రి ఆమెకు బాసటమై విలచినారు ఈ సన్నివేశానికి కారకులైన వందల-వేలగా నున్న వదాన్యులకు నా ధన్యవాదాలు '

సభా కార్యక్రమం వేదపఠనంతో ప్రారంభమైంది శ్రీ కంభపాటి రామమూర్తిశాస్త్రులుగారు శుభాశీస్సులు చెప్పారు పిమ్మట శంకుస్థాపన జరిగింది, సంక్షేమనిధి కృష్ణాజిల్లా కమిటీ కార్యదర్శి శ్రీ వి కనకబాపయ్య చౌదరిగారు తమ నివేదికను చదివారు

1341-44 సంవత్సరాలలో ఇక్కడ మండలాధిపతిగావున్న కీ॥ శే॥ దివాకర మహంతిగారి కృషి ఫలితంగా రెడ్‌క్రాస్ సంస్థవారు సహాయం చేసిన నిధిలో 1944 లో సూర్యావతీ మహంతి ఆసుపత్రి నిర్మింపబడింది ఈ భవనములున్న రెండు ఎకరాలస్థలం స్వర్గీయ తటవర్తి నాగపోతరావుగారు దానంగా యిచ్చినవేనవి, ప్రక్కనేవున్న ధర్మశాల స్వర్గీయ వంకాయల సుబ్బారావుగారి దానమని చెప్పి వారి పవిత్రాత్మలకు శాంతి కలుగుగాక అని కోరారు

రాష్ట్ర సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన లేడీ కాలిన్స్ (మాజీ గవర్నరు సతీమణి)కి ధన్యవాదాలర్పించారు

జిల్లాకమిటీ నిధినుంచి రు 1 84 116 రూపాయలు వివిధ సంస్థలకు … పంపిణీ చేసినది వివరించి ఈ ఆసుపత్రి భవనానికి 50 000 రూపాయలు మంజూరు చేసిన సంగతులు తెలియజేశారు

స్థానిక వర్తక ప్రముఖులు శ్రీ కూరాళ్లపుల్లయ్యగారు … జిల్లా సంక్షేమనిధి సంఘాల తరఫున రెండు మంచాలవార్డును తమ స్వంత ఖర్చుతో నిర్మించడానికి వాగ్దానం చేశారు

నిధిసంఘం మాజీఅధ్యక్షులు రిటైర్డ కలెక్టర్ జనాబ్ యం హుమయూన్ వందనములర్పించారు,

సభాసదులు చందన తాంబూలాలతో పుష్పమాలలతో సత్కరింపబడ్డారు … ఆసుపత్రిలోని రోగులందరికి … పంచిపెట్టబడినవి

లండన్, అక్టోబరు 11—

… వేలం వేయుడంద్వారా ఉన్న అమ్మకం జరుగాలు … గురించి పరిశీలించడానికి లండన్‌లో ఈ నెల 1 వ తేదీన సమావేశమైన 20 దేశాల ప్రతినిధులు ఒక సమాధానానికి వచ్చారు.

తిండికి గింజలు అందక పోవడంతో పెక్కుచోట్ల కటకట

నందిగామ అక్టోబర్ 11—

నందిగామ తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు వేమాల బద్రిరాజు శేషయ్య గారు ఇలా వ్రాస్తున్నారు 'నందిగామ తాలూకాలో మూడు నాలుగు మాసాల నుంచి వర్షాలు లేక … వేసిన మొదలగు పునాస పైరులు పూర్తిగా వాడి దోయినవి ఇప్పుడు తాలూకాలో ఎక్కడాయు ధాన్యం లేదు. తాలూకాలో వారానికి మూడు రోజుల రేషన్ మాత్రమే … ప్రజలు యిస్తున్నారు ఉన్నకొద్ది బియ్యం ఒకటి బజారులోకి పోయున్నది ఇప్పటికి తాలూకాలో కొన్ని ప్రాంతాలలో ధాన్య సేకరణ జరుగుతూనేవున్నా ప్రజలకు తిండి సరిగా దొరకడం లేదు

"ప్రజలు గుంపులు గుంపులుగా బియ్యం బియ్యం, అని కొట్టుల … తిరుగడం నేను స్వయంగా చూచినాను ఇదివరలో ప్రజలకు రేషన్ యిచ్చి రేషన్ కార్డుపై గీతగీసే ఆచారంవుండేది ఈ … ఇటీవల … దీనిమూలంగా … ప్రజలందరు బియ్యం … ఏ కొద్దిమందికో యిస్తున్నారు ధాన్య సేకరణలలో అధికారులు సన్నకారురైతులను అనేకబాధలకుగురిచేస్తున్నారు. ధాన్యం నివడలేని సన్నకారు రైతులను బలవంతం చేయడం ధాన్యం ఇవ్వలేక పోతే వారిని మరొక రాజకీయ పార్టీ సభ్యులుగా చిత్రించి, ధాన్య సేకరణకు అడ్డు తగులుచున్నారని కేసులు బనాయించిన సందర్భాలుకూడా కొన్ని కలవట

'జొన్నపంట వచ్చేవరకు ధాన్యం విలువలేదు కావున ప్రభుత్వం మిగులు ప్రాంతాలనుంచి ఈ తాలూకాకు విరివిగా ధాన్యంను (ఆరేలు, ఎర్రబియ్యం కాకుండా) దిగుమతిచేసి. యిప్పుడు వచ్చి వేరు సెనగ కాయలు తిని బ్రతుకుచున్న కూలి ప్రజలను మృత్యుముఖంనుంచి తప్పించడం ధర్మం. మనిషికి 6 ఔన్సుల చొప్పునైనా సరే, బియ్యం దిగుమతి చేసి, కార్డులపై గీతగీయు పద్ధతి అమలు పరచి బీదలను రక్షించడం అత్యవసరమని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. కొందరు ప్రజలు తాలూకా గ్రామాలనుండి కొన్నిమైళ్లు నడచి జొన్నలుకొని తెచ్చుకుండగా ఈ తాలూకాలోని రేషన్ అధికారులు వారినడ్డగించి పలుబాధలకు గురిచేయుచున్నారని వార్తలు వస్తున్నవి 'తానుపెట్టక, అడుక్కు తిననివ్వక,' ప్రజలను వారానికి నాలుగురోజులు పస్తులు పండబెట్టుట న్యాయంకాదు కాన అర్ధాకలితో మలమలమాడుచున్న ఈ తాలూకా ప్రజలను కరువునుంచి తప్పించుటకు సత్వరచర్యలు గైకొనవలసిందిగా కోరుతున్నాను "

… ఉద్యోగులు రైతులవద్దగల … పంటలు … ఎండిపోయి … చాలా కుటుంబాల … -టెగలు తిని జీవిస్తున్నారు కొన్ని సమయాలలో అసలు … పరిస్థితి ఇంతగా విషమించుచున్నా తిండిగింజలు సప్లయి చేయడానికి … అమానుషంగా వుంది తాలూకాలో అన్ని ఎల్లెలకు వెంటనే తగిన సప్లయి జరిగించకపోయిన ప్రజలు పస్తులుపడి … విషమపరిస్థితులు త్వరలో ఏర్పడగలవు రాబోవు ఈ రెండునెలలు వర్షాలకు ఆహారధాన్యాల సప్లయి సక్రమంగా జరుగగల ఏర్పాటు ప్రభుత్వం చేయించి తాలూకాలో ఆకలి దావులు పేదలు గురికాకుండా జాగ్రత వహించాలని ప్రార్థిస్తున్నాను "

చీపురుపల్లి తాలూకాలో ప్రజల పస్తులు

ఉత్తర విశాఖజిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుని ప్రకటన

శ్రీకాకుళం, అక్టోబర్ 12—

ఉత్తర విశాఖజిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ యన్. కృష్ణమూర్తిగారిలా వ్రాస్తున్నారు

వారం రోజులనుంచి నేను, తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ చౌదరి సత్యనారాయణగారు చీపురుపల్లి తాలూకాలో కుప్పిలి, రణస్థలం కింతలి, పొందూరు, బొంతలకోడూరు, గర్భాం, పిర్కాలలో చాల గ్రామాలు తిరిగి అచ్చటి ఆహారపరిస్థితి తెలుసుకొన్నాము ఏ గ్రామానికి పోయిచూచినా సామాన్యరైతు కూలీజనులు వారం రోజులకుపైగా బియ్యం దొరకక పస్తులుంటున్నారు, రేషను డిపోలలో బియ్యం అమ్మకంలేదు పైపేటుగా కూడా ఒక్క గింజయినా దొరకడం లేదు. ఎక్కడైనా దొరికితే రూపాయికి 60 తులాల బియ్యం యిస్తున్నారు పంటలు పూర్తిగా నాశనమైనవి పొలాలకొకి పోయి చూచిన పరిమాస్తే కన్నీరు కార్చనివారుండరు

ఇక సివిల్ సప్లయి విషయం ఆలోచిస్తే హృదయం తరుక్కుపోతుంది తాలూకాలో సుమారు 100 రేషన్ డిపోలున్నవి. వీటిలో అక్కడక్కడ కొన్నింటికి మాత్రం రెండేసి వారాలకు, మూడేసి వారాలకు ఒకసారి ఒక్కొక్క బస్తా బియ్యం యిస్తున్నారు అది కాస్తా డిపోదారులు మధ్య ద్రోవలోనే అమ్మివేస్తున్నారు అదేమంటే బస్తా ఒకటికి అయిదు రూపాయలు మామూళ్లు యిచ్చి … గడానికి ఖర్చులు పెడితేగాని. మాకు బియ్యం దొరకడం లేదు దానిని గ్రామంలో సరిగా అమ్మితే మాకు నష్టంరాదా? అని అంటున్నారు ఈ … మేము తాలూకా … ఆఫీసర్ తోను, తహసిల్దారుతోను విపులంగా చెప్పాము తాలూకాలో పరిస్థితులు రోజురోజుకు విషమరూపం దాల్చుతున్నవి వెంటనే ప్రభుత్వం … గ్రామాలకు తగిన ధాన్యం సప్లయి చేసి క్రమంగా పంపకం చేయించనిచో … కరువు ఏర్పడగలదని హెచ్చరిస్తున్నాను

పార్వతీపురం తాలూకా పల్లెప్రజల దుస్థితి

చాలామంది పస్తులుంటున్నారు

విశాఖపట్నం అక్టోబర్ 10—

పార్వతీపురం తాలూకా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ యం. ఎ. …గారిలా వ్రాస్తున్నారు

పార్వతీపురం తాలూకాలో అనేక … రేషన్ డిపోలేవు డిపోలున్న కొన్ని గ్రామాలకు … సప్లయిచేయు … వ్యవసాయ కూలీలు తిండిగింజలు లభించక చాలా యిబ్బంది పడుతున్నారు ఒక పూటకు … తిండిగింజలు సంపాదించుటకై కూలీలు … దూరము ప్రక్క గ్రామాలలో తిరుగుచున్నారు

పాతపట్నం తాలూకాలో కరువు పరిస్థితి

రెవిన్యూ మంత్రివద్దకు రాయబారం

మద్రాసు, అక్టోబరు 13—

శ్రీ గౌతు లచ్చన్న యం యల్ ఎ, శ్రీ త్రిపురాన రాఘవదాసు (జిల్లా ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్ అధ్యక్షులు) శ్రీ బుడుతావు లక్ష్మణదాసు (పాతపట్నం తాలూకా రైతు కాంగ్రెసు అధ్యక్షుడు) శ్రీ రొక్కం రామమూర్తి యం యల్. ఎ గార్లు నిన్న రెవిన్యూమంత్రి శ్రీ హెచ్ సీతారామరెడ్డిగారిని దర్శించి పాతపట్నం తాలూకా తెంబూరు ప్రాంతంలో యింతవరకు ఉభాలు జరగలేదనీ, అచ్చటచ్చట జరిగిన యకరం, రెండెకరాల పొలంకూడా నీరులేక ఎండిపోయినదనీ. ఆహారధాన్యాలకు, యితర జీవితావసర పదార్థాలకు దినదినమూ పెరుగుచున్న ధరలవల్ల ప్రజలు తమ భవిష్యత్తును గురించి చాలా ఆందోళన పడుచున్నారనీ తెలిపారు పంట పూర్తిగాలేని యీ ప్రాంతంలో కొద్దిగా అచ్చటచ్చట పండించిన చోటకూడా బలవంతంగా ప్రొక్యూర్మెంట్ జరుపుతున్నందునరైతాంగంలో తీవ్ర అసంతృప్తి కలుగుచున్నదని చెప్పి, ఆ ప్రాంతాలగల 30 గ్రామాల ప్రజలు యిచ్చిన మహజరును మంత్రిగారికి అందజేశారు వెంటనే ఆ ప్రాంతమున రేషన్ డిపోలు తెరచి కరవు ప్రజలకుండా తగిన కట్టుదిట్టమైన ఏర్పాటులు చెయాలని విన్నవించారు.

మంత్రిగారు సావధానంగా విని తప్పక తగు జాగ్రత తీసుకుంటామని రాయబారవర్గం వారికి వాగ్దానం చేశారు

"గొల్ల" పదప్రయోగంపట్ల నిరసన

తాడేపల్లిగూడెం తాలూకా యాదవుల సభలో తీర్మానం

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 14—

తాడేపల్లిగూడెం తాలూకా యాదవ సంఘం వారు శ్రీ తానంకి వెంకటరత్నంగారి అధ్యక్షతను చేబ్రోలునందు సమావేశమైనారు జి ఓ నెంబరు 5240 ప్రకారం "గొల్ల, గోప, గోపి" అన్న పదాలకు బదులు 'యాదవ' అనే పదమునే వాడవలసి వున్నను 'గొల్లపిల్ల' "గొల్లకృష్ణ"అను పేర్లతో కొందరు ఫిల్ములను తీయుచున్నట్లు పత్రికా ప్రకటనల ద్వారా తెలిసి, పై ప్రభుత్వ ఆర్డరు (జి ఓ నెం 5240 ది 13-12-30) ప్రకారం అట్టి పేర్లను పెట్టరాదని నిర్మాతలను, ఆటి పేర్లు పెట్టకుండా అడ్డుపెట్టమని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

తీర్మానం నకళ్లు మద్రాసు ఫిలిం సెన్సారుబోర్డు అధ్యక్షునికి, ఆయా ఫిలిం నిర్మాతలకు, ప్రభుత్వ మంత్రులకు పంపబడినట్లు తెలుస్తున్నది.

విద్యార్థిని దుర్మరణం

తెనాలి, అక్టోబర్ 11—

తెనాలి మున్సిపల్ సెకండరీ స్కూల్‌లో రెండవ ఫారం చదువుచున్న విద్యార్థిని (హిందీ పండిట్ శ్రీ ఈదర లక్ష్మీనారాయణగారి కుమార్తె) హైస్కూల్ ఆవరణలోగల బావిలో ప్రమాదవశమున పడిపోయి మరణించింది

గ్రామ మునసబు బర్తరఫ్

గోవాడగ్రామ మునసబు తెనాలి డిప్యూటీ కలెక్టర్‌ను ఇటీవల గోవాడ గ్రామంలో మంత్రి … ఆటంకం కలిగించాడనే కారణంపై … బర్తరఫ్ చేస్తూ ఉత్తరువు … తెలుస్తున్నది

శ్రీ పురుషోత్తమదాస్ టాండన్‌కు పౌరసన్మానం

గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ తీర్మానం

గుంటూరు అక్టోబర్ 14—

గతవారంలో చైర్మన్ శ్రీ వి వి …గారి అధ్యక్షతను జరిగిన గుంటూరు మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్‌కు, మద్రాసు ప్రభుత్వ స్థానిక స్వపరిపాలన శాఖామంత్రి శ్రీ …గారికి వారు గుంటూరు వచ్చినప్పుడు పౌరసన్మానం చెయ్యడానికి తీర్మానించారు

(ప్రఖ్యాత మహారాష్ట్ర) … శ్రీ ఎస్ … అక్టోబరు 22 వ తేదీన గ్వాలియర్‌లో జరగనున్న 15 వ మహారాష్ట్ర సాహిత్య సభాధ్యక్షులుగా ఎన్నుకొన బడ్డారు

నర్సారావుపేటకు శ్రీ జయప్రకాశ్ రాక

పురపాలక సంఘం సన్మానం

నర్సారావుపేట అక్టోబర్ 11—

సోషలిస్టనాయకుడు శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ నేడు ఇక్కడకు వచ్చిన సందర్భంలో ఆయనకు నర్సారావుపేట పురపాలక సంఘం తరఫున సన్మాన పత్రం సమర్పించబడినది. పట్టణ ప్రజలు రు 530 లు కానుకగా యిచ్చారు

శ్రీ ముద్దాన అన్నపూర్ణయ్యగారి అధ్యక్షతను మున్సిపల్ హైస్కూలు ఆవరణలో జరిగిన బహిరంగసభలో తనకు సన్మాన పత్రం సమర్పించినందుకు మున్సిపల్ కౌన్సిల్‌కు నిధి సమర్పించిన ప్రజలకు శ్రీ జయప్రకాశ్ కృతజ్ఞత తెలిపి కమ్యూనిస్టుల దుష్కృత్యాలను గురించి కాంగ్రెస్ అనుసరించే ప్రజా వ్యతిరేక విధానాలను గురించి వివరంగా తెలిపి దేశంలో విప్లవం సాగించడానికి అహింసా విధానమే ఉత్తమమైనదన్నారు రాబోవు ఎన్నికలలో ప్రజలందరు సోషలిస్టుపార్టీని బలపరచాలని కోరారు

మున్సిపల్ కమిషనర్ అభివందనాలతో సభ జయప్రదంగా ముగిసింది

పొన్నూరులో

"కాంగ్రెసు ప్రభుత్వం ప్రజల తిండి, గుడ్డం, సమస్యను పరిష్కరించ లేక పోయింది. కాంగ్రెసు ఎడ ప్రజలందరకు అవిశ్వాసం ప్రబలి పోయింది విధ్వంసక పద్ధతులను అనుసరిస్తున్న కమ్యూనిస్టు పార్టీకి వినాశనం తప్పదు ఈ పరిస్థితులలో రాబోవు ఎన్నికల ప్రజల శ్రేయస్సుకొరకు పనిచేసే సోషలిస్టు పార్టీనే అందరు బలపర్చాలి.' అని ఇచ్చట జరిగిన బహిరంగ సభలో సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ ఉపన్యసించాడు

స్థానిక సోషలిస్టుపార్టీ వారు రు 116 లను ఆయనకు కానుకగా సమర్పించారు బొంబాయి మిల్లు కార్మికుల సమ్మెకు శ్రీ డి బసవయ్యగారు అయిదు రూపాయల విరాళ మిచ్చారు.

ఇచ్చటనుంచి శ్రీ జయప్రకాశ్ బాపట్లకు వెళ్లారు. దారిలో నిడుబ్రోలువద్ద శ్రీ జి నాగేంద్రంగారు జయప్రకాశ్‌ను ఆపి బొంబాయి మిల్లు కార్మికులసమ్మె నిధికి రు 50 లు విరాళం యిచ్చారు.

వివాహపు మహాత్వం

విజయవాడ అక్టోబర్ 9—

ఆలిండియారేడియో విజయవాడ కేంద్రంలో పనిచేస్తున్న శ్రీ కంచర్ల పాపయ్యలింగం గారికి శ్రీమతి మాచర్ల కుసుమబాయిగారికి హిందు సంప్రదాయాన్ని అనుసరించి శ్రీ కోకా ఆదినారాయణ బాబుగారిచేత వివాహం జరిగింది: ఇది వర్ణాంతరవివాహం. వివాహానికి పెద్దలు పలువురు వచ్చి వధూవరులను ఆశీర్వదించారు వివాహానంతరం "సంఘం" సంపాదకులు శ్రీ గోపరాజు రామచంద్ర రావుగారు వర్ణాంతర వివాహాల ఆవశ్యకతను గూర్చి ప్రసంగించారు. పిమ్మట అల్పాహార విందు జరిగింది.

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి, అక్టోబర్ 16—

	ఓపెనింగ్ ధరలు	క్లోజింగ్.
టాటా డిఫర్డ్	—	1725-0-0
.. ఆర్డినరీ	—	331-0-0
డైయింగ్సు	—	932-8-0
కోహినూర్సు	—	31[illegible]-8-0
స్వదేశీ	—	276-0-0
సెంట్రల్	—	243-8-0
ఇండియా యునైటెడ్	—	11-15-0
.. .. (డిఫర్డ్)	—	1-13-9
అపోలో	—	2-15-6
బర్మాన్	—	506 8-0
ఏసిమెంట్సు	—	110-0-0
సింధియా	—	14-12-0
ఇండియన్ ఐరన్	—	30 12-6
బెంగాల్ స్టీల్	—	21-8-0
టాటా కెమికల్	—	13-1-0
బర్మాశార్సు	—	3-3-0
ఇండియన్ కాపర్	—	2-11-6
ఇండియా స్టీమ్ షిప్	—	7-8-0
హింద్ మోటార్సు	—	6-2-0
యూకో బ్యాంక్	—	46 0-0
వి. వి. పెట్రోల్	—	1-9-3
వి. బి. సి.	—	8-3-0
విక్టోరియాన్	—	1-13-0
.. (ప్రెఫరెన్స్)	—	3-12-0
ఫిన్లే	—	256-0-0

మోతుకగ్రామ హరిజనులపై పోలీసు కాల్పులు

(… శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారి హెచ్చరిక

గుంటూరు అక్టోబర్ 9—

శ్రీ గోగినేని లక్ష్మీనారాయణగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు. —

గుంటూరు తాలూకా అమరావతికి 12 వ మైలులోవున్న మోతడక గ్రామంలో 27 వ తేదీ రాత్రి హరిజనవాడలో స్పెషల్ పోలీసులు చేసిన కాల్పులఫలితంగా గాయపడ్డ యిద్దరు హరిజనులను … తగిలిన దెబ్బలవల్ల శిరస్సు పగిలిన … గుంటూరు ఆసుపత్రిలో కలిసికొని కాల్పులకు కారణమేమో తెలిసికొంటిని దెబ్బలుతిన్న హరిజనులు, జోసెఫ్, వెంకయ్య, పార్టీలకు ప్రమాదవశాత్తు తప్పిపోయింది "లోగడ అనంతవరం గ్రామంలోవలెనే మోతడకలో గూడ స్పెషల్ పోలీసువారు బాధ్యతా రహితంగా వ్యవహరించారనడానికి ఎంతమాత్రం సందేహం లేదు సారాయిజప్తు విషయంపై గ్రామాలలోకి స్పెషల్ పోలీసులువెళ్ళకపోతే ఈ రెండు గ్రామాలలో కాల్పులు జరిగేవి కావని సంఘటనలు రుజువుచేసినవి కమ్యూనిస్టు ముష్కను అరికట్టవలసిన స్పెషల్ పోలీసు సిబ్బంది తమ విధిని హెచ్చు బాధ్యతతో నిర్వహించేటట్లు, చీటికిమాటికి తమ అధికారాన్ని బలాన్ని దుర్వినియోగపర్చకుండా వుండేటట్లు తగు కట్టుదిట్టాలు చేయవలసిందిగా ప్రభుత్వానికి మరొకసారి హెచ్చరికచేస్తున్నాను ''

గోదావరి సెంట్రల్ డెల్టాలో రెండవ పంటకు నీటి సప్లయి

ఇరిగేషన్ బోర్డు ప్రెసిడెంటు విజ్ఞప్తి

మద్రాస్, అక్టోబర్ 15—

గోదావరి సెంట్రల్ డెల్టా ఇరిగేషన్ బోర్డు ప్రెసిడెంటు శ్రీ రుద్రరాజు రామలింగరాజుగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు -

"దురదృష్టవశాత్తు ఈ సంవత్సరం అతివృష్టి వల్ల అమలాపురం, రాజోలు తాలూకాలలో పంటలు విపరీతంగా నష్టమైనవి కనుక గత సంవత్సరంవలెనే ఈ సంవత్సరం కూడా రెండవ పంటకు ఎక్కువ యేరియాకు నీరు సప్లయి చెయ్యడము అత్యవసరం

"అందుకుగాను గత సంవత్సరం ఎన్ని వేల ఎకరాలకు నీరు సప్లయిచేశారో ఆ లెక్కలు తీయించి ఈ సంవత్సరం కూడా అన్నివేల ఎకరాలకు నీరు సప్లయి చెయ్యడానికి నిర్ణయిస్తూ ఏయే గ్రామాలకు అదనంగా నీరు సప్లయిచేయదలచినది ఈ నెల ఆఖరులోగా జరుగబోయే ఇరిగేషన్ మహాసభలో నిర్ధారణ చెయ్యాలి

"రైతులు ఎవరికివారే తమభూములకునీరు సప్లయి కాగలదని ఆశించి, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోడానికిగాను అనేక వ్యయ ప్రయాసలకు లోనైనారు ఎప్పుడో తుదిగడియలలో ఏవో కొన్ని గ్రామాలకుమాత్రమే యిచ్చి, ఈ నాటినుంచి ఆశించివున్న కొన్ని గ్రామాలవారికి యివ్వకపోతే మాత్రం ఆ రైతులకు పెద్ద ఆఘాతంగం కలుగగలదు.

"నకాలంలో యితరపైర్లుకూడా వేసుకొనుటకు వీలులేకుండా పోతుంది. కాన, ఆటువంటి యిబ్బందులకు రైతులు లోనుగాకుండా. ఈ నెలాఖరులోగానే ఏగ్రామాలకు అధికంగా రెండవ పంటకు నీరు సప్లయి చేసేదీ నిర్ణయించడం అత్యవసరం

"ఈ సందర్భంలో రెండవ పంటకు నీరు కోరే రైతులు జిల్లాకలెక్టరు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరులకు దరఖాస్తులు తక్షణం పంపుకుంటూ మీకు అవసరమనితోస్తే నాకు ఒకకాపీ పంపవచ్చును."—

వంశధారవరదల నిరోధం

88,000 రూపాయలు మంజూరు

ఆముదాలవలస, అక్టోబరు 13—

శ్రీకాకుళంజిల్లా పాతపట్నంతాలూకా నివగాం గ్రామంవద్ద వంశధారానది పొంగ కుండా కట్టవేసి కట్టుదిట్టం చెయ్యడానికి మద్రాసుప్రభుత్వం88000 రూపాయలు మంజూరుచేసింది ఇందులో నివగాం ప్రజలు తొమ్మిదివేల రూపాయలు చెల్లించవలసి వుంటుంది. మొత్తం ఖర్చులో మూడవవంతుజిల్లా బోర్డు భరించుతుంది

బజారు వీధి

మద్రాసు అక్టోబర్ 16—

	అమ్మకం పన్ను	రు. అ. పై.
పవరం చిల్లరదర	....	76-6-0
పాపా బంగారం	...	112-2-0
మూసా బంగారం	....	110-4-0
వెండి వందతులాలు	–	183-8-0
వెండి చిల్లర దర	....	1-14-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ పరకు (కోరమాండల్)		209-0-0
వేరుశెనగ నూనె బజారు ధర		
3½% ఎస్ ఎఫ్. ఎ. రెడి		408-0-0
అక్టోబరు 3½%	403-0-0	405-0-0
నవంబర్ 3½%		383-0-0
నవంబర్. డిసెంబర్		380-0-0
డిసెంబర్. జనవరి	370-0-0	371-0-0

ఆముదం

"నరసారావుపేట్టు" (500 పౌన్లు)	345-0-0	350-0-0
తిరువత్తూరు		340-0-0

కొబ్బరినూనె

37½ పౌన్లుగలడబ్బా 1 కి	40-4-0	40-8-0

పంచదార

మార్‌హౌరా	(2 అందర్)	93-8-0
"నెల్లికుప్పం"	(2 అందరు)	89-7-[illegible]
"లోహట్"	..	91-10-[illegible]
వరయా"	..	91-3-[illegible]
'మణిహోలియా"	..	92-0-11

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 16—

	అమ్మకం పన్ను	రు.అ.పై.
పొట్లా బంగారం	....	110-4-0
వెండి 100-తులం	....	182-10-0
సవరను	....	75-6-0

ఢిల్లీమార్కెట్ ధరలు

[అస్సిరర్ కురియామల్, గడోడియా మార్కెట్
ఢిల్లీ, అక్టోబర్ 14—

మిర్యాలు (84½ పౌనుల) మణుగు 1 కి		రు. 550—
లవంగాలు	..	170—
సొంఠి	..	214—
యాలకులు	..	130—1[illegible]
చెక్కలు	..	88—[illegible]
పసుపు (ఈరోడ్)	..	49—50
.. (నిజామాబాద్)	..	46—
.. (దుగ్గిరాల)	..	47—
జిప్‌హర్ కొబ్బరి	..	85—[illegible]
సగ్గుబియ్యం	..	59—
మిర్చి	..	75—115
జీలకర్ర	..	70—85
ధనియాలు	..	85—105
వాము(కర్నూలు)	..	45—55
సోంపు	..	40—45
మెంతులు	..	40—[illegible]
మామిడివరుగు	..	30—70
గసగసాలు	..	75—[illegible]
బాదం	..	95—140
కిస్మిస్	..	144—
జీడిపప్పు	..	1[illegible]—1[illegible]

న్యూయార్క్ ప్రత్తి (డిసెంబర్)

న్యూయార్క్, అక్టోబర్ 14—

నేటి ఓపెనింగ్	....	38 50
నేటి క్లోజింగ్	....	38 12

1950 అక్టోబర్ 17 మంగళవారం
వికృతినామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ సప్తమి
సప్తమి తె॥ 3-6 గంటలవరకు
మూలా నక్షత్రం ఉ॥ 8-1 గంటలవరకు
వర్జ్యం: ఉ॥ 6-31 నుంచి 8-1 గంటలవరకు

లంచగొండితనం, బ్లాక్‌మార్కెట్ నిర్మూలనకు నిర్మాణ కార్యకర్తలు పూనుకొనాలని హెచ్చరిస్తూ- ఉత్తర ప్రదేశ్ నిర్మాణకార్యక్రమ ప్రచారకుల సభలో తీర్మానం జరిగింది పార్లమెంటు సభ్యుడు శ్రీ విచిత్రరాయ్ శర్మ ఈ సభకు అధ్యక్షత వహించారు.

కోట్లకొలది జనుల బాధ నివారిణి

కుంభమేళము

తలనొప్పి, జ్వరము, పండ్లనొప్పి, వొళ్ళు నొప్పి, కీళ్ళ నొప్పి మరియు నరములనొప్పినుండి శీఘ్రనివృత్తి

ఫినాసిటిన్, క్వినైన్, కఫీన్ అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్ యీ నాల్గు బాధనివారణ ఔషధుల కలయికచే అనాసిన్ వన్నెకెక్కినది వెల విషయములో యిది సామాన్యులకుకూడ చాల అందుబాటులో నున్నది బాధను అతి శీఘ్రముగాను, సులభముగాను నిర్మూలించుటలో దీని కిదియే సాటి ఇట్టి దివ్యౌషధము ప్రతి షాపులోను విరివిగా దొరుకునపుడు మీరు అనవసరముగా బాధనొందుట సమంజసముగాదు కాన ఎల్లప్పుడు మీవద్ద అనాసిన్ ను ఉంచుకొనుడు

14 మాత్రల ట్యూబులయందు, 50 మాత్రల సీసాలందు, 2 మాత్రల పాకెటులందు

అనాసిన్
TRADE MARK REGISTERED
బిళ్లలు



ఇండియాలో తయారుచేయువారు జియోఫ్రేమానర్సు అండ్ కంపెనీ లిమిటెడ్ బొంబాయి 1
వైట్‌హాల్ ఫార్మకల్ కంపెనీ, న్యూయార్క్ యు యస్ ఏ వారివద్దనుండి లైసెన్సు పొందబడినది

Strenacha

కొనుటకు మేలైనది

Platignum

MADE IN ENGLAND



హోల్ స్టాకిస్టులు
మిల్లర్ అండ్ ఫిప్స్ (ఇండియా) లి
ఫ్లిన్ హౌస్ ... బొంబాయి

ATTRACTIVE CHARMING WRIST WATCHES OF MODERN DESIGNS

GUARANTEED FOR 5 YEARS



LIMITED STOCKS GET YOUR REQUIREMENTS IMMEDIATELY

RS 5/- EXTRA FOR ROLLED GOLD CASES

BANSAL BROS & CO.,

KOTHI MEM (　　) DELHI 6

క్రాసలెర్సు :— ఇండియాలోని పేరుగాంచిన గొప్ప క్రాస్‌వర్డు పోటీ సంస్థకు (వారపు) చందాదార్లు కావలెను రు 10,000/-లు బహుమానములు ప్రతివారము ఇవ్వబడుచున్నవి మీ ఖర్చు 0-4-0 మాత్రమే ఏజెంట్లు, వసూలుదార్లు ప్రతి ఊరిలో కావలెను ఈ దినమే యంత్రి ప్రారములకు వ్రాయండి

R. M D C Crosswords, 2 Residency Road Bangalore

చలన చిత్రాల్లోకి

విన్ను తప్పక తీసుకొంటారు

లోగడ అనుభవము వున్నా లేకపోయినా సేరు ధనము క్రింద రు 250/- చెల్లించగలవారు మూడు సంవత్సరాలవరకు అగ్రిమెంటు వ్రాసి యివ్వగలవారు ఈ నెల 24 మొదలు 28 వరకు వరుసగా 5 దినములు జరుగు సెలెక్షన్ ఇంటర్వ్యూకు రాగోరడమైనది. చెల్లించినసొమ్ము అగ్రిమెంటు కాలమైన తర్వాత వాపసు యివ్వబడును.

CO-ORDINATED CINE PRODUCTIONS,
153, Thomas Street Coimbatore

కావలెను

ఆరు సీట్ల ... ప్రస్తుతము ... సంబంధము మోర్టైనవి అమ్మకము ... కావలెను — ఇతర వివరములకు ... చిన్నసుందరం ... భవాని ... ఈరోడ్డు

రాజకీయ బాధితులైన ఒరిస్సా ఆంధ్రుల సమస్యలు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేసుకోడానికి కమిటీ నియామకం

బరంపురం అక్టోబరు 12— ఒరిస్సాలో చేరిపోయిన తెలుగు ప్రాంతాలలోని రాజకీయ బాధితులైన ఆంధ్రులు 8 వ తేదీన శ్రీ యమ్ ఏ రమణారావుగారి అధ్యక్షతక్రిందసభ జరిపారు

ఆంధ్రదేశమంతటికీ ప్రప్రథమంగా స్వాతంత్ర సమరంలో ముందంజవేసిన ఈ ప్రాంతపు ఆంధ్రులు, ముఖ్యంగా బరంపురంవారు ఈనాడు రాజకీయ బాధితులుగా పరిగణింపబడుతున్నప్పటికీ వారు కూడు, గుడ్డ, నివాస సౌకర్యం లేక పడుతున్న యిడుములను గురించి ప్రముఖులు చర్చించారు.

ఈ ప్రాంతంలోని ఆంధ్ర రాజకీయ బాధితుల అధోగతికి మద్రాసు ప్రభుత్వం వహిస్తున్న ఔదాసీన్యమే ముఖ్య కారణమని, ఈ ప్రాంతం ఒరిస్సాలో చేరిన తర్వాత యిక్కడి ఆంధ్రుల కష్టాలను తొలగించే బాధ్యత మద్రాసుప్రభుత్వం వదలుకున్నదన్న అభిప్రాయం పలువురు ప్రకటించారు ఒరిస్సా ప్రభుత్వమైనా యిక్కడి రాజకీయ బాధితులైన తెలుగువారి పరిస్థితులను చక్కబరచే బాధ్యత వహించడం లేదన్నారు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సరిహద్దు ప్రాంతాలలో వున్న బరంపురం, ఛత్రపురం, గోపాలపురం, పర్లాకిమిడి, గుణుపురం, రాయిఘడ, జయపురం ప్రాంతాలలోని ఆంధ్ర రాజకీయ బాధితులు ఒక సంఘంగా ఏర్పడి తమ యిబ్బందులను మద్రాసు ప్రభుత్వానికి, ఒరిస్సాప్రభుత్వానికి, కేంద్రప్రభుత్వానికి తెలియజేసుకోడానికి తీర్మానం చేశారు

ఇందుకుగాను ఈ సంఘమునకు అధ్యక్షులుగా యమ్. ఏ రమణారావుగారు "విశాలాంధ్రవాణి" సంపాదకులుగారిని. శ్రీ శ్రీపాద వెంకటేశ్వర్లు (గంజాం, కోరాపుట్టి, జిల్లాల ఆంధ్ర ప్రతినిధి) గారిని కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

సభకు శ్రీయుతులు ఇమ్మిడిశెట్టి రామమూర్తి, జనస్వామి కృష్ణమూర్తి, శ్రీపాద నరసింహారావు, యం. ఏ రమణారావు, శ్రీపాద వెంకటేశ్వర్లుగార్లు, ఇంకా పలువురు రాజకీయ బాధితులు హాజరైనారు.

ఉభయ ప్రభుత్వాలతోను ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుటకు, తదితర చర్యలను తీసుకొనుటకు కార్యదర్శి వర్తూర్ శ్రీపాద వెంకటేశ్వర్లుగారికి సభవారు అధికారమిస్తూ తీర్మానం చేశారు

యలమంచిలి నూలు సలహాసంఘం

ఎలమంచిలి, అక్టోబరు 7— నేతగాండ్లకు రేషన్ కార్డులపైన నూలు సరఫరా గావిస్తున్న సందర్భంలో జిల్లాకలెక్టరకు సలహాలివ్వడానికిగాను తాలూకా సలహాసంఘాలు ఏర్పరచవలసినదిగా ప్రభుత్వంవద్దనుంచి వచ్చిన ఆదేశానుసారం జిల్లా టెక్స్‌టైల్ కంట్రోల్ ఆఫీసర్ శ్రీ అన్నంకి సత్యనారాయణమూర్తిగారు నేటి మధ్యాహ్నం 11 గంటలకు ఎలమంచిలిబోర్డు ఎలిమెంటరీ పాఠశాలలో తాలూకాలోగల నేతగాండ్రను,నూలు వర్తకులను సమావేశపరచిరి. వివిధ గ్రామములనుంచి 150 మందికిపైగా నేతగాండ్లు హాజరైనారు పదరు సలహాసంఘానికి పిక్కావారిగాయలమంచిలికి శ్రీ జక్కా నారాయణ దిమిలకు శ్రీ పానపల్లి కొండయ్య పాయకరావుపేటకు శ్రీ యర్రా రామారావు దావరపిరాజుగార్లు నక్కపల్లికి శ్రీ రావర్తి హనుమంతరావుగార్లు అయిదుగురు నేతగాండ్ర తరపున, వర్తకుల తరపున శ్రీ నుగు వెంకన్న కొణగళ్ళ వెంకట్రాజుగారులు వెరసి ఏడుగురు సభ్యులు ఎన్నుకోబడ్డారు.

శ్రీ జక్కా నారాయణ యర్రా రామారావుగార్లు చేనేత సంఘాలలో సభ్యులుగావుండి నూలు పుచ్చుకొనుచున్న కారణాన, వారి సభ్యత్వం కలెక్టరుచే నిరాకరింపబడే సందర్భంలో శ్రీ నప్పు నాగయ్య, తూటిక కోటిలింగంగార్లు సభ్యులుగా నుండడానికి అంగీకరింపబడింది ఆ కమిటీ మెంబర్లలో శ్రీ నుగు వెంకన్నగారు అధ్యక్షులుగా, శ్రీ రావర్తి హనుమంతరావుగారు కార్యదర్శిగా ఎన్నుకోబడినారు.

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహాసభ ప్రతినిధులు

విశాఖపట్టణం, అక్టోబరు 13— భారతజాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్నగారు యిలా తెలియజేస్తున్నారు :—

"భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మూడవ మహాసభ జంషెడ్‌పూర్‌లో దిగువ కార్యక్రమం ప్రకారం జరపడానికి తుది నిర్ణయం చెయ్యబడింది.

'అక్టోబర్ 25 వ తేదీ—తీర్మానాల కమిటీ సమావేశం, క్రెడెన్షియల్స్ కమిటీ సమావేశం

'26, 27 తేదీలు—కార్యవర్గ సమావేశం

"28 29 తేదీలు ఉదయం—జనరల్ కౌన్సిల్ సమావేశం, విషయనిర్ణయ సభ.

"29 వ తేదీ మధ్యాహ్నం 30వ తేదీ—వార్షిక సభ

'ఆంధ్రశాఖ ప్రతినిధులు ఈనెల 27 వ తేదీ ఉదయం (మద్రాసు కలకత్తా 31 డవున్) ప్యాసింజర్‌లోగాని 1 డవున్ మెయిలులోగాని బయలుదేరి 29 వ తేదీనాటి సమావేశానికి హాజరుకావలసిందిగా కోరుతున్నాను

జనరల్ కౌన్సిల్ సభ్యులు 26 వ తేదీని ఆన ... ఒకరోజు ముందుగా బయలుదేరి 28 వ తేదీన జరుగుచున్న జనరల్ కౌన్సిల్ సమావేశంలోను, విషయనిర్ణయ సభలోను పాల్గొనవలసిందిగా కోరుచున్నాను '

తెలుగునాడు

కంపోస్టు ఎరువు—గ్రామాలలో ప్రచారం

తణుకులో

తణుకు అక్టోబర్ 4— కంపోస్టు ఎరువులను భద్రపరచి యిబ్బోధికంగా వినియోగించాలని ఉద్బోధించడంనిమిత్తం గాంధీ జయంతితోపాటు 'కంపోస్టు వారోత్సవం' తణుకుతాలూకా ఆఫీసులో జిల్లా మునసబు శ్రీ కె అప్పారావుగారి అధ్యక్షతను జరిగింది

డాకర్ గాదేపల్లి సూర్యనారాయణగారు సామాన్య గృహస్థు తనదైనందిన జీవితంలో వ్యర్థమనుకునే చెత్తచెదారం, ఆకులలం కాగితం, పేడ ఎట్లా ఎరువుగా ఉపయోగించవచ్చునో చెప్పారు వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటర్లు శ్రీటి. వెంకటస్వామినాయుడుగారు శాస్త్రోక్తముగా కంపోస్టు ఎరువులను చేసే విధానమును గూర్చి ప్రసంగించారు శ్రీ ముదిగంటి జగన్నశాస్త్రిగారు గాంధీజీ కర్షక జీవితమునుగూర్చి మాట్లాడుచూ నిజంగా గాంధీజీ ప్రవచనములు ఆచరణలో పెట్టినట్లయితే నేటి క్లిష్టపరిస్థితులు భారతభూమికి వచ్చేవి కావని ఉద్ఘాటించిరి, తరువాత హెల్తుఇన్‌స్పెక్టర్ ఆరోగ్యవిధులను గూర్చి మాట్లాడారు, అధ్యక్షులు అప్పారావుగారు రైతులు ఈ కంపోస్టు ఎరువులను తయారుచేసి సహజ సంపదతో కూడుకున్న వీటిని ఉపయోగించి కృత్రిమ ఎరువులను వాడకం తగ్గించి మన ధనమును పెంపొందించవలసినదని ఉద్బోధించారు

తణుకు తహసీల్‌దారు శ్రీ బి వీరేశలింగంగారి అభివందనములతో సభ ముగిసింది.

రేపల్లె తాలూకాలో

(మన విలేకరి)

రేపల్లె, అక్టోబర్ 6— రేపల్లె తాలూకా తహశీల్‌దారు శ్రీ సుబ్రహ్మణ్యంగారు తాలూకాలోని అన్ని గ్రామాలలోను కంపోస్టువార ప్రారంభోత్సవానికి తగినయేర్పాట్లు చేసినందున అన్ని గ్రామాలలోను కంపోస్టువారోత్సవాలు సంతృప్తికరంగా జరిగినవి. వ్యవసాయశాఖాధిపతి అడిషనల్ అగ్రికల్చర్ డిమాన్‌స్ట్రేటరు కొన్ని కొన్నిచోట్ల కంపోస్టును స్వయంగా చేసి చూపిస్తున్నారు అందువల్ల ఈవారంలో జరిగిన కృషివల్ల వెయ్యిటన్నుల కంపోస్టు తయారు కావచ్చునని అధికార్లు అంచనా వేయుచున్నారు

కూచివారిపల్లెలో

గాంధీ జయంత్యుత్సవ సందర్భంలో 3 వ తేదీని రాజంపేట తాలూకా కూచివారిపల్లె గ్రామంలో కంపోస్టు ఎరువుల వారోత్సవం శ్రీ గుత్తా శ్రీరాములు నాయుడుగారి నారింజతోటలో జరుపబడింది ప్రాందర్లు కాబడనుగల ఒక కంపోస్టు గుంట ఎర్పరిచి, పశువుల ఎరువు, బూడిద చేసి వరుసగా నింపబడింది పిమ్మట హైస్కూలులో సభ జరిగింది సభకు రాజంపేట అసిస్టెంట్ కలెక్టర్ శ్రీ కె శ్రీనివాసన్ అధ్యక్షత వహించారు ఆయన తమ ఉపన్యాసంలో ఎరువులను ఎక్కువగా తయారుచేసి ద్విగుణీకృతంగా పంటలు పండించవలసిందని చెప్పారు

గుంటూరులో

ఈ పట్టణానికి సమీపంలో వున్న లాంఫాం, స్టేషన్ పేటలోను కంపోస్టు ఎరువుల ఉత్సవకార్యక్రమాన్ని జిల్లాకలెక్టర్ మిస్టర్ యస్ అరుల్‌దాస్ ప్రారంభించారు జిల్లాబోర్డు అధ్యక్షుడు శ్రీ యన్ రాజయ్య, జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ యం రామమూర్తి, వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ మిస్టర్ ఆదేసి, కోపరేటివ్ సొసైటీల డిప్యూటీ రిజిస్ట్రారు శ్రీ ఆదిశేషయ్యనాయుడు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ డి రామచంద్రరావు నాయుడు, వ్యవసాయశాఖ డిమాన్‌స్ట్రేటరు శ్రీ యం. మార్టెనయ్య, తహసీల్దార్ జిల్లాబోర్డు విద్యాశాఖాధికారి శ్రీ వీరయ్యచౌదరిగారు 4 వ తేదీని అప్పిసగుంటవారిపాలెం వెళ్ళారు వారికి గ్రామస్థులు స్వాగతమిచ్చారు జిల్లాకలెక్టర్ జాతీయపతాకము ప్రతిష్ఠించారు కంపోస్టు ఎరువు వారోత్సవ ప్రాముఖ్యాన్ని గురించి కలెక్టర్, వ్యవసాయశాఖాధికారి ఉపన్యసించారు. తరువాత వారందరు ఎరువులను తయారుచెయ్యడం నిమిత్తం త్రవ్విన గోతులను చూచారు

గ్రామంపెద్దలు శ్రీయుతులు ఉప్పు రూకరరావు మాకినేని అంకమ్మగార్లు అధికారులకు తేపిటి విందు చేశారు

సాలూరులో

గాంధీ మహాత్ముని జయంత్యుత్సవం కంపోస్టు ఎరువుల వారోత్సవం స్థానిక అధికార, అనధికార ప్రముఖుల సంయుక్త యాజమాన్యాన జరుపబడింది ఈ సందర్భంలో గాంధీ వార్కులో బహిరంగ సభ జరిగింది, పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కూనిశెట్టి వెంకటనారాయణ దొరగారు సభకు అధ్యక్షత వహించారు సమావేశంలో గాంధీ మహాత్ముని సిద్ధాంతాలను గురించి, కంపోస్టు ఎరువులను తయారుచేసే విధానాన్ని గురించి పలువురు ఉపన్యసించారు

దివిలిలో

5 వ తేదీని తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం తాలూకా, దివిలి గ్రామంలో తూర్పు గోదావరిజిల్లా వ్యవసాయశాఖాధికారి శ్రీ పూళ్ల లక్ష్మీనృసింహం పంతులుగారి అధ్యక్షతను కంపోస్టు వారోత్సవం జరిగింది ఈ వుత్సవంలో పెద్దాపురం తాలూకా రెవిన్యూ శాఖాధికార్లు వ్యవసాయశాఖాధికార్లు పాల్గొన్నారు

గ్రామంలోని రెతులంతా ఉత్సాహంతో అధ్యక్షులను తదితరులను ఊరేగించి ఎద్దులబండికి తీసుకొని వెళ్ళారు వెయ్యిమంది రైతులు సభకు హాజరైనారు

తాలూకా వ్యవసాయశాఖాధికారులు శ్రీ మోదుకూరి సిద్ధేశ్వరరావుగారు మనవారు ప్రచారసూత్రాల ... చదివి వినిపించారు తూర్పు గోదావరిజిల్లా రైతు కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కొనకాల రామేశ్వరరావుగారు మాట్లాడుతూ గాంధీమహాత్ముని ఆశయాలకు ఎరువుల వారోత్సవానికి గల సంబంధమును తెలియజేసి దేశంలో ఆహార ఎరువులు ...

అంతా దీని ఎరువును (కంపోస్ట్ ఎరువును) హెచ్చుగా తయారుచేసి అధికాహారోత్పత్తికి కృషిచేయాలని చెప్పారు

ఉత్సవకార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన శ్రీ సురమెళ్ల సుబ్బారావుగారు చీకుపెరువును తయారు చేయుటకు గ్రామస్థులు త్రవ్వించిన గోతులను వచ్చినవారికి ప్రదర్శించినారు చివరను తేపేటి విందుతో ఉత్సవకార్యక్రమం ముగిసింది

ఎరువులకు అప్లికేషన్లు (దరఖాస్తులు)

తక్కావి లోన్సు యెరువులకొరకు తాలూకా డిమాన్‌స్ట్రేటరు ఆఫీసుకు 2345 దరఖాస్తులు వచ్చినట్లు, అందులో 450 టన్నుల అమోనియా సల్‌ఫేటు, 50 టన్నుల సూపర్ ఫాస్‌ఫేటు రైతులకు పంపకం జరిగినట్లు తెలుస్తున్నందువల్ల 9000 యకరాలకు మాత్రమే పంచిన యెరువు సరిపోగలదు దీనివల్ల 1350 టన్నుల ధాన్యం ఉత్పత్తి కావచ్చు. కాని, ఇంకా ఎరువులు చాలా అవసరమని ఎరువులు వెయ్యవలసినదిభూమి చాలా వున్నదని అందువల్ల ఇంకా యెరువులు ప్రభుత్వం సప్లయి చెయ్యటం చాలా అవసరమని రైతులు ఆందోళన చేస్తున్నారు.

దుప్పాడలో అగ్ని ప్రమాదం

50,000 రూపాయలు ఆస్తి నష్టం

విజయనగరం, అక్టోబర్ 7— విజయనగరానికి మూడు మైళ్ళ దూరంలోగల దుప్పాడ గ్రామంలో నిన్నసాయంకాలం 4 గంటలకు గొప్ప అగ్నిప్రమాదం సంభవించింది సుమారు 800 గృహాలు దగ్ధమై పోయినవి మొత్తం నష్టం 50,000 రూపాయలకు పైగా ఉంటుందని భావిస్తున్నారు.

ఈ అగ్నిప్రమాదంవలన నష్టపడిన వారందరు పేదలే. ఈ గ్రామవాసులందరు పగలంతా పట్నములో పని చేసికొని రాత్రి యింటికి పోతారు అందుచేత తమ గృహాలలోని ఏ వస్తువునూ కాపాడుకొనే అవకాశం లేక పోయినది వీరు కట్టుకొన్న బట్టలుతప్ప మరి ఏమి ఆస్తి వీరికి దక్కలేదు. ఆ గ్రామానికి బండు కార్లు వెళ్ళేమార్గం లేనందువల విజయనగరంనుంచి ఫైర్ ఇంజను చాలా కష్టం మీద ఆ ప్రదేశమునకు వెళ్ళగలిగినది. గ్రామం మొత్తంలో కాలిపోని యిల్లు ఒక్కటికూడా లేదు

గుంటూరులో వెనుకబడ్డ జాతుల బాలురకు హాస్టల్

భవనానికి సలం యిప్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

గుంటూరు, అక్టోబరు 12— గుంటూరులో వెనుకబడిన జాతుల బాలుర హాస్టల్‌కు భవనం నిర్మించే నిమిత్తం కొంత భూమిని ఉచితంగా మంజూరు చేయించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ, ఇటీవల సమావేశమైన జిల్లా వెనుకబడ్డ జాతుల సంఘం కార్యవర్గం తీర్మానించారు

"గొలకృష్ణ", "గొలపిల" అనే పిల్ములపేర్లు యాదవ సంఘాన్ని అవహేళన చేసేవిగా వున్నందున ఆ పేరుతో ఫిల్ములను నిర్మించడానికి ప్రభుత్వం అనుమతించరాదని కోరారు జిల్లాలో సంఘ సభ్యులను చేర్పించి మహా సభలను జరపడానికి తాలూకా ఆర్గనైజర్లు నియమించబడ్డారు.

ప్రభుత్వోద్యోగులపై కేసు త్రోసివేత

(మన విలేకరి)

రాజమండ్రి అక్టోబర్ 8— 1947 వ సంవత్సరంలో కాకినాడలో ప్రభుత్వాన్ని మోసం చేయవలయునని బుద్ధిపూర్వకంగా 70 టన్నుల ఉక్కు ముడులను విక్రయించి 21 వేల రూపాయలను లెక్కలలో మోసంచేసి తద్వారా ఇండియన్ పీనల్‌కోడ్ 120-బి సెక్షన్ క్రింద నేరం చేశారని అప్పట్లో అన్నట గారిజన్ యింజనీరుగా వున్న కౌఎన్ గ్రహం, పట్ డివిజను ఆఫీసరుగా వుంటిన యస్ కృష్ణారావు గ్రహంగారి గుమాస్తా నిహెచ్ సోమసుందరరావుగారమీద మోపబడిన కేసులో ముద్దాయిలు నేరం చేయలేదని నమ్మి తూర్పు గోదావరిజిల్లా జడ్జి శ్రీ వి యస్ దీక్షితులుగారు నిన్న ఆ కేసును కొట్టివేశారు

ప్రకాశం పంతులుగారికి అనాది బాల, బాలుర సత్కారం

ఒంగోలు, అక్టోబరు 10— మొన్న మధ్యాహ్నం శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఒంగోలులోని అనాది బాలబాలికల వసతిగృహాన్ని దర్శించారు శ్రీ పాటూరివారి శ్రీ కొత్తపల్లి రామకృష్ణయ్యగారలు పంతులుగారికి స్వాగత మిచ్చారు. హాస్టల్‌లోని బాలురు ప్రకాశంగారిని పుష్పమాలలంకృతులను చేశారు హాస్టల్ తరఫున సన్మానపత్రం సమర్పించారు, బాలురు పచించిన పంచరత్నాలు చదివారు

శ్రీ ప్రకాశంగారు హాస్టలులో జరుగుతున్న పనులవలాలు తెలుసుకున్నారు విన్న బాలురనుకొన్ని ప్రశ్నలడిగారు అక్కడి జరుగుతున్నపనికి సంతోషించారు

తర్వాత ఒంగోలుతాలూకా వెనుకబడినజాతుల తరపున శ్రీ ఎరెల్లి ... ప్రకాశంగారికి సన్మానపత్రం సమర్పించారు పంతులుగారు పుచితరీతిని సమాధానం చెప్పారు

తూర్పుగోదావరిలో వ్యవసాయ కూలీల మహాసభలు

పిఠాపురం, పెద్దాపురం తాలూకాలలో శ్రీ బి. యస్. మూర్తిగారి పర్యటన

పెద్దాపురం, అక్టోబర్ 7— ప్రముఖ హరిజన నాయకుడు శ్రీ బి. యస్ మూర్తి (యమ్. యల్ ఏ) గారు గత నెల ఆఖరువారంలో, పిఠాపురం, పెద్దాపురం తాలూకాలలో పర్యటనచేసి వివిధ పిర్కాలలో జరిగిన వ్యవసాయకూలీ మహాసభలలో వారికష్టసుఖాల గురించి, బాధ్యతలను గురించి ఉపన్యసించారు

మొదటగా సెప్టెంబర్ 26 వ తేదీన కాకినాడలో జరిగిన జిల్లా ఫీల్డు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీల సభలో వార్కొని అమూల్యమైన సలహాలిచ్చారు. మరునాడు చిత్రాడ గ్రామంలో శ్రీ సాకా సూర్యచంద్ర రాజుగారి అధ్యక్షతను జరిగిన పిఠాపురం తాలూకా హరిజన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు తర్వాత చెందుర్తి గ్రామంలో జరిగిన గొల్లప్రోలు పిర్కా వ్యవసాయకూలీ సభలో కాంగ్రెసు ప్రాముఖ్యాన్ని విశదీకరిస్తూ ఉపన్యసించారు సభకు షుమారు 800 మంది ప్రజలు హాజరైనారు

పిమ్మట పెద్దాపురం తాలూకా సిరిపురం గ్రామంలో జరిగిన వ్యవసాయకూలీల ఈ సభలో శ్రీ మూర్తిగారికి వెయ్యిమంది ప్రజలు బ్యాండు మేళాలతో ఊరేగించి స్వాగతం చెప్పారు

అనంతరం ఏలేశ్వరం, పత్తిపాడు గ్రామాలలో జరిగిన పిర్కా వ్యవసాయకూలీ మహాసభలలో శ్రీ మూర్తిగారు గాంధీజీ సిద్ధాంతాలను వివరించి కూలీలు తమ హక్కులను శాంతియుత విధానాల ద్వారా సాధించుకోవాలని ప్రబోధించారు

సెప్టెంబర్ 28 వ తేదీన శ్రీ మూర్తిగారు కిర్లంపూడి గ్రామంలో హరిజన వసతిగృహాన్ని సందర్శించి దాని అభివృద్ధికి కొన్ని సూచనలు చేశారు

అక్కడినుంచి రాజుపాలెం గ్రామంవెళ్ళి జిల్లా బోర్డు సభ్యుడు శ్రీ పోకల సత్యనారాయణగారు ఏర్పాటుచేసిన సభలో కూలీల కష్టసుఖాలను వివరించి నెహ్రూప్రభుత్వాన్ని అందరు బలపరచాలని కోరారు చిడ్డిమల్లి గ్రామంలో చుట్టుప్రక్క గ్రామాలనుంచి వచ్చిన రైతు, కూలీలకు కాంగ్రెసు ప్రభుత్వాలను బలపరచవలసిన అగత్యాన్ని వివరించారు పిమ్మట పులిమేరు సభలో ఉపన్యసించి కట్టమూరు గ్రామం చేరేసరికి అచ్చటి ప్రజలు శ్రీ మూర్తిగారికి ఘనమైన స్వాగత మిచ్చారు జగ్గంపేట గ్రామంలో ప్రజల స్వాగతం స్వీకరించి శ్రీ గ. జె భూపతిగారి అధ్యక్షతను జరిగిన పెద్ద బహిరంగసభలో ఉపన్యసించారు

సభ అనంతరం శ్రీ మూర్తిగారు అచ్చటగల వెనుకబడిన జాతుల విద్యార్థి వసతిగృహాన్ని సందర్శించి శ్రీ భూపతిగారు ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు ఆ రాత్రి భద్రం దళంవారి బుర్రకథ కాలక్షేపం జరిగింది తర్వాత శ్రీ మూర్తిగారు పామర్లకోట మీదుగా రాజమండ్రికి వెళ్లారు

కృష్ణాజిల్లా మోటార్ వర్కర్స్ యూనియన్ సమావేశం

విజయవాడ, అక్టోబర్ 10— కృష్ణాజిల్లా మోటార్ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం ఈనెల 8 వ తేదీ జిల్లా యూనియన్ ఆఫీసులో జరిగినది యూనియన్ అధ్యక్షులు శ్రీ కార్మికవీర రాంపిళ్ల సత్యనారాయణ అప్పలస్వామిగారు అధ్యక్షత వహించారు.

జిల్లాలో వివిధ ప్రదేశములనుంచి నూరుమంది ప్రతినిధులు హాజరైనారు ప్రథమములో జిల్లా యూనియన్ సహాయ కార్యదర్శి శ్రీ వెల్లంకి సుబ్బారావుగారు జనవరినుంచి తొమ్మిది మాసములు యూనియన్ చేసిన కృషిని గురించి వివరించారు, యిటీవల రోడ్డు ట్రాఫిక్‌బోర్డువారు కండక్టర్లు, డ్రైవర్లు లైసెన్సులను సస్పెండుచేయుటలో చూపుతున్న విపరీతధోరణిని విమర్శించారు ఎట్టి పరిస్థితులలోను ఓవర్‌లోడ్ చేయవలదని కార్మికులకు సలహాలిచ్చారు

తదుపరి రాష్ట్ర ఫెడరేషన్‌లో కార్మికులంతా చేరవలసినదిగా కోరుతూ తీర్మానించారు ఇటీవల జిల్లాలో శ్రీకాకుళం, జగ్గయ్యపేట, తిరువూరు, గన్నవరం, వుయ్యూరు, విస్సన్నపేట బంటుమిల్లి సెషన్‌లలో మోటారు కండక్టర్లు, డ్రైవర్లు సంతకములు పెట్టవలసినదిగా రోడ్డు ట్రాఫిక్‌బోర్డువారు చేసిన తీర్మానమును పరిశీలించి యీ విషయంలో అధికారులవద్దకు రాయబారము పెంపుటకు శ్రీరాంపిళ్ళ సత్యనారాయణ అప్పలస్వామి గాజుల రాముడు, ప్రసాదరావు వెలంకి సుబ్బారావు, వేమ్మవాటి శేషగిరిరావుగార్లతో ఒక కమిటీ వేశారు

"కంట్రోల్సు అమలులో ప్రభుత్వంతో సహకరించండి"

శ్రీ గౌతు లచ్చన్నగారి ఉద్బోధ

చోడవరం, అక్టోబర్ 10— వీరవల్లి తాలూకా కన్నా జగన్నాథపురం, గ్రామంలో యిటీవల పిర్కా రైతు కాంగ్రెసు మహాసభ శ్రీ గౌతు లచ్చన్నగారి అధ్యక్షతను జరిగింది

సభలో శ్రీ లచ్చన్నగారు కంట్రోల్సు మరికొంతకాలం ముందువని కంట్రోల్సును అవకాశంగా చేసికొని స్వార్థపరులైన వర్తకులు లంచగొండి ఉద్యోగులు చేస్తున్న అక్రమాలను అరికట్టవలసిందిగా ప్రభుత్వంతో సహకరించాలని ప్రజలను కోరారు కాంగ్రెసు ప్రజల సంస్థ అని కాంగ్రెసువారేలపకారాలు ... స్వార్థపరులు తావులేకుండా చేయాలని అన్నారు

శ్రీ లచ్చన్నగారి రాక సందర్భంలో తాలూకా రైతు కాంగ్రెసు కార్యవర్గ సమావేశము జిల్లా రైతు కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి వి రమణయ్య ... గారి అధ్యక్షతను జరుపబడినది ... సమావేశాలను ... మాసాలు నడిపి ... గూర్చి నిర్వహించిన ... పారిశ్రామికుల ... వివరాలు చేశారు



Godrej గోద్రెజ్ రక్షణ.

నిత్యక్వచేంపు లోహపు వస్తువులు శీఘ్రంగా రవానా చేయబడును.

హిందూదేశమంతట

అన్ని ఆఫీసులలోను ఏజన్సీలలోను తక్కువైన ఒకటే ధర.

మద్రాసు 164 బ్రాడ్వే

బెజవాడ వి ఓబులరెడ్డి అండ్ కంపెనీ, గాంధీనగర్

రాజమండ్రి యస్ వి వి వి చలపతిరావుగారు మెయిన్‌రోడ్డు

హైదరాబాదు 1239 ఆబిడ్ రోడు

గోద్రెజ్ అండ్ బోయిస్ మేన్యుఫేక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్.

మీ చర్మారోగ్యాన్ని సౌందర్యాన్ని నమ్మకమైన Godrej గోద్రెజ్ టాయిలెట్ సబ్బులతోను, తలనూనె ఓ-డ-కోలనుతోను కాపాడుకొనండి.

ఎప్పుడెప్పుడా వెంకటనగిపుండి

1951 జనవరినుండి మార్చివరకు తప్పక దెలివరీ యిచ్చు పద్ధతిమీద అయిదవ ... కావలయును ఉన్నయిందిపలనే.

వివరములకు:

పంకాయల మల్లయ్య

నర్సరావుపేట

ప్రకటన

నాకు, చట్టవిరుద్ధమైన కమ్యూనిస్టుపార్టీకి సంబంధమున్నదని నా విరోధులు కొందరు ప్రచారంచేసినన్ను కష్టపెటుటకు ప్రయత్నించుచున్నారు ఏ రాజకీయపార్టీతోను నాకు సంబంధం లేదు నాపైకొందరు విరోధమువలన చేస్తున్న ఈ ప్రచారాన్ని నమ్మవద్దని కోరుతూ ఈ ప్రకటన చేస్తున్నాను　ఇట్లు,

మారెడ్డి రామచంద్రారెడ్డి.
నర్సరావుపేట

"మిత్రరాజ్యసమితిని అట్లాంటిక్ సంస్థగా మార్చరాదు"-నెహ్రూ హెచ్చరిక

"సమితి పేరట వివిధ దేశాలలో వేర్వేరుగా సాయుధబలాల నిర్మాణం ప్రమాదకరం"

కాశ్మీర్ జాతీయ మహాసభ

నానాటికి బలపడుతున్న సూచనలు

శ్రీనగర్, అక్టోబర్ 15—

జమ్మూ-కాశ్మీర్ నేషనల్ కాన్ఫరెన్సు సభ్యత్వం ఈ ఏడాది నానాటికన్నర లక్షలకుపైగా పెరిగిందని, కిందటిదఫా ప్రతినిధుల ఎన్నికలో అతివాదులు ఎక్కువమంది ప్రతినిధులుగా ఎన్నుకొనబడటం జరగలేదని దాని కార్యదర్శి మౌలానా సయ్యద్ మేదీ ఒక పత్రికా విలేకరులతో చెప్పారు.

కాశ్మీర్ ప్రభుత్వం రైతాంగ వ్యవహారాలలో జాతీయసభలో జోక్యం కలిగించుకొనడం లేదని, ప్రభుత్వం అధీనస్థ, ఈసంఘం ప్రచారకులు ఎవరి రంగంలో వారు కృషి చేస్తున్నారని కూడా వివరించారు. ప్రస్తుతం వరద బాధితులకు సహాయంపై జాతీయసభ తన దృష్టిని కేంద్రీకరించిందన్నారు

నవంబరు ఆఖరు వారంలో జరపదలచిన జాతీయసభ వార్షికోత్సవం కొన్ని వారాలపాటు వాయిదా పడవచ్చునని కూడా సూచించారు.

మలయాలో రైళ్లపై గెరిల్లాల ముట్టడులు

పట్టాలనుంచి రెండు రైళ్లు తొలగిపోయినవట

సింగపూర్, అక్టోబర్ 15—

మలయాలో గత 24 గంటలలోను గెరిల్లాలు రెండు రైళ్లను పట్టాలనుంచి తొలగింపజేసిగాక మరొక రైలుపై ముట్టడి జరిపారని, అయితే జననష్టమేమీ సంభవించలేదని తెలుస్తున్నది

కౌలాలంపూర్, పెనాంగ్ మెయిలు ముందుగా 8న పైలట్ ఇంజని నిన్నరాత్రి పెంగారా నగర, మరొక రైలు నెగ్రిసెంబిలమ్ దగ్గర పట్టాలనుంచి తొలగిపోయినవి

చిన్న పెరాక్ లో విధ్వంసకారులు జరిపిన ఒక ముట్టడిలో అయిదుగురు పోలీసులు నిహతులైనారు: ఒక పోలీసు గాయపడ్డాడు

సౌరాష్ట్రం నుంచి పార్లమెంటుకు జరిగిన ఉప ఎలెక్షన్ లో కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ శివలాల్ రక్కర్ ఎన్నుకోబడ్డారు

"అతడు — ఆమె"
(నూతన సాంఘిక నవల)
రచయిత: ఉప్పల లక్ష్మణరావుగారు
1/8 డెమ్మి, వెల: 3-0-0
ప్రసూతి — శిశుపోషణ
రచయిత్రి: డాక్టరు కొమర్రాజు అచ్చమాంబ
1/8 క్రౌన్ వెల 2-8-0
వివరములకు: కొమర్రాజు వినాయకరావు
ప్రకాశకులు, 22/169 రామచంద్రరావురోడ్డు, సూర్యారావుపేట, బకింగ్ హాం (పి. ఓ.)
విజయవాడ

4 వ.వారము

ప్రేక్షక ఆమోదాన్ని పొందిన చిత్రము!
మాయారంభ


క్రమమైన గంట
చూపును
ఎంత మోటుదనంగా
వాడినా కూడా!
వెస్టెండు అల్ ప్రూఫ్ "సోవర్ ప్రైమా"
అల్ ప్రూఫ్ "సోవర్ ప్రైమా" గడియారం రోజువారి పని సమయాల్లోగాని, ఆటల సమయాల్లోగాని, ధరించినను. చెడిపోకుండేట్లు తయారు చేయబడింది. కుదిలింపు, నీరు, మరకలకు చెడిపోకుండా చేయబడింది తగినన్ని జ్యూయల్సు కలిగి, బలంగా, అందంగా చేయబడిన యీ గడియారాన్ని ధరించుటే నీవు గర్వింపదగిన విశేషము.

వెస్ట్ ఎండ్ 10½' అల్ ప్రూఫ్ 'సోవర్ ప్రైమా' డబ్ల్యు ఇ పి టి ఎవరుబ్రైట్ స్టీలుకేసు రు 108
కుదుపుల నుండి తగిన రక్షణ గల వైయన్ ప్రూఫ్ అండ్ వాటరుప్రూఫ్
వెస్ట్ ఎండ్ వాచ్ కంపెనీ
బొంబాయి, కలకత్తా.
WEST END WATCH Co.
BOMBAY CALCUTTA

"38 వ అక్షాంశరేఖను దాటడం ఇండియా అభిమతానికి విరుద్ధం"

చైనాకు సభ్యత్వ మివ్వ నిరాకరించడమే దూరప్రాచ్యంలోని నేటి చిక్కు లన్నిటికీ మూలకారణమని వివరణ

న్యూ ఢిల్లీ, అక్టోబర్ 16—

మిత్రరాజ్యసమితిలో కమ్యూనిస్టు చైనా సభ్యత్వం వహించడానికి అభ్యంతరం తెల్పుతూ, అడ్డుపడటమే నేడు దూరప్రాచ్యానికి యేర్పడుతున్న క్లిష్ట సమస్య లన్నిటికీ చాలావరకు కారణమని ఇండియా ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ నేడిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో వక్కాణించాడు.

ఇలా నిరాకరించడం విస్మయ విభ్రాంతులను కలిగిస్తున్నదని చెబుతూ, మిత్రరాజ్యసమితి బలాలు వెంటనే 38 వ అక్షాంశ రేఖను దాటి ఉత్తర కొరియాలో ప్రవేశించడానికి కాని, మిత్రరాజ్యసమితి పేరట ప్రతి దేశంలోను వేర్వేరుగా సాయుధ బలాలను నిర్మించాలన్న ప్రతిపాదనలకు కాని ఇండియా సమ్మతించలేదని పండిట్ నెహ్రూ స్పష్టంచేశాడు కూడా.

ఈ దృక్పథం సరైనది కాదనీ, మిత్రరాజ్యసమితిని మరొక పెద్ద అట్లాంటిక్ సమాఖ్యగా మార్చడం తప్ప, ఇందువల్ల కలిగే ప్రయోజన మేదీ వుండబోదనీ ఆయన పేర్కొన్నాడు.

"మిత్రరాజ్యసమితి స్వరూప స్వభావాలకు సంబంధించిన ప్రాథమిక సూత్రాలనే మార్చడానికి ఇదొక ప్రయత్నమని మనం అనుకోవాలా? పరిస్థితుల ప్రాబల్యంవల్ల ఒక్కొక్కప్పుడు మార్పులు అవసరంకావచ్చు కాని, ఇది మాత్రం చాలా ప్రధానమైన విషయం. సర్వసమానాలను గురించి తీవ్రంగా ఆలోచించకుండా ఆదరాబాదరగా ముగించవలసిన విషయంకాదు" అని ఆయన అన్నాడుకూడా.

భారతీయులలో నూటికి 99 వంతుల మంది—విదేశాంగవిధానంపట్ల శ్రద్ధాసక్తులు ప్రదర్శించే వారిలో నూటికి 99 వంతులమంది—తాము అవలంబిస్తున్న వైదేశిక నీతిని సమర్థిస్తున్నారనే తాను విశ్వసిస్తున్నట్లు పండిట్ నెహ్రూ పేర్కొన్నాడు. ప్రతిదేశం కూడా హృదయశోధనకు గడంగి, శాంతిసాధనకు దోహదం కాగల మార్గములను అరయవలసివున్నదని, ఈనాటి ఆవేశకావేశాల మూలంగా, మన భవిష్యత్తును భగ్నం చేసుకోరాదనీ ఆయన అన్నాడు.

పత్రికా ప్రతినిధులసమావేశంలో ఒక ప్రకటన చేస్తూ ఆయన ఇలా పేర్కొన్నాడు:

"కొరియా పట్లనేమి, దూరప్రాచ్య పరిస్థితుల పట్లనేమి అవలంబిస్తున్న వైఖరి విషయంలో కొన్ని సంశయాలు కలుగుతున్నందువల్ల దానిని గురించి నేను విస్పష్టం చెయ్యదలచుకొన్నాను.

"మొదటగా—అనేకపార్లు చెప్పివున్నమాటనే మరొకమారు పునరుద్ఘాటిస్తున్నాను. ఆసియాకు కానీ, మరికొన్ని దేశాల కూటమికిగానీ నాయకత్వం వహించాలని ఇండియా ఏమీ అపేక్షించడం లేదు. ఆసియా సువిశాలమైన ఖండం. ప్రాచీన సంస్కృతులతో విలసిల్లే మహాదేశాలెన్నో దీనిలో వున్నాయి దీనిలోని వివిధప్రాంతాలలో మహోద్యమాలెన్నో సాగుతున్నాయి క్లిష్ట సమస్యలెన్నో ఉత్పత్తిల్లుతున్నాయి. రాజకీయంగా ఆసియా నంతను ఏకఖండంగా జమకట్టడం పొరపాటు ఆసియాలోని వివిధ దేశాలతో మైత్రి నెరపగలగడం మన మహద్భాగ్యం. అనేక విధానాలలో వాటితో మనం ఏకీభవించ లేకపోయినప్పటికి కొన్ని సందర్భాలలో వాటికి ప్రతికూలమైన విధానాలనె మనం అనుసరిస్తున్నప్పటికీ, ఒకరినొకరం అర్థంచేసికోవాలని మనం కోరుతున్నాం. ఈ విషయంలో ఇతర ఖండాలలోని దేశాలకంటె మనం కాస్త మెరుగ్గావున్నామని చెప్పవచ్చు. ఇప్పటివరకు సాగిన పరపాలనమూలంగా కలిగిన ఫలితాలే, ఈనాడు నవ ఆసియాలో మనకు కనబడే లక్షణాలు ఉజ్జీవనకరమైన జాతీయత, స్వపరిపాలనోద్యమాలు, ఆర్థిక దుస్థితినుంచి బయటపడాలనే ఆకాంక్ష, స్వాతంత్ర్యాభిరతి—మున్నగు లక్షణాలే. తరతమ భేదాలతో, ఆసియాలోని వివిధ ప్రాంతాలలో మనకు గోచరిస్తాయి

"ఆసియా దేశాలు ప్రజాస్వామిక సంప్రదాయాలను నెలకొల్పుకొంటున్నాయి. వాటిలో చాలాభాగం నియంతృత్వాన్ని ప్రతికూలిస్తవి. ఆ నియంతృత్వం కమ్యూనిజం రూపంలో వున్నా, లేక ఫాసిజం రూపంలోవున్నా అవి తప్పక ప్రతిఘటించి తీరుతాయి సాంఘికంగా అందరికీ న్యాయం జరగాలని, కమ్యూనిజం చేసే ప్రతిపాదన చాలామందిని ఆకర్షిస్తుంది కాని, కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని కమ్యూనిస్టుపార్టీలు అవలంబించే విధానాలను మాత్రం వీరు నిరసిస్తారు. ప్రజాస్వామ్యబద్ధమైన జాతీయతకు అవి విరుద్ధముగా కన్పిస్తవి. కమ్యూనిజం ఒక ఉద్యమంగా విస్తరిల్లడం శాంతి స్వాతంత్ర్యాలకు ప్రమాదకరమని భావించబడుతున్నది. ఏ విస్తరణోద్యమం గురించి అయినా లోకం ఇలాగే శంకిస్తూవుంటుంది ఒక్కొక్కప్పుడు ఈ వుద్యమం స్వాతంత్ర్య ప్రదాయకోద్యమ రూపంలో కనబడటం కద్దు.

అయితే ఈ సమస్యను సైనిక దృష్ట్యాకూడా పరిశీలించవలసివున్న మాటనిజం. కాని, ప్రధానంగా ఇది సైనిక సమస్య మాత్రంకాదు ప్రజాహృదయాలను, వారి సుహృద్భావాన్ని ఎలా చూరగొంటామనే విషయంపైనే ఇది చాలా వరకు ఆధారపడి వుంటుంది భవిష్యత్తుపట్ల ప్రజానీకానికి ఆశాభావం కలగాలి. లేకపోతే వారు మార్గాంతరం అన్వేషిస్తారు కేవలం సైనికదృష్ట్యా మాత్రమే ఈ సమస్యను పరిశీలించడం దానిని అపార్థంచేసికొనడమే.

"ప్రజాస్వామిక దేశాలకు, కమ్యూనిస్టు దేశాలకుమధ్య ప్రపంచయుద్ధం అనివార్యమౌతున్నదని మనం భావించడంలేదు దానిని నివారించడానికి మనం అన్నివిధాల ప్రయత్నించి తీరాలి అట్టి మహాయుద్ధం ప్రపంచాని కంతకు ప్రమాదకరంగా పరిణమిస్తుంది. ఏ వ్యవస్థనైనా, శాంతిసమయంలో కొంతకాలం వర్ధిల్లడానికి, అవకాశమిచ్చేటట్టయితే, అంతర్గతమైన దాని బలహీనత అప్పుడే బయటపడుతుంది. తన పరిసీమలకు, తన సంస్కృతికి అనుగుణమైన వ్యవస్థను ఏ దేశానికి ఆ దేశమే నెలకొల్పుకొంటుంది. అందువల్ల ప్రపంచసంగ్రామాన్ని నివారించడం అత్యవసరం. కాని, ఆలా నివారించే ప్రయత్నంలో దురాక్రమణనుమాత్రం సైరించకూడదు సహిస్తే ఏ యుద్ధాన్ని నివారించాలని ప్రయత్నిస్తున్నామో ఆ యుద్ధానికే దారితీసిన వాళ్ళమౌతాం దురాక్రమణను సాయుధబలాలతో కానీ, ఇతర విధాలకానీ ప్రతిఘటించి తీరవలసిందే కాని, ఇతరవిధానాలు విఫలమైనప్పుడు మాత్రమే సాయుధబలాలను వినియోగించాలి లేనికుంలో యుద్ధం ప్రారంభమౌతుంది ఇతర విధానాలు అవలంబించడానికివీలుండదు. గడచిన 30 సంవత్సరాలలోను జరిగిన మన దేశచరిత్రను పరిశీలిస్తే, మనం ఎన్నడు స్వాంతవిధానాన్ని అవలంబించలేదని తెలుస్తుంది ఫలితం ఎలా వున్నా, మనం అధర్మమని భావించే దానిని ప్రతిఘటించి తీర్తాం కాని. శాంతియుత మార్గాల ద్వారా పరిష్కారం చేసుకోడానికి మనం ఎల్లప్పుడు సిద్ధమే అంతర్జాతీయ వ్యవహారాలలో కూడా మనం ఇదే విధానాన్ని అవలంబిస్తాం"

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నాడు:

"మిత్రరాజ్యసమితికి మేము విశేష ప్రాధాన్యం ఇచ్చాము అందుకు కారణం అంతర్జాతీయ సహకారానికి ఆ సంస్థ ఒక చిహ్నం కావడమే

పరస్పర విరుద్ధభావాలుగల వివిధ దేశాల, ప్రభుత్వాల ప్రతినిధులు ఒకచోట కలిసి ఒక పరిష్కార మార్గాన్ని ఆలోచించడానికి వీలుగా ఈ మిత్రరాజ్యసమితి ప్రెసిడెంట్ రూజ్ వెల్ట్ తదితరులు స్థాపించారు.

ఈ సంస్థ ప్రణాళికలోని ప్రధాన సూత్రాలను మార్చడానికి ప్రయత్నించినా, లేదా ఏదైనా ఒక దేశాన్ని దీనినుంచి మినహాయించడానికి ప్రయత్నించినా అందువల్ల విశేష ఫలితాలు కలుగగలవు అట్టి కృషికి మేము సర్వదా వ్యతిరేకులం"

దురాక్రమణను సాయుధ సేనల ద్వారా మిత్రరాజ్యసమితి విరోధించ బూనుకున్నప్పుడు ఇండియా అందుకు సహాయం చేస్తుందా? అన్న ప్రశ్నకు జవాబు చెబుతూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు: "ఓ. తప్పకుండా. శక్తివంచన లేకుండా మనస్ఫూర్తిగా సహాయం చేస్తుంది అయితే ఇది అంతా ఆయా సమస్యలపై ఇండియా అభిప్రాయాన్ని బట్టి ఆధారపడి వుంటుంది.

ఆసియా శ్రేయస్సు దృష్ట్యా, ప్రపంచ శ్రేయస్సు దృష్ట్యా నవ చైనాకు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం ఇవ్వడం అవసరమని మనం భావించాము. ఈ ఏడాది మొదటినుంచి ఇందుకోసం కృషి చెయ్యడం ప్రారంభించాము

అయితే, ఆ ప్రభుత్వ విధానాలను మనం ఆమోదించడానికి, దీనికి ఏమీ సంబంధం లేదు. ఒక నగ్న సత్యాన్ని, వాస్తవ పరిస్థితిని గుర్తించడం తప్ప అన్యం కాదు వాస్తవ పరిస్థితిని గుర్తించడానికి నిరాకరించడమంటే, అందుకు సంబంధించిన దుష్ఫలితాలను సైతం ఎదుర్కొనడానికి సిద్ధపడవలసి వస్తుంది అందుచేత అట్టిది దుష్టవిధానం కాక తప్పదు

సకాలంలో నవచైనా మిత్రరాజ్యసమితిలో చేర్చుకొనబడి వున్నట్టయితే దూరప్రాచ్యం పరిస్థితులు ఇంతగా విషమించి ఉండేవికావు పరిస్థితులు ఇంకొక విధంగా మారి ఉండేవి.

కొరియాలో దురాక్రమణ జరిగినప్పుడు మన విధానాన్ని అనుసరించి భద్రతాసంఘం తీర్మానాన్ని బలపరిచాము కాని ఈ తీర్మానం ఆధారంతో కొరియా ఎల్లలను సైతం అతిగమించగలదని తోచినప్పుడు ఇది పొరపాటని అందుచేత దీనితో మనం ఏమీ సంబంధం పెట్టుకోరాదని భావించాము

ఇప్పటికైనా నవచైనాకు మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం ఇవ్వాలని. రష్యా భద్రతా సంఘం సమావేశాలకు తిరిగి హాజరు కావాలని మనం వాదించాము. ఈ సమస్య శాంతి పరిష్కారం కావడానికి, వాస్తవ పరిస్థితుల దృష్ట్యా ఇట్టి విధానం అవసరమని మనం భావించాము తమపొరుగున గల కొరియా దేశంలో జరుగుతున్న ఆందోళన చెందుతున్న సంగతి మనకు తెలుసు అంతేకాదు ఆసియా ఖండంలో ఈ రెండు రాజ్యాల అభిప్రాయాన్ని ఎరిగించకుండా, దూరప్రాచ్య సమస్యలను సక్రమంగా సంతృప్తికరంగా పరిష్కరించడం సాధ్యంకాదు. అయితే ఉత్తర కొరియా దురాక్రమణను విరోధించడంలో మిత్రరాజ్యసమితి తీర్మానాన్ని తాము సమర్థించబోమని, లేదా ఇదివరకు ఇచ్చిన ఆమోదాన్ని ఇప్పుడు ఉపసంహరించుకోబోమని ఇండియా ఎన్నడూ తెలియపరచలేదు.

నవచైనాకూడా మిత్రరాజ్య సమితిలో చేర్చుకొనబడి వున్నట్టయితే కొరియా సమస్య శాంతియుత పరిష్కారంకోసం కృషి చేయవలసివచ్చి తోడ్పడవలసిందని. ఇండియా భద్రతా సంఘంలో కోరివుండేది.

దక్షిణ కొరియాలో ఉత్తరకొరియాసేనలు ఓడిపోయిన తరువాత, కొరియా సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి కృషి చేయదగిన తరుణంవచ్చిందని ఇండియా భావించింది. అయితే ఇటి పరిష్కారం స్వతంత్ర సమైక్య కొరియా స్థాపనతోపాటు మిత్రరాజ్యసమితి ఆధ్వర్యాన కొత్తగా ఎన్నికలు జరగడంపైనే ఆధారపడి ఉంటుంది వీటిపై ఆధారపడిన ఒక శాంతియుత పరిష్కారానికి కృషిచెయ్యకుండా 38 వ అక్షాంశ రేఖను దాటడం పొరబాటని మాకు అనుపించింది ఇందువల్ల యుద్ధం ఇతర ప్రాంతాలకు వ్యాపించగల ప్రమాదం కలదు.

ఈ దృక్పథంతోనే మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో ప్రతిపాదించబడిన రెండు తీర్మానాలనుగురించి ఇండియా ఆలోచించింది అయితే ఈ తీర్మానాలలోని కొన్ని అంశాలతో ఇండియా ఏకీభవిస్తున్నది మనం అంగీకరించజాలని అంశాలుకూడా కొన్నివున్నవి. మిత్రరాజ్యసమితి సాయుధసేనలు వెంటనే 38 వ అక్షాంశరేఖను దాటివెళ్లడం మనకు సమ్మతంకాదు అలాగే ప్రతి దేశంలోను మిత్రరాజ్యసమితి పేరుతో సాయుధసేనలను నెలకొల్పడంకూడా మనకు ఇష్టంకాదు. ఇది పొరపాటు అని మన అభిప్రాయం. ఇలాచేస్తే మిత్రరాజ్యసమితి ప్రపంచ శాంతిసాధన సంస్థగాకాక అట్లాంటిక్ ఒడంబడిక విస్తృత ప్రతిబింబంగా మారిపోతుంది ఈ తీర్మానంలోని పెక్కు అంశాలతో ఏకీభవించక పోవడం చేతనే కొరియా కమిషన్ లో చేరజాలమని తెలియపరిచాము

ఇండియా తనకు సక్రమమని తోచిన విధాన్ని అనుసరిస్తూ ఇతరుల దృక్పథాన్ని అర్థంచేసికోవడానికి యథాశక్తికృషిచేస్తున్నది తననిర్ణయం అమోఘమైనదనికాని, లేక ఇతరదేశాలనిర్ణయం అమోఘమనికాని, ఇండియా భావించడం లేదు. అతివాదనమైన అంతర్జాతీయ సమస్యలపై ఏకాభిప్రాయం కుదరగలదని భావించడం పొరపాటు అలాగే శాంతిసాధన దుష్కరంకాగల విధానాలను అవలంబించడం ద్వారా శాంతిస్థాపన జరుగగలదని భావించడంకూడా పొరపాటు కాకతప్పదు.

సాధారణంగా అభిప్రాయభేదాలు కలిగినప్పుడు పరస్పరం అర్థం చేసుకోవడానికి ప్రయత్నించడంవల్ల సామరస్యంఏర్పడేఅవకాశంకలదు అలాకాకుండా పరస్పరం ద్వేషించుకోవడం మొదలుపెడితే పరిస్థితి మరీ కొరకరాని కొయ్యఅయి పోతుంది ప్రస్తుతక్లిష్టపరిస్థితులలో ప్రతిదేశమూఆత్మశోధన చేసుకొని శాంతి స్థాపనకు తగు మార్గాలను అన్వేషించాలి. ఇదొక ఉద్దేశంగా ఉన్నామని ఈ గొడవలో రేపటి సంగతిని మనం విస్మరించజాలము

యావత్తు భారత దేశం మిత్రరాజ్య సమితి ప్రణాళికను బలపరుస్తున్నది. కావాలంటే మిత్రరాజ్యసమితి చిన్నఎత్తున పోలీసుచర్యలు తీసుకోవచ్చుకాని, ప్రపంచ యుద్ధ ప్రమాదం లేకుండా శక్తిసంపన్నమైన అగ్ర రాజ్యాలపై ఆంక్షలను విధించడం సాధ్యంకాదు.

మిత్రరాజ్య సమితి తన ప్రణాళిక ద్వారా ప్రపంచ యుద్ధాన్ని నివారించడానికి కృషి చేసింది. అక్కడ చర్చలు జరిగి నప్పుడు వ్యక్తులు గట్టిగా కలహించినా, వారు యుద్ధానికి సిద్ధం కాకుండనే. ఏదో ఒక పరిష్కార మార్గం కనుగొనడం సాధ్యమే.

ఈ ఆశయాన్ని విస్మరిస్తే మన కృషి పూర్తిగా ఇంకొక రోవను పడిందన్న మాటే

"దురాక్రమణను సాయుధబలాలతో నిరోధించే ప్రయత్నంలో మిత్రరాజ్యసమితికి ఇండియా సహాయపడగలదా?" అన్న ప్రశ్నకు పండిట్ నెహ్రూ బదులు చెబుతూ ఇలా అన్నాడు—పూర్తిగా బలపరుస్తాం. తనకు చేతనైనంత రకు తప్పకుండా సహాయం చేస్తుంది. కాని ఆయా సందర్భాలనుబట్టి. తన అభిప్రాయానుగుణంగా మాత్రమే ఇండియా సహాయం చేస్తుంది.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు:

"మిత్రరాజ్యసమితి ఎంత బలహీనంగా వున్నా దాని ప్రయత్నాలు ఎన్ని విఫలమైనా, ప్రపంచాన్ని సమైక్యంగా పట్టివుంచగల ఏటిషసాధన మదొక్కటేనని చెప్పవచ్చు. మన అభిప్రాయాన్ని మాత్రం మనం గట్టిగానే తెలియపరుస్తాం ఇతరులపైకూడా మన ప్రభావం పడేటట్లు చూస్తాం కనక మిత్రరాజ్యసమితినుంచి ఇండియా ఉపసంహరించుకొనే ప్రసక్తిలేదు

ప్రశ్న:—మిత్రరాజ్యసమితి సేనలు కొరియాలో 38 వ అక్షాంశరేఖను దాటడం ఇండియా అంగీకరించదని, అలా దాటితే చైనా ఉత్తర కొరియాతో చేరుట కలుపుతుందని మీరు అనడం పెకింగ్ సలహామీదనా, లేక పెకింగ్ భయం తోనా?

పండిట్ నెహ్రూ—చైనా ప్రభుత్వం ఈ విషయమై బాహాటంగానే ఎన్నో ప్రకటనలు చేసింది మీకు తెలీదా? అంతకన్నా చైనా మాకేమీ తెలుపలేదు. ఈ విషయాన్ని పత్రికలలో ప్రకటనకు రెండురోజులముందు చైనా మాకు తెలిపింది

ప్రశ్న:—సరే 38 వ అక్షాంశరేఖను దాటరాదనికదా మీ నిర్ణయం. ఇప్పుడు దాటారుగదా అమెరికా సైనికులు. ఇప్పుడు ఇండియా వైఖరి యేమిటండీ?

పండిట్ నెహ్రూ:—38 వ అక్షాంశరేఖ దాటనేరదని నేమనలేదు. ప్రతి యుద్ధంలోలాగే ఈ యుద్ధంలోకూడా శత్రువు సైనికబలం క్షీణించి శాంతికోసం అంగలార్చడానికి తగిన అదను వస్తుందని అన్నాము. ఈ శాంతిషరతులివి:—సమైక్య స్వతంత్ర కొరియా స్థాపన మిత్రరాజ్యసమితి యాజమాన్యాన స్వేచ్ఛగా ఎన్నికలు అంటే, స్వేచ్ఛగా ఎన్నికలు జరుగడం నిమిత్తం మిత్రరాజ్యసమితి ఉత్తర కొరియాపై అధికారం చెలాయించవచ్చునన్న మాటే కదా! అలాటి తరుణమే వచ్చివుంటే మిత్రరాజ్యసమితి ప్రయత్నాలు ఫలిస్తాయని భావం

ప్రశ్న:—మీ రాజకీయసభలకు దేశంలో పలుకుబడి తగ్గుతున్నది గనుక మరల పలుకుబడి సంపాదించడం కోసం మీరు కొరియాపట్ల అలాటి విధానం అవలంబించారని ఒక విదేశ పత్రిక వ్యాఖ్యచేసింది. దానిలో ఎంతవరకు నిజముందండీ?

పండిట్ నెహ్రూ:—ఇతర దేశాలలో అనుసరించబడే విధానాలను తమ దేశపు విధానాలతో సరిపోల్చుకొని ఆలోచించడం ప్రజలకు సహజమే. మా కెన్ని చిక్కులున్నప్పటికీ వాటిని బట్టి మా విదేశాంగ విధానాన్ని రూపొందించుకోవడం లేదని మాత్రం గట్టిగా చెబుతున్నాను

ప్రశ్న 38 వ అక్షాంశ రేఖను దాటవద్దని మిత్రరాజ్యసమితికి మీరు విజ్ఞప్తి చెయ్యడమంటే పెకింగ్ కు లాభం చెయ్యడమేననీ, కమ్యూనిస్టు చైనా వలలో మీరు చిక్కుకొన్నారనీ ఒక విదేశీయ పత్రిక వ్యాఖ్యానించింది ఈ విషయమై మీరేమైనా చెబుతారా?

"మిత్రరాజ్యసమితిలో కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వ మివ్వడానికి నిరాకరించడమే దూరప్రాచ్యంలోని నేటి పెక్కు చిక్కులకు మూలకారణం. ఆసియా ఖండంలోని మహా దేశమైన చైనా ఈనాడింత పటిష్ఠంగా, సమైక్యంగా మున్నెన్నడు లేదనిచెప్పవచ్చు ఏ కారణాల చేతనైనప్పటికీ. అట్టిదేశానికి సభ్యత్వ మివ్వ నిరాకరించడం విస్మయ విభ్రాంతులను కలిగిస్తున్నది.

(1 వ పేజీ తరువాయి)

తంగా అమలు జరపాలని ఆశిస్తున్నానని కూడా నూతన రాష్ట్రపతి చెప్పారు

పండిట్ నెహ్రూ వర్కింగ్ కమిటీలో చేరడానికి సమ్మతించారు కనక ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ తిరుగుబాటుదారులలో రాజీ కుదరడం సంభవమా అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు శ్రీ టాండన్ సమాధానం చెబుతూ, కాంగ్రెస్ సంస్థను బలపరచడం ప్రతి ఒక్కరి ధర్మమని మాత్రమే నేను చెప్పగలను కాంగ్రెస్ క్రమశిక్షణలో బద్ధులై వుండదలచిన ప్రతి ఒక్కరు కాంగ్రెస్ లో చేరాలని నేను కోరుతున్నానన్నారు.

క్రమశిక్షణ చర్యతీసుకున్న యు. పి. కాంగ్రెస్ వాదులను తిరిగి కాంగ్రెస్ లోనికి ఆహ్వానిస్తారా? అని స్పష్టంగా అడిగిన ప్రశ్నకు ఆయన ఇలా సమాధానం చెప్పారు:

"కాంగ్రెస్ లో చేరడానికి అందరికీ నేను స్వాగతం చెబుతాను. వీరిపై తీసుకున్న క్రమశిక్షణ చర్య రద్దుచేయబడుతుందా లేదా అనే విషయం నేను చెప్పలేను క్రమశిక్షణ చర్యకు గురిఅయిన వారు, కాంగ్రెస్ కు బయటవుండి, కాంగ్రెస్ కు సహాయంచేయడంలో సంతృప్తి చెందవలసి వుంటుంది. వారు అలా వ్యవహరించినప్పుడు, వారు కాంగ్రెసులో చేరవచ్చునని మనం భావించినప్పుడు. కాంగ్రెసును తలకిందులు చేయాలనే యోచన వారికిలేదని ధృవపడినప్పుడు, తిరిగి వారు కాంగ్రెసులో చేరడానికి సమ్మతించడం జరుగుతుంది"

ఈ సందర్భంలో ఆంధ్రప్రభ విలేకరి ఇంకా ఈకింది విశేషాలను తెలియజేస్తున్నాడు.—

రఫీసాహెబ్ కు శ్రీ టాండన్ కు మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలకు చాలా ప్రాముఖ్యం కలదని తలంచబడుతున్నది.

ఉత్తర ప్రదేశ్ లో చాలా కాలంనుంచి సన్నిహితులుగా వుంటున్నందున ఒకరి సంగతి ఒకరికి పూర్తిగా తెలుసునని మిస్టర్ కిద్వాయ్ శ్రీ టాండన్ కు వ్రాసినలేఖలో పేర్కొన్నారట తనను వర్కింగ్ కమిటీలోనికి తీసుకొనకపోవడానికి కారణం ఇతరుల ఒత్తిడి లేదా ప్రోద్బలం కారణమని భావిస్తున్నట్లు సూచించాడట.

అంటే సర్దార్ పటేల్, లేక ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ వాదులు లేదా ఇరువురు అని దీనికి అర్థం చెప్పబడుతున్నది.

కాంగ్రెస్ సంస్థను బలపరచడమే తనలక్ష్యమని, రఫీసాహెబ్ ను వర్కింగ్ కమిటీలోనికి తీసుకొనకపోవడం అనేది తన స్వంత అభిప్రాయమే కాని ఇతరుల ఒత్తిడి అంటులేదని శ్రీ టాండన్ నేటి ఉదయం మిస్టర్ కిద్వాయ్ కి సమాధానం వ్రాసిపంపించాడు

ఈలోగా ప్రతి వర్కింగ్ కమిటీ సమావేశానికి రఫీసాహెబ్ ను రాష్ట్రపతి ఆహ్వానించాలనే పథకం తయారుచేయబడి సంప్రతింపులు జరపబడినవి.

పండిట్ నెహ్రూ సూచించిన వారినందరిని వర్కింగ్ కమిటీ సమావేశాలకు రాష్ట్రపతి ఆహ్వానించాలనికూడా ఈ పథకంలో పేర్కొనబడింది.

వర్కింగ్ కమిటీకి ఆహ్వానించవలసిన వారిని గురించి పండిట్ నెహ్రూ అభిప్రాయాలను తాను సహజంగానే గౌరవించగలనే కాని ముందుగానే అలా చేయగలననే వాగ్దానం చేయజాలనని శ్రీ టాండన్ తన, నిర్ణయాన్ని తెలియజేశాడు కూడా.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

మద్రాసు, అక్టోబర్ 16—

భీమునిపట్నం పౌరుల రాయబారం

న్యాయశాఖామంత్రి: "ఈ సంవత్సరం జూన్ 20 వ తేదీకి నెల్లూరు, వెస్ట్ ఆర్కాట్, కడప, కర్నూలు, రామనాథపురం, శ్రీకాకుళం, విశాఖపట్నంజిల్లాలలో న్యాయ-కార్యనిర్వాహకశాఖల విభజన అమలులోకి వచ్చింది. ఈ సందర్భంలో భీమునిపట్నంకు ప్రత్యేకంగా ఒక మేజిస్ట్రేటు కోర్టు పెట్టాలని భీమునిపట్నం పౌరులతరపున ప్రభుత్వం వద్దకు కొందరు రాయబారం వచ్చారు. కాని అందుకు తగిన కారణం కనిపించనందున ప్రభుత్వం అంగీకరించలేదు. మేజిస్ట్రేటు అధికారాలలో అద్భుత ఒక డిప్యూటీ కలెక్టరును నియమించడం కూడా సాధ్యంకాదు. ముందు ముందు అవసరం ఏర్పడితే ఆ విషయం ఆలోచించబడుతుందని రాయబారవర్గానికి తెలిపాము"

శ్రీ యన్. వెంకటసుబ్బయ్య: ఇప్పటి ఏర్పాటు జనగానపల్లె ప్రజలకు యిబ్బందిగా వున్నందున అద్భుత ప్రత్యేకంగా ఒక మేజిస్ట్రేటుకోర్టు పెడతారా?"

న్యాయశాఖామంత్రి: "ప్రస్తుతపుఏర్పాట్లు కొంత కాలం అమలు జరిపి చూస్తేనేగాని ప్రజలకు అసౌకర్యంగా వుందీ, లేనిదీ తెలియదు న్యాయ కార్యనిర్వాహకశాఖల విభజన మిగతా జిల్లాలలో కూడా సాధ్యమైనంత త్వరలో అమలు జరుపుతాము"

అధికలాభాల నిషేధం ఆర్డినెన్సు

రెవిన్యూమంత్రి: "1950 ఆగష్టులో ప్రకటించబడిన అధికలాభాల నిషేధం ఆర్డినెన్సు పాఠంపై అభిప్రాయం తెలిపే నిమిత్తం మద్రాసు ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం పంపలేదు బ్లాక్ మార్కెట్ నిరోధానికి అవసరమైన అధికారాలు దీనిద్వారా లభిస్తున్నవి

నేరేడుపల్లి దాడి

న్యాయశాఖామంత్రి: గత ఆగస్టు 9 వ తేదీరాత్రి నెల్లూరుజిల్లా నేరేడుపల్లి గ్రామకరణం యింటిపై కొందరు కమ్యూనిస్టులు దాడిచేసి మారు రూపాయల విలువగల ఆస్తిని దోచుకున్నారు అప్పుడు కరణం యింటివద్ద లేరు. గ్రామంలోని కమ్యూనిస్టులు తనపై దాడి చేయబోతున్నట్లు కరణం రిపోర్టు పంపలేదు.

విశాఖజిల్లాలో ఫిర్కా సప్లయి ఆఫీసరు ఉద్యోగాలు

ఆహారశాఖామంత్రి: ఆగస్టు 15 నుంచి విశాఖపట్నంజిల్లా విభజింపబడ్డందేత ఫిర్కా సప్లయి ఆఫీసరు రద్దుచేసి అసిస్టెంటు తాలూకా సప్లయి ఆఫీసర్లను నియమించాలని అంతకుముందు కలెక్టరు చేసిన సూచన అమలుజరపడం సాధ్యంకాలేదు కొత్త విశాఖపట్నం జిల్లాలో ఫిర్కా సప్లయి ఆఫీసర్లను రద్దుచేయాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది."

గవర్నమెంటు ప్రెస్ కార్మికులు

విద్యాశాఖమంత్రి: "గవర్నమెంటు ప్రెస్ అధికాంశం కార్మికులకు సర్వీస్ బుక్స్ ఏర్పాటు చేయబడి సీనియారిటీ ప్రకారం ప్రమోషన్లు ఇవ్వబడుతున్నాయి కమ్మర్లు, ఫిట్టర్స్, బర్నర్స్గా వుండేవారి విషయంలోమాత్రం శక్తిసామర్థ్యాలే ప్రధానంగా పరిగణించబడుతున్నాయి నిబంధనల ప్రకారం కార్మికులందరికీ "ఇంక్రిమెంట్లు" ఇవ్వబడ్డాయి."

డాక్టర్ గిద్వానీ

న్యూఢిల్లీ, అక్టోబర్ 16—

అఖిలభారత శరణార్థులసంఘం అధ్యక్షుడు డాక్టర్ చోయిత్రాం గిద్వానీ 24 వ తేదీన చెన్నపురి వెళుతారు. చెన్నరాష్ట్రంలోని శరణార్థుల సమావేశం చెన్నపురిలో ఆనాడు జరుగుతుంది కూడా

విశాఖపట్నం డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

ఓ. యస్. 207/1950

పిల్లారామ నాయుడు వగైరాలు. వాది

1. బోవిచినసన్యాసి వ. పు సన్ని.
2. విశాఖపట్నం మునిసిపల్ కమీషనరువారు ప్రతివాదులు.

సివిలు ప్రొసీజరు కోడ్డు ఆర్డరు 1 రూ. 8 ల ప్రకారంనోటీసు.

విశాఖపట్నం మునిసిపాలిటీ వారికి అర్జీ సమ్ములు పగయారాలు చెల్లించి, మునిసిపాలిటీలో రిజిష్టరీ చేయించుకున్న బండ్లకు తిరిగి రోజు 1 కి రూ 0-4-0 లు చొప్పున ఆసీలు. మార్కెట్లు దును ముఖ్య 1-వ ప్రతివాది వసూలు చేయుటకు వీలు లేదని యింజక్షను జారీ చేయించవలసిన దనియు (రెప్రజెంటేటివు, కెపాసిటీలో దాఖలు చేసిన ఈ దావా తే 3-10-1950 దికి వాయిదా అయి వున్నది ఈ దావాలో ఇంట్రెస్టు యున్న వారు కోర్టులో హాజరయి వారిమొకద్దమా వాదన తెలుపుకోవచ్చును.

విశాఖపట్నం 15 9.50 } కె. సూర్యారావు, బి ఎ బి యల్ వాదుల, వకీలు.

Edited Printed and Published by Club Compound CLUB HOUSE Mount NARLA VENKATESWAR RAO, at the Indian Express" Press, Old Madras Road, Madras.

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS ★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపటి 13 సంచిక 242
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: బుధవారం
18-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807484

ఒక క్రొత్త దీవి పుట్టుక

లండన్, అక్టోబర్ 17—
సముద్రగర్భంలోని అగ్నిపర్వతం ప్రేలిన ఫలితంగా అజోర్ సముద్రంలో 300 అడుగుల వ్యాసం గల ఒక దీవి ఏర్పడ్డదని నిన్నరాత్రి లండన్ చేరిన ఒక టాస్ ఏజన్సీ వార్త తెల్పుతున్నది. ఈ దీవి నీటి మట్టానికిపైన తొమ్మిది అడుగుల ఎత్తువుంది. ఇది ఏర్పడడానికి పూర్వం 100 అడుగుల ఎత్తువరకు మంటలు, పొగలు వచ్చాయి. ఆ పిదప లావా ఘనీభవించి దీవిగా ఏర్పడ్డది. ఇట్టి దీవుల జన్మం చాలా అరుదుగా సంభవమట. 1799 తరువాత అజోర్ సముద్రంలో ఇటువంటివి దీవితోకలిపి ఆరు ఏర్పడ్డాయి.

టర్కీ-బల్గేరియా సరిహద్దు మూసివేత

అంకారా, అక్టోబర్ 18—
బల్గేరియానుంచి టర్కీకి వలస వచ్చేవారి విషయమై దానితో సంతృప్తికరమైన ఒడంబడిక కుదిరేవరకు సరిహద్దును మూసివుంచుతారనే సమాచారాన్ని నేటిరాత్రి టర్కిష్ ప్రభుత్వం ధ్రువపరచింది.

పరస్పరం మైత్రీపూర్వంగా ఒడంబడికను చేసుకొనే అవకాశం వున్నంతవరకు సరిహద్దు తగాదా సమస్యను ప్రపంచసంస్థ పరిష్కారానికి పంపబోమని నేటిరాత్రి టర్కిష్ ప్రభుత్వం ఒక నోట్‌లో తెల్పుతూ, దానిని బల్గేరియన్ ప్రతినిధికి అందజేసింది.

అక్టోబర్ 8 వ తేదీన టర్కో-బల్గేరియన్ సరిహద్దును మూసివెయ్యడంద్వారా 1925 లో ఉభయరాజ్యాలకు జరిగిన ఒడంబడికను టర్కీ ఉల్లంఘించినదనే బల్గేరియన్ ఆక్షేపణను టర్కీ త్రోసిపుచ్చింది.

మద్రాసు మంత్రులపై ఆరోపణలు- తిరిగి ప్రకాశంగారి నోటీసు

ప్యాంగ్యాంగ్‌కు 30 మైళ్లలో దక్షిణకొరియన్ సేనలు

మూడుదిక్కులనుంచి అయిదుదళాల పురోగమనం

టోకియో, అక్టోబర్ 17—
ఉత్తర కొరియా రాజధాని ప్యంగ్‌యాంగ్‌కు వెళ్ళే రోడ్లు అన్నింటిలోను మిత్ర రాజ్య సైన్యాలు నిన్నరాత్రి ముందడుగు వేశాయి. దక్షిణ కొరియన్ సైనికులు నగరానికి 30 మైళ్ళదూరంలో వున్నారు.

ప్యంగ్‌యాంగ్‌కు ఆగ్నేయదిశలో 45 మైళ్ళ దూరాన గల సోహంగ్ పట్టణాన్ని ప్రథమ అమెరికన్ అశ్విక దళం సైనికులు వశపరచుకున్నారు.

అమెరికన్ అశ్విక దళం వెను వెంట బ్రిటిష్, ఆస్ట్రేలియన్ సైన్యాలు వెళుతున్నాయి అమెరికన్ అశ్విక దళం సైనికులు నామ్చన్‌జన్ నుంచి ప్యంగ్‌యాంగ్ వెళ్లే రాజమార్గం ద్వారా 14 మైళ్ళు చొచ్చుకు వెళ్ళి సోహంగ్‌ను పట్టుకున్నారు.

యుద్ధంలో కాకలు తీరిన 24 వ అమెరికన్ డివిజన్‌ను ప్యంగ్‌యాంగ్‌పై ముట్టడికి వినియోగిస్తున్నారని జనరల్ మెకార్థర్ ప్రకటించారు.

ప్యంగ్‌యాంగ్‌ను పట్టుకోడానికి మిత్రరాజ్య సైన్యాలు నాలుగు మార్గాలలో ముందడుగు వేస్తున్నాయి. వీటిలో ఉత్తర కొరియన్లు స్వల్పంగా మాత్రమే ప్రతిఘటన జరుపుతున్నారు.

అమెరికన్, బ్రిటిష్ ఆస్ట్రేలియన్ సైనిక దళాలకంటె దక్షిణకొరియన్ దళాలు రాజధానికి సమీపంగా వున్నాయి.

నిన్న అర్ధరాత్రి దక్షిణకొరియన్ సైనికులు యుల్లిపట్టణానికి కమదూరంలో వున్నారని అగ్రరంగాలనుంచి వచ్చిన వార్తలు తెల్పుతున్నాయి ఈ పట్టణం ప్యంగ్‌యాంగ్‌కు 30 మైళ్ల దూరంలో వుంది.

దక్షిణ కొరియన్ సైనికులు తేలిక ఆయుధాలు మాత్రమే ఉపయోగిస్తూ చరచరా ముందుకు పోతున్నారు.

దక్షిణ కొరియన్ల తరువాత ప్యంగ్‌యాంగ్‌కు సమీపాన అమెరికన్ లక్ష్యదళం సైనికులు వున్నారు. వీరు సోహంగ్‌నుంచి ముట్టడులు జరుపుతూ, ప్యంగ్‌యాంగ్‌కు 40 మైళ్ళలోని వచ్చారు అశ్వికదళం సైనికులు రైలు-జంక్షన్ సారివన్ మీద పడడానికి వెళుతున్నారు.

దక్షిణ కొరియన్ కాపిటల్ డివిజన్ వన్‌సాన్ నుంచి పశ్చిమదిశగాగల రోడ్డులో పురోగమిస్తూ, యాంగ్‌హోక్ చుట్టుపట్టుగల ఉత్తర కొరియన్ రక్షణ స్థావరాలను నాశనంచేసి, ప్యంగ్‌యాంగ్‌కు 50 మైళ్లలోకి వచ్చారు.

ఇక, నాలుగవ మార్గంలోగల ఎనిమిదవ దక్షిణకొరియన్ డివిజన్ సైనికులు ఇదన్‌కు 20 మైళ్ళ ఉత్తరాన, ప్యంగ్‌యాంగ్‌కు 70 మైళ్లలో సైన్యాలగల ప్రాంతాన్ని చేరుకున్నారని పర్యాలోకన విమానికులు తెల్పుతున్నారు.

ఈ రంగంలో కోర్సన్‌వద్ద ఉత్తరకొరియన్లు ఆత్మబలిదానానికి సిద్ధపడిపోరాటం జరుపుతున్నందున దక్షిణ కొరియన్ దళాల పురోగమనానికి ఆటంకం కలుగుతున్నది.

మాస్కో బ్రాడ్‌కాస్ట్ ప్రకారం నిన్న ఉత్తర కొరియన్ ప్రకటనలో క్రింది విధంగా పేర్కొనబడింది:

"38 వ అక్షాంశ రేఖ లోపల క్యాసంగ్ రంగంలోకి శత్రువులు అదనంగా సైన్యాల్ని తెచ్చి తీవ్రంగా ముట్టడులు జరుపుతున్నారు. కొరియన్ ప్రజా సైనిక శ్రేణిలో గండి కొట్టాలని శత్రువులు ప్రయత్నిస్తున్నారు.

"కొరియన్ ప్రజా సైనిక దళాలు ప్రచండంగా పోరాటం జరుపుతూ, శత్రువుల ముట్టడులను తిప్పికొట్టాయి. శత్రువులకు విశేషంగా నష్టాలు జరుపబడ్డాయి.

"కొన్ని రంగాలలో ప్రజాసైనిక దళాలు వెనుకంజవేసి నూతన రక్షణ శ్రేణులను చేరుకొన్నాయి"

ప్రెసిడెంట్ ట్రూమన్‌తో చర్చలు జరిపివచ్చాక జనరల్ మెకార్థర్ కొరియా యుద్ధాన్ని త్వరితగా సమాప్తం చెయ్యడానికై తన బలాలన్నింటినీ వినియోగించగలడని ఇక్కడ భావించబడుతున్నది

ఉత్తరకొరియన్ పట్టణాలలో అధికారులు ముస్సోగువారిని నియమించడానికి ప్లానులు అమలు జరుపబడుతున్నాయని ఒక దక్షిణ కొరియన్ ఉన్నతోద్యోగి అన్నాడు.

ప్యంగ్‌యాంగ్‌కు వేరు ఈశాన్య దిశనుంచి కొత్త ప్రమాదం ఏర్పడుతున్నది. ఈ దిశలో గల దక్షిణ కొరియన్ సైన్యాలు హ్వాచంగ్ మీదకు వెళుతున్నాయని పర్యాలోకన విమానికులన్నారు

హోచంగ్ పట్టణం, ప్యంగ్‌యాంగ్‌కు 43 దూరంలో వుంది ఈ రంగంలోని ఉత్తర కొరియన్లు వాయువ్య, ఈశాన్య దిశలుగా వెనుకకు తగ్గిపోతున్నారట.

ప్యంగ్‌యాంగ్ యుద్ధ ఫలితం తేలగల ఘట్టం

రేపో మాపో ఏర్పడగలదట

టోకియో, అక్టోబర్ 18—
ప్యంగ్‌యాంగ్ యుద్ధం అటో ఇటో తేలిపోయే పరిస్థితి "ఇక కొన్ని రోజులలోనే" ఏర్పడగలదని కొరియాలోని అమెరికన్ అష్టమ సైన్య ప్రధాన కార్యాలయంలోని ఒక అభిజ్ఞవర్గంవారు నేడు పేర్కొన్నారు

ఉత్తర కొరియన్ రాజధాని నగరానికి 40 మైళ్ల దూరంలో చేరుకున్న అమెరికన్ సైనికదళాలు రాజధానివైపు ఉత్తరదిశగా అప్రతిహత పురోగమనం సాగిస్తున్నవి.

ఉభయ పార్శ్వాలలోను గుట్టలు, మిట్టలు, పొదలుగల రాజమార్గంగుండా పురోగమిస్తున్న మిత్రరాజ్య సైన్యంను చికాకుపరచడానికి వీలుగా గెరిల్లా చర్యలు జరపడానికి ఉత్తర కొరియన్లకు అనుకూలంగా వున్నప్పటికీ, ఇంతవరకు అటువంటిదేమీ సంభవించలేదని వీరు అన్నారు.

కుమ్చన్‌కు ఉత్తరంగా 12 మైళ్ల దూరంలోని నామచన దగ్గర ఉత్తరకొరియన్లు మోర్టార్, మరతుపాకులతో కొంతసేపు ప్రతిఘటించి మధ్యాహ్నానికి సిన్‌మాక్ వైపుగా తిరోగమించారు.

బ్రిటిష్‌కామన్వెల్తు సైనికదళం అమెరికన్ ప్రథమ అశ్వికదళంతో మిలాఖత్ అయిన తర్వాత ఉత్తర దిశగా చొరబడి 120 మంది ఉత్తర కొరియన్ సైనికులను ఖైదీలుగా పట్టుకొన్నది.

తూర్పుకోస్తానుంచి ప్యంగ్‌యాంగ్ వైపుగా పురోగమిస్తూ యోంగ్‌హోంగ్ చేసుకొన్న దక్షిణ కొరియన్‌దళం మరీ వేగంగా పురోగమిస్తున్నందున, వార్తా సౌకర్యం లేకపోవడంవల్లను అది ఏ సమయానికి ఎక్కడ వుండగలదో ఊహించి చెప్పడం కష్టమని ఒక దక్షిణ కొరియన్ ఉద్యోగి అన్నాడు.

ఉత్తరకొరియన్ రేడియో ప్రకటన

మిత్రరాజ్య సైన్యాలు 38 వ అక్షాంశరేఖను దాటి పురోగమిస్తు స్వల్పంగా విజయాన్ని సాధించి, ఉత్తర కొరియన్ భూభాగాన్ని ఆక్రమించుకొన్నవని ప్యంగ్‌యాంగ్ రేడియో నేడు ప్రకటించింది.

ఉత్తర కొరియన్ సైన్యం ప్రధాన స్థానంలో మిత్రరాజ్య సైన్యాల పురోగతిని నిరోధిస్తూ, అన్ని రంగాలలోను తీవ్రంగా పోరాడుతున్నదని కూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

కొరియా పునరుద్ధరణకు అవసరమైన చర్యలు

లేక్‌సక్సెస్, అక్టోబర్ 16—
కొరియా పునరుద్ధరణకు అవసరమనుకొన్న చర్యల అంచనాల నన్నింటినీ పరిశీలించడానికై ఏడురాజ్యాలతో ఒక తాత్కాలిక సంఘాన్ని నియమించాలనే ఆస్ట్రేలియన్ ప్రతిపాదనను మిత్రరాజ్యసమితి ఆర్థిక, సాంఘిక వ్యవహారాల సంఘంవారు ఆమోదించారు.

అసెంబ్లీ స్పీకర్‌పేర లేఖ

పాత నోటీసుకు కాలదోషం పట్టినట్టు కొందరంటున్నందున ప్రస్తుతచర్యను గైకొన్నారట

మద్రాసు, అక్టోబర్ 17—
కొందరు మద్రాసు మంత్రులపై ఆరోపణల విచారణ తీర్మానం నోటీసును పునరుద్ధరించ కోరుతూ శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు నేడు అసెంబ్లీ స్పీకర్ శ్రీ శివషణ్ముఖంపిళ్లె గారికి ఒకలేఖ వ్రాశారు.

స్పీకర్‌కు వ్రాసినలేఖలో శ్రీ ప్రకాశం పంతులుగారు ఈ క్రింది విషయాలను పేర్కొన్నారు

కొందరు మద్రాసు మంత్రులపై గల ఆరోపణలనుగురించి నేను అసెంబ్లీలో ప్రతిపాదించదలచిన తీర్మానం నోటీసుకు, క్రిందటి అసెంబ్లి సమావేశాలు గవర్నరుచే రద్దు (ప్రొరోగ్) చేయబడటంతో, కాలదోషం పట్టినట్టు భావించబడుతున్నది కనక మద్రాసు అసెంబ్లీ నియమావళి 3 (డి) ప్రకారం, పై తీర్మానం ప్రతిపాదించకోరుతూ ఇందుమూలంగా తిరిగి నోటీసు యిస్తున్నాను.

ఈ లోపుగా నేను కొన్ని దగ్గర జిల్లాలలోని ముఖ్యస్థానములకువెళ్ళి ప్రజాభిప్రాయాన్ని కూడా పని చేయువారి అభిప్రాయం తెలుసుకొనుటకు ప్రయత్నిస్తున్నాను.

"18 వ తేదీ రాత్రి మెయిల్‌లో బయలుదేరి 19 గుంటూరు, 20 బెజవాడ, 21 ఏలూరు, 22 రాజమండ్రి, 23 నెల్లూరులు సందర్శించి 24 వ తేదీకి చెన్నపురి వస్తాను.

"ఇంతకుమించి ఎక్కువ వివరాలు వ్రాయడానికి ఇప్పుడు నాకు అవకాశం లేదు.

"తాలూకాలోని ప్రతినిధులు ముఖ్యపట్టణంలో సమావేశం కావలెనని కోరుతున్నాను."

శ్రీ ప్రకాశంపంతులుగారి ప్రకటన

శ్రీ ప్రకాశంపంతులుగారు నేడు ఈ క్రింది ప్రకటన చేశారు:-

శ్రీ టాండన్‌గారి వర్కింగ్‌కమిటీ మెంబర్ల పేరు నిన్నను ప్రచురించబడగా చూశాను. ఈ సందర్భంలో ప్రజలు ఏమార్గం అవలంబించి కార్యక్రమం నడపవలెనో తీర్మానం చేసుకొనవలసివుంది 24 వ తేదీన డీలిమిటేషన్ కమిటీ ముందు సాక్ష్యం యిచ్చుటకు ఆంధ్రజిల్లాలనుంచి చెన్నపురికి ప్రతినిధులు వస్తున్నారు. వారితోకూడా జిల్లా ప్రముఖులతో ముఖ్యులు మద్రాసుకు వచ్చిన యెడల యిప్పటినే అందరూ కలుసుకొని ఏమార్గమున కార్యక్రమం నడపవలెనో, ఆలోచించుటకుగాను 24, 25 తేదీలలో చెన్నపురిలో సమావేశం కావాలని కోరుతున్నాను.

ఆంధ్ర దేశంలోని పరిస్థితులు ఇతర రాష్ట్రాలకంటె ఎక్కువ కష్టములతో కూడుకొని వున్నవని ప్రజలందరికి తెలుసు

కోస్తా జిల్లాలలో కుంభవృష్టి సూచన

చెన్నపట్నం చేరువలో వాయుగుండం

మద్రాసు, అక్టోబర్ 17—
గత రాత్రి చెన్నపురిలో కుండపోతగా వర్షం పడింది. నిన్న ఉదయం 8.30 నుంచి 24 గంటలలోగా దాదాపు తొమ్మిది దుక్కుల వర్షం కురిసింది.

మీనంబాకంలోని వాతావరణ శాస్త్ర కార్యాలయం క్రిందివిధంగా ప్రకటించింది.

నేటి ఉదయం 8.30 గంటలకు మద్రాసుకు తూర్పుగాను, ఆగ్నేయంగాను 200 మైళ్ళ దూరంలోవున్న ప్రాంతంలో వాయుగుండం ఏర్పడివున్నది. కోస్తాలో ఈశాన్య ఋతుపవనాలు వీచడం ప్రారంభించినవి. నెల్లూరు, చెంగల్పట్టులలో వాటి ఉధృతం హెచ్చుగావున్నది. నేటి ఉదయం 8.30 గంటలకు చెన్నపురిలో ఎనిమిది దుక్కులకుపైన, నెల్లూరులో 12 దుక్కుల వర్షం పడింది.

వాయుగుండం ఇంకా తీవ్రరించి ముందువాయు

(మిగత 4 వ కాలంలో)

"1951 మే లోపుగనే ఎన్నికలు జరపడానికి ఏర్పాట్లు పూర్తికావాలి"

—రాష్ట్రాలకు ఎలక్షన్ కమిషనర్ తాఖీదు

బొంబాయి, అక్టోబర్ 17—
1951 వ సంవత్సరం మే నెల లోపుగానే జనరల్ ఎన్నికలు జరగాలని ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ కోరినందువల్ల, ఆ తేదీకి మించకుండా ఎన్నికలు జరపడానికి సాగుతున్న ప్రాథమిక సన్నాహాలను అప్రమత్తతో కదిపెడుతూ వుండవలసిందని రాష్ట్ర ప్రభుత్వాలకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తాఖీదు యిచ్చారు. ఈ తాఖీదులో ఆయన ఇలా అన్నారు:—

అక్టోబర్ 21 వ తేదీలోగా పార్లమెంటరీ ఎన్నికల జాబితాల ముద్రణ యావత్తు పూర్తి కావాలి వోటర్ల ప్రాథమిక జాబితాల ముద్రణ నవంబర్ ఒకటవ తేదీకి ముగిసిపోవాలి. అప్పుడవి ప్రకటించబడుతాయి. తమకు గల అభ్యంతరాలను, క్లెయిములను ప్రజలు 21 వ తేదీలోగా తెలియజెయ్యాలి. ప్రత్యేక సందర్భాలలో తప్ప ఆ తర్వాత తెలియ జెయ్యబడే అభ్యంతరాలను గురించి ఆలోచించబడదు.

"పై చెప్పిన జాబితాలు ప్రకటించగానే, అభ్యంతరాలను క్లెయిములను తెలియ చెయ్యడానికి ఉపయోగించవలసిన "పత్రాలను" సిద్ధంగా వుంచాలి. ఆ పత్రాలు దొరకనందున తాము తమ అభ్యంతరాలను తెలియచెయ్యడానికి వీలులేకపోయిందని ఎవ్వరూ ఆరోపించడానికి యెడమివ్వకూడదు."

శరణార్థుల సముద్ధరణ

పరిహారం చెల్లించడానికి ప్రత్యేకమైన పన్ను విధించడం తగదని శ్రీ ఎ. పి. జెయిన్ అభిభాషణ

శ్రీనగర్, అక్టోబర్ 17—
శరణార్థుల సముద్ధరణ కేంద్రాలను సందర్శించే నిమిత్తం ఇక్కడకు వచ్చిన ఇండియా శరణార్థుల శాఖామంత్రి శ్రీ అజిత్ ప్రసాదజెయిన్ నేడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రసంగిస్తూ, పశ్చిమ పాకిస్థాన్‌లో వదిలిపెట్టి వచ్చిన ఆస్తిపాస్తులకు బదులుగా శరణార్థులకు పరిహారం ముట్టజెప్పే నిమిత్తం ప్రత్యేకంగా పన్ను విధించాలన్న అభిప్రాయానికి సిద్ధాంతరీత్యా తాను ప్రతికూలుడనని పేర్కొన్నారు.

ఆయన ఇంకా క్రిందివిధంగా అన్నారు:-

పాకిస్థాన్‌లో విధించినట్టుగా "శరణార్థుల సముద్ధరణ పన్ను"ను విధించడంకానీ ఎంతవరకు అపేక్షణీయమనే విషయాన్ని ఆర్థికశాస్త్రప్రవీణులు పరిశీలించవలసిందేకాని, శరణార్థుల శాఖకు దీనితో నిమిత్తం లేదు.

"ఒకవేళ, ప్రత్యేకమైన పన్ను విధించడానికి మనంనిశ్చయించేపక్షంలో దేశంలోని ఆర్థిక వ్యవస్థలో ఎట్టి పరిణామాలు కలుగుతాయో మనం పరిశీలించ వలసివుంటుంది అసలే పెట్టుబడిదారులు ఎక్కువ పెట్టుబడులు పెట్టడానికి జంకుతున్న ఈ తరుణంలో ఇటువంటి చర్య తీసికోవు, విశేషమైన ఆందోళన కలిగించడం మంచిదనికాదు. పైన, ఇలా ప్రత్యేకమైన పన్ను విధించాలని ఆందోళనచేస్తున్న శరణార్థులు భాగ్యవంతులైన వారు. ఇటువంటి చర్యవల్ల, నిరుపేదలైన శరణార్థులకు ప్రత్యక్షంగా కలిగే ప్రయోజనం ఏమి వుండదు.

తృతీయ ప్రపంచ యుద్ధానికి రంగం

సిడ్నీ, అక్టోబర్ 16—
తృతీయప్రపంచ మహాయుద్ధానికి మధ్యప్రాచ్యమే ఆటపట్టు కాగలదని అచ్చటి దేశాలకు "పూర్తిగా తెలుసు" నని సిడ్నీకి నేడు కొత్తగావచ్చిన లెబనీస్ కాన్సల్-జనరల్ మిస్టర్ ఇఘోయా విశదంచేశారు.

రెవిన్యూ సంస్కరణల కమిటీ సూచనలు కొన్ని వారాలలో అమలు జరుపబడగలవని, గ్రామీణ ప్రాంతాలలోని వెనకబడిన తరగతులవారు ఇండ్లు కట్టుకునే భూములపై పూర్తిహక్కు (ప్రాప్రయిటరీ) కలిగించబడుతుందని పంజాబు రెవిన్యూ మంత్రి గ్యానీ కర్తార్ సింగ్ నిన్నను ఒక ప్రకటన చేశారు.

(5 వ కాలం తరువాయి)

వృద్ధికగా పోగలదని భావించబడుతున్నది. దీని ప్రభావంవల్లనే తమిళనాడు కోస్తాలోని ఉత్తర ప్రాంతంలోను, ఆంధ్రదేశంలోను ముఖ్యంగా కోస్తా దక్షిణ ప్రాంతాలలోను మరి 36 గంటలలో కుంభవృష్టిపడి దానితోపాటు పెనుగాలి కూడా వీయవచ్చు మరి 24 గంటలకు రాయలసీమలోకూడా వర్షాలు పెద్దయెత్తున ప్రారంభం కావచ్చు

మరి 24 గంటలవరకు చెన్నపురి, దాని ఎరువర ప్రాంతాలలో అడపా దడపా వర్షంపడుతూనే వుంటుంది. గాలిపోదుమని వీస్తుంది.

జాజిమడుగు, ఉండవల్లి స్కీములకు ఆమోదం

మద్రాస్, అక్టోబర్ 17—
నెల్లూరు, గుంటూరు జిల్లాలకు సంబంధించిన రెండు ఇరిగేషన్ స్కీములను మద్రాసు మంత్రివర్గం ఆహార సమస్యల ఉపసంఘం నేడు ఆమోదించింది. వీటివల్ల అమలు జరపడంవల్ల సాలీనా వెయ్యిటన్నుల బియ్యం అధికోత్పత్తి కాగలదని అంచనా వేయబడింది.

ఇందులో మొదటిది గుంటూరుజిల్లాకు సంబంధించిన ఉండవల్లి, తాడపల్లి పంపింగ్ స్కీము ఉండవల్లి జలపాతం నుంచి నీటిని పంపుల ద్వారా 1 456 ఎకరాలకు 2 82,090 రూపాయల వ్యయంతో సప్లయి చేయాలని ఈ స్కీము తయారుచేయబడింది, దీనివల్ల సాలీనా 728 టన్నుల బియ్యం అధికోత్పత్తి కాగలదు.

రెండవది, నెల్లూరు జిల్లా కనిగిరితాలూకాలోని జాజిపురం చెరువు అభివృద్ధికి సంబంధించినది దీనివల్ల అదనంగా 200 ఎకరాలు ఆయకట్టు చేరుతుంది 700 ఎకరాలకు నీటి సప్లయి హెచ్చుగా జరుగుతుంది దీనికింద 4,49,740 రూపాయలు వ్యయం జరుగుతుంది. 270 టన్నుల బియ్యం సాలీనా అధికోత్పత్తి జరుగుతుంది.

ఫ్రాన్సు సైన్యాలను ఎక్కువ చేసుకోడానికి అమెరికా ఆర్థిక సహాయం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 16—
యూరపులో తనకు గల సైన్యాన్ని 1951 సంవత్సరాంతంనాటికి పది డివిజన్లకు పెంపొందించుకోడానికి ఫ్రెంచి ప్రభుత్వం రూపొందించుకొన్న ప్రణాళికలోని ప్రధాన సూత్రాలను నేడు అమెరికా ఆమోదించింది.

ఈ అదనపు సేనల పోషణ నిమిత్తం తగు ఆర్థిక సహాయం అందజేయగలనని ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధులకు అమెరికా హామీనిచ్చిందికూడా.

నేడిక్కడ జరిగిన అమెరికన్, ఫ్రెంచి ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశంలో అమెరికా విదేశాంగ మంత్రి మిస్టర్ డీన్ అచిసన్ పై విషయాలను విశదం చేశారు ఫ్రాన్సు ఆయుధ పునర్ధారణకు సంబంధించిన సైనిక, ఆర్థిక సమస్యలను గురించి ఈ ఉభయదేశాల ప్రభుత్వ ప్రతినిధులు ఇక్కడ నేడు కూడా చర్చలను కొనసాగించారు

నేటి సమావేశంలోనే, 1951 వ సంవత్సరంలో ఫ్రాన్సు ఆయుధ పునరుద్ధారణ కార్యక్రమాలకు అయే వ్యయాన్ని తగ్గించడానికి గల అవకాశాలను అమెరికన్ ప్రతినిధులు సూచించారు.

నాలుగు విమాన వాహక నౌకల నిర్మాణానికై ఫ్రాన్సు ఖర్చుపెట్టదలచిన పెద్దపెద్ద మొత్తాలను గురించి తమ అభిప్రాయాలను అమెరికన్ ప్రతినిధులు మునుముందు తెల్పడానికి నిశ్చయించారు యూరప్‌కు సమష్టి సైన్య నిర్మాణం సందర్భంలో విమాన వాహక నౌకలను [illegible] సప్లయి చేయించడానికి సాధ్యం కాగలదనీ, అప్పుడు ఫ్రాన్సు పదాతి సేనలను చిన్నతరహా యుద్ధ నౌకాబలాన్ని అభివృద్ధిపరచడంపైనే తన దృష్టిని పూర్తిగా కేంద్రీకరించవచ్చుననీ వారు అభిప్రాయపడ్డారు.

ఉభయదేశాల ప్రభుత్వ ప్రతినిధుల సమావేశాలు మంగళవారంనాడు, బుధవారంనాడు కూడా కొనసాగించడానికి నిశ్చయించబడింది.

ఫ్రెంచి రక్షణమంత్రి తిరుగు ప్రయాణం

ఫ్రాన్సు ఆయుధపునర్ధారణ సమస్యకు సంబంధించి జరిగిన ఫ్రెంచి అమెరికన్ సంభాషణలలో పాల్గొన్న పిమ్మట ఫ్రెంచి రక్షణ శాఖామంత్రి జూల్స్ మాక్ నేటిరాత్రి ఇక్కడనుంచి విమానంలో పారిస్‌కు బయలుదేరి వెళ్లారు.

ఫ్రాన్సు ఆయుధ పునర్ధారణ కార్యక్రమం దృష్ట్యా 1951 వ సంవత్సరపు ఫ్రెంచి బడ్జెటు అంచనాలను ఫ్రెంచిరక్షణ, ఆర్థికశాఖా మంత్రులిద్దరు కలిసి రూపొందించారు.

ఉత్తర అట్లాంటిక్ సంధికి సంబంధించిన సైనిక సన్నాహాల విషయంలోను, ఇండో-చైనా విషయంలోను చేయవలసిన వ్యయాన్ని గురించి, అందుకు అవసరమైన ధనాన్ని సంపాదించడానికి గల మార్గాలను గురించి ఫ్రెంచి ప్రభుత్వం చేసిన సూచనలపై నేడు ఫ్రెంచి, అమెరికన్ మంత్రులు సమావేశమై చర్చలు జరిపారు నేటి సమావేశానికి అమెరికా విదేశాంగ మంత్రి డీన్ అచిసన్ అధ్యక్షత వహించారు.

అమెరికా, తక్కిన ఉత్తర అట్లాంటిక్ ప్రాంత దేశాలుకూడా తగు సహాయం చేయకపోయినట్లయితే ఫ్రాన్సు తన ఆయుధ పునర్ధారణ ప్రణాళికను అమలుపరచగల్గడం దుస్తరం కాగలదని తాను అమెరికాకు స్పష్టం చేశానని ఫ్రెంచి రక్షణమంత్రి విశదం చేసు చేశారు.

వియత్ మిన్‌కు చైనా సైనిక సహాయం

సైగాన్, అక్టోబర్ 16—
ఇండో-చైనా, చైనాల మధ్య చట్టసమ్మతంగా వుండవలసిన సరిహద్దు ప్రస్తుతం లేనట్లేనని నేడిక్కడ ఒక ఫ్రెంచి సైనికాధికారి విశదం చేశారు. ఇలాగ చెప్పడంలో ఇండో చైనా, చైనాల మధ్య యుద్ధ సామగ్రితోసహా సైనికదళాలు అనవరతం యధేచ్ఛగా తరలించబడుతున్నవని ఆతడు ద్యోతకం చేస్తున్నాడు.

ఇండో-చైనాలోని వియత్‌మిన్ సైన్యాలకు చైనానుంచి యుద్ధ సామగ్రి విశేషంగా సప్లయి చేయబడుతున్నది

వియత్‌మిన్ నాయకుడు హోచిమిన్ ఇటీవల నాన్‌కింగ్‌కు వెళ్లి అక్కడ చైనాతో సైనిక మిత్రత్వ సంధిని చేసుకొనివచ్చిన సంగతి పాఠకులకు విదితమే.

దక్షిణ చైనానుంచి ఇండో-చైనా సరిహద్దువైపు మోటారు దళాలతో సహా చైనీస్ సేనావాహినులు ఎడతెగకుండా పురోగమిస్తున్నట్టు హనోయ్ నుంచి చేరిన వార్తావార్తలు తెల్పుతున్నవని గ్లోబ్ విలేకరి వ్రాస్తున్నారు

వియత్‌మిన్‌కు చైనా సైనిక సహాయం అందజేసినట్లయితే ఫ్రెంచివారు టోంకింగ్‌కు వీడ్లిపడకపోవలసిందేనని ఫ్రెంచి పరిశీలకవర్గాలవారు భయపడుతున్నారు మెడగాస్కర్‌నుంచి ఇండో-చైనాకు ఫ్రాన్సు అదనంగా సేనలను తరలించగలదని విశ్వసింపబడుతున్నది.

ఇండియాకు ఉప్పు దిగుమతులు

1951 జనవరి నుంచి పూర్తిగా బంద్

మద్రాసు, అక్టోబర్ 17—
ఇతర ప్రాంతాలనుంచి ఉప్పు దిగుమతి 1951 జనవరినుంచి పూర్తిగా నిలిపివేయడం జరుగుతుంది కనక, స్థానికంగా ఉప్పు అధికోత్పత్తికి తగిన చర్యలు తీసుకోవాలని ఇండియా ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు వర్తమానం పంపించినట్టు తెలుస్తున్నది.

ఇజ్రాయల్, అరబ్ రాజ్యాల పరస్పరారోపణలు

—భద్రతాసంఘంలో విచారణ ప్రారంభం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 16—
పాలస్తీనా యుద్ధవిరమణ ఒడంబడిక అతిక్రమించబడుతున్నదని అరబ్, ఇజ్రాయల్ దేశాలు పరస్పరం చేసుకొన్న ఆరోపణలను విచారించడానికి నేడు భద్రతాసంఘం సమావేశమయింది.

సమావేశానికి అమెరికా ప్రతినిధి మిస్టర్ వారెన్ ఆస్టిన్ అధ్యక్షత వహించారు.

ఎజెండా ఆమోదించబడిన అనంతరం, పాలస్తీనా సమస్య చర్చించబడే సమయంలో సమావేశంలో పాల్గొనవలసిందిగా ఇజ్రాయిల్ జోర్డాన్ దేశాల ప్రతినిధులు కోరబడ్డారు.

పాలస్తీనా అరబ్బులను ఇజ్రాయిల్ ప్రభుత్వం దేశంనుంచి వెడలగొట్టి వేస్తున్నదని, ఇజ్రాయెల్-ఈజిప్టు ఎదుర్భాలకు మధ్య జరిగిన యుద్ధవిరమణ ఒడంబడిక సూత్రాలను అతిక్రమిస్తున్నదని ఇజ్రాయల్‌మీద ఈజిప్టు చేసిన పిర్యాదు మొట్టమొదటిసారిగా విచారణకు ఎత్తుకోబడింది.

ఈజిప్టు ప్రతినిధి మహమూద్ ఫాజీబే మాట్లాడుతూ, ఇంతవరకు 6,000 మంది పాలస్తీనా అరబ్బులను ఇజ్రాయల్ ప్రభుత్వం దేశ బహిష్కరణ గావించిందని, వారంతా ఈజిప్టు సరిహద్దులకు పారిపోయివచ్చి ఈ జిప్టులో తలదాచుకొంటున్నారని అన్నాడు. ఆ వచ్చిన వారిలో అధిక సంఖ్యాకులు ఎప్పటికైనా మరలా తిరిగి పాలస్తీనాకు పోవటానికే నిశ్చయించుకొన్నారన్నాడు.

ఇజ్రాయెల్ ప్రతినిధి మిస్టర్ అబ్బా ఎబాన్ మాట్లాడుతూ, ఈజిప్టుచేసిన ఆరోపణలన్నీ వట్టి అభూత కల్పన అన్నాడు. యుద్ధ విరమణ ఒడంబడిక సూత్రాలను అతిక్రమించడం గాని, పాలస్తీనా నుంచి అరబ్బులను తరిమి వెయ్యడానికి యత్నించడం గాని ఇజ్రాయల్ చెయ్యలేదన్నాడు. ఈ ఆరోపణలు పట్టి అబద్ధాలు మాత్రమే కాక, ఈ ఆరోపణలను చెయ్యడమే ఒక అంతర్జాతీయ అమర్యాద అవుతుందని మిస్టర్ ఎబాన్ అన్నాడు.

భద్రతా సంఘం శుక్రవారం వరకు వాయిదా వేయబడింది.

శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు రాజమండ్రి



మాయొక్క ప్రసిద్ధములగు 250 రకముల మందులును, అనుభూత మందులును, గ్రంథములను మావద్దను, మా ఏజంట్లు అందరి వద్దను ఎల్లప్పుడు సిద్ధముగా నుండును. 15 రోజులకు సరిపోవు 8 ఔ॥ సీసా 1-8 రు. 3-0-0 లు.

N.B:-మాకు ఆంధ్ర దేశమందు సుమారు 100 ఏజన్సీలు కలవు.

జర్మెక్స్
చర్మ వ్యాధులన్నింటికి
వాడుడు

బెంగాల్ నాగపూరు రైల్వే

ఇంటరు క్లాసు, మూడవ క్లాసులో బయటి ప్రయాణమునకు ఆరంభించు పెట్టిన గడువు

1950 సం॥ నవంబరు 1 వ తేది నుండి, సిటీ బుకింగు ఆఫీసు, లేక అవుట్ ఏజన్సీ ఆఫీసు నుండి యివ్వబడు ఇంటరు, మూడవ క్లాసు ప్రయాణీకుల టిక్కెట్లు, (మైలు, ఆర్డినరి) బయటి ప్రయాణకాలం యీ క్రిందివిధముగా మార్చబడ్డది.

(1) 100 మైళ్లు, అంతకు లోపుగాని—టిక్కెట్టు యివ్వబడిన తేదినుండి అరాత్రి 12 గం॥ వరకు.

(2) 100 మైళ్లకు పైగా—టిక్కెట్టు యివ్వబడిన తేదినుండి మరునటి తేది రాత్రి 12 గం॥ వరకు పై కాలపరిమితి, మొదటి రెండవ క్లాసు టిక్కెట్లవారి, మూడవ క్లాసు సర్వెంటు టిక్కెట్టుకు అన్వయించదు.

ఈ కాలపరిమితి కలకత్తా సిటీ బుకింగు ఆఫీసు, జబల్‌పూర్ మరియు నాగపూర్ సిటీ బుకింగు ఆఫీసులకు అన్వయించదు.

కమర్షియల్ ట్రాఫిక్ మేనేజర్.

ఆటలాడు
బెలూన్లు
క్రొత్తరకము
మొహరం అమ్మకము మల్టీ కలర్ బెలూనులు విజిలింగు డోల్సు, బొమ్మలు, బంతులు, ఇంకా అనేకమైన వివిధ సైజులలో దొరుకును వివరాలకు ఆంగ్లమున వ్రాయుడు.
మద్రాసు రబ్బరు మార్కెట్.
334, మింటుచెట్టి వీధి, మద్రాసు. 1.

అద్భుతమైన కానుక
మీరు వంద సంవత్సరాలు నిజంగా జీవించాలని వుంటే యీ అద్భుతమైన పుస్తకాన్ని చదవండి. ఈ నాటి పుస్తకాలలోకెల్ల శ్రేష్టమైనది ఉచిత కాపీకై వ్రాయండి హిందీ మూడురోజులలో నేర్చుకొనుట కుపయోగించు "సెల్ఫ్-హిందీ-టీచరు" కూడా లభించును ధర రూ 2-8-0 లు మీరు మూడురోజుల్లో గురువు లేకుండా హిందీ మాట్లాడను, వ్రాయను, చదువను నేర్చుకోవాలంటే వెంటనే మా "సెల్ఫ్-హిందీ టీచరు" పుస్తకానికి వ్రాయండి అది చాలా సులభమార్గము బోధించును.
INDIAN BOOK DEPOT (A.P.M.)
Putlighar, Amritsar.

జర్మెక్స్
చర్మ వ్యాధులన్నింటికి
వాడుడు

గొట్టపు బావులక్రింద వ్యవసాయం

ఇండియా ప్రభుత్వానికి అమెరికా ఇంజనీర్ సూచించగలడట

మద్రాసు అక్టోబర్ 15—

భారతదేశంలో వ్యవసాయపు నేల సరిగా వున్నందున గొట్టపు బావులు పెట్టి వాటిక్రింద వ్యవసాయం సాగించే అవకాశం కలదని జాన్సన్ పంప్ కంపెనీ ఇంజనీర్ మిస్టర్ థామస్ డబ్ల్యు సిమ్మన్స్ "ఆంధ్రప్రభ" విలేకరితో అన్నారు.

సిమ్మన్స్ భారతదేశంలో నేల బాగోగులను తెలుసుకొనడానికి పర్యటన కావిస్తున్నారు.

తను త్వరలో ఢిల్లీకి వెళ్లనున్నానని, గొట్టపు బావుల ప్రణాళిక విషయమై భారతప్రభుత్వానికి సూచనలు చేస్తానని ఆయన అన్నారు.

నేడు ఉదయం ఆయన విమానంలో బొంబాయికి వెళ్లారు.

స. పి. రైతులకు రొక్కం రూపంగా సహాయం

నాగపూర్, అక్టోబర్ 17—

అధికాహారోత్పత్తిని ప్రోత్సహించడం నిమిత్తం సి పి ప్రభుత్వం, స్వయంగా చెరువుల మరమ్మతుకు బావుల త్రవ్వకానికి కాలువల మరమ్మత్తు మున్నగు వాటికి పూనుకొనే రైతులకు రొక్కం రూపంగా సహాయం చేయడానికి నిర్ణయించింది.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక
1950 అక్టోబరు 18, బుధవారం

శుభ పరిణామం

దేశానికి సంబంధించిన ప్రధాన సమస్యలన్నిటిపైనా ఇంచుమించు పండిట్ నెహ్రూ సిద్ధాంతాలకు, ఆదర్శాలకు అనుగుణంగానే నాసిక్ కాంగ్రెస్ తీర్మానించడం జరిగిం తరవాత కూడా నెహ్రూ వర్కింగ్ కమిటీలో చేరడానికి నిరాకరించడం ఇటీవల కాంగ్రెసులో కొంత కలవరపాటుకు హేతువైన మాట వాస్తవం.

ఐతే, నెహ్రూ వర్కింగ్ కమిటీలో చేరేటందుకు అడ్డువడిన కారణాలు వ్యక్తిగతమైనవని మేమెన్నడూ సంశయించలేదు. ప్రధాని నెహ్రూకు, కాంగ్రెస్ అధ్యక్షుడు బాబు టాండన్‌కూ రాజకీయ సిద్ధాంతాలలో కొన్ని అభిప్రాయభేదాలున్నా, పరస్పరం ఒకరిపై ఒకరికి గౌరవ, విశ్వాసాలున్నవని ఎవ్వరికీ తెలియని విషయం కాదు.

అందుచేత, కాంగ్రెస్ ఐకమత్యానికి భంగం కలిగేటంతగా కాంగ్రెస్ అగ్రనాయకులు ఈ విభేదాలను పైకి రానీయరనీ, చివరకు సమరసంగానే వ్యవహారం ముగుస్తుందనీ మేము విశ్వసిస్తూ వచ్చాము. మొన్నటి దినం కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రకటించిన నూతన వర్కింగ్ కమిటీ సభ్యులు 20 మందిలో పండిట్ నెహ్రూ, వారితోబాటు మౌలానా ఆజాద్, రాజగోపాలాచారిగార్లు కూడా చేరడం ఇందుకు నిదర్శనం. ఈ శుభపరిణామానికి దేశం హర్షిస్తుంది.

వర్కింగ్ కమిటీలో మొదట చేరనని చెప్పి, తరువాత తమ అభిప్రాయం మార్చుకోడానికి కారణ మేమిటని పత్రికా ప్రతినిధు లడిగిన ప్రశ్నకు సమాధానంగా పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

"నేను వర్కింగ్ కమిటీలో చేరడం చేరకపోవడం ప్రధానంకాదు. దేశంలో కాంగ్రెసుగాని, ప్రభుత్వంగాని నిర్ణీతమైన ఒక విధానాన్ని అనుసరించాలి. నాసిక్ కాంగ్రెస్ కొన్ని విధానాలను నిర్ణయించింది. అవి కాంగ్రెసుకూ, కొంతవరకు ప్రభుత్వానికీ సంబంధించినవి. పరిపాలనకు సంబంధించినంత వరకు ప్రభుత్వం ద్వారాను, అన్యథా కాంగ్రెసు ద్వారాను దేశంలో ఆ విధానాలను అమలుజరడం ఎలాగా అన్నదే ప్రధానం. దానినిబట్టే నా కర్తవ్యాన్ని నేను నిర్ణయించుకొనవలసి వుంటుంది. వర్కింగ్ కమిటీలో వుండడంచేత పై విధానాలు అమలుజరగడం సుకరమని నాకు తోస్తే కమిటీలో వుంటాను. లేక, బయట వుండడంవల్లనే వాటికి ఎక్కువ సాయపడగలనని భావిస్తే బయటవుండి పనిచేస్తాను. ప్రస్తుతం వర్కింగు కమిటీలోవుండి పని చేయడమే ఎక్కువ ప్రయోజనకరమని తలచడంచేత అందుకు అంగీకరించాను."

సిద్ధాంతానికి సంబంధించినంత వరకు పండిట్ నెహ్రూ వెల్లడించిన పై అభిప్రాయం నిరాక్షేపణీయమే; అందుకు సందేహం లేదు. గాంధీజీ కూడా ఇదే సూత్రం ప్రకారం నడుచుకునేవారు. వర్కింగ్ కమిటీయే కాదు, చివరకు కాంగ్రెస్ పావలా చందాదారుగ లేకుండా కూడా కాంగ్రెసుకు సూత్రధారిత్వం వహిస్తూ వచ్చేవారు. ఆ వ్యక్తి వేరు; ఆ దారి వేరు.

వ్యక్తిగతంగా పండిట్ నెహ్రూకు కాంగ్రెస్‌లోగాని, దేశంలోగాని అలాంటి స్థానం ఉన్నదా లేదా అన్నది చర్చనీయం కాదు. నేడు ప్రభుత్వాధికారం వహించివుండేది కాంగ్రెస్. పండిట్ నెహ్రూ కాంగ్రెస్ తరపున భారత ప్రభుత్వంలో ప్రధానామాత్యుడు. ప్రధాన సమస్యలను గురించి కాంగ్రెస్ కొన్ని విధానాలను నిర్ణయిస్తుంది. స్థూలంగా ప్రభుత్వం వాటిని పాలించవలసివుంటుంది ప్రభుత్వంద్వారా వాటి నిర్వహణబాధ్యత ప్రధానామాత్యుడిది.

కాంగ్రెస్ విధానాలు ప్రజలుగాని, ప్రభుత్వంగాని, ఎంతవరకు అనుసరిస్తున్నారు? వాటి సక్రమ అనుష్ఠానానికి అవలంబించవలసిన సాధనాంతరా లేమిటి? అని ఎప్పటికప్పుడు పరిస్థితులను గమనించి, విధి నిషేధాలను నిర్ణయించవలసిన సంస్థ వర్కింగ్ కమిటీ.

అలాంటి గురుతర బాధ్యత గలిగిన వర్కింగ్ కమిటీలో భారత ప్రధానామాత్యుడు సభ్యుడుగా వుండకపోవడం ఏవిధంగా చూచినా అసమంజసం. అసమంజసమే కాదు, అసలా పద్ధతి అసంభవం కూడాను. ద్వంద్వ ప్రభుత్వ విధానంవలె అది అనేక సంఘర్షణలకు, ఎన్నెన్నో అనర్థాలకు దారితీస్తుంది.

అంతేగాక, 'ప్రభుత్వ నిర్వహణకు, ప్రభుత్వ విధాన కల్పనకు బాధ్యుడైన ప్రధానామాత్యుడికీ, కాంగ్రెస్ అధ్యక్షుడికీ ప్రధాన విషయాలలో వైరుధ్యం ఎంతమాత్రం పొసగరాద'ని మేము ఇదివరలో అనేక పర్యాయాలు సూచించాము. కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ తమ అధ్యక్షోపన్యాసంలోనే గాక, అనంతరం కావించిన ఉపన్యాసాలనుబట్టీ, ప్రభుత్వ నిత్యవ్యవహారాలలో కాంగ్రెస్ అధ్యక్షుని జోక్యం వుండదని మొన్న ఆయనచేసిన ప్రకటననుబట్టీ, ప్రధానికీ కాంగ్రెస్ అధ్యక్షుడికీ మధ్య అలాంటి ఐకమత్యం కొరవడదనే మేము భావిస్తున్నాము. అతిరథ, మహారథు లందరితో కూడిన నూతన వర్కింగ్ కమిటీ నియామకమే అందుకు తార్కాణ.

మద్రాసు ప్రభుత్వం అప్పులు

లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో ఆర్థికమంత్రి వివరణ

మద్రాసు, అక్టోబర్ 17—

మద్రాసు ప్రభుత్వం ఈ మధ్యను మార్కెట్‌లో అప్పు చేయవలసి వచ్చిన కారణాలను ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు నేటి కౌన్సిల్ సమావేశంలో వివరించారు.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారి ప్రశ్నకు ఆయన సమాధానం చెబుతూ విద్యుచ్ఛక్తి ప్రణాళికలు, ఇరిగేషన్ వర్కులు మొదలగువాటికి పెట్టుబడులకొరకు కింద ఖర్చు పెట్టడానికి మార్కెట్‌లో అప్పు చేయవలసి వచ్చిందన్నారు. ఇండియా ప్రభుత్వం ఆమోదం పొందిన తరువాతనే 440 లక్షల రూపాయలు అప్పు చేయడం జరిగిందన్నారు. ఈ ఏడాది బడ్జెట్‌లో విద్యుచ్ఛక్తి, ఎలక్ట్రిసిటీ స్కీములకు అంచనా వేసిన పన్నెండు కోట్ల రూపాయల ప్రణాళికలలోనూ ఈ మొత్తం కొంతవరకు మాత్రమే పరిపోతుందన్నారు.

విద్యా శాఖామంత్రి శ్రీ మాధవమీనన్ అదే సభ్యుని ప్రశ్నకు సమాధానం చెబుతూ ఈ ఏడాది ఏప్రిల్ 16 వ తేదినుంచి జాయింట్ డైరెక్టరు (విద్యాశాఖ) పదవిని రద్దుచేయడం జరిగిందన్నారు. 1948 సెప్టెంబరు 15 వ తేదీన ఈ పదవిని ఏర్పాటు చేశారు. ఈ పదవి వల్ల డైరెక్టరుకు కలగగలదని ఆశించిన తీరిక లభించలేదని సమాచారం అందిందనికూడా ఆయన వివరించారు. డిప్యూటీ డైరెక్టరు (ఎలిమెంటరీ విద్య) పదవి పునరుద్ధరించబడిందనికూడా చెప్పారు.

సైదాపేటలోని (చెన్నపురి) టీచర్సు కాలేజీలో అభ్యర్థులను చేర్చుకొనడానికి ప్రత్యేకమైన నిబంధనావళి ప్రభుత్వం జారీ చేయలేదని శ్రీ భీమారావుగారి ప్రశ్నకు సమాధానంగా విద్యాశాఖా మంత్రి చెప్పారు.

శ్రీ సూర్యనారాయణరావుగారి ప్రశ్నకు పబ్లిక్ వర్కుల శాఖామంత్రి శ్రీ భక్తవత్సలం సమాధానం చెబుతూ, విద్యార్థినులుకూడా ఇంజనీరింగ్ కాలేజీలలో చేరడానికి అర్హత కలిగివున్నారన్నారు. అయితే విద్యార్థినులకు సీట్లు రిజర్వు చేయడం అనేది జరగలేదని వివరించారు. ఇంజనీరింగ్ కాలేజీలలో ప్రస్తుతం కొందరు విద్యార్థినులు చదువుతున్నారని కూడా వివరించారు.

నాన్-గవర్నమెంటు స్కూళ్ళలో పని చేస్తున్న పట్టభద్రులైన సెకండరీ గ్రేడ్ ట్రెయిండ్ టీచర్సు, జీతం, అలవెన్సు, ప్రమోషన్ విషయంలో బి. ఇ. డి., బి. టి. టీచర్సుతో సమానంగా ట్రెయినింగ్‌కోర్సు అనంతరం పరిగణించబడుతున్నారని శ్రీ వి గోపాలరావుగారి ప్రశ్నకు సమాధానంగా విద్యాశాఖ మంత్రి చెప్పారు.

"ఈసారి పట్టి బంధించలేరా?"



దొంగలాభాలను, అక్రమ నిల్వలను అరికట్టడానికి బీహార్ ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకుంటున్నట్టు వార్త
("నేషనల్ హెరాల్డ్" సౌజన్యంతో)

అదనపు వ్యయ ప్రతిపాదనలకు అసెంబ్లీ ఆమోదం

బుడమేరు ప్రాజెక్టును గురించి ఆర్థికమంత్రి వాగ్దానం

మద్రాసు, అక్టోబర్ 16—

1950-51 ఆర్థిక సంవత్సరంలో సప్లిమెంటరీ గ్రాంటులకు సంబంధించిన రెండవ ఆర్థికబిల్లును మద్రాసు అసెంబ్లీ నేడు ఆమోదించింది.

1950 ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి ప్రారంభమైన ఆర్థిక సంవత్సరంలో సప్లిమెంటరీ గ్రాంటులకు సంబంధించిన మొత్తాలను రాష్ట్ర నిధినుంచి కేటాయించడానికి ఈ బిల్లు ప్రభుత్వానికి అధికారం కలిగిస్తున్నది. ఇలా కేటాయించవలసిన మొత్తం రు 15,54,500.

ఈ బిలును గురించి శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు మాట్లాడుతూ సప్లిమెంటరీ డిమాండులపై చర్చకు ఇకముందు హెచ్చు అవకాశం వుండేటట్టు కాలపరిమితి నిర్ణయించాలన్నారు.

శ్రీ ఎల్. ఎస్. గోపాలస్వామి, బేగంసుల్తాన్ అమీరుద్దీన్ మాట్లాడిన తరువాత శ్రీ బి. ఎస్. మూర్తిగారు ఎందుకూ పనికిరాని ప్రణాళికలు, విధానాలను ప్రభుత్వం అవలంబిస్తున్నదని ఆరోపించారు. కొన్ని సంఘటనలను దృష్టిలోవుంచుకొన్నప్పుడు, పోలీసు సిబ్బందివ్యయాన్ని అంగీకరించాలనే యోచన తనకు కలగడం లేదన్నారు. తూర్పుగోదావరిజిల్లాలో హరిజనులమీద పోలీసులు దుర్మార్గం చేశారన్నారు. దుండగులనుంచి మాత్రమేకాక పోలీసులనుంచికూడా ప్రజలకు భద్రత కలిగించాలని కోరారు.

శ్రీ కె ఆర్. కరంత్, పోలీసు వ్యయం పెరగవలసిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. కమ్యూనిస్ట్ బెడదపేరుతో లక్షలకులక్షలు పోలీసుశాఖకింద వ్యయం చేయడం తగదని హెచ్చరిక చేశారు. పోలీసు బలంమీదకంటె ప్రజల సుహృద్భావం మీద ఆధారపడి వ్యవహరించడానికి ప్రభుత్వానికి ఇంకా అవకాశం కలదన్నారు.

శ్రీ జి కుమారస్వామి, శ్రీ వి ఎమ్ రామస్వామిమొదలియార్ మాట్లాడిన తరువాత శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు మాట్లాడుతూ బుడమేరు స్కీమును ప్రభుత్వం వెంటనే అమలుపరచాలని హెచ్చరించారు. ఎక్కువగా ఆహారధాన్యాలను ఎగుమతి చేయడంవల్ల మిగులు జిల్లాగావుండే కృష్ణాజిల్లా తరుగుజిల్లా అయినదన్నారు. కృష్ణాజిల్లా పరిస్థితులనుబట్టి పోలీసుశాఖ అదనపువ్యయాన్ని సమర్థించారు. కమ్యూనిస్టుల అల్లరి అణిగినా వారు తరిమివేయబడినా, కొందరు రౌడీలు విజయవాడలో అశాంతి కలగజేస్తున్నారని, కొన్ని వార్డులలో కాంగ్రెస్ ఎన్నికలు జరగనిస్థితి ఏర్పడిందని, చివరకు రాష్ట్ర కాంగ్రెస్ అధికారులు ఎన్నికలను నిలుపుచేయవలసి వచ్చిందన్నారు.

దౌర్జన్యాలను అణచివేస్తూ, పోలీసురాజ్యం ఏర్పడకుండా వుండేటట్టు చూడవలసిన బాధ్యత ప్రభుత్వంమీద కలదన్నారు. కృష్ణాజిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు విద్యుచ్ఛక్తి సప్లయి హెచ్చు చేయాలన్నారు.

తరువాత మిస్టర్ చిన్నాబజియార్, శ్రీ ఆర్. వి. స్వామినాథన్, శ్రీ శంకరన్, మాట్లాడిన తరువాత మిస్టర్ మహబూబ్ అలీబేగ్ కృష్ణాజిల్లాలో కమ్యూనిస్ట్ ప్రమాదాన్ని దృష్టిలో వుంచుకొన్నప్పుడు, పోలీసు వ్యయం పెరగగలదనే ఆలోచనతో ప్రభుత్వం ముందుగా తగిన ఏర్పాట్లు చేసుకొనవలసిందని అన్నారు. ప్రతి అదనపు వ్యయంకోసం అసెంబ్లీ అనుమతిని ప్రభుత్వం తీసుకొనవలసిన అవసరం లేదన్నారు.

ఫలహారాల అనంతరం జరిగిన సమావేశంలో శ్రీ ఎన్. ఎస్. వరదాచారి, శ్రీ పి. కాకన్, శ్రీ కె భాష్యం మాట్లాడిన తరువాత శ్రీ ఎస్. నాగప్పగారు పోలీసులు ప్రజలను రక్షించాలి కాని దండించకూడదన్నారు. హరిజనోద్ధరణ కార్యక్రమం హెచ్చుగా అమలుజరగాలన్నారు. హరిజనోద్ధరణ కార్యక్రమానికిగాను ప్రతి రెండు తాలూకాలకు ఒక డిప్యూటీ తహసీల్దారు వుండాలన్నారు.

శ్రీ ఎన్. అణ్ణామలైపిళ్లై, డాక్టర్ ఎస్. రామచంద్రరావు మాట్లాడిన తరువాత శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ప్రసంగిస్తూ మధుర కార్మికులకు ఆర్థిక సహాయం చేసినట్టుగానే నష్టానికి గురిఅయిన కార్మికులసహాయానికి నిధి ఏర్పాటు కావాలన్నారు.

మంత్రి శ్రీ పరమేశ్వరన్ చర్చకు సమాధానం చెబుతూ ఫిర్కా అభివృద్ధి ప్రణాళిక, ఫిర్కాం

(మిగతా 5 వ పేజీలో)

జిల్లా మున్సిపాలిటీల చట్టం సవరణ బిల్లుకు కౌన్సిల్ ఆమోదం

మద్రాసు, అక్టోబర్ 16—

నేడు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశంలో అసెంబ్లీచే ఆమోదింపబడిన జిల్లా మున్సిపాలిటీల చట్టం సవరణ బిల్లుపై చర్చ ప్రారంభమైనది. కౌన్సిల్ ప్రెసిడెంట్ శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు అధ్యక్షస్థానం నలంకరించారు.

స్థానిక పరిపాలనా శాఖా మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు బిల్లు ఉద్దేశాలను వివరిస్తూ, రాష్ట్రంలోగల 71 మున్సిపాలిటీలకు ఈ నవంబరులో ఎన్నికలు జరగవలసివుండనీ, నవ రాజ్యాంగ చట్టం ప్రకారం షెడ్యూల్డు తరగతులకు ఆంగ్లోయిండియను స్త్రీలకు మినహా యితరులకు, వీటిలో ప్రత్యేకస్థానాల ఏర్పాటు తగదని భావించడంచేత ఈ బిల్లు తేబడినదనీ చెప్పారు. ఈ బిల్లుప్రకారం ముస్లింలకు, క్రిస్టియనులకు, యూరోపియనులకు, రాబోవు ఎన్నికలలో ప్రత్యేక స్థానాలు రద్దు కాగలవన్నారు.

వయోజన వోటింగు ప్రాతిపదికపై మున్సిపాలిటీల ఎన్నికలు జరపబడాలని కూడా ప్రభుత్వం వాంఛిస్తున్నదని, 1951 ఫిబ్రవరి నాటికి వయోజన ఓటింగు ప్రాతిపదికపై కొత్త ఓటర్ల జాబితాలు సిద్ధం కాగలవని ఎంచబడు తున్నప్పటికి మరికొంత ఆలస్యం కూడా జరగవచ్చు నేమోనన్న భావంతో ఇప్పటి మున్సిపల్ కౌన్సిల్ల కాలపరిమితిని 1952 నవంబరు వరకు పొడిగించడానికి కూడా ఈ బిల్లు ప్రభుత్వానికి అధికారం యిస్తుందని ఆయన విశదం చేశారు.

నవ భారత రాజ్యాంగందృష్ట్యా స్థానాల ప్రత్యేకింపును రద్దు చేయడానికి శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు ఆమోదం తెలిపారు కాని అసెంబ్లీలోవలె స్త్రీలకు ప్రత్యేకంగా స్థానాల రిజర్వేషన్ లేనప్పుడు మున్సిపాలిటీలలో దేనికని ఆయన ప్రశ్నించారు. 1952 నవంబర్ వరకు ఎన్నికలను పొడిగించడానికి ప్రభుత్వానికి అధికారం వుండాలనే అంశంతో ఆయన ఏకీభవించలేదు. అంతగా అయితే 1951 నవంబర్ వరకు పొడిగించడం చాలునన్నారు.

మిస్టర్ అబ్దుల్‌లతీఫ్ ఫరూక్ మాట్లాడుతూ, స్థానిక సంస్థలకూడా రాష్ట్ర శాసన సభలకు కొందరు సభ్యులను ఎన్నుకోవలసి వుండడంచేత శాసన సభలకంటె ముందుగానే వాటి ఎన్నికలు జరగాలన్నారు.

స్త్రీలకు ప్రత్యేక స్థానాలు వుండాలనే ప్రభుత్వ ప్రతిపాదనను మిసెస్ మోనా హెన్స్‌మన్ సమర్థించింది.

మంత్రిగారు చర్చకు సమాధానం చెబుతూ, పౌరశ్రేయస్సుకు సంబంధించిన వ్యవహారాలు పురుషులకంటె స్త్రీలే సమర్థంగా నిర్వహించగలరని ప్రభుత్వం భావిస్తున్నదనీ, స్త్రీలకుస్థానాలు ప్రత్యేకించడం నవభారత రాజ్యాంగచట్టానికి ప్రతికూలంకాగలదనీ చెప్పారు.

ఎన్నికల పొడిగింపు విషయంలో శాసన సభల ఎన్నికలకే ఇంకా ఇదమిత్థంగా తేదీలు నిర్ణయింపబడకపోవడంచేత మున్సిపాలిటీల ఎన్నికలకు తేదీలు నిర్ణయించడం సాధ్యంకాలేదనీ సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు జరపడమే తమ అభిప్రాయమని మంత్రిగారు విశదం చేశారు.

తదుపరి క్లాజువారీ చర్చ జరిగి బిల్లు మూడుసార్లు ఆమోదింపబడినది.

ప్రాథమిక విద్యాచట్టం సవరణ బిల్లు ఆమోదం

పిమ్మట విద్యాశాఖామంత్రి శ్రీ కె. మాధవమీనన్ ప్రాథమిక విద్యా చట్టానికి ఒక సవరణబిల్లు ప్రతిపాదించారు.

ప్రాథమిక విద్యావ్యాప్తికి స్థానిక సంస్థలు ఎంత సొమ్ము పన్నుల రూపంలో వసూలు చేస్తాయో దానికి సమానమైన మొత్తం ప్రభుత్వం విరాళంగా యివ్వాలని ప్రాథమిక విద్యాచట్టంలో మొదట పేర్కొనబడింది. దానికి 1942 లో అడ్వైజర్ల పరిపాలనకాలంలో ఒక సవరణ ప్రతిపాదించబడి అప్పటికి ప్రభుత్వం యిచ్చే మొత్తం యథాతథంగావుండాలనీ, స్థానిక సంస్థలు మాత్రం అవసరమైతే పన్ను పెంచుకోవచ్చుననీ నిర్ణయించబడింది దర్మిలా స్థానిక సంస్థలు పన్నును రూపాయకు 24 పైసలవరకు పెంచినవి కొన్ని ఇంకా ఎక్కువగాకూడా పెంచినవి. ఈ పెంపుదల ప్రకారం సగం మొత్తం విరాళంగా యివ్వడం సాధ్యంకాదని 1942 లో నిర్ణయించబడిన విధంగా అప్పటికి ప్రభుత్వం యిస్తున్న మొత్తమే యిప్పుడుకూడా యివ్వడం సమంజసంకాదనీ ప్రభుత్వం అభిప్రాయ పడినందున ఈ బిల్లు ప్రతిపాదించబడినదనీ, ఈ బిల్లు ప్రకారం స్థానిక సంస్థలు పన్ను రూపంలో రూపాయికి 18 పైసలు వసూలుచేస్తే ప్రభుత్వం తొమ్మిది పైసలు యివ్వాలని నిర్ణయించబడిందనీ, అంతకు ఎక్కువ వసూలు చేసినా ప్రభుత్వం వంతుమాత్రం హెచ్చవనీ శ్రీ మాధవమీనన్ సభలో వివరించారు. బిలువల్ల ఎనిమిది లేక తొమ్మిది లక్షల రూపాయలు అదనంగా వ్యయంకాగలదన్నారు. అవసరమైన పక్షంలో బిల్లులో పేర్కొనబడిన దానికంటె హెచ్చు మొత్తంకూడా యివ్వడానికి అభ్యంతరం వుండదనీ, పోతే ప్రభుత్వ బాధ్యతలను చట్టబద్ధం చేసే నిమిత్తమే బిల్లు ఉద్దేశించబడినదనీ చెప్పారు.

శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు బిల్లును ప్రతిఘటిస్తూ, దానివల్ల ప్రాథమిక విద్యావ్యాప్తికి భంగం కలుగుతుందన్నారు. అడ్వైజర్ల కాలంలో కాను యివ్వలేకపోయినా, పన్ను పెంచుకోడానికి స్థానిక సంస్థలకు అధికారం యివ్వబడినదనీ, రూపాయికి 36 పైసలకు మించి పన్ను విధించరాదని ప్రస్తుతబిలులో పేర్కొనబడ్డం సమంజసం కాదనీ అన్నారు.

మంత్రిగారు సమాధానం చెబుతూ 1942 లో సవరణ ప్రతిపాదించబడినపుడు ప్రభుత్వం ప్రాథమిక విద్యావ్యాప్తికి 24 లక్షల రూపాయలు మాత్రమే విరాళంగా యిస్తున్నదనీ, ఈ బిల్లు ప్రకారం ఆ మొత్తం 40 లక్షలకు పెరగగలదనీ చెప్పారు. అయినా ప్రభుత్వం ప్రస్తుతం 176 లక్షల రూపాయలను ప్రాథమిక విద్యానిధికి విరాళంగా యిస్తున్నదనీ, ఈ బిల్లువల్ల ఈ మొత్తం తగ్గించబడదనీ స్పష్టం చేశారు. తగినంతసొమ్ము లభించినపుడు ఇంకా ఎక్కువమొత్తం విరాళం యివ్వడానికికూడా ప్రస్తుతబిల్లు అభ్యంతరం కాదన్నారు

ఇప్పటికే రైతులపై పన్నులభారం అధికంగా వున్నందున స్థానికసంస్థలు విధించే పన్నులు రూపాయికి మూడణాలకు మించడం ఉచితంకాదని ప్రభుత్వం భావిస్తున్నదని చెప్పారు.

తర్వాత ప్రతిపాదన ఆమోదింపబడి క్లాజువారి చర్చ ప్రారంభమైనది. పన్నుల గరిష్ఠ పరిమాణం విషయంలో విచక్షణాధికారం స్థానిక సంస్థలకే వదిలాలని సూచిస్తూ శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు ఒక సవరణ ప్రతిపాదించగా, దానికి మంత్రిగారు వ్యతిరేకించారు

ఇప్పటికే అన్నిరకాల పన్నులు కలిసి రూపాయికి అయిదణాల వరకు వసూలుచేయబడుతున్నాయనీ, ఈ మొత్తాన్ని ఇంకా పెంచే అధికారం స్థానికసంస్థలకు యివ్వడం ఉచితంకాదనీ మంత్రిగారు చెప్పారు

సవరణ వీగిపోయి బిల్లు యథాతథంగా ఆమోదించబడింది

ఎయిడెడ్ సంస్థల ఆస్తులు

తర్వాత, ఎయిడెడ్ సంస్థల (ఆస్తుల అన్యాక్రాంతం) చట్టం సవరణబిలును శ్రీ మాధవమీనన్‌గారు ప్రతిపాదించారు ప్రస్తుతచట్టం ప్రకారం ప్రభుత్వం అనుమతి ముందుగా పొందనిదే ప్రభుత్వ సహాయం పొందే సంస్థలు తమ ఆస్తులను అన్యాక్రాంతంచేయరాదనివిధింపబడినప్పటికీ కోర్టు వేలాలను ఈ చట్టం నిరోధించలేకపోవడంచేత సంస్థల మేనేజర్లు లాలూచీతో కోర్టులో డిక్రీలు పొంది ఆస్తులను వేలంవేయించడం జరిగింది. ఇప్పుడు వేలంలకుకూడా ప్రభుత్వం అనుమతివుండాలని ఈ బిలులో పేర్కొనబడినది. అట్టే చర్చలేకుండానే ఈ బిల్లునుకూడా కౌన్సిల్ ఆమోదించింది.

"బెంగాల్ పరిస్థితి ముందుకంటె నయం"

పండిట్ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 16—

తూర్పు బెంగాల్, పశ్చిమ బెంగాలుల మధ్య ప్రస్తుతం సామరస్యం పెంపొందుతున్నదని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో అన్నారు. [పండిట్ నెహ్రూ గోష్ఠికి సంబంధించిన కొన్ని వార్తలను 'ఆంధ్రప్రభ' నిన్ననే ప్రకటించింది. నేడు మరికొన్ని భాగాలు ప్రకటిస్తున్నాము —ఎడిటర్]

శ్రీ జోగేంద్రనాథ్ మండల్ ఇటీవల చేసిన ప్రకటనపై మీ అభిప్రాయ మేమని ఒక పత్రికా ప్రతినిధి ప్రశ్నించగా, పండిట్ నెహ్రూ క్రింది విధంగా అన్నారు:—

"శ్రీ మండల్ పాకిస్థాన్‌లో తను పొందిన అనుభవాలను గురించి. తనకు, పాకిస్థాన్ ప్రభుత్వానికి మధ్య జరిగినవిషయాలను గురించి తెలిపారు. తన ఊహాలను గురించి కూడా చెప్పారు. ఆయనకు పాకిస్థాన్‌కు గల సంబంధాన్ని గురించి ఆయన ఆ ప్రభుత్వంతో ప్రవర్తించిన విధాన్ని గురించి నేను చెప్పవలసిందేమీ లేదు. ఇంతకు శ్రీ మండల్ చెప్పినవిషయాలలో నాకు తెలియని కొత్త విషయా లేవీలేవు.

"శ్రీ మండల్ ప్రకటనపై విమర్శలు వ్యాఖ్యలు చేయడం తప్ప ప్రజలు ఇంకేమి చేయాలనుకుంటున్నారో నాకు తెలియడంలేదు. బెంగాల్ ఒకటి కావాలని, తూర్పు బెంగాల్‌లోని ముస్లిం నేతలందరూ ఇండియన్ యూనియన్‌కు రావాలని శ్రీ మండల్ తన ప్రకటనలో సూచాయగా అన్నారు. ఈ రెండు సూచనలలో ఏది కూడా ఆచరణీయమూ అభిలషణీయమూ అనుకోను. కనుకనే మేము ఎప్పటికప్పుడు పరిసిద్ధుకొనే విధానాన్ని అనుసరించాము. అసలు సమస్య తూర్పు, పశ్చిమ బెంగాల్‌లకు సంబంధించికాదు. అది దేశ విభజన ఫలితంగా ఇండియా - పాకిస్థాన్‌ల ఏర్పడిన సంబంధ బాంధవ్యాల సమస్య. కొన్ని ఆర్థిక సమస్యలుకూడా లేకపోలేదు. ఉభయదేశాల సంబంధ సమస్యే రాజకీయ, ఆర్థిక, మానసిక విషయాలలో మార్పు కలిగిస్తున్నది. ఇదే మరల ప్రశాంత పరిస్థితి నెలకొనడానికి అడ్డుగా వున్నది.

"కాని మొత్తంమీద తూర్పు, పశ్చిమ బెంగాల్‌లలో పరిస్థితి చక్కబడుతున్నది. తూర్పు బెంగాల్‌లో కాశ్మీర్ ఉద్యమం ముమ్మరంగా వున్నప్పుడు మామూలు పరిస్థితి ఏర్పడడం సాధ్యం కాదేమో నని అనుమానించవలసివచ్చింది. కాని, ఆ పరిస్థితి తప్పింది, ప్రస్తుతం శాంతి ఏర్పడుతున్నది

"ఒక నెలనాడు బెంగాల్ పరిస్థితి మరింత సంతృప్తికరంగా వుంది; చాలా మార్పు ఏర్పడింది. మొత్తంమీద హిందువులు, ముస్లిములు ముందు కన్నా ఎక్కువగా స్వస్థలాలకు తిరిగి వెళ్లుతున్నారు.

"తూర్పు బెంగాల్ నుంచి పశ్చిమ బెంగాలుకు వస్తున్న హిందువులకంటె దాదాపు 1500 మంది ఎక్కువగానే తూర్పు బెంగాలుకు తిరిగి వెళ్లుతున్నారు. గడచిన నెల దాదాపు 30,000 వేల మంది హిందువులు తూర్పు బెంగాల్‌కు వెళ్లారనుకుంటాను వారు మరలిపోవడానికి ఎన్నో కారణాలున్నాయి. మేము వారికి, వారనుకున్నవిధంగా, పునరావాసం కల్పించకపోవడం కూడా ఆ కారణాలలో ఒకటి కావచ్చు. ఒక తూర్పు బెంగాల్‌లో మాత్రమేకాదు, పశ్చిమ బెంగాల్‌లోను, ఇతర రాష్ట్రాలలోను కూడా నిరుద్యోగం వ్యాపించివుంది. తూర్పు బెంగాల్‌లో ఆర్థిక దుస్థితికి తట్టుకోలేక లోగడ వెళ్ళిన ముస్లిములు కూడా తిరిగి పశ్చిమ బెంగాల్‌కు వస్తున్నారు.

"శరణార్థుల రాకను నిరోధించడానికి మేము చేసిన ప్రయత్నాలు ఇప్పుడు ఫలిస్తున్నవి. హిందువులు పెద్దఎత్తున తూర్పు బెంగాల్‌కు వెళ్లుతున్నారు. అంతమాత్రాన తూర్పు బెంగాల్ పరిస్థితి చక్కబడిందని, ఇక మార్పులు చేయవలసిన అవసరం లేదనికాదు"

ఉభయదేశాల వ్యాపారం

ప్రశ్న.— ఇండియా - పాకిస్థాన్‌ల మధ్య ఇక వాణిజ్య వ్యాపారాలు కొనసాగినట్లేనా?

పండిట్ నెహ్రూ —మరల కొనసాగడమనే ప్రశ్నేలేదు సంప్రతింపులు సాగుతూనే వున్నవి. కాని, వాణిజ్య వ్యాపారాలు కొనసాగడం మారకం సమస్యపై ఆధారపడి వుంటుంది ఇక నెలలో ఈ సంగతి తేలిపోతుంది మారకం సమస్య పరిష్కారంకాగానే, వ్యాపారం వెంటనే ప్రారంభమౌతుంది. ఈలోగా కూడా వ్యాపార ప్రతిష్టంభనను తొలగించడానికి ప్రయత్నం చేయక పోవటానికి కారణాలు కనిపించవు

లింకన్‌షైర్‌లో విమాన ప్రమాదం

ఎనమండుగురి మరణం

లండన్, అక్టోబర్ 16—

బ్రిటిష్ రాయల్ వైమానిక దళానికి చెందిన రెండు వెలింగ్‌టన్ విమానాలు "ఎంపైర్" ప్రదర్శనంలో పాల్గొని తిరిగి వస్తూ లింకన్ షైర్ ప్రాంతంలో నిన్నను నేల కూలినప్పుడు ఎనమండుగురు వైమానికులు మరణించారని, ఇద్దరు గాయపడ్డారని ప్రకటించబడింది.

చెణుకులు

"మెకార్థర్‌తో సంభాషణలు తృప్తిగా జరిగినవని ట్రూమన్ ప్రకటన"

—ఒక వార్త.

ఒకరు చెప్పడం ఒకరు ఊ కొట్టడం అయినప్పుడు అసంతృప్తికి అవకాశ మెక్కడ?

"దురాక్రమణ నిరోధానికి సమితి సభ్యదేశాల ప్రత్యేక సైన్య నిర్మాణం"

—ఒక శీర్షిక.

జనరల్ మెకార్థర్‌కు యావజ్జీవ సర్వసేనాధిపత్యం కూడానా?

★

"టిబెట్‌పై చైనా దండయాత్ర ప్రారంభించలేదని భారత విదేశాంగశాఖ ప్రకటన"

ఒక వార్త

పాపం, యుద్ధంవస్తే నాలుగురాళ్లు సంపాదించుకుందా మనుకున్న బ్లాక్‌మార్కెటీర్ల ఆశలన్నీ అడియాస లైనాయన్న మాట!

★

"సోవియట్ పద్ధతిని అనుసరించి తూర్పు జర్మనీ ప్రభుత్వం ఎన్నికలు జరిపింది"

—ఒక వార్త.

ప్రహసనం చక్కగా రక్తికట్టి వుండాలి!

★

"పిల్ల యేనుగకు బండకొయ్య"

—ఒక శీర్షిక.

"శశి దివాకరయోః గ్రహపీడనమ్
గజ భుజంగ మయూరపి బంధనమ్
మతిమతాంచ విలోక్య దరిద్రతామ్
విధిరహో బలవానితిమేమతిః!"

జర్మెక్స్
చర్మ వ్యాధులన్నింటికీ వాడుడు

గాంధీ హోమియో హాల్
మేజస్ట్రేటు కోర్టువద్ద, కాకినాడ.
అనేక యోగ్యతాపత్రములుపొంది చౌకఅయిన మా 72 రకముల హోమియో సిద్ధౌషధములను అన్నివ్యాధులకు ఉపయోగింపుడు.
అంతటా స్టాకిస్టులు కావలెను.

7 నిమిషాలలో చిడుము క్రిముల సంహారం

మీ చర్మముతో దాదాపు 5 కోట్ల అతిసూక్ష్మ క్రిములు నివసిస్తున్నాయి. వాటితోసూక్ష్మక్రిములు దాగి వుండి వివరీతమైన తీట, దురద. చర్మం వాపు దురద, పొలుసు పూడిపోవడం, గోకుడుపుండ్లు, తామర, సొరియాసిస్, నల్లమచ్చలు, మొటిమలు, ప్రాణాంపై మచ్చలు మున్నగునవి బయలుదేరు టకు కారణమౌతాయి. సామాన్య చికిత్సమూలంగా తాత్కాలికోపశమనం మాత్రమే కలుగుతుంది. ఎందుకంటే, అవి ఈ బాధలకు మూలకారణమైన క్రిములను చంపవు. ప్రస్తుతం క్రొత్తగా కనిపెట్ట బడిన నిక్సోడర్మ్ (NIXODERM) ఏడు నిమిషా లలో అట్టి క్రిములను సంహరిస్తుంది. వారంరోజు లలో చర్మం యథారీతిగా మృదువుగా, పరిశుభ్రంగా ఆకర్షణీయంగా తయారవడానికి పూచీ. ఇలా కాక పోతే, ఖాళీ ప్యాకేజిని పంపితే సొమ్ము వాపసుచేయ బడుతుంది. షాపులలనిక్సోడర్మ్ ను (NIXODERM) మీ కెమిస్టునుండి నేడే మీరు కొని, చర్మ వ్యాధులకు మూలకారణాన్ని తొలగించుకోండి.

Nixoderm చర్మ వ్యాధులకు
నిక్సోడెర్మ్

లక్షలాదిగా
మనదేశస్థులు
35 సంవత్సరములుగా
ఉపయోగిస్తూయుండు
నంజన్‌గూడు - పళ్లపొడి
తదితర మందులకై
మాకు వ్రాయండి.
దీ యునైటెడ్ కన్‌సరన్, మద్రాసు
బ్రాంచి: సత్యనారాయణ పురం, విజయవాడ.

సహజ సౌందర్యం

వేలకొలది స్త్రీలు ప్రతిదినం కామిని యా ఆయిల్ ఉపయోగించి వారి శిరోజ సౌందర్యాన్ని పెంపొందింప జేసుకుంటు న్నారు. అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది. మెదడుకు చలవనిస్తుంది. బుద్ధి నైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్
రిజిస్టర్డు
ఉచిత సాంపిల్ సీసాకు ఒకఅణా స్టాంపు పంపండి

ఓటో దిల్ బహార్
రిజిస్టర్డు
మనోహరమైన పరిమళ ద్రవ్యం
ప్రాచ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది. ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది. దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా, చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్ సీసాకు 4 అణాలస్టాంపు పంపండి.
అంతటా పెర్‌ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుతుంది.
సోల్ ఏజెంట్లు
ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

ప్రపంచం పోకడ

ఇండో-చైనా అడవులలో 3000 మంది ఫ్రెంచి సైనికులు 40 వేలమంది కమ్యూనిస్టులచే చుట్టుముట్టబడి ముడిచి పెట్టబడిన వార్త ప్రాన్సుకు అశనిపాతం అయిందట. ఇంకా ఏమి ప్రమాదం వాటిల్లనున్నదో అని ఫ్రెంచివారు భయపడుతున్నారు, దీని తరువాత ఇంతకంటె పెద్దపెట్టున మరొక పీటమీన్ దాడి జరగవచ్చు ననుకుంటున్నారు. ఈ ఓటమివల్ల ఫ్రెంచి మంత్రి వర్గంలోను, ప్రజలలోను ఐక్యత ఏర్పడిందట, పట్టుదల హెచ్చిందట.

* * *

బ్రిటనులో కమ్యూనిస్టుపార్టీకి ప్రెసి-ఛైర్మన్ మిస్టర్ ఆర్ పామీదత్తును రాబోవు జనరల్ ఎన్నికలలో తూర్పు వుల్‌విచ్ నియోజక వర్గానికి కమ్యూనిస్ట్ పక్ష అభ్యర్థిగానిలవ బెట్టు తారట. ప్రస్తుతం ఈ నియోజకవర్గానికి ఎన్నుకోబడిన సభ్యుడు బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి ఎర్నెస్ట్ బెవిన్. గత ఎన్నికలలో పామీదత్తుకు 601 వోట్లు వచ్చినవి. అతని కన్సర్వేటివ్ ప్రత్యర్థికి 14,234 వోట్లు, కార్మిక ప్రత్యర్థికి 26,604 వోట్లు వచ్చినవి.

* * *

సాంఘిక శాస్త్రవేత్తలు ఎంత నిరసించి నప్పటికీ, ఫిలిములలో ప్రణయ ఘట్టాలు నాగరికతకు సాయపడతవని మలయాలో లేబర్ కమీషనర్ మిస్టర్ బౌటన్ తన నివేదికలో సూచించారు. మలయాలో నివసించే దక్షిణభారతీయులనుగురించి వ్రాస్తూ, వారు తమ ఆడ బిడ్డలను చాలా చిన్న తనంలో పెండ్లిండ్లు చేయాలని ఆశపడినప్పటికీ, సినిమా ప్రభావంవల్ల ఇప్పుడాపద్ధతి క్రమక్రమంగా మారుతున్నదన్నాడు. బుద్ధితెలిసిన తరువాత యువతీయువకులు ప్రేమించుకొని పెండ్లి ఆడటం జరుగుతున్నదన్నారు.

* * *

కేంబ్రిడ్జి యూనివర్సిటీకి చెందినటువంటి డాక్టర్ జి. యం. కార్ బెయిర్స్ అనే ప్రొఫెసరును రాక్‌ఫెల్లర్ ఫౌండేషన్ వారిమంచి పెయ్యిపాసులు గ్రాంటు ఇచ్చి ఇండియాకు పంపుతున్నారు. ఈయన రాజపుటానాలో ఒక పల్లెటూరులో నివసించి ఆచార వ్యవహారాల వల్ల ప్రజల మానసికమైన బుద్ధులు ఎలా మార్పు చెందే విషయం కనిపెట్టుతారు.

* * *

మామూలు "ఫుట్‌బాల్" ఆటలో అంత పస వుండదన్న కారణంచేత "ఫుట్‌బాల్" ఆటలో ఒక ఎద్దును ప్రవేశపెట్టడానికి ఫ్రెంచివారు నిశ్చయించారట. అయితే ఎద్దుకెద్దులు పోట్లాడుకొనినెత్తురు చిమ్ముకోడం వుండదు. ఈ ఆటలో ఎద్దు ఆటలో పాల్గొనదు, కాని, హుషారుగా ఆడవిలద గంతులకు హెచ్చరికగా పనిచేస్తుంది. ఎద్దును ఎదిరించటం వారి రంగంలోకి ప్రవేశపెట్టడానికి ఉభయ పక్షాలు ప్రయత్నిస్తవి. వృషభరాజు ఏ వైపునవుంటే ఆవైపు ఆటగాండ్లు బంతిమీదబుద్ధిని కేంద్రీకరించలేరు. ఒకవేళ ఎద్దుకు బుద్ధిచెడి ఎవరిమీదనైనా బడితె వెనుకకుతుందేమోనన్న భయంతో ఎద్దుకొమ్ములకు మెత్తని తొడుగుల తొడిగిస్తారట.

* * *

ఉన్నిసూట్లు చాలా ఖరీదు అవడంచేత వాటికి బదులు సగం ఉన్ని సగం రేయాన్ తో నేసిన గుడ్డలను బ్రిటిషువారు క్రొత్తగా తయారు చేసి వాటి మన్నిక ఎలా వుంటుందో పరీక్షిస్తున్నారు. ఈ కలగలుపువల్ల ఉన్నిగుడ్డ గజానికి ఏడున్నర షిల్లింగులు ధర తగ్గుతుంది. గత 6 సంవత్సరాలలో రేయాన్ సూలుకు చాలా గిరాకి ఏర్పడింది.

* * *

పెట్రోలుకు బదులు "పారాఫిన్ ఆయిల్"తో మోటార్‌కార్ నడిపే విధానాన్ని ఒక చైనా దేశీయుడు క్రొత్తగా కనిపెట్టినాడు. దీనివల్ల కార్లు గాంనుకుఎక్కువమైన పోవడంకూడా సాధ్యమౌతుందట. ఇది కనిపెట్టినవారిపేరుసింగ్ నామ్‌దాన్. కార్బొరేటర్‌కు దగ్గిరగా ఈ యంత్రాన్ని అమర్చుతారు, దీన్ని అమర్చేందుకు చిన్న కారుకైతే 16 పౌనులు పెద్దదానికైతే 80 పౌనులు ఖర్చు అవుతుంది. ఐదునిమిషాలో పదినిమిషాలో పెట్రోలుతో ఇంజనుకు వేడి ఎక్కించిన తరువాత, పారాఫిన్ ఆయిల్‌మీద కారు నడుస్తుంది. ఇప్పటికి 15 సంవత్సరాలుగా సింగ్‌నామ్‌దాన్ ఈ విధానాన్ని గురించి పరిశోధన చేస్తున్నాడట.

(గ్లోబ్, లెన్స్, పి.టి.ఐ. వార్తలు)

అఖిల భారత పత్రికా సంపాదక మహాసభ

ఈసారి అధ్యక్ష పదవికి నలుగురి నామినేషన్లు

న్యూఢిల్లీ, అక్టోబర్ 16—

అఖిలభారత పత్రికా సంపాదక మహాసభ నూతన అధ్యక్ష పదవికి ఇంతవరకు నాలుగు నామినేషన్ పత్రాలు చేరాయని పై మహాసభ కార్యదర్శి ప్రకటించారు.

నామినేషన్ పత్రాలు పంపినవారు వీరు:—

లాలా దేశ్‌బంధు గుప్త ("డెయిలీ తాజ్" సంపాదకుడు, ఢిల్లీ), శ్రీ నరేంద్ర ("ప్రతాప్" సంపాదకుడు ఢిల్లీ), శ్రీ ఫిరోజ్‌చంద్ ("టైమ్స్ ఆఫ్ ఇండియా" సంపాదకుడు బొంబాయి), శ్రీ మాతాదీన్ భగేరియా (నవభారత టైమ్స్ సంపాదకుడు ఢిల్లీ).

పోటీ ఉపసంహరణకు తుది గడువు 18 వ తేదీ

1952లో అమెరికా అధ్యక్ష పదవికి పోటీ

న్యూయార్క్, అక్టోబర్ 1[illegible]—

1952 లో యునైటెడ్ స్టేట్స్ అధ్యక్షపదవికి తాను అభ్యర్థిగా నిలబడనని జనరల్ డ్వైట్ ఐసెన్‌హోవర్ అభ్యర్థిత్వాన్ని ఒప్పుకొనవచ్చునని న్యూయార్క్ గవర్నర్ థామస్ ఇ. డ్యూయీ నేడు అన్నారు.

జర్మెక్స్
చర్మవ్యాధులన్నింటికీ వాడుడు

ఇండొనీసియాకు అమెరికా సహాయం

—ఆర్థికపు ఒడంబడికపై సంతకాలు

జకార్తా, అక్టోబర్ 16—

ఇండొనీసియాకు ఆర్థిక సహాయం అందజేయడానికి అమెరికా వాగ్దానం చేసింది. ఇందుకు సంబంధించి ఈ ఉభయదేశాలమధ్య జరిగిన ఒడంబడికపై నేడిక్కడ సంతకాలు జరిగినట్లు అధికారరీత్యా ప్రకటించబడింది.

ఇండొనీసియన్, అమెరికన్ ప్రభుత్వాలమధ్య ఆర్థిక పరస్పర సహకారం జరగడానికి అనువుగా రూపొందించబడిన ఈ ఒడంబడికపై ఇండొనీసియన్ విదేశాంగమంత్రి మహమ్మద్ రోయం, అమెరికా రాయబారి మెర్లి కోచ్రన్ నేడు సంతకాలు పెట్టారు.

గడచిన సంవత్సరం ఏప్రిల్‌లో ఆర్థిక పరిస్థితులను పరిశీలించే నిమిత్తం ఇండొనీసియాలో పర్యటనచేసివెళ్ళిన అమెరికన్ ప్రతినిధివర్గం చేసిన సిఫారసులు ప్రాతిపదికగా ఈ ఒడంబడిక జరిగింది. ఇండొనీసియాకు అవసరమైన ఆర్థిక, సాంకేతిక సహాయాన్ని అమెరికా అందజేయడం విషయంలో పాటించబడవలసిన సూత్రాలు, షరతులు ఒడంబడికలో పేర్కొనబడ్డాయి.

ప్రజారోగ్యం, వ్యవసాయం, మత్స్యపరిశ్రమ, పారిశ్రామిక, విద్యారంగాలకు అవసరమైన వస్తుసామగ్రిని, సాంకేతిక నిపుణుల సహాయాన్ని అమెరికా ఇండొనీసియాకు అందజేస్తుంది

కొద్దిపాటి భూములుగల వ్యవసాయదారులకు, రబ్బరు ఉత్పత్తిదారులకు తక్షణం అవసరమయే వ్యవసాయ పనిముట్లు, ఔషధాలు, చేపల వేటకు మోటారు లాంచీలు మున్నగువాటి నట్టికను తయారుచేసి దానిని అమెరికా ప్రభుత్వానికి అందజేస్తూ వాటిని ముందుగా పంపించవలసిందిగా ఇండొనీసియన్ ప్రభుత్వం కోరింది.

(6 వ పేజీ తరువాయి)

ఆధునిక వ్యవసాయిక పద్ధతులను నేర్చుకొని రైతు బిడ్డలు తిరిగి తమ గ్రామాలకు వెళ్లిపోతూ వుంటారు.

సర్దార్ పటేల్ సందేశం

ఈ పటపోషణ కళాశాల శంకుస్థాపన మహోత్సవానికి ఒక సందేశాన్ని పంపుతూ, ఇటువంటి సంస్థలు మనకు చాల అవసరమని సర్దార్ పటేల్ అన్నారు. జంతు ప్రసూతి శాస్త్రాన్ని అభ్యసించడంవల్ల మన పశుగణాలను అభివృద్ధి పొందించుకోవచ్చు నన్నాడు.

ప్రెసిడెంట్ ప్రసాద్ మాట్లాడుతూ, దాలీవాలని రేషన్ తిండినయినా లభ్యపరుచుకోడానికి మనం ఎంతడబ్బును విదేశాలకు పొయ్యవలసి వస్తున్నదో వివరించారు.

"ఇప్పుడు మనం 10 మణుగుల ధాన్యాన్ని పండిస్తున్నాం, మరొక్క మణుగును అదనంగా పండించడం, ప్రజలు తలచుకొంటే, పెద్ద కష్టమా?" అని ఆయన ప్రశ్నించారు.

భూకంపాలు, వరదలు, వానలు ఎలా మన పంటలను పాడుచేలాయో తెలుపుతూ, అయినా తెగుళ్ల ఈతిబాధలు ఇటువంటివాటిని ప్రకృతి విజ్ఞానం ద్వారా మనం అతిక్రమించ వచ్చునని, అందుకు ఈ నూతనసంస్థ ఉపయోగపడగలదని అన్నారు.

మనదేశంలో ఎంతో పరిశోధన కార్యక్రమం జరగవలసి వున్నదని అంటూ, మన ప్రాత పనిముట్లను అభివృద్ధి పరచడం, క్రొత్తవాటిని అలవాటు చేసుకోవడం ఇదే నేడు మనం రైతుకుచేసి పెట్టవలసిన మొదటిపని అని ప్రెసిడెంట్ ప్రసాద్ అన్నారు.

కలగలుపు పైరు, పైరు మార్పు మొదలైనవి రైతులకు క్రొత్త కాదని చెపుతూ, కొన్ని క్రొత్త పద్ధతులను సులువుగా ప్రజలు గ్రహించరని, అయితే చెరకు పైరువంటి విషయాలలో లాభకరమైన క్రొత్త మార్పులను వీరారు రైతులు ఇష్టే గ్రహిస్తారని ఆయన వెల్లడించారు.

ఇటువంటి పరిశోధనశాలలు ఆధునిక విజ్ఞానాన్ని ఎల్లెటూళ్ళకు అందివ్వాలన్నారు. ప్రజలు ఉపయోగించ గలిగినంత సులువైన పద్ధతిలో ఆట్టి విజ్ఞానాన్ని వారికి అందజేయాలన్నారు.

అంతకుముందే ఆయన కెయిరా జిల్లా సహకార పాలఉత్పత్తి కేంద్రాన్ని దర్శించారు. ఆ కేంద్రం ఆనంద్ చుట్టుప్రక్కలవుండే బీళ్లనుండి పాలను సేకరించి దానిని బొంబాయికి ఎగుమతి చేస్తుంది. 1946 లో 500 పౌనుల పాలను మాత్రమే ఎగుమతి చేసే ఈ కేంద్రం నేడు రోజుకు 25,000 పౌనుల పాలను ఎగుమతి చేస్తున్నవి. త్వరలో ఈ సంఖ్యను 75,000 కు పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

బార్డోలీలో ప్రెసిడెంట్ ప్రసాద్

బార్డోలీ, అక్టోబర్ 17—

గతరాత్రి ఆనంద్‌ను విడిచిపెట్టి, నేటిఉదయం ప్రెసిడెంట్ ప్రసాద్ బార్డోలీకి వచ్చారు. దారిపొడుగునా ప్రెసిడెంట్ ప్రత్యేక రైలునుచూచి ప్రజలు జయజయ ధ్వానాలు చేస్తూనే వున్నారు సూరత్‌నుంచి, బార్డోలీ వరకు రైలుమార్గం పొడుగునా ప్రజలు గుంపులుగాచేరి నిలబడివున్నారు.

సర్దార్ పటేల్ చరిత్రాత్మకమైన రైతుల తిరుగుబాటును నడిపించిన ప్రదేశం బార్డోలీ. ఏ ఆశ్రమంలోనుంచి సర్దార్‌పటేల్ రైతు తిరుగుబాటును నడిపించారో ఆ ఆశ్రమానికే నేడు ప్రెసిడెంట్ ప్రసాద్ వెళ్లి, అక్కడనే మకాంపెట్టారు. ఆ ఆశ్రమం పూర్వంవలె ఇప్పుడొక చిన్నగుడిసె కాదు. అది ఒక చిన్నబంగాళాగా రూపొందింది 1941 లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి ఒకసారి డాక్టర్ ప్రసాద్ వచ్చివున్నారు. ఆ తర్వాత మళ్లీ ఇదే రావడం

ఇజ్రాయల్ ప్రభుత్వం ప్రతిష్టంభన

ఆపద్ధర్మ ప్రభుత్వ స్థాపనకు పార్లమెంటు నిరాకరణ

దేశమంతటా "ముట్టడి పరిస్థితి"

జెరూసలేం, అక్టోబర్ 17—

ఇజ్రాయల్ మంత్రి వర్గం రాజీనామా యిచ్చిన ఫలితంగా ఏర్పడ్డ విషమ స్థితి నిన్న రాత్రి పూర్తిగా ప్రతిష్టంభనగా మారింది, ఎన్నికలు జరిగే వరకు "ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని" ఏర్పాటు చెయ్యాలంటూ ప్రధాని చేసిన సూచనను పార్లమెంటు సభ్యులలో అధిక సంఖ్యాకులు త్రోసిపుచ్చగా ఈ ప్రతిష్టంభన ఏర్పడ్డది.

నిన్న రాజీనామా యిచ్చిన ప్రధాని బెంగూరియన్, ఎనమండుగురు మంత్రులతో ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని స్థాపించగలనని ప్రతిపాదించారు. వీరిలో ఏడుగురు బెంగూరియన్ మొడరేట్ లేబర్ పార్టీకి చెందినవారే ఎనిమిదవ వ్యక్తి సెపర్డిక్ పార్టీకి చెందినవారు.

అయితే, పార్లమెంటు సమావేశానికి పూర్వమే సెపర్డిక్‌పార్టీ మంత్రి, బెంగూరియన్ "ఆపద్ధర్మ ప్రభుత్వంలో" వుండనన్నాడు

నిమ్మట, బెంగూరియన్ పక్షాన్ని వ్యతిరేకిస్తున్న మిగతా మూడు పార్టీల ప్రతినిధులు సంప్రతించుకొని, "ఆపద్ధర్మ ప్రభుత్వాన్ని ప్రతిఘటించగలము" అని ప్రకటించారు. బెంగూరియన్‌పార్టీ సభ్యులు 46 మంది మాత్రమే. ఈ మూడుపార్టీల సభ్యులు 50 మంది

తరువాత పార్లమెంటు సమావేశం నేటికి వాయిదా వెయ్యబడింది.

నిన్నరాత్రి "ఇజ్రాయల్ అంతటా ముట్టడి పరిస్థితి" ఏర్పడ్డదని ప్రకటించబడింది. సైనికులందరు బారకాసులనుంచి రానివ్వబడ్డారు. బెంగూరియన్ మంత్రివర్గం రాజీనామా యిచ్చినట్లు వెల్లడించబడిన నాలుగుగంటలకే ముట్టడి పరిస్థితి ఏర్పడినట్లు ప్రకటించబడింది.

బెర్లిన్, అక్టోబర్ 16—

తూర్పు జర్మనీలో నిన్న జరిగిన ఎన్నికలలో మొత్తం 98 మంది వంతున వోటర్లు పాల్గొన్నారని తూర్పు జర్మన్ ఎన్నికల బ్యూరోను పేర్కొంటూ జర్మన్ న్యూస్ ఏజన్సీ డి. ఏ. పి ప్రకటించింది.

వోట్ల లెక్కింపుకు కొన్నిరోజులు పట్టగలదనీ, ఎన్నికల ఫలితాలు వచ్చే శనివారం లోపుగా ప్రకటించడానికి వీలు వుండదని కూడా ఈ ప్రకటన తెలియజేస్తున్నది.

ఏడురాజ్యాల తీర్మానానికి చిలీ ఆమోదం

తన ప్రత్యేక ప్రతిపాదనను ఉపసంహరించుకోడానికి సమ్మతి

లేక్‌సక్సెస్, అక్టోబర్ 16—

దురాక్రమణను సమర్థంగా ప్రతిఘటించగలిగే నిమిత్తం జనరల్ అసెంబ్లి అధికారాలను ఇనుమడింపజేయడానికి రూపొందించబడిన ఆచిసన్ ప్రణాళిక" సవరించబడిన పాఠాన్ని నేడు చిలీ ఆమోదిస్తూ ఈ విషయమై తాను చేసిన ప్రతిపాదనను ఉపసంహరించుకొన్నది

"ఆచిసన్ ప్రణాళిక" అనే పేరుతో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్సు, కెనడా, టర్కీ, ఉరుగ్వే, ఫిలిప్పీన్స్ కలిసి ప్రవేశపెట్టిన ఈ తీర్మానంపై అక్టోబర్ 9 వ తేదీనుంచి జనరల్ అసెంబ్లిలో చర్చ కొనసాగుతున్నది. విమర్శనీయాంశాలు లేకుండా ఈ తీర్మానం గత వారాంతంలో తగువిధంగా సవరించబడింది.

మిత్రరాజ్యసమితి సభ్య రాజ్యాలు కేటాయించి పంపే సైనికదళాలతో దురాక్రమణను ప్రతిఘటించడానికి ఒక అంతర్జాతీయసైన్యంవిర్మించబడాలనీ భద్రతాసంఘంలో వీటో ప్రయోగంద్వారా ప్రతిష్టంభన ఏర్పడగల పక్షంలో 24 గంటల వ్యవధిలో జనరల్ అసెంబ్లి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయబడాలని ఈ ఏడు రాజ్యాల తీర్మానం ప్రతిపాదిస్తున్నది.

ప్రపంచ శాంతికి ఉపద్రవం తటస్థించగల పరిస్థితి ఏర్పడినప్పుడు దానిని నివారించడానికి మిత్రరాజ్యసమితిలోని సభ్య దేశాలన్నీ కలిసి తమ వస్తుసంపదను, సేనలను సమైక్యం గావించి తగు చర్య తీసుకోడానికి అనువుగా ఒక ఒడంబడికను చేసుకోవాలని గత వారాంతం జరిగిన చర్చల సందర్భంలో చిలీ ప్రత్యేకంగా ప్రతిపాదించింది, ఇప్పుడు "ఆచిసన్ ప్రణాళిక" తగువిధంగా సవరించబడినందున తన ప్రతిపాదనను ఉపసంహరించుకోడానికి చిలీ సమ్మతించింది

అగ్రరాజ్య చతుష్టయ శాంతి సంభాషణలు

మిత్రరాజ్యసమితి సారధ్యసంఘంలో ఇరాకీ—సిరియన్ తీర్మానం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 16—

తమ మధ్య ఏర్పడివున్న విభేదాలను తొలగించుకొనే నిమిత్తం ప్రస్తుతం జనరల్ అసెంబ్లీ సమావేశం జరుగుతున్న సమయంలోనే సమావేశమై సంప్రతింపులు జరపవలసిందిగా నేడు సిరియా, ఇరాక్‌లు కలిసి అగ్రరాజ్య చతుష్టయానికి (బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా, రష్యాలకు) విజ్ఞప్తి చేశాయి.

తమ మధ్య ఏర్పడివున్న విభేదాలను తొలగించుకొని, మిత్రరాజ్య సమితి ప్రణాళిక ఆశయాలకు అనుగుణంగా ఒక సమాధానానికి రావడానికి, నేడు మిత్రరాజ్య సమితిశక్తి సామర్థ్యాలకు విఘ్నియోజనంగాచేస్తూ ప్రపంచశాంతికే మహోపద్రవం తెచ్చిపెట్టేదిగా పరిణమిస్తున్న సమస్యలను పరిష్కరించడానికి ప్రస్తుతం జనరల్ అసెంబ్లి అయిదవ సమావేశం జరుగుతున్నసమయంలోనే సమావేశమై మరొకసారి క్రొత్తగా సంప్రతింపులను ప్రారంభించ వలసిందిగా అగ్రరాజ్య చతుష్టయానికి జనరల్ అసెంబ్లి సిఫారసు చేయాలని ఈ ఇరాకీ-సిరియన్ తీర్మానం ప్రతిపాదిస్తున్నది.

సారథ్య సంఘానికి సమర్పించబడిన ఈ తీర్మానం, తమ చర్చలు, సంప్రతింపుల ఫలితాలను నవంబర్ 15 వ తేదీలోగా జనరల్ అసెంబ్లికి నివేదించబడాలని అగ్రరాజ్య చతుష్టయాన్ని కోరాలనికూడా ప్రతిపాదిస్తున్నది.

అత్యంత ప్రధానమైన కొన్ని అంతర్జాతీయ సమస్యల విషయంలో భద్రతాసంఘంలో శాశ్వత సభ్యత్వం గల అగ్రరాజ్యాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడమే మిత్రరాజ్యసమితిలో ప్రస్తుతం ఏర్పడివున్న విషమ పరిస్థితికి కారణమని ఈ తీర్మానంలో స్పష్టం చేయబడింది కూడా

లిస్బన్, అక్టోబర్ 13—

పోర్చుగీసు ప్రభుత్వంలో వలసశాఖ, రక్షణ శాఖా మంత్రులతో సంప్రతించిన తరువాత దక్షిణాఫ్రికా రక్షణశాఖోద్యోగులు నేడు జోహానెస్‌బర్గ్‌కు విమానంలో బయలుదేరి వెళ్లారు

బ్రిటన్‌లో పౌరరక్షణ సన్నాహాలు

వాలంటీర్లకోసం అట్లీ విజ్ఞప్తి

లండన్, అక్టోబర్ 15—

ఈసారి దండయాత్ర ఎట్టి హెచ్చరికలేకుండానే ఆకస్మికంగా జరగవచ్చు కనక, అట్టి దండయాత్రను ప్రతిఘటించి ఆత్మరక్షణ గావించుకోడానికి బ్రిటన్ సర్వదా సంసిద్ధంగా వుండాలని బ్రిటిష్ ప్రధాని అట్లీ నేటిరాత్రి రేడియోద్వారా ఉపన్యసిస్తూ బ్రిటిష్ ప్రజలను హెచ్చరించారు.

వాలంటీర్లు ఇతోధిక సంఖ్యలోవచ్చి పౌర రక్షణ సంస్థలో చేరవలసిందిగా విజ్ఞప్తిచేస్తూ, ఆయన ఇంకా క్రింది విధంగా ఉద్బోధించారు:

"దురాక్రమణపరు లెవరూ మనపై దండెత్తి రావడానికి సాహసించకుండా భయం పుట్టేలాగ అనేక స్వతంత్ర,ప్రజాస్వామిక రాజ్యాలతో కలిసి మెలసి వర్తిస్తూ, వాటితోపాటు మనం, మన రక్షణ సన్నాహాలను ఇనుమడింపజేసుకొంటున్నాము.

"హెచ్చరికైనా చేయకుండానే బలవంతులు బలహీనులపై ఆకస్మికంగా దండయాత్ర జరపడం ఎప్పుడైనా సంభవించ వచ్చునని మనం అనుభవాన్నిబట్టి తెలుసుకొన్నాము ఇటీవల కొరియాలో జరిగిన సంఘటన సరిగా ఇట్టిదే.

"కనుక, మనం తగు రక్షణ సన్నాహాలను చేసుకొని సిద్ధంగా వుండక పోయినట్లయితే, శరవేగంతో సునాయాసంగా విజయాన్ని చూరగొనగలమనే ఆశ, దండయాత్ర జరపడానికి దురాక్రమణ పరులను ప్రేరేపించవచ్చు.

"గడిచిన మహాయుద్ధ కాలంలో విమాన దాడులను ఎంత సమర్థంగా ప్రతిఘటించి, విశేష నష్టం వాటిల్లకుండా తప్పించుకొనవచ్చునో మనం తీసుకొన్న పౌరరక్షణ చర్యలు చక్కగా నిరూపించాయి.

"మరొకసారి యుద్ధమేగనక వచ్చినట్లయితే, దైవం రక్షించి రాకుండా వుండాలనేఆశిస్తున్నాము. దానిని ప్రతిఘటించడానికి మనం సర్వదా సంసిద్ధంగా వుండాలి.

"మన దేశానికి దండయాత్ర ప్రమాదం రాకుండా నివారించడానికే మనం యథాశక్తి కృషి చేస్తున్న మాట నిజమే అయినప్పటికీ, అది తప్పకపోయినట్లయితే మాత్రం గడచిన యుద్ధ కాలంలో ప్రదర్శించినంతటి అపూర్వ ధైర్య సాహసాలతోనే దానిని ఎదుర్కొనడానికి మనం సంసిద్ధులమై వుండాలి"

మలయాకు ఇండియా వస్త్రాల ఎగుమతి

ఇటీవల చాలా ఎక్కువైందట

సింగపూర్, అక్టోబర్ 14—

మలయాకు ఇండియా వస్త్రాల ఎగుమతి ఇటీవల చాలా హెచ్చు అయిందని, మలయా విదేశాలనుంచి దిగుమతి చేసుకునే బట్టలలో నూటికి 64 వంతులు ఇండియావేనని మలయాలో ఇండియా ట్రేడ్ కమిషనర్ సర్దార్ జోగేంద్రసింగ్ ఇక్కడికి వచ్చిన భారతీయ వర్తకులతో అన్నారు.

ఇండియానుంచి వస్త్రాల ఎగుమతి ఇటీవల కొంచెం తగ్గినందుకు స్థానిక వర్తకులు కొంత వరకు ఆందోళన చెందారని ఆయన అన్నారు.

మొత్తంమీద ఈ ప్రాంతంలో ఇండియా వస్త్రములపట్ల మోజు హెచ్చు అయిందని సర్దార్ జోగేంద్రసింగ్ అన్నారు.

పాటియాలా, అక్టోబర్ 17—

ఉద్యోగాలు యిచ్చే సందర్భంలో హరిద్వార్ లోని కాంగ్రి గురుకుల్ యూనివర్సిటీ వారి "అలంకార్" డిగ్రీని ఇతర యూనివర్సిటీల బి. ఏ. డిగ్రీతో సమానమైనదిగా పరిగణించడానికి "పెప్సు" ప్రభుత్వం నిర్ణయించింది.

గొప్ప అలారం
గల చేతి గడియారాలు



ఫేవర్ - ల్యూబా వారు ప్రథమంగా ఇండియాలో అలారం చేతి వాచీలు ప్రవేశపెట్టుటకు సంతోషించు చున్నారు. ఆకర్షణీయమైనదియు ఇతర వాటర్‌ప్రూఫ్ వాచీలకన్నను పెద్దదికాదిది. కుంభకర్ణునినైనె నిద్రించువానినికూడా క్షణములో మేల్కొలుపును. దీనిని క్రికెట్టు అంటారు. ఏలన ఆ పురుగుయొక్క పెద్ద కూతవలెనే దీనికి పెద్ద శబ్దము గలదు. రిమైండర్ డయల్ త్రిప్పి యుంచిన తమ కార్యక్రమములకు అంతరాయము కలుగక హెచ్చరించును. వ్యాపారస్థులకు పత్రికా విలేఖరులకు చాల ఉపయోగకారి. ఫేవర్ - ల్యూబా షో రూములో యితర వాచీలతోపాటు ఈ రెండు క్రొత్త రకములు గమనించుడు.

FAVRE-LEUBA

నెం. 7993 స్టీలు కేసులో రు 338/.
నెం 7997 గట్టిదిగాయుండు 18 క్యారెట్ గోల్డు కేసులో రు 1065/.

వల్కన్
క్రికెట్ అలారం

సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ఫేవర్ - ల్యూబా అండ్ కంపెనీ. బొంబాయి - కలకత్తా.

Stronachs

మాసీ - హారిస్ ట్రాక్టర్లు (MASSEY—HARRIS TRACTORS)

మర నాగళ్లు ★ వ్యవసాయ పనిముట్లు



★ డీసెల్ ట్రాక్టర్లు
మోడల్ "44-డి"—40/43 హా. ప.
మోడల్ "55-డి"—49/54 హా. ప.

★ కిరసనాయిల్ ట్రాక్టర్లు
22 నుండి 55 హా. ప. వరకు

★ మా "44-డి" మోడల్ డీసెల్ ట్రాక్టర్లు పూర్తి పనిముట్లతో గుంటూరు జిల్లా అంతటా ఈ క్రింది గ్రామాలలో ప్రదర్శనలు కావిస్తున్నాము.

ఒంగోలు ★ చిలకలూరిపేట ★ సత్తెనపల్లి ★ గుంటూరు
జూలకల్లు ★ తాడికొండ ★ పిడుగురాళ్ల

మా ట్రాక్టరులకు కావలసిన స్పేరు సామానులకు - సర్వీసింగులకు - మాకు వ్రాయండి:

రాలీస్ ఇండియా లిమిటెడ్ వారికి
కర్నూలు - గుంటూరు
కృష్ణా - గోదావరి జిల్లాలకు
— సబ్ డిస్ట్రిబ్యూటర్లు :—





ప్రదర్శన వివరాలకు వ్రాయండి:
వినపాముల సీతారామయ్య & కంపెనీ
పోస్టుబాక్సు: 77 — పాయఖానా రోడ్డు — విజయవాడ

FREE PRIZE

GRAND REDUCTION OFFER FOR DEPAWALI

An English Alarm Table Clock given free on order of two watches in one packing

Watches displayed below are of genuine swiss make and full lever movement. All the 15 Jewels watches are guaranteed for 6 years and the rest for 4 years. A written guarantee certificate and a fine velvet box will be supplied free with each watch.



SIZE 10½"

801. Chrome steel back 5 Jewels 25/
813. Chrome cent. sec. 5 Jew. 28/
804. Chrome steel back 7 Jewels 30/
805. Rolled gold 7 Jewels 39/
807 Chrome steel back 15 Jewels 48/
861. Water & shock proof 15 Jew. 62/



SIZE 7¾"

879. Chrome steel back 5 Jewels 35/
880. Rolled gold steel back 5 Jew. 39/
882 Chrome steel back 15 Jewels 48/
883. Rolled gold 15 Jewels 61/
885. 20 Microns gold 15 Jewels 68/



SIZE 6¾"

900. Chrome steel back 5 Jewels 34/
903. Rolled gold 5 Jewels 39/
905. Chrome steel back 7 Jewels 45/
911. Precision 15 Jewels 50/
896A. 20 Microns gold 15 Jewels 68/



SIZE 8¾"

839. Chrome Steel back redium 7 J. 30/
840. Chrome steel back 15 Jewels 56/
841. Rolled gold 15 Jewels 66/
854. Water and shock proof 5 Jew. 44/
855. Rolled gold 5 Jewels 48/
863. Water proof 15 Jewels 63/
865. Rolled gold steel back 15 Jew 72/



SIZE 8¾"

870A. Chrome steel back 5 Jewels 33/
871A. Rolled gold steel back 5 Jew. 38/
876. Chrome steel back 15 Jew. 48/
877. Rolled gold st/back 15 Jew. 55/



Packing, Postage, Sales Tax Free

CARONA WATCH Co.

POST BOX No. 6729, CALCUTTA-7.

నల్లని శరీరాన్ని తెల్లపరుస్తుంది!

భారతదేశ ప్రాచీన శాస్త్రమే, ప్రస్తుతము, అమెరికాలోను, యూరప్ దేశములోని దేశములలోను జరుగు శాస్త్రీయపరిశోధనలకు మూలాధారం. భారత శాస్త్రములో ఇంతవరకెన్నాడూ కని విని ఎరుగని పరిశోధన--హూర్ క్రీము. ఈ క్రీము నల్లని శరీరాన్ని అద్భుతంగా తెల్లపరుచును. ముఖానికి కాంతినిచ్చును. వలువులు, మచ్చలు, మొటిమలు, వగైరాలు 24 గంటలలో పోగొట్టును మంచినువాసన గలది. పెద్దబుడ్డి రూ 5/-, చిన్నబుడ్డి రూ 3/-, పోస్టేజీ 0-12-0 ప్రత్యేకం.

(ఇంగ్లీషులో వ్రాయండి)

AMERICAN TRADING CORPORATION, (A.P.)
PULL BANGASH, DELHI.

ఏంతు కావలసింది పొందండి

తేడంటే బహుమానము రు 1000/-



ఏమి కోరుకున్నా, ఇక్కట్టులో వున్నా, దుఃఖంలో వున్నా వరే భయపడవద్దు. మరియు కోరిన వస్తువులు రాబట్టు కొనేందుకు, పరీక్షల్లో ప్యాసైయ్యేందుకు. మీ కోరికలు చెల్లించుకొనుటకు, విరోధిని సాధించేందుకు, వెంటనే మా మాజిక్ ఉంగరానికి వ్రాయండి. దీనికి మాంత్రిక శక్తులు కలవు విలువ రు 12/-. 3 ఉంగరాలు రు 2/4/- ఉంగరం పనిచేయకుంటే రు. 1,000/- బహుమానం

Shree Mahamuni Jyotish Ashram
A.R.M. Putli Garh, Amritsar

కళా శాస్త్రము

ఇది ప్రాచీన అసలు కొక్కోక గ్రంథము. 200 పుటలు (బొమ్మలతో) పోస్టుఖర్చులతోసహా 1-8-0 నేడే రూ 1-8-0 మనియార్డరు ద్వారా పంపండి. వి. పి. లేదు రాయల్ ఫోటో కంపెనీ, 27, సీటు, టి. టి. మద్రాసు.



చెన్నపురి

మద్రాసు, అక్టోబరు 16—

తిరువల్లిక్కేణిలోని కెనెట్ హైస్కూలు వార్షికోత్సవం (కిందటి శనివారంసాయంకాలం స్కూలు ఆవరణలో జరుపబడింది. మద్రాసు క్రిస్టియన్ కాలేజి ప్రిన్సిపాల్ మిస్టర్ జె. ఆర్. మాక్ ఫెయిల్ అధ్యక్షత వహించారు. శ్రీ కె ఎస్. రంగారావు గారు కీర్తిశేషులైన జేమ్స్ సామ్యూల్ చిత్రపటాన్ని ఆవిష్కరించారు

• • •

కిషన్ చెంద్ చల్లారామ్ బట్టలదుకాణంముందు ఆర్యభవన్ హోటల్ ముందు పికెటింగ్ జరిపిన ఎనిమిదిమంది ద్రావిడ కజగం సభ్యులను, అభిమానులను చిన్న పోలీసులు అరెస్టుచేశారు. రహదారులకు ఆటంకం కలిగించిన నేరానికి అరెస్టు చేసినట్లు అధికారులు తెల్పుతున్నారు. ఉత్తర భారతీయులను బహిష్కరించడానికి, వారి వర్తకవాణిజ్యాలను నిరోధించడానికి ద్రావిడ కజగం కార్యవర్గం ఇటీవల తీర్మానించిన విషయం పాఠకులకు విదితమే.

• • •

నగర రేషనింగ్ కార్యాలయం (మౌంట్ రోడ్డు) అక్టోబరు 18 వ తేదీని సెంపుడినమైన పని చేస్తుందని, అక్టోబరు 19 వ తేదీ (ఆయుధ పూజ). అక్టోబరు 23 వ తేదీ (మొహరం) లలో రేషన్ దుకాణాలు మధ్యాహ్నంపూట పనిచేయవని నగర రేషనింగ్ ఆఫీసర్ ప్రకటిస్తున్నారు.

• • •

మృతవీరుడు కట్టబొమ్మన్ సంవత్సరార్థం నగరంలోని తమిళ ప్రముఖులు చిన్న గవర్నమెంట్ హౌస్ ఆవరణలో బహిరంగసభ జరిపారు.

• • •

మురుగుకాల్వలనుంచి వచ్చే దుర్గంధం ప్రజారోగ్యానికి ప్రమాదకరం కావడంచేత అక్టోబరు 21 వ తేదీని నగరంలో "యూకిలిప్టస్ డే" (యూకిలిప్టస్ మొక్కలు నాటే ఉత్సవం) జరపదానికి మద్రాస్ కలెక్టర్ నిర్ణయించారు. ఈ మొక్కలు విషక్రిములను పరిమార్చగలవని భావించబడుతున్నది. అక్టోబరు 21న మ్యూజియం, థియొసాఫికల్ సొసైటీ ఆవరణలలోను కొన్ని తోటలలోను 100 మొక్కలు నాటబడుతవట. తర్వాత మరికొన్ని మొక్కలను తెప్పించి పౌరులకు పంపకం చేస్తారట. యూకిలిప్టస్ మొక్కలు పెంచవలసిన ఆవశ్యకతను వివరించడమే ఈ ఉత్సవం ప్రధానాశయమని కలెక్టర్ తెలుపుతున్నారు.

శాంతియుతంగా వివాదాల పరిష్కారం

షావుకారు గుమాస్తాలకు మద్రాసు కార్మికమంత్రి సలహా

మద్రాసు, అక్టోబరు 16—

కార్మికశాఖ మంత్రి శ్రీ హెచ్. సీతారామ రెడ్డిగారు నిన్న సాయంకాలం మూర్ మార్కెట్ దుకాణం ఉద్యోగుల సంఘం తొలివార్షిక సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ, కార్మిక వివాద పరిష్కారానికి ప్రభుత్వం నెలకొల్పిన పద్ధతులుంచి-సమాధానం, మధ్యవర్తి పరిష్కార పంచాయితీ మున్నగువాటినుంచి-లాభాలు పొందవలసిందని సలహా యిచ్చారు.

బొంబాయి బట్టలమిల్లు కార్మికులు సమ్మె చేసినందువల్ల కలిగిన అగచాట్లను శ్రీ రెడ్డిగారు జ్ఞాపకంచేసి, దానినుంచి గుణపాఠం నేర్చుకోవాలని, శాంతియుతమైన సమాధాన మార్గాలన్నీ వ్యర్థమైనప్పుడే సమ్మెకు పూనుకోవాలనే నిర్ణయం చేసుకోవాలని సూచించారు.

కాంగ్రెస్ పార్టీ, కార్మికుల శ్రేయస్సుకు కంకణం కట్టుకుందని, కార్మికులు ఇతర పార్టీల ప్రచారంలో పడి మోసపోరాదని ఆయన హెచ్చరించారు.

పారిశ్రామిక వివాద పరిష్కార సంఘాల తీర్పులన్నీ న్యాయమైనవేనని పరిశీలనచేయగా తెలియగలదని, ప్రభుత్వం నియమించిన ఈ సంస్థలను ఉపయోగించుకొనడంకార్మికుల కర్తవ్యమని, భారత ప్రభుత్వం ధనికులపక్షపాతి కాదనడానికి దాని రాజ్యాంగమే తార్కాణమని, షావుకారు గుమాస్తా చట్టంలో కొన్నిటికి మినహాయింపు చేయడం ఎంతో ఆలోచనమీదటనే జరిగిందని, ఈ చట్టం నిబంధనలు అమలు జరపడానికి ప్రభుత్వం పూర్తిగా ప్రయత్నిస్తుందని హామీ యిస్తున్నానని మంత్రి అన్నారు.

అధ్యక్షత వహించిన శ్రీ కామరాజనాడార్ తన ప్రసంగంలో కార్మికుల కనీసవేతనాన్ని ప్రభుత్వం సులభంగా నిర్ణయించగలదని, కాని యజమాని ఆ మాత్రమైనా ఇవ్వలేనప్పుడు ప్రభుత్వం కనీసవేతనం నిర్ణయించికూడా ప్రయోజనంవుండదని, ప్రభుత్వం షావుకారు-గుమాస్తాల కనీసవేతనాన్ని నిర్ణయించేపక్షంలో ప్రస్తుతం వున్న దుకాణాలలో సగం మూసివేయబడవచ్చునేమో అని అన్నారు.

తమ జీతాలు హెచ్చించమని కోరడంకంటే, ధరలను తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరడం ఉచితమని అన్నారు.

డాక్టర్ చెరియన్ జాతీయపతాకాన్ని ఎగురవేశారు. శ్రీ కె శివషణ్ముఖంపిళ్లే గాంధీ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

భోజన హోటళ్ళకు బియ్యం రేషన్

తిరిగి మూడు ఔన్సులకు హెచ్చింపు

మద్రాసు, అక్టోబరు 16—

ఇటీవల భోజనహోటళ్ళకు బియ్యం రేషన్‌లో తగ్గించబడిన భాగం తిరిగి భర్తీ చెయ్యబడింది. ఇకమీదట హోటళ్ళలో భోజనంచేసేవారి నిమిత్తం పూటకు రెండున్నరఔన్సులు కాక మూడు ఔన్సుల బియ్యం ఇవ్వబడుతుంది. మిగిలిన మూడుఔన్సుల రేషన్‌లో గోధుమరవ్వ ఔన్సు మించరాదని ప్రభుత్వం ఆదేశించింది.

ఈనాటి క్లేశాలకు మూలం

సంఘక్షేమానికంటె స్వసౌఖ్యానికి ప్రాధాన్యమివ్వడమని శ్రీ జె. సి. కుమరప్ప హెచ్చరిక

(మన విలేకరి)

గుంటూరు, అక్టోబరు 14—

వినయాశ్రమంలో జూలై 19 వ తేదీని ప్రారంభమైన సూత్రయజ్ఞం 82 రోజులు అవిచ్ఛిన్నంగా జరిగి, అక్టోబరు 9 వ తేదీని సమాప్తమైన సందర్భంలో శ్రీ జె సి కుమరప్ప తన ఉపన్యాసంలో క్రిందివిధంగా చెప్పారు—

"నేను మీ కిప్పుడేమీ గొప్పఉపన్యాసం చెప్పబోవుటలేదు, చెప్పను. మన మందరము కలిసి మాట్లాడుకొందాము. ఇచ్చట చాలామంది విద్యార్థులున్నారు. నేను వారిని కొన్ని ప్రశ్నలు వేస్తాను వాటికి సమాధానం చెప్పాలి. ఎందుకంటె మనకు స్వరాజ్యం వచ్చింది. దానిని సక్రమంగా మనము అనుభవించాలి నేటి బాలబాలికలే రేపటి పౌరులు. కనుక యువకులు, బాలబాలికలు స్వరాజ్యమును జాగ్రత్తగా అర్థంచేసుకోవాలి.

"మీరందరు గాంధీజయంతిని జరుపుచున్నారు. ఈ గాంధీ జయంతినే చరఖా జయంతి అని కూడా అంటారు" కనుక మనము ముందర చరఖా అంటే ఏమిటో తెలుసుకోవాలి. మనము పెద్ద యంత్రముల నెందులకు బహిష్కరించవలెనో తెలుసుకోవాలి, గాంధీజీ చరఖాను ఎందుకు సూచించారు? గాంధీజీ ఉద్దేశ్యము మానవుని ఉచ్చస్థితికి తీసుకొనివెళ్లడమే, నేటి మానవుడు పతనమై పోయినాడు. అందువలన మానవుని పునరుద్ధరించవలసిన ఆగత్యత వచ్చింది. గాంధీజీ మానవోద్ధరణకై కృషి సల్పినారు. మానవాభ్యుదయం కొరకే గాంధీజీ కార్యక్రమం.

"మీరు కోతిని చూచినారా? కోతికి మానవునకు తేడాయేమిటి? కోతికి విచక్షణ జ్ఞానంలేదు స్వార్థలాలసను పూర్తిచేసుకొనుటయే దానికి సహజం ఒక మామిడిచెట్టు కనబడినవెంటనే దానిని ఎక్కి కనకు కావలసినన్ని పండ్లను తినివేస్తుంది. అంతేకాని ఈ చెట్టు ఎవరిది? ఈ పండ్లు నేను తినవచ్చునా? అందువలన ఎవరికైనా హానిగాని నష్టముగాని కలుగునా? మొదలగు విషయములను ఆలోచించదు. స్వలాభమును మాత్రమే చూచుకొనును.

"తాను చేయుపనుల ఫలితమును గురించి ఆలోచించదు. మనము కూడా అదేవిధముగా మనము చేయు పనుల ఫలితములను గురించి ఆలోచించకుండా చేసినచో మనముకూడా కోతులమే కదా?

"మనం ఒక దుకాణమునకు వెళ్లి పాలు అడుగుదుము. వాడు పాలుయిచ్చును. మన మా పాలను త్రాగి వానికి ఆ పాలఖరీదు నిత్తుము. పిల్లివచ్చి కొన్ని పాలు త్రాగిపోవును; పిల్లికి మనకు గల భేదమేమి? అది డబ్బులియ్యలేదు. మనమిచ్చాము. అంతే-కాని,మనము ఈ పాలెక్కడివి? ఎవరివి? ఎట్లువచ్చినవి? అని ఆలోచించము అసలు పాలెక్కడివి? ఆవు దగ్గరివి. ఎవరివి? దూడవి,ఎట్లు వచ్చినవి? దొంగిలించగావచ్చినవి. ఎందువలన నంటే అసలు పాలమీద హక్కు దూడది. దూడకు సరిపోగా మిగిలినపాలు గొల్లవానివి; అతని పాలవి. ఈ గొల్లవాడు మనమిచ్చే డబ్బులకు లోబడి దూడ మూతిని, పిల్లల మూతిని బిగగట్టి వాటిని దొంగిలించి మన కిచ్చుచున్నాడు. మనమూ దొంగ సొత్తును కొంటున్నాము. ఈ విషయము లను పిల్లి ఆలోచించదు. మనము ఆలోచించము కనుక మనకు పిల్లికి తేడాలేదు. బాలుగు ఆవాలు యిచ్చుటలో మన ధర్మము పూర్తయినదనుకొనుచున్నాము. డబ్బు ప్రవేశించి మనలో యిట్టి వికారమును తెచ్చిపెట్టినది.

"పాలు అమ్మే అతను దూడను ఎండగట్టి మనకు పాలను అమ్ముతున్నాడు. మన మాపాలను కొంటున్నాము పాలు లేక దూడ చచ్చిపోతుంది. దానిచర్మంతో ఒక దూడబొమ్మను తయారు చేసి దానికి పెదురుబద్దల కొళ్ళుపెట్టి ఆవుకు దూడనే భ్రమకలిగించి అది దూడకోసంచేపినపాలనుకోచుకొంటారు. కనుక ఈపాలను తెచ్చుటలో హింస, అసత్యం పూర్తిగావున్నవి. మన మీ విధముగా వచ్చిన పాలను త్రాగుచూ వాటిని పోషించుచున్నాము, ఇది మానవత్వమా?

"ఒకదొంగ ఆడుకొనే పిల్లనుచంపి ఆ పిల్ల మెడలోనున్న గొలుసును తెచ్చిఅమ్ముతాడనుకొండి ఆ దానివిమీరు సహింతురా? కాని చాలామంది ఆగొలుసును చౌకగా కొనుటకు తయారగుదురు అందువలన నేనేటి మానవసంఘం పశుత్వంలో నున్నది.అందువలననేనేలో కానికి గాంధీజీ అవసరం గలిగింది.ఆ గొలుసు నిజంగా ఆ ఎవిబిద్దర క్తం డబ్బు, ధనపిపాసమనల నా విషయం ఆలోచించకుండా చేస్తోంది. వ్యక్తిగతలాభమును ప్రధానంగా చూచుకొనినచో మనం అనాగరికస్థితికి, ఆటవికస్థితికి పోవుదుము మన మీనాడు ఈ స్థితిలోనే వున్నాము. అందువలననే ఈ చీకటిబజారు వ్యాపారం,మొదలైనవి పెచ్చు పెరిగిపోతున్నవి

"రెండు జీవితమార్గములున్నవి. సంఘలాభము నపేక్షించి జీవించడం, స్వలాభాన్ని నపేక్షించి జీవించడం.

తల్లి వంట చేస్తుంది. ఆమెబిడ్డల కొరకు ఆరోగ్యకరమైన పదార్థములను తయారుచేస్తుంది

"హోటలివాడు, మిఠాయి దుకాణంవాడు వంటచేస్తారు అతడుచేయు పదార్థములు తనవద్ద కొనువారి ఆరోగ్యముకొరకు.తృప్తికొరకుచేయడు. స్వల్పలాభముకొరకు చేయును ఆ పదార్థములను తినుటవలన మనకు కలిగేజబ్బుల విషయమై వానికి ఏమియు విచారములేదు మనజేబులో డబ్బు వానిజేబులో వచ్చుటయే అతనికి కావలసింది దొంగ మనఃప్రవృత్తి వంటిదే వ్యాపారి మనఃప్రవృత్తికూడా సొంతలాభమే ప్రధానాదర్శము

"అమెరికా వాణిజ్య విషయంలో ఆరితేరిన దేశం. అమెరికా దేశంఅంటే ఒక దొంగల ముఠా (గుంపు) అన్నమాట

"ఇట్టి హింసాపూరితమై అసత్యప్రవర్తన గలిగిన వ్యాపార సంఘంలో సత్యాహింసలతో కూడిన జీవితము మనకు కావాలి ... స్వార్థపర ... గాంధీజీకి స్థానమే లేదు

"కాబట్టి సత్యాహింసల ఆశ్రయించాలి ... కాకూడదు ...

"చరఖా తల్లివలె మనఅందరి కోరికను స్వావలంబన, స్వయంపోషణ సత్యాహింసలకు మారుపేరైన పదుకుటలంటే ఎత్తావేన్వేషణ అన్నమాట. మనము మానవులుగా జీవించవలెను పరి సింహాలను మొదలగు క్రూర మృగములవలె జీవించరాదు, మన అర్థశాస్త్రమునకు ధర్మము, నీతి పునాదులుగా నుండవలయును.

"మానవ జీవితములో నియమము శమము, దమము యుండవలెను శమదమాదులు లేకుంటే అహింస మృగమైపోతుంది, ఈ గాంధీ జయంతి సందర్భమున మీరందరు యిచ్చటికిచేరి ఆటవిక స్థితిలో నున్న నేటి మానవుని మానవత్వము తీసికొని వెళ్లుటకు చేయు ప్రయత్నము చాలా ముదావహమైనది.

"మనం యితరములైన గృహస్థ విషయములను కూడా ఈ విధముగానే స్వార్థరహితస్థితినుండి ఆలోచించవలెను.ఖాదీ ఒక అవసరము మాత్రమే. మనము యితర విషయములలోకూడా సత్యాహింసలను పాటించి సన్మార్గవర్తులము, కాలేకపోయినచో ఎటువటికి పోవుదుము, నిరాడంబర జీవితము నలవరచుకొనినచో మనము మానవులుగా జీవించవచ్చును"

క్షయ నివారణ ప్రచారం

చెన్నపురిలో భావనగర్ మహారాజాచే ప్రారంభోత్సవం

మద్రాసు అక్టోబరు 17—

క్షయరోగ నివారణ ప్రచారానికి మద్రాస్ గవర్నర్ భావనగర్ మహారాజా నిన్న సాయంకాలం ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా రాజాజీహాల్‌లో జరిగిన సభలో ఆయన ఉపన్యసిస్తూ రాష్ట్రి పౌరులలో ప్రతిఒక్కరికి ఈ వ్యాధి ఎంతటి దారుణమైనదో వివరించడమే ఈ ప్రచార ఉద్దేశమన్నారు. క్షయనివారణలో ప్రజలవద్దనుండి ధనసహాయం సహకారం పొందాలని కూడా తలపెట్టబడిందన్నారు. పత్రికా ప్రతినిధులు, కార్మికులు, పరిశ్రామికులు, ధనికులు, బీదలు, పల్లె నివాసులు, పట్టణాలవారు ప్రచార సందర్భంగా జారీచేయబడుతున్న సీళ్ళనుకొని, ప్రచార కార్యక్రమం ఫలవంతం చేయవలసిందని విజ్ఞప్తి చేశారు.

క్షయ నివారణ, నిర్మూలన గురించి విద్యాహీనులకు బోధించవలసిందని విద్యార్థులకు మంత్రి డాక్టర్ టి ఎస్. ఎస్. రాజన్ విజ్ఞప్తి చేశారు

అనంతరం, 500 రూపాయల ఖరీదు చేసే సీళ్ళను భావనగర్ మహారాజా కొన నున్నారని శ్రీమతి ఎమ్ ఎన్. క్లబ్‌వాలా ప్రకటించింది.

అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీమతి అమ్మన్న రాజా, మేయర్ డాక్టర్ పి. వి. చెరియన్ ప్రభృతులు ఈ సభలో పాల్గొన్నారు.

మలబారు కౌలుదారి బిల్లు

జాయింటు సెలక్టుకమిటీ పరిశీలనకు కౌన్సిల్ సమ్మతి

మద్రాస్, అక్టోబరు 16—

మలబారు కౌలుదారీ బిల్లును జాయింట్ సెలక్టు కమిటీ పరిశీలనకు పంపించడానికి మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ నేడు ఆమోదించింది.

జాయింట్ సెలెక్టు కమిటీకి ఈ కింది సభ్యులు నియమింపబడ్డారు

శ్రీ కె మాధవమీనన్ శ్రీ ఎమ్ నారాయణ మీనన్, శ్రీ జి వెంకటరెడ్డి, శ్రీ యస్. జయరామరెడ్డియార్. శ్రీ ఎస్. వి ఆదిత్యన్, శ్రీ ఆర్. సూర్యనారాయణరావు, మిస్టర్ కె. ఉప్పీ సాహెబ్. డాక్టర్ శ్రీ ఎస్. శ్రీనివాసన్, డాక్టర్ సయ్యద్ తాజుద్దీన్. శ్రీమతి హెన్స్‌మన్.

ఖాదీ ఇతోధికోత్పత్తి

సలహాదారుగా శ్రీ అయ్యాముత్తు నియామకం

మద్రాసు, అక్టోబరు 16—

ఖాదీ ఇతోధికోత్పత్తి కార్యక్రమంలో తమకు తగు సలహాలు యివ్వడం నిమిత్తం శ్రీ సి ఏ. అయ్యాముత్తును ప్రభుత్వం నియమించింది. ఈయన గ్రామాభివృద్ధి శాఖలో "ఆనరరీ ఖాదీ అడ్వయిజర్" గాని చేస్తాడు రాష్ట్రంలో ఖాదీ ఉత్పత్తి కేంద్రాలను సందర్శించి, ప్రభుత్వ ప్రణాళిక సవ్యంగా అమలుపరచబడుతున్నదీ. లేనిదీ పరిశీలిస్తారు ఖాదీనాణ్యం, రకాలు, ఎంపిణీ విధానం తనిఖీచేసి అవసరమైన సూచనలను గ్రామాభివృద్ధిశాఖ డైరెక్టరుకు అందజేస్తారు

తాము తలపెట్టిన ఖాదీ ఇతోధికోత్పత్తి కార్యక్రమంలో అఖిలభారత చరఖా సంఘం పాలొనదలచక పోవడంవల్ల ఒక సలహాదారుని ప్రభుత్వం నియమించవలసి వచ్చిన విషయం పాఠకులకు విదితమే

శ్రీ గాజుల్ల రాఘవయ్యగారు

ఖమ్మంమెట్టు, అక్టోబరు 17—

వరంగల్ జిల్లా రిలీఫ్ కమిటీ తనను విడుదలచేయగా, మరల డిపీ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ టి వి. శ్రీనివాసరావుగారు ఈనెల 8 వ తేదీన అరెస్టు చేసినట్టు "ఆంధ్రప్రభ"లో 10 వ తేదీన ప్రకటించిన వార్త యదార్థం కాదనీ తానెప్పుడూ ఏట్టణ తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శిగా వుంతలేదని శ్రీ గాజుల్ల రాఘవయ్యగారు తెలుపుతున్నారు.

పౌరస్వాతంత్ర్య విధులను అనుసరించి తనను విడుదల చేసినందుకు ఖమ్మం తాలూకా రిలీఫ్ కమిటీకి, ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞత ప్రకటించారు.

రేడియో

(గురువారం, అక్టోబరు 19)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 6-55 ప్రాతఃస్మరణం, 7-0 తెలుగున వార్తలు, 7-10 నెమ్మంగుడి శ్రీనివాసయ్యార్ (రికార్డులు): 7-30 యామర్తి వరలక్ష్మి (గ్రామపాట): 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా

మధ్యాహ్నం 1-0 చిత్రవాణి (రికార్డులు): 1-30 ఆంగ్లమున వార్తలు: 1-40 హిందీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు: 4-0 గానసుధ (రికార్డులు).

సాయంత్రం 5-30 యామర్తి వరలక్ష్మి (గ్రామపాట); 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 గీతమంజరి రికార్డులు): 6-30 "గ్రామస్థుల కార్యక్రమం"; జై హిందని—గేయము, వ్యవసాయ గోష్ఠి, విశేషాలేమిటి? ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; నాటికా గీతావళి; 7-30 వాద్య సంగీతం (రికార్డులు); 7-45 మనవారి వెర్రులు: వెనుకటిరోజుల వెర్రి — ప్రసంగం, కె. వి. వెంకటరావు, 8-0 శిథిలకందాలు—ఊహాచిత్రం రచన; వింజమూరి శివరామారావు; 8-15 మద్రాస్ వలె; 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 గీతమంజరి (రికార్డులు): 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 ఎస్. ఆర్. వెంకటేశన్, 8-0 ఆంగ్లమున వార్తలు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 12-30 ఎన్. రాజం (గ్రామపాట); 1-0 మహిళా మండలి కార్యక్రమం; 1-30 ఆంగ్లమునవార్తలు. 1-40 హిందీలో వార్తలు; 1-50 ఫిలిం సంగీతం (రికార్డులు); 2-10 మద్రాసు "బి" వలె, 4-0 మద్రాసు "బి" వలె 4-30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 270.3 మీటర్లలో 6-30 ఎస్. నారాయణస్వామిపిళ్ళే (నాదస్వరం); 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆంగ్లమున). 6-20 పి. ఎల్. సరస్వతిదేవి (గ్రామపాట): 7-0 క్లారొనెట్: (విలయవిధ్వంసును): 7-45 గీతమంజరి (రికార్డులు); 8-15 రాగం తానం,పల్లవి, ద్వారం వెంకటస్వామినాయుడు (వయొలిన్). ఎస్. వి. ఎస్ నారాయణన్ (మృదంగం). 9-0 ఆంగ్లమున వార్తలు; 9-30 మద్రాసు "బి" వలె 10-0 పాశ్చాత్య సంగీతం (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి.

(బి)

270.3, 41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు: 7-15 డి. కె పట్టమ్మాళ్ (రికార్డులు): 7-31 మద్రాసు "ఎ" వలె.

270.3, 31.28 మీటర్లలో మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 12-30 మద్రాసు "ఎ" వలె. 1-0 గీతమాలిక (రికార్డులు). 1-30 మద్రాసు "ఎ"వలె 1-40 "ఫిలిం సంగీతం" (రికార్డులు): 1-50 తెలుగున వార్తలు; 2-0 ద్వియా (విలయ విధ్వంసును). 2-15 లలితాబాయి షమన్నా (వీణ); 4-0 ఎన్. నరసింహులు; 4-30 మద్రాసు "ఎ" వలె.

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 60.98 మీటర్లలో 5-30 మద్రాసు "ఎ" వలె, 6-20 "సాయం సంగీతం" (రికార్డులు): 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" జైహిందని—గేయము, వ్యవసాయ గోష్ఠి, విశేషాలేమిటి? ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; నాటికా గీతావళి; 7-30 స్వోత్కర్ష; క్రీడాకలాపములు — ప్రసంగం జి రామశాస్త్రి; 7-45 మద్రాసు "ఎ" వలె; 9-30 టి కె రంగనాథన్ (గ్రామపాట); 10-0 సినీమా పాటలు (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411.0 మీటర్లలో: ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 వి. ఆర్. ధనం; 7-45 అరియకుడి రామానుజయ్యంగార్ (రికార్డులు): 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 అల్లూరి వెంకటేశ్వరరావు (మృదంగం). 8-30 వై. ఎల్. సాల్వే (ఖ్యాల్ దేశీ). 8-50 రాజమణి (గీత్): 9-0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12-30 (రికార్డులు); 12-50 మహారాష్ట్రమున వార్తలు. 1-0 ఫ్రీ సంసార్. 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 (రికార్డులు). 1-50 తెలుగున వార్తలు.

సాయంత్రం 5-30 బాలవినోదం—నిర్వహణ అన్నయ్య. అల్లరిచేష్టలు—హాస్యనాటిక. ఆటపులు, బాలగోష్ఠి, 6-0 ఆంగ్లమున వార్తలు. 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 రాజమణి (గీత్ భజన్); 6-30 వై. ఎల్. సాల్వే (ఖ్యాల్, ఖ్యామ్ కల్యాణ్); 6-40 "గ్రామసీమ" గీతావళి టి. రాఘవాచారి; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామసీమ" పి. కుప్పుస్వామి. (ఎమొలిన్). తిల్లాన పద్యావళి టి. రాఘవాచారి విశేషాలు, మార్కెట్ ధరలు, వాతావరణం, 7-45 కన్నడమున వార్తలు, 8-0 ఉర్దూలో వార్తలు, 8-15 షైరకి జబాన్ సే 8 30 వి. ఆర్ ధనం. 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 హిందీలో వార్తలు; 9-45 జి లక్ష్మయ్య (తబ్లా పైగత్ తోరా). 10-0 వై ఎల్. సాల్వే (ఖ్యాల వసంత్); 10-15 ప్రసార సమాప్తి.

శ్రీ టాండన్

న్యూఢిల్లి అక్టోబరు 17—

కాంగ్రెస్ అధ్యక్షుడు బాబూ పురుషోత్తందాస్ టాండన్ నేటి ఉదయం ఇక్కడనుంచి ఆగ్రాకు బయలుదేరి వెళ్లారు. అక్కడి నుంచి లక్నో. అలహాబాదులకు వెళ్లి నవంబరు నాల్గవ తేదీకి తిరిగి రాగలరని తలంచ బడుతున్నది.



చర్మమునందు గాని, గర్భాశయ మార్గమునందు గాని ప్రసవ కాలమందు గాయమేర్పడిన, అది అంటు జాడ్యములను, సూతికా జ్వరమును కల్గించుటకు తెరువబడిన ద్వారమువంటిదని మీ డాక్టరుకు తెలుసును. ప్రసూతి కాలమందు గల్లు అంటు జాడ్యములు తీవ్రమైన, శాశ్వత నష్టమును కల్గజేయును, కొందరిని గొడ్రాళ్లనుగా చేయును అనువిషయము అనేకమంది స్త్రీలకు తెలియనే తెలియదు.

'డెట్టాల్' అను క్రిమి సంహారిణి ఈ క్రిములను నాశనము చేసి మిమ్ములను భయంకర వ్యాధులనుండి రక్షించునని మీ డాక్టరు నమ్మును ప్రసూతి కాలమునందు మీకు రక్షణ నొసగుటకు 'డెట్టాల్' వాడుకొను పద్ధతిని గురించి మీ డాక్టరు సలహా తీసికొనుడు. అతని వృత్తి ఆదర్శములననుసరించి దిన దిన జీవితమున కల్గగల అంటు జాడ్యముల భయమునుండి రక్షించు కొనుటకు 'డెట్టాల్'ను వాడుడు. చర్మమునందెక్కడైనను గాటు లేక గాయమైనచో వెంటనే 'డెట్టాల్' వాడుడు. డాక్టరు చేసినట్లే చేయుడు.



స్త్రీల ఆరోగ్య రక్షణకు:

'DETTOL'

DDI-1 అట్లాంటిస్ (ఈస్ట్) లిమిటెడ్,పోస్టు బాక్సు [illegible]

1950-51 జరుగబోవు విషయములు



ఊరక ఒక పోస్టుకార్డుపై ఒక పువ్వు పేరు, పూర్తివిలాసము వ్రాసి పంపుడు మేము రు 1-4-0 లకు (పోస్టేజీ సహా) మీకు 12 నెలలలో జరుగబోవు వ్యాపారములలో లాభనష్టములు, మార్పులు, ప్రమోషనులు, పుట్టుకలు, పెండ్లిళ్ళు, సౌఖ్యములు తదితర విషయములు, వాని ఎదుర్కొనుటకు మార్గములు పోస్టుద్వారా పంపెదము.

పండిత దేవదత్ శాస్త్రి, రాజ్ జ్యోతిష్ (ఏ పి యం.) కర్తార్పూర్ (ఇ.పి.)

Pt. Dev Dutta Shastri Raj-Jyotishi (A.P.M.), Kartarpur, (E.P.)

మీరు మెక్లీన్‌తో నేడు పళ్లు తోముకున్నారా?

నోటిని పరిమళభరిత మొనర్చి దుర్వాసనను నివారిస్తుంది

అమ్లాలను విరిచివేసి మీ ఇగుళ్లను సంరక్షిస్తుంది

పళ్లమీది మరకలను తొలగించి వాటిని ధవళతర మొనర్చుతుంది

పళ్లను రవళవంతంగాను, ఆకర్షకర్షణీయంగాను చేయడమేకాక, వాటికి విశేషశుభ్రత, సంరక్షణ ఒసగు టూత్‌పేస్టు మీకు కావలసినచో, మెక్లీన్ పెరాక్సైడ్ టూత్‌పేస్టునే వాడండి

అనుకరించ శక్యంకాని ఒక ప్రత్యేక సూత్రం ప్రకారం తయారైన మెక్లీన్స్ నోటిలోని అదనపు ఆమ్లాలను విరిచివేయడం, పంటిపై పాచిని కరిగించడం ద్వారా దంతక్షయాన్ని నివారిస్తుంది. దంతిక్షోభను మరుగు పరిచే మరకలను తొలగిస్తుంది—పళ్ల మొత్తాలపై మెరిపించు మెరుగు పెట్టుతుంది—ఇలా శుభ్రపరచడంతో పాటు నోటి దుర్వాసనను తొలగిస్తుంది.

నేడే మెక్లీన్స్ కొనండి



MTX 170

LOOK! 6 YDS SAREE Rs 3/12 only

నరసమైన ధరల్లో మా వద్ద అందమైన రకాల్లో కంటి కింపైన రంగులలో శిల్కు-నూలు చీరలు లభించును. వి. పి. పి ద్వారా పంపబడును పోస్టేజి ప్యాకింగ్ 0-12-0 మాత్రమే అదనం.
నమ్మకమైన రంగులు
101 నూలు చీర పొడాలేక రంగుది రు 3-12-0
102 నూలు చీర 6 గజాల రంగుది జరీ అంచుగలది రు. 6-8-0
103 నూలు చీర 9 గజాల రంగుది లేక పొడా రు. 9-0-0
104 శిల్కు చీర 6 గజాల పొడా రంగు రు. 7-4-0
105 శిల్కు చీర పూలుప్రింటు చేయబడినది రు. 8-8-0
స్పెషల్
రెండు చీరలు ఒకేదఫా ఆర్డరు ఇస్తే పోష్టు, ప్యాకింగు ఉచితము.
మూడు చీరలు ఒకేదఫా ఆర్డరు ఇస్తే పోష్టు, ప్యాకింగు ఉచితమే కాకుండా ఒక వెండి పిసా ఉచితం
ATTRACTIVE GIFT MART
23/7, Girgaum, BOMBAY-4
ADAPEX

బార్బర్సు బ్రిడ్జి రోడ్డు ఏరియా ఇంప్రూవ్‌మెంట్ స్కీము

1945 సం॥ మదరాసుసిటీ. ఇంప్రూవ్‌మెంటు ట్రస్టుఆక్టు 45 సెక్షన్ మేరకు.

నోటీసు

మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టుబోర్డు వారిచే క్రింద వమూదు వరచియుండు షెడ్యూలు దాలా డివిజన్‌లో కొంతభాగం అభివృద్ధి చేయుటకు ఒక స్కీము తయారుచేసి యుందుమెంట ప్రకటించబడినది.

ఇందులకు సంబంధించిన యావత్తు వివరములు, పీఠయొక్క రుసుములులేక. సెలవుదినాలలో తప్ప, ఆఫీసు 60, గోవింద నారాయణసామి రోడ్డు, త్యాగరాయనగరం, మద్రాసు-17 లో 11 గంటల మొదలు 5 గంటలు వరకు చూచుకొనవచ్చును
(ఏ) స్కీముకు సంబంధించిన చిత్తుప్లానులు
(బీ) స్కీముకు సంబంధించిన మాప్ (ప్లాన్ నెం 1.)
(సి) కొనుటకు నిర్ణయించబడ్డ భూమి వివరం.
(డి) ఆదనపు పన్ను విధించ దగియుండు భూముల స్టేటుమెంటు వివరములు.
(ఈ) పై వానిగింటి ఏ. మొదలు డి వరకుగల విస్తారేజీల నకళ్ళు కోరువారు రు 4-8-0. బోర్డు చేర్మన్ వారికి చెల్లించి పొందవచ్చును. స్కీముకు సంబంధమైన 2. ప్లాను కోరువారు ప్లాను ఒకటికి రు 3/8/0 చెల్లించవలెను.

షెడ్యూలు

ఉత్తరమున పీటర్సురోడ్డు, తూర్పున బార్బర్సు బ్రిడ్జిరోడ్డు, దక్షిణమున లాయిడ్సురోడ్డు, పడమట వెంకటాచలమొదలివీధి ఈ మధ్యగల భూములు తే 21 సెప్టెంబరు 1950 న మద్రాసు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు తాలూకు ట్రస్టీల బోర్డు తరపున యీ ప్రకటన జారీచేయబడినది.

ఏ. రాఘవరెడ్డి.
చేర్మన్.
తే 21-9-50 సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టు.

జర్మెక్స్
చర్మవ్యాధులన్నింటికీ వాడుడు

బహిరంగ వేలం నోటీసు

సుమారు 1,000 (వెయ్యి) దేవదారు చెక్కపెట్టెలు (టీల్ పుడ్ బాక్సెస్) మా మిల్లు ఆవరణ మందు 25-10-1950 (బుధవారం) సాయంకాలం 3 గంటలు లగాయతు బహిరంగంగా లాట్లుగా వేలం వేయబడును వివరములు మాకు వ్రాసి తెలిసికొనవచ్చును.

ది హేమలత టెక్స్టైల్స్ లిమిటెడ్,
పెదకాకాని, గుంటూరుజిల్లా

క్యాలెండర్లు
½ డెమ్మీ పంచాంగం,
1951 సం రం. వి. నూరు 4 0 0
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.

"వివిధ రంగాలలో దేశానికి సేవ చేసిన ప్రముఖుడు"

శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారి షష్టిపూర్తి సందర్భంలో ప్రశంసలు

విజయవాడ, అక్టోబరు 13—

"గ్రంథాలయ పితామహ" "గ్రంథాలయోద్ధారక" "గ్రంథాలయ శాస్త్ర విశారద" శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారి షష్టిపూర్తి మహోత్సవం నిన్న జరిగింది. ఈ సందర్భంలో విశ్వసరస్వతీ పూజ, పండిత, కవి గోష్ఠులు, ఉపన్యాసాలు, విద్యా, వినోద ప్రదర్శనాలు తొమ్మిది రోజులు ఏర్పాటు చేయబడినవి. ఉదయం సరస్వతీ దేవతా కలశస్థాపన, పూజాదికములు జరిగిన తర్వాత దివ్యజ్ఞాన సమాజ భవనంలో మహోత్సవ కార్యక్రమం ప్రారంభమైంది. సాహిత్య విద్యా ప్రవీణ శ్రీ జమ్మలమడక మాధవరామశర్మగారు "సరస్వతీ సామ్రాజ్యం" అనే విషయంపై ఉపన్యసించారు.

సాయంత్రం రామమోహన గ్రంథాలయం హాలులో న్యాయ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శ్రీనివాసాచార్యులుగారి అధ్యక్షతన షష్టిపూర్తి మహోత్సవ సభ జరిగింది. సభా కార్యక్రమానికి పూర్వం శ్రీ వెంకటరమణయ్యగారిని ముఖ్యపుర వీధుల గుండా ఊరేగించారు. శ్రీ ఏదిద కామేశ్వరరావుగారి సంచాలకత్వాన నడుపబడుతున్న బాల భారతి బృందం "తెలుగు దేశమంటే మనదే నోయ్" అనే ఆంధ్ర జాతీయగీతం గానంచేశారు

డాక్టర్ శ్రీనివాసాచారిగారు మాట్లాడుతూ తెలుగువారికి తమ నాగరికత యెడ, చరిత్ర యెడ గల ఔదాసీన్యాన్ని విమర్శించారు. తెలుగు దేశానికి సంబంధించిన ప్రతి విషయాన్ని గూర్చి తెలుసుకోవడానికి వీలుగా ఒక కేంద్రగ్రంథాలయంగాని, మ్యూజియంగాని లేకపోవడం, వాటికై మన నాయకులు కృషి చేయకపోవడం శోచనీయమన్నారు

తెలుగులో ప్రచురణఅయిన గ్రంథాలు అన్నీ రాజమండ్రిలోగాని మద్రాసు, తంజావూరులలోగాని కాక, లండన్ లైబ్రరీలో దొరుకుతాయని అన్నారు బ్రిటిష్‌ప్రభుత్వం హయాంలో అచ్చుఅయిన ప్రతిపుస్తకం స్టేట్ సెక్రటరీకి పంపాలనే నియమం ప్రకారం తెలుగులో అచ్చుఅయిన ప్రతిపుస్తకం కాపీ పంపడం అలవాటయిందని, అందుచేత మన లైబ్రరీలలో ఎక్కడా లభ్యంకాని కాపీలు కూడా అక్కడ దొరుకుతాయని, కాని దేశం దాస్యవిమోచనం పొందడంతో స్టేట్ సెక్రటరీ ఆఫీసు రద్దుఅయి ఆ పుస్తకాలన్నీ కామన్ వెల్తు కార్యాలయంలో పడివున్నాయనీ, అడిగినంతమాత్రానికే ఇవ్వడానికి వారు సిద్ధంగా వున్నారనీ, మన ప్రభుత్వం వాటిని తెప్పించుకొనే ప్రయత్నమే చేయడమేలేదని. ఇటీవల మద్రాస్‌ప్రభుత్వం ఆర్థికశాఖామాత్యులు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారి దృష్టికి తీసుకువచ్చాననికూడా అన్నారు

అమరావతి స్తూపాలు భద్రపరచవలసిందని అడిగితే మద్రాసు ప్రభుత్వం తమకు సంబంధంలేదని, ఎవరికి కావలసివచ్చినా తీసుకువెళ్ళవచ్చునంటే బ్రిటిష్ మ్యూజియంవారు ప్రత్యేకంగా స్టీమర్ ఏర్పాటు చేయించుకొని తీసుకువెళ్ళిన తర్వాత అమరావతి స్తూపాలు ఎత్తుకుపోయారని, వాపోయినందువల్ల ప్రయోజనమేమిటని ప్రశ్నించారు. ఈనాటి తెలుగు నాయకులు సమైక్యంతో మనపుస్తకాలు స్తూపాలు తెచ్చుకొని కేంద్ర స్థానంలో అందరికి అందుబాటులో వుండేటట్లు చేసి అన్నిరంగాలలో చరిత్ర పరిశోధనకు తోడ్పడవలసిందని మంత్రులను నాయకులను కోరారు.

ఆహ్వాన సంఘాధ్యక్షులు డాక్టర్ టి వి యస్. చలపతిరావుగారు మహోత్సవంలో పాల్గొనుటకు వచ్చిన పండితులకు, కవులకు స్వాగతం చెప్పారు, గ్రంథాలయోద్యమంలో శ్రీ అయ్యంకివారు చేసిన సేవలను ప్రశంసించారు.

అనంతరం ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు వివిధ సంస్థలు, నాయకులు పంపిన సందేశాలను చదివారు సందేశాలు మద్రాసు ప్రధాని శ్రీ పూసపాటి కుమారస్వామిరాజాగారు, మంత్రులు శ్రీయుతులు కల్లూరి చంద్రమౌళి, శ్రీ పెరుమాళ్ళస్వామిరెడ్డి యార్‌గార్లవద్దనుంచి శ్రీ పింగళి లక్ష్మీకాంతం, శ్రీ గోటేటిజోగిరాజు, శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి ఆంధ్ర ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి శ్రీ దేవులపల్లి రామానుజరావు శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావు, శ్రీ ప్రయాగ నరసింహశాస్త్రి గార్లు. రాయలసీమ కళాపరిషత్తు, ఆంధ్ర దేశ లైబ్రరీ అసోసియేషన్ వద్దనుంచి వచ్చాయి.

శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారు గ్రంథాలయోద్యమానికి, దానిద్వారా వయోజన విద్యా వ్యాప్తికి చేసిన కృషిని కొనియాడుతూ ఆంధ్రదేశ గ్రంథాలయసంఘం, విజయవాడ మునిసిపాలిటీ, ప్రకృతి పరిషత్, కొండపల్లి బొమ్మల విక్రయ సంఘం, స్థానిక పట్టాభి రామమోహన్, హనుమంతరాయ, బాపూజీ గ్రంథాలయాలు, విజ్ఞాన సమితి, బాల భారతిబృందం మొదలయిన అనేక సంస్థల తరపున సన్మానపత్రాలను చదివారు.

సన్మానాలకు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారు సమాధానం చెబుతూ చెడు చేయడం మానవుని స్వభావానికి విరుద్ధమని. నేను శాస్త్ర పరిశోధనలు అభివృద్ధితోపాటు మంచి చేయటం. సంఘ శ్రేయస్సుకొరకు పాటుపడడం మానవాతీతమైన కార్యాలుగా పరిగణించే స్థితికి వచ్చామని, తానుమాత్రం తన సహజమైన గుణాలకు అనుగుణంగా తనకు అవకాశ మున్నంతవరకు సేవచేస్తూ వచ్చాననీ అన్నారు. కొందరికి సేవచేయకుండా వుండడం స్వభావానికి విరుద్ధమనిపించేటంత అసాధ్యమైనదిగా వుంటుంది. అట్టి వారిని వెవరూ ప్రశంసించనక్కరలేదని అన్నారు, అవిధంగానే తనుకూడా ఏమాత్రమైనా సేవచేసినట్టు దేశం భావించినా అది స్వార్థదృష్టితో అనగా తన సంతృప్తికోసమే చేసినట్లు గుర్తించవలసిందిగా కోరారు ఆయన తనకు దేశసేవానక్తిని శ్రీయుతులు అవటపల్లి నారాయణరావు బోడే నారాయణరావు కోన సీతారామారావు కోపల్లె హనుమంతరావు. ముట్నూరు కృష్ణారావు డాక్టర్ పట్టాభి దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, ఉన్నవ లక్ష్మీనారాయణగార్లు ఏవిధంగా కలిగించారో వివరించి చెప్పారు

గ్రంథాలయోద్యమంలో శ్రీ శంకర వెంకట్రామయ్యగారు తనను రామమోహన లైబ్రరీ కార్యదర్శిగా నియమించడంతో అనక్తి ప్రారంభమైనదన్నారు. సన్మానాలకు ఆయన కృతజ్ఞత చెప్పారు

శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు మాట్లాడుతూ శ్రీ వెంకటరమణయ్యగారు వైజ్ఞానికంగా గ్రంథాలయోద్యమంలోను, ఆధ్యాత్మికంగా దివ్యజ్ఞాన సమాజంలోను, రాజకీయంగా కాంగ్రెసులోను యింకా తదితర పురోభివృద్ధికరమైన రంగాలలోను పాల్గొన్నారన్నారు. తను స్వయంగా పాల్గొనుటే కాక ఎంతోమందికి ప్రోత్సాహం చేసేవారని, తను వ్రాసిన గ్రంథాలయోద్యమ చరిత్ర, భగవద్గీత మొదలయిన వాటికి ఆయన ప్రోత్సాహమే కారణమని అన్నారు

వయోజనులు కండరకు ఒక సంస్కృత పాఠశాలను పెట్ట వలసిందని తగినవనరులు కాను, కల్పించగలనన్నారని చెప్పారు.

శ్రీ జమ్మలమడక మాధవరాయశర్మగారు "ఆంధ్ర సాహితీ షష్టిపూర్తి" అనే విషయంపై గత అరవై సంవత్సరాలలో సాహిత్యంలో కలుగుతున్న పరిణామాలను గురించి చర్చించారు. సాహిత్యదృష్టిలో ప్రాచీన, నవీన ధారలను సమన్వయం చేస్తూ అన్నారు. 1890 ప్రాంతాలలో తెలుగు అధ్యయనం ప్రధానం కాకుండా పోయిందని కాని తరువాత ఇరవై సంవత్సరాలలో తెలుగు భాషాధ్యయనంగూర్చి తీవ్ర సంచలనం కలిగిందని, అన్నారు. తర్వాత 1918 లో జాతీయోద్యమం మరొక మైలురాయి అని చెప్పారు. జాతీయోద్యమ ప్రచార సందర్భంలో లావణీలు, రత్నమాలలు, దరువులు, మొదలయినవి. ప్రతి గ్రామాన పద్యాలు తెలుగులో ఉపన్యాసాలు హెచ్చుఅయి, పద్యాలు హెచ్చుఅయి తెలుగు అధ్యయనానికి ప్రోత్సాహం వచ్చింది జాతీయ ప్రచారం ప్రసారంగూర్చి కవిత్వం పెల్లుబికింది. తర్వాత 1930, 1947 సంవత్సరాలలో దేశంలో రాజకీయంగా కలుగుతున్న మార్పుల కారణంగా తెలుగుభాష ప్రాధాన్యం పొందింది గత సంవత్సరం చివరకు విద్యాబోధనలో తెలుగుకు ప్రధాన స్థానం లభించింది. అయితే భాషాప్రవేశంకంటే వైజ్ఞానిక ప్రబోధం ప్రధానమైంది. ఈ సంవత్సరంలో హిందీకూడా ప్రధాన స్థానం పొందింది, సంగ్రహంగా గత 60 సంవత్సరాలలో తెలుగు సాహిత్యపరిణామం చెందింది. ఈ పరిణామంలో గ్రంథాలయోద్యమం ప్రముఖపాత్రను నిర్వహించింది. శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్య ఈ గ్రంథాలయాలు దేవాలయాల స్థానమును ఆక్రమిస్తాయోమోననే భయమును వెలిబుచ్చేవారు. గ్రంథాలయోద్యమం అంటే సామూహిక వైజ్ఞానిక వుద్యమం ఇంకా ఇందులో కృషిచేయవలసి వున్నది; నేను కృషి మొందగించింది' అన్నారు.

దేశంలో నేడు 176 పరిషత్తు లున్నాయని పరిషదుద్యమాలుగూర్చి ప్రస్తావిస్తూ అన్నారు. తెలంగాణాలో సాహితీ సమితి చేస్తున్న కృషిని శ్లాఘిస్తూ రచనల ప్రోత్సహించడానికి, ప్రకటించడానికి, ప్రచారం చేయడానికి ఏకవిధమయిన కేంద్ర సంస్థలు లేవని. ఏ విశ్వనాథ; ఏ రాయప్రోలు, తుమ్మల, ఏటుకూరు వంటివారినో మినహాయిస్తే ఉదాత్తమయిన రచనలు సన్నగిల్లి పోవడానికి కారణాలలో యిదొకటి అన్నారు ఇంతేకాక భారతి తీర్థా విశ్వవిద్యాలయం తరపున శ్రీ బుర్రా శేషగిరిరావుగారి విమర్శన వ్యాసాలు, మానవల్లి రామకృష్ణకవిగారి రచనలు యింకా ఎంతో సుపిదాన సంపత్తి బయటకు రావడానికి అవకాశం లేకపోవడానికి కారణం కూడా ఏక కేంద్ర సంస్థలు లేకపోవడమేనన్నారు నేడు అన్ని రంగాలలో వలెనే యిందులో కూడా దళారుల హెచ్చుఅయినా, దళారుల ప్రాముఖ్యం పోవాలని చెప్పారు అభ్యుదయ పరిషత్తు యాజమాన్యాన పెదపూడిలో జరిగిన సేవని తగరతులో వాఙ్మయ పరిణామ విశేషాలు ప్రశంసనీయంగా ప్రబోధించబడినాయన్నారు. రాష్ట్రేతర రాంధ్రులలో కూడా ప్రముఖ రచయితలున్నారని వారి గూర్చి మనం తెల్సుకోకపోవడం చాలా విచారకరమని అన్నారు వారికి తెలుగు భాషాభిమానం కలుగచేయవలసిన బాధ్యత కూడా మనపట్లోగలదన్నారు తెలుగు భాషను సజీవంగాచేసి సాహిత్యాన్ని విస్తృతి పరచాలంటే నేడు దేశంలోగల వివిధ మార్గాలను అనుసరించు వారినందరిని సమన్వయపరచి, ఒక కొలికికి తీసుకురావడానికి కృషి చేయవలసిందని విజ్ఞాపన చేశారు.

తర్వాత శ్రీ వేదాంత కవిగారు "పాండురంగ సావురాలు" అనే కావ్యాన్ని శ్రీ వెంకటరమణయ్యగారికి అంకితం చేశారు. శ్రీ వేదాంత కవిగారికి, మాధవరాయశర్మగారికి నూతన వస్త్రాలు బహూకరించారు. ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణంగారు తాను రచించిన "తెలుగుగ్రంథ వర్గీకరణ పద్ధతి" అనే గ్రంథాన్ని గ్రంథాలయోద్యమంలో వెంకటరమణయ్యగారి సేవలకు కానుకగా అంకితం యిచ్చామన్నారు.

ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారి వందన వాచకంతో సభ ముగిసింది

తిరుపతి, అక్టోబర్ 14 —

తిరుపతి పురపాలక సంఘ అత్యవసర సమావేశం నేటి సాయంత్రం చైర్మన్ శ్రీ వి యస్ రామస్వామిగారి అధ్యక్షతను జరిగింది అందులో ఈనెల 20వ తేదీ తిరుమలకు రానున్న శ్రీ చక్రవర్తుల రాజగోపాలాచార్యులవారికి పురపాలక సంఘం తరపున సన్మాన పత్రం సమర్పించడానికి తీర్మానించారు

బియ్యం పంపకంలో "పూల్" పద్ధతి

అసెంబ్లీలో ఆహార శాఖామంత్రి వివరణ

మద్రాసు అక్టోబర్ 16—

బియ్యం పంపకంలో కొన్ని ఆంధ్ర జిల్లాలలో అనుసరించబడుతున్న "పూల్" పద్ధతి ఎలా పని చేస్తున్నదీ నేడు అసెంబ్లీలో శ్రీ వి యస్ మూర్తిగారి ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఆహార శాఖ మంత్రి మిస్టర్ రోచ్ విక్టోరియా వివరించారు.

స్పీకర్ శ్రీ జె. శివషణ్ముగంపిళ్ళై అధ్యక్షస్థానం అలంకరించారు.

"బియ్యం "పూల్"చేసి పంచేవిధానం 1949 అక్టోబర్‌లో విజయవాడలో అనధికారపూర్వకంగా అమలులోకి వచ్చింది దర్మిలా 1950 మార్చిలో రెవిన్యూబోర్డు సివిల్ సప్లయిశాఖ దీనిని ఆమోదించింది. ఈ విధానంవల్ల మిల్లర్లకు, డీలర వర్తకులకు నేరుగా సంబంధం తెగిపోయి అంతకు ముందు వీరిద్దరూ అనుసరించిన వక్రచర్యలు నిలిచిపోయాయి. దీనివల్ల వినియోగదారు లందరికీ ఒకే సరసమైన ధరకు బియ్యం సప్లయి చేయడానికి వీలుకలిగింది. మంచి బియ్యం దొరకడానికి, ధరతగ్గడానికి కూడా ఈ విధానం ఉపకరిస్తున్నది. ఈ విధానం అమలులో వున్నచోట్ల ధాన్య సేకరణకు కూడా ప్రజల సహకారం లభించడానికి వీలుపడింది.

"ఇప్పటికి తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి కాకినాడ పట్టణాలలోను, పశ్చిమ గోదావరిలోని ఏలూరు, భీమవరం పట్టణాలలోను, కృష్ణా జిల్లాలో విజయవాడ, బందరు, గుడివాడలలోను ఈ పూల్ పద్ధతి అమలు జరుగుతున్నది. గుంటూరు జిల్లాలో కూడా ఈ విధానం అమలు జరపడానికి ఇటీవలనే ప్రభుత్వం అనుమతించింది ఇతర మిగులు జిల్లాలవారు కూడా కోరితే పూల్ పద్ధతిని బియ్యం పంపకం జరిపే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తుంది" అని మంత్రిగారు చెప్పారు.

గ్రామాలలో రేషన్‌షాపుల తనిఖీ

గ్రామాలలో రేషన్ షాపులను తనిఖీ చేయడానికి ప్రభుత్వం కమిటీలను ఏర్పాటు చేయలేదని మరొక ప్రశ్నకు సమాధానంగా మంత్రిగారు చెప్పారు. కాని ఇన్‌ఫార్మల్ రేషనింగ్ అమలులో వున్నప్రాంతాలలో రేషన్‌షాపులపై అజమాయిషీకి ఇద్దరు, ముగ్గురు స్థానికప్రముఖులను నియమించవలసిందిగా కలెక్టర్లకు ఆదేశించబడిందనీ. నిస్వార్థంగా ప్రజలశ్రేయస్సుకై పనిచేసేవారినే నియమించాలనికూడా గట్టిగా ఆదేశించబడిందనీ, ఆయా రేషన్‌షాపులు పంపకంలోచేసే అక్రమాలను వీరు అధికారులకు తెలియచేయాలనీ తెలిపారు.

తర్వాత శ్రీ నాగప్పగారిప్రశ్నకు జవాబుచెబుతూ మంత్రిగారు 1950 జులై 2 వ తేదీనుంచి రేషన్ కార్డులు ఉన్నవారికి యిస్తున్న ఆహార పదార్థాల వివరాలను తెలియజేశారు. దీనిపై అనుబంధ ప్రశ్నలు వేయడానికి రేపు అవకాశం యివ్వబడుతుంది,

వరదపీడిత ప్రాంతాలలోని ప్రజలకు తక్షణం సహాయం చేసేందుకై కపూర్తలా డిప్యూటీ కమీషనర్‌కు ఒక లక్ష రూపాయలను పాటియాలా తూర్పుపంజాబు సంస్థానాల యూనియన్ ప్రభుత్వం యిచ్చింది.

(2 వ పేజీ తరువాయి)

అవలి ప్రాంతాలకుకూడా వర్తింపచేయడానికి అవకాశం లేదన్నారు. సవర్ణులమీద హరిజనసభ్యులు తీవ్రంగా ప్రచారం చేయడానికి ఎంత త్వరగా స్వస్తిచెబితే అంతమంచిదని హెచ్చరిక చేశారు సవర్ణులు, హరిజనులు కలిసిమెలిసి సౌహార్దంతో వ్యవహరించాలని విజ్ఞప్తిచేశారు.

తరువాత మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు మాట్లాడుతూ చెప్పిన విషయాలివి :—

వివిధ జిల్లాలను గురించి అసెంబ్లీ సభ్యులు ఉపన్యసించడానికి ముందు తమ నియోజకవర్గంలోనివారితో సంప్రతింపులు జరపడం మంచిది.

ఆర్థిక విషయాలలో తగు విషయులను సంప్రతించి, రాజ్యాంగసూత్రాలప్రకారం ప్రభుత్వం వ్యవహరిస్తున్నది.

ప్రధానమైన ప్రణాళికలు విరమించేయ వీల్లేదని ఖర్చు తగ్గించకుండా ప్రభుత్వవ్యయం తగ్గించడానికి ప్రయత్నిస్తున్నాం దాదాపు మూడుకోట్ల రూపాయలు ఆదాచేయడానికి ఏర్పాటు జరిగినవి

పోలీసులను విమర్శించేటప్పుడు సభ్యులు కొంత సౌహార్దాన్ని కనపరచాలి. అల్లరులను అణచివేయడానికి వారు పడుతున్న కష్టాలను గమనించాలి హైదరాబాద్ పరిహద్దులలో పోలీసుల కృషి నాకు సంతోషాన్ని కలిగించింది. అక్కడ ప్రజలకు భద్రత కలిగించారు. కృష్ణాజిల్లాలోకూడా పరిస్థితులు చక్కబడినవి గత మూడు నెలలలోనూ ఒక్క సంఘటనకూడా సంభవించలేదు

హరిజనులను పోలీసులు హింసిస్తున్నారనే ఆరోపణలను నేను నమ్మలేను. అనవసరంగా ఆరోపణలు చేస్తే, పోలీసులలో నైతికబలం కాపాడటం చాలా కష్టం కాగలదు

ప్రభుత్వం తొందరపడి ఏవిధమైన ఖర్చు చేయడంలేదు.

లక్షరూపాయలకు మించిన స్కీములకు జిల్లా బోర్డులు, పురపాలకసంఘాలకు గ్రాంటులు యివ్వటం విషయంలో ఆ స్కీములను ఇంజనీరింగ్ శాఖ పరిశీలించిన తరువాతకాని ఉత్తరువులు జారీచేయడంలేదు

శ్రీకాకుళం జిల్లా కార్యాలయ స్థానంలో ఆఫీసర్లకు గృహవసతి ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుంది.

బుడమేరు ప్రాజెక్టు

బుడమేరు స్కీము విషయంలో ప్రభుత్వం కృషి చేస్తున్నది విజయవాడ ఇంజనీరు చీఫ్ ఇంజనీరుకు కొన్ని ప్రతిపాదనలు పంపించారు ప్రభుత్వానికి రిపోర్టు వచ్చిన వెంటనే, కృష్ణా జిల్లాకు బుడమేరు బెడదలేకుండా చేయడానికి ప్రయత్నిస్తుంది

తరువాత బిల్లును సభవారు ఆమోదించారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

మద్రాసు, అక్టోబర్ 17—

[నిన్న, నేడు మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో పెక్కు విషయాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు చెప్పిన సమాధానాలను క్రింద సంగ్రహంగా ప్రకటిస్తున్నాము. —ఎడిటర్]

కృష్ణ - పెన్నా ప్రాజెక్టు

శ్రీ గోపాలరెడ్డిగారు:- రాష్ట్రప్రభుత్వం తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలను రాష్ట్రం ఆర్థిక స్తోమతను తెల్పవలసిందిగా ఇండియా ప్లానింగ్ కమిషన్ కోరింది అభివృద్ధి కార్యక్రమాల జాబితాను పంపివేశాము. వాటిలో కృష్ణ-పెన్నా ప్రాజెక్టు కూడా పేర్కొనబడింది. మేము పేర్కొన్న ప్రాజెక్టులకు వరసక్రమం నిర్ణయించలేదు కృష్ణ-పెన్నా ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పెక్కు విషయాలపై హైదరాబాద్ ప్రభుత్వంతో ఇంకా రాయబారాలు ప్రారంభించలేదు. ఉభయ ప్రభుత్వాల చీఫ్ ఇంజనీర్లకు ప్రాథమిక చర్చలుమాత్రం ప్రారంభమైనవి. హైదరాబాద్‌లో ప్రాజెక్టుకు సంబంధించగల ప్రాంతాలు సర్వే చేయబడుతున్నవి. ఒడంబడిక వ్రాయడం నిమిత్తం ఉభయ ప్రభుత్వాల ఉన్నతాధికారులకు త్వరలోనే సంభాషణలు ప్రారంభం కాగలవు

మారుమూల గ్రామాలలో వైద్యసహాయం

డాక్టర్ రాజన్:- పెక్కు మారుమూల గ్రామాలలో వైద్యసదుపాయం చాలినంతగా లేదు ఇందుకు కారణం డాక్టర్లు ధనము అవసరమైనంతగా లేకపోవడమే కర్ణ, కంఠ, నాసిక, నేత్ర వైద్యాలకు కేంద్రాలు నెలకొల్పడం సాధ్యంకాని మాట. కొన్ని జిల్లాలలో నేత్ర వైద్యశాలలను ఏర్పాటు చేసేవిషయమై ప్రభుత్వం ఆలోచిస్తున్నది

తీపికల్లుగీతకు యిచ్చిన లైసెన్సులు దుర్వినియోగం

మద్యనిషేధ శాఖామంత్రి: "రాయల సీమలోను, మద్రాసు నగరం చెంగల్పట్టు జిల్లాలలో కొన్నిచోట్ల తీపికల్లు గీతకు యివ్వబడిన లైసెన్సులు దుర్వినియోగం చేయబడినట్లు రిపోర్టులు వచ్చాయి ఈ సందర్భంలో ముఖ్యంగా ఆంధ్ర జిల్లాలనుంచి చాలా పిర్యాదులు వచ్చాయి. వీటిని పరిశీలించి అవసరమయితే రాయల సీమలో వలెనే ఆ లైసెన్సులు రద్దుచేయబడగలవు తీపికల్లుగీతకు లైసెన్సులు వున్నచోట మద్యనిషేధం విఫలమైనదనడం సరికాదు. చాలాచోట్ల ఈ విధానం సంతృప్తికరంగా పని చేస్తున్నది."

కర్నూలుజిల్లాలో కమ్యూనిస్టు బెడద

న్యాయశాఖామంత్రి: "కర్నూలుజిల్లాలో మూడు మాసాలక్రితం కమ్యూనిస్టులు ఒక దాడిచేశారు. దర్మిలా ఆ జిల్లాలో కమ్యూనిస్టు దాడులు ఏమీ జరగలేదు, గత జూలై 1 వ తేదీరాత్రి పుల్లలచెర్వు పోలీసు స్టేషన్‌మీద 60 నుంచి 80 మంది వరకు హైదరాబాదు కమ్యూనిస్టులు దాడిచేశారు. అరాజక చర్యల నిర్మూలానికి ప్రభుత్వం సాధ్యమైన చర్యలన్నీ తీసుకుంటున్నది. తమ భద్రతకోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఈ ప్రాంతాల ప్రజలకు సంతృప్తికరంగానే వున్నాయి. ప్రజాశ్రేయస్సుదృష్ట్యా పుల్లలచెర్వు దాడి వివరాలుగాని, దానిపై ప్రభుత్వం తీసుకున్న చర్యల వివరాలుగాని వెల్లడించడం మంచిదికాదు

ప్రభుత్వంచే ఖాదీకొనుగోలు

విద్యాశాఖామంత్రి: "1949-50 సంవత్సరంలో రు 1,89,000 ల విలువగల 1,22,700 గజాల గుడ్డను ప్రభుత్వం ఖరీదు చేసింది. దీనిలో జైళ్లు, పోలీసు, వైద్యం వంటి శాఖల ప్రధానాధికారులు ఖరీదు చేసిన గుడ్డచేరలేదు. ఈ మొత్తంలో రు 1,71,500 ల విలువగల 1,00,700 గజాల ఖాదీగుడ్డను ప్రభుత్వం కొన్నది. కొనే దానిలో సాధ్యమైనంత ఎక్కువ ఖద్దరే కొనడానికి ప్రయత్నిస్తున్నాము. కాని, ప్రభుత్వం అవసరాలనిమిత్తం ముందుగా రాష్ట్రంలోని జైళ్లలో తయారయ్యే బట్ట ఖరీదుచేయడం సమంజసమని భావిస్తున్నాము.

ఈ ఓడనాయకుడు తన ఆహారము డాల్డాతో వండబడాలని పట్టుపట్టుచున్నాడు

— ఆతని ప్రతిదినపు శక్తిని తిరిగితెచ్చుకొనుటకు సహాయపడుటకు!
సరియైన ఆహారములో మీకు కావలసిన క్రొవ్వు పదార్థమును ఇచ్చును
HVM. 117 172 TL

జబ్కో ఫౌంటింకుతో మీకలమును నింపండి

ఉత్తమ తరగతి కాగితములపై సిరా కలముకు కలుపుతప్పని గుణము గల జబ్కో ఫౌంటింక్ వాడితే మీ కలం చిరకాలం పనిచేస్తుంది
పొదుపుకు పెద్ద మొత్తాలుగా కొనండి.
నెం 1 గాలను సైజు బుడ్డి రూ 5-4-0 (ఔన్సు 1కి రూ 0-1-3)
నెం 24 ఔ సైజు బుడ్డి రూ 1-12-0 (ఔన్సు 1కి రూ 0-1-6)
2 ఔన్సుల సైజులోకాని దొరుకును ఒక బుడ్డి 1కి రూ 0-7-0 (ఔన్సు 1కి రూ 0-3-6)

తయారుచేయువారు
జయ భారతం కంపెనీ
21, ..., మద్రాసు – 1
SISTAS J 842

రహదారి నియమములు.
భద్రముగా స్వారీ చేయుటకే

మలుపులో ఎన్నడూ ముందుకు దాటకుము.
మలుపులో ముందుకు దాటుట అపాయకరము, ఎందుకంటే ఎదురుగా వచ్చే యితర బండ్లను మీరు గమనించలేరు. అవిధంగా చేస్తే యితరుల ప్రాణాలకేకాక మీ ప్రాణానికి కూడా అపాయం కలుగవచ్చును.
రహదారి నియమములు సూపర్ ఇండియా టైర్లతోపాటే భద్రముగా స్వారీ చేయుటకే ఉన్నవి.

ఎరుపు రింగును గమనించుడు
సూపర్ ఇండియా
టైర్లలో సర్వోత్తమమైనవి.

నవంబరు మొదటివారంలో కొత్త కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

న్యూఢిల్లీ అక్టోబరు 16—

కొత్త కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రథమ సమావేశం నవంబరు మొదటి వారంలో న్యూఢిల్లీలో ఏర్పాటుచేయబడగలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తమదాస్ టాండన్ నేడు పత్రికా విలేకరులకు చెప్పారు

ఇతర విషయాలతోపాటు కాంగ్రెస్ నియమావళిని సవరించడాన్ని గురించికూడా వారు ఆ సమావేశంలో పరిశీలించగలరని తెలుస్తున్నది

వర్కింగ్ కమిటీ సభ్యులతోపాటు మరికొందరు నాయకులనుకూడా ఈ సమావేశానికి ఆహ్వానించడం జరుగుతుందని ఆయన సూచించారు

మిస్టర్ రఫీ అహ్మద్ కిద్వాయ్ అన్ని వర్కింగ్ కమిటీ సమావేశాలకు ఆహ్వానింపబడగలడని మీరేమైనా వాగ్దానం చేశారా? లేక ఏదైనా సమాధానం కుదిరిందా అనే ప్రశ్నకు ఆయన ఇలా సమాధానం చెప్పారు —

'నేను ఎలాంటి వాగ్దానం చేయలేదు మిస్టర్ కిద్వాయ్‌తో సమాధానానికి రాలేదు ఒక్క విషయం మాత్రం సుస్పష్టం అప్పుడప్పుడు కొందరు వ్యక్తులను మా సమావేశాలకు ఆహ్వానించడం జరుగుతుంది ఇది పూర్వ సంప్రదాయంకూడా

కొత్త కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నిర్మాణాన్ని గురించి ప్రస్తావిస్తూ రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షులు కాంగ్రెస్ సంస్థలోని ఈ తరంవారికి ప్రతినిధులు కనక వారి రాష్ట్రాలలోని వివిధ వర్గాలకు ఇతరులకంటె వీరే హెచ్చు ప్రాతినిధ్యం వహించగలరు కనక వీరిలో సాధ్యమైనంత ఎక్కువ మందిని కమిటీలో చేర్చడానికి ప్రయత్నం జరిగిందన్నారు

విన్ననే పేర్లు ప్రకటింపబడిన కొత్తవర్కింగ్ కమిటీలో ఆరుగురు మంత్రులు ఎనిమిదిరాష్ట్రాల (తమిళనాడు, ఆంధ్ర, బొంబాయి, పంజాబు పశ్చిమబెంగాల్, అస్సాం, బీహారు, మహారాష్ట్ర మహాకోసల) కాంగ్రెస్ అధ్యక్షులు వున్నారు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీకి గత ఏడాది అధ్యక్షులుగావున్న ఆచార్య ఎన్ జి రంగాను రాజస్థాన్ కాంగ్రెస్ విషయంలో దాని అధ్యక్షుడు శ్రీ జయనారాయణ వ్యాస్‌తో సంప్రతించిన మీదట శ్రీ గోకుల్‌లాల్ అసవాను వర్కింగ్ కమిటీలో సభ్యునిగా నియమించడం జరిగిందని కూడా శ్రీ టాండన్ వివరించారు

నాసిక్ కాంగ్రెస్ తీర్మానాలను, అతిక్రమించి వ్యవహరించినవారు, కాంగ్రెస్‌ను అతిక్రమించినవారుగా పరిగణింపబడి, చిక్కులపాలు కాగలరని పండిట్ నెహ్రూ పత్రికా విలేకరుల సమావేశంలో చెప్పిన విషయాలను శ్రీ టాండన్ దృష్టికి ఒక విలేకరి తీసుకొనిరాగా ఇలా అన్నారు:—

"కాంగ్రెసు కొన్ని తీర్మానాలు చేసినప్పుడు అవి అమలుపరచబడగలవని నేను ఆశిస్తున్నాను అదీకాక కాంగ్రెస్ కొన్ని తీర్మానాలను మాత్రమే చేస్తింది ప్రభుత్వంకూడా చాలా చేయవలసివుంది ఆ తీర్మానాలను అమలుపరచవలసింది కాంగ్రెస్ సంస్థ మాత్రమేకాదు ఆ తీర్మానాల ప్రధానోద్దేశ్యానికి అనుగుణంగా ప్రభుత్వంకూడా వ్యవహరించవలసివుంటుంది

"ఇప్పటికైనా చీలికలన్నీ సమసిపోయినట్లు కలుస్తున్నారా?" అని ప్రశ్నించగా శ్రీ టాండన్ నవ్వుతూ "అసలు చీలికలు వచ్చినవని నేను అనుకొనలేదుగా" అన్నారు

అవినీతి నిర్మూలననుగురించి ప్రస్తావిస్తూ "దీనికి తగిన చర్యలు తీసుకొనవలసిన అధికారం ప్రభుత్వంలో వున్నవారి కాని తన చేతులలో ఏమీ లేదన్నారు ప్రతిచోట ప్రభుత్వాలు కాంగ్రెస్ ఎతంటుగా వుంటున్నవి, నాకు సంబంధించినంతవరకు కాంగ్రెస్ సంస్థను పునీతంచేయడానికి ప్రయత్నిస్తాను" అన్నారు

ప్రత్యేక "గ్రూపులు"

ఆచార్య కృపలానీ ప్రభృతులు కాంగ్రెస్‌లోనే "గ్రూపు"ల ఏర్పాటుకు కృషిచేస్తున్నట్లు పత్రికల వార్తలను గురించి ప్రశ్నించగా తాను కూడా ఆ వార్తలను చదివానని వాటిని విరోధించలేకపోయానని అంటూ 'ఒకవేళ వారు కనక కాంగ్రెస్ సంస్థ తలకిందులు అయ్యే రీతిగా వ్యవహరించినా కాంగ్రెస్‌కు వ్యతిరేకమైన చర్యలకు పూనుకున్నా వారు ఏమిటి చేస్తున్నదీ నేను పరిశీలించడం సహజం అన్నారు

ఎన్నికల కార్యక్రమ ఏర్పాట్లను గురించి తనకు కొన్ని అభిప్రాయాలు కలవని అయితే ప్రస్తుతానికి ఆ విషయాన్ని చెప్పదలచలేదన్నారు

కాంగ్రెస్ సంసను పునీతం చేయడం తన ప్రథమ కర్తవ్యమని నాసిక్ కాంగ్రెస్ తీర్మానాలు అటూ కాంగ్రెస్ ఇటూ ప్రభుత్వం అమలుజరిపేటట్లు చూడవలెనని కూడా శ్రీ టాండన్ ఈ సందర్భంలో నొక్కి వక్కాణించారు

మారిషస్ దీవులలో భారతీయ నాట్యప్రదర్శనం

పోర్ట్‌లూయి అక్టోబర్ 16—

గడచిన 20 సంవత్సరాలలో తొలిసారిగా ఇక్కడికి నేడొక భారతీయ నాట్యమండలి వచ్చింది ఈ మండలికి చెందిన 20 మంది కళా విదులు ఈనెల 21వ తేదీన మునిసిపల్ థియేటర్‌లో తొలి ప్రదర్శనం కావిస్తారు

నాట్యమండలివారు నాలుగునెలలపాటు ఈ మారిషస్ దీవులలో వుంటారు

మునిసిపాలిటీ మున్నగు స్థానిక సంస్థలు ఈ నాట్యమండలికి 20,000 రూపాయలు విరాళమిచ్చాయి

హోనొలులుకు ట్రూమన్ ఆగమనం

శాన్‌ఫ్రాన్సిస్కో, అక్టోబర్ 16—

జనరల్ మెకార్థర్‌తో వేక్‌దీవిలో చర్చలు జరిపిన ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు విమానంలో హోనోలులు చేరారు

రేపు యిక్కడ చెయ్యగల ఉపన్యాసాన్ని ఈ రాత్రి తయారు చేసుకున్నారు

కొరియా భావిగురించి, ఇతర రంగాలలో చర్యలను గురించి అమెరికన్ విధానాన్ని ట్రూమన్ తన ఉపన్యాసంలో పేర్కొనగలరని ఇక్కడ భావించబడుతున్నది

గడచిన ఆదివారం పాట్నా విమానాశ్రయానికి మైలు దూరంలో జరిగిన విమానప్రమాదం సందర్భంగా కొందరిపై పాట్నాపోలీసులు కేసు పెట్టినట్లు తెలుస్తున్నది ఈ ప్రమాదంలో ఒకరు మరణించారు

"గ్రామస్థులకు గ్రామాలలోనే విద్య" – ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ సూచన

ఆనంద్, అక్టోబర్ 16—

ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడు ఇక్కడికి ఐదుమైళ్ళ దూరంలోవున్న వల్లభ విద్యానగర్‌లోగల గ్రామ విశ్వవిద్యాలయాన్ని దర్శించారు అక్కడ భికాభాయ్ జీవాభాయ్ కామర్సు కాలేజీకి శంకుస్థాపన చేశారు

600 ఎకరాల విస్తీర్ణంగల విశ్వవిద్యాలయ ఆవరణ అంతా చక్కగా అలంకరించబడింది. అక్కడగల అన్ని కాలేజీలను ప్రెసిడెంట్ దర్శించారు.

ఈ గ్రామ విశ్వవిద్యాలయాన్ని నిర్వహిస్తున్న చారొటార్ విద్యామండలి అధ్యక్షుడు శ్రీ బి. డి. పటేల్ ప్రెసిడెంటుకు దీనినిగురించి వివరిస్తూ, ఈ గ్రామవిశ్వవిద్యాలయవిధానం నాలుగుసంవత్సరాల క్రితం గాంధీజీ సర్దార్ పటేల్ ఆశీర్వాదాన్ని పొందిందని గ్రామీణ ప్రజల శ్రేయస్సుకోసం ప్రకృతి శాస్త్ర సాంకేతిక విజ్ఞానాన్ని సమీకరించి వినియోగించడమే ఈ విశ్వవిద్యాలయ విధానానికి ఆదర్శమని వెల్లడించారు

ఈ గ్రామ విశ్వవిద్యాలయాన్ని నిర్మించడంలో ఇంతవరకు సుమారు 70 లక్షల రూపాయలు వ్యయమైనాయి ఇప్పుడు అందులో ఒక ఆర్ట్సు-సైన్సు కాలేజీ ఒక ఇంజనీరింగు కాలేజీ ఒక పారిశ్రామిక కర్మాగారం ఒక సిమెంటు పెంకుల ప్యాక్టరీ ఒక రంపపుమిల్లు గలవు అన్నిరకాల సిమెంటు వసులకు ఒక ఫ్యాక్టరీ, హాస్పిటల్తో సహా ఒక మెడికల్ కాలేజీ, స్థాపించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి

ఇప్పుడు ఈ కాలేజీలలో చదువుతున్న విద్యార్థుల సంఖ్య 1500 అందులో 1200 మంది అక్కడేవుండి విద్యాభ్యాసం చేసేవారు

ఈ సంస్థల నన్నిటినీ మండలి మూడేళ్లలో స్థాపించిందని చెపుతూ, ఇకముందు కార్యక్రమంలో ప్రభుత్వం తోడ్పడాలని ఆయనకోరారు.

ఈ గ్రామ విశ్వవిద్యాలయాన్ని ఆశీర్వదిస్తూ, ఇది గుజరాత్‌లోని విద్యారంగంలో విప్లవకరమైన మార్పులను తేగలదని ప్రెసిడెంటు ప్రసాద్ అన్నారు

ఇప్పటివరకు మనదేశంలో విద్యావిధానం ఒక ప్రత్యేక విద్యాధికుల వర్గాన్ని సృష్టించిందని, వారు గ్రామాలను విడిచి పెట్టి పట్టణాలలో ఉద్యోగాలలో కుదురుకొంటున్నారని, పూర్వం సత్యాగ్రహ సమరంలో దూరమవలసిందిగా గాంధీజీ పిలిచినప్పుడు వీరెవరూ తమ స్థానాలను వదులుకోలేరావడానికి ఇష్టపడలేదని ఆయన విశదీకరించారు అటువంటి పరిస్థితి ఇకసాగరాదన్నారు.

"గ్రామ యువకులను గ్రామాలలోనే, గ్రామస్థులకోసమే విద్యావంతులను చెయ్యాలి అట్టి పనిని గ్రామ విశ్వవిద్యాలయాలే చెయ్యగలవు ఏ ఆదర్శంతో ఈ గ్రామవిశ్వవిద్యాలయం యువకులకు విద్యగరపుతున్నదో, ఆయాదర్శాన్ని వారు విలువకొంటూ జీవించినట్లయితే మన గ్రామాలు సులభంగా స్వయంసమృద్ధం కాగలవు విద్యకోసం లక్షలకొలది గ్రామాలనుంచి కోట్లకొలది గ్రామస్థులను మనం పట్టణాలకు చేరవేయలేం గ్రామస్థులకు గ్రామాలలోనే విద్యగరపాలి ఎవరికి కావలసిన శిక్షణను వారికి గ్రామాలలోనే ఇవ్వాలి అప్పుడే మన గ్రామస్థులు నిజంగా విద్యావంతులవుతారు అదే నేడు మన విద్యావిధానంలో రావలసిన మార్పు' అని ఆయన ఉద్బోధించారు

కుశల ప్రశ్నలు

ఆనంద్‌కువెళ్లుతూ మార్గంలో వసద్ స్టేషన్‌లో కొంచెంసేపు రైలుదిగి అక్కడ చేరిన వేలకొలది ప్రజలతో ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రసంగించారు

పైరు బాగున్నాయా? పిటి పదుపాయాలు కలవు గదా?" మొదలైన కుశల ప్రశ్నలతో ఆ గ్రామ ప్రజలను ఆయన అలరించారు

పశుపోషణ–వ్యవసాయం

ఆనంద్‌లోని వ్యవసాయ కళాశాలకు సంబంధించి నిర్మించబడుతున్న ముంగన్‌లాల్ గోయెంకా పశువైద్య కళాశాలకు శంకుస్థాపన చేస్తూ, పశుపోషణ–వ్యవసాయ పద్ధతులలో నూతన విషయాలను ప్రవేశపెట్టాలని, ప్రాత క్రొత్తల కలయికను ప్రజలకు నేర్పాలని, నేడు ప్రెసిడెంట్ ప్రసాద్ అన్నారు.

ఆధునిక, ప్రాచీన విధానాలలో పరిశోధనలు చేసి, మనం వాటి ఫలితాలను ప్రజలకు అందచేయాలని, మంచి విధానాలను అమలుపరిచి రైతులు గ్రామాలను స్వయంసమృద్ధం చేయగలుగుతారని ఆయన వక్కాణించారు

ఈ ఆనంద్ వ్యవసాయ కళాశాల స్థాపకులలో ఇండియా ఆహారమంత్రి శ్రీ మున్షీ ఒకరు. అందు సర్దార్ పటేల్‌కూడ వున్నారు అక్కడ వ్యవసాయ శాస్త్రం ఆహార పోషక శక్తి, పశుపోషణ పాలడిప్పర్తి మొదలయిన అనేక విషయాలలో పరిశోధనలు జరుగుతున్నాయి.

ఈ కళాశాలకు 2,200 ఎకరాల భూమి వీట్ల 800 ఎకరాల ఆనంద్ క్షేత్రం 80 ఎకరాల బారడి క్షేత్రం అనుసంధించబడి వున్నాయి

ఇక్కడి వ్యవసాయ కళాశాల దేశాన్ని అంతటిలోని గ్రామవ్యవసాయ వాతావరణం పద్ధతి ననుసరించి నడుపబడుతుంది అక్కడ గ్రామ రైతుల విద్యార్థులు వ్యవసాయంలోని నూతన పద్ధతులు ఎప్పటికప్పుడు నేర్చుకుంటూ వుంటాయి

(మిగతా 3వ పేజీలో)

పసిఫిక్ ఒడంబడిక పట్ల ఇండియా ప్రాతికూల్యం
—పండిట్ జవాహర్‌లాల్ వివరణ

న్యూఢిల్లీ అక్టోబర్ 17—

కొరియా పటను మార్గవాన్య వ్యవహారాల పట్లను ఇండియా అవలంబిస్తున్న విధానం గురించి ఆపోహలు కలుగుతున్నందువల్ల ఆ విషయమై వివరిస్తున్నానని చెబుతూ ఇక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో పండిట్ నెహ్రూ చేసిన ప్రసంగాన్ని అందినంతవరకు ఆంధ్రపత్రిక నిన్ననే ప్రకటించింది తక్కిన వివరాలు కింద పొందుపరచబడినాయి

అట్లాంటిక్ ఒడంబడిక ఇండియాకు సంబంధించిన విషయంకాదు కనక, దానిపట్ల ఇండియా అనుకూల్యాన్ని కానీ, ప్రాతికూల్యాన్ని కానీ ప్రదర్శించవలసిన అవసరం లేనేలేదని చెబుతూ, పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

'కాని, పసిఫిక్ ఒడంబడికనుమాత్రం ఇండియా ప్రోత్సహించలేదు అటువంటి చర్య తీసికోడం సక్రమంకాదని ఇండియా అభిప్రాయం

'మిత్రరాజ్యసమితి కార్యకలాపాల నిమిత్తం ప్రతిసభ్యదేశంకూడా వేర్వేరుగా సాయుధబలాలను సమాయత్తం చేసివుంచాలని సమితి నిర్ణయించే పక్షంలో, ఇప్పుడున్న పరిస్థితులలో పెద్ద మార్పేమీ కలగదు, ప్రతి దేశానికి ఇప్పటికే సైన్యం వుంటూనేవున్నది అవసరమైతే దానిలోని కొంతభాగం తీసిమాత్రపు వ్యవధిలోనే పంపబడవచ్చు ఇండియన్ సైన్యంమాత్రం ప్రస్తుతానికి దేశ రక్షణనిమిత్తమే నియుక్తమై వున్నది ఇండియన్ సైన్యాన్ని ఒకవేళ బయటకు పంపవలసివచ్చినా అది లాంఛనప్రాయమే అవుతుంది, ఇండియన్ కాల్బలదళాలు యెక్కడకు పడితే అక్కడకు వెళ్ళి, పోరాడగలవనుకోండి కాని, సాధారణంగా ఇండియన్ సైన్యాన్ని ఇతర ప్రాంతాలకు, పంపడం ప్రభుత్వానికి యిష్టంలేదు అది ఇండియా దృక్పథానికి విరుద్ధం

"ప్రపంచంలో నేడు జరుగుతున్న అనేక సంఘటనలు, మనకు నచ్చనిమాట వాస్తవమే కాని, ప్రపంచాన్ని క్రమశిక్షణలో పెట్టడానికి మనం పోలీసు ఉంద్యోగులవలె చెయ్యగల స్థితిలో లేము. అలా చెయ్యాలన్న ఆకాంక్షకూడా లేదు

"ఏదైనా చర్య తీసికోవాలని ఇండియా కాంక్షించేటట్లయితే, అందుకు వలయు శక్తి సామర్థ్యాలు దానికి వున్నపక్షంలో తన సైన్యాలను అది అవసరం వచ్చినచోటుకు పంపుతుంది కాని, ఆ సైన్యాన్ని ఇతరుల ఆధీనంలో వుంచడానికి మాత్రం ఇండియా ఎన్నటికీ సమ్మతించదు.

ప్రశ్న:— శాంతియుత పరిష్కారమార్గాలను ప్రయత్నించి చూడకుండా 38వ అక్షాంశరేఖను దాటిపోవడంవల్ల పెద్ద ప్రమాదాలు జరిగే అవకాశం కలదని లోగడ మీరన్నారు ఆ పెద్ద ప్రమాదాలు ఇప్పుడు తప్పిపోయాయని మీరు భావిస్తున్నారా?

పండిట్ నెహ్రూ:—ఆ ప్రమాదాలు ఇదివరకటికంటె ఇప్పుడు తక్కువగా ఉన్నాయని నా అభిప్రాయం అవి తప్పిపోయాయని మాత్రం చెప్పలేను కాని, రెండు వారాల కిందట కనబడ్డంతగా అవి నేడు కానరావడంలేదు

పండిట్ నెహ్రూ ఇంకా ఇలా అన్నారు:—

"ఏ దేశం అవలంబించే వైదేశిక విధానమైనా వాస్తవపరిస్థితులకు అనుగుణంగా లేకపోతే దానివల్ల సత్ఫలితాలు కలుగనేరవు ఇది మన దృఢాభిప్రాయం మన యిష్టానిష్టాలతో ఇక్కడ సంబంధంలేదు. ఉన్న పరిస్థితులను అర్థంచేసికోడమే ముఖ్యవిషయం.

"ఈ ప్రయోజనానికి నచ్చినందువలనే, యుద్ధనివారణ మార్గాన్ని మనం అనుసరిస్తూ వచ్చాము ముఖ్యమైన ప్రభుత్వాలతో మనం ఎప్పటికప్పుడు సంప్రతిస్తూనే వున్నాం. ఈ క్లిష్ట సమయంలో, విదేశాలలోని మన రాయబారులు చాలా కృషి చేస్తున్నారు సర్ బి ఎన్. రావ్‌వంటి ప్రత్యేక ప్రతినిధులుకూడా ఎంతో ఉపయోగపడుతున్నారు

"ఒక ప్రభుత్వం అభిప్రాయాలను మరొక ప్రభుత్వానికి మనం తరచు తెలియజేస్తూ వచ్చాం. చైనాకు, పాశ్చాత్య రాజ్యాలకు మధ్యవర్తిగా వ్యవహరించగల దేశం మనదొక్కటే అయిపోయింది మనపై ఒక చిత్రమైన బాధ్యతపడింది చైనా కూడా మిత్రరాజ్యసమితిలో భాగంకావాలన్న మన నమ్మకంపైనే మన విధానం ఆధారపడి వున్నది

చైనా, టిబెట్‌ల సంబంధబాంధవ్యాలు

ఇండియా టిబెట్‌ల సంబంధ బాంధవ్యాలను గురించి అడగబడిన ప్రశ్నకు సమాధానమిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు -

"పెకింగ్‌లో రాయబారాలను ఇంకా కొనసాగించవలసిందని టిబెట్ ప్రతినిధివర్గానికి చైనా రాయబారి తెలియజేశాడనుకొంటాను. టిబెట్ ప్రతినిధివర్గం ఈ విషయాన్ని టిబెట్ ప్రభుత్వానికి విదితపరచింది ఇప్పుడక్కడనుంచి సమాధానం రావలసివున్నది"

చైనీస్ సాయుధ బలాలు టిబెట్‌పై దాడిచేసిన వన్న వార్త గురించి చెబుతూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:—

"ఈ విషయమై మేముకూడా కొంత అందోళన చెందినమాట వాస్తవం ఏమి జరిగిందో తెలియజెయ్యవలసిందని, టిబెట్ చైనా ప్రభుత్వాలను రెండింటినీ కోరాము ఆ ఉభయ ప్రభుత్వాలు కూడా ఏమీ జరగలేదని తెలియజేశాయి నిజానికి జరిగింది ఒక చిన్న సరిహద్దు సంఘటన అదికూడా కొన్ని నెలలకిందట జరిగింది అది ఒక పత్రికా విలేకరికి తెలిసి అది ఇటీవలే జరిగినట్లు ప్రముఖంగా ప్రకటించడంతో వచ్చింది ఈ గలభా.

'ప్రపంచ మంతా విస్తరిల్లడానికి కమ్యూనిజం ప్రయత్నిస్తున్నదని చెప్పారు కదా? కమ్యూనిస్ట్ చైనా సైన్యం కూడా ఆ వ్యూహంలో భాగమేనని మీరు పరిగణిస్తున్నారా అన్న ప్రశ్నకు పండిట్ నెహ్రూ ఇలా జవాబు చెప్పారు —

చైనాలో జరిగిన పరిణామం చైనా ప్రభుత్వానికి కమ్యూనిస్టువాసి పెనామమాత్రం మాట వాస్తవం కాని అది చైనా ప్రభుత్వం మిక్కిలి ప్రభుత్వమని గట్టిగా నిర్ధారించబడుతున్నది సంఖ్యను బట్టి చూస్తే అందులో కమ్యూనిస్టులు తక్కువే కమ్యూనిస్ట్ విధానమని వ్యవహరించబడుతున్న విధానంతో వారికి సంబంధం లేదని అందరు అంగీకరించిన విషయమే

ప్రశ్న:— చైనా పట్లను, మొత్తం ఆసియా దేశాల పట్లను అమెరికా అవలంబిస్తున్న వైఖరి నానాటికి అహంకార పూరితం, కావడంలేదా? ఆసియా దేశాలను అవమానిస్తున్నట్లుగాలేదా?

నెహ్రూ — మీలో కొందరిలో మాత్రం ఈ అపలక్షణాలు లేవా అనిపిస్తున్నది (నవ్వు)

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన ఇలా అన్నారు:—

"అమెరికాకు కానీ మరి ఏ యితరదేశానికి కానీ అనంతృప్తిని కలిగించడం మన కిష్టంలేదు అయితే, మనకు గల అభిప్రాయభేదాలను గురించి వాటికి స్పష్టంగా తెలియజెయ్యవచ్చు అతి ముఖ్యమైన విషయా లన్నిటిలోను ఏకాభిప్రాయం కుదరాలని మనం ఆశించలేము అలా ఆశిస్తే అది నిర్బంధపూర్వకమైన అభిప్రాయం అవుతుంది అంతర్జాతీయ వ్యవహారాలలో నియంతృత్వానికి తావివ్వడం మన అభిమతంకాదు

ప్రశ్న —దురాక్రమణ జరిగినప్పుడు సాయుధబలాలతో జోక్యం చేసుకొని, అడ్డుపడుతుండనే అభిప్రాయంతోనే మిత్రరాజ్యసమితి నిర్మించబడింది మిత్రరాజ్యసమితిలో చేరినప్పుడు ఇండియా ఈ విషయాన్ని పూర్తిగా గ్రహించింది. ప్రతిదేశంలోను వేర్వేరుగా కొన్ని సాయుధబలాలను నిర్వహించాలని ఇప్పుడొక కొత్త అభిప్రాయం పొడసూపింది ఆదిలోవున్న అభిప్రాయానికి విరుద్ధమైన ఈ కొత్త సూత్రం గురించి మీరేమనుకుంటున్నారో తెలియజేస్తారా?

పండిట్ నెహ్రూ ఇలా బదులు చెప్పారు:—

"మిత్రరాజ్యసమితి నిర్మించబడినప్పుడు, పరస్పర విరుద్ధమైవున్న వివిధ దేశాలన్నిటికీ ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ విశేష ప్రాముఖ్యమిచ్చారు. మిత్రరాజ్యసమితికనక విభిన్న యుద్ధ కూటాలుగా చీలిపోయేటట్లయితే మిత్రరాజ్యసమితే, అదృశ్యమైపోతుంది ఈ విషయమై మిస్టర్ చర్చిల్‌కు నచ్చచెప్పడానికి, ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ చాలా వాదించారు ఇప్పుడా ప్రాతిపదికే అమలులో వుంటున్నదా?

"మిత్రరాజ్యసమితిలోని వివిధ దేశాలు ఏకగ్రీవంగా వ్యవహరిస్తున్నప్పుడు, దాని అభీష్టాన్ని పాలించడానికి సాయుధబలాలను కూడా వినియోగించవలసిందే కాని, అది రెండు యుద్ధకూటాలుగా చీలిపోయినప్పుడు, దాని ఆదేశాలను పాటించే ప్రసక్తి లేదు అప్పుడిక యుద్ధమే బయలుదేరుతుంది కొరియాలో కాని దురాక్రమణ జరిగిన ఇతర ప్రాంతాలలో కాని మిత్రరాజ్యసమితి సాయుధ బలాలను వినియోగించవలసిందే కాని, ప్రపంచ యుద్ధమే ప్రారంభ మయ్యే పరిస్థితి వచ్చినప్పుడు, దానిని నివారించడానికి ప్రయత్నించాలా, లేదా అన్న ప్రశ్న బయలుదేరుతుంది.

'మిత్రరాజ్యసమితి స్వరూప స్వభావాలకు సంబంధించిన ప్రాథమిక సూత్రాలనే మార్చివెయ్యడానికి నేడు ప్రయత్నం జరుగుతున్నది అది చాలా తీవ్రమైన విషయం మార్పులు వచ్చిరావని నేను చెప్పడంలేదు, కాని, అతి ముఖ్యమైన విషయాలను గురించి, అదరాబాదరాగా మార్పులు చెయ్యకూడదు

ప్రశ్న.—మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం వహించిన దేశంగా, ఇండియా తన బాధ్యతలను నిర్వర్తించకుంటుందా?

నెహ్రూ — మిత్రరాజ్యసమితి ప్రణాళికపట్ల తనకు గల బాధ్యతలను ఇండియా నిర్వర్తించుకొంటుంది, కాని ప్రణాళిక మార్పులకు వెళ్ళింది దానిపర్యవసానాలు ఎలా వుంటవో మనం పరిశీలించ వలసివుంటుంది

ప్రశ్న:—వీటో అధికారం రద్దు చెయ్యాలన్న ప్రతిపాదనను మీరు సమర్థిస్తారా?

జవాబు:—ఆ ప్రతిపాదనకు మనం ప్రాతికూల్యం వహించలేదు.

ప్రశ్న:—మిత్రరాజ్యసమితి ప్రాథమిక సూత్రాలు మారితే, ఇంకా దానిలో వుండడమా, మానడమా అన్న విషయమై మీరు పరిశీలిస్తారా?

నెహ్రూ:—ఆ విషయాన్ని ఎప్పుడూ పరిశీలిస్తూనే వుంటాం"

కేపిటలిజంపై పండిట్ నెహ్రూ అభిప్రాయాలను గురించి పత్రికా విలేకరులు చాలా ప్రశ్నలు అడిగారు ఆవిషయంపై గల వ్యాపారాలను తనకు పంపవలసిందని ఆయన బలత్కారంగా బదులు చెప్పారు.

ఇజమ్ అను దృష్ట్యా మాట్లాడడం మంచిది కాదని చెబుతూ పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:

రెండు మూడు తరాలకంటె, కేపిటలిజం ఇప్పుడు భిన్నంగా వున్నది ఇదివరకటికంటె అది ఇప్పుడు చాలా బాగునున్నది అయితే ఆనాటి అవసరాలను అది తీరుస్తుందా లేదా అన్నది వేరే విషయం, పేర్లు పెట్టకుండా సమస్యలను తరచిచూడాలి. చివరకు మానవ శ్రేయస్సు దృష్ట్యానే అన్ని విషయాలను పరిశీలించాలి—"ఇజమ్‌ల" దృష్ట్యా కాదు సోషలిజం కానీ కలెక్టివిజం కానీ మేలుకలుగజేసినాయా లేదా అన్న విషయం కూడా దానిని అమలుపరచేవారి మనస్తత్వంపైనే ఆధారపడి వుంటుంది

ఆంధ్ర బాలానంద సంఘం దసరా ఉత్సవాలు

మద్రాసు అక్టోబర్ 18—

శ్రీ న్యాయపతి రాఘవరావు దంపతులు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

"ఈ యేడు ఆంధ్ర బాలబాలికల దసరా పోటీలు ఉత్సవాలు హైకోర్టు ఎదురుగావున్న ఆర్మీనియన్ స్ట్రీటులోని సెంట్ మేరీస్ హాలులో ప్రతిదినం సాయంత్రం 5-30 గంటల నుండి 8-30 గంటల వరకు జరుగుతవి 19వ తేదీన మద్రాసు రిజిస్ట్రేషన్ హైకోర్టు అడ్వకేటు శ్రీ అల్లాడి రామకృష్ణరాజుగారి అధ్యక్షతను పోటీలలో గెలిచినపిల్లలకు బహుమతులు యివ్వబడును"

వాణిజ్య వీధి

మద్రాసు అక్టోబర్ 17—

అమ్మకం వన్ను	రు. అ. పై.
వవరం చిల్లరధర	76- 6-0
పాట్లా బంగారం	111 10-0
మూసా బంగారం	1.0- 2-0
వెండి వందతులాలు	183 0-0
వెండి చిల్లర ధర	1-14-0

వేరుశెనగ గింజలు

(681 పౌనులు) మెషిన్ వరకు (కొరమాండల్)		208- 0-0
వేరుశెనగ నూనె బజారు ధర		
3% ఎస్ ఎప్ ఎ. రెడి	404- 0-0	405- 0-0
అక్టోబరు 3%	401- 0-0	402- 0-0
నవంబర్ 3%		379- 0-0
నవంబర్, డిసెంబర్	376- 0-0	377- 0-0
డిసంబర్, జనవరి	368- 0-0	370- 0-0

ఆముదం

"నరసారావుపేట" (500 పౌన్లు)	345-0-0	350- 0-0
తిరువత్తూరు		340-0-0

కొబ్బరినూనె

87½ పౌన్లుగలదన్ను 1కి	40- 4-0	40- 8-0

పంచదార

మార్‌హొరా	(2 అందర్)	93- 0- 0
"నెల్లికుప్పం"	(2 అందరు)	89- 7- 1
"లోహట్"	..	91-10- 6
'సరయా'	..	91- 8- 3
"మజహోలియా"	..	92- 0-11

బొంబాయి మార్కెట్

బొంబాయి అక్టోబర్ 17—

అమ్మకం వన్ను		రు. అ. పై.
పాట్లా బంగారం	....	110-15-0
వెండి 100-తులం	...	181 12-0
వవరను	....	75-12-0

బొంబాయి స్టాక్ ఎక్స్చేంజి

బొంబాయి, అక్టోబర్ 17—

	ఓపెనింగ్ ధరలు	క్లోజింగ్.
టాటా డిపర్డు	1722- 8 0	1717- 8-0
.. ఆర్డినరీ	330- 8-0	329- 0-0
డైయింగ్స్	943 12-0	941- 4-0
కోహినూర్స్	312- 8-0	31[illegible]-12-0
స్వదేశీ	27[illegible]- 8-0	276 0-0
సెంట్రల్	243- 0-0	243- 0-0
ఇండియా యునైటెడ్	11-14-6	11 14-0
.. .. (డిపర్డ్)	1-13-6	1-13-6
అపోలో	3- 0-0	2 15-6
బర్మాస్	508-12-6	506 8-0
సిమెంట్స్	170- 0-0	—
సిందియా	14-12-0	14-11-0
ఇండియన్ ఐరన్	30-11 0	30- 9-6
బెంగాల్ స్టీల్	21- 7-0	21 6-0
టాటా కెమికల్	13- 0 0	13- 0-0
బర్మాకార్స్	3 3-0	3- 3-0
ఇండియన్ హవర్	21-11-6	2-11-6
ఇండియా స్టీమ్ షిప్	7- 8-0	7- 8-0
హిండ్ మోటార్స్	6- 2-0	6- 0-6
యూకో బ్యాంక్	46- 0-0	46 0-0
ఎ. ఐ. పెట్రోల్	—	1- 9-6
ఎ. ఐ. సి.	8-15-0	8 15-6
విక్టోరియాన్	1-13-0	1-12-0
.. (ప్రెఫరెన్స్)	3-12-0	3 12-0
పిల్లే	—	—

ఢిల్లీమార్కెట్ ధరలు

[అబ్బీరర్ కురియామల్, గడోదియా మార్కెట్]

ఢిల్లీ, అక్టోబర్ 16—

గుర్కాలు (84½ పౌనుల)	మణుగు 1కి రు.	558—
అతంగాలు	..	179—
గోధి	..	218—
యూలకులు	..	130—140
నల్కాలు	..	88—118
పసుపు (కురోడ్)	..	49— 50
.. (నిజామాబాద్)	..	46—
.. (దుగ్గిరాల)	..	47—
కిడ్‌తూర్ కొబ్బరి	..	86— 90
నగ్గునియ్యం	..	48—
మిర్చి	..	80—120
జీలకర్ర	..	70— 8
ధనియాలు	..	85—10[illegible]
వాము(కర్నూలు)	..	4[illegible] — 56
సోంపు	..	56—
మెంతులు	..	48— 45
మామిడివరుగు	..	30— 70
గసగసాలు	..	75— 77
బాదం	..	95—140
కిస్‌మిస్	..	1[illegible]0—
జీడిపప్పు	..	147—1[illegible]1

న్యూయార్క్ ప్రత్తి (డిశెంబర్)

న్యూయార్క్, అక్టోబర్ 16—

నేటి ఓపెనింగ్	....	38 15
నేటి క్లోజింగ్	....	37 75

1950 అక్టోబర్ 18 బుధవారం
వికృతి నామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ అష్టమి
అష్టమి రా॥ 1-12 గంటలవరకు
పూర్వాషాఢ నక్షత్రం ఉ॥ 7-39 గంటలవరకు
ఉత్తరాషాఢ నక్షత్రం తె॥ 5-31 గంటలవరకు
వర్జ్యం: ఎ॥ 2-17 నుండి 3-49 గంటలవరకు

అంబాలా, అక్టోబర్ 17—

పాయిర్ సమీపంలో గ్రాండ్‌ట్రంక్ రోడ్డుమీద బొమ్మాయి లక్కు ఒక కింపులై మీదపడ్డంత యువకు సోలియేలు వెంటనే నురిణించారు నెక్లిను ఫీజునే ప్రమాదం తప్పించడానికి ప్రయత్నం తన మోటారు బక్కును ఆపబోగా అది పల క్రిందులై వారిమీద పడిందట.

జర్మెక్స్
చర్మ వ్యాధులన్నింటికి వాడుడు

చలన చిత్రాల్లోకి
నిన్ను తప్పక తీసుకొంటారు

లోగడ అనుభవము వున్నా లేకపోయినా పేరు ధనము క్రింద రు 250/- చెల్లించగలవారు. మూడు సంవత్సరాలవరకు అగ్రిమెంటు వ్రాసి యివ్వగలవారు ఈ నెల 24 మొదలు 28 వరకు వరుసగా 5 దినములు జరుగు సెలెక్షన్ ఇంటర్వ్యూకు హాజరు కావచ్చును. చెల్లించినసొమ్ము, అగ్రిమెంటు కాలమైన తర్వాత వాపసు యివ్వబడును.

CO-ORDINATED CINE PRODUCTIONS,
153, Thomas Street Coimbatore



సప్లయిలలో ఏదైనా అటంకములున్నయెడల జనరల్ రేడియో అండ్ అప్లయన్సెస్ లిమిటెడ్ 1/18 మౌంటురోడ్డు మద్రాసు వారి సహాయము కోరుడు

చూడండి: చదవండి!!
నేనే రక్షింపబడగోరేవానికి ద్వారమును (34); నాద్వారా ఎవడైన ప్రవేశించిన ఎడల వాడు రక్షింపబడును 60) నశించిన వారిని వెదకి రక్షించుటకై వచ్చితిని (105) నన్ను నమ్మినవారికొరకు ప్రాణము పెట్టుదును (122)గనుక నా పిలుపువిని మీరు రక్షింపబడుదురు యోహాను 10: 9-12.

కావలెను:— ఇండియాలోని పేరుగాంచిన గొప్ప, క్రాస్‌వర్డ పోటీ సంస్థకు (వారపు) చందాదార్లు కావలెను రు 10,000/-లు బహుమానములు ప్రతివారము ఇవ్వబడుచున్నవి. మీ ఖర్చు 0-4-0 మాత్రమే ఏజెంట్లు, చందాదార్లు ప్రతి పూటలో కావలెను. ఈ దినమే యంట్రీ ఫారములకు వ్రాయండి

R M D C Crosswords 2 Residency Road, Bangalore

కుట్టుపని స్వబోధిని (తెలుగు)
"Self Tailoring and Cutting Teacher"
కొత్త పద్ధతిలో కత్తరించి కుట్టు పాఠములు. గలది ప్రతి దర్జీవారికి, స్త్రీలకు ముఖ్యము 92 పేజీలు 36 పటములుగల పుస్తకము అణా 12. పోస్టుఖర్చులు అణా 5 — మహారాజ పుస్తకశాల అరుణాచల మొదలి వీధి 26 టీలు. మదరాసు.

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహములు, తెల, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం. జి వి రెడ్డి అండ్ కో., "వాక్యరాశ్రమము" గోపాలపురం తూర్పు గోదావరి జిల్లా.

జర్మెక్స్
చర్మ వ్యాధులన్నింటికే వాడుడు

తియ్యని కోరికలు...

ఎం.ఏ.పి. మిఠాయిలు

ఈ శ్రేష్ఠమైన గిరుసులు
మనోహరమైన సువాసనలు
ఎం. ఏ. పీ. మిఠాయిలు
ఇప్పుడు మీ దగ్గరలో దుకాణంలో లభిస్తున్నవి.

ఎం.ఏ.పి. ఇండస్ట్రీస్..
(మినర్వా కన్ఫెక్షనరీ లిమిటెడ్ వారి ఏజెంట్లు)
363/364, నియర్ సియాబ్ స్ట్రీట్
తండియార్పేట, మదరాసు 21
Phone 2583 Grams: MAPINDUS

Edited Printed and Published at Club Compound CLUB HOUSE Mount NARLA VENKATESWAR RAO at the 'Indian Express' Press, Old Madras Road, Madras.

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS ★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపటి సంచిక
13 243
8 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: గురువారం
19-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

నెహ్రూకు కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయం ఛాన్సెలర్ గిరి?

లండన్, అక్టోబర్ 17—

ఫీల్డ్-మార్షల్ స్మట్స్‌స్థానే కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయానికి పండిట్ నెహ్రూను ఛాన్సెలర్‌గా నియమించబడాలని డిగ్రీ తరగతుల విద్యార్థుల పత్రిక, "వర్సిటీ" సూచించింది. ఆయన స్మట్స్‌కంటె ఘనుడని, తమ విశ్వవిద్యాలయంలో చదువుకున్నవాడేనని పేర్కొన్నది.

సెలవు

అక్టోబర్ 19వ తేదీ గురువారం సరస్వతీ పూజ. "ఆంధ్రప్రభ" కార్యాలయానికి సెలవు. అందుచేత, 20వ తేదీగల పత్రిక వెలువడదు. పునర్దర్శనం అక్టోబర్ 21 వ తేదీ శనివారం.

—మేనేజర్

ప్రపంచ శాంతి రక్షణలో ఆసియా ప్రజలతో భాగస్వామ్యం

యునైటెడ్ స్టేట్స్ పరమ లక్ష్యమని ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటన

కోరినవారికి తమనుంచి సమస్త సహాయం వెంటనే లభించగలదట

రష్యా తన చిత్తశుద్ధిని నిరూపించి చూపాలంటే తానుచేస్తున్న నాలుగు సూచనలను పాలించాలట

శాన్‌ఫ్రాన్సిస్కో, అక్టోబర్ 17—

సరిసమాన ప్రతిపత్తితో ఆసియా ప్రజల సహకారంతో ప్రపంచ శాంతిస్థాపనకు కృషిచేయవలసి వున్నదని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు ఉద్బోధించాడు.

వేక్ దీవిలో జనరల్ మెకార్థర్‌తో చరిత్రాత్మకమైన సంప్రతింపులు జరిపి అమెరికాకు తిరిగివచ్చినవెంటనే తన ప్రజల నుద్దేశించి చేసిన రేడియో ప్రసంగంలో ప్రెసిడెంట్ ట్రూమన్ ఈ ఉద్బోధ చేశాడు.

"ఆసియా ప్రజలూ, మనమూ కలిసి ఆమోదించిన మిత్రరాజ్యసమితి ప్రణాళికలోని మహదాశయాలకు దోహదం చెయ్యడానికి, వాటిని రక్షించడానికి జరుగవలసిన కృషిలో ఇతరులతోపాటు ఆసియా ప్రజల భాగస్వామ్యాన్ని కూడా మేము కాంక్షిస్తున్నాము" అని కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ తన రేడియో ప్రసంగంలో పేర్కొన్నాడు.

దూరప్రాచ్య దేశాలలోని ప్రజలు కమ్యూనిస్టు విప్లవ మనే భ్రాంతిలో పడి కొట్టు మిట్టాడుతున్నారని, ఇట్టి క్లిష్టపరిస్థితిలో ఆసియా ప్రజల మన ఉద్దేశ్యాన్ని సవ్యంగా అర్థం చేసుకొనడానికి తాము ప్రయత్నిస్తున్నామని చెబుతూ తమ్ము అపార్థం చేసుకోవలదని ప్రెసిడెంట్ ట్రూమన్ విజ్ఞప్తి చేశాడు.

"ఈ సందర్భంలో మేము ఏమైనా సహాయం చేయగలిగితే, అట్టి సర్వసహాయం చేయడానికి మేము సర్వదా సంసిద్ధులం - అయితే అట్టి సహాయం కావాలని కోరినవారికి మాత్రమే మేము చేస్తాము" అనికూడా ప్రెసిడెంట్ ట్రూమన్ తన ప్రసంగంలో స్పష్టం చేశాడు.

మిత్రరాజ్యసమితి సేనలను ఎదిరించి పోరాడుతున్న ఉత్తర కొరియన్ కమ్యూనిస్టుల ప్రతిఘటన సామర్థ్యం త్వరలోనే నశించిపోగలదని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

"ఉత్తర కొరియను కమ్యూనిస్టులు మిత్రరాజ్యసమితి అధికారాన్ని ఇంకా గుర్తించడం లేదు. ఇప్పటికీ వారు మిత్రరాజ్యసమితి సేనలను గట్టిపట్టుదలతోనే ఎదిరిస్తున్నారు కాని అది, ఏమీ ప్రయోజనంలేని వ్యర్థ ప్రతిఘటన కాక తప్పదు.

మిత్రరాజ్యసమితి సేనలపటుత్వం నానాటికి పెరుగుతున్నది శత్రుసేనలకంటె మన సేనల పటుత్వ మిప్పుడు చాలా ఎక్కువ."

ప్రపంచశాంతి స్థాపనకు మనస్ఫూర్తిగా తాను కృషి చేయగలనని లోకాన్ని నమ్మించడంకోసం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవడం కోసం సోవియట్ యూనియన్ తగు నిదర్శనాలను చూపవలసి వున్నది

ప్రపంచశాంతిని రష్యనులే తమక నిజంగా కాంక్షిస్తున్నటయితే వారు ఈ నాలుగు పనులను తప్పకుండా చేయవలసి వున్నది

1. మిత్రరాజ్యసమితి ప్రణాళికలో పేర్కొనబడిన మహదాశయాలకు అనుగుణంగా జీవించడం
2. వెంటనే ప్రతిఘటన విరమించి ఆయుధ విసర్జన చేయవలసిందని మిత్రరాజ్యసమితిలోని ఇతర దేశాలతో కలిసి ఉత్తర కొరియాను కోరడం.
3. ఉక్కుతెరను చించివేసి ఒకరి అభిప్రాయాలను, సమాచారాన్ని మరొకరు స్వేచ్ఛంగా తెలుసుకోవడానికి అవకాశం కల్పించడం
4. సమష్టిరక్షణకు ఆచరణ సాధ్యమైన ప్రణాళికను నిర్ణయించడానికి మిత్రరాజ్య సమితి కొనసాగిస్తున్న కృషికి సాఫల్యానికి సహకరించడం మిత్రరాజ్య సమితి తలపెట్టిన రక్షణ ప్రణాళిక అంటే ముందు ముందు యాటం బాంబుల ఉపయోగాన్ని నిషేధించడమే కాకుండా, ఆయుధ సంపదను సాయుధ సేనలను చాలావరకు తగ్గించివేయడానికి కూడా అవకాశం ఉండగల మహత్తరమైన ప్రణాళిక

అయితే కమ్యూనిస్టు సామ్రాజ్య వాదం ఇలా చేయదు. పరస్పర గౌరవం పరస్పర సహకారం ఆధారంగా ఇతర ప్రభుత్వాలతో కలిసి కృషి చేయకుండా ఇతర ప్రజలను తన అధికారంలోకి, పలుకుబడిలోకి, ప్రాబల్యంలోకి తెచ్చుకోవడానికి సోవియట్ యూనియన్ ప్రయత్నించింది సోవియట్ ఎస్టేట్ పేరుతో అది ఒక కొత్తరకం సామ్రాజ్య విధానాన్ని అమలుజరుప బూనుకున్నది ఇదివరలో స్వేచ్ఛగా బ్రతికిన అనేక దేశాలు ఈ వలన విధానానికి గురిఅయి పూర్తిగా రష్యా అధీనమైపోయాయి. తన పలుకుబడిలో లేని దేశాలలో తాను స్వయంగా సహకరించడక పోవడమే కాకుండా సోవియట్ రష్యా తన అనుయాయి రాజ్యాలను కూడా అణుమాత్రంగానైనా సహకరించనివ్వడంలేదు

మిత్రరాజ్యసమితిలో సైతం రష్యా ప్రతి పనికి అడ్డు తగులుతూనే వచ్చింది. మిత్రరాజ్యసమితి ప్రణాళికలో గుర్తించబడిన ఆర్థిక, సాంఘిక, సైతిక పునరుద్ధరణ కృషికి దోహదం కాగల కార్యక్రమంలో పాల్గొనడానికి రష్యా నిరాకరించింది. అనేక మహాసభలను భద్రతాసంఘాన్ని బహిష్కరించింది కూడా.

ఈ విధంగా సోవియట్ రష్యా అనుసరిస్తూ వచ్చిన విధానలవల్ల, అంతర్జాతీయ రాజకీయాలలో వేస్తూ వచ్చిన ఎత్తులవల్ల ప్రపంచశాంతి స్థాపన కృషి క్లిష్టతరమైంది. దురాక్రమణ జరుగగలదన్న

(మిగతా 8 వ పేజీలో)

ప్యాంగ్‌యాంగ్‌కు ప్రమాదం

నగరానికి అయిదుమైళ్ళలో దక్షిణ కొరియన్‌లు

ఉత్తర కొరియన్ బాహ్య రక్షణశ్రేణి విచ్ఛేదం

టోకియో అక్టోబర్ 18—

మిత్రరాజ్య సైన్యాలు ప్యాంగ్‌యాంగ్ పొలిమేరలలో ప్రవేశించడానికి నేడు సిద్ధంగా వున్నాయని అగ్రరంగాలనుంచి వచ్చిన తాజావార్తలు తెల్పుతున్నాయి.

అతి వేగంగా పురోగమనం జరుపుతున్న దక్షిణ కొరియన్ సైనికులు నేడు ఉత్తర కొరియా రాజధానికి తూర్పున అయిదుమైళ్ళలో మాత్రమే వున్నారు. దక్షిణ కొరియన్ అగ్రదళాలు నేడు సూర్యోదయంవేళ ప్యాంగ్‌యాంగ్ బాహ్య రక్షణశ్రేణులలో ప్రవేశించడంవల్ల ఉత్తర కొరియన్ రాజధానిపై యుద్ధం ప్రారంభమైంది.

అమెరికన్ అశ్విక దళం సైనికులు నగరానికి పది మైళ్ళ దూరానవున్నారు.

దక్షిణ కొరియన్ సైనికులు నగరాన్ని కొంది గంటలలోనే చేరగలరని అష్టమ అమెరికన్ సైనిక కార్యాలయంలో భావించబడుతున్నది. ఉత్తర కొరియన్‌లు తీవ్ర ప్రతిఘటన చెయ్యలేకపోతున్నారు.

నేటి వుదయానికి దక్షిణ కొరియన్ సైనికులు ప్యాంగ్‌యాంగ్‌కు పన్నెండు మైళ్ళదూరంలో వున్నారు. ఆ తరువాత వచ్చిన వార్తలలో, దక్షిణ కొరియన్‌లు నగరానికి కనుచూపు దూరంలోకి వచ్చారని పేర్కొనబడింది.

ప్యాంగ్‌యాంగ్‌లో ఎందరు ఉత్తరకొరియన్‌లు వున్నారో తెలియదు అయితే ముఖ్యమైన సైన్యాల్ని మంచూరియా సరిహద్దువరకు కాపాడగలరని, అందుకై ప్యాంగ్‌యాంగ్‌వద్ద నిలబడి యుద్ధాన్ని జరపగలరని భావించబడుతున్నది.

ప్యాంగ్‌యాంగ్ రంగంలోని మెకార్థర్ సైన్యాలకు విమానాలలో విశేషంగా సప్లయిలు అందించబడుతున్నాయి.

దక్షిణ కొరియన్ అగ్రదళాలు తూర్పు దక్షిణ దిశలనుంచి వచ్చాయి. ఇవి బాహ్యరక్షణ శ్రేణులలో ప్రవేశించి నప్పుడు పొగమంచు దట్టంగా పట్టి వుంది.

ప్యాంగ్‌యాంగ్ బాహ్యరక్షణ శ్రేణులలోని ఉత్తర కొరియన్ స్థానాలు ఎంత బలీయంగా వున్నవో తెలియడంలేదు. కాని, ఉత్తర కొరియన్ సైనికులందరు ప్యాంగ్‌యాంగ్ రక్షణకై కొనిపోబడ్డారని ... వదే వార్తలు వచ్చాయి

నిన్న రాత్రికి బ్రిటిష్ సైనికులు హ్యాంగ్‌జూ పట్టణాన్ని కూడా దాటి వెళ్లారని తెలిసింది ఇది ప్యాంగ్‌యాంగ్ దక్షిణాన 20 మైళ్లలో వుంది

ఇక 36 గంటలలో ప్యాంగ్‌యాంగ్ పతనం తథ్యమని నిన్న భావించబడింది

నిన్న ఏ రంగంలోను కూడా ఉత్తర కొరియన్‌లు తీవ్రంగా ప్రతిఘటన జరిపిన సూచనలేవీ కానరాలేదు మిత్రరాజ్య సైన్యాలు గం

100 మైళ్ల రంగంలో కూడా అమోఘ విజయాలు కలిగినవని నిన్న మెకార్థర్ ప్రకటనలో పేర్కొనబడింది

ప్యాంగ్‌యాంగ్‌కు తూర్పు దిశనుంచి పురోగమిస్తున్న దక్షిణ కొరియన్‌లు ట్యాడంగ్ నదిని ఎగువ భాగంలో దాటారట అయితే, తగినన్ని దళాలు దాటినవో లేదో తెలియలేదు. ఈ నదిని దాటిన సైనికులు ప్యాంగ్‌యాంగ్ మీద ఉత్తర దిశనుంచి ముట్టడి జరపగలరు.

సింగ్మన్‌రీచే ఉత్తర కొరియాకు గవర్నర్ల నియామకం

ఉత్తర కొరియాలోని రాష్ట్రాల గవర్నరుగా అయిదుగురిని నియమించానని సింగ్మన్‌రీ నేడు ప్రకటించాడు. మిత్రరాజ్య సైన్యాల వెనువెంటనే పరిపాలనా వ్యవహారాల నిమిత్తం అధికారులు పంపబడుతున్నారని తెల్పాడు.

ప్రెసిడెంటు రీకి 38 వ అక్షాంశరేఖ దిగువ మాత్రమే అధికారం కలదనే జనరల్ అసెంబ్లి తీర్మానాన్ని అతడు ప్రస్తావించలేదు అయితే, దక్షిణ కొరియాలో ఎన్నికలు జరపవలసిన అవసరంలేదనీ దక్షిణకొరియా అసెంబ్లికి ఉత్తర కొరియానుంచి వందమంది ప్రతినిధులను ఎన్నుకో వచ్చుననీ సింగ్మన్ రీ పేర్కొన్నాడు

లండన్‌దగ్గర విమాన ప్రమాదం

28 మంది మృతి

లండన్ అక్టోబర్ 17—

లండన్ నగరానికి వాయువ్యంగా మిల్‌హిల్ దగ్గర ఒక బ్రిటిష్ విమానానికి నేడు సంభవించిన ప్రమాదం ఫలితంగా 23 గురు ప్రయాణీకులు, అయిదుగురు వైమానికులు మరణించారు.

స్కాట్లెండ్‌లోని రెన్‌ఫ్రూకు వెళుతూవుండగా ఇంజన్ చెడిపోయి తిరిగివస్తూ, ఆకాశంలోనే నిప్పంటుకొని ఒక ఇంటికప్పుకు ఢీకొని ఈవిమానం తోటలో కూలిపోయిందట

మరణించిన వారిలో ఒక శిశువుకూడా వుంది

వోటర్ల జాబితాల ప్రకటనకు ఆర్డినెన్సు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18—

వచ్చే ఎన్నికలకోసం తయారవుతున్న వోటర్ల జాబితాల ప్రాథమిక చిత్తు ప్రతులు నియోజకవర్గాలవారీగా గాక, ప్రాంతాలవారీగా ప్రకటించబడవచ్చునని ఇండియా ప్రెసిడెంట్ నేడొక ఆర్డినెన్సును జారీ చేశాడు.

"1950 ప్రజా ప్రాతినిధ్య (సవరణ) ఆర్డినెన్సు" అని పిలువబడే ఈ ఆర్డినెన్సు ప్రజా ప్రాతినిధ్య చట్టంలోని 26 28 సెక్షనులను సవరించడానికి ఉద్దేశించబడింది చట్టంలో 22 ఎ)అనే ఒక కొత్త సెక్షన్ చొప్పించబడింది, దాని ద్వారా వోటర్ల జాబితాల తయారీలోను, ప్రకటనలోను మార్పు కలిగించబడింది.

అసలు చట్టంప్రకారం నియోజకవర్గాల వారీగా వోటర్ల జాబితాలు ప్రకటించబడవలసివుంది కాని ఇప్పుడు తాలూకాలవారీగా లేక గ్రామాలవారీగా వోటర్ల జాబితాలు ప్రకటించబడడానికి ఈ ఆర్డినెన్సు అధికారమిస్తున్నది

ప్రాథమిక జాబితాలు ప్రకటించబడి, అందు సవరణలు మొదలైనవి జరిగిన తర్వాత, పరిపూర్ణమైన తుది జాబితాలు నియోజక వర్గాల వారీగా ప్రకటించబడతాయి.

వోటర్ల జాబితాల మొదటి చిత్తుప్రతులు సెంబరులోనే ప్రకటించబడవలసి వున్నందున, నియోజకవర్గాల నిర్ణయం ఇంకా జరగనందున ఈ మార్పు చెయ్యవలసి వచ్చిందని తెలుపబడింది ఎన్నికలను సకాలంలో జరిపే కార్యక్రమాన్ని నిరాటంకంగా సాగించడానికి ఇప్పుడు ఈ ఆర్డినెన్సు వీలు కలిగిస్తున్నది.

వ్యవసాయం కూలి రేటు

వారంలో 48 గంటలకు మించి పనిచేసినప్పుడు ఒకటిన్నర రెట్లు హెచ్చు ముట్టజెప్పాలని ప్రభుత్వం ఉత్తరువు

మద్రాసు, అక్టోబర్ 18—

వ్యవసాయపు పనులలో ఒక రోజున తొమ్మిది గంటలకుపైగాను, వారంలో 48 గంటలకు పైగాను పని చేసినప్పుడు, అదనంగా చేసిన పనికి మామూలు కూలికంటె ఒకటిన్నర రెట్లు హెచ్చు కూలి పొందడానికి వ్యవసాయ కూలీకి హక్కు కలదని, నేడు మద్రాసు ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల నియమావళిలో పేర్కొనబడింది.

ఇతర సెద్యాలు పనులలో అదనంగా చేసే పని గంటలకు రెట్టింపు వేతనం చెల్లించాలి.

(కనీస వేతనాల చట్టం సెద్యాలలో వివరింపబడినపనులను సెద్యాల పనులు అంటున్నారు)

మద్రాసు ప్రభుత్వం నేడు ప్రకటించిన ఈ నియమావళి ప్రకారం "ఒక వారం" అంటే శనివారం అర్ధరాత్రిలో ప్రారంభమగు ఏడు రోజులు అని అర్థం.

సెద్యాల పనులలో పని చేసే కార్మికులకు వారానికి ఒక రోజు సెలవు వుంటుంది. అంతే కాదు సెద్యాల పనులలో ఏ ఒక్క కార్మికుడు ఒక రోజులో తొమ్మిది గంటలకు మించి, వారం మొత్తంమీద 48 గంటలకు అదనంగాను పని చేయవలసిన అవసరంలేదు. పని చేయనివ్వరాదు కూడా.

"వయోజనుడైన కార్మికుడు ఏకబిగువున పని చేసేకాలం కనీసం అరగంట అయినా విశ్రాంతి తీసుకొన డానికి ముందు అయిదు గంటలకుమించి వుండరాదు"

ఏరోజున కూడా నాలుగున్నర గంటలకుమించి పిల్లలు పనిచేయడాన్ని ఈ నియమావళి నిషేధిస్తున్నది.

ఈ నియమావళికివచ్చే అభ్యంతరాలు సూచనలతో పాటు 1950 డిశంబరు 20 తరువాత ప్రభుత్వం పరిశీలనచేస్తుంది.

రాష్ట్రం అంతటికి వర్తించే ఈ నియమావళి ప్రకారం, ఒకబోర్డు, ఒక కమిటీ, ఒక సలహాసంఘం నియమించబడుతుంది.

వస్తురూపంలో చెల్లించే వేతనాలకు నగదులో విలువ నిర్ణయించడానికి, చౌకరేట్లకు సప్లయిచేసిన నిత్య జీవితావసర వస్తువుల ధర నిర్ణయించడానికి సమీప మార్కెట్‌లో కల చిల్లర ధరలను ఆధారంగా తీసుకోవాలని కూడా ఈ నియమావళి పేర్కొంటున్నది.

ఈ నియమావళిలోని మరికొన్ని విశేషాలు:—

సెద్యాల్లు పనులలో కూలి కాలపరిమితి అనేది నెల రోజులకు మించరాదు; కూలి కాలపరిమితి తుది రోజునుంచి ఏడవ రోజు జరిగే నాటికి కూలి చెల్లించి వేయాలి.

ప్రభుత్వం అనుమతి పొంది ఏర్పాటుచేసే గృహ వసతి, ఇతర జీవిత సౌకర్యాలు, జుల్మానాలు, పని మానినందుకు కోత, వస్తువులు పాడు చేసినందుకు, మొదలగు విషయాలకు కూలినుంచి మినహాయింపు జరుగుతుంది.

వ్యవసాయపు పనుల విషయంలో నిర్ణయించిన కనీస కూలిరేట్లు జిల్లా వ్యవసాయ శాఖ ఆఫీసులలోను, సెద్యాల పనుల కూలిరేట్లు జిల్లా వ్యవసాయ శాఖల కార్యాలయంలోనూ అందరూ చూడ్డానికి వీలుగా ప్రకటించబడాలి

"అసలు కూలితోపాటు ఎవరిలో వున్నప్పుడు చౌకరేట్లకు సప్లయిచేసే ఆహారధాన్యాల నగదు విలువ, ఇతర అలవెన్సులు కలిసి (బోనస్ మాత్రం చేరక) మామూలు కూలిరేటుఅని ఈ నియమావళి అర్థం చెబుతున్నది

[వ్యవసాయ కూలీల కనీస వేతనాల నిర్ణయా

(మిగతా 2 వ పేజీలో)



Leader among WATCHES

EARNEST BOREL Ref No. 6005, Rolled gold, stainless steel back, 17 Jewels at Rs. 90/

ఒక్కొక్క AWCO గడియారం. దివ్యమైన స్విట్జర్‌లాండు పవిత్రమును కూడినదీ. ఒక లావణ్యమైనది మరి ఉపయోగకరమైనది. ప్రతిదానికి మూడు సంవత్సరములకు ఉత్తరవాద ఒప్పంద మున్నది.

Trust AWCO It's Tested

ASSOCIATED WATCH CO. LTD.
P. O. BOX 3157
BOMBAY

అమ్మకము

కూపర్ ఆయిల్ ఇంజనులు 8/9 10/11. 13/14 మరియు 16/18 హెచ్. పి 3. 4. 6 మరియు 10. హెచ్ పి

యాన్మార్ ఆయిల్ ఇంజనులు మరియు 12 హెచ్. పి హార్స్‌పోర్డ్ అండ్ 10 హెచ్. పి.

పెండ్లింగ్ బర్న్‌స్ ఆయిల్ ఇంజనులు 10/11. 12/13 16/20. 20/22 హెచ్ పి మరియు 27/30 హెచ్. పి నేషనల్ ఆయిల్ ఇంజనులు 6 హెచ్ పి లిస్టర్ ఇంజనులు సిద్ధముగా యున్నవి.

ఇతర వివరములకు:
మెసర్సు సూర్యా ట్రేడింగు కంపెనీ.
21. లింగిచెట్టి వీధి, మద్రాసు 1.

సయానిలో

19-10-50. ఆయుధపూజ సందర్భమున స్పెషల్ ప్రదర్శనము.
జెమినివారి "బాలనాగమ్మ" (తెలుగు)
20-10-50 నుండి "మొదటి రాత్రి" (తెలుగు.)

ఉత్తరాలు వ్రాసే మిత్రులకు
సినిశెట్టివారి సాంఘిక నాటకం
"కులం లేని పిల్ల"
అచ్చుపూర్తయి వెలయింది నేడే విడుదలకు సిద్ధం: వెల 1-4-0 పోస్టేజి వేరు. 6 పుస్తకాలకు పోస్టేజి భరిస్తాం.

మరొక శుభవార్త!
ఆంధ్రనాటక కళాపరిషత్తులో ప్రథమ బహుమతి నంది 20 ప్రదర్శనా లిచ్చి ఆర్థిక విజయాన్ని పొందిన
"పల్లె పడుచు"
డిసెంబరు నెలాంతం వరకూ తగ్గింపు కంట్రాక్టు
అన్నివివరాలకు:—
డైరెక్టర్. ఆదర్శ నాట్యమండలి షాలకొల్లు

సోడాలు, రొట్టెలు, భిస్కత్తులు తయారుచేయుటకు కావలసిన ఎసెన్సులు కలర్లు, సి. ఓ. 2. గ్యాసు వగైరాలు మా వద్ద దొరుకును.
వలయువారు యీ విలాసమునకు వ్రాయుడు:
ది ఓరియంటల్ ఏజన్సీస్.
మదరాసు 18.

కావలెను

ఆంధ్రదేశములో ప్రతి తాలూకా. గ్రామములోను పనిచేయుటకు మేనేజర్లు, సబ్ మేనేజర్లు, కార్యదర్శులు. సోదు గుమాస్తాలు. ఏజెంట్లు కావలెను. క్రింది విలాసమునకు దరఖాస్తులు పంపవలెను. హిందూస్థాన్ కమర్షియల్ సర్వీసు లిమిటెడ్. వొరంగలాడు. (దక్కన్.)

ప్రకటన

కృష్ణాజిల్లా గుడివాడతాలూకా జనార్దనపురం గ్రామకాపురస్తులును, వాస్తవ్యులునైన కొండపల్లి పరశురామ రెడ్డిగారు ఈ మధ్యసంవత్సరము నుంచి మతిస్థిమితములేక దేశాంతరములో తిరుగుతూయున్నారు. ఆయనకు భార్యఅయిన నేను, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నాము. ఆయనకు సుమారు యి 3.50 మాగాణి భూమి, 24 సెంట్లు స్థలము గలవు. ఇతరులు కొందరు ఆ ఆస్తిని కాజేయవలెననే దుర్బుద్ధితో ఆయనచేత బినామీనోట్లు, తనఖాలు, క్రయములు వగైరా వ్రాయించుకొని లాభం పొంద చూచుచున్నట్లు తెలియవచ్చుచున్నది. గాన అట్లు ఏవిధమైన అన్యాక్రాంతములు జరిగినా అవి చెల్లనేరవనియు వాటివల్ల కలిగే కష్టనిష్టురములకు వ్రాయించుకొన్నవారే బాధ్యులగుదురనియు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

జనార్దనపురం 16-10-1950 } ఇట్లు, కొండపల్లి అనసూయమ్మ.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1950 అక్టోబరు 19, గురువారం

ట్రూమన్ సందేశం

ప్రెసిడెంట్ ట్రూమన్ జనరల్ మెకార్థర్‌తో సంప్రదించి రావడంతోటే ఆసియా దేశాలపట్ల అమెరికా వైఖరిని గురించి మహత్తర సందేశమేదో వినిపించబోతాడన్నట్టు అమెరికా పత్రికలు కొన్ని మహా ఆర్భాటం చేసినవి.

ట్రూమన్ వేక్ దీవికి పోనూ పోయినాడు. రానూ వచ్చాడు. రావడమేతడవుగా అనుకున్నట్టు మొన్నటి రాత్రి రేడియోద్వారా ప్రసంగం చేయనూ చేశాడు.

ప్రసంగమైతే చేశాడు గాని, అందులో ఆయన కొత్తగా చెప్పింది ఏమంత లేదు. ఆసియా ప్రజలు మోర లెత్తుకొని, చెవులు నిక్కపొడుచుకొని వినదగిన మహత్తర సందేశమూ కాదు.

తక్కిన ప్రజలతోబాటు ఆసియా ఖండవాసులనుకూడా శాంతి సాధనకై పొత్తు కలవడానికి అమెరికా ఆహ్వానిస్తున్నదన్నారు. ఉత్తరకొరియాను హతమార్చేటందుకు అందరినీ సిద్ధపడమన్నారు. అడుగడుక్కీ సోవియెట్ రష్యా తమ శాంతి స్థాపన ప్రయత్నాలకు అడ్డు తగులుతున్నదన్నారు. రష్యా తన వైఖరి మార్చుకుని లెంపకాయలు వేసుకునేంతవరకు కమ్యూనిస్టు రాజ్యాలతో లడాయికి యావన్మందినీ రెడీగా వుండమన్నారు. ఆసియా దేశాల ప్రజలు తమ సహాయం అర్థించేట్టయితే, సహాయపడేందుకు తాము సిద్ధంగా వున్నామన్నారు.

ఇవిగాక, ఆసియా ప్రజల స్వాతంత్ర్యాశయాలను తాము సానుభూతితో తిలకిస్తున్నామనీ, వారి ప్రాచీన నాగరికతలయెడల తమకెంతో భక్తి గౌరవాలున్నవనీ, ఉభయులు ఒకరి నొకరు అర్థంచేసుకోడానికి ప్రయత్నించవలసిందనీ, ఉదారభావ సంకలితమైనా అస్పష్టమైన కొన్ని స్వస్తి వాచకాలు మాత్రం దొర్లించారు.

అంతకు మినహా, అసలు ముఖ్య సమస్యలు, ఆసియా హృదయాన్నే గాక యావత్ప్రపంచాన్ని కూడా అట్టుడికించినట్టు ఉడికించి వేస్తున్న ప్రకృత సమస్యలను గురించి అమెరికా అభిప్రాయమేమో అణుమాత్రమైనా బయటపెట్టలేదు.

ఫార్మోజా విషయమై అమెరికా తనధోరణి మార్చుకుంటుందా మార్చుకోదా? పెకింగ్ ప్రభుత్వం అమెరికా దృష్టిలో ఇంకా కులంతక్కువదదా లేక తన పరసను కూర్చునేందుకు తగిందదా? రష్యా కాళ్ళబేరానికి వస్తేనే తప్ప కమ్యూనిజానికీ ప్రజాస్వామ్యానికీ ఆసియా గడ్డమీద యుద్ధం తప్పదా? మధ్యమార్గం మరేదీ పనికిరాదా? ఈ ప్రశ్నలకు వేటికిగాని ప్రెసిడెంట్ ప్రసంగం తగిన సమాధానాలు చెప్పదు.

కొరియాను పూర్తిగా చితకగొట్టగలిగిన బలం తమ కిప్పుడున్నదని ట్రూమన్ కొత్తగా ఇప్పుడు ప్రకటించనక్కరలేదు. ఆ విషయాన్ని గురించి ఎవ్వరూ ఎన్నడూ సందేహించలేదు. కొరియాను ఓడించినంతమాత్రాన అమెరికా ప్రతిష్ఠ అణుమాత్రమైనా అతిశయించబోదు సరికదా, పరాజయమందిన కొరియా అమెరికా కంఠానికి గుదిబండె కాక తప్పదు. ఇరుగు పొరుగులనున్న చైనా, రష్యా, ఇండియాల సహకార, సద్భావాలు లేంది కొరియాను తన కాలికింద పెట్టుకొని అమెరికా ప్రపంచ శాంతికి ఏవిధంగా తోడు పడుతుంది? చైనా, రష్యా, ఇండియా దేశాల ప్రజలంటే, ఆసియా ఖండంమాట అట్లావుంచి ప్రపంచ జన సంఖ్యలోనే సగంకంటె అధికమన్న సంగతి అమెరికా మరిచిపొయ్యేందుకు వీలులేదు.

"మాది మిలిటరీ జాతికాదు. పరరాజ్యాపహరణంగాని, దండయాత్రల సంరంభంగాని మేము కోరడం లేదు. కాని, రష్యా లొంగివచ్చే వరకు ఇతర దేశాలను కలుపుకొని సైనికబలం వృద్ధిచేసుకోక గత్యంతరం లేదు" అక్షరలక్షలు చేసే పై మాటలలో యుద్ధం అంటే తమకు ఎంత అయిష్టమో అమెరికా అధ్యక్షుడు ప్రకటించాడు. కాని, మొన్నటి దినం భారత ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ స్పష్టపరిచినట్టు యుద్ధానికి మేము విముఖులమని పదే పదే ప్రకటించి ప్రయోజనంలేదు. 'సాధ్యమైనంతవరకు యుద్ధాన్ని అపుదల చేసేందుకు మనం ప్రయత్నిస్తున్నామా, యుద్ధం సంభవమయ్యేందుకు కావలసిన పరిస్థితులన్నీ మనం కల్పిస్తున్నామా?' అని మాత్రం పర్యాలోచించాలి.

రెడ్ చైనాలోని 40 కోట్ల ప్రజలను అంటరానివాళ్ళుగా చూడడం గాని, వరారి చిత్తగించి ఫార్మోజాలో తలదాచుకుంటున్న చాంగ్-కై షేకును శిఖండివలె అడ్డుపెట్టుకోడంలో గాని, ఫార్మోజా విషయం పరిష్కరించకపోవడం గాని, ప్రజారంజకుడుగాని సింగ్మన్‌రీని కొరియా గడ్డపై పునః ప్రతిష్ఠించడంగాని, ఉత్తర కొరియనులకు శాంత్యవకాశమివ్వనిదే 38 అక్షాంశరేఖను అతిక్రమించి ఉత్తరకొరియామీద పడడం గాని, ఇవన్నీ శాంతి స్థాపనకు సాయకారులా? మరొక ప్రపంచ మహాప్రళయానికి రాచబాటలా?

"ఏజాతిగాని తన నిజ సంప్రదాయానుగుణ్యంగా అభివృద్ధిగాంచి, విశిష్ట మార్గాలలో తన నైతిక, సాంస్కృతిక ప్రభావాన్ని ప్రకటించుకునే స్వేచ్ఛ వుండాలి" అన్న ట్రూమన్ వాక్యాలు ఆసియా రాజ్యాలపట్ల అమెరికా అనుసరించే విధానానికి సూత్రమైతే ప్రపంచ యుద్ధం అనివార్యం ఎంతమాత్రం కాదు.

డబ్బుతోగాని, డాలు కత్తులతో గాని శాంతిని సాధించలేము. ఇది రష్యా కెంత వర్తిస్తుందో అమెరికాకు గాని మరే దేశానికిగాని అంతే వర్తిస్తుంది.

విషిన్‌స్కీ, మాలిక్‌లతో డ్యూలెస్ సంభాషణలు

ఏడు రాజ్యాల తీర్మానంపై ఏకాంతంగా చర్చలు

లేక్‌సక్సెస్, అక్టోబర్ 17— సోవియెట్ విదేశాంగ మంత్రి ముష్యూర్ విషన్‌స్కీ, మిత్రరాజ్యసమితిలో శాశ్వతసభ్యుడు ముష్యూర్ జాకబ్‌మాలిక్, అమెరికా ప్రభుత్వ ప్రతినిధి మిస్టర్ జాన్‌ఫాస్టర్ డ్యూలెస్‌కలిసి నేడు ప్రయివేటుగా సమావేశమై 50 నిమిషాలసేపు సంభాషణలు జరిపారు.

దురాక్రమణను నిరోధించే నిమిత్తం జనరల్ అసెంబ్లీకి ఇతోధికంగా అధికారాలను ప్రసాదించడం విషయంలో ప్రాచ్య పాశ్చాత్య రాజ్యకూటాల మధ్య ఏర్పడిన విభేదాలను తొలగించడానికి గల అవకాశాలను గురించి వారు చర్చించారని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తున్నది.

లండన్, అక్టోబర్ 17— ఇప్పుడు జరుగుతున్న మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లి సమావేశంలో చైనాకు ప్రాతినిధ్య మీయవలసినదిగా కోరుతూ చైనా విదేశాంగ మంత్రి చౌ ఎన్-లే నేడు జనరల్ అసెంబ్లి అధ్యక్షుడు నస్రులా ఎంటి జామ్‌కు, సమితి ప్రధాన కార్యదర్శి ముష్యూర్ ట్రిగ్వీలీకి తంతివార్తలను పంపినట్లు పెకింగ్ నుంచి కమ్యూనిస్టు న్యూచైనా న్యూస్ ఏజన్సీ తెలుపుతున్నది.

(1వ పేజీ తరువాయి)

వికీగాను. తగిన వివరాలు సేకరించడానికి ఇండియా ప్రభుత్వం 800 గ్రామాలలో పరిశీలనలు జరుగుతున్నవి. మద్రాసు ప్రభుత్వం కూడా 84 గ్రామాలలో పరిశీలనలు జరిపిస్తున్నది. ఈ పరిశీలనలు జరుగుతున్న గ్రామాలలో ప్రతి నెలలోనూ రెండు రోజులు వుండి రావాలి. రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు జిల్లా కలెక్టర్లు ఉత్తరువులు జారీ చేశారట. ఈ పరిశీలనలను బట్టి కపిస వేతనాల నిర్ణయించడం జరుగుతుంది.]

సుభిక్ష రాజ్యానికి సులభమార్గం

"సుభిక్ష రాజ్యం నెలకొనాలంటే ముందు పోలీసురాజ్యం అవసరం. పోలీసు రాజ్యమే సుభిక్షరాజ్యానికి గట్టి పునాది."—ఆచార్య కృపలానీ. ("శంకర్స్ వీక్లీ" సౌజన్యంతో)

ఆషామాషీ

సత్యకాలంలో అందరి పనీ మూడు పువ్వులు. ఆరు కాయలుగా వుండేదట. ధర్మ దేవత ఒంటి కాలిపై నడుస్తున్నందున ఈ పాడు కలి కాలంలోనే బ్రతు కింత భారమైపోయిందట. ఈ మాట చెప్పే పెద్దలు ధర్మదేవతను నిలవేసి, నాలుగు కాళ్లుండగా ఒక్కదానిపైనే ఎందుకు నడుస్తున్నావని నాలుగూ ఎందుకు దులపరో నాకు అర్థం కాదు "మూడు కాళ్లు కట్టివేసుకుని, ఒక్కదానిపైనే నడుస్తాను — తమాషా చూడండి" అనడానికి ధర్మ దేవత దొమ్మరిసాని కాదు గదా! పోనీ, తన కులగోత్రాలను మరచి, సిగ్గు ఎగ్గులను విడిచి, దొమ్మరాటకే దిగిం దనుకోండి. దానికైనా హద్దూ పద్దూ వుండాలా? త్రేతాయుగం ప్రవేశంలో డోలు కొట్టి, గడ కట్టింది. "మూడు కాళ్లతోనే నడుస్తా—దేఖో మేరా తడాఖా" అనింది. ద్వాపరం వచ్చేసరికి, రెండు కాళ్లపైనే నడిచి చూపిస్తా నన్నది. ఆ యుగం గడిచిపోయినా, గడ దిగలేదు సరిగదా, ఒంటి కాలిపై పిట్స్ ప్రారంభించింది. చివరికి కోడి రామమూర్తి సర్కసునైనా, రెండు రోజులు వరసగా చూస్తే, మూడో రోజుకు ముఖం మొత్తేది. రెండు యుగాలకు యుగాలే దొర్లిపోయినా, ఇంకా ఈ దొమ్మరి మొగ్గలనే చూస్తూ కూర్చోమంటే వొళ్లు భగ్గున మండుకు రాదా? అయినా, ధర్మ దేవతను మన పెద్దలెందుకు గట్టిగా చీవాట్లు పెట్టరో!

ఆ దేమో తెలియదు గాని, ఘోర కలి వచ్చి పడిందనడం మాత్రం నిజం. ఘోరకలి కాబట్టే కలి గంజికూడా కరువై పోయాయి. రెక్కాడినా డొక్కాడడం లేదు. చెమటోడ్చడమే కనబడుతున్నది తప్ప, చింతాకంతైనా సుఖం కనబడ్డం లేదు. అయినా, వైజ్ఞానిక శాస్త్రంలో ఏదో వెంగబెట్టినామని, ప్రకృతిని వశవర్తినిగా చేసుకున్నామని, "అన్నమో రామచంద్రా!" అని అఘోరించవలసినకాలం పోయి సమృద్ధియుగం పాదంపెట్టిందని, ప్రపంచంలో ఇంకా దారిద్ర్య, దైన్యాలుమిగిలివుంటే, అందుకు మన ఆర్థిక, సాంఘిక, రాజకీయాది వ్యవస్థలోని లోపాలే కారణమని పాశ్చాత్యులవద్ద నుంచి నేర్చుకున్న చిలక పలుకులు పలుకుతున్న ప్రబుద్ధులు కొందరు మనలో వున్నారు.

యంత్రాలు వచ్చి బండచాకిరి తప్పింది. పేరాయనేది ఈ పాశ్చాత్య మానవపుత్రులు చెప్పే యెంగిలిమాటే! ఒక్క యంత్రం పది మంది పెట్టు కాగలదట. మళ్లీ మాట్లాడితే పదులమంది పెట్టు కాగలదట. మనం మీట నొక్కితే, మిగిలిన పనినంతటినీ చకచకా, నిరవధికా తామే చేసి పారవేసే యంత్రాలు కూడా వున్నవట అన లిది "యంత్రయుగ"మట. ఈ మాటల్ని వింటుంటే "అరి మీ తెలివి తెల్లార!" అన బుద్ధిపేస్తుంది. యంత్రాలవల్ల పని కాస్తో కూస్తో తేలికగానే తెములుతుండనుకోండి. కాని, ఆ యంత్రాల తయారీకి ఎంతగా రెక్కలు విరుచుకోవాలి. బొగ్గు వేసి, ఆయిల్ పోసి వాటిని మేపడానికి ఎంత రొప్పుఎడాలి! పైగా. అవి "నడిస్తే బండి, నిలిస్తే మొండి". ఒక సీలపోయినా, మరి చిల్లిగవ్వకు కొరగావు. మనకు తిండి పెట్టడానికి ముందు మన ప్రాణాల్ని పిలుపునా కొడవేస్తాయి. ఇదే ఈ యంత్రయుగం వైభోగం!

సత్యకాలంలో యంత్రాలూ, గింత్రాలూ "జాన్తా నై". కేవలం మంత్రాలతోను, తంత్రాలతోను పని అతి సులు సూత్రంగా, మహా సునాయాసంగా జరిగిపోయేది. అప్పటిది యంత్రయుగమో, కాదో గాని, అప్పటిది నిస్సంశయంగా "మంత్రయుగం." పారులేమి, విసాదేమి. ఎంతలు చెపుపుడున్నాయని వాటిని చంపివెయ్యాలంటే, ఈనాడు అందుకు నగదు బహుమానాలు! ఆ బహుమానాలు పొందడానికి వలలు, బోనులు, కత్తులు, కటారులు, తూటాలు, తుపాకులు—ఎంత హంగామా! అదే వెనకటికాలంలో భూసురులను వధియించి కేకవేసి, సర్పయాగానికి కూర్చుంటే, జనరదకొయ్య మొదలు, కొండచిలువ వరకు, కోడెత్రాచు మొదలు, జెర్రిపోతు వరకు, భూమండలంలోని సర్పాలన్నీ కుండాగ్నులలో పడ్డవట. మంత్రాల మాడిపోవలసిందే! ప్రాణాలకు భయపడి పురందరుని శరణు "సురగణాధిప నమ్మన్ రక్షింపుము, రక్షింపుము, రక్షింపు మయుమచున్" ఎరుగు లెత్తినా, "సహేంద్రాయ తక్షకాయ స్వాహా" అని మంత్రోచ్చారణ చేసేసరికి, ఇంద్రుడు, గింద్రుడు సమేతంగా కదిలిరావలసిందే!

సర్ప సత్రాలో, శత్రు సంహారాలో మాత్రమే కాకుండా, మంత్రబలంతో ఇతర కార్యాలూ, కరామత్తులూ కూడా జరిగేవి. అంపశయ్యపై వొరిగిన భీష్మాచార్యునికి అభిమంత్రించిన మూడు బాణంతో గాండీవి తలగడ యేర్పాటు చేయగలిగాడు. ఆ మునలాయనే మామూలు పీక్కను ముట్టనని. భూజలం కావాలని మంకు పట్టు పట్టగా, సవ్యసాచి తేజోమయమైన మార్గణాన్ని పర్జన్య మంత్రాభిమంత్రితం చేసి, మహీతలంలోకి ప్రయోగం చేసేసరికి, "భాను రబ్బాయులగు తోయంబు ధారారూపంబున దివ్య గంధరసోపేతంబయి' యెగసింది. అర్జునుడు ప్రదర్శించిన ఈ మంత్రబలానికి "ప్రకంపగాత్ర విస్మయులై" కురు కౌరవులు అంతటితో యుద్ధాన్ని కట్టిపెట్టి. సంధిబేరానికి దిగలేదనుకోండి. కాని, "మంత్రాలకు చింతకాయలు రాలతాయా?" అనే వెక్కిరింపుతో వారు గుండెను నిబ్బరపరచుకోలేదు. "ఒక మంత్రానికి మరొక మంత్రమో, తంత్రమో అడ్డు పడక పోతుందా!" అనే భరోసాతోనే వారు ఖండనాన్ని మానలేదు.

పెద్దమ్మవారు వచ్చి నెత్తిపై కూర్చున్న కౌరవులమాట కేమిగాని, అర్జునుని కున్న మంత్రశక్తి ఈనాడు మన మంత్రులలో ఏ వొక్కరికైనా వుంటే, దమ్మిడీ ఖర్చు లేకుండా, రవ్వంత శ్రమలేకుండా, డ్రిల్లు, గిల్లుతో పని లేకుండా మనకు ఎన్ని "ఆర్టీజియన్" బావు లేర్పడేవి కావు! ఎంతగా అధికాహారోత్పత్తి జరిగేదికాదు! ఆ మాటకొస్తే, ఒక్క ద్రౌపది ఈనాడు మనకుంటే, గృహంబున తండులంబులు నిండుకున్నా, ఎందరు దూర్వాసులు, ఎన్ని పదివేలమంది శిష్యులతో వచ్చినా షడ్రసోపేతంగా భోజనం పెట్టగల కాహతు మనకుండేది కాదా? వాక్యం ఊపులో పడి. "ఒక్క ద్రౌపది ఈనాడు మనకుంటే" అన్నాను గాని, ఇది పొరపాటు. ద్రౌపదులకేమి కొరత? వారు కొల్లలుగానే వున్నారు ఎటొచ్చీ, ఆ పంచపాండవ పత్ని శక్తియుక్తులే అపరూపమై పోయాయి.

వెనకటికాలాన్ని గురించి ఈ విధంగా చెప్పుకుపోతే, దానికి అంతూపంతూ వుండదు. రేడియో ఇప్పుడు వెలిసిందిగాని, వాల్వులు, కండెన్సర్లు, స్పీకర్లు వగైరా బెడద లేవీ లేకుండా పురాతన కాలంలో ఆకాశవాణి పలుకుతుండేది. ఇదేవిధంగా నేటి టెలివిజన్‌కు ప్రతిగా అప్పుడు దివ్యదృష్టివుండేది. దాని ద్వారా జరుగుతున్నదే కాక, జరిగిపోయిందీ, జరగబోయేదీ కూడా కనబడుతుండేది. ఇప్పటి డకోటాలు, సైకింగ్‌లు, స్కైమాస్టర్లు, కాన్‌స్టలేషన్‌లు మొదలైనవాటికి ప్రతిగా అప్పుడు పుష్పక విమానం వుండేది. అయితే, దాని పేటెంట్ను ఒక్క కుబేరుడే ఎందుకు భుక్తపరచుకున్నాడో తెలియదు. త్రిమూర్తులు, వారి భార్యామణులకు. దిక్పాలురకు ఎవరి వాహనాలు వారికి వుండనే వున్నవి. పైగా, తాము యావన్మంది ఖేచర శక్తిగలవారు. అంతగా అక్కరపడితే పుష్పక విమానాన్ని అద్దె గిద్దె లేకుండా కుబేరుడు పంపనే పంపేవాడు. అందువల్లనే "ఏమోనాలిసీ ఏమిటయ్యా!" అని ఎవ్వరూ నిగ్గదీసి వుండరు.

ఏ దృష్టినుంచి చూచినా, వెనకటిదే దివ్యమైన కాలం. ఇప్పటిది పిదప కాలం కాబట్టే, అన్నీ పిదపబుద్ధులు పుట్టుకున్నాయి. ముందడుగు వేస్తున్నామన్న భేషజాన్ని ఇకనైనా మాని, మళ్లీ హిమాలయాలకు వెళ్లి ముక్కుమూసుకుంటేనే తప్ప, మంత్రాల మహిమలను గడిస్తేనే తప్ప, ఇప్పటి కష్టాలనుంచి మనం గట్టెక్కలేము.

—తత్త్వానంద

చెణుకులు

పరమాణు శక్తితో విమాన ప్రయాణం త్వరలోనే సాధ్యం కాగలదట.
—ఒక వార్త.

ఇంకేం. చద్దన్నం మూటగట్టుకొని చంద్రమండలం చూసిరావచ్చు నన్నమాట!

★

"సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ ప్రణాళికలో చేర్చబడింది"
—ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు.

వారపాల జరిగింది; చాలా కీర్తులు లేకుండా వుండాలి గదా!

★

"మదరాసు మంత్రులపై ధార్మిక పునరుద్ధరింతకు ప్రకాశం ఎంతుదుగారి తీర్మానం."
—ఒక శీర్షిక.

ఆంధ్రదేశ చరిత్రకేమి, ఆత్మ చరిత్ర కేమి కావలసినంత కథావస్తువు!

★

"ఆంధ్రదేశంలోని పరిస్థితులు ఇతర రాష్ట్రాలలో కన్న ఎక్కువ కష్టంలో కూరుకున్నవని ప్రతివారికి తెలుసు"
—శ్రీ ప్రకాశం పంతులుగారు.

తరిస్తే గాని అగ్ని జనించనట్లు, కష్టాలుంటుంటే గాని ఆంధ్రుల ప్రతాపాగ్ని ప్రకటితం కాబోదు గాబోలు!

★

"శాసనసభ కౌన్సిలుకు పదిమంది సభ్యులు మాత్రమే హాజరు"
—ఒక వార్త

"ఏకేన పరిషద్వసేత్" అన్న న్యాయంలో ఆకుంఠిత విశ్వాసం వుండడంచేత కాబోలు!

★

"గొల్ల. గోపి. గోప. వగైరా పాదరాదాల యాదవ సంఘంవారి తీర్మానం"
—ఒక శీర్షిక.

భారత, భాగవత గ్రంథాలు తిరిగి రాయించరేమో!

★

"ఫాసిస్టు సైన్యాలను ఎక్కువ చేసుకోడానికి అమెరికా ఆర్థిక సహాయం"
—ఒక వార్త.

శాంతిదేవత సాక్షాత్కరించేందుకు అమెరికా తలపెట్టిన మహాయజ్ఞంలో ఒక ఘట్టం!

ఆంధ్రదేశానికి తుపాను సూచన — నెల్లూరులో విపరీత వర్షం

మద్రాసు - బిట్రగుంటలమధ్య రైళ్ల రాకపోకల బంద్

మద్రాసు, అక్టోబర్ 18— ధారాపాతంగా కురుస్తున్న వర్షం మూలంగా మద్రాసు-బిట్రగుంట స్టేషన్ల మధ్య యం. యస్. యం. రైలు మార్గంపై కొన్నిచోట్ల బండ్లు రాకపోకలు జరపడం క్షేమంకాదని నిర్ణయించబడింది. దెబ్బతిన్నచోట్ల రైలు మార్గం త్వరితంగా బాగుచేయడానికి కృషి జరుగుతున్నది.

ఈ తంతి పంపేవేళకు అనగా నేటి ఉదయం నాలుగు గంటలకు మద్రాసుకు వచ్చే కలకత్తా మెయిల్ బిట్రగుంటలోను, కలకత్తాకు పోయే మద్రాసుమెయిల్ గూడూరులోను నిలిచిపోయాయి. 9 నెంబరు మద్రాసు పూరీప్యాసెంజరు పెదపరియ వద్ద నిలిచిపోయింది. గతరాత్రి మద్రాసు చేర వలసిన పదవనెంబరు కలకత్తా-మద్రాసు ప్యాసెంజరు నేటి ఉదయానికి చేరగలదని భావించబడుతున్నది

బందరుకు ఆగ్నేయంగా 250 మైళ్లలో తుపాను

విన్న బంగాళాఖాతంలో రేగిన తుపాను నేటి ఉదయం బందరుకు ఆగ్నేయంగా 250 మైళ్లలో వుందనీ. అది ఉత్తరంగాగాని, ఈశాన్యంగాగాని వ్యాపించి ఆంధ్రదేశం కోస్తాను తాకవచ్చుననీ మీనంబాకం అబ్జర్వేటరీలోని వాతావరణ శాస్త్రజ్ఞులు ప్రకటించారు. రాబోవు 24 గంటలలో ఆంధ్రదేశం కోస్తా ప్రాంతంలో ముఖ్య ముఖ్య పెద్దగాలితో తీవ్రవర్షం కురుస్తుందనికూడా ఈ ప్రకటనలో పేర్కొనబడినది.

నెల్లూరులో మున్నెన్నడూ ఎరుగని వర్షం

రోడ్లవిధ్వంసం-పెన్నానది పొంగు

(మన విలేకరి)

నెల్లూరు, అక్టోబర్ 18— మొన్న 16 వ తేదీ అర్ధరాత్రి ప్రారంభమై ఎడతెరపి లేకుండా నేటి ఉదయానికి 36 గంటలలోగా నెల్లూరులో 44 దుక్కుల వర్షం కురిసి పల్లపు ప్రాంతాలన్నీ జలమయమై పేదలు నిలవడానికి చోటులేక అల్లాడిపోతున్నారు పట్టణం చుట్టుప్రక్కలగల రోడ్లన్నీ ధ్వంసంకావడంతో బస్సుల రాకపోకలు నిలిచి పోయినవి. పెన్నానది వరదలతో పొంగి ప్రవహిస్తున్నందున ఆనకట్ట రోడ్డుమీద రాకపోకలు నిలిచి పోయినవి. అల్లూరురోడ్డు-తలమంచి స్టేషన్ల మధ్య రైలు మార్గంమీదుగా నీరు ప్రవహిస్తున్నది.

నేటి ఉదయం 8.30 గంటలతో అంతమైన 36 గంటలలో నెల్లూరులో మొత్తం 46 దుక్కుల వర్షం కురిసినట్లు రికార్డు చేయబడినదని మీనంబాకం అబ్జర్వేటరీ అధికారులు ప్రకటించారు. ఇందులో 34 దుక్కుల వర్షం గత 24 గంటలలో కురిసింది. నెల్లూరుచరిత్రలో మున్నెన్నడూ ఇంత పెద్ద వర్షం కురిసినట్లు రికార్డు చేయబడలేదు 1930 నవంబరు 7 వ తేదీన మాత్రం 24 గంటలలో 28 దుక్కుల వర్షం నెల్లూరులో కురిసినట్లు రికార్డు చేయబడింది.

తాజావార్తలు

టోకియో, అక్టోబర్ 18— ప్యాంగ్‌యాంగ్ రేడియో నేటి మధ్యాహ్నం బ్రాడ్‌కాస్టు ప్రారంభించిన కొలది నిమిషాలకే ఆగిపోయింది. రెండు మూడు నిమిషాలపాటు బ్రాడ్‌కాస్టు జరిగి, హఠాత్తుగా ఆగిపోయింది.

ప్యాంగ్‌యాంగ్ నేటి రాత్రి పతనం కాగలదని ఇక్కడ సైనిక వర్గాలవారు భావిస్తున్నారు.

ఇండియా ప్రతినిధి శ్రీ బి. ఎన్. రావు

మిత్రరాజ్యసమితి ప్రధాన కార్యదర్శిగా నియమించాలని రష్యా సూచన?

లేక్‌సక్సెస్, అక్టోబర్ 17— రేపు భద్రతా సంఘ సమావేశం ఏర్పాటు చేయబడాలని నేడు సోవియెట్ యూనియన్ కోరింది. ఈ సమావేశంలో మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్ పదవికి శ్రీ బి. ఎన్. రావు పేరునుగాని, ప్రధాని పండిట్ నెహ్రూ సూచించగల మరొక ఇండియా ప్రతినిధి పేరునుగాని రష్యా ప్రతిపాదించ గలదని తెలుస్తున్నది.

మిస్టర్ కిద్వాయ్

న్యూఢిల్లీ, అక్టోబర్ 18— నవంబర్ 4 వ తేదీన ఢిల్లీలో జరిగే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి మిస్టర్ రఫీ అహమద్ కిద్వాయ్, శ్రీ హరేకృష్ణ మెహతాబ్ ఆహ్వానించబడ్డారని తెలుస్తున్నది

ది తాడిపత్రి కో-ఆపరేటివు హౌస్‌బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్., నెం. డి. 541-

అనంతపురం జిల్లా.

టెండరు నోటీసు

పై సొసైటీవారు మెంబర్ల నివాసమునకు తాడిపత్రిలో, సంజీవనగరమందు నిర్మించుచున్న 89 ఇండ్లలో ప్రస్తుతము, బి2, బి1, బి. మరియు సి. డిజైనుల ఇండ్లను దాదాపు రెండులక్షల రూపాయల అంచనా ఎస్టిమేటుగాతో 30 ఎండ్లు కట్టించుటకుగాను రిజిష్టర్డు కంట్రాక్టర్లవద్దనుండి సీల్డు టెండర్లు 15-11-50 తేదీ సాయంకాలము 4 గంటలవరకు తాడిపత్రిలో సొసైటి ఆఫీసునందు తీసికొనబడును సొసైటిలో రు 25/-లు చెల్లించి కంట్రాక్టర్లు రిజిష్టరు చేయించుకొనవలయును టెండర్లకు సంబంధించిన యావత్తు వివరములు (Tender Documents Schedules, etc) రు. 2/- చెల్లించి సొసైటి ఆఫీసునందు పొంద వచ్చును పై డిజైనుల "బ్లూ" ప్రింట్లు (Blue Prints), ఒకొక్కటి 1-8 రు 1-4-0 ప్రకారం ఆఫీసులో చెల్లించిన నష్లయి చేయబడును పోసేజి ప్రత్యేకం

టెండర్లు దాఖలుచేయు కంట్రాక్టర్లు దాదాపు ఎస్టిమేటు మొత్తం రెండులక్షల రూపాయలపై రు. 100 కి రు. 2½ చొప్పున రు 5000/-లు యీ సొసైటి కరెంటు అకౌంటులో తాడిపత్రి కో-ఆపరేటివు టౌన్‌బ్యాంకులో చెల్లించి సదరు చలాను టెండరునకు జతపరచవలయును.

ఇండ్లుకట్టుట యం. డి. యస్ యస్. ను అనుసరించి వుండవలయును సిమెంటు, ఇనుము సొసైటివారిచే సప్లయిచేయబడును.

షెడ్యూలులో కనుపరచిన ప్రతి పూర్తివనికి ఎదురుగ (against finished items of work) రేట్లు కంట్రాక్టర్లు తెలుపవలయును.

18-11-50 తేదీ వుదయం 9 గంటలకు తాడిపత్రిలో సొసైటీ ఆఫీసులో టెండర్లు తెరువబడును

తాడిపత్రి 13-10-50 } (సం) ఎ. పి అబ్దుల్‌ఖాదర్ సాహెబ్, ప్రెసిడెంటు.

తాడిపత్రి కో ఆపరేటివు హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్.

ఫార్మోజా భావిపై అమెరికా నూతన ప్రతిపాదన

—బ్రిటిష్ ప్రభుత్వం పరిశీలిస్తున్నదట

లండన్, అక్టోబర్ 17—

జపాన్ భావి సందర్భంగా కాంతి ఒడంబడిక గురించి అమెరికా పంపిన ఒక మెమోరాండము బ్రిటిష్ విదేశాంగ కార్యాలయంవారు పరిశీలిస్తున్నారని నేడు విశ్వసనీయవర్గాలద్వారా తెలియవచ్చింది.

ఫార్మోజా సమస్యను పరిష్కరించడానికి బ్రిటన్, అమెరికా, రష్యాలు చర్చించాలని ఈ మెమోరాండంలో పేర్కొన బడిందని కూడా తెలుస్తున్నది. ఇవి చెయ్యగల ఎట్టి నిర్ణయానికైనా జపాన్ కట్టుబడి వుండగలదట.

బ్రిటిష్ అమెరికన్ ప్రతినిధివర్గాల ద్వారా వాషింగ్టన్ మెమోరాండం మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీకి పంపబడినదట.

ఫార్మోజా భావి సమస్య

శాంతియుతంగా పరిష్కారం జరగాలని అచిసన్ కోరిక

ఫార్మోజా భావి గురించిన సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలని విదేశాంగమంత్రి డీన్ అచిసన్ వాంఛిస్తున్నారు.

ఫార్మోజాపట్ల అమెరికాకు ప్రాదేశిక వాంఛ లేవీలేవని కూడా అతడు పునరుద్ఘాటించారు.

ప్రెసిడెంటు ట్రూమన్ జనరల్ మెకార్థరు వేక్ దీవిలో సమావేశం జరిపిన సమ్మట ఫార్మోజా భావి గురించి అధికార రీత్యా వెలువడిన వ్యాఖ్యానం ఇదే. వేక్ దీవిలో ఫార్మోజా భావి గురించి చర్చించ బడినట్లు నమ్మ బడుతున్నది.

ఫార్మోజాను అమెరికన్ కాలనీ క్రింద చేసుకోడానికి జపాన్‌తో అచిసన్ రహస్యంగా ఒడంబడిక చేసుకున్నాడనే టాస్ వార్త నిరాధారమైనదని అచిసన్ అన్నాడు. ఈ టాస్ వార్త హేగ్ నుంచి వచ్చింది.

టాస్ వార్త "అభూత కల్పన" అని విదేశాంగ శాఖ ప్రతినిధి మెక్ డెర్మాట్ చెప్పి అచిసన్ ప్రకటనను విలేకరుల గోష్ఠిలో చదివి వినిపించాడు. దానిలో క్రింది విధంగా పేర్కొనబడింది:

"ఫార్మోజా భావి ప్రతిపత్తికి ఎట్టి ఆటంకం కలగరాదని రీతిగా అమెరికా దానిపట్ల చర్యలు తీసుకుంటున్నదనీ. ఫార్మోజాపట్ల తనకు ప్రాదేశిక వాంఛలు లేవనీ అమెరికా స్పష్టంగా చెప్పింది.

"మిత్రరాజ్యసమితి ప్రణాళికలోని ఆశయాల ననుసరించి ఫార్మోజాలోని సుమారు 60 లక్షల మంది ప్రజల భావి శాంతియుతంగా పరిష్కరించబడాలని అమెరికా విశ్వసిస్తున్నది."

ఫార్మోజా సమస్యను జనరల్ అసెంబ్లీవారు చర్చించాలని బ్రిగ్వేలీకి అచిసన్ ఇదివరలో వ్రాసిన లేఖలో కూడా పైన పేర్కొన్న విషయాలు ఉదహరించబడ్డాయని మెక్‌డెర్మాట్ తెల్పారు.

బాబర్ పాదుషా జీవితస్మృతులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 17—

ఆగ్రా కాలేజీలో గల 18 పురాతన లిఖిత గ్రంథాలను 24,000 రూపాయలకు కొనడానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించింది. ఈ గ్రంథాలన్నీ ఆ కాలేజీలోని చరిత్రశాఖకు చెందినట్టివి. వాటిలో బాబరు పాదుషా జీవితస్మృతులు కలవట.

లోగడ ఇండియా విద్యాశాఖామంత్రి మౌలానా అజాద్ ఆగ్రా వెళ్ళినప్పుడు ఈ గ్రంథాలను పరిశీలించి, ఇవి జాతీయ పురా గ్రంథ భాండాగారంలో వుండదగినవిగా నిశ్చయించారు.

ఇండో-చైనాలో ఫ్రెంచి సేనల సహాయార్థం పది రోజులలో అమెరికా విమానాల పయనం

సైగాన్, అక్టోబర్ 17—

ఉత్తర ఇండో-చైనా సరిహద్దు ప్రాంతంలో వియట్‌మిన్ బలాలతో పోరాడుతున్న ఫ్రెంచి సైన్యాలకు సహాయంగా అమెరికానుంచి కొన్ని తేలిక బాంబర్ విమానాలు వచ్చే పది రోజులలోను పంపబడగలవని ఇక్కడి ఒక ఫ్రెంచి వర్గంవారు నేడు అన్నారు

ఈ వారం వాషింగ్టన్‌లో వాగ్దానం చెయ్యబడిన మిలిటరీ సహాయం అందేలోపుగా ఈ విమానాలు తాత్కాలికంగా ఉపకరించగలవు.

ఇండో-చైనాలోని ఫ్రెంచి విమానదళంలో అమెరికన్ శిక్షణ పొంది ద్వితీయ ప్రపంచ సంగ్రామంలో పనిచేసిన వైమానికులు కొందరు వున్నందున ఈ విమానాలు వెంటనే వారు ఉపయోగించుకోడానికి వీలౌతుంది.

ఇండో-చైనా చైనా సరిహద్దు ప్రాంతంలోని పరిస్థితి పరిశీలించే ఉద్దేశంతోనే ఇండో-చైనాలోని అసోసియేట్ రాజ్యాల శాఖామంత్రి ముష్యూర్ జీన్ లెటోర్నో, సైనికనిపుణుడు జనరల్ అల్ఫాన్సో జుయిన్‌ల నాయకత్వాన ఒక ప్రతినిధివర్గం నేడు సైగాన్ నుంచి బయలుదేరివెళ్ళింది.

ఈ సరిహద్దు ప్రాంతాన హనోయ్‌కి 80 మైళ్ల దూరంలోని లాంగ్సన్ నుంచే ఫ్రెంచి సైనికులు వియట్‌మిన్ బలాల ఒత్తిడి మూలంగా ఇప్పుడు ఉపసంహరించుకొంటున్నారు.

ఈ రంగంలోని సైనిక, ప్రభుత్వోద్యోగులతో సంప్రతించినమీదట వీరు ఫ్రెంచి మంత్రివర్గానికి ఒక నివేదికను అందజేస్తారు

సుశిక్షితులైన 30,000 మంది వియట్‌మిన్ సైనికుల మూలంగా ప్రమాదం సన్నిహితమైన ప్రాంతంలో యుద్ధవ్యూహానికి సంబంధించిన ముఖ్య నిర్ణయాలను చెయ్యడంలో వీరు ఫ్రెంచి సేనాని జనరల్ మార్సెల్ కార్పెంటియర్‌కు కూడా తోడ్పడతారు.

తుపాను మూలంగా పౌర నిర్గమనంలో చిక్కు

చైనా సరిహద్దులోని లాంగ్సన్ నుంచి పౌరులను ఖాళీ చేయించడానికి తుపాను మూలంగా ప్రతిబంధకం ఏర్పడ్డదని ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది.

తుపానువల్ల లాంగ్సన్ వద్దనున్న రాజమార్గంలో పెక్కుచోట్ల గండ్లుపడ్డవి.

వియత్నమీస్ చైనీస్ పౌరులు లారీలలో టోన్‌కింగ్ డెల్టాలో ఇక్కడికు 60 మైళ్ళదూరాన గల సురక్షిత ప్రాంతాలకు వెళ్ళిపోతున్నారు.

హనోయ్‌కి తూర్పున 30 మైళ్ళదూరంలోని హైఫోంగ్ దగ్గర ఒక రైలుమార్గాన్ని గెరిల్లాలు ఛేదించారని, మధ్య వియత్‌నామ్‌లోని టోర్నే దగ్గర ఫ్రెంచి వియత్నమీస్‌బలాలమధ్య రెండు గంటలపాటు ఒక సంఘర్షణ జరిగిందనీ ఒక ఫ్రెంచి సైనిక ప్రతినిధి నేడు అన్నారు.

సైగాన్ పరిసర ప్రాంతాల్లో గెరిల్లాలను ఫ్రెంచి నౌక సైనిక దళాలు చుట్టివేస్తున్నవని వారా ఈ ప్రతినిధి అన్నారు.

ఉత్తర వియత్‌నామ్‌లో ముట్టడి పరిస్థితి

పారిస్, అక్టోబర్ 17—

ఉత్తర వియత్‌నామ్‌లో ముట్టడి పరిస్థితి ఏర్పడి వున్నట్లుగా ఇండోచైనాలోని ఫ్రెంచి హైకమిషనర్ ముష్యూర్ లియోన్ పిగ్నాన్ ఎన్న ప్రకటించాడని ఫ్రాన్స్ ప్రెస్ ఏజన్సీ తెలుపుతున్నది.

ఫ్రాన్సు-వియత్నమీస్ సైనిక ఒడంబడిక ఎరంగానే ఈ ప్రకటన జరిగిందనికూడా ఫ్రాన్సు ప్రెస్ ఏజన్సీ సూచిస్తున్నది.

సైగాన్‌కు బావోడై ప్రయాణం

సైగాన్, అక్టోబర్ 17—

ఇండో-చైనాలోని వియట్‌నామ్ ప్రభుత్వ నాయకుడు బావోడై ప్రత్యేక విమానంలో రేపు ఉదయం ఇక్కడినుంచి ఇండో చైనాకు తిరిగి బయలుదేరి వెళుతున్నాడు. ఆయనతో పాటు వియత్‌నామ్ మంత్రులు కూడా వెడతారు

హోచిమిన్‌కు చైనా సహాయం

రూఢిగా తెలీదని ఫ్రెంచి మంత్రి ప్రకటన

కలకత్తా, అక్టోబర్ 17—

ఇండో-చైనా వ్యవహారాలశాఖ ఫ్రెంచి మంత్రి ముష్యూర్ జీన్ లెటర్నే నేడిక్కడ ప్రెస్‌ట్రస్ ఆఫ్ ఇండియా విలేకరితో ముచ్చటిస్తూ వియట్‌మిన్ నాయకుడు డాక్టర్ హోచిమిన్‌కు చైనీస్ కమ్యూనిస్టు ప్రభుత్వం సహాయం చేస్తున్నదనే విషయమై తనకు యాక్తివార్తలేమీ లేవనీ, డాక్టర్ హోచిమిన్ సైన్యం, ప్రస్తుతం అమెరికన్ ఆస్త్రశస్త్ర సన్నద్ధంగా వుండడానికి కారణం జపాను

విదేశాలనుంచి కొన్ని ఆయుధాల సరఫరాయే అయివుండవచ్చునని అన్నారు.

ఇండో-చైనాలో ఫ్రెంచివారి సరాజయాల విషయమై ఆయన వ్యాఖ్యానించడానికి నిరాకరించాడు.

ముష్యూర్ జీన్ లెటర్నే నేటవుదయం దండం విమానాశ్రయంమీదుగా సైగాన్‌కు వెళ్లాడు. అటవీ యుద్ధంలో నిపుణుడైన ఒక జనరల్ ఆయన వెంట వెళ్లాడు

డాంగ్‌డాంగ్‌నుంచి ఫ్రెంచి దళాల నిర్గమనం

సైగాన్, అక్టోబర్ 18—

టాంగ్సన్‌కు ఉత్తరంగా పది మైళ్ల దూరంలో చైనా సరిహద్దు ప్రాంతానవున్న డాంగ్‌డాంగ్‌ను ఫ్రెంచి సైనిక దళాలు విన్న ఖాళీ చేసినట్లు నేడు ఇక్కడ అధికార పూర్వకంగా ప్రకటించబడింది.

ఆస్ట్రేలియా కమ్యూనిస్టు వ్యతిరేకం బిల్లు

ప్రాతికూల్యాన్ని విరమించుకోడానికి లేబర్‌పార్టీ కార్యవర్గం నిర్ణయం

కాన్‌బెర్రా, అక్టోబర్ 16—

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కమ్యూనిస్టు వ్యతిరేకం బిల్లుకు తమ ప్రాతికూల్యాన్ని ఉపసంహరించుకోవలసిందిగా ఆస్ట్రేలియన్ లేబర్‌పార్టీ ఫెడరల్ కార్యవర్గం నేడు పార్లమెంటులోని లేబర్‌పార్టీ సభ్యులను ఆదేశించింది.

ప్రస్తుతం ఈ బిల్లుపై సెనేట్‌లో చర్చజరుగుతున్నది. సెనేట్‌లో మెజారిటీగల లేబర్‌పార్టీ ఈ బిల్లు శాసన యానం పొందకుండా అక్టోబర్ నాలుగవ తేదీనుంచి అవరోధాలు కల్పిస్తున్నది.

కమ్యూనిస్టు అనే ఆరోపణతో వ్యక్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకొన్నప్పుడు, ఆ వ్యక్తులు కమ్యూనిస్టులేనని నిరూపించవలసిన బాధ్యత ప్రభుత్వంమీదే కలదనీ, అట్టి వారికి హైకోర్టుకు అప్పీలు చేసుకోడానికి అనుమతి యివ్వబడాలనీ ఇంతవరకు తాను చేస్తున్న వాదాన్ని లేబర్‌పార్టీ నేటి విశ్వయం దృష్ట్యా ఉపసంహరించుకోగలదని తెలుస్తున్నది.

నేడు ఆస్ట్రేలియన్ లేబర్ పార్టి ఫెడరల్ కార్యవర్గ సమావేశంలో కమ్యూనిస్టు వ్యతిరేకం బిల్లుకు తమ ప్రాతికూల్యాన్ని ఉపసంహరించుకోవాలనే ప్రతిపాదనకు అనుకూలంగా ఎనిమిది వోట్లు, వ్యతిరేకంగా నాలుగు వోట్లు వచ్చినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది.

నేడు లేబర్ పార్టీ కార్యవర్గం ఆమోదించిన తీర్మానాన్ని ప్రతికూలపక్ష నాయకుడు మిస్టర్ చీఫ్లీ ఉపనాయకుడు డాక్టర్ ఇవాట్ కూడా తీవ్రంగా ప్రతిఘటించారట.

మంచూరియాపై అమెరికన్ విమానాలు

నాలుగు దఫాలు ఎగిరివచ్చినట్లు చైనా ఆరోపణ

లండన్, అక్టోబర్ 17—

యునైటెడ్‌స్టేట్స్ విమానాలు అక్టోబరు 13, 14, తేదీలలో ఉత్తరకొరియా సరిహద్దుదాటి నాలుగుదఫాలు మంచూరియాపైకి వచ్చినవని ముక్డెన్‌నుంచి నేటిరాత్రి ఇక్కడకు చేరిన న్యూచైనా న్యూస్ ఏజన్సీ వర్తమానంలో ఆరోపించబడింది

అక్టోబర్ 13 వ తేదీని అమెరికన్ ముస్టాంగ్ విమానాలు మంచూరియాలోని లియావోటుంగ్ రాష్ట్రంలో, గల ఎంకియాంగ్ గ్రామంపై కిందుగా ఎగిరి పర్యాలోకన చర్యలు జరిపినవని. మరునాడు ఆ రాష్ట్రంలోనే వున్న షాగ్‌యంగై గ్రామంపై రెండు నిమిషాలు ఎగిరి వచ్చినవని న్యూచైనా న్యూస్ ఏజన్సీ అన్నది

ఆరోజునే మరొక అమెరికన్ విమానం యాలూనదికి ఎత్రిమంగావున్న కొన్ని చైనీస్ గ్రామాలపైకి ఎగురుతూ చైనా భూభాగంలోనికి కొంతదూరం చొరబడినదనికూడా ఆవార్త తెలుపుతున్నది.

అక్టోబరుకు అవసరంగా చక్కెర కోటా

ఢిల్లీ, అక్టోబర్ 16—

మొహరం, దసరా, దీపావళి పండుగల నిమిత్తం ఈ నెలలో అన్ని రాష్ట్రాలకు 8,000 టన్నుల చక్కెరను అవసరంగా కేటాయించామని ఇండియా ఆహారశాఖామంత్రి శ్రీ కె. ఎం. మున్షి పత్రికా ప్రతినిధులతో అన్నారు.

ఈజిప్టులో విప్లవ ప్రమాదం

రాజుకు ప్రభుత్వ ప్రతి పక్షాల హెచ్చరిక

రాజప్రాసాదంలోని ఉద్యోగులపై నిందారోపణ

కెయిరో, అక్టోబర్ 12—

ఈజిప్షియన్ ప్రజలు ప్రభుత్వ పరిపాలన పరిస్థితుల విషయంలో ఇక ఓర్చుకోనలేని పరిస్థితి ఏర్పడినందున దేశం అంతట విప్లవం సంభవించగలదని తాము భయపడుతున్నట్లు ప్రభుత్వ వ్యతిరేక రాజకీయ పక్షాలు నేడు సంయుక్తంగా చేసిన ప్రకటనలో ఫరూక్ రాజును హెచ్చరించాయి.

"ఈ విప్లవం ప్రజావిరోధులను మట్టుపెట్టడమే గాక, దేశానికి ఆర్థికంగా నైతికంగా రాజకీయంగా వతనాన్ని సంఘటించ వచ్చుననే మేము ఆందోళన పడుతున్నాము" అని రాజకీయ పక్షాలు పేర్కొన్నాయి

విశ్రాంతి నిమిత్తం యూరప్‌కువెళ్ళి ఒకటి రెండు రోజులలో స్వదేశానికి తిరిగి రానున్న ఫరూక్ రాజుకు అందజేయడం నిమిత్తం ఈ రాజకీయ పక్షాలు ఒక అర్జీని సిద్ధంచేసినవి.

తమ అర్జీలో రాజకీయ పక్షాలు ఈ విధంగా పేర్కొన్నవి:

"ఈజిప్టు ఇదివరలో ఎన్నడూ ఎరుగని క్లిష్ట పరిస్థితి నెదుర్కొంటున్నది. ప్రజలు తమ చిక్కులను గురించి రాజుకు ఎప్పుడు తెలియజేయగోరినప్పటికీ రాజప్రాసాదంలోని కొందరు ఉద్యోగులు అడ్డుపడుతున్నారు. వీరిలో కొందరు తమ ఉద్యోగాలకు తగని అనర్హులు. ఇటీవల జరిగిన ఆయుధాల రహస్య వ్యాపారంతో ఈఉద్యోగులలో కొందరికి సంబంధం కలదని అనుమానం ప్రబలంగావుంది. వీరిపై ప్రభుత్వం ఏ చర్యతీసుకోదు ఏ ఫిర్యాదుచేయదు. ఫిర్యాదుచేస్తే తమ తప్పులు పనులు ఏవి బయటపడతవో అని ప్రభుత్వ మంత్రులభయం. రాజప్రాసాదంలోని ఉద్యోగులతో మంచిగా వుంటేనే తమ పరిస్థితి చెక్కుచెదరదని వారి ధైర్యం.

"రాజ ప్రాసాదంలో వుంటూ అక్రమ చర్యలకు పూనుకొంటున్న వారిని తొలగించి. దేశంలో శాంతిభద్రత నెలకొనడానికి, దేశం సర్వతోముఖాభివృద్ధి పొందడానికి వీలుగా తగుచర్యలను గైకొనవలసినదనే మిమ్ము కోరుతున్నాము"

ఈ అర్జీలో వాదిస్టులు, మితవాదులు, నేషనలిస్టులు కోట్లా పార్టీవారు ఇంకా పెక్కుమంది స్వతంత్రనాయకులు సంతకాలు చేశారు.

జర్మన్ సైనికదళ నిర్మాణానికి అప్పుడే ఉద్యోగుల నియామకం

బాన్, అక్టోబర్ 16—

యూరప్ రక్షణకై ఏర్పాటు కాదగు సైన్యంలో ఒక జర్మన్ సైనిక దళాన్ని చేర్చే సందర్భంలో జనెరియూర్ వి ఉమెర్‌బర్గ్ దగ్గర కొందరు సైనికోద్యోగులు దళ నిర్మాణంకోసం నియమించబడినట్లు వ్యాపించిన వదంతులపై వ్యాఖ్యానించ బడడానికి ఇక్కడి అమెరికన్ ఉద్యోగులు ఇంతవరకు నిరాకరించారు

ఇదివరలో జర్మన్ సేనానిగావున్న లెఫ్టినెంట్ జనరల్ పాల్ మాహల్మన్ తన దళంలో చేర్చుకోవాలనే ఉద్దేశంతో కాబోలు, తన్ను ఈ దళానికి నాయకుడుగా నియమించినట్లు ప్రయివేటు లేఖ వ్రాశాడు, ప్రొటెస్టెంట్ నాయకుడుపాస్టర్ మార్టిన్ నిమోయులర్ నిన్న ఫ్రాంకు ఫర్ట్‌లో అన్నాడు.

సైనిక స్థావరాల దగ్గర గస్తీ చర్యలు జరపడం నిమిత్తం, 1,000 మంది జర్మనులకు తాను శిక్షణ నిస్తున్నానని అమెరికన్ ఆక్రాంత మండలంలోని సైనిక స్థానాలకు సంబంధించిన కార్మికులతో యూరప్ సైన్యానికి ఒక సైనిక దళాన్ని నిర్మించడానికి యోచన జరుగుతున్నట్లు తనకు అధికార పూర్వకంగా గాని, అనధికార పూర్వకంగా గాని తెలియదనీ మాహిల్మన్ అన్నాడు.

ఈ వార్తలోని విశాలిశాలను గురించి ప్రకటించవలసినది అమెరికనులేగాని మేముకాదని పశ్చిమ జర్మనీ ప్రభుత్వోద్యోగులు అన్నారు.

అట్లాంటిక్ రాజ్యాలతో గ్రీస్ సహకారం

ఏథెన్స్, అక్టోబర్ 16—

అట్లాంటిక్ ఒడంబడికలోని రాజ్యాలతో గ్రీసి సహకరించడం గురించిన సంభాషణలను దక్షిణ సాగించవలసిందని అమెరికన్ విదేశాంగ మంత్రి అచిసన్‌ను గ్రీక్ ప్రధాని సోఫోకిల్స్ వెనిజెలాస్ కోరారు

గ్రీక్ ప్రధాని నేటి రాత్రి దీనిని వెల్లడించాడు

డార్జ్ మారుదం సౌలభ్యంకల ప్రాంతం నుంచి గాజాషీల్డు, గాజాప్లేటు దిగుమతి కోటాను మార్చడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్లు కలకత్తా వార్త.

మాండలే విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్

తొలిసారిగా భారతీయుని నియామకం

రంగూన్, అక్టోబర్ 17—

మాండలే విశ్వవిద్యాలయంలో రసాయనశాస్త్రాచార్యుడు శ్రీ పి. కె పాల్ విశ్వవిద్యాలయ తాత్కాలిక ప్రిన్సిపాల్‌గా నియమించబడ్డాడు. భారతీయుడు ఈ పదవిలో నియమించబడడం ఇదే తొలిసారి.

బర్మాలో వున్న రంగూన్ మాండలే విశ్వవిద్యాలయాలు రెండింటిలోను పెక్కుమంది భారతీయోద్యోగులున్నారు మెడికల్ కాలేజీలోని ప్రొఫెసరు మొసిలు గుమాస్తాం వరకు అందరూ బెంగాలీలె కాని. వీరందరు స్వల్ప కాలపు కంట్రాక్టులపై నియమించబడిన వారు- గ్లోబ్.

యాటంబాంబుల ప్రేలుడునుంచి రక్షణ

సాధ్యమని బ్రిటిష్ మంత్రి వివరణ

లండన్, అక్టోబర్ 16—

యాటంబాంబులనుంచి రక్షణసాధ్యమని బ్రిటిష్ హోం శాఖ మంత్రి జేమ్స్ చూటర్ ఈడ్ నేడు ప్రకటించారు

పత్రికా విలేకరుల గోష్ఠిలో అతడు ప్రసంగిస్తూ, యాటంబాంబుల ప్రేలుడువల్ల ప్రమాదాన్ని నివారించడానికై ఉత్తమ రక్షణ స్థానాలను నిర్మించడం గురించి బ్రిటిష్ శాస్త్రవేత్తల పరిశోధనలు అభివృద్ధి చెందుతున్నాయనీ రక్షణకు అవసరమైన పరికరాలను ఉత్పత్తి చేస్తున్నారనీ అతడు పేర్కొన్నాడు.

వచ్చే మూడుసంవత్సరాలలో బ్రిటిష్ ప్రభుత్వం పదికోట్ల పౌనులను ఇట్టి రక్షణ సన్నాహాలకై వెచ్చించగలదనికూడా అతడు వెల్లడించాడు.

1952 లో ఆస్ట్రేలియాకు జార్జి రాజదంపతుల ప్రయాణం

లండన్, అక్టోబర్ 17—

జార్జి రాజదంపతులు, వారి పుత్రిక మార్గరెట్ రాకుమారి 1952 లో ఆస్ట్రేలియా, న్యూజిలెండ్‌లకు వెళ్తారని అధికార రీత్యా ధృవపరచబడింది జనవరినుంచి జార్జిరాజు వారక్కడ పర్యటన చేస్తారు ఇటులు 1949 వ సంవత్సరంలోనే వీరు వెళ్ళవలసింది కాని, జార్జిరాజు అస్వస్థతవల్ల, అప్పట్లో ప్రయాణం వాయిదావెయవలసివచ్చింది.

"శాసన నిర్మాణం అంటే ఏమిటో శాసనసభలు తెలిసికోవాలి"—సుప్రీంకోర్టు జడ్జి రిమార్కు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18—

ప్రాథమిక స్వత్వాలవిషయమై రాజ్యాంగంలో పొందుపరచబడిన విబంధనలవల్ల తమ అధికారాలలో కలిగిన మార్పులను కొన్ని శాసనసభలు ఇంతవరకు గుర్తించలేదనీ, సముచిత రీతిని శాసన నిర్మాణం చెయ్యడం ఎలాగో అవి నేర్చుకోవలసి వున్నదనీ, ఇండియా చీఫ్ జస్టిస్ మిస్టర్ హెచ్. జె. కానియా నేడు సుప్రీం కోర్టులో వక్కాణించారు.

బీడీల ఉత్పత్తిపై కొన్ని విషేధాలను విధిస్తూ సి. పి. ప్రభుత్వం చేసినచట్టం చెల్లనేరదని, రాజ్యాంగంలోని 32 వ సూత్రంకింద దరఖాస్తు దాఖలు చెయ్యబడ్డ సందర్భంలో ఆయన పై విధంగా అన్నాడు.

వ్యవసాయం జరిగేరోజులలో, కొన్ని "నిర్దిష్ట గ్రామాలలో" ఎవ్వరూ బీడీలను తయారు చెయ్యకూడదని ఆ చట్టం నిషేధిస్తున్నది.

అటువంటి నిషేధాజ్ఞలు జారీచేసే అధికారం శాసనసభకు లేదుకనక ఆ చట్టం రాజ్యాంగవిరుద్ధమని దరఖాస్తులో తెలుపబడింది. ఏదైనా వృత్తిని వాణిజ్య వ్యాపారాలను చేసికొని జీవించడం ప్రతి పౌరునికి ప్రాథమికస్వత్వంగా నిర్వచించబడిందని ఈ చట్టం ఆ హక్కుకు భంగకరంగా వున్నదనీ కూడా దానిలో వాదించబడింది.

వ్యవసాయం దృష్ట్యాను, వ్యవసాయ కార్మికుల శ్రేయస్సు దృష్ట్యాను ఈ విబంధనలు విధించబడ్డవి కనుక, వాటిని సమంజసములుగానే పరిగణించాలని సి. పి. ప్రభుత్వంతరుపున వాదించబడింది.

బీడీలను ఎవ్వరూ ఉత్పత్తి చెయ్యకూడదంటూ అందరిపైన నిషేధం విధించడంలో ఏమి సామంజస్యమున్నదని ప్రశ్నించగా, ఒక్క వ్యవసాయ కార్మికులపై మాత్రమే ఈ నిషేధాన్ని విధించినప్పుడు దానిని అమలుపరచడందుర్లభమౌతుందనీ, కనక, దానిని అందరికీ వర్తింపజేశారనీ ప్రభుత్వపక్ష న్యాయవాది తెలియజేశారు. చట్టం క్రమవిరుద్ధమో, కాదో తెలియచేసేటప్పుడు, పరిపాలన రీత్యా ప్రభుత్వానికి గల చిక్కులను గురించి ఆలోచించాలనికూడా ఆయన అన్నారు.

జస్టిస్ మహాజన్:— ఏ చట్టాన్ని అమలు పరచడమైనా కష్టమే అమలు పరచకపోతే, మీరు పైరొలగండి. ఈ చట్టాన్ని సమర్థించడానికి ప్రయత్నించడంకంటె, దానిని విరుద్ధం చెయ్యడానికి పాటుపడవలసిందని సి. పి. ప్రభుత్వానికి తెలియజెయ్యండి. సముచితరీతిని శాసన నిర్మాణం చెయ్యడం ఎలాగో శాసనసభలు తెలిసికోవలసి వున్నది.

చీఫ్ జస్టిస్ కానియా:—ప్రాథమిక స్వత్వాల విషయమై రాజ్యాంగంలో పొందుపరచబడిన నిబంధనలవల్ల తమ అధికారాలలో కలిగిన మార్పులను కొన్ని శాసనసభలు గుర్తించడంలేదు."

జడ్జీలు తీర్పు ఇంకా యివ్వలేదు.

సబిన్‌స్పెక్టరుకు విధించిన శిక్ష

హైకోర్టుకు అప్పీలు చేసుకోగా ఖాయం

జబ్బల్‌పూర్, అక్టోబర్ 17—

లంచం పుచ్చుకొన్నాడనే నేరానికి స్థానిక ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేటు స్థానిక పోలీస్ సబిన్‌స్పెక్టరు ఎస్. ఎస్. మెహతాకు విధించిన శిక్షను సెషన్సు జడ్జి ఖాయపరచాడు.

మేజస్ట్రేటు ఒకటిన్నర సంవత్సరాల కఠినశిక్ష విధించాడు దానిమీద సెషన్సుజడ్జికోర్టులో అప్పీలు చేయగా, లంచగొండితనం నేరంచేసిన ప్రభుత్వోద్యోగికి ఇది తగిన శిక్షేఅని సెషన్స్‌జడ్జి తన అభిప్రాయం ప్రకటించాడు.

పంజాబ్, పాటియాలా యూనియన్ సాహారన్ ప్రదేశ్, కాశ్మీర్ సంస్థానంలో తేనెటీగల పెంపకాన్ని ఉపపరిశ్రమగానో, వ్యాపారపు పరిశ్రమగానో చేయడానికి తేనెటీగల పెంపకం సంఘం గతవారం కూలూలో నెలకొల్పబడింది.

దంత వైద్యులు చెప్పుచున్నారు

1. ఉదయము రాత్రి నిద్రయముల్లో రెండు నిముషములు కాల్గేట్ టూత్‌పౌడరుతో దంతధావనం చేయుడు.
2. అన్ని భాగములను అనగా ముందు, లోపల నములు పక్క దంతములను యీ మూడు చోటులలోను తోమవలయును.
3. ఎప్పుడు చిగుళ్లకు దూరముగా తోమవలెను.

తేలికగా పాచిని పోగొట్టును—దుర్గంధము లేకుండా హాయిగా నుండును.

సరిగా తోమకుండుటచే పోనట్టిపాచి ఈ పద్ధతి వలన ఎంతసులభముగా పోవునో మీకు ఆనందము కలిగించును దంతములను నిజముగా శుభ్రముచేసి స్వభావసిద్ధముగా మెరియునట్లు చేయును. కాల్గేట్ టూత్‌పౌడరు మిక్కిలి హితమైనది దుర్గంధములేకుండా హాయిగానుండును.

దంతవైద్యుని సలహా ప్రకారము నేడే దీనిని వాడుడు!

పెద్ద సైజును తీసుకొన్నలో లాభదాయకము.

ఇది కాల్గేట్‌వారి సుప్రసిద్ధమగు పౌడరు.

TP

డిజైన్ పుస్తకము

అనేక రకాల ఎంబ్రాయిడరీ పనులకు నమూనాలు. ధర రూ 3-0-0 పోస్టేజి 0-7-0 ఎంబ్రాయిడరీ మిషను రూ 3-8-0 పోస్టేజి 0-14-0 ఇంగ్లీషులో వ్రాయండి.

DEEN BROTHERS, ALIGARH-17.

కావలెను!— ఇండియాలోని పేరుగాంచిన గొప్ప క్రాస్‌వర్డు పోటీ సంస్థకు (వారపు) చందాదార్లు కావలెను. రు 10,000/-లు బహుమానములు ప్రతివారము ఇవ్వబడుచున్నవి. మీ ఖర్చు 0-4-0 మాత్రమే ఏజంట్లు, సభ్యులకును ప్రతి వూరిలో కావలెను ఈ దినమే యింగ్లీషులో వ్రాయండి

R M D C. Crosswords, 2, Residency Road, Bangalore.

కార్పెట్‌లు

ఇండ్లయందు, క్లబ్బులలోను, హోటళ్లలోను, రమ్యముగా అలంకరించుటకు ఏమగ మార్కు జేనప కార్పెట్లకన్న తగిన వస్తువులు వేఱు లేవు. సరసమైన వెలలు గలిగి చాల కాలము ఉపయోగింపదగు ఈ కార్పెట్లు, అనేకములైన రంగు రంగుల డిజైనులలో దొరుకుచున్నవి.

బిర్లా జూట్ మ్యానుఫాక్చరింగ్ కంపెనీ, లిమిటెడ్.

మ్యానేజింగ్ ఏజెంట్లు:

బిర్లా బ్రదర్స్ లిమిటెడ్

8, రాయల్ ఎక్స్చేంజ్ ప్లేస్, కలకత్తా.

ఫ్లిట్



కీటకములను అతి వేగముగా చంపును!

నాశన శక్తి చాల కాలముండును!

ఫ్లిట్ అన్ని కీటకములనుండి సంపూర్ణ రక్షణ యొసగును—రోగములనుండి కూడా!

ఫ్లిట్‌లో రోగములను చంపే క్రొత్త నాశినితో పాటు మారక శక్తిగల రి కీటక నాశనులు ఉన్నవి.

ఫ్లిట్‌లో డిడిటి ఎక్కువగా యున్నందున దీనియొక్క నాశన శక్తి అధిక కాలముండును.

ప్రతియొక అణా ఖర్చుతో అధిక కీటకములను చంపును!

స్టాండర్డ్-వాక్యూం ఆయిల్ కం. (సంయుక్త రాష్ట్రాలలో బాధ్యత పరిమితమైనది.)

శిద్ధ మకరధ్వజ

(శ్రేష్ఠమైనది—స్వచ్ఛమైనది)



బంగారుతో తయారు కాబడిన శ్రేష్ఠమైన ఔషధము. శరీరము, మెదడులోని దుర్బలత్వము తగ్గించి, అన్ని అవయవములకు పుష్టినిచ్చును గుండె, నరములోని బలహీనతనుకూడా వెంటనే పోగొట్టి, జరసత్వముల నొసగును.

కవిరాజ్ యన్. యన్. సేన్‌గారి శిద్ధ మకరధ్వజము

కవిరాజ్ యన్. యన్. సేన్ అండ్ కంపెనీ లిమిటెడ్.
శేకరంజన్ కార్యాలయము, కలకత్తా-1.

Perfect HAIR CARE with CASTOROL

ఆముదము పరిశుభ్రపరచబడిన ఆముదముతో మనోహరమైన సువాసనతో తయారైన తలనూనెవాడి వచో ఒత్తుగా వెంట్రుకలు పెరుగును

A CALCHEMICO PRODUCT

మద్రాసు ఆఫీసు: 5/149, బ్రాడ్వే, మద్రాసు

చూడండి: చదవండి !!

చచిపోయిన తర్వాత ఏమిటి? నరుడు బ్రతుకునా? నేనే పునరుత్థానమును జీవమునై యున్నాను నాయందు విశ్వాసముంచు ప్రతివాడు చచిపోయినను బ్రతుకును బ్రతికి నాయందు విశ్వాసముంచు ప్రతివాడు ఎన్నటికిని చచిపోడు. నమ్మి జీవించండి

యేసుక్రీస్తు యోహాను. 11: 25.

అమ్మకము

క్రొత్త రోవ్ టౌన్ మాక్సేయిల్ ఎక్కుపెల్లరు మరియు మోటారు డ్రైవ్ రెండు బెండ్లు, ఫీల్డ్ డ్రైవ్‌కు క్రొత్త రెడ్‌లైన్ ఆయిల్ ఎక్కుపెల్లర్లు.

వలయువారు:

మెసర్సు సూర్యా ట్రేడింగు కంపెనీ,

21, లింగిచెట్టి వీధి, మదరాసు—1.

తంతి: గేస్కూత



హెరాల్డు

సిద్ధముగా కలుపబడిన

రంగు

హెరాల్డు రంగులు మిశ్రిత ప్రశస్తమైనవి పై పూతలకు లోపలిపూతలకు అదర్శమైన యీ రంగులు వాడుటకు సిద్ధముగా కలుపబడినవి ఆకర్షణీయమగు అనేక రంగులలో ఇవి 4 14 28 పౌనుల డబ్బాలలో లభించును ఇవి లండన్ వార్నిష్ అండ్ ఎనామెల్ కం లి వారిచే తయారైనవి.

మంచిరంగుకు (S) చిహ్నము

ప్రతిచోటను విక్రయదారులున్నారు

వర్తక వివరములకు స్పారీ కంపెనీ సెక్రటరీలకు ప్రజెటర్లకు వ్రాయుడు.

స్పారీ అండ్‌కో లిమిటెడ్

పోస్టు బాక్సు 12 మద్రాసు పోస్టు బాక్సు 172 న్యూఢిల్లీ పోస్టు బాక్సు 208 కలకత్తా

బొంబాయి డిస్ట్రిబ్యూటర్లు

గ్రీవ్స్ కాటన్ అండ్‌కో లిమిటెడ్

పోస్టు బాక్సు 91 బొంబాయి

ఉచితము

మా టైంపీస్ కలాలు, స్విస్ తయారు 1950మాడలు గడియారాల ప్రచారంలోకి తెచ్చేందుకు మేము ఎని వేల డైరీ క్యాలెండరులు ఉచితముగా ఇవ్వదలచినాము వెంటనే మాకు వ్రాసి డైరీని పొందండి.

SWISS WATCH SUPPLIERS (A P M.)
Putlighar, Amritsar

హిందీ నేర్చుకొండి:

"Self Hindi Teacher" చదవండి, ఉపాధ్యాయుడు లేకనే సులభముగా నేర్చుకొనవచ్చును ఖరీదు రూ 3/- పోస్టేజి అదనం 0-7-0. ఆర్డర్లు ఇంగ్లీషులో పంపవలెను

DEEN BROTHERS ALIGARH-17.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు

మద్రాసు అక్టోబర్ 17—

[నిన్న, నేడు మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సమావేశంలో పెక్కు విషయాలపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు చెప్పిన సమాధానాలను క్రింద సంగ్రహంగా ప్రకటిస్తున్నాము —ఎడిటర్]

లంక భారతీయులు

శ్రీ ఎమ్ భక్తవత్సలం:—సింహళంలో స్థిర నివాసాలేమి, తాత్కాలిక నివాసాలేమి ఏర్పాటు చేసుకోడానికి అక్కడి భారతీయులు పడుతున్న ఇబ్బందులను గురించి మద్రాసు ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి తెలియజేసింది ఆ సందర్భంగా కొన్ని సిఫారసులను కూడా చేసింది.

వ్యవసాయ పనులకు విద్యుచ్ఛక్తి సరఫరా

శ్రీ ఎమ్ భక్తవత్సలం. విద్యుచ్ఛక్తి సరఫరా విషయంలో వ్యవసాయ కార్యక్రమాలకు తొలి ప్రాధాన్యమివ్వబడుతున్నది. వ్యక్తుల ఆధ్వర్యం కిందవున్న విద్యుచ్ఛక్తి సంస్థలుకూడా ఇట్టి ప్రాధాన్యమే యివ్వవలసిన ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించింది అందుచేతనే గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి ఋణాలుకూడా మంజూరు చేస్తున్నది ఈ సందర్భంగా మంజూరు చేసిన అనేక ప్రణాళికలలో 234 మాత్రమే పూర్తికావలసివున్నవి.

ఆంధ్ర నాన్ గెజెటెడ్ ఆఫీసర్ల సంఘం

శ్రీ గోపాల రెడ్డిగారు: ఆంధ్ర కేంద్ర నాన్ గెజెటెడ్ ఆఫీసర్ల సంఘాన్ని (ఏలూరు) ప్రభుత్వం గుర్తించ లేదు. ఒకే తరగతి ప్రభుత్వోద్యోగులకు అందులోనూ ఒకే లక్ష్యం కలవారికి వేర్వేరు సంఘాలు వుండడం వాంఛనీయం కాదని ప్రభుత్వం భావిస్తున్నది.

హరిజనులకు భూములు

శ్రీ సీతారామరెడ్డిగారు: హరిజనులు, భూమి పుట్టా లేని బీడులు మూడేండ్లకు పైనుంచి సాగు చేసుకుంటున్న భూములను వారి కిప్పించవలసిందని కలక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది.

కర్నూలులోని విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థ

శ్రీ భక్తవత్సలం.—కర్నూలులో మునిసిపాలిటీ యాజమాన్యం కింద గల విద్యుచ్ఛక్తి సరఫరా సంస్థను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న మాట నిజమే. నష్ట పరిహారం కింద యివ్వదగు మొత్తాన్ని వివరంగా తెల్ప వలసిందని మునిసిపాలిటీని ప్రభుత్వం కోరింది. వివరాలు చేరగానే నష్ట పరిహారం మంజూరు చేస్తూ ఉత్తరువులు జారీ చేస్తుంది.

జిల్లా మేజిస్ట్రేట్ల నియామకం

శ్రీ మాధవమీనన్. "అనుభవం అర్హతగల సబ్‌జడ్జీలను జిల్లా మేజిస్ట్రేట్లుగా నియమించాలని ప్రభుత్వం నిశ్చయించింది. ఈ విధానాన్ని కాదని నేరుగా అడ్వకేట్లనుంచి జిల్లా మేజిస్ట్రేట్లను నియమించాలనే సూచన ప్రభుత్వం మోదించలేదు.

ఇ. యస్. యల్. సి. పరీక్ష

శ్రీ మాధవమీనన్: "ఈ సంవత్సరం ఇ ఎస్ యల్ సి. పరీక్షకు పెట్టిన ఇంగ్లీషు పాఠ్య పుస్తకం చాలా కఠినంగా వుందనే ఫిర్యాదులను ఇ యస్. యల్ సి, టి యస్ యల్ సి. ఎగ్జామినేషన్ బోర్డులు పరిశీలించి దానిని మార్చవలసిన అగత్యంలేదని సిఫార్సు చేశాయి. ఇందులో 1951 పరీక్షకు కొన్ని పాఠాలు తగ్గించాలనే అభిప్రాయం లేదు. 1952 వ సంవత్సరం పరీక్షకు పాఠ్యపుస్తకాన్ని విద్యాశాఖే తయారుచేసి ప్రకటించాలని నిర్ణయించబడినది"

మద్రాసు అసెంబ్లీ సమావేశాలు

నవంబరు 13 వ తేదీకి వాయిదా

మద్రాసు, అక్టోబర్ 17—

గిడ్డంగుల బిలు, మద్యనిషేధం సవరణ బిలు ఆమోదించిన తరువాత మద్రాసు అసెంబ్లీ సమావేశం నవంబరు 13 వ తేదీకి వాయిదా పడింది లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశం తేదీ నిర్ణయం లేకుండా వాయిదా పడిందికూడా.

నుంగంబాకంలోని తెలుగు పాఠశాల

మద్రాసు, అక్టోబర్ 17—

నుంగంబాకం (చెన్నపురి) లోని శ్రీ వెంకటేశ్వర విద్యాలయం అక్టోబర్ 20 వ తేదీ నుంచి కృష్ణమాచారి రోడ్డులోని ఒక తాత్కాలిక భవనంలోకి మార్చబడుతుంది ఆంధ్ర భాషాభిమానులు తమ పిల్లలను ఆ పాఠశాలకు పంపి పాఠశాలాభివృద్ధికి తోడ్పడ వలసిందని శ్రీ గుంపర్తి నరసింహమూర్తి గారు (పాఠశాల సంస్థాపకులు, లయోలా కాలేజీలో ఆంధ్ర భాషా దాధ్యక్షులు) విజ్ఞప్తి చేస్తున్నారు.

పంట హామీపై రైతులకు పరపతి సౌకర్యాలు

గిడ్డంగుల బిల్లుకు మద్రాసు అసెంబ్లీ ఆమోదం

మద్రాసు, అక్టోబర్ 18 —

ప్రభుత్వం లైసెన్సు పొందిన గిడ్డంగిదారువద్ద రైతులు తమ పంటను, నిల్వ చేసి, అతని నుంచి పొందిన రసీదుతో బ్యాంకీనుంచి కావలసిన సొమ్ము అప్పు తెచ్చుకొనడానికి వీలుగా మద్రాసు ప్రభుత్వం రూపొందించిన గిడ్డంగుల బిల్లు నేడు అసెంబ్లీలో ఆమోదించబడింది.

ఈ బిలుపై సెలక్టు కమిటీ నివేదికను మంత్రి శ్రీ సీతారామ రెడ్డిగారు నేడు అసెంబ్లీలో ప్రతిపాదించారు ఈ బిల్లు విశేషాలివి —

లైసెన్సులు పొందిన గిడ్డంగుల స్థాపనకు ఈ బిల్లు ప్రోత్సాహం కలిగిస్తుంది రైతులు తమపంటను వీటిలో నిల్వచేయడానికి తగుపరపతి పొందడానికి అవకాశం కలిగిస్తూ. గిడ్డంగుల అజమాయిషీ కంట్రోలుకు ప్రభుత్వానికి అధికారం కలిగిస్తుంది.

కాఫీ అమ్మకం, ఎగుమతి మొదలగునవి కేంద్ర శాసనంప్రకారం, ప్రత్యేక మార్కెటింగ్ బోర్డు ద్వారా జరుగుతవి, కనక దానికి ఈ బిల్లు వర్తించదు.

పొగాకుకు ఇదివరకే కంట్రోల్ వర్తిస్తున్నది కనక దానికికూడా ఇది వర్తించదు

బంగాళాదుంపల ఉత్పత్తిదారులకుకూడా ఈ బిల్లు వర్తింపచేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది.

రైతు తన పంటను గిడ్డంగి దారుకు స్వాధీనం చేసి నంత మాత్రాన ఆ పంటమీద గిడ్డంగి దారుకు ఎలాంటి హక్కు ఏర్పడదు. గిడ్డంగిదారు కేవలం కొంత సొమ్ము అద్దెగా తీసుకొని రైతు పంటను కాపాడిపెట్టే వాడుమాత్రమే కనక ఎవరు ఏ పంటను గిడ్డంగిదారుకు స్వాధీనంచేసి రసీదు పొందుతారో వారికే ఆ పంటమీద హక్కువుంటుంది.

గిడ్డంగిదారునుంచి పొందిన రసీదుపై పరపతి పుట్టించడానికి మాత్రమే ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేస్తుంది అయితే లైసెన్సు పొందని గిడ్డంగిదారు యిచ్చేరసీదులమీద పరపతి యిప్పించే భాధ్యత ప్రభుత్వానికి లేదు.

ఇలా రసీదులపై పరపతి యిప్పించడానికి తగిన ఏర్పాట్లు చేయడానికి రాష్ట్రప్రభుత్వానికి పూర్తిహక్కువుంది.

ఇండియా రిజర్వుబ్యాంకి సూచన ప్రకారం ఈ ఏర్పాటును మద్రాసు ప్రభుత్వం చేసింది, బొంబాయి, మధ్య భారత్, మొదలగు రాష్ట్రాలలో యిలాంటి చట్టాలు అమలు జరుగుతున్నవి

ఈ బిల్లు, మొదట నిర్బంధంగా అమలు జరపాలనుకున్నా, పైరాష్ట్రాలతో, సంప్రతింపులు జరిపిన పిమ్మట, ఆ ఆలోచన విరమించబడింది.

గిడ్డంగులలో రైతు సరుకు దాచుకొనడానికి, దానిపై రసీదుతో పరపతి పొందడానికి సదుపాయం ఈ బిల్లులోని ముఖ్యవిషయం కనక ఈ విధంగా రైతుకు అవసరంగా కావలసిన పరపతి హెచ్చుగా లభించగలదని, ఆశించబడుతున్నది. దీనికి ఇండియా రిజర్వుబ్యాంకి పూచీ యిచ్చింది కూడా.

ఈ బిల్లుపై జరిగిన చర్చలో శ్రీ మునిస్వామి పిళ్ళె శ్రీ ఎస్. ఎస్ వరదాచారి, శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు శ్రీ కె భాష్యంగార్లు పాల్గొన్నారు

సర్వీసు ఈనాముల సమస్యలు

జమీందారి చట్టం సవరణ బిల్లుపై అసెంబ్లీ చర్చ

సెలక్టుకమిటీ నియామకానికి సమ్మతి

మద్రాసు, అక్టోబర్ 17—

జమీందారీల రద్దుచట్టం సవరణబిల్లును మద్రాసు అసెంబ్లీ నేడు చర్చించింది. జమీందారీ చట్టం అమలు జరపడంలో, అటు రెవిన్యూబోర్డువారు, ఇటు జమీందారులు ప్రభుత్వానికి తెలియజేసిన కొన్ని చిక్కుల తొలగింపుకు ఈ బిల్లు ఉద్దేశించబడింది.

ఈ బిల్లు పరిశీలనకు ఈ కింది సభ్యులతో కూడిన సెలక్టుకమిటీ నియామకానికి సభవారు అంగీకరించారు:—

శ్రీ సీతారామరెడ్డి; శ్రీ జి సీతారామస్వామి, శ్రీ ఎమ్. జి నటేశచెట్టియార్, శ్రీ బి. వెంకట నారాయణరెడ్డి, శ్రీ ఎన్. ఎస్. వరదాచారి, శ్రీ పెద్దా వెంకటనారాయణ, శ్రీ ఎమ్ ఆర్. అప్పారావు శ్రీ టి విశ్వనాథం, మిస్టర్ అబ్దుల్ హమీద్ ఖాన్. శ్రీ ఎస్ నాగప్ప, మిస్టర్ మహ్మద్ రజాఖాన్ మహబూబ్ అలీబేగ్, శ్రీ జి కుమారస్వామి, శ్రీ ఎమ్ ఎ ఈశ్వరన్. వెంకటగిరి జమీందారు

మంత్రి శ్రీ సీతారామరెడ్డిగారు ఈ బిల్లును ప్రతిపాదిస్తూ, ఈ బిల్లుద్వారా తొలగింపబడగల చిక్కులను గురించి ఇలా తెలియజేశారు:

1908 నాటి మద్రాసు ఎస్టేటు లాండుయాక్టులోని మూడవ సెక్షన్ (16) కు చెందిన సర్వీసు ఈనాముగా ఒకరికి యివ్వబడిన భూమికి, అది ఒక గ్రామంలో భాగమైనా, లేక ఒకటి లేక హెచ్చు గ్రామాలలోనిది అయినప్పటికీ రైత్వారీ పట్టా మంజూరు చేయాలని జమీందారీ చట్టంలోని సెక్షన్ 17 (1) లో పేర్కొనబడింది. దీనిలో ఒకటి లేక హెచ్చు గ్రామాలు అన్న పదానికి, సర్వీసు ఈనాము కింద యిచ్చిన గ్రామం యావత్తును చెందవలెననే వ్యాఖ్యానం చెప్పబడుతున్నది అయితే ఉద్దేశ్యం ఆ గ్రామాని కంతకు పైక్లాజు వర్తించదు దీనికిగాను ఈబిల్లులోని మూడవక్లాజు రూపొందించబడింది

ఎస్టేటును ప్రభుత్వం స్వాధీనం చేసుకున్న తరువాత, ఆ ఎస్టేటుదారుమీద కోర్టువారు ఎస్టేటుకు సంబంధించిన డిక్రీ'ని ఆర్డర్'ని జారీచేయడాన్ని సెక్షన్ 59 (2) నిషేధిస్తున్నది ఈ విధంగా భూస్వాములకు రక్షణ కలిగించబడిన నోటిఫికేషన్ తేదీ తరువాత ఎలాంటి చర్యలు వారిపై ఏమి లేకుండా చేయడం జరుగుతుంది

కొన్ని ఈనాము గ్రామాలు, మొఖాసాలు అనే అభిప్రాయంతో జమీందారీ చట్టంలోని కొన్ని సెక్షన్లు ఆ గ్రామాలలో అమలుజరిగినవి. ఆ తరువాత ఈ అభిప్రాయం తప్పు అని తని సెట్టబడింది. కనక ఆ గ్రామాలలో పై సెక్షన్లు అమలు జరగకుండా ఉపసంహరించుకొనవలసి వుంది బిల్లులోని ఏడవక్లాజు దీనికై ఉద్దేశించబడింది

వ్యవహారాలలో ఒకరు చేసినపని మరొకరు తిరిగి చేయవలసిన అవసరంలేకుండా చేయడానికి కాలంవ్యర్థం కాకుండా చూడడానికి 38 వ సెక్షన్ ఉద్దేశించబడింది.

దానిపై శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు జమీందారీ చట్టంలోని కొన్ని సెక్షన్ల ప్రకారం హైకోర్టు, సుప్రీం కోర్టుల నిర్ణయాలు స్పెషల్ ట్రిబ్యునల్స్‌కు వర్తింపకుండా చేయడం జరిగిందని, ఈ బిల్లు ప్రకారం వాటి నిర్ణయాలు స్పెషల్ ట్రిబ్యునల్స్‌కు ఇప్పుడు వర్తింప చేయదలచారా? అని ప్రశ్నించారు. శ్రీ ఎమ్ జి. నటేశ చెట్టియార్ ఈ బిల్లు అనవసరమన్నారు. 1949 ఏప్రిల్ తరువాత జరిగిన కొన్ని అమ్మకాలను రద్దు చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటే సరిపోతుందన్నారు. శ్రీ అప్పారావుగారు (ఉయ్యూరు) బిల్లులో అనేకలోపాలు కలవన్నారు. నష్టపడిన జమీందారులకు తగిన సహాయం అవసరమని పేర్కొన్నారు. శ్రీ ఎల్. ఎస్. గోపాలస్వామిగారు సర్వీసు ఈ నాముభూములకు పట్టా యివ్వకపోవడం అన్యాయ మన్నారు.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు సర్వీసు ఈనాములుగా ఒకటికి మించిన గ్రామాలు వున్నప్పుడు ఈనాములుగా వాటిని పరిగణించి పరిహారం చెల్లించగలమని ప్రభుత్వం కచ్చితంగా చెప్పాలన్నారు ఆస్తులు స్వాధీనంలో వున్నవారికి పట్టాలు యివ్వాలన్నారు ఆస్తి స్వాధీనంలో వుంచుకొని సాగుచేస్తున్న ఈనాంభూములకు పట్టాలివ్వాలన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు నష్టపరిహారానికి తగిన ఏర్పాటు జరగనప్పుడు కోర్టులలో వివాదం రావచ్చునన్నారు ఈ బిల్లుకు వర్తించే సర్వీసు ఈనాముల సంఖ్యను చెప్పమని రెవిన్యూమంత్రిని కోరారు. శ్రీ జి సన్యాసిరావుగారు కూడా మాట్లాడారు, శ్రీ ఎస్. ఎస్. వరదాచారిగారు విన్న భూస్వాములకు వర్తించే శాసనాలు చేయడంలో ప్రభుత్వం జాగ్రత్తగా యోచన చేయాలన్నారు. శ్రీ కె, భాష్యంగారు ఈనామును కలవారు ఆకలితో బ్రతకాలని ప్రభుత్వ ఉద్దేశ్యమా అని ప్రశ్నించారు. శ్రీ ఎ. కామేశ్వరరావుగారు జమీందారులకు నష్ట పరిహారం చెల్లించరాదని, బీదలకు సహాయంచేసే సవరణలను రెవిన్యూ మంత్రి ప్రతిపాదించాలని చెప్పారు మిస్టర్ మెహబూబ్ ఆలీ బేగ్ కూడా మాట్లాడారు.

రెవిన్యూ మంత్రి చర్చకు సమాధానం చెబుతూ వివరించిన విషయాలివి.—

ఒకరు లేక కొంతమంది ఒత్తిడికి లొంగి, జమీందారీ చట్టంలోని బిగువును తగ్గించడానికి ప్రయత్నించడం లేదు.

దేవాలయాలకు సర్వమాన్యాలుగా యిచ్చిన గ్రామాలకు జమీలలో శిస్తు తగ్గింపుచట్టం వర్తించదని హిందూ ధర్మాదాయ దేవాదాయం బోర్డు అభ్యంతరం చెప్పారు. దీనిని ప్రభుత్వం పరిశీలించి తగు సవరణ తెచ్చింది ఇలా చేయనప్పుడు ఆ భూములు స్వాధీనంలో వున్నవారికి పట్టాపొందే హక్కు లేకుండాపోతుంది. కనక రైతులు లేదా కౌలుకు చేస్తున్నవారికి తగిన రక్షణ కలిగించడానికి ఈ బిల్లు ఉద్దేశించబడింది.

కొందరు బాకీదార్లు కొన్ని ఎస్టేట్లను కోర్టుల ద్వారా అమ్మించడానికి ప్రయత్నిస్తున్నారని ఫిర్యాదు వచ్చింది. ఈ ఎస్టేట్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నప్పుడు. చెల్లించే నష్ట పరిహారం ఆ బాకీ దార్లు మాత్రమే పొందగలరు కోర్టుల ద్వారా జరుగుతున్న ఈ చర్యలను నిలుపుచేయడానికి ప్రభుత్వం ఉత్తరువులవల్ల ప్రయోజనం వుండదు. శాసనరీత్యా తగిన అధికారం పొందవలసివుంది. కనకనే ఈ బిల్లు రూపొందించబడింది

లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశాలు వాయిదా

మద్రాసు, అక్టోబర్ 17—

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సమావేశాలు నేటితో సమాప్తమై, తేదీ నిర్ణయం లేకుండా వాయిదా వేయబడింది.

అవసరపు వ్యయం ప్రతిపాదనల ఆర్థిక బిల్లును నేటి లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదించింది.

అసెంబ్లీ ఆమోదించిన ఈ బిలును ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు, నేటి ఉదయం ప్రశ్నోత్తరాల అనంతరం కౌన్సిల్‌లో ప్రతిపాదించారు. దానిపై మిస్టర్ అబ్దుల్ లతీఫ్ ఫరూకీ మాట్లాడుతూ పోలీసు శాఖపై అనవసర వ్యయం జరుగుతున్నందుకు విమర్శించారు ఆహారశాఖ కింద కూడా హెచ్చు వ్యయం తగదన్నారు

శ్రీ ఆర్ సూర్యనారాయణరావుగారు మాట్లాడిన తరువాత ఆర్థిక మంత్రి చర్చకు సమాధానం చెప్పారు చివరకు బిలు ఆమోదింపబడింది

తరువాత [illegible] నిషేధం బిల్లుపై చర్చ ప్రారంభమైనది. దీనిని అసెంబ్లీ ఇదివరలో ఆమోదించింది శ్రీ ఎస్ బి. ఆదిత్యన్ దానిని కౌన్సిల్‌లో ప్రతిపాదించారు శ్రీ ఆర్ సూర్యనారాయణరావుగారు మాట్లాడిన తరువాత ఈ బిల్లుకూడా ఆమోదింపబడింది.

సభాసమావేశం తేదీ నిర్ణయంలేకుండా అవ్యవధిగా వాయిదా వేసినట్లు ప్రకటించారు.

సికిందరాబాద్ అక్టోబర్ 17—

ఈ సంవత్సరం డిసెంబర్ 31 వ తేదీతో అంతమయ్యే మూడునెలలో 1,000 బస్తాల ఎగుమతికి అనుమతించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

రేడియో

(శుక్రవారం, అక్టోబరు 20)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 6 55 ప్రాతః స్మరణం, 7-0 తెలుగున వార్తలు, 7-10 ఎస్. సి వసంతకోకిలం (రికార్డులు); 7 30 తేంపల్లి మాణిక్యం నాదస్వరం) 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 గీతాంజలి - ఎ శ్రీనివాసన్

మధ్యాహ్నం 1-0 చిత్రవాణి (రికార్డులు), 1-30 ఆంగ్లమున వార్తలు. 1-40 హిందీలో వార్తలు, 1-50 తెలుగున వార్తలు, 4-0 గానసుధ (రికార్డులు).

సాయంత్రం 5-30 తేంపల్లి మాణిక్యం(నాదస్వరం), 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, 6-20 బాలగీతాలు, ఎ శ్రీనివాసన్, 6-30 "గ్రామస్థుల కార్యక్రమం", కావ్యాలలో గ్రామజీవితము . పండితారాధ్య చరిత్ర —ప్రసంగము: వెంకటాద్రి సంకీర్తన, విశేషాలేమిటి: ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-0 తెలుగున వార్తలు: 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; విజయదశమి — రూపకము; 7-30 దారాంధము (రికార్డులు): 7-45 విజ్ఞానశాస్త్ర పరిశోధనా సమీక్ష: విస్సా అప్పారావు, 8-0 గౌతమబుద్ధ—హరికథా కాలక్షేపం వి. వి రమణయ్యభాగవతర్ 9-0 ఆంగ్లమున వార్తలు, 9-15 గీతమంజరి (రికార్డులు): 9-30 ప్రసార సమాప్తి

మద్రాసు

(ఎ)

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 జి. ఎన్, రాజకోకిలం (గాత్రపాట); 8-0 ఆంగ్లమున వార్తలు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 12-30 జానమ్మా దేవిడ్: 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు, 1-50 ఫిలిం సంగీతం (రికార్డులు); 3-10 మద్రాసు"బి"వలె, 4-0 మద్రాసు"బి"వలె 4-30 పాశ్చాత్యసంగీతం (రికార్డులు).

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 270 3 మీటర్లలో 5-30 శిల్పకం స్వామినాథన్ (గాత్రపాట), 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్యవార్తలు (ఆంగ్లమున); 6-20 ఎమ్. కణ్ణవిరాన్ (గాత్రపాట): 7-0 గీతమంజరి (రికార్డులు); 7-30 చలనచిత్ర సంగీతం (రికార్డులు); 7-45 జంత్రసమ్మేళనము (రికార్డులు) 8-20 ఎన్. సి. పార్థసారథి (వీణ): 9-0 ఆంగ్లమున వార్తలు, 9-30 మద్రాసు "బి" వలె 10-30 ప్రసార సమాప్తి.

(బి)

270 3, 41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు: 7-15 ముసిరి సుబ్రహ్మణ్యయ్యర్ (రికార్డులు); 7-31 మద్రాసు "ఎ" వలె.

270 3, 31.8 మీటర్లలో మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం, 12-30 మద్రాసు 'ఎ' వలె. 1-0 గీతమాలిక (రికార్డులు): 1-30 మద్రాసు "ఎ" వలె, 1-40 "ఫిలిం సంగీతం" (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు; 2-0 (విలయ విధ్వంసుడు): 2-15 ఆర్. సరస్వతి (వయొలిన్), 4-0 చిదంబరం ఎస్. కృష్ణమూర్తి చెట్టియార్ (గాత్రపాట). 4-30 మద్రాసు"ఎ"వలె.

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 60 98 మీటర్లలో 5-30 మద్రాసు "ఎ' వలె, 6-20 "సాయం సంగీతం" (రికార్డులు), 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" కావ్యాలలో గ్రామజీవితము పండితారాధ్య చరిత్ర —ప్రసంగము, వెంకటాద్రి సంకీర్తన, విశేషాలేమిటి: ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; విజయదశమి—రూపకము, 7-30 మద్రాసు "ఎ" వలె; 8-0 మద్రాసు "ఎ" వలె 9.30 శ్రోతలు కోరిన పాటలు (రికార్డులు), 10 0 దివ్యనామ సంకీర్తనం; 10-30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్

411.0 మీటర్లలో: ఉదయం 7-0 తెలుగున వార్తలు: 7-15 ద్వారం నరసింగరావు (వయొలిన్), 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 ప్రభాతమురారిఫ్ (ఖ్యాలీ భైరవ్), 8-40 కన్నయలాల్ (దాద్రా) 9-0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12-30 (రికార్డులు); 12-50 మహారాష్ట్రమున వార్తలు, 1-0 ఎమ్ ఎస్, సుబ్బులక్ష్మి (రికార్డులు). 1-10 గేయమాల (రికార్డులు) 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 వయొలిన్ వాద్యము (రికార్డులు): 1-50 తెలుగున వార్తలు

సాయంత్రం 6-00 మహారాష్ట్రమున కార్యక్రమం; 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 మొహరం—మేంధీహజరత్ ఖాసిం, 6-45 'గ్రామసీమ' దసరాపద్యాలు. విశేషాలు, మార్కెట్ ధరలు, వాతావరణం, 7-0 తెలుగున వార్తలు: 7-15 "గ్రామసీమ" స్త్రీల కార్యక్రమము — నిర్వహణ. అక్క, విజయదశమి —రూపక కార్యక్రమము. కూలి

(మిగత 2 వ కాలంలో)

(5 వ కాలం తరువాయి)

వాలి: వేదుపెనగలు వొలపడం—ప్రసంగము, పల్లెటూరి పాటలు (రికార్డులు). 7-45 తిన్నడి మున వార్తలు. 8-0 ఉర్దూలో వార్తలు. 8-15 జనాభాలెక్కలు —ప్రసంగము; 8 30 విజయదశమి—రూపకము రచన: ఎన్ ఇందిరాదేవి 8-40 విజయదశమి —ప్రసంగం, కె లక్ష్మణశాస్త్రి 9-0 ఆంగ్లమున వార్తలు, 9-15 హిందీలో వార్తలు; 9-30 విజయదశమి —హిందీలో రూపక కార్యక్రమం: 10-0 ద్వారం నరసింగరావు (వయొలిన్); 10-15 ప్రసార సమాప్తి.

అన్ని భోజన సమయములందు ఆరోగ్యాన్నిచ్చే పానీయము

కుటుంబంలోని ప్రతి ఒక్కరు రుచికరమైన "ఓవల్‌టిన్"ను ప్రేమిస్తారు. చురుకైన తల్లి. ఈ ఆహార పానీయాన్ని తన కుటుంబానికంతకూ, రోజున వేళలందు, ఉదయాన్నే. నిద్రపోయేముందు తప్పక ఇస్తుంది.

"ఓవల్‌టిన్" ఉపయుక్తమైన ఆహారం. సాధారణ ఆహారంనుండి పొందలేనట్టి శక్తి, బలాన్ని అధికంగా ఇస్తుంది బిడ్డలు బొద్దుగా, బలంగా పెరిగేందుకు, రాత్రిళ్లు చక్కగా నిద్రపొయ్యేటట్లు సహాయపడును.

"ఓవల్‌టిన్" పండిన బార్లీమాల్టు, శ్రేష్ఠమైన మీగడపాలు, ప్రత్యేకంగా తయారైన కోకోలో, సహజమైన ఫాస్ఫేట్సు, విటమినులతో కలిసి తయారైన సారము.

బిడ్డలకు, యువకులకు, వృద్ధులకు అందరికి ఒకటే.

'OVALTINE'
ఓవల్‌టిన్



ప్రపంచంలో పేరెన్నికగన్న ఆహార పానీయము

డిస్ట్రిబ్యూటర్లు:

గ్రహామ్స్ ట్రేడింగు కంపెనీ [ఇండియా] లిమిటెడ్

OV. 303.

పాండియన్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

(ఇండియాలో స్థాపితము 1933)

హెడ్ ఆఫీసు: మధుర

ఉన్నత సేవ చేయుచున్నది

అగ్ని, నౌకా, మోటారు, ప్రమాదములు

మొదలగు భీమాలను నిర్వహించును

మొత్తము ఆస్తులు ... రూ. 76,00,000

బ్రాంచీలు:— బొంబాయి — అహమదాబాదు — కలకత్తా — నాగపూరు

చీఫ్ ఏజంట్లు: ఏ. అండ్ ఎఫ్. హార్వి లిమిటెడ్, మధుర

కె. యం. ఎస్. లక్ష్మణ అయ్యరు అండ్ సన్సు, లిమిటెడ్

మధుర, తిండివనం, మద్రాసు, నగరి, బెజవాడ, కాకినాడ, విజయనగరము.

నాణ్యతకు చిహ్నము



అశోకా

వనస్పతి

రెండుమార్లు శుద్ధిచేసిన నూనె

అశోకాను ఉపయోగించుటవలన మీ వంట చిక్కులన్నియు తీరును.

పైగా. ఇది పోషకకరమైనదగుటచే మీ కుటుంబము కంతకును మేలుచేయును.

తయారు చేసినవారు

ఈస్టు కోస్టు ఫుడ్ ప్రాడక్ట్సు లిమిటెడ్

తాడేపల్లి: గుంటూరుజిల్లా

సోల్ సెల్లింగ్ ఏజంటు

ల్యూయిడ్రేఫస్ అండ్ కంపెనీ లిమిటెడ్

99, ఆర్మీనియన్ వీధి, మద్రాసు.



సూపర్ ఇండియా

సైకిల్ టైర్లు

టైర్లలో సర్వోత్తమమైనవి

యుద్ధమునకు పూర్వముండు ధరలే!

2000 వాచీలుమాత్రమే యున్నవి చిన్నది వాజా కైనవి. 5 సంవత్సరములు గ్యారంటీ:



పెన్డెంట్ సెకండ్ రిష్టన్ ఎవరెడ్ట్రైట్ కేస్ రూ. 19/- తర్తిలేని రోల్డుగోల్డు రూ. 23/- పెంటర్ సెకండు రేడియం డయల్ రూ 27/- 15 జాయిన్సు రేడియండయల్ (10 సం॥ గ్యారంటీ) రూ 39/- గోల్డన్ కేసు రూ. 58/- ప్యాన్ కలము రూ 12/8

UNITED WATCH CO. (A P.)
Post Bag No. 6715. Calcutta-7.

ఉబ్బసపు కఫం

మొదటిరోజే కరిగిపోతుంది

దగ్గు, గురక, ఊపిరి ఆగ్పినట్లు కూడు ఉన్నట్టు ఉబ్బసం. శ్వాసకోశ మీ శరీరానికి విష ప్రాయమై, ఆరోగ్యాన్ని చెరగొట్టి, గుండెను దుర్బలపరుస్తాయి ఒక ప్రసిద్ధవైద్యుడు కనిపెట్టిన మెండకో (MENDACO) ఔషదం 3 నిమిషములో రక్తం ద్వారా అంతటా వ్యాపించి, త్వరలో బాధను అణచివేస్తుంది. ఔషధం సేవించిన మొదటిరోజునే శ్వాసనాన్ని అణచివేసే కఫం కరిగిపోతుంది అందువలన సులభంగా ఊపిరి పీల్చవచ్చును రాత్రుల్లో హాయిగా నిద్రపడుతుంది ఔషధములను కాల్చి పొగపీల్చడంగాని, ఇంజక్షనుగాని అవసరంలేదు. భుజించునప్పుడు రుచి రహితమైనట్టి, మనోహరమైన మెండాకో (MENDACO) పిల్లలు లేదిస్తే, ఇదివరలో ఎన్ని సంవత్సరాలుగా ఉబ్బసం, మీరు శ్వాస కాసతో బాధపడుతున్నప్పటికీ, ఈ ఔషధంలో ఆ బాధ నివారణ కాగలదు. మెండకో (MENDACO) 24 గంటలలో మీరు సులభంగా శ్వాసపీల్చడానికి వీలు పడేలాగ చేస్తుంది. మీ ఉబ్బసాన్ని 8 రోజులలో సంపూర్ణంగా పోగొట్టుతుందని హామీ, గుణం కని పించనిచో, ఖాళీప్యాకెజిచిపంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది. మీకెముస్తుమండి నేడే మెండాకో (MENDACO) సంపాదించండి. ఇది మీకు హామీ ఇస్తుంది. ఉబ్బసాన్ని, పొడ్వ కాసను, జ్వరాన్ని నివారిస్తుంది

Mendaco

మెండాకో

రూ. 1,000 పొందండి!

సునాయాసంగా ఆర్జించినట్లే మీరు రూపాయలు పొంది గలుగుతారు నేడే ఈ విలాసా నికి వ్రాయండి—

CALICO SILK CO. Post Box 106. CALCUTTA-1.

మిత్రరాజ్యసమితి ప్రత్యేక సమావేశాల యేర్పాటు

ప్రతిపాదనకు ఇండియా ప్రతినిధి సమ్మతి

అయితే హెచ్చు నోటీసు అవసరమని సూచన

లేక్‌సక్సెస్, అక్టోబర్ 17—

దురాక్రమణను నిరోధించడానికి భద్రతాసంఘం తగు చర్య తీసుకొనకుండా అవరోధం కల్పించబడినప్పుడు జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశం జరిపించాలనే ప్రతిపాదనలోని ముఖ్యసూత్రంతో తాను ఏకీభవిస్తున్నట్టు నేడు ఇండియా ప్రకటించింది.

ఇండియా ప్రతినిధి శ్రీ బెనెగల్ నరసింగరావు నేడు మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో ఉపన్యసిస్తూ, విన్న బ్రిటిష్ సొలిసిటర్-జనరల్ సర్ ఫ్రాంక్ సాస్కిన్స్ చేసిన ప్రతిపాదనకు తాను సూచించిన సవరణను అంగీకరించే షరతుపై పై ప్రతిపాదనను బలపరచదల్చుకున్నానని ఆయన వివరించారు.

జనరల్ అసెంబ్లీ అత్యవసరంగా సమావేశం కావాలంటే సభ్యులకు 24 గంటలు ముందుగా తెలియపరిస్తే చాలునని ప్రతిపాదింపబడింది కాని, ఈ వ్యవధి బొత్తిగా 24 గంటలు కాకుండా ఇంకా కొంచెం ఎక్కువగా వుండాలని ఇండియా అభిప్రాయ పడుతున్నదని శ్రీ బి. ఎన్. రావు స్పష్టం చేశారు.

దురాక్రమణను నిరోధించడానికి, భద్రతాసంఘం తగుచర్య తీసుకొనకుండా వీటో ప్రయోగంద్వారా, అవరోధం కల్పించబడినప్పుడు జనరల్ అసెంబ్లీకి విశేషాధికారాలను ప్రసాదించే ఉద్దేశంతో ప్రవేశపెట్టబడిన ఏడురాజ్యాల తీర్మానంలోని నాలుగు ముఖ్య ప్రతిపాదనలలోను జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశం జరిపించాలనేది ఒకటి.

ఆ ప్రతిపాదనను నాలుగింటిపైన విడివిడిగా దర్చ జరిపి వోటింగు తీసుకోడానికి రాజకీయ సంఘం నిర్ణయించింది. జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశం జరిపించాలనే ప్రతిపాదనపై నేడు వోటింగు తీసుకోడానికి ఆదిలో నిర్ణయించబడిందిగాని. ఆ ప్రతిపాదనకు సంబంధించి న్యాయశాస్త్రదృష్ట్యా కలిగగల సాధక బాధకాలను గురించి పరిశీలించడానికి కొంత వ్యవధి కావాలని ఇరాక్ కోరినందున వోటింగు వాయిదా వేయబడింది.

వోటింగు వాయిదా వేయబడాలనే సూచనపై జరిగిన వోటింగులో అందుకు అనుకూలంగా 25, వ్యతిరేకంగా 19 వోట్లు వచ్చాయి. 13 మంది సభ్యులు తాటస్థ్యం వహించారు.

తరువాత, ఏడు రాజ్యాల తీర్మానంలోని రెండవ అంశంపై చర్చ ప్రారంభమైంది

ప్రపంచంలో శాంతికి ఉపద్రవం ఉత్పత్తిల్లగల ప్రాంతాలపై అనవరతం ఒక కన్నువేసివుంచే నిమిత్తం ఒక శాంతిపరిశీలక సంఘాన్ని మిత్రరాజ్యసమితి నియమించాలని ఈ రెండవ అంశం ప్రతిపాదిస్తున్నది.

ఇండియా ప్రతినిధి శ్రీ బి ఎన్. రావు బ్రిటిష్ సొలిసిటర్—జనరల్ విన్నపించేసిన ఉపన్యాసాన్ని శ్రద్ధగా పరిశీలించాలనీ, దానికి సంబంధించి కొన్ని అంశాలను పేర్కొనదలిచాననీ తెల్పుతూ ఇలా అన్నారు:

"ఉదాహరణకు, మిత్రరాజ్య సమితిలో సభ్యత్వంలేని ఒకరాజ్యం, జనరల్ అసెంబ్లీసమావేశాలు జరగనిసమయంలో, ఒక సభ్య రాజ్యంపై దాడిచేసిందనుకుందాము. అప్పుడు, ప్రపంచప్రణాళికలోని 35 వ ఆర్టికల్ క్రిందగాని, 99 వ ఆర్టికల్ క్రిందగాని ఈ విషయమై భద్రతాసంఘానికి ఫిర్యాదు చేయబడుతుంది. అటువంటి ఫిర్యాదులపై భద్రతా సంఘంలో జరిగినదర్చలో శాశ్వతసభ్యత్వంగల రాజ్యాలమధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంవల్ల ప్రతిష్టంభన ఏర్పడిందనుకోండి అట్టి పరిస్థితిలో, మనం ప్రస్తుతం చర్చిస్తున్న ఏడురాజ్యాలతీర్మానంలోని "ఎ" అనేభాగం ప్రకారం భద్రతా సంఘం కార్యక్రమానికి సంబంధించిన వోటింగ్ నిబంధనల ప్రకారం ఏడు రాజ్యాలవోట్లతో, ఆ ఫిర్యాదును గురించి తగుచర్య తీసుకోడానికి అత్యవసరంగా సమావేశం కావలసిందిగా జనరల్ అసెంబ్లీని కోరుతుంది. అంతట, జనరల్ అసెంబ్లీ తగు శిఫార్సులను చేయడానికి అనువుగా భద్రతాసంఘం ఆ ఫిర్యాదును తనఎజెండానుంచి తిగ్గించి వేసుకుంటుంది.

"కొరియా సమస్య విషయంలో భద్రతాసంఘం ఏమిచేసిందో మీకు తెలుసు ముందు యుద్ధం విరమించ వలసిందిగా భద్రతాసంఘం ఆదేశించింది. పిమ్మట పరిహద్దు అయిన 38 వ అక్షాంశ రేఖను దాటివచ్చిన తమ సేనలను ఉపసంహరించుకోవలసిందిగా ఉత్తర కొరియన్ అధికారులను కోరింది ఆ తరువాత, తనపై జరిగిన సాయుధ దండయాత్రను ప్రతిఘటించి, అంతర్జాతీయ శాంతిని పునస్థాపించ గలిగే నిమిత్తం దక్షిణ కొరియా రిపబ్లిక్‌కు తగుసహాయం అందజేయవలసిందిగా సభ్యరాజ్యా లన్నింటికి సిఫారసు చేసింది.

"అయితే, సమితిలో సభ్యత్వంలేని రాజ్యం దురాక్రమణ జరిపినప్పుడు జనరల్ అసెంబ్లీ ప్రపంచప్రణాళికలోని 10 వ ఆర్టికల్ క్రిందగాని, 11 వ ఆర్టికల్ క్రిందగాని ఇట్టి చర్యలను తీసుకొనగలదా? ఆ రెండు ఆర్టికల్స్ ప్రకారంకూడా జనరల్ అసెంబ్లీ సభ్యరాజ్యాలకు, భద్రతాసంఘానికిమాత్రమే సిఫార్సులు చేయగలదు అంతేగాని సభ్యత్వంలేని రాజ్యాలనుఆదేయుద్ధంవిరమించాలనిగాని, సేనలను ఉపసంహరించు కోవాలనిగాని ఆదేశించజాలదు. కాని, 11 వ ఆర్టికల్‌లోని రెండవ పేరాగ్రాఫ్‌మాత్రం మిత్రరాజ్యసమితిలో సభ్యత్వంవున్న రాజ్యాలకు లేని రాజ్యాలకుకూడా జనరల్ అసెంబ్లీ సిఫారసులను చేయవచ్చునని విధిస్తున్నది కనుక, ఈ విషయంలో జనరల్ అసెంబ్లీ 11 వ ఆర్టికల్‌ను అనుసరించవలసి వున్నది.

సర్ ఫ్రాంక్‌సాస్కిన్స్ వాదం ప్రకారం దురాక్రమణ జరిగినట్టు తనకు ఫిర్యాదుచేయబడినప్పుడు జనరల్ అసెంబ్లీ దానిని 11 వ ఆర్టికల్ ప్రకారం ముందు భద్రతాసంఘానికి ప్రతిపాదించవలసి వుంటుంది. అప్పుడు ఆ ఫిర్యాదుపై జరిగే

అసెంబ్లీ 10 వ ఆర్టికల్ క్రింద పై చర్య తీసుకోడానికి ముందు పరిస్థితిని చక్కపరచడానికి భద్రతాసంఘానికి మరొక అవకాశమివ్వడం కాగలదు.

"ఇది చాలా ముఖ్యమైన అంశం. సర్ ఫ్రాంక్ వాదాన్ని నేను తప్పుగా అర్థం చేసుకోలేదని ఆశిస్తున్నాను."

పిమ్మట, అమెరికా ప్రతినిధి మిస్టర్ జాన్ పాస్టర్ డ్యూలెస్ మాట్లాడుతూ, మిత్రరాజ్య సమితి నియమించగల పరిశీలక వర్గంలో అగ్రరాజ్యాలకు సభ్యత్వం లేకపోయినట్టయితే దాని పని నిష్ఫలంగా కొనసాగ గలదని తాను ఆదిలో భావించినప్పటికీ, సోవియెట్ యూనియన్ హృదయపూర్వకంగా తప్పక సహకరించ గలదని హామీ యిచ్చే పక్షంలో తన అభిప్రాయాన్ని మార్చుకోడానికి తనకెట్టి అభ్యంతరం లేదని వివరించారు.

మిత్రరాజ్యసమితి నియమించే శాంతి పరిశీలక సంఘంలో సోవియెట్ యూనియన్ కూడా సభ్యత్వం స్వీకరించాలని తాను హృదయ పూర్వకంగా కోరుతున్నానని ఆస్ట్రేలియా ప్రతినిధి మిస్టర్ స్పెండర్ తెలియజేశారు.

శాంతి పరిశీలక సంఘం నియమించబడాలనే ప్రతిపాదను పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ కూడా బలపరిచారు.

అత్యవసరంగా జరపడంపై వీటో ప్రయోగం వుండాలని

విషిన్‌స్కీ వాదం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 16—

దురాక్రమణ సమస్యలను గురించి చర్చించే నిమిత్తం మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయించడం విషయంలోకూడా వీటో అధికారాన్ని ప్రయోగించడానికి అవకాశం వుండితీరాలని నేడు సోవియెట్ విదేశాంగమంత్రి ఆంద్రీ విషిన్‌స్కీ ఉద్ఘాటించారు.

ప్రపంచశాంతికి ప్రమాదం వచ్చినప్పుడు దాని నివారణకై భద్రతాసంఘం తగు చర్యతీసుకోడానికి వీలు లేకుండా నిరోధించబడేపక్షంలో జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశం ఏర్పాటు చేయబడాలనే తీర్మానానికి నేడు రాజకీయ సంఘంలో ఒక సవరణ ప్రతిపాదిస్తూ ఆయన పైవిధంగా పేర్కొన్నారు.

అట్టి అత్యవసర సమావేశం ఏర్పాటు చేయబడడానికి తీర్మానంలో ప్రతిపాదించబడినట్టు 24 గంటలు కాకుండా కనీసం 15 రోజులైనా వ్యవధి యివ్వబడాలని మిస్టర్ విషిన్‌స్కీ సూచించారు కూడా.

తీర్మానానికి సంబంధించిన న్యాయశాస్త్రసమస్యలను గురించి ఆయన గంటన్నరసేపు ఉపన్యసించారు. తాని దురాక్రమణలను సమర్థంగా నివారించే నిమిత్తం జనరల్ అసెంబ్లీకి ఇతోధికాధికారాలను కట్టబెట్టడానికి ప్రయత్నిస్తున్నవారు చట్టవిరుద్ధమైన మార్గాలద్వారా ప్రపంచ ప్రణాళికను సవరించడానికి యత్నిస్తున్నారని వాదించారు.

అంతట, ఆస్ట్రేలియన్ విదేశాంగమంత్రి మిస్టర్ స్పెండర్‌లేచి, ప్రపంచంలో సుస్థిరశాంతిని నెలకొల్పడానికి జరుగుతున్న ప్రయత్నాలను మిస్టర్ విషిన్‌స్కీ విఘ్నం చేస్తున్నారని విమర్శలు చేశారు.

ఆయన ఇంకా క్రిందివిధంగా వక్కాణించారు.

"నేను ప్రపంచాన్ని ఆవరించివున్న ఉద్రిక్త పరిస్థితిని తొలగించి, శాంతిని సుస్థిరం చేయడానికి జనరల్ అసెంబ్లీ చేస్తున్న కృషికి పూర్తిగా విఘ్నం కలిగించడానికే రష్యా ప్రతిపాదించిన సవరణలు ఉద్దేశించబడ్డాయనడానికెట్టి సందేహం లేదు.

"పైగా, జనరల్ అసెంబ్లీ సమావేశం ఎప్పుడు జరగాలనేది కేవలం వ్యవహార సంబంధమైనదే గనుక, అది భద్రతాసంఘంలో వీటో ప్రయోగం వర్తించే సమస్యల క్రిందికి రాదు."

పిమ్మట, పాకిస్థాన్ విదేశాంగమంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ తాను తీర్మానంతో ఏకీభవిస్తున్నానని ప్రకటించారు.

జనరల్ మెకార్థర్‌పై ఉత్తరకొరియా ఆరోపణ

యుద్ధంలో జాపనీస్ సైనికులను వినియోగిస్తున్నాడని

మిత్రరాజ్యసమితికి ఫిర్యాదు

పెకింగ్, అక్టోబర్ 17—

కొరియా యుద్ధంలో జనరల్ మెకార్థర్ జపాన్ సైనికులను ఉపయోగిస్తున్నాడని నేడు ఉత్తర కొరియన్ ప్రభుత్వం ఆరోపణ చేసింది. మెకార్థర్ చర్యగురించి మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి, భద్రతాసంఘానికి ఉత్తర కొరియన్ విదేశాంగమంత్రి పాక్-హన్-యంగ్ ఫిర్యాదు చేశాడని ఉత్తర కొరియన్ సెంట్రల్ టెలిగ్రాఫ్ వార్తాసంస్థ తెల్పుతున్నది.

అమెరికన్ పహరాకాంలో జపాన్‌కు తిరిగి సైనిక పాటవం చేకూర్చడానికి జపాన్, అమెరికాలకు "రహస్యంగా ఒడంబడిక" జరిగినదనికూడా విదేశాంగ మంత్రి తన ఆక్షేపణ లేఖలో ఆరోపణ చేశారు.

"ఖద్దరు యాటంబాంబుకంటె శక్తివంతమైంది"- ప్రెసిడెంట్ ప్రసాద్

బార్డోలీ అక్టోబర్ 17—

"నేడు ప్రపంచాన్ని పీడిస్తున్న సమస్యలన్నిటికీ గాంధీజీ చూపిన అహింసా, స్వయం సమృద్ధి విధానాలే పరిష్కార మార్గాలు దారిద్ర్యాన్ని, అశాంతి అసౌఖ్యాలను నిర్మూలించడానికి గాంధేయ విధానం సమర్థమయినా అనే అనుమానం చాలమందిలోవుంది. రాట్నం, ఆటంబాంబు ఈ రెంటిలో దేనివల్ల ప్రపంచానికి శాంతి లభ్యమవుతుందో భవిష్యత్తే నిర్ణయించగలదు" అని స్వరాజ్యాశ్రమంలో ఖాదీ విద్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తూ ప్రెసిడెంట్ ప్రసాద్ అన్నారు.

స్వరాజ్య ఆశ్రమం గాంధీజీ ప్రసాదించిన ఖాదీ నయీతాలిమి ఉద్యమాలను యథారీతిగా అమలు జరుపుతూ వున్నందుకు ఆనందాన్ని ప్రకటిస్తూ, ప్రపంచాభ్యుదయానికి గాంధేయ ధర్మమే మార్గమనడంలో సందేహం లేదని ప్రెసిడెంట్ ప్రసాద్ అన్నారు "గాంధేయధర్మం మనకు స్వరాజ్యాన్ని సాధించి పెట్టింది. అదే మనలను సురాజ్యానికి నడిపించుకు పోగలదు" అని ఆయన ఉద్ఘాటించారు.

నిర్మాణ కార్యక్రమాన్ని గురించి చెపుతూ, ఇండియా బలహీనమైన దేశమని, అందుకే గాంధీజీ ఇచ్చిన నిర్మాణకార్యక్రమాన్ని పట్టుదలతో అమలు జరపలేక పోయిందని ఆయన విచారాన్ని వెలిబుచ్చారు. ఆ కార్యక్రమాన్ని మనం అనుసరించి వున్నట్టయితే ఇంకా ఎంతో ముందుకు పోయివుండే వాళ్లమన్నారు.

బార్డోలీ మొదటినుంచి ఎంతోదీక్షతో గాంధేయ ధర్మాన్ని అనుసరిస్తూ వస్తున్నదని ప్రశంసిస్తూ, "ఇదేపంథాను విడవకుండా అనుసరించే టట్టయితే 1930 లో వలెనే 1950 లో కూడ బార్డోలీ భారత దేశాన్నంతనూ నవచైతన్యంతో ఉత్తేజ పరచగలదు. అభ్యుదయ మార్గాన్ని నడిపించగలదు" అని ఆయన అన్నారు.

స్వరాజ్యాశ్రమంలో నేడు ప్రారంభించబడిన ఈ ఖాదీ విద్యాలయంలో గుజరాత్, సూరత్ విద్యార్థులకు ఖాదీ ఉత్పత్తిలో శిక్షణ గరపబడగలదు.

ఈ ఆశ్రమంలో కొత్తగా కనిపెట్టబడిన ఒక చరఖా ప్రెసిడెంటుకు చూపబడింది. ఈ చరఖాపై దారాన్ని తీయడం, ప్రత్తిని శుభ్రపరచడం మొదలయిన పనులను ఏకకాలంలో చేయవచ్చు. ఈ చరఖా ఖాదీ పనివారికి చాల ఉపయుక్తమైందిగా తలంచబడుతున్నది.

జిల్లాలోని వివిధ సంస్థలు ప్రెసిడెంట్ ప్రసాద్‌కు ప్రత్తి, నూలు, రాట్నం బహూకరించారు.

సర్దార్ పటేల్‌కు జోహారు

బారిన్ అండ్ గిన్నింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ కార్యాలయంలో సర్దార్ పటేల్ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ, భారత స్వాతంత్ర్య పోరాట సమయంలోను, స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత మొదటి సంవత్సరాలలోను సర్దార్ పటేల్ దేశానికి చేసిన సేవను ప్రెసిడెంట్ ప్రసాద్ కొనియాడారు.

దేశ స్వాతంత్ర్యాన్ని సాధించడానికి సత్యాగ్రహం ఒక ఆయుధంగా గాంధీజీ పేర్కొన్నప్పుడు సర్దార్ పటేల్, ఆయన బార్డోలీ దేశాన్ని, బ్రిటిష్ పరిపాలనను గడగడలాడించిన విషయాన్ని పేర్కొని, బార్డోలీ తిరుగుబాటును ఆదర్శంగా తీసుకొని అనేక బార్డోలీలు దేశంలో ఉద్భవించాయని ఆయన అన్నారు. సర్దార్ పటేల్ తనకు పెద్దన్నగారిని పేర్కొన్నారు. పౌరాణిక యుగంలోగాని, ఆ తర్వాత ఎప్పుడుగాని మనదేశం నే డున్నంత ఏకీకృతంగా లేదన్నారు.

"దేశ విభజన మూలకంగా రెండు చెలకలు దేశంనుంచి వేరుచేయబడ్డాయి అయినా. అనేక భాగాలు మన ఏకచ్ఛత్రాధిపత్యం క్రిందకు వచ్చాయి. బ్రిటిష్ పరిపాలనలోవలెగాక, ఇప్పుడు భారత దేశం నలుమూలల. ఒకే పరిపాలన గలదు. ఇదంతా సర్దార్ పటేల్ కృషి ఫలితమే" అని ఆయన అన్నారు.

మనం స్వాతంత్ర్యాన్ని పొందిన తర్వాత ఇతర దేశీయులు మన కార్యక్రమాలను సూక్ష్మదృష్టితో పరిశీలిస్తూ వున్నారని. మనం పట్టి పోలీసురాజ్యమేగాక, మంచి పరిపాలనా నైశిత్యంగల వారమని వారంతా గుర్తిస్తున్నారనీ అందుకు సర్దార్ పటేల్ ప్రతిభే కారణమని ప్రెసిడెంట్ ప్రసాద్ వక్కాణించారు.

సూరత్‌లో ప్రెసిడెంట్ ప్రసాద్

బార్డోలీనుంచి బైలుదేరి ప్రత్యేకరైల్లో నేటి సాయంకాలం ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ సూరత్‌కు వచ్చారు రైల్వేస్టేషన్ నుంచి సూరత్ పట్టణంలోని ప్రెసిడెంట్ మకాందాకా గల మూడుమైళ్ళ రోడ్డుపొడవునా వేలకొలది ప్రజలు నిలబడి ప్రెసిడెంటుకు స్వాగత మిచ్చారు.

దేశాధిపతి ఈ చారిత్రక నగరానికి రావడం 60 ఏళ్ళ తర్వాత ఇదే మొదటిసారి

మార్గం పొడవున ఎంతో ఆకర్షణీయంగా అలంకరించబడింది రకరకాల పెండి తుంపు స్థాతలలోను, పటు వస్త్రాలతోను, పతాకలతోను ఆ మార్గం మనోజ్ఞ మొనర్చబడింది ప్రతి చిన్న ఖాళీస్థలంలోను ప్రజలుచేరి ప్రెసిడెంటును జయధ్వానాలతో ఆనందపరిచారు.

నేటి సాయంకాలం గాంధీజీ చిత్రపటాన్ని ప్రెసిడెంట్ ప్రసాద్ ఆవిష్కరించారు. ఆ తర్వాత జరిగిన బహిరంగ సభలో లక్ష మందికిపైగా ప్రజలు పాల్గొన్నారు. చిత్రపటావిష్కరణకాగానే దర్శించడానికి చేసిన ప్రయత్నంలో చాలమంది ప్రజలు గాయపడ్డారు.

పత్రికా విలేకరులతో గోష్ఠి

తన నాలుగు రోజుల గుజరాతు పర్యటనను ముగిస్తూ తన పర్యటన విశేషాలను గురించి డాక్టర్ రాజేంద్రప్రసాద్ పత్రికా విలేకరులతో ముచ్చటించారు. గుజరాత్ ప్రజలు తన కిచ్చిన స్వాగతాన్ని, సన్మానాన్ని ఆయన ప్రశంసించారు. తమ పూర్వ పు పర్యటనలకు, ఇప్పటి పర్యటనలకు గల తేడాను గురించి చెప్పుతూ, ఇప్పటి పర్యటనలలో తమ అధికార మర్యాదలను నిబంధనలు పాటించి తాము ప్రజానాయకులుగా ప్రవర్తించవలసి వున్నదని ఆయన ఎరుకపరిచారు.

తమ పత్రికాప్రతినిధులకు ప్రెసిడెంటు ప్రత్యేక రైలులో చాలతక్కువ సౌకర్యాలు కలిగించబడినాయని కొన్ని గుజరాత్ పత్రికలు చేసిన విమర్శలకు జవాబు చెప్పుతూ తమకు ప్రత్యేక రైల్లో స్థలంకావాలని పత్రికా ప్రతినిధులు చాల ఆలస్యంగా అడిగారని. కొంచెం ముందుగానే అడిగి వుండినట్టయితే తగిన సౌకర్యాలు కలిగించబడి వుండేవని ఆయన వెల్లడించారు. ఇప్పుడయినా కూడ పర్యటనలో పాల్గొన్న పత్రికాప్రతినిధులు భవిష్య సౌకర్యాలతోనే గడుపుకోగలమని మాటయిచ్చా రన్నారు.

గుజరాతీ పత్రికలన్నీ కంట్రోళ్ల విధానానికి వ్యతిరేకాభిప్రాయాన్ని కలిగివున్నాయని, ముఖ్యంగా చక్కెర కంట్రోలు రద్దు కావాలంటున్నాయని పత్రికా విలేకరులు ప్రెసిడెంటుకు చెప్పారు.

స్వరాజ్య ఆశ్రమానికి ఇండియా ప్రెసిడెంట్ రాక

బార్డోలి, అక్టోబర్ 17—

ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ బొంబాయి ముఖ్య మంత్రి శ్రీ బి. జి. ఖేర్‌తోపాటు నేడు ఒకప్పుడు కాంగ్రెస్ కేంద్రంగా వున్న స్వరాజ్య ఆశ్రమాన్ని సందర్శించారు.

రైల్వే స్టేషనులో డాక్టర్ ప్రసాద్‌కు సూరత్ జిల్లా కలెక్టర్, శ్రీ ఎం. కె. దేశ్‌పాండే, బొంబాయి అసెంబ్లీ సభ్యుడు శ్రీ మొరార్జీ పటేల్, బోర్డు కార్యకర్తలు స్వాగత మిచ్చారు.

డాక్టర్ ప్రసాద్ కాంగ్రెస్ కార్యకర్తలతో ఇష్టాగోష్ఠి జరిపిన తర్వాత, బొలిన్ అండ్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో సర్దార్ పటేల్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు.

ముస్లిం శరణార్థుల పునరాగమనం

మాయజేసి భూములను ఆక్రమించుకొంటున్న వైనం

షిల్లాంగ్, అక్టోబర్ 18—

ఇండియాకు తిరిగివస్తున్న ముస్లిం శరణార్థులకు వారు విడిచిపోయిన భూములను తిరిగి వారికి స్వాధీనం చేసే విషయంలో అస్సాం ప్రభుత్వం పునరాలోచన చెయ్యవలసి వున్నదని అస్సాం పునరావాస శాఖమంత్రి శ్రీ మోతీరాంబోరా అన్నారు.

నూటికి 90 వంతుల భూములు ఇప్పటికే పాకిస్థాన్ నుంచి తిరిగివచ్చిన ముస్లింలకు తిరిగి ఇచ్చివేయబడినాయని, ఇంకా పదివంతులు మిగిలి వున్నవని, ఆ పదివంతులకుకూడ భూములు తమవని అర్జీలు పెట్టిన వా రున్నారని, అవి కూడ త్వరలోనే ఇచ్చివేయబడగలవని వెల్లడించారు.

తూర్పుపాకిస్థాన్ ప్రభుత్వంచేసిన విమర్శలకు జవాబు చెపుతూ, అస్సాంనుంచి లేచిపోయిన ముస్లిం శరణార్థులు ఇంకా లక్షలకొలదీ తూర్పు పాకిస్థాన్‌లో వున్నారని తూర్పు పాకిస్థాన్ ప్రభుత్వం అంటున్నదని, అదేనిజమైతే అస్సాంలోకి తిరిగి వచ్చి భూములు స్వాధీనంచేసు కొన్న ముస్లింలు అందరూ దొంగలైవుండాలని. కాగా భూములను తిరిగి ముస్లిం శరణార్థులకు స్వాధీనం చేసే విధానాన్ని అస్సాం ప్రభుత్వం పునరాలోచించుకోవలసివున్నదని ఆయన అన్నారు.

అనవసరమైన వ్యర్థప్రచారాన్ని చెయ్యవద్దని తూర్పు పాకిస్థాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు

తూర్పు పాకిస్థాన్‌లో దసరా ఉత్సవాలు

శాంతికి భంగం కలుగకుండా అధికారులకు ఉత్తర్వు

కొమిల్లా, అక్టోబర్ 17—

ఢిల్లీ ఒడంబడికను అమలు జరపడంలో ప్రభుత్వంతో సహకరించాలని తిప్పెరా (తూర్పు పాకిస్థాన్) జిల్లా మేజిస్ట్రేటు అన్ని యూనియన్ బోర్డులకు ఒక తాఖీదు పంపాడు. యూనియన్ అధ్యక్షులు సభ్యులు గ్రామసీమలో శాంతి భద్రతలకు భంగంకలుగకుండా ప్రవర్తించాలని హెచ్చరించబడ్డారు.

శాంతికి భంగంకలిగే పక్షంలో సామూహిక జరిమానాలు విధింపబడగలవని, కలోంల ప్రాంతంలో స్పెషల్ పోలీసులు నియమించబడుతారని కూడా ఆ తాఖీదులో తెలుపబడింది

దసరా సందర్భంలో హిందువులు దుర్గాపూజ మామూలుగా సంతోషంతో, శాంతంగా జరుపుకోడానికి అవకాశం కల్పించాలని కోరుతూ, కొమిల్లాజిల్లా అధికారులు అన్ని యూనియన్ అధ్యక్షులకూ వుత్తర్వు పంపారు.

సర్వ జనీన పూజలు, పేర్వేరు పూజలు జరుగడానికి ఏర్పాటు చేయబడ్డాయి

దొంగతనంగా 128 బస్తాల బియ్యాన్ని విలువ లేని వాటిని ఎగుమతి చెయ్యడానికి ప్రయత్నించిన ఇద్దరు వర్తకులకు గోంఫ్‌పూర్ మెజిస్ట్రేటు ఆరేసి నెలలు కఠినశిక్ష విధించారు.

తగిలినంతనే హాయినిచ్చును

లటిల్స్ ఓరియంటల్ బామ్ అండ్ ఫార్మస్యూటికలు లిమిటెడ్.

11/12 వస్తులైన్ వీధి మద్రాసు.

డక్కా ఔషధాలయం లిమిటెడ్

ప్రసిద్ధిచెందిన ఆయుర్వేద ఔషధములు

56 సి. బీడన్ వీధి, కలకత్తా, 6.

ఆంధ్రదేశమునకు సోల్ ఏజెంట్లు:

శాస్త్రి డిస్‌పెన్సరి, ట్రంకురోడ్డు, నెల్లూరు.

ఏజెంట్లు:

ధనలక్ష్మి అండ్ కో—తెనాలి. దుర్గా మెడికల్‌హాల్—గుంతకల్.
నీలకంఠ మెడికల్ స్టోర్సు—బళ్లారి. దీనబంధు డిస్‌పెన్సరి—అనంతపురం.
వి జి యస్. ఎంపోరియం—నర్సారావుపేట.

అందమైన, ఆరోగ్యవంతమగు శిరోజములకు



బ్రిల్‌క్రీమ్ ను వాడుడు BRYLCREEM

అత్యుత్తమ శిరోజ శృంగార సాధనము బ్రిల్‌క్రీమ్ మీకు ద్విగుణ లాభములనిస్తుంది.

1. రోజంతయు నుండు చక్కదనము.
2. చిరకాలమునుండు శిరోజ ఆరోగ్యము.

బ్రిల్‌క్రీమ్ మీ శిరోజములను మృదువుగా వుంచుటకు కావలసిన పరిశుద్ధమైన స్వాభావిక నూనెలు బ్రిల్‌క్రీమ్‌లో నున్నవి ... నేటిరీతి హాయినిచ్చు దాని పరిమళమును మీరు చాలా యిష్టపడుతారు!

ప్రతిరోజూ బ్రిల్‌క్రీమ్‌ను శిరస్సుపై మర్దించితే అది చర్మమునకు పోషణ నిచ్చి శిరోజముల స్వాభావిక ఎదుగుదలను పెంపొందించును. చుండును నివారించును.

ఆరోగ్యకరముగానుండవలెను... మీ శిరోజములకు బ్రిల్‌క్రీమ్‌ను వాడుడు.

దక్షిణ భారత ఏజంట్లు: టి. టి. కృష్ణమాచారి & కంపెనీ మద్రాసు—బెంగుళూరు—కొచ్చి—విశాఖపట్టణం.

ప్రఖ్యాతి గాంచినవి.

30 సంవత్సరములుగా

షాఫ్టింగు బెల్టింగులు, పంపులు, బోల్టులు, నట్లులు, హాల్లర్లు సాధారణ ఇంజనీరింగు విడిభాగములు పనిముట్లు.

జనరల్ హార్డువేర్.

ఏ. మహమ్మద్ & కంపెనీ. మద్రాసు.

చెన్నపురి

మద్రాసు అక్టోబర్ 17—

చెన్నపట్నాన్ని అభివృద్ధిపరచే సంవత్సరంలో సర్వేకార్యక్రమాలను త్వరగా పూర్తిచేయవలసిందని కార్పొరేషన్‌ను ప్రభుత్వం కోరింది 1948-49 సంవత్సరం పురపరిపాలనా నివేదికపై ప్రభుత్వం తమ అభిప్రాయాలను వెల్లడిస్తూ కార్పొరేషన్ ఆర్థికస్థితి సంతృప్తికరంగా లేకపోయినా పరిపాలనా నిర్వహణ అభ్యుదయ పథంలో సాగినదని ప్రకటించింది

• • •

1951-52 సంవత్సరంలో ఎర్ల చికిత్సాలయాన్ని అభివృద్ధిపరచడానికి 6000 రూపాయల ఋణం మంజూరు చేయవలసిందిగా కార్పొరేషన్ చేసిన అభ్యర్థనను ప్రభుత్వం త్రోసిపుచ్చింది. ఈ కొద్దిపాటి మొత్తాన్ని కార్పొరేషన్ తమ నిధుల నుంచి సేకరించవచ్చునని సూచించింది కూడా.

• • •

రాయపేట క్షయరోగుల చికిత్సాలయం మామూలు వైద్యశాలగా మార్చబడుతుందని నేడు మద్రాస్ అసెంబ్లీలో మంత్రి డాక్టర్ రాజన్ ప్రకటించారు ఆ చికిత్సాలయంలోని రోగులను తాంబరంలోని క్షయవైద్యశాలకు చేర్చడానికి ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువుచేసిందని తెలియజేశారు.

• • •

శ్రీనివాసవనం (భారత మహిళాసంఘం శాఖ) చతుర్థ వార్షికోత్సవం భావనగర్ మహారాణీ అధ్యక్షతన నేషనల్ గరల్స్ హైస్కూల్‌లో జరుపబడింది భారత మహిళలు కూరగాయల తోటలను పెంచి ఆహారోత్పత్తి కృషికి తోడ్పడాలని ఆమె అధ్యక్షోపన్యాసంలో పక్కాణించింది.

• • •

బొంబాయి కార్పొరేషన్‌వలె మద్రాస్ కార్పొరేషన్ కూడా సంతాన నిరోధప్రచారం జరపాలని అఖిల భారత మహిళాసభచే నియమించబడిన పరిమిత కుటుంబ ప్రచారసంఘం చేసిన సూచనను కార్పొరేషన్ కౌన్సిల్ ఆరోగ్యవిషయ సంఘం నేడు ఆమోదించింది. కార్పొరేషన్ వైద్యశాలలలోని లేడీ డాక్టర్లు సంతాననిరోధంలో సహాయం ఇవ్వడానికై ప్రత్యేక శిక్షణ పొందాలని సిటీ కౌన్సిలుకు సూచించింది.

• • •

శ్రీ తిరువేంగడముడయాన్ ఉత్సవాలు ఈ నెల 19 వ తేదీ నుంచి 28 వ తేదీ వరకు చెన్నపట్టణం పెద్దనాయకునిపేట, షణ్ముగం రోడ్ అంగడి సమీపంలోని నాగమణి తోట వీధిలో శ్రీయుతులు యం జి విజయరంగం నాయుడు, యం ఆర్. వెంకటాచలం నాయుడుగార్ల ఆధ్వర్యాన భక్తజనసభ తరపున జరుపబడుతవి. శనివారం సాయంత్రం అయిదున్నర మొదలు 7 గంటలలోపల శ్రీమత్ తిరువెంగడముడయాన్ తిరుకళ్యాణం; ఆదివారం సాయంత్రం మూడు గంటలకు బృందావనంతో తిరువీధి ఊరేగింపు జరుపబడుతవి. 19 వ తేదీ మొదలు తొమ్మిది దినములవరకు "తిరువాయ్‌మొయి" అను దివ్య ప్రబంధం భాగవతులచే పఠింపబడుతుంది. పదవరోజు రాత్రి శాత్తుముత్తు ఉత్సవం జరుగుతుంది. ధనవంతులు తమ శక్తికొలది సహాయం చేసి ఉత్సవాలు జయప్రదం చెయ్యవలసిందిగా కార్యకర్తలు కోరుతున్నారు.

అస్సాం బాధితులకు వస్త్ర సహాయం

ఆంధ్రరాష్ట్ర సేవాసంఘం కృషి

మద్రాసు, అక్టోబర్ 16—

ఆంధ్రరాష్ట్ర సేవాసంఘ సమితి, శ్రీ గొర్తి శ్రీకారుణ్య సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కనకం అప్పలస్వామి (రాజమంద్రి) శ్రీ యస్ ఆది వరాహం (విశాఖపట్టణ ప్రేమసమాజ గౌరవ కార్యదర్శి), శ్రీ వి యం పటికాచలం అనాథ సేవాసంఘాధ్యక్షులు మద్రాసు). శ్రీ యేలూరి నరయ్య (అనకాపల్లి) గార్లు అస్సాం బాధితుల సహాయార్థం మద్రాసులో ఇంటింటికీ తిరిగి బట్టలు సేకరిస్తున్నారు అస్సాం బాధితులకు వస్త్ర సహాయం చేయాలని అక్టోబరు ఒకటవ తేదీని అనకాపల్లిలో ఆంధ్రరాష్ట్ర సేవాసంఘం సమితి కార్యవర్గం చేసిన తీర్మానం అనుసరించి వీరీ కార్యక్రమానికి పూనుకొన్నారు. వారంరోజులపాటు వీరు మద్రాసులో బట్టలు సేకరిస్తారు.

మద్రాసు సెంట్రల్ స్టేషన్‌లో చిన్నప్రమాదం

మద్రాసు అక్టోబరు 15—

సెంట్రల్ స్టేషన్ యార్డులో ఒక రైలుపెట్టె పట్టాలు తప్పడంవల్ల నేటి ఉదయం స్టేషన్‌కు వచ్చే రైళ్లకు వెళ్లే రైళ్లకు ఒక గంట ఆలస్యమైనది

నేటి ఉదయం ఏడున్నర గంటలకు మద్రాసు-రాయచూర్ ప్యాసింజరు, ఖాళీ బండిని యార్డు నుంచి ప్లాట్‌ఫారం మీదకు నడుపుతుండగా ఒక పెట్టె పట్టాలు తప్పింది.

కలకత్తా మెయిల్ 80 నిముషాలు ఆలస్యంగా వచ్చింది

బొంబాయి ఎక్స్‌ప్రెస్ 58 నిముషాలు ఆలస్యంగాను, గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ 25 నిముషాలు ఆలస్యంగాను, బయలుదేరి వెళ్లినవి.

ఆంధ్రవిజ్ఞానసమితిలో దసరా ఉత్సవాలు

మద్రాసు, అక్టోబర్ 17—

ఆంధ్రవిజ్ఞానసమితి భవనంలో (రాయపేట, మద్రాసు) 19, 20 తేదీలలో క్రింది కార్యక్రమం ప్రకారం దసరా ఉత్సవాలు జరుపబడుతవి 19-10-50 గురువారం సాయంత్రం 6 గంటలకు సమితి సభ్యులచే బొమ్మల కొలువు ప్రదర్శన. 2. శ్రోహి.20-10-50 శుక్రవారం సాయంత్రం 6 గంటలకు సరస్వతీపూజ.

"మద్యనిషేధ చట్టంవల్ల ఆశించిన ఫలితం కలగడం లేదు" - మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి

కడప, అక్టోబర్ 17—

మద్యనిషేధ చట్టంవల్ల ప్రభుత్వం ఆశించినంతగా ఫలితం కలగడం లేదన్న మాట నిజమేనని మద్యనిషేధ శాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఈ పట్టణంలో కో-ఆపరేటివ్ సంస్థకు నిర్మించబడుతున్న భవనానికి శంకుస్థాపన చేస్తూ తెలియజేశారు.

దొంగసారాయి తయారుచేసుకోవడాన్ని పూర్తిగా అరికట్టాలని ప్రభుత్వం దృఢసంకల్పం చేయుచున్నదనీ అమ్మకంపన్ను చెల్లించకుండా చాలామంది తప్పించుకుంటున్నారనీ. అందరు న్యాయంగా అమ్మకంపన్ను చెల్లించే పక్షంలో ప్రభుత్వానికి 150 కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదనీ ఆ సొమ్ముతో ప్రజాహితకార్య ప్రణాళికలు అమలు జరపడానికి వీలుకలిగేదనీ శ్రీ సంజీవరెడ్డిగారు చెప్పారు.

ప్రస్తుత పరిస్థితులనుబట్టి చూస్తే దేశం ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మరి ఎన్నేళ్లో పట్టవచ్చునని అన్నారు

"స్పిరిట్ డ్రింకుల" అమ్మకం నిషేధం

బిల్లుకు అసెంబ్లీ సమ్మతి

మద్రాసు, అక్టోబర్ 17—

తాగడానికి పనికివచ్చే "స్పిరిట్"లను తయారుచేయడం శిక్షార్హంగా పరిగణించడానికిగాను, మద్యనిషేధచట్టం సవరణకు అసెంబ్లీ నేడు ఆమోదించింది.

మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు ఈసవరణబిల్లును ప్రవేశపెడుతూ షెలాక్, ఫ్రెంచ్-పాలిష్ వంటి స్పిరిట్‌లను తయారు చేసిన కేసులు ప్రభుత్వం దృష్టికి వచ్చినవన్నారు.

దీనిపై శ్రీ మునిస్వామిపిళ్లెగారు సమగ్రమైన మద్య నిషేధం బిల్లు ప్రతిపాదించాలన్నారు, శ్రీ వేదరత్నంపిళ్లె ఇలాంటి స్పిరిట్‌లను తయారు చేయడమే కాక, అమ్మకాన్ని కూడా నిషేధించాలన్నారు శ్రీ కోనలరావు, మద్య నిషేధం కేసులపై బెయిల్‌కు అవకాశం లేకుండా చేసి, జైలు శిక్షలు విధించవలెనని అన్నారు. మద్య నిషేధం ధిక్కరించిన వారి ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని శ్రీ పి. కాకన్ చెప్పారు. శ్రీ ఎన్. ఎస్ వరదాచారిగారు మాట్లాడిన తరువాత మంత్రి శ్రీ సంజీవరెడ్డి చర్చకు సమాధానం చెబుతూ కొన్ని సెంటర్సుకు యిచ్చిన లైసెన్సులు కాలపరిమితి పొడిగించబడదన్నారు మద్యనిషేధం ధిక్కరించినవారికి బెయిల్ యివ్వకుండా చేయడానికి, కఠిన శిక్ష విధించడానికి త్వరలో తగిన బిల్లును ప్రభుత్వం ప్రతిపాదించగలదన్నారు అయితే టెక్నికల్ పరిపాలన విషయంలో ప్రభుత్వం తగిన శ్రద్ధతీసుకుంటుందన్నారు.

తరువాత బిల్లు ఆమోదింపబడింది.

యు. పి. బై-ఎలక్షన్‌లో కాంగ్రెసు విజయం

లక్నో, అక్టోబరు 16—

యు. పి. అసెంబ్లీకి బై ఎలక్షన్ జరిగిన మొత్తం తొమ్మిది సీట్లలోనూ ఏడు సీట్లలో, కాంగ్రెస్ జయం పొందింది.

ఎగువ శాసనసభ బై-ఎలక్షన్‌లో ఒక జనరల్ సీటు, ఒక ముస్లిం సీటు దిగువ శాసనసభలో రెండు జనరల్ సీట్లు మూడు ముస్లిం సీట్లు కాంగ్రెస్‌కువచ్చినవి

సోషలిస్టులు, పీపుల్సు కాంగ్రెస్‌కు అసెంబ్లీలో ఒక్కొక్క ముస్లిం సీటు వచ్చినవి.

యు. పి. అసెంబ్లీలో వివిధపార్టీల బలాబలాలు ప్రస్తుతం ఇలావున్నవి.—

కాంగ్రెస్ 168, పీపుల్సు కాంగ్రెస్ 22, డెమోక్రాటిక్ పార్టీ 15, సోషలిస్టు4, పీపుల్సుపార్టీ 12, స్వతంత్రులు 20; ఖాళీ ఒకటి, మొత్తం సభ్యులు 232.

శ్రీ అశోక మెహతా వ్యాఖ్య

ఉత్తర ప్రదేశ్‌లోని మూడు ముస్లిం నియోజకవర్గాలలోని వోటర్లు నిర్భయంగా వున్నారని అక్కడి బై-ఎలక్షన్ ఫలితాలను బట్టి స్పష్టమవుతున్నదని ఆలిండియా సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ అశోక మెహతా బొంబాయిలో మాట్లాడుతూ చెప్పారు అధికారంలో వున్నవారికి భయపడకుండా మైనారిటీ వర్గాలు రాజకీయ స్వాతంత్ర్యం నిలబెట్టుకుంటున్నవనడానికి ఇది చక్కని నిదర్శనమని కూడా పేర్కొన్నాడు.

కలకత్తా పత్రికా విలేకరి కుటుంబం దుర్మరణం

కలకత్తా, అక్టోబర్ 16—

కలకత్తా పత్రికా విలేకరులలో అందరికన్నా ఎక్కువ అనుభవంకల శ్రీ శచీంద్రచంద్రదాస్‌గుప్త కుటుంబం యావత్తు నేడు కొన్ని గంటలలో దుర్మరణం పాలైంది.

శ్రీ శచీంద్రచంద్రదాస్‌గుప్త కడుపులో బల్లతో బాధపడుతూ నేడు తెల్లవారు 3-0 గంటలకు ఆస్పత్రిలో మరణించారు. రాత్రిఅంతా ఆయనను కనిపెట్టుకొనివున్న ఆయన భార్య (40). ఇద్దరు కుమార్తెలు (ఒకరు తొమ్మిదేండ్లు, మరొకరు 11 ఏండ్లు) ఇంటికి తిరిగి వచ్చారు. ఉదయం తొమ్మిది గంటలకు వెళ్లి చూడగా వారు ముగ్గురు ఒక గదిలో చనిపోయి వున్నారు గది మూసి వుంది.

దాల్మియాపురం సమ్మె సమాప్తి

తిరుచిరపల్లి అక్టోబర్ 17—

దాల్మియాపురం సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమ్మె నేడు ముగిసింది కార్మికులు పని ప్రారంభించారు.

రాయలసీమలో బట్టల మిల్లు

మద్రాసు, అక్టోబర్ 17—

1949-50 సంవత్సరంలో రాయల సీమలో ఒక బట్టలమిల్లు స్థాపించబడునని నేటి అసెంబ్లీలో శ్రీ ఎల్లారెడ్డిగారి ప్రశ్నకు సమాధానమిస్తూ పరిశ్రమల శాఖామంత్రి వెల్లడించారు

ఈ మిల్లుకు 7,00,000 లను ప్రభుత్వం అప్పుగా ఇవ్వబోతున్నారు.

1948-1949 సంవత్సరంలో రాయలసీమలో రెండు బట్టలమిల్లులను స్థాపించడానికి ప్రతిపాదనలు వచ్చాయిగాని అవి ఫలప్రదం కాలేదన్నారు

వరంగల్ జిల్లాలో దాడులకు నాయకత్వం వహిస్తున్నది ఇద్దరు మహిళలట

వరంగల్, అక్టోబర్ 17—

వరంగల్ జిల్లాలో ఇటీవల కమ్యూనిస్టులు జరుపుతున్న దాడులలో తుమ్మా కాంతమ్మ, డి. ఎస్. రాజలక్ష్మి అనే ఇద్దరు మహిళలు నాయకత్వం వహిస్తున్నారని, వీరు డాక్టర్లని, తుపాకులు ప్రేల్చడం మున్నగువాటిలో నిపుణులని అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

తుమ్మా కాంతమ్మ ప్రముఖ కమ్యూనిస్టు వ్యవస్థాపకుడు తుమ్మా శేషయ్యగారి భార్య రాజలక్ష్మి సూర్యాపేట తాలూకా కమ్యూనిస్టు నాయకుడు డి. ఎస్. సుబ్బారావుగారి భార్య. తుమ్మా శేషయ్య పదినెలల క్రితం నిర్బంధించబడ్డాడు.

గడచిన వారంరోజులుగా ఎక్కువ వరంగల్ పోలీసు అధికారులు నర్సింపేట, ములుగు, కొత్తగూడెం అడవులపై దాడిచేశారు. ఈ దాడి దాదాపు వారంరోజులపాటు జరిగింది. ఈ సందర్భంలో ఒకకోయ కమ్యూనిస్టు కాల్చిచంపబడ్డాడు మరొకరు తుపాకితోసహా చిక్కాడు.

ఇటీవల వరంగల్‌జిల్లాలో కమ్యూనిస్టుల దౌర్జన్యాలు ఎక్కువయినాయి. వీటికి నాయకత్వం పైన పేర్కొన్న మహిళలు జరుపుతున్నారట ఇంతవరకు ఈ జిల్లాలో స్త్రీలు ఈ దాడులలో పాల్గొన్నట్లు తెలీదు. ఇప్పుడు వీరుకాక మరికొందరు కూడా పాల్గొంటున్నారట.

ఈ వారం జనగామ తాలూకా కొండలలో పోలీసులు దాడి జరిపినప్పుడు ఐదుగురు కమ్యూనిస్టులు మరణించినట్లు తెలుస్తున్నది.

మరొక నిజాం గ్రామంపై దాడి

సికింద్రాబాద్, అక్టోబర్ 17—

వరంగల్‌జిల్లా ఇల్లెందుతాలూకా తిమ్మారావుపేట గ్రామంపై గతవారం సాయుధులైన దుండగులు దాడిచేసి, ఒక గ్రామీణుని హత్యచేశారు ఆయన భార్యను తీవ్రంగా గాయపరిచారు ఒక పశుల కొటాన్ని రెండు గుడిసెలను కాల్చివేశారు.

కాంగ్రెస్ యువజన సంఘాలు

నెలకొల్పడానికి నిజాం స్టేట్ కాంగ్రెస్ నిర్ణయం

సికిందరాబాద్, అక్టోబర్ 17—

తెలంగాణ మహారాష్ట్ర కర్ణాటక కాంగ్రెస్ సంఘాలక్రింద రాష్ట్రీయయువజన సంఘాలను నెలకొల్పడానికి హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్ కార్యవర్గం నిన్న ఒక చతుస్సభ్య ఉపసంఘాన్ని నియమించింది.

హైదరాబాద్ ప్రభుత్వం ఇటీవల ఆమోదించిన కౌలుదార్ల చట్టాన్ని అమలు జరుపడంలో సహకరించాలని, ఎన్నికల విషయమై ప్రజలలో ప్రచారంచేయాలని, సంస్థానంలో వయోజన విద్యావ్యాప్తికి పాటుపడాలని తీర్మానించబడింది. ఈ తీర్మానాలను అమలుపరచడానికి ఒక ఉపసంఘం నియమించబడింది.

చిన్నతరహా కుటీర పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం పంచవర్షప్రణాళికను ఏర్పాటుచేయాలని కుటీర పరిశ్రమలసంస్థలకు ముడిసరకులుసరఫరా చేసి, వాటిలో తయారైన వస్తువులను అమ్మకానికి కూడా ఏర్పాటుచేయాలని, చిన్నతరహా పరిశ్రమలను ముడిసరకులు దొరికేస్థలంలోను, రవాణా సౌకర్యాలు తయారయిన వస్తువుల గిరాకీనిబట్టి నెలకొల్పడానికి క్రమమైన పద్ధతిని అనుసరించాలని తీర్మానంలో సూచించబడింది

దక్షిణ భారత శిక్కు మహాసభ

దక్షిణ భారత శిక్కు మహాసభ తృతీయ సమావేశం 18 వ తేదీ నుంచి 19, 20 తేదీల వరకు జరుగుతుంది

జ్ఞాని కర్తార్‌సింగ్, సర్దార్ బాహుసింగ్ సర్దార్ ప్రతాప్ సింగ్ కరాయి మున్నగు ప్రముఖ శిక్కు నాయకులు పాల్గొంటారు.

భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌శాఖ స్థాపన

భారత జాతీయ ట్రేడ్ యూనియన్ హైదరాబాద్ శాఖ నిన్న డాక్టర్ మేల్కోటి అధ్యక్షతన నెలకొల్పబడింది.

ఈ నెల 15 వ తేదీన భారతజాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మిస్టర్ ఆబిద్ అలీ జాఫర్‌భాయి అధ్యక్షతను 18 కార్మిక సంఘాల ప్రతినిధుల సమావేశంలో పై నిర్ణయం జరిగింది.

మద్రాసు అక్టోబర్ 17—

మంత్రి శ్రీ [illegible] నేటి ఉదయం వచ్చారు

తూర్పుబెంగాల్ అసెంబ్లీలో ముస్లింలీగ్‌పార్టీ చీఫ్‌విప్ మిస్టర్ ఖ్వాజానజురుల్లా కలకత్తానుంచి విమానంలో నేటిమధ్యాహ్నం యిక్కడకువచ్చారు.

ఒరిస్సాలో తెలుగు విద్యార్థుల అసౌకర్యాలు

అఖిలభారత విద్యామంత్రుల సభవారి నిర్ణయాలు అమలుజరగడంలేదట

గుణుపురం, అక్టోబర్ 13—

శ్రీ ప్రహరాజు సన్యాసి రాజుగారిలా వ్రాస్తున్నారు.

"అఖిలభారత విద్యామంత్రుల సమావేశంలో చేయబడిన తీర్మానం మేరకు ఒరిస్సాలోని సెకండరీ విద్యాలయాలలో విద్యార్థుల మాతృభాషద్వారా బోధన జరగకపోవడానికి పూర్తి బాధ్యత ఉత్కళ విశ్వవిద్యాలయంవారిదేనని నేను ఒరిస్సా ముఖ్యమంత్రిని ఇంటర్వ్యూ చేసినప్పుడు ఆయన చెప్పిన అంశాలనుబట్టి ఊహించవలసివస్తున్నది.

'పర్లాకిమిడి హైస్కూలులో భాషలకు సంబంధించని విషయాల బోధన ఓఢ్రులకు వారి వారి మాతృభాషలోనే జరుగుతున్నది గుణుపురం హైస్కూలులో కూడా విద్యార్థుల సంఖ్య పర్లాకిమిడి హైస్కూలులోవలెనే ఉన్నప్పటికీ అచ్చట ఓఢ్రులకు మాతృభాషద్వారాను, ఆంధ్రులకు ఇంగ్లీషుద్వారాను విద్యాబోధ జరుగుతున్నది దీనితోపాటు హైస్కూలుదశలో ఓఢ్ర భాషను విధిగా అభ్యసించాలని కూడా విధింపబడింది.

"ఇలాంటి ఉత్తరువులకు బాధ్యత ఎవరిదైనప్పటికీ గంజాం, కోరాపుట్టిజిల్లాలలోని హైస్కూల్స్‌లో పర్లాకిమిడి విధానం అమలుజరిపేవరకు ఆంధ్రులు నిద్రపోరు. ఏ స్కూలులోగాని విద్యార్థుల మొత్తం సంఖ్యలో మూడవవంతు తెలుగువారు ఉన్నపుడు పర్లాకిమిడిలో అమలుజరపబడే విధానమే విధిగా అమలుజరపాలని ఉత్కళ విశ్వవిద్యాలయంవారిని కోరుతున్నాను."

కర్నూలు జిల్లాలో సున్నపురాళ్ల గనులు

రోజుకు 500 టన్నుల ప్రకారం 40 ఏండ్ల వరకు సిమెంట్ తయారుచేయవచ్చునట

న్యూఢిల్లీ, అక్టోబర్ 17—

ఒక సిమెంట్ కార్ఖానా రోజుకు 500 టన్నుల సిమెంటును 40 ఏండ్లవరకు తయారు చేయడానికి తగినంత సున్నపురాళ్ల నిలవలు కర్నూలుజిల్లాలో కలవని మద్రాసు భూగర్భ పరిశోధనశాఖ తెలిపింది.

సిమెంట్ తయారుచేయడానికి అవసరమైన తక్కిన సాధన సామగ్రికూడా ఆ జిల్లాలో లభించగలదట.

ఈ నిలవలు కోటిటన్నులకు పైగానే కలవని భూగర్భశాస్త్రజ్ఞులంటున్నారు. వీటిలో చాలవరకు ఇండ్లు కట్టడానికి ఉపయోగపడుతాయని వీరంటున్నారు.

బాలుని దుర్మరణం

ముగ్గురు స్త్రీల అరెస్టు

రాజమండ్రి, అక్టోబర్ 15—

అక్టోబర్ 12 వ తేదీని రైలు (డీసిసి కారు)లో దొంగతనంగా బియ్యం మూటలను తీసుకు వెళుతున్న కొందరుస్త్రీలు గోదావరిస్టేషన్‌వద్ద మూటలను అక్రమంగాక్రిందపడవేయడంలో రైలుపెట్టెవాకిలివద్ద నిలుచొనివున్న పరదా వెంకటేశ్వరరావు అనే 16 సంవత్సరాల బాలునికూడా త్రోసివెయ్యడం జరిగింది

బాలునికి తీవ్రమైన గాయాలు తగిలినవి అతనిని వెంటనే స్థానిక గవర్నమెంటు ఆసుపత్రిలో చేర్చారు. అతనిచెయ్యి కొట్టివెయ్యవలసివచ్చింది ఎంత చికిత్స చేసినా ప్రయోజనం లేకపోయింది కొంత సేపటికి అతను మరణించాడు

ఈ సందర్భంలో కోన అగమ్మ, గురావి పాపమ్మ, మేనాల వెంకమ్మ అరెస్టు చెయ్యబడ్డారు

యూనస్ మెహరాలి మరణంవల్ల బొంబాయి లెజిస్లేటివ్ అసెంబ్లీలో ఏర్పడిన ఖాళీ స్థానానికి పై ఎలక్షన్‌లో పోటీ చేసే నిమిత్తం పెద్ద పార్టీలవారెవ్వరు ఆసక్తి చూపడం లేదట.

కృష్ణాజిల్లా రైతులకు డబ్బు ముదరా

1948 ఆగస్టు 15 కు పూర్వం అమ్మిన ధాన్యం ధరలో కోతబాపతు

మద్రాసు, అక్టోబరు 18—

1948 ఆగస్టు 15 వ తేదీకి పూర్వం తమంతతాముగా ధాన్యం యిచ్చిన రైతులకు, ధరచెల్లింపులో మణుగుకు అణాల చొప్పున మినహాయించిన సొమ్మును, కృష్ణాజిల్లా రైతులకు ఇప్పుడు ముదరా చెల్లించాలని మద్రాసు ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసింది.

ఈ ముదరా సొమ్ము రావలసినవారు తగిన వివరాలతో తాలూకా సప్లయి ఆఫీసర్లకు 1950 డిశంబరు 15 వ తేదీలోగా అర్జీలు దాఖలు చేయాలని కూడా కృష్ణాజిల్లా రైతులను కోరడం జరిగింది.

ఈ తేదీ తరువాత వచ్చిన అర్జీలకు ముదరా చెల్లింపడం అనేది కూడా వుండదని ఈ సందర్భంలో ప్రభుత్వం స్పష్టపరిచిందికూడా.

"పోలీసులను విమర్శించి ప్రయోజనం లేదు"

ఆర్థికమంత్రి శ్రీ గోపాల రెడ్డిగారు

బ్రిటిష్ పాలన లోపాలను దృష్టిలో వుంచుకొనడం అవసరమని హెచ్చరిక

మద్రాసు, అక్టోబర్ 17—

1950 ఆర్థికబిల్లుపై లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో చర్చ జరిగినప్పుడు, ప్రతిపక్షం నాయకుడు మిస్టర్ అబ్దుల్ హమీద్. పోలీసుసిబ్బందికింద వ్యయం పెరగడాన్నిగురించి చేసినవిమర్శకు ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సమాధానం చెబుతూ ఇలా అన్నారు,—

"అదనంగా కొంతమంది పోలీసు ఆఫీసర్లను నియమించినంతమాత్రాన "పోలీసు ప్రభుత్వం" అవుతున్న దనడంలో సబబు లేదు. పోలీసు సిబ్బంది వ్యయంతగ్గించినా, పోలీసు ప్రభుత్వం వుంటుంది కేంద్రంలో కల ప్రభుత్వం ఎలాంటిది అనేదానిని బట్టి ఇది ఆధారపడివుంటుంది. అదనంగా పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేసినా, హెచ్చుమంది ఆఫీసర్లను నియమించినా కేంద్రంలోకల ప్రజాప్రతినిధులు ప్రజలకు బొమ్మలుగానేవుండి బాధ్యత కలవారుగా వ్యవహరిస్తారు. బ్రిటిష్ పరిపాలనలో ప్రజలు సుఖంగా వున్నారని చెప్పినంతమాత్రాన ప్రజలకు ఓదార్పు కలగదు బ్రిటిష్ రాజ్యం కంటె మొగలాయి పాలన సుఖంగా వుండనేవారు కొందరున్నారు. గతంమీద ప్రేమ, వర్తమానం మీద అనుమానం, భవిష్యత్తును గురించి నమ్మకం లేనివారి మానసిక ప్రవృత్తికి ఇది తార్కాణం.

బ్రిటిష్‌వారు ఎంత భద్రత కలిగించినా, ఈ దేశప్రజలు స్వాతంత్ర్యం కావాలని కోరుకున్నారు. ఎన్నికష్టాలు వచ్చినా వాటిని వహించడానికి సిద్ధపడ్డారు.

"ఇప్పటికంటె బ్రిటిష్ పరిపాలన చక్కగా వున్నదనడంలో అర్థం ఏమంటే, వెనకటి పరిపాలన కావాలని ప్రజలు కోరుతున్నారని అర్థం అన్నమాట. కాని, నిజం ఏమంటే ప్రజలు స్వాతంత్ర్యం కోరుతున్నారు.

"ఈ నాటి చిక్కులన్నింటిని బ్రిటిష్ ప్రభుత్వం సృష్టించినవే బ్రిటిష్ పరిపాలనలోనే కనక అవసరమైన ఇరిగేషన్ స్కీములు అమలుజరిగి, పెద్దనదులకు ప్రాజెక్టుల నిర్మాణం జరిగివున్నట్టయితే ఈ నాడు ఆహార క్లిష్టత ఏర్పడి వుండేది కాదు. ఇలా చేయకపోగా బర్మా, సయాం బియ్యం మీద మనం ఆధారపడేటట్టు అదిచేసింది. ఈనాడు మేము చేస్తున్నది ఈ దిగుమతులన్నీ నిలిపివేసి, ప్రజలస్వయంపోషకం కావడానికి ఏర్పాట్లు. కనక బ్రిటిష్‌పాలన సుఖంగా వున్నదంటే అదిఅర్థంలేని మాట. బ్రిటిష్‌వారి అశ్రద్ధ నేటి మనచిక్కులన్నింటికీ కారణం.

"యుద్ధానంతరం కమ్యూనిస్టుల ఆందోళనను కూడా బ్రిటిష్‌పాలన ఎదుర్కొన్నది. చివరకు ఇది కూడా బ్రిటిష్ పాలన ఫలితమే, ఈనాడు ఆ పరిస్థితులను ఎప్పటికప్పుడు తట్టుకుంటున్నాం.

"పోలీసులు గట్టిగా వ్యవహరించాలని కోరితే వారికి తగిన అధికారాలు యివ్వాలి. అలా మనం కోరని సందర్భంలో పోలీసు వ్యయం బాగా తగ్గించవచ్చు. అయితే. అల్లరులు వివిధంగా ఏర్పడినా గట్టిగా అణచివేయక తప్పదు ఇక్కడ జరిగిన అల్లరులు ప్రపంచం మొత్తం మీద పరిస్థితిని దృష్టిలో వుంచుకొన్నప్పుడు, ముందు జాగ్రత్త అవసరమని స్పష్టమవుతున్నది. అన్నీ జరిగిన తరువాత పోలీసుల సహాయం కోరి ప్రయోజనం లేదు

"పోలీసులు చక్కగా శాంతి భద్రతలు కాపాడుతున్నందుకు వారిని అభినందించక తప్పదు ఈ విషయంలో వారికి తగినబలం చేకూర్చడం శాసనసభ్యుల కర్తవ్యం ప్రజలను ఏ విధంగాను పోలీసులు హింసించరాదనేది ప్రభుత్వ లక్ష్యం కాని గుంటూరు నెల్లూరు జిల్లాలలోని కొండలు, అడవుల ప్రాంతాలలో ఎన్ని చిక్కులున్నా పోలీసులు కమ్యూనిస్టులను అదుపు యుంచడంలో ఎంతో శ్రమపడుతున్నందుకు వారిని అభినందించవలసి [illegible] మనం [illegible] ఎక్కువ ఖర్చు పెడుతున్నాం.

"ప్రజలగౌరవం కాపాడి. వారికి భద్రత చేకూర్చడం ప్రభుత్వం ప్రథమకర్తవ్యం. అన్నింటికంటె ఈ విషయానికి ప్రధానస్థానం యివ్వాలి అదే ఈనాడు పోలీసులు చేస్తున్నారు. కనక వారి కింద జరిగే వ్యయానికి సభవారు సమ్మతించగలరని ఆశిస్తున్నాను."

శ్రీ ముంగిపూడి వెంకటశర్మగారికి సత్కారం

విజయవాడ, అక్టోబర్ 14—

విజయవాడ దివ్యజ్ఞాన సమాజ భవనంలో జరుగుతున్న అయ్యంకిగారి సరస్వతీ సామ్రాజ్య మహోత్సవాల సందర్భంలో శ్రీ ముంగిపూడి వెంకటశర్మగారిని నిన్న సత్కరించారు శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారు సభకు అధ్యక్షత వహించి శర్మగారి కవితాకృషిని, వారితో తమకు గల సంబంధాన్ని వివరించారు ఆంధ్రజాతిని మేల్కొలుపుటకు వారి రచనలు ఎక్కువ సహాయము చేసినవని సంఘ సంస్కారమునకు దారి చూపినవని చెప్పారు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారు మాట్లాడుతూ, తమకు శర్మగారు గురుతుల్యులనీ, వారి రచనలే తనను జాతీయసేవకునిగా చేసినవనీ, పేర్కొన్నారు ఆధునిక తిక్కన తుమ్మల సీతారామమూర్తిగారు కవులను ప్రభుత్వం తగినవిధంగా ఆదరించడం లేదన్నారు. శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య, చెరుకువాడ వెంకటనరసింహం, మల్లెల శ్రీరామమూర్తి, కోగంటి దుర్గామల్లికార్జునరావుగార్లు ఉపన్యసించారు

సభలో శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారు రు 116 లు, తుమ్మల సీతారామమూర్తిచౌదరిగారు రు 58 లు, కోగంటివారు వసూలు చేసిన రు 80 లు మొత్తం రు 254 లు శర్మగారికి సమర్పించారు ఛాయాచిత్రం ఆనంతరం సభ జయప్రదంగా ముగిసినది.

అజ్ఞాతవాసంలోని కమ్యూనిస్టు అరెస్టు

గుంటూరు, అక్టోబర్ 14—

గుంటూరు తాలూకా కంతేరుగ్రామం కమ్యూనిస్టుపార్టీ ఆర్గనైజర్, కార్యదర్శి, శ్రీ వాసిరెడ్డి జయరామయ్యగారి కుమారుడు మల్లికార్జునరావును స్పెషల్‌డ్యూటీ పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి యల్లమందగారు నిన్న వుదయం నంబూరు రైలు స్టేషన్‌లో అరెస్టు చేశారు.

దొండపాడు, మరికొన్ని గ్రామాలపై కమ్యూనిస్టులు చేసిన దాడులతో మల్లికార్జునరావుకు సంబంధం కలదట గత ఏప్రిల్‌నుంచి అతను పరారీలో వున్నాడట అతనిని కస్టడీలో వుంచారు

"చీపురుపల్లి తాలూకా కరువు ప్రాంతంగా ప్రకటించాలి"

తాలూకా కాంగ్రెస్ అధ్యక్ష, సభ్యుల అభ్యర్థన

చీపురుపల్లి, అక్టోబర్ 16—

చీపురుపల్లి తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ జగన్నాథస్వామిగారు, సభ్యులు శ్రీయుతులు వి. సత్యనారాయణ పట్నాయక్, యస్. విశ్వనాథరాజుగారు దిగువ సంయుక్త ప్రకటన చేస్తున్నారు:

"శ్రీకాకుళంజిల్లా చీపురుపల్లితాలూకాలో ఆహార పరిస్థితి భయానకంగా వున్నది. గ్రామాలలో రేషనింగ్ విధానం పూర్తిగా ఛిన్నమైపోయింది. రేషన్‌కార్డుల ప్రకారం ఆహార శాఖోద్యోగులు ఆహారధాన్యాలను పంపకం చేయించలేకపోతున్నారు.

"వారంలో ఒక్క రోజుకు కూడా ప్రజలకు రేషన్ లభించడంలేదు. అనేక మంది వస్తువులు లేక నేడుసెనగ తింటూ రోగగ్రస్తులవుతున్నారు. ఈ తాలూకాలో 148 రేషన్ దుకాణాలు ఉన్నవి. గత వారం చీపురుపల్లి, పొందూరు వందలాదికి 108 బియ్యం బస్తాల సరఫరా చెయ్యబడినవి. మిగిలిన 24 బస్తాలు బియ్యం సప్లయి ఆఫీసర్ చేసిన సూచన ప్రకారం తాలూకాలోని కొన్ని దుకాణాలకు పంచి యివ్వబడినవి. కొన్ని దుకాణాలకు బియ్యం అందనేలేదు.

"బ్లాక్ మార్కెట్టులో 80 తులాల బియ్యం రూపాయి ఆరు అణాల చొప్పున అమ్ముతున్నారు. పేదసాదలు తమవద్ద కంచం. చెంబు తెగనమ్ముకున్నారు ఈ తాలూకా జనాభా మూడులక్షలు. ఎక్కువమంది వ్యవసాయ కూలీలు. వీరందరు తమ జీవనోపాధికి వ్యవసాయపనులపై ఆధారపడవలసినవారే, ఈ సంవత్సరం సకాలానికి వర్షాలు సరిగా కురియలేదు. చాలామంది పనులులేకుండా వున్నారు. ఈ తాలూకాను వెంటనే కరువు ప్రాంతంగా ప్రభుత్వం ప్రకటించి, పని లేనివారికి పని కల్పించి, ఇరిగేషన్, రోడ్ల నిర్మాణం ప్రారంభించి, ఆహారధాన్యాలను చాలినంతగా వెంటనే సరఫరాచేయించి తోడ్పడకపోతే ఈ తాలూకా ప్రజలు దుర్భర కష్టాలపాలుకాక తప్పదు అని వస్తుంది."

శ్రీ ఎ. ఎన్. ఖోస్లా

న్యూఢిల్లీ, అక్టోబర్ 17—

ఇండియా ప్రభుత్వం వర్క్సు శాఖ అడిషనల్ సెక్రటరీ శ్రీ ఎ ఎన్. ఖోస్లా [illegible] రూర్కీ సంస్థ ఉపాధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు.



అయితే మలబంధము ఆతనిని అడ్డగించుచున్నది!

క్రెమాఫిన్ ప్రేగులకు హానిరానివ్వకుండ మలబంధమును పోగొట్టునుకాబట్టి డాక్టర్లు దానిని సిఫారసుచేయుదురు. క్రెమాఫిన్ క్రీం ఆఫ్ మేగ్నీష్యా మరియు లిక్విడ్ పేరఫిన్‌తో తయారుచేయబడినది. దానిని తీసుకొనుట అలవాటుగా ఏర్పడదు మరియు దాని రుచి ఇంపుగా నుండును.

క్రెమాఫిన్

పిన్నలకు మరియు పెద్దలకు సురక్షితమైన అతీవ విరోచన మందు

CMF. 7-168 TL

వీవు బి.ఎస్.ఎ.ను వాడిన వీవు సొమ్ముకూడ బెట్టెదము

కొత్త బి ఎస్ ఎ "బన్‌టమ్" 125 సిసి. అర్థుకు మిగులుటకు ప్రత్యేకముగా నిర్మింపబడినది మీవు ఒక గేలన్ పెట్రోల్‌తో 150 మైళ్లు ప్రయాణము చేయగలవు

ఇన్ని బి ఎస్ ఎ. మోటారు సైకిళ్ల మాదిరిగానే 'బన్‌టమ్' చాల బలిష్ఠమై నమ్మకమైనది ఇది అనేక సంవత్సరములు చాల బాగుగా పనిచేయును మీవు మీ స్నేహితులవద్దనుండి చాల జోరుగా స్వారిచేయుట. అటువంటి సుందరమైన మోటారు సైకిలుని కోరినందుకు వారు మిమ్ములను హర్షింతురు.

BSA మోటారు సైకిల్ కొనుటకు ఇది సమయము

స్టాకిస్టులు

ది యూనియన్ కంపెనీ (మోటార్సు) లిమిటెడ్

పోస్టుబాక్సు నెం. 131, మౌంటురోడ్డు, మద్రాసు.

బ్రాంచీలు: బెంగుళూరు అండ్ ఉదకమండలము.



వస్తయిలలో ఏదైనా ఆటంకములున్న యెడల, జనరల్ రేడియో అండ్ అప్లయనె న్ లిమిటెడ్ 11/8 మౌంటురోడ్డు మద్రాసు. వారి సహాయము కోరుడు.

ఆంధ్ర పోస్టల్ సర్కిల్ ఏర్పాటుకు కేంద్ర మంత్రి అంగీకారం

విజయవాడ కేంద్రంగా కొన్ని హైదరాబాద్ జిల్లాలను చేర్చుతారట

ఆంధ్రరాష్ట్ర మహాసభలో డాక్టర్ లంకసుందరం వివరణ

ఒంగోలు, అక్టోబర్ 12—

ఆంధ్రరాష్ట్ర తంతి, తపాలా సర్కిల్ల ద్వితీయ మహాసభ ఒంగోలులో 8 వ తేదీ పుదయం వి వి. ఆర్. మునిసిపల్ సెకండరీ స్కూలులో డాక్టర్ లంక సుందరం(యం. ఏ ,పి. హెచ్. డి) గారి అధ్యక్షతను జరిగింది సుమారు 400 మంది ప్రతినిధులు వివిధ ప్రాంతాలనుంచి సభకు వచ్చారు సుమారు 2000 మంది ప్రేక్షకులు హాజరైనారు.

ఉదయం డాక్టర్ లంకసుందరంగారి అధ్యక్షతను విషయనిర్ణయసభ జరిగింది.

సాయంత్రం పోస్టాఫీసునుంచి నాయకులను బ్యాండుమేళములతో వూరేగించారు. సాయంత్రం 5 గంటలకు మహాసభ ప్రారంభమైంది. ఇండియా ప్రభుత్వ రహదార్ల శాఖామంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయి, శ్రీ టి. చలపతిరావు, పాట్నా బెంగుళూరు, మద్రాసు పోస్టల్ సూపరెండెంట్లు పంపిన శుభసందేశాలను యూనియన్ కార్యదర్శి చదివారు. అనంతరం ఆహ్వాన సంఘాధ్యక్షులు, శ్రీ యస్. సీతారామయ్య నాయుడుగారు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు.

మహాసభకు అధ్యక్షత వహించిన డాక్టర్ సుందరంగారు శ్రీ ప్రకాశంపంతులుగారిని ప్రారంభోత్సవం చెయ్యవలసిందిగా కోరినారు. ప్రకాశంగారు తమ ఉపన్యాసంలో ఇలా చెప్పారు:

"ఈ సంఘంవారు నన్ను ఆహ్వానించినప్పుడు అంగీకరించక తప్పినదికాదు: ఆంధ్రులలో స్నేహభావాలు లేవు. ఆంధ్రరాష్ట్ర వ్యవహారాలు దూళి ధూసరితమై ఆకాశమెత్తు లేగినవి ఆంధ్ర తంతి తపాలా సర్కిల్ల సంఘంకూడ అతి కష్టమీసనే పనిచేస్తున్నది. నేను అందరికి కూడు, గుడ్డ కొదువ లేకుండా వుండాలనే సిద్ధాంతంగలవాణ్ణి. ఆ సిద్ధాంతంతోనే పనిచేశాను. అమెరికాలో, ఇంగ్లండులో మాదిరి తపాలా శాఖను ఏర్పాటుచేసి, ప్రతి పూరులో టపా, తంతి, విద్యుచ్ఛక్తి సౌకర్యాలు ఏర్పాటు చెయ్యాలని కోరేవాణ్ణి కాంగ్రెసు అభిప్రాయంకూడ అదే. కాని, ప్రజలు యిటువంటి మంచి పనులు చెయ్యటానికి అవకాశ మిస్తారా?

అందరం కష్టపడి ఇంగ్లీషువారిని తరిమివేశాం. అంతేకాని మనకు స్వాతంత్ర్యంవచ్చిందన్న భ్రాంతి నాకు లేదు. దేశంలో ప్రతివాడికి, కూటికి, గుడ్డకు లోటు ఉన్నంతవరకు స్వరాజ్యం లేనట్టే లెక్క. నేను ఆగస్టు స్వతంత్ర దినోత్సవాలలో, మహాత్మజీ పాల్గొనలేదేమని ప్రశ్నించగా బాపూజీ, ఏమి ప్రకాశం! నీవు గూడ యిట్లా అడుగుతావెందుకు? ఒకప్రక్క రక్తం ప్రవహిస్తుంటే ఆనందం ఎట్లా వస్తుంది?" అని సమాధానం చెప్పారు.

"ఆంధ్ర నాయకులలోపంవల్ల ఆంధ్రలో వుద్దేశించినస్కీము లేవీఅమలుకులేదు ఆరవదేశంలో విద్యుచ్ఛక్తి పరపరాతో గ్రామాలు వస్యశాములైనవి. ఈ మధ్య ఆంధ్రరాష్ట్రం వచ్చింది. మళ్లీ పోయింది 50లేక60 కోట్ల రూపాయలు పరిహారం రావలసివుంటే,వారుయిస్తానన్న స్వల్పమొత్తంతో ఆంధ్రరాష్ట్రం రాకుండా ఉంచేసే బాగునిపించింది నాకు. మద్రాసు వదలి పెట్టిపో తేగాని రాష్ట్రంరాదనేవారు వుంటారా? — అని మీ రమకుంటారు. కాని, అధికారంవుందిగదా అని ఏమేమో చేశారు. ఆంధ్ర రాష్ట్రందాటలేనని అపోహించేవాళ్లల్లో నే నొక్కడిని, నేను మాత్రం మద్రాస్ వదలేవాణ్ని కాను మందరంగారికికూడ, జరుగవలసినవన్ని జరిగిన తర్వాత నేను చెప్పినది అనుభవంలోకి వస్తున్నది. (నన్ను) నాసిక్ కాంగ్రెసులో మాట్లాడవలసిన అవసరం కలిగినా తగవులువస్తాయనే వుద్దేశ్యంతో నోరు మెదపలేదు.

"నన్ను రెండు మూడు దఫాలు మోసం చేసిన వాళ్లను నమ్మవద్దని అనేకులు హెచ్చరించారు. మోసంచేసే వాళ్లనే నమ్మమని పెద్దలు చెప్పారు. ప్రకాశం దేశంలో వుండకూడదని, కొందరి కోరిక.

"మీ సంఘం రికగ్నిషన్ పొందినందుకు సంతోషమే. మీ కష్టాలలో మేము ఆదుకొని పనిచేస్తాం శక్తి,సామర్థ్యమే, ఆత్మవిశ్వాసం పెంపొందించుకుని ప్రజాసేవ చేయవలెనని కోరుతున్నాను."

తర్వాత అధ్యక్షులు డాక్టర్ లంకా సుందరంగారు అనకాపల్లిలో గత వార్షికోత్సవం జరిగిన నాటినుంచి యూనియన్ రికగ్నిషన్‌కు జరిగిన కృషిని వివరించారు. ఆంధ్రజిల్లాకు ప్రత్యేకమైన సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ ఆఫీసు పెట్టుటకు కేంద్రమంత్రితో జరిపినరాయబారములను గురించి విశదపరుచుతూ, నెల్లూరు డివిజన్‌తోసహా ఆంధ్ర జిల్లాలను, హైదరాబాదులో కొన్ని జిల్లాలను కలిపి ఒక సర్కిల్‌గా ఏర్పాటు చెయ్యడానికి దీని ప్రధాన కార్యాలయం విజయవాడలో నెలకొల్పడానికి ప్రభుత్వమంత్రిని ఒప్పించామని చెప్పారు యూనియన్‌కు రాజీనామా యిచ్చిన నెల్లూరు డివిజన్ సభ్యులు, మరల తమ రాజీనామాలను ఉపసంహరించుకుని నేటట్టు చేశారు.

తంతి తపాలా ఉద్యోగులసంఘం బలిష్ఠంగా ఏర్పడి, రాయలసీమలో యె ట్రివ సత్యత్వము చేర్పించి, సంఘాభివృద్ధికి తోడ్పడవలెనని, మరి కొన్ని సలహాలతో అధ్యక్షులు తమ వుపన్యాసము ముగించారు.

తర్వాత శ్రీ నడింపల్లి వెంకటలక్ష్మినరసింహరావుగారు ప్రసంగిస్తూ యిలా చెప్పారు.

"ఈ తపాలసంఘంవారు ఢిల్లీ రాయబారాలు జరుగుతున్న రోజులలో, నన్నుగూడ ఢిల్లీ రమ్మనమని అడిగారు నేను. బాధ్యత అంతా సుందరంగారి మీద వదలివేయవలెనని చెప్పినాను కిద్వాయి బెజవాడవచ్చినప్పుడు, ఆంధ్రుల పుత్సాహంచూచి తంతితపాల ఉద్యోగులసంఘం ఆంధ్రులకు ప్రత్యేకించుకొవసని చెప్పారు కాని గ్రహసంపత్తి లటస్థానంలో వున్నా. మిత్రస్థానంలోవున్నా ప్రమాదం లేదు. కాని, శత్రుస్థానములో షష్ఠంష్టమా అంకాలం తప్పక జరు



కేశవృద్ధికి కాష్టీర్ కుసుం
అను పుష్పమూలికను మీరు వాడుకొనుడు
నూనెలో నానవేసి ఎండలోపెట్టి వాడుకొనవలయును.

సాంటలక్స్ సుగంధి మలాము
మొటిమెలు, కాటులు తెనగస్తలు
దురద,గజ్జి,ఇతర చర్మవ్యాధులకు.
ఏజంట్లు:యునైటెడ్ కన్‌సరన్, 54 బందరు వీధి మద్రాసు

ఆంస్ట్రాంగ్ సిద్ది
ఆయిల్ ఇంజనులు 8 అండ్ 16 హెచ్.పి.

దీనిపై ఆధారపడుటలో ఎప్పటికిలోటులేదు సక్రమ కార్య నిర్వర్తిలో అత్యున్నతమైనది. వ్యయము అతి స్వల్పము
తదితర వివరాలకు యీవాడే వ్రాయండి
సోలే ఏజంట్లు
కె. ఎస్. శివ్‌జీ అండ్ కంపెనీ
178-179, బ్రాడ్వే, మద్రాసు-1.

తంతి : CONVENIENT ఫోన్: 55220.
ఏ. కే. అబ్దుల్లాభాయ్ & కో.,
319, లింగిచెట్టి వీధి, టి. జి. మద్రాసు 1
గింజలు, ధాన్యము వలగగొట్టు యంత్రములు, యస్.కె.యఫ్ బాల్ బేరింగులు,షాఫ్టులు, పుల్లీలు హోల్లర్ స్క్రీన్లు, బైర్‌బోల్టులు. పుల్లీల్లాకులు తదితరమైన వాట్లకు, పై వారి సలహాపొందండి.

కావలెను
మేము క్రొత్తగా దిగుమతిచేసికొన్న అనేక రకాల ఫౌన్‌టెన్ కలాలు, చేతి గడియారాలు ఇండియా అంతటా విక్రయించుటకు. నెలకు రూ. 300/- మొదలు 500/- ఆదాయము లేక కమీషన్‌పై ఏజెంట్లు కావలెను. సాంపిల్సు, షరతులు, వగైరాలకై వెంటనే వ్రాయండి.
BANSAL & BROTHERS,
Kothi Mem, (A.P.M.), DELHI-6.

బహిష్టు ఆలస్యమైనదా ?
"మెన్సోలి" వాడుటచే చాలానెలలుగా నిలిచిపోయియున్నను తప్పక సక్రమముగా బహుదియ మగును వెల రు 12/- "మెన్సోలి" మొదటి రకం వెంటనే పనిచేయును రు. 22/-
సంతాన నిరోధము
మా మందు వేనకువేల కేసులలో దక్కగా పనిచేసియున్నది. ఇది వాడినను బహిష్టు క్రమముగా వచ్చును.
5 సంగల వరకు గర్భనిరోధం మందు రు 16/-
శాశ్వత నిరోధం ... రు 22/-
ఇంగ్లీషులోనే వ్రాయండి
Himalaya Chemical Pharmacy.
LADY DEPARTMENT,
Hardawar, (A.P.M.),

తెలుగునాడు

సత్తెనపల్లి

మద్రాసు సహకార సంఘ రిజిస్ట్రార్ సత్తెనపల్లి గృహ నిర్మాణ సహకార సంఘానికి శ్రీ ఆర్ శ్రీనివాసాచార్యులు అధ్యక్షులుగాను, శ్రీ డి. వెంకటేశ్వర్లు సెక్రటరీగాను, శ్రీ వి లక్ష్మీ నారాయణ, బి నాగ భూషణరావు సెక్రటరీ, డి. గురవయ్య, యం. అంజయ్య గార్లను డైరక్టర్లుగాను నియమిస్తూ ఉత్తరువులు పంపారు. ఈ సంఘపు మొదటి సమావేశం సహకార సంఘ సినియర్ యిన్‌స్పెక్టర్ సమక్షంలో సోమవారంనాడు జరిగింది.

రేపల్లె

రేపల్లెతాలూకా రాజకీయబాధితుల ఇటీవల యిచ్చట శ్రీ యార్లగడ్డ శేషయ్యగారి అధ్యక్షతను సమావేశమై తాము భూముల కొరకు లోగడ పెట్టుకున్న దరఖాస్తులు గల్లంతు అయిన విషయాన్ని గురించి చర్చించి బాధితులకు భూములు మంజూరు చేసినవాటిని వెంటనే తమఆధీనం చెయ్యవలసిందని. ఇప్పటికి భూములు ఇవ్వనివారికి వెంటనే భూములు మంజూరు చెయ్యవలసిందని కోరుతూ తీర్మానం చేశారు ఈ విషయమై అవసరమైన కార్యక్రమాన్ని నిర్వహించుటకు ఉపసంఘం నియమించబడింది, దానికి శ్రీ యార్లగడ్డ శేషయ్య, శ్రీ రావు వెంకటనారాయణం, శ్రీ వడ్లమూడి కామేశ్వరరావు శ్రీ యల్లాప్రగడ సత్యనారాయణ, శ్రీ మర్రిపెద్ది వెంకటరత్నంగార్లు సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

పెదగుమ్ములూరు

విశాఖపట్నంజిల్లా ఈనాంగ్రామరైతుల సమావేశం 15 వ తేదీని యెలమంచిలితాలూకా పెదగుమ్ములూరు గ్రామం రహదారి బంగాళాలో శ్రీ దట్టీరు సీతారామమూర్తి (అడ్వొకేటు)గారి అధ్యక్షతను జరిగింది. పదిగ్రామాల ప్రతినిధులు 300 మందికిపైగా హాజరైనారు. సదరు సమావేశంలో ఈనాంగ్రామరైతు హక్కులను కాపాడుటకు, రైతుల ఆర్థిక సాంఘిక అభివృద్ధికి తోడ్పడి, పాడిపంటలు హెచ్చించుటకు కావలసిన సాధనోపాయాలను ఆలోచించి కార్యనిర్వాహక వర్గాన్ని ఏర్పాటుచేశారు. శ్రీ కంకిపాటి అప్పలరాజుగారిని అధ్యక్షులుగాను, శ్రీ అడ్డూరి సుబ్బారావుగారిని కార్యదర్శిగాను, మరి అయిదుగురిని సభ్యులుగాను ఎన్నుకున్నారు.

కమలాపురం

గడచిన మూడువారాలనుంచి కమలాపురము బోర్డు స్కూలులో నూతన ప్రణాళిక ననుసరించి హైస్కూలు, ఎలిమెంటరీ పాఠశాలల ఉపాధ్యాయులు 35 మందికి "ప్రథమ చికిత్సా విధానము" నేర్పబడుచున్నది. స్థానిక యల్. యం.పి డాక్టరు శ్రీ జె ఆర్. శ్యాంసన్‌గారు ప్రథమ చికిత్సనుగురించి ఉపన్యాసాలు యిస్తున్నారు. ఈ లెక్చర్లు ఇంకా అయిదు వారాలు జరుగవలసి వుట్టుగా తెలుస్తున్నది.

శ్రీకాకుళం జిల్లా నరసన్నపేటలో కాలేజీ స్థాపనకు ప్రయత్నం

శ్రీ పొట్నూరి స్వామిబాబు గారిచే రు 50,000 ల విరాళం వాగ్దానం

నరసన్నపేట, అక్టోబర్ 17—

ఉత్తర విశాఖ జిల్లా కాలేజి కమిటీ కార్యదర్శి శ్రీ యల్. యల్. దాస్ బి..కాం. సభ్యుడు శ్రీ కె జనవరాజుగార్లు క్రింది విజ్ఞప్తి చేస్తున్నారు:—

"శ్రీ కాకుళం జిల్లాలో ఒక కళాశాల స్థాపించవలసిన ఆగత్యాన్ని ప్రభుత్వం గమనించింది ఈ సందర్భంలో మేము మద్రాసు విద్యా శాఖ మంత్రిగారి వద్దకు, డైరెక్టరుగారి వద్దకు రాయబారం వెళ్ళగా. ఈ కాలేజీ స్థాపనకు అనుకూలంగా ఈ సమస్యనుపరిశీలింపగలమనివారిద్దరు వాగ్దానం చేశారు. అయితే రెండులక్షలరూపాయల విరాళం లభించేటోటనే కాలేజీని స్థాపించాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇందుకోసం రెండు లక్షల రూపాయలు, 30 ఎకరాలభూమిని విరాళంగా యివ్వగలమని ప్రభుత్వానికి సమర్పించిన మెమోరాండంలో మేము పేర్కొన్నాము. ఇప్పటికే నరసన్నపేట పౌరులు లక్షరూపాయల విరాళం వాగ్దానం చేశారు. దీనిలో రు. 50,000 లు శ్రీ పొట్నూరి స్వామిబాబుగారు వాగ్దానం చేశారు.

"మనం రాబోవు జాత్రైలో కాలేజీ ప్రారంభించాలంటే డిసెంబరు ఆఖరులోగా సొమ్ము డిపాజిట్ చెయ్యాలి. కాబట్టి మిగతా సొమ్ము సేకరణకు జిల్లాలోని ప్రజలందరు వెంటనే విరివిగా విరాళాలు యివ్వాలని విజ్ఞప్తిచేస్తున్నాము. దురదృష్టవశాత్తు ఇప్పుడే మనజిల్లా కరువుకు గురి కావడమేకాక, సూటికి 80 వంతుల పంట పూర్తిగా నష్టమైనది. అయినా విరాళమెందక కాలేజీ స్థాపన కృషిని సఫలం చేయడం ద్వారా మన బాలురకు ఉన్నతవిద్య అభ్యసించడానికి అవకాశాలు కలిగించుకోవాలి.

"శ్రీకాకుళం జిల్లాకు ముఖ్యపట్టణమైనప్పటికీ నరసన్నపేటను విద్యాకేంద్రంగాచేసి కొత్తగా ఏర్పడిన మనజిల్లా సర్వతోముఖమైన అభివృద్ధికి కృషిచేయాలని మా అభ్యర్థన. జిల్లాప్రజలందరు విభేదాలులేకుండా ఈ కృషికి చేయూతనిచ్చి వచ్చే సంవత్సరం కాలేజీ స్థాపించుకోవాలని కోరుతున్నాము."

అమలాపురం ప్రముఖ న్యాయవాది కాలధర్మం

అమలాపురం, అక్టోబర్ 15—

అమలాపురం ప్రముఖ న్యాయవాది శ్రీ దుప్పూరి రామసోమయాజులుగారు నాలుగు నెలల నుంచి అస్వస్థతగా వుండి నిన్న మధ్యాహ్నం స్వగృహంలో పరమపదించారు. ఈయన వయస్సు 70 సంవత్సరాలు. ఆయనకు ముగ్గురు మనుమలు, నలుగురు మనుమరాండ్రు.

శ్రీ రామసోమయాజులుగారు అనేక ప్రజాహిత కార్యాలకు ధనసహాయం చేశారు పెక్కు సహకార సంస్థలతో సన్నిహిత సంబంధం కలిగినవారు, యస్. కె సి. సి బ్యాంకి లిమిటెడ్ కార్యదర్శిగా, అమలాపురం భూమి తనఖా బ్యాంకి లిమిటెడ్ అధ్యక్షునిగా పనిచేశారు ఆంధ్రా కోఆపరేటివ్ ఫార్మసీ మున్నగు సంస్థలకు సేవచేశారు ఈయన శ్రీ కళా వెంకట్రావుగారికి దగ్గరి బంధువు.

శ్రీ రామసోమయాజులుగారి మృతికి సంతాపసూచకంగా ఈ పట్టణంలోని కోర్టులు, కోఆపరేటివ్ సంస్థలు మూసివేశారు.

గుతుంది. కిద్వాయి గ్రహ అప్పుడు శత్రుస్థానంలో వున్నందున ఆంధ్రులకు గ్రహబలం చాలనందున నేను పై సంగతి చెప్పాను ఇంతవరకు కిద్వాయి ఈ సంఘమునకు మేలుచేశారు. ఈ విషయంలో భీమారావుగారు చేసిన సహాయం మరువరానిది. ఈ సంఘము కృషివల్ల, సుందరంగారి పట్టుదలవల్ల ఈ సంఘం ప్రత్యేకించబడినది. అందులకు సుందరంగారు అభినందనీయులు"

ఈ సంఘంవారు చేస్తున్న కృషికి తాము సంతోషించుచున్నామని చెబుతూ, తమకు ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞత తెలుపుతూ తమ ఉపన్యాసము ముగించారు

తర్వాత శ్రీ పుచ్చపల్లి రామచంద్రారావుగారు యూనియన్ సర్కిల్ల ఐక్యమత్యం. యూనియన్ పేరును గురించి. ముచ్చటించుచూ. యూనియన్ సభ్యుల్లకు తగు మంచి సలహాలు యిచ్చారు.

మంగళగిరి హైస్కూలు కమిటీ ఎన్నికలు

(మన విలేకరి)

మంగళగిరి, అక్టోబర్ 9—

స్థానిక హైస్కూలు కమిటీ ఎన్నికలు జరుపబడి, శ్రీ దామర్ల రమాకాంతరావుగారు అధ్యక్షులుగాను, శ్రీ వెలగలేటి తాతయ్యగారు ఉపాధ్యక్షులుగాను, శ్రీ కాటవర్తి శ్రీకంఠంగారు కార్యదర్శిగాను ఎన్నుకోబడ్డారు.

సినిమా హాలులో దొంగతనం

ఇచ్చటి సరస్వతీ టూరింగు టాకీసువారి క్యాషబాక్సు యీమధ్య పగులకొట్టి ప్రొజెక్టరు సామానులు యాంప్లిఫైయరు మొదలగునవి సుమారు 1500/-ను రూపాయలు ఖరీదుగల సామానులు ఎవరో అపహరించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మద్య నిషేధచట్టంక్రింద జరిమానాలు

సబ్ మెజిస్ట్రేటు శ్రీ పి. సీతారామయ్యగారు ప్రొహిబిషన్ చట్టంక్రింద పి. కోటయ్యకు రు 100/ టి. అవం. కె సుబ్బయ్య. యి వీరయ్య, పి. హెచ్. కె సుబ్బారాయుడు, బి సుబ్బారావులకు తలా 70/-లు జుల్మానా విధించారు. మరి పదిమందికి తాగినందులకు తలా రు 60/-లు జరిమానా విధించారు.

విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం

స్థానిక హైస్కూల్ విద్యార్థి సంఘ ప్రారంభోత్సవము శ్రీ పి యల్. టాండన్ (చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ డిపార్టుమెంట్ ఆఫ్ ఇండియా) గారి అధ్యక్షత క్రింద జరుపబడెను శ్రీ డి. రమాకాంతరావు. యన్. జగన్నాధరావుగారు విద్యార్థుల క్రమశిక్షణ, ప్రాథమిక విద్యావిధానముగూర్చి ఉపన్యసించారు. అధ్యక్షులు. విద్యార్థులు రాజకీయములలో పాల్గొనరాదని హెచ్చరించారు ఈ సందర్భంలో ఒక అల్పాహార విందుకూడా జరిగింది.

పంచాయితీబోర్డు సమావేశం

మంగళగిరి పంచాయితీబోర్డు మీటింగ్ బోర్డు అధ్యక్షులగు శ్రీ కాకంగి వెంకటరత్నంగారి అధ్యక్షత క్రింద జరుపబడి అస్సాం భూకంపనిధికి రు 58/- శ్రీ కస్తూరిబా హరిజన హాస్టల్ రెడ్‌క్రాస్ నిధి, స్కౌట్ సంఘాలకు రు 100/- విరాళం యిచ్చుటకు తీర్మానించారు.

పాల సరఫరా సంఘం

మంగళగిరి కో ఆపరేటివ్ పాలసరఫరా సొసైటీ ప్రారంభోత్సవం శ్రీ దయా మాస్టరుగారి అధ్యక్షతక్రింద జరిగింది. ఈ సంఘమునకు గద్దె రత్నంగారు అధ్యక్షులుగా ఎన్నుకోబడ్డారు.

బెంగుళూరులో మైసూరు రాష్ట్ర ఆంధ్ర సమితి స్థాపన

బెంగుళూరు, అక్టోబర్ 12—

మైసూరు రాష్ట్రంలోని ఎదుమూడు లక్షల తెలుగు ప్రజల సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధికై పాటుపడుటకుగాను "మైసూరు రాష్ట్ర ఆంధ్ర సమితి అనే పేరుతో ఒక సంస్థ స్థాపించుటకు నేడు "ప్రగతి' కార్యాలయంలో జరిగిన ఆంధ్రుల సమావేశంలో నిర్ణయించబడింది.

రాష్ట్రంమందు తెలుగు భాషాభివృద్ధికి, తెలుగు ప్రజాసామాన్యం సాంఘిక,సాంస్కృతిక సర్వతోముఖవికాసానికి పాటుపడేటిలాగా సమితి నియమావళిని రచించి త్వరలో సర్వసభ్య సమావేశమును రాష్ట్రాంధ్ర సమితి మహాసభను సమావేశపరచే ఏర్పాట్లు చేయుటకు అధికారమిస్తూ శ్రీ గడియారం సుబ్రహ్మణ్యశాస్త్రి ("ప్రగతి" సంపాదకుడు) కన్వీనరుగా శ్రీయుతులు కె. వి. శ్రీకంఠశాస్త్రి, యన్ రాజప్ప కె కుటుంబరావు, టి కుమారస్వామి ఎ. కృష్ణశాస్త్రి, యన్. ఆర్. భక్తవత్సలంగారు సభ్యులుగా ఒక "అడ్-హాక్ కమిటీ" స్థాపించబడింది.

సోదరాంధ్ర పంతం ప్రోత్సాహాన్ని, సహకారాన్ని అర్థిస్తూ కన్వీనరు విజ్ఞప్తితో సమావేశం ముగిసింది.

చింతలపూడి తాలూకా ఎస్టేట్లలో బంజర్లు

బినామీ అన్యాక్రాంతాల పరిశీలనకు కమిటీ నియామకం

కామవరపుకోట, అక్టోబర్ 14—

చింతలపూడి తాలూకా ద్వితీయ వ్యవసాయకూలీ మహాసభ ఈ నెల 1 వ తేదీన శ్రీ గొట్టుముక్కల వెంకన్న (యమ్. యల్. ఏ) గారి అధ్యక్షతను కామవరపుకోటలో జరిగింది. సభకు తాలూకాలోని అన్ని గ్రామాలనుంచి 200 మంది ప్రతినిధులు, మూడువేలమంది ప్రేక్షకులు హాజరైనారు ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ గద్దే విష్ణుమూర్తిగారు ప్రతినిధులను ఆహ్వానిస్తూ, తాలూకా వ్యవసాయ కూలీల దుస్థితిని విపులంగా పేర్కొన్నారు. ఈ తాలూకాలోని 108 గ్రామాలలో 69 ఎస్టేటు గ్రామాలని, అన్ని ఎస్టేట్లలోను బంజర్లు, అడవులు, పోరంబోకులు అన్నీ లోగడ తేదీలతో పట్టాలు యిచ్చారని చెప్పారు.

ఆంధ్రకేసరి శ్రీ ప్రకాశం పంతులుగారు సభను ప్రారంభిస్తూ విచారణలేకుండా రాష్ట్ర కాంగ్రెస్‌ను రద్దుచేయడం సహించరాని విషయమని. దీనికి ఆంధ్రులు సమాధానం చెప్పాలని అన్నారు.

తాలూకాలో బంజర్లు, అడవులలో జరిగే దురాక్రమణలనుగురించి విచారించి తగుచర్య తీసుకొనుటకు వచ్చే ఎన్నికలలో సరైన ప్రతినిధులను ఎన్నుకోవాలన్నారు. జమీలు రద్దు అయినా వ్యవసాయ కూలీలకు ఈ తాలూకాలో ఒక సెంటు కూడా మిగలలేదంటే ఆశ్చర్యంగావుందని, యిదంతా ప్రభుత్వం, శాసనసభ్యులు నిద్రలో లోపాలువల్లనే జరిగిందని, మీ హక్కులకోసం శాంతంగా పోరాడమని చెప్పారు.

తరువాత రాష్ట్ర వ్యవసాయ కూలీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వి యస్. మూర్తిగారు మాట్లాడుతూ అడవులు, బంజర్లకు బినామీపట్టాలు చెల్లవని, ఈ అన్యాక్రాంతాలను అరికట్టాలని, జమీందారీ అడవులను తాము కొన్నట్లు కాంగ్రెసువారే బినామీ పట్టాలు తీసుకోవడం గర్హనీయమని, పాతతేదీలు వేసి వ్రాసుకున్నంత మాత్రాన ఏమీ చెల్లవని చెప్పారు.

తరువాత కొమ్మారెడ్డి సూర్యనారాయణ, శ్రీ రాయసం గంగయ్య,పొలిమెట్ల జీవరత్నంగారు ఉపన్యసించారు

"ఆంధ్రరాష్ట్ర ఎన్నికల సభా సంఘాన్ని తాత్కాలిక కార్యవర్గంగా ఆమోదించి సంఘనిధులు కార్యవర్గంవద్దనే వుండవలసినదిగా రాష్ట్ర ఎరి టాండన్‌గారిని, వారిచే ఏర్పరచబోవు కార్యవర్గంవారిని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఎస్టేట్లలోని బంజర్లు, అడవుల అన్యాక్రాంతాలను విచారించే నిమిత్తం శ్రీ గద్దే విష్ణుమూర్తి (కన్వీనరు), గొట్టుముక్కల వెంకన్న (యం యల్.ఎ.) యం ఎ. నరసింహాచార్యులుగార్లతో ఒక కమిటీని నియమించారు.

తాలూకాలో చెర్వులు, ముఖ్యంగా జమీందారీ చెర్వులు వెంటనే మరమ్మతుచేయాలని, జల్లేరు పాడవల్లి, తమ్మిలేరు ప్రాజెక్టులు నిర్మించాలని, యీనాం అగ్రహారాలను రద్దుచేసి అంబారంశిస్తు ధాన్యరూపంలో గాక మామూలు శిస్తు తగ్గించి వసూలుచేయాలని ధర్మాజీగూడెం, కామవరపుకోటకు తంతి సౌకర్యం కలుగజేసి ఎలెక్ట్రిసిటీ సప్లయిచేయాలని, బోరంపాలెంకు రోడ్డు వేయాలని, కామవరపుకోటలో వైద్యశాల పెట్టాలని, హరిజనులకు, కూలీలకు నివేశ స్థలములు, ఉచితముగా యివ్వాలని యర్రగుంటపల్లిలోగల గయాళు పేలం వేయక రాజకీయ బాధితులకు, వ్యవసాయకూలీలకు, మాజీ సైనికులకు యిప్పించాలని, ఏలూరు జంగారెడ్డిగూడెంలమధ్య టపా బస్సుద్వారా అందజేయాలని తీర్మానించారు

తాలూకా వ్యవసాయ కూలీ కాంగ్రెసుకు ప్రెసిడెంటుగా శ్రీ గద్దే విష్ణుమూర్తిగారిని, కార్యదర్శులుగా పి. జీవరత్నం, టి. దేవసహాయంగార్లను, ఏడుగురు సభ్యులను ఎన్నుకున్నారు.

ఉద్యోగులు

మద్రాసు అక్టోబర్ 17—

బళ్ళారి జిల్లా మద్య నిషేధ శాఖాధికారి మిస్టర్ జె సి రోజ్‌కు అక్టోబర్ 10 వ తేదీ నుంచి నాలుగు నెలల సెలవు మంజూరు చెయ్యబడింది శ్రీ పి రాజగోపాలాచారి గారు ఆయన స్థానే పని చేస్తారు.

శ్రీ టి ఎన్ కృష్ణమూర్తిగారు శ్రీకాకుళం జిల్లా మద్య నిషేధ శాఖాధికారిగా నియమించబడినారు.

చక్కెర కంట్రోల్ ఉత్తరువు

మద్రాసు అక్టోబర్ 17—

1950, చక్కెర, బెల్లం కంట్రోలు ఉత్తరువును ప్రభుత్వం ఈ వారం గెజెట్‌లో తిరిగి ప్రకటించింది వెంటనే ఆ ఉత్తరువులోకి రాగల ఈ ఉత్తరువు ఇండియా అంతటికి వర్తిస్తుంది.

శ్రీ జయప్రకాశ్‌కు విరాళం

గుంటూరుజిల్లాలో 15,000 రూపాయలు

గుంటూరు అక్టోబర్ 16—

గుంటూరుజిల్లా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ కె వెంకటేశ్వరరావుగారు యిలా తెలియజేస్తున్నారు:-

"గుంటూరుజిల్లాలో శ్రీ జయప్రకాశ్‌నారాయణ్‌కు 20,000 రూపాయలు విరాళం వసూలు చెయ్యాలని నిర్ణయించి ప్రజానీకానికి విజ్ఞప్తి చేసింది జిల్లాకమిటీ.

"జిల్లా కమిటీ విజ్ఞప్తి వృధాకాకుండా ఇప్పటికి 15,000 రూపాయలకు పైగా విరాళాలు వసూలుఅయినందుకు విరాళాలిచ్చినవారికి, వసూలు చేసినవారికి జిల్లా కమిటీ తరపున నా కృతజ్ఞత తెలియపరుస్తున్నాను. అయితే విరాళ మివ్వడంతో మీ బాధ్యత నెరవేరిందని భావించక నిరివిగా పార్టీలోచేరి, చేర్పించి, తద్వారా సోషలిస్టు ఉద్యమాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా ప్రజల్ని ముఖ్యంగా ప్రజాసేవకులను విజ్ఞానవేత్తలను కోరుతున్నాను."

విశాఖ జిల్లాలో 8,882 రూపాయలు

విశాఖపట్టణం అక్టోబర్ 15—

అఖిలభారత సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విశాఖజిల్లాలో సెప్టెంబర్ 26వ తేదీనుంచి 29 వ తేదీవరకు మొత్తం 360 మైళ్ళ పర్యటన చేశారు. 20 సభలలోను (మొత్తం సుమారు లక్ష ప్రజలు) ఆయన ఉపన్యసించారు. ఆయనకు మొత్తం 8,882 రూపాయల 12 అణాల అరుపైసలు నిధి సమర్పించ బడినది.

అల్లగడ్డలో సభ

అల్లగడ్డ, అక్టోబర్ 15—

అఖిలభారత సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తన సతీమణి శ్రీమతి ప్రభావతీ దేవితోను, ఆంధ్రరాష్ట్ర సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారితోను కలిసి రాత్రి 9 గంటలకు అల్లగడ్డకు వచ్చారు. ఈ సందర్భంలో సంత మార్కెటులో ఏర్పాటు చెయ్యబడిన బహిరంగ సభకు హాజరైన వేలాది ప్రజల నుద్దేశించి శ్రీ జయప్రకాశ్ పార్టీ ప్రధానసూత్రాలను, కార్యక్రమాలను గురించి ఉపన్యసించారు. శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు జయప్రకాశ్ ఇంగ్లీషు ఉపన్యాసాన్ని తర్జుమాచేశారు స్థానిక సోషలిస్టు నాయకుడు శ్రీ రామకృష్ణగారు సభకు అధ్యక్షత వహించారు. తరువాత పార్టీనిధికి 1116 రూపాయలు సమర్పించారు. సుమారు 20 గ్రామాలనుంచి ప్రజలు శ్రీ జయప్రకాశ్ సందేశం వినడానికి వచ్చారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అక్కడనుంచి రాత్రి 10 గంటలకు కోయిలకుంట్లకు వెళ్లారు.

ఆంధ్ర ఆస్థానకవికి సన్మాన సన్నాహం

రాజమండ్రి, అక్టోబర్ 16—

ఆంధ్ర ఆస్థానకవి శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రిగారికి అఖండ సన్మానం ఏర్పాటు చెయ్యడానికి సెప్టెంబరు 26 వ తేదీని రాజమహేంద్రవరంలో శ్రీ సోమిన కామేశ్వర రావు పంతులుగారి అధ్యక్షతను జరిగిన సభలో నిర్ణయించడమైనది. ఆసభలో ఆహ్వాన సంఘముకూడ ఏర్పాటు చేయబడి తాత్కాలిక కార్యవర్గం ఎన్నుకోబడింది

మూడుజిల్లాల చేనేత కాంగ్రెసు సంఘాలరద్దు

అడ్‌హాక్ కమిటీలను నియమిస్తూ రాష్ట్ర సంఘాధ్యక్షుని ప్రకటన

(మన విలేకరి)

విజయవాడ, అక్టోబర్ 12—

చెన్నరాష్ట్ర చేనేత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కొలన జనవరాజుగారు క్రింది ప్రకటనచేస్తున్నారు:

"చేనేత కాంగ్రెస్ నూతన నియమావళి ననుసరించి అధీనసంఘాల ఎన్నికలను జరిపించడానికి వీలుగా జిల్లా చేనేతకాంగ్రెస్ సంఘాలనురద్దు చేసి వీటిస్థానే జిల్లాఅడ్‌హాక్ కమిటీలను స్థాపించవలసిందిగా చేనేత కాంగ్రెసు కార్యవర్గం నాకిచ్చిన అధికారాన్ని పురస్కరించుకొని శ్రీకాకుళం,పశ్చిమగోదావరి, నెల్లూరు. కడపజిల్లాచేనేత కాంగ్రెస్‌సంఘాలను రద్దుపరుస్తూ, దిగువ అడ్‌హాక్‌కమిటీలను నియమిస్తున్నాను. జిల్లా సంఘాలు, వాటిరాబాకు రికార్డులను, ఆస్తి, అప్పులను అడ్‌హాక్ కమిటీలకు అప్పగింత పెట్టవలసిందిగా ఇందుమూలంగా ఉత్తరువు చేస్తున్నాను.

"శ్రీకాకుళం జిల్లాకు అడ్‌హాక్ కమిటీ:— శ్రీయుతులు బొత్సు గణపతి (అధ్యక్షుడు); మెర్రి చంద్రశేఖరరావు (కార్యదర్శి); సభ్యులు ఆకాశం గవరయ్య, యర్రా పాపయ్య, దేశెట్టి రామమూర్తి కొర్ల హరికృష్ణదొర, ఉల్ల వీరయ్య—నలుగురు సభ్యులను ఈ కమిటీ కో-ఆప్టు చేసికోవచ్చును.

"పశ్చిమ గోదావరిజిల్లాకు అడ్‌హాక్ కమిటీ: శ్రీయుతులు కొర్ని కోటివీరయ్య (అధ్యక్షుడు) సమతం వీరకోటయ్య (కార్యదర్శి); సభ్యులు నార్ని రాజవీరయ్య, జల్లాని నారాయణ, మేర వీరభద్రుడు. తాడిశెట్టి వీరన్న, కుంట్ల రామకృష్ణయ్య. ఈ కమిటీకి మరి నలుగురు సభ్యులను కో-ఆప్టు చేసుకోవచ్చును.

"నెల్లూరుజిల్లాకు అడ్‌హాక్‌కమిటీ:-శ్రీయుతులు టి. రామకృష్ణ (అధ్యక్షుడు), యన్. గోపాలకృష్ణయ్య (కార్యదర్శి) సభ్యులు-పేరిశెట్టి ఆదిశేషు, భోగా చెంచురామయ్య, యం. సుందరరామచెట్టి, రామనాథం కోటయ్య, కొత్త రాఘవులు, కర్ని రామశేషయ్య, ఈ కమిటీకి మరి ఇద్దరిని కో-ఆప్టు చేసికోవచ్చును.

"కడపజిల్లాకు- అడ్‌హాక్ కమిటీ:- శ్రీయుతులు, డి. కె వర్మ (అధ్యక్షుడు) జింకా వెంకట సుబ్బయ్య (కార్యదర్శి) సభ్యులు: జానపాటి నడిపి సుబ్బయ్య. కె రాయయ్య. చిన్న రామిశెట్టి, చందన వెంకటప్ప, బి గంగ్రాయుడు. మేరువ గాంధి వెంకటయ్య, అన్నారు సుబ్బారాయుడు, నదిదెం సుబ్బారాయుడు, మోదెం వెంకటస్వామి.

బీహార్ రాష్ట్రంలో వియోజక వర్గాల విభజన విషయమై గత సోమవారం ముజఫర్‌పూర్‌లో సమావేశమైన పార్లమెంటరీ అడ్వైజరీ కమిటీ తుది నివేదికను సిద్ధపరచింది.

తాత్కాలిక కార్యనిర్వాహక సంఘ సమావేశకర్తగను, కోశాధిపతిగను శ్రీ సాలకోడేటి సూర్యప్రకాశ రావుగారిని. శ్రీ దంటు కృష్ణమూర్తిగారిని సంయుక్త సమావేశ కర్తగాను ఎన్నుకున్నారు.

1950 నవంబరు ఆఖరువారంలో సన్మాన మహోత్సవం రాజమహేంద్రవర పట్టణంలో జరుగుతుందని. ఉత్తరములను, మనీయార్డరులను, చెక్కులను "శ్రీ సాలకోడేటి సూర్యప్రకాశరావు, బి ఏ. సమావేశ కర్త. శ్రీ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి సన్మాన సంఘం, రాజమహేంద్రవరం" అని చిరునామాకు పంపి ఈ కృషిని జయప్రదం చేయాలని ఆంధ్రమహాజనులకు సమావేశ కర్తలు విజ్ఞప్తి చేస్తున్నారు.



అపూర్వమైన గ్యారంటీ కానుకలు !! ప్రతీ ఆల్ కరెక్ట్ ఆన్సర్‌కు రు. 1000 గ్యారంటీ ప్రయిజు !!
పోటీ నెం. 11. గెలవండి! రు 20,000. గెలవండి!!
గవర్నమెంటు రిజిష్టర్డ్ ఫరం నెం. 342
ముగింపు తేదీ 26-10-50 ఫలితములు 3-11-50
అన్నీ గ్యారంటీ బహుమతులు. ప్రయిజులు హెచ్చించబడినవి

70

మా సీలు ఆన్సరుతో పూర్తిగా సరిపోయే ప్రతి కరెక్టుఎంట్రీకి రు. 1000 మొదటి రెండువరుసలు కరెక్టు ఎంట్రీకి రు 100. మొదటి వరుస కరెక్టు ఎంట్రీకి రు 25. మొదటి వరుసలో మొదటి అంకె కరెక్టు ఎంట్రీకి రు 5 వంతున గ్యారంటీ బహుమతులు యివ్వబడును. పై చతురములో 10 మొదలు 25 వరకు గల అంకెలను నిలువు, అడ్డము ఐ మూలలలో ఎటుకూడినా 70 వచ్చునట్లు పూర్తిచేయాలి. ఒక అంకె ఒకేసారివాడాలి.

ప్రవేశరుసుము:—చతురము ఒక్కటికి ఒక్కరూపాయి. లేక 6 చతురముల పెట్టుకు రు. 5 లు వంతున ఎన్ని చతురములైనా, తెల్లకాగితముమీద వ్రాసి, ప్రవేశరుసుము మనియార్డరు ద్వారాగాని, క్రాస్‌చేయని ఇండియన్ పోస్టల్ ఆర్డరుద్వారాగాని పంపాలి M. O. ద్వారా పంపితే పోస్టు రశీదుగూడా జతపర్చాలి. 26 వ తేదీనగూడా పోటీదార్లు చతురములు పంపవచ్చు పోటీ విషయంలో వుత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు పోటీకి సంబంధించిన అన్ని విషయములలోనూ, మా నిర్ణయమే ఖాయమైనది న్యాయబద్ధమైన దీని, సీలు ఆన్సరు 31-10-50 తేదీ సాయంత్రం 5-30 గంటలకు మా ఆఫీసులో ఓపెన్ చెయ్యబడును. మద్రాసులోని పోటీదార్లు ఆ సమయమున హాజరుకావచ్చును. సొమ్ము పంపని చతురములు అంగీకరించబడవు యితర వివాదనలు, ఫలితముల జాబితా 0-2-0 లు పోస్టు బిళ్ల పంపినవారికి పంపబడగలవు. మనియార్డరు కూపన్‌లోకూడా పోటీదార్లు తమ చిరునామాను తెలుగులోగాని ఇంగ్లీషులోగాని వ్రాయాలి.

10-వ పోటీ కీ సొల్యూషను

66

1	9	24	16
17	20	13	16
22	23	10	11
12	14	19	21

పదవ పోటీలో గెలుపొందినవారు.

1. శ్రీమతి కె హేమలతా దేవి, జ్ఞానపురం, వాల్తేరు 2. గొంటి ప్రకాశం, బొబ్బిలి 3 శ్రీమతి సూర్తెడ్డి జయప్రద, తెనాలి 4 ఎస్. కొట్టపడి రావు హాస్పేట 5. బి మార్కు ఎమ్మిగనూర్ 6. మంచిని నర్సయ్య, బొరెంపాలెం 7. కె సూర్యరాజు, బరంపురం 8 బొంగు సత్యనారాయణ, బొబ్బిలి 9 ముందుండం రామగోపాలం, బొబ్బిలి 10. ఎస్. వి అయ్యర్, కుంభకోణం 11. ఇ పెంచలయ్య, నారాయణ నెల్లూర్ 12. లాలాజీ, దాల్మియానగర్ 13 పద్మసాని కె ఎ తిమ్మన్న, అలంపూర్ 14 ఏ వెంకటేశ్వరరావు, ఎర్రాకిమిడి 15. బనార్సిదాస్, డేరాడూన్ మరి ఆరుగురు. ప్రయిజులు m o ద్వారా 6—11—50న పంపబడుతవి.

KISHORE PUZZLES No. 11 (A.P.) 1/27 R. H. Road, Madras 14.

ఉచితము

ప్రసిద్ధిచెందిన బ్లాక్ ఆయిల్ నెం. 55ు రు



దీంతో వాడడంవల్ల వెరపిన ఖరుడా శాశ్వతంగా వల్లవడతాయి. జుట్టు రాలిపోవడం ఆపడమే కాకుండా అందమైన విదుపాటి ఉంగరాల జుట్టు పెరగడానికి తోడ్పడుతుంది. బట్టతలను నివారించును. మెదడును చల్లదనాన్ని చేకూర్చుతుంది. సువాసన కలది. ఒక సీసా వెల రూ. 1-15-0 లు. పూర్తికోర్సు మూడు సీసాలు రూ. 5-0-0 లు. ఈ నూనెనుగురించి ప్రజలలో ప్రచారం చేసేందుకై మేము ఒక అందమైన ప్యాన్సీ గడియారాన్ని, రెండు అమెరికన్ ప్యూ గోల్డు ఉంగరాలు, ఒక లాకెట్ చెయిను, ఒక సీసా కొనేవారికిన్ని, మూడు సీసాలు కొనేవారికి 4 అందమైన ప్యాన్సీ చేతిగడియారాలు, 4 గాజులు 2 వుంగరాలు, పంపబడును. మీకు నచ్చక పోతే సొమ్ము వాపసు చేస్తాము.

NAVJIWAN PHARMACY (APM)
Azadnagar, Amritsar.

వేనే

వేలాది ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తోన్నది వేనే. వైద్యులకు విశ్రాంతినిస్తోన్నది వేనే. వర్తకులకు లాభంతోబాటు నమ్మకమగు వస్తువమ్మే దరన్ను కీర్తినిస్తోన్నది వేనే. పిల్లలకు పుట్టినప్పటి నుండి ఆరోగ్యమభివృద్ధి చేస్తోన్నది వేనే. వ్యాధి నివారణ, నిరోధము, బలవర్ధకము కలిగించేది వేనే. మూలికలతో ఆయుర్వేద వైద్యపద్ధతి ననుసరించి తయారైనదివేనే. అన్ని అంగళ్లలోను 1.4¾ 8 బొమ్మల పేకెంగులో దొరికేది వేనే. అంతే

జె. డబ్ల్యు. డిపోవారి
గ్రైప్‌టానిక్
వర్తకులకు - విక్రయదార్లు:
వి. యన్. నారాయణ సన్స్.
కుం. కాకినాడ.
బ్రాంచీలు— విజయవాడ. అనకాపల్లి. విశాఖపట్నం. విజయనగరం

హోం ప్రింటింగు ప్రెస్సు



పేర్లు. అడ్రసులు ఉత్తరాలు, లేబిల్సు, ప్రోగ్రాములు దీని సహాయంతో అందంగా అచ్చువేసుకొనవచ్చును. ప్రతి యింటో వుండవలెను. శ్రేష్ఠమైనది ఖరీదు 8-0-0; స్పెషల్ రు. 5-0-0 లు ప్యాకింగ్ పోస్టేజి 14 అణా

జ్యుయల్సుగల మేలురకం రిష్టువాచీలు

క్రమమైన టైము జూపునది. గట్టివితనము నమ్మకమైనది. అందమైనది. ప్రతి గడియారం 5 సం. లు గ్యారంటీ. క్రోమియంకేసు రు. 13/- మేలురకం, 4 జ్యూవెల్సు రు. 14/- లేడీస్ సైజు రు. 16/- గోల్డు ప్లేటెడ్ రు. 20/- రెక్టాంగులర్ బ్రైట్ క్రోమ్ 8 జ్యూవెల్సు గండి రు. 28/- మేలురకం 7 జ్యూవెల్సు రు. 28/- రెక్టాంగులర్ రోల్డుగోల్డు (కేసు 10 సం॥ లు గ్యారంటీ. రు. 46/- 15 జ్యూవెల్సు రు. 60/- సెటుపిను రు. 14/- పోస్టేజి ప్రత్యేకం. వుత్తరాలన్నీ ఇంగ్లీషులో వ్రాయండి.



ORIENTAL FANCY STORES. (SCE 20T)
15|1, Joy Mitra Street. Calcutta.—5.

చర్మవ్యాధిబాధితులకు
మీచర్మవ్యాధికి
రింగోజోన్

లోషనుగాని ఆయింటు మెంటుగాని వాడండి. తామర ఏనుగగజ్జి.గజ్జిఇతరచర్మ వ్యాధులకు 15 ఏండ్లనుంచి ప్రసిద్ధి పొందిన చికిత్స.



ప్రతిచోట అమ్మబడును
THE ZONE CHEMICAL CO.,
BOMBAY 4.

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, నిరపాయమైన ఋతుప్రవర్తిని (గవర్నమెంటు రిజిష్టర్డు) సేవించినచో ఒక్క రోజులో తిరిగి యథాప్రకారము మొదలు పెట్టును. రు. 5-0-0 సంతాన నిరోధమునకు నర్సరీ తాత్కాలికము రూ. 3. ఎల్లకాలము రూ. 6-0-0. వి. పి. అణాలు 14.

(ఒరుబీజము) వీర్యశాయనాశు. జారు కాటు ఒరుబీజము, వాతరోగము, వి. హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారింపబడును. మొద్దుబారుట, నొప్పి, వాపు, శీఘ్రమే పోవును. రు. 3. లోనికి మందు రూ. 2.

KAVIRAJ R. N. CHAKRAVARTY (A.M.)
Bhowanipore : : CALCUTTA 25
స్టాకిస్టు:— మెస్సర్సు అప్పా అండ్ వంపెనీ. 286, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ రోడ్డు. మద్రాసు.

కామన్సుసభ కొత్త భవనాలకు ప్రారంభోత్సవం

పదిహేనురోజులపాటు విర్విరామ కార్యక్రమం

లండన్. అక్టోబర్ 18—

కామన్సుసభ నిమిత్తం నిర్మించబడిన నూతన భవనాలకు అక్టోబర్ 26 వ తేదీన జరుగనున్న ప్రారంభోత్సవ సందర్భంలో కామన్‌వెల్తులోని వివిధ శాసన సభల తాలూకు 26 మంది స్పీకర్లు లండన్ వచ్చారు. వీరు పార్లమెంటు కార్యక్రమం 15 రోజులపాటు వుంటుంది. రేపురాత్రి లైబ్రరీలో వీరందరికీ విందు జరుగుతుంది. కామన్సు సభ స్పీకర్ కర్నల్ డగ్లాస్ క్లిఫ్టన్ బ్రౌన్ ఈ సందర్భంలో అధ్యక్షత వహిస్తారు. ప్రధాన మంత్రి మిస్టర్ అట్లీ, ప్రతిపక్ష నాయకుడు మిస్టర్ విన్‌స్టన్ చర్చిల్ అతిథేయులుగా వుంటారు. డొమినియన్ పార్లమెంటుల తరఫున కెనడా శాసనసభ స్పీకర్ మిస్టర్ విలియమ్ రాస్ మాక్డనాల్డ్ మాట్లాడుతారు. తక్కిన స్పీకర్లలో మిస్టర్ వి. జి. కామెరాన్ (ఆస్ట్రేలియా) శ్రీ జి. వి. మవ్లంకర్ (ఇండియా)లు కూడా ప్రసంగిస్తారు

జార్జిరాజు, ఎలిజబెత్ రాణి అక్టోబర్ 25 వ తేదీన ఈ ప్రతినిధులందరికీ స్వాగతమిస్తారు. ఆ మరునటిరోజునే నూతన భవనాలకు ప్రారంభోత్సవం జరుగుతుంది.

కామన్సుసభా భవనంనుంచి వెస్ట్‌మినిస్టర్‌హాల్ వరకు జరిగే ఊరేగింపులో, విదేశాల స్పీకర్లు కూడా పాల్గొంటారు. ఇటువంటి సంఘటన పార్లమెంటరీ చరిత్రలో అపూర్వం. అక్టోబర్ 27 వ తేదీన వీరోకటా విందు జరుగుతుంది

కొరియా సముద్ధరణ సంఘంలో చేరడానికి సోవియెట్ తిరస్కృతి

లేక్‌సక్సెస్. అక్టోబర్ 17—

కొరియా సముద్ధరణకు అవసరమైన సహాయాన్ని నిర్ణయించేనిమిత్తం మిత్రరాజ్యసమితి తాత్కాలికంగా నియమించనున్న ఏడు రాజ్యాల ఉపసంఘంలో చేరడానికి సోవియెట్ యూనియన్ నేడు తిరస్కరించింది.

ఈ సంఘంలో ఆస్ట్రేలియా. చిలీ. పాకిస్తాన్ చేరిక విషయమై ఇదివరకే నిర్ణయించబడినందున బెల్జియం, ఇండియా, అమెరికా రష్యాలను సభ్యత్వానికై తాను పేర్కొన్నానని చిలీ ప్రతినిధి సినార్ హెర్మన్ శాంటాక్రుజ్ అన్నారు.

ఉపసంఘంలో ఉత్తర, దక్షిణ కొరియాల ప్రతినిధులు వుండాలన్న తన ప్రతిపాదనను ఆర్థిక సాంఘిక సమస్యల సంఘం తిరస్కరించినందున తాను ఈ ఉపసంఘంలో చేరజాలనని సోవియెట్ ప్రతినిధి మిస్టర్ ఏ. ఆరుట్యునియన్ అన్నారు.

"ప్రజల అభిప్రాయాలేవో తెలుసుకొనకుండా ప్రజలు పాల్గొనకుండా, వారికి కావలసిన సహాయమేమో, వారి అవసరాలేవో గుర్తించడం ఎలా సాధ్యపడగలదో నేను ఊహించలేకుండా వున్నా" నని ఆయన అన్నారు.

సోవియెట్ యూనియన్ తిరస్కరించిన ఏడవ స్థానంలో డెన్మార్కు ఎన్నుకొనబడింది.

కొరియా సముద్ధరణ కార్యక్రమాన్ని ఒక ఏజంట్ జనరల్ ఆధ్వర్యంలో కొనసాగించడానికి ప్రత్యేకంగా ఒక ఉపసంఘాన్ని నియమించవలెనని అమెరికన్ ప్రతినిధి మిస్టర్ ఇసడోర్ లూబిన్ ప్రతిపాదించాడు.

ఈ ప్రతిపాదన 18 రాజ్యాల ఆర్థిక సాంఘిక సమస్యల సంఘ సమావేశంలో జరిగింది.

ఈ సంఘం ఏజంట్ జనరల్‌కు కొరియా ఆర్థిక సమస్యలపై సలహాలు ఈయడంకోసం ఒక అయిదు రాజ్యాల ఉపసంఘాన్ని ఏర్పాటుచేయనున్నది.

కొరియాకు సహాయం చెయ్యడం విషయమై ఆస్ట్రేలియా ఒక దీర్ఘ కాలిక ప్రణాళికను ప్రతిపాదించింది.

అమెరికా, ఆస్ట్రేలియాలు ప్రతిపాదించిన రెండు తీర్మానాలను ఆర్థిక సాంఘిక సమస్యల సంఘం వచ్చే శుక్రవారంనాడు చర్చించవచ్చు.

రెండు తీర్మానాలను పరిశీలించడానికి ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చెయ్యనగునని ఇండియా ప్రతినిధి ఆర్. కె. శాస్త్రివా ప్రతిపాదించాడు.

కొరియాకు అత్యవసరంగా అందజేయవలసిన సహాయాన్ని గురించి ప్రణాళికల ముసాయిదాలను సిద్ధం చెయ్యడానికి ఏడు రాజ్యాల ఉపసంఘం రేపు బుధవారంనాడు సమావేశమౌతుంది.

కొరియా సమైక్య పునర్నిర్మాణాలకు కృషి చేసే ఏడురాజ్యాల ఉపసంఘంతో సంప్రతించిన మీదటనే మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ సముద్ధరణ కార్యనిర్వాహక ఉపసంఘానికి ఏజెంట్ జనరల్‌ను నియమించాలని అమెరికా ప్రతిపాదించిన తీర్మానం సూచిస్తున్నది.

కొరియా పునర్నిర్మాణానికి అవసరమైన సహాయాన్ని నిర్ణయించడం సరఫరాలను ద్రవ్య సహాయాన్ని అందుకొని, దానిని పంపిణీ చెయ్యడం, తమ ఆర్థికవ్యవస్థను చక్కబరచుకొనడంలో కొరియన్‌లకు సలహాలివ్వడం— ఇవి ఈ ఉపసంఘం పనులు.

ఆసియా దేశాలకు సహాయం

—ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

లీతి. వాటికి దోహదంగా మిత్రరాజ్యసమితిలో అడుగడుక్కూ అవలంబించబడుతున్న అవరోధక వర్తనల వీటన్నింటివల్ల చిత్తశుద్ధితో ప్రపంచ శాంతిని కాంక్షిస్తున్న దేశాలకు ఎంతో ఆందోళన కలిగింది.

అయితే కొరియాలోని దురాక్రమణపట్ల స్వతంత్ర ప్రపంచం అవలంబించిన వైఖరిని. ఈ దురాక్రమణను ఎదుర్కొనడానికి అవి చూపించిన సహకారం. చేసిన సహాయం. ఈ దేశాలకు కొత్త విశ్వాసాన్ని కలిగించినవి. కాని కొరియాలో జరిగిన సంఘటనలను బట్టి ఈ ప్రపంచంలో దురాక్రమణ వాంఛ ఇంకా నశించిపోలేదని స్పష్టమవుతున్నది. పరిస్థితి ఇలా వున్నంతకాలం మనకు ప్రమాదం దాపులోనే ఉన్నదని చెప్పడానికి ఏమీ సందేహం అక్కరలేదు.

నేడు మన ప్రపంచంలో నాగరికమైన స్వేచ్ఛా జీవనానికి ఆలవాలమైన మన ప్రజాస్వామిక ఆశయాలపై విజం చెప్పాలంటే మానవత్వాన్ని గౌరవించే ప్రతి ఆశయంపై అతి తీవ్రమైన దాడి జరిగింది. ఈ దుష్ట ఆశయాలను సమర్థించేవారు సాయుధ బలప్రయోగంతోసహా యావత్తు పద్ధతులను అనుసరించడానికి సర్వసన్నద్ధులుగా వున్నారు.

సోవియెట్ యూనియన్, దాని వలసలుగా పరిణమించిన అనుయాయిరాజ్యాలు నేడు బ్రహ్మాండమైన సేనలను పెంచిపోషిస్తున్నవి. అటు ఆసియాలోను, ఇటు యూరోపుఖండంలోనుకూడా ఇవి ప్రపంచ శాంతికి పెద్దముప్పుగా పరిణమించినవి.

బ్రహ్మాండమైన సేనలను ఈ విధంగా పోషించడానికి అవి కృతనిశ్చయులై ఉన్నంతకాలం వాటిని చూపించి. ఇతర దేశాలను బెదిరించడానికి ప్రయత్నిస్తున్నంతకాలం, తాము స్వతంత్రులుగా ఉండదలచుకుంటే స్వతంత్రులైన ప్రపంచ ప్రజలు అనుసరించదగిన మార్గం ఒక్కటే ఉన్నది.

బల ప్రయోగాన్ని ప్రతి బల ప్రయోగంద్వారా ఎదుర్కొనడానికి సంసిద్ధులు కావడమే ఆమార్గం.

ఇది కేవలం ఒక్క అమెరికాకు మాత్రమే సంబంధించిన కృషికాదు సమస్యకాదు. స్వతంత్ర జాతులన్నీ సమైక్యంగా కొనసాగించవలసిన కృషి ఇది. పరిష్కరించవలసిన సమస్య ఇది.

సేనల సమీకరణ ప్రణాళిక

మిత్రరాజ్యసమితిలో అమెరికా విదేశాంగ మంత్రి మిస్టర్ అచిసన్ ప్రపంచశాంతి స్థాపనకు సమష్టి కార్యాచరణ ప్రణాళిక నొకదానిని ప్రతిపాదించాడు. ప్రపంచంలో ఏమూలనైనా, ఇకముందు దురాక్రమణ జరిగితే దానిని వెంటనే సమర్థంగా ఎదుర్కొనడానికి జనరల్ అసెంబ్లికి ఈ ప్రణాళికవల్ల అవకాశం లభిస్తున్నది.

అమెరికాలోను, ఇతర దేశాల సహకారంతో ఇతర ప్రాంతాలనుదురాక్రమణకు పూనుకుంటే కలుగగల ప్రయోజనం ఏమీ ఉండబోదనే గుణపాఠాన్ని దురాక్రమణ దారులకు నేర్పడానికి చాలినట్టుగా పటిష్ఠమైన సాయుధ సేనలను సమకూర్చుతున్నాము. నేటికి మనం ఎదుర్కొనవలసి వస్తున్న ప్రమాదాలనుంచి ఆత్మరక్షణ చేసుకోవాలంటే ఇప్పటికంటె ఇతోధిక శక్తివంతములైన ఆయుధాలు. ఇప్పటికంటె హెచ్చు పరిమాణంలో మనం సమకూర్చుకోవలసి వున్నది.

సైనిక ప్రయోజనాల కోసం మన ఉత్పత్తిని మనం హెచ్చు చేయడానికి గట్టి ప్రయత్నం చెయ్యాలి. నౌకా, వైమానిక, పదాతి దళాలకు చెందిన మన సాయుధసేనల సామర్థ్యాన్ని శతసహస్రాధికం చెయ్యాలి. సైనిక ప్రయోజనాల కోసం హెచ్చుగాను, పౌర వినియోగానికి తక్కువగాను మనం శక్తి సామర్థ్యాలను విశేషంగా వినియోగించాలి.

ఇదంతా జరగడం చాలాకష్టం. ఇందు కోసం ఎంతో త్యాగం కావాలి. అయితే మనం ఎట్టి ప్రమాదాలను ఎదుర్కొంటున్నామో మనకు తెలుసు. వాటిని ఎదుర్కొనడానికి మనం సర్వ సన్నద్ధులంగా ఉన్నాము. దానిని గురించి దురాక్రమణదారులు ఎవ్వరు అపోహపడరాదని కోరుతున్నాను మన స్వాతంత్ర్యానికి ఈ దేశంలో అమూల్యమైనవి. అదే స్వతంత్ర జీవన విధానం మనకు ఎంతో అమూల్యమైనవి. వాటిని కాపాడుకోవడం కోసం మన సర్వస్వాన్ని ఒడ్డిపోరాడడానికి మనం సర్వసన్నద్ధంగా ఉన్నాము. మన రక్షణను త్వరితగతిని నిర్మించుకోవడంకోసం, రక్షణ ఏర్పాట్లను పటిష్ఠం చేయడంకోసం మనం యథాశక్తి కృషి చేస్తున్నాం. కొరియాలో చేకూరిన విజయంవల్ల మన కృషిని దీక్షను సడలించ బోయేదిలేదు.

మనం ముందుకు పురోగమిస్తున్న కొలదీ, మనం కావాలని మన ఆయుధ బలసంపదను హెచ్చు చేసుకోవడం లేదన్న సంగతిని మనం విస్మరించరాదు. సోవియెట్ విధానాలవల్ల, ఇది తప్ప మనకు వేరొక గత్యంతరం లేనందువల్లనే మనం మన బలసంపదలను బాటికి శత సహస్రగుణాధికంగా హెచ్చు చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాం.

రష్యా ఏం చెయ్యగలదు?

సోవియెట్ యూనియన్ తలచుకుంటే ఈ పరిస్థితిని క్షణంలో మార్పు చేయగలదు. అది చేయవలసిన పనల్లా ఒకటే.

ప్రపంచశాంతికి తాను మనస్ఫూర్తిగా కృషి చేస్తున్నాననీ, తన చిత్తశుద్ధిని నిరూపించగలిగాన్ని నిదర్శనాలను చూపడం మాత్రమే సోవియెట్ యూనియన్ ప్రపంచశాంతినే మనస్ఫూర్తిగా వాంఛిస్తున్నట్టయితే కేవలం కుట్రప్రియాలు పెట్టడం అసత్య ప్రచారం చేయడంద్వారా కాక మిత్రరాజ్యసమితి ప్రణాళికలో పేర్కొనబడిన ఆశయాలకు అనుగుణంగా జీవించడంద్వారా రుజువు చేసుకోవాలి.

రష్యా నిజంగా ప్రపంచ శాంతినే కాంక్షిస్తున్నట్టయితే అది సంగతిని నిదర్శనపూర్వకంగా రుజువు చేసుకోగలదు. అంతేకాదు, వెంటనే ఆయుధ వివర్జన చేయవలసిందని ఉత్తర కొరియనులకు సలహా ఇవ్వడం ద్వారా జూన్ 25 వ తేదీ తరువాత ఏ రోజునైనా మిత్రరాజ్య సమితిలోని ఇతర రాజ్యాలలో కలిసి, తన శాంతి కాముకత్వాన్ని ఋజువు చేసుకోవచ్చు.

సోవియెట్ యూనియనే కనుక నిజంగా ప్రపంచ శాంతినే కాంక్షిస్తూ ఉంటే "ఉక్కు తెర"ను చించివేసి ఒకరి సమాచారం, ఒకరి ఆశయాలు మరొకరు స్వేచ్ఛగా తెలుసుకోవడానికి అవకాశం కలిగించి, తన చిత్తశుద్ధిని నిరూపించుకొనవచ్చు.

సోవియెట్ యూనియనే కనుక నిజంగా ప్రపంచ శాంతిని కాంక్షిస్తున్నట్టయితే యాటంబాంబుల ఉపయోగాన్ని నిషేధించి, ఆయుధ సంపదను, సాయుధ సేనల సంఖ్యను చాలవరకు తగ్గించివేయడానికి వీలుకల, ఆదరణ సాధ్యమైన సమష్టి రక్షణ ప్రణాళికను రూపొందించడానికి మిత్రరాజ్యసమితిలో జరుగుతున్న కృషితో మనస్ఫూర్తిగా సహకరించి తన చిత్తశుద్ధిని నిరూపించుకొనవచ్చు.

కాని సోవియెట్ రష్యా ఈ పనులన్నింటిని చేసేవరకు, తన శాంతి కాముకత్వాన్ని గట్టిగా రుజువు చేసుకునేవరకు, స్వతంత్ర రాజ్యాల సమష్టి రక్షణకు సంయుక్త కృషిని అతి కట్టుదిట్టంగా దిలచిన ప్రవృద్ధమానంగా కొనసాగించడానికి మేము కృతనిశ్చయులమయ్యే ఉన్నాము.

ఇప్పట్లో ఈ మార్గాన్ని అనుసరించడానికే మేము నిర్ణయించుకున్నాము ఇది మా దృఢ విశ్వాసం. ఇంత కఠోర నిర్ణయాన్ని మేము సంతోషపూర్వకంగా కావాలని చేసుకోలేదు. మాది సైనిక రాజ్యం కాదు సకల ప్రపంచాన్ని జయించాలని కాని సైనికంగా గొప్పవారమని గొప్పలు చెప్పకోవాలనే ఇచ్ఛకాని మాకేమీ లేదు.

జనరల్ మెకార్థర్, నేనూ వేకదీవిలో కలుసుకొని, దూరప్రాచ్యంలో శాంతి సంరక్షణకు సంబంధించిన యావత్తు సమస్యను గురించి చర్చించినప్పుడు, ఇది కేవలం సైనిక సమస్య మాత్రమేకాదని, ఇది దానికి మించినదని గుర్తించాము.

కమ్యూనిస్టు విప్లవ భ్రాంతి

నేడు దూరప్రాచ్యంలోని ప్రజలు, ప్రపంచంలోని ఇతరదేశాల ప్రజలతోబాటు కమ్యూనిస్టు విప్లవమనే భ్రాంతిలోపడి కొట్టు మిట్టాడుతున్నారు తాను మానవాళి ప్రగతికి 'ప్రపంచాభ్యుదయానికి పాటుపడుతున్నానని సోవియెట్ కమ్యూనిజం ఈ ప్రజలలో అసత్య ప్రచారం చేస్తున్నది. నిజం చెప్పాలంటే ఒక కొత్తరకమైన సామ్రాజ్యతత్వ విధానానికి వారిని బానిసలు చేస్తున్నది.

ఈ క్లిష్టసమయంలో, దూరప్రాచ్య ప్రజల మన స్వత్వాన్ని మేము అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాము. మిమ్ములను అపార్థం చేసుకోవలదనివారికి విజ్ఞప్తి చేస్తున్నాము. అతి క్లిష్టమైన దూరప్రాచ్యదేశాల ప్రజల సమస్యలన్నింటికి రక్షణ సమాధానాలుగా మేము ఏవో కొన్ని పూర్వ నిర్ణీతములైన ప్రణాళికలను హడావుడిగా వారి నెత్తిన రుద్దబోవడంలేదు. ప్రతి సమస్య. ఆయా పరిస్థితులనుబట్టి ఒక్కొక్క విధంగా ఉద్భవిస్తూ ఉంటుంది. దానికి సంబంధించిన నైతిక, సాంస్కృతిక విలువలు వేర్వేరుగా ఉంటూ ఉంటాయి.

దూరప్రాచ్య ప్రజలకూ, మాకూ సమానమైన లక్ష్యాలు, ఆశయాలూ కలవని మేము విశ్వసిస్తున్నాము. వారి ప్రాచీన నాగరికతలనుంచి ఇప్పటికీ మేము నేర్చుకోవలసినది ఎంతో ఉందని మా నమ్మకం, అలాగే ఆధునిక కాలంలో మేము సాధించిన పెక్కు విశేషాలు నైతం వారికి ఉపకరించగలవని మేము నమ్ముతున్నాము.

ఆసియా ప్రజలు తమ స్వాతంత్ర్యానికి, స్వేచ్ఛకూ విశేషమైన విలువ ఇస్తారని మాకు తెలుసు వారి ఆశయాలపట్ల మాకు సంపూర్ణమైన సానుభూతి కలదు. వారి స్వేచ్ఛ సాధనకు, దాని పరిరక్షణకు మేము తప్పక తోడ్పడగలము.

ఆసియా ప్రజలకు ఉత్పత్తి ప్రధాన సమస్య అయిన సంగతి మాకు తెలుసు.

మా అనుభవాన్ని పురస్కరించుకొని మేము కనిపెట్టి కొత్త విధానాలను వారికి నేర్పి మేము విశేషంగా తోడ్పడగలము

మేము ఏమైనా సహాయంచేయగలిగితే. దానిని కోరినవారికి తప్పక చేయగలము.

దురాక్రమణనుంచి రక్షించడానికి సంబంధించిన గురుతర బాధ్యతలను జౌదలదాల్చినా, మాన దాని సైగతిక దోహద మీయగల ఇతర కార్య కలాపాలకు కూడా మేము తోడ్పడగలము. లేక పోతే ఈ రక్షణ కృషివల్ల కలుగగల ఫలితం స్వల్పంకాక తప్పదు."

లేక దీవి సంప్రతింపుల ఫలితంగా ప్రపంచ శాంతిరక్షణకు మేము తలపెట్టిన దీర్ఘ కాలిక ప్రణాళికా వత్సరితాలపట్ల అదంచం విశ్వాసంతో తిరిగి వచ్చానని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నారు.

మిత్రరాజ్యసమితి సేనలకు తొలి సర్వసేనాని సమకూర్చగల భాగ్యం అమెరికాకులభించినందుకు అమెరికా గర్వ పడుతున్నది. జనరల్ మెకార్థర్ వంటి దక్షుడైన సైనికశ్రేష్ఠుడు ఈ పదవికి నియమించబడడం నిజంగా ప్రపంచానికి గొప్ప అదృష్టం.

కొరియా పోరాటం ఫలితంగా మిత్రరాజ్య సమితికి నూతన జవసత్వాలు చేకూరినవి ప్రపంచ శాంతిని కాపాడగల అధికారం మిత్రరాజ్య సమితికి కలదని ఇప్పుడు మనకు తెలిసింది.

మిత్రరాజ్యసమితి ప్రమాణ ఉల్లంఘన. అన్యాయం. నిద్దించే వరకు మాత్రమే అమెరికా సేనలు కొరియాలో ఉండగలవు."

ఫిలిప్పీన్సులో మోరో విప్లవకారులపై ప్రభుత్వబలాల ముట్టడి

మనిలా, అక్టోబర్ 17—

లానో రాష్ట్రంలోని మోరో విప్లవకారులపై ఫిలిప్పీన్సు ప్రభుత్వ బలాలు నేడు పెద్దపెట్టున ముట్టడిని ప్రారంభించినట్లు ప్రభుత్వం రక్షణ శాఖకు నేడు చేరినవార్తలు తెలుపు తున్నవి.

బిజినెస్ వీధి

మద్రాసు. అక్టోబర్ 17—

		అమ్మకం సమ్మ రు. అ. పై.
నవరం దిల్లకధర	....	76- 6-0
పాట్లా బంగారం	....	111.8-0
మూసా బంగారం	....	109- 8-0
వెండి సంతకులాలు	....	182 12-0
వెండి చిల్లర ధర	....	1.14-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ పరకు (కోరమాండల్)		199- 0-0
వేరుశెనగ నూనె బజారు ధర		
3% ఎస్.ఎస్.ఏ. రెడి		403- 0-0
అక్టోబరు 3%	398-0-0	400-0-0
నవంబర్ 3%		378- 0-0
నవంబర్. డిసెంబర్		375- 0-0
డిసెంబర్. జనవరి		372- 0-0

ఆముదం

"వరపాలాపుపేట్టు" (500 పౌ॥)	345-0-0	350- 0-0
తిరువత్తూరు		340-0-0

కొబ్బరినూనె

37½ పౌన్లుగలడబ్బా 1 కి	40- 4-0	40- 8-0

పంచదార

"నెల్లికుప్పం" (2 అంచరు)		89- 7- 1
భాగా		92-2-0
రజహ		93 2-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 18—

		అమ్మకం సమ్మ రు.అ.పై.
పాట్లా బంగారం	....	110.15-0
వెండి 100-తులాల	....	181- 9-0
నవరసు	....	75-12-0

బొంబాయి స్టాక్ ఎక్స్‌చేంజి

బొంబాయి, అక్టోబర్ 18—

	ఓపెనింగ్ ధరలు	క్లోజింగ్.
టాటా డిఫర్డ్	1716- 4-0	—
.. ఆర్డినరీ	32.- 0-0	328- 0-0
త్రైయుంగ్స్	—	941- 4-0
కోహినూర్స్	312- 8-0	31.- 8-0
స్వదేశి	27.- 0-0	276- 8-0
సెంట్రల్	243- 0-0	243- 0-0
ఇండియా యునైటెడ్	11-13-6	11-13-6
.. .. (డిఫర్డ్)	1-11-6	1-13-6
అపోలో	2-15-6	2-15-6
బర్మాష్	506- 4-0	515- 8-0
ఏసిమెంట్స్	170- 4-0	17.- 0-0
సిందియా	14-12-0	14-15-0
ఇండియన్ ఐరన్	30- 9-0	30- 8-0
బెంగాల్ స్టీలు	21- 4-0	21- 4-0
టాటా కెమికల్	13- 0-0	—
బర్మాకార్ప్	—	8- 1-6
ఇండియన్ కాపర్	29-11-6	2-11-6
ఇండియా స్టీమ్ షిప్	7- 8-0	7- 8-0
హిందు మోటార్స్	6- 0-0	6- 0-0
యూకో బ్యాంక్	46- 8-0	46- 0-0
బి. బి. స్పైరల్	1- 9-6	1- 9-6
బి. బి. వి.	8-13-0	—
విక్టోరియా	1-12-0	1-12-0
.. (ప్రెఫరెన్సు)	3-12-0	3-12-0
ఫిన్లే	—	—

ఢిల్లీమార్కెట్ ధరలు

[ఆన్సేరర్ జరియాహలి, గడోడియా మార్కెట్]
ఢిల్లీ, అక్టోబర్ 17—

గుర్మాలు (84¼ పౌనుల) మణుగు 1 కి	రు.	550—
బనంగాలు	..	175—
గోంధి	..	218—
యాలకులు	..	130—140
చక్కెరలు	..	88—118
పసుపు (జులోర్)	..	49— 50
.. (నిజామాబాద్)	..	46— 47
.. (దుగ్గిరాల)	..	48—
కిష్టూర్ కొబ్బరి	..	86— 90
సగ్గుబియ్యం	..	67—
మిర్చి	..	80—120
జీలకర్ర	..	70— 87
ధనియాలు	..	85—105
వాము(కర్నూలు)	..	— 56
సోంపు	..	40— 65
సొంతులు	..	40— 45
మామిడివరుగు	..	30— 70
గసగసాలు	..	75— 77
బాదం	..	95—140
కిస్‌మిస్	..	130—150
జీడిపప్పు	..	147—151

న్యూయార్కు ప్రత్తి (మార్చి)

న్యూయార్కు, అక్టోబర్ 17—

నేటి ఓపెనింగ్	....	37.75
నేటి క్లోజింగ్	....	38.74

1950 అక్టోబర్ 19 గురువారం
వికృతినామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ నవమి
నవమి రా॥ 11-40 గంటలవరకు
శ్రవణ నక్షత్రం తె॥ 4-35 గంటలవరకు
వర్జ్యం: ఉ॥ 9-22 నుంచి 10-54 గంటలవరకు

బెర్నార్డ్ షా ఆరోగ్యం

అయోట్ సెంట్ లారెన్సు, అక్టోబర్ 17—

జార్జి బెర్నార్డ్‌షా కోలుకొంటున్నారు. కుంటి ఎముక విరగగా ఆస్పత్రిలో చికిత్సపొందిన తరవాత నేడే తొలిసారిగా ఆస్పత్రి వెలుపలికి వెళ్లగలిగారు. చక్రాల కుర్చీలో తన యింటి తోటలో తిరిగారు.

ఆయన కోలుకుంటున్నందుకు వైద్యులు చాలా సంతోషిస్తున్నారు. ప్రస్తుతం ఆయన కొద్దిగా చదువుతున్నారు. మామూలుగా పచ్చికూరగాయలను, పండ్లను తింటున్నారు. (గ్లోబ్)



1950-51 జరుగబోవు విషయములు



మీరెక ఒక పోస్టుకార్డుపై ఒక పుష్పం పేరు. పూర్తివిలాసమును వ్రాసిపంపుకు మేము రు. 1-4-0 లకు (పోస్టేజీసహ) మీకు 12 నెలలో జరుగబోవు వ్యాపారములలో లాభనష్టములు, మార్పులు, ప్రమోషనులు, పుట్టుకలు, పెండ్లిండ్లు, సౌఖ్యములు తదితర విషయములు. వానిని ఎదుర్కొనుటకు మార్గములు పోస్టుద్వారా పంపెదము.



పండిత దేవదత్తశాస్త్రి, రాజ్‌జ్యోతిష (ఏ పి యం) కర్తార్‌పూర్ (ఇ పి.)
Pt. Dev Dutta Shastri Raj-Jyotishi (A.P.M.), Kartarpur (E.P.)



స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు, లి సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
స్టాండర్డు ప్రాడక్ట్సు లిమిటెడ్
79. ఎ త్రీ వి. కందుదాసువీధి. మద్రాసు-1

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras.

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS ★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 244
8 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: శనివారం
21-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807486

ఉత్తర కొరియా ప్రభుత్వం మంచూరియాకు కదిలిందా?

టోకియో, అక్టోబర్ 20—

ఉత్తర కొరియన్ ప్రధాని కిమ్-ఇల్-సేన్ తన మంత్రివర్గంతోసహా యాలూనదినిదాటి, మంచూరియాకు వెళ్ళిపోయాడనీ, శీతాకాలంలో గెరిల్లా యుద్ధాన్ని జరపడానికై ఏర్పాట్లు చేసుకొనగలడనీ పూసాన్‌లోని దక్షిణ కొరియన్ రేడియో నిన్నరాత్రి ప్రకటించింది.

ఉత్తర కొరియా రజధాని ప్యాంగ్‌యాంగ్ పతనం

అమెరికన్, దక్షిణ కొరియన్ సైనికులు రెండు దిశలనుంచి నగరంలో ప్రవేశించిన ఫలితం

నూరుమైళ్ల వెనుకగల హూపిచన్‌కు ఉత్తర కొరియన్ ప్రభుత్వం కొనిపోబడినదట

టోకియో, అక్టోబర్ 20—

ఉత్తర కొరియన్ రాజధాని ప్యంగ్ యాంగ్ పతనమైనదని నేడు అమెరికన్‌లు, దక్షిణ కొరియన్‌లు ప్రకటించారు.

అమెరికన్, దక్షిణ కొరియన్ సైనికులు విన్నరాత్రి ప్యంగ్‌యాంగ్ వీధులలో ఉత్తర కొరియన్ సైనికులను నాశనం చేశారు. ఉత్తర కొరియన్‌ల పలాయన మార్గాన్ని విచ్ఛేదించడానికి కొన్ని దక్షిణ కొరియన్ దళాలు ప్యంగ్‌యాంగ్ ఎగువగా ముట్టడులు జరుపుతున్నాయి.

విన్న ప్రథమ అమెరికన్ అశ్విక దళం సైనికులు ప్రవేశించిన ప్యంగ్‌యాంగ్ నగరం నేటి పుదయం 10 గంటలకు "చేతికి చిక్కింది" అని ఒక అమెరికన్ సైనిక ప్రతినిధి అన్నాడు.

నగరాన్ని వశపరుచుకున్నా మని దక్షిణ కొరియన్ సైనిక కార్యాలయం నాయకుడన్నాడు.

తమ అమెరికన్ అశ్విక దళం సైనికులు ప్యంగ్‌యాంగ్‌లోకి విన్న మధ్యాహ్నం దక్షిణ దిశనుంచి ప్రవేశించారు. మూడు గంటల పిమ్మట దక్షిణకొరియన్ సైనికులు నగరంలో ఆగ్నేయ దిశనుంచి ప్రవేశించారు.

మిత్రరాజ్య సైనికులు నగరంలో ప్రవేశించ పూర్వం యుద్ధవిమానాలు ఉత్తరకొరియన్ కమ్యూనిస్టు స్థావరాలమీద అగ్నివర్షం కురిపించాయి.

విమానాలు, టాంకుల సహకారంతో అమెరికన్‌లు ప్యంగ్‌యాంగ్ నగరం దక్షిణ రక్షణ కేంద్రంలో గండికొట్టి, దానిలోనుంచి నగరంలోకి చొరబడ్డారు.

ఉత్తర కొరియన్‌లు ఇంటి కప్పులమీదనుంచి యింకా కాల్పులు జేశారు కాని, అమెరికన్‌లు ప్రచండంగా కాల్పులుజేసి, ఉత్తర కొరియన్‌ల రక్షణ స్థావరాలను నాశనంచేశారు. దక్షిణ నగరంలో ఇళ్ళు దగ్ధపటలమయాయి.

బ్రిటిష్ సైనికులు, 24 వ అమెరికన్ డివిజన్ సైనికులు ప్యంగ్‌యాంగ్ నైరుతి శివార్లపై ముట్టడి జరిపారు.

ప్యంగ్‌యాంగ్‌లో వేలకొలది ఉత్తర కొరియన్‌లు ఆయుధాలను పారవేసి, శరణాగతి అవుతున్నారని ఒక అమెరికన్ అశ్వికదళం సైనికుడన్నాడు.

అమెరికన్ ప్రథమ అశ్వికదళం సైనికులు విన్న 5000 మంది యుద్ధఖైదీలను పట్టుకున్నారు.

బ్రిటిష్ సైనికులు నేటి పుదయం నగరంలో ప్రవేశించారు. నగరంనుంచి ఉత్తర దిశగా పలాయనం జరుపుతున్న ఉత్తర కొరియన్‌లపై అమెరికన్ విమానాలు పెట్రోలు బాంబులను, రాకెట్‌లను కురిపిస్తున్నాయి.

ప్యంగ్‌యాంగ్ పతనంపలితంగా, కొరియాలో ఇంకాల మూడువంతులు మెకార్థర్ సైన్యాల క్రిందుంది. ప్యంగ్‌యాంగ్‌నుంచి ఆగ్నేయదిశగా తూర్పుతీరంవరకు గలప్రాంతం మిత్రరాజ్యాలపై కులవశమైంది.

ఉత్తరకొరియన్ ప్రభుత్వంలోని సివిలియన్ పుద్యోగులందరు, ప్యంగ్‌యాంగ్‌కు నూరుమైళ్ళ ఈశాన్యానగల హూపిచన్‌కు కొనిపోబడ్డారని ఒక దక్షిణకొరియన్ సైనిక కార్యాలయ ప్రతినిధి అన్నాడు.

ఉత్తర కొరియన్ మిలిటరీ అధికారులు, హూపిచన్‌కు ఉత్తరాన 40 మైళ్ల దూరంలోగల మాన్‌చన్‌కు వెళ్ళిపోయారనికూడా దక్షిణకొరియన్ సైనిక కార్యాలయంలో వివరాలున్నాయని వారింకాక్రింది వివరాలు తెల్పారు:

'ప్యంగ్‌యాంగ్‌లోని సోవియట్ అధికారుల కుటుంబాలు రహస్యంగా రైళ్లలోను, బస్సులలోను ఉత్తరదిశగా వెళ్ళిపోయారని అనుకుంటున్నాము'

సోల్ పతనమైన తరువాత సెప్టెంబర్ 30 వ తేదీ ప్రాంతంలో రష్యన్ అధికారుల కుటుంబాలు వెళ్ళిపోయివుంటాయని ఒక అమెరికన్ ప్రతినిధి అన్నాడు.

మాన్‌చన్‌కు ఆగ్నేయ దిశగా 20 మైళ్ళలోగల హూంగ్‌చన్‌ను, ఒక దక్షిణాఫ్రికన్ డివిజన్ చేరుకున్నదని తెలుస్తున్నది.

ఉత్తరకొరియన్ శతఘ్నులు 193 మిత్రరాజ్య విమానాలను పడగొట్టాయని న్యూచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ పదవి

ప్రతిష్టంభన తొలగింపుకు భద్రతాసంఘానికి ఇండియా తీర్మానం

న్యూయార్క్, అక్టోబర్ 19—

మిస్టర్ టిగ్వేలీ స్థానే మిత్రరాజ్య సమితికి సెక్రటరీ—జనరల్‌గా ఎవరిని నియమించాలనే సమస్యపై విన్నటి భద్రతాసంఘ సమావేశంలో శ్రీ బి. ఎన్. రావు చేసినసూచనలు ప్రాతిపదికగా ఇండియా ప్రతినిధివర్గం ఒక తీర్మానాన్ని రూపొందించి నేడు భద్రతాసంఘాధ్యక్షునకు సమర్పించిందని ప్రెస్ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు.

ఈ ఇండియన్ తీర్మానంపై రేపు తిరిగి జనాంతికంగా జరగగల భద్రతా సంఘ సమావేశంలో చర్చ జరుగుతుంది దీని ఆమోదానికి అవసరమైన ఏడు వోట్ల మెజారిటీ రాగలదనే ఆశించబడుతున్నది.

ఇండియా సూచన ప్రకారం, భద్రతా సంఘంలో సభ్యత్వంగల 11 రాజ్యాల ప్రతినిధులు సెక్రటరీ - జనరల్ పదవికి ఒక్కొక్కరు రెండేసి పేర్లను రహస్యపు వోటింగుద్వారా సూచిస్తారు.

అంతట, శాశ్వతసభ్యత్వంగల అయిదు అగ్రరాజ్యాల ప్రతినిధులుచేరి ఆ పేర్లనుంచి అగ్రరాజ్యాల వీటోకు గురికాగలవాటిని తీసివేస్తారు. పిమ్మట, మిగిలిన పేర్లలో దేనికి మెజారిటీవోట్లు రాగలవో నిర్ణయిస్తారు.

విన్నటి భద్రతాసంఘ సమావేశంలో ఇండియా సూచనను సోవియట్ యూనియన్, నేషనలిస్టు చైనా, ఈజిప్టు వెంటనే బలపరిచాయనీ, బ్రిటన్,

(మిగతా 2 వ పేజీలో)

సర్ స్టాఫర్డ్ క్రిప్స్ రాజీనామా

అనారోగ్యంవల్ల కోశాంగశాఖ మంత్రి పదవికి, పార్లమెంటు సభ్యత్వానికి కూడా

ఆయన స్థానంలో హ్యూ గెయిట్‌స్కెల్ నియామకం

బ్రిస్టల్, అక్టోబర్ 20—

బ్రిటిష్ ప్రభుత్వ కోశాంగ మంత్రి పదవికీ, పార్లమెంటు సభ్యత్వానికీ సర్ స్టాఫర్డ్ క్రిప్స్ రాజీనామా ఇచ్చాడు.

తన హృద్రోగమే రాజీనామాలకు కారణమని సర్ స్టాఫర్డ్ క్రిప్స్ నేడు ఇక్కడ పేర్కొన్నాడు.

"గుండె నీరసంవలనే నేను బాధపడుతున్నాను. గత పన్నెండు సంవత్సరాలుగా నేను పడిన శ్రమే దీనికి కారణమనుకుంటాను. ఆరోగ్యం చెడిపోతున్నట్లు ఏడాది క్రితమే నాకు అనుమానం కలిగింది. ఇప్పుడు ఈ బాధతో అది ధృవపడింది" అని ఆయన అన్నాడు.

అనారోగ్యం కారణంగా సర్ స్టాఫర్డ్ క్రిప్స్ తన కోశాంగశాఖా మంత్రిపదవికి దక్షిణ బ్రిస్టల్ నియోజకవర్గం ప్రతినిధిగా పార్లమెంటు సభ్యత్వానికి రాజీనామా ఇచ్చాడనీ, ఆయన స్థానే ప్రస్తుతం ఆర్థికమంత్రిగా వుంటున్న మిస్టర్ హ్యూగెయిట్‌స్కెల్ నియమించబడినాడనీ విన్నరాత్రి ప్రొద్దుపోయిన తర్వాత అధికారపూర్వంగా ప్రకటించబడింది.

ఆర్థిక దుస్థితినుంచి బ్రిటన్ బయట పడడంకోసం ప్రజలకు మితవ్యయ ఎరిగణన విధానాన్ని ఏర్పోధించి, అమలుజరిపిన సర్ స్టాఫర్డ్‌క్రిప్స్ రెండున్నర మాసాలపాటు సెలవుతీసుకొని, స్విట్జర్లెండ్‌లోని ఒక నర్సింగ్‌హోంలో చికిత్స పొంది ఈ వారంలోనే ఇంగ్లండ్‌కు తిరిగివచ్చాడు.

సర్ స్టాఫర్డ్‌క్రిప్స్ వయస్సు 61 సంవత్సరాలు వున్నప్పటికీ, మితిమీరి పనిచేసినందువల్లగా కలిగిన బడలికనుంచి ఆయన ఇంకా తేరుకోలేదనీ ఒక ఏడాదిపాటు సంపూర్ణమైన విశ్రాంతి తీసుకోవాలని సలహా ఇచ్చిన స్విస్ వైద్యులతో తాము ఏకీభవిస్తామనీ బ్రిటిష్ వైద్యులు అన్నారు.

ఏడాది గడిచినపిమ్మట ఆయన తిరిగి ఉద్యోగం చెయ్యవచ్చునని వీరు సూచించారు.

సర్ క్రిప్స్‌దంపతులు త్వరలోనే నౌకా ప్రయాణం చేస్తారని అనుకోబడుతున్నారు.

ఉద్యోగానికి రాజీనామా ఇవ్వవలసినదిగా సర్ క్రిప్స్‌కు నచ్చచెప్పినవారిలో ఆమె ఒకరు.

బ్రిటిష్‌ప్రధాని మిస్టర్ అట్లీకి సర్ స్టాఫర్డ్ క్రిప్స్ తన రాజీనామా లేఖను అందజేస్తూ "నారాజీనామా కారణాలు మీకు బాగా తెలుసు. వాటిని ప్రకటించవచ్చు. ఈ రాజీనామా అనివార్యమైనప్పటికీ బ్రిటిష్ లేబర్‌పార్టీ ప్రభుత్వాన్ని, లేబర్‌పార్టీనికూడా నేను ఎప్పుడూ సమర్థిస్తూనే వుంటాను" అని ఆయన అన్నాడు.

సర్ స్టాఫర్డ్ రాజీనామానుగురించి ప్రధాని అట్లీ విన్నరాత్రి జార్జిరాజుతో చెప్పాడు.

బ్రిటన్ ఆర్థిక దుస్థితిని తొలగించడంకోసం తన ఆరోగ్యాన్ని, కొంతవరకు పేరుప్రతిష్ఠలను త్యాగం చేసిన వ్యక్తిగా బ్రిటన్‌లో లేబర్‌పార్టీ అభిమానులేగాక ఇతరులు కూడా ఆయనను గౌరవిస్తారు.

రాజకీయరంగంలో ప్రవేశించడానికి పూర్వం సర్ స్టాఫర్డ్‌క్రిప్స్ బారిస్టర్‌గా వుంటూ సాలుకు 30,000 సౌనులకు పైన ఆర్జించేవాడు. మంత్రిగా ఆయన ఆర్జన సాలుకు 5,000 సౌనులు మాత్రమే.

ఆదిలో ఆయన కన్సర్వేటివ్‌గావుంటూ ఆతర్వాత సోషలిస్ట్‌గా మారారు.

1930 లో రామ్సే మెక్డొనాల్డ్ ప్రధానిగా లేబర్ ప్రభుత్వంఅధికారంలోవున్న సొలిసిటర్ జనరల్‌గా రాజకీయరంగంలో ప్రవేశించారు.

పదేళ్లకు పిమ్మట సోషలిస్ట్ సిద్ధాంతాలపై లేబర్‌పార్టీ నాయకులతో తీవ్రవిభేదాలు ఏర్పడ్డంతో 1939 లో పార్టీనుంచి తొలగించబడ్డాడు.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం ప్రారంభంకాగానే 1940 నుంచి 1942 వరకు మాస్కోలో బ్రిటన్ తరపున ప్రత్యేక రాయబారిగా వ్యవహరించాడు తదుపరి లార్డ్ ప్రీవీసీల్‌గాను, అటుపైన విమాన నిర్మాణశాఖామంత్రిగాను పనిచేశాడు.

1942 లో ఇండియాకు బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధివర్గం నాయకుడుగా వచ్చాడు. 1946 లో ఢిల్లీకి వచ్చిన బ్రిటిష్ రాయబారవర్గంలో సభ్యుడుగా వుండి ఇండియా-పాకిస్థాన్‌ల స్వాతంత్య్ర సిద్ధికి మార్గం చూపాడు.

సర్ స్టాఫర్డ్ క్రిప్స్ స్థానే కోశాంగమంత్రిగా నియమించబడిన మిస్టర్ హ్యూగెయిట్‌స్కెల్ వయస్సు 44 ఏళ్లు ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయంలో చదువుకొన్న అర్థశాస్త్రవేత్త ఆయన. ఇదివరలో వాణిజ్యశాఖకు పార్లమెంటరీ కార్యదర్శిగా వుండే మిస్టర్ జాన్ ఎడ్వర్డ్సు కోశాంగశాఖకు ఆర్థిక కార్యదర్శిగా నియమించబడ్డాడు.

సర్ స్టాఫర్డ్

ప్యంగ్‌యాంగ్ ఉత్తరాన అమెరికన్‌ల ముట్టడి

ఫెరాచూట్‌లలో దిగారట

టోకియో, అక్టోబర్ 20—

ఒక అమెరికన్ సైనికదళం నేడు ఫెరాచూట్‌లలో ప్యంగ్‌యాంగ్ ఉత్తరాన 25 మైళ్ల దూరంలో దిగింది. జనరల్ మెకార్థర్ ఒక విమానంలో అమెరికన్ సైనికులు ఫెరాచూట్‌లలో దిగడాన్ని స్వయంగా పరిశీలించాడు. తరువాత అతడు టోకియోకు వెళ్లిపోయాడు.

అమెరికా తీర రక్షణకు కొత్త సన్నాహాలు

విధ్వంసక చర్యలు జరుగకుండా కట్టుదిట్టాలు

వాషింగ్టన్, అక్టోబర్ 18—

అమెరికన్ నౌకాశ్రయాలలోను, ప్రాంతీయ సముద్రాలలోను ఎవ్వరూ విధ్వంసక చర్యలకు పూనుకోకుండా రక్షణ ఏర్పాట్లు చేయడానికి ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు ఉత్తరువులు జారీచేశాడు. విధ్వంసక చర్యలవల్ల అమెరికా భద్రతకు భంగం కలుగుతున్నదని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

ఈ కొత్త ఉత్తరువులను అనుసరించి అమెరికన్ నౌకాశ్రయాలలో, ప్రాంత సముద్రాలలో నౌకల రాకపోకలను అదుపుచేసే అధికారం కోస్టుగార్డు దళాలకు లభిస్తున్నది.

ఫార్మోజా సమస్య

జనరల్ మెకార్థర్ అభిప్రాయంలో మార్పులేదా?

టోకియో, అక్టోబర్ 21—

ఆదుమారైనా సూరు, ఆరైనా ఫార్మోజా కమ్యూనిస్టులపాలపడకుండా కాపాడితీరాలనే జనరల్ మెకార్థర్ ఇప్పటికీ దృఢంగా విశ్వసిస్తున్నాడని చెప్పవచ్చు. వేక్ దీవి సంభాషణల సందర్భంలో ప్రెసిడెంట్ ట్రూమన్ ఈయన అభిప్రాయాలను మార్పితుంటాడని వాషింగ్టన్‌నుంచి వచ్చే వార్తలకు మెకార్థర్ ప్రధాన కార్యాలయంలోని వారెవ్వరూ అంత ప్రాధాన్యం ఇవ్వడంలేదు.

కమ్యూనిస్టు ఆసియాకు చుట్టూరా మిత్రరాజ్య సమితి ఏర్పరచనున్న రక్షణ వలయానికి ఫార్మోజాయే ప్రధాన స్థావరమని మెకార్థర్ ఇప్పటికీ గట్టిగా నమ్ముతున్నాడని చెప్పవచ్చు.

మిత్రరాజ్యసమితి సేనలు ఫార్మోజా దీవిని కట్టుదిట్టంగా కావలాకాస్తున్నంతవరకు దానిపై కమ్యూనిస్టులు ఇంతకో దండయాత్ర చేయుటకు సాహసించకపోవచ్చునని కూడా మెకార్థర్ విశ్వసిస్తున్నాడట.

సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌కు గెయిట్‌స్కెల్ జోహార్లు

న్యూయార్క్, అక్టోబర్ 19—

సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌స్థానే కోశాంగమంత్రిపదవిని స్వీకరించవలసివున్న మిస్టర్ హ్యూగెయిట్ నేటిరాత్రి ఇక్కడనుంచి విమానంలో లండన్‌కు బయలుదేరి వెళ్లాడు.

ఆయన రేపు మధ్యాహ్నానికి (శుక్రవారం) లండన్ చేరుకొంటాడు.

మిస్టర్ గెయిట్ స్కెల్ సర్ స్టాఫర్డ్ క్రిప్స్‌కు జోహారు లర్పిస్తూ ఈ విధంగా అన్నాడు:—

"బ్రిటన్ ఆర్థిక పునర్నిర్మాణానికి సర్ స్టాఫర్డ్ క్రిప్సే ముఖ్యంగా బాధ్యుడు. ఆయన కార్యదక్షత, ఉత్సాహం, నిశిత మేధాశక్తి బ్రిటన్ కష్టకాలం నుంచి బయటపడగలగడంలో చాలామటుకు తోడ్పడ్డాయి. ఆయన రాజీనామా బ్రిటిష్ ప్రభుత్వానికి, ప్రజలకు కూడా పెద్దలోటు అని చెప్పక తీరదు."

"సర్ స్టాఫర్డ్ క్రిప్స్ రాజీనామా ఫలితంగా మితవ్యయ పరిశీలనకై విధించబడిన నిర్బంధాలు ఏవైనా సడలించబడగలవా" అని ప్రశ్నించగా ఆయన ఇలా అన్నాడు:

"సర్ స్టాఫర్డ్ క్రిప్స్ రాజీనామా మూలంగా బ్రిటిష్ ప్రభుత్వ విధానం మారబోదు, ఇక పొదుపుకోసం విధించబడిన నిర్బంధాలు గత సంవత్సరంనుంచి క్రమక్రమంగా సడలించబడుతునే వున్నవి. అయితే ప్రెసిడెంట్ ట్రూమన్ మిస్టర్ అట్లీలు నొక్కిచెప్పినవిధంగా మన సాధనసంపత్తిని రక్షణకోసమే వినియోగించవలసి వున్నాము. దీనితో ప్రజల జీవన ప్రమాణం హెచ్చింపు విషయంలో మన ఆశలు కొంతవరకు పరిమితం కాగలవు.

"రక్షణవ్యయం కారణంగా ఇంకా కొత్త నిర్బంధాలు ప్రవేశ పెట్టబడవచ్చునా?" అన్న ప్రశ్నకు "దానికి సమాధానం చెప్పడం కష్టం" అని ఆయన అన్నాడు.

స్టర్లింగ్ విలువను తిరిగి హెచ్చించే యోచన ఏమీ లేదని ఆయన పేర్కొన్నాడు.

ఆయుధ పునర్నిర్మాణ వ్యయ భారాన్ని గురించి మీరు వాషింగ్టన్‌లో అమెరికన్ అధికారులతో సంభాషించారా అని అడుగగా "ఆ సంగతి కూడా ప్రస్తావనకు వచ్చింది" అని ఆయన అన్నాడు.

ఆగ్నేయ ఆసియా రాజ్యాల సహాయానికి కొలంబో సమావేశంలో నిర్ణయించబడిన సలహా సంఘం కార్యక్రమం - అమెరికన్ ప్రభుత్వం ఆ సమావేశానికి అధ్యక్షత వహించినందున - కొందరు మిత్రులకు వివరించడముకోసమే వాషింగ్టన్‌కు వచ్చానని, ఆగ్నేయ ఆసియా ఆర్థికాభివృద్ధికి గల ప్రాధాన్యాన్ని పెక్కుమంది గ్రహించారని కూడా ఆయన అన్నాడు.

మలాన్ ప్రభుత్వ నిరంకుశ విధానాలు

దక్షిణాఫ్రికా క్రైస్తవ మత గురువుల నిశిత విమర్శ

జోహన్స్‌బర్గ్, అక్టోబర్ 19—

తన పౌరులకు విదేశయానానికి పాస్‌పోర్ట్‌లను నిరాకరించడం, వాగ్గమన సభా స్వాతంత్ర్యాలను అరికట్టడం మున్నగు విధానాలను అనుసరిస్తూ దక్షిణాఫ్రికా యూనియన్ ప్రభుత్వం క్రమంగా నిరంకుశ ప్రభుత్వంగా రూపొందుతున్నదని నేడిక్కడ జరిగిన దక్షిణాఫ్రికా మెథడిస్ట్ సమావేశంలో వక్తలు నిశితంగా విమర్శించారు.

నేడు జరిగిన మెథాడిస్టుల వార్షిక సమావేశంలో పౌరస్వాతంత్ర్యాలకు భంగకరంగా ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను విమర్శిస్తూ ఒక తీర్మానం ఆమోదించబడింది కూడా.

దక్షిణాఫ్రికాలోని ఆదివాసజాతుల విషయంలోనేమి, వర్ణజాతుల విషయంలోనేమి వోటింగు హక్కుపై నిర్బంధాలను విధిస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఈ తీర్మానంలో తీవ్రంగా నిరసించబడ్డాయి.

సమస్త జాతులవారికి సమానాదరం లభించాలనీ, యూనియన్‌లోగల విద్యావంతులైన నాన్ యూరోపియన్‌లకందరకు వోటింగు అధికారం వుండాలని ప్రతిపాదించబడింది.

ఈ రోజే 100 వ దినము

ఏ.వి.ఎం. ప్రొడక్షన్సు వారి

జీవితం

విజయవాడ - దుర్గకళామందిరం ★ సికిందరాబాదు - రాజేశ్వర్
రాజమండ్రి - కృష్ణా ★ గుంటూరు - న్యూ టాకీ షేజ్ ★ కాకినాడ - పూర్ణా
భీమవరము - స్వామి జీ ★ విజయనగరం - ప్రభాత్
ఏలూరు - శ్రీగోపాలకృష్ణా ★ తెనాలి - శ్రీ వేంకటేశ్వర్

ఇదితర 40 కేంద్రాలలో నడుస్తూన్నది

AVM ప్రొడక్షన్సు

దీపావళి రోజున మద్రాసు ప్రభాత్‌లో విడుదల

డిస్ట్రిబ్యూటర్లు :- ఆంధ్ర, సీడెడ్ అండ్ నైజాములకు : రాజశ్రీ పిక్చర్సు లిమిటెడ్ బెజవాడ, సికిందరాబాదు అండ్ గుంతకల్లు

ఆయిల్ ఇంజిన్లు

ఇంగ్లాండులో రీకండిషన్ చేయబడి మా వల్ల దిగుమతి చేయబడినవి.
తయారుగా యుండునవి :-
లిష్టర్సు :- 3½. హా. వ. మరియు 6. హా. వ.
క్రాస్‌లీ :- హె. వి. ఇ. 5. 14/16 హా వ.
"యస్" సైపు పెట్టర్సు- 12/14 హా.వ మరియు 24/28. హా. వ.
రష్టన్సు :- 1. హెచ్. ఆర్.
రానున్నవి :-
రష్టన్సు. క్రాస్‌లీ. నేషనల్. "S" సైపు పెట్టర్సు. లిష్టర్సు. వలయువారు క్రింది విలాసమునకు వ్రాయుడు:
ది ఇండో లంకా ట్రేడర్సు.
38. లింగిశెట్టి వీధి (మేడమీద) మదరాసు

మదరాసు స్మాల్‌కాసస్ కోర్టులో
యస్. సి యస్ నెం 1408/50
బాబా గణేశ్ అండ్ కో. — వాది.
యస్ సుబ్బరాజా — ప్రతివాది.
పై నమూదు వరదియుంచు దావా రు. 210-8-6. మరియు కోర్టు ఖర్చులకు 2వ జడ్జి కోర్టులో 7-11-50 తేదీని విచారణకు వాయిదా వేయబడియున్నది.
మదరాసు 16-10-50 } సి. యస్. విద్యాశంకరన్ వాది అడ్వొకేటు

గగుర్పాటు కలిగించు అనేక
అపూర్వ ఘట్టాలతో కూడుకున్న
అద్భుత గాథ.
"సురాజ్ ముఖి"
శ్యామ్, రెహానా, గోపి.
యశోధర ఖట్లా, దుర్గఖోటే.
ఆంధ్రా. సీడెడ్ అండ్ చిత్తూరు జిల్లాలకు :-
చౌదరి ఫిలిమ్సు
54. బాలకృష్ణరోడ్డు.
మైలాపూరు. మదరాసు

ది పృథ్వీ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, హెడ్డాఫీసు, మద్రాసు.
ప్రకటన
శ్రీ ఎ. సంజీవరావు. అనకాపల్లి గారికిన్నీ పై కంపెనీకున్నూ ఏ విధమైన సంబంధము లేదు అదియుమగాక, శ్రీ సి. యస్. నార్ గారికిన్నీ పై కంపెనీకున్నూ ఇప్పటినుంచి ఏ విధమైన సంబంధము లేదు. ప్రజలు వారితో, పెట్టుకున్న సంబంధములు, వారే చూచుకొనవలెను.

అస్సాం బాధితులకు ఆంధ్ర విద్యార్థుల సహాయం

చెన్నపురిలో నిధి సేకరణకు కృషి

మద్రాసు. అక్టోబర్ 20—

చెన్నపురి నగరం కాలేజీల ఆంధ్ర విద్యార్థిసంఘ కార్యదర్శులు ఇటీవల గవర్నమెంట్ ఆర్ట్సు కాలేజీలో సమావేశమై అస్సాం భూకంప బాధితుల సహాయార్థం వినోదప్రదర్శనలు ఏర్పాటుచేయుటకు నిశ్చయించారు. నిధి సేకరణ కార్యకలాపాలపై అజమాయిషీ వహించడానికి శ్రీ మోహనరావు (అధ్యక్షుడు), శ్రీ కె వెంకటేశ్వరరావు (కార్యదర్శి), శ్రీ వి లక్ష్మణ్ (కోశాధికారి) గారలతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు

ఎలిఫంట్, క్వీన్ మేరీస్, ఇ ఐపీడింగ్, ప్రెసిడెన్సీ కాలేజీల విద్యార్థులు వినోదప్రదర్శనలకు దానికి సమ్మతించారు సినిమా తారల సంగీత సభలు కూడా ఏర్పాటు చేయాలని తలపెట్టబడింది.

పుర పౌరులు విరివిగా విరాళా లిచ్చి తమ కృషిని జయప్రదం చేయవలసిందని విద్యార్థి సంఘంవారు నేడు విజ్ఞప్తి చేశారు.

నగర ఆంధ్రవిద్యార్థుల కార్యకలాపాలను కొనియాడుతూ శ్రీకాకుళంలో విరాళాలిచ్చి వారికి తోడ్పడ వలసిందని పౌరులను కోరుతూ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి యస్ కుమారస్వామిరాజా మేయర్ డాక్టర్ ఎ. వి. చెరియన్ ప్రకటనలు చేశారు.

కృష్ణాజిల్లాలో నియోజకవర్గాలు

మద్రాసు, అక్టోబర్ 18 —

శ్రీ అత్మూరి నాగేశ్వరరావు. దుక్కిపాటి నాగేశ్వరరావుగార్లు క్రింది ప్రకటన చేస్తున్నారు

"కృష్ణాజిల్లాలో అసెంబ్లీ నియోజక వర్గాలను గురించి గవర్నమెంటు నిర్ణయించిన పద్ధతిని తూర్పుకృష్ణాజిల్లా వర్కింగ్ కమిటీవారు జిల్లాలో ఇతర పెద్దలను సంప్రతించినమీదట ఏకగ్రీవంగా బలపర్చారు. ఆ కమిటీ మీటింగుకు శ్రీమతి వల్లభనేని సీతామహాలక్ష్మమ్మగారుకూడా వచ్చి, సంపూర్ణామోదం తెలియజేశారు అయినా ఇటీవల అసెంబ్లీ ప్రభుత్వానికి వేరొక ప్రతిపాదన చేసినట్లు తెలుస్తున్నది నియోజకవర్గ నిర్మాణ విచారణసంఘం ఈనెల 25-26 తేదీలలో మదరాసులో సమావేశం కానున్నది గాన జిల్లాలోని ముఖ్య రాజకీయ మిత్రులువచ్చి యథాస్థితికి భిన్నమైన ఏ విధమున సహాయపడగోరుచున్నాము."

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్ర దిన పత్రిక
1950 అక్టోబరు 21, శనివారం

ఇండో - చైనా

ఇండో-చైనాలో పదింట తొమ్మిది వంతులు ఇప్పుడు వియత్‌మిన్ సైన్యం అధీనంలో కలదని రెడ్ ఆర్మీ పత్రిక "రెడ్‌స్టార్" వ్రాస్తున్నది. ఇండో-చైనా మొత్తం జనాభా రెండుకోట్లు కాగా, 180 లక్షలనుంది ప్రస్తుతం హోచి-మిన్ ప్రభుత్వాధికారం కిందికి వచ్చారనికూడా ఈ పత్రిక వ్రాస్తున్నది.

అక్కుక్కుటని "రెడ్‌స్టార్" వ్రాతలకు విలువ నివ్వకపోయినా, ఇండో-చైనాలోని ఫ్రెంచి బలాలు కొన్నిరోజులుగా పరాజయం తర్వాత పరాజయాన్ని పొందుతున్నవనడం కాదనరాని విషయం. స్వయంగా ఫ్రెంచివారే తాము పెక్కుచోట్ల వెనుకంజ వేయక తప్పలేదని అప్పుకొంటున్నారు. చైనా సరిహద్దులో గల అయిదు కోటలను ఈమధ్యనే ఫ్రెంచివారు ఖాళీచేసివేశారు. కేవలం ఈ అయిదు కోటలనే కాక, వాటి పరిసరాలలోని 60 మైళ్ళ విడివి ప్రాంతాన్నే వారు ఖాళీచేశారు. ఒక ఫ్రెంచి సైనిక ప్రతినిధి ప్రకటన ప్రకారం అసలు చైనా, ఇండో-చైనా సరిహద్దు ప్రాంతం మొత్తమే ఈనాడు హోచి-మిన్ కైవసమైపోయింది.

ఉత్తర టాన్‌కిన్ వరగణా మొత్తంలో ఫ్రెంచివారి చేతిలో ఇంకను మిగిలివున్న ఒక్క ప్రధాన సైనిక స్థావరం లాంగ్సన్‌పై ముట్టడికి వియత్‌మిన్ బలాలు కేంద్రీకరించబడుతున్నవని నేడు వచ్చిన వార్తలు తెలుపుతున్నవి. ఈ స్థావరం హానోయ్ నగరానికి కేవలం 80 మైళ్లలో వున్నదట. దీన్ని తాము రక్షించుకొనడం దుస్తరమని కాబోలు హానోయ్‌కి మరింత పరిసర ప్రాంతాలలోనే, ఒకచోట కేవలం 20 మైళ్ళలోనే, ఫ్రెంచివారు రక్షణ శ్రేణులను హుటాహుటిగా నిర్మించుకొంటున్నారట.

ఇండో-చైనాలో సాగుతున్న యుద్ధగతికి సంబంధించిన ఇతర వివరాలను మన మిక్కడ తరచనక్కరలేదు. ఇప్పటికి వ్రాసినదాన్ని బట్టే, ఇండో-చైనాలోని ఫ్రెంచి బలాలు సంకటస్థితిలో పడినవనడం సుస్పష్టం.

చైనాలో కమ్యూనిస్టులు విజయం పొందడాన్ని, కొత్త ప్రభుత్వాన్ని స్థాపించడాన్ని చూచినంతనే తాము మరి విలంబనచేస్తే, హోచి-మిన్‌కు పెకింగ్ సహాయం లభించగలదని భయపడి, వీలైనంత త్వరలో సైనిక విజయాన్ని సాధించాలని ఫ్రెంచివారు తొందరపడ్డారు. అక్కడి తమ సైనికుల సంఖ్యను 1,66,000 వరకు పెంచారు; తమ చేతి కీలుబొమ్మ వియత్‌నామ్ ప్రభుత్వ సైనికుల సంఖ్యను 1,26,000 వరకు పెంచారు. ఇంతగా వృద్ధిచేయబడిన ఈ సైనిక బలంతోనే కొన్ని ముట్టడులు జరిపి, ఏవో కొన్ని ప్రదేశాలను ఆక్రమించుకున్నారు.

ఇటీవలలో ఫ్రెంచివారు ఈ విధంగా తొందరపడగా, ఇప్పుడు హోచి-మిన్ తొందరపడుతున్నాడు. కొరియాలో యుద్ధం సమాప్తి కావస్తున్నది. ఇందువల్ల ఇక అమెరికా దృష్టి ఇండో-చైనా పైకి పూర్తిగా మరలవచ్చు. నిజానికి అది ఇప్పుడే కొంత వరకు మరలింది. ఫ్రెంచివారికి సహాయంగా అప్పుడే కొన్ని అమెరికన్ విమానాలు పంపబడుతున్నవి. ఫ్రాన్సు ఆయుధ పునర్ధారణ కార్యక్రమాన్ని ఇతోధికంగా కొనసాగించడానికి 20 కోట్ల డాలర్లను అమెరికా కొత్తగా మంజూరుచేసింది. ఇంతకంటె పెద్ద మొత్తాలను రానున్న కొలది మాసాలలో మంజూరు చేయగలనంటున్నది.

ఫ్రాన్సుకు ఈ విధంగా ఆర్థిక సహాయాన్ని, ఆయుధ సహాయాన్ని చేయడమే కాకుండా, కొరియా యుద్ధం ముగిసిన తర్వాత అక్కడి అమెరికన్ బలాలలో కొన్ని ఇండో-చైనాకు మరలించబడినా విస్తుపోనక్కరలేదు. జనరల్ మెకార్థర్‌తో ఇండో-చైనా సమస్యనుగురించి తాను చర్చించినట్లు ప్రెసిడెంట్ ట్రూమన్ బయటపెట్టాడు. "పనిలో పని ఇండో-చైనా సంగతి కూడా ఇప్పుడే తెల్చివేద్దాము" అని సలహా చెప్పగల మేటి ఘనుడే మెకార్థర్!

ఎవరి తొందర ఎటువల్ల నైతేనేం, ఇకముందు ఇండో-చైనా విశేషంగా ప్రపంచదృష్టిని ఆకర్షించబోతున్నది. ఇంతేకాక, కొరియాతో అమెరికా జోక్యంకంటె, ఇండో-చైనా వ్యవహారంలో అది వేలు పెట్టడం ఆసియాప్రజలకు అసంతృప్తిని కలిగించనున్నది కూడా.

కొరియాలో వచ్చిన యుద్ధం రెండు కొరియన్ ప్రభుత్వాల మధ్య కాగా, ఇండో-చైనాలోనిది ఒక జాతీయ ప్రభుత్వం, మరొక విజాతీయ ప్రభుత్వం మధ్య. కొరియాలో అమెరికా ఒక నిరంకుశ ప్రభుత్వాన్ని నిలబెట్టడానికి పూనిక చూపగా, ఇండో-చైనాలో దాని సహాయం నిరంకుశమైన ఇంపీరియలిస్ట్ ప్రభుత్వానికి.

పేరుకు ఇండో-చైనాలో ఒక జాతీయ ప్రభుత్వం—బావోడై ప్రభుత్వం—లేకపోలేదు. అది కీలుబొమ్మ ప్రభుత్వమని మన కందరికీ తెలుసు. ఆ సంగతిని ఆ ప్రభుత్వనాధులే స్వయంగా బయట పెడుతున్నారు కూడా. దాని ప్రధాని తమ ప్రభుత్వ వ్యవహారాలన్నింటిలో ఫ్రెంచివారు వేలు పెడుతున్నారని, "మాకు వద్దు, మొర్రో!" అంటున్నా ఫ్రెంచి సలహాదారులను తమ నెత్తినెక్కిస్తున్నారని, మొన్ననే వట్టలేక అనివేశాడు. ఆ ప్రభుత్వాధిపతి బావోడై తమ సైన్యంపై తమకే పూర్తి అధికారమివ్వనిదే విజయం దుర్లభమని చెప్పివేశాడు. ఇంతగా ఇది ఫ్రెంచివారి పిడికిలిలోని ప్రభుత్వమైనా, దీనికి సరాసరిగా సహాయం పంపుతున్నా నన్న నటననైనా అమెరికా చెయ్యడంలేదు. దాని సహాయం ఫ్రెంచి ఇంపీరియలిస్ట్ ప్రభుత్వానికే అందుతున్నది.

ఇంపీరియలిజం ఎంత క్రూరమైందో ఆసియాకు స్వానుభవపూర్వకంగా తెలుసు. అయినప్పుడు ఇండో-చైనాలో ఫ్రెంచి ఇంపీరియలిజం సంరక్షణకు అమెరికా ఉద్యమించడాన్ని ఆసియా ఏవిధంగా హర్షించగలదు? ఇండో-చైనాలో తన జోక్యానికి కారణం ప్రపంచ శాంతి రక్షణ తప్ప అన్యం కాదని అమెరికా పలికే ధర్మ పన్నాలను ఏవిధంగా దిగమింగగలదు?

అసలు అమెరికాలోనే కొందరు తమ ప్రభుత్వం పూనికను విమర్శించనారంభించారు. హోచి-మిన్ ప్రభుత్వం కమ్యూనిజంపట్ల మొగ్గు చూపెడైనా ఇండో-చైనాలో ఫ్రాన్సును సమర్థించడం ఇంపీరియలిజం వెన్ను కాయడమని "వాషింగ్టన్" పత్రిక వ్రాసి, ఆసియా ఈ చర్యను సమర్థించబోదని మనం చెప్పవలసిన మాటను తానే చెప్పింది.

(1వ పేజీ తరువాయి)

ఫ్రాన్సు, ఈక్వెడార్‌లు దానిపట్ల సుముఖంగానే మాట్లాడాయని తెలుస్తున్నది.

ఎటొచ్చీ, ఈ సూచనను అమెరికా, నార్వేలు మాత్రం పూర్తిగా ప్రతిఘటిస్తున్నాయట ఈ రెండు దేశాల ప్రతినిధులూ మిసర్ లీ పదవీకాలం పొడగించబడాలనీ. ఈ సమస్యపై జనరల్ అసెంబ్లీయే తగు నిర్ణయం తీసుకోవాలనీ పట్టు పడుతున్నారు.

ఈలోగా, రేపు జరగవలసిన జనరల్ అసెంబ్లీ సమావేశం వాయిదా వేయబడింది.

అచిసన్ శాంతి ప్రణాళిక

ప్రపంచ శాంతిరక్షణకు మిత్రరాజ్యసమితి సేనను నెలకొల్పాలని జనరల్ అసెంబ్లీలో అమెరికా ప్రతిపాదించింది
—"శంకర్స్ వీక్లీ" సౌజన్యంతో

"పరస్పరం అర్థంచేసుకొని ప్రపంచాన్ని ఉద్ధరించండి"

వివిధ దేశ ప్రజలకు పండిట్ నెహ్రూ ఉద్బోధ

సామీప్యత సంఘర్షణకు మూలమయిందని ప్రసంగం

న్యూఢిల్లీ, అక్టోబర్ 20—

ప్రపంచంలో గల వివిధదేశాల ప్రజలు ఒకరినొకరు అర్థం చేసుకోవాలని, పరస్పరం ఘర్షణపడనిరీతిగా తమ తమ దృక్పథాలను సరిపుచ్చుకోవాలని, అంతేగాని ఎవరి వుద్దేశాన్నిబట్టి వారు ప్రపంచాన్ని విపక్షాలుగా చీల్చివెయ్యగూడదని నేడు సప్రూ భవనానికి శంకుస్థాపనచేస్తూ ఇండియా ప్రధానమంత్రి పండిట్ నెహ్రూ ఉద్ఘాటించాడు.

ఎవరిపుద్దేశాలనుబట్టి వారు ప్రపంచాన్ని ముఠాలుగా చీలదీయడంనుకునే అయితే దానివల్ల కలిగే ప్రమాదంమాత్రం చాల ఘోరంగా వుండగలదు అని ఆయన హెచ్చరించాడు.

ప్రతివారు ఒకేరకంగా ఆలోచించగలిగి, ఒకే దృక్పథాన్ని కలిగివుండగలిగితే ప్రపంచంపరమ సాదువైన గోవులాంటిదనికూడా పండిట్ నెహ్రూ అన్నాడు.

స్వర్గీయ డాక్టర్ తేజ్‌బహదూర్ సప్రూ స్మారక చిహ్నంగా ఈ సప్రూభవనం నిర్మించబడుతున్నది ఈ భవనంలో ప్రపంచవ్యవహారాలల ఇండియా కౌన్సిల్ ప్రధానకార్యస్థానం నెలకొల్పబడుతుంది ఆకౌన్సిల్‌కు డాక్టర్ సప్రూస్థాపకుడు. "కుడు. "అధ్యక్షుడుగా కూడా వుండేవాడు.

వివిధ ధర్మ సమన్వయానికి డాక్టర్ సప్రూ నిదర్శనమని వివరిస్తూ, దురదృష్టవశాత్తు అట్టి సమన్వయాన్ని హర్షించేవారు ఇప్పుడు మన దేశంలో బాలతక్కువమంది వున్నారని పండిట్ నెహ్రూ విచారాన్ని వెలిబుచ్చాడు. ఇప్పటివారు వివిధ ధర్మ సమన్వయం కావాలంటారుగాని, తమకు నచ్చిన కొన్ని సూత్రాలలోనే అట్టి సమన్వయతను అంగీకరిస్తారని, తక్కిన వాటిని త్రోసిపుచ్చుతారని ఆయనఅన్నాడు. కాగా వారుఅవలంబిస్తున్నది సంకుచితపంథా అవుతున్నదన్నాడు.

"డాక్టర్ సప్రూ ఏసమన్వయధర్మాన్ని అవలంబించాడో, అధర్మం ఇప్పుడుఇండియాలో వున్నది, ఇకముందుకూడా వుండగలదు. ఈ ధర్మం ఇంకా అభివృద్ధి కావాలని నేను వ్యక్తిగతంగా కోరుతున్నాను." అని ఆయన వక్కాణించాడు.

వివిధ దేశాలు ఒకదాని కొకటి దగ్గరగా వుండడంవల్లగాని, ఒకదానిని గురించి ఒకటి ఎక్కువగా తెలిసికోవడంవల్లగాని వాటిమధ్య అన్యోన్యత ఏర్పడగలదనేది అనుమానాస్పదమని పండిట్ నెహ్రూ అన్నాడు. దేశ అంతరంగిక వ్యవహారాలలోగాని, అంతర్జాతీయ రంగంలోగాని ఇంతవరకు కలిగిన అనుభవాలు ఈ అనుమానాన్ని తీసివెయ్యడం లేదన్నాడు.

"ఒకరికి సమీపంగా మరొకరు వుండడంవల్ల వారిద్దరిమధ్య అన్యోన్యత, ప్రేమ కలుగుతాయని అంటారు మనం దానిని నమ్ముతాం కూడా అసలు అలా జరగాలికూడ అయితే అలా జరగడంలేదు కనీసం కొన్ని సందర్భాలలోనైనా అలా జరగడంలేదు" అని ఆయన వక్కాణించాడు

ప్రతిరోజు, ప్రపంచంలో ప్రతిమూలనుంచీ వార్తలు, అభిప్రాయాలు, వివరాలు, విమర్శలు, వ్యాఖ్యలు వందలు వేలు మనల్ని ముంచెత్తుతున్నాయి. అందులో ఏది నిజం, ఏది అబద్ధం, ఏది మంచిది, ఏది చెడ్డది, ఏది వాస్తవికం, ఏది అతిశయోక్తి అన్నది మనం తేల్చుకోగలిగిన శక్తినైనా అభివృద్ధి చేసుకుంటే బాగుంటుందని ఆయన అన్నాడు.

పూర్వం వివిధ దేశాల ప్రజలు తమతమ సరిహద్దులలోనే విహరించేవారని, పరస్పరం కలుసుకునే అవకాశాలు వారికుండేవి కావని. అందువల్ల వారి మధ్య ఘర్షణకు కూడ అవకాశం వుండేది కాదని అంటూ, ఇప్పుడు ప్రజలు ఒకరి కొకరు సన్నిహితులైనందువల్లనే పరస్పరం ఘర్షణపడవలసి వస్తున్నదని, కాగా, సామీప్యతయే సంఘర్షణకు హేతువని పండిట్ నెహ్రూ అభిభాషించాడు.

అందరూ ఒకే విధంగా ఆలోచిస్తే, ఒకే దారిని నడిస్తే ఈ ప్రపంచం చాల సోమరి పోతుగా తయారై పోతుందని అంటూ, అభిప్రాయ భేదాలు వుండవలసిందేనని, ఒకరి అభిప్రాయాన్ని మరొకరు అర్థం చేసుకోవడమే మనం చెయ్యవలసినపని అని ఆయన అన్నాడు. పశ్చిమ దేశాలు తూర్పు దేశాలను అర్థం చేసుకోవాలనడంతోపాటు తూర్పు దేశాలు కూడా పశ్చిమ దేశాలను అర్థం చేసుకోవాలన్నాడు.

వచ్చే కొద్దికాలంలోను ఆఫ్రికాలో విశేషమైన మార్పులు జరుగుతాయని, అదేవిధంగా ఆసియా మొత్తంమీద జరుగుతుందని అంటూ, ఏమి జరుగుతుందనేది మాత్రం చెప్పడం సాధ్యం కాదన్నాడు. కాని ఆఫ్రికా, ఆసియా ఖండాలు ఎలా వున్నవి అలానే వుండిపోవడం మాత్రం జరగదన్నాడు.

లోగడ లక్నోలో జరిగిన పసిఫిక్ సంబంధాల మహాసభ ఈ సంస్థ ఆదిసత్వాన్నే జరిగింది నేటి ఈ శంకుస్థాపన మహోత్సవ సందర్భంలో అనేక దేశాల ప్రతినిధులు హాజరైనారు.

'రాయచోటిలో ఆకలితో ఒకని దుర్మరణం'

వార్త నిజంకాదని ప్రభుత్వ ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 18—

మద్రాసు ప్రభుత్వం సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. ద్రవ్యం క్రింది ప్రకటన చేస్తున్నారు:

"మూడు రోజులు వరుసగా భిక్షం దొరకక ఆకలిబాధకు తాళలేక రాయచోటిలోని ఒక భిక్షకుడు ఏటిలోవున్న మంచినీళ్ళ బావిలోపడి ఆత్మహత్య చేసుకున్నట్లు సెప్టెంబరు 25వ తేదీ "ఆంధ్రప్రభ"లో ప్రచురించబడ్డ వార్తలో పేర్కొనబడ్డ ఆరోపణలను గురించి దర్యాప్తు చెయ్యబడింది.

"భిక్షకుడు ఆత్మహత్య చేసుకోడానికి కారణం ఆహారం లభించక పోవడం కాదనీ, కొంతకాలంగా అతడు వ్యాధిగ్రస్తుడయి పడుతున్న బాధకు తాళలేకపోవడమేనని విచారించగా తెలిసింది.

అతడు నీటిలో మునిగినందువల్ల కలిగిన 'అస్ఫిక్సియా' వల్ల మరణించినట్లు శవపరీక్ష చేసిన వైద్యుడు సిద్ధాంతంచేశాడు. ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి చిరకాలంగా సుఖవ్యాధులతో బాధపడి వుండాలన్న విషయంకూడా శవపరీక్షలో తేలింది. మూడురోజులనుంచీ అతడు పస్తున్నాడనటే లేదని అతని దేహంలో రక్తం బాగా వున్నదని వైద్యుడు వక్కాణించాడు.

"రేషన్ దుకాణాలలో దుర్వాసన కొడుతున్న ముక్క బియ్యం ఇస్తున్నారన్న ఆరోపణకూడా నిజంకాదని తేలింది. దుకాణాలలో యిస్తున్న బియ్యం గాంపిల్ ప్రభుత్వ ప్రయోగశాలకు (గిండీ, మద్రాసు) పంపబడినది అవి తినయోగ్యమైనవే నన్న అభిప్రాయాన్ని ప్రవీణుడు చెప్పాడు.

కేవలం ఒక్క బియ్యమే రేషన్ దుకాణాలలో యివ్వబడుతున్నాయనడం నిజంకాదు. ఉప్పుడు బియ్యంతోపాటు సాధికంగా సేకరించబడ్డ బియ్యం కూడా యివ్వబడినవి.

ఇజ్రాయల్ నూతన మంత్రివర్గ నిర్మాణం

డాక్టర్ రోజెన్‌బర్గ్‌కు విజ్మన్ ఆదేశం

టెల్‌అవీవ్, అక్టోబర్ 19—

నూతన మంత్రివర్గాన్ని ఏర్పాటు చెయ్యవలసిందిగా ఇజ్రాయల్ అధ్యక్షుడు చెయిమ్ వీజ్మన్ నేడు ప్రొగెసివ్ పార్టీ నాయకుడు డాక్టర్ పి రోజెన్ బెర్గ్‌ను కోరాడు.

డాక్టర్ రోజెన్‌బెర్గ్ బెన్‌గురియన్ మంత్రివర్గంలో న్యాయశాఖ మంత్రిగా వుండేవాడు.

బెన్‌గురియన్ కార్మిక ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణకు చేసిన ప్రతిపాదనను సమర్థించడానికి మత వర్గాలు నిరాకరించడం ఫలితంగా వోటు ద్వారా విశ్వాసాన్ని పొందలేక పోయింది.

ఎన్నికలు జరిగేవరకు ఏడుగురు మంత్రులతో అర్థాంతర ప్రభుత్వాన్ని స్థాపించాలన్న బెన్ గురియన్ ప్రతిపాదన కూడా వీగిపోయింది.

సాధ్యమైనంతవరకు సర్వాంగ సమ్మతం కాగల మిశ్రమ మంత్రివర్గస్థాపనకై డాక్టర్ రోజెన్‌బర్ యత్నించవచ్చునని, ప్రతిపక్షంలోని జనరల్ జియోనిస్టులను, లేబర్, మతవర్గాలను కూడా మిశ్రమ మంత్రివర్గంలో చేర్చుకొని సోమవారంనాడు పార్లమెంటు విశ్వాస ప్రకటనను కోరవచ్చునని అనుకుంటున్నారు

ఏ మంత్రివర్గానికైనా తాను నాయకత్వం వహించనని డాక్టర్ రోజెన్‌బర్ చిన్న అన్నాడు.

బెన్‌గురియన్ రాజీనామా

జెరూసలెం, అక్టోబర్ 15—

ప్రెసిడెంట్ చెయిమ్ వీజ్మన్‌కు తాను రాజీనామాను అందజేస్తానని ఇజ్రాయల్ ప్రధాని డేవిడ్ బెన్‌గురియన్ నేడు ప్రకటించాడు.

తన అల్పసంఖ్యాక ప్రభుత్వంపట్ల పార్లమెంటు విశ్వాసం ప్రకటించకపోవడమే రాజీనామా నిర్ణయానికి కారణమని తెలుస్తున్నది.

బెన్‌గురియన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా 57 మంది, అనుకూలంగా 43 మంది వోటుచేశారు.

దీనికిముందు పార్లమెంటు ఒక పక్షం రోజులలోపుగా ఎన్నికలు జరిపించడానికి అవకాశమిచ్చే శాసనంలో వాయిదా తయారుచెయ్యడానికి తన న్యాయ సమన్యాల సంఘానికి అధికార మిస్తూ నిర్ణయించింది.

బెన్‌గురియన్ మితవాద కార్మికపక్షానికి పార్లమెంటులో మూడింట ఒకవంతు స్థానాలున్నవి ఎన్నికలు జరిగేవరకు ఏడుగురు మంత్రులుగల అల్పసంఖ్యాక ప్రభుత్వాన్ని ఏర్పాటుచెయ్యాలనే మిసర్ బెన్‌గురియన్ ప్రతిపాదనను మంత్రివర్గంలో మార్పుకు అధిక సంఖ్యాకులు ఆమోదించలేదు

ప్రెసిడెంట్ సోకర్నో

డిసెంబర్‌లో ఫిలిప్పీన్సును సందర్శించవచ్చునట

మనీలా, అక్టోబర్ 19—

ఇండొనేషియా ప్రెసిడెంట్ సోకర్నో డిసెంబర్ మాసాంతంలో ఫిలిప్పీన్సుకు ఒకసారి రావచ్చునని ఫిలిప్పీన్సు ప్రెసిడెంట్ ఎల్పిడో క్వీరినో నిన్నరాత్రి బాగ్వియోలో ప్రకటించాడు.

చెణుకులు

"శాసన నిర్మాణం అంటే ఏమిటో శాసన సభలు తెలుసుకోవాలి"
—సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి హెచ్చరిక.

శాసన ధిక్కారణకే అర్హతగా గలవారితో శాసనసభలు ప్రస్తుతం నిండివున్నాయనే సంగతిని ఈయన మరచినట్లున్నారు:

★

"మా సహాయాన్ని కోరిన, ఆసియా దేశాలకే లభిస్తుంది."
—ప్రెసిడెంట్ ట్రూమన్.

కోరడానికి దేశానికి ఒక చాంగ్‌కై-షేక్, తప్పితే, ఒక సింగ్మన్ రీ, వుండకపోతారా?

★

"ఆసియా ప్రజల మనస్తత్వాన్ని అర్థంచేసుకోడానికి మేము ప్రయత్నిస్తున్నాము"
—తిరిగి ప్రెసిడెంట్ ట్రూమన్.

బజూకాలను, బాంబర్లను ప్రయోగించడం ద్వారా కాబోలు!

★

"కొరియా సమైక్యతా కృషితో సంపూర్ణ సహకారం" —సింగ్మన్‌రీ వాగ్దానం.

నాటకాల పరిభాషప్రకారం (తను) "నాయకత్వాన."

★

"మమ్ము అపార్థం చేసుకోవద్దు"
—ఆసియా ప్రజలకు ట్రూమన్ వినతి.

కత్తి ఝళిపింపుకు రెండు అర్థా లుండవు విసిత, అట్టి ప్రమాదం లేదు స్వామీ!

★

"ఖద్దరు యాంత్రికంకంటె శక్తివంతమైంది" —ప్రెసిడెంట్ ప్రసాద్.

కాబట్టే నిన్న మొన్నటివరకు బ్రిటిష్‌శక్తితో చేతులు కలిపినవారు కూడా ఈనాడు ఖద్దరు భక్తులౌతున్నారు.

పెన్నానది వరదలు

ఒకని మరణం

నెల్లూరు, అక్టోబర్ 19—

ఇటీవలకొన్నాళ్లు ఎడతెరిపి లేకుండా నెల్లూరులో 36 గంటలలోగా 10 దుక్కుల వర్షం కురిసిన పిమ్మట నేటిపుదయం సూర్యుడు కన్పించాడు. పెన్నానది వరదలతో పొంగి ప్రవహిస్తున్నది. కొన్ని చెరువుల కట్టలు తెగి రోడ్లపైగా ప్రవహిస్తున్నవి ఒక మనిషి ప్రవాహవేగంలో కొట్టుకుపోవడం మినహా వేరే ప్రాణనష్టంలేదు. రాకపోకల పునరుద్ధరణకు జిల్లా అధికారులు త్వరితంగా కృషి చేస్తున్నారు.

పైరులకు చెప్పుకోదగిన నష్టమేమీ కలుగలేదనే అంటున్నారు.

బంగాళాఖాతంలో తుపాను అగుపడి

మద్రాసు, అక్టోబర్ 19—

బంగాళాఖాతంలో రేగిన తుపాను క్రమంగా తగ్గిపోతున్నదని మీనంబాకం అబ్జర్వేటరీ అధికారులు ప్రకటించారు. ఈ తుపాను ఫలితంగా తెలుగుకోస్తా ప్రాంతం అంతటా పెద్దగా వర్షాలు కురిసినవి. నెల్లూరులో గడచిన దినైప్రాళ్ళనుంచి కనిపినీరుగని వర్షం కురిసింది. విశాఖపట్నంలో ఆరుదుక్కులు, కాకినాడలో నాలుగు దుక్కులు వర్షించింది

తిరుపతిలో రథోత్సవం నిలుపుదల

తిరుపతి, అక్టోబర్ 17—

నిన్నటినుంచి తిరుపతిలో విపరీతంగా వర్షం కురుస్తూ తిరుమల కొండలపై గల జలపాతాలు ఆకర్షణీయంగా ప్రవహిస్తున్నాయి. ఇప్పటికి దాదాపు అయిదు దుక్కులవర్షం కురిసినట్లు రికార్డు చేయబడినది. చుట్టుప్రక్కల గ్రామాలలో కూడా విపరీతంగా వర్షించుచున్నట్లు వార్తలు వచ్చాయి. తెరపియిచ్చే అవకాశం కనపడనందున శేషు జరగవలసిన రథోత్సవం నిలిచిపోయింది.

యథాప్రకారం రైళ్ల రాకపోకలు

మద్రాసు, అక్టోబర్ 20—

నేడు యం. యస్. యం. రైళ్లన్నీ మామూలువేళకు మద్రాసు చేరాయి. కలకత్తా మెయిల్ మాత్రం ఒక గంట ఆలస్యంగావచ్చింది మద్రాసునుంచి విజయవాడ వైపుకు వెళ్లే రైళ్లన్నీ సెంట్రల్ స్టేషన్‌నుంచి సకాలంలో బయలుదేరి వెళ్లాయి.

ఆంధ్రదేశం కోస్తాప్రాంతంలో పెద్దగా వర్షాలు కురవడం మూలంగా 18వ తేదీన బండ్ల రాకపోకలు అంతరాయమైన సంగతి పాఠకులకు విదితమే. నిన్న కలకత్తా మెయిల్ సుమారు రెండుగంటలు, పూరీ ప్యాసింజర్ 40 నిముషాలు ఆలస్యంగా మద్రాసు చేరినవి.

గూడ్సుబండికి ప్రమాదం

యస్. ఐ రైల్వేలో తిరుచి విల్లుపురంమధ్య ఉలందూర్ పేటవద్ద గూడ్సుబండికి ప్రమాదం జరిగి మొత్తం 10 వాగన్లు పట్టాలు తప్పిపోయిన సందర్భంలో ఎక్కువగా కొత్తదారివేసి నేటిపుదయం 3-2 గంటలనుంచి యధాప్రకారం రైళ్ల రాకపోకలు పునరుద్ధరించబడినాయి పడిపోయిన వాగన్లుమొత్తే అపలుమార్గం బాగుచేయబడుతున్నది.

లంచగొండి ప్రభుత్వోద్యోగులకు శిక్ష

మద్రాసు, అక్టోబర్ 18—

అవినీతికి పాల్పడినారని ఋజువైన 18 మంది ప్రభుత్వోద్యోగులు గడచిన జూలైలో తగు విధంగా శిక్షించబడినారని, నేరం ఋజువుకాని 14 మంది వదలివేయబడినారని ప్రభుత్వం ప్రకటించింది. లంచగొండులని ఫిర్యాదుచేయబడిన 878 మందిపై జూలై మాసాంతానికి విచారణ ఇంకా పూర్తికాలేదని కూడా వెల్లడించింది.

ఉత్తర టోన్‌కిన్‌పై ముట్టడికి వియత్‌మిన్ సేనల కేంద్రీకరణ

వరిపండే ప్రాంతం ఫ్రెంచివారి చేయిజారిపోవచ్చు

హానోయ్, అక్టోబర్ 19—

ఫ్రాన్సులోని ప్రముఖ యుద్ధతంత్రవేత్త జనరల్ అల్ఫోన్సె జుయిన్ నేడు వియత్‌మిన్ బలాలనుంచి ప్రమాదం సన్నిహితమైవున్న ఉత్తర ఇండో చైనా రాష్ట్రం టోన్‌కిన్‌లోని పరిస్థితుల పరిశీలననిమిత్తం సైగాన్‌నుంచి ఇక్కడకు వచ్చాడు.

వియత్‌మిన్‌బలాల ముట్టడులఫలితంగా ఈ రాష్ట్రంలోని సైనిక స్థావరాలనుంచే ఫ్రెంచి సైనికదళాలు, ఇటీవల ఉపసంహరించుకొంటున్నవి.

జనరల్ జుయిన్‌తోపాటు 20 గురు ఫ్రెంచి ఉద్యోగులు కూడా వచ్చారు. వీరు నాలుగు విమానాలలో ఇక్కడకు చేరుకొన్నారు.

చైనాసరిహద్దులోని ఉత్తర టోన్‌కిన్ రాష్ట్రంలో విషమించివున్న యుద్ధ పరిస్థితిని పరిశీలించడమే వీరి రాకకు కారణం

ఉత్తర వియత్‌నామ్ గవర్నర్ నుగ్వెన్ హోన్‌తె, టోన్‌కిన్ రంగంలోని ఫ్రెంచి సేనాని జనరల్ జీన్ అలెగ్జాండ్రి వీరిని హానోయ్ విమానాశ్రయంలో కలుసుకున్నారు.

జనరల్ జుయిన్‌తో కూడా ఇక్కడకు వచ్చినవారిలో ఇండో-చైనాలోని ఫ్రెంచి హైకమీషనర్ ముష్యూర్ లియోన్ పిగ్నాన్, ఇండో-చైనాలోని అసోసియేట్ రాజ్యాల మంత్రి ముష్యూర్-జీన్ లెటోర్నో, ఫ్రెంచి సేనాని జనరల్ మార్సెల్ కార్పెంటియర్, ఫ్రెంచి బలాల ఇన్‌స్పెక్టర్ జనరల్ చార్లెస్ వాలూయీ వున్నారు

ఉత్తర వియత్‌నామ్ మిలిటరీ రాజకీయ సలహాదారులతో కలిసి వీరు నేడు ఇక్కడ సంభాషణలు జరుపుతారు

లాంగ్సాన్‌కు చక్రబంధ ప్రమాదం

వియత్‌మిన్ బలాలు హానోయ్‌కి 80 మైళ్ళ దూరంలోని ముఖ్య ఫ్రెంచి సైనిక స్థావరం లాంగ్సాన్‌పై ముట్టడి జరపడానికి సిద్ధంగా కేంద్రీకరించబడివున్నట్లు విన్నవచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

గత కొంతివారాలలోను ఫ్రెంచి సైనికులు ఉత్తర టోన్‌కిన్ రాష్ట్రంలోని పెక్కు సైనిక స్థావరాలనుంచి ఉపసంహరించబడ్డారు.

లాంగ్సాన్‌కు పది మైళ్ల దూరంలోని డాంగ్‌డాంగ్ వియత్‌మిన్‌ల వశమైంది డాంగ్‌డాంగ్‌ను వశపరచుకొనడం వల్లనే వియత్‌మిన్‌లకు లాంగ్సాన్‌పై చక్రబంధం పన్నడగు అవకాశం లభించింది.

మరొక వియత్‌మిన్‌దళంలాంగ్సాకు దక్షిణంగా వున్న సైనికస్థావరాలను ఆక్రమించుకొనే ఉద్దేశంతో పార్శ్వభంగపు ముట్టడికి యత్నిస్తున్నవి.

టోన్‌కిన్‌లో వరిపండే డెల్టా భూమికి-చైనా సరిహద్దులనుంచి వ్యాపించివర్గోడ్డును లాంగ్సాన్ కాపాడుతుంది.

లాంగ్సాన్‌నుంచి పౌరులు ఖాళీ చెయ్యబడ్డారు ఫ్రెంచి సైనికులు లాంగ్సాన్ కోసం తీవ్రయుద్ధం చెయ్యకపోవచ్చుననే అనుకొంటున్నారు.

ల్యాంగ్సాన్ వశపరచుకొంటే హానోయ్‌కి 60 మైళ్ళదూరంలోని తమ దళాలకు సరఫరాలు పంపడానికి, హానోయ్ మైదానం సరిహద్దువరకు చొరబడడానికి, ఫ్రెంచివారికి కోస్తాలో మిగిలివున్న మొంకే స్థావరంపైకూడా ముట్టడిజరపడానికి వియత్‌మిన్‌లకు వీలుకలుగుతుంది.

ఇండో-చైనాకు అదనపు బలాల పయనం

ఫ్రెంచి ప్రధాని ప్రకటన

పారిస్, అక్టోబర్ 19—

ఇండో-చైనాలోని హైకమీషనర్ కోరినదానికంటె ఎక్కువగా అదనపు సైనిక దళాలు ఆయుధాలు పంపబడుతున్నవని ఫ్రెంచి ప్రధాని రెనె ప్లెవెన్ నేడు పార్లమెంటులో ప్రకటించాడు.

ఇండో-చైనాలో యుద్ధంపై జరిగిన చర్చ సందర్భాన ప్రసంగిస్తూ ప్రస్తుతం ఇండో-చైనాలో ఫ్రెంచి వియత్‌మిన్ సైనికులు 1,66000 మంది, వున్నారని, లక్సెలీయరి దళాలలో 1,26000 మంది వియత్‌నమీస్ వున్నారనీ ఆయన అన్నాడు.

యుద్ధ పరిస్థితి చక్కబడేవరకు రాజకీయ సమస్యలకంటె సైనికావసరాలకే ప్రాధాన్యమీయవలెనని ఆయన అన్నాడు.

ఉత్తర ఇండో-చైనాను కాపాడుకొనడమే ప్రభుత్వ విధానమనీ, చైనా సరిహద్దు పొడుగున వున్న స్థానాల ప్రయోజనం ఏమీ లేనందువలనే వాటినుంచి ఫ్రెంచి బలాలు ఉపసంహరించబడుతున్నవనీ, ఫ్రెంచి సైనిక స్థానాలు వుండికూడా వియత్‌మిన్‌లు చైనాకు వెళ్ళి, శిక్షణ పొంది తిరిగి రాగలిగినారనీ, గెరిల్లాలతోగాక ఆగ్నేయ ఆసియా ఆధిపత్యాన్ని లక్షిస్తున్న పెద్ద సైన్యంతోనే ఇప్పుడు పోరాడవలసివస్తున్నదనీకూడా ప్రధాని ప్లెవెన్ అన్నాడు.

ఇండియాలో బ్రిటన్ త్రొక్కిన మార్గమే మహోత్తమం

ఫ్రెంచి కమ్యూనిస్ట్ సభ్యుడు ముష్యూర్ పియరీ కాట్ ప్రసంగిస్తూ, ఇంగ్లండు, ఇండియాలో అనుసరించిన మార్గాన్నే అనుసరించడం యుక్తంగాగలదని, ఫ్రెంచి ప్రభుత్వం డాక్టర్ హోచిమిన్‌తో శాంతి రాయబారాలను ప్రారంభించవలెనని అన్నాడు.

ఇండో-చైనాలోని ఫ్రెంచి బలాలకు తగిన ఆయుధాలు లేవని మితవాదపక్ష సభ్యుడు ఫ్రెడరిక్ డ్యూపాంట్, పరిస్థితిలోని నిజం చెప్పక ప్రభుత్వం దాస్తున్నదనీ మాజీ రక్షణ మంత్రి ఎడ్మండ్ మైకేల్ విమర్శించాడు

ప్రధాని సమాధానమిస్తూ ఫ్రెంచి సేనాదళాలలో మూడింట ఒకవంతు ఇండో-చైనాలోనే వున్నదని బ్రిటన్ ఇండియాలో పరిష్కరించిన విధానికీ, ఇండో చైనా పరిస్థితికీ పోలిక లేదనీ అన్నాడు

ఇండియాలో జాతీయ నాయకులు ఎన్నడు దౌర్జన్యానికి పాల్పడలేదని, బ్రిటిష్ ప్రభుత్వంతో ఆదినుండీ నిలబడి వ్యవహరించారనీ, జనరల్ జుయిన్ తిరిగి రాగానే ఇండో చైనాపై మరొకసారి చర్చ జరుగగలదనికూడా ఆయన అన్నాడు.

బ్రిటిష్, అమెరికన్ పత్రికల విమర్శ

లండన్, అక్టోబర్ 19—

కొరియాలో యుద్ధం ఇంచుమించుగా సమాప్తి అవుతున్న సమయంలోనే ఇండో చైనాలోని టోన్‌కింగ్‌లో ఫ్రెంచిబలాలు పరాజయాల నెదుర్కొనడానికి, ఫ్రాన్సులోని పావ్ దగ్గర ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధులకు వియత్‌నాం, లావోస్‌కంబోడియాల ప్రతినిధులకుమధ్య జరిగిన సమావేశ వైఫల్యానికి బ్రిటిష్, అమెరికన్ పత్రికలు నేడు ప్రాధాన్యమిచ్చి ప్రకటించినవి

కొరియాలో సంభవించిన యుద్ధంకంటె ఇండో-చైనా యుద్ధంమూలంగా తీవ్రపరిణామాలు ఏర్పడడానికి అవకాశంకలదనీ, కాగా మిత్రరాజ్య సమితి అక్కడ యుద్ధసమాప్తికి తగు చర్య తీసుకోవాలని లిబరల్ పత్రిక "న్యూస్ క్రానికల్" వ్రాయగా అమెరికా తలపెట్టిన సహాయం విజ్ఞాన పూర్వకమైనది కానేరదని "వాషింగ్టన్ పోస్ట్" వ్యాఖ్యానించింది.

మిత్రరాజ్యసమితి సహాయం చెయ్యకపోయినా, మిత్రరాజ్యసమితి జోక్యాన్ని అమెరికా కాదనినా పరిస్థితి మరింతగా విషమించగలదని పారిస్ పత్రిక "కాంబాట్" వ్రాసింది.

విమానాలద్వారా సరఫరాలు

విమానాలద్వారా ఇండో-చైనాకు ఆయుధ సరఫరాలు అందజేయడానికి ఏర్పాటు జరిగినట్లు వెలువడిన వార్తలను గురించి తమకు ఏమీ తెలియదని అమెరికన్ వైమానికశాఖ ఉద్యోగులు అన్నారు.

ఫ్రెంచివారి జోక్యానికి వియత్‌నామ్ విముఖత

సైగాన్, అక్టోబరు 19—

వియత్‌నాం వ్యవహారాలలో ఫ్రెంచివారు జోక్యం పెట్టుకొనడంవలహాదారులను పధించడం తనకు సమ్మతంకాదని వియత్‌నమీస్ ప్రధాని ట్రాన్ వాన్‌హ్యూ అన్నాడు.

ఫ్రెంచి ప్రభుత్వం పట్ల విశ్వాస ప్రకటన

పారిస్, అక్టోబర్ 20—

ఉత్తర వియత్‌నామ్‌లోని టోన్‌కిన్‌లో సైనిక పరిస్థితిని చక్కబరచడానికి అవసరమైన చర్యలను తీసుకొనడంలో ప్రభుత్వానికి గల సమర్థతపట్ల ఫ్రెంచి పార్లమెంట్ విన్నరాత్రి విశ్వాసం ప్రకటించింది.

ఈ సందర్భంలో ప్రధాన రాజకీయ పక్షాలు ప్రతిపాదించిన తీర్మానానికి అనుకూలంగా 353 వోట్లు, వ్యతిరేకంగా 215 వోట్లు వచ్చినవి.

కరాచీలో బావోడై

ఫ్రాన్సునుంచి ఇండో చైనాకు తిరిగి వెడుతూ ఇండో-చైనాలోని వియత్‌నామ్ ప్రభుత్వ నాయకుడు బావోడై నేటిరాత్రి కరాచీ చేరుకొన్నాడు.

పత్రికా ప్రతినిధులను చూడడానికి ఆయన నిరాకరించాడు.

రాత్రి విమానాశ్రయంలోనే ఆయన ఒక గదిలో విశ్రమించాడు ఈ గదిని పాకిస్తాన్ పోలీసులు కాపాడారు

తిరిగి రేపు మధ్యాహ్నం ప్రయాణం సాగిస్తాడు.

వియత్‌నామ్‌కు ప్రత్యేక జాతీయ సైన్యం లేనిదే వియత్‌మిన్‌లను ప్రతిఘటించడం కష్టమని, అమెరికా సహాయం సకాలంలో ఇండో-చైనాకు అందాలని బావోడై ఫ్రెంచి ప్రభుత్వాధికారులతో సాగించిన వాదం ఫలించక పోవడంవల్ల ఆయన ఇండో-చైనాకు తిరిగి వెళ్లడానికి ఇష్టపడలేదని కొన్ని ఫ్రెంచి పత్రికలు ప్రకటించాయి కూడా.

ఇండో—చైనాకు బ్రిటిష్ ఆయుధాలు?

లండన్, అక్టోబర్ 17—

ఇండో-చైనాలో యుద్ధాన్ని కొనసాగించడం కోసం తనకు ఆయుధాలను సరఫరా చేయవలసిందని ఫ్రెంచిప్రభుత్వం కోరిన కోరికను గురించి బ్రిటిష్‌ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ఈ విషయమై ఉభయప్రభుత్వాలమధ్య ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నవని విదేశాంగశాఖ ప్రతినిధి అన్నాడు.

కెనడాన్యూస్ ప్రింట్ ధర టన్నుకు పదిడాలర్లచొప్పున ఈ నవంబర్ 1 వ తేదీనుంచి పెరుగుతుందని టోరాంటో వార్త.

ఆయుధ సహాయానికై యునైటెడ్ స్టేట్సుకు ఈజిప్ట్ అభ్యర్థన

వాషింగ్టన్, అక్టోబర్ 19—

ఈజిప్టుకు సైనిక సహాయం చేయవలసినదిగా తాను యునైటెడ్‌స్టేట్స్ ప్రభుత్వాన్ని కోరానని ఈజిప్షియన్ విదేశాంగమంత్రి మహమ్మద్ సలాఎల్‌దీన్ నేడు వెల్లడించాడు.

ఈజిప్టుకు ఆయుధ సామగ్రిని రవాణాచేయడం విషయమై తాను అమెరికన్ విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ అచిసన్‌తోను, రక్షణమంత్రి మిస్టర్ జార్జి మార్షల్‌తోను చర్చించానని సలాఎల్‌దీన్ పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నాడు.

అయితే, తన సంభాషణల ఫలితంగా ఇంకా ఏ నిర్ణయాలు జరగలేదనీ, అమెరికానుంచిగాని బ్రిటన్‌నుంచిగాని ఇతర ప్రజాస్వామిక రాజ్యాల నుంచిగాని ఆయుధసహాయం పొందడమే తమ అభిమతమని, రష్యాను కోరడం విషయమై తాము ఇంతవరకు ఎట్టి యోచన చెయ్యలేదని ఆయన అన్నాడు.

టర్కీ, గ్రీస్, పర్షియాలకు ఆయుధాలను సరఫరాచేస్తూ ఈజిప్టుకు పంపకపోవడంవల్ల ఆయుధ సహాయం విషయంలో అమెరికా వివక్షత చూపుతున్నట్లుగా తనకు తోస్తుందన్నాడు.

మిత్రరాజ్యసమితికోసం కొంత సైన్యాన్ని ప్రత్యేకించడానికి ఈజిప్టు సిద్ధంగా వున్నదని. అయితే అలా ప్రత్యేకించబడే సైనికదళాలు తగువిధంగా ఆయుధ సన్నద్ధం చెయ్యబడివుండాలనీ, బ్రిటిష్‌వారిచే సూయజ్ కాలువ ప్రాంతం ఆక్రమణ ఈజిప్టు సూడాన్‌ల సమైక్యత మున్నగు సమస్యలు, పరిష్కరించబడేపక్షంలో అంతర్జాతీయ రంగంలో తన బాధ్యతలను ఈజిప్టు సక్రమంగా నిర్వహించగలదని ఆయన అన్నాడు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ మిత్రరాజ్యసమితిలో వోటింగ్ సందర్భాన ఈజిప్ట్ అనుసరించే వైఖరికి న్యాయం, శాంతి, అన్ని రాజ్యాలమధ్య సమాన స్వాతంత్ర్య ప్రతిపత్తి ప్రాతిపదికలనీ, పండిట్ నెహ్రూ లక్ష్యం, మా లక్ష్యం ఒకటై వుండడమే ఈ ఏకీభావానికి కారణమై వుండవచ్చుననీ కూడా ఈజిప్షియన్ విదేశాంగ మంత్రి అన్నాడు.

సిరియాలో అరెస్టులు

మిలిటరీ పోలీసుల చర్య

డమాస్కస్, అక్టోబర్ 18—

సిరియన్ మిలిటరీ పోలీసులు విన్నరాత్రి మాజీ రక్షణ మంత్రి అహమ్మద్ చరభాతీని మరికొందరు ప్రభుత్వోద్యోగులను, పౌరులను అరెస్టు చేశారు

అరెస్టయినవారిలో హసన్ టిఫేకు కూడా వున్నాడు. ఇతడు 1946 లో కెయిరోలో చదువుకొంటూ, ఈజిప్షియన్ ఆర్థికమంత్రి అమీన్ వుస్మాన్ పాషాను హత్యచేసి పారిపోయాడు ఈ నేరానికే ఇతని పరోక్షంలోనే విచారణ జరిగి ఏడేళ్ళపాటు జైలు శిక్ష విధించబడింది.

హసన్ జయిమ్ ప్రభుత్వంలో రక్షణ మంత్రి జనరల్ అబ్దుల్లా అత్పె కూడా నేడు అరెస్టుచెయ్యబడినట్లు ఇక్కడ వదంతిగా వున్నది.

ఆయుధాలు కలిపించిన ఒక ప్రభుత్వోద్యోగి సిరియన్ నాయకుడు డాక్టర్ అమీన్ రోహియా కూడా నేడు అరెస్టు చెయ్యబడ్డారు

క్రమంగా ప్రశాంతి పరిస్థితి

మూడు వారాల క్రితం పార్లమెంటరీ వర్గాలకు సైనిక వర్గాలకు మధ్య సంభవించిన వివాదం ఫలితంగా దేశంలో ఏర్పడ్డ క్లిష్టపరిస్థితి తొలగి మెల్లిగా ప్రశాంతి నెలకొంటున్నదని బాగ్దాద్‌లోని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి డమాస్కస్ నుంచి తిరిగి వచ్చినమీదట వ్రాస్తున్నాడు.

లండన్, అక్టోబర్ 17—

బ్రిటన్, అమెరికా పత్తి వినియోగాన్ని దాదాపు సగం వరకు తగ్గించింది. ఆ పత్తి ఎగుమతిపై యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా విధించిన నిబంధనలవల్ల తమకు ఇబ్బంది కలుగకుండా చూడడంకోసం అమెరికా పత్తిని నిలవచేసుకొనడం కూడా తగ్గిందనీ, నాణ్యమైన సరకును కూడా తీసుకొనడంలేదని తెలుస్తున్నది.

అచిసన్ ప్రణాళికకు మిత్రరాజ్య రాజకీయ సంఘం ఆమోదముద్ర

—రష్యా ప్రతిఘటన, ఇండియా తాటస్థ్యం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 19—

భద్రతాసంఘం తగు చర్య తీసుకొనడానికి వీలులేకుండా వీటో ప్రయోగం ద్వారా అవరోధం కల్పించబడినప్పుడు, దురాక్రమణను విరోధించే నిమిత్తం జనరల్ అసెంబ్లీకి సాయుధాధికారాలను సమకూర్చే ఉద్దేశంతో రూపొందించబడిన "అచిసన్ ప్రణాళిక"ను నేడు మిత్రరాజ్యసమితి రాజకీయసంఘం అత్యధిక సంఖ్యాకమైన వోట్లతో ఆమోదించింది.

తరవాత, "అచిసన్ ప్రణాళిక" క్రింద నియమించబడే శాంతిపరిశీలక సంఘంలో సభ్యత్వం వుండవలసిన 14 రాజ్యాల పేర్లనుకూడా రాజకీయ సంఘం ఆమోదించింది. ఈ సంఘంలో అగ్రరాజ్య పంచకానికి (బ్రిటన్, ఫ్రాన్సు, చైనా, అమెరికా, రష్యాలు)కూడా సభ్యత్వం వుండాలని నిర్ణయించబడింది. అయితే, చైనాకు ప్రాతినిధ్యం వహించవలసినది వాంగ్‌ప్రభుత్వమా, పెకింగ్‌ప్రభుత్వమా? అనే విషయంపై మాత్రం ఎట్టి నిర్ణయం జరగలేదు.

పిమ్మట భద్రతాసంఘం ఆధ్వర్యం క్రింద అంతర్జాతీయ పోలీసు సైన్య స్థాపన విషయమై తిరిగి సంప్రతింపులు కొనసాగించబడాలనే సోవియెట్ ప్రతిపాదనకూడా ఆమోదించబడింది.

అయితే, ఈ సంప్రతింపులు అచిసన్ ప్రణాళికకు జనరల్ అసెంబ్లీ తీసుకొనగల చర్యలకు అవరోధంగా పరిణమించకూడదని ఫ్రాన్సు సోవియెట్ తీర్మానానికి ఒక సవరణను ప్రతిపాదించింది. ఈ సవరణను సోవియెట్ యూనియన్ ప్రతిఘటించి, కడకు జరిగిన వోటింగులో తన తీర్మానంపై వోటు చేయకుండా తాటస్థ్యం వహించింది.

అమెరికా విదేశాంగమంత్రి డీన్ అచిసన్‌చే గడచిన సెప్టెంబర్ 20 వ తేదీన జనరల్ అసెంబ్లీలో ప్రవేశపెట్టబడిన ఈ ప్రణాళికలో ఈ క్రింది ముఖ్యాంశాలు ప్రతిపాదించబడ్డాయి. అవి:

(1) వీటో ప్రయోగంద్వారా భద్రతాసంఘంలో ప్రతిష్టంభన ఏర్పడినప్పుడు 24 గంటల వ్యవధిలో జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశాలు జరిపించడానికి ఏర్పాటు;

(2) ప్రపంచంలో ఏ ప్రాంతంలోనైనా అంతర్జాతీయ శాంతిభద్రతలకు ప్రమాదం తెచ్చిపెట్టగల పరిస్థితులు ఏర్పడినప్పుడు వాటిని వెంటనే కనిపెట్టి నివేదించే నిమిత్తం జనరల్ అసెంబ్లీచే ఒక శాంతి పరిశీలక సంఘ స్థాపన;

(3) మిత్రరాజ్యసమితి ఆధ్వర్యంక్రింద పనిచేయగల పోలీసు సైన్య నిర్మాణంకొరకు ప్రతి సభ్యరాజ్యం కూడా తన జాతీయ సైన్యంలో కొంత భాగాన్ని కేటాయించి దానికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి సర్వదా సిద్ధంగా వుండాలనే ప్రతిపాదన.

ఇంతకుముందు, ప్రపంచంలో దురాక్రమణ ప్రారంభం కాకుండా విరోధించే నిమిత్తం శాంతిభద్రతలకు ఉపద్రవం తెచ్చిపెట్టగల ప్రాంతాలపై ఒక కన్నువేసివుంచి, పరిస్థితులను నివేదించే నిమిత్తం నియమించబడే శాంతిపరిశీలకసంఘంలో అగ్రరాజ్య పంచకంతోసహా సభ్యత్వం వుండవలసిన 14 రాజ్యాలపేర్లను రాజకీయసంఘం పేర్కొన్నది

తీర్మానంలో "చైనా" అనే పేరుకు బదులుగా "చైనీస్ కమ్యూనిస్టు రిపబ్లిక్"అనివుండాలనే సోవియెట్ ప్రతిపాదన తోసిపుచ్చబడింది. దీనికి అనుకూలంగా ఏడువోట్లు, వ్యతిరేకం 41 వోట్లు వచ్చాయి 10 రాజ్యాలు తాటస్థ్యం వహించాయి

బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ కెన్నెత్ యంగర్ శాంతి పరిశీలకసంఘంలో సభ్యత్వానికి ఈ క్రింది 14 రాజ్యాల పేర్లను సూచించాడు. అవి, చైనా, కొలంబియా, చెకోస్లోవాకియా, ఫ్రాన్సు, ఇండియా, ఇరాక్, ఇజ్రాయెల్, న్యూజిలెండ్, స్వీడన్, పాకిస్థాన్, రష్యా, బ్రిటన్, అమెరికా, ఉరుగ్వే.

అగ్రరాజ్య పంచకం పేర్లతో కూడిన ఈ పట్టికలో మిస్టర్ యంగర్ 'చైనా' అని మాత్రమే పేర్కొన్నాడేగాని దానిని 'కమ్యూనిస్టు' అనిగాని, "నేషనలిస్టు" అనిగాని స్పష్టీకరించలేదు.

వెంటనే సోవియెట్ ప్రతినిధి మిస్టర్ జాకబ్ మాలిక్ లేచి "చైనా" అనే పేరుకు బదులుగా "చైనీస్ కమ్యూనిస్టు రిపబ్లిక్" అని వుండాలని ఒక సవరణను ప్రతిపాదించాడు.

అంతట, మిత్రరాజ్యసమితిలో కమ్యూనిస్టు చైనాకు ప్రాతినిధ్యం వుండాలని సోవియెట్ యూనియన్ వలెనే బ్రిటన్ కూడా కోరుతున్నప్పటికీ, ప్రస్తుతం శాంతి పరిశీలకసంఘంలో సభ్యత్వం వుండవలసిన దేశాల పేర్లను గురించి మాత్రమే చర్చించబడుతున్నది గనక "చైనా" పేరు వచ్చినప్పుడు "కమ్యూనిస్టు చైనా" అని పేర్కొనబడాలని పట్టుపట్టవలదని ఈ సందర్భంలో బ్రిటిష్ ప్రతినిధి సోవియెట్ ప్రతినిధికి విజ్ఞప్తి చేశాడు.

పాకిస్థాన్ ప్రతినిధి కూడా బ్రిటిష్ ప్రతినిధితో ఏకీభవిస్తూ, తన సవరణపై వోటింగు జరిగితీరాలని సోవియెట్ ప్రతినిధి పట్టుపట్టినట్లయితే తాము తాటస్థ్యం వహించవలసివస్తుందని స్పష్టంచేశాడు.

సమష్టి చర్యల సంఘ నియామకం

తరవాత, ప్రపంచ శాంతిభద్రతల రక్షణకై సమష్టి చర్యలను తీసుకొనడంలో అనుసరించవలసిన విధానాలను గురించి పరిశీలించే నిమిత్తం నియమించబడిన "సమష్టి చర్యల సంఘం"లో ఈ క్రింది రాజ్యాలకు సభ్యత్వం వుండాలని రాజకీయ సంఘం నిర్ణయించింది. ఆ రాజ్యాలు ఇవి—ఆస్ట్రేలియా, బెల్జియం, బ్రెజిల్, బర్మా, కెనడా, ఈజిప్టు, ఫ్రాన్సు, మెక్సికో, ఫిలిప్పీన్స్, టర్కీ, బ్రిటన్, అమెరికా, వెనిజులా, యూగోస్లావియా.

ఈ పేర్ల పట్టికను ఆమోదించడానికి జరిగిన వోటింగులో దానికి అనుకూలంగా 50 రాజ్యాలు వోటుచేశాయి, వ్యతిరేకంగా ఎవరూ వోటుచేయలేదు. గాని, సోవియెట్ రాజ్యకూటం మాత్రం తాటస్థ్యం వహించింది.

శాంతి పరిశీలక సంఘ నియామకం జరిగిన కొద్ది నిమిషాలకు ఏడు రాజ్యాల తీర్మానం (అచిసన్ ప్రణాళిక) మొత్తంపై వోటింగు జరిగింది. ఈ ప్రణాళికకు వ్యతిరేకంగా అయిదు రాజ్యాలు (సోవియెట్ రష్యా, దానిని బలపరిచే నాలుగు తూర్పు యూరోపియన్ రాజ్యాలు) మాత్రమే వోటు చేశాయి

అర్జెంటీనా, ఇండియా, సిరియాలు తాటస్థ్యం వహించాయి.

ఈ వోటింగుతో అచిసన్ ప్రణాళికపై రాజకీయసంఘం తీసుకొనవలసినచర్య పూర్తిఅయింది. ఇప్పుడా ప్రణాళిక తుది ఆమోదంకొరకు జనరల్ అసెంబ్లీకి పంపబడుతుంది.

నేడు రాజకీయసంఘంలో అత్యధిక సంఖ్యాకమైన వోట్లతో ఆమోదించబడినందున అచిసన్ ప్రణాళికకు జనరల్ అసెంబ్లీలో దానిని ఆమోదించడానికి అవసరమైన మూడింట రెండువంతుల వోట్లు తప్పక రాగలవని విశ్వసించబడుతున్నది.

ఇండియా వైఖరి

అచిసన్ ప్రణాళికపట్ల ఇండియా వైఖరిని వివరిస్తూ, శ్రీ సి. ఎస్. వెంకటాచార్ ఇలా అన్నాడు:

"ఏడురాజ్యాల తీర్మానంలో శాంతిపరిశీలక సంఘనియామకానికి, దురాక్రమణను విరోధించే నిమిత్తం తగుచర్య తీసుకొనకుండా భద్రతాసంఘానికి అవరోధం కల్పించబడినప్పుడు 24 గంటలలో జనరల్ అసెంబ్లీ అత్యవసర సమావేశాలను జరిపించడానికి సంబంధించిన భాగాలను ఇండియా బలపరుస్తున్నది.

"సమష్టి చర్యల సంఘ స్థాపనకు, మిత్రరాజ్య సమితి ఆధ్వర్యం క్రింద అంతర్జాతీయ పోలీసు సైన్యంగా పనిచేయడానికి సభ్య రాజ్యాలు తమ జాతీయ సైన్యాలలో కొంతభాగాన్ని కేటాయించాలనే సూత్రానికి ఇండియా సమ్మతించదు.

"సభ్య రాజ్యాలు మిత్రరాజ్య సమితి ఆధ్వర్యం క్రింద పనిచేసే నిమిత్తం జాతీయ సైన్య భాగాలను కేటాయించి వుంచడం వల్ల కలుగగల ఫలితం సందేహాస్పదమని మా విశ్వాసం.

"పైగా, ప్రపంచం యావత్తు శాంతిని వాంఛిస్తున్న ప్రస్తుత పరిస్థితులలో ఈ విధంగా అంతర్జాతీయ సైన్యనిర్మాణానికి పూనుకొనడం, మిత్రరాజ్యసమితి శాంతిసాధనకై కృషి చేయడానికి బదులు ప్రపంచ ప్రణాళికకు విరుద్ధంగా సాయుధ సైన్యనిర్మాణం పైకి తన దృష్టిని కేంద్రీకరిస్తున్నదనే అభిప్రాయం ప్రజలలో ఏర్పడడానికి దోహదకరంగా వున్నది కూడా.

"ఈ తీర్మానంలో సభ్యరాజ్యాలచే సేనల కేటాయింపు అత్యంత ముఖ్యమైన భాగమై

(మిగత 2 వ కాలంలో)

(6 వ కాలం తరువాయి)

వున్నది అందుచేత, మొత్తం తీర్మానం అంతటిపైన జరిగే వోటింగులో ఇండియా తాటస్థ్యం వహించడానికే నిశ్చయించుకొన్నది"

మొత్తం తీర్మానంపై వోటింగు తీసుకోబడడానికి ముందు, "ఈ తీర్మానం ప్రపంచ ప్రజాశకు పూర్తిగా విరుద్ధంగావున్న"దని సోవియెట్ ప్రతినిధి మిస్టర్ జాకబ్ మాలిక్ ప్రకటించాడు

పూర్తిగా ఫ్రాంకో స్పెయిన్ వెలి

మిత్రరాజ్యాలకు సమితి జనరల్ అసెంబ్లీ తాఖీదు

వాషింగ్టన్, అక్టోబర్ 19—

స్పెయిన్‌లోకల తమ రాయబారులను ప్రతినిధులను మిత్రరాజ్యాలు తక్షణమే పిలిపించి వెయ్యాలని కోరుతూ మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఒక తీర్మానం చేసింది. తీర్మానానికి అనుకూలంగా 34 మంది, వ్యతిరేకంగా ఆరుగురు వోటు చేశారు.

వ్యతిరేకంగా వోటు చేసిన దేశాలలో ముఖ్యమైనవి లాటిన్ అమెరికన్ రిపబ్లిక్కులు.

విదేశాలకు సహాయం చేసే విషయంలో, అమెరికన్ సెనేటు ఆగస్టు ఒకటవ తేదీన ఒక తీర్మానం చేసింది. ఋణాలరూపంలో స్పెయిన్‌కు కోటి డాలరవరకు ఆర్థికసహాయం చెయ్యడానికి ఆ తీర్మానంలో ఒక సవరణ పొందుపరచబడింది కూడా.

స్పెయిన్‌లోని ఫాలంగిపార్టీ సభ్యులెవరూ అమెరికాలో ప్రవేశించరాదని అమెరికన్ న్యాయశాఖ ఆదేశించినట్లు నేడిక్కడ ప్రకటించబడింది ఆ పార్టీసభ్యులందరు, నియంతృత్వ పక్షీయులని న్యాయశాఖ పేర్కొన్నది

స్పెయిన్‌లో చట్టబద్ధంగా పరిగణించబడుతున్న పక్షం ఒక్క ఫాలంగి పార్టీయే స్పెయిన్ అధినేత జనరల్ ఫ్రాంకోయే ఆపార్టీకి కూడా అధినేత. రైమాండో ఫెర్నాండెజ్ కెసాదాకి కార్యదర్శి ఈ పార్టీ రద్దుచెయ్యబడుతుందని యుద్ధానంతరం వదంతులు ప్రబలినాయి కాని, ఫాలంగి వారిలో కొత్త నేషనల్‌కౌన్సిల్ నియమించబడడంతో ఈ వదంతులు మాసిపోయాయి.

ఈ సందర్భంలో, అమెరికన్ విదేశాంగశాఖ కార్యదర్శి మిస్టర్ మైకేల్ మెక్ డర్మాట్ ఇలా అన్నాడు:-

"అమెరికాలో ఫాలంగి పక్షీయులకు ప్రవేశమిచ్చే విషయమై ఇంకా పరిశీలన జరుగుతూనే వున్నది. తిరిగి తుది ఉత్తరువులు వచ్చేవరకు వారికి పర్మిట్లు ఇచ్చే విషయంలో ఎట్టి నిర్ణయాలు చెయ్యవద్దని స్పెయిన్‌లోని కాన్సలేట్ ఉద్యోగులకు విదేశాంగశాఖ ఉత్తరువులిచ్చింది. కొత్తగా అమెరికాలో ప్రవేశపెట్టబడ్డ దేశభద్రత చట్టాన్ని ఫాలంగి పక్షీయులకు వర్తింపచెయ్యవలసిందిగా వలస శాఖ ఉద్యోగులకు, అమెరికన్ రేవులలో పనిచేసే ఉద్యోగులకు న్యాయశాఖ ఉత్తరువు లిచ్చిన విషయం విదేశాంగ శాఖకుకూడా తెలియ చెయ్యబడింది.

అక్టోబర్ 17 వ తేదీకి పూర్వమే ప్యాస్‌పోర్టు తీసికొని, అప్పుడే అమెరికాకు బయలుదేరిన ఫాలంగి పక్షీయు లెవరైనావుంటే వారిని రేవుల వద్ద నిలిపి, వలస శాఖాధికారులు కొన్ని విషయాలు అడుగుతారు

ఇటువంటివారు తిరిగి స్పెయిన్‌కు పంపించబడతారో లేదో, నే నిప్పుడు చెప్పలేను. ఈ విషయమంతా ఇంకా పరిశీలనలో వున్నది."

క్రొత్త తెలుగ రికార్డులు!

N.28698 (హాస్యం)

శ్రీ కె. గురునాధరావు

జంపరు జాకట్లు

శ్రీ కె. గురునాధరావు & శ్రీమతి ఏ. వి. సరస్వతి

జామి పళ్లు

N.28699 (జాతీయ గీతము)

శ్రీ పి. సూరిబాబు

మహాత్మ ప్రశంస

భిన్న రూపములు

HIS MASTERS VOICE "హిస్ మాస్టర్స్ వాయిస్"

కృష్ణవేణి సిరా

30 వత్సరములుగ, విచక్షణాపరులకు, వ్రాత సుఖము నొసగి, ఖ్యాతి బొందినది.

Sole Distributors — నేషనల్ ప్రాడక్ట్సు సిండికేట్, యింతు మాన్షన్ మద్రాసు 1.

KIZ-3-TG

కోకిల

ప్రసిద్ధిచెందిన మా "కోకిల" అగరవత్తులనే ఎప్పుడును ఉపయోగించి ఆనందింపుము

N.K. సుబ్బయ్య శెట్టి & సన్స్ కోకిల బిల్డింగ్ బెంగళూరు, 2.

మీరు దోషులౌతారు

సుమా!

- ఆహారాన్ని వ్యర్థపరచినా
- రేషనింగ్ నిబంధనలను పాటించకపోయినా
- జాతీయ విషమస్థితిలో మీ విధులను మీరు నిర్వహించకపోయినా.

అధికాహారోత్పత్తి చేయండి

AC.138 TG

చెన్నపురి

మద్రాసు, అక్టోబర్ 19—

చెన్ననగరంలోని వయోజన విద్యాప్రచార సంఘాల మహాసభకు నిన్నసాయంకాలం రాజాజీ హాల్‌లో శ్రీ ఎస్. ఎస్. రాజగోపాలన్ ప్రారంభోత్సవం చేశారు వయోజనులకు విద్య గరపడానికి విద్యావంతులు ముందంజవేయాలని ఆయన ఉద్బోధించారు మహాసభ మూడురోజులపాటు జరుగుతుంది.

• • •

చూళైలోని హిందూ యూనియన్ కమిటీ స్కూల్ స్వర్ణోత్సవాలు వైభవోపేతంగా జరుపబడుతున్నవి నిన్న సాయంకాలం ముఖ్యమంత్రి శ్రీ పి. ఎస్ కుమారస్వామిరాజా అధ్యక్షతన స్కూలు సంస్థాపకుని దినోత్సవం జరుపబడింది.

• • •

దీపావళి పండుగ సందర్భంగా సైదాపేట చేనేత కార్మికులకు అదనంగా నూలు సరఫరా చేయవలసిందని సైదాపేట నూలు వంపక సహకార సంఘం అధ్యక్షుడు మద్రాసు కంట్రోల్ వస్తువుల డైరెక్టర్‌కు విజ్ఞప్తిచేశారు. నిత్యజీవితావసరానికి కేటాయించిన కోటా ఈపరకే వినియోగించబడినందున కార్మికులు ఎనుజులేక బాధపడుతున్నారని కూడా ఆయన తెలియజేశారు.

• • •

సంస్కృత మహోపాధ్యాయుడు ప్రొఫెసర్ హిరయన్నకు అస్తమయంపట్ల తమ తీరని సంతాపం ప్రకటిస్తూ నిన్నసాయంకాలం మద్రాసుసంస్కృత పరిషత్తు ఆధ్వర్యాన మైలాపూర్‌లోని సంస్కృత కళాశాలలో జరిగిన పెద్దసభలో ఒక తీర్మానం చెయ్యబడింది. హిరయన్న విరచించిన వ్యాసరాజాలను, సమీక్షలను, లేఖలను, పుస్తకాలను సేకరించి పెద్దగ్రంథంగా ప్రచురించడానికి కూడా తీర్మానించబడింది. ప్రొఫెసర్ పి ఎస్. శ్రీనివాసాచారిగారు సభకు అధ్యక్షత వహించారు.

• • •

అక్టోబర్ 21 వ తేదీ సాయంకాలం నాలుగు గంటలకు వివేకానంద కాలేజీగా కాలేజీ ఆంధ్ర సాహితీ సమితి ఆధ్వర్యాన జరగగల సభలో శ్రీ స్థానం నరసింహారావుగారు "నాట్యకళ" గురించి ఉపన్యసిస్తారు.

• • •

ఉత్తరభారతీయుల బహిష్కరణోద్యమం: మంత్రి శ్రీ భక్తవత్సలం నిరసన

మద్రాసు, అక్టోబర్ 19—

ఉత్తర భారతీయులను బహిష్కరించడానికి వారి దుకాణాలముందు పికెటింగ్ జరపడానికి ద్రావిడ కజగం తలపెట్టి సాగిస్తున్న కార్యక్రమం పట్ల మంత్రి శ్రీ ఎమ్ భక్తవత్సలం తీవ్రనిరసన ప్రకటించారు రాజకీయరంగంలో తమ పార్టీ పెద్దిపోతుండగా ఏదో పొకవని సాగిస్తూవుండడం కోసం కజగంపేసిన ఎత్తు యిదని వక్కాణించారు.

నిన్న సాయంకాలం లక్ష్మీపురం యువజన సంఘం కార్యాలయంలో జరిగిన స్వతంత్రసంఘం వార్షికోత్సవంలో ఉపన్యసిస్తూ కజగంవారు తమిళుల శ్రేయస్సుకోసమే ఈ ఆందోళన సాగిస్తున్నామని చెప్పడమేకాని ఇందువల్ల కలిగే దారుణపరిణామాలను గుర్తించలేకుండా వున్నారని విమర్శించారు బొంబాయి ఢిల్లీ, కలకత్తా మున్నగు పెద్దపెద్దనగరాలలో అసంఖ్యాకంగావున్న తమిళులగతియేమికానున్నదో వారు ఆలోచించలేదని కూడా పేర్కొన్నాడు.

ప్రజాభిప్రాయం ఈ ఆందోళనను అణచి వేయగలదనే ఆశాభావాన్ని ప్రకటించారు.

హిందూమహాసభ నాయకుని ఖండన

మద్రాసు, అక్టోబర్ 18—

"బ్రాహ్మణులపైన, ఉత్తరాదివారిపైన ప్రత్యక్ష చర్యతీసుకొనడానికి" ద్రావిడకజగంచేసిన తీర్మానాన్ని ఖండిస్తూ హిందూమహాసభ ప్రతిఘటిస్తుందని తమిళనాడు హిందూమహాసభ అధ్యక్షుడు శ్రీ కె. శివనదిదేవర్ నేడు ఒక ప్రకటనచేశారు. నాన్ని ఖండిస్తూ హిందూమహాసభ సమైక్యాన్ని ఛిన్నాభిన్నం చేయగల ఈ కుయత్నాన్ని

చెన్నపట్నంలో కాస్మిక్ కిరణ పరిశోధనలు

పౌరులకు విజ్ఞప్తి

మద్రాసు, అక్టోబర్ 20—

రోచెస్టర్ యూనివర్సిటీవారు, దాదాపుగా సంవత్సరం చెన్నపురిలో కాస్మిక్ కిరణ పరిశోధనలు జరుపుతారు.

వీరు ఒక ప్రత్యేక యంత్రాన్ని చిన్నపీపాలో అమర్చి ఎనుపుచుచ్చ గాలిగుమ్మటాలను, బెలూన్‌లకు కట్టి ఆకాశంలో దాదాపు 18 మైళ్ళ ఎత్తుకు పంపుతున్నారు ఇవి బయలుదేరిన సలం నుంచి నూరుమైళ్లు లేక అంతకుమించిన దూరం గల ప్రదేశంలోపడవచ్చు క్రిందపడిగిన యంత్రాలను సాకల్యంగా పరిశీలించి పరిశోధనలు జరుపుతారు. క్రిందపడిన పీపాను చూచినవారు వెంటనే "మెటీయర లాజికల్ సెంటర్, మద్రాసు" అన్న చిరునామాకు "ఎక్స్‌ప్రెస్ టెలిగ్రాం" యిచ్చినట్లయితే వారికి నూరురూపాయల బహుమతి పంపబడుతుంది. క్రిందపడిన భాగాలను జాగ్రత్తగా దాచి ఎంత తగలకుండా కాపాడాలి పీపాను తగుస్థలంలో చుట్టి అధికారులువచ్చి తీసుకొని పోయేవరకు జాగ్రత్తగా చూడాలి

విద్రోహకర చర్యలలో పాల్గొనే ఉపాధ్యాయులకు శిక్ష

మద్రాసు, అక్టోబర్ 18—

సత్ప్రవర్తన లేనటువంటి, విధినిర్వహణ సరిగా చేయనటువంటి విద్రోహకర చర్యలలో పాల్గొన్నటువంటి ఉపాధ్యాయుల సర్టిఫికేట్లను రద్దుచేయడానికి విద్యాశాఖ డైరెక్టర్‌కు అధికారమిస్తూ మద్రాసు విద్యానియమావళి సవరించబడినట్టు నేడు ప్రకటించబడింది.

మినిస్టీరియల్ సర్వీసు పరీక్షలు

మద్రాసు, అక్టోబర్ 18—

మినిస్టీరియల్ సర్వీసు పరీక్షలు (గుమాస్తా, టైపిస్టు ఉద్యోగాలకు) అక్టోబర్ 30, 31 తేదీలలో లోగడ ప్రకటించిన కేంద్రాలలో జరుపబడతవని మద్రాసు పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీ తెల్పుతున్నారు.

మద్రాసు, అక్టోబర్ 19—

మద్రాసు విశ్వవిద్యాలయం ఆంధ్రశాఖాధ్యక్షులు శ్రీ నిడదవోలు వెంకటరావుగారి మాతృశ్రీ జోగమ్మగారు నిన్న సాయంకాలం నాలుగుగంటలకు తమ కుమారుని యింట పరమపదించారు 80 సంవత్సరాల వృద్ధురాలైన ఈమె పరోపకార పరాయణురాలని ప్రసిద్ధిగాంచారు.

చెల్లారాం దుకాణంముందు పికెటింగ్

కిషన్‌చంద్ చెల్లారామ్ బట్టలదుకాణంముందు ద్రావిడకజగం వాలంటీర్లు నిన్నసాయంకాలం కూడా పికెటింగ్ జరిపారు. అక్కడ జనసమూగకుండా పోలీసులు కట్టుదిట్టం చేశారు. ఈ పికెటర్లను పికెట్ చేస్తానని చెప్పిన స్వామి సత్యానంద సరస్వతిగారిని పోలీసులు స్టేషన్‌కు తీసుకొనిపోయి పికెటర్లు చెదరిపోయినాక విడిచిపెట్టినట్లు తెలుస్తున్నది.

స్వామి సత్యానంద సరస్వతి ఈ సందర్భంగా ఒక ప్రకటనచేస్తూ రాజ్యాంగం ప్రకారం ఇట్టి పికెటింగ్‌కు రాష్ట్రప్రభుత్వాలు అనుమతించ కూడదని, ఇట్టి చట్టవిరుద్ధ చర్యలను చూస్తూ ఎలా వూరుకొన్నారో ప్రభుత్వంవారు సంజాయిషీ యివ్వాలని వక్కాణించారు

వృత్తిజ్ఞానంతో, ప్రత్యక్ష అనుభవానికి సమన్వయం

ఇంజనీరింగ్, టెక్నాలజీ విద్యాప్రాముఖ్యతను గురించి మద్రాసు ముఖ్యమంత్రి ఉద్బోధ

మద్రాసు, అక్టోబర్ 19—

విద్యాధికులైన యువకులు స్వయంగా పారిశ్రామిక వ్యాపార సంస్థలను నెలకొల్పి దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పడే అవకాశాన్ని నేటి విద్యావిధానం కలిగించడం లేదని మద్రాసు టెక్నాలజీ విద్యాలయ వార్షికోత్సవానికి అధ్యక్షత వహిస్తూ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజా విమర్శించారు. శాస్త్రజ్ఞానం కలిగించడంతోపాటు విద్యార్థులకు అపరిమిత అనుభవాన్ని కూడా కలిగించాలని అన్నారు.

నేటి విద్యావిధానం విద్యార్థుల వ్యయానికేగాని దేశానికి గాని ఉపకరించడం లేదని చెపుతూ, నేటి విద్య నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి బదులు ఎక్కువ చేస్తున్నదని ఆయన అన్నారు

ఏ సంస్థ అయినా ప్రారంభంలో ఎదుర్కొన వలసివున్న కష్టాలన్నిటిని ఎదుర్కొని ఈ మద్రాసు టెక్నాలజీ విద్యాలయం (మద్రాసు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ) పురోగమనం సాగిస్తూ వస్తున్నదని అంటూ, సంస్థ నిర్వాహకుల కార్యదక్షతను ఆయన కొనియాడారు.

ప్రిన్సిపాల్ శ్రీ ఎమ్ కె రంగనాథన్, కార్యదర్శి శ్రీ సుబ్బరాయ అయ్యర్ ముఖ్యమంత్రికి, అతిథులకు స్వాగతం ఇచ్చారు. ఆటపాటలలో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్యమంత్రి బహుమతులను పంచిపెట్టారు.

అతర్వాత మాట్లాడుతూ, పారిశ్రామిక, సాంకేతిక, యాంత్రిక విద్యను అభివృద్ధిచేసి దేశానికి అమూల్యమైన సేవను చెయ్యడానికి ఈ సంస్థ పూనుకొన్నదని శ్రీ కుమారస్వామి రాజా అన్నారు. ఈ సంస్థ పూనుకొన్న కార్యక్రమం సాఫల్యతా పూరితమైనట్టిదని, దాని విజయం ఈ విద్యాలయ నిర్వాహకుల కార్యదక్షత మీదనేగాక, ప్రజలమీద కూడ ఆధారపడివున్నదని ఆయన అన్నారు.

ఈ విద్యాలయ స్థాపనలో ప్రాథమిక ఖర్చుల నిమిత్తం మద్రాసుప్రభుత్వం బడులక్షల రూపాయల గ్రాంటు ఇచ్చిందని చెపుతూ, ఇంకా ఇతర విధాల సహాయం కూడ దీని అభివృద్ధికి కావలసివున్నదని ఆయన అన్నారు. ఇండియా ప్రభుత్వాన్ని సహాయం అడగడం మంచిదనే నన్నారు. మద్రాసు ప్రభుత్వంకూడ ఇండియాప్రభుత్వానికి బలంగా రికమెండు చేసిందన్నారు. పారిశ్రామిక విద్యాభివృద్ధిని సాధించడానికి ఇండియాప్రభుత్వం పూనుకొన్నదని, కాగా ఈ సంస్థకు బాగా ఎక్కువగానే గ్రాంటు ఇవ్వవచ్చునని ఆయన ఆశను వెలిబుచ్చారు.

ఇటువంటి పారిశ్రామిక విద్యాసంస్థలు ఎక్కువగా స్థాపించబడాలనడంలో ఎవరికీ అభిప్రాయ భేదం వుండదని అంటూ, దేశ ఆర్థిక పునర్నిర్మాణం జరగాలంటే సమర్థులైన సాంకేతిక విద్యా నిపుణులు కావాలని. విద్యా విధానం పాత విషయాలనే పట్టుకు వేలాడగూడదని ఆయన వక్కాణించారు. మన మామూలు కాలేజీలు బోలుగా పట్టభద్రులను ఉత్పత్తి చేస్తున్నాయన్నారు. ఆ పట్టభద్రులు గుమాస్తా గిరులకంటె మరెందుకూ పనికిరావడం లేదని, అత్యధికంగా ఉత్పత్తి అవుతున్న పట్టభద్రులకు అందరికీ ఉద్యోగాలిచ్చే స్థితిలో ప్రభుత్వం లేదన్నారు.

వైద్యం, ఇంజనీరింగు టెక్నాలజీ మొదలైన విషయాలన్నీ సమన్వయపరచవాలని విద్యావిధానంవల్ల లాభంలేదని, పుస్తక జ్ఞానంతోపాటు ఆచరణ అనుభవం కూడ విద్యార్థులకు కలిగించబడాలని ఆయన వక్కాణించారు ఇప్పుడు మన వైద్య ఇంజనీరింగు కాలేజీలలోకూడ విద్యాధ్యయనం పూర్తికాగానే యువకులు స్వతంత్రించి సొంత సంస్థలు స్థాపించుకోడానికి తగిన విధంగా విద్యగరపబడడం లేదని అందుకు తగిన సాధన సంపత్తికూడా మన కాలేజీలకు లేదని ఆయన అన్నారు, ఈ లోపం సవరించబడాలని, వివిధ శాస్త్రజ్ఞానంతోపాటు ప్రత్యక్షజ్ఞానం సమన్వయాన్ని పొందాలని ఆయన ఉద్బోధించారు.

ఈ టెక్నాలజీ విద్యాలయం శాస్త్రజ్ఞాన, ప్రత్యక్షఅనుభవాలను రెంటినీ సమన్వయించ ఏమె ప్రాతిపదికగా స్థాపించబడింది అంటూ. ఇటువంటి విద్యాలయం మనకు వున్నందుకు మనమెంతో గర్వపడవలసివున్నదని ముఖ్యమంత్రి వక్కాణించారు ఏరోనాటికల్ ఇంజనీరింగ్, ఆటో మొబైల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్సు, వంటి టెక్నాలజీ ముఖ్యమైన ప్రధాన విషయాలలో శిక్షణ గరపబడుతున్నందుకు, ఉపాధ్యాయులలో విదేశ యూనివర్సిటీ ప్రొఫెసరుకూడ వున్నందుకు ఆయన సంతోషాన్ని వెలిబుచ్చారు.

సంస్థ మేనేజిమెంటు సంఘం తరఫున మాట్లాడుతూ ఇంపిద్యార్థి పిన్న సేవ్వడం తమ ఆదర్శమని శ్రీ సుబ్బరాయ అయ్యర్ అన్నారు. పదాడికి పది 10 గోట్లు ఖర్చయ్యే యాంత్రికపరిశ్రమ మనకు కావాలన్నారు. మోటారు కార్లు, విమానాలు నిర్మించబడాలన్నారు అందుకు శిక్షితులైనవారు అవసరమన్నారు. దీనికంతటా ప్రభుత్వరక్షణ, సహాయంకావాలని, ప్రజలుతోడ్పడాలని అన్నారు.

పిల్లల పుస్తకాలు

ప్రదర్శనను మద్రాసు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

మద్రాసు అక్టోబర్ 19—

పిల్లల పుస్తకాల రచయితల సంఘంవారు ట్రిప్లికేన్‌లోని మున్సిపలపేట హైస్కూలులో నేటి ఉదయం పిల్లల పుస్తకాల ప్రదర్శనను ఏర్పాటుచేశారు ఈ ప్రదర్శనను మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజా ప్రారంభోత్సవం చేశారు

వివిధ విషయాలమీద వ్రాయబడ్డ సుమారు 1000 పుస్తకాలు ఈ ప్రదర్శనలో వుంచబడ్డాయి హైస్కూలులోని మూడు గదులలో ఈ ప్రదర్శన ఏర్పాటుచేయబడింది. ఇందులో 200 పుస్తకాలు తమిళభాషలోను, తక్కినవి ఇంగ్లీషుభాషలోను గలవు.

రచయితల సంఘాధ్యక్షుడు శ్రీ వి గోవిందన్ మాట్లాడుతూ, పిల్లలకోసం ఎటువంటి పుస్తకాలు వ్రాయబడుతున్నాయో పిల్లల తల్లిదండ్రులకు తెలుపడం, వారికి ఆసక్తి కలిగేటట్లు చేయడంకోసం ఈ ప్రదర్శన ఏర్పాటు చేయబడిందని అన్నారు

ప్రదర్శనను ప్రారంభిస్తూ, పిల్లలకోసం వ్రాయబడే పుస్తకాలు బొమ్మలవలె అందంగా, ఆకర్షణీయంగా వుండాలని, వారికి అర్థమయ్యే తేలికభాషలో వ్రాయబడాలని శ్రీ కుమారస్వామి రాజా అన్నారు. ప్రదర్శన జయప్రదం కావాలని ఆశీర్వదించారు

క్రమవిధానంపై పశుగణాభివృద్ధి

ఒంగోలులో ప్రత్యేక కేంద్రం నెలకొల్పబడవచ్చునని మంత్రి శ్రీ ఏ. బి. షెట్టి సూచన

మద్రాసు, అక్టోబర్ 18—

నేడు యిక్కడ మద్రాసు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ అసోసియేషన్ (జంతువైద్య శాస్త్రజ్ఞుల సంఘం) వార్షిక సభకు వ్యవసాయ శాఖామంత్రి శ్రీ ఏ. బి. షెట్టి ప్రారంభోత్సవం జరుపుతూ పశుసంపదరక్షణ అభివృద్ధి సంఘం ప్రభుత్వానికి సూచించిన ప్రణాళికను వెల్లడించారు. బలమైన కోడెదూడలను ప్రభుత్వపు కేంద్రాలలో పెంచడం వాటి సహాయంతోనే పశుసంపదను పెంచి హద్దు పద్దులు లేక తిరిగే పిడ్లకు బుడ్డకొట్టడం ప్రణాళికలోని ముఖ్యంశాలన్నారు.

ప్రధానమైన గ్రామాలలో లేక కొన్నిగ్రామాలకు కలిపి ప్రత్యేక కేంద్రాలు నెలకొల్పి 500 గోవులకు ఒక్కొక్క ఆబోతు వంతున వుండాలని కూడా ప్రణాళిక సూచిస్తున్నదన్నారు. కొంతకాలానికి ఈ కేంద్రాలు చక్కటి పశువృద్ధి కేంద్రాలుగా వర్ధిల్లగలవన్నారు.

ఈ ప్రణాళికకు పెట్టుబడి అవసరం లేదన్న విషయం గమనించాలన్నారు పశుసంరక్షణ, అభివృద్ధి సంఘం పైన పేర్కొన్నటువంటి కేంద్రాన్ని చెన్నరాష్ట్రం లో బహుశా ఒంగోలు ప్రాంతంలో నెలకొల్పాలని తలపోస్తున్నట్లు తెలియజేశారు. భావి పశుసంతతిని చక్కబెట్టడానికై ఉద్దేశించబడిన ఈ ప్రణాళిక ఆధారంగా ఇప్పటి పశుసంపదను అభివృద్ధిపరచడానికై తయారుచేయబడిన ఒక ప్రణాళిక గుంటూరు, బళ్ళారి, తంజావూరు కోయంబత్తూరు జిల్లాలలో అమలుపరచడానికి ప్రభుత్వం ఉత్తరువు చేసిందన్నారు.

పశువ్యాధులను అరికట్టడానికై ప్రభుత్వం తగు చర్యలు తీసుకుంటున్నదని పేర్కొంటూ పెద్ద పెట్టున వ్యాధివ్యాపించనప్పుడు టూరింగ్ మాదిరి చిన్న చికిత్సా కేంద్రాలను ఏర్పాటు చేయవలసిందని టూరింగ్ అసిస్టెంట్ సర్జన్‌లను ఆదేశించినట్లు తెలియజేశారు. ఈవరకే ఇట్టి కేంద్రాలు 81 నెలకొల్పబడినవని, త్వరలో మరి 88 ప్రారంభించబడనున్నవని తెలియజేశారు.

పట్టాపుచ్చుకొన్న జంతు వైద్య శాస్త్రజ్ఞులు ఉత్తమ శిక్షణ పొందడానికి మద్రాసు వెటర్నరీ కాలేజీలో "రిఫ్రెషర్ కోర్స్" ప్రారంభించబడినదని తెలియజేస్తూ వెటర్నరీ డాక్టర్లందరూ అక్కడ చేరి ఉత్తమ ప్రయోజనం పొందాలని ఉద్బోధించారు.

తమ జీత భత్యాలను పెంచాలని పశువైద్యశాస్త్రజ్ఞులు చేసిన అభ్యర్థనను ప్రస్తావించి ఉద్యోగులపట్ల ప్రభుత్వానికి సానుభూతి లేకపోలేదని అయితే ఇప్పటి ఆర్థికస్థితిలో ప్రభుత్వం ఏమీ చేయలేకపోతున్నదని చెప్పారు. ... కార్యరంగాన్ని విస్తృతంచేయుటంతప్ప ప్రభుత్వం చేసేదేమిలేదని అంటూ ... దేశసేవ చేయడానికి ఈ విధంగా కల్పించిన అవకాశాన్ని ఉపయోగించుకోమన్నారు

డాక్టర్ జి ఏ శాస్త్రిగారు (సంఘ కార్యదర్శి) సభాసదులకు స్వాగతం చెప్పారు. డాక్టర్ ఆర్ వి రమణి అయ్యర్ సభకు అధ్యక్షత వహించారు

పనులులేని హరిజనులకు బ్రతుకు తెరువు

మంత్రి పద్దకు రాయభారం

మద్రాసు అక్టోబర్ 18—

చెన్న నగరంలోని అనేక హరిజన సంఘాల తరఫున ఒక రాయబారవర్గం నిన్న సెక్రెటేరియట్‌లో హరిజనాభ్యుదయ శాఖా మంత్రి శ్రీ. వి. ఐ. మునిస్వామిపిళ్లైను కలుసుకొని గృహవసతి లేని మూలాన గడుపుతున్నటువంటి హరిజనులకు, పనులు లేని హరిజనులకు ప్రభుత్వం తన ఎంత సహాయం చేసినట్లయితే సహకార పద్ధతిపై వారు కుటీర పరిశ్రమలు నెలకొల్పుకుంటారని తెలియజేశారు.

ఈ విషయమై ఆలోచిస్తానని మంత్రి హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది. రాయబార వర్గంలో క్రింది సభ్యులు కలరు. శ్రీ ఆర్. వీరఆదిమూలం, శ్రీ ఏ. మునుస్వామి, శ్రీ ఏ. ఎమ్ రత్నస్వామి,

దొంగరాల కొండపద్ద కమ్యూనిస్టు దళంపై పోలీసుల దాడి

పోరాటంలో యర్రా నరసయ్యతో సహా, 7 గురు కమ్యూనిస్టుల మరణం

సికింద్రాబాదు, అక్టోబర్ 18—

నల్లగొండజిల్లా ఆలూరు పోలీసు స్టేషన్‌కు చెందిన పబేలీగూడా గ్రామం పొలిమేరలోని దొంగరాల కొండపట్టిగల కమ్యూనిస్టు స్థావరంపై పోలీసులు దాడిచేసి, ఈ ప్రాంతంలో అనేక హత్యలకు కారకుడైన యర్రా నరసయ్య అనే సిద్ధాంకి గ్రామ కమ్యూనిస్టును కాల్చి చంపారు

ఈ దాడిలో మిందిగురు పోలీసులతో ఒక గంటకాలం తీవ్రంగా పోరాడినట్టు తెలుస్తున్నది ఈ పోరాటంలో నరసయ్యకాక మరొక ఆరుగురు ఈ కమ్యూనిస్టులు సంహరించబడ్డారు

ఒక మాంచెస్టర్ రైఫిల్, 31 రౌండ్ల మందు సామాను ఒక 12 బోర్‌తోటా, రెండు ప్యాక్ లతోసహా ఒక చేతిబాంబు, మందులు, కమ్యూనిస్టు సారస్వతం, రు 190 ల రొక్కం ఇచ్చట పోలీసులు వశపరచుకున్నారు.

రాయచూరు కాల్పుల విచారణకు హైదరాబాదు ప్రభుత్వం ఉత్తరువు

సికింద్రాబాద్, అక్టోబరు 18—

ఇటీవల రాయచూరులో గవర్నమెంటు ధాన్యం గోడాముల లూటీ సందర్భంలో జరిగిన పోలీసు కాల్పులనుగురించి విచారించడానికి లోగడ ఒక ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడుగా పనిచేసిన శ్రీ ఆరావముదు అయ్యంగారిని నియమించింది. ఆయనకు అవసరమైన సహాయం యావత్తూ చేయవలసినదిగా అధికారులకు ఉత్తరువు చేయబడినది.

గడచిన సెప్టెంబరు 20 వ తేదీన రాయచూరులో ప్రభుత్వగోదాములను గుంపుజనోచు కొనగా పోలీసులు కాల్పులు చేసినందున ఒక వ్యక్తి చనిపోయి, 14 మంది గాయపడ్డారు. దర్మిలా గాయపడ్డవారిలో మరోయిద్దరుకూడా మరణించారు.

నల్ల నరసింహులకు విధించిన ఉరిశిక్ష

హైకోర్టుచె ధ్రువీకరణ

సికిందరాబాద్, అక్టోబర్ 18—

నల్ల నరసింహులు, జన్నూరు దుర్గయ్య అనే కమ్యూనిస్టులకు నల్లగొండ స్పెషల్ ట్రిబ్యునల్ విధించిన ఉరిశిక్షను హైదరాబాద్ హైకోర్టు ఖాయం చేసింది.

వీరిద్దరూ హైదరాబాద్ హైకోర్టు లాకప్ నుంచి తప్పించుకుని పారిపోవడం "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమె.

వీరు పోలీసు చర్యలకు ముందు, నల్లగొండ జిల్లాలోని ఒక గ్రామంలో దాడి జరిపి ముగ్గురు కాంగ్రెసు వారినిహత్య చేసినట్లు నేరం ఆరోపించబడింది

కింగారి అచ్చయ్య వధ

పారుపల్లి పుల్లయ్య దళసభ్యుడు

సికిందరాబాద్, అక్టోబర్ 18—

వరంగల్ జిల్లా బ్రాహ్మణపల్లి సమీపంలో గత వారం పోలీసులతో జరిగిన సంఘర్షణలో పారుపల్లి పుల్లయ్య దళానికి చెందిన కింగారి అచ్చయ్య కాల్చి చంపివేయబడ్డాడు.

ఇద్దరు రజాకార్ల అరెస్టు

పోలీసుల కను మరిగి తప్పించుకొని తిరుగుతున్న అబ్దుస్సత్తార్, అక్బర్‌అలీ అహమదాలీ అనే ముగ్గురు రజాకార్లు నిన్న ఫతేదర్వాజావద్ద అరెస్టు చేయబడ్డారు

పత్తిపంట పరిస్థితి

ఈసారి పత్తి బాగా పండినట్టు అంచనావేయబడింది.

ఈ సంవత్సరం 77,494 ఎకరాలలో పత్తి పండించబడింది.

ఈ పంటకాలం ప్రారంభమైంది. మొదలు ఇంతవరకు 2 26393 పేన్ల పత్తి సిద్ధపరచబడింది 1,61,557 పేన పత్తి ఎగుమతి చేయబడ్డాయి

హైదరాబాదు మాజీ మంత్రుల కేసు

ట్రిబ్యునల్ అధికారాలను గురించి ఫుల్ బెంచి వివాదం

హైదరాబాదు, అక్టోబర్ 17—

హైదరాబాదు మాజీ మంత్రుల కేసును విచారించే అధికారం లియకుల గిరిలో ఏర్పరచబడిన స్పెషల్ ట్రిబ్యునల్‌కు లేదని మధ్రాయిలు న్యాయవాది మిస్టర్ డి కె యం. మెక్‌కెన్నా కె సి దాఖలు చేసిన పిటిషన్ నిన్న ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆర్. యస్. నాయక్, న్యాయమూర్తులు, శ్రీ శ్రీ పతిరావు ఎల్కెట్కర్, మిస్టర్ మహమ్మద్ అహ్మద్ అన్సారీలు గల ఫుల్ బెంచి ఎదుట విచారణకు వచ్చింది

ఈ పిటిషన్‌పై లోగడ డివిజన్ బెంచి విచారణ జరిపి ఫుల్ బెంచికి పంపింది

మిస్టర్ మెక్‌కెనా కె సి ఫుల్‌బెంచి ఎదుట వాదిస్తూ, ట్రిబ్యునల్ నియామకం నవభారత రాజ్యాంగంలోని 14 వ సూత్రానికి విరుద్ధంగా వున్నందున చెల్లనేరదనీ, హైదరాబాదు ప్రభుత్వ చట్టాలు ముద్దాయిలకు వర్తించనందున ట్రిబ్యునల్ నియమావళి అక్రమమైనదనీ అన్నారు

ఈ కేసును విచారించె అధికారం స్పెషల్ ట్రిబ్యునల్‌కులేదని పుల్‌బెంచి తీర్మానించినట్లయితే ముద్దాయిలను విడుదలచేసి, తర్వాత ఏమికోసం సివిల్‌చర్య ప్రభుత్వానికి వదిలిపెట్టాలిగాని కేసును మామూలు కోర్టులకు విచారణనిమిత్తం పంపరాదని వాదించారు. ట్రిబ్యునల్ రెగ్యులేషన్‌లోని కొన్ని నిబంధనలు చెల్లనేరవని పుల్ బెంచి నిర్ణయించే పక్షంలో వానికి బదులుగా హైదరాబాద్ క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లోని నిబంధనలు వర్తింపజేయాలనడం సరికాదన్నారు. ఒకవేళ భారత రాజ్యాంగ చట్టం 21 వ సూత్రం ప్రకారం ట్రిబ్యునల్ నియామకం సరియైనదేనని భావించినప్పటికీ 14 వ సూత్రంలో పేర్కొనబడిన అంశాలకు సరిపడేటట్లుండాలన్నారు. ప్రభుత్వ దృష్టిలో అందరికీ సమానంగా వర్తించగలదనీ, చట్టంద్వారా సమానమైన రక్షణ ప్రసాదించబడగలదని 14 వ సూత్రంలో హామీ యివ్వబడినది.

రేడియో

(ఆదివారం, అక్టోబరు 22)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 6 55 ప్రాతఃస్మరణం, 7-0 తెలుగు వార్తలు, 7-10 నాదస్వర సమ్మేళనం (రికార్డులు). 7-30 వినుకిడి 8-0 ఆంగ్లమున వార్తలు, 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా)

మధ్యాహ్నం 1-0 కల్యాణ-శ్రోతలు కోరిన పాటలు (రికార్డులు); 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 హిందీలో వార్తలు, 1-50 తెలుగున వార్తలు; 4-0 పేరంటము సంస్కృత నాటకములలో నాయికా చిత్రణ. మృచ్ఛకటికములో వసంతసేన — ప్రసంగము కాందపల్లి కనకాంబ కృష్ణం కతయసని —తరంగం, గృహాలంకరణ. ముగులు — ప్రసంగము వంటయింటిలో పదునుబుక్కము.

సాయంత్రం 5-30 టి టి పీఠ, 6-0 ఆంగ్లమున వార్తలు; 6.10 గ్రామీణ ప్రకటనలు, వాతావరణం; 6-20 గీతమంజరి (రికార్డులు); 6.30 "గ్రామసుల కార్యక్రమం"; 7-0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామస్థుల కార్యక్రమం"; 7.30 టి టి. పీఠ; 8-0 పారుపల్లి రామకృష్ణయ్య పంతులు, నలాన్ చక్రవర్తి కృష్ణమాచార్యులు (వయొలిన్), జొన్నలగడ్డ సింహాచలం (మృదంగం), ముత్తుస్వామి దీక్షితుల గౌళపంచక కృతులు, 9-0 ఆంగ్లమున వార్తలు; 9-10 గానసుధ (రికార్డులు); 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 ఉదయగానము (రికార్డులు). 8-0 ఆంగ్లమున వార్తలు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1-0 ఆర్. ఎన్. శ్రీనివాసన్ ఎ. ఐ ఆర్. ఆర్కెస్ట్రా సహా, 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 ఫిలిం సంగీతం (రికార్డులు). 2-10 గానమంజరి (రికార్డులు); 3-0 బుడలూరు కృష్ణమూర్తి శాస్త్రి (గోటువాద్యం), తంజావూర్ ఆర్ నారాయణస్వామి పిళ్ళె (మృదంగం); 4-30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 270.3 మీటర్లలో 6-30 హెచ్. శంకర భాగవతర్; 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 సామాన్య ప్రకటనలు, వాతావరణం, 6 15 ఎన్ కనకం; 6-45 మహారాజపురం సంతానం; 7-30 గీతమంజరి (రికార్డులు); 9-0 ఆంగ్లమున వార్తలు, 9-10 హరీంద్రనాథ ఛటోపాధ్యాయగీతాలు; 9-30 టి. ఎస్. సుబ్రహ్మణ్య భాగవతర్, 9 45 పాశ్చాత్య సంగీతం (రికార్డులు), 10-30 ప్రసార సమాప్తి.

(బి)

270.3, 41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 (రికార్డులు).

270.3, 31.18 మీటర్లలో మధ్యాహ్నం 1-40 "ఫిలిం సంగీతం" (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు; 2-0 విలయ విద్వాంసులు వీణ; 4-15 అటవిదుషు, నిర్వహణ. న్యాంతి రాఘవరావు, 4-0 కదంబము (రికార్డులు).

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 60 93 మీటర్లలో 6.15 "సాయం సంగీతం" (రికార్డులు), 6-30 "గ్రామస్థుల కార్యక్రమం", 7-0 తెలుగున వార్తలు, 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-45 శారద శంకర్; 8-15 ఎరూర్ ఎస్ అనంతరామయ్యర్ (వయొలిన్); 9.30 శ్రోతలు కోరిన పాటలు, (రికార్డులు). 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411.0 మీటర్లలో: ఉదయం 6-55 ప్రాతఃస్మరణ: 7-0 తెలుగున వార్తలు; 7-10 ద్వారం నరసింగరావు (వయొలిన్). 8-0 ఆంగ్లమున వార్తలు, 8-10 (రికార్డులు); 8-30 సలామ్. సాన్ (మొహరం); 9-15 బాలవినోదం నిర్వహణ అన్నయ్య పిల్ల సంగీత గోష్ఠి — బృందగానము నృత్యము, వయొలిన్ వాద్యము, కృతులు, జంటపాట. 9-45 శ్రీ సంసార.

మధ్యాహ్నం 12-30 (రికార్డులు); 1-0 బచ్చోంకా ప్రోగ్రాం; 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు.

సాయంత్రం 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 శరద్ పతంకర్ (ఖ్యాల్ యమన్), 6.30 శ్రోతల పరిచయము- శ్రోతల ఉత్తరాలకి జవాబులు, 6-45 "గ్రామసీమ" బొబ్బిలి కథ (రికార్డులు); 7-0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామసీమ" హైదరాబాద్‌లో పశ్వాభివృద్ధి పరిపంట— ప్రసంగము. గజేంద్రమోక్షము — పురాణ కాలక్షేపము విశేషాలు. మార్కెట్ ధరలు, వాతావరణం, 8-10 న్యాయశాస్త్ర సమ్మత స్వత్వాలు. ఆస్తి హక్కులు. శ్రీ... ప్రసంగము జె. వి నరసింగరావు, 8 30 ఫాన్ సాహెబ్ దీక్షిత (తబలా), 8-40 శరద్ పతంకర్ (ఖ్యాల్ కేదార్), 9-0 ఆంగ్లమున వార్తలు, 9.10 సాంకేతిక వార్తలు, 9-40 ద్వారం నరసింగరావు (వయొలిన్) ,10-10 ప్రసార సమాప్తి

శ్రీ కస్తూరి చంద్రమౌళిగారు

మద్రాసు, అక్టోబర్ 17—

మద్రాసు స్థానిక స్వపరిపాలనశాఖా మంత్రి శ్రీ కస్తూరి చంద్రమౌళిగారు ఈ అక్టోబర్ 18 వ తేదీనుండి 23 వ తేదీవరకు యూనియన్ల్ వాపరి జిల్లాలో జరిగిన తల పెట్టిన సభలు విర్మించుకున్నారు



కోబ్రా బూట్ పాలిష్ బూటుకు ఎక్కువ ప్రకాశమును ఇచ్చును అది తోలుమెరుగ్గా. సహజమైన అందమును తీసుకొనవచ్చి అది క్రొత్తదవలెనున్నట్లు చేయును కోబ్రాతో ప్రతిదినము పాలిష్‌చేసినచో అది తోలును రక్షించును దానిని మెత్తగానుంచును, మరియు బూటు దాం సుఖముగానుండేటట్లుచేయును.

కోబ్రా బూట్ పాలిష్‌ను వాడండి

బ్లేక్, బ్రౌన్ మరియు డార్క్‌టేన్



సులభముగా తెరచుటకు వీలుగా...

CBP. 13-446 TL

అరువు సహాయం

వస్తు విధానంపై సొమ్ము అరువు తీసుకొనవచ్చును. ఒక సర్కారు బాండున్ను. మెంబరు దరఖాస్తుకు రూ 4.0.0 పంపబడును. దాఖిలు పూర్తిచేసి పంపిన వెంటనే మీరు కోరిన అరువు సొమ్ము ముట్టగలదు.

RELIABLE CIRCULATION CO., Post Bag No. 64, CALCUTTA-1.

యాన్మార్

హారిజాంటల్ క్రూడ్‌ఆయిల్ ఇంజన్లు.

విడిభాగములు

ఇప్పుడు మా స్టాకులో సిద్ధముగా యున్నవి, 6 హెచ్. పి. ఇంజన్లు కూడా యున్నవి వలయువారు క్రింది విలాసమునకు వ్రాయవలెను.

అద్దేపల్లి లిమిటెడ్,

23 ఎంబారాకెట్ వీధి మదరాసు 1 పోస్టుబాక్సు 1753 తంతి:- "సర్ సవర్"

రూ. 1,000 పొందండి!

సునాయాసంగా ఆర్జించవలెనన్నచో మీరు యీ రూపాయిలు పొంద గలుగుతారు. నేడే ఈ విలాసానికి వ్రాయండి—

CALICO SILK CO, Post Box 106, CALCUTTA-1.

క్రొత్త త్రివిధ-క్రియగల మోబిలాయిల్‌ను మొదటగా ఉపయోగించుట ఎట్లు

మీ క్రాంక్ కేసును పూర్తిగా ఖాళీ చేసి దాని నిండా క్రొత్త మోబిలాయిలు పోయుటయే అత్యుత్తమ పద్ధతి.

అట్లు కానిచో క్రాంక్ కేసులోని మాలిన్యములను తొలగించి క్రొత్త మోబిలాయిల్‌తో నింపి దాని వాడుక వలన పరిశుభ్రతను కాపాడవచ్చును.

ఈ సర్వోత్తమమును నూనె ప్లాండ్స్ — వాక్యూమ్ ఆయిల్ కంపెనీవారిది.

Mobiloil

GARGOYLE Mobiloil

విజయ సింధూరము

స్త్రీల హిస్టీరియా వ్యాధులకు అమృతము

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ.

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహవ్యాధులు సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స క్యాటలాగు ఉచితం. జి వి రెడ్డి అండ్ కో., "ధన్వంతరాశ్రమము" గోపాలపురం తూర్పు గోదావరి జిల్లా



కొరియాయుద్ధంలో చైనా, సోవియెట్ రష్యాల ప్రవేశం అసంభవమట

—జనరల్ డగ్లస్ మెకార్థర్ దృఢ విశ్వాసం

వాషింగ్టన్, అక్టోబర్ 18—

సోవియెట్ రష్యాగాని, కమ్యూనిష్టు చైనాగాని కొరియా యుద్ధంలో జోక్యం కలిగించుకోబోవని, వేక్‌దీవి సమావేశంలో జనరల్ మెకార్థర్, ప్రెసిడెంట్ ట్రూమన్‌కు తెలియపరిచినట్టు ఉన్నత ప్రభుత్వోద్యోగుల ద్వారా తెలుస్తున్నది.

ఫార్మోజాతోసహా ప్రధానమైన దూరప్రాచ్య సమస్యలన్నింటిని గురించి ప్రెసిడెంట్ ట్రూమన్, జనరల్ మెకార్థర్‌లమధ్య ఏకాభిప్రాయం కుదిరిందనికూడా వీరు సూచిస్తున్నారు.

ఫార్మోజా సమస్యను గురించి, తదితర సమస్యలను గురించి వీరుభయులమధ్య ఏకాభిప్రాయం కుదిరిందని చెబుతున్నవారు ప్రెసిడెంట్ ట్రూమన్ క్రింది ఉద్యోగులు:

అయితే, జనరల్ మెకార్థర్‌తో జరిగిన ఈ సంభాషణలలో పాల్గొన్నవారి ప్రధాన కార్యస్థానం నుంచి ఈ విషయాన్ని ధృవపరుస్తూ ఎట్టి సమాచారమూ వెంటనే తెలియడంలేదు. ఫార్మోజా సమస్యపై తన అభిప్రాయాన్ని మార్చుకున్నానని జనరల్ మెకార్థర్ మాటమాత్రంగానైనా ఒక్కమాటకూడా అనలేదు.

ఇదివరలోనే ఈ విషయమై అమెరికా ప్రభుత్వానికి, జనరల్ మెకార్థరుకు అభిప్రాయభేదాలు కలిగిన సంగతి పాఠకులకు విదితమే.

"కొరియా యుద్ధంలో సోవియెట్ రష్యాకాని, కమ్యూనిష్టు చైనాకాని జోక్యం కలిగించుకోవడానికి సంబంధించి. ఉత్తర కొరియాలో మిత్రరాజ్యసమితి సేనలు ఆక్రమించుకోదగిన భూభాగాన్ని రష్యా, చైనా సరిహద్దులనుండి కొంత దూరంవరకు పరిమితం చెయ్యడానికే నిశ్చయించబడింది.

గతవారాంతంలో వేక్‌దీవిలో జరిగిన సంభాషణలలో ప్రస్తావించబడిన ప్రతి సమస్యనుగురించి, ప్రెసిడెంట్ ట్రూమన్‌కు, ఆయన సహకార్యకు పరియైన, సంతృప్తికరమైన సమాధానాలు లభించినట్టు ఈ ఉద్యోగులు విలేకరులతోడి గోష్ఠిలో వీరు వివరించారు.

వేక్ దీవికి వెళ్లేటపుడు హోనలూలూలో ప్రెసిడెంట్ ట్రూమన్ దాదాపు మూడు గంటలసేపు పైగా సంప్రతించాడని, అప్పుడు జనరల్ మెకార్థర్ అభిప్రాయాలనూ తెలుసుకోవలసిన ముఖ్య సమస్యలు జాబితాను ప్రెసిడెంట్ ట్రూమన్ తయారుచేశాడని వీరు పేర్కొన్నారు.

రీక్ దీవి సంప్రతింపుల సందర్భంలో ప్రెసిడెంట్ ట్రూమన్, జనరల్ మెకార్థర్ ఇష్టాగోష్ఠి సంభాషణలలో మాత్రమే ఫార్మోజా సమస్యను గురించి చర్చించారనికూడా వీరు సూచిస్తున్నారు.

ఈ సమావేశం తరువాతనే జనరల్ మెకార్థర్‌కు తనకు ఫార్మోజా సమస్యపై ఏకాభిప్రాయం కుదిరిందని ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటించాడు. అయినా ఈ విషయమై మరికొంత చర్చించవలసి వున్నదని ప్రెసిడెంట్ ట్రూమన్ జనరల్ మెకార్థర్‌తో ఈ సమావేశానంతరం చెప్పినట్టు తెలుస్తున్నది.

వేక్‌దీవి సంభాషణలలో, కొరియాలో పోరును విరిపివేయడానికి, అక్కడినుంచి అమెరికన్, మిత్రరాజ్యసమితి సేనలను సాధ్యమైనంత త్వరలో ఉపసంహరించడానికి జనరల్ మెకార్థర్ ప్రణాళికలతో సహా యావత్తు యుద్ధ సమాప్తి కార్యక్రమం, కొరియా ఆర్థిక పునర్నిర్మాణ సమస్యలను గురించి ప్రధానంగా చర్చ జరిగినట్టి వీరు సూచిస్తున్నారు.

ఆ సంప్రతింపుల ఫలితంగా ఈ ప్రణాళికలను ఏ విధంగా అమలు జరపాలి? అందు కోసం ఎంత ఖర్చు అవుతుంది వగైరా సమస్యలపైనే రేకుండా కొరియాను సాధ్యమైనంత త్వరలో, యావత్తు అనిమూఖండం హర్షించగల రీతిలో స్వయంపోషకంగా ఉండేటట్టు చేయడానికికూడా వీరుభయులమధ్య ఏకాభిప్రాయం కుదిరిందని కూడా వీరు పేర్కొన్నారు.

ఇండో-చైనాలో నానాటికి క్షీణిస్తున్న సైనిక పరిస్థితినిగురించి, అందువల్ల యావత్తు ఆసియా ఖండంలోను కమ్యూనిజం వ్యాప్తికి కలుగుతున్న దోహదాన్ని గురించి, ఈ సందర్భంలో ఫ్రెంచి యూనియన్ సేనలను పటిష్ఠం చెయ్యడానికి అమెరికా తీసుకోవలసిన చర్యలనుగురించి కూడా ట్రూమన్, మెకార్థర్‌లు చర్చించారట.

ఇండో-చైనాలో అమెరికా సాయుధసేనల ఉపయోగాన్ని గురించి. వీరు చర్చించలేదని. అయితే ఆ ప్రాంతానికి ఆయుధాలను సాధ్యమైనంత త్వరలో హుటాహుటిగా పంపవలసిన ఆవశ్యకతను గురించి మాత్రం ఏకాభిప్రాయం కుదిరిందని తెలుస్తున్నది.

సాధ్యమైనంత త్వరలో జపాన్ శాంతిసంధిని కుదుర్చుకోవలసిన ఆవశ్యకతను గురించి. జపాన్ పునర్నిర్మాణానికి అమలు జరపవలసిన దీర్ఘకాలిక ప్రణాళికను గురించి వీరుభయులు చర్చించారని. శాంతిసంధి రచన పూర్తిఅయి అమలులోకి వచ్చినతరువాతకూడా అమెరికన్ సేనలు ఎంతవరకు ఎన్నిదళాలు ఉంచాలి, వారి బాధ్యతలు ఏమిటి? అన్న సమస్యలపై ప్రెసిడెంట్ ట్రూమన్, జనరల్ మెకార్థర్‌లమధ్య ఏకాభిప్రాయం చాలావరకు కుదిరినట్టు తెలుస్తున్నది.

ఫిలిప్పీన్స్ ఆర్థిక వ్యవస్థను గురించి. ఫిలిప్పీన్స్ సమస్యలనుగురించికూడా వీరుభయులూ చర్చించారట.

1952 నాటికి కొరియానుండి మిత్రరాజ్యసమితి సేనల్ని పూర్తిగా ఉపసంహరించవచ్చనడం తథ్యమనే విశ్వాసాన్ని వారు వెలిబుచ్చారు. ఆ తరువాత అక్కడి రాజకీయ సైనిక సమస్యలను దక్షిణ కొరియనులే తప్పక పరిష్కరించుకోగలరనే ఆశాభావాన్ని వారు ప్రకటించారు.

పఖ్తూనిస్థాన్‌లో పాకిస్థాన్ దుండగాలు

చూస్తూ వూరుకోజాలమని ఆఫ్ఘనిస్థాన్ హెచ్చరిక

లండన్, అక్టోబర్ 18—

కేవలం ఊహామాత్రమైన సరిహద్దుకు అవతల తమ రక్త సంబంధీకులైన ప్రజలపై పాకిస్థాన్ ప్రభుత్వం అత్యాచారాలు చేస్తూవుంటే ఆఫ్ఘన్ ప్రజలు చూస్తూవూరుకోవడం సాధ్యంకాదని లండన్‌లోని ఆఫ్ఘన్ రాయబారి కార్యాలయం నేడొక ప్రకటన చేస్తూ హెచ్చరించింది.

అయితే ఇంతవరకు ఏదైనా ఆ ప్రదేశంలో పోరాటాలు జరిగివుంటే వాటితో ఆఫ్ఘనిస్థానానికి ఎట్టి ప్రమేయమూ లేదని, అక్కడి ప్రజలను ఆఫ్ఘనిస్థాన్ రెచ్చగొట్టి వుండలేదని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

పఖ్తూనిస్థాన్‌లో ప్రజలపై రోజు రోజుకు పాకిస్థాన్ ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్య హింసాకాండవల్ల అక్కడి ప్రజలు ఎక్కువగా బలపడుతున్నారని. ఏమైనా సరే తమ స్వాతంత్ర్యాన్ని నిలుపుకోడానికి సిద్ధపడి వున్నారని అది వెల్లడించింది.

స్వతంత్ర భావ పూరితుడైన మహమ్మద్ అయూబ్‌ఖాన్ పాకిస్థాన్ ప్రభుత్వం పెట్టే బాధలు భరించలేక ఆఫ్ఘనిస్థాన్‌కు వెళ్ళి కొంతకాలముండి, తిరిగి తన స్వదేశమైన దక్షిణ బెలూచిస్థాన్‌కు వెళ్లాడని, వెంటనే అక్కడి ప్రజలంతా ఆయనచుట్టూ మూగి స్వతంత్ర పఖ్తూనిస్థాన్ పతాకను ఎగురవేశారని ఆ ప్రకటన పేర్కొన్నది.

"అంతటితో పాకిస్థాన్‌కు అరికాలిమంట నెత్తికెక్కింది. ఎలాగైనా ఈపఖ్తూనిస్థాన్ ఉద్యమాన్ని అణచివెయ్యాలని పాకిస్థాన్ పూనుకొన్నది ప్రజలపై దౌర్జన్యకాండ ప్రారంభించింది. కాల్పులు జరిపింది. తమ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోడానికి దీక్ష పూనివున్న పఖ్తూన్‌స్థాన్ ప్రజలు జంకలేదు. దౌర్జన్యాలు జరిపేవారిమీద తిరుగబడ్డారు అంతేగాని ఇంతవరకు ఆఫ్ఘన్ ప్రజలుమాత్రం ఈ విషయంలో ఏమీ కలుగజేసికోలేదు" అని ఆ ప్రకటన చెపుతున్నది.

పఖ్తూనిస్థాన్ ప్రజలపై కాల్పులు, బాంబులు వేయడం మొదలైనవి జరిపించడం పాకిస్థాన్‌కు ధర్మంకాదని అంటూ, తమ సోదరులపై ఇంతటి హింసాకాండ జరుగుతుంటే ఆఫ్ఘన్ ప్రజలు చూస్తూ వూరుకోజాలరని, ముందు ఏమిజరిగినా బాధ్యత పాకిస్థానే వహించవలసివుంటుందని కూడా ఆ ప్రకటన హెచ్చరిస్తున్నది.

ప్రపంచపు పత్తి ఎగుమతి

దాదాపు కోటి 27 లక్షల బేళ్ళు

లండన్, అక్టోబర్ 18—

ప్రపంచపు పత్తివ్యాపారం యుద్ధపూర్వపు స్థాయిని అందుకున్నదని తెలుస్తున్నది.

గడచిన జూలై 31 వ తేదీతో సమాప్తమైన సంవత్సరంలో ప్రపంచం మొత్తంమీద పత్తి ఎగుమతి చెరి 500 పౌనుల బరువుగల 1,27,00,000 బేళ్ళవరకు జరిగిందని. ఈ ఎగుమతి అంతకు ముందుసంవత్సరం ఎగుమతికంటే, 16,00,000 బేళ్ళు ఎక్కువని. ఈ ఎగుమతిలో అమెరికా నొకటే 60,08,000 బేళ్లను సరఫరా చేశాయని, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా వ్యవసాయ శాఖ ప్రకటించింది.

"ఫార్మోజా సమస్యపై జనరల్ మెకార్థర్‌తో అభిప్రాయభేదం లేదు"

—విలేకరులతో గోష్ఠిలో ట్రూమన్ ఉద్ఘాటన

వాషింగ్టన్, అక్టోబర్ 19—

గత వారాంతంలో వేక్ దీవిలో జనరల్ మెకార్థర్‌తో జరిపిన సంప్రతింపుల సందర్భంలో ఇండో-చైనా సమస్యను గురించి తాను చర్చించానని, అయితే ఇంతవరకు ఎట్టి నిర్ణయానికి రాలేదని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించాడు.

ఫార్మోజా సమస్యపై తనకూ, కొరియాలో మిత్రరాజ్య సర్వసేనానికీ ఎట్టి అభిప్రాయభేదము లేదని కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటించాడు.

ఈ సమస్య అయిదు వారాల క్రితమే పూర్తిగా పరిష్కారమైపోయిందని, కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ నొక్కి వక్కాణించాడు.

అయిదు వారాలక్రితం చికాగోలో జరిగిన విదేశ యుద్ధ నిర్వహణ నిపుణుల సమావేశానికి ఫార్మోజా సమస్యపై జనరల్ మెకార్థర్ పంపిన సందేశాన్ని తక్షణమే ఉపసంహరించుకోవలసిందని ప్రెసిడెంట్ ట్రూమన్ ఆయనను ఆదేశించిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

జపాన్ శాంతిసంధి, కొరియా పునర్నిర్మాణం, ఇండో-చైనా సమస్యతోసహా ఆసియా సమస్యలను గురించి జనరల్ మెకార్థర్‌తో తాను సంప్రతించానని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

జనరల్ మెకార్థర్‌తో జరిగిన సంభాషణలలో ఫార్మోజా ప్రసక్తి వచ్చిందీ లేనిదీ ప్రెసిడెంట్ ట్రూమన్ బయటపెట్టలేదు.

చికాగో సభకు జనరల్ మెకార్థర్ పంపిన సందేశంలోని అభిప్రాయాలకు ఆ సమస్యపై అమెరికా ప్రభుత్వం ఆలోచనలకూ విశేషంగా వైరుధ్యంకలదన్న సంగతి పాఠకులకు విదితమే. ఇంతకీ ముఖ్యంగాకావలసింది ఫార్మోజాను అమెరికాకు మిత్రులు కానివారి చేతులలో పడనివ్వరాదనేది. ఫార్మోజా భవితవ్యాన్ని మిత్రరాజ్యసమితి నిర్ణయించాలని అమెరికాప్రభుత్వం అభిప్రాయపడుతున్నది.

జనరల్ మెకార్థర్‌తోడి సంభాషణలను గురించి ప్రశ్నించినప్పుడు ఎప్పుడూ లేనిది ప్రెసిడెంట్ ట్రూమన్ ఆగ్రహ లక్షణాలను ప్రదర్శించడం ప్రారంభించాడు.

ఫార్మోజా సమస్యపై జనరల్ మెకార్థర్ అభిప్రాయాలతో మీరు పూర్తిగా ఏకీభవిస్తున్నారా? అని ఒక విలేకరి ప్రశ్నించగా, ప్రెసిడెంట్ ట్రూమన్ ఆగ్రహోదగ్రుడై పిడికిలితో బల్లను గట్టిగాగుద్ది నేను చెప్పదలచుకున్నది ఏమిటో చెప్పనివ్వండని అన్నాడు.

చిత్తశుద్ధిగల ఇద్దరు మేధావుల సమావేశాన్ని కొంతమంది రిపోర్టర్లు, కొందరు కమ్యూనిస్టులు సరిగ్గా అర్థం చేసుకోలేకపోవడం శోచనీయమని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు: "జనరల్ మెకార్థర్ దూర ప్రాచ్యంలో అమెరికా సర్వసేనాని ఆయన అమెరికాప్రభుత్వంలో భాగస్వామి. ఆయన అమెరికా ప్రభుత్వానికి అమెరికా అధ్యక్షునికి విధేయుడుగా ఉన్నాడు. అమెరికాఅధ్యక్షుని విదేశాంగవిధానం ఎట్లకూడా ఆయన విధేయుడే వేక్‌దీవిదర్శనలో మాకు అభిప్రాయ భేదాలు లేనేలేవు.

అది అత్యంత జయప్రదమైన సమావేశాలలో ఒకటి. తాను జన్మలో హాజరైన సమావేశాలన్నింటిలోను ఇంత జయప్రదమైన సమావేశం మరొకటిలేదని జనరల్ మెకార్థర్ చెప్పనే చెప్పాడు నేనూ అదే అనుకున్నాను."

పత్రికా విలేకరులు ఫార్మోజా సమస్యపై ఏదో ఒకటి చెప్పవలసిందని ఒత్తిడి చేయగా ఈ సమస్య నెలరోజులనాడే పరిష్కారం అయిందని అందుచేత ఫార్మోజాను గురించి, జనరల్ మెకార్థర్‌కు తనకుమధ్య పరిష్కారం కావలసిన సమస్య ఏదీ లేదని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

మిత్రరాజ్య సమితి ఫార్మోజా భవితవ్య భోగాను ఇంకా నిర్ణయించవలసి వుండగా, దానిపై దండయాత్ర జరిగితే అమెరికా ఫార్మోజాను రక్షించగలదా? అని ఒకవిలేకరి అడిగిన ప్రశ్నకు జవాబు చెబుతూ, వేక్ దీవి సమావేశంలో ఈ ప్రశ్నను గురించి చర్చించవలసిన పనేమిలేదని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు వంతెన దగ్గరకు వచ్చినప్పుడే కదా దానిని దాటవలసింది అని కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ వ్యాఖ్యానించాడు.

కొరియా యుద్ధానంతర పునర్నిర్మాణ సమస్యను గురించి జపాన్ భవితవ్యాన్ని గురించి జనరల్ మెకార్థర్ అభిప్రాయాలను తెలుసుకోవడంకోసమే తాను వేక్ దీవికి వెళ్ళానని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

ఈ సందర్భంలో ఏమిచేయవలసింది తాము ఉభయులం నిర్ణయించుకున్నామని చెబుతూ, జపాన్ శాంతిసంధిని గురించి ఏ క్షణంలోనైనా రాయబారాలు ప్రారంభించడానికి అమెరికా సిద్ధంగా వున్నదని ప్రెసిడెంట్ ట్రూమన్ మరొక ప్రశ్నకు జవాబు చెప్పాడు. అయినా, ఈ విషయమై దూరప్రాచ్య కమిషన్‌లోగల 11 రాజ్యాలు పూనుకోవడం అవసరమని కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

దూరప్రాచ్య కమిషన్‌లోని 11 రాజ్యాల ప్రతినిధులతో ప్రాథమిక చర్చలు పూర్తికాగానే శాంతిసంధి రాయబారాలు ప్రారంభం కాగలవని ప్రెసిడెంట్ ట్రూమన్ సూచించాడు.

దూరప్రాచ్యంలోని ప్రతి దేశాన్ని గురించి వేక్ దీవిలో తాము చర్చించామని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

అయితే మిత్రరాజ్యసమితిలోకి కమ్యూనిస్టు చైనా ప్రవేశాన్ని గురించి చర్చించలేదని చెబుతూ, జనరల్ మెకార్థర్ రాజీనామాను గురించిన ప్రస్తావనే రాలేదని, పైగా ప్రస్తుత ఉద్యోగం తనకు ఎంతో సంతోషకరంగా ఉందని జనరల్ మెకార్థర్ తనతో చెప్పాడని కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

ఈ పత్రికా విలేకరుల గోష్ఠిలో వేక్‌దీవి సమావేశం విశేషాలనే ఎక్కువగా ప్రస్తావించినా నవంబర్ 7 వ తేదీని జరుగనున్న కాంగ్రెస్ ఎన్నికలలో డెమాక్రేట్ పక్షం గెలుపొందగల అవకాశాలను గురించి కూడా ప్రెసిడెంట్ ట్రూమన్ కొంచెం ప్రస్తావించాడు.

ఈ సారి ఈ ఎన్నికలు 1948 అధ్యక్ష ఎన్నికలు రిపబ్లికన్‌లకు ఆశ్చర్యం కలిగించగలవని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు. కాంగ్రెస్‌లో ప్రస్తుతం డెమాక్రేట్లకుగల మెజారిటీ ఇంకా ఎక్కువ కాగలదని అన్నాడు.

ఈ ఎన్నికలలో డెమాక్రేట్ పార్టీతరపున తాను ఎట్టి ప్రచారంచేయబోనని, అయినా తన వోటును వెయ్యడంకోసం తాను తన స్వస్థలానికి వెళ్లగలనని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

శ్రీనివాసరామానుజం విడిచి పోయిన దస్త్రం

జాతీయ చరిత్రాధార పరిరక్షణ సంఘానికి కానుక

న్యూఢిల్లీ, అక్టోబర్ 17—

సుప్రసిద్ధ గణితశాస్త్రజ్ఞుడు శ్రీ శ్రీనివాస రామానుజం స్వంత కాయితాల దస్త్రాన్ని మద్రాసు పోర్టుట్రస్టు జాతీయ చరిత్రాధార సేకరణ సంఘానికి పంపింది. ఈ దస్త్రం అక్కడ భద్రపరచబడుతుంది.

ఈదస్త్రంలో 103కరకాలకాయితా లున్నాయి. మద్రాసు పోర్టుట్రస్టులో 25 రూపాయల ఉద్యోగం కోసం పెట్టుకున్న దరఖాస్తుతో ప్రారంభమై, ఆయన 33 వ ఏట మరణించినాడనే రిపోర్టుతో ఇవి ముగుస్తున్నవి.

గొప్ప చిక్కు లెక్కలను నిమిషంలో సులువుగా తేల్చివేసే సూత్రాలుగల కొన్ని కాయితాలు వీటిలో వున్నవి.

ఈ దస్త్రాన్ని భద్రపరుస్తారు. కాగితాల ఫోటోలను మద్రాసు పోర్టుట్రస్టుకు పంపుతారట.

బెల్లం గరిష్ఠధర నిర్ణయం

చెరకు, చక్కెర ధరల యథాస్థితి

న్యూఢిల్లీ, అక్టోబర్ 18—

గత సంవత్సరంలోలాగనే చెరకు ధర మణుగు ఒకటికి రు. 1-10-0 లు గాను, చక్కెర ధర మణుగు ఒకటికి రు. 28-8-0 లు గాను వుండడానికి ఇండియాప్రభుత్వం నిర్ణయించింది అంటే ఈ రెంటి ధరలలోను పెంపుదల ఏమీ చెయ్యబడలేదన్న మాట.

చెరకు, చెక్కెరధరలకు అనుగుణ్యంగా బెల్లం ధరలను (గరిష్ఠ ధరలను) నిర్ణయించడానికి ప్రభుత్వం నిశ్చయించింది. ఉత్తరప్రదేశ్, బీహార్, మద్రాసు రాష్ట్రాలలో బెల్లంధర మణుగు 18 రూపాయలుగా నిర్ణయించబడింది తక్కిన రాష్ట్రాలలో ధరలుకూడా త్వరలోనిర్ణయించబడి తాయి కంచెరకక్కర గరిష్ఠధరకూడా త్వరలో ప్రకటించబడుతుంది.

చెరకుగానుగలు, మరగానుగలు, పటికబెల్లపు యంత్రాలు మొదలగు ఉత్పత్తి సాధనాలకు పన్నువేసే పద్ధతి అమలుజరుపబడుతుంది ఈ పద్ధతి పారిశ్రామిక ప్రాంతాలలో అనుసరించబడుతుంది. ఉత్పత్తులను అధికం చెయ్యడమే దాని వుద్దేశం.

ఇండియా ప్రభుత్వం చేసిన ఒక ప్రకటన పై విషయాలను తెలుపుతూ, ఎందుకని పారిశ్రామిక ప్రాంతాలలోను చెరకుగానుగలు లైసెన్సులు ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వాలకు అధికారం యివ్వబడిందని పేర్కొన్నది.

రూపాయి విలువ తగ్గింపు పరిణామాల పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబర్ 19—

ఎగుమతుల సలహా సంఘం అక్టోబర్ 28 వ తేదీన యిక్కడ సమావేశమై, రూపాయి విలువ తగ్గింపువల్ల ఇండియా ఎగుమతి వ్యాపారంలో కలిగిన మార్పులనుగురించి, కొన్నికొన్ని వస్తువుల విషయంలో ఈ సంవత్సరం అవలంబించదగు ఎగుమతి విధానం గురించీ పరిశీలించగలదని తెలుస్తున్నది.

ఎగుమతి సలహా సంఘానికిగల అధికారాలను గురించీ, కొన్నికొన్ని వస్తువుల విషయంలో ప్రత్యేకంగా పరిశీలన జరపడానికి ఉపసంఘాలను నియమించే విషయం గురించీ కూడా చర్చ జరుగగలదట.

విమాన పోలీసులు

లండన్, అక్టోబర్ 18—

పోలీసుల విధి నిర్వహణలో హెలికాప్టర్ విమానాలను ఉపయోగించడానికి ఎంతవరకు వీలవుతుందో బ్రిటన్‌లో పరిశోధనలు జరుగుతున్నవి ట్రాఫిక్ కంట్రోలులో ఇవి ఉపయోగపడగలవేమో పరిశోధనలు జరుగుతున్నవి ఈ హెలికాప్టర్ విమానాలను మామూలు పోలీసు డ్రైవర్ నడపడం చాలా తేలిక అని భావించబడుతున్నది.

ఫ్లెక్సు పాదరక్షలు లభించినందుకు వీరు నిజంగా అదృష్టవంతులే సుమా!

ఫ్లెక్సు నమ్మకమైనవి ఎక్కువకాలం పనిచేస్తాయి. అందుచేత మీకు లాభకరముగును. స్వల్ప పరుమానానికి మించిన డబ్బు నిరర్థక వేయవలసినవారికి తక్కువ ఖరీదులో వున్న ఫ్లెక్సు చాలా ఉపయోగకారి. ఇంకా అనేక రకాలు అనేక ధరల్లో స్థానిక డీలర్లువద్ద లభ్యం. మీకు పాదరక్షలు కావాలంటే ఫ్లెక్సు కొనడమే ఉత్తమోత్తమమైన కార్యము.

ఫ్లెక్సు సలీమ్ షూస్
కాలేజీ బ్రాండు: మంచిచర్మంతో అందంగా పరికొత్తనమూనాలో తయారైంది రూ 12 మొదలు
స్థానికమన్నులు వగైరాలు అదనం

ఫ్లెక్సు ఆక్సుఫర్డు షూస్
కాలేజీ బ్రాండు: ఈమాదిరిమెత్తని అందమైన పైతట్టు చర్మంతో. రూ. 14/4 మొదలు
సామ్ బ్రాండు: పైషూస్ లాంటిదే. గ్రే రంగుగల పైతట్టు చర్మంతో రు 13/4 మొదలు

చీఫ్ ఫ్లెక్సు ఏజెంట్లు:
భల్లా షూ కంపెనీ,
కాన్పూరు.

సర్వ హక్కులగల నిర్మాతలు
నార్తు వెస్టు టానరీ కంపెనీ, కాన్పూరు. యు. పి.

Stronach F.118

సూపర్
పవర్ బ్యాటరీలు
కారుకు బ్యాటరీ హృదయం వంటిది.



అనేక కార్లు, ట్రక్కులు ఇప్పట్లో రొమ్ము నొప్పి చేత బాధపడు చున్నవి. వీటి నివారణము నకు సూపర్ పవర్ బ్యాటరీలు ఉపయోగించండి. సులభముగా బయలు దేరుటకు. కాంతిగల లైట్లకు గ్యారంటీ గలది.

Manufacturers
POWER BATTERIES (India)
(Prop Parekh Battery Service)
New Queens Road, Opposite "ROXY," BOMBAY-4.

అది మంచిది
అది హాయినిచ్చును
అది పూతినాశిని
అది క్రిమినిర్మూలిని
అది విషసంబంధమైనది కాదు
అది మచ్చలుపడనియ్యదు
అది తినివెయ్యదు
అది
ఇటియోల్



ITL
తయారించువారు:
ది మైసూర్ ఇండస్ట్రియల్ & టెస్టింగ్ లాబొరేటరీ లిమిటెడ్
మల్లేశ్వరం, బెంగుళూరు.
విక్రయ ప్రతినిధులు. బెస్ట్ & కంపెనీ, లిమిటెడ్,
పోస్ట్ బాక్స్ నెం. 63, మదరాసు.

ఇప్పుడు ఈ క్రింది కేంద్రాలలో ప్రదర్శింప బడుచున్నది

ఆర్కేస్ పిక్చర్సు
★ "దేవమనోహరి" ★
★ పి. భానుమతి ★ బి. యస్. సరోజ ★ సి. హొనప్ప భాగవతర్ నటించినది

బెజవాడ	—	జైహింద్	★	నెల్లూరు	—	వినాయకసినిమా
విజయనగరం	—	పూర్ణా	★	ఏలూరు	—	కేసరీ పిక్చర్సు

అనంతపూరు — శారదా టాకీసు :
త్వరలో
కాకినాడ: రాజమండ్రి; విశాఖపట్నం; గుంటూరు.

పూర్ణా పిక్చరువారి విడుదల

ప్రెసిడెంట్ ప్రసాద్ గుజరాత్ పర్యటనం సమాప్తి

సూరత్, అక్టోబర్ 18 —

ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ గుజరాత్‌లో పర్యటనం చేసిన గడచిన నాలుగురోజులలోను, డాంగ్స్‌జిల్లా భవితవ్యాన్ని గురించి పరిశీలించవలసిందని ఆయనకు అనేకమంది విజ్ఞప్తి చేశారు. వియోజకవర్గాల పునర్విభజన ప్రతిపాదనలలో డాంగ్స్‌జిల్లాను నాసిక్‌జిల్లా వియోజకవర్గంలో చేర్చారనీ, అన్ని విధాల గుజరాత్‌లో అంతర్భాగమైన ఈ జిల్లాను గుజరాత్‌లోనే చేర్చాలనీ వీరందరు కోరారు.

ప్రెసిడెంట్ ప్రసాద్ తన పర్యటనలో ప్రభుత్వాన్ని ప్రజలనుకూడా యెదుర్కొంటున్న సమస్యలను వివరించి, ప్రభుత్వం ఒక్కటే వాటిని పరిష్కరించలేదనీ దానికి తోడ్పడవలసిన బాధ్యత ప్రజలపైకూడా కలదనీ. గాంధీజీ పద్ధతులను అవలంబించడంద్వారా, ఇప్పటి సమస్యలను పరిష్కరించడం మాత్రమే కాక, జాతి పునర్నిర్మాణాన్నికూడా సాధించవచ్చునని నిరూపించాలనీ పేర్కొన్నారు.

ప్రెసిడెంట్ వచ్చిన సందర్భంలో వీధులనీ, అలంకరించబడినాయి రాష్ట్రంలోని చూడడానికి మారుమూల, పల్లెలనుంచి అనేకమంది వచ్చారు

జాతీయ విద్య ప్రాముఖ్యత

అహమ్మదాబాద్, అక్టోబర్ 18 —

నాలుగురోజుల పాటు గుజరాత్‌లో పర్యటన చేసిన పిమ్మట ప్రెసిడెంట్ ప్రసాద్ నేటి ఉదయం విమానంలో ఢిల్లీకి వెళ్లిపోయారు.

బయలుదేరేముందు గుజరాత్ విద్యాపీఠంలోని విద్యార్థులను ఉద్బోధిస్తూ ఆయన ఇలా అన్నారు

"సహాయ నిరాకరణోద్యమంలో ఒక భాగంగా గాంధి మహాత్ముడు తలపెట్టిన జాతీయ విద్యా కార్యక్రమాన్ని మీ రిప్పటికీ శ్రద్ధాసక్తులతో కొనసాగిస్తున్నందుకు నా ధన్యవాదాలు. మా రాష్ట్రంలోని ప్రతికూల పరిస్థితులవల్ల, ఈ కార్యక్రమాన్ని అక్కడ అమలుపరచడానికి వీలులేకపోయింది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాతకూడా జాతీయ విద్యకు స్థానమున్నది ప్రభుత్వం, తనంతగా తాను ఇటువంటి ప్రయోగాలను తలపెట్ట లేదు మహాత్ముడు తలపెట్టిన ఈ బేసిక్ విద్యవల్ల నవచైతన్యం కల పౌరుల వృద్ధి జరుగుతుంది. 'ప్రభుత్వం కూడా ఈ విద్యాభివృద్ధికి తగువిధంగా సహాయపడుతుంది."

అనంతరం 30 సంవత్సరాల గుజరాతీ విద్యాపీఠం చరిత్రకల గ్రంథ మొకటి ప్రెసిడెంట్‌కు ఉపహారకరించబడింది బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ బి. జి ఖేర్, శ్రీ కన్యాలాల్ దేశాయ్ ప్రభృతులు ఆయనకు విమానాశ్రయంలో వీడ్కోలిచ్చారు.

పండిట్ నెహ్రూ నిర్ణయంపై రాజేంద్రబాబు సంతసం

సూరత్, అక్టోబరు 17—

కొత్త వర్కింగ్ కమిటీలో చేరడానికి పండిట్ నెహ్రూ ఎట్టకేలకు అంగీకరించినందుకు ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేడు తన సంతోషం తెలియజేశారు.

ఇండో - పాక్ సామరస్యం

శ్రీ గోపాలస్వామి అయ్యంగారి సందేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 17—

ఇండియా-పాకిస్థాన్ మిత్రమండలి ప్రథమ వార్షికోత్సవం సందర్భంలో మండలి కార్యదర్శి శ్రీ పి. యల్. లఖన్‌పాల్‌కు ఇండియా రవాణా శాఖామంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగార్ ఒక లేఖ వ్రాస్తూ, ఇండియా-పాకిస్థాన్‌లలో శాంతిని, అభివృద్ధిని సాధించడానికి ఉభయదేశాలమధ్య మైత్రి దృఢతరం కావాలనీ, ఈ రెండు దేశాల మధ్య సామరస్యాన్ని, సద్భావాన్ని పెంపొందించి ఢిల్లీ ఒడంబడికను సఫలం చేయడానికి ప్రయత్నించడం ప్రతి వ్యక్తి తన పవిత్రకర్తవ్యంగా భావించాలనీ ఉద్బోధించారు.

ఈ సందర్భంలో ఇండియాలోని పాకిస్థాన్ హైకమిషనర్ మిస్టర్ మహమ్మద్ ఇస్మాయిల్‌కు మండలివారు విందు చేశారు "ఉభయదేశాల శ్రేయస్సు దృష్ట్యా ఇండియా-పాకిస్థాన్‌ల మధ్య సహకారం, సద్భావాలు పెంపొందడం అత్యవసరమనీ, ఢిల్లీ ఒడంబడిక అనంతరం రెండు దేశాల ప్రజల మధ్య ఏర్పడిన సత్సంబంధాల ఫలితంగా అన్ని వివాదాలు పరిష్కరించబడగలవని తాను ఆశిస్తున్నాననీ" మిస్టర్ ఇస్మాయిల్ తనను గౌరవించినందుకు కృతజ్ఞత తెలుపుతూ పేర్కొన్నారు

హిందీ అనువాద సంఘం

న్యూఢిల్లీ, అక్టోబర్ 17—

పరిపాలన, న్యాయ, ఇతర సాంకేతిక రంగాలలో ఇంగ్లీషు మాటలకు హిందీ పదాలను సూచించే అనువాద సంఘం నవంబర్ నెల 18 వ తేదీని సమావేశం కానున్నది

మధ్యప్రదేశ్ స్టేట్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ ఘనశ్యామసింగ్ గుప్త అధ్యక్షత కింద స్థాపించబడ్డ ఈ సంఘం నేడు పార్లమెంటు స్పీకర్ అజమాయిషీ కింద పని చేస్తున్నది.

రాకడ : పోకడ

మద్రాసు, అక్టోబర్ 20—

మంత్రి శ్రీ హెచ్ సీతారామ రెడ్డిగారు మొన్న ఉదయం కారులో బెంగుళూరుకు బయలుదేరి వెళ్లారు

ముఖ్యమంత్రి శ్రీ పి ఎస్. కుమారస్వామి రాజా రాణీపేటకు, మంత్రి శ్రీ ఏ బి శెట్టి కాళహస్తికి, మంత్రి డాక్టర్ రాజన్ తిరుమారపల్లికి బయలుదేరివెళ్లారు.

బ్లాక్ మార్కెట్ పర్లపై బిహార్ ప్రభుత్వం తీవ్ర చర్యలు

మేజిస్ట్రేట్లకు ప్రత్యేకాధికారాలు

పాట్నా, అక్టోబర్ 18—

సరుకుల సప్లయి-ధరల కంట్రోలు ఆర్డినెన్సు ఉల్లంఘించబడిన సందర్భాలలో మేజిస్ట్రేట్లు, జిల్లా సప్లయి ఆఫీసర్లు, అసిస్టెంటు జిల్లా సప్లయి ఆఫీసరు, పోలీసు శాఖలో ఇన్‌స్పెక్టర్ హోదాకు తక్కువ కానివారు సోదా చేసి సరుకులను స్వాధీనం చేసుకోవచ్చునని బిహారు ప్రభుత్వం ప్రకటించింది సైకిళ్ళు, సైకిలు టైర్లు ట్యూబులు ఎలక్ట్రిక్ బల్బులు, రేజర్ బ్లేడులు, గాజ్లు, హార్లిక్స్ మున్నగు విస్తృత ఆమోదం పొందిన వ్యాపారానికి సంబంధించిన స్థలాలు, కొట్లు బండ్లు, కారులు విమానాలు మున్నగున వన్నింటినీ పై అధికారులు సోదాచేసి సరుకులు స్వాధీనం చేసుకోవచ్చు.

బియ్యం వ్యాపారస్థులకు జెయిలు శిక్షలు

ఇద్దరు గోరఖ్‌పూరు బియ్యం వ్యాపారస్థులు లెక్కలలో చూపకుండా 126 బస్తాల బియ్యం దాగి, దానిని అక్రమంగా రవాణా చేయడానికి ప్రయత్నించిన నేరానికి చెరి ఆరునెలల జైలుశిక్ష విధించబడినది

బట్టల కంట్రోలు ఆర్డరు ఉల్లంఘించినట్టు నేరం మోపబడిన నలుగురు ప్రముఖ వర్తకులు గత శనివారం సబ్ డివిజనల్ ఆఫీసర్‌కు స్వయంగా వశమై బెయిల్ మీద విడుదలపొందారు

అస్సాం ప్రభుత్వం నిశ్చయం

గోల్పరా కామరూప్, దరాంగ్, నౌగాంగ్, శివసాగర్, కచార్ జిల్లాలలోని కొన్ని మిగులు ప్రాంతాలలో సాయుధ పోలీసుల సాయంతో ధాన్యం దొంగనిల్వలను బయటకులాగి నేరస్థులపై కేసులు పెట్టడానికి అస్సాం ప్రభుత్వం నిశ్చయించింది.

నాగపూర్ లక్షాధికారి అరెస్టు

నూలు బ్లాక్‌మార్కెట్ చేసినట్టు ఆరోపణ

నాగపూర్, అక్టోబర్ 20—

సేర్ మహూరాదాన్ శారదా అనే లక్షాధికారైన నూలు వ్యాపారస్థుని పోలీసులు నిన్న అరెస్టుచేసి బెయిల్‌మీద వదలడానికి నిరాకరించారు

నూలును హెచ్చుధరలకు అమ్ముతున్నట్టు యితనిమీద ఆరోపించబడినది. గడచిన ఏప్రిల్‌లో కూడా ఇలాంటి ఆరోపణలతోనే సేర్‌జీమీద కేసు పెట్టబడింది, కాని ఆ కేసు రుజువు కాలేదు.

బ్లాక్‌మార్కెటీర్లు చీడపురుగులు

భాగల్పూర్ జడ్జి విమర్శ

భాగల్పూర్, అక్టోబర్ 19—

బ్లాక్‌మార్కెట్ వ్యాపారస్థులు సంఘానికి చీడపురుగులని నిన్న భాగల్పూర్ అడిషనల్ సెషన్సు జడ్జి విమర్శించారు, దొంగ నిల్వలు చేసినందుకు అరెస్టు చెయ్యబడ్డ ఒక గుడ్డల వర్తకుని తరఫున బెయిల్ మీద విడుదల చెయ్యవలసిందిగా పెట్టుకోబడిన దరఖాస్తును తోసిపేస్తూ, ఆయన ఇలా అన్నారు:—

"ప్రస్తుతం సాంఘిక వ్యవస్థలో బ్లాక్‌మార్కెట్ వ్యాపారస్థులందరు — పెద్ద, చిన్నకూడా — సంఘశ్రేయానికి చీడపురుగులవంటివారు వారి విషయమై కఠినంగా వ్యవహరించక తప్పదు.'

జనతా ఎక్స్‌ప్రెస్

బొంబాయి, మద్రాసుల మధ్య

బొంబాయి, అక్టోబర్ 19—

కేవలం మూడవతరగతి పెట్టెలు మాత్రమే వుండగల జనతా ఎక్స్‌ప్రెస్ నవంబర్ ఒకటవ తేదీనుంచి, మద్రాసు బొంబాయిల మధ్య ప్రతి బుధవారం నడుపబడగలదని అధికారిక్యా. ప్రకటించబడింది, అంటే వారానికొకరోజు మాత్రమే ఇది వుంటుందన్నమాట. బొంబాయినుంచి బయలుదేరే బండి, విక్టోరియా టెర్మినస్‌లో మధ్యాహ్నం 12-05 గంటలకు బయలుదేరి ఆ మరుసటిరోజున 4-30 గంటలకు మద్రాసు చేరుకొంటుంది. మద్రాసు నుంచి బయలుదేరే 2-50 గంటలకు బయలుదేరి ఆ మరుసటిరోజున 7-35 గంటలకు బొంబాయి చేరుకొంటుంది

250 మైళ్లలోపు దూరంతల ప్రాంతాలకు ఈ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్ళడానికి టిక్కెట్లు యివ్వరు వెన్నపురివెళ్లే ప్రయాణికులు, విక్టోరియా టెర్మినస్ వద్ద కాని దాదర్ వద్ద కానీ, పూనావద్ద కానీ ఎక్కే వకుంలో. వారంరోజులు ముందుగా టిక్కెట్లు కొనుక్కొని తమ సీట్లు రిజర్వ్ చేయించుకోవచ్చు.

ఈ ఎక్స్‌ప్రెస్‌లో అన్నీ ఇటీవల తయారు చెయ్యబడిన కొత్తరకం మూడవతరగతి పెట్టెలు మాత్రమే వుంటవట

ఇనుముతో సంబంధంలేని లోహాలకు గరిష్ఠ ధరల నిర్ణయం జరగదట

న్యూఢిల్లీ, అక్టోబర్ 17—

ఇనుముకాక తక్కిన లోహాల గరిష్ఠ ధరలను నిర్ణయించే ఉద్దేశం ఇప్పట్లో తనకులేదని ఇండియా ప్రభుత్వం అధికారకిక్యా నేడు ప్రకటించింది

కాని, ఈ లోహాల ధరలు పెరిగే సూచనలు కనిపిస్తే మాత్రం ప్రభుత్వం గరిష్ఠ ధరలను నిర్ణయిస్తుందని ఆ ప్రకటనలో కలదు

రాగి, తుత్తినాగం, తగరం, సీసం ఇత్యాది చిక్కలు మున్నగునవి ఇనుముకాని భిన్నమైన లోహాలు.

ఆయుధ పునర్ధారణకు ఫ్రాన్సుకు అమెరికాచే 20 కోట్ల డాలర్ల మంజూరు

వాషింగ్టన్, అక్టోబర్ 17—

ఆయుధ పునర్ధారణ కార్యక్రమాన్ని విస్తృతి చేయడానికి, ఫ్రాన్సుకు ఇరవై కోట్ల డాలర్లు మంజూరు చెయ్యడానికి అమెరికా అంగీకరించింది.

గత కొలదిదినాలుగా ఈ సందర్భంలో అమెరికా ఫ్రెంచి ప్రభుత్వాల అధికారులమధ్య జరుగుతున్న మంతనాల సమాప్తసందర్భంతో ఈ అంశం నిన్న ప్రకటించబడింది

1951 ఆర్థిక సంవత్సరానికి అమెరికా కాంగ్రెస్ ఆమోదించిన పరస్పర రక్షణ సహాయచట్టం క్రింద ప్రత్యేకించబడిన నిధి నుంచి ఈ ధన సహాయం తాత్కాలికంగా జరుగగలదనికూడా ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

అమెరికా చేస్తున్న ప్రస్తుత సహాయం వల్ల అయిదు డివిజన్ల ఫ్రెంచిసేనకు ఆయుధాలు ఇవ్వడం పూర్తి కాగలదని, మరి నాలుగు డివిజన్ల సేనకు ఆయుధ సహాయం చెయ్యడానికి అవకాశం, కలుగగలదని భావించబడుతున్నది ఆయుధ పునరుద్ధారణ కార్యక్రమంక్రింద ఫ్రాన్సు పదిడివిజన్ల సేనలను సమకూర్చుకోవలసి వున్నది.

ఇంతవరకు ఈ విధంగా ఒక్క ఫ్రాన్సు దేశానికి తప్ప ఇంత మొత్తం మరేదేశానికి మంజూరు చేయబడలేదని ఆ ప్రకటనలో పేర్కొనబడింది.

ఈ మొత్తంలో కొంతభాగం ఇండో-చైనాలో ఫ్రెంచిసేనలకు ఆయుధ సహాయం చేయడానికి కూడా వినియోగించబడగలదట.

కాంగ్రెస్ ఆమోదించి ఈ ప్రత్యేకించిన 60 కోట్ల డాలర్ల నిధిలో నుంచి ఇండో-చైనాలో ఫ్రాన్సుకు 24 కోట్ల డాలర్లు మొదటి వాయిదా చెల్లించడానికి అమెరికా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

కన్సర్వేటివ్ సభ్యునికి పార్లమెంటు స్థానభ్రష్టత

లండన్, అక్టోబర్ 19—

కన్సర్వేటివ్ సభ్యుడు జేమ్స్ మెక్మాన్ ఐరిష్ మత గురువుగా "దీక్ష" స్వీకరించడం మూలంగా కామన్స్ సభలో వెస్ట్ బెల్‌ఫాస్ట్ వియోజక వర్గ సభ్యుడుగా బ్రిటిష్ కామన్సు సభలో కూర్చొనడానికి అధికారంలేదని పార్లమెంటు నేడు నిర్ణయించింది.

వెస్ట్ బెల్‌ఫాస్ట్ వియోజక వర్గానికి ఇప్పుడు కొత్తగా బై-ఎలెక్షన్ జరగవలసివున్నది.

ఇటువంటి సంఘటనలు జరగకుండా కామన్సు సభ్యత్వార్హతలకు సంబంధించిన శాసనాన్ని పరిశీలించడం కోసం ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చెయ్యవలెనని మిస్టర్ చర్చిల్ ప్రతిపాదించారు.

ప్రెసిడెంట్ ట్రూమన్ శాన్‌ఫ్రాన్సిస్కో ప్రసంగం

దేశదేశాల నాయకుల వ్యాఖ్యలు

లండన్, అక్టోబర్ 18—

గతరాత్రి శాన్‌ఫ్రాన్సిస్కోనుంచి ప్రెసిడెంట్ ట్రూమన్ చేసిన రేడియో ప్రసంగం ఇక్కడ పెక్కుమంది అమెరికనులకు తీరని ఆశాభంగం కలిగించింది కాని, ఏ విధమైన దురాక్రమణ జరిగినా దానిని అమెరికా ప్రతిఘటించితీరగలదని ప్రెసిడెంట్ ట్రూమన్ చేసిన హెచ్చరిక పశ్చిమ యూరోపియన్ రాజ్యాలకు మాత్రం హర్షాన్ని కలిగించింది.

బెర్లిన్ వాసులకు ఈ రేడియో ప్రసంగం అమృతోపమానమని పశ్చిమ బెర్లిన్ రాజకీయ నాయకులు ఎంతో మురిసిపోయారు. కొరియా నాటకం బెర్లిన్‌లో తిరిగి ప్రదర్శింపబడుతుందేమోనని ఎంతో భయపడుతున్నవారికి ట్రూమన్ ప్రసంగం అభయ మిచ్చింది.

అయితే వేక్ దీవి సంప్రతింపులనుగురించి ఈ ప్రసంగంలో ఏవేవో ప్రెసిడెంట్ వివరించగలరని ఆశపెట్టుకున్నవారికి మాత్రమే ఆశాభంగం కలిగింది. ఇందుకు కారణం అధికార ప్రకటనలో పేర్కొనని వాటిని వేటినీ ట్రూమన్ తన ప్రసంగంలో కొత్తగా ప్రస్తావించకపోవడమే.

ట్రూమన్ ప్రసంగంపై ఆయా దేశాల నాయకులు సంగ్రహంగా క్రిందిఅభిప్రాయాలను ప్రకటించారు.

పశ్చిమ జర్మనీ ఉక్కుతెరను చించివేయండని రష్యనులకు ట్రూమన్ చేసిన సవాలును బాన్ ప్రభుత్వవర్గాలు మెచ్చుకుంటున్నవి.

పశ్చిమ రాజ్యాల రక్షణ ఏర్పాట్లను పెంపు చేయాలన్న నిర్ణయం, శాంతిస్థాపన కృషిలో మరొక అడుగు ముందువేసినట్టేనని పశ్చిమ బెర్లిన్ నాయకులు అభిప్రాయపడుతున్నారు

ప్రెసిడెంట్ ట్రూమన్ ఉపన్యాసం ప్రజాస్వామ్యాలకు నూతన ప్రోత్సాహాన్ని కలిగించవలదని "మెన్చెస్టర్ హెరాల్డు" పత్రిక వ్రాసింది

రష్యా ప్రభుత్వ విధానంలో గమనార్హమైన మార్పు రాకపోతే, అట్లాంటిక్ రాజ్యాల ఆయుధ పునరుద్ధారణ కార్యక్రమం యథాప్రకారం అమలు జరిగిపోగలదని లండన్ వర్గాలవారు భావిస్తున్నారు.

ప్రపంచ శాంతిస్థాపనకృషిలో ఆసియాప్రజల భాగస్వామ్యాన్ని కోరుతున్నామని ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటించడం కొరియా లాని ప్రమిత్వ వ్యవస్థను అమెరికా తనంతతాను పొందించుకోలేదని ఆసియారాజ్యాలకు ముఖ్యంగ ఇండియాకు హామీ ఇవ్వడమేనని లండన్ వర్గాలవారు భావిస్తున్నారు.

అధికోత్పత్తికోసం రైతులకు సహాయం

ప్రభుత్వం యిచ్చే అప్పులన్నీ సహకారసంఘాల ద్వారానే యివ్వాలని సూచన

న్యూఢిల్లీ, అక్టోబర్ 19—

రాబోవు అయిదేళ్లలోగా దేశంలో అమలు జరపవలసిన వ్యవసాయ ప్రణాళికలను గురించి అధికోత్పత్తికి ఆటంకంగా వున్న అంశాలను గురించి ప్లానింగ్ కమిషన్‌వారి వ్యవసాయక ఉపసంఘం రెండురోజులు సమావేశమై చర్చలు సాగించింది.

మద్రాసు బీహార్, పంజాబ్ ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల వ్యవసాయశాఖల డైరెక్టర్లు, కేంద్ర ప్రభుత్వ వ్యవసాయశాఖాధికారులు, శ్రీ మణిలాల్ బి. నానావతి, ప్రొఫెసర్ జె సి. కుమరప్ప మున్నగు అనధికార విపుణులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

వ్యవసాయ సంస్కరణలకు సంబంధించిన చట్టాల మూలంగా పెద్ద భూస్వాములలోను చిన్న భూస్వాములలోను స్థయిర్యంచెడి అధికోత్పత్తికి భంగం కలుగుతున్నదని [illegible] వ్యవసాయ సంస్కరణల సందర్భంలో ఇప్పటికి చేయబడిన చట్టాల దృష్ట్యా, ఇక ముందు రాబోవు అయిదేళ్లలోను ఉత్పత్తి అధికం చేయడానికి తీసుకోవలసిన చర్యలవిషయంలోనే ప్రత్యేకంగా శ్రద్ధ వహించడం అవసరమని ఎక్కువమంది అభిప్రాయ పడ్డారు.

ప్రభుత్వం వ్యవసాయ దారులకు యిచ్చే అప్పులన్నీ సహకార సంఘాలద్వారానే యివ్వాలనీ, వ్యవసాయదారునికి అవసరమైనన్ని కాలపరిమితి, దీర్ఘకాలం అప్పులవిషయంలో సహకారపద్ధతి ద్వారా లభించే ఏర్పాట్లు చేయబడాలని సిఫార్సు చేయబడింది.

వ్యక్తులకు చెందిన వ్యవసాయ ప్రదర్శనక్షేత్రాలను, గ్రామాలలోని బహుళార్థ సాధకసహకార సంఘాలను అభివృద్ధి చేయడానికి వీలుగా పటిష్ఠమైన పరిపాలనా వ్యవస్థ ఏర్పాటు చేయబడాలని మెరుగైన ఎరువులు, కంపోస్టు ఎరువులు విరివిగా ఉపయోగించబడేటట్టు శాసనాలు చేయాలనీ కూడా సూచించబడింది.

హిందూకోడ్ బిల్లు పరిశీలన

వచ్చే పార్లమెంట్ సమావేశంలో

న్యూఢిల్లీ, అక్టోబర్ 18—

నవంబర్ 14 వ తేదీ నుంచి, డిసెంబర్ 20 వ తేదీవరకు జరగగల ఇండియా పార్లమెంట్ సమావేశంలో హిందూకోడ్ బిల్లు పరిశీలన తిరిగి ప్రారంభం కావచ్చునని తెలుస్తున్నది.

ఏప్రిల్ నెలలో న్యాయ శాఖా మంత్రి డాక్టర్ అంబేడ్కర్ అధ్యక్షతన జరిగిన ఇష్టాగోష్ఠి సమావేశాల ఫలితంగా, పెక్కు నిబంధనలు-ముఖ్యంగా అవిభక్త కుటుంబాలకు సంబంధించిన నిబంధనలు చాలా మార్పు చెయ్యబడ్డవట కొత్త ఎన్నికలు జరగకముందు పార్లమెంట్ ఆమోదం పొందని బిల్లులన్నీ మురిగిపోతాయి అందువల్ల ఈ లోపుగానే ఈ బిల్లు ఆమోదించబడకపోతే, ఇది కూడా మురిగిపోతుంది.

ఎగుమతుల సలహా సంఘం పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, అక్టోబర్ 19—

వాణిజ్యశాఖా మంత్రి అధ్యక్షతను ఎగుమతుల సలహాసంఘం పునర్నిర్మించబడగలదని ఇండియా ప్రభుత్వం ప్రకటించింది.

వాణిజ్యమండలి ఫెడరేషన్ ప్రతినిధులు యిద్దరు, నూనెగింజల వ్యాపారం ప్రతినిధులు ఇద్దరు, మైకా, షెల్లాక్, పొగాకు వ్యాపారం ప్రతినిధులు ముగ్గురు, అసోసియేటెడ్ చేంబర్ ఆఫ్ కామర్స్, కలకత్తా జూట్ మిల్స్ అసోసియేషన్, దక్షిణ భారత తోళ్ల వ్యాపార స్థల సంఘం, ఆలిండియా కాటన్ అసోసియేషన్ అఖిల భారత ఎగుమతి వ్యాపారస్థుల సంఘం, కాన్పూర్ టానర్స్ ఫెడరేషన్, అఖిల భారత మిల్లుల వారి చేనేత స్థాయి సంఘం, ఆలిండియా మాన్యుఫాక్చరర్స్ సంఘం వారి వస్త్రాల సహాయ సంఘం — వీటి తరఫున ఒక్కొక్క ప్రతినిధి, తేయాకు ఉత్పత్తిదారుల తరఫున ఒక ప్రతినిధి ఈ సలహా సంఘంలో నియమించబడతారు. మరి అయిదుగురిని ఇండియా ప్రభుత్వం నామినేట్ చేస్తుంది ఈ కమిటీ రెండేళ్లపాటు అధికారంలో వుంటుంది

అక్టోబర్ 21 వ తేదీన ఇక్కడ జరుగనున్న కమిటీ సమావేశంలో ఈ సంవత్సరం ఎగుమతుల విధానం చర్చించబడగలదని తెలుస్తున్నది.

పాకిస్తాన్ రాజ్యాంగ పాఠంపై విమర్శలు

తూర్పుబెంగాల్‌లో అక్టోబర్ 22 న నిరసన దినోత్సవం

ఢాకా అక్టోబర్ 17—

పాకిస్థాన్ రాజ్యాంగ పరిషత్తుకు ప్రాథమిక స్వత్వాల నిర్వాహక సంఘం అందజేసిన నివేదికపై తూర్పు బెంగాల్‌లో బయలుదేరిన విమర్శ నేడు రాష్ట్రం మొత్తంమీద పెద్ద ఆందోళనగా మారింది ఎక్కడ చూచినా అక్కడ నిరసన ప్రదర్శనాలు, బహిరంగ సమావేశాలు జరుపబడుతున్నాయి

రాష్ట్ర ముస్లిం లీగ్ ఈ ఆందోళనలో ఇంతవరకు ప్రత్యక్షంగా పాల్గొనక పోయినా, ఢాకానేను, తక్కిన జిల్లాలలోను కలలీగ్ కార్యకర్తలు మాత్రం ఈ ప్రదర్శనాలలోను, సమావేశాలలోను హెచ్చుగానే వున్నారు అక్టోబర్ 22 వ తేదీన లీగ్ కార్యకర్తలు, తదితరులుకూడా నిరసన దినోత్సవం జరపాలని రాష్ట్ర ముస్లింలీగ్ సంయుక్త కార్యదర్శి నేడొక ప్రకటన చేశారు. పాకిస్థాన్‌లో సాగుతున్న నియంతృత్వాన్ని ప్రతిఘటించి, ప్రజలను దాస్యంనుంచి తప్పించడానికి మహోద్యమాన్ని ప్రారంభించాలని ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నాడు.

తూర్పు బెంగాల్ ప్రధాని మిస్టర్ నూరుల్ అమీన్ నిన్న కరాచీనుంచి తిరిగివచ్చాడు. ఆయన నేడు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, ప్రాథమిక స్వత్వాల నిర్వాహక సంఘం అందజేసిన నివేదికను సరిగా అర్థంచేసికోనందువల్లనే, ఈ ఆందోళన బయలుదేరిందని చెప్పాడు. తూర్పు బెంగాల్ శ్రేయస్సుకు ఏ విధంగాను భంగంకలుగబోదని హామీనియిచ్చాడు.

సుహ్రావర్దీ విమర్శ

లాహోర్, అక్టోబర్ 17—

అఖిల పాకిస్తాన్ అవామి ముస్లింలీగ్‌ను సంస్థాపించిన మిస్టర్ హెచ్ ఎస్. సుహ్రావర్దీ నేడొక ప్రకటనచేస్తూ ఇలా అన్నాడు:

"పాకిస్థాన్ నియంతృత్వ రాజ్యంగా మారిపోతున్నది, రాజకీయ పక్షం, మంత్రివర్గం, ప్రభుత్వం దేశం-అన్నీ ఒకటైపోతున్నాయి. ముస్లింలీగ్ అధ్యక్షపదవికి మిస్టర్ లియాకత్ అలీఖాన్ ఇటీవల ఎన్నుకొబడడంతో ఇంతవరకు మిగిలివున్న కాస్త స్వాతంత్ర్యం కూడా హరించుకుపోయింది పార్టీ నాయకుడు ప్రధాని కావడం వల్ల, పార్టీకి ప్రతికక్షులైనవారందరు ప్రభుత్వ ప్రతికక్షులుగా పరిగణించబడే ప్రమాదమున్నది ఈ మార్పుతో, ప్రభుత్వోద్యోగులందరు కూడా ప్రధాని పార్టీ అయిన లీగ్‌నే సమర్థించడానికి పూనుకొంటారు "

పాకిస్థాన్ కమ్యూనిస్టుపార్టీ సెంట్రల్ సెక్రటేరియట్ కూడా నేడొక ప్రకటన చేస్తూ ప్రాథమిక స్వత్వాలను గురించి పాకిస్తాన్ రాజ్యాంగపరిషత్తు చేసిన సిఫారసులు విమర్శనీయములనీ బ్రిటిష్ ఇంపీరియలిజానికి పాకిస్థానును కట్టి వుంచడానికి అది ప్రయత్నిస్తున్నదనీ విమర్శించింది.

అండమాన్ దీవులలో శరణార్థులకు వసతి

కలకత్తా, అక్టోబర్ 16—

అండమాన్ దీవులలో పర్యటన చేసివచ్చిన డాక్టర్ పి సి ఘోష్ నేడొక ప్రకటనచేస్తూ, ఆ దీవులను సంపూర్ణంగా సర్వే చేయవలసివున్నదని అన్నాడు.

అక్కడ వసతు లేర్పరచుకొన్న తూర్పు బెంగాల్ శరణార్థులు, ఎన్నో కష్టాలున్నప్పటికీ, సంతోషంగాను, సౌఖ్యంగాను వున్నారని ఆయన తెలియజేశారు.

నికోబార్ దీవులలో సెటిల్‌మెంట్లు ఆవాసాలు సాధ్యంకాదని, అమూల్యమైన అడవులను కొట్టివేసి ప్రజలకు వసతులు కల్పించడం మంచిది కాదని అన్నారు.

ఏడాదికి 10 వేల మంది చొప్పున ఐదు సంవత్సరాల వరకు అండమాన్ దీవులలో 50 వేల మందికి వసతులు కల్పించవచ్చునని, ఆ తర్వాత పరిస్థితిని తిరిగి పరిశీలించ వలసి వుంటుందని కూడా అన్నారు.

ఆ దీవులలో ఆరోగ్యం బాగానే వుంటుందని, నవంబరు నుంచి మే నెల వరకు మంచి నీళ్లకు కొంత లోటుగా వుంటుందని, దీవులను అందంగా భాగ్యవంతంగా తయారు చెయ్యగల సమర్థులైన అన్ని వృత్తుల మనుష్యులకు అక్కడ స్థానమున్నదని ఆయన వెల్లడించారు.

2,039 రూపాయలు

టిక్కెట్టులేని ప్రయాణీకులకు జరిమానా

విజయవాడ, అక్టోబరు 14—

ఈ నెల 10 వ తేదీనుంచి 13 వ తేదీ వరకు ఒంగోలు - విజయవాడ మధ్య టిక్కెట్లేకుండా ప్రయాణంచేసినవారిలో 878 మంది పట్టుబడ్డారు వీరిని తెనాలి, బాపట్ల, ఒంగోలు సబ్ మెజిస్ట్రేట్లవద్ద హాజరుపెట్టగా 120 మందికి అయిదు రూపాయల మొదలు 15 రూపాయలవరకు జరిమానాలు విధించబడినవి జరిమానాలు చెల్లించవలసినవారు వారం రోజుల కారాగారశిక్ష అనుభవించాలని మెజిస్ట్రేటు తీర్పులో చెప్పారు

జరిమానాలవల్ల 2,039 రూపాయలు వసూలైనవి

న్యూఢిల్లీ, అక్టోబర్ 19—

వ్యాపారస్థులు, తదితరులు చేసిన సూచనల దృష్ట్యా ఎగుమతుల సలహా సంఘాన్ని పునర్నిర్మించాలని ఇండియా ప్రభుత్వం నిశ్చయించినట్టు అధికారికక్యా ప్రకటించబడింది కొత్త సంఘానికి వాణిజ్యశాఖా మంత్రి అధ్యక్షత వహిస్తారు ఈ సంఘం రెండు సంవత్సరాలపాటు పనిచేస్తుంది ఈ సంఘంలోని అయిదుగురు సభ్యులను ఇండియా ప్రభుత్వం నియమిస్తుంది, అంతే ఈ సంఘంలో ప్రాతినిధ్యం లభించనివారి తరఫున ఈ అయిదుగురు నియమించబడతారన్నమాట.

అపహృత స్త్రీల సమస్య

తూర్పు బెంగాల్ ప్రభుత్వం సరైన వివరాలు ప్రకటించడం లేదట

కలకత్తా అక్టోబర్ 17—

తూర్పు పశ్చిమ బెంగాల్‌లలో అపహృత స్త్రీల సముద్ధరణకోసం ఏర్పాటుచేయబడ్డ సంస్థలు చేసిన కృషిని గురించి తూర్పు బెంగాల్ ప్రభుత్వం సరైన వివరాలను ఇవ్వడంలేదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఒక ప్రకటనచేస్తూ విమర్శించింది.

తూర్పు బెంగాల్‌లో, గత కల్లోలాల సమయంలో 185 మంది హిందూస్త్రీలు అపహరించబడ్డారని, వారిని గురించి సోదాలు జరిపి, వారిని సముద్ధరించాలని పశ్చిమబెంగాల్ ప్రభుత్వం తూర్పు బెంగాల్‌ను కోరివున్నది. అందులో 47 కేసుల విషయంలో మాత్రం విచారణ జరపబడింది. ఒక్క కేసులో మాత్రం అపహృత స్త్రీ రక్షించబడి, అపహర్తకు శిక్ష విధించబడినాది తక్కిన 138 కేసులు అసలు విచారించబడనేలేదు

పశ్చిమ బెంగాల్‌లో 133 మంది ముస్లిం స్త్రీలు అపహరించ బడ్డారని తూర్పు బెంగాల్ ప్రభుత్వం ఆరోపించింది. అందులో 71 మంది స్త్రీలు అపహరించ బడనేలేదు వారు వారి బంధువుల దగ్గరనే వున్నారు. 11 మంది ఆ చిరునామాలలో లేనేలేరు. ఏడుగురు కల్లోల సమయంలో చంపబడ్డారు. ఐదు కేసులలో రిపోర్టులే తప్పు. ఒక్క కేసు విషయంలో మాత్రం అమ్మాయి దొరికింది కాని అపహర్తను గుర్తించ జాలక పోయింది. మరొక కేసులో కూడ అమ్మాయి దొరికింది కేసు సోదా జరుగుతున్నది.

పశ్చిమ బెంగాల్‌ప్రభుత్వం ఈవిధంగాపరిపూర్ణ వివరాలతో కూడిన రిపోర్టులను ఇస్తూ వుంటే, తూర్పు బెంగాల్ ప్రభుత్వం మూఢంగా వూరుకోవడం ధర్మం కాదని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ఆప్రకటనలో పేర్కొన్నది.

ఉద్యోగులు

మద్రాసు అక్టోబర్ 18—

మద్రాసు ప్రావిన్షియల్ కో-ఆపరేటివ్ బ్యాంకి సెక్రెటరీ శ్రీ ఎమ్ ఆర్ వెంకటనాథ మొదలియార్‌కు నాలుగు నెలల సెలవు మంజూరు చెయ్యబడింది. మద్రాసు భూమి తనఖాబ్యాంకుల డిప్యూటీ రిజిస్ట్రార్ మిస్టర్ మహమ్మద్ హయత్ సాహెబ్‌కు సెప్టెంబర్ 16 వ తేదీనుంచి రెండు నెలల సెలవు యివ్వబడింది కో-ఆపరేటివ్ సొసైటీస్ డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ టి ఎమ్ కుట్టికృష్ణనాయర్‌కు మూడునెలల సెలవు మంజూరు చెయ్యబడింది

హోం శాఖ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీ వి. కె. ధర్మరాజు మొదలియార్, అదే శాఖలో సెకండ్ అడిషనల్ డిప్యూటీ సెక్రెటరీగా తాత్కాలికంగా నియమించబడినారు హోం శాఖలో సూపరింటెండెంట్ శ్రీ కె జయరామా రావుగారు శ్రీ మొదలియార్ స్థానే నియమించబడినారు.

శ్రీ పి. గోవిందరావుగారికి (బాపట్లలో క్రాప్ అండ్ ప్లాంట్ ప్రొడక్షన్ ఆఫీసర్) అక్టోబర్ ఆరవ తేదీనుంచి 33 రోజుల సెలవు యివ్వబడింది

భూమి తనఖా బ్యాంకుల సవరణ చట్టం

మద్రాసు; అక్టోబర్ 19—

మద్రాస్ లెజిస్లేచర్ చే ఇటీవల ఆమోదించబడిన మద్రాసు సహకార భూమితనఖా బ్యాంకుల రెండవ సవరణ చట్టానికి (1950) ఇండియా ప్రెసిడెంట్ తన సమ్మతి తెలిపారు. తనఖాదారులు తనఖా దాఖలా దస్తావేజుల కాపీలను బ్యాంకుల అధికారుల యివ్వడానికి ఈ చట్టం అనుమతిస్తుందన్న విషయం పాఠకులకు విదితమే.

MORTON

సోల్ ఏజెంట్లు:-
మెసర్సు పొతేఖ ట్రేడింగ్ కార్పొరేషన్ (మదరాసు) లిమిటెడ్
80, కంభుదాన్‌వీధి, మదరాసు

C. & E. MORTON (INDIA) LTD.
MAKERS OF QUALITY CONFECTIONERY
INCLUDING
CREAM TOFFEES BOILED SWEETS BARLEY SUGAR LOLLIES SATIN CONFECTIONERY PEPPERMINT LOZENGES ETC.

WOOL
లాల్ - ఇమ్లీ స్వచ్ఛమైన ఉన్ని



మీ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. వెచ్చదనాన్నీ ఆనందాన్నీ. చేకూర్చుతుంది!

శరీరపోషణకు స్వచ్ఛమైన ఉన్నియే ప్రకృతి సిద్ధమైన ఉత్తమ ఆచ్ఛాదన అందుకే సుప్రసిద్ధమైన లాల్ - ఇమ్లీ వస్త్రోత్పత్తికి స్వచ్ఛమైన మేలురకం వున్ని నుపయోగిస్తారు. అదిమిమ్మ శీతల బాధనుండి కాపాడి ఉల్లాసపరుస్తుంది. దీర్ఘకాలం మన్నికకలది. ఎల్లప్పుడు ఆకర్షణీయంగా వుంటుంది.

కాని మీరు కొనునది లాల్ - ఇమ్లీ స్వచ్ఛమైన ఉన్నివస్త్రాలు దానో కాదో చూచి కొనాలి.

పెద్ద వస్త్రవ్యాపారులవద్ద అన్నిచోట్ల లభిస్తాయి



ట్వీడ్సు ★ పోర్ సెక్స్
ఫ్లానెల్సు ★ దుప్పట్లు
లోహీన్ ★ అల్లిక దుస్తులు
ట్రావెలింగు రగ్గులు
అల్లిక వూలు వగైరాలు

ది కాన్పూరు వులెన్ మిల్సు కంపెనీ., కాన్పూరు, యు. పి.

లాల్ - ఇమ్లీ ఏజెంట్లు.
మెస్సర్సు కపూర్‌చంద్ అండ్ బ్రదర్సు (బెంగుళూరు) లిమిటెడ్. చిక్ పేట, బెంగుళూరు.
మెస్సర్సు యస్ యం. వజీరుద్దీన్ అండ్ సన్సు, బెజవాడ.

"ప్రస్తుత పరిస్థితులను చక్కబరచగలది సోషలిస్టుపార్టీయే"

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రబోధం

(మన విలేకరి)

నంద్యాల, అక్టోబరు 16 —

"దేశం మారుమూలలలోని ప్రజలు కాంగ్రెసు ప్రభుత్వ పరిపాలనయెడ అసంతృప్తిని ప్రకటిస్తున్నారు. సామాన్య ప్రజలనమ్మకాలను పరిష్కరించగల మరొక రాజకీయ ప్రతిపక్షాన్ని నిర్మించుకొని, క్రమపద్ధతుల ద్వారా ప్రభుత్వాన్ని మనం కోరినంతగా మార్చుకొనవచ్చు అందుకోసమే సోషలిస్టుపార్టీ కృషి చేస్తున్నది అందుచేత ఈ పార్టీని అందరు బలపరచవలసిందిగా కోరుతున్నాను" అని ఆదివారంనాడు సాయంత్రం పీపిల్స్ అసోసియేషన్‌లో అఖిలభారత సోషలిస్టు నాయకులు శ్రీ జయప్రకాశ్ తన ఉపన్యాసంలో చెప్పారు. శ్రీ జి సి సుబ్బయ్య (అడ్వొకేటు) గారు సభకు అధ్యక్షత వహించారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్, శ్రీమతి ప్రభావతి దేవి, రాష్ట్రపార్టీ కార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య, భూపతి కోటేశ్వరరావు, జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ యం. వెంకట సుబ్బారెడ్డిగార్లతో మార్కాపురంనుంచి యిచ్చటికి మధ్యాహ్నం 3 గంటలకు వచ్చారు. దారిలో కంభం, గిద్దలూరు, గాజులపల్లె గ్రామాలలో సోషలిస్టులు ప్రకాశ్‌కు సన్మానంచేసి, నిధులను సమర్పించారు. కోటపాడు వీరారెడ్డిగారు గాజులపల్లె మెట్టువద్ద 116/- రూపాయలను సమర్పించారు.

మానేపల్లివద్ద సోషలిస్టుపార్టీ వర్కర్లు, నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు ఎదురేగి, స్వాగత మిచ్చారు ఆయనకు స్థానిక అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్, ఫ్యాక్టరీ యజమానులగు వరదంశెట్టి జంబులన్నగారు విందు చేశారు

తాలూకా, పట్టణ సోషలిస్టుపార్టీ తరపున ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ జి మహానందిగారు, నంద్యాల మోటారు, ఫ్యాక్టరీ, జట్కా, హోటలు వర్కర్ల యూనియన్ల తరపున శ్రీ పాణ్యం వంజీవరావుగారును సోషలిస్టు నాయకునికి స్వాగతపత్రాలు సమర్పించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సుమారు రెండు గంటలకుపైగా ఆంగ్లంలో ఉపన్యసించారు.

ఆయన తన ఉపన్యాసంలో కమ్యూనిస్టులు అవలంబిస్తున్న విధానాలవల్ల ప్రజల సమస్యలు తీరవని, దేశంలో వ్యతిరేక రాజకీయ పక్షాన్ని స్థాపించడం ప్రస్తుతపరిస్థితులలో అత్యవసరమని, ప్రజలకు ప్రభుత్వంయెడగల అసంతృప్తిని నిర్మాణాత్మకంగా ప్రకటించాలని చెప్పారు

ప్రజలు కోరేఏకంలో ఎనిమిది నెలలలో జరుగనున్న ఎన్నికలలో సోషలిస్టుపార్టీని బలపరచడంద్వారా దేశపరిస్థితులను తమకు అనుగుణంగా మార్చుకోవచ్చునని సోషలిస్టు నాయకుడు సూచించారు.

పెద్దలుగాను నెయ్యవక్కర లేకుండా, కష్టాలు లేని జీవితం లేకుండా కేవలం తమ సంకల్పబలంతో, తమ సంకల్పాన్ని ఓటు రూపంలో ప్రకటించడం ద్వారా ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చు నన్నారు. తరువాత ఆయన సోషలిస్టుపార్టీ కార్యక్రమాన్ని గురించి చెప్పారు.

సోషలిస్టుపార్టీ అధికారంలోకి వస్తే జరిగే పనులలో ముఖ్యమైనది రాజరికం తొలగింపు. పేదలకు అనుగుణంగా ఆర్థిక వ్యవస్థలో మార్పు. వ్యవసాయ సంస్కరణలు అని ఆయన తెలియజేశారు.

పిమ్మట ఆయన సోషలిస్టుపార్టీకి, కమ్యూనిస్టు పార్టీకి, కాంగ్రెసుకు గల భేదాలనుగురించి ప్రసంగించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తమ ఉపన్యాసాన్ని ముగిస్తూ, సోషలిస్టుపార్టీలోచేరి, వర్కర్లుగాను, నాయకులుగాను శిక్షణపొంది తమ అభీష్టములను నెరవేర్చవలసిందని ఉపన్యసించారు.

ఫ్యాక్టరీ యూనియన్ అధ్యక్షులగు శ్రీ బండారు నాగన్నగారి, కృతజ్ఞతాభివందనములతో సభ ముగిసింది.

'కాంగ్రెస్ ప్రభుత్వంవల్ల ధనికులకే ప్రోత్సాహం'

కర్నూలు, అక్టోబరు 17 —

హత్యలు, దోపిడీలు, గృహదహనాలు చేస్తున్న కమ్యూనిస్టు విధానాలు జాతికి ఆత్మవినాశకరమని ఇటి చర్యలవల్ల వారు ప్రజాభిమానాన్ని చూరగొనడంగాని, ప్రభుత్వాన్ని వశంచేసుకొనడంగాని అసంభవమని యిక్కడ శ్రీ చంద్రశేఖరరెడ్డిగారి అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో ఉపన్యసిస్తూ అఖిలభారత సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉద్ఘాటించారు.

పరిశ్రమలను జాతీయం చేస్తామని కాంగ్రెసు ప్రభుత్వం లోగడ చేసిన వాగ్దానానికి విరుద్ధంగా యిప్పుడు పెట్టుబడిదారులను విశేషంగా ప్రోత్సహిస్తున్నదని శ్రీ జయప్రకాశ్ విమర్శించారు. వికలంగా వున్న ప్రస్తుత దేశ పరిస్థితులను చక్కబరచడానికి ప్రభుత్వంలో మార్పుకలగడం అత్యవసరమని ఆయన వక్కాణించారు పేదప్రజల ఆర్థిక పరిస్థితిని కొంత వరకైన చక్కబెయ్యనందుకు ఆయన ప్రభుత్వాన్ని ఆక్షేపించారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఉపన్యసించడానికిముందు ఆయనను సభాసదులకు పరిచయం చేస్తూ మిసర్ నదిముల్లా యున్సర్ మహ్మద్ గౌస్ ప్రసంగించారు

పెట్టుబడిదారులవల్ల పీడింపబడకుండా వుండడానికి కార్మికులను సమ్మెచేసే హక్కు ఉండాలని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు

కంట్రోల్సు విషయమైమాట్లాడుతూ సులభంగా దొరకనివస్తువులపై మాత్రమే కంట్రోల్సును వుంచడం మంచిదన్న అభిప్రాయాన్ని ప్రకటించారు

ఆంధ్రులు కాంగ్రెసుతో విసుగెత్తి పోయినారు కమ్యూనిస్టులు అవలంబిస్తున్న విధానాలతో వారికి ఆపార్టీయెడ అసహ్యం వుంటుంది. ప్రస్తుత పరిస్థితు[illegible] లను చక్కబరచగల [illegible] సోషలిస్టు పార్టీయే [illegible]" అని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ చెప్పారు

'కోస్తా జిల్లాలలో ఆహార పరిస్థితి అతి విషమం'

స్వయంగా పర్యటనచేసిన కొడాలి దామోదరయ్యగారి వివరణ

విజయవాడ అక్టోబర్ 16 —

లక్నో ఆంధ్రమహాసభ కార్యదర్శి శ్రీ కొడాలి దామోదరయ్యగారిలా వ్రాస్తున్నారు —

ఆంధ్రలో బియ్యపు కరువునుగూర్చి దినపత్రికల ద్వారాను, పెద్దల ప్రకటనల ద్వారాను లేఖల ద్వారాను తెలుసుకొని అందలి నిజానిజాలను పరీక్షించగలందులకు నేను ఇటీవల పెక్కుప్రాంతాలలో పర్యటించాను ముఖ్యంగా గుంటూరు విజయవాడ, గన్నవరం గుడివాడ ఏలూరు, రాజమండ్రి తాలూకాల్లోని కొన్ని గ్రామాలకు వెళ్ళి అనేకమందితో మాటాడినాను పత్రికలు జిల్లాలోని వాస్తవిక పరిస్థితిని పరిపూర్ణముగ వివరించలేకపోతున్నవని ఈ పర్యటనవల్ల నాకు బోధపడింది.

"పట్నాలలో వందలకొలది జనులు రేషను షాపులముందు 'క్యూ' లో నిలబడటమూ, 5, 6, గంటల తరువాత నిరాశులై వెళ్ళిపోవడమూ, తిండిగింజలకోసం పేదలు రోజులతరబడి ఎదిరిచెడ్డమూ పరిపాటి అయిపోయింది.

'కొన్నిచోట్ల యిచ్చే బియ్యం అన్నం వండితే భరింపరాని దుర్వాసనకొట్టి వాంతులవుతున్నాయి పస్యక్యాములమైన. 19 బియ్యపు మిల్లులను పోషిస్తున్న గుడివాడలో పందులు తినుటకైనా యోగ్యంకాని బియ్యం తినవలసివచ్చినందులకు అచటి ప్రజలు ఎంత విలపిస్తున్నారో చెప్పనలవిగాదు నా గురువుగారైన ఒక తెలుగు పండితుడు ఆ బియ్యాన్ని చూపెట్టి ప్రభుత్వపు ఔదాసీన్యాన్ని తలపోసి చేయునదిలేక కన్నీళ్ల పర్యంత మయ్యారు

'ఇంత గ్రామాలలో జరిగే దురంతాలు తెలుసుకొని తీరాలి. గన్నవరం తాలూకాలో కొందరు పెద్ద రైతులు బియ్యాన్ని యింట్లో పెట్టుకొని పాటకపు జనానికి శేరు రూపాయి చొప్పున అమ్ముతున్నారు అంటే బస్తా వంద రూపాయిలన్నమాట. ఏలూరు తాలూకాలో పెద్ద రైతులు ధాన్యపుబస్తా ముప్పది రూపాయల చొప్పున అప్పుగా, కోతలలో వడ్లమూలంగా తీర్చుకొనే పద్ధతిపైనిస్తున్నారు. కోతకూలి రోజుకు రూపాయి చొప్పున యిప్పుడే నిర్ణయంచేస్తున్నారు అంటే పాటకపు జనం బియ్యంకోసం తమ భావి వరిపాటలనుకూడా తక్కువ వెలకు కుదువ పెట్టుచున్నారన్నమాట.

"ఇది ఆంధ్రలోని ఆహారపరిస్థితి ప్రభుత్వం వెంటనే కలుగజేసుకొని ఈ ఆహారసంక్షోభాన్ని నివారించి ప్రజాప్రభుత్వ మనేపేరును సార్థకం చేసుకోవాలని కోరుతున్నాను. పల్లెలలో అభ్యుదయ భావాలు గల యువకులు ధనికుల దోపిడీని అరికట్టాలనికూడా కోరుతున్నాను."

యలమంచిలి తాలూకాలో కరువు సూచనలు

యలమంచిలి, అక్టోబర్ 16 —

యలమంచిలి తాలూకాలో యింత వరకు సరియైన వర్షాలు లేక తాలూకాలో ప్రవహించే శారదా, వరహా, తాండవనదుల ఆయకట్టులోగల, నల్లవు భూములు సగంపైగా వరి ఊడ్పులు కాలేదు అయిన సగంకూడ అనుదినం రోహిణి కార్తెలోవలె ఎండలు కాయడం చేత పూర్తిగా ఎండిపోతున్నవి. కరువు సూచనలు స్పష్టంగా కనబడుచున్నవి.

పశ్చిమ గోదావరి జిల్లా పేదల దుస్థితి

భీమవరం, అక్టోబర్ 14 —

భీమవరం తాలూకా గొల్లవానితిప్ప గ్రామం వరిపండే ప్రాంతమే అయినప్పటికీ, ధాన్యం పూర్తిగా సేకరింపబడినందువ ప్రజలు తిండి గింజలకు చాలా బాధపడుతున్నారు ఈగ్రామంలో ధాన్యం అప్పుగా యివ్వగల పెద్ద రైతులు కూడా లేరు. ఈ వారంలో రెండు రోజులు రేషన్, డిపోవారు ప్రజలకు యిచ్చారు. అది ముందు వచ్చినవారికేగాని వెనుకవారికి దొరకలేదు వెంటనే తగినంతధాన్యం సప్లయిచేసి మలమల మాడే పేదలను రక్షించాలి" అని స్థానిక కాంగ్రెస్ వాది శ్రీ కొప్పర్తి వెంకట్రామయ్యగారు వ్రాస్తున్నారు.

శ్రీకాకుళం జిల్లా ప్రజల కడగండ్లు

విశాఖపట్టణం, అక్టోబర్ 14 —

శ్రీకాకుళంజిల్లా బర్మా కాందిశీకుల సంఘం కార్యదర్శి శ్రీ దిక్కల సూర్యనారాయణగారు యిలా వ్రాస్తున్నారు :

"శ్రీకాకుళం జిల్లాలో ఆహారపరిస్థితి నానాటికి విషమిస్తున్నది గ్రామాలలో రేషనింగ్ పద్ధతి పూర్తిగా భగ్నమైపోయింది ఆహారసప్లయి శాఖోద్యోగులు ప్రజలకు ఆహారధాన్యాలను అందజెయ్యలేని అసహాయస్థితిలో వున్నారు వారంలో ఒక రోజుకుకూడా తిండిగింజలు పంపకంకావడం లేదు కొన్ని ప్రాంతాలలో రేషన్ దుకాణాలు పూర్తిగా మూసివెయ్యబడినవి ఒక్కొక్కచోట కుంచం నాలుగు రూపాయలు చొప్పున అమ్ముతున్నారు

"ఈ సంవత్సరం సకాలంలో సరిగా వర్షాలు కురియలేదు విపరీతమైన ధరలకు బర్మా కాందిశీకులు బియ్యంకొనలేక పోతున్నారు. వారికి జీవనోపాధి దొరకడంలేదు వారు సామానులన్నీ అమ్మి, చెంబు తెగనమ్ముకొంటున్నారు రోజురోజుకు పరిస్థితి దారుణంగా వున్నది ప్రభుత్వం వెంటనే ఈ జిల్లాకు ఆహారధాన్యాలను సరఫరా చేయవలసిందిగా కోరుతున్నాను కరువుకాలంలో బర్మా కాందిశీకులకు పనులను కల్పించవలసిందని, మైనర్ ఇరిగేషన్, రోడ్లనిర్మాణం మున్నగు పనులు ప్రారంభించవలసిందని అర్థిస్తున్నాను."

తెలుగునాడు

కొప్పూరు

డాక్టర్ కోమూరి శ్రీ రామమూర్తి (రిటైర్డు సివిల్ అసిస్టెంట్ సర్జన్) డాక్టర్ కోమూరి వెంకటరామకృష్ణ (యం బి బి యస్) గారచే శ్రీ కోమూరి పాపారావుగారి భవనంలో నూతనంగా స్థాపించబడిన వైద్యశాలను ఈ నెల 15 వ తేదీన శ్రీ అల్లూరి బాపినీడుగారు ప్రారంభోత్సవం జరిపినారు ఈ సందర్భంలో శ్రీ కోమూరు అప్పారావుగారి అధ్యక్షతను జరిగిన సభలో శ్రీయుతులు కేశరాజు వెంకటనరసింహ అప్పారావు (ఆంధ్రగీర్వాణ విద్యాపీఠ ప్రధానోపాధ్యాయులు), బొడ్డపల్లి లక్ష్మీనారాయణ నరసింహాంగార్లు ఉపన్యసించారు సభ అనంతరం, 'శ్రీ శ్రీనివాస్ టాకీస్' లో శ్రీ కోమూరి శ్రీరామమూర్తిగారు పురప్రముఖులకు అల్పాహారవిందు చేశారు.

చీరాల

16వ తేదీని చీరాల, పేరాల, జాండ్రపేట కాఫీ హోటల్ యజమానుల సంఘ సమావేశం శ్రీ రావూరి శివరామయ్య చౌదరిగారి అధ్యక్షతను జరిగింది కాఫీహోటల్ యజమానులు కొనే వస్తువులమీద, అమ్మే వస్తువులపైన పన్ను చెల్లిస్తున్నారని, వారు పన్ను యితరులవద్దనుంచి వసూలు చేసే అవకాశం లేదని, అమ్మకపు పన్నువల్ల చాలా చిక్కులకు లోనవుతున్నారని, కాఫీహోటల్ వారికి అమ్మకపుపన్ను మినహాయించవలసిందని కోరుతూ తీర్మానం చేశారు చీరాల గ్రామస్థులకు, కాఫీహోటళ్లకు సప్లయిచేసే నిమిత్తం పంచదారకోటా నెలకు 42 బస్తాలనుంచి 150 బస్తాలకు పెంచవలసిందని జిల్లా కలెక్టరును చీరాల డిప్యూటీ తహసీల్‌దారును కోరుతూ తీర్మానం చేశారు

పోచవరం

నందిగామ తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ రేపాల బుచ్చిరామ శేషయ్య (శ్రేష్ఠి) గారి చేతులమీదుగా కాంగ్రెస్ సేవాదళం ఏర్పాటు చేయబడినది శ్రీ అనుముల రామగోవింద శర్మగారు జాతీయపతాక ఆవిష్కరణ చేశారు 20 మంది సేవాదళ సభ్యులుగా చేరారు బహిరంగసభ జరిపి శ్రీ మద్దినేని సూర్యనారాయణ (జిల్లాబోర్డు సభ్యుడు). శ్రీ దావా కొండయ్య(జిల్లా కాంగ్రెస్ మెంబరు). శ్రీ కొ వాదు వెంకటేశ్వర్లు (జిల్లా రైతు కాంగ్రెస్ (ప్రధాన కార్యదర్శి) గార్లు ప్రస్తుత దేశపరిస్థితులనుగురించి సేవాదళ స్థాపన ఆవశ్యకతనుగురించి కమ్యూనిస్టుల ఘాతుకచర్యలను ఎదుర్కొనవలసిన ఆగత్యాన్నిగురించి ఉపన్యసించారు పొట్నాయిగూడెం గ్రామ రంగాదాసు బాలికలు "భారత స్వాతంత్ర్యం" అనే బుర్రకథ చెప్పారు

కోడూరు

కడపజిల్లా కోడూరు గ్రామంలో మూడుమాసాలనుంచి శ్రీ కన్యకాపరమేశ్వరి ఆలయంవద్ద శ్రీ లక్ష్మీనారాయణ భాగవతారుచే పురజనులు మహాభారత పురాణం చెప్పించి 16 వ తేదీన బీదసాదలకు అన్నదానం చేశారు దాసుగారికి పురజనులు రు 1,500 లు కానుకగా సమర్పించారు

ఇడపలపాడులో 150 కుండల సారా ఊట జప్తు

14 మంది అరెస్టు

(మన విలేకరి)

చీరాల, అక్టోబర్ 17 —

బాపట్ల ప్రొహిబిషన్ మొబైల్ యిన్‌స్పెక్టర్ శ్రీ యస్. శేషాద్రి నాయుడుగారు సిబ్బందితో ఇడపలపాడు గ్రామంవెళ్ళి కొందరి యిళ్లు సోదా చెయ్యగా 112 గాలన్‌ల (28 కుండలు) సారా ఊట దొరికింది ఈ సందర్భంలో పదిమందిని అరెస్టు చేశారు వీరుగాక సారాయి కాస్తున్న మరి నలుగురిని కూడా అరెస్టు చేశారు ఊరి బయట భూమిలో దాచబడిన 150 కుండల (500 గాలన్‌ల) ఊటను నేలత్రవ్వి తీశారు అరెస్టు చెయ్యబడ్డ 14 మందిని చీరాల ప్రొహిబిషన్ సేషన్‌కు తీసుకొనివచ్చి జామీనుమీద విడుదల చేశారు

నిషాలోవున్న కాన్‌స్టేబిల్సును గ్రామస్థులు మెజిస్ట్రేటుకు అప్పగించిన వైనం

(మన విలేకరి)

చీరాల, అక్టోబరు 17 —

చీరాల పోలీసుస్టేషన్‌కు చెందిన మహమ్మదు యాకోబు, ప్రొహిబిషన్ పోలీసుస్టేషన్‌కు చెందిన పి సోమసుందరం అనే పోలీసు కాన్‌స్టేబిల్స్ నిషాలోవుండగా వారిని జాండ్రపేట పౌరులు పట్టుకొని చీరాల సబ్ మేజిస్ట్రేటుకు అప్పగించారు మేజిస్ట్రేటు వారిని గవర్నమెంటు డాక్టర్ వద్దకు పంపారు గవర్నమెంటు డాక్టర్ కె వెంకటరెడ్డిగారు వారిని పరీక్షించి వారు మద్యపానం చేసినట్లు ధృవపరచారు అందుమీదట ముద్దాయిల మీద మద్రాసు ప్రొహిబిషన్ చట్టం 4 (1) బి సెక్షన్ క్రింద మేజిస్ట్రేటు కేసు రిజిస్టరు చేశారు ఈ సందర్భంలో జిల్లా ప్రొహిబిషన్ పోలీసు సూపరింటెండెంటు వచ్చి విచారణలు జరిపారు.

మద్య నిషేధ చట్టం క్రింద ఒక స్త్రీ అరెస్టు

తిరుపతి అక్టోబరు 14 —

తిరుపతి దొడ్డాపురం వీధి ఎక్స్‌టెన్షన్‌లో నివసించే సుబ్బమ్మ అనే స్త్రీని పోలీసు సబ్-ఇన్స్పెక్టరు శ్రీ ఎ రామనాథన్‌గారు, మద్య నిషేధ చట్టం క్రింద అరెస్టు చేయబోగా ఆమె తన వద్ద గల మూడు పేకట్ల గంజాయిని మ్రింగివేసిందట

ఆమెను అరెస్టుచేసి మెడికల్ పరీక్షకు పంపారు

ఖనిజ వస్తు ప్రదర్శనశాల

(మన విలేకరి)

బందరు, అక్టోబర్ 16 —

స్థానిక ఫ్రెండ్స్ యూనియన్‌వారిచే నెలకొల్పబడిన ఖనిజ వస్తు ప్రదర్శనశాలకు నిన్న సాయంకాలం శ్రీ పింగళి ఎరకురామయ్యగారు ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంలో పురమందిరంలో శ్రీ చిట్టా బాలకృష్ణ శాస్త్రిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

శ్రీ ఎరకురామయ్యగారే ఈ మ్యూజియంకు తాము సేకరించిన ఖనిజాలలో 2[illegible] రకాలు యిచ్చారు తగిన గృహవసతి సంపాదించిన మీదట ఈ సంస్థ వారికి తాము సేకరించిన 200 రకాల ఖనిజాలు ఇవ్వ గలనన్నారు ఆంధ్ర దేశంలోగల అపార ఖనిజసంపదను గుర్తించి వానిని దేశాభ్యుదయానికి ఉపయోగపెట్టుటకై తీవ్రకృషి చేయవలసిన ప్రభుత్వ ధర్మమును గూర్చి ఎరకు రామయ్యగారు ఉపన్యసించారు

కాళహస్తి అక్టోబర్ 18 —

కాళహస్తి సమీపంలోని [illegible] గ్రామంలో [illegible] అరెస్టుచేసి జామీనుపై విడుదల చేశారు

సబ్‌ఇన్‌స్పెక్టర్ వేషంలో వచ్చి చంద్రహారం తస్కరించిన ఘనుడు

రాజమండ్రి, అక్టోబర్ 15 —

పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ వేషంలో ఒకడు వంకాయల సన్యాసిరావుగారి నగల దుకాణంలోకి వెళ్ళి మంచి చంద్రహారం చూపవలసిందని అడిగాడు దుకాణం యజమాని చూపిన ఒక హారం తీసుకొని భార్యకుచూపి పంపుతానని సబ్‌ఇన్‌స్పెక్టర్ వేషధారి చెప్పాడు అందుకు యజమాని అంగీకరించి అతనివెంటతనగుమాస్తాను పంపినాడు.

కొంతదూరంపోయిన తర్వాత దొంగ సబ్‌ఇన్‌స్పెక్టర్ లక్ష్మీవారపుపేటలోని ఒక ఇంటిముందు సైకిలు నిలిపి, దానికి ఎదురుగా తగిలించి లోపలికి వెళ్ళి మాయమైనాడు అది అద్దె సైకిల్

బాలాజీ సంఘం చిరునామాకు వ్రాసిన కార్డు ఒకటి హాట్‌లో కనబడింది ఈ విషయంపోలీసు వారికి రిపోర్టు చెయ్యబడింది పోలీసువారుదర్యాప్తు చేస్తున్నారు

కంచకచర్ల హైస్కూలుకు భవన నిర్మాణం

కృష్ణాజిల్లాబోర్డు అధ్యక్షులచే శంకుస్థాపన మహోత్సవం

కంచికచర్ల, అక్టోబర్ 14 —

శ్రీ చంద్రమౌళి బోర్డు హైస్కూలు భవన శంకుస్థాపన మహోత్సవం ఈ రోజున యిచ్చట హైస్కూలుకొరకు శ్రీ దమ్మాలపాటి జానకిరామయ్యగారిచ్చిన స్థలములో వైభవోపేతంగా జరిగింది కృష్ణా జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నంగారు శంకుస్థాపన జరిపారు

కార్యక్రమానికి ముందు శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, పేట బాపయ్య, అక్కినేని భాస్కరరావు, పరమహంసగార్లను 40 జతల ఎడ్లబండిపై మంగళవాద్యాలతో ఊరేగించారు ఊరేగింపులో గన్నవరం తాలూకా కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శులు, నందిగామ తాలూకా కాంగ్రెసు ముఖ్యులు, నందిగామ తాలూకా జిల్లాబోర్డు సభ్యులు, తదితర గ్రామపెద్దలు పాల్గొన్నారు తదుపరి శ్రీ కాకాని వెంకటరత్నంగారు వెండి తాపీతో హైస్కూలు భవనానికి శంకుస్థాపన చేశారు. ఆ సందర్భంలో శ్రీ కాకాని వెంకటరత్నంగారికి, సభాధ్యక్షులు శ్రీ పేట బాపయ్యగారికి శ్రీ దమ్మాలపాటి జానకిరామయ్యగారు నూతన వస్త్రములనిచ్చి సత్కరించారు. హైస్కూలు విద్యార్థులు అధ్యక్షునికి వందన సమర్పణ చేశారు

అనంతరం జరిగిన బహిరంగ సభలో శ్రీయుతులు పేట బాపయ్య, కలపాల సూర్యప్రకాశరావు, అక్కినేని భాస్కరరావు, అనుముల రామగోవిందశర్మ మున్నగువారు ఉపన్యసించారు కాకాని వెంకటరత్నంగార్లు, తమకిచ్చిన స్వాగతపత్రాలకు సముచితరీతిని సమాధానాలు చెప్పి, హైస్కూలుకు బోర్డునుంచి సాధ్యమైన సకలసహాయం చేయగలమని వాగ్దానం చేశారు. నందిగామ తాలూకా కాంగ్రెసు కార్యదర్శి జిల్లాబోర్డు సభ్యులు శ్రీ దమ్మాలపాటి వెంకటప్పయ్యగారి అభివందనములతో సభ ముగిసినది

కృష్ణా జిల్లాబోర్డు ఉపాధ్యక్ష పదవి

శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్య గారి ఎన్నిక

(మన విలేకరి)

బందరు, అక్టోబరు 17 —

శ్రీ కాకాని వెంకటరత్నంగారి అధ్యక్షతను నేటి మధ్యాహ్నం సమావేశమైన కృష్ణా జిల్లాబోర్డు ప్రత్యేక సమావేశంలో శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగారు (ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు) బోర్డు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. వీరిపేరును శ్రీ పామిరెడ్డి వెంకటసుబ్బారావు రెడ్డిగారు ప్రతిపాదించగా శ్రీ రేపాల బుచ్చిరామశ్రేష్టిగారు బలపరచారు ఇతర ప్రతిపాదనలు లేవు

వెంకటసుబ్బయ్యగార్ని అభినందిస్తూ పలువురు సభ్యులు మాట్లాడారు అధ్యక్షుడు శ్రీ వెంకటసుబ్బయ్యగారిని పుష్పమాలాంకృతుని చేసి అభినందించారు తమను ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు శ్రీ వెంకటసుబ్బయ్యగారు కృతజ్ఞత తెలిపారు.

తూర్పు కృష్ణాజిల్లా, బందరు తాలూకా, బందరు పట్టణ వెనుకబడిన జాతుల మహాసభలు ఈ నెల 22 వ తేదీన బందరు మచ్చుల దావది ఆవరణలో జరుగుతాయి.

గూడూరులో కాలేజీ స్థాపనకు కృషి

శ్రీ గోగినేని వెంకట సుబ్బయ్య నాయుడు గారిచే లక్ష రూపాయల విరాళం వాగ్దానం

గూడూరు, అక్టోబర్ 15 —

గూడూరులో కాలేజీ స్థాపన సందర్భంలో కాలేజి కమిటీ అధ్యక్షులు శ్రీ తిక్కవరపు రామిరెడ్డిగారు, కార్యదర్శులు శ్రీయుతులు పొన్నలూరు వీరరాఘవరెడ్డి ఎల్లంరెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డిగార్లు, సభ్యులు శ్రీయుతులు సి ఆర్. రావు ఏనుగు వెంకటనరసారెడ్డిగార్లు, నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ బి డొగప్ప గారు నిన్న కాలేజి నిర్మాణ స్థలమును పరిశీలించారు పింగాణీ ఫ్యాక్టరీకి దక్షిణ పార్శ్వంలో గల 31 ఎకరాలు గవర్నమెంటు స్థలంకాక మరొక 50 ఎకరాలు గూడూరుగ్రామ రైతుల సముదాయపు పట్టా పొలాన్ని ఉదారంగా కాలేజీకి యివ్వించాలని కలెక్టరును, కమిటీ సభ్యులు కోరినారు.

తదుపరి సబ్ కలెక్టర్ ఆఫీసులో సమావేశమై ధనమును సేకరించుటకు చేయతగు ప్రయత్నాలను గూర్చి చర్చించుకొన్నారు. ప్రఖ్యాత "షా" మైకా మైన్ ప్రొప్రయిటరు శ్రీ గోగినేని వెంకటసుబ్బయ్యనాయుడుగారు లక్షరూపాయలు కాలేజీకి విరాళ మివ్వడానికి వాగ్దానం చేశారు మరొక పెద్ద మైకా వ్యాపారి శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారు రు 25,000/లు విరాళం వాగ్దానం చేశారు, మొత్తం మూడులక్షల రూపాయలు కావలసివున్నందున కొదవసొమ్ము కూడా ఒక మాసంలోగా సేకరించి యూనివర్సిటీ పేర డిపాజిట్టుచేసి దరఖాస్తు పంపడానికి నిర్ణయించారు.

ఆంధ్రా యూనివర్సిటీ సెనేట్

మరి ఇద్దరు సభ్యుల ఎన్నిక

వాల్తేరు, అక్టోబర్ 16 —

కర్నూలు మునిసిపల్ కౌన్సిల్ సభ్యుడు శ్రీ ఎస్ శంకరయ్యగారు, చాగలమర్రి (కర్నూలు) జిల్లాబోర్డు సభ్యుడు శ్రీ ఆర్ కె రామలింగారెడ్డిగారు ఆంధ్ర యూనివర్సిటీ సెనేట్ సభ్యులుగా ఎన్నుకోబడినట్లు యిక్కడ అధికారికంగా ప్రకటించబడింది 1953 సెప్టెంబర్ 30 వ తేదీ వరకు వారాపదవులలోవుంటారు.

విజయరాయి గ్రామస్థుని హత్య

ఒకని అరెస్టు

(మన విలేకరి)

ఏలూరు, అక్టోబర్ 18 —

ఏలూరుకు ఎనిమిది మైళ్లలోవున్న విజయరాయి గ్రామంలో గత శనివారం మధ్యాహ్నం సుమారు 12-45 గంటలకు గుజ్జుల వరదయ్య అనే అతను మాద గోపాలరావుగారి కొట్టువద్ద హత్య చెయ్యబడ్డట్లు వార్త వచ్చినది

ఈ సందర్భంలో నిన్న సాయంత్రం ఏలూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి బి రమణరావు పంతులుగారు, తేగల చినఅంజయ్య అనే అతనిని అరెస్టు చేశారు పోలీసు దర్యాప్తు జరుగుతున్నది

గుడివాడ తాలూకాకు 1,50,000 రూపాయల ఎరువుల పంపకం

(మన విలేకరి)

గుడివాడ, అక్టోబర్ 12 —

గుడివాడ తాలూకాలో అధికాహారోత్పత్తి ప్రణాళిక క్రింద వరిపైరులకు అప్పుగా సరఫరా చెయ్యడానికిగాను ప్రభుత్వం లక్షయేభైవేల రూపాయలు ఎరువులను మంజూరు చేసింది. అందులో లక్ష 50 వేల రూపాయలు ఎరువులను మాత్రమే రైతులు తీసికొన్నారని స్పెషల్ అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటర్ శ్రీ తుమ్మల మాధవరావుగారు అడిషనల్ అగ్రికల్చరల్ డిమాన్‌స్ట్రేటర్ శ్రీ కాకమను సుబ్బారావుగారు "ఆంధ్రప్రభ" విలేకరికి నేడు ఒక ఇంటర్వ్యూలో తెలియచేశారు. ఈ యెరువుల పంపకాన్ని బట్టి ఈ సంవత్సరం ఒక్క గుడివాడ తాలూకాలోనే 15,000 బస్తాల ధాన్యం అదనంగా పండగలదని తాము అంచనా వేస్తున్నామన్నారు ఈ సంవత్సరం తాలూకాలో 6,000 ఎకరాలలో కృత్రిమ ఎరువులు వేయబడినవని, దాని ఫలితం తెలియగానే వచ్చే సంవత్సరం ఇంక ఎక్కువగా రైతులు వీటిని వినియోగించగలరని తా మాశిస్తున్నానని అన్నారు.

బాపట్లతాలూకాలో 1,16,940 రూపాయల ఎరువుల సరఫరా

(మన విలేకరి)

బాపట్ల, అక్టోబర్ 9 —

ప్రభుత్వం ఈ సంవత్సరం వడ్డీలేకుండా రసాయనిక ఎరువులు అప్పుగా యిచ్చేప్రణాళికను అమలు జరుపుతున్న సందర్భంలో బాపట్ల తాలూకాలో సుమారు 60 గ్రామాలలో 11 వేల రైతులకు 1,16,940 రూపాయల ఎరువులు వ్యవసాయ శాఖద్వారా పంపకం చేయబడినవి.

ఈ తక్కావి బుణములను 1951 ఫిబ్రవరి నాటికి తీర్చివేయవలసి వున్నది. వ్యవసాయశాఖవారు బుణంగా యిచ్చిన ధనంతో, కో-ఆపరేటివ్ సొసైటీలలో రైతులు విరివిగ అమోనియం సల్ఫేటు, సూపర్ ఫాస్‌ఫేట్ తీసుకొని ఇబ్బంది లేకుండా సకాలములో వరి పైరులకు వేశారు. ఈ స్కీముక్రింద 350 టన్నుల రసాయనిక ఎరువులు పంపకం చెయ్యబడినవి. కో-ఆపరేటివ్ సొసైటీలు లేని తావులయందు, వ్యవసాయశాఖవారు పంపకంచేశారు' అప్పుగాయిచ్చిన రసాయనిక ఎరువులుగాక, 50 టన్నుల అమోనియం సల్ఫేటుకూడా రైతులకు రొక్కంగా అమ్మకం చెయ్యబడినది.

రసాయనిక ఎరువులను విరివిగా ఉపయోగించిన ఫలితం పైరుపై ప్రస్ఫుటముగ కనపడుతున్నది. పైరులు బాగా పెరిగినట్లు, గాలివాన వల్లడి లేక పోయినచో ఈ సంవత్సరము సుమారు 17 వందల టన్నుల ధాన్యము ఎక్కువ పండ వచ్చునని అంచనా వేయుచున్నారు. రైతులు కూడా సకాలమునకు సమృద్ధిగ ఎరువులు అందుబాటైనందుకు సంతోషించుచున్నారు

ఈ నెల 19 వ తేదీన మార్కెట్‌లోని జన సమ్మర్దంగా వున్న ఒక ప్రాంతంలో అగ్నిప్రమాదం సంభవించినందువల్ల, ఆరుగ్గురిళ్ళు దెబ్బతిన్నవి. దాదాపు 12 వేల రూపాయలు నష్టం కలిగి వుండవచ్చునని తెలుస్తున్నది.

అక్టోబర్ 27 ప్రారంభము

టి.యస్.టి. వారి

అదృష్ట దీపుడు

సూర్యకుమారి పద్మ... శర్మ... ముక్కాముల
సీత... చిట్టి కుటుంబరావు ...

డైరెక్టర్: ఎస్. సౌందరరాజన్

★
శ్రీరామా - విజయవాడ
మినర్వా - విశాఖపట్నం
మినర్వా - కాకినాడ
బృందావన్ - మచిలీపట్నం
సత్యనారాయణ - తెనాలి
రాధాకృష్ణ - గుంటూరు
గోపాలకృష్ణ - ఏలూరు
మినర్వా - రాజమండ్రి
స్టార్ - బళ్లారి

1-11-50 మొదలు
లక్ష్మీ - కడప

తరువాత చిత్రం
మినర్వా - విజయనగరం
★

డిసెంబర్‌లోగా లిబియాలో పార్లమెంటు సంస్థాపన

పదమూడు రాజ్యాల తీర్మానానికి మిత్రరాజ్యసమితి ఉపసంఘం ఆమోదం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 19—

1951 జనవరి మొదటి తేదీలోపుగా లిబియాలో ప్రజాప్రాతినిధ్యం వహించగల పార్లమెంటును ఏర్పాటు చెయ్యవలెనన్న 13 రాజ్యాల ప్రతిపాదనను మిత్రరాజ్యసమితి ప్రత్యేక రాజకీయ సంఘం నేడు ఆమోదించింది.

ఇదివరలో ఇటలీకి కాలనీగావున్న లిబియాను స్వతంత్ర రాజ్యంగా రూపొందించవలసిన విధానంపై 15 రోజులపాటు తర్జన భర్జనలు జరిగిన పిమ్మటనే లిబియా సమస్యపై వోటు తీసుకొనబడింది.

క్రొత్తపార్లమెంటు 1951 ఏప్రిల్ మొదటి తేదీ మించకుండా, సాధ్యమైనంత త్వరలో ఒక తాత్కాలిక ప్రభుత్వాన్ని స్థాపించాలని కూడా ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

లిబియాను పాలించే బ్రిటన్, ఫ్రాన్సులు 1952 జనవరి మొదటితేదీ లోపుగా లిబియన్ ప్రభుత్వానికి తమఅధికారాలనుక్రమ క్రమేపీఅప్పగించివేయాలని ఈ తీర్మానం సిఫారసు చేసింది

తీర్మానానికి అనుకూలంగా 53 రాజ్యాలు, వ్యతిరేకంగా ఒక రాజ్యం వోటు చేశాయి ఐదు రాజ్యాలు తటస్థంగా వున్నాయి.

లిబియా, సైరినీకా, ట్రిపోలిటానియా, ఫెజ్జాన్‌లలోని భాగాలను ఒకేఒక రాజ్యంగా ఏర్పాటుచేసి, విదేశ సైన్యాలను ఉపసంహరించుకొని, సైనిక స్థావరాలను రద్దుచెయ్యాలన్న రష్యా ప్రతిపాదన సమావేశంలో వీగిపోయింది

ఈ ప్రతిపాదనకు వ్యతిరేకంగా 33 రాజ్యాలు అనుకూలంగా 13 రాజ్యాలు వ్యతిరేకంగాను వోటు చేశాయి ఏడు రాజ్యాలు తటస్థంగా వున్నాయి లిబియాను ఏకైక్యం చేయాలన్న రష్యన్ ప్రతిపాదనలోని మొదటి పేరాను మట్టుకే ఇవి ఆమోదించాయి.

దేశంలో సుస్థిరమైన ఆర్థిక వ్యవస్థను నెలకొల్పుకోడంకోసం లిబియాకు కావలసిన సాంకేతిక, ఆర్థిక సహాయం చెయ్యవలసిందిగా ఈ తీర్మానం మిత్రరాజ్యసమితి ఆర్థిక, సాంఘిక సమస్యల సంఘాన్ని, ఇతర ఉపసంఘాలను, సెక్రెటరీ జనరల్‌ను కోరింది

లిబియాను సమైక్యంచేసి స్వతంత్రప్రభుత్వాన్ని స్థాపించాలంటూ 1949 నవంబర్ 21 వ తేదీని మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లి ఆమోదించిన తీర్మానాన్ని అమలుజరపడానికి అవసరమైన చర్యలను సాధ్యమైనంతత్వరలో తీసుకోవాలని, స్వతంత్రరాజ్యంగా అవతరించిన పిమ్మట లిబియాకు మిత్రరాజ్యసమితిలో సభ్యత్వ మివ్వాలనీ ఈ తీర్మానం జనరల్ అసెంబ్లిని కోరింది.

చెన్నపురికి శ్రీ రాజగోపాలాచారి ఆగమనం

మద్రాసు అక్టోబర్ 19—

ఇండియా ప్రభుత్వంలో పోర్టుఫోలియో లేని మంత్రి శ్రీ సి. రాజగోపాలాచారి విమానంలో ఢిల్లి నుంచి నేటి సాయంత్రం మద్రాసు వచ్చారు

మద్రాసు గవర్నరు తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షులు కొందరు మద్రాసు మంత్రులు ఇంకా ప్రముఖులు విమానాశ్రయంవద్ద ఆయనకు స్వాగతం ఇచ్చారు

పత్రికావిలేకరులను చూడగానే, "నా ఆరోగ్యం బాగానే వున్నదని చెప్పడంకంటె మీ కివ్వడానికి నావద్ద మరేమి వర్తమానంలేదు' అని ఆయన అన్నారు

ఆయన రేపుదయం తిరుపతికి వెళ్లి సాయంత్రానికి తిరిగి వస్తారు శనివారం విమానంలో బెంగుళూరువెళ్ళి, అక్కడినుంచి మైసూరు వెళతారు.

హాంబర్గ్, అక్టోబర్ 17—

తన పరిశ్రమల అభివృద్ధికి ఇండియా జర్మన్ సాంకేతిక నిపుణులను నియమించుకోదలచిందని బ్రిటన్‌లోని ఇండియన్ మిలిటరీ మిషన్ కొత్త అధిపతి మిస్టర్ ప్రేమకృష్ణ ఇక్కడ ఒక ప్రకటన చేశారు ఇప్పటికే 150 మంది జర్మన్ నిపుణులు పని చేస్తున్నారనికూడా ఆయన ప్రకటించారు.

రష్యన్ విమానాశ్రయంపై దాడి జరిపినందుకు అమెరికా క్షమార్పణ

—నష్టానికి పరిహారం చెల్లించగలదట

లేక్‌సక్సెస్, అక్టోబర్ 19—

వ్లాడివాస్టాక్ సమీపాన రష్యన్ విమానాశ్రయంపై ఇదివరలో రెండు అమెరికన్ విమానాలు దాడి జరిపినందుకు వాషింగ్టన్ క్షమార్పణ చెప్పి, సోవియెట్ రష్యాకు పరిహారం యివ్వగలననీ, దాడికి బాధ్యులైన వైమానికులను దండించినామనీ నేడు ప్రకటించింది.

ముఖ్యారెవ్కా సమీపంగాగల విమానాశ్రయంపై అమెరికన్ విమానాలు అక్టోబర్ 8 వ తేదీన దాడి జరిపాయి ఈ విమానాశ్రయం సోవియెట్ కొరియా సరిహద్దుకు ఈశాన్యంగా వుంది.

తమ విమానాశ్రయంపై దాడి జరుపబడినందుకు అమెరికాకు రష్యా అప్పట్లో అసమ్మతి తెల్పుతూ, దాడికి బాధ్యులైనవారిని శిక్షించాలని కోరింది కాని పరిహారం యివ్వాలని అది అమెరికాను కోరలేదు

మిత్రరాజ్యసమితిలో అమెరికన్ ప్రతినిధివర్గ నాయకుడు వారెన్ ఆస్టిన్, ప్రధాన కార్యదర్శి ట్రిగ్వీలీకి ఒకలేఖ వ్రాస్తూ, దానిలో పైన తెల్పిన క్షమార్పణను పేర్కొన్నారు ఆస్టిన్ లేఖలో ఇంకా క్రిందివివరాలు ఉదహరించబడ్డాయి

'అమెరికన్ వైమానికులు రష్యన్ విమానాశ్రయంపై పొరపాటున దాడి చేశారు రష్యన్ విమానాశ్రయంపై దాడి జరపడం అమెరికా తలంపుకాదని ఋజువు చేయుటకోసమే రష్యాకు పరిహారం యివ్వగలము

"దాడి జరిపిన విమానదళం నాయకుడు పదవినుంచి తొలగించబడ్డాడు. దాడికి కారకులైన వైమానికుల యుద్ధరిమీదను డిసిప్లినరీ చర్య తీసుకోబడగలదు

'రష్యన్, చైనీస్ సరిహద్దులను అతిక్రమించరాదని అమెరికన్ వైమానికులకు ఉత్తరువు లివ్వబడ్డాయి

రష్యన్ విమానాశ్రయంపై దాడి జరిగినందున కొరియాలోని మిత్రరాజ్య సర్వసైన్యాధ్యక్షుని తరఫున నేను విచారం తెల్పుకున్నాను'

లండన్, అక్టోబర్ 18—

1957 వ సంవత్సరంవరకు కామన్‌వెల్త్ పంచదార ఒడంబడికలో న్యూజిలాండ్ పాల్గొనగలదని దాని ఆహారశాఖ మంత్రివర్గం గతరాత్రి ప్రకటించింది

ముఖ్యమైన బిల్లుల పుట్టుపూర్వాలు

ఇండియా పార్లమెంటు కార్యదర్శిచే జాబితా తయారీ

న్యూఢిల్లి, అక్టోబర్ 18—

బ్రిటిష్ పార్లమెంటు కామన్సు సభను అనుసరించి తయారుచేసిన ముఖ్యమైన బిల్లుల పూర్వాలు తెలిపే జాబితా ఇండియా పార్లమెంటు సభ్యులకు అందచేయబడుతుంది

ఇండియా పార్లమెంటు కార్యదర్శి శ్రీ ఎం. ఎన్. కౌల్ దీనిని సిద్ధపరచారు

పార్లమెంటు సభ్యులు ఎరిగేనిమిత్తం ఈ జాబితా సిద్ధపరచబడింది పార్లమెంటు సభ్యులకు అవసరమైన విషయాలను సేకరించి పెట్టాలని పార్లమెంటు గ్రంథాలయానికి ఉత్తరువు చేయబడింది

రబ్బరుధరల పెరుగుదల

అమెరికన్ వ్యాపారుల ఆందోళన

లండన్, అక్టోబర్ 18—

రబ్బరు ధర నేడు చాల పెరిగింది ఈ మధ్య 38 ఏండ్లుగా ఇంతగా పెరగలేదు కాని క్రమంగా దిగుముఖం పట్టింది.

సింగపూర్‌లోను, ఒకప్పుడు లండన్‌లోను 1925 వ సంవత్సరం నాటికంటే కూడా ధర పెరిగింది

యుద్ధంవచ్చి ఆగ్నేయాసియా నుంచి రబ్బరు దిగుమతి ఆగిపోయే పక్షంలో వచ్చే మార్చి నెలకు కృత్రిమపు రబ్బరు వినియోగించు కొనవలసివస్తుందని అమెరికావారు ఆందోళన చెందుతున్నారు

అఖిల భారత పత్రికా సంపాదకుల మహాసభ

నూతనాధ్యక్షునుగా శ్రీ దేశబంధు గుప్త ఎన్నిక

న్యూఢిల్లి, అక్టోబర్ 18—

"తేజ్" పత్రికా సంపాదకుడు, పార్లమెంటు సభ్యుడు అయిన శ్రీ దేశబంధు గుప్త అఖిల భారత పత్రికా సంపాదకుల మహాసభకు 1950-51 సంవత్సరానికి అధ్యక్షునుగా ఎన్నుకోబడినట్లు సదరు మహాసభ కార్యదర్శి నేడొక ప్రకటన చేశారు.

అధ్యక్షస్థానానికి అభ్యర్థులుగా ప్రతిపాదింపబడిన "టైమ్సు ఆఫ్ ఇండియా" పత్రికా సంపాదకుడు శ్రీ ఫిరోజ్ దండ్, ప్రతాప్ పత్రికా సంపాదకుడు శ్రీ కె. నరేంద్రదత్, నవభారత టైమ్సు' పత్రిక ఎడిటర్ శ్రీ మాన్‌దిన్ భాగేరియా తమ అభ్యర్థిత్వాలను ఉపసంహరించుకొన్నారు అందువల్ల శ్రీ దేశబంధు గుప్త పోటీ లేకుండా ఎన్నుకోబడ్డారు.

గౌహతి, అక్టోబర్ 18—

ఈ నెల 24 25 తేదీలలో ఇంఫాల్‌లో జరగగల సోషలిస్టుపార్టీ కౌన్సిల్ సమావేశానికి వెళ్లబోయే అస్సాం సోషలిస్టులపై మణిపూర్ చీఫ్ కమీషనర్ నిషేధాజ్ఞలను జారీ చేశాడని తెలుస్తున్నది

ఈ విషయాన్ని సర్దార్ పటేల్‌కు, అస్సాం ముఖ్య మంత్రి మొదలగు వారికి తెలియజేస్తూ, నిషేధాజ్ఞను వెంటనే ఉపసంహరించుకోవాలని స్టేట్ సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ హరేశ్వర్ గోస్వామి కోరాడు

ఆంధ్ర ప్రజానీకానికి ప్రొడ్యూసర్, డైరెక్టర్, యాక్టర్ శివరావు విజయదశమి అభివందనములు

3వ వారం

3వ వారం

బెజవాడ ★ నెల్లూరు ★ గుంటూరు ★ రాజమండ్రి ★ తెనాలి ★ కాకినాడ ★ వైజాగ్ ★ భీమవరం ★ హైద్రాబాద్ ★ సికింద్రాబాద్ ★ వరంగల్

20 - 10 - 50

బెంగుళూరు :- మూవిలాండ్ అండ్ శ్రీ సూపర్

★

27 - 10 - 50

విజయనగరం, బందరు, గుడివాడ, ఏలూరు, కడప, కర్నూలు, బళ్లారి, అనంతపురం

★

త్వరలో మద్రాసు విడుదల

★

★ కథ :—తాపీ

★ ఫోటోగ్రఫీ :—బి. సుబ్బారావు బి. ఏ.

★ సౌండ్ :—రాధ

★ ఆర్టు :—ఎస్. వి. ఎస్. రామారావు

★ మ్యూజిక్ :—సుసర్ల దక్షిణామూర్తి

★ ప్రొడక్షన్ —సి. వి. రామశర్మ బి. ఏ.

★

డిస్ట్రిబ్యూటర్సు :—

ఆంధ్ర సీడెడ్ : ప్రీమియర్ ఫిల్మ్సు లిమిటెడ్, విజయవాడ

మైసూరు : తల్లం పిక్చర్సు సర్క్యూట్

నైజామ్ : ప్రీమియర్ పిక్చర్స్

బొంబాయి : ఎల్లైడ్ పిక్చర్స్ కార్పొరేషన్, గుంటకల్, రంగూన్, షోలాపూర్, హుబ్లి

ఇతర వివరములకు:— ఎల్లైడ్ ప్రొడక్షన్స్ మద్రాసు - 17

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the 'Indian Express" Press, Old MadrasClub Compound, CLUB HOUSE MountRoad, Madras.

★ ★ ★ ★
Regd. No. M. 4475 ANDHRA PRABHA, MADRAS
ఆదివారం
THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 12 సంచిక 42
12 పేజీలు వెల :: :: రెండణాలు
మద్రాసు: ఆదివారం
22-10-1950.

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807487

బొంబాయి మద్యనిషేధ చట్టం

—హైకోర్టు తీర్పుపై ప్రభుత్వ నిర్ణయం

(మన విలేకరి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 19—

మద్యనిషేధ చట్టాన్ని గురించి, ముఖ్యంగా సైనికులపట్ల ప్రభుత్వం చూపిన వైఖరిని గురించి హైకోర్టు చెప్పిన తీర్పుపై సుప్రీంకోర్టుకు బొంబాయి ప్రభుత్వం అప్పీలు చేయదలచిందని అభిజ్ఞ వర్గాలు సూచిస్తున్నవి. ఇండియా సైనికులకు మద్యం లేకుండా చేయుటానికి వీలులేదని కేంద్ర ప్రభుత్వం చెప్పిన మీదట ఈ అప్పీలు జరుగుతున్నదట కూడా.

కొత్త బ్రిటిష్ కోశాంగమంత్రి మిస్టర్ హ్యూగెయిట్ స్కెల్

"కొరియా యుద్ధం దాదాపు ముగిసినట్టే" - జనరల్ మెకార్థర్ ప్రకటన

ఉత్తర కొరియనుల తిరోగమన మార్గవిచ్ఛేదానికి గట్టి ప్రయత్నం జరుగుతున్నదట

టోకియో, అక్టోబర్ 21—

జనరల్ డగ్లస్ మెకార్థర్ నాయకత్వాన నిన్న ప్యాంగ్‌యాంగ్ ఉత్తరాన 25 మైళ్ళలో పెరాచూట్లలో దిగిన 4,100 మంది అమెరికన్ సైనికులు, ఉత్తర కొరియా రాజధానినుంచి వెనుకకు పోతున్న ఉత్తర కొరియన్ సైన్యాల మార్గాన్ని తెగగొట్టడానికి ముట్టడులు జరుపుతున్నారు.

జనరల్ మెకార్థర్ నేటిరాత్రి టోకియోకు తిరిగివచ్చి, "యుద్ధం త్వరలోనే నిస్సందేహంగా ముగియగలదు" అని అన్నాడు.

"దక్షిణ కొరియన్ సైన్యాలు తమ శక్తికొలది శీఘ్రగతిని ఉత్తరదిశగా వెళ్ళాలని ఆదేశించవలసింది" అని అష్టమ సైన్యాధ్యక్షుడు జనరల్ వాల్టన్ వాకర్‌కు మెకార్థర్ ఉత్తరువు చేశాడు.

ప్యాంగ్‌యాంగ్‌నుంచి ఉత్తర కొరియనులు తమలో ఎవరినైనా అమెరికన్ సైనికులను కొనిపోతూవుంటే వారిని విడిపించవచ్చుననే తలంపుతో కూడా పెరాచూట్ల ద్వారా అమెరికన్ సైనికులు దించబడ్డారని పరిశీలకులు తలపోస్తున్నారు.

పెరాచూట్ సైనికులు దిగడాన్ని మెకార్థర్ పరిశీలించిన విమానం అగ్నిజ్వాలలతో నిండివున్న ప్యాంగ్‌యాంగ్ వచ్చి కొంతసేపు వున్నాడు.

పెరాచూట్లలో దిగిన సైనికులకు ఆ విమానాలద్వారా ఫిరంగులు, లారీలు, జీప్‌లు మొదలైనవి అందించబడ్డాయి. ప్యాంగ్‌యాంగ్ ఉత్తరాన 25 మైళ్ళలో సూక్చాన్, సూన్చన్‌ల వద్ద చంద్రవంక ఆకారంలో విస్తరిస్తున్నారు.

అమెరికన్ సైనికులు ప్యాంగ్‌యాంగ్‌లో ప్రవేశించిన 24 గంటలకు పూర్తిగా నగరం వారి వశమైంది.

ప్యాంగ్‌యాంగ్‌నుంచి ఉత్తర కొరియనులు తమతో 2,000 మంది అమెరికన్ యుద్ధ ఖైదీలను కొనిపోతున్నారట. బహుశా వారిని హామీ ఖైదీలుగా వుంచగలరని భావించబడుతున్నది.

నిన్న అమెరికన్ సైనికులు దిగిన ప్రాంతం ప్యాంగ్‌యాంగ్ తరువాత 14 మైళ్ళ దూరాన వుంది.

ఇంతకుముందు వచ్చిన వార్తలలో, దక్షిణ కొరియన్ సైనికులు సంగ్‌చన్ చేరుతున్నారని తెల్పబడింది. ఇది సూన్చన్‌కు ఆగ్నేయంగా 20 మైళ్ళ దూరానవుంది.

పెరాచూట్లలో దిగిన అమెరికన్ సైనికులు మొత్తం 80 ప్రయాణీక విమానాలలో వెళ్ళారు. వారందరు నేలమీదకు దిగడానికి ఒక గంటసేపు పట్టింది. తరువాత, ఈ విమానాలు సోల్ సమీపానగల కింపో విమానాశ్రయానికి వచ్చి లారీలు మున్నగువాటిని కొనిపోయాయి.

ఉత్తర కొరియనులు ప్రతిఘటన జరపడం లేదట

పెరాచూట్లలో దిగిన అమెరికన్ సైనికులను ఉత్తర కొరియనులు ప్రతిఘటించలేదు. వారు పెరాచూటులలో దిగడాన్ని స్వయంగా చూసిన మెకార్థర్ యిలా అన్నాడు:

"అమెరికన్ సైనికులు పెరాచూట్లలో దిగడం విస్మయంగా జరిగింది. ఉత్తర కొరియనులు ప్రతిఘటించిన సూచనలేవీ నాకు కానరాలేదు. నాకిది అమితాశ్చర్యం కలిగించింది. ఇంకా ఈ ముట్టడితో ఉత్తర కొరియనుల సక్రమ ప్రతిఘటన సమసిపోతుంది."

ప్యాంగ్‌యాంగ్ ఉత్తరాన ఉత్తర కొరియనులకు సైనికశక్తి ఆట్టేలేదని తన విశ్వాసమని కూడా మెకార్థర్ చెప్పాడు.

పెరాచూట్లలో అమెరికన్లు దిగి, ముట్టడిని జరపకపోతే ఉత్తర కొరియనులు తమ సైన్యాన్ని పునర్నిర్మాణం చేసుకొని, మూడు నాలుగు రోజులలో తిరిగి ప్రతిఘటనకు సిద్ధపడగలరట.

"ప్యాంగ్‌యాంగ్ రంగంలో కొందరు ఉత్తర కొరియన్ నాయకులు వుండివుండవచ్చు. వారు గెరిలా యుద్ధాన్ని చెయ్యడానికై సన్నాహనిమిత్తం మందుగుండును పారిపోకుండా పట్టుకోవాలని విశ్వసిస్తున్నాను." అని మెకార్థర్ వివరించాడు.

పెరాచూట్ సైనికులను కలుసుకోడానికై ఒక అమెరికన్ దళం ప్యాంగ్‌యాంగ్‌నుంచి ఉత్తరదిశగా ముట్టడులు జరుపుతున్నది.

అమెరికాలో కమ్యూనిస్ట్ వ్యతిరేక శాసనం

అక్షరాల అమలుజరపడానికి ప్రెసిడెంట్ ట్రూమన్ నిర్ణయం

వాషింగ్టన్, అక్టోబర్ 20—

కమ్యూనిజం వ్యతిరేక శాసనాన్ని తాను అక్షరాల అమలు జరపదలచుకున్నానని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు అన్నాడు.

ఈ శాసనాన్ని ముందు ప్రెసిడెంట్ ట్రూమన్ వీటో చేశాడు. ఆవీటోను ధిక్కరించి కాంగ్రెస్ ఆమోదించింది. ఇది కమ్యూనిస్ట్ సంస్థలను కంట్రోల్ చెయ్యడానికే ఉద్దేశించబడింది. కాని దీనిని తాను "కమ్యూనిస్టు అనుకూల దగా"గానే పేర్కొనగోరుతున్నానని ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

వాషింగ్టన్, అక్టోబర్ 19—

ఫిలిప్పీన్స్ ఆర్థిక పోషణాన్ని గురించి అమెరికా కోశాంగశాఖ మాజీ ఉపమంత్రి మిస్టర్ డేనియల్ బెల్ నాయకత్వాన ఫిలిప్పీన్స్‌కు వెళ్లి వచ్చిన ప్రతినిధివర్గం తనకు సమర్పించిన నివేదికలోని వివరాలు మరికొంతకాలందాకా ప్రచురించబడవని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు విలేకరుల గోష్ఠిలో ప్రకటించాడు.

కొరియాలో పరాజితులపట్ల అమెరికనుల ప్రవర్తన

—మనకు పంపిన పటం, తాము ప్రచురించిన చిత్రాలు

యుద్ధఖైదీలను వివస్త్రులుగా చేసి పెరేడ్ చేయిస్తున్న దృశ్యం.

మరి కొందరు ఉత్తర కొరియన్ యుద్ధఖైదీలు

ఈ నాల్గింటిలో ఏ మూడింటిని అమెరికన్ పత్రిక "టైమ్" ప్రచురించిందో పాఠకులు సులభంగా ఊహించుకోగలరు

ఖైదీలుగా పట్టుకోబడిన ఉత్తర కొరియన్ "నర్సులు"

టోకియోలో ఉత్తర కొరియన్ ఖైదీకి వైద్యసేవ

"జర్మన్ సైన్య పునర్నిర్మాణ యత్నాన్ని సహించబోము"

—పాశ్చాత్య రాజ్యాలకు రష్యా హెచ్చరిక

లండన్, అక్టోబర్ 20—

పశ్చిమ జర్మనీలో జర్మన్ సైన్యపునర్నిర్మాణానికి పాశ్చాత్యరాజ్యాలు తీసుకొనే చర్యలను తాను "సహించబో"నని రష్యా నేడు బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి ప్రభుత్వాలకు తెలియజేసింది.

తూర్పు జర్మనీలోని "ప్రజా పోలీస్‌దళాలు" సైనికదళాలు కానవి, నిజానికి పశ్చిమజర్మనీలోని పోలీస్ దళాలనే సైనిక దళాలుగా పేర్కొనవచ్చునని రష్యా పాశ్చాత్యరాజ్యాలు పంపిన ఆక్షేపణ సందేశాలకు జవాబిచ్చిన సందర్భంలో పేర్కొన్నట్లు సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించింది. ఈ సమాధానం నిన్న మాస్కోలోని బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి రాయబారులకు అందజేయబడింది.

యునైటెడ్ స్టేట్స్‌కు అందజేసిన సందేశంలో రష్యా ఈవిధంగా తెలిపింది:

"తూర్పుజర్మనీలోని ప్రజాపోలీస్ దళాలు పోలీస్‌విధులను గాక, మిలిటరీ బాధ్యతలను నిర్వహిస్తున్నట్లు యునైటెడ్ స్టేట్స్ చేసిన ఆరోపణలు నిజం కావు. ఈ ప్రజాపోలీస్ దళాలు దేశంలో శాంతిభద్రతల పరిరక్షణకోసం 1945 నవంబర్ ఆరవతేదీని మిత్రరాజ్య చతుష్టయం కంట్రోలు సంఘంవారి 16 వ ఉత్తరువు ప్రకారం ఏర్పాటు చెయ్యబడినవి. పోట్స్‌డాం సభ నిర్ణయాలకు అనుగుణంగానే ఇవి ఏర్పడినవి.

"పశ్చిమ జర్మనీలోని పోలీసుదళాలకు ఆయుధాలివ్వడం, శిక్షణ నివ్వడం, సైన్యాలతో పాటు నివాసాలలో వాటిని నెలకొల్పడం ఇవి అన్నీ పోలీసులు నిర్వహించవలసిన బాధ్యతలకు భిన్నమైనవని చెప్పక తీరదు.

"దీనికి తోడు బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి విదేశాంగమంత్రులు సెప్టెంబర్ 19 వ తేదీని న్యూయార్క్‌లో సమావేశమైనప్పుడు పశ్చిమ జర్మనీలో మొబైల్ పోలీస్ దళ నిర్మాణానికి, పశ్చిమ జర్మనీలో ప్రత్యేక సైన్య నిర్మాణానికి నిర్ణయాలు జరిగినవి. దీనినిబట్టి జర్మన్ సైన్యాన్ని పునరుద్ధరించడానికి పాశ్చాత్యరాజ్యాలు సంకల్పించుకొన్నవని వ్యక్తమౌతున్నది.

ఇది జర్మనీని పూర్తిగా నిస్సైన్యం చెయ్యాలన్న పోట్స్‌డాం నిర్ణయాలకు విరుద్ధం. జర్మన్ సైన్య పునరుద్ధరణకు పాశ్చాత్యరాజ్యాలు తీసుకొనే చర్యలను సోవియట్ ప్రభుత్వం సహించబోదు."

రష్యా ఆరోపణలు: అమెరికా ఖండన

వాషింగ్టన్, అక్టోబర్ 20—

అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ ఆచిసన్ నేడు విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ పశ్చిమ జర్మనీలో విస్తరించబడుతున్న పోలీసు దళాలు సాయుధ సైనిక దళాలని రష్యా చేసిన ఆరోపణను నిరాకరించాడు.

బ్రిటన్, ఫ్రాన్సు, అమెరికా విదేశాంగ మంత్రులు న్యూయార్క్‌లో సమావేశమై, వారి మధ్య ఏకాభిప్రాయం కుదిరినందుననే ఈ పోలీసు దళాల విస్తృతి జరుగుతున్నది.

(మిగతా 2 వ పేజీలో)

తూర్పు జర్మనీ పునర్నిర్మాణం

ప్రాగ్‌లో పీపుల్స్ ప్రభుత్వం విదేశాంగమంత్రుల మంతనాలు

ప్రాగ్, అక్టోబర్ 20—

యూరోపు ఖండంలో పీపుల్స్ డెమాక్రసీల విదేశాంగమంత్రుల సమావేశానికి హాజరు కావడం కోసం సోవియట్ ఉపప్రధాని మిస్టర్ మొలటాఫ్ నేడు ప్రాగ్ నగరానికి వచ్చాడని మాస్కో రేడియో నేటిరాత్రి ప్రకటించింది. ఈ సమావేశంలో (తూర్పు) జర్మనీ డెమాక్రటిక్ రిపబ్లిక్ విదేశాంగమంత్రి కూడా పాల్గొనగలడట.

జర్మనీ పునర్నిర్మాణాన్ని గురించి వారు చర్చలు జరుపగలరట.

పశ్చిమ జర్మనీకి తిరిగి ఆయుధాలు యివ్వడానికి మూడు పాశ్చాత్య రాజ్యాల విదేశాంగ మంత్రులు న్యూయార్క్‌లో సమావేశమై చేసిన నిర్ణయాన్ని గురించి కూడా వీరు చర్చించగలరట.

సోవియట్ ప్రభుత్వం ప్రేరణవల్లనే ఈ సమావేశం జరుగుతున్నదని, ఇది ప్రాగ్ నగరంలో నేడు ప్రారంభమైందని కూడా మాస్కో రేడియో ప్రకటించింది.

ఆల్బేనియా, బల్గేరియా, చెకోస్లొవేకియా, పోలెండు, రుమేనియా, హంగరీ, రష్యా, తూర్పు జర్మనీ దేశాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరవుతున్నారట.

మొదటి సమావేశాన్ని చెక్ ఉపప్రధాని ప్రారంభించాడు. ఆయనే తొలి సమావేశానికి అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు.

పశ్చిమ జర్మనీలో తిరిగి జర్మన్ సాయుధ సేనల నెలకొల్పడానికి తీసుకొనే చర్యలను తాను సహించబోనని రష్యా నేటిరాత్రి ప్రకటించింది. ఈ విషయాన్ని వివరిస్తూ అమెరికా, బ్రిటన్, ఫ్రెంచి ప్రభుత్వాలకు ఒక "నోట్"ను పంపించింది. అందులో తూర్పు జర్మనీలో "పీపుల్స్ పోలీసు" దళాలు సైనికదళాలన్న ఆరోపణలను ఖండించింది.

ఇంతేకాకుండా పశ్చిమ జర్మనీలో పాశ్చాత్య రాజ్యాల ఆక్రమణ క్రింద వున్న భాగాలలోని పోలీసుదళాలు నిజానికి సైనికదళాలే నని రష్యా ప్రత్యారోపణ చేసినట్టు "టాస్" వార్తా సంస్థ పంపిన వార్తలనుబట్టి తెలుస్తున్నది.

రష్యా ప్రభుత్వం తరఫున లేఖ నిన్న బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి రాయబారులకు అందజేయబడినదని టాస్ వార్తా సంస్థ ప్రకటిస్తున్నది.

బ్రిటన్, ఇరాక్‌లు ముందు నెలలో ఆర్థిక సమస్యలపై సంభాషణలను జరుపగలవని భావించబడుతున్నది.

ఫ్రెంచి రక్షణశాఖామంత్రి జూల్స్‌మోష్ అంచనా ప్రకారం, 1953 నాటికి ఫ్రాన్సుకు 9,00000 మంది సైనికులు వుండగలరు.

వేంకటేశ్వర ఆయుర్వేదనిలయము
చింతలూరు.
ఆలమూరు పోస్టు, తూర్పుగోదావరి జిల్లా.
ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములు లభించును.
ఆంధ్రదేశమందలి ముఖ్యపట్టణములలో 38 బ్రాంచీలు కలవు.

ఏజెంట్లు కావలెను
నవ ఇండియా చిట్ ఫండు (రిజిష్టర్డు 4102)
39, మధురరోడ్డు. పోస్టుబాక్సు 14.
తిరుచినాపల్లి
ఎల్లరకు అపూర్వమైనది. కొద్ది పెట్టుబడిస్కీము.
16 బహుమతులు 8 అణాలకే

కూపన్ వెల	మొత్తం మతింపు	బహుమతులు
0-8-0	1,00,000	3505

ఒక కూపనులో 246 పౌన్లు సంపాదించవచ్చును
దీపావళికి మా ఏజంటు బహుమతి 2555
మొదటి బహుమతి 1000. రెండవ బహుమతి 500
టిక్కెట్టు పుస్తకములకు ఏజన్సీషరతులకు నేడే వ్రాయుము. కమీషన్ & బోనస్ కలవు
టి. యం. క్రిష్ణన్ చెట్టియార్,
ప్రొప్రయిటరు.
39, మధుర రోడ్డు. .... తిరుచినాపల్లి.

స్త్రీల సమస్తవ్యాధులకు
స్త్రీసుధ
సేవించుడు

శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి అండ్ సన్స్.
రాజమండ్రి.

అళగప్ప ఇండస్ట్రియల్స్
పరిశుభ్రమైన అల్యూమినియంతో తయారు చేయబడు
గంట మార్కు
ALAGAPPA INDUSTRIALS MADRAS
అల్యూమినియం పాత్రలు
ప్రసిద్ధమైనవి
(రైల్వే గేటువద్ద)
చాకలపేట :: మదరాస్-21

తంగ భస్మం పొగాకు

గోల్డన్ డైమండ్ ఉంగరం చూచువారు అసలు వజ్రపు ఉంగరం అని చెప్పుదురు. దీని రాళ్లు సూర్యకాంతివలె ప్రకాశించును. గోల్డు వన్ బంగారుతో కట్టబడినది. గ్యారంటీ. 9 రాళ్ల ఉంగరం రు. 3-12-0. చంద్రభవన్ & కో. 27 వీటు. జి. టి. మద్రాసు.

"క్షేత్ర జీవి"
రాజకీయ కథల మాస పత్రిక.
నవంబరులో వెలువడుతుంది
వివరములకు:—
కాపుసేవ- మారీసుపేట- తెనాలి.

ప్రథమ సంచిక నవంబరు 1-వ తేదీన వెలువడ్తుంది.

సంతోషి
కార్టూన్ మాస పత్రిక
ఎడిటర్, ఏ. వి. కృష్ణమూర్తి.
తెలుగు పత్రికా ప్రపంచంలో క్రొత్త పంథా. చక్కిలి గింతలుపెట్టే వ్యంగ్యచిత్రాలు. మెరికల లాంటి హాస్యరచనలు. ఎన్నో రాజకీయాలు, సినిమా చిత్రాలు. విమర్శలు. కార్టూన్లు. ఒకటేమిటి? ప్రతి పేజీలోనూ ఒక నవ్వులమూట.
ఆకర్షణీయమైన త్రివర్ణ ముఖచిత్రం.
ఏజెంట్లు వెంటనే సొమ్మువంపి కాపీలు బుక్‌చేసుకోండి.
"సంతోషి" కార్యాలయం:
26. గోవిందప్ప నాయక్‌వీధి - మద్రాసు-1.

త్వరలోనే వెలువడుతుంది!
ఆంధ్రావనితలకొక అమూల్య పత్రికారాజం!!
సంసారి
(సాంఘిక - సాంసారిక - సచిత్ర మాస పత్రిక)
ఉత్కృష్ట రచనలకూ — ఉజ్వల గేయాలకూ సాంఘిక సమస్యలకూ—వైజ్ఞానిక విషయాలకూ చక్కటి కథలకూ — సాహిత్య సమాలోచనకూ
"సంసారి" ని చదవండి!
వెంటనే చందాదారుగా చేరండి!!
రచయితలు: తమ అమూల్య రచనలను పంపండి: ఉత్తమ రచనలకు ప్రతిఫలం వుంటుంది
ఏజంట్లకు మంచి కమీషన్. వివరాలకు ఈ క్రింది అడ్రసుకు వ్రాయండి:
ప్రతిపైల: 0-8-0 సాలు చందా 5-8-0
మేనేజరు:- సంసారి కార్యాలయం
మూలాపేట — నెల్లూరు

నయానీ టాకీసులో
ప్రకాశ్ ప్రొడక్షన్సు వారి
మొదటి రాత్రి
తారాగణం:—
జి. వరలక్ష్మి ★ శివరావు ★ నారాయణరావు
ఆదివారం, సోమవారం మూడు ప్రదర్శనములు.
2-30. పం॥ 6. పం॥ 9-30. పం॥

మెన్సు: విలిచిపోయినదా "ఋతూదయుని"
పేటంటుమందు ఒక రోజులో మామూలు స్రావము కలిగించును. చెడ్డచేయదు. ఏకారణముచేతనైనను యిక్కట్టు కలిగినపుడు గ్యారంటీ చికిత్స.
రు. 5/- మేలు రు. 20/- వి. పి. 0-14-0.
ఉదయుని క్షేమకరమైన జన్మనిగ్రహము తాత్కాలికము రు. 3/- శాశ్వతము రు. 6/- వి. పి. 0-14-0.
వరిబీజము వరిబీజము, బోదకాలు, బుడ్డలు వగైరా వ్యాధులకు "విషహర్ తైల్" "దివాకర్‌బటి" ఒకవారంలో నివారించును. రెండు మందులు రూ. 8/8/- వి.పి. -/14/- గ్యారంటీ లొసదారు.
KAVIRAJ S. K CHAKRAVARTY (A.P.), 126/2, Hazra Road, Calcutta-26, Stockist: MILTON & MILLER, 157, Broadway : : MADRAS, SHAH & CO, Mangalore

జాత్యహంకార విధానం వెర్రితలలు

జోహానెస్‌బర్గ్, అక్టోబర్ 17—

ప్రజలు కూర్చునే ఉద్యానాలలో సైతం జాతి విభజన విధానాన్ని అమలుజరపడానికి జోహానెస్‌బర్గ్ మునిసిపాలిటీ నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని అనుసరించి ఇకర "జాతుల"కోసం ప్రత్యేకించిన పార్కులలో ఇంకొకరు ప్రవేశిస్తే వారిని "ప్రాసిక్యూట్" చేయడానికి వీలుగా నియమావళిని సవరిస్తారట.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక
1950 అక్టోబరు 22, ఆదివారం

అల్లుడి నోట శని

వరసన మూడురోజులు బిచ్చందొరకక, ఆకలిబాధకు తాళలేక రాయవోటిలోని భిక్షకు డొకడు మంచి నీళ్ళ బావిలోపడి ఆత్మహత్య చేసుకున్నట్టు 'ఆంధ్రప్రభ' సెప్టెంబరు 25 పత్రికలో ప్రచురించబడ్డ వార్తను గురించి ప్రభుత్వం దర్యాప్తు చేసిందనీ, ఆత్మహత్యకు కారణం చిరకాలంగా ఆ భిక్షకుని ఆశ్రయించిన వ్యాధులేగాని, ఆహారం లభించక పోవడం కాదనీ మద్రాసు ప్రభుత్వ సమాచారశాఖ డిప్యూటీ డైరెక్టర్ మాకు పంపిన సమాచారాన్ని నిన్న మా పత్రికలో ప్రకటించాము.

కొన్ని ఇతర పత్రికలు ప్రచురించిన ఆకటి బాధలను కూడా ప్రభుత్వం ఇదేవిధంగా ఈ మధ్య ఖండించింది. రాష్ట్రంలో ఎక్కడా ఆకటిచావులు లేవని ప్రభుత్వంద్వారా వినడానికి మేము సంతోషిస్తూ, అంతమాత్రంచేత ఆకటికి అలమటించడం లేదనడానికి వీలులేదని మనవి చేస్తున్నాము.

ప్రకృతం తెలుగు జిల్లాల పరిస్థితి మాత్రం పరిశీలిస్తే చాలు ప్రభుత్వ విధానంలో వుండే వైపరీత్యం బోధపడుతుంది.

"అంగట్లో అన్నీ వున్నాయి. అల్లుడి నోట శని వుంది." ఆహార ధాన్యం విషయంలో కృష్ణా గోదావరి జిల్లాల ప్రస్తుత పరిస్థితి పై సామితకు సరిపోతుంది.

ఒక తెలుగుదేశమే కాదు. చెన్నరాజధాని మొత్తంమీద వరిపంట విషయంలో కృష్ణా, గోదావరీ జిల్లాలకు దీటువచ్చే ప్రాంతాలు ఆటే లేవు. అయితే మాత్రమేమి? పై రెండు జిల్లాల ప్రజలు తిండిగింజలకుగాను పడేపాట్లు చూస్తే ఎంతటివాడికీ గుండె నీరౌతుంది.

కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలలోని విజయవాడ, గుడివాడ, బందరు, ఏలూరు మొదలైన ప్రధాన పట్టణాలలోనే ఆహారధాన్యాలకోసం పౌరులు కటకటపడుతున్నారు. ఇక పల్లెప్రాంతాలలో నోరూ వాయీలేని బక్కరైతుల సంగతీ, పాటకజనం గతీ అడగవలసిన పనే లేదు. వారు తింటున్నారా, పస్తుంటున్నారా అని ఆలోచించే నాధుడే లేడు.

లెక్కకు వరిపంటలో పై రెండు జిల్లాలు మిగులు జిల్లాలు. ఎక్కడిదక్కడిగా తాము తిని ఒకరికి పెట్టడానికి చాలినంత పంట పండే జిల్లాలు అవి. అంత సర్వసమృద్ధమైన ప్రాంతాలకీ దుర్గతి పట్టడానికి కారకులెవ్వరు?

కష్టాలు వచ్చినప్పుడు ఆ జిల్లా ఈ జిల్లా అనే భేదం లేకుండా ఒకరినొకరు ఆదుకోవలసిందే. దక్షిణాదిని బియ్యంకరువు ఏర్పడినప్పుడు తెలుగుదేశంలో మిగులు ప్రాంతాలనుంచి ధాన్య సేకరణ చేసి, కరువున్న చోట్లకు దానిని అందజేయడాన్ని ఎవ్వరూ కాదనరు. కాని, ఆ ధాన్య సేకరణ విధానం మొదటికే మోసంవచ్చేట్టు వుండరాదని ఆదినుంచి ప్రభుత్వం వారిని మేము హెచ్చరిస్తున్నాము.

వివక్షణగాని, ముందుచూపుగాని లేకుండా, పెద్ద, చిన్న తారతమ్యాన్ని పాటించకుండా, ఎవరి దగ్గిర బడితే వారి దగ్గిర, ఎంతబడితే అంత, గింజ నంతా వసూలు చేయడమన్న విధానం కొంతవరకూ, రేషనింగ్ అమలుజరపడంలో అధికారుల అవకతవకలు కొంతవరకూ, అవినీతిపరులైన వ్యాపారస్తుల అక్రమ లాభాపేక్ష కొంతవరకూ ఏకమై ఈ వైపరీత్యానికి దారితీసినవి.

గుంటూరు, కృష్ణా, గోదావరిజిల్లాలలో కొన్ని ముఖ్యపట్టణాల పరిస్థితులను స్వయంగా చూచివచ్చిన ఒక ప్రముఖ విలేకరి మాకు ఇలా వ్రాశారు: "ఎటువంటివారో పంపిణీకొంది జనులు రేషను షాపుల ముందు 'క్యూ' లో నిలవబడి, ఐదారు గంటల తరవాత నిరాశులై వెళ్లిపోవడమూ, రోజుల తరబడి పేదలు తిండిగింజలకోసం పని చెరువులు వేసుకోవడమూ పరిపాటు అయింది."

గన్నవరం తాలూకాలో పెద్ద రైతులు కొందరు బియ్యాన్ని దాచుకొని రూపాయికి శేరు బియ్యం, (అనగా బస్తా వందరూపాయల ధర వంతున) పాటకజనానికి అమ్ముతున్నారని అదే విలేకరి వ్రాస్తున్నారు.

అంత వెలపెట్టి కొనలేని బీదాసాదా గతి ఏం కావాలన్న ప్రశ్నకు విశాఖపట్నంజిల్లా పరిస్థితులు చక్కటి సమాధాన మిస్తున్నవి. ఆ ప్రాంతంలో పార్వతీపురం, చీపురుపల్లి తాలూకాల ప్రజలు రూపాయికి 60 తులాల బియ్యం కొనలేక పస్తులైనా పరుండవలసి వస్తున్నది. లేదా చోడంబడి, దుంపలు, తేగలు, కలువకాయలు, తూటిఆకులు మొదలైన ఆకూ అలం వండుకొని తిని రోగాలపాలు అవటమైనా సంభవిస్తున్నది.

ఆకటి బాధవల్ల ఆత్మహత్యకు గడంగేవాళ్ళు ఎక్కువమంది వుండకపోవచ్చు. కాని, కడుపుకు చాలినంత ఆహారం లేకపోవడంవల్లగాని, మానవుడు తినేందుకు యోగ్యమైన ఆహారం లభించకపోవడం చేతగాని, నిత్యోపవాసాలతో నానాటికి కృశించి, జవసత్వాలుడిగి, జాడ్యగ్రస్తులై, చివరకు మృత్యుదేవతకు బలి అవుతున్నవారెందరు లేరు?

దైవం మెచ్చే అకలంక ప్రవర్తన

ప్రజాదర్శం కావాలని రాజాజీ ఉద్బోధ

తిరుపతి, అక్టోబర్ 20—

"దేవుడు మెచ్చేవిధంగా ప్రవర్తించండి. ఇదే మీకు నా హృదయపూర్వకమైన విజ్ఞప్తి" అని నేడు తిరుపతి పౌరుల నుద్దేశించి ఇండియా ప్రభుత్వమంత్రి చక్రవర్తుల రాజగోపాలాచారిగారు ప్రబోధం చేశారు.

శ్రీ రాజగోపాలాచారిగారు తిరుమలలోని నందనవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఒక శతాబ్దికి పూర్వం దేవాలయానికి 42 పూలతోటలు వుండేవట. ఇప్పుడు కొద్దిగానే వున్నవి. శ్రీ రాజగోపాలాచారిగారు ప్రారంభోత్సవం చేసిన నందనవనాన్ని ముందు ముందు బాగా అభివృద్ధి చెయ్యడానికి దేవస్థానం అధికారులు నిర్ణయించారు.

శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు ప్రార్థన చేసిన తర్వాత దేవస్థానం కమిటీ అధ్యక్షులు శ్రీ వెంకటస్వామినాయుడుగారు శ్రీ రాజగోపాలాచారిగారికి స్వాగతం చెప్పారు. తిరుమలకు శ్రీ రాజగోపాలాచారిగారు రావడం పరదేశం వెళ్లిన మహాత్ముడు స్వగృహానికి వచ్చినటుగా వున్నదని శ్రీ వెంకటస్వామినాయుడుగా రన్నారు.

దేవస్థానం కమిటీ కమిషనర్ శ్రీ అన్నారావుగారు వైష్ణవ భక్తులు, ఆచార్యులు, ఆళ్వారు నందనవనాలను పెంచి పోషించడానికే తమ జీవితాలను అంకితం చేశారన్నారు. స్వామికి నిత్యం పూజ చేసేటప్పుడు పుష్పాలు సమర్పించాలి కనుక అందుకోసం నందనవనాలను పెంచడం అవసరమైనదన్నాడు. కేవలం పుష్పకైంకర్యం చెయ్యడం నిమిత్తం రామానుజుడు తన శిష్యులలో ఒకరిని తిరుమలలో నివాస మేర్పరచుకొవలసిందని ఆజ్ఞాపించిన ఉదంతాన్ని జ్ఞాపకం చేశారు.

శ్రీ రాజగోపాలాచారిగారు తమిళంలో ముప్పటిపా పుణ్యక్షేత్రంలో పూలతోటకు ప్రారంభోత్సవంచేసే సందర్భంలో దీర్ఘంగా ఉపన్యాసం చెయ్యడం అవసరంలేదన్నాడు. ఉపన్యాసాలు చెయ్యవలసిన సమయాలు, స్థలాలు వేరే వున్నవన్నారు. శీలసంపన్నులు కావలసిందని ప్రబోధం చెయ్యడమే ఉపన్యాసాల తాత్పర్యమని చెప్పారు. దేవలయాలను నిర్మించడంలోగల ఉద్దేశంకూడా ప్రజలను శీలసంపన్నులనుగా చెయ్యడమేనని శ్రీ రాజగోపాలాచారిగారు చెప్పారు.

నందనవనానికి ప్రారంభోత్సవంచెయ్యడ తనకు సులభమైనపనేనని, దానిఅభివృద్ధిచెయ్యడంలోనే కష్టం వున్నదని. దానికి సంబంధించినవారు బాధ్యతను శ్రద్ధగా నిర్వహించాలని చెప్పారు. చెట్టు భగవంతుని సొమ్ముగా భావించాలనీ, ఒక కొమ్మను విరగగొట్టడ మంటే భగవంతునికి అపచారం చేస్తున్నామని భావించాలని ఆయన చెప్పారు.

తిరుమలకు మంచినీటి వసతిని కల్పించవలసిన ఆవశ్యకతను గురించి శ్రీ రాజగోపాలాచారిగారు నొక్కిచెప్పారు. పాపనాశనంనుంచి నీటిని సరఫరా చేసే ఏర్పాట్లు ప్రారంభించడానికి ప్రయత్నాలు

(మిగతా 6 వ కాలంలో)

వేకేదీవి గారడీ



వేకేదీవి సంప్రతింపులలో తనకూ, జనరల్ మెకార్థర్‌కూ సంపూర్ణమైన ఏకాభిప్రాయం కుదిరిందని ప్రెసిడెంట్ ట్రూమన్ ప్రకటించాడు. [నేషనల్ హెరాల్డ్ సౌజన్యంతో]

హైదరాబాదు సంస్థానంలో అడవుల వేలం నిలుపుదల

ఇల్లెందు సభలో ఆటవీ శాఖా మంత్రి ప్రకటన

(మన విలేకరి)

ఇల్లెందు, అక్టోబర్ 18—

హైదరాబాద్ ప్రభుత్వపు కార్మిక, అటవీశాఖల మంత్రి శ్రీ వల్లూరి బసవరాజుగారు నిన్న వరంగల్‌జిల్లా ఇల్లెందు (సింగరేణికాలరీస్)కు వస్తూ, దారిలో చోట్లకలలో ఆగారు. వివిధసంస్థల వారు మంత్రిగారికి బ్రహ్మాండమైన స్వాగతమిచ్చారు. అచ్చట జరిగిన సభలో కాంగ్రెస్ ప్రస్తుతస్థితి, ఆహారసమస్య, కార్మికుల యిద్యం దుల,కౌలుదార్ల చట్టం మొదలగు విషయాలను గురించి మంత్రిగారు వివరంగా ఉపన్యసించారు. అధికంగా ఉత్పత్తిచేసి అధిక ప్రతిఫలం పొందవలెనే గాని లేనిపోని కుతర్క విమర్శనల తోనే కాలయాపన చేయరాదనీ, కమ్యూనిస్టు దుండగులవల్ల దోపిడీలు. కూలీలు జరుగనికుండా చూడవలసిన బాధ్యత ప్రజలదేననీ. ప్రజలు పోలీసుల సహకారముతో "లా అండ్ ఆర్డరు" నెలకొల్పాలనీ హెచ్చరించారు.

ఇల్లెందు రైల్వే స్టేషనులో ఆటవీ శాఖవారు కాంగ్రెసువారు తదితర సంస్థల ప్రతినిధులు మంత్రిగారికి సుస్వాగత మిచ్చారు. వీరి వెంట వరంగల్‌జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు, స్టేటు కాంగ్రెసు నర్సులు కావ్లిస్టుమెంట్ అసెంబ్లి సభ్యులు సర్దారు జమలాపురం కేశవరావుగార్లు కూడా వున్నారు. ఇల్లెందు తాలూకా కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీ వర్మా దుర్గా ప్రసాదరావుగారి అధ్యక్షతను గాంధీ విగ్రహం వద్ద సాయంకాలం 7 గంటలకు సభ జరిగినది.

శ్రీ మంత్రి బసవరాజుగారు ఉపన్యసిస్తూ, కాంగ్రెసు వాలంటీర్ల సేవను మంత్రులుగాని, ప్రజలుగాని మరువరాదనీ, వారి స్థితిగతులను గమనించి వారిని పోషించే బాధ్యత ప్రజలదేననీ నొక్కి వక్కాణించారు. తాను మంత్రిగాక పూర్వము తనను చాలా మిత్రులుండేవారని, ఇప్పుడు రాసురాను తగ్గుచున్నారనీ, జయటఉండే ప్రజలకు హెచ్చు సేవచేయగలుగడం నిజమనీ అన్నారు. ఎవరో ఒకరు మంత్రికావడం తప్పదన్నారు. కాంగ్రెసు కార్యకర్తలు, ప్రజలు శ్రీ గాంధీ మహాత్ముడు విశ్వసించిన కాంగ్రెసును బలపరచాలని ఉద్బోధించారు.

ఇల్లెందులోని బొగ్గు బంగారంకంటె విలువైనదనీ, ఈ బొగ్గు గనులన్నీ కార్మికుల సేవనీ చెప్పారు. ఇంకా యిలా అన్నారు:

"ఏ దేశములోనైనా స్వాతంత్ర్యం సాధించిన తర్వాత మరల పోరాటం ఉండరాదు: ఉండదు. పోషలిస్టులు, కమ్యూనిస్టులు యిప్పుడు చేస్తున్నవి వ్యర్థమైన క్రూరకార్యాలు. కాంగ్రెసును పూర్తిగా బలపరచి ద్రోహులను తరిమివేయాలి. కమ్యూనిస్టులు దేశద్రోహులు. ప్రజలు పోలీసులకు తోడ్పడాలి. అధికారుల సహకారంతో ఆ శత్రువులను నిర్మూలించాలి.

"అడవుల వేలం వేయుట మూడు మాసాలవరకు ఆపివేశాను పాటదారులు కమ్యూనిస్టు దుండగుల సాయంతో ప్రభుత్వమునకు రావలసిన రెవిన్యూ ఎగగొట్టుచున్నారు. గాన అడవుల సౌభాగ్యం కొంతకాలం వరకు వేలం వేయకుండా పెరగ నివ్వడానికి యీ ఏర్పాటు చేయబడినది."

సుమారు నూరు గృహాలరికము కేంద్రాలను నెలకొల్పి గ్రామ సౌభాగ్యాన్ని పెంపొందింప దానికి తాను ఒక ప్రణాళిక తయారుచేశాననీ, అది త్వరలో అమలులో పెట్టబడుననీ చెప్పారు. శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావు: శ్రీ కొమరగిరి నారాయణరావు: శ్రీ వర్మా దుర్గాప్రసాదరావుగార్ల ఉపన్యాసాల పిమ్మట వందన సమర్పణతో సభ ముగిసింది.

వరంగల్లు కార్మికులకు సలహా

హైదరాబాదు ప్రభుత్వ కార్మిక శాఖామాత్యులు శ్రీ వల్లూరి బసవరాజుగారి ఉపన్యాసాల ఏర్పాటున సందర్భంలో స్టేషన్లో ఈ రోజున వరంగల్ ఆజంజాహి మిల్లు కార్మికులు. లోకల్ కార్మికులు. సిసి ఎంప్లాయిస్ యూనియన్. హమాలీల మంత్రిగారిని సందర్శనం చేసుకున్నారు. "కార్మికులందరూ ఏకీభవించి వారి ఏకైకాయూనియన్ ఉండాలని వారికి మంత్రిగారు ఉద్బోధించారు. ఇటీవల ఇల్లెందు తాలూకాలోని అరణ్య ప్రాంతంలో తిరిగి కల్లోలము పెరిగినట్లు, ఇల్లెందు తాలూకా గనుల కార్మికులలో దుష్ప్రచారం చేయబడుచున్నట్టు తెలిసి తాము స్వయంగా పరిస్థితులను పరిశీలించుటకు అచ్చటికి వెళ్లుచున్నామని యు. పి. ఐ. విలేకరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రిగారు అన్నారు.

త్వరలోమీదే ఒక క్రొత్తశాసనం రానున్నందున ఆంతవరకు శాంతంతో ఉండవలసిందిగా తమ కష్టాలను నివేదించుకొన వచ్చిన కార్మికులకు మంత్రిగారు సలహా యిచ్చారు. ఆజంజాహిమిల్లు యూనియన్ కార్యదర్శి వారివెంట ఇల్లెందువెళ్ళినారు. మహబూబాబాదులోని అగ్గిపెట్టెల ఫ్యాక్టరీని కూడా మంత్రిగారు సందర్శించగలరని తెలుస్తున్నది.

మానుకోటలో

నేడు హైదరాబాదు కార్మికశాఖామంత్రి మానుకోటలో జరిగిన బహిరంగ సభలో ఉపన్యసిస్తూ, కార్మికులు అనవసరంగా సమ్మెలకు దిగరాదనీ, అందువల్ల అనర్థంకలుగగలదని హెచ్చరించారు. కార్మికులకు తాము సర్వసహాయం చేయగలమనే వారికి అనవసరమైన కష్టాలు కలిగించ కూడదని యజమానులకు హితవుచెప్పారు. సినీ కార్మికుల కష్టాలను గురించి ప్రస్తావిస్తూ సాధ్యమైనంత త్వరలో అనుమతి యివ్వగలమన్నారు.

పిమ్మట కమ్యూనిస్టుల దుష్ప్రచారం, దుండగులను గురించి శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావుగారు ఉపన్యసించారు. తాలూకా అధ్యక్షుని ఉపన్యాసంతో సభ ముగిసింది.

పాత్లగడ్డ ఆడవిపై పోలీసు దాడి

ముగ్గురు దుండగుల వధ

(మనవిలేకరి)

ఖమ్మంమెట్టు, అక్టోబర్ 21—

డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి. డి. కోటీశ్వరరావుగారు కలూరు, మహబూబాబాదులలోని యస్. ఎ. సి. ఆసిస్టెంటు కమాండింగ్ ఆఫీసర్ల సహాయంతో పాత్లగడ్డ అడవిపై దాడిచేసి ముగ్గురు దుండగీండ్రను పోరాటంలో హత మార్చారు. వీరు ఇల్లెందు తాలూకాకు చెందిన మల్లయ్య. లింగయ్య దళాలకు చెందినవారని తెలుస్తున్నది.

మిత్రరాజ్యసమితికి ప్రధాన కార్యదర్శి నియామక సమస్య

ప్రతిష్టంభన పరిష్కారానికి ఇండియా ప్రతినిధివర్గం చేస్తున్న ప్రయత్నం భగ్నం కాగలదా!

లేక్ సక్సెస్, అక్టోబర్ 20—

నేడు భద్రతాసంఘం జనాంతికంగా సమావేశమై మిత్రరాజ్యసమితికి కొత్త సెక్రటరీ-జనరల్ నియామక సమస్యనుగురించి రెండు గంటలసేపు చర్చించింది.

ఆ పదవికి నియమించబడడానికి అర్హులైనవారి పేర్ల పటికను తయారుచేసి, వాటిలో అగ్రరాజ్యాల ఏదో ప్రయోగానికి గురికాగల వాటిని తొలగించి, మిగిలిన వారిలో ఒకరిని ఎన్నుకోవాలని ఇండియా చేసిన సూచనపై సభ్యుల మధ్య నేడు ఏకాభిప్రాయం కుదరనందున, ఏ నిర్ణయం జరగకుండానే సమావేశం రేపటికి వాయిదా వేయబడింది.

ప్రస్తుతం సెక్రటరీ-జనరల్‌గావున్న మిస్టర్ ట్రిగ్వే లీ (నార్వే) వచ్చే ఫిబ్రవరితో అయిదు సంవత్సరాలు పూర్తికావడంతో ఆ పదవినుంచి విరమించవలసివున్నది.

నేటిసమావేశంలో ఇండియాసూచనను బ్రిటన్ ప్రతిఘటించినట్లు తెలుస్తున్నది. ఇంతవరకు అప్రతిపాదన పట్ల సుముఖత్వాన్ని ప్రకటిస్తూ వచ్చిన క్యూబా కూడా నేడు దానిని విమర్శించింది. వోటింగ్‌కు ప్రతిపాదించబడగల పక్షంలో ఇండియా సూచన త్రోసి పుచ్చబడగలదని అభిజ్ఞ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

మిస్టర్ లీ పదవీ కాలం పొడిగించబడాలనే సూచనను సోవియెట్ యూనియన్ ఇదివరకే వీటో చేసిన సంగతి పాఠకులకు విదితమే.

నేటి సమావేశంలో ఇండియా సూచనపై అమెరికా ప్రతినిధి తన అభిప్రాయ మేమీ ప్రకటించలేదని తెలుస్తున్నది. అయితే, అమెరికా ఆదినుంచీ కూడా ఇండియా సూచనను తీవ్రంగా ప్రతిఘటిస్తూనే వున్నది.

సెక్రటరీ-జనరల్ పదవికి ఒక్కొక్క సభ్యుడు రెండేసి పేర్లను రహస్యపు బాలెట్ ద్వారా సూచించడం కంటె ఆ పేర్లను బహిరంగంగా అగ్రరాజ్య పంచకం ప్రతినిధులకు వాచా తెలియజేయాలని నేడు ఈక్వెడార్ ఇండియా సూచనకు ఒక సవరణను ప్రతిపాదించింది.

ఇంతవరకు జరిగిన చర్చలనుబట్టి అమెరికా, బ్రిటన్, నార్వే, క్యూబా, యూగోస్లావియాలు ఇండియా సూచనను ప్రతిఘటించగలవని స్పష్టమౌతున్నది.

ఇండియా తీర్మానాన్ని తాను బలపరచదలచినట్టు సోవియెట్ యూనియన్ మాత్రం సూచించింది.

దూరప్రాచ్య సలహా సంఘంలో రష్యా పునః ప్రవేశం

వాషింగ్టన్, అక్టోబర్ 20—

చైనీస్ నేషనలిస్ట్ ప్రతినిధిని సభలోనుంచి వెళ్లగొట్టడానికి తాను చేసిన యత్నం విఫలం కావడంతో దూరప్రాచ్య మిత్రరాజ్య సలహాసంఘ సమావేశం నుంచి గత జనవరి 19 వ తేదీని లేచిపోయిన సోవియట్ ప్రతినిధి నిన్న తిరిగి సంఘంలో తన స్థానాన్ని స్వీకరించాడు.

నిన్నటిరోజున దూరప్రాచ్య సలహాసంఘ సమావేశం జరిపింది.

దీనినిబట్టి జపాన్ శాంతి ఒడంబడిక విషయమై యునైటెడ్ స్టేట్స్, సలహా సంఘంలోని ఇతర రాజ్యాలతో తలపెటిన రాయబారాల పట్ల రష్యాకు ఆసక్తి కలదనే సంగతి వ్యక్తమౌతున్నదని అభిజ్ఞ వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

గతవారంలో తూర్పు జర్మనీకి, కమ్యూనిస్టు చైనాకు జరిగిన ఒడంబడిక ప్రకారం, 100 కోట్ల డాలర్ల విలువకు వస్తువులు ఉభయదేశాలు పరస్పరం సప్లయి చేసుకోగలవు.

(3 వ కాలం తరువాయి)

జరుగుతున్నందుకు సంతోషం తెలియజేశారు. పాపనాశనం జలం పవిత్రమైనదని అది మన దేహాన్ని పవిత్రపర్చడమేగాక. మనపాపాలనుకూడా శిథిలం చెయ్యగలదని చెప్పారు.

పాపనాశనం నీటి సరఫరా ప్రణాళిక పూర్తి అయిన తర్వాత మొదటి కుళాయికి ప్రారంభోత్సవంచెయ్యడం తనకు సంతోషదాయకమన్నారు. తాను యిక్కడికంటె ఎక్కువ పావాలు చేశానని అందుచేత మొట్టమొదట కుళాయికి తానే ప్రారంభోత్సవం చేసి తన పాపాలను శిథిలం చేసుకుంటానని ఆయనఅన్నారు. ప్రజల వ్యాసియాలను భక్తి ప్రభావితం చెయ్యడం అవసరమని చెప్పారు. పిమ్మట ఆయన నందనవనంలో చందనమొక్కలు నాటినారు. దానికి ఏటాజి నందనవనం అని నామకరణం చేశారు.

ఉత్తర ప్రాంతాల ఎంతో మద్రాసు మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి కూడా పాల్గొన్నారు.

బెంగుళూరుకు ఆగమనం

బెంగుళూరు, అక్టో. 21—

ఇండియా ప్రభుత్వంలో పోర్టుఫోలియో లేని మంత్రి శ్రీ రాజగోపాలాచార్యులుగారు మైసూరునుండి ఇవాళ నేటి ఉదయం ఇక్కడకు వచ్చారు వెంటనే 'సెంట్రల్ ఫుడ్ టెక్నాలజీకి' నేడు సాయంత్రం ప్రారంభోత్సవం జరపడానికి మైసూరుకు వెళ్లారు. మైసూరులో బెంగుళూరులోను ఉండే మూడు రోజులలోను శ్రీ రాజగోపాలాచార్యులుగారు రేపు ఉదయం గాంధీ మెమోరియల్ హాస్పిటలు ప్రారంభోత్సవం చేసి సాయంత్రం బెంగుళూరుకు తిరిగి వస్తారు.

మంగళవారం ఉదయం ఆయన ఎలెక్ట్రిక్ కెమికల్ వర్క్సును ప్రారంభోత్సవంచేసి, సాయంత్రం లెజిస్లేటివ్ హాలులో గాంధీజీ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు.

చెణుకులు

"ఉత్తరం హిందూస్థానంలో పేలుడుబాంబులు తయారుచేస్తున్నారు. ఉత్తర దేశస్థులను బహిష్కరించవలెననే ద్రవిడకజగం ఉద్యమంవల్ల వాళ్ళగతి ఏమవుతుందో ఆలోచించండి!"

—మంత్రి శ్రీ భక్తవత్సలం.

సరికి సరి. వీరికి వారెంతో వారికి వీరంతే వరండీ!

★

"యజమానితోపాటు మరణించిన కుక్క"

—ఒక శీర్షిక.

ఆనాటి విశ్వాసం మనుషులకుంటేనా!

★

"రష్యన్ విమానాశ్రయంమీద దాడి జరిపినందుకు అమెరికా క్షమాపణ"

—ఒక శీర్షిక.

దానుడి తప్పులు దండంతో సరి!

★

"ఉత్తర కొరియాలో నార్థింజ మాడుసంతులు సమితి బలాల స్వాధీనం."

—ఒక శీర్షిక.

"ఓడలు బండ్లను వలెనే వాడంబడు కలిమి లేమి ఎరువబు సుమతీ!"

★

"ఇండియాలో కొన్ని సంవత్సరాలనుంచీ పెంపొందుతూ వస్తున్న సంస్కృతులన్నీ వర్ణసన్నూపాలా కనిపిస్తవి."

—పండిట్ నెహ్రూ

భారత రంగంలో సంస్కృతుల కలయికకు నెహ్రూ ఆదర్శమైతే, ప్రపంచరంగంలో అట్టి మేళవింపుకు నెహ్రూ కాడా?

★

"కొరియా యుద్ధంలో రష్యా చైనాలు జయిస్తే చేసుకోవని మెకార్థర్ ట్రూమన్‌కు చెప్పాడట."

—ఒక వార్త.

అందుకే కాబోలు అంత మీసాలు మెలికా దా మొదలగాడు!

★

"బ్లాక్ మార్కెట్ విజృంభణ జోరుగా వుంది పెద్దపెద్ద షావుకార్లను ప్రభుత్వమే అండగా వుంది."

—శ్రీ తెన్నేటి విశ్వనాథం.

గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలు ఏరడం వంటిదేమో:

★

"తెనాలి ఒంగోలు స్టేషనుల మధ్య 3 రోజులలో రైలులో పట్టుబడిన టికెట్టులేని ప్రయాణీకుల సంఖ్య 878."

—ఒక వార్త.

"పట్టుబడని వారింకెందరో మహానుభావులు అందరికీ వందనములు."

ఎగుమతి లైసెన్సులు

దరఖాస్తులతోపాటు రుసుం చెల్లించాలని ఢిల్లీ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 20—

ఎగుమతి లైసెన్సులకై దరఖాస్తు పెట్టుకొనేవారు కిందివిధంగా కొంత రుసుం చెల్లించాలని ఇండియా ప్రభుత్వం నిర్ణయించింది. దరఖాస్తులో పేర్కొనబడ్డ వస్తువులధరలు పదివేల రూపాయలు మించకపోతే, పదిరూపాయలరుసుం చెల్లించాలి. పదివేలు మొదలు లక్షరూపాయలవరకు విలువగల వస్తువులు వున్నప్పుడు 25 రూపాయలను అంతకు మించినప్పుడు వందరూపాయలను చెల్లించాలి.

కింది వస్తువులమాత్రం రుసుం చెల్లించ నక్కరలేదు:—

(ఎ) బహుమతులుగా పంపే పార్సెలుకు.దీనితో వస్తువుల ధర 500 రూపాయలకు మించకూడదు.

(బి) వస్తువుల శాంపిల్స్ (వందరూపాయలకు మించకూడదు)

(సి) ప్రయాణీకుల సొంతవస్తువులు.

(డి) అన్నిరకాల పోస్టల్ పార్సెల్స్.

(ఇ) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తరపున ఎగుమతి చెయ్యబడే వస్తువులు.

(ఎఫ్) చేనేత వస్త్రాలు.

(1 వ పేజీ తరువాయి)

ఈ సందర్భంలో అగ్రరాజ్యత్రయ రాయబారులు రష్యాప్రభుత్వం అంపజేసిందని టాస్ న్యూస్ ఏజెన్సీ పేర్కొన్నలేఖ తమకు ఇంకా చేరలేదని మిస్టర్ అచిసన్ అన్నారు.

తూర్పు జర్మనీకి సైనిక నిర్మాణానికి అనుమతిని తెలియజేస్తూ లండన్ సమావేశం అనంతరం అగ్రరాజ్యత్రయ విదేశాంగమంత్రులు రష్యాకు ఒక అసమ్మతిలేఖను పంపించాలని, దానికి జవాబుగా అవి పోలీసులుగాని మాత్రమేనని కమ్యూనిస్టులు తమకు జవాబు పంపించారని మిస్టర్ అచిసన్ అన్నారు. నిజానికి అవి ఏమో అందరికీ తెలును నని కూడా మిస్టర్ అచిసన్ అన్నారు.

కేవలం అంతరంగిక కల్లోలాన్ని అణచడానికని తూర్పు జర్మనీ ఏర్పాటు చేస్తున్న పోలీసు దళాలకు, తూర్పు జర్మనీ నిర్మిస్తున్న సైనిక దళాలకు తేడా ఉందని కూడా ఆయన అన్నారు.

గత వారాంతంలో తూర్పు జర్మనీలో జరిగిన ఎన్నికలను నిరసిస్తూ మిస్టర్ అచిసన్ పత్రికల వారికి లిఖిత పూర్వకమైన ఒక ప్రకటనను అందజేశారు. రష్యా ఆక్రమించుకున్న జర్మనీలో జరిగిన ఎన్నికల తతంగం ఎంత బూటకమైందో ప్రపంచం చూడగలదని కూడా ఆయన అన్నారు.

ఈ సందర్భంలో రష్యన్ అధికారులచే కడుహేయంగా చూడబడుతున్న తూర్పు జర్మన్ ప్రజానీకంపట్ల తమకు విశేషమైన సానుభూతి కలదని మిస్టర్ అచిసన్ అన్నారు.

ఆంధ్రప్రభ

వివిధవ్యాసానుబంధం

ఖగోళ శాస్త్రపరిశోధనలో జయసింగ్ పొందిన క్రియాసిద్ధులు

డాక్టర్
పి. వి. పతి

ఖగోళశాస్త్రం గురించి తను వ్రాసిన గ్రంథంలో రాజా జయసింగ్ ఇలా పేర్కొన్నారు:—

"రేఖా గణితశాస్త్ర విషారదులైనవారు తమప్రజ్ఞాశక్తితో, సూక్ష్మాతి సూక్ష్మములైన బిందువులను ఆయతం నిర్వచించడానికి పూనుకొంటారు. అనంతమైన ఆకాశాన్ని, లెక్కకు మించిన నక్షత్రకోటిని పరిశీలించబోతారు ఖగోళశాస్త్రజ్ఞులు. కాని, పరతత్త్వంద్వకు వచ్చే వరకే మాత్రం ఈ ఘనాపాటీలందరు తల్లమొగాలు వెయ్యవలసిందే; తమ అజ్ఞతను, అల్పత్వాన్ని ఒప్పుకోకతప్పదు. "సర్వజ్ఞుతాన" అయిన అష్టైశ్వర్యమేశ్వరునికినమస్కరిద్దాం. అనంతకోటి బ్రహ్మాండాలు ఆయనలో కదలాడుతూవుంటాయి. ఎంతమందో సూర్యచంద్రులు, ఎన్నో నక్షత్రాలు, గోళాలు ఆయన ఆజ్ఞప్రకారం గతులు తప్పకుండా ప్రవర్తిల్లుతున్నాయి."

ఈశ్వరుని ఈ విధంగా అర్చించిన పిమ్మట, జయసింగ్ తన గ్రంథరచన సాగించాడు. చరిత్ర ప్రసిద్ధమైన అయిదు పరిశోధనశాలలను—ఢిల్లీ, జయపూర్, మధుర, ఉజ్జయిని, వారణాసిలలో—నిర్మించాడు ఈ మహనీయుడు. వీటన్నిటిని ఆయన 1724-1737 సంవత్సరాలమధ్య నెలకొల్పాడు.



ఢిల్లీ మందిరంలోని "రామయంత్రం". జయపూర్‌లోని రామయంత్రం కంటె ఇది కొద్దిగా పెద్దది.

మూడాల పగలు లెక్కలు ఈ యంత్రంలో నమోదుగా రికార్డ్ అవుతాయి. ఈ యంత్ర సాహాయ్యంతో, సూర్యగతినిబట్టి కాలపరిమాణం దిన దినం ఎలా మారేదీ కచ్చితంగా తెలిసికోవచ్చు. ఈ యంత్రంలో ఒక ఫలకం వుంటుంది. ఆ ఫలకానికి పక్కన వృత్తభాగాకారపు చిన్నఫలకలు వివిధ కోణాలలో అమర్చబడి వుంటాయి. వాటి కొనలపైన రోజులు గంటలు, నిముషాలు కూడా—సూక్ష్మ విభాగాలన్నీ గుర్తింపబడి వుంటాయి. ఈ ఫలకాలమీద నిలిచివుండే సూచని నీడ ఎక్కడ పడుతుందో, దానిని బట్టి కాలం నిర్ణయించగలుగుతాం.

రెండవ యంత్రం పేరు "జయ ప్రకాశ్." ఈ యంత్రంలో రెండు పుటాకారపు అర్ధగోళాలు వుంటాయి. వాని అంచులపైన సూక్ష్మ విభాగాలు గుర్తించబడివుంటాయి. వానిపైనవుండే అడ్డు తీగెలు కలిసికొనే బిందువువద్ద, సూర్యుని తక్కాలికపు స్థితిని నిర్ణయించవచ్చు. ఈ యంత్రంపై నీడపడితే, ద్వాదశ రాశులలో ఏ రాశి సరిగా నెత్తిమీదకు వస్తుందో నిర్ణయించడానికి కూడా దాన్లో వీలున్నది.

ఢిల్లీలోని "యంత్రమందిరం." 1726 లో రాజా జయసింగ్ నిర్మించిన తొలి ఖగోళ పరిశీలనాలయం. చిత్రంలో కనబడుతున్నది మందిర ప్రాంగణం. "రామయంత్రం" వెనకవైపున వున్నది.



ఢిల్లీలోని సూచని, ఉత్తర ధృవాన్ని సూచిస్తున్నది

డానికి దాదాపు 15 సంవత్సరాలు పట్టింది. మొదట 1724 లో ఢిల్లీలో నిర్మించాడు. రెండుసంవత్సరాల పిమ్మట జయపూర్‌లో నిర్మించాడు. 1737 లో కాశీలో నెలకొల్పారు. ఉజ్జయినీ పరిశోధనశాల ఎప్పుడు నెలకొల్పబడిందో ఇదమిత్థంగా చెప్పడానికి వీలులేదు. ఏమైనా ఢిల్లీలోని నిర్మాణం పూర్తి అయిన పిమ్మటనే ఇది జరిగివుండాలి.

ఈ పరిశోధనాలయాలను చూచిన వారందరు వాటియందు గల మూడు యంత్రాలను చూచి దిగ్భ్రాంతి చెందేవారు. ఖగోళశాస్త్ర పరిశోధన నిమిత్తం వాటన్నిటినీ జయసింగ్ స్వయంగా నిర్మించాడు. అందులో మొదటిది "సామ్రాట్ యంత్రం". ఖగోళశాస్త్ర పరిశోధనలో వివిధ పరి

మూడవది "రామ యంత్రం". ఇది రెండు వర్తులాకారపు కట్టడాలతో యేర్పడివున్నది. ప్రతి కట్టడంమధ్య ఒక స్తంభాకృతి వుంటుంది. ఆ కట్టడపుగోడలు, నేల, స్తంభాకృతులు - నిర్దిష్టమైన కొలతల ప్రకారం కట్టారు. ఆ కట్టడాలలో ఒక్కొక్క ఆర్చివుంది పరిశోధకులు ఒక్కొక్క కోణం ద్వారా పరిశీలిస్తే, ఖగోళంమీద వున్న పదార్థాలు ఎంత ఎత్తున వున్నదీ, ఏపక్కన వున్నదీ కచ్చితంగా కొలవగలిగేవారు. ఈ ఢిల్లీ పరిశీలనాలయంలోనే జయసింగ్ ప్రసిద్ధమైన లెక్కలు కట్టి, అంతకుపూర్వం వున్న ఆరబ్ జ్యోతిష్కుడు ఉలూగ్‌బేగ్ తయారుచేసిన పట్టికలను తారుమారు చేశాడు.

ఢిల్లీ, ఉజ్జయిని, జయపూర్, మధుర, కాశీలలో పరిశోధనాలయాలు ఈ నాడు కేవలం చారిత్రక



"సామ్రాట యంత్రాన్ని" పోలివుండే సూచని. సూర్యుడు తప్ప తక్కిన గ్రహాల స్థితిని నిర్ణయించడానికి ఇది ఉపకరిస్తుంది.

ప్రాధాన్యదృష్ట్యా మాత్రమే పరిగణింపబడుతున్నాయి. ఖగోళశాస్త్ర పరిశోధనలో ప్రాచీన పద్ధతులను విడనాడి, నవీనపద్ధతులలోకిదిగుతున్న సంధిసమయాన్ని సూచిస్తవి—ఈ పరిశీలనాకేంద్రాలు. అంతకుపూర్వం, కేవలం ఊహాగానాలపైన, ఉజ్జాయింపులెక్కలపైన పరిశీలన జరిగేది. అటుపిమ్మట తమలెక్కలను నిదర్శనాలతోను, తార్కాణాలతోను సాధ్యమైనంతవరకు రుజువుపరచుకొంటూ పరిశీలనజరిపేపద్ధతి అమలులోకి వచ్చింది. ఈ పరివర్తన ఘట్టంలో నిర్మించబడినవే. ఈ పరిశీలనాలయాలు. కేవలం చారిత్రక ప్రాధాన్యం మాత్రమే కాక వైజ్ఞానికరీత్యా కూడా వాటికి కొంత విలువ వున్నదని ఒక ఖగోళ శాస్త్రజ్ఞుడు పేర్కొన్నాడు. ఆయన ఇలా వ్రాశాడు:

"ఖగోళశాస్త్ర పరిశోధనలో ప్రాథమిక పాఠాలు నేర్చుకోడానికి ఇవి చాలా ఉపకరిస్తాయి."

ఈ జయసింగ్‌ను గురించే జవాహర్‌లాల్ నెహ్రూ తన "డిస్కవరీ ఆఫ్ ఇండియా"లో ఇలా వ్రాశాడు:

"జయపూర్, ఢిల్లీ, ఉజ్జయిని, కాశీ, మధురలలో జయసింగ్ అయిదు పెద్ద పరిశోధనాలయాలను నెలకొల్పాడు. పోర్చుగల్‌లో సాగుతున్న ఖగోళ శాస్త్ర పరిశోధనలను గురించి పోర్చుగల్ మతగురువులద్వారా విన్నతర్వాత, వాటిని పరిశీలించే నిమిత్తం, పోర్చుగల్ ప్రభువైన యెమ్మాన్యుయెల్ రాజాస్థానానికి తన పరిశోధకులను పంపించాడు. ఎమ్మాన్యుయెల్ ప్రభువు తన ప్రతినిధి అయిన క్సేవియర్ డి సిల్వా ద్వారా జయసింగ్‌వద్దకు తన పట్టికలను పంపించాడు. ఆ పట్టికలను తనవద్ద వున్న వాటితో జయసింగ్ పరిశీలించి, పోర్చుగల్ పట్టికలు అంత సరిగ్గాలేవనీ, వాటిలో తప్పులున్నాయనీ కనుగొన్నాడు. పోర్చుగల్‌వారు ఉపయోగించిన ఉపకరణాలు అంత మేలురకానివి కానందునే ఆ తప్పులు వచ్చాయని ఆయన పేర్కొన్నాడు.

"భారతీయ గణితశాస్త్రం జయసింగ్‌కు పూర్తిగా తెలుసు. గణితశాస్త్రంలో ప్రాచీనకాలంనాటి గ్రీకులు—నవీనకాలంలో యూరోపియన్‌లు వ్రాసిన గ్రంథాలు ఆయనకు తెలుసు. "త్రికోణమితి" లోను "గోళీయత్రి కోణమితి"లోను గ్రీకులు, యూరోపియన్‌లు వ్రాసిన గ్రంథాలు, ఖగోళ శాస్త్రంపై గల అరబ్ గ్రంథాలు కూడా ఆయన వద్ద వున్నవి.

అటుపిమ్మట 150 సంవత్సరాలు గడవక పూర్వమే. "క్రిమియస్ మీరియన్" అనే ప్రెంచి ఖగోళశాస్త్రజ్ఞుడు ప్రాచీనమైన ఖగోళశాస్త్ర పరిశోధనా పద్ధతులను గురించి వ్రాస్తూ ఇలా పేర్కొన్నాడు:-

"ఈ అపోహలు క్రమక్రమంగా ఎలా తొలగిపోయినాయో మన కిప్పుడు తెలిసింది. తాను కేవలం ఒక అంతర్భాగమైవున్న ఈ విశాలవిశ్వం ఎంతఅనల్పమైనదో గ్రహించగానే, తన అల్పత్వం కూడా మానవునికి బోధగట్టింది."

ప్రముఖులైన ఈ ఇరువురి అభిప్రాయాలను, వారు ప్రయోగించిన భాషను వారి మన స్తత్వాన్ని పరిశీలిస్తే, ఆరోజుల ప్రభావం ఆనాటి ఖగోళశాస్త్రజ్ఞులు తమ శాస్త్ర పరిశోధనలలో అవలంబించిన దృక్పథాలమనకు గోచరమౌతవి. ప్రాచీన పరిశోధనా పద్ధతులకు, అర్వాచీన పరిశోధనా పద్ధతులకు గల వ్యత్యాసంకూడా బోధ పడుతుంది.

ప్రాచీనార్వాచీన పద్ధతులలో ప్రయోగించబడే ఉపకరణములు విభిన్నములు. జయసింగ్‌కానీ, అతడిపూర్వీకులుకానీ ఉపయోగించిన సాంకేతిక రణములు బృహత్పరిమాణము కలవనిచెప్పవచ్చు సూక్ష్మాతి సూక్ష్మములైన వివరాలను తూచినట్లు కనుగొన గలిగే నిమిత్తం వారట్టి బృహత్పరికరాలను వినియోగించేవారు. కాని పాశ్చాత్య దేశాలలోని నవీనులు మాత్రం అతి స్వల్పమైన ఉపకరణాలను ఉపయోగిస్తున్నారు. అయితే వీరి వుద్దేశం కూడా, సూక్ష్మ వివరాలను సరిగా గ్రహించడమే; అందుకు సూక్ష్మ సాధనాలే ఎక్కువగా ఉపకరిస్తాయని వీరి అభిప్రాయం. ఈ నాడు మనం సాధించిన అభివృద్ధిని బట్టి చూస్తే, జయసింగ్ ఆనాడు సాధించిన ఫలితాలు అసమగ్రంగా కనబడవచ్చు. కాని, ఆకాలానికి మాత్రం అవి అత్యుత్తమమైన పరిశోధనశాలలనీ, దేశవిదేశాలనుండి అనేకమంది అక్కడకు వచ్చి, ఫలితాలను తెలిసికొని పోతూ వుండేవారనీ మనం మరచి పోకూడదు.

అక్కడక్కడ పరిశోధనాలయాలను తాను ఎలా నెలకొల్పాడో, ఆయాస్థలాలను తాను ఎలా ఎన్నుకొన్నాడో, జయసింగ్ స్వయంగా వివరించాడు కూడా. ఒక్కొక్క పరిశోధనశాలలో కనుగొన్న ఫలితాలను, తక్కిన వాటిలో తేలిన ఫలితాలతో పోల్చి చూస్తూ, విమర్శనగా పరిశోధనలు సాగించడానికి వీలుగా ఆయన ఈ అయిదు స్థలాలను నిర్ణయించాడు. వీటిని నిర్మించ

ఢిల్లీలోని "యంత్ర మందిరం"లో ఒక దృశ్యం. సామ్రాట్ యంత్రాన్ని, ఇతర పరికరాలను దీనిలో చూడవచ్చు.

"బడుగు దేశాలకు సాయం సాకు చెప్పి, అమెరికా లాభాలు గుంజుతున్నది"

—సోవియెట్ రష్యా నిశిత విమర్శ

లేక్‌సక్సెస్, అక్టోబర్ 19— బడుగుదేశాలకు "ప్రభుత్వం తలపెట్టిన సహాయం భాజన" అమెరికన్ పెట్టుబడిదారులు స్వంతంగా పెట్టుబడులపెట్టి విపరీతమైన లాభాలను సంపాదిస్తున్నారని సోవియెట్ ప్రతినిధి మస్యూర్ ఏ. ఏ. అరుట్యునియెవ్ మిత్రరాజ్యసమితి ఆర్థిక రాజకీయ సంఘ సమావేశంలో నిన్నరాత్రి ఆరోపించాడు.

"ప్రెసిడెంట్ ట్రూమన్ చతుస్సూత్ర ప్రణాళిక క్రింద బడుగుదేశాలకు కేటాయించబడిన స్వల్పమొత్తంతో ఈ లాభాలను పరిశీలిస్తేదాలు" అని అరుట్యునియెవ్ అన్నాడు.

"విదేశ పెట్టుబడులపై తగిన లాభాలు రావడమే లేదని అమెరికా బ్రిటన్‌లు చేస్తున్న ప్రకటనలు నిజంకావు. నిజానికి అమెరికా, బ్రిటన్‌లకు స్వదేశంలో పెట్టుబడులపై వచ్చేలాభంకంటే వాటికి విదేశాలలోని పెట్టుబడులవల్ల వచ్చేలాభమే అత్యధికం" అని ఆయన అన్నాడు.

1948 లో అమెరికాలోని పెట్టుబడులపై నూరింట 13.8 వంతులే లాభం రాగా విదేశాలలోని పెట్టుబడులపై నూరింట 17.1 వంతులు లాభం వచ్చిందని, 1948 లో విదేశాలలోని బ్రిటన్ పెట్టుబడులు నూరింట 40 వంతులు దిగజారినప్పటికీ, లాభం నూరింట 2½ వంతున హెచ్చిందని సోవియెట్ ప్రతినిధి అన్నాడు.

రష్యా అలాగాక చైనా, మంగోలియాలకు, యూరప్‌లోని ప్రజాస్వామిక రాజ్యాలకు ఎట్టి లాభం ఆశించకుండానే సాంకేతిక సహాయం చేసిందని కూడా రష్యన్ ప్రతినిధి పేర్కొన్నాడు.

అమెరికన్ ప్రతినిధి సెనెటర్ జాన్ స్పార్క్‌మన్ జవాబిస్తూ రష్యా ఆరోపణలు నిజంకావని విదేశ పెట్టుబడులను అమెరికా ఆమోదించి నప్పటికీ అంతర్జాతీయ స్కీములకు ప్రభుత్వపరంగా సహాయం చెయ్యడమే అమెరికా అభిప్రాయమని అన్నాడు.

ఈ అభివృద్ధి కార్యక్రమం ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నట్టు ప్రజాస్వామిక విధానాలకు అనుగుణంగానే జరగగలదని కూడా ఆయన అన్నాడు.

కొరియాలో ఎన్నికలు

సింగ్మన్‌రీ ప్రతిష్ఠకు భంగకరమట

లేక్‌సక్సెస్, అక్టోబర్ 18— మొత్తం కొరియా అంతటికీ ఎన్నికలు జరిపించడం, ప్రెసిడెంట్ సింగ్మన్‌రీ ప్రభుత్వం ప్రతిష్ఠకు భంగకరం కాగలదని దక్షిణ కొరియన్ ప్రభుత్వ విదేశాంగమంత్రి మిత్రరాజ్యసమితి నియమించిన ఏడురాజ్యాల ఉపసంఘానికి అక్షేపణ తెలియజేశాడు.

ఇంగ్లండులో నీలివర్షం

లండన్, అక్టోబర్ 17— ఇంగ్లండులో ఇటీవల రెండోసారి "నీలివర్షం" ఆ మధ్య మళ్లీ కురిసింది.

ఈ వర్షపు చుక్కలు పడినలారీ అద్దంపై ఎరుపుదొడుగల నీలిమచ్చలు నిలిచిపోయాయి.

సాంకేతికంగా దీనిని "రక్తవర్షం" అనడం సమంజసమని, "వాయు మండలం" పైభాగంలో రంగురంగుల రేణువులు చిక్కుపడడం వల్లనే ఇట్టిది సంభవమని బ్రిటిష్ వాతావరణ శాస్త్రకార్యాలయం ప్రకటించింది.

వెలుతురు వేగం: డాక్టర్ భాభా భావాలు

బొంబాయి, అక్టోబర్ 17— వెలుతురువేగం, ఇప్పుడు వైజ్ఞానికులు ఆమోదించిన సంఖ్యకన్న నిజానికి సెకనుకు 11 మైళ్లు ఎక్కువని బ్రిటిష్ నేషనల్ ఫిజికల్ లేబరేటరీ ప్రకటించిన దానిని గురించి యాటమిక్ ఎనర్జీ కమిషన్ అధ్యక్షుడు టాటాఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రిసెర్చి డైరెక్టరు డాక్టర్ హోమి జె. భాభానేడు "ఆంధ్రప్రభ" విలేకరితో సంభాషిస్తూ తన అభిప్రాయాలను క్రింది విధంగా వివరించాడు.

"వెలుతురు వేగంప్రకృతికి సంబంధించిన మహాఅద్భుతమైన విశ్వసత్యాలలో ఒకటి. దీని వేగం, అణువుకానికి గతి జవాన్ని మార్చుకుంటూ వుండే యాయీయు కణాల వేగంవంటిది కాదు.

అలాగే నేటిమీద అలలవేగం వంటిదీ కాదు. దేశ వాహకం స్వభావ స్వరూపాలను బట్టి మారుతూ వుండే శబ్దతరంగాల వాయు తరంగాల వేగమూ కాదు.

ఇక వెలుతురు వేగం దేశ కాలాల నిర్మాణానికి సంబంధించినది. యిదిఎంత ఖచ్చితంగా నిర్ణయం కాకలిగితే అంత ఖచ్చితంగా నిర్ణయం కావడం చాలా అవసరం. అసలు వెలుతురు వేగంలో ఏమైనా మార్పులు వస్తున్నయా? అన్న విషయమై శతాబ్దాలతరబడిగా చర్చలు జరుగుతున్నవి.

ఈ సమస్యకు సమాధానం మనకు దొరికిందంటే యావత్తు విశ్వనిర్మాణ రహస్యాన్ని తెలుసుకోడానికి మనకు అవకాశం కలుగుతుంది.

గత కొంది దశాబ్దాలలో వెలుతురు వేగంలో కొంచెం మార్పు కలిగినట్టు సూచనలు కనబడుతున్నవి. అయితే ఇది పూర్తి సత్యమని నిర్ధారణగా చెప్పడానికి లేదు. వెలుతురు వేగాన్ని మరింత ఖచ్చితంగా నిర్ణయించడానికి అవలంబించవలసిన సున్నితమైన పద్ధతులు ఎంతో ప్రాధాన్యమైనవి. అందువల్ల వెలుతురు వేగాన్ని ఖచ్చితంగా నిర్ణయించడానికి వీలవుతుంది. ఇందువల్ల కేవలం ఆచరణలో కలుగగల సత్ఫలితాలు మాత్రమేకాక, విశ్వ నిర్మాణ రహస్యాన్ని అవగాహన చేసుకోవడానికి సైతం అవకాశం కలుగుతుంది."



జయపూర్‌లోని పరిశోధన కేంద్రం. వెనక కనబడుతున్నవి జయపూర్ కొండలు.



పరిశోధనాలయంలోని ఇతర పరికరాలు. శని, బుధుడు మొదలైన ఉపగ్రహాల గతులను నిర్ణయించడానికి ఇవి ఉపకరిస్తవి.

బెంగాల్ నాగపూరు రైల్వే

కన్‌సైనీలకు నోటీసు

ఈ రైల్వేమీద ఈ క్రింద వివరించిన స్టేషన్లలో అందుకు తెరుగా చూపబడిన వాగన్ బరువులు ఎవరున్నూ డెలివరీ తీసికొనక విడిచిపోయియున్నవి.

ఈ కన్‌సైన్‌మెంట్లకు సంబంధించినవారు వారి వద్దనున్న రైల్వే రశీదుతోటి, ఆయా స్టేషన్ మాస్టర్లకు వెంటనే కబురు కొని, కట్టవలసిన సొమ్ము పూర్తిగా చెల్లించి, సదరు వాగన్ బరువులు స్వాధీన పరచుకొనవలసినది. ఆ ప్రకారం చేయనిచో ఇండియన్ రైల్వేల ఆక్టు iX ఆఫ్ 1890 ప్రకారం ఈ నిల్వవున్న కన్‌సైన్‌మెంట్లు రైల్వేవారు స్వాధీన పర్చుకొని, పరిష్కరించగలరు.

షాలిమారులో నిల్వవున్నవి

23-6-50 యస్. యస్. 3761 వాగన్ నుండి దిగుమతి అయిన ఒక వాగన్ పెద్దుల్లు, 26-7-50 దిగుమతి అయిన ఒక వాగన్ విడిగానున్న జనుపనార, 14-5-50 ఇ. పి. 50797 వాగన్ నుండి దిగుమతి అయిన ఒక వాగన్ బొగ్గు ముక్కలు, 2-9-50 బి. బి 4722 వాగనునుండి దిగుమతి అయిన 432 బస్తాల సిమెంటు, 25-7-50 బి. యస్. 11503 వాగనునుండి దిగుమతి, 1 వాగన్ ఖాళీడ బొగ్గునుసి, 17-8-50 బి.పి. 23745 వాగనునుండి దిగుమతి అయిన 218 బస్తాల పొగాకు, ఇ. బి. 7526 వాగనునుండి దిగుమతి అయిన ఒక వాగను కలప, యం. యస్. యమ్. 16020 వాగనునుండి దిగుమతి అయిన 60 డ్రమ్ముల నూనె.

బారియాలో నిల్వవున్నవి

28-3-50 జి. బి. పి 3281 వాగనునుండి దిగుమతి అయిన 74 బస్తాల జనుపనార. 28-3-50 యస్. డబ్ల్యు. 37850 వాగనునుండి దిగుమతి అయిన 42 బస్తాల జనుపనార. 12-4-50 ఇ. పి. 34668 వాగనునుండి దిగుమతి అయిన 58 బస్తాల జనుపనార, 25-4-50 ఇ. బి 6862 వాగనునుండి దిగుమతి అయిన ఒక వాగను రాళ్లు, 25-4-50 బి బి. 37971 వాగనునుండి దిగుమతి అయిన ఒక వాగను రాళ్లు. బి. పి. 6434 వాగను నుండి దిగుమతి అయిన 250 బస్తాల ఉప్పు.

జీన్‌కు పానీలో నిల్వవున్నవి

28-8-50 ఇ. బి. 2018 వాగనులో నుండి దిగుమతి అయిన 1 వాగను బొగ్గు. 22-8-50 ఇ. పి. 1266 వాగనునుండి దిగుమతి అయిన ఒక వాగను గోనెసంచులు. 1-9-50 ఇ. బి 34779 వాగనునుండి దిగుమతి అయిన ఒక వాగను ఉప్పుమ్.

వాల్తేరులో నిల్వ వున్నవి

28-7-50 బి.యస్. 8484 వాగనునుండి దిగుమతి అయిన ఒక వాగను బొగ్గు. 26-8-50 జి. బి. పి. 7441 వాగనునుండి దిగుమతి అయిన ఒక వాగను ఇనుప పట్టాలు ; 7-8-50 ఇ. బి. 52326 వాగను నుండి దిగుమతి అయిన ఇనుప పిన్ ప్లేట్లు ఒక వాగను.

ఇతర స్టేషనులలో నిల్వ వున్నవి

26-7-50 ఇ. బి. 71642 వాగను నుండి దిగుమతిఅయి కాకాలో నిల్వవున్న ఒక వాగను ఇటుకలు. 25-7-50 బి. యస్. 33022 వాగను నుండి దిగుమతిఅయి కత్రై కుండలో నిల్వవున్న ఒక వాగనుబల్లాస్టు, 21-7-50 ఇ. బి. 57769 వాగను నుండి దిగుమతి అయి నాగపూరులో నిల్వవున్న బీడి ఆకు కట్టలు 151. 22-8-50 బి. పి. 22213 వాగనునుండి దిగుమతి అయి విశాఖపట్నం టౌనులో నిల్వవున్న ఖాళీ డ్రమ్ములు చిన్న డ్రమ్ములు కలసి. 150. 26-5-50 నెం. 00259 వాగను నుండి దిగుమతి అయి బలఘాటలో నిల్వవున్న సిమెంటు బస్తాలు 120. 8-5-50 బి.యస్. 12517 వాగను నుండి దిగుమతి అయి పూరీలాలో నిల్వవున్న ఒక వాగను బొగ్గు.

30-7-50 దిగుమతిఅయి బంకూరాలో నిల్వవున్న ఒక వాగను కంకర. 7-9-50 ఇ. బి 40974 వాగనుసుంచి దిగుమతి అయి అద్రాలో నిల్వవున్న ఒక వాగను ఇనుప పట్టాలు 1-8-50 బి.యస్.33109వాగనునుండి దిగుమతిఅయిబొర్బిలో నిల్వవున్న ఒకవాగను ఇనుపముక్కలు.

28-8-50 యస్. డబ్ల్యు. 51686 వాగను నుండి దిగుమతిఅయిన ఒకవాగన్ సున్నపురాళ్లు, 12-7-50 బి. ఎన్. 32577 వాగను నుండి దిగుమతి అయిన 38 టిన్నుల జి. యస్. నూనె రామక్రిష్ణపూర్‌లో నిల్వవున్నవి, 18-7-50 యస్. యస్. యమ్. 8250 వాగను నుండి దిగుమతి (అంగోవ్‌లో నిల్వవున్న) 46 బస్తాల పంచదార. 10-9-50 ఇ. బి. 250544 వాగనులో నుండి దిగుమతి అయి బరాంగ్‌లో నిల్వవున్న ఒక వాగను ఇసుక. 15-9-50 జి. బి. పి. 16844 వాగను నుండి దిగుమతి అయి రాయగడలో నిల్వవున్న 200 బస్తాల వుప్పు, 28-7-50వ తేదీన అనుపూరులో దిగుమతి అయి నిల్వవున్న ఒక వాగను ఉప్పు. 14-8-50 యస్. డబ్ల్యు. 17123 వాగనులో నుండి దిగుమతి అయి రాక్‌వండ్‌గోన్‌లో నిల్వవున్న 100 బస్తాల సోడా యాష్. 13-8-50 ఇ. బి. 661 వాగను నుండి దిగుమతి అయి గార్‌డెన్ కసల్‌లో నిల్వవున్న ఒక వాగను కలప.

కమర్షియల్ ట్రాఫిక్,
మేనేజరు.

కమ్యూనిజం నుంచి ఆసియా రక్షణ

అమెరికా తీవ్ర విధానం అవలంబించాలట

మెకార్థర్ సేనాని సూచన

న్యూయార్కు, అక్టోబరు 19—

ఆసియాలో ఏ దేశానికి ఎప్పుడు కమ్యూనిజం నుంచి ప్రమాదం ఏర్పడ్డప్పటికీ తన సైనిక బలంతో ప్రతిఘటించి తీరుతానని యునైటెడ్ స్టేట్స్ స్పష్టంగా ప్రకటించాలని మెకార్థర్ సేనాని అభిప్రాయపడుతున్నట్లు "న్యూయార్కు హెరాల్డ్ ట్రిబ్యూన్" పత్రిక నేడు ప్రకటించింది.

ఈ సందర్భంలో "న్యూయార్కు హెరాల్డ్ ట్రిబ్యూన్" పత్రిక టోకియోలోని విశ్వసనీయ వర్గాలను పేర్కొన్నది.

ప్రెసిడెంట్ ట్రూమన్‌కు వ్యతిరేకంగా మెకార్థర్ సేనానిని సమర్థించేది ఈ పత్రికే.

దూరప్రాచ్యంలోని దేశాలకు బయటినుంచి గాని, దేశంలోనేగాని సోవియెట్ కమ్యూనిజం నుంచి ఎప్పుడు ప్రమాదం సంభవించినప్పటికీ, ఆప్రమాదాన్ని ఎదుర్కొనడంలో సహాయం చేయడానికి యునైటెడ్‌స్టేట్స్ దృఢంగా సంకల్పించుకొన్నదని అమెరికా సుస్పష్టంగా ఒక పసిఫిక్ సిద్ధాంతాన్ని ప్రకటించడం మెకార్థర్ అభిమతమని ఈ వార్త తెలుపుతున్నది.

ద్వితీయ ప్రపంచ సంగ్రామం ముగిసినప్పటి నుంచి రష్యాకు ఉపగ్రహ రాజ్యాలుగా వాటిలో ఒకటైన ఉత్తర కొరియా పరాజయాన్ని అమెరికా సద్వినియోగం చేసుకోవాలని మెకార్థర్ సేనాని భావిస్తున్నట్లు ఆయన సహచరులు సూచిస్తున్నారు.

కమ్యూనిస్ట్ చైనాకు మిత్రరాజ్య సమితిలో సభ్యత్వ మివ్వడం మూలంగా ఆసియాలో ప్రజాస్వామిక వ్యవస్థా స్థాపనకు భంగం కలగవచ్చునని, నిలకడలేని ఆసియా రాజ్యాలకు కమ్యూనిస్టులతో లావాదేవీలకు ప్రోత్సాహం కలగవచ్చునని మెకార్థర్ సేనాని అభిప్రాయ పడుతున్నాడు.

త్వరలో జపాన్‌తో శాంతి ఒడంబడిక జరగాలన్న ప్రెసిడెంట్ ట్రూమన్ అభిప్రాయంతో మెకార్థర్ సేనాని ఏకీభవించాడట. అయితే కొరియాలో జరిగినదంతా చూసినమీదట శాంతి ఒడంబడికకు పిమ్మట తమ రక్షణకై జపానులో అమెరికా కొన్ని సైనిక స్థావరాలను అట్టేపెట్టుకొనడానికి జపనీస్ ప్రజలే సమ్మతింపగలరని విపులు విశ్వసిస్తున్నారు. (యు. పి. ఐ.)

హానోయ్‌పై వియత్‌మిన్ ముట్టడి జరగవచ్చునట

ప్రమాదాన్ని ఎదుర్కొనడానికి ఫ్రెంచివారి సన్నాహం

పారిస్, అక్టోబరు 20—

ఉత్తర ఇండో-చైనాలో వరిపండే టోన్‌కింగ్ రాష్ట్రం రాజధానీనగరం హానోయ్‌పై వియత్‌మిన్‌బలాలు పెద్దపెట్టున ముట్టడి జరపడానికి సన్నద్ధ పడుతున్నవి. దాన్ని ఎదుర్కొనడానికి ఫ్రెంచివారు సన్నాహాలు జరుపుతున్నట్లు విశ్వసనీయవర్గాలవారు నేడు పేర్కొన్నారు.

టోన్‌కింగ్‌లోని సమాజములందరు 21 రోజులపాటు సైన్యంలోనికి సమీకరించబడినట్లు వెలువడిన వార్తలు నిజంకావని ఇండో-చైనాలోని అసోసియేటెడ్ రాజ్యాల శాఖామంత్రివర్గం ప్రతినిధి పేర్కొన్నాడు.

అయితే వియత్‌మిన్‌బలాలు జరపదగు ముట్టడి నెదుర్కొని, ఓడించివేయడంకోసం హనోయ్‌లో ఫ్రెంచి సైన్యాలు కేంద్రీకరించబడుతున్నవని ఈ ప్రతినిధి అన్నాడు.

చైనానుంచి హనోయ్‌కి వ్యాపించిన రోడ్డును కాపాడే లాంగ్సన్ కోట గతి ఏమైనదీ అధికార వర్గాలవారు తెలుపకపోయినప్పటికీ, ఉన్న సైనిక దళాలన్నిటిని హనోయ్ మైదానంలోనే కేంద్రీకరించే ఉద్దేశంతో ఫ్రెంచి సైన్యాధికారులు లాంగ్సాన్‌నుంచికూడా తమ దళాలను ఉపసంహరించుకొన్నట్లు విశ్వసించడానికి తగిన కారణాలు కనిపిస్తున్నాయి.

అక్టోబరు 6, 7 తేదీలలో కావోబాంగ్‌దగ్గర ఫ్రెంచి సైనికులకు, వియత్‌మిన్ బలాలకుమధ్య జరిగిన పోరాటంలో 2,839 మంది ఫ్రెంచి సైనికులు, 75 మంది ఉద్యోగులు, 292 గురు నాన్-కమిషన్డ్ ఉద్యోగులు నిహతులైగాని, గాయపడిగాని, ఖైదీలుగా పట్టుబడిగాని వుండవచ్చునని తెలుస్తున్నది.

హనోయ్‌లోని ఫ్రెంచిసైన్యాధికారులు అమెరికానుంచి విమానాలను, పెరాషూట్లను ఎదురు చూస్తున్నట్లు ఒక అధికారవర్గంవారు అన్నారు.

ఫ్రెంచి యుద్ధతంత్రవేత్త జనరల్ జాయిన్ టోన్‌కింగ్ డెల్టా ప్రాంతంలోని కీలక స్థానాలపై నేడు విమానంనుంచి పర్యవేక్షిస్తున్నాడు.

ఆయనతోపాటు ఈ పర్యవేక్షణలో మున్సూర్ జీన్‌లెటోర్న్యూ, లియోన్ పిగ్నాన్, జనరల్ కార్పెంటియర్‌లు కూడా పాల్గొంటున్నారు.

వియత్‌మిన్ గెరిల్లాలకు హోచి-మిన్ హెచ్చరిక

మున్ముందు తీవ్రయుద్ధాలను చేయవలసి వుంటుందని డాక్టర్ హోచి-మిన్ గెరిల్లాలను హెచ్చరించినట్లు లండన్ చేరిన కమ్యూనిస్ట్ న్యూ చైనా న్యూస్ ఏజన్సీవార్త తెలుపుతున్నది.

వియత్‌మిన్ సైనికులకు ఒక సందేశాన్ని అందజేస్తూ ఇటీవలి యుద్ధాలలో శౌర్యసాహసాలను ప్రకటించినవారికి బహుమతు లీయవలసినదిగా సైన్యాధికారులకు ఆదేశించానని, ఇప్పుడు లభిస్తున్న విజయాలమూలంగా శత్రుబలం తక్కువ అని అందరూ పెయ్యరాదని, ఏమరుపాటుగాని వుండరాదని హోచిమిన్ హెచ్చరించాడు కూడా.

"ఇటీవల సంపాదించిన విజయం సంపూర్ణ విజయ సౌధారోహణలో ఒక మెట్టు మాత్రమే. మన యుద్ధ వ్యూహాలను అమలుజరపడానికి ప్రత్యేక పర్యవేక్షక శిక్షకదళాలు ఏర్పాటు చెయ్యబడుతున్నవి'' అని కూడా హోచిమిన్ అన్నాడు.

ఇండో-చైనాలో చైనీస్ సేనల ప్రవేశం?

హాంగ్‌కాంగ్, అక్టోబరు 19—

జనరల్ లిన్‌పియావో నాయకత్వంలోని నాలుగవ చైనీస్ కమ్యూనిస్ట్ సైన్యం చైనాలోని క్వాంగ్సీ రాష్ట్రంనుంచి ఇండోచైనాలో ప్రవేశించినట్లు ఇక్కడి చైనీస్ పత్రిక "వాహ్ వియూయత్ పావో" నేడు ప్రకటించింది.

వియత్‌నామ్‌కు ఇండియా గుర్తింపు

బావోడై అభిమతమట

కరాచీ, అక్టోబరు 20—

వియత్‌నామ్ ప్రభుత్వనాయకుడు నేటి మధ్యాహ్నం సైగాన్‌కు తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాడు.

బావోడైతోకూడా ప్రయాణంచేస్తున్న వియత్‌నామ్ సమాచారశాఖ డైరెక్టర్ నుగ్యెన్ దే ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో ప్రసంగిస్తూ చైనీస్ కమ్యూనిస్ట్ సైన్యాలు వియత్‌నామ్‌లో జోక్యం కలిగించుకొంటున్నట్లు బావోడైకి వర్తమానాలు చేరినవన్నాడు.

ఈ వార్తలేకపత నిజమైతే ఇండో-చైనాకేగాక ఆగ్నేయ ఆసియాకుకూడా ప్రమాదం సంభవించి, అంతర్జాతీయ సమస్యగా పరిణమించగలదని నుగ్యెన్ దే అన్నాడు.

వియత్‌నామ్‌ను ఇండియా గుర్తించడం బావోడై ప్రగాఢవాంఛ అని కూడా ఆయన పేర్కొన్నాడు.

బ్రిటిష్ పరమాణు విజ్ఞాని

ఇటలీనుంచి రష్యాకు ఉడాయింపు

రోమ్, అక్టోబరు 20—

ప్రొఫెసర్ బ్రూనో పాంటి కోర్వో ఇటలీలో పుట్టాడు. ఆ తరువాత బ్రిటన్‌కు వెళ్లి బ్రిటిష్ పౌరుడుగా స్థిరపడిపోయాడు. బ్రిటన్‌లో ఈయన పెద్ద పరమాణు విజ్ఞాని. సెలవులకు ఒకసారి స్వదేశానికి, 15 రోజుల క్రిందట తిరిగివచ్చాడు. ఈయన ఉన్నట్టుండి హఠాత్తుగా అంతర్థానమై పోయాడని పత్రికల వార్తలను బట్టి తెలుస్తున్నది. రోమ్ వార్తా పత్రిక "మొమెంటో సీరా" ఈయన రష్యాకు పారిపోయాడని పెద్ద అక్షరాలతో ప్రముఖంగా ప్రకటించింది.

ఈ వార్త నిజమని ఆబద్ధమని, ఇటాలియన్ పోలీసులు ఎటూ దృవపరచడంలేదు. ప్రస్తుతంలో ఈయన ఎక్కడఉన్నాడో తనకు ఏమీసమాచారం తెలియదని బ్రిటిష్ రాయబారి కార్యాలయం ప్రకటించింది.

"మొమెంటోసీరా'' పత్రిక ఇంకా ఇలా ప్రకటించింది. "బహుశా ఈ వైజ్ఞానికుడు దొంగ ఐడెంటిటీ కాగితాలు చూపించి ఒక ఇటాలియన్ నగరంనుంచి ఏదోఒక విదేశవిమానంలో రష్యాకు ఉడాయించి ఉండవచ్చు" ఒక నెల రోజుల క్రితం పోలిష్ ప్రభుత్వం ఇచ్చిన వీసాతో ఈయన ఒక చెక్ విమానంలో రోమ్ నగరంనుంచి వెళ్లాడని, ఈయన దగ్గర బ్రిటిష్ ప్రభుత్వం ఇచ్చిన పాస్‌పోర్టు కలదని ఒక ఉన్నత పోలీసు ఉద్యోగి ప్రకటించాడు.

ట్రూమన్ వాగ్దానం

ఇండియా నుద్దేశించి చెయ్యబడినదట

లండన్, అక్టోబరు 18—

శాంతిస్థాపన విషయంలో ఆసియా ప్రజలతో అమెరికా భాగస్వామ్యాన్ని కోరుతున్నదంటూ ప్రెసిడెంట్ ట్రూమన్ నిన్న చేసిన విజ్ఞాపన, కొరియా అంతరంగిక పరిపాలనను ఏర్పాటు చెయ్యడానికి అమెరికా జోక్యం కలిగించుకోదని ఆసియా ప్రజలకు, ముఖ్యంగా ఇండియాకు ట్రూమన్ వాగ్దాన మివ్వడమేనని లండన్ వర్గాలలో వ్యాఖ్యానించబడుతున్నది.

ఈజిప్షియన్ మంత్రివర్గ పునర్నిర్మాణం - నహాస్‌పాషా సూచనలు

అలెగ్జాండ్రియా, అక్టోబరు 20—

ఈజిప్టు ప్రధాని ముస్తాఫా ఎల్. నహాస్‌పాషా, తన మంత్రివర్గ పునర్నిర్మాణానికి ఒక ప్రణాళికను ఫరూక్ రాజుకు నేటి రాత్రి అందచేసినట్టు తెలుస్తున్నది.

ఈ ప్రణాళికల నుంచి మంత్రివర్గ శాఖల పెక్కింటిలో పెక్కు మార్పులు రాగలవని అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు. దేశ పరిస్థితులను గురించి కూడా ప్రధాని నిన్ననే యూరోపియన్ పర్యటన ముగించుకొని ఈజిప్టుకు తిరిగి వచ్చిన ఫరూక్ రాజుకు ఒక నివేదికను అందచేశాడని కూడా తెలుస్తున్నది.

ఈజిప్టు పార్లమెంటులోని ప్రతిపక్షం నాయకులు అందరూ సంతకాలుచేసి మంత్రివర్గంలో వెంటనే మార్పులు చేయాలని ఫరూక్ రాజావద్దకు రాయబారం పెట్టి ఒక విజ్ఞాపన పత్రాన్ని అందచేశారు.

ఈ విజ్ఞాపన పత్రంపై సాదిస్టులు, లిబరల్స్, నేషనలిస్టులు, కోర్టిసులు, ఇండిపెండెంటులు కూడా సంతకాలు చేశారు.

ప్రభుత్వంలో వెంటనే తగుమార్పులు తీసుకు రాకపోతే దేశంలో బ్రహ్మాండమైన విప్లవం తప్పదని, ఆ విప్లవం ఫలితంగా అన్యాయానికి ఒడిగట్టే వారు సర్వనాశనమైపోవడమే కాకుండా రాజకీయంగా, నైతికంగా, ఆర్థికంగా దేశం దివాళా తీయక తప్పదని ఈ రాయబారులు ఫరూక్‌రాజును హెచ్చరించారట.

అరబ్బులకు, యూదులకు మధ్య, పాలస్తీనాలో యుద్ధం జరుగుతున్నప్పుడు, ఈజిప్టు సేనల ఉపయోగం కోసం ఎందుకూ పనికిరాని దండగమారి ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఖరీదు చేయడం జరిగిందని వచ్చిన ఆరోపణలను గురించి కొంతకాలంగా ప్రభుత్వం రహస్య విచారణ జరుపుతున్నది. ఇందులో పెద్దపెద్ద ఉద్యోగులే ఇరుక్కొన్నట్టు భావించబడుతున్నది.

ఫరూక్‌రాజుతో మాట్లాడివచ్చినతరువాత ప్రధాని నహాస్‌పాషా ఒక ప్రకటన చేస్తూ ఈ ఆరోపణలనుగురించి పూర్తిగా విచారణజరిపి, దోషులైనవారు సైన్యంలోవున్నా, రాజభవనంలో వున్నా వారిని దండింపవలసిందని తనను ఆదేశించాడని అన్నాడు.

టోకియోలో 143 మంది విద్యార్థుల అరెస్టు

టోకియో, అక్టోబరు 18—

ఇటీవల విద్యార్థులవల్ల జరిగిన కల్లోలం జపాన్ చరిత్రలో అతితీవ్రమైనదట. నేడు టోకియో పోలీసువారు 143 మంది యూనివర్సిటీ విద్యార్థులను అరెస్టుచేశారు.

అఖిల జపాన్‌విద్యార్థి ఫెడరేషన్‌వారే ఈ అల్లరులకు కారణమనీ, అందుచేత దానిని ప్రభుత్వంచే రద్దుచెయ్యాలనీ పోలీసు చీఫ్ పిచీకంకా కోరారు. విద్యార్థి ఫెడరేషన్‌వారి అల్లరులను పోలీసువారు ఇక సహించజాలరని కూడా అతడు మంత్రివర్గంవారికి తెలియజేశాడు.

జాపనీస్ శాంతి సంధి సమస్య

అమెరికాతో ఇష్టాగోష్ఠి చర్చలు జరపడానికి రష్యాసంసిద్ధత

లేక్‌సక్సెస్, అక్టోబరు 20—

జపాన్‌తో శాంతిసంధిని చేసుకోడానికిగల అవకాశాలనుగురించి అమెరికాతో ఇష్టాగోష్ఠి చర్చలనుజరపడానికి సోవియెట్ యూనియన్ తనసుముఖత్వాన్ని సూచించిందని అమెరికా విదేశాంగశాఖ సంహాదారు మిస్టర్ జాన్‌ఫాస్టర్ డ్యూలెస్ నేడిక్కడ ప్రకటించాడు.

ఆయన ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నాడు: "నేను పంపిన కబురుకు సమాధాన మిస్తూ సోవియెట్ ప్రతినిధి మిస్టర్ మాలిక్, జపాన్‌తో శాంతి సంధి చేసుకోడానికి గల అవకాశాలను గురించి మాతో ఇష్టాగోష్ఠి చర్చలు జరపడానికి సోవియెట్ ప్రభుత్వం సంసిద్ధంగావున్నదని విశదం చేశారు.

"ఈ చర్చలు జరిగే తేదీ స్థలం బహుశా కొద్ది రోజులలో నిర్ణయించబడగలవు"

ఈ విషయమై మిస్టర్ డ్యూలెస్ మిత్రరాజ్య సమితి దూరప్రాచ్య వ్యవహారాలసంఘ సభ్యులందరితో కూడా ఇష్టాగోష్ఠి చర్చలు జరిపినట్టు తెలుస్తున్నది.

అమెరికా విదేశాంగ శాఖతో ఇతోధికంగా చర్చలుజరిపే నిమిత్తం ఆయన వచ్చే సోమవారం నాడు ఇక్కడనుంచి వాషింగ్టన్‌కు బయలుదేరి వెళుతున్నాడు.

నిన్న జరిగిన దూరప్రాచ్య వ్యవహారాల సంఘ సమావేశానికి రష్యా ప్రతినిధికూడా హాజరైనాడు. గడచిన జనవరి 10వ తేదీని చైనా ప్రాతినిధ్య సమస్య విషయంలో మిత్ర రాజ్య సమితి అనుసరిస్తున్న విధానం పట్ల అసమ్మతి సూచకంగా ఈ సంఘాన్ని బహిష్కరించిన తరవాత దీని సమావేశాలకు రష్యన్ ప్రతినిధి తిరిగి హాజరు కావడం ఇదే ప్రథమం. జాపనీస్ శాంతి సంధికి సంబంధించి అమెరికా- తక్కిన రాజ్యాలతో కలిసి పునః ప్రారంభించిన చర్చలలో రష్యా యథాప్రకారం శ్రద్ధా సక్తులను ప్రదర్శిస్తున్న దనడానికి రష్యన్ ప్రతినిధి ఈ సమావేశాలకు తిరిగి హాజరు కావడమే తార్కాణమని రాజకీయ పరిశీలక వర్గాలవారు భావిస్తున్నారు.

దూరప్రాచ్య వ్యవహారాల సంఘ సభ్యులతో చర్చించడానికి జాపనీస్ శాంతి సంధికి సంబంధించి అమెరికా అప్పుడే ఒక మెమొరాండం రూపొందించింది కూడా.

ఇండియా, పాకిస్తానులనుంచి బ్రిటన్ వెళ్ళిన ట్రేడ్ యూనియన్ ప్రతినిధుల ఖర్చులనిమిత్తం బ్రిటిష్ కౌన్సిలువారు 800 పౌన్లు యిచ్చారని, కామన్వెల్త్ శాఖామంత్రి గార్డన్ వాకర్ మంగళవారంనాడు పార్లమెంటుకు చెప్పారు.

విపణి వీధి

మద్రాసు, అక్టోబరు 21—

అమ్మకం సన్ను		రు. అ. పై.
నవరం చిల్లరధర	....	76-0-0
పొట్లా బంగారం	....	111-2-0
మూపా బంగారం	....	109-8-0
వెండి పంచకుటాలు	....	182-8-0
వెండి చిల్లర ధర	....	1-14-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ సరకు (కోరమాండల్)	200-0-0	201-8-0
వేరుశెనగ నూనె బజారు ధర		
3% ఎస్.ఎఫ్.ఎ. రెడి	401-0-0	402-0-0
అక్టోబరు 3%		403-0-0
నవంబర్ 3%	383-0-0	385-8-0
నవంబర్, డిసెంబర్	376-0-0	378-0-0
డిసెంబర్, జనవరి	369-8-0	370-0-0

ఆముదం

"వరసాలాపుపేట్టు" (500 పౌన్లు) 350-8-0

తిరునత్తూరు

కొబ్బరినూనె

37½ పౌన్లుగలడబ్బా 1 కి 41-0-9

పంచదార

"వెల్లి కుప్పం" (2 అంకు) 89-7-1
రియాం 98-2-6

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబరు 21—

అమ్మకం సన్ను		రు.అ.పై.
పొట్లా బంగారం	....	110-6-0
వెండి 100-తులాలు	....	181-4-0
సవరను	....	75-12-0

బొంబాయి స్టాక్ ఎక్స్‌చేంజి

బొంబాయి, అక్టోబరు 21—

	ఓపెనింగ్ ధరలు	క్లోజింగ్
టాటా డిఫర్డు	1718-12-0	1715-0-0
.. ఆర్డినరీ	331-0-0	330-0-0
డైయింగ్స్	942-8-0	943-12-0
కోహినూర్స్	312-8-0	312-4-0
స్వదేశి	279-0-0	279-0-0
సెంచురీ	248-12-0	248-8-0
ఇండియా యునైటెడ్	11-14-0	11-14-0
.. .. (డిఫర్డ్)	1-13-6	1-13-6
అపోలో	2-15-6	3-15-6
బర్మాషెల్	518-12-0	516-14-0
ఏసిమెంట్స్	170-12-0	170-12-0
సింధియా	15-0-0	14-7-0
ఇండియన్ ఐరన్	30-13-3	30-12-0
బెంగాల్‌స్టీల్	21-6-0	21-9-0
టాటా కెమికల్	13-1-0	13-2-0
బర్మాకార్ప్స్	3-1-6	3-1-0
ఇండియన్ పవర్	29-11-6	2-11-9
ఇండియా స్టీమ్ షిప్	7-8-0	7-8-0
హింద్ మోటార్స్	6-0-0	6-0-0
యుకో బ్యాంక్	—	46-0-0
బి. బి. స్టెరాల్	—	1-9-0
బి. బి. సి.	8-13-0	8-13-6
విక్టోరియాస్	1-12-0	1-12-0
.. (ప్రెఫరెన్స్)	3-12-0	3-12-0
ఏస్టే	—	534-0-0

ఢిల్లీమార్కెట్ ధరలు

[బన్సీధర్ కురియామల్, గడోడియా మార్కెట్
ఢిల్లీ, అక్టోబరు 19-

మిర్యాలు (84½ పౌనుల) మణుగు 1 కి	రు.	558—
లవంగాలు	..	172—
శొంఠి	..	212—
యాలకులు	..	130—140
వక్కలు	..	89—118
పసుపు (ఈరోడ్)	..	50—
.. (నిజామాబాద్)	..	46—
.. (దుగిరాల)	..	47—
ఆల్‌ఫూర్ కొబ్బరి	..	87—90
నగ్గునియ్యం	..	57—
మిర్చి	..	80—120
జీలకర్ర	..	70—87
ధనియాలు	..	85—105
వాము(కర్నూలు)	..	27—56
సోంపు	..	65—
మెంతులు	..	40—45
మామిడివరుగు	..	30—70
గసగసాలు	..	75—77
బాదం	..	95—140
కిస్‌మిస్	..	155—
జీడిపప్పు	..	147—151

న్యూయార్కు ప్రత్తి (మార్చి)

న్యూయార్కు, అక్టోబరు 20—

నేటి ఓపెనింగ్	....	38.62
నేటి క్లోజింగ్	....	38.92

1950 అక్టోబరు 22 ఆదివారం

వికృతి నామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ ద్వాదశి
ద్వాదశి రా॥ 9-57 గంటలవరకు
పూర్వాభాద్ర నక్షత్రం తె॥ 4-37 గంటలవరకు
వర్జ్యం : ప॥ 10-48 నుండి 12-26 గంటలవరకు

శ్రీ కళా వెంకటరావుగారి పర్యటన కార్యక్రమం

మద్రాసు, అక్టోబరు 20—

అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు ఈ నెల 20వ తేదీన న్యూఢిల్లీలో బయలుదేరి 23వ తేదీకి అమలాపురం చేరుతారు. 24, 25 తేదీలలో అమలాపురంలో వుంటారు. 26వ తేదీన అమలాపురంలో బయలుదేరి, మద్రాసు మీదుగా 30వ తేదీకి తిరిగి న్యూఢిల్లీ వెడతారు.

సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ
లిమిటెడ్

మేనేజింగ్ ఏజెంట్లు :
ఈస్టర్న్ షిపింగు కార్పొరేషన్ లిమిటెడ్
★
మద్రాసు - నాగపట్నంనుండి మలయాకు ప్రయాణము.
"యస్. యస్. జలగోపాల్"
ఇండియా, మలయా దేశాల మధ్య ప్రథమంగా ప్రయాణంచేసే భారతీయ నౌక,
28-10-1950 న మద్రాసు నుండి ★ 29-10-1950 న నాగపట్నము నుండి
బయలుదేరి మలయాకు పోవున్నది.
సింగపూరు, పినాంగుకు టిక్కెట్లు ఇవ్వబడును.
మొదటి, రెండవ క్లాసులు, సాధారణ ప్రయాణీకులకు వసతులు తగినంత గలవు. శాకాహారులకు, మాంసాహారులకు వేరువేరుగా భోజన వసతులు ప్రత్యేకముగా ఏర్పాట్లు చేయబడినవి.
సింగపూరు, పినాంగు, స్వీటన్‌హామ్‌రేవుకు సరుకులుకూడా తీసికొని పోబడును
పూర్తి వివరములకు వ్రాయండి :
ఏజెంట్లు :
కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కంపెనీ
41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1 అండ్ పండగశాల, నాగపట్నం
తంతి : "EASTSHIPCO" (మద్రాసు అందు నాగపట్నం)
ఫోను { 4972/3 మద్రాసు /02 నాగపట్నం

కాల్‌సన్ & పవర్స్ క్రూడ్ ఆయిల్ ఇంజను

అతుగారు, "మా బ్రాంచి షో రూము" నెం. 2/27. స్ప్రింగర్స్ వీధి, లోన్‌స్క్వేరు మద్రాసులో "శ్రీ చిట్టిబాబుగారి" డార్జిక్రింద ప్రారంభించుచున్నామని తెలుపుటకు మిక్కిలి సంతసించుచున్నాము. చిట్టిబాబుగారు మెస్సర్సు బెస్టు అండు కంపెనీ లిమిటెడ్., లోను క్రాంప్టన్ ఇంజనీరింగు కంపెనీ, మద్రాసులోను మెకానిక్‌గా పనిచేసినారు. వీరు మా పేర్ను ఏజెంటుగా యిచ్చును పనిచేయగలరు.
TRANS-OCEANIC LIMITED.
1/163, Mount Road, MADRAS-2.

रायल हिन्दी-तेलुगु शब्द कोष

522 పుటలు - 23,000 పదములు - 1700 జాతీయములు
క్రౌన్ 1/8 సైజు తెల్లని గ్లేజు కాగితము. ముద్దుముద్దు అచ్చక్షరాలతో బైండు
రాయల హిందీ-తెలుగు శబ్దకోష్ 5-0-0
రాయల హిందీ - తెలుగు ప్రైమరు (అపూర్వ) 0-6-0
రాయల హిందీ - తెలుగు పహిలీ కితాబ్ 0-8-0
రాయల హిందీ - తెలుగు దూసరీ కితాబ్ 0-12-0
Approved by the T.B.C. Madras, Page 144, 23-5-1950.
రాయల హిందీ కహానియా మొదటి భాగము 0-6-0
రాయల హిందీ కహానియా 2వ భాగము 0-8-0
రాయల హిందీ కహానియా 3వ భాగము 0-8-0
రాయల ఆంగ్లో-తెలుగు ప్రైమరు (అక్షరములు నేర్చుటకు) 0-6-0
హిగ్గిన్ బాథమ్సు బుక్‌స్టాల్స్ అన్నిటిలోను దొరకును
రాయల్ అండ్ కో., పోస్టు బాక్సు నెం. 41, కడప.

మహాసూతికావాతగజాంకుశము

శ్రీ రామచంద్రాయుర్వేదాశ్రమమ్,
రాజవైద్య వరసింహం వంతులు హెచ్. వి. వి. అండ్ సన్సు రామచంద్రపురం.
తూ॥ గో॥ జిల్లా. బ్రాంచి : అనపర్తి.

పూర్ణా టూత్ పౌడర్

ఓషధులతో తయారుకాబడి పండ్లయందలి చెడు రక్తమును, చీమును నసమనమైన పండ్ల వ్యాధులను పోగొట్టి సువాసనగలిగి తెల్లగా ప్రకాశింపజేయుటలో డాక్టర్లచే మెప్పుబడసి పేరుపొందిన పూర్ణా టూత్ పౌడర్‌ను నేటినుంచి వాడుడు.

పూర్ణా టాయిలెట్ క్రీము

శిరస్సుకు చల్లదనమునుచేకూర్చి శిరోజములను అభివృద్ధిపరచి మనస్సుకు ఉల్లాసము కలుగజేయును. స్త్రీలు పురుషులు పూర్ణా టాయిలెట్టు క్రీమును నేటినుంచి వాడుడు.
పూర్ణా బ్రిలియంటయిను మంచి సువాసన కలిగి వుంటును నేటినుంచి వాడుడు.

పూర్ణా సెంటు

మనస్సుకు వుల్లాసము కలుగచేసి మంచి సువాసనకలిగి చాలరోజులు సువాసన నిలిచి వుండును. నేటినుంచి వాడుడు.

నేతాజి సిమెంటు వర్క్సు

వ్యవసాయదారులకు పనికివచ్చే గొట్టములు, తూములు, పరలు పగయరాలు ఇండ్లకు పనికివచ్చే ఆనేక పెజా ఇటుకలు, కిటికీలు, దానా పిట్టగోడలకు పనికివచ్చే డిజయినులు పీరుపోవు గొట్టములు, నాయకులు, దేవతలు, జంతువులు, విగ్రహములు దొరుకును. రామా నగరము, విజయవాడ—2.

శ్రీ నృసింహ సిద్ధాంతగణితము

(తెలుగు) (అహోబిల నాధీయ సహితము)
సిద్ధాంత పేక్షకలవారలకు కల్పతరువు.
వెల రు. 4-8-0 పోస్టేజి వేరు.
కొమాండూరు పార్థసారధి అయ్యంగార్, కౌశికాశ్రమం, రంగనాయకులపేట, నెల్లూరు

సవరణ

విశాఖపట్నం-డిస్ట్రిక్టు మునసబ్ కోర్టులో ఓ.యస్. 207/1950 పిల్లా రామునాయుడువగైరాలు వాదులు ; బోసిపిదడ పన్నాని, విశాఖపట్నం మునిసిపల్ కమిషనరు-ప్రతివాదులు. సదరు వ్యాజ్యం దావా తే 24-10-50 దీకి వాయిదా వేయబడియున్నది తే 17-10-50 యీ పత్రికలో వాయిదా 3-10-50 దిగా ప్రచురింప బడినదని పొరబాటని తెల్పడమైనది.

సౌరాష్ట్రం

బొంబాయిలో విలీనానికి ఢిల్లీలో సమాలోచనలు

(మన విలేకరి)

అహ్మదాబాద్, అక్టోబర్ 20—

సౌరాష్ట్రాన్ని బొంబాయి రాష్ట్రంలో విలీనం చేయడాన్ని గురించి న్యూఢిల్లీలో సౌరాష్ట్రం ముఖ్యమంత్రి శ్రీ ఢేబర్, సర్దార్ పటేల్, శ్రీ వి.పి. మీనన్‌లమధ్య సంప్రతింపులు జరుగుతున్నవని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ఒక రాష్ట్రంగా సౌరాష్ట్రాన్ని పరిపాలించడంలో కలుగుతున్న కొన్ని చిక్కులనుగురించి ముఖ్యమంత్రి ఢేబర్ సర్దార్ పటేల్‌కు వివరించి చెప్పారని తెలుస్తున్నది. ఈ చిక్కులమూలంగా సౌరాష్ట్రం బొంబాయిలో విలీనం కావడానికి ఆయన తన సుముఖత్వం తెలియజేశాడట కూడా.

ఇలా కనక జరిగితే, బొంబాయి అసెంబ్లీలో గుజరాతీలకు హెచ్చుసీట్లు వుండగలవు కనక మహారాష్ట్రులు దీనికి సమ్మతించకపోయినప్పటికీ అధ్యక్షసభావిలో దీనికి సంబంధించిన కుదిరిన్దేమీ జరగబోదని చెప్పబడుతున్నది.

చాలాకాలంనుంచి సౌరాష్ట్రాన్ని బొంబాయిలో విలీనం చేయగలరనే పుకార్లు వ్యాప్తిలో వున్నవి. గుజరాత్‌లోనూ, బొంబాయి నగరంలోనూ అధిక సంఖ్యాకులు ఈ విలీనాన్ని కోరుతున్నారు కూడా.

అధీగాక సౌరాష్ట్రం వ్యవహారాలు నానాటికీ క్లిష్టపరిస్థితికి వస్తున్నవి. స్థానికాధికారులు చిత్తం వచ్చినట్టు వ్యవహరిస్తున్నారని, ప్రజల క్షేమాన్ని గురించి నిరసన చూపుతున్నారని రాజకోట, పోర్‌బందర్ మొదలగు ప్రాంతాలనుంచి రోజూ వార్తలు వస్తున్నవి.

కనక ప్రభుత్వం పర్యవసులను ముందు కట్టుదిట్టంచేయాలని, దీనికి రాష్ట్రపతి ప్రతిపత్తి ఇప్పటికంటె హెచ్చుగా వుండాలని కూడా తలంచబడుతున్నది.

సౌరాష్ట్రం మంత్రివర్గం కూడా బొంబాయిలో విలీనం కావాలని కోరుతున్నదట.

ఇండియన్ రైల్వేల పునరుద్ధరణ

వచ్చే 18 నెలలలో విదేశాలనుంచి పెటెలు, వ్యాగనుల దిగుమతికి ఏర్పాటు

(మన విలేకరి)

బొంబాయి, అక్టోబర్ 20—

ఇండియాకువచ్చే 18 నెలలలోనూ 250 ప్యాసింజరు కోచీలు, 8,000 వ్యాగనులు దిగుమతి చేయడంవల్ల రైల్వేలలో రద్దీ తగ్గడానికి ఏర్పాట్లు జరిగినవి.

ఇండియన్ రైల్వేల ఆర్థిక కమిషనర్ శ్రీ ఎ. కె. చాందా ఈ విషయాన్ని వే డిళ్ళటి బహిరంగ పరిచాడు. జెనీవానుంచి విమానంమీద ఫేటి మర్యాప్పం యిక్కడకు వచ్చిన శ్రీ చాందా పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తాను గత రెండు నెలలుగా బ్రిటన్, యూరప్‌లలో పర్యటనచేస్తూ అక్కడి కంపెనీలకు, వీటికి సంబంధించిన ఆర్డర్లు యిచ్చానని, వీటికింద పదికోట్ల రూపాయల వ్యయం కాగలదని అన్నాడు.

1951-51 ఆఖరులోగా ఈ రైల్వే పెటెలు, వాగనులు ఇండియాకు చేరగలవని తలంచబడుతున్నది. రైల్వేల పునరుద్ధరణకు కేంద్రప్రభుత్వం తలపెట్టిన కార్యక్రమంలో ఇది మొదటిభాగం మాత్రమే.

రైల్వే ఇంజనులు కొనడాన్ని గురించి కూడా ఆయాకంపెనీలతో శ్రీ చాందా సంప్రతింపులు జరిపాడు. ఆయన జరిపిన సంభాషణలను బట్టి దాదాపు 200 ఇంజనులకు ఆర్డర్లు యివ్వడం జరుగుతుందని తలంచబడుతున్నది.

ఈ పర్యటన సందర్భంలో యూరపియన్ దేశాలలో రైల్వేల నిర్వహణ విధానాలనుగురించి కూడా శ్రీ చాందా పరిశీలన చేశాడు. రైల్వేల పునర్నిర్మాణం సందర్భంలో ఈయనవివేదిక ఇండియా ప్రభుత్వానికి బాగా తోడ్పడగలదని భావించబడుతున్నది.

వెయ్యి డచ్ వ్యాగనులు

ఆమ్‌స్టర్‌డాం, అక్టోబర్ 19—

మీటర్‌గేజ్ గూడ్సు వ్యాగనులు వెయ్యి సప్లయి చేయాలని ఇండియాప్రభుత్వం రైల్వే అధికారులు ఇక్కడ ఒక కంపెనీకి ఆర్డరు యిచ్చారని వేడు ప్రకటించబడింది.

1952 మార్చి ఒకటవ తేదీనాటికి ఈ ఆర్డరు పూర్తి చేయడం జరుగుతుందని తలంచబడుతున్నది.

ఈ వ్యాగను బరువు అరు టన్నులు వుంటుంది.

టన్నులు బరువు మోయగలవు. ఇండియన్ రైల్వేబోర్డు అడ్వయిజర్ శ్రీ చాందా ఈ విషయాన్ని గురించి ఈ మధ్యను ఇక్కడ కంపెనీలతో సంప్రతింపులు జరిపాడు.

పోస్టర్లు దొంగతనాలుచేస్తే వారిని సులభంగా పట్టుకోడానికి బాగ్దాద్‌లో పోలీసువారు గుర్తుకార్డులను ఏర్పాటుచేశారు. ఈ కార్డులపై పోస్టర్లఫోటోగ్రాఫ్‌లుకూడా అతికించబడుతాయి.

(2 వ కాలం తరువాయి)

ఉత్పత్తులు పెరగవచ్చు. ఆహారం సప్లయి తరిగి. యుద్ధాత్పూర్వంకంటె తక్కువగా నే వుంటుంది. చైనా ఉత్పత్తులు పెరిగినా ఆశించిన మేరకు పంటలు లభ్యం కాకపోవచ్చు. కొరియాలో ఎగుమతిచేయడానికి నిల్వలు లేకపోగా, దేశంలో సప్లయికే కొరత ఏర్పడవచ్చు.

ఆందోళనకర పరిస్థితులవల్ల ఆసియా దేశాలలో రవాణా సౌకర్యాలు, పంపిణీ ఏర్పాట్లలో కొన్ని చిక్కులు రాగలవు.

ఆస్ట్రేలియా వ్యవసాయక ఉత్పత్తులు గతి ఏటాదికంటె పెరగగలవు. ఉన్ని ధర హెచ్చుగా వుండడం ఆదేశంలో ఆదాయం హెచ్చులు.

కొత్త వర్కింగ్‌కమిటీ నిర్మాణం

న్యూఢిల్లీ వర్గాలలో విమర్శ

(మన విలేకరి)

న్యూఢిల్లీ, అక్టోబర్ 20—

పండిట్ నెహ్రూ, మిస్టర్ రఫీ అహ్మద్ కిద్వాయ్‌లకు సన్నిహితంగావున్న వర్గాల ధోరణిని బట్టి చూడగా, పండిట్ నెహ్రూ, మౌలానా అజాద్, శ్రీ రాజగోపాలాచారిగార్లను మినహాయిస్తే శ్రీ టాండన్ వ్యతిరేకించినవారెవ్వరూ కూడా వర్కింగ్‌కమిటీ సభ్యులుగా లేకపోవడం తీవ్రమైన విమర్శనకు గురిఅవుతున్నట్టు తోస్తున్నది. పై నలుగురు ఆఖరు రాష్ట్రపతి ఎన్నికలో వోటు చేయలేదు కూడా.

శ్రీ శంకరరావుదేవ్, డాక్టర్ పట్టాభి సీతారామయ్య, ఆచార్య కృపలానీగార్లను మినహాయించడాన్ని కూడా వీరు నిరసిస్తున్నారు.

వర్కింగ్ కమిటీలో చేరడానికి తన సమ్మతిని తెలియజేసిన పండిట్ నెహ్రూ సభ్యులపేర్లను గురించి జరిగిన చర్చలలో పాల్గొనడానికి విరాకరించారని కూడా వారు తెలియజేస్తున్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తందాస్ టాండన్ ఆహ్వానించినప్పటికీ మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్ కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సమావేశానికి హాజరుకాబోడని అభిజ్ఞవర్గాలు సూచిస్తున్నవి.

తన పేరును వర్కింగ్‌కమిటీ సభ్యుల పేర్ల పట్టికలో చేర్చడం విషయమై ఏర్పడిన ప్రతిష్టంభనసందర్భంలో మిస్టర్ కిద్వాయ్ శ్రీ టాండన్‌కు ఒక లేఖ వ్రాస్తూ, తాను ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడైన ప్పటికీ, శ్రీ టాండన్ 14 నెలలపాటు అధ్యక్షుడుగా వుండగా ఒక్కదఫా కూడా రాష్ట్రకమిటీ సమావేశాలకు హాజరుకాని విషయాన్ని గుర్తుచేశారట. శ్రీ టాండన్ పదేపదే కోరినా తాను హాజరుకాకపోవడం. చివరకు తన రాజీనామాను యు. పి. కాంగ్రెస్ కమిటీ నిరాకరించిన సంగతిని కూడా ఆయన ఈ లేఖలో ప్రస్తావనకు తెచ్చారట.

కనక నవంబర్ నాలుగవతేదీన జరుగు వర్కింగ్ కమిటీ సమావేశానికి ఆయన హాజరుకాకపోవచ్చునని తలంచబడుతున్నది.

కాంగ్రెస్ హైకమాండులో తిరిగి తీవ్రమైన పరిణామాలకు కారణభూతం కాగలమరొక సమస్య, కాంగ్రెస్ నియమావళి సవరణకు సంబంధించిన ఉపసంఘాల నియామకం అని. అప్పుడే పార్లమెంటరీ వ్యవహారాలనుగురించి పండిట్ నెహ్రూ ప్రతిపాదనకూడా చర్చకు వస్తుందని చెప్పబడుతున్నది.

కాంగ్రెసువర్కింగ్‌కమిటీ సమావేశానికి ఆహ్వానాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 18—

ఢిల్లీలో నవంబర్ నాలుగవతేదీన జరుగనున్న వర్కింగ్‌కమిటీ సమావేశానికి హాజరుకావలసిందిగా ఇండియా రహదారులశాఖామంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్‌కిద్వాయిని రాష్ట్రపతి టాండన్ ఆహ్వానించినట్లు తెలుస్తున్నది.

ఇంకా డాక్టర్ పట్టాభి సీతారామయ్య, శ్రీ హరేకృష్ణమెహతాబ్, డాక్టర్ బి. సి. రాయ్, శ్రీ విశ్వనాథదాస్, శ్రీ డి. పి. మిశ్రాగార్లు కూడా వర్కింగ్‌కమిటీ సమావేశానికి ఆహ్వానింపబడ్డారు.

ఇండియాలో వ్యవసాయాభివృద్ధి

అంతర్జాతీయ ఆహార సంస్థ డైరెక్టరు అంచనా

వాషింగ్టన్, అక్టోబర్ 19—

ఇండియా, ఇండొనీసియా, జపాన్‌లలో 1950-51 లో పారిశ్రామికంగాను, వ్యవసాయకంగాను అభ్యుదయకార్యక్రమం కొనసాగగలదని మితరాజ్యసమితి ఆహార, వ్యవసాయసంఘం డైరెక్టర్-జనరల్ మిస్టర్ నారిస్ డాడ్ అంచనా వేశారు.

ఈ సంస్థ వార్షికనివేదికకు ఆయన పీఠిక వ్రాస్తూ, కొరియా యుద్ధంవల్లను, ప్రపంచం మొత్తంమీద ఆయుధనిర్మాణంవల్లను రబ్బరు, ఉన్నిధరలు, చాలా ప్రమాదకరమైన పరిమితికి పెరిగినవన్నారు. బియ్యంధర కూడా పెరిగిందని, పత్తి, కాఫీ, కోకో ధరకూడా కొంచెం హెచ్చిందని అంటూ, వచ్చే కొన్నినెలలలోనూ ఇతర వస్తువుల ధరలుకూడా పెరగవచ్చునన్నాడు.

కొరియా యుద్ధం, పశ్చిమ దేశాలలో ఆయుధనిర్మాణ కార్యక్రమాలవల్ల ప్రపంచం మొత్తంమీద ఆహారం, వ్యవసాయ ఉత్పత్తుల ధోరణిలో మార్పువచ్చిందని, ఫీటి సప్లయికంటె హెచ్చుగిరాకీ వీటికి ఏర్పడగలదని అంటూ ఈ విషయాలను కూడా చెప్పారు:—

అమెరికా ఎక్కువ సరుకులను దిగుమతిచేసుకొనడంవల్లను, విదేశాలలో దాని మిలిటరీ వ్యయం పెరుగుతున్నందున, ప్రపంచ రాజ్యాలకు అవసరంగా కావలసిన డాలర్లు లభ్యం కావడం, వీటితో అమెరికా, కెనడాలలో వ్యవసాయ సరుకులు కొనడానికి హెచ్చు అవకాశం కలుగుతుంది. ఈ విధంగా అంతర్జాతీయ వాణిజ్యంలో ఏర్పడిన కరెన్సీల చిక్కులు కొంతవరకు తొలగిపోగలవు.

అంతర్జాతీయ వ్యాపారసరళిలో తీవ్రమైన మార్పులు వస్తవి: కొన్ని దేశాలలో సరుకులు అనంగా మిగిలిపోగల ప్రమాదం అంటూ ఏర్పడదు.

1950-51 లో తలసరి ఆహారం సప్లయి ఎక్కువగా జరిగినా, అది పుష్టికరమైన మేరకు వుండదు. దీనిని కొనగల శక్తికూడా ఆర్థికంగా తగ్గిపోతుంది. ఆసియాలో సంఘర్షణల ఫలితంగా ఆహారం పంపిణీ సమస్య మరింత స్పష్టంగా పరిష్కరింపబడుతుంది.

ఆయుధ నిర్మాణానికి కావలసిన సరుకులని అమెరికా హెచ్చుగా కొంటున్నందున వీటి ధరలు మరింతగా పెరగగల అవకాశంవుంది.

దూరప్రాచ్యం మొత్తంమీద 1950-51 లో

(మిగత 1 వ కాలంలో)

హైదరాబాద్ లేఖ

వ్యయకర్తన సంఘ సూచనలు బయటకు పొక్కడంవల్ల అధికారులలో సంచలనం

హైదరాబాద్ ప్రభుత్వం నియమించిన వ్యయకర్తన సంఘం అందజేసిన నివేదిక రెండు మూడు దిన పత్రికలలోను, కొన్ని సాపిక పత్రికలలోను ప్రకటించబడడంతో, ఉద్యోగి వర్గాలలో కాస్త సంచలనం బయలుదేరింది. దాంట్లో వున్న విషయాలను చూడికాదు, వీరు ఆందోళన చెందేది. కొద్దిమంది ఉద్యోగులకు మాత్రమే వుద్దేశించబడిన ఆ నివేదిక ఎలా బయటకు పొక్కిందా అని వీరి ఆశ్చర్యం. ఈ విషయంలో కొంత దర్యాప్తు జరుగుతున్నదట. కాని పత్రికా ప్రతినిధులు మాత్రం ఈ లోగట్టా తమకు ఎక్కడనుంచి వచ్చిందో చెప్పబోరనే నా విశ్వాసం.

"అధికార రీత్యా వచ్చినా అనధికార రీత్యా వచ్చినా స్థానిక నాయకుల వ్యాఖ్యలను మాత్రం ఎవ్వరూ మూసి పెట్టలేరు. సోషలిస్టు పార్టీ స్థానిక నాయకుడు, శ్రీ మహాదేవ్ సింగ్, ఈ నివేదికపై అందరికంటె ముందుగా వ్యాఖ్యానించారు: ఇంటి అద్దె అలవెన్సును తీసికొనే వారి జీతాల ప్రమాణాన్ని 125 నుంచి 300 రూపాయలకు హెచ్చించాలని, ఉంద్యోగుల సంఖ్యను తగ్గించకూడదని ఆయన అన్నాడు.

శ్రీ వి.కె. ధగే కూడా ఈ నివేదికపై వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి అదనపు ఆదాయాన్ని కూర్చేవిధానం ఆలోచించకుండా, కేవలం ఖర్చు తగ్గించినంతమాత్రంచేత ప్రయోజనం వుండబోదని ఆయన అన్నారు. హైదరాబాద్ సంస్థానానికి ఇండియా ప్రభుత్వం కోటిరూపాయలు మాత్రమే యిస్తున్నదనీ మైసూరు ప్రభుత్వానికి ఇంతకు మూడురెట్లు యిస్తున్నదనీ, అలాగే హైదరాబాద్ ప్రభుత్వానికి కూడా చెల్లించేటట్టయితే, ఈ సిబ్బంది తగ్గింపు కార్యక్రమంతో ఇక పని వుండదనీ ఆయన అన్నాడు. పోలీసుశాఖ నిర్వహణ నిమిత్తంకూడా అధికవ్యయం అవుతున్నదనీ, ఇదంతా తెలంగాణా కమ్యూనిస్టు కల్లోలంవల్ల అనివార్యమౌతున్నదనీ ఆయన పేర్కొన్నాడు.

ఇతర వర్గాలలో, ముఖ్యంగా, బ్యాంకింగ్ వర్గాలలోను, వాణిజ్య వర్గాలలోను వివాదించగా ఇది కేవలం కొద్దిమంది ప్రభుత్వోద్యోగులకు సంబంధించిన విషయం కనుక, జన సామాన్యం ఈ విషయమేమీ పెద్దగా పట్టించుకోడం లేదని తెలిసింది.

"నేటి హైదరాబాద్" పత్రిక అంతర్థానం

హైదరాబాద్ సంస్థానంలో ప్రారంభించబడిన వ్యయకర్తన కార్యక్రమంవల్ల కలిగిన తొలిఫలితం—ఇంతవరకు ప్రచురించబడుతున్న "నేటి హైదరాబాద్" అనే పత్రిక అంతర్థానం కావడం. దాని తొలిసంపుటంలో 15 సంచికలు, రెండవ సంపుటంలో 16 సంచికలు వున్నాయి. పాఠకులకు "గుడ్‌బై" అయినా చెప్పకుండానే, దానిని విరిచివేశారు.

ఈ ప్రచురణ విషయంలో, హైదరాబాద్ ప్రభుత్వం ఒక విచిత్ర విధానాన్ని అవలంబించలేదని చెప్పాలి. ఇతర రాష్ట్రాలలో అయితే, ప్రభుత్వం ప్రకటించే పత్రిక ఎల్లప్పుడు ఒకే శాఖచే నిర్వహించబడుతూ వుంటుంది. పత్రిక పైఖరిలో కూడా మార్పుండదు. కాని, హైదరాబాద్ పత్రిక జీవితం మాత్రం అంతా వొడిదుడుకులతో నిండివుంటుంది.

హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్

సంస్థాన ప్రజల జీవన ప్రమాణాన్ని హెచ్చించడానికి తీసికొనే చర్యలలో ప్రభుత్వానికి సహాయం చెయ్యడానికి స్టేట్‌కాంగ్రెస్ నేడు ఏకాగ్రతతో కృషిచేస్తున్నది. యువకుడైన కార్మికమంత్రి తన స్టేట్‌కాంగ్రెస్ సహచరులలో ఉత్సాహాన్ని పూరించి, గ్రామాలలో పరిశ్రమాభివృద్ధిని సాధించడానికి వారిచే పథకాలు వేయించగలగడంలో ఆశ్చర్యం లేదు. హైదరాబాద్ సంస్థానంలోని పరిశ్రమలన్నీ హైదరాబాద్ నగరం చుట్టుమాత్రమే వున్నాయి. గ్రామప్రాంతాలలో విద్యుచ్ఛక్తి తగినంతగా సరఫరా కానందువల్లనే పరిశ్రమలన్నీ ఈ విధంగా పట్టణప్రాంతాలలో కేంద్రీకరించబడ్డవి. విద్యుచ్ఛక్తి వ్యాప్తికై ప్రస్తుతం తలపెట్టిన పంచవర్ష ప్రణాళికతో, ఇక కుటీర పరిశ్రమలను కూడా అభివృద్ధిపరచవలసి వస్తున్నది.

ఇందునిమిత్తం ఒక ఆర్థిక సంస్థను నెలకొల్పి కుటీర పరిశ్రమల అభివృద్ధికి పెట్టుబడి పెట్టడానికి ప్రభుత్వం సిద్ధంగావున్నది. అసలు ఇందుకోసం వేరే సంస్థను నెలకొల్ప నవసరంలేదు కూడా. ఇప్పుడున్న "పారిశ్రామికనిధి" చాలు. దాని విధానాలు, నిబంధనావళిని ఎగురీతిగా సవరించుకొంటే చాలు.

స్టేట్ కాంగ్రెస్ యిప్పుడు జాతీయ సంస్థతో అఫ్లియేటు కావడానికి నిర్ణయించింది. స్టేట్ కాంగ్రెస్ నిబంధనావళిలో ఏకవాక్యతను సాధించాలని కూడా అది నిర్ణయించింది. ఇతర రాష్ట్రాలలో అయితే, ఆయా కాంగ్రెస్ సంఘాలకు ఆయా ప్రాంతాలపై పూర్తిగా జూరిస్‌డిక్షన్ వుంటుంది. హైదరాబాద్‌లో అలాకాదు. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాలుగు కాంగ్రెస్ సంఘాలున్న సమాఖ్యవంటిది. హైదరాబాద్ సిటీ మినహా, ప్రాంతాలన్నీ ఆంధ్ర కాంగ్రెస్ అధీనంలో వుంటవి. హైదరాబాద్ నగరం మాత్రం ఆంధ్ర కాంగ్రెస్ "బి" సర్కిల్ కింద వుంటుంది. కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలు వేర్వేరు కాంగ్రెస్ సంఘాల అధీనంలో వుంటవి. సర్దార్ పటేల్ ఈ మధ్య కాంగ్రెస్ వాదులను ఉద్బోధిస్తూ వీ టన్నిటి స్థానే ఒకే ఒక సంస్థను నెలకొల్పుకోటం మంచిదని చెప్పాడు. అప్పుడు అఫ్లియేషన్ సుసాధ్యమౌతుంది. ఈలోపుగా, విద్యార్థి, యువజన, కార్మిక సంస్థల విషయంలో జాతీయ కాంగ్రెస్ విధానాన్నే అవలంబించడానికి స్టేట్ కాంగ్రెస్ నిర్ణయించింది.

స్కౌట్ల సంఘం

హైదరాబాద్ స్కౌట్ల సంఘాన్ని కూడా జాతీయ సంస్థలో లీనం చెయ్యాలని ఆలోచనలు జరుగుతున్నాయి. హైదరాబాద్ స్టేట్ స్కౌట్ల సంఘం నెలకొల్పబడినప్పటినుంచీ, అది విన్యాశాఖలోని ఒక అంతర్భాగంగా వుంటూవచ్చింది. ఆఫీసర్లందరు దానిలోని సభ్యులే. సంస్థానాలలోని స్కౌట్లపై అజమాయిషీ చెయ్యడానికి అనధికార సంస్థ ఏమీలేదు. మైసూరు సంస్థానంలోని పద్ధతే ఇక్కడకూడా అవలంబించబడింది. కాని పది సంవత్సరాల కిందట మైసూరు సంస్థానం కూడా, స్కౌట్ సంస్థపై ప్రభుత్వ కంట్రోల్‌ను రద్దుచేసింది. ఇక అప్పటినుంచీ ఒక్క హైదరాబాద్ సంస్థానం మాత్రమే ఈ ప్రత్యేక పద్ధతిని అవలంబిస్తూ మిగిలివున్నది. అటు ఢిల్లీలో ని "బాయ్‌స్కౌట్స్" అసోసియేషన్‌తో కాని, ఇటు అల్లహాబాద్‌లోని హిందుస్థాన్ స్కౌట్ అసోసియేషన్‌తో కాని చేరకుండా, విడిగావున్నందువల్ల, హైదరాబాద్ స్కౌట్ సంస్థ విషయంలో పోలీసుదర్య తర్వాత ప్రభుత్వమే చూస్తూవచ్చింది.

సికిందరాబాద్ స్కౌట్ అసోసియేషన్ ఒకటి ఢిల్లీలోని జాతీయ కేంద్రానికి అఫ్లియేటు అయివున్నందువల్ల, పరిస్థితి కొంత క్లిష్టంగా మారింది. లోగడ సికిందరాబాద్, బ్రిటిష్‌పరిపాలిత ప్రాంతంగా వున్నందువల్ల ఇలా జరగడం సంభవించింది. అనధికార సంస్థగా తాము అనుభవిస్తున్న ప్రతిపత్తిని వదలుకొని, హైదరాబాద్ స్కౌట్ శాఖలో చేరడానికి సికిందరాబాద్ స్కౌట్లు సమ్మతించలేదు. హైదరాబాద్ స్కౌట్లకు కూడా అనధికార ప్రతిపత్తిని కల్పించి, తద్వారా స్కౌట్ల సమైక్యాన్ని సాధించడానికి ప్రభుత్వం నిశ్చయించిందని గతవారమే ముఖ్యమంత్రి తెలియజేశారు.

పోలీస్ రిక్రూట్‌మెంట్

హైదరాబాద్ పోలీసుదళంలోకి రిక్రూట్‌మెంట్ చురుకుగా సాగుతున్నది. అనుదినం అనేకమంది యువకులను పరీక్షచేసి, శిక్షణకు తీసికొంటున్నారు. 1947 కు పూర్వం హైదరాబాద్‌లో పోలీసు దళమంతా దాదాపు ముస్లిములతోనే నిండివున్నదని చెప్పవచ్చు. అటుతర్వాత మజ్లిస్ ఆహ్వానంపై అనేక మంది ముస్లిములు సంస్థానంలోకి వచ్చారు. దాంతో పోలీసుదళంలోకి ఇంకా ఎక్కువమందిని చేర్చుకొన్నారు. పోలీసు దర్యాప్తుకోనే ముందు మిలిటరీ బలాలను విపరీతంగా పెంచేశారు. దాంతో కూడా, మైనారిటీ వర్గం వారికి ఈ శాఖలలో అత్యధిక స్థానాలు లభించినాయి.

"కాని, పోలీసు బలం సంఖ్యలో పెరిగిందే కాని, సామర్థ్యం మాత్రం ఇనుమడించలేదు. అసమర్థులైనవారందరినీ తొలగించి, సమర్థులైన వారిని—ముఖ్యంగా మెజారిటీవర్గంనుంచి ఇప్పుడు రిక్రూట్ చేసికొని, ఈ లోటును తీర్చడానికి ప్రయత్నిస్తున్నారు.

నైజాం ఆలీఖాన్ కుర్ద్ వద్ద అవజయం పొందడానికి కొంతవరకు ఆయన అమెజాన్ దళమే కారణమని చరిత్ర చదివిన విద్యార్థులకు తెలిసే వుంటుంది. నైజాం జనానాను రక్షించడానికి ఈ దళం నిర్మించబడింది. అయితే, ఇది అప్పుడప్పుడు యుద్ధంలో కూడా పాల్గొనేది. వీరిని "హూర్‌దూన్స్" అనే వారు.

ఒకసారి ఒక ఇటాలియన్ వనిత హైదరాబాద్‌కు వచ్చింది. ఆమె తన నృత్యకళా నైపుణ్యంచే నవాబ్ మన్ననలను పొందగలిగింది. "హూర్‌దూన్స్"కు ఆమె ఉత్తమమైన వ్యాయామ శిక్షణ కూడా గరపింది. ఆమెకు నవాబ్ ఒక ఏనుగును, ఒక బిరుదును కూడా ప్రదానం చేశాడు.

"ఆమె దురదృష్టం కొద్దీ ఒకనాడు ఫ్లోరెన్స్ అనే దేశంనుంచి ఒక యువకుడు హైదరాబాద్ వచ్చి, అక్కడ కొలువుకు కుదురుకున్నాడు. అతడు ప్రసిద్ధ నర్తకుడట. ఇది నైజాంచెవిని పడింది. అంతే. తాను ఇదివరకు సమ్మానించిన ఇటలీవనిత కలిసి యూరోపియన్ సంప్రదాయలలో నృత్యం చెయ్యాలని నవాబ్ కోరాడు. ఆ యువకుడు సమ్మతించాడు. కాని, ఆమె ఒప్పుకోలేదు. ఆమె చెప్పిన సమాధానం నైజాంకు నచ్చలేదు. ఆమె తనపదవికి రాజీనామా యిచ్చి, పూనాకు వెళ్లిపోవలసివచ్చింది.

కమ్యూనిస్టుల చేతిలో లంబాడీల దుర్మరణం

(మన విలేకరి)

ఖమ్మంమెట్టు, అక్టోబర్ 18—

చిన్న మద్దెల వెంకటేశ్వర్లుదళం కమ్యూనిస్టులు ఖమ్మం తాలూకా ఊర్లపూడి గ్రామం మీద దాడిచేసి కూలివనిచేసుకొనే నలుగురు నిరుపేద లంబాడీలను దారుణంగా హత్య చేశారు. ఊరి పెలుపల చెరువు కట్టవద్ద శవాల శిరస్సులను మొండెములనుంచి వేరుచేసి వెళ్ళారు.

ఖమ్మంమెట్టుకు మంత్రి పూల్‌చంద్ రాక

హైదరాబాద్, ఆరోగ్య, స్థానిక స్వపరిపాలన ప్రజామంత్రి శ్రీ పూల్‌చంద్ గాంధీ ఈ నెల 24 వ తేదీన ఖమ్మంమెట్టు పట్టణానికి రానున్నట్లు అధికారరీత్యా తెలుస్తున్నది. ఆయన పట్టణంలోని వైద్యశాలలను, పట్టణ మునిసిపాలిటీని తదితర ప్రజాసంస్థలను సందర్శిస్తారట.

మాజీ రిజర్వు పోలీసు ఇన్‌స్పెక్టర్‌కు మరణ శిక్ష

వరంగల్‌జిల్లా రిజర్వుపోలీసు ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన అఫ్‌తాబ్ అహమ్మద్‌ఖాన్ ఫ 18-9-48 వ తేదీన "పోలీసుచర్య" రోజున కొరివిగ్రామానికి చెందిన మోరా ముత్తయ్యను హత్యచేసినట్లు. ఇతర అత్యాచారాలు చేసిన నేరం మోపబడగా వరంగల్ స్పెషల్‌జడ్జి శ్రీలక్ష్మణరావుగారు కేసును విచారించి ముద్దాయికి మరణశిక్ష విధించారు.

1949-50 లో ఇండియా ఆర్థిక స్థితిగతులు

రిజర్వు బ్యాంకి వార్షిక నివేదిక

బొంబాయి, అక్టోబరు 20—

ప్రపంచం మొత్తంమీద పారిశ్రామిక ఉత్పత్తి 1948లో కంటె 1949లో నూటికి మూడు రెట్లు హెచ్చుగా, ఇండియాలో మాత్రం ముడి పదార్థాల కొరత, కొనుగోలు సరుకుల లోపంవల్ల మొత్తం ఉత్పత్తి కుంటుపడిందని 1949-50 ఇండియా రిజర్వు బ్యాంకి వార్షిక నివేదికలో పేర్కొనబడింది. ఈ నివేదిక నేడిచ్చట ప్రకటింపబడింది.

యూరపులో పారిశ్రామికోత్పత్తి యుద్ధపూర్వం పరిమితికి హెచ్చిందని, ఇండియాలో మాత్రం కొన్ని రంగాలలో పెరుగుదల వున్నా టెక్స్‌టైల్స్, జనపనార పరిశ్రమలుమాత్రం మందగించినవని, కొన్నిమిల్లులు మూసివేయడం, లేదా సగం సగం పనిచేయడం జరిగిందని కూడా పేర్కొనబడింది.

జీవన వ్యయం పెరిగి పోవడం ముడి సరుకుల ధరలు కార్మికుల వేతనాలు హెచ్చడంవల్ల పారిశ్రామిక లాభాలుకూడా తగ్గిపోయినవని కూడా వివరణ జరిగింది.

ఈ నివేదికలో పేర్కొనబడిన ఇతర విశేషాలివి:—

స్టర్లింగ్ విలువ తగ్గించబడిన తరువాత, ఎగుమతులు పెరగడం, విదేశ వాణిజ్యంలో నష్టం నానాటికీ తగ్గిపోవడం జరిగింది. 1950 లో పాకిస్తాన్ తప్ప, మిగిలిన దేశాలతో ఇండియా 8,021 కోట్ల రూపాయల వ్యాపారం చేసింది.

260 పేజీలకల ఈరిపోర్టులో ఇండియా పాకిస్తాన్ వాణిజ్యం దేశంలో కరెన్సీ చెలామణి మొదలగు సమస్యలను గురించి సమగ్రంగా చర్చించడం జరిగింది.

దారిద్ర్య బాధకు తాళలేక ఆత్మహత్య చేసుకున్న దంపతులు

(మన విలేకరి)

గుడివాడ, అక్టోబర్ 18—

15 వ తేదీ ఉదయం చేపూరు గ్రామంలో విశ్వబ్రాహ్మణ కులస్థుడు యీసపు నరసింహారావు (వయస్సు 24 సంవత్సరాలు). అతని భార్య హైమవతి (20 సంవత్సరాల వయస్సు) తమ యింట్లో గది తలుపులు గడియవేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ వార్తతెలిసి ముదినేపల్లి పోలీస్ సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. గంగారావుగారు అచ్చటికి వెళ్లి శవ పంచాయితీ జరిపారు.

దారిద్ర్యబాధకు తాళలేక విషం పుచ్చుకుని చనిపోయినట్టు పంచాయితీలో తీర్పు చెప్పారు. రెండు శవాలను పరీక్షనిమిత్తం స్థానిక గవర్నమెంటు ఆసుపత్రికి తీసుకువచ్చారు.

గుడివాడలో బియ్యానికి కటకట

గుడివాడ, అక్టోబరు 18—

బియ్యంకొరతవల్ల నిన్న, మొన్న ఈ పట్టణంలో ప్రజలు కటకటలాడిపోయినారు. ఒక్కొక్క దుకాణానికి ఒకటిన్నర బస్తా చొప్పున ఈ పూటలోని 27 రేషన్ డిపోలకు బియ్యం సప్లయి చెయ్యబడినది. సగంవారం రేషన్ మాత్రమే ప్రజలకు యివ్వబడింది. ఇన్‌ఫార్మల్ రేషన్ ప్రకారం నగటున వారానికి ఒక్కొక్క డిపోకు 20 బస్తాలు సరఫరా చెయ్యాలి. గతవారం డిపోలకు బియ్యం యివ్వలేదు.

మిల్లులలో నిల్వలు చాలా స్వల్పంగా వున్నవి.

లండన్, అక్టోబర్ 20—

ఇండో-చైనాలోని వియట్‌మిన్ సైన్యకారులు ఇటీవల కావోబాంగ్, విషాంలదగ్గర జరిగిన యుద్ధంలో 3,000 మంది ఫ్రెంచి సైనికులను, కొంత అమెరికన్ యుద్ధసామాగ్రితో పట్టుకున్నట్లు ఇక్కడ వినిపించిన ఒక వియట్‌మిన్ రేడియో వార్త తెలుపుతున్నది

విషాం జిల్లాలో అక్టోబర్ 11, 13 తేదీలలో ఒక ఫ్రెంచి సైనిక పటాలం నిశ్శేషం చెయ్యబడిందని కూడా ఈ ప్రకటన సూచిస్తున్నది.

ఎన్నో సంవత్సరాలు కరవడి కాటియాల గ్రంథ రూపములో వుండిపోయిన

కామకళా శాస్త్రం

నేడు పుస్తక రూపముతో వెలువడింది. ఈ రకాలకొక్క కళాశాస్త్రాలు మూలగ్రంథం పోస్టు ఖర్చులతో రూ. 1/8/0. పిడి సొమ్ము ఎమ్. ఓ. ద్వారా పంపండి.

మీకు వివాహమైనచో రు. 0/8/0. కంటికల. అయ్యామొదలివీధి. జి. టి. మదరాసు.

కావలెను

మేనేజర్లు, సబ్ మేనేజర్లు, కార్యదర్శులు, సోదు గుమస్తాలు, ఏజెంట్లు, ఆంధ్రదేశములోని అన్ని తాలూకాలలోను, గ్రామాల్లోను కావలెను.

వివరములకు:—

Hindustan Commercial Service Ltd.,
Aurangabad (Deccan).

ఈ ప్రకటనతో అవసరమున్నవారి అందరకూ తెలియపర్చడ మేమనగా:

కే. యన్. నంబియారు ప్రస్తుతము మా సర్వీసులో లేడు అతడు మా తరఫున సొమ్ము వసూలు అధికారము ఎప్పటికీ పొందియుండలేదు. అంతకుముందుగాని, ఇకమీదగానీ, అతనికెవరైన సొమ్ము చెల్లించి యున్నయెడలను, లేక ఇతరవిధములైన వ్యాపారసంబంధములు పెట్టుకొనియున్నను, మాకు ఎంతమాత్రము సంబంధములేదని ఇందుమూలముగా తెలుపడమైనది.

దామోదర్ ఎస్‌వెలప్ ప్యాక్టరీ, మదరాసు.

అమృత విదర్శన జ్యోతిష్యము

మీరు పుట్టిన తేదీ కెము పంపిన కృగిబాడి 1 గం॥లో పూరా జీవితము పూర్వజన్మతోసహా వ్రాసి రూ 6/-లకు జరిగినది. ఏకలు జరిగేది సంతానార్థభావ ఫలిత ప్రమాణంలో తేదీ వారిగా వ్రాసి రు. 10-0-0 కు పంపెదము. కృష్ణజ్యోతిష నిలయము, రామచంద్రపురము, తూ గో.

నౌసాదా గ్రూప్ ఫ్యాక్టరీలకు సమీపంలో వున్న కొన్ని భూములలలో ఉప్పును పండించుకొనే హక్కు

వేలం నోటీసు

నౌసాదాపాలు సర్కిలులో, బద్దసర ఫ్యాక్టరీ సమీపములోని యస్. 347/3 కు సంబంధించిన 40-13 వెల్లు భూములలో సాతా వ్వు ఆపోంలోకి వాడేవు, దానికి సంబంధించిన ఇతర వస్తువుల తయారుచేసికొనే హక్కు విషయంలై నియమెసిన కవర్లలో టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు నియమేసిన కవర్లలోనే ఎంపుకొనియూ, డిప్యూటీనాల కంట్రోలరు నెం. 48, హాటింగ్‌టన్ రోడ్డు, కిల్‌పాక్, మద్రాసు వేరు గా గాని, లేక పోస్టుద్వారాగాని తే 20-11 1950 సోమవారం ఉదయం 11 లోగా చేరునట్లు ఎంపుకొనవలెను. ఈ టెండరుకు సంబంధించిన, పూర్తి వివరములు, షరతులు వగైరాలు (యీ బుకారా 25 సం॥ కాలపరిమితి గలది) యీ క్రింది ఆఫీసులవద్ద లభించును.

1. డిప్యూటీ సాల్టు కంట్రోలరు 48, హారింగ్‌టన్ రోడ్డు, మద్రాసు
2. అసిస్టెంటు సాల్టు కంట్రోలరు, కాకినాడ డివిజన్, కాకినాడ.
3. సూపరింటెండెంటు, అప్ సాల్టు సౌపాక సర్కిల్, సౌపాడ.

తే 17-10-50 } దివాన్‌చంద్ డిప్యూటీ సాల్టు కంట్రోలర్ మద్రాసు

Passing Show

ఎంతో చల్లగా హాయిగా ఉంటుంది

పాసింగ్ షో

1 అణాకు 3 సిగరెట్లు

The Imperial Tobacco Company of India Ltd.,
Successors to Carreras Ltd., London, England. Cigarettes made in India.



Madorina is THE Watch

కారణమేమనగా—
ప్రతి మెడోరినా గడియారము స్విట్జర్లాండు దేశపు అద్భుతమైన పనితనముతోకూడి, సరియైనకాలమును తెలుపుట శాశ్వత వుపయోగముతో. మీ సొమ్మునకు సరియైన క్రయము నిచ్చును.



NO. 5120
Waterproof 17 Jewels shock resistant, all steel Rs. 152/-

Sole Agents
RUSI LIMITED
RATAN BAZAR, MADRAS

సినీమా సామగ్రి



ప్రివోస్ట్ ఇంపెరో | హూగ్సన్ ఆల్ఫా
స్టూడియో లైట్స్
మోవియోలా
ప్రింటర్
కన్వర్టర్స్

మీ థియేటర్‌కు కావలసిన సమస్త సామగ్రి ఉత్తర ప్రత్యుత్తరాలు పూర్తిగా ఇంగ్లీషులోనే

Agents for S.E.M. make CINEMA CARBONS

XACA (INDIA) LTD., Lohar Chawl, Gopal Nivas, Bombay-2.
టెలిగ్రాములు: "XACA" బొంబాయి.
ఆంధ్ర జిల్లాలకు సబ్ ఏజెంట్లు: సైరెక్స్ పేర్స్ అండ్ సర్వీస్, గుంటూరు.

కె. టి. ఇ
పీకో
ఫానింగ్సు



నీలగిరి కొండలలోని ప్రఖ్యాతి కోనాడ్ తేయాకు యస్టేట్సులో తయారైనది

చక్కని సువాసన. మధురమైన రుచి. శ్రేష్ఠమయిన కె. టి. ఇ. తేయాకు తోటలలోనే ప్యాక్ చేయబడినది.

SOLE AGENTS THROUGHOUT INDIA
SPENCER & CO LTD., MADRAS

యాటంబాంబు - అది కలిగించగల విలయం

యాటంబాంబుల దాడి జరిగితే ఆ విలయమునుంచి మానవాళిని రక్షించ దానికి ఉపాయ మేమీ లేదని పేరుమోసిన వైజ్ఞానికులు పెక్కుమంది ప్రకటించారు. అయినా, ముందుగానే తగు కట్టుదిట్టాలు జాగ్రత్తగా చేసినట్లయితే చాలామందికి ప్రాణాపాయం రాకుండా కాపాడవచ్చునని వివరిస్తూ, తన పౌర రక్షణ శాఖోద్యోగులకోసమని అమెరికా ప్రభుత్వం ఇటీవల ఒక కరపత్రాన్ని ప్రకటించింది. ఆ కరపత్రంలో పొందుపరుపబడిన సాంకేతిక విషయా లన్నింటిని చక్కని భాషలో సామాన్య ప్రజలందరికి అర్థమయ్యేటట్లు "విలియం లారెన్స్" 'న్యూయార్క్ టైమ్స్' పత్రికలో కొన్ని వ్యాసాలు వ్రాశాడు. "న్యూయార్క్ టైమ్స్" సౌజన్యంతో ఆ వ్యాసాలను "ఆంధ్రప్రభ" వారం వారం ప్రచురిస్తున్నది. ఆ వ్యాస పరంపరలో ఇది నాల్గవ వ్యాసం. —ఎడిటర్.

"స్లిక్" వలయం ఎంత ఎత్తుకు, ఎంత వ్యవధిలో ఎగయగలదు అన్న ప్రశ్నకు సమాధానం చెప్పడం తేలికగాదు. అది అంతా ఈ బాంబు ఎంత తీవ్రంగా ప్రేలింది, జలోపరితలానికి ఎంతలోతున ప్రేలింది అన్న అంశాన్నిబట్టి నిర్ణయ మవుతూ ఉంటుంది. యాటంబాంబు జలధిగర్భంలో మరీలోతుగా ప్రేలినప్పుడు ఈ "స్ప్రే-డోమ్" అసలు ఏర్పడకుండాపోయినా పోవచ్చు.

బాంబు అత్యంతలోతున ప్రేలకపోతే "తప్త వాయుగోళం" జలోపరితలానికి చేరుకునేవరకు యథాతథంగా ఉండనే ఉంటుంది. ఇక జలోపరితలానికి చేరుకోగానే పెద్ద ఎత్తున ఒక అలమరేపి కొంతవరకు నీటిని తనతోపాటు పైకి ఈడ్చుకుపోతుంది.

ఇంక ఈ "తప్తవాయుగోళం" ఒత్తిడి తగ్గిపోగానే అక్కడ ఏర్పడిన "శూన్యం"లోకి నీరు చొచ్చుకువస్తుంది. దాంతో అప్పుడు నీటిలో, వాతావరణంలో రాగల ఒకానొక మార్పువల్ల నీరు సుండ్రని పొడుగాటి గొట్టంరూపంలో పైకి ఎగయగలదు. దీనినే ఇంగ్లీషులో "ప్లూమ్" అంటారు. ఇక తప్తవాయుగోళంలో రేడియో ధార్మికశక్తిగల కణాలు ఈ "ప్లూమ్"ద్వారా మనకు కనబడతాయి. అప్పుడే కుక్కగొడుగు రూపంలో ఉండే బ్రహ్మాండమైన మేఘపటలి మనకు దృగ్గోచరమవుతుంది.

ఈ ప్లూమ్, కుక్కగొడుగు రూపంలో ఉండే దానిశిఖరమూ చూడడానికి ఎంతో మనోజ్ఞంగా ఉండడమే కాకుండా చూపరులలో అమితమైన

మిస్టర్
విలియం లారెన్స్

దిగ్భ్రాంతిని కలిగిస్తాయి. జలధి గర్భాన్ని చీల్చుకొని ఒక మహాఖండం ఏదో అప్పుడే ఆవిర్భవిస్తున్నట్లు కనబడుతుంది.

ఈ "ప్లూమ్" ఎలా ఉంటుందో ఒక హైస్పీడ్ కెమెరాతో బొమ్మలు తీశారు. ఆ బొమ్మలలో కుడిపైపున కొంచెం వల్లగా ఉండే చిన్న మచ్చ ఒకటి పడింది. ఆ మచ్చ బహుశా 33,000 టన్నుల యుద్ధనౌక అర్కాంసాస్. బ్రహ్మాండమైన నౌక జలధిగర్భంలో శాశ్వతంగా మునిగిపోయేముందు ఒక్కక్షణంలో వెయ్యోవంతు వ్యవధిలో జలోపరితలంనుంచి వడి ఆకాశంలోకి నిట్టనిలువుగా విసరివేయబడింది. ఆ వెంటనే మరొక్క సెకనులో వెయ్యోవంతు వ్యవధిలో మరొక ఫోటో తీశారు. అందులో దీని జాడ ఎక్కడా లేనేలేదు.

ఇంక బికినీలో ఉన్ననీటి కయ్యలో జలగర్భంలోనే యాటంబాంబు ప్రేలిన తరువాత బోలు ఆకారంలో పెద్ద "స్ప్రే-డోమ్" నాలుగు మిల్లీ సెకన్ల కాలవ్యవధిలో పైకి ఎగసింది. మొదట్లో దీని వేగం సెకనుకు 2,500 అడుగులు. కాని వాయు నిరోధం ఎక్కువ కావడంతో ఈ వేగం గబగబా తగ్గిపోయింది.

మరికొన్ని మిల్లీ సెకను (సెకనులో వెయ్యోవంతు)ల కాలవ్యవధి గడిచేసరికి "తప్త వాయు గోళం" జలోపరితలానికి చేరింది. గబగబా "ప్లూమ్" త్వరితగతిని ఏర్పడడం ప్రారంభమైంది. ఇది చూస్తూఉండగా కొన్నివేల అడుగుల ఎత్తున "స్ప్రే-డోమ్"ను అధిగమించింది.

శుష్కంగా, శూన్యంగా ఉండే "ప్లూమ్"ఎంత ఎత్తుకు ఎగసినదో, దానిలో ఎంత ఎత్తుమంది తప్త వాయువులు ప్రసరించిపోయినవో సరిగా లెక్కకట్టడం చాలా కష్టం. ఎందుకంటే దీని శిఖరాగ్రము మేఘ పరివృతము కదా: బహుశ 8000 అడుగుల ఎత్తున జరిగి ఉండవచ్చు. దీని గరిష్ఠ వ్యాసము 2000 అడుగులు. ఇక "ప్లూమ్" గోడల గరిష్ఠ మందం 300 అడుగులు ఉండవచ్చునని, మొత్తంమీద పదిలక్షల టన్నుల నీరు ఈ"ప్లూమ్" రూపంలో పైకి ఎగసివుండవచ్చునని అంచనా వేయబడింది.

బాంబు ప్రేలినప్పుడు స్వయంగా చూచిన వైజ్ఞానికులు మొదట్లో దీనివిగుఱించి కొన్ని అంచనాలు కట్టారు. వారి లెక్క ప్రకారం దాదాపు నూరు, నూట ఏభై లక్షల టన్నుల నీరు పైకి ఎగసి వుండవచ్చునని భావింపబడింది.

ఇక "ప్లూమ్" శిఖరంలో చాలా భాగం మేఘావృతం. అప్పట్లో ఇది చూడడానికి పెద్ద "కాలీఫ్లవర్"వలె కనబడుతుంది. అప్పుడు దాని స్వరూపం కుక్కగొడుగువలె ఉండనడం భావ్యం కాదు. ఇందులో బాంబు ప్రేలినప్పుడు ఉపయోగపడిన పదార్థం కొంత, ఆవిర్భవించిన పదార్థాలు కొన్ని, కొన్ని జలబిందువులుకూడా ఉంటవి. ఇవే కాకుండా ఉప్పు కయ్య అడుగుభాగంనుంచి సంక్షోభానికి కొట్టుకు వచ్చి ఆనీటిలో చేరిన బురద వగైరా మరికొన్ని పదార్థాలుకూడా ఇందులో కలవని చెప్పడానికి తగు నిదర్శనాలు అతరువాత కనబడినవి. ఈ బురద ఆతరువాత "ఫాల్—అవుట్"లో ప్రధాన లక్షణమైంది. ఈసంగతి బాంబు ప్రేలినచోటికి కొంత దూరంలో లంగరు వేయబడిన నౌకల మీద"కనబడిన 'ఫాల్ అవుట్' ప్రభావాన్నిబట్టి ఇది నిర్ధారణ అయింది.

ఈ విధంగా యాటంబాంబు ప్రేలినప్పుడు పైకి ఎగసిన నీరు, "ప్లూమ్" ఈరెండూ తిరిగి కయ్యలో పడ్డప్పుడు జలోపరితలం మీద వేయి అడుగుల ఎత్తున బ్రహ్మాండమైన పొగమంచు తెరఏర్పడింది. ఇదిఇంచుమించుగా ఈ"ప్లూమ్"ను పూర్తిగా కప్పివేసింది.

బాంబు ప్రేలిన పది సెకన్లలో ఈ పొగమంచు తెర ఏర్పడడం ప్రారంభమైంది. గబగబా చుట్టు ఎక్కడికు వ్యాపించింది. అది నానాటికి విస్తరించే గుండ్రని "బన్-రొట్టె" రూపంలో ఉంది. ఈ పొగమంచు తరంగం లేదా పొగమంచు గోడ నయాగరా జలపాతంలోని నీటి తుంపురుల తెరవలె కనబడింది. దీనిని "బేస్ సర్జ్"అంటారు వానవానికి ఇది నీటి బిందువులు కూడిఉండడంవల్ల ఏర్పడే సాంద్రమేఘం అని చెప్పవచ్చు. ఇది నీళ్ళ లక్షణ వ్యావృతమైన ద్రవం వలె నిరంతరాయంగా ప్రవహిస్తూ ఉంటుంది.

బికినీలో ఈ "బేస్ సర్జ్" అమిత వేగంతో ఆకాశంలోకి ప్రయాణం చేసింది. క్రమంగా ఇది జలోపరితలం నుంచి మెల్లిగా పైకిలేచింది. మరో అయిదు నిముషాల గడిచేసరికి ఇది పెద్దమేఘం వలె దిగ్వలయ వ్యాప్తమవుతుంది. ఇక దీనిమందం దాదాపు పెక్కువేల అడుగులవరకు వ్యాపించింది.

బాంబు ప్రేలి ఒకగంట గడిచేసరికి కొద్దిగా వర్షపు తుంపరపడడం ప్రారంభమైంది. చూస్తూ ఉండగా కుంభద్రోణంగా వాన మొత్తడం ప్రారంభించింది. ఇది అంతా ఈ మేఘంలో నుంచి కురిసినవానే అని చెప్పాలి. మొదట్లో ఈ వాన తుషార బిందువులుగా ఉంది. ఇది "ఫాల్-అవుట్" లక్షణానికి దగ్గరగా ఉంటుందని చెప్పవచ్చు.

బాంబు ప్రేలగా ఏర్పడే పదార్థాలు కొన్ని చేరడంతో ఈ "బేస్-సర్జ్" విశేషంగా రేడియో ధార్మిక శక్తిని కలిగి ఉండక పోయినట్లయితే దీని లక్షణాలు ఏమిటో అంతు చిక్కక ఎంతో క్లిష్ట సమస్యగా పరిణమించి ఉండేది.

వ్యతహాగా ఇది విశేషమైన రేడియో ధార్మిక శక్తికలది. దానికి తోడు నీటికణాలు కూడా చేరాయి. అందువల్ల నీటికి ఇది నేలమీదకు పడే సమయంలో చుట్టూ అనేకమైళ్లపర్యంతం నీకాకరంగా పరిణమించి ఉండవచ్చు.

అయితే చాలా లోతుగా ఉండే నీటిలో ప్రేల్చడంవలనే ఈ "బేస్ సర్జ్"ని సృష్టించవచ్చునని ఊహించడానికి పెక్కు నిదర్శనాలున్నవి.

చాలా లోతుగా ఉండే నీటిలో యాటంబాంబును జలగర్భంలోనే ప్రేల్చడంవల్ల తప్తవాయుగోళం అల్లకల్లోలంగా ఉండే తరంగసంక్షోభంలో మనకు ప్రత్యేకంగా కనబడకపోవచ్చు. అంతే గాలి జలోపరితలానికి రావడానికి ముందే వాతావరణంలో కలిసిపోవచ్చు. ఇలాగే కనుక జరిగినట్లయితే ఈ "స్ప్రే-డోమ్" అత్యల్పంగా స్పందవచ్చు. అప్పుడు "ప్లూమ్" అనేది ఏర్పడకపోవచ్చు. అందుచేత "బేస్ సర్జ్" అనేదే ఉండదు. కనుక "ఫాల్-అవుట్"కూడా అంత ఎక్కువగా ఉండదు.

ఇక ఎంతో పెద్దదిగా ఉండే ఈ తప్తవాయు గోళం చిన్నచిన్న గాలిబుడగలుగా విడిపోతుంది. ఇవి నీటిలో బాగా కలిసిపోతాయి. అందువల్ల ఈ నీరు బాగా మధించబడినట్లవుతుంది. ఫలితంగా ఆ నీటిమీద రేడియో ధార్మికశక్తిగల మడుగు ఏర్పడుతుంది. ఇది జలోపరితలం చేరేసరికి రేడియో ధార్మికశక్తి గల భాగమంతు కొద్దిగా ఏర్పడుతుంది. కాని, ఈ రేడియో ధార్మికశక్తి చాలాభాగం సముద్రపు నీటిలోనే విక్షిప్తమైపోతుంది. ఈవిధంగా అతి తీవ్రమైన రేడియో ధార్మికశక్తి కల సముద్రపు మడుగు తీరానికి అతి సమీపంలో ఉండడంకూడా పెద్ద ప్రమాదకారణమేనని చెప్పాలి.

కేవలం జలబిందువులతోకంటె గట్టి కణాలవల్ల ఏర్పడే "బేస్ సర్జ్" ద్రవరూపంలోనే ఉన్నా దానివల్ల ఇసుక,బురద కలిసిన మెత్తని ప్రాంతంలో యాటం బాంబు ప్రేలినప్పటి ఫలితాలను కలిగించడం సాధ్యమేనని అమెరికా ప్రభుత్వం ప్రకటించిన కరపత్రంలో పేర్కొనబడింది. బహుశా ఆ చుట్టు ప్రక్కలఉండే చెత్త చెదారం అంతా రేడియో ధార్మికశక్తి ప్లావితమై ఉంటుందనడానికి ఎవ్వరికీ ఎట్టి సందేహమూ అక్కరలేదు.

గాలిలో యాటంబాంబు ప్రేలినప్పుడు కలిగే "షాక్—వేవ్" ఉత్పత్తవుతుందే, యాటంబాంబు విధ్వంసక శక్తికి అంచనావేయవచ్చు. ఈ విధ్వంసం కలగడానికి ఈ "షాక్-వేవ్" కారణం అని చెప్పవచ్చు. అంటే శత్రు మారణ సాధనంగా యాటం బాంబును ప్రేల్చినప్పుడు అభివ్యక్తమయ్యే వేడి, కంటికి కనబడే ఇతర రేడియేషన్లు, న్యూట్రానులు, గామా, కిరణాలు. ఆ సమయంలో ఉప్పతిల్లే ఇతర పదార్థాలు ఇవి అన్నీ. ఈ బాంబు గాలిలో ప్రేల్చినప్పుడు కలిగే విధ్వంసక శక్తి సమతుల్యములు కావాలనే చెప్పవలసి వున్నది.

అంటే ఈ యాటం బాంబును శత్రుమారణ సాధనంగా మరొకవిధంగా ప్రేల్చరాదనికాదు శత్రు ప్రాంతంలో అనుకూలంగా ఉండే జలాశయం ఒకదానిని చూచుకొని "బేస్ సర్జ్"ని సృష్టించడమో. లేక బాంబు ప్రేలినప్పుడు ఉప్పతిల్లే పదార్థాలు భూగర్భంలో ప్రేలుడును కలిగించడంవరకు పరిమితం చెయ్యడమో. రేడియో ధార్మికశక్తిగల ఇటి ఆయుధాలతో యుద్ధం చేసేటప్పుడు సాధ్యమే అంతేకాదు. భూమ్యుపరితలంమీదనో. జలోపరితలంమీదనో ఈ బాంబును ప్రేల్చి భూమిని కంపింపచేయవచ్చు లేదా నీటిని సంక్షుభిత పరచవచ్చు.

కాని, యాటంబాంబును ప్రేల్చాలంటే సహజసిద్ధమైన అవరోధాలు కొన్ని ఉన్నవి కదా. అందుచేత ఇవన్నీ ఎంత శక్తివంతమైన పద్ధతులైనా ఏదో ప్రత్యేక సందర్భాలలో జరుగవలసినవే కాని సామాన్యంగా, మామూలుగా జరిగేవి కావు.

ఇంతకీ యాటంబాంబు ప్రేలినప్పుడు కలిగే విధ్వంస శక్తికి, ఇతరత్రా ఎంతో శక్తివంతమైన బాంబు ప్రేలినప్పుడు కలిగే విధ్వంసక శక్తి మధ్య తరతమ భేదాలు కొన్ని వున్నాయి. ఈ భేదం ఎంతో ముఖ్యమైనది.

యాటంబాంబు ప్రేల్చినప్పుడు పెద్దపెద్ద భవనాలకు భవనాలు సైతం కుప్పకట్టుగా ఒక్కసారి కూలిపోతాయి. ఇంక మామూలు బాంబు ప్రేలినప్పుడు ఒక పెద్ద భవనంలో ఏదో ఒక ప్రక్కమాత్రమే కొంత నేల కూలుతుంది కాని. యాటంబాంబు ప్రేలినప్పుడు పెద్ద పెద్ద భవనాలు ఒక్కుమ్మడిని నుగ్గునుగ్గు అయిపోతాయి.

యాటంబాంబు ప్రేలినప్పుడు కలిగే "షాక్—వేవ్" ప్రభావం చాలాకాలం వరకు ఉంటుంది బహుశా ఇది ఒకటి రెండు సెకనులవరకు వుంటే మామూలు బాంబు ప్రేలినప్పుడు అది ఒక సెకనులో వెయ్యోవంతు సేపు ఉండవచ్చు. వాతావరణంలో పైపైన కొంచెం మార్పు కలిగినట్లు కనబడినా, వాయుపీడనమాత్రం స్థిరంగానే ఉంటుంది.

జపాన్‌లో యాటమిక్ బాంబు ప్రేలిన ప్రాంతాలను పరిశీలించగా, చిన్న చిన్న కొయ్యఇళ్లు యాటంబాంబు ప్రేలినప్పుడు చుట్టుప్రక్కల వాతావరణంలో కలిగే బ్రహ్మాండమైన ఒత్తిడికే కొట్టుకు పోయాయి; కూలిపోయాయి.

దీని విధ్వంసక శక్తికి, ఇది ప్రేలినప్పుడు కలిగే నిప్పుకి తేలికఇళ్లు, వినాస గృహాలు ధ్వంసమై పోయాయి. ఇంక ఉక్కుచట్రాలతో కట్టుదిట్టంగా నిర్మించబడ్డ పెద్ద పెద్ద పారిశ్రామిక భవనాలకు పైకప్పులు ఎగిరిపోయాయి గోడలపూ క్తిగాకూలి పోయాయి. బంగరు చుట్టుకుపోయిన ఉక్కుచట్రాలు మాత్రం మిగిలాయి.

ఇంక భూమికి దగ్గరలోవున్న సిమెంటుపలకలు తప్ప, సిమెంటుతో కట్టిన భాగగొట్టాలతప్ప మిగిలినవన్నీ ధ్వంసమైపోయాయి. బాంబు ప్రేలిన కేంద్రంనుంచి దాలాభవనాలు ప్రళయ రుంఝా మారుతం దెబ్బతిన్నవాటివలె మరోవైపునకు వాలి పోయాయి.

టెలిఫోన్ స్తంభాలు తీగలతో సహా భూమిలో కూరుకుపోయాయి. ఇక గాలిగొట్టాలు బ్రహ్మాండంగా ప్రేలిపోయాయి.

దూరాన ఉన్న పెక్కుభవనాలు కట్టుదిట్టంగానే ఉన్నట్లు కనబడ్డాయి కాని దగ్గరకువెళ్లి జాగ్రత్తగా పరిశీలించి చూడగా నిప్పుసెగలో మాడిపోయి గట్టిదెబ్బతిన్నట్లు స్పష్టమైంది. టెలిఫోన్ స్తంభాలు నల్లగా మాడి బొగ్గు అయిపోయాయి. ఇంక రాళ్లు, రాసాషాణాలు వేడికి కరిగి పెచ్చు లూడిపోయాయి. ఇందుకు మరో కారణం కూడా ఉంది. గట్టిగా గరుకుగా ఉండే కొన్నికఠిన పదార్థాలు, బాంబు ప్రేలినప్పుడు పైకిలేచిన ఇసుక దుమారంతో లేచివచ్చి ఈ ఇళ్లపై దాడిచెయ్యడం మరొక కారణం.

నిప్పు సెగలను రేపడంలో, బాంబుప్రేలినప్పుడు ఉత్పతిల్లే అతి తీక్షమైన వేడి కూడా చాలా తోడ్పడింది. దీని ప్రభావం సోకి మామూలుగా మంట మండజాలని పెక్కు పదార్థాలు తడి ఆర్పుకుపోయి. పొడి ప్రత్తివలె ఆయిపోయాయి. బాంబుప్రేలినచోటికి సమీపంలో ఉన్నవాహనాలు, శకటాలు అన్నీ వేడికి మాడిపోయి. ఎందుకు పనికి రాకుండా ధ్వంసమైపోయాయి. సిటి నంపులు భద్ద్రలై పోవడంతో రిజర్వాయర్‌లో ఒత్తిడి శక్తి తగ్గిపోయింది ఇందుకు ప్రధాన కారణం-భవనాలు కూలిపోవడం అని కూడా చెప్పవచ్చు. ఇందువల్ల మంటలు చాలా దూరం వ్యాపించడానికి అవకాశం కలిగింది.

జపాన్‌లో కొన్ని ఇళ్లు సర్వసాధారణంగా భూకంపాలకు కూలి పోకుండా కట్టబడుతూ ఉంటాయి. అందువల్ల ఇవి అమెరికాలోని కొన్ని ప్రాంతాలలోని ఇళ్లకంటె కట్టుదిట్టంగా బలంగా ఉంటాయి. అయితే వీటి చట్రంమాత్రం చాలా తేలికగా ఉంటుంది. జపాన్‌లో ఇళ్లు చాలా తేలికగా, అల్పంగా ఉంటాయని అందరూ అనుకుంటూ ఉండడం కద్దు. కాని, యాటంబాంబుల దాడి జరిగిన తరువాత ఆ ప్రాంతం అంతటి కడు ప్రవీణులైన శిల్పులు, వాస్తు శాస్త్రజ్ఞులు పరిశీలించారు. వారి పరిశోధనల ఫలితంగా యాటంబాంబుల దాడి తాకిడికి తట్టుకోవడానికి సంబంధించినంతవరకు హిరోషిమా, నాగసాకీలలోని ఇండ్ల రక్షణశక్తికీ, అమెరికాలోని వినాసగృహాల రక్షణశక్తికీ బహుతంగా కొంత భేదావుందని తేలింది.

కొత్త పత్రికలు

లలితాంధ్ర

సంపాదకుడు టి. జె. మోహనరావు. చందా వివరాలు తెలియవు. విడిప్రతి నాలుగు అణాలు దొరకుచోటు; లలితాంధ్ర కార్యాలయం, రాజమండ్రి.

ప్రత్యేక ప్రయోజనాన్నీ దేన్నీ సాధించదలేకపోయినా, ప్రస్తుత పరిస్థితులను చూస్తూ పూరుకోలేక ఈ కొత్త పత్రికను ప్రారంభించినట్లు సంపాదకీయంలో తెలిపారు. మానవజీవితానికి సంబంధించిన సకల విషయాలను తరచి చూస్తూ వుండడమే లక్ష్యంగా పత్రిక నడుస్తుందట. "దున్న ఈనింది" అనే కథ. "ఆంధ్రరాష్ట్రం" "నవ్య మానవవాదం" "ఎమెచ్యూర్‌నాటక సంస్థలు మున్నగు వ్యాసాలు. దీనిలోవున్నవి. పత్రికను ఇంతకంటె ఆకర్షణీయంగా తయారు చెయ్యవచ్చునిపిస్తున్నది.

గ్రామోద్ధరణ

ద్వితీయ జన్మదిన సంచిక, సంపాదకుడు, కొడ్డపాటి పూర్ణసుందరరావు విడిప్రతి ఆరు అణాలు.

గ్రామ పునర్నిర్మాణావిశై సంవత్సరం నుంచీ సేవచేస్తున్న గ్రామోద్ధరణ జన్మదిన పంచిక మా కార్యాలయం చేరింది. "గ్రామములలో విద్యా వ్యాప్తి"ని గురించి శ్రీ జటావల్లభుల పురుషోత్తంగారు, గ్రామోద్ధరణ నిర్మాణ కార్యక్రమం గురించి శ్రీ గుమ్మిడిదల సుబ్బారావుగారు వ్రాసిన వ్యాసాలు మరికొన్ని ఇతర రచనలు ఈ పంచికను అలంకరించినాయి.

శిక్షక్

సాలుచందా 4-0-0. జీవితచందా 25-0-0. విడిప్రతి ఆరు అణాలు, సంపాదకుడు, దోనేపూడి రాజారావు

ఆంధ్రదేశంలో హిందీబోధనకు సంబంధించి హిందీ, తెలుగు భాషలలో ప్రచురింపబడుతున్న ఏకైక పవిత్ర మానపత్రిక ఇది. ఈ సంచికలో చదువరులకు ఆసక్తిని కలిగించే పెక్కు హిందీ గేయాలు, కథలు, తదితర వ్యాసాలు, ఉన్నాయి. విద్యార్థులకు సంబంధించినంతవరకు వ్యాకరణ విశేషాలు, వత్ర లేఖన తీరు తియ్యాలు సరళమైన భాషలో చక్కగా సర్వజనసుబోధకంగా వివరించబడి వున్నాయి.

హిందీభాషను అభ్యసించేవారికి "నే" ప్రత్యయ ప్రయోగం సర్వసాధారణంగా తలనొప్పిని కలిగిస్తూ వుంటుంది అయితే ఈ సంచికలో సులభపద్ధతిగా వివరించడానికి ప్రయత్నం జరిగింది మొత్తంమీద ఇది ఈ కాలానికి అవసరమైన పత్రిక అని చెప్పవచ్చు.

మంజూష

సంస్కృత భాషలో ప్రచురింపబడు మాసపత్రిక. సంపాదకుడు: శ్రీ క్షితీశ చంద్ర చట్టోపాధ్యాయ సంవత్సరం చందా ఆరు రూపాయలు. నెలనెలా కలకత్తా నుంచి సంస్కృత భాషలో వెలువడే ఈ సంచిక దసరా ప్రత్యేక సంచిక మా కార్యాలయానికి చేరింది. ఇందులో మంగళ గీతాలు. రవీంద్ర కవి రచించిన ఒక గేయానికి సంస్కృత అనువాదం. పార్శీం ప్రార్థనత్రయం, సామెతలు సుభాషితాలు, చిన్న కథలు పేరాల బుక్కులు. కథాసరిత్సాగరం. రాజతరంగిణిలలో కథలు హిందూ, గ్రీకు వివాహ సంప్రదాయాల మీమాంస, సంస్కృత వ్యాకరణంలోని పెక్కు అంశాలకు సంబంధించిన వివరణలు గలవు.

ప్రతులకు "మంజూష" కార్యాలయం 81 శ్యాంబజార్ స్ట్రీట్ కలకత్తా—4 అనే చిరునామాకు వ్రాయాలి.

గ్రంథ స్వీకృతి

మోడరన్ ఇంగ్లీష్ ట్యూటర్: యస్. యస్. ఎల్. సి. పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల సౌలభ్యంకోసం ప్రకటించబడిన నోట్సు పుస్తకం. రచయిత ప్రొఫెసర్ జెన్‌కిన్స్. వెల రు. 2-12-0. ప్రకటనకర్తలు-లిటిల్ ఫ్లవర్ కంపెనీ విల్లుపురం, ఎస్. ఐ. ఆర్.

దికేంట్ ఆఫ్ మాంటీక్రిస్టో (నోట్సు): ఇదికూడా ప్రొఫెసర్ జెన్‌కిన్స్ రచన. వెల రు. 0-8-0. పై విలాసానికే వ్రాయాలి.

షార్ట్ స్టోరీస్ ఫ్రమ్ గ్రేట్ పొయెట్స్ (నోట్స్): రచన ప్రొఫెసర్ జెన్‌కిన్స్. వెల రు. 0-8-0 పై విలాసానికే వ్రాయాలి.

స్వర్గసీమ: (కథలు) రచన: శార్వరి. ప్రచురణ: కళావాణి కార్యాలయం తెనాలి. వెల: ముప్పావలా. పేజీలు: ఎనభై. ఇందులో సీతిరేఖను అటూ, ఇటూ, చర్విత చర్వణం, జీవనరాగం, స్వర్గసీమ, ఊసరవిల్లి, పాముష్యుని కామన అని ఆరు కథ లున్నాయి. కథ లన్నీ చదవడానికి బాగా ఉన్నాయి.

శ్రీ చెరుకుపల్లి వెంకటప్పయ్యగారి మృతి

విజయవాడ, అక్టోబరు 18 — విజయవాడలోని ప్రముఖ న్యాయవాది శ్రీ చెరుకుపల్లి వెంకటప్పయ్యగారి శవం గుడ్లవల్లేరు లాకులవద్ద కాలువలో కనబడింది. 14 వ తేదీ సాయంత్రం శవాన్ని విజయవాడకు లారీలో తీసుకువచ్చారు.

శ్రీ వెంకటప్పయ్యగారు తాను మాచవరంలో కట్టిస్తున్న ఇంటిని చూచిరావడానికి 13 వ తేదీ వుదయం విజయవాడలో బయలుదేరివెళ్లిన సంగతి, తరువాత ఆయన జాడతెలియక రవీన్ కాలువవద్ద ఆయన కాలిజోడు గుర్తింపబడ్డ పిమ్మట పౌరులు ఆందోళన చెందిన సంగతి "ఆంధ్రప్రభ" పాఠకులకు విదితమే.

శ్రీ వెంకటప్పయ్యగారి వయస్సు 50 సంవత్సరాలు. ఆయనకు తల్లిదండ్రులు. భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. నలుగురు పుత్రసంతానం. న్యాయవాదులవచ్చి ఆయన కుటుంబానికి తమ సానుభూతి తెలియచేశారు.

ఉపాధ్యాయులకు పౌర శిక్షణ శిబిరం

ఏలూరులో ప్రారంభోత్సవం

(మన విలేకరి)

ఏలూరు, అక్టోబరు 18— ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల పౌర శిక్షణ శిబిర ప్రారంభోత్సవం ఇవాళ ఉదయం ఏలూరు పురపాలకసంఘ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగింది, పశ్చిమ గోదావరిజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. వీరభద్రస్వామిగారు శిబిరమునకు ప్రారంభోత్సవం చేశారు.

ఈ పౌర శిక్షణ శిబిరం శ్రీయుతులు జొన్నల వెంకట్రావు. సి. జీవరత్నంగార్ల యాజమాన్యాన శ్రీ చివటం సూర్యనారాయణగారి పర్యవేక్షణ క్రింద నడుపబడుచున్నది.

గోదావరి డివిజన్‌లోని సుమారు 80 మంది ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు ప్రస్తుతం శిక్షణ పొందుచున్నారు.

నాణ్యతయే ముఖ్యం

My-Vash
మై-వాష్ బట్టల సబ్బు
వాడిన చలువ నిర్దుష్టమగును
తయారుచేయువారు:
ది మైసూర్ వేజిటబిల్ ఆయిల్ ప్రాడక్ట్స్ లిమిటెడ్, మద్రాసు
MVE-18

త్వరలో పూర్ణారోగ్యము పొందాలంటే?
యిదే మార్గము
రస, విష, గంధకాదులు, సెగటు, వాంతి వికారములేని దివ్యౌషధము.
15 రోజులలో గుణ నిరూపణ
కుష్ఠు, బొల్లి, సుఖ రోగములకు
గ్యారంటీ చికిత్స
ఇంగ్లీషు, తెలుగు, తమిళం, ఒరియా భాషలలో కేటలాగుఉచితం.
అమృత ఫార్మసీ
చర్మరోగ చికిత్సాలయము
బ్రాంచి:— రాజమండ్రి, గోదావరి స్టేషను ఎదుట
హెడ్. ఆ. మారుటేరు
ప. గో. జిల్లా

.... ఇరవై సంవత్సరాలుగా ....
మన్నికకు .... శ్రేష్ఠతకు
భద్రతకు .... పనితనానికి
పేరు పొందిన



లల్లూరాం
ఉక్కు బీరువాలు
ఫైర్ ప్రూఫ్ ఇనప పెట్టెలు | బర్‌గ్లర్ ప్రూఫ్ కాష్ పెట్టెలు
లల్లూరాం అండ్ కో (షోరూమ్ అండ్ వర్కుషాపు) వెంకటేటివారి వీధి, విజయవాడ. 1.



వీటో కంపెనీ, 16, జోన్స్ స్ట్రీట్, మద్రాసు.

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
హెడ్ ఆఫీసు 107-108, బ్రాడ్వే, మదరాసు | బ్రాంచ్ 11 మంగేశవీధి, టి. నగర్.
అశోక | 4116 ఫోను 88046
గర్భాశయ రోగనివారిణి.
స్పెషల్ మలబార్ చికిత్సలు : ధారా. పిళిచ్చిల్. నవరక్కిళి
వాతరోగములకును ఉష్మాగామునకును ప్రత్యేక చికిత్సలు. క్యాటలాగు. ఉచితముగ పంపబడును.

పార్లమెంటులో ప్రతిపక్షాలు: అవసరానవసరాల మీమాంస

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ

ఇప్పుడు లోకంలో ప్రతివారిని ఎదుర్కొంటున్న సమస్య ఒక్కటే. వయోజనులందరికీ ఓటిచ్చే అధికారం గలిగి, వారిచేత ఎన్నుకొనబడిన ప్రతినిధులు ఏర్పరచే పార్లమెంట్లు పాలనయే ఉత్తమ పాలనా పద్ధతి యని సర్వే సర్వత్ర అంగీకరింపబడినది. ఈ సూత్రము నాధారంచేసికొని రాజ్యాంగమును ఆదర్శప్రాయంగా రచించుకొని, దాని ననుసరించి పాలకవర్గము నేర్పరచుటకు ప్రయత్నాలు జరుగుచున్నవి. దీనికి భిన్నంగా నుండునవి పాకిస్థాన్ మున్నగు మహమ్మదీయ రాజ్యాలే. అక్కడ ఖురాను ననుసరించి పాలించుకుంటూ వుంటారు. ఖురాను పార్లమెంటరీ సిద్ధాంతాలకు వ్యతిరేకం కాదనికూడా అంటారు. వారి దేశంలోని మహమ్మదీయేతర సమస్యయే వారికి తేలని గడ్డుసమస్య.

లోకంలో పరరాజ్యాలను జయించి తమ రాజ్యాలను విస్తరింపజేసికొనవలెయునని దురాశాపీడితములైన జరోపా రాజ్యాలు తమలో తాము పోటీలు పడి గత రెండు మహా సంగ్రామముల గావించి సర్వనాశనమును తెంచి వాని పర్యవసానంగా లోకంలో నేజాతియును మరియొక జాతిపై దురాక్రమణ జరపనగూడదనియు, ప్రతిజాతి తనపాలనావిధానమును నిర్ణయించుకొనుటకు అధికారంగలిగియున్నదనియు మొదలగు ముఖ్యసిద్ధాంతాలు అంగీకరించి ఆ హక్కులను కాపాడుటకై వివిధజాతుల సర్వసత్వంగల ప్రపంచ భద్రతా సంఘమేర్పరచి దాని సందర్భమున పనుల నిర్వహించుటకై వివిధములైన శాఖలు గూడ నేర్పరచినవి. ఈ నూతన ధర్మముల ననుసరించియే, లోకంలోని యనేకజాతులకు స్వాతంత్ర్యము ఈయబడినది.

అంతటితో రాజ్యకాంక్ష లడుగంటినవి. బ్రిటన్ ఆదర్శప్రాయంగా వలసపాలిత రాజ్యాలకు స్వాతంత్ర్య మిచ్చివేసినది. డచ్చి, స్పెయిను, ఫ్రెంచి, మొదలయినవాటి వలస రాజ్యాలున్నగిలు చున్నవి. శాఖోపశాఖలుగ ఇండొనేసియా స్వాతంత్ర్యమును పెంపొందించుకొనుచున్నది. ఒక ఆటంబాంబుతో జపాను సామ్రాజ్య మంతమొందినది. రెండవ మహాసంగ్రామానంతరం లక్షల సైన్యాలను కోట్ల యుద్ధ పరికరాలను చేతులలో మిగిల్చిపెట్టుకొని మానవజాతి మానవత్వమునే అంతమొందింప నుంకించుచు నీతి నియమముల హద్దులనే విరసించి లోకభయంకరముగ వర్తింప నుంకించుచుండిన అమానుష జాతులకు అంకుశమై ఆటంబాంబు అమెరికాచేతిలో నుండి, చేతలచేగాక చూపు, బెదరింపులతో మానవ స్వాతంత్ర్యమును గాపాడుచున్నది. "ఉష్ణం ఉష్ణేన శీతల"మని ఉష్ణ మూలికా చికిత్సయే దేహమును సమశీతమునకు దేగలిగినట్లు లోకమున ఆటంబాంబు బెదరింపులతోనే అమెరికా అహింసాసిద్ధాంతమును వ్యాపింపజేసి అహంభావమును అణంచగలదు. దీనిని సదుపయోగం చేయుటలోనే లోకం యోగక్షేమాలకు అమెరికా ఉత్తరవాది కాగలదు. దీనిని జాగ్రతగ కాపాడి నిష్పక్షపాతంగా యుక్తకాలంలో భద్రతా సంఘమునకు ఒప్పగింపవలసిన భారం అమెరికాపై నున్నది.

ప్రజా రాజ్యం

లోకమునకు రామరాజ్యావతరణ మందికలో నున్నదని భావించుచున్నారు. జనులను రంజింపజేయునదియే రామరాజ్యం. దీనినే భూమిపై దేవరాజ్యమని యేసుక్రీస్తన్నాడు. మానవజాతి చరిత్రను పరికించినచో కాలానుగుణ్యంగా పాలనాధికార మెట్లు చేతులు మారుచుండెనో గ్రహించగలము. కొంతకాలం పాలనాధికారం పీఠాధిపతుల హస్తగతమై యుండెను. మతికొన్నిచోట్ల క్షత్రము పాలించుచుండెను. కొన్నిచోట్ల వైశ్య (శిహావ్)ని చేతిలోను మరికొన్ని చోట్ల వణిజుని చేతిలోను ఇంకకొన్ని చోట్ల కూలివాని చేతిలోను మారుచున్నవి. నిష్పక్షపాతంగ విమర్శించినచో ఒక్కొకదానియందు దొకొక్క గుణమును అవగుణమును గూడనున్నవి. ఇప్పటికి మానవసంఘంలోని ప్రతియొక్కనికిని తన సమ్మతిచే పాలనా విధానమును మార్చగల యధికారము నిచ్చునదియే ఆదర్శరాజ్యాంగంగా భావింపబడుచున్నది, కూలీరాజ్యమని, కిసానురాజ్యమని, ధనికరాజ్యమని, క్షత్రియరాజ్యమని, మతరాజ్యమని వేరువేరు పేరులతో ఆశింపబడుచున్న వర్గరాజ్యము లెవ్వియు ఆదర్శప్రాయములు కావు. సంఘంలోని ప్రతి మానవుడును భాగస్వాముడు కాదగిన పాలనా పద్ధతియే ప్రజా రాజ్యమని, రామరాజ్యమని, దైవరాజ్యమని పిలవబడుట కర్హములై యున్నవి. ఆయా కాలములయందు మానవజాతి కలగనుచున్న రాజ్య విధానములే "సంఘే శక్తిః కలౌ యుగే" అను సూత్రము ననుసరించి ప్రజారాజ్యములో పర్యవసించినవి. ప్రజ లందరికిని చెందని పైతెల్పిన వర్గరాజ్యము లేవియు దీనికి దీటుగావు. చూపులోను విధానములోను అల్పభేదము లున్నను ఇవి మూడును పర్యవసానమున నొక్కటియే "ఉదార చరితానాంతు వసుధైవ కుటుంబకం" మని తమలో తమకు అల్పాధిక్యభేదాలు లేక సమాన భాగస్వామ్య, లోగర్లతయు గలిగి వర్గభేదములను పోరాటములను ఎరుగక ప్రేమ రాజ్యము గలదియే శ్రీరామచంద్రుడు నిర్వచించిన వసుదైక కుటుంబ రామరాజ్యము. "సర్వేజనాః సుఖినోభవంతు" అని పీడలు, భాగ్యవంతులు అను తేడాలు లేక సమాన ప్రతిపత్తియు సమానావకాశములను గలిగి ఐహికాముష్మికములయిన అన్ని సౌఖ్యములను పొందుటకు సర్వతోముఖ వికాసముతో మానవజాతిని గమ్యస్థానమును చేర్పగలదియే దైవరాజ్యము. ప్రజలందరి సమ్మతితో పెంపొందు రాజ్యమే ప్రజా రాజ్యము. దీని యందు వర్గపోరాటములకు గాని, వర్గభేదములకు గాని జాతి మత భేదములకు గాని అవకాశము లేదు. పార్లమెంటరీ ప్రభుత్వముల ననుసరించి ప్రజలందరి సమ్మతి ప్రకారం పాలనము జరుపుట ప్రజా రాజ్యం.

నేటి సమస్య

పార్లమెంటరీ విధానములో పార్టీ విధానమునకు అవకాశము లేనిది ప్రభుత్వము సరిగా సాగదని పలువు రభిప్రాయపడుచున్నారు. ఇదియే యిప్పు డిండియాలో తీవ్రవాదమును దాల్చుచున్న సమస్య. ఇది మన మిప్పుడు ముఖ్యముగ చర్చింపవలసియున్నది.

ప్రపంచ మంతటిలో చరిత్రాత్మకమై ఆదర్శప్రాయమైన పార్లమెంటరీ విధానము ఇప్పటికిని ఇంగ్లండునందు మాత్రమే చూడగలము. దీని ననుసరించియే ఇదివరకు బ్రిటిషు సామ్రాజ్యంలో వలస విధానముల ననుసరించి భాగస్వాములుగ నున్న వలసరాజ్యము లన్నిటియందును ఆదర్శప్రాయములైన పార్లమెంటరీ ప్రభుత్వము లేర్పడినవి. ప్రపంచములో ప్రధానమయినవిగ పరిగణింపబడుచున్న ఫ్రాన్సు, రష్యా, అమెరికాలలోని రిపబ్లికన్ ప్రభుత్వములలోగాని, లేక ప్రపంచంలోని ఇతర రిపబ్లికులలోగాని, బ్రిటిషు దీవులలో ప్రస్తుత మమలునందున్న ప్రజా స్వామ్యంతో పోల్చదగిన ప్రజా రాజ్యములు లేవు. బ్రిటిషు దీవులలోనే గాక బ్రిటిషు వలస రాజ్యములలో నున్న ప్రజా స్వామ్య ప్రభుత్వములతో గూడ పోల్చదగవు. అందుచేతనే బ్రిటిషు పార్లమెంటును "పార్లమెంట్ల తల్లి"యని పిలచుచున్నారు. అందు చేతనే మనము గూడ బ్రిటిషు పార్లమెంటుతో బోలిన మతకుల ద్వేషముల కతీతమయిన ప్రజాస్వామ్య రిపబ్లికును స్థాపించుకొన ప్రయత్నించుచున్నాము. ఇండో - నీసియా గూడ అట్టి రిపబ్లికునే ఏర్పరచుకొన జూచుచున్నది. బ్రిటిషు దీవులు, కనడా, ఆస్ట్రేలియా, న్యూజిలెండు మున్నగు ప్రజా రాజ్యముల కూట మిప్పుడు ఆదర్శప్రాయమైన ప్రజాస్వామ్య కూటముగ భావింపబడుచున్నది. ఈ కూటములోని సభ్య రాజ్యము లన్నియును ఆంగ్ల రాజును అధిపతిగ నంగీకరింపవలయునను నియమముండెను గాని, యిప్పుడది యును తీసివేసి ఆంగ్ల చక్రవర్తిని అధిపతిగ స్వీకరింపకయే ఇండియా రిపబ్లికుగ నుండి బ్రిటిషు ప్రజాస్వామ్య కూటములో సభ్యురాలుగ నుండుటకు వీలుగ బ్రిటిషు రాజ్యాంగ చట్టం మార్చివేయబడినది. ఇప్పుడు బ్రిటిష్ పార్లమెంటరీ చరిత్రను పరిశీలించినయెడల పర్యవసానము అతి ముఖ్యమయినది లోకమునకు గోచరింప గలదు. విశాలమయిన ప్రజాస్వామ్యము గల పాలనము రిపబ్లికుగ నుండనే యవసరము లేదనియు, రాజు యొక్క ఆధిపత్యమునున్నను ప్రజాస్వామ్యములకు ప్రతిబంధకము కాదనియు స్పష్టము కాగలదు. ఆంగ్ల ప్రజాస్వామ్య కూటంలో సభ్యురాలుగ నుండుటకు ఇటీవల ఇండియా నిశ్చయించినపుడు కొందరు సోషలిస్టులును, ఇతరులును ఆంగ్ల రాజ్యాంగము నిజ పరిస్థితి నెరుగక రాము వినుచున్న ఇతర రాజ్యాంగముల పాఠకథల మీదనె ఆధారపడి ఆక్షేపించిరి. ఇంకను కొందరటి అభిప్రాయమునే కలిగి యున్నారు. ఆంగ్ల ప్రజాస్వామ్యము మూల సూత్రములు మనము గ్రహింపవలసి యున్నది. ఆంగ్ల ప్రజా స్వామ్యమునకు అధిపతి రాజే కాని, దీనివల్లనేమరును భయపడకూడదు. ఏలనన ఇతర దేశములలో రాజకర్తను నిరంకుశకర్త్వమునకు పర్యాయ పదముగ నున్నది. గాని, బ్రిటిషు దీవులలో రాజపదమునకును ప్రజాపదమునకును భేదములేదు. దేశములో ప్రజల యొక్క స్వామ్యములను దేశములోని కొందరు నిరంకుశ వ్యక్తులుగాని, సమాజములుగాని, సంఘములుగాని అపహరించి, దుర్వినియోగము చేయకుండ నవి యన్నియు రాజునందు భద్రపరుపబడినవి. ఇచ్చటరాజు ప్రజాస్వామ్యములకు రక్షకుడు గాని విరోధకుడుగాడు. బ్రిటిషు దీవులలో కొన్ని వర్గములవారు కిసాను రాజ్యమని కూలిరాజ్యమని ధనికరాజ్యమని, మరియొక రాజ్యమని పేర్లు పెట్టుకొని అధికారముకై వాటిక ప్రచారములు గావించునెడల వా యుద్యమములు ప్రజా స్వామ్యద్రోహములుగ పరిగణింపబడి రాజుచే శిక్షింపబడును. ఆంగ్ల రాజ్యాంగప్రకారము ప్రజాస్వామ్యము లన్నియు రాజు నందు ఒక ఇనుపపెట్టెలోవలె పదిలపరచబడి ప్రజల కవసరమయినపుడెల్లను వారికై యుపయోగించుచు, తిరిగి తనయందు భద్రపరచుచుండును. మనలో వాడుకలోనుండు నొక చిన్న సామెత ప్రకారము "దొంగచేతికి తాళపుచెవి దాచనిచ్చినట్లు" ఆంగ్ల ప్రజాస్వామ్యములన్నియు రాజునందు భద్రపరచబడియున్నవి.

ప్రజలుచెప్పిన శిక్షలు

పై పరిస్థితులు బ్రిటిషు ప్రజల ఐహికాల పరిశ్రమ వలన గలిగినవిగాని, అల్పకాలములో ఆకాశము నుండి యూడిపడలేదు. ప్రజాస్వామ్యముల నపహరించినందుకై ప్రథమ చార్లెసు చక్రవర్తి ప్రజానాయకులచే యురితీయబడినాడు. హిందూదేశములో వేనరాజును జనులిట్లే చంపివైచిరి. ఆంగ్లరాజు అధికారములు క్రమముగ మారి ఇప్పుడు ప్రజల స్వామ్యములతో ఏకీభావమును పొందినవి. ఆంగ్లరాజు ప్రజాస్వామ్య విరోధకుడుగ నుండి క్రమముగ మారి ప్రజాస్వామ్య రక్షకు డయినాడు.

ఆంగ్ల పార్లమెంటు చరిత్రయును ఇట్టి గుణపాఠమునే నేర్పుచున్నది. పార్లమెంటులోని ప్రజానాయకులు స్వలాభప్రేరితులై, నిరంకుశవర్తనులై ప్రజాస్వామ్యముల హరించుట కిప్పుడు సాధ్యము కాదు. ఈ విషయమున ఆంగ్లరాజరిక చరిత్రకంటె పార్లమెంటు చరిత్ర వలన ఎక్కువ పాఠములను నేర్చుకొనగలము. పార్లమెంటు చరిత్రలో పాఠిక పాలనా విధానము అనేక గుణపాఠముల నేర్పుచున్నది. అన్నిజాతు లలోవలెనే ఆంగ్లజాతిలో గూడ మతాధికారులు, ప్రభువులు, ధనికులు, కూలీ లను నాలుగు స్వాభావిక శాఖలే కన్పట్టుచున్నవి. వీనికి తోడు స్త్రీ పురుషుల వ్యత్యములను పరస్పర కలహ కారణము లయినవి. అప్పటప్పుడు ఒకజాతి మరియొక దేశమును జయించి పాలించినపుడెల్లను పోరాటములు జరుగుచూ వచ్చినవి. మొత్తముమీద ప్రపంచములో మానవుల పరస్పర కలహకారణములు నాలుగుగ విభజించవచ్చును. (1) మానవజాతియొక్క పురుషార్థములను నిర్ధారణచేసి దానిని గమ్యస్థానమును పొందింపజేయుటకై మతకర్త లేర్పరచిన విధానములలోని భేదములు కలహకారణములైనవి (2) ఒక జాతిని మరియొక జాతిని జయించి అధికారముల చలాయించుట విషయకమయిన పోరాటములు (3) లోకములోని భోగ్యపదార్థములను సేకరించుకొని యనుభవించుటలో గలిగిన కలహములు (4) స్త్రీ పురుషులొండొరులపై గల హక్కులను నిర్ధారణ చేసికొనుటలో కలిగిన రాజకీయ సాంఘిక పోరాటములు. మానవ చరిత్రలోనీపోరాటములు కొన్ని దౌర్జన్య సహితములును, మరికొన్ని దౌర్జన్య రహితములు నగు విధానముల ననుసరించి జరిగినవి. ఇప్పు డేదోవిధముగ పై సమస్య లన్నియు పరిష్కార రూపమును పొందుచున్నవి. వివిధ మతములవారు ఒండొరుల మతముల పరిశీలించి కొని కలహ కారణములు లేవని సహనభావము నవలంబించుట వలనను సైన్సు (శాస్త్రజ్ఞానం) లోకమందు విస్తరించి సత్యము గోచరించుట వలనను మత కలహము లంతరించినవి. మత ద్వేషముల కతీతమయిన పాలనా విధానమును నాదరణలోనికిం దెచ్చుకొనుచున్నారు. మతకర్తల ప్రబోధముల వలనను పాలనా విధానములో ధనిక దరిద్ర భేద రహితమయిన సమ్మతుల గొను విధానము నవలంబించుటవలన సర్వ మానవ సౌభ్రాతృభావ మేర్పడి, లోకములోని సమస్త భోగ్య పదార్థములను కష్టపడి సంపాదించుకొను టకును, అనుభవించుటకును మానవు లందరికిని సమానావకాశము లుండవలయునను పరమ సిద్ధాంతము అందరిచేతను అంగీకరించబడినది. స్త్రీపురుషులకన్ని విషయములలోను సమానహక్కు అంగీకరించబడినవి. ద్వితీయ మహాసంగ్రామము ఫలితముగను అమెరికా ఇంగ్లండు మున్నగు మహాజాతుల ఔదార్యమువలనను భద్రతా సంఘము లేర్పడి, ఆసియా ఆఫ్రికా ఖండములలోని అన్నిజాతుల స్వాతంత్ర్యములు అందరి చేతనుఅంగీకరింపబడి, వానిని రక్షించి పెంపొందించుటకు లోకభద్రతా పని చేయుచున్నవి.

మానవ చరిత్ర పరిశీలనావశ్యకత

హిందూదేశములో గూడ ఆంగ్ల దేశములోవలెనే మానవ చరిత్ర పరిశీలనార్హమై యున్నది. ఇచ్చట వివరములలోనికి బోవుట కవకాశము లేదుగాని మన విషయమై మనకుగల దురభిప్రాయములు మిక్కిలి విమర్శనీయములై యున్నవి. గాంధీ మహాత్ముడు వర్ణాశ్రమ ధర్మ పద్ధతిని గూర్చి చెప్పుచు సాంఘిక సమస్యా పరిష్కారమునకు హైందవ జాతి లోకమునకిచ్చిన ఒక పరిష్కార మిదియని చెప్పియున్నారు. ఇతర మతములు మనపై బలవంతముగ రుద్దిన బోధలచేతను ఆంగ్ల విద్యావిధాన ప్రభావముచేతను మనకు గలిగిన మనోవికారముల నటువంటి విమర్శించినచో వర్ణాశ్రమ ధర్మసిద్ధాంతమును దానిపై అప్పటప్పట జరిగిన మార్పులను వివరముగ యోచింపదగియున్నవి. వర్ణధర్మము ననుసరించి దేశములోని వృత్తు లన్నియు విభజింపబడినవి. ఆ విభజన కాలము నకు పూర్వ మా వృత్తులు దేశంలో లేవనిగాని, క్రొత్తగ సృష్టింపబడినవనిగాని అర్థము గాదు. మానవజాతియొక్క గమ్యస్థానమును గుర్తించి "శరీరమాద్యం ఖలు ధర్మసాధన"మని ఎరిగి మానవుల కవసరములయిన వివిధ వృత్తులను లెక్కించుకొని వృత్తులు శాశ్వతముగ జరుగులాగునను, ఆయా వృత్తులకవసరమయినంతమాత్రమే ఆయా వృత్తులవారి సంఖ్య విస్తృతి గావించి వృత్తిలేనివారిసంఖ్య ఇప్పుడితర దేశములలో గలుగుచున్నట్లు లేకుండులాగునను, అనవసరమయిన పోటీలు పెంపొందకుండు విధమునను, వృత్తి యొకదానితోటియు వాటియందు వృత్తి యొకదానిమొక హేయమను గదలగకుండ వృత్తులు ఉపయోగములు సమీపమున నుండు లాగునను, ఏకవలమున వృత్తు అత్యంతముగ పెంపొందించి కోటీశ్వరుల సంఖ్య పెరుగకుండు లాగునను, వృత్తి విభజనము గావింపబడినది. శక్తివంచనలేక పనియును కడుపునిండ ఆహారమును సమకూరునట్లు దేశింపబడినది.

వృత్తులయొక్క గౌరవ గౌరవములు వృత్తులను బట్టి గాక నిష్కామముగ నాదరించుట సను వరించే యుండునని గీత శాసించినది. ఫలమును కామించి యజ్ఞ మొనర్చిన మహా పండితుని కంటె నిష్కామము బదికో వీధులూడ్చువా డుత్తముడని కృష్ణ భగవానుడు నిర్దేశించినాడు. ఇంకను ముందుకు మెట్టెక్కబడినది. "ఈశావాస్యమిదగ్ం సర్వం యత్కించ జగత్యాం జగత్ తేన త్యక్తేన భుంజీథాః మా గృధకస్య స్విద్ధనం" అని ఉపనిషత్తు బోధించినది. ఈ లోకమునం దాస్తిలో ఎవడికిని హక్కులేదు. కష్టపడితేనే భోజనము వచ్చును. కష్టపడుటవలన గాక ఇతర విధములుగ ఇతరుల ధనమును రాగోరుటయు ఇదియే హిందూ ధర్మ ముపదేశించిన ధర్మాద్వైతము. దీనినే ధర్మ రాజ్యమని గాంధి మహాత్ముడు ప్రశంసించినాడు. అస్పృశ్యతకు హిందూ శాస్త్రములలో ఆధారము లేదన్నాడు. వసిష్ఠస్మృతి ప్రత్యజనే క్లీబేద". అనుశాస్త్రము వల పరాశరుడు స్త్రీలయొక్క హక్కులను సంపూర్ణముగ అంగీకరించినాడు.

పై విధముగ లోకములో ధర్మములను గూర్చి యభిప్రాయభేదము సమసినది. ఇవి అందరిచేతను అంగీకరింపబడిన కాలములో వీటిని వద్దనువారును, కద్దనువారును కలరు. పార్లమెంటులలో చర్చలు జరిగింపవలసిన యవసరమున్న కాలములో పార్టీవాదనలు, పాక్షిక పాలనములు అవసరమయ్యెనుగాని వీటి నన్నిటిని అంగీకరించు కాలములో నీ పార్టీల కవసరము లేదు. బ్రిటిషు పార్లమెంటులో గూడ సనాతన పక్షము, సంస్కరణ పక్షము అని, కన్సర్వేటివ్ పక్షము, లిబరల్ పక్షము అని రెండు పక్షము లుండేవి. ఇప్పుడీ వాదముల కవసరము లేకుంటుటచే సంస్కరణ పక్ష మంతరించి శ్రామిక పక్షముతో లీనమయినది. వీటిని కాదనగల సనాతన పక్షము లేదు. వీటన్నిటిని ఆదరణలో పెట్టుటకై నిర్మాణ కార్యక్రమమున కవసరమయిన ఒక్క శ్రామిక పక్షమే ఇంగ్లండులో మిగిలినది. దీనిలో సన్ని పక్షములను చేరియే యున్నవి. అప్పుడప్పుడు చర్చిల్ ఉపన్యాసములు మాత్రమే యున్నుంటాయి.

ఇండియాలోనూ అంతే. మనకు కావలసిన అన్ని సంస్కరణములను కాంగ్రెసు అంగీకరించినవే. సోషలిస్టు నాయకుడైన శ్రీ జయప్రకాశ్ నారాయణ్ పదిమంది నిబోగుచేసికొనుటకై బయలుదేరినారు. కాని కాంగ్రెసు పూనుకొనని నూతన విషయ మేదియు నాయన చెప్పలేదు. ఇప్పుడు ధర్మాద్వైత మేర్పడినది. భద్రతా సంఘము మొదలు పార్లమెంటు వోట్ల సంఘమువరకును ఎక్కడను ధర్మ విషయమైన అభిప్రాయ భేదములేదు. అభిప్రాయ భేదములపైనే పార్లమెంటు పార్టీలు ఆధారపడియుండవలెను లేదినో, స్వలాభ ప్రేరితులయిన వ్యక్తులే ముఠాలను లేవదీసి సుపరిపాలనమునకు భంగము గలిగించుచుందురు. ఇప్పుడిండియాలో కాంగ్రెస్‌కు భిన్నముగా ధర్మాలపై ఆధారపడి పార్టీ లేర్పరచగల మరియొక పార్టీ లేనియు లేవు. పైన ఉపనిషత్తులో చెప్పినదానికి భిన్నముగా కష్టపడక అహింసా పద్ధతుల ననుసరించి మరియొకరి ధనమును దోచుకొనవలయునని బోధించే కమ్యూనిస్టులుతప్ప ఇతరులకెవ్వరికి కాంగ్రెసుతో తీవ్రమయిన అభిప్రాయభేదములు లేవు. ఇప్పుడు భారతీయులెల్లరును కాంగ్రెసుతో ఏకీభవించి దాని ప్రణాళిక ప్రకారము నిర్మాణ కార్యక్రమమున తోడ్పడుటదక్క మరియొక చేయదగిన పనిలేదు. అందుచేతనే పటేలు మహాశయుడు ఐదు సంవత్సరములవరకు పార్టీ ప్రభుత్వముల ఏర్పాటును గూర్చి తలపెట్టక కాంగ్రెసుతోగలిసి నిర్మాణ కార్యక్రమమును కొనసాగించవలెనని అందరిని కోరియున్నారు. అందుచేత కాంగ్రెసు వారందరును తమలోని ముఠాలను అంతమొందించుకొని కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమమును కొనసాగించుటదక్క మరియొకటి చేయదగిన పనిలేదు. ఇదియే గాంధి మహాత్ముని అనుయాయులెల్లరును చేయదగిన పనిగ భావించుచున్నాను.

«ప్రబోధ ప్రచారాలద్వారా పడుపు వృత్తిని నిర్మూలించాలి»

ప్రెసిడెంట్ ప్రసాద్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, అక్టోబర్ 19—

ఇండియాలో పడుపు వృత్తిని పూర్తిగా నిర్మూలించడానికి కృషి చెయ్యాలని నేడిక్కడ ప్రారంభమైన అఖిల భారత సంఘ శ్రేయస్కారక సమితి తొలి సమావేశంలో మాట్లాడుతూ ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, ఆరోగ్య శాఖామంత్రి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 50 మంది ప్రతినిధులు వచ్చారు. ప్రెసిడెంట్ ప్రసాద్ ఈ సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తూ ఇలా అన్నారు:

"పడుపువృత్తి నిర్మూలన సమస్యపట్ల వెంటనే శ్రద్ధతీసికోవాలి. ఈ దురాచారాన్ని నిర్మూలించడానికి వ్యక్తిలో నైతికగరిమను పెంపొందించడం అత్యవసరం.

నాకే కనక అధికారం వున్నట్టయితే కామోద్రేకాన్ని రెచ్చగొట్టే చిత్రాలన్నిటినీ నిషేధిస్తాను. సంఘంలో వీటివల్లకలుగుతున్న చెరుపు ఇంతా అంతా కాదు. సంఘంలో, స్త్రీపురుషులు చనవుగా వుండడం తగ్గించుకోవాలని కూడా నా అభిప్రాయం.

మనదేశంలో, స్త్రీపురుషులు పూర్తిగా నిగ్రహం అవలంబించడమనేది ఒక పవిత్ర సంప్రదాయంగా వస్తున్నది.

"గాంధిమహాత్ముని ఒకసారి ఒక మిత్రుడు అడిగాడు-"భార్యాభర్తలు కూడా దాంపత్య జీవనం సాగించకుండా, నిగ్రహం అవలంబించాలని చెబుతున్నారుకదా? అలా జరిగినప్పుడు జాతి వృద్ధిపొందడం నిలిచిపోయి, నశించిపోదా?" అని అడిగితే మహాత్ముడు సమాధానమిస్తూ, అది కేవలం ఒక ఆదర్శంగా మాత్రమే వుంటుందనీ, జాతియావత్తు అట్టి సాధనకు పూనుకొనడం అసంభవమనీ పేర్కొన్నారు.

"అనేకమంది ఈ నిగ్రహం అవలంబించడానికి ప్రయత్నించినా మన దేశంలో మరొకప్రక్క పడుపువృత్తికూడా సాగుతూనే వచ్చింది. దేశవిభజన మూలంగా, సంఘంలో బయలుదేరిన సంక్షోభం మాత్రమే కాక, పూర్వమున్న నైతిక ప్రమాణాలనుంచి ప్రజలు చ్యుతులుకావడం కూడా దీని కొక కారణమే. మన ప్రాచీన సంప్రదాయాలలోని మంచినిమాత్రంమనం తప్పకుండా గ్రహించాలనీ వాటిని విస్మరించకూడదనీ అవలంబించడంలోనే ఎక్కువ క్షేమం యిమిడివుందనీ నా అభిప్రాయం. మనం నవీనులమై మెలిగినప్పటికీ, ఇతఃపూర్వం మనకు సహాయకరములైన సంప్రదాయాలపైనే ఈ సన్మత ఆధారపడడం మంచిది.

"మాటవరుసకు—ఇప్పుడు సినిమాలు వున్నాయనుకోండి. ఒక్కొక్కప్పుడు ఇవి సంఘానికి తీరని చెరుపు కలిగిస్తున్నాయి. నాకే కనక అధికారంవుంటే కామోద్రేకాన్ని రెచ్చగొట్టే చిత్రాలన్నిటినీ నిషేధిస్తాను.

"కేవలం శాసననిర్మాణం చేసినందువల్ల ఈ సమస్య తీరదు. ప్రజలలో నైతిక, ఆధ్యాత్మిక పునరుజ్జీవనం కలిగించాలి."

సమావేశానికి అధ్యక్షతవహించిన రాజకుమారి అమృత్‌కౌర్ మాట్లాడుతూ ఇలా అన్నది

"పడుపు వృత్తిని నిర్మూలించడానికి ఆచరణ సమోఘమైన ఒక ప్రణాళికను రూపొందించడం అవసరం. ఆర్థిక దుస్థితివల్ల ఇండియాను నేడు యెదుర్కొంటున్న అక్కడ చిక్కులవల్ల ఈ సమస్యఇలా తీవ్రమయింది.

ఈ సమస్యా పరిష్కారంలో దేశీయులందరు సహకరించాలి. ఇప్పటికంటె ఎక్కువ గృహవసతి కల్పించడంవల్లను, జీవన ప్రమాణాన్ని హెచ్చించడంవల్లను, విద్యాబోధ చెయ్యడంవల్లను ప్రచారంవల్లను ఈ దురాచారాన్ని నిర్మూలించవచ్చు.

"ప్రభుత్వం ఆర్థిక, రాజకీయ సమస్యలను మాత్రమేకాక, సాంఘిక సమస్యలను కూడా పరిష్కరించవలసి వున్నది.

"ఈ పడుపువృత్తి ఒకనాడు అనివార్యమైన దురాచారంగా భావించబడేది. కాని, తర్వాత ఇది చాలా అవమానకరమనీ, దీనిని నిర్మూలించి తీరాలనే అభిప్రాయం బలపడింది. ముఖ్యంగా పడుపువృత్తి మూలంగానే సుఖరోగాలు వ్యాప్తిచెందుతున్నాయి. వేశ్యల నిమిత్తం ప్రత్యేకంగా కొన్ని ప్రాంతాలను యేర్పాటుచెయ్యడం వల్ల కూడా ఈ సమస్య తీరదు పైపెచ్చు, అది ఇంకా తీవ్రతరం కావచ్చు. ఆర్థిక దుస్థితివల్లను, దారిద్ర్యంవల్లను పడుపువృత్తి పెరుగుతున్నమాట వాస్తవమే అయినా, అది కొన్ని కారణాలవల్ల మాత్రమే.

సంఘంలో మరొక దురాచారం వున్నది స్త్రీలో రవ్వంత దోషం కనబడగానే బహిష్కరిస్తారు కాని పురుషునిలో దోషం వున్నప్పుడు బయటకు పొక్కకుండా చూస్తారు"

ఈ సభ అధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరీ నెహ్రూ ప్రెసిడెంట్ ప్రసాద్‌కు, ఆరోగ్యమంత్రికి స్వాగతమిస్తూ, ప్రచారంవల్లను ప్రబోధంవల్లను ఈ దురాచారాన్ని నిర్మూలించాలని పేర్కొన్నది

ఈ సమస్య స్వరూపస్వభావాలను గురించి డాక్టర్ ఎస్. ముఖర్జీ ఒక పత్రం చదివారు. ఆర్థిక కారణాలవల్లనే స్త్రీలు ఈ పతనం చెందుతున్నారని పేర్కొన్నారు.

వస్తుగుణప్రకాశిక

గ్రంథకర్త: భిషగ్వర, పీటూరి వాసుదేవశాస్త్రిగారు

ద్వితీయముద్రణము - 320 నూతన విషయములతో - 1196 పేజీలు-గ్లేజుకాగితము-క్యాలికోబైండు. ఇందు వస్తువుల స్వరూపము, గుణములు, వివరణములు ప్రయోగములు చక్కగ నిరూపింపబడినవి. వెల రు 8-0-0 పోస్టేజి రు 1-0-0

సరస్వతీ ఇంగ్లీషు-తెనుగు పాకెట్టు డిక్షనరీ

ద్వితీయముద్రణము - సుమారు 17000 ఇంగ్లీషు పదములకు సులభమగు తెలుగు అర్థములు - బాలబాలికలకుమిక్కిలి ఉపయోగకరము. గ్లేజుకాగితము - క్యాలికోబైండు. వెల రు 4-0-0 పోస్టేజి రు 0-80

ఆంధ్రరచయితలు

గ్రంథకర్త: మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు

19 వ శతాబ్దములో జన్మించిన నూరుగురు ప్రసిద్ధాంధ్ర రచయితల జీవిత - రచనా సమీక్షలుగల మనోహర గ్రంథము. వెల రు 6-0-0 పోస్టేజి రు 0-12-0

పబ్లిషర్స్: అద్దేపల్లి అండ్ కో., సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.



చెడిన రక్తముచే బాధపడుచుందురు?
అద్భుతంగా రక్తశుద్ధిచేయు ఆయుర్వేద
సరిబాడి సర్బా
సేవించుడు

సాధారణంగా సిఫిలిస్, గనేరియా, గ్లీట్, గౌట్, రుమాటిసమ్, ఎక్జిమా, గజ్జి, పుండ్లు, కురుపులు, చిడుము; పొక్కులు యివి రక్తములోనే కలిసిపోయి యుంటాయి.

సరిబాడి సర్బా రక్తశుద్ధిచేయుటవలన అనేక సంవత్సరములుగా ప్రపంచములో ప్రసిద్ధిచెందినది. లివర్‌ను శుభ్రముచేసి మలబద్ధకమును పోగొట్టి పుండ్లు, కురుపులు మొదలైనవాటివల్ల చేరుకొనియుండు రోగములను పోగొట్టును.

మాణిక్యరస దీర్ఘచర్మ వ్యాధులకు మాణిక్య రసతో కలిసి సరిబాడి సర్బా సేవించిన సంపూర్ణ సౌఖ్యము కలుగును.

సాధన ఔషధాలయ

అధ్య - డాక్టర్ జోగేశ్ చంద్రఘోష్, ఎం. ఏ., ఆయుర్వేద శాస్త్రి ఎఫ్. సి. ఎస్. డక్కా (లండన్) ఎం. సి. ఎస్. (అమెరికా) భాగల్పూరు కాలేజిలో కెమిస్ట్రీ ప్రొఫెసరు.

బ్రాంచీలూ ఏజెన్సీలు - ఇండియా, పాకిస్థానులంతటను కలవు.
మద్రాసు బ్రాంచి: 17-ఏ, బ్రాడ్వే.
మైసూరు బ్రాంచి: 115, సంతపేట.
బెంగుళూరు సిటీ బ్రాంచి: సిల్వర్ జూబిలీ పార్కు రోడు.
మద్రాసు రాష్ట్రము దక్షిణ ఇండియా స్టేట్సుకు సోల్ ఏజెంట్లు:
శ్రీ వివాన మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్టు, రేపల్లి, గుంటూరు జిల్లా.

కె. రంగప్పాగారి ప్రపంచ ప్రసిద్ధమైన మూడు అగరువత్తి రత్నములు
ఉత్సవాలకు, పూజలకు బాగా ఉపయోగించతగిన అత్యుత్తమరకానికి చెందినవి.



మైసూరు ప్రభాత్ పెర్ఫ్యూమరీ వర్క్సు: పో.బా.నెం.47 • బెంగుళూరు సిటీ.



సేల్సు డిపోలు

- బెంగుళూరు సిటీ. ఆర్కాట్ శ్రీనివాసాచారిరోడ్డు.
- విశాఖపట్టణం. 20/12, థాంప్సన్ వీధి.
- మదరాసు. 14, స్ప్రింగర్పు వీధి, బ్రాడ్వే
- హైద్రాబాద్ (డక్కన్) 5 2. బ్లాక్ 4. ఫారహె ఉస్మాని సుల్తాన్ బజార్.
- దేవాంగిరి. మండి పేట.
- మంగుళూరు. 20/165. ఏరేన్ కాలయ్య రోడ్డు.
- మధుర. నెం. 13. శాస్త్రచిత్రై స్ట్రీట్.
- కొచ్చిన్. కల్వెట్టి రోడ్డు.

అమృతాంజనం

జ్వరమునకు జండు మలేరియా మిక్స్చర్ ఉపయోగించండి

ఈ క్రిందివారివద్ద దొరుకును
1. పందవల్లి అప్పారావు అండ్ సన్స్, నిడదవోలు.
2. లక్ష్మీ అండ్ కంపెనీ, బెంగళూరు రోడ్, బళ్ళారి.
3. సత్తెనపల్లి మెడికల్ స్టోర్సు, సత్తెనపల్లి.
4. ఆయుర్వేదిక్ అల్లోపతిక్ కన్సరన్, నర్సారావు పేట.
5. దుర్గా అండ్ సన్స్, కర్నూలు.
6. ఇందిర, మెడికో & సర్జికల్ హాలు, అనంతపురం.
7. తి. రాఘవయ్య శెట్టి, ఆదోని.
ZANDU

తేలుమందు [రిజిష్టర్డు]



నిముషాల్లో గుణం
4 బిళ్లల గ్లాజుం-0-4-0
32 " -1-8-0 [షిర్తులువేరు]
తేలుమందు డిపో [రిజిష్టర్డు] పిఠాపురం
ఏజెంట్లు:— సీతారామ జనరల్ స్టోర్సు. బరంపురం అండ్ సికిందరాబాదు

కొక్కోకము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు. 1-8-0. పోస్టుఖర్చులు అ. 6. రు. 1-14-0 మనియార్డరు చేయవలెను. వి. పి. లేదు. జై హింద్ బుక్ డిపో, అరుణాచల మొదలివీధి, 26 బీటు మద్రాసు.

నారసింహ లేహ్యము

(బంగారు చేరినది)



మేహములు, నిర్వీర్యత, వీర్యనష్టము, శుక్లనష్టము, అతిమూత్రము, పాండురోగము మొదలగువానిని నివారించి మిక్కిలి బలము, వీర్యవృద్ధిని, ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది. 2 డబ్బీలు వాడుము. 20 తులముల డబ్బీ రు. 3-4-0. వి. పి. చార్జి ప్రత్యేకం.

పి. సి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరు జిల్లా.

గనోక్వైల్
అన్నిసెగలకు గంటలలోగుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి

మెషీనుపై తయారుచేయబడిన
అన్ని రకములు నాణ్యమయిన
"లక్ష్మీ బ్రాండ్"
అల్యూమినియం పాత్రలు దొరుకును
వివరాలకు దయచేసి క్రింది అడ్రసుకు వ్రాయుడు.
ది మహాలక్ష్మి మెటల్ వర్క్సు,
విజయవాడ 2.

కుష్టు-బొల్లి
మొదలగు సమస్త మహాచర్మ సుఖవ్యాధులకు చికిత్స గ్యారంటీ.
రు. 1,000 లు. బహుమానం.
మా "అసాధ్య కుష్టురోగ సంహారిణి" గుణములేదని బుజువుచేయువారికి
వివరములకు కేట్లాగు ఉచితము
జయరామ్ అండ్ కో. (రిజిష్టర్డు)
పసలపూడి.
రామచంద్రపురం తా॥ తూ॥ గో॥ జిల్లా.

అధికోత్పత్తికి ఆటంకాలు

వాణిజ్య, పారిశ్రామిక సంస్థల సమాఖ్య నివేదిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 17.—

ఇబ్బందులకు కారణమైన కొన్ని కంట్రోళ్లు, లాభ సాటికాని ధరలు, కార్మికుల ఉత్పత్తి శక్తి తగ్గిపోవడం, పెట్టుబడి దొరక్క పోవడం, ముఖ్యమైన ముడి పదార్థాలు లేకపోవడం ఈ మొదలైన కారణాల వల్ల అధికోత్పత్తికి ఆటంకం కలుగుతున్నదని ఇండియా వాణిజ్య, పారిశ్రామిక సంస్థల ఫెడరేషన్ వారు తయారుచేసిన ఒక నివేదిక పేర్కొన్నది.

సుమారు 50 పరిశ్రమలను ఎదుర్కొంటున్న ఇబ్బందుల నన్నిటినీ ఏకరువుపెట్టి ఆ ఇబ్బందులను ఏ విధంగా అధిగమించాలో కూడ ఆ నివేదిక సూచించింది. పైని వివరించిన ఆటంకాలను తొలగించడానికి దేశశ్రేయస్సును కోరేవారంతా పూనుకోవాలన్నది.

పెట్టుబడికి ఇప్పుడున్న బ్యాంకింగ్ సౌకర్యాలు చాలవని, వాటికితోడు స్టేట్ ఆర్థిక సహాయసంస్థలు స్థాపింపబడాలని ఆ నివేదిక సూచించింది.

సరుకుకు తక్కువ ధరలను నిర్ణయించడం వల్ల ఉత్పత్తి దారులకు పరిశ్రమలలో ఉత్సాహం చచ్చిపోతున్నదని చెబుతూ, దానికి పంచదార, వస్త్ర పరిశ్రమలను ఉదాహరణగా చూపింది.

భారతీయ కార్మికులవని శక్తి తగ్గిపోయిందని పేర్కొంటూ, ఈ విషయంలో విచారణ జరపవలసి వున్నదన్నది. సమ్మెలు వగైరా కూడ పరిశ్రమలను ఇబ్బందుల పాలు చేస్తున్నాయన్నది.

ముఖ్యమైన లైసెన్సులను మంజూరు చెయ్యడంలో కలుగుతున్న ఆలస్యం, టారిఫ్ విధానంలో అనిశ్చయత, దేశరక్షిక విధానంలో ప్రైవేటు సంస్థల స్థానం ఎటిదో స్పష్టంగా తెలియక పోవడం వంటి అనర్థకాలను కూడ తొలగించాలని ఆ నివేదిక వక్కాణిస్తున్నది.

ఫరీదాబాద్‌నుంచి న్యూఢిల్లీకి విద్యుచ్ఛక్తి సరఫరా

న్యూఢిల్లీ, అక్టోబర్ 17.—

నేడు జరిగిన ఫరీదాబాద్ అభివృద్ధి సంఘం సమావేశానికి ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, ప్రధాని పండిట్ నెహ్రూలు హాజరైనారు. న్యూఢిల్లీ లోయేర్పడ్డ విద్యుచ్ఛక్తి కొరతను తీర్చడానికి, ఫరీదాబాద్ పవర్ స్టేషన్ నుంచి కొన్ని కిలోవాట్లు ఎలక్ట్రిసిటీని సరఫరా చెయ్యాలని ఈ సమావేశం నిర్ణయించింది.

వచ్చే సంవత్సరం మార్చినెలకు ఈ యేర్పాటు పూర్తి అవుతుంది. ఫరీదాబాద్ నుంచి ఓక్లక్ ట్రాన్స్ మిషన్ లైను జనవరి నాటికి నిర్మింపబడుతుంది.

నాలుగు లక్షల రూపాయల వ్యయంతో, వంద పక్కలు ఉండగల ఒక ఆసుపత్రిని, మరి నాలుగు ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పాలని కూడా ఈ సంఘం నిర్ణయించింది.

ధన కనక వస్తువాహనాలు

పన్నుల వసూలు—కొన్ని ధర్మాలు

"ధనం వస్తున్నా పన్నులు తప్పవుగా" అని చాలామంది అనుకుంటూ వుంటారు. పన్నులు కట్టడం మహాబాధగా పీడ పరిగణిస్తున్నారు. కాని, ప్రభుత్వం పన్నులు విధించవలసిన విధంగా ఆస్తిని కూడబెట్టడానికి మాత్రం వీరు ప్రయత్నిస్తారు.

పన్నుల రూపంలో మనం ప్రభుత్వానికి చెల్లిస్తే సొమ్ము సాంఘిక ఉపయోగానికే వినియోగింపబడుతుంది. మనకు మనం స్వయంగా చేసుకొనలేని అనేక సదుపాయాలు చేయబడతవి. విద్యాసౌకర్యాలు, రాకపోకల సదుపాయాలు, వార్తా సౌకర్యాలు, శాంతిభద్రతలు కాపాడటం మొదలగునవి దీనికి ఉదాహరణలు.

కనక న్యాయమైన పన్ను చెల్లించడానికి పౌరులు బాధపడవలసినపనిలేదు. పైగా పన్నుల వసూలులో ప్రభుత్వంతో సహకరించి త్వరగా పని జరిగేటట్టు చూడాలి.

న్యాయమైన పన్ను చెల్లించడానికి వెనకంజ వేయరాదన్నాం. న్యాయమైన అంటే ఎవరికి, ఎంతవరకు న్యాయమైన అనే ప్రశ్న వస్తుంది.

దీనికి సమాధానంగా మూడు సిద్ధాంతాలను శాస్త్రజ్ఞులు తయారుచేశారు. వీటిని పన్నులు విధింపు సూత్రాలు అని మనం అనుకుందాం.

ఒకటి: శక్తికొలది చెల్లించగల సిద్ధాంతం ఒక వ్యక్తి ఎంతవరకు పన్ను చెల్లించగలడనే దానిని బట్టి పన్ను విధించడం అని దీనికి అర్థం.

లక్షలు గల షావుకారు, నెలజీతం తెచ్చుకొనే గుమాస్తా ఒకే రకంగా పన్ను చెల్లించడం అన్యాయమని ఈ సిద్ధాంతం చెబుతుంది. ఆదాయం పెరిగినకొలది పన్ను రేటు పెరగాలనడం దీని మూలసూత్రం పెద్ద ఆదాయం కలవారికి కొంత సొమ్ము లోటు వచ్చినా, నిత్యజీవితానికి వారికి ఏ లోటూ వుండదు కాని చిన్న ఆదాయం కలవారికి ఏమాత్రం లోటువచ్చినా జీవితమే గడవదు. ఇది ఈ సిద్ధాంత సారాంశం.

రెండవది: సమానత్యాగసిద్ధాంతం. అందరూ ఒకే విధమైన పన్ను కట్టాలని ఈ సిద్ధాంతం చెబుతుంది. పన్ను భారం ప్రజలంతా సమానంగా వహించాలి అని దీని అర్థం. ఈ సిద్ధాంతం ఆచరణ సాధ్యంకాకుండా పోయింది. కలవారు-లేనివారు సంఘంలో వుంటారని గుర్తిస్తే ఈ సిద్ధాంతం నిష్ప్రయోజనమని తెలుస్తుంది. శక్తికొలది చెల్లించాలనే సిద్ధాంతానికి ఇది పూర్తిగా వ్యతిరేకంగా వుంది.

మూడవది: ఆదాయాన్నిబట్టి పన్ను చెల్లించాలనే సిద్ధాంతం, అప్పటికాల ఆదాయాలమీద ఒకే రేటు పన్ను చెల్లించాలని ఇది కోరుతుంది.

నూటికి మూడురూపాయలు పన్ను అని నిర్ణయించారనుకుందాం. పదివేలు ఆదాయం వచ్చేవారు దానిప్రకారం మూడువందల రూపాయలు పన్ను కట్టాలి. ఎన్నెంఙువందలు ఆదాయం వచ్చేవారు 36 రూపాయలు కట్టాలి. పదివేలు ఆదాయం వచ్చేవారికి మూడువందలు ఒకలెక్కలోనిది కాకపోయినా ఎన్నెంఙువందలు ఆదాయం వచ్చేవారికి 36 రూపాయల లోటు కష్టం కలిగిస్తుంది. కనక ఈ సిద్ధాంతం ఆచరణపరచడానికి ముందు పన్ను చెల్లించగల శాహతును కూడా గుర్తించవలసి వుంటుంది.

నాలవది: ప్రతిఫలాన్నిబట్టి పన్ను సిద్ధాంతం. ప్రభుత్వంనుంచి పొందే ప్రతిఫలాన్నిబట్టి పన్ను చెల్లించాలని ఈ సిద్ధాంతం చెబుతుంది. ఈ సిద్ధాంతంకూడా ఆచరణసాధ్యంకానిదే. ప్రభుత్వం సౌకర్యాలు అంటే వైద్యం, విద్య మొదలగునవి పొందే బీదలు పన్నులు కట్టగలిగిన స్థితిలో వుండరు. స్థితిగలవారు ప్రయివేటుగా ఈ సదుపాయాలు చేసుకుంటారు. కనక ఈ సిద్ధాంతంకూడా లోపభూయిష్టమే.

ఇన్ని సిద్ధాంతాలు లోపభూయిష్టమైనప్పుడు అసలు పన్నులు కట్టేవా రెవ్వరు?

ఆచరణలో ప్రతిఒక్కరూ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పన్నులు చెల్లిస్తారు. భూమిశిస్తు ప్రభుత్వం పెంచిందనుకుందాం. వెంటనే భూమి కౌలురేటు పెరుగుతుంది. వ్యాపారంమీద పన్నులు వేశారనుకుందాం. వెంటనే సరుకులధరలు పెరుగుతవి.

ఇలా ఎంతవరకు సాగుతుంది? ఎవరిమీద పన్నులు విధించినా చివరకు కొనుగోలుదారులేనా భరించేది? కొన్ని సందర్భాలలో కాదనే చెప్పవలసి వుంటుంది. సరుకులధర పెంచితే వ్యాపారం దెబ్బతింటుంది. కౌలురేటు హెచ్చితే వ్యవసాయం చేసేవారు వుండకపోవచ్చు.

అందుచేత పన్నులన్నింటినీ రెండు తరగతులుగా విభజించారు. ఒకటి ప్రత్యక్షపు పన్ను. రెండు పరోక్షపు పన్ను.

ఒకరి మీద విధింపబడిన పన్ను మరొకరి మీద రాబట్టడానికి వీలులేనిది ప్రత్యక్షపు పన్ను. ఆదాయం పన్ను; ఆస్తిపన్ను; ఈ తరగతికి చెందినవి.

భూమి శిస్తుకూడా ప్రత్యక్షపు పన్నుకిందనే చేర్చారు. కౌలుదారువద్ద ఇది వసూలు జరిగినా, చెల్లించవలసిన బాధ్యత భూస్వామి మీదనే వుంటుంది. ప్రత్యక్షపు పన్నులను, ప్రత్యక్షమైన పన్నులు అని కూడా అంటారు.

ఒకరిమీద విధింపబడిన పన్ను మరొకరినుంచి రాబట్టడానికి వీలున్నది పరోక్షపు పన్ను. ఎక్సైజు పన్నులు దీనికి చక్కని ఉదాహరణ. పన్నుల మేరకు సరుకుల ధరలు పెంచడం జరుగుతుంది. సరుకు ధరలో ఈ పన్నులు చేర్చబడిన సంగతి మనకు తెలియకుండానే ఎర్తకునికి చెల్లిస్తాం. పరోక్షపు పన్నులన్నీ వాస్తవానికి కొనుగోలుదారులే చెల్లిస్తారు.

ప్రభుత్వం పక్రమంగా పన్నులు విధించిందని దానికి కొన్ని లక్షణాలను కూడా ఆర్థిక శాస్త్రజ్ఞులు నిర్ణయించారు.

క్రమమైన పన్నుల పద్ధతి నిర్ణయించాలంటే ప్రజలలో అట్టి సంపాదనలు గాని పూర్తిగా అర్థంచేసుకోవాలి.

అందరివద్ద న్యాయంగాను, సమానంగాను పన్నులు వసూలు చేయాలి. ప్రభుత్వ వ్యయానికి కావలసిన మేరకు మాత్రమే పన్నుల వసూలు జరగాలి.

పన్నుల వసూలుకుగాను వ్యయం చాలా తక్కువగా వుండాలి. ఒకరిమీదనే ఒకే పన్ను రెండు రకాలుగా విధించరాదు.

ఒకరిమీద విధించిన పన్నుభారం మరొకరి మీదకు త్రోసివేయబడకుండా వుండేటట్టు చూడాలి. అంటే ఎవరిమీద పన్ను విధించారో వారినుంచే అది రాబట్టబడాలి.

తన రెవిన్యూకోసం ఒకే ఒక పన్నును ప్రభుత్వం విధించకూడదు. సంఘం మొత్తంమీద అనేక రకాలుగా పన్నులు వసూలుచేసి ఆదాయం రాబట్టాలి.

అవసరాలనుబట్టి పెంచడానికి, తగ్గించడానికి వీలుగా పన్నుల రేట్లు మడింపు జరగాలి. ప్రభుత్వానికి హెచ్చు రెవిన్యూ అవసరమైనప్పుడు, పన్నురేటు స్వల్పంగా మార్చినా ఈ రెవిన్యూ వచ్చేటట్టు వుండాలి. తక్కువ రెవిన్యూతో సరిపోయినప్పుడు పన్నురేటు కొద్దిగా తగ్గించినా, అందుకు సరిపోవాలి.

సాంఘికంగా ప్రజలలో వివిధ వర్గాలకు కలప్రతిపత్తి, శాహతునుబట్టి పన్నులు విధించి వసూలు చేయాలి.

ఇవన్నీ పక్రమమైన పన్నుల విధింపుకు లక్షణాలని అందరూ అంగీకరించారు.

—నరసింహారావు

కామన్‌వెల్త్ పార్లమెంటుల "స్పీకర్స్" మహాసభ

త్వరలో లండన్‌లో జరుగగలదట

లండన్, అక్టోబర్ 19.—

కామన్‌వెల్త్ దేశాల పార్లమెంటులలో సాధ్యమైనంతవరకు ఏక సాంప్రదాయబద్ధమైన కార్యక్రమాన్ని అమలు జరపడానికి అవలంబించవలసిన ధర్మాలను గురించి కామన్‌వెల్త్ పార్లమెంటుల స్పీకర్లు త్వరలో చర్చించగలరని తెలుస్తున్నది. అధికారరీత్యా ప్రత్యేకమైన ఎజెండా ఏమీ లేని ఈ సమావేశానికి బ్రిటిష్ కామన్స్‌సభా స్పీకర్ అధ్యక్షత వహిస్తాడట. ఈ సమావేశంలో ఆస్ట్రేలియా, బ్రిటన్, కెనడా, సిలన్, ఇండియా దక్షిణాఫ్రికా న్యూజిలాండ్, పాకిస్థాన్ దేశాలు పార్లమెంటుల స్పీకరు హాజరు కాగలరట. వారందరూ బ్రిటిష్ కామన్స్ సభ నూతన భవన ప్రారంభోత్సవం కోసం ప్రస్తుతం లండనుకు వచ్చారు.

మాస్కో, అక్టోబర్ 19.—

నిన్న ముగిసిన సోవియట్ శాంతికాంగ్రెస్ ముగింపు సమావేశంలో త్వరలో బ్రిటన్‌లో జరుగనున్న ప్రపంచ శాంతికాంగ్రెస్‌కు 65 మంది ప్రతినిధులను ఎన్నుకొన్నది.

గ్రహస్థితి :

కన్యలో శని కేతువులు; బుధుడు 23 వరకు కన్యలో, తరువాత తులలో; శుక్రుడు 22 వ తేదీ మాత్రం కన్యలో, 23 నుంచి తులలో; సూర్యుడు తులలో; కుజుడు 27 వరకు వృశ్చికంలో, 28 ధనుస్సులో; కుంభంలో గురువు; మీనంలో రాహువు; చంద్రుడు కుంభ, మీన, మేష, వృషభాలలో.

ఈ వారం బంగారు ధర 23, 24, 25 లలో మందీ వస్తుంది.

వేరుసెనగపప్పు, నూనె ధరలు కొద్దిగా పెరిగే అవకాశాలున్నవి. మొత్తంమీద విలకడయెక్కువ, మందీ రాదు.

తారాబలం-చంద్రబలం

[అక్టోబరు 22 వ తేదీ ఆదివారంనుండి అక్టోబరు 27 వ తేదీ శనివారంవరకు]

మేషం [అశ్విని, భరణి, కృత్తిక 1 వ.పా.]

ఈ వారంనుంచీ గ్రహబలం కొంతవరకు అనుకూలంగా మారుతుంది. తలపెట్టినపనులు సులభంగా నెరవేరగల అవకాశాలు వస్తవి. ఈ వారం ఆరంభంలో అతిముఖ్యమయిన దూరప్రయాణం నెరవేరుతుంది. దానివల్ల కార్య అనుకూలత బాగుంటుంది. వృత్తి, వ్యాపారాలలో క్రొత్త మార్పులు వస్తవి వాటివల్ల యింతకుముందుకన్నా యెక్కువ లాభకరంగానే వుంటుంది. ఇన్ని విధాలా అనుకూలంగా వుంటున్నా, కుటుంబంలో లోలోపల వివాదాలు, అభిప్రాయభేదాలు యేర్పడి, అశాంతి కలుగుతూ వుంటుంది. సాంఘిక, ధర్మ కార్యాలు పైన పెట్టుకోవద్దు శరీరారోగ్యం జాగ్రత్తగా చూచుకొనండి. కోర్టులో కార్యం జయం అవుతుంది 25, 26, 27 లలో మిత్రుల సహాయం, ధనలాభం.

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి, మృగశిర 1, 2 పాదాలు]

డబ్బు విషయంలో క్రొత్త యిబ్బందులు యేర్పడుతవి. యింతవరకు మీ కార్యకలాపాలలో సహాయంగా వుంటూవచ్చినవారితో విరోధాలు రావటంవల్ల, మీ ఆలోచనల ప్రకారం పనులు నెరవేరవు ఈ వారంలో అనుకోకుండా దూర ప్రయాణాలు చేస్తారు. కాని, పనులు నెరవేరవు ఇతరుల కార్యభారాలు పైనవేసుకొని పెనగులాడటంలో ప్రయోజనం కనబడదు. భార్య ఆరోగ్యం బాగుండదు విరోధులు వీలుదొరికితే యిబ్బందులు పెట్టటానికి ఎదురు చూస్తుంటారు. శరీరారోగ్యం కూడా తృప్తికరంగా ఉండదు. కుటుంబంలో శాంతి తక్కువ. 24, 25 లలో త్రిప్పట; ఖర్చులెక్కువ; దుర్మార్గులవల్ల భయం.

మిథునం [మృగశిర 3, 4, పా ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు]

ఈ వారం గ్రహబలం చాలా విచిత్రంగా వుంటుంది. ఇంతవరకూ నిరుత్సాహపడంగా వున్న కార్యకలాపాలలో ఆకస్మాత్తుగా మంచి మార్పులు వస్తవి మనుష్యుల సహాయం దొరుకుతుంది. డబ్బు యిబ్బందికూడా తీరి పోతుంది. స్థిరాస్తికొనడం, పశువులు, వాహనాలు సంపాదించడం మొదలయిన ప్రయత్నాలు నెరవేరుతవి పోయిందని ఆశవదలి పూనుకొన్నధనం సులభంగా

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష.]

మీ ఉత్సాహాన్ని కొందరు మీకోపుండే స్నేహితులవంటివారే భంగపరచటానికి పూనుకొంటారు. మీరు యితరుల మాటలను లక్ష్యం చేయకుండా మీ నిర్ణయం ప్రకారం పనులను ముందుకు సాగించటం చాలా మంచిది. డబ్బు విషయంలో ఒకరిద్దరు సహాయం చేయటానికి నమ్మకంగా అంగీకరించినవారే సమయం వచ్చేసరికి ఎల్లగా తప్పుకొంటారు. ఆ విషయమై మీరు ముందు నుంచే హుషారుగా ఉండటం చాలా అవసరం. కోర్టు వ్యవహారాలు ఈ వారం పరిష్కారం కాకుండా చూచుకొంటే యెక్కువ అనుకూలం ఉంది. నగలు, వస్త్రాలు కొనటంలో జాగ్రత్తగా ఉండండి. 24, 25, 26 లలో వృత్తిలో వృద్ధికి మార్పు; సంఘంలో గౌరవం ధనలాభం.

సింహం : [మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.]

ధైర్యం లేనిది యేపనిలోనూ ప్రవేశించవద్దు ఈ వారం మీరు అనేక పెద్ద ఆలోచనలు చేస్తారు కాని తీరా, ప్రారంభించవలసిన క్షణం వచ్చే టప్పటికి భయం, సందేహం యేర్పడుతవి. అందువల్ల ముందు చేసిన ఆలోచనలు ఒకటీ నెరవేరవు. డబ్బు యిబ్బంది యెక్కువగా కనబడుతుంది. అవసరం లేని సహాయం చాలా లభిస్తుంది. ఈ వారం త్రిప్పట యెక్కువ కుటుంబంలో పిల్లల అనారోగ్యంవల్ల చాలా అశాంతిగా వుంటుంది. మీరు వృత్తి వ్యాపారాల మార్పులు గురించి ఈ వారం యేమీ ప్రయత్నం చేయవద్దు కుటుంబంలోనివారి అనుకూలత లేకపోవటం వల్ల శుభకార్య ప్రయత్నాలు ఒక నిర్ణయానికి రావు. కోర్టు కచేరిలలో అనుకూలం యెక్కువ 27, 28 లలో పుణ్యకార్యాలు, అధికంగా డబ్బు ఖర్చు, ప్రయాణాలకు విఘ్నం.

కన్య [ఉత్తర 2, 3, 4 పా. హస్త, చిత్త 1, 2 పా.]

మీరు శుభంకోసం, సంతోషంకోసం వెంబడితుండే, వాటిని భంగపరచేందుకు కొందరు మీ వెంట వస్తున్నారన్న విషయం మరచిపోవద్దు అయితే, అంతమాత్రంచేత నిరాశపడి, మీ ప్రయత్నాలను మానవద్దు. హుషారుగావుండి,

చికాకులురాకుండా చూచుకొనటం ముఖ్యం. ఈ వారం ప్రయాణంలేని త్రిప్పట ప్రయాణాలు యెక్కువగా చేస్తారు వృత్తివ్యాపారాలలో కూడా వుండేవారితో విరోధాలు రావచ్చు. ఆరోగ్యం విషయమై జాగ్రత్తగా వుండండి. సాహసమార్గాలలో, ధనార్జన చేసే ప్రయత్నాలలో ప్రవేశించవద్దు. 23, 24, 25 లలో ప్రయాణాలు. కుటుంబంలో అశాంతి; ప్రేగులలో బాధలు.

తుల [చిత్త 3, 4 పా. స్వాతి, విశాఖ, 1, 2, 3 పా.]

గడచిన కొన్ని వెలలకన్నా ఈ వారం చాలా అనుకూలంగా వుంటుంది. ఇదివరకు లేని ధైర్యోత్సాహాలు ఈ సమయంలో కలుగుతవి. ఈ కాలంలో త్రిప్పట, డబ్బుఖర్చు వుంటవి. అయినా అసంతృప్తి వుండదు. స్థిరాస్తి కొనటం, వాహనాలు కొనటం మొదలయిన అనుకూలతలు జరుగుతవి. ఉద్యోగ, వ్యాపారాలలో క్రమంగా మంచి మార్పులు వస్తవి. జూదంవంటి స్వభావంగల సాహసమార్గాలలో ధనార్జనచేసే ఆలోచనలు పెట్టుకోవద్దు బంధుమిత్రులనిమిత్తం డబ్బు ఖర్చు అవుతుంది. వారం చివరి రోజులలో శ్రమకరమైన ప్రయాణాలు చేస్తారు. 23, 24, 25 లలో వృత్తిలో వివాదాలు, అనారోగ్యం; అశాంతి.

వృశ్చికం [విశాఖ 4 పా. అనూరాధ, జ్యేష్ఠ]

వృత్తి, ఉద్యోగ విషయాలలో గతవారంకన్నా చెప్పదగిన క్రొత్త మార్పులేవీ రావు. ప్రయాణాలు యెక్కువగా చేయవలసి రావటంవల్ల దేహ శ్రమ యెక్కువ అవుతుంది. ఈ వారం నగలు మొదలయిన విలాసవస్తువులకై డబ్బు ఖర్చు అవుతుంది. ఈ వారం చికాకు, కోపం యెక్కువ. యెవరితో మాట్లాడినా కలహ ప్రసంగాలు వస్తవి డబ్బు సహాయం చేస్తామన్నవారి వల్ల ఆ సహాయం నెరవేరదు ఇబ్బందులలో ఉండిన్నీ మీరే బంధువర్గంలో ఒకరికి సహాయం చేయవలసి వస్తుంది కోర్టు కచేరీలలో అనుకూలత తక్కువ. శుభకార్యపు ఆలోచనలు అనుకూలతకు రావు 25, 26, 27 లో వినోద ఆనందం, అత్యుత్సాహపు సాహసములు, ధనలాభం.

ధనుస్సు [మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.]

ఈ వారం గ్రహబలం అనుకూలంగానే ఉంది మీ ఆలోచనల ప్రకారం పనులు నెరవేరుతవి. సాహాయంగా యెవరికి సహాయం అడిగిన మనుష్యులు మీరు యీకాలం అన్నివిధాలా సాయంచేస్తారు కోర్టు కచేరీ వ్యవహారాలలో జయప్రదంగా ఉంటుంది. మనస్సుకు శాంతి, ధైర్యం లభిస్తవి. బంధువర్గంలోని కొందరి మూలంగా యెక్కువ డబ్బు ఖర్చు అవుతుంది. ఈ వారంలో ప్రయాణాలు యెక్కువగా చేస్తారు ధర్మ, పుణ్యకార్యాలు నెరవేరుతవి. నగలు, వస్త్రాలు మొదలయినవి లభించే సూచన లున్నవి. అత్యుష్ణతవల్ల అనారోగ్యం చేయవచ్చు. 27, 28 లలో అశాంతి, అనారోగ్యం, పనులు నెరవేరవు.

మకరం [ఉత్తరాషాఢ 2, 3, 4, పా. శ్రవణం, ధనిష్ఠ, 1, 2 పా.]

మీకు సమర్థులయిన పెద్దమనుష్యుల సహాయంగా విలవటంవల్ల ఈ వారం యెంతటి భారమయిన పనులనైనా సులభంగా నెరవేర్చగలరు. యెంతటి చిక్కు సమస్యలనైనా చిటికెలో పరిష్కరించివేయగలుగుతారు. ఈ వారం డబ్బు యిబ్బందివున్నా, దానివలన యే పనులకూ ఆటంకం కలగకుండా, గుంభన చెడకుండా సమయంలో జాగ్రత్తగా పవరించుకొనగలుగుతారు కుటుంబ సహితంగా దూరప్రయాణాలు చేయవలసి వస్తుంది. వృత్తి, ఉద్యోగాలలో యింతకుముందుకన్నా, కుదురుబాటు కలుగుతుంది భూములు మొదలయినవి అమ్మటం, మార్చటం మొదలయిన పనులు నెరవేరుతవి. 22, 23 లలో ధనలాభం, వృత్తిలో క్రొత్తమార్పులు, అధికారుల అనుకూలత.

కుంభం [ధనిష్ఠ 3, 4 పా. శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు.]

ఈ వారం యెంత డబ్బు చేతికి వచ్చినా కానీ నిలవదు. ఖర్చులకు చాలదు. కుటుంబంలో అంతు పట్టని అశాంతి. కాస్తో, కూస్తో సదా చికాకు కలిగిస్తూనే వుంటుంది ఈ సమయంలో మీ వీలు, వసతి చూచుకొనకుండా యితరులకు యే వాగ్దానాలు చేయవద్దు. కోర్టు కచేరీలలో అనుకూలత కలుగుతుంది. పుణ్యకార్యాలు నెరవేరే సూచన లున్నవి. అయితే, శ్రమ యెక్కువ. శరీర అసౌఖ్యం యెక్కువ వ్యాపార, ఉద్యోగాలలో యింతకుముందుకన్నా వృద్ధికరంగాను, లాభకరంగాను ఉంటుంది. 23, 24 లలో ఆప్తులతో కలహ ప్రసంగాలు; దండగ ఖర్చులు; త్రిప్పట.

మీనం [పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి]

ఈ వారం డబ్బు రాబడివిషయంలో ఏవిధమైన యిబ్బందీ ఉండదు ఇంతకుముందుకన్నా పెరుగుదల కనబడుతుంది. గౌరవంకూడా వృద్ధి అవుతుంది. అయితే, కుటుంబంలో రకరకాలయిన చికాకులు రేపుతవి. స్త్రీల ఆరోగ్యం బాగుండదు కలహాలు వాదా తటస్థపడతవి. ఈ వారం దూర ప్రయాణాలు విశేషంగా తగలకపోయినా, త్రిప్పట యెక్కువ. కోర్టు వ్యవహారాలలో క్రొత్తచిక్కులు తలయెత్తగల సూచన లున్నవి. మీకన్నా తక్కువ హోదాగల మనుష్యులు ముంచివేయొచ్చు. యిబ్బందులు తేవవచ్చును. మొత్తంమీద జాగ్రత్తగా నడుచుకోవలసినకాలం. క్రొత్తవ్యాపారాలేవీ పైన పెట్టుకొనరాదు. 25, 26, 27 లలో ధనలాభం; వృత్తిలో గౌరవవృద్ధి, కుటుంబంలో అశాంతి.

—నాథూరి సుబ్బరాయశాస్త్రి,
147, మింట్‌స్ట్రీట్, మద్రాసు.

వైబ్రో—గర్భాశయ రోగ నివారిణి



మూడవస్థ బలంగా కనబడుతుంది ఆరోగ్యము చిక్కుటను పూర్తిగా దోగారు సత్ఫలితానిచ్చును కలిగిజేయుటలో మా వైబ్రో మిక్స్చర్ మనత వహించినది. అన్ని షాపులలో దొరుకును వెల రు. 2-8-0. పోస్టేజి 1-0-0 అదనము.
స్టాకిస్టులు: అప్పా అండ్ కో., మద్రాసు.
వివరములకు: కృష్ణా లేబరేటరీ-బెజవాడ
కృష్ణా లేబరేటరీ వారిచే తయారుచేయబడినది

అందమునకు

వర్ఛస్సునకును
రవి ట్రాన్స్‌పరెంటు గ్లిజరైన్ సోప్ వాడండి
సోల్ ఏజెంట్లు
THE NEW STAR & CO. Tondiarpet, (No. 6, Bus Terminus), MADRAS-21

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్
హెడ్డాఫీసు:—విజయవాడ
బ్రాంచీలు:—గవర్నరుపేట [విజయవాడ], నూజివీడు, మంగళగిరి, కొవ్వూరు, ఏలూరు, తణుకు, తెనాలి.
సేవింగ్స్ డిపాజిట్లు
వందరూపాయలకుపైన ఎంత మొత్తమైనను వడ్డికి అంగీకరించబడును.
సం॥నకు నూటికి రు. 4-0-0 యివ్వబడును.
రు. 10,000 లు అంతకుపైన మొత్తములకు ప్రత్యేక రేట్లు యివ్వబడును.
యం. సూర్యనారాయణ,
మేనేజింగు డైరెక్టరు.

శతమూలికాదిలేహ్యము
40 తు-రు. 18-0-0
లోహాభ్రకి సింధూరయుతో సహా; 9 భస్మములతో తయారు చెయబడినది.
ఈ లేహ్యము స్త్రీ పురుషాదుల సమస్త సుఖవ్యాధులవలన కలుగు బాధలను, శరీరమంతయు చేరు పొడలు (మచ్చలు), మరియు మూత్రముతో గలసిపోయెడి ఉదకమేహము మొదలగు 20 మేహములను, 18 కుష్టువులను, స్త్రీల బురుకులు, కుసుమ, మూఢగర్భము, వధ్య సంతానము, గర్భవిచ్ఛిత్తి, జన్మించిన శిశువు 4 మాసములు మొదలు 4 సంవత్సరములలోపల నష్టపోవుట, ఇట్టి దోషము లన్నిటినిమాన్పి చక్కని సంతానములు కలుగజేయును. ఈ లేహ్యమును జీవితాశ వదలుకొనిన రోగులు సేవించి, పూర్ణారోగ్యమును పొందియున్నారు.
మా బ్రాంచి ఆఫీసులు లేనిచోట్ల బ్రాంచీలు యివ్వబడును.
శ్రీ భుజంగరావు వైద్యశాల
హెడ్డాఫీసు: తాళ్ళరేవు తూ॥ గోదావరి.

ఆదర్శ ఆయుర్వేద హేరాయిల్
శ్రీకల్యాన్
CPS
కెమికల్ కలకత్తా

రసాయని,
చర్మకులకు ఉంటివకమిషన్
నిమిషాల్లో గుణం
నల్లమందు అలవాటు బాధలను పోగొట్టి
నూతనోత్సాహముఇచ్చును తులం రు 3-0-0
శాస్త్రీయఆయుర్వేదౌషధములులభించును
శ్రీలక్ష్మీగణపతిఆయుర్వేదనిలయం
కొత్తపల్లి (వయా) పిఠాపురం M.S.M.RY
బ్రాంచిలు:— 1 విజాపురం, 2 మండపేట, 3 రాజమండ్రి, 4 తణుకు, 5 పిఠాపురం, 6 తుని, 7 కాకినాడ, 8 పెనుగొండ 9 తాడేపల్లిగూడెం, 10 పాలకొల్లు.



నపుంసకత్వం
నరముల దుర్బలత్వము పోగొట్టుటకు
శుక్రశక్తి ఉత్సాహము, బలము, శక్తి, వీర్యము, ధర పెద్దసైజు రు 6-చిన్నసైజు 4/- వి.పి. 0-14-0
అన్ని ఔషధముల షాపులలో లభించును.
DACCA OUSHADHALAY LTD., (A M) 56-C Beadon St Calcutta-)
ఆంధ్ర దత్తమండలాలకు సోల్ ఏజెంట్లు:—మెస్సర్సు శాస్త్రి డిస్పెన్సరీ-(బ్రాంచీలు), వెల్లూరు
ఏజెంట్లు:—మెస్సర్సు ధనలక్ష్మి అండ్ కంపెనీ, తెనాలి.

గ్రైప్‌డిల్ వాటర్

★

శిశువుల ఆరోగ్యము కాపాడును.

భారత్ డ్రగ్‌హౌస్ మధుర వారి తయారు

★

వివరములకు

గ్యారిజన్ కామర్సు

బకింగుహామ్ పేట. విజయవాడ.

రు. 300/- మొదలు రు. 500/- సంపాదించ వలెనంటే వివరములకు వ్రాయండి. మీ విరామసమయాల్లో పని చేసి నెలకు రు 300/- మొదలు 500/- వరకు సంపాదించవచ్చును.

SWISS WATCH SUPPLIERS
(A.P.M.) Putlighar, AMRITSAR.

బహిష్టు ఏ కారణం వలన ఎంత కాలంగా నిలిచిపోయినా, "దుంబికి రేవని"ని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా సులభంగా బహిష్టు అవవచ్చు. అమోఘంగా పని చేస్తుంది. కాంట్రాక్టు వ్రాసిఇస్తాము. గవర్నమెంటు రిజిస్టర్డ్, గ్యారంటీడ్ రు. 6-0-0.

"దంపత్-వశ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది. నిరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది రు. 6-0-0. తాత్కాలిక గుణమిచ్చేది రు. 3-0-0.

వి. పి. ఖర్చు 14 అణాలు ప్రత్యేకం.

శక్తి "మదన విలాస్ రసాయన్" నిర్వీర్యతను, నరాల దౌర్బల్యం, శక్తిహీనత, మందగొల్లుతనం మున్నగువాటిని అత్యద్భుతంగా పారద్రోలుతుంది. 7 రోజులు ఉపయోగిస్తే చాలు. దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి. వెల రు. 3-0-0.

KAVIRAJ M KABYATIRTHA,
70, Cornwalis Street, Calcutta-6.

మావద్ద జ్యోతి రహాట్లు, జ్యోతి చెరకు గానుగలు, జ్యోతి పొగాకు బేరనులు, పెల్లర్లు, చమురు రాట్నములు, పిల్టరు ప్రెస్సులు, వడ్ల రాట్నములు అమ్మకమునకు సిద్ధముగా యున్నవి. కావలసినవారు ఈదిగువ అడ్రసుకు వ్రాయవలెను.

చోడే సన్యాసిరావు & కో

(ఇంజనీయర్సు). పోస్టు బాక్సు నెం. 67, మెయిన్ రోడ్డు, కాకినాడ.

ప్రశ్న మీభవిష్యత్తుకన్నలు 3 కి రూ. 2. ఒక సంవత్సర మాసాంత్ర ఫలం రూ. 6. వి. పి. ఖర్చు ప్రత్యేకం జననకాలం లేక పేరు, సుమారు వయస్సు, వృత్తి, బాల్యవాయుకాలంతో విశదంగా వ్రాయండి.

జ్యోత్స్యం. వి. కే. కృష్ణమాచార్య, మద్రాసు 5.

సిఫిలోకిల్

(సమస్తసవాయి వ్యాధులను నశింపజేయు నిరపాయకరమైన అద్భుతమగు ఔషధరాజము) మరియు రక్తమును శుద్ధిచేసి వీర్యవృద్ధిని, బలమును కలుగజేయును. పత్యములేదు.

20 రోజులకు 40 బిళ్లలు రూ 6-0-0 } పోస్టేజితో
40 రోజులకు 80 .. రూ 10-0-0 } సహా

శ్రీ కృష్ణా ఫార్మసీ, ఇన్నీసుపేట, రాజమండ్రి.

సలహాలిచ్చువారు:

డాక్టర్ వి. సాంబశివరావు, ఎల్. ఐ. యమ్.

ఆయుర్వేదాచార్య

శిష్టా సుబ్రహ్మణ్యశాస్త్రిగారి

పంచబాణ రసాయనము

(ఇంద్రియ బలమునకు దివ్యౌషధం)

10 రోజులకు 20 మాత్రలు రు 5-0-0.

క్యాటలాగు ఉచితము

ఆంధ్ర రత్న ఆయుర్వేద నిలయము

బ్రాడిపేట గుంటూరు.



దేశ విభజన ఏ సమస్యనైనా పరిష్కరించిందా?

["ఏడువందల సంవత్సరాలకు పైగా భారత ప్రజలను పీడించిన ఒక సమస్యను పరిష్కరించడానికి" మూడు సంవత్సరాలకు పూర్వం ఒక మార్గం లభించినట్లు కనిపించింది. హిందూ, ముస్లిం విభేదాలకు మూల కారణాలను, ఆ విభేదాలమూలంగా దేశానికి కలిగిన సాధకబాధకాలను, తత్పరిష్కారానికై జరిగిన దేశవిభజన ఫలిత పరిణామాలను గురించి ప్రసిద్ధ సోషలిస్ట్ నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా ఈ వ్యాసంలో సమగ్రంగా చర్చించారు. —ఎడిటర్]

1947 ఆగస్టు 15వ తేదీని ఇండియానుండి చీలిపోయిన ఒక భాగమే పాకిస్తాన్ పేరుతో ప్రత్యేక రాజ్యంగా అవతరించింది.

ఇండియా, పాకిస్తాన్‌ల సంబంధాలు విదేశాలతో వాటి విధానాల సందర్భంగా ఎంత అవసరమో, అంతరంగిక విధానాల సందర్భంగా అంత అవసరమని ఇది వ్యక్తంచేస్తున్నది.

"ఇండియా, పాకిస్తాన్ లని ప్రత్యేకంగా పేర్కొనడంకంటె—"మూడు సంవత్సరాలకు పూర్వం వరకు ఇండియాలో అంతర్భాగంగా వున్న పాకిస్తాన్ అని వుంటే సమంజసంగా, సార్థకంగా వుంటుంది.

అసంతృప్తికరమైన పరిస్థితిలో విభజన ఫలితంగా కొత్తగా అవతరించిన రాజ్యం బ్రతికి బట్టకట్టడానికి మూడు సంవత్సరాలు అంత గొప్ప గడువు కాదు. ఏమైనప్పటికి పాకిస్తాన్ కుదుటపడి నిలద్రొక్కుకొనగలిగేది లేనిదీ 700 ఏళ్ళకుపైగా భారత ప్రజలను పీడించిన సమస్యా పరిష్కారంపైనే ఆధారపడివుంటుంది.

హిందువులను - ముస్లిములను రెండు వేర్వేరు జాతులుగా పేర్కొనవలెనా లేక ఏకజాతిగా పరిగణించడం సాధ్యమా అన్నది ఒక సమస్య. ఈ సమస్యపై 700 సంవత్సరాల నుండి తర్జనభర్జనలు కొనసాగుతున్నట్లు దేశచరిత్ర విశదపరుస్తుంది.

ఈ ప్రశ్నకు ఔనని కొందరు—కాదని కొందరు జవాబిస్తూవచ్చారు.

ఉభయజాతుల ప్రజలను రాజకీయంగా "ఒకే ఒక జాతి"గా సమైక్యం చెయ్యడానికి ప్రబలమైన ప్రయత్నాలు జరిగినవి. ఈ ప్రయత్నాలు చాలా వరకు ఫలోన్ముఖానికివచ్చినవి కూడా.

అయితే మతవిభేదాలు అతి తీవ్రంగా వున్న కారణాన కల్లోలం సమసిపోలేదు. మళ్లీ మళ్లీ ఇదే ప్రశ్నను పదేపదే అడగడం ఈ తీవ్ర విభేదాల వల్లనే.

కాని, ఒక్కటి మటుకు నిజం. పాకిస్తాన్ సహా ఇండియాలోని ముస్లిములకు ప్రపంచంలోని ఇతర దేశాల ప్రజలతో—ముఖ్యంగా ఇతర దేశాల ముస్లిములతో కంటె హిందువులతోనే ఎక్కువ సాన్నిహిత్యం వుంది.

అదేవిధంగా ఇండియాలోని హిందువులకు ఇతర దేశాల ప్రజలతో కంటె తమ దేశంలోని ముస్లిములతోనే అధిక సాన్నిహిత్యం కలదు.

బ్రిటిష్‌వారి పాలనలో హిందువులను, ముస్లిములను రాజకీయంగా ఏకజాతిగా, సమైక్యం చెయ్యడానికి జరిగిన ప్రయత్నాలతోపాటే ఉభయజాతుల మధ్య విభేదాల కల్పనకు కూడా ప్రయత్నాలు జరిగినవి.

ఉభయజాతుల ప్రజలు ఏకజాతిగా సమ్మేళన కాగల సమయం కూడా ప్రాపించింది. కాని, బ్రిటిష్‌వారు తమ పరిపాలన కాలపరిమితిని పొడిగించుకొనడానికి మత విభేదాలను ప్రజ్వరిల్లజేస్తూ వచ్చారు.

తమ చర్యల అనివార్య పరిణామంగానే వారు దేశాన్ని విభజించారో, లేక రెండు రాజ్యాల మధ్య కలహాలు కొనసాగిస్తూ వుండాలన్న కోర్కెతోనే విభజనను తలపెట్టారో చెప్పలేము. ఈ విభజనకు బ్రిటిష్ వారే పూర్తిగా బాధ్యులని నెపపెట్టలేము.

మత విభేదాలవే పాటు సాయం చేసివుండక పోతే బ్రిటిష్‌వారు ఏమీ చెయ్యగలిగి వుండేవారు?

ఇండియా పొరపాట్లు

భారత జాతీయ స్వాతంత్ర్యోద్యమం గత 50 సంవత్సరాలలోను చేసిన పెక్కు తప్పులను సూచించడం సులభం.

ఈ తప్పులు రాష్ట్రీయ వ్యవహారపాలనసమస్యకు, రెసిడ్యుయరీ అధికారాలకు, ఆయా వర్గజాతుల వారికి ప్రత్యేక సౌకర్యాల ప్రాతినిధ్యం మున్నగు వాటికి సంబంధించినట్టివి. దీనికితోడు చిక్కులను ఎదుర్కొనడంలో అసమర్థత, అజ్ఞానం, చరిత్ర గమనాన్ని అదుపు చెయ్యగల ప్రజ్ఞా ప్రాభవాల విరహితం కారణంగా జాతీయోద్యమం దుర్బలమైపోయిందికూడా.

విభజన జరిగిన సమయంలో హిందువులు—ముస్లిములు ఒకే సమయంలో ఏకజాతిగాను, జాతి ద్వయంగానుకూడా వుంటూవచ్చారు. వారిలో ఒకే సమయాన విలక్షణలేనిసమైక్యత—విడిపోవాలన్న కోరిక కూడా తోచినవి.

విభజన దేశాన్ని రెండు రాజ్యాలుగా రూపొందించడం సులభమైందేకాని జాతిని చీలదీయడం అంత సుకరం కాలేదు. రాజ్యాల విభజన సులభమే కావచ్చు. కాని, ప్రజల విభజన మాత్రం కష్టసాధ్యం.

ఇండియా ప్రజలు బలవంతంగా రెండు రాజ్యాలక్రింద విడదీయబడ్డారు. కాని ఏకజాతిగాను కుదుటపడలేదు. అంటే అటు పాకిస్తానీయులుగాను గాక, ఇటు భారతీయులుగాను గాక ఒక జాతిగాగాని గాక విలక్షణలేని పరిస్థితిలో పడ్డారు.

ఏడు వందల సంవత్సరాలనుంచి గల సమస్య సారాంశం ఇది:

"ఇండియా, పాకిస్తాన్‌లు రెండు ప్రభుత్వాలుగా ఏర్పడ్డాయి గనుక, అవి రెండు జాతులుగా విడిపోగలవా? లేక, ఒకజాతి—అందువల్ల, ఒకే ప్రభుత్వం—ఏర్పడగలదా?"

పాకిస్తాన్ ప్రభుత్వం నిలవగలగాలంటే, దాని జన్మకు కారణభూతమైన పద్ధతిని అది అనుసరిస్తూనే వుండాలి. అందుచేత, అది హిందువులను, ముస్లిములను ఇంకా చీలదీయక తప్పదు. చివరకు హిందువులు, ముస్లిములు రెండు విభిన్న జాతుల క్రింద విడిపోగలరు.

పాకిస్తాన్ తాత్కాలిక పరిపాలకులకు దాని ఆవశ్యకత తెలిసివుండవచ్చు. తెలియకపోవచ్చు. కాని, ఈ అవసరాన్ని గుర్తించగలరని, తమ విధానాన్ని మార్చుకోగలరని మాత్రమే ఇండియన్‌లు ఆశించగలరు.

హిందూ - ముస్లిం సమష్టి జాతీయతనేమి, నిర్మిత ప్రజాస్వామ్యాన్నేమి సాధించడం ఇండియన్ రిపబ్లిక్‌కు కూడా సమానంగా ఆవశ్యకమైవుంది. ఇట్టి ఆవశ్యకత ఇండియా తాత్కాలిక పరిపాలకులకు తెలిసివుండవచ్చు. తెలియక పోవచ్చు. వారిలో కొందరు పాకిస్తాన్‌ను అనుసరించాలని కోరికగా వున్నప్పటికీ, హిందూ-ముస్లిం సామరస్య సాధనకు తప్ప, మరొక విధంగా చెయ్యజాలరు. తలవని తలంపుగా దుష్పరిణామాలు జరిగి వారి వివేకం మరుగున పడితే తప్ప మరొక విధంగా చెయ్యజాలరు.

ఇండియా విభజనవల్ల పరిష్కారం కాగలదనుకొన్న సమస్యే అపరిష్కృతంగానే వుండిపోయింది. ఇండియా భవితవ్యం సమస్య ఎటూ తేలకుండానే వుండిపోయింది.

హిందూ, ముస్లిం వర్గాల మధ్య శాంతి యేర్పడగలదనే ఆశతో ఇండియా విభజనకు అంగీకరించబడింది. కాని, విభజన తరువాత రక్తపాతం జరిగింది. అనేక కుటుంబాలు పెలగించబడడం, యమయాతనలపాలు చెయ్యబడడం జరిగింది.

పెద్దపెట్టున యుద్ధం జరిగినప్పటికి 6,00,000 మంది మరణించి వుండరు. రెండు కోట్ల మంది నిర్వాసితులై వుండరు. విభజనకు కాంగ్రెస్‌వారు అంగీకరించి వుండకపోతే ఏమై వుండేదని ఊహించడం అనవసరం. కాని, ఒకటి మాత్రం నిజం. పాకిస్తాన్ తన పుట్టుకకు కారణమైన సమస్యను పరిష్కరించనే లేదు.

ఇండియా, పాకిస్తాన్‌ల వైరుధ్యానికి కారణమైన సమస్యలు ఇకముందుకూడా అలాగే వుండవచ్చు. వీటిని నాలుగు తరగతులక్రింద విభాగించవచ్చు. అవి:—

మైనారిటీల సమస్య; ప్రాదేశిక సమస్య; వాణిజ్య సమస్య; విదేశీ విధానాల సమస్య.

ఇండియా, పాకిస్తాన్‌ల మైనారిటీ సమస్య విచిత్రమైంది. ఒక దేశంలో మైనారిటీవర్గం, రెండవదానిలో మెజారిటీవర్గం. ఇప్పటికి 80 లక్షలమంది హిందువులు పాకిస్తాన్‌లో వున్నారు. 350 లక్షలమంది ముస్లిములు ఇండియాలో వున్నారు. అందుచేత, ఒకరి భద్రతకు ప్రమాదం రాగలదంటే, రెండవ వర్గంవారి భద్రతకు కూడా ప్రమాదం రాగలదన్న మాటే.

ఇండియాలో ముస్లిం మైనారిటీని హింసించి, వారిని చిత్రవధ చేస్తే, ఇండియాపై పాకిస్తాన్ ముట్టడి జరిపి, ప్రతిహింస చెయ్యడానికి హక్కు వుంటుంది. అలాగే, హిందువులను పాకిస్తాన్ వధిస్తే దానిపై ముట్టడి జరపడానికి ఇండియాకు హక్కు వుంటుంది. కాని, నాగరికత రక్షణకు సైనికచర్యలకు పూనుకోవాలనడం అర్థం లేని మాట.

గౌరవమర్యాదలు గల ప్రభుత్వం తన ప్రజలందరకు సమాన పౌరస్వత్వాలను ప్రసాదించాలి. ఒక వర్గంవారు మరొక వర్గంవారి పౌరస్వత్వాలను హరిస్తూవుంటే, ప్రభుత్వం అట్టి దుష్కర్యలను అరికట్టాలి.

పాకిస్తాన్‌లో హత్యాకాండ జరిగిన ఫలితంగా, ఇండియాలో కూడా ఆ విధంగా జరిగింది. పిమ్మట మైనారిటీల రక్షణసందర్భంగా ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య ఒడంబడిక జరిగింది. దీనిని అతిక్రమించడమంటే యుద్ధాన్ని చెయ్యడమన్న మాటే.

హత్యలు, దోపిడీలు, గృహదహనాలు మున్నగునవే మైనారిటీవర్గంమీద అత్యాచారాలు అనుకోరాదు. మైనారిటీ వర్గంవారు సదా భయవిహ్వలులై వున్నా, వారిని ఆర్థికంగా, సాంఘికంగా బాయ్‌కాట్ చేసినా వారి మనుగడ దుస్తరమవుతుంది.

పాకిస్తాన్‌లో ఆ విధంగా జరుగుతున్నదని అక్కడినుంచి ఇప్పటికీ ఇండియాకు వస్తున్న అశేష నిర్వాసితులే తార్కాణం.

ఇండియా, పాకిస్తాన్ ఒడంబడిక విజయవంతమౌతున్నదని ఎంతప్రచారం జరుగుతున్నప్పటికీ, నిజాన్ని తప్పిపుచ్చలేరు. ఇప్పుడు వున్న రేటు ప్రకారం పాకిస్తాన్‌నుంచి హిందువులు ఇండియా వచ్చిపడుతూవుంటే, పాకిస్తాన్‌లో మైనారిటీవర్గం వారు వుండనే వుండరు.

సాధారణపరిస్థితులలో 120 లక్షలమందిహిందువులు తూర్పు పాకిస్తాన్‌నుంచి ఇండియాకు రావడమంటే 10 సంవత్సరాలు పట్టగలదు. కాని, ఈ సంవత్సరంలో ఎనిమిది నెలలలో 40 లక్షలమంది ఇండియాకు వచ్చారంటే, పాకిస్తాన్‌లో పరిస్థితులు ఎంత ఘోరంగా వున్నాయో ఊహించవచ్చు.

వీటినిబట్టి, పాకిస్తాన్‌లో ముస్లిములు తప్ప మరొకరు వుండరాదని పాకిస్తాన్ ప్రభుత్వం తలంపు అవునో కాదో ఎవరైనా ఊహించగలరు. అక్కడినుంచి హిందువులను తరిమివెయ్యడం దాని అభిమతమో కాదో తెలుసుకోవచ్చు.

పాకిస్తాన్‌లో జరుగుతున్న హత్యాకాండ దాని నాయకుల [illegible] చాలామంది ప్రజలకుకూడా సంతోషంగావుందని తెలుస్తున్నది. హిందువులను తరిమివెయ్యడంద్వారా ఇండియా ఆర్థిక, సాంఘిక వ్యవస్థను [illegible] వారు సంబరపడుతున్నారట.

జనాభా మార్పిడికి ఇండియా సమ్మతించక పోవడం న్యాయంగానే వుంది. తనని ముస్లిం రాజ్యంగా చేసుకోవాలని పాకిస్తాన్ వాంఛిస్తున్నప్పటికీ, ఇండియాలో హిందువులు, ముస్లిములు సఖ్యంగావున్నందున, ఇండియా ప్రజలు రెండు జాతులుగా చీలిపోగల ప్రమాదం తప్పిపోతుంది.

ఏమైనా, మొత్తంమీద భారతజాతి ఇంకా [illegible] దారిద్ర్యాన్ని అనుభవిస్తున్నవారిని పీడించి [illegible] చూస్తున్నారు. నిర్వాసితుల సమస్యను ఇతోధిక శ్రద్ధతో పరిష్కరించడానికి ప్రయత్నిస్తే ఇండియా-పాకిస్తాన్ సమస్యలు తీరగలవు.

"మ. రా. శ్రీ...."

రచన

శ్రీ ముల్క్‌రాజ్ ఆనంద్

పాశ్చాత్య దేశాలలో యుగయుగాలుగా సమస్త వర్గాల ప్రజలకుకూడా వెన్నెముకగా పరిగణించబడుతున్న "ఉద్యోగి వర్గం" భారత దేశంలో ఇటీవలనే వెలసిందిమాత్రమే. ఇప్పటివరకి శిథిలమైపోతున్న జమీందారీ వ్యవస్థనుంచి బయలుదేరినవాళ్లు. తమకు సొంత భూమి అనేది లేకుండా చేయబడినప్పటికి భూమినే నమ్ముకొని జీవించే రైతులవలె, పెద్దపెద్ద పట్టణాలను ఆశ్రయించుకొని జీవించే కార్మికులవలె ఈ 'కొలువువార్లకు' ఒక సుస్థిరమైన స్థావరం అంటూ లేదు.

సరిగా చెప్పాలంటే, వీరు కేవలం సర్కార్ కచేరీలలో ప్రభుత్వ పత్రాలను దారాలు గుచ్చి భద్రపరచే నిమిత్తం ఈ దేశంలోని స్కూళ్లలోను, కాలేజీలలోను తెల్లదొరలచే సృష్టింపబడిన 'మ.రా. శ్రీ'ల సంతతివారు. ఈ "కొలువు దారు" విలక్షణలేని జనాభాకు చెందినవారు. ఈ వర్గానికి చెందినవారే స్తోమతవుంటే ఉన్నతోద్యోగాలను నిర్వహిస్తారు. ఆ ప్రతిభ కొరవడినవారిలో జిల్లా కోర్టులలో ప్లీడర్ల గదిలో ఈగలను తోలుతుంటూ కూర్చునే [illegible] మొదలు ఇంకా కిందికి పెడితే గ్రామికులవరకు వస్తారు. కనుక, ఈ "కొలువువారు" అటు మధ్యమ తరగతికి, ఇటు గ్రామిక వర్గానికి మధ్యవుండే వర్గంక్రిందికి వస్తారు. ఇప్పటివరకు సంఘంలో తనకు గల ప్రత్యేక స్థానాన్ని గోల్పోయి తలదాచుకోడానికి కొంపకు, ఆకలికి కడుపునిండా తిండికి, ఇంకేవిధమైన అభివృద్ధికి నోచుకోని ప్రజా సామాన్యంలోకి దిగజారిపోతున్నారు.

శ్రీరావు జీవితం ఈ "కొలువు దారీవర్గం" లక్షణాలను చక్కగా నిరూపిస్తుంది.

శ్రీరావు ఒక బీమా కంపెనీలో టైపిస్టు—గుమాస్తా. అతడు మద్రాసు విశ్వవిద్యాలయం పట్టభద్రుడు. అనేకమంది దాక్షిణాత్యులు బొంబాయి వెళ్ళి చిన్న ఉద్యోగాలలో చేరి క్రమంగా పెద్దపెద్ద పదవులను, హోదాలను సంపాదించుకోగలిగారని విని అతడు కూడా బొంబాయి వచ్చాడు.

కొండంత ఆశతో తీరా ఈ "భూలోక స్వర్గానికి" వచ్చాక తలదాచుకోడానికి ఏ గౌరవనీయుల గృహంలోను ఎక్కడా అతనికి ఒక చిన్న వసారా అయినా దొరకలేదు. వెనక అతనితో కాలేజీలో చదువుకొన్న ఒక మిత్రుడు కడకు తాను వుంటున్న సాదా హోటల్ గదిలో అతనికి కాస్త ఆశ్రయమిచ్చాడు. కాని, ఆ హోటల్ మేనేజరు ఈ సంగతి తెలిసి తన హోటల్ గదిని ఖాళీ చేయవలసిందిగా రావు స్నేహితుడికి నోటీసు ఇచ్చాడు.

అయితే, అదృష్టవశాత్తు, ఆనాడే రావుకు అతడు ప్రస్తుతం చేస్తున్న ఉద్యోగం దొరికింది. నెలకు అలవెన్సులు మున్నగువాటితో అమాం బాపతు కలిపి 90 రూపాయలు ఇస్తారు. ఈ జీతం పెద్దదే అనుకున్నాడు. అంతట తను, తన మిత్రుడికి వుండడానికి ఒక గదికోసం విడివిరామం లేకుండా తిరిగాడు; చెప్పులు తెగి అరిగిపోయాయిగాని, గదిమాత్రం దొరకలేదు. రావు స్నేహితుడు హోటల్ మేనేజర్‌కు [illegible] చెప్పుకున్నాడు. రావు మూడు రాత్రులు మేకసెట్టుక్రింద పడుకుని నిద్రపోయాడు.

పూర్వజన్మకర్మలో నమ్మకంగల రావుకు అది కష్టం అనిపించలేదు; అయినా అతనికి కొంచెం జాతకంలోకూడా నమ్మకం వున్నది. దానికి తనకుగల జ్యోతిశ్శాస్త్రజ్ఞానవిశేషాన్ని మిళితం చేశాడు. నక్షత్ర మండలం ప్రాంతంలో అకస్మాత్తుగా ఒక చుక్క రాలడం ఒక రాత్రి అతడు చూశాడు. నగరంలో ఆ దిక్కునవెళితే తనకు తప్పక గది దొరుకుతుందని లెక్కకట్టాడు. అతనికి తనచుట్టూవున్న మానవులతో కంటె ఆకాశంలోవున్న నక్షత్రాలతో ఎక్కువ పరిచయం.

అని అనుకొని ఊరుకుండక, రైలు టిక్కెట్టు తీసుకొన్నాడు. ఆ పట్టణం చేరగానే ఎక్కడైనా తలదాచుకొనేందుకు గది దొరుకుతుందేమో స్టేషన్‌మాస్టర్‌ను విచారించాడు. స్టేషన్ మాస్టర్ సహృదయుడు. కేవలం తన్ను రైల్వేవాళ్లలోనే గార్డుగిరి సంపాదించాడు. అంతేకాక స్టేషన్‌మాస్టర్‌గారి గృహంలో ఒక "వాళీ" ఏర్పడిందన్నమాట. శ్రీ రావుని సల్లతియానం, మరి మాస్తరుగారి కుటుంబానికి [illegible] పెద్దమనిషిలా కనపడతాడు. అంచేత నేమో డబ్బచెల్లించేపక్షంలో తన యింటిలోనే వసతి, భోజనం ఏర్పాటుచేయడానికి మాస్తరుగారు సమ్మతించారు.

తనకు నెలకు వచ్చేది 90 రూపాయలజీతమని శ్రీరావు తడబడుతున్న మాటలలో చెప్పివేశాడు.

మాట్లంలో కూడా, వచ్చినదాతో పోనివ్వక, నెలకు 75 రూపాయలు యిస్తే చాలునని మాస్తరుగారు చెప్పివేశారు. ఈ మాటలకు శ్రీ రావు మొదట బెంగపడినా మొత్తంమీద తలవూపాడు. తనసీజన్ టికెట్టుకు 10 రూపాయలు ఖర్చించాలని, ఇక తనపై ఖర్చుకు మిగిలేది ముష్టి ఐదురూపాయలే నని అతడు ముందే ఊహించుకోలేకపోయాడు. తెల్లటినంట్లాములు, పొక్కాలు దక్కాలా ఇస్త్రీ చేయించడానికి ఈ బీమా పరిపోతనవికూడా అతనికి తట్టలేదు.

గొప్పశృంఖలకు తా నూహించుకొన్న భూలోకస్వర్గం ఎండమావులైంది.

ఆ మద్రాసు సమీప గ్రామంలో, అత్తగారి పెత్తనం, అణకువ అడగ్గుల ఆ సమష్టి కుటుంబంలో ఇక కాపరం చెయ్యడం ఇంక తన వల్ల కాదని ఉత్తరాలద్వారా భార్య పోరుపెట్టడం వల్ల జీతం కొంచెం పెంచవలసిందిగా శ్రీ రావు తన యజమానుల్ని కోరాడు. ఆ ఇన్సూరెన్సు కంపెనీ రిట్రెంచిమెంటు విధానాన్ని అనుసరిస్తూ, తన ఉద్యోగుల్ని ఒకరొకరినీ తీసివేస్తున్న సమయమది, అందువల్ల కొండనాలుకకు మందు వేస్తే అసలు నాలుక ఊడిపోయిన సామెత శ్రీ రావుపట్ల నిజమయింది. జీతం పెంచమని అతడు కోరగా, అసలు ఉద్యోగమే, ఊడి కూర్చుంది. దానితో ఇస్త్రీచేసిన సూటు పాలిష్ చేసిన బూటూ అతనికి కరువయ్యే ప్రమాదం నెత్తిపై ఆసీనమయింది.

మళ్ళీ అతడు బొంబాయి వీధులవెంట పడ్డాడు. ఉద్యోగంకోసం అన్వేషణ తిరిగి ప్రారంభమయింది.

నాలుగు రోజులు తిరగ్గా, తిరగ్గా చివరకు ఒక పత్రికా కార్యాలయంలో డిస్పాచ్ గుమాస్తాగా చిన్నపని దొరికింది.

అతడు చేతిని శుభ్రంగా కడుక్కుని అరచేతిలోని రేఖలను పరికించి చూసుకొన్నాడు. అతని ధనరేఖ ఒకచోట కొంచెం తెగిపోయి అక్కడినుంచి తిరిగి సాగి ముందుకుపోవడం అతనికి కనిపించింది. దానితో కొంత గుండె ధైర్యం కలిగి అతడు పని చూసుకోసాగాడు.

ఉద్యోగం దొరికింది, ఇక ఇల్లు దొరకాలి. అయితే అదీ అంతకష్టం లేకుండానే దొరికింది. ఒక ఉపాధ్యాయుని ఇంటి వరండా, నెలకు ముప్పై రూపాయల అద్దెకు అతనికి లభించింది.

దానితో అతడు భార్యను రమ్మని వ్రాశాడు. ఆమె తన రెండు సంవత్సరాల బిడ్డను చంకనేసుకుని వచ్చింది. బొంబాయిలో కాపురం పెట్టాడు, తన జీతానికి తోడు ఒక [illegible] పైపని చేసి పెట్టడం ద్వారా శ్రీ రావు మరొక 30 రూపాయలు అదనంగా సంపాదించ సాగాడు. ఈ విధంగా మొత్తంమీద ఎలాగో ఆ చిన్ని సంసారం సాగిపోసాగింది.

ఒక ఏడాది ఆవిధంగా గడిచింది.

ఒక రోజున అతడు తన కుడి అరచేతిని ఎందుకో చూసుకొన్నాడు. ధన రేఖలో మళ్లీ లోపం కనిపించింది. ఆ తర్వాత ఆ పత్రికా కార్యాలయంలో కూడా రిట్రెంచిమెంటు జరగడం, అతని ఉద్యోగం పూడడం జరిగింది. కాని వెంటనే అతడు ఆ పత్రికాధిపతిదగ్గరకు పోయి మొరపెట్టుకున్నాడు. భార్య గర్భవతి అని, కొద్ది రోజులలో పురుడు వస్తుందని. ఆపరిస్థితులలో తాను ఉద్యోగంనుంచి తొలగించబడితే దిక్కులేనివాడనైపోతానని అతడు ప్రాధేయపడ్డాడు. ఆ పత్రికాధిపతి ఒక దక్షిణాదివాడు. ఒక హిందూ బిడ్డను పుట్టనివ్వడంవల్ల తనకు పుణ్యం వస్తుందని నమ్మేవాడు. అందువల్ల శ్రీ రావును తిరిగి ఉద్యోగంలో చేర్చుకున్నాడు కాని, జీతంలోమాత్రం ఒక ఇరవై రూపాయలు తగ్గించాడు.

ఇప్పుడు శ్రీ రావు పగలంతా పత్రికా కార్యాలయంలో పనిచేస్తాడు. సాయంత్రం టైపింగు పని చేస్తాడు ఆదివారాలుకూడా పాటుపడతాడు.

అంతలో అతని భార్యకు పురుడువచ్చింది. ఆడపిల్లను కన్నది. ఆడపిల్ల పుట్టినందుకు అతడి భార్య తన అదృష్టాన్ని నిందించుకొన్నది. ఆడపిల్ల పుట్టడం ఒక శాపంగా ఆమె భావించింది. ఆడపిల్లమీద చేసే ఖర్చంతా దండగేనని ఆమె వుద్దేశం. మగబిడ్డ పెరిగితే కావలసినంత కట్నం. ఆడపిల్లలవల్ల కలిగేవన్నీ చిక్కులే.

భార్యకంటె శ్రీ రావే ఒకవిధంగా సంతోషంగా వున్నాడు. జ్యోతిషం మీద నమ్మకం వున్నవాడైనప్పటికీ, అతడు ఎప్పుడూ పనిలోనే మునిగివుంటాడు. పనిచెయ్యడం తప్ప అతడికింకేమీ తెలియదు. పనిలోనే మోక్షమున్నదని అతడు నమ్ముతాడు. మద్రాసు విశ్వవిద్యాలయంలో చదువుకొన్నప్పుడు, [illegible] ఉత్తమశ్రేణిలో నెగ్గిన పట్టభద్రుడైతే తనకు మంచిఉద్యోగం ఎందుకు దొరకడంలేదో అతడికి అర్థంకాలేదు. ఎక్కడకెళితే అక్కడ ప్రత్యక్షమౌతున్న రిట్రెంచిమెంటులకు అర్థమేమిటో అతడు ఊహించలేడు. బి. ఏ.లో అర్థశాస్త్రం చదువుతున్నప్పుడు ఆర్థికమాంద్యం మొదలైనవాటినిగురించి అతడు చదివాడు. కాని, ప్రపంచం నేటి దుస్థితికి నైసర్గికులు (ప్రకృతి శాస్త్రజ్ఞులు) కారణమని అతనికి ఒక నమ్మకం ఏర్పడింది.

అధికోత్పత్తిని ప్రోత్సహించడానికి బదులు అణుశక్తిని ఈ శాస్త్రజ్ఞులు మారణయంత్ర నిర్మాణానికి ఉపయోగిస్తున్నారని అతడు విశ్వసించసాగాడు. అసలు ఈ భావం అతనికి ఒక పత్రికలో దొరికింది. తర్వాత అతడు గుమాస్తాల ట్రేడ్ యూనియన్‌లో చేరాడు. ఆ యూనియన్ కమ్యూనిస్టు పంథా అని కొందరి అభిప్రాయం.

ప్రకృతి విజ్ఞానం గురించి అధికంగా చదివివుంటే మంచిదని అతడు తరచు తలపోయసాగాడు. క్రొత్త విషయాలను కనిపెట్టవచ్చు. ఇండియాలోని యువకులలో కావలసినంత శక్తి [illegible] భూలోకస్వర్గంగా మార్చివెయ్యవచ్చు. అది అసాధ్యమేమీ కాదు. [illegible]

(మిగతా 10 వ పేజీలో)

అందమైన నున్నని ముఖ సౌందర్యము

చిక్కని, శుభ్రమైన రక్తముతో

కెంప్స్ బ్లడ్ మిక్స్చర్



మొటిమలు, కురుపులు, గజ్జి వగైరా అందాన్ని పాడుచేసే జబ్బులు చెడురక్తం వలన కలుగుతాయి. రక్తాన్ని శుభ్రపరిచి, మంచి రక్తాన్ని వృద్ధిచేసే, ఒక శాస్త్రీయ ఔషదము ఇదిగో!

కెంప్ అండ్ కం. లిమిటెడ్
మాన్యుఫాక్చరింగ్ కెమిస్టులు

బొంబాయి · ఢిల్లీ · మద్రాసు · కలకత్తా

ప్రశస్తమైన

మూర్తీస్ పట్టుతేనె

నాణ్యతకు పూచి, చంటిపిల్లల ఉగ్గుకుకూడ పనికివచ్చును
అన్నిసైజుల సీసాలలోనూ అన్నిచోట్లా దొరకును.

ప్రొ:- భమిడిపాటి సుందరరామమూర్తి.
కాటేజి ఇండస్ట్రీస్, తుని. M.S.M.

రిజిస్టర్డు **అనాస అముదము** రిజిస్టర్డు

(రిజిస్టర్డు పేటెంట్ నెం. 108076 రు)
అనేక మూలికలుచేర్చి తయారుచేయబడినది.

చంటిబిడ్డలకు దీనిని ప్రతిదినము పుట్టిననాటినుండి వాడినచో, దగ్గు, ఉబ్బసము, కడుపులోని బల్లలు, మిడసరము, అజీర్ణము, మున్నగు సమస్త అనాస వ్యాధులు పోవుటయేగాక రాకుండ కాపాడును.

నకిలీలనుచూచి మోసపోవద్దు.

వర్తకులకు, వైద్యులకు మంచి కమిషన్ ఇవ్వబడును.

వైద్యశాస్త్రి. ఈశ్వర సత్యనారాయణ శర్మ అండ్ సన్,
వైద్యవిద్వాన్. వెంకట సూర్యనారాయణ శర్మ,
శ్రీ శర్మ దవైద్యశాల, శ్రీకాకుళము

ఋతువర్షాలు రోగాలనూ, జలుబులనూ తెస్తాయి



కాని, ఎప్పుడూ మీ చేతికి అందుబాటులో 'ఆస్ప్రో' ఉంటే, మీరు కంగారుపడ నక్కరలేదు. త్వరిత ఫలాన్నిచ్చే ఈ దివ్యౌషధం సమస్త బాధలనూ, జలుబులనూ, తరిమివేసి, జ్వరసూచనలను మాన్పుతాయి. మీ ఇంటిలో ఎప్పుడూ ఒక ప్యాకెట్ ఉంచుకొని

ఆస్ప్రో తో మిమ్మల్ని కాపాడుకోనండి

1½ అణాలకు 3 బిళ్లలు 15 అణాలకు 30 బిళ్లలు

మీకు తెలుసా?

ఏ వైద్యములో, నివారణగానట్టి దీర్ఘరోగులు శ్రీ యోగీశ్వరుల వారిచేత, సంపూర్ణారోగ్యంగు చున్నారు. వివరములకుగాను 0-12-0 పోస్టుబిళ్లలు పంపిన ఆశ్రమనివేదిక పంపబడును.

శ్రీ యోగాశ్రమము
వాల్తేరు.

సినిమా నటులు!

మీవు చలన చిత్రములో నటించి నెలకు 100 మొదలు 1500 వరకు సంపాదించదల చిన మాకు వ్రాయుము. ఎక్కువ చదువులేకున్నను సంగీతము, నాట్యములు ఎరిగియుము లేకున్నను పరవాలేదు. స్త్రీలు, పురుషులు వ్రాయవచ్చు.

ఇంగ్లీషులో వ్రాయండి.

డైరెక్టరు:

BOMBAY FILM SERVICE,
(A.P.M.) Box No. 5, Jullunder City.

యుద్ధమునకు పూర్వముండు ధరలే!

2000 వాచీలుమాత్రమే యున్నవి. చిన్నది నాజూకైనవి, 5 సంవత్సరముల గ్యారంటీ!



పెండెంట్ సెకండ్స్ డిజైన్ ఎవరెడి(రి)ట్ కేస్ రూ. 19/- కల్లిలేని రోల్డుగోల్డు రూ. 23/- సెంటర్ సెకండు రేడియం డయల్ రూ 27/- 15 జ్యుయల్సు రేడియండయల్ (10సం॥గ్యారంటీ) రూ 39/- గోల్డన్ కేసు రూ. 56/- స్వాన్ కలము రూ 12/8.

UNITED WATCH CO. (A.P.)
Post Bag No. 6715. Calcutta-7.

కావలెను

అమెరికా ఫౌన్‌టెన్ కలాలు నెలకు రు. 300/- మొదలు 800/- వరకు జీతము లేక కమీషన్ పద్ధతిపై విక్రయించుటకు ఏజెంట్లు కావలెను. పాంప్లెట్లుకు. ఉచిత ఏజెన్సీ షరతులకు వ్రాయండి.

ROYAL CORPORATION (A.M.)
Qutab Road, DELHI.

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, నిరపాయమైన ఋతుప్రవర్తిని (గవర్నమెంటు రిజిష్టర్డు) సేవించినచో ఒక్క రోజులో తిరిగి యధాప్రకారము మొదలు పెట్టును. రు. 5-0-0. సంతాన నిరోధమునకు వర్తిత శాశ్వతికము రూ. 3. ఎల్లకాలము రూ. 6-0-0. వి. పి. అదనపు 14.

(ఒరుబీజము) పిచ్చుకాయవాపు, బూరకాలు ఒరు బీజము, వాతరోగము, వి. హెచ్. ఆయిలుతో వెంటనే నివారింపబడును. మొద్దుబారుట, నొప్పి, వాపు, శీఘ్రమే పోవును. రు. 2. లోనికి మందు రూ. 2.

KAVIRAJ B. N. CHAKRAVARTY (A M.)
Bhowanipore : : CALCUTTA 25
ప్రాక్టీసు:— మెస్సర్సు అప్పా అండ్ కంపెనీ, 286, నేతాజీ సుభాష్‌చంద్రబోస్ రోడ్డు, మద్రాసు.

ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన

రతిక్రీడయందు సాటిలేని ఆనందమిచ్చును. సడలుబడిపోయిన వీర్యము గట్టిపరచును. విరాశచెందిన వృద్ధులయందు శక్తి. ఉత్సాహము నిచ్చును డబ్బా వెల రు 2-8-0

మదనమంజరి ఫార్మసీ

184. చైనాబజారురోడ్డు, మద్రాసు
బెజవాడ-శ్రీనివాస మెడికల్‌స్టోర్సు నాపఫ్లరోడ్డు
రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్‌రోడ్డు
నెల్లూరు:- అర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్డు

మీకు కావలసింది పొందండి

లేదంటే బహుమానము రు 1000/-



ఏమి తోచకున్నా, ఇక్కట్టులో నున్నా, దుఃఖంలో వున్నా, పరీక్షలయందు పరియు పోయిన వస్తువులు రాబట్టి కొనేందుకు. పరీక్షల్లో ప్యాసైయ్యేందుకు. మీ కోరికలు చెల్లించుకొనుటకు. విరోధిని సాధించేందుకు. వెంటనే మా మాజిక్ ఉంగరానికి వ్రాయండి దీనికి మాంత్రిక శక్తులు కలవు వెలువ రు. 12/. 3 ఉంగరాలు రు. 2/4/- ఉంగరం పనిచేయకుంటే రు. 1,000/- బహుమానం.

Shree Mahamuni Jyotish Ashram
A.R.M. Putli Carm, Amritsar

నల్లని శరీరాన్ని తెల్లపర్చును!

భారతదేశ ప్రాచీన శాస్త్రము, ప్రస్తుతము, అమెరికాలోను, యూరపుదేశములోని దేశములలోను జరుగు శాస్త్రీయపరిశోధనలు మూలాధారం ఔషధ శాస్త్రములో ఇంతవరకెన్నడూ కని విని ఎఱుగని పరిశోధన..హార్‌క్రీము. ఈ క్రీము నల్లని శరీరాన్ని అద్భుతంగా తెల్లపరుచును. ముఖానికి కాంతినిచ్చును, నలుపులు, మచ్చలు, మొటిమలు. వగైరాలు 24 గంటలలో పోగొట్టును మంచిసువాసనగలది పెట్టెకి రూ 5/-, ఒన్నిమున్తి రూ 3/-, పోస్టేజి 0-12-0 ప్రత్యేకం.

(ఇంగ్లీషులో వ్రాయండి)

AMERICAN TRADING
CORPORATION, (A.P.)
PULL BANGASH, DELHI.

రూపవాణి

భారతీయ చలనచిత్రాలలోని మూడు ముఖ్యమైన లోపాలు

ఇటీవల ఎన్నో చిత్రాలు దెబ్బ తిన్నాయి ఇప్పుడుకూడా దెబ్బ తింటున్నాయి. ఇకముందు కూడా కొన్ని చిత్రాలు దెబ్బ తింటాయి అని చెప్పడం ఎంతమాత్రం సాహసం కాదు.

చిత్రం దెబ్బ తినేవరకు నిర్మాత తన తప్పు గ్రహించలేరు. దెబ్బ తిన్నప్పుడే ఆగి ఆలోచిస్తారు. చిత్రం దెబ్బతినడానికి కారణ మేమా అని, అంతవరకు ఒకటే మూపు. ముందుకు దెబ్బ తిన్నాక మాత్రం ముఖం వెనక్కు తిరుగుతుంది.

ఒకటా రెండా. డజన్ల కొందీ చిత్రాలు దెబ్బ తింటున్నాయి. డజన్ చిత్రాలు ఫేలైతే ఒక చిత్రం "మంచిది" కనిపిస్తోంది.

ఈ "నష్ట పరిస్థితి" ఒక రాష్ట్రానికి పరిమితమై వుండలేదు. దేశంలోని అన్ని రాష్ట్రాల స్టుడియోలకు, ఫిల్ము కంపెనీలకు, అవి తీసే చిత్రాలకు వర్తిస్తుంది.

"చంద్రలేఖ"—వరసన ఒక్కొక్క థియేటర్‌లో ఆరు మాసాలవరకు ప్రదర్శించబడింది అలాగే అపూర్వ సహోదరులు. వెనక అంటే టాకీ యుగం కొత్తరోజుల్లో కలకత్తా ఈస్టిండియా ఫిలిం కంపెనీ తయారుచేసిన "సవకుల"ఆ తర్వాత ప్రభాత్‌వారి "అమర్‌జ్యోతి" వంటి చిత్రాలు—వరసన కొన్నేసి వారాలు— నెలలు వరసగా ప్రదర్శించబడేవి.

న్యూ థియేటర్స్‌వారి "దేవదాస్" చిత్రం— 52 వారాలు ప్రదర్శించబడిందట ఒకనగరంలో.

ఆ రోజులు "స్వర్ణయుగం" అనవచ్చు. ఇదీ "స్వర్ణయుగం" కాకపోదు.

"సినిమా" ప్రజల దైనందిన జీవితావసరంగా పరిణమించిన కాలంలో "గిరాకీ" ఎప్పటికీ వుండనే వుంటుంది. కాని, అది తగ్గితే అలా తగ్గిపోవడానికి ఒక్కటే కారణమై వుండాలి.

అది చలనచిత్రాలలోని దోషం.

చలన చిత్రాలు ఈ విధంగా వైఫల్యం పొందడానికి కారణ మేమిటని పరిశీలనగా యోచిస్తే. మూడు కారణాలు కనిపిస్తాయి.

మొదటిది కథాలోపం. చలన చిత్రానికి "కథ" కేవలం పత్రికలు బయలుదేరినప్పటినుంచి ఘోష పెడుతున్నాయి. విమర్శకులు ముక్తకంఠంతో చాటుతున్నారు. కాని ఏం లాభం— నూటికి 90 మంది నిర్మాతలకు ఈ మాట వినిపించదు.

కొంతమంది నిర్మాతలకు ఫిల్ముకథల విషయంలో "చౌర్యం" ఒకటి బాగా అలవాటయింది.

ఎంతకాలం విదేశ చిత్రాలనుంచి అపహరించిన కథ సంవిధానం మార్పు కూర్పులతో ఏవరేకుండా తయారయ్యే "సీరపపు" చలన చిత్రాలను ప్రజలు చూడడానికి ఇష్టపడుతారు?

ఎంతకాలం "పాడిందే పాటగా" అక్కాయి— అమ్మాయిల ప్రణయ గాథలను, జానపదగాథలను చూస్తారు.

వినోదానికి కొత్తదనం ప్రధానం. ఈ సూత్రానికి అనువర్తించనివి, ఒక్క పౌరాణిక చిత్రాలు మాత్రమే.

గత 37 సంవత్సరాలలోను మన నిర్మాతలు అష్టాదశపురాణాలను గాలించి, ఒక్క దేముణ్ణి కొంతంగా ఏ మూలా అదృశ్యమై వుండకుండా తెరమీదికి లాక్కువచ్చారు. ఆ దేముళ్ల రూపం ఒకటేకాని. తెరమీద మాత్రం దశరకాలుగా స్వరూప సాక్షాత్కార మిప్పిస్తూవచ్చారు నిర్మాతలు.

న్యూ థియేటర్స్‌వారి చిత్రాలు చాలమట్టుకు ప్రత్యేక ప్రసిద్ధి పొందినవంటే వాటిలోని కథల విశిష్టతే దీనికి కారణం.

నిర్మాతలలో కళాదృష్టి కలవారు 'బాక్సు ఫీస్'ను కొంతవరకు దృష్టిలో పెట్టుకొని చిత్రాలను తయారుచేసేవారు లేకపోలేదు. వీరి సంఖ్య చాలా తక్కువ. చదువుకోనివారి సంఖ్య హెచ్చు. వీరికి లక్ష్యం ఒక్కటే—"డబ్బు"—.

ఈ డబ్బు సంపాదనకు వీరు అనుసరించే సూత్రం "పుస్‌బాల్ ఫూల్స్ పెర్ముటేషన్ సిస్టం" వంటిది. ప్రణయగాధ— కిరాయినటులతో వేసే కాంట్రాక్టు నాటకంవలె—నాయికా నాయకులు— పేరుపొందినవాళ్లు కావడం—నాలుగుడాన్సులు— ఎన్నెండు పాటలు— హాస్యం—వీటి "మిశ్రయంపు"లో ప్రజల్ని మభ్యపెట్టడానికి నిర్మాత చేసే యత్నంలో తన మూలింట 10 వంతుల వాటా డబ్బుకోసం డిస్ట్రిబ్యూటర్ ఎగబడతాడు

గత ఆరేళ్లనుంచే ఇదే పద్ధతి. దీనిలో మార్పులేదు ఇంక ఫిల్ములలో కొత్త కథ లెలావస్తాయి ప్రేక్షకులు "క్రొత్తకోసం ఏదే తహతహ" ఎలా తీరుతుంది?

రెండవ కారణం నిర్మాతల అవజ్ఞ:

నిర్మాతలలో అనేకులకు కళా దృష్టి —విద్యా సంస్కారాలు పూజ్యం కావడంవల్ల—"ఉత్తమ సాహిత్యం" అంటే ఏమీ తెలియదు. అది ఎక్కడ లభిస్తుందో అంతకంటె తెలియదు.

స్టుడియోకు ఎవరైనా. ఏ పండితో. ఏ డెస్లా ఏమో వచ్చి. గంభీరమైన పదజాలంతో "ఆప్ తో ఫిలిం ఇండస్ట్రీ కె బుడా హై" అని ప్రారంభించేసరికి నిర్మాత— ఉబ్బి తబ్బిబ్బై—పాటలు— మాటలు వ్రాయవలసిందిగా వెంటనే ఆదేశిస్తాడు.

స్టుడియోలలోనైనా, ఫిలిం కంపెనీలలోనైనా వీరిదే ఇప్పుడు గుత్త. కొత్త రచయితలకు స్టుడియో గేటులాటే ప్రవేశం లేదు.

కొత్తరచయితలను ఆహ్వానించాలనే తలంపు నిర్మాతలకు కలగదు. కొత్తరచయితలు పంపే కథలను చదవడానికి ఓపిక వుండదు. అప్పుయి వున్న నవలా సాహిత్యాన్ని చూడడానికి తీరిక వుండదు.

బ్రిటన్, హాలీవుడ్‌లలోని నిర్మాతలు ఇదే విధంగా వర్తిస్తే ఏనాడో అక్కడి కంపెనీలు స్టుడియోలు మూతపడివుండేవి.

పేరుపొందిననవలలను కొనడానికి వారు జంకరు "గాన్ విత్ ది విండ్", "ప్రయిడ్ అండ్ ప్రజుడిస్", "ఉదరింగ్ హైట్స్" "జేన్ ఐర్" మదాంబోవరీ, 'సిటాడెల్' "కార్సికన్ బ్రదర్స్" "త్రీ మస్కెటీర్స్" వంటి చిత్రాలనువారు తయారు చేస్తారు కనకనే వాటిని చూడడానికి ప్రపంచంలోని దేశదేశాల ప్రజలు ఎగబడుతారు. అందుకనే వారి చిత్రాలు విజయం పొందుతాయి.

ఈ చిత్రాలలోని కథల చౌర్యానికి పూనుకొనడానికి బదులు స్వతంత్రంగా కొత్త కథలను వ్రాయించాలనే ఆలోచన వీరికి పుడితే ఎంత బాగుండేది!

హిందీ చలనచిత్ర రంగంలో—ఒక డైరెక్టరున్నారు. ఆయన కవి—రచయిత కూడా. కొత్త రచయితలు కథలు తెచ్చి ఇస్తే ఓపికగా చదువుతాడు. పాటలు రాసి చూపిస్తే శ్రద్ధగా చూస్తాడు.

పాట బాగుంటే పది రూపాయలు. కథ బాగుంటే ఎంది రూపాయల ఇచ్చి పుచ్చుకొంటాడు. స్వల్పంగా మార్చి ఆ పాటనే వెయ్యి రూపాయలకు అమ్ముకుంటాడు, కథమీద 20,000 రూపాయలు సంపాదిస్తాడు. తానే దర్శకత్వం వహిస్తే మరో 30,000 రూపాయలు తీసుకొంటాడట.

నిర్మాతలు కొత్త రచయితలను ఆహ్వానించి అవకాశ మిచ్చినపుడే ఇటువంటి దురలవాట్లు కుదుముట్టుతాయి.

మూడవ కారణం: సంగీతం.

ఈ సంగీతం ఒక సమస్య. "ఫిల్ము సంగీతం" అనేది ఇప్పుడు చలామణీ అవుతున్నది దీనిని శాస్త్రజ్ఞులు ఏవగించుకొంటున్నారు.

ఆరోహణావరోహణలు — స్వరాల కల్పన లేకుండ, యంత్రవాద్యాల సుమధుర ధ్వనులకు అనుగుణమైన పాశ్చాత్య సంగీతం—వినడానికి ఇంపుగా "తేలిక"గా వుంటుంది.

ఇదే "ఫిల్ము సంగీతం"గా చెలామణీ అవుతోంది,

అయితే మన సంగీతదర్శకులు ఈ "తేలిక" అన్న శబ్దానికి బహుళమైన అపార్థం కల్పించారు. "తేలిక" అంటే—"పాశ్చాత్య" సంగీత మిశ్రమంకూడా వుండాలని వీరి అభిప్రాయం కాబోలు!

కనకనే "గజల్"లో "హవాయియన్ ధుంబా" ధ్వనిస్తుంది. అంతేకాదు. ఉన్న కొలదిమంది సంగీత దర్శకులు ఈ మధ్యనే తారల మాదిరిగా "ఫ్రీలాన్సింగ్"ను అవలంబించడంలో సంగీత దర్శకుడు రామచంద్ర చిత్రే అన్నట్లు ఒకే విధమైన ట్యూనులే వరసన కొన్ని చిత్రాలలో వినే మరవస్త పడుతోంది.

కథ మంచిదైతే ప్రేక్షకులకు ఆకర్షణ కలుగుతుంది. సంగీతం బాగుంటే - ప్రేక్షకులు పదే పదే చిత్రాన్ని చూడడానికి వస్తారు.

నిర్మాతలకు ఈ "రిపీట్ ఆడియన్స్" యోగమే లాభయోగం.

ఈ యోగం కలగడానికి సూచించబడిన ప్రక్రియ ఒక్కటే - కొత్త కథలు - కొత్త సంగీతం - ఈ ప్రక్రియను ఎంత త్వరలో నిర్మాతలు ఆచరణలో పెడితే —అంత త్వరలో పరిశ్రమకు ముక్తి, రక్తివి.

["ఫిల్మిండియా"లోని వ్యాసం ఆధారంగా]

చిత్రజగతి

రేహనా, దేవ్ ఆనంద్, యాకూబ్‌లు నటించిన బొంబాయి లోటస్ ఓరియంటల్ ఫిలింస్‌వారి "దిల్‌రూబా" చిత్రం మద్రాస్‌లో త్వరలోనే విడుదలకానుంది.

* * *

బొంబాయ్ నవకేతన్ పిక్చర్స్‌వారు "బాజీ" అనే చిత్రం తయారుచేస్తున్నారు ఈ చిత్రంలో గీతబాలి, దేవ్‌ఆనంద్, కల్పన కార్తిక్‌లు అభినయిస్తున్నారు.

* * *

పంచోలీ ఆర్ట్ ప్రొడక్షన్స్‌వారు నూతన్, నసీర్‌ఖాన్, బిపిన్ గుప్త మున్నగువారితో "నగీనా" అనే చిత్రం నిర్మిస్తున్నారు.

"విద్యార్థులకు జ్ఞానతృష్ణ ప్రధానం కావాలి"

సమ్మెలు, ఉద్యమాలు తగవని శ్రీ రామకృష్ణరాజుగారి హితవు

మద్రాసు, అక్టోబర్ 20—

సమ్మెలు, పికెటింగ్, ఉద్యమాలు పరిపక్వం చెందని మనస్సులను పెడద్రోవను పెట్టుతవి కాబట్టి విద్యార్థులకు అవి ఎంత మాత్రం తగవని మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ ఆర్. వి. రామకృష్ణరాజుగారు నిన్న సాయంకాలం చూళై (చెన్నపురి)లోని హిందూ యూనియన్ కమిటీ స్కూలు వ్యర్థోత్సవాలకు అధ్యక్షతవహించిన సందర్భంలో వక్కాణించారు. పిల్లలు భావి భారత భాగ్యవిధాతలని పేర్కొంటూ ముమ్ముందు గురుతరబాధ్యతలు వహించడానికి ఇప్పటినుంచే ఉత్తమశిక్షణ పొందాలన్నారు.తమకు విర్ణయించిన విద్యావిధానంతో సంపూర్ణమైన ప్రయోజనం పొందడానికే విద్యార్థులు దీక్ష వహించాలన్నారు.

హిందూ యూనియన్ కమిటీ స్కూలు అధిపతులకు, విద్యార్థుల తలిదండ్రులకు సద్భావమంతగా లేకపోవడంగురించి ప్రస్తావించి ఏవయినా లోపాలు వున్నట్లయితే చట్టబద్ధంగా తొలగించడానికి ప్రయత్నించడం మంచిదన్నారు విద్యాబోధనే ప్రధానంగా పరిగణించి స్కూలు యజమానులతో సహకరించవలసిందని ఉద్బోధించారు.

శ్రీ జి పెద్దపతి చెట్టియార్ వందన సమర్పణతో నాటి ఉత్సవం ("పేరెంట్స్ డే") సమాప్తమైనది.

నియోజకవర్గాల విభజన

ఫిర్కా, తాలూకాలను పునర్నిర్మించాలని రైతు కాంగ్రెస్ అధ్యక్షుని సూచన

విజయవాడ, అక్టోబర్ 16—

ఆంధ్రరాష్ట్ర రైతుకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొత్తిపాటి వెంకటసుబ్బయ్యగా రిలా వ్రాస్తున్నారు.

"ఇప్పటి తాలూకాలు ప్రజా సౌకర్యము ను చూడకుండ ఆనాటి జమీందారుల వీలును బట్టి యేర్పరచినట్టివి. పూర్వం ప్రకారమే ఇప్పుడు శాసన సభా నియోజక వరములు యేర్పరచుట యేమాత్రం సబబుకాదు. ప్రజాప్రభుత్వంలో ప్రజా సౌకర్యములు గమనించి ముందు ఫిర్కాలు. వానిని బట్టి తాలూకాలు ఒక పరిమితి గల జనాభాతో నూతనంగా ఏర్పాటుచేసి శాసన సభా వియోజక వర్గములు యేర్పరచుట ప్రభుత్వానికి ముఖ్య కర్తవ్యం కాగలదు

"జమీందారీలు రద్దుఅయినవి గాన ప్రభుత్వం వారు పునరాలోచన చేసి వియోజకవర్గాలు ఏర్పాటు చేయగోరుచున్నాను. ప్రస్తుతం వున్న తాలూకాలు ప్రజాసౌకర్యము న కుదాలా భంగకరంగా వున్నవి. శాశ్వతంగావుండే వియోజకవర్గముల విషయములో జాగ్రత్తగా ఆలోచించి చేయవలసి యుండును శాసనసభావియోజక వర్గములసరిజేయ మద్రాసులో సమావేశమైన సబ్ కమిటీవారు ఈ సమస్యను ప్రభుత్వదృష్టికి తే గలరని ఆశిస్తున్నాను."

"కాలీఘాట్"

ఆచార్య కిశోర్ సాహూ స్వతంత్రంగా నిర్మిస్తున్న "కాలీఘాట్" హిందీచిత్రానికి ఔట్‌డోర్ దృశ్యాలు ఉదకమండలంలో తీయబడుతున్నవి. కిశోర్ సాహూ బృందం ఉదకమండలంనుంచి సింహళం వెళ్ళిఅక్కడ కూడా కొన్ని ముఖ్య ఘట్టాలు షూట్ చేయనున్నట్లు తెలుస్తున్నది. "అగ్"చిత్రం ఛాయాగ్రహణంతో భారతదేశాన్ని ఉత్పాతలుగం చిన సుప్రసిద్ధ ఆంధ్రఛాయాగ్రాహకులు శ్రీ వి.ఎన్. రెడ్డిగారు ఈ చిత్రానికి చీఫ్ కమెరామెన్. సాహూ ఈ చిత్రానికి సంభాషణలు సమకూర్చాడు. దర్శకత్వం కూడా వహిస్తున్నాడు. ఒకే గారి సినారాయ్, ఆశామధుర్, ఇందిరాఎంచల్ అనే ముగ్గురు కొత్త తారలను వెండితెరకు సమర్పిస్తున్నాడు.

సూరజ్‌ముఖి

మనరాన్‌లోని ప్రాఫసిలింసువారిద్వారా సూరజ్ ముఖి హిందీ చిత్రం సాగర్ టాకీస్‌లో ఈ నెల 20 వ తేదీన విడుదల చెయ్యబడింది.

ఈ చిత్రంలో రేహానా శ్యామ్. గోప్. యశోధర కట్జూ మురాఖోటే మున్నగు వారు నటించారు కథాకన్నృత్యాలు ఈ చిత్రంలో ఒక విశేషం.

ఈ చిత్రాన్ని బొంబాయి మునావాజ్ పిక్చర్స్ వారు నిర్మించారు ఓ పి. దత్తా డైరెక్టు చేశారు.

ఢిల్లీలో అగ్నిప్రమాదం

క్లిల్లి సర్దార్ బజార్‌లో ఇటీవల సంభవించిన గొప్ప అగ్నిప్రమాదం, ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ పంజాబ్‌లో ఒకాదాంవ్ ప్రాజెక్టు సందర్శన మొదలైన దృశ్యాలతో ఇండియన్ న్యూస్ రివ్యూ చిత్రం విన్నటినుంచి దేశమంతటా విడుదల చెయ్యబడుతున్నది.

మద్రాసు మంత్రులు

మద్రాసు, అక్టోబర్ 18—

మంత్రి శ్రీ ఏ బి. షెట్టి అక్టోబర్ 20 వ తేదీని కారులో కాళహస్తి వెడతారు. అక్కడనుంచి కాట్పాడి వెళ్ళి 21 సాయంకాలానికి చెన్నపురికి తిరిగివస్తారు.

మంత్రి బెజవాడ గోపాలరెడ్డిగారు అక్టోబర్ 27 వ తేదీని చెటినాడులు పర్యటించనున్నారు. ఎల్లపూర్, రామనాథపురం, ఎంబన్, రామేశ్వరం, ధనుష్కోటి, పుదుకోట్ట. తంజావూరు సందర్శించి నవంబరు మూడవ తేదీని మద్రాసును మరల వస్తారు.

లలిత కళల అభివృద్ధికి ఇతోధిక కృషి

కర్నూలు సభలో ప్రబోధం

కర్నూలు, అక్టోబర్ 14—

"ఆంధ్రదేశంలో లలితకళలు హీనస్థితిలో వుండడానికి కారణం వాటికి తగినంత ప్రోత్సాహం లేకపోవడమే. రాజులు పోయినారు. నేడు ప్రజలే రాజులు ప్రజలచే ఏర్పాటు చెయ్యబడిన పరిషత్తులే నేడు కళారాధనకు పూనుకోవాలి. ప్రతి సామాన్యుడు లలితకళలను అర్థంచేసుకొని ఆనందించే మహాభాగ్యాన్ని కలిగించే ప్రభారానికి నేడు కర్నూలు మండల లలితకళా పరిషత్తువంటి సంస్థలు ఎన్ని అయినా అవసరం" అని కర్నూలుజిల్లా మునసబు. మెజిస్ట్రేటు శ్రీ పి రఘునాథశాస్త్రిగారు కర్నూలు మండల లలితకళాపరిషత్తువారు జరుపనున్న శరన్నవరాత్రి కోత్సవాలను ప్రారంభిస్తూ వక్కాణించారు. సభకు స్థానిక కవిపండితులు, పురప్రముఖులు పలువురు వచ్చారు. శ్రీ రఘునాథ శాస్త్రిగారు తమ పారంభోపన్యాసంలో విద్య పరమావధి ఉద్యోగాలు చెయ్యడమే కాక, జీవితమర్మం తెలుసుకొని మానవసంఘాన్ని ఉన్నత స్థితికి గొనిపోగల కళారాధనవంటి మహత్కార్యాలను సాధించడమేనని చెప్పారు.

పిమ్మట "ఆంధ్రాభ్యుదయం" అనే విషయాన్ని గురించి శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రి గారు ముచ్చటించారు. ఆంధ్రుల అభ్యుదయం అనే రథానికి రాజకీయ రంగం, కళారంగం, సాంఘిక రంగం, ఆర్థికరంగం నాల్గు చక్రాలవంటివని, అవి సరిగా వున్నప్పుడే రథం సరిగా నడువగలదని ఆయన చెప్పారు.

మన నాయకులలో ఐకమత్యం లేకపోవడం చేత రాజకీయరంగంలో ఉత్తమచరిత్రనుసృష్టించుకోలేక పోయామన్నారు. చాలినంత పోషణలేక కళారంగం కుంటుపడుతున్నదని చెప్పారు ముఖ్యంగా సారస్వతరంగంలో చక్కని విమర్శలు లేకపోవడంవల్ల, క్రొత్త ప్రాతల మధ్య ఏర్పడ్డ ఘర్షణవల్ల మనం ముందుకు పోజాలకున్నామన్నారు. సాంఘిక రంగంలో ఎంతో వెనుకబడి వున్నామని చెప్పక తప్పదన్నారు. మద్రాసు రాష్ట్రం నాల్గు విభిన్న ప్రాంతముల వారిచే ఏలింపబడుటచేత ఆంధ్రుల ఆర్థికాభివృద్ధికి తగిన అవకాశాలు కనిపించడం లేదని పలికారు. వీటన్నటిని గమనిస్తే విశాలాంధ్ర రాష్ట్రం అవతరించనిదే ఆంధ్రాభ్యుదయం అసంభవమని వచించారు.

షేక్ దావూద్ సాహెబ్ క్రొత్తప్రాత కవిత్వాలను గురించి ముచ్చటించారు పిమ్మట, శతావధాని శ్రీ ఉప్పల వేంకటశాస్త్రిగారి కావ్యగానంతో సమావేశం ముగిసింది.

జీవితావసర వస్తువుల ధరల ఎరుగుదల

నగరిలో మధ్యతరగతి ప్రజల యిబ్బందులు

నగరి, అక్టోబరు 17—

ఇచ్చట వంటచెరకుధర విపరీతంగా రోజు రోజు పెరిగిపోతున్నది. ఒకగుండు వంటచెరకు రు. 1-8-0 లకు అమ్ముతున్నారు. ఈ విధంగా నిత్యావసర వస్తువుల ధరలన్ని అంతులేకుండా విపరీతంగా పెరుగిపోవడంవల్ల మధ్యతరగతి వారునిత్యజీవితాన్ని గడపలేక నానాచిక్కులకు గురిఅవుతున్నారు.

నిన్న, నేడు ఆకాశమంతటా కారుమబ్బులు క్రమ్ముకుని ఈదరగాలితో వర్షం కురుస్తున్నది. ఈ రెండునాలుగు మొత్తం నాలుగుడిక్కుల వర్షం కురిసింది.

అస్సాం బాధితులకు వినయాశ్రమం విరాళం

కావూరు, అక్టోబర్ 10—

వినయాశ్రమంలో జూలై 19 వ తేదీన ఆరంభించబడి అక్టోబర్ 9 వ తేదీ ఉదయం 9 గంటలకు గాంధిజయంత్యుత్సవం సందర్భంలో జరిగినసూత్రయజ్ఞంలో వడుకబడిన నూలు 865 చిలపలు ఆశ్రమం తరపున నడుపబడే శ్రీ తిలక్ జాతీయ పాఠశాల, నవీన విద్యాశాల, కావూరులోని ఉపాధ్యాయ, విద్యార్థి బృందములచే పాటశాల వున్న రోజులలో రోజుకు ఒక గంట చొప్పున వడుకబడిన నూలు 330½ చిలపలు వెరసి 1201½ చిలపల విక్రయం విలువ అస్సాం బాధితుల ఉపయోగార్థం గాంధీ జాతీయ స్మారక నిధి (ఢిల్లీ)కి పంపబడుతున్నది.

ప్రత్యేకంగా కృషిచేసిన వ్యక్తులు శ్రీ తుమ్మల అప్పయ్యగారు, వారి కుటుంబం వారిచ్చిన 50 చిలపలు: శ్రీ నేతి వెంకటాచలపతిగారు ఇచ్చిన 38 చిలపలు వెరసి 88 చిలపలు విలువ కూడ పై విధంగానే పంపబడుతవట

(9 వ పేజీ తరువాయి)

హృదయం ఆనందపడసాగింది. నిజానికి ఇప్పుడు తనవనిమిన గాక. తన ఆకాశ సౌధాలమీదనే పదాపడి బ్రతుకుతున్నాడు.

అయితే ఆ ట్రేడ్ యూనియన్ కార్యదర్శి మాత్రం వర్గపోరాటాన్ని గురించి శ్రీరావు ఇంకా నేర్చుకోలేదని తలుస్తున్నాడు. అందుకని అతడు వర్గపోరాటంమీద, మనిషి బ్రతకడానికి కావలసిన ప్రాథమిక సాధనాలమీద, నూతన సమాజ నిర్మాణానికి జరగవలసిన తతంగాలమీద శ్రీరావుకు ఉపన్యాసా లివ్వడం ప్రారంభించాడు. శ్రీరావుకి వ్యక్తిత్వానికి ప్రాధాన్యతనిచ్చే తత్వం ఇంకావున్నదని, అనకంటె తప్పనదదివిన ప్రజలపై అతనికి గల ఏహ్యాభావం ఇంకా పోలేదని ఆ కార్యదర్శి తలపోయ సాగాడు. కులతత్వం ఇంకా శ్రీరావులో వున్నదని, అతడు సంతాన నిరోధ పద్ధతులను అనులంబదకపోవడంవల్ల అతడు స్త్రీల విషయంలో కూడా సంకుచితదృష్టి కలవాడని ఆ కార్యదర్శి అనసాగాడు. అందుకు ట్రేడ్ యూనియన్ కార్యదర్శులకేనేతకుకూడా ఇనుగొంటుతో. ఉక్కుపట్టులతో, భౌతిక దృక్పథంతో జీవితాన్ని విమర్శించుకోమని శ్రీరావుకు ఎదుపదే ఉపదేశించాడు.

ఆ ఉపదేశాలన్నిటినీ శ్రీ రావు నోరు తెరచి విన్నాడు. ఆ ఉపదేశాలవెనక గల తీవ్రతను, కార్యసాధకత్వాన్ని అతడు ఒకొక్కసారి గమనిస్తాడు. ఒకొక్కసారి భవిష్యత్తు యూనమిరాల స్వర్గాలు అతనికెంతో తనుక్కుమనడం కూడా కద్దు.

భద్రతా సంఘ సభలో వచ్చే బుధవారంనాడు కాశ్మీర్‌పై తిరిగి చర్చ

—డిక్సన్ నివేదిక పరిశీలన సంభవమట

లేక్ సక్సెస్, అక్టోబర్ 20—

భద్రతా సంఘం సర్ ఓవెన్ డిక్సన్ నివేదికను గురించి వచ్చే బుధవారంనాడో లేక గురువారంనాడో చర్చించగలదని అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది.

కాశ్మీర్ సమస్యను గురించి సాధ్యమైనంత త్వరలో చర్చ జరపాలని సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ఎన్నోసార్లు పట్టుబట్టగా అక్టోబర్ మాసానికి భద్రతాసంఘం అధ్యక్షుడు వారెన్ ఆస్టిన్ ఈ సమావేశాన్ని బుధవారంనాడు ఏర్పాటు చేస్తున్నాడని అమెరికా వర్గాలనుంచి తెలుస్తున్నది.

కాశ్మీర్ సమస్యను గురించి చర్చించడానికి భద్రతాసంఘం సంసిద్ధంగానే ఉన్నదని సర్ జఫ్రుల్లాఖాన్‌కు తెలియపరచగానే కరాచీనుంచి కొందరు నిపుణులను ఇక్కడికి పిలిపించడం కోసం తనకు ఒక వారంరోజులు వ్యవధి కావాలని ఆయన కోరారు. ఈ నిపుణులు లేక్‌సక్సెస్‌కు చేరుకున్న తరువాతనే కాశ్మీర్ సమస్య ఏ రోజున చర్చించబడేదీ తేదీ నిర్ణయించబడగలదని కూడా తెలుస్తున్నది.

ఈ సమస్యను గురించిన చర్చలలో ఎప్పుడు వరితే అప్పుడు పాల్గొనడానికి ఇండియా ప్రతినిధివర్గం తన సంసిద్ధతను తెలియపరచినట్లు తెలుస్తున్నది.

సర్ ఓవెన్‌డిక్సన్ సిఫారసులపై ఇండియా ప్రతినిధివర్గంకాని, పాకిస్తాన్ ప్రతినిధివర్గం కాని, ఇంతవరకు ఎట్టి సిఫారసులు చెయ్యలేదు, అలాగే ఈ సమస్యపై భద్రతాసంఘంలో తాము అవలంబించగల వైఖరిని గురించి కూడా వీరు ఇంతవరకు ఎట్టి సూచనా చేయలేదు. ఏ మైనా కాశ్మీర్‌పై దండయాత్ర చేయడం ద్వారా పాకిస్తాన్ దురాక్రమణకు పూనుకున్నదని ఇండియా తన వాదాన్ని పునరుద్ఘాటించగలదని, అప్పుడు పాకిస్తాన్ ఇండియాపై తిరిగి తన ప్రత్యారోపణలను పేర్కొనగలదని తెలుస్తున్నది.

భద్రతాసంఘంలో ఇండియాకు సభ్యత్వంలేదు. భద్రతాసంఘం సమావేశమైనప్పుడు. పాకిస్తాన్ వాదాన్ని వినిపించడానికి సర్ జఫ్రుల్లాఖాన్ ఆహ్వానింపబడగలడని. అయితే వోటింగ్‌లో పాల్గొనే హక్కు ఆయనకు ఉండదని తెలుస్తున్నది.

ఈ సమస్యపై ఇతర ప్రతినిధివర్గాల అభిప్రాయాలు ఏమి తెలియకపోయినా అమెరికా మాత్రం సంపూర్ణమైన తాటస్థ్యం వహించగలదని తెలుస్తున్నది.

మిత్రరాజ్యసమితి మధ్యవర్తి హోఁదారో కాశ్మీర్ వివాదం పరిష్కారానికి తాను ఉభయులకూ ఆమోదయోగ్యమైన మార్గాన్ని కనుగొనలేకపోయానని, ఇంక వివాద పరిష్కార బాధ్యతలను వాది ప్రతివాదులకు వదలిపెట్టడమే మంచిదని సర్ ఓవెన్‌డిక్సన్ సిఫారసుచేసిన సంగతి పాఠకులకు విదితమే.

ఈ విషయాన్ని అక్టోబర్ 25 వ తేదీని చర్చించడం ఇండియా ప్రతినిధివర్గానికి అనుకూలంగా ఉండగలదా? అని భద్రతాసంఘం ఈ నెల అధ్యక్షుడు వారెన్ ఆస్టిన్ ఇండియా ప్రతినిధి వర్గం నాయకుడు శ్రీ బి. యన్. రావుగారిని ప్రశ్నించగా తన ప్రభుత్వంతో సంప్రతించి చెప్పగలనని ఆయన వారెన్ ఆస్టిన్‌కు చెప్పినట్లు తెలుస్తున్నది. బహుశా ఈ తేదీకి కొంతముందుగానే చర్చ జరపవలసిందని శ్రీ బి. యన్. రావుగారు కోరగలరని భావించబడుతున్నది.



హెచ్.యం.వి:
అల్లైడు ప్రొడక్షన్సు వారి
"పరమానందయ్యశిష్యులు"
టాకీ గీతములు

28700
శ్రీ కె. శివరావు
ఆలోకం ఈలోకం
శ్రీ కె. శివరావు ★ శ్రీమతి ఏ. వి. సరస్వతి
చిల్లర రాళ్లకు

తమిళ్‌నాడు టాకీస్ వారి
"అదృష్ట దీపుడు"
టాకీ గీతములు

28701
శ్రీమతి ఏ. వి. సరస్వతి ★ శ్రీ వి. జె. వర్మ
ఓహో! బొమ్మా
తారకము తీసి

28702
శ్రీ ఏ. రామారావు
రామ రామ
జయము జయము

"హిస్ మాస్టర్స్ వాయ్స్"



అధునిక వంటకొల్లు రుచిగా, తాజాగా తయారుచేసేందుకు నవీన సాధనం

★

తుషార్

విటమిన్సుగల వనస్పతి

★

తుంగభద్రా ఇండస్ట్రీస్ లిమిటెడ్., కర్నూలు.

ముఖ్యమైన డిస్ట్రిబ్యూటర్లు:

తమిళనాడు, ఆంధ్రదేశము, మద్రాసు- మెస్సర్సు టి. కన్న అండ్ కంపెనీ, ఖలీలిమానన్సు - 35 బొంబుబోర్డు, మద్రాసు

మైసూరు స్టేటు- మెస్సర్సు నెట్టాకులప్ప నారాయణస్వామి అండ్ కంపెనీ, 200, సుల్తానుపేట - బెంగుళూరు సిటీ

హైదరాబాదు సంస్థానం- మెస్సర్సు కానర్‌మల్ అండ్ కంపెనీ, 8568/1 అండ్ 2 జేమ్సు వీధి, సికిందరాబాదు.

ఆంధ్రసాహిత్య చరిత్ర సంగ్రహం

క్రీ. శ. 1800 వరకు

కర్త శ్రీ ఖండవల్లి లక్ష్మీరంజనం, ఎం. ఏ. ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆంధ్ర శాఖాధ్యక్షులు పీఠిక శ్రీ సురవరం ప్రతాపరెడ్డిగారు. ఎ.బి.ఎల్.

ఇందు గద్య, పద్య, శతక, యక్షగాన, గేయ వాఙ్మయ వివరణం తెలంగాణ రచయితలతో సహా కవుల సంగ్రహచరిత్ర వ్రాయబడినవి.

350 పేజీలు 3 రూపాయలు మాత్రమే

ఆంధ్ర బుక్ హౌస్, సుల్తాన్ బజారు, హైదరాబాదు

ఇంగ్లీషు తెలుగు డిక్షనరి.

13 వేల పదములు గలిగి 800 పేజీలపుస్తకము పూర్తి క్యాలికో బైండు వెల 4/8/- పోస్టేజి ప్రత్యేకం, వ్యాపారస్తులకు కమీషన్ యివ్వబడును

వలయువారు: బాలసరస్వతీ బుక్ డిపో,

పోస్టుబాక్సు నెం. 3   కర్నూలు.

గాంధి హోమియో హాల్

మేజస్ట్రేటు కోర్టువద్ద, కాకినాడ.

అనేక యోగ్యతాపత్రములుపొంది చౌకఅయిన మా 72 రకముల హోమియో సిద్ధౌషధములను అన్నివ్యాధులకు ఉపయోగింపుడు.

అంతటా స్టాకిస్టులు కావలెను.

గొడవర్రు గ్రామంలో 150 జతల ఎడ్లను పూన్చిన రథంలో ఊరేగించబడుతున్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్

విజయవాడలో శ్రీ జయప్రకాశ్ దంపతులు: ఎడమవైపున శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారిని, కుడివైపున శ్రీ గుత్తా రాజారావుగారిని చూడవచ్చు

ఆంధ్రదేశంలో జయప్రకాశ్ నారాయణ్ పర్యటన సమాప్తి

తెనాలి, అక్టోబరు 15—

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ 12 వ తేదీ రాత్రి తొమ్మిదిగంటలకు రేపల్లెనుంచి తెనాలికి వచ్చారు. జనపతిరాయ్ మెమోరియల్ క్లబ్బు ఆవరణలో సుమారు పదివేల ప్రజలకు పైగా శ్రీ జయప్రకాశ్ రాకకై సాయంకాలం 5 గంటలనుంచి వేచికొని వున్నారు.

బహిరంగ సభలో శ్రీ జయప్రకాశ్‌కు మునిసిపల్ కౌన్సిల్‌వారు పౌరసన్మానం చేశారు. తెనాలి వర్తక సోషలిస్టు పార్టీవారు 4,116 రూపాయలు, ఇతర సంఘాలు తరపున సుమారు 1,000 రూపాయలు సమర్పించబడినవి. సభకు మునిసిపల్ చైర్మన్ శ్రీ సన్నపనేని వెంకట్రావుగారు అధ్యక్షత వహించారు. శ్రీ జయప్రకాశ్‌గారి ఉపన్యాసాన్ని శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు తెనిగించారు. తెనాలి బట్టల వర్తకులు, గుమాస్తాల సంఘంవారు వినతిపత్రంతో పాటు 116 రూపాయలు, హోటలు వర్కర్సు యూనియన్‌వారు 116 రూపాయలు, రజక సంఘంవారు 116 రూపాయలు వినతిపత్రాలతో సమర్పించారు. నేకాలి వండ్లవర్తక సంఘంవారు, గాంధీజీ గోడౌన్సువారు కూడావిధి సమర్పించారు. విధివి సమర్పిస్తూ ఆందులో కొంతభాగం బొంబాయి సమ్మెకు ప్రత్యేకించవలసిందిగా కోరారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వేదికపైన సోషలిస్టుపార్టీ జెండాను జయజయధ్వానాలమధ్య ఎగురవేశారు. పోస్ట్ అండ్ టెలిగ్రాఫ్ వర్కర్ల యూనియన్‌వారు లోయర్‌గ్రేడ్ స్టాఫ్‌వారు శేసిది పొందుచేసి వినతిపత్రం సమర్పించారు.

తాలూకాలో పర్యటన

12 తేదీ పుదయం 9 గంటలకు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గుంటూరునుంచి చేబ్రోలు వచ్చి దేవళం మండసంవద్ద ఏర్పాటుచేయబడిన పెద్ద బహిరంగ సభలో ఉపన్యసించారు. ఆయనకు చేబ్రోలు సోషలిస్టుపార్టీవారు 650/- రూపాయలు, కొత్తరెడ్డిపాలెంవారు 116 రూపాయలు నిధి సమర్పించారు.

పిమ్మట మోపర్రు గ్రామంలో శ్రీ జయప్రకాశ్‌కు 601 రూపాయలు నిధి సమర్పించారు.

శ్రీ జయప్రకాశ్ అటనుండి మోదుకూరు గ్రామం వెళ్లారు. అచట 300 రూపాయలు నిధి సమర్పణ స్వీకరించి, ఇంటూరు గ్రామం వెళ్లారు. మోపర్రుగ్రామంలో దారిశెట్టి శోమశేఖరరావు లక్ష్మీనారాయణగారు, ఆంధ్రరాష్ట్ర స్థాపన, కాశ్మీర సమస్య మున్నగు కొన్ని జటిల సమస్యలపై ప్రాతపూర్వకంగా యిచ్చిన ప్రశ్నలకు తర్వాత పత్రికా ముఖమున సమాధానాలను పంపుతానని చెప్పారు. ఇంటూరుగ్రామంలో సోషలిస్టుపార్టీవారు 21 రూపాయలు చోడిపాడు గ్రామస్థులు 116/- రూపాయలు వినతి పత్రాలను సమర్పించారు.

కోవెలకుంట్లలో

కోవెలకుంట్ల, అక్టోబరు 16—

నిన్న రాత్రి 10.30 గంటలకు అఖిల భారత సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తనసతీమణి శ్రీమతి ప్రభావతీదేవి, ఆంధ్ర సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగార్లతో కలిసి కోవెలకుంట్లకు వచ్చారు.

సభకు చుట్టువట్ల గ్రామాలనుంచి రెండు వేల మందికి పైగా అరుదెంచారు. రాత్రి 7 గంటలకు రావలసివున్న జయప్రకాశ్ రాత్రి 10-30 గంటలకు వచ్చినప్పటికి ప్రజలు వేచివున్నారు. శ్రీ జయప్రకాశ్ రాత్రి 6 గంటలకు అర్ధగంటలో పుపన్యసించిన తరువాత యిక్కడికి వచ్చారు.

కోవెలకుంట్ల తాలూకా సోషలిస్టు పార్టీవారు సోషలిస్టు నాయకునికి సన్మానం చేశారు.

సభ ప్రారంభం కావడానికి ముందు శ్రీ జయప్రకాశ్‌చే సోషలిస్టు జెండా ఎగురవెయ్యబడింది.

జయప్రకాశ్‌కు తాలూకా సోషలిస్టుపార్టీవారు 488 రూపాయలు, స్థానిక హరిజనులు 5 రూపాయల 5 అణాల 5 దమ్మిడీలు కోవెలకుంట్ల పోస్టల్ యూనియన్‌వారు 4 రూపాయలు నిధిని సమర్పించారు.

జయ జయ ధ్వానాల మధ్య శ్రీ జయప్రకాశ్ పుపన్యసిస్తూ తన్ను సన్మానించినవారికి కృతజ్ఞత తెలియజేశారు. తనకు యిచ్చిన నిధిలో మూడు వంతులు ఆంధ్రదేశ సోషలిస్టుపార్టీ నిర్మాణము పనికై వినియోగింపబడునని, నాలవ పాలు కేంద్ర సంఘానికి యివ్వబడుతుందని తెలియజేశారు.

ఉపన్యాసానంతరం జయప్రకాశ్ సపరివారముగా బనగానపల్లెకు బయలు దేరి వెళ్లారు.

మార్కాపురంలో

మార్కాపురం, అక్టోబరు 18—

అఖిలభారత సోషలిస్టునాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తమ సతీమణితోను, ఆంధ్రరాష్ట్రసోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య, శ్రీ భూపతి కోటేశ్వరరావు, ప్రకాశం, కర్నూలుజిల్లా సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ యం. వెంకటసుబ్బారెడ్డిగార్లతోను కలిసి 14 వ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటకు గుంటూరుజిల్లా పర్యటన ముగించుకొని ఒంగోలునుంచి మార్కాపురం వచ్చారు.

మధ్యాహ్నం అతిథులకు డాక్టర్ యస్. వెంకటేశ్వర్లుగారు విందుచేశారు రాత్రి మోటారువర్కర్సు యూనియన్ అధ్యక్షుడు జనాబ్ మహబూబ్ ఖాన్ విందు చేశారు. 14 వ తేదీ విశ్రాంతి దినం అయినందున ఏ కార్యక్రమంలోను పాల్గొనలేదు. మార్కాపురం స్లేటుమిషన్ ఫ్యాక్టరీ అసోసియేషన్‌వారు అల్పాహారవిందుచేసి 116 రూపాయలు సమర్పించారు. మార్కాపురం న్యాయవాద సంఘంవారు అల్పాహారవిందుచేసి 116 రూపాయలు నిధి సమర్పించారు. అనంతరం హైస్కూలు మైదానంలో బహిరంగసభ ఏర్పాటు చెయ్యబడింది.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ సి. హెచ్. వి. రామయ్యగారు స్వాగతం చెప్పారు. సభకు డాక్టర్ యస్. వెంకటేశ్వర్లుగారు అధ్యక్షతవహించారు. ఆయన శ్రీ జయప్రకాశ్‌ను శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారిని సభవారికి ఎరుక పరచారు. ఆహ్వానసంఘ కార్యదర్శి శ్రీ టి. రామచంద్రరావుగారు స్వాగతపత్రంతోపాటు 215 రూపాయలు నిధి సమర్పించారు. చలకల తయారుచేసే పని వారిసంఘం కార్యదర్శి శ్రీ కే. యల్. సర్వయ్యగారు స్వాగతపత్రం 116 రూపాయలు నిధి సమర్పించారు. మోటారువర్కర్సుయూనియన్ కార్యదర్శి శ్రీ యం. యస్. శాస్త్రిగారు (అడ్వొకేట్) స్వాగతపత్రం, 116 రూపాయలు సమర్పించారు.

శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ తనకు సన్మానపత్రాలు సమర్పించిన వివిధ సంస్థలవారికి కృతజ్ఞత తెలియజేశారు. ఆయన యిచ్చటనుంచి నంద్యాలకు వెళ్లారు.

సోషలిస్టు పార్టీకి గూడవల్లి గ్రామస్థుల 400 రూపాయల విరాళం

గూడవల్లి, అక్టోబరు 14—

అఖిలభారత సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ 12 వ తేదీ మధ్యాహ్నం రెండుగంటలకు గూడవల్లి (రేపల్లె తాలూ కా. గుంటూరు జిల్లా) కి వచ్చారు. గ్రామ సోషలిస్టు పార్టీవారు నాలుగు వందల రూపాయలు, వినయాశ్రమం హిందీ పాఠశాల విద్యార్థులు నలుబది రూపాయలు, పార్టీ నిధికి విరాళమిచ్చారు. శ్రీ జయప్రకాశ్ ఆంగ్లోపన్యాసాన్ని శ్రీ భూపతి కోటేశ్వరరావుగారుఆంధ్రానువాదంచేశారు. ఆంధ్ర సోషలిస్టు పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు సభకు అధ్యక్షత వహించిరి.

చీరాలకు శ్రీ జయప్రకాశ్ రాక

(మన విలేకరి)

చీరాల, అక్టోబరు 13:—

ఈ రోజు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తనగారు. వారి సతీమణి శ్రీమతి ప్రభావతీదేవిగారితో బాపట్ల మీదుగా కారులో చీరాలకు వచ్చారు. గ్రామం వెలుపలనే వేలకొలది ప్రజలుచేరి జయప్రకాశ్ కారురాగానే విజయనాదాలతో స్వాగతమిచ్చి పేరాల గడియారస్తంభము వద్ద నిర్మింపబడిన వేదికపైకి తీసుకవచ్చారు. తదుపరి పేరాల, చీరాల చేనేత కార్మికులు, పేరాల యంగ్ సోషలిస్టు లీగ్‌వారు సన్మాన పత్రాలు సమర్పించారు. పిమ్మట శ్రీ జయప్రకాశ్ సోషలిస్టు పార్టీ కార్యక్రమాన్ని గురించి దేశపరిస్థితులను గురించి ఒకగంటకుపైగా ఉపన్యసించారు. చీరాల పేరాల ప్రజల తరపున శ్రీ జయప్రకాశ్‌కు 116- రూపాయలు సమర్పించబడినవి. కార్మికనేత చేబ్రోలు వెంకట సుబ్బారావుగారి వందన సమర్పణతో సభముగిసింది.

చెన్నపురి ఆగమనం

మద్రాసు, అక్టోబరు 20—

ప్రస్తుతం ఆంధ్రదేశంలో పర్యటిస్తున్న సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గుంతకల్లునుంచి బొంబాయి ఎక్స్‌ప్రెస్‌లో నేటి సాయంకాలం చెన్నపురి వచ్చారు. ఆదివారం నాడు జరుగనున్న రైల్వే మైర్మెన్, డ్రైవర్ల మహాసభలో పాల్గొనే నిమిత్తం ఆయన యిక్కడకు వచ్చారు.

రేపు సాయంకాలం 5-30 గంటలకు గోఖలే హాలులో బహిరంగ సభలో ఉపన్యసిస్తారు.

కరాచీ, అక్టోబరు 17—

పశ్చిమ జర్మనీ వాణిజ్య రాయబారవర్గం నిన్న రాత్రి పాకిస్థాన్‌తో వాణిజ్యపు ఒడంబడిక జరుపుకున్నది. తర్వాత రాయబారవర్గ సభ్యులు పశ్చిమ జర్మనీకి బయలుదేరారు.

ఈ ఒడంబడికను ఉభయ ప్రభుత్వాలు ఆమోదించవలసివున్నది. ఈ ఒడంబడిక ప్రకారం పశ్చిమ జర్మనీ బొగ్గు, రైల్వే పరికరాలు, రసాయనద్రవ్యాలు, వస్త్రాలు ఎగుమతి చేస్తుంది. పాకిస్థాన్ జనుపనార, బట్టలు, గోధుమ, ధాన్యాలు ఎగుమతి చేస్తుంది.

పై చెప్పబడినవ్యాధి యెన్ని సంవత్సరములనుంచి యున్నను, ఏ వయస్సులోయున్నను యెంత బాధపెట్టుచున్నను గ్యారంటీగా బాగు చేయబడును.

పి. సుబ్రహ్మణ్యం,

పరిణామశూలలకు స్పెషలిస్టు,

177, గోవిందప్ప నాయకన్ వీధి, మద్రాసు.

చెన్నపురి

మద్రాసు, అక్టోబరు 20—

మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజి భౌతిక శాస్త్ర విద్యార్థులు ఏర్పాటుచేసిన "ఎగ్జిబిషన్"ను గవర్నర్ భావనగర్ మహారాజా నేడు ప్రారంభోత్సవం చేశారు. భౌతిక విజ్ఞానంపట్ల విద్యార్థులు చూపిన శ్రద్ధాసక్తులను ఆయన ప్రశంసించారు. అభేద్యమైన పింగ్‌పాంగ్‌బెల్, తీక్షణమైన శబ్దం ఏర్పే ఉపాతిగ మున్నగువని ఈ ప్రదర్శనలో వుంచబడినవి. మూడురోజులపాటు జరిగే ఈ ప్రదర్శన ఉదయం తొమ్మిదిగంటలు మొదలు సాయంకాలం ఆరుగంటల వరకు తెరచివుంటుంది. ప్రవేశరుసుం అరణా. బడిపిల్లలకు రుసుం తగ్గించబడుతుంది.

* * *

క్రిందటి సోమవారం సాయంకాలం త్యాగరాయ నగర్ యువజనసంఘం అధ్వర్యాన జరిగిన ఒక సభలో శ్రీ తెన్నేటి విశ్వనాథంగారు ఉపన్యసిస్తూ, దేశంలో నానాటికి పెచ్చుపెరిగి పోతున్న లంచగొండితనాన్ని, అక్రమ వ్యాపారాన్ని అరికట్టడంలో యువకులు ముందంజవేయాలని అభిప్రాయపడ్డారు. యువజనసంఘంవారు కుల మత భేదాలు పాటించకుండా రాత్రి పాఠశాల నడుపుతున్నందుకు హర్షం ప్రకటించారు. సభారంభంలో శ్రీ కొండలరావుగారు సభికులకు స్వాగతం చెప్పారు.

* * *

గోపాలపురం హైస్కూలు నూతనభవనాలను మద్రాసు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టర్ ఏ. లక్ష్మణస్వామి మొదలియార్ నేటి సాయంకాలం ప్రారంభోత్సవం చేశారు. సెకండరీ స్కూళ్లలో విద్యా బోధనకు సంబంధించిన ప్రతి చిన్న విషయంలోను అధికారులు జోక్యంకలుగ జేసుకొంటూ వుండడంవల్ల ఉపాధ్యాయుల పట్ల దబ్బిపోతున్నదని ప్రభుత్వం త్వరగా ఈ క్రమాన్ని తొలగించాలని డాక్టర్ మొదలియార్ ఆ సందర్భంలో వక్కాణించారు.

* * *

మద్రాసు సంస్కృత పరిషత్తువారు నిన్న సాయంకాలం సంస్కృత కళాశాలలో మహాకవి కాళిదాసు సంవత్సరతార్థం ఉత్సవాలు జరిపారు. ఆ సందర్భంగా సరస్వతీ హాలులో జరిగిన ఒక సభలో శ్రీ టి. ఎల్. వెంకట్రామ అయ్యర్ మాట్లాడుతూ, లలితకళలకు ముఖ్యంగా నృత్య, నాటక, సంగీత కళలకు కాళిదాసు చేసిన సేవ అపారమని, ఇప్పుడా కళల పోషణ, స్థాయి తగ్గిపోయిందని వక్కాణించారు. వీటిని పునరుద్ధరించడమే యిప్పుడు ప్రతిఒక్కరి విధ్యుక్త ధర్మమన్నారు.

* * *

పార్క్‌టౌన్ (రవణయ్యార్ స్ట్రీట్) లోని గుజరాతీ సహాయకారి చికిత్సాలయానికి మేయర్ డాక్టర్ పి. వి. చెరియన్ నేటి ఉదయం ప్రారంభోత్సవం చేశారు. మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ ఆర్. బి. రామకృష్ణరాజుగారు అధ్యక్షత వహించారు.

చెన్నపురి ఆంధ్రమహాసభలో నాటకాల ప్రదర్శనం

దసరా ఉత్సవాల సందర్భంగా

మద్రాసు, అక్టోబరు 20—

చెన్నపురి ఆంధ్రమహాసభ వారు మూడు రోజులుగా జరుపుతున్న దసరా ఉత్సవాలు నిన్నటితో సమాప్తమైనవి.

విక్టోరియాపబ్లిక్ హాల్‌లో నిన్న సాయంకాలం "అల్లిముతా" "పేరిగాడి దర్బారు" అనే నాటకాలలోని కొన్ని భాగాలు మనోజ్ఞంగా ప్రదర్శించబడినవి. శ్రీ వంగర వెంకటసుబ్బయ్య, శ్రీ వి. వి. శాస్త్రి, శ్రీ రామశర్మ, శ్రీ జి. ఎస్. శంకరంగారలు నాటకంలో పాల్గొన్నారు.

బుధవారం సాయంకాలం ఆంధ్రా సివిక్ థియేటర్‌వారు కన్ని ఏకాంకిక నాటకాలు ప్రదర్శించారు అంతకు పూర్వం కేరళ సోదరీమణులు (కమల, లీలా) భారతీయ నృత్యప్రదర్శనం జరిపారు.

లండన్, అక్టోబరు 19—

కామన్వెల్త్‌లో కలిసివుండే పద్ధతిని బ్రిటిష్ కాలనీలకు అన్నిటికి స్వాతంత్ర్యయుత పరిపాలనాధికారాన్ని ఇవ్వడమే బ్రిటిష్ ప్రభుత్వ విధానమని కలోనియల్ శాఖామంత్రి మిస్టర్ జేమ్స్ గ్రిఫిత్ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

అసెంబ్లీ నూతన భవనం

ఇతోధిక సదుపాయాలు సమకూర్చబడుతవట

మద్రాసు, అక్టోబరు 20—

సవరాజ్యాంగం ప్రకారం నిర్మాణంకానున్న మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీకి మౌంట్‌రోడ్డులోని గవర్నమెంట్ హౌస్‌లో నిర్మించబడుతున్న తాత్కాలిక భవనంలో సామాన్య ప్రేక్షకులు 210 మంది ప్రముఖ ప్రేక్షకులు 78 మంది, పత్రికా ప్రతినిధులు 60 మంది, అసెంబ్లీ సభ్యులు 380మంది హాయిగా కూర్చోవడానికి ఏర్పాట్లు చేయబడుతున్నవి.

ప్రేక్షకులకు మొదటి అంతస్థులో అర్ధవృత్తాకారంలో సీట్లు అమర్చబడుతవట. మొదటి అంతస్థులోనే గవర్నర్‌కు, మంత్రులకు, సెక్రటరీలకు వేర్వేరుగదులు. స్పీకర్‌కు పెద్దగది నిర్మించబడుతుందని తెలుస్తున్నది. స్పీకర్ స్థానానికి ఇరువైపులా అరవయ్యేసి సీట్లు ఏర్పరచబడుతవి. ఒకవైపున పత్రికాప్రతినిధులు, మరొకవైపున సెక్రటరీలు ఆసీనులౌతారట.

కాస్మిక్ కిరణ శక్తి

చెన్నపురిలో జరుపబడుతున్న పరిశోధనలపై అమెరికన్ శాస్త్రజ్ఞుని వివరణ

మద్రాసు, అక్టోబరు 19—

కొలదిరోజులుగా చెన్నపురిలో కాస్మిక్ కిరణ పరిశోధనలు జరుపుతున్న అమెరికన్ శాస్త్రజ్ఞుడు డాక్టర్ బెర్నార్ పీటర్స్ నేడు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో గోష్ఠి జరుపుతూ సతతం భూతలంపై పంచరించే కాస్మిక్‌కిరణ రేణువుల శక్తిని కనుగొనడమే తమ పరిశోధనల లక్ష్యమని వెల్లడించారు. పరిశోధక యంత్రాలను 20 మైళ్ళ ఎత్తుకు పంపడం గురించి ప్రస్తావించి భూమ్యాకర్షణ తగలకముందు కాస్మిక్ పరమాణువు స్థితి కనుగొనడమే దీని ఉద్దేశ్యమని చెప్పారు.

ఈ పరమాణువుల ఎక్కడి నుంచి అవతరిస్తున్నదీ ఇంతవరకు కనుగొనబడలేదని పేర్కొన్నాడు. ఇంతవరకు జరిగిన పరిశోధనల సర్వసారంగా పరమాణువు అంతర్భాగాల వెల్లడి అయినవని తెలియజేశారు.

గగనపథంలోకి పంపే యంత్రంలో సెకండుకు 1,86,000 మైళ్ల వేగంలో పోయే కాస్మిక్ కిరణాణువులను బంధించగల "ఫోటోగ్రాఫిక్ ప్లేట్స్" అమర్చబడుతవని, పరిశోధనలకు ఈ ప్లేట్లు ఆధారమని తెలియజేశారు.

డాక్టర్ పీటర్స్, టాటా పరిశోధక సంస్థ ప్రతినిధులతోను డాక్టర్ హెచ్. జె. తైలర్‌తోను కలసి ఈ పరిశోధనలు జరుపుతున్న విషయం పాఠకులకు విదితమే.

భూమధ్యరేఖకు సమీపంగా వున్న చెన్నపురి ఈ పరిశోధనలకు అనువైన ప్రదేశంగా యెంచబడింది. నాలుగు వారాలపాటు యిక్కడ పరిశోధనలు కొనసాగగలవని తెలుస్తున్నది.

చెన్నరాష్ట్రంలో కలరా ఉధృతం

మద్రాసు, అక్టోబరు 18—

అక్టోబరు ఏడవతేదీతో అంతమైన వారంలో రాష్ట్రం మొత్తంపై కలరా వ్యాధికి లోనైన 1136 మందిలో 430 మంది, మశూచికంపడిన 324 మందిలో 76 మంది మరణించారని ఆరోగ్యశాఖ డైరెక్టర్ ప్రకటించారు. మద్రాసు, నెల్లూరు చెంగల్పట్టు జిల్లాలలో కలరావ్యాధి కొద్దిగా హెచ్చిందనికూడా తెలియజేశారు.

"విశారద విద్యాలయం"

అంగలూరు, అక్టోబరు 16—

శ్రీ యెర్నేని సుబ్రహ్మణ్యం గారు క్రింవిధంగా తెలియ జేస్తున్నారు.

"గాంధీ ఆశ్రమం హిందీ మహావిద్యాలయం వందు (గాంధీపురం, అంగలూరు పోస్టు, కృష్ణా జిల్లా) విశారద విద్యాలయం కూడ నడిపే యేర్పాటు చేయబడినది. ప్రవేశ పరీక్షయందు కూర్చొనినవారు తప్పినా, ప్యాసయినా "విశారద" క్లాసులో చేరి చదువవచ్చును. ఈ నెలాఖరుకు దరఖాస్తులు చేరునట్లు తొందరపడవలెయును. 20 మంది విద్యార్థులకే అవకాశ మున్నది."

హోం ప్రింటింగు ప్రెస్సు



పేర్లు, అడ్రెసులు, పుస్తకాలు, లేబిల్సు, ప్రోగ్రాములు దీని సహాయంతో అందంగా అచ్చువేసుకొనవచ్చును. ప్రతి ఇంట్లోవుండవలెను. ఖరీదు నెం. 1 రు. 1-8-0లు నెం. 2 రు. 2-0-0 లు శ్రేష్ఠమైనది 3-0-0; స్పెషల్ రు. 5-0-0 లు; ప్యాకింగు పోస్టేజి 14అణా



మేలురకం జ్యూయెల్సుగల చేతి గడియారాలు. 10 సంవత్సరాలు గ్యారంటీ. క్రోమియమ్ కేస్ 5 జ్యూవెల్స్ 16/-, మపీరియల్ రు. 17/- సెంటర్ సెకండ్ రు. 19/- లేడీస్ సైజ్ రు. 23/- రెక్టాంగ్యులర్ షేప్, 7 జ్యూవెల్స్ రు. 26/- శ్రేష్ఠమైనది రు. 28/- 10 సం. గ్యారంటీ, రోల్డుగోల్డు 7 జ్యూవెల్స్ రు. 30/- శ్రేష్ఠమైనది రు. 33/- 15 జ్యూవెల్స్ రు. 40/- అలారమ్ టైంపీస్ రు. 16/- ప్యాకింగ్, పోస్టేజి అణా14.

IMPERIAL WATCH CO. (P.), Post Box No. 12220, Calcutta 5.

హోమపతిక్ మందులు

డ్రామ్ :- 10, 12 పైసలు మాత్రమే

బయో-కెమికల్ మందులు, కదితర హోమియో మందులు, హోమియో శోధనంపుటలు మా ఫ్యాక్టరీలోనే తయారుచేయబడుచున్నవి. డాక్టర్లకు ఆర్డరులు త్వరగా ఖచ్చితముగా పంపబడును.

HOMEO SUPPLY CORPORATION, 172, Bowbazaar St., CALCUTTA-12.



రేడియో

(సోమవారం, అక్టోబరు 23)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 6-55 ప్రాతః స్మరణం; 7-0 తెలుగున వార్తలు; 7-15 (రికార్డులు); 7-30 పర్లాకిమిడి రామశర్మ (వీణ); 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 కె. రామరత్నం, కె. మనోరమ (గీతావళి).

మధ్యాహ్నం 1-0 చిత్రవాణి (రికార్డులు); 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు; 4-0 (రికార్డులు).

సాయంత్రం 5-30 నేతి శ్రీరామశర్మ; 6-0 ఆంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 కె. రామరత్నం, కె. మనోరమ (భావగీతాలు); 6.30 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; (గీతావళి); 7-30 శారావతం (రికార్డులు); 7-45 మొహరం—ప్రవచనము మహ్మద్ హుమయూన్ సాహెబ్; 8-0 నేతి శ్రీరామశర్మ; 8-30 పర్లాకిమిడి రామశర్మ (వీణ); 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 "కర్మసిద్ధాంతం" ఇంగ్లీషులో ప్రవచనం; 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 ఏ. ఎస్. పద్మావతి; 8-0 ఆంగ్లమున వార్తలు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 12-30 టి. ఎస్. కోకిలం; 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 ఫిలిం సంగీతం (రికార్డులు); 4-30 పాశ్చాత్యసంగీతం (రికార్డులు)

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 270.3 మీటర్లలో 5-30 మీనాక్షి రామకృష్ణన్; 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లమున); 6-30 ఎ. సుబ్రహ్మణ్యం (వీణ); 7-0 గీతమంజరి (రికార్డులు); 7-30 కాలేజీ విద్యార్థుల కార్యక్రమం; 7-50 (రికార్డులు) 8-30 ఎస్. శంకరన్; 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 హిందీపాఠము (తమిళమున); 10-30 ప్రసార సమాప్తి.

(బి)

270.3, 41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 (రికార్డులు).

270.3, 31.28 మీటర్లలో మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 1-0 గీతమంజరి (రికార్డులు); 1-40 "ఫిలిం సంగీతం" (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు; 2-0 విజయవిద్యాంసుడు (వీణ); 2-15 ఎమ్. ఆర్. గణపతి; 4-0 డి. పంచాపకేశన్ (వయొలిన్).

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 60.98 మీటర్లలో 6-20 "సాయం సంగీతం" (రికార్డులు); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం"; ఈ మాసములో ఆగోళ పరిస్థితి—ప్రవచనము పద్యకావ్య పఠనము; ఆంధ్రకావ్యము రచన: కృష్ణశాస్త్రి - విశేషాలేమిటి; ప్రకటనలు, ధరలు, వాతావరణము; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; (గీతావళి); 7-30 జంత్రవమ్మేళనము; 8-0 టి. మందరి; 9-15 నన్ను గురించే:—స్కెచ్; 9-30 టి. ఎస్. మణి (వయొలిన్); 10-0 సినిమా పాటలు (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411.0 మీటర్లలో: ఉదయం 6-55 ప్రాతఃస్మరణ; 7-0 తెలుగున వార్తలు; 7-15 పి. శీను శంకరరావు; 7-45 (రికార్డులు); 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 హిందీ పాఠము (ఎలెక్ట్రిక్ రికార్డులు); 8-30 లక్ష్మణరావు; 8-40 సర్కీయే, సాత్ (మొహరం); 9-0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12-30 (రికార్డులు); 1-0 మహిళా సమాజం నిర్వహణ: లలితాదేవి, గృహసమస్యలు: జమూబ్బులు—ప్రవచనము. మూసంహారం—నాటిక. రచన: కె. నరసింహమూర్తి. లలితా వెంకట్రామన్ (రికార్డులు); 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు.

సాయంత్రం 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 మొహరం-హిందీలో ప్రత్యేక కార్యక్రమము 6-45 "గ్రామసీమ" అష్టపదులు: పి. శీనుశంకరరావు; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామసీమ" ప్రియుండవ చరిత్ర—హరికథా కాలక్షేపం, విశేషాలు, వాతావరణం, 8-0 ఉర్దూలో వార్తలు హిందీ సాహిత్యకళా భావప్రకాశ: కరుణరస—హిందీలో ప్రవచనము డాక్టర్ ఆర్యేంద్రశర్మ; 8.30 పి. శీనుశంకరరావు; 8-45 ఎస్. వెంకటరాజు కర్ణాటక, హిందూస్థానీ రాగముల సాయుజ్య వరిశీలన; 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 హిందీలో వార్తలు; 9-30 (రికార్డులు); 10-15 ప్రసార సమాప్తి.

జనపవిత్తనాల ధరల పెరుగుదల

వెంటనే కంట్రోలు చేయాలని విజ్ఞప్తి

ఏలూరు, అక్టోబరు 16—

పశ్చిమ గోదావరిజిల్లా కిసాన్ కాంగ్రెసు ఉపాధ్యక్షులు కొమ్మారెడ్డి సత్యనారాయణ వరప్రసాదరావుగారిలా వ్రాస్తున్నారు:

"రైతులు జనపవిత్తనములు జల్లుకొనే అదను సమీపించు కొలది మార్కెటులో విత్తనముల ధర విపరీతముగా పెరుగుచున్నది. సెప్టెంబర్ నెల మధ్యలో బస్తాకు 50 రూపాయల ధర వుండగా యిప్పటికి 80 రూపాయల వరకు పెరిగి యింకనూ ఎంతవరకు పెరుగేదీ, తెలియకుండావుంది. ఇట్టి పరిస్థితులలో పేదరైతులు, మధ్యరకము రైతులు ఈ విపరీతమైన ధరలకు విత్తనములు ఖరీదుచేసి సత్యగ్రాసమును అమర్చుకొనుట చాల దుస్తరం. కాబట్టి, ప్రభుత్వం వర్తకుల వద్దవున్న సరకునువంతటినీ వెంటనే స్వాధీనంచేసుకొని న్యాయమైన రేటుకు వ్యవసాయకాభివృద్ధిద్వారాగాని, సహకారశాఖద్వారాగాని అమ్మించి రైతులకు తోడ్పడాలి."

—ఐదు ప్రశ్నలు—

5 ప్రశ్నలు వ్రాసి కవరులోవుంచి పేర్లవేసి పంపిన దేవీ మహామహిమచే సరియైన ఫలితములు వ్రాసి వగల గొట్టవి మీ పేర్ల కవరుతో సహా వి.పి. చేయుటకు రు. 2-0-0.

శుక్రవాడి జోతిషమందిరం - బెంగుళూరు 2

వరుడుకావాలి:

రూపవతి, విద్యావతి 20 సం॥ల వయస్సుగల కళావంతుల యువతిని (వితంతు) వివాహ మాడుటకు వరుడు కావాలి. వరుని వయస్సు 40 సంవత్సరంలోపునారై వుండాలి.

వివరములకు:

డాక్టర్ వై. వెంకటరామయ్య

ద్రాక్షారామం, తూ॥ గోదావరి జి॥

టెండరు నోటీసు

"గిద్దలూరు పంచాయతీబోర్డు

కర్నూలు జిల్లా.

ఈ పంచాయతీ బోర్డుకు యీ దిగువ కనపరచిన సామానులు F.O.R. గిద్దలూరుకు సప్లయి చేయుటకు సీలు టెండర్లు 31-10-50. సాయంత్రము 4 గం॥ల లోపుగా తీసుకోబడును. ఇతర వివరములు ఆఫీసుకు వ్రాసి కనుగొనవచ్చును.

1. గాడ్రెజ్ అల్మెరా ఇనుపపెట్టెలో సహా ధరావత్తు 6'×3'×18" రు. 50/-
2. నైటూ సాయిలు బండి. 1. „ 10/-
3. సైక్లోస్టయిల్ మిషన్. 1. „ 5/-
4. రోడ్లు మార్కెట్లు వగైరా రిపేరినిమిత్తం..1000.

యం. భక్తవత్సలరావు.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

తక్షణం గుణం కావాలా?

బోదకాళ్లు, బొల్లి, ఉబ్బసం, క్షయ మొ॥ దీర్ఘ వ్యాధులకు ప్రత్యేక చికిత్స చేయబడును. ఒక్కసారి ప్రయత్నించండి. చికిత్సా నిపుణులు:— కవిరాజు, డా॥ నమస్శివాయాచార్యులు, బంగారెడ్డిగూడెం, పశ్చిమ గోదావరిజిల్లా.

ప్రకటన

చెంగల్పట్టు, తిరుక్కళి కుండ్రంలో ప్యూన్ ఏజెంటు శ్రీ. పి. రంగస్వామి అయ్యంగారు, వరదు గ్రామములో తన స్వంత శాఖకై తేదీ. 19-10-50 నుండి, శ్రీ. టి. కె. మునిరత్నం చెట్టియార్‌కు మారుగా, మా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినమణి, దినమణి కదిర్, విక్రయించుటకై ఏజెంటుగా నియమింపబడినారు.

మేనేజరు.

ప్రకటన

నా భర్తగారైన పిఠాపురం తాలూకా, రావర్తి గ్రామకాపురస్థులు శ్రీ బోదవరపు సూరయ్య కుమారుడు అప్పారావు యిప్పటికి 8 సం॥ ముల నుంచి చెడు సహవాసులతోనై చంచల చిత్తముతో యింటిపట్టున వుండక గ్రామముల వెంట తిరుగుచూ యున్నారు.

ఈయనకు చరస్థిరాస్తులు వున్నవి. యే విధమైన ఋణములు లేవు. చేయవలసిన అవసరము లేదు. ఈయన ప్రస్తుత పరిస్థితులను అవకాశం చేసుకొని ఈయన వల్ల ఆస్తులను యెవరు యెట్టి అన్యాక్రాంతములు చేయించినను, తమ పేర చేయించుకొన్నను, అవి చెల్లనేరవని యిందుమూలముగా యావన్మందికి తెలియ చేయడమైనది.

పిఠాపురం, 2-10-50. } బోదవరపు రాజమ్మ వికాసి.

మన పూర్వులు కట్టిన ప్రసిద్ధ ఖగోళ శాస్త్ర పరిశోధనాగారాలు













(1). (2) సూర్యుని తప్ప, తక్కిన గ్రహాల స్థితిని నిర్ణయించగల సూచనలు. (3) జయపూర్ లోని సామ్రాట్ యంత్రం. (4) చిత్రంలో వెనక వైపున కనబడేది "జయప్రకాశ్ యంత్రం" (5). (6) సామ్రాట్ యంత్రంలోని రెండు భాగాలు. (7) రామ యంత్రం. (8) ఖగోళశాస్త్ర పరిశోధనలో పరిమాణాల లెక్కలు వెయ్యడానికి ఉపయోగించే పరికరం (జయపూర్) (9) సామ్రాట్ యంత్రంలోని మరొక భాగం.

(వ్యాసం 5 వ పేజీలో)



Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras.

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS ★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 245
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు: సోమవారం
23-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807488

ఈసారి సమరస్థలి

న్యూయార్కు, అక్టోబర్ 21—

గతరాత్రి మాజీ సైనికుల సమావేశంలో ఉపన్యసిస్తూ ఈసారి యుద్ధం అమెరికాలోనే జరుగగలదని అమెరికా వాణిజ్యమంత్రి ఛార్లెస్ స్వాయెర్ హెచ్చరించాడు కొరియాలో విజయంతో అప్రమత్తత తగదని కూడా ఈ సందర్భంలో ఆయన అన్నాడు.

కలకత్తా కళాశాలలలో "సెక్సు" విద్యాబోధ

న్యూఢిల్లీ, అక్టోబరు 21—

కలకత్తా యూనివర్సిటీకి అనుబంధించబడివున్న అన్ని కళాశాలలలోను త్వరలోనే సెక్సు (లైంగిక) విద్యాబోధన ప్రారంభం కాగలదని పశ్చిమబెంగాల్ ప్రభుత్వ సాంఘిక పారిశుద్ధ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ సారీస్ ఘోష్ నేడు వెల్లడించాడు

సెక్సువిద్యను కాలేజీలలో బోధించాలని తన్ను చెప్పి కలకత్తా విశ్వవిద్యాలయం వారిని ఒప్పించడానికి తనకు ఏడుసంవత్సరాలు పట్టిందన్నాడు.

మంచూరియా సరిహద్దుకు 75 మైళ్లలో అమెరికన్ సైనికదళాలు

ప్రతిఘటన సంక్షోభించి ఉత్తర కొరియన్‌లు తిరోగమిస్తున్నారట

బ్లాక్ మార్కెట్ల "చింతామణి"

పారిస్ అక్టోబరు 21—

దీర్ఘాయువును ప్రసాదించే "చింతామణి" వంటి ఒక ఔషధాన్ని ఫ్రాన్సులో కొందరు వర్తకులు బ్లాక్‌మార్కెట్టులో ధనికులకు అమ్ముతున్నారు

ఈ "చింతామణి"ని రష్యన్ పునరుజ్జీవన విధులకు డాక్టర్ బోగోమోలెట్జ్ కనిపెటిన సిద్ధాంతాన్ని అనుసరించి పాశ్చర్ సంస్థ తయారుచేస్తున్నది

ఈ మందును వైద్యశాస్త్రంలో కడువిధులు లైనవారే ఉపయోగించవలసి వున్నది కాని ఇది అక్రమంగా, అనుమతిలేని రోగులకు ఉపయోగింపబడడం, వారి ఆరోగ్యం గట్టి దెబ్బ తినడంతో దీని అమ్మకాన్ని పాశ్చర్ ఇన్‌స్టిట్యూట్ విరమించేసింది

ఈ "చింతామణి"ని బ్లాక్‌మార్కెట్ చేస్తున్న వర్తకులకోసం పోలీసులు గట్టిగా గాలిస్తున్నారు

పూర్వ, పశ్చిమతీరాలలో మరికొన్ని పట్టణాలు మిత్రరాజ్య సైన్యాల వశం

టోకియో, అక్టోబర్ 22—

ప్యాంగ్‌యాంగ్ ఉత్తరాన మిత్రరాజ్య సైన్యాలు నేడు మంచూరియా సరిహద్దుకు 75 మైళ్ళ దూరంలో వున్నాయి.

కొరియా తూర్పు తీరంలో మిత్రరాజ్య సైన్యాలు మంచూరియా సరిహద్దుకు 80 మైళ్ళ దూరంలో వున్నాయి

పరాజితమైన ఉత్తర కొరియన్ సైనిక దళాలు, కొరియా, మంచూరియా సరిహద్దులోని నది దిశగా కదలుతున్నాయి

దక్షిణ కొరియన్ ఆరవ డివిజన్ శాఖకు సైనికులు మున్సన్‌కు ఉత్తరాన ఎనిమిది మైళ్ళ వరకు ముందడుగు వేశారు

తూర్పుతీరంలో దక్షిణ కొరియన్ కాపిటల్ డివిజన్ విన్నోనుంచి పదిమైళ్లు ముందుకువెళ్ళి ఒక పట్టణాన్ని పట్టుకున్నది

ఉత్తర కొరియన్ సైనికులు సినాన్జూనుంచి తమ టాంకులతో ట్రక్కులు మున్నగువాటితో మంచూరియా సరిహద్దువైపు వెళుతున్నారని వార్యా లోకన వైమానికులు చెప్పారు సినాన్జూ పట్టణం ప్యాంగ్‌యాంగ్ ఉత్తరాన 45 మైళ్లదూరంలో వుంది

ఉత్తర కొరియన్ సైనికులు సినాన్జూనుంచి తంగ్‌చన్ వద్ద ప్రక్కగావున్న రోడ్డునుబట్టి పోతున్నారట

ప్యాంగ్‌యాంగ్‌నుంచి ఉత్తరదిశగా వెళుతున్న బ్రిటిష్ సైనికులు, సెహా ఘాట్‌లో దిగిన అమెరికన్ సైనికులు, మూనసన్ పట్టణం ప్యాంగ్‌యాంగ్‌కు ఈశాన్యంగా 30 మైళ్ళదూరంలో వుంది

ప్రత్యేక అమెరికన్ ఆశ్విక దళానికి చెందిన సైనికులు నేటి వుదయం పశ్చిమ తీరంలోని ఒక తీర పట్టణం చిన్నాంపోను ఎకాఎకి చుకున్నారు

కొలంబిరోజులక్రిందట 38 వ అక్షాంశరేఖను దాటి ప్యాంగ్‌యాంగ్ పొలిమేరలవరకు ముట్టడించి జరిపిన అమెరికన్ అగ్రదళం ఇదే

చిన్నాంపోవద్ద ఉత్తర కొరియన్లు కొంది పేత్ర ప్రతిఘటన జరిపిన పిదప ఉత్తర దిశలోగల కొండలలోకి పారిపోయారు

ప్యాంగ్‌యాంగ్, చిన్నాంపోల మధ్య ఉత్తర కొరియన్ల పక్రమ ప్రతిఘటన సశించిందని అమెరికన్ వేదోడి సైనికాధికారి అన్నాడు

ప్యాంగ్‌యాంగ్ పతనం పిమ్మట వేలకొలది ఉత్తర కొరియన్ పౌరులు తిరిగి నగరంలోకి రావడం ప్రారంభించారు

నేటి వరకు మిత్రరాజ్య సైనికులకు 95,000 మంది యుద్ధఖైదీలు పట్టుబడ్డారు వీరిలో 13,000 మంది గత 24 గంటలలో సుచిక్కినారని జనరల్ మెకార్థర్ ప్రకటించాడు

మిత్రరాజ్య సమితికి మెకార్థర్ నివేదిక

లేక్‌సక్సెస్, అక్టోబర్ 21—

ఇన్‌చన్‌వద్ద మిత్రరాజ్య సైన్యాలు యుద్ధ నౌకలలో దిగ చేసిన ముట్టడి విజయవంత మైనదని జనరల్ మెకార్థర్ అధికారరీత్యా మిత్రరాజ్యసమితికి నేడు నివేదికను పంపించాడు

సోల్ నగరాన్ని వశపరచుకున్నామనీ ఉత్తర కొరియన్ సైన్యాలు నాశనం చెయ్యబడగలవనీ, అవి త్వరలో శరణాగతి కాగలవనీ కూడా మెకార్థర్ దీనిలో పేర్కొన్నారు

సెప్టెంబర్ 15 నుంచి 30 వ తేదీవరకు జరిగిన యుద్ధచర్యలనుగురించి దీనిలో వివరించాడు

ఈ నివేదికను తయారుచేసే సమయానికి మొత్తం 23,000 మంది ఉత్తర కొరియన్లు పట్టుబడ్డారనికూడా మెకార్థర్ తెల్పాడు

యాటంబాంబును మించిన విషక్రిమి బాంబులు

తయారవుతున్నవని ప్రపంచ ఆరోగ్యసంస్థ డైరెక్టర్ జనరల్ ప్రకటన

లండన్, అక్టోబర్ 21—

ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ చిసహోమ్ ఇక్కడ విజ్ఞానుల సమావేశంలో వుపన్యసిస్తూ ఆధునిక మారణాయుధాలలో యాటంబాంబు అప్పుడే పాతబడిపోయిందని తలచుకుంటే యాటంబాంబు కన్న ఎక్కువ జననష్టాన్ని కలిగించగల విషక్రిమిగర్భబాంబులు తయారు చేయడానికి అవకాశం కలదనిఅన్నాడు జనాంతికంగా జరిగిన ఈ సభకు పెక్కుమంది వైజ్ఞానికులు జీవశాస్త్రజ్ఞులు, ప్రముఖవైద్యులు హాజరయ్యారు

ఈ ప్రసంగం వివరాలను లార్డ్ బాయిడ్ ఆర్ తరువాత పత్రికా విలేకరులగోష్ఠిలో వివరించాడు

జనాంతికంగా జరిగిన ఈ సమావేశంలో తన ఉపన్యాస సారాంశాన్ని కూడా లార్డ్ బాయిడ్ ఆర్ విలేకరులకు తెలియజేరిచాడు సర్వతోముఖాభివృద్ధినో సమగ్ర వినాశనాన్నో ఏమి కోరుకుంటున్నదో మానవజాతి నిర్ణయించుకోవలసిన తరుణం వచ్చిందని తాను సభవారిని హెచ్చరించినట్లు లార్డ్ బాయిడ్ ఆర్ తెలియచరిచాడు

మలయాలో గెరిల్లా చర్యలు

అణచివేయడానికి చాలాకాలం పట్టవచ్చునట

సింగపూర్, అక్టోబర్ 21—

మలయాలో గొరిల్లాలను పూర్తిగా అణచివేయడం కోసం దౌర్జన్య వాదులతో ప్రభుత్వ వర్గాలు చిరకాలం పోరు సాగించవలసి వున్నదని మలయా పత్రికలు సూచిస్తున్నవి కాని ఇటీవల మలయాలో పర్యటనచేసిన బ్రిటిష్ పార్లమెంటరీ ప్రతినిధివర్గంమాత్రం మలయాలో దౌర్జన్య వాదులందరూ అచిరకాలంలోనే పూర్తిగా అణచివేయబడగలరనే ఆశాభావాన్ని ప్రకటించింది, వీరి అభిప్రాయాలు దేశంలో కొంతవరకు విమర్శలకు గురియైనవని చెప్పవచ్చు

లార్డ్ లిస్‌వెల్ నాయకత్వాన ఈ ప్రతినిధివర్గం మలయాలో 18 రోజులపాటు పర్యటన చేసిన సంగతి పాఠకులకు విదితమే

అంబోన్‌పై జకార్తా సేనల దండయాత్ర

అంకారా అక్టోబర్ 22—

అంబోన్ దీవిపై ఇండొనేసియనుల దండయాత్ర ఆశించిన విధంగా జరిగడం లేదనీ దీవి ఉత్తరభాగాన్ని ఆక్రమించు న్న ఇండొనేసియనులను దక్షిణ భాగంలో కలిపే భూయుటివద్ద అంబోయినీస్ ప్రచండంగా ప్రతిఘటిస్తున్నారని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు అన్నారు

మిత్రరాజ్యసమితి కార్యదర్శి పదవి - ఇండియా ప్లాను ఉపసంహారం

లేక్ సక్సెస్, అక్టోబర్ 21—

మిత్రరాజ్యసమితికి ప్రధాన కార్యదర్శిని నియమించడం విషయంలో మరొకసారి ప్రయత్నించడానికి అయిదు అగ్రరాజ్యాలకు అవకాశమివ్వాలని భద్రతాసంఘం నేటి జనాంతిక సమావేశంలో తీర్మానించింది

ప్రధాన కార్యదర్శి పదవికి ఒక్కొకనభ్యుడు రెండేసిపేర్లను రహస్యపు బాలెట్‌ద్వారా సూచించవలెనంటూ తాను ప్రతిపాదించిన పథకాన్ని ఇండియా ఉపసంహరించుకొనగానే ఈ సందర్భంలో అయిదు అగ్రరాజ్యాల సంభాషణలు జరగాలని సోవియట్ యూనియన్ ప్రతిపాదించింది

ఈ ప్రతిపాదనకు ఏడురాజ్యాలు అనుకూలంగా వోటు వేసినవి ఒక్కరాజ్యం వ్యతిరేకంగా వోటు వెయ్యలేదు

అమెరికా, బ్రిటన్, యూగోస్లావియా, నార్వేలు మాత్రం తటస్థంగా వుండిపోయాయి

ఈ తీర్మానానికి అనుగుణంగా అగ్రరాజ్య పంచకం ప్రతినిధులు సోమవారంనాటి ఉదయం న్యూయార్కులోని అమెరికన్ ప్రతినిధివర్గం కార్యాలయంలో సమావేశమౌతారు

సమితి ప్రధాన కార్యదర్శి నియామకం విషయమై తాము జరిపే చర్చల ఫలితాన్ని ఈ నెల 24 వ తేదీలోపుగా తనకు తెలియజేయవలసినదని భద్రతాసంఘం అగ్రరాజ్య పంచకాన్ని కోరింది

ప్రధాన కార్యదర్శి పదవికి నేటి సమావేశంలో కొత్తపేర్లు ఏమి సూచించబడలేదు

ప్రస్తుతం ప్రధాన కార్యదర్శిగా వున్న ముష్యూర్ ట్రిగ్వేలీ ఉద్యోగ కాలపరిమితి వచ్చే ఫిబ్రవరి నెలలో ముగియగానే, మరికొంతకాలం పొడగించడం పట్ల అమెరికా, పెక్కు పాశ్చాత్య రాజ్యాలు సుముఖంగా వున్నవి

తన పథకానికి తగిన తోడ్పాటు లభించినందువల్లనే ఇండియా దానిని ఉపసంహరించుకొందని రష్యా సమర్థించినప్పటికి ఇండియా పథకంపట్ల బ్రిటన్‌గాని, అమెరికాగాని సుముఖత్వం చూపలేదు.

భద్రతాసంఘం చర్చలలో కాలయాపన కాకుండా చెయ్యడంకోసమే తన ప్రతిపాదనను ఉపసంహరించుకొన్నానని సమితి కార్యదర్శి నియోగం విషయమై ప్రతిష్టంభన ఏర్పడినప్పుడు దానిని తొలగించడం నిమిత్తం తాను చేసిన సూచనకు పెక్కు రాజ్యాలు సుముఖత్వం వహించడమే గాక, నిర్దిష్ట ప్రతిపాదనగా రూపొందించవలసినదిగా కోరినదని, కనకనే తాను ఈ పథకాన్ని ప్రతిపాదించాలని శ్రీ బి ఎన్ రావుఅన్నాడు

మిత్రరాజ్యసమితి రాజకీయసంఘంలో నిన్న భద్రతా సంఘంలో శాశ్వత సభ్యత్వం గల అయిదు రాజ్యాలు సమావేశమై తమ విభేదాలన్నింటిని గురించి చర్చించాలన్న తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడినపుడు తన పథకం విషయంలో మరింత ధైర్యం కలిగిందని అయితే నిన్నటి భద్రతాసంఘంలో తాను జరిపిన చర్చలలో తన ప్రతిపాదనకు తగిన తోడ్పాటు లభించదనే సంగతి విదితమయిందనీ ఈ విషయంలో ఇంకా పట్టుపట్టడంకంటె ఉపసంహరించుకొనడమే యుక్తంగా తోచిందని ఆయన అన్నాడు

ప్రతిష్టంభన పరిష్కారానికి దారితీయగల ఇండియా ప్రతిపాదన ఉపసంహరించబడడం విచారకరమని చైనీస్ నేషనలిస్ట్ ప్రతినిధి అన్నాడు.

నాలుగు బ్లాక్‌మార్కెట్.

చెన్నపురిలో జప్తు

మద్రాసు అక్టోబర్ 22—

నిన్న సాయంత్రం జార్జిటౌన్ (చెన్నపురి)లోని నూలు ఎగుమతి, దిగుమతి వ్యాపారం జరుపుతున్న ఒక అంగడిని అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ సోదా చేశాడు

ఈ సందర్భంలో నూలు బ్లాక్‌మార్కెట్ చేయబడినట్లు దొరికిందని, కంట్రోల్ రేటు ప్రకారం 3200 రూపాయలు ఖరీదు చేయగల అయిదుబేళ్లు 7,300 రూపాయలకు అమ్మబడినవనీ చెన్నరాష్ట్రంలో ఇలాంటి కేసు ఇది మొదటిదనికూడా ఆయన అన్నాడు

జెనివా అక్టోబర్ 21—

తగరపు ఎగిశమును సునం చెయ్యడానికి ఏర్పరల కంట్రోల్ ఒడంబడికను గురించి చర్చించడంకోసం మిత్రరాజ్యసమితి ఆధ్వర్యాన ప్రపంచ దేశాల తగరం మహాసభ బుధవారంనాడు ఇక్కడ ప్రారంభం కానున్నది.

అయిదులక్షల టన్నుల అమెరికన్ గోధుమలు: ఇండియాచే కొనుగోలు

(మన విలేకరి) న్యూఢిల్లీ, అక్టోబర్ 21—

అమెరికానుంచి అయిదు లక్షల టన్నుల గోధుమలు కొనడానికి ఇండియా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని విశ్వసనీయవర్గాలు సూచిస్తున్నవి.

ఇండియాలోని ఆహారధాన్యాల పరిస్థితులను పెంచడానికి కేంద్రప్రభుత్వం ఆహారశాఖ కార్యదర్శి శ్రీ ఆర్ ఎల్. గుప్తా అమెరికాకువెళ్లి చేసిన కృషి ఫలితం ఇదికాగలదని తలంచబడుతున్నది.

ఇండియాకు ఎగుమతి చేయడానికి కెనడాలో అదనంగా గోధుమలు లేవనికూడా తెలుస్తున్నది.

రెండు సంవత్సరాల కంట్రాక్టు చేసుకుంటే, గోధుమలు సప్లయి చేయడానికి ఆస్ట్రేలియాసిద్ధంగా వున్నదని అక్కడనుంచి వస్తున్న వార్తలు తెలియజేస్తున్నవి

1951 డిసెంబర్ నాటికి కాకపోతే 1952 మార్చి నాటికి ఆయినా ఆహార స్వయంపోషకం సాధించితీరాలని దృఢనిశ్చయానికి వచ్చినందున ఇండియా దీనికి అంగీకరించడం లేదట కూడా.

ఈ ఏడాది విదేశాలనుంచి దిగుమతి చేసుకున్న 19 లక్షల టన్నుల ఆహార ధాన్యాలలోనూ అమెరికా నుంచి దిగుమతి కాగల గోధుమలు ఒక భాగంగా వుంటవని చెప్పబడుతున్నది.

14 లక్షల టన్నుల ఆహారధాన్యాలు అప్పుడే ఇండియాకు దిగుమతి అయినవి కూడా.

నవచైనా: కమ్యూనిస్టు రాజ్యం కాదని విజయలక్ష్మి ఉద్ఘాటన

లూసివిల్లా (కెంటకీ), అక్టోబర్ 20—

"నవచైనా కమ్యూనిస్టు రాజ్యం కాదు దానికి మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం యివ్వితీరాలి" అని అమెరికాలో ఇండియా రాయబారి శ్రీమతి విజయలక్ష్మి పండిట్ నిన్న రాత్రి యిక్కడ ప్రకటన చేసింది.

రెండు రోజులు వుండడానికి ఆమె ఇక్కడకు వచ్చింది నవచైనానుగురించి ఇంకా క్రింది విధంగా పేర్కొన్నది:

నవచైనా మిత్రరాజ్యసమితిలో వున్నప్పుడు కంటె, అది దాని వెలుపలవున్నప్పుడే ఎక్కువ ప్రమాదంకలదని నేను తలంచుతున్నాను.

"చైనీస్ ప్రభుత్వంలో కమ్యూనిజాన్ని నమ్ముతున్నవారు చాలామందివున్నారు కాని, చైనీస్ ప్రజలు మాత్రం ఏ విధంగాను కమ్యూనిస్టులు కారు చైనాప్రభుత్వం మిశ్రమపక్షాలతోకూడినట్టిది దానిలో పలుదృక్పథాలవారున్నారు, కోమింటాంగ్ పక్షంలోని సభ్యులుకూడా పెకింగ్ మంత్రివర్గంలో కలరు, అది తీవ్రవాద మంత్రివర్గమేమో అనుకుంటే అలాగకూడా లేదు."

భూసంస్కరణాల పథకం అమలు

పెకింగ్, అక్టోబర్ 21—

మధ్య తూర్పు రాష్ట్రాలలో భూ కామందులు ప్రభుత్వపు భూ సంస్కరణలకు కలిగిస్తున్న అవరోధాలను తొలగించడానికై పెకింగ్ ప్రభుత్వం తీవ్రచర్యలను తీసుకోడానికి సంకల్పించింది. ఈ చర్యలు వచ్చే శీతాకాలంలో అమలు జరుపబడుతాయి

కొత్త నిబంధనల ప్రకారం, భూసంస్కరణలకు వ్యతిరేకంగా ప్రచారంచేసే వారికి ఒక సంవత్సరంనుంచి అయిదు సంవత్సరాల వరకు శిక్ష విధించవచ్చు.

[illegible] న్నారనీ, పొలాలలోని రైతుల యిళ్ళను పడగొట్టిస్తున్నారనీ ఇంకా యితర విధంగా రైతులను హింస పెడుతున్నారనీ ప్రభుత్వపక్షం పత్రిక "పీపుల్స్ డెయిలీ" ప్రకటించింది

చైనాకు అమెరికన్ పెట్రోలు

వాషింగ్టన్, అక్టోబర్ 20—

అమెరికానుంచి ఎగుమతి అయిన 24 000 డ్రమ్ముల పెట్రోలులో అధిక భాగం జపాను నుంచి చైనాకు వెళ్ళిన సంగతి నిజమేనని ఒక వాణిజ్య శాఖాధికారి చెప్పాడు. కొరియా యుద్ధం ప్రారంభమైన తరువాత ఇది జరిగిందట.

జర్మనీ ఆయుధ పునర్ధారణపై నిషేధం: ప్రాగ్ సభలో తూర్పు యూరప్ రాజ్యాల నిర్ణయం

ప్రాగ్, అక్టోబర్ 21—

జర్మనీ ఆయుధ పునర్ధారణను నాలుగు ఆక్రమణ రాజ్యాలు నిషేధించి మొత్తం జర్మనీ కంతటికీ ఒకే ఒక ప్రభుత్వాన్ని స్థాపించడం నిమిత్తం రాజ్యాంగ పరిషత్తును నిర్మించాలని రష్యా, మరి ఏడు తూర్పు యూరపియన్ రాజ్యాలు నేటిరాత్రి ప్రకటించాయి

జర్మనీ శాంతి ఒడంబడికను వెంటనే పూర్తి చెయ్యాలనీ ఆక్రమణ సైన్యాలన్నీ ఏడాదిలోపుగా ఉపసంహరించబడాలనీ కూడా ఇవి తమ తీర్మానంలో పేర్కొన్నాయి

రెండు రోజులపాటు రహస్యంగా సమాలోచనలు జరిపిన పిమ్మట ఈ రాజ్యాలు ఒక సుదీర్ఘ ప్రకటన చేస్తూ నాలుగు సూచనలు చేశాయి.

సోవియట్ ఉపప్రధాని మొలటాఫ్ తలవని తలంపుగా నిన్న ఇక్కడకు రావడంతోనే సమావేశం ప్రారంభమయింది

ఈ సమావేశంలో చెకొస్లొవాకియా పోలెండ్ రుమేనియా తూర్పుజర్మనీ, హంగెరీ బల్గేరియా ఆల్బేనియాలు పాల్గొన్నవి

ఈ ఎనిమిది తూర్పు యూరపియన్ రాజ్యాలు తమ ప్రకటనను పాశ్చాత్య రాజ్యాలను ఉద్దేశించి చేస్తూ జర్మనీ ఆయుధ పునర్ధారణకు గాని దురాక్రమణ చర్యలలో జర్మనీ పాల్గొనడానికి గాని తాము సమ్మతించబోమని అమెరికా బ్రిటన్ ఫ్రాన్సు రష్యాలు ప్రకటించినా పోట్స్‌డాం నిర్ణయాలకు అనుగుణంగా జర్మనీని శాంతిప్రియ ప్రజాస్వామిక రాజ్యంగా రూపొందించ డానికి ప్రయత్నించాలనీ, జర్మనీ ఆర్థికాభివృద్ధికి అంతరాయం కలిగించే నిర్బంధాలను తొలగించి జర్మనీ సమైక్యాన్ని సాధించాలని, శాంతి సంధి పరిష్కారానికి పిమ్మట ఏడాదిలోగా ఆక్రమణ సేనలు ఉపసంహరించబడాలని అన్నవి

ఈ పశ్చిమ యూరపియన్ రాజ్యాలకు తెలుపబడాలనీ జర్మనీ ప్రజల అభిప్రాయం కూడ కొన్ని షరతులకు లోబడి తెలుసుకోవాలనీ ఎనిమిది రాజ్యాలు తమ ప్రకటనలో పేర్కొన్నవి.

ఇరాక్ బాలరాజు

రాయల్ మిలిటరీ కళాశాలలో చేరగలడట

బాగ్దాద్, అక్టోబర్ 21—

ఇరాక్ మైనరురాజు రెండవ ఫైజల్ సెప్టెంబర్ 13 వ తేదీన తన తల్లితోసహా ఇక్కడకు తిరిగి వచ్చాడు ఇంక ఈయన హారోలో తన చదువును పూర్తిచేయడంకోసం తిరిగి ఇంగ్లండుకు వెళ్ళబోడని బాగ్దాద్‌లోని రాయల్ మిలిటరీ కాలేజీలో చేరగలడని తెలుస్తున్నది

పశ్చిమ జర్మనీలో మొబైల్ పోలీసుదళం

ఉద్యోగుల నియామకానికి బాన్ ప్రభుత్వం యత్నం

బాన్ అక్టోబర్ 21—

పశ్చిమ జర్మనీలో మొబైల్ పోలీసుదళ నిర్మాణానికి కొందరి ఉద్యోగులను నియమించాలని పశ్చిమ జర్మన్ ప్రభుత్వం యత్నిస్తున్నది

ఈ పోలీసుదళానికి మార్షల్ రోమెల్ దగిర ప్రధానోద్యోగిగా ఇదివరలో పనిచేసిన డాక్టర్ హాన్స్‌స్పైడిన్ ఇన్‌స్పెక్టర్ - జనరల్‌గా నియమించబడవచ్చునని అభిజ్ఞవర్గాలవారు సూచిస్తున్నారు.

దసరా జాతీయ పర్వం

ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 21—

దసరా లాంటి పర్వదినోత్సవ సమయంలో ప్రజలంతా ఒక్కచోటచేరి సంతోషంతో గడపడానికి 'మతం' ఎందుకు అడ్డురావాలో తనకు తెలియడంలేదని నేడు ప్రభుత్వ భవనంలో జరిగిన దసరా పండగ సమయంలో మాట్లాడుతూ ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రకటించాడు

ఇటువంటి జాతీయ పర్వదినాల సమయంలో ప్రజలంతా ఒకచోట చేరి ఆనందంతో గడపాలని చెపుతూ ఇకముందు ప్రతి జాతీయ పర్వదినోత్సవంలోను మతభేదం లేకుండా ప్రతి వ్యక్తి పాల్గొనే ఏర్పాట్లు చెయ్యబడాలన్నాడు.

కాశ్మీర్‌లో దసరా

మూడు సంవత్సరాల అనంతరం ఈ సంవత్సరం తిరిగి అతి సమున్సాహంతో కాశ్మీరలో దసరా ఉత్సవాలు జరిగింధబడ్డాయి ఉత్సవాలలో కాశ్మీర్ ముఖ్యమంత్రి షేక్ అబ్దుల్లా ఇతర మంత్రులతో సహా 50 వేలమంది ప్రజలు పాల్గొన్నారు.

ప్రెసిడెంట్ ట్రూమన్ అభినందన

నేపాల్ మహారాజాకు దసరా సందేశాన్ని పంపిస్తూ, "ఈ విజయదశమి పర్వదినోత్సవ సమయంలో మీకు నా అభినందనలను అర్పిస్తున్నాను" అని అమెరికా ప్రెసిడెంట్ ట్రూమన్ అన్నాడు.

మద్రాసులో బెంగాలీల దుర్గపూజ

మద్రాసులోని బెంగాలీ అసోసియేషన్‌వారు తమ జాతీయ పర్వమైన దుర్గాపూజను ఎంతో వైభవంగా జరిపించారు

ఆ సందర్భంలో మహర్నవమినాడు శ్రీమతి రేణూ చక్రవర్తి దర్శకత్వం క్రింద ప్రముఖ ప్రదర్శించిన రవీంద్రుని "లక్ష్మీ పరీక్ష" నాటకం ఎంతో రక్తికట్టింది.

మాంచెస్టర్ మేయర్‌ను చూడబోయిన చైనా కమ్యూనిస్టుల వింత ప్రవర్తన

మాంచెస్టర్, అక్టోబర్ 21—

కమ్యూనిస్ట్ చైనానుంచి వచ్చిన అయిదుగురు ప్రభుత్వప్రతినిధులు లార్డ్ మేయర్‌ను చూడడానికి వచ్చి టవున్‌హాల్ విజిటర్ల పుస్తకంలో సంతకం పెట్టమంటే పెట్టకుండా, చివరకుమేయర్‌ను చూడకుండానే వెళ్లిపోయాడు ఈసమావేశాన్నిఏర్పాటు చేసిన బ్రిటిష్-చైనా మిత్రత్వ సంఘం మాంచెస్టర్ కార్యదర్శి విలేకరులతో మాట్లాడుతూ ఇక్కడి స్వాగత సత్కారాల పద్ధతిని వారు సరిగా అర్థం చేసుకోలేక పాయారని అన్నాడు

ఇథియోపియన్ సాయుధ సైనికదళాలు పట్ల సానుభూతి గలిగివున్న సిపాయి దళానికి చెందిన పదిమంది ఎరిట్రియాలో శనివారం రాత్రి హతులైనారు.

ఇజ్రాయెల్‌లో త్వరలో జనరల్ ఎన్నికలు జరుగగలవట

టెల్‌అవీవ్ అక్టోబర్ 22—

మిత్రమంత్రివర్గం రాజీనామాఇచ్చి ఆపద్ధర్మ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇజ్రాయెల్‌లో జనరల్ ఎలెక్షన్లు త్వరలో జరుగగలవు

మంత్రివర్గాన్ని విస్తృతి చెయ్యడానికి ప్రధాని బెన్‌గురియన్ ప్రణాళికను "ఆర్థడాక్స్ వర్గం" ఆమోదించక పోవడంవల్లనే మంత్రివర్గం రాజీనామా పెట్టవలసివచ్చిన సంగతి పాఠకులకు విదితమే

సైన్యంలో కమ్యూనిస్టు ప్రచారం

కెప్టెన్ గడ్బాన్ మెర్దెకా అరెస్టు

బాగ్దాద్, అక్టోబర్ 22—

ఇరాక్ సేనలలో కమ్యూనిస్టు కరపత్రాలను పంచి పెడుతున్నందుకు స్టాఫ్ కెప్టెన్ గడ్బాన్ మర్దెన్ రెండవసారి అరెస్టు చేయబడ్డాడు ఈయనను కోర్టుమార్షల్ చేస్తారట

ఏప్రిల్ 14 వ తేదీనుంచి ఎన్నికల నిర్వహణకు సమగ్ర సన్నాహాలు

లక్నో, అక్టోబర్ 21—

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ శ్రీ ఎస్ సేన్ దేశమంతటా ఎన్నికల నిర్వహణకు, తాత్కాలికకార్యక్రమాన్ని తయారుచేసి రాష్ట్రాలలోని ఎలక్షన్ ఆఫీసర్లకు దానిని అందజేశారని తెలుస్తున్నది

ఈ కార్యక్రమం ప్రకారం 1951 ఏప్రిల్ 14, 18 తేదీలలో పోలింగ్ జరుగుతుంది మే ఏడవ తేదీ నుంచి 14 వ తేదీలోగా వోట్ల లెక్కింపు జరుగుతుంది

ఎన్నికల అర్జీల విషయంలో ఎలెక్షన్ ట్రిబ్యునల్ నిర్ణయాలపై హైకోర్టుకు అప్పీలు దాఖలు చేసుకొనవచ్చునని కూడా చీఫ్ కమిషనర్ దీనిలో సూచించాడటకూడా

బొంబాయిలో ఏర్పాట్లు

బొంబాయి రాష్ట్రం నియోజకవర్గాల విభజన సలహాసంఘం నివేదిక నేడు చీఫ్ ఎలెక్షన్ కమిషనర్ కార్యాలయానికి అందజేయబడింది ఈ సంఘం సభ్యుడు, కేంద్ర డిప్యూటీ మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ఈ నివేదికలో సవరణలకు కొన్ని ప్రత్యేక సూచనలు చేశారు

ఒరిస్సాలో సన్నాహాలు

నూతన రాజ్యాంగం ప్రకారం ఒరిస్సా వోటర్ల పట్టికచిత్తు నవంబరు ఒకటవ తేదీనుంచి ప్రజలకు అందుబాటు చేయబడుతుంది. ఆ నాటినుంచి 21 రోజులలోగా అభ్యంతరాలు ఆక్షేపణలు తెలియజేయవచ్చునని కటక్‌లోని అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది

ఒరిస్సారాష్ట్రం నియోజక వర్గాల విభజన సలహా సంఘంవారు ఒక తాత్కాలిక నివేదికను పార్లమెంట్ స్పీకర్‌కు అందజేశారు తుది నివేదిక తయారు చేయడానికి నవంబరు 14 వ తేదీన ఈ కమిటీవారు న్యూఢిల్లీలో సమావేశమౌతున్నారు

పశ్చిమ బెంగాల్‌లో

పశ్చిమ బెంగాల్ నియోజక వర్గాల విభజన సలహా సంఘం నేడు కలకత్తాలో సమావేశమైనది వివిధ జిల్లాలనుంచి వచ్చిన పార్లమెంటరీ వోటర్ల పట్టికనుబట్టి తమ తుదినివేదికను రూపొందిస్తున్నారు ఇంకా కొన్ని జిల్లాల నుంచి వోటర్ల పట్టికలు చేరనందున ఈ సమావేశం మరొకనాటికి వాయిదా పడింది

ఈ సమావేశంలో పాల్గొన్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పుసేన్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వచ్చేనెలనాటికి వివిధ రాష్ట్రాలలో నియోజక వర్గాల విభజన కార్యక్రమం పూర్తి కాగలదన్నాడు

మిగిలిన ఏర్పాట్లు అన్నీ ఇప్పటి పోలికనే జరిగితే అనుకున్న ప్రకారం వచ్చే మేనెల నాటికి ఎన్నికలు జరగడం తప్పదని భావించవచ్చునన్నారు.

ప్రకటన

నా కుమారుడు విశ్వనాథం రెడ్డి యిప్పటికి కొంతకాలమునుండి మతి స్థిమితము లేకుండ ఉన్నాడు ఇప్పటికి వారం రోజులనుండి ఎక్కడ ఉన్నదీ తెలియుటలేదు ఇతరులు అతనియొక్క మతి స్థిమితము లేని అవకాశము చూచుకొని యేవో కొన్ని కాగితములమీద వంతకములు చేయించుకో ప్రయత్నించినట్లున్నూ, అక్కడక్కడ త్రిప్పుచున్నట్లున్నూ తెలియ వచ్చినది యెవరైనను అలా చేసిన యెడల, చేసే యెడల గాని, అట్టి వ్రాతలు చెల్లనేరవనిన్నీ, నా కుమారునియొక్క ఆచూకి తెలిసినవారు ఈ క్రింది అడ్రసుకు తెలియపరచవలెను

పొన్నెకల్లు 19-10-50 } వప్పుల రామస్వామిరెడ్డి ద్రా. పొన్నెకల్లు పోస్టు గుంటూరు తాలూకా

చూడండి: చదవండి!!
రక్షణ పొందుటకు నేనేమి చేయవలెను
యేసుక్రీస్తు నేనే మార్గమును సత్యమును జీవమునై యున్నాను నా ద్వారానే తప్ప ఎవడును తండ్రియైన దేవుని యొద్దకు రానేరడని చెప్పెను కాబట్టి యేసు చెంతకు రండి యోహాను 14 6

కావలెను

అనకాపల్లి మునిసిపల్ ఆఫీసులో ఈ క్రింద వివరించిన వుద్యోగమునకు దరఖాస్తులు 4-11-50 లోగా అంగీకరించబడును పూర్వానుభవం వయస్సు, తెగ మొదలైనవి వివరములుగా తెలుపవలెను.

1 పిటిప్పు మైన్‌తో కూడిన మైస్సు
వి ఇది జీతం రు 75-5-145
2 లెక్కలు వి ఇది జీతం రు 70-5-140
3 ఓవర్‌సీయరు
ఉ ఓ 149 యల్ ఏ. —25 1 1944 మేరకు క్వాలిఫికేషన్లు యుండవలెను జీతం రు 70-3-115
4. డ్రైవరు.
ఉ ఓ 4033 యల్ ఏ —21-11-1940 మేరకు క్వాలిఫికేషన్లు యుండవలెను జీతం రు 35-1-50
5. మెటర్నిటీ మరియు శిశు సంరక్షణ శాఖకు హెల్తు విజిటరు —జీతం రు 60-2-100.

అనకాపల్లి 17-10-1950 } యస్ సీతారామయ్య నాయుడు, కమీషనరు

నోటీసు

ఇందువల్ల సకలమైనవారికి తెలియజేయడమేమనగా:

(1) శ్రీ విరోధినామ సంవత్సర జ్యేష్ఠశుద్ధ దశమినాడు నేను నా భార్య చి॥ గోపాలకృష్ణమూర్తిని దత్తు స్వీకారము చేసుకొంటిమి అతని వుపనయనము, మరి వివాహముకూడ అత్యంత వైభవోపేతముగ జేసితిమి

(2) నా దత్తు కుమారునితో కలిసి అవిభక్త కుటుంబములో నుండుటకు నా కిసుమంతయైనను యిష్టములేక ది 11-9-50 తేదినాడు ఆ క్షణమే తిరుగులేకుండ విభక్తుడగుటకు తీర్మానించుకొని, బళ్లారి అడ్వొకేటు శ్రీ డి. యల్ శ్రేష్ఠి బి ఎ బి.యల్. గారి ద్వారా నోటీసుసహా అతనికిప్పించబడినది ఆ క్షణమునుండే నా దత్తు కుమారుని నుండి నేను ఆ క్షణమే వేరే అయినాననియు అవిభక్త కుటుంబము అంత్య మొందినదనియు కచ్చితముగాను అనుమానాస్పదము లేకుండా తెలుసుకోవలసినదిగా అతనికి నోటీసు యివ్వబడెను

(3) అదివరకుండిన అవిభక్త కుటుంబపు టాస్తులను నా దత్తు కుమారుడు (8) రోజులలోగా పంచుకొని, యెవరి భాగమునకు వచ్చినవాటిని స్వాధీన పరచుకొనవలెననియు తప్పినయెడల పంచిపెట్టుటకు ఖర్చైరా దానికి కావలసిన సదుపాయములు చేయబడునవియుకూడా అతనికి తెలియచేయడమైనది.

(4) ఈ ప్రకారముగ నేను విభాగమైనందున (Divided in Status) నా భాగాని కివచ్చు ఆస్తిని నా యిష్టానుసారముగ అనుభవించుటకు దాన ఆయక విక్రయములు చేయుటకు నా కధికారమున్నది నా భాగానికి వచ్చు ఆస్తులను నా స్వయార్జితపు టాస్తులను నా యిష్టానుసారము వినియోగిస్తున్నాను ఇట్లు.

బళ్లారి 9-10-50 } అల్వాల వెంకటలక్ష్మణ శెట్టి, నందికొట్కూరు కర్నూలు జిల్లా

నోటీసు

మరాశ్రీ కాకినాడ అడిషనల్ సబ్‌కోర్టుకో
S C 259|1950
ముత్తా మంగరాజుగారు, కాకినాడ:—వాది
మరియు డి బి పార్థసారథిగారు
16th Light cavalry, c/o 56-A, P O New Delhi

ఈ నెంబరు ప్రతివాదికి దావా సమనులు ఎన్నిపర్యాయములు చేయించినను అమలు జరిగియుండలేదు తిరిగి నోటీసులనిమిత్తం 6-11-50 తేదికి వాయిదా వేసినారు సదరు వాయిదాతేదీ వుదయం 10-30 గంటలకుపై కోర్టువారియెదుట హాజరయి ఆక్షేపణయున్నయెడల ఋజువుగాని, వకీలుద్వారా గాని తెలియపరచుకోవలెను లేనియెడల మిమ్ములను ఎక్స్‌పార్టుగాని డిక్రీకాబడునని తెలుసుకోవలెను

కాకినాడ 6 10-50 } చావలిరెడ్డి దీక్షితులు, B A B L Advocate for Plaintiff

"సాంఘిక విప్లవంతోనే దేశాభ్యుదయ సాధన"

—శ్రీ జయప్రకాశ్ ప్రకటన

మద్రాసు అక్టోబర్ 22—

ఇండియన్ కాంగ్రెస్‌పార్టీ బ్రిటిష్ కన్సర్వేటివ్ పార్టీవంటిదేనని పోలిక తెస్తూ, వచ్చేఎన్నికలలో తిరిగి కాంగ్రెస్ కనక అధికారంలోనికివస్తే సాంఘిక విప్లవం దుస్సాధ్యంకాగలదని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడిచ్చట ప్రకటించారు.

ఇండియాలో విప్లవాత్మకమైన పార్టీ సోషలిస్టు పార్టీ ఒక్కటేననికూడా ఆయన తెలియజేశారు

గోఖలేహాల్‌లో జరిగిన పెద్ద బహిరంగసభలో ఆయన ఉపన్యసిస్తూ ఈనాటి ప్రభుత్వంలో మార్పు కలిగినరోజునే దేశాన్ని ఈనాడు ఎదుర్కొన్న క్లిష్టసమస్యలన్నీ సులభంగా పరిష్కరింపబడగలవనికూడా శ్రీ జయప్రకాశ్ ఉద్ఘాటించారు.

కాంగ్రెస్‌పార్టీ అధికారంలోనికి వచ్చిననాటినుంచి సంస్థానాధిపతులు, కేపిటలిస్టులు భూస్వాములతో కూడిన నేటి సాంఘిక వ్యవస్థను "స్థిరోభవ" చేయడానికి ప్రయత్నిస్తున్నదని కూడా ఆరోపించారు దేశం మొత్తంమీద కాంగ్రెస్ పార్టీని కాదని అధికారానికి నిలవగల అర్హత కలిగిన పార్టీ సోషలిస్టుపార్టీ ఒక్కటేనని కూడా ప్రకటించారు

ఆయన ఇంకా ఇలా చెప్పారు,—

'ఈనాడు ప్రజలను ఎదుర్కొంటున్న సమస్యలు ప్రస్తుత సాంఘిక వ్యవస్థ వున్నంతవరకు పరిష్కరించడం సాధ్యంకాదని కోట్లకొలది ప్రజల అవసరాలు తీర్చడానికి ఈ స్థితిలో ప్రయత్నించినా దిగ్విజయం కాదని సోషలిస్టు పార్టీ విశ్వసిస్తున్నది అందువల్ల సాంఘిక వ్యవస్థలో తీవ్రమైన మార్పులు, సంస్కరణలు తీసుకొని రావాలని సోషలిస్టుపార్టీ విశ్వసిస్తున్నది

"సాంఘిక వ్యవస్థలో తీసుకొని రావలసిన ఈ మార్పుకుగాను త్రిముఖ విప్లవం అత్యవసరం దాని ద్వారానే సాంఘిక వ్యవస్థలో సంస్కరణ సాధ్యం కాగలదు సంస్థానాధిపతులు కేపిటలిస్టులు, భూస్వాముల దోపిడికి స్వస్తి చెప్పడాన్నే త్రిముఖ విప్లవం అని పిలుస్తున్నారు

"నాలుగు సంవత్సరాల కాంగ్రెస్ పరిపాలనతో ప్రజలు అసంతృప్తి చెందారని నాకు తెలుసు నిజంగా ప్రజలకు అసంతృప్తి అనేది వుంటే వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా వోటు చేయగల ధైర్యం వారికి కలిగి ముందుకు రావాలి కాంగ్రెస్ మీద పూర్తి అసంతృప్తి వుండి కూడా దానికి వ్యతిరేకంగా వోటు చేయగల ధైర్యలేనప్పుడు ప్రభుత్వానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయమనడంలో అర్థంలేదు అందువల్లనే కమ్యూనిస్టు పార్టీ విధానాలు విఫలమైనవని కనక ఇక్కడా అక్కడా ద్రావకం బుడ్లు చేతి బాంబులు విసిరి లేదా కొద్దిమందిని హత్యచేసి లేక కొన్ని రైళ్లను పడగొట్టినంతమాత్రాన కేంద్రంలో నెహ్రూ ప్రభుత్వాన్ని కాని ఈ రాష్ట్రంలోని రాజా ప్రభుత్వాన్ని కాని మార్పుచేయడం సాధ్యంకాదని గుర్తించక తప్పదు

'ప్రజలు తాము చెప్పింది వింటారనివారు ఏమి చేయలేనివారని అధికారంలో వున్నవారు నమ్ముతున్నారు చెన్నరాష్ట్రంలోనే కాక దేశం అంతటా క్లిష్టంగావున్న ఆహార సమస్యా పరిష్కారంలో ఇది స్పష్టంగా కనిపిస్తున్నది దేశంలో ఏమి జరిగినా తిరిగి తాము అధికారంలోనికి రావడం తథ్యమని వారు విశ్వసిస్తున్నారు కనకనే ప్రజల కష్టాలను గురించి కాని ఎదిరిపాలనపై జరుగుతున్న విమర్శలను గురించి కాని వారు ఆట్టే పట్టించుకొనడం లేదు ఈ మధ్యను దేశంలో జరిగిన బై ఎలక్షన్ల ఫలితాలు చూస్తే ప్రజలపై కాంగ్రెస్‌పార్టీకి గల విశ్వాసం నిజమేనని చెప్పకతప్పడంలేదు కూడా నిజం చెప్పడానికి నేను జంకను ఇది చూచి నేను విస్తుపోయాను ఒకవైపున తీవ్రమైన అసంతృప్తి ఆందోళన ప్రజలలో కనిపిస్తున్నది మరొకవైపున బై-ఎలక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు వరుసగా జయం పొందుతున్నారు ఏమిటి దీనికి కారణం? సమష్టిగా వ్యవహరించగలిగిన శక్తి మన ప్రజలకు లేదా?

"మీ విమర్శలు సూచనలను ప్రభుత్వం వింటుందంటే నాకు నమ్మకంలేదు అలా విన్న ఉదాహరణ కూడా నాకు కనిపించలేదు కనక దేశంలోవున్న అసంతృప్తి ఆందోళనను ఏకోన్ముఖంచేసి దానిని నిర్మాణాత్మకంగా ప్రకటించ చేయడానికి-అంటే కాంగ్రెసుపార్టీ కాక మరొక పార్టీ కలదని నిరూపించడానికి కృషి జరపాలి అందుకేనమే సోషలిస్టుపార్టీ నిర్మాణంఇప్పుడు జరుగుతున్నది

ఈనాడు చిక్కుల పరిష్కారానికి ఒకటే మార్గం దేశంలో సంపూర్ణంగా మార్పులు తీసుకొనిరావడమే దీనికి కూడా త్రిముఖ విప్లవం అవసరం. సంస్థానాధిపతులను రద్దుచేయాలి కేపిటలిస్టు దోపిడికి స్వస్తిచెప్పాలి వ్యవసాయక విప్లవం సాధించాలి దీనిద్వారా చక్కని పంపిణీ విధానం అమలుజరిగితేతాత్కాలికమైనచిక్కులు స్వల్పకాలంలోనే సులభంగా పరిష్కరింపబడగలవు.

ఇదంతా మూడు సంవత్సరాలలో సాధించబడగలదని మేము విశ్వసిస్తున్నాం చైనా కమ్యూనిస్టులు మూడు నెలలలో దీనిని సాధించారు దేశ పునర్నిర్మాణం మాత్రం మూడు సంవత్సరాలలో సాధ్యం కాదని నేను చెబుతాను రష్యా పునర్నిర్మాణానికి 30 సంవత్సరాలు పట్టింది విప్లవం లేకుండా ప్రజాస్వామిక పద్ధతులలో అధికారానికి వచ్చి అన్ని రకాల దోపిడికి స్వస్తి చెప్పించాలంటే కాలవ్యవధి చాలా అవసరం

"బ్రిటన్‌లో లేబర్‌పార్టీ విప్లవాత్మకమైన పార్టీ కాదు మొదటి ఐదు సంవత్సరాలలోనూ అనేక కీలక పరిశ్రమలను అది జాతీయం చేసింది కన్సర్వేటివ్‌పార్టీ పూర్తిగా వ్యతిరేకించినా లేబర్ పార్టీ అంతటి ఎడిమాను సాధించగలిగినప్పుడు ఏ ప్రతిపక్షం ఆటంకాలూలేనికాంగ్రెస్‌పార్టీ తలుచుకుంటే ఎన్ని విజయాలైనా సాధించడం సులభమే కదా! కనీసం అలా చేయడానికి పూనుకున్నా ప్రజలంతా దానిని బలపరచగలరు కద "

ఈ సమావేశానికి శ్రీ కె జి శివస్వామిగారు అధ్యక్షత వహించారు.

సోషలిస్టు పార్టీ కార్యనిర్వాహకవర్గం వచ్చే నవంబరు నెలలో సమావేశం కాగలదనీ పార్టీ తరఫున ఎన్నికలలో పోటీ చేయడాన్ని గురించి అప్పుడు ఆలోచనలు జరగగలవని తెలుస్తున్నది బహుశా ఈ సమావేశం చెన్నపురిలో జరగవచ్చునట నవంబరు నాటికి పార్టీ కార్యదర్శి శ్రీ అశోక మెహతా మద్రాసు వస్తారు శ్రీ జయప్రకాశ్ కూడా అప్పటికి ఆంధ్రదేశ పర్యటనను ముగించుకొని మద్రాసు చేరడం సులభమని భావించబడుతున్నది

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నేడు స్థానిక సోషలిస్టు నాయకులను కలుసుకొని సంప్రతింపులు జరిపారు శ్రీ ఎమ్ ఎస్ అప్పారావు ప్రభృతులు ఈ సమాలోచనలో పాల్గొన్నారు కమ్యూనల్ జీ వో ను వ్యతిరేకిస్తూ మద్రాసుపార్టీ జారీ చేసిన ప్రకటనను శ్రీ జయప్రకాశ్ బలపరచినట్లు తెలుస్తున్నది

నియోజకవర్గాల విభజన సందర్భంలో కార్మికులు హెచ్చుసంఖ్యగావున్న ప్రాంతాలను విభజించడం జరిగిందనే ఆరోపణను స్థానిక నాయకులు శ్రీ జయప్రకాశ్‌కు తెలియజేయగా, దానిపై కార్యనిర్వాహకవర్గానికి నివేదిక అందజేయాలని సూచించారని తెలుస్తున్నది.

సమ్మెల విషయమై జయప్రకాశ్ అభిప్రాయం

మద్రాసు, అక్టోబర్ 21—

ఆంధ్రదేశంలో పర్యటనానంతరం సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సతీసమేతంగా నేటి సాయంకాలం మద్రాసు వచ్చారు.

"ఆంధ్రప్రభ' విలేఖరి ఆయనను కలుసుకొని 'దేశార్థిక సంపదను సమీకరించడం నిమిత్తం నాయకులతో ఒక అంగీకారానికి వచ్చి కనీసం మూడేళ్లపాటైనా సమ్మెలు లేకుండా చేస్తారా?" అని ప్రశ్నించాడు అంతట శ్రీ జయప్రకాశ్ తానంగీకారానికి రావలసిన పనేలేదని మూడు నెలల 'ఒడంబడిక'కైనా తాను సమ్మతించనని చెప్పారు.

పోస్టుపనివారల సంఘం అధ్యక్షపదవీ పరిత్యాగం

అఖిలభారత తంతి తపాలా పనివారల సంఘం అధ్యక్షపదవి నుంచి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ విరమించదలచినట్లు తెలుస్తున్నది

భావి ఎన్నికల ప్రాధాన్యం

జయప్రకాశ్ ఉద్బోధ

(మన విలేకరి)

పత్తికొండ అక్టోబర్ 19—

"ఎన్నికల కార్యక్రమం స్వల్పవిషయంకాదు దేశ భవిష్యం యెన్నికల ఫలితాలపై ఆధారపడి వున్నది ఒక్క నెహ్రూగాని ఒక్క జయప్రకాశ్ గాని దేశభవిష్యత్తును నిర్ణయించలేరు దేశ భవిష్యత్తును ప్రజలే నిర్ణయించగలవారు నేడు సమాజంలోగల ఆర్థిక సాంఘిక అసమానత్వాలను రూపుమాపి నవసమాజ నిర్మాణానికై ప్రజలంతా సోషలిస్టు పార్టీని బలపరచాలి' అని భారత సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ అక్టోబరు 17 వ తేదీ రాత్రి 8 గంటలకు స్థానిక హైస్కూలు మైదానంలో జరిగిన బహిరంగసభలో వుపన్యసిస్తూ ప్రజలను హెచ్చరించారు

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కర్నూలుజిల్లా పర్యటన పత్తికొండతో అక్టోబరు 17 వ తేదీతో సమాప్తమైంది శ్రీ జయప్రకాశ్ శ్రీమతి ప్రభావతిదేవి రాష్ట్రపార్టీ కార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య రాష్ట్రపార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ ధూపాటి కోటీశ్వరరావు జిల్లా పార్టీ కార్యదర్శి శ్రీ యం వెంకటసుబ్బారెడ్డిగార్లతో కలిసి కర్నూలునుంచి వచ్చారు పత్తికొండలో శ్రీ జయప్రకాశ్ శ్రీమతి ప్రభావతిలను పట్టణ తాలూకా సోషలిస్టు పార్టీ కార్యదర్శులు శ్రీ శ్రీధర శేషశర్మ శ్రీ హెచ్ శ్రీరాములు, శ్రీ సి కంబయ్య శ్రీ పి రత్నాలు శ్రీ పి అయ్యపరెడ్డిగార్లు తదితర పార్టీ సేవకులు స్వాగతమిచ్చారు

తర్వాత జరిగిన బహిరంగసభకు రాష్ట్ర సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారు అధ్యక్షత వహించారు సభలో శ్రీ జయప్రకాశ్‌కు తాలూకా సోషలిస్టు పార్టీవారు 184 రూపాయలు సమర్పించారు పత్తికొండ పోస్టల్ వర్కర్లువారుకూడా జయప్రకాశ్‌కు స్వాగతమిచ్చారు పత్తికొండ హిందూ కిసాన్ పంచాయతీ ఆర్గనైజర్ శ్రీ అయ్యపరెడ్డిగారు రైతుల తరఫున స్వాగతపత్రం సమర్పించారు సోషలిస్టు నాయకుడు ప్రస్తుత దేశపరిస్థితులనుగురించి కాంగ్రెస్ సోషలిస్టు కమ్యూనిస్టు పార్టీల పరస్పర భేదాలను గురించి ప్రసంగించి సోషలిస్టు పార్టీని బలపరచవలదని ప్రబోధించారు

కళావంతుల సంఘానికి సినిమానటి విరాళం

మద్రాసు అక్టోబర్ 22—

ఆంధ్ర కళావంతుల విద్యాసంఘం కార్యదర్శి శ్రీ యం వి ఆర్ రత్నంగారు ఒక ప్రకటన చేస్తూ ఈ సంఘంవారు గుంటూరులో నిర్మించదలచిన విద్యార్థుల వసతిభవనానికిగాను సినిమా నటీమణి శ్రీమతి లక్ష్మిరాజ్యం 1001 రూపాయలు విరాళమిచ్చినట్లు తెలియజేస్తున్నారు

కాలకూటం!



శివునివలె, రాజర్షి హాలాహలాన్ని మింగాలని రాజాజీ సలహానిచ్చాడు ("యాటం" పత్రిక సౌజన్యంతో)

'అటవీ సంపదను పెంపొందించడం లాభదాయకం'

రాయచోటి సభలో మంత్రి సంజీవరెడ్డిగారి హెచ్చరిక

(మన విలేకరి)

కడప అక్టోబర్ 7—

అటవీ సంపదను వృద్ధిచేయడం ద్వారా దేశ సంపదను కాపాడవలసిందిగా 15 వ తేదీ ఆదివారం, రాయచోటిలో జరిగిన అటవీ మహాసభను ప్రారంభిస్తూ మద్రాసు ప్రభుత్వ అటవీ శాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు తనకు రాయచోటి తాలూకా కాంగ్రెసు సంఘంవారు సమర్పించిన మెమోరాండంకు సమాధానంచెబుతూ ప్రజలను ఉద్బోధించారు

రాయచోటి తాలూకా కాంగ్రెస్ కమిటీ తరఫున కార్యదర్శి శ్రీ టి చంద్రశేఖర రెడ్డిగారు మంత్రికి ఒక మెమోరాండం సమర్పించారు ప్రభుత్వం ఆ తాలూకాలో తలపెట్టిన 'కంచాలమ్మగండి' ప్రాజెక్టును "టార్గెట్" స్కీమునందు చేర్చి పనిని త్వరలో ముగించవలసిందని రాయలసీమ జిల్లాలకుగాను కడపలో ఒక బి టి కాలేజిని స్థాపించవలసిందని, చాలాకాలం క్రిందటనే మదరాసు యూనివర్సిటీవారు తీర్మానించిన వైద్య కళాశాలను మదనపల్లెలో ఏర్పాటు చెయ్యవలసిందని, బళ్లారిలోని పాలీ-టెక్నిక్ స్కూలులో అన్ని కోర్సులు లేనందున కడపలో ఎలెక్ట్రిక్ రేడియో ఇంజినీరింగు, ఆటోమొబైల్ మెకానికల్ ఇంజనీరింగు కోర్సులతో ఒక స్కూలును స్థాపించవలసిందని, విద్యుచ్ఛక్తివల్ల బావులక్రింద ఎక్కువపంట పండించుటకు అవకాశము వుంటున్నది గనుక, ప్రక్కజిల్లాయగు చిత్తూరుజిల్లా నుంచి విద్యుచ్ఛక్తిని సరఫరా చేయించవలసిందని కమలాపురంలో ఒక థర్మల్ స్టేషన్ను వెంటనే స్థాపించవలసినదని రాయచోటి తాలూకా 1 200 చదరపు మైళ్ల విస్తీర్ణము సుమారు 2 లక్షల జనాభా, ఒక లక్ష 75 వేలకు పైగా పశు సంపద గలిగినను పశువుల ఆసుపత్రి లేదని ఒక దానిని వెంటనే ఏర్పాటు చేయించవలసిందని రవాణా సౌకర్యాలకుగాను గండివద్ద పాపాగ్ని నదికి రాజంపేటకు పోవురస్తాలోచెయ్యేరుకున్న కాజువేలు కట్టించమని కోరారు

తాలూకా కాంగ్రెసు సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్. సూర్యనారాయణ రెడ్డిగారు మరొక వినతిపత్రం సమర్పిస్తూ, తాలూకాలో ఫారెస్టు రిజర్వు లైనులు వ్యవసాయభూములకు అనుకొనివుండుటచే దానివల్ల పశువులకు ప్రజలకు అనేకమయిన ఇబ్బందులు కష్టములు కలుగుతున్నవని, పట్టా భూములకు రెండుమైళ్లదూరంగా రిజర్వులైనులు మార్పించవలసిందని పశువులు అడవిలో మేపుకొనుటకు ఉచితంగా అనుమతి ఇవ్వవలసిందని వంటచెరుకు పచ్చిగడ్డి తెచ్చుకొనుటకు సౌకర్యములు చేయవలసిందని వ్యవసాయపనిముట్లకుగాను అడవిలో చెక్కసామాను తెచ్చుకొనుటకు సదుపాయములు చేయవలసిందని అర్థించారు

రాయచోటి యూనియన్ పంచాయితీ బోర్డు తరఫున బావులను త్రవ్వించుకొనుటకుగాను ప్రభుత్వాన్ని సబ్సిడీలు యివ్వవలసిందని కోరారు

మూడు సన్మానపత్రములకు, మంత్రి సమాధానం చెబుతూ దేశసంపదను కాపాడుటకు గాను అటవీసంపదను వృద్ధిచేయవలసిందని, కొందరు స్వల్ప స్వప్రయోజనముల కొరకై మంచి మంచి అడవులనునరికి నష్టంకలుగజేస్తున్నారని అడవులవల్లనే వర్షాలు కురుస్తవని రాయలసీమలో అడవులు తక్కువగుటచే ప్రతిసంవత్సరం క్షామానికి గురిఅవుతున్నామని ప్రతి పౌరుడు అటవీసంపదను కాపాడుట తనవిధి యని తలచి దానిని వృద్ధిచేసిననే గాని, మనకు క్షేమం తప్పదని తెలియచేశారు

ఫారెస్టు రిజర్వులైనులను పట్టా భూములకు రెండు మైళ్ల దూరమునకు అవతల వేయించవలసిందన్న అంశాన్ని గురించి చెబుతూ రెండుమైళ్లు దూరము వేసినను తిరిగి ఆ రెండుమైళ్లలోపల తిరిగి చెట్లుకొట్టి భూములుసాగుచేసినచో తిరిగిఅదేచిక్కు రాగలదని, నీలగిరి ప్రాంతాలను ప్రస్తావనకుతెస్తూ కొండప్రాంతములలో చెట్టుకొట్టి భూములను వ్యవసాయమునకు సాగుచేయుచుండుటచే వర్షమువలన ఎత్తు ప్రాంతములనుంచి మట్టి కొట్టుకొనివచ్చి మెట్టూరు రిజర్వాయరు నిండా చేరుకున్నదని యిదేవిధంగా కొంతకాలము జరిగిన రిజర్వాయరే పూడిపోయి, వేలాది యకరముల సాగుకే భంగం కలుగుతున్నదని అందువల్ల అటువంటి సాగును నిరోధించవలసిన పరిస్థితి యేర్పడినదని అన్నారు

పశువుల పచ్చిగడ్డి వంటచెరుకు విషయమును గురించి చెబుతూ సాధ్యమైనంతవరకు వారి కష్టములు తొలగించుటకు ప్రయత్నము చేస్తానన్నారు

బావుల విషయమై ప్రస్తావించి బావుల త్రవ్వకమునకు సబ్సిడీలను యివ్వగా వాటిని దుర్వినియోగంచేసి చాలామంది బావులను త్రవ్వించలేదని సబ్సిడీలను తీసుకొన్నవారు ప్రభుత్వమును మోసముచేసినారనుకుంటారే గాని నిజముగా, తమను తామే మోసము చేసుకున్నారని ప్రభుత్వమువారు ప్రజలవద్ద వసూలు చేసిన పైకమునే తిరిగి వారి ఉపయోగమునకుగాను ఇచ్చుచుండగా, దాని మేళ్లను గమనించక దుర్వినియోగం చేయుట చాలా విచారకరమైన విషయమని తెలిపినారు తుంగభద్ర ప్రాజెక్టు పూర్తి అయినవెంటనే అక్కడ విద్యుచ్ఛక్తి లభ్యమగునని అప్పటికైనా బావులు తయారు అయ్యేటట్లయితే ఆ విద్యుచ్ఛక్తిద్వారా పంటలు హెచ్చుగాపండించుటకు అవకాశముంటుందని తెలిపినారు

సభకు అధ్యక్షత వహించిన శ్రీ ఆదినారాయణ రెడ్డిగారు సభను ముగిస్తూ ప్రజలు ప్రభుత్వమునకు అన్నివిషయముల సహాయము చేయవలయునని తమ కష్టనివారణమును ప్రభుత్వమునకు నివేదించుకొనవలసిందేగాని, విరోధించుట తగదని తెలియచేసినారు.

రాయచోటిలో కాలని నిర్మాణానికి శంకుస్థాపన

మంత్రి సంజీవరెడ్డిగారిచే

(మన విలేకరి)

కడప అక్టోబర్ 16—

సహకార పద్ధతులపై రాయచోటిలో నిర్మించబడుతున్న కాలనీకి మంత్రి నీలం సంజీవరెడ్డిగారు శంకుస్థాపన చేశారు

రాయచోటి సహకార గృహ నిర్మాణసంస్థ కార్యకలాపాలను వివరిస్తూ కార్యదర్శి నివేదికను చదివారు 1947 వ సంవత్సరంనుండి యిళ్ల కోసం ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారని, 1948 వ సంవత్సరంలో ఈ సంస్థ నెలకొల్పబడ్డదని సంస్థలో 70 మంది సభ్యులు చేరారని 26 000 రూపాయలు వాటాల మూలధనం చెల్లించబడ్డదని తెలియజేశారు

ఈ సంస్థ తరఫున 15 ఎకరాల 56 సెంట్ల స్థలం సేకరించబడిందని ఇళ్లు మూడు తరగతులుగా నిర్మింపబడ్డవని 1949-50 సంవత్సరానికి 2 60 000 రూపాయలు ప్రభుత్వం అప్పు మంజూరు చేసిందని, దానిలో ఇంతవరకు 57 000 రూపాయలు వాటా ధనంలో 74 000 రూపాయలు సభ్యులకు యివ్వబడ్డవని కార్యదర్శితెలియజేశారు వ్యాపారంలోవినియుక్తమైన పెట్టుబడిలో 1 31 000 రూపాయలు వేతనాలకింద భవననిర్మాణ సామగ్రి కొనడంకింద వ్యయమైందని చెప్పారు

ఇళ్లు కట్టించడంలో గల యిబ్బందులనుగురించి చెబుతూ సిమెంటు దొరకడం కష్టంగా వున్నదని అందుకు విలంబన జరుగుతున్నదని అన్నారు 300 టన్నుల సిమెంటుకు పర్మిట్లు యివ్వబడ్డప్పటికి యింతవరకు 143 టన్నుల సిమెంటు దొరికిందన్నారు

కాలనీకి శంకుస్థాపనచేస్తూ మంత్రి సంజీవరెడ్డిగారు క్రింది విధంగా చెప్పారు

శంకుస్థాపన చెయ్యబడ్డ అనేక కార్యాలు చాలా కాలంనుంచి అసంపూర్తిగానేవుండి పోయినవి ఇక్కడ శంకుస్థాపన జరగడానికి ముందే పని ప్రారంభమైనందున కాలనీ నిర్మాణకార్యక్రమం అవిచ్ఛిన్నంగా, శీఘ్రంగా జరగగలదని ఆశిస్తున్నాను

'ఆంధ్రదేశంలోనే వున్న కాలనీలు చాలాకొద్ది రాయలసీమలో మరీ తక్కువ ఇటీవలనే బళ్లారి జిల్లా ఎమ్మిగనూరు, తాడిపత్రి, కర్నూలు నంద్యాల పట్టణాలలో కాలనీలు నిర్మింపబడినవి ఇళ్ల కొరత ఎంతగా వున్నదో ప్రజలు అనుకూలమైన గృహాలు దొరకక ఎంతగా యిబ్బందిపడుతున్నారో ప్రభుత్వానికి తెలియకపోలేదు. ప్రభుత్వం గృహవసతి కల్పించడం కింద అప్పుయిచ్చి సహాయంచెయ్యడానికిగాను మొత్తం కోటి రూపాయలు కేటాయించింది

మద్రాసు అక్టోబర్ 22—

అక్టోబర్ 27 28 వ తేదీలలో యూనివర్సిటీ భవనంలో ఇండియన్ మెడికల్ హాస్పిటల్ సమావేశం జరుగుతుంది

ఆంధ్రదేశంలో కార్మిక సమస్యలు

మంత్రులవద్దకు నాయకుల రాయబారం

మద్రాసు అక్టోబర్ 20—

ఆంధ్రదేశంలోని కార్మిక సమస్యలు నివేదించే నిమిత్తం జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ఆంధ్రశాఖ తరఫున సర్దార్ గౌతు లచ్చన్న యం యల్ ఎ గారి నాయకత్వాన ఒక రాయబారవర్గం నాడు రెవెన్యూమంత్రి శ్రీ సీతారామిరెడ్డి పబ్లిక్ వర్క్సుమంత్రి శ్రీ భక్తవత్సలం పరిశ్రమల మంత్రి శ్రీ పెరుమాళ్‌స్వామి రెడ్డియార్ గార్లను ఈ నెల 14 వ తేదీన సందర్శించి ఒక మెమోరాండం సమర్పించారు

తక్కువ వేతనాలవల్ల కార్మికులు పడే బాధలు వివాదాల సమాధాన పరిష్కార ప్రయత్నాలలోపాలు, అవార్డుల అమలులో వ్యత్యాసాలు కనీస వేతనాల చట్టాలు మొదలగు అంశాలను గురించి నివేదికలో వివరింపబడింది

ప్రస్తుత ఆహార పరిస్థితి రేషనింగ్ విధానం మూలంగా కార్మికులు పడుతున్న యిబ్బందులు ఫలితంగా ఉత్పత్తి దెబ్బతింటున్న విషయం మంత్రుల దృష్టికి తేబడినది ప్రభుత్వ సంస్థలలో పనిచేసే వారివేతనాలు వెంటనే పెంచబడవలసి వుందని రాయబారవర్గం సూచించింది

ఆదేరోజున రాయబార వర్గంవారు అభివృద్ధి శాఖ కార్యదర్శిని లేబర్ కమిషనర్‌ను కూడా సందర్శించి వివిధ సమస్యలను విపులంగా చర్చించారు

మంత్రులు, అధికారులు రాయబార వర్గంవారు చెప్పిన విషయాలను సావధానంగా విన్నారు కొత్త కార్మిక చట్టాలు రావడంతో ఇప్పటిలోపాలు చాలావరకు సరిదిద్దబడగలవనీ కార్మికుల అభివృద్ధి విషయంలో ప్రభుత్వం సర్వవిధాల కృషి చేయగలదనీ వాగ్దానం చేశారు

ఆంధ్రదేశంలో వివిధ సంస్థలలో పనిచేసే కార్మికుల సమస్యలను కోర్కెలను గురించి రాయబారవర్గంవారు ప్రత్యేకంగా వివరమైన నివేదికనొకదానిని ప్రభుత్వానికి పంపుతున్నారు

అస్సాం భూకంపనిధి

కృష్ణా జిల్లాబోర్డుచే రు 1,116 ల విరాళం

(మన విలేకరి)

విజయవాడ, అక్టోబర్ 18—

నిన్న సాయంకాలం శ్రీ కాకాని వెంకటరత్నంగారి అధ్యక్షతను సమావేశమైన కృష్ణాజిల్లా బోర్డువారు అస్సాం భూకంప బాధితుల సహాయార్థం రు 1,116 లు విరాళం మంజూరుచేశారు

1949 50 రివైజ్డ్ బడ్జెట్—1950-51 బడ్జెట్ అంచనాలను పరిశీలించుటకు అధ్యక్షులతో సహా 10 మంది సభ్యులుగల ఉపసంఘం నియమించబడింది

నెం 840 జి ఓ లో నిర్ణయించిన ప్రకారం వృత్తిపన్ను విధించుటకు అంగలూరు కైకలూరు పంచాయితీ బోర్డులకు అనుమతి ఇవ్వబడింది ఆకిరిపల్లిలో స్కూలునిమిత్తం శేలప్రోలు జమీందారుయిచ్చిన 2 205 చదురపు గజాలస్థలదానం అంగీకరింపబడింది.

తప్పలదొడ్డి పంచాయితీబోర్డును రద్దు చేయవచ్చునని లోకల్‌బోర్డుల యిన్‌స్పెక్టర్‌కు తెల్పుటకు తీర్మానించారు

బోర్డు సిబ్బందికి విశ్రాంతి స్థలములు ఏర్పాటు చేయుటకుగాను బోర్డు ఆఫీసు ప్రక్కనున్న శ్రీ యలమల లచ్చంపొరగారి (ఏలూరు) తాలూకు ఆయుదు ఎకరాల భూమిని ఎక్వయిరు చేయుటకు తీర్మానించారు

ఉరుటూరువద్ద బందరు కాల్వకు వంతెన

ఉరుటూరు గ్రామంవద్ద బందరు కాల్వకు రూ 79 000 లో వంతెనకట్టుటకు ఎస్టిమేటు మంజూరు చేయబడింది ఖర్చులో సగం గవర్నమెంటు గ్రాంటుగా యిస్తుంది వాల్లవసంతు గ్రామస్థులు భరిస్తారు

కాన్పూర్‌లోని వివిధశాఖల వర్తకుల సమావేశంనాడు సమావేశమై కాన్పూర్‌లో బ్లాక్ మార్కెట్ వ్యాపారానికి స్వస్తి చెప్పవలసిందిగా సోదరుల నర్థిస్తూ తీర్మానించారు

బొంబాయి బస్సు సర్వీసులు

ప్రాంతీయ రవాణా అధికారులకు అర్జీలు

బొంబాయి అక్టోబర్ 19—

రాష్ట్రంలో జాతీయం చెయబడిన మోటారు రవాణా ప్రభుత్వం ఆధ్వర్యంకింద నడపడానికి అనుమతించవలసిందిగా ప్రభుత్వం నేడు ప్రాంతీయ రవాణా అధికారులకు అర్జీ దాఖలుచేసింది

కేంద్ర శాసనం ప్రకారం బొంబాయి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ శాసనరీత్యా చెల్లదని హైకోర్టు తీర్పు చెప్పడంవల్ల, ఆ సంస్థకింద గల బస్సు సర్వీసులను తానే నిర్వహించడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది ఈ అర్జీ దాఖలు చేసింది

ఈ కార్పొరేషన్‌కింద మూడున్నరకోట్ల రూపాయల నిధివుంది 600 రూట్లమీద తిరిగే 1,300 బస్సులు కలవు, మొత్తం 25 000 మైళ్ల మోటారు సర్వీసు కూడా వుంది

రెండు సంవత్సరాలకిందట ప్రభుత్వం స్వాధీనంచేసుకొన్న తమ సర్వీసులను నడపడానికి తిరిగి అనుమతి యివ్వవలసిందని ప్రయివేటు ఆపరేటర్లు కూడా ప్రాంతీయ రవాణా అధికారులకు అర్జీలు దాఖలు చేశారు.

దీనికి సంబంధించిన హైకోర్టు తీర్పుపై సుప్రీంకోర్టుకు అప్పీలు చేయడానికి ప్రభుత్వం ఇంకా ఆలోచనలు చేస్తున్నది

పెట్రోల్ రేషనింగ్

యు పి. లో మినహా దేశమంతటా రద్దు

న్యూఢిల్లీ. అక్టోబర్ 22—

నేటి నుంచి ఉత్తరప్రదేశ్‌లో మినహా ఇండియన్ యూనియన్ అంతటా పెట్రోల్ రేషనింగ్ పూర్తిగా రద్దుచేయబడినట్లు కేంద్ర ప్రభుత్వం రవాణాశాఖ నేడు ప్రకటించింది.

పవర్ ఆల్కహాలును, పెట్రోల్‌తో కలిపి మోటారుకార్లు నడపడానికి హెచ్చు అవకాశం కలిగించాలనే దృష్టితో, యు పి లో మాత్రం పెట్రోల్ రేషనింగ్ రద్దుచేయబడలేదు

త్వరలో యు పి లో కూడా పెట్రోల్ రేషనింగ్ రద్దుచేయడానికి అనువుగా, పెట్రోల్, పవర్ ఆల్కహాల్ మిక్సర్ తయారుచేయడానికి అన్ని జిల్లా కేంద్రాలలోనూ ఏర్పాట్లు జరుగుతున్నవి.

రేపటినుంచి (ఆదివారం) రాష్ట్రం అంతటా పెట్రోల్ రేషనింగ్ రద్దుజరుగుతున్నదని బొంబాయిప్రభుత్వం ప్రకటించింది కూడా.

బ్రిటిష్ నేత్రవైద్యశాస్త్రజ్ఞులకు చెన్నపురిలో పౌరసన్మానం

మద్రాస్, అక్టోబర్-21—

బ్రిటిష్ నేత్రవైద్యశాస్త్రజ్ఞులు డాక్టర్ ఓ. పి. గ్రీవ్స్, డాక్టర్ జార్జి బ్లాక్ ప్రభృతులకు ఇక్కడ సాయంకాలం రిప్పన్ బిల్డింగ్స్‌లో మద్రాసుకార్పొరేషన్‌వారు పౌరసన్మానం జరిపారు.

సిటీ కౌన్సిల్ సభ్యులు, ప్రముఖ వైద్యులు సభకు హాజరైనారు

మేయర్ డాక్టర్ పి వి చెరియన్ సన్మానపత్రం సమర్పిస్తూ సుహృద్భావ వ్యాప్తికోసం వచ్చిన రాయబారులు వీరని, ఒక దేశపు ప్రముఖులు మరొక దేశం సందర్శించడంవల్ల ఉభయదేశాల మైత్రి సద్భావాలు పెంపొందగలవని అన్నారు

సన్మానానంతరం డాక్టర్ జార్జి బ్లాక్ మాట్లాడుతూ చెరియన్‌లో చెన్నపట్నంపుంచా పూర్తిగా మూర్తీభవించి వున్నదని'' ప్రశంసించారు

సన్మానం స్వీకరించినవారిలో మిసెస్ డరోతి డాడ్స్ (నేత్ర వైద్యశాస్త్రజ్ఞురాలు), మిస్టర్ వాట్సన్ (శల్య శాస్త్రజ్ఞుడు), డాక్టర్ హంగొరని (లండన్ వైద్యుడు) కూడా కలరు

వీరందరూ నిన్ననే ఉదకమండలంనుంచి మద్రాసు వచ్చారు. ఇండియాలో మొత్తం ఆరు వారాలపాటు పర్యటించనున్నారని తెలుస్తున్నది.

ప్రపంచ రాజ్యాలకు పాకిస్తాన్ బాకీలు

బొంబాయి అక్టోబర్. 19—

1948 జూలై ఒకటవతేదీనుండి 1949 జూన్ 30 నాటికి విదేశవాణిజ్యంలో బాకీలకుగాను పాకిస్తాన్ ప్రభుత్వం ప్రపంచం మొత్తంమీద 388 లక్షల పౌనులు చెల్లించవలసి వచ్చిందని తెలుస్తున్నది ఇంత 1949 జూలైనుంచి 1950 జూన్ నాటికి దాదాపు 400 లక్షల పౌనులు బాకీవుండవచ్చునని అంచనావేయబడుతున్నది

1948 జూలైనుండి 1949 జూన్ నాటికి ఇండియాలో జరిగిన వ్యాపారంలో పాకిస్తాన్‌కు దాదాపు 34 కోట్ల రూపాయలు లాభంరాగా ఈ ఏడాది ఆదే కాలానికి ఎనిమిదిన్నర కోట్లు మాత్రమే లాభం వచ్చిందని లెక్కవేయబడింది

బొంబాయి అక్టోబర్ 22—

అఖిల భారత జియోనిస్టు సమాఖ్య అధ్యక్షుడు మిస్టర్ జె యస్ ఎజ్రా నేడు పత్రికా విలేఖరుల గోష్ఠిలో ఒక ప్రకటన చేస్తూ ఇండో-ఇజ్రాయెల్ సంస్కృతి సంస్థ ఏర్పాటు చేయబడిందని, దీనికి అఖిల భారతదేశంలోను శాఖలుండగలవని అన్నారు

న్యూయార్క్ ప్రత్తి (మార్కెట్)

న్యూయార్క్ అక్టోబర్ 21—

నేటి ఓపెనింగ్	..	38 99
నేటి క్లోజింగ్	....	38 35

1950 అక్టోబర్ 23 సోమవారం
వికృతినామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ త్రయోదశి
త్రయోదశి రా॥ 10 22 గంటలవరకు
ఉత్తరాభాద్ర నక్షత్రం తె॥ 5.56 గంటలవరకు
వర్జ్యం: ప॥ 2 47 నుండి 4-28 గంటలవరకు

దక్షిణ ఆసియా అభివృద్ధికి విదేశ ఆర్థిక సహాయం

అట్టే హెచ్చుగా జరగగల అవకాశాలు లేవని వివరణ

న్యూయార్క్, అక్టోబర్ 20—

దక్షిణ ఆసియా అభివృద్ధికి అద్యతనభావిలో స్వల్పమైన నిధులుమాత్రమే లభ్యంకాగలవని అమెరికా విదేశాంగశాఖ ఉన్నతోద్యోగి ఒకరు నేడు జోస్యం చెప్పారు.

ఈయన పేరు మిస్టర్ జార్జిమాక్‌ఘి అమెరికా విదేశాంగశాఖలో సమీప ప్రాచ్యం, దక్షిణ ఆసియా ఆఫ్రికా వ్యవహారాలశాఖకు ఈయన సహాయ కార్యదర్శి.

అమెరికా దూరప్రాచ్య పారిశ్రామిక వాణిజ్య సంఘం సమావేశంలో ఆయన ఉపన్యసిస్తూ చెప్పిన విషయాలివి

ప్రపంచ పరిస్థితులనుబట్టి యునైటెడ్ స్టేట్సు నుంచి కాని, దక్షిణ ఆసియాలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలనుంచి కాని ప్రయివేటు పెట్టుబడులు హెచ్చుగా లభ్యం కాగల అవకాశాలు అద్యతనభావిలో లేవు హెచ్చుగా విదేశనిధులు సహాయం జరగనప్పుడు దక్షిణ ఆసియాలో ముఖ్యంగా ఇండియా-పాకిస్తాన్‌లకు పెద్ద యిబ్బంది కలుగుతుంది వీరి అభివృద్ధి ప్రణాళికలు దిగ్విజయం కావాలంటే ఎక్కువగా విదేశ ఆర్థిక సహాయం జరగాలి

దీర్ఘ కాలంలో ఇండియా పాకిస్తాన్‌లకు మంచి సహాయం జరుగుతుంది. ఈ రెండుదేశాలు స్వాతంత్ర్యం పొందిన తరువాత అనేక విజయాలు పొందించినవి అయితే ఇకముందు వీటి అభివృద్ధికి విదేశ ఆర్థిక, సాంకేతిక సహాయం అత్యవసరం. గత అయిదువేల సంవత్సరాలలోను ఈ దేశాల ప్రజలలో కనిపించని నవచైతన్యం ఈనాడు కనిపిస్తున్నది అయితే ప్రభుత్వం స్వంతంగా గాని ప్రయివేటు వ్యాపారులవల్లకాని అక్కడ పారిశ్రామికాభివృద్ధి చాలా మందకొడిగా జరగగలదని సర్వత్రా అంగీకరించబడుతున్నది. కనక ఈ ప్రాంతానికి విదేశ ఆర్థిక సహాయం అత్యవసరంగా కావలసి వుంది

అంతర్జాతీయ బ్యాంకి ఇండియాకు మూడు దఫాలు అప్పులు యిచ్చింది. పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయాన్ని గురించి పరిశీలించడానికి ఆ బ్యాంకి నిపుణులు ప్రస్తుతం అక్కడికి బయలుదేరి వెళ్లారు ఆయినప్పటికీ ఈ దేశాలకు అత్యవసర సహాయం ఇంకా కావలసి వుంటుంది.

ఈ ప్రాంతం ఆర్థికాభ్యుదయం, ప్రజాస్వామిక ప్రభుత్వాల పోషణం, ప్రపంచశాంతి దృష్ట్యా అత్యవసరం అమెరికా ఇదే కోరుతున్నది

దక్షిణ ఆసియాలోని ప్రజాస్వామిక వ్యవస్థలకు పోషణం కలిగించడం అనేది అమెరికా ఆర్థిక సంపదకు రాజకీయ చతురతకు ఒక సవాల్ అని గుర్తించాలి కనక అత్యవసరప్రణాళికలు అమలు జరగడానికి తగిన విదేశ ఆర్థికసహాయం జరగనప్పుడు అక్కడి సమస్యలు మరింత తీవ్రరూపం దాల్చగలవు అంతర్జాతీయ దృష్ట్యా ఇది చాలా ముఖ్యమైన విషయమనికూడా ప్రపంచ రాజ్యాలు గుర్తించాలి

పాశ్చాత్య రాజ్యాల సైనిక సంపద

రష్యాతో సరితూగినప్పుడే దానితో సంభాషణలు ఫలప్రదం కాగలవట

అమెరికా విదేశ మంత్రి వివరణ

వాషింగ్టన్, అక్టోబర్ 20—

పాశ్చాత్య ప్రజాస్వామికరాజ్యాలు ముందు తమకు సోవియట్ రష్యాతో సమానమైన సాయుధ బల సంపదను సమకూర్చుకునేవరకు ఆ రెండు పక్షాలమధ్య ఎట్టిపొత్తు సంప్రతింపులు జరిగినప్పటికీ ఎట్టిప్రయోజనం కలగబోదని అమెరికా విదేశాంగమంత్రి మిస్టర్ డీన్ అచిసన్ నేడిక్కడ స్పష్టంచేశారు

నేడిక్కడ జరిగిన పత్రికా విలేకరుల గోష్ఠిలో, అంతర్జాతీయ సమస్యలపై ఏర్పడిన విభేదాలను తొలగించే నిమిత్తం బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి, సోవియట్ నాయకులమధ్య భూలోకపారి సంప్రతింపులు జరిగే అవకాశాలేమైనా వున్నవా? అని ప్రశ్నిస్తూ, ఇటీవల ఈ విషయమై మిత్రరాజ్య సమితిలో అమెరికా ప్రతినిధి మిస్టర్ జాన్‌ఫాస్టర్ డ్యూలెస్, బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ ఎర్నెస్ట్ బెవిన్ కూడా చేసిన ప్రకటనలను గుర్తుకు తేగా మిస్టర్ అచిసన్ బెవిన్ ప్రకటనపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

ఆయన ఇంకా క్రింది విధంగా వివరించారు:

"నేను క్రిందటి నెల మిత్రరాజ్య సమితిలో చేసిన ఉపన్యాసంలో వెలిబుచ్చిన అభిప్రాయాలనే మిస్టర్ డ్యూలెస్ వివరిస్తున్నారు.

"రష్యాతో గాని, మరే రాజ్యంతో గాని ఏ సమస్యను గురించి సంప్రతింపులు జరపవలసి వచ్చినా ప్రజలు కోరినప్పటికీ ఆ విధంగా సంప్రతింపులు జరపడానికి అమెరికా సంసిద్ధంగా వున్నది ఈ సంగతి ఏనాడో స్పష్టంచేసి వున్నాము

"అయితే ఉభయ పక్షాలకు సరిసమాన ప్రతిపత్తిపై జరిగినప్పుడు తప్ప అట్టి సంప్రతింపులు ఫలించబోవు

"సోవియట్ యూనియన్‌తో జరగగల సంభాషణ ఫలప్రదం కావాలంటే ముందు సోవియట్ యూనియన్ తన వైఖరి మార్చుకొని అమెరికాతో సరిసమాన ప్రతిపత్తితో చర్చిస్తుందా అది గుర్తించడం ముఖ్యం

"సరిసమాన ప్రతిపత్తి అనడంతో నా ఉద్దేశం ప్రాచ్య పాశ్చాత్య రాజ్యాల సాయుధ బల సంపద మధ్య ప్రస్తుతం కానవస్తున్న హెచ్చుతగ్గులు తగ్గిపోవాలని చెప్పడమే.

"నిజానికి, విషమ సమస్యలపై సోవియట్ యూనియన్‌తో ఫలప్రదంగా సంప్రతింపులు జరపడం ఎలాగ అన్నదే ఒక క్లిష్టమైన సమస్య ఇంకా చర్చలు ప్రారంభం కాకుండానో, చర్చం మధ్యనో, దాని అనంతరమో, పేచీలు పెట్టడం రష్యాకు పరిపాటని ఇటీవలి చరిత్ర నిరూపిస్తూనే వున్నది. దీనికి ఆస్ట్రియా శాంతి సంధి విషయమై జరిగిన సంప్రతింపులే తార్కాణం. ఆస్ట్రియాతో శాంతిసంధి జరగడానికి మార్గంలో ఏమీ అవరోధాలు లేవు అయినా దీనితో ఏమీ సంబంధం లేని ట్రియెస్ట్ విషయంలో యేదో మరొక సమస్యను ముందు తేలిస్తేనే గాని ఆస్ట్రియన్ శాంతిసంధి విషయమై చర్చించబోనని రష్యా భీష్మించుకున్నది

ఇండో-చైనా పరిస్థితిని గురించి ముచ్చటిస్తూ ఆయన ఇలా అన్నారు:

"అమెరికా రక్షణశాఖామంత్రి మిస్టర్ జార్జి మార్షల్ ఇండో-చైనాకు యుద్ధసామగ్రిని చురుకుగా రవాణా చేయిస్తున్నారు.

ఇండో-చైనాలో యుద్ధపరిస్థితిని గురించి నేనిప్పుడు వ్యాఖ్యానించబోవడం లేదు

"అయితే మొన్న అమెరికన్, ఫ్రెంచి మంత్రుల మధ్య ఫ్రాన్సు ఆయుధ పునర్నిర్మాణకు సంబంధించి జరిగిన సంభాషణలలో ఫ్రెంచి యూనియన్ సైన్యాలను ఇండో-చైనా లోని మూడు అసోసియేట్ రాష్ట్రాలలోని సేనలను అభివృద్ధి పరచడానికి గల అవకాశాలపై చర్చ జరిగింది

"ఇటీవల యుగోస్లావియా అర్థించిన 10 కోట్ల 50 లక్షల డాలర్ల సహాయాన్ని దానికి అందజేయడానికి గల అవకాశాలను గురించి అమెరికా విదేశాంగ శాఖ పరిశీలిస్తున్నది."

పదివేలయేళ్లనాటి నరస్థావరం

లండన్ అక్టోబర్ 18—

ఇటీవల వల్రే (బ్రిటన్) లో పురాతత్వ శాస్త్ర పరిశోధకులు ఒకచోట త్రవ్వించగా అక్కడ 10,000 సంవత్సరాలకు పూర్వం జీవించిన మానవుల నివాసం ఒకటి బయటపడింది. ఈ మధ్యరాతియుగపు నరనివాసం క్రీస్తుకు పూర్వం 8,000 సంవత్సరాల నాటిదని అంచనా వేయబడింది

ఇంత ప్రాచీనకాలంనాటి నరస్థావరాలు కానరావడం ఫిక్కిలి అపూర్వం ప్రస్తుతం కనబడ్డ గుహలో ఒక పెద్ద గాడిపొయ్యి దానికి సంబంధించిన రాతికట్టడాల శిథిలాలు అప్పటి మానవులచే వినియోగించబడిన సుమారు 600 సన్నని ముట్లు లభించాయి. (యు పి ఐ)

పశ్చిమ యూరప్ రక్షణ సన్నాహాలు

జర్మనీ సహకారం ముఖ్యమని చర్చిల్ ఉద్ఘాటన

లండన్, అక్టోబర్ 20—

పశ్చిమ యూరప్ రాజ్యాల సంయుక్త రక్షణకు ఫ్రాన్సు అవరోధం కాజాలదని ఆశిస్తున్నాను అని నేటిరాత్రి విన్‌స్టన్ చర్చిల్ అన్నారు

జర్మనీ సహకారం లేనిదే పశ్చిమ యూరప్ రక్షణ అసాధ్యమని కూడా చర్చిల్ చెప్పారు

ఫీల్డ్ మార్షల్ మాంట్‌గోమరీ మున్నగు ప్రముఖులు హాజరైన సమావేశంలో చర్చిల్ ఉపన్యసించారు 7000 మంది సభకు హాజరయారు

యుద్ధకాలంలో బ్రిటిష్ ప్రధానమంత్రి చర్చిల్ పశ్చిమ యూరప్ రక్షణగురించి ఇంకా క్రింది విధంగా అన్నారు:

"పశ్చిమ యూరప్ రక్షణ సన్నాహాల సందర్భంగా ఫ్రాన్సు ప్రస్తుతపరిస్థితులకు అనుగుణంగా ప్రవర్తించ గలదని విశ్వసిస్తున్నాము.

"రష్యా దురాక్రమణ జరిపినట్లయితే కనీసం తమ దేశరక్షణకు సంబంధించినంతవరకైనా జర్మనీ సహకరించాలి దాని సహకారం లేనిదే పశ్చిమ యూరప్ రక్షణకు మరొక మార్గం లేదు.

"యూరప్ రక్షణకు అమెరికా విశేష కృషినేమి త్యాగాన్నేమి చెయ్యవలసివుంది. సంకుచిత భావాలు ప్రబలినట్లయితే అమెరికా అట్టి ప్రయత్నాల్ని చెయ్యగలదని అనుకోను

"యూరప్‌కు గల ప్రమాదం తీవ్రమైంది అట్లాంటిక్ రాజ్యాల సహకారంతో ఒక యూరపియన్ సైన్యాన్ని నిర్మించాలి దానిని నిర్మించనట్లయితే, ఇనుప తెరకు ఉభయపార్శ్వాలలో వున్న రాజ్యాలు సాధారణ పరిస్థితులకు రాగలవు లేకపోతే, పెనుభూతంలాగవున్న యాటంబాంబును ప్రయోగించగలమంటూ బెదరింపులు జరుగుతూ, ఎప్పుడో ఒకప్పుడు యుద్ధం రాగలదనే భయం అలాగే వుంటుంది.

"పశ్చిమ యూరప్ రక్షణసంఘం అధ్యక్షుడు ఫీల్డ్‌మార్షల్ మాంట్‌గోమరీ ప్రయత్నాలు విజయవంతంకాగలవని మనం కోరుతున్నాము ఈ సంఘం కృషిఫలించడంమీదనే ప్రపంచ యుద్ధ నివారణ ఆధారపడ్డది."

గత ప్రపంచయుద్ధంలో ఎల్ అలమీన్ రంగంలో పోరాటం జరిపిన సైనికుల సమావేశంలో చర్చిల్ పై విధంగా చెప్పారు

అగ్రరాజ్య పంచకం శాంతి చర్చలు

ఇరాక్, సిరియాల సూచనకు మిత్రరాజ్యసమితి ఉపసంఘం ఆమోదం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 21—

ప్రపంచ శాంతికి ప్రమాదకరంగా పరిణమించిన ప్రధాన సమస్యలను పరిష్కరించడం నిమిత్తం కొత్తగా సంభాషణలు జరపవలసినదిగా అగ్రరాజ్య పంచకానికి ఇరాక్, సిరియాలు చేసిన విజ్ఞాపనను మిత్రరాజ్య సమితి రాజకీయసంఘం నేడు ఏకగ్రీవంగా ఆమోదించింది అయితే ఈ విజ్ఞాపనలో "చైనా" అంటే కమ్యూనిస్టు, నేషనలిస్టు చైనాలలో ఏదో ఇరాక్, సిరియాలు పేర్కొనలేదు

చైనీస్ కమ్యూనిస్ట్ ప్రభుత్వ ప్రతినిధులను నిర్దిష్టంగా పేర్కొనేటట్లు చెయ్యడానికి రష్యా రెండుసార్లు చేసిన ప్రయత్నాలు నెగ్గకపోయిన తర్వాతనే ఇరాక్, సిరియాలో ప్రతిపాదించిన తీర్మానానికి బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, చైనాలతో పాటు తీర్మానానికి ఆమోదసూచకంగా సోవియట్ విదేశాంగమంత్రి ముష్యూర్ విషిన్‌స్కీ తనచేతి నెత్తారు

అంతకుముందు చైనా ప్రాతినిధ్యాన్ని ఎవరు వహించేది ముందు తేలిపోవాలనీ భద్రతా సంఘం శాశ్వత సభ్యులు తీర్మానంలో, పేర్కొనబడాలని విషిన్‌స్కీ అన్నాడు

మిత్రరాజ్య సమితిలో ప్రాతినిధ్య సమస్య

ట్రిగ్వేలీ సూచనపై అమెరికా విమర్శ

లేక్‌సక్సెస్, అక్టోబర్ 21—

దేశంలో విశేష భాగాన్ని ఆక్రమించుకొని, ప్రజలలో అధిక సంఖ్యాకుల విశ్వాసాన్ని చూరగొన్న ప్రభుత్వానికి ఆయాచితంగా మిత్రరాజ్య సమితిలో సభ్యత్వ మివ్వాలంటూ సమితి సెక్రెటరీ జనరల్ ముష్యూర్ ట్రిగ్వేలీ చేసిన సూచనను అమెరికా నేడు విమర్శించింది.

మిత్రరాజ్య సమితి అడ్‌హాక్ రాజకీయసంఘ సమావేశంలో సభ్యరాజ్యాల ప్రాతినిధ్యానికి వీలుగా మిత్రరాజ్య సమితి గుర్తింపు సమస్యపై చర్చ జరిగిన సందర్భంలో అమెరికన్ ప్రతినిధి మిస్టర్ ఎర్నెస్ట్ గ్రాస్ ప్రసంగిస్తూ ప్రాతినిధ్యం ఇవ్వవలసిన రాజ్యం మిత్రరాజ్య ప్రణాళికపరంగా తన బాధ్యతలను నిర్వహించగలిగేదీ లేనిదీ వాటి నిర్వహణానికి ఆ రాజ్యం ఇష్టపడేది లేనిదీ ముందు తెలుసుకోవాలనీ లేకపోతే సమితిలక్ష్యాలు నెరవేరజాలవనీ అన్నారు.

ప్రాతినిధ్యం కోరుతున్న రాజ్యాలలో ఒకటి సమితికి కట్టుబడితే మరొకటి ధిక్కరించడాన్ని ఒకటి దురాక్రమణను ఖండిస్తే మరొకటి బలపరచడాన్ని నిర్లక్ష్యంచేసి వ్యవహరించాలో తనకు బోధపడడం లేదని కూడా ఆయన అన్నారు

దేశంమీద అధికారం చెలాయిస్తున్న ప్రభుత్వానికే ప్రాతినిధ్య మివ్వాలని చైనీస్ ప్రజా రిపబ్లిక్‌కు ప్రాతినిధ్య మివ్వడం ప్రపంచ శాంతిరక్షణకు ముఖ్యమని సోవియట్ ప్రతినిధి సైమన్ సారాప్‌కెన్ అన్నారు.

దేరాడూన్ అక్టోబర్ 22—

ఇండియన్ రిపబ్లిక్ ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్ నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు జిల్లా అధికారులు, అనధికార ప్రముఖులు ఆయనకు స్వాగతమిచ్చారు.

అగ్రరాజ్య చతుష్టయ చర్చలలో పాల్గొనడానికి అమెరికా సంసిద్ధత

రాజకీయ సంఘంలో మిస్టర్ డ్యూలెస్ ప్రకటన

లేక్‌సక్సెస్, అక్టోబర్ 20—

ప్రపంచశాంతికి ప్రమాదం తెచ్చిపెట్టగల సమస్యలను గురించి చర్చించే నిమిత్తం అగ్రరాజ్య చతుష్టయ సమావేశం ఏర్పాటుచేయబడినట్లయితే దానిలో పాల్గొనడానికి అమెరికాకు ఎంత మాత్రం అభ్యంతరంలేదని మిస్టర్ జాన్‌ఫాస్టర్ డ్యూలెస్ నేడు మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో ఒకదంచేశారు

ఆయన ఇంకా క్రిందివిధంగా వివరించారు:

"అగ్రరాజ్యాల మధ్య జరిగే సంప్రతింపులలో పాల్గొనడానికి అమెరికా ఎప్పుడూసిద్ధమే అయితే అట్టి సంప్రతింపులు ఫలప్రదముకు కాగలవనే పెద్ద నమ్మకమేమీ నాకు లేదు అయినా రూఢిగా చెప్పడం కష్టం"

ప్రస్తుతం జనరల్ అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న సమయంలోనే అగ్రరాజ్య చతుష్టయం(బ్రిటన్ అమెరికా ఫ్రాన్సు రష్యాలు) సమావేశమై ప్రపంచశాంతికి ప్రమాదకరంగా పరిణమించనున్న సమస్యలను గురించి చర్చించాలని సూచిస్తూ ఇరాక్ సిరియాలు కలిసి ప్రతిపాదించిన తీర్మానంపై ప్రసంగిస్తూ మిస్టర్ డ్యూలెస్ పై విధంగా తెలియజేశాడు

సభ్యులు సూచించిన సవరణలన్నీ పొందుపరచబడిన పిమ్మట ఈ ఇరాకీ-సిరియన్ తీర్మానాన్ని బ్రిటన్ కూడా బలపరచగలదని ఆశిస్తున్నానని బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ కెన్నెత్ యంగర్ ప్రకటించారు.

తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ఇరాక్, సిరియాల ప్రతినిధులు కూడా దానిని వివరిస్తూ మాట్లాడిన పిమ్మట సమావేశం రేపటికి వాయిదా వేయబడింది.

బ్రిటిష్ నౌకపై చైనీస్ నేషనలిస్ట్ యుద్ధ నౌకల కాల్పులు

హాంగ్‌కాంగ్, అక్టోబర్ 18—

డోరిణా అనే బ్రిటిష్ సామగ్రి నౌక నిన్న అమోయ్ హార్బర్ లోనికిరా ప్రయత్నిస్తూవుండగా చైనీస్ నేషనలిస్ట్ నౌకలు తీవ్రంగా కాల్పులు జరిపినవని తెలుస్తున్నది

ఈ కాల్పుల ఫలితంగా నేను ఈ నౌక స్వల్పంగా దెబ్బతిన్నదని దాని యజమానులు జెల్లాక్ మార్టిన్ అండ్ కంపెనీవారు అన్నారు

ఈ నౌక క్రింతటివారమే హాంగ్ కాంగ్‌నుంచి అమోయ్‌కి బయలుదేరి వెళింది.

అంతర్జాతీయ రంగంలో ఇండియా తాటస్థ్యం

—అమెరికన్ విలేకరి వివరణ

వాషింగ్టన్, అక్టోబర్ 21—

పండిట్ నెహ్రూతోను, ఇతర ఇండియా ప్రభుత్వోద్యోగులతోను గతవారం న్యూఢిల్లీలో సంభాషణలు జరిపిన అమెరికన్ పత్రికారచయిత మార్క్విస్ చైల్డ్స్ "వాషింగ్టన్ పోస్ట్", మరికొన్ని అమెరికన్ పత్రికలు ప్రచురించిన ఒక వ్యాసంలో "ఇండియా తాటస్థ్యాన్ని" గురించి సమగ్రంగా చర్చించాడు.

తన వ్యాసంలో మిస్టర్ చైల్డ్స్ ఈ విధంగా తెలుపుతున్నారు:

"ఇంట వడికిన నూలుతో నేయబడిన ఖద్దరు వస్త్రాలు ధరించి బ్రహ్మాండమైన తన నివాస మందిరంలో అతి నిరాడంబరంగా జీవిస్తున్న ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ ప్రపంచశాంతి స్థాపనావశ్యకతను గురించి, ఎన్నో ముఖ్యమైన సంగతులు చెప్పారు

"నాలుగు గంటలపాటు సాగిన మా సంభాషణలో ఇండియా విదేశాంగ విధానంలోని ప్రాథమిక సూత్రాన్ని వివరించారు ఈ విధానం కొందరిలో అపోహలను కలిగించింది ఇది సమాధాన పెట్టకంగా కనిపిస్తుందని కొందరు అన్నారు అయితే ఈ విధానంలో పండిట్ నెహ్రూ లక్షించింది ఒక్కటే తృతీయ ప్రపంచసంగ్రామం సంభవించి ప్రపంచానికి సర్వనాశం సంభవించకుండా కాపాడడానికి సర్వవిధాల ప్రయత్నించడం

కొరియా యుద్ధంలో చైనా జోక్యం పెట్టుకొనే ప్రమాదం తాత్కాలికంగా సైనా తొలగిపోయిందనే పండిట్ నెహ్రూ విశ్వసిస్తున్నాడు."

పెకింగ్‌లోని తమ రాయబారితో చైనీస్‌కమ్యూనిస్ట్ ప్రభుత్వ విదేశాంగ మంత్రి అన్నమాటలను బ్రిటన్, అమెరికాలకు తెలియజేయడమే ఇండియా బాధ్యత అని ఆయన అన్నాడు.

"చౌ.ఎన్.లే వంటి ప్రముఖుని మాటలు వట్టి బెదరింపని అనుకోవడం పొరపాటు అని ఆయన ప్రశ్నించాడు.

'చైనాతో ఏకమైనట్లు ఇతరులు అపోహపడకుండా వుండడానికి శాంతి స్థాపనకోసం ఇండియా నిర్విరామ కృషి జరపడానికి గల కారణాలు పండిట్ నెహ్రూతో జరిపిన సంభాషణలలో స్ఫురించినవని వాటి సారాంశాన్ని ఈ విధంగా వివరించవచ్చు.

"తృతీయ ప్రపంచ సంగ్రామం సంభవిస్తే ప్రపంచంలోని అనేక ప్రాంతాలు విధ్వంసమై రాకపోకలు రవాణా సంబంధించిపోవడం, కొన్ని కొన్ని దేశాలలోనేగాక, కొన్నికొన్ని తెగలలో ప్రజలునివసించే ప్రాంతాలలో నియంతృత్వాధికార స్థాపన జరగవచ్చునని ఇండియా ప్రభుత్వం భయం ఒక వేళ ఏదైనా యుద్ధమే తనక సంభవించేపక్షంలో తటస్థంగా వుండడమే ప్రభుత్వం లక్ష్యమనీ, అయితే ఈ తాటస్థ్య పరిగణన బహుకష్ట సాధ్య మైనదనీ పండిట్ నెహ్రూ సూచించాడు మరొకయుద్ధం సంభవిస్తే తత్పరిణామాల ప్రభావం ఇన్‌ఫ్లేషన్‌ను తగ్గించి పునర్నిర్మాణ కార్యక్రమ నిర్వహణకు సతమతమౌతున్న ఇండియాపై ప్రసరించక తప్పదనే తాము అభిప్రాయ పడుతున్నామని పండిట్ నెహ్రూ అన్నాడు.

చైనా భవితవ్యం

కాలం గడచినకొలదీ చైనా సోవియట్ ఉపగ్రహరాజ్యంగా గాని రష్యా అడుగు జాడలలో నడిచే కమ్యూనిస్టురాజ్యంగాగాని వ్యవహరించక స్వతంత్ర విధానాన్ని అనుసరించగలదన్న నమ్మకమే ఇండియా తాటస్థ్యానికి మరొక కారణం.

గత సంవత్సరాన చైనా విధానంలో కొంత మార్పు సంభవించిందనీ పెద్దపెద్ద భూస్వాములు తమ భూములను తమ క్రిందనే అట్టేపెట్టకొని, సేద్యంచేసి లాభం పొందడానికి అనుమతించడం వల్ల ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయానికి ప్రాముఖ్య మివ్వడమే చైనా అభిమత మైనట్లు కనిపిస్తుందనీ పండిట్ నెహ్రూ సూచించాడు

ఇండియా పరిసర రాజ్యాలు టిబెట్, బర్మాలు టిబెట్‌పై చైనా దండయాత్ర జరపనున్నట్లు ఢిల్లీ పత్రికలు పదేపదే ప్రకటించాయి అయితే టిబెట్‌కి ఇండియా ప్రతిష్ఠకు సంబంధం కద్దు అలాగే ఒకప్పుడు చైనాతో అధిక సాన్నిహిత్యంగల బర్మా ఇండియాకు భద్రత దృష్ట్యా ముఖ్యమైనది చైనా సైనిక బలం ఇండియా సైనికబలం కంటె కనీసం పదిరెట్లు హెచ్చు

గాంధీజీ సిద్ధాంతాల ప్రభావం

ఇండియా తాటస్థ్యానికి మూడవ కారణం పండిట్ నెహ్రూపై ప్రసరించిన గాంధీజీ సిద్ధాంతాల ప్రభావం ఆయన మరణించి రెండేండ్లయినప్పటికీ, ఆయన ఆత్మమాత్రం ఇప్పటికీ ఢిల్లీలోను భారతీయనాయకుల హృదయసీమలలోను మహోజ్వల దీప్తితో వెలుగొందుతూనే వున్నది

"తను ఆడే ప్రతిమాటలోను తను చేసే ప్రతిపనిలోను పిత్రువాత్సల్యంతోను, భ్రాతృసౌహార్దంతోను గాంధీజీ సాధించిన ప్రభావం స్ఫురిస్తుందని పండిట్ నెహ్రూ స్పష్టంగా చెబుతారు గాంధీజీ అహింసా సిద్ధాంత ప్రభావం కోటానుకోట్ల భారతీయుల హృదయాలలోనేగాక మతకల్లోలాలతోను యూదసమ్మోశాలతోను కృంగిపోయివున్న దేశంలో ప్రజాస్వామిక స్వపరిపాలన ప్రభుత్వాన్ని స్థాపించదగోరుతున్న నాయకుల చిత్రాలలోను గాఢంగా నాటుకుపోయింది

"కనకనే కొరియా యుద్ధం విషయమై భద్రతా సంఘం తీర్మానాన్ని బ్రిటన్, అమెరికాలతో పాటు ఇండియా సమర్థించినప్పటికీ కొరియాలో జన నష్టంవల్ల, విధ్వంసనష్టం వల్ల వైముఖ్యాన్ని చూపింది

"ఆసియాలో కమ్యూనిజాన్ని ఎక్కడపడితే అక్కడ నిర్మూలించాలన్న యూరప్—ముఖ్యంగా అమెరికా కుతూహలం అమెరికన్ ఇంపీరియలిజం పట్ల ఇండియాకు సందేహసూచనాలను కలిగించినది

ఆసియా ప్రజలు పాత ఇంపీరియలిజానికి భయపడడంలేదు ఆర్థిక ఇంపీరియలిజానికే భయపడుతున్నారు అని ఆయన అన్నాడు"

అట్లాంటిక్ రాజ్యాల ఆయుధ పునర్నిర్మాణ వ్యయం పంపిణీ

తిరిగి ఏడురాజ్యాల ఉపసంఘం పరిశీలన

లండన్, అక్టోబర్ 21—

అట్లాంటిక్ రాజ్యాల విదేశాంగ మంత్రుల ప్రతినిధులు ఏడు రాజ్యాల ఉపసంఘం అందజేసిన ప్రతిపాదనలపై ఎటి నిర్ణయం చెయ్యకుండానే తమ ప్రస్తుత సమావేశాలను ముగించినవి

బ్రిటిష్, ఫ్రెంచి, అమెరికన్, కెనడియన్ నార్వేజియన్, నెదర్లెండ్స్ ఇటాలియన్ ప్రతినిధులుగల ఈ ఉపసంఘం అట్లాంటిక్ రాజ్యాల ఆయుధ పునర్ధారణ వ్యయ భారాన్ని ఏ విధంగా విభాగించాలన్న సమస్యను గురించి చర్చించిన మీదట కొన్ని సిఫారసులుచేయగా విదేశాంగ మంత్రుల ప్రతినిధులు వాటిని ఆమోదించ జాలకపోయారు

ఆ ప్రతిపాదనలను ఆర్థిక నిపుణులు పునః పరిశీలించాలన్నారు.

ఈ పునః పరిశీలనకు ఏడు రాజ్యాల ఉపసంఘం రేపు వచ్చేవారం సమావేశం కాగలదను కొంటున్నారు.

నెహ్రూ మరొక చాంగ్‌కై-షేక్ కాబోడు

శ్రీ చలపతిరావు జవాబు

న్యూయార్క్, అక్టోబర్ 20—

"కొరియాయుద్ధం విషయంలో ఇండియాప్రధాని అనుసరించిన వైఖరి శాంతిస్థాపనే ప్రధానలక్ష్యంగాగలవారికి అర్థం కాకపోదు. అమెరికనులు పండిట్ నెహ్రూను అర్థం చేసుకోలేకపోతే ఇండియాను అసలే అర్థంచేసుకోలేరు దారుణసహాయం కంటె తమకు. ఇతర దేశాలప్రజలకు ముందుగా ముఖ్యంగా శాంతి లభించడమే ఇండియా ప్రజల ప్రగాఢవాంఛ స్వదేశంలో శాంతిని భగ్నంచేసి, ప్రపంచశాంతికి ముప్పుతెచ్చి పండిట్ నెహ్రూ మరొక చాంగ్‌కై-షేక్ కాబోడు. కనకనే ఎవరెన్ని అపార్థాలు చేసుకొన్నా లక్ష్యపెట్టక పండిట్ నెహ్రూ శాంతి స్థాపనకే కృషిచేస్తున్నాడు" అని లక్నో నేషనల్ హెరాల్డ్ పత్రికా సంపాదకుడు శ్రీ ఎం చలపతిరావుగారు "న్యూయార్క్ టైమ్స్" ఇండియా విదేశాంగవిధానంపై చేసిన విమర్శకు సమాధానమిచ్చారు.

ఇండియా విదేశాంగవిధానం సంకల్పం మంచిదేకాని, దూరదృష్టి, బాధ్యత లేకుండా వర్తిస్తున్నదనే ఆ పత్రిక అన్నది.

యుక్రెయిన్‌లో రష్యన్ వ్యతిరేక ఉద్యమం

నాయకుడు వధించబడ్డాడట

మ్యూనిక్, అక్టోబర్ 21—

యుక్రేనియాలో కమ్యూనిస్టు వ్యతిరేక చర్యలు జరుపుతున్న రహస్య ఉద్యమ నాయకుడు పోరాటంలో మరణించాడని, ఇక్కడగల ఈ ఉద్యమం విదేశ కార్యాలయంవారు ప్రకటించారు.

ఈ ఉద్యమం నాయకుని పేరు లెఫ్టినెంట్ జనరల్ టారాస్ షుప్రెన్‌కా అని పేర్కొనబడింది

ఈ ఉద్యమం సభ్యులు అనేక సంవత్సరాల నుంచి గెరిల్లా యుద్ధాన్ని జరుపుతున్నారు ప్రత్యేక సోవియట్ సాయుధ బలాలు యుక్రెయిన్‌లో ఇవాన్ సమీపాన గల ఈ ఉద్యమం ప్రధాన కార్యాలయాన్ని అకస్మాత్తుగా ముట్టడించారనీ, పోరాటంలో షుప్రెన్‌కా కొనప్రాణంవరకు పోరాడి మరణించాడనీ నేడు వెలువడిన ప్రకటనలో తెల్పబడింది అయితే ఈ పోరాటం ఎప్పుడు జరిగిందో వెల్లడించబడలేదు

ఇజ్రాయల్‌పై జోర్డాన్, ఈజిప్టుల ఫిర్యాదు

భద్రతా సంఘంలో చర్చ

లేక్‌సక్సెస్, అక్టోబర్ 20—

ఇజ్రాయల్ దురాక్రమణకు పూనుకున్నదని జోర్డాన్ ఈజిప్టులు రెండూ నేడు భద్రతాసంఘంలో ఆరోపణలు చేసినవి ఇజ్రాయలీ సేనలు జోర్డాన్ భూభాగాన్ని ఆక్రమించుకున్నందుననే వారు ఇట్టి ఫిర్యాదు చేశారు

అంతట పాలస్తీనా యుద్ధం విరమణకు మిత్రరాజ్యసమితి కమిషన్ అధ్యక్షుడు జనరల్ విలియం రిలేను వచ్చే సమావేశానికి హాజరు కావలసిందని ఆహ్వానించడానికి భద్రతాసంఘం నిర్ణయించింది అయితే ఈసమావేశం ఎప్పుడు జరగాలో తేదీ ఇంకా నిర్ణయం కాలేదు జోర్డాన్ ప్రాంతాన్ని ఇజ్రాయల్ సేనలు ఆక్రమించుకోవడం వల్ల మొత్తం ఆ ప్రాంత భద్రతకే ప్రమాదం ఏర్పడిందని జోర్డాన్ ప్రతినిధి భద్రతాసంఘంలో వాదించారు

మెరీన్ ఇంజన్నులు
ఉన్నస్టాకునుండి దొరకును!
కూలి నావలకు, చేపలుపట్టే నావలకు, విహారనావలకున్నూ
దట్టమైన, నమ్మకమైన, తక్కువ ఖర్చులో మెరీన్ డీసెల్ పవర్ మీకు కావలసినచో ఇదిగో జనరల్ మోటార్స్ సీరీస్ 71 డీసెల్ ఇంజన్నులు! రెండు సైకిల్ సూత్రము మీద ఆడును, పిస్టనుయొక్క ప్రతి దిగుదెబ్బలో శక్తి, తక్కువ స్థలము పట్టే ఈ ఇంజను ఒక పౌండు బరువుకు అత్యధిక శక్తిని యివ్వును; తనయొక్క స్వంతసూచెతో తనంతటనే పరళముగా ఆడుటకు ప్రారంభించును. ఖర్చులు తక్కువ ఈ ఇంజన్నుల ఉపయోగము మీకు ఎక్కువ లాభదాయకము.
పూర్తి వివరములకు వ్రాయుడు:
జనరల్ మోటార్స్ ఇండియా లి.
ఘాస్‌బెరి రోడ్, సివ్‌రి, బొంబాయి.
ఎక్కువ స్థలము పట్టకుండ, దట్టమైన డీసెల్ పవర్
GM GENERAL MOTORS DIESEL POWER

సోడా వ్యాపారము విషయములో మీకు కావలసిన

గట్టిదీ, నమ్మకమైన ఏనుగు మార్కు హోండు మిషన్లు వాటి విడిభాగములు, ఎసెన్సులు సాక్రిన్, రంగులు, కార్బన్‌గ్యాస్, సిలిండర్లు ఖాళీ సీసాలు, సింథటిక్ మరియు ఇతర అవసరమైన సామానులు వగైరాలు చిల్లరగా లేక టోకుగా దొరుకును. వివరములకునేడే వ్రాయండి
యాదవ్‌జి లావ్‌జీ అండ్ కో
144 బి ప్రిన్‌సెస్ వీధి బొంబాయి 2.
సబ్ ఏజెంట్లు
సర్దార్ కార్బానిక్ గ్యాస్ కంపెనీ లిమిటెడ్.
సాక్రిన్ పౌడరు—
550 గ్యారంటీ సరుకు
నేడులోగాని ఉత్తరాల ద్వారాగా సోడా వ్యాపారమునకు కావలసిన వివరాలు తెలుసుకొనండి
ఫోన్ 21464 తంతి ఫ్లుమోల్

Regd. No C D L 511.
డి. డి. మలామ్
బట్టలు చెడవు గుణమునిచ్చును. చర్మవ్యాధులకు, గజ్జి, తామర, దురదలు, పుండ్లు వీటికి సంజీవినంటిది.
హోల్ ఏజెంట్లు:
మహాత్మా అండ్ కంపెనీ,
బోరబజార్, కలకత్తా-7.
ఫోన్: బి బి 4101 తంతి: మలాండెపో.
డిస్ట్రిబ్యూటర్లు:
రాజా మెడికల్ స్టోర్సు,
విజయనగరం సిటీ

పసిబిడ్డల మృదుచర్మానికి
మరింత రక్షణ అవసరం
కూటికురా సోప్ CUTICURA SOAP ముఖ్యముగా సున్నితమైన పసిబిడ్డల చర్మం మనుపును కాపాడి, ఆరోగ్యకరంగా వుంచుతూ, ఉష్ణప్రదేశాలకు అవసరమైన చల్లదనం కలిగిస్తుంది.

554
కుటికూరా సోప్
CUTICURA SOAP

రూ. 10,000 ఖరీదు చేయగల గడియారాలు ఉచితం

మా "జవారి-హసన్" (రజిస్టర్డు)ను సర్వదా వాడితే అవసరముగా పెరుగుతూ శక్తి రావికి అందంతగ్గించే వెంట్రుకలు రాకుండా పోతాయి తిరుగా పుటమరించవు ఈ మందు వాడినందువలన ప్రమాదంలేదు ఒక సీసా క్రయము రు 1-15-0 మూడు సీసాలు రు 5-0-0
ఈ మందును ప్రచారములో పెట్టేందుకై 12 సం॥ లు అందానికి మన్నికకు గ్యారంటీ గల అందమైన ఫ్యాన్సీ చేతి గడియారాన్ని ఉచితంగా ఇవ్వదలచినాము అందుతో కూడా రెండు అమెరికన్ మ్యాగోల్డు రింగులు, లాకెట్‌గల ఒక గొలుసు, ఒక సీసాతోనే వారికి పంపుతాము మూడు సీసాలకొంటే పైన చెప్పినమాదిరి గడియారాలు 4, గాజులు 4 ఉంగరాలు 2 ఒకజత కమ్మలు, లాకెట్‌గల ఒక గొలుసు పంపుతాము. నచ్చకపోతే ఖరీదు వాపసు ఇవ్వబడును
NAVJIWAN PHARMACY (A.P.M) Azad Nagar AMRITSAR.



శిద్ధ మకరధ్వజ
(శ్రేష్ఠమైనది—స్వచ్ఛమైనది)
బంగారుతో తయారు కాబడిన శ్రేష్ఠమైన ఔషధము శరీరము, మెదడులోని దుర్బలత్వము తగ్గించి, అన్ని అవయవములకు పుష్టినిచ్చును గుండె, నరములోని బలహీనతనుకూడా వెంటనే పోగొట్టి, జరనత్వముల నొసగును
కవిరాజ్ యన్ యన్ సేన్ అండ్ కంపెనీ లిమిటెడ్.
శేకరంజన్ కార్యాలయము, కలకత్తా-1

డెంటానిక్
అంటి-సెప్టిక్ పండ్లపొడి
ప్రతినిత్యం వాడడానికి శ్రేష్ఠమైనది.

పండ్లకు కాంతినిచ్చును
చిగుళ్లకు బలమునిచ్చును
నోటి దుర్వాసన పోగొట్టును
సువాసన కలిగించును
BENGAL CHEMICAL
Calcutta: Bombay: Kanpur
ఏజెంట్లు:-యస్ దేశాయిగౌండర్ & కో

నెరిసిన వెంట్రుకల ఔషధము
రంగు పూయనక్కరలేదు. ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును. గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును. తెలుపు కొంచమై యుండిన రు. 2-8-0. 3 at a time Rs. 6-8-0 మధ్యరకమై యుండిన రు. 3-8-0. 3 bottles at a time Rs. 9. పూర్తిగా యుండిన రు. 5/- 3 at a time Rs. 12-.
Vijoy Laboratories (N 125)
P. O. Manoharpur (Singhbhum)

ప్రకటన
చెంగల్పట్టు, తిరుక్కళి కుండ్రంలో న్యూస్ ఏజెంటు శ్రీ. సి. రంగస్వామి అయ్యంగారు, వదరు గ్రామములో తన స్వంత ఖాతాపై తేది. 19-10-50 నుండి. శ్రీ. కె. కె. మునిరత్నం చెట్టియార్ కు మారుగా, మా ఇండియన్ ఎక్స్ప్రెస్ ప్రచురణ, దినమణి కదిర్, విక్రయించుటకై ఏజెంటుగా నియమించబడినారు.
మేనేజరు.

హిందీ నేర్చుకోండి:
Self Hindi Teacher" చదవండి. ఉపాధ్యాయుడు లేకనే సులభముగాను నేర్చుకొనవచ్చును. ఖరీదు రూ. 3/- పోస్టేజి అదనం 0-7-0. ఆర్డర్లు ఇంగ్లీషులో పంపవలెను.
DEEN BROTHERS ALIGARH-17.

బహిష్టు ఆగినదా! దేవీపిల్సు (రిజిస్టర్డ్)
ఏకారణమువల్లనైనను, యెన్ని నెలలుగా ఆగిన బహిష్టును గ్యారంటీగాను వెంటనే జారీ చేయును. ఇకవిలువుల బాధలు మోసపోకండి. ధర రు. 8/8 స్పెషల్ రు. 10/8 పోస్టుఖర్చు వేరు.
గర్భనిరోధం! సంతానము కోరని వారికి (స్పెక్ పిల్సు)
12 రోజులు సేవించిన శాశ్వతముగా 6 నం. లకు గర్భము కలుగదు. బహిష్టు అవుతుంటాడు. (స్పెక్ జెల్లి) ఉంపరరీగా సంతానం కలుగదు. పిల్సు రు. 12/-, జెల్లి రు. 8/8/- (పోస్టేజివేరు.
SEENU & COMPANY,
Post Box No. 1,638 (A) Madras-1.
బ్రాంచి 184, సీరంగూన్ రోడ్డు, సింగపూర్)
Ceylon Agent:—
New Colombo Medical Stores, Colombo-11.

రూ. 1,000 పొందండి!
మనాయాసంగా ఆర్జించినప్పుడే మీరు రూపాయలు పొంద గలుగుతారు. నేడే ఈ విలాసానికి వ్రాయండి—
CALICO SILK CO., Post Box 106, CALCUTTA-1.

The only shop for fitting Waterproof Watch Glass by Machine
చౌదరి అండ్ కో.
పార్కురోడ్డు : విజయవాడ.
అన్నిరకముల గడియారములు
1 సం॥ గ్యారంటీపై రిపేరు చేయబడును.

కావలెను
క్రొత్తగా మేము దిగుమతిచేసికొన్న రకరకాల ఫౌంటెన్ కలాలు, చేతి గడియారాలు. ఇండియా అంతటా విక్రయించేందుకు నెల 1 కి రూ 300/- మొదలు 500/- అలవెన్సు లేక కమీషన్ పై ఏజెంట్లు కావలెను. సాంపిల్సు: షరతులు. వగైరాలు వెంటనే వ్రాయండి.
LAWRENCE BROTHERS, 71, Nagdevi, Cross Lane (A.P.M.), BOMBAY-3.

కావలెను
గ్యారంటీ వాయిగల సిల్కు చీరలు అమ్ముటకు ఏజంట్లు కావలెను. ఆర్డరు పుస్తకము శాంపిల్సు ఉచితంగా పంపబడును. వలయువారు నేడే వ్రాయుగు.
వెస్టరన్ టెక్సు టైల్సు.
లూదియానా 14.

ఏలూరులో బియ్యానికి ఇబ్బంది
(మన విలేకరి)
ఏలూరు, అక్టోబరు 19—
ఏలూరులో బియ్యం దొరకడం చాలా కష్టంగా వున్నది. గత వారం రోజుల నుంచి రేషన్ కార్డు హోల్డర్లకు పూర్తిగా రేషన్ లు ఇవ్వడం లేదు. నిన్న మధ్యాహ్నం నుంచి బియ్యం నిల్వలు లేకపోవడంచేత రేషన్ షాపులవారు బియ్యమివ్వడం విరిపివేశారు. స్థానిక అధికారులు రోజుకు ఒక్కొక్క దుకాణానికి నాలుగు బస్తాల బియ్యం ఇవ్వవలసివుండగా రోగద రెండు బస్తాలు మాత్రమే యిచ్చారు. పండుగ రోజులలో బియ్యం దొరకక ప్రజలు చాలా బాధపడుతున్నారు.

అవనిగడ్డలో బియ్యం కొరత
అవనిగడ్డ, అక్టోబర్ 19—
శ్రీ మంటిపాలి సత్యనారాయణరావుగారు యిలా వ్రాస్తున్నారు:
"కృష్ణాజిల్లాలోని దివి తాలూకాకు కేంద్రమైన అవనిగడ్డ గ్రామంలోని ప్రజలు గత నాలుగు రోజులనుంచి బియ్యం డిపోలలో బియ్యం లేక కటకటలాడుతున్నారు. ఈ గ్రామ జనాభా సుమారు 10,000. అధికసంఖ్యాకులు కేవలం బియ్యపు డిపోలపై ఆధారపడె కార్మికులు. వ్యవసాయ కూలీలు చిన్నతరగతి ఉద్యోగులు. ఈ గ్రామంలోనివారి అవసరానికి నెలకు సప్లయి కావలసిన బియ్యం 400 బస్తాలు అయితే, 100 బస్తాలకు మించి సప్లయి చేయకపోవడమే ఈ దుర్భర దుస్థితికి కారణమని తెలుస్తున్నది.
"మిగులు ప్రాంతమైన ఈ తాలూకాలోని ఈ పరిస్థితులకు, స్థానికావసరములను గుర్తించని ప్రభుత్వ ధాన్య సేకరణ విధానమే ముఖ్యకారణం ఈ అంశాలను పరిశీలించినచో ఒకవారం రేషను పై నెలంతా జీవయాత్ర సాగించవలసిన విషాద పరిస్థితులు ఏర్పడ్డవన్న విషయం స్పష్టపడగలదు స్థానిక బియ్యపు మిల్లులలోని ఇసుకు కొత్తిగా బియ్యములేని కారణాన కొత్తపంట వచ్చేవరకు జీవించుటెట్లాయని గ్రామీణులు శిశిల్లుతున్నారు. ఇటులనే గత నాలుగు మాసాలలో అనేకసార్లు డిపోలలో బియ్యం లేక ప్రజానీకం కటకటలాడిన దుర్భర పరిస్థితులను ప్రభుత్వానికి విజ్ఞప్తులు పంపుకొన్నను పరిస్థితులు చక్కదిద్దబడకపోవడం విచారకరం."

అయిదుపుట్ల ధాన్యం జప్తు
నెల్లూరు, అక్టోబర్ 18—
నెల్లూరుతాలూకా సప్లయి ఆఫీసరు శ్రీ యం. వెంకటాచలంగారు ఈనెల 14 వ తేదీరాత్రి చిల్లకూరువద్ద, దొంగవ్యాపారంనిమిత్తం, 70 ఎడ్ల మీద అయిదుపుట్లధాన్యం తీసుకొని పోతుండగా పట్టుకున్నట్లు తెలుస్తున్నది. ఈ ధాన్యం విదూరు కాపురస్తుడు మణిమాల వెంకురెడ్డిదని అంటున్నారు.

బారువలో తిండిగింజలకు కటకట
బారువ, అక్టోబర్ 12—
జాతీయ కార్మిక కాంగ్రెస్ యూనియన్ కార్యదర్శి శ్రీ గణగళ్ల సూర్యనారాయణగారు క్రింది విధంగా వ్రాస్తున్నారు:-
"మసూరు వారంరోజులనుండి రేషన్ దుకాణాలలో తిండిగింజలు దొరకడం లేదు. ప్రజలు నానా బాధలుపడుతున్నారు. డిపోకీపర్లను తోగట్టా నెల్యుగా ఇండెంటు వేశామని. వరుసగా తేదని వారు చెబుతున్నారు. ఈ నెల 8 వ తేదీని సోంపేట తాలూకా తహసీల్దారు బారువ మకాంలో వుండగా. నేను ఆయనను కలుసుకుని వరిగా వారంనాటికి రేషన్ ప్రజలకు అందకపోవడంచేత యిబ్బంది పడుతున్నారు. గనుక, ఇకనైనా తమరు ఉపేక్షించక ప్రతి సోమవారంనాటికి రేషను యిప్పింప వలసిందని కోరాను."
"తహసీల్దారుగారు అలాగే యిప్పిస్తానని హామీ యిచ్చారు. కాని, మసువటివలెనే గురువారం నాటికో, లేక శుక్రవారం నాటికో రేషన్ యివ్వడం చేత సామాన్య ప్రజలు హెచ్చు ధరలకు బ్లాక్ మార్కెట్టులో కొనలేక ఆకలి వస్తులతో తాళలేక గగ్గోలు పడుతున్నారు. ఇకనైనా అధికారులు ఉపేక్షించక, సోమవారంనాటికి రేషను అందేటట్లు చేయవలెనని విజ్ఞప్తి చేస్తున్నాను."

పట్టుబడిన పాతదొంగ
తెక్కలి, అక్టోబర్ 18 —
వెనుక దొంగతనం చేసినందుకు శిక్షించబడిన శరత్చంద్ర పండా (30 ఏండ్లు) అనే పాతనేరస్థుడు అక్టోబరు 16 వ తేదీ రాత్రి స్థానిక నెల్లూరు వీధిలో ఒక యింట తస్కరించుటకై దాగి వుండగా పట్టుబడినట్లు, ఇంతలో గస్తీ తిరుగుతున్న పోలీసుల వశం చేయబడినట్లు తెలిసింది.

ఆహార సమస్యా పరిష్కారానికి సమగ్ర వైజ్ఞానిక పరిశోధన: మైసూరులో సంస్థ ప్రారంభం

మైసూరు, అక్టోబర్ 21—
ఇండియా కేంద్ర ఆహారపరిశోధక సంస్థను మంత్రి శ్రీ రాజగోపాలాచారి గారు నేటి సాయంత్రం ప్రారంభోత్సవం చేశారు.

ఆ సందర్భంలో ఇండియా ప్రధాని పండిట్ జవాహర్లాల్ నెహ్రూ ఒక సందేశం పంపుతూ, ఆహార సమస్య భారతదేశానికి ఇప్పట్లో అత్యంత ప్రధానమైన సమస్య అని, ఎల్లకాలం మనం ఆహార పదార్థాల దిగుమతికి ఇతర దేశాలపై ఆధారపడి వుండజాలమని అందుకనే ఒక గడువు నిర్ణయించుకొని ఆ ప్రకారం ఆహార స్వయంసమృద్ధిని సాధించుకోడానికి ప్రయత్నిస్తున్నామని తెలియచేశాడు.

వేరే పనితొందరవల్ల తాను ఈ ప్రారంభోత్సవానికి హాజరు కాలేకపోయినందుకు పండిట్ నెహ్రూ తన విచారాన్ని తెలియచేశాడు.

గత మూడు సంవత్సరాలలోను దేశం నలుమూలలా రిసెర్చి లేబరేటరీలను స్థాపించడానికి ఇండియా ప్రభుత్వం విశేషమైన కృషి చేసిందని వీటి ద్వారా యువకులందరూ నవభారత నిర్మాణానికి కృషి చేయాలని పండిట్ నెహ్రూ ఉద్బోధించాడు.

పండిట్ నెహ్రూ తన సందేశంలో అధికోత్పత్తికి ఆధునిక విజ్ఞానం ఏ విధంగా తోడ్పడగలదో వివరించాడు.

'ఈ సంస్థలో అమూల్యమైన వైజ్ఞానిక పరిశోధన జరుగగలదనే ఆశాభావాన్ని ఆయన వెల్లడించాడు.

ఇండియా ప్రభుత్వం వైజ్ఞానిక, పారిశ్రామిక పరిశోధనశాఖ తలపెట్టిన పదకొండు నేషనల్ లేబరేటరీల స్థాపన ప్రణాళిక క్రిందనే మైసూరులోని చెలువాంబ ప్రాసాదంలో ఇప్పుడు ఈ కేంద్ర ఆహారపరిశోధక సంస్థ స్థాపించబడింది.

ఈ దివ్యప్రాసాదాన్ని మైసూరు రాజకుటుంబం ఇందుకోసమే ఇండియా ప్రభుత్వానికి బహూకరించింది.

భారతదేశం ఆహారధాన్యాలకు సంబంధించి సంతవరకు స్వయంపోషకం కావలసివున్న అవసరాన్ని గూర్చి హెచ్చరిస్తూ, దిగుమతులమీద ఆధారపడివుండటం ఎల్లప్పుడూ సాధ్యంకాదని పండిట్ నెహ్రూ తన సందేశంలో అన్నారు.

ఈ స్వయంపోషకత్వాన్ని ఒక గడువులోగా సాధించాలి అని నిర్ణయించుకొని ఎన్ని కష్టాలు వచ్చినా, ఎన్ని అవాంతరాలు వాటిల్లినా ఆ గడువులోపల, స్వయంపోషకత్వాన్ని సాధించడానికిగాను నిర్విరామకృషి జరుగుతున్నట్లు పండిట్ నెహ్రూ వివరించాడు.

కేంద్ర ఆహారపరిశోధకసంస్థ వ్యవస్థను ప్రారంభిస్తున్న తరుణంలో స్వయంగా హాజరుకావాలని ఆశిస్తున్నా కారణాంతరాలవల్ల అది సాధ్యం కానందుకు ఆయన తన విచారాన్ని వెలిబుచ్చారు. అయితే శ్రీ రాజగోపాలాచారి వంటి మహావ్యక్తి, దీనిని ప్రారంభించ మన్నాడంటే. ఇండియా ప్రభుత్వం దాన్ని ఎంతముఖ్యంగా భావిస్తున్నది వ్యక్తం అవుతూనే వున్నదని ప్రధాని నెహ్రూ విస్పష్టం చేశాడు.

పండిట్ నెహ్రూ తన సందేశంలో ఇంకా ఇలా అన్నారు:

"జరిగిన మూడు సంవత్సరాలుగా మనం అనేక శాస్త్ర పరిశోధన కేంద్రాలను, సంస్థలను నెలకొల్పాం. వీటిల్లో పని బాగా జరుగుతుందని ఆశిస్తున్నాం. ఏది ఎట్లావున్నా. ఈ పరిశోధక కేంద్రాల్లో జరిగేకృషిమీదనే ముందుముందుమన అభ్యుదయం అంతా ఆధారపడివుంది. ఇంతవరకు మనం ఇతర దేశాలమీద ఆధారపడివున్నాం. వారి అడుగు జాడల్లో నడిచేశాం, వారు ఏదన్నా కనిపెడితే. అకని పెట్టినదాన్ని. మనమేయుకుకూడ వినియోగించు కున్నాం. అయితే యీవిధంగా పరభాగ్యోప జీవులమై ఎల్లకాలం బతకడం కష్టం. అందువల్లనే వైజ్ఞానిక విషయాలలో పరిశోధనలు కొనసాగడానికిగాను ఇప్పుడు గట్టిపునాదులను నిర్మించుకుంటున్నాం. ఇక శాస్త్రజ్ఞులు వీటిని ఆధారంగా చేసుకొని. నవభారత నిర్మాణానికి పూనుకోవలసి వున్నది.

గత అయిదు సంవత్సరాలుగా మనం ఆహార సమస్యను గురించి ఒకేరకంగా మాట్లాడుతున్నాం. ఏ ఇతర సమస్యా యింతటి ప్రాముఖ్యాన్ని వహించలేదు. ఆహారధాన్యాలను అధికంగా ఉత్పత్తి చేయడాన్ని గురించి. ఇతర ఉపాహార ధాన్యాలను పండించడాన్ని గురించి మనం ఎక్కువగా సతమతమౌతూవచ్చాం. వాటి అధికోత్పత్తి కార్యక్రమానికి విశేష ప్రాముఖ్యం కూడా ఇచ్చాం. ఆహారం అతిముఖ్యమని, దాని విలువను, డబ్బుతో లెక్క కట్టేందుకు వీలు లేదని మనకు తెలిసిన విషయమే అదీ కాక, ఆహారం కోసం. ఎప్పుడూ ఇతర దేశాల మీద ఆధారపడటం కూడా మంచిది కాదు. ఆ కారణం చేతనే ఇందుకు సంబంధించి సంతవరకు దేశం 1951-52 సంవత్సరం నాటికి స్వయంపోషకం కావాలని నిర్ణయించుకున్నాం. ఇందులో ఎన్నో కష్టాలు, అవాంతరాలు వున్నాయి. అయినా. ఆ గడువులోపలనే స్వయంపోషకత్వాన్ని సాధించడానికి నిర్విరామకృషి చేస్తున్నాం.

ఈ లక్ష్యసిద్ధికి ఆధునిక విజ్ఞానం ఎంతవరకు తోడ్పడుతుంది? ఇందుకు అతిముఖ్యమైన బాధ్యత కేంద్రవ్యవసాయశాఖది విజ్ఞానంతోడ్పాటుతో వ్యవసాయాభివృద్ధికి మంచి దోహదం కల్పించవచ్చు. ఇంకా ఇతర విధాలగాకూడా విజ్ఞానం సహాయం చేయగల సావకాశాలు వున్నాయి. ఈ ఇతర విధాల సహాయాన్ని ఆశించే ఈ సంస్థ ముఖ్యంగా పని చేయవలసి వుంటుంది. అందువల్ల ఈ సంస్థ కాగితాలను గురించి. శాస్త్రీయ విషయాలను గురించి చర్చించే పత్రికలను గురించి కాక. మానవజాతి శ్రేయస్సు దృష్ట్యా పరిశోధనలు సాగించి, ప్రజలకు తగిన ఆహారాన్ని సమకూర్చగల విషయాలను గురించి పరిశోధనలు జరపవలసి వున్నది.

ఈ సంస్థను నెలకొల్పడానికి మైసూరు ప్రభుత్వం ఒక భవనాన్ని ప్రత్యేకించి ఇస్తామని అన్నప్పుడు. వారికోర్కెను మన్నించగల భాగ్యం నాకు లభించింది. ఇప్పుడు ఆ సంస్థకు శ్రీ రాజాజీ ఆశీర్వచనం లభిస్తున్నది. ఇక అచ్చట యావద్భారత దేశశ్రేయస్సుకు సంబంధించిన సముచితమైన కార్యకలాపం చురుకుగా జరుగగలదని ఆశిస్తున్నాను."

శ్రీ రాజగోపాలాచారిగారి ప్రారంభోపన్యాసం

కేంద్రఆహార పరిశోధక సంస్థను ప్రారంభిస్తూ శ్రీ రాజాజీ ఇలా ఉపన్యసించారు:

"ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సమస్యలలో ఆహారసమస్య క్లిష్టమైనది. ఏవిధంగా దాన్ని మరచిపోదామని ప్రయత్నించినా, రేషనింగ్ విధానం దాన్ని మరచిపోనివ్వడానికి వీలులేకుండా చేస్తున్నది. ఈ సమస్య తీవ్రతను తగ్గించడానికి ఇతరదేశాలనుంచి ఆహారధాన్యాలను తెప్పించడం జరుగు తున్నది. కొనుగోలుదారులకు సరిపైన ధరలకు అందచేయడానికి, ప్రభుత్వం సబ్సిడీలు కూడా ఇస్తున్నది. అయితే ఈ పరిస్థితి ఇలా ఎంతోకాలం సాగేందుకు వీలులేదు. "అందువలన మనం ఆహారవిషయకంగా స్వయంపోషకం కావలసిన అవసరం ప్రత్యక్షంగా కన్పిస్తున్నది. ఈ స్వయంపోషకత్వాన్ని మనం ఎంత త్వరలో సాధిస్తే అంతమంచిది. అందునిమిత్తం అంతా కూడా తమ శక్తివంచనలేకుండా పాటుపడాలి."

దేశంలో విరివిగా ఆహారధాన్యపు పంటను అభివృద్ధి చేయాలంటే, కొత్త నేలలను సాగులోకి తీసుకురావలసిన అవసరాన్ని గురించి ఆయన ప్రసంగించారు. అంతేకాక, వ్యవసాయపు పద్ధతులనుకూడా అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకత కూడా వున్నదన్నారు. ఎరువులను సరిగ్గా వాడితే, ఇప్పుడు సాగులో వున్న నేలమంచే ఎక్కువ ఫలసాయాన్ని పొందే అవకాశం వున్నదని ఆయన అన్నారు. ఈ పద్ధతిలో గనుక ముందు కృషిచేసి, ఫలసాయాన్ని పెంచితే ధాన్యపు కొరత దేశంలో చాలావరకు తగ్గిపోవచ్చునని శ్రీ రాజాజీ అభిప్రాయపడ్డారు.

వీటి అన్నింటికన్నా కూడా ముఖ్యంగా శాస్త్రీయ పరిశోధనలు జరిపి ఏ విధంగా దుబారా లేకుండా చేయవచ్చునో ఏ విధంగా ఆహార ధాన్యాలను పొదుపు చేయవచ్చునో తెల్పవలసి వున్నదని ఆయన సలహా ఇచ్చారు. ఆహార ధాన్యాలను దాచడం, రవాణా చేయడం విషయాలలో సైన్సు సాధించవలసింది ఎంతైనా వున్నదని. ఈ విషయంలో అది కొత్త పద్ధతులను పెట్టగలిగితే. ఆహార సమస్య చాలావరకు పరిష్కారం కాగలదని ఆయన స్పష్టంచేశారు. ఈ విషయంలో ఈ సంస్థ గణనీయమైన కృషి చేయగలదని ఆయన ఆశించారు.

"ఆవు. మేక మొదలైన జంతువులు గడ్డిగాదం, తిని తియ్యనిపాలు ఇస్తున్నాయిగదా: అంటే ఆ గడ్డిలోంచే, ఆ ఆవులు, మేకలు పాలను తయారు చేస్తున్నాయని స్పష్టమవుతున్నది. ఇప్పుడు ఆవు, మేక, అవసరంలేకుండా శాస్త్రపరిశోధనలద్వారా ఒక రోజున ఆ గడ్డిలోనూ, ఆ గాదంలోనూ వున్న పనీనమైన ఆహారాన్ని గురించి అది ఏమిటో తెలుసుకోవలసి వున్నదని శ్రీ రాజాజీ శాస్త్రవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

దీనితోపాటు ఎట్టి ఆహారం తీసుకోవడంవల్ల శరీర దార్ఢ్యం నిలబడి వుంటుందో కూడా పరిశోధించవలసి వున్నదని ఆయన సలహా ఇచ్చారు. శాకాహారులు తినే పదార్థాలు అంత బలవర్ధకాలు కావని అందరికి తెలిసినదేనని, మరి వారు మాంసాన్ని ముట్టుకోమన్నా ముట్టుకోరని, అందువల్ల శాకాహారులు మామూలుగా తీసుకొనే ఆహారంతోపాటు ఎట్టిఉపాహారాలను తీసుకుంటే ఆ సార్థ్యం కల్గుతుందో కూడా వీరు పరిశోధించవలసి వున్నదని శ్రీ రాజాజీ అన్నారు.

ఈసంస్థ ఇంకోపనిగూడా చేయవచ్చునని ఆయన సూచించారు. అది ఆహారపదార్థాలను ఏవిధంగా తయారుచేసి, ఏవిధంగా ఉపయోగిస్తే. జబ్బు అనేది లేకుండా వుంటుందో, పరిశోధనలు చేసి మానవజాతికి మేలుచేయవచ్చునని శ్రీ రాజాజీ అన్నారు.

ఇండియా ప్రభుత్వం వ్యావసాయికశాఖ పరిశోధకులు వరి పంటను ఎక్కువ జలం అవసరం లేకుండా పండించే విసులబాట్లనుగూర్చి పరిశోధనలు జరుపుతున్నారని చెబుతూ అందులో వారికి సహాయకరంగా ఆ పరిశోధనలు సఫలంతం అయ్యేటట్లు ఈ సంస్థకృషిచేయవచ్చునని ఆయన సూచించారు ఆదిసాధ్యమైనపక్షంలో వరి పంటను అతిబహుళంగా పండించగల సావకాశం కలుగుతుందని ఆయన వివరించారు. అదేవిధంగా సాగుబడి నేలవిషయంలో వరికి జనప నారకు ఏర్పడుతున్న పోటీనిపరిహరించడానికికూడా శాస్త్రవేత్తలు కృషిచేయవలసివున్నదని రాజాజీ సూచించారు.

" ఈ విధంగా ఈ సంస్థకు చెందిన శాస్త్రజులు ఆహార సమస్యా పరిష్కారానికి మార్గాలను అన్వేషించవలసి వున్నది. ఈ అన్వేషణలో విజయం అన్నది. అస్పష్టమైన ఆధారపడివున్నదని అంగీకరించినా ఆ పనినే చేసే వ్యక్తుల పట్టుదలమీదగూడా అది చాలావరకు ఆధారపడి వున్నదని అంగీకరించక తప్పదు. ఐతే. ప్రభుత్వం మాకు ఎట్టి ఉత్సాహాన్ని ఇందుకోసం కల్పిస్తుంది? అనే ఈ పరిశోధకులు ప్రశ్నించడం సహజమే. ప్రజాస్వామ్యం విజయవంతం కావాలంటే అట్టి ఉత్సాహాన్ని చేకూర్చడం గూడా అవసరమే. ఈ ఉత్సాహం తోపాటు శాస్త్రజ్ఞులు కూడా యెంతో దీక్షతో పనిచేయాలి. నిపుణులు అయినవారిని తగిన పనులకు వినియోగించి. వారివల్ల పొంద గలిగినమేలంతా పొందాలి ఇందులో పక్షపాతానికి లక్షణాలు పనికిరావు ఒక సుత్తిని. ఒక ఉలిని. ఎంచేటప్పుడు ఏ విధంగా అవి మంచివో కాదో ఎట్లాచూస్తామో, అట్లాగే నిపుణులను ఎంచడంలో కూడా సమ్యగ్బుద్ధిని ప్రదర్శించాలి" అని రాజాజీ అన్నారు.

ప్రకృతి రహస్యాలను ఆవిష్కరించడం అంత తేలికపని కాదని. అది గడ్డిమేటిలో పడిపోయిన సూదిని వెదకడం వంటి దుస్తర కార్యమని రాజాజీ అన్నారు. అందువల్ల ఈ రహస్యావిష్కరణంలో తల మునకలుగా పని చేస్తున్న శాస్త్రవేత్తలను తొందరపెట్టి లాభంలేదని ఆయన హితవు చెప్పారు ఆయన ఇంకా ఇలా అన్నారు. "ఓర్పుతో ఒక విధమైన సానుభూతితో వారిని మనం చూడాలి. అసలు పని చేయడమంటేనే కష్టం. అందులోను ఇట్టిపనులలో నిమగ్నమై వున్నవారిపట్ల అజ్ఞానంతో వ్యవహరిస్తే, వారిలో నిస్పృహ కల్గుతుంది. అలాగని శాస్త్రవేత్తలు ఓర్పు, అనీ చూపరాదని కాదు. వారుకూడా ప్రజాస్వామ్యం పట్ల ఓర్పు వహించి మెలగాలి. ఎందుచేతనంటే ప్రజాస్వామ్యం పట్టి పిసినిగొట్టు, దానికి ఎంతసేపు రూపాయలు, అణాలు, పైసలు కావాలి. అందువల్ల శాస్త్రవేత్తలు కూడా ఇట్టి ప్రజాస్వామ్యం పట్ల సానుభూతితో వ్యవహరిస్తూ, మనం ప్రాణప్రదంగా ప్రేమించే దేశంకోసం కష్టపడి పనిచేయాలి'' అని శ్రీ రాజగోపాలాచారి గారు శాస్త్రవేత్తలకు హితబోధ చేశారు.

అనంతరం శ్రీ రాజాజీ శాంతి స్వరూప్ భట్నగర్ ప్రజ్ఞా ప్రాభవాలను ప్రస్తుతించారు. ఎట్టి పనినైనా అతిత్వరగా నిర్వహించగల సమర్థుడని, మన దేశంలో ఇన్ని శాస్త్రపరిశోధనా సంస్థలు అంటూ ఏర్పాటు కావడానికి ఆయన కృషేచాలావరకు కారణం అని రాజాజీ అన్నారు. శాస్త్ర విషయాలలో ప్రధాని నెహ్రూకు సైతం ఎంతో ఆసక్తి కలదని ఆయన భట్నగర్ శక్తి సామర్థ్యాలను సవ్యంగా దేశానికివినియోగపడేటట్లు చూస్తున్నాడు. అని అన్నారు.

దేశానికి స్వాతంత్ర్యం రాకముందు జరిగిన శాస్త్ర పరిశోధనలను గురించి మాట్లాడుతూ, 1947 కు పూర్వంకూడా దేశంలో శాస్త్ర పరిశోధనలు బాగానే కొనసాగాయని, ఇప్పుడు ఇట్టి జాతీయ సంస్థలను స్థాపించ గల్గుతున్నాం అంటే వీటిని స్థాపించాలన్న భావం 1947 అనంతరం కాక, అంతకుముందు నుంచీ కూడా ప్రభుత్వానికి వున్నదని ఆయన అన్నారు. ఆ రోజుల్లో ఇండియాలో జరిగిన శాస్త్రీయ పరిశోధన ఫలసంతాలు నావమేగాక, అంతర్జాతీయ ప్రఖ్యాతిని కూడా పొందాయని ఆయన అన్నారు. అప్పుడు లేబరేటరీలు అవీ విశేషంగా లేక శాస్త్రజ్ఞులు అనేక కష్టాలకు లోను అయినమాటనిజమే. అయినా, 1947 అనంతరం ఇటువంటి సంస్థలను స్థాపించడం ద్వారా ప్రభుత్వం ఆ లోపాలను పరిహరించడానికి పూనుకొన్నదని రాజాజీ వివరించారు. నేను ఇప్పుడు ఈ సంస్థను ఆశీర్వదిస్తున్నాను. మీరంతాకూడా నాతో ఏకమై దీన్ని ఆశీర్వదించాలి. మైసూరు మహారాజా ఈ సంస్థకు ఒక మహాభవనాన్ని ప్రసాదించి, మీ కృషిని ఆశీర్వదించి వున్నారు దానం చెయ్యదమంటూ వస్తే, అన్నదానాన్ని మించింది ఇంకోటి లేదు. ఈ సంస్థ అశేష భారత ప్రజానీకం వాంఛితాలను సమకూర్చేందుకు కృషిచేయగలదని ఆశిస్తున్నాను'' అని రాజాజీ తన ఉపన్యాసాన్ని ముగించారు.

శ్రీ తిరుమలరావుగారి ఉపన్యాసం

ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ తిరుమలరావుగారు ప్రసంగిస్తూ నానాటికి క్లిష్టతరంగా పరిణమిస్తున్న ఆహారసమస్యను పరిష్కరించడానికి ఇక్కడి వైజ్ఞానికులు కృషి చేయగలరనే ఆశాభావాన్ని ప్రకటించారు.

శ్రీ తిరుమలరావుగారు ఇంకా ఇలా అన్నారు: "దేశంలో ప్రతి పౌరునికి ఆహారం సమకూర్చే బాధ్యత ప్రభుత్వానిదే. ప్రపంచంలో ఇంతవరకు జరిగిన వైజ్ఞానిక పరిశోధనల ఫలితాలు ఆధారంగా ఆహారధాన్యాల అధికోత్పత్తికి మనకున్న వసతులను సక్రమంగా ఉపయోగించుకుని, ఈనాటి పరిస్థితులకు తగినట్లుగా ఆహారాన్ని ఉత్పత్తి చేయవలసిన బాధ్యతకూడా ప్రభుత్వంపై ఉన్నది. వ్యావసాయికోత్పత్తికి, దేశంలోని సంపదకు పరిశోధనల ఫలితాలు తోడ్పడేలా చేయడానికి ప్రభుత్వం కృషిచేయాలి. ఆహారధాన్యాలను సరిగా నిలువచేయడానికి తగిన సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యతకూడా ప్రభుత్వానిదే. ఇండియాలో ప్రతి సంవత్సరం ఎలుకలవల్ల, కీటకాలవల్ల దాదాపు 30 లక్షల టన్నుల ఆహారధాన్యాలు నష్టమౌతున్నట్లు అంచనా వేయబడింది కీటకాలవల్ల ఎంతటి ధ్వంసం జరుగుతుందో దేశవిషయంలో వ్యావసాయిక శాస్త్రానికి సంబంధించిన ఎంటమాలజీ శాఖవారు విశేషమైన కృషి చేస్తున్నారు నేను ప్రారంభిస్తున్న పరిశోధనాలయంలో ఆహారధాన్యాల నిలువ గురించిన విశేషమైన పరిశోధన జరగాలి.

"ఆహారం విషయంలో ప్రజల అలవాట్లను మార్పుచేయడానికి ఉన్న అవకాశాలను శాస్త్రజ్ఞులు పరిశీలించాలి. కర్రపెండలం నుంచి బియ్యం, వేరుసెనగ నుంచి పాలు. వనస్పతినుంచి నెయ్యి తయారుచేసే పద్ధతులను కనిపెట్టారు. ప్రకృతి సిద్ధమైన వసతులవల్ల ఉత్పత్తి తగ్గడంచేత ఈ పద్ధతులను కనుగొనవలసివచ్చింది అత్యవసరమైన ఆహారధాన్యాలను ఉత్పత్తి చేసే విషయంలో అనుబంధంగా కృత్రిమాహార పదార్థాలను తయారుచేసే విషయంలో సమానమైన కృషి జరగాలి.

"నైసర్గిక పరిస్థితుల కనుగుణంగా వ్యావసాయికోత్పత్తి జరుగుతుంది. దానినిబట్టి ప్రజల అలవాట్లు కూడా ఉంటాయి ఈ దృక్పథంతో పరిశీలించినట్లయితే మన దేశంలోని రకరకాల పంటలను, ప్రజల అలవాట్లను తగినంత శ్రద్ధతో పరిగణించవలసి ఉంటుంది. ప్రతి మానవునికి అందుబాటులో ఉండే పుష్టికరమైన ఆహార పదార్థాన్ని కనుగొనడమే పూర్వం నిపుణుల లక్ష్యం. ఈ పరిశోధనాలయంలోని వైజ్ఞానికులు కూడా అదే లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొనగలరని ఆశిస్తున్నాను.

ఆహారం ప్రాధాన్యాన్ని గురించి విశేషంగా చెప్పవలసిన పనిలేదు. తైత్తిరీయ ఉపనిషత్తులో అన్నంలోంచే ప్రాణులు ఉద్భవిస్తున్నాయని. అన్నమే ప్రాణులకు ఆధారమనీ, తిరిగి అన్నంలోనే ప్రాణులు ఐక్యమౌతున్నాయనీ ఉన్నది.

"అన్నంలోంచే పంచభూతాలూ ఉద్భవించాయి పంచభూతాల పరిణామమే శాశ్వత సత్యం, అదే ఈ పరిశోధనాలయంవారి కృషికి పట్టుగొమ్మ, అదే ప్రపంచదేశాల అభివృద్ధికి, ఇండియా అభివృద్ధికి మూలసూత్రం."

కేంద్ర ఆహార పరిశోధనాలయానికి ప్రారంభోత్సవం చేయవలసినదని కేంద్ర మంత్రి శ్రీ సి. రాజగోపాలాచారిగారిని కోరుతూ, సమావేశానికి అధ్యక్షత వహించిన రాజప్రముఖ్ మైసూరు మహారాజా ఇలా చెప్పారు.—"శాస్త్రీయ పరిశోధనాభివృద్ధికి, ముఖ్యంగా ఈ పరిశోధనాలయ స్థాపనకు మనం భారత ప్రధాని ఎడ్ల కృతజ్ఞత కలిగి ఉండాలి"

శ్రీ రాజగోపాలాచారిగారికి మైసూరు మహారాజు తన జోహారులు సమర్పించారు.

పరిశోధనాలయము

కేంద్ర శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన సంఘం యాజమాన్యంలో దేశంలో గత మూడు సంవత్సరాలలో స్థాపన జరిగిన 11 జాతీయ పరిశోధనాలయాలలో ఇది ఒకటి. ఇది మైసూరు లోని చెలువాంబా భవనంలో ఉన్నది.

ఆహారపరిశోధనకై మైసూరు రాజకుటుంబం వారు ఈ భవనాన్ని ఇండియాప్రభుత్వానికి దానం చేశారు. భారత ప్రధాని పండిత నెహ్రూ 1948 డిసెంబరులో దానిని అధికారరీత్యా ప్రభుత్వం తరపున స్వీకరించారు. వెనువెంటనే పరిశోధనకు వలసిన ఏర్పాట్లుచేయడం ప్రారంభమైనది. గత సంవత్సరం మధ్యభాగం నుంచి పరిశోధనాలయంలో పని ప్రారంభమైనది.

డాక్టర్ భట్నగర్ హామీ

ఇండియా ప్రభుత్వం వైజ్ఞానిక, పారిశ్రామిక శాఖ డైరెక్టర్ డాక్టర్ భట్నగర్ ప్రసంగిస్తూ ఆహార సమస్యాపరిష్కారానికి ఇండియా ప్రభుత్వం తీసుకోదలచిన అమోఘమైన చర్యలలో మొట్టమొదటిది ఈ సంస్థను ప్రారంభించడమని అన్నారు.

ఈ సంస్థలో జరుగగల సాంకేతిక పరిశోధనల ఫలితంగా మన ఆహారసమస్య ఒక్కఏడాది నాటికే చాలవరకు పరిష్కారం కాగలదని డాక్టర్ భట్నగర్ హామీ ఇచ్చారు.

శ్రీ సి. వి. రామన్ ప్రసంగిస్తూ వైజ్ఞానిక పరి
(మిగత 2 వ కాలంలో)

(7 వ కాలం తరువాయి)
శోధనలు విశేషంగా అభివృద్ధి చెందడంవల్లనే భారతదేశానికి ఏనాటికైనా ముక్తి లభించగలదని, భారత ప్రజల దారిద్ర్యాన్ని, అనారోగ్యాన్ని, బాపగలసమర్థులు వైజ్ఞానికులు మాత్రమేనని చెబుతూ, మానవజాతికి సేవచేయగల ఇట్టి మహత్తర సంస్థ స్థాపించబడడంపట్ల డాక్టర్ రామన్ తన హర్షాన్ని ప్రకటించారు.

ఆ తరువాత శ్రీ యస్. వి. రామమూర్తిగారు ప్రసంగిస్తూ, ఆహార ధాన్యాలకు సంబంధించిన పరిశోధనలు సాగించడానికి ఇట్టి సంస్థ అవసరాన్ని గుర్తించిన పండిట్ నెహ్రూ ప్రతిభను ప్రస్తుతించారు.

అనంతరం ఈ సంస్థ స్పెషల్ ఆఫీసర్ (శ్రీ వి. సుబ్రహ్మణ్యంగారు ఈ సంస్థ ప్రారంభోత్సవ సమయంలో హాజరైన వారందరికి ధన్యవాదాలు సమర్పించారు.

ఈ కేంద్ర ఆహార పరిశోధక సంస్థకు డాక్టర్ వి. సుబ్రహ్మణ్యంగారు డైరెక్టర్ గా నియమించబడ్డారని ప్రధాని నెహ్రూ తరఫున మైసూర్ రాజప్రముఖ్ సభలో ప్రకటించారు.

అందమైన క్రొత్త వస్త్రాలకు ధారివాల్ దే ముందంజ

ఉన్ని .... అంతా ఉన్నే
ఉన్ని తప్ప ఇతరంలేదు!

ప్రతి సంవత్సరము ధారివాల్ తయారుచేయు వస్త్రాలు ఇండియాలోని ప్రశస్తమైన వాటిలో ఒకటిగా గణింపబడుచున్నాయి. ప్రతివస్త్రం కూడా అసలు ఉన్నితోనే తయారై, తగిన వెడల్పు కలిగివున్నాయి వెంటవేకొనండి. వీటి అవసరం ఎప్పటికన్నా పెరిగిపోతున్నది.

మన్నికమైన పోరుసైన్సు. ట్వీడ్సు, మావర్ ఫ్లానల్సు, దుప్పట్లు, ప్రయాణపు రగ్గులు, లోహిస్, అల్లిక పూలు. అల్లికదుస్తులు వగైరాలు.
ప్రశస్తమైన బట్టలషాపు లన్నింటిలో
తయారుచేసినది:
ది న్యూ ఈగర్టన్ వులన్ మిల్సు,
ధారివాల్, పంజాబ్, ఇండియా.
ధారివాల్ ఏజెంట్లు -
మెస్సర్సు టి. ఆర్. యస్. అయ్యంగార్ అండ్ సన్సు,
గోడవున్ వీధి, మద్రాసు అండ్ పోస్టుబాక్సు 97, బెంగుళూరు.
మెస్సర్సు పూల్ చంద్ అండ్ సన్సు లిమిటెడ్, గుడివాడవారివీధి, బెజవాడ.

కోట్లకొలది జనుల బాధ నివారిణి
మా రెక్కటు
తలనొప్పి, జ్వరము, పండ్లనొప్పి, పొత్తునొప్పి, కీళ్ళనొప్పి మరియు నరములనొప్పివలంది శీఘ్రనివృత్తి

అనాసిన్ కంటె ఎక్కువ గుణమునిచ్చు, తొందరగా బాధ నివారించు మందు వేరొకటి దొరకదు. శాస్త్రయుక్తముగా చేర్చబడిన నాల్గు చురుకైనమందులు ఫినాసిటిన్, క్వినైన్, కఫీన్ అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్, అనాసిన్ లోగలవు. యివి సేవించినవెంటనే నొప్పి తొలగి కొలది నిముషములలోనె విశ్రాంతికల్గును. నిన్నటి వీబాధ నేడు నిన్ను అనాసిన్ ను కొనునట్లు చేయుగాక: అనాసిన్ ప్రతియొక్కరి అందుబాటులో వున్నది ప్రతి నొప్పియు దానినే నివారణ కాగలదు.

అనాసిన్
TRADE MARK REGISTERED
బిళ్లలు

ఇండియాలో తయారుచేయువారు: జియోఫ్రీమానర్సు అండ్ కంపెనీ లిమిటెడ్. బొంబాయి, 1. వైటిహాల్ ఫార్మకల్ కంపెనీ, న్యూయార్క్, యు.యస్.ఏ. వారివద్దనుండి లైసన్సు పొందబడినది.
14 మాత్రల ట్యూబులయందు, 60 మాత్రల సీసాలందు, 2 మాత్రల పాకెట్లలందు

ఏలూరు మునిసిపాలిటీలో ఖాళీస్థానాలు

అభ్యర్థుల నిర్ణయానికి జిల్లా కాంగ్రెసు ఉపసంఘం

ఏలూరు, అక్టోబర్ 19 —

ఈ నెల 16 వ తేదీ జరిగిన పశ్చిమ గోదావరి జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గ సమావేశంలో ఏలూరు పురపాలక సంఘంలో ఖాళీయైన పట్టుల స్థానాలకు అభ్యర్థులను నిర్ణయించుటకు చైర్మన్ శ్రీ కీర్ల బ్రహ్మయ్య, జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ వర్లపట్ల గంగరాజు, డా. మూల్పూరి రంగయ్యగార్లతో ఒక ఉపసంఘం నియమించబడింది.

వ్యవసాయ కూలీలను సంఘటితపర్చి కాంగ్రెసును బలవత్తరం చేయుటకు శ్రీ సంబారి శ్రీనివాసరావుగారిని జిల్లా వ్యవసాయకూలీ ఆర్గనైజరుగా నెలకు రు 60/-ల (అరవై రూపాయలు) వేతనము, ప్రయాణపు, భోజనఖర్చులు యిచ్చే పద్ధతిని నియమించడానికి తీర్మానించారు

చింతలపూడి తాలూకా కాంగ్రెసు మాజీ అధ్యక్షులు పులిపాటి శ్రీరాములుగారు జిల్లా కాంగ్రెసు ఎన్నికల న్యాయస్థానంవారి తీర్పు ననుసరించి, ఆఫీసును, రికార్డులను, ధనమును అధ్యక్షులగు బర్మా పాపారావుగారికి అప్పగించ పెట్టనందుకు విరమిస్తూ, యీ సందర్భంలో జిల్లా పాపారావుగారు చింతలపూడి తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం పిలిచి కార్యవర్గ ఎన్నికలు జరిపించవలసిందిగా ఆదేశించారు. ప్రధాన కార్యదర్శిగారు స్వయంగా హాజరై ఎన్నికలు నడిపించాలని కోరారు.

జిల్లా కాంగ్రెసు ఎన్నికల ట్రిబ్యునల్ వారికి ప్రయాణాలకు భోజనాలకు అయినట్టి, ఇకముందు కానున్నట్టి ఖర్చులను యిచ్చుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు. ప్రయాణాలలో రెండవ తరగతి ఖర్చులు యివ్వడానికి ఆమోదించారు.

ఏలూరు జాతీయ ట్యానరీ, పర్కాయ్య యూనియన్‌కు ఏబది రూపాయలు విరాళంగా మంజూరు చేశారు. పోలవరం స్వరాజ్యాశ్రమం తరఫున నడపబోయే మహిళా బేసిక్ పాఠశాలకు రు. 500 విరాళంగా మంజూరు చేయించాలని జిల్లాబోర్డు వారిని కోరారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో జనాభా ననుసరించి మద్రాసుస్టేట్ అసెంబ్లీకి ప్రస్తుతం ఏర్పాటు చేయబడియున్న 12 స్థానాలు అట్లనే వుండాలని ప్రభుత్వంవారిని డిలిమిటేషన్ కమిటీవారిని కోరారు. హౌస్ ఆఫ్ పీపుల్స్‌కు రెండు సింగిల్ మెంబర్ నియోజకవర్గాలను ఏర్పాటు చేయాలని అర్థించారు.

ప్రభుత్వవశమైన ఎస్టేట్లలో పన్నుల భారం

వెంటనే తగ్గించబడాలని చిత్తూరుజిల్లా రైతుకాంగ్రెస్ అభ్యర్థన

(మన విలేకరి)

చిత్తూరు, అక్టోబర్ 15 —

విన్న శ్రీ పి. రాజగోపాల్‌నాయుడుగారి అధ్యక్షతన సమావేశమైన జిల్లా రైతు కాంగ్రెస్ కార్యవర్గంవారు నాసిక్ కాంగ్రెస్ మహాసభ రైతాంగానికి ఏ విధమైన నూతన సందేశం యివ్వలేకపోయినందుకు విచారాన్ని ప్రకటిస్తూ, యికనైనా రాష్ట్రంలో టాండన్ వ్యవసాయ సంస్కరణలను గురించి శ్రద్ధవహించి కృషిచేయగలరని అభ్యర్థిస్తూ తీర్మానించారు.

శ్రీ పొంకల నరసింహారెడ్డిగారి భవనంలో సమావేశం జరిగింది. ఇంతవరకు చిత్తూరులో వున్న జిల్లా రైతుకాంగ్రెస్ కార్యాలయాన్ని తాత్కాలికంగా దిగువమాఘం గ్రామానికి మార్చి వుత్తర ప్రత్యుత్తరాలు అచ్చటికే జరపాలని నిర్ణయించారు.

ఇటీవల జిల్లా బోర్డువారు పాలీవా ఒక్కొక్క మేకకు నాలుగు రూపాయలు పన్ను చెల్లించాలని చేసిన తీర్మానంపట్ల అసమ్మతిని ప్రకటిస్తూ ఇది బీదలపై భరించరాని పన్నుగా పరిణమించగలదనీ, తీర్మానాన్ని జిల్లాబోర్డు పునసంహరించుకోవాలని కోరారు.

జమీందార్ల రద్దుతోపాటు దేవాదాయ ధర్మాదాయ గ్రామాలను, మైనర్ ఈనాములను రద్దు చట్టంలో చేర్చబడునట్లు జమీందారి బిల్లును సవరించాలనీ, శిస్తు తగ్గింపుచట్టం అమలుకువచ్చినీ ఈ జిల్లాలో కొన్నిసందల గ్రామాలు యింకా 160 రూపాయల నుంచి 220 రూపాయలవరకు శిస్తులుచెల్లించుకోవాలని వస్తున్నందున ప్రభుత్వం శిస్తుతగ్గింపు చట్టాన్ని సవరించేవరకూ ఈ అక్రమ శిస్తుల వసూళ్ల ఆపుచేయించాలని తీర్మానించారు.

కొన్ని ప్రాంతాలలో తరతరాలనుండి సాగు చేస్తున్న బీద రైతులను ఈనాందార్లు దౌర్జన్యంగా భూములనుండి తొలగించడాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకవస్తూ అట్టివారికి ప్రభుత్వం తక్షణం రక్షణ కల్పించాలనీ, బెల్లంపై కంట్రోళ్లు అమలుజరపరాదనీ కోరారు.

పుంగనూరుతాలూకాలో రైతు సభలు

పుంగనూరు, అక్టోబర్ 15 —

పుంగనూరుతాలూకాలో చిత్తూరుజిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శులు శ్రీ పి. రాజగోపాల్‌నాయుడు, శ్రీ టి. ఎ రాజన్‌గార్లు పర్యటనచేస్తూ ఈ రోజున పుదిపట్ల గ్రామంలో బహిరంగసభ జరిపారు. ఈ పర్యటనలో తాలూకా రైతుకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సి. శ్రీనివాసరావు, తాలూకా యువజనకాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ యస్. యం. ఖండస్వామి రెడ్డిగార్లు కూడా పాల్గొన్నారు.

రైతులు సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాలలో, అభివృద్ధి చెందాలంటే రైతులంతా సంఘటితంగా యేర్పడి, రాజకీయాలలో తమ పాత్రను నిర్వహించాలనీ, జమీందారీల రద్దుతో రైతు సమస్యలు పరిష్కారింపబడవనీ, యింకా రైతు తన హక్కుల కోసం జరపాల్సిన కృషి యెంతైనా వుందనీ దీనికి జమీందారీల రద్దు మొదటి మెట్టు మాత్రమేననీ, రైతులంతా సంఘీభావంతో రైతు కాంగ్రెస్ సంస్థను బలిష్ఠం చేసుకోవాలనీ సభలో నాయకులు ప్రబోధించారు.

రాత్రి 8 గంటలకు సింగిరి గుంట గ్రామంలో కూడా రైతు కాంగ్రెసు ఆధ్వర్యాన బహిరంగ సభ జరిగింది.

14 గంటలసేపు ప్రవాహమధ్యంలో చిక్కుపడివున్న కుటుంబం

(మన విలేకరి)

గూడూరు, అక్టోబర్ 18 —

నెల్లూరుజిల్లా ఫారెస్టు ఆఫీసర్ శ్రీ టి జయదేవ్‌గారు, ఆయన సతీమణి, డ్రైవరు పత్తి కొండయ్యగారు నెల్లూరునుంచి స్టాండర్డు వాన్‌గార్డు కారులో మద్రాసుకు వెళుతూ గూడూరుకు, సుమారు ఐదుమైళ్ళ దూరంలో ప్రవహిస్తున్న కన్నేరుపైవున్న తూమువద్దకు నిన్న సాయంత్రం 4 గంటలకురాగా గ్రాండుట్రంకు రోడ్డుపై నీరు ఎక్కువగా వున్నందున ఇంజన్ ఆగిపోయి తూముకు యిరువైపులావున్న కటకటాల మధ్య కారు నిలిచిపోయింది. కన్నేరు చాలావడిగా ప్రవహిస్తున్నందున కారులోనుంచి బయటికి వచ్చుటకు వీలులేకపోయింది.

కారుకుముందుగా దాటివెళ్ళిన బస్సువాళ్ళు ఈ విషయం గూడూరు పోలీసువారికి తెలియజేశారు. తక్షణం గూడూరునుంచి పోలీసువారు తహసీల్దార్ శ్రీ కె. కోటయ్యాచారిగారు, బజాయి యువకులు కొందరు బెస్తవాళ్ళతో అక్కడికి నిన్నరాత్రి వెళ్ళారు. తమతక్కినంది వారిని కారుతో బయటికి తీసికొనివచ్చుటకు నీటి ప్రవాహంలో లోతువరకుపోయి ప్రయత్నించారు. కాని ప్రవాహవేగం మహోధృతంగా వున్నందున కారుదగ్గరకు వెళ్ళలేక పోయారు. తక్షణం గూడూరుకు వచ్చి నెల్లూరు జిల్లా సూపరింటెండెంటుకు టెలిఫోను ద్వారా ఈ విషయం తెలియపరచారు. నెల్లూరునుంచి జిల్లా పోలీసు సూపరింటెండెంటు తక్షణం కొంతమందితో లారీ పంపే ఏర్పాటు చేశారు. వెంకటాచలం మనుబోలు మధ్యలో వున్న పొట్టేళ్ళ కాల్వవద్ద నీరు ఎక్కువగా ప్రవహిస్తున్నందున వారు వచ్చి సంరక్షించడం సాధ్యం కాకపోయిందట.

కారులో వున్న ముగ్గురు నిన్న సాయంత్రం, 4 గంటల నుంచి నేటి పుదయం 8 గంటలవరకు ప్రవాహంలోనే వుండి పోవలసి వచ్చింది. సాయంత్రం 4 గంటలనుంచి ప్రవాహం ఎక్కువైనందువల్ల కారులోనికి నీళ్ళు ప్రవహించగా సీట్లు కూడా మునిగిపోయినవట. కారులోనివారు తమ ప్రాణంపై ఆశకూడ వదలుకొన్నారట. నేటి పుదయం మద్రాసునుంచి గుంటూరుకు వెళుతున్న ఫోర్డు డీజెల్ లారీ అచ్చోటికి రాగానే లారీ డ్రైవరు తక్షణం వారిని రక్షించేందుకై తనలారీని రొమ్ములోతునీటిలో కారు ప్రక్కకు పోనిచ్చి ముగ్గురుని అందులో ఎక్కించుకొని ప్రక్కనున్న మనుబోలుకు తీసుకొని వెళ్ళి తమ్ము రక్షించిన గుంటూరు లారీ డ్రైవరుకు నెల్లూరు జిల్లా ఫారెస్టు ఆఫీసర్ బహుమతి యివ్వబోగా అతను నిరాకరించాడట. తరువాత ఆఫీసరుగారు, వారిభార్య రైలులో మద్రాసుకు వెళ్ళారు.

నేటిపుదయం 8 గంటలకు గూడూరునుంచి డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఏ. మురుగేశన్, సబ్ యిన్‌స్పెక్టరు శ్రీ కోదండరామయ్యానాయుడుగార్లు అక్కడికివెళ్ళి ప్రవాహంలో చిక్కుబడి పోయివుండిన కారును బయటికితీయించి గూడూరుకు తీసుకొనివచ్చారు.

గూడూరు తాలూకాలో విపరీతంగా వర్షాలు

రెండు చెరువులు కట్టలు తెగిన వైనం

గూడూరు, అక్టోబరు 18 —

గూడూరు తాలూకా అంతటా వర్షాలు విపరీతంగా కురిసినవి. గూడూరు తాలూకా ఆఫీసు ఆవరణలో వున్న వర్షమానం నిన్నటి దినం 8 అంగుళాల 19 సెంట్లు, యీ దినం 9 అంగుళాల 80 సెంట్లు వర్షం కురిసినట్లు చూపించింది.

నేటి పుదయం 600 ఎకరముల ఆయకట్టుగల చిల్లకూరు పి. డబ్ల్యు. డి. చెరువుకట్ట తెగిన కారణంగా చెర్వులోని నీరంతా మాగాణి పొలాలపై ప్రవహించింది. అంతా జలమయమైంది. చిల్లకూరు చెర్వుకట్ట దాదాపు 400 అడుగుల పొడగున తెగినట్లు అంచనా వేయబడింది.

800 ఎకరాల ఆయకట్టుగల ముత్యాలపాడు చెర్వుకట్ట క్రిందభాగంలో రెండుచోట్ల గండ్లు పడినందువల్ల రెండుచోట్ల కట్టతెగింది. ఈ విషయం తెలియగానే గూడూరు తహసీల్దారు శ్రీ కె. కోటయ్యాచారిగారు, పి. డబ్ల్యు. డి. ఓవర్‌సీయర్, పదరుగ్రామాలకు బయలుదేరివెళ్ళారు.

కన్నేరునది వరదలవల్ల గ్రాండుట్రంకురోడ్డులో పోవలసిన బస్సులు, లారీలు, అన్నీ ఆగి గూడూరులో వున్నవి.

రైల్వేమెన్స్ అసోసియేషను సమావేశం

తాడేపల్లిగూడెం, అక్టోబరు 15 —

నేటిపుదయం, రైల్వేమెన్స్ అసోసియేషను విజయవాడశాఖవారి సభ శ్రీ యల్. రాఘవేంద్రరావు (యే. యస్. యమ్) గారి అధ్యక్షతను వార్ఫు ఆఫీసువద్ద జరిగినది. విజయవాడ బ్రాంచి కార్యదర్శి శ్రీ కె. వి. కృష్ణమూర్తిగారు రైల్వే కార్మికు లెల్లరు కమ్యూనిస్టు దుష్ప్రబోధములకు చెవియొగ్గక, తమ కోరికలను శాంతిపద్ధతులతోడనే నెరవేర్చుకోవాలనీ, దేశవిద్రోహాలను నల్లి యిచ్చి ప్రభుత్వాన్ని బలపరచాలని హెచ్చరించారు.

రాజమండ్రిలో అక్టోబరు 21, 22 తేదీలలో జరుగబోవు సభలకు, యిక్కడినుండి ప్రతినిధిగా వి. వెంకటేశ్వరరావుగారిని పంపుటకు నిశ్చయింపబడినది. రైల్వే కూలీలకు కూడా వెంబడిము లివ్వాలనీ లోకోకార్మికులకు రోజుకు 8 గంటలు పని యివ్వాలనీ, నెటుపెట్రోలు గ్యాంగుకూలీలకు 12 గంటలు పనిచేయుచున్నందున మిగిలిన 4 గంటలకు కూడా జీతమివ్వాలనీ, కరువుభత్యం పెంచాలనీ తీర్మానాలు చేశారు.

తెలుగునాడు

రాజంపేట

ఈ నెల 18 వ తేదీన స్థానిక అసిస్టెంటు కలెక్టర్ శ్రీ కె. శ్రీనివాసన్ ఐ. ఏ. యస్. గారి అధ్యక్షతను జరిగిన అప్పాం దూకంల వారిరుల సహాయనిధి కమిటీ సమావేశంలో కమిటీకి రాజంపేట శాసిస్లారు శ్రీ వి. సుబ్బయ్యనాయుడుగారిని సమావేశకర్తగా ఎన్నుకున్నారు. శ్రీ వై. చంగల్‌రెడ్డి (పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు) శ్రీ పోలా వీరారెడ్డి, శ్రీ వి. సత్యనారాయణ, శ్రీ గుత్తా వెంకట్రామానాయుడు (జిల్లా కాంగ్రెసు కార్యదర్శి) శ్రీ వి. యం. శేషయ్య, శ్రీ రామన్ (రంగా టూరింగ్ టాకీస్ ప్రొప్రైటర్) శ్రీ ఆర్. గోవిందరావుగార్లు కమిటీలో అనధికార సభ్యులు. అసిస్టెంటు కలెక్టర్ ఎక్స్-ఆఫీషియో అధ్యక్షులుగా వుంటారు.

పెన్నర్ జాయింట్ సూపరింటెండెంటుగారు రాజంపేట తాలూకా ఆఫీసులో ఈ నెల 17 వ తేదీన జనాభా లెక్కలు తయారుచేసే పద్ధతులను బోధించడానికి ఒక క్లాసు ఏర్పాటు చేశారు. ఈ డివిజన్ తాసీల్దార్లు, తాలూకా, ఫిర్కా వక్షయి ఆఫీసర్లు, జిల్లా ఎలక్షన్ తాసీల్దారు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు క్లాసుకు హాజరైనారు.

టెక్కలి

టెక్కలి పంచాయితీబోర్డు సాధారణ సమావేశం పలాసవద్ద శ్రీ గజరాజు నీలకంఠం గారి అధ్యక్షతను 18 వ తేదీ సాయంత్రం జరిగింది. గౌరీశంకర్ టాకీసువారికి పెర్మనెంటు సినిమా నడుపుకొనుటకు లైసెన్సు మంజూరు చేసేఅంశం చర్చకు రాగా, తీవ్ర సంచలనం కలిగింది. తీర్మానం ఓటుకు పెట్టగా, ఏడుగురు అనుకూలంగానూ, నలుగురు ప్రతికూలంగాను వోటు చేశారు. తీర్మానం ఆమోదించబడింది కాని, ప్రస్తుతం నిర్మించబడిన పర్మనెంటు థియేటరు భవనం, వెనుక ఆరోగ్యశాఖ సూచించినమేరకు కట్టనందున, లైసెన్సు యివ్వరాదని అసమ్మతిని అధ్యక్షునితోసహా ముగ్గురు తెలియజేసిన అసమ్మతి రికార్డు చేశారు.

బళ్లారి

బళ్లారి పవర్ కన్స్యూమర్సు అసోసియేషన్ సభ్యులు, నిన్నటిదినం, ఆంధ్ర పవర్ సిస్టమ్, సూపరింటెండెంట్ ఎలెక్ట్రిసిటి ఇంజనీరుగారి గౌరవార్థం తేనేటివిందును ఏర్పాటు చేశారు. డివిజనల్ ఇంజనీరు వి. గజపతిరావు అసిస్టెంటు ఇంజనీరు శ్రీనివాసన్, జూనియర్ ఇంజనీరు శ్రీ వి. యస్. ప్రసాద్‌రావు, శ్రీ ఏ రామస్వామి తదితరులు విందులో పాల్గొన్నారు. కార్యదర్శి ఏ. వెంకటస్వామిగారు అతిథులకు స్వాగతం యిచ్చారు.

మనసురానిమనువు ఒప్పుకోలేక ఆత్మహత్య చేసుకున్న బాలిక

బరంపురం, అక్టోబర్ 19 —

తనకు యిష్టంలేని పురుషుని భర్తగా స్వీకరించడానికి మనస్సు అంగీకరించక, తలిదండ్రుల మాట మన్నించలేనివిషయంలో వారికి కలిగే ఆవేదన, ఆగ్రహాలకు తాళలేక గత దినం ఆరెవాని కుటుంబంలోని ఒక బాలిక (వయస్సు 17 సంవత్సరాలు) సమీపంలో గల రామలింగేశ్వర స్వామివారి చెరువులోబడి ఆత్మహత్యచేసుకున్నది మధ్యాహ్నానికి ఆమె శవం చెరువులో తేలింది. పంచాయితీ జరిగిన పిమ్మట శవం బంధువులకు అప్పగించబడింది.

చీరాల కో-ఆపరేటివ్ స్టోర్సు ఎన్నికలు

చీరాల, అక్టోబర్ 16 —

చీరాల కో-ఆపరేటివ్ స్టోర్సు డైరెక్టర్ల ఎన్నికలు ఇటీవల శ్రీ పద్మనాభుని వీరరాఘవులుగారి అధ్యక్షతను జరిగాయి. సమావేశానికి 867 వాటాదార్లకు 177 మంది హాజరైనట్లు తెలియచున్నది. క్రిందివారు డైరెక్టర్లుగాఎన్నుకొనబడినట్లు ప్రకటింపబడినది:

శ్రీ చేబోలు కోటీశ్వరరావు (అధ్యక్షులు) గుత్తి నాగయ్య ఉపాధ్యక్షులు పచ్చిపులుసు రంగనాయకులు (కార్యదర్శి), చింతలపూడి రంగనాయకులు, ఆడిగోపుల రామలింగం, పద్మనాభుని వెంకటేశ్వర్లు, ఊటుకూరి కోటయ్యగారు

శ్రీ పన్నెం కుమారస్వామిగారు గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకుకు, శ్రీ కడలి జగన్నాధరావుగారు గుంటూరు జిల్లా సెంట్రల్ కో-ఆపరేటివ్‌స్టోర్సుకు డెలిగేట్లుగా ఎన్నుకొనబడ్డారు.

నర్సింగ్‌హోమ్ స్థాపన

ఇటీవల డాక్టర్ వై. వి ప్రకాష్ కుమార్ స్థాపించిన మహా నర్సింగ్‌హోమ్‌కు గుంటూరు వాస్తవ్యులు డాక్టర్ పి వీరయ్యచౌదరిగారు ప్రారంభోత్సవం చేశారు ఈ సందర్భంలో సభకు వచ్చినవారికి వై. వి. కుమార్‌గారు అల్పాహార విందు చేశారు.

జూద మాడినందుకు జరిమానా

డబ్బుపెట్టి, పేట్లపేకలతో జూదమాడినారను నేరంపై 8 మంది ముద్దాయిలకు చెరి రు 100/-లు జరిమానా, లేక ఒకవారం విడివిడి దునిదిస్తూ స్థానిక సబ్ మేజిస్ట్రేటు శ్రీ కె లక్ష్మయ్య నాయుడుగారు తీర్పుచెప్పారు. జూదంలో పట్టుకొనబడిన రొక్కం 553/- రూపాయలు, రెండు బంగారు వుంగరాలు, రెండు ఫౌంటెన్ కలములు ప్రభుత్వం వశపరచుకుంది.

బెంచిమేజిస్ట్రేట్ల నియామకం

శ్రీ రావుల పార్థసారధిరావు పంతులుగారు చీరాలలో బెంచిమేజిస్ట్రేటు కోర్టు అధ్యక్షులుగా నియమింపబడ్డారు.

శ్రీ మానె గోవిందరాజులుశ్రేష్ఠి, శ్రీ దగ్గుపాటి సావయ్య చౌదరిగారు (కారంచేడు), గోలి సుదర్శనం (పేరాల) శ్రీ పద్యారు లక్ష్మయ్య, శ్రీ దోగిపర్తి మల్లేశ్వరావు, మిస్టర్ యస్. బెంజిమన్, మిస్టర్ షేక్ యిమామ్‌సాహెబు, శ్రీ పుంకంరాజా కోటిరెడ్డిగార్లు బెంచిమేజిస్ట్రేట్లుగా నియమింపబడినారు.

పైవారందరు ఇటీవల ప్రథమ పర్యాయం సమావేశమై ప్రమాణపత్రం స్వీకరించి కేసుల విచారణ మొదలుపెట్టారు.

మల్లెమడుగు సప్లయి ఛానల్ మరమ్మతు లోపాలు

కాళహస్తి, అక్టోబర్ 16 —

చంద్రగిరి తాలూకా గుత్తివారిపల్లె గ్రామంలో ఈ నెల 16 వ తేదీన మల్లెమడుగు ఆయకట్టు రైతుల మహాసభ కాళహస్తి తాలూకా కిసాన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ మానేపాటి వెంకట సుబ్బయ్యగారి అధ్యక్షతను జరిగింది. సభకుముందు రైతులందరు కాలవవని పరిశీలించి వచ్చారు.

మల్లెమడుగు సప్లయి ఛానల్ మరమ్మతు పనిలో చాలా లోపాలు వున్నందున ప్రభుత్వంవారు విచారించి పని సక్రమంగా చేయాలనీ, అడ్డుకట్టను తీసివేసి కాల్వలలో మట్టిని వెంటనే ఎత్తివేయించి ఏప్రో ఈ మేసు సైన్ల పీసులందక ఎండిపోగలవనీ, ఆనకట్టను కూడా త్వరగా నిర్మించాలనీ సభలో తీర్మానించారు.

పల్నాడు తాలూకాలో సేవాదళ జైత్రయాత్ర

విజయవాడ, అక్టోబర్ 18 —

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సేవాదళంవారు 30 మంది వలంటీర్లతో పల్నాడు, సత్తెనపల్లి తాలూకాలలో ప్రచారం నిమిత్తం విజయవాడనుంచి ఈ నెల 6 వ తేదీ సాయంత్రం మాచర్ల వచ్చారు. మధ్యాహ్నం ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సేవాదళం బోర్డు కార్యదర్శి మద్రాసు శాసన సభ్యులు శ్రీ గౌతు లచ్చన్నగారికి సేవాదళంచే సైనికవందనం జరిగినపిమ్మట యాత్రకు ప్రారంభోత్సవం జరిగింది. సేవాదళ జి. ఓ. సి. శ్రీ యస్. అప్పారావు, శ్రీ జి హనుమంతరావుగార్ల ఆధ్వర్యాన రాయవరంలో 6 వ తేదీన సేవాదళ విన్యాసాలు జరిగినవి. సాయంత్రం ఊరేగింపు అనంతరం శ్రీ గుజ్జుల మల్లయ్యగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగింది.

మరునాడు శ్రీ గౌతు లచ్చన్న (యం. యల్. ఏ.) గారు సేవాదళ ఆఫీసర్లు ప్రాచీన బౌద్ధ విజ్ఞానకేంద్రమైన నాగార్జునకొండ, తాళ్లపల్లి, ఎత్తిపోతల యాత్రాస్థలాలను దర్శించారు. తాళ్ళపల్లి గ్రామంలో బహిరంగసభ జరిగింది.

7 వ తేదీన సేవాదళంవారు పై మదహరించిన నాయకులతో మాచర్లనుండి గురజాలకు వచ్చారు. గురజాల హరిజనహాస్టలు హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాల ఆవరణలో వారికి విడిది, భోజనసదుపాయాలు ఏర్పాటు చేయబడినవి. ఉదయం సేవాదళంవారు కాలినడకను జంగమహేశ్వరపురం, చర్లగుడిపాడు గ్రామాలకువెళ్లి కమ్యూనిస్టు ఆరాచకాలు నిర్మూలించవలసినదని ప్రచారం చేశారు సాయంత్రం స్వరాజ్య స్మారక జయస్తంభం వద్ద శ్రీ గుర్రం మల్లయ్యగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

కృష్ణాజిల్లా నందిగామ తాలూకాలో మొదటి జైత్రయాత్ర సందర్భంలో సేవాదళానికై పేరిందబడిన వస్తువులు శ్రీ లచ్చన్నగారిచే గురజాల హరిజన హాస్టలులోని బాల, బాలికలకు పంచి పెట్టబడినవి.

సేవాదళంవారు 8 వ తేదీ మధ్యాహ్నం పిడుగురాళ్ళకు వచ్చారు. సేవాదళ అసిస్టెంటు జి ఓ సి జి హనుమంతరావు, గుంటూరుజిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లాబోర్డు సభ్యులు శ్రీ కల్లూరి వీరయ్యచౌదరి, శ్రీ కరణం రామస్వామి చౌదరి, శ్రీ చింతమనేని బాపయ్యచౌదరిగార్లు కూడా ఇక్కడకు వచ్చారు. ఊరేగింపు అనంతరం సాయంత్రం జిల్లాబోర్డు సభ్యులు శ్రీ కొత్త వెంకయ్యగారి అధ్యక్షతను బ్రహ్మాండమైన బహిరంగసభ జరిగింది. శ్రీ కరణం రామస్వామిచౌదరిగారు సభను ప్రారంభించారు.

కమ్యూనిస్టులు ఘాతక చర్యలను అరికట్టడానికి ప్రజలు తోడ్పడవలసిన విధానములను గురించి వక్తలు ప్రసంగించారు.

9 వ తేదీన గణేశపాడు, పాతగణేశపాడు గ్రామాలలో సేవాదళ విన్యాసాలు జరిగినవి. సాయంకాలానికి సేవాదళంవారు నాయకులతో సత్తెనపల్లి చేరారు. ఊరేగింపు తరువాత సేవాదళ ఆఫీసర్ శ్రీ అంచ వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బలపరచవలసిందని ఉద్బోధించారు. ఎదవ తేదీ ఉదయం యాత్రను ముగించుకొని సేవాదళం వలంటీర్లు, నాయకులు తమతమ గ్రామాలకు వెళ్లారు.

సతీహితసమితి వార్షికోత్సవం

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 15 —

విన్న శారదా గ్రంథాలయ నూతన భవనంలో స్థానిక సతీహితసమితి వారి 18 వ వార్షికోత్సవం జయప్రదంగా జరుపబడింది. శ్రీమతి కొండా పార్వతీదేవిగారి అధ్యక్షతను సాయంకాలం జరిగిన మహిళా సభలో పలుతావులనుండి ఆహ్వానింపబడిన మహిళామణులు పాల్గొన్నారు శ్రీమతి తేరలి సావిత్రమ్మగారు పతాకోత్సవం చేశారు. శ్రీ సతులు యిందిరా-రమణులు ప్రార్థనా గీతాలు పాడారు. సమితి కార్యదర్శిని శ్రీమతి డి. లక్ష్మీ నరసమ్మగారు అధ్యక్షురాలికి స్వాగతసత్రమర్పించింది. శ్రీమతి దేవులపల్లి సత్యవతమ్మగారు (తణుకు) శ్రీమతి పార్వతీదేవిగారిని సభ్యురాండ్రకు పరిచయం చేశారు.

శ్రీమతి కొండా పార్వతీదేవిగారు, పురాతన వాఙ్మయాన్ని శ్రీ వాల్మీకి రామాయణ గ్రంథంలోని పరమార్థములను గురించి ఉపన్యసించారు. పురాణపుల గ్రంథములను చదివి సమస్త స్త్రీలోకము ముముక్షులగుడని ప్రబోధించారు

శ్రీమతి పట్టం రూపావతమ్మగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

నూలు పంపకంలో లోపాలు

శ్రీ ప్రగడ కోటయ్యగారి ప్రకటన

నిడుబ్రోలు, అక్టోబర్ 18 —

చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్యగారిలా ప్రకటిస్తున్నారు:—

"జిల్లాలకు సరఫరా చేయబడుచున్న నూలులో కొంతభాగం ప్రభుత్వం అమలుపరచిన అనధికార నూలు పంపకం క్రిందకు రావడం లేదని కొన్ని జిల్లాలనుంచి ఫిర్యాదులు చేయబడుతున్నాయి.

"మిలులు సొంతంగా నూలు దుకాణాలను పెట్టి, నూలు అమ్మకమును సాగిస్తున్నచోట్ల వారి కిష్టము వచ్చిన రీతిని చేనేత పారిశ్రామికులకు లేదా యితరులకు నూలును విక్రయిస్తున్నారు. అందువల్ల ఆదే కేంద్రములోని హెచ్చుమంది చేనేత పారిశ్రామికులకు న్యాయముగా పంపకం కావలసిన నూలు పంపకం కావడంలేదు. కొంతమందికి మాత్రము హెచ్చుగా సరఫరా కావడము జరుగుచున్నది.

"స్టేటు నామినీలకు సరఫరా చేయబడే నూలు జిల్లాలోని నూలు లైసెన్సు దారులకు జిల్లా టెక్స్‌టైల్ కంట్రోలు ఆఫీసరు పంపకము చేస్తారు. అట్టి పంపకము ననుసరించి, నూలు లైసెన్సు దారుడు ఐదు రోజులలోగా తన కోటా నూలును "స్టేట్ నామినీ" నుంచి తీసికొనని యెడల స్టేట్ నామినీ ఆ కోటా నూలును తన యిష్ట ప్రకారం అమ్ముకోవచ్చును. ఈ సందర్భంలో జిల్లాలో యేమూలనో వుండే నూలు లైసెన్సు దారునకు "ఇంటిమేషన్" 5 రోజులలో చేరడం కూడా సాధ్యము కావడంలేదు. ఆదివారాలు పోస్టల్ సెలవు కావడం, కొన్ని గ్రామాలకు వారానికొక రోజు ఉత్తరాలు బట్వాడా కావడం యిందుకు కారణం. స్టేట్ నామినీలు "ఇంటిమేషన్" పంపకనే, పంపినట్లు రికార్డును సృష్టించడం, కొన్ని సందర్భములలో స్టేట్ నామినీలు, నూలు లైసెన్స్ దారులు ఏకమై ఆ నూళ్లను పంపకములోకి తీసికొని రాకుండా బ్లాక్ మార్కెటులో విక్రయించడం జరుగుచున్నది. ఇందువల్ల జిల్లాకు స్టేట్ నామినీల ద్వారా సరఫరా చేయబడుచున్న నూలు మొత్తం క్రమంగా పంపకంలోకి రావడంలేదు కాబట్టి ప్రభుత్వం నూలు పంపకంలోని ఈ లోపాలను వెంటనే సరిదిద్దాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

తూర్పు గోదావరిజిల్లాలో నూలు రేషనింగ్

సహకారసంఘాల నిర్మాణం పూర్తి

కాకినాడ, అక్టోబర్ 17 —

తూర్పు గోదావరిజిల్లాలో అక్టోబర్ 1 వ తేదీ నుంచి నూలురేషనింగును ప్రారంభించుటకై అవసరమైన చర్యలను తీసుకోడానికి జిల్లాలోని చేనేత ప్రతినిధులు సెప్టెంబర్ 25వ తేదీ లగాయతు 30వ తేదీ వరకు కాకినాడలో సమావేశమై సహకార సంఘాల నిర్మాణాన్ని గురించి చర్చించారు.

సెప్టెంబరు 27 వ తేదీన శ్రీ ఇనుమర్తి వీరభద్రరావుగారి నాయకత్వాన ఒక రాయబారవర్గం జిల్లా కలెక్టరు శ్రీ వి. ఎస్. సుబ్రహ్మణ్యంగారిని కలుసుకుని సహకార సంఘాలలో చేనేతవారికి మెజారిటీ ప్రాతినిధ్యమివ్వవలసిన ఆగత్యాన్ని వివరించారు. తత్ఫలితంగా జిల్లా చేనేత కాంగ్రెసు కోరినరీతిని కమిటీల సభ్యత్వాన్ని ఎనిమిది మందికి పెంచి 5 స్థానాలను చేనేతవారికి మాస్టరు వీవర్లకు ఒక స్థానం, నూలు డీలర్లకు రెండు స్థానాలు ప్రత్యేకించడానికి కలెక్టర్ ఆమోదించి ఉత్తరువులు జారీచేశారు.

జిల్లాలో చేనేత కాంగ్రెసు సూచించిన 15 కేంద్రాల నూలు సహకార సంఘాలకు జిల్లా చేనేత కాంగ్రెసు సూచించినవారిని సభ్యులుగా కలెక్టరు నామినేటు చేశారు కమిటీల అధ్యక్షులను కూడా జిల్లా చేనేత కాంగ్రెస్ సూచించిన చేనేత ప్రతినిధులనే నామినేటు చేశారు

జిల్లాలో సహకార సంఘాల్లో చేరని మగ్గాలు 13,768 వున్నవి చేనేత ప్రతినిధులు, వర్తక ప్రతినిధులు, కంట్రోల్ ఆఫీసరు సమావేశమై ఈ మగ్గాలకు నూలుయిచ్చే బాధ్యత సమీపంలో గల డీలర్లపై విధించారు. ఈ విధముగా చేయడంలో సుమారు 15 కొత్త నూలుసప్లయికేంద్రాలు ఏర్పాటు చేయబడినవి. డీలర్లు ఎక్కువగా వుండి మగ్గాలు తక్కువగానున్న కేంద్రాలలోని వర్తకులు ఈ కొత్త కేంద్రాలకు తమ వ్యాపారాలను మార్చుకోవాలని కలెక్టరు ఆదేశించారు

పశ్చిమ గోదావరిజిల్లాలో చేనేత సహకార సంఘాలు

నూలుసప్లయి మున్నగుసమస్యలపై ప్రతినిధుల చర్చ

ఏలూరు, అక్టోబర్ 12 —

పశ్చిమ గోదావరిజిల్లా చేనేత సహకార సంఘాల త్రైమాసిక సమావేశం ఈ రోజు డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ డి సుందరంగారి అధ్యక్షతను జరిగినది. స్పెషల్ డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ కె భాష్యం, రీజనల్ మార్కెటింగు ఆఫీసరు శ్రీ జి పున్నయ్యగార్లు సెంట్రల్ బ్యాంకి అధ్యక్షులు ఈ సభలో పాల్గొన్నారు సభకు జిల్లాలోని అన్ని సంఘాలనుంచి సుమారు 100 మంది ప్రతినిధులు వచ్చారు.

చేనేత సహకార సంఘాలకు నూలు సప్లయి, ఆ సంఘాలకు రాష్ట్రసంఘం గల సంబంధాలను గురించి ప్రాథమిక సంఘాలు రాష్ట్రసంఘానికి యిచ్చే కాంట్రాక్టులు అమలు జరపవలసిన విధానాన్ని గురించి డిప్యూటీ రిజిస్ట్రారు సభలో వివరించారు. తరువాత రీజినల్ మార్కెటింగు ఆఫీసర్ శ్రీ జి. పున్నయ్యగారు యింతవరకు కాంట్రాక్టుల విషయములో ప్రొహిబిషన్ సొసైటీ అవలంబించిన విధానమును, యికముందు అవలంబించబోయే పద్ధతులను, ప్రాథమిక సంఘాలకు నూలు సరఫరా పరిస్థితిని వివరించారు

జిల్లా చేనేత కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కార్ల కోటి వీరయ్య గారు మాట్లాడుతూ, యిటీవల ప్రాథమిక సంఘాల వ్యాపారములలో యిమిడియున్న రిజర్వు పండును బలవంతంగా వసూలు చేస్తున్నారని, డిప్యూటీ రిజిస్ట్రారు సంఘాలకు నగదు అప్పులు యిప్పించాలనీ కోరారు. సంఘాల అభివృద్ధికొరకు తాను చేయగలిగిన సహాయమంతా చేస్తానని డిప్యూటీ రిజిస్ట్రారు హామీ యిచ్చారు.

తరువాత నూలు సప్లయిని గురించి, కాంట్రాక్టులనుగురించి సభలో కొన్ని తీర్మానాలు ఆమోదించబడినవి.

సభకు వచ్చిన ప్రతినిధులకందరికీ ఏలూరు వీవర్సు కో-ఆపరేటివ్ సొసైటీ వారు అల్పాహార విందుచేశారు. రాష్ట్రసంఘం డైరక్టరు శ్రీ వార్ని రాజవీరయ్యగారి వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసినది.

బ్లాక్‌మార్కెట్ నిర్మూలన కృషి

రాష్ట్ర కాంగ్రెసు సేవాదళబోర్డు పథకం

విజయవాడ, అక్టోబర్ 18 —

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సేవాదళబోర్డువారు సర్దార్ గౌతు లచ్చన్నగారి అధ్యక్షతను ఈనెల 15 వ తేదీన సమావేశమై లంచగొండితనం, బ్లాక్‌మార్కెట్లను అరికట్టడానికి పూనుకుని ప్రతి తాలూకాకు పెద్దపట్టణానికి ఒక ప్రత్యేక వాలంటీరుదళం ఒక కాంగ్రెసు సేవాదళ ఆఫీసర్ నాయకత్వాన నెలకొల్పబడాలని నిర్ణయించారు.

లోగడ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యవర్గంవారు ఆచార్యరంగాగారి సలహాపై తలపెట్టిన బ్లాక్ మార్కెట్లు లంచగొండితన నిర్మూలనోద్యమంలో పాల్గొనడానికి శ్రీకాకుళం, విశాఖపట్టణం, ఉభయగోదావరి, కృష్ణ, గుంటూరు, చిత్తూరు, కర్నూలు, బళ్లారి జిల్లాలనుంచి 102 మంది యువకులు దరఖాస్తులు పంపారు. వారిని సభలో అభినందించారు. చిత్తూరు జిల్లానుంచి ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. లంచగొండితనం, బ్లాక్‌మార్కెట్లు నిరసన దినమొకటి రాష్ట్రం మొత్తంగా ఒకే రోజున జరిపించాలని నిర్ణయించి తగిన కార్యక్రమమును, తేదీని నిర్ణయించే అధికారం సర్దార్ లచ్చన్నగారికి యిచ్చారు.

వరైన నిదర్శనాలు కనిపించినపుడు లంచగొండులు, బ్లాక్ మార్కెటీర్ల పేర్లను, వారు చేసిన నేరం వివరాలతోసహా కరపత్రాలు అచ్చువేయించి ప్రజలలో విరివిగా పంచిపెట్టడం, ఆ చర్యలను బహిరంగ విచారణ జరిపించమని పై అధికారులను కోరడం, కేంద్ర స్థలాలలో గోడలపై లంచగొండుల బ్లాక్‌మార్కెటుదారుల పేర్లను, చర్యలను ప్రకటించడం మున్నగు కార్యకలాపాలు ఈ వాలంటీరు దళాలద్వారా నిర్వహించబడాలని తీర్మానించారు.

ఈ కార్యక్రమాన్ని కొనసాగించుటకుగాను రాష్ట్రంలో పర్యటన చేయుట, కరపత్రాల పచ్చు వేయించుట మున్నగు ప్రాథమిక అవసరాలకు కనీసం (రు 1000) వెయ్యి రూపాయలు ప్రత్యేకించవలసినదిగా రాష్ట్ర కాంగ్రెసు సంఘంవారిని కోరుటకు నిర్ణయించారు. ప్రజలనుండి విరాళాలు వసూలుచేసి జిల్లాలవారి నిధులు ఏర్పాటు చేయుడానికి కూడా తీర్మానించారు.

కమ్యూనిస్టు విధ్వంసక చర్యల నిర్మూలన ప్రచారం సందర్భాలలో సేవాదళ యాత్రలలో ప్రభుత్వోద్యోగులుకూడా పూర్తిగా సహకరించేటట్లు ప్రభుత్వం ఆదేశించాలనీ కోరారు.

వ్యవసాయ పరికరాల ఉత్పత్తి

మనకు కావలసినవన్నీ దేశంలోనే తయారుకావాలని పశ్చిమగోదావరిజిల్లా సభలో అధ్యక్షుని ఉద్బోధ

తాడేపల్లిగూడెం, అక్టోబర్ 15 —

పశ్చిమ గోదావరిజిల్లా వ్యవసాయ పరికరాల ఉత్పత్తిదారుల మహాసభ ఇచ్చటి శ్రీ కృష్ణబాలాజీ టాకీసు హాలులో ఈ నెల 1 వ తేదీన శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్యులుగారి అధ్యక్షతను జరిగినది. సంఘ కార్యదర్శి శ్రీ వి. వీరబ్రహ్మంగారు జెండా ప్రతిష్ఠాపన చేశారు.

శ్రీ వర్వసిద్ధి సత్యనారాయణగారు సభా ప్రారంభం చేస్తూ, మన కార్మికులు మామూలుగా వుక్కు-నాగలివంటి సాధారణ పరికరాలు చేయుటతో తృప్తిచెందక విదేశములందు తయారగు ఆధునిక వ్యవసాయ పరికరాలు కూడా తయారు చేయాలని ఉద్బోధించారు.

ముందుగా అనందాశ్రమ వ్యవస్థాపకులును, రాష్ట్ర సంఘ కార్యదర్శియునగు శ్రీ వి. వీరబ్రహ్మంగారు సభికులకు స్వాగతమిస్తూ, సంఘ ఆశయములను వివరించారు. పారిశ్రామికుల కవసరమైన ఖనిజ పదార్థములను, పరికరములను రాష్ట్ర సంఘం సరఫరా చేయుచున్నదనీ, విదేశములవలె మనదేశమునందుకూడా పెద్ద కర్మాగారములు స్థాపించినగాని కావలసినన్ని పరికరములు ఉత్పత్తిచేసి అందించుట సుకరం కాదనీ చెప్పారు.

అధ్యక్షుడు ఉపన్యసిస్తూ ప్రజలు కష్టాలలోనుంచి గట్టెక్కవలెనంటే వ్యవసాయ పరికరములన్నీ మనదేశంలోనే ఉత్పత్తి కావలెనని చెప్పారు.

పరికరాలను చౌక ధరలో అందించగలిగిన సంస్థలుండినచో దేశమునకు కావలసిన ధాన్యం పండించవచ్చు నన్నారు. చక్కని మేనేజిమెంటుతో యిట్టి సంఘములు నడిపినవారు ప్రభుత్వం వాటికి తప్పక సహాయపడ నన్నారు.

నిడమర్రు పూర్వ విద్యార్థిసంఘం

మంగళగిరి, అక్టోబర్ 12 —

నిడమర్రు పూర్వ విద్యార్థి సంఘ ప్రథమ వార్షికోత్సవం శ్రీ కవికోకిల జి. జాషువా కవిగారి అధ్యక్షతను జరిగింది. శ్రీ డి. రమాకాంతరావుగారు, విద్యార్థుల కార్యకలాపాలను గురించి ఉపన్యసించారు. విద్యార్థులు "మీ యిష్టం" అను నాటక ప్రదర్శనం గావించారు. శ్రీ గాదె పాంచిరెడ్డిగారి అభివందనముతో సభ చాలించబడింది.

కొత్త పోస్టాఫీసులు

శ్రీ ఎ. శ్రీరామమూర్తిగారు గుంటూరు రేంజి పోస్టల్ యిన్‌స్పెక్టరు, నిడమర్రు, కురగల్లు, కాజ, గుండిమెడ గ్రామాలలో నూతనంగా బ్రాంచిపోస్టు ఆఫీసులు ఏర్పాటుచేశారు. మద్రాసు మెయిలుకు సాయంత్రం రాక మధ్యాహ్నం వచ్చుచున్నందున కోర్టులకుపోవువారికి, వ్యాపారస్తులకు చాలా చిక్కుగా వున్నదని మామూలుగా ఉదయం మెయిలులో బహా పంపే ఏర్పాటు చేయాలని అధికారులనుకోరు చున్నారు



ఏజెంటు: మెస్సర్సు యస్. ఇబ్రహీం కంపెనీ, 10. బోస్టువీధి, మన్నడి, మద్రాసు.

కేంద్ర రాష్ట్ర మంత్రివర్గాలలో సాంఘిక, సంక్షేమ శాఖలు

—స్థాపించాలని ఢిల్లీ సభ కోరిక

న్యూఢిల్లీ, అక్టోబర్ 21 —

కేంద్రంలోను, రాష్ట్రాలలోను సంఘసంక్షేమ కార్యకలాపాలకు ప్రత్యేక మంత్రాంగాలు సృష్టించబడాలని కోరుతూ, మూడు రోజులుగా ఇక్కడ సమావేశమైవున్న ప్రథమ అఖిలభారత నైతిక, సాంఘిక పారిశుద్ధ్య మహాసభలో ఒక తీర్మానం ఆమోదించబడింది.

అవినీతి వ్యాపారనిర్మూలన చట్టాన్ని తీవ్రంగా అమలుజరపాలని, సాంఘిక అవినీతి కేసులను రహస్యంగా విచారించడానికి ప్రత్యేక న్యాయస్థానాలను నియమించాలని రాష్ట్రప్రభుత్వాలను కోరుతూ కూడా తీర్మానాలు చేయబడ్డాయి.

సుఖవ్యాధుల చికిత్సకు ప్రతిచోట వైద్యశాలలను స్థాపించాలని, రోగులకు ఉచితంగా చికిత్స చేసే ఏర్పాట్లు కలిగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను, స్థానికసంస్థలను కోరుతూ మరొక తీర్మానం చెయ్యబడింది.

వ్యభిచారవృత్తికి సంబంధించిన అన్ని వ్యవహారాలను, కారణాలను, ఆ విషయంలో ప్రభుత్వం వహించవలసిన బాధ్యతలను, ఆరోగ్యాది విషయాలను, ప్రజల విధులను గురించి అనేక విషయాలు ఈ మహాసభలో చర్చించబడినాయి. ఇండియా అన్ని ప్రాంతాల నుంచి దాదాపు 50 మంది ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొన్నారు.

వ్యభిచారవృత్తిని అవలంబించివున్నవారిని పునరుద్ధరించే విషయమై కూడా సాకల్యంగా చర్చించబడింది.

కేంద్ర ప్రభుత్వంలో సాంఘిక సంక్షేమానికి ఒక ప్రత్యేకశాఖను స్థాపించాలని, ఒక ప్రత్యేక మంత్రి నియమించబడాలని చేయబడిన తీర్మానం కొంత చర్చను రేపింది. క్రొత్త మంత్రాంగాలను సృష్టించే స్థితిలో ప్రభుత్వం నేడులేదని, ఆచరణ సాధ్యం కాదని తెలిపిన తీర్మానాన్ని చెయ్యడం అనవసరమని కొందరు ప్రతినిధులు వాదించారు. తీర్మానంమీద చివరకు వోటు తీసుకోబడింది. నాలుగువోట్ల మెజారిటీతో తీర్మానం ఆమోదించబడింది.

అవినీతి పరిశోధనకు స్త్రీ పోలీసులు

పెద్ద పట్టణాలలోను, పారిశ్రామిక కేంద్రాలలోను అవినీతిని కనిపెట్టి పట్టుకోవడానికి స్త్రీ పోలీసులను నియమించాలని మరొక తీర్మానం చేయబడింది.

అవినీతినుంచి ఉద్ధరించబడిన స్త్రీలకు, బిడ్డలకు వసతులను, రిమాండు గృహాలనునిర్మించ వలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలు కోరబడ్డాయి.

అవసరమైన అడ్వర్‌టైజుమెంటులను నిషేధించే బెంగాలీ చట్టాన్ని పట్టుదలతో అమలు పరచాలని, సుఖవ్యాధులకు సంబంధించిన అడ్వర్‌టైజ్‌మెంట్లను నిషేధించాలని, ఆ చట్టాన్ని దేశం ఇతర ప్రాంతాలకు కూడ వర్తింప జెయ్యాలని కోరబడింది.

స్త్రీల, బిడ్డల సంక్షేమంకోసం పనిచేస్తున్న సంస్థలను రిజిష్టరుచేసి, వాటిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూవుండాలనికూడ ఒకతీర్మానం చెయ్యబడింది.

వివిధరాష్ట్రాలలోను అవినీతి నిర్మూలనకు గల శాసనాలను అఖిలభారత నైతిక, సాంఘిక పారిశుద్ధ్య సంఘం సేకరించాలని ఒక తీర్మానంలో ఆదేశించబడింది. ఆ విధంగా సేకరించబడిన శాసనాల సహాయంతో మొత్తం దేశానికి ఒకే ఒక విధానాన్ని రూపొందించడం జరగాలని ఆ మహాసభ నిశ్చయించింది.

వ్యభిచారానికి కారణాలు

మహాసభ అధ్యక్షురాలు శ్రీమతి రామేశ్వరి నెహ్రూ, మహాసభను ముగిస్తూ, తీర్మానాలను చేయడంతోనే స్త్రీ ఏ విధిని నిద్రపోగూడదని, వ్యభిచార వృత్తి మానవ సంఘానికే ఒక చీడపురుగు వంటిదని, దానిని నిర్మూలించేదాకా మనం విశ్రమించ గూడదని అన్నది.

"వ్యభిచారం చేసేవారు సాంఘిక దుర్మార్గాలకు లోనై ఆ వృత్తికి దిగడం జరుగుతుంది. అంతేగాని స్వభావ సిద్ధంగా వారు అవినీతిపరులో, పెద్దవాళ్లో అయి వుండరు. అందువల్ల అటువంటి వాళ్లను మీరు సమీపించినప్పుడు సానుభూతిని చూపాలే కాని, వారికంటె మీరేమో గొప్పవాళ్లనే గర్వాన్ని చూపరాదు" అని ఆమె హెచ్చరించింది.

వ్యభిచార నిర్మూలనకు కేవలం ప్రభుత్వ శాసనాల వల్ల లాభం లేదని, వ్యభిచారం పట్ల ప్రజలకు వైముఖ్యం కలగజేయడం, దాని చెడుగులను వివరించి చెప్పడం ముఖ్యమని ఆమె ప్రతినిధులకు చెప్పింది.

పశ్చిమ బెంగాల్‌లో వ్యభిచార గృహాలు

ఇండియా వివిధ ప్రాంతాలలో గల వ్యభిచార వృత్తికి సంబంధించిన వివరాలను ఈ మహాసభకు ఆర్గనైజింగ్ సెక్రటరీ మిస్ ఓమెనార్ రాంగెల్ రిబెరో ప్రకటించింది. రాష్ట్రప్రభుత్వాలు ఈ విషయంలో సరియైన లెక్కలనువుంచలేదని, అందువల్ల తాము సేకరించిన భోగట్టా అసంపూర్ణంగా వున్నదని ఆమెఅన్నది. మొత్తంమీద తమ అంచనాప్రకారం పశ్చిమ బెంగాల్‌లో అత్యధికమైన వ్యభిచార గృహాలు కలవని, అక్కడ 5,095 వ్యభిచార గృహాలు గలవని ప్రభుత్వ అంచనాలు తెలుపుతున్నాయని, ఒక్క కలకత్తా నగరంలోనే అట్టివి 881 గలవని ఆమె వెల్లడించింది. అక్కడ వ్యభిచార నిర్మూలన చట్టంవున్నా సరిగా పనిచెయ్యడంలేదన్నది. 1948 లో 35,381 సుఖ వ్యాధికేసులు పశ్చిమ బెంగాల్‌లో చికిత్స చేయబడ్డాయన్నది.

బొంబాయి రాష్ట్రంలో 269 వ్యభిచార గృహాలున్నాయని 12,058 మంది వ్యభిచారిణులున్నారని, బీహారు రాష్ట్రంలో వ్యభిచార వ్యాపారం ఎక్కువగా జరుగుతున్నదని, 1948 లో 26,886 సుఖవ్యాధి కేసులు చికిత్స చేయబడ్డాయని, ఒరిస్సా రాష్ట్రంలో మూడుజిల్లాలలో 213 వ్యభిచార గృహాలు కలవని, వివరాలింకా సేకరించబడవలసి వున్నవని ఆమె వెల్లడించింది.

మద్రాసు రాష్ట్రంలో

మద్రాసు రాష్ట్రంలో వ్యభిచార నిరోధక శాసనం బాగా అమలు జరుపబడడంవల్ల వ్యభిచార గృహాలు అనబడే సంస్థలు(బ్రోతిల్సు) ప్రత్యేకంగా వుండడం తగ్గిపోయిందని ఆమె తెలిపింది. అయితే అంతమాత్రం చేత వ్యభిచార వృత్తి తగ్గిపోయినట్టు కాదని, వేరు రూపంతో అది సాగుతూనే వున్నదని ఆమె వక్కాణించింది. వ్యభిచార గృహాలు పూర్వ రూపంలో అదృశ్యమై పోయినందున వాటి లెక్కలను సేకరించడం ప్రభుత్వానికి సాధ్యం కాదని అంటూ, అయితే సుఖవ్యాధులు సోకిన కేసుల సంఖ్యమాత్రం విపరీతంగా, ఆందోళనకరంగా వున్నదని ఆమె వెల్లడించింది. ఈవిషయంలోమద్రాసు, గుంటూరు పట్టణాలు ప్రమాదకరమైన సుఖవ్యాధులకు నిలయాలు అవుతున్నాయని ప్రకటించింది. 1948 లో చికిత్స చేయబడ్డ కొత్త సుఖవ్యాధుల కేసుల సంఖ్య 92,852.

మైసూరులో వ్యభిచారగృహాలఅంకెలు చిక్కలేదు. 1948 లో చికిత్సచేయబడ్డ కొత్త సుఖవ్యాధుల కేసులసంఖ్య మాత్రం 3,871.

తూర్పుపంజాబ్‌లో గుర్తించబడిన వ్యభిచార గృహాలుగాని, లైసెన్సు పొందిన వ్యభిచారిణులు కాని ఇప్పుడు లేరు. అయితే ఈ వ్యాపారం ప్రైవేటుగా సాగడం అధికమైనట్టు తెలుస్తున్నదని ఆమె అన్నది.

ఉత్తరప్రదేశ రాష్ట్రంలో వ్యభిచార వృత్తి విశేషంగా గలదని ప్రభుత్వ సమాచారం తెలుపుతున్నది. వ్యభిచారం వృత్తిగా సాగడమే కాదు, ఢిల్లీ, కాన్పూరు, డేరా డూన్ సహరాన్‌పూర్, ముజఫర్ నగర్ అమృతసర్, లక్నోవంటి నగరాలకు వ్యభిచారిణులు ఎక్కువగా ఎగుమతి చెయ్యబడుతున్నారని ప్రభుత్వ లెక్కలు తెలుపుతున్నాయి.

ఢిల్లీలో వ్యభిచారానికి పేరుపొందిన ప్రత్యేక ప్రాంతాలు రెండున్నాయి. అవిగాక మరి 16 ప్రదేశాలలో (అందులో తొమ్మిది హోటళ్లు) వ్యభిచార వృత్తి సాగుతున్నది. అక్కడ వ్యభిచారంకోసం స్త్రీలు సప్లయి చెయ్యబడతారు. గుర్తించబడ్డ వ్యభిచారిణుల సంఖ్య ఢిల్లీలో 482.

వ్యభిచార నిర్మూలనకు వివిధ మార్గాలు

రెండవ రోజు చర్చలలో పాల్గొంటూ వ్యభిచారాన్ని ఒక వ్యాపారంగా సాగించడాన్ని నిరోధించడానికి ప్రజల తోడ్పాటువుంటే ఇప్పుడున్న శాసనాలు చాలునని, కాని వ్యభిచారాన్నే నిర్మూలించడం కొంచెం కష్టమైన పని అని డాక్టర్ ఆర్. బి. కె. జయకర్ అన్నారు.

కేవలం వ్యభిచార గృహాలను నిర్మూలించడం వల్ల వ్యభిచారం రద్దుకాదని, అది మనిషి మానసికతత్వంమీద ఆధారపడివుంటుందని, ఏ వ్యక్తి ఏ కారణంవల్ల వ్యభిచారానికి దిగిందో వ్యక్తిగతంగా పరిశీలించబడవలసివున్నదని డాక్టర్ మిస్ సెరిన్ వఖారియా అన్నది. బాల్య వివాహాలు, వితంతు వివాహాలపైగల సాంఘిక నిషేధం, ఉపాధ్యాయ-నర్సింగ్ మొదలైన వృత్తులను స్వీకరించిన స్త్రీలను అలుసుగా చూడడం, స్త్రీ పురుషులలో సహజంగా వుండే శారీరక వాంఛలను బలవంతంగా అణచిపెట్టడం, గ్రామాలనుంచి తిండికోసం పట్టణాలకు వలసరావడం మొదలైనవి వ్యభిచారానికి కారణమౌతున్నాయని ఆమె అన్నది.

దోషమెవరిది?

సంఘంలో ఇంతగా వ్యభిచారం ప్రబలి వుండడానికి చాలావరకు తప్పు సంఘానిదేనని ఆమె అన్నది. "ఒక స్త్రీ సహజ జీవితాన్ని గడపడానికి సంఘం ఒప్పుకోకపోతే ఆ స్త్రీకి రెండే రెండు గత్యంతరాలున్నాయి. ఒకటి ఆత్మహత్య, రెండు వ్యభిచారం. ఇప్పుడు శరణార్థి స్త్రీల సమస్య తీసుకోండి. సహజజీవితాన్ని గడిపే అవకాశం వారికి లేదు. వారుగాని, వారి పరిస్థితిలో పెట్టబడ్డ ఏస్త్రీలుగాని వ్యభిచారానికిదిగకుండా ఎవరునివారించగలరు? వారిస్థితిని బాగుచెయ్యడానికి మనం ఏమి చేస్తున్నాం?" అని ఆమె ప్రశ్నించింది.

వ్యభిచారిణులపట్ల సంస్కర్తలు వహించే వైఖరి బహుకఠినతరమైందని విమర్శిస్తూ, వ్యభిచారిణులను ఎవరూ "ఉద్ధరించ" నక్కరలేదని, వారు సహజజీవితాన్ని గడపడానికి తగుసహాయం చేస్తే చాలునని ఉద్ఘాటించింది. వ్యభిచారిణులను, వారి బిడ్డలను సంఘం పెట్టే హింసలు అమానుషమైనవని అంటూ, అట్టి దుస్థితి తొలగాలని ఆమె అన్నది.

సుఖవ్యాధుల రహస్యం

ఇతర దేశాలలో సుఖవ్యాధులు చాలా వరకు నిర్మూలించబడినాయని, ఆదేవిధంగా మన దేశంలో ఎందుకు నిర్మూలించబడరాదో తెలియదని, ప్రజలకు ఈ వ్యాధులను గురించి బాగా ప్రచారం చెయ్యవలసి వున్నదని డాక్టర్ కోమిలా దాకోస్తా, డాక్టర్ కొరీన్ హోస్‌లు అన్నారు. సుఖవ్యాధులను రహస్యంగా దాచుకునే అలవాటును ప్రజల్లో తొలగించాలన్నారు. వ్యభిచారిణులను తరచు పరీక్ష చెయ్యడంద్వారా సుఖవ్యాధులు తొలగవని, వ్యభిచార గృహాలనే రద్దు గావించాలని, దానికి ప్రజలలో సెక్సు విజ్ఞానాన్ని ప్రచారం చెయ్యాలని వారన్నారు.

అడుసు తొక్కనేల, కాలు కడగనేల?

ఇండియా ఆరోగ్యశాఖ మంత్రి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ మాట్లాడుతూ, ప్రజల నైతిక ప్రతిపత్తిని పెంచవలసి వున్నదని వివరించింది. వ్యభిచార నిర్మూలనకు అదే ముఖ్య విధానమన్నది. "వ్యభిచారం చేసే స్త్రీని అందరూ అసహ్యంతో చూస్తారు. అట్టి స్త్రీ దగ్గరకు పోయే మగవాణ్ణి అంతకంటె అసహ్యంగా చూడాలి" అని ఆమె ఉద్ఘాటించింది. సానుభూతితో పని చేస్తే వ్యభిచారవృత్తిని నిర్మూలించవచ్చునన్నది.

సెక్సు విజ్ఞానం

పాఠశాలలలో సెక్సు విజ్ఞానాన్ని గురించి బోధించడానికి తగిన ఉపాధ్యాయులు ఇప్పుడు లేరని చెప్తూ, అట్టి విజ్ఞానాన్ని తమ బిడ్డలకు తల్లిదండ్రులే కలిగించాలని ఆమె అన్నది. అయితే చాలమంది తల్లిదండ్రులకు సెక్సుఅంటే ఏమిటో దానిని గురించే ఏమీ తెలియదని ఆమె విచారించింది. అట్టివారికి సెక్సు విద్యను బోధించాలన్నది.

ఆడపిల్లలను, మగపిల్లలను వేరు వేరుగా వుంచాలన్న కొందరి వుద్దేశాలను ఖండించింది. అట్టిది ఇక సాధ్యం కాదని, బాలబాలికలు కలిసి వున్నందు వల్ల వచ్చే ప్రమాదం లేదని, నిజమైన జీవిత పరిస్థితులు వారికి బోధించబడితే చాలునని ఆమె వెల్లడించింది. సెక్సు విజ్ఞానాన్ని, నైతిక శక్తిని వారికి కలిగించాలన్నది. పూర్వకాలంలో కూడ భారత స్త్రీ పురుషులు కలిసి మెలిసే వుండే వారన్నది.

స్త్రీ పురుషులకు విభిన్న నీతులు అంతరించాలి

స్త్రీకి ఒక రకమైన నీతి, పురుషుడికి మరొక రకమైన నీతి వుండడం అంతరించాలని డెలిగేట్లు సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీమతి అన్నా సేన్ ఉద్ఘాటించింది. స్త్రీ పురుషులకు నైతిక ప్రమాణాలు విభిన్నంగా వున్నంతకాలం వ్యభిచారం నశించదని ఆమె వక్కాణించింది. పురుషులు వ్యభిచరిస్తే తప్పులేదనే భావమే స్త్రీలను వ్యభిచారానికి బలవంతంగా దింపుతున్నదని ఆమె విమర్శించింది. పురుషులకు బహుభార్యాత్వం, స్త్రీలకు ఏక భర్తృత్వం ఈ అధర్మపద్ధతి ఇకరద్దు కావాలని, అంతవరకు వ్యభిచారం రద్దుకాదని ఆమె హెచ్చరించింది.

వ్యభిచార నిర్మూలనకు సంఘసేవ ఏకముఖంగా చర్య గైకొనాలని సాంఘికకృషి మహాసభ కార్యదర్శి శ్రీ బి. చక్రవర్తి సూచించారు.

కైకరంలో అగ్ని ప్రమాదం

రెండు లక్షల రూపాయల నష్టం : పలు నాశం : కొందరికి ప్రమాదం

కైకరం అక్టోబరు 18 —

నిన్న వుదయం 10 గంటలకు కైకరంలో అగ్ని ప్రమాదం ప్రారంభమై అరగంటలో సుమారు 400 యిండ్లు తగులబడిపోయినవి. కాలిపోయిన ఇండ్లన్నీ ఏరోజు కారోజు కూలివల్ల పొట్టపోసుకునేవారివే. ప్రాణాలతో బ్రతికి బయటపడటమే దుర్ఘటమైంది, గుడ్డలు, గింజలకు జాగ్రత్తపడేందుకు కూడా అవకాశంలేకపోయింది. 6 సంవత్సరముల పిల్ల, యిద్దరు ముగ్గురు పెద్దవారు తప్పించుకోలేక మంటలకు గురియైనారు. పిల్ల పరిస్థితి ప్రమాదకరంగా వున్నది. బండ్లు, దూడలు, మంటలకు ఆహుతి అయిపోయాయి. సుమారు 2,00,000 రూపాయలకు పైగా నష్టం కలిగింది.

ఏలూరు, నిడదవోలు అగ్ని మాపకదళాలవారు చాలా తోడ్పడ్డారు. పూరిలోని ప్రముఖులు తాత్కాలిక సహాయాలు చేస్తున్నారు.

మాజీ అమెరికన్ యుద్ధమంత్రి మృతి

న్యూయార్క్, అక్టోబర్ 21 —

మాజీ అమెరికన్ యుద్ధమంత్రి మిస్టర్ హెన్రీ ఎల్. స్టిమ్సన్ నేడు లాంగ్‌ఐలెండ్‌లోని తన స్వగృహంలో మృతి చెందారు.

ప్రెసిడెంట్ హెర్బర్ట్ హూవర్ క్రింద మిస్టర్ స్టిమ్సన్ విదేశాంగమంత్రిగాను, ప్రెసిడెంట్ టాఫ్ట్, ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్, ప్రెసిడెంట్ ట్రూమన్‌ల క్రింద యుద్ధమంత్రిగాను పనిచేశాడు.

గుల్బర్గ జిల్లా పోలీసు స్టేషన్‌పై నిజాం కమ్యూనిస్టుల దాడి

ఒక పోలీసు మృతి: నలుగురికి గాయాలు

ఆహార పరిస్థితిపై ముఖ్యమంత్రి శ్రీ వెల్లోడీ వివరణ

హైదరాబాద్, అక్టోబర్ 21—

గుల్బర్గా జిల్లాలోని తండూరు పోలీసు స్టేషన్‌పై మూడురోజుల క్రితం సంఘ విద్రోహులు దాడిచేసిన సందర్భంలో ఒక పోలీసు మరణించడం, మరొక నలుగురు పోలీసులకు గాయాలు తగలడం సంభవించిందని హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ యం. కె. వెల్లోడీ నేటి సాయంత్రం పత్రికా విలేకరుల గోష్ఠిలో వెల్లడించారు.

గాయాలుతగిలిన నలుగురు పోలీసులు హైదరాబాద్ నగరంలోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

పోలీసుస్టేషన్‌పై వీరు దాడిచేసినపుడు చేతి బాంబులను సయితం దుండగీండ్రు ప్రయోగించినారనికూడా హైదరాబాద్ ముఖ్యమంత్రి అన్నారు.

తెలంగాణా కల్లోలిత ప్రాంతాల స్థితిగతులను గురించి పత్రికా విలేకరుల సమావేశంలో వివరిస్తూ హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ వెల్లోడీ ఈ సంఘటన ప్రసక్తితెచ్చి, పోలీసుస్టేషన్‌పై కమ్యూనిస్టులు దాడిచేసినప్పటికీ, కల్లోలిత ప్రాంతంలో అధికారులు ఇతోధికంగా సహకరిస్తున్నారనడం నిర్వివాదాంశమని మొత్తం మీద పరిస్థితి కుదుటపడినట్టేనని కూడా అన్నారు.

"ఆహారపరిస్థితి ఇంకా క్లిష్టమే"

పత్రికావిలేకరుల గోష్ఠికి హాజరైన సప్లయి శాఖమంత్రి శ్రీ వినాయకరావు విద్యాలంకార్ మాట్లాడుతూ సంస్థానంలో ఆహారపరిస్థితి ప్రసక్తి తెచ్చి, ఇంకా ప్రమాదస్థితి తప్పిపోయినట్టు లేదని అన్నారు.

ఇప్పటినుంచి కొత్తపంట చేతికి వచ్చేవరకు కాలం వెళ్లబుచ్చడానికి గాను నవంబరు డిసెంబరు మాసాలకు 35 వేల టన్నులను కేటాయించవలసిందిగా ఇండియా ప్రభుత్వాన్ని హైదరాబాద్ ప్రభుత్వం కోరిందని కూడా ఈ సందర్భంలో శ్రీ విద్యాలంకార్ అన్నారు.

అక్టోబర్ నెల ఆరంభంలో హైదరాబాద్ సంస్థానంలో 41,300 టన్నుల ఆహారపదార్థాలు మాత్రమే నిలవవున్నవని, కిందటి సంవత్సరం ఆనాటికి 94,000 టన్నులు కలవని వివరించారు.

ఆహారపరిస్థితిని గురించి ముఖ్యమంత్రి శ్రీ వెల్లోడీ ప్రసంగిస్తూ సంస్థానంలో లక్షలాది ఎకరాల భూమి పాడుపడిపోయిందేమో విచారించేందుకై ఒక సంఘాన్ని ప్రభుత్వం నియమించనున్నదని అన్నారు.

ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మొసలికంటి తిరుమల రావుగారి సూచనపై, అధికాహారోత్పత్తి కార్యక్రమాన్ని సాగించేందుకు ఒక ఉద్యోగిని హైదరాబాద్ ప్రభుత్వం నియమించనున్నదని కూడా అన్నారు.

సంస్థానంలో ఆహారధాన్యాల సేకరణ చాలావరకు సంతృప్తికరంగా సాగుతున్నదని వివరిస్తూ ధాన్యసేకరణకుగాను నిర్ణయించబడిన 1,86,800 టన్నులలోను 1,74,800 టన్నులు అప్పుడే స్వీకరించబడినవని, తిరిగి నవంబరులో సేకరణ కార్యక్రమం ప్రారంభం కాగలదని అన్నారు.

గతసంవత్సరం బొంబాయిలో అమలు జరుపబడిన రేషన్ విధానం ఈ సంవత్సరానికి హైదరాబాద్‌కు దక్కగా ఉపకరించగలదని చెబుతూ, రేషనింగ్ అమలులోవున్న ప్రాంతాలలో కార్డులు తిరిగి కొత్తగా యివ్వబడనున్నవని 12,50,000 కార్డులు హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలలో పంచిపెట్టబడినవని అన్నారు.

ప్రస్తుతం ఆహారపదార్థాల సరఫరాను హైదరాబాద్ ప్రభుత్వాన్ని ఎదుర్కొన్న ప్రధాన సమస్యయని వివరిస్తూ సకాలంలో ఆహారపదార్థాలు దిగుమతికాని పక్షంలో కార్యక్రమాన్ని క్రమబద్ధంగా నిర్వహించడానికి వీలులేదని అన్నారు. ఈ సంగతి కేంద్రప్రభుత్వానికి తాము వివరించినామనీ కూడా శ్రీ వెల్లోడీ అన్నారు. కేంద్రంనుంచి 1500 టన్నులు దిగుమతికావడంచేత ప్రస్తుతం నిజాంలో చక్కెరపరిస్థితి కొంచెం తృప్తికరం కాగలదని వచ్చే సంవత్సరం నుంచి హైదరాబాద్‌లోనే 25,000 టన్నుల పంచదార ఉత్పత్తికాగలదు కనుక అప్పటి నుండి అది స్వయం సమృద్ధి కాగలదని అన్నారు.

ఆహారపదార్థాల కొనుగోలుకు పాలకు ఆరవై లక్షలవరకు సబ్సిడీ ప్రభుత్వమిస్తున్నదని ఒక ప్రశ్నకు శ్రీ విద్యాలంకర్ సమాధాన మిచ్చారు. సంస్థానంలో భూమి తనఖా బ్యాంకులను ప్రారంభించడంద్వారా దీర్ఘకాలిక వాయిదాలపై రైతులకు అప్పు లిచ్చేవిషయమై నిర్ణయం జరిగింది. ఈ కార్యక్రమం త్వరలో అమలులోనికి రాగలదనీ, ఆదిలో అప్పులిచ్చే ప్రాథమిక సంస్థలు ఎనిమిది వుండగలవని ఇందులో ఆరువరకు తెలంగాణా ప్రాంతంలోనే వుండగలవనికూడా మంత్రి విద్యాలంకార్ అన్నారు.

నల్లగొండ జిల్లాలో 9 మంది వధ

అక్టోబర్ 9 వ తేదీన నల్లగొండ జిల్లాలో 9 మంది దుండగీండ్రు వధించబడినట్లు ఇక్కడికి సమాచారం వచ్చింది. లాయక్ మంత్రుల విచారణ అక్టోబర్ 6నుండి నవంబర్ 6 వ తేదీకి వాయిదా వేయబడినట్లు నేడు ప్రకటించబడింది.

మద్రాసు విద్యాశాఖామంత్రి శ్రీ మాధవమీనన్ అక్టోబర్ 19 వ తేదీన యిక్కడికి వచ్చారు. ఆయన నేటి ఉదయం అజంతా, ఎల్లోరా గుహల సందర్శనార్థమై ఔరంగాబాద్ వెళ్లారు.

గ్రామాలలో ప్లేగు

మెదక్, హైదరాబాద్ జిల్లాలకు చెందిన గ్రామాల నుండి ప్లేగుసోకిగా ఇక్కడికి గొనిరాబడి ఆసుపత్రికో చేర్చబడిన తొమ్మిదుగురిలోను ఇద్దరు మరణించారు. అక్టోబర్ 14 నుండి 19 వ తేదీలోగా 23 మంది ప్లేగు వ్యాధిపీడితులు ఆసుపత్రిలో చేర్చబడినారు.

ఆదోనిలో అపూర్వమైన దొంగతనాలు

(మన విలేకరి)

ఆదోని, అక్టోబర్ 21—

పోలీసుస్టేషన్ పరిసర ప్రాంతాలలోనే ఒక వారంరోజులుగా ప్రతిరోజూ తలుపులు పగలగొట్టి ధనధాన్యాలను దోచుకుపోవడం జరుగుతున్నది. ఈ సందర్భంలో దొంగలు బట్టలకుట్టు మిషన్లనగాయేమి బంగారు ఆభరణాలవరకు ఏదికనబడితే దానిని తస్కరించుకు పోతున్నారు.

ఇట్టి వాటిలో ఎంతో సంచలనం కలిగించే సంఘటన ఒకటి విజయదశమి రోజున జరిగింది. ఆరోజున విక్టోరియాపేటలో నివసిస్తున్న శ్రీ గుండూరావుగారి భార్య మెడలోనుంచి 15 తులాలబంగారు కంఠహారాన్ని, అర్ధరాత్రివేళ అమెరికా ఫిలిములోని దొంగలవలె సర్వసాధారణంగా కనిపించే వల్లెదుస్తులు ధరించి, కొందరు దొంగలు కిటికీ గుండాఇంట్లో ప్రవేశించి లాగుకొనిపోయారు. ఈ దొంగలు ఆమె ఒంటి మీద ఉన్న నగలన్నింటిని వొలిచి ఇవ్వవలసిందని బలవంతపెట్టగా ఆవిడ గట్టిగా కేకలుపెట్టింది. ఈ కేకలువిని ఇంటివాళ్లు, ఇరుగు పొరుగువాళ్లు లోపలకు వెళ్ళబోతూవుండగా బయట వున్న దొంగలు అడ్డగించి వారిని బాధాహింసలు పెట్టారు.

ఈ లోగా లోపలవున్న దొంగలు కంఠహారాన్ని కాజేసి పారిపోయారట. సంఘటన జరగడానికి రెండు రోజులపూర్వం ఖాతీపురంలోకూడా ఇలాంటిదే ఇంకొక సంఘటన జరిగినది. ఈ ప్రాంతం పోలీసు స్టేషన్‌కు అరఫర్లాంగుదూరంలో వున్నది. ఇక్కడ దొంగలు ముందుగా చుట్టుపక్కల వారి అందరి ఇళ్లకు బయట తాళాలువేసి, వారెవ్వరూ బయటకు రాకుండా ముందుగానే కట్టుదిట్టం చేశారు. ఆ తరువాత వారు ఇద్దరు మునసమ్మలు మాత్రమే నివసిస్తున్న ఒక ఇంటిలో జొరబడ్డారు. అంతట ఈ ఇంట్లో ఉన్న వారందరి నోట్లోను గుడ్డలు కుక్కి దాదాపు ఎది తులాల బరువుగల బంగారు కడియాలను ఎత్తుకొని పారిపోయారు.

విజయదశమినాడు తెల్లవారుజామున ఈ దొంగలలో కొందరు భీమారావుగారనే స్థానిక కంట్రాక్టరు ఇంట్లోకి జొరబడి ఒక ట్రంకుపెట్టె తీసుకొనిపారిపోయారు. శుక్రవారంనాడు చూడగా అందులో కాగితాలుమాత్రమే ఉన్నందున దగ్గరలో ఎక్కడో ఆ పెట్టెని విసిరిపారవేశారు.

ఈ విషయాన్ని అంతటిని స్థానిక నాయకులు కొంత మంది రిజర్వు పోలీసులతో దసరా బందోబస్తు సందర్భంలో ఇక్కడ మకాం చేసిన జిల్లా పోలీసు సూపరింటెండెంటుతో స్వయంగా చెప్పుకున్నారు.

ఇట్టి దొంగతనాలు వరుసగా జరుగుతున్నందున ప్రజలు భయకంపితులై వున్నారు.

భాషారాష్ట్రసమితి

సికింద్రాబాద్ జిల్లాశాఖ నిర్మాణం

సికింద్రాబాద్, అక్టోబర్ 18 —

నిన్న సాయంత్రం 5 గంటలకు కింగ్సువేలో శ్రీ బూరుగు మహాదేవుహాలులో సికింద్రాబాద్ జిల్లా భాషారాష్ట్రసమితి నిర్మాణం గావించబడినది. భాషారాష్ట్రసమితి ఆంధ్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ బొనుసుపాటి నాగభూషణంగారు సర్వసభ్య సమావేశమునకు అధ్యక్షతవహించారు. పలువురు జిల్లాసమితి సభ్యులు ప్రత్యేక ఆహ్వానితులు సమావేశంలో పాల్గొన్నారు.

హైదరాబాద్‌సంస్థానంలోని తెలంగాణాజిల్లాలు ఎనిమిదింటితోకలిసి సమగ్ర ఆంధ్రరాష్ట్రమును సత్వరంగా నిర్మించడమే ఈ సభవారి ముఖ్యోద్దేశమనీ, ఇందువిషయమై భారతప్రభుత్వం పరిశీలనగావించి వెంటనే తగుచర్య గైకొనుట యుక్తమనీ తీర్మానించారు.

ఈ సమితి కార్యవర్గాన్ని ఎన్నుకొనుటకుగాను ఒక నెలరోజులలో సర్వసభ్య సమావేశం జరుపుటానికి నిర్ణయిస్తూ, అంతవరకు ఈ సమితికి సంబంధించిన వ్యవహార నిర్వహణకై శ్రీ రాజకుమార్ విద్యార్థిగారిని తాత్కాలిక కార్యదర్శిగా ఎన్నుకున్నారు.

హిందీ పరీక్షలు

విజయవాడ, అక్టోబర్ 20 —

ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘ పరీక్షా వ్యవస్థాపకులు శ్రీ పేమూరి ఆంజనేయశర్మగారిలా వ్రాస్తున్నారు:

"3-9-50 తేదీని జరిగిన హిందీ పరీక్షల ఫలితాలు 10-11-50 తేదీన ప్రకటించబడును.

1951 ఫిబ్రవరి నెలలో జరుగబోవు పరీక్షల కొరకై కేంద్ర దరఖాస్తు ఫారాలు, తా 25-11-50 లోగా మా కార్యాలయమునకు చేరులాగున పంపవలెను. ఆ తేదీ దాటిన తరువాత వచ్చు దరఖాస్తు ఫారములు అంగీకరించబడవు. దరఖాస్తు ఫారములు ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారసంఘం బకింగ్‌హామ్‌పేట పోస్టు విజయవాడ 2 విలాసమునకు వ్రాసి తెప్పించుకొనవచ్చును.

రేడియో

మంగళవారం, అక్టోబరు 24

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 6-55 ప్రాతఃస్మరణం; 7.0 తెలుగున వార్తలు; 7-15 చిత్తూరు సుబ్రహ్మణ్యపిళ్లై (రికార్డులు); 7-30 సువర్ల చిన లక్ష్మీనరసింహశాస్త్రి (వయొలిన్); 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా.

మధ్యాహ్నం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 చిత్రవాణి (రికార్డులు); 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు; 2-0 విలయవిద్వాంసులు (సితార్); 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

సాయంత్రం 5-30 సువర్ల చినలక్ష్మీనరసింహశాస్త్రి (వయొలిన్); 6-0 ఆంగ్లమున వార్తలు; 6-15 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 గీతమంజరి (రికార్డులు); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-30 నాదస్వరం, టి. ఎన్. రాజరత్నంపిళ్ళె (రికార్డులు); 7-45 విలయ విద్వాంసులు; 8-0 బొబ్బిలి యుద్ధము — నాటకము, రచయిత: ఆస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి. నటీనటవర్గము: పువ్వుల హేమలత, సీతారత్నమ్మ, మల్లాది సత్యనారాయణ, నిడుముక్కల సుబ్బారావు, వి. వి. రంగరావు, మొలబలూరి గోపాలరావు, శ్రీధర్, కవలెంక బసవయ్యశాస్త్రి, బసవరాజు సుబ్బారావు, ఏ. ఎల్. ఎన్. శర్మ, గౌతమ; 9-0 ఆంగ్లమున వార్తలు; 9-10 మద్రాసు ఎవలె; 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 ఎ. వెంకట్రామన్ (గాత్రపాట); 8-0 ఆంగ్లమున వార్తలు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.0 మహిళామండలి కార్యక్రమం; 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 ఫిలిం సంగీతం (రికార్డులు); 2-10 మద్రాసు "బి"వలె; 4-30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7.0 వరకు; 270.3 మీటర్లలో 5-30 ఏ. ఎస్. చెంగల్వరాయన్ (వయొలిన్); 6.0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లమున); 6-20 టి. కె. రామస్వామి; 7-0 గీతమంజరి (రికార్డులు); 7-45 పి. ఎస్. వేదాచలం తిరుచ్చి రాజసుబ్బరాయలు (వయొలిన్), కోయంబత్తూర్ ఎన్. రామస్వామి (మృదంగం); 9-0 ఆంగ్లమున వార్తలు, 9-10 హిందీ వార్తలు; 9-30 మద్రాసు "బి"వలె; 10-0 వాద్య సంగీతం (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి.

(బి)

270.3, 41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 రాజం పుష్పవనం (రికార్డులు); 7-30 మద్రాసు "ఎ"వలె.

270.3, 31.28 మీటర్లలో మధ్యాహ్నం 12.0 కార్మికుల కార్యక్రమం; 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1.0 గీతమాలిక (రికార్డులు); 1-30 మద్రాసు "ఎ"వలె; 1-40 "ఫిలిం సంగీతం" (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు; 2-0 విలయవిద్వాంసులు (సారంగి); 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-30 మద్రాసు "ఎ"వలె.

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7.0 వరకు; 60.98 మీటర్లలో 5-30 మద్రాసు "ఎ"వలె. 6.20 "సాయం సంగీతం" (రికార్డులు); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం"; సర్వలోకేశ — భక్తిగీతము, వ్యవసాయగోష్ఠి, విశేషాలేమిటి? ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" మారదాస్ భజనావళి — గోష్ఠిగానం; 7-30 గ్రంథ విమర్శ, 7-45 మద్రాసు "ఎ"వలె; 9-30 హెచ్. ఆర్. నారాయణ (గాత్రపాట); 10.0 మద్రాసు "ఎ"వలె, 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411.0 మీటర్లలో: ఉదయం 6.55 ప్రాతస్మరణ్; 7-0 తెలుగున వార్తలు; 7-15 ఎల్. ఎన్. శాస్త్రి పి. కుప్పుస్వామి (వయొలిన్) యుగళము; 7-45 పుచ్చా సుబ్బారావు, వేంకటేశ్వరరావు; 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 జీవనదీపం; 8-40 శ్రీకిషన్ (సితార్ ఎర్ జౌన్‌పురి); 9-0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12-30 (రికార్డులు); 12-50 మహారాష్ట్రమున వార్తలు; 1-0 ఓంకార్‌నాథ్ ఠాకూర్, అబ్దుల్ కరీమ్‌ఖాన్ (రికార్డులు); 1-10 కదంబము (రికార్డులు); 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 ఖయాలు (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు.

సాయంత్రం 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం; 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 శ్రీకిషన్ (సితార్ ఎర్ పూరియా); 6-30 జీవనదీపం; 6-40 "గ్రామసీమ" జానపద గీతాలు; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామసీమ" గ్రామాభివృద్ధి, గ్రామ ఆరోగ్యము — సంభాషణ, గీతాలు, విశేషాలు, మార్కెట్ ధరలు, వాతావరణం; 7.45 కన్నడమున వార్తలు; 8-0 ఉర్దూలో వార్తలు; 8-15 నేటి హైదరాబాద్, సహకార సంఘాలు — ప్రసంగము; 8-30; 8-40 జీవనదీపం; 9-0 ఆంగ్లమున వార్తలు; 9.15 హిందీలో వార్తలు; 9-30 సోమనాథుని — నాటిక; 10-0 జీవనదీపం (తుమ్రీ); 10-30 ప్రసార సమాప్తి.



Vatni వత్ని

మా వతన్ (స్వదేశ) ఎన్నికలు

హిందూదేశములో హిందూదేశస్థులకొరకు హిందూదేశస్థునిచే ప్రత్యేకముగా ఎన్నబడి పరీక్షచేసిన వస్తువులతో క్రొత్తగా కనిపెట్టబడిన ప్రత్యేకపద్ధతుల విశిష్టతతో తయారైన గోద్రెజ్ వత్ని టాయిలెట్ సబ్బులు దిగువ తెలిపిన నిదముగా లాభదాయకమైనవి.

1. ఇది పూర్తిగా పొదుపునిచ్చును. ఇది గట్టిదయినను మెత్తగానె యుండును. ఇది పగులదు మరియు వాడికతో చెడిపోదు. ఇది తుదివరకు పుష్కలముగా సుగంధ పూరితమగు మెత్తని నురుగు యిచ్చును.
2. ఇది ఎక్కువమృదువుగా పనిచేయును-శిశువులయొక్క సున్నిత చర్మమునకు ముఖ్యముగా మంచిది.
3. ఇది శుభ్రముచేయు గుణమునకు పేరు గాంచినది.
4. ఇది ఆశ్చర్యకరమగు తక్కువదరలో అమ్మబడుచున్నది.

అది సాటిలేని విలువగల స్వదేశి సబ్బు

పూర్తిగా పరిశుభ్రమైనది — జంతుక్రొవ్వు లేదని హామీ యివ్వబడినది. చిన్నసైజులోగూడా లభించును.



Godrej గోద్రెజ్ సోప్స్, లిమిటెడ్.

అమ్మకపు డిపోలు—బొంబాయి: జాకబ్‌సర్కిలు పోస్టు. మద్రాసు: 164, బ్రాడ్వే. హైద్రాబాదు: 1239 ఆబిడ్‌రోడ్డు.

వెజిటబుల్ ఆయిల్ సబ్బులు తయారుచేయుటకు ప్రథములు

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras.

24.10.50

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS ★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 246
8 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: మంగళవారం
24-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు

రష్యాలో ఇతోధికోత్పత్తి

లండన్, అక్టోబర్ 23—

ఈ సంవత్సరం మొదటి తొమ్మిదిమాసాలలోను రష్యాలో పారిశ్రామిక ఉత్పత్తులు లక్ష్యాన్ని మించిపోయినవని మాస్కో రేడియో నేడు ప్రకటించింది. మూడవ క్వార్టర్‌లో పారిశ్రామిక ఉత్పత్తులు మొత్తం మీద నూటికి మూడు వంతులు లక్ష్యానికి మించినవట.

ఇండో-పాక్ సరిహద్దులు

గత ఫిబ్రవరి నుంచి ఎలాంటి అల్లరులు లేవట

ఫజిల్కా, అక్టోబర్ 22—

ఫిరోజ్‌పూర్, మాంటుగోమరీ, దిపల్పూర్ ప్రాంతాల ఇండో-పాక్ అధికారుల నెలసరి సమావేశం మొన్నను సులేమానికేహెడ్ వర్క్సువద్ద జరిగినప్పుడు, గత ఫిబ్రవరి నుంచి ఈ సరిహద్దులలో దారుణాలు ఏమీ జరగలేదని [illegible] బడింది. ఈ సరిహద్దు ప్రాంతాల్లో శాంతిని కాపాడడానికి రెండు దేశాల అధికారులు తిరిగి తీర్మానించుకున్నారు.

1947 ఆగస్టులో దేశ విభజన జరిగినప్పటి నుంచి ఫిగల్పూర్ జైలులో వుండి [illegible] ఖైదీలను పాకిస్థాన్ అధికారులు [illegible] అధికారులకు అప్పగించగా, వీరు [illegible] ముస్లిం ఖైదీలను ఒక సిల్లను వారికి అప్పగించి పెట్టారు. ఫిగల్పూర్‌లో నిర్బంధంలో వున్న ఆరుగురు ఇండియన్ సైనికులను సుహృద్భావ సూచకంగా విడుదలచేశారు కూడా.

అమెరికన్ సేనల వెనుకభాగంలో గెరిల్లాల ముట్టడులు

38 వ అక్షాంశరేఖకు ఉత్తరంగా 7 వేలమంది విజృంభణ

అస్సాంలో తిరిగి వరదలు: కొద్దిలో గండం తప్పించుకుని గవర్నర్ బయటపడ్డాడట

షిల్లాంగ్, అక్టోబర్ 22—

భూకంప బాధితమైన మిసిమీ కొండల సరిహద్దు ప్రాంతంలో పర్యటన చేస్తున్న అస్సాం గవర్నర్ శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం నిన్న హఠాత్తుగా వరదలై పారిన దివాంగ్‌నదిలో చిక్కుకొని దైవికంగా బ్రతికి బైటపడ్డాడని సాదియానుంచి వచ్చిన ఒక రేడియో వార్త తెలుపుతున్నది.

మిసిమీకొండజాతి ప్రజలచే గవర్నరు, ఆయన పరివారము రక్షించబడ్డారట.

సాదియా మిసిమీకొండల సరిహద్దు ప్రాంతపు కేంద్ర కార్యాలయంగల చోటు. అక్కడినుంచి అస్సాం-బర్మా సరిహద్దులోగల విజాంహాట్‌కు గవర్నరు సపరివారంగా ప్రయాణమైనారు. దారంతా ఎనిమిదికార్లలోను, ట్రక్కులలోను, బైలుదేరారు.

దివాంగ్ నది బ్రహ్మపుత్రకు ఉపనది. దానిలో నీరు చాల తక్కువగా వుంది. ఆ నది కర్డంగా వారు చాల దూరం వెళ్లిన తర్వాత అందులోని నీరు మోకాటి లోతుగా ప్రవహిస్తున్నది. ఆ నదిని దాటి వారు పోవలసివుంది. కాని నదిలోని వేగం ఎక్కువవుతూ వుండడం కనిపెట్టి, వారు [illegible] దాటడానికి నిర్ణయించారు. వారు వెనక్కి తిరిగి వడి వడిగా ఒడ్డు చేరదలిచారు కాని ఒడ్డు చేరక ముందే నది పొంగి వరద ముంచుకు వచ్చేసింది.

అప్పటికి ప్రమాదంలో చిక్కుకున్న తమవారిని వెదుక్కునే నిమిత్తం బైలుదేరి పోతున్న కొందరు కొండజాతి ప్రజలు ఈ ప్రమాదాన్ని గుర్తించి, తమ పడవలను త్వరితగమనంతో అక్కడికి తోసుకుపోయి గవర్నరును, ఆయన పరివారాన్ని రక్షించి సురక్షితంగా ఒడ్డు చేర్చారు.

సాదియా పట్టణం ముంపు

రాత్రి ప్రొద్దుపోయి వచ్చిన వార్తలను బట్టి దివాంగ్‌నది వరదలవల్ల దాని తూర్పు గట్టునగల గ్రామాలు చాలమట్టుకు మునిగిపోయాయని, సాదియా పట్టణం గండికొట్టబడిందని తెలుస్తున్నది.

ఆ గ్రామాలలోని ఆటవికజాతి ప్రజలు 600 మంది వరకు అతికష్టం మీద రక్షించబడ్డారని, చాలమంది నీటిలోమునిగి చనిపోయి వుండవచ్చునని ఆ వార్తలు తెలుపుతున్నాయి.

సాదియా పట్టణంలో సగంభాగం మూడు నాలుగడుగులలోతు నీటిలో మునిగివుంది. ప్రభుత్వ భవనాలు ఆఫీసులు అన్నీ నీటితో నిండిపోయాయి. గవర్నర్ తన విడిది బంగళాను విడిచి మరో చోటికి మారవలసివచ్చింది.

భూకంప విచ్ఛేదిత భూభాగాలకు ఆహారం అందివ్వడానికి జోర్‌హట్‌లో విడిసివున్న ఇండియా వైమానిక దళం ఇప్పుడు దివాంగ్‌నదీ ప్రవాహబాధిత ప్రాంతాలను పర్యవేక్షించడానికి పూనుకొన్నది.

వీలైనన్ని రబ్బరు బోట్లు, టెంట్లు విమానాల ద్వారా పంపించవలసిందిగా ఢిల్లీలోని ఇండియా సైనిక కార్యాలయంవారు కోరబడినారు.

సాదియాకు వీలైన సహాయాన్నంతా వెంటనే దూకించవలసిందిగా లఖింపూర్ డిప్యూటీ కమీషనర్ ఉత్తర్వు చేయబడ్డారు.

దివాంగ్ నదినుంచి ప్రాణాలతో బైటబడ్డ గవర్నరు, ఆయన పరివారమూ ద్వోప్పాగ్రామం చేర్చబడి, అక్కడినుంచి సాదియాకు పంపబడ్డారు. వారు నదిలో విడిచిపెట్టినకార్లు, ట్రక్కులు అన్నీ మునిగిపోయాయి. అందులో ఒక్కటిమాత్రం అతికష్టంమీద నదిని దాటిపోగలిగింది.

వరదలలో మునిగిపోయిన గ్రామాలలో సైనిక దళాలు గాలించి ప్రజల్ని రక్షించడంలో నిమగ్నమయినాయి.

గతకొద్ది రోజులనుంచి హిమాలయ పర్వతాలలో కురుస్తున్న విశేష వర్షాల మూలకంగా ఆ ప్రాంతంలోని చాల సెలయేళ్లు, వాహినులు పొంగులు వారుతున్నాయని వార్తలు వస్తున్నాయి.

బ్రహ్మపుత్రలో ఆహారశాఖామంత్రి మునక

గౌహతి, అక్టోబర్ 22—

అస్సాం ఆహారశాఖమంత్రి శ్రీ ఓమియో కుమార్ దాస్, [illegible] కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ [illegible] రాం [illegible] మరి 20 మంది కలిసి భూకంపబాధిత ప్రదేశాలలో పర్యటనచేస్తూ, బ్రహ్మపుత్రానదిని దాటుచుండగా, ఇంజన్ అమర్చినవారి పడవ నేటి సాయంత్రం దిబ్రూగఢ్ సమీపంలో నదిలో కొట్టుకువస్తున్న ఒక ప్రమానుకు తగిలి తలక్రిందులైంది. ఆ పడవలోగల వారంతా బ్రహ్మపుత్రలో పడిపోయారు.

ప్రస్తుతం గౌహతిలో మకాంవేస్తున్న అస్సాం ముఖ్యమంత్రి శ్రీ బిష్ణురాం మేధికి చేరిన వర్తమానంప్రకారం ఆహార శాఖ మంత్రి, మరి 16 మంది రక్షించబడినారని తక్కిన వారిజాడ ఇంకా తెలియలేదని తెలుస్తున్నది.

శ్రీ ఓమియో కుమార్‌దాస్ ప్రమాదం జరిగిన స్థలానికి మూడు మైళ్లు దిగువకు కొట్టుకుపోయి అక్కడ రక్షించబడ్డారు. ఆయన కులాసాగానే వున్నాడట.

దేమాజీ ప్రాంతంలో వరదబాధిత ప్రజలకు అంధ్యక్కరాలకి ఆహారపదార్థాలను [illegible] తీసుకుపోతూ వుండగా వారికి ఈ ప్రమాదం సంభవించిందట.

నదిలో మునిగిపోయి ఇంకా అంతు దొరకని వారిని గురించి తీవ్రంగా గాలిస్తున్నారు. రేపు విమానాలచేత కూడ పర్యవేక్షణ జరపబడుతుంది.

కొండజాతులవారికి హామీ

పాసీఘాట్, అక్టోబర్ 20—

అస్సాం గవర్నర్ శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం నేడిక్కడ సమావేశమైన కొండజాతి ప్రజలతో ప్రసంగిస్తూ, భూకంపాలవలను, వరదలవలను దెబ్బపైదెబ్బతిని వున్న తాము అధైర్యపడవద్దని, తమకుసహాయంచెయ్యడానికి ఇండియా మొత్తం సిద్ధంగా వున్నదని ప్రకటించారు. సాధ్యమైనంత సహాయాన్ని వీలైనంత శీఘ్రంగా ఇండియాప్రభుత్వం తమకు పంపుతూవున్నదన్నారు. కష్టాలను ధైర్యంతో సహించాలని, ప్రభుత్వం ఎల్లప్పుడు తమకు అండగావుంటుందని ఆయన వారికి హామీ ఇచ్చారు.

"పెకింగ్ ప్రభుత్వాన్ని సమాధాన పెట్టజూడడం అనర్థకరం"

చాంగ్-కై షేక్ హెచ్చరిక

తైపే, అక్టోబర్ 23—

దురాక్రమణ పరులైన చైనీస్ కమ్యూనిస్టులను సమాధానపరచబూనడం ప్రమాదకరమని, దురాక్రమణ చర్యల నెదుర్కొనడానికి ఒక అంతర్జాతీయ పోలీసుదళాన్ని ఏర్పాటు చెయ్యడం అవసరమని చైనీస్ నేషనలిస్టు నాయకుడు జనరలిస్మో చాంగ్ కై-షేక్ నేడు హెచ్చరించాడు.

మిత్రరాజ్య సమితి స్థాపించబడి అయిదేళ్లు గడచినప్పటికి ప్రపంచ పరిస్థితి చక్కబడడం విషయంలో పెట్టుకున్న ఆశలు అలానే వున్నవని కూడా ఆయన అన్నాడు.

ఆస్ట్రేలియా కమ్యూనిస్టుల నిషేధం

పార్టీ కార్యాలయంపై పోలీసు దాడి

సిడ్నీ, అక్టోబర్ 23—

కొత్తకమ్యూనిస్ట్ వ్యతిరేక చట్టం అధికారాలను పురస్కరించుకొని ఆస్ట్రేలియా ప్రభుత్వాధికారులు నేడిచ్చట కమ్యూనిస్ట్ కార్యాలయంమీద దాడిచేశారు. కార్యాలయం ముఖద్వారంవద్ద పోలీసులు నిలబడివుండగా సి. ఐ. డి. అధికారి లోపల ప్రవేశించి అక్కడి ఉద్యోగులను అనేక ప్రశ్నలు అడిగారు.

మార్కెట్ స్ట్రీట్‌లో గల ఈ కార్యాలయంపై పోలీసులు చేస్తున్న దాడిని చూడడానికి అనేక మంది ప్రజలు అక్కడచే గుమిగూడారు.

ఈ చట్టం చెల్లదని హైకోర్టులో అర్జీ పెట్టగా పోలీసు దాడులు జరగ వచ్చు కాని కమ్యూనిస్ట్ పార్టీ ఆస్తులను స్వాధీనం చేసుకొనరాదని కోర్టువారు ఉత్తరువు జారీ చేశారు.

శత్రుసేనలను దక్షిణాదివారు కొండలలోకి తరుముతున్నారట

టోకియో, అక్టోబర్ 23—

మంచూరియా సరిహద్దు ప్రాంతంలోని కొండలలోనికి ఉత్తర కొరియన్ సైనికదళాలను తరుముకుపోతున్న మిత్రరాజ్య సైన్యాల వెనుకభాగంలో రమారమి 7,000 మంది ఉత్తర కొరియన్ గెరిల్లాలు నేడు ముట్టడులు ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

ఈ ముట్టడులు 38 వ అక్షాంశరేఖకు ఉత్తరంగా 40 మైళ్ళ దూరంలోను, ఉత్తర కొరియా తూర్పు కోస్తాకు 30 మైళ్ళ దూరంలోనుగల ఒక స్థానంవద్ద జరుగుతున్నట్లు దక్షిణ కొరియన్ పోలీసులు పేర్కొన్నారు.

కొరియా తూర్పు కోస్తాలోని హ్వాచోన్, ఓక్‌సింగ్, కోసాంగ్ పట్టణాలు త్రికోణాకారంగా ఏర్పడివున్న ప్రాంతంలోనే గెరిల్లాల ముట్టడి జరుగుతున్నట్లు వ్యక్తమౌతున్నది.

అమెరికన్ అధికారులు ఈ ముట్టడి విషయం వ్యవహరించలేకుండా వున్నారు. అయితే ఇటువంటి ముట్టడులవల్ల మిత్రరాజ్య సైన్యాలు, కొరియాలో సంపూర్ణ విజయాన్ని త్వరలో సాధించకుండా ప్రతిబంధకాలు కలుగగలవని, ఈ గెరిల్లా ముట్టడుల నెదుర్కొనడంకోసం కొన్ని సైన్యాలు యుద్ధరంగంనుంచి మరలించబడగలవని వీరు అన్నారు.

కొరియా తూర్పుతీరం మీదుగా దక్షిణ కొరియన్ సైనిక దళాలు విజృంభించి పురోగమించిన సందర్భంలో కొండలలోనికి పారిపోయినగెరిల్లాలు [illegible] తిరిగివచ్చి ఉత్తర కొరియన్ [illegible] పోతూ [illegible] మార్గంలోని యంగ్‌యాంగ్‌ను పట్టుకున్నారు.

మరి 1,000 మంది ఉత్తర కొరియనులు వన్‌సాన్‌కు దక్షిణంగా 30 మైళ్ళ దూరంలో కోస్తావరకు చొరబడ్డారు.

మంచూరియా సరిహద్దు ప్రాంతంలోని కొండలలోనికి ఉత్తర కొరియన్‌లను తరుముకుపోతున్న ఆరవ దక్షిణ కొరియన్ డివిజన్ సైనికులు చంగ్ చన్ నదీతీరంలోని హ్యూచోన్‌కు 18 మైళ్ళ దూరంలోగల వాన్ దాన్‌ను చేరుకొన్నారని మిత్రరాజ్య భూతల సైనిక దళాలనుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి.

దక్షిణ కొరియన్ సైనికులు హ్యూచోన్‌లో నేడు ప్రవేశించడం సంభవమని ఒక దక్షిణ కొరియన్ సైనికోద్యోగి నేడు అన్నాడు.

ఉత్తర కొరియనులు రెండు మార్గాలగుండా తిరోగమిస్తున్నారని-ఒక మార్గం చంగ్‌చన్ నదీతీరంనుంచి హ్యూచోన్ మీదుగా కాంగ్యేకి, మరొకటి తూర్పు కోస్తాలోని హామ్‌హంగ్ నుంచి చాంగ్జిన్ వరకు వ్యాపిస్తుందని ఈ ఉద్యోగి అన్నాడు.

కాంగ్యే, మంచూరియా సరిహద్దుకు 25 మైళ్ల దూరంలో వుంది.

మంచూరియాకు కేవలం 55 మైళ్లలో మిత్రరాజ్య సైన్యాలు

ప్యాంగ్ యాంగ్‌లో విడివిడిగా పోరు

సోల్, అక్టోబర్ 22—

ఉత్తరకొరియాలో పురోగమిస్తున్న మిత్రరాజ్య సైన్యాలు మంచూరియా సరిహద్దుకు 55 మైళ్ల దూరంలో చేరుకున్నట్లు నేటి రాత్రి ఇక్కడకు చేరిన వర్తమానాలు తెలుపుతున్నవి.

దక్షిణ కొరియన్, అమెరికన్ సైన్యాలు ఉత్తర కొరియాలో బహుముఖ పురోగమనం సాగిస్తూ, ఒకప్పుడు అజేయ మనిపించుకొన్న ఉత్తరాది సేనల యుద్ధ పాటవాన్ని ధ్వంసం చేస్తున్నాయి.

ఉత్తర కొరియన్ సైనికులసంఖ్య ఇప్పుడు 50,000 కంటె కూడా తక్కువగా వున్నదని మిత్రరాజ్య సైన్యానికి చెందిన ఒక గూఢచారి ఉద్యోగి అన్నాడు.

మంచూరియా సరిహద్దును సమీపిస్తున్న మిత్రరాజ్య సైన్యాలు చంగ్‌చన్ నదికి దగ్గరగా వున్న తైస్యాంగ్ పట్టణంవద్ద నున్నవని పర్యాలోకన వైమానికులు తెలుపుతున్నారు. తైస్యాంగ్ సినాన్జూకు ఈశాన్యంగా సుమారు 45 మైళ్ళ దూరంలో వుంది.

అయితే ఈ వార్త ఇంకా మిత్రరాజ్య భూతల సైనికదళాలద్వారా ధృవపడలేదు. తైస్యాంగ్ చేరుకున్నది ఏడవ దక్షిణ కొరియన్ డివిజన్ సైనికులై వుండవచ్చునని పరిశీలకులు అన్నారు.

ప్యాంగ్ యాంగ్‌కు ఉత్తరంగా దింపబడిన అమెరికన్ పారాషూట్ సైనికులతో మిళాయింపు కావడానికి ముందు కామన్వెల్త్ సైనికుల పటాలం యోంగ్యూదగ్గర ఉత్తర కొరియన్ సైనికుల ప్రతిఘటన నెదుర్కొన్నది. యోంగ్యూ, ప్యాంగ్‌యాంగ్‌కు ఉత్తరదిశను 20 మైళ్ల దూరంలో వుంది.

ప్రత్యేక ముట్టడిదళం

అమెరికన్ టాంకుల తోడ్పాటుతో ఒక దక్షిణ కొరియన్ ప్రత్యేక ముట్టడిదళం ఒక నిర్దిష్టమైన కార్యభారాన్ని నిర్వర్తించడం కోసం మంచూరియా సరిహద్దుకు 70 మైళ్ల దూరంవరకు శీఘ్ర పురోగమనం సాగించింది. యుద్ధ ఖైదీలను విడిపించడమే ఈ ప్రత్యేక కార్యభారమై వుండవచ్చు.

ఉత్తర కొరియా తూర్పు కోస్తాలో పురోగమిస్తున్న దక్షిణ కొరియన్ సైనికులు హాంహంగ్ [illegible] 50, 60 మైళ్ల వరకు [illegible] ఉత్తర కొరియన్ సైనికులను [illegible].

అమెరికన్ పేరాషూట్ సైనికులు ప్యాంగ్‌యాంగ్‌కు ఉత్తరంగా శుక్రవారంనాడు దిగడానికి ముందే రాజధానినుంచి 30,000 మంది ఉత్తర కొరియన్ సైనికులు తిరోగమించారని ఒక గూఢచారి శాఖ ఉద్యోగి అన్నాడు.

ఉత్తర కొరియాలో ఇంకా ముందుకు చొరబడడం నిమిత్తం సుక్‌చన్, సున్‌చన్‌లదగ్గర కేంద్రీకరించబడివున్న దక్షిణ కొరియన్, అమెరికన్ సైనికులకు సహాయంగా కొత్త అమెరికన్ దళాలు నేడు అక్కడకు వెడుతున్నవి.

సినాన్‌జూకు ఉత్తర దిశగా పలాయనం సాగిస్తున్న ఉత్తర కొరియన్ కాన్వాయిలపై మిత్రరాజ్య విమానాలు నిన్న పగలు రాత్రికూడా బాంబులు వేశాయి.

ఉత్తర కొరియన్ సేనల అదుపులో ఇప్పటికి వున్న పట్టణాలపై ఇవి పది లక్షల కరపత్రాలను

(మిగతా 8 వ పేజీలో)

గత శుక్రవారం సాయంత్రం విజయదశమి సందర్భంగా ఢిల్లీలోని గాంధీ మైదానంలో జరిగిన రామలీల ఉత్సవాన రావణుని (పాత్రధారి) నిర్జించడంతో కృతకృత్యుడవు కావలసిందని శ్రీరాముని (పాత్రధారి) ఆశీర్వదించడంలో భాగంగా తిలకమద్దుతున్న ప్రెసిడెంట్ ప్రసాద్

ఇండో-చైనాలో మరొక సరిహద్దు స్థావరంనుంచి ఫ్రెంచి సేనల ఉపసంహరణ

కోస్తా పట్టణం మాంకే కూడా ఖాళీ చేయబడుతున్నదట

హానోయ్ అక్టోబర్ 22—

ఉత్తర ఇండో-చైనా సరిహద్దులో తమకు గల మరొక స్థావరం లాక్‌బిన్‌ను ఫ్రెంచి సేనలు ఖాళీచేసినట్లు నేడు ప్రకటించబడింది. నెలరోజుల ఈమధ్య దీనితో ఫ్రెంచివారు సరిహద్దులో మొత్తం ఏడు సైనికస్థావరాలను ఖాళీ చేశారన్నమాట.

లాక్ బిన్, లాంగ్సన్ దుర్గానికి ఆగ్నేయంగా సుమారు 12 మైళ్ళ దూరంలో వున్నది. ఈ దుర్గాన్ని ఖాళీచేయడం పూర్తిఅయినట్లు నేడు అధికారరీత్యా ప్రకటించబడింది.

టోంకింగ్ రాష్ట్ర రాజధాని హానోయ్‌కి ఈశాన్యంగా 150 మైళ్ళలో చైనీస్ సరిహద్దులో వున్న కోస్తా పటణం మాంకే నుంచికూడా ఫ్రెంచి సైనికదళాలు ఉపసంహరించుకోబడుతున్నట్లు వార్తలు వస్తున్నవి. అయితే, అవి ఇంకా ధ్రువపరచబడలేదు.

లాక్‌బిన్‌ను ఖాళీ చేయవలసివచ్చిన మొత్తం 3,000 మంది కూడా సురక్షిత స్థానాలను చేరినట్లు ఒక సైనిక ప్రతినిధి వివరించేశారు.

పైన పేర్కొనబడిన రెండు దుర్గాలను ఖాళీచేసి వస్తున్న పటాలాలను కలుసుకోడానికి నేను ఫ్రెంచి యుద్ధతంత్ర నిపుణుడు జనరల్ అల్ఫాన్స్ జువాన్ సుమారు 40 మైళ్ళ దూరం కుంభ వృష్టిగా పడుతున్న మాన్సూన్ వర్షంలో జీప్‌కారులో ప్రయాణం చేసి తిరిగి వచ్చి, "ఇంక ఫ్రెంచి సేనలు తిరోగమించడం అంటూ వుండదు సైనిక పరిస్థితి నేను చక్కగా పరిశీలించిన మీదటే ఈ మాట చెబుతున్నా" నని తెలియజేశాడు.

వియట్‌మిన్ సైనిక దళాలతో కలిసి పోరాడే నిమిత్తం 15,000 మంది చైనీస్ కమ్యూనిస్టు సైనికులు సరిహద్దునుదాటి ఇండో-చైనాలో ప్రవేశించారనే వార్తను ఫ్రెంచి హైకమిషనర్ లియోన్ పిగ్నాన్ ఖండించలేదు; ధ్రువపరచనూ లేదు.

ఇంతటినుంచి సైనిక రహస్యాలకు సంబంధించినంతవరకు మాత్రమే వార్తలపై సెన్సార్ విధానం అమలు జరపబడాలని తాము ఉత్తరువు చేశామని ముష్యూర్ పిగ్నాన్, ఫ్రెంచి ఇండో చైనా అసోసియేటెడ్ రాష్ట్రాల శాఖా మంత్రి ముష్యూర్ జీన్ లెటోర్న్యూ కూడా నేడిక్కడ పత్రికా విలేకరులకు విశదం చేశారు.

ఫ్రెంచి యుద్ధతంత్రనిపుణుడు జనరల్ జువాన్, ముష్యూర్ లెటోర్న్యూ కూడా టోంకింగ్ రాష్ట్రంలో మూడు రోజులపాటు పర్యటన జరిపి నేడు సైగాన్‌కు తిరిగి వెళ్లారు. ఈ రాష్ట్రంలోనే ఫ్రెంచి సేనలు నెలరోజులలో ఏడు సైనిక స్థావరాలను ఖాళీచేసి హానోయ్‌కి చుట్టూవున్న రెడ్‌నది డెల్టా ప్రాంతంలోని కొత్త రక్షణ స్థావరాలకు తిరోగమించవలసి వచ్చింది.

ఫ్రెంచి సేనల ఉపసంహరణ ఫలితంగా చైనాలోని క్వాంగ్సీ రాష్ట్రాన్ని, ఖాళీచేయబడిన దుర్గాలు డోంగ్-డాంగ్, లాంగ్సన్‌ల మీదుగా పర్వత సంకులవనది గమించి పూలాంగ్ థౌంగ్‌ను కలుపుతున్న సుమారు 60 మైళ్ల పొడవు రైలు రోడ్డు మార్గాలు విప్లవకారులకు హస్తగతమైనాయి. అయితే, ఈ రోడ్డులను, రైలుమార్గాలను ఫ్రెంచి సేనలు పనికిరాకుండాచేసి మరీ ఆ ప్రాంతాలను ఖాళీచేశాయి.

ప్రస్తుతం ఫ్రెంచివారి ఆధీనంలోవున్న మండలంలో వియట్‌మిన్ గెరిల్లాలు రహస్యంగా ప్రవేశించకుండా తగు కట్టుదిట్టాలు చేయబడ్డాయట.

ప్రస్తుత సైనిక పరిస్థితినిగురించి వివరిస్తూ ముష్యూర్ పిగ్నాన్ ఇలాఅన్నాడు:

"వియట్‌మిన్ సేనల దాడులను ఫ్రెంచి యూనియన్ పటాలాలు విడివిడిగా ప్రతిఘటించే రోజులు పోయాయి.

"ఉత్తరువు అందిన తక్షణమే ఎక్కడకు పడితే అక్కడకు శరవేగంతో తరలిపోగల విధంగా ఇప్పుడు, మూడు, నాలుగు ఫ్రెంచి పటాలాలను కలిపి ఒక్కొక్క సేనక్రింద పనిచేసే

(మిగతా 2 వ పేజీలో)

దుర్గాదేవికి బలి

కాశీ, అక్టోబర్ 22—

కాశీ కవాస్లరోగం దుర్గాదేవి ఆలయంలో నవరాత్ర్యుత్సవాలు జరుపుతున్న ఒక సాధువు, దేవికి తన నాలుకను బలియిచ్చాడు.

దుర్గాదేవి వుత్సవాల సందర్భంలో ఆయన ఈ బలి యివ్వగలనని మొక్కుకున్నాడట.

విజయదశమినాడు కటిక్కన కత్తితో నాలుకను కోసి దేవి పాదపద్మాలముందు పడవేశాడు.

"ప్రపంచశాంతికి పరమశత్రువులు దారిద్ర్య, క్షుద్బాధలే"

—శ్రీ బి. యన్. రావు స్పష్టీకరణ

న్యూయార్క్, అక్టోబర్ 22—

దారిద్ర్య, హీనమైన జీవనవ్యయ ప్రమాణాలు—[illegible] శాంతి సుస్థిరతకు ప్రజల శత్రువులై నిలుస్తున్నవని భారత ప్రజల సుదృఢాభిప్రాయమని మిత్రరాజ్యసమితిలో ఇండియా శాశ్వత ప్రతినిధి శ్రీ బెనెగల్ నరసింగరావు నేడిక్కడ స్పష్టంచేశాడు.

నేడిచ్చట టౌన్‌హాల్ క్లబ్‌లో ఉపన్యసిస్తూ, ఆయన ఇంకా క్రింది విధంగా వివరించాడు:

"దురాక్రమణోద్దేశ పూర్వకమైన కమ్యూనిజమే ప్రపంచశాంతికి అన్నింటికంటె ప్రబలతరమైన శత్రువని అమెరికాలో అధిక సంఖ్యాకంగా ప్రజలు భావిస్తూ వుండవచ్చు.

"కాని, భారత ప్రజలు, తక్కిన ఆసియా దేశాల ప్రజలు కూడా వెనుకబడ్డ దేశాల ప్రజల జీవన వ్యయ ప్రమాణాలను అభివృద్ధి పరచడంపై దృష్టినంతను కేంద్రీకరించడం ద్వారానే స్థిరశాంతి సాధించబడగలదని విశ్వసిస్తున్నారు.

"ప్రపంచశాంతి పరిరక్షణకై నెలకొల్పబడిన మిత్రరాజ్యసమితివంటి మహత్తర సంస్థ అన్నింటి కంటె ముఖ్యంగా లోకంలో దారిద్ర్య దురాక్రమణ భయాలను నిర్మూలించడానికి కృషిచేయవలసి వున్నదని మా అభిప్రాయం.

"గడచిన మహాయుద్ధంలో అమెరికా ప్రజలు మొత్తం 1 30,000 కోట్ల డాలర్లను వ్యయం చేసినట్లు అంచనా వేయబడింది. ఈ మొత్తంలో [illegible]

"ఇటీవల నేనొక సందర్భంలో వివరించినట్లు, ప్రపంచ శాంతి సాధక సంస్థ అయిన మిత్రరాజ్య సమితి నిర్వహణ వ్యయం నాటకు సగటున ఒక్క యాటంబాంబు నిర్మాణానికి కావలసిన సాధన సామగ్రి మున్నగువాటి వ్యయంపై సాలీనా అయ్యే వడ్డీకంటె కూడా తక్కువ.

"పరమాణు విచ్ఛేదన వ్యాపారంలో ఉత్పత్తి అయ్యే కొన్ని కొన్ని ద్రవ్యాలు చికిత్సాతీతములని ఇంతవరకు భావించబడుతున్న కొన్ని రోగాలను కుదర్చడానికి అద్భుతంగా ఉపయోగపడుతున్నవని ఒక ప్రఖ్యాత అమెరికన్ శస్త్ర చికిత్సకుడు నాకు తెలియజేశాడు.

"కనుక, ఆత్మరక్షణ అనే పేరుతో మారణాయుధాల నిర్మాణానికై అపారంగా వ్యయపరచబడుతున్న ధనంలో వైద్యశాస్త్ర పరిశోధనలకై కొన్ని వంతులను వినియోగించినప్పటికీ నేడు ప్రపంచ ప్రజానీకం అనుభవించవలసి వస్తున్న అనేక విధములైన రోగాలను నివారించడం సాధ్యం కాగలదు.

"ఈ సందర్భంలో అగ్రరాజ్యాల మధ్య శాంతి సంప్రతింపులు జరగాలని మిత్రరాజ్యసమితి శాఖా సంఘంలో చేయబడిన సూచన ఆమోదించబడి, శాంతి సాధనకై జరిగే హృదయపూర్వక కృషి ఫలప్రదం కాగలదని ఆశిస్తున్నాను."

అక్టోబర్ 24 వ తేదీని జరగనున్న మిత్రరాజ్యసమితి వార్షికోత్సవం సందర్భంలో ఇండియా ప్రతినిధి శ్రీ బి. ఎన్. రావు ఈ క్రింది సందేశాన్ని పంపి వున్నారు:

"ప్రస్తుతం కొనసాగుతున్న జనరల్ అసెంబ్లీ సమావేశం మిత్రరాజ్యసమితి చరిత్రలో అత్యంత క్లిష్టమైన ఘట్టంగా పరిణమించవచ్చు. నవచైనాకు ప్రాతినిధ్యం, కొరియాలో శాంతిపునస్థాపన, జెరూసలెంకు అంతర్జాతీయ నగర ప్రతిపత్తి మున్నగు అనేక అత్యంత ముఖ్యమైన సమస్యలను గురించి చర్చలు జరుగుతున్నవి. ఈ సమస్యలన్నీ కూడా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించకపోయినట్లయితే మరింతగా అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితికి దారితీయగలవనడానికి ఏమీ సందేహంలేదు.

"ఏమైనా, మిత్రరాజ్యసమితి క్రమంగా తన ప్రాబల్య గౌరవాలను ఇనుమడింపజేసు కొంటున్నదని, దానికి కూడా పాత నానాజాతి సమితిగతే పట్టవచ్చుననే భయసందేహాలకేమీ అవకాశం లేదని ఇప్పటి ప్రతినిధివర్గాల వారంతకూడా ఇప్పుడు భావిస్తున్నారు. మిత్రరాజ్యసమితి వార్షికోత్సవాలు ప్రారంభంకానున్న ఈ సమయంలో ఇటువంటి భావాలు నెలకొనడం శుభావహమే నాడు.

"మిత్రరాజ్యసమితికే ఉద్వాసనం జరిగిననాడు వసుధైక ప్రభుత్వస్థాపన విషయమై మనం కంటున్నకలలన్నీ కల్లలై పోక తప్పదు."

నేడు ప్రకటించబడిన ఈ సందేశం రికార్డు చేయబడింది. దీనిని మిత్రరాజ్యసమితి రేడియో అక్టోబర్ 24 వ తేదీని ప్రచారం చేస్తుంది.

సినీమా సామగ్రి



స్రీవోస్ట్ మాగ్నస్
ఇంపెరో ఆల్ఫా
స్టూడియో లైట్స్
మొవియోలా
ప్రింటర్
కన్వర్టర్స్

మీ థియేటర్‌కు కావలసిన సమస్త సామగ్రి ఉత్తర ప్రత్యుత్తరాలు పూర్తిగా ఇంగ్లీషులోనే

Agents for S.E.M. make CINEMA CARBONS

XACA (INDIA) LTD.,
Lohar Chawl, Gopal Nivas,
Bombay-2.

టెలిగ్రాములు : "XACA" బొంబాయి.

ఆంధ్ర జిల్లాలకు సబ్ ఏజెంట్లు: నిరోలెవ్ సేల్స్ అండ్ సర్వీస్, గుంటూరు.

కావలెను

ల్లి మునిసిపల్ ఆఫీసులో ఈ క్రింది పుద్యోగములకు దరఖాస్తులు 4-11-50 అంగీకరింపబడును. పూర్వానుభవం, తెగ మొదలైనవి వివరములుగా తెలుప

పీజిక్సు మైనర్‌తో కూడిన మైన్సు
జీతం రు. 75-5-145.

ఓవర్‌సీయరు.
జి.ఓ. 149. యల్.సి. —25.1.1944 మేరకు క్వాలిఫికేషన్లు యుండవలెను.
జీతం రు. 70-3-115.

డ్రైవరు.
జి.ఓ. 4038, యల్.సి. —21.11.1940 మేరకు క్వాలిఫికేషన్లు యుండవలెను.
జీతం రు. 35-1-50.

మెటర్నిటీ మరియు శిశు సంరక్షణ శాలకు హెల్తు విజిటరు. —జీతం రు. 60-2-100.

అనకాపల్లి 17-10-1950 } యస్. సీతారామయ్య నాయుడు, కమీషనరు.



మా వద్ద స్టాకులో సిద్ధముగానున్నది. వరి క్రొత్త 7/10 రస్సల్, మ్యాబిలి, 8 హా. ప. లిస్టర్ 20/22. హా. ప. 4. వై. హెచ్. అర్. రస్టన్, 12/18 హెచ్. పి. కె. బి. హైపు నేషనల్, 10 హా. ప. యూనిఫోవ్ మరియు రీకండిషన్ అయిన ఇతర ఇంజనులు గలవు.

TEE YEN BEE MILL STORES,
55, Thambu Chetty Street,
Post Box No. 1756, MADRAS-1.

మోలటోవ్‌తో తూర్పు జర్మనీ విదేశాంగ మంత్రి చర్చ

లండన్, అక్టోబర్ 22— ఎనిమిది యూరప్‌దేశాల విదేశాంగ మంత్రుల సమావేశం నిమిత్తం ప్రేగ్‌కు వచ్చిన రష్యా డిప్యూటీ ప్రధాని మోలటోవ్‌ను నేడు తూర్పు జర్మనీ విదేశాంగ మంత్రి కలుసుకుని మాట్లాడాడని టాస్ వార్తాసంస్థ ఒక వార్తను ప్రకటించింది.

అమృతసరన్నుకు విరసన తెలుపుతూ పాటియాలా వర్తకులు ఆదివారంనాడు హర్తాళ్ జరిపారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్ర దినపత్రిక

1950 అక్టోబరు 24, మంగళవారం

ఉత్తర దక్షిణ ధ్రువాలు

అఖిలభారత హిందూమహాసభ ఎన్నికలకు నిలిచి పోటీ చేస్తుందని అధ్యక్షులు డాక్టర్ యన్. బి. ఖరే నాగపూర్‌నుంచి ప్రకటిస్తున్నారు.

సంతోషం.

డిసెంబరు నెలాఖరున పూనా నగరంలో జరగబొయ్యే మహాసభ వార్షిక సమావేశంలో ఎన్నికల కార్యక్రమం నిర్ణయించబడుతుందట.

మంచిదే.

వార్షిక సమావేశం జరిగి కార్యక్రమం నిర్ణయం కావడానికి [illegible] కొంత వ్యవధికావలసివున్నా, మహాసభ లక్ష్యం మాత్రం అధ్యక్షులు తడుముకోకుండా ముందుగానే ప్రకటిస్తున్నారు.

కాంగ్రెసుకు అధికార భ్రష్టత కలిగించడమే హిందూమహాసభ పరమ లక్ష్యమట. అందుకుగాను ఎన్నికలలో ఏ 'లెఫ్టిస్ట్' పార్టీతోనైనా చేతులు కలిపేందుకు సిద్ధంగా వున్నామంటారు మహాసభ అధ్యక్షులు.

హిందూమహాసభ ఆశయాదర్శాలేమిటో, వివిధమైన జాతీయ, అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి మహాసభ అనుసరించదలచిన మార్గాలేమిటో ఈ ముక్తసరి ప్రకటన బోధపరచదు.

ఒక్క ఆశయం మాత్రం అసందిగ్ధంగా స్పష్టపరచబడింది: (ఏవిధంగానైనా) 'కాంగ్రెసును అధికారంలోనుంచి తరిమివేయడం'. బ్రాకెట్టులో అన్నమాటలు హిందూ మహాసభ అధ్యక్షుడివి కావు మావి.

ఆ మాటలను మేము ఉద్దేశపూర్వకంగానే అంటున్నాము. కాంగ్రెసును కూలదోసేందుకు 'ఏ లెఫ్టిస్ట్ పార్టీతోనైనా చేతులుకలుప సిద్ధంగా వున్నాము' అన్న అధ్యక్షుని పలుకులను మేము పైవిధంగా నిర్వచిస్తున్నాము.

సోషలిస్ట్, కమ్యూనిస్ట్ పక్షాలు రెంటినీ మినహాయిస్తే, కులగోత్రాలు చెప్పుకో దగిన 'లెఫ్టిస్ట్' పక్షాలు దేశంలో ఆట్టే లేవు.

పై రెండు పార్టీలలో నైనా శానవలంబించిన విధ్వంసక, హింసా కార్యక్రమంవల్ల కమ్యూనిస్ట్ పార్టీ అనేకరాష్ట్రాలలో నిషేధించబడివుంది. ఇటీవల బయల్పడిన ఈ పార్టీ రాజకీయాలను బట్టి ఇంతవరకు పీ రవలంబిస్తూ వచ్చిన విధానంలోనేమి, పార్టీ పెద్దల దృక్పథంలోనేమి ఏవిధమైన మార్పుగాని వచ్చిన జాడ కనుపించదు.

అట్టి స్థితిలో హిందూమహాసభ లెఫ్టిస్ట్ పార్టీలలో ఒకటైన కమ్యూనిస్ట్ పార్టీతో సహకరించి పనిచేయడానికి సిద్ధంగా వున్నదేమో హిందూ మహాసభ నాయకులు మరికొంత విశదం చేయవలసి వుంటుంది.

పలుకుబడిగల 'లెఫ్టిస్టుల' లో కమ్యూనిస్టులను తప్పిస్తే మిగిలేవారు సోషలిస్టులు. సోషలిస్టులకూ హిందూ మహాసభకూ లక్ష్యంలోగాని, విధానంలోగాని సామ్య మెంతవరకు కుదురుతుంది? ఆర్థిక, రాజకీయ, అంతర్జాతీయ విధానాలలో సోషలిస్ట్ సిద్ధాంతాలను చూచాయగానైనా మహాసభ ఆమోదిస్తుందా?

సంస్థానాధిపతులను గురించి, పరిశ్రమలు జాతీయం చేయబడడం గురించి, ఆర్థిక ప్రమాణాలనుగురించి, భూసంస్కరణలను గురించి, మైనారిటీల హక్కులను గురించి, పాకిస్థాన్ పట్ల అనుసరించవలసిన విధానాన్ని గురించి సోషలిస్టులకూ, హిందూ మహాసభకూ పొత్తు సంభవమేనా?

ప్రజ తెలిగినంతవరకు హిందూ మహాసభ ఆర్థిక రంగంలో అభ్యుదయకరమైన సంస్కరణ లేవీ ప్రకటించినట్టు కానము. ధనిక నిర్ధన భేదాన్ని తుదముట్టించి, కర్షక కార్మిక జన శ్రేయానికై పాటుబడడం హిందూమహాసభ ఇకముందు నేర్చుకోవలసివుంటుంది. రాజకీయ రంగంలో మతాతీతమైన ఉదారాశయాలంటే హిందూ మహాసభకు ఏవగింపు. ఈ విధంగా ఉత్తర, దక్షిణ ధృవాలకున్నంత సామీప్యంతో హిందూమహాసభ సోషలిస్ట్ పార్టీతో పొత్తు కలుపుకుంటుంది కాబోలు!

ఇంతకూ లెఫ్టిస్ట్ పార్టీలతో చేరటానికి సిద్ధంగా వున్నామని హిందూ మహాసభ వారన్నారేగాని, 'లెఫ్టిస్ట్'లెంతవరకు ఇందుకు సంసిద్ధులో దేశం ఇంకా తెలుసుకోదగిన స్థితిలో లేదు.

తుదకు, ఈ విచిత్ర దాంపత్యం మాట ఎట్లావున్నా, ఈ ప్రకటనలో ద్యోతకమైన హిందూమహాసభవారి విపరీత చిత్తవృత్తి మాత్రం దేశానికి కనువిప్పుగా వుండక తప్పదు.

యూరప్ రక్షణ

జర్మని సైన్యంతోసహా కొత్తదళ నిర్మాణానికి ఫ్రెంచి ప్రణాళిక

బ్రిటిష్‌సైన్యం వుండకపోవచ్చునట

పారిస్, అక్టోబర్ 22— జర్మన్ సేనలతోసహా యూరోపియన్ రక్షణకు సైనికదళం నిర్మాణానికి దోహదమివ్వదగు ఒక ప్రణాళికను మంగళవారంనాడు ఫ్రెంచి ప్రధాని పెట్టదించగలడని విశ్వసనీయమైన వర్గాల ద్వారా తెలుస్తున్నది.

జర్మనీ పునరాయుధధారణ విషయంపై ఫ్రాన్స్ వైఖరిని వివరిస్తూ రేపు అసెంబ్లీలో ప్రధాని చేయనున్న ప్రకటనలో ఈ ప్రణాళిక వెల్లడి కావచ్చునని తెలుస్తున్నది.

యూరోపియన్ ఫెడరేషన్ నిర్మాణానికి ఇది ఒక శరతుగా ఫ్రెంచిప్రధాని పేర్కొనవచ్చునట.

ఫ్రెంచి ప్రధాని, విదేశాంగమంత్రి దేశరక్షణ శాఖామంత్రి కలిసి నేటిరాత్రి ఈ ప్రణాళికను తయారు చేస్తున్నారు.

రేపు ఫ్రెంచి మంత్రివర్గం సమావేశమౌతుంది.

దీనికి ఫ్రెంచి విదేశాంగమంత్రి ష్యూమన్ పేరు పెట్టబడింది; యూరప్ రక్షణకు ఈ ప్రణాళిక ద్వారా షూమన్ సూచించగల సైన్యంలో బ్రిటిష్ సైనికదళాలు వుండబోవని కూడా కొందరు అభిజ్ఞులు సూచిస్తున్నారు.

అమెరికాలో యుద్ధావసర వస్తువుల ఉత్పత్తి

అల్యూమినియంపై కంట్రోల్ సంభవం

వాషింగ్టన్, అక్టోబర్ 22— అమెరికాలో రక్షణ సన్నాహాల నిమిత్తం సాలుకు 1800 కోట్ల డాలర్లు ఖర్చు పెట్టబడుతున్న సందర్భంలో అమెరికన్ జాతీయోత్పత్తుల పర్యవేక్షణ సంఘం యుద్ధ సామగ్రికి అవసరమైన అల్యూమినియంను ప్రత్యేకప్రయోగావసరమైన సైకిళ్లు మున్నగు వాటికి వినియోగం కాకుండా నిషేధించవచ్చునని, లేదా కంట్రోల్ చెయ్యవచ్చునని తెలుస్తున్నది.

మిత్రరాజ్యసమితికి కార్యదర్శి ఎన్నిక

అగ్రరాజ్యపంచకం చర్చ

లేక్‌సక్సెస్, అక్టోబర్ 23— మిత్రరాజ్యసమితికి కొత్త కార్యదర్శిని ఎన్నుకొనడం విషయమై ఒక నిర్ణయం చెయ్యడంకోసం బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, రష్యా, చైనాల ప్రతినిధులు నేడు న్యూయార్కులోని అమెరికన్ ప్రతినిధివర్గం కార్యాలయంలో సమావేశమౌతున్నారు.

తమ నిర్ణయాన్ని వీరు రేపటిలోపుగా భద్రతా సంఘానికి తెలియజేయవలసి వున్నారు.

రాకెట్ బాంబుల ఇతోధికోత్పత్తి

వాషింగ్టన్, అక్టోబరు 22— రాకెట్ బాంబుల సలహాదారుడొకడు అమెరికా రక్షణ మంత్రికి సహాయంగా నియమించబడగలడని, రాకెట్ బాంబుల ఉత్పత్తిని ఇతోధికం చేయడమే దీని ఆశయమని తెలుస్తున్నది.



టిబెట్ వ్యవహారాలలో ఇండియాకుగల ప్రాబల్యాన్ని పరిగణించడానికి చైనా సమ్మతించిందట
("ఫ్రీ యిండియా" సౌజన్యంతో)

ఆషామాషీ

"బ్రహ్మకైనను పుట్టును రిమ్మ తెగులు" అన్నారు. ఆ తెగులు పరాకు చిత్తగించడమే నని నా గట్టి అనుమానం. అన్యథాయత్త చిత్తుడై వున్న క్షణంలోనే బ్రహ్మ ఈ సృష్టిని చేసి వుండాలి. లేకపోతే, అంతులేనన్ని అవకతవకలు జరిగేవా? బంగారానికి వన్నెవుంటే తావి లేదు; కోయిలకు పాట వుంటే రూపు లేదు, పాముకు పడగలో మణి, కోరలలో విషం; గులాబికి కాడచివర పువ్వు, కాడంతా ముళ్లు; ప్రభాతం మురిపెం పది నిమిషాలు, ఇంద్రధనుస్సు [illegible] కోటికో, కోటికో, భగవత్సృష్టిలో [illegible] విషయంలోనైనా ఒక తీరూ [illegible] వుంటేనా! యవ్వన మిచ్చినవాడు వృద్ధాప్యాన్ని ఎందుకు వంపకం చెయ్యాలో చెప్పండి; బ్రతుకు నిచ్చినవాడు చావు నెందుకు తగలాటం చెయ్యాలో ఆలోచించండి; ఈ విధంగా అన్నీ వైరుధ్యాలే, అన్నీ ద్వంద్వాలే. వెలుగు వెనకే చీకటి, కలిమి వెన్నంటే లేమి. వృద్ధి వెన్నుకన్నుతూనే క్షయం, సంతోషం వరసనే దుఃఖం, ప్రేమ గర్భంలోనే ద్వేషం, ఒక్క మాటలో, అమృత కలశంలోనే విషం చుక్క! సృష్టిచేసే సమయంలో ఎంత పరాకుగా లేవిదే ఆ పొరబ్రహ్మదేవుడు ఇన్ని పొరపాట్లు చేసివుంటాడు!

బ్రహ్మకే ఇంత పరాకు వుండగా ఆయన పుట్టించిన మనకు ఇందులో ఒక అంశ వుండడం అబ్బురమా? తక్కిన వారి మాట ఏమోగాని, నేను తరచు పరాకు చిత్తగిస్తుంటాను. ముట్టించిన సిగరెట్టును ముట్టించిన వెంటనే పరాకుగా పారవేసి కొత్తదాన్ని ముట్టించడం, కాలుతున్న సిగరెట్టుతో కట్టు గుడ్డలను కాల్చుకోవడం మనకు మామూలు. తిండి తినిందీ, లేనిదీ తరచు జ్ఞాపకం లేకపోవడం మనకు రివాజు. కొన్ని గంట లోపల గొడుగును పారవేయడం, రోజున్నర లోపల ఫౌంటెన్ పెన్ జారవిడవడం మన రికార్డు. పోస్టు బిళ్లలను డబ్బాలో వేసి, ఉత్తరాన్ని భద్రంగా వెనక్కి తెచ్చింది మాత్రం ఒక్కసారే; అరటిపండు పారవేసి, తోలు తిన బోయింది రెండు మూడు పార్లే.

మన లోపాలను చూచి లోకులు నవ్వుతుంటే, పెద్దవారితో పోలిక పెట్టుకుని వాటిని కమ్మివేసుకోడానికి ప్రయత్నించడం మానవ స్వభావం. పొగత్రాగడం తప్పంటే, మాజినీ, మార్క్స్‌లు మొదలుకొని చర్చిల్, స్టాలిన్ లవరకు అన్ని రకాల పెద్దలలో ఎందరో పొగత్రాగే వారే కారా అని రెట్టిస్తాము. చుట్టముక్కలకు డబ్బులు లేక, ఒకసారి మాజినీ "క్లోక్"ను తాకట్టు పెట్టాడనికూడా చెబుతాము. మితిమీరిన ఖర్చులు తగవంటే, డ్యాస్టవస్కీ, గోల్డ్‌స్మిత్ పగ్గెరాలు పొదుపరితనానికి ప్రఖ్యాతిగన్నవారా అని అడుగుతాము. లేదా, శ్రీ సి ఆర్. దాసును, ప్రకాశంపంతులుగారికి ఏమి లోపం వచ్చిందంటాము. మళ్లీ మాట్లాడితే, పోయిన నిన్నను గురించి, పుట్టని రేపునుగురించి దిగులుపడక, నేటి మాధుర్యాన్ని నేడే గ్రోలాలని ఉమర్ ఖయాం చెప్పిన పద్యాన్ని అప్పచెబుతాము. పెద్దలతో పోలికలు వెతుక్కోవడం ప్రారంభిస్తే, అసలు కమ్మివేసుకోరాని లోపమే వుండదేమో! "నల, ధర్మజులే ఆడలేదా?" అని తప్పొప్పు, మద్యపానం కూడ ఎందుకు, "దేవతలు సురాపానం చేసేవారు గానా?" అని పేర్కొనవచ్చు.

తక్కిన లోపాలను నేను సమర్థించినా, సమర్థించకపోయినా, పరాకు చిత్తగించడం మాత్రం తప్పు కావంటాను. అసలది లోపమే కాదంటాను. ఏ పనిలోనో, పాటలోనో చిత్తం పూర్తిగా హత్తుకున్నందువల్లనే తక్కిన ప్రపంచాన్ని మరచిపోవడం తటస్థిస్తుంది. పరధ్యాన అనే పదాన్ని బట్టే ఇది స్పష్టం; ధ్యాన ఒకదానిపై పూర్తిగా లగ్నమైనందునే తక్కిన అన్నింటిపట్ల పరధ్యాన ఏర్పడుతుంది. ప్రాచీనకాలపు ప్రఖ్యాత గ్రీక్ ఖగోళ శాస్త్రజ్ఞుడు థేల్స్—గ్రీసు కడుపున పుట్టిన ఏడుగురు మహామేధావులలో ఒకడుగా ఈయన లెక్కకు వస్తాడు—బాలుడై వుండగా నక్షత్రాల వంక తదేకంగా చూస్తూ, మురుగుసీళ్ల గుంటలో [illegible] పడినందుకు కడుపు చెక్కలయ్యేటట్టు నవ్వి, "నీ కళ్ల యెదట వున్న వాటిని కానలేనివ్వు చుక్కలను చూచి ఏమి తెలుసుకుంటావు?" అని వెక్కిరించినవారు తెలివితక్కువవారు. ఆ బాల్యంగా చుక్కలపై అంతగా చూపు పెట్టబట్టే. తర్వాత కొన్ని శతాబ్దాలకుగాని ధ్రువపడని అనేక ఖగోళశాస్త్ర సత్యాలను ఆయన జోస్యం చెప్పినట్టు చెప్పగలిగాడు.

పరధ్యాన పాపమేమీ కాకపోయినా, మరీ మితిమీరితే ప్రాణాలకే మోసం తెచ్చిపెట్టవచ్చు. ప్రాచీనకాలపు ప్రసిద్ధ గ్రీక్ గణితశాస్త్రవేత్త ఆర్కిమిడిస్ (ఆయన తన కాలానికి గొప్ప ఇంజనీర్ కూడా) రేఖాగణితంలో తలమునకలౌతూ అన్నపానీయాల మాటే మరచిపోయేవాడు. పట్టుబలవంతంగా స్నానాగారంకు (పబ్లిక్ బాత్స్) లాక్కువెడితేనే తప్ప, స్నానమైనా చేసేవాడుకాదు. అక్కడైనా తలంటుకుంటూ, నూనె పట్టించబడిన తన వొంటిమీద త్రిభుజాలూ, చతుష్కోణాలూ గీసుకుంటూవుండేవాడు. ఇంతగా తన లోకంలో తాను బ్రతికేవాడు కాబట్టే, చివరికి ఆయన కటికి చావు చావవలసివచ్చింది. తన నివాస స్థానమైన సైరక్యూస్ పట్టణాన్ని రోమనులు పట్టుకున్నప్పుడు ఆర్కిమిడిస్ తన లెక్కల గొడవలో తా నున్నాడు. పెద్ద పోరు సాగడం, పరిసమాప్తిచెందడం ఆయన కానలేదు సరిగదా, "మా ముఖ్య సేనాని మార్సెల్లస్ నిన్ను తోడుకు రమ్మన్నాడయ్యా!" అంటూ వచ్చిన రోమన్ సైనికుడు పెట్టిన పొలికేకలైనా చెవిని దూరలేదు. గొంతు పగిలేటట్టు అరచరచి, పట్టరాని కోపంతో కత్తిదూసి, ఆ సైనికుడు ఆర్కిమిడిస్‌ను ముక్కముక్కలుగా నరికివేశాడు.

పరధ్యానంవల్ల ప్రాణోపద్రవం కలిగే ఘట్టాలకంటె పరిహాసాస్పద సన్నివేశాలతో పడవలసివచ్చేవే హెచ్చు. మహాశాస్త్రవేత్త సర్ ఐజక్ న్యూటన్ అసలు పరాకుతోనే పుట్టినాడేమోనని అనిపిస్తుంది. "గొర్రెలను కాస్త మేపరా, అబ్బాయ్" అని వాళ్ళనాన్న పంపిస్తే, వాటి దారి వాటిదే కాగా, తాను పుస్తకం చేతబుచ్చుకుని ఏ చెటుకిందో గంటలకొద్దీ చతికిలబడేవాడట. పెద్దవాడై, ప్రఖ్యాత పురుషుడైనవెనక, ఒకనాడు నలుగురు మిత్రులను పిలిచి విందు చేస్తూ, "వైన్" తెస్తానంటూ వెళ్లి, వేరే ఆలోచనలో పడిపోయి, విందును, దానికి వచ్చినవారిని పూర్తిగా మర్చిపోయి, చర్చికి వేళైందని వీధిలోకి చక్కాపోయాడట! తనను విందుకు పిలవగా, బయల్దేరి వెళుతూ, దారిలో చిత్తం అన్యాయత్తం కాగా, తప్పుదారికి తిరిగి, పది వీధులు తిరిగి [illegible] ఇంటికి చేరుకున్న సంఘటనలు అనేకం వున్నవట. ఒక [illegible] గుర్రంపై ఎక్కడికో ప్రయాణమై వెళుతుండగా, కొండను దాటవలసివచ్చిందట. పాపం, గుర్రాన్ని శ్రమపెట్టడం దేనికని న్యూటన్ కిందికి దిగి, కళ్లెం పట్టుకుని దాన్ని నడిపించుకుంటూ పోయాడట. తీరా కొండ దాటి వెళ్లిన తర్వాత చూచుకుంటే, చేతిలో కళ్లెమే మిగిలివున్నదట! తాను దిగి నాలుగు అడుగులైనా వెయ్యక ముందే గుర్రం ఉడాయించి వెయ్యడాన్ని ఆయన అప్పటివరకు కానవే లేదట!

ఇక, ఆంగ్లకవి, రచయిత ఆలివర్ గోల్డ్‌స్మిత్ పరధ్యానను గురించి ఎన్ని చిత్రకథ లున్నవో లెక్కేలేదు. ఏడింబరోలో "డాక్టరీ" చదవడానికి వెళ్లినప్పుడు, పెట్టె బేడా ఒక హోటల్లో పెట్టించి, షికారుకు బయల్దేరాడు. చిమ్మచీకటి పడేవరకు తిరిగిన తర్వాత, ఇక బసకు చేరనామనుకుంటే, ఆ వీధి పేరు, ఆ హోటల్ పేరు ముందుగా విచారించి వుంటేనా! అదృష్టం బాగుండి, పెట్టె బేడా మోసిన కూలీ తటస్థపడబట్టి, గుడ్డా గుడుసూ, దబ్బూ దుగ్గాణీ, సమస్తం పోగొట్టుకుని, అంగలార్చవలసిన యోగం తప్పింది.

ఒకమారు గోల్డ్‌స్మిత్ లార్డ్ క్లేర్ అతిథిగా వుంటున్నాడు. అప్పుడొక పూట ఏమీ తోచక, భోజనాల వేళకుముందు షికారు వెళ్ళాడు. కాళ్ళ గుదులు తీరేవరకు తిరిగిన తర్వాత లార్డ్ క్లేర్ భవంతికి తిరిగి రావడానికి మారుగా, దాని పొరుగునున్న నార్తంబర్‌ల్యాండ్ డ్యూక్ భవనానికి వెళ్ళి, ఆయన డైనింగ్ టేబుల్‌వద్ద కాపీగా కూర్చున్నాడు. ఆ డ్యూక్, ఆయన భార్య తనకు పరిచితులైనందున వారూ లార్డ్ క్లేర్ అతిథులుగా వచ్చినా రన్న భ్రమతో వారితో లోకాభిరామాయణాన్ని ప్రారంభించాడు. ముందు తెల్లబోయినా, గోల్డ్‌స్మిత్ ఏమి తప్పు చేసివుంటాడో ఊహించుకుని, ఆ దంపతులు పిలవని పేరంటంగా వచ్చిన తమ అతిథిని, ఏమర్యాద లోపం లేకుండా చూచి పంపించారు.

పరధ్యాన గాథ లన్నింటిలో నాకు యెక్కువగా నచ్చేది గత యుద్ధానికి ముందు కొంత కాలం గ్రీసుకు డిక్టేటర్‌గా వున్న జనరల్ మెటాక్సస్ కథ. తాము కొత్తగా తెప్పించిన ఒక విమానాన్ని పరీక్షచేసి చూద్దామని ఆయనొకనాడు బయల్దేరాడు. పైలెట్‌ను తప్పుకోమని, తానే విమానాన్ని నడుపుతూ, చాలా చక్కర్లు కొట్టాడు. తర్వాత విమానాన్ని భూతలంపై దించబోతుండగా, పక్కనున్న పైలెట్ "క్షమించాలి, జనరల్! ఇది నీళ్లపై దిగే విమానం. మనం సముద్రంపై దిగడమే మంచిదేమో!" అని మెల్లగా చెప్పాడు. "నిజమే సుమీ! పరాకుగావుంటిని" అని చెప్పి, మెటాక్సస్ సముద్రంపైనే భద్రంగా దిగాడు. ఆ పిమ్మట "మృదువుగా నన్ను హెచ్చరించినందుకు నిన్ను మెచ్చుకుంటున్నానోయ్!" అంటూ విమానం తలుపు తీసి, బయటికి పాదంపెట్టి, పిల్లి మంతరం కొట్టి, సముద్రస్నానం చేశాడు!

మన రాజులు, బహు హెచ్చుగా పరాకు చిత్తగించేవారేమో! కానిచో, "బహు పరాక్" అని వారిని.....వుండండి. కముడు వాసన వస్తున్నది. పంచె కాలిపోతున్నట్టున్నది.

—తత్త్వానంద.

శ్రీ హరేకృష్ణ మెహతాబ్

[illegible]పురం, అక్టోబరు 23— ఇండియా పరిశ్రమల శాఖామంత్రి శ్రీ మెహతాబ్ నిన్న మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. ప్రజలు అధికారులు ఆయనకు అఖండమైన స్వాగతాన్ని ఇచ్చారు.

చెణుకులు

బ్లాక్‌మార్కెట్‌లో "చింతామణి"
—ఒక శీర్షిక.

బ్లాక్‌మార్కెట్ చేయడం శ్రీహరా? సుబ్బిసెట్టా?

★

"యాటంబాంబును మించిన విషక్రిమి బాంబుల సృష్టి"
—ఒక శీర్షిక.

విషక్రిములు బాంబులలోనా వాటిని సృష్టించిన వారి బుర్రలలోనా?

★

"సూళ్ళూరుపేట మొదలు మద్రాసు సెంట్రల్ స్టేషను వరకు రైలు స్టేషనులలో తెలుగు పేర్లు గల బోర్డులను తీసివేశారు."
—ఒక వార్త.

పూర్వం తురకల రాజ్యంలో హిందువుల ముఖాలమీద నిలువుబొట్లు, అడ్డబొట్లను కొందరు బుద్ధిమంతులు నాలుకతో నాకేసేవారట!

★

"తాను మంత్రిగాక పూర్వం తనకు చాలామంది మిత్రులుండేవారనీ, ఇప్పుడు రానురాను తగ్గుతున్నారనీ హైదరాబాద్ కార్మిక మంత్రి శ్రీ బివి రాజుగారి ప్రవచనం"
—ఒక వార్త

బియ్యం రేషన్ రోజులలో ఎంత తక్కువైతే అంత మేలుకదండీ!

★

"ఆంధ్రరాష్ట్ర సమస్య పునర్విమర్శ కొత్త రాజ్యాంగ సభ ఏర్పడేవరకు జరగదు."
—శ్రీ కళా వెంకటరావు గారు.

దావుకబురు చల్లగా చెప్పమన్నారు.

★

"ఆంధ్ర కాంగ్రెస్ పంచాయతీ ఎన్నికలు నవంబరు ఆఖరులోగా జరపడానికి ఏర్పాట్లు"
—ఒకవార్త.

పాటిల్ నియంతృత్వం అంత శీఘ్రంలో వదులుకోడానికి ఆంధ్రులు ఆమోదిస్తారా?

పోస్టుమెన్ వాంఛితాలు

రాష్ట్రమహాసభ చర్చలలో ప్రధానాంశం కాగలదట

మద్రాసు, అక్టోబర్ 23— ఆలిండియా పోస్టుమెన్, లోయర్‌గ్రేడ్ స్టాఫ్ యూనియన్‌కు చెందిన ఆర్. ఎమ్. ఎస్. సభ్యులు నిన్న సాయంకాలం యిక్కడ సమావేశమై నవంబర్ నాలుగవ, ఐదవ తేదీలలో కుంభకోణంలో రాష్ట్ర పోస్టుపనివారల మహాసభ జరపడానికి [illegible]. ప్రమోషన్‌లు, సెలవులు, [illegible] మున్నగువాటి గురించి పనివారలు ఎదుర్కొన్న యిబ్బందులపై మహాసభ చర్చ జరుపుతుందట. సమ్మె జరపడానికి బ్యాలట్ తీసుకొనే విషయమై కూడా ఆలోచించబడుతుందట.

నిన్నటి సమావేశానికి శ్రీ టి. ఎన్. రామానుజం అధ్యక్షత వహించారు. వచ్చే ఎన్నికలలో నిజమైన ప్రతినిధులనే ఎన్నుకొని కార్మిక రాజ్య స్థాపనకు తోడ్పడవలసిందని కార్మికులను ఆయన ఉద్బోధించారు.

కార్మికులందరూ సమైక్యం కావాలని శ్రీ పద్మనాభనాయుడు, శ్రీ పి. ఎమ్. కృష్ణన్ గారలు ప్రబోధించారు.

ఉత్తర అల్జీరియాలో విపరీతంగా వరదలు రావడంచేత, అనేక గ్రామాలు మునిగి పోయినవని, తత్ఫలితంగా పశువులు అనేకం మరణించినవని (ఏజెన్సీప్రెస్) వార్త.

(1 వ పేజీ తరువాయి)

లాగ ఏర్పాట్లు చేస్తున్నాము. అవి పూర్తి కావడంతోనే ఫ్రెంచివారి దండయాత్ర అప్రతిహతంగా ప్రారంభ మౌతుంది."

ఇంతలో లాంగ్సన్ దుర్గంపై వియత్‌మిన్ గెరిల్లా దళాలు దాడి చేసే ప్రమాద మేమీ లేకపోయినప్పటికీ ఫ్రెంచివారు ముందు జాగ్రత్త కోసం తమకుతామై అక్కడనుంచి తమ సేనలను ఉపసంహరించుకొన్నారని దూరప్రాచ్యంలో ఫ్రెంచి కమిషనర్ జనరల్ మార్సెల్ కార్పెంటియర్ నేడు విలేకరుల గోష్ఠిలో విశదంచేశారు.

యుద్ధానంతరం ఫ్రెంచివారికి ఇంతటి పరాజయం ఎన్నడూ కలగలేదట

సింగపూర్, అక్టోబర్ 21— గడచిన కొద్ది వారాలలో ఉత్తర ఇండో-చైనాలో ఫ్రెంచివారికి సంభవించినంతటి ఘోర పరాజయాన్ని ద్వితీయ ప్రపంచ మహా యుద్ధానంతరం వారెన్నడూ పొంది ఎరుగరని సైగాన్ నుంచి సింగపూర్ వస్తున్న ప్రయాణీకులు ఏకగ్రీవంగా తెల్పుతున్నారని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు.

ఆగ్నేయ ఆసియాలో ప్రవేశించడానికి ఇండో-చైనా ఒక విధంగా సింహద్వారం వంటిది గనక, అచ్చటి పరిస్థితి మలయాకు విశేషంగా ఆందోళన కలిగిస్తున్నది.

హోచిమిన్ విజయపరంపరను చూరగొంటున్న కారణంగా వియత్‌నామ్‌లోని చైనీస్ వర్తకులు తమ పెట్టుబడులను హాంగ్‌కాంగ్‌కు తరలిస్తున్నారని అక్కడనుంచి వస్తున్న వార్తలు తెల్పుతున్నవి.

వియత్‌నామ్‌కు అమెరికా ప్రభుత్వపు కొత్త ప్రతినిధి

సైగాన్, అక్టోబర్ 22— ఇండో-చైనాలోని అసోసియేట్ రాష్ట్రాలలో అమెరికా ప్రభుత్వ ప్రతినిధిగా నియమించబడిన మిస్టర్ డొనాల్డ్ హీత్ తన నియామకానికి సంబంధించిన యోగ్యతాపత్రాలను నేడు వియత్‌నామ్ ప్రభుత్వాధిపతి బావో డైకి సమర్పించారు.

ఇప్పుడు: రుజువైనది. భోజనమయిన వెంటనే దంతములను శుభ్రముచేయుటకు

కొల్గేట్ డెంటల్ క్రీమును వాడినచో అది దంత క్షయమును అపుటకు సహాయపడును!

కొల్గేట్ డెంటల్ క్రీమును వాడుచున్నయెడల దంతక్షయము ప్రారంభింపకపూర్వమే దానిని ఆపుటకు ఎట్లు సహాయపడునో మున్నెన్నడు దంతవైద్యులయొక్క తీవ్ర పరిశోధనవలన రుజువగుచున్నది!

ఇప్పుడు మీ దంతములను శుభ్రముచేయుచున్నను ... దుర్గంధముగూడా పోవును. రుజువైన యీ విధానము దంతక్షయము ప్రారంభింపకపూర్వమే దానిని అపుటకు సహాయపడును. ... రెండుసంవత్సరములు నిరంతర పరిశోధనవలన ఇది నిస్సందేహముగా రుజువు చేయబడి ... కొల్గేట్‌తో ... రుచికి, ... చేయుటకు వేరే ఏమి లేదు.

ప్రతిదినం దంతధావనమువేయుచు ఇట్టి గుణము ఎప్పుడున్ను రుజువులేదు.

ముఖ్యముగా భోజనముయినవెంటనే కోల్గేట్ ... దంతక్షయము ... కొల్గేట్ డెంటల్‌క్రీముతో దంతములను శుభ్రము చేయుడు. దంతక్షయమును అపుటకు సహాయపడుటకు సురక్షితమైన మార్గము.



ప్రపంచం పోకడ

ఇంగ్లండులో హాంప్‌షైర్ పట్టంలో 300 సంవత్సరాలనాటి పురాతన భవనం ఒకటి వున్నది. జెట్-ఇంజన్‌ల శిక్షణకుగాను సదరు భవనాన్ని ఉపయోగిస్తున్నారు. ఆ ఇంటిలో రెండు దయ్యాలున్నట్టు ప్రతీతి. శిక్షణాలయం ప్రిన్సిపాల్ ఒక రాత్రంతా ఆ ఇంటిలో గడిపినారు కాని, ఆతనికి దయ్యంగాని, భూతంగాని, కనిపించలేదు. అయితే తాళంవేసి బయట పెట్టబడిన అతని కారుమాత్రం తెల్లవారి చూసేసరికి 50 గజాల దూరంలో వున్నది. వేసినతాళం వేసినట్లే వుంది.

* * *

అట్లాంటిక్ ఒడంబడికకు కట్టుబడివున్న యూరోపు జాతుల ఆయుధ పునర్ధారణ కార్యక్రమంలో బెల్జియం తన వాటాకింద ఏడాదికి 140,000,010 పౌనుల విలువగల ఆయుధోత్పత్తిని చేస్తుందట. ఇందులో ఎక్కువ భాగం బెల్జియం దేశానికే సరఫరా అవుతుంది.

* * *

కెనడాలో డుకోబార్ తెగకు చెందిన 14 మంది స్త్రీలు వివస్త్రలై బహిరంగంగా వీధులలో దరించినందుకుగాను కెనడాదేశపు న్యాయశాస్త్రం ప్రకారం జైలుశిక్ష విధించబడ్డారు. వీరు 14 మందీ తమ కట్టుగుడ్డలను సూటుకేసులలో పెట్టుకుని, నగ్నంగా కింగ్స్టన్ జైలుకు రైలులో ప్రయాణం చేశారు. ఇదేవిధంగా నగ్నంగా వీధులలో తిరిగిన మరొక 395 మంది స్త్రీ పురుషులు శిక్షింపబడిన పిమ్మట వస్త్రధారణకు హామీ ఇచ్చినందున జైలునుంచి వదలివేయబడ్డారు.

* * *

క్రూర మృగాలను పట్టి, జంతు ప్రదర్శన శాలలలో వుంచేందుకూ, పరిశోధనలు వగైరా సాగించేటందుకుగాను లండన్‌నుంచి ఈ నెలలో ఇండియాకు ప్రవీణులైన వేటగాండ్రు కొందరు రాబోతున్నారు. తరువాత వీరు ఇతర దేశాలకు కూడ వెళ్లుతారట. మేజర్ వాల్టర్ హావ్స్ అనేఅతడు ఈ పార్టీకినాయకుడు. ఈయన ఇండియాలోనే పుట్టిపెరిగినవాడు. వేటలో చాలా అనుభవం కలవాడు. ఉత్తరప్రదేశ్, అస్సాం, మధ్యరాష్ట్రాలు, వగైరా ప్రాంతాలలో వీరు జంతువులను వేటాడుతారు. ఇండియాలో వీరిప్రయత్నం సానుకూలమైతే ఇక్కడినుంచి బర్మా, మలయా, ఇండోనీషియా దేశాలకు వెళ్లుతారు. ఏనుగులు, ఖడ్గమృగాలు, నల్లచిరుతపులులు, పెద్దపులులు, కోతులు, పక్షులు, పాములు మొదలైనవాటి నన్నిటినీ సేకరిస్తారు. వీటిని పట్టుకోవడంలో క్రూరమైన పద్ధతులు అవలంబించకూడదని వీరి నియమం.

• • •

మాన్‌ఫ్రెడ్ క్లినెస్ అనే ఆస్ట్రేలియా దేశపు పియానో వాద్యప్రవీణుడు అమెరికా దేశంలో వుండే ఇద్దరు శిష్యులకు ఆస్ట్రేలియా నుంచే పియానో పాఠాలను బోధిస్తున్నాడు. అమెరికాలోని శిష్యులిద్దరూ తాము అభ్యాసం చేస్తున్న పాఠాలను విద్యుత్తీగెల గొట్టాలమీద రికార్డుచేసి, 10,000 మైళ్ల దూరంలో వున్న తమ గురువుకు పాటిని పంపుతారు. గురువు ఆరికార్డులు విని, తన సవరణలతో తిరిగి ఆ రికార్డులు అమెరికాలోని శిష్యులకు పంపుతాడు.

• • •

ఇంగ్లండులో టెలివిషన్ చూచేవారి సంఖ్య హెచ్చడంచేత బి. బి. సి. రేడియో ప్రోగ్రాములు వినేవారిలో 150,000 మంది తగ్గినారు. రేడియో వినేవారు ప్రస్తుతం ఇంగ్లండులో 12,289,650 మంది ఉన్నారు.

• • •

చాలా దగ్గరగా కూర్చొని సినిమా చూడడంవల్ల కండ్లు చెదిరిపోవడం సంభవించవచ్చని న్యూయార్కులో నేత్రవైద్య లోకరు పరిశోధన చేసి చెబుతున్నారు. ఒకనెల రోజులపాటు వరసగా ముందు బల్లల మీద కూర్చొని ఒక యువకుడు సినిమా చూచేనట. అతని కండ్లను మూడు రోజుల కొకమారు పరీక్షిస్తూ వచ్చారట. కనుగుడ్డు కొంచెం పెద్దది అవటం తప్పితే మరేవిధమైన మార్పు కలగలేదు. మొదట్లో కొంచెం తలనొప్పి పుట్టినా దానివల్ల ప్రమాదమేమీ లేదని నేత్రవైద్యుడన్నాడు. ఐతే, ఒక విచిత్రం బయటపడ్డది. నెలరోజుల ముందు సీట్లలో కూచొని సినిమాచూచిన క్లార్కు అనే యువకుడికి సినిమాచూచి బైటికిరావడం తోటే, కనపడిన మనిషిని తినివేద్దామా అన్నంత ఆకలి పుట్టుకొచ్చేదట. దగ్గిరగా కూచోని సినిమా చూడడానికీ, ఈ విపరీతమైన ఆకలికీ ఏమి సంబంధం ఉన్నదో శాస్త్రీయంగా ఇంకా కనిపెట్టలేదెవ్వరూ.

(గ్లోబ్, లెన్స్, పి.టి.ఐ. వార్తలు)

ట్రూమన్-మెకార్థర్ మంతనాల ఫలితంగా పసిఫిక్ ప్రణాళిక?

వాషింగ్టన్, అక్టోబరు 21—

ప్రెసిడెంట్ ట్రూమన్, జనరల్ మెకార్థర్‌ల మధ్య వేక్ దీవిలో జరిగిన సమావేశం "పసిఫిక్ ప్రణాళిక" ఉద్భవించడానికి దోహదమిచ్చిందని 1947 సంవత్సరంనాటి ట్రూమన్ ప్రణాళికవలె ఇదికూడా అత్యంత ముఖ్యమైనది కాగలదని వాషింగ్టన్‌లోని అభిజ్ఞవర్గాలవారు భావిస్తున్నారు.

కమ్యూనిజమ్‌ను ప్రతిఘటించడానికై గ్రీసుకు, టర్కీకి, తదితరమధ్యప్రాచ్య రాజ్యాలకు సహాయం జరగగలదని ఈ ట్రూమన్ ప్రణాళికలో హామీ యివ్వబడింది.

నూతన "పసిఫిక్ ప్రణాళిక" కేవలం వేక్ దీవిలో జరిగిన సమావేశంవలనే ఉద్భవించిందని అధికారపూర్వకంగా చెప్పడానికి వీలులేదు. అమెరికా రాజ్యాంగ విధానం ప్రకారం విదేశాంగ విధానాన్ని రూపొందించడంలో ప్రెసిడెంట్‌తోపాటు సమభాగం పంచుకోడానికి ఎవ్వరికీ అధికారంలేదు.

శాన్ ఫ్రాన్సిస్కోలో పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రెసిడెంట్ ట్రూమన్ ఆయన సలహాదారులుచేసిన ప్రసంగాలపై వ్యాఖ్యానంచేస్తూ, పసిఫిక్ ప్రణాళిక స్వరూపాన్ని ఈ కిందివిధంగా అభిజ్ఞులు సూచిస్తున్నారు:—

పసిఫిక్ ప్రాంతం మొత్తంలో శాంతి రక్షణకుగాను మిత్రరాజ్యసమితికి సహాయం చేసే నిమిత్తమై జనరల్ మెకార్థర్ నాయకత్వం కింద ఐక్యరీతిక నౌక, వైమానిక, పదాతి సైనిక దళాల కేంద్రీకరణ.

(2) దురాక్రమణ శక్తిని ప్రతిఘటించే నిమిత్తమై మిత్రరాజ్యసమితి పైగజేయగా వే యుద్ధరంగానికి తరలడానికి ఈ సైనికదళాలు సంసిద్ధంగా వుండడం.

(3) కమ్యూనిజమ్ ప్రతిఘటనకై ఆసియా రాజ్యాలకు, ముఖ్యంగా ఇండో-చైనా, ఫిలిప్పీన్‌లకు ధన, సైనిక సహాయాల పెరుగుదల—అది కేవలం మిత్రరాజ్యసమితి ద్వారానే కాకపోవచ్చు కూడా.

(4) అమెరికాతో చేరివుండడంవల్ల ఎట్టి లాభం చేకూరగలదో ఆసియా రాజ్యాలన్నింటికి తెలియజేసే నిమిత్తమై యుద్ధానంతరం సమైక్య, ప్రజాస్వామిక కొరియాకు సర్వవిధాలా సహాయం చేసి దాన్ని సుభిక్షం చేయడం.

5. శాంతియుతంగా, అభ్యుదయకరంగా జీవిస్తున జపాన్‌తో అవసరప్రాయం కాగల శాంతి సంధిని చేసుకోవడం.

(6) ఆసియాలో స్వాతంత్ర్య పరిరక్షణకేమి సాంఘిక పురోభివృద్ధికేమి సర్వసహాయాన్ని చేయడంలో అమెరికా ముఖ్యపాత్ర వేయడం.

(7) ఆసియా ప్రజలు ఐక్యరీతిన్ ఉత్పత్తిని సాధించి తమ జీవన వ్యయప్రమాణాన్ని వృద్ధి చేసుకోడానికి వీలుగా తక్షణమే అమెరికా ఆర్థిక సహాయాన్ని అందజేయడం.

అయితే, జనరల్ మెకార్థర్‌కు, ప్రెసిడెంట్ ట్రూమన్‌కు పసిఫిక్ విధానం గురించి, ప్రత్యేకంగా ఫార్మోజావట్ల అనుసరించదగు పైఖరిని గురించి పొడసూపిన విభేదాలవల్ల, అమెరికాలో ప్రస్తుతం తీవ్రంగా సాగుతున్న ఎన్నికల ప్రచారంవల్ల, పైన వివరించబడిన పసిఫిక్ ప్రణాళికకు పత్రికలు అంతగా ప్రాధాన్యమివ్వకపోవడం సంభవించింది.

కొన్ని వారాలుగా జరిగిన తర్జనభర్జనల ఫలితంగా రూపొందించబడిన ఈ ప్రణాళిక భవిష్యత్ ప్రపంచశాంతికి అతి ముఖ్యమైనదని ప్రెసిడెంట్ ట్రూమన్ భావిస్తున్నారు.

జర్మని సమైక్యసాధన సమస్య

ప్రాగ్ సభ సూచనలపై ఎడెన్యూవర్ ఎదురు ప్రశ్నలు

బెర్లిన్, అక్టోబరు 22—

జర్మనీ భవితవ్యం విషయమై ప్రాగ్‌లో సమావేశమైన ఎనిమిది కోమిన్‌ఫారమ్ రాజ్యాల విదేశాంగమంత్రులు పశ్చిమ యూరోపియన్ రాజ్యాలను ఉద్దేశించి చేసిన నాలుగు ప్రతిపాదనలను యుక్తాయుక్తాలు తెలియనివారే నమ్మాలి అని పశ్చిమ జర్మనీ చాన్సెలర్ డాక్టర్ ఎడెన్యూవర్ అన్నారు.

ప్రతి ప్రతిపాదనకు డాక్టర్ ఎడెన్యూవర్ ఒక ఎదురుప్రశ్న వేశారు.

మొదటి ప్రతిపాదన జర్మనీ ఆయుధ పునర్నిర్మాణానికి తాము ప్రోత్సహించామని అమెరికన్, బ్రిటిష్, ఫ్రెంచి, సోవియట్ ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రకటించాలని.

డాక్టర్ ఎడెన్యూవర్ ప్రశ్న: తూర్పు జర్మనీలోనే ఆయుధ పునర్ధారణ కార్యక్రమం జోరుగా కొనసాగుతున్నందున తూర్పు జర్మన్ ప్రజాసైన్యాలు రద్దు చెయ్యబడగలవా?

జర్మన్ పరిశ్రమల అభివృద్ధికి విరోధకంగా వున్న నిర్బంధాలన్ని తొలగించబడాలన్న రెండవ సూచనపై డాక్టర్ ఎడెన్యూవర్ ఈ విధంగా ప్రశ్నించారు:

"తూర్పు జర్మనీలోని పరిశ్రమలు ఇక దోచుకొనబడవని, తూర్పు జర్మన్ పరిశ్రమల ఉత్పత్తులు అక్కడి ప్రజలకోసమే వినియోగించబడగలవని గ్రహించవచ్చునా?

ఆక్రమణ సైన్యాలు ఏడాదిలోగా జర్మనీనుంచి ఉపసంహరించబడాలన్న ప్రతిపాదనపై ఆయన వేసిన ప్రశ్న ఇది.

"జర్మనీకి అమెరికా ఎంత దూరంలో వుందో, రష్యా తన సేనలను జర్మనీకి అంతదూరంవరకు ఉపసంహరించగలదా?

మొత్తం జర్మనీకి కొత్త రాజ్యాంగ పరిషత్తు ఏర్పడాలన్న నాలుగవ సూచనను సోవియెట్ మండలంలో అక్టోబరు 15 వ తేదీని జరిగినఎన్నికలకు పిమ్మట చేయడం అసంబద్ధం కాదా అని మిస్టర్ ఎడెన్యూవర్ ప్రశ్నించారు.

"పూర్తిగా దుష్ప్రచారం"

లండన్, అక్టోబరు 22—

సమైక్య జర్మనీ అవతరణకు రష్యా, మరి ఏడు తూర్పు యూరప్ రాజ్యాలు ప్రాగ్ సభలో చేసిన నిర్ణయం అక్షరాల దుష్ప్రచారమేనని, మొత్తం జర్మనీ అంతా ఎన్నికలు జరిపించవలసినదిగా నెలకు పూర్వం పాశ్చాత్య రాజ్యాలు [illegible] జరిగింది. అన్నారు.

పరమాణుశక్తినుంచి విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

రష్యన్లు సాధించారట

మాస్కో, అక్టోబరు 22—

పరమాణుశక్తిని నేరుగా విద్యుచ్ఛక్తిగా మార్చడానికి సోవియట్ శాస్త్రజ్ఞులు ఒక విధానాన్ని కనుగొన్నారని రష్యన్ ప్రొఫెసర్ వి. గోలబ్‌స్టావ్ ప్రకటించారు.

"లిటరరీ గెజెట్" అనే పత్రికలో ప్రచురించబడిన ఒక వ్యాసంలో ఆయన ఇలా వివరించారు:

"పరమాణుశక్తిని శాంతికాలప్రయోజనాలకై వినియోగించడానికి గల సాధనాలను కనిపెట్టడం విషయంలో సోవియట్ శాస్త్రజ్ఞులు అమెరికన్ శాస్త్రజ్ఞులకంటె మించిపోయారు.

"పరమాణుశక్తిని నేరుగా ఉష్ణరూపంలోకి, విద్యుచ్ఛక్తి రూపంలోకి మార్చడానికి సోవియట్ శాస్త్రజ్ఞులు క్రొత్త విధానాలను కనిపెట్టారు. ఇందువల్ల శాంతికాలం ప్రయోజనాలకై పరమాణుశక్తి వినియోగం సులభసాధ్యమౌతుంది.

"పరమాణుశక్తిని కేవలం యుద్ధ ప్రయోజనాలకై వినియోగించడంపైనే తమ దృష్టినంతను కేంద్రీకరిస్తున్నందున అమెరికన్లు శాంతికాల ప్రయోజనాలకై దాని వినియోగానికి గలఅవకాశాల అన్వేషణ విషయంలో ఇంతగా వెనుకబడి వున్నారు." (యు. పి. ఐ)

వోటర్ల జాబితాలు

నవంబరు ఒకటవ తేదీన ప్రకటన

నాగపూర్, అక్టోబరు 22—

వోటర్ల జాబితాలు నవంబరు ఒకటవ తేదీన ప్రచురించబడగలవని తెలుస్తున్నది.

ప్రజలందరు వోటర్ల జాబితాలను చూచుకోడానికి వీలుగా ప్రతి గ్రామానికి ఒక్కొక్క జాబితాను పంపేరు. ఆ గ్రామములలో ఎవరెవరికి వోట్లుగలవో తెలుసుకోవడంతో వారికి సహాయం చేయాలని కూడా అధికారులకు ఉత్తరువులు జారీ చేయబడినవి.

5 సంవత్సరాలలో అమెరికా పెట్టిన అప్పులు

3241½ కోట్ల డాలర్లు

లేక్‌సక్సెస్, అక్టోబరు 22—

గత అయిదు సంవత్సరాలలో యునైటెడ్‌స్టేట్స్ ప్రభుత్వం వివిధ దేశాలకు 2,800 కోట్ల డాలర్లు అప్పుగా యిచ్చింది. అంతర్జాతీయ బ్యాంకిలో 317½ కోట్ల డాలర్లకు హామీ యిచ్చింది. అంతర్జాతీయ బాలసంఘ నిధికి ఏడుకోట్ల 40 లక్షల డాలర్లు, పాలస్తీనా శరణార్థుల సముద్ధరణకు మూడుకోట్ల డాలర్లు, అంతర్జాతీయ శరణార్థుల సంఘానికి 23 కోట్ల 70 లక్షల డాలర్లు ముట్టచెప్పింది. అమెరికా ఎగుమతి-దిగుమతి బ్యాంకి నూరు కోట్ల డాలర్లకు మించిన మొత్తం వివిధ దేశాలకు అప్పుగా యిచ్చింది కూడా.

ప్రపంచంలో కెల్ల పొడుగాటి కిటికీ

(మన లండన్ కార్యాలయంనుంచి)

లండన్, అక్టోబరు 20—

మెరుగుపెట్టబడ్డ గాజుప్లేటుతో 50 అడుగుల పొడవు, ఎనిమిది అడుగుల ఎత్తుగల ఒకపెద్ద కిటికీ ఒకలంకాషైర్ కర్మాగారంలో తయారు చేయబడింది. దాని దళసరి 3/8 అంగుళం మాత్రం. ఈ కిటికీబరువు ఒక టన్ను.

ఇదే ప్రపంచంలోకెల్ల పెద్దకిటికీ. దీనిని బ్రిటిన్ సౌత్ బ్యాంక్ ఎగ్జిబిషన్‌కోసం తయారు చేశారు. దీనిని ఎత్తడం, రవాణాచెయ్యడం ఒక పెద్ద సమస్య అయిపోయింది. పోలీసు సహాయంతో ఇది లాంక్‌షైర్‌నుంచి 200 మైళ్ల దూరంలోగల లండన్‌కు రవాణా చేయబడింది.

బొంబాయి, అక్టోబరు 18—

అమెరికాకువచ్చే విదేశస్థుల కంట్రోల్‌కు వాషింగ్టన్ రూపొందించిన శాసనంవల్ల భారతీయులకు ఏవే చిక్కులు కలగబోవని, ఇక్కడి అమెరికన్ ప్రతినిధి కార్యాలయంవారు చెప్పారు. కమ్యూనిస్టు, ఫాసిస్టు సానుభూతిపరులకు మాత్రమే ఈ శాసనం వర్తిస్తుందన్నారు. బొంబాయినుంచి నెలసరిని 150 మందికి అమెరికా వెళ్లడానికి అనుమతిపత్రాలు జారీ చేయడం జరుగుతున్నది.

విషమ స్థితినుంచి టిటో ప్రభుత్వాన్ని కాపాడ్డానికి అమెరికా సహాయం

వాషింగ్టన్, అక్టోబరు 21—

మార్షల్ టిటో ప్రభుత్వం ఛిన్నాభిన్నమై పతనంకాకుండా ఆదుకోడానికిగాను యుగోస్లావియాకు అనేక కోట్ల డాలర్ల విలువచేయగల సరకులను తక్షణం పంపించడానికి తగు మార్గాలను అమెరికా ప్రభుత్వంలోని వివిధ శాఖలు పరిశోధిస్తున్నవి.

వర్షాభావంవల్ల క్షామానికి గురిఅయిన యుగోస్లావియానుంచి 1050 లక్షల డాలర్లు ఖరీదు చేయగల ఆహారపదార్థాలకోసం గత శుక్రవారం నాడు అమెరికాకు వినతిచేసింది.

యుగోస్లావియాకు సహాయం చేయడంలోగల రాజకీయ కారణాలు మాత్రమేగాక, యుగోస్లావియాలో మార్షల్ టిటో ప్రభుత్వం పతనమై రష్యన్ కీలుబొమ్మ ప్రభుత్వమే అక్కడ ఏర్పడగల పక్షంలో అప్పుడు రక్షణదృష్ట్యా ఏర్పడగల క్లిష్టసమస్యలు కూడా దేశ రక్షణశాఖచే పరిశీలించబడుతున్నవని అధికారవర్గాలవారు అంటున్నారు.

ఆ విధంగా టిటో ప్రభుత్వం పతనమై రష్యా కీలుబొమ్మ ప్రభుత్వం ఒకటి అధికారానికి రావడమే సంభవిస్తే ప్రస్తుతం రష్యాకు వ్యతిరేకంగా వున్న సుశిక్షితులైన 32 డివిజనులు అప్పుడు రష్యన్ కూటమిలోనే చేరిపోగలవు.

ఈ కారణంచేత యుగోస్లావియాకు తక్షణం సహాయం అందజేయబడాలని రక్షణశాఖ ప్రోత్సహిస్తున్నది.

ప్రస్తుతం అమెరికన్ కాంగ్రెసు సమావేశం కావడంలేదు. నవంబరుదాకా సమావేశం కాబోదు కూడా. కాగా, కాంగ్రెసునుంచి ఎట్టి ఆదేశంలేనిదే తక్షణమే యుగోస్లావియాకు సరకులు పంపడమెలాగా అని ప్రస్తుతం అమెరికన్ అధికారులు కొట్టుకుంటున్నారు.

ఏవిధమైన సహాయంచేయాలి, ఎలా సహాయం చేయాలి అనే విషయాలపై ఇంకా ఎలాంటి నిర్ణయాలు జరుగకపోయినా, తాత్కాలికంగా 300 లక్షలడాలర్ల ఖరీదు చేయగల వస్తువులను పంపించడానికి ఒక కార్యక్రమం తయారయినట్టు తెలుస్తున్నది.

నవంబరులో అమెరికన్ కాంగ్రెస్ ఆమోదానికిగాను ఇంకొక పెద్ద ప్రణాళిక తయారుచేయబడుతుంది.

1,500 లక్షల డాలర్ల ఖరీదుచేయగల ఆహారపదార్థాలను తక్షణం పంపించవలసిందిగా విన్న యుగోస్లావియా పంపిన అభ్యర్థనను, అమెరికా [illegible] యుగోస్లావియా రాయబారి సందిపెట్టారు.

ఈ సంవత్సరం అమెరికా నుంచి యుగోస్లావియాకు ఆహారపదార్థాలు దిగుమతి కాగలవని తనకు అమెరికా విదేశాంగమంత్రి అచిసన్ హామీ యిచ్చినట్టు గత గురువారంనాడు యుగోస్లావియా విదేశాంగమంత్రి కర్డేజ్ వెల్లడించారు.

వరదల నిరోధం

పెకింగ్ ప్రణాళిక

లండన్, అక్టోబరు 22—

హువాయ్-హోనది వరదలను నిరోధించేదుకై చైనీస్ కమ్యూనిస్టు ప్రభుత్వం ఒక ప్రణాళికను తయారుచేసిందని పెకింగ్ నుంచి వచ్చిన టాస్‌వార్తాసంస్థ పంపిన వార్తవల్ల తెలుస్తున్నది.

400 మైళ్ల పొడవునవున్న ఈ నది హూనాన్, హోనాన్, క్యాంగ్సూరాష్ట్రాలగుండా ప్రవహిస్తుంది. దీని పరిసరాలఎల్లపుడూ వరదలవల్ల బాధపడుతూవుండడంచేత వరదను అరికట్టే ఒక ప్రణాళికను పెకింగ్ ప్రభుత్వం వేయించింది.

పంజాబీరాష్ట్ర నిర్మాణ

యు. పి. శిఖ్ఖు సభ [illegible]

డెహరాడూన్, అక్టోబరు 21—

యు. పి. శిఖ్ఖుల చతుర్థ వార్షిక సమావేశం నిన్న దిక్కుల జరిగినప్పుడు, పంజాబీరాష్ట్ర నిర్మాణం అత్యవసరమని తీర్మానం జరిగింది. సర్దార్ హుకుంసింగ్ (పార్లమెంటు సభ్యుడు) ఈ సభకు ప్రారంభోత్సవం చేస్తూ, పంజాబీ భాషారాష్ట్ర నిర్మాణం సమంజసమని వాదించారు. శిఖ్ఖులు కాంగ్రెస్‌ను బలపరచా లన్నారు.

శిఖ్ఖుజాతి, దేశ సరిహద్దులలో [illegible] వారిని తృప్తి పరచడం క్షేమమని కూడ జరిగినది కూడా.

లక్నో, అక్టోబరు

నవంబరు 25 వ తేదీన రూర్కీ [illegible] లాయ్ హెండర్సన్ ఆమోదించారు.

బ్రిటిష్ పరమాణు విజ్ఞాని అంతర్ధాన గాథ

పోలీసులకు తండ్రి వాఙ్మూలం

రోమ్, అక్టోబరు 21—

ఇటలీనుంచి అంతర్ధానమైన బ్రిటిష్ పరమాణు విజ్ఞాని ప్రొఫెసర్ బ్రూనో ప్రోటికార్వో జాడ ఆగస్టు 31 వ తేదీనుంచి తమకు తెలియడంలేదని ఆయన తల్లిదండ్రులు నేడు పోలీసులతో చెప్పారు.

ఆరోజుననే ఆయన స్టాక్‌హోమ్‌కు విమానంలో వెళ్ళాడట.

ఆరోజుననే తనకు ఆయన దగ్గర నుంచి ఒక లేఖ వచ్చిందని, ఫ్రాన్సులో చామోనిక్స్‌లో కొన్ని రోజులు తమతో కులాసాగా గడపదలచుకున్నానని లేఖవచ్చిందని కూడా వీరు తెలియచేశారు.

కలకత్తా, అక్టోబరు 18—

లోగడ బందరు నోబిల్ కాలేజీ తెలుగు పండితులుగా పనిచేసి, అనేక గ్రంథాలను రచించిన శ్రీ యస్. వీరబ్రహ్మంగారు కాశీ వెడుతూ ఇక్కడకు వచ్చిన సందర్భంలో కలకత్తా ఆంధ్రసంఘంవారు కవిగారిని సన్మానించి కాన్క సమర్పించారు.

హెచ్చు రాబడులు

స్వల్ప ప్రీమియములు

కట్టుదిట్టమైన నిర్వహణ ఖర్చులు, వివేకమైన పెట్టుబడుల సహాయంతో మీకు స్వల్పప్రీమియములు, హెచ్చు రాబడులు ఇవ్వగల్గుచున్నాము.

భవిష్యత్‌కొరకు మీరు కోరిన ఏర్పాటై జా చేయుటకు 25 ఏండ్లసర్వీసుగల 'ఆంధ్ర' కు అనేక ఇన్సూరెన్సు ప్లానులు గలవు.

ప్రస్తుత వ్యాపారం.. రు. 7½ కోట్లు
ఆస్తులు .. రు. 1¾ కోట్లకుపైన

● జీవితము ● అగ్ని
● మోటారు ● సముద్ర యానము

ది ఆంధ్రా

ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
హెడ్ ఆఫీసు, మచిలీపట్నం.

మద్రాస్ బ్రాంచి: ఆంధ్రా ఇన్సూరెన్సు బిల్డింగ్స్, తంబుచెట్టి వీధి, జి. టి. మద్రాసు.
మరియు: అనంతపూర్, బెంగుళూరు, బెజవాడ, బరహంపూరు (గంజాంజిల్లా), ఎర్నాకుళం, గుంటూరు, సికింద్రాబాద్ (దక్కన్), తిరువాన్కూరు స్టేట్, వాల్తేరు వగయిరా.

చెన్నపురి

మద్రాసు, అక్టోబరు 22—

అర్యభవన్ కాఫీహోటల్ వద్ద పికెటింగ్ జరి పిన పదుగురు ద్రావిడ కళగం సభ్యులను పోలీ సులు నేటి సాయంకాలం అరెస్టుచేశారు.

పంజాబ్ నేషనల్ బ్యాంకి చైర్మన్, జనరల్ మేనేజర్ లాలా యోధ్‌రాజ్ గౌరవార్థం స్థానిక పంజాబీ సంఘంవారు నేటి సాయంకాలం "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" నూతన భవనంలో విందుచేశారు. ఇతోధిక ఆహారోత్పత్తికి పంజాబీలు అత్యంత శ్రద్ధవహించాలని విందు అనంతరం యోధ్‌రాజ్ ఉద్బోధించారు. లెఫ్టినెంట్ కర్నల్ సంగంలాల్ (పంజాబీ సంఘం ఉపాధ్యక్షుడు) వందనసమర్పణతో సభ సమాప్తమైనది.

• • •

త్యాగరాయనగర్ యువజన సంఘం లలిత కళాశాఖ శ్రీ దేవీప్రసాద్‌రాయ్ చౌధురిగారు క్రిందటి శుక్రవారం సాయంకాలం ప్రారంభోత్స వం చేశారు. ప్రతి భారతీయుడు తన అభిలాషను బట్టి ఏదైన ఒక కళను అభ్యసించి నిర్మాణాత్మక శక్తిని పెంపొందించుకోవాలని వారా సందర్భంలో ఉద్బోధించారు. సమావేశానికి అధ్యక్షత వహిం చిన శ్రీ ఎల్. వి. ప్రసాద్‌గారు (ఫిలిం డైరెక్టర్) ఉపన్యసిస్తూ ప్రతి భారతీయునిలోను నిగూఢమై వున్న కళాపిపాసను రేకెత్తించి ప్రతి ఒక్కరిని కళా ప్రపన్నం చేయవలసిందని యువజన సంఘ సభ్యులను ఉద్బోధించారు.

సింగర్ కుట్టుపని యంత్రం కంపెనీ పనివారలు

బోనస్‌కై అభ్యర్థన

మద్రాసు, అక్టోబర్ 23—

చెన్నరాష్ట్రం సింగర్‌సూయింగ్ మెషిన్ (కుట్టుపని యంత్రం) కంపెనీ పనివారల తృతీయ వార్షిక మహాసభ నిన్న సాయం కాలం మద్రాసు మహాజనసభ హాలులో జరుప బడింది. మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యుడు శ్రీ కె. సుబ్రహ్మణ్యం మహాసభను ప్రారం భించారు. ఇండియా పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్. వెంకట్రామన్ అధ్యక్షత వహించారు.

శ్రీ పి. వీరరాజుగారు (గుంటూరు పనివారల సంఘం ప్రతినిధి) సభికులకు స్వాగతం చెబుతూ పనివారల న్యాయమైన వాంఛితాలను యజమా నులు నెరవేర్చడం లేదన్నారు. పిమ్మట వార్షిక నివేదికను సమర్పించారు.

...ట్రామన్ అధ్యక్షోపన్యాసంలో కంపెనీ ...లకు కార్మికులకు ఉత్పన్నమైన ...ప్రస్తావించారు. లేబర్ మానేజ్‌మెంటు ...తన్ను ప్రకటితం కానున్నందున అంతవరకు సహించి

ప్రకటిస్తూ, ఇందుకు చిహ్నంగా కొంతవిరాళం పంపడానికి మహాసభ తీర్మానించింది.

1948-1949 సంవత్సరాలకు గుమాస్తాలకు మూడేసి నెలల జీతం, మెకానిక్స్, పేడ్స్‌మన్ మున్నగువారికి మూడు నెలలకు సమ్మేఆదాయం బోనస్‌గా ఇవ్వవలసిందనికంపెనీయజమానులను కోరుతూ మరొక తీర్మానం చేసింది.

అఖిలభారత జర్నలిస్టుల సమావేశం

అక్టోబర్ 28 వ తేదీన న్యూఢిల్లీలో

న్యూఢిల్లీలో, అక్టోబర్ 22—

అఖిలభారత వర్కింగ్ జర్నలిస్టుల సమావేశం అక్టోబర్ 28, 29 తేదీలలో నేషనల్ హెరాల్డు సంపాదకులు శ్రీ ఎమ్. చలపతిరావుగారి అధ్య క్షతను ఇక్కడ జరుగుతుంది.

శ్రీ చలపతిరావుగారు అమెరికానుంచి నిన్న నే న్యూఢిల్లీవచ్చి, ఆహ్వానసంఘంవారిని కలును కొని, సభాకార్యక్రమం నిర్ణయించారు. వివిధ రాష్ట్రాలనుంచి వర్కింగ్ జర్నలిస్టుల ప్రతినిధులు పరిశీలకులు అనేకమంది ఈ సమావేశంలో పాల్గొంటారు.

వచ్చే ఎన్నికలలో ఏ వామ పక్షంతోనైనా హిందూ మహాసభ కలుస్తుందట

నాగపూర్, అక్టోబర్ 22—

వచ్చే ఎన్నికలలో హిందూమహాసభ తప్పక పోటీ చెయ్యగలదనీ, కాంగ్రెస్‌ను పదభ్రష్టం చేసేనిమిత్తం అని ఈ సందర్భంలో ఏ వామపక్షంతోనైనా కలిసి పని చెయ్యడానికి సంసిద్ధమేననీ మహాసభ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. బి. ఖరే నేడు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరికి తెలియజేశాడు.

డిసెంబర్ 30, 31, జనవరి ఒకటవ తేదీలలో పూనాలో జరిగే పార్టీ వార్షిక సమావేశంలో ఎన్ని కల కార్యక్రమం గురించి తుదినిర్ణయం జరగగల దని ఆయన అన్నాడు.

ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ, ముస్లిములు క్రైస్తవులు మున్నగు హైందవేతరులు కొన్ని షరతులపై మహాసభలో చేరవచ్చుననీ, మహా సభలో చేరకోరేవారు హైందవ రాష్ట్ర సంస్థాపన మన్న దాని ఆదర్శానికి సమ్మతించాలనీ, మహాసభ నిర్ణయించగల శాసన నిర్మాణ కార్యక్రమాన్ని కూడా అంగీకరించాలనీ, డాక్టర్ ఖరే అన్నాడు. ఇంతవరకు మాత్రం హైందవేతరులెవ్వరు మహా సభలో చేరలేదని అన్నాడు.

భద్రతాసంఘమునుంచి కాశ్మీర్ సమస్యను ఉప సంహరించుకోకపోతే అది ఎన్నటికీ పరిష్క రించబడబోదని ఆయన పునరుద్ఘాటించాడు.

ఇండియా ప్రభుత్వానికి ఈ పనిచెయ్యడం ఇష్టంలేకపోతే, కాశ్మీరులో పాకిస్థాన్ దురా క్రమణ సల్పిందన్న విషయాన్ని భద్రతాసంఘం ప్రకటించేటట్లు చెయ్యాలనీ, ఉత్తర కొరియాను చూచినట్లే పాకిస్థాన్‌నుకూడా పరిగణించవల సిందిగా భద్రతాసంఘాన్ని కోరాలనీ డాక్టర్ ఖరే పేర్కొన్నాడు.

నాగపూర్‌నుంచి ఆయన అక్టోబర్ 27 వ తేదీన బయలుదేరి రోహటక్ వెళ్లాను. అక్కడ 28 వ తేదీన పంజాబ్ రాష్ట్రీయ హిందూమహా సభకు ఆయన ప్రారంభోత్సవం చేస్తాడు.

దక్షిణ భారత మహాసభ

దక్షిణ భారతంలోని వివిధ రాష్ట్రీయ శాఖల ప్రతినిధులచే చెన్నపురిలో నవంబర్ 26, 27 తేదీలలో దక్షిణ భారత హిందూ మహాసభను జరపగలరని తెలుస్తున్నది.

"హిందూరాజ్" కొరకు పోరాటం

కలకత్తా, అక్టోబర్ 22—

"హిందూ రాజ్యస్థాపనకు, భారతదేశాన్ని తిరిగి అఖండం చెయ్యడానికి ...ందువు ...మహాసభ...

జరిగిన బహిరంగసభలో ప్రకటించాడు. ఆయన ఇంకా క్రిందివిధంగా అన్నాడు:

పాకిస్థాన్‌లో ఇస్లాంరాజ్యం నెలకొల్పబడిన కారణంగా మన మిక్కడ హైందవ రాజ్యం స్థాపించాలని నేను అనడం లేదు. హైందవమతం సంస్కృతి ప్రపంచానికి యివ్వగల ప్రత్యేక సందేశం వున్నదని మన నమ్మకం. ఈ సందేశ సారాంశాన్ని ప్రచారం చెయ్యడానికే మనకు హైందవ రాజ్యం కావాలి. కేవలం అంత రంగిక సమస్యలను పరిష్కరించడానికి మాత్రమే కాక, ప్రపంచ సమస్యల పరిష్కారానికి కూడా అది తోడ్పడుతుంది.

"మత ప్రపక్తి లేని రాజ్యంవల్ల, మన జాతీయ శక్తే ముప్పు కలుగుతుంది. ఇండియాలోని వివిధ ప్రాంతాలలో, హైందవ సంస్కృతీ ప్రభావం కనబడినప్పుడే మన జాతీయత పెంపొందుతుంది. అవతల పాకిస్థాన్ వున్నంతవరకు, ముస్లిములు మనపైపుకు తిర గడం కలలోవార్త. కనుక, వారిని ఆకట్టుకోడం సాధ్యంకాదు. సంశయాస్పదమైన ఈ ప్రయోజ నం ఆశించి, మన లక్ష్యాన్ని విడనాడుకోజాలము. ఈ ఆదర్శం విషయంలో రాజీ పడడం అనేది జరగదు. "హిందూ రాజ్యం"లో ముస్లిములతో సహా, మైనారిటీలందరికీ న్యాయం కలుగజెయ్య

బడగలదని మేము హామీ యిస్తున్నాం. వారి ప్రాణ, మాన, విత్తాలకు పూర్తిగా రక్షణ వుంటుంది.

"నెహ్రూ విదేశాంగ విధానంలో వాస్తవికతా జ్ఞానంకానీ, రాజనీతిజ్ఞతకానీ కనబడదు. అంత ర్జాతీయ సమావేశాలలో ఇండియా మాటకు గౌరవం దక్కడానికికానీ, పాకిస్థాన్ విషయంలో ఇండియా ప్రయోజనాలకు రక్షణ వుండడానికి కానీ, మన సాయుధ బలాలను పెంపొందించు కోవడం అత్యవసరం.

"యుద్ధానికి సంబంధించిన పరిశ్రమలలో ఇండియా స్వయంసమృద్ధం కావాలి. సైనిక శిక్ష ణను నిర్బంధ పూర్వకం చెయ్యాలి. ఆటువంటి ప్రణాళికను సిద్ధపరచేటట్లయితే, సిద్ధాంత భేదాల మాట ఎలావున్నా, అధికారంలోవున్న పార్టీతో మహాసభ బేషరతుగా సహకరిస్తుంది.

"పాకిస్థాన్‌నుంచి కొంత భాగాన్ని తీసికోవడ మైనా కోరాలి; లేదా, జనాభా మార్పిడికైనా పూనుకోవాలి—లేని పక్షంలో, తూర్పు బెంగాల్ నుంచి, పశ్చిమ పాకిస్థాన్‌నుంచి వచ్చిన కరణార్థు లకు బ్రతుకు తెరవు కల్పించడం అసాధ్య మౌతుంది."

అనంతరం, మహాసభ నాయకుడైన శ్రీ అను తోష్ లాహిరి మాట్లాడుతూ, ఏ విధంగానైనా సరే ప్రతిపక్షాలను అణచివెయ్యడానికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని అన్నాడు.

బెంగాల్ రాష్ట్ర హిందూ మహాసభ అధ్యక్షుడు శ్రీ ఎన్. సి. చటర్జీ సమావేశానికి అధ్యక్షత వహించాడు.

తమిళనాడులో కొత్త రాజకీయపక్షం

ఫిలిం డైరెక్టర్ ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 21—

తమిళనాడులో "తోస్ను ఎలెక్షన్ కాంగ్రెస్ పార్టీ ... పక్షం)" ద్వారా...తెలుస్తున్నది.

...వున శ్రీ కె. సుబ్రహ్మణ్యం (ఫిలిం డైరెక్టర్) నిన్న యిక్కడ ప్రకటించాడు. తమ పార్టీ వచ్చే ఎన్నికలలో పోటీచేస్తుందని, ఎన్నికలు పూర్తి కాగానే భారత జాతీయకాంగ్రెస్‌కు వినయ బద్ధమై వ్యవహరిస్తుందని ఆయన తెలియజేశాడు. రాజకీయాలలో నూతనోత్సాహం కలుగజేయడం పార్టీ ఆశయమన్నారు. పార్టీవారు స్థానికకాంగ్రెస్ నాయకులను గౌరవిస్తూ వుంటారేగాని ఆణిగి మణిగి వుండరని పండిట్ నెహ్రూ నాయకత్వాన్ని మాత్రం శిరసావహిస్తారని కూడా తెలియజేశాడు.

శాసన నిర్మాణం, శాసనసభ కార్యకలాపాలు మున్నగు విషయాలలో శిక్షణ యివ్వడం నిమిత్తం ఒకకళాశాలను నెలకొల్పాలని పార్టీవారు తలపోస్తు న్నట్లుకూడా వెల్లడించారు. ఈకళాశాలలో అధికార కాంగ్రెస్ సభ్యులకు కూడా ప్రవేశమివ్వబడు తుంది.

సంఘసేవకులు, లలితకళారాధకులు తమ పార్టీలో ఉండోపకండాలుగా చేరనున్నారని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశాడు.

ఆయన ఒక ప్రత్యేక సమావేశంలో పై ప్రకటన చేశాడు. ప్రముఖ పత్రికా రచయితలు, నటీనటులు సమావేశానికి హాజరైనారు.

కొత్త పార్టీ వర్ధిల్లాలని శ్రీ ఖాసా సుబ్బారావు గారు ఆశీర్వదించారు.

బొంబాయి కార్పొరేషన్ అధికారాలు

పూనా, అక్టోబరు 19—

బొంబాయి కార్పొరేషన్ వారు ఎడ్యుకేషన్ సెస్సు విధించడానికి అనువుగా అధికారం కలిగించడంలో రెండు విషయాలను గురించి బొంబాయి అసెంబ్లీలో సోషలిస్టు సభ్యుడు శ్రీ పురుషోత్తందాస్ త్రికందాస్ తెచ్చిన రెండు అభ్యంత రాలను స్పీకర్ త్రోసివేశాడు.

ప్రజల్లో ఒక వర్గాన్ని ఒక విధంగా విల్లు పరిగణిస్తున్నదనేది మొదటి అభ్యంతరం: అస్తుల గల వారిమీద ఈ సెస్సు విధించ బడుతున్నం దున రాష్ట్ర ప్రభుత్వం ఇలాచేయడానికి అధి కారం కలిగిలేదనేది రెండవ అభ్యంతరం.

రాజ్యాంగ సమస్యలను గురించి కోర్టులు నిర్ణ యించవలసి వుంటుందని ఈ సందర్భంలో స్పీకర్ ప్రకటించాడు.

నూటికి రెండు వంతులు బీడుకల డ్రింకుల అమ్మకం లైసెన్సులన్నీ రద్దుచేయ బడినవని ప్రశ్నోత్తరాల సందర్భంలో ఎక్సైజు శాఖామంత్రి చెప్పాడు.

యు. పి. వర్తకుల దృఢ సంకల్పం

కాన్పూరు, అక్టోబర్ 21—

బ్లాక్‌మార్కెట్ చేయరాదని, దొంగనిల్వలకు స్వస్తి చెప్పాలని వర్తకుల కందరికీ విజ్ఞప్తి చేయ వలసింది యు. పి. లోని వివిధ వాణిజ్య సంఘాల ప్రతినిధులు కాన్పూర్‌లో సమావేశమై తీర్మానించు కున్నారు. ఈ సందర్భంలో సరే పన్నెంటే సంఘోపేయా నాయకత్వాన వర్తకుల రాయబార వర్గం యు. పి. ముఖ్యమంత్రిని కలుసుకొన బోతున్నది కూడా.

"ఇంగ్లీషు స్థానంలో హిందీని ప్రతిష్ఠించాలి"

దేరాడూన్ పాఠశాలలో ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రసంగం

దేరాడూన్, అక్టోబర్ 22—

దేరాడూన్ పాఠశాల వార్షిక సమావేశంలో మాట్లాడుతూ, విద్యాబోధనకు మీడియంగా ఇంగ్లీషు స్థానే హిందీని ప్రతిష్ఠించాలని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ వక్కాణించాడు. అలా ప్రతి ష్ఠించడంలో కష్టం వున్నప్పటికీ, అట్టి కష్టాన్ని అధిగమించడానికి ప్రయత్నం చెయ్యాలన్నాడు.

దేరాడూన్ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇతరులకంటె తాము గొప్పవాళ్ళమనే అహంకారం అబ్బుతున్నదనే విమర్శ దేశంలో వున్నదని, అట్టి విమర్శకు తావీయకుండా విద్యార్థులు ప్రవర్తించా లని, అట్టి ప్రవర్తన విద్యాబోధన జాతీయభాషలో (హిందీలో) జరిగినప్పుడే సుకర మౌతుందని ఆయన అన్నాడు.

హోదా అధికారము ఇంగ్లీషు చదివినవాళ్లకే లభిస్తాయనే అపోహనుకూడ తొలగించాలన్నాడు. విద్యార్థులు తక్కిన ప్రజలకంటె భిన్నులు కారని వారితో కలిసి మెలిసి వుండాలని ఆయన ఉద్బోధిం చాడు. ప్రజలభాషను నేర్చుకుని, ఆ భాషలో ప్రజ లకు తామునేర్చింది చెప్పగలిగిననాడే విద్యార్థులకు తమ జీవితాదర్శాలు సఫల మౌతాయన్నాడు.

ఇంగ్లీషు చదివినవారికి, ఇతరప్రజలకు మధ్య గల అఖాతంమాయంకావాలని చెపుతూ, భారతీయ వాఙ్మయాన్ని సాహిత్యదృష్ట్యా అభ్యసించడాన్ని వెంటనే మన విద్యాలయాలు ప్రారంభించాలనీ, గౌరవప్రతిష్ఠలకు ఇంగ్లీషు భాషాజ్ఞానమే మార్గ మనే అపోహను తొలగించుకోవాలనీ ఆయన హెచ్చరించాడు.

ఈ దేరాడూన్ పాఠశాల బెంగాలీ విద్యా ప్రవీ ణుడు శ్రీ ఎస్. ఆర్. దాస్‌చే 15 సంవత్సరాల క్రితం నెలకొల్పబడింది.

నేటి మహోత్సవానికి ఈ పాఠశాల నిర్వాహక సంఘాధ్యక్షుడు శ్రీ సి. డి. దేశముఖ్, జనరల్ కె. ఎమ్. కరియప్ప, విద్యా శాఖా కార్యదర్శి డాక్టర్ తారాచంద్ హాజరైనారు.

లేబరేటరీలలోను, వర్కుషాపులలోను విద్యా ర్థులు పని చెయ్యడాన్ని ప్రెసిడెంట్ ప్రసాద్ ఆపే క్షతో చూశాడు.

అలహాబాదులో నిసంగుల బాధ

అలహాబాద్, అక్టోబర్ 22—

అలహాబాద్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయ మూర్తి సర్ ఇక్బల్ అహమ్మద్ చుట్టం ఒకా యన మొన్న శుక్రవారంరాత్రి భవన ప్రాంగణంలో నిద్రపోతుంటే ఒక నిసంగి ఆయనమీద పడింది. ఆయన హడలి పోయి కేకలు వేయగా అది పారి పోయింది. కాని ఆయన మొహమంతా గాయా లైనవి.

కొద్ది రోజుల క్రితం న్యాయమూర్తి వాలియుల్లా యింటి కాంపౌండులో ఒక నిసంగి కనిపిం చింది. దానిని చంపడానికి చేసిన ప్రయత్నాలన్నీ వ్యర్థమైనవి.

ఈ సమీప గ్రామాలపై నిసంగులు, తోడేళ్లు ఇదివరకే దండయాత్రలు ప్రారంభించాయి. కాని, ఇప్పుడు అలహాబాద్ ముఖ్యనగరం మీదికే ఎగ బడ్డాయి.

భారతీయ సంస్కృతి

శ్రీ టాండన్ అభిభాషణ

అలహాబాద్, అక్టోబర్ 22—

ఇండియాలో నివసిస్తూ తమ సమష్టి సంస్కృ తిని పెంపొందించుకొనడానికి హిందువులకు, ముస్లింలకు సమాన హక్కు కలదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పురుషోత్తందాస్ టాండన్ నే డిచ్చట ప్రకటించాడు.

మొహరం ఉత్సవ సభలో ఆయన ఉపన్యసిస్తూ ఏ ఒక్క మతానికిగాని, ఆరాధనా పద్ధతికిగాని తాను వ్యతిరేకిని కానని, అయితే అవి హేతు బద్ధంగా వుండాలని మాత్రమే తాను కోరుతున్నా నన్నాడు.

మతం, సంస్కృతి అనే వానికి పూర్తి భేదం కలదని, వివిధ మతాలవారు ఒకే సంస్కృతిని కలిగివుండవచ్చుననికూడా ఆయన వక్కాణిం చాడు.

వెల్లోడీ దంపతులు

సికిందరాబాద్, అక్టోబర్ 23—

హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ యమ్. కె. వెల్లోడీ నిన్న ఇక్కడినుంచి బయలుదేరి బెంగు ళూరు వెళ్లారు ఆయన అక్టోబర్ 28 వ తేదీన తిరిగి వస్తారు. శ్రీ వెల్లోడీ వెంట ఆయనసతి కూడా వెళ్ళింది. వెల్లోడీ దంపతులు సొంతపని మీద బెంగుళూరు వెళ్లినారని ఇక్కడ వెల్లడింప బడింది.

మంత్రి మాధవమీనన్

సికిందరాబాద్, అక్టోబర్ 23—

అక్టోబర్ 19 వ తేదీనుంచి హైదరాబాద్ సంస్థానంలోని సుందరతమ ప్రాంతాలను సంద ర్శిస్తూ కాలక్షేపం చేస్తున్న మద్రాసు మంత్రి శ్రీ కె. మాధవమీనన్ నిన్న ఉదయం ఇక్కడినుంచి బయలుదేరి చెన్నపురి వెళ్లాడు.

అజంతా, ఎల్లోరా గృహాలను ఆయన సంద ర్శించి వచ్చారు.

"డెయిలీ హెరాల్డ్" రాజకీయ విలేకరి మిస్టర్ డబ్ల్యు. ఎన్. ఈవర్ శుక్రవారం సాయంకాలం చెన్నపురిలో జర్నలిస్టుల సభలో ఉపన్యసిస్తూ ఇండియాపై తిరిగి రాజ్యాధికారం వహించే తలంపు బ్రిటన్‌కు ఎంతమాత్రం లేదని స్పష్టం చేశాడు. ఇండియా, పాకిస్థాన్‌లను తిరిగి స్వాధీనం చేసుకో వాలని ఇంగ్లండు ఎప్పుడు వేస్తున్నది ఇండియా ప్రభుత్వం మైనారిటీల శాఖ ఉపమంత్రి శ్రీ సి. సి. బిస్వాస్ ఇటీవల చేసిన ప్రకటన పత్యదూర మన్నాడు.

న్యాయవిచారణలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ల తోడ్పాటు

హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఏ. ఎస్. పి. అయ్యర్ విజ్ఞప్తి

మద్రాసు, అక్టోబరు 22—

న్యాయస్థానాలు విష్పాక్షికంగా విచారణ కొన సాగించడంలో తోడ్పడవలసిందని అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లకు మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఏ.ఎస్.పి.అయ్యర్ నేడు విజ్ఞప్తి చేశారు. వారి జీతభత్యాలు, పింఛన్లు, ఉద్యోగ నిబంధనలు మున్నగు వాటి విషయమై అధికారులు తప్పకుండా సానుభూతితో పరిశీలన జరుపుతా రన్నారు.

చెన్నరాష్ట్రం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూ టర్‌ల మహాసభను ప్రారంభించిన సందర్భంలో ఆయన పైవిధంగా పేర్కొన్నారు. మద్రాసు హైకోర్టులోని అడ్వొకేట్ లసంఘం హాలులో జరి గిన ఈ మహాసభకు శ్రీ ఏ. ఎస్. శివకామినాథన్ (అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్) అధ్యక్షత వహించారు. అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లకు ప్రమోషన్‌లు యివ్వడం, ఉద్యోగ నిబంధనలను పునర్నిర్ణయించడం అత్యావశ్యకమని, అధ్యక్షోప న్యాసంలో పేర్కొన్నారు. అయితే ఈ వాంఛితాలు నెరవేరనంతమాత్రంచేత విధి నిర్వహణలో అలక్ష్యం చేయరాదని హెచ్చరించారు. ప్రభుత్వం త్వరలోనే వారికోర్కెలను నెరవేర్చగలదనే ఆశా భావాన్ని ప్రకటించారు.

తదుపరి, సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు (న్యాయ శాఖ) ఉద్యోగాలలో సగం, జిల్లామునసబు ఉద్యో గాలలో నూటికి 30 అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూ టర్‌లకు ప్రత్యేకించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభ ఒకతీర్మానం చేసింది. అసి స్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లలో తరతమ భేదాలు తొలగించి అందరికీ రూ 250-15-400 ల స్కేలు నిర్ణయించవలసిందని ఇది సాధ్యంకాని పక్షంలో మొదటి గ్రేడ్ వారికి రూ 250-15-400 ల స్కేలు, రెండవ గ్రేడు వారికి రూ 200-10-300 ల స్కేలు నిర్ణయించవలసిందని అభ్యర్థిస్తూ మరొక తీర్మానం చేసింది.

శ్రీ ఎమ్. నరసింహాచారి (చిత్తూరు)గారి వందనసమర్పణతో సభ సమాప్తమైనది.

బర్మా కాందిశీకులు: వలస నిబంధనలు

భారతప్రభుత్వానికి విజ్ఞప్తి

కటక, అక్టోబర్ 13—

శ్రీ యల్. ఎన్. పాణిగ్రాహి (బర్మా కాందిశీక సంఘం) గా రిలా వ్రాస్తున్నారు:

"జపాను బర్మాపై జరిపిన దురాక్రమణ ఫలితంగా అసంఖ్యాకులగు భారతీయులు బర్మాను విడచి ద్వితీయ ప్రపంచ మహా సంగ్రామ సమయంలో ఇండియాకు తరలివచ్చారు. మిత్ర మండలికి విజయం లభించి తిరిగి బర్మాలో పరిస్థితులు కుదుటపడిన అనంతరం 1946 సంవ త్సరంలో బర్మా కాందిశీకులు మరల బర్మా వెళ్ళారు. అప్పుడు వీరికి ఇండియా ప్రభుత్వం కాందిశీకులుగా ధ్రువపత్రాలు కూడా ఇచ్చింది. ఈ విధంగా 1942 సంవత్సరంలో తరలి వచ్చిన వారిలో 50% మినహా అందరు తిరిగి వెళ్లిపోయారు.

"1947 సంవత్సరంలో బర్మాకు స్వాతంత్ర్యం లభించడం రాజకీయ కల్లోలాలు బర్మా రాజ్యంలో మార్పులు ఫలితంగా అలా వెళ్లినవారు రెండవ సారి భారత దేశమునకు కాందిశీకులుగా వచ్చుట తటస్థించినది.

"ఇట్లు యిటీవల తరలివచ్చినవారికి తగు సదు పాయాలు చేయవలెనని కోరుతూ ఆదరణ యోగ్య మగు అనేకసూచనలు ప్రభుత్వమునకు ... యింతవరకు అవి ... లేదు అనేకమంది నిరుద్యోగులుగా వున్నారు. వారి ఆర్థికవ్యవస్థ చాలా విదారకరంగా నున్నది. ప్రభుత్వ ఎంప్లాయిమెంటు యేజన్సీలు వీరికి నిరుపయోగమైనవి.

"ఇప్పుడు బర్మాయందలి కర్మాగారముల యజ మానులు కొందరు నిపుణతగల ఈ కాందిశీకు లకు ఉద్యోగములు యిచ్చుటకు సమ్మతించు చున్నారు. కాని, ఇండియా ప్రభుత్వం వారి స్థానిక వలస ఉద్యోగులుమాత్రం ఈ కాంది శీకుల భారత ప్రభుత్వ వలసచట్టం అధ్యాయం నాలుగు క్రింద క్రొత్తగా వలసపోవు నిపుణతగల పనివారి క్రింద పరిగణిస్తూ బర్మా కంపెనీలు అగ్రిమెంట్లు వ్రాసియివ్వాలనినిర్బంధ పెడుతున్నారు. ఈ కాందిశీకులు తిరిగివచ్చినచో ఉద్యోగము లిచ్చు టకు బర్మావారు సుముఖంగా వున్నారేగాని, అగ్రి మెంట్లు వ్రాసియిచ్చుటకు సమ్మతించడంలేదు. ఇచ్చట ప్రస్తుతం ఉద్యోగములు దొరకక తిరిగి వలసపోవడానికి నమ్మతింపక ప్రభుత్వం కాంది శీకులను అనేక నిర్బంధాలకు గురిచేయుచున్నది. కాందిశీకులపట్ల వలస నిబంధనలను అన్వ యించడంలో ప్రభుత్వం ఉదారవైఖరి వహించి వలసచట్టం నాలుగవ అధ్యాయం వర్తించకుండా చేసి తరలిపోవుటకు అనుమతి యివ్వాలి. లేనిచో వారు బర్మాప్రభుత్వం యిచ్చిన వలస హక్కులు, పౌరసత్వ హక్కులు కోల్పోవడం సంభవిస్తుంది, ఇందు విషయమై ఇండియా పార్ల మెంటులోని ఆంధ్రశాసనసభ్యులు శ్రద్ధతీసుకొన గోరుతున్నాను."

వినయాశ్రమంలో సూత్రయజ్ఞం సమాప్తి

గుంటూరు, అక్టోబర్ 14—

జూలై 19 వ తేదీ ఉదయం 9 గంటలకు వినయాశ్రమంలో శ్రీ స్వామి సీతారామ్‌గారు ప్రారం భించిన గాంధిజయంత్యుత్సవం అఖండసూత్రయజ్ఞ కార్యక్రమం గాంధీజీ 82వ జన్మదినసందర్భంగా సరిగా 82 రోజులు నిర్వహించబడి అక్టోబరు 9 వ తేది ఉదయం 9 గంటలకు సమాప్తమైంది. ఈ ఉత్సవంలో సుమారు 200 మంది పాల్గొన్నారు. రోజుకు సగటున 14 గంటలు చొప్పున, గంటకు సగటున 350 గజముల వేగంతో నూలు వడికారు.

రేడియో

(బుధవారం, అక్టోబర్ 25)

విజయవాడ

357.1 మీటర్లలో ఉదయం 6-55 ప్రాతః స్మరణం; 7-0 తెలుగున వార్తలు; 7-15 ఎమ్. ఎల్. వసంతకుమారి (రికార్డులు); 7-30 జ్యోత్స్నల విశ్వనాదం (గాత్రపాట); 8-0 అంగ్ల మున వార్తలు; 8-15 మాధవపెద్ది రామస్వామి (గీతాలు).

మధ్యాహ్నం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 చిత్రవాణి (రికా ర్డులు); 1-30 అంగ్లమున వార్తలు; 1-40 హిం దీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు; 2-0 విలయవిద్వాంసుడు (వేణువు); 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథ మిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

సాయంత్రం 5-30 చెంబోలు వెంకటశాస్త్రి (వీణ); 6-0 అంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 మాధవపెద్ది రామస్వామి (భావగీతాలు); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" సహకార సంఘములు—రసాయ నికపు యెరువుల సరఫరా—ప్రసంగము డెప్యూటీ రెజిస్ట్రార్ అఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్, కడప, నాగలిపాట, విశేషాలేమిటి? ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; ప్రహ్లాదుని భక్తి (భాగవతం)—పురాణ కాలక్షేపం 7-30 కారా పతం (రికార్డులు); 7-45 మద్రాసు "బి"వలె; 8-0 జ్యోత్స్నల విశ్వనాదం (గాత్రపాట); 8-30 చెంబోలు వెంకటశాస్త్రి (వీణ); 9-0 అంగ్లమున వార్తలు; 9-15 గానసుధ (రికార్డులు); 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211.3, 31.28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 ఎస్. పార్వతి (వీణ); 8-0 అంగ్లమున వార్తలు.

211.3, 41.32 మీటర్లలో మధ్యాహ్నం 1-0 మహిళామండలి కార్యక్రమం; 1-30 అంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 ఫిలిం సంగీతం (రికార్డులు); 2-10 మద్రాసు "బి"వలె; 4-30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

211.3, 49.30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 270.3 మీటర్లలో 6-30 హమీద్ హుస్సేన్; 6-0 అంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (అంగ్లమున); 6-20 వి. ఆర్. చంద్ర; 7-0 గీతమంజరి (రికార్డులు); 8-0 వి. కె. వెంకట రామానుజం (వయొలిన్); 9-0 అంగ్లమున వార్తలు; 9-30 మద్రాసు "బి"వలె; 10-30 ప్రసార సమాప్తి.

(బి)

270.3, 41.32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 సాత్తూర్ ఎ. జి. సుబ్రహ్మణ్యం (రికార్డులు); 7-30 మద్రాసు "ఎ" వలె.

270.3, 31.28 మీటర్లలో మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 12-30 మాధ్య మిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 గీత మాలిక (రికార్డులు); 1-30 మద్రాసు "ఎ"వలె; 1-40 "ఫిలిం సంగీతం" (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు; 2-0 నీలయవిద్వాంసుడు (గోటువాద్యం); 2-15 ఉన్నత పాఠశాలావిద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యా ర్థుల కార్యక్రమం; 4-30 మద్రాసు "ఎ"వలె.

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 60.98 మీటర్లలో 6-30 మద్రాసు "ఎ"వలె; 6-20 "సాయం సంగీతం" (రికార్డులు); 6-30 "గ్రామస్థుల కార్య క్రమం"; సహకార సంఘములు; రసాయనికపు యెరువుల సరఫరా—ప్రసంగం డెప్యూటీ రెజిస్ట్రార్ కో-ఆపరేటివ్ సొసైటీస్, కడప, నాగలిపాట, విశేషాలేమిటి? ప్రకటనలు, ధరలు, వాతావరణం; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" ప్రహ్లాదుని భక్తి (భాగవతము)—పురాణ కాలక్షేపము; 7-30 మద్రాసు "ఎ"వలె; 7-45 రాష్ట్రపరిపాలనా విష యాలు—ప్రభుత్వ అభివృద్ధి ప్రణాళికనుగురించి ప్రసంగం; 8-0 గృహప్రవేశం—నాటిక, రచన: మునిమాణిక్యం నరసింహారావు; 8-30 మద్రాసు "ఎ"వలె; 10-0 శాస్త్రీయ సంగీతం (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411.0 మీటర్లలో: ఉదయం 6-58 ప్రాతః స్మరణ్; 7-0 తెలుగున వార్తలు; 7-15 విశాలాక్షి, రాజు; 7-45 విరామ సంగీతం (రికార్డులు); 8-0 అంగ్లమున వార్తలు; 8-15 బెంగాలీబాయ్ (ఖ్యాల్ ఆసావేరి); 8-35 వహీదుద్దీన్ (ఫులిన్); 8-45 బెంగాలీబాయ్ (భైరవికి తుమ్రీ); 9-0 ఉర్దూలో వార్తలు.

మధ్యాహ్నం 12-30 మధురవాణి (రికార్డులు); 12-50 మహారాష్ట్రమున వార్తలు; 1-0 వీణావాద్యం (రికార్డులు); 1-10 రాగ లహరి (రికార్డులు); 1-30 అంగ్లమునవార్తలు; 1-40 ఎన్. సి. వసంత కోకిలం (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు.

సాయంత్రం 5-30 బచ్చోంకా ప్రోగ్రాం; 6-0 అంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 ఎ. ఐ. ఆర్. ఆర్కెస్ట్రా; 6-30 మామూద్ బేగ్, జాకిర్ అలీ; 6-45 "గ్రామసీమ" జంత్ర సమ్మేళనము; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామసీమ" దయ్యాల పండుగ—నాటిక, రచన: వి. మాణిక్యరావు, వేణువు, విశేషాలు, మార్కెట్ ధరలు, వాతావరణం, 7-45 కన్నడ మున వార్తలు; 8-0 ఉర్దూలో వార్తలు; 8-35 బెంగాలీబాయ్ (ఖ్యాల్ శుద్ధకల్యాణ్); 8-50 మామూద్ బేగ్ (దాద్రా); 9-0 అంగ్లమున వార్తలు; 9-15 హిందీలో వార్తలు; 9-30 శ్రోతల కోరికలు (రికార్డులు); 10-15 ప్రసార సమాప్తి.

శ్రీ వి. కె. చాందా

న్యూఢిల్లీ, అక్టోబర్ 22—

ఇండియన్ రైల్వేలకు కావలసిన ఇంజనులు, పెట్టెలు, వేగన్‌లను చేరము చేయడానికి విదేశా లకు బయలుదేరివెళ్ళిన రైల్వేబోర్డు కమిషనర్ శ్రీ ఎ. కె. చాందా తన పర్యటనను ముగించుకొని నేడు న్యూఢిల్లీ వచ్చారు.

కొనుటకు మేలైనది



సోల్ స్టాకిస్టులు:
ముల్లర్ అండ్ ఫిప్స్ (ఇండియా) లి.
క్వీన్ మాన్షన్స్, బాస్టన్‌రోడ్డు, బొంబాయి



నష్టయింతో ఏదైనా ఆటంకమున్నయెడల, జనరల్ రేడియో అండ్ అప్లయన్సెస్ లిమిటెడ్, 11/8 మౌంటురోడ్డు మద్రాసు. వారి సహాయము కోరుడు.



బాల్యదశయందున్న లివర్ ఆరోగ్యమే, జీవిత ఆయురారోగ్యమునకు ముఖ్యకారణము!

మీ బిడ్డ బాల్యదశలో పొందబడేజాగ్రత్తమీదనె, ఆతని జీవితపర్యంతమైన యారోగ్యము ప్రాధాన్యముగ ఆధార పడియుండును. లివర్ సంబంధమైన వ్యాధి బాల్యదశ యందు అంకురించవచ్చును. దాన్ని నిర్లక్ష్యముచేయక తక్షణమే కనుగొని, చికిత్సచేసినయెడల, ప్రమాదము కలుగజాలదు. అశ్రద్ధచేసిన, నెలంపర్యంతం దుర్భరమైన జబ్బుకు కారణమగును. బిడ్డను సలక్షణంగా కాపాడుటకు, విక్రమమైన వైద్య పరీక్ష అవసరం.

లివర్ వ్యాధిని నివారించండి

పిల్లల లివర్ వ్యాధి విషయములో జమ్మివారు పొందిన అనుభవ విజ్ఞానము, సుమారు 40 సంవత్సరములుగా వారు సల్పుచున్నకృషి, జయప్రదచికిత్సల ఫలితము. ఈ వ్యాధి చికిత్సకు, రాకుండా కాపాడుటకుసహితం, వారి వైద్యఅనుభవం మీరు పొందవచ్చును. జమ్మివారి వైద్యశాలల్లోనుండే డాక్టర్లతో సంప్రదించియో లేక వ్రాసియో, వారి సలహాను పొందవచ్చును. పిల్లలకు, లివర్‌వ్యాధిరక్షణకు, వారిలివర్ క్యూర్ (సింపిల్) ఉపయోగపడును. ప్రతిసంవత్సరం వేలాదిపిల్లలనుకాపాడి, మామూలు ఆరోగ్యస్థితికితెచ్చుటలో, లివర్‌క్యూర్ ఉపయోగపడుచున్నది.

గాంధీనగర్, విజయవాడ • రాజాజీ విజయనగరము •

ఇతరవైద్యశాలలు:— బొంబాయి నాగపూర్ • లక్నో • కలకత్తా తిరుచిరాపల్లి • కుంబకోణము బెంగుళూరు.

జమ్మివారి లివర్‌క్యూర్

లివర్, స్ప్లీను వ్యాధుల నివారణకు విరోచనముకూడా సహాయపడును. అన్ని మందుల షాపుల్లో దొరకును.

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు, 2, బ్రాడీస్ రోడ్, మైలాపూరు, మదరాసు.

SISTA'S-J-257-Telugu.

సపత్ లోషన్

తామర, తీట, దురదలకు ఇంకా పలువిధములైన చర్మవ్యాధులకు మందు: ప్రతిచోట లభించును

SAPAT & CO., 113, Cavel St., (100), BOMBAY-2

ప్రకటన

చెంగల్పట్టు, తిరుక్కళి కుండ్రంలో న్యూస్ ఏజెంటు శ్రీ. పి. రంగస్వామి అయ్యంగారు, సదరు గ్రామములో తన స్వంత ఖాదాపై తేది 19-10-50 నుండి, శ్రీ. టి. కె. మునిరత్నం చెట్టియార్‌కు మారుగా, మా ఇండియన్ ఎక్స్‌ప్రెస్ దినమణి, దినమణి కదిర్, విక్రయింపుటకై ఏజం టుగా నియమింపబడినారు.

మేనేజరు.

పూర్వపు సంస్థానం రైల్వేల పనివారల జీతభత్యాలు

కోరినవారికి ఇండియా ప్రభుత్వం స్కేలు యిస్తారట

మద్రాసు, అక్టోబర్ 22 —

దచిన ఏప్రిల్ ఒకటవ తేదీకి, అంతకు పూర్వము ఉద్యోగం ఖాయమైన మాజీ సంస్థాన రైల్వే ఉద్యోగులు ఇప్పటి వేతన ప్రమాణంకాని, కేంద్రవేతన నిర్ణాయక సంఘం సూచించిన ప్రమాణంకాని కోరుకోడానికి, వారు కోరిన దాని ప్రకారం జీతభత్యాలు యివ్వడానికి ఇండియాప్రభుత్వం నిర్ణయించింది.

సంస్థానాల యూనియన్‌ల ఆర్థిక విలీనీకరణతో ఇండియా ప్రభుత్వం యాజమాన్యం క్రిందకు వచ్చిన "మాజీసంస్థాన రైల్వేల "పనివారల ...గని బంధనలను తుదిసారిగా నిర్ణయిస్తూ, ప్రభుత్వం ఉత్తరవు జేసింది. ఇందుకు సంబంధించిన వివరాలను అఖిలభారత రైల్వేపనివారల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శికి తెలియజేస్తూ పూర్వపు సంస్థాన రైల్వే ఉద్యోగులు తమకు సంస్థాన ప్రభుత్వం నిర్ణయించిన వేతనప్రమాణం కాని, కేంద్రవేతన నిర్ణాయక సంఘం సూచించిన వేతనప్రమాణం కాని కోరుకోడానికి, వారి కోరిక ప్రకారం జీతాలు యివ్వడానికి నిర్ణయించినట్లు ఇండియా ప్రభుత్వం వెల్లడించింది.

కేంద్రవేతన నిర్ణాయకసంఘం ప్రమాణంకోరుకునేవారికి ఇండియన్ గవర్నమెంట్ రైల్వేస్ ఉద్యోగ నిబంధనలు వర్తింపజేయబడుతవని తెల్పింది. ఇదివరకు సంస్థానప్రభుత్వం ప్రమాణమే కోరినవారికి అక్కడి సంప్రదాయాల ప్రకారమే, సెలవు మున్నగు ఉద్యోగ నిబంధనలు వర్తింపజేయబడుతవట. ఉద్యోగులు ఒకసారి కోరిన ప్రమాణాన్ని మున్ముందు మార్చుకోడానికి వీలుండదట కూడా.

జీతం ప్రమాణంమీదైనా ప్రమోషన్‌ల విషయంలో అందరి ఉద్యోగులకు ఇండియా గవర్నమెంట్ రైల్వేస్‌నియమాలు మాత్రమే అనుసరించబడుతవని కూడా ఢిల్లీ స్పష్టంచేసింది.

జైపూర్, కచ్ రైల్వే పనివారల విషయమై ఇంకా ఆలోచిస్తున్నామని, నిర్ణయాలు చేయగానే ప్రకటిస్తామని కూడా తెలియపరచింది.

ఇంటి అద్దె అలవెన్సు, శెలవులు మున్నగు వాటి విషయమై 1950 ఏప్రిల్ ఒకటవ తేదీని చేసిన నిర్ణయమే అమలులోవుంటుందని వివరం చేసింది.

1950 ఏప్రిల్ ఒకటవ తేదికి ఉద్యోగం ఖాయంకానివారు విధిగా ఇండియన్ గవర్నమెంట్ రైల్వేస్ నియమనిబంధనలక్రిందకు రాగలరని తెలియజేసింది. వీరిచేత కొత్త అగ్రిమెంట్‌లు (సమ్మతి పత్రాలు) వ్రాయించుకునే విషయమై ఆలోచనలు జరుగుతున్నవట. ఈ లోపున మాజీ- సంస్థానరైల్వే జనరల్‌మేనేజర్‌లు సూచన. వాటిగల తరగతి ఉద్యోగులను ఇండియా రైల్వేస్ నియమావళికి సమ్మతించే పక్షంలో ఇతరచోట్లకు నియమించవచ్చునట.

ఢిల్లీ నిర్ణయం 67,000 మంది రైల్వే పనివారలకు (ఆర్థిక విలీనీకరణానంతరం స్వాధీనం చేసుకొన్న మాజీ సంస్థాన రైల్వేలకు చెందిన వారికి) వర్తించగలదని తెలుస్తున్నది.

అఖిల భారత రైల్వే సంయుక్త సలహాసంఘం అక్టోబర్ 26 వ తేదీనుంచి నవంబర్ తొమ్మిదవ తేదీవరకు న్యూఢిల్లీలో సమావేశాలు జరుపనున్నది.

ఫైర్మన్, డ్రైవర్ల వాంఛితాలు

త్వరలో ప్రభుత్వం వద్దకు శ్రీ జయప్రకాశ్ రాయబారం

మద్రాసు, అక్టోబర్ 22—

రైల్వే డ్రైవర్, ఫైర్మన్ మున్నగువారి జీతాలను గురించి రైల్వేశాఖ చేసిన నిర్ణయాలలో చాలా అవకతవకలు కలవని వీటిని వెంటనే తొలగించడం అత్యావశ్యకమని నేటి ఉదయం పెరంబూర్‌లో జరిగిన ఫైర్మన్, డ్రైవర్, గార్డ్‌ల ("రైల్వే రన్నింగ్ స్టాఫ్") మహాసభకు అధ్యక్షత వహించిన సందర్భంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ వక్కాణించారు.

"ఫైర్మన్" పని ఒక్కటే అయినప్పటికీ మెట్రిక్యులేషన్ పరీక్ష ప్యాసయినవారికి ఒకరకంగాను, ప్యాసు కానివారికి మరొకరకంగాను జీతాలు నిర్ణయించడంవల్ల వారిలో తీవ్రమైన అశాంతి బయలుదేరిందన్నారు.

నడిపిన ఇంజనుకు మైళ్ళనుబట్టి, చెల్లించిన మైళ్ళను బట్టి అలవెన్సులు యివ్వడంవల్ల గూడ్సుబండ్లతో నడిపే డ్రైవర్లకు, ఫైర్మన్‌లకు తక్కువ అలవెన్సులు వస్తున్నవని అన్నారు.

కేంద్ర వేతన నిర్ణాయక సంఘం సూచనల వల్ల గార్డుల జీతా లేమీ పెరగలేదన్నారు.

అఖిలభారత రైల్వే పనివారల ఫెడరేషన్‌పై లోపాలన్నింటిగురించి మంత్రులతో స్వయంగా చర్చిస్తుందని, ఫెడరేషన్ అధ్యక్షుడుగా తాను, మరికొందరు సాధ్యమైనంత త్వరలో రైల్వే మంత్రిని కలుసుకొనగలమని హామీ యిచ్చారు. సంభాషణలు సంతృప్తికరంగా వుండకపోతే మొత్తం సమస్యను ట్రిబ్యునల్ పరిష్కారానికి పెట్టగలమని కూడా తెలియజేశారు. ప్రభుత్వం ఈ పరిష్కార మార్గాన్ని అమోదించకపోయినట్లయితే ఫెడరేషన్ సూచించగల ప్రత్యక్ష చర్యకు "రన్నింగ్ స్టాఫ్" పూనుకొనగలదని హెచ్చరించారు.

నేటి సమావేశంలో దాదాపు 50 రైల్వే సంఘాల ప్రతినిధులు ఫైర్మన్, డ్రైవర్, గార్డుల జీతభత్యాలు, ఉద్యోగ నిబంధనలపై తమతమ అభిప్రాయాలను వెల్లడించారు.

అస్సాం రైల్వే పనివారలకు సహాయం

భూకంపం మూలాన అశక్తులైన అస్సాం రైల్వేపనివారలను ప్రత్యేకంగా సహాయం చేసే విషయమై తామింకా ఆలోచించవలసి వున్నదని ఇండియా ప్రభుత్వం రైల్వే పనివారల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శికి తెలియజేసింది. ఫెడరేషన్ సూచించినట్లుగా 1950 ఆగస్టు 15 వ తేదీ నుంచి (భూమి కంపించడం ఆరంభమైన తేదీ 17 నుంచి) వారికి హెచ్చు కరవు భత్యం యివ్వడాం నకూడా తెలియపరచింది.

కార్మిక బిల్లుల ప్రతిఘటన

రైల్వే పనివారల సభలో శ్రీ జయప్రకాశ్ ఉద్బోధ

మద్రాసు, అక్టోబర్ 23—

అఖిల భారత రైల్వే పనివారల ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశం నేటి ఉదయం పెరంబూరులో (చెన్నపురి) జరుగనుంది.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సమావేశంలో ఉపన్యసిస్తూ కార్మిక వ్యవహారాల బిల్లు, ట్రేడ్ యూనియన్‌ల బిల్లులో కార్మికులపై దెబ్బ తీయగల నిబంధనలు ఇప్పటికీ తొలగించబడలేదని, కార్మికులందరూ సంఘటితులై తమ తీవ్ర నిరసన ప్రకటించక పోయినట్లయితే అవి నెలచిపోగలవని అన్నారు. ఈ బిల్లులను ఏ విధంగా వ్యతిరేకిస్తే జయసిద్ధి కాగలదో నిర్ణయించుకొనవలసిందని రైల్వే పనివారలను ఆయన ఉద్బోధించారు.

కేంద్ర వేతన నిర్ణాయక సంఘం సూచించిన కరవు భత్యాన్ని ఇండియా ప్రభుత్వం మంజూరు చేయక పోవడం శోచనీయమని చెప్పుతూ రైల్వే పనివారలకు తమ వాంఛితాలలో ఇంతకంటె అనుకూలమైనది మరేదీ లేదన్నారు.

మహాజనసభ హాలులో ప్రసంగం

మద్రాసు మహాజనసభ హాలులో అక్టోబర్ 24 వ తేదీ సాయంకాలం ఆరు గంటలకు హిందీ విద్యార్థి సంఘం ఆధ్వర్యాన జరిగే సభలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రసంగిస్తారు.

వ్యభిచార స్త్రీలను గురించి గ్రంథం

వ్రాయడానికి ఒక ప్రసిద్ధ నవలా కారుని నిర్ణయం

లక్నో, అక్టోబర్ 22—

సుప్రసిద్ధ హిందీ నవలాకారుడు, కథారచయిత అయిన శ్రీ అమృతలాల్ నాగర్ వ్యభిచారాన్ని వృత్తిగా స్వీకరించిన స్త్రీల జీవితాలను గురించి ఒక గ్రంథాన్ని వ్రాయడానికి నిశ్చయించుకొన్నారు.

మొన్న న్యూఢిల్లీలో జరిగిన అఖిలభారత నైతిక సముద్ధరణ సంఘం సమావేశంలో మాట్లాడుతూ, "పతిత స్త్రీలనుగురించి చాలకాలం క్రితం ఒక గ్రంథం వ్రాయాలని అనుకున్నాను. అయితే అట్టి స్త్రీలతో పరిచయంచేసుకునే శక్తి నాకు లేక పోయినందువల్ల నేను ప్రయత్నం నుంచి విరమించాను" అని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ చెప్పివున్నారు. అదే నేడు ఈ ప్రసిద్ధ నవలాకారుడు ఈ నిర్ణయాన్ని చేసుకోవడానికి కారణం.

డాక్టర్ రాజేంద్రప్రసాద్ కోరికను తీర్చడానికి పనుంకట్టుకొన్న శ్రీ నాగర్ ఒక ప్రకటనచేస్తూ, లక్నో, కాన్పూర్, ఢిల్లీ నగరాలలోని వ్యభిచార గృహాలను దర్శించి, ఒక వందమంది జీవిత విశేషాలనైనా సేకరించినమీదట తన గ్రంథాన్ని మొదలుపెడతానని అన్నారు.

"ఎగిరే పళ్లెములు"

(మన లండన్ ఆఫీసు నుండి)

లండన్, అక్టోబర్ 20—

ఆకాశంలో తరచు కనిపిస్తున్నాయంటున్న "ఎగిరే పళ్లెములు" (ఫ్లయింగ్ సాసర్సు) మరొక ప్రపంచం నుంచి పంపబడ్డ "ఆకాశ యంత్రాలు" గా కొందరు అభిప్రాయ పడుతున్నారని, ఆ అభిప్రాయంతో తానేకీభవించనని రాయల్ ఎస్ట్రానమర్ (ఖగోళశాస్త్రజ్ఞుడు) సర్ హెరాల్డ్ స్పెన్సర్ జోన్సు అన్నారు.

"ఏదైనా అటువంటి పళ్లెం ఒకటి భూమిమీదకు దిగేఅవకాశంకోసం నేనూ ఎదురుచూస్తున్నాను" అని ఆయన అన్నారు.

ఒక పళ్లెం భూమిమీదకు దిగిందని, అందుండి ఇద్దరు చిన్నమనుష్యులు బైటికివచ్చారని, ఒక అమెరికన్ పత్రికలో పడిన కథను తాను చదివానని ఆయన అన్నారు. ఉన్మాదం ప్రజలలో ఒక రోగమువ్యాధిగా వ్యాపించివున్న దేశంనుంచే ఈ ఎగురుతున్న పళ్లాల కథలు పుడుతూ వుండడం గమనించదగ్గ విషయమన్నారు.

"అంగారక గ్రహంనుంచి భూమిమీదికి దండయాత్ర జరగడాన్ని గురించి ఒక రేడియో నాటిక అమెరికానుంచే లోగడ ప్రచారం చెయ్యబడ్డ సంగతి అందరెరిగిందే. అటువంటి పిచ్చిపనులు ఈ దేశంలో జరగడం ఊహించరానిది" అని కూడా అన్నారు.

ఎర్రసముద్రం రేవు హక్బాదా అభివృద్ధికిగాను కృషి చేసేందుకై ఒక ప్రయివేట్ కంపెనీకి లైసెన్సు నివ్వడానికి జోర్డాన్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఇండియా విభజనానంతరం మొదటి సారిగా ఆదివారంనాడు పంజాబులో ముస్లింలు మొహరం పండుగ జరుపుకున్నారు.

కేంద్రప్రభుత్వం కార్యదర్శులలో బహుళా మార్పులు

న్యూఢిల్లీ, అక్టోబరు 21—

ఇండియా ప్రభుత్వం వివిధ శాఖల కార్యదర్శులలో కొన్ని మార్పులు జరగ గలవని పుకారులో వున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది. అయితే కొందరు కార్యదర్శుల పదవీ కాలపరిమితి మాత్రం పొడిగించడం జరిగింది.

సెప్టెంబరు 30 వ తేదీ నాటికి 55 వ పడిలో పడిన సంస్థానాల శాఖ కార్యదర్శి శ్రీ వి. పి. మీనన్ పదవీ కాలపరిమితి మరొక సంవత్సరానికి పొడిగించబడింది.

అంతర్జాతీయ వ్యవహారాల శాఖా కార్యదర్శి శ్రీ గిరిజ శంకర బాజ్‌పాయ్ ఈ ఏడాది తో మొత్తం 30 సంవత్సరాలు ఇండియన్ సివిల్ సర్వీసులో పని చేశారు. ఈయనను ఈ శాఖ సలహాదారుగా నియమిస్తారని ఒకప్పుడు చెప్పబడింది. కాలపరిమితిని పొడిగించడం జరగదని మరొక పుకారు వుంది. విదేశ రాయబారిగా నియమించబడవచ్చునని కొందరు చెబుతున్నారు.

వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ కె. ఎల్. పంజాబీ బొంబాయి రాష్ట్రానికి తిరిగి వెడతాడనీ; ప్రస్తుతం పరిశ్రమల శాఖా కార్యదర్శి శ్రీ వి. ఎన్. వెంకటరామన్ ఆ శాఖ కార్యదర్శిగా నియమించబడవచ్చునని తెలుస్తున్నది.

ప్రస్తుతం స్వీడన్‌లో ఇండియా ప్రతినిధిగా వున్న శ్రీ ఆర్. కె. నెహ్రూ పరిశ్రమల శాఖ కార్యదర్శి కావచ్చునట.

ఇతర శాఖల విషయంలోకూడా మార్పులు జరుగుతవని, ఇవి మామూలుగా జరిగే మార్పులు కనక అట్టే విశేషంలేదని తలంచబడుతున్నది.

ఇండియాలో దిగుమతుల కంట్రోలు విధానం

దర్యాప్తుసంఘం సూచనలవివరాలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 23—

సుస్థిరమైన దిగుమతి విధానాన్ని అనుసరిస్తూ, దానిని సక్రమంగా ఇండియా ప్రభుత్వం అమలు పరచాలని దిగుమతుల దర్యాప్తు సంఘంవారు నేడు ఇండియా ప్రభుత్వానికి అందజేసిన తమ నివేదికలో సూచించారు.

ఈ ఏడాది జూలై నెలలో శ్రీ జి. ఎల్. మెహతా (అధ్యక్షుడు) శ్రీ కుంవిదాన్ కిలాచంద్, శ్రీ డి. ఎల్. మజుందార్ (ఐ. సి. ఎస్.) సభ్యులుగా ఈ కమిటీని దేశంలో దిగుమతుల కంట్రోలీ అమలు జరిగే విధానం, దానిని సౌష్ఠవం చేయడానికి తగిన సూచనలు చేయడానికి ఇండియా ప్రభుత్వం ఈ కమిటీని నియమించింది.

దిగుమతుల విధానంలోను, దాని నిర్వహణలోను సాధ్యమైనంతవరకు సుస్థిరత్వం కలిగి వుండి, అందరూ ఆమోదించిన విధానాలను త్వరగాను, సౌష్ఠవంగాను అమలుజరపడం అనేదే దిగుమతుల కంట్రోల్ సమస్యలో ప్రధానసూత్రం అని తాము భావిస్తున్నామని వీరు తమ నివేదికలో తెలియ జేశారు. దిగుమతి విధానం ఇలా వుండనప్పుడు వర్తక వాణిజ్యాలలో అసందిగ్ధ పరిస్థితి ఏర్పడి, తీవ్రమైన ప్రతిబంధకాలు ఏర్పడగల ప్రమాదం వుందన్నారు.

వచ్చే రెండుసంవత్సరాలలోనూ సాలీనా నాలుగువందలకోట్ల రూపాయల సరుకుల దిగుమతికి బడ్జెట్ తయారుచేసి, తదనుగుణంగా దిగుమతులవిధానం అమలు జరపాలనికూడా వీరు సూచించారు.

దిగుమతులవిధానంలో స్థిరత్వం, సౌష్ఠవం వుండటానికిగాను లైసెన్సులు యివ్వడంలో వివిధ రకాల దిగుమతులకోటా కేటాయించడంలోనూ, వ్యవహార నిర్వహణ విధానంలోనూ, ప్రత్యేక వస్తువులకు లైసెన్సులు యివ్వడంలోనూ తగిన మార్పులు అవసరమని సూచనలు చేశారు.

లైసెన్సింగ్ పద్ధతిని వికేంద్రీకరించాలని, విదేశవ్యాపారంలో వచ్చిన లాభాన్ని స్టర్లింగ్ నిల్వల విడుదలను దృష్టిలో వుంచుకొని దిగుమతుల కోటాలు నిర్ణయించాలని. దిగుమతి సరుకుల అవసరావసరాలనుబట్టి వరుసక్రమం నిర్ణయించాలని కొత్తగా దిగుమతి వ్యాపారంలోనికివచ్చే వారికి తగిన సావకాశాలు యివ్వాలని, దిగుమతుల కంట్రోల్ ఆఫీసులో లైసెన్సుల డివిజన్, రిజిస్ట్రేషన్ డివిజను, అంకెలసేకరణశాఖ, ఫిర్యాదుల దర్యాప్తుశాఖ వేరువేరు ప్రత్యేకంగా వుండాలని కూడా సూచించారు.

చైనాలో 20,000 మంది అమెరికన్ గూఢచారుల నిర్బంధం

లండన్, అక్టోబర్ 23—

చైనీస్ కమ్యూనిస్టు అధికారులు ఒక్క సంవత్సరంలో అమెరికా కొలువులోని 20,000 మంది గూఢచారులు అరెస్టు చెయ్యబడ్డారని తన పెకింగ్ విలేకరి పంపిన వార్తను "ప్రావ్దా" పత్రిక నేడు ప్రకటించింది.

1949 జనవరిమొదటితేదీనుంచి 1950 జనవరి వరకు అమెరికన్ మిలిటరీ గూఢచారులక్రింద పనిచేసినవారికి ఇవ్వబడిన సర్టిఫికేట్లు, ఆగూఢచారుల ఫోటోలు పెకింగ్‌లో ఇప్పుడు ప్రదర్శించబడుతున్నవని "ప్రావ్దా" విలేకరి వ్యాసొకోఫ్ వ్రాస్తున్నాడు.

పోలీసులు ఈ సందర్భాన జరిపిన సోదాలో 2,000 రేడియో సెట్లు దొరికినవట. ఈ రేడియో సెట్లపై అమెరికలో తయారైన గుర్తు కలదట.

ముక్డెన్‌లో ప్రధాన కార్యాలయం పెట్టుకొని, అమెరికా ఏర్పాటుచేసిన శాఖ చర్యలను సూచించే పత్రాలను ఈ ప్రదర్శనలో చూడవచ్చునని కూడా ఈ విలేకరి వ్రాశాడు.

నంకింగ్‌లోని అమెరికన్ వైస్-కాన్సల్ డగ్లస్ మెక్కియర్ వానకు సంబంధంకలదని నిరూపించే పత్రాలు దొరకడంతోనే ఆతడు పారిపోవడానికి ప్రయత్నించాడని, ఆ ప్రయత్నంలో టిబెట్ పోలీసులచే కాల్చబడి మరణించాడని కూడా ఈ విలేకరి తెలుపుతున్నారు.

ఉత్తర బీహారులో క్షామం

పరిస్థితి ఆందోళనకరమని, ఆకలిచావుల వార్తలు కూడా వచ్చినవని మంత్రి ప్రకటన

పాట్నా, అక్టోబర్ 23—

బీహార్ రాష్ట్రంలో దారుణమైన క్షామం ఏర్పడే సూచనలు అత్యధికంగా కనిపిస్తున్నవి. గత ఆరు వారాలుగా వర్షాలు పడనగాలేకపోవడంవల్ల రాష్ట్రం అంతటా వరిపంట దెబ్బతిన్నది.

"కొంతకాలంగా రాష్ట్ర ఆహారపరిస్థితినిగురించి ఆందోళనలు ప్రకటిస్తున్న రాష్ట్ర ఆహార శాఖ మంత్రి శ్రీ అనుగ్రహ నారాయణసిన్హా నేడు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో మాట్లాడుతూ, మహావిషమ పరిస్థితులు ఏర్పడగలవని భయపడుతున్నాం" అన్నారు.

అనేకప్రాంతాలలో ఆపుని వరిపంట ఎండిపోయింది. దానిని కొన్నిచోట్ల పశువులమేతగా ఉపయోగిస్తున్నారు. ఈ పంటనష్టం దాదాపు పది లక్షల టన్నులవుంటుందని శ్రీ సిన్హా అంచనా వేశారు.

రాష్ట్రంలో రోజువారి పరిస్థితులను గురించి తాము ఇండియాప్రభుత్వానికి తెలియజేస్తున్నామని, అంతర్జాతీయ ఆహారసంస్థ సహాయంతీసుకొనవలసినదానిని గురించి వచ్చినసూచనపై కేంద్రప్రభుత్వానికి తగినవిజ్ఞప్తి చేయడాన్నిగురించి ఆలోచిస్తున్నట్టుకూడా చెప్పారు.

ధాన్యం, గోధుమలు లేవీ ఆర్డరు ప్రకారం రాష్ట్రం మొత్తంమీద సాధ్యమైనంత ఎక్కువగా ధాన్యసేకరణ జరిపించడానికి, ఇతర రాష్ట్రాలకు దొంగరవాణాలు జరగకుండా చేయడానికి ప్రభుత్వం పూర్తి ఏర్పాట్లు చేస్తున్నదని, సాంఘిక వ్యతిరేకులమీద వారు ఉత్పత్తిదారులైనా, బ్లాక్‌మార్కెట్లు అయినా, లాభాలుతీసే వారయినా, అదనపు రేషన్‌లు తీసుకొనే వారయినా ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకుంటుందని, ఈ దోషులను నిర్బంధంలో వుంచడానికి తగిన ప్రతిపాదనలు పంపించవలసిందిగా జిల్లా కలెక్టర్లను కోరడం జరిగిందనికూడా వివరించారు.

బీహారు జనాభా 394 లక్షలు. సాలీనా ఆహారోత్పత్తి 47 లక్షల 14 వేలు. మామూలుగా మూడు లక్షల 30 టన్నుల ఆహార ధాన్యాలలోటు వుంటుంది.

ఉత్తర బీహారులో వరసగా పంటలు చెడిపోవడంవల్లను, ఉత్తర బీహారులో వర్షాలు, వరదలవల్లను పరిస్థితులు విషమించి పంటలు చెడిపోవడంవల్ల పూర్ణియా, దర్భంగ, మొంఘిర్, భగల్పూరు, మన్‌భూమ్‌జిల్లాప్రాంతాలలో దాదాపు కరువు పరిస్థితులు ఏర్పడినవి.

కరువువల్ల ఆరుగురు మరణించారని అధికారికంగా ప్రకటన జరిగింది. నూరు మంది చని పోయారని అనధికారవర్గాలు అంచనా వేస్తున్నవి.

అపుని వరి పంట దెబ్బ తినడంతో బీహారు మొత్తంలో 15 లక్షల టన్నుల పైగా ఆహారం కొరత ఏర్పడిందని అంచనా వేయబడుతున్నది. దీనికిగాను ఇండియా ప్రభుత్వం ఇంతవరకు 82,000 టన్నుల ఆహార ధాన్యాలను మాత్రమే కేటాయించింది.

మామూలుగా మిగులు జిల్లాలుగా పరిగణింపబడే షహాబాద్ పూర్ణియా, మన్‌భూమ్, చంపారన్ జిల్లాలలో ఆహారం కొరత ఏర్పడింది. ధరలు నానాటికి పెరిగిపోతున్నవి. మణుగు బియ్యం 40 రూ. మొదలు 50 రూపాయలవరకు అమ్ముతున్నారు.

పూర్ణియాలోనూ, మన్‌భూమ్ జిల్లా కేంద్రంలోనూ గతవారంలో వరసగా రెండురోజులవరకు ఏ ధరకూ బియ్యం దొరకలేదు, పాట్నా లో కూడా బియ్యం దొరకడం లేదు. మణుగు 40 రూ మొదలు 45 రూపాయలవరకు అమ్ముతున్నవి. తగినంత ధాన్యం నిల్వలో లేనందున కొంతకాలం కిందట పాట్నా రేషనింగ్ అధికారులు బియ్యం సప్లయినిలుపుచేశారు. అక్టోబర్24 నుంచి బియ్యం సప్లయి జరుగుతుందని అధికారులు ప్రజలకు వాగ్దానంచేశారు.

కొన్ని ప్రాంతాలలో వరుణదేవుని ప్రార్థిస్తూ యజ్ఞాలు చేస్తున్నారు, సాధువులను అనేక మందిని దీనికిగాను రప్పిస్తున్నారు.

రాష్ట్రంలోని 17 జిల్లాలలోను గయా, రాంచి, సంథాల్ పరగణాలలో వర్షపు జల్లులు పడినట్టు వార్తలువచ్చినవి.

స్థానిక శాసనసభ్యులు పండిట్ హరినాథ మిశ్రా, పండిట్ రాజేంద్రమిశ్రా కొందరు పత్రికా విలేకరులు కలిసి ఉత్తరబీహారులో కరువుకు గురి అయిన ప్రాంతాలలో పర్యటనచేసి యిచ్చుటకు వచ్చారు. కోశీ, సహర్సా, దర్భాంగ జిల్లాల ప్రాంతానికి వెంటనే ఆహారధాన్యాలు పంపించవలసిందని, అక్కడిప్రజలు వేలకొలది మంది పురుగులవలె మలమల మాడిపోగలరని హెచ్చరిక చేశారు.

వరదలవల్ల నీరు నిలువగుండి, పంట భూములు ఎందుకూ పనికిరాకుండా పోయినా ఈ ప్రాంతం వారే ముందు భయంకర క్షామానికి గురికాగల ప్రమాదం వుంది.

వీరు బీహారు ప్రభుత్వానికి ఒక నివేదిక పంపిస్తూ కోసిం ప్రాంతంలో నూటికి 60 పైగా రైతులు. సన్నకారు ప్రజలు హెచ్చుగా వున్నారని, వరదలవల్ల వారు బాగా దెబ్బ తిన్నారని, అయినప్పటికీ వీరికి సహాయంగా ప్రశంసనీయమైన చర్యలను ప్రభుత్వం తీసుకొన లేదని అంటూ వెంటనే కుటీర పరిశ్రమలు ఏర్పాటుచేసి, అడవులను సాగుచేయించి వీరికి పనిని చూపించి ఆహార పదార్థాలు సప్లయి చేయాలని కోరారు, తాత్సారంచేస్తే ఇక్కడ పరిస్థితులు చేయి దాటిపోగలవని కూడా హెచ్చరిక చేశారు.

ప్రభుత్వానికి వర్తకుల విజ్ఞప్తి

తమకు ధైర్యం కలిగించడానికి అయిదు చర్యలు తీసుకోవాలని బీహారు బట్టల వర్తకులు ప్రభుత్వానికి ఒక నివేదిక అందజేశారు.

బ్లాక్‌మార్కెట్ దొంగనిల్వలు చేస్తున్న వారిపై ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకొనవచ్చునని అయితే అవమానాలకు, చట్టవిరుద్ధమైన బాధలకు గురిచేయడం తగదని విజ్ఞప్తిచేశారు. పరిస్థితులలో మార్పువచ్చినప్పుడు తాము వర్తకం కొనసాగించడం కష్టం కాగలదన్నారు.

ఈమధ్యను అరెస్టుచేసిన వారందరికీ వెంటనే బెయిల్ యివ్వాలని, పోలీసులు దురుసుగా వ్యవహరించకుండా చేయాలని కూడా వీరు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

జర్మనీ ఆయుధ పునర్ధారణ

అంతర్జాతీయ సోషలిస్ట్ సభ ఉపసంఘం చర్చ

పారిస్, అక్టోబర్ 22—

యూరప్‌లోని బొగ్గు-ఉక్కు ఉత్పత్తుల పంపిణీ విషయమై ఫ్రెంచి విదేశాంగ మంత్రి షూమన్ ప్రతిపాదించిన ప్రణాళిక మూలంగా గుత్తదారి విధానాలు అవలంబించబడని పక్షంలో ఉత్పత్తులు సులభంగా కొనసాగగలవని సూచిస్తూ అంతర్జాతీయ సోషలిస్ట్ సభ ఉపసంఘం నేడు ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఈ సమావేశం బ్రిటిష్ లేబర్‌పార్టీ కార్యదర్శి మిస్టర్ ఫిలిప్ మోర్గాన్ అధ్యక్షతను సమావేశమయింది.

జర్మనీ ఆయుధపునర్ధారణ సమస్యపై ఈ ఉపసంఘం ఎట్టి నిర్ణయం చెయ్యకుండానే నేటి రాత్రి సమావేశాన్ని ముగించింది.

ఈ సమస్యను ఫ్రాన్సు, బ్రిటన్, బెల్జియం, హాలెండ్, పశ్చిమజర్మనీలు, స్కాండినేవియన్ రాజ్యాలలో ఒకటి పాల్గొనే ప్రత్యేక సంఘం పరిశీలించాలని సమావేశంలో నిర్ణయించబడింది.

జర్మనీ ఆయుధపునర్ధారణ ప్రతిపాదనను ఫ్రెంచి సోషలిస్ట్‌పార్టీ సెక్రటరీ-జనరల్ మువ్వ్యార్ గై మోలెట్ వ్యతిరేకిస్తూ, యూరోపియన్ దేశాల సమైక్యాన్ని సాధించి యూరప్ రక్షణకు సైన్యాన్ని నిర్మించినపుడే జర్మనీకి యూరప్‌రక్షణలో పాల్గొనదగు అవకాశమివ్వాలని గై మోలెట్ అన్నారు.

హంగరీలో ఎన్నికలు

బుడాపెస్టు, అక్టో 22—

నేడు గ్రామ, పట్టణ, కౌంటీకౌన్సిళ్లకు సుమారు 2,20,000 మంది సభ్యులను హంగరీదేశ ప్రజలు ఎన్నుకొన్నారు.

ఒకే జాబితాలో గల సభ్యులందరినీ. "ఔను, కాదు"అనే రెండు మాటలతో ఎన్నుకొనే పద్ధతిలో ఈ ఎన్నికలు జరిగాయి.

పోలింగు కేంద్రాలను దర్శించే సౌకర్యాలు పత్రికావిలేఖరులకు కలిగించబడినాయి. వోటింగు రహస్యంగా జరిగింది.

పండిట్ నెహ్రూ

జనవరిలో బెంగుళూరు ఆగమనం

బెంగుళూరు, అక్టోబర్ 22—

1951 జనవరి 2 వ తేదీన ఇక్కడ జరుగనున్న ఇండియన్ సైన్సు కాంగ్రెసు 38 వ వార్షిక సమావేశానికి హాజరుకావడానికి ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ సమ్మతించారు. ఈ సమావేశానికి రెండువేల మంది శాస్త్రవేత్తలు హాజరు కాగలరని తెలుస్తున్నది.

కొత్తపంటలో 32,33,000 బేళ్ల పత్తి పండగలదట

బొంబాయి, అక్టోబర్ 19—

ఇండియా ప్రభుత్వం ఇటీవల నియమించిన పత్తివిషయక సలహాసంఘం అక్టోబర్ 18 వ తేదీన తొలిసారిగా సమావేశమై కొత్త పంటలో 32,33,000 బేళ్ళపత్తి పండవచ్చునని అంచనా వేసినట్టు ప్రెస్ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి తెలియజేస్తున్నారు. ఈ సంఘం నియమించబడినట్టు ఇండియా ప్రభుత్వం విన్ననే ప్రకటించింది. టెక్స్‌టైల్ మిల్లులకు యివ్వవలసిన సరకును కేటాయించినపిమ్మట కొత్తపంటలోని సరకుతో వ్యాపారం సాగించవచ్చునని సలహాసంఘం సిఫారసుచేసిందికూడా.

1947 వ సంవత్సరంలో ఆయా మిల్లులు ఉపయోగించిన దూదిలో నూటికి 70 వంతులు చొప్పున కేటాయించాలనీ, ఏ మిల్లుకు ఏ ప్రాంతంలో కోటా యివ్వాలో కూడా నిర్ణయించాలనీ సూచించారు. నాలుగు దఫాలుగా—అక్టోబర్, డిసెంబర్, జనవరి-ఫిబ్రవరి, ఏప్రిల్ నెలలలోను కేటాయింపులు జరగాలని కూడా సలహాసంఘం సూచించింది. మొదటి కేటాయింపు ఈనెలాఖరుకు కానీ, వచ్చే నెలారంభంలో కానీ జరగాలి. ఉత్పత్తి అయినదానిలో 33 1/2 వంతులు అక్టోబర్‌లో కేటాయించబడాలి. ఈ 33 1/2 వంతులలోను సగభాగాన్ని ప్రతి సబ్ జోన్‌ను స్థానిక మిల్లుల నిమిత్తం. తక్కిన సగభాగాన్ని బయటి మిల్లుల నిమిత్తం కేటాయించవలసివుంటుంది.

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మూడవ వార్షిక సమావేశం శ్రీ ఖండూభాయ్ దేశాయ్ అధ్యక్షతను అక్టోబర్ 29 వ తేదీన జంషెడ్‌పూర్‌లో జరుగుతుంది. శ్రీ గుల్జారీలాల్ నందా దీనికి ప్రారంభోత్సవం చేస్తారు.

అస్సాం భూకంపంవల్ల కలిగిన పరిణామాల ఫలితంగా అస్సాం రైల్వే పనివారలకు సహాయం చేయడానికి కొంతవిరాళమిచ్చేవిషయమై ఆలోచన జరుగుతున్నట్టు ఇండియా ప్రభుత్వం రైల్వేశాఖ ఆల్ ఇండియా రైల్వే మెన్ ఫెడరేషన్ కార్యదర్శి శ్రీ గురుస్వామికి తెలియజేసింది.

బర్ద్వాన్ జిల్లా పోస్టుమెన్, లోయర్‌గ్రేడ్ ఉద్యోగుల యూనియన్ వార్షిక సమావేశంలో కరవుభత్యం హెచ్చింపును రేషన్‌ల సరఫరాను కోరుతూ తీర్మానాలు చేశారు.

పియర్స్‌యొక్క సుందరమైన పిల్లల ప్రపంచము

సౌందర్యమైన స్త్రీగానగుటకు సన్నాహము చేయుచున్నది

జూలియానా చర్మముయొక్క మృదుత్వము ఎంత అనందకరముగా నున్నదో— మరియు అది ఎంతజాగ్రతతో రక్షింపబడుచున్నదో. ఆమె తల్లి దానిని పియర్స్ తప్ప వేరే సబ్బును ముట్టుకోనివ్వదు; పియర్స్ స్వచ్ఛదనము మరియు దాని టానిక్‌వంటి పని తన చిన్న-కూతురుయొక్క చర్మమును తన చర్మమును ఉంచినట్లే స్వచ్ఛముగాను, అందముగాను ఉంచునని ఆమెకు తెలుసును. ఇది ఎందుచేతనంటే ప్రపంచమంతటిలో అనేక కుటుంబములలోవలె ఈ కుటుంబములో పియర్సు పరంపరగా వాడబడుచున్నది.

పియర్స్ సబ్బు

తరాలకొలది సౌందర్య స్త్రీలచే వాడబడుచున్నది

TG. 58-172-55 TL

లాల్‌మోహన్‌షావారి అద్భుతాన్వేషణలు

హిందూదేశపు గొప్ప చర్మపు ఆయింట్‌మెంటు

సర్వదద్రుహుతాసన్ సి డి క/72

సమస్తములైన చర్మ వ్యాధులకు మేటి ... తామర, దురద, ... కాల్పులు వగైరాలకు.

తీట కురుపులు, మంటలు ఒక్కపూత పూయగానే మాయమగును

సులగూన్ సి డి యల్/75

తలనొప్పి, పండ్లనొప్పి, తదితర నొప్పులన్నింటికి

అతిత్వరిత సంపూర్ణ నివారణకు గ్యారంటీ ఈయబడినవి

L. M. Shaha Sankhanidhi & Co., Ltd.,

32E, JACKSON LANE, CALCUTTA-1.

మద్రాసుకు సోల్ డిస్ట్రిబ్యూటర్లు: ప్రోవ్‌ట్రేడింగు కార్పొరేషన్, 142, అన్నాపిళ్లైవీధి, మద్రాసు.

యం. & యస్. యం. రైల్వే

తే 1-11-1950 ది నుండిమద్రాసు బొంబాయిలమధ్య వారమున కొకసర్వీసు మూడవతరగతి ప్రయాణపు సౌకర్యములతోమాత్రం జనతా ఎక్సుప్రెస్ బండి ప్రవేశపెట్టబడినది. మద్రాసు వదలు ఎక్సుప్రెస్ బుధవారములలోను, బొంబాయివదలు బండి ఆదివారములలోను బయలుదేరును. ఈ రైలు బండ్ల రాక పోకల వివరములు ఈ క్రింద వివరించబడినది.

బొంబాయి మద్రాసు (డవున్)	స్టేషన్	మద్రాసు బొంబాయి (అప్)
12.05 పోక	బొంబాయి	రాక 19.35
15.45 రాక	పూనా	పోక 15.45
16.00 పోక	పూనా	రాక 15.30
17.14 రాక	దోన్డ	పోక 14.10
17.34 పోక	దోన్డ	రాక 13.50
19.34 రాక	కురుడువాడి	పోక 11.46
19.44 పోక	కురుడువాడి	రాక 11.36
21.15 రాక	షోలాపూరు	పోక 10.17
21.40 పోక	షోలాపూరు	రాక 09.57
03.00 రాక	రాయచూరు	పోక 04.20
03.20 పోక	రాయచూరు	రాక 04.00
05.56 రాక	గుంతకల్లు	పోక 01.24
06.11 పోక	గుంతకల్లు	రాక 01.09
06.43 రాక	గుత్తి	పోక 00.41
07.03 పోక	గుత్తి	రాక 00.16
10.19 రాక	కడప	పోక 20.51
10.40 పోక	కడప	రాక 20.31
13.45 రాక	రేణిగుంట	పోక 17.50
14.00 పోక	రేణిగుంట	రాక 17.25
15.05 రాక	ఆరకోణం	పోక 16.20
15.17 పోక	ఆరకోణం	రాక 16.00
16.30 రాక	మద్రాసు	పోక 14.50

ఈ రైలు బండ్లలో 250 మైళ్లకు తక్కువగల ప్రయాణాలకు టిక్కెట్లు యివ్వబడవు. మద్రాసు సెంట్రల్లో సీట్లు రిజర్వు చేసికొనవచ్చును. కానీ ఈ విషయంలో బండి బయలుదేరేందుకు 10 దినాలు ముందుగానే టిక్కట్లు కొనవలసియున్నది. టిక్కెట్టు 1 టికి 0-4-0 రిజర్వేషన్-ఫీజు చెల్లింపవలెను. మద్రాసులో గాని, బొంబాయిగాని సీట్లు రిజర్వు చేసికొనే వారికి, రిజర్వుచేసిన కంపార్టుమెంట్లలో వరుసనెంబర్లు యివ్వబడును. రిజర్వుచేసి కొన్నవారికంటె అధికముగా ప్రయాణీకులున్ననూ, లేక మధ్యనున్న స్టేషనులలో అధికముగా ప్రయాణీకులు వచ్చిననూ, వీరికి వీలున్నంతవరకు రిజర్వు పెట్టెలు పోను మిగత బోగీలలోను, "లగేజి అండ్ బ్రేక్" బోగీలలోను వీలున్నంతవరకు వసతి చూపబడును.

పెనుకొండ తాలూకాలో వరద బాధితులకు సహాయం

(మన విలేకరి)

పెనుకొండ, అక్టోబరు 18—

పెనుకొండతాలూకా వరదల సహాయ కమిటీ సమావేశం 13 వ తేదీన పెనుకొండ సబ్ కలెక్టర్ ఆఫీసులో శ్రీ బి. రామిరెడ్డి (రిలీఫ్ కమిటీ అధ్యక్షులు) గారి అధ్యక్షతను జరిగింది.

అనంతపురం జిల్లా కలెక్టరు శ్రీ సి. వివేకానందమూర్తిగారు, సబ్ కలెక్టర్ శ్రీ బాలసుబ్రహ్మణ్యంగారు యితర రెవిన్యూ అధికారులు, కమిటీ మెంబరులు సమావేశానికి హాజరైనారు.

ప్రత్యేకించి రొద్దం ఫిర్కా వరదబాధిత ప్రాంతములకు రక్షణసహాయం చేసినందుకు, ఆంధ్రా సైక్లోన్ రిలీఫ్‌ఫండునుంచి పేదల సహాయార్థం రూ. 5000/- వెంటనే యిచ్చినందులకు సభలో కృతజ్ఞత ప్రకటించారు.

వరదబాధితుల గృహాలమరమ్మత్తుకు ఒక్కొక్కటికి రూ. 20/- యిచ్చుటకు నిర్ణయించారు. వరదల వల్ల చెడిన భూముల మరమ్మతుకు శ్రీ జిల్లా కలెక్టరుగారి శాసిత్రప్రకారం 43 మందికి ధన సహాయం చేయను రూ 3377 లు మంజూరు చేశారు.

ఇంకను మరికొందరు పేదలకు భూముల మరమ్మత్తుకు సహాయం చెయ్యడానికి సిఫారసు చేయడానికి శ్రీయుతులు బి. రామిరెడ్డి (అధ్యక్షులు), కరణం వెంకటశేషగిరిరావు (కార్యదర్శి), కె. రామచంద్రయ్య, దొడఘట్ట హనుమంతరావు, కల్లూరు సుబ్బారావు, పి. అప్పిరెడ్డిగార్లతో కమిటీని నియమించారు.

హిందూపురం కో-ఆపరేటివ్ సొసైటీ

అధ్యక్షునిపై విశ్వాసరాహిత్యం

హిందూపురం కో-ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ 14 వ తేదీన సమావేశమై సొసైటీ అధ్యక్ష శ్రీ కే. పి. వెంకటసుబ్బయ్యగారిపై విశ్వాసరాహిత్య తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

చీరాలలో పంచదార రేషనింగు ప్రారంభం

చీరాల, అక్టోబర్ 18—

గుంటూరు జిల్లాలో అన్ని మునిసిపాలిటీలలో పంచదార రేషనింగు అమలు జరుపవలసినదిగా గుంటూరు జిల్లా కలెక్టర్ రెవిన్యూ అధికారులకు ఉత్తరువు లిచ్చినట్లు తెలుస్తున్నది. చీరాలలో వెంటనే రేషనింగు ప్రారంభించి. మనిషికి నెలకు 24 తులాల చొప్పున పంచదార యిస్తారట. అందుకుగాను రేషను కార్డులు తయారు చేయడానికి ప్రయత్నిచెయ్యబడింది. అక్టోబరు నెలకు 150 ... పంచదార కోటా నిర్ణయించబడింది. హోటళ్లకు. కాఫీ హోటళ్లకు యితర ... లోని ప్రజలకు కాఫీ హోటళ్లకు సప్లయికి నెలకు 200 బస్తాలు కావలయునని ... దీ.

యంత్యుత్సవాలు

శంకరనగరంలో చిన్న వేమన యోగీంద్రాశ్రమంలో వేమన జయంతి జరుపబడింది. ఊటుకూరి రామయ్య, శేషగారు అధ్యక్షత వహించారు. మునిసిపల్ చైర్మన్ అన్నదాత నాగేంద్రుడుగారు సభా ప్రారంభోత్సవం చేశారు. కర్ణవీర నాగేశ్వరరావు, కోమట్ల భావనారాయణరెడ్డి, సి. హెచ్. చంద్రశేఖరరావుగార్లు తదితరులు వేమన జీవిత్వాన్నిగురించి ఉపన్యసించారు. మున్నంగి నాగేంద్రరెడ్డిగారు ఆశ్రమశాఖయముల గురించి ఉపన్యసించారు. యోగాసనాల ప్రదర్శనానంతరం, సభ ముగిసింది.

ఫిర్కాలో ఎరువులవారం

చీరాల ఫిర్కాలో అనేక గ్రామాలలో స్థానిక రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఎరువులవారం రైతుల చేత జరిపించి, ఎరువుల తయారుచేయు ఆవశ్యకతను గురించి ఉపన్యసించారు.

గంజాం-కొరాపుట్టి జిల్లాల రాజకీయబాధితులైన ఆంధ్రులకు విజ్ఞప్తి

బరంపురం, అక్టోబర్ 20—

ఒరిస్సా ఆంధ్రరాజకీయబాధితుల సంఘకార్యదర్శి శ్రీ శ్రీపాద వెంకటేశ్వర్లుగారు యిలా వ్రాస్తున్నారు:-

"బరంపురంలో ఆంధ్ర రాజకీయ బాధితులకు పరిహారంయిప్పించడానికిరాజకీయబాధితులసంఘం స్థాపించబడినవిషయం పాఠకులకు తెలిసినదే. ఇప్పటికి ఈ కార్యాలయమునకు 49 పేర్లతో ఒక రాజకీయబాధితుల పట్టిక చేరినది. ఇందులో మరణించినవారు సహా ఉన్నారు. ఈ ప్రాంతానికిసంబంధించిన రాజకీయబాధితు లందరు మరణించిన వారి వారసులు, సజీవులు కూడా ఈ నెలాఖరులోగా దిగువవివరించిన భోగట్టాలు మాకు అందజేయ గోరుచున్నాము. ప్రస్తుతం ఇతర రాష్ట్రాలలో ఉన్నవారు కూడా ఈ ఉద్యమం ప్రాముఖ్యం తెలుసుకొని త్వరత్వరగా మాకు భోగట్టాలు అందజేయాలని విజ్ఞప్తి చేయుచున్నాము.

తెలియజేయవలసిన వివరాలు:

"రాజకీయ బాధితుని పూర్తిపేరు. తండ్రిపేరు, వయస్సు. తీర్పుచేయబడిన స్థలం. శిక్ష విధింపబడిన కోర్టు. సెక్షను. శిక్షకాలపరిమితి. ఏఏ జెయిళ్లలో శిక్షలు అనుభవించినది. జరిమానాలు చెల్లించిరా? ఎంతెంత, ఏ ప్రభుత్వమునకు గాని పరిహారముకొరకు దరఖాస్తు చేసిరా? వాటిపై సమాధానాల కాపీలు."

తాజావార్తలు

టోకియో, అక్టోబర్ 23—

దక్షిణ కొరియన్ అగ్రదళాలు నేడు మంచూరియా సరిహద్దుకు 45 మైళ్లదూరంలో చేరుకొన్నవి.

"ప్రతి పాఠశాలకు రేడియో: ప్రతి పట్టణంలో పిల్లల క్లబ్బు"

—ఆంధ్ర బాల భారతి మహాసభలో తీర్మానాలు

విజయవాడ, అక్టోబర్ 20—

ఆంధ్రరాష్ట్ర బాల భారతి ప్రథమ మహాసభ నేటి సాయంత్రం శ్రీ జంధ్యాల శంకర్ అధ్యక్షతను జరిగింది. శ్రీయుతులు అయ్యంకి వెంకటరమణయ్య, చెరుకువాడ వేంకటనరసింహం, అయ్యదేవర కాళేశ్వరరావుగార్లు సభకు హాజరైనారు. మహాసభ కార్యక్రమం అంతా బాలబాలికలే నిర్వహించారు. బాలభారతి సంచాలకుడు శ్రీ ఏడిద కామేశ్వరరావుగారు పర్యవేక్షకులుగా వున్నారు.

మహాసభ కన్వీనర్ శ్రీ పిల్లలమర్రి శ్రీరామచంద్రమూర్తి సమావేశం ప్రాముఖ్యాన్ని గురించి ముచ్చటించారు. (పరిచయ ప్రసంగం) అనంతరం ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ అయ్యంకి వెంకటరమణయ్య (జూనియర్) సభకు వచ్చిన వారికి స్వాగతం చెప్పారు.

శ్రీ ఏడిద వెంకట సత్యనారాయణమూర్తి పురప్రముఖుల వద్దనుంచి వచ్చిన సందేశాలను చదివారు. స్థానిక కాలేజీ డాక్టరు పుట్టపర్తి శ్రీనివాసాచారి, డాక్టర్ జంధ్యాల దక్షిణామూర్తి, శ్రీ గిడుగు సీతాపతి, శ్రీమతి కన్నమ్మగార్లు సభ దిగ్విజయంగా జరగాలని కోరుతూ సందేశాలు పంపారు.

శ్రీ చెరుకువాడ నరసింహంగారు తమ ప్రసంగంలో బాలబాలికలు హిందీ, ఈత, ఆట, పాటలు నేర్చుకోవాలని ఉద్బోధించారు. చిన్న వయస్సులోనే క్రమశిక్షణను అలవరచుకోవాలన్నారు. "నేడు భ్రష్టత్వముచేసే వాతావరణంలో వున్నారు. సినిమాలలో గ్రామఫోను రికార్డులు అన్నీ భ్రష్టత్వమునకు దారితీసేవిగా వున్నాయి. ఈ బస్తీ జీవనంలో వున్నంతకాలం యివి తప్పనిసరిగానే కనపడుతున్నాయి. బాలబాలికలు తమంతతాము బాగుపడే మార్గాలు అలవర్చుకోవాలి. ఈ విషయంలో పెద్దలు మీకు సహాయంచేసే స్థితిలో లేరు. సంఖ్యాబలంకోసం చూడకండి. మీ బాలభారతిలో నియమబద్ధమైన జీవితాలను నడుపుకొనుటకు విశ్వసించుకొనేవారినే కొద్దిమందయినా సభ్యులను చేర్చుకొండి" అని ప్రబోధం చేశారు.

శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారు పరోపకారదృష్టి నలవర్చుకొమ్మని సలహాయిచ్చారు. శ్రీ అయ్యంకి తాండవకృష్ణ, శ్రీ చింతమనేని భావయ్య, శ్రీ ఏడిద కామేశ్వరరావు శ్రీ గొర్రెపాటి వెంకటసుబ్బయ్యగార్లు కూడా హితోపదేశాలు చేసారు.

పిమ్మట, బాలురు శ్రీ పి. నరసింహం, పి. పాండురంగారావు, పి. శివరామకృష్ణ, దేవరకొండ దుర్గాప్రసన్నం ప్రసంగించారు.

శ్రీమతి శ్యామలాదేవి సభను ప్రారంభిస్తూ యిలా చెప్పింది:—

ఇప్పుడు దేశంలో అన్ని ప్రాంతాలలోను పిల్లల సంఘాలు బయలుదేరుతున్నవి. దాదాపు ఆంధ్రదేశంలో సుమారు 150 సంఘాల వరకు కొన్ని చోట్ల రెండు మూడు కూడా వున్నవి. పిల్లలందరిని ఐక్యపరచి వారికి సుహృద్భావం, ధైర్యం ఒకటేమిటి అన్నిటిలోను పైకి తీసుకురావలెనని ఉద్దేశంతో ఈ బాలభారతి స్థాపించబడినది.

మనసోదరుల కృషిద్వారా "బాల భారతి" ఒక ఆదర్శ కళాపీఠంగా రూపొందుతుందని ఆశిస్తున్నాను."

తనను అధ్యక్షునిగా ఎన్నుకొన్నందుకు కృతజ్ఞత తెల్పుతూ, అధ్యక్షుడు తొలుతగా న్యాయపతి దంపతులు మద్రాసు రేడియో కేంద్రం పిల్లల కార్యక్రమంద్వారా, బాలద్వారా పిల్లల సర్వతోముఖాభివృద్ధికి చేస్తున్న సేవలకు అభినందనాలు తెలియచేసాడు. ఇంతవరకు బాలవాఙ్మయము సృష్టించుటలో శ్రీయుతులు చింతాదీక్షితులు, మాగంటి బాపినీడు, గిడుగు వెంకటసీతాపతిరావుగార్లు చేసిన కృషికి అభినందనాలు అర్పిస్తూ శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి వంటి వారుకూడా యిందులో కృషి చేయాలని కోరారు.

విద్యార్థులగూర్చి రేడియో కేంద్రములు చేస్తున్న ప్రసారాలను ప్రస్తావిస్తూ, ఆ కార్యక్రమాలు స్కూలు పని వేళలకు వీలగునట్లు ఏర్పాటు చెయ్యాలన్నారు.

అయితే ఆంధ్రదేశంలో గత సంవత్సరం లెక్కల ప్రకారం 25 పాఠశాలలలోను మాత్రం రేడియో లున్నవని, తమిళనాడులో 80 పాఠశాలలలోవున్నాయని అన్నారు.

మిగతా ఊళ్లమాట వేరేవుంచి, విజయవాడలోగల మునిసిపల్ హైస్కూళ్లలో రేడియోలు లేవంటే శోచనీయ మన్నారు. ఇకముందైన ప్రతి హైస్కూలుకు రేడియో సప్లయిచేయాలని, మద్రాసు ప్రభుత్వం దీనికి తగిన చర్యలు వెన్వెంటనే తీసుకోవాలని, ఇక మన విద్యార్థులు చిన్న బాలురుకూడా పాశ్చాత్యదేశాలలో బాలివలె సేవాతత్పరులు కావల్సివుంటుందని హెచ్చరించారు.

"లైబ్రరీలలో పిల్లలపత్రికలు తెప్పించిపెట్టాలి: అలాగయితేనే చిన్నప్పటినుండి పిల్లలకు గ్రంథాలయాలన్నా, గ్రంథ పఠనమన్నా అభిలాష కలగడానికి వీలగుతుంది. పిల్లల వాఙ్మయముకూడా వృద్ధిపొందాలి. రష్యాలో గత సంవత్సరం పిల్లలకోసం వేసిన పుస్తకాలసంఖ్య 2000 పైనట. ఇవి 15 కోట్లపైగా ప్రతులు అమ్ముడు పోయాయట. ఇంకా పాశ్చాత్య దేశాలలో పిల్లలకోసం సినీమాలు కూడా తీస్తారట. ఇంతవరకు మన దేశంలో ఆ కృషి జరిగినట్టు కనపడదు. శ్రీ న్యాయపతి రాఘవరావుగారు తీస్తారని అంటున్నారు. ఎంతవరకు నిజమో తెలీదు. కాని, పాఠశాలలలో నేడుచూపుతున్న "విద్యా విషయక చిత్రాలు" బాగుంటున్నాయి. ఇట్టి ఏర్పాట్లు జరిపినందుకు ప్రభుత్వంవారు అభినందనీయులు." అని చెప్పారు.

తీర్మానాలు

ప్రతి మునిసిపాలిటీ, యూనియన్, పంచాయతీ బోర్డులు పిల్లలకోసం ప్రత్యేకంగా క్లబ్బులు, ఆటస్థలాలు నిర్మించాలని కోరుతూ తీర్మానించారు.

ప్రతి పాఠశాలలోను రేడియో పెట్టను ఏర్పరచి.విద్యార్థులకు ఈ కార్యక్రమాలు వినే అవకాశం కల్పించాలని పాఠశాలాధికార్లను. కోరారు.

ప్రతి గ్రంథాలయంలోను పిల్లలకు ఒక శాఖను ప్రత్యేకంగా ఏర్పర్చి వారి వాఙ్మయాభివృద్ధికి తోడ్పడవలసినదిగా గ్రంథాలయాధి కార్లను అర్థించారు.

విజయవాడ రేడియో కార్యక్రమాన్ని శని వారం నాలుగు గంటలనుంచి ఆదివారం నాలుగు గంటలకు మార్చవలసినదిగా రేడియో అధికార్లను అభ్యర్థించారు.

ఇచ్ఛాపురం తాలూకాలో ప్రజల యిబ్బందులు

ఒరిస్సాలో చేరిపోతేనే మంచిదని కొందరి దుష్ప్రచారం

ఇచ్ఛాపురం, అక్టోబర్ 18—

శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ఈమధ్య ఇచ్చటికి మొదటిసారిగా వచ్చినప్పుడు మూడు వేల మంది ప్రజలు చేరి ఆదినుండి ఇచ్ఛాపురంలోగల మేజిస్ట్రేటు కచ్చేరిని ఎత్తివేసి సోంపేటలో పెట్టడంచేత తమకు కలుగుతున్న ఇబ్బందులను వివరించి మేజిస్ట్రేటు కచేరిని తిరిగి ఇచ్ఛాపురంలో ఏర్పాటుచెయ్యమని చెప్పుకొన్నారు. ఉద్దానం కవిటి గ్రామంలో నేటికి 30 సంవత్సరాలనుంచి గల ఆసుపత్రిని ఎత్తివేసినందున తమకు కలుగుతున్న యిబ్బందిని చెప్పుకొని దానికి సుమారు నాలుగువందల మంది ఉద్దానం ప్రజలు హాజరైనారు. విశాఖజిల్లా శాసనసభ్యులు శ్రీ గరిమెళ్ళ కుమారస్వామి, జనాబ్ రహిమాన్ సాహెబ్, శ్రీ గరిమెళ్ళ వెంకటరమణమూర్తిగార్లుకూడా కలెక్టర్ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.

మొట్టమొదట రాజకీయ బాధితులగూర్చి చర్చలు జరిగినవి. కలెక్టర్ తగు సమాధానాలు ఇచ్చిన పిమ్మట ఇచ్ఛాపురం తాలూకా రెడ్డి మహాజనసంఘం తరపున, శ్రీ ఆశి సీతాద్రి రెడ్డిగారు రైతులకు కలుగుచున్న ఇక్కట్లను వివరిస్తూ ఒక వినతిపత్రం యిచ్చారు.

ఇచ్ఛాపురంలో తిరిగి మేజిస్ట్రేటు కచేరీని స్థాపించవలసినదని, ఇచ్ఛాపురంలోని లక్ష రూపాయలు విలువగల ప్రభుత్వభవనాలను తనిఖీ చేయవలెననీ, జనాబ్ సాబురుద్దీను కోరారు.

సభ కచ్చేరీ భవనంలో జరుగుచున్నంతసేపు బైట "కవిటిలో తిరిగి ఆసుపత్రి పెట్టకపోతే ఇచ్ఛాపురం, కవిటి, రాజపురం ప్రాంతాలను ఒరిస్సాలో చేర్పించాలని ఆందోళన చేస్తే ప్రజలు సౌఖ్యపడుతారని, తరచుగా ప్రజలను ఇలాంటి చికాకులు పెట్టుచున్న ప్రభుత్వంలో ఉండరాదనీ"కొందరు ప్రచారం చేశారు. ఈ దుష్ప్రచారానికి వెనుక కాళంపేస్తూ ఒరిస్సానుంచి కొంతమంది ఉత్కళనాయకులు ప్రోత్సాహమిస్తున్నారు.

బెల్లంపై కంట్రోలు

పీరవిల్లి తాలూకా రైతుల నిరసన

చోడవరం, అక్టోబర్ 20—

పీరవిల్లి తాలూకా రైతుకాంగ్రెస్ తాలూకా యువజనకాంగ్రెస్ కార్యవర్గాల సంయుక్త సమావేశం 15 వ తేదీన చోడవరం రైతు కాంగ్రెస్ కార్యాలయంలో రైతుకాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీ చొక్కాకుల సూర్యనారాయణగారి అధ్యక్షతను జరిగింది. జిల్లారైతుకాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బీశెట్టి అప్పారావుగారు, రాష్ట్ర కాంగ్రెస్ సభ్యులు శ్రీ బోదంకి గంగయ్యనాయుడుగారు మరి 40 మంది ప్రముఖ కాంగ్రెస్‌వాదులు సమావేశానికి హాజరైనారు.

గ్రామాలలో కనీసం ఆరుబొన్నులు చొప్పున అయినా వారానికి సరిపడేరేషన్ యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

ప్రభుత్వం బెల్లంపై కంట్రోలు విధించినందుకు నిరసన తెలియజేశారు. బెల్లమునకు ధరను నిర్ణయించడంలో యకరానికి చెరుకునకు దిగువ నుదహరించిన భూమిశిస్తు వగైరా ఖర్చులుపోను రైతుకు లాభంవుండేటట్టు చూడాలి. యకరానికి 600 రూపాయలు శిస్తు, 150 రూపాయలు చెరుకు దవ్వ, 200 రూపాయలు ఎరువులు, 300 రూపాయలు కొయ్య, 200 రూపాయలు కూలి, 150 రూపాయలు బెల్లం తయారుకు మొత్తం 1600 రూపాయలు. ఒక యకరం చెరుకుతోట బాగా పండితే 300 మణుగుల బెల్లం అవుతుందనీ. ఏ ధర నిర్ణయిస్తే రైతుకు లాభంవుంటుందో ప్రభుత్వం గమనించవలసిందనీ విజ్ఞప్తి చేశారు.

అమలుజరపరాదని అభ్యర్థన

రామసముద్రం, అక్టోబర్ 17—

పుంగనూరు తాలూకా ఏటవాకిలిగ్రామంలో శ్రీ సుబ్బాచారిగారి అధ్వర్యాన నిన్న జరిగిన రైతు కాంగ్రెస్ సమావేశంలో చిత్తూరుజిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పి. రాజగోపాల్ నాయుడుగారు ప్రస్తుతం బెల్లం కంట్రోలుచేయవలసిన అవసరమేమీలేదని. కొత్త బెల్లం వెంటనే రానున్నందున వెలలు బాగుగా తగ్గిపోగలవు గనుక, ప్రభుత్వ మింకా వేచిచూడవలెననీ చెప్పారు.

జమీన్‌రైతులు సంఘాలు పెట్టుకొని చెరువుల మరమ్మత్తు మొదలైన విషయాలనుగూర్చి ఆందోళనచేయాలని. గ్రామాలను బాగుగా అభివృద్ధిచేసుకోవాలని, బిడ్డలను బాగుగా చదివించుకోవాలని, హరిజనులకు సాయంచేయవలెనని చెప్పారు.

పుంగనూరు తాలూకా రైతు కాంగ్రెస్‌అధ్యక్షులు శ్రీ సి శ్రీనివాసరావుగారు, తాలూకా హరిజనసంఘాధ్యక్షులయిన శ్రీ వెంకటరమణగారు మాట్లాడారు. శ్రీ కాళప్పగారి వందనసమర్పణతో సభ ముగిసింది.

తపోఫలం!

కాంగ్రెసు అధ్యక్షుడు చేసిన ప్రయత్నాలు ఫలించి వర్కింగ్ కమిటీ ఏర్పడింది. ("ఫ్రీ యిండియా" సౌజన్యంతో)

మధిర తాలూకాలో చౌక ధాన్యం డిపోల ఏర్పాటు

(మన విలేకరి)

మధిర, అక్టోబర్ 21—

మధిర తాలూకా తహశీల్‌దారు శ్రీ నర్సింహారావుగారు చెన్నూరు గ్రామంలో సుమారు 75 బస్తాల ధాన్యం, వేమసూరు గ్రామంలో 400 బస్తాల ధాన్యం స్వాధీనపరచుకొన్నారు.

హైదరాబాదు ప్రభుత్వంవారు పేదల నిమిత్తం మధిర, అంకపల్లి, లాల్లపెంట, ఎర్రుపాలెం, కల్లూరు, గంగారము గ్రామాలలో చౌక ధాన్యం డిపోలను పెటుటకు నిర్ణయించారు. ప్రతి డిపోను రు 500 నష్టంమీద నడుపుటకు, ఆ నష్టాన్ని ప్రభుత్వం భరించుటకు నిర్ణయించబడింది.

వ్యవసాయ పరికరాలు, పిమ్మెంటు పంపిణీ చేయుటకు నాందేడ్‌జిల్లా బందార్‌లో కేంద్ర పంపిణీ డిపో ఏర్పాటు చేయబడినది.

అస్సాం భూకంప

మధిర తాలూకా తహశీల్దార్ శ్రీయుత యం. నరసింహారావుగారి అధ్యక్షతను అస్సాం భూకంప బాధితుల సహాయనిధికొరకై వసూళ్ళ నిమిత్తం ఒక ఉపసంఘం ఏర్పాటు చేయబడినది. దీనికి కార్యదర్శిగా శ్రీ క్రోవా విశ్వనాథంగుప్తాగార్ని నియమించారు. మధిరలో శ్రీయుత క్రోవా విశ్వనాథంగుప్తా, శ్రీ వల్లబందం పురుషోత్తంగుప్త, శ్రీ పేట జటాలార్, శ్రీ పేమూల గురవయ్యగార్లు కలోక నూటపదార్లు, శ్రీ అన్నాజి రంగయ్యగారు రు 159 లు ఈ నిధికి విరాళంగా యిచ్చారు.

తాలూకాలో సుమారు పదివేల రూపాయలకు తక్కువ లేకుండా వసూలు చేయడానికి నిర్ణయించారు.

ఒక్క సంవత్సరం పాటు లాభార్జనకు స్వస్తి

వర్తకులకు బీహారుమంత్రి విజ్ఞప్తి

భగల్పూరు, అక్టోబర్, 22—

వర్షాభావంవల్ల వరి పంట దెబ్బ తినడంతో రాష్ట్ర ఆహార పరిస్థితి విషమ దశకు వచ్చిందని బీహారు ఆహార శాఖా మంత్రి శ్రీ అనుగ్రహ నారాయణ సిన్హా నేడిచ్చట రైతులకు, వర్తకులకు చెప్పారు.

రాష్ట్రంలో ఆహార ధాన్యాల లోటు మూడు లక్షల 30 వేల టన్నుల నుంచి 15 లక్షల వరకు ఒక్కదఫా పెరిగిందని కూడా చెప్పారు.

స్థానిక కాంగ్రెస్ ఆఫీసులో శ్రీ సిన్హా మాట్లాడుతూ ఒక్క సంవత్సరంపాటు లాభాపేక్షకు స్వస్తిచెప్పాలని ఆయన వీరికి విజ్ఞప్తి చేశారు.

దొంగ నిల్వదారులు, బ్లాక్ మార్కెటీర్లు అధిక లాభార్జనపరులపై ప్రభుత్వం తీవ్రమైన చర్యలు తీసుకొనగలదని కూడా హెచ్చరిక చేశారు.

కొత్త లైబ్రరీలు

గుంటూరుజిల్లాలో స్థాపనకు నిర్ణయం

గుంటూరు, అక్టోబర్ 17—

గుంటూరుజిల్లా లైబ్రరీ అథారిటీ సమావేశం నిన్న ఇచ్చట శ్రీ కరణం రామస్వామిచౌదరి అధ్యక్షతక్రింద జరిగింది. జిల్లాలో నూతనంగా అన్ని మునిసిపాలిటీలలోను, తాడికొండ, మంగళగిరి, పెదరావూరు, అమృతలూరు, రేపల్లె, కూచినపూడి, బాపట్ల, కాజీపాలెం, వరుమూరు, టంగుటూరు, అద్దంకి, చిలకలూరిపేట, పాతులూరు, గురజాల, మాచర్ల, వినుకొండ, ముప్పాళ్ళగ్రామాలలో లైబ్రరీలను స్థాపించుటకు తీర్మానించారు,

లేబర్ కాంగ్రెస్ మహాసభ

లేబర్ కాంగ్రెస్ మహాసభ ఆంధ్రరాష్ట్ర ఆదిమవాస సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ దేవరకొండ హనుమంతరావుగారి అధ్యక్షతన జరిగింది సుమారు 500 మంది హాజరయ్యారు.

నూతన సంవత్సరమునకు క్రింది వారిని కార్యవర్గమునకు ఎన్నుకొన్నారు:—

శ్రీ తమ్మిశెట్టి వెంకటనరసింహారావు (అధ్యక్షులు), శ్రీ పురిసాల లక్ష్మయ్య (ఉపాధ్యక్షులు), శ్రీ మేడా హనుమంతరావు (ఉపాధ్యక్షులు), శ్రీ పిట్టల గురుపాదం (ప్రధాన కార్యదర్శి).

బనగానపల్లె తాలూకాలో చెర్వుల మరమ్మత్తులు

ప్రారంభించవలసిందిగా అభ్యర్థన

(మన విలేకరి)

నంద్యాల, అక్టోబర్ 17—

బనగానపల్లె రాజకీయ మహాసభ ఆంధ్రరాష్ట్ర సోషలిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్యగారి అధ్యక్షతను సోమవారంనాడు బనగానపల్లెలో జరిగింది. అఖిలభారత సోషలిస్టు నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రారంభోత్సవం చేశారు. సంస్థానం భారతదేశంలో విలీనమైన పిమ్మట సంస్థాన ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలకు జయప్రకాశ్ విచారణ తెలియజేశారు. వారి కష్టాలను తొలగించగలది సోషలిస్టు పార్టీయేనని ఆయన చెప్పారు.

శ్రీ అన్నపూర్ణయ్యగారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం పద్ధతులకు వ్యతిరేకంగా శాసనసభకు సభ్యులను నామినేటుచేసేపద్ధతిని విమర్శించారు. పిమ్మట సోషలిస్టుపార్టీ కార్యదర్శి, రాజకీయ మహాసభ కార్యాచరణ సమితి కార్యదర్శి క్రింది తీర్మానములు చదివారు. అవి ఏకగ్రీవంగా ఆమోదించబడినవి.

బనగానపల్లిలోని మునసబు కోర్టును డోన్‌కు మార్చినందుకు నిరసన తెలియజేశారు.

రానున్న జనరల్ ఎన్నికలలో శాసనసభ్యుల స్థానాలకు నిర్ణయించిన నియోజకవర్గాలలో డోన్ తాలూకాను బనగానపల్లెను ఒకటిగా చేర్చినందుకు విమర్శించారు.

క్షామ ప్రాంతమైన బనగానపల్లెలో కుక్కల గంటిచెర్వు. రాచెర్వుల మరమ్మత్తులు, దద్దనాల ప్రాజెక్టును వెంటనే ప్రారంభించవల సిందిగా అభ్యర్థించారు.

బనగానపల్లె తాలూకాలో నిపుణులైన భూగర్భ శాస్త్రజ్ఞులచే పరిశోధన చేయాలని ఖనిజ సంపదను వినియోగించవలసిందిగా కోరారు.

ఫ్రెంచి ఇండియాకు మద్రాసు జర్నలిస్టులు

కారైక్కాల్, అక్టోబర్ 23—

కారైక్కాల్ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యుడు శ్రీ ఆర్. రామ శ్రీనివాసన్ ఒక ప్రకటనచేస్తూ, ఫ్రెంచి ఇండియా కౌన్సిలర్ హాజీ ఇస్మాయిల్ లోగడ మద్రాసులో మాట్లాడుతూ చేసిన ప్రకటనను ఖండించారు. ఫ్రెంచి ఇండియాలో గూండాతనమే లేదని, మద్రాసు పత్రికలలో ప్రకటితమయ్యేవార్తలు సత్యంకాదని. కావలిస్తే మద్రాసు జర్నలిస్టులు ఫ్రెంచి ఇండియా భూభాగాలకు వచ్చి నిజస్థితిని తెలుసుకొనవచ్చునని హాజీ ఇస్మాయిల్ చెప్పి వున్నాడు. దానిని ఖండిస్తూ, ఫ్రెంచి ఇండియాలో చెప్పడానికి వీలులేనంత గూండాయిజం వున్నదని, అక్కడ పత్రికా స్వాతంత్ర్యం లేదని, పత్రికలు కూడా అచ్చే లేవని, మద్రాసు పత్రికలలో ప్రకటితమయ్యే వార్తలు అసలు దానిలో నూరోవంతుకూడా కాదని శ్రీ శ్రీనివాసన్ అన్నారు. మద్రాసు జర్నలిస్టులు వచ్చి స్వయంగా చూడాలని. అప్పుడు పరిస్థితులు వారికే తెలుస్తాయని అన్నారు.

సోల్ ఏజెంట్లు
మెసర్సు సౌత్ ఇండియా కార్పొరేషన్ (మదరాసు) లిమిటెడ్,
80, తంబుచెట్టిస్ వీధి, మదరాసు.

C. & E. MORTON (INDIA) LTD.
MAKERS OF QUALITY CONFECTIONERY INCLUDING CREAM TOFFEES, BOILED SWEETS, BARLEY SUGAR LOLLIES, SATIN CONFECTIONERY, PEPPERMINT LOZENGES ETC.



మొటిమలు, చెమటకాయలు వీటిచే ముఖవర్చస్సు చెడినదై జీవనము నిరుత్సాహముగా సాగింపునది తన దురదృష్టమేనా యని ఆమె అసమాధాన పడియుండెను. హెచ్చు వెలగల చర్మరోగ పరిహారిణిలు, క్రీములు, లేపనములు మొదలైన వుపాయము లేవియు నెగ్గలేదు. పిమ్మట, తన బాధకు మూలకారణమును కృషన్‌చే నివారించు కొనెను.

వేలకొలది సుందరీమణులు తమ శుభ్రమైన చర్మమునకు "కృషన్" ను తలచెదరు. ముఖవర్చస్సు చెడుటకు రక్తము నందలి అశుభ్రతయే కారణమైనపుడు కృషన్ నందలి లవణములు శీఘ్రములోనే విస్మయ కరముగా పనిచేయును. శరీరమునందలి అవయవములకు చేతనము తగ్గుటచే బయట పడకయుండినలోని మురికిని వెలగొట్టును. రక్తప్రవాహము శుభ్రమై ఆరోగ్యము బాగుపడును. చర్మమునందలి అశుభ్రత మాయమై ఆమె సహజ సౌందర్యమును పొందును.

కృషన్ కలిగించిన ఈ అంతః శుభ్రత చర్మము నందలి దోషములను తొలగించుటయేకాక జీవనా నందమును కలిగించును. నైతిక సౌందర్యమును, ఆరోగ్యమును సంపాదించుటకు కృషన్‌చే పిత్తకోశము, మూత్రాశయము మొదలగు యింద్రియములకు ఉత్తేజనము కలిగించి కొనుట మిక్కిలి వుత్తమమైన మార్గము— మిత వ్యయమైనది కూడాను. కృషన్ వెల రూ. 1-10-0 మాత్రమే. అన్ని కెమిస్టులు, వ్యాపారస్థుల వద్ద మీరు కొనవచ్చు.

ఇ. గ్రిఫిత్స్ హ్యూజెస్ లి. మ్యాంచెస్టరు, ఇంగ్లండు వీరిచే కృషన్ తయారింపబడి కార్ అండ్ కో. లి. బొంబాయి, కలకత్తా,మద్రాసు వారిచే అమ్మబడుచున్నది.



మీరు కూడా ఈ కృషన్ సేవనానుభవము పొందవచ్చును!



రాయలసీమ సారస్వత పరిషత్తు స్థాపన

ప్రొద్దుటూరులో

ప్రొద్దుటూరు, అక్టోబర్ 14—

నిన్న సాయంత్రం రేనాడు కార్యాలయం వారి యాజమాన్యాన జరిగినసభలో, రాయలసీమ సారస్వత పరిషత్తు నెలకొల్పబడినది. సభకు శ్రీ వి. కొండారెడ్డిగారు అధ్యక్షత వహించారు. విద్వచ్ఛిరోమణి శ్రీ కె. వాసుదేవశాస్త్రిగారు రాయలసీమ సారస్వతాన్నిగూర్చి ముచ్చటించారు. సారస్వత కేంద్రమగు ప్రొద్దుటూరులో పరిషత్తును స్థాపించుటలో ఔచిత్యము గలదని ముచ్చటించి, పరిషత్తుకు మహాకవి శ్రీ గడియారం వెంకట శేషశాస్త్రిగారు అధ్యక్షులుగా నుండుటకు సర్వవిధాల తగినవా రన్నారు. శ్రీ షడ్దర్శనం సుబ్బరామశర్మగారు ఆ ప్రతిపాదనను బలపరిచారు. శ్రీ వి. కొండారెడ్డిగారు ఉపాధ్యక్షులుగను విద్వచ్ఛిరోమణి శ్రీ కె. వాసుదేవశాస్త్రిగారు కార్యదర్శిగాను. శ్రీయుతులు షడ్దర్శనం సుబ్బరామశర్మగారు. టి. సీతారామయ్యగారు. సహాయ కార్యదర్శులుగాను ఎన్నుకొనబడ్డారు.

అర్హులైనవారిని కార్యవర్గ సభ్యులుగా నియమించుకొనుటకు అధ్యక్షుల కధికారమివ్వబడింది. మహాసభను డిసెంబరు నెలవులలో జరుపుటకు ప్రథమ సమావేశము ప్రొద్దుటూరులో జరుపుటకు తీర్మానించబడింది.

శ్రీ ష. సుబ్బరామశర్మగారి అభివందనములతో సభ ముగిసింది.

నూజివీడు హైస్కూలు వజ్రోత్సవాలు

నూజివీడు, అక్టోబరు 15—

నూజివీడు హైస్కూలు వజ్రోత్సవ కార్యకర్తల సంఘ కార్యదర్శులు శ్రీయుతులు కూనపులి సుబ్రహ్మణ్యం రెబ్బ సత్యనారాయణ గార్లు క్రిందివిధంగా తెలియజేస్తున్నారు:—

"నూజివీడు పట్టణమునందు శ్రీ రాజా రంగయ్యప్పారాయ ఉన్నత పాఠశాల స్థాపించబడి అరువది సంవత్సరము లైనది. ఇచ్చట విద్య నేర్చి ఉన్నత విద్యల నభ్యసించి ఉత్తమ పదవుల నలంకరించియున్నవా రనేక వందల మంది ఆసేతు హిమాచలపర్యంతం గలరు.

"ఈ పాఠశాలకు రాబోవు డిసెంబరు నెలలో వజ్రోత్సవాలు అతి వైభవోపేతంగా జరుపుటకు చురుకుగా ప్రయత్నములు సాగుచున్నవి. ఈసందర్భమున వజ్రోత్సవ సంచిక ప్రచురించబడును. ఈ సంచికలో పూర్వ విద్యార్థులపట్టిక ప్రకటించదలచితిమి గాన దేశం నలుగడల నున్న పూర్వవిద్యార్థులందరూ తమ యోగ్యతలను పదవులను, చిరునామాలను ప్రధాన కార్యదర్శికి ఈ నెలాఖరులోగా పంపగోరెదము.

సహృదయులగు పూర్వ విద్యార్థులు, పాఠశాలాభిమానులు భూరివిరాళములనొసగి ఈ వజ్రోత్సవములను విజయవంతంగా జరుపుటకు తోడ్పడురని ఆశించుచున్నాము."

నెల్లూరు తిలక్ గ్రంథాలయ పునరుద్ధరణ

నెల్లూరు, అక్టోబర్ 13—

నెల్లూరు శ్రీ ఆంధ్రసభవారి ఆవరణంలో తిలక్ గ్రంథాలయ పునరుద్ధరణ మహోత్సవానికి నిన్న సాయంకాలం నెల్లూరు సబ్‌జార్డినేటు జడ్జి శ్రీ వి. రామమోహన్‌రావు నాయుడుగారు అధ్యక్షతవహించారు. శ్రీరేబాల లక్ష్మీనరసారెడ్డిగారు సభను ప్రారంభించారు.

"సాహిత్యరత్న" మోచర్ల రామకృష్ణకవిగారు లోకమాన్యతిలక్ మహాశయులవంటి ప్రాచ్యవిద్వాంసుల రచనలలో అంతర్యూతమైన సందేశాన్ని గూర్చి వివరించారు.

ఉపాధ్యాయులు శ్రీ దుర్భా సుబ్రహ్మణ్యశర్మగారు శ్రీ నేలనూతల శ్రీ కృష్ణమూర్తిగారు గ్రంథాలయం పురజనులకు ఏ విధంగా ఎక్కువ ఉపయోగకరంగా ఉండగలదో ఆ విధానాలనుగూర్చి ముచ్చటించారు. బాలికల సంగీత కాలక్షేపంతో ఉత్సవం ముగిసింది.

మోతడక హరిజనులపై పోలీసు కాల్పుల వివరాలు

(మన విలేకరి)

గుంటూరు, అక్టోబరు 14—

మోతడక గ్రామాల హరిజనులపై పోలీసులు కాల్పులు జేశారన్న విషయమై "ఆంధ్రప్రభ" విలేకరి విచారించగా క్రిందివిధంగా తెలుస్తున్నది:

కాంగ్రెస్ పంచాయితీ ఎన్నికలు జరిగినప్పటి నుంచి. హరిజనులలో రెండు పార్టీలు ఏర్పడ్డవి. ఒకటి పెద్దపార్టీ, రెండవది చిన్నపార్టీ. ఈ పార్టీల మధ్య స్పర్థలు నానాటికి ముదిరిపోతున్నవి.

సెప్టెంబరు 27 వ తేదీ సాయంత్రం కొందరు పోలీసువారు పెద్దపార్టీకి చెందిన కొందరి యిళ్లను సారాయి దాచబడ్డదనే అనుమానంపై సోదా చేశారు. ఈ పని చిన్నపార్టీవారు చేయించారన్న అనుమానం పెద్దపార్టీవారికి కలిగింది. అంతట ఉభయపార్టీలకు వాక్కలహం ప్రారంభమైంది. తగాదాను సర్దుబాటు చేయడానికి పోలీసులు రాగా వారిపై ఎవరో రాళ్లు రువ్వారు. పోలీసులు మూడు రౌండ్లు కాల్చారు. ఉభయపార్టీలవారికి దెబ్బలు తగిలినవి.

అస్సాం ప్రజలకు కృష్ణాజిల్లా ఉపాధ్యాయుల సహాయం

పెడన, అక్టోబర్ 20—

అస్సాం భూకంప బాధితులకు సహాయం నిమిత్తం కృష్ణాజిల్లాలోని క్రింది గ్రామాలలోగల బోర్డు స్కూలు ఉపాధ్యాయ సంఘాలవారు మొత్తం ...-4-0 లను వసూలు చేసి కృష్ణా మండలం ... సంఘం ద్వారా ఈ నెల 17 వతేదీన ... గవర్నర్ నిధికి మనిఆర్డరు ద్వారా పంపి... కార్యదర్శి శ్రీ ...ంచర్ల సుబ్బారావు గారు ...జేస్తున్నారు.

...ల వివరం. ఎలమర్రు రు 30 లు. ...రు 25 లు. పెడన రు 24 లు. ఇందుపల్లి ...4-0 లు కొటూరు రు 8 లు. ... పెనుగంచిప్రోలు రు 4 లు —

"హిందీని ప్రోత్సహించడం మాతృభాషకు అపచారం కాదు"

—శ్రీమతి కాంచనలతాదేవి వివరణ

(మనవిలేకరి)

విజయవాడ, అక్టోబర్ 19—

హిందీ సాహిత్య సమ్మేళనం తరపున దక్షిణదేశంలో హిందీ ప్రచార సందర్భంలో పర్యటిస్తున్న హిందీ సౌహార్ద్ర సంఘ సభ్యురాలు, లక్నో విశ్వవిద్యాలయ స్త్రీ కళాశాల ప్రిన్సిపాలు శ్రీమతి కాంచనలతాదేవిగారు ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచార సంఘం ఆధ్వర్యాన రామమోహన లైబ్రరీ హాలులో జరిగిన ఇష్టాగోష్ఠిసభలో "ఆంధ్ర సంస్కృతీ అభిమానానికి, హిందీ భాషాభిమానానికి వైరుధ్యం లేదు" అనే విషయాన్ని గురించి ప్రసంగించారు.

సభకువచ్చిన వారిలో శ్రీయుతులు కాటూరు వెంకటేశ్వరరావు, చెరుకువాడ వెంకటనరసింహం, బెల్లంకొండ రాఘవరావు, అయ్యంకి వెంకటరమణయ్య, శ్రీమతి తుమ్మగుంటి రత్నమాంబగార్లు మొదలయిన ప్రముఖులు వున్నారు. శ్రీ అడవి బాపిరాజుగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు శ్రీమతి కాంచనలతాదేవిగారికి ప్రముఖుల నెరుకపరిచారు.

శ్రీమతి కాంచనలతాదేవిగారు తమ ఉపన్యాసంలో యిలా చెప్పారు:

"ఒకజాతి ఆచార వ్యవహారాలను సాహిత్యం ద్వారానే తెలుసుకోవడం సులభం. ఆ జాతి సుఖదుఃఖాలను ప్రతిబింబించగలదే సాహిత్యం. ఉత్తమ సాహిత్య సృష్టికి మానవాభ్యుదయకాంక్ష ప్రధానమైన నియమం. నాగరికత, సంస్కృతి అన్యోన్యంగా సన్నిహిత సంబంధం కలవి. మన దేశంలో భాషలలో, మతాలలో భేదములున్నా దేశమంతా ఒకే సంప్రదాయానికి, సంస్కృతికి చెందినది కావడంచేత స్త్రీకి ఒకే విధమైన గౌరవస్థానం వున్నది. ఎవరో మహానుభావుడన్నట్లు భారతదేశంలో యింటింటా ఒక మాతృమూర్తి, ఒక సోదరి సందర్శింతకవచ్చు. మన సాంఘిక జీవితవిధానంలో ఇదొక ప్రత్యేకత. ఇక ఆధ్యాత్మికజీవితంలోకూడా పోలికలు దేశమంతటా కనపడగలవు. దీని కంతటికీ మూలం మనగురుకులాలు. కులమత విచక్షతలేకుండా, అర్హతగలవానికి విజ్ఞాన ప్రదానం చేయడం మనధర్మం. సంఘంలో ప్రతివారిని ఒక తరహాఅయిన సమానత్వంలో వుంచడం మన సంస్కృతి. ఆనాటినుండికూడా సాహితీపూజలు, ఆరాధనలు జరిగేవి. గురుకులాల సంప్రదాయాలపైనే ప్రతివందితుడు గౌరవించేవాడు. సాంఘిక జీవనంపై దీని ప్రభావంకూడా బాగా గమనించవచ్చు.

"ఏజాతిఅయినా మహోన్నత స్థితికి తీసుకువెళ్లడానికి సాహిత్యం మహోపకారకం. మనం మన స్వాతంత్ర్యాన్ని సాహిత్యం ద్వారా సాధించుకున్నాము. సాహిత్య సృష్టిలో సమాజమంతా కదలదు. వ్యక్తులు చైతన్యంపొంది సమాజం నంతనూ ముందుకు తీసుకు వెడతారు. జాతిని సంఘటితపరచడం సాహిత్యంవల్లనే సాధ్యం. ఏ ఢిల్లీలోనోవుండే ప్రభుత్వం ఆ పనిచేయలేదు. రష్యన్లు తామొక జాతిగా నేడు వ్యవహరించుకోగలుగుటకు కారణం మాక్సింగోర్కీ తన అమోఘ సాహిత్య సృష్టిద్వారా చేసిన సేవయేనని మనం గుర్తించుకోవాలి. భారతజాతి యిటీవలనే పొందిన స్వాతంత్ర్యాన్ని నిలబెట్టుకోవాలంటే జాతీయభాష జాతీయసాహిత్యం అవసరం. నేడు హిందీజాతీయ భాషగా వ్యవహరించుకుంటున్నాం. ఇంగ్లీషునే జాతీయభాషగా వుంచుకోకూడదా అని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఇంగ్లీషుకు, హిందీకి రాజ ప్రతినిధికి, ప్రజా ప్రతినిధికి గల తేడా వున్నది. ఇక మరికొందరికి హిందీ జాతీయభాషగా వుండడం ప్రాంతీయ భాషలకు నష్టం వాటిల్లగలదని భయపడుతున్నారు. ఇది అనవసరమైన భయం. హిందీ జాతీయ భాషగా వ్యవహరించే సమయంలోనైనా ప్రాంతీయభాషలకు దెబ్బతగులుతుం దనుకోరాదు. ఎందుచేతనంటే ప్రాథమిక విద్యఅంతా మాతృభాష బోధనలోనే జరగబోతుంది. మాధ్యమిక విద్యలో మాతృభాష ద్వారా బోధన జరుగుతూనే హిందీ కూడా పాఠ్యభాగం కావలసివున్నది. ఇక ఉన్నత పాఠశాలా తరగతులలోనే హిందీ ముఖ్యభాగంగా తయారవుతుంది.

"ఇక హిందీనే ఎందుకు జాతీయభాషగావుంచాలనే ప్రశ్నవుంది. మనకు ప్రభుత్వం ఈ విషయంలో ఏ విధానాన్ని మన నెత్తిపై రుద్దలేదు: జాతీయభాషకు లిపి నాగరలిపి అని మాత్రం నిర్ణయించింది. భారత ప్రభుత్వమేకాదు ఏ ప్రభుత్వమూ భాషను, శాసన సహాయంతో అమలుజరపలేదు పారశీకలిపి విదేశీయంకావడంచేతనే నాగరలిపిని మన జాతీయభాషలిపిగా అంగీకరించవలసివచ్చింది. గాంధీజీ హిందూస్థానీ ప్రచారంచేసి రెండు లిపులను నేర్చుకోమనడానికి కారణం దేశంవిభజనకాకుండా వుండాలని ముస్లింలుకూడా జాతీయభాష నేర్చుకోడానికి లిపి అభ్యంతరం లేకుండా చేయడానికేని. కాని, భారతదేశ విభజన జరిగిపోయింది. గనుక మనం పారశీక లిపిని జాతీయభాషలిపిగా అంగీకరించ వలసిన అవసరం లేకపోయింది.

"జాతీయభాషను మనం సృష్టించుకోవాలి హిందీ జాతీయభాషగా మార్చడానికి ప్రత్యేక వాతావరణం ఏర్పడింది గనుక మనం దానినే జాతీయభాషగా మార్చాలని కృషి చేస్తున్నాము. ఇదయినా ప్రజానీకం ఆమోదంపైనే జరగాలి వారు సహకరించాలి. హిందీని విశాలమైన, సజీవమైన జాతీయభాషగా మార్చడానికి మనము అంతా కృషి చేయాలి. ఎవరెవరిభాషలో గల ప్రత్యేక విశిష్ట పదాలను, దేశీయాలను, భావాలను హిందీ భాషలోకి సాహిత్యంలోకితీసుకురావాలి. మనం దానిని జాతీయ భాషగాచేయాలి. జాతీయభాష ఏనాడూ ఏ దేశంలో బలవంతంగా పెంపొందలేదు. మనదేశంలోను అంతేకాగలదు స్వాభావికమైన పెంపుదల పొందాలి అందుచేత హిందీ అనండి మరొక పేరుతో పిలవండి. మన జాతీయభాషను మనం సృష్టించుకోవల్సిందే హిందీ సాహిత్య సమ్మేళనం ప్రచారసంఘం హిందీని జాతీయభాషగా వ్యవహరించేందుకు కృషి చేస్తున్నది. మీరంతా ఈ ప్రయత్నంలో కుసహాయం చేయవలసిందని నా విజ్ఞప్తి. దేశ స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనేందుకు దేశంలో వివిధ భాగాలలో వుంటున్నవారు అన్యోన్యం అర్థం చేసుకొనేందుకు జాతీయభాష అవసరమైందని వేరుగా చెప్ప నక్కరలేదు."

హిందీ ఉపాధ్యాయుల వేతనాలు. హిందీ హిందూస్థానీ వివాదం మొదలయిన విషయాలపై వేసిన కొన్ని ప్రశ్నలకు ఆమె జవాబు చెప్పింది

తెలుగులో ప్రముఖ రచయితల రచనలను హిందీలోకి అనువదించి ప్రకటించడాన్ని గూర్చి చేసిన సూచనను ఆమె ఆమోదిస్తూ హిందీసాహిత్య సమ్మేళనం ముందు తానీ సూచనలను ఉంచగలనని అన్నారు. శ్రీ చెరుకువాడ నరసింహంగారు ఆమె ఉపన్యాసాన్ని తెలుగులోకి అనువదించారు.

అనంతరం శ్రీ బాపిరాజు, శ్రీ శ్రీరంగం నారాయణ బాబుగారు కొన్ని తెలుగు గేయాలను గానంచేసి వినిపించారు.

ఆంధ్రరాష్ట్ర హిందీ ప్రచారసంఘం శ్రీమతి కాంచనలతాదేవికి, ఇష్టాగోష్ఠిలో పాల్గొనుటకు వచ్చిన ప్రముఖులకు అల్పాహారవిందు చేశారు. శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారి వందన వాచకంతో సభ ముగిసింది.

వెంకటగిరిలో పెద్దపులి వేట

వెంకటగిరి, అక్టోబర్ 21—

చిత్తూరుజిల్లా కల్వగుంటఇలాకా గ్రామాదులలో యిటీవల చాలా పశువులను చంపి తిరుగుతున్న ఆడపులిని ఈ రోజున కల్వగుంట జమీందారు శ్రీ వెంకటగిరి మహారాజకుమార్ రెండవ కుమారుడు శ్రీ రాజా మదనగోపాలకృష్ణ యాచేంద్ర(వయస్సు 18 సంవత్సరాలు) చంపివేశారు. ఈ ఆడపులి నిడివి 8 అడుగుల 8 అంగుళాలు.

పెద్దాపురం చెరుకు ఉత్పత్తిదారుల సహకార సంఘ సమావేశం

పెద్దాపురం, అక్టోబర్ 20—

పెద్దాపురం షుగర్ కేన్ (గ్రోయర్సు) కో-ఆపరేటివ్ సొసైటీ మహాజనసభ సంఘాధ్యక్షులు శ్రీ సాగా రామచంద్రరావుగారి అధ్యక్షతను ఈ నెల 15 వ తేదీన జరిగింది.

ఈ సంఘం ఈ పెద్దాపురం తాలూకాలోని 34 గ్రామాలలో చెరకుతోటల రైతులకు సుమారు 8 లక్షల రూపాయలు పెట్టుబడి వగైరా అప్పులు ఇచ్చి ఈ తాలూకాలో చెరకు ఉత్పత్తికి, తద్వారా పంచదార ఉత్పత్తికి ప్రశంసనీయమైన సేవ చేస్తున్నది. ఇంతపెద్ద వ్యవసాయదారుల సహకార సంఘం మరొకటి ఈ జిల్లాలో లేదు.

నిన్న సాయంకాలం మహాజనసభలో కొత్త సంవత్సరానికి సంఘ కార్యనిర్వాహకవర్గం, అధ్యక్ష కార్యదర్శుల ఎన్నికలు జరిగినవి.

ఇంతవరకు ఈ సొసైటీ తూర్పు గోదావరి జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు (కాకినాడ) నుండి ఋణం తెచ్చుకొంటున్న పద్ధతిని మార్చుకొనడానికి ఈ సభలో తీర్మానించబడింది. రైతులకు తక్కువ వడ్డీతో ధనసహాయం చేయడానికి వీలు కలిగేందుకై మద్రాసు ప్రొవిన్షియల్ కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకునుండి నేరుగా ప్రతి సంవత్సరం 2 లక్షల దాకా అప్పు తీసికొనేందుకు ఈ సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. మరికొన్ని సంఘ నిబంధనలు మార్పులు చేయబడి ఆమోదింపబడినవి.

అల్పాహార విందు జరిగిన పిమ్మట సంఘ సభ్యులలో పలువురు వక్తలు "చెఱకు సాగుబడి మెలకువ" "సహకార పద్ధతి ప్రయోజనాలు" "పశుసంపదాభివృద్ధి" అనే అంశాలపై సభలో ప్రసంగించారు.

రాబోవు 3 సంవత్సరాలకాలం ఈ సంఘ కార్యాలు నిర్వహించేందుకై ఎన్నుకోబడ్డ కార్యవర్గంలో శ్రీ సాగా రామచంద్రరావుగారు అధ్యక్షులుగాను, శ్రీ కంభంపాటి చలపతిరావుగారు కార్యదర్శిగాను, శ్రీ యార్లగడ్డ బాపన్నగారు సహాయ కార్యదర్శిగాను ఉన్నారు. మరి 6 గురు సభ్యులు కూడా ఈ కార్యవర్గంలో కలరు.

సంఘ కార్యాలయం మేనేజరు శ్రీ పైడిపల్లి వెంకటాచలంగారి అభివందనాలతో సభ ముగిసింది.

"బ్లడ్ బ్యాంకి" భవనం

బందరు ఆసుపత్రికి శ్రీ హెబ్బార్ దానం

(మన విలేకరి)

బందరు అక్టోబర్ 19—

(మన విలేకరి)

బందరు ఆనంద ఫార్మసీ యజమాని శ్రీ కె. ఏ. ఆర్. హెబ్బారు తమ స్వంత ఖర్చుతో రక్తపు బ్యాంకిని స్థాపించుటకుగాను బందరు గవర్నమెంట్ ఆసుపత్రి ఆవరణలో ఒక భవనమును నిర్మించి యిచ్చుటకు, బ్యాంకికి కావలసిన పరికరములను ఆ భవనంలో సమకూర్చుటకు, చేసిన సూచనను మద్రాసు గవర్నమెంటువారు కృతజ్ఞతతో అంగీకరించారు.

నవంబరు 11 వ తేదీన యిండియన్ మెడికల్ అసోసియేషన్ కృష్ణాజిల్లా శాఖ వార్షికోత్సవ సందర్భమున, బందరు రానున్న మద్రాసు సర్జన్ జనరల్ ఆనాడే పైన ఉదహరించిన రక్తపు బ్యాంకి భవనానికి కూడ శంకుస్థాపన చేయగలరని తెలుస్తున్నది.

10 243 అడుగుల ఎత్తుగల కొండమీద వున్న బసిరేశ్వర దేవాలయంలో ... శక్తి ఏర్పాటుకుగాను ఫ్యాక్టరీ నిర్మాణానికి 20 వ తేదీని శంకుస్థాపన జరిగింది.

కాంగ్రెసు జాతీయతను కోల్పోయింది

బళ్ళారి సభలో శ్రీ జయప్రకాశ్

బళ్లారి, అక్టోబర్ 20—

"అధికారవ్యామోహం, నిరంకుశత్వం పతనానికి దారి తీస్తుంది. కేంద్రంలోగాని, స్టేట్సులోగాని వ్యతిరేకపార్టీ లేకుండా నిరంకుశంగా ప్రవర్తించే నేటి కాంగ్రెసుకు కూడా ఇది వర్తిస్తుంది" అని, మొన్నటిదినం సాంబమూర్తి మైదానంలో జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాష్ నారాయణ్ ఉద్ఘాటించారు. సభకు జిల్లాపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ వి. భీమసేనాచార్యులు అధ్యక్షత వహించారు.

శ్రీ జయప్రకాష్ నారాయణ్‌గారు, వారి సతీమణి ప్రభావతీదేవి, వారి అనుచరులు ఆదవాని నుండి బయలుదేరి యెమ్మిగనూరుకు వెళ్లి, అచ్చట శ్రీయుతులు యం. వై. సోమప్ప, భీమరావుగార్ల స్వాగతంపొంది బహిరంగ సభలో ఉపన్యసించారు. చేనేత పారిశ్రామికులు రు 116 లు, నూలు వ్యాపారస్థులు రు 101 లు ఆయనకు బహూకరించారు. తరువాత దారిలో ఆలూరులో వి. గోపాలరావు, బి. నందమూర్తిగారి ఆధ్వర్యంలో గుమిగూడిన ప్రజానీకానికి ప్రబోధించి నేరుగా బళ్లారికి విచ్చేసినారు. బళ్లారిలో ప్రత్యేకంగా ఏర్పాటు జేయబడిన స్వాగత కమిటీకి అధ్యక్షులు టి. జి. సత్యనారాయణ, సభ్యులు కోలాచలం రామచంద్రరావు, డాక్టర్ మాకినార్ మున్నగువారు స్వాగతం యిచ్చారు.

వెంటనే జరిగిన బహిరంగసభలో అధ్యక్షులు శ్రీ టి. జి. సత్యనారాయణగారు స్వాగతపత్రాన్ని చదివి సమర్పించారు. సభలో శ్రీ జే. పి. నారాయణగారు 90 నిముసాలకుపైగా అనర్గళంగా హిందీలో ఉపన్యసించారు.

వెనుకటి 1947 సంవత్సరంలో తాను ఈ పూరికి "కాంగ్రెస్‌చేలా"గా వచ్చిన విషయం ప్రస్తావించి, అప్పటినుండి ఇప్పటివరకు దేశంలో ఏర్పడిన మార్పులను విశదీకరించి ప్రస్తుత కాంగ్రెసు సంస్థ తన వెనుకటి జాతీయతను కోల్పోయి రాజకీయ పార్టీగా మాత్రం మనుచున్నదని తెల్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశవిధానాలను అనుసరిస్తూ హిట్లర్ వలెనే, డిక్టేటర్ స్టాలిన్ వలెనే అధికారాన్ని దుర్వినియోగం జేస్తున్నదనీ అందుకుగాను ప్రజలలో అహింసాయుతమైన క్రాంతిని, లేవదీయాలనీ అన్నారు.

కమ్యూనిస్టుపార్టీ విధానం క్రూరమైనదని విశదంగా విమర్శించారు. కాంగ్రెసు విధానాలను, కమ్యూనిస్టుపార్టీ పోకడలను సోదాహరణంగా పేర్కొని ప్రస్తుతం మహారాజుల సహకారంతో సాగించబడుతున్న ద్వంద్వ ప్రభుత్వ విధానాన్ని రద్దుచేయడమే తమ పార్టీ ప్రధాన లక్ష్యమని చెప్పారు.

శ్రీ వి. వి. ఆచార్యగారి వందనసమర్పణతో ...

...దాయకుల గౌరవార్థం నేటి దినం శ్రీ ముల్లంగి చిన్నబసప్పగారు తేనీటివిందును, శ్రీ టి. జి. సత్యనారాయణగారు విందును ఏర్పాటు చేశారు.

తదుపరి కావుబజారు బీడీ ఫ్యాక్టరీ కార్మికులను, పోస్టల్ వర్కర్లను, ప్రబోధించి స్థానిక శిశు సంరక్షణాలయము, హరిజనవాడను, సందర్శించిరి. రాయదుర్గం వెళ్లారు. దారిలో హరేహాళ్ గ్రామంలో ఘనంగా స్వాగతమిచ్చుటకు ఏర్పాట్లు జరిగినవి.

నంద్యాలకు రాక

అఖిలభారత సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కర్నూలుజిల్లా పర్యటన సందర్భంలో 17 వ తేదీ సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ మద్దూరి అన్నపూర్ణయ్య, జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ యం. వెంకటసుబ్బారెడ్డిగార్లతో నంద్యాలకు వచ్చారు. వేలకొలది ప్రజలు ఆయనకు స్వాగత మిచ్చారు. బండి ఆత్మకూరు పిక్కా చేనేత పారిశ్రామిక సంఘం తరపున జిల్లాబోర్డు సోషలిస్టు సభ్యుడు శ్రీ కైప రాధాకృష్ణమూర్తిగారు సన్మాన పత్రం సమర్పించారు.

శ్రీ జయప్రకాశ్ ఉపన్యసిస్తూ, వ్యవసాయ కూలీలు, కార్మికులు మధ్యతరగతి ప్రజల కోర్కెలు, అవసరాలు నెరవేరాలంటే, అందరు సోషలిస్టుపార్టీలోచేరి వచ్చే ఎన్నికలలో తమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసికోవలెనన్నారు.

జయప్రకాశ్ నిధికి బండి ఆత్మకూరు గ్రామస్థుల తరపున రు 106/లు, నంద్యాల పట్టణ తాలూకా తరపున జైప్రకాశ్ నిధికి రు 681/ సమర్పించబడింది.

ఇక్కడనుంచి జయప్రకాశ్ నారాయణ్‌గారు నందికొట్కూరుకు వెళ్లారు. మార్గమధ్యంలో నంతజూటూరు గ్రామస్థులు రు70/లు జయప్రకాశ్ నిధికి సమర్పించారు.

శ్రీ జయప్రకాశ్ జయంతి

బందరు, అక్టోబర్ 21—

బందరుపట్టణ సోషలిస్టుపార్టీ భవనంలో అఖిలభారత సోషలిస్టునాయకులు కామ్రేడ్ జయప్రకాష్‌నారాయణ 49 వ జన్మదినోత్సవ సందర్భమున పి. లక్ష్మీనారాయణగారి అధ్యక్షతను నిన్న సభ జరిగింది. జయప్రకాశ్‌నారాయణ్ గుణగణాలను ప్రశంసిస్తూ శ్రీయుతులు ఎ. యస్. అవధాని, లంకపల్లి వెంకట్రామయ్య, పి. రాసులింగయ్యగార్లు విపులంగా పున్యసించారు.

శ్రీ జయప్రకాశ్‌కు కర్నూలు మునిసిపాలిటీ స్వాగతపత్రం

(మన విలేకరి)

కర్నూలు, అక్టోబర్ 18—

కర్నూలు పట్టణ పురపాలక సంఘం తరపున చైర్మన్ మిస్టర్ జనాబ్ మహబూబ్ ఆలీఖాన్ అఖిలభారత సోషలిస్టుపార్టీ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ్‌కు స్వాగతపత్రం సమర్పించారు. దీనికి శ్రీ జయప్రకాశ్ నారాయణ్ కృతజ్ఞత తెల్పారు:

మన దేశములో వివిధమత, కుల, వర్గ, వర్ణాలను అతీతమైన లౌకికరాజ్యాన్ని సుప్రతిష్ఠితం చేయాలన్నారు.

మత, సాంఘిక, సాంస్కృతిక మార్గాలన్ను సంపూర్ణస్వేచ్ఛ యివ్వాలనీ, సోషలిస్టులు మత, సాంఘికాచారాల విషయంలో ఏలాంటి జోక్యం కలిగించుకోరని స్పష్టంచేశారు.

చైర్మన్ శ్రీ నారాయణ్‌గారికి ప్రతినిధులకు అల్పాహారవిందు చేశారు.

కర్నూలు విజ్ఞానసమితి ఆధ్వర్యాన శ్రీ గాలి నారాయణరావుగారి అధ్యక్షతను జరిగినసభలో శ్రీ జయప్రకాశ్‌నారాయణ్‌గారు "సంస్కృతి సంఘం" అనే విషయంపై ఉపన్యసించారు. మానవుని మాటలలోను, ప్రవర్తనలోను ప్రతి విధానంలోను సంస్కృతి ప్రతిబింబిస్తుందనీ, మన జీవితంలోని ప్రతి అంశంలోను మనది ప్రత్యేక విశిష్టతగల భారతీయ సంస్కృతి అని ప్రపంచజాతులు అర్థం చేసికొనేటట్లు ప్రవర్తించాలనీ హెచ్చరించారు.

శ్రీ డి. వి. సుబ్బాశాస్త్రిగారు మాట్లాడుతూ, శ్రీ జయప్రకాశ్ నారాయణ్ భారత సంస్కృతిని ప్రపంచమంతా తెలిసికొనేట్టు చేయాలనడం విశేషమని, రాజకీయ నాయకులు ఏపార్టీకి చెందినవారైనా భారత సంస్కృతికి ప్రపంచ వ్యాప్తి కలిగించుటకు, దేశంలో వైజ్ఞానికాభివృద్ధికి పాటుపడవలసి వుంటుదనీ అన్నారు. వందన సమర్పణతో సమావేశం ముగిసినది. సభకు పలువురు విద్యాధికులు, పురప్రముఖులు వచ్చారు.

పెరవలిలో

పెరవలి, అక్టోబర్ 19—

శ్రీ జయప్రకాశ్ నారాయణ్, ఆంధ్ర సోషలిస్టు నాయకుడు శ్రీ భూపతి కోటేశ్వరరావు, రాయలసీమ వై. యస్. యల్. ఆర్గనైజర్ శ్రీ శ్రీధర శేషశర్మగార్లతోకలిసి పెరవలి గ్రామం అక్టోబర్ 17-వ తేదీ రాత్రి వెళ్ళారు. గ్రామసోషలిస్టుపార్టీవారు శ్రీ వడ్డిసినేని లింగప్ప, శ్రీ నేపూరు యలమంచయ్య, శ్రీ తోతుల అంజనయ్య, శ్రీ కాయతుంచి అంజనయ్యగార్లు శ్రీ జయప్రకాశ్ ప్రభృతులకు స్వాగతమిచ్చి, "కాగడా" వెలుగులలో ఊరేగింపుచేసి సభాస్థలికి తీసికొనివచ్చారు.

బహిరంగ సభకు తాలూకా సోషలిస్టు నాయకుడు శ్రీ శేషశర్మగారు అధ్యక్షత వహించారు. శ్రీ జయప్రకాశ్‌కు పెరవలిగ్రామ సోషలిస్టుపార్టీవారు 216 రూపాయలు, గిరిగెట్ల గ్రామవాసి వై. వెంకటరెడ్డిగారు 116 రూపాయలు, పెరవలి గ్రామ హరిజనులు 10 రూపాయలు సమర్పించారు శ్రీ జయప్రకాశ్ తనకు తెలిసిన రెండుతెలుగు మాటలలో ధన్యవాదాలు సమర్పించారు.

శ్రీ జయప్రకాశ్ పరివారంతో కూడా బళ్లారి జిల్లాలో పర్యటనచేయుటకు ఆదోనికి కారులో వెళ్లారు.

సరస్వతీ సామ్రాజ్యోత్సవాలు

విజయవాడలో సభల వివరాలు

విజయవాడ, అక్టోబర్ 20—

ఆంధ్ర గ్రంథాలయోద్యమ పితామహుడు శ్రీ అయ్యంకి వెంకట రమణయ్యగారి షష్ఠిపూర్తి సందర్భంలో ఏర్పాటు చెయ్యబడ్డ సరస్వతీ సామ్రాజ్యోత్సవాలు వారం రోజులు వైభవోపేతంగా జరిగినవి. శ్రీయుతులు చెరుకువాడ వెంకట నరసింహం పంతులు, రాయప్రోలు సుబ్బారావు, దిగవల్లి శేషగిరిరావు, రొయ్యూరు అచ్యుత రామయ్య, బెల్లంకొండ రాఘవరావు, డాక్టర్ పువ్వాడ వెంకట్రామయ్యగార్లు మున్నగు ప్రముఖులు ఉత్సవ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

శ్రీయుతులు దోమా వెంకటస్వామి గుప్త, మందరపు పద్మాదాస్లు, కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులు, తుర్లపాటి గోవర్ధన రావు, పైడిపాటి సుబ్బరామశాస్త్రి తుమ్మల సీతారామమూర్తి, మల్లాది శివరామశాస్త్రిగార్లు కావ్యగానం చేశారు.

బాలభారతీ బృందంవారు బుర్రకథ చెప్పారు రాజరత్నంగారి గానకచేరీ జరిగింది.

సారస్వత, వైజ్ఞానిక, చారిత్రక రంగాలలో యింతవరకు జరిగిన పరిశోధనను గురించి శ్రీయుతులు జమ్మలమడక మాధవరామశర్మ, చిలుకూరి నారాయణరావు, తిరుపతి వెంకటరత్నంగార్లు ఉపన్యసించారు. శ్రీ విస్సా అప్పారావుగారు సంగీత సాహిత్యాలను గురించి ప్రసంగించారు. శ్రీ పులిజాల హనుమంతరావుగారు హైదరాబాద్ ఆంధ్ర సారస్వతపరిషత్తు నిర్వహిస్తున్న కృషిని గురించి మాట్లాడారు. శ్రీ పారేపల్లి రామకృష్ణయ్యగారు సంగీతంయెడ ప్రజలు, ప్రభుత్వం చూపవలసిన అభిమానాన్ని గురించి ప్రసంగించారు. సంగీత సాహిత్యాల సన్నిహిత సంబంధాన్ని గురించి శ్రీ పర్వతనేని వీరయ్య చౌదరిగారు ఉపన్యసించారు. చిత్రకళకు పట్టిన ప్రస్తుత దుర్దశను గురించి శ్రీ అంకాల వెంకటసుబ్బారావుగారు ఉపన్యసించారు. శ్రీ దామెర్ల సత్యనారాయణగారు తమ ప్రసంగంలో చిత్రకళలో పాటవ్యం పొందడానికి ప్రకృతిని ఆరాధించడం అత్యవసరమని చెప్పారు.

భోగేంద్రియ తర్పణం కోసం లలితకళలు సృష్టించబడ్డవని, జీవితాశయాల అంతర్యం మాధుర్యాన్ని అనుభవించడమేనని స్వామి శివశంకరులు తమ ఉపన్యాసంలో తెలియజెప్పారు. శ్రీయుతులు కాటూరు వెంకటేశ్వరరావు (కృష్ణాపత్రిక సంపాదకులు), మానికొండ సత్యనారాయణశాస్త్రిగార్లు గూడా ముచ్చటించారు.

పటాలంలో కమిషనులు

జాయింటు సర్వీసెస్ వింగులో ప్రవేశము

నేషనల్ డిఫెన్సు అకాడమి

1951 జూలైనుండి నేషనల్ డిఫెన్సు అకాడమీలో ప్రారంభంకానున్న జాయింటు సర్వీసెస్ వింగ్ కోర్సు తరగతులలో ప్రవేశము పొందుటకై 1951 జనవరి తే 22, 23 తేదీలలో జరుగబోవు ప్రవేశ పరీక్షలకు దరఖాస్తులు. ఇండియాలో నివసించువారు తే 18-11-1950 లోగాను. ఇతర దేశాల్లో నివసించువారు తే 2-12-1950 లోగాను. (అవివాహితుల నుండి) దరఖాస్తులు కోరబడుచున్నవి. పదదరఖాస్తులు యూనియన్ పబ్లిక్‌సర్వీస్ కమీషన్, పోస్టుబాక్సు 186, పార్లమెంటు హౌస్, న్యూఢిల్లీకి పైన చెప్పిన గడువులోగా పంపుకొనవలెను. దరఖాస్తు ఫారము, ఇతర వివరములు, యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సెక్రెటరి ద్వారా గాని, మీ సమీపములో వున్న మిలిటరీ సబ్ ఏరియా హెడ్‌క్వార్టర్సులో గాని, రిక్రూటింగ్ ఆఫీసులో గాని, లేక సేట్ ఫోర్స్ హెడ్‌క్వార్టర్సులోగాని లభించును.

వయస్సు పరిమితం

2-1-1934 కు వెనుక 1-7-1936 కు ముందుగా పటాలం విమాన దళంలో చేరేందుకున్నూ, 2-7-1934 కు వెనుక, 1-7-1936 కు ముందుగా, నౌకా దళంలో చేరేందుకున్నూ, జన్మించియుండవలెను.

విద్యార్హతలు

మెట్రిక్యులేషన్ గాని, అందుకు సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైయుండవలెను. ఈ పరీక్షలకు కూర్చున్నవారినుండియు, కూర్చొనబోవువారినుండియు దరఖాస్తులు అంగీకరింపబడును. కానీ వీరు కోర్సు ప్రారంభమయ్యేనాటికి పైన చెప్పిన మెట్రిక్యులేషన్ లేదా దీనికి సమానమైన పరీక్షలో ఉత్తీర్ణులైనట్లు నమ్మతగిన ఆధారం కనుపర్చవలసియున్నది. కేంబ్రిడ్జి స్కూలు సర్టిఫికేటు పరీక్షకు కూర్చొనబోవు విద్యార్థులుకూడా దరఖాస్తులు పంపుకొనవచ్చును. కానీ వీరు వారి దరఖాస్తులతోపాటు, వారు శిక్షణపొందు స్కూలుయొక్క ప్రిన్సిపాలు లేక హెడ్‌మాస్టరువద్ద, తాము మెట్రిక్యులేషన్ స్టాండర్డు కలిగియున్నామనియు, 1951 డిసెంబరులో కేంబ్రిడ్జి స్కూల్ సర్టిఫికేషన్ పరీక్షకు కూర్చొనబోవుచున్నారనియు, సర్టిఫికెట్టు తీసి పంపుకొనవలసియున్నవి.

సెలెక్షన్

పరీక్షలో ప్యాసైన విద్యార్థులు సర్వీసెస్ సెలెక్షన్ బోర్డువద్ద హాజరు కావలెను. సెలెక్షన్ పరీక్షలోను, సర్వీసెస్ సెలెక్షన్ బోర్డువారి పరీక్షలోను నెగ్గినదానిపై ఆఖరు సెలెక్షన్ ఆధారపడియుండును.

పై పరీక్షల ఫలితముగా అకాడమీలో చేర్చుకొనుటకు కాగా వున్న సీట్ల సంఖ్య:

పటాలము	....	175
నౌక	....	15
విమానము	....	25

పరా:—1950 జూలైలో జరిగిన పరీక్షకు కూర్చొని ఫలితములు తెలియని విద్యార్థులుకూడా నియమితకాలములో తిరుగా దరఖాస్తు ఈ పరీక్షలకుకూడా పంపుకొనవచ్చును. అతను రోగడ పరీక్షల ద్వారా సెలెక్షన్ అయినచో, ప్రస్తుతపు దరఖాస్తు రద్దుపర్చబడును.

AC. 201.

ఆంధ్ర కాంగ్రెసు ఎన్నికలు

తాలూకా కేంద్రాలలో మాత్రమే పోలింగు ఏర్పాటు చేస్తే అల్లరులు జరగవని శ్రీ పాటిల్ ఊహ

విజయవాడ, అక్టోబర్ 23—

ఆంధ్రకాంగ్రెసు పంచాయతీల ఎన్నికలలో ఎట్టి అల్లరులు జరగకుండా వుండే నిమిత్తం తాలూకా కేంద్రాలలో పోలింగు ఏర్పాటుచేయడం సమంజసంగా వుంటుందని శ్రీ యస్. కె. పాటిల్ భావిస్తున్నట్టుగా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు నేడిక్కడ తెలిపారు.

అఖిలభారత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు నేడు పి. టి. ఐ. విలేకరితో సంభాషిస్తూ, ఆంధ్రదేశంలో కాంగ్రెసువాదుల మధ్య సమైక్యతను సాధించేనిమిత్తం శ్రీ టి. ప్రకాశంపంతులుగారితో కలిసి పనిచేయడానికి తమ సుముఖతను వెల్లడించారు. శ్రీ వెంకటరావుగారు న్యూఢిల్లీ నుంచి నిన్ననే యిక్కడకు వచ్చారు.

కొందరు మద్రాసు మంత్రులపై ఆరోపణలు చేస్తూ, తాము లోగడ అసెంబ్లీలో ప్రతిపాదించిన తీర్మానాన్ని పునరుద్ధరించవలసిందిగా శ్రీ ప్రకాశం పంతులుగారు స్పీకర్‌కు ఇచ్చిన నోటీసు విషయం ప్రస్తావించగా లెజిస్లేచర్ కాంగ్రెసు పార్టీ నాయకుడు ఎన్నికైన తరువాత మాత్రమే ఈ విషయం కాంగ్రెసు హైకమాండ్ పరిశీలించగలదని శ్రీ వెంకట్రావుగారు వివరించారు.

ఆంధ్రరాష్ట్ర సమస్య

ప్రత్యేకాంధ్ర రాష్ట్రనిర్మాణ సమస్యపై ఎన్నికలు పూర్తిఅయి కొత్త పార్లమెంటు సమావేశం జరిగేవరకు పునరాలోచన జరగకపోవచ్చునని చెప్పారు.

నవంబరు మూడవవారంలోగా ఎన్నికలు పూర్తిచేసే వుద్దేశం

నవంబరు మూడవవారంలోగా ఆంధ్రదేశంలో కాంగ్రెసు ఎన్నికలు పూర్తిచేసే నిమిత్తం కొందరు బొంబాయి కాంగ్రెసువారిని తోడు తీసుకుని శ్రీ యస్. కె. పాటిల్ ప్రతినిధి శ్రీ మహాత్రే త్వరలో ఆంధ్రదేశం రాగలడని తాము భావిస్తున్నట్టుగా కూడా శ్రీ వెంకటరావుగారు తెలిపినట్టు మనవిలేకరి వ్రాస్తున్నారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంలో మిగిలివున్న 150 స్థానాలకు త్వరలో ఎన్నికలు పూర్తిచేయగలమని శ్రీ వెంకట్రావుగారు ఆశిస్తున్నారు.

కొందరు మద్రాసు మంత్రులపైగల ఆరోపణలు గురించి శ్రీ ప్రకాశం పంతులుగారు ప్రతిపాదించిన తీర్మానం విషయం ఆయన నిరాకరించారు.

ప్రకాశం పంతులుగారి ... రిందడానికి రాష్ట్రపతి ... ఇంకా తేదీ నిర్ణ...

శ్రీ వెంకటరావుగారు అమలాపురం వెళుతున్నారు. అక్టోబరు 27 వ తేదీన మద్రాసువచ్చి మరునాడు ఢిల్లీకి బయలుదేరి వెడతారు. విజయవాడ స్టేషన్‌లో పలువురు కాంగ్రెసు ప్రముఖులు ఆయనకు స్వాగతం యిచ్చారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కార్యకర్తల సభ

నవంబరు 1 వ తేదీన గుంటూరులో జరపడానికి నిర్ణయం

(మన విలేకరి)

గుంటూరు, అక్టోబరు 21—

నవంబర్ 1 వ తేదీన గుంటూరులో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ కార్యకర్తల మహాసభ జరపడానికి నిన్నఉదయం ఇక్కడ శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను జరిగిన కార్యకర్తల సమావేశంలో నిర్ణయించారు.

ఈ సభలో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘంను రద్దుచేయడంవల్ల రాజకీయంగా ఏర్పడ్డ విషమపరిస్థితినిగురించి, శ్రీ కళా వెంకటరావుగారు తిరిగి అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శిగా నియమించబడ్డ విషయాన్నిగురించి, రాబోవు ఎన్నికలు మున్నగు సందర్భాలలో రాష్ట్ర కాంగ్రెసు భావి కార్యక్రమాన్నిగురించి చర్చిస్తారట.

మిస్టర్ మహమ్మద్ ఖుద్దుస్, శ్రీ యస్. వి. యల్. నరసింహారావుగార్లు మహాసభకు సమావేశకర్తలుగా నియమించబడ్డారు. ఆంధ్రకాంగ్రెసు వ్యవహారాలలో ప్రత్యేకాధికారి శ్రీ యస్. కె. పాటిల్‌కు సలహాదార్లుగా నియమించబడ్డ శ్రీ టి. ప్రకాశం, ఆచార్య రంగా, శ్రీ కె. కోటిరెడ్డి శ్రీ కాకాని వెంకటరత్నం, శ్రీ కె. సుబ్బరాజుగార్లు సభలో ఉపన్యసిస్తారు.

కరాచీ ఆరోపణలకు కాబూల్ తిరస్కారం

కరాచీ, అక్టోబర్ 22—

అఫ్గన్ లష్కర్‌లు పరిహద్దులను అతిక్రమిస్తున్నారనే పాకిస్తాన్ ఆరోపణలను అఫ్గన్ ప్రభుత్వం నిరాకరించిందని తెలుస్తున్నది. ఈ ఆరోపణలతో కరాచీ తనకు పంపిన లేఖలోని విషయాలను నిరాకరిస్తూ, పాకిస్తాన్ మీదనే కాబూల్ కొన్ని ఆరోపణలు చేసిందటకూడా.

సెప్టెంబర్ 30 వ తేదీన అఫ్గన్ లష్కర్‌లు పాక్ అఫ్గన్ పరిహద్దులను అతిక్రమించారనే వార్తలతోపాటు ఈ లేఖనుకూడా కాబూల్‌కు పాకిస్తాన్ పంపించిందనేవార్తకూడా వచ్చింది.

మిత్రరాజ్యసమితి వార్షికోత్సవం సందర్భంగా అక్టోబర్ 24 వ తేదీ రాత్రి 8-30 గంటలకు హిందీ, ఇంగ్లీషు భాషలలో ప్రెసిడెంట్ ప్రసాద్ బ్రాడ్‌కాస్ట్ చేస్తారు.

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras.

కాంగ్రెసు సేవాదళాల కార్యక్రమ వివరాలు

ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటి కోరిందా?

జలంధర్, అక్టోబర్ 23—

జిల్లాలలో కాంగ్రెసు సేవాదళాల కార్యక్రమాన్ని సమగ్రంగా వివరిస్తూ వెంటనే నివేదికలను పంపించవలసిందిగా జిల్లా కాంగ్రెసు సంఘాలను పంజాబ్ రాష్ట్రకాంగ్రెసు సంఘం కోరింది. సేవాదళాల చర్యలకు సంబంధించిన సమాచారం వెంటనే ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీకి కావలసివున్నట్టు కూడా ఈ సర్క్యులర్‌లో పేర్కొనబడింది.

నిజాం రైల్వే ఉద్యోగులు

ఇకమీదట "ముల్కీ" సర్టిఫికేట్ అక్కరలేదట

సికిందరాబాద్, అక్టోబర్ 23—

నిజాం స్టేట్ రైల్వేలో ఉద్యోగుల నియామకానికి సంబంధించిన షరతులలో ముల్కీ సర్టిఫికేట్ పొందివుండాలన్న షరతును రద్దు చేయవలసిందిగా ఆదేశించబడినట్టు తెలుస్తున్నది.

ముల్కీ సర్టిఫికేట్‌ను పొందివుండాలన్న షరతు రద్దు అయినట్టుగా పరిగణించాలని లేబర్ బ్యూరోకు, నిజాం స్టేట్ రైల్వేకు కావలసిన ఉద్యోగులను రిక్రూట్ చేసుకొనే అధికారులకు ఉత్తరువులు జారీ చేయబడినవి.

ఏప్రిల్ ఒకటవ తేదీనుంచి నిజాం స్టేట్ రైల్వే ఇండియన్ రైల్వేలలో విలీనమైపోయినందున, ఈ రైల్వేలో ఉద్యోగాలను నియమించబడేవారికి హైదరాబాద్ ముల్కీ సర్టిఫికేట్‌లు వుండాలన్న నిబంధన ఇంక వాదించబడ్డానికి వీలులేదని. జననంవల్లగాని, ఉనికి వల్లగాని ఇండియా పౌరసత్వం పొందగలిగిన ప్రతి వ్యక్తికి ఉద్యోగాలలో నియామకానికి హక్కు వుండగలదని రైల్వేబోర్డు తెలియజేసిందట.

ఇకముందు ఈ పదవికి కొత్తవారు నియమించబడినప్పటికీ, అక్షరాస్యులు మాత్రమే పర్మినెంట్ ఉద్యోగాలలో నియమించబడగలరని. ఏ భాషాపరిజ్ఞానమున్నా అది అక్షరాస్యతకింద పరిగణించబడగలదనికూడా తెలుస్తున్నది. ఉద్యోగంలో నున్నవారికి తమపైగల బాధ్యతలను తెలుసుకోగలస్థితి వుండాలన్నదే ఈ షరతుకు కారణం.

విద్యాశాఖ సహకారంతో ఇప్పుడున్న ఉద్యోగులలోను విద్యాబోధన జరిపించడానికికూడా సమాలోచనలు సాగుతున్నవి.

గీతకోసం కొత్త లైసెన్సులు

నిజాంస్టేట్ రైల్వే హద్దులలో గల తాటి, ఈత చెట్లకు కల్లుగీత గీసుకొనేవారికి కొత్త లైసెన్సు లివ్వడానికి రైల్వే అధికారులు నిర్ణయించారు.

అనుమతిలేనిదే ఎవ్వరూ రైల్వే మార్గాన్ని దాటడానికి వీలులేకుండా చేయాలన్న తలంపుతోనే ఈ నిర్ణయం జరిగింది.

ఫిల్మ్ నిషేధం

"వారియర్ ఆఫ్ రష్యా అండ్ ట్రైంఫ్ ఆఫ్ ది యూత్" అన్న ఫిల్మ్‌ను నిషేధిస్తూ నల్లగొండ సివిల్ అడ్మినిస్ట్రేటర్ నేడొక ఉత్తరువు జారీ చేశారు.

కొరియా యుద్ధం

(1 వ పేజీ తరువాయి)

విసిరాయి. పోరాటాన్ని విరమించని పక్షంలో మిగిలిన పట్టణాల విధ్వంసన ఆనివార్యమని ఆ కరపత్రాలలో హెచ్చరించబడింది.

117 రోజులపాటు జరిపిన దాడులలో అమెరికన్ విమానాలు కొరియాలో 35,000 టన్నుల బాంబులను వర్షించినట్లు నేడు వెలువడిన ఒక అమెరికన్ ప్రకటన తెలుపుతున్నది.

కొరియా యుద్ధం నిమిత్తం ఇంగ్లండునుంచి జపాన్‌కు 600 మంది బ్రిటిష్ సైనికులు విమానాలలో గొనిరాబడినారట.

కొన్ని మిత్రరాజ్య సైన్యాలు ఉత్తర కొరియాలో ముందుకు చొచ్చుకుపోతున్నప్పటికీ వెనక ఇంకా కొన్ని పట్టణాలలోను, కొండల దగ్గర ప్రతిఘటిస్తున్న ఉత్తరకొరియన్ దళాలను మరి కొన్ని మిత్రరాజ్య సైనికులు చుట్టివేస్తున్నారు.

2,000 మంది ఉత్తరాది గెరిల్లాలు నిన్న 38వ అక్షాంశరేఖకు ఎగువ నున్న యోంగ్‌యాంగ్‌లో ప్రవేశించి, రవాణా మార్గాలను ఛేదించారట.

అమెరికా నుంచి 26 లక్షల టన్నుల సామగ్రి రవాణా

కొరియాలో యుద్ధం ప్రారంభమైన పిదప గత మూడు మాసాలలోను అమెరికా నుంచి పసిఫిక్ రంగానికి 26,00,000 టన్నుల సామగ్రి చేరవేయబడిందని నేషనల్ అమెరికన్ షిప్పింగ్ ఫెడరేషన్ ప్రకటించింది.

సరిహద్దుకు 50 మైళ్లలో దక్షిణ కొరియనులు

సుమారు 50,000 మంది ఉత్తర కొరియన్ సైనికులను కొండలలోనికి తరుముతున్న దక్షిణ కొరియను సైనికులు మంచూరియా సరిహద్దుకు 50 మైళ్ల లోపుగా వున్న హ్యూచూన్‌కు ఉత్తరంగా ముట్టడులు జరుపుతున్నారు.

రాజధానిలో వీధివీధికి ప్రతిఘటన

లండన్, అక్టోబర్ 22—

ఉత్తర కొరియన్‌బలాలు తమ రాజధానీ నగరంలో మిత్రరాజ్యబలాలతో వీధివీధికీ పోరాడుతున్నవనీ, హాంగ్నాన్‌కు ఈశాన్యంగా మటుకు స్వల్పదూరం తిరోగమించాయనీ మాస్కో రేడియో బ్రాడ్‌కాస్ట్‌చేసిన ఉత్తర కొరియన్ సైనిక ప్రధాన కార్యాలయ ప్రకటన తెలుపుతున్నది.

"ప్రావ్‌డా" ప్రకటన

పెక్కురోజులపాటు యుద్ధాలుచేసిన పిదప అమెరికన్, బ్రిటిష్, జాంపేనీస్‌బలాలు దక్షిణ కొరియన్ మూకాలతో కలిసి ప్యంగ్‌యాంగ్‌లో చొరబడినవని. ప్రతి పౌరుడు, ప్రతికుటుంబం, ఆయుధాలు ధరించి వీధివీధికి పోరాడి తమ ఇళ్లను కాపాడుకొంటున్నారనీ కొరియాలోని "ప్రావ్‌డా" పత్రికావిలేకరి వ్రాస్తున్నాడు.

ఉత్తర కొరియాలో ప్రభుత్వ స్థాపన

ప్రెసిడెంట్ రీ ప్రకటన

సోల్, అక్టోబర్ 22—

పోరు విరిచిపోగానే కొరియాలోని న్యాయబద్ధమైన ప్రభుత్వం ఉత్తర కొరియాలో పరిపాలనకు తగిన ఏర్పాట్లు చెయ్యగలదనీ, మిత్రరాజ్యసమితి జోక్యంతో నిమిత్తంలేకుండానే ఉత్తరకొరియాలో తన ప్రభుత్వం అధికారాన్ని నిర్వహించగలదనీ దక్షిణ కొరియన్ ప్రభుత్వాధ్యక్షుడు సింగ్మన్ రీ నేడు అన్నాడు.

శాంతిస్థాపనకు ఉత్కృష్టసాధనం

మాజీ ఆస్ట్రేలియన్ విదేశాంగమంత్రి డాక్టర్ హెర్బర్ట్ ఇవాట్ మిత్రరాజ్యసమితి అయిదవ వార్షికోత్సవం సందర్భాన ఒక ప్రకటన చేస్తు కొరియాలో జోక్యం పెట్టుకొన్నమీదట శాంతిస్థాపనకు మిత్రరాజ్యసమితే ఉత్కృష్టసాధనమనే విశ్వాసం అనేకులకు కలిగిందని అన్నారు.

మంచూరియావరకు మిత్త్రసేనల పురోగతి

"మాంఛెస్టర్ గార్డియన్" హెచ్చరిక

మాంచెస్టర్, అక్టోబర్ 21—

మిత్రరాజ్య సైన్యాలు మంచూరియా సరిహద్దువరకు చొరబడడం లేనిపోని చిక్కులకు దారితీయగలదని హెచ్చరిస్తూ, "మాంచెస్టర్ గార్డియన్" పత్రిక నేడు సంపాదకీయం వ్రాసింది.

"38 వ అక్షాంశరేఖనుదాటి మిత్రరాజ్యబలాలు ముందుకు వెళ్లడానికి పూర్వం మిత్రరాజ్యసమితి తటపటాయించింది. 38 వ అక్షాంశరేఖను దాటడం ఎంత చిక్కైన సమస్యో ఇదీ అంతే. పొరుగుదేశం ఓడిపోతావుంటే చైనా చూస్తూ ఊరుకోదని చైనీస్ కమ్యూనిస్ట్ ప్రభుత్వ విదేశాంగ మంత్రి చౌఎన్-లే బెదిరించాడు. కాని దానికి ఆ బెదిరింపును అమలు జరపలేదు. ఇప్పుడు మిత్రరాజ్య సైన్యాలు మంచూరియా సరిహద్దువరకు చొరబడితే ఆ బెదిరింపును నిజం చెయ్యవచ్చు. అటువంటి అవకాశం అతనికి ఇవ్వరాదు." అనికూడా ఈ పత్రిక ప్రకటించింది.

కొరియాకు సహాయం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 21—

కొరియన్ ప్రజలు రాజకీయ విశ్వాసాలతో నిమిత్తంలేకుండా మిత్రరాజ్యసమితి సహాయం అందజేయబడవలెనని సమితి ఆర్థిక, సాంఘిక సమస్యల సంఘం నేడు నిర్ణయించింది.

15 కోట్ల డాలర్లు కావాలి

వాషింగ్టన్ అక్టోబర్ 21—

వచ్చే జులై మొదటి తేదీవరకు దక్షిణ కొరియా సహాయానికి 14,65,00,000 డాలర విలువగల సరకు సుమారు 16,82,000 టన్నులు అవసరమని మెకార్థర్ సేనాని సైన్యాధికారులకు నేడు తెలియజేశాడు.

ప్యంగ్‌యాంగ్, అక్టోబరు 23—

మిత్రరాజ్య సైన్యాలను ప్రతిఘటించడంలో తమకు రష్యన్ సైనికులు వచ్చి తోడ్పడతారనే ఉత్తర కొరియనులు ఇప్పటికీ విశ్వసిస్తున్నారనీ ఆ విశ్వాసంతోనే చెదురుగా నైనా ప్రచండంగా ప్రతిఘటిస్తున్నారనీ మిత్రరాజ్యసైన్యాలకు చెందిన గూఢచారి ఉద్యోగులు తెలుపుతున్నారు.

ఉత్తరకొరియన్ రాజకీయ, సైనిక నాయకులు తమ ఎలాయనానికి ముందు కొంపెరు ఉత్తర కొరియన్ సైనికులను రష్యా సహాయంమాట గట్టిగా నచ్చచెప్పి వుండవచ్చునని భావించబడుతున్నది. అయితే రాజధానికి ఉత్తరంగా ఒక్కపటాలమైనా వుండడం సందేహాస్పదమేనట. (గ్లోబ్)

విద్యార్థులందరు సజ్జనులు కావాలని రాజాజీ ఉద్బోధ

మైసూరులోని రామకృష్ణ భవనానికి ప్రారంభోత్సవం

(మన విలేకరి)

మైసూరు అక్టోబర్ 22—

మైసూరులో నెలకొల్పబడిన రామకృష్ణ భవనానికి శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేడు ప్రారంభోత్సవం సల్పుతూ విద్యార్థులు సత్ప్రవర్తనన్ని అలవరచుకోవాలనీ, ప్రపంచం దృష్టిలో అది చాలా ముఖ్యమైన విషయమనీ విద్యార్థులను ఉద్బోధించారు. మైసూరు మహారాజా ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించారు.

మైసూరు ప్రభుత్వం ఆర్థిక, పారిశ్రామిక శాఖలమంత్రి శ్రీ హెచ్. సి. దాసప్ప రాజాజీకి స్వాగతమిచ్చి, రామకృష్ణ మిషన్ తరఫున స్వాగతమిచ్చారు. ఇందుకు శిక్షణ పొందే విద్యార్థులు నైతిక గరిమతో స్వయం సహాయకులు ప్రయోజకులు ఆయిన పౌరులుగా తయారు కాగలరని ఆయన అన్నారు.

అనంతరం మైసూరు మహారాజా మాట్లాడుతూ ఇలా అన్నారు:

"మైసూరు చాలా సుందరమైన నగరమని ప్రసిద్ధి చెందింది. ఇటువంటి పట్టణంలో ఇంత సుందరమైన భవనం నిర్మించబడినందువల్ల నగరం మరింత సుందరమయింది. ఈ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్న స్వామి-జీకి, ఈ భవన నిర్మాణం నిమిత్తం విరాళమిచ్చిన దాతలకు నా అభినందనాలు. అటువంటి ధర్మప్రచారదీక్షయే నేడు మనదేశానికి ఎక్కువ అవసరమని చెప్పాలి. ఏ మైనా, ఈ భవనం మాత్రమే అంతముఖ్యమైన విషయంకాదు. ఇందలి విద్యార్థులకు తగిన వాతావరణంలో శిక్షణ నిచ్చి, శారీరకంగాను, మానసికంగాను, ఆధ్యాత్మికంగాను కూడా వారికి పటుత్వం కలిగేటట్టు చెయ్యడం మరింత ముఖ్యం.

"రామకృష్ణమిషన్‌తో, మా రాజ కుటుంబానికి చిరకాలంనుంచీ సన్నిహిత సంబంధం వున్నది. మొట్టమొదటగా విదేశాలకు వెళ్ళిన ఇండియా ఆధ్యాత్మిక రాయబారి స్వామి వివేకానంద అమెరికా వెళ్లబోయే ముందు మైసూరు వచ్చి మా తాతగారితో సన్నిహిత మైత్రిని గరిపారు. అందువల్ల ఈ సభకు నేను అధ్యక్షత వహించడంలో మా పూర్వ సంప్రదాయాన్నే నేను పాలిస్తున్నానని పిస్తున్నది. శ్రీ రాజగోపాలాచారిగారు ఈ ప్రారంభోత్సవం జరపడం నాకు మరింత ఆహ్లాదం కలిగించింది. ఆయన రామకృష్ణ మిషన్ వారికి మిత్రుడు కావడమే కాక, మైసూరు సంస్థానానికి కూడా మంచి స్నేహితుడు. వ్యక్తిగతంగా నా కాయన మిత్రునికంటెకూడా ఎక్కువ-ఉపదేష్ట, మార్గదర్శకుడు. ఈ ప్రారంభోత్సవం జరపడానికి అంతకంటె అర్హులైనవారు మరి వుండరు."

అంతట రాజాజీ మాట్లాడుతూ ఇలా అన్నారు:

"మహారాజా ప్రసంగంలో వెల్లివిరిసిన అసాధారణమైన సౌహార్దం, ప్రేమాభిమానాలు నన్ను ముంచెత్తినవి. మైసూరు సంస్థానానికి తనకు కూడా నేనేదో మేలు చేశానని ఆయన చెప్పారు. మైసూరుకు నేను చాలా ఋణపడి వున్నమాట వాస్తవం. నేను మైసూరుకు ఏదైనా చేస్తున్నట్టయితే ఆ ఋణంలో కొంతభాగం తీర్చుకొంటున్నా నన్నమాట. అంతే

తనకే నేను అనేక విషయాలలో మార్గదర్శకుడనీ తనకే నేను మిత్రుడననీ గురుపునని, మహారాజా తెలియ జేశారు. అటువంటి వారు, మిత్రులుగాను శిష్యులుగాను వుండడమంటే నేను చేసిన కృషికి గొప్ప కానుక లభించడమన్నమాట.

"భవిష్యత్తులో మాతృదేశానికి సేవ చెయ్యగల యువజనులనేకమందికి ఇక్కడ శిక్షణ గరపబడుతుంది. ఇతోధిక కృషి సలపడానికి ఇక్కడ ఒక బలీయమైన కేంద్రం (మిలిటరీపరిభాషలో) యేర్పడగలదని ఆశిస్తున్నాను.

"యువజనుల నిమిత్తం వై. ఎమ్. సి. ఎ. ప్రపంచ మంతటా ఎన్నో కేంద్రాలను నెలకొల్పింది. ఇదే విధంగా, ఇండియాలో రామకృష్ణ మిషన్ కృషి చేసింది. అయితే, ఆధ్యాత్మిక శిక్షణ మూలంగా అది విద్యార్థులకు కలిగిస్తున్న సంస్కారం చాలా ముఖ్యమైనది. విద్యార్థులు కాలేజీలలో అనేక విషయాలను నేర్చుకొంటున్నారు. కాని, వారు కోతిచేష్టలకు దిగకుండా, సత్ప్రవర్తనం అలవరచుకోవాలి. నేటి విషమ పరిస్థితులలో, సచ్ఛీలం అలవరచుకొనే అభికాంక్షను కూడా విద్యార్థులలో లోపించిందేమోనని నాకు అనుమానంగా వున్నది. కాని, సచ్ఛీలం అలవరచుకోడం అంత కష్టమైన పని కాదు. మంచివాళ్లు కావడం కాని, చెడ్డవాళ్లు కావడం కాని పుట్టుకతోనే నిర్ణయమైపోతుందని ఎవ్వరూ భావించరాదు. పిల్లలందరు విశ్వజనని బిడ్డలే. ఎవ్వరూకూడా చెడ్డగా వుండవలసిన అవసరమే లేదు. సజ్జనులు కావలచినవారు సత్ప్రవర్తనం అలవరచుకోడంలో కష్టమేమీ వుండదు.

"అందరు కూడా ఒకరినొకరు ప్రేమించుకోడం నేర్చుకోవాలి. విభిన్న మతాల మధ్య కానీ, విభిన్న మతావలంబుల మధ్య కానీ వైరుధ్యం యేర్పడవలసిన అగత్యం లేదు. మానవకోటి యావత్తు సౌహార్దంతో పరస్పరం సహకరించుకోవాలనే అన్ని మతాలు బోధిస్తున్నాయి. మన దేశం ఇప్పుడే కొత్త ప్రయాణం ప్రారంభించింది. ఇంకా ముందు చెయ్యవలసిన పని చాలావున్నది. జీవితంలో మార్పు కలిగినప్పుడు చిక్కులతప్పవు కాని తల్లి ప్రసవ వేదన పడితే కాని శిశూదయం కాదు మన కిప్పుడు కలుగుతున్న చిక్కులన్నిటినీ దేశంలో యేర్పడిన నూతన సాంఘిక వ్యవస్థకు అంట కట్టకండి. ఇవన్నీ సంధి సమయపు తిప్పలు కాలం గడచిన కొద్దీ మనకు స్వాతంత్ర్యానుభూతి కలిగింది. మాబోటివార్లకు వృద్ధాప్యం వచ్చింది. ఇంతవరకు మేము చేస్తున్న కృషి ఫలించేసమయానికి మేము వుండకపోవచ్చు. ఇటువంటి పాఠశాలలలో శిక్షణ పొందే విద్యార్థులే, స్వతంత్ర భారత వికాసాన్ని చూస్తారు."

అనంతరం శ్రీ రాజగోపాలాచారిగారు, మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె సి రెడ్డితో కలిసి, దసరా ప్రదర్శనాన్ని సందర్శించారు. ఆయన నేటి సాయంత్రమే బెంగుళూరునుంచి వెళ్లారు.

విపణి వీథి

	అక్టోబర్ 23—
అమ్మకం	రూ. అ. పై.
సవరం చిల్లరధర	75-14-0
పాట్లా బంగారం	111- 0-0
మూసా బంగారం	109- 8-0
వెండి వందతులాలు	182- 8-0
వెండి చిల్లర ధర	1-14-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ సరకు (కోరమాండల్)		300- 0-0
వేరుశెనగ మానె బజారు ధర		
3% ఎస్.ఎఫ్.ఎ. రెడి	403- 0-0	404- 0-0
అక్టోబరు 3%		403- 0-0
నవంబర్ 3%	383- 0-0	385- 0-0
నవంబర్, డిసెంబర్	373- 0-0	379- 0-0
డిసెంబర్, జనవరి	330- 0-0	370- 0-0

ఆముదం

"వరసాలావుపేట్టు" (500 పౌన్లు)		
	345- 0-0	350- 0-0

తిరువత్తూరు

కొబ్బరినూనె

37½ పౌన్లుగలడబ్బా 1 కి	41- 0-9

పంచదార

"నెల్లికుప్పం" (2 అందరు)	39-7-1
రియాం	33-2-6

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 23—

అమ్మకం వస్తు	రూ.అ.పై.
పాట్లా బంగారం	110- 3-0
వెండి 100-తులం	181- 8-0
సవరను	75-12-0

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి, అక్టోబర్ 23—

మొహరం పండుగ సెలవువల్ల మార్కెట్ నేడు మూసివేయబడింది.

ఢిల్లీమార్కెట్ ధరలు

[జస్సీరర్ టురియామల్, గడోడియా మార్కెట్]

ఢిల్లీ, అక్టోబర్ 11—

మిర్యాలు (84½ పౌనుల)	మణుగు 1 కి రూ.	550—
లవంగాలు	..	172—
శొంఠి	..	212—
యాలకులు	..	130—140
చక్కలు	..	89—118
పసుపు (ఈరోడ్)	..	50—
,, (నిజామాబాద్)	..	46—
,, (దుగ్గిరాల)	..	47—
తిప్పూర్ కొబ్బరి	..	87— 90
నగునియ్యం	..	57—
మిర్చి	..	80—120
జీలకర్ర	..	70— 87
ధనియాలు	..	85—105
వాము (కర్నూలు)	..	27— 60
సోంపు	..	65—
మెంతులు	..	40— 45
మామిడివరుగు	..	30— 70
గసగసాలు	..	75— 77
బాదం	..	95—140
కిస్‌మిస్	..	155—
జీడిపప్పు	..	147—151

1950 అక్టోబర్ 24 మంగళవారం

వికృతినామ సంవత్సర

ఆశ్వయుజ శుద్ధ చతుర్దశి

చతుర్దశి రా॥ 11-12 గంటలవరకు

రేవతి నక్షత్రం పూర్తిగా

వర్జ్యం : పా॥ 6-46 నుంచి 8-29 గంటలవరకు

షాపులు, సంస్థలచట్టం సవరణ

మద్రాసు ప్రభుత్వం యోచన

మద్రాసు, అక్టోబర్ 23—

కొన్ని సంస్థల మానేజిమెంటులు లేబర్‌కమిషనర్ ఉత్తరువులను కాదని కార్మికులను పనుల నుంచి తొలగించడం లేదా పంపించి వేయడం జరిగినప్పుడు వారిపై తీవ్రమైన చర్యలు తీసుకొనడానికి వీలుగా షాపులు, సంస్థల చట్టంలోని 41 వ సెక్షన్ సవరించడాన్నిగురించి మద్రాసు ప్రభుత్వం ఆలోచనలు చేస్తున్నట్టు తెలుస్తున్నది.

ఈ 41 వ సెక్షన్ ప్రకారం, మేనేజిమెంటులు కార్మికులను పనినుంచి తొలగించడం లేదా పంపించివేయడంలో లేబర్ కమిషనర్, మాత్రమే తుది ఉత్తరువు కాగలదు. ఒకవేళ ఈ ఉత్తరువును మానేజిమెంటు తిరస్కరించిన సందర్భంలో మానేజిమెంటుపై తగినచర్య తీసుకోవాలని తొలగింపబడిన కార్మికులు అధికారులకు అప్పీలు చేయగా, అనంతను ప్రాసిక్యూషన్ చేసి, జుల్మానా విధించడానికిమాత్రమే అవకాశంవుంది. ఇది కార్మికులకు ఏవిధంగానూ ఉపయోగపడదని ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయగా పై ఆలోచన జరుగుతున్నట్టు తెలుస్తున్నది.

రాజమండ్రికి శ్రీ ప్రకాశంగారిరాక

రాజమండ్రి, అక్టోబర్ 23—

శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు నిన్న యిక్కడికి వచ్చారు. ఆయన స్థానిక కాంగ్రెస్ సేవకులను కలుసుకొని భావి కాంగ్రెస్ వ్యవస్థను గురించి సంప్రతింపులుజరిపారు. 26 వతేదీని చెన్నపురిలో జరుగనున్న ఆంధ్ర కాంగ్రెస్ కార్యకర్తల సమావేశ కార్యక్రమాన్నిగురించి కూడా ముచ్చటించారట.





ఫోర్డు మోటారు కంపెనీ ఆఫ్ ఇండియా. లిమిటెడ్.
బొంబాయి.

ప్రఖ్యాతి గాంచినవి.
30 సంవత్సరములుగా,
షాఫ్టింగు, బెల్టింగులు, పంపులు,
బోల్టులు, నట్టులు, హల్లర్లు
సాధారణ ఇంజనీరింగు
విడిభాగములు పనిముట్లు
జనరల్ హార్డువేర్.
ఏ. మహమద్ & కంపెనీ,
313, లింగి చెట్టివీధి, మద్రాసు.
తంతి: WELL KNOWN — ఫోను 2773.

Regd. No. M. 3938 ANDHRA PRABHA, MADRAS ★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 247
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు: బుధవారం
25-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807489

2,000 ఏళ్లనాటి కోట
—మధ్య ఆసియాలో కనబడిందట

లండన్ అక్టోబర్ 23— ఇంతవరకు అజ్ఞాతంగా వున్న "ఖారేజ్మియా" అనే కోటను పరిశీలించడానికి సోవియెట్ పురావస్తుతత్వ పరిశోధకులు విమానంలో మధ్యఆసియా ఎడారికి వెళ్ళారనీ, క్రీస్తుశకం మొదటి శతాబ్దంలో నిర్మించబడిన ఈ కోటలో ప్రాచీనకాలం నాటి శ్మశానాన్ని, కొన్ని అపూర్వ శిల్పాలను వారు కనుగొన్నారనీ 'టాస్' వార్త తెలుపుతున్నది.

న్యూయార్క్‌పై యాటంబాంబు ప్రేలితే

న్యూయార్క్, అక్టోబర్ 23— న్యూయార్క్ నగరంపై ఒక్క యాటంబాంబు ప్రయోగించబడినట్లయితే దాని ఫలితంగా కనీసం 80,000 మంది మరణించగలరనీ, మరొక 80,000 మంది క్షతగాత్రులు కాగలరనీ ఆరోగ్య చికిత్సకుల సంఘ సభ్యుడు డాక్టర్ హెరాల్డ్ గోల్డ్‌బర్గ్ నేడిక్కడ ఒక సమావేశంలో వివరించారు.

"ప్రపంచ యుద్ధనివారణ ఇప్పటికీ సుసాధ్యమే" - ట్రూమన్ విశ్వాసం

అయితే, దురాక్రమణ నిరోధానికి అవసరమైనప్పుడు బలప్రయోగానికి మిత్రరాజ్యసమితి సంకోచించరాదని సూచన

కొరియా యుద్ధం తర్వాత ఎవరు దురాక్రమణపరులో స్పష్టపడిందట

సమితి పంచమ వార్షికోత్సవ సందర్భంలో సందేశం

ఫ్లషింగ్ మెడో, అక్టోబర్ 24—

శాంతిస్థాపనకేమి, దురాక్రమణను అణచడానికేమి, మరొక ప్రపంచ యుద్ధ నివారణకేమి మిత్రరాజ్యాలు తమ సైన్యాలను ఉపయోగించడానికి సంసిద్ధమై వుండితీరాలని నేడు ప్రెసిడెంటు ట్రూమన్ మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో ఉద్ఘాటించాడు.

ప్రపంచ రాజ్యాలమధ్య ప్రస్తుతం గల ఉద్రిక్తపూర్వక పరిస్థితులవల్ల, కొరియాలో బహిరంగంగా దురాక్రమణ జరగడంవల్ల, ప్రపంచ మానవకోటి ఆశలను పటాపంచలుచేసే మరొక ఘోరయుద్ధం రాగలదనే భయం ఆవహించినదని కూడా ట్రూమన్ పేర్కొన్నాడు.

మిత్రరాజ్య సమితి అయిదవ వార్షికోత్సవం సందర్భంగా నేడు జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం జరిగింది.

ప్రెసిడెంట్ ట్రూమన్ ఉపన్యాసం చేసిన వేదికపై సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ

విషిన్స్కీ కూడా కూర్చున్నారు. మిత్రరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడుగా తనకు గల హోదానుబట్టి విషిన్స్కీ వేదికపై కూర్చున్నాడు.

కొరియాలో బహిరంగంగా దురాక్రమణ జరగడానికి సోవియెట్ యూనియన్ కారణమంటూ ప్రెసిడెంటు ట్రూమన్ తన ఉపన్యాసంలో దాని పేరును ఎక్కడా ఉదహరించలేదు.

అయితే యుద్ధకాలపు సైన్యాల్ని అనేక దేశాలు రద్దుచేసినప్పటికీ మిగిలినదేశాలు తమకు దురాక్రమణ ప్రమాదం కలదనే సాకుతో ఆ సైన్యాల్ని రద్దుచెయ్యకుండా అట్టే పెట్టుకున్నాయనీ అందుచేతనే దురాక్రమణను అణచడానికి మిత్రరాజ్యాలు తమ సమష్టిశక్తిని వినియోగించడానికి సంసిద్ధమై వుండాలనీ ట్రూమన్ వివరించాడు.

మరొక యుద్ధం రాగలదని ప్రపంచమంతా భయం చెందుతున్నప్పటికీ అట్టియుద్ధం నివారించబడగలదని అమెరికాలో విశ్వసించబడుతున్నదని వక్కాణించాడు.

"యుద్ధం అనివార్యమనిమనము విశ్వసించడంలేదు" అని కూడా ట్రూమన్ అన్నాడు.

ట్రూమన్ ఉపన్యాసంలో ఇంకా క్రింది విషయాలు పేర్కొనబడ్డాయి:

"ప్రపంచ యుద్ధాన్ని నివారించగలమనీ, యుద్ధం అనివార్యంకాదనీ అమెరికన్లు విశ్వసిస్తున్నారు. వివాదగ్రస్త విషయాలనుగురించి సంభాషణలు జరుపుకొని శాంతియుతంగా వాటిని పరిష్కరించుకోడానికి మిత్రరాజ్యసమితి అవకాశం కలిగిస్తున్నది.

"వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనే పద్ధతిలో సంభాషణలు ఒక ముఖ్యమైన భాగమని మా విశ్వాసం. మిత్రరాజ్య సమితిలో ఒక సభ్య రాజ్యమైన యునైటెడ్ స్టేట్స్ ఎప్పటివలెనే ప్రస్తుతం కూడా సంభాషణలు జరపడానికి సుసిద్ధంగా వుంది.

"అయితే సంభాషణలు జరుపుకొనే రాజ్యాలు పరస్పర సద్భావంతో మాత్రమే వాటికి పూనుకోవాలని మేము వక్కాణిస్తున్నాము. సముచిత పరిష్కారానికి రావడానికైతే అవి పరస్పర సహకారేచ్ఛను కలిగివుండాలి.

"మరొకవిషయంకూడా వుంది. శాంతిని సంరక్షించడానికి సంభాషణలను మాత్రమే నమ్ముకొనజాలమని మనం గట్టి అనుభవంవల్ల తెలుసుకున్నాం.

అనేక దేశాలు ద్వితీయ ప్రపంచ మహాయుద్ధం ముగియడంతోనే తమకుగల సైన్యాలను తగ్గించివేసుకున్నప్పటికీ కొన్ని రాజ్యాలుమాత్రం తమకేదో దురాక్రమణ ప్రమాదం సంభవించగలదని సంతతం భయపడుతున్నట్లు నేటికీ పెద్ద పెద్ద సైన్యాలను పెంచి పోషిస్తున్నవి.

"ఆ రాజ్యాలు ఏవో తమ ఆశయసిద్ధికి ఉపకరించగలదని తోచినట్లయితే ఏ రాజ్యాలు వెనుక ముందు ఆలోచించకుండా ఒక్కపెట్టున యుద్ధానికి పూనుకొనగలవో కొరియాదండయాత్రే మనకు స్పష్టంగా నిరూపిస్తున్నది.

"కనుక ఈ పరిస్థితులలో దురాక్రమణను నిరోధించడానికి మిత్రరాజ్యసమితికి తన సభ్యరాజ్యాల సమష్టి బలసంపదను వినియోగించడం తప్ప మార్గాంతరంలేదు.

దీనిని నిర్వహించడానికి మిత్రరాజ్యసమితి సైనిక బలాలను వినియోగించడానికి సర్వదా సంసిద్ధంగా వుండవలసి వున్నది. అందుచేతనే భవిష్యత్తులో దురాక్రమణ ఎక్కడైనా జరిగినట్లయితే దానిని వెంటనే సమర్థంగా ప్రతిఘటించే నిమిత్తం సమష్టిగా తగు చర్యలను తీసుకొని శాంతిని పరిరక్షించడానికి ఉద్దేశించబడిన ఒక ప్రణాళిక ప్రస్తుతం జనరల్ అసెంబ్లీచే పరిశీలించబడుతున్నది.

"అవసరమైనంతకాలం శాంతి పరిరక్షణార్థం స్వీయ బలసంపదను పెంపొందించుకోడానికి మనం సంకల్పించుకున్నాము. కాగా పరమాణు శక్తి ఉత్పత్తి వినియోగాలపై అంతర్జాతీయ కంట్రోలును విధింపజేయడానికేమి సాయుధ బలాలను తగ్గించుకోడానికేమి మిత్రరాజ్యసమితిద్వారా కృషిని కొనసాగిస్తూనే వుంటాము కూడా.

"పరస్పర సహకార భావంతో సమర్థంగా అమలుజరపబడగల ఆయుధ విసర్జన కార్యక్రమం యుద్ధప్రమాదాన్ని దూరం చేయగలదు.

"ఆయుధ విసర్జన ప్రణాళిక విజయం ఈ క్రింది మూడుసూత్రాలను సక్రమంగా అమలు జరపడంపై ఆధారపడి వుంటుంది. అవి:

(1) ఆయుధ విసర్జన ప్రణాళిక సమస్త విధములైన ఆయుధాలకు కూడా వర్తింపజేయబడాలి.

(2) ప్రణాళిక ఏకగ్రీవంగా ఆమోదించబడాలి. ఏవో కొన్ని రాజ్యాలు మాత్రమే ఆయుధ విసర్జనను అమలు జరపబూనడం దురాక్రమణను బుద్ధిపూర్వకంగా ఆహ్వానించడమే కాగలదు.

(3) ప్రణాళిక లోపరహితమైనదిగా వుండాలి.

కమ్యూనిస్టు చైనా క్రొత్త పంచాంగం

టోకియో, అక్టోబర్ 23— పెకింగ్ ప్రభుత్వం కొత్తది పంచాంగాన్ని ప్రకటించిందని నవచైనా వార్తాసంస్థ తెల్పుతున్నది. చక్రవర్తి దైవాంశ సంభూతుడనే అభిప్రాయాన్ని అనేక శతాబ్దాలుగా ప్రచారం చేస్తున్న పాతపంచాంగానికి బదులుగా ఇది అమలులోకి రాగలదు.

దాన్ని తయారు చెయ్యడానికి ఏడునెలలు పట్టింది. నూతన వైవాహిక ధర్మసూత్రాలు లేఖలు వ్రాసే పద్ధతులు ఆటలు రైతు పాటలు, గీతాలు మున్నగునవి కూడా దీనిలో కలవు. (యు. పి. ఏ)



మిత్రరాజ్యసమితి వార్షికోత్సవంనాడు ప్రపంచం మొత్తంలో ప్రదర్శించబడనున్న పోస్టర్. దీనిని ఫ్రెంచి చిత్రకారుడు తయారుచేశాడు.



త్వరగావచ్చే "హమాం" నురుగును మీరు చాలా ఇష్టపడతారు — చాలా సేద దీర్చునది. ఎక్కువగా [illegible] దాని [illegible] మీరు చాలా మెచ్చుకుంటారు ... "హమాం"నే కొనుడు ...

హమాం
భారత దేశపు అభిమాన పు సబ్బు
టాటా ఆయిల్ మిల్స్ కంపెనీ లిమిటెడ్

"మారు పరమాణుశక్తిపై కంట్రోల్‌కు సమ్మతించిన ఉత్తరక్షణంలో మా అనుమానాలన్నీ పటాపంచలైపోగలవు"

—పాశ్చాత్యరాజ్యాలు యుద్ధసన్నాహాలు చేస్తున్నవని విషిన్స్కీ విమర్శ

లేక్‌సక్సెస్, అక్టోబర్ 23— మరొక మహా యుద్ధప్రమాదాన్ని నివారించాలంటే నేడు కానవస్తున్న కత్తుల ఝళిపింపుకు, "యుద్ధజ్వరానికి" ముందు స్వస్తి చెప్పబడవలసివున్నదని సోవియెట్ విదేశాంగమంత్రి ఆండ్రీ విషిన్స్కీ స్పష్టం చేశాడు.

మిత్రరాజ్యసమితి రాజకీయసంఘంలో ఉపన్యసిస్తూ పరమాణుశక్తి కంట్రోల్‌కై రష్యా ప్రతిపాదించిన ప్రణాళిక ఆమోదించబడిన ఉత్తరక్షణంలో బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ కోర్కెప్రకారం సోవియెట్ యూనియన్ తన తలుపులన్నింటిని బార్లాతెరచి, తెరలన్నింటిని యెత్తివేయగలదని ఆయన హామీనిచ్చాడు కూడా.

ఎల్ సాల్వడార్ ప్రతినిధి సోవియెట్ ప్రతిపాదనను ప్రతిఘటించవలదానని ప్రకటించిన పిమ్మట రాజకీయ సంఘ సమావేశం బుధవారంనాటికి వాయిదావేయబడింది. మంగళవారంనాడు ఫ్లషింగ్ మెడోలో జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేయబడినందున రాజకీయసంఘం సమావేశం కావడంలేదు.

మరొక మహాయుద్ధం రాకుండా నివారించే నిమిత్తం తగు చర్యలు తీసుకోవలసిన ఆగత్యాన్ని గురించి వివరిస్తూ మున్యూర్ విషిన్స్కీ ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నాడు:

"ప్రతి ప్రదేశంలోను స్వేచ్ఛగా సర్యటనచేసి ప్రతి విషయాన్ని తనిఖీ చేయడానికి అవకాశం వుండాలని పాశ్చాత్యరాజ్యాలు పదేపదే కోరుతున్నవి. అట్టి అవకాశాలన్నీకూడా పరమాణుశక్తి ఉత్పత్తి వినియోగాలపై అంతర్జాతీయ కంట్రోలుకు సంబంధించి 1947లో సమర్పించబడిన సోవియెట్ ప్రణాళికలో స్పష్టంగా పేర్కొనబడే వున్నవి.

"సోవియెట్ ప్రణాళికలో పేర్కొనబడిన షరతులను కాదనడం వింతగా [illegible] కాగలదు. మా ప్రణాళికను ఆమోదించడానికి నిరాకరించేవారు శాంతివిరుద్ధములైన ఆశయాలు గలవారన్నమాట. బాంబు ప్రయోగానికి సమాధానం మరొక బాంబు ప్రయోగంద్వారా మాత్రమే యివ్వబడుతుంది గనక పై విషయాన్ని మనం జాగ్రత్తగా గుర్తునందు వుంచుకోవలసి వున్నది.

ప్రాతమూలకమైన ఆధారమేమీ లేకపోయినా ఏమాత్రం అనుమానం కలిగినప్పటికీ ప్రపంచంలో ఏ దేశంలోనైనా సరే ప్రవేశించి పరిస్థితులను యథేచ్ఛగా తనిఖీ చేసుకోడానికి సోవియెట్ ప్రణాళికలో పూర్తిగా అవకాశాలు కల్పించబడ్డాయి.

"అప్పుడు వీటోను ప్రయోగించే అధికారం ఎవరికీ వుండదు. సామాన్య మెజారిటీ సంఖ్య సభ్యుల నిర్ణయంప్రకారం అంతర్జాతీయ కంట్రోల్ సంఘం ఏక్షణంలోనైనా ఏదేశానికైనా సరే వెళ్లి తనిఖీ చేయడానికి అవకాశం వుంటుంది.

కమ్యూనిస్టు కేపిటలిస్టు వ్యవస్థలు రెండూ కూడా ఒకదానిపరస ఒకటి నిలిచి పరస్పర సహకారంతో జీవించడం సాధ్యమేనని లోగడ మార్షల్ స్టాలిన్ ప్రకటించిన అభిప్రాయాలను ఈ సందర్భంలో సభ్యులకు జ్ఞప్తికి తెస్తున్నాను.

"ప్రపంచంలో సుస్థిరశాంతిని నెలకొల్పి దానికి భంగంకలగకుండా పరిరక్షించాలనే ఆది నుంచి కూడా సోవియెట్ యూనియన్ ప్రబలంగా వాంఛిస్తున్నది.

అమెరికన్ విధానంపై విమర్శ

"అయితే ఒకవైపున శాంతిప్రాముఖ్యాన్ని గురించి ఉపన్యాసాలుచేస్తూ, మరొకవైపున సైనిక యుద్ధకార్యాలయాలలో మనం సద్భావపూర్వక సంప్రతింపులను జరపదల్చుకున్న భాగస్వాముల పైనే దెబ్బతీయడానికి శరవేగంతో ఏర్పాటులను చేస్తున్నంతకాలం శాంతిని సుస్థిరంగా పోషించగల్గడం అసాధ్యమే కాగలదు. 'సైన్యాలను పెంపొందించుకోవాలి. నౌకాదళాలను అభివృద్ధిపరచాలి'- ఎంతసేపు ఇవే వారి నినాదాలు.

"ఉభయపక్షాల సైనికబల సంపదసమాన ఉజ్జీలో వున్నప్పుడుగాని ప్రాక్పశ్చిమాలమధ్య సంప్రతింపులు పొసగవని అమెరికా విదేశాంగ మంత్రి స్పష్టంగా ప్రకటించాడు. ఈ వాదమే ఆంగ్లో-అమెరికన్ రాజ్యకూటపు విదేశాంగ విధానానికి ప్రాతిపదిక.

మీరు యాటంబాంబులను చూపి భయపెట్టడానికి ప్రయత్నించి విఫలులైనారు. ఇప్పుడు హైడ్రోజన్ బాంబును శరణు వేడుతున్నారు. ఈ యత్నం కూడా వైఫల్యం పొందడం తథ్యమని నేనిప్పుడే హెచ్చరించ దల్చుకున్నాను.

నూతన యుద్ధ ప్రమాద నివారణకు, ప్రపంచ శాంతిభద్రతల పరిరక్షణ దక్షతకు సంబంధించి రాజకీయసంఘంలో రష్యా ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చను ప్రారంభిస్తూ మున్యూర్ విషిన్స్కీ పై విధంగా పేర్కొన్నాడు.

ఆయన ఇంకా క్రిందివిధంగా వివరించాడు:

"కమ్యూనిస్టు, కేపిటలిస్టు ప్రపంచాలమధ్య సామరస్య సాధనకు వాటిమధ్య వాణిజ్యాన్ని పెంపొందింపజేయడం ఒక చక్కని మార్గమని 1927 లోనే మార్షల్ స్టాలిన్ స్పష్టంచేశాడు. ఆ సూత్రం నేటికి కూడా వర్తిస్తుంది.

సుస్థిర శాంతిసాధనే సోవియెట్ ప్రభుత్వానికి ఏకైకలక్ష్యం. అయితే ఆంగ్లో-అమెరికన్ విదేశాంగ విధానం దీనికి పూర్తిగా వ్యతిరేకంగా వున్నది. అమెరికా సహాయంపై ఆధారపడి వున్న ఫ్రాన్సు మున్నగు దేశాలు కూడా ఈ విధానన్నే అనుకరిస్తున్నవి కూడా.

"పాశ్చాత్యరాజ్యాల సైనికబలసంపద అభివృద్ధిచెందినప్పుడే అగ్రరాజ్యాలమధ్య సామరస్యం కుదరడానికి అనుకూలమైన వాతావరణం ఏర్పడగలదని బ్రిటిష్ విదేశాంగమంత్రి మిస్టర్ బెవిన్ ప్రకటించాడు. అంటే, మిస్టర్ బెవిన్ తన చేతిలో చేపాటికర్ర వున్నప్పుడే సోవియెట్ యూనియన్‌తో చర్చలు జరప దల్చుకున్నాడన్నమాట.

ఇటి విధానం ఫలితం ఏ విధంగా వుంటుందో మీరే ఊహించుకోవచ్చు. సటుబలాన్ని చూపి భయపెట్టడం ద్వారా శాంతిని సాధించలేము. సోవియెట్ యూనియన్‌కు సంబంధించినంతవరకు భయపెట్టడం ద్వారా ఏటి ఫలితాలను మీరు సాధించదల్చుకున్నారో వానికి సరిగా వ్యతిరేక ఫలితాలు మాత్రమే సిద్ధించగలవని నే నిక్కడ స్పష్టంచేయవలసివున్నది.

మరొక యుద్ధానికి సన్నాహాలు

"ఇటీవల శాన్‌ఫ్రాన్సిస్కోలో ప్రెసిడెంట్ ట్రూమన్ చేసిన ఉపన్యాసంకూడా దౌర్జన్యాత్మకమైన అమెరికా విదేశాంగవిధానాన్ని ధ్రువపరుస్తున్నది."

ఒకవైపున శాంతిప్రాముఖ్యాన్ని గురించి తీయని ఉపన్యాసాలను దంచుతూ, మరొకవైపున అంతర్జాతీయపు ఒడంబడికలను భగ్నపరుస్తూ, శరవేగంతో రహస్యంగా యుద్ధసన్నాహాలను చేయడంవల్ల శాంతి సుస్థిరత సాధించబడబోదని ఉద్ఘాటిస్తూ మున్యూర్ విషిన్స్కీ ఇలా అన్నాడు.

బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సులు అంతర్జాతీయ ఒడంబడికలను భగ్నం గావిస్తున్నవనడానికి అవి పశ్చిమ జర్మన్ సైన్యాన్ని పునరుద్ధరించడానికి తీసుకుంటున్న చర్యలే ప్రబల తార్కాణం. పశ్చిమ జర్మనీలో సైనిక పునర్నిర్మాణకృషి పోట్స్‌డాం ఒడంబడికకు పూర్తిగా విరుద్ధమని నేను వేరే చెప్ప నవసరంలేదు.

"జర్మనీలోని ప్రతీకారేచ్ఛాపూర్వకమైన శక్తులకు పాశ్చాత్యరాజ్యాలు ఆశ్రయ మిస్తున్నవి. ప్రపంచాధిపత్యాన్ని సాధించాలనే అమెరికా రాజ్యకూటం సంకల్పమే అది ఇట్టి చర్యలను తీసుకోడానికి కారణం.

"దురాక్రమణోద్దేశపూర్వకమైన ఉత్తర అట్లాంటిక్ రాజ్యకూటంలో జర్మనీని చేర్చుకోడానికి ఏర్పాటులు జరుగుతున్నవి కూడా. ప్రస్తుతం పశ్చిమ జర్మనీలో పోలీసుదళాలపేరుతో సుమారు 4,00,000 మంది సైనిక శిక్షణపొందిన జర్మన్లు పనిచేస్తున్నారు. ప్రబలమైన ఈ పశ్చిమ జర్మన్ సైన్యానికి పాశ్చాత్యరాజ్యాల ఆధ్వర్యంక్రింద పాత నాజీసేనానులు నాయకులుగా వున్నారు.

"ఈ పాశ్చాత్యరాజ్యాలు, జర్మనీని ఛిన్నాభిన్నంగా చేయడంతో తృప్తిపొందక దూరప్రాచ్యంలో తమ దురాక్రమణోద్దేశపూర్వక లక్ష్యాల సాధన సందర్భంలో జపాన్‌ను వినియోగించుకోడానికి ప్రబలంగా యత్నిస్తున్నారు కూడా.

"పైగా, ఆయుధ విసర్జన ప్రణాళిక అమలు జరగకుండా నిరోధించడానికి మిత్రరాజ్య సమితిలో బ్రిటిష్, ఫ్రెంచి ప్రతినిధులు, వెనక ఆ దేశాల ప్రతినిధులు నానాజాతి సమితిలో చేసిన వాదాలవంటి వాటినే ప్రయోగిస్తున్నారు. ఇప్పుడు మిస్టర్ బెవిన్ వాదిస్తున్నట్లే ఇంతకు పూర్వం నానాజాతిసమితిలో బ్రిటిష్ ప్రతినిధి మిస్టర్ ఆర్థర్ హెండర్సన్ ఆయుధ విసర్జనకు పూనుకోడానికి ముందు ప్రపంచంలో సుస్థిరశాంతి నెలకొనాలని వాదించాడు.

"ఇప్పుడు మొట్టమొదట పరస్పర విశ్వాసం ఏర్పడాలి అటుపిమ్మటనే ఆయుధ విసర్జన

(మిగతా 2 వ పేజీలో)

టిబెట్ ప్రతినిధివర్గం పెకింగ్ ప్రయాణం

లాసానుంచి చేరిన ఉత్తరువుల ఫలితం

న్యూఢిల్లీ, అక్టోబర్ 23— తక్షణమే పెకింగ్‌కు వెళ్లి టిబెట్ భవిష్యత్తును గురించి అక్కడ రాయబారాలు జరపవలసిందని, ప్రస్తుతం ఢిల్లీలోవున్న టిబెట్ ప్రతినిధివర్గానికి లాసాప్రభుత్వం వుత్తరువులు పంపినట్లు తెలియవచ్చింది.

ఆరువారాలనుంచీ ఇక్కడవున్న టిబెట్ ప్రతినిధివర్గానికి నిన్ననే వుత్తరువులు చేరినాయి. ఈ విషయాన్ని ప్రతినిధివర్గం చైనీస్ రాయబారి జనరల్ యువాన్-చుంగ్-షీన్‌కు తెలియచేసింది. అంతకు ముందు ఈరాయబారే, చైనా-టిబెట్‌ల సంభాషణలు పెకింగ్‌లో జరగడం సముచితమని తెలియజేశాడు. ఈ సూచనను ఒక ప్రత్యేక దూతద్వారా లాసా ప్రభుత్వానికి అందజేశారు. సమాధానం నిన్ననేవచ్చింది. ప్రతినిధివర్గంలో ఏడుగురు సభ్యులున్నారు. టిబెట్ ప్రభుత్వపు ఆర్థికశాఖమంత్రి దీనికి నాయకుడు. వీరు అక్టోబర్ 26 వ తేదీన కలకత్తా వెళ్లి, అక్కడనుంచి పెకింగ్‌కు బయలుదేరతారు.

వ్యవహార మార్తాండ దస్తావేజుల సాగర్

312 పేజీలు 200 మతలబులు 1950 జనవరి నాటికి వుంచు స్టాంపు యాక్టు పీజులు. 1950 సంగలో ప్రింటుఅయినది ఒక్కొక్క శక మనకు 10-12 విధములు వ్రాయు నమూనాలు గలవు. దీనికి సాటి మరి ఒకటి ఆంధ్రదేశములో లేదు. వెల రు 3-4-0 పోస్టేజి 0-9-0

కరింశెట్టి శ్రీరామశతకం

నర్సాపురం. ప. గో. జిల్లా

కుట్టుపని స్వబోధిని (తెలుగు)

"Self Tailoring and Cutting Teacher"

కొత్త పద్ధతిలో కత్తరించి కుట్టు పాఠములు గలవి. ప్రతి దర్జీవారికి. స్త్రీలకు ముఖ్యము. 92 పేజీలు 38 పటములుగల పుస్తకము అణా 12 పోష్టుఖర్చులు అణా 5.— మహరాజ పుస్తకాల అరుణాచల మొదలి వీధి. 28 నెం. మద్రాసు.

కళా శాస్త్రము

ఇది ప్రాచీన అసలు కొక్కోక గ్రంథము. 260 పుటలు (ఫొటోలతో) పోస్టుఖర్చులతోసహా 1-8-0 నేడే రూ 1-8-0 మనియార్డరు ద్వారా పంపండి. వి. పి లేదు రాయల్ ఫొటో కంపెనీ. 27, నెం. జి టి మద్రాసు

కూడండి! కడవండి!!

లోకాళలను జయించుటకు శక్తి ఎక్కడ నుండివచ్చును? నాయందు నిలిచియుండండి. మీయందు నేనును నిలిచియుందును ఎవడు నాయందు నిలిచియుండునో నేను ఎవని యందు నిలిచియుందునో వాడు బహుగా ఫలించును నాకు వేరుగాఉండి మీ రేమియు చేయలేరు. యోహాన్ 15 4

వైద్యులు - రిజిస్ట్రేషన్

ఇండియాలో ఆయుర్వేద వైద్యులందరును, శిక్షణలు కాబడి డిప్లొమాలు పొందుటకు వివరములలో దరఖాస్తుఫారమునకు రు 1/- మని యార్డరు చేయుడు రిజిస్ట్రారు ఏ బి ఏ డి ఎఫ్ పాలారు (వి యస్ ఆర్.)

సబ్బులు తయారుచేయుటకు నేర్చుకోండి

అన్ని విధములైన వాషింగ్, టాయిలెట్ సబ్బులు చేయు విధము వ్రాసి పంపబడును. రు 2/- పోసుఖర్చులప్రత్యేకము

K. J INDUSTRIAL HOME, Dhan Bazaar, Secunderabad.

దీపావళికి సగముధరలే!



5 సంగ గ్యారంటీ	అసలు ధర	తగ్గింపు ధర
రెక్టాంగ్ డిజైన్.	రు 38/-	రు 19/-
7. జ్యూ. (నికెల్)	రు 76/-	రు 38/-
15 జ్యూ (నికెల్)	రు 90/-	రు 45/-

పోష్టుఖర్చు కావలసియున్న రూ. 6/- అధికము

GARAT & CO—Watch Deptt.
(A P) P B 6756 CALCUTTA-7

ప్రకటన

కృష్ణా జిల్లా. వుయ్యూరులో మా ఏజెంటు శ్రీ. బి. అంజయ్య కృష్ణాజిల్లా వీరంకిలాకులో ఆంధ్రప్రభ, ఇండియన్ ఎక్స్ప్రెస్ తన స్వంత సొంత ఖాతాపై తేదీ 1-10-50 విక్రయించుటకు నియమించబడిరి

మేనేజరు

వేలం నోటీసు

స్వామీ జీ టాకీసు, భీమవరం

గజ్జాకత్తుల వెంకటస్వామి . పిటీషనరు
And
వారి వెంకటస్వామి వగైరాలు రెస్పాండెంట్లు

మహారాజశ్రీ పశ్చిమ గోదావరిజిల్లా జడ్జీ వారి కోర్టులో A S నెం 50|1950 అప్పీలు గ్రంథములో సదరు కోర్టువారి తీర్పుప్రకారం దావా సెద్యూలు దాఖలాపైన పుదహరించిన భీమవరం బస్తీలోవున్న స్వామీజీ టాకీస్ అను పేరుతో వడువబడుచున్న సినిమా హాలుయొక్క Superstructure న్నూ అందుకు సంబంధించిన Machinery యున్నూ Furniture న్నూ సదరు సినిమాస్థలముయందు Partnership హక్కు ఇజారా హక్కున్నూ సినిమా యొక్క Goodwill వగైరా సహా రు. 1,40,000-0-0 రు initial bid తో పశ్చిమ గోదావరి జిల్లా జడ్జీవారి కోర్టులో డిక్రీకరరుం సమక్షంలో 26-10 1950 తేదీ గురువారం పగలు 11 గంటలగాయతూ వేలం వేయబడును అభరు పాటదారు పాటమొత్తంలో ¼ వ వంతు పాట కొట్టి వేయబడినవెంటనే కట్టవలెను మిగతా పాట మొత్తం వేలంపాట తేదీలగాయతూ 14 రోజులలో కట్టవలెను. వేలంపాట, పాట తేదీ లగాయతు అనంతరం ఖాయపర్చబడును వేలం ఖాయపర్చబడినతర్వాత ఖరీదుదారుకు సినిమా స్వాధీనపర్చబడును అభరు పాటదారు (హెచ్చుపాటదారు) పాట షరతుల ప్రకారం నడుచుకొననియెడల అతని పూర్వపెన సినిమా తిరిగి వేలం వేయబడును యీ వేలం పాట షరతులు సదరు డిక్రీ జడ్జిమెంట్లలోని అంశములకు లోబడియుండును

వారణాసి పద్మనాభం,
వాదికరపు వకీలు.

ఆంధ్రప్రభ

… ప్రచారంగల ఆంధ్రదినపత్రిక

1950 అక్టోబరు 25 బుధవారం

చెలియలికట్ట

మిత్రరాజ్య సమితి లోపరహిత సంస్థ కాదు. మానవుడు లోపరహితుడైతే కదా, అతడు నిర్మించే సంస్థలు లోపరహితం కావడం!

పైగా, మిత్రరాజ్యసమితి ఏ కొందరు వ్యక్తులకో కాక, మానవాళికే సంబంధించిన సంస్థ; ఏవో కొన్ని ప్రాంతాలకు కాక, మొత్తం ప్రపంచానికే ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థ. అందువల్ల తక్కిన సంస్థలలో కంటె కూడా మిత్రరాజ్యసమితిలో మరింత హెచ్చుగా లోపా లుండడం సహజం.

ఎవరిది ఏ దేశమైనా, ఏ జాతి, ఏ మతం, ఏ కులం, ఏ వర్ణమైనా మానవు లందరు ఏక కుటుంబీకులన్న భావం ఈనాటిది కాదు. ప్రతి మహర్షి ఈ మాట చెప్పాడు; ప్రతి మహా ప్రవక్త ఈ మాట చెప్పాడు; ప్రతి మహాకవి ఈ మాట చెప్పాడు. అయితే, ఒక అర్ధ శతాబ్ది క్రితంవరకు ఇది ద్రష్టల మనోపథానికి పరిమితమైన ఒక దివ్య గమ్యస్థానం మాత్రమే: కవులను కరిగిస్తూ వచ్చిన ఒక తియ్యని కల మాత్రమే.

అస్పష్టమైన భవిష్యత్కాలానికి సంబంధించిన ఏక మానవ జాతి లక్ష్యం, మధుర స్వప్నప్రాయమైన వసుధైక కుటుంబ ధ్యేయం మన తరం వచ్చేసరికి ఇప్పుడే—ఇక్కడే— పరిష్కరించి తీరవలసిన సమస్యగా పరిణమించడానికి గడచిన అర్ధ శతాబ్దిలో ప్రపంచం పొందిన మహా పరిణామాలే కారణం.

ఎక్కడో దూరాన వున్న కొరియాలో యుద్ధం వచ్చేసరికి, ఇక్కడ మన కుగ్రామాలలో, నయితం ఆ కెరటం కదలికలను ప్రతివారు ఈనాడు కళ్లారా చూస్తున్నారు కనుక, ప్రపంచంలో ఇటీవల వచ్చిన పరిణామా లెట్టివో ప్రత్యేకించి వివరించ నక్కరలేదు. కాని, ఒక్క మాట మాత్రం చెప్పాలి. ఒక చోట కల్లోలం చెలరేగితే, మరొకచోట శాంతి దేవత సుఖంగా నిద్రపోవడానికి నేటి ప్రపంచంలో వీలులేదు. ఒకచోట దారిద్ర్య దేవత తాండవిస్తుంటే, మరొకచోట సుభిక్షం రాజ్యం చెయడానికి నేటి ప్రపంచంలో వీలులేదు. తామే కోరినా, కోరకపోయినా, స్వాతంత్ర్యంతోపాటు దాస్యాన్ని, భద్రతతోపాటు ప్రమాదాలను, సుఖంతోపాటు కష్టాలను ఈనాడు ప్రపంచ ప్రజలందరు సమానంగా పంచుకోవాలి.

గడచిన అర్ధ శతాబ్దపు పరిణామాల కారణంగా ముందు నానాజాతిసమితి, సంస్థాపన పిదప మిత్రరాజ్యసమితి సంస్థాపన విహితమైనా, ప్రపంచం ఈనాటికీ దాని రాజకీయ వ్యవస్థల కారణంగా జాతీయ ప్రభుత్వాల (నేషనల్ స్టేట్స్) "కప్పల తక్కెడ"గానే మిగిలివున్నది. వ్యక్తులవలె సంస్థలు కూడా దేశ కాల పరిస్థితులను అతిక్రమించడం దుస్తరం కనక, సమకాలిక ప్రపంచంలోని ఈ పెద్ద లోపమే సమకాలిక ప్రపంచసంస్థలో కూడా ప్రస్ఫుటమౌతున్నది.

మిత్రరాజ్యసమితి లోపరహితం కాలేదని మనకు తెలిసినా, నిర్దుష్టతకు అది నిరంతరప్రయత్నం చేయకపోతే, దాని సంస్థాపన లక్ష్యమే వమ్మైపోతుంది.

సమితిపట్ల భక్తిగౌరవాలను ప్రకటిస్తున్నవారిలోనే కొందరు రాజకీయవేత్తలు—ముఖ్యంగా ఆంగ్లో-అమెరికన్ రాజకీయవేత్తలు—ఈ పరమసత్యాన్ని విస్మరిస్తున్నారు విభిన్నాభిప్రాయాలు గలవారు సంఘర్షణ ద్వారాకాక, సంభాషణల ద్వారా తమ వివాదాన్ని తొలగింపుకొనడానికి అవకాశాన్ని కూర్చవలసిన సంస్థను తమ అభిమతాలపై ఆమోదముద్ర వేసే, ప్రపంచాధిపతాలనే తాము మన్నిస్తున్నామన్న ఘనతను తమకు కూర్చగల సంస్థగా మార్చడానికి వీరు ప్రయత్నిస్తున్నారు ఇందువల్లనే మన ప్రధాని పండిట్ నెహ్రూ ఇటీవలనే "మిత్రరాజ్యసమితి అట్లాంటిక్ కౌన్సిల్‌కు బృహద్రూపం కారా"దని హెచ్చరించడం జరిగింది విభిన్నాభిప్రాయాలు గలవారిని వెతలనడచడానికి వీలుగా మిత్రరాజ్యసమితి ప్రణాళికను మార్చడానికి ప్రయత్నించరాదని తిరిగి నెడు మిత్రరాజ్యసమితి పంచమ వార్షికోత్సవ సందర్భంలో ఆయన హెచ్చరిక చేయడం తటస్థించింది.

రాయబారాలద్వారా ఏ అంతర్జాతీయ వివాదమైనా పరిష్కారం కానప్పుడు దురాక్రమణ నిరోధానికేమి, ప్రపంచ శాంతి రక్షణకేమి మిత్రరాజ్యసమితి బలప్రయోగానికి వెనుదీయరాదని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు చెప్పిన మాట నిరాక్షేపణీయమైనదే దురాక్రమణయత్న విరోధం నిమిత్తం బలప్రయోగానికి వెనుదీసినందునే నానాజాతి సమితి నగుబాట్లపాలై, దిక్కుమాలిన చావు చచ్చిందనడంకూడా నిజమే అయితే, పెకింగ్ ప్రభుత్వానికి ప్రాతినిధ్యాన్ని నిరాకరించడంద్వారా, సోవియెట్ రష్యాను వీలుపడితే బయటికి నెట్టివేయగోరడం ద్వారా అసలు రాయబారాలకే అవకాశం లేకుండా చేయడానికి ఆంగ్లో-అమెరికన్ రాజకీయవేత్తలు ప్రయత్నిస్తున్నారేమోనని శంకించవలసి వస్తున్నది.

మిత్రరాజ్యసమితి ప్రస్తుతం పోతున్న కొన్ని పోకడలపట్ల మనకు ఎంత అసంతృప్తి వున్నా, మనకూ, మరొక ప్రపంచ యుద్ధానికీ మధ్య చెలియలికట్టగా నిలుస్తున్నది ఆ సంస్థే. విధ్యుక్తధర్మ నిర్వహణలో దాన్ని బలపరచవలసిన బాధ్యత ప్రపంచ శాంతిని, మానవాభ్యుదయాన్ని కాంక్షించే వారందరిపై ఎంతగానైనా కలదు.

విషిన్‌స్కీ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

ప్రవక్తి అంటున్నాడు మిస్టర్ బెవిన్ అయితే పరస్పర విశ్వాసం కుదిరినంతమాత్రంచేత ఆయుధ విసర్జనానికి పూనుకోవాలని ఎక్కడాలేదు

"సోవియెట్ యూనియన్ తన తలుపులన్నింటినీ వార్తాతెరచి తెరంన్నింటిని యెత్తివేయాలని మిస్టర్ బెవిన్ కోరుతున్నాడు. పరమాణుశక్తి కంట్రోల్కై సోవియెట్ రష్యన్ ప్రణాళిక ఆమోదించబడిన మరుక్షణంలో పరిగా ఈపనే జరుగగలదని నేను వివరం చేస్తున్నాను

"ప్రపంచంలోని ప్రతిదేశానికి వెళ్లి అక్కడ యథేచ్ఛగా తనిఖీ జరపడానికి స్వేచ్ఛ వుండాలని ఆయన కోరుతున్నాడు 1947 లో ప్రతిపాదించబడిన సోవియెట్ పరమాణుశక్తి కంట్రోల్ ప్రణాళికలో ఈ అవకాశాలన్నీ కూడా పేర్కొనబడివున్నాయి సోవియెట్ యూనియన్ తలుపులు వార్తా తెరచే వున్నవి తెరలనీ ఎత్తబడేవున్నవి అక్కడ ఏమి వున్నదో చూడదల్చుకున్నవారు తమ కళ్లకు కట్టుకున్నగంతలను తీసివేసుకోవాలి అంతే

యాటంశక్తి కంట్రోల్ సమస్య

"రష్యాను ప్రబలంగా ద్వేషించే బ్రిటిష్ పార్లమెంటు సభ్యుడు మిస్టర్ బ్లాకెట్ స్వయంగా సోవియెట్ పరమాణుశక్తి కంట్రోల్ ప్రణాళికవిలువను దక్కగా గుర్తించాడు

"పరమాణుశక్తిపై కంట్రోల్ను అమలుజరపడానికి అమెరికన్ ప్రణాళికలో సూచించబడిన పద్ధతులు పరమాణుశక్తిని శాంతికాల ప్రయోజనాలకై వినియోగించడానికి అవరోధం కల్పించడానికి మాత్రమే పనికివస్తాయి

"అమెరికాకు పరమాణుశక్తి అవసరంలేదు; రష్యాకు అదికావాలి అమెరికాకు ఇప్పటికే నేలబొగ్గు పెట్రోలు కలప హైడ్రో—ఎలెక్ట్రిక్ శక్తి అపారంగా వున్నవి

"మరొక ముఖ్యవిషయం; జనరల్ అసెంబ్లీలో మాట్లాడుతూ మిస్టర్ బెవిన్ ఆయుధ విసర్జనానికి పూనుకొనడానికి ముందు పాశ్చాత్యరాజ్యాలలో పంచమాంగదళాలు నిర్మూలించబడాలని వాకొన్నాడు

"మేము అటి షరతులేమీ విధించడంలేదే సోవియెట్ యూనియన్ నుంచి మీ పంచమాంగదళాలను తొలగించవలసిందిగా మేము మిమ్మల్ని ఎన్నడూ కోరలేదు అదృష్టవశాత్తు మా దేశానికి పంచమాంగదళాల బాధ ఏమిలేదు నాటినప్పిం టివి యుద్ధానికి పూర్వమే మేము నిర్మూలించాము

"మిమ్మల్ని ప్రతిఘటించే కమ్యూనిస్టు పార్టీని కార్మికులతకన్ని మీరు పంచమాంగదళం అంటున్నారనుకుంటాను

"పరమాణుశక్తి కంట్రోల్ విషయమై పెర్సదిన ప్రతిష్ఠంభనను తొలగించడానికి సోవియెట్ యూనియన్ అనేకపర్యాయాలు హృదయపూర్వకంగా ప్రయత్నించింది

"యాటంబాంబుల ప్రయోగం నిర్బంధంగా నిషేధించబడాలని కోరుతున్న శాశ్వత శాంతి మహజరుపై 50 కోట్లమంది ప్రపంచప్రజలు సంతకాలు చేశారు

"ఇప్పుడైనా మించిపోయినదేమీలేదు మరొకసారి యుద్ధప్రమాదంరాకుండా నివారించి సుస్థిర శాంతిని సాధించే నిమిత్తం ప్రవేశపెట్టబడిన సోవియెట్ ప్రతిపాదనను అమోదించినట్లయితే దురాక్రమణోద్రేకం ఎరుపుని యుద్ధప్రచేతులకు బుద్ధివచ్చేటట్లు చేయగలమని మరొకసారి స్పష్టం చేస్తున్నాను"

అంతట ఎల్ సాల్వడార్ ప్రతినిధి రాను సోవియెట్ తీర్మానానికి వ్యతిరేకంగా వోటువేసునమని ప్రకటించడంతో సమావేశం బుధవారం నాటికి వాయిదా వేయబడింది.



సెప్టెంబర్ మాసమంతా టోకు ధరలు పెరుగుతునే వున్నవని ఇండియా ప్రభుత్వం ప్రకటించింది.

—("నేషనల్ హెరాల్డ్" సౌజన్యంతో)

పదిలోయ ప్రాజెక్టులు

ప్లానింగ్ ఆవశ్యకత కలదని పటేల్ ఉద్బోధ

న్యూఢిల్లీ, అక్టోబర్ 24—

నదిలోయ ప్రాజెక్టులకింద సాగుకాగల ప్రాంతంలో శాస్త్రీయ పద్ధతులపై సేద్యం సాగించడం, క్రమబద్ధంగా పారిశ్రామిక సంస్థలను నెలకొల్పడం అత్యవసరమని నేడు ఇరిగేషన్ సెంట్రల్ బోర్డు వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ డిప్యూటీ ప్రధాని సర్దార్ వల్లభాయిపటేల్ హెచ్చరించాడు.

ప్రస్తుతం నిర్వహించబడుతున్న అనేక ప్రణాళికలు ఇట్టి క్రమబద్ధమైన ప్లానింగ్ అంటూ వున్నట్లు ద్యోతకం కావడంలేదనికూడా ఈ సందర్భంలో ఆయన అన్నాడు.

దేశం మొత్తంలో ఇట్టి ప్లానింగ్ లేనిదే నదులో ప్రవహించే జలంద్వారా సంపూర్ణమైన లాభాన్ని పొందడమేమి నదీజలంద్వారా ఉత్పత్తి కాగల విద్యుచ్ఛక్తిని పూర్తిగా వినియోగం చేయడం కూడా సాధ్యంకాదని కూడా వారిందాడు

"దేశంలో కావలసిన శ్రమ్స్, ఆ ద్వారా నీటిని పొగుకు అందజేసినంతమాత్రంచేత గాని, ఏదో ఒక విధంగా విద్యుచ్ఛక్తిని సరఫరా చేయగలిగినంతమాత్రంచేతగాని, నది లోయ ప్రాజెక్టులను పూర్తిగా వినియోగించుకున్నట్లు కాబోదని వివరిస్తూ ఆ ప్రాంతంలో ఏయే పంటలు పండడానికి అవకాశమున్నదీ, ఎక్కడెక్కడ ఎంతెంత ధూమము వుండేదీ ఎక్కడెక్కడ గ్రామాలు పట్టణాలు వుండేదీ స్పష్టంగా వివరించగల దాని స్వరూపాన్ని చిత్రించగలిగివుండాలని, అప్పుడే ఎక్కడెక్కడ ఏయే పరిశ్రమలను స్థాపించవచ్చునో తెలుసుకొని, ఆ ప్రకారం వాటిని ప్రారంభించడానికి అవకాశం వుండగలదని అన్నాడు.

దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి ఇంజనీరులు మూడు వందల మందిదాకా ఈ సమావేశానికి హాజరైనారు ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రులు హాజరైనారు.

అధికాహారోత్పత్తి సాధనకుగాను దేశం మొత్తంలో తయారు చేయబడిన వివిధ నదీలోయ ప్రాజెక్టుల ప్రణాళికల సంగతి ప్రస్తావించి ఈ ప్రణాళికలన్నీ అమలుజరపబడినపుడే దేశం మొత్తంలో ఎంత బంజరుభూమి పడివున్నదో దానిని సాగుకిందకు తేవడానికి మన మెంత శ్రమ పడవలసివచ్చింనో అప్పుడుగాని అర్థంకాదని అన్నాడు.

దేశం మొత్తంలో ఇప్పటికి ఒకా 1340 లక్షల ఎకరాలభూమి బంజరుగా పడివున్నదనీ, కనీసం దానిలో సగభాగం సాగు అయినా అనేక సందేహ సంవత్సరాలవరకు ఇండియాకు ఆహారసమస్య అంటూ వుండబోదని అన్నాడు.

భూరోజానికి గంగకుగొన్నివక్చిపతకిగలఖరితో, ఇంజనీర్లను పోత్ర. ఆ యోగివుంగపుడు కృషి చేసి సంతరీకరిలో ఇంజనీరులు కూడా కృషి చేయాలని చెబుతూ రాజకీయ నేతలు ఎంతగా అటూ ఇటూ ఊగుతున్నా శాసన సభ్యులు ఎలాంటి వాదనలు చేస్తున్నా, ఆర్థిక కష్టాలు ఎంతగా ఉన్నాయి విగిస్తున్నా, పరిపాలనా నిర్వాహకులు ఎలాంటి విమర్శలు చేస్తున్నా కార్యవేత్త నిరవధికంగా పురోగమిస్తూనే వుండాలన్న సంగతిని విస్మరించ వలదని హెచ్చరించాడు.

నాజీపార్టీ తిరిగి తలయెత్తుతుందా?

లండన్, అక్టోబర్ 23—

ప్రస్తుతం దక్షిణ స్పెయిన్‌లోని ఒక క్రైస్తవ గురుకులంలో నివసిస్తున్న మార్టిన్ బోర్మన్ (హిట్లర్‌కు సహచరుడు) జర్మనీ నైతిక ప్రాభవ ప్రాబల్యాలను పునరుద్ధరింపజేయడానికి కుట్ర చేస్తున్నాడని "రైనాల్డ్స్ న్యూస్" అనే పత్రిక ప్రకటించింది.

ఈ పత్రిక ఇంకా క్రిందివిధంగా విమర్శించింది;

"ఇందు నిమిత్తం బోర్మన్ నెలకొల్పిన అజ్ఞాత సంస్థలో రెండు సంవత్సరాలక్రిందట మాజీ నాజీ వేషంలో వెళ్లి చేరిన ఒక బ్రిటిష్ ఏజెంటు తిరిగి వచ్చి పారిస్‌లోని బ్రిటిష్‌రాయబారి కార్యాలయంలో అసంస్థ వివరాలను గురించి నివేదించాడు

"1945 లో ఇంక నాజీ ప్రభుత్వం పతనమైపోతుండగా కడపటి క్షణంలో బోర్మన్ బెర్లిన్ బాస్సెరీనుంచి పారిపోయి ఆస్ట్రియాచేరి అక్కడినుంచి రోమ్‌మీదుగా బ్యూనోస్ ఎయిర్స్ చేరాడు

"ఇట్టి సంస్థ ఒకటి పనిచేస్తున్నట్లు మిత్రరాజ్యాలవారికి 1947 ఏప్రిల్‌లో ఓం ప్రథమంగా తెలియవచ్చింది"

(గ్లోబ్)

యాంగ్‌యాంగ్ తిరిగి ఉత్తర కొరియన్‌ల పరం

వ్యంగ్‌యాంగ్, అక్టోబర్ 24—

ఉత్తర కొరియన్ ప్రధాని కిమ్-ఇల్-సేన్ తన సైన్యాల్ని ఈశాన్య దిశలోని పర్వత ప్రాంతాలలో కేంద్రీకరిస్తున్నాడనీ, అక్కడినుంచి తుది ప్రతిఘటన చెయ్యగలడనీ ఉన్నత సైనికాధికారులు ఊహిస్తున్నారు.

ఏడువేలమంది ఉత్తర కొరియన్ సైనికులు కొండలమీదినుంచి వచ్చి, 38 వ అక్షాంశరేఖ సమీపాన గల యాంగ్‌యాంగ్ పట్టణాన్ని పట్టుకున్నారని తెలుస్తున్నది.

అనధికారవర్గాలవారి ద్వారా అయితే, వారు విశ్వసనీయులే — ఈ క్రింది విషయాలు తెలుస్తున్నాయి.

"ఉత్తర కొరియన్ సైన్యాలలో ఇప్పటికి మిగిలినవి కాన్గ్యే పద్ద కేంద్రీకరించబడవచ్చు. కొరియా ఈశాన్య ప్రాంతంలో కిమ్-ఇల్-సేన్ మూడు సంవత్సరాలు వున్నాడు. అందుచేత, అతడికి దాని ఆనుపానులన్నీ బాగా తెలుసు"

(యు. పి. ఏ.)

బ్రిటిష్ సైన్యాలు గత శనివారంనుంచి 50 మైళ్ళు పురోగమనం జరిపి, మంచూరియా సరిహద్దుకు 75 మైళ్లదూరంలోకి వచ్చాయి బ్రిటిష్ సైనికులు చిన్న తీవ్రంగా పోరాటం జరిపినపిదప, ఒక కీలకమైన రోడ్డు, రైల్వేవంతెనను వశపరచుకున్నారు ఇది సినాన్జూనది కలిసే పిమ్మట బాంగ్‌చన్ నదిని దాటారు. బ్రిటిష్‌దళాలు మంచూరియా సరిహద్దుకు వెళ్ళడానికి ఆటంకంగా వున్న నదులలో ఇదే కడపటిది

మొట్టమొదట 38 వ అక్షాంశ రేఖను దాటిన దక్షిణ కొరియనులలో మిగిలిన మిత్రరాజ్య సైన్యాలకంటె ముందుకు ఎరుగిపోతున్నారు

శీతాకాలపు మంచుకురవడం ప్రారంభించగానే పైన పేర్కొన్న 7000 మంది ఉత్తర కొరియనులు యాంగ్‌యాంగ్‌మీద పడి, దానిని పట్టుకున్నారు ఈ పట్టణం కోస్తారోడ్డు సప్లయి రోడ్డుకు పక్కగావుంది

మరొక ఉత్తర కొరియన్ సైన్యం, హన్ సాన్‌కు దక్షిణాన 31 మైళ్లలోగల తీరాన్ని సమీపించాయి

పోతే మిగతా రంగాలలో వేలకొలది ఉత్తర కొరియన్ సైనికులు యుద్ధఖైదీలుగా పట్టుబడుతున్నారట

యుద్ధ ప్రారంభంనుంచి నేటివరకు 1 20 000 మంది ఉత్తర కొరియన్ ఖైదీలు ఎటువుడ్డారని విన్న జనరల్ మెకార్థర్ కార్యాలయం ప్రకటించింది

దేశమంతటా గెరిల్లా యుద్ధం విజృంభించడంచేత మిత్రరాజ్య సేనలు చిన్నచిన్న "న్యాయ్యాలు ఆక్రమించవలసి వచ్చిందని భావించబడుతున్నది

గెరిలా సైనికులను అణచివేయడానికి పెద్ద మిత్రరాజ్యసేనలు ఎంపికచేయబడి వుంటాయట.

రాయలసీమ వారికి ఇతోధిక ప్రాతినిధ్యం

—ఆంధ్ర మహాసభ మెమోరాండం

మద్రాసు, అక్టోబర్ 24—

తక్కువ జనాభాకల రాయలసీమవంటి ప్రాంతాలలో 75 వేల జనాభాకు ఒక్కొక్క నియోజకవర్గాన్ని ఏర్పాటుచేయాలని మైనారిటీలు తగిన రక్షణ కలిగివుండటానికిగాను కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ బహుసభ్య నియోజకవర్గాలను ఏర్పరచాలని ఆంధ్రమహాసభవారు నేడు మద్రాసు నియోజకవర్గ విభజన సలహాసంఘానికి ఒక నివేదిక అందజేశారు.

ఈ సంఘం తుదిసమావేశం నేడు శ్రీ అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షతను సెక్రటేరియట్‌లోని లెజిస్లేటివ్ కౌన్సిల్ ఛేంబర్‌లో సమావేశం జరిగింది

చెన్నపురి, చెంగల్పట్టుజిల్లాల నియోజక వర్గాలపై ఏర్పాటులనుగురించి నేటిపుదయం ప్రధమంగా విచారణ జరిగింది.

ఆ తరువాత సర్కారు జిల్లాల ప్రతినిధులు గుంటూరు జిల్లా ప్రతినిధులు. కమిటీ వారిని కలుసుకున్నారు తిరిగి మధ్యాహ్నం కూడా వీరిని కలుసు కుంటారు

నెల్లూరు, రాయలసీమ నియోజక వర్గాలను గురించి రేపటి సమావేశంలో పరిశీలనలు జరుగుతవి

ఈ సంఘం తుది సమావేశం 27 వ తేదీని జరుగుతుందని అంతకు ముందు మద్రాసు మంత్రి వర్గాన్ని కలుసుకొని తరువాత తమ నివేదికను పూర్తిచేస్తారని తెలుస్తున్నది

ఆంధ్ర మహాసభ తరపున శ్రీ ఎమ్ ఆర్ అప్పారావు (అధ్యక్షులు), శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు (కార్యనిర్వాహక సంఘాధ్యక్షులు) డాక్టర్ డి ఎస్ రామచంద్రరావుగారు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు కార్యదర్శి శ్రీ కె వి పున్నయ్యశాస్త్రిగారు కలిసి ఒక నివేదికను ఈ సంఘంవారికి అందజేశారు

సర్కారు జిల్లాలలో కంటె రాయలసీమలో తక్కువ జనాభాతో నియోజకవర్గాలను ఏర్పరచి, హెచ్చు ప్రాతినిధ్యం యివ్వవలెనని వారు తమ మెమోరాండంలో విజ్ఞప్తి చేశారు

ఎంపిక వోటింగ్ పద్ధతిలో బహుసభ్య నియోజక వర్గాలు ఏర్పాటు చేయబడితే మైనారిటీలకు హెచ్చు న్యాయం జరుగుతుందని వారికి భద్రత చేకూరగలదనికూడా తమ నివేదికలో వీరు పేర్కొన్నారు

ఈ నివేదిక అందజేయడానికి పూర్వం ఆంధ్ర మహాసభ కార్యనిర్వాహకవర్గంవారు నిన్నను శ్రీ అప్పారావుగారి అధ్యక్షతను చెన్నపురి ఆంధ్ర మహాసభ హాలులో సమావేశమై ఈ నివేదిక ప్రాతిపదికలను గురించి చర్చించడం జరిగాను

మెమోరాండం తయారుచేసి రాష్ట్ర నియోజక వర్గ విభజన సంఘానికి అందజేయాలని కోరుతూ పెద్ద విధించిన ఉద్యమంతో ఒక కమిటీని ఏర్పాటు చేశారు

ఆంధ్రప్రాంతాని కంతటికి కలిసి ఒకే రైల్వే జోనును ఏర్పాటుచేయాలని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు.

శ్రీ కళ్యాణ అనంతం, శ్రీ జనమంచి శేషాద్రిశర్మ, శ్రీ వేదాంత ప్రభాకరశాస్త్రి బ్రహ్మల మరణానికి సంతాపంతెలియజేస్తూ తీర్మానించారుకూడా.

శ్రీ ఎమ్. ఆర్ అప్పారావు, శ్రీహరి సర్వోత్తమరావు, శ్రీ డి ఎస్ రామచంద్రరావు, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, శ్రీ కె అప్పారావు, శ్రీ కె రాఘవులు, శ్రీ కె పున్నయ్యశాస్త్రి మొదలగు వారు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

బర్మా బియ్యం నూక

న్యూఢిల్లీ, అక్టోబర్ 24

ఇండియాకు లోగడ ప్రత్యేకించిన 1,81,000 టన్నుల బియ్యంకాక అదనంగా 17,000 టన్నుల బియ్యం నూక పంపడానికి బర్మా ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

(3 వ పేజీ తరువాయి)

ప్రాతినిధ్య సమస్యను లేవనెత్తింది వస్పటి మెస్యూర్ విషిన్‌స్కీ తన ప్రతిపాదన ప్రకోపించన్న బడినపిమ్మట పాశ్చాత్యరాజ్యాలతోకలిసి వోటు చేశాడు సోవియెట్ కూటానికిచెందిన తూర్పు యూరోపియన్ రాజ్యాల ప్రతినిధులుకూడా ఆయనను అనుసరించారు

అగ్రరాజ్యాలు సమిష్టిగా గాని, విడివిడిగా గాని అవసరమైతే ఇందుకు సంబంధించిన తక్కిన రాజ్యాలతో కలిసిగాని సమావేశమై సంప్రతింపులు జరుపుతున్నవని రాజకీయ సంఘం తీర్మానంలో క్రాగత్తగా పేర్కొనబడింది దీని తాత్పర్యం అగ్రరాజ్యాలు సమిష్టి సమావేశం జరప వలసినవసరం లేదని అవసరమైతే నేషనలిస్టు చైనాతో సంప్రతింపులు జరపకుండా తప్పించుకోవడానికి అవకాశం కల్పించబడింది

అయితే ఇటి సంప్రతింపులవల్ల తప్పక సత్ఫలితాలు కానరాగలవని విశేషంగా ఆశలు పెట్టుకోరాదని ఒకవైపునుండి పాశ్చాత్యరాజ్యాలు హెచ్చరిక చేస్తున్నవనే

అయినా ప్రచ్ఛన్నవిరోధం తొలగడానికి ఈ సంప్రతింపులు యేవిధమైనా ఒక అవకాశం ఏర్పడిందని మ్యాయం అంటూ వాదిస్తున్నారు కాగా ప్రస్తుతం పశ్చిమ్‌లు ప్రదర్శిస్తున్న అభిప్రాయాలను పైబట్టి మాసి రష్యా ఏవో సెద్యమ్మమీదే వుండివుంటుంది అని విశేషమైనా సందేహం ఉంచబోవడంలేదు

చెణుకులు

ఆవసరమైతే బలప్రయోగానికి మిత్రరాజ్య సమితి సంకోచించరాదు"—ప్రెసిడెంట్ ట్రూమన్

కావాలంటే యాటంబాంబు ఇవ్వడానికి ఆయన సంసిద్ధుడే!

★

యూరోపియన్ యూనియన్‌కు రక్షణ మంత్రిని నియమించాలి"—ఫ్రెంచి ప్రభుత్వం వారి సూచన.

చర్చిల్‌కు తిరిగి ఉద్యోగయోగం పట్టనున్నదా!

★

"ప్రపంచ శాంతికి పరమ శత్రువులు దారిద్ర్య, క్షుద్బాధలే"—శ్రీ బి యస్ రావు

నిజమైనా, ఈ మాట గట్టిగా అనబోకు, స్వామీ! కమ్యూనిస్టులకింద మిమ్ము జమకట్టేస్తారేమో!

★

"ఉత్తర బీహార్‌లో క్షామం"—బీహార్ ఆహార మంత్రి ప్రకటన

శ్రీ కె యం మున్షీకి మళ్ళీ కోపం రాదుగదా!

★

"ఈసారి యుద్ధంవస్తే అమెరికాయే రంగం కావచ్చు"—అమెరికా వాణిజ్యమంత్రి హెచ్చరిక.

ఇంతే జరిగితే, వాల్గవ ప్రపంచయుద్ధ ప్రమాదం మనతరంలో ఏర్పడకపోవచ్చు.

★

"హాలీవ్యాన్ని మించిన అమూల్య వస్తువు లేదు"—రాజాజీ.

అందువల్లనే కావచ్చు, అది చాలా అపురూపం.

★

"నిర్మాణాత్మక కృషే నేడు దేశభక్తి"—తిరిగి రాజాజీ

సొంత సంవత్సరాల నిర్మాణం "నిర్మాణాత్మక" కృషి కాదంటేమాత్రం పాత దేశభక్తులు చాలా మంది ఒప్పుకోరు

★

"హరిజనులకు, హరిజన క్రైస్తవులకు మధ్య భేదం చూపరాదు —ఆంధ్ర క్రైస్తవ మహాసభ తీర్మానం

మధ్య అడ్డుగావున్న సిలువ అడ్డుగా నిలవ రాదన్న మాట!

★

"ప్రస్తుతం కిల్లంపై కంట్రోల్ కూడదు"—ఒక శీర్షిక.

ఈగలు ఎక్కువగా ముసురుకొని వున్నందువల్లనేనా?

పాకిస్తాన్ రాజ్యాంగ ప్రాథమిక సూత్రాల నిరసనోద్యమం

తూర్పు బెంగాల్‌లో మరింత ప్రబలుతున్నదట

ఢాకా అక్టోబర్ 22—

పాకిస్థాన్ రాజ్యాంగం ప్రధాన ప్రాతిపదికల సంఘం రూపొందించిన నివేదిక పై తూర్పు పాకిస్థాన్‌లో నిరసనోద్యమం సాగుతూనేవుంది. ఈ ఆందోళనలో ఈ మధ్యను పాకిస్తాన్ కమ్యూనిస్టు పార్టీ తూర్పు బెంగాల్ కమిటీ కొన్ని విద్యార్థి సంస్థలు కూడా చేరినవి.

ఈ ఆందోళననుగురించి ఢాకాలోని ప్రెస్‌ట్రస్టు ఆఫ్ ఇండియా విలేకరి ఈ కింది వివరాలను నేడు తెలియజేశాడు.

నవంబర్ నాలుగు అయిదు తేదీలలో ఒక సభ ఏర్పాటుచేయడానికి నవంబర్ 12 వ తేదీన నిరసన దినోత్సవం జరపడానికి కేంద్ర కార్యాచరణ సంఘం చేసిన నిర్ణయాన్ని బలపరుస్తూ కమ్యూనిస్టుపార్టీ నేడొక ప్రకటన చేసింది.

పాకిస్థాన్ రాజ్యాంగం ప్రధాన ప్రాతిపదికల నివేదిక, ప్రాథమిక స్వత్వాల నివేదిక, కలోనియల్ భావనత్వానికి దారిచూపుతున్నవని జమీందారులు, పెద్ద కేపిటలిస్టులు దోపిడి హెచ్చుగా కొనసాగడానికి అవకాశం కలిగిస్తున్నవని కూడా కమ్యూనిస్టుపార్టీ ప్రకటనలో పేర్కొనబడింది

తూర్పు బెంగాలు కాలేజీ యూనివర్సిటీ ప్రొఫెసర్ల సంఘంవారు ఒక ప్రకటనచేస్తూ పాకిస్థాన్‌కు రూపొందించబడుతున్న రాజ్యాంగం, ఫాసిస్టు కౌన్సిల్ అజమాయిషీకింద నియంతృత్వ స్థాపనకు వీలు కలిగిస్తుందని, చివరకు ఇస్లాం మాత్రానికే ఇది ప్రమాదం తెస్తుందని పేర్కొన్నారు

అస్సాం మాజీమంత్రి తూర్పు బెంగాల్ శాసన సభ్యుడు మిస్టర్ మున్వర్ అలీ పాకిస్థాన్ చిత్తు రాజ్యాంగాన్ని తీవ్రంగా విమర్శిస్తూ, పాకిస్థాన్ ఫెడరల్ సభలో, అన్ని రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం ఇవ్వడం వల్ల తూర్పు పాకిస్థాన్‌కు తీరని అపచారం కలిగిందన్నారు. అమెరికన్ ప్రెసిడెంట్ అధికారాలను దృష్టిలో వుంచుకొని రాజ్యాంగాన్ని రూపొందించినా, రాష్ట్రాలకు స్వపరిపాలనాధికారం లేకుండా చేయడం వల్లను, కేంద్ర శాసనసభలో ప్రాతినిధ్యసమస్యపై అన్నిప్రాంతాలకు ఒకే మాత్రాలు అమలుజరపడం వల్లను నియంతృత్వం సులభంగా ఏర్పడడానికి ఈ రాజ్యాంగం వీలుకలిగిస్తున్నదన్నాడు కూడా

తూర్పుపాకిస్థాన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు మౌలానా అక్రమ్‌ఖాన్ చేసిన ప్రకటనమట్టి ముస్లింలీగు కృత్రిమం స్పష్టమౌతున్నది. ప్రజలను తప్పుత్రోవ పట్టించడానికి ప్రయత్నిస్తున్నవారి కుతంత్రాలకు లొంగిపోవలదని ఆయన తూర్పుబెంగాల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

పాకిస్థాన్‌రాజ్యాంగం ప్రధాన ప్రాతిపదికల నిర్ధారణ సంఘంలో మౌలానా అక్రమ్‌ఖాన్ సభ్యుడుకూడా. కేంద్రశాసన సభలో తూర్పుపాకిస్థాన్ మెజారిటీ పక్షన్యాయానికి రక్షణకలిగించడానికి గాను తాను అనేక సవరణలను ప్రతిపాదించానని పేర్కొంటూ, ఇవి ఈ దఫా రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో చర్చకు రాగలవని కూడా ఆయన పేర్కొన్నారు

రాజ్యాంగ పరిషత్తులోని తూర్పు బెంగాల్ సభ్యులు, సభా నాయకుడు మిస్టర్ లియాకత్ అలీఖాన్‌ను కలుసుకొని ఈ కింది నిర్ణయాలకు రావడం జరిగిందని కూడా ఆయన బహిరంగపరచారు.

పాకిస్థాన్ దిగువ శాసన సభలో సభ్యత్వం జనాభా ప్రాతిపదిక ప్రకారం వుండాలి. దిగువ శాసన సభలో మెజారిటీగా వుండే ఒక రాష్ట్రం కేంద్రంలోని రెండు సభల సమష్టి సమావేశం జరిగినప్పుడు మైనారిటీ కాకుండావుండే విధంగా ఎగువశాసనసభ సభ్యులు నియమించబడాలి.

తిరిగి వంగజాతి ఏకీకరణ

హిందూమహాసభ వాదన

ప్లాసీ అక్టోబర్ 23—

బెంగాల్ రాష్ట్ర హిందూమహాసభ అధ్యక్షుడు శ్రీ ఎన్. సి. ఛటర్జీ నేడిచ్చట మాట్లాడుతూ బెంగాల్ శరణార్థుల సమస్యా పరిష్కారానికి డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీచేసిన మూడు సూచనలలో ఏ ఒక్కదానైనా ఆమోదించకతప్పదని ఉద్ఘాటించారు. ఈ సూచనలను అఖిలభారత శరణార్థులసభవారు బలపరచారుకూడా

డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ చేసిన సూచనలు ఇవి — భారతదేశ సమైక్యతకు తిరిగి ప్రయత్నం; తూర్పుబెంగాల్‌నుంచి కొంతభాగం కోరడం; ప్రాంతీయ ప్రాతిపదికపై జనాభా మార్పిడి.

శ్రీ ఛటర్జీ నాదియా జిల్లా హిందూమహాసభ సమావేశానికి అధ్యక్షతవహిస్తూ, ఈ సూచనలకు కాంగ్రెసు అధ్యక్షుడు బాబూ పురుషోత్తందాస్ టాండన్ సమ్మతించారని తెలియజేశాడు. వాటిని బలపరస్తూ అఖిలభారత శరణార్థుల సభ చేసిన తీర్మానాల ముసాయిదా సంఘంలో ఆయన సభ్యుడుగా కూడా వున్నాడని పేర్కొన్నాడు

తూర్పు పశ్చిమ బెంగాల్ సమైక్యతను గురించి నొక్కి వక్కాణిస్తూ కరాచీ 'దోపిడి పరిపాలనా పద్ధతులకు తూర్పు బెంగాల్ ముస్లింలు విసుగెత్తిపోయారని, పాకిస్తాన్ వలసదేశంగా తూర్పు బెంగాల్ వుంటున్నదనే అభిప్రాయాన్ని ముస్లిం శాసనసభ్యులు బహిరంగంగా ప్రకటించారని కూడా ఉద్ఘాటించారు.

తూర్పు బెంగాల్ సోదరులపట్ల నిర్లక్ష్యం తగదని అంటూ శరణార్థులందరికీ పశ్చిమ బెంగాల్ సరిహద్దులలోనే నివాస సౌకర్యాలు ఏర్పరచడం ద్వారా వారి సాంఘిక జీవితానికి భంగం కలుగకుండా చూడాలని విజ్ఞప్తిచేశారు

మద్రాసు అక్టోబర్ 23 —

హైదరాబాద్ విద్యాశాఖా మంత్రి శ్రీ బూరుల రామకృష్ణరావుగారు నేటి సాయంత్రం ఇక్కడికి వచ్చారు.

పశ్చిమ యూరప్ సమాఖ్యకు ప్రత్యేకంగా ఒక రక్షణమంత్రి

—ఫ్రెంచి ప్రభుత్వంవారి ప్రతిపాదన

పారిస్, అక్టోబర్ 23—

జర్మనీ పునరాయుధధారణ సమస్యపై ఫ్రెంచి మంత్రివర్గం నేడు ఏకగ్రీవ నిర్ణయానికి వచ్చింది.

యూరోపియన్ సమాఖ్యకు రక్షణశాఖను నిర్మించి, దానికి ప్రత్యేకంగా ఒక మంత్రిని నియమించడానికి ఫ్రెంచి ప్రభుత్వం నేడు ప్రతిపాదించింది

జర్మనీపునరాయుధధారణ సమస్యపై ఫ్రెంచిమంత్రివర్గం ఆమోదించిన ప్రతిపాదనలో ఇదిఒకభాగమే యూరోపియన్ దేశరక్షణ శాఖామంత్రియే యూరోపియన్ రాజకీయ సంఘాలకు బాధ్యత వహించి వ్యవహరించాలనికూడా ఫ్రెంచి ప్రభుత్వం ఈ ప్రతిపాదనలో వివరించింది

ఫ్రెంచి మంత్రివర్గం నేడు సమావేశమై రేపు పార్లమెంట్‌లో ప్రధాని రెన్‌ప్లీవెన్ చేయనున్న ప్రకటనను ఏకగ్రీవంగా ఆమోదించిందని వివరిస్తూ నేడు మంత్రివర్గ సమావేశం పూర్తికాగానే ఒక ప్రకటన వెలువడింది

ఫ్రెంచి మంత్రివర్గం ఆమోదించిన ప్రకటనలో బహిరంగంగానేమి, రహస్యంగానేమి జర్మనీ జాతీయ సైన్య నిర్మాణానికి దోహదమివ్వగల ఎట్టి విధానాన్ని అయినా ఫ్రెంచి ప్రభుత్వం ప్రతిఘటించగలదని స్పష్టంగా పేర్కొనబడింది.

యూరోపియన్ రక్షణ శాఖ మంత్రి అజమాయిషీ కింద యూరోపియన్ సైనికదళ నిర్మాణానికి ఫ్రెంచి ప్రభుత్వం సమ్మతిస్తున్నట్లు యూరోపియన్ రాజకీయసంఘాలన్నింటికీ యూరోపియన్ రక్షణశాఖామంత్రియే బాధ్యతవహించి వ్యవహరించాలని కూడా ఫ్రెంచిప్రభుత్వం భావిస్తున్నట్లు ప్రకటనలో వివరించబడగలదట.

ఆర్థిక, రాజకీయరంగాలలో యూరోపియన్ సమైక్యతకు లోగడ ఫ్రాన్స్ తయారుచేసిన ప్రణాళికలకు అనుగుణంగానే ఇది తయారుచేయబడిందని. లోగడ రాజకీయ ఆర్థిక రంగాలలో యూరోపియన్ సమైక్యతకు ఫ్రాన్స్‌చేసిన ప్రతిపాదనలను అనుసరించే ఈ మధ్య ప్రతిపాదన కూడా కలదని నేడు వెలువడిన అధికార ప్రకటనలో పేర్కొనబడింది.

జర్మన్‌లతోసహా యూరోపియన్ సైన్య నిర్మాణానికి ఫ్రెంచి విదేశాంగ మంత్రి షూమన్ ఒక ప్రణాళికను తయారుచేసినాడనీ, ఈ విషయమై మంగళవారంనాడు అధికార ప్రకటన వెలువడగలదని నిన్ననే ఆంధ్రప్రభ ప్రచురించింది

అక్టోబర్ 28 వ తేదీన వాషింగ్టన్‌లో జరుగనున్న అట్లాంటిక్ రాజ్యాల దేశరక్షణ శాఖ మంత్రుల సమావేశానికి ఇది నాందికాగలదు

ఫ్రెంచి విదేశాంగమంత్రి తయారుచేసిన ఈ ప్రణాళికను వాషింగ్టన్ సమావేశంలో ప్రతిపాదించడానికే ఫ్రెంచిప్రభుత్వం నిశ్చయమై వున్నది.

ఈ కిందిషరతులపై జర్మనీని పునరాయుధం చేయడానికి ఫ్రాన్స్ ఆమోదించగలదని తెలుస్తున్నది:—

(1) యూరోపియన్ సైనిక కార్యాలయం అజమాయిషీ కింద పనిచేసే యూరోపియన్ సైన్యంలో జర్మన్ సేనలుకూడా ఒక భాగం కావాలి

(2) రాజకీయంగా యూరోపియన్ ఫెడరేషన్ వాస్తవిక స్వరూపం దాల్చి, యూరోపియన్ సైన్యం యూరోపియన్ ఫెడరేషన్‌కు చెంది, వుండగలనిశి దోహద మివ్వాలి.

వాషింగ్టన్‌కు పూర్తిగా విరుద్ధమైతిని అవలంబించడం ఫ్రెంచి ప్రభుత్వానికేమి, ఫ్రెంచి శాసనసభ్యులకేమి ఎంతమాత్రం యిష్టంలేదు

అయితే జర్మనీ పునరాయుధ ధారణ నిర్నిబంధంగా జర్మనీ సైనికదళ నిర్మాణానికి అవకాశమివ్వబోదని హామీనివ్వనిదే ఫ్రెంచి ప్రభుత్వ ప్రతిపాదనను ఫ్రెంచి పార్లమెంట్‌లో మెజారిటీ సభలో ఆమోదించక పోవచ్చు.

అయితే ఫ్రెంచి మంత్రివర్గంలోని సోషలిస్టు తదితర వర్గాలకు ఈ సమస్యపై ఒడంబడిక కుదిరిందని తెలుస్తున్నది.

యూరోపియన్ కౌన్సిల్‌లోని సోషలిస్టుమంత్రి ముష్యూర్ గొమొలెటీ నేడు ఇక్కడ సమావేశమౌతున్న అంతర్జాతీయ సోషలిస్టు కమిటీ సమావేశంలో మాట్లాడుతూ, జర్మనీ సేనలు కనుక యూరోపియన్ సైనికదళంలో ఒక భాగంకాగలిగితే యూరోపియన్ రక్షణ కార్యక్రమంలో జర్మనీ పాల్గొనడానికి సోషలిస్టులు సమ్మతించగలరని చెబుతూ, యూరోపియన్ సైనికదళాన్ని నిర్మించేలోగా యూరోపియన్ సమైక్యత వాస్తవిక స్వరూపాన్ని పొందాలని వక్కాణించాడు

ఫ్రెంచి ప్రభుత్వం కొత్తగా తయారుచేసిన ప్రతిపాదన కేవలం రాజకీయమైనదేకాక, మిలిటరీ రీత్యా కూడా అత్యంత ప్రాధాన్యం కలిగివున్నదనీ ఉక్కు, ఇనుము విషయమై షూమన్ సాధించదలచిన యూరోపియన్ సమైక్యతకు రాజకీయాధికారం కూడా ప్రదానం చేసి యూరోపియన్ ప్రభుత్వావతరణకు దోహదమివ్వడమే కాగలదని కూడా అన్నాడు.

పశ్చిమ జర్మనీలో ప్రాబల్యం కలిగివున్న సోషలిస్టు డెమోక్రాటిక్‌పార్టీ నాయకుడు మాట్లాడుతూ జర్మనీ పునరాయుధ ధారణకు తన పార్టీ విముఖంగా కలదని అన్నాడు

బ్రిటిష్ ప్రభుత్వం సమ్మతి

లండన్, అక్టోబరు 23—

యూరోపియన్ రక్షణకు పశ్చిమ జర్మనీకి భాగమివ్వడం బ్రిటన్‌కు సమ్మతమేనని నేడు బ్రిటిష్ విదేశాంగశాఖ ప్రకటించింది

జర్మని పునరాయుధధారణ సమస్యపై బ్రిటిష్ ప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయానికి రానేలేదు. బ్రిటిష్ లేబర్‌పార్టీ కార్యదర్శి మోర్గన్ ఫిలిప్స్ చేసిన ప్రకటన కారణంగా బయలుదేరిన వదంతులను ఖండించే తలంపుతో నేడు బ్రిటిష్‌ప్రభుత్వం విదేశాంగశాఖ ఈ ప్రకటన చేసింది,

దూరప్రాచ్యంలోని అమెరికన్ ప్రతినిధులు

త్వరలో సమావేశం?

మనీలా అక్టోబర్ 23—

దూరప్రాచ్యంలోని వివిధ దేశాలలో గల అమెరికన్ రాయబారులందరూ త్వరలోనే ఆగ్నేయ ఆసియాలోని ఒక ప్రాంతంలో సమావేశం కానున్నారని వదంతి వ్యాపించిందని నేడు పత్రికా విలేకరుల గోష్ఠిలో ఫిలిప్పీన్ ప్రెసిడెంట్ క్విరినో వెల్లడించాడు

అమెరికన్ రాయబారులు బహుశా మనీలాలోనే సమావేశం కావచ్చునని అయితే తనకు ఇందును గురించి ఎలాంటి వర్తమానం తెలియదని కూడా ఈ సందర్భంలో ఆయన స్పష్టపరిచాడు

(యు. పి. ఎ)

వియత్‌మిన్ సైన్యాల కొత్త ముట్టడులు

ఫ్రెంచివారి వశంలోగల రోడ్డుపై 75 మైళ్ల రంగంలో జరుగుతున్నవట

సైగాన్ అక్టోబర్ 23—

చైనా ఉత్తర ఇండో చైనాల సరిహద్దులలో అధికభాగాన్ని తమ చేజిక్కించుకున్న డాక్టర్ హోచిమిన్ సైన్యాలు తూర్పుదిశలో ఫ్రెంచి సైన్యాలు గల ప్రాంతంమీద 75 మైళ్లనిడివి రంగంలో ముట్టడులు ప్రారంభించాయి

యుద్ధతంత్రరీత్యా కీలకమైన ఈ రోడ్డుపై డాక్టర్ హోచిమిన్ సైన్యాలు రెండురోజుల క్రిందటనే టౌన్‌యెన్‌వద్ద ముట్టడులు ప్రారంభించాయని ఫ్రెంచి సైనికాధికారులు అన్నారు

ధాన్యం పంటకు ప్రసిద్ధి చెందిన ఎర్రనది డెల్టా మీదుగా నూతన రక్షణశ్రేణిని ఏర్పాటు చేసుకోడానికై పర్వత ప్రాంతాలనుంచి ఫ్రెంచి సైన్యాలు తిరోగమించబడుతున్నవి ఎర్రనది డెల్టా ప్రాంతం, టోంకింగ్ రాష్ట్ర రాజధాని హనోయ్ చుట్టూ కలదు

డెల్టా చుట్టూ తీవ్రంగా గస్తీ పర్యటనలు సాగుతున్నాయని ఒక ఫ్రెంచి సైనికకార్యాలయ ప్రతినిధి అన్నారు.

ఈ రంగంలోని నైరుతిభాగంలోకి వియత్‌మిన్ సైనికులు చొచ్చుకొని చొరబడుతున్నారనీ, కొచిన్-చైనాలో గెరిల్లాలు ఇంతకుముందుకంటె తీవ్రంగా దాడులు జరుపుతున్నారనీకూడా అతడు చెప్పాడు కొచిన్ చైనాలోని రైల్వేలను, రోడ్లను గెరిల్లాలు విధ్వంసం చేస్తున్నారు

డాక్టర్ హోచిమిన్ సైనికులు తిరిగి సైగాన్ ఉత్తరాన 25 మైళ్ళలో కేంద్రీకరించబడుతున్నారనికూడా చెప్పారు.

ఫ్రెంచి యుద్ధ తంత్ర నిపుణుడు జనరల్ అల్ఫన్స్ జూయిన్ సత్వరంగా నివేదిక తయారు చేశాడు దానిని ఫ్రెంచి మంత్రి వర్గానికి పంపగలడు. ఇతడు టోంకింగ్ వరగబా యుద్ధరంగంలో నాలుగు రోజులు పర్యటన జరిపి నిన్ననే తిరిగి వచ్చాడు

ఉత్తరాన నూతన ఫ్రెంచి సైనిక శ్రేణికి దిన్‌లాప్ పట్టణం ముఖ్యాధారంగావుంది ఇది టౌన్‌యెన్‌కు ఈశాన్యంగా సరిహద్దుమీద కలదు

టౌన్‌యెన్‌కు వెళ్ళేరోడ్డు ఫ్రెంచి సైనికుల వశంలోవుంది ఈ రోడ్డు టౌన్‌యెన్ నుంచి ఇంకా తూర్పున చైనా సరిహద్దుమీదుగల మోంకేవరకు వెళుతుంది

ఫ్రెంచివారి ప్రకటన

సైగాన్, అక్టోబర్ 24—

గత శనివారంనాడు వియెట్‌మిన్ దళాలు స్వాధీనమైన సరిహద్దు కేంద్రం డేఖిని తిరిగి ఫ్రెంచి సేనలు వశపరచుకొన్నట్లు నేడు ఇండో-చైనాలోని ఫ్రెంచి అధికారులు ప్రకటించారు

"ప్రపంచ శాంతికి ఆశారేఖ"

మిత్రరాజ్యసమితి ప్రణాళికను మార్చగోరడం ముప్పు కాగలదని పండిట్ నెహ్రూ హెచ్చరిక

న్యూఢిల్లీ అక్టోబర్ 23—

ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ మిత్రరాజ్య సమితి దినోత్సవ సందర్భంలో నేడొక సందేశమిస్తూ మిత్రరాజ్యసమితి భవితవ్యంపైనే ప్రపంచ భవితవ్యం ఆధారపడి వున్నదనీ, యుద్ధం రావడంకాని, శాంతి సంస్థాపన జరగడంకాని, మిత్రరాజ్యసమితి మనుగడపైనే ఆధారపడి వుంటుందనీ పేర్కొన్నాడు.

ఢిల్లీ రాష్ట్ర కాంగ్రెస్ సంఘం యేర్పాటుచేసిన మిత్రరాజ్యసమితి సంఘానికి ఈ సందేశం పంపిస్తూ, పండిట్ నెహ్రూ ఇలా పేర్కొన్నారు

వివిధదేశాలమధ్య శాంతి సహకారాలు పొసగాలన్న వాంఛ అందరిలోను ప్రబలమయింది ఆ వాంఛను పరిపూర్తిచేసే నిమిత్తమే మిత్రరాజ్యసమితి యేర్పడింది రాజకీయంగాను, సిద్ధాంతరీత్యాను గల విభేదాలెన్నో, ఇందుకు అద్భుతగిరి నవి కావి. ఎన్ని విభేదాలున్నప్పటికీ ఈ దేశాలన్నిటినీ సన్నిహితం చెయ్యాలని నిర్ణయం జరిగింది కేవలం ప్రజాస్వామిక దృక్పథంనుంచి చూచినట్లయితే దీని విధానవాదాలు నిర్దుష్టంగాలేదనే చెప్పాలి. కాని ప్రపంచంలోని వాస్తవిక పరిస్థితులను గ్రహించి, తదనుగుణంగా దానిని రూపొందించారు

'మిత్రరాజ్యసమితిని నేడు విషమపరిస్థితి యెదుర్కొంటున్నది అందువల్ల, పూర్వప్రణాళికలోని దృక్పథానుసారమే ఇప్పుడుకూడా వ్యవహరించడం మరింత అవసరమౌతున్నది

"మిత్రరాజ్యసమితి అంతర్ధానం కావడం అత్యంత విషాదకరమనకతప్పదు ప్రపంచానికి అటువంటి ఒక సంస్థ ఆవశ్యకమనడంలో నాకేమీ సందేహంలేదు ఈ ప్రయత్నంలో కనక మనం విఫలులమైపోతే, తిరిగి సరికొత్త ప్రయత్నం మొదలుపెట్టవలసివుంటుంది. కాని విఫలులమైపోతామని మనం భావించ నక్కరలేదు, ఇప్పటి విషమపరిస్థితిని దాటి, యుద్ధంలోకి జారకుండా వుండేటట్టు మనం కృషి చెయ్యవలసి వున్నది మిత్రరాజ్యసమితికి నేడే ఎక్కువ ప్రాముఖ్యమున్నది ప్రపంచంలోని వివిధదేశాలకు ప్రాతినిధ్యం వహించినప్పుడే మిత్రరాజ్యసమితి జయప్రదంగా వ్యవహరించగలుగుతుంది

'శాంతిసంధాయకమైనంతవరకు అది పురోగమిస్తూనే వుంటుంది ఆ లక్ష్యాన్ని విడనాడితే మాత్రం దాని ప్రాముఖ్యం తగ్గిపోతుంది.

"ఇండియా శాంతిసాధనకే దీక్ష వహించింది అందువల్లనే అది మిత్రరాజ్యసమితిని బలపరుస్తున్నది ఇక ముందు కూడా బలపరుస్తుంది.

శాంతిసాధనకు సూక్ష్మ మార్గం లేదని లీ అభిభాషణ

లండన్, అక్టోబర్ 23—

మిత్రరాజ్యసమితి దినోత్సవ సందర్భంలో దాని సెక్రటరీ-జనరల్ మిస్టర్ ట్రిగ్వేలీ నేడొక ప్రకటనచేస్తూ, మిత్రరాజ్యసమితిపట్ల పరితం కలుగకపోయే పక్షంలో, ఇక మనకెవరికీ భవితవ్యమే వుండదని పేర్కొన్నాడు ఆయన ఇంకా కిందివిధంగా అన్నాడు:—

శాంతిసాధనకు సూక్ష్మమార్గం లేదు, మానవకోటి భవితవ్యం, వివిధ నాగరికతల సభ్యతల భవితవ్యం—అంతా మిత్రరాజ్యసమితిపైనే ఆధారపడివున్నది మన ప్రయత్నం సఫలమైతే మన భవిష్యత్తు సముజ్జ్వలం అవుతుంది అది విఫలమైతే మనకు భవితవ్యమే వుండదు

"శాంతిస్థాపన సమస్య తర్వాత మనకు ముఖ్యమైనది జీవన ప్రమాణాన్ని హెచ్చించే సమస్య మనం స్వాతంత్ర్యంతో జీవించాలంటే ఈ సమస్యను కూడా పరిష్కరించుకోవాలి

సాంకేతిక సహాయ కార్యక్రమ రూపంలో మిత్రరాజ్యసమితి గత సంవత్సరం ఈ సమస్యాపరిష్కారానికి కొంత కృషిచేసింది అంటే కేవలం కృషి ప్రారంభమయిందన్నమాట, దానిని మనం ఇంకా కొనసాగించాలి విరమించకూడదు

"మనం అంటే ప్రభుత్వాలు మాత్రమే నని కాదు నా భావం సుహృద్భావం గల ప్రజలందరు కూడా అందుకు ప్రయత్నించాలి మిత్రరాజ్యసమితి అంటే మన మిత్రరాజ్యసమితి అన్న మాట

మిత్రరాజ్యసమితి పంచమ వార్షికోత్సవం

అగ్రరాజ్య సంప్రతింపులపట్ల ఆశాభావం

లేక్ సక్సెస్ అక్టోబర్ 23—

రేపు ప్రెసిడెంట్ ట్రూమన్ చేయగలదని విశ్వాసంగల ప్రకటనకు 60 ఎన్నారా దేశాల ప్రతినిధులు అమితశ్రద్ధతో ఎదురుచూస్తున్నందున ప్రాశ్చాత్య ఏదేశాల ప్రస్తుతానికి ఎక్కడా. ముఖ్యంగా

మిత్రరాజ్య సమితిలో వినరావడం లేదని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు

సరిగా అయిదు సంవత్సరాల క్రిందట ఆ తేదీనే (అక్టోబర్ 24) మిత్రరాజ్య సమితి అవతరించింది

ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి అగ్రరాజ్య సంఘం మధ్య సంప్రతింపులు అత్యంత దోహదకరం కాగలవని రాజకీయ సంఘం కూడా నిర్ణయించింది.

మిస్టర్ ట్రిగ్వేలీ స్థానే మిత్రరాజ్యసమితి సెక్రటరీ-జనరల్ పదవికి ఎవరిని నియమించాలనే సమస్యపై శాశ్వత సభ్యులమధ్య సంప్రతింపులు జరగాలనే తన ప్రతిపాదనకు నేషనలిస్టు చైనా ప్రతినిధి డాక్టర్ టిసియాంగ్ సవరణను సూచించగా సోవియెట్ ప్రతినిధి మిస్టర్ మాలిక్ సయితం ప్రతిఘటించకుండా సహనభావాన్ని ప్రదర్శించాడు అగ్రరాజ్యాల మధ్య అట్టి సంప్రతింపులు ఫలప్రదంగా పూర్తి కావాలని గడువుపెట్టాలని డాక్టర్ టిసియాంగ్ సూచించాడు

రాజకీయ సంఘంలోకూడా కమ్యూనిస్టుచైనా

(మిగతా 2 వ పేజీకో)

ఉత్తర కొరియాను తనకు భుక్తం చేసివెయ్యాలని సింగ్మన్ రీ పట్టుదల

వాషింగ్టన్, అక్టోబర్ 23—

ఉత్తర కొరియాలో "కొరియన్" ప్రభుత్వాన్ని స్థాపించాలని దక్షిణకొరియన్ ప్రెసిడెంట్ సింగ్మన్ రీ నేడు కోరాడు అతనొక పత్రికలో వ్యాసం వ్రాస్తూ క్రిందివిధంగా పేర్కొన్నాడు:

"ఉత్తర కొరియాలో ప్రభుత్వ స్థాపనకు మిత్రరాజ్యాలు మాకు సహాయపడాలని మాత్రమే నేను స్పష్టంచేయగోరుతున్నాను

"కొరియన్ రిపబ్లిక్ కీలుబొమ్మ ప్రభుత్వమని కమ్యూనిస్టులు అంటున్నారు

"ఉత్తర కొరియాలో ప్రభుత్వాన్ని స్థాపించడానికి అక్కడకు వెళ్లగలమని ఇప్పుడు మిత్రరాజ్యసమితి కొరియన్ కమిషన్‌వారు అంటున్నారు కొరియన్ కమిషన్‌వారే అక్కడ ఎన్నికలను ఏర్పాటుచెయ్యగలరట.

వారు స్థాపించగలది కొరియన్ ప్రభుత్వం కాదని కమ్యూనిస్టులు విమర్శించడానికి అవకాశమిస్తుంది"

యునైటెడ్ స్టేట్స్ న్యూస్ అండ్ వరల్డ్ రిపోర్ట్ పత్రికావిలేకరి డాక్టర్ రీతో టెలిఫోన్‌లో ఇంటర్‌వ్యూ చేసి, అతడు చెప్పిన విషయాలను వ్యాసంగా ప్రచురించాడు సింగ్మన్ రీ ఇంకా క్రింది విషయాలను తెల్పారు:

ఉత్తర కొరియాలో ఎన్నికలు జరిగేవరకు దానిని మిత్రరాజ్యసమితివారు కంట్రోలు చెయ్యడం న్యాయంకాదు

'కమ్యూనిస్టులు, సోవియెట్ యూనియన్ అడ్డుతొలగగానే కొరియా సమైక్యత సాధించబడగలదు

'కొరియాను విభజించడం దాని చరిత్రలో అపూర్వం దానిని ఒక విదేశం విభజించింది

"నా ప్రభుత్వం ప్రజానీకానికి ప్రాతినిధ్యం వహించడం లేదని అనడం పొరపాటు ఎందుకంటే, నా ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకున్నారు ప్రజాస్వామిక వాదులందరు దానిని బలపరుస్తున్నారు

పునర్నిర్మాణ సమస్య

"కమ్యూనిస్టు సైన్యాల సక్రమ ప్రతిఘటన నశించిపోయిన తరువాత గెరిల్లా సైనికులను దక్షిణ కొరియన్ సైనికులు తుదముట్టించగలరు కాని, కొరియా పునర్నిర్మాణం ఒక పెద్ద సమస్య. బహుశా కొన్ని తరాలవరకు పునర్నిర్మాణ కార్యక్రమం సాగవలసివుంటుంది

"కొన్ని తరాలవరకు కొరియాకు శాంతి చేకూరి తగినంత సమృద్ధి లభిస్తేనే ప్రస్తుత యుద్ధంలో తగిలిన గాయాన్ని మాన్పుకోగలము

"అనతికాలంలోనే కొరియా పునర్నిర్మాణం జరగడానికి మిత్రరాజ్యాలు సహాయభూతం కాగలవని కొరియన్ ప్రజలు ఆశిస్తున్నారు.

"మిత్రరాజ్య సైన్యాల్ని నా ప్రభుత్వం ఆహ్వానించింది. అవి వెళ్ళిపోవాలని నాప్రభుత్వం అడ్డ తమాసడం లేదు. కాని, యుద్ధానికి సంబంధించినంతవరకు వాటి నిర్విర్వహణ సమాప్తమైంది

"కొరియా రిపబ్లిక్ సైన్యాలు, పోలీసులు, ప్రజాసంస్థలు మిగతా కార్యక్రమాన్ని చూచుకోగలవు

ఉత్తర కొరియన్ రాష్ట్రాలలో నేను అయిదుగురు గవర్నర్లను నియమించడం తాత్కాలికంగా జరిగినది మాత్రమే

"ప్రజలమీద ఈ గవర్నర్లను రుద్దడం నా అభిమతంకాదు సైనికులు, పోలీసులు ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోగలరు ప్రజలు ఈ గవర్నర్ల నియామకానికి ఇష్టపడినట్లయితే, వారు స్థిరంగా నియమించబడగలరు

ప్రెసిడెంట్ రీకి అర్హతలేదని "న్యూస్ క్రానికల్" విమర్శ

లండన్. అక్టోబర్ 23—

కొరియా సమస్యపై లిబరల్ "న్యూస్ క్రానికల్" పత్రిక వ్యాఖ్యానం చేస్తూ, డాక్టర్ సింగ్మన్ రీ సంగతిని మిత్రరాజ్యసమితి కొంత తనక్కాలపసిన సమయం వచ్చిందని వ్రాసింది ఇంకా క్రింది విధంగా పేర్కొన్నది:

"ప్రెసిడెంట్ రీ అధికారం 38 వ అక్షాంశరేఖ దాటరాదని లేక్‌సక్సెస్‌నుంచి ఇదివరకే ఉత్తరువులు పంపబడ్డాయి కాని, ఈ ఉత్తరువులు శిరసావహించబడుతున్నవా అని సందేహించడానికి కారణాలు కలవు

"తనకు ఉత్తరువులను పంపడానికి మిత్రరాజ్యసమితికి అధికారంలేదని డాక్టర్ రీ స్వయంగా విమర్శచేసి వున్నాడు మిత్రరాజ్యసమితి తనకు సలహా యివ్వడంమాత్రమే గాని అంతకుమించి దానికి ఎట్టి అధికారంలేదట

దక్షిణ కొరియన్ సైన్యాలవెన్వెంటనే ప్రెసిడెంటు రీ సివిల్ మిలిటరీ పోలీసులు వెళుతున్నారు కేవలం ఆ ప్రాంతాలలో చోద్యాలను చూచిరావడానికి వారు వెళుతున్నారని అనుకోరాదు.

"కొరియాలో ఏది జరిగినా మిత్రరాజ్యాల పేరుతో జరగగలదు అందుచేత మనం విశ్వసించగలవారు మాత్రమే కొరియాలో చర్యలు తీసుకోవాలి"

FBK 206

వరుణ

ఎస్ ఎస్ హెచ్. పి మైపు సెంట్రిఫ్యూగల్ పంపులు

నేరుగా మోటారుతో జతపర్చుటకు లేక, బెల్టుతో పనిచేయుటకై పొడ్డు పుల్లితో జతపర్చుటకు వీలగా మందును 80 ఆడుగుల ఎత్తులకు 1450 ఆర్ పి యం తో యీ క్రింది పరిమాణాల్లో పనిచేయుటకు లభించును

2''×1½'' 2½''×2'' 3''×2½'' & 4''×3''



కొత్తధరల పట్టీకి, కొటలాగుకు వెంటనే వ్రాయండి

ఘూర్బర్‌ఎంత బ్లోయర్ కంపెనీ (ఇండియా)

నరంగపూర, అహమదాబాదు-2.

Please Correspond in English

ONLY LIMITED STOCK

Available Newsprint in sheets in 52 grams per square Metre Sizes approximately 30" x 42-1|2" and 23-1|2" x 33" Annas Seven and pies six per lb Concession for Bulk quantity Purchasers Indents subject to L c being opened in our favour

Apply Box No 453, c|o "ANDHRA PRABHA," Madras-2

ప్రశస్తమైన

మూర్తీస్ పట్టుతేనె

నాణ్యతకు పుట్ట. చంటిపిల్లల ఉగ్గునుకూడ పనికివచ్చును అన్నిసైజుల సీసాలలోనూ అన్నిచోట్లా దొరకును.

ప్రొ- భమిడిపాటి సుందరరామమూర్తి

కాటేజిఇండస్ట్రీస్, తుని. M S M

మీకు కేవలము ఆశ్చర్యకరమైన సుఖానుభవము...

ఎండవేసవిలో ఎక్కువ నిర్మలత్వము ఎక్కువ మెత్తదనము ఎక్కువ సౌందర్యము ఇవి

కాల్గేట్

టాల్కమ్ పౌడరుతో చేకూరును

మీరు చేయవలసిన పని:

స్నానాంతరము శిరస్సుదగ్గరనుండి పాదములవరకు, కాల్గేట్ టాల్కమ్ పౌడరును ధారాళముగా చల్లుకొని ... మీ శరీరము మంచి సుఖానుభవము మీకు కల్గును

కాల్గేట్ టాల్కమ్ పౌడరు చర్మముమీద ఎక్కువగా యున్న చెమ్మను పీల్చివేయును—చర్మమును పేడి మరియు దురదనుండి కాపాడును—చల్లదనమును సౌఖ్యమును చేకూర్చును. దీని యొక్క సుగంధపరిమళము గంటలకొలది నిలిచియుండును. కాల్గేట్ టాల్కమ్ పౌడరు మీ ముఖమునకు, కంఠమునకు గూడా ఆకర్షణీయమగు అందమునిచ్చు రంగుగలది. మిక్కిలి వేడిగాల్పులలోగూడా ఇది శరీరముమీద నిలచియుండి మీ దేహకాంతికి స్వభావసిద్ధమగు అందమును చేకూర్చును.

ఏటిలో ఒక శ్రేష్ఠమైన కాల్గేట్ పౌడరు కల్పను చేసి కొనుడు

పందు. మీ జీవితం ఆఖరివరకు ఫలితం చెప్పును



పితురార్జితం, స్వార్జితం, యితర ఆస్తి సంప్రాప్తయోగం, సంతాన సంప్రాప్తం, బంధుమిత్ర శత్రుకారణములు, భూములు, గృహయోగ లక్షణములు, విద్య వుద్యోగ వివరం, వ్యాపారము లేక యితర వృత్తులు, ధనజాతకము బుణజాతకము, భక్తిసార్థకయోగము, దేశాంతరప్రఖ్యాతి స్థానం మార్పు వివరములతో తీరుమానం అంత్యం కాలం వరకు భూత భవిష్యత్ వర్తమానంలో తెలుసుకొనగోరితే వెంటనే ఒక కార్డుపై మీకు యిష్టమగు ఒక పండు పేరున్ను, మీ యింటిపేరు, తండ్రిపేరు, మీపేరు సుమారు వయస్సుచేసి, (ఆడవారికి పెనిమిటిపేరు) కార్డు వ్రాసి హైందవాన్ను మీసరియగు అడ్రసుతో పంపితే 3 రోజులలో మీజాతకము వ్రాసి పంపుతాము యిందుకు ఛార్జీ వి పి తో సహా రు 3-12-0 లు మే— పంపే భోగట్టా సరిలేనిచో పైకముగావన్ను పరిశీలించి చూడుడు నవగహశాంతిగల సఖకట్టు పశీకరం

కొందరికి దుష్టనవగ్రహములవల్ల దశమధ్యంకలిగి విద్యాభిన్నం, ఉద్యోగ చిక్కులు, వ్యాపారనష్టములు, జాయింట్ అపకారం, లావాదేవీ రుణకారణం సర్కార్ వ్యవహార చిక్కులు, ఆటంకములు, వృత్తులు చెడిపోవడం బంధువులలో యితరులలోచేసేపనులలో శత్రువులు స్త్రీ వ్యతిరేకములు అనవసరఖర్చులు త్రిప్పట యింట్లోవారికి శరీరదోషములు సుఖంపోషణ తగ్గి, విచారములు, గృహవృద్ధితగుట యిలాంటి ఖర్మదోషములు గలవారికి యీ మశయాశనమ్మందం ఆమరియాత్ వల్ల 41 రోజులు సాధనతో తయారుచేయబడిన బీజ అక్షరములుగల నవగ్రహశాంతిగలసఖకట్టు వశీకరం పైదోషములకుగాను 3 సంవత్సరములు గ్యారంటీగా శాంతిపర్చి పనిచేయును యిందుకు ఛార్జి కాయితు వి పి తో సహా రు 7-10-0 లు ఆడవారికి గర్భరక్షకాసెని దోషమును ఎక్కు మొగపిల్లవారికి ఆడపిల్లలయి మోహాని దోషమును. సంతివిఘ్నలకు బాలగ్రహాలకు గ్యారంటీ తావీజాలు వున్నవి కోరేవారికి వివరములు తెల్పుతాము

యం ఇబ్రహీం ఖాన్, అస్ట్రోలజర్,

పొత్తూరువారితోట - గుంటూరు (యం అండ్ యస్ యం రైల్వే)

MAHAMAD IBRAHIM KHAN AsTROLOGER Patnurivari Thota GUNTUR

చెన్నపురి

మద్రాసు, అక్టోబర్ 24—

ఆర్యభవన్ హోటల్ ముందు కిషన్‌చంద్ దల్లారామ్ బట్టలదుకాణంముందు నిన్న సాయంకాలం పికెటింగ్ చేసిన నలుగురిని అరెస్టుచేశారు వీరందరు ద్రావిడకళగం సభ్యులని తెలుస్తున్నది

* * *

కామన్‌వెల్తు పార్లమెంటరీ రాయబారవర్గంలో ఇండియా ప్రతినిధి శ్రీ ఆర్ వెంకట్రామన్ (పార్లమెంటు సభ్యుడు) న్యూజిలాండ్ వెళ్ళనున్న సందర్భంలో నగర ప్రముఖులు మొన్న సాయంకాలం వుడ్‌లాండ్ హోటల్సులో విందుచేశారు శ్రీ టి టి కృష్ణమాచారి (పార్లమెంటు సభ్యుడు) శ్రీ ఎన్ గురుస్వామి (రైల్వే పనివారల ఫెడరేషన్ కార్యదర్శి) శ్రీ పి జి రెడ్డి (లేబర్ కమిషనర్), శ్రీ ఆర్ సూర్యనారాయణరావు (మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యుడు) ప్రభృతులు విందుకు హాజరైనారు శ్రీ వెంకట్రామన్ నిన్న వుదయమే ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు. అక్కడనుంచి న్యూజిలాండ్‌కు పయనమౌతారు

* * *

చెన్నపురిలోని బస్సు లారీ పనివారలు పి డబ్ల్యు డి గవర్నమెంటు లోయర్ సబార్డినేట్, హాస్పిటల్ పనివారలు, పెంకు ఇటిక పరిశ్రమ కార్మికులు అక్టోబర్ 25 వ తేదీ సాయంకాలం 5-30 గంటలకు రాయపేటలోని కాంగ్రెస్ మైదానంలో పెద్దసభ జరపనున్నారు చెన్నరాష్ట్ర మోటారు సాధారణ కార్మిక సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎమ్ సీతారామనాయుడుగారు అధ్యక్షత వహిస్తారు కార్మికులకు వసతి, ప్రావిడెంట్‌ఫండ్ పదుపాయాలు సమకూర్చడం గురించి, ఇతర సమస్యలు గురించి శ్రీ మాదభూషి అనంతశయనం అయ్యంగార్, శ్రీ బి. యస్ మూర్తి శ్రీ టి ఎస్ రామానుజం ప్రభృతులు ప్రసంగిస్తారు

* * *

సర్ ఎమ్ సి టి ముత్తయ్యచెట్టి హైస్కూలు తెలుగుసంఘం తొలి సమావేశం అక్టోబర్ 26 వ తేదీ గురువారం సాయంకాలం 4-35 గంటలకు స్కూలు భవనంలో జరుగబడుతుంది మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లి డిప్యూటీ స్పీకర్ శ్రీమతి అమ్మన్నరాజాగారు అధ్యక్షత వహిస్తారు

మద్రాసు అక్టోబర్ 23—

మద్రాసు విద్యాశాఖా మంత్రి శ్రీ కె మాధవ మీనన్ హైదరాబాద్ నుంచి నేటి సాయంకాలం అక్కడకు తిరిగి వచ్చారు

కొచ్చిన్, తిరువాన్కూర్ యూనియన్ విద్యాశాఖా మంత్రి శ్రీ పి గోవింద మీనన్ తిరువేంద్రం నుంచి ఇండియా లోని బెల్జియం రాయబారి ప్రిన్స్ డిలిగ్నే పతినమేతంగా బెంగుళూరు నుంచి నేడు చెన్నపురికి వచ్చారు

FREE PRIZE

GRAND REDUCTION OFFER FOR DEPAWALI

An English Alarm Table Clock given free on order of two watches in one packing



Watches displayed below are of genuine swiss make and full lever movement All the 15 Jewels watches are guaranteed for 6 years and the rest for 4 years A written guarantee certificate and a fine velvet box will be supplied free with each watch.



SIZE 10½"

801.	Chrome steel back 5 Jewels	25/
813	Chrome cent sec. 5 Jew.	28/
804.	Chrome steel back 7 Jewels	30/
805	Rolled gold 7 Jewels	39/
807	Chrome steel back 15 Jewels	48/
861	Water & shock proof 15 Jew.	62/

SIZE 7¾"

879.	Chrome steel back 5 Jewels	35/
880.	Rolled gold steel back 5 Jew	39/
882	Chrome steel back 15 Jewels	48/
883	Rolled gold 15 Jewels	61/
885	20 Microns gold 15 Jewels	68/



SIZE 6¾"

900	Chrome steel back 5 Jewels	34/
903	Rolled gold 5 Jewels	39/
905	Chrome steel back 7 Jewels	45/
911	Precision 15 Jewels	50/
896A	20 Microns gold 15 Jewels	68/



SIZE 8¾"

839	Chrome Steel back redium 7 J	30/
840.	Chrome steel back 15 Jewels	56/
841	Rolled gold 15 Jewels	66/
854.	Water and shock proof 5 Jew	44/
855.	Rolled gold 5 Jewels	48/
863	Water proof 15 Jewels	63/
865.	Rolled gold steel back 15 Jew	72/



SIZE 8¾"

870A	Chrome steel back 5 Jewels	33/
871A.	Rolled gold steel back 5 Jew	38/
876.	Chrome steel back 15 Jew	48/
877	Rolled gold st/back 15 Jew	55/

964 STYLISH ALARM TIMEPIECE 25/8
965 OFFICE TABLE CLOCK 23/-
966 ENGLISH ALARM TABLE CLOCK 23/8

Packing, Postage, Sales Tax Free

CARONA WATCH Co

POST BOX No 6729, CALCUTTA-7

సంగంబాకంలో తెలుగు పాఠశాల

శ్రీ వెంకటేశ్వర విద్యాలయానికి ప్రారంభోత్సవం

మద్రాసు, అక్టోబరు 24—

క్రిందటి శుక్రవారంనాడు నుంగంబాకం (చెన్నపురి) కృష్ణమాచారి రోడ్డులో "శ్రీ వెంకటేశ్వర విద్యాలయము" అని వ్యవహరించబడగల తెలుగు ప్రాథమిక పాఠశాలను మద్రాసు జిల్లా ఆంధ్ర కాంగ్రెసు కార్యదర్శి డాక్టర్ కె వి స్వామిగారు ప్రారంభోత్సవం చేశారు ఆ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ విద్యాలయ స్థాపకులయిన శ్రీ జి నరసింహమూర్తిగారి (లయోలా కాలేజి లెక్చరర్) కార్యదీక్షను ప్రశంసించి నుంగంబాకంలోని ఆంధ్రులెల్లరు తమ పిల్లలను ఈ విద్యాలయానికి పంపి మూర్తిగారి కృషి జయప్రద మయ్యేటట్లు చూడవలసిందని విజ్ఞప్తి చేశారు

సమావేశాధ్యక్షులు శ్రీ సి మల్లికార్జునరావుగారు ప్రసంగిస్తూ, తమ పిల్లలకు తెలుగు పట్నమైన చెన్నపట్నంలో తెలుగులో విద్యాబోధన చేసే పాఠశాలలకోసం గాలించి పడిన పాట్లను వివరించారు డివిజన్ కొక తెలుగు పాఠశాల నెలకొల్పితేకాని, తెలుగువారి యిబ్బందులు తీరవని వక్కాణించారు పట్నంలో తెలుగు విద్యాలయాలు నెలకొల్పడంలో శ్రీ నరసింహ మూర్తిగారు తీసుకొంటున్న శ్రమ వర్ణనాతీత మన్నారు

నుంగంబాకంలోని బీదవిద్యార్థులకు ఈ పాఠశాల బహుళంగా ఉపయోగించగలదనే ఆశాభావాన్ని శ్రీ చల్లా సత్యనారాయణ (లయోలా కాలేజీ లెక్చరర్) శ్రీ వేదాంతం మహరాజ శ్రీ గారలు ప్రకటించారు

నర్సుల సంఘం రాష్ట్రీయశాఖ

సర్జన్ జనరల్ చే ప్రారంభోత్సవం

మద్రాసు, అక్టోబర్ 24—

(ట్రెయిన్డ్ నర్సెస్ అసోసియేషన్ (శిక్షణ పొందిన నర్సుల సంఘం) చెన్నరాష్ట్ర శాఖకు మద్రాసు సర్జన్ జనరల్ డాక్టర్ జె సి డేవిడ్ నేటి సాయంకాలం మెమోరియల్ హాలులో ప్రారంభోత్సవం చేశారు. మారుమూల ప్రదేశాలనుంచి చికిత్స కోసం తండోపతండాలుగా వచ్చే ప్రజ నర్సులు చేస్తున్న సేవ అమోఘమని, వారు ప్రదర్శించే సహన సద్భావాలు అత్యంత శ్లాఘనీయమని ఆయన ఆ సందర్భంలో వక్కాణించారు

రాష్ట్రంలోని వైద్యశాలల ముఖ్యంగా జనరల్ హాస్పిటల్ నిర్వహణ విధానాన్ని సంస్కరించడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నదన్నాడు. ఆసుపత్రిలోనేకాక రోగులయింటికి వెళ్ళి చికిత్స చేయవలసి వుండడంవల్ల నర్సులకు కలుగుతున్న యిబ్బందులను ప్రస్తావించి త్వరలోనే ఈ అసౌకర్యం తొలగించబడగలదన్నాడు ప్రమోషన్లు యివ్వడంలో ఎక్కువ సర్వీసు కలవారికి అన్యాయం జరగకుండా శ్రద్ధ తీసుకోబడుతుందన్నాడు పెద్ద వైద్యశాలలలో నర్సులకు వసతిగృహాలు నిర్మించడానికి ప్రభుత్వం పూనుకొన్నదన్నాడు.

రాష్ట్రీయ సంఘం అధ్యక్షురాలు ఎమ్ ఎమ్ తంగరాజ్ సతీమణి, ఇంతకు పూర్వం సభికులకు స్వాగతం చెబుతూ, సంఘలక్ష్యాలను వివరించారు

సంఘ కార్యదర్శిని మిస్‌బుంద్ సంఘ నివేదికను సమర్పించి ఇప్పటివరకు 476 మంది సభ్యురాండ్రు చేరినారని తెల్పింది

మిసెస్ వాట్స్ వందన సమర్పణతో ఉత్సవం సమాప్తమైనది

కంట్రోల్ రద్దుకు అవకాశం

మద్రాసు ఆహార మంత్రి వివరణ

కోయంబత్తూరు అక్టోబర్ 24—

వచ్చే రెండు మూడు సీజన వరకు వర్షాలు సరిగా కురిసినట్లయితే ఆహార పదార్థాలపై కంట్రోల్సు తొలగించడానికి అవకాశం ఏర్పడగలదని నేడు మద్రాసు ఆహార శాఖా మంత్రి మిస్టర్ రోచ్ విక్టోరియా అన్నాడు.

కోయంబత్తూరులోని భారత వాణిజ్య మండలి తనకు సమర్పించిన మెమోరాండంకు సమాధానమిస్తూ పై విధంగా మిస్టర్ విక్టోరియా అన్నాడు:

గత మూడు సంవత్సరాలుగా వాతావరణ పరిస్థితులు విషమించినందునే ఈ సంవత్సరం కింత గడ్డుపరిస్థితి ఏర్పడిందని ఈ కారణంచేతనే ఇతరులపై ఆధారపడవలసిన అవసరం ఏర్పడిందని అటి సందర్భంలో ధాన్యం మేలురకం కాదని తగినంత సరఫరాకావడం లేదని కొన్ని ప్రాంతాలవారు ఫిర్యాదు చేసినా లాభంలేదని పున్న విల్వలను ప్రభుత్వం ఎంచిపెట్టుకున్నదని కూడా అన్నాడు

ఆహార పదార్థాల దిగుమతి సమస్యను గురించి ముచ్చటిస్తూ ఈ సంగతి నిర్ణయించవలసింది ఇండియా ప్రభుత్వమేనని అన్నాడు.

కోయంబత్తూరు జిల్లాలో అమలు జరపబడిన లెవీ ధాన్యసేకరణ విధానం గురించి ఈ వారంలోనే నిర్ణయం జరుగగలదని అన్నాడు

అమ్మకంపన్ను పూర్తిగా రద్దుకావడం కలలోని మాటయని చెబుతూ ఆహార పదార్థాలపై అమ్మకంపన్ను తొలగింపు సమస్యను ప్రభుత్వం పరిశీలించవచ్చునని అన్నాడు

ధాన్యం ధరలను పెంచాలని మెమోరాండంలో కోరబడింది

వ్యవసాయాదాయాలపై పన్ను విధింపుగాని జమీందారీలకు భూస్వాములకు స్వస్తిచెప్పడంగాని ఆర్థికంగా సాధ్యమైన విధానాలు కాకపోవడమేగాక వాటిని అతిజాగ్రత్తగా అమలుజరుపవలసిన అవసరం ఎంతేనికలదని ఆ మెమోరాండంలో వివరించబడింది

ఆంధ్ర రాష్ట్ర ధాన్యోత్పత్తిదార్ల మహాసభ ఈ నెల 31 వ తేదీ సాయంత్రం మూడు గంటలకు విజయవాడ ఆంధ్రరత్న భవనంలో జరుగుతుంది మహాసభను శ్రీ ఆచార్య రంగాగారు ప్రారంభిస్తారు

"విదేశాలలో అనవసరమైన ఖర్చు తగ్గించుకోవాలి"

—మెహతా కమిటీ నివేదిక సమీక్ష

(మన విలేకరి) బొంబాయి అక్టోబరు 23—

ఎగుమతులవల్ల వచ్చే ఆదాయాన్ని తగ్గింది అంచనా వేసుకోవడం ఇదివరలో జరిగినందువల్లను దిగుమతులు అనుకున్నంతగా జరగవేదట ఈ రెండింటివల్ల వాటిల్లిన సదావకాశాన్ని అధికోత్పత్తి విధానాలు ఇతోధికంగా అమలు జరపడానికి వినియోగించుకోవాలనేదే శ్రీ మెహతా కమిటీ నివేదికలో ప్రధానాంశంగా పరిగణించ దగిందని ఇక్కడ అభిప్రాయ పడుతున్నారు

దిగుమతుల కంట్రోల్సు దర్యాప్తుసంఘం నేడు ఇండియా ప్రభుత్వానికి అందజేసిన నివేదికలో ఈ విషయం ప్రధానంగా పేర్కొనబడింది దేశీయ వర్తక వాణిజ్యాలతో సంబంధమున్న అనేకమంది చేసిన సూచనలు చేర్చి ఈ నివేదిక రూపొందించబడింది. దేశంలో ఉత్పత్తులు పెరగడానికి తగినట్లుగా దిగుమతుల విధానం కట్టుదిట్టంగా అమలుపరచవలసిన అవశ్యకత నొక్కివక్కాణించబడింది

ఈ నివేదిక సారాంశాన్ని 'ఆంధ్రప్రభ' నిన్ననే సంగ్రహంగా ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే

ఆ నివేదిక సమగ్ర వ్యాసాన్నిగురించి వివరిస్తూ "ఆంధ్రప్రభ" బొంబాయి విలేకరి ఇలా వ్రాస్తున్నారు:—

విదేశవాణిజ్యం బడ్జెట్ తయారుచేయడం అనేది వాణిజ్యవిధాన నిర్ణయంలో మొదటి మెట్టు ఈ బడ్జెట్‌ను గురించి కమిటీవారు ఈ కింది అభిప్రాయాన్ని ప్రకటించారు —

ఎగుమతులకు సంబంధించినంతవరకు ఈ మధ్యను చాలాకాలంనుంచి ఆదాయాన్ని తక్కువగా అంచనా వేస్తున్నట్లు కనిపిస్తున్నది. ఇంక దిగుమతులు అంచనాలకంటె తక్కువగా జరుగుతున్నవి దీనికితోడు, పరిస్థితుల ప్రాబల్యాన్నిబట్టి ఇండియా విదేశవాణిజ్యం లాభదాయకంగా పరిణమించినా, ఎల్లప్పుడు పరిస్థితుల ప్రాబల్యంమీద ఆధారపడివుండటం మంచిదికాదు

స్టర్లింగ్ నిల్వల విడుదల పరిమితికూడా నానాటికీ తగ్గిపోగలదు అధ్యతనభావిలో ఎగుమతుల ఆదాయానికి దిగుమతులను పరిమితం చేయవలసి వస్తుంది. అందువల్లనే విదేశ వాణిజ్యం బడ్జెట్‌ను అంచనావేయడంలో "పీనాసి" తనం చూపారు

నెలకు సరాసరి 35 కోట్ల రూపాయల సరుకులు చొప్పున సంవత్సరంలో మొత్తం 420 కోట్ల రూపాయల సరుకులు ఎగుమతి జరుగుతున్నా ఇతరత్రా 130 కోట్ల రూపాయల విదేశాలనుంచి ఆదాయంరాగల అవకాశాలువున్నా నాలుగువందలకోట్ల రూపాయలకు మాత్రమే పారిశ్రామిక సరుకుల దిగుమతులు జరగాలని నిర్ధారణ చేసి స్టర్లింగ్ నిల్వల విడుదలవలనవచ్చే మొత్తాలను ఆహారధాన్యాల దిగుమతికి సరిపెట్టారు

అంతేకాదు ప్రభుత్వ వ్యవహారాలకింద, ప్రభుత్వం స్వంతఖర్చులకింద విదేశాలలో జరిగే వ్యయం నూరుకోట్ల రూపాయలకు పరిమితం కావాలని పేర్కొన్నారు

ఎగుమతులవల్ల వచ్చే ఆదాయం 510 కోట్ల రూపాయలను ఇలా పంపిణీచేసి మిగిలిన 50 కోట్ల రూపాయలను అత్యవసర వాడకాలకు రిజర్వుగా వుంచాలని వీరి చేసిన సూచన ప్రశంసార్హమైన దనక తప్పదు వాస్తవికతను గుర్తించడం వల్లనే వీరు ఈ చక్కని సూచన చేశారు

దిగుమతి సరుకుల పట్టిక

నేటి ఇన్‌ఫ్లేషన్ నివారణకు అధికోత్పత్తి ఒక్కటే పరిష్కార మార్గం దీనిని దృష్టిలో వుంచుకొన్నందువే, అధికోత్పత్తికి సహాయపడగల సరుకులను, అవసరావసరాల ప్రాతిపదికగా విదేశాలనుంచి దిగుమతిచేయవలసి వుంటుందని వీరు నొక్కివక్కాణించారు

దీనికిగాను వీరు తయారుచేసిన దిగుమతుల సరుకులపట్టికలో మొదటిరకం దిగుమతులలో ముడిసరుకులను చేర్చారు

దిగుమతి సరుకుల వరుసక్రమపట్టికను తయారుచేయడంలో ఆ సరుకు ఉపయోగం అది చేంగల కాలపరిమితి దేశంలో వాటికిగల సప్లయి సరుకు బాహ్యందర ప్రధానంగా పరిగణించాలని సూత్రీకరించి వీటిని మొదటిరకంలో చేర్చారు

యంత్రాలదిగుమతి విషయంలో వెంటనే పని ప్రారంభించడానికి వీలైనవాటిని మాత్రమే దిగుమతి చేయాలన్నారు

విడిభాగాలు, అదనపు యంత్రాలను దిగుమతి చేసి దేశంలో కల పాతయంత్రాలను తొలగించి, వీటిద్వారా నేటి ఉత్పత్తి సరళికి ఎలాంటి లోపం రాకుండా చూడాలని ఆలోచించి వీట్టిని రెండవ రకంలో చేర్చారు

ఇంక ప్రజల ఆరోగ్యం మనుగడకు సంబంధించిన కొనుగోలు సరుకుల దిగుమతిని మూడవ తరగతిగా పేర్కొన్నారు కొత్తయంత్రాలు మొదలగువాటి దిగుమతిని చివరరకంగా చేర్చారు

ఇది పారిశ్రామికులు సంతోషించవలసిన విషయం పాతయంత్రాల మరమ్మతుకు కావలసిన విడిభాగాలు విదేశాలనుంచి తెప్పించుకొనడానికి త్వరగా దిగుమతి లైసెన్సులు పొంది, సకాలానికి పని జరిగేటట్లు వారు చూచుకొనగలరు కూడా

ఆహార ధాన్యాల అధికోత్పత్తిని గురించి ఇండియా ప్రభుత్వం చేస్తున్న కృషిని కమిటీ గుర్తించడంవలనే వ్యవసాయ పరికరాల దిగుమతికి మూడవస్థానం యిచ్చారు కూడా

స్టర్లింగ్ నిల్వలనుంచి విడుదల చేయబడు మొత్తాలు, ఆహార ధాన్యాల దిగుమతులను పరిపోగలవని తలంచి ఈ ఏర్పాటు చేశారు కనక పారిశ్రామిక, వ్యవసాయ సమస్యలపై కమిటీవారు సమాన దృష్టిని కనపరచారని చెప్పక తప్పదు

ఆహార ధాన్యాల అధికోత్పత్తికి ప్రభుత్వ ప్రణాళికలు జయంపొంది పై ఎగుమతి దిగుమతి చేసిన వ్యవసాయ పరికరాలు ఆ ప్రణాళికలు దిగ్విజయం కావడానికి ఉపకరించిన సందర్భంలో ఈ పద్ధతిని కొన్ని సంవత్సరాల వరకు యథేచ్ఛగా అమలు జరపవచ్చు

ప్రజల ఆదాయంలో ఎక్కువభాగం ఆహారం కింద ఖర్చు అవుతున్నందున ఇన్‌ఫ్లేషన్ నివారణకుగాను ఆహార ధాన్యాల అధికోత్పత్తి కూడా అవసరమని వాటికి గుర్తించబడటం ముదావహం

వర్తక వాణిజ్యవేత్తలకు సంబంధించినంతవరకు కమిటీవారు చేసిన మరొక ముఖ్యసూచన ప్రభుత్వపారిశ్రామిక విధానాలు వాటిని అమలు పరచడానికి సంబంధించి వున్నది లైసెన్సు కాలపరిమితి ఇప్పటివలె ఆరునెలలుకాక సంవత్సరం వుండాలనే సూచన అందరికీ సంతృప్తి కలిగించినది లైసెన్సుల విధానంలో మార్పులవల్ల ఇదివరలో నష్టపోయినవారికి ఇది ధైర్యం కలిగిస్తుంది

ఓపెన్ జనరల్ లైసెన్సు సిస్టమ్‌ను అమలు జరుపుతూ వుండాలనిదా దీనిలో చేర్చబడే సరుకులను ఎక్కువకాలం దాని నిబంధనలు అమలుజరపడం వల్ల కూడా వర్తక వాణిజ్యాల అభివృద్ధికి అవసరమని మరొక సూచన చేశారు ఇది ప్రశంసనీయం దిగుమతుల లైసెన్సు నిబంధనలు క్రమక్రమంగా సడలించడం అవసరమన్నారు కూడా.

లైసెన్సులు సంపాదించడానికి అనేకదపాలు రాజధానికి వెళ్ళివచ్చి విసుగెత్తిపోయినవారికి ఉత్సాహం కలిగించాలనే ఆశయంతో కమిటీవారు కొన్ని సూచనలు చేశారు దిగుమతుల వ్యాపారం కంట్రోలు ఆఫీసులు, రేవులకలవోట్ల ఏర్పాటు చేయాలనేది దీనిలో ముఖ్యసూచన విధానాలను నిర్ణయించే బాధ్యత కేంద్రానికి వుండాలని, ఇంక లైసెన్సులు జారీచేసే అధికారం రాష్ట్రప్రభుత్వాలకు, తదితర అధికారులకు అప్పగింత పెట్టాలన్నారు

యంత్రాలు, విద్యుచ్ఛక్తి పరికరాల దిగుమతి లైసెన్సుల కాలపరిమితి మూడు సంవత్సరాలు వుండవలసిందేనని కూడా వివరించారు

న్యూఢిల్లీలోని దిగుమతుల ఛీఫ్ కంట్రోలర్ ఆఫీసులో లైసెన్సుల రిజిస్ట్రేషన్, అంతేల వివరాలు ఫిర్యాదులు, సమాధానం, శాఖలు వేర్వేరుగా వుండాలని కూడా వీరు సూచించారు.

దిగుమతుల వ్యాపారం కొత్తగా ప్రారంభించినవారి విషయంలో కమిటీ చేసిన సూచన పాతవ్యాపారస్థుల ఆమోదాన్ని పొందక పోవచ్చు దిగుమతి వ్యాపారంలో హెచ్చుమంది పాల్గొనడం మంచిదే కనక అధికసంఖ్యాకులకు అవకాశం కలిగించాలని వీరు తలంచివుండవచ్చు ఇలాంటివారి విషయంలో ఆదాయంపన్ను పరిమితిని అయిదువందల రూపాయలనుంచి 250 కి తగ్గించారు. వీరి వ్యాపారాన్ని గురించి బ్యాంకీలు సర్టిఫికేట్ అవసరం లేకుండా ఆడిటర్ సర్టిఫికేట్ సరిపోతుందని కమిటీవారు సూచించారు

కనక నివేదిక మొత్తాన్ని ఆమోదించడం జరిగినా, సూచనలను అమలుపరచడం అంత సులభమైన విషయంమాత్రం కాదని తలంచబడుతున్నది

సాదియా పట్టణానికి ప్రమాదం తప్పిందట

అస్సాంలోని దీబాంగ్ నది తగ్గుముఖం పట్టిందట

షిల్లాంగ్ అక్టోబర్ 23—

దీబాంగ్‌నదికి వచ్చిన వరదనీటిలో సగంవరకు మునిగిపోయిన సాదియా పట్టణానికి ఇప్పుడు ప్రమాదం తప్పిపోయిందని నేటిరాత్రి యిక్కడకు చేరిన వైర్లెస్‌వార్తద్వారా తెలుస్తున్నది నేటి ఉదయంనుంచీ వరదనీరు తీస్తున్నదట

"అస్సాం రైఫిల్స్" దళానికి చెందినసైనికులు తమ బారకాసులు నీట మునిగిపోకుండా చిన్న తిప్పకట్టలు వేసికొన్నారు పరిసర ప్రాంతాలలోని పెయ్యిమంది గ్రామస్థులనుకూడా వారు గతరాత్రి ప్రమాదంనుంచి తప్పించి వారికి ఆహార పదార్థాలను అందజేశారు

గతరాత్రి వాద్దుపోయిన తర్వాత వచ్చినవార్త ప్రకారం ఇటీవల భూకంపంవల్ల చాలా దెబ్బతినివున్న పాసీఘాట్ పట్టణం ఇపుడు వరద దెబ్బను యెదుర్కొనవలసి వచ్చేటట్లున్నదిట సియాంగ్ నదికి శనివారంనాడు వరదవచ్చి నీటిమట్టం ఏడు అడుగులు పెరగడంతో ఈ ఉపద్రవం వచ్చింది

వానీఘాట్‌ను తక్కిన అస్సాంతో కలుపుతున్న కోటోరొడ్డుకు పెక్కు ప్రాంతాలలో గండ్లు పడినాయి కోటో రాంగ్‌దాయి. సియాంగ్ నదులు పొంగడంవల్ల దాటడానికి అలవికాకుండా వున్నాయి

"హేతుబద్ధులుకండి"

విద్యార్థులకు టాండన్ జీ హితబోధ

అలహాబాద్ అక్టోబర్ 23—

తమ విజ్ఞానాన్ని అనుభవాలను ప్రపంచ మానవసేవలో ప్రవర్తింపజేయవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షుడు బాబూ పురుషోత్తం దాస్ టాండన్ ఇక్కడ అగర్వాలా విద్యాలయ విద్యార్థి సంఘానికి ప్రారంభోత్సవం చేస్తూ విద్యార్థులకు వాతబోధ చేశాడు.

మతగ్రంథాలలో, మతాచారాలలో విద్యార్థులకు మూఢ విశ్వాసాలు వుండగూడదని ఆయన హెచ్చరించాడు ప్రతిదానిని హేతువాద దృష్టితో పరిశీలించాలని ఆట్టి పరిశీలనకు నిల్చిన వాటినే అనుసరించాలని, విలువనివాటిని తోసివార వెయ్యాలని ఆయన ఉప్పోదించాడు

ఉపాధ్యాయులను గౌరవించాలని చెపుతూ, ఉపాధ్యాయులు చెప్పేదానిని ఒకవేళ విద్యార్థులు ఏకీభవించలేకపోతే పోవచ్చునని అవి గాయ భేదాలు అగౌరవానికి దారితీయరాదని ఆయన అన్నాడు.

"ఉచితజ్ఞతతో సామరస్య సాధన"

మైసూరు శాసన సభ్యులకు రాజాజీ ప్రబోధం

బెంగుళూరు అక్టోబర్ 23—

మైసూరు లెజిస్లేటివ్ అసెంబ్లీలో శ్రీ సి రాజగోపాలాచారిగారు నేటి సాయంత్రం గాంధీ మహాత్ముని చిత్రపటాన్ని ఆవిష్కరించారు ప్రధాన సిద్ధాంతాలను సున్నితా అప్రధానమైన సిద్ధాంతాలకు ప్రాధాన్యమివ్వవద్దని ఆయన ఈ సందర్భంలో ఉపన్యసించారు ఇందువల్ల సామరస్యం యేర్పడుతుందని చెప్పారు ఆయన ఇంకా కిందివిధంగా అన్నారు

'శాసనసభ్యులు, తదితరులుకూడా గాంధీ మహాత్ముని ఆదర్శాన్ని అనుసరించాలి సరసత కారుణ్యం, మర్యాద మున్నగువాటికి ఆయన లక్ష్యభూతుడుగా కనబడేవాడు ప్రధాన విషయంలో పట్టుపడుతూ తక్కినవాటిల్లో పట్టువిడుస్తూ ఆయన ప్రతిపక్షుల మన్ననలను చూరగొనేవాడు బెంగుళూరులోను మద్రాసులోనుకూడా ఇదివరకు నేను రెండుమూడుసార్లు చెప్పాను గాంధిమహాత్ముని చిత్రపటాలను ఆవిష్కరించమన్నప్పుడల్లా నాబోటివారికి ఎంతో దుఃఖంకలుగుతుంది ముమ్మూర్తులా ఆయనను పోలివున్న చిత్రపటాన్ని చూచినప్పుడు దానికి ప్రాణప్రతిష్ఠ జరిగితే ఎంత బాగుండునని వేదన కలుగుతుంది

ఈ చిత్రపటాన్ని రచించిన చిత్రకారునికీ దీనిని అందజేసినవారికీ నా అభినందనాలు కాని ఇక్కడ చిత్రపటాన్ని వ్రేలాడగట్టినంతమాత్రం చేతనే తీరిపోలేదు మహాత్మునికి యిష్టం లేని పనులకు శాసనసభ్యులు పూనుకోకూడదు వోటర్ల అభీష్టానుగుణంగానే మీరు ప్రవర్తించాలి

"పన్నుల భారానికి భయపడకండి"

వ్యాపారస్థులకు రాజాజీ ఉద్బోధ

(మన విలేకరి)

బెంగుళూరు, అక్టోబర్ 23—

నిర్మాణాత్మకమైన కృషి జరిపేవారే ఈ రోజులలో దేశభక్తులుగా పరిగణించబడగలరని శ్రీ సి రాజగోపాలాచారిగారు నేడిక్కడ ప్రకటించారు బెంగుళూరు పరిసరాలలో నెలకొల్పబడిన ఎలక్ట్రికల్ కెమికల్ వర్క్సుకు ప్రారంభోత్సవం చేస్తూ ఆయన ఇలా అన్నారు

ఆహారపదార్థాలను కానీ పారిశ్రామిక వస్తువులను కానీ ఉత్పత్తిచేసేవారు, కళా సృష్టిచేసేవారు-మొత్తానికి ఏదో ఒకదానిని సృష్టిచేసేవారే ఇకముందు దేశభక్తులుగా పరిగణించబడుతారు

"ప్రభుత్వానికి చెల్లించవలసిన పన్నులను చెల్లిస్తూ వాటాదార్లకు చెల్లించవలసిన డివిడెండ్లను వారికి చెల్లిస్తూ దీక్షతోపనితో వ్యాపారం సాగించవలసిందని వ్యాపారస్థులకు నా విజ్ఞప్తి పన్నుల భారం పెరిగిపోతున్నదని భయపడకండి ఈ రోజులలో ప్రపంచం మొత్తంపై వ్యాపారసుప్రతి సహాయాన్ని ప్రభుత్వంనుంచే అపేక్షిస్తున్నారు ముఖ్యంగా ఇండియాలో మహత్తరమైన పునర్నిర్మాణ కార్యక్రమం జరగవలసివున్నది అందువల్ల పన్నులంటే కావమన్నట్లుగా వ్యాపారస్థులు భావించ కూడదు తమకు వస్తున్న ఆదాయంలో 90 వ వంతును వారు సంతోషంగా ప్రభుత్వానికి యిచ్చేయాలి ప్రభుత్వం చేస్తున్నదంతా వారి క్షేమంకోసమే కదా!

"ఇండియా ఈ నాడు విదేశాలకు ముడి పదార్థాలను పంపడం తగ్గించింది జీవితావసర వస్తువుల దిగుమతి మాత్రం ఎక్కువైనాయి అందువల్ల ఎలక్ట్రో కెమికల్ వర్క్సును ప్రారంభించినందుకు నాకు సంతోషంగా వున్నది '

అంతకు పూర్వం ఆయన రాజాజీ నగర్ ను చూచి చాలా సంతోషించారు ఆయన పేరటనే ఇది నిర్మించబడింది.

"ఫ్రెంచి ఇండియాలో రెఫరెండం అనవసరం"

పుదుచ్చేరి అక్టోబర్ 23—

"ఇండియాలోని ఫ్రెంచి భూభాగాలను ఇండియాలో కలిసి వెయ్యడానికి రెఫరెండం అక్కరలేదు రెఫరెండం కావాలని కోరేవారు ఇకనైనా నోరు మూసుకోవడం అవసరం" అని పుదుచ్చేరి లీసీకరణ సంఘసభ్యుడు శ్రీ డి మునిస్వామి ఒక ప్రకటన చేస్తూ హెచ్చరించాడు

ఫ్రెంచి ఇండియాలో, ఫ్రెంచి ప్రభుత్వానికి జోహుకుం చేసేనాయకులు కొందరు లోగడ మద్రాసులో చేసిన ప్రకటనలకు జవాబుగా ఆయన పై ప్రకటన చేశాడు

త్వరలోనే ఏ హడావిడీ లేకుండా ఈ భాగాలను ఇండియా ప్రభుత్వానికి అప్పగించకపోతే ఫ్రెంచి ప్రభుత్వం తీవ్రమైన ప్రజా విప్లవాలను ఎదుర్కొనవలసి వుంటుందనికూడా శ్రీ మునిసామి పేర్కొన్నాడు

కాంగ్రెసునుంచి వైదొలగడానికి వందమంది ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్‌వాదుల నిర్ణయం

మురాదాబాద్ అక్టోబర్ 22 —

మురాదాబాద్ కాంగ్రెస్‌వాదులు జిల్లా గ్రామాభివృద్ధి బోర్డు అధ్యక్షుడు శ్రీ వ్యాసదేవసింగ్, హకీం అన్సారీ మొదలగు ముఖ్యులతోసహా 100 మంది కాంగ్రెస్‌ను విడిచిపెట్టడానికి నిర్ణయించుకున్నారు వీరంతా 'పీపుల్స్ కాంగ్రెస్' లో చేరతారట

అధికారంలో గల కాంగ్రెస్‌వారు అవలంబిస్తున్న విధానాలపట్ల అసంతృప్తే ఈ నిర్ణయానికి కారణమని తెలుపబడింది

రేడియో

(గురువారం, అక్టోబరు 26)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 6 55 ప్రాతఃస్మరణం 7.0 తెలుగున వార్తలు 7 15 మధుర మణి అయ్యర్ (రికార్డులు) 7 30 కె కామేశ్వరి (గాత్రపాట) 8.0 ఆంగ్లమున వార్తలు 8.15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా

మధ్యాహ్నం 12.30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం 1-0 చిత్రవాణి (రికార్డులు), 1 30 ఆంగ్లమున వార్తలు, 1.40 వాండీలో వార్తలు 1.50 తెలుగున వార్తలు, 2.0 విలయవిద్వాంసుడు (వయొలిన్): 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం: 4.0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం.

సాయంత్రం 5.30 కె కామేశ్వరి (గాత్రపాట) 6.0 ఆంగ్లమున వార్తలు 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6.20 గీతమంజరి (రికార్డులు) 6.30 గ్రామస్థుల కార్యక్రమం స్వతంత్ర భారత—గేయము వ్యవసాయగోష్ఠి విశేషాలేమిటి? ప్రకటనలు, ధరలు వాతావరణం, 7.0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామస్థుల కార్యక్రమం నాటికా గీతావళి 7.30 వాద్యసంగీతం (రికార్డులు) 7.45 సంగీత సంప్రదాయ ప్రకాశనము గుప్పడిన కీర్తన పద్ధతులు—ప్రసంగము పోలవరపు రామచంద్రరావు 8.0 త్యాగరాజు—రూపకము రచన పుటి ఆంజనేయశర్మ: 8 15 మద్రాసు వలె 9.0 ఆంగ్లమున వార్తలు; 9.30 ప్రసార సమాప్తి

మద్రాసు

(ఏ)

211 3, 31 28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం 7-30 ఎ రామమూర్తి (గాత్రపాట) 8.0 ఆంగ్లమున వార్తలు.

211 3 41 32 మీటర్లలో మధ్యాహ్నం 1-0 మహిళామండలి కార్యక్రమం, 1-30 ఆంగ్లమున వార్తలు: 1-40 హిందీలో వార్తలు, 1-50 ఫిలిం సంగీతం (రికార్డులు) 2-10 మద్రాసు బి వలె 4.30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు)

211 3 49 30 మీటర్లలో సాయంత్రం 5-30 ఎ కదిర్‌వేలు పిళ్ళె (నాదస్వరం); 6.0 ఆంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లమున); 6.20 ఎన్ ముత్తు మీనాక్షి; 7.0 విలయ విద్వాంసుడు (క్లారినెట్) 7.45 గీతమంజరి (రికార్డులు) 8.0 మద్రాసు బి వలె, 9.0 ఆంగ్లమున వార్తలు, 9.30 మద్రాసు 'బి వలె 10.0 పాశ్చాత్య సంగీతం (రికార్డులు) 10 30 ప్రసార సమాప్తి

(బి)

270 3, 41 32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు 7.15 కె బి సుందరాంబాళ్, 7.30 మద్రాసు ఎ వలె

270 3 31 28 మీటర్లలో మధ్యాహ్నం 12.0 కార్మికుల కార్యక్రమం 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం, 1.0 గీతమంజరి (రికార్డులు): 1.30 మద్రాసు "ఏ"వలె 1.40 ఫిలిం సంగీతం (రికార్డులు); 1.50 తెలుగున వార్తలు 2.0 విలయవిద్వాంసుడు (దిల్‌రుబా), 2.15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం, 4 0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4.30 మద్రాసు ఎ వలె

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6.0 నుండి 7.0 వరకు; 60 98 మీటర్లలో 5.30 మద్రాసు 'ఎ వలె 6.20 సాయం సంగీతం 6.30 గ్రామస్థుల కార్యక్రమం" స్వతంత్ర భారత—గేయము వ్యవసాయగోష్ఠి విశేషాలేమిటి? ప్రకటనలు ధరలు, వాతావరణం, 7.0 తెలుగున వార్తలు; 7.15 గ్రామస్థుల కార్యక్రమం నాటికా గీతావళి; 7-30 వాగ్గేయకారిణి ఇన్సూరెన్సు ఏజెంట్ —ప్రసంగము ఎమ్ నరసింహమూర్తి 7.45 మద్రాసు "ఎ"వలె, 8.0 ఆంధ్రదేశ జానపద గేయాలు: 8-15 మద్రాసు ఎ వలె, 9-30 మధుర టి సేతురామన్; 10 0 సినిమా పాటలు (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి

హైద్రాబాద్

411 0 మీటర్లలో: ఉదయం 6-55 ప్రాతఃస్మరణ 7.0 తెలుగున వార్తలు; 7-15 ఎమ్ ఎస్ సుబ్బలక్ష్మి 8.0 ఆంగ్లమున వార్తలు, 8-15 ఎమ్ ఎస్ సుబ్బలక్ష్మి 8-30 బిస్మిల్లా పార్టీ షహనాయ్‌ఎవర్ జౌన్‌పురి; 9.0 ఉర్దూలో వార్తలు

మధ్యాహ్నం 12-30 (క్యాలేప్ గీత్‌తక్ రికార్డులు): 12-50 మహారాష్ట్రమున వార్తలు 1.0 శ్రీ సంసార: 1-30 ఆంగ్లమున వార్తలు: 1-40 పుంలక్ష్మి (రికార్డులు): 1.50 తెలుగున వార్తలు

సాయంత్రం 5-30 బాలవినోదం నిర్వహణ అన్నయ్య, పీపీ స్వామిము ఆఫీస్- మేఘాలు —ప్రసంగము శాంతానికు మించిన పని—స్కెచ్, రచన: ఎస్ లింగమూర్తి, బాలగోష్ఠి 6.0 ఆంగ్లమున వార్తలు: 6-10 స్థానిక ప్రకటనలు, 6-20 బిస్మిల్లా పార్టీ (షహనాయ్‌పర్ పూరియధనశ్రీ), 6-45 గ్రామసీమ గీతావళి 7.0 తెలుగున వార్తలు, 7-15 'గ్రామసీమ' వచ్చే మాసానికి రైతులకు సూచనలు—ప్రసంగము ఎద్దావళి విశేషాలు మార్కెట్ ధరలు వాతావరణం 7.45 కన్నడమున వార్తలు: 8-0 ఉర్దూలో వార్తలు 8 15 సంసార చక్ర— ఉర్దూలో ప్రపంచ వార్తసమీక్ష: 8 30 కళ్యాణరాకర్త రికార్డులు (రికార్డులు): 9 0 ఆంగ్లమున వార్తలు, 9-15 హిందీలో వార్తలు; 9 30 బిస్మిల్లా పార్టీ (షహనాయ్), 10-15 ప్రసార సమాప్తి

బొంబాయిలో ఇద్దరి మరణం

బొంబాయి, అక్టోబరు 23—

జూహూ విమానాశ్రయంవద్ద ఒక మోటారు లారీ ఢీకొనడంవల్ల ఇద్దరు మరణించారు ముగ్గురికి గాయాలు తగిలినవి

అట్లాంటిక్ రాజ్యాల దేశరక్షణ శాఖమంత్రుల సమావేశంలో పాల్గొనడానికి ఉత్తరఅట్లాంటిక్ డిప్యూటీల కౌన్సిల్ అధ్యక్షుడు స్పాఫర్డ్ వాషింగ్టన్ వెళుతున్నాడు

మనోరంజితమైన మైసూర్ M R జట్టప్పావారి శ్రేష్ఠమైన ప్రేమలీలా ఊదు వత్తులు

ఏమారిజిని అగర్‌స్పెషల్ జవ్వాజి అంబర్‌స్పెషల్

ది యునైటెడ్ కన్‌సర్న్

54, బందర్ వీధి, మద్రాస్ 1.

ది యునైటెడ్ కన్‌సర్న్ మద్రాసు బ్రాంచి సత్యనారాయణ పురం విజయవాడ

కాళ్ల దురదలు

3 రోజుల్లో నిర్మూలనము

మీకు వెళ్లిగలిగించేంతగా కాళ్లలో దురదలు, మంటలు పుండ్లుగలవా? చర్మము పగుళ్లబారి, పొట్టుపోతూ నెత్తురు కారుచున్నదా ఇందుకు కారణం ఒక పురుగు ఇది [illegible] గలదు అనేక పేర్లతో అథలెట్‌ఫుట్, సింగపూరు తీట దాకలితీట - [illegible] పురుగును చంపితేగాని దురదలు తగవు కొత్తగా కనిపెట్టబడిన నిక్సొడెర్మ్ మందును 7 నిముషాల్లో పూయుమా 24 గంటల్లో పురుగును చంపుతుంది కాలిలోని జబ్బుగాక ఎక్జీమా మొటిమలు కురుపులుతామర వగైరాలను తేలికగా త్వరలో పోగొట్టును అట్లా పోలేదని బుజువుచేస్తే ఖాళీ ప్యాకెజి ఎంపినవెంటనే సొమ్ము వాపసు చేయబడుతుంది మీ కెమిస్టునుండి నేడే మీరు కొని చర్మవ్యాధులకు మూలకారణాన్ని తొలగించుకొండి చర్మవ్యాధులకు నిక్సొడెర్మ్ పూసీ

Nixoderm నిక్సొడెర్మ్ చర్మవ్యాధులకు

సహజ సౌందర్యం

వేలకొలది స్త్రీలు ప్రతిదినం కామిని యా ఆయిల్ ఉపయోగించి వారి శిరోజాలు పొందర్యాన్ని పెంపొందించ జేసుకుంటున్నారు అది కుంతలాలు పొడుగుగా పెరగడానికి తోడ్పడుతుంది. మెదడుకు చలవనిస్తుంది బుద్ధి నైర్మల్యం కలిగిస్తుంది.

కామినియా ఆయిల్ రిజిస్టర్డు

ఉచిత సాంపిల్‌సీసాకు ఒకఅణా స్టాంపు పంపండి

ఆటో దిల్ బహార్ రిజిస్టర్డు

మనోహరమైన పరిమళ ద్రవ్యం

ప్రాచ్యదేశీయులకు ఉల్లాసం కలిగించేది ఈ పరిమళం అత్యంతాకర్షణీయమైనది దీని పరిమళం ఎంతకూ తగ్గకుండా చాలాకాలం నిలిచివుంటుంది. ఉచిత సాంపిల్‌సీసాకు 4 అణాలస్టాంపు పంపండి.

అందరు పెర్‌ఫ్యూమరీ వర్తకులవద్దను, కెమిస్టులవద్దను అమ్మబడుచుండి

హోల్ ఏజెంట్లు

ఆంగ్లో - ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ — బొంబాయి 2.

గాంధి హోమియో హాల్

మేజిస్ట్రేటు కోర్టువద్ద, కాకినాడ

అనేక యోగ్యతాపత్రములుపొంది చౌకఅయిన మా 72 రకముల హోమియో పేటెంటు ఔషధములను అన్నివ్యాధులకు ఉపయోగింపుడు

అంతటా స్టాకిస్టులు కావలెను

కుష్టు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం.

జి వి రెడ్డి అండ్ కో. ధన్వంతరాశ్రమము గోపాలపురం తూర్పు గోదావరి జిల్లా

నల్లని శరీరాన్ని తెల్లపరుచును!

భారతదేశ ప్రాచీన శాస్త్రమే ప్రస్తుతము. అమెరికాలోను యూరోపు దేశములోని దేశములలోను జరుగు శాస్త్రీయపరిశోధనలకు మూలాధారం లైపర శాస్త్రములో ఇంతవరకెన్నాడూ కని విని ఎరుగని పరిశోధన—హార్ క్రీము ఈ క్రీము నల్లని శరీరాన్ని అద్భుతంగా తెల్లపరుచును ముఖానికి కాంతినిచ్చును నలుపులు మచ్చలు మొటిమలు వగైరాలు 24 గంటలలో పోగొట్టును మంచి సువాసన గలది పెద్దబుడ్డీ రూ 3/-, చిన్నబుడ్డీ రూ 1/-. పోస్టేజి 0-12 0 ప్రత్యేకం

(ఇంగ్లీషులో వ్రాయండి)

AMERICAN TRADING CORPORATION, (A P) PULL BANGASH DELHI



వాటిని వేగముగా పరుగెత్తునట్లు చేయుటకై

GENUINE Ford PARTS

వాడండి. శ్రద్ధతో చేయబడినవి చక్కగా సరిపడుచు ఎక్కువ కాలము మనును

తిండిగింజలు లేక విజయవాడ తాలూకా ప్రజల కడగండ్లు

తక్షణసహాయానికి అపరన

విజయవాడ, అక్టోబర్ 24—

విజయవాడ తాలూకా కాంగ్రెసు కార్యవర్గ సమావేశం శ్రీ అక్కినేని భాస్కరరావుగారి అధ్యక్షతను 16 వ తేదీ మధ్యాహ్నం రెండు గంటలకు ఎళ్ళిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు కార్యాలయంలో జరిగింది

నూతనంగా ఎన్నికయిన కాంగ్రెసు పంచాయతీదార్లను కాంగ్రెసు సేవకులను ఆయా ఫిర్కాలతో సమావేశపరచుటకు తీర్మానించారు.

ప్రస్తుతం విజయవాడ తాలూకాలోని వివిధ గ్రామాలలో బియ్యం దొరకనందువల్ల విపరీతమైన ధరలవల్ల ప్రజలు ప్రాణములు నిలబెట్టుకొనుటయే కష్టమై దుర్భర జీవితమును గడుపవలసివస్తున్నదని, కాన యితరచోట్లనుండి ఆహార ధాన్యాలను దిగుమతి చేయించి సక్రమమైన ధరకు నిర్ణయించి అందజేయగలం యేర్పాట్లుచేసి ప్రజలను కాపాడవలసినదిగా ప్రభుత్వంవారిని అర్థించారు

ప్రాథమిక వాణిజ్య ధర్మములనుకూడా పాటించక, జీవితావసర వస్తువులధరలు విపరీతంగా పెంచుట, దొంగవిర్యాలు చేయుట మొదలగు నీతిబాహ్యమగు పనులనుచేస్తూ ప్రజాజీవితమును దుర్భరం చేస్తున్న సంఘవిద్రోహులను "ప్రజాద్రోహులుగా ప్రకటించి, వారిపై తీవ్రమైన కఠినచర్యలు తీసుకొనవలసినదిగా ఈ కమిటీవారు ప్రభుత్వాన్ని కోరారు.

అస్సాం రాష్ట్రంలో భూకంపంచే వివరీతమైన బాధలకులోనైన ప్రజలయెడ ఈ కమిటీవారు తమ సంతాపం వెల్లడిస్తూ అస్సాం గవర్నరునిధికి రూ. 20/- విరాళం పంపడానికి తీర్మానించారు విరాళాలిచ్చి అస్సాంప్రజలకు తోడ్పడవలసినదిగా తాలూకా ప్రజలకు విజ్ఞప్తిచేశారు

కమ్యూనిస్టుల హింసాకార్యాలవల్ల దుర్బలులు వికలాంగులు అయిన వ్యక్తులకు, ప్రాణాలు గోల్పోయినవారి కుటుంబములకు వస్త్రపరిహారమిచ్చి సహాయపడవలసినదిగా ప్రభుత్వానికి విజ్ఞాపన చేశారు

సాలూరు తాలూకాలో ఆహార పరిస్థితి

సర్దార్ గౌతు లచ్చన్నగారి పరిశీలన

సాలూరు, అక్టోబర్ 21—

ఉత్తర విశాఖ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు సర్దార్ శ్రీ గౌతు లచ్చన్న (యమ్.యల్.ఏ.) గారు శ్రీ కె. హరికృష్ణ దొరగారితో కలిసి సాలూరు తాలూకా పర్యటనకై నిన్న ఇచ్చటకు విచ్చేసినారు సర్దార్ లచ్చన్నగారు రావడంతోనే తొలి పాచిపెంట గ్రామం వెళ్ళి అక్కడ యేర్పాటు చేయబడ్డ బహిరంగ సభలో పాల్గొన్నారు

ఆటుపిమ్మట తాలూకా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కూనిశెట్టి వెంకటనారాయణదొర, తాలూకా డిప్యూటీ తహశీల్దారు శ్రీ యన్.వి. రమణారావు నాయుడు బి.ఏ బి.యల్., గార్లతో కలసి మక్కువగ్రామం వెళ్ళారు. ఆ గ్రామంలో యేర్పాటు చేయబడిన సమావేశంలో చుట్టుపట్ల గ్రామాలనుంచి వచ్చిన వేలకొలది ప్రజలు పాల్గొని సర్దార్‌గారి ఉపన్యాసాన్ని శ్రద్ధతో విన్నారు అక్కడకు వచ్చిన ప్రజలు మాకు సక్రమంగా రేషను సప్లయి కావుండా వున్నదనీ, కాకుండా, మక్కువ గ్రామానికి అనుకొనియున్న గ్రామాలన్నిటికీ ఒకే రేషను షాపు ఇచ్చినారనీ, ఒకరోజు పని మానుకొని రేషనుకు వస్తే తీరా రేషు పొమ్మని కబరుగ్గాడ తారనీ ఫిర్యాదు చేసినారు.

ఆ వెంటనే లచ్చన్నగారు జిల్లా కలెక్టరువారికి ప్రస్తుత పరిస్థితి తెలియపరుస్తూ యీ దుస్థితిని తొలగింపవలసినదని కోరుతూ ఒక టెలిగ్రాం పంపించారు

తదుపరి స్థానిక హైస్కూలులో తాలూకా కార్యకర్తల సభలో శ్రీ లచ్చన్నగారు ఉపన్యసించి బొబ్బిలికి బయలుదేరి వెళ్లారు.

16 వారాలనుంచి బియ్యంలేని రేషన్‌డిపో

కొప్పురావూరు, అక్టోబర్ 20—

స్థానిక వెనుకబడిన జాతులసంఘం అధ్యక్షులు శ్రీ కొండూరు హనుమంతరావుగారిలా వ్రాస్తున్నారు :

గుంటూరు తాలూకా కొప్పురావూరు రేషన్ డిపోకు జూన్ నెలలో మాత్రం పదిబస్తాల బియ్యం వచ్చినవి మళ్ళీ యీరోజు వరకు బియ్యంగానీ, జొన్నలుగానీ, ఏదితర ఆహార పదార్థాలుగాని ఏమీలేవు.

ఇతర గ్రామాలనుండి మూటలతో తెస్తున్న బియ్యం రూపాయకు 11 గిద్దల వంతున అమ్ముతున్నారు అధిక జనసంఖ్య వ్యవసాయ కూలీలు వెనుకబడిన జాతులవారు. కావున, హెచ్చుధరకు బియ్యం కొనలేక, పేరుకనగకాయలు తినిగాని, పస్తులుపడిగాని కాలం గడపవలసి వస్తున్నది ఫిర్కా తాలూకా సప్లయి ఆఫీసర్లకు ఎన్నిసారులు చెప్పుకొన్నను ప్రయోజనం లేకపోయింది

భారత ఆహార డిప్యూటీ మంత్రి శ్రీ మోసలికంటి తిరుమలరావుగారికికూడా యీ విషయం విన్నవించాము 16 వారాలనుంచి బియ్యం సప్లయి కానందువల్ల బీదలు చాల అల్లాడిపోతున్నారు జిల్లా ఆహారాధికారులకు ఇదంతా అతిశయోక్తిగా తోచినచో, వెంటనేవచ్చి స్వయంగా పరిస్థితులను తెలిసికొని మా రేషన్‌డిపోకు ఆహార పదార్థములను సప్లయిచేసి క్షామబాధనుండి ప్రజలను కాపాడ కోరుచున్నాను"

సభలు : సమావేశాలు

విశాలాంధ్ర మహాసభ కార్యవర్గ సమావేశం మద్రాసులో 28-10-50 తేదీన ఉదయం తొమ్మిదింటలకు గివెన్సు హెంటువార్స్ (ఫెంటుహౌస్) పందిలి శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి ఇంటలో జరుగుతుందని కార్యదర్శి తెలియచేస్తున్నారు

"పేదల మేలుకే కంట్రోల్స్"

హిందూపురం సభలో చెన్నరాష్ట్రం ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజాగారి వివరణ

(మన విలేకరి)

హిందూపురం అక్టోబరు 23—

పేదసాదల కూలీజనుల, ఎటువానుల ప్రాణాలను నిలబడం కొనమే ధాన్యసేకరణ ధరల కంట్రోలు అత్యవసరమైనవని నిన్న హిందూపురంలో జరిగిన బహిరంగసభలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పూసపాటి కుమారస్వామిరాజాగారు నొక్కి వక్కాణించారు. మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు కాంగ్రెస్ విధానాలను గురించి, దేశంలోని వివిధ రాజకీయ పార్టీలకార్యక్రమాలను గురించి ప్రసంగించారు సోషలిస్టు పార్టీ ఆశయాలు వద్దతులు భారతదేశానికి ఏవిధంగానూ తగినవికావని చెప్పారు.

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పూసపాటి కుమారస్వామిరాజాగారు నిన్న ఉదయం బెంగుళూరు మీదుగా యిచ్చటికి వచ్చారు ఆయనవెంట శ్రీ నీలం సంజీవరెడ్డిగారును వచ్చారు

మధ్యాహ్నం శ్రీ కుమారస్వామి రాజాగారు లేపాక్షి దేవాలయాన్ని దర్శించారు శ్రీ కల్లూరు సుబ్బారావుగారు ముఖ్యమంత్రికి దేవాలయంలోని కుడ్య చిత్రాలనుచూపి వాటినిగురించి చెప్పారు

తరువాత దేవాలయంలో సభ జరిగింది. గ్రామ పంచాయతీబోర్డువారు మంత్రికి సన్మాన పత్రం సమర్పించారు దానిలో వారు దిగువవిజ్ఞప్తిచేశారు

"బహుపురాతన పట్టణాలలో ఒకటి అయిన లేపాక్షి ఒకప్పుడు మహోన్నతదశతో విలసిల్లినది నేడు ఈ గ్రామం అన్ని విధాల దుస్థితిలో వున్నది

ఈ గ్రామాన్ని పునర్నిర్మించడానికి ప్రభుత్వం పూనుకోవాలి ఇక్కడ వర్షాలు తక్కువ కనుక యిచ్చటి తరీభూములకు బావులపైనే ఆధారపడవలసి వున్నది. కాన బావులను ఎక్కువగా త్రవ్వించాలి సన్నిధీలు, తక్కావీ ఋణాలు యివ్వడమే గాక, పేద రైతులకు ఉచితంగా బావులుత్రవ్వించి పెట్టాలి పశుజాతి అభివృద్ధికి, పశువుల మేతకు ఈ గ్రామానికి సమీపంలో 300 యకరాల బీడు భూములు కేటాయించాలి, పెరుగుతున్న చెట్లను నరికి పశువులను మేపేవారికి పొలాల కంచెలను తొలగించి పంటనాశనం చేసేవారికి కఠినశిక్ష విధించాలి వేరుసెనగపిండి యావత్తు కంట్రోలుచేసి ఎరువులకు, ఎరువులకు సప్లయి చెయ్యాలి ఈ గ్రామానికి 80 బావులకు విద్యుచ్ఛక్తి కావలసివున్నది వెంటనే హిందూపురంనుంచి విద్యుచ్ఛక్తి సరఫరా చేయించాలి"

లేపాక్షి దేవాలయ చిత్తరువుల ప్రచురణ సంఘంవారు ముఖ్యమంత్రికి సన్మాన పత్రం సమర్పించారు. విడుదల నీ దేవాలయానికి భాగలజత్రులను భరించడానికి కొన్నిగ్రామాలను మొదటకొని యిచ్చినట్లు కొంతకాలమైన తరువాత ప్రభుత్వం ఆగ్రామాలను తీసుకున్నట్లు తెలుస్తున్నదని ఈ గ్రామాలనుంచి వచ్చే ఆదాయాన్ని దేవాలయ చిత్తరువులను కాపాడుటకు వినియోగించవలసిందిగా వారు అర్థించారు

లేపాక్షి వివేకానంద బోర్డుస్కూలువారు ఒక సన్మాన పత్రం సమర్పించారు ఈ పాఠశాలలో పనిచేస్తున్న ట్రెయినింగు పొందని ఉపాధ్యాయులకు ట్రెయినింగు మినహాయించ వలసిందని ఉపాధ్యాయుల వేతనాలను ఎక్కువ చెయ్యవలసిందని కోరారు.

అనంతరం మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ముచ్చటిస్తూ, తిరుపతి దేవాలయాన్ని పెద్ద జాగీర్లను ప్రభుత్వం స్వాధీనం చేసుకున్నప్పుడు దేవాలయానికి చెందిన గ్రామాల ఆదాయం తమకివ్వాలని వెయ్యవలసిందని ప్రజలు కోరడం న్యాయం కాదన్నారు. అయితే ఇందలి శిల్పాలను భద్రపరచడానికి కావలసిన ధనం సహాయం చెయ్యడానికి ఆలోచిస్తామన్నారు.

ముఖ్యమంత్రి తెలుగులో ముచ్చటించారు వచ్చే సంవత్సరం ఏప్రిల్ నెలలో కొత్త పంచాయితీలు ఏర్పడగలవనీ, వాటికి అధికారాలు ఎక్కువగాఉంటవనీ అప్పుడు గ్రామాభివృద్ధికి కావలసినపనులు చేసికొనవచ్చునని చెప్పారు

ఒకటి రెండు సంవత్సరాలలో గ్రామాలకు వ్యవసాయాభివృద్ధికి విద్యుచ్ఛక్తిని సరఫరా కాగలదన్నారు

బెల్లమును కంట్రోలు చేయుటవలన రైతులకు ఎక్కువ కష్టము కలుగుచున్నది కాన యితరవస్తువులను కూడా కంట్రోలు చేయువలయునని కోరుచు సమర్పించిన వినతిపత్రమునకు సమాధానంగా ముఖ్యమంత్రి అత్యవసరవస్తువులపై కంట్రోలు విధింపబడగలదన్నారు

శ్రీ కల్లూరు సుబ్బారావుగారి వందనములతో సభ ముగిసింది

బేసిక్ పాఠశాల సందర్శనం

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పూసపాటి కుమారస్వామిరాజాగారు, శ్రీయుతులు మంత్రి నీలం సంజీవరెడ్డి కల్లూరు సుబ్బారావుగార్లతో కలిసి నిన్న మధ్యాహ్నం హిందూపురంలోని బేసిక్ పాఠశాలను సందర్శించారు ముఖ్యమంత్రికి పాఠశాలలో జరుగుతున్న కార్యక్రమాలు చూపబడినవి. ముఖ్యమంత్రి రాకసందర్భంలో ఏర్పాటు చెయ్యబడ్డ వస్తుప్రదర్శనశాల చూపబడింది.

పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ యం. నరసింహంగారు ఒక వినతిపత్రము ముఖ్యమంత్రికి సమర్పించారు ఈ పాఠశాల స్థాపించబడిన ఒక సంవత్సరంలో 220 గజములఁగుడ్డ నేయించినారని ఆయన తెలియ జేశారు 20 రూపాయల తొమ్మిదణాలు ఖర్చుచేసి వేసిన కూరగాయల తోటపై యిప్పటికి నూరు రూపాయల ఆదాయం వచ్చిందనీ మరి నూరురూపాయలు వచ్చేఅవకాశమున్నదనీ చెప్పారు ఉపాధ్యాయులకు బేసిక్ శిక్షణ యివ్వడానికి వీలుగా ఒక కాలేజీ యిచ్చట స్థాపించవలసిందిగా కోరారు

ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజాగారు మంత్రి నీలం సంజీవరెడ్డిగారు శ్రీ కల్లూరు సుబ్బారావుగారు తిరిగి ఉన్నతాధికారులు నిన్న సాయంకాలం సేవామందిరాన్ని సందర్శించారు

ఈ సందర్భంలో మందిరంలో బహిరంగసభ జరుపబడింది

ముఖ్యమంత్రికి మందిరంవారు వినతిపత్రం సమర్పించారు ఇటీవల 18 మైళ్ల దూరంలో వున్న వర్లెంకు కూడా మందిరం వైద్యశాలలో శాఖ సహాయంచేస్తున్నదని మందిరల నిర్వహణకు యేటా 3000 రూపాయల వ్యయం అవుతున్న దని కొంతవరకు ప్రభుత్వం మందిరానికి గ్రాంటు యివ్వవలసిందని కోరారు

ఎరిగి ఫిర్కా ప్రజలు ధాన్యసేకరణలోని లోపాలను అధికారుల దౌర్జన్యాలను తెలియజేశారు

ముదిరెడ్డిపల్లి చేనేతపనివాండ్రు తమకుఎక్కువ నూలు సరఫరా చేయవలయునని కోరారు అనేక పల్లెలనుంచి గ్రామస్థులు వచ్చి బెల్లంపై కంట్రోలు విధించరాదని కోరుతూ వినతి పత్రాలు సమర్పించారు

శ్రీ కుమారస్వామిరాజాగారు వినతిపత్రములకు సమాధానమిస్తూ మందిరంవారు కోరిన ప్రకారం ప్రభుత్వం తమ అశక్తతవల్లనట్టు గ్రాంటు యివ్వడం సాధ్యంకాదని ఒక నియమాన్ని పాటించే గ్రాంటులు యివ్వడానికి వీలవుతుందని తెలియజేశారు నూలు ఎంపకాన్నిగురించి ముచ్చటిస్తూ ఎక్కువ నూలు సరఫరాచేయుటకు దేశంలో తగినంతగా ప్రత్తి దొరకడంలేదన్నారు విదేశాలనుంచి నూలు కొనవలసివస్తున్నదని, ఉన్న మిల్లులకు విద్యుచ్ఛక్తి లభించకపోవడంవల్ల బొంబాయి మిల్లు కార్మికులు సమ్మె చెయ్యడంవల్ల నూలు కొరత మరీ ఎక్కువ అయిందని చెప్పారు ధాన్య సేకరణోద్యోగులు గ్రామాలకు వచ్చినప్పుడు యిండ్లకు బీగములు తగిలించుకొని వెళ్లిపోవడం, వారు తమ విధినిర్వహించడంకోసం గత్యంతరంలేక బీగములు తీయవలసి వస్తుందన్నారు.

సేవామందిరమునకు వచ్చునప్పుడు ముఖ్యమంత్రి వెళ్ళారు, తిమ్మద్వతి ప్రాజెక్టు దర్శించారు.

పౌరసన్మానం

మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారి అధ్యక్షతను 22 వ తేదీన హిందూపురం లక్ష్మీటాకీసులో జరిగిన బహిరంగ సభలో మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజాగారికి, మద్యనిషేధ శాఖ మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి హిందూపురం పురపాలక సంఘం వారు సన్మానపత్రాలను సమర్పించారు స్థానిక హైస్కూలులో విద్యార్థుల సంఖ్య ఏటా, పెరుగుతున్నందున అక్కడ నిర్మించబడిన మిలిటరీ బారెక్సును పాఠశాలకు యివ్వవలసిందిగా వారు మంత్రులను కోరారు.

హిందూపురం తాలూకా కాంగ్రెస్‌కమిటీవారు ఒక స్వాగత పత్రం సమర్పించారు. హిందూపురానికివచ్చిన విద్యుచ్ఛక్తిని వెంటనే వల్లెలకు కూడా సరఫరా చేయించవలసిందిగా వారుకోరారు ధాన్యసేకరణ విధానంలో ప్రభుత్వోద్యోగులు అవలంబిస్తున్న విధానాలవల్ల ఆహారధాన్యాలను పండిస్తున్న రైతులకు కాంగ్రెసు ప్రభుత్వంయెడ విరసభావం కలుగుతున్నదని తెలియజేశారు. ప్రతి ఫిర్కా కేంద్రంలోను గురుకుల పద్ధతిని విద్యాకేంద్రాలను నిర్మింపవలసిందిగా సూచించారు మంత్రులు తమ పర్యటన సందర్భంలో ఆయా ప్రాంతాలలోని కాంగ్రెసు వర్కర్లను సమావేశపరచి తగు సలహా లివ్వవలసిందిగా కోరారు

మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఉపన్యసిస్తూ స్థానిక మిలిటరీ బారెక్స్ త్వరలోనే స్కూలుకు యివ్వడ ఏర్పాటు చేస్తామనిచెప్పి బారెక్సులో ఒక హాస్టలు కూడా ఏర్పాటు చెయ్యవలసిందని సూచించారు

ప్రతి ఉన్నత పాఠశాలకు ఒక హాస్టలు అత్యవసరమనికూడా చెప్పారు కాకినాడలో మరి మూడు, నాలుగు మాసాలలో థర్మల్ స్టేషన్ నెలకొల్పబడగలదన్నారు

గాంధీ మహాత్ముడు కంట్రోల్సును తొలగించవలసిందని చెప్పిన మాట నిజమే అయినప్పటికీ ప్రజలు అందుకు తగిన రీతిగా ప్రవర్తించవలసివున్న మాటను వారు మరచిపోయినారన్నారు పేదసాదల, కూలీజనుల పట్టణవాసుల ప్రాణాలను నిలబెట్టడానికి కావలసిన ధాన్యాన్ని సేకరించడం కోసం మాత్రమే ప్రభుత్వం కంట్రోల్స్ విధించిందని కాని, కొన్ని పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని, కొన్ని గ్రామాలలో ప్రజలు చింతగింజలు, కనుపు తింటున్నట్లు, కట్టుగుడ్డలులేక ఆకులు కప్పుకుంటున్నట్లు ప్రకటిస్తున్నవని అన్నారు.

అస్తులను పంచిపెట్టమని చెప్పే శ్రీ జయప్రకాశ్ పార్టీ కార్యక్రమం భారత దేశానికి తగినదికాదని, దేశంలో సంపద పెంపొందింపబడితేనే ఆదాయం వృద్ధిఅయ్యేటట్టు చూడాలని చెప్పారు కమ్యూనిస్టుల చర్యలను ఖండిస్తూ నేటి కాలమున తమ పార్టీబలమును బ్యాలెట్టు" వలన నిరూపించాలి గాని "బులెట్టు" వలన కాదన్నారు

ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిగారు సన్మాన వినతిపత్రాలకు సమాధానమిస్తూ రైతులకుఇనుము ఎరువుల వ్యవసాయ ఎరికరాలు కో-ఆపరేటివ్ స్టోర్సుద్వారా అందజేయ్యబడుతవని చెప్పారు గత్యంతరం లేకనే ప్రభుత్వం ధాన్యసేకరణ కార్యక్రమం తలపెట్టినద న్నారు ఇతర దేశాలనుంచి ధాన్యం దిగుమతి చెయ్యడానికి ఎక్కువ ధనం వ్యయమవుతున్న దన్నారు సర్కారు జిల్లాలకు తుపాను, వరదలు రావడంవల పంట నష్టం కావడంవల ఆహార పరిస్థితిలో చిక్కు కలిగిందన్నారు ఇతర దేశాలనుంచి ధాన్యం దిగుమతి చేసుకోడంవల్ల ప్రభుత్వానికి 20 కోట్లు రూపాయల వ్యయం అవుతున్నదని చెప్పారు ధాన్యం దిగుమతులు లేకపోయినట్లయితే 20 కోట్ల రూపాయలంతో ఎన్నో ప్రణాళికలను అమలు ఎరవడానికి వీలుకలిగేదన్నారు ప్రస్తుతం ప్రాజెక్టుల నిర్మాణంవల వచ్చే లాభం 1 7/10 సంతులు మాత్రమే అని యిప్పటికిని తిండి గింజలు దొరకు నన్న ఆశతోనే ఎవరు ప్రారంభించవలెనన్న దని తెలియజేశారు ధాన్యసేకరణకు అయ్యే ఖర్చులు ధాన్యంమీద వేయ్యడం లేదని అన్ని ఖర్చులు ప్రభుత్వమే భరిస్తున్నదని తెలియజేశారు దొంగ లాభాలపోరిని శిక్షించుటకు ప్రజలు సహకరించవలసిందిగా హెచ్చరించారు

శ్రీ కల్లూరు సుబ్బారావుగారు ప్రసంగిస్తూ నేను "యథా ప్రజా తథా రాజా "అన్న యీ సూక్తియే ఈ యుగంలో వున్నది ముమ్మటివలె యథా రాజా తథా ప్రజా భాషింప అమలులో లేదని చెప్పారు ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులే ప్రభుత్వాన్ని నిర్వహిస్తున్నారన్నారు కాంగ్రెస్ ధనికులను బీదలను సమానంగాచూస్తున్నదని పండిట్ నెహ్రూ కన్న బోషలిను ఎవరూలేరని కాంగ్రెస్ సాగించిన పోరాటంవల్లనే మనకు స్వరాజ్యం వచ్చినదని చెప్పారు

రష్యాలో ప్రజలు సమానంగా బ్రతుకవచ్చునే గాని లాజ సాలకులను ఎన్నుకోడానికివీలు, స్టాలిన్‌కు ఎదురు చెప్పడానికి వీలులేదన్నారు అమెరికాలో ధిక్కవికారి మాదా రాజ్యమేలవచ్చునే కాని, ధనవంతులు బీదలు సమానులుకారని, భారత ప్రభుత్వ రాజ్యాంగంలో సమానత్వం గల రష్యా విధానం ధిక్కదికారి కూడా రాజ్యమేలంగల అధికారం రెండుమిళితం చెయ్యబడ్డవని తెలియజేశారు

రాబోవు సంవత్సరం వచ్చే ఏప్రిల్ నెలలో జరుగు ఎన్నికలలో మీకు ఇష్టమైన ప్రతినిధులను ఎన్నుకోవచ్చుననీ ప్రజలు దొంగలకు ఓటుచేసిన దొంగలరాజ్యం, రౌడీలకు ఓటుచేసిన రౌడీలరాజ్యం, సినిమాతారలకు ఓటుచేసిన సినిమా తారలరాజ్యం ఏర్పడగలదని హెచ్చరించారు ప్రజలు యోగ్యత నీతి నియమములకు కట్టుబడి దేశస్వాతంత్ర్యం కాపాడుటకు పాటుపడవలయునని ప్రబోధం చేశారు.

నియోజకవర్గాల విభజన

రాజంపేట పంచాయితీబోర్డు తీర్మానం

రాజంపేట అక్టోబర్ 24—

నియోజకవరాల విభజన సందర్భంలో రెండు లక్షల జనాభాగల రాజంపేట తాలూకాకు ప్రత్యేక స్థానం లేకుండాచేసి దానిని చీల్చి రాయచోటి సిద్దవటం తాలూకాలలో కలిపినందుకు తమ అసమ్మతి తెలియజేస్తూ రాజంపేట పంచాయితీబోర్డు వారు శ్రీ పై. తంగలి రెడ్డిగారి అధ్యక్షతను సమావేశమై తీర్మానించారు

రాజంపేటతాలూకాకు ఒక ప్రత్యేక నియోజకవరం ఏర్పాటుచేసి అవసరంగావున్న జనాభాను సిద్దవటంతాలూకాలో కలపాలనీ, లేదా రాజంపేట, సిద్దవటం నియోజకవరాలను కలిపి ఒక ద్విసభ్య నియోజకవరంగా చేయాలని కేంద్రశాసనసభకు రాజంపేటతాలూకాను మొత్తంగా ఒకే నియోజకవర్గంలో వుంచాలని ఆ తీర్మానంలో సూచించారు.

చేపలు పట్టే వృత్తి

రజకులు చేపట్టడంపట్ల బెస్తల అసమ్మతి

విజయనగరం అక్టోబర్ 21—

విజయనగరం బెస్త యువజన సంఘం ఈ నెల 15 వ తేదీన శ్రీ గొల్ల పైడయ్యగారి అధ్యక్షతను సమావేశమై ఈ నెల 1 వ తేదీన జరిగిన ఆంధ్రరాష్ట్ర రజకజన సేవా సంఘ కార్యవర్గ సమావేశంలో ఉభయగోదావరిజిల్లాలలోని రజకులకు కూడా చేపలుపట్టడం వృత్తిగా వస్తున్నదనీ బెస్తలు, ఎల్లీలతోపాటు రజకులనుకూడా మత్స్య పరిశ్రమ సహకార సంఘాలలో సభ్యులుగా చేర్చుకోవాలని చేసిన తీర్మానంవల్ల అసమ్మతి తెలియజేశారు

సనాతనంగా వస్తున్న బెస్తల వృత్తిని రజక సంఘం స్వాధీనంచేసుకోవడానికి ప్రయత్నించడం తగదని రజక సంఘంపై తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు

ఉదయగిరి తాలూకా వయోజన పాఠశాలల ఉపాధ్యాయ సంఘం

ఉదయగిరి, అక్టోబర్ 23—

ఈ నెల 16 వ తేదీ ఉదయగిరి ఎ. బి. యం. ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనంలో ఉదయగిరి తాలూకా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ వల్లెకొండ ఓబయ్యగారి ఆధ్వర్యాన తాలూకా వయోజన పాఠశాలల ఉపాధ్యాయ సంఘ నిర్మాణం జరిగినది

దీనికి అధ్యక్షులుగా శ్రీ ఎ. వి. నరసింహం పంతులుగారు, కార్యదర్శిగా మిస్టర్ జనాబ్ షేక్ ఖాదిర్ సాహెబ్, సంయుక్త కార్యదర్శి, కోశాధిపతి సభ్యులకు శ్రీ సుబ్రహ్మణ్యంగారు, ఇంకా 8 మంది కార్యవర్గసభ్యులు ఎన్నుకోబడ్డారు.

సంఘ ప్రథమ సమావేశం శ్రీ ఎ. వి. నరసింహంపంతులుగారి అధిసభ్యాన జరిగింది ఉదయగిరి లేబర్‌వెల్ఫేర్ డిప్యూటీయన్స్‌పెక్టర్ శ్రీ ఏ. నాగేశ్వరరావు పంతులు, బి.ఏ.బి.ఇడి. గారు సమావేశంలో ప్రసంగిస్తూ, ఈ సంఘం తాలూకాలో యిప్పటికి ఏర్పడివున్న 40 వయోజన విద్యా కేంద్రాల దైనికాభివృద్ధికి దోహదమివ్వగలదనీ యీ సంఘం ద్వారా ఉపాధ్యాయుల బాధల బాధకాలను స్థానికవిద్యాసంఘం వారికిని, మండల వయోజన విద్యాసంఘం వారికిని తెలుపుకొనుటకు వీలుకాగలదనీ చెప్పారు

ఈ సంఘం కార్యాభివృద్ధికి అండగానుండి సహాయసంఘం నొసగుటకు గౌరవ అధ్యక్షులుగా శ్రీ పి. చెంచయ్య నాయుడుగారిని, సలహాదారులుగా శ్రీ వి. యజ్ఞనారాయణయ్య పంతులు, శ్రీ పి. నాగేశ్వరరావు పంతులుగార్లను ఎన్నుకున్నారు

కొత్తకేంద్రాల స్థాపన

ఉదయగిరి తాలూకా వయోజనవిద్యాసంఘంవారు జిల్లా సంఘంవారి కార్యక్రమానుసారం ఈ నెల 12 వ తేదీనుంచి 20 వ తేదీవరకు దినరా వయోజనవిద్య మహోత్సవాలు జరిపిన సందర్భంలో సోమలరేగిడ గ్రామంలో ఒక వయోజన విద్యాకేంద్రాన్ని నాసించారు ఇంకా ఎది కొత్త కేంద్రాలు స్థాపించడానికి నిర్ణయించారు

న్యూస్‌ప్రింట్ ధర పెరుగుదల

టొరెంటో అక్టోబర్ 22—

ఇక్కడి న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ గ్రేట్ లేక్, వేడు టన్నుకు ఎది పౌనులవరకు న్యూస్ ప్రింట్ ధరను పెంచింది

కొండాయికి ఉత్తరంగా 11 మైళ్ళదూరంలో గల తెక్సెవైల్‌మిలు గోదాముకు సంభవించిన అగ్నిప్రమాదంలో 50 వేల రూపాయల వరకు నష్టం వాటిల్లింది

మీరు మెక్లీన్ తో నేడు పళ్లు తోముకున్నారా?

అది దుర్వాసనను నివారిస్తుంది.

కోటిని పరిమళభరితి మెరుస్తే మీ ఇగుళ్లను సంరక్షిస్తుంది.

పళ్లమీది మరకలను తొలగించి వాటిని ధవళతర మెరుపుతుంది

అన్ని పనుల్ని చక్కబెట్టే టూత్‌పేస్ట్ మెక్లీన్స్ ఒక్కటే. అధికళ్లమును క్యాలకరి మెరిసేటట్టు చేస్తుంది కోటలోని అమ్లాలను విరిచివేసి, దంత క్షయాన్ని అరికట్టుతుంది; శ్వాసను పరిమళభరిత మొనర్చుతుంది; వాడుటకు అహ్లాదకర మైనది.

మెక్లీన్స్ పెరాక్సైడ్ టూత్ పేస్టు విశిష్ట సూత్రప్రకారం తయారైనది. దాని పరిపూర్ణ పరిశుభ్రతకు హామీ గలదు.

నేడే మెక్లీన్స్ కొనండి!

MTX 3 TG

ధనుర్మాస దక్షిణ దేశయాత్ర

రామేశ్వరం వరకుమాత్రం

ముక్కోటి ఏకాదశికి శ్రీ రంగనాధస్వామి ఉత్సవదర్శనం

1950 సం॥ డిశంబరునెల 12-తేదీ (మార్గశిర శుద్ధ తదియ) ఉదయం మా 3 వ రామేశ్వర యాత్ర క్యారేజి రాజమండ్రినుంచి బయలుదేరును.

రామమూర్తి యాత్రా స్పెషల్ క్యారేజ్

ప్రస్తుతం మా 1 వ కాశీయాత్ర నవంబరు 30 వ తేదీతో ముగియుచున్నది ఇంకొక పార్టీ కార్తికమాసంలో బయలుదేరవలెనని మమ్ములను కోరియున్నారు గాని దసరా పండుగలకే కాశీలోచేరి ప్రారంభమయినది గాన కార్తికమాసంలో కాశీ, హరిద్వారం యాత్ర సాధ్యముకాదని మా మిత్రులకు తెలుపుచున్నాము

మాపు ఉద్యమంలో పండరీపురం బొంబాయి, నాసిక, ఢిల్లీ, హరిద్వారం మార్గంగా శివరాత్రికి కాశీ చేరేలాగున స్పెషలు క్యారేజి ఏర్పాటుచేసియున్నాము.

ప్రస్తుతం రామేశ్వర యాత్రకు

3 వ క్లాసు రైలుటిక్కెట్టు, భోజనం, వైద్యసహాయం సత్రముల ఖర్చు సహా ... రూ 135 లు మాత్రం.

ఇంటరు క్లాసులో రాదలచినవారికి 3 వ క్లాసు పెట్టిలో సామాను వుంచి ఇంటరు సీటు ఏర్పాటుచేస్తూ తినుట వెళ్ళుటకు అదనంగా 55 రూపాయలు కట్టవలయును

పిల్లలకు మామూలు ప్రకారం నెగం ఛార్జీ

కాకినాడ గాంధి నగరం, (మార్కెటు వెనుక) — కళా రామమూర్తి, ఎం. ఏ. (అధ్యక్షుడు)

1950-51 జరుగబోవు విషయములు



తీరక ఒక పోస్టుకార్డుపై ఒక పువ్వుపేరు వ్రాసి మాకు పంపినయెడల మేము రు 1-4-0 లకు (పోస్టేజీ వేరు) మీకు 12 నెలలో జరుగబోవు వ్యాపారములలో లాభనష్టములు, మామూలు ప్రమోషనులు పుటకలు, పెండ్లిళ్ళు పొమ్ములు తదితర విషయములు వాని ఎమర్యాదలు మాకు గులు పోస్టుద్వారా పంపెదము

పండిత దేవదత్తశాస్త్రి రాజజ్యోతిష (ఏ పి యం) కర్తార్‌పూర్ (ఈ పి)

Pt Dev Dutta Shastri Raj-Jyotishi (A P M), Kartarpur (E.P)

తెలుగు సినిమా

నవంబరు సంచిక వెలువడింది వెల 0-10-0

100 పేజీలు దీపావళి సంచిక వెల 1-4-0

మొదటినుంచి యిప్పటివరకు సినిమా పరిశ్రమ చరిత్ర చిత్రనిర్మాణం ప్రారంభంనుంచి పూర్తిఅయ్యేవరకుగల అన్నిదశలూ చూపే 50 ఫోటోలు విజ్ఞానదాయకమైన వ్యాసాలు. ఇతర శీర్షికలు, త్రివర్ణ, ద్వివర్ణచిత్రాలు. ఎన్నోఫోటోలు స్వప్నసుందరి త్రివర్ణ ముఖచిత్రంతో విజ్ఞాన వినోదాలనిచ్చే ఉత్తమసంచిక తయారవుతోంది

వెంటనే సం॥ చందా రు. 8/- పంపేవారికి దీపావళి సంచిక పంపబడుతుంది.

మేనేజరు, తెలుగుసినిమా, 1/17 మౌంటురోడు, మద్రాసు

కాలిసన్ & వనర్స్ క్రూడ్ ఆయిల్ ఇంజను

అనుగారు. "మాద్రాంది షో రూము' నెం. 2/27. స్ప్రింగర్స్ వీధి, లోవర్స్వేర్ మద్రాసులో 'శ్రీ బి. చిట్టిబాబుగారి' దార్శిక్యంచ ప్రారంభించుచున్నా తెలుపుటకు మిక్కిలి సంతసించుచున్నాము చిట్టిబాబుగారు మెస్సర్సు నిస్పు అండు కంపెనీ లిమిటెడ్, లోను బ్రాయన్ ఇంజనీరింగు కంపెనీ, మద్రాసులోను దుబాష్‌గా పనిచేసినారు వీరు మా నేస్సు ఏజెంటుగా యిప్పుడు పనిచేయగలరు.

TRANS-OCEANIC LIMITED
1/163, Mount Road, MADRAS-2

కావలెను

గ్యారంటీ చాయగల సిల్కు చీరలు అమ్ముటకు ఏజంట్లు కావలెను ఆర్డరు పుస్తకము శాంపిల్సు ఉచితంగా పంపబడును. వలయువారు నేడే వ్రాయుడు.

WESTERN TEXTILES,
LUDHIANA. (14)

కాఫీ పొడరు ధర తగ్గింపబడినది

నెం 1 రు 2/- నెం 2 రు 1/14 నెం. 3 రు 1/10 ½ & 1 పౌండు ప్యాకెట్లు 40 అండ్ 80 పౌండ్లకేసులు. విడిగా 20 పౌన్ల టిమ్ములు సప్లయి చేయుదుము. ప్యాకింగ్ అండ్ రైలుఛార్జి ఉచితము

NEHRU TRADING CO., MANAMADURA

ప్రకటన

ముక్తేశ్వరములోని న్యూస్ ఏజెంటు శ్రీ వి. పీరయ్య, తదనంతర ఖాతాపై ముక్తేశ్వరములో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంధ్రప్రభలను తేదీ 8-10-50 నుండి విక్రయించుటకై మా ఏజెంటుగా నియమించబడిరి

మేనేజరు.

రూ. 1,000 పొందండి!

సహాయసంగా అర్జించినచో మీరు రూపాయల పొంద గలుగుతారు నేడే ఈ విలాసానికి వ్రాయండి —

CALICO SILK CO Post Box 106,
CALCUTTA-1.

మీకు కావలసింది పొందండి

లేదంటే బహుమానము రు 1000/-



ఏమి కోరకున్నా, ఇక్కట్టులో నున్నా దుఃఖంలో వున్నా పరేభయపడవద్దు మరియు పోయిన వస్తువులు రాబట్టు కొనేందుకు ఎన్నికల్లో ప్యాసైయ్యేందుకు మీ కోరికలు చెల్లించుకొనుటకు, విరోధిని సాధించేందుకు వెంటనే మా మాజిక్ ఉంగరానికి వ్రాయండి దీనికి మాంత్రిక శక్తులు కలవు విలువ అ 12/- 3 ఉంగరాలు రు 2/4/- ఉంగరం పనిచేయకుంటే రు 1,000/- బహుమానం

Shree Mahamuni Jyotish Ashram
A.R.M Putli Garh Amritsar

గనోక్వేల్

అన్నిసెగలకు గంటలలోగుణము

ఈశ్వర ఫార్మశీ, రాజమండ్రి

"దక్షిణాదివారు హిందీని నేర్చుకోడానికి వ్యవధి కావాలి"

"ఆదిలోనే ఉత్తరాదివారితో పోటీపడమనడం న్యాయం కాదు"

శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారి హెచ్చరిక

మద్రాసు, అక్టోబర్ 23—

మన రాజ్యాంగ చట్టంలో పేర్కొనబడిన సూత్రాలకు అనుగుణ్యంగా, మన విశ్వవిద్యాలయాలలో విద్యాబోధనకు ఏ భాషను ఉపయోగించాలో నిర్ణయించే నిమిత్తం ఇండియా ప్రభుత్వం ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించవలసినదని హైదరాబాదు విద్యా శాఖా మంత్రి శ్రీ బి. రామకృష్ణరావు గారు నేడిక్కడ "ఆంధ్ర ప్రభ" విలేకరితో అన్నారు.

ఈ నెల 24, 25 తేదీలలో మద్రాసులో జరగగల దక్షిణ భారత విశ్వవిద్యాలయాల, విద్యా శాఖా మంత్రుల సమావేశంలో పాల్గొనే నిమిత్తం శ్రీ రామకృష్ణరావుగారు నేడు మద్రాసు వచ్చారు.

డాక్టర్ ఎస్ రాధాకృష్ణ అధ్యక్షత క్రింద ఇండియా యూనివర్సిటీల కమీషన్ ఏర్పాటు చేయబడిన నాటికి మన ఇండియా రాజ్యాంగం తయారయివుండలేదని, ఇప్పుడు మన రాజ్యాంగ చట్టాన్ని అనుసరించి ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించడం అవసరమని తాను సలహా చెయ్యడానికి అదే కారణమని శ్రీ రామకృష్ణరావుగారు వివరించారు

ఇంగ్లీషుభాష ఎంతటి ఉపయుక్తమైనదయినప్పటికీ మన సంప్రదాయాన్ని, సంస్కృతిని అనుసరించి మన సొంత జాతీయభాషను నిర్మించుకోవడం అత్యవసరమని అంటూ, అట్టి జాతీయ భాష కావడానికి హిందూస్థానీ ఒక్కటే అర్హమైందని ఆయన అన్నారు వచ్చే 15 సంవత్సరాలలోను మూడు పంచవర్ష ప్రణాళికలను వేసుకొని శ్రద్ధగా కృషిచేస్తే జాతీయభాష కాదగిన హోదాకు హిందూస్థానీని అభివృద్ధి చెయ్యవచ్చు నన్నారు

ఇంగ్లీషును అంతర్జాతీయభాషగాను, ప్రకృతిశాస్త్రభాషగాను వుంచుకోవచ్చునని, విశ్వవిద్యాలయాలలో పోస్టుగ్రాడ్యుయేట్ ఉన్నతవిద్య, పరిశోధన ఇంగ్లీషులోనే జరుపుకోవచ్చునని ఆయన వుద్దేశపడ్డారు.

విశ్వవిద్యాలయాలలో విద్యాబోధనకు మీడియం భాషను ఎన్నుకోవడం దక్షిణ భారతంలోవలె ఉత్తర భారతంలో కష్టం కాదని, ఈ ఒక్క విషయంలోను దక్షిణ ఇండియా ప్రజలకు అసౌకర్యం కలిగిందని మొదట్లో అసౌకర్యం కలిగినా తర్వాత తర్వాత అది తొలగి పోగలదని ఆయన అన్నారు విదేశ భాషయైన ఇంగ్లీషును సొంతం చేసుకోగలిగిన దక్షిణ ఇండియావారికి హిందూస్థానీ ఒక లెక్క కాదని ఉత్తర ఇండియా మిత్రులు కొందరు అన్నప్పుడు అందుకు కొంత వ్యవధానం కావాలని తాను అందుకే వాదించానన్నారు.

"అయితే వెంటనే హిందూస్థానీని నేర్చుకోమని దక్షిణ ఇండియావారిని బలవంతపెట్టడం న్యాయంకాదు. హిందూస్థానీని నేర్చుకోడానికి వారికి వ్యవధిని ఇవ్వాలి ఇప్పటికే కొందరు ఆ భాషలో నిపుణత సంపాదించినమాట వాస్తవమే అయినప్పటికి కాన్పూర్, లక్నోలలోగల అభ్యర్థులతో దక్షిణ ఇండియా అభ్యర్థిని పోటీ చేయమనడం అన్యాయం" అని శ్రీ రావుగారు వక్కాణించారు.

హైదరాబాదు గురించి మాట్లాడుతూ, అక్కడ విద్యారంగం ఇంకా కల్లోలంగానే వున్నదని శ్రీ రామకృష్ణరావుగారన్నారు ఆంధ్ర, కన్నడ, మహారాష్ట్ర ప్రాంతాలలో హైదరాబాదును విడదీసి కలిపివెయ్యాలనే ఆందోళన వున్నదని, అందువల్ల అక్కడి బోధనాభాషను గురించిన సమస్య భవిష్యత్తే పరిష్కరించవలసి వున్నదని, ప్రస్తుతానికి మాత్రం హైస్కూళ్ళలో ప్రాంతీయభాషలను, యూనివర్సిటీలో ఉర్దూతోపాటు హిందూస్థానీనిమీడియంగా అమలుజరుపుతున్నామని ఆయన వెల్లడించారు కాగా, మీడియం భాషావిషయంలో హైదరాబాదుకు ప్రత్యేకమైన ఇబ్బందులు కలవన్నారు

ఇప్పుడు మద్రాసు విద్యా మంత్రిచే ఏర్పాటు చెయ్యబడుతున్న ఈ సమావేశంలో మీడియం భాషకు చెందిన సమస్యనే ముఖ్యంగా చర్చిస్తామని అంటూ, ఈ సమస్య దక్షిణ ఇండియాకు ప్రత్యేకమయిందని ఆయనవక్కాణించారు యథాలాపంగా ఇతరవిషయాలు కూడా ఈ సమావేశంలో చర్చకు వచ్చే రావచ్చు నన్నారు.

ప్రజాప్రతినిధులు మంత్రివర్గంలోకి వెళ్లిన తర్వాత హైదరాబాదులో కలిగిన మార్పు ఏమైనా వుందా అని ప్రశ్నించగా, కావలసినంత మార్పు వున్నదనీ, అయితే డబ్బులేకపోవడంవల్ల తాము వుద్దేశించిన సంస్కరణలను ఇంకా అమలు పరచ లేకపోతున్నామని ఆయన వెల్లడించారు.

హైదరాబాదు భాగ్యవంతమైన స్టేటుకదా అని ప్రశ్నించగా అది పూర్వపుసంగతి అని, రజాకార్ల హయాంలో హైదరాబాదు ఆర్థికవిధానం శిథిలమైపోయిందని, తిరిగి అది స్వస్థత పొందడానికి చాల కాలం పడుతుందని ఆయన వివరించారు

కమ్యూనిస్టు విద్రోహులగురించి ప్రస్తావిస్తూ పూర్వం కమ్యూనిస్టులమీద ప్రజలకు సానుభూతి వుండేదని, గ్రామాలలో కమ్యూనిస్టులంటే భయభ్రాంతులు కలిగించబడ్డాయని. కాని, ఇప్పుడు ప్రభుత్వం బలపడడంవల్లను స్టేటులో శాంతిభద్రతలు నెలకొనడం వల్లను ప్రజలు తమ పొరపాటును గుర్తించారని. ఇప్పుడు వారు కమ్యూనిస్టులను రాజకీయ వర్కర్లుగాగాక దుర్మార్గులుగాను, గూండాలుగాను తలపోస్తున్నారని శ్రీ రావుగారు వెల్లడించారు

సమావేశం

మద్రాసు, హైదరాబాద్, మైసూరు, కేరళ యూనియన్ స్టేట్ల విద్యాశాఖామంత్రులు, యూనివర్సిటీ అధికార్లు కలిసిన సమావేశం రేపు 24 25 తేదీలలో మద్రాసు సెక్రటేరియట్‌లో జరుగుతుంది. అందు ముఖ్యంగా చర్చించబడేది విద్యాబోధనా భాష (మీడియం)ను గురించిన సమస్య. మద్రాసు, అన్నామలై, ఆంధ్ర, తిరువాన్కూరు యూనివర్సిటీల వైస్‌ఛాన్సలర్లు, మైసూరు యూనివర్సిటీ ప్రోఛాన్సెలరు, ఉస్మానియా యూనివర్సిటీ డీన్ ఈ సమావేశంలో పాల్గొంటారు.

హైదరాబాద్ విద్యాశాఖ మంత్రి శ్రీ బి రామకృష్ణరావుగారు, డీన్ ఆఫ్ ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ వయ్యద్ హుస్సేన్, కేరళ యూనియన్ విద్యాశాఖ మంత్రి శ్రీ పి గోవిందమీనన్, తిరువాన్కూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ వి కె ఎన్. మీనన్, మైసూరు విద్యాశాఖామంత్రి శ్రీ టి సిద్దలింగయ్య నేడు మద్రాసుకు విచ్చేశారు

కేంబ్రిడ్జి యూనివర్సిటీ ఛాన్సెలర్ పదవికి ఎన్నిక

—నెహ్రూ నామినేషన్‌కు వంద సంతకాలు

కేంబ్రిడ్జి అక్టోబర్ 23—

కేంబ్రిడ్జి యూనివర్సిటీ ఛాన్సెలర్ పదవికి ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూను అభ్యర్థిగా నామినేటు చేసేనిమిత్తం ఇప్పటివరకు వంద సంతకాలకు పైగా సేకరించబడ్డవని తెలుస్తున్నది ఈ ప్రతిపాదకులు కొందరు నేడు ఇండియా హై కమిషనర్ శ్రీ వి కె కృష్ణమీనన్‌ను కలిసికొని మాట్లాడారట ఈ నియామకం జీవితాంతంవరకు అమలులోవుంటుంది

యూనివర్సిటీకి ఛాన్సెలర్ ప్రధానోద్యోగి సాధారణంగా ఆయన యూనివర్సిటీలో వుండరు విలక్షణమైన ప్రముఖులకు మాత్రమే ఈ పదవి కట్టబెట్టబడుతుంది కార్యనిర్వాహక సంబంధించిన విధులేవీ ఆయనకు వుండవు వైస్-ఛాన్సెలర్ ఈ విధులను నిర్వర్తిస్తూ వుంటారు జనరల్ స్మట్స్ మృతిచెందినప్పటి నుంచీ కేంబ్రిడ్జి ఛాన్సెలర్ పదవి ఖాళీగానే వుండిపోయింది.

శనివారంనాడు నామినేషన్లు జరగవలసివున్నది ఇప్పటివరకు రాయల్ వైమానిక దళం మార్షల్, లార్డ్ టెడ్డరు తరపున మాత్రమే నామినేషన్ దాఖలు చెయ్యబడింది. నామినేషన్ సక్రమంగా వుండడానికి కనీసం 50 మంది సంతకాలు చెయ్యాలి

నవంబర్ 10 వ తేదీన సెనేటు సమావేశం జరుగుతుంది 'మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్' పట్టాలను పొందినవారు ఇతరమైన పెద్ద డిగ్రీలు పొందినవారు సెనేటులో సభ్యులుగా వుంటారు సెనేటు సభ్యులెవరైనా సరే వోటు చెయ్యవచ్చు కాని, స్వయంగావచ్చి వోటు చెయ్యాలి

"గాంధీ-నెహ్రూ" చిత్రపటావిష్కరణ

మద్రాసు అక్టోబర్ 24—

"గాంధీ-నెహ్రూ" లిద్దరూ కులాసాగా కబుర్లు చెప్పుకొంటున్నట్టు చిత్రించబడ్డ చిత్రపటాన్ని నేటి సాయంకాలం 6-30 గంటలకు తిరువల్లిక్కేణిలోని క్రిసెంట్ హాల్లో హైదరాబాద్ విద్యామంత్రి శ్రీ బి రామకృష్ణ రావుగారు ఆవిష్కరించారు

ఈ ఆవిష్కరణోత్సవానికి మద్రాసు విద్యాశాఖ మంత్రి శ్రీ మాధవమీనన్ అధ్యక్షత వహించారు. ఈ మహోత్సవంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు

రూర్‌లోని ఉక్కు ఫ్యాక్టరీలో ఆదివారంరాత్రి పేలుడు ప్రమాదం సంభవించినందున ఒక భవనం కూలిపోయింది; మరొకదానికి బాగా నష్టం వాటిల్లింది.

"వచ్చే ఏడాది ఇండియాలో తిండికి కటకట వుండబోదు"

—డిప్యూటీమంత్రి తిరుమలరావుగారి హామీ

తెల్లిచెరి, అక్టోబర్ 24—

వచ్చే సంవత్సరం ఇండియాలో ఆహార పదార్థాల కొరత ఏర్పడబోదని ఇండియా ప్రభుత్వం ఆహారశాఖా డిప్యూటీ మంత్రి శ్రీ మొసలికంటి తిరుమల రావుగారు హామీనిచ్చారు.

నిన్న సాయంత్రం మునిసిపల్ కౌన్సిల్ తనకు సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానమిస్తూ ఆహార పదార్థాల దిగుమతిని క్రమబద్ధం చేయడానికి ప్రభుత్వం ఒక నిర్దిష్ట కార్యక్రమాన్ని అనుసరిస్తున్నదని కూడా శ్రీ తిరుమలరావుగారు అన్నారు

సాలీనా ఇండియా మొత్తానికి 60 లక్షల టన్నుల ఆహార పదార్థాలు కొరవడగలవని చెబుతూ దీనిని బట్టి ఆహార సమస్య ప్రాధాన్యాన్ని గుర్తించవచ్చునని వివరిస్తూ ఈ సమస్య ప్రాధాన్యాన్ని ప్రభుత్వం చక్కగా అవగతం చేసుకొని వున్నదని కూడా అన్నారు.

జీతభత్యాల పెంపుదలకు రైల్వే పనివారి అభ్యర్థన

కోర్కె ఫలించకపోతే సమ్మెవిషయమై ఆలోచిస్తారట

మద్రాసు, అక్టోబర్ 23—

రైల్వే పనివారల వాంఛితాలను నెరవేర్చడానికి ఇండియా ప్రభుత్వం పూనుకొనని పక్షంలో సమ్మె ప్రారంభించడం విషయమై వోట్లు తీసుకొనడానికి ఆలిండియా రైల్వే పనివారల ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ నేడు నిర్ణయించింది.

వెంటనే పరిష్కారం చేయవలసిన కోర్కెలను క్రిందివిధంగా పేర్కొన్నది:

(1) గడచిన ఆగస్టులో ఢిల్లీలో జరిగిన కార్మిక మహాసభ సూచించినరీతిని కార్మిక వ్యవహారాల బిల్లును, ట్రేడ్ యూనియన్ల బిల్లును సవరించడం లేదా రెండు బిల్లులను ఉపసంహరించుకొనడం (2) కేంద్ర వేతన నిర్ణాయక సంఘం సూచనల ననుసరించి, లేదా 1949 జనవరిలో కేంద్ర ప్రభుత్వంచేసిన వాగ్దానం అనుసరించి కరువుభత్యం నిర్ణయించడం (3) రైల్వే ఫైర్మన్ డ్రైవర్, గార్డుల మహాసభ చేసిన తీర్మానాలను అమలుజరపడం (4) తక్కిన రైల్వేపనివారల వాంఛితాలలో ఇప్పటికీ అపరిష్కృతంగా వున్నవాటిపై ఇదమిత్థమైన నిర్ణయాలుచేయడం (5) పూర్వపు సంస్థాన రైల్వేపనివారలకు డి. హెచ్ రైల్వేపనివారలకు కేంద్ర వేతన నిర్ణయకసంఘం సిఫారసుల ప్రకారం జీతాలు నిర్ణయించేటప్పుడు వారి ఉద్యోగకాలాన్ని పరిగణనలోకి తీసుకోవడం; (6) ఇందుకు ఇండియా గవర్నమెంట్ రైల్వేస్‌పనివారలకు నిర్ణయించిన నిబంధనలను అనుసరించడం

వీటిని ప్రభుత్వానికి నివేదించడం నిమిత్తం ఫెడరేషన్ అధ్యక్షుడు కార్యవర్గం రైల్వేశాఖ మంత్రిని కలుసుకోవాలని జనరల్ కౌన్సిల్ తీర్మానించింది.

మంత్రితో నెరపే రాయబారాలు విఫలమైనా, మంత్రి చెప్పిన సమాధానాలు సంతృప్తికరంగా లేవని కార్యవర్గం భావించినా సమ్మె ప్రారంభించడంపై ఫెడరేషన్ అనుబంధ సంఘాలు వోట్లు తీసుకొనడానికి కార్యవర్గమే ఒక తేదీని నిర్ణయించాలని కూడా తీర్మానించింది

జనరల్ కౌన్సిల్ నేడు పెరంబూరు (చెన్నపురి) లో ఏడుగంటలసేపు సమావేశం జరిపిన పిమ్మట పై తీర్మానాలుచేసింది ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సమావేశానికి అధ్యక్షత వహించాడు.

తమ వాంఛితాలను ప్రభుత్వం నెరవేర్చనందున రైల్వేపనివారలలో అసంతృప్తి నానాటికి పెరిగిపోతున్నదని. ఇందువల్ల విపరీత విపత్కర పరిస్థితులు ఏర్పడగల ప్రమాదం కలదని జనరల్ కౌన్సిల్ ప్రకటించింది ముందు పైతెల్పిన బదు వాంఛితాలను నెరవేర్చనిదే కార్మికులలో ప్రజ్వరిల్లిన అశాంతి చల్లారదనికూడా విశదం చేసింది

కార్మికుల సంకల్ప దీక్షను పెంపొందించవలసిందని వారెట్టి పరిసితులలనైనా ఎదుర్కొనడానికి సంసిద్ధులను చేయవలసిందని ఫెడరేషన్ అనుబంధ సంఘాలను జనరల్ కౌన్సిల్ ఉద్బోధించింది.

సమ్మె జరిపి ప్రజలను యిబ్బందిపెట్టే ఉద్దేశం ఫెడరేషన్‌కు లేదని, అయితే కార్మికుల ప్రాథమిక స్వత్వాలనే భగ్నంచేసి పదేపదే మొరపెట్టుకొన్నా వారి కనీస కోర్కెలను తీర్చక పోవడం వల్ల ఇక అనివార్యమై బ్యాలట్ తలపెట్టబడిందని విశదంచేసింది.

పైన పేర్కొన్న నిర్ణయాలను తీర్మానరూపంలో దాస్ గుప్తా ప్రతిపాదించగా, శ్రీ టి వి ఆనందం దానిని బలపరిచారు తీర్మానంపై కౌన్సిల్‌సభ్యులు పెక్కుమంది తమతమ అభిప్రాయాలను వెల్లడించారు వీటిగురించి కార్యవర్గం తప్పక ఆలోచిస్తుందని శ్రీ ఎస్ గురుస్వామిగారు హామీ యిచ్చారు.

అటుపిమ్మట తీర్మానం ఆమోదించబడింది.

గార్డ్, డ్రైవర్ల వాంఛితాలు

అవసరమైతే పరిష్కర్త తీర్పుకు పెట్టాలని మహాసభ సూచన

మద్రాసు అక్టోబర్ 24—

అఖిలభారత రైల్వే పనివారల ఫెడరేషన్ ఆధ్వర్యాన రెండురోజులనుంచి యిక్కడ జరుగుతున్న రన్నింగ్ స్టాఫ్ (ఫైర్మన్, డ్రైవర్, గార్డ్ మున్నగువారు)మహాసభ నిన్నటితో సమాప్తమైనది

తమ తీర్మానాలను నివేదించడం నిమిత్తం రైల్వేశాఖామంత్రితో ప్రత్యేక సమావేశం జరపవలసిందని, అట్టి సమావేశంవల్ల కూడా పరిష్కారం లేకపోతే పరిష్కర్త తీర్పుకు పెట్టమని ప్రతిపాదించవలసిందని ఫెడరేషన్ కార్యవర్గాన్ని మహాసభ అభ్యర్థించింది.

డ్రైవర్లు, గార్డులకు రెండుతరగతులగింపి స్పాయింజర్ (చెయిన్ రన్నింగ్ స్టాఫ్‌కు పెద్దగ్రేడ్ యివ్వవలసిందని ఫైర్మన్, డ్రైవర్ గార్డ్‌లకు అలవెన్సులు, ట్రావెలింగ్, వానెక్లర్కుల స్టోర్‌డిప్పి బ్యూటర్స్ ట్రావెలింగ్ పోర్టర్స్ వేతన ప్రమాణం హెచ్చు చేయవలసినదని, రన్నింగ్-స్టాఫ్‌ను మూడవ తరగతి ఉద్యోగులుగా పరిగణించవలసిందని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ ఒక సుదీర్ఘ తీర్మానం చేసింది

పనివారలందరికి ప్రభుత్వమే జీవిత బీమా కల్పే కొత్త విధానం అమలు పరచాలని, డ్యూటీలో వున్నప్పుడు సంభవించిన ప్రమాదాలలో మరణించినవారికి లేదా తిరిగి పనిచేయలేనంతగా క్షతగాత్రులైనవారికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని మరి రెండు తీర్మానాలు చేసింది

ఫెడరేషన్ ఉపాధ్యక్షుడు శ్రీ శిబనాద్ బెనర్జీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు.

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ మహాసభలో ఉపన్యసిస్తూ, రైల్వేలు ప్రజోపయోగకరమైనసర్వీసులలో అతి ముఖ్యమైనవనే విషయాన్ని గుర్తించి ముందు వెనుకలు ఆలోచించకుండా సమ్మెలకు ప్రత్యక్ష చర్యలకు దిగవలదని హెచ్చరించారు ఇంతటి తీవ్రమైన కార్యక్రమానికి పూనుకొనే ముందు దానివల్ల కలుగగల దుష్పరిణామాలను సత్ఫలితాలను కూడా ఆలోచించవలసిందని సలహా యిచ్చారు.

సమ్మెలు ప్రత్యక్షచర్యలు రైల్వేపనివారలకు ప్రజలకు కూడా చాలా చిక్కులు కలుగజేస్తవని అందుచేత ఇతర పరిష్కారమార్గాలు అన్వేషించి ప్రయత్నలోపంలేకుండా చేయాలని అన్నారు

ఫెడరేషన్ ఈ ప్రయత్నాలన్నీ చేస్తుందని పేర్కొంటూ, అవి కూడా విఫలమై సమ్మె అనివార్యమైతే ప్రభుత్వం ప్రమాదాన్ని గుర్తించకపోదనే ఆశాభావాన్ని ప్రకటించారు ఇక తుది పదియలలో కార్మికుల వాంఛితాలన్నీ కాకపోయినా చాలాభాగం నెరవేర్చగలదనే విశ్వాసాన్నికూడా సూచించారు.

శ్రీ ఎస్, గురుస్వామి ప్రసంగిస్తూ కార్మికులు ఫెడరేషన్ ఛాయను సంఘటితులై ఏకదళంగా పనిచేయా లన్నారు.

మహాసభ ముగిసిన పిమ్మట ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది

ట్రేడ్ యూనియన్ వర్కర్లకు శిక్షణ తరగతులు

మంత్రి శ్రీ బసవరాజుగారిచే ప్రారంభోత్సవం

సికిందరాబాదు, అక్టోబర్ 24—

నేడిక్కడ ట్రేడ్ యూనియన్ వర్కర్లకు శిక్షణనిచ్చేతరగతులకు ప్రారంభోత్సవంచెయడం ద్వారా హైదరాబాదు కార్మికశాఖామంత్రి శ్రీ వి బసవరాజుగారు కార్మిక చరిత్రలో ఒక నూతన యుగాన్ని ప్రారంభించారు

పరిశ్రమాభివృద్ధికి, దేశాభ్యుదయానికి, కార్మికుల శ్రేయస్సుకు లాభదాయకంగా వుండేవిధంగా కార్మికులను నడిపించగల ట్రేడ్‌యూనియన్ వర్కర్లను తయారు చెయ్యడమే ఈ శిక్షణ నివ్వడంలో ప్రభుత్వంవారి వుద్దేశమని శ్రీ బసవరాజుగారు వివరించారు

అమెరికాలో జరిగే పద్ధతి సమానాపై ఇక్కడ వర్కర్లకు శిక్షణ గరపబడుతుంది ఆర్థిక శాస్త్రం కార్మిక సంక్షేమం, కార్మిక శాసనాలు, ఇండియా రాజ్యాంగం ఆర్గనైజేషన్ మొదలైన విషయాలు బోధించబడతాయి

శిక్షణకాలం నాలుగువారాలు

రిజిష్టరు ట్రేడ్ యూనియనుల సభ్యులు మాత్రమే ఈశిక్షణపొందడానికి అర్హులు శిక్షణ అనంతరం పరీక్షలో ఉత్తీర్ణులైన వర్కర్లకు సర్టిఫికెట్లు ఇవ్వబడతాయి

సేలం చేనేత పారిశ్రామికులకు 40 నెంబర్ల నూలును సరఫరా చేయాలని సేలం చేనేత పారిశ్రామిక సంఘం తీర్మానించింది.

విపణి వీథి

మద్రాసు అక్టోబర్ 24—

అమ్మకం వస్తువు		రు అ పై
సవరం చిల్లరధర	..	76-0-0
పాట్లా బంగారం	....	110-4-0
మూసా బంగారం	....	108-12-0
వెండి పందకులాలు	...	182 12-0
వెండి చిల్లర ధర	....	1-14-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) సెషిన్ పరకు (కోరమాండల్)		208-0-0
వేరుశెనగ నూనె బజారు ధర		
3% ఎస్ ఎస్.ఎ. రెడి		402-0-0
అక్టోబరు 3%	402-0-0	403-0-0
నవంబర్ 3%		383-0-0
నవంబర్, డిసెంబర్	367-0-0	368-0-0
డిసెంబర్ జనవరి	363-0-0	370-0-0
జనవరి	36.-0-0	366-0-0

ఆముదం

"వరసారావుపేట" (500 పౌన్లు)	340-0-0	345-0-0
తిరువత్తూరు		

కొబ్బరినూనె

37½ పౌన్లుగలడబ్బా 1 కి	41-0-0

పంచదార

"నెల్లికుప్పం" (2 అందరు)	8?-7-1
రియాం	93-2-6

బొంబాయి మార్కెట్

బొంబాయి అక్టోబర్ 24—

అమ్మకం వస్తువు		రు.అ.పై.
పాట్లా బంగారం	....	109-2-0
వెండి 100-తులం	....	182-8-0
సవరము	....	75-0-0

ఢిల్లీమార్కెట్ ధరలు

[ఆర్సిరర్ కురియామల్, గడోడియా మార్కెట్]

ఢిల్లీ, అక్టోబర్ 23—

నిర్యాతం (84½ పౌనుల) మణుగు 1 కి రు. 550—

లవంగాలు	..	172—
శొంఠి	..	212—
యాలకులు	..	130—140
చక్కాలు	..	89—118
పసుపు (ఈరోడ్)	..	50—
" (నిజామాబాద్)	..	40—
" (దు..ాల)	..	47—
తిన్‌నూర్ కొబ్బరి	..	57—60
వగుడియ్యం	..	57—
మిర్చి	..	80—120
జీలకర్ర	..	70—87
ధనియాలు	..	95—105
వాము(కర్నూలు)	..	24—60
గోంత	..	65—
..ంతులు	..	40—
మామిడివరుగు	..	30—70
గసగసాలు	..	75—77
బాదం	..	95—140
15మిన్	..	155—
జీడిపప్పు	..	147—157

న్యూయార్క్ ప్రత్తి (మార్చి)

న్యూయార్క్ అక్టోబర్ 23—

నేటి ఓపెనింగ్	....	39 50
నేటి క్లోజింగ్	....	39 44

1950 అక్టోబర్ 25 బుధవారం
వికృతినామ సంవత్సర
ఆశ్వయుజ శుద్ధ పౌర్ణమి
పౌర్ణమి రా॥ 12-28 గంటలవరకు
రేవతి నక్షత్రం ఉ॥ 7-34 గంటలవరకు
వర్జ్యం: తె॥ ?-12 గంటలవరకు

లంకలో ఉక్కు పరిశ్రమ

సలహా చెప్పడానికి ఇండియా నిపుణుని ప్రయాణం

మద్రాసు అక్టోబర్ 23—

ఆసియా ఆర్థిక సంఘం కోరిన ప్రకారం, లంకలో ఉక్కు ప్రాజెక్టులకు సంబంధించిన సమస్యలపై సంప్రదింపులకు కేంద్ర ప్రభుత్వ ఉక్కు కంట్రోలర్ శ్రీ ఎమ్ కె పవ్వాలాను లంకకు పంపించడానికి ఇండియా ప్రభుత్వం అంగీకరించింది ఆయన నవంబరు ఆరవ తేదీన బయలుదేరి కొలంబో వెళుతున్నారు ఆసియా ఆర్థిక సంఘంలో ఇను.. ఉక్కు ఉపసంఘానికి ఆయన అధ్యక్షులుకూడా. పవ్వాలా అనేక సంవత్సరాలు టాటా కంపెనీలో పనిచేసి, అనుభవం పొందివున్నారుకూడా

ధాన్యసేకరణ దెబ్బలాటలో నలుగురి మృతి

కలకత్తా అక్టోబర్ 23—

ఇరవైనాలుగు పరగణాల జిల్లాలో మాయనగర గ్రామంలోకి దొంగతనంగా దిగుమతిచేయబడిన ధాన్యాన్ని స్వాధీనంచేసుకో బోయిన ధాన్యసేకరణోద్యోగిపై అక్కడి ప్రజలు దౌర్జన్యం జరిపి తీవ్రంగాకొట్టిన కారణంగా పోలీసులు తుపాకులు కాల్చవలసివచ్చింది అందువల్ల నలుగురు మరణించారు; మరి నలుగురు గాయపడ్డారు పోలీసులపై కూడా గుంపులు తిరగబడి రెండు తుపాకులను. చాలా తూటాలను లాక్కున్నారు.

Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO, at the "Indian Express" Press, Old Madras Club Compound, 'CLUB HOUSE' Mount Road, Madras.

Regd. No. M. 3938. ANDHRA PRABHA, MADRAS ★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 248
8 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు: గురువారం
26-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 8074490

మంచూరియాలోని చైనా సేనలు కదులుతున్నవా?

టాన్‌సాన్, అక్టోబర్ 25— కొరియా యుద్ధంలో కనివిని ఎరుగనంతటి బ్రహ్మాండమైన విధంగా మంచూరియా సరిహద్దు నుంచి దక్షిణదిశగా రోడ్డుపై ఏవో వస్తున్నట్టు కనుపించిందని అమెరికన్ వైమానికులు రాత్రి వెల్లడించారు. సరిహద్దుకు దక్షిణంగా 30 మైళ్ల దూరంలో గల కాన్‌గ్యేనుంచి అనేక శకటాలు బయలుదేరినవని ఒక వైమానికుడు అన్నాడు. (యు. పి. ఎ.)

కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘం చర్చ

బహుశా శుక్రవారంనాడు సంభవమట

న్యూయార్క్, అక్టోబర్ 24— కాశ్మీర్ సమస్యపై సర్ ఓవెన్ డిక్సన్ సమర్పించిన నివేదికను గురించి భద్రతా సంఘంలో రేపు శుక్రవారం చర్చ జరుగుతుందని పి. టి. ఐ. విలేకరి వ్రాస్తున్నాడు. ఆ చర్చకోసం ఉభయ వర్గాలవారు ఇప్పటి నుంచీ తయారు పడుతున్నారట

మంచూరియా సరిహద్దును చేరడమే అమెరికన్ సేనల లక్ష్యమట

తూర్పు తీరంలో కూడా సరిహద్దును పూర్తిగా ఆక్రమించుకోగలవట

...న్సూ (కొరియా), అక్టోబర్ 25— మంచూరియా సరిహద్దువరకు అమెరికన్ సైనికదళాలు వెళ్ళగలవని, యాలూనది దక్షిణ ఒడ్డుకు చేరడమే లక్ష్యమని అమెరికన్ పదాతిదళ సేనాని బ్రిగేడియర్ హెచ్. డేవిడ్‌సన్ అన్నట్టు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేకరి వ్రాస్తున్నాడు. తూర్పు తీరంలోని కొరియా సరిహద్దువరకు అమెరికన్ సైనికదళాలు వెళ్ళి తీరగలవని, మిలిటరీ పరిస్థితుల దృష్ట్యా ఇది అత్యవసరమని టోకియోలోని అభిజ్ఞులు అంటున్నారనికూడా ఇదే విలేకరి వ్రాస్తున్నారు.

మంచూరియా సరిహద్దు వైపు బ్రిటిష్ సేనల కంటే ముందెత్తున అమెరికన్ సేనలు నడుస్తూనే వున్నవని రాయిటర్ విలేకరి వ్రాస్తున్నాడు

జనరల్ డేవిడ్‌సన్ చంగ్‌చన్ నదిమీదగల బ్రిటిష్ సైనికులను పరిశీలిస్తూ మంచూరియా సరిహద్దువరకు మిత్రరాజ్య సైన్యాలు వెళ్ళగలవనే సంగతిని వెల్లడించాడు

చంగ్‌చన్‌నది వెడల్పు 400 అడుగులనుంచి 600 అడుగుల వరకు వుంటుంది ఇది అతి వేగముగా ప్రవహిస్తుంది అందుచేత దీనిమీద వంతెన కట్టడానికి ఇంతకు ముందు చెయ్యబడిన ప్రయత్నాలు విఫలమయాయి పడవలలో ఒక బ్రిటిష్ దళం అవతలి తీరానికి వెళ్ళింది

బ్రిటిష్ సైనికులు మంచూరియా సరిహద్దుకు 60 మైళ్ల దూరానికి వెళ్ళారని తాజా వార్తలు తెల్పుతున్నాయి

నిన్న అమెరికన్ వైమానిక కార్యాలయం చేసిన ప్రకటనలో క్రిందివిధంగా తెల్పబడింది:—

"అమెరికన్ పర్యాలోకనవిమానాలపై యాలూనది దక్షిణాన అయిదుమైళ్ళలోగల ప్రాంతంనుంచి పేలంగులు కాల్చబడ్డాయి"

నిన్న అమెరికన్ విమానాలు దాడులు జరపడానికి 200 పాళ్లు వెళ్ళాయి అయితే దాడులు జరపదగిన ప్రాంతాలు బహుస్వల్పంగా కనపడ్డాయని వైమానిక దళం కార్యాలయంవారు ప్రకటించారు

ఉత్తర కొరియన్లు అమెరికన్ విమానాలు వేలబారుగా వచ్చినప్పుడు, దాడులు జరపవలదంటూ తెల్లజెండాలు ఊపుతున్నారట

వ్యంగ్‌యాంగ్‌లో ఇదివరకు ఉత్తర కొరియన్ నాయకుడు కిమ్-ఇల్-సేన్ ప్రధాన కార్యాలయాన్ని అమెరికన్ అష్టమ సైనిక కార్యాలయంవారు ఆక్రమించుకున్నారు

'ఉత్తర కొరియన్లు త్వరితంగా పలాయనం జరుపుతున్నందున అమెరికన్ విమానాలు దాడులు జరపగల లక్ష్యాలకు కొరత యేర్పడ్డది" అంటూ ఒక ప్రకటనలో ఉదహరించబడింది

అనేక ఉత్తరకొరియన్ వాహనాలు కేంద్రీకరించబడిన ఒకప్రాంతంమీద మిత్రరాజ్య విమానాలు ఘోరంగా దాడిజరిపాయి 55 వాహనాలు విధ్వంసం చెయ్యబడ్డాయి

కొరియాయుద్ధంలో ప్రథమపర్యాయం యుద్ధ విమానాలకన్నా వేరు రవాణావిమానాలు ఎక్కువ పాళ్లు ప్రయాణం చేశాయి

గ్రీక్ సైనికులు

ఏథెన్సు, అక్టోబర్ 24— కొరియా యుద్ధంలో పాల్గొనడానికి గ్రీక్ సైనికులు ఏథెన్సు నుంచి నవంబరు 14 వ తేదీన బయలుదేరగలరని నేటిరాత్రి ఏథెన్సు వార్తా సంస్థ ప్రకటించింది

శరణార్థుల యిండ్లకు మరమ్మతులు చేసే నిమిత్తం పంజాబ్ ప్రభుత్వానికి 50 లక్షల రూపాయలు, పాటియాలా తూర్పు పంజాబ్ సంస్థానాల యూనియన్‌కు 10 లక్షల రూపాయలు మంజూరు చేయడానికి ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్లు న్యూఢిల్లీ వార్త



ఇండియా ప్రతినిధి సర్ బి. యన్. రావు (ఎడమవైపు) అమెరికా ప్రతినిధి ఎర్నెస్ట్‌గ్రాస్ (కుడివైపు) ఇండొనేసియా ప్రతినిధితో (మధ్యనవున్న వ్యక్తి) ముచ్చటిస్తున్నప్పుడు తీసిన ఫోటో

అమెరికన్ సైన్యాల రహస్య విషయాలు

గూఢచారిణులుగా పనిచేసిన కొరియన్ స్త్రీలు సంపాదించారట

వాషింగ్టన్, అక్టోబర్ 24— కొరియాలో అమెరికన్ సైనికాధికారుల వద్దనుంచి రహస్య సమాచారాలను సంపాదించడానికి కొరియన్ యువతులు వినియోగించబడ్డారనే ఆరోపణలపై దర్యాప్తు జరుగుతున్నదని, రిపబ్లికన్ ప్రతినిధి రిచర్డ్ హాఫ్‌మన్ నేడన్నాడు. కొన్ని దర్యాప్తుల ఫలితంగా కొందరు అమెరికన్లపై దీన్నిబట్టి చర్యలు తీసుకోవలసివుండగలవని కూడా అతడు చెప్పాడు.

మిత్రరాజ్యసమితి కార్యదర్శి పదవి

ట్రిగ్వేలికే ఎక్కువగా అవకాశం కలదట

రావు, మొదలియార్ల పేర్లు ప్రతిపాదించబడినా, ఎన్నికదాకా రాకపోవచ్చునట

న్యూయార్క్, అక్టోబర్ 24— మిత్రరాజ్యసమితి కార్యదర్శి పదవికి తను ఒక పేరును సిఫారసుచేయడానికి అవకాశం కలదేమో తుదిసారిగా నిర్ణయించుకోడానికి రేపు భద్రతా సంఘం సమావేశం కాబోతున్నది

ఈ పదవికి బి. యన్. రావు రామస్వామి మొదలియార్ల (ఇండియా ప్రతినిధులు) పేర్లతో పాటు మొత్తంమీద అయిదుగురి పేర్లు సూచించబడుతున్నప్పటికీ ట్రిగ్వేలీ, డాక్టర్ పాడిలా నెర్వో (మెక్సికో) ఇద్దరిలో మాత్రమే ఒకరు ఎన్నుకొనబడ్డం సంభవించవచ్చునని అందులోనూ ట్రిగ్వేలీకే ఎక్కువ అవకాశం వున్నట్టు కనిపిస్తున్నదని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు

రేపు రహస్యంగా భద్రతాసంఘం సమావేశం జరిగేలోగా, భద్రతాసంఘంలో శాశ్వతసభ్యత్వం గలఅయిదురాజ్యాల ప్రతినిధులు మరొకసారిసమావేశమై ఈసమస్యను గురించి ఇష్టాగోష్ఠిగా చర్చించుకొంటారు ఈ విధంగా సోమవారంనాడు అమెరికా ప్రతినిధి కార్యాలయంలో ఒక ఇష్టాగోష్ఠి సమావేశం జరిగి నిర్ణయానికి రాకుండానే వాయిదా పడింది.

నిన్న రహస్యంగా జరిగిన అగ్రరాజ్యసంఘం ప్రతినిధుల సమావేశంలో ఇండియా ప్రతినిధులు సర్ బి. యన్. రావు ఆర్థిక సాంఘిక సంఘం అధ్యక్షుడు సర్ రామస్వామి మొదలియార్ల పేర్లను రష్యా ప్రతినిధి జాకబ్ మాలిక్ ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది.

వీ రిద్దరుగాక ఫిలిప్పైన్సు విదేశాంగ మంత్రి డాక్టర్ కార్లోస్‌రోములో, మెక్సికో ప్రతినిధి డాక్టర్ లూయీ పాడిలా నెర్వోల పేర్లు కూడా ప్రతిపాదించబడినవి

సర్ బి. యన్. రావు విషయం మటుకు ఇది జరక్తే తేలిపోయినట్టు లేఖలో వ్యక్తిగత కారణాలవల్ల తను ఆపదవిని నిర్వహించజాలనని భద్రతా సంఘం సమావేశంకాగానే సర్ బి. యన్. రావు స్పష్టంచెప్పి తన పేరును తొలగించవలసిందిగా అర్థించగలరు

కిందటిసారి రహస్యంగా ఓటింగ్‌కు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించినప్పుడే భారతీయుల పేర్లను ఈ పదవికి తను సూచించబోనని సర్ రావు స్పష్టంగా చెప్పారు.

ఇక మిగిలినవారి సంగతి ఇలా తెలుస్తున్నది: ట్రిగ్వేలీని తప్ప మరొకరిని సమర్థించడానికి బ్రిటన్ సిద్ధంగాలేదట పోతే అమెరికా బ్రిటన్ ఫ్రాన్సు, యూగోస్లావియాలు, ట్రిగ్వేలీని తప్ప మరొకరిపేరు ప్రతిపాదించబడితే తప్పక ప్రతిఘటించగలవు

భద్రతా సంఘంలో సభ్యుల సంఖ్య మొత్తం పదకొండు ఏ నిర్ణయానికైనా కనీసం ఏడు వోట్లు రావాలి పైన ఉదహరించిన నాలుగు రాజ్యాలు వోటు చేయకపోతే ట్రిగ్వేలీకి తప్ప మరొకరికి అవసరమైన మెజారిటీ రాకపోవచ్చు.

ట్రిగ్వేలీకి తప్ప మరెవ్వరికైనా వోటు ఇవ్వడానికి రష్యా సుముఖంగా వున్నది అదిలో ఈ [illegible]కి ట్రిగ్వేలీ పేరును సూచించినది యూగోస్లావియాయే కనుక అది తన వైఖరిని మార్చుకొని ట్రిగ్వేలీనే సమర్థించడానికి నిర్ణయించుకొన్నదట

వీటో చేయకపోయినా రామస్వామి మొదలియార్ ఎన్నిక దాకా వస్తే నేషనలిస్టు చైనా తటస్థవైఖరిని దాల్చడం ఖాయం కనుక అప్పుడు అవసరమైన ఏడువోట్లు రాకపోవచ్చు

ఇక పోతే రోములోకు దక్షిణ అమెరికన్ రాజ్యాల క్యూబా ఈక్వెడార్ల ఓట్లు రానేరావు ఈ రెండు రాజ్యాలు దక్షిణ అమెరికా ప్రతినిధి డాక్టర్ పాడిలా నెర్వోకే ఓట్లు వేయవచ్చు

ముందు డాక్టర్ నెర్వో పేరు ప్రతిపాదించబడితే ఆయనకే ఇండియావోటు ఇవ్వవచ్చునట ట్రిగ్వేలీ అంటే గిటదు కనుక మెక్సికో ప్రతినిధి డాక్టర్ నెర్వోకే నేషనలిస్టు చైనా కూడా వోటు యివ్వవచ్చు కాబట్టిభద్రతా సంఘంలోఅవసరమైన ఏడువోటకు డాక్టర్ నెర్వోకు కొంచెంగా అవకాశం వున్నది అయితే అప్పుడే జనరల్ అసెంబ్లీలో మెజారిటీ ఆయనకు వ్యతిరేకంగా వోటు చేయగల ప్రమాదం లేకపోలేదు జనరల్ అసెంబ్లీ ఏ నిర్ణయమైనా ఆమోదం పొందడానికి హాజరైన వారిలో మూడింట రెండువంతులుమంది వోట్లుకావాలి. అందుచేత, మొత్తం మీద కార్యదర్శి పదవికి తుదకు ట్రిగ్వేలీ డాక్టర్ నెర్వోలే పోటీకి నిలబడి అందులో ఎవరో ఒకరు ఎన్నుకొనబడ్డం సంభవించవచ్చు

లోక కళ్యాణ సాధనకు అపూర్వమైన అవకాశాలు

—మిత్రరాజ్యసమితి కార్యదర్శి ఆశాభావం

ఫ్లషింగ్ మెడో, అక్టోబర్ 24— మిత్రరాజ్యసమితి సెక్రటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వేలీ నేడు జనరల్ అసెంబ్లీ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ, నిజమైన శాంతిని నెలకొల్పే అవకాశాలు సమితి నెలకొల్పబడినతర్వాత ఇప్పు డున్నంతగా, ఇంతకుముం దెన్నడు కానరాలేదని వక్కాణించాడు.

వచ్చే ఏడాది ధాన్య సేకరణ

సివిల్ సప్లయి అధికారులతో సర్కారు జిల్లా కలక్టర్ల సంప్రతింపులు

మద్రాసు అక్టోబర్ 25— మద్రాసు ప్రభుత్వం సివిల్ సప్లయి అధికారులు సర్కారు జిల్లాలలో వచ్చే ఏడాది ధాన్య సేకరణ కోటాలకు సంబంధించిన సమస్యలపై ఆ జిల్లా కలెక్టర్ల అభిప్రాయాలను, నిన్న, నేటి సమావేశాలలో తెలుసుకున్నారు

తూర్పు గోదావరి పశ్చిమ గోదావరి, కృష్ణా గుంటూరు నెల్లూరు, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లా కలెక్టర్లు నిన్నటి సమావేశంలో పాల్గొన్నారు

చెన్నరాష్ట్రంలోని వివిధ జిల్లాల కలెక్టర్ల సమావేశాలు నిన్నటినుంచి ప్రారంభమైనవి అధికాహారోత్పత్తి ప్రణాళికల ఫలితాలను గురించి, సివిల్ సప్లయిల సమస్యలను గురించి చర్చించడానికి ఈ సమావేశాలు ఏర్పాటు చేయబడినవి

సర్కారు జిల్లాలలో సేకరించబడి దిగుమతికి గాను నిల్వలోవున్న ధాన్యాదుల సమస్యను గురించి నిన్న చర్చలు జరిగినవి తమ జిల్లాలలో ఎగుమతికి తగినంతగా ధాన్యాదులు నిల్వ లేదని కొంతమంది కలెక్టర్లు చెప్పినట్లు తెలుస్తున్నది

హెచ్చుగా ధాన్యం సేకరణ జరపడాన్ని (మిగతా 2 వ పేజీలో)

జర్మనీ ఆయుధ పునర్ధారణ

ఫ్రాన్సుకు ప్రమాదకరం కాదగువిధంగా జరగడానికి అమెరికా సమ్మతించబోదట

చికాగో, అక్టోబర్ 24— "ఫ్రాన్సుకు ప్రమాదం తెచ్చిపెట్టగల విధంగా జర్మనీ ఆయుధ పునర్ధారణకు యునైటెడ్ స్టేట్సు ఎప్పటికీ సమ్మతించబోదు"దని ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలంలో యూరప్ రంగాన మిత్రరాజ్య సర్వసేనానిగా వ్యవహరించిన జనరల్ ఐసెన్‌హోవర్ నిన్న ఇక్కడ పత్రికా ప్రతినిధులతో పేర్కొన్నాడు.

ప్రపంచ రాజ్యాల కూటములో ఒకటి మరింత బలిష్ఠమై, ఒకటి మరింత దుర్బలం కాకుండా సమాన నిష్పత్తిలో వుండడానికి జర్మనీ, జపాన్లు ఉపకరిస్తూ వుండవలసి పశ్చిమ జర్మనీని మన కూటమిలో చేర్చుకొనడంవల్ల పాశ్చాత్య రాజ్యాలబలమే హెచ్చు కాగలదని ఆయన పేర్కొన్నాడు

టిబెట్‌పై ముట్టడికి చైనీస్ కమ్యూనిస్టు సేనలకు ఉత్తరువు

లండన్ అక్టోబర్24— "సామ్రాజ్యవాదుల దమననీతికి బలికాకుండా 30 లక్షలమంది టిబెటియన్ ప్రజలను కాపాడ్డంకోసం," చైనా పశ్చిమాగ్రభాగంలోని రక్షణలను బలపరచడంకోసం టిబెట్‌లో ప్రవేశించవలసినదిగా చైనీస్ కమ్యూనిస్టు సైనికదళాలకు ఉత్తరువు చెయ్యబడినట్లు కమ్యూనిస్టు న్యూచైనా న్యూస్ ఏజన్సీ నేడు పెకింగ్‌నుంచి ప్రకటించింది.

నైరుతిచైనాలోని కమ్యూనిస్టుపార్టీ కార్యాలయం, రెండవ కమ్యూనిస్టు సైనిక ప్రధాన కార్యాలయం సంయుక్తంగా చేసిన ఒక ప్రకటనను పేర్కొంటూ న్యూచైనాన్యూస్ ఏజన్సీ ఈవిధంగా అన్నది:

"టిబెటియన్ ప్రజలకు విముక్తికలిగించడం, మొత్తంచైనా అంతటినీ ఏకంచెయ్యడం, చైనా సిక్కుభూమిలో ఒక్క అంగుళం మేరపైనానా దండయాత్ర జరపకుండా ఇంపీరియలిస్టులను వారించడం, సరిహద్దు ప్రాంతాలలో రక్షణను కట్టుదిట్టం చెయ్యడం—ఇవి ఈ సైనికదళాల బాధ్యతలు

"టిబెట్ పునర్నిర్మాణం కొన్ని సంవత్సరాలపాటు కొనసాగేగలదని

"చైనీస్ బలాలు వంతెనలను నిర్మించి టిబెట్ చైనాలమధ్య రాకపోకలను సులభసాధ్యం చెయ్యవలసివున్నది.

"దండయాత్ర పూర్తికాగానే టిబెట్‌ను ఆర్థికంగాను, సాంస్కృతికంగాను చెయ్యడానికి చైనా సర్వవిధాల ప్రయత్నించాలి"

పారిశ్రామిక సంస్థలలో సిబ్బంది తగ్గింపు సమస్య

తగిన కట్టుదిట్టాలతో కేంద్ర ప్రభుత్వం ఒక చట్టం చేయగలదట

నాగపూర్, అక్టోబర్ 24— పారిశ్రామిక సంస్థలలో సిబ్బందిని తగ్గించడానికి కొన్ని కట్టుదిట్టాలు చేస్తూ ఒక శాసనం చేయవల్సి గురించి ఇండియా ప్రభుత్వం పరిశీలనలు జరుపుతున్నదని నేడిక్కడ తెలియవచ్చింది.

ఈ శాసనంప్రకారం అదనంగావున్న కార్మికులను తొలగించడం అనేది మధ్యవర్తి పరిష్కారానికి పెటదగు విషయాల కిందకు చేరదట కొత్త విధానాలు, ఆధునిక యంత్రాల ఏర్పాటువల్ల కార్మికులు ఉద్యోగులను తగ్గించడంఅనేది 'సిబ్బందితగ్గింపు' కిందకు రాదు కాని ఈవిషయంలో యజమానిగాని కార్మికుడుగాని అర్జీ పెట్టుకొన్నప్పుడు మధ్యవర్తి పరిష్కారానికిగాను రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు ట్రిబ్యునల్సును ఏర్పాటుచేయగలవట కూడా

కనీసం ఒక సంవత్సరానికి తక్కువ కాకుండా సర్వీసులో వున్న కార్మికుని ఏ కారణాలవల ఏ షరతులకు లోబడి యజమాని తగ్గించవలసివుంటుందో కూడా ఈ బిల్లులో నిర్దేశించబడివుంటుంది యజమాని కోరిన దానినిబట్టి ఆయన పారిశ్రామిక సంస్థలో సిబ్బందిని తగ్గించడాన్ని గురించి పరిశీలనలు చేయడానికి కూడా ప్రభుత్వం ట్రిబ్యునల్సును నియమించగలదు

నవంబరు రెండు, మూడు తేదీలలో న్యూఢిల్లీలో సమావేశం కానున్న కార్మిక సమస్యల స్థాయీసంఘం 12 వ సమావేశంలో పై విషయాలను గురించి చర్చ జరుగుతుంది ఈ సమావేశంలో చర్చించబడగల ఇతర విషయాలివి:

పారిశ్రామిక సంస్థలలో పనిచేసే కార్మికులకు ప్రత్యేక సంక్షేమ నిధిని ఏర్పాటుచేయడం, ఇండియా అంతటా ఒకేవిధంగా అమలుజరగడానికి అనువుగా షాపులు, వాణిజ్యసంస్థలకు వర్తించే శాసనం పారిశ్రామిక సంస్థలలో ప్రావిడెంట్ ఫండ్ స్కీములు, ఫ్యాక్టరీ అక్టు విషయంపై త్రైమాసిక ఒడంబడికలు.

"ఆసియా గడ్డమీద తిరిగి శ్వేతజాతుల ప్రాబల్యం పగటి కల"

—ఆస్ట్రేలియా పార్లమెంటులో చీఫ్లీ హెచ్చరిక

కాన్‌బెర్రా, అక్టోబర్ 24— "స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్న కోటానుకోట్ల ఆసియా ప్రజలు తిరిగి పాశ్చాత్యుల ప్రాబల్యంలోకి రావడం కల్ల అతి త్వరలోనే అమెరికా ఆసియా ఖండంనుంచి పూర్తిగా వైదొలగి, కమ్యూనిస్టు చైనాను గుర్తించక తప్పదు" అని ఆస్ట్రేలియా పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు జోసెఫ్ చీఫ్లీ ఆస్ట్రేలియా రక్షణశాఖ బడ్జెట్ అంచనాలపై ప్రసంగిస్తూ స్పష్టం చేశాడు.

విదేశాలలో ఏర్పడిన వక్రమైన చిత్తశుద్ధికల ప్రభుత్వాలను ఆస్ట్రేలియా బలపరచరాదని ఆయన సూచించాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు: "కమ్యూనిస్టులు చైనాను జయించారంటే రష్యా సాహాయ్యంవల్ల కాదు అది వీరికి అంటగట్టిన దౌర్భాగ్య ప్రభుత్వం అధికారంలో ఉండడంవల్లనే ఇక దక్షిణ కొరియా ప్రభుత్వం పూర్తిగా అపకీర్తిపాలైన విషయం

రష్యాను బలపరచడం సమర్థించడం నా అభిమతంకాదు అయితే, అవినీతికి ఆకరమైన నిరంకుశ ప్రభుత్వాలతో మనం కమ్యూనిజం వ్యాప్తిని అరికట్టజాలము

చిత్తశుద్ధిగల ప్రభుత్వాల తోడ్పాటుతో సయితం మనం కమ్యూనిజాన్ని అరికట్టలేకపోతే అప్పుడు మనం కమ్యూనిస్టులకంటె మెరుగని చెప్పుకోలేము

ఆసియా ప్రజలు స్వపరిపాలన కోరుకున్నారు అలాంటప్పుడు అమెరికా పెట్టుబడిదారుల ఇష్ట విశ్వాసాలను, వాంఛలను గమనించి తదనుగుణంగా వ్యవహరించడం నేర్చుకోకతప్పదు

ఆసియాను గురించి ఇంతవరకు గల అభిప్రాయాలను పూర్తిగా మార్చుకోవలసిన అవసరం ఉంది"

రాజకీయంగా జయగగల మోసానికి ఈ బడ్జెట్టు ఒక నిదర్శనమని మిస్టర్ చీఫ్లీ విమర్శించాడు. ఖర్చు తగ్గిస్తానని ప్రభుత్వం వాగ్దానం చేసినా, ఆస్ట్రేలియా యుద్ధ మధ్యంలో వున్నప్పటి కంటె ఈ బడ్జెట్టులో పేర్కొనబడిన వ్యయం ఎంతో హెచ్చుగా వున్నదని ఆయన విమర్శించాడు

లండన్ అక్టోబర్ 25— గత మంగళవారంనాడు విమానంలో ఇక్కడినుంచి బయలుదేరి వెళ్లిన చైనీస్ కమ్యూనిస్టు నాయకుడు మసిన్‌గై పత్రికా విలేకరులతో మాట్లాడుతూ నవచైనా ప్రభుత్వంపట్ల బ్రిటిష్ ప్రభుత్వం శత్రుభావాన్ని కలిగివున్నదని అన్నాడు

అంతర్జాతీయ రాజకీయరంగంలో అమెరికానే బ్రిటన్ అనుసరిస్తున్నదని కూడా ఆయన అన్నాడు.



ఆనందసుధ

దీనియొక్క సేవనచే నివారణయగు వ్యాధులు

- ★ నరముల బలహీనత
- ★ అజీర్ణము
- ★ మలబంధము
- ★ నిద్ర లేకుండుట
- ★ చర్మవ్యాధులు
- ★ జీర్ణించిన సవాయివ్యాధులు
- ★ శుక్లనష్టము
- ★ ప్రదరములు
- ★ జ్వరములు
- ★ యకృత్ ప్లీహవ్యాధులు
- ★ కామెర్లు
- ★ మేహవాతనొప్పులు
- ★ పాండువు
- ★ బలహీనత
- ★ గుండె వ్యాధులు
- ★ రక్తదోషములు
- ★ మానసిక వ్యాధులు

మొదలగునవి

శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి&సన్సు రాజమండ్రి (M.S.M.RY)

krishnaveni Ink
BLUE BLACK & COLOURS
30 సం॥ములుగ ఖ్యాతి బొందినది
స్టేషనరీ వ్యాపారస్థుల అందరివద్ద దొరుకును

నోటీసు ఇందరు కాపురస్థుడు పినపాల సుదర్శనంగారి కుమారుడు నాగభూషణం యిందు మూలముగ తెలియజేయునది :—

నేను ఇందరు కాపురస్థుడు మోటమర్రి వెంకట్రామయ్య గారి కుమారుడు నారాయణ నరసింహారావుగారి వద్ద 1948వ సం॥ ఫిబ్రవరి నెలలో నోటు వ్రాసి రు. 1500/- అప్పుతెచ్చుకున్నాను నోటు వ్రాసి అప్పుతెచ్చిన రెండుమాసములకు వదరు నారాయణ నరసింహారావుగారు నోటు పోయినదని నాచేత తిరిగి 7-4-48 తేదీన 7-2-48 తేదీ నోటు మొత్తమున కవిచెప్పి నోటు వ్రాయించుకున్నారు 7-2-48వ తేదీ ఖా లెక్క పుస్తకములను ఇట్టి వేయబడినది. 7-4-48వ తేదీన వ్రాసిన నోటుబాకీ అసలు ఫాయిదాలు తీర్చి నోటు రద్దుపర్చి పుచ్చుకున్నాను. వదరు నారాయణ నరసింహారావుగారు నేను 6-2-48 తేదీన మరియొక నోటు వ్రాసినట్లు రిజిష్టరు నోటీసు యిచ్చినారు. నేను లోగడి 48వ సం॥రము ఫిబ్రవరి నెలలో అప్పుపుచ్చుకున్న మొత్తం తీర్చినాను బాకీ ఏమీలేదు నోటు పోయినదని నన్ను బొరజట్టి నోటు తిరిగి వ్రాయించుకొని ఆ నోటు రద్దుపర్చియిచ్చినారు 6 2 48వ తేదీ నోటు బాకీ తీరిపోయినది. ఆ నోటును యెవరు ట్రాన్సుఫరు పొందకూడదు. పొందినను చెల్లదు

వదరు నారాయణ నరసింహారావుగారు బాకీ 1949 సం॥ మే నెలలో రు 2000/-లు అప్పు యిచ్చి నోటు వ్రాయించుకొనిరి. ఆ నోటు 26-5-49వ తేదీన వ్రాయబడినది. అయితే నారాయణ నరసింహారావుగారి కోరికపైన 11-5-49 తేదీ వేయబడినది. ఆ బాకీ కూడ తీర్చి రద్దుచేసి పుచ్చుకున్నాను నారాయణ నరసింహారావుగారు 1949వ సం॥ మే నెలలో రెండు దఫాలు అప్పుపుచ్చుకున్నట్లు నోటీసు యిచ్చినారు రెండు దఫాలు అప్పుపుచ్చుకొనలేదు 26-5-49వ తేదీ నోటీసు వృష్టింపుచేసి ట్రాన్సుఫరుచేయుటకు ప్రయత్నించుచట్లు తెలియుచున్నది అట్లు 1949వ సం॥ మే నెలలో నోటు సృష్టింపుచేసి ట్రాన్సుఫరు చేసిన యెడల చెల్లనేరదని. యిందుమూలముగా తెలియజేయడమైనది పినపాల నాగభూషణం వ్రాలు

వాయిలపాడు తాలూకా కూరవర్తి గ్రామములో వుండే మా అన్న పులి వెంకటరెడ్డి కుమారుడు, రామచంద్రారెడ్డికి బుద్ధి స్వాధీనములేదు అతని భూములు. యిండ్లు వగైరాలు ఎవ్వరున్ను విక్రయం చేసుకోకూడదు అట్లు విక్రయించిన యెడల అవి చెల్లనేరవు పులిపెద్ద పిద్దా రెడ్డి కూనవర్తి

మహారాజ రాజశ్రీ
తిరుపతి డిస్ట్రిక్టు మునసబు కోర్టులో
ఓ. యస్. 329 ఆఫ్ 1950
మంజలా భాయమ్మ అండు బ్రదర్
శ్రీ గురుప్రసాద్ వాదులు
వేణుప్రసాద్ మున్నగు ఓ. శేటిశెట్టి
సుబ్రమణ్యం ప్రతివాదులు
వాదివరంకు చేరవలసిన లాలాదేవి బాపతు బాకీ రూ. 1,176-5-4 లకు పైదావా ప్రతివాదులపై వేయబడి తే 6-11-50 దికి 2వ ప్రతివాది హాజరు నిమిత్తం వాయిదా వడియున్నది 2 వ ప్రతివాది హాజరు కానందున అతడు ఎక్సుపార్టీగా డిక్లేర్ చేయబడును.
ఏ. పద్మనాభయ్య. వాది అడ్వకేటు

బెల్జియంలో చిల్లర ధరలు

నూటికి 5 వంతులు తగ్గింపు

బ్రస్సెల్సు, అక్టోబర్ 24— జీవన వ్యయం తగ్గించడానికి ప్రయత్నంగా, చిల్లర సరుకుల ధరలలో నూటికి అయిదు వంతులు కోత జరుగుతుందని బెల్జియన్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

సూయజ్-సూడాన్ సమస్యలు

బ్రిటన్‌తో ఒప్పందం సాధ్యమేనని ఈజిప్టు విదేశాంగమంత్రి వివరణ

లేక్‌సక్సెస్, అక్టోబర్ 24— ఈజిప్టు విదేశాంగమంత్రి డాక్టర్ సాలాఎల్‌దిన్ బే మిత్రరాజ్యసమితి విలేకరులకు ఒక ఇంటర్వ్యూ ఇస్తూ, సూయజ్ నౌకా కేంద్రాన్ని గురించి, సూడాన్ సమస్యను గురించి బ్రిటన్‌తో ఇప్పటికి ఒక సమాధానం కుదరగలదనే బ్రిటన్ ఆశిస్తున్నదని వివరించారు

ఉత్తర అట్లాంటిక్ సైన్య నిర్మాణం

ప్రధాన సమస్యలపై మిలిటరీ ఉపసంఘం ఒడంబడిక

వాషింగ్టన్, అక్టోబర్ 24— ఉత్తర అట్లాంటిక్ సైన్య నిర్మాణానికి సంబంధించిన ప్రధాన సమస్యలపై ఆ రాజ్యాల మిలిటరీ అధికారులు నేడు ఒడంబడికకు వచ్చారని తెలుస్తున్నది

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1950 అక్టోబరు 26 గురువారం

సముచిత నిర్ణయం

ఉత్తరాదిలో నైనా అనేక భాషలు కలవనుకోండి. అయినా, హిందీకి, ఉత్తరాదిలోని ఇతర భాషలకు బంధుత్వం హెచ్చు. హిందీని చదువుకొనకపోయినా, హిందీలో సంభాషిస్తుంటే, బెంగాలీవారు, గుజరాతీవారు, మహారాష్ట్రులు మొదలైన వారు సులభంగానే అర్థం చేసుకోగలరు. ఇక, హిందీని చదువుకోవాలంటే, నెలలోపల అది వారికి క్షుణ్ణంగా వస్తుంది.

పోతే, హిందీ తేలికగా నేర్చుకోలేనివారు దక్షిణాదివారే. దక్షిణాదివారన్నప్పుడు మేము ఉద్దేశిస్తున్నది కేవలం తమిళులనే కాదు; ఆంధ్రులకు, కన్నడిగులకు, కేరళంవారికి కూడా ఇదొక సమస్యే.

"మీ దక్షిణాదివారు విలాయతీ భాష ఇంగ్లీషులోనే ఘటికులనిపించుకోగలిగారు. మన దేశభాష హిందీని నేర్చుకొనడం మీకు అంత కష్టమా?" అని ఉత్తరాదివారు మనలను అడుగుతుంటారు. వీరి ప్రశ్నలో గర్భితమైన మన మేధా ప్రశంసకు అనర్హులమని మనం అనవసర వినమ్రత ప్రదర్శించ నక్కరలేదు. మేధాపటిమ మన సొత్తు ఉత్తరాదివారు ఏ విషయంలో మనతో పోటీ చేసినా, ఇందులో చెయ్యలేరు. హిందీని నేర్చుకొనడం మనకొక లెక్కలోనిది కాదు. పదేళ్లు పోతే, హిందీ వారికి హిందీలో మనం పాఠాలు నేర్పగలము.

అయితే, ఇది ఉత్తర ప్రాంతాలవారిని గురించి మూకుమ్మడిపై చెప్పేమాటలు. మేధాశక్తి, నగటు కడితే, అది ఉత్తరాదిలోకంటె దక్షిణాదిలోనే ఎంతో కొంత అధికమని మాత్రమే దీని తాత్పర్యం. అంతే తప్ప, ఉత్తరాదివారిలో మేధావులే లేరనికాదు; దక్షిణాదివారిలో మందబుద్ధులే లేరనీ కాదు.

ఏదైనా కొత్త విధానాన్ని అమలు పరచడంలో వీలైనంత హెచ్చు మందికి, వీలైనంత హెచ్చు మేలు కలుగుతున్నదా, లేదా అని ఆలోచించడమే చాలదు; వీలైనంత తక్కువమందికే, వీలైనంత తక్కువగానే అందువల్ల కీడు కలగాలన్న విషయమైకూడా జాగ్రత్త వుచ్చుకోవాలి.

ఈ న్యాయ సూత్రం ప్రకారం విద్యా బోధనను వెంటనే హిందీలో ప్రారంభించడం తగదు. ఇందువల్ల సగటుకంటె ఏకొంతో తక్కువ మేధా సంపత్తివున్న దక్షిణాది వ్యక్తిపైనే కాక, సగటును ఏకొంచెమో మించగలవానిపై కూడా ఉత్తరాదికి చెందిన సగటు, సగటుకంటె తక్కువ వ్యక్తి దెబ్బతియ్యడానికి అవకాశమివ్వడం జరిగితీరుతుంది. దీన్ని దృష్టిలో పెట్టుకునే హిందీ భాషలో దక్షిణాదివారిని ఉత్తరాదివారిపై వెంటనే పోటీచేయమనడం భావ్యం కాదని హైదరాబాద్ ప్రభుత్వం విద్యామంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు (మొన్న "ఆంధ్ర ప్రభ" ప్రత్యేక విలేకరితో ప్రసంగిస్తూ) హెచ్చరించారు. ఈ హెచ్చరిక ఎంతైనా సమంజసమైంది.

దక్షిణాది విశ్వవిద్యాలయాలలో విద్యా బోధన భాషగా ఇంగ్లీషును తొలగించడంలో తొందరపాటు కూడదని నిన్న చెన్నపురిలో సమావేశమైన మద్రాసు, హైదరాబాద్, మైసూర్, కేరళ యూనియన్ ప్రభుత్వాల విద్యామంత్రులు, మద్రాసు, ఆంధ్ర, అన్నామలై, ఉస్మానియా, మైసూర్, తిరువాన్కూర్ విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు తీర్మానించడం కూడా ఎంతో ముదావహమని వేరుగా చెప్ప నక్కరలేదు.

హిందీవారికే హిందీలో విద్యా బోధన చేయడానికి ఇంకా ఒక తీరు, దారీ కనబడ్డంలేదు పెద్ద పెద్ద కమిటీలను వేసినా, నవభారత రాజ్యాంగాన్ని హిందీలోకి సరిగా అనువదించడం కష్టమైపోయింది. రాజనీతి శాస్త్రానికే హిందీలో ఇంతగా పదజాలం కొరత కాగా, ఆధునిక వైజ్ఞానిక శాస్త్రాలకు దానిలో పారిభాషిక పదాలు లభ్యం కాగలవా? ఇందువల్ల జాతీయభాషగా గుర్తించబడిన హిందీ ఆస్థానానికి అర్హతను సంపాదించుకోగల వరకు ఇంగ్లీషులోనే మన దక్షిణాది విశ్వవిద్యాలయాలు విద్యాబోధన చేయక తప్పదు.

విదేశీయ భాషపై ఇంకా వ్యామోహం భావనివారన్న నింద తమపై కొందరు మోపవచ్చునని సంకోచించక, నిన్న సమావేశమైన పెద్దలు సముచిత నిర్ణయాన్ని చేసినందుకు వారికి మా అభినందన.

యూరపియన్ సైన్య నిర్మాణ సమస్య

ఫ్రాన్సు ప్రతిపాదనలు

పారిస్, అక్టోబర్ 24— పశ్చిమ యూరప్‌కు ప్రత్యేక సైన్యాన్ని నిర్మించడం విషయంలో ఫ్రాన్సు చేసిన ప్రతిపాదనలు "జర్మనీ సైన్య నిర్మాణ సమస్యా పరిష్కారానికి మార్గాన్ని సూచించగలవని ఫ్రెంచి ప్రధాని మున్యూర్ రెనెప్లెవిన్ నేడు జర్మనీ ఆయుధ పునర్ధారణ సమస్యపై ఫ్రెంచి పార్లమెంట్‌లో ప్రత్యేకంగా చర్చ జరిగిన సందర్భాన పేర్కొన్నారు.

ఇదివరకటి అనుభవాల గుణపాఠాన్ని యూరప్‌లోని పెక్కు దేశాల ప్రజలు తమవారు కోరుతున్న మార్పును దృష్టిలోపెట్టుకొనే ఈ ప్రతిపాదనలు చెయ్యబడినవని, సూమన్ ప్రణాళిక వరంగాళ్లగ్గు. ఉక్కుఉత్పత్తుల సంపదికై ఆరు రాజ్యాల ఒడంబడికపై సంతకాలు జరిగినవెంటనే యూరపియన్ సైన్యనిర్మాణానికి ఫ్రెంచిప్రభుత్వం ఒక పథకాన్ని ప్రతిపాదించగలదని మున్యూర్ ప్లెవిన్ అన్నారు

యూరపియన్ సైన్య నిర్మాణం విషయంలో ఫ్రాన్సుప్రతిపాదనలకు సమ్మతించే స్వతంత్ర యూరపియన్ రాజ్యాలను బ్రిటన్ను ఆహ్వానించి, సైన్యనిర్మాణం విషయంలో సమష్టి కృషిచెయ్యవలసినదిగా ఫ్రెంచిప్రభుత్వం కోరగలదని ఆయన అన్నారు.

పశ్చిమయూరప్ రక్షణకు ప్రత్యేక సైన్యాన్ని నిర్మించడం మూలంగా అట్లాంటిక్ రాజ్యాల సైన్య నిర్మాణ కార్యక్రమానికి విలంబన ఏర్పడక, తన్నిర్వహణను కొంత సులభసాధ్యం చెయ్యవచ్చునని ఫ్రెంచి ప్రధాని అన్నారు.

అమెరికా, బ్రిటన్, రష్యాలమధ్య ప్రధాన సమస్యలపై ముఖాముఖీ చర్చలు జరగాలనీ, ఈ చర్చలు సఫలం కావడానికి వీలుగా దురాక్రమణ నిరోధంలోనేమి, స్వదేశ రక్షణలో నేమి పశ్చిమ యూరపియన్ ప్రజాస్వామిక రాజ్యాల దృఢ సంకల్పంపట్ల ఎవరికి సందేహం ఉండకుండా చెయ్యాలనీ, అట్లాంటిక్ రాజ్యాల తమ రక్షణ కార్యక్రమ సాఫల్యానికి నిర్విరామంగా ప్రయత్నించడం అవసరమనీ కూడా మున్యూర్ ప్లెవిన్ అన్నారు.

(1 వ పేజీ తరువాయి)

గురించికూడా చర్చ జరిగిందట. మొత్తం లక్ష 20 వేల టన్నుల జొన్నలు సేకరించాలనే కోటా ఇంతవరకు నిర్ణయింపబడుతున్నది వచ్చే ఏడాది రెండులక్షల టన్నులు సేకరించబడాలని సివిల్ సప్లయి అధికారులు సూచించారట. ఇంత సేకరించడం సాధ్యమని వారి అభిప్రాయపడటకూడా

ఇదివరకు జొన్నల సేకరణకు హెచ్చు శ్రద్ధ చూపలేదనీ ఇక హెచ్చుగా సేకరించ వచ్చునని కూడా విశ్వసిస్తున్నట్లు చెప్పబడుతున్నది. దానిపై జొన్న పంటను గురించి అప్పుడే ఏమీ చెప్పడానికి వీలులేదని; ఇంకా దానికి కాలావధి రాలేదనే అభిప్రాయాన్ని కలెక్టర్లు ప్రకటించారు.

పంటల విస్తీర్ణం పంటల రాబడి వివరాలను రికార్డు చేసి ధాన్య సేకరణ పద్ధతి అభివృద్ధి చేయడాన్ని గురించికూడా వారు సంప్రతింపులు జరుపుకున్నారు

రైతులవద్ద నిల్వలోవుండగల ధాన్యాన్ని గురించి లెక్కలు తీయుపద్ధతినిగురించికూడా సివిల్ సప్లయి అధికారులు సంప్రతించారు రైతుల వద్ద నౌకరులకు కావలసిన మినహాయింపులు వగైరాలగురించికూడా కలెక్టర్ల అభిప్రాయాలను తెలుసుకొన్నారు ప్రస్తుతం ఎకరాలకు ఇంత అని మాత్రమే.

ధాన్య సేకరణలో ప్రభుత్వ సహాయం కావాలా? అనే సమస్యను గురించి కూడా చర్చించారు ప్రభుత్వమే అసలు ధాన్య సేకరణ జరిపించాలా లేక పంటలు మార్కెట్లోనికి వచ్చినప్పుడు డబ్బు సహాయం చేస్తే సరిపోతుందా అనే విషయాన్ని గురించి కూడా సంప్రతించుకున్నారు

ఈ చర్చలలో శ్రీ ఎస్ ఎస్ మణి సివిల్ సప్లయి డిప్యూటీ కమిషనర్, కాకినాడ, విజయవాడ నెల్లూరు ఆఫీసర్లు. ఈ చర్చలలో పాల్గొన్నారు సివిల్ సప్లయిల కమిషనర్ మిస్టర్ హెడ్‌మామడి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు

నేటి సమావేశంలో అనంతపురం, బళ్లారి కడప, కర్నూలు, ఉదికర తమిళజిల్లాలకలెక్టర్లతో సివిల్ సప్లయి అధికారులు సంప్రతింపులు జరుపుతున్నారు

పెద్దలు; పిన్నలు



నియమావళి ప్రకారం మంత్రివర్గానికంటె కాంగ్రెసు అధ్యక్షుని హోదా పెద్దదని టాండన్‌జీ అభిప్రాయం
("శంకర్స్ వీక్లీ" సౌజన్యంతో)

ఆషామాషీ

పదుగురినోట వర్ణానికే మరొకపేరు.—ప్రతిభ "నా సంగతి లోకానికి ఎందుకు పట్టాలి?" అని అడిగే మానవుడు ప్రతిభ కెక్కలేడు. ప్రతిభ కెక్కినవానిని గురించి లోకం మంచో, చెడ్డో చెప్పుకోకమానదు. మంచి చెప్పుకుంటే అది సత్కీర్తి. చెడ్డ చెప్పుకుంటే దుష్కీర్తి. కీర్తికాముడైనవాడు తనునుగురించి లోకం ఏమిచెప్పుకుంటున్నదో అని కలత పడగూడదు తన ఉనికే ఎక్కడా భిపించనప్పుడే అతడు ఆందోళన చెందాలి "లోకం నిన్ను దూషిస్తున్నదా. భూషిస్తున్నదా అనేది ముఖ్యం కాదు; నిన్నుగురించి చర్చిస్తున్నదా, లేదా అనేదే ముఖ్యం" అని చర్చిల్ ఒకప్పుడు చెప్పిన ముక్క ప్రతీతికై ప్రాకులాడే ప్రతి వ్యక్తి మననం చేయుదగినట్టిది.

పదుగురినోట పడడం ప్రారంభించిన తర్వాత మంచీ చెడ్డా రెండూకూడా వినవలసి వస్తుంది "ఎంతమంచి గొల్లకైనా పేసరకాయంత పెర్రి వుంటుంది" అనే సామెత కేవలం యాదవకులస్థులకే వర్తించదు, ఎంతటి దొడ్డవానిలోనైనా (అతడు గొల్ల కాకపోయినా) ఏవో కొన్ని దౌర్బల్యాలు వుండనే వుంటాయి. హితులైనవారు ఈ దౌర్బల్యాలను నిర్లక్ష్యంచేసి. కేవలం సుగుణాలకే ప్రాధాన్యమిస్తారు; అహితులైనవారు ఇందుకు తలక్రిందులుగా ప్రవర్తిస్తారు. అత డెంతటి మహాపురుషుడైనా. చివరికి ప్రవక్తే అయినా. అతని జీవితకాలంలో యావత్తూ మంచిని చెప్పుకోవడం జరగదు. ఒకవేళ ఇది జరిగినా, యావన్మంది మంచిని చెప్పుకోవడం జరగదు. గాంధి, జీసస్, మహమ్మద్ ప్రభృతుల జీవితాలే ఇందుకు తార్కాణం ఒక పెద్దమాట వీరిపై వేయాలంటే పేరవు పుట్టడానికిముందు వీరు కీర్తిశేషులు కావలసి వచ్చింది

ప్రసిద్ధులైనవారిని గురించి వారిపట్లగల సదభిప్రాయ, దురభిప్రాయాలను బట్టి చెప్పుకోడానికి ఎప్పటికప్పుడు ఏదోవుండనేవుంటుంది ఏమీ కనబడకపోతే, ఇట్టే దేనినైనా కాటుంచవచ్చు పండిట్ నెహ్రూనుగురించి ఢిల్లీలోని అమెరికన్ రాయబారకార్యాలయానికి చెందిన ప్రబుద్ధు దెవడో ప్రస్తుతం ఇదేవిధంగా ఒక కథ కాయించి ప్రచారం చేస్తున్నాడట. అగ్రనాయకత్రయ సమావేశంలో పాల్గొని, ప్రపంచ సమస్యల పరిష్కారంలో తోడ్పడవలసిందిగా తనకు పిలుపువచ్చినట్లు నెహ్రూ కలగన్నాడట ఆ సమావేశానికి కలలోనే వెళ్ళి. స్టాలిన్‌తో సరసనల్లాపాలాడి. ట్రూమన్‌తో విందారగించి. అట్లీతో పోటు చేసి. తనది స్వతంత్ర విదేశాంగ విధానమని నిరూపించుకున్నాడట ఈ కట్టుకథ ఇండియా విదేశాంగ నీతిపట్ల అమెరికనుల అసంతృప్తిని స్పష్టంగా వ్యక్తీకరిస్తున్నదేమో కాని. నెహ్రూ స్వభావాన్ని సరిగా చిత్రించడం లేదు త్వరగా మనస్సును త్రెంచుకోలేక. ఒక నిర్ణయానికి రావడంలో ఆయన జాప్యారం చేయవచ్చు. ఒక నిర్ణయానికి వచ్చినవెనక, దాన్ని పరిపాలించడానికి శాంతిహన్యాన్ని చూపవలసివస్తే అందుకు తెగించలేక ఊగిసలాడవచ్చు కాని. తన దారి తనదేనని, తా నొకరిమాట వినననీ చెప్పి. తద్వారా తన స్వతంత్ర చిత్తవృత్తిని వెల్లడించుకోవాలని కోరేవాడు కాదు లేదా, ఆయనను గురించి ప్రచారమౌతున్న కట్టుకథలోని ధ్వని ప్రకారం. స్వతంత్రంగా వ్యవహరిస్తున్నట్టు నటిస్తూ, మరొకరి అడుగుజాడలను (ఈ సందర్భంలో అట్లీ అడుగుజాడలను) అనుసరించే వాడు కాదు

"బొంకరా. బొంకరా పోలిగా అంటే టంగుటూరి మిరియాలు తాటికాయ అంతేసి" అన్నట్లు కట్టుకథ అల్లితే. దానిలో పస వుండదు. ఏ వ్యక్తిని గురించి కథ కట్టబోతున్నామో. అతని స్వభావాన్ని చక్కగా అర్థం చేసుకోవాలి; మనం కట్టే కథలో దాన్ని చమత్కారంగా యిముడ్చాలి ఈ కళలో మెలకువ లన్నీ ఆకళింపు చేసుకున్నవాడెవడో కాని, దాబుకూ, దర్పానికీ నిదర్శనమైన ముసొలినీని గురించి చక్కటి కథ కల్పించాడు:

ఫాసిస్టు డిక్టేటర్ చచ్చి స్వర్గానికి వెళ్లాడట. వెళ్ళి వెళ్లగానే జూలియస్ సీజర్ ఆప్యాయంగా యెదురొచ్చి "అల్వాయ్: మన రోం విశేషాలేమిటి?" అన్నాడట "ఇంతటి వాడిని నన్ను పట్టుకుని అల్వాయ్ గిల్వాయ్ అంటాడా!" అని కోపంవచ్చి. ముసొలినీ మూతి ముడుచుకున్నాడట అంతట "నన్ను అమర్యాద చేస్తే చేశావు గాని. దేవుడిని అమర్యాద చేసేవు: మన దేశానికే అపఖ్యాతి వస్తుంది" అని సీజర్ హెచ్చరించాడట ఆ దారినే పోతూ ఇంతలోనే అక్కడికి కాకతాళీయంగా వచ్చిన నెపోలియన్ "ఇక్కడి మర్యాదలు కొత్తవాడివి నీకు తెలియవేమో: దేవుడు వస్తే లేచి నిలబడాలి" అని మాటలో మాట అంటుకున్నాడట. అయితే. "నేను కూర్చునే తీరతాను" అని ఎల్లిక్‌రోడ్డు మధ్య (స్వర్గంలో కూడా ఎల్లిక్‌రోడ్డు ఉంటాయి లెండి) ముసొలినీ చతికిలబడ్డాడట ఇదేమి తిక్క మేళమని సీజర్, నెపోలియన్‌లు మథనపడుతుండగా రాజనీతిలో మన చాణక్యునికి సమాన ఉజ్జీ మాకియవెల్లీ అక్కడికి రావడం తటస్థించిందట "మీ కెందుకయ్యా మీ దారుకొండి ఇతని సంగతేదో నేను చూస్తాను" అని ఆయన అంటుండగా, దేవుడు ఆ దారిని ఆనే వస్తున్నాడట తీరా దగ్గరివరకు రానిచ్చి. "అదుగో; ఫొటోగ్రాఫర్" అని మాకియవెల్లి అన్నాడట తక్షణం ముసొలినీ నిటారుగా లేచి. రొమ్ము విరిచి. మోర పైకెత్తి గడ్డాన్ని ముందుకు నిక్కబొడిచి. పెదవులు బిగించి. చేయి పైకెత్తి ఫాసిస్టు సెల్యూట్ చేస్తూ నిలుచున్నాడట!

ఈ ఇటాలియన్ డిక్టేటర్‌ను గురించే కాక. ఇతర నియంతలను గురించి కూడా నేను విన్నవే ఇట్టి కల్పిత కథలు మరెన్నో వున్నాయి నియంతృత్వదేశాలలో వాక్స్వాతంత్ర్యం వుండదు. కడుపు మండినప్పుడు నోటికివచ్చినట్లు నాలుగు తిట్టగలిగితే దానితో కోపం కొంత చల్లారుతుంది బహిరంగంగా పరిపాలకులను పల్లెత్తుమాట అనడమే మహా నేరమైనప్పుడు వారిపై కసితీరడానికి చాటుమాటుగా ఏవో కొన్ని కట్టుకథలైనా చెప్పుకోవాలి కదా! ఇవన్నీ బహు లబ్బుగావుండే కథలైనా రెండు, మూడింటిని మాత్రం ఇక్కడ చెబుతాను:

రొమ్ముపట్టకుండా తాను రోజూ తగిలించుకునే మెడల్స్ అన్నీ తగిలించుకుని గోరింగ్ ఒక ఉక్కు కర్మాగారాన్ని పరిశీలించడానికి వెళ్లాడట. అన్ను దల రొక కాంద్రోకి అడుగు పెట్టీ పెట్టడంతోనే రంయ్యనివెళ్ళి. కన్నుకు తగులుకున్నాడట ఇదేమి చిత్రమని విచారించగా వొంటిపైనున్న బంగారుమెడల్సు కారణంగా అక్కడి ఎలక్ట్రో మాగ్నెట్ ఈడ్చివేసినట్టు తేలిందట

ఖూనీలు చేయడానికి వేయించడానికి పేరుబడిన గోరింగ్ ఒక బ్రిటిష్‌ప్రముఖునికి తానిస్తున్న విందుకు ఆలస్యంగా వచ్చి, వేటనుంచి రావడంలో జాగైనందుకు మన్నించవలసిందిగా కోరాడట విలంబన కారణాన్నిబట్టి ఆ బ్రిటిషర్ 'మృగాలవేటనుంచే అని నమ్ముతున్నాను' అని ఒక విసురు విసిరాడట.

జర్మనీ యుద్ధంలో వోడిపోతే, తమ గతి ఏమి కానున్నదని గోరింగ్, గోబెల్సుల మధ్య ఒకనాడు సంభాషణ దాగా. వాచాలుడైన గోబెల్సు "నేను నోరు మూసివేసుకుంటె, మరి నన్నెవ్వరు పోలిక కట్టరే" రన్నాడట. "నా మెడల్సును తీసివేస్తే. నన్నెవ్వరూ గుర్తుపట్టలేరు" అని గోరింగ్ అన్నాడట.

ప్రసిద్ధపురుషుల స్వభావాలు ఆధారంగా గలవి కొన్ని కట్టుకథలు కాగా, వారి స్వరూపాలను ఊతగా గలవి మరికొన్ని వుంటాయి బ్రతికివున్నన్నినాళ్లూ బెర్నార్డ్ షాతో వాగ్యుద్ధాలను చేసిన జి కె చెస్టర్‌టన్ నిష్పక్షపాతంగా ఉండేవాడు ఆయన ఎంత స్థూలకాయుడో బెర్నార్డ్ షా అంత బక్కపలచటి వాడు వారి శరీరాకృతులను పురస్కరించుకొని ప్రచారంలోకి వచ్చిందే ఈ కింది కథ ఒకనాడు బెర్నార్డ్ షా ఎదురుపడగా" నిన్ను చూస్తే. దేశానికి కరువు వచ్చిపడిందని అనుకోవలసివస్తున్నది సుమీ! అని చెస్టర్‌టన్ అన్నాడట షా వెంటనే "నిన్ను చూస్తే. ఆ కరువు నీవల్లనే వచ్చినట్టు అనుకోవలసి వస్తున్నది" అని మాటకుమాట అప్పగించాడట

చెస్టర్‌టన్ స్థూలకాయాన్ని గురించి మరొక కథ చెబుతారు ఒకనా డాయన ట్రామ్‌లో లేచి. తన సీటును ఇద్దరు స్త్రీలకిచ్చాడట!

ఇంత సౌమ్యనైనవీ ఆస్ట్రియాకు కొంతకాలం డిక్టేటర్‌గావున్న డోల్ఫస్‌ను గురించిన కథలు ఆయన వామనమూర్తి అయిదడుగులైనా వుండేవాడు కాదు డోల్ఫస్ ఒకనాడు నిచ్చెనపైనుంచి కాలుజారగ గొట్టుకున్నాడట ఆయన నిచ్చెనపైనుంచి నేలమీదకు చెట్టు కట విరోధులు ఆయనను చంపడానికి కుట్రచేసి. ఎదరగదిలో ఒక ఎలకలబోను పెట్టారట ఆయనపై ప్రయోగాలు చేసి. పరమాణుశాస్త్రంలో పండితుడుగా ఒక ఆస్ట్రియన్ శాస్త్రవేత్త నోబెల్ బహుమానం పొందాడట. ముసొలినీతో సమావేశానికి రోం వెళ్లినప్పుడు డాల్ఫస్ రైలులో ప్రయాణం చెయ్యలేదట ఎయిర్‌మెయిల్‌లో బంగీగా ఆయనను పంపించారట ఆస్ట్రియన్ సర్వసేనాని ఒకనాడు సైనికవందనం అందుకుంటూ, వేదికపై తన కాలివద్ద కాబేలు ప్రాకుతున్నట్టుభ్రమపడ్డాడట అది కాబేలూ గిబేలూ కాదట శిరస్త్రాణాన్ని ధరించిన ఆస్ట్రియన్ డిక్టేటరట ఆస్ట్రియాను స్వాహాచెయ్యడానికి అడ్డువస్తున్నాడని "ఆ పొట్టిబుడంకాయను వధ చేసిరండి" అని హిట్లర్ కొందరు నాజీలను పంపించాడట వా రొకనాటి రాత్రి డోల్ఫస్ పడకగదిలోకి ప్రవేశించారట అలికిడికి ఎదలేచి డోల్ఫస్ పిల్లవాడి గొంతుపెట్టి మానాన్న ఇంట్లో లేడు" అన్నాడట నిజమే ననుకుని ఆ నాజీలు వచ్చిన దారినే చక్కాపోయారట!

వ్యక్తులను గురించేకాక, జాతులను గురించి కట్టుకథలు అనేకం వ్యాప్తిలోకి వస్తుంటాయి. ఐరిష్‌వారు మందబుద్ధులని స్కాటిష్‌వారు పిసినిగొట్టులని. యూదీయులు దోపిడీ పెట్టగలవారని, అమెరికనులు కోతలరాయుళ్లని, ఆయా జాతులకు ముందు కొన్ని ప్రత్యేక గుణాలను, లేదా, అవగుణాలను- ఆపాదిస్తారు తర్వాత తాము ఆపాదించిన గుణావగుణాలే ఆధారంగా ఆజాతులను గురించి కథలు కల్పిస్తుంటారు. ఇవి అనంతం వీటిని చెప్పడం ప్రారంభిస్తే. తెములడం కష్టం. అందువల్ల ఒక జాతికే కాక, ఒక ప్రసిద్ధ వ్యక్తికి కూడా సంబంధించి ఒకే ఒక కథ చెప్పి, అంతటితో విరమిస్తాను.

ముసొలినీ కూతురు ఎడ్డా, తమ దేశానికి సహాయంగా జర్మనీ పంపిన కొన్ని టాంకులను చూడవచ్చి వాళ్ల నాన్నతో "మనల్ని హిట్లర్ వచ్చి మోసం చేశాడు. ఒక్క టాంకుకైనా రివర్స్ గేర్ లేదు' అని చెప్పిందట. రివర్స్ గేర్ బండిని వెనక్కి నడపడానికి ఉపకరించే సాధనమని ఇటాలియనులు వారు పోతులన్న ప్రతీతి కలదని వివరించవలసివస్తే ఈ ప్రాపన్నమే చెబుతుంది

కళ్యాణసుందర

చెణుకులు

"ప్రపంచ యుద్ధనివారణ ఇప్పటికి మహాప్రయత్నమే" —ప్రెసిడెంట్ ట్రూమన్

ప్రపంచం అమెరికా నాయకత్వాన్ని గుర్తించగల వరకూ కాబోలు!

★

"వచ్చే ఏడాది ఇండియాలో తిండికి కరువు వుండబోదు"

—మొసలికంటి తిరుమలరావుగారి హామీ.

జ్యోతిశ్శాస్త్రంలో తిరుమలరావుగారు పాండిత్యం గడించింది డిప్యూటీ మంత్రి అయిన తర్వాతనా? కాక పూర్వమేనా?

★

"ఐక్యరాజ్యసమితి దినం"

—ఒక శీర్షిక

అయితే, వారం, మాసికం, ఏడూరు లెప్పుడో

★

"ప్రపంచంలో సుస్థిర శాంతిని నెలకొల్పి, దాన్ని పరిరక్షించాలనే సోవియట్ యూనియన్ ఆదినుంచీ వాంఛిస్తున్నది"

—మున్యూర్ విషిన్‌స్కీ

అమెరికా కోర్కెనయిత మింతే. పోతే, పరిరక్షణ పెత్తన మెవరిదన్న ప్రశ్నవద్దే పేచీలన్నీ!

★

"పన్నుల భారానికి భయపడకండి"—రాజాజీ హితోపదేశం

ఇప్పటి జీతం విషయంలో ఏమి జరుగుతున్నదో తెలియదుగాని ఇదివరలో మాజీ గవర్నర్-జనరల్‌గా తనకివ్వబడిన పింఛను ఆదాయపు పన్ను భారం లేకుండానే!

★

"వచ్చే ఎన్నికలలో నిస్వార్థులైన ప్రజా సేవకులనే ఎన్నుకోవాలి"—మానుకోటలో శ్రీ పూల్‌చంద్ గాంధి హెచ్చరిక.

ఎన్నిక అయ్యేవరకు ఎల్లరూ నిస్వార్థులే స్వామీ!

న్యూస్‌ప్రింట్ కొరత: పత్రికల పేజీల తగ్గింపు

బొంబాయి, అక్టోబర్ 24— దేశంలో న్యూస్‌ప్రింటు (పత్రికలు ముద్రించే కాగితం) కొరత ఏర్పడింది దాని ధరకూడ నిరుటికంటె రెట్టింపు పెరిగింది అందువల్ల దేశంలో న్యూస్‌ప్రింటు వాడకాన్ని తగ్గించడానికి చర్యలు తీసుకోబడాలని భారతీయ, ప్రాచ్యవార్తా పత్రికలసంఘంవారు లోగడ బొంబాయిలో సమావేశమై ఒక తీర్మానాన్ని ఆమోదించారు

ఆ తీర్మానానికి అనుగుణంగా ఈ సమస్య బహుముఖాలుగా చర్చించబడి ఈ క్రింది నిర్ణయం చెయ్యబడింది

(1) దైనిక ప్రతికల విషయంలో-ఆదిరోజుల సంచికల ప్రచురణ వార పత్రికల, ఆదివార సంచికల ప్రచురణకంటె భిన్నంగా చూడబడాలి

(2) నిర్ణీతమైన సైజుగల దైనిక పత్రికల (పేజీకి 432 చదరపుటంగుళాలు మించని ముద్రిత సైజాన్నంగల పత్రికల) వెల ఈ క్రిందివిధంగా వుండాలి:—

ఆరు రోజులకు 56 పేజీల వెల రెండణాలు. 48 పేజీలవెల అణన్నర, 36 పేజీలవెల అణా. (పైని పేర్కొనబడ్డ పేజీలసంఖ్య అంతకుమించడానికి వీలులేదు, తగ్గితేతగ్గవచ్చు)

(3) వారపత్రికల ఆదివారసంచికల విషయంలో (పైని పేర్కొనబడిన నిర్ణీతమైన సైజు కలవి) ధరలు ఇలావుండాలి,—

మూడణాలకు 16 పేజీలు మించరాదు అణాలకు 12 పేజీలు మించరాదు ఒక 8 పేజీలు మించరాదు

(4) నిర్ణీతమైనసైజుకు భిన్నమైన సైజులలో వుండే పత్రికలవిషయంలో ధరలను అనుగుణ్యంగా మార్చుకోవాలి

(5) దైనందిన ప్రచురణలలో ప్రత్యేక సంచికలు ప్రకటించబడే సందర్భాలలో కూడా పైని పేర్కొనబడ్డ నియమాలు పాటించబడాలి

(6) ఈ పై నియమాలు న్యూస్ ప్రింటుమీద ముద్రించబడే పత్రికలకే వర్తిస్తాయి న్యూస్‌ప్రింట్ కాని ఇతర రకాల కాగితాలమీద ముద్రించబడ్డయితే ఎక్కువ పేజీలు ప్రకటించుకోడానికి అభ్యంతరం లేదు

ఈ నియమాలను పాటించడానికి వార్తా పత్రికలవారు (పై సంఘం సభ్యులు) అందరూ ఏకగ్రీవంగా అంగీకరించారు ఇతర్లు కూడా ఈ నియమాలను పాటించవలసిందిగా కోరబడ్డారు పరిస్థితి తేలిక పడేవరకు ఈ నియమాలను గౌరవించవలసిందిగా ప్రతికా పాఠకులు విజ్ఞప్తి గావించబడ్డారు

ఈ పై నియమావళి 1950 నవంబరు 6 తేదీనుంచి అమలులోకి వస్తుంది.

"తిండిగింజలకై విదేశాలకు పారపోస్తున్న డబ్బుతో ఎన్ని ప్రాజెక్టులైనా కట్టవచ్చు"

—సర్దార్ వల్లభాయ్ పటేల్ హెచ్చరిక

న్యూఢిల్లీ అక్టోబర్ 24 —

గత అయిదు సంవత్సరాలుగా 590(?) కోట్ల రూపాయల విలువగల 140 లక్షల ఆహార పదార్థాలు ఇండియాకు దిగుమతి చేయబడినవని వివరిస్తూ, ఈకాలంలో 23 నదిలోయ ప్రాజెక్టుల నిర్మాణానికి ప్రణాళికలు తయారు అయివున్నవని వాటిని నిర్మించడానికి 618(?) కోట్ల రూపాయలు ఖర్చు కాగలవని వాటిమూలంగా 27 లక్షల టన్నుల ఆహారపదార్థాలు 17 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అయ్యేదని ఇరిగేషన్ సెంట్రల్ బోర్డు వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ సర్దార్ పటేల్ అన్నారు

ఈ ఉపన్యాసంలో కొంత భాగాన్ని నిన్ననే "ఆంధ్రప్రభ" ప్రచురించింది మిగతా భాగాన్ని ఇక్కడ ప్రచురిస్తున్నాము —ఎడిటర్]

ఆహార పదార్థాల దిగుమతి ఎంత భారమైనదో వర్ణిస్తూ ఇంతటి ఖర్చును ప్రభుత్వం వదిలించుకొని ఆ డబ్బును దేశాభ్యుదయానికి దోహదమివ్వగల ప్రణాళికలకు వెచ్చించడం ఎంతగా లాభకరమో వివరించడానికి వేరే అంకెలతో నిమిత్తం లేదని చెబుతూ 1943 సంవత్సరంలో సంభవించిన క్షామంవంటిది వస్తే అప్పుడు ఇతర దేశాలనుంచి ఆహార పదార్థాల దిగుమతి చేసుకోవడం అత్యవసరమని అన్నారు

ప్రస్తుతం 160 నదిలోయ ప్రాజక్టుల విషయమై పర్యాలోచనలేమి, పరిశీలనలేమి జరుగుతున్నవని వాటికిగాను 1279 కోట్ల రూపాయలు ఖర్చు కాగలదని, అందుకుగాను 312 లక్షల ఎకరాలభూమి సాగుకాగా, ఒకకోటి టన్నుల ఆహార పదార్థాలు అదనంగా పండడమేగాక 80 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి అదనంగా ఉత్పత్తి కాగలదని అన్నారు.

ఇంతమాత్రమేగాకుండా బెంగాల్, బీహార్, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, మద్రాసు, బొంబాయి రాష్ట్రాలలో వరదల కంట్రోలును కూడా ఈ ప్రాజెక్టులు సాధించగలవు వరదలను ఈ విధంగా కంట్రోల్ చేయగలగడంవల్ల ప్రజల ఆస్తిపాస్తులకేమి నష్టంలేకుండా ఆకస్మాత్తుగా విహారాలు సంభవించకుండా ఇది అరికట్టి ఈ సంవత్సరం అనేక ప్రాంతాలలో సంభవించిన దుస్థితి తిరిగి సంభవించకుండా అడ్డు వెయగలవు

"ఈ ప్రణాళికలన్నీ అమలు జరిగినపుడు కూడా అసలు సమస్యలో కొద్దిభాగాన్ని మాత్రమే మనం పరిష్కరించినట్లే కాగలదు దీనిని బట్టి ఎంతగా బంజరు భూమిని మనం సాగుచేయవలసి వున్నదో తెలియగలదు దేశం మొత్తంమీద ఈ విధంగా బంజరుగా వున్న భూమి 1,840 లక్షల ఎకరాలు దీనిలో సగభాగం సాగుచేయబడినా అనేకవందల సంవత్సరాలవరకు ఇండియాకు ఆహార సమస్య అంటూ వుండబోదు ప్రస్తుతం నదీజలాలలో నూటికి 94.4 వంతులు వ్యర్థమై పోతున్నది ఈ నీటినంతా ప్రజోపయోగానికి మనం వినియోగించుకోవచ్చు.

నౌకాయానానికి నదులను యోగ్యంగా చేసుకోవడంద్వారా రవాణా సమస్య పరిష్కరించుకోవాలి ఇంతవరకు ఎంతమాత్రం శ్రద్ధగైకొనబడలేదనిచెపుతూ నదీలోయ ప్రాజెక్టులను తయారుచేయడంలో మునిగిపోయి, అసలీ సమస్యమే విస్మరించబడ్డం సంభవించిందని అన్నారు.

అనేక ప్రాంతాలగుండా ప్రవహిస్తూ సర్వస్వతంత్రాధికారాలను కలిగివున్నవారి పరిపాలనక్రిందగల ప్రాంతాలలో నయితం ప్రవహిస్తున్న నదులపై దేశం మొత్తానికి సంబంధించిన ఇట్టి ప్రణాళికలను తయారుచేయడానికి అన్ని ప్రాంతాల సహకారాన్ని సాధించడం కష్టమైన కార్యమేనని చెబుతూ, అధికారాన్ని వినియోగించడం ద్వారా లేక నచ్చచెప్పడం ద్వారా ఇట్టి సమైక్యతాభావాన్ని వృద్ధిచేయడం సాధ్యమని గత నాలుగు సంవత్సరాల అనుభవం వల్ల చెబుతున్నానని అన్నారు.

ఇరిగేషన్ హైడ్రోఎలెక్ట్రిక్ ప్రాజెక్టుల నిర్మాణానికి కేంద్ర పరిశోధక సంస్థ చేస్తున్న సహాయం అమూల్యమని వివరిస్తూ సెంట్రల్ బోర్డు ఇంజనీర్లు ప్రాజెక్టులను ప్లాను చేయడంలోను నిర్వహించడంలోను విజయం పొందగలదని తను ఆశిస్తున్నట్లు సర్దార్ పటేల్ పేర్కొన్నారు

"ఆలిండియా సర్వీసుల ఏర్పాటుకు తగిన నిబంధనలు మన రాజ్యాంగ చట్టంలో పొందుపరచబడి వున్నాయి మా మొదటి ప్రతిపాదనలో అంతర్యూతమైన లక్ష్యం తగిన సమయంలో సాధించేదిగా పరిశీలించబడగలదని వేరుగా చెప్ప నక్కరలేదు మీ లక్ష్యాలమైనా, రాష్ట్ర ప్రభుత్వాలు మీ కిచ్చే తోడ్పాటుపైనా ఈ విషయంలో తుది ఫలితాలు ఆధారపడి వుంటాయి

"ఇక మీ రెండవసూచన సందర్భంలో సాంకేతిక శాఖలో పనిచేసేవారి శక్తి సామర్థ్యాలను కొంతవరకే అయినా పరిపాలనా సమస్యలపైకి మళ్ళించడంవల్ల వారి కేమైనా లాభం వుంటుందో లేదో నా కింకా స్పష్టంకాలేదు ప్రభుత్వ కార్యకలాపాలలో చట్టవిరుద్ధంగా ఇప్పటికీ జరుగుతున్న విలంబన కారణంగా ప్రజాస్వామిక విధానం నిర్వహణకు ప్రమాదం ఏర్పడుతున్నది సాంకేతిక వ్యవహారాలలోకూడా ఇలాంటి విలంబన జరగడం సహించరానిది ఈ విషయంలో తెలివి తేటలను శక్తి సామర్థ్యాలను వృథా పుచ్చడం ఎంతమాత్రం కూడదు

అందుచేత సాంకేతిక విషయాలకు సంబంధించిన కార్యాలయాలను సమైక్యం చేసినట్లయితే వైజ్ఞానిక సాంకేతిక శాఖల విభజనద్వారా కొంతవరకు స్వతంత్రాధికారం గల ప్రత్యేకశాఖను తెలొడ్పించడం(?) ముఖ్యం అనే విషయం నేను పూర్తిగా నిర్ణయించడంలేదు ఈ అభిప్రాయాలన్నీ నాస్వంతం మాత్రమే. వీటిపై మీ అభిప్రాయం తెలిపితే వాటిని శ్రద్ధగా పరిశీలించగలనని వేరే చెప్పనక్కరలేదు"

దేశాభ్యుదయ సాధనలో ఇంజనీర్ల పాత్రను గురించి వారికృషి ప్రాధాన్యతను వివరిస్తూ చాలా కాలికి భగీరథుడు గంగను కొనితెచ్చినట్లు వాండ్రు పురాణాలలోగల కథను ఉదహరించి భగీరథునితో ఇంజనీర్లను పోల్చి గంగానదీ మైదానంలో ఇప్పటికీ ఎంతుకున్న పంటలు ఇంజనీర్లకు ఉత్సాహప్రదీపకంగా వుండగలవని(?) అన్నారు

భగీరథుని లక్ష్యంగా ఇంజనీర్లు కృషిచేసిన నాడు దేశం సర్వతో ముఖాభివృద్ధి గాంచగలదని అన్నారు

ఈ సందర్భంలోనే సర్దార్ పటేల్ ఇంకా కింది విధంగా అన్నారు —

ప్రతిదమ్మిడీని మనం అతిపొదుపుగా వాడుకోవలసిన అవసరం కలదు అంతేకాదు ఏదో కులాసాకోసం వినోదనలకోసం డబ్బును మనం వెచ్చించరాదు. మనం వెచ్చించే ప్రతిదమ్మిడీకి మనం చేసే శ్రమకు తగిన ఫలితాన్ని పూర్తిగా పొందడానికి మనం కృషిచెయ్యాలి

"నాకు అవక్తి వున్న ప్రణాళికలను శ్రద్ధగా పరిశీలించడం చేత అనేకమంది ఇంజనీర్లతో అప్పుడప్పుడు చర్చిస్తూ రావడంచేత నాకు లిగిన అనుభవాన్ని బట్టి శాస్త్రీయ దృక్పథంతో వాటిని పరిశీలించడం అత్యవసరమని నమ్మకం కుదిరింది శాస్త్రీయ దృక్పథంతో ప్రణాళికను తయారుచేసినపుడు ఆ ప్రణాళిక సక్రమంగా వున్నదో లేదో పరిశీలించి తెలుసుకోవడానికేగాక మనకున్న సాధన సంపత్తిలోనే అత్యధిక ప్రాముఖ్యతగల ప్రణాళికను ఎన్నుకొని దానినే అమలుజరుపుకొని వున్న సాధన సంపత్తికి పూర్తిగా ప్రతిఫలం పొందడానికి అవకాశమిస్తుంది.

"అతి స్వల్పకాలంలో ఫలితాలను పొందాలన్న ఆవేశంతోగాని లేదా స్వీయ ప్రతిభను ప్రకటించుకోవాలన్న కుతూహలంతోగాని పూర్వాపరాలు పరిశీలించకుండానే కొన్ని ప్రణాళికలను అమలు జరపడం లేదా మోయలేని భారాన్ని నెత్తినపెట్టుకొని వున్న కొద్ది మొత్తాన్ని దుర్వినియోగం చేయడం ఒక పరిపాటి అయింది మీరు చేసే చర్చలలోగాని, జరిపే పరిశోధనలోగాని ఈ ముఖ్య విషయాన్ని మీరు గమనించాలని కోరుతున్నాను

"నదిలోయ ప్రాజెక్టులను గురించి ఇంకో సంగతి వున్నది నదిలోయ ప్రాజెక్టు కిందకు రాగల భూభాగంలో పండే పంటలను సాధించడానికి సొనరైన(?) పరిశ్రమలను సరిగా అందజేసే శాస్త్రీయపద్ధతులపై ముందుగా ప్లానులు తయారుచేయడం అత్యవసరమని నా అభిప్రాయం ఈ విధంగా క్రమబద్ధమైన ప్లానింగ్ జరుగుతున్నట్లు తోచడం లేదు ప్రాజెక్టు కింద వుండగల భూభాగంలో పండగల పంటలు చూచాయగా ఉదహరించబడుతున్నవి ఆ విధంగా ఆ ప్రాజెక్టుతో ఉత్పత్తికాగల విద్యుచ్ఛక్తి సంగతి కూడా అస్పష్టంగానే వుంటున్నది వ్యవసాయం గాని పరిశ్రమలు గాని ఆ ప్రాంతంలో క్రమబద్ధంగా అభివృద్ధిగాంచడానికి గల అవకాశాల సంగతి ఆలోచించడమే లేదు

"ప్రాజెక్టు నిర్మాణానికి పథకాన్ని తయారుచేసేవారు ఆ ప్రాజెక్టు కిందికిరాగల ప్రాంతంలో ఏమేమి పండగలవో శ్రద్ధగా పరిశీలించడ మెరేవని చెప్పవచ్చు కాలంకం(?) నీటిని ఎక్కువగా సరఫరా చేసినంతమాత్రం చేతగాని విద్యుచ్ఛక్తిని ఇతోధికంగా ఉత్పత్తి చేసినంతమాత్రం చేతగాని ఈ సమస్య పరిష్కారంకాదు దీనిని క్రమబద్ధంగా ఉత్పత్తిచేసి దానిని సద్వినియోగం చేసుకొన్నప్పుడే దాని సార్థక్యం.

"ప్రాజెక్టును గురించి ముందుగానే సమగ్రమైన ఇట్టి ప్లానులు తయారు కానిదే ప్రాజెక్టుల వల్ల పూర్తి లాభాన్ని మనం పొందడం అసంభవం ఏ దృష్టితో చూచినా ఇట్టి ప్లానింగ్ అత్యవసరం అనేక శతాబ్దాలనుంచి ఒక విధమైన జీవనానికి అలవాటుపడివుండడం చేత కొన్ని విషయాలు అలాగే వుండగలవని వాటినీ మార్చడం అసంభవమనే భ్రాంతిలో వున్నాము ఇవే ప్రాంతాలలో కొత్త పుంతలను తొక్కి కొత్త మార్గాలను సాధించి, నవనవ వ్యూహాన్ని(?) మనం రూపొందించగలం ఆచారమనే శృంఖలాలను ఛేదించి నవజీవన విధానాన్ని సృష్టించి మన పురోగతికి ప్రతిబంధకంగా నిలచిన ఆర్థిక సమస్యలను మనం సమూలంగా తుడిచిపెట్టగలం

చీఫ్ ఇంజనీర్ల అధికారం

బీహార్ చీఫ్ ఇంజనీర్ శ్రీ మత్రాని అధ్యక్షోపన్యాసం ప్రసంగిస్తూ ఎలక్ట్రిసిటీ ఇరిగేషన్‌శాఖలకు చీఫ్ ఇంజనీర్లే కార్యదర్శులుగా కూడా పనిచేసే పూర్వ విధానం పునరుద్ధరించబడాలని సూచించారు చీఫ్ ఇంజనీర్ల నుంచి సెక్రటరీ అధికారాలను లాగివెయ్యడంవల్ల ఆ శాఖ నిర్వహణలో సామర్థ్యం కుంటుపడగలదని ఆయన సూచించారు

ఇరిగేషన్-హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టుల నిర్మాణం ప్రాంతీయ ప్రాతిపదికపైన అభివృద్ధి కాగలదని సర్దార్ పటేల్ మహత్తర కృషి ఫలితంగా సంస్థానాలు ఇండియాలో లీనంకావడంవల్ల ఏర్పడిన ప్రాంతీయ ప్రాతిపదికపై అభివృద్ధి చేయడానికి వీలేర్పడిందని ఆయన చెప్పారు

ప్రస్తుతం దేశంలో ఆహార సమస్య కరడుకట్టి(?) సమస్య తక్షణం పరిష్కరింపబడవలసివున్నదనీ కాలమానం సరిగా వుండే మనకుగల స్వల్పమైన ఆహారకొరతను నివారించడం సులభమేనని అన్నారు తర్వాత దేశంలో పరిశోధనలకోగల వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టుల పథకం ప్రణాళిక(?) సమకూర్చగల దృక్పథంలో ప్రణాళికలను తయారుచేయడం అవసరమని శ్రీ మత్రాని పేర్కొన్నారు ప్రయోజనకారైన నదిలోయల ప్రాజెక్టులద్వారా దేశంలో విశాలమైన భూఖండాలకు నీటివసతి(?) దల సౌకర్యాలు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు లభించి ఆహార సమస్య పరిష్కరించబడడమే కాక పరిశ్రమలు పెంపొంది కరవుప్రాంతాల పునరావాస కృషికికూడా సహాయకరం కాగలదని ఆయన పేర్కొన్నారు కాని ఇప్పుడు అనుకుంటున్న మాదిరిగా అమెరికాలో వలె ప్రాంతీయ బోర్డులద్వారా పెద్ద పెద్ద నదుల ప్రాజెక్టుల నిర్మాణం తలపెడితే సమర్థులైన ఇంజనీర్లు లభించనిపక్షంలో అవి విఫలంకాగలవన్నారు. ఇంజనీర్లను ఎన్నుకొనడంలో పోటీ పరీక్షలు పెట్టేవిధానం లేనందున సామర్థ్యం దెబ్బతింటున్నందున ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసును పునరుద్ధరించడం అవసరమని శ్రీ మత్రాని సూచించారు

ప్రైవేటు కంట్రాక్టరు సంస్థలు యంత్రపరికరాలకు వ్యయం భరించలేకుండా వున్నందున అవసరమైన యంత్రాలు పరికరాలు ఒకచోట కేంద్రీకరించి అందరికీ అందుబాటులో వుంచాలని సూచించారు.

సింధు హైదరాబాదులో పోలీసు కాల్పులు

మొహరం అల్లరుల సందర్భంలో

కరాచి అక్టోబర్ 24 —

హైదరాబాదులో (సింధు) మొన్నను జరిగిన పోలీసుకాల్పులనుగురించి విచారణ జరగాలని సింధురాష్ట్ర ప్రభుత్వం నేటిరాత్రి ఉత్తరువులు జారీచేసినట్లు తెలుస్తున్నది ఈ కాల్పులవల్ల ఎదిమంది చనిపోయారు ఎనిమిదిమంది గాయపడ్డారు

హైదరాబాదు నగరంఅంతటా 15 రోజులపాటు 144 వ సెక్షన్ ప్రకటించబడింది

సింధు ప్రధాని కాజీఫజుల్లా కాల్పులు జరిగిన ప్రాంతాన్ని సందర్శించి వచ్చిన పిమ్మట సింధుప్రభుత్వం ఒక ప్రకటనచేస్తూ కాల్పులను గురించి ఈ కింది విశేషాలు తెలియజేసింది:

మొహరం పండుగ సందర్భంలో నజరానాగా పిల్లలను ఎత్తుకుపోయి బలియివ్వడం జరుగుతుందనే పుకారు ముందునగరంలో బయలుదేరింది ఒక పిల్లవానిని ఎత్తుకొనిపోయిన కేసును గురించి నగర(?) పోలీసు స్టేషన్‌లో దర్యాప్తు జరుగుతుండగా దానిచుట్టూ దాదాపు ఎనిమిదివేలమంది గుమిగూడారు పిల్లవాని తండ్రి తన పిల్లవాడు సురక్షితంగా వున్నాడని వారందరికీ చెప్పాడు పిల్లవానిని ఎత్తుకొనిపోవడానికి ప్రయత్నించినవానిని పోలీసులు అరెస్టుచేశారని ప్రకటించారు అయినా గుంపు కదలక దురుసుగా ప్రవర్తిస్తూ స్టేషన్‌మీద రాళ్లు రువ్వారు చివరకు తప్పనిసరికాగా పోలీసులు కాల్పులు చేయవలసివచ్చింది

ఇండియా పాక్స్థాన్ల మధ్య పరిష్కారంకాకుండా వున్న వాణిజ్యం(?) వలన విమానయానం, తదితర సమస్యల విషయమై చర్చించేందుకుగాను పాక్ విదేశాంగమంత్రి ఢిల్లీవెడుతూ సోమవారం నాడు కలకత్తా చేరారు

"యుద్ధంద్వారా శాంతి స్థాపన అసంభవం"—పండిట్ నెహ్రూ

న్యూఢిల్లీ అక్టోబర్ 24 —

యుద్ధంద్వారానే శాంతి సంస్థాపన జరుగుతుందనే వాదాన్ని ప్రధాని పండిట్ నెహ్రూ ఖండించారు మిత్రరాజ్యసమితి పంచమ వార్షికోత్సవ సందర్భంలో జరిగిన బహిరంగసభలో ఆయన ప్రసంగిస్తూ, మిత్రరాజ్య సమితిలో ఎన్ని లోపాలున్నప్పటికీ, దానిని సమర్థించడానికే ఇండియా కృతనిశ్చయమైందని వక్కాణించారు

ప్రపంచంలోగల కోటానుకోట్ల ప్రజలు శాంతికోసం తపించిపోతుంటే అనేక ప్రాంతాలలో బాహాటమైన యుద్ధసన్నాహాలు కూడా సాగుతున్నాయని ఈ వైరుధ్యాన్ని నేడు పరిష్కరించవలసి వున్నదని ఆయన పేర్కొన్నారు

యుద్ధసన్నాహాలు చెయ్యడం భయంవల్లనేననీ, ఆ భయంవల్ల ప్రజల జీవనం తారుమారవుతుందనీ మారణాయుధాల సృష్టి జరుగుతున్నదనీ, ప్రపంచ ప్రజలందరు వారులు(?) తీసుకున్నారనీ సైన్యాల పదఘట్టనలు ప్రపంచమంతటా వినబడుతున్నవనీ పండిట్ నెహ్రూ అన్నాడు

వివిధదేశాలు ప్రపంచ ప్రజలుకూడా భయాన్ని పారద్రోలి సవ్యంగా ఆలోచిస్తూ సక్రమంగా వ్యవహరించడమే శాంతి సంస్థాపనకు మార్గమని అన్నాడు

వైపరీత్యం

ఆయన ఇలా అన్నాడు

అయిదుసంవత్సరాల కిందట మిత్రరాజ్యసమితి ప్రణాళికపై సంతకాలు జరిగినాయి నేడు ప్రపంచమంతా సమితి పంచమ వార్షికోత్సవం జరుపుతున్నది రాజనీతిజ్ఞులు అధికారంలో వున్నవారు ఒకపక్కన శాంతి సంస్థాపనకు దీక్షవహిస్తుంటే మరొకప్రక్కన ప్రపంచమంతా సైన్యాల సంచలనం కనబడుతున్నది

అంతకంటె కనాకష్టమైన విషయం ప్రపంచంలోని అనేక ప్రాంతాలలో తీవ్రమైన యుద్ధసన్నాహాలు జరగడం శాంతి సంస్థాపనకు ఒక పక్కన దీక్ష వహిస్తూ మరొక పక్కన యుద్ధసన్నాహాలు చెయ్యడం కేవలం వైపరీత్యం

"ప్రపంచంలో గల కోటానుకోట్ల ప్రజలు శాంతి సంస్థాపనకోసం తపించిపోతున్నారన్న విషయంలో నా కేమి సందేహం లేదు బ్రహ్మాండమైన ప్రపంచ యుద్ధం ఎట్టి భీకర పరిణామాలకు దారితీస్తుందో వారికి తెలుసు అయినప్పటికీ వారిని భయం ఆవహిస్తున్నది ఈ భయంవల్లనే వారు యుద్ధసన్నాహాలు చేస్తున్నారు మారణాయుధాలను సృష్టిస్తున్నారు కదలిపోతున్న సైన్యాల పదఘట్టనలు ప్రపంచమంతా వినబడుతున్నవి ప్రజాజీవనం తారుమారయింది

"అసాధారణమైన ఈ వైపరీత్యాన్ని పరిష్కరించడం ఎలాగో నాకు తెలియడంలేదు ఈ పరిష్కారమార్గం ఎవ్వరికీ తెలియదు అయితే ఈ రెండుశక్తులలో దేనికి విజయం కలుగుతుందన్నదే నేడు ప్రత్యక్షంగా పరిశీలించవలసింది(?) కోట్లాది ప్రజలను శాంతిస్థాపనకై ప్రేరేపిస్తున్న శక్తి జయిస్తుందా? లేక వారిని యుద్ధసన్నాహాలకు పురికొల్పుతున్న శక్తి జయిస్తుందా?

"ఈ ప్రశ్నకు మనం సమాధానం చెప్పగలిగినా, చెప్పలేకపోయినా వ్యక్తులుగానేమి ఒక దేశంగానేమి మనం నిర్వర్తించవలసిన కర్తవ్యం కొంతవున్నది భవిష్యత్తు మనకు తెలియనిదైనా మన వాంఛలనుబట్టి మన భావాలనుబట్టి మన చేతలనుబట్టి మాత్రమే అది రూపొందుతుంది జ్యోతిషులు కానీ గ్రహాలుకానీ మన భవితవ్యాన్ని నిర్ణయించబోవడం లేదు అందువల్ల మనం సక్రమంగా ఆలోచిస్తూ సక్రమంగా వ్యవహరించడమే అత్యావశ్యకమౌతున్నది భయాన్ని విర్జించడానికి, యుద్ధసన్నాహాలకు పురికొల్పే శక్తులను ప్రతిఘటించడానికి ప్రయత్నించాలి. మానవకోటిని నేడు ఈ శక్తులే అణచివేస్తున్నాయి ఇది చాలా బలియమైన(?) మాట వాస్తవమే అందుకే మనం వాటిని ప్రతిఘటించడం మరింత అవసరమౌతున్నది మనం పరిస్థితులను ప్రపంచంలో నేడు కనబడుతున్న ప్రమాదాలను గుర్తించి మాట్లాడాలి

"విదేశాంగశాఖ కార్యాలయాలలో నిర్ణయాలన్నీ జరిగిపోతున్నప్పుడు వ్యక్తుల భావనలకు చేతలకు విలువలేకపోవచ్చు కాని తుదకుమాత్రం ప్రజాసాహాక్య(?) నిర్ణయాలే చెల్లుతాయి

ఇండియా శాంతిప్రియత్వం

—తక్కిన ప్రపంచ రాజకీయాలతోను, ఇంత ప్రపంచంలో జరిగే నిర్ణయాలతోనుమాత్రం మనకు సంబంధం వుండరాదని మనం కోరుకొంటాం. అప్పుడు మన సమస్యలను మనం పరిష్కరించుకొంటూ ప్రపంచానికి కొంత ఉపయోగపడగలుగుతాం కాని ప్రస్తుత ప్రపంచ పరిస్థితుల దృష్ట్యా ప్రపంచ రాజకీయాలనుంచి మనం పూర్తిగా విడివడి వుండలేము మనం కూడా నిర్ణయాలు చేసుకొంటూవుండాలి మన అభిప్రాయాలను ప్రకటిస్తూ వుండాలి ఇది చాలా క్లిష్టమైన పని. ఏనిర్ణయం చెయ్యవలసి వచ్చినా, ప్రపంచ శాంతిపై దాని పర్యవసానం ఎలావుంటుందనే విషయాన్ని ఇండియా దృష్టిలో పెట్టుకొంటున్నది.

"శాంతిస్థాపనకు అభిలషించే అనేకమంది ప్రజలు దేశాలు కూడా యుద్ధంద్వారానే శాంతి సంస్థాపన సాధ్యమనే నిర్ణయానికి ఒక్కొక్కప్పుడు వస్తూవుంటారు ఇది చాలా అసాధారణమైన నిర్ణయం యుద్ధంవస్తే దానిని ఎదుర్కోవలసిందే యుద్ధానికి సన్నద్ధపడివుండవలసిందే కాని శాంతిసంస్థాపన మాత్రం యుద్ధం ద్వారానే సాధ్యమౌతుందన్న అభిప్రాయం నాకు చాలా విపరీతంగా వున్నది. యుద్ధంను గురించి ఎక్కువగా ప్రసంగించినందువల్లకానీ యుద్ధ సన్నాహాలను గురించి

(మిగతా 7 వ పేజీలో)

ఇండో-చైనాలో ఫ్రెంచి సేన కొత్త రక్షణశ్రేణి పైన కాపాడుకోలేక పోవచ్చు

హనోయ్ అక్టోబర్ 24 —

ఉత్తర ఇండోచైనాలోని 370 మైళ్ల నిడివిగల తమ నూతన రక్షణశ్రేణిని రక్షించుకొనడానికి తగినంత ఫ్రెంచిసైన్యం అక్కడలేదని హనోయ్ లోని అభిజ్ఞవర్గాలవారు నేడు అన్నారు

వియత్‌మిన్ విప్లవకారులు వచ్చేకొంది రోజులలోను కమ్యూనిస్టు చైనా సరిహద్దునుంచి దిగువకు చొరబడి తీవ్రమైనముట్టడి జరిపే పక్షంలో ఫ్రెంచిబలాలు తిరిగి కొత్త స్థానాలకు ఉపసంహరించబడవలసి వుంటుందని వీరు అన్నారు

ఒక్కనెలలో ఫ్రెంచి సైనికులు టోన్‌కింగ్ రాష్ట్రంలోని ఏడు కోటలను ఖాళీచేశారు ప్రస్తుతం వారు నిర్మించుకొన్న రక్షణ శ్రేణి హనోయ్ నగరం చుట్టూవున్న సస్యశ్యామలమైన ఎర్రనది డెల్టా ప్రాంతాన్ని కాపాడుతుంది

హనోయ్‌లోని ఫ్రెంచి సౌధంలో చిన్నలను మూడువారాలపాటు సైనికశిక్షణకోసం సమీకరిస్తున్నమాట నిజమేనని ఒక ఫ్రెంచి సైనిక ప్రతినిధి ధృవపరిచాడు

శిక్షణ పూర్తికాగానే వారు తమ పనులకు తిరిగి వెళ్ళగలరని అయితే అవసరమైనపుడు ఒక్క నిమిషం నోటీసుతో టోన్‌కింగ్ డెల్టాను కాపాడే ఫ్రెంచిబలాలలో చేరడంనిమిత్తం వారు సమీకరించబడవచ్చునని కూడా ఈ ప్రతినిధి అన్నాడు

సైగాన్‌లోకూడా ఫ్రెంచి యువకులకు ఈ ముఖ్య శిక్షణ నివ్వబడింది

ఈ విధంగా ఫ్రెంచి సైన్యంలో మరి 10 000 మందిని కొత్తగా చేర్చవచ్చునని అంచనా వేయబడుతున్నది

సరిహద్దుకోని కోట పునరాక్రమణ

కోస్తా ప్రాంతంలో కమ్యూనిస్టు చైనా సరిహద్దుకు కొలదిమైళ్ళదూరంలో వున్న దుష్ ఫైగాన్(?) కోటను ఫ్రెంచిబలాలు పునరాక్రమించుకొన్నవని ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది

మాంకేయి 20 మైళ్ల దూరంలోని ఈ కోటను విప్లవకారులతో 36 గంటలపాటు పోరాడినపిమ్మట ఫ్రెంచిసైనికులు పునరాక్రమించుకొనగలిగారు

చైనీస్ కమ్యూనిస్టులనుంచి సైనిక సహాయం పొందడం నిమిత్తం వియత్‌మిన్ ప్రభుత్వ ప్రతినిధులు దక్షిణచైనా కోస్తాలోని హైనాన్ దీవికి వెళ్లారట

క్షీణపరిస్థితి నెదుర్కొంటున్న ఫ్రెంచి సైన్యాలకు అమెరికానుంచి సత్వరంగా సహాయం అందడం విషయమై జనరల్ జుయిన్ నేడు సైగాన్‌లోని ఫ్రెంచి ఉన్నోద్యోగులతోను ఇండో-చైనాలోని అమెరికన్ రాయబారిమిస్టర్ డోనాల్డ్‌హీత్ తోను నేడు సంభాషిస్తున్నాడు

విప్లవకారులను ప్రతిఘటించడానికి అదనపుసైన్యాలే గాక ఆయుధ సామగ్రి కూడా అవసరమని విశ్వసనీయ వర్గాలవారు అన్నారు

ఇటీవల చైనా సరిహద్దుదగ్గర జరిగినపోరుతో ఫ్రెంచిబలాలు అత్యధికంగా నష్టపడినవనీ కాకతీరిన ఫ్రెంచి పెరాషూట్ సైనికులలో నూరుమంది అయినా మిగలలేదనీ వీరు అన్నారు

ఫ్రెంచి సైన్యాల కొత్త ముట్టడులు

దినలాప్‌కు పులాంగ్‌పుహోంగ్‌కు మధ్య ఫ్రెంచిబలాలు తాము నిర్మించుకొన్న కొత్త రక్షణ శ్రేణినుంచి వియత్‌మిన్‌ల రక్షణబలాన్ని పరిశీలించే ఉద్దేశంతో కొత్త ముట్టడులు ప్రారంభించారని నేడు అధికారపూర్వకంగా ప్రకటించబడింది

హనోయ్‌కి నైరుత్యంగా 44 మైళ్ల దూరంలోని సామ్‌కిన్ దగ్గర వియత్‌మిన్‌లు కొన్ని గ్రామాలను ధ్వంసం చేశారు

హనోయ్‌కి దక్షిణంగా 12 మైళ్ల దూరంలోని హాహోంగ్ ప్రాంతంలో దాటున పొంచివుండి వియత్‌మిన్ గెరిల్లాలు ఫ్రెంచి సైనికులపై ముట్టడి జరిపారు

ఈ ప్రాంతానికి కొత్త ఫ్రెంచి సైనిక దళాలు వచ్చి 40 మంది విప్లవకారులను ఎరిపారు(?) 20 మందిని గాయపరచి 20 మందిని ఖైదీలుగా పట్టుకొన్నవి

మరొక కోటనుంచి ఫ్రెంచిబలాల నిర్గమనం

సైగాన్ అక్టోబర్ 25 —

లావోస్ వాయవ్య భాగంలో — థామ్‌రెండ్(?) సరిహద్దుకు సుమారు 100 మైళ్ల దూరంలోవున్న మూన్‌ఖూ-గ్‌ను ఫ్రెంచిబలాలు రెండు రోజుల క్రితం ఖాళీచేసినవని ఒక ఫ్రెంచి సైనిక కార్యాలయ ప్రతినిధి అన్నాడు

అక్టోబరులో 10.000 మంది ఫ్రెంచి సైనికుల నష్టం

హాంగ్‌కాంగ్ అక్టోబర్ 22 —

అక్టోబర్‌మాసంలో వియత్‌మిన్ సైన్యాలచే కనీసం 10 000 మంది ఫ్రెంచి సైనికులు నష్టపడివుంటారని వీరిలో గాయపడినవారు ఖైదీలుగా పట్టుకొనబడినవారు కూడా కలరని పెకింగ్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది

ఈ నెలరోజులలోను వియత్‌మిన్ సైనికులు నాలుగు పట్టణాలను 23 జిల్లాలను ఫ్రెంచి బలాలనుంచి విడిపించారట.

ఇప్పటికి 1,75,000 మంది సైనికుల నష్టం

గత కొంతకాలంలోను ఇండో-చైనాలోని వియత్‌మిన్ బలాలతో పోరాడుతున్న ఫ్రెంచి సైన్యాలు విపరీతంగా నష్టపడ్డవి గత అయిదేళ్లలోను 20 000 మంది ఫ్రెంచి సైనికులు విదేశీ మొరాకోవన్(?) దళాలలోని 1,50,000 మంది సైనికులు ఇండో-చైనా యుద్ధంలో నష్టపడ్డారు

హోచిమిన్ జరుపుతున్న ఇప్పటి ముట్టడులే కడపటి ముట్టడులు కాలేవని ఎంత కష్టపడి అయినా వియత్‌మిన్‌ల పురోగమనాన్ని నిరోధించాలని ఫ్రెంచి సైన్యాధికారులు అభిప్రాయపడుతున్నారు

జనరల్ జుయిన్‌కు మాత్రం ఈ ముట్టడుల అంతర్యం తెలుసు కొరియాలో వైఫల్యం పొందిన క్రెమ్లిన్ ఇండో-చైనాలో ఆ దెబ్బనుంచి కోల్కొన గోరుతున్నదని

(గ్లోబే)

అమెరికానుంచి ఎగుమతి కోటా 1 46 000 వరకు హెచ్చించబడినట్లు సాంకేతిక(?) వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటించాడు.

దీపావళికి అపూర్వ కానుక!

దీపావళి పండుగ సమయానికి మేలురకం గడియారాలు చాలా చౌకధరలోయిస్తున్నాము ఈ తగ్గింపు ధరలు తే 10 నవంబరు 1950వరకే 15 17జ్యూయల్సు గల గడియారాలు 5 సం॥లున్నూ యితర గడియారాలు 3 సం॥లున్నూ గ్యారంటీ యివ్వబడును ప్రతి గడియారంతో ఒక గ్యారంటీ సర్టిఫికేటు, అందమైన స్ట్రాపు వెలువెట్ పెట్టె ఉచితంగా యివ్వబడును సొమ్ము చేయుటకుముందు దయచేసి మంచిస్థితిలో వుండునట్లుచేసి, పంపుతాము. వి. పి. పార్శిలు ద్వారా కూడా పంపబడును ప్యాకింగు పోస్టేజీ, సేలుటాక్సు ఉచితము

రెండు గడియారాలు ఒకేదఫా ఆర్డరు యిస్తే ఒక అమెరికన్ గోల్డుటాప్‌ఫౌంటెన్ పెన్ కలము ఒక పెన్సిలున్నూ, 3 గడియారాలు ఆర్డరిస్తే ఒకపాకెట్‌వాచి షాక్‌ప్రూఫ్‌రేడియం డైయలుకలది లేక అలారములేని జపాన్ బేబీ టైమ్‌పీసున్నూ 4 గడియారాలు ఆర్డరిస్తే పెద్దసైజ్ ఇంగ్లీషు అలారం టైమ్‌పీస్ ఉచితంగా యివ్వబడును.



క్యాటలాగు నెం.		జ్యూయల్సు	ధర రు. అ.
404	క్రోమ్ స్టీల్‌బ్యాక్	5	20-0
405	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	23 0
406	పూర్తి రోల్డుగోల్డు కేసు	5	26 0
407	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	30 0
408	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	33 0
409	పూర్తి రోల్డుగోల్డు కేసు	7	36.0
465	క్రోమ్‌స్టీల్ షాక్‌ప్రూఫ్	15	43 0
466	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	48.0
467	గోల్డు 20 మైక్రోన్సు	15	53.0



క్యాటలాగు నెం.		జ్యూయల్సు	ధర రు. అ.
410	క్రోమ్ స్టీల్‌బ్యాక్	5	22.0
411	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	25.0
412	పూర్తి రోల్డుగోల్డు కేసు	5	28.0
413	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	34.0
414	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	37.0
41[illegible]	పూర్తి రోల్డుగోల్డు కేసు	7	40.0
468	క్రోమ్ స్టీల్‌బ్యాక్	15	48.0
470	గోల్డు 20 మైక్రోన్సు	15	63.0
471	స్టీల్‌బ్యాక్ రోల్డుగోల్డు	17	70.0



క్యాటలాగు నెం.		జ్యూయల్సు	ధర రు. అ.
420	క్రోమ్‌స్టీల్ బ్యాక్	5	26.0
421	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	29 0
422	పూర్తిరోల్డుగోల్డు కేసు	5	32.0
423	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	31.0
4 4	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	34 0
425	గోల్డు 20 మైక్రోన్సు	7	37.0
472	క్రోమ్ స్టీల్‌బ్యాక్	15	55.0
473	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	60.0
474	గోల్డు 20 మైక్రోన్సు	15	70.0



క్యాటలాగు నెం.		జ్యూయల్సు	ధర రు. అ.
426	క్రోమ్ స్టీల్‌బ్యాక్	[illegible]	30 0
427	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	33.0
428	పూర్తి రోల్డుగోల్డు కేసు	5	36.0
429	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	34 0
430	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	37.0
431	పూర్తి రోల్డుగోల్డు కేసు	7	40.0
475	క్రోమ్ స్టీల్‌బ్యాక్	15	59.0
476	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	64.0
477	గోల్డు 20 మైక్రోన్సు	15	74.0



క్యాటలాగు నెం.		జ్యూయల్సు	ధర రు. అ.
498	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	50.0
499	పూర్తిరోల్డుగోల్డు కేసు	15	55.0
495	షాక్‌ప్రూఫ్, అన్‌టిక్ గ్లాస్ 20 గోల్డు మైక్రోన్సు	15	70.0
500	షాక్‌ప్రూఫ్ డస్టుప్రూఫ్ ప్లాట్‌షేప్ రెడ్ సెంటరు సెకండు, 20 మైక్రోన్సుగోల్డు	15	75.0
507	వాటర్‌ప్రూఫ్, అన్ని విధాలగట్టిది ప్లాట్‌షేపు పూర్తి స్టీల్	17	100.0



క్యాటలాగు నెం.		జ్యూయల్సు	ధర రు. అ.
444	క్రోమ్ స్టీల్‌బ్యాక్	5	33.0
44[illegible]	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	36 0
446	పూర్తి రోల్డుగోల్డు కేసు	5	39.0
447	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	39 0
448	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	4[illegible].0
449	పూర్తి రోల్డుగోల్డు కేసు	7	45.0
483	క్రోమ్ స్టీల్‌బ్యాక్	15	50.0
484	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	55 0
485	పూర్తిరోల్డుగోల్డు కేసు	15	60.0
486	గోల్డు 20 మైక్రోన్సు	15	6[illegible].0
487	గోల్డు 20 మైక్రోన్సు స్టీల్‌బ్యాక్ అన్‌టిక్‌గ్లాసు	15	68 0



క్యాటలాగు నెం.		జ్యూయల్సు	ధర రు. అ.
4[illegible]6	క్రోమ్ స్టీల్‌బ్యాక్		3[illegible].0
457	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	[illegible]	38.0
458	పూర్తి రోల్డుగోల్డు	5	41.0
45[illegible]	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	41.0
460	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	44.0
461	పూర్తి రోల్డుగోల్డు కేసు	7	47 0
488	క్రోమ్ స్టీల్‌బ్యాక్	15	52.0
489	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	[illegible]7 0
490	పూర్తిరోల్డుగోల్డు కేసు	1[illegible]	62.0
491	గోల్డు 20 మైక్రోన్సు	15	67 0
492	గోల్డుకేసు 20 మైక్రోన్సు అనిక్‌గ్లాసుతో	15	70 0



క్యాటలాగు నెం.		జ్యూయల్సు	ధర రు. అ.
508	క్రోమ్ స్టీల్‌బ్యాక్	1[illegible]	8[illegible].0
509	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	90.0
510	20 మైక్రోన్సుగోల్డు	15	95.0
511	క్రోమ్ స్టీల్‌బ్యాక్	17	105.0
512	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	17	110.0
513	20 మైక్రోన్సుగోల్డు	17	11[illegible].0

ఫాన్సీషేపు సైజు 10½

క్యాటలాగు నెం.		జ్యూయల్సు	ధర రు. అ.
501	క్రోమ్ స్టీల్‌బ్యాక్	15	59.0
502	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	66 0
50[illegible]	20 మైక్రోన్సుగోల్డు	15	72.0
504	క్రోమ్ స్టీల్‌బ్యాక్	17	79.0
50[illegible]	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	17	85.0



క్యాటలాగు నెం.		జ్యూయల్సు	ధర రు. అ.
514	క్రోమ్ స్టీల్‌బ్యాక్	5	39.0
515	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	42 0
539	పూర్తిరోల్డుగోల్డు (టోనియో)	5	45.0
517	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	42 0
518	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	4[illegible].0
519	పూర్తిరోల్డుగోల్డు కేసు	7	48.0
527	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	61 0
528	గోల్డు 20 మైక్రోన్సు	15	66 0
529	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	17	6[illegible].0
530	సాలిడ్ 9 క్యారట్ల గోల్డుకేసు	15	93.0
531	సాలిడ్ 18 క్యారట్ల గోల్డుకేసు	15	118 0
540	రోల్డుగోల్డు (టోనియో)	15	65 0



క్యాటలాగు నెం.		జ్యూయల్సు	ధర రు. అ.
520	క్రోమ్ స్టీల్‌బ్యాక్	[illegible]	40.0
521	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	5	43.0
522	పూర్తిరోల్డుగోల్డు కేసు	5	46.0
52[illegible]	క్రోమ్ స్టీల్‌బ్యాక్	7	45 0
524	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	7	48 0
52[illegible]	పూర్తి రోల్డుగోల్డు కేసు	7	51.0
53[illegible]	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	15	63 0
533	గోల్డు 20 మైక్రోన్సు	15	68 0
534	రోల్డుగోల్డు స్టీల్‌బ్యాక్	17	70 0
53[illegible]	గోల్డు20 మైక్రోన్సు	17	80 0
506	వాటర్‌ప్రూఫ్, అన్ని విధాలగట్టిది పూర్తి స్టీల్ రేడియం డైయలు	17	125 0



క్యాటలాగు నెం.		సైజు	ధర రు. అ.
[illegible]49	అలారం టేబిల్ క్లాక్ రెడ్ సెంటరు సెకండు బ్లాక్ రేడియం	3½	24.0
[illegible]46	ఇంగ్లీష్ అలారం బేబ్‌మాడల్	4"	23 0
545	స్విస్ అలారం రేడియం బేబ్ మాడల్	2½"	27.0
544	స్విస్ అలారం రేడియం	3	24.0
[illegible]48	స్విస్‌స్ట్రీకింగ్ అలారం రేడియం	2"	27.0
547	ఆఫీస్ టేబిల్‌క్లాక్ స్విస్సు	3	20.0
550	బేబీ టైమ్‌పీసు (అలారం లేదు)	2"	15.0
551	ప్యాకెట్ గడియారం సాదా డైయల్		16.0
[illegible]52	ప్యాకెట్‌గడియారం షాక్‌ప్రూఫ్ రేడియం డైయల్ సెకండుతో		21.0

★★★ PHILLIPS WATCH CO. • POST BAG NO. 6751, BOMBAY, 22. ★★★

ఉచితము

ప్రసిద్ధిచెందిన బ్లాక్ ఆయిల్ నెం 55 రు



దీంతో వాడడంవల్ల నెరసిన కురులు శాశ్వతంగా నల్లబడతాయి జుట్టు రా పోవడం ఆపడమే కాకుండా అందమైన నిగనిగలాడే ఉంగరాల జుట్టు పెరగడానికి తోడ్పడుతుంది జుట్టతలను నివారించును మెదడుకు చల్లదనాన్ని చేకూర్చుతుంది సువాసన కలది ఒక సీసా వెల రూ 1-15-0 లు మూడు సీసాలు రూ 5-0-0 లు ఈ నూనెనుగురించి ప్రజలలో ప్రచారం చేసేందుకై మేము ఒక అందమైన ఫ్యాన్సీ గడియారాన్ని రెండు అమెరికన్ న్యూ గోల్డు ఉంగరాలు, ఒక లాకెట్ చెయిను ఒక సీసా కొనేవారికిన్ని మూడు సీసాలు కొనేవారికి 4 అందమైన ఫ్యాన్సీ చేతిగడియారాలు 4 గాజులు. 2 వుంగరాలు, పంపబడును మీకు నచ్చక పోతే సొమ్ము వాపసు చేస్తాము

NAVJIWAN PHARMACY (APM)
Azadnagar Amritsar.

నేనె

వేలాది ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తోన్నది నేనే వైద్యులకు విశ్రాంతినిస్తోన్నది నేనే వర్తకులకు లాభంతోబాటు నమ్మకమగు వస్తువన్నే దరన్న కీర్తినిస్తోన్నది నేనే పిల్లలకు పుట్టినప్పటి నుండి ఆరోగ్యమభివృద్ధి చేస్తోన్నది నేనే వ్యాధి నివారణ, విరోధము, బలవర్ధకము కలిగించేది నేనే మూలికలతో ఆయుర్వేద వైద్యపద్ధతి ప్రకారం మధ్యవరాపమున తయారైనదినేనే అన్ని అంగళ్లలోనూ 1 ½ ఔ౯సు బొన్సుల పేకింగులో దొరికేది నేనే అంటే

జె. డబ్ల్యు డిపోవారి
గ్రైప్‌టానిక్

వర్తకులకు - విక్రయదార్లు:
వి. యస్. నారాయణ సన్స్,
M.O. కాకినాడ.

బ్రాంచీలు:— విజయవాడ అనకాపల్లి, విశాఖపట్నం, విజయనగరం

ఉబ్బసం-శ్వాసకాస కఫం కరిగిపోతుంది-
దగ్గు, ఊపిరినొప్పి పోతుంది

దగ్గు, గురక, ఊపిరి నొప్పితో కూడు కున్నట్టి ఉబ్బసం, శ్వాసకాస మీ శరీరానికి విష ప్రాయమై, ఆరోగ్యాన్ని చెడగొట్టి, గుండెను దుర్బలపరుస్తాయి ఒక ప్రసిద్ధవైద్యుడు కనిపెట్టిన మెండాకో (MENDACO) ఔషధం 3 నిమిషాలలో రక్తం ద్వారా అంతటా వ్యాపించి, త్వరలో బాధను అణచివేస్తుంది ఔషధం సేవించిన మొదటిరోజునే శ్వాసనాన్ని అణచివేసే కఫం కరిగిపోతుంది అందువలన సులభంగా ఊపిరి పీల్చవచ్చును రాత్రుల్లో హాయిగా నిద్రపడుతుంది బొడుములమ కాల్చి పొగపీల్చడంగాని, ఇంజక్షనులుగాని అవసరంలేదు భుజించునప్పుడు రుచి రహితమైనట్టి, మనోహరమైన మెండాకో (MENDACO) టేబ్లెట్లు లేనిస్తే ఇదివరలో ఎన్ని సంవత్సరాలుగా ఉబ్బసం, మీరు శ్వాసకాసతో బాధపడుతున్నప్పటికి, క్షణంలో ఆ బాధ నివారణ కాగలదు మెండాకో (MENDACO) 24 గంటలలో మీరు సులభంగా శ్వాసపీల్చడానికి వీలు పడేలాగ చేస్తుంది మీ ఉబ్బసాన్ని 8 రోజులలో సంపూర్ణంగా పోగొట్టుతుందని పూచీ. గుణం కనిపించనచో, ఖాళీప్యాకెజినిపంపితే, సొమ్ము వాపసు చేయబడుతుంది. మీకెమిస్టునుండి నేడే మెండాకో (MENDACO) సంపాదించండి ఇది మీకు హామీ నిస్తుంది ఉబ్బసాన్ని, సొవ్వకాసను జ్వరాన్ని నివారిస్తుంది

Mendaco
మెండాకో

తంతి: CONVENIENT ఫోన్ 55220

ఏ. కే. అబ్దుల్లాభాయ్ & కో.,

319, లింగిచెట్టి వీధి, టి జి మద్రాసు 1

గింజలు, ధాన్యము నలగగొట్టు యంత్రములు యస్ కె యఫ్ బాల్ బేరింగులు షాఫ్టు పుల్లీలు హాల్ట్ స్కూృప్లు పైర్‌బోల్టు పుసీల్లాకులు తది తరమైన వాట్లకు పైవారి సలహాపొందండి

(బహిష్టు) పై వాతువునం ఆగిపోయిన నిరవాయమైన బుతు ప్రవర్తిని (గవర్నుమెంటు రిజిస్టర్డు) సేవించినచో ఒక్క రోజులో తిరిగి యథాప్రకారము మొదలు పెట్టును రు 5-0-6 సంతాన నిరోధము వల్ల వర్తిని తాత్కాలికము రూ 3 ఎల్లకాలము రూ 6-0-0 వి. పి అణాలు 14

(ఒరుబిజమను) పిచ్చుకాయవాపు బూరి కాలు ఒరుబీజము వారిరోగము వి హెచ్ ఆయిల్‌తో వెంటనే నివారింపబడును మొన్నగారుట, నొప్పి వాపు కి మె పోవును రూ ఉ లోనికి ఎందు రూ

KAVIRAJ R N CHAKRAVARTY (A M)
Bhowanipore CALCUTTA 25
శాఖ — ఎన్నర్సు అప్పా అండ్ ఎంపెనీ 286 నేతాజీ సుభాస్‌చంద్రబోస్ రోడ్ మద్రాసు

ప్రస్తుతానికి ఇంగ్లీషే బోధనా భాష: దక్షిణాది విద్యాశాఖా మంత్రుల, వైస్ ఛాన్సలర్ల సమావేశ నిర్ణయం

హైస్కూల్సులో ఇంగ్లీషు బోధనను సడలించరాదని సలహా

మద్రాసు అక్టోబర్ 24—

జాతీయ భాషగాని, ప్రాంతీయ భాషలలో ఏదో ఒకటిగాని బోధనా భాషగా రూపొందే అవకాశం కలిగేవరకు కాలేజీలలో బోధనా భాషగా ఇంగ్లీషునే వుంచాలని నేడిక్కడ జరిగిన దక్షిణాదిలోని విద్యామంత్రుల, విశ్వవిద్యాలయోపాధ్యక్షుల సమావేశంలో నిర్ణయించబడినట్టు తెలుస్తున్నది హైస్కూళ్ళలో ఇంగ్లీషుబోధనకు నేడు గల సదుపాయాలను ఏవిధంగానూ తగ్గించరాదని కూడా అంటు నిర్ణయించబడిందట

వివిధరాష్ట్రాలలో వివిధ ప్రాంతీయ భాషలు కాలేజీలలో బోధనాభాషలుగా నిర్ణయించబడితే ఇండియా సమైక్యత—ముఖ్యంగా సాంస్కృతిక వైజ్ఞానికరంగాలలో— దెబ్బతినగలదని కూడ ఈ సమావేశం హెచ్చరించింది

దక్షిణ ఇండియా స్టేట్ ప్రభుత్వాల విద్యాశాఖ మంత్రులు, విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు నేడు మద్రాసు సెక్రెటేరియట్‌లో సమావేశమై విశ్వవిద్యాలయాలలో ఏది బోధనాభాష కాదగుననే సమస్య గురించి విపులంగా చర్చించారు

"దేశంలో ఏక జాతీయత ఏర్పడకుండా కొన్ని విచ్ఛిన్నప్రవృత్తులు విపర్యాయాలను కలిగిస్తున్నాయి వాటిని మనం అదుపు ఆజ్ఞలలో పెట్టుకోవలసి వుంది జాతీయ సమైక్యం కోసం మనం ఎంతటి అమూల్య త్యాగానికైనా సిద్ధపడవలసి వుంది" అని ఈ సమావేశంలో మాట్లాడుతూ మద్రాసు విద్యాశాఖామంత్రి శ్రీ మాధవమీనన్ ఉద్ఘాటించారు

మైసూరు, హైదరాబాద్, కేరళ యూనియన్ ప్రభుత్వాల విద్యాశాఖామంత్రులు మద్రాసు ఆంధ్ర అన్నామలై, మైసూరు తిరువాన్కూరు ఉస్మానియా విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, డాక్టర్ ఏ లక్ష్మణస్వామి మొదలియార్, డాక్టర్ వి ఎస్ కృష్ణ శ్రీ ఎస్ జి రంగరామానుజం, డాక్టర్ బి ఎల్. మంజునాథ్, డాక్టర్ వి కె ఎన్ మీనన్, డాక్టర్ సయ్యద్ హాస్సేన్‌గార్లు సమావేశంలో పాల్గొన్నారు

విశ్వవిద్యాలయ విద్యాసంఘం చేసిన సూచనలను దృష్టిలో వుంచుకొని విశ్వవిద్యాలయ బోధనా భాషా సమస్య చర్చింపబడింది

ముఖ్యంగా ఈ క్రింది విషయాలు చర్చింపబడ్డాయి —

1 బోధనా భాషగా ఇంగ్లీషు వుండగూడదని నిషేధించవలసి వున్నదా? వుంటే అట్టి నిషేధాన్ని ఏవిధంగా అమలులోకి తేవాలి?

2 ఇంగ్లీషును బోధనాభాషగా నిషేధించవలసిన అవసరం లేకపోతే, దానిని నిరుత్సాహపరచవలసి వున్నదా?

3 ఇంగ్లీషును బోధనాభాషగా నిరుత్సాహపరచవలసివుంటే అందుకు ఏమిచెయ్యాలి? ఇంగ్లీషు స్థానంలో ఏ భాషను ప్రతిష్ఠించాలి? హిందీ మాతృభాష కాని ప్రాంతాలలో, మద్రాసు లాంటి బహుభాషా ప్రాంతాలలో ఇంగ్లీషుస్థానాన్ని ఏ భాష కివ్వాలి?

4 అన్ని రాష్ట్రాలలోను ఇంగ్లీషు స్థానంలో హిందీభాషను ప్రతిష్ఠించదలిస్తే (ఎ) దేశసమైక్యంపై దాని పలుకుబడి ఎలా వుంటుంది? (బి) సాంస్కృతిక సంబంధాలు చెరుగుతాయి? (సి) ఇంగ్లీషుకు హిందీకి ఎంతెంత కాలాన్ని ఒకవిద్యార్థి వినియోగించవలసి వుంటుంది?

యూనివర్సిటీ విద్యలో బోధనా భాషనుగురించి యూనివర్సిటీ కమిషన్ చేసిన సూచనలు దానిపై మద్రాసు యూనివర్సిటీ సిండికేటు వారి అభిప్రాయాలు సమావేశంలో పాల్గొన్నవారందరికీ అందజేయబడ్డాయి

ఇంగ్లీషుపై ద్వేషం

సభ్యులకు స్వాగతం చెపుతూ, ఈ సమావేశం ఎందుకు జరపవలసివచ్చిందో శ్రీ మాధవమీనన్ వివరించారు హైస్కూళ్లలో బోధనా భాష మాతృభాషగానే వుండాలని నిర్ణయించబడిందని, ఈ బోధనాభాషా సమస్యే నేడు విద్యారంగంలో అతి క్లిష్టమైనదిగా తయారయిందని ఆయన అన్నారు

ఇప్పుడు విద్యావిధానాలను తీర్చిదిద్దవలసిన బాధ్యత కాంగ్రెస్ మంత్రాంగాలపై పడిందని అంటూ స్వాతంత్ర్యంకోసం బ్రిటిష్ ప్రభుత్వంతో పోరాడిన కాంగ్రెస్‌వారికి బ్రిటిష్‌వారి పరిపాలనపైని, బ్రిటిష్‌వారి భాషపైని కూడా ద్వేషంకలదని ఆయన స్పష్టపరిచారు ఇంగ్లీషు పరిపాలనకంటె ఇంగ్లీషుభాషే మనల్ని ఎక్కువగా బానిసత్వంలోకి తోసిందని కాంగ్రెస్ వారు ఆనాడు విశ్వసించారని ఆయన అన్నారు అటువంటి కాంగ్రెస్‌వారు నేడు విద్యావిధానాలు నడుపుతుండడంవల్ల సహజంగా వారికివుండే ఇంగ్లీషు ద్వేషం గ్రుడ్డిగా విద్యారంగంలోకూడా ప్రవేశించి దేశానికి అపకారం చేయగలదేమోనని తాను భయపడుతున్నానని, అందువల్లనే రాజకీయ ప్రమేయంలేని విద్యా ప్రవీణులతో ఈ సమస్యను చర్చించడానికి తల పెట్టానని దాని ఫలితమే ఈ సమావేశమని శ్రీ మాధవమీనన్ విపులీకరించారు.

ఎట్టి అసూయ ద్వేషాలకు తావివ్వకుండా నిష్పక్షపాతంగా ఈ విషయంలో నిర్ణయాలు చేసుకోవలసి వున్నదని దేశభవిష్యత్తు ఈ నిర్ణయం మీదనే ఆధారపడి వున్నదని ఆయన సభవారికి తెలియజెప్పారు. హైస్కూళ్లలో విద్యను మాతృభాషద్వారా బోధించాలనే నిర్ణయాన్ని గురించి చెపుతూ యూనివర్సిటీ స్థాయిలో ద్వితీయభాషగా బోధించ బడాలో తేలేవరకూ హైస్కూళ్ల బోధనా భాషను నిర్ణయించడం సాధ్యంకాదని హైస్కూళ్లలో ఒక భాష యూనివర్సిటీలలో మరొకభాషా ఉపయోగిస్తే అది విద్యార్థులకు నష్టదాయకం కాగలదని ఆయన హెచ్చరించారు కాగా కాలేజీలలో మీడియం భాష ఏదో ముందు తేల్చుకుని దాని ప్రకారం హైస్కూళ్లలో మీడియం భాషను నిర్ణయించుకోవాలన్నారు

రోగడ మద్రాసు అసెంబ్లీలో ఒక సభ్యుడు చేసిన సూచనను ప్రస్తావించి కాలేజీలలో మీడియంభాష ఏదో నిర్ణయం జరిగేదాకా హైస్కూళ్లలో ఇంగ్లీషును తగ్గించి, హిందీని ప్రోత్సహించడం సాధ్యంకాదని చెపుతూ వాండీ బోధను తాము ఏ విధంగాను నిరుత్సాహపరచడంలేదని, హిందీ మనకు జాతీయ భాషగా నిర్ణయించబడింది కాబట్టి మన విద్యార్థులందరికీ దానిలో ప్రవేశం కలిగించబడుతూ వున్నదని ఆయన వెల్లడించారు కాలేజీలలోను ఉన్నత విద్యకోసమూ ఇంగ్లీషు భాషనేమీకియంగా వుంచడానికి నిర్ణయించేటట్టయితే హైస్కూళ్లలో ఇంగ్లీషు భాషాబోధనను సడలించడానికి వీలులేదని ఆయన వక్కాణించారు.

కాలేజీ విద్యార్థులకు ఇబ్బంది

'హైస్కూలు తరగతులలోనే ఇంగ్లీషును తగినంతగా అభ్యసించనిచో, కాలేజీకి వెళ్ళిన తర్వాత విద్యార్థి తలక్రిందులుగా పడిపోగలడు ఈ విషయంలో మన యూనివర్సిటీ కమీషనుకూడ తగిన మార్గదర్శిత్వాన్ని ఇవ్వలేకపోయింది'' అని శ్రీ మాధవమీనను అన్నారు

"హిందీకి ఇతర రాష్ట్రీయ భాషల కాహత్తు కూడ లేదు అందువల దానిని ప్రధాన భాషగా ఆయారాష్ట్రాలవారు అంగీకరించరు కాగా ఇంగ్లీషు స్థానంలో హిందీని ప్రవేశపెట్టడం సాధ్యంకాదు" అని ఆ కమీషన్‌వారు ఒకచోట వ్రాసి మరొకచోట ఇంగ్లీషు పటుత్వాన్ని వేనోళ్ళ పొగిడారని కాని అది విదేశభాష కాబట్టి మనకు బోధనాభాషగా పనికిరాదని తోసివేశారని, మొత్తంమీద కాలేజీలలో ఏది మనకు బోధనాభాష కాదగునో వారునిర్ణయించ లేదని శ్రీ మాధవమీనన్ విమర్శించారు.

యూనివర్సిటీ కమీషన్‌వారి సూచనలను విద్యాకేంద్రసలహాసంఘం ఆమోదించి, అయినా తమ ఉద్దేశాలనుచెప్పవలసిందిగారాష్ట్రప్రభుత్వాలనుకోరింది అని ఆయన అన్నారు దీనివల్ల ఇది ఎంతటి క్లిష్ట వివాదసమస్యో తెలుస్తున్నదన్నారు మద్రాసు ఆంధ్ర విశ్వవిద్యాలయాలు ఈ విషయంలో విభిన్నాభిప్రాయాలను వెలిబుచ్చాయని చెపుతూ, మన మంతా ఇప్పుడు ఈ సమస్యను చర్చించి ఒక పరిష్కారమార్గాన్ని కనుగోవలసి వున్నదన్నారు

మద్రాసు స్టేట్‌లో నాలుగు ప్రధాన భాషలు ఉన్నాయనీ అదే సమస్య హైదరాబాదుకు కూడా కలదని అంటూ హైదరాబాదులో 'ఉరుదూ'ను బోధనాభాషగా చేసి వారేమికష్టాలనుభవించారో తనకు తెలియదని, కాని మద్రాసులో మాత్రం ఒక కాలేజీలో "తమిళంను బోధనాభాషగా చేసి దాని తెమ్మగానక విరమించవలసి వచ్చిందని శ్రీ మాధవమీనన్ వెల్లడించారు

"ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే విశ్వవిద్యాలయ స్థాయిలో బోధనాభాషగా ఇంగ్లీషును రద్దుచేయడం అవసరమా అనేది కాలేజీలలో ఏభాష మీడియం గావుండాలనేది చివరకు ఆయాప్రాంతాల ప్రజలు చేసుకోవలసిన నిర్ణయమే అయితే అంతకుముందు విద్యా విషయంలో ప్రవీణులు ప్రజ్ఞాశాలురు అయిన వారి సలహాలను తీసుకోవడం మంచిది కాలేజీలలో మీడియంగా ఇంగ్లీషునే వుంచేటట్టయితే హైస్కూళ్లలో ఇంగ్లీషు బోధనను నిర్లక్ష్యం చెయ్యడానికి వీలులేదు ఒకవేళ కాలేజీలలో మీడియంగా ఇంగ్లీషును రద్దుచేసి మరే భాషనైనా దాని స్థానంలోకి తీసుకురాదలిస్తే దానికనుగుణ్యంగా హైస్కూళ్ల విద్యావిధానాన్ని సరిదిద్దుకోవలసి వుంటుంది అని శ్రీ మాధవమీనన్ అన్నారు ఆదే దృష్టితో ఈ సమస్యను పరిశీలించవలసిందిగా కోరారు

తిరుపతికి మంత్రి పరమేశ్వరన్ రాక

హరిజనుల, ఎరుకల స్థితిగతుల పరిశీలన

(మన విలేకరి)

తిరుపతి అక్టోబరు 23—

మద్రాసు ప్రభుత్వ హరిజనశాఖామంత్రి శ్రీ వి పరమేశ్వరన్ నిన్న సాయంత్రం తిరుపతి సమీపంలో వున్న హరిజనవాడలను సందర్శించారు ఆయనతో కూడా సాంఘిక కార్యకర్తలు శ్రీయుతులు టి కె టి యస్ ఆర్ తాతాచారి ఆర్ నాదమునిరెడ్డిగార్లు తిరుపతి పట్టణ యువజన కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ యస్ రామాచారి వెనుకబడిన జాతుల యూనియన్ అధ్యక్షులు శ్రీ పి మునుసామిరెడ్డిగార్లు వెళ్ళారు హరిజనులు తమ కష్టనిష్ఠూరాలను మంత్రికి విన్నవించుకున్నారు

మరునాడు వుదయం మంత్రి ఎరుకల గుడిసెలకు వెళ్లి వారి ఏర్పాటులను తెలుసుకున్నారు

కొందరు కమ్యూనిస్టుల విడుదల

మద్రాసు అక్టోబర్ 24 —

కమ్యూనిస్టు పార్టీతో తమ సంబంధాలను వదులుకొన్నట్లు ప్రామిస్సరీపత్రము ఈ క్రింది కమ్యూనిస్టులను ప్రభుత్వం విడుదల చేసినట్లు ప్రచార శాఖ డైరెక్టర్ నేడు ప్రకటించారు

శ్రీ కొండారెడ్డి నాగభూషణం కోగంటి గోపాలకృష్ణయ్య పాలెపురెడ్డి వెంకటరెడ్డి, జూలూరు వెంకటరావు నరసయ్య (కృష్ణాజిల్లా) శ్రీ రంభి వెంకటప్పయ్య (పశ్చిమ గోదావరిజిల్లా)

పోస్టు పనివారలకు సమ్మెకాలంలో జీతం

చెల్లింపువిషయమై కిద్వాయ్‌తో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు గురించి జయప్రకాశ్ వివరణ

మద్రాసు అక్టోబర్ 2—

1946 లో సమ్మెచేసినకాలం తాలూకు జీతాన్ని పోస్టు పనివారలకు యివ్వడం విషయమై ఇప్పటంగా సమాధానం చెప్పవలసిందని ఇండియా ప్రభుత్వం రహదారులశాఖా మంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్‌కి తాజిటీవల ఒక లేఖ వ్రాసినట్టు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ (ఆలిండియా పోస్టు పనివారల సంఘం అధ్యక్షులు) నిన్న సాయంకాలం గోఖలేహాలులో జరిగిన ఆలిండియా పోస్టుమన్, లోయర్‌గ్రేడ్ (ఆర్ ఎమ్ ఎస్) పనివారల సంఘం మద్రాసుశాఖ సభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు

నవంబర్ మాసాంతానికి మంత్రివద్ద నుంచి సంతృప్తికరమైన సమాధానం రాకపోతే బహుశా డిసెంబర్ మొదటి వారంలో అమృతసర్‌లో జరుగనున్న ఆలిండియా పోస్టుమన్ లోయర్‌గ్రేడ్ పనివారల సంఘం వార్షిక మహాసభలో తమకిచ్చ వచ్చిన రీతిని భావికార్యక్రమం నిర్ణయించవచ్చునన్నారు

ప్రాయోపవేశం ఎట్టడానికి తాను లోగడ చేసిన నిర్ణయాన్ని ప్రస్తావించి మంత్రి కొన్ని హామీలు యిచ్చినందున ఆ ప్రయత్నం విరమించుకొన్నానన్నారు మంత్రి వాగ్దానభంగం చేసినట్లయితే నైతికశక్తితో కూడుకొన్న నా ఆయుధాన్ని ప్రయోగించక తప్పదేమో నని అన్నారు

ఆలిండియా పోస్టు పనివారల సంఘం అధ్యక్షపదవినుంచి విరమించవలదని మద్రాసుశాఖ అధ్యక్షుడు చేసిన అభ్యర్థనను ప్రస్తావించి ఈ విషయమై పునరాలోచిస్తానని తెలియజేశారు. త్వరలో ఎన్నికలు జరగనున్నందున రాజకీయాలంకే తన కాలాన్ని పూర్తిగా వినియోగించవలసి వుంటుందని అందేత ఈ అధ్యక్ష పదవిని పరిత్యజించడమే కాక అనేక కార్మిక సంఘాలతో సంబంధం వదులుకోవాలని తలపోస్తున్నాని పేర్కొన్నాడు

రెండు సంవత్సరాలుగా తెగకుండా వున్న పోసుపనివారల సమస్యలపై ఆ మ్యుటేషన్ సభలో సమగ్రచర్చ జరుపబడుతుందని తుది నిర్ణయాలు కూడా తీసుకొనబడుతవని తెలియపరిచారు

సమ్మెకాలం తాలూకు జీతం యివ్వడంగురించి ప్రస్తావించి యిలా అన్నారు:

1947డిసెంబర్‌లో సమ్మెకట్టిననాన్-గెజెటెడ్ ఉద్యోగులకు చెన్నరాష్ట్ర ప్రభుత్వం సమ్మెకాలం తాలూకు జీతం యిచ్చింది పోసు పనివారలకు సమ్మెకాలానికి చెందిన జీతం యివ్వడానికి మూడు నాలుగు నెలలలో ఏదో ఒక మార్గం చూస్తానని కేంద్రప్రభుత్వం రహదారులశాఖ మంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్ హామీ యిచ్చారు కాని ఆ హామీ కార్యరూపంలో కనబడకపోయినందుకు అమరణనిరశనవ్రతం చేయదలచానని ప్రధాని పండిట్ నెహ్రూకు తెలియపరిచాను "

అటుపిమ్మట, ప్రాయోపవేశయత్నవిరమణ కారణాలను, మిస్టర్ కిద్వాయ్‌కి తనకూ నడచిన ఉత్తర ప్రత్యుత్తరాలనువివరించి ఇలా అన్నారు:-

జీతం ఇచ్చివేయడానికి కానంగీకరించాను కాని ఆర్థిక శాఖ మంత్రి అడ్డుతగిలాడని మిస్టర్ కిద్వాయ్ వెల్లడించారు క్రిందటిసారి కలుసుకొన్నప్పుడు మంత్రివర్గం మొత్తానికి ఆర్థిక శాఖకు సమ్మతమయ్యే కార్యవిధానాన్ని రూపొందించడం కోసం యత్నిస్తున్నానని చెప్పారు ఈ సంగతిచెప్పి రెండు నెలలయింది కాని ఇంతవరకూ కార్యరూపేణా ఏమీ జరగలేదు

ఆంధ్రదేశంలో పర్యటిస్తున్నప్పుడు మిస్టర్ కిద్వాయ్‌కి మరొక జాబు వ్రాశాను అమృతసర్ మహాసభ జరిగే లోపల తాడో పేడో తేల్చవలసిందని ఆ లేఖద్వారా కోరాను నవంబర్ 20 వ తేదీన ఢిల్లీలో వుంటానని అప్పటికి ఇదమిత్థమైన సమాధానం చెబితే ఉత్తమంగా వుంటుందని కూడా వ్రాశాను ఇక ఆ తేదీకి సంతృప్తికరమైన సమాధానం రాకపోతే మనకిచ్చవచ్చిన కార్యవిధానాన్ని నిర్ణయించుకోవచ్చు మరి మన తుదినిర్ణయం ఏమి కానున్నదో?'

అటుపిమ్మట శ్రీ పి ఎమ్ కృష్ణన్ (మద్రాసుశాఖ ప్రధాన కార్యదర్శి) ప్రసంగించారు

పోసు పనివారల కష్టనిష్ఠూరాలను వివరించే ఒక మెమోరాండం సభాంతంలో శ్రీ జయప్రకాశ్‌కు సమర్పించబడింది

రక్షణశాఖ సివిలియన్ పనివారల వాంఛితాలు

ఎచారణ సంఘం నియామకంపై విమర్శ

మద్రాసు, అక్టోబర్ 25—

రక్షణ శాఖకు చెందిన సివిలియన్ పనివారల వాంఛితాలను ప్రభుత్వం నెరవేర్చక పూర్వపు వైఖరినే ఇకముందు కూడా ప్రదర్శిస్తే బ్యాలట్ నిర్ణయం ప్రకారం సమ్మె ప్రారంభించక తప్పదని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ (ఆలిండియా రక్షణ శాఖ సివిలియన్ పనివారల ఫెడరేషన్ అధ్యక్షుడు) నిన్న సాయంకాలం ఆవడిలో రక్షణశాఖ సివిలియన్ పనివారలసభలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు

మద్రాసుఏరియా మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీసు సివిలియన్ పనివారల సంఘం బేస్ ఆర్డినెన్స్ డిపో యూనియన్ వెహికిల్‌డిపో యూనియన్ సమష్టి ఆధ్వర్యాన జరిగిన ఈ సభకు శ్రీ టి ఎస్ రామానుజం (పైమూడు సంఘాల అధ్యక్షుడు) అధ్యక్షత వహించారు

శ్రీ జయప్రకాశ్ తన ప్రసంగంలో పనివారల వాంఛితాలపై విచారణ జరపడం నిమిత్తం ప్రభుత్వం నియమించిన ప్రత్యేక సంఘం గురించి ప్రస్తావించారు ఈ సంఘంలో కార్మిక ప్రతినిధి లేడని పనివారలకు మూడు సంఘాలు వున్నవని ప్రభుత్వం భావించేపక్షంలో మూడు సంఘాల ప్రతినిధులను నియమించి వుండవలసిందని విమర్శించారు సిబ్బందిని తగ్గింపు గురించి, కార్మికుల కాంపెన్సేషన్‌గురించి విచారణ జరపవలసిందని ప్రత్యేక సంఘాన్ని ప్రభుత్వం ఆదేశించకపోవడం అత్యంత శోచనీయమన్నారు

ఆవడి కేంద్రంలో పనిచేసే 26 మంది ఉద్యో

మిత్రరాజ్యసమితి ఆదర్శాలకై దేశస్వాతంత్ర్యాన్ని త్యాగం చెయ్యాలా?

డాక్టర్ సి ఆర్. రెడ్డిగారి సూటి ప్రశ్న

మైసూరు అక్టోబర్ 24—

మిత్రరాజ్యసమితి దినోత్సవ సందర్భంలో డాక్టర్ సి ఆర్ రెడ్డిగారు ఒక సందేశమిస్తూ ఇలా పేర్కొన్నారు

మిత్రరాజ్యసమితిని నేడు విషమ పరిస్థితి ఎదుర్కొంటున్నది కమ్యూనిస్టు ప్రతికూల వర్గంగాను, కమ్యూనిస్టు అనుకూల వర్గంగాను మిత్రరాజ్యసమితి చీలిపోయింది

విభిన్న విధానాలను, ఆదర్శాలను అనుసరించే వివిధదేశాలు పరస్పరం సంప్రతించుకుంటూ ఆయా సమస్యలపై ఒక ఒడంబడికకు రాగలవన్న ఆశ ఆశగానే మిగిలిపోయింది అది వెనుకటి నానారాజ్యసమితివలెనే అధికార ప్రాబల్యం కోసం ప్రాకులాడే వివిధ దేశాల సమరస్థలిగా మాత్రమే ఉపకరిస్తున్నది ఇందుకు ఏ ఒకరిపైన బాధ్యతను పెట్టడానికి వీలులేదు కమ్యూనిస్టు చైనాను అమెరికా గుర్తించక పోవడం ఫార్మోజా విషయంలోను చాంగికైషేక్ పట్లను అది అవలంబిస్తున్న విధానాలు అన్యాయంగా వున్నవని చెప్పక తప్పదు,

విభేదాలను గురించి బాహాటంగా చర్చ జరపడంవల్ల ప్రపంచ శాంతి సంస్థాపన మిత్రరాజ్య సమితి లక్ష్యాలలో ఒకటి కాని ద్వితీయ ప్రపంచ సంగ్రామం ముగిసినప్పటినుంచి జరిగిన కృషి యావత్తు యిందుకు విరుద్ధంగానే వున్నది రష్యాకు అనేక ఉపగ్రహ రాజ్యాలు ఉన్నవి రష్యా యుద్ధంలోకి దిగగానే యివికూడా యుద్ధంలోకి దిగుతవి అలాగే అమెరికాకు కూడా అనేక దేశాలలో యుద్ధస్థావరాలు ఉన్నవి అమెరికా యుద్ధంలోకి దిగగానే ఈ దేశాలన్నీ కూడా యుద్ధంలోకి దిగవలసి వస్తుంది ఆ రీత్యా అమెరికా రష్యాలు పాలొనే యుద్ధం తక్షణమే ప్రపంచ యుద్ధంగా మారిపోతుంది అటువంటి యుద్ధంవల ఎట్టి ఫలితాలు కలుగతవో ఎవరూ చెప్పలేరు యుద్ధంలో పాల్గొనే దేశాలు ఆశించే లక్ష్యాలు యుద్ధం మూలంగా యెప్పుడూ సిద్ధించనే లేదు నివరికి ఉభయులకు వినాశ కల్గడం తథ్యం అటువంటి ప్రమాదంనుంచి మానవజాతి తప్పించుకోడానికి ప్రయత్నించాలి ఆర్థిక సిద్ధాంతాల వైరుధ్యంవల్లను వర్ణ జాతివివక్షతలవల్లను ఇంపీరియలిజంవల్లను ఎంపీడనంవల్లను ఆలాతప్పించుకోడం మనకు దుస్తరమవుతున్నది అయినా మానవకోటి ఆశమీదనే బతుకుతుంది ఈ ఆశారేఖ అస్పష్టంగానైనా మిత్రరాజ్యసమితిద్వారా మనకు వ్యక్తంకావచ్చు

మిత్రరాజ్యసమితి ఆదర్శాలను సాధించాలనే ఉత్సాహంలో మనదేశ శ్రేయస్సుకు భంగకరంగా ప్రవర్తిస్తామా? మేఘంమీద ఆశ పెట్టుకొని దగ్గరవున్న నీటిని పారబోసుకొంటామా? మన విదేశాంగ విధానాన్ని నేడు యెదుర్కొంటున్న సమస్య ఇదే

విదేశస్థులైన కమ్యూనిస్టులను అమెరికా న్యాయశాఖ అరెస్టుచేయడం ప్రారంభించింది అప్పుడే సోమవారంనాడు పదిమందిని అరెస్టుచేసింది

రాకడ: పోకడ

మద్రాసు అక్టోబర్ 24—

ఇండియాలో బెల్జియం రాయబారి ప్రిన్స్ డిలిగ్నె సతీసమేతంగా నేటి వుదయం ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు

ఇండియాపార్లమెంటు డిప్యూటీస్పీకర్ శ్రీ ఎం అనంతశయనం అయ్యంగార్ ఢిల్లీనుంచి నేటి వుదయం యిక్కడికి వచ్చారు

కేంద్రప్రభుత్వం ఆహారశాఖ సలహాదారు శ్రీ సి. పి. కరుణాకరమీనన్ ఈ వుదయం విమానంలో తిరువేంద్రంకు పయనమై వెళ్ళారు

మద్రాసుప్రభుత్వం ఆర్థిక సలహాదారు డాక్టర్ బి నటరాజన్ మధురనుంచి, మంత్రి శ్రీ ఎమ్ భక్తవత్సలం ఈరోడ్‌నుంచి చెన్నపురికి నేటి వుదయం తిరిగి వచ్చారు

గులను పనినుంచి తొలగించి 24 గంటలలోగా కాపురమున్న యిల్లుకూడా విడచి వెళ్ళమని ప్రభుత్వం ఆదేశించడం గురించి ప్రస్తావించి ఏ ప్రజాప్రభుత్వమూ ఇంతటి అమానుష చర్యలకు గిడంగదన్నాడు

శ్రీ రామానుజం ప్రసంగిస్తూ విచారణసంఘం తన నివేదికను సమర్పించేవరకు ఉద్యోగులను తగ్గించడం కాని, శిక్షించడంకాని జరగకూడదని వక్కాణించారు

గుంతకల్లుకు పయనం

మద్రాసు, అక్టోబర్ 25—

ఆలిండియా రైల్వే పనివారల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ గతరాత్రి బొంబాయి మెయిలులో గుంతకల్లుకు బయలుదేరి వెళ్లారు ఆంధ్రదేశంలో మిగిలివున్న పర్యటనను ఆయన పూర్తిచేస్తారు.

ఇండియా యందంతటను ప్రసిద్ధి చెందినది

లార్డ్సు సిరా

అన్ని ఫౌంటెన్ కలములకు ఉత్తమమైనది

ఎల్లప్పుడు సినిమాతారలు ఉపయోగించునది

లార్డ్సు సువాసన ఆముదము
శిరోజములను నిడుపుగను అందముగను యుంచును

లార్డ్సు కెమికల్స్, మద్రాసు—2

సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెనీ
లిమిటెడ్

మేనేజింగు ఏజెంట్లు:
ఈస్టర్న్ షిపింగు కార్పొరేషన్ లిమిటెడ్

★

మద్రాసు - నాగపట్నంనుండి మలయాకు ప్రయాణము.

"యస్. యస్. జలగోపాల్"

ఇండియా మలయా దేశాల మధ్య ప్రథమంగా ప్రయాణంచేసే భారతీయ నౌక.

30-10-1950 న మద్రాసు నుండి ★ 31-10-1950 న నాగపట్నము నుండి

బయలుదేరి మలయాకు పోనున్నది.

సింగపూరు, పినాంగుకు టిక్కెట్లు ఇవ్వబడును.

మొదటి రెండవ క్లాసులు సాధారణ ప్రయాణీకులకు వసతులు తగినంత గలవు. శాఖాహారులకు, మాంసాహారులకు వేరువేరుగా భోజన వసతులు ప్రత్యేకముగా ఏర్పాట్లు చేయబడినవి

సింగపూరు, పినాంగు, స్వేటన్‌హామ్‌రేవుకు సరుకుకూడా తీసికొని పోబడును

పూర్తి వివరములకు వ్రాయండి:

ఏజెంట్లు:

కె. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కంపెనీ

41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1 అండ్ పండగశాల, నాగపట్నం

తంతి EASTSHIPCO (మద్రాసు అండు నాగపట్నం) ఫోను 4972/3 మద్రాసు /02 నాగపట్నం

తెలుగు

సినిమా మాస పత్రిక

దీపావళి ప్రత్యేక సంచిక

చిత్ర పరిశ్రమలోని వివిధ సాంకేతిక విషయాలపై ప్రత్యేక వ్యాసాలతో, అనేక చిత్ర విచిత్రాలతో, ముద్దులొలికే మూడు రంగుల ముఖ చిత్రంతో సర్వాంగ సుందరంగా నవంబరు 1 వ తేదీకి వెలువడును ఏజంట్లందరు ముందుగా సొమ్ము పంపి కావలసిన కాపీలను రిజర్వు చేయించుకోవాలి లేనిచో ఆశాభంగం తప్పదు వెం కి అణా మాత్రమే.

మేనేజరు "తెలుగు" త్యాగరాయనగరం, మదరాసు.

వింకోలా

పరిశుద్ధమైన టానిక్ విటామిన్ "బి" లో

A SPW PRODUCT

స్టాండర్డు ఫార్మస్యూటికల్‌వర్క్సు లిమిటెడ్
సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
స్టాండర్డు ప్రొడక్ట్సు లిమిటెడ్,
79 ఎ శ్రీ వి కందప్పన్‌వీధి మద్రాసు 1

ONLY LIMITED STOCK

Available Newsprint in sheets in 52 grams per square Metre Sizes approximately 30" x 42-1|2" and 23-1|2" x 33" Annas Seven and pies six per lb Concession for Bulk quantity Purchasers Indents subject to L c being opened in our favour

Apply Box No 453, c|o "ANDHRA PRABHA," Madras-2

మెరుగే ప్రధానం

కొత్తదైనా, పాతదైనా, ఏ ఇంట్లోనైనా వుండే కర్రసామగ్రికి మనం ఆశించే ఆకర్షణ కల్గించేది వాటికిగల నిగనిగలాడే మెరుగే

జబ్కో ఫ్రెంచిపాలిష్

ఒకే ఆకారం గల దిగువ సైజుల సీసాలలో లభిస్తుంది
8 ఔ, 12 ఔ, 24 ఔ, ½ గాలను (80 ఔ,)
5 గాలన్ల పీపాలలో కూడా దొరుకుతుంది

ఎక్కువకాలం మన్నికకల్గిస్తుంది

తయారు చేయువారు
జయ భారతం కంపెనీ,
వెండర్జ్ రోడ్, ఎర్నాకులం 21, కుంకరామచెట్టి వీధి, మద్రాసు-1

SISTA S-JB-8-TEL



మద్రాసు ఆఫీసు టెలిఫోను నెం 2658

హైహాం ప్రింటింగు ప్రెస్సు

పేర్లు అచ్చువు ఉత్తరాలు, లేబిళ్ళు, ప్రోగ్రాములు దీని సహాయంతో అందంగా అచ్చువేసుకొనవచ్చును ప్రతి యింటిలో వుండవలెను శ్రేష్టమైనది ఖరీదు 3-8-0; స్పెషల్ రు. 5-0-0 లు ప్యాకింగ్ పోస్టేజి 14 అణా

జ్యుయల్సుగల మేలురకం రిస్టువాచీలు

క్రమమైన వంట జాపునటి గట్టినిశనము నమ్మకమైనవి అందమైనది ప్రతి గడియారం 5 సం లు గ్యారంటి క్రోమియంకేసు రు 13/-



మేలురకం. 5 జ్యూవెల్స్ రు 15/- లేడీస్ సైజు రు 17/- గోల్డ్ ప్లేటెడ్ రు 20/- రెక్టాంగులర్ బ్రైట్ క్రోమ్ 6 జ్యూవెల్స్ గలది రు 28/- మేలురకం 7 జ్యూవెల్స్ రు 28/- రెక్టాంగులర్ రోల్డుగోల్డు (లేను 10 సం లు గ్యారంటి రు 46/- 15 జ్యూవెల్స్ రు 60/- టైంపీసు రు 14/- పోస్టేజి ప్రత్యేకం. ఉత్తరాలన్నీ ఇంగ్లీషులో వ్రాయండి

ORIENTAL FANCY STORES (BOX 20T)
15/1 Joy Mitra Street, Calcutta—5

బ్రాండు
వార్నిష్ రంగు
అంటన్ వార్నిష్ అండ్ ఎనామెల్ కంపెని లిమిటెడ్ వారిచే తయారైనది.



"యస్" బ్రాండు వార్నిష్ రంగు లోపలిభాగముపయి రంగువేయుటకు ఆదర్శమైనది. ఆరినప్పుడు గ్లాసువలె మెరయుచుండును వారులకు స్పష్టముగా కనపడునిది. ఆకర్షణీయమగు అనేక రంగులలో లభించును.
● త్వరగా ఆరును.
● మనుపైన మెరుగును.
ఒక పౌను డబ్బాలో లభించును.
ప్రతిచోటను విక్రయదారులున్నారు
వర్తక వివరములకు ప్యారీ కంపెనీ సెక్రెటరీలకు
జనరల్లకు వ్రాయుడు.
ప్యారీ అండ్ కో లిమిటెడ్
పోస్టు బాక్సు 12 మద్రాసు. పోస్టు బాక్సు 172 న్యూఢిల్లీ పోస్టు బాక్సు 208 కలకత్తా
బొంబాయి డిస్ట్రిబ్యూటర్లు
గ్రీవ్సు కాటన్ అండ్ కో లిమిటెడ్
పోస్టు బాక్సు 91 బొంబాయి.

ప్రకటన

కృష్ణా జిల్లా వుయ్యూరులో మా ఏజెంటు శ్రీ డి అంజయ్య కృష్ణాజిల్లా వీరంకిలాంకులో ఆంధ్రప్రభ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తన స్వంత సొంత ఖాతాపై తేదీ 1-10-50 విక్రయించుటకు నియమింపబడిరి

మేనేజరు

ప్రకటన

ముక్త్యేశ్వరములోని న్యూస్ ఏజెంటు శ్రీ వి వీరయ్య ఆనరరీ ఖాతాపై ముక్త్యేశ్వరములో ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంధ్రప్రభలను తేదీ 6-10-50 నుండి విక్రయించుటకై మా ఏజెంటుగా నియమింపబడిరి

మేనేజరు

ప్రపంచ సముద్ధరణకు బృహత్తర మార్షల్ ప్రణాళిక

జనరల్ అసెంబ్లీ అయిదో వార్షిక సమావేశంలో అమెరికా ప్రెసిడెంట్ ప్రసంగం వివరాలు

ఫ్లషింగ్ మెడో, అక్టోబరు 24—

"ప్రస్తుత పరిస్థితులలో శాంతి కామిత్వ రాజ్యాలు అనుసరించగల మార్గం, దురాక్రమణ నివారణకు అవసరమగు ఆయుధాలను నిర్మించుకొనడం మాత్రమే ఇప్పుడు అమెరికా అనుసరిస్తున్న మార్గం అదే అవసరమున్నంతకాలం మేము అనుసరించగల మార్గం కూడా అదే" అని అమెరికా ప్రెసిడెంటు ట్రూమన్ జనరల్ అసెంబ్లీ అయిదవ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు

(జనరల్ అసెంబ్లీ అయిదవ వార్షిక సమావేశంలో ప్రెసిడెంట్ ట్రూమన్ చేసిన ఉపన్యాసంలో తొలిభాగాన్ని "ఆంధ్రప్రభ" నిన్న ప్రచురించింది మిగతా భాగాన్ని ఈ క్రింద ప్రచురిస్తున్నాము —ఎడిటర్)

ఆయన ఇంకా ఇలా అన్నారు:

సార్వజనీనమైన నైతికధర్మానికి మిత్రరాజ్యసమితి ప్రాతినిధ్యం వహిస్తున్నది ఈ ధర్మం వేర్వేరు రాజ్యాల స్వప్రయోజనాలకు అతీతమైనది మానవాభ్యుదయం ఎల్ల ప్రపంచ ప్రజలకు గల విశ్వాసం మిత్రరాజ్యసమితికి మూలస్తంభం అధికారప్రాబల్యంగాని, ప్రయోజనంగాని దాని ఆశయాలు కావు

"మిత్రరాజ్యసమితిని ప్రభుత్వాలు కొన్ని సమయాలలో జంజరకుండా పొరపాటు కావించవచ్చు కాని, ప్రపంచప్రజలు అట్టిపొరపాటు చెయ్యరు

"అంతర్జాతీయ శాంతిభద్రతలు ఏర్పడాలని, సమస్త ప్రజలకు న్యాయం జరగాలని ప్రపంచంలోని పురుషులేమి, స్త్రీలేమి కోరుతున్నారు ప్రస్తుత కల్లోలపరిస్థితిలో వీరి కోరిక మహోన్నతలలో ఒకటి కాగలదు ఈ సత్యం కొరియాపై దండయాత్ర జరిపిన ఫలితంగా స్పష్టపడింది.

"కొరియాపై దురాక్రమణకు బలప్రయోగంతో ఎదుర్కోవాలని భద్రతాసంఘం చేసిన నిర్ణయాన్ని, మిత్రరాజ్యసమితితో సభ్యత్వంగల ఇంచుమించు అన్నిరాజ్యాల ప్రజలు బలపరిచారు

మన తరంలో మరెట్టి సత్యాలను ప్రపంచ ప్రజలు అంతగా బలపరచలేదు

కొరియాలో దురాక్రమణకు విధ్వంసపరచడానికి మిత్రరాజ్యాలు సమైక్యంకావడంలో, మిత్రరాజ్య ప్రణాళికను ఉల్లంఘించలేదు. కాని, దానిలో ముఖ్యమైన విషయమేమంటే మిత్రరాజ్యాల సమైక్యతక్య విజయవంతమైంది.

"కొరియాలో వీరమరణాన్ని పొందిన వారు మనకు, ప్రపంచానికి చిరస్మరణీయులు"

మిత్రరాజ్యసమితి మనుగడకోసం వారు ప్రాణత్యాగం చేశారు

వారి త్యాగ ఫలితంగా మిత్రరాజ్యసమితి నేడు ఇంతకు పూర్వంకంటె బలవత్తరమైంది ప్రపంచ ప్రజలకు తన పట్లగల ఆశలను అది నెరవేర్చడానికి ముందెన్నడూ లేనంతగా అది సామర్థ్యాన్ని పొందింది.

"కొరియా యుద్ధం ఇంచుమించు సమాప్తం కావడంచేత, ఈ యుద్ధంవలన కలిగిన నైపుణ్యాన్నేమి, అనుభూతినేమి ఇప్పుడు మిత్రరాజ్యసమితి పరీక్షకు పెట్టగలదు.

"ప్రపంచరాజ్యాలమధ్య సహకారం ఫలితంగా మానవ సంక్షేమం, స్వాతంత్ర్యం అభివృద్ధిగలవని నిరూపణ చెయ్యడానికి స్వతంత్ర కొరియా పునర్నిర్మాణం ఒక్క అవకాశం కలిగిస్తున్నది

లేమి నిర్మూలనకు యుద్ధం

"ప్రపంచరాజ్యాలు వాస్తవంగా ఆయుధ నివారణ చెయ్యడాన్ని మనం సాధించదలిగితే, మిత్రరాజ్యసమితి ద్వారా అవి పరస్పర సహకారాన్ని పెంపొందించుకొనే నిమిత్తం మహత్తర కార్యక్రమాన్ని రూపొందించుకోగలవు. సాయుధ బలాల్ని పోషించవలసిన ఖర్చులు తగినప్పుడు మానవ శ్రేయోభివృద్ధికి ప్రతిరాజ్యం విశేషంగా దోహదమివ్వగలదు

"అప్పుడు మనమంతాకూడా లేమి నిర్మూలనకై మిత్రరాజ్యసమితి జరుపుతున్న యుద్ధాన్ని మన సమస్త సంపదలతో బలపరచగలము

"తద్విధంగా మన ఆయుధాలను ఆహార పదార్థాల మార్పగలము మందులను, పనిముట్లను విశేషంగా ఉత్పత్తిచేసి జరుగుదేశాలకు సహాయపడగలము మానవాభ్యుదయానికి ఇంకా అనేక విధాల చేయూత నివ్వగలము

"ఆధునిక శాస్త్రీయ పరిశోధన ప్రయోజనాలను ప్రపంచంలో సమస్త ప్రజలు అనుభవింపగలుగుతారు ఆ విధంగా చేసినట్లయితే ప్రపంచాన్ని సుభిక్షంగాచేసి, ఏ రాజ్యానికి యుద్ధావసరం లేకుండా చెయ్యగలము.

"యుద్ధాలు జరపవలసిన అవసరమే లేనప్పుడు మానవుడు తన పరిశోధనా పాటవాన్ని తన అపార శక్తులను. భౌతిక సంపదలను సృజనాత్మక కృషికి వినియోగించగలడు

"అప్పుడు, శతాబ్దాలుగా మానవుడు కలలు గంటున్న భూలోకస్వర్గాన్ని నిర్మించగలడు.

"మనం దృష్టిలో వుంచుకోవలసిన లక్ష్యం ఇప్పుడు నేను వివరించదలచిపెట్టిది. ఈ లక్ష్యసాధన యత్నంలో మనం ఎన్నడూ నిరుత్సాహపడరాదు భగవత్కృపవల్ల ఆ లక్ష్యాన్ని చేరుకోగలము

యుద్ధ నివారణ కృషిలో మిత్రరాజ్య సమితి మూడు విధాల తోడ్పడగలదని మిస్టర్ ట్రూమన్ అన్నారు

1 ఆయా దేశాలమధ్య జాతుల మధ్య వచ్చిన వివాదాలు తమలో తాము పరిష్కరించుకోవడానికి అందుకు అవసరమైన రాయబారాలు జరపుకోడానికి మిత్రరాజ్య సమితి తగు ఉపాయాలను సూచించగలదు

2 దురాక్రమణను నిరోధించడానికి మిత్రరాజ్య సమితి ప్రణాళికలను అనుసరించి, సభ్యదేశాలు సమష్టి సైనిక శక్తిని వినియోగించడానికి మిత్రరాజ్య సమితి ఒక అవకాశాన్ని కలిగించగలదు

3 ఒకసారి దురాక్రమణ ప్రమాదం తొలగించబడిన తరువాత ఆయాదేశాలు తమ తమ సైన్యాలను తగ్గించుకోవడానికి అనువైన విధానాలను మిత్రరాజ్య సమితి రూపొందించగలదు

ఈ సందర్భంలో ప్రెసిడెంటు ట్రూమన్ ఇంకా ఇలా అన్నారు: అనేక లక్షలమంది ప్రజలకు, వారివారి దైనందిన జీవితంలో మిత్రరాజ్యసమితి పెక్కువిధాల ప్రత్యక్షంగా సహాయపడుతున్నది

స్వతంత్రులుగా ఉండదలచుకున్న ప్రజలకు మిత్రరాజ్యసమితి తోడ్పడగలదు ఇదివరలో తోడ్పడుతున్నది కూడ.

స్వపరిపాలన లక్ష్యసిద్ధికి అది స్వతంత్ర ప్రజలకు తోడ్పడగలదు ఇంక కొత్తగా స్వాతంత్ర్యాన్ని సంపాదించు కొన్నవారలు ఆస్వాతంత్ర్యాన్ని విడువకోవడానికి దానిని అభివృద్ధి చేసుకొనడానికి మిత్రరాజ్యసమితి తోడ్పడగలదు

ప్రపంచ చరిత్రలో అపూర్వమైన యుద్ధవేసవమంచి మిత్రరాజ్యసమితి ఆవిర్భవించింది

ఈ మిత్రరాజ్య సమితి నిర్మాణంలో దాని ప్రణాళికను రచించిన వారి కంటే, గత మహాయుద్ధంలో పోరాడి మరణించిన వారిదే నిజానికి ప్రధానపాత్ర అని చెప్పాలి అందుచేత ఈ సంస్థ మహాశయాలను అమలు జరపడానికి పూనుకున్న మనం, కోటానుకోట్ల స్త్రీ పురుషుల ఆత్మత్యాగం రక్త బలిదానం ఫలితంగా ఈ సంస్థ ఏర్పడిందనే అంశాన్ని విస్మరించకూడదు విశ్వ శాంతిని, న్యాయాన్ని ఆకాంక్షిస్తూ వారు పెట్టుకున్న ఆశల ఫలితంగా మిత్ర రాజ్య సమితి ఆవిర్భవించింది ఈ కష్టకాలంలో ప్రపంచ శాంతిని, న్యాయాన్ని కోటానుకోట్ల ప్రజలు కోరుతూ ఉండడం శాంతిస్థాపన కృషికి పెట్టనికోట

రెండు మహత్తర లక్ష్యాల సాధనకు ప్రపంచ ప్రజలందరూ మిత్రరాజ్యసమితిపై ఆధారపడి వున్నారని నా విశ్వాసం తమ నిత్యజీవన వ్యయప్రమాణం పెరగాలని ఇందుకు మిత్రరాజ్యసమితి తోడ్పడగలదని వారు ఆశిస్తున్నారు అలాగే తాము ఉవ్విళ్ళూరుతున్న ప్రపంచ శాంతిని కూడా మిత్రరాజ్యసమితి సాధించిపెట్టగలదని వారు ఎదురుచూస్తున్నారు ఈ రెండు కోరికలకు అవినాభావ సంబంధం కలదు. శాంతి లేకుండా, ఉత్తమ జీవన సంప్రదాయాలు నెలకొల్పడం సాధ్యంకాదు. అలాగే ఉత్తమ జీవన ప్రమాణం లేకుండా శాంతిస్థాపన కృషి సఫలం కాజాలదు అందుచేతనే ఒకదానిని కాదని మనం మరొకదానికోసం కృషి చేయడం సాధ్యంకాదు

కోటానుకోట్లమంది ప్రజలకు వారి దైనందిన జీవితంలో మిత్రరాజ్యసమితి పరోక్షంగా కూడా ఎంతో సహాయం చేస్తున్నది అంటే ఆహార పదార్థాలనో, పాఠ్యగ్రంథాలనో మిత్రరాజ్యసమితి వారికి అందచేస్తున్న దన్నమాట. అంటే వారి బిడ్డలకు మిత్రరాజ్యసమితి చదువు చెప్పిస్తున్న దన్నమాట అలాగే మిత్రరాజ్యసమితి తరపున ఒక నిపుణుడు ఉన్న భూమిలోనే ఎక్కువ వరిని లేదా గోధుమను పండించడం ఎలాగో నేర్పుతున్న దన్నమాట అలాగే మిత్రరాజ్యసమితి పెక్కుమంది శరణార్థులకు ఆశ్రయాన్నిచ్చింది అంతే కాదు నిర్వాసితులకు, రోగులకు అదనంగా, మరొక కలాన్ని సమకూర్చుతున్న దన్నమాట.

"స్వతంత్రంగా ఉండగోరే ప్రజలకు మిత్రరాజ్యసమితి తప్పక సాయపడగలదు. పరతంత్ర రాజ్యాలకు స్వపరిపాలనాధికార సాధన కృషిలో తోడ్పాటు నివ్వగలదు కొత్తగా స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొనే రాజ్యాలకు తద్రక్షణలో అండదండ లివ్వగలదు కూడా

"మిత్రరాజ్యసమితి ప్రతిపత్తి, ప్రతిష్ఠ అనాటి కానాడు ప్రవర్ధిల్లుతున్నవి మానవజాతి అభ్యుదయానికి అది తీసుకొంటున్న చర్యలతో ప్రపంచ చరిత్రలో ఒక నూతనాధ్యాయం లిఖించబడగలదు కొరియాలో యుద్ధం ఇంచుమించుగా ముగిసినట్లే కనుక, ప్రజాభ్యుదయానికై కృషిచేసే సందర్భంలో మిత్రరాజ్యసమితికి కలప్రజ్ఞా ప్రాభవాలు కొరియాలో వెల్లడికాగలవు స్వతంత్ర సమైక్య స్వయంపోషక రాజ్యంగా కొరియాను పునర్నిర్మించడంలో అంతర్జాతీయ సహకారం ఏవిధంగా మానవకల్యాణానికి దోహదమివ్వగలిగేదీ తేటపడగలదు. మానవాభ్యున్నతికి మిత్రరాజ్యసమితిచేసే కృషి సంపూర్ణంగా జయప్రదంకావాలంటే—దాని లక్ష్యం మరొకటి నెరవేరాలి అది సుస్థిర ప్రపంచశాంతి స్థాపన

"మరొక ప్రపంచ సంగ్రామం సంభవించవచ్చుననే భయం ఈనాడు మానవజాతి ఆశలన్నిటిని సమ్మెచేస్తున్నది. ఈ భయం ఇటీవల కొరియాలో బాహాటంగా జరిగిన దురాక్రమణ మూలంగాను, వేర్వేరు రాజ్యాలమధ్య సంబంధాలు విషమపరిస్థితిలో వుండడంవల్లను కలుగుతున్నది.

యుద్ధాలు జరక్కుండా వారించడానికి మిత్రరాజ్యసమితి మూడు మహోత్కృష్టమార్గాలు అనుసరించగలదు

మొదటిది: శాంతియుత రాయబారాలద్వారా వివాదాల పరిష్కారానికి దారిచూపుతున్నది.

రెండవది: మిత్రరాజ్య ప్రణాళికలరంగా దురాక్రమణ నిరోధానికి సభ్య రాజ్యాల సమష్టి బలాన్ని వినియోగించే మార్గాన్ని యాదిస్తున్నది.

మూడవది: దురాక్రమణ భయం తొలగగానే వేర్వేరు రాజ్యాల ఆయుధ ధారణ వ్యయభారాన్ని తొలగించదగు మార్గం కూడా చూపుతున్నది

"వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలనే మిత్రరాజ్యప్రణాళిక సూచిస్తున్నది ఆ విధంగా వ్యవహరించగలమని—నిర్ణయించుకొనదగు సందర్భమిదే వివాదాలమూలంగా ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడినపుడు అనిశ్చయానం దరించకుండా పరిష్కరించుకోవడానికి వీలైన మార్గాలను అన్వేషించడానికి మనం ప్రయత్నించితీరాలి"

అహమ్మదాబాద్ అక్టోబరు 24 —

అక్టోబరు 31 వ తేదీన సర్దార్ పటేల్ జన్మదినోత్సవ సందర్భంగా ఆయనకు ఇక్కడ పౌరసన్మానం జరిగినపుడు సౌరాష్ట్రం తరపున పర్సుకూడా బహూకరించబడగలదు.

విషిన్స్కీతో ట్రూమన్ సరసల్లాపాలు

మూడు నిమిషాలసేపు ముచ్చట్లు

ఫ్లషింగ్ మెడో, అక్టోబరు 24—

అమెరికా ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు స్వయంగా రష్యా విదేశాంగమంత్రి ఆంద్రీ విషన్స్కీతో ముచ్చటించారు

మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో అమెరికా విధానాన్ని వివరిస్తూ అత్యంత ముఖ్యమైన ఉపన్యాసం చేసిన పిమ్మట వీ రిరువురి సమాగమం సంభవించింది.

నవ్వుతూ తులాసాగా మాట్లాడుకుంటూ వీ రిరువురూ మూడు నిమిషాలసేపు నిలుచున్నారు

అనంతరం పత్రికా విలేకరులతో మాట్లాడుతూ విషన్స్కీని "భలేవాడ"ని ట్రూమన్ అన్నారు

వీ రిరువురు మాట్లాడుతున్న సందర్భంలో "యుద్ధోన్మాదుల"ను గురించి ఏమీ మాట్లాడలేదేమని ఎగతాళిగా విషన్స్కీని ట్రూమన్ అడిగాడు. అంతట మునిమునిని నవ్వులతో "ఇంకా కొంతసేపు పోతే ఆ ఘట్టానికి వస్తా"నని రష్యా విదేశాంగమంత్రి సమాధాన మిచ్చారు

రష్యా, నేషనలిస్ట్ చైనా ప్రతినిధులతో విందు

లేక్‌సక్సెస్, అక్టోబరు 18 —

మిత్రరాజ్యసమితి కార్యదర్శి ట్రిగ్వేలీ చేసిన విందులో మిత్రరాజ్యసమితి ప్రతినిధి వర్గ నాయకులైన రష్యా విదేశాంగమంత్రి విషన్స్కీ, నేషనలిస్ట్ చైనా ప్రతినిధి డాక్టర్ టిసియాంగ్, అమెరికా ప్రెసిడెంట్ ట్రూమన్‌లు కలిసి విందారగించారు

అమెరికా విదేశాంగమంత్రి డీన్ ఆచిసన్, అమెరికా మాజీ ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్ సతి, బ్రిటిష్ యుద్ధశాఖామంత్రి కెన్నెత్ఎంగర్ కూడా ఈ విందుకు హాజరైనారు

మిత్రరాజ్యసమితికి నవచైనా ప్రతినిధివర్గం

ఏడుగురు సభ్యులతో ప్రయాణం

హాంకాంగ్, అక్టోబరు 24—

కమ్యూనిస్టు చైనా ప్రభుత్వం ఏడుగురు సభ్యులతో కూడిన ప్రతినిధివర్గాన్ని మిత్రరాజ్యసమితికి పంపిస్తున్నదని పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది

ఈ ప్రతినిధివర్గాన్ని నియమించడాన్నిగురించి చైనా విదేశాంగమంత్రి చౌ ఎన్ లై నిన్న మిత్రరాజ్యసమితి కార్యదర్శి మిస్టర్ ట్రిగ్వేలీకి ఒక కేబుల్ పంపించాడని కూడా ఆ రేడియో ప్రకటించింది.

ఫార్మోజాలో అమెరికా దురాక్రమణనుగురించి కమ్యూనిస్టు చైనా ఫిర్యాదులు ఈ ప్రతినిధివర్గం ద్వారా మిత్రరాజ్యసమితికి తెలియజేయ బడతవట.

కొరియా యుద్ధం తొలి వార్తలు

మంచూరియా సరిహద్దుకు 35 మైళ్ళవరకు దక్షిణ కొరియన్ల పురోగమనం

సోల్, అక్టోబరు 24—

కొరియన్ యుద్ధరంగంనుంచి వచ్చిన తాజావార్తల ప్రకారం, ఆరవ దక్షిణ కొరియన్ డివిజన్ నిన్న ఉదయం హువిచన్ ద్వారా చొచ్చుకు వెళ్ళి, మంచూరియన్ సరిహద్దుకు 35 మైళ్ళ దూరంలో గల ప్రాంతాన్ని చేరుకున్నదని తెలుస్తున్నది.

ఉత్తర కొరియన్ల క్రమబద్ధ ప్రతిఘటన అంతరించడంచేత, మిత్రరాజ్య సైన్యాలు ఉత్తరకొరియాను శరవేగంతో ఆక్రమించి వేస్తున్నాయి బ్రిటిష్, ఆస్ట్రేలియన్ సైనికులు మంచూరియా సరిహద్దు దిశగా పురోగమనం జరుపుతున్నారు.

బ్రిటిష్ సైనికులు మంచూరియా సరిహద్దుకు 20 మైళ్ళదూరంలో గల ప్రాంతాన్ని దాటివెళ్లారని ఇక్కడ భావింపబడుతున్నది

(కొరియాలో మిత్రరాజ్యసైన్యాలు మంచూరియా సరిహద్దును సమీపించకుండానే తమ పురోగతిని నిలిపివేయగలవని కొలదిరోజుల క్రిందట వాషింగ్టన్‌లో అమెరికన్ ప్రభుత్వాధికారులు చెప్పారు)

మంచూరియా సరిహద్దు సమీపంగా కొరియన్ భూభాగంపై దాడులు జరపడానికి వెళ్ళిన అమెరికన్ విమానాలపై మంచూరియా సరిహద్దునుంచి కాల్పులు చెయ్యబడ్డాయని, తూర్పు తీరంలోని సన్‌షాన్‌నుంచి వార్తలు వచ్చాయి అయితే ఈ వార్తలు ధ్రువపడలేదు

మిత్రరాజ్య సైనికులలో దక్షిణ కొరియన్లు మాత్రమే మంచూరియా సరిహద్దు వరకు వెళ్ళగలరు దక్షిణ కొరియన్లు నేడు మంచూరియా సరిహద్దుకు వెళ్ళే కొత్తప్రాంతంనుంచి పురోగమనం జరుపుతున్నారు కొంతరు దక్షిణకొరియన్ సైనికులు మంచూరియా సరిహద్దుకు 55 మైళ్ళ దూరంలో వున్నారు

ప్రధాన దక్షిణకొరియన్ దళాలు సూనిచన్ నుంచి ఉత్తరదిశగాను, పశ్చిమతీరంవెంట పినాంజునుంచి ఈశాన్యంగాను తూర్పుతీరంలో హాంగ్నామ్‌నుంచి ఉత్తరంగాను సాగుతున్నాయి సూనిచన్ పట్టణం చంగ్ చన్ నదిపై. మంచూరియా సరిహద్దుకు 55 మైళ్ల దూరంలో వుంది.

వెనుకభాగాలకు తరలుతున్న ఉత్తరకొరియన్లను దక్షిణ కొరియనులు ఖైదీలుగా పట్టుకుంటున్నారు.

శిథిలమైన ఉత్తర కొరియన్ సైన్యంలో ప్రస్తుతం 25,000 మందికంటె ఎక్కువ సైనికులు వుండరని అంచనా వెయ్యబడుతున్నది. జూన్ 25 వ తేదీన దక్షిణ కొరియాపై ముట్టడి జరిపినప్పుడు ఉత్తర కొరియన్ సైనికుల సంఖ్య 3 23,000

వెరుగుగా ప్రతిఘటన

బ్రిటిష్, ఆస్ట్రేలియన్ సైనికులను ఉత్తర కొరియన్లు చెదురుగా స్వల్పంగా ప్రతిఘటన జరిపారు కాని, చెదురుగావున్న ఉత్తరకొరియన్ స్థావరాలను బ్రిటిష్ ఆస్ట్రేలియన్ దళాలు తుడిచివేశాయి

చంగ్‌చన్‌నదికి దక్షిణాన కొండలలోనుంచి వెయ్యిమంది ఉత్తర కొరియనులవచ్చి ముట్టడి జరిపారు ఈ ఉత్తర కొరియన్ దళంలో సగభాగం నాశనం చెయ్యబడింది

నది ఉత్తరతీరం నుంచి ఉత్తర కొరియన్లు 30 ఫిరంగి గుండ్లు కాల్చారు అయితే, ఆ తరువాత మిత్రరాజ్య విమానాలు అగ్నివర్షం కురిపించి వాటి శతఘ్నులను నాశనంచేశాయి.

పినాన్జూకు ఈశాన్యంగా 20 మైళ్ళదూరంలో వున్న ప్రాకార పరివేష్టితనగరం యంగ్‌బ్యన్ నగరంవద్ద స్వల్పంగా పోరాటంజరిగింది. యంగ్ బ్యన్‌నుంచి 200 మంది ఉత్తర కొరియన్లు తరిమివెయ్యబడ్డారు

కొరియా తూర్పుతీరంలోని సన్‌షాన్‌రేవు సముద్రంలో మందుగుండుగనులు విశేషంగా వుండడంచేత, అక్కడకు మిత్రరాజ్యనౌకలు ఇప్పటికీ వెళ్ళడానికి సాధ్యపడడంలేదు. అందుచేత, అమెరికన్ రవాణాకు విమానాలు సన్‌షాన్‌కు పెద్దపెట్టున రాకపోకలు జరుపుతున్నాయి

లండన్, అక్టోబరు 23—

ఒక సంవత్సరం క్రితం కంటె ఇప్పుడు బ్రిటన్ ఆహార పరిస్థితి చాలా గట్టిగా వున్నదని, రోగత అనుకున్నట్లు ఇప్పుడు రేషనింగ్‌ను రద్దుచేయడానికి వలనుపడదని నేడు బ్రిటిష్ ఆహార శాఖా మంత్రి ప్రకటించారు.

యుద్ధ ఖైదీలుగా ముగ్గురు రష్యనుల అరెస్టు

కొరియాలో పట్టుబడిన ముగ్గురు రష్యనులు—ముగ్గురు పురుషులు, ఒక స్త్రీ — నేటిరాత్రి ప్యాంగ్‌యాంగ్‌లో సైనికుల కస్టడీక్రింద వుండబడ్డారు. వీరు వర్తకులని భావించబడుతున్నది రష్యనులు అరెస్టుకావడానికి ఇదే ప్రథమం

రహస్యంగా కమ్యూనిస్టు వ్యతిరేక చర్యలు జరుపుతున్న ఉత్తర కొరియన్లు వీరిని అమెరికన్లకు పట్టించి యిచ్చారు. ఈ నలుగురు రష్యన్లు అరెస్టు సమయంలో పౌరుల దుస్తులు ధరించి వున్నారు

సోల్‌లో 9,000 మంది పౌరుల అరెస్టు

ఉత్తర కొరియన్లతో సహకరించారని అనుమానింప బడుతున్న 9,000 మంది సోల్ పౌరులు అరెస్టుచెయ్యబడ్డారు వీరిని పోలీసు వారు ప్రశ్నించగలరు

అరెస్టుచెయ్యబడిన సోల్ పౌరులలో 4,000 మందిని ప్రశ్నించడం పూర్తి అయిందని, 2,000 మంది విడుదల చెయ్యబడ్డారని దక్షిణ కొరియన్ హోం శాఖామంత్రి చూ-ప్యంగ్ ప్రకటించాడు

విద్రోహులను వదలిపెయ్యడం దక్షిణ కొరియన్ ప్రభుత్వ విధానమని సైనికాధికారులు పోలీసు అధికారులు ప్రాసిక్యూటర్లు గల సంఘంవారు పౌరులలో ఎవరు విద్రోహులో కాగితాలను పరిశీలిస్తున్నా రనీ కూడా అత డన్నాడు.

జనరల్ కిమ్ నిర్మించుకున్న యాటంబాంబు రక్షణ స్థానం

యుద్ధంలో ఒకవేళ యాటంబాంబు ప్రయోగం జరుగుతుందేమోనని ఉత్తర కొరియన్ నాయకుడు కిమ్-ఇల్-సేన్ రక్షణ స్థానాన్ని ఏర్పాటు చేసుకొని వున్నాడట

ప్యంగ్‌యాంగ్‌లో ఆయన భవనంలో కూడు అడుగులలోతున కాంక్రీటుతో రక్షణ స్థావరాన్ని కట్టించుకున్నాడు దీనికి చల్లనిగాలి తగిలేఏర్పాట్లు, పెద్ద కాంతినిచ్చే దీపాలు కూడా కలవు దాదాపు దశవరి గల ఉక్కుతలుపులు ఈ సొరంగమార్గానికి అమర్చబడ్డాయి ఈ ద్వారానికికూడా కాంక్రీట్ గోడలలో రక్షణ ఏర్పాటు చెయ్యబడింది.

దూరప్రాచ్యంలో ఏ ప్రజాసేవ వ్యక్తి కూడా ఇటువంటి రక్షణస్థానాన్ని కలిగి వుండలేదు.

ప్యంగ్‌యాంగ్‌కు మిలిటరీ గవర్నర్

ప్యంగ్‌యాంగ్ అక్టోబరు 23—

కొరియాలోని ఆయుధ అమెరికన్ ఆశ్వికదళ నాయకుడు కర్నల్ మార్షెల్ క్రోంబె నేడు ఉత్తర కొరియన్ రాజధాని ప్యంగ్‌యాంగ్‌కు మిలిటరీ గవర్నర్‌గా నియమించబడినట్లు అమెరికన్ ప్రథమ ఆశ్వికదళ ప్రధాన కార్యాలయం ప్రకటించింది.



సర్వహక్కులుగల డిస్ట్రిబ్యూటర్లు
కె. యస్. శివజీ అండ్ కంపెనీ
178/179 బ్రాడ్వే మదరాసు 1
మదరాసుసిటీ స్టాకిస్టులు.
మెసర్సు ఇ యం అబ్దుల్లా అండ్ కో
మెసర్సు అల్యూమినియం అండ్ గాస్‌వేర్ ఎంపోరియం
మెసర్సు యస్ సి షా
మెసర్సు యస్ ఇబ్రాహిం అండ్ కో
మెసర్సు కావందక్కూ అండ్ కో.

మీ దగ్గును అశ్రద్ధగా చూచుట ప్రమాదకరము!

లిక్వా ఫ్రూటా

అశ్రద్ధచేయబడిన దగ్గులు రొంపలు నిరోధించబడవు. అశ్రద్ధగాయుంచకండి. దగ్గులకు మెట్టమొదట లిక్వాఫ్రూటా ... విర్వము వ్యత్యాసరకుడు.

MQLO. ...

మీరు ఈ రేడియో కొనేటప్పుడు శ్రేష్ఠమైంది కొంటున్నారు

అతి మన్నికైన భాగాలతో నిర్మించబడి, ఏదేశాలనుండి వచ్చే ఎటువంటి రేడియోలకు తీసిపోదు

నేషనల్ ఎకో ప్రముఖ్
6 వాల్వులు వని హెదర్
5 వాల్వులు ఏ సి/డి సి హెదర్
కేడిటోపోమట్రు మంటంగా ...
జనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి కలకత్తా మద్రాసు ఢిల్లీ

సప్లయిలలో ఏదైనా ఆటంకముయున్న యెడల జనరల్ రేడియో అండ్ అప్లయన్సెస్ లిమిటెడ్ 11/8 మౌంటురోడ్డు మద్రాసు వారి సహాయము కోరుడు

ఉచితము



మా ఫౌంటెన్ కలాలు స్విస్ తయారు 1950మోడలు గడియారాల ప్రచారంలోకి తెచ్చేదానికి మేము పది వేల డైరీ క్యాలెండరులు ఉచితముగా ఇవ్వదలచినాము వెంటనే మాకు వ్రాసి డైరీని పొందండి

SWISS WATCH SUPPLIERS (A.P.M.)
Putlighar, Amritsar

చెన్నపురి

మద్రాస్ అక్టోబర్ 24—

తిరువల్లిక్కేణిలోని శ్రీ సరస్వతిగాన నిలయం విద్యార్థిని కుమారి డి ఎరోజ అక్టోబర్ 20 వ తేదీని మైలాపూర్‌లోని రసికరంజని సభ హాలులో నృత్యప్రదర్శనం జరిపింది మద్రాసు ... న్యాయమూర్తి శ్రీ పి రాజగోపాలన్ అధ్యక్షత వహించారు

• • •

రాజాజీ హరిజన సేవాసంఘంవారు వార్‌టార్స్ రోడ్డులో గాంధీ జయంతి జరిపారు శ్రీ ఆర్ తిరుమల తాతాచారిగారు అధ్యక్షత వహించారు డాక్టర్ పి వి చెరియన్ రాజాజీ చిత్రపటాన్ని మిస్టర్ బి ఏ మార్టిన్ పండిట్ నెహ్రూ చిత్రపటాన్ని ఆవిష్కరించారు

• • •

సాధుచెట్టి మహాజన సంఘం అధ్వర్యాన అక్టోబర్ 20 వ తేదీని పార్కటౌన్‌లో (నన్ను యన్ స్ట్రీట్ రెండవ నెంబర్ భవనం) ఒక ఉచిత పాఠశాలం, చూళైలో (వాడ్డియార్ కంపెన్కొ స్ట్రీట్ 15 వ నెంబర్ భవనం) మరొక ఉచిత పాఠశాలం తెరువబడినవి సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి రామానుజులు చెట్టి రెండు పాఠశాలలకు ప్రారంభోత్సవం చేశారు

• • •

చెన్నపురిలోని వీధులకు పార్కులకు కొత్త పేరులు పెండంపై తమ నిర్ణయాన్ని కాలపరిమితి లేకుండా వాయిదావేస్తూ సిటీ కౌన్సిల్ నేడు తీర్మానించింది ఎన్నికలలోపల వీధులపేర్లు మార్చితే ఎన్నికల నిర్వహణలో చాలా తికమకలు వస్తవని అంచేత ఎన్నికలు పూర్తి అయ్యేవరకు పేర్లను యధాతథంగా వుంచవలసిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సూచించినందువల్ల కౌన్సిల్ పైవిధంగా తీర్మానించిందట

• • •

వాటర్ వర్క్సుశాఖ కార్మికులకు (నిపుణులైన వారికి కానివారికికూడా) కవిష్ట గరిష్ఠవేతనాలలో రెండు రూపాయలు పెంచుతూ మద్రాస్ కార్పొరేషన్ కౌన్సిల్ నేడు తీర్మానించింది

• • •

కార్పొరేషన్ ఎలిమెంటరీ హెడ్మాస్టర్ గ్రేడ్ ఉపాధ్యాయుల జీతాలను హెచ్చుచేయడానికి లోగడ తాము చేసిన నిర్ణయాన్ని పునరుద్ఘాటిస్తూ, తమ ప్రతిపాదనను ఆమోదించవలసిందని ప్రభుత్వాన్ని అభ్యర్థిస్తూ నేటిసాయంకాలం జరిగిన సిటీకౌన్సిల్ ప్రత్యేకసమావేశంలో ఒక తీర్మానంచెయ్యబడింది

వార్తా పత్రికలకు అమ్మకం పన్ను మినహాయింపు

నవంబర్‌లో మద్రాసు అసెంబ్లీ సమావేశంలో బిల్లు చర్చకు రాగలదట

మద్రాసు అక్టోబర్ 24—

మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లి వచ్చే నవంబర్‌లో సమావేశమైనప్పుడు మద్రాసు అమ్మకం పన్ను చట్టం సవరణ బిల్లు చర్చకు ప్రతిపాదించబడవచ్చునని తెలుస్తున్నది వచ్చే జనవరి ఒకటవ తేదీనుంచి వార్తాపత్రికలకు అమ్మకం పన్ను అపలే వర్తించకుండా చేయడం ఈ బిల్లు ప్రధానోద్దేశం వార్తాపత్రికలపై యిన్నుడు ఒకే ఒక సందర్భంలో అమ్మకంపన్ను విధించబడుతున్న విషయం పాఠకులకు విదితమే

అమ్మకం పన్ను విధింపు సందర్భంగా ఉత్పన్నమయ్యే వివాదాలను పరిష్కారించడానికి ఒక ట్రిబ్యునల్‌ను నియమించడానికి కూడా ఈ బిల్లు అవకాశమిస్తుంది ఈ ట్రిబ్యునల్‌లో న్యాయశాఖ ప్రతినిధి ఒకరు, అక్కౌంట్స్ ఆఫీసర్ ఒకరు వాణిజ్యశాఖ ప్రతినిధి ఒకరు నియమించబడగలరని తెలుస్తున్నది

అసెంబ్లి నవంబర్ సమావేశంలో చర్చకు రాగల మొట్టమొదటి బిల్లు హిందూ ధర్మాదాయ దేవాదాయ సంస్థల నిర్వహణ బిల్లని తెలుస్తున్నది అమ్మకం పన్ను చట్టం సవరణ బిల్లు తర్వాత మలబార్ కౌలుదారీ చట్టం సవరణ బిల్లు చర్చకు రాగలదని కూడా తెలుస్తున్నది

సర్కారు జిల్లాలలో ఆహారోత్పత్తి ప్రణాళికలు

జిల్లా కలెక్టర్ల చర్చ

మద్రాసు అక్టోబర్ 24—

సర్కారు జిల్లాల కలెక్టర్లు నేడు ఇక్కడ జిల్లా కలెక్టర్లు నేడు సమావేశమై ఆహారోత్పత్తి ప్రణాళికలను గురించి, ధాన్యసేకరణకు సంబంధించిన సమస్యలను గురించి నేడు చర్చించారు

ఈ విషయమై జరుగనున్న ... లో నేడు జరిగింది మొదటిది

జనాభా లెక్కల తయారీ

సాధువుల, బిచ్చగాండ్ర విషయంలో కూడా ఏర్పాట్లు

మద్రాసు అక్టోబరు 24—

స్థిరనివాసం లేకుండా వున్న సాధువులు బిచ్చగాండ్రు అనేక ఆదిమవాసులను కూడా ఈ దఫా జనాభా లెక్కలలో చేర్చడానికి మద్రాసు జనాభా లెక్కల తయారీ ఆఫీసరు తన కింది అధికారులకు కొన్ని ఉత్తరువులు జారీచేశారు

దాని ప్రకారం 1951 ఫిబ్రవరి 28 వ తేదీ రాత్రి ఆయా ప్రాంతాల ...సిన్న తమ ... లలో సాధువులు, బిచ్చగాండ్రు మొదలగువారు వుండే శివాలాన్నింటికి వెళ్ళి వెనకటి సూచనల ప్రకారం, వారిపేర్లు వగైరాలను జనాభా లెక్కల పట్టికలో చేర్చవలసి వుంటుంది అవసరమైతే వీరు పోలీసు అధికారుల సహాయం కూడా ... కొనవచ్చు

ప్రభుత్వ పరిపాలనలో ప్రభుత్వోద్యోగుల ధర్మనిష్ఠ

ప్రజాశ్రేయస్సుకు అవసరమని

శ్రీ కె. పి. లక్ష్మణరావుగారి చిత్రపటాన్ని ఆవిష్కరిస్తూ రాజాజీ అభిభాషణ

మద్రాసు అక్టోబర్ 24—

ఇండియన్ ఆఫీసర్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శ్రీ కె పి లక్ష్మణరావుగారి చిత్రపటాన్ని నేటి సాయంత్రం రాయపేటలోని మోహన్‌విలాస్‌లో శ్రీ సి రాజగోపాలాచారిగారు ఆవిష్కరిస్తూ శాసనాలను నిర్మించడం ద్వారా కాక వాటిని నిర్దుష్టంగా అమలు జరపడంవల్లనే ప్రజాజీవనం సౌఖ్యమయమౌతుందనీ సివిల్ సర్వీసులలో పనిచేసే ఉద్యోగులందరు పవిత్రాదర్శ సాధనకై పాటుపడుతున్న సైనికులనీ పేర్కొన్నారు

ప్రభుత్వం దృఢంగావుండి నేరస్థులకు కఠినమైన శిక్షలు విధించినప్పుడే నాగరికత వికసిస్తుందనెన్నో మద్రాసు హైకోర్టు జడ్జిగా పనిచేసినప్పుడు శ్రీ లక్ష్మణరావుగారు విద్వంసక చర్యలకు పాల్పడ్డ నేరస్థులకు కఠినమైన శిక్షలు విధించేవారనీ తక్కిన జడ్జీలు కూడా ఆయన ఆదర్శాన్నే పాటించాలనీ రాజాజీ వక్కాణించారు

రాజాజీ తన ప్రసంగంలో ఇలా అన్నారు:—

ఇండియన్ ఆఫీసర్స్ అసోసియేషన్‌కు అధ్యక్షత వహించిన శ్రీ కె పి లక్ష్మణరావుగారి చిత్రపటాన్ని ఆవిష్కరించడం నాకు చాలా సంతోషదాయకమౌతున్నది

నా చిన్నతనంలో, సేలంనుంచి చెన్నపురి వచ్చినపుడు తొలిసారిగా పరిచయం చేసుకొన్న ప్రముఖులలో శ్రీ లక్ష్మణరావుగారి పితృపాదులయిన మాధవరావుగారొకరు ఆయన గొప్ప న్యాయశాస్త్ర నిష్ణాతుడుగా పేరుపొందాడు ఆయనకు చెవుడుకూడ వుండేది. ఈ చెవుడువల్లనే ఆయనకు అంత దీక్షశక్తి వచ్చినదేమోనని కూడా అనిపిస్తుంది ఆయన చిత్తశుద్ధిని గురించీ ఆయన సామర్థ్యం గురించీ న్యాయవాది వర్గాలలో తరచు ప్రశంసలు వినిపిస్తూ వుండేవి

'మా హయాంలో శ్రీ కె పి లక్ష్మణరావుగారు టెన్నిస్‌ఆటలో చాలా ప్రసిద్ధుడయ్యాడు ఆఆటలో ఆయనకు దీటైనవారు లేకపోయారు ఆయన తైలచిత్రాన్ని వ్రాయించడానికి ఈ గొప్పతనం చాలని చెప్పగలను క్రీడలు మనం ఇప్పటికంటె ప్రాధాన్య మివ్వాలి క్రీడలను వినోదంగా మాత్రమే చూస్తున్నారు కాని వ్యక్తిగత జీవనంలోను జాతీయ జీవనంలోను దానికి గల ప్రాధాన్యాన్ని మన వారు ఇంకా గుర్తించలేదు ఆటలలో ప్రవీణులైనవారినిబట్టే అవి ఎక్కువగా వికాసం పొందుతవి సామాన్యులవల్ల కలిగే ప్రయోజనం వుండదు టెన్నిస్ ఆటలో తర్వాత పేరు మోగిన ఆటగాండ్రు కూడా ప్రావీణ్యంలో ఆయనను మించలేదు

తర్వాత ఆయన న్యాయశాఖలో నియమించబడ్డాడు హైకోర్టు జడ్జి స్థానాన్ని అంత పొడుగు మనిషి అలంకరించడం అదే మొదలనుకొంటాను అయితే, టెన్నిస్‌లో ఆయన చూపిన ప్రావీణ్యాన్నిబట్టే ఆయనకు ఆ వుద్యోగం వచ్చిందని అన్నారు ఏదైనా ఒక విషయంలో ప్రతిభచూపిన వ్యక్తికి ఆధిక్యం కలిగితే ఆ ప్రావీణ్యాన్నిబట్టే ఈ ఆధిక్యం వచ్చిందని అసూయాపరులు కొందరు భావిస్తారు అందువల్ల, తన ప్రతిభను నిరూపించుకొనేవరకు దానిని గుర్తించరు లక్ష్మణరావుగారు న్యాయ పాలనంలో తమ ప్రతిభను అత్యద్భుతంగా నిరూపించారనడం నిస్సందేహం

రహదారులను విధ్వంసం చేసిన వారిని ఈనాడు సంఘశత్రువులుగా పరిగణిస్తున్నారు వారిని హంతకులుగా చూస్తున్నారు కాని, ఒకప్పుడు కార్మికులపట్ల గల సానుభూతితో ఇటువంటి చర్యలను సమర్థిస్తూ వుండేవారు కార్మికులపట్ల గల అభిమానాన్ని విధ్వంసకులపట్ల కూడా చూపించే వైపరీత్య మిది కాని శ్రీ కె పి లక్ష్మణరావుగారు ఆరోజులలోకూడా రైల్వేలను పడగొట్టడానికి ప్రయత్నించేవారికి బహు తీవ్రమైన కఠినశిక్షలు విధించేవారు ఈ సందర్భంలో ప్రజాభిమానాన్ని పోగొట్టుకోవడానికికూడా ఆయన జంకలేదు ఆయన చాలా కఠినంగా శిక్షించేవాడని, ఆ రోజులలో నేనుకూడా భావించేవాణ్ణి కాని, ఇప్పుడిప్పుడు ఆయన చాలా మంచిపని చేశాడని తలపోస్తున్నాను తక్కిన జడ్జీలు కూడా ఆయన ఆదర్శాన్నే పాటిస్తారా?

ప్రభుత్వం దృఢంగావుండి నేరస్థులకు కఠినమైన శిక్షలు విధించినప్పుడే నాగరికత వికసిస్తుంది నేరంచేసే వాడెప్పుడూ ప్రాణిని లెక్కచెయ్యడంతెలు విచారణలేకుండా అతడు తీర్పు యిస్తున్నాడు ఎవ్వరిఎడ్లను అతడు దాక్షిణ్యం చూపడు కాని, వారిపట్ల దాక్షిణ్యం చూపాలని మనం అంటాం కారుణ్యంపొందే హక్కు నేరస్థులకు లేదు మనం ఘోరంగావుండరాదనే మాట నిజమే ఎక్కువ తగిన లేని నేరస్థులపట్ల కారుణ్యం చూపడమంటే ... కాదు; శిక్షించడమన్న మాట

ప్రజా శత్రువులనుంచి, ప్రజలకు రక్షణ కల్పించ వలసిన చాలాను కాసన ధిక్కారం చేసేవారి విషయంలో కఠినంగా వ్యవహరించాలనీ ఎంతల దాగు నిమిత్తం కలావు మొక్కలను తియ్యడం ఎలాగో ఇదికూడా అటువంటిదేననీ తిరువళ్ళూర్ పేర్కొన్నారు ఆయనకంటె కరుణార్ద్రహృదయులు కానీ ఆయనకంటె వివేకమైనవారు కానీ కన్పించరు. ప్రజాశ్రేయస్సుదృష్ట్యానే ఆయన ఈమాటలు చెప్పారు. అందువల్ల శ్రీ లక్ష్మణరావుగారిని నిందించడమొకండి పైగా అట్టి వైఖరిని అవలంబించినందుకు ఆయనను ప్రశంసించిందండి

శాసనాలవల్ల కాక వాటిని నిర్దుష్టంగా అమలు జరపడం వల్లనే ప్రజలకు శ్రేయస్సు చేకూరుతుందని నా అభిప్రాయం ఆఫీసర్లకు నేను ఉగడించవలసిందేమీ లేదు. వారిపై బాధ్యతలు పెరుగుతున్నాయి పూర్వం ప్రభుత్వోద్యోగులు ఇప్పటికంటె బాగా పనిచేసేవారని ప్రతివారు అంటున్నారు

అంతే పూర్వంకంటె శ్రద్ధాసక్తులు చిత్తశుద్ధి తగ్గిపోయినాయని భావించ కూడదు పనివిక్కువై పోవడం కొత్తచిక్కులు యెదుర్కోడం మున్నగు కారణాలవలనే ఈ లోటు కనబడుతున్నది మన విధులను మనంతెలిసికొని ధైర్యంతోవాటిని నిర్వర్తించాలి ఉన్నతస్థానంలో వున్నా, కింది అంతస్తులో వున్నా—ప్రతి ఉద్యోగి కూడా ధర్మప్రచారం చేసే దీక్షితుడు ఒక పవిత్రా దర్శసాధనకొరకు ఐచ్ఛికంగా పోరు సాగించే సైనికుడు నర్ థామస్ మన్రోవంటి పెద్దపెద్ద ఏలికల అనుభవాన్ని పరికించండి ప్రభుత్వోద్యోగులందరు ఇండియా ప్రధాని నాయకత్వంక్రింద వ్యవహరించవలసిన సైనికులు ఆయన కోరినట్లు ప్రవర్తించండి అగౌరవమైన ఎవిని తలపెట్టకండి మీ వర్గంలో గిత్తశుద్ధి సత్ప్రవర్తన దీక్ష లేకుండా వున్న వారు మీకు అప్రతిష్ఠ తెస్తున్నట్టు భావించండి మీలోపెద్దలయినవారు పిన్నలకు సహాయపడాలి"

రాజాజీకి నల్ల జెండాల ప్రదర్శన యత్నం

చెన్నపురిలో లాఠీచార్జి: తొమ్మిది మంది అరెస్టు

మద్రాసు, అక్టోబర్ 24—

నేటి ఉదయం ఫోర్ట్ రైల్వే స్టేషన్ వద్ద (చెన్నపురి) శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారి సమక్షంలో నిరసన ప్రదర్శనం జరపడానికై వచ్చిన జన సమూహాన్ని చెదరగొట్టడానికి పోలీసులు "కొద్దిగా" లాఠీ ప్రయోగం చేశారు. లాఠీ దెబ్బలు తిన్న నలుగురు జనరల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటన సందర్భంగా పోలీసులు మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేశారు

శ్రీ రాజగోపాలాచారిగారు ఫోర్ట్ స్టేషన్ మీదుగా ఎస్‌ప్లనేడ్ రానున్నారని తెలిసి కొందరు (బహుశా వీరు ద్రావిడ కళగం సభ్యులై వుంటారు) అక్కడ ముందుగా గుమిగూడినట్లు తెలుస్తున్నది నల్ల జండాల ప్రదర్శనం జరపడంకోసమే వారక్కడ మూగినట్లు భావించబడుతున్నది పోలీసులు వారి చెంతకు వచ్చి వెళ్లిపొమ్మని కోరినారనీ, అంతట వారు రాళ్ల వర్షం కురిపించినారని తెలుస్తున్నది పోలీసు అసిస్టెంటు కమీషనర్ శ్రీ కృష్ణన్ నాయర్ ఐదుగురు కానిస్టేబిల్సు గాయపడినారట.

అంతట గుంపును కదిమికొట్టి "కొద్దిగా లాఠీ ప్రయోగం చేయగా వారు చెల్లాచెదరై పోయినట్లు పోలీసులు తెల్పుతున్నారు

రాజాజీ ఎస్‌ప్లనేడ్ రానున్న సందర్భంలో చాలా పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు చేయబడినప్పటికీ ఈ సంఘటన జరిగింది

మీనంబాకం విమానాశ్రయంలో స్వాగతం

మద్రాసు అక్టోబరు 24—

ఇండియా ప్రభుత్వంలో పోర్టు పోలీసుశాఖ మంత్రి మాజీ గవర్నర్ జనరల్ శ్రీ చక్రవర్తి రాజగోపాలచారిగారు బెంగుళూరునుంచి విమానంలో నేటి వుదయం మద్రాసు వచ్చారు మద్రాసు మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు చెంగల్పట్టు కలెక్టర్, జిల్లాపోలీసు సూపరింటెండెంట్ మరి కొందరు ఆయనకు స్వాగతమిచ్చారు

రాయపేటలో 50 మంది అరెస్టు

రాయపేటలోని ఇండియన్ ఆఫీసర్స్ అసోసియేషన్ కార్యాలయంలో శ్రీ కె పి లక్ష్మణరావుగారి చిత్రపటాన్ని ఆవిష్కరించే నిమిత్తం రాజాజీ కొద్దిసేపటిలో రానున్నాడనగా ఆయన సమక్షంలో ప్రదర్శనలు జరిపే ఉద్దేశంతో అక్కడ గుమిగూడిన దాదాపు 50మందిని (వీరుద్రవిడియన్ ప్రోగ్రెసివ్ ఫెడరేషన్ అభిమానులై వుంటారు) పోలీసులు అరెస్టుచేశారు రాజకోపీలను ఏరోదించారనే నేరానికి వీరు విచారించబడగలరని తెలుస్తున్నది

శిష్టా ఉమామహేశ్వరరావుగారి మృతి

మద్రాసు, అక్టోబర్ 23—

"సావిత్రి" సంపాదకులు శ్రీ యల్ యన్ యడవల్లి యిలా వ్రాస్తున్నారు:

పత్రికా రచయితగాను, రచయితగాను జీవితం సాగించిన శ్రీ శిష్టా ఉమామహేశ్వరరావుగారు గత మంగళవారం పిడుగురాళ్ల (గుంటూరు జిల్లా) లో అకస్మికంగా పరమపదించినట్లు నిన్న తెలిసింది

ఈయన "శాంతిని" పత్రికాసంపాదకులుగా, ఆంధ్రపత్రిక ఉపసంపాదకులుగా "నేషనల్ స్టాండర్డ్ ఉపసంపాదకులుగా పనిచేశారు పెక్కు కథలు రచించారు ఈయన వయస్సు 41 సంవత్సరాలు.

పశ్చిమబెంగాల్‌కు మిస్టర్ విక్టోరియా ప్రయాణం

కోయంబత్తూరు అక్టోబర్ 24—

మత్స్యపరిశ్రమాభివృద్ధిశాఖ కార్యక్రమాన్ని పరిశీలించి వచ్చేనిమిత్తం మద్రాసు ఆహారశాఖ మంత్రి మిస్టర్ రోష్ విక్టోరియా త్వరలో పశ్చిమబెంగాల్ వెళ్లనున్నారు.

రేడియో

(శుక్రవారం, అక్టోబరు 27)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 6-55 ప్రాతఃస్మరణం 7-0 తెలుగున వార్తలు 7-15 అరియకుడి టి రామానుజయ్యంగార్ (రికార్డులు) 7-30 కొమ్మూరు నాగభూషణం (వాదస్వరం) 8-0 ఆంగ్లమున వార్తలు 8-15 జి వెంకటేశ్వర్లు (గీతావళి)

మధ్యాహ్నం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 చిత్రవాణి (రికార్డులు) 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు; 2-0 నిలయవిద్వాంసుడు (సారంగి): 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం

సాయంత్రం 6-30 కొమ్మూరు నాగభూషణం (వాదస్వరం) 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం 6-20 జి వెంకటేశ్వర్లు: 6-30 "గ్రామస్థుల కార్యక్రమం గ్రామ సంగీత చిహ్నాలు తాళవాద్యాలు—ప్రసంగము తాధిమి తకధిమి తత్త్వం విశేషాలేమిటి? ప్రకటనలు ధరలు వాతావరణం, 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" పండుగ వెళ్ళేక—కథానిక, 7-30 "తారావళం (రికార్డులు) 7-45 కాలచక్రం—అంతర్జాతీయ వార్తాసమీక్ష 8-5 శ్రీ రుక్మిణీకల్యాణం—హరికథా కాలక్షేపం అమ్ముల విశ్వనాథం, 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 గీతమంజరి (రికార్డులు), 9-30 ప్రసార సమాప్తి

మద్రాసు

(ఎ)

211 3. 31 28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 ఎమ్ ఎస్. కాంతిమతి (గాత్రపాట): 8-0 ఆంగ్లమున వార్తలు.

211 3,41,32 మీటర్లలో మధ్యాహ్నం 1-0 మహిళామండలి కార్యక్రమం; 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 ఫిలిం సంగీతం (రికార్డులు): 2-10 మద్రాసు బి వలె; 4-30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

211.3, 49 30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు 270 3 మీటర్లలో 5-30 ఎమ్. ఎస్. అనూరాధ; 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (ఆంగ్లమున); 6-20 వి. దక్షిణామూర్తి; 7-0 గీతమంజరి (రికార్డులు); 7-30 మద్రాసు 'బి'వలె; 7-45 ఆంధ్రవస్మేళనము, 8-15 రంగనాయకి రాజగోపాలన్ (వీణ); 9-0 ఆంగ్లమున వార్తలు, 9-30 మద్రాసు "బి"వలె 10-30 ప్రసార సమాప్తి

(బి)

270 3. 41 32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు, 7-15 మధుర మణి అయ్యర్ (రికార్డులు): 7-30 మద్రాసు ఎ'వలె.

270 3, 31 28 మీటర్లలో మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 12 30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 గిటారిక (రికార్డులు): 1 30 మద్రాసు 'ఎ'వలె 1-40 "ఫిలిం సంగీతం" (రికార్డులు): 1-50 తెలుగున వార్తలు; 2-0 నిలయవిద్వాంసుడు (వయొలిన్); 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం, 4 0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-30 మద్రాసు ఎ వలె

270 3, 60 98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 60 98 మీటర్లలో 5-30 మద్రాసు ఎ"వలె 6-20 "సాయం సంగీతం (రికార్డులు): 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" గ్రామ సంగీత చిహ్నాములు: తాళవాద్యములు—ప్రసంగము తాధిమి, తకధిమి తత్త్వం విశేషాలేమిటి: ప్రకటనలు ధరలు, వాతావరణం, 7-0 తెలుగున వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం' పండుగ వెళ్ళేక—కథానిక; 7-30 గీతమంజరి (రికార్డులు); 8-30 మద్రాసు ఎ"వలె; 9-30 శ్రోతలు కోరిన పాటలు (రికార్డులు): 10 0 నందచరిత్ర కీర్తనలు; 10-30 ప్రసార సమాప్తి

హైద్రాబాద్

411 0 మీటర్లలో; ఉదయం 6-55 ప్రాతఃస్మరణ్ 7-0 తెలుగున వార్తలు; 7-15 కర్ణాటక సంగీతం (రికార్డులు), 8-0 ఆంగ్లమున వార్తలు, 8-15 మహ్మద్ గౌస్ పార్టీ (కవాలీ); 8-35 తాయాబా బిల్గ్రామి (పంజాబ్ కా ఏక్‌రాగ్); 8-50 మహ్మద్ గౌస్ పార్టీ (ఖజలిన్); 9-0 ఉర్దూలో వార్తలు

మధ్యాహ్నం 12-30 పాత్ సంగీత్ (రికార్డులు) 12-50 మహారాష్ట్రమున వార్తలు; 1-0 ద్రాడే (రికార్డులు): 1-10 రాగతరంగిణీ (రికార్డులు): 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 సూర్యకుమారి (రికార్డులు) 1-50 తెలుగున వార్తలు

సాయంత్రం 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం; 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 కర్ణాటక సంగీతం, 6-30 తాయాబా బిల్గ్రామి ఖ్యాల్; 6-45 గ్రామసీమ అధికాహారోత్పత్తి-సంభాషణవిశేషాలు, మార్కెట్ ధరలు, వాతావరణం. 7-0 తెలుగున వార్తలు; 7-15 గ్రామసీమ స్త్రీల కార్యక్రమం విర్వహణ అక్కకోదండ్ర సంఘం—హాస్యరూపకం అప్పదు, ధ్వని ముద్రికలు; 7-45 కన్నడమున వార్తలు 8-0 ఉర్దూలో వార్తలు 8 15 ప్రపంచ రాజకీయాలు-సమీక్ష ఎమ్ నరసింగరావు 8 30 కర్ణాటక సంగీతం; 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 హిందీలో వార్తలు; 9.30 ఖోటీ చావనీ ఉర్దూలో హాస్యరూపకము రచన చందర్ కాంత్; 10-15 ప్రసార సమాప్తి

శ్రీ వేములపల్లి నాగయ్యగారిమరణం

మద్రాసు అక్టోబర్ 24—

దివితాలూకా నాగాయలంక వాస్తవ్యులు శ్రీ వేములపల్లి నాగయ్యగారు హృద్రోగం వల్ల ఈ నెల 13 వ తేదీన మద్రాసు స్టాన్‌లీ ఆసుపత్రిలో మరణించారు ప్రముఖ కాంగ్రెసు వాదిగా ప్రజల అభిమానాన్ని చూరగొన్న వీరి ఆత్మకు శాంతికలగాలని కోరుతూ శ్రీ దాసి బసవయ్యగారు నేడొక ప్రకటన చేశారు

అది ఏడు మాసములు నిద్రపోవును

హిమాలయాలలోని మార్‌మెట్ (సుమారు కుందేలంత పరిమాణముగల ఒక మృగము) శరదృతువులో నిద్రపోవుటకు మొదలుపెట్టి వసంత ఋతువు వచ్చువరకు లేవదు వసంత ఋతువులో మరల పెరుగుటకు మొదలుపెట్టు ఆహారమును వెతికేటందుకై అది చిక్కిపోయిన శరీరముతోను, ఆకలితోను తన కన్నమునుండి బయటికివచ్చును మార్‌మట్ మరియు జీవచ్ఛవములవలె కదలకుండ ఉండి చలికాలముగడుపు ఇతర జంతువులు నిద్రపోయి అతి తక్కువ శక్తిని వాడును అందుచే ఆ కాలములో వాటికి ఆహారము అవసరములేదు జీవచ్ఛవములవలె కదలకుండ ఉండి కాలముగడుపుట ప్రకృతియొక్క అద్భుతములలో నొక్కటి. చలనమునకును, శక్తికినియున్న సన్నిహితమైన సంబంధమును అది చూపుచున్నది మనుష్య శరీరముకూడ సంబంధించినవరకు ప్రతిసారి మనము చలించినపుడు మనము శక్తిని వాడుతాము. శక్తిని సరపరాచేసేటటువంటియు మరియు దానిని నిర్మించేటటువంటియునైన ముఖ్యమైన ఆహారము క్రొవ్వుపదార్థము అయితే క్రొవ్వుపదార్థము ఇతర ఆహారపదార్థములైన ప్రోటీన్లు కార్బోహైడ్రేట్లు, విటమినులు మరియు లోహాదులకంటె ఎక్కువ ముఖ్యమని దీని అర్థముకాదు ప్రతి ఆహారపదార్థము వేరువేరు పనిని చేయవలసియున్నది క్రొవ్వుపదార్థము ఎంతముఖ్యమో అవంతయును అంత ముఖ్యము ఇండియాలో ఒక్కొక్క దినమునకు ఒక్కొక్కనికి క్రొవ్వుపదార్థముయొక్క సరాసరి వాడకము ½ ఔన్సుకు వచ్చుచున్నది అయితే సామాన్య ఆరోగ్యమునకు మరియు బలమునకు 2 ఔన్సులు అవసరము

కాబట్టి ఒక్కొక్కని క్రొవ్వుపదార్థముయొక్క సరాసరి వాడకము ఇంక ఎక్కువగానగుటకు అవశ్యకమున్నది. వనస్పతి అత్యుత్తమమైన క్రొవ్వుపదార్థములలో ఒకటి అది పుష్టికరమైనది మరియు శుద్ధమైనది శాకనూనెలు శుద్ధముగాను ముద్దరూపులోను చేయబడి అది తయారుచేయబడుచున్నది. అందుచే దాని రుచి వృద్ధిపొందును అది అన్నివిధములైన ఆహార పదార్థములను తయారుచేయుటకు వాడదగిన అత్యుపయోగకరమైన వంట పదార్థము మరియు అదంటె అందరికి ఇష్టము అది చాలకాలము క్రొత్తగా నుండునుకూడ మరియు డొలమట్టుకు సీలుచేయబడిన డబ్బాలలో అమ్మబడుటచే మలినములనుండి సురక్షితముగానుండును.

వనస్పతి

ఆరోగ్యమునకు, సౌకర్యమునకు మరియు మితవ్యయమునకు

ది వనస్పతి మేన్యుఫేక్చరర్స్ అసోసియేషన్ అఫ్ ఇండియావారిచే ప్రచురింపబడినది)

VMA. 32 109 TL

ఈ విచిత్రమైన

PEPS

గొంతు నొప్పి, దగ్గులు, జలుబులు, యిన్‌ఫ్లుయెంజా నివారణకు దివ్యౌషధము



పెప్స్ మాత్రను మీరు సేవించగానే దాని యొక్క సారము రొమ్ములలోకిని పూపిరితిత్తులలోకిని సూటిగా చేరుకుంటుంది ఈ దివ్యఔషధము (పెప్స్) చాల తొందరగా దేహములో గల అపాయకరమైన క్రిములను ధ్వంసం చేస్తుంది గొంతు నొప్పులను గొంతు రాపుడులను పురాతన దగ్గుల నివారణకు అపూర్వమైన దివ్యౌషధము ఈ మాత్రలు రుచికరముగానుండును.

PEPS

పెప్స్ అంటిసెప్టిక్ థ్రోట్ అండ్ చెస్ట్ టేబ్లెట్స్
రొమ్ము, శ్వాసకోశముల నివారణకు అమోఘమయిన మందు
సెల్లింగ్ ఏజంట్లు: మెసర్స్ దాదా అండ్ కో, నైనియప్పనాయక్ స్ట్రీట్, జి టి మద్రాసు

టెండరు నోటీసు

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, విజయవాడ

ఈ దిగువ పనులు కంట్రాక్టు తీసుకొనదలచినవారు 8-11-1950 తేదీలోగా ఈ దిగువ సంతకము చేసినవారికి సీలు టెండర్లు అయిటమువారీగా ఎర్నెస్టు డిపాజిటు మొత్తముతో సహా పంపుకొన వచ్చును

నెంబరు	పని వివరము	ఎస్టిమేటు మొత్తము	ఎర్నెస్టు డిపాజిటు మొత్తము
(1)	శ్రీ దుర్గాలయమువద్దనుండి శ్రీ మల్లేశ్వర స్వామి వారి ఆలయం మెట్లవరకు సిమ్మెంటు కాంక్రీటు రోడ్డు వేయుట	రు 4 400/-	రు 220/-
(2)	దేవస్థానంఆఫీసు ఎదుటనున్న పెంకుటి చావిడిని డాబాగా మార్చుట	2,740/-	140/-

మిగిలిన వివరములు దేవస్థానము ఆఫీసులో తెలుసుకొనవచ్చును

దేవస్థానం ఆఫీసు
శ్రీ కనక దుర్గాలయం
యింద్ర కీలాద్రి పర్వతం
విజయవాడ 21-10-1950

సం॥ రామినీపి సత్యనారాయణ,
దేవస్థానం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

"శాంతిప్రియులందరు మిత్రరాజ్యసమితికి అండగా నిలవాలి"

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ అక్టోబర్ 24—

ప్రపంచంలో శాంతి నెలకొనాలని న్యాయం ఎంకొనాలని కాంక్షించేవారందరు మనంపటి తుల్తై మిత్రరాజ్యసమితికి అండగా నిలవాలని లోకకళ్యాణానికి అది సాధనభూతమయ్యేటట్లు కృషి చెయ్యాలని ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ నేడు విజ్ఞప్తిచేశారు.

మిత్రరాజ్యసమితి వందవ వార్షికోత్సవ సందర్భంలో ఆయన బ్రాడ్ కాస్టుచేస్తూ ఇలా అన్నారు.

"అదినుంచి ఇండియా మిత్రరాజ్యసమితిని బలపరుస్తూనే వున్నది ఇక ముందు కూడా బలపరుస్తుంది అంతర్జాతీయ వివాదాలను యుద్ధం ద్వారా పరిష్కరించుకోవచ్చుననే వాదంలో నాకు విశ్వాసంలేదు శాంతిస్థాపన మార్గాలనే అది నమ్మిమంది వివిధ దేశాలన్నీ ఒకచోట సమావేశమై పరేంగితజ్ఞానంతో వ్యవహరిస్తే యుద్ధంవల్ల వివాద పరిష్కారం చేసుకోవలసిన అవసరం అప్పుడు వుండదు

"ఒక అంతర్జాతీయ సంస్థద్వారా, వివిధదేశాలన్నీ సామరస్యంతో మెలగాలనీ, అప్పుడు శాంతి స్థాపన జరుగుతుందనీ మానవులు చిరకాలంగా ఆశిస్తూనే వున్నారు. కాని, అది కేవలం ఆశగానే వుండిపోయింది. మానవుల మధ్యను వర్గాల మధ్యను, జాతుల మధ్య వున్న అడ్డుగోడలను ఛేదించడం అప్పుడు సాధ్యంకాలేదు. మానవకోటి యావత్తు అందుమూలంగా పరస్పర విరుద్ధ కోటాలుగా చీలిపోయింది

"నవీన నాగరికతవల్ల ఆ అవరోధాలను తొలగించడం సాధ్యమయింది జాతి వర్గ విభేదాలు లేకుండా మానవులందరు శాంతి సౌభాగ్యాలపై ఆధారపడగల విశ్వజనీన సంస్కృతిని పెంపొందించడం సంభవమయింది

"మిత్రరాజ్యసమితికి గల ప్రాముఖ్యాన్ని ఈ దృష్టితోనే చూడాలి నేడు అత్యావశ్యకమైన ప్రపంచశాంతి పరిరక్షణ నిమిత్తమే అది అవతరించిన మాట వాస్తవం యాటంబాంబులయుగంలో యుద్ధమే జరగవస్తే సర్వనాశనం తప్పదు కాని ప్రపంచ ప్రజలందరు సమదైక ప్రభుత్వాన్ని నెలకొల్పడానికి ఇది సాధనభూతం కాగలదన్న విషయానికి మరింత ప్రాముఖ్యమున్నది మిత్రరాజ్యసమితి న్యాయమార్గాన్ని దృఢంగా అవలంబించినప్పుడే ఇది సంభవమౌతుంది"

విశాఖజిల్లాను క్షామ ప్రాంతంగా ప్రకటించాలి

జిల్లా కాంగ్రెసు కార్యవర్గ తీర్మానం

విశాఖపట్నం, అక్టోబర్ 24—

విశాఖపట్నం జిల్లా కాంగ్రెసు కార్యవర్గం వారు ఈ నెల 21 వ తేదీన విశాఖపట్నంలో సమావేశమై కాంగ్రెసు కార్యదర్శిగా తిరిగి ఎన్నుకోబడినందుకు శ్రీ కళా వెంకట్రావుగారిని అభినందిస్తూ తీర్మానించారు

ఎంతట నష్టమైనందున విశాఖపట్నం జిల్లాను క్షామప్రాంతంగా ప్రకటించాలని కోరారు జిల్లాలో తక్కువ ధర నిర్ణయించడంవల్ల చెరుకు ఉత్పత్తిదారులకు చాలా అన్యాయం జరిగిందని, గానుగలకు దగ్గరలో వున్న తీసుకోవాలని విధించడంవల్ల చెరుకు ఉత్పత్తికి దెబ్బ తగలగలదనీ బెల్లంవండే సెనాలకు తగినంత యినుము సప్లయి చేయబడాలనీ తీర్మానించారు

రాజకీయ బాధితులకు స్వగ్రామాలకు దగ్గరగా వుండి, తగిన ఫలసాయం లభించే భూములనే మంజూరు చేయించాలని జిల్లా కలెక్టర్ను కోరారు

చేనేతవారికి ఇప్పటికంటె ఎక్కువ నూలు సప్లయి చేయాలనీ, వ్యవసాయదారులకు అధిక ఉత్పత్తి నిమిత్తం ఎక్కువగా ఎరువులు అందజేయాలనీ అర్థించారు

శ్రీ పి వీరభద్రస్వామిగారు (యం. యల్ సి) సమావేశానికి అధ్యక్షత వహించారు.

మీర్ లాయిక్అలీ

అకస్మాత్తుగా లేక్ సక్సెస్కు ఆగమనం

లేక్ సక్సెస్ అక్టోబర్ 24—

నిజాం మాజీ ప్రధాని మీర్లాయిక్ అలీ అకస్మాత్తుగా నేడు ఇక్కడికి వచ్చారు

కొద్దిరోజులక్రితం ఇంగ్లండు నుంచి ఆయన అమెరికా వచ్చినట్టు తెలిసింది గత ఆదివారం నాడు కూడా లాయిక్ అలీ వాషింగ్టన్లోనే వున్నాడు అతడు ఇక్కడికి ఎందుకు వచ్చింది తెలియడంలేదు.

(5 వ పేజీ తరువాయి)

దేశాలు పెట్టినందువల్లనే శాంతిస్థాపన జరగ లేదు తమ చేతలవల్లను, మాటలవల్లను ఎవ్వరూ ఇతర దేశాలను భయపెట్టకూడదు

"వ్యక్తికానీ, దేశాలుకానీ భయావహంగా కావడం చాలా ఘోరమని చెప్పాలి స్త్రీ కాని, పురుషుడు కానీ, భయావహమైన తరుణంలో ఎట్టి మాటకానికైనా వొడికడతారు ప్రపంచంలో నేడు చాలామందిలో భయం వ్యాపించి వున్నది. అది కొంతవరకు సమర్థనీయం కావచ్చు కాని దానిని తొలగించాలి

ప్రతిదేశం కూడా తానే సత్యమార్గం అవలంబిస్తున్నాననీ, తక్కినవారు తప్పుదోవలు తొక్కుతున్నారనీ భావిస్తున్నది అది వివేకం అనిపించుకోదు

"ఇండియా గతంలో పెద్ద విజయాలను, పెద్ద అపజయాలను కూడా పొందింది మనం ఎక్కువగా మాట్లాడకూడదు చరిత్రనుంచి పాఠం నేర్చుకొని, చేతలకు పూనుకోవాలి అయినాసరే, విద్వేషాలను పెంచేటట్టుగా వ్యవహరిస్తే దేశానికి ముప్పు కలుగుతుంది అందువల్ల ఎవరికి వారు తమ రంగాలలో పక్షముతీర్చన్న అవలంబిస్తూ విశ్వమంగావిముక్తి దిదిర్పణాణం చెయ్యాలి ఒక జాతిగా కూడా ... సత్యమును తెలిసిన ... అవలంబించాలి"

మినగల్లు హరిజనవాడపై స్పెషల్ పోలీసుల దాడి

ఏడుగురు కమ్యూనిస్టు సానుభూతిపరుల అరెస్టు

(మన విలేకరి)

నెల్లూరు అక్టోబర్ 23—

కోవూరు పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ మిస్టర్ అనుగ్రహం, బుచ్చిరెడ్డిపాలెం సబ్-ఇన్స్పెక్టర్ శ్రీ సుబ్బారాయన్ కొంతమంది స్పెషల్ సాయుధ పోలీసులతో 23 వ తేదీని కోవూరుతాలూకా మినగల్లు గ్రామం వెళ్ళి అక్కడి హరిజనపాలెంలోని కమ్యూనిస్టు ఛాయలు కలిగివున్న ఏడుగురు హరిజనులను సోషలిస్టు కార్యకర్త శ్రీ కత్తుల రమణయ్యగారిని అరెస్టుచేశారని తెలుస్తున్నది

పోలీసులు హరిజనులపై విచక్షణారహితంగా లాఠీచార్జిచేసినట్టు, కొందరు బాగా గాయపడ్డట్టు తెలుస్తున్నది.

విదారిందగా స్థానిక పంచాయితీ బోర్డువారు బహిరంగ వేలంలో కొన్ని సాముదాయిక పోరంబోకలను బలాత్కారంగా హరిజనపాలెంవారు ఆక్రమించుకున్నట్టు, ఆ సందర్భంలో అరెస్టులు జరిగినట్టు తెలుస్తున్నది.

హరిజనపాలెం కోవూరుతాలూకాలో కమ్యూనిస్టులకు బాగా పలుకుబడివున్న గ్రామం.

హరిజన క్రైస్తవులకు విద్యా సౌకర్యాలు

హరిజనులతో సమానంగా కల్పించవలసిందని ఆంధ్రరాష్ట్ర క్రైస్తవ మహాసభ తీర్మానం

ఏలూరు అక్టోబరు 21—

ఆంధ్రరాష్ట్ర క్రైస్తవ మహాసభ 12 వ వార్షికోత్సవం ఏలూరు సి యం యస్ హాలులో నేడు ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యులు మిస్టర్ జే ఎమ్మాన్యుయేల్ అధ్యక్షతను జయప్రదంగా జరిగింది సమావేశానికి పెక్కుమంది ప్రతినిధులు హాజరైనారు.

ఏలూరు తాలూకా మున్సిపల్ పంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ దాసరి నందనంగారు పతాకోత్సవం చేశారు

రెవరెండ్ పి ఎస్. ఆండ్రూస్ సమావేశానికి ప్రారంభోత్సవం జేశారు భారతదేశంలో క్రైస్తవులు ముఖ్యంగా విద్యావిషయంలో చేసిన సేవను ఆయన సమీక్షచేశారు విద్యావిషయంలో హరిజనులకు, హరిజనక్రైస్తవులకును చూపుతున్న వ్యత్యాసానికి అసమ్మతిని తెలియజేశారు నూతన రాజ్యాంగ చట్టంప్రకారం ఇట్టి వ్యత్యాసాలను చూపడం కూడదన్నారు, నూతనరాజ్యాంగాన్నిబట్టి తమ హక్కులను స్థిరపరచుకొనుటకు ప్రభుత్వంమీద కోర్టులలో దావాలను వేయాలనికూడా ఆయన సూచించారు

సంఘ కార్యదర్శి శ్రీ యం కాంతయ్యగారు సంఘ నివేదికను సమర్పించారు

శ్రీ దాసరి నందనంగారు, మిస్టర్ పి డార్లెస్ యం, కాంతయ్యగారు డాక్టర్ సాల్మన్ బెహరా క శెం. రామస్వామి, వి కృపాదానం, వావిళ్ళ ప్రకాశరావు మాజీ మంత్రి శ్రీ వేముల కూర్మయ్యగార్లు ఉపన్యసించారు

మిస్టర్ జె ఎమ్మాన్యుయేల్ తన అధ్యక్షోపన్యాసంలో క్రిందివిధంగా చెప్పారు

"మన నూతన రాజ్యాంగంలో క్రైస్తవుల సాంఘిక ఆర్థిక స్థితిగతులను గురించి మనం చర్చించుకోవడం ఎంతో అవసరం ఇటీవలవచ్చిన తుపానువలన పంటలుపోయి, యిళ్ళుపోయి చాలా చిక్కులలోనైన మనం ప్రస్తుతం దేశవ్ విభజన వలతో మరీ బాధపడుతున్నాము లోగడ క్రైస్తవ పిల్లలకుగల విద్యా సౌకర్యాలను ఇటీవల ప్రభుత్వం తీసివేసినందున స్కూలుఫీజులు కట్టుకోలేక కష్టపడుతున్నాము హరిజనులు, హరిజన క్రైస్తవులు ఒకే విధమయిన ఆర్థిక దుస్థితిలో వున్నారు గనుక హరిజన పిల్లలకు కలిగిస్తున్న సౌకర్యాలన్నీ క్రైస్తవ పిల్లలకు కూడా కలుగజెయ్యవలసిందని ప్రభుత్వాన్ని మనం కోరవలసి వున్నది

"నేను కృష్ణా జిల్లాబోర్డు సభ్యుడను కనుక క్రైస్తవపిల్లలు చెల్లించవలసిన సగంజీతం జిల్లా బోర్డువారు భరించవలసిందిగాబోర్డు అధ్యక్షునికి చెప్పాను ఈ సంవత్సరం అయిదు హైస్కూల్సు క్రొత్తగా స్థాపించడంచేత, జిల్లాబోర్డు ఆర్థిక పరిస్థితిలో కొంత లోటు కలిగినదనీ, నాలుగవంతు జీతంమాత్రమేబోర్డు భరించగలదని మిగిలిన ఒక నాల్గవవంతు మాత్రం క్రైస్తవ పిల్లలు చెల్లించవలెననీ బోర్డు సమావేశంలో తీర్మానించాము. కనుక ఇదేవిధానం తమ తమ జిల్లాబోర్డు హైస్కూళ్లలో చదువుతున్న క్రైస్తవ పిల్లలకు వర్తించునట్లు తగుకృషి చెయ్యవలసిన బాధ్యత ఆయా జిల్లాబోర్డులలో సభ్యులుగావున్న క్రైస్తవ అభ్యర్థులపై వున్నది

"రాబోవు ఎన్నికలలో నూతన రాజ్యాంగ విధానం ప్రకారం క్రైస్తవులకు రిజర్వేషన్ లేదు జనరల్ సీటుకు మన క్రైస్తవులు పోటీచేసి వచ్చుట చాలా కష్టమనడానికి ఎంతమాత్రం సందేహంలేదు.సింగిల్ కాన్స్టిట్యూషన్ ప్రకారం చేయక ఒకే రెవిన్యూ డివిజనుకు రెండు సీట్లుగాచేసి ప్రతివ్యక్తికీ రెండు ఓట్లు ఉండు లాగున ఏర్పాటు చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరవలసివున్నది"

అనంతరం దిగువ తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి

ఆంధ్రదేశంలోని హరిజనులు, క్రైస్తవ హరిజనులు ఆర్థికంగా ఒకేవిధమైన దుస్థితిలో వున్నందున మతంమార్చుకొన్నంతమాత్రాన ఆర్థికస్థితిగతులలో భేదం కలుగదు కనుకను. హరిజనులకు కలుగజెయ్యబడే విద్యా సౌకర్యాలు యితర సదుపాయాలు హరిజన క్రైస్తవులకు కూడా కలుగజెయ్యవలసిందిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అర్థిస్తూ తీర్మానం చేశారు

గత ఆగస్టు 10 వ తేదీని ఇండియా ప్రెసిడెంట్ హిందూమతానికి చెందనివారు షెడ్యూల్డు తరగతికి చెందినట్లు పరిగణించరాదని ఉత్తర్వు జారీ చేశారు హరిజన క్రైస్తవుల సాంఘిక ఆర్థికపరిస్థితులను పరిశీలించిహరిజనులపరిస్థితికి హరిజన క్రైస్తవుల పరిస్థితికి గల భేదాన్ని వివరిస్తూ ఒక నివేదికను తయారు చేయుటనిమిత్తం ఒక కమిటీని నియమించవలసిందిగా ఇండియా ప్రెసిడెంటును కోరుచున్నాము అని మరొక తీర్మానం చేశారు

1948 వ మే 1 వ తేదికి పూర్వం ఆక్రమించుకున్న పోరంబోకులనుంచి హరిజనులను, వ్యవసాయకూలీలను తొలగించకుండా రెవిన్యూ అధికారులకు ఉత్తరువులు జారీచెయ్యవలసిందిగా మద్రాసు ప్రభుత్వాన్ని అర్థించారు

ఆంధ్రరాష్ట్ర క్రైస్తవ సంఘాన్ని గుర్తించవలసిందిగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను అర్థించారు

హరిజనులవలె క్రైస్తవులకు కూడా బియ్యం, బట్ట ధాన్యం మొదలైన వస్తువులకు లైసెన్సులు యివ్వవలసిందని విజ్ఞప్తి చేశారు

బహుసభ్య నియోజకవర్గాలను ఏర్పాటుచెయ్యవలసిందని కోరడానికి ముఖ్యమంత్రివద్దకు డీలిమిటేషన్ కమిటీవద్దకు రాయబారం వెళ్లడానికి తీర్మానించారు

మైనర్ ఇరిగేషన్ శాఖ పునర్నిర్మాణం

మద్రాసు మైనర్ ఇరిగేషన్ సబార్డినేట్స్ మహాసభ తీర్మానం

(మన విలేకరి)

నెల్లూరు అక్టోబర్ 22—

"మిమ్ములను మైనర్ ఇరిగేషన్ సబార్డినేటు వుద్యోగు లనడం సబబుగా లేదు అప్పాపురం పెద్ద ఇంజనీర్లు విద్యార్థులు కావచ్చు కాని, గ్రామాలలో నీటి పారుదలకు అవసరమైన చెరువులు, కాలువలు మున్నగు వాటికి సంబంధించిన పనుల విషయమై మీరు చూపించే శ్రద్ధ పట్టుదల, ఉత్సాహం ఎవరికి తీసిపోయేవికావు తైత్తరీయంలో "అన్నం బ్రహ్మ వ్యాపనం" అని వున్నవి అన్నాన్ని ఉత్పత్తిచేయడంలో మీరు చేస్తున్నకృషి ప్రశంసనీయమైనది" అని ఈ 21 వ తేదీని నెల్లూరు పురమందిరంలో జరిగిన మద్రాసు మైనర్ ఇరిగేషన్ సబార్డినేట్స్ అసోసియేషన్ 15 వ మహాసభకు అధ్యక్షత వహించిన, నెల్లూరు డ్రైనేజి డివిజనల్ ఇంజనీర్ శ్రీ భావరాజు సత్యనారాయణ గారు ఉద్ఘాటించారు

మహాసభకు రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి 80 మంది ప్రతినిధులు పలువురు పురప్రముఖులు హాజరైనారు

కావలి మైనర్ ఇరిగేషన్ సూపర్ వైజర్ శ్రీ టి భావనారాయణగారు ప్రతినిధులను ఆహ్వానిస్తూ నెల్లూరుజిల్లాలో ఒక్క వెంకటగిరిసబ్డివిజన్ లోనే 136 మేజరు, 71 మైనర్ ఇరిగేషన్ పనులున్నవనీ, వీటి నన్నింటిని సమగ్రంగా నిర్వహించడానికి ప్రస్తుతంవుండే సిబ్బంది చాలదని, ఏ జిల్లాలో ముగ్గురు మైనర్-ఇరిగేషన్ సూపరు వైజర్లు వుంటే అక్కడ ఒక అసిస్టెంటు ఇంజనీరును నియమించడం/ముందిదని,అధమం రెండు తాలూకాకు ఒక అసిస్టెంటు ఇంజనీరునైనా నియమించవలసిందని, మైనర్ ఇరిగేషన్ సూపరు వైజర్లకు జీపు కారు సప్లయి అవసరమని సూచించారు

మహాసభను ప్రారంభించిన నెల్లూరుజిల్లా కలెక్టర్ శ్రీ బి కోగప్పగారు, చాలా చెరువులు సకాలంలో మరమ్మతు చేయబడనందున, పూడిపోయినాయని, అందుచేత వర్షాధారంగల ప్రదేశాలలో క్షామపరిస్థితులు స్థిరంగా ఎక్కువకాలం ఉంటున్నవని తెలియచేశారు.

మైనర్-ఇరిగేషన్ ఓవరుసీయర్ అనేపేరును వెంటనే తీసివేస్తూ ప్రస్తుతం వోవరుసీయరు అని పిలువబడే వారినందరిని సూపర్ వైజర్లంటూ వారికి అన్నివిషయాలలోను పి. డబ్ల్యు డి సూపరు వైజర్లతో సమానంగా చూడవలెననీ, ప్రస్తుతం మైనరు ఇరిగేషన్ సూపర్వైజర్లను అసిస్టెంటు ఇంజనీయర్లని వ్యవహరిస్తూ వీరికి నెలకు రు 260-30/2- 380-40/2- 5.0.0 జీతాలు ఏర్పాటు చేయవలెనని తీర్మానించారు.

16 వ వార్షిక సమావేశం పశ్చిమగోదావరిజిల్లా ఏలూరు సంఘంవారు ఏలూరులో జరుపవలసిందిగా కోరినారు. సభవారు ఆమోదించారు.

కాళహస్తికి మంత్రి ఎ. బి. షెట్టి రాక

కాళహస్తి, అక్టోబరు 20—

మద్రాసు ప్రభుత్వ వ్యవసాయశాఖామాత్యులు శ్రీ ఎ బి షెట్టి, శ్రీయుతులు ఆర్ సూర్యనారాయణరావు, డి రామువర్మ (మద్రాసు లెజిస్లేటివ్ అసెంబ్లీ కార్యదర్శి) గార్లతోటి కాళహస్తికి వచ్చారు

ఇచ్చటనుంచి శ్రీ డి వి నారాయణస్వామి జమీందారుగారితో పానగల్లు అగ్రికల్చర్ ఫారమ్నకు కారులో వెళ్లారు

అచ్చట, జిల్లా వ్యవసాయ శాఖాధికారి, జిల్లా పశువైద్యోగి, ఫారం మేనేజరు, చంద్రగిరి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారికి స్వాగతమిచ్చారు

అచ్చట పెట్టియుండు పైర్లు తనిఖీ చేశారు వారు అధికారులతో వ్యవసాయాభివృద్ధికి అవలంబించదగు పద్ధతులను గురించి చర్చించారు

తరువాత లెఫ్టినెంట్ ఆర్. పి వి రాయనింవారి ఆతిథ్యం స్వీకరించి, మద్రాసుకు కారులో సాయంత్రం వెళ్ళారు

మిత్రరాజ్యసమితి సమష్టి రక్షణ కృషి

మిస్టర్ లాయ్ హెండర్సన్ వివరణ

బొంబాయి అక్టోబర్ 21—

"గత అయిదు సంవత్సరాలుగా శాంతియుత పద్ధతులద్వారా సమష్టి రక్షణ అవసరాలకోసం మిత్రరాజ్యసమితి కృషిచేసింది ఈ కృషిలో మిత్రరాజ్యసమితి ఎంతో నిగ్రహాన్ని ఓరిమిని ప్రదర్శించింది ఈ మధ్యకాలంలో ఎంతో అనుభవాన్ని లోకజ్ఞానాన్ని సంపాదించింది దాని హోదా పెరిగింది దాని అంతస్తు పెరిగింది అయితే దాని నిర్మాతలు ఆశించిన రీతిగా ఇది వివక్షణలను రూపొందించలేక పోయింది ఇంతమాత్రాన మిత్రరాజ్యసమితి విరర్థక సంస్థ అయినట్లు కాదు అత్యంతమైన క్లిష్టపరిస్థితి ఎదుర్కొనవలసినప్పుడు మిత్రరాజ్యసమితి అమోఘమైన ధైర్యసాహసాలను వివేకాన్ని ప్రదర్శించింది' అని ఇండియాలో అమెరికా రాయబారి మిస్టర్ లాయ్ హెండర్సన్ ఇక్కడ ప్రపంచ వ్యవహారాల సంస్థ భారతీయ కౌన్సిల్ సమావేశంలో ఉపన్యసించారు.

ఈ సందర్భంలో సమష్టి రక్షణకు మిత్రరాజ్యసమితి ఏవిధంగా కృషిచేస్తున్నదో వివరించి ఇరాన్, సిరియా, లెబనాన్, గ్రీస్ ఇండొనీసియా కాశ్మీర్, పాలస్తీనా దేశాలలో అంతర్జాతీయ శాంతిభద్రతల రక్షణకు మిత్రరాజ్యసమితి తీసుకున్న వివిధ చర్యలను ఆయన వివరించారు

కొరియాలో దురాక్రమణను గురించి ప్రస్తావించి దీనిని అరికట్టడానికి తక్షణమే తగు చర్య తీసుకోవడంద్వారా మిత్రరాజ్యసమితికి నూతన జవసత్వాలు చేకూరినవని దక్షిణ కొరియా రిపబ్లిక్పై అకారణంగా జరిగిన దండయాత్ర ఫలితంగా దురాక్రమణకు వ్యతిరేకంగా ఆధునిక చరిత్రలో మొట్టమొదటిసారిగా సమష్టి సైనిక చర్యలు తీసుకోవడం జరిగిందని, మిత్రరాజ్యసమితి చరిత్రలో ఇది ఒక ప్రధాన ఘట్టమని ఆయన అన్నారు

కేవలం దురాక్రమణను ప్రతిఘటించడంతో సంతృప్తిపడకుండా, స్వతంత్ర సమైక్య కొరియా స్థాపనకు మిత్రరాజ్యసమితి కృషి చెయ్యాలని కూడా ఆయన అన్నారు

భద్రతాసంఘంలో శాశ్వత సభ్యులకు గల వీటో అధికారాన్ని గురించి ప్రస్తావించి ముందు ముందు ఎక్కడైనా దురాక్రమణ జరిగి, ఒక సభ్యుని వీటో హక్కు ద్వారా భద్రతాసంఘం ఎట్టి చర్య తీసుకోవడానికి అవకాశం లేక పోయినప్పుడు, మిత్రరాజ్యసమితి, తదితర సంస్థల ద్వారా తక్షణమే తగు చర్య తీసుకోవడానికి ఏర్పాట్లు చేయడం అవసరమని ఆయన సూచించారు

ఈ సందర్భంలో మిస్టర్లాయ్ హెండర్సన్ మిత్రరాజ్యసమితిని పటిష్ఠంచేయడంకోసం కొంతమంది సభ్యులతో కలిసి అమెరికా ప్రభుత్వం ప్రతిపాదించిన సమష్టి రక్షణ ప్రణాళికలోని వివరాలను వివరించారు

మిత్రరాజ్యసమితి తలపెట్టినశాంతి ప్రచారోద్యమం సమష్టి రక్షణ ప్రణాళికలు బలపరచడంతో పరిమితం కారాదని, మానవశ్రేయస్సుకోసం శాంతికాముకములైన దేశాలన్నీ కృషి చేయవలసివున్నదని కూడా మిస్టర్ లాయ్ హెండర్సన్ అన్నారు.

కౌన్సిలు అధ్యక్షుడు మిస్టర్ మసానీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఆయన తన ప్రసంగంలో కొరియాలో దురాక్రమణను అరికట్టడానికి మిత్రరాజ్యసమితి తీసుకున్న చర్యలను, భద్రతాసంఘం తీర్మానాన్ని పురస్కరించుకొని కమ్యూనిస్టు దురాక్రమణను అరికట్టడానికి అమెరికా అధ్యక్షుడు తీసుకున్న "సాహసోపేతమైన చర్య"ను గురించి ప్రస్తావించారు

ఒక ఆసియా దేశంపై జరిగిన దురాక్రమణను ప్రతిఘటించడం ద్వారా ఆ దేశపు స్వాతంత్ర్యాన్ని రక్షించ బూనుకున్నందుకు పెక్కుమంది ఆసియా దేశస్థులు అమెరికాకు కృతజ్ఞులుగా ఉండగలరని అన్నారు.

మిత్రరాజ్యసమితి: ఆర్థిక సమస్యలు

బొంబాయి, అక్టోబరు 24—

ఇండియా రిజర్వు బ్యాంకి ఆర్థిక సలహాదారు డాక్టర్ బి కె మదన్ ఇక్కడ రోటరీ క్లబ్బులో ఉపన్యసిస్తూ ప్రపంచ శాంతిస్థాపన దృష్ట్యా మిత్రరాజ్యసమితి ఏర్పాటు చేసిన ఆర్థిక సహకార కార్యక్రమానికి సంబంధించిన కొన్ని సమస్యలను గురించి ప్రస్తావించారు.

అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకి ఇంతవరకు సాధించిన ఫలితాలను గురించి కూడా ఆయన తన ప్రసంగంలో ప్రస్తావించారు.

ఐదుగురుదేశాలకు సాంకేతిక సహాయం చేయడానికి మిత్రరాజ్యసమితి తలపెట్టిన కార్యక్రమం వల్ల అత్యంత అధునికమైన సాంకేతిక సహాయాన్ని పొందడానికి ఆయా దేశాలకు అపూర్వమైన అవకాశం లభించగలదని ఆయన అన్నారు

"మిత్రరాజ్యసమితిని బలియం చెయ్యాలి"

మార్షల్ టిటో ప్రకటన

బెల్గ్రేడ్, అక్టోబర్ 23—

వివిధ దేశాలన్నీ పెద్దా చిన్నా భేదం లేకుండా సమానత్వ ప్రాతిపదికపై, నిజమైన సహకారానికి పూనుకొన్నప్పుడే మిత్రరాజ్యసమితి ప్రపంచ శాంతిని పరిరక్షించగలదని మార్షల్ టిటో, ఒక వ్యాసంలో పేర్కొన్నారు

యుగోస్లావియా కమ్యూనిస్టుపార్టీ పత్రిక "బార్బా"లో ప్రకటించబడగల ఈ వ్యాసంలో ఆయన ఇలా పేర్కొన్నారు;

"నేడు మానవకోటిని కలవరపెడుతున్న యుద్ధ భయాన్ని తొలగించ గలిగేటట్టుగా మిత్రరాజ్యసమితిని బలీయం చెయ్యడానికి మహత్తరమైన కృషి చెయ్యడమే కాక గొప్పత్యాగాలు కూడా చెయ్యవలసివుంటుంది ఇతరదేశాలను స్వాతంత్ర్యానికి ప్రమాదకరంగాను ఇతరుల వ్యవహారాలలో జోక్యం కలిగించుకోనేటట్లుగాను ఎవ్వరు వ్యవహరించినా మిత్రరాజ్యసమితి వారిపట్ల దృఢంగా వ్యవహరించాలి"

విపణి వీధి

మద్రాసు అక్టోబర్ 25—

అమ్మకం వస్తు		రు అ పై
వసరం దిల్లరధర	....	75- 8-0
పాట్లా బంగారం	....	110- 0-0
మూసా బంగారం	....	108 8-0
వెండి పందకులాలు	....	183 0-0
వెండి చిల్లర ధర	....	1-14-0

వేరుశెనగ గింజలు

(531 వీసెలు) మెషిన్ వరకు (కోరమాండల్)		200- 0-0
వేరుశెనగ నూనె బజారు ధర		
3% ఎస్ ఎస్ ఎ 'రెడి	400- 0-0	401- 8-0
నవంబర్ 3%	383- 0-0	384- 0-0
నవంబర్, డిసెంబర్	378- 0-0	379- 0-0
డిసెంబర్	374- 0-0	375- 0-0
డిసెంబర్, జనవరి	369 0-0	370- 0-0
జనవరి		36[illegible]- 0-0

ఆముదం

"వరహాలుపేట్లు" (500 పౌన్లు)	340- 0-0	350- 0-0

తిరుపత్తూరు

కొబ్బరినూనె

37½ కొబ్బరిగలకు 1 కి	41- 0-0

పంచదార

"నెల్లికుప్పం" (2 అండలు)		89- 7- 1
ఆయుం		98- 2- 6
"తారానూరి"	..	93- 2- 6
"మతిబోలియా"	..	92- 0-1

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 25—

అమ్మకం వస్తు		రు అ పై
పాట్లా బంగారం	....	109- 4-0
వెండి 100-తులం	....	181-10-0
వజరము	....	75- 0-0

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి, అక్టోబర్ 25—

	ఓపెనింగ్ ధరలు	క్లోజింగ్.
టాటా డిఫర్డు	1726-12-0	1737-8-0
.. ఆర్డినరీ	332-12-0	338- 8-0
డైయింగ్స్	947- 8-0	950- 0-0
కోహినూర్స్	314- 0-0	315- 0-0
స్వదేశీ	263- 0-0	263-12-0
సెంట్రల్	246- 0-0	247- 0-0
ఇండియా యునైటెడ్	12- 2-6	12- 6-0
.. .. (డిఫర్డ్)	1-14-0	1-14-0
అపోలో	3- 0-0	3- 1-0
బర్మాష్	516- 0-0	513-12-0
ఏసెమెంట్స్	170-12-0	171- 8-0
సింధియా	14- 8-6	14- 8-0
ఇండియన్ ఐరన్	31- 2-0	31- 3-0
బెంగాల్ స్టీలు	21-11-0	21- 4-0
టాటా కెమికల్	13- 1-0	13- 3-0
బర్మాకార్స్	3- 1-0	3- 1-0
ఇండియన్ కాపర్	2-12-0	2-13-[illegible]
ఇండియా స్టీమ్ షిప్	7-10-0	7- 8-[illegible]
హిందు మోటార్స్	6- 9-0	6- 0-0
యుకో బ్యాంక్	45- 8-0	45- 8-0
బి. బి. పెట్రోల్	—	1- 8-6
బి. బి. సి.	8-14-0	8-14-6
విక్టోరియాన్	1-12-0	1-12-0
.. (ప్రెఫరెన్స్)	3-12-0	3 12-[illegible]
ఏన్లే	—	—

ఢిల్లీమార్కెట్ ధరలు

[అన్సీదర్ కరియామల్, గడోడియా మార్కెట్

ఢిల్లీ, అక్టోబర్ 23—

గుర్యాలు (84½ పౌనులు) మణుగు 1కి రు. 540—

ఆవలగాలు	..	162—
గోంది	..	214—
యాలకులు	..	125—135
దక్కలు	..	89—118
పసుపు (ఈరోడ్)	..	50—
.. (నిజామాబాద్)	..	46—
.. (దుగ్గిరాల)	..	47—
బిన్ హార్ కొబ్బరి	..	87—90
నగ్గుబియ్యం	..	58—
మిర్చి	..	80—110
జీలకర్ర	..	70—87
ధనియాలు	..	85—105
దాల్చి(కర్పూలు)	..	27—64
లోంగ	..	65—
సెంతులు	..	40—41
మామిడివడుగు	..	30—70
గసగసాలు	..	70—77
బాదం	..	95—140
కిస్మిస్	..	155—
జీడిపప్పు	..	147—157

న్యూయార్క్ పత్తి (మూస)

న్యూయార్క్ అక్టోబర్ 24—

నేటి ఓపెనింగ్	....	39 70
నేటి క్లోజింగ్	....	39 50

1950 అక్టోబర్ 26 గురువారం

వికృతినామ సంవత్సర

ఆశ్వయుజ బహుళ పాడ్యమి

పాడ్యమి రా॥ 2-3 గంటలవరకు

అశ్విని నక్షత్రం ఉ॥ 9.32 గంటలవరకు

వర్జ్యం: శేషం ఉ॥ 6.56 గంటలవరకు

తిరిగి రా॥ 8-4 మొదలు 9.17 గంటలవరకు

అహమద్నగర్, అక్టోబర్ 23—

గతరాత్రి ఇక్కడ ఒక మొహరం ఉత్సవంలో జనం మధ్య ఒక చేతిబాంబు పేలడంవల్ల సలుగురు తీవ్రంగా గాయపడ్డారు; 25 మందికి స్వల్ప గాయాలు తగిలాయి పోలీసులు విచారణ జరుపుతున్నారు.





"వచ్చే ఎన్నికలలో సోషలిస్టు పార్టీచే యావద్దేశంలో పోటీ"

పత్రికా ప్రతినిధుల సభలో శ్రీ జయప్రకాశ్ ప్రకటన

మద్రాసు అక్టోబర్ 25—

నేటి పెట్టుబడిదారీ విధానాన్ని రద్దుచేసి, సమాజంలో సోషలిస్టు విధానాన్ని ప్రవేశపెట్టడం అత్యావశ్యకమై వున్నదని, అందుకు కాంగ్రెసును అధికారం నుంచి తొలగించడం ఒక్కటే మార్గమని, రేపు వచ్చే ఎన్నికలలో దేశంఅంతటిలో సోషలిస్టు పార్టీ పోటీచేస్తుందని నిన్న సాయంకాలం పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతూ సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రకటించారు.

శేషాంపేటలో ఎల్లమ్మ రోడ్డులో గల రాజేంద్ర భవనంలో శ్రీ జయప్రకాశ్ బస చేస్తున్నాడు అక్కడనే ఈ పత్రికా ప్రతినిధుల సమావేశం జరిగింది.

నెహ్రూ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానం తనకు నచ్చలేదని చెపుతూ, అటు అమెరికా కూటమితో గాని, ఇటు రష్యా కూటమితో గాని చేరని మూడో కూటమిని ఇండియా నిర్మించాలని ఆయన అన్నాడు ఇండియా విధానం ఇప్పుడు నెగెటివ్‌గా వున్నదని పటిష్ఠమైన పాజిటివ్ విధానాన్ని అది అవలంబించాలని వక్కాణించాడు

పాకిస్థాన్‌తో సోషలిస్టుపార్టీ స్నేహంగా వుండదలచి, అయితే కరుకుగా వుంటుందని కాశ్మీర్ సమస్యను విభజనద్వారానైనా సరే పరిష్కరించడం తన వుద్దేశమని, జాతీయ పురోభివృద్ధికి అది అడ్డంకంగా వుంటున్నదని ఆయన అభిప్రాయ మిచ్చారు.

ప్రజాస్వామిక రాజ్యాంగ విధానంలో రెండే రెండు పార్టీలుండడం శ్రేయస్కరమని, జాతీయ రంగంలో కాంగ్రెస్ వంటి మహాబలవంతమైన పార్టీతో పోటీపడగల శక్తి ఒక్క సోషలిస్టు పార్టీకే వున్నదని చెప్పుకోదగ్గ మూడో పార్టీ ఏదీ ఇండియాలో లేదని ఆయన అన్నారు.

ఇక ఎన్నికలు ఐదు మాసాలలో వస్తున్నాయని అంటూ, ఇప్పుడే, ఇక్కడే దీక్షస్వీకారం చేసి కార్యరంగంలో ఉరక్కపోతే లాభంలేదని, అత్యంత అమృతం విషమని శ్రీ జయప్రకాశ్ ప్రజలను ఉద్బోధించారు.

ద్రావిడస్థాన్

స్థానికమైన, లేక కులతత్వం మీద ఆధారపడిన పార్టీలవల్ల ఏమీ లాభంలేదని చెపుతూ ఆయన ద్రావిడస్థాన్ ఉద్యమాన్ని ఖండించారు ద్రావిడస్థాన్ పేరుతో పాకిస్థాన్ లాంటి ఒక స్వతంత్ర రాజ్యాన్ని నిర్మించడమే దాని నాయకుల ఉద్దేశమైతే అంతకంటె దేశద్రోహం వుండబోదన్నారు. ద్రావిడస్థాన్ వివాదం అంతర్గతమైనది కాదని తాను ఉద్దేశపడుతున్నానని అంటూ, ఇప్పుడున్న సమస్య ధనవంతులచేత ధనహీనులు పీడించబడుతున్నారని, అది ఉత్తరదేశమైనా, దక్షిణ దేశమైనా పీడితజనాలనీకాన్ని ఉద్ధరించడమే నేటి కర్తవ్యమని, చిన్నచిన్న ఆదర్శాలతో చిన్నచిన్న ఉద్యమాలను లేవదీయడంవల్ల అసలు ముఖ్య సమస్య అడుగునపడి పోతుందని. కాగా ప్రజలు కుల జాతి సంకుచిత మనస్తత్వాలకు దాసులు కాగూడదని శ్రీ జయప్రకాశ్ హెచ్చరించారు

కమ్యూనల్ జి ఓ గురించి మాటాడుతూ స్కూళ్లలోను కాలేజీలలోను కులాన్నిబట్టి స్థానాలను ప్రత్యేకించడంవల్ల అసలు సమస్య పరిష్కారం కాదని కులభేదం వర్గభేదాన్నిబట్టి వున్నదని వర్గ భేదం నశిస్తేనేగాని కులభేదం పోదనిన్ని అందుకు సోషలిస్టు సమాజ నిర్మాణ మొక్కటే మార్గమని ఆయన వక్కాణించాడు

నియోజకవర్గాల నిర్ణయం

ఉత్తర ప్రదేశ్ బీహార్ రాష్ట్రాలలో డిస్ట్రిబ్యూటివ్ వోటింగ్ పద్ధతితో కొన్ని ద్విసభ్య నియోజకవర్గా లుండడానికి ఢిల్లీ ఒప్పుకున్నట్టు చేయబడిన ప్రకటనకు జవాబిస్తూ కాంగ్రెస్ "నియంతృత్వ విధానానికి ఇంతకంటె ఉదాహరణ అక్కరలేదని శ్రీ జయప్రకాశ్ విమర్శించాడు తన బలాన్ని కృత్రిమంగా అధికం చేసుకోడానికి అధికారంలోవున్న మెజార్టీపార్టీ అనుసరించే అక్రమ విధానాలలో ఇది ఒకటి అన్నారు

కుమ్యులేటివ్ వోటింగ్ పద్ధతితో, ముగ్గురు సభ్యులు గల నియోజకవర్గాలు ఏర్పాటుచెయ్యబడాలని సూచిస్తూ, ముగురుకంటె ఎక్కువ సభ్యులు గల నియోజకవర్గాలైతే మళ్ళీ అభివృద్ధి విరోధకులు గెలుపొందడానికి అవకాశం ఏర్పడగలదని అందువల్ల ఏ నియోజకవర్గంలోను ముగ్గురు సభ్యులకంటె ఎక్కువమంది వుండరాదని ఆయన వెల్లడించారు

అశక్తులను తీసుకురావడానికి ప్రభుత్వం ఏర్పాటుచేసే బండ్లుగాక మరే విధమైన రవాణా సౌకర్యాలను (అద్దెబండ్లను మాత్రమే కాక) వోటర్లకు ఏర్పాటు చెయ్యకుండా నిషేధించాలని ఆయన అన్నాడు

రాష్ట్రంలోని ఆహార విధానం అవకతవకగా వున్నదని అంటూ, ఆరు ఔన్సుల రేషన్ ఏ మూలకూ చాలదని, అది 12 ఔన్సులకు పెంచబడాలని అన్నారు.

నెహ్రూ సోషలిజం

ప్ర "నెహ్రూ సోషలిజానికీ సోషలిస్టు పార్టీ సోషలిజానికి భేదం ఏమిటి? ఎన్నో సోషలిస్టు సిద్ధాంతాలను పండిట్ నెహ్రూ కాంగ్రెస్‌చేత ఒప్పించాడుకదా కాంగ్రెస్‌పార్టీ ప్రణాళికలోనే కొన్ని మార్పులుచేసి దానినే అవలంబించగూడదా?' అని ప్రశ్నించగా దానికి జవాబు చెపుతూ, పండిట్ నెహ్రూ సోషలిజం స్పష్టంగా లేదని ఆ మాత్రమైనా కాంగ్రెస్ ఆమోదించి వుండలేదని జయప్రకాశ్ అన్నాడు

ఒకవ్యక్తి ఉద్రేకాలతో తమకు నిమిత్తంలేదని ఒక పార్టీగా ఒక సిద్ధాంతాన్ని తాము అమలుపరచదలిచామని ఇంతవరకు కాంగ్రెస్ చేసింది పెట్టుబడిదారీ విధానాన్ని బలపరచడంగానే కనిపిస్తున్నదని అది కొన్ని సంస్కరణలు చేసినా పారిశ్రామిక వ్యావసాయిక, ఆర్థికరంగాలలో తగు మార్పులేమీ చేయబడ లేదని, రాజప్రముఖులను అది ఇంకా పోషిస్తున్నదని శ్రీ జయప్రకాశ్ విమర్శించాడు ఇవన్ని సోషలిస్టు పార్టీకి కిట్టవన్నాడు

సోషలిస్టు పార్టీ ఏమిచేస్తుంది?

అయితే పైని పేర్కొన బడిన సంస్కరణలు కొన్ని అసలు రాజ్యాంగ చట్టాన్ని సవరిస్తేనే గాని సాధ్యం కావని చెపుతూ తమకు అధికారం లభిస్తే రాజ్యాంగ చట్టంలో ఎన్నో మార్పులు తెస్తామని శ్రీ జయప్రకాశ్ అన్నాడు అయితే రాజ్యాంగ చట్టాన్ని సవరించడానికి పార్లమెంటులో కావలసిన మూడింట రెండు వంతుల మెజారిటీ తమకు లభిస్తుందో లేదో నని ఆయన విచారపడ్డాడు.

హైదరాబాదుపట్ల తమ విధానాన్నిగురించి ప్రశ్నించగా ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్రభాగాలుగా హైదరాబాదును విడదీసి ఆయా భాషా ప్రాంతాలలో కలిపివేయడమే తమ విధానమని ఆయన వెల్లడించాడు

ఎన్నికలలో విజయంలభిస్తే, వెంటనే తాము చేయగలవని ఏది అని ప్రశ్నించగ ప్రభుత్వోద్యోగాలలో విప్లవకరమైన మార్పులు తెస్తామని అవినీతిని తొలగిస్తామని ఆయన ప్రకటించాడు సోషలిజంలోకూడా చిన్నపెద్ద ఉద్యోగాలు ఉండక తప్పదని కాని "ఆఫీసర్ల కులాన్ని తాము రద్దుగావిస్తామని వక్కాణించాడు

హిందూ మహాసభలాంటి ఇతర పార్టీలతో ఏ పార్టీ చేయూతలు అక్కరలేదు అంటూ కాంగ్రెసుతో పోటీచెయ్యడం మాత్రమే తమ ఉద్దేశ్యం కాదని తమది కొన్ని సిద్ధాంతాల సంబంధమైన పార్టీ అని ఆయన వివరించాడు తాము కమ్యూనిస్టుపార్టీకి ఎప్పుడూ వ్యతిరేకులమే నన్నాడు

ఎన్నికలలో సోషలిస్టుపార్టీ గెలిస్తే అప్పుడు ఆ పార్టీలో పండిట్ నెహ్రూకు స్థానం లభించగలదా అని ప్రశ్నించగా ఇప్పుడాప్రశ్న ఉదయించదన్నాడు

కొంతవరకు నెహ్రూ విదేశ విధానంతో తాను ఏకీభవిస్తానని అయితే తృతీయకూటమి నిర్మాణానికి ఇండియా తీవ్రంగా కృషిచేయాలని శ్రీ జయప్రకాశ్ అన్నాడు ఈ కృషిఫలించి ఇండొనీసియా వరకుగల దేశాలన్నిటిని మన కూటమిలోకి ఆకర్షించాలన్నాడు

వచ్చే ఎన్నికలు

వచ్చే ఎన్నికల తేదీలను ప్రకటించినందుకు ఇండియా ప్రభుత్వాన్ని అభినందిస్తూ అయినప్పటికీ ఎన్నికలు జరపాలనే తొందరలో అవకతవకలు జరగనీయ రాదని శ్రీ జయప్రకాశ్ హెచ్చరించాడు. ఎన్నికలను సక్రమంగా జరిపే ఏర్పాట్లన్నీ చెయ్యాలని అందుకు ఎన్నికలను కొంతకాలం వాయిదా వేసినా ఎర్వాలేదని ఆయన సూచించాడు

వోటర్లజాబితాలు ప్రకటించడం నియోజకవర్గాల నిర్ణయం ఇంకా జరగవలసే వున్నాయన్నాడు వోటర్లజాబితాలలో చేస్తున్న మార్పులను చేయడంలో విద్యాహీనులైన ప్రజలకు ప్రభుత్వం స్వయంగా తోడ్పడాలన్నాడు నియోజకవర్గాల నిర్ణయంలో అనేక అవకతవకలు జరిగాయన్నాడు రాజ్యాంగచట్టంలో పేర్కొనబడినట్టు ఎన్నికల నిర్వహణకు స్వతంత్రశాఖ త్వరలోనే నెలకొల్పబడాలన్నాడు

వోటింగ్ పద్ధతి

ప్రభుత్వం అవలంబించదలచిన డిస్ట్రిబ్యూటివ్ వోటింగు పద్ధతిని ఇద్దరు సభ్యుల నియోజకవర్గాలను విమర్శిస్తూ ఒక నియోజకవర్గంలో ఒక పార్టీకి 51 వంతులు రెండో పార్టీకి 49 వంతులు బలంవుంటే ఇప్పుడుప్రభుత్వంఅవలంబించదలచిన విధానం ప్రకారం ఇద్దరు సభ్యులూ మొదటి పార్టీకి చెందినవారే గెలుస్తారని, 49 వంతులు బలం వున్న రెండో పార్టీ ఏమీ లేకుండా పోతుందని శ్రీ జయప్రకాశ్ వివరించాడు, అందువల్ల మైనారిటీలకు నష్టం వున్నదన్నాడు, కాగా కుమ్యులేటివ్ వోటింగ్ పద్ధతిని ముగురి సభ్యుల నియోజకవర్గాలు ఏర్పాటు చెయ్యబడాలని అన్నాడు

రెండో పార్టీ

కాంగ్రెస్‌పట్ల ప్రజలలో వైముఖ్యం ఏర్పడి వున్నదని అయితే కాంగ్రెస్ స్థానాన్ని ఆక్రమించగల మరొకపార్టీ లేనందువల్ల ప్రజలు కాంగ్రెసునే ఎట్టకేలకు బలపరుస్తున్నారని చెపుతూ ఇప్పుడు సోషలిస్టుపార్టీ రంగంలోకి దూకింది కాబట్టి ప్రజలంతా ఈ పార్టీని బలపరచాలని శ్రీ జయప్రకాశ్ కోరారు స్థానికమైన, లేక కులతత్వం మీద ఆధారపడిన పార్టీలేమీ చేయజాలవని, జాతీయ హోదాలో కాంగ్రెసుబలాన్ని ఎదిరించగల ఏకైక పక్షం ఒక్క సోషలిస్టుపార్టీయే నని అంటూ ఎన్నికలముందు స్వేచ్ఛగా ప్రచారం చేసుకునే అవకాశాన్ని అన్నిపార్టీలకు కలిగించాలని, లేక పోతే ఎన్నికలు కేవలం ఒక తంతుమాత్రమే కాగలవని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించాడు.

కేంబ్రిడ్జి యూనివర్శిటీ ఛాన్సలర్ పదవి

పండిట్ నెహ్రూ సమ్మతిస్తే నామినేషన్ తథ్యము

లండన్ అక్టోబర్ 24—

పండిట్ నెహ్రూను సమ్మతిగల ఎడల కేంబ్రిడ్జి యూనివర్శిటీ ఛాన్సలర్ పదవికి వచ్చే శనివారంనాడు ఆయన పేరుతో కూడా ఒక నామినేషన్ దాఖలు చేయబడుతుంది

పోతే లార్డ్ టెడ్డర్ పేరు కూడా ప్రతిపాదించబడగలదు ఆ నామినేషన్లు పండిట్ నెహ్రూ సమ్మతించి లార్డ్ టెడ్డర్ పేరు కూడా ఒక నామినేషన్ దాఖలైనట్లయితే ఛాన్సెలర్ పదవికి ఎన్నిక జరుగుతుంది అంటే, దాదాపు వందసంవత్సరాలకు తిరిగి ఈ పదవికి జరుగుతుందన్నమాట 1847 సంవత్సరంలో విక్టోరియా మహారాణి భర్త ప్రిన్సు కన్సార్ట్ ఈ పదవికి పోటీచేసి లార్డ్ పోయిస్‌ను ఓడించాడు అప్పటినుంచి తిరిగి ఇంతవరకు ఎన్నిక జరుగలేదు

"ఆదాయం పన్ను ఎగవేసే వారిని పట్టుకోడానికి ఇతోధికాధికారాలు కావాలి"

—ఇండియా ఆర్థికమంత్రి అభిప్రాయం

న్యూఢిల్లీ అక్టోబర్ 24—

ఇండియా ప్రభుత్వం ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ వివిధరాష్ట్రాల ఇన్‌కంటాక్సు కమీషనర్ల సమావేశంలో ఉపన్యసిస్తూ, ఆదాయం పన్ను వసూలు శాఖను పటిష్టంచేసి, ఆదాయంపన్నును ఎవ్వరూ ఎగబెట్టకుండా చూడ్డానికి తగిన అధికారాలు దానికి సంక్రమింజేయవలసిన అవసరాన్ని గురించి నొక్కి వక్కాణించారు.

ఆదాయంపన్నుల ఎగవేత దర్యాప్తుసంఘం చేసిన సూచనల ప్రాతిపదికగా ఒక బిల్లును త్వరలోనే పార్లమెంటులో ప్రతిపాదించాలని కూడా తలంచబడుతున్నట్టు ఆయన తెలియజేశారు ఆదాయంపన్ను మదింపు, వసూలుకు సంబంధించిన వివిధ సమస్యలపై సంప్రతింపులు జరపడానికి ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది పశ్చిమబెంగాల్ బొంబాయి మద్రాసు ఢిల్లీ యు పి అస్సాం మధ్యప్రదేశ్ బీహారు ఒరిస్సా హైదరాబాదు, మైసూరు తూర్పు పంజాబు తిరువాన్కూర్, కొచ్చిన్ కమిషనర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు సెంట్రల్ రెవిన్యూ బోర్డు ఎక్స్ అఫీషియో అధ్యక్షుడు కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ వి వి పరీ ఈ సమావేశానికి అధ్యక్షత వహించాడు

సెంట్రల్ రెవిన్యూబోర్డులో ఆదాయం పన్నుల శాఖ సభ్యుడు శ్రీ కె గోవిందన్ నాయర్ ఆర్థిక మంత్రికి స్వాగతం చెబుతూ, ఎన్ని చిక్కులు ఏర్పడినా నూతన సమస్యలు ఉత్పత్తిల్లినా సెంట్రల్ రెవిన్యూబోర్డు వసూళ్లు 1948-49 లో 187 కోట్ల రూపాయలవరకు పెరిగినవని దేశవిభజనకు పూర్వం ఒక్కదఫామాత్రమే 191 కోట్ల రూపాయలు వసూలు జరిగిందని అన్నారు 1944-45 లో అంతకంటె హెచ్చు (160 కోట్లు)గా వసూలు జరిగిందన్నాడు ఆదాయం పన్ను చెల్లించేవారి సంఖ్య దేశ విభజన నాటికంటె పెరిగిందని వివరించాడు

పిమ్మట ఆర్థికమంత్రి ఉపన్యసిస్తూ యుద్ధసమయంలోను యుద్ధానంతరం ఆదాయంపన్ను- ఆఫీసర్లు చాలాచిక్కులనుఎదుర్కొని, దేశానికి ప్రశంసార్హమైన సేవచేశారన్నారు ఎందరు ఎన్ని విమర్శలు చేసినా నిజవర్తనాన్ని హుందాతనాన్ని విడాపించుకొనవలసినబాధ్యత ఆఫీసర్లమీద కలదని పేర్కొన్నారు ఇలాంటి సమావేశాలవల్ల అందరికి సంబంధించిన అనేకచిక్కులు స్వానుభవాన్ని దృష్టిలో వుంచుకొని సమష్టిగా పరిష్కరించుకొనడానికి వీలు కలుగుతుందన్నారు

ఆదాయం పన్నుశాఖ నిర్వహణలో ఎదుర్కొనవలసి వచ్చిన చిక్కులనుగురించి ప్రస్తావిస్తూ తర్ఫీదుపొందిన నిపుణులలోటువల్ల అనేక చిక్కులు ఏర్పడినవన్నారు యుద్ధానంతరం ఈ చిక్కులవల్ల అనేక కష్టాలను ప్రభుత్వం ఎదుర్కొనవలసివచ్చిందన్నారు

ఆదాయం పన్నుచట్టంలోకూడా కొత్తమార్పులు వచ్చినవని పన్నుల రేట్లు పెరుగుదలనుబట్టి వివిధ వర్గాలకు న్యాయం కలగజేయవలసిన బాధ్యత ఆఫీసర్లది కావడంవల్ల పనిభారం చాలా పెరిగిందన్నారు.

రకరకాలుగా ఆదాయం పన్ను చెల్లించేవారి సంఖ్య పెరగడంతోపాటు పన్ను మదింపులో తికమకలు హెచ్చిన వన్నారు సంస్థానాలు కూడా ఇండియన్ యూనియన్‌లో చేరడంవల్ల అక్కడ ఆదాయం పన్నుల వసూలు బహు చిక్కులతో కూడికొన్నదనే విషయం ప్రభుత్వం గుర్తించిందన్నారు

సంస్థానాల విధానంవల్ల రెవిన్యూకంటె 'తలనొప్పి ఎక్కువగావచ్చిందని, కొన్నిసంస్థానాలలో అసలు ఆదాయంపన్నులు లేనందువల్ల మొదటినుంచి ఏర్పాటుచేయవలసినస్థితి ఏర్పడిందన్నారు ఈ విషయంలో చాలా ఓపిక, ముందుచూపు అవసరమని పేర్కొన్నారు

పబ్లిక్ రిలేషన్సు ఆఫీసర్లు

ఆదాయంపన్ను మదింపు సందర్భంలో ఆఫీసర్లకు చట్టరీత్యా తగిన అధికారాలు వుండాలని పన్నుల ఎగవేత హెచ్చుగా జరుగుతున్నందున ఆదాయం పన్నుల శాఖను ఇంకా పటిష్టం చేయవలసి వుంటుందని దీనికిగాను తగిన బిల్లును తాను పార్లమెంటులో ప్రతిపాదించగలనని కూడా వివరించారు,

కొందరు ఆఫీసర్లు పగతో దురుసుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణల ప్రస్తావనకుతెచ్చి పన్నులు చెల్లించే వారికి అనవసరమైన చిక్కులు కలగకుండా తగిన సలహాలు చెప్పడానికిగాను పబ్లిక్ రెలేషన్సు ఆఫీసర్లను సెంట్రల్ రెవిన్యూబోర్డు నియమించవచ్చునని సూచించారు

తమ జమాఖర్చులు స్వంతంగా చూచుకొనగలిగినవారు, దానికి ప్రత్యేకంగా నిపుణులను ఏర్పాటు చేసుకొనగల శక్తిగల పెద్దపెద్ద ధనవంతుల ఈ విషయంలో చేస్తున్న అందోళనను గురించి ఇలా అన్నారు,-

ఆదాయంపన్ను ఎగవేతల దర్యాప్తుసంఘం పంపిన కొన్ని రిపోర్టులను నేను చదివాను పన్ను చెల్లించేవారిపట్ల వారు చాలా ఓర్పుగాను సరసంగాను వ్యవహరించారని చెప్పక తప్పదు అయితే పన్నులు ఎగవేసిన వారుమాత్రం వీరితో సహకరించిన నిదర్శనం కనిపించదు ఎవరికివారు తమ వెనకటి ఆదాయాలను బహిరంగపరిస్తే కొన్ని ఎడుసాయాలు చేయగలమని చెప్పాం; ఒక్కరు కూడా ఇలా చేయలేదని, జమాఖర్చులను ఆఫీసర్లు పరిశీలించి పట్టుకొన్నందుచే నికరాదాయాలు తెలియవచ్చినవనేది అనుభవంమీద స్పష్టపడింది కనక పబ్లిక్‌రెలేషన్సు ఆఫీసర్లు ఇలాంటి విషయాలలో సహాపడటం అత్యవసరం

"కొద్ది ఆదాయాలు కలవారు కొంత మంది తప్పించుకొన్నా పర్వాలేదు పైన ఉదహరించిన పెద్ద కేసుల విషయంలోనే జాగ్రత్త అవసరం దీనికి సంబంధించిన కొన్ని సూచనలను సెంట్రల్ రెవిన్యూ బోర్డు తన ఆఫీసర్లలకు అందజేసింది.

'ఆదాయంపన్ను ఎగవేతల దర్యాప్తు సంఘం పరిశీలనకు యివ్వని కేసులకు సంబంధించిన వారు తమ తప్పును అంగీకరించి నికరాదాయాలు బహిరంగపరచి, పన్ను చెల్లించడానికి వసతి కలిగించాలని కొందరు పార్లమెంట్ సభ్యుల సలహాపై ప్రభుత్వం నిర్ణయించింది ఎగవేతల దర్యాప్తు సంఘానికి యిచ్చిన కేసులు, అధికారాల విషయంలో అవలంభించిన విధానానికి దీనికి బేధం వున్నదని నాకు తెలుసు ఈ భేదం సిద్ధాంత సంబంధమైనదేనని నా అభిప్రాయం వెనకటి తప్పులను క్షమించదానికి ప్రభుత్వం పూనుకుంటే ఇకముందు మంచితనంగా పన్నులు చెల్లించగలరనే నమ్మకం ఎక్కడ వుందో నాకు తెలియకం లేదు కనక వెనకటి తప్పులను పూర్తిగా అంగీకరించిన వారి విషయంలో పీనల్ చర్యలులేకుండా చేయడం వరకే మనం చేయగలంకూడా "

నిజాయితీ, హుందాతనం, ఓర్మి కలిగిన రెవిన్యూ సర్వీసు (రెవిన్యూ ఉద్యోగులు) దేశంలో అభివృద్ధికానిదే దేశాభ్యుదయ సాధన కష్టంకాగలదని అంటూ శ్రీ దేశముఖ్ తన ఉపన్యాసాన్ని ముగించారు

గుంటూరులో ఆంధ్ర మహాసభ

నవంబరు తుదిని లేదా డిశంబరు రెండవ వారంలో జరగవచ్చు

మద్రాసు, అక్టోబర్ 23—

మద్రాసు అసెంబ్లి, కేంద్ర పార్లమెంటు సమావేశాలకు అడ్డురాకుండా వుండేటట్టు ఆంధ్ర మహాసభ జరపడానికి నవంబరు ఆఖరు వారంలో లేదా డిసెంబర్ రెండవ వారంలో కాని ఏర్పాటు చేయవలసిందని గుంటూరులోని ఆహ్వానసంఘం వారిని నేడిక్కడ సమావేశమైన ఆంధ్ర మహాసభ కార్యవర్గంవారు కోరారు



అద్భుతమైనరీతి, తప్పులేని కాలము తెలియచేయుట హితమైన ధరలు
స్త్రీలు, పురుషులు వాడదగిన విశేష అందమైన చేతిగడియారములు
Trust Awco It s Tested
Guaranteed three years
ASSOCIATED WATCH CO LTD.
P O BOX 3157 BOMBAY

నపుంసకత్వము
మరియు నరముల బలహీనత
"శుక్రరాజ్"
బాగుపడుటకు ఇది నరములకు బలమునిచ్చి అంతట పాయమారిక పోగొట్టి ముఖమును, సంతోషమును యౌవనమును అధికముచేయును.
రూ 5-0-0, వి పి 0-14-0
"ఉబ్బసము"
దగ్గు జలుబు ఊపిరితిత్తుల జబ్బులు వగైరా పోగొట్టుటకు "స్వాస్-వజ్ర" క్రమంగా పూర్తి శాశ్వతముగా జబ్బు పోవును
రూ 4-0-0, వి పి 0-14-0
Bharati Oushadhalay (AP)
126,2, Hazra Road, CALCUTTA-26.

నోటీసు

షాపుస్థాన్ వల్లీపురము సందర్భములో భూముల వసూలు చేయుహక్కులు ది 31-10-1950 తేదీ సాయంకాలము 4 గంటలకు గుంటకల్లు మునిసిపల్ కమీషనరుగారిచే వరదు ఆఫీసులో వేలము వేయబడును. పూర్తివివరములు వగైరాలు మునిసిపల్ ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును పాటదార్లు రు 100/-లు డిపాజిట్టు చెల్లించిన పాటలో పాల్గొనవచ్చును

మునిసిపల్ ఆఫీసు
గుంతకలు 23-10-50 } కమీషనరు

టెండరు నోటీసు

నంద్యాల కాటన్ అండ్ గ్రౌండునట్ మార్కెట్ కమిటీ, నంద్యాల ఆర్.యస్.

తేదీ 15-11-1950 సాయంత్రము 5 గంటల లోపుగా చేరునట్లు నంద్యాల కాటన్ అండ్ గ్రౌండు నట్ మార్కెట్టు కమిటీ స్థలములో క్రింద వివరించిన కట్టడములు, వగైరా నిర్మించుటకు దిగువ సంతకము చేసినవారిచే టెండర్లు కోరబడుచున్నవి :—

(1) 124'-6 × 43'-0 కొలతలుగల గద్దెలు గుల రెండు భాగములుగా అనగా ఒక్కొక్కటి 60'×40' లోపలి కొలతలు ఉండునట్లున్నూ, వీటికిముందు 10' వెడల్పుగల వరండాయున్నూ, కాటావేయుటకు ప్లాట్‌ఫారం న్నిన్నూ పరిసరములు శుభ్రముచేయుట చదును చేయుట—మొత్తం ఎస్టిమేటు రు 49 000/-

(2) వి హె వి త్రైవ డిజైన్ నెం మేరకు 6 దొడ్లుగల పాయఖానా ఒకటి—ఎస్టిమేటు- రు 2,400/-

(3) 10' చదరము 4' లోతుగల ఎరువుగుంట కట్టుటకు రు 500/-

(4) 16' వెడల్పు—గల రోడ్లువేసి ప్రక్కలు శుభ్రపరచి చదునుచేయుట — ఎస్టిమేటు రు 500/-

షరా —(ఏ) టెండరు ఫారములు ఒక్కొక్కటి రు ౧/- క్రయమునకు కమిటీ ఆఫీసునుండి తెప్పించుకొనవలెను

(బి) ప్లానులు వగైరా ఆఫీసు పనిచేయు కాలములో కమిటీ ఆఫీసులో చూడవచ్చును.

(సి) కంట్రాక్టు షరతులు జి ఓ నం 3, (డెవలప్‌మెంటు) తేదీ 4-1-43 నే వర్తించును

(డి) కట్టడములకు కావలసిన ఇనుము ఉక్కు కమిటీవారిచే కంట్రోలు ధరలకు సప్లయి చేయబడి కంట్రాక్టు మొత్తములో తగ్గించబడును

(ఇ) ఎస్టిమేటు మొత్తములో 2% ప్రతిటెండరు వెంట నగదుగా డిపాజిటుచేయవలయును అంగీకరింపబడని టెండర్ల వారికి డిపాజిట్లు వాపసు చేయబడును

నంద్యాల
తేదీ 12-10-50 } ఏ యన్ చెట్టి.
స.

దీపావళి
విడుదల

ప్రతిభా వారి
స్వప్నసుందరి
అంజలీదేవి...జి. వరలక్ష్మి...నాగేశ్వరరావు...
శివరావు...ముక్కామల
Studio...VAUHINI
ప్రొడ్యూసర్ & డైరెక్టర్.... జి. బలరామయ్య....
డిస్ట్రిబ్యూటర్లు:
ఆంధ్ర, సీడెడ్, నైజాంలకు: పూర్ణా పిక్చర్సు లిమిటెడ్, బెజవాడ.
మైసూరు, తమిళనాడులకు తల్లం రిలీజు

NARLA VENKATESWAR RAO, at the Edited, Printed and Published by "Indian Express" Press, Old Madras Club Compound 'CLUB HOUSE' Mount Road, Madras.

Regd No M 3938 ANDHRA PRABHA, MADRAS ★ ★ ★ ★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 249
8 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు: శుక్రవారం
27-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్లవెంకటేశ్వర రావు

టిబెట్‌కు సలహా

కాన్‌బెరా అక్టోబర్ 26—

తన భూభాగంపై దండయాత్ర జరపబడేపక్షంలో టిబెట్టు మిత్ర రాజ్యసమితికి ఫిర్యాదు చేసుకోవచ్చునని ఆస్ట్రేలియా రక్షణశాఖామంత్రి ఫిలిప్ మెక్‌బ్రైడ్ అన్నాడు. టిబెట్‌లో కమ్యూనిస్టు చైనా సైన్యాలు ప్రవేశించినట్లు తమకు అధికారవార్త ఏదీ చేరలేదన్నాడు.

తూర్పు ఆఫ్రికా రక్షణకు నూతన పథకం

నైరోబి అక్టోబర్ 24—

క్రిందటివారం ఇక్కడ సమావేశమైన బ్రిటిష్ నిపుణులు తూర్పు ఆఫ్రికా నిపుణులు కలిసి తూర్పు ఆఫ్రికా రక్షణకై ఒక పథకాన్ని తయారు చేశారని నేడు తూర్పు ఆఫ్రికా హైకమిషన్ కార్యాలయం ప్రకటించింది.

ఈ పథకాన్ని అమలు జరపడానికై తూర్పు ఆఫ్రికాకు ఇంతకు ముందుకంటె ఎక్కువగా ధన వ్యయం కాగలదని కూడా దానిలో తెల్పబడింది.

టిబెట్ పై దండయాత్ర - పెకింగ్ ప్రభుత్వ ప్రకటనద్వారా ధ్రువీకరణ

పశ్చిమ సరిహద్దును బలపరచుకొనడమే తమ ప్రధాన లక్ష్యమని వివరణ

ఢిల్లీకి రూఢి వర్తమానం చేరనేలేదట

విదేశాంగ సలహాదారులతో నెహ్రూ సమాలోచనలు

పెకింగ్ అక్టోబర్ 25—

టిబెట్‌పై నేటి మధ్యాహ్నం తన సేనలు దండయాత్ర ప్రారంభించినట్టు నేడు పెకింగ్ ప్రభుత్వం ప్రకటించింది.

'టిబెట్ ప్రజ 30 లక్షల మందికి ఇంపీరియలిస్టు పీడనుంచి విముక్తి కలిగించి చైనా పశ్చిమ సరిహద్దును భద్రతా ప్రాబల్యాలను సమకూర్చుకొనే నిమిత్తం పురోగమించి టిబెట్‌లో ప్రవేశించవలసిందిగా ప్రజా సైన్యదళాలు ఉత్తరువు చేయబడ్డాయి' అని ప్రభుత్వ ప్రకటన పూర్తిపాఠంగల కరపత్రంలో వివరించబడింది.

టిబెట్‌పై సర్వాధిపత్యాన్ని పొందడానికి చైనీస్ కమ్యూనిస్టులు చేస్తున్న ప్రబల ప్రయత్నాన్ని ప్రతిఘటించగలమనే ఆశకు దలైలామా ప్రభుత్వం కడకు నీళ్లు వదులుకో గలదని ఇటీవల కొద్ది వారాలుగా టిబెట్ పరిస్థితికి సంబంధించి వస్తున్న వార్తలు సూచిస్తూనే వున్నవని లండన్‌నుంచి వచ్చినవార్తలు వ్యాఖ్యానిస్తున్నవి.

నేటి మధ్యాహ్నం వరకు "టిబెట్ విముక్తికై దండయాత్ర ప్రారంభమైనట్టు అధికార రీత్యా ప్రకటన జరిగివుండనందున టిబెట్‌పై చైనీస్ సేనలు దండెత్తినట్టు వెలువడిన వార్త పెకింగ్ వర్గాలవారికి ఆశ్చర్యం కలిగించింది.

టిబెట్‌పై దండయాత్ర ప్రారంభమైనట్టు నవ చైనా న్యూస్ ఏజెన్సీ వార్త తెల్పుతున్నట్టు విదేశాలలోని రేడియోలు ప్రకటించగా పెకింగ్ పౌరులకు ఈ వార్త తొలిసారిగా తెలిసింది. అంతే గాని నేటి మధ్యాహ్నంవరకు పెకింగ్ రేడియో గాని చైనీస్ భాషలో ప్రకటించబడే పత్రికలుగాని దానిని ప్రకటించలేదు.

ఇప్పటి నవచైనా న్యూస్ ఏజెన్సీ ఈ క్షణం వరకు ఆ వార్తను ప్రకటించనే లేదు.

సాధిక అధికారవర్గాలలో విచారించగా ఈ వార్తపై వారెట్టి వ్యాఖ్యానంచేయకపోయినప్పటికీ టిబెట్‌పై సైనికచర్యకు ఉత్తరువులు జారీచేయ

(మిగతా 2 వ పేజీకొ)

రూపాయి విలువ తగ్గింపు ఫలితం — ఎగుమతులలో పెరుగుదల

న్యూఢిల్లీ అక్టోబర్ 26—

స్టర్లింగ్ విలువ తగ్గించబడిన తరువాత ఇండియా ఎగుమతుల వ్యాపారం దాదాపు నూరుకోట్ల రూపాయలవరకు పెరిగిందని, 1950 ఆగస్టునాటికి లభ్యమైన వివరాలనుబట్టి తెలుస్తున్నది.

శనివారంనాడు న్యూఢిల్లీలో ఎగుమతుల సలహా సంఘం సమావేశం జరిగినప్పుడు ఈ విషయాన్నిగురించి ముఖ్యంగా పరిశీలించబడుతుందట కూడా.

ఇండియా ఎగుమతుల వ్యాపారంకాతాలను పరిశీలిస్తే స్టర్లింగ్ విలువతగ్గించిన నాటినుంచి ఎగుమతులు పెరిగినట్టు గత ఏడాది ఇదేకాలంతో పోల్చిచూడగా స్పష్టమవుతున్నది.

1949 అక్టోబరునుంచి 1950 ఆగస్టునాటికి ఇండియానుంచి 408 కోట్ల రూపాయల సరుకులు ఎగుమతి జరిగింది. ఆ కిందటి ఏడాది ఇదే కాలంలో [illegible]60 కోట్ల రూపాయల విలువగల సరుకుల ఎగుమతి జరిగినవి.

మారక సౌలభ్యంలేని ప్రాంతాలకు గత ఏడాది 89 కోట్ల రూపాయల సరుకు ఎగుమతి కాగా ఈ సంవత్సరం 128 కోట్ల రూపాయల సరుకు ఎగుమతి జరిగింది.

మారక సౌలభ్యంగల ప్రాంతాలకు గత ఏడాది 271 కోట్ల రూపాయల విలువగల సరుకు ఎగుమతి కాగా ఈ ఏడాది 331 కోట్ల రూపాయల సరుకు ఎగుమతి జరిగింది.

స్టర్లింగ్ విలువ తగ్గించక పూర్వం నెలకు సరాసరిని 33 కోట్ల రూపాయల సరుకు ఎగుమతి కాగా ఇప్పుడు 4? కోట్ల రూపాయల సరుకు ఎగుమతి జరిగింది.

ఈ పెరుగుదలకు ఈ కింది కారణాలు చెప్పబడుతున్నవి.

కొన్ని సరుకుల ఎగుమతి మొత్తాలు పెరగడం కొన్నిసరుకుల ధరలు హెచ్చడం.

ముఖ్యంగా టెక్స్‌టైల్సు ఎగుమతులు 60 కోట్ల రూపాయలవరకు పెరిగినవి.

ఎక్కువగా పెరిగిన సరుకులు (1) సుగంధ ద్రవ్యాలు (2) పొగాకు (3) మైకా (4) చర్మాలు, తోళ్లు (5) వేరుసెనగపప్పు (6) పత్తి వేస్టు (7) నూలుసరుకులు (8) టీ

మారక సౌలభ్యంకల ప్రాంతాలన్నింటిలోనూ కరెన్సీ విలువ తగ్గించారు కనక మన రూపాయి విలువ తగ్గించినా ఈ ప్రాంతంలో వ్యాపారం పెరగడం సులభసూచన అని, మారక సౌలభ్యం లేని ప్రాంతాలలో ఎగుమతులు దిగుమతుల విలువకు ఎరిపోవడం కూడా మన విదేశ వాణిజ్యం పోషణానికి నిదర్శనమని అధికార వర్గాలు చెబుతున్నవి.

మారకం రేటు తగ్గించని దేశాల సరుకులతో పోటీ పడుతున్నా రూపాయి మారకం రేటు తగ్గింపువల మన సరుకులు విదేశ మార్కెట్లలో ఎక్కువగా అమ్ముడుపోయి విదేశ వాణిజ్యం బడ్జెట్‌లో ఆదాయం నానాటికి పెరుగుతున్నది.

ఈ విషయాలన్నింటిని 28 వ తేదీన వాణిజ్యశాఖామంత్రి శ్రీప్రకాశ అధ్యక్షతను న్యూఢిల్లీలో సమావేశమౌతున్న ఎగుమతుల సలహా సంఘం పరిశీలిస్తుందని తెలుస్తున్నది.

విదేశ వాణిజ్య ప్రాముఖ్యం

మంత్రి శ్రీప్రకాశ వివరణ

జయపూర్ అక్టోబర్ 2—

దేశ ఆర్థిక వ్యవస్థను గట్టి పునాదుల పరాలంటే ఎగుమతులు దిగుమతుల వ్యాపారంలో నష్టంరాకుండా చూచుకోవలసిన అవసరాన్ని కేంద్రప్రభుత్వం వాణిజ్యశాఖ మంత్రి నేడిక్కడ నొక్కి వక్కాణించారు.

జయపూర్ వాణిజ్యమండలి ఆరవవార్షిక సమావేశానికి ఆయన ప్రారంభోపన్యాసంచేస్తూ పరిస్థితులలో విదేశ ఆర్థిక సాంకేతిక సహాయంమీద దేశం ఆధారపడక తప్పదనికూడా పేర్కొన్నారు.

దేశవిభజనకు పూర్వం పారిశ్రామికాభివృద్ధికి చేసిన ఏర్పాట్లు విభజనానంతరం ఛిన్నాభిన్నం కావడంవల తిరిగి కొత్తఏర్పాట్లు చేసుకోవలసి రావడంతో అన్నీ చిక్కులుగానే కనిపిస్తున్నవని అన్నారు.

చదువుకున్నవారు స్వదేశీ సరుకుల మీద కంటె విదేశీ సరుకుల ఎడల మోజు చూపడాన్ని ఆయన విమర్శించారు.

వ్యాపారస్థులు సంఘ క్షేమాన్ని దృష్టిలో వుంచుకొని పరకం చేయ నప్పుడు ప్రజల అభిమానాన్ని కోల్పోగల ప్రమాదం కలదని హెచ్చరిక చేశారు కూడా.

మంచూరియాకు కేవలం 18 మైళ్లలో దక్షిణ కొరియన్ సేనలు

టోకియో, అక్టోబర్ 26—

దక్షిణ కొరియన్ సైనికులు మంచూరియన్ సరిహద్దుకు 18 మైళ్ళ దూరంలో కోజాంగ్‌నుంచి నెదు సరిహద్దు దిశగా పురోగమిస్తున్నారు. వారు కోజాంగ్‌ను నిన్న ప్రొద్దుపోయిన పిమ్మట వశపరుచుకున్నారు.

ఈసారి దక్షిణ కొరియన్ సైనికులు వశపరుచుకోదలచిన లక్ష్యం యంగ్‌సాంగ్‌డన్ అనీ, ఇది మంచూరియా సరిహద్దులోని యాలూ నదికి పన్నెండు మైళ్ళలో కలదనీ ఒక అమెరికన్ సైనిక కార్యాలయ ప్రతినిధి చెప్పాడు.

పైన పేర్కొన్న ఆరవ దక్షిణకొరియన్ డివిజన్ సైనికులు తను ప్రకటనచేసే సమయానికి ఎంతదూరం వెళ్ళివుంటారో తనకు వర్తమానం అందలేదని అతడన్నాడు. కాని వారిని ఉత్తర కొరియన్లు ప్రతిఘటించడం లేదని చెప్పాడు.

నేటి మధ్యాహ్నానికే దక్షిణ కొరియన్లు మంచూరియా సరిహద్దును చేరగలరని నిన్న ఒక అమెరికన్ ప్రతినిధి జోస్యం చెప్పాడు.

ఆరవ దక్షిణ కొరియన్ డివిజన్‌కు చెందిన మరొకదళం అన్‌జంగ్‌కు వాయవ్యంగా ఆరు మైళ్లదూరంలోగల ప్రాంతాన్ని చేరుకున్నది. ఇది ప్యాంగ్‌యాంగ్‌కు ఈశాన్యదిశలో 70 మైళ్ళ దూరానవున్నది.

ఆలిండియా వర్కింగ్ జర్నలిస్టుల సమావేశంలో పాల్గొనడానికి జలంధర్ వర్కింగ్ జర్నలిస్టులు ఇద్దరు సభ్యులను, పదుగురు పరిశీలకులను పంపిస్తున్నారు.

డేనిష్ మంత్రివర్గం రాజీనామా

వెన్న రేషనింగ్ సమస్యపై పార్లమెంటులో ఓటమి ఫలితంగా

కోపెన్‌హేగన్, అక్టోబర్ 26—

డెన్మార్క్ పార్లమెంట్ ప్రతినిధుల సభలో ప్రభుత్వపక్షం నాలుగువోట్ల మెజారిటీతో ఓడింపబడిన కారణంగా నేటిఉదయం డేనిష్‌మంత్రివర్గం రాజీనామాచేసింది.

హెర్‌హాన్ హెన్‌టాఫ్ట్ నాయకత్వంక్రింద నేటివరకు పదవిలో వున్న ఈ మైనారిటీవర్గ ప్రభుత్వం 1937 లో స్థాపించబడింది.

ప్రెసిడెంట్ ట్రూమన్ చతుస్సూత్ర ప్రణాళిక కింద ఇరాక్ దేశం ఐదు పది లక్షల డాలర్ల సహాయాన్ని పొందనున్నదని ఏ టి ఐ విలేకరి వ్రాస్తున్నారు.

నేడే విడుదల

టి. యన్. టి. వారి

అదృష్టదీపుడు



శ్రీరామా ★ విజయవాడ
మినర్వా ★ విశాఖపట్నం
మినర్వా ★ కాకినాడ
బృందావన్ ★ మచిలీపట్నం
సత్యనారాయణ ★ తెనాలి
రాధాకృష్ణ ★ గుంటూరు
గోపాలకృష్ణ ★ ఏలూరు
మినర్వా ★ రాజమండ్రి
స్టార్ ★ బళ్లారి
మినర్వా ★ విజయనగరం

సూర్యకుమారి.. రామశర్మ
పద్మ... ముక్కామల... అడ్డాల
చిట్టి .సీత... వెంకటేశ్వరరావు.

డైరెక్టర్ .... ఎస్. సౌందరరాజన్

చమ్రియా రిలీజ్

చూడండి! దదవండి!!
ఆదియు అంతమును నేనే. వర్తమాన భూత భవిష్యత్కాలములలో ఉండువాడను నేనే సర్వాధికారియు దేవుడున ప్రభువు నేను విచ్చుచున్నాడు. మనలను ప్రేమించుచు తన రక్తమువలన మన పాపములనుండి మనలను విడిపించినవాడు ఆయనే ఈ వార్త నమ్మి సమాధానము పొందండి.
ప్రక 1; 5, 8.



నయాని టాకీస్ (బనావరం)
2 వ వారానికి పొడిగింపబడినది
శుక్ర శని, ఆదివారములు 3 ఆటలు
మధ్యాహ్నం 2-30 సా॥ 6 అండ్ 9-30.
ప్రభాస్‌వారి మొదటి రాత్రి
నటీనటులు - జి వరలక్ష్మి-శివరావు-నారాయణరావు



ప్రపిటచెందిన బ్లాక్ ఆయిల్ నెం 55) రు

ఉపశాంతం

దీలక్కు వాడడంవల్ల నెరసిన కురులు శాశ్వతంగా నల్లపడతాయి జుట్టు రాలిపోవడం ఆపడమే కాకుండా అందమైన విడుపాటి ఉంగరాల జుట్టు పెరగడానికి తోడ్పడుతుంది బట్టతలను నివారించును మెదడుకు చల్లదనాన్ని చేకూర్చుతుంది. మూవాసన కలది. ఒక సీసా వెల రూ 1-15-0 లు పూర్తికోర్సు మూడు సీసాలు రూ 5-0-0 లు ఈ నూనెనుగురించి ప్రజలలో ప్రచారం చేసేందుకై సేము ఒక అందమైన ఫ్యాన్సీ గడియారాన్ని, రెండు అమెరికన్ వ్యాగోల్డు ఉంగరాలు, ఒక లాకెట్ చెయిను, ఒక సీసా కొనేవారికిన్ని. మూడు సీసాలు కొనేవారికి 4 అందమైన ఫ్యాన్సీ చేతిగడియారాలు, 4 గాజులు, 2 వుంగరాలు, పంపబడును. మీకు నచ్చక పోతే సొమ్ము వాపసు చేస్తాము
NAVJIWAN PHARMACY (APM)
Azadnagar, Amritsar,

కావలెను
గ్యారంటీ చాయగల సిల్కు చీరలు అమ్ముటకు ఏజంట్లు కావలెను ఆర్డరు పుస్తకము శాంపిల్సు ఉచితంగా పంపబడును. వలయువారు నేడే వ్రాయుడు
WESTERN TEXTILES,
LUDHIANA (14)

కావలెను
ఒక సెకండరీ ట్రయిండుటీచరు; ఒక హయ్యరుగ్రేడ్ ట్రయిండుటీచరు సంగీతము ఇతర సర్టిఫికెట్లుతోసహా;- జీతము స్కేలు + రు 5/- + కరువు బత్యము మేనేజరు శ్రీ వీరభద్రవిద్యాలయం. ఎయిడెడ్ హయ్యర్ ఎలిమెంటరీ స్కూలు పీఠాపగరం.

నోటీసు

మదనపల్లెతాలూకా అగ్రహారంగ్రామం మజరా రెడ్డి వారిపల్లెలో యుండే తాతగారి వెంకటరెడ్డి కుమారుడు రాఘవరెడ్డి అయిన నేను యిందువల్ల యావన్మందికి తెలియచేయడం యేమంటే ?

నాకు సుబ్బారెడ్డి అను అవిభక్త సహోదరుడు యున్నాడు. అతనికి పుట్టిన తరువాత అనగా పుట్టిన 4 లేక 5 సం॥ల నుండి బుద్ధిస్థిమితం లేక ప్రపంచ జ్ఞానంలేక యీ సరికియున్నాడు ప్రపంచ జ్ఞానంలేని నా తమ్ముడు సుబ్బారెడ్డి వల్ల యెవ్వరైనా యేదైనా కాగితములు, దస్తావేజులు వ్రాసుకున్న అవి చెల్లనేరవని యిందు మూలకముగా యావన్మందికి తెల్పడమైనది.

రెడ్డివారిపల్లె 12-8-50 } తాతగారి రాఘవరెడ్డి వ్రాలు

ప్రకటన
హైదరాబాదుస్టేట్, నరసంపేటలో మా దినపత్రికలు ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ అమ్ముటకు ఏజెంటు కావలెను
మేనేజరు

శ్రీ సి. రాజగోపాలాచారి

మద్రాసు, అక్టోబర్ 26—
ఇండియా ప్రభుత్వంలో పోర్టుఫోలియోలేని మంత్రి శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారి ఢిల్లీ ప్రయాణం రేపటికి వాయిదా వేయబడింది.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారంగల ఆంధ్రదినపత్రిక
1950 అక్టోబరు 27, శుక్రవారం

తొందరపాటు

టిబెట్‌పై దండయాత్ర రేపో, మాపో ప్రారంభం కానున్నట్టు కొన్ని మాసాల ఈమధ్య చాలాసార్లు వార్తలు వచ్చాయి అసలు దండయాత్ర ప్రారంభమైనట్టే కూడా కొన్నిసార్లు వార్త లందినవి. పెకింగ్ సేనలు టిబెట్ సరిహద్దుల లోపలికి ముప్పైమైళ్ళవరకు చొచ్చుకు వచ్చినట్టుగా కలకత్తాలో పుకారు పుట్టినట్టు రెండు, మూడు వారాలనాడే అక్కడి "ఆంధ్రప్రభ విలేకరి వ్రాశాడు. 'ఇదుగో తోడేలు-అదుగో తోడేలు" అని ఇన్నిసార్లు ఉత్తికేకలు పెట్టబడినవి కనుకనే, టిబెట్‌పై దండయాత్ర ప్రారంభమైనట్టు నిన్న "న్యూచైనా న్యూస్ ఏజన్సీ" ద్వారా తెలుస్తున్నట్టు వార్త రాగా, దాని నిజానిజాలను శంకించడం జరిగింది.

కాని, పెకింగ్ ప్రభుత్వమే ముట్టడి ప్రారంభమైనట్టు ఇప్పుడు స్వయంగా ప్రకటించినందున ఈ విషయమై మరి సందేహానికి ఆస్కారం లేదేమో!

ఇరవయ్యో శతాబ్దపు ప్రపంచ రాజకీయ పరిణామాల ధాక టిబెట్‌కు తప్పకపోతున్నా, అది ఇప్పటికీ పదవ శతాబ్దంలో బ్రతుకుతున్న దేశమని చెప్పవచ్చు అందువల్లనే దాన్ని గురించిన వర్తమానాలు దాని పొరుగున వున్న మనకైనా సరిగా తెలియవు టిబెట్ నాలుగు మూలలు తిరిగి చూచినవారు మన దేశంలో పదిమందైనా కలరో, లేరో; ఇప్పటి దండయాత్రను గురించి పెకింగ్ చెబుతున్న మాట తప్ప మనకు మరే సమాచారం లేనే లేదు. ఇప్పటికైనా, అసలు దండయాత్ర ప్రారంభం కాలేదేమోనని కొందరు అంటుండగా, ఎప్పుడో మొదలై వుండవచ్చునని మరికొందరు అంటున్నారు.

ఏమైనా, ప్రస్తుతం ఈ దండయాత్రకు పెకింగ్ ప్రభుత్వం ఏయే కారణాలపై ఉత్తరువు వేసిందీ ఊహించుకొనడం సులభమే

మంచూ సామ్రాజ్యం మహోచ్ఛస్థితి తర్వాత చైనా ఏక ప్రభుత్వం కిందికి రావడం ఇప్పుడే జరిగింది చైనా నడిగడ్డలో అంతర్భాగాలుగా పరిగణించబడిన వాటిలో నేడు పెకింగ్ ప్రభుత్వాధిపత్యం కిందలేని భూభాగాలు ఫార్మోజా టిబెట్టులే ఇందువల్ల ఈ రెండింటిపై కూడా తిరిగి తన పతాక యెగరాలని పెకింగ్ తాపత్రయపడుతున్నది.

ఈ మధ్యలో కొన్ని శతాబ్దాల పాటు అంతర్యుద్ధాలకు, విదేశ దండయాత్రలకు, రక్తపాతానికి, దుర్భిక్షానికి, ఘోరావమానాలకు లోనుగావలసి వచ్చినందున, ఆసియా ప్రజలకు—వారు ఇండియా వారైనా, చైనా వారైనా, మరొక దేశంవారైనా గడచింది "స్వర్ణ యుగం" అనే పరమ విశ్వాసం వుండడం సహజం. మంచూ సామ్రాజ్యపు రోజులను గురించి చైనా ప్రజాసామాన్యానికి ఎంతో భక్తి గౌరవాలున్నందునే, ఆనాటికీ నాటికి తిరిగి అంతటి ప్రభుత్వం ఏర్పడిందన్న ఘనతకు తాను పాత్రం కావాలన్న బలవత్తరమైన కోర్కె పెకింగ్‌కు వుండడం సహజం.

కమ్యూనిస్టులు మంచూ ప్రభుత్వ కేంద్రాన్నె తమ రాజధానిగా చేసుకోడం ఈ కోర్కెవల్లనే; మంచూ సామ్రాజ్యాధిపతుల దివ్య హర్మ్యాలను తమ ప్రభుత్వ కార్యాలయాలుగా చేసుకొని వుండడం ఈ కోర్కెతోనే, ఫార్మోజా, టిబెట్‌లను జయించగోరడం కూడా ఈ కోర్కెతోనే. (ఫార్మోజా విషయంలో మరొక కారణం కూడా కలదను కోండి చాంగ్ కై-షేక్ అక్కడున్నంతవరకు చైనా నడిగడ్డకు ఫార్మోజా పక్కలో బల్లెమే)

పైగా, ఈ విషయంలో సోవియెట్ రష్యా పెట్టిన వరవడి వుండనే వున్నది. మాస్కో సోవియెట్ యూనియన్‌కు రాజధాని, జార్ చక్రవర్తుల మహాప్రాసాదం సమూహం—క్రెమ్లిన్—సోవియెట్ కేంద్ర ప్రభుత్వం స్థానం; కేథరిన్ ది గ్రేట్, పీటర్ ది గ్రేట్ సోవియెట్ ప్రజలకు (ముఖ్యంగా జాతీయ స్వాతంత్ర్యానికి జర్మనీ వల్ల గత యుద్ధంలో ప్రమాదం సంభవించినప్పుడు) జాతీయనాయకులు.

టిబెట్ చరిత్రనంతటినీ ఇప్పుడిక్కడ త్రవ్వి పొయ్యవలసిన పని లేదుగాని, కొన్ని ప్రధాన విషయాలను పేర్కొనాలి. క్రీస్తుశకం 17 వ శతాబ్దం చివరికి టిబెట్ చైనాలో కేవల మొకరాష్ట్రం (దక్షిణాదిరాష్ట్రం) అయింది. అయితే, చాలాదూరాన వున్నందున—ఎంత మాత్రం అందుబాటులో లేనందున—టిబెట్‌లో చైనా పరిపాలన ఆదినుంచీ నామమాత్రమే. టిబెట్ పేరుకు చైనాకు సామంతరాజ్యం; కాని, పూర్తిగా స్వపరిపాలనాధికారం వున్న రాజ్యం.

ఈ యేర్పాటుకు ఈ శతాబ్దంలో రెండుసార్లు మాత్రం విఘాతం వచ్చింది. 1912 లో మంచూ సామ్రాజ్యం పతనం చెందినప్పుడు మొదటిసారి; 1949 లో చాంగ్ కై-షేక్ చైనా నడిగడ్డపై నుంచి పారిపోయినప్పుడు రెండవసారి.

ఇప్పుడైనా కొత్త చైనా అధిపత్యాన్ని నామమాత్రంగా గుర్తించడానికి టిబెట్ సిద్ధమే. తమతో రాయబారాలకు రమ్మంటే టిబెట్ ప్రతినిధులు రానేవచ్చారు ఢిల్లీలో కాక, పెకింగ్‌లో రాయబారాలు జరగాలంటే, అక్కడికే ప్రయాణమైనారు. దండయాత్ర వార్త విని, ప్రయాణాన్ని ఆపుకోలేదు.

ఇక, శాంతిమైనా టిబెట్ స్వపరిపాలనాధికారానికి విఘాతం కలిగించమంటున్నారు. అయినప్పుడు పెకింగ్ ప్రభుత్వంవారు దండయాత్రకు ఉత్తరువు చేయవలసిన అగత్యమేమి కలిగింది? గోటితో గిల్లివేయదగ్గదానికి గొడ్డలిని ఉపయోగించడం తెలివిగల పని అనిపించుకుంటుందా?

మా అభిప్రాయంలో టిబెట్‌పై దండయాత్ర జరగడం తెలివి తక్కువతో కూడిన తొందరపాటే!

కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘం చర్చ

శుక్రవారంనాడు జరగకపోవచ్చునట

లేక్‌సక్సెస్, అక్టోబరు 25—
కాశ్మీర్ సమస్యపై భద్రతాసంఘం ఈవారంలో చర్చలు జరపగలదనే విషయంపై మిత్రరాజ్యసమితి ఉద్యోగులు అనుమానాలను ప్రకటిస్తున్నారు

ఏమైనప్పటికి ఈ నెలాఖరులోగా కాశ్మీర్ సమస్యను చర్చకు తీసుకొని రావడానికి కృషి జరుగుతుందట.

(7 వ కాలం తరువాయి)

టిబెట్ ప్రభుత్వం పంపుతున్న రాయబారవర్గం వారు నేటి వుదయం ఇక్కడికి న్యూఢిల్లీ నుంచి వచ్చారు కలకత్తా నుంచి వారు విమానంలో హాంగ్‌కాంగ్‌కు బయలుదేరుతారు

టిబెట్ రాయబారవర్గంవారు రేపు కాలింపాంగ్‌కు వెళ్ళి తమ సామగ్రిని తీసుకొని, తిరిగి కలకత్తాకు వారం రోజులలో రాగలరు

ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరికి ఇంటర్వ్యూ చెప్పుగా టిబెట్ షకబా ఇంకా క్రింది విధంగా అన్నాడు:

'కాలింపాంగ్‌లో నేను వుండగా లాసానుంచి ఏ వుత్తరువైనా రాగలదని నేను అనుకోవడం లేదు

టిబెట్ విముక్తి' చైనీస్ కమ్యూనిస్టులు ముట్టడి జరిపారనే వార్తను అతడు మొదట సందేహించాడు

చైనీస్ కమ్యూనిస్టు ముట్టడి వార్తను సందేహించడం అవివేకం కాజాలదని టిబెట్ రాయబారవర్గంలోని మరొక ప్రతినిధి అన్నాడు

పెకింగ్‌తో సంభాషణలలో టిబెట్ ఎటి వైఖరి అవలంబించవలెనో వెల్లడించడానికి షకబా నిరాకరించాడు



కార్యకారణ సంబంధం

సంపద ఎక్కువై ఆస్ట్రేలియా బాధపడుతున్నదని, ఆస్ట్రేలియన్ హై కమీషనర్ మిస్టర్ హెచ్ ఆర్ గోలన్ ప్రకటించాడు ('నేషనల్ హెరాల్డ్' సౌజన్యంతో)

"దురాక్రమణ దారులపై యాటంబాంబు ప్రయోగం నేరంకాదు"

రాజకీయ సంఘంలో ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి వాదం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 25—
ఆస్ట్రేలియా విదేశాంగ మంత్రి మిస్టర్ పెర్సీ స్పెండర్ నేడు మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘంలో, సోవియెట్ ప్రతిపాదనపై ఉపన్యసిస్తూ దురాక్రమణకు వ్యతిరేకంగా యాటంబాంబును ప్రయోగించడం నేరంకాదని అన్నాడు

యాటంబాంబును ఉపయోగించడం మానవజాతికి ఘోరమైన అపచారం కాగలదని మిత్రరాజ్యసమితి ప్రకటించవలసివున్నదని సోవియెట్ రష్యా చేసిన ప్రతివాదనను గురించి ప్రస్తావించి మిస్టర్ స్పెండర్ ఇలా అన్నారు: 'వాస్తవ పరిస్థితి అసలు ఇది కాదు అన్నింటిలోకి అతి విశృంఖలమైన అపచారం దురాక్రమణకు పూనుకోవడం అందుచేత దురాక్రమణకు పూనుకున్న వారిపై యాటంబాంబును ప్రయోగించడం నేరం కాదు."

"సర్వమాణుశక్తితోబాటు సకల విధము లయిన ఆయుధాల ఉపయోగాన్ని కంట్రోల్ చేసే సమస్యకు ప్రెసిడెంట్ ట్రూమన్ ఒక కొత్తపరిష్కార మార్గాన్ని చూపాడు."

ప్రెసిడెంట్ ట్రూమన్ నిన్న జనరల్ అసెంబ్లీలో ఉపన్యసిస్తూ ఇదివరలో ప్రతిష్టంభన ఏర్పడి జడమై పోయిన రెండు పరమాణుశక్తి కమిషన్లను ఒకటిగా రూపొందించి యాటంబాంబుతో సమస్త విధ ఆయుధాలను కంట్రోల్ చేసే సమస్యను గురించి కొత్తగా ఆలోచించవలసి వున్నదని సూచించిన సంగతి పాఠకులకు విదితమే

ప్రపంచ రాజ్యాలన్ని తమ ఆయుధాలను మొత్తంమీద మూడో వంతుకు తగ్గించి వేయాలని సోవియెట్ యూనియన్ చేసిన ప్రతిపాదనను ఆస్ట్రేలియా ప్రతినిధి నిరాకరించాడు

ఇటాలియన్, గ్రీకు, డచ్ ప్రతినిధులు ప్రసంగిస్తూ రష్యన్ తీర్మానానికి తాము వ్యతిరేకంగా వోటి చేయగలమని స్పష్టం చేశారు

హాలెండు ప్రతినిధి ప్రసంగిస్తూ దురాక్రమణకు వ్యతిరేకంగా తక్షణమే సమష్టి చర్యలు తీసుకోబడాలని డచ్ ప్రజలు వాంఛిస్తున్నారని అన్నాడు

మరొక క్రొత్త యుద్ధం కోసం జరుగుతున్న ప్రచారాన్ని నిరసించవలెనని దురాక్రమణ జరపడానికి యాటం ఆయుధాలను ఉపయోగించడాన్ని విసర్జించాలని ప్రభుత్వాలను మార్చడానికి ఇతర ప్రభుత్వాల జోక్యాన్ని నిరసించ వలసిందని బొలీవియా ప్రతిపాదించిన తీర్మానంలో పేర్కొనబడింది

రాజకీయ సంఘం సమావేశం నేటిసాయంత్రం వరకు వాయిదా పడింది

అట్లాంటిక్ రాజ్యాల ఆయుధ పునర్ధారణ

ఖర్చు కేటాయింపుకు ఉపసంఘ నియామకం

లండన్, అక్టోబర్ 24—
మూడు సంవత్సరాల ఆయుధ పునర్ధారణ కార్యక్రమ నిర్వహణ వ్యయభారాన్ని కేటాయించడం విషయమై ఎన్నెందుమంది ప్రతినిధులతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచెయ్యడానికి అట్లాంటిక్ కౌన్సిల్ ప్రతినిధులు నేడు ఇక్కడ నిర్ణయించారు

ఈ 12 మంది ప్రతినిధుల ఉపసంఘం త్వరలోనే పారిస్‌లో సమావేశం కాగలదు

అట్లాంటిక్ ఒడంబడికకు సంబంధించిన రక్షణ సైనిక సమష్ఠం సమావేశాలకు ఈవారంలో అమెరికన్ ప్రతినిధి మిస్టర్ చార్లెస్ స్పోఫర్డ్ వరోక్షంలో బెల్జియం రాయబారి అధ్యక్షత వహించాడు

అట్లాంటిక్ కౌన్సిల్ ప్రతినిధుల (విదేశాంగ మంత్రుల డిప్యూటీలు) నవంబర్ ఏడవ తేదీవరకు సమావేశం కారు.

రాకడ: పోకడ

మద్రాసు అక్టోబర్ 6—
మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి ఎస్ కుమారస్వామిరాజాగారు మదనపల్లినుంచి నేటివుదయం యిక్కడకు తిరిగివచ్చారు

టిబెట్టుపై దండయాత్ర

(1 వ పేజీ తరువాయి)

బడినటుమాత్రం వారు సూచనప్రాయంగా తెలియజేశారు వీటి నన్నింటినిబట్టి దండయాత్రవార్త ప్రకటన సందర్భంలో పరస్పర సమన్వయం లేకుండా ఏదో గందరగోళం జరిగివుంటుందని భావించబడుతున్నది

ప్రతిఘటించడానికి దలైలామా అశక్తత

లండన్ అక్టోబర్ 25—
టిబెట్‌లో పరిస్థితికి సంబంధించి ఇటీవల కొన్ని వారాలుగా లండన్ చేరుతున్న వార్తలన్నీ కూడా టిబెట్‌పై సర్వాధిపత్యాన్ని సంపాదించడానికి చైనీస్ కమ్యూనిస్టులు చేస్తున్న ప్రయత్నాలను ప్రతిఘటించగలననే ఆశను దలైలామా ప్రభుత్వం పీక్షి వదలుకున్నట్టే సూచిస్తున్నవి.

తన దేశంపై పాశ్చాత్య రాజ్యాలు శీతకన్ను వేసినటు తాను భావిస్తున్నానని టిబెట్ రీజెంటు టాక్ర రింపోషా (వయస్సు 73 ఏళ్లు) గడచిన సెప్టెంబర్‌లో తాను పంపిన కొన్ని ప్రయివేటు టెలిగ్రాములలో స్పష్టంచేశాడు.

పెకింగ్ ప్రభుత్వాన్ని తాము గుర్తిస్తున్నట్టు ఇండియా ప్రభుత్వం, బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించడానికి ముందు లండన్‌లోని యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాకు వ్యక్తిగతంగా పంపిన టెలిగ్రాంలో రీజెంటు ఇలా పేర్కొన్నాడు:

సమస్త రాజ్యాలవారు మాకు సహాయపడతారని ఆశించాను టిబెట్ సర్వస్వతంత్రమైన దేశం ఇరుగుపొరుగు దేశాలతో మాకెట్టి శత్రుత్వంలేదు మేము తటస్థ విధానాన్ని అనుసరిస్తున్నాము ఇకముందు సయితం తటస్థంగానే వుండదలిచాము కూడా "

ఇప్పుడు టిబెట్‌ను చైనీస్ కమ్యూనిస్టు రిపబ్లిక్‌లో విలీనం గావించుకోవడమే తమ ఆశయమని పెకింగ్ ప్రభుత్వం మరొకసారి స్పష్టంగా ప్రకటించినందున, టిబెట్‌కు సాధ్యమైనంతగా స్వపరిపాలనాధికారాన్ని నిలబెట్టడానికి ప్రస్తుతం రీజెంటు తగుమార్గాలనుగురించి యోచిస్తున్నాడని డిక్కడచేరిన వార్తలు తెల్పుతున్నవి

(యు పి ఏ)

టిబెటన్ ప్రతినిధి వర్గం

న్యూఢిల్లీ, అక్టోబర్ 25—
టిబెటన్ ప్రతినిధివర్గంవారు నేటివుదయం ఇక్కడనుంచి కలకత్తామీదుగా కాలింపాంగ్‌కు బయలుదేరివెళ్లారు

ఢిల్లీకి రూఢి వర్తమానం ఇంకా చేరలేదట

తాజా పరిస్థితిపై నెహ్రూ సమాలోచనలు

న్యూఢిల్లీ అక్టోబర్ 26—
"టిబెట్‌కు విముక్తి కలిగిస్తున్నట్టు పెకింగ్ నుంచి వెలువడిన ప్రకటనతప్ప ఇండియా ప్రభుత్వానికి టిబెట్ పరిస్థితిపై నేరెక్టిసమాచారం అందలేదని ఇండియా విదేశాంగ శాఖావర్గాలద్వారా నేడు తెలుస్తున్నది. లాసాలోని ఇండియా ప్రతినిధి వర్గం నుంచి పెకింగ్‌లోని ఇండియా రాయబారి కార్యాలయంనుంచి ఈ విషయమై రాగల సమాచారం కోసం వారు ఎదురుచూస్తున్నారట.

ఈలోగా, తాజా పరిస్థితిని గురించి ప్రధాని పండిట్ నెహ్రూ నేడు విదేశాంగశాఖ సలహాదారులతో సంప్రదింపులు జరిపారు పరిస్థితి స్పష్టపడేవరకు ఇండియా ప్రభుత్వం ఈవిషయమై ఎట్టి ప్రకటన చేయబోదని తెలుస్తున్నది

లాసావైపు పెకింగ్ సేనలు పురోగమిస్తున్నటు విదేశీయ పత్రికలు ఈ మధ్య తరచు ప్రకటిస్తూనే వున్నవి కాని తీరా విచారణ జరిపినమీదట అవన్నీ నరియైన వార్తలు కావని తేలుతూ వచ్చింది ఎనిమిది రోజులక్రిందట దండయాత్ర ప్రారంభమైనట వార్త వెలువడింది. కాని ఇండియా ప్రభుత్వం ఈ విషయమై పెకింగ్‌ను ప్రశ్నించగా అది అసత్యమని విశదమైంది

ఇప్పుడైనా పెకింగ్‌సేనలు నేరుగా టిబెట్‌లో ప్రవేశించాయా లేక ఇంకా వివాదగ్రస్తమైన సికాంగ్ ప్రాంతంలోనే విన్యాసాలు జరుపుతున్నవా అనే విషయం స్పష్టంగా తెలియడం లేదని అధికారవర్గాలు అంటున్నారు

కాగా టిబెట్‌కు విముక్తి కలిగించడానికి తాము సంప్రదించు కొన్నట్లు పెకింగ్ ఎప్పుడే ప్రకటన చేస్తున్న సంగతి అందరకు తెలిసినదే ఈ సమస్య సాయుధ సంఘర్షణకు తావు లేకుండా శాంతియుతంగా పరిష్కరించబడాలన్నదే ఇండియా ప్రభుత్వం ఆశయం

టిబెట్‌పై చైనీస్ సేనల దండయాత్ర ప్రారంభంకావడంగాని టిబెట్ రక్షణార్థం అక్కడ చైనీస్ సేనలు నిల్పబడడంగాని జరిగినట్లయితే కొత్త పరిస్థితి ఒకటి ఉత్పన్నం కాగలదని రాజకీయ పరిశీలక వర్గాలవారు భావిస్తున్నారు అయితే టిబెట్ చైనాలో అంతర్భాగమేనని చైనా ప్రకటిస్తున్నప్పటికి టిబెట్‌కు స్వపరిపాలనాధికారం ప్రతిపత్తి లేదనక పోవడం ఒక సుగుణమేనని వీరు భావిస్తున్నారు

టిబెట్‌పై దండయాత్ర ప్రారంభమైనట్టు ఇంతవరకు తమకేమీ వర్తమానం అందలేదని ఇక్కడి చైనీస్ రాయబారి కార్యాలయానికి చెందిన ఒక ప్రతినిధి నేడు విలేకరులకు చెప్పారు

టిబెట్‌కు తూర్పుగా వున్న ఎక్సిను సికాంగ్ రాష్ట్రంలో పరిమితంగా సేనలు తరలించబడుతున్నట్టు మాత్రమే ఢిల్లీకి చేరిన వార్తలు సూచిస్తున్నవి

టిబెట్‌కు సంబంధించి 1914 లో ఇండియా చైనాల మధ్య జరిగిన సంధిలో అంగీకరింపబడిన సరిహద్దులోని సికాంగ్ ప్రాంతంపై సర్వస్వతంత్రాధికారం విషయం అస్పష్టంగా విడిచిపెట్టబడింది జనసంఖ్య అత్యల్పంగా వుండే ఈ పర్వత ప్రాంతంపై సర్వస్వతంత్రాధికారం తనకు కలదంటే తనకు కలదని చైనా టిబెట్ కూడా వాదులాడుతున్నవి

ఈ ప్రాంతంలో పెకింగ్ సేనల సంచలనం కానవస్తున్నట్టు ప్రయాణీకులు తెల్పుతున్న వార్తలను బట్టి తెలుస్తున్నది అయితే, ఏ టిబెట్ సరిహద్దు స్థావరంపైనా దాడి జరిగినట్టు గాని, టిబెటన్ సేనలు ప్రతిఘటిస్తున్నట్టుగాని ఇంతవరకు ఎట్టి సమాచారం ఢిల్లీకి చేరివుండ లేదు

ఏమైనా టిబెట్‌పై దండయాత్ర వార్తపై ఇండియా విదేశాంగ శాఖ వర్గాలవారు ఎట్టి అభిప్రాయాలను ప్రకటించకుండా నిగ్రహ భావాన్ని ప్రదర్శిస్తున్నారు టిబెట్‌కు చుట్టూ పెకింగ్ అధిపత్యం క్రింద వున్న ప్రాంతాలలో సేనల సంచలనం జరుగుతున్నట్టుమాత్రం కొంతకాలంగా వార్తలు ప్రచారంలో వున్నవి

పంచన్ లామాకు రాజ్యాధికార ప్రదానం జరగగలదా?

పెకింగ్ అక్టోబర్ 25—
ప్రస్తుతం పశ్చిమ చైనాలోని చింగ్ హై రాష్ట్రంలో ప్రవాసిగా వున్న పంచన్ లామా (వయసు 13 ఏళ్లు) విముక్తి చేయబడిన టిబెట్‌కు రాజ్యాధి పతిగాను మతాధి పతిగాను కూడా నియమించబడ వచ్చునని ఆయన సహచరులు తెల్పినట్టు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు పంచన్‌లామాను పెకింగ్ ప్రభుత్వం అభిమానిస్తున్న సంగతి పాఠకులకు విదితమే

పంచన్‌లామా అప్పుడే టిబెట్‌కు ప్రయాణ సన్నాహం మీద వున్నాడట కూడా

త్వరలోనే పెకింగ్‌లో పంచన్‌లామా ప్రతినిధి కార్యాలయం నెలకొల్పబడగలదని తెలుస్తున్నది

టిబెట్‌పై దండయాత్రకై చైనీస్ సేనలు ఉత్తరువు చేయబడినటు తెల్పుతూ నిన్న వెలువడిన పెకింగ్ ప్రభుత్వ ప్రకటనతో కూడిన కరపత్రంలో న్యూఢిల్లీలో టిబెటన్ ప్రతినిధి వర్గానికి చైనీస్ రాయబారికి మధ్య జరిగిన సంప్రదింపుల ప్రసక్తిగాని పెకింగ్‌లో జరగవలసిన చైనీస్ టిబెటన్ సంభాషణల ప్రసక్తిగాని ఏమీ పేర్కొనబడనేలేదు

కాలింపాంగ్‌లో ఆశ్చర్యం

కాలింగ్‌పాంగ్ అక్టోబర్ 26—
ఇండో-టిబెటన్ వాణిజ్యమార్గంలో ప్రధాన స్థానమైన కాలింపాంగ్‌లోని టిబెటన్ ఉద్యోగులు చైనీస్ దండయాత్ర వార్తలవిని తమ ఆశ్చర్యం ప్రకటించారు

సర్వసాధారణంగా ఇక్కడకు వార్త చేరాలంటే మూడువారాలు పడుతుంది వీరికి అందిన తాజా సమాచారాన్నిబట్టి (దాదాపు మూడువారాల క్రిందటి వార్తలు) పెకింగ్ ప్రభుత్వంసమ్మతన్ని పంచన్‌లామా ఆశ్రయంతో టిబెట్‌లో రహస్యంగా ప్రవేశిస్తున్నారనేటప్పు దండయాత్ర ప్రారంభం కాలదని సూచన ప్రాయంగా కూడా ఏమీ తెలియనట

అయితే, "ఏవోకొన్ని సైనిక దళాలు' సరిహద్దునుదాటి టిబెట్‌లో ప్రవేశించినట్టు తూర్పు టిబెట్ నుంచి వార్తలు వచ్చినట్టు కాలింపాంగ్‌లోని అధికార అభిజ్ఞవర్గాలవారు తెల్పుతున్నారు

కలకత్తాలోని టిబెటన్ ప్రతినిధి ప్రకటన

కలకత్తా అక్టోబర్ 26—
సంప్రదింపులకై చైనాకు బయలుదేరి వెళుతున్న టిబెటన్ ప్రతినిధివర్గ నాయకుడు టిబెట్ ప్రభుత్వపు ఆర్థికశాఖ కార్యదర్శి అయిన షేపాన్ షాకాపా నేడు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో ముచ్చటిస్తూ చైనీస్ సేనలు దండయాత్ర ప్రారంభించినప్పటికి తాము హాంగ్‌కాంగ్ మీదుగా పెకింగ్‌కు బయలుదేరి వెళ్ళడానికే నిశ్చయించుకొన్నామని ప్రకటించాడు

సేనలు చాలా లోపలికి చొచ్చుకొనిపోయినవా!

పెకింగ్‌లోని మన విలేకరి కథనం

న్యూఢిల్లీ అక్టోబర్ 26—
ప్రస్తుతం టిబెట్‌లో విపరీతమైన సంఘటనలేవో జరిగి పోతూ వుండ వచ్చును కాని వాటిని గురించి మనకు వివరాలు కేవలం రాజకీయ వర్గాల ద్వారా మాత్రమే తెలియవలసివున్నది

నేటి మధ్యాహ్నం వరకు వివిధ అందినసమాచారం ఈ క్రింద పేర్కొనబడుతున్నవి:

పెకింగ్:— "టిబెట్‌లోని 30 లక్షల ప్రజలకు విముక్తికలిగించి, తన పశ్చిమసరిహద్దును బలపరచుకొనేనిమిత్తం టిబెట్‌పై దండయాత్ర జరిపి ఆక్రమించుకొనవలెనంటూ ప్రజాసైనిక దళాలకు ఉత్తరువులు జారీచేయబడ్డాయని నిన్న చైనీస్‌ప్రభుత్వం పెకింగ్‌లో ప్రకటించింది

పెకింగ్‌లోని ప్రెస్‌ట్రస్ట్‌ఆఫ్ ఇండియా విలేకరి శ్రీ శివరామ్ ఖాషా టిబెట్‌పై దండయాత్ర ప్రారంభమైనట్టు పెకింగ్ ప్రభుత్వం ప్రకటించినట్టుమాత్రమే వార్తను పంపాడుగాని వేరే యెట్టి వివరాలను అందజేయలేదు

అతడు ఇంకా యిలా పేర్కొన్నాడు

చైనీస్ అధికార ప్రకటనను బట్టి చూడగా పెకింగ్ సేనలు టిబెట్‌లో ప్రవేశించి చాలాదూరం పురోగమించినట్టు తోస్తున్నది

"తమ మాతృదేశంపై ఇంపీరియలిస్టుల దండెత్తకుండానిరోధించడం పరిహద్దులను ప్రబలతరం చేసుకోవడమే ఈ దండయాత్రను ప్రారంభించడంలో తమ ఉద్దేశమని పెకింగ్ ప్రకటన వివరం చేస్తున్నది

మాస్కో రేడియో ప్రకటన

లండన్ అక్టోబర్ 25—
టిబెట్‌కు 'విముక్తి కలిగించడానికి చాలనన్ని సేనలు ఇప్పుడు చైనాకు వున్నవనీ అయితే ఈ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోడానికి చైనీస్ ప్రభుత్వం యత్నిస్తున్నదనీ నేటి రాత్రి మాస్కో రేడియో ప్రకటించింది

ఆ ప్రకటనలో ఇంకా క్రిందివిధంగా పేర్కొనబడింది:

చైనీస్ ప్రజల రిపబ్లిక్‌లో టిబెట్ కేవలం ఒక అంతర్భాగం

'కాని టిబెట్‌ను చైనానుంచి వేరుచేసి, దానిని సోవియెట్ యూనియన్ చైనాలపై దండెత్తడానికి సైనిక స్థావరంగా చేయాలనే విధానాన్ని బ్రిటన్, అమెరికాలు అనుసరిస్తున్నా

పెకింగ్‌కు టిబెట్ రాయబార వర్గం ప్రయాణం

తను వెళ్ళవలసిన ముట్టడి జరిగినట్లు తెలిసినా వెళుతున్నారట

కలకత్తా అక్టోబర్ 26—
టిబెట్‌పై చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు ముట్టడి జరిపినట్లు ప్రకటించబడినప్పటికి పెకింగ్‌కు వెళుతున్నామని ఏడుగురు సభ్యులు గల టిబెట్ రాయబారవర్గం నాయకుడు టిసేపన్-షకబా నేడు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో చెప్పాడు

చైనా టిబెట్‌ల మధ్య నాటి సంబంధ చారిత్ర్యకై పెకింగ్‌లో సంప్రదింపులు జరపడానికి తనకి 10 ఆదివారము లాసానుంచి ఎన్ పూర్తి చోటు వచ్చాయి

(మిగత 3 వ కాలంలో)

ఉత్తర కొరియాలోకి వేలకొలదిగా చైనా సైనికుల ప్రవేశం?

టోకియో అక్టోబరు 25—
ఇరవై వేలమంది చైనీస్ కమ్యూనిస్టులు ఉత్తర కొరియాలో ప్రవేశించి రక్షణస్థానాలను ఏర్పాటు చేసుకున్నారని నేటొక యుద్ధభూమి ధ్రువపడనిసమాచారాన్ని తెల్పారు

పైన పేర్కొన్న వార్తనువంపిన యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేకరి ఇంకా క్రింది విషయాలు తెల్పుతున్నారు

కొరియాలో ఒక చైనీస్ కమ్యూనిస్టు సైనికుని పట్టుకున్నామని దక్షిణకొరియన్ సైనికాధికారులు ప్రకటించారు అనేకవేలమంది చైనీస్ కమ్యూనిస్టు సైనికులు కొరియాలో ప్రవేశించినట్లు అతడు తెల్పాడు

ప్రథమ అమెరికన్ సైనిక కార్యాలయం వారు ఈ వార్తను 'సరిచూడాలు' అయితే 'సరిచూడాలు' అంటే ఏమితాత్పర్యమో వారు వివరించలేదు "

పైన తెల్పిన వార్తను వంపిన విలేకరి ప్రథమ అమెరికన్ సైన్యంతో కూడా వున్నాడు

సరిహద్దు పొడవునా చైనీస్ సైన్యాలు

కేంద్రీకరించబడినవని హాంగ్‌కాంగ్ వర్గాల విశ్వాసం

హాంగ్‌కాంగ్ అక్టోబరు 25—
కొరియా—మంచూరియా సరిహద్దు పొడవునా చైనీస్ కమ్యూనిస్టులు 3 00 000 మంది సైనికులను పెట్టారని వేటిరాత్రి ఇక్కడి చైనీస్ వర్గాలవారన్నారు

మంచూరియానుంచి వచ్చిన ఒకరిని ఉదహరించారు మంచూరియా సరిహద్దులో చైనీస్ సైన్యాలు తెల్పనియడానికి ఉద్దేశించబడినవో దెబ్బతియకోడానికి ఉద్దేశింప బడినవో, వీరు సూచించలేదు

సరిహద్దు పొడవునా గత మూడు వారాలలో చైనీస్ కమ్యూనిస్టులు అడావిడిగా రక్షణ స్థానాలను నిర్మించుకున్నారట

అమెరికన్ విమానంపై చైనా సరిహద్దునుంచి కాల్పులు

కొరియాలో ముట్టడి జరుపుతున్న ఒక అమెరికన్ ఫైటర్ విమానముమీదకు చైనా వైపునుంచి కాల్పులు జరిగాయని నేటు వాషింగ్టన్‌లో అమెరికన్ వైమానిక కార్యాలయంవారు ప్రకటించారు చైనానుంచి కాల్పులు జరిగిన సమయంలో అమెరికన్ విమానం సరిహద్దుకు మూడు మైళ్లలోపల వున్నదట

చైనా వైపునుంచి అమెరికన్ విమానాలపై కాల్పులు జరిగాయని ప్రకటించడానికి ఇది రెండవ పర్యాయం

మలయాలో విప్లవ నిర్మూలన చర్యలు

పోలీసులకు తోడ్పడడానికి ప్రజల విముఖత్వం

కౌలాలంపూర్, అక్టోబరు 25—
మలయాలో విప్లవకారులకు స్వచ్ఛందంగా లభిస్తున్న సహాయం స్వల్పమని బలవంతంగానే ఎక్కువగా సహాయం అందుతున్నదని మలయన్ ఫెడరల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేడు ఇక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో పేర్కొన్నాడు

విప్లవనిర్మూలక చర్యల డైరెక్టర్ లెఫ్టినెంట్ జనరల్ సర్ హారోల్డ్ బ్రిగ్స్ ప్రసంగిస్తూ విప్లవకారులకు నిర్మంధంగా కొందరు స్వచ్ఛందంగా కొందరు కార్మికులు సహాయపడుతున్నారని కార్మికులతో పాటే విప్లవకారులు కూడా నివసిస్తున్నందున ఇష్టంలేని వారికి కూడా సహాయం చెయ్యడం తప్పనిసరి అవుతున్నదనీ పగలు కార్మికులుగా పని చేస్తున్నవారే రాత్రిళ్లు బందిపోటు చర్యలకు పూనుకొంటున్నారని వివరించాడు.

ఆగ్నేయ ఆసియాలోని బ్రిటిష్ కమీషనర్ జనరల్ మిస్టర్ మాల్కాం మెక్డొనాల్డ్ క్రిందటి వారం లండన్‌లో ఒక ప్రకటనచేస్తూ మలయాలో పరిస్థితి తృప్తికరంగానేవున్నదనీ అయితే ప్రజలు పోలీసులకు సహాయంచెయ్యడం లేదనీ అన్నాడు

విప్లవకారుల నిర్మూలనలో ప్రజలతోడ్పాటు లేదన్న సంగతి ఎదేపదే పేర్కొనబడుతూవుంది

కొన్ని మాసాలవు పూర్వం సింగపూర్ గవర్నర్‌పై ఒకనాటి రాత్రి ఒక ప్రదర్శన దగ్గర కొన్నివేల మందిసమక్షంలో బాంబు గిరవాటు వేయబడింది పోలీసులు ఎన్ని విజ్ఞాపనలు చేసినా ఆ బాంబు గిరవాటువేసిన వ్యక్తినిగురించి భోగట్టా ఇవ్వడానికి ఎవరు ముందుకురాలేదు

ఈ మధ్య సింగపూర్‌లోనే ఒక బస్‌లో ఒక స్మాల్ ఇన్‌స్పెక్టర్‌పై కాల్పులు జరిగితే— ఆ బస్సులోవున్న ప్రయాణీకులు ఎవరు పోలీసుల ప్రశ్నలకు నోరువిప్పి ఒక్క ముక్కయినా చెప్పలేదు

చెబితే తమ ప్రాణాలు ఎక్కడ ముప్పు సంభవిస్తుందో అనే ప్రాణ భయం

మాస్కో అక్టోబరు 25—
[illegible] దేశంలో [illegible] 1950 [illegible]
[illegible]
చేయబడ్డ గృహనిర్మాణ పథకాలలో చాలా భాగం శరణార్థుల కొరకు ప్రత్యేకించబడ్డాయి

1,70,000 టన్నుల బర్మా బియ్యం

(మనవిలేకరి)
ఎర్నాకుళం అక్టోబరు 25—
బర్మానుంచి లక్ష 75 వేల టన్నుల బియ్యం అమెరికానుంచి కొంతవరకు అయిదులక్షల టన్నుల ఎర్రజొన్నల దిగుమతికి ఏర్పాట్లు జరిగినవని కేంద్ర ప్రభుత్వం ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు చెప్పారు

చావుకు తెగించిన పోరుకు ఉత్తర కొరియా సన్నాహం

టోకియో అక్టోబరు 25—
శిథిలంకాగా మిగిలిన సైన్యాల్ని ఉత్తరకొరియన్‌లు మంచూరియా సరిహద్దుకు 15 మైళ్లనుంచి 45 మైళ్లలోపల మూడు ప్రాంతాలలో కేంద్రీకరిస్తున్నారనీ, ఈ మూడు ప్రాంతాలనుంచి తుదిప్రతిఘటన చెయ్యగలరనీ తెలుస్తున్నది

సుమారు 100,000 మంది సైనికులుగల తొమ్మిది అమెరికన్, దక్షిణ కొరియన్ డివిజన్‌లు మంచూరియా సరిహద్దు దిశగా ముందడుగువేస్తున్నాయి కొన్ని మిత్రరాజ్యదళాలు మంచూరియా సరిహద్దుకు అప్పుడే 34 మైళ్లలోవున్నాయి ఇవి సరిహద్దును ఆదివారంలోగా చేరుకోగలవని ఆశించబడుతున్నది.

"మంచూరియా సరిహద్దును చేరుకోడానికి అవసరమగు బలాలనన్నింటినీ వినియోగించగలము అని కొరియాలోని మిత్రరాజ్యసైన్యాధ్యక్షులు నేటి రాత్రి వెల్లడించారు

ప్రధానసైనిక కార్యాలయంనుంచిపైనపేర్కొన్న వుత్తరువు వచ్చినదని ఒక అమెరికన్ సైనికాధికారి అన్నాడు

మంచూరియా సరిహద్దుకు 20 మైళ్లదూరంలో బ్రిటిష్ అమెరికన్ సైన్యాలు నిలిచి పోవాలని ఇంతకుముందువచ్చిన వుత్తరువును రద్దు చెయ్యడమే ఈ వుత్తరువు తాత్పర్యమని అతడు వ్యాఖ్యానించాడు దక్షిణకొరియన్ సైన్యాలు మాత్రమే ఉత్తరకొరియానంతనువశపరుచుకోవాలని ఇంతకుముందు వచ్చిన ఉత్తరువులో పేర్కొనబడిందట

ఉత్తర కొరియన్‌ల నూతన రాజధాని సిన్విజు దిశగా బ్రిటిష్ కామన్వెల్త్ సైన్యం పురోగమిస్తున్నదని అగ్రరంగాలనుంచి వార్తలు వచ్చిన సమయంలోనే పైన పేర్కొన్న ఉత్తరువు వచ్చింది

ఉత్తర కొరియన్‌ల నూతన రాజధాని కొరియా వాయవ్యభాగంలో మంచూరియా సరిహద్దుకు ఒక మైలు దూరంలోవుంది

పలాయనంచేస్తున్న ఉత్తరకొరియన్ సైన్యాలను తరుముతున్న కొన్నిమిత్రరాజ్య సైన్యాలు ముందడుగు వెయ్యడానికి రోడ్లులేకపోవడం అవరోధంగావుంది అయితే ఈ రోడ్లు దేశపటాలలో కనిపిస్తాయి గాని. చూడబోతే అవి ఎక్కడా కానరావు

మంచూరియన్ సరిహద్దుకు దక్షిణాన 60 మైళ్ల దూరంలోగల పాక్చన్‌ను విన్న బ్రిటిష్ సైనికులు ఏమీపించారు

నేడు బ్రిటిష్ ఆస్ట్రేలియన్ సైనికులు తీరంలోని రోడ్డు దిశగా సిన్విజువైపు వెడుతున్నారు ఈ పట్టణం యాలూ నదిమీద అన్‌తుంగ్‌కు అభిముఖంగా వుంది

కొన్ని దక్షిణ కొరియన్ అగ్రదళాలు మంచూరియా సరిహద్దుకు 10 నుంచి 30 మైళ్ల లోపున సయితం కలవని ఇక్కడ భావించబడుతున్నది అయితే అగ్ర రంగాలనుంచి నిశ్చితమైన సమాచారాలు రాలేదు

మిత్రరాజ్య సైన్యాలపై 38 వ అక్షాంశరేఖకు ఎగువను, దిగువనుకూడా గెరిల్లాల ముట్టడులు సాగినవి

నేడు ఫిలిప్పీన్ సైనికులుకూడా యుద్ధంలో పాల్గొన్నట్లు వార్తలు వచ్చాయి

దక్షిణకొరియన్ సైన్యాలు వశపరుచుకున్న ప్రాంతంలోని పరిపాలనలో క్రూరకృత్యాలు జరగకుండా చూడవలసిందని దక్షిణకొరియన్ ప్రభుత్వానికి ఒక బ్రిటిష్ విదేశాంగకార్యాలయం ప్రతినిధి విజ్ఞాపన చేశాడు.

ప్రజలకు మిక్కిలి హృదయ విదారకంగా వుండే" ఒక కొరియన్ వార్తా చిత్రం నేడు పెకింగ్‌లో పత్రికా విలేకరుల గోష్ఠిలో చూపబడిందని బ్రిటిష కమ్యూనిస్టు దిన పత్రిక డెయిలీ వర్కర్ ప్రకటించింది

ఈ పత్రిక ప్రత్యేక విలేకరి పెకింగ్‌నుంచి వ్రాస్తూ ఇంగ్లీషు వైపిల్మ్ ఈ ఫిల్ముకు అతికించబడ్డాయని ఇది మిత్రరాజ్యసమితికి పంపబడగలదని కూడా పేర్కొన్నాడు

62 మంది దక్షిణ కొరియన్‌లకు మరణదండన

సోల్, అక్టోబరు 25—
ఉత్తర కొరియన్‌లతో సహకరించారనే నేరంపై 62 మంది దక్షిణ కొరియన్‌లకు రెండు మిలిటరీ కోర్టులలో మరణదండన విధించబడింది

దక్షిణ కొరియన్‌ల విచారణ అకస్మికంగా శనివారంనాడు ప్రారంభమైంది ఆరోపణలు చెయ్యబడ్డ వారికి ముందుగా తెల్పబడలేదు ఇంత వరకు మొత్తం 200 మంది విచారణ జరిగింది వీరిలో చాలా మందికి అయిదు సంవత్సరాలు మొదలు యావజ్జీవ శిక్షవరకు విధించబడ్డాయి

ఆరుగురు దక్షిణ కొరియన్‌లు మాత్రం విడుదల చెయ్యబడ్డారు

పైన పేర్కొన్న ఒక్కొక్క కోర్టులో ముగురు మిలిటరీ జడ్జీలు వున్నారు రోజుకు సుమారు 20 కేసులలో తీర్పులు చెబుతున్నారు.

వన్‌సాన్‌కు ప్రథమ అమెరికన్ నౌకాదళం ఆగమనం

వన్‌సాన్ అక్టోబరు 26—
ప్రథమ అమెరికన్ నౌకాదళానికి చెందిన నౌకలు నేడు వన్‌సాన్ రేవులోకి వచ్చాయి

వన్‌సాన్‌రేవులో విశేషంగా నాటబడిన మందుపాతరలు [illegible] దారి చేసినావి వచ్చాయి

వన్‌సాన్ నౌకాశ్రయం ఇంతవరకే దక్షిణ కొరియన్‌ల వశంలో మంచూరియా సరిహద్దుకు 160 మైళ్ల దూరంలో వుంది.

"జర్మనీ మరొక కొరియా కాబోదు": హిట్లర్ కుడిభుజం జనరల్ గుడేరియన్ విశ్వాసం

రోమ్ అక్టోబరు 24—
జర్మనీ మరొక కొరియా ఎన్నటికీ కాబోదని హిట్లర్ పాంజర్‌దళాల అధిపతి జనరల్ గుడేరియన్ రోమ్ వార్తాపత్రిక గియార్నెల్ డి ఇటలియా పత్రికకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు

తూర్పు జర్మనీలో రష్యన్‌లు నిర్మించిన జర్మన్ పీపుల్స్ పోలీసులు, రష్యా తరఫున పశ్చిమజర్మనీతో ఎన్నడూ పోరాడబోరని, అందుచేత కొరియా సంఘటన జర్మనీలో పునరావృతం కాబోదని ఆయన అన్నాడు

ఒకవేళ రష్యా కొరియా నాటకాన్నే యూరోపు గుండెకాయవంటి జర్మనీ గడ్డమీద తిరిగి ప్రదర్శించదలచుకుంటే అందుకు తనసేనలతోనే అట్టిపనికి పూనుకోవలసి వున్నదని ఆయన అన్నాడు

గతయుద్ధంలో రష్యాపై నాజీసేనల దండయాత్రకు నాయకత్వం వహించిన జనరల్ గుడేరియన్ రష్యా అజేయమని తాను భావిస్తున్నట్లు తెలియపరిచాడు

రైన్ ప్రాంతంలోని బ్రిటిష్ సేనలు

లండన్ అక్టోబరు 24—
రైన్ ప్రాంతంలో బ్రిటిష్ సైన్యానికి చెందిన విమాన విధ్వంసక శతఘ్ని స్థావరాలను ఇతోధికం చెయ్యడానికి నిర్ణయించబడిందని యుద్ధతంత్ర కార్యాలయంలో ఆర్థికశాఖ కార్యదర్శి నేడు పార్లమెంటులో తెలియపరిచాడు అయితేప్రజారక్షణదృష్ట్యా వివరాలను తెలియపరచడం క్షేమకరం కాదని ఆయన అన్నాడు

ఒక బ్రిటిష్ సాయుధ సైనికదళం త్వరలోనే జర్మనీకి వెళ్లనున్నదని ప్రధాని అటీ ఇటీవల ప్రకటించిన సంగతి పాఠకులకు విదితమే

జర్మనీ సైనిక పాటవం పునరుద్ధరణ

మాజీ నాజీ ఉప ప్రధాని బోర్మన్ ప్రయత్నం

("ఆంధ్రపత్రిక' లండన్ కార్యాలయం)
లండన్, అక్టోబరు 24—
నాజీ జర్మనీకి ఉపప్రధానిగా పనిచేసి ద్వితీయ ప్రపంచ సంగ్రామం ముగియనున్నదనగా పారిపోయిన మార్టిన్ బోర్మన్ స్పెయిన్‌లోని ఒక మఠ దేవళంలో నివసిస్తూ కొత్త జర్మన్ ప్రభుత్వం క్రింద జర్మనీ సైనిక పాటవం పునరుద్ధరణకు యత్నిస్తున్నాడు

యుద్ధకాలంలో ఫ్రెంచి రహస్య ప్రతిఘటనోద్యమానికి మిత్రరాజ్యాలకు మధ్య లయజాన్ ఉద్యోగిగా పనిచేసిన ఫ్రెంచి ఉద్యోగి కెప్టెన్ జాక్విస్ కామన్‌స్కీ బోర్మన్ కార్యకలాపాలను గురించి బ్రిటిష్ విదేశాంగశాఖకు తెలియజేశాడు

తాను వెనకటి నాజీ సైనికుడనని చెప్పి బోర్మన్ ఉద్యమంలో రెండేళ్లు గడిపి తనగుట్టు వారికి తెలియగానే ఇతడు ఈ ఏడాది జూన్‌లో పారిపోయి వచ్చాడు

జర్మనీ సైనిక పాటవ పునరుద్ధరణను లక్షించిన ఒక అంతర్జాతీయ ఉద్యమానికి దాని పేరు స్పైడర్ ట—బోర్మన్ నాయకుడని కామన్‌స్కీ అన్నాడు

1948 లో తాను ఇజ్రాయల్‌కు రహస్యంగా ఆయుధాలను అందిస్తూ ఇటాలియన్ పోలీసులచే పట్టుకొనబడి జైలులో వుండగా ఒక మాజీనాజీ సైనికుడు తాను తప్పించుకుని బోర్మన్ ఉద్యమంలో చేరడానికి అవకాశం కలిగించాడనికూడా కామన్‌స్కీ అన్నాడు

దొంగనాణెములను పొంది వుండకం నేరం కాకాలదని దొంగనాణెములని తెలిసి మోసంచేసే [illegible]
[illegible]
[illegible] యిచ్చిన సందర్భంలో న్యాయమూర్తి శ్రీ ఎన్ సోమసుందరంగారు పేర్కొన్నారు

"మిత్రరాజ్యసమితి మహత్తర లక్ష్యాలే ఇండియా ఆశయాలు"

—న్యూయార్క్ సభలో డాక్టర్ కేస్కర్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ అక్టోబరు 25—
ఇండియా ప్రభుత్వం విదేశాంగశాఖ ఉపమంత్రి డాక్టర్ బి వి కేస్కర్ న్యూయార్క్‌లోని ఇంటర్నేషనల్ హౌస్‌లో ప్రసంగిస్తూ, మిత్రరాజ్యసమితి నిజమైన ప్రపంచ శాంతిసాధక సంస్థగా పరిణమించాలంటే వలసరాజ్య విధానంతోబాటు తదితర పరప్రాబల్య విధానాలన్నింటికి స్వస్తి చెప్పబడవలసి వున్నదని స్పష్టం చేశాడు

అలా జరగనినాడు విర్భాగ్య ప్రజలపై తమ అధికారాన్ని శాశ్వతంగా చలాయించడంకోసం ఎత్తులువేసే కొందరు సామ్రాజ్యవాదుల చేతిలో కీలుబొమ్మగా మిత్రరాజ్యసమితి మారిపోయే ప్రమాదంకలదని ఆయన హెచ్చరించాడు

ప్రపంచదేశాలన్నింటికి ప్రాతినిధ్యం వహించే ఒక మహాసంస్థకు ఇట్టి దురవస్థ మనం పట్టనివ్వరాదని అందుచేత వలసరాజ్య విధానాలు, అందుకు సంబంధించిన తదితర పద్ధతులను తాము అంగీకరించజాలమని వాటిని తాము శక్తికొలది ప్రతిఘటిస్తామని కూడా ఆయన అన్నాడు

ఈ సందర్భంలో కమ్యూనిస్టు చైనాకు మిత్రరాజ్యసమితి సభ్యత్వం ఇవ్వాలని వాదిస్తూ ఇండియా విదేశాంగ విధానం ముఖ్య సిద్ధాంతాలను ఆయన వివరించాడు ఆసియా ప్రజల అభిమతాన్ని గమనించకపోతే ప్రపంచ సమస్యల పరిష్కారం దుస్తరం కాగలదని ఆయనహెచ్చరించాడు ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలా ఉపన్యసించాడు.

ప్రస్తుతం అతిక్లిష్ట పరిస్థితులలో సమావేశం అవుతున్నాము ఇప్పుడు మనం చేయబోయే నిర్ణయాలపై భవిష్యత్తు చాలావరకుఆధారపడివున్నది ఇప్పుడు మనం చేసే నిర్ణయాలను బట్టే మూడవ ప్రపంచయుద్ధం అనివార్యమో నివార్యమో తేలగలదు ఇంతటి క్లిష్ట సమస్యల పరిష్కారం సందర్భంలో అభిప్రాయభేదాలుండడం సహజం

ఇట్టి పరిస్థితులలో అందరి అభిప్రాయాలను సమగ్రంగా తెలుసుకోవడం వలనే మనకు ఆయా సమస్యలకు ఏదో ఒక పరిష్కార మార్గం లభ్యం కాకపోదు అయితే ఆయా సమస్యలను పరిష్కరించడానికి మనం చేసే కృషిలో ఏదిముందో, ఏది వెనకో కూడా మనం నిర్ణయించుకోవలసి వున్నది

ఇప్పటి పరిస్థితులలో ప్రపంచశాంతిని కాపాడడము లేక ఏవో కొన్ని నియమాలను పట్టుకొని ఎవరితో ఏ పోరాటం వచ్చినా లెక్క చేయకుండా వాటిని అమలు జరపడానికి ప్రయత్నించడమా అన్న సమస్యపై కూడా మనం ఒక నిర్ణయానికి రావలసి వున్నది

ప్రపంచ సమస్యలకు సంబంధించినంతవరకు ఇండియా అవలంబిస్తున్న విధానాన్ని పెక్కుమంది ముఖ్యంగా అమెరికాలో పెక్కు విధాలుగా విమర్శించారు. ఈ సందర్భంలో ఇండియా వైఖరిని తెలిసో, తెలియకో అపార్థం చేసుకోవడం కూడా జరిగింది. ఆయినా ఇండియావైఖరిమిటో స్పష్టంగా,తెలియనే తెలుస్తున్నది అలాగే మా విదేశాంగ విధానం లక్ష్యాలు కూడా స్పష్టంగా తెలుస్తూనే ఉన్నది

అయితే ప్రపంచాధినత్యం కోసం ప్రాకులాడుతున్న రెండు రాజ్య కూటాలలో ఇండియా ఎందుకు చేరదలచుకోలేదో వివరిస్తూ కాలక్షేపం చెయ్యడం నా అభిమతంకాదు. ఆ విషయాన్ని ఇండియా ప్రధాని పెక్కుసార్లు వివరించే ఉన్నాడు అయితే ఇండియా అవలంబిస్తున్నది తటస్థ విధానం కాదు ఆయా సమస్యలపై, ఆయా పరిస్థితులను బట్టి తగు నిర్ణయాలు చేసుకునే స్వాతంత్ర్యం మాకు కలదు అయితే గత యుద్ధ సమయంలో బెల్జియం, స్విట్జర్లండ్ దేశాలు అవలంబించిన 'తటస్థ విధానం' వంటి దానిస్థానాన్ని ఇండియా అవలంబించగలదనే వాదానికి ఎట్టి అవకాశమూ లేదు

ఈ సందర్భంలో ఇండియా విదేశాంగనీతి పరమలక్ష్యం మిత్రరాజ్యసమితి లక్ష్యమే అది ప్రపంచశాంతి రక్షణ లక్ష్యం వివిధ జాతులు దేశాల మధ్య ఉన్పతిల్లె వివాదాలన్నీ శాంతియుతంగా పరిష్కరింపబడాలనే ఇండియా వాంఛిస్తున్నది. ఆధునిక కాలంలో యాంత్రిక యుద్ధంవల్ల మానవ నాగరికతే సమూలంగా ధ్వంసమైపోగలదు అందుచేత అట్టి యుద్ధంరాకుండా చేయడానికి ఎంత త్యాగంచేసినా అది కొంచెంకాబోదు

ఈ సందర్భంలో మిత్రరాజ్యసమితికర్తవ్యాన్ని గురించి నేను ఒకటి రెండుమాటలు చెప్పదలచుకున్నాను

మిత్రరాజ్యసమితి సార్థకమైన సంస్థకావాలంటే ప్రపంచ ప్రజలందరికీ అది ప్రాతినిధ్యం వహించాలి అయితే ప్రపంచ ప్రజలందరికీ ఇప్పుడు మిత్రరాజ్యసమితిలో ప్రాతినిధ్యం ఉందా? ఇప్పటి కింకా కనీసం పది పన్నెండు దేశాలైనా మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం కోసం వేచి ఉన్నవి. అలాంటప్పుడు మిత్రరాజ్యసమితి ప్రపంచ ప్రజలందరికి ప్రాతినిధ్యం వహిస్తున్నదని చెప్పడం ఎవరికి సాధ్యం?

ఇంతేకాదు ఈ ప్రపంచంలో అసమానత్వం అన్యాయం ప్రబలంగా వున్నంతకాలంవలసరాజ్య ప్రభుత్వమో దర్మకర్తృత్వమో ఏదో పేరుతో ఒక జాతిపై మరొకజాతిపెత్తనంచలాయిస్తున్నంత కాలంఈ ప్రపంచంలో అసంతృప్తి తప్పదు అప్పుడు ప్రపంచ శాంతిసుస్థిరంకాజాలదు అందుచేత మిత్రరాజ్యసమితి సార్థకంకావలెనంటేవలసరాజ్య విధానం వగైరా పద్ధతులకు శాశ్వతంగా స్వస్తిచెప్పబడాలి అట్టి అక్రమ విధానాలను ఇండియా దివరికంటా ప్రతిఘటిస్తుంది ఈ సందర్భంలో ప్రపంచ శాంతి సాధక సంస్థగా మిత్రరాజ్యసమితిని సార్థకం చేయడమే మాలక్ష్యం

ప్రపంచ రాజకీయుల భావితీర్చి దిద్దడంలో అతి ప్రధానమైన సమస్యలు మరికొన్ని వున్నవి అవి ఆసియా ప్రజల సమస్యలు మిత్రరాజ్యసమితిలో వారి హోదాకు పరిస్థితికి సంబంధించిన సమస్యలు.

ఆసియా ఖండం నేటి ప్రపంచంలో అత్యంత ప్రధానమైన ఖండం ఆసియా జనాబా ప్రపంచ జనాభాలో సగంకంటె హెచ్చు అయితే వీరికి మిత్రరాజ్యసమితిలో సక్రమమైన ప్రాతినిధ్యంలేనేలేదు ఇంతే కాదు ఆసియా ఖండంలో అపూర్వమైన జాతీయ చైతన్యం వెల్లివిరుస్తున్నది అందుచేత వాస్తవ పరిస్థితులను గమనించకుండా ఆసియా ప్రజల మనోభావాలను పరిగణించకుండా ప్రపంచ సమస్యల పరిష్కారం సాధ్యంకాదు

ఈ అంశాన్ని గుర్తించడంపైననే ఆసియాలో ప్రజాస్వామిక వ్యవస్థ పురోభివృద్ధి అంతా ఆధారపడివున్నది.

ఆసియా ప్రజల నాయుమార్చి సద్భావాలను [illegible] కాలం వారివల్ల [illegible] [illegible] ఆసియా సమస్యలు

(మిగతా 4 వ పేజీలో)

పశ్చిమయూరప్ రక్షణ

ఉమ్మడి బలంతో జరగాలని సూచన

లండన్ అక్టోబరు 25—
పశ్చిమయూరప్‌ను రక్షించడానికి 55 డివిజన్ల వరకు సైన్యం 5 000 వరకు విమానాలు కావలసివున్నదని బ్రిటిష్ అంతర్జాతీయ వ్యవహారాల రాయల్ సంస్థ నియమించిన పరిశీలకసంఘం సూచించింది

ప్రచ్ఛన్న యుద్ధంలో రక్షణసమస్య" అనే పేరుతో ఒక నివేదికను సమర్పిస్తూ యూరప్ లోను మధ్య ప్రాచ్యంలోను, ఆసియాలోను కమ్యూనిజం చేస్తున్న సవాలును ఎదుర్కొని చిరకాలం పోరాడడానికి స్వతంత్రరాజ్యాలు సిద్ధం కావాలని ఆ పరిశీలక సంఘం పేర్కొన్నది

వచ్చే నాలుగైదు సంవత్సరాలలోను సోవియట్ రష్యా యుద్ధానికి దిగే అవకాశంలేదనీ ఆయితే ఈ ప్రచ్ఛన్నయుద్ధం ఇలానే సాగుతా వుండగలదనీ ఆ సంఘం అభిప్రాయ పడింది కమ్యూనిస్టుల ఈ ప్రచ్ఛన్నయుద్ధం పెట్టుబడిదారీ దేశాల బలాన్ని శిథిలం చెయ్యడానికే ఉద్దేశింప బడిందన్నది ఆ కృషిలో అది అపజయం పొందితే ఆ ప్పుడు రష్యా రాజీకి రాగలదని ఆ విధంగా మూడవ ప్రపంచ యుద్ధం రేకుండాపోయే అవకాశం కలదని ఆ నివేదిక అభిప్రాయపడింది

పశ్చిమ యూరప్ రక్షణకు నేడుగల ఏర్పాటు ఒకదారీ, తెన్నూలేకుండా వున్నాయని అంటూ వెస్టర్న్ యూనియన్ ఆర్గనైజేషను అట్లాంటిక్ ఒడంబడిక ఆర్గనైజేషన్‌లో కలిపి వేయబడాలనీ అగ్ర అధికార వర్గంలో ప్రధాన మంత్రులు, అమెరికా ప్రెసిడెంటు వుండాలని ఆ నివేదిక సలహా చేసింది

ఒకేఒక రక్షణ సైన్యం, ఒకేఒక సర్వసేనాని పతికింద పనిచెయ్యాలనీ ఆ సైన్యం బలంపై విధంగా వుండాలని, అందులో మూడో వంతు మంది జర్మనీలో యుద్ధానికి సిద్ధంగా వుండాలని ఆ సంఘం సూచించింది

ఈ ఉమ్మడి రక్షణ సైన్యానికి 5000 జెట్ ఫైటర్ విమానాలు 1000 బాంబర్లు కనీసంగా కావాలని ఆ నివేదిక పేర్కొన్నది ఈ రక్షణ సంస్థలో జర్మన్ బలాన్ని కూడా తగు మాత్రంగా చేర్చుకోవచ్చునన్నది

ఈ విషయంలో నిర్వహించవలసిన 10 ప్రధానాంశాలు గల ఒక స్వల్పకాల ప్రణాళికను సూచిస్తూ, బ్రిటిష అమెరికా సైన్యాలు ముఖ్యంగా యూరప్ భూభాగంమీద వుంచబడాలని ఆ నివేదిక సలహా చేసింది మధ్య ప్రాచ్యంలోను దక్షిణ ఆసియాలోను తగు చర్యలు తీసుకోవాలన్నది

మానవస్వాతంత్ర్య మహోదయం

డిసెంబరు 10 వ తేదీని ఉత్సవాలు

లేక్‌సక్సెస్ అక్టోబరు 25—
డిసెంబరు 10 వ తేదీని ప్రపంచమంతా మానవస్వాతంత్ర్య మహోదయ మహోత్సవాలను జరుపవలసిందిగా మిత్రరాజ్యసమితిలోని 60 సభ్య దేశాలను కోరుతూ సెక్రటరీ జనరల్ ఒక ప్రకటనను చేశారు. మిత్రరాజ్యసమితి ప్రకటించిన మానవస్వాతంత్ర్య ప్రకటనపై సంతకాలు జరిగినరోజు డిసెంబరు 10 రేపు వచ్చేది ద్వితీయ వార్షికోత్సవం

లండన్, అక్టోబరు 24—
ఆస్ట్రేలియా దేశీయవ్యవహారాల మంత్రి మిసెస్ [illegible] ఇక్కడ [illegible]
[illegible]
[illegible]
కామన్వెల్త్ చరిత్రలో ఈ పదవిని ఒక దేశంలో మంత్రి మరొక దేశంలో ప్రమాణం స్వీకరించడం ఇదే మొదలు



1950-51 జరుగబోవు విషయములు



ఊరక ఒక పోస్టుకార్డుపై ఒక పువ్వు, పేరు, పూర్తివిలాసమును వ్రాసిపంపుడు. మేము రు 1-4-0 లకు (పోస్టేజిపేడు) మీకు 12 నెలలలో జరుగబోవు వ్యాపారములలో లాభనష్టములు మార్పులు ప్రమోషనులు పుట్టుకలు పెండ్లిళ్ళు సౌఖ్యములు తదితర విషయములు వాని ఎమర్యాదులను యూరుకులు పోస్టుద్వారా పంపెదము

పండిత దేవదత్తశాస్త్రి రాజ్‌జ్యోతిష (ఏ.పి.యం.) కర్తార్‌పూర్ (ఇ.పి.)
Pt. Dev Dutta Shastri Raj-Jyotishi (A.P.M.), Kartarpur (E.P.)

బిడ్డని ఆరోగ్యంగా వుంచును

గ్రైప్ మిక్చర్

అజీర్ణము, వాంతులు, బేదులు, జలుబు, నరముల బలహీనత వగైరాలు.

పోగొట్టును రానీయదు

ఈ మందు పండ్లువచ్చేటప్పుడు చాలా అవసరము

బెంగాల్ కెమికల్ ప్రాడక్టు

ఏజంట్లు: ఎస్. దేశాయిగౌండర్ అండ్ కంపెనీ,

41, బందరువీధి, మద్రాసు

ఆంస్ట్రాంగ్ సిడ్లి

ఆయిల్ ఇంజనులు 8 అండ్ 16 హెచ్ పి



దీనిపై ఆధారపడుటతో ఎప్పటికిలోటులేదు సక్రమ కార్య నిర్వర్తిలో అత్యున్నతమైనది వ్యయము అతి స్వల్పము

తదితర వివరాలకు యీనాడే వ్రాయండి

సోల్ ఏజంట్లు

కె. ఎస్. శివజీ అండ్ కంపెనీ

178-179, బ్రాడ్వే మద్రాసు-1

రూ. 1,000 పొందండి!

సునాయాసంగా ఆర్జించినట్లే మీరు రూపాయలు పొంద గలుగుతారు నేడే ఈ విలాసానికి వ్రాయండి—

CALICO SILK CO., Post Box 106, CALCUTTA-1.

డిజైన్ పుస్తకము

అనేక రకాల ఎంబ్రాయిడరీ పనులకు నమూనాలుగలవు ధర రూ 3-0-0 పోస్టేజి 0-7-0 ఎంబ్రాయిడరీ మిషను రూ 3-8-0 పోస్టేజి 0-14-0 ఇంగ్లీషులో వ్రాయండి

DEEN BROTHERS ALIGARH-17

కావలెను

మేము క్రొత్తగా దిగుమతిచేసికొన్న అనేక రకాల ఫౌంటెన్ కలాలు చేతి గడియారాలు ఇండియా అంతటా విక్రయించుటకు, నెలకు రూ 300/- మొదలు 500/- అలవెన్సు లేక కమీషన్‌పై ఏజెంట్లు కావలెను పాంప్లెట్లు షరతులు, వగైరాలకై వెంటనే వ్రాయండి

BANSAL & BROTHERS, Kothi Mem, (A.P.M.), DELHI-6

ప్రకటన

కృష్ణా జిల్లా వుయ్యూరులో మా ఏజెంటు శ్రీ డి అంజయ్య కృష్ణాజిల్లా వీరంకిలాంకులో ఆంధ్రప్రభ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ తన స్వంత సొంత ఖాతాపై తేదీ 1-10-50 విక్రయించుటకు నియమింపబడిరి

మేనేజరు

ప్రకటన

ముక్త్యేశ్వరములోని న్యూస్ ఏజెంటు శ్రీ బి వీరయ్య తనసొంత ఖాతాపై [illegible] ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంధ్రప్రభలను తేదీ 6-10-50 నుండి విక్రయించుటకై మా ఏజెంటుగా నియమింపబడిరి

మేనేజరు

బహిష్టు ఆలస్యమైనదా?

"మెన్సోరి" వాడుటచే చాలానెలలుగా నిలిచి పోయియున్నను తప్పక సక్రమముగా బహిష్టు అగును వెల రు 12/- "మెన్సోరి" మొదటి రకం వెంటనే పనిచేయును రు 22/-

సంతాన నిరోధము

మా మందు వెనకువేలం వేసులలో దక్కగా పనిచేసియున్నది ఇది వాడినను బహిష్టు క్రమముగా వగును

5 సం॥ల వరకు గర్భనిరోధం మందు రు 16/-
శాశ్వత నిరోధం " రు 22/-

ఇంగ్లీషులోనే వ్రాయండి

Himalaya Chemical Pharmacy
LADY DEPARTMENT,
Hardawar (A.P.M.).

ప్రపంచం మొత్తంపై మిత్రరాజ్యసమితి వార్షికోత్సవాలు

ఇండియాలో

న్యూఢిల్లీ, అక్టోబర్ 24— ఢిల్లీ రాష్ట్రకాంగ్రెస్ యేర్పాటు చేసిన మిత్రరాజ్యసమితి సంఘం వార్షికోత్సవాన్ని నేడిక్కడ నృత్యగీతాలతో జరిపింది పండిట్ నెహ్రూ ప్రసంగించింది ఈ సందర్భంలోనే.

మిత్రరాజ్య సమితిలో సభ్యత్వం వహించిన వివిధ దేశాల పతాకాలన్నీ ప్రదర్శించబడినాయి కమ్యూనిస్టు చైనా పతాకం కూడా ప్రతిష్ఠించడం చూచి అనేకమంది ఆశ్చర్యవాలు చేశారు

కొరియన్ కమిషన్ తొలి అధ్యక్షుడుగా పని చేసిన శ్రీ కె పి ఎస్ మీనన్ ఢిల్లీనుంచి బ్రాడ్‌కాస్టు చేస్తూ మిత్రరాజ్యసమితి శైశవదశనుదాటి ఇప్పుడు బాల్యంలో ప్రవేశించిందని చెప్పుకోవచ్చునని అయితే ఆశించినంత కృషిని చెయ్యలేకపోయిందని అన్నారు.

మిత్రరాజ్యసమితిలోని ప్రజా సమాచార శాఖలోని విద్య ఉపశాఖకు అధిపతి అయిన మిస్టర్ డబ్ల్యు బి హారిస్ నేడు కలకత్తా రోటరీ క్లబ్‌లో మిత్రరాజ్యసమితిని గురించి ప్రసంగిస్తూ, శాంతి సంస్థాపనకు ప్రతివారు ఈనాడు దీక్ష వహించాలని చెప్పారు మిత్రరాజ్యసమితి కార్యకలాపాలను వివరించే మూడు చిత్రాలు విద్యార్థుల మందిరంలో ప్రదర్శించబడ్డవి

ఒరిస్సా గవర్నర్ మిస్టర్ ఆసఫ్ ఆలీ నేడు కలకత్తాలో మాట్లాడుతూ, ప్రపంచాధిపత్యంకోసం పోరాడుతున్న రెండుకూటాలమధ్య సంఘర్షణ లేకుండా సమయంపజెయ్యడమే మిత్రరాజ్యసమితి కర్తవ్యమని పేర్కొన్నారు

వివిధ దేశాలలో జరిగిన మిత్రరాజ్యసమితి వార్షికోత్సవాలను గురించి కింద పేర్కొనబడింది

బెర్లిన్ - బెర్లిన్‌లో తొలిసారిగా మిత్రరాజ్య సమితి పతాకం ప్రతిష్ఠించబడింది తొలిసారిగా మోగించబడిన 'స్వాతంత్ర్య ఘంటారవాన్ని' వినడానికి పశ్చిమ బెర్లిన్‌లోని అయిదులక్షల మంది గుమిగూడారు

గ్రీస్:—నవంబర్‌లో కొరియాకు వెళ్లనున్న సైనిక దళానికి మిత్రరాజ్యసమితి పతాకం అందజెయ్యబడింది ఇక్కడ జరిగిన సమితి వార్షికోత్సవంలోని ముఖ్యాంశమిదే

పారిస్:—కొరియాలో మిత్రరాజ్యసమితికి కలిగిన విజయం మానవాళికే కలిగిన ఘనవిజయమని ఫ్రెంచ్ అధ్యక్షుడు విన్‌సెంట్ అరియోల్ పేర్కొన్నారు

మాస్కో:- మాస్కోలోని మిత్రరాజ్యసమితి కేంద్రంపై సమితి పతాకం ప్రతిష్ఠించబడింది మాస్కోలోని వివిధ సంస్థలలోను పాఠశాలలలోను ఈ కేంద్రం ఉపన్యాసాలను యేర్పాటు చేస్తున్నది ఇతర నగరాలలో కూడా మిత్రరాజ్య సమితి తాలూకు పోస్టర్లు అంటించబడ్డాయి కరపత్రాలు పంచిపెట్టబడ్డాయి ఇప్పుడు జరుగుతున్న జనరల్ అసెంబ్లి సమావేశం తాలూకు వార్తాచిత్రం కూడా చూపబడవచ్చునట

న్యూయార్క్‌లోని "ప్రావ్డా" విలేకరి ఈ సందర్భంలో వ్యాఖ్యానిస్తూ, సమితి ప్రణాళికలో మార్పులు తీసికొని రావడానికి జరుగుతున్న ప్రయత్నాలను రష్యా వీలైనంతవరకు ప్రతిఘటిస్తున్నదని పేర్కొన్నారు మిత్రరాజ్య సమితి నేడు శృంగాటకం వద్ద వున్నదనీ సోవియట్ రష్యా నిర్దేశిస్తున్న శాంతి మార్గాన్నో ఆంగ్లో - అమెరికన్ కూటమి చూపుతున్న దురాక్రమణ మార్గాన్నో అది ఇక అనుసరించవలసి వుంటుందనీ పేర్కొన్నారు

సైగాన్:—వియత్‌మిన్ సైనికులు మిత్రరాజ్య సమితి పతాకాలను తీసికొని, సమితిని గురించి నినాదాలు చేస్తూ సైకిళ్లమీద ఊరేగారు, ఫ్రెంచి విమానం నుంచి వేలకొలది కరపత్రాలు కూడా విరజిమ్మబడినాయి వియత్నామ్ చిక్కులను మిత్రరాజ్య సమితే పరిష్కరిస్తుందని ఆ పత్రాలలో వున్నది

రయోడిజనీరో:—మిత్రరాజ్యసమితి క్రమంగా వర్ధిలుతున్న ఈ సమయంలో, తృతీయ ప్రపంచ సంగ్రామాన్ని నివారించ వచ్చునని తాను భావిస్తున్నట్లు జనరల్ రోములో పేర్కొన్నారు

లండన్: బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీ ఒక ప్రకటన చేస్తూ ఇలా అన్నారు:

భవిష్యత్తును గురించి ఆశాభావంతో వుండడానికి ఇప్పుడు అవకాశాలు కనబడుతున్నాయి భద్రత విషయంలో మిత్రరాజ్యసమితికి ఎంత విలువ వున్నదో కొరియాసల్ల నిరూపిత మయింది సమితి ప్రణాళికలో నిర్దేశించబడిన ఏర్పాట్లన్నిటినీ పూర్తిగా వినియోగించడం సాధ్యమైతే చాలా మేలుకలుగుతుంది, ఏ మైనా శాంతిభద్రతల రక్షణకు అవసరమైన విధానాలను మాత్రం మనం విరమించకూడదు

రంగూన్:- విందులతో ఉపన్యాసాలతో సమావేశాలతో చిత్రప్రదర్శనాలతో మిత్రరాజ్యసమితి వార్షికోత్సవం జరుపబడింది బర్మా అధ్యక్షుడు ఒక సందేశమిస్తూ వివిధదేశాలన్నీ తమ చిక్కులను [illegible] మిత్రరాజ్యసమితికి తీసికొని వచ్చినప్పుడే ప్రపంచశాంతి స్థాపించ బడగలదని అన్నారు.

ఇండియా నర్సుల సంఘం

చెన్నపురిలో 39 వ వార్షిక సభ

మద్రాసు అక్టోబర్ 25— ఇండియా ట్రెయిన్డ్ నర్సెస్ అసోసియేషన్ (ఉత్తమ శిక్షణపొందిన భారత నర్సుల సంఘం) 39 వ వార్షికసభ నేటి ఉదయం పార్కుటౌన్ (చెన్నపురి)లోని మెమోరియల్‌హాల్‌లో జరుపబడింది చీఫ్ నర్సింగ్ సూపరింటెండెంట్ మిస్ టి కె అడవన్‌వాలా అధ్యక్షత వహించింది

భావనగర్ మహారాణీ సభను ప్రారంభిస్తూ నర్సులు స్వార్థచింతలేకుండా సహనం సానుభూతితో రోగులకు సేవచేసి ధన్యజీవులు కావాలని ఉద్బోధించారు.

మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్

మిస్టర్ లీ తిరిగి నియమించబడగలడట

లేక్‌సక్సెస్ అక్టోబర్ 25— మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ మిస్టర్ ట్రిగ్వేలీ స్థానే కొత్త సెక్రెటరీ జనరల్‌గా ఎవరు నియమించబడాలన్న విషయమై అగ్రరాజ్య ఐకమత్యం మధ్య ఏకాభిప్రాయం కుదరనందున, ట్రిగ్వేలీ పదవీ కాలపరిమితిని జనరల్ అసెంబ్లి రెండు మూడు సంవత్సరాలవరకు పొడిగించడం సంభవమేనని తెలుస్తున్నది

నిన్న జరిగిన జనాంతిక సమావేశంలో మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ పదవికి సూచించబడిన ఇద్దరు అభ్యర్థులలో ఎవ్వరికీ మెజారిటీవోట్లు రాలేదు ఫిలిప్పీన్స్ ప్రతినిధి జనరల్ కార్లోస్ రోములో పేరును చైనా లెబనాన్ ప్రతినిధి డాక్టర్ ఛార్లెస్ మాలిక్‌ను సోవియట్ యూనియన్ ప్రతిపాదించింది

తాను మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ పదవిని కాంక్షించడంలేదని తెలియపరచగానే శ్రీ బి యన్. రావుగారి పేరు ఉపసంహరించబడింది

జనరల్ రోములోకు గాని, డాక్టర్ మాలిక్ గాని మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ పదవిని ఇవ్వాలన్న ప్రతిపాదనకు అనుకూలంగా నాలుగు వోట్లు వచ్చాయి వ్యతిరేకంగా ఎవ్వరూ వోటు చెయ్యలేదు కాని, ఏడుగురు మాత్రం తటస్థంగా వున్నారు, ఇండియా, రష్యా, ఈజిప్టు చైనాలు అనుకూలంగా వోటు చేశాయి

ఈ సమస్య ఇంక జనరల్ అసెంబ్లి పరిష్కారానికి ప్రతిపాదించబడగలదని తెలుస్తున్నది మిస్టర్ ట్రిగ్వేలీ కాల పరిమితిని మరి రెండు మూడు సంవత్సరాలు పొడిగించడానికి జనరల్ అసెంబ్లిలో అధిక సంఖ్యాకులు అనుకూలంగా ఉన్నారని తెలుస్తున్నది

భద్రతా సంఘం జనాంతిక సమావేశంలో అమెరికా ప్రతినిధి ప్రసంగిస్తూ మిస్టర్ ట్రిగ్వేలీ పునర్నియామకాన్ని ప్రతిఘటిస్తూ రష్యా చేస్తున్న కృషి అమెరికా యావచ్ఛక్తియుక్తులను ప్రయోగించి భగ్నం చేయగలదని స్పష్టంగా పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ట్రిగ్వేలీ పునర్నియామకాన్ని అక్టోబర్ 12 వ తేదీన వీటోచేసిన రష్యా పై ఖండని అమెరికా ప్రతినిధి మిస్టర్ వారెన్ ఆస్టిన్ అతి తీవ్రంగా విమర్శిస్తూ, మిత్రరాజ్యసమితి సక్రమంగా వ్యవహరించకుండా రష్యా ఎప్పటి కప్పుడు అడ్డు తగులుతూ వచ్చిందని అన్నారు

సెక్రెటరీ జనరల్‌గా మిస్టర్ లీ నియామకం అమెరికా దూరప్రాచ్యం, మధ్యప్రాచ్యం పశ్చిమ మార్గగోళాల రక్షణకు సంబంధించినదని ఆయన అన్నారు:

దురాక్రమణను నిరోధించడంలో మిస్టర్ ట్రిగ్వేలీ గట్టిపట్టుదలతో పనిచేశాడని ఆయన మెచ్చుకున్నారు.

ఈ సందర్భంలో ట్రిగ్వేలీ పునర్నియామకాన్ని వ్యతిరేకిస్తూ రష్యా చేసినవీటోను త్రోసిరాజనేయడానికి అమెరికా తన శక్తివంచనలేకుండా కృషి చేయగలదని మిస్టర్ ఆస్టిన్ స్పష్టం చేశారు

ట్రిగ్వేలీ పునర్నియామకానికి రష్యా మూడు కారణాలవల్ల సమ్మతించడం లేదని గత వసంత ఋతువులో అగ్రరాజ్య చతుష్టయానికి మిస్టర్ ట్రిగ్వేలీ అందచేసిన ఇరవై సంవత్సరాల శాంతి ప్రణాళిక అమెరికావిధానాలకు అనుగుణంగా వున్నదనీ దానికి స్టాలిన్, మావుటాసేటుంగ్ చేసిన సవరణ సూచనలను ఆయన నిరాకరించాడనీ, మిస్టర్ లీ ఉత్తర అట్లాంటిక్ ఒడంబడికను బహిరంగంగా సమర్థించాడనీ విశేషించి భద్రతాసంఘం సిఫారసు ప్రమేయం లేకుండా తనపదవీ కాలపరిమితి పొడిగించబడడానికి మిస్టర్ లీ తనసమ్మతిని చూపడం మిత్రరాజ్యసమితి ప్రణాళికకు విరుద్ధమని రష్యా ప్రతినిధి మిస్టర్ జకబ్ మాలిక్ వాదించారు

ఆచార్య రంగాగారి జన్మదినోత్సవం

నవంబరు 7 వ తేదీని జరపవలసిందిగా విజ్ఞప్తి

దోనేపూడి అక్టోబరు 28— నవంబరు 7 వ తేదీని ఆచార్యరంగాగారి 50 వ జన్మదినోత్సవంఆంధ్రదేశంలోనిగ్రామగ్రామంలో వైభవోపేతంగా జరపవలసిందిగా గుంటూరు జిల్లా కిసాన్‌కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ వెలిగళ్ల సత్యనారాయణగారు విజ్ఞప్తి చేస్తున్నారు

భీమవరం, అక్టోబర్ 23— 5 వ తేదీ సాయంకాలం శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇక్కడికి వచ్చినప్పుడు దాదాపు పదిహేనువేలమంది హాజరైన బహిరంగసభలో మాదివాడవాస్తవ్యులు శ్రీమతి రత్నం మాణిక్యంగారు విలువైన భవనాన్ని సోషలిస్టుపార్టీవారికి "మెహరాలీ భవనం"పేరుతో దర్మం చేశారు

(3 వ పేజీ తరువాయి)

కమ్యూనిజం ప్రజాస్వామికానికి సంబంధించినది కాదు అక్కడిప్రధమసమస్య ఆకలి దారిద్ర్యం అంతేకాదు వారు స్వీయస్వాతంత్ర్యాన్ని మనమెన్నడూ [illegible] వాంఛిస్తున్నారు వారు పరపాలనను అతి తీవ్రంగా ద్వేషిస్తున్నారు ఆసియాకు సంబంధించిన ఈ ప్రధాన సమస్యల పరిష్కారానికి కృషి జరగకపోతే ఆసియా ప్రజలను కూడ గట్టును నాపడానికి ఏ వర్గంవారు చేసిన ప్రయత్నాలు అయినా వమ్ముకాక తప్పదు

మిత్రరాజ్యసమితిలో నవచైనాకు ప్రాతినిధ్యం ఇవ్వవలసివున్నది మనం కేవలం గుర్తించడం మాని వేసినంత మాత్రాన చైనా ప్రభుత్వం ఈ ప్రపంచంనుంచి అంతర్ధానమై పోదు అందుచేత చైనాప్రభుత్వం కమ్యూనిస్టు ప్రభుత్వమైనా దానిని గుర్తించకతప్పదు చైనావంటి గొప్ప దేశాన్ని మనం గుర్తించడం నిరాకరిస్తే ప్రస్తుత పరిస్థితులలో ప్రపంచసమస్యల పరిష్కారానికి సహాయం చెయ్యడం సాధ్యంకాదు

ఇండియా ఎప్పటినుంచీ మిత్రరాజ్యసమితిపట్ల విశ్వాసాన్ని కలిగివున్నది ప్రపంచశాంతిసాధనకు తోడ్పడగల అపూర్వసంస్థ ఇప్పటికీ మిత్రరాజ్యసమితేనని ఇండియా విశ్వాసం"

తిండిగింజలు అందక పెక్కుచోట్ల ప్రజల గిజగిజ

శ్రీకాకుళం, అక్టోబర్ 25— శ్రీకాకుళంజిల్లా ఆహార పరిస్థితిని చర్చించేనిమిత్తం మొదట ఇక్కడ ఉత్తర విశాఖ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యాన జిల్లా ఆహార మహాసమావేశం జరిగింది ఈ సభకు పార్వతీపురం అడ్వొకేట్ శ్రీ యం వి రామమూర్తిగారు అధ్యక్షత వహించారు

ఆంధ్రరాష్ట్ర కిసాన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె హరికృష్ణ చౌదరి సభను ప్రారంభిస్తూ ఆహారం కొరత మూలంగా ప్రజలు పడే అగచాట్లను వివరించారు. బియ్యం ధర కుంచం ఆరు రూపాయలకు పెరిగిపోవడం మూలంగా సామాన్య ప్రజలు పడే ఇబ్బందులను పేర్కొని ప్రభుత్వం [illegible] స్థానిక అధికారుల [illegible] ప్రస్తుత పరిస్థితికి కారణాలని విమర్శించారు పేదరైతులవద్ద గల విత్తనం గింజలనుకూడా అధికారులు సేకరించడం అన్యాయమన్నారు, వర్షాలు లేక పంటలు పూర్తిగా నష్టంకావడం రేషనింగు విఫలం కావడం మూలంగా ఏర్పడిన క్లిష్టపరిస్థితులను తొలగించుకుని, తదుపరి పడకుండా ప్రజలే తగినమార్గాలను అన్వేషించడం అవసరమన్నారు

అధ్యక్షుడు ప్రసంగిస్తూ గ్రామాధికారులు ఆహార శాఖాధికారులు చేసిన తప్పులకు అందరూ పైన ప్రభుత్వం ఆహారపడడమే ప్రస్తుత పరిస్థితికి కారణమని చెప్పారు ధాన్యసేకరణ పెద్దరైతులకు వదలిపెట్టడమేకాక సేకరించబడిన ధాన్యం ఎగుమతులను సందర్భంలో స్థానికావసరాలను గమనించకుండా అధికారులు బాధ్యతారహితంగా ప్రవర్తించడంకూడా ప్రస్తుతస్థితికి కారణమన్నారు

రేషనింగు ప్రొక్యూర్ మెంటులను రద్దుచేసి ఇతర ప్రాంతాలనుండి వెంటనే ధాన్యం దిగుమతి చేసుకొనడం ఒక్కటే తరుణోపాయంగా కనబడుతున్నదన్నారు

తర్వాత జిల్లాను క్షామప్రాంతంగా ప్రకటిస్తూ కరువు నివారణకు సత్వర చర్య తీసుకోవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ గౌతు లచ్చన్న (యం యల్ ఎ) గారు తీర్మానాన్ని ప్రతిపాదించారు శ్రీ ఊ కుమారస్వామి (యం యల్ ఎ) శ్రీ కె మార్కండేయ శర్మ (జిల్లా కాంగ్రెసు ఉపాధ్యక్షుడు) శ్రీ కె సుబ్బారావు శ్రీ యస్ సాంబశివరావుగార్లు సభలో ఉపన్యసించారు

పండిట్ నెహ్రూ పట్ల విశ్వాసం ప్రకటిస్తూ తీర్మానం చేయడంతో సభా కార్యక్రమం ముగిసింది

దాదాపు 2,000 మంది పట్టణ ప్రజలు మరెందరో పరిసర గ్రామాలవారు సభకు హాజరైనారు

జిల్లాలో ప్రజలకు ఆరు ఔన్సుల రేషన్‌కూడా లభించనందుకు ఆందోళన వెలిబుచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తీర్మానంలో ఖండించారు ఆహార పరిస్థితి విషయమై రాష్ట్ర ఫుడ్ కమిషనర్ ధోరణి పట్ల నిరసన తెల్పుతూ శ్రీకాకుళం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించాలనీ, ఇప్పటి క్లిష్ట పరిస్థితులలో జిల్లాలో రేషనింగును ధాన్య సేకరణను నిలిపివేయాలనీ, ధాన్యాల రవాణాపై జిల్లాలో ఆంక్షలను తొలగించబడాలనీ, వ్యవసాయ కూలీలకు క్షామ నివారణ కార్యక్రమాల ద్వారా పనులుచూపి జీవనభృతి కల్పించాలనీ వ్యవసాయదారులకు వరి రాగి విత్తనాలు ఉచితంగా సప్లయి చేయించాలనీ ఉదారంగా అప్పులు యివ్వాలనీ తీర్మానంలో కోరారు

శ్రీకాకుళం జిల్లాకు ప్రత్యేకంగా ఒక అభివృద్ధి సంఘాన్ని నెలకొల్పాలనీ చెడిపోయిన నీటి వనరులను మరమ్మతు చేయించాలనీ బర్మా మున్నగు విదేశాలనుంచి ధాన్యం దిగుమతి చేసుకొని క్షామ ప్రమాదాన్ని తొలగింపజేయాలనీ రావుల [illegible] ప్రణాళికను మరొక సంవత్సరం కూడా అమలులో వుండాలనీ ప్రభుత్వాన్ని అర్థించారు.

పత్రికల వారికి

జిల్లాకాంగ్రెస్ కార్యవర్గం విజ్ఞాపన

శ్రీకాకుళం, అక్టోబర్ 25— శ్రీకాకుళం జిల్లాలోని ఆహార విషమపరిస్థితి, రోజూ అనేకమంది తిండిగింజలు లేక వస్తుంటున్న సంగతిని ప్రస్ఫుటంగా గోచరిస్తున్న క్షామ ప్రమాద సూచనలను గమనించి ఈ జిల్లా ప్రజలు ప్రస్తుత క్లిష్ట పరిస్థితిని దాటడానికి తగు సదారం చేసి సహాయ పడవలసిందిగా చెన్నపురిలోను జిల్లాలలోను ఉన్న పత్రికలన్నిటికి విజ్ఞప్తిచేస్తూ 23 వ తేదీన సమావేశమైన ఉత్తర విశాఖ జిల్లా కాంగ్రెస్ కార్యవర్గంవారు తీర్మానంచేశారు

శృంగవరపుకోట తాలూకా ఆహారపరిస్థితి

శ్రీ గౌతు లచ్చన్నగారి ప్రకటన

పాలూరు, అక్టోబర్ 20— శృంగవరపుకోట తాలూకాలో క్షామ పరిస్థితి ఏర్పడగా వరి పండించిన రైతులు ఉలవ గుగ్గిళ్లు తింటూ బ్రతుకు దొర్లించుకు పోతున్నారని గౌతు లచ్చన్న(యం యల్ ఎ)గారు ఒక ప్రకటన చేస్తున్నారు ఆ ఉలవలైనా [illegible] రోజుకు ఒక పూటకు మించి దొరకడం లేదని రైతులు మొరపెట్టారని కూడా శ్రీ లచ్చన్నగారు తెలుపుతున్నారు

ఆ ప్రాంతాలలో మూడు పంటల భూమి [illegible] మూడు మాసాలనుంచి వర్షాలు [illegible] విన్న మొన్నటి వర్షాలతో రెండు మూడువాల పంట మాత్రం లభించవచ్చుననీ ఆయన పేర్కొన్నారు

శ్రీ లచ్చన్నగారు ఆంధ్ర రాష్ట్ర కిసాన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె హరికృష్ణచౌదరి తోను ఇతర స్థానిక కాంగ్రెసు కిసాన్ కార్యకర్తలతోను కలిసి [illegible] శృంగవరపుకోట [illegible] అప్పటి ఆహార పరిస్థితిని గురించి విచారించారు

శృంగవరపు "ఎస్" 3 000 మంది రైతులు సమావేశమై తమవద్ద గల ధాన్యంయావత్తు అధికారులు బలవంతంగా సేకరించారనీ తమకు బి సి. రేషన్ కార్డులు కూడా యివ్వడంలేదనీ ఉలవలతిని బ్రతకవలసి వస్తున్నదనీ అవైనా ఒక పూటకంటె దొరకడం లేదని మొరపెట్టారనీ ఆసలే భూమిలేని వ్యవసాయ కూలీలను గురించి వేరే చెప్పనక్కరలేదనీ ఈ విషయాలు రైతులు తమకు తెలియజేసేటప్పుడు డిప్యూటీ తహశీల్దార్, సిర్కా సప్లయి ఆఫీసరు కూడా సమావేశంలో వున్నారనీ తగినంత ధాన్యం నిల్వలేనందున బి. సి రేషన్ కార్డులు యివ్వడం సాధ్యంకాదనీ అధికారులు తమతో అన్నారనీ శ్రీ లచ్చన్నగారు తెలియజేస్తున్నారు

ఆ సమావేశంలో ప్రస్తుత దుస్థితికి గల కారణాలను వివరించి శాంతి ఏర్పడుటద్వారా అధికారులకు నచ్చజెప్పి కష్టాలను తొలగించుకొనాలే గాని కాంగ్రెసుకు వ్యతిరేకులు, సంఘ విద్రోహులు సాగించే ప్రచారానికి లోనై తప్పుదారిని ఎడవాదని శ్రీ లచ్చన్నగారు హెచ్చరించారు

వెంటనే రేషను సప్లయిచేసి అశాంతిని తొలగించవలసినదిగా కోరుతూ శ్రీ లచ్చన్నగారు జిల్లా కలెక్టర్‌కు తంతియిచ్చి పాలూరుకు పయనమై వెళ్లారు

నూజివీడులో బియ్యంకోసం ప్రజల అగచాట్లు

(మన విలేకరి)

నూజివీడు అక్టోబర్ 23— నూజివీడులో ఆహారస్థితి మిక్కిలి క్లిష్టంగా వున్నది వారము దినములనుండి రేషను షాపులలో బియ్యం లేవు బియ్యానికి బదులుగా కొర్రలు అమ్మబడుతున్నవి ఈ ప్రాంతపు ప్రజలకు ఈ క్రొత్త ధాన్యం అలవాటు లేకపోవుటచేతను, కొర్రలు తినుట వలనను ఆరోగ్యం చెడి విరేచనము లగుచుండుట చేతను, చాలా మంది జనులు పస్తుండవలసినదైనా సిద్ధపడుతున్నారు గాని కొర్రలు కొనడం లేదు

ఈ పట్టణంలో రేషను షాపులకు బియ్యం సప్లయిచేయు స్థానిక కో-ఆపరేటివ్ స్టోర్సు అధ్యక్షుడు శ్రీ అకుల కొండారాయుడుగారును, డైరెక్టరులును నూజివీడు డిప్యూటీ కలెక్టర్‌ను కలిసికొని కొర్ర ధాన్యంవల్ల కలుగుతున్న నష్టమును తెలియజెప్పగా, ఈ పట్టణమునకు ప్రత్యేకించబడినవిభాగ టన్నుల కొర్రలు ఖర్చుచేస్తేనేగాని బియ్యం యివ్వబడవనితమున సమాధానమిచ్చినట్లు మాకు తెలుస్తున్నది ప్రజలు బియ్యంలేక అల్లాడిపోవుచున్నారు ఈ విషయమై కృష్ణా జిల్లాకలెక్టర్ గారికిని రాష్ట్ర ఆహార కమిషనర్ కు స్థానిక యువజన కాంగ్రెస్ సంఘంవారు పందలకొలది టెలిగ్రాములతో మహాజర్లు పంపినట్లు తెలియుచున్నది

ఇక్కడ బియ్యంలేక ప్రజలు మాడిపోవుచుండగా ఇప్పటికి ఎన్నెండు మైళ్ళ దూరంలోగల విస్సన్నపేట గ్రామంలోని బియ్యపు మిల్లుల నుండి పంపెలకొలది బస్తాల బియ్యం బెజవాడకు ప్రతిదినం ఈ వూరిమీదుగానే ఎగుమతిఅగుచున్నది

ఈ పరిస్థితిని గురించి నూజివీడు పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ పలగాని గోపాలస్వామిగారు ఒక ప్రకటన చేస్తూ ఒక నెలనుండి పట్టణంలో వారానికి రెండు రోజుల రేషన్ మాత్రమే యిస్తున్నారనీ, వినాయకచతుర్థి గాంధీజయంతి ఆయుధ పూజ పండుగలనాడు కూడా రేషన్లు యివ్వక ప్రజలను పస్తులు పెట్టారనీ, ఇప్పటికైనా అధికారులు వెంటనే పరిస్థితి ఇతర ప్రాంతాలనుంచి తగినన్ని బియ్యం సరఫరా చేయించనిచో ఆకలి బాధలు తప్పవని హెచ్చరిస్తున్నారు

ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తెచ్చి జిల్లా ఆహార కమిటీ సమావేశం జరిపి కరువు నివారణోపాయాలను గురించి ఆలోచించవలసినదిగా స్థానిక శాసనసభ్యులకు ఆయన తన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

సాలూరు తాలూకాలో బియ్యంబస్తా ధర 18) రూపాయలట

సాలూరు, అక్టోబర్ 24— సాలూరు తాలూకా కిసాన్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ బూసిశెట్టి వెంకటనారాయణగారు క్రింది విధంగా ప్రకటిస్తున్నారు:—

"సాలూరు తాలూకాలో ప్రజలకు బియ్యం రేషన్ లభించడంలేదు మొక్కజొన్నలుమాత్రమే యిస్తున్నా బియ్యంకూడా యిచ్చినట్లు రశీదులు పుచ్చుకుంటున్నారు ఈ పరిస్థితులలో కూడా తినడానికి పనికిరాని 'సతికెటు' అనే బియ్యం యిస్తున్నారు ఇప్పటికి ఆరు మైళ్లదూరంలోగల రామభద్రపురంలోని పుల్లి దాలయ్య అనే షావుకారు వద్దనుంచి ఈ బియ్యం తెప్పుకోవాలి [illegible] కోయలు గొందులు మొదలగు కొండజాతులవారు కేవలం కందమూలాలు తింటున్నారు పాచిపురం మామిడి, తోనం [illegible] లకు రేషను సప్లయి కావడంలేదు బియ్యం బస్తాను 180 కు అమ్ముతున్నారు ఆకలిబాధతో అల్లాడే ప్రజానీకంలో ఆగ్రహం వ్యాపిస్తున్నది కాంగ్రెసు [illegible] వెంటనే [illegible] సమస్యను ఈ దుస్థితిని వెంటనే తొలగించాలని [illegible] ప్రజలకు తోడ్పడాలని కోరుచున్నాను

గుంటూరు పొగాకు మార్కెటింగ్ కమిటీకి [illegible] ఎన్నిక నిమిత్తం గుంటూరు జిల్లా కిసాన్ సమితి కార్యవర్గ సమావేశం ఈ నెల 28 వ తేదీన జరుగుతుందని సభ్యులందరు సమావేశానికి హాజరు కావాలని సమితి అధ్యక్షుడు శ్రీ కల్లూరి వియ్యన్నగారు కోరుచున్నారు

మిగులుజిల్లాలలో ప్రభుత్వం గిడ్డంగులు

మద్రాసు ప్రభుత్వానికి సూచన

మద్రాసు, అక్టోబర్ 20— అత్యవసర పరిస్థితులలో తరుగు జిల్లాలకు [illegible] ఉపయోగించడానికివీలుగా మిగులు జిల్లాలలో ప్రభుత్వం స్వంత గిడ్డంగులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ వ్యాపార సమస్యల సంఘంవారు నిన్నను సివిల్‌సప్లయిలశాఖ కార్యాలయంలో సమావేశమై తీర్మానించారు

సివిల్ సప్లయిల డైరెక్టర్ శ్రీ ఎస్ ఎస్ అరుణాచలం ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు

వివిధజిల్లాలలో ఆహారధాన్యాల పంపిణీని గురించి, మిగులు జిల్లాలలో కొన్నిచోట్ల అమలు జరుగుతున్న పూల్ పద్ధతులనుగురించి కూడా ఈ కమిటీవారు చర్చించారు

ధాన్యసేకరణ పరిస్థితిగురించి చర్చిస్తూ మిగులు ధాన్యాలు కొనడానికి తగినంతడబ్బు ముఖ్యంగా పంటలు మార్కెట్‌కు వచ్చేకాలంలో సేకరణ ఏజెంట్లదగ్గర లేకపోతున్నదనే అభిప్రాయానికి కమిటీవారు వచ్చినట్లు తెలుస్తున్నది

మిగులు జిల్లాలలో కొన్నిచోట్ల గుత్తాధికారంగా ధాన్యం సేకరించడాన్నిగురించి కూడా ఆలోచించారు

ధాన్యసేకరణ ఏజెంట్లనుండి కొంతధాన్యం బియ్యం ప్రభుత్వం స్వంత ఖాతాకింద కొని తమ స్వంత గిడ్డంగులలో నిల్వచేసి రవాణా సౌకర్యాలు లభ్యమైన వెంటనే అత్యవసరంగా సప్లయిలు కావలసిన తరుగు ప్రాంతాలకు పంపించాలనే అభిప్రాయానికి కమిటీ సమ్మతించినట్లు తెలుస్తున్నది.

సేకరణ ఏజెంట్లుకు ఇప్పటికంటె కొంచెం తక్కువధర యివ్వాలని, నిల్వలకింద తక్కువ ఖర్చుకు ఆమోదించాలని, పెట్టుబడిమీద వడ్డీ కూడా తక్కువగా వుండాలనే సూచనకు కమిటీ సుముఖత్వం తెలియజేసింది.

భారీగా ఉత్పత్తిచేసేవారి విషయంలో కూడా ధాన్యం యిచ్చిన కాలపరిమితులనుబట్టి కొన్ని మినహాయింపు చేయాలనే సూచన జరిగినట్లు తెలుస్తున్నది

థాయ్‌లెండ్‌నుంచి ఏడువేల టన్నులబియ్యంతో ఒక నౌక 24 వ తేదీన మద్రాసు రేవు చేరింది దీనిలో అయిదువేల టన్నులు చెన్నరాష్ట్రానికి కేటాయింప బడినవి అమెరికానుంచి 9 760 టన్నుల ఎరజొన్నలతో మరొక నౌక 13 వ తేదీన టూటికోరన్ రేవు చేరింది దీనిలోని ధాన్యాదులు యావత్తు చెన్నరాష్ట్రానికి కేటాయింపబడినవి.

లంబికాయోగ ప్రదర్శనం

శ్రీ రామానందయోగిచే నెల్లూరు పట్టణంలో

నెల్లూరు అక్టోబరు 23— శ్రీ రామానందయోగిగారు నెల్లూరుజిల్లా పరిత్తూపూడిలోను నెల్లూరు పట్టణంలోను లంబికాయోగ ప్రదర్శనాలు చేసి చూపించారు

ఒక గొయ్యి తవ్వి దానిమీద కర్రలు దూలాలు వేసి గాలి దొరకుండా మన్నితో కప్పి లోపల కొన్నిరోజులు యోగాశ్రమంలో లంబికాయోగం అంటారట

శ్రీ రామానందయోగి, ఆగస్టు 17 వ తేదీనుంచి 27వ తేదీవరకు పరిత్తూపూడి గ్రామంలో ఈ యోగం చేసి భూగర్భంలో వున్నారు ఆ తరువాత జిల్లాకలెక్టర్ ఇతరప్రముఖులయెదుట నెల్లూరు పట్టణంలోని కంచర్లవారి తోటలో సెప్టెంబర్ 22వ తేదీనుంచి అక్టోబర్ ఒకటవ తేదీవరకు తిరిగి భూసమాధిలో వుండి పైకివచ్చారు

శ్రీ రామానందయోగి పశ్చిమ గోదావరిజిల్లా తాడేపల్లిగూడెం తాలూకా అలంపురం వాస్తవ్యులు క్షత్రియ కుటుంబీకులు అసలు పేరు కొలనువాడ సూరపరాజుగారు 19 వ ఏట సన్యసించి హిమాలయ ప్రాంతాలకు వెళ్ళి యోగాభ్యాసం చేశారు.

అజ్ఞాతవాసంలోని కమ్యూనిస్టు అరెస్టు

వెల్లటూరు అక్టోబర్ 23— శ్రీ తంగిరాల పిచ్చయ్యశాస్త్రిగారు యిలా తెలియజేస్తున్నారు.

ది 21 వ తేదీ రాత్రి 10 గంటలకు రేపల్లె తాలూకా ప్రముఖ కమ్యూనిస్టు కొల్లి సత్యనారాయణ గతసంవత్సరంనుంచి అనగా వెల్లటూరు పోలీసువారి కస్టడీనుంచి ఖైదీలను తప్పించి పరారైననాటినుంచి పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతున్నారు అతనిని రేపల్లె సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పంద రాజులుగారు వెల్లటూరు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి వి సుబ్బయ్యగారు మలబారు స్పెషల్ పోలీసులతోవచ్చి ఆ గ్రామంలో అరెస్టుచేశారు "

మధ్య భారతిలోని వివిధ జిల్లాలలో పర్యటన చేయడానికిగాను కొత్త ముఖ్యమంత్రి శ్రీ తఖత్‌మల్ జైన్ నెలరోజులు కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నాడని ఇండోర్ వార్త.



ONLY LIMITED STOCK

Available Newsprint in sheets in 52 grams per square Metre Sizes approximately 30" x 42-1/2" and 23-1/2" x 33" Annas Seven and pies six per lb Concession for Bulk quantity Purchasers Indents subject to L c being opened in our favour

Apply Box No 453, c/o "ANDHRA PRABHA," Madras-2

క్రొత్తగా ప్రవేశపెట్టుచున్నాము

జామా ఆయిల్

ఒక డజన్ సీసాలుగల క్రొత్తప్యాకింగులలో సీసాలుగలపెట్టె

"జామా ఆయిల్" అని ఎంబోస్ చేయబడిన సీసాలు దక్కగా చూచి మీకు అవసరమైనవన్నీ కొనండి అన్ని దగ్గులకు జామా ఆయిల్ శ్రేష్ఠం అమ్మకందారు

అమర్‌చంద్ శోభాచంద్

[illegible] మందుల దీపు 91 నైనియప్పనాయక్ వీధి. పార్క్‌టౌను మద్రాసు

భారతదేశంలో పారిశ్రామికాభివృద్ధికి అమెరికా ఆర్థిక సహాయం_లాయ్ హెండర్‌సన్ హామీ

తమ దేశంపై తరచు జరిగే "డాలర్ ఇంపీరియలిజం" ఆరోపణల ఖండన

(మన విలేకరి) బొంబాయి, అక్టోబర్ 25—

పారిశ్రామికంగా అభివృద్ధిని సాధించే నిమిత్తం ఇండియా ధనసహాయం అపేక్షించే పక్షంలో, అమెరికా అందు కెప్పుడూ వెనకాడదని ఇండియాలోని యునైటెడ్ స్టేట్స్ రాయబారి మిస్టర్ లాయ్ హెండర్సన్ నేడిక్కడ వక్కాణించారు.

ఆర్థికంగానేమి, పారిశ్రామికంగానేమి ఇండియా అభివృద్ధి చెందడానికి విదేశాలనుంచి ఏదో కొంత సహాయం పొందడం అవసరమని తన వ్యక్తిగతాభిప్రాయమైనట్టు కూడా ఆయన వివరించారు.

నే డిక్కడ జరిగిన పత్రికాప్రతినిధుల సమావేశంలో మిస్టర్ హెండర్సన్ ప్రసంగిస్తూ ఇండియా ఆశయాలపట్ల అమెరికాకు ఇప్పటికీ సానుభూతి వున్నదని పేర్కొన్నారు. ఆయా దేశాల అవసరాలనుబట్టి ఆయా ప్రత్యేక పరిస్థితులనుబట్టి అమెరికా తన సహాయం చేస్తుందని ఆయన అన్నారు.

ఆర్థికంగా వెనకబడివున్న దేశాలపై ప్రాబల్యం వహించాలన్న అభిప్రాయం అమెరికాకు ఏమాత్రం లేదని ఆయన విస్పష్టం చేశారు.

ఇతర దేశాలపై—ముఖ్యంగా దూరప్రాచ్యంలోని దేశాలపై ఆర్థిక ప్రాబల్యం సంపాదించుకోడానికి అమెరికా ప్రయత్నిస్తున్నట్టు బాధ్యతారహితంగా విమర్శలు చెయ్యబడుతున్నవని మిస్టర్ హెండర్సన్ పేర్కొన్నారు.

కొన్ని ముఖ్యవిషయాలలో అమెరికా అవలంబిస్తున్న విధానాలను ఇండియా విమర్శించినందుకు కాదు, అమెరికా విధానాలకంటె భిన్నమైన విధానాలను అవలంబించినందుకు కాని, అమెరికాకు కినుక లేదని ఆయన విశదం చేశారు.

తన పూర్వచరిత్రనుబట్టే ఇండియా తన విధానాలను నిర్ణయించుకొంటుందన్న విషయాన్ని అమెరికా బాగా గ్రహించింది. అందువల్లనే తన విధానానికి విరుద్ధమైన దృక్పథాన్ని ఇండియా అవలంబించినప్పుడుకానీ అట్టి ప్రకటనలు చేసినప్పుడు కానీ, అమెరికా తటస్థత వహిస్తున్నదని ఆయన అన్నారు.

అమెరికన్ పత్రికలలో ఇండియాపై ఏవైనా విమర్శలు చెయ్యబడినట్టయితే, ప్రపంచంలో అమెరికా అవలంబిస్తున్న విధానాలను ఇండియా సరిగ్గా అర్థం చేసుకోనందుకు విస్మయపడడమే ఆ విమర్శల సారాంశమని మిస్టర్ హెండర్సన్ పేర్కొన్నారు.

కొద్ది రోజులపాటు గడపడానికి మాత్రమే మిస్టర్ హెండర్సన్ బొంబాయివచ్చారు. సమావేశానికివచ్చిన పత్రికా ప్రతినిధులందరినీ స్వయంగా పలకరించి అభినందించారు. పత్రికా ప్రతినిధుల ప్రశ్న లన్నిటికీ ఆయన నిదానంగా, శాంతంగా అరితేరిన రాయబారి చెప్పే పట్టుగా సమాధాన మిచ్చారు.

కొరియా, చైనా, ఇండో-చైనా, ఫార్మోసాల విషయమై అడగబడిన ప్రశ్నలకు మిస్టర్ హెండర్సన్ సమాధానం చెప్పకుండా చాకచక్యంగా తప్పించుకున్నారు. వివాదాస్పదమైన విషయాలలోకి తాను దిగకుండా ఆయా విషయాలను గురించి అమెరికా ప్రభుత్వం జారీ చేసిన ప్రకటనలను మాత్రం ఉదాహరించారు. ఆ ప్రకటనల మూలంగా ప్రశ్నలు అడిగినవారు సమాధాన పడవలసి వచ్చింది.

ఇతర దేశాలపై ఆర్థికంగా ప్రాబల్యం సంపాదించడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదన్న విమర్శలను గురించి ప్రస్తావిస్తూ మిస్టర్ హెండర్సన్ ఇలా అన్నారు.

"అట్టి విమర్శలు ఆధార రహితములనే విషయం ఇటీవల సంఘటనలవలన రుజువయింది. అమెరికా సహాయంవల్ల ఏ ఒక్క దేశమైనా బానిసత్వంలో పడిందేమో ఒక్క తార్కాణం చూపండి. ఈ విషయంలో అమెరికా పరిస్థితి క్లిష్టంగానే వున్నదని చెప్పాలి. అవసరమున్న దేశాలకు సహాయం చెయ్యకపోతే మాకు హృదయం లేదంటారు. స్వార్థపరులమంటారు. మేము సహాయంచేస్తే ఇంపీరియలిస్టుల మంటారు.

బొంబాయిలోని అమెరికన్ కాన్సల్-జనరల్ మిస్టర్ క్లేర్ టైమర్ లేక్ కూడా ఈ పత్రికా ప్రతినిధుల సమావేశానికి హాజరైనారు. ఆర్థిక సహాయం విషయంలో ఇండియాయే ప్రతిపాదనలు చెయ్యాలి కాని వాటిని అమెరికాయే చెయ్యాలని ఆశించకూడదని ఆయన వక్కాణించారు.

బావోదై ప్రభుత్వానికి అమెరికా చేస్తున్న సహాయంగురించి ప్రశ్నలవర్షం కురిసింది. అమెరికా ఈ సహాయంచెయ్యడం ఆసియాలో కలోనియలిజంను వృద్ధిచెయ్యడానికి కాదనీ ఇండో-చీనా ప్రజలు స్వపరిపాలనాధికారాన్ని పొందేట్టు సహాయం చెయ్యడమే అమెరికా ఆంతర్యమనీ హెండర్సన్ చెప్పారు. అటువంటి దేశాలకు సహాయంచెయ్యగల పిల్పుండి ప్రస్తుతం మిత్రరాజ్యసమితికి లేదనీ అందులో బావోదై ప్రభుత్వం ఫ్రెంచివారి సర్వస్వతంత్రాధికారంకింద చట్టబద్ధంగా నెలకొల్పబడ్డ ప్రభుత్వమనీ ఆయన అన్నారు.

పత్తి కేటాయింపు

పత్తి కేటాయింపు విషయంలో అమెరికా ఇండియాను అవాంఛనీయ దేశంగా పరిగణించిందన్న వార్తను ఖండిస్తూ ఆయన ఇలా అన్నారు:

"ఈవిషయాన్ని నేను బొంబాయిలోనే విన్నాను. కాని వాస్తవ విషయాలు వివరంగా ప్రస్తుతం నాకు తెలియనందున ఈ విషయమై అధికార పూర్వకంగా ఇప్పుడేమి ప్రకటన చెయ్యజాలను. ఏమైనా అమెరికాలో ఈయేడు పత్తిపంట దెబ్బ తిన్నది నాకు తెలిసినంతమటుకు, ఇండియా దక్షిణ అమెరికా దేశాలు ఒక కేటాయింపులో చేర్చబడ్డవని విన్నాను."

ఫార్మోసా విషయమై ఆయన ఇలా అన్నారు:

మిత్రరాజ్యసమితి నిర్ణయానికి ఇండియా కట్టుపడివుంటుంది. ఇక కమ్యూనిస్టు చైనా ప్రతినిధి దళాన్ని సంఘంలో చేర్చడానికి ప్రయత్నించేపక్షంలో అమెరికా వీటో చెయ్యదని సిద్ధాంతీకరిస్తున్నాను.

ఆసియా ఖండవాసుల ప్రాణాలంటే అమెరికాకు విలువలేదు. కనక అది ఆసియాలో యాటం బాంబుల యుద్ధం తలపెట్టడానికి ప్రయత్నిస్తున్నదన్న వాదాలను విశేషంగా ఖండిస్తున్నాను. ఇది కేవలం విపరీతమైన వాదం. ఇటువంటి ప్రచారంవల్ల పరస్పరవైషమ్యాలు, రెండుదేశాలమధ్య విద్వేషాలు పెరుగుతవి. చారిత్రక పరిస్థితులప్రభావంవల్ల యేర్పడిన పక్షవిపక్షణ సమస్యలను నిర్మూలించడానికి అమెరికాయే ఎంతో కృషిచేస్తున్నది కూడా.

కొరియా సమస్యను గురించి ప్రస్తావించి ఆయన ఇలా అన్నారు:

"దక్షిణ కొరియన్ రిపబ్లిక్ అధ్యక్షుడు చేస్తున్నట్టుగా ప్రచురింపబడుతున్న ప్రకటనలమాట ఎలా వున్నప్పటికీ, మిత్రరాజ్య సమితి నిర్ణయాలే శిరసావహించబడుతాయి."

పట్టుబడిన ఉత్తర కొరియన్ సైనికులను వివస్త్రులను చేసి, ఉత్తర కొరియా వీధులగుండా ఏల తిప్పించ బడ్డారన్న ప్రశ్నకు ఆయన ఇలా సమాధానమిచ్చారు:

"నే నక్కడ లేను—ఒకవేళ ఆ వార్తలే కనక నిజమైనట్టయితే, బహుశా ఆ పట్టుబడ్డవారు, తుపాకుల కాల్పుడంలో చాలా నిపుణులై వుంటారు. లొంగిపోయినప్పుడు రహస్యంగా ఆయుధాలేమైనా దాచారేమో పరిశీలించే నిమిత్తం వారిని వివస్త్రులను చేసి వుంటారు."

కాశ్మీర్ విషయమై ప్రసంగిస్తూ సమస్యనంతా మిత్రరాజ్య సమితి పరిశీలిస్తున్నదనీ కాశ్మీర్‌లో యుద్ధ విరమణ చేయించడంలో మాత్రం మిత్రరాజ్య సమితి సఫలమయిందనీ మిస్టర్ హెండర్సన్ పేర్కొన్నారు.

ఆయన ఇంకా క్రింది విధంగా అన్నారు:

"ప్రాచ్య పాశ్చాత్య దేశాలవారికి సంగమస్థలముగా బొంబాయి ఎటువంటి స్థానం ఆక్రమించిందో బొంబాయిలోని "గేట్ వే" సూచిస్తున్నది. కేవలం వాణిజ్య వ్యాపారాలవిషయంలోనే కాదు తమను గురించీ తమ అభిప్రాయాలను గురించి ఒకరికొకరు తెలియజెప్పుకోడానికికూడా ఇది తగినస్థలంగా వుపకరించింది.

ఇలా ఒకరి అభిప్రాయాలను ఒకరికి చెప్పుకొన్నందువల్ల మన ఉభయదేశాలుకూడా ప్రయోజనం పొందవచ్చు. రాయబారి పదవీ స్వీకారానికి వచ్చినప్పుడు నేను ఇండియా గేట్ వే ను చూచి రెండు సంవత్సరా లయింది.

"ప్రపంచంలో మన ఉభయదేశాలు కలిసి సంయుక్తంగా నిర్వర్తించవలసివున్న కృషి సత్వరం స్పష్టంగా పొడగట్టింది. చారిత్రక ప్రభావాన్నిబట్టి ఆ కృషినిర్వహణ మనకు అనివార్యమౌతుంది. మనదేశాలు సుదూరంలో వున్నప్పటికీ ఒకదేశం చేసే పనులమీద రెండవదేశంలోని ప్రజల క్షేమస్సు ఆధారపడుతుంది. మన ఆశలను గురించీ ఆశయాలను గురించీ భయసంశయాలను గురించీ ఒకరికొకరం తెలియజేసుకోడం ఎంత అవసరమో నానాటికీ మనంగుర్తించగలుగుతున్నాం."

కొరియాలో జరిగిన మారణహోమం ఈ వృద్ధాప్యంలో తనకు ముదం కూర్చిందని జనరల్ మెకార్థర్ చేసిన ప్రకటనగురించి మీ రేమి చెబుతారు? ప్రశ్నకు ఆయన బదులుచెబుతూ ఈ ప్రకటన తనకు హృదయవిదారక మయిందనీ, ఈ విషయమై వెంటనే వాషింగ్‌టన్‌కు తెలియజేశాననీ అన్నారు.

"ఈ వార్తపూర్తిగా కట్టుకథ అని తనకు తెలిసిందనీ జనరల్ మెకార్థర్ ఉదారహృదయుడైన వీరుడనీ ప్రతిపక్షులు అపజయం పొందిన ఎగురుపట్ల నిర్దాక్షిణ్యంగా ప్రవర్తించే మనిషి కాదనీ అట్టి మహావీరునిపై ఇటువంటి నిందమోపడం సముచితంగా లేదనీ అన్నారు.

ఇండియాలోని పత్రికలను ప్రశంసిస్తూ ఇండియన్ పత్రికలలో వెలువడే సమాచారాన్ని పత్రికా రచయితలు ప్రదర్శించే వివేకాన్ని చూచి తను విస్తుపోయాననీ, ముఖ్యంగా సంపాదకీయాలు ఈ విషయంలో తనకు విస్మయం కొల్పుతవనీ పరిమితమైన సమాచారంతో అట్టి వ్యాఖ్యలు చెయ్యగలగడం గొప్ప విషయమనీ ఆయన అన్నారు.

కమ్యూనిస్టు చైనాను అమెరికా గుర్తించకపోవడానికి కారణం, ఆ ప్రభుత్వం బలప్రయోగం ద్వారా అధికారంలోకి రావడంకాదనీ, మిత్రరాజ్యసమితి ప్రణాళికను కమ్యూనిస్టుచైనా శిరసావహిస్తుందన్న నమ్మకం అమెరికాకు లేదనీ మాటలవల్ల కాక, చేతలవల్లనే అది ఈ విషయాన్ని రుజువుపరచుకోవలసివుంటుందనీ ఆయన వివరించారుకూడా.

జెరూసలేం అక్టోబర్ 25—

ప్రధాన మంత్రిత్వానికి రాజీనామాయిచ్చి పదవినుంచి విరమించనున్న డేవిడ్ బెన్‌గూరియన్ నాయకత్వానగల కార్మికపక్షంవారు నేడు మతవర్గాలవారికి అల్టిమేటమ్ యిచ్చారు.

వచ్చే ఆదివారం లోపుగా, రాజకీయసమస్యలపై మతసమస్యలపై ఇప్పటి పరిస్థితికి మతవర్గాలవారు సమ్మతించకపోతే, తిరిగి ఎన్నికలు జరగాలని కార్మికపక్షంవారు కోరగలరని అల్టిమేటంలో పేర్కొనబడింది.

కలకత్తా రేవునుండి టిబెట్టుకు ఎగుమతికి ఇండియా ప్రభుత్వం అంగీకరించిందని ప్రస్తుతం కలకత్తాలోవున్న టిబెట్ వాణిజ్యప్రతినిధులు ప్రకటించారు.

బొంబాయి రాష్ట్రంలో విడాకులు

పూనా అక్టోబర్ 25—

బొంబాయి హిందూ విడాకుల చట్టం అమలులోనికి వచ్చినప్పటినుంచి బొంబాయి రాష్ట్రంలో ఇంతవరకు మొత్తం 2,706 మంది విడాకులు పొందారని హోం శాఖ మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో విశదం చేశారు.

తమకు విడాకు లిప్పించవలసిందిగా కోరుతూ మొత్తం 5 356 గురు (2 452 మంది పురుషులు 2,904 మంది స్త్రీలు) దరఖాస్తులు పెట్టుకున్నారనీ, 146 దరఖాస్తులు త్రోసిపుచ్చబడ్డాయనీ ఆయన వివరించారు కూడా.

(యు పి ఐ)

ఎన్నికల ప్రచారసభలో గలభా చేస్తే శిక్షలు: ఢిల్లీ రూపొందించిన కొత్త బిల్లు వివరాలు

లక్నో అక్టోబర్ 25—

ఇండియా ప్రభుత్వంచే రూపొందించబడి ప్రస్తుతం రాష్ట్రాల అభిప్రాయాల సేకరణకు పంపించబడిన ఎన్నికల బిల్లుప్రకారం, ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులు గెలుపును ఆశించి, జాతీయపతాకం, చరఖా, మహాత్ముని చిత్రపటం మొదలగు గుర్తులను, మతచిహ్నాలను వినియోగిస్తూ పేరుమీద విజ్ఞప్తులు చేయడం ఎన్నికలలో అవినీతిప్రవర్తనగా పరిగణించబడుతుందని తెలుస్తున్నది.

ఈ బిల్లులోని మరికొన్ని వివరాలను గురించి యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి తెలియజేసిన మరికొన్ని వివరాలు ఇవి:—

ఎన్నికల మీటింగ్‌లో చిత్తం వచ్చినట్లు వ్యవహరించడం, పోలింగ్ బూతులవద్ద దురుసుగా ప్రవర్తించడాన్ని శిక్షార్హమైన నేరాలుగా పరిగణించడం జరుగుతుందని కూడా తెలుస్తున్నది.

అన్ని ఎలక్షన్ మీటింగ్‌లకు పోలీసు రక్షణ యివ్వబడుతుంది కూడా. బ్రిటన్ ఎన్నికల చట్టంలోకల నిబంధనల ఆధారంగా పై రెండు ఏర్పాట్లు చేయాలని బీహారు ప్రభుత్వం సూచించిందట.

ఎన్నికలలో, ఒకవ్యక్తి మరొకవ్యక్తి పేరుమీదవ్యవహరించడాన్ని పోలీసులు దర్యాప్తుచేయదగిన నేరంగా పరిగణించడానికిగాను క్రిమినల్ ప్రొసీజర్ కోడ్‌లో తగుసవరణకూడా ఈబిల్లులో ఒక క్లాజును చేర్చారు.

సెక్యూరిటీ కారణాలవల్ల ప్రివెంటివ్ డిటెన్షన్‌లో వున్నవారు జైళ్లలో వున్నవారు పోలీసు బందోబస్తులో వున్నవారు వోటు చేయడానికి అవకాశం యివ్వరాదని ఈ బిల్లులో పేర్కొనబడింది.

ఎన్నికల నిర్వహణకు ఈ బిల్లు కొన్ని పద్ధతులను పేర్కొంటూ ఎలక్షన్ కమిషన్‌కు ఎలక్షన్ ఆర్జీ దాఖలు చేయడానికి కూడా వసతి కలిగించబడింది.

ఎన్నికల వివాదం పరిశీలనకు ట్రిబ్యునల్‌ను నియమించడానికి నూతన రాజ్యాంగం ఎలక్షన్ కమిషన్‌కు అధికారం కలిగించింది కనక ఎలక్షన్ ఆర్జీలు ఇండియన్ యూనియన్ ప్రెసిడెంట్‌కు దాఖలు చేయవలసిన అవసరంలేదు.

ఎలక్షన్ ట్రిబ్యునల్స్ నియామక పద్ధతిలో కూడా వెనకటి పద్ధతిలో మార్పు చేశారు. ఇంతవరకు ముగురు సభ్యులతో ట్రిబ్యునల్స్ నియమించేవారు. ఇప్పుడు ఒక్క సభ్యుడు మాత్రమే వుండాలని వివిధ రాష్ట్రాల హైకోర్టులతో సంప్రతించి ఎలక్షన్ కమిషన్ తయారుచేసిన జిల్లా జడ్జీల పట్టికలనుంచి మాత్రమే ఈ సభ్యులను ఎలక్షన్ కమిషన్ నియమిస్తుంది.

ఈ ట్రిబ్యునల్ తీర్పుపై హైకోర్టులకు అప్పీలు చేసుకొనే అధికారంకూడా వుంటుంది.

ఎన్నికల నిర్వహణ

తొలి ఏర్పాట్లపై ఢిల్లీలో చర్చలు

వివిధ రాష్ట్రాలలో వోటర్ల జాబితాలు తయారుచేసే ప్రధానాధికారులను (చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్స్) ఇండియా ప్రభుత్వం ఎన్నికల నిర్వహణ ప్రధానాధికారి శ్రీ సుకుమార్ సేన్ అక్టోబర్ 30, 31 తేదీలలో న్యూ ఢిల్లీలో సమావేశపరచనున్నట్లు తెలుస్తున్నది.

ఎన్నిక తేదీలకు సంబంధించిన పూర్తి వివరాలు గురించి, రంగుల వోట్ల పెట్టెలు వినియోగించడం గురించి వారితో సమాలోచించగలరని కూడా తెలుస్తున్నది.

వోటర్ల జాబితాల ముద్రణలో వివిధ రాష్ట్రాలు సాగించిన కృషి గురించి, నియోజక వర్గాలు గురించి కూడా చర్చ జరపబడుతుందట.

ఆంబోన్‌దీవిలో యుద్ధం

ప్రాణాలకు తెగించి విప్లవకారుల ప్రతిఘటన

జకార్తా, అక్టోబర్ 2?—

ఆంబోన్ దీవిలోని విప్లవకారులు ఇండొనేసియనులను ప్రాణాలకు తెగించి ప్రచండంగా ప్రతిఘటిస్తున్నారని ఒక అడుగుమేర అయినా వదలడం లేదని ఇండొనేసియన్ పత్రిక "పెదోమన్" నేడు ప్రకటించింది.

ఆంబోనీస్ పటాలాలు రెండుకెప్టెన్ వెస్టర్లింగ్ నుంచి శిక్షణ పొందినవి.

ఆంబోన్ దండయాత్ర అనుకొన్న విధంగా కొనసాగడం లేదన్న వార్తలు నిజంకావని ప్రభుత్వానికి సన్నిహితమైన వర్గాలను పేర్కొంటూ ఇండొనేసియన్ న్యూస్ ఏజెన్సీ "అంటారా" ప్రకటించింది.

తూర్పు జావాలో 30 మంది అరెస్టు

గత ఆదివారంనాడు తూర్పు జావాలోని సురబాయాలో ఒక ఆంబోనీస్ ప్రజల గుంపు ఇండొనేసియన్ సైనికులపై కాల్పులు జరిపిన సందర్భంలో ఇండొనేసియన్‌ను పోలీసులు నేడు 30 మందిని అరెస్టు చేశారు.

నజీర్ ప్రభుత్వం పట్ల విశ్వాస ప్రకటన

జకార్తా అక్టోబర్ 25—

గత మాసంలో ఏర్పడ్డ డాక్టర్ మహమ్మద్ నజీర్ ప్రభుత్వం పట్ల ఇండొనేసియన్ పార్లమెంటు నేడు విశ్వాసం ప్రకటించింది.

నజీర్ ప్రభుత్వానికి అనుకూలంగా 118 మంది వ్యతిరేకంగా 73 మంది వోటు చేశారు.

ఢిల్లీకి ఇండొనేసియన్ రాయబారి పునరాగమనం

ఇండియా బర్మాలలోని ఇండొనేసియన్ రాయబారి డాక్టర్ సొదర్సనో నేడు ఢిల్లీకి తిరిగివచ్చారు.

ఢిల్లీలో డచ్ రాయబారి

ప్రెసిడెంట్ ప్రసాద్‌కు అధికారపత్రాల సమర్పణ

న్యూఢిల్లీ అక్టోబర్ 25—

ఇండియాలోని నెదర్లాండ్స్ రాయబారి ఎం. వి. ఎం. ఎల్. వింకెల్మన్ నేడు ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్‌ను కలుసుకొని తన ఉద్యోగ నియామకాధికారపత్రాలను సమర్పించారు.

దక్షిణాఫ్రికాలో యురేనియం గనులు

లండన్ అక్టోబర్ 24—

దక్షిణాఫ్రికా యూనియన్‌లోని బంగారుగనుల ప్రాంతంలో యురేనియం ఉత్పత్తికిగల అవకాశాలనుగురించి బ్రిటిష్ అమెరికన్ ప్రతినిధులు యూనియన్ ప్రభుత్వంతో సంప్రతింపులు జరుపుతున్నారని నేడు అధికారికంగా ప్రకటించబడింది.

ఇండో_చైనాలో ఫ్రెంచివారి గిజగిజ: చైనా సరిహద్దులోని కీలక దుర్గం లావోకేకు ముట్టడి ప్రమాదం

సైగాన్ అక్టోబర్ 26—

ఇండో-చైనా చైనా సరిహద్దులోని కీలకస్థావరం లావోకేనుంచి పౌరులు తమకుతామై ఖాళీచేసి వెళ్ళిపోతున్నారని ఒక ఫ్రెంచి సైనిక ప్రతినిధి నేడు ప్రకటించాడు.

రెండురోజుల క్రితం మువాంగ్ ఖువాంగ్‌ను ఖాళీచేసిన ఫ్రెంచిబలాలు వియత్‌మిన్‌లనుంచి తీవ్రప్రమాదం సన్నిహితమైవున్న లావోకేకే ఉపసంహరించుకొంటున్నవని కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

లావోకేకు ఈశాన్యంగా కేంద్రీకరించబడివున్న వియత్‌మిన్ సైనికదళాలపై ఫ్రెంచి శతఘ్నిదళాలు తీవ్రంగా కాల్పులను ప్రారంభించినవని ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం నేటిరాత్రి ప్రకటించింది.

లావోకే కోటకోసం జరగనున్న యుద్ధానికి ఈ కాల్పులను 'నాంది'గా భావించవచ్చునని పరిశీలకు లన్నారు.

లావోకే ఎర్రనదీ లోయముఖంవద్ద టోన్‌కింగ్ డెల్టా రక్షణకోసం ఫ్రెంచివారు నిర్మించుకొన్న నూతన రక్షణశ్రేణి పశ్చిమాగ్రభాగంలో, టోన్‌కింగ్ రాజధాని హానోయ్‌కి వాయవ్యంగా సుమారు 160 మైళ్ళదూరంలో వుంది.

లావోకేకు హానోయ్‌కి వాయవ్యంగా 40 మైళ్ళ దూరంలోని పూలోకుమధ్యగా 100 మైళ్ళ మేర వియత్‌మిన్ బలాల ఆధీనంలోవుంది.

లావోకేలోని పౌరులను ఖాళీచెయ్యవలసినదిగా ఫ్రెంచి అధికారులు ఉత్తరువు చెయ్యలేదని కాగా లావో బాంగ్ నుంచి పౌరులను తప్పించినట్టు విమానాలలో లావోకే పౌరులను పంపివేసే ఏర్పాటు ఏదీ జరగలేదని ఒక ఫ్రెంచిసైనిక ప్రతినిధి అన్నాడు.

లావోకే చైనా భూభాగాన్ని తొంగి చూస్తూ వుంటుంది. వియత్‌మిన్‌బలాల ఒత్తిడిమూలంగా గాక లావోకే రక్షణలను బలపరచుకొనే ఉద్దేశంతోనే ఫ్రెంచి సైనికులు మువాంగ్ ఖువాంగ్‌ను ఖాళీచేశారని కూడా ఈ ప్రతినిధి అన్నాడు.

లావోకేదగ్గర వియత్‌మిన్‌ల ఒత్తిడి ఎక్కువగా వుందని గస్తీదళాలమధ్య సంఘర్షణలు జరుగుతున్నవనీ, ఇతడు సూచించాడు.

కావోబాంగ్ పట్టణంలో వియత్‌మిన్‌లు విన్న సమావేశం ఏర్పాటు చేసుకొన్నారని తెలిసి ఆ పట్టణంపై ఫ్రెంచి విమానాలచే దాడి జరిపించడానికి నిర్ణయించబడిందని ఈ ప్రతినిధి అన్నాడు.

టోన్‌కింగ్‌లోని కొత్త రక్షణశ్రేణిలోని దిన్ లాప్‌కు పువాంగ్‌దువాంగ్‌లకు మధ్య ఫ్రెంచి బలాలు 13 కోటలను బలపరుచుకొన్నవని ఫ్రెంచివారు ఉపసంహరించుకొన్నప్పుడు లాంగ్సన్‌లో మందుగుండుసామగ్రి వదిలివేయబడినందున ఫ్రెంచి విమానాలు లాంగ్సన్‌పైన హానోయ్‌కి దక్షిణంగా 80 మైళ్ళదూరంలోని తాన్‌హోవాదగరవున్న వియత్‌మిన్ సైనికదళాలపైన బాంబులువేసి కాల్పులు జరిపినట్లు ఫ్రెంచి వైమానికశాఖ ప్రకటించింది.

అన్నాం రాష్ట్రంలోని కోస్తానగరం టోరాన్ చుట్టూగల రక్షణ స్థావరాలపై వియత్‌మిన్‌లు ముట్టడులు జరిపి ఫ్రెంచి బలాలకు చికాకు కలిగిస్తున్నారు.

బావోడైతో ఫ్రెంచి నాయకుల చర్చ

ప్రత్యేక వియత్‌నమీస్ సైన్య నిర్మాణం విషయంలో

దలాత్ అక్టోబర్ 25—

వియత్‌మిన్ విప్లవకారులతో పోరాడేనిమిత్తం ప్రత్యేకంగా ఒక వియత్‌నమీస్‌సైన్యాన్ని నిర్మించే విషయమై జనరల్ జూయిన్ ఇండో-చైనా లోని అసోసియేట్ రాజ్యాల శాఖామంత్రి ముష్యూర్ జీన్ లెటోర్నూ బావోదాయిల మధ్య అతి జరూరుగా నేడు ఇక్కడ సంభాషణలు ప్రారంభమైనవి.

టోన్‌కింగ్ డెల్టాలోని యుద్ధపరిస్థితిని జనరల్ జూయిన్ బావోడైకి వివరించారు.

అమెరికన్ ఆయుధాలతో సన్నద్ధం చెయ్యబడనున్న వియత్‌నమీస్ సైన్యాలను ఫ్రెంచి యూనియన్ బలాలలో చేర్చివేయక ప్రత్యేక దళాలుగానే అట్టేపెట్టాలని బావోడై కోరినట్లు విశ్వసనీయ వర్గాలవారు అన్నారు.

వియత్‌నమీస్ సైన్యాల నిర్మాణం పూర్తికాగానే వాటి చర్యల విషయంలో బావోడై స్వయంగా బాధ్యత వహిస్తాడని అనుకొంటున్నారు.

ఇండో-చైనా యుద్ధంలో మిత్రరాజ్యసమితి జోక్యం వహించాలన్న కొన్ని ప్రభుత్వవర్గాల సూచనను బావోడై బలపరచబోడనుకొంటున్నారు.

జనరల్ జూయిన్ తిరిగి ఫ్రాన్సుకు రేపు బయలుదేరి వెళ్ళిపోతాడనీ ముష్యూర్ లెటోర్నూ మాత్రం మరొక వారంరోజులపాటు ఇండో-చైనాలో పర్యటన పర్యవేక్షణలను సాగిస్తాడనీ తెలుస్తున్నది.

రెండు వియత్‌నమీస్ పటాలాలు పోరాడుతున్న టోన్‌కింగ్ డెల్టాలో సైనిక పరిస్థితి పరిశీలనకు త్వరలోనే బయలుదేరి వెడతాడనీ అనుకొంటున్నారు.

చైనీస్ యువకులకు వియత్‌మిన్ రేడియో వినతి

ఇండో-చైనాలోని యువక చైనీస్ "డెమొక్రాట్"లను వియత్‌మిన్‌ల శిబిరాలలోని సైనిక శిక్షణ శిబిరాలకు హాజరుకావలసినదిగా వియత్‌మిన్ రేడియో ఉత్తరువు చేసింది.

ఇండో చైనాలోని 10 00 000 మంది చైనీయులలోను కొందరు అప్పుడే వియత్‌మిన్ ఉద్యమాన్ని బలపరుస్తూనేవున్నారని ఫ్రెంచి వర్గాలవారు విశ్వసిస్తున్నారు.

"కుటుంబాల రాకకు అనుమతించరాదు"

సైగాన్, అక్టోబర్ 25—

మార్షల్ ప్రణాళిక పరంగా ఇండో-చైనాకు అమెరికా సహాయాన్ని అందజేయడం నిమిత్తం ఇండో-చైనాకు వచ్చివున్న 200 మంది అమెరికన్ ఉద్యోగుల భార్యలను కుటుంబాలను ఇండో చైనాకు రావడానికి అనుమతించరాదని సైగాన్‌లోని అమెరికన్ రాయబారి మిస్టర్ డోనాల్డ్ హీత్ నేడు యునైటెడ్ స్టేట్స్ విదేశాంగ శాఖకు సూచించాడు.

ఇది తాత్కాలిక చర్య మాత్రమే అని మిస్టర్ హీత్ అన్నాడు.

ఫ్రెంచి పౌర సమీకరణ కూడా సంభవం

పారిస్ అక్టోబర్ 2?—

ఫ్రెంచి వియత్‌నామ్ నూతన రక్షణశ్రేణి తూర్పు పార్శ్వంపై వియత్‌మిన్‌లు ఇటీవల జరుపుతున్న ముట్టడులు పెద్ద పెట్టున జరగనున్న ముట్టడులకు సూచనగా భావించబడుతున్నది.

లాంగ్ చిన్, చుపైసాన్ కోటలను కూడా ఫ్రెంచి వారు ఖాళీ చేశారు.

హానోయ్‌కి 25 మైళ్ళ దూరంలోని చిడియూపైకి హఠాత్ గెరిల్లాలు ముట్టడులు జరిపారు.

హానోయ్‌లో పౌరులను ఖాళీ చేయించే పక్షంలో నగర రక్షణకు వినియోగించడానికి ఫ్రెంచి పౌరుల పేర్లను పోలీసులు వ్రాసుకొన నారంభించారు.

(గ్లోబ్)

కాన్సలేట్ ఉద్యోగులకు హోరోన్స్

కమ్యూనిస్టుల హెచ్చరిక

అక్టోబర్ 10 వ తేదిని చైనీస్ నేషనలిస్టుల జాతీయ దినోత్సవం జరుపుకొనేటప్పుడు సైగాన్ శివార్లలోని చోలోన్ కమ్యూనిస్టులు ఆ ఉత్సవాలలో పాల్గొనవలదని ఇండియా బ్రిటన్ యుఎస్ఏ సైగాన్‌లోని విదేశాల కాన్సల్ జనరల్సుకు లేఖల ద్వారా హెచ్చరించారట.

ఒక్క ట్రేడ్ మార్కు ఎంత భేదం కలిగించగలదు!





ఈ ట్రేడ్ మార్కులు అంటే కుట్టబడిన తరువాత క్రుంగని చొక్కా గుడ్డ ఎందుకంటే అది యింతకు పూర్వమే క్రుంగించబడినది!

కొన్ని మిల్లులవారు SANFORIZED (సాన్ఫొరైజ్డ్) ట్రేడ్ మార్కును వాడుటకు రిజిస్టరు అయియున్నారు

ది బకింగ్‌హామ్ & కర్నాటిక్ కంపెనీ, లిమిటెడ్ మేనేజింగ్ ఏజంట్లు: బిన్నీ & కంపెనీ (మద్రాసు) లి.

లేడిస్మిత్ గడియారాలు





ఎస్కేపర్సు గడియారాలు—ఎటువంటి వాతావరణములోనైనా సరియైనగంట చూపును—బహుమతులిచ్చుటకు తగినది.

మాడల్ నెం 427–10½" వాటర్ ప్రూఫ్ ఆంటీ మాగ్నెటిక్ షాక్‌ప్రూఫ్ సెంటర్ సెకండు సీలు కేసు 17 జ్యూయల్సు గలది బ్రాస్‌లెట్‌తో రు 159/-

మాడల్ నెం 416—10½", మెరిడిన్ రోల్డ్ గోల్డు 20 మైక్రోనులు, 15 జ్యూయల్సు, తోలుపట్టీ—రు 142/-

మాడల్ నెం 429—8¾", 17 జ్యూయల్సు వాటర్ ప్రూఫ్, ఆంటీ మాగ్నెటిక్, స్టీల్‌కేసు సెంటర్ సెకండు అందు ఉత్తు బ్రాస్‌లెట్ రు 160/-

మెరిడియన్ వాచ్ కంపెనీ
269, హార్నబీ రోడ్డు, బొంబాయి

ఉడ్‌వర్డ్స్ గ్రైప్ వాటర్ బిడ్డలకు వేసవి రాత్రుల యందు మంచి నిద్ర నిచ్చును

WOODWARD'S GRIPE WATER
keeps baby well

"బాలుడు వాయిలతో ఆడ్లాడుచుండు" బొమ్మగలదే నమ్మకమైన వుడ్‌వర్డ్సు గ్రైప్‌వాటరు బిడ్డల క్షేమం కోరే తల్లులందరు ఈ బొమ్మను గమనించి మందుల వర్తకుని అడగండి

1-WW 107-117 TEL W WOODWARDS Ltd., London, England

మద్రాసు, అక్టోబర్ 25—

మద్రాస్ కార్పొరేషన్ కౌన్సిల్‌లోని పెరియమెట్ డివిజన్ ఆంగ్లో ఇండియన్ నియోజకవర్గానికి జరుగనున్న బై ఎలక్షన్ సందర్భంగా మిస్టర్ డబ్ల్యు జె ఫెర్నాండెజ్ నేడు నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు మిస్టర్ ఎన్ ఓ స్టూవర్ట్ మరణించినందున ఈ బై ఎలక్షన్ జరుపబడుతున్న విషయం పాఠకులకు విదితమే

1949-50 సంవత్సరం పురపరిపాలనా నివేదికపైన, 1950 సంవత్సరం ఆరోగ్యశాఖ నివేదికపైన మద్రాస్ కార్పొరేషన్ కౌన్సిల్ నిన్న సాయంకాలం చర్చ ప్రారంభించింది శ్రీ ఎస్. జీవరత్నం చర్చ ప్రారంభిస్తూ నగరం ఉత్తర ప్రాంతంలో మరికొన్ని శిశు సంరక్షణాలయాలను ప్రసూతి వైద్యశాలలను నెలకొల్పాలన్నారు పాటకజనం వసించే అపరిశుభ్ర ప్రాంతాల అభివృద్ధికి అవసరమైనంతగా కృషిసాగ లేదని జీవరత్నం విమర్శించారు. నేటి చర్చలో శ్రీ కె ఎమ్ సుబ్రహ్మణ్యం శ్రీ ఐ కె మణవాలన్, శ్రీ జి నటేశ మొదలియార్ పాల్గొన్నారు

కచ్చేరిరోడ్డుకు (మైలాపూర్) ఆనుకొనివున్న ఒక సందులోగల గృహంలో నిన్న ఉదయం 11-30 గంటలకు దొంగలుపడి 2,000 రూపాయలు విలువచేసే ఆభరణాలు అపహరించుకొని పోయారు దోపిడీ జరిగిన సమయంలో ఆయింటిలో పిల్లపురుగయినా లేదట

నిన్న సాయంకాలం రాయపేటలో రాజాజి వసతిలో నిరసన ప్రదర్శనం జరపడానికి ప్రయత్నించిన సందర్భంలో అరెస్టు చేయబడిన 51 మందిలోను 17 మంది నేటి ఉదయం విడుదల చేయబడినారు అవశ్యంగా ప్రవర్తించిన నేరానికి 20 మందిపైన రాకపోకలను ఆటంకపరిచిన నేరానికి 14 మందిపైన కేసు నడుపబడుతున్నది

రాజాజీకి నల్లజెండాచూపే ఉద్దేశంతో నిన్న సాయంకాలం ఫోర్ షేషను వద్ద చేరి అల్లరిచేసినందుకు అరెస్టు చేయబడిన తొమ్మిదిమందికి రెండవ ప్రెసిడెన్సి మెజస్ట్రేటు నేడు ఏదేసి రూపాయల జరిమానా, అది చెల్లించనిపక్షంలో వారం విడిశిక్షైదు విధించారు

న్యూస్ ప్రింట్ కంట్రోలు

భారతీయ, ప్రాచ్య పత్రికా సంఘం సూచనలు

(మన విలేకరి)

న్యూఢిల్లి అక్టోబర్ 25—

న్యూస్ ప్రింట్‌ను కంట్రోల్ చేసే విషయంలోను, దాని దిగుమతి, పంపకాల విషయంలోను, పత్రికల పేజీలు, ధరల విషయంలోను ఇండియన్ అండ్ ఈస్టరన్ న్యూస్ పేపర్స్ సొసైటీ వారు చేసిన సూచనలను ఇండియా ప్రభుత్వం పార్లమెంటరీ శాఖ పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది త్వరలోనే అధికార ప్రకటన వెలువడవచ్చు

బ్రాంచి పోస్టుమాస్టర్ బర్తరఫ్

గొరిదేవిపేట, అక్టోబర్ 20—

గొరిదేవిపేట మాజీ బ్రాంచి పోస్టుమాస్టరు శ్రీ గంగుల వరదయ్యగారిని (గ్రామమునసబు) ఇదివరలో మనియార్డరు సొమ్ము అపహరించినాడనే నేరారోపణపై పోస్టల్ అధికారులు విచారించి సుమారు ఒక సంవత్సరంక్రితం సస్పెండ్ చేశారు ఇటీవల "డిస్మిస్" చేసినట్లు ఆర్డరు వచ్చినది

శాసన సభలలో హెచ్చు ప్రాతినిధ్యానికి రాయలసీమ విజ్ఞప్తి

మద్రాసు అక్టోబర్ 25—

చెన్నరాష్ట్రం నియోజక వర్గాల విభజనకు సంబంధించిన తుది నివేదికను రాష్ట్ర సంఘంవారు శుక్రవారంనాటికి పూర్తి చేయగలరని తలంచబడుతున్నది నివేదిక చిత్తురచన శుక్రవారం నుంచి ప్రారంభం కాగలదని సంఘం అధ్యక్షులు శ్రీ అనంతశయనం అయ్యంగార్ నేడు "ఆంధ్రప్రభ" విలేకరికి చెప్పారు.

నేటి ఉదయం ఈ కమిటీ సమావేశం జరిగినప్పుడు శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి కృష్ణాజిల్లాలలో అసెంబ్లీ నియోజక వర్గాల విభజనను గురించి పరిశీలనలు జరిపారు

ఆ జిల్లాలకు చెందిన అనేక మంది ప్రతినిధులు కమిటీ ముందు సాక్ష్యం చెప్పారు.

నియోజక వర్గాల విభజనకు తాలూకా, ఫిర్కాల సమైక్యతను కాపాడాలనే విషయాన్ని గురించి దాదాపు ఏకాభిప్రాయం ప్రకటించబడినట్లు తెలుస్తున్నది.

కృష్ణాజిల్లా నియోజకవర్గాల ఏర్పాటులో తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రాంతంలోనికి, పశ్చిమకృష్ణా కాంగ్రెస్ కమిటీ ప్రాంతాలు పశ్చిమకృష్ణా కమిటీలోని ప్రాంతాలు తూర్పుకృష్ణా కమిటీకి చేరకుండా రెండు భాగాలకు వేర్వేరు ఏర్పాటు జరగాలని ఒకసూచన జరిగింది

కేంద్ర శాసనసభకు హరిజన సీట్లు విషయంలో ఒకసీటు కృష్ణాజిల్లాకు యివ్వాలని కొందరు హరిజన సభ్యులు కోరుతున్నట్లు ఇదేసీటు ఉత్తర విశాఖపట్నం జిల్లాకు కావాలని మరికొందరు యాచిస్తున్నట్లు తెలుస్తున్నవి.

ఆ తరువాత గుంటూరు, నెల్లూరుజిల్లాలకు, అసెంబ్లీ నియోజకవర్గాలు కేంద్ర శాసనసభకు హరిజన సీట్ల కేటాయింపును గురించి చర్చ జరిగింది

జనరల్ నియోజక వర్గాలను పూర్తి చేయాలనే సూచనలు కూడా వచ్చినవి

మొత్తంమీద ప్రభుత్వం రూపొందించిన ప్రతిపాదనల ఎట్ల సుముఖత్వం చూపబడినట్లు చెప్పబడుతున్నది

రాయలసీమ వాదన

రాయలసీమ నియోజకవర్గాలను గురించి చర్చ ప్రారంభం కావడంతో అక్కడ చేరిన సభ్యులలో కొంత సంచలనం బయలుదేరింది అనేకమంది ప్రతినిధులు ఉత్సాహంగా కనిపించారు. చర్చలు జోరుగా సాగినవి

రాయలసీమలోని అన్ని వర్గాల అభిప్రాయాలను ప్రతిబింబించ గలిగేటట్లుగా, అన్ని జిల్లాల నుంచి దాదాపు 150 మంది ప్రతినిధులు వచ్చి కమిటీ ముందు సాక్ష్యం చెప్పారు

వీరందరూ నొక్కి వక్కాణించిన విషయం ఒక్కటే రాష్ట్ర అసెంబ్లిలో రాయలసీమకు హెచ్చు ప్రాతినిధ్యం వుండాలనేదే అది దీనికిగాను లక్ష పాతికవేలకు ఒక నియోజకవర్గం చొప్పున రాయలసీమ జిల్లాలకు ఏర్పాట్లు చేయాలని కోరారు

ఈ వాదనను రాయలసీమ పక్షవారు, ఆంధ్ర మహాసభవారు బలపరుస్తున్నారు కూడా

రాయలసీమకు హరిజన సీట్లు విషయంలో కూడా కొన్ని ఫిర్యాదులు జరిగినవట. హరిజనుల పట్టికలో చేర్చబడిన వాల్మీకుల"ను రాయలసీమ హరిజన జనాభాలో చేర్చలేదని విమర్శ జరిగింది రాయలసీమ వాల్మీకులు. షెడ్యూల్డు తరగతులకు చెందిన వారనీ, వారు దాదాపు 12 లక్షల వరకు గలరని వాదించబడింది. వారిని కూడా చేర్చినప్పుడు. కేంద్ర ప్రజా ప్రతినిధుల సభలో రాయలసీమ హరిజనులకు హెచ్చు సీట్లు రాగలవని చెప్పబడింది

విశాఖజిల్లా షెడ్యూల్డు తరగతులకు ఒక పార్లమెంటు సీటు

మంగళవారం మధ్యాహ్నం సమావేశంలో కేంద్ర ప్రజాప్రతినిధుల సభకు ఆంధ్ర కోస్తా జిల్లాల నియోజకవర్గాల ఏర్పాటును గురించి. ఈ ప్రాంతాలకే మూడు హరిజన సీట్ల కేటాయింపును గురించి పరిశీలనలు జరిపారు.

విశాఖపట్నం జిల్లాలోని ఆరు సీట్లలోనూ నాలుగు జనరల్ సీట్లు. ఒకటి షెడ్యూల్డు తరగతులకు మరొకటి షెడ్యూల్డు జాతులకు కేటాయించబడింది

విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల ప్రతినిధులందరూ తమప్రాంతంలో కేంద్రసభకు షెడ్యూల్డు జాతులకు రిజర్వుచేసిన ఒకసీటుకాక. షెడ్యూల్డు తరగతులకు కూడా ఒక సీటు రిజర్వుచేయడానికి సమ్మతిని తెలియజేశారు.

ఆ తరువాత పశ్చిమగోదావరికి రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గాల ఏర్పాటును గురించి చర్చలు జరిగినవి. ఆ జిల్లా ప్రతినిధులు ఏకగ్రీవంగా కొన్ని అభిప్రాయాలను ప్రకటించినట్లు చెప్పబడుతున్నది

మద్రాసు మంత్రివర్గం తుది నిర్ణయాలు

నేటి సమావేశంలో జరగగలవట

మద్రాసు, అక్టోబరు 25—

1951 ఏప్రిల్ 14, 18 తేదీలలో జనరల్ ఎన్నికలకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ తయారు చేసిన ప్రతిపాదనలపై మద్రాసు మంత్రివర్గం రేపు సమావేశమై తుది నిర్ణయాలు చేయవచ్చునని తెలుస్తున్నది.

చీఫ్ ఎలక్షన్ కమిషనర్ అన్నిరాష్ట్రాలకు పంపించిన సర్క్యులర్‌లో 1951 ఏప్రిల్ 14, 18 తేదీలలో పోలింగ్‌లు జరగాలనీ, మే పదవతేదీ నుంచి 18 లోగా వోట్ల లెక్కింపు పూర్తికావాలని సూచిస్తూ సాధ్యమైనంతవరకు ఈ తేదీలు మార్పు జరగకుండా చూడాలని కోరాడట.

అభ్యంతరాల పరిశీలన సందర్భంలో వివిధ జడ్జీలు, జిల్లా జడ్జీల సహాయం తీసుకొనవలసిందని కూడా రాష్ట్ర ప్రభుత్వాలకు చీఫ్ ఎలక్షన్ కమిషనర్ సూచించాడని తెలుస్తున్నది

మద్రాసు మంత్రివర్గం రేపటి సమావేశంలో రాష్ట్ర శాసనసభలో జరిగిన చర్చలు, విభజన సలహాసంఘానికివచ్చిన సూచనలనుబట్టి, నియోజకవర్గాల నిర్మాణ సమస్యను గురించి కూడా చర్చించగలదని చెప్పబడుతున్నది.

రాష్ట్ర నియోజకవర్గాల విభజన సలహాసంఘం సభ్యులుకూడా రేపు మద్రాసు మంత్రివర్గాన్ని కలుసుకుంటారు

నామినేషన్ల ఉపసంహరణ సమస్య

డిపాజిట్‌లు వదులుకునేపక్షంలో ఆలస్యంగా అయినా నామినేషన్లు ఉపసంహరణకు అంగీకరించవలసిందని మద్రాసు ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి సూచనలు పంపించింది

మునిసిపల్ ఎన్నికలలోవలెనే, ఎన్నికలకు వారం రోజులు ముందుగా నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కలిగిస్తూ ఎలక్టరల్ బిల్లులో తగిన క్లాజును చేర్చాలనికూడా ఢిల్లీకి విజ్ఞప్తి జరిగింది.

పాటియాలా యూనియన్‌లో

పాటియాలా యూనియన్ నియోజక వర్గాల విభజన సలహాసంఘం స్వార్థం లేకుండా పని చేస్తున్న దనడానికి వీలులేదని ఆ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఇండియాప్రభుత్వానికి. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌కు ఒకలేఖ వ్రాసినట్టు తెలుస్తున్నది

ఈ కమిటీ వారు అకాలీదళ్ నాయకులను, హిందూమహాసభ ప్రతి నిధులను, తది తరులను కలుసుకున్నదే కాని రాష్ట్ర కాంగ్రెస్‌కు చెందిన ఏ ఒక్క ప్రతినిధిని కలుసుకొనడం జరగలేదని ఆయన తన లేఖలో ఆరోపించాడట కూడా

మైసూరులో

మైసూరులో నియోజకవర్గాల విభజనకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వం నేడు ప్రకటించింది.

మైసూరు జనాభా 80 లక్షలని అంచనాకట్టి 80 నియోజకవర్గాలు ఏర్పాటు చేశారు వీటిలో 61 ఏకసభ్య నియోజకవర్గాలు 19 ద్విసభ్య నియోజకవర్గాలువున్నవి.

కేంద్ర ప్రజాప్రతినిధుల సభ ఎన్నికలకుగాను, సంస్థానంలోని తొమ్మిదిజిల్లాలను తొమ్మిది నియోజకవర్గాలుగా విభజించారు

విభజన సలహా సంఘం తన నివేదికను నవంబరు మొదటివారంలో ఢిల్లీకి అందజేస్తుందని సంఘాధ్యక్షుడు శ్రీ హెచ్ హనుమంతయ్యగారు "ఆంధ్రప్రభ" విలేఖరికి చెప్పారు

అనంతశయనం అయ్యంగార్ కమిటీ పరిశీలన

మద్రాసు, అక్టోబర్ 25—

మద్రాసురాష్ట్రంలో నియోజకవర్గాల విభజన పరిశీలనసంఘం నేటిపుదయం సెక్రటేరియట్‌లో శ్రీ అనంతశయనం అయ్యంగారి అధ్యక్షతను తిరిగి సమావేశమై శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, కృష్ణాజిల్లాలలోని అసెంబ్లినియోజకవర్గాల విభజన ప్రతిపాదనలను పరిశీలించింది ఈ సందర్భంలో పెక్కుమంది సాక్ష్యం ఇచ్చారు

హరిజనుల స్థానాలకు సంబంధించి ఒకటి కృష్ణా జిల్లాలో ఉండాలని కొందరు సూచించగా ఉత్తర విశాఖ జిల్లాకు ఈ స్థానాన్ని ఇవ్వడం మంచిదని మరొక పక్షంవారు సూచించారట

ఈ కమిటీ సాయంత్రం తిరిగి సమావేశమై నెల్లూరు, రాయలసీమ జిల్లాలలో అసెంబ్లి నియోజకవర్గాలనుగురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

డాక్టర్ కుముద్ శంకర్ రే హఠాన్మరణం

ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అధ్యక్షుడు

మద్రాసు, అక్టోబర్ 25—

ఇండియన్ మెడికల్ కౌన్సిల్ అధ్యక్షుడు డాక్టర్ కుముద్ శంకర్ రే గత రాత్రి 11-15 గంటలకు గుండె నిలిచిపోవడంవల్ల వెలూరులో మరణించారు అక్టోబర్ 27, 28 వ తేదీలలో నగరంలో జరుగబోయే ఇండియన్ మెడికల్ కౌన్సిల్ సమావేశానికి అధ్యక్షత వహించడం కోసం ఆదివారంనాడు విమానంలో కలకత్తానుండి ఇక్కడకు వచ్చారు.

ఆయన భౌతిక దేహాన్ని నేటి సాయంత్రం విమానంలో కలకత్తాకు తీసుకువెళుతున్నారు.

అమ్మకం పన్ను సలహా సంఘం

చేనేత వ్యాపారానికి వసతులు కల్పించడానికి చర్చ

మద్రాసు, అక్టోబర్ 25—

అమ్మకంపన్ను సలహాసంఘం నేడు సెక్రటేరియట్‌లో ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారి అధ్యక్షతన జరిగింది చేనేత వ్యాపారానికి అమ్మకంపన్ను చట్టంలోని కొన్ని షరతులు వర్తించకుండా చేసేవిషయమై చర్చించబడింది.

లైసెన్సింగ్‌కు సంబంధించిన నిబంధనలకూడా చేనేత వ్యాపారులకు అనువర్తించకుండ చేయాలన్న విషయమై చర్చ జరిగింది.

వెండి, బంగారం వర్తకులకు లైసెన్సు రుసుము తగ్గించే సంగతికూడా ఆలోచనకువచ్చింది ప్రస్తుతం ఈ లైసెన్సు రుసుం వెయ్యిరూపాయిలు

దక్షిణప్రాంతీయ హిందూమహాసభ సమావేశం

మద్రాసు, అక్టోబర్ 25—

దక్షిణ ప్రాంతీయ హిందూమహాసభ సమావేశం నవంబర్ 26 27 తేదీలలో మద్రాసులో జరుగగలదని తెలుస్తున్నది. బెంగాల్ రాష్ట్ర హిందూమహాసభాధ్యక్షుడు, కలకత్తా హైకోర్టు మాజీ న్యాయమూర్తి అయిన శ్రీ నిర్మల్ చంద్ర ఛటర్జీ ఆ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

మద్రాసు, ఆంధ్ర, తమిళనాడు, రాయలసీమ కేరళ, కర్నాటక, మైసూరు, హైదరాబాద్, కేరళ యూనియన్ హిందూమహాసభా సంస్థలు ఈ సమావేశంలో పాల్గొంటాయి.

మద్రాసురాష్ట్రానికి సంబంధించిన సమస్యలతోపాటు, హిందూ మహాసభ ఎన్నికల ప్రణాళికను గురించి కూడా ఈ సమావేశం చర్చిస్తుంది

హిందూమహాసభ అధ్యక్ష పదవి

న్యూఢిల్లీ, అక్టోబర్ 23—

రాబోయే డిసెంబర్ నెలలో, పూనాలో జరగబోయే హిందూ మహా సభ సమావేశం అధ్యక్షపదవికి ముగురు నాయకుల పేర్లను ఢిల్లీ రాష్ట్ర హిందూమహాసభ ప్రతిపాదించింది అవి: డాక్టర్ ఎన్ బి ఖరే, డాక్టర్ గోకుల్ చంద్ నరాంగ్, శ్రీ ఎన్ సి ఛటర్జీ

యజమానులతో సత్సంబంధాలు

కార్మికులు పెంపొందించుకోవాలని శ్రీ రాజగోపాలాచారిగారి హితవు

మద్రాసు అక్టోబర్ 26—

"యజమానులతో ప్రస్తుతంగల సత్సంబంధాలు చెడకుండా సుహృద్భావాన్ని పెంపొందించుకోవాల"ని నిన్న సాయంత్రం "వింకో లేబర్‌యూనియన్ భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ కేంద్రప్రభుత్వమంత్రి శ్రీమాన్ సి రాజగోపాలాచార్యులుగారు ఉద్బోధించారు

ఈ భవన నిర్మాణానికైన ఖర్చులో సగం మొత్తం భరించిన నిర్వాహకులను ఆయన స్తుతించారు

ఈ సందర్భంలో జరిగిన సభకు యూనియన్ ప్రెసిడెంటు శ్రీ పి ఆర్. కె శర్మ అధ్యక్షత వహించారు పబ్లిక్‌వర్క్సుమంత్రి శ్రీ భక్తవత్సలం పతకాన్ని ఎగురవేశారు ఫ్యాక్టరీ మేనేజర్ కొత్త భవనంమీద నెలకొల్పబడిన రేడియోసెట్టును 'స్విచ్ ఆన్' చేశారు

శ్రీ పి ఆర్ కె శర్మ శ్రీ రాజగోపాలాచారి గారికి, తదితరులకు స్వాగతం యిస్తూ భవన నిర్మాణానికి రు 46 000 లు ఖర్చు అయినదని చెప్పారు ఇందులో సగం సొమ్ము భరించినందుకు నిర్వాహకులకు కృతజ్ఞత తెలిపారు యూనియన్ సాగించే గ్రామాభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ యూనియన్ ద్వారా మొత్తం 80 గ్రామ హరిజన సంఘాలు నెలకొల్పబడినాయని అన్నారు కార్మికుల వివిధ పక్షాలు, కులాలకు చెందినవున్నప్పటికీ అందరు ఏకగ్రీవంగా యూనియన్‌ను బలపరుస్తున్నారని వివరించారు

పిమ్మట శ్రీ వి వి గిరి, యమ్. యం జోషి అంతర్జాతీయ కార్మికసంస్థ డైరెక్టర్ శ్రీ పి పి పిళ్లై, శ్రీ కె సంతానం, డాక్టర్ చెరియన్ పంపిన శుభసందేశాలను ఆయన చదివి వినిపించారు

పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ భక్తవత్సలంగారు ఉపన్యసిస్తూ, ఈ భవనాన్ని ప్రతి కార్మికుడు తన స్వంతంగా భావించాలన్నారు ఈ భవన నిర్మాణంలో నిర్వాహకుల తోడ్పాటు కార్మికులతో వారికిగల సత్సంబంధాలకు నిదర్శనమనీ ఇలాంటి సహకార సుహృద్భావాల ద్వారా ఎంతైనా సత్ఫలితం చేకూరగలదనీ ఆయన చెప్పారు.

కంపెనీ మేనేజర్ మిస్టర్ హైనెట్ ప్రసంగిస్తూ, ఈ భవనం కంపెనీకి, కార్మికులకు మధ్య సత్సంబంధాలను పెంపొందించగల చిహ్నంగా వుండగలదని ఆశించారు.

రెవిన్యూమంత్రి శ్రీ హెచ్. సీతారామరెడ్డిగారు కూడా భవన నిర్మాణంలో సగంసొమ్ము విరాళంగా యిచ్చి సద్భావాన్ని ప్రకటించిన కంపెనీ నిర్వాహకులను అభినందించారు

శ్రీ సి. రాజగోపాలాచార్యులుగారు ఉపన్యసిస్తూ, భవనాన్ని, పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలని కార్మికులకు సలహాయిచ్చారు పరిశ్రమల అభివృద్ధిలోనే తమ క్షేమం ఇమిడి వున్నదనే అంశం కార్మికులు గమనించాలనీ, తమ విధులను సక్రమంగా నిర్వహించని పక్షంలో తుదకు నష్టపోయేది కార్మికులేననీ ఆయన హెచ్చరించారు

అనంతరం అగ్గిపెట్టెల పరిశ్రమ ప్రాముఖ్యాన్ని విశదీకరించి కార్మికులు తమ క్షేమం కొరకు యజమానులతో సుహృద్భావం పెంపొందే నిమిత్తం రోజూ దేవుని ప్రార్థించాలని చెప్పి మాకు ప్రార్థనలో నమ్మకం లేకపోయినా మీపని మీరు శ్రద్ధగాచేస్తే అదే ప్రార్థన కాగలదు" అని వ్యాఖ్యానించారు భవన నిర్మాణంలో సగం సొమ్ము యిచ్చి తోడ్పడినందుకు యజమానులను మంత్రిగారు ప్రస్తుతించారు.

తాము సంఘానికి అత్యవసరమైన కృషిలో నిమగ్నమై వున్నామనే అంశం కార్మికులు గుర్తించాలనీ, సమ్మె ఆలోచనే తలపెట్టరాదనీ ఆయన సలహా యిచ్చారు.

తమ చిన్నతనంలో కార్మికుల స్థితి దుర్భరంగా వుండేదనీ, ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయి వారు సౌఖ్యంగా జీవించగలుగుతున్నారనీ, ఈ విధంగా కార్మికులు సముచితస్థానం పొందడం ముదావహమనీ ఆయన అన్నారు. అందరు కష్టించి పనిచేస్తే దేశంలో ఆర్థిక పరిస్థితులు త్వరలో కుదటబడగలవన్నారు ఎట్టి పరిస్థితులలోను ద్వేషభావాన్ని దరిచేరనీయక ప్రేమ భావాలను పెంపొందించుకోవ సత్యమే మాట్లాడాలని శ్రీ రాజగోపాలాచారిగారు హితబోధ చేశారు

శ్రీ పి ఆర్ కె శర్మగారి వందన సమర్పణతో సమావేశం ముగిసింది

"ప్రజాశక్తి" ప్రచురణ కర్తపై కేసు కొట్టివేత

అప్పీలులో హైకోర్టు తీర్పు

మద్రాసు, అక్టోబర్ 25—

ఒక పత్రిక ప్రచురణకర్త అరెస్టులోవుండి తన పేరువున్న పత్రిక డిక్లరేషన్‌ను రద్దుచేసుకోకుండా వున్న సమయంలో విద్రోహకర చర్యలను రెచ్చగొట్టే వ్యాసం ఆ పత్రికలో ప్రచురించబడినప్పటికీ ఆయన శిక్షార్హుడు కాజాలడని నేడు మద్రాసు హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ ఎన్ సోమసుందరం ఒక అప్పీలుపై తీర్పుయిచ్చిన సందర్భంలో పేర్కొన్నారు అభియోగం వివరాలు గురించి యిలా తెలుస్తున్నది:—

"ప్రజాశక్తి" ముద్రాపకుడు, ప్రచురణ కర్త అయిన శ్రీ కొండ్రగుంట రాజగోపాలరావుగారు ఒక ఆర్. ఎస్ ఎస్ సభ్యుని హత్యకేసు సందర్భంలో 1948 జనవరి 31 వ తేదీ నుంచి నిర్బంధంలో వున్నారు "ఎపిలిస్ట్ కాంగ్రెస్ ప్రభుత్వం దేశం మొత్తంపైన ప్రజాదిగాలపై ఘోరమైనదాడులు ప్రారంభించింది" అనే శీర్షిక కింద 1948, ఏప్రిల్ నాలుగవతేదీ "ప్రజాశక్తి"లో ఒక వ్యాసం ప్రచురించబడింది

ఈ వ్యాసం ప్రచురించబడినందుకు కృష్ణా అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేటు కోర్టులో శ్రీ రాజగోపాలరావుగారిపై కేసు పెట్టబడింది అరెస్టు పిమ్మట "ప్రజాశక్తి" ముద్రాపకుడిగా, ప్రచురణకర్తగా విరమించినట్లు జిల్లా మెజిస్ట్రేటుకు తెల్పనందున న్యాయస్థానం శ్రీ రాజగోపాలరావుగారిని నేరస్థునిగా పరిగణించిస్తూ ఏడాది కఠిన శిక్ష విధించింది

ఈ తీర్పుపై హైకోర్టుకు అప్పీలు చేయబడింది న్యాయమూర్తి శ్రీ సోమసుందరంగారు ఈ అప్పీలును విచారించారు. పైవ్యాసం ప్రచురించబడినప్పుడు తాను జైలులో వున్నానని అప్పటికి పత్రికతో సంబంధం లేదని శ్రీ రాజగోపాలరావుగారు వాదించారు

రామస్వామి-లోకమాడ కేసు - హరిసర్వోత్తమరావు-బ్రిటిష్ ప్రభుత్వం కేసు తీర్పులను న్యాయమూర్తి ఉదాహరించి పై వ్యాసం ప్రచురణకు శ్రీ రాజగోపాలరావుగారు బాధ్యులుకారని అంతేగాక వారు శిక్షార్హులుకారని నిర్ణయిస్తూ క్రింది కోర్టు చెప్పిన తీర్పును శిక్షను రద్దుచేసి శ్రీ రాజగోపాలరావుగారు నిర్దోషియని ప్రకటించారు

శరణార్థులకు పునరావాసాలు

పెట్టుబడులపై పన్ను వెయ్యాలనీ డాక్టర్ చొయిత్‌రాం విజ్ఞాపన

మద్రాస్, అక్టోబర్ 25—

శరణార్థులకు పునరావాసాలను కల్పించే నిమిత్తం పెట్టుబడులపై పన్ను (కాపిటల్ లెవీ) విధించి ధనం సేకరించాలని వేడిక్కడ గోఖేల్ హాలులో జరిగిన అఖిల మద్రాస్ శరణార్థులమహాసభకు అధ్యక్షత వహిస్తూ అఖిల భారత శరణార్థుల సంఘాధ్యక్షుడు డాక్టర్ చొయిత్‌రాం గిద్వానీ ప్రభుత్వాన్ని కోరారు.

ఈ ప్రత్యేక పన్ను నూతన భాగ్యవంతులైన శరణార్థులు చేస్తున్నట్లిదని ఇండియా పునరావాస శాఖామంత్రి చేసిన విమర్శనను ఖండిస్తూ ఈ యాచనను కాంగ్రెస్ అధ్యక్షుడు బాబూపురుషోత్తం దాస్ టాండనే చేశాడనీ. ఆయన శరణార్థికాడని డాక్టర్ చొయిత్‌రాం అన్నాడు:

'శరణార్థులకు నేడు కావలసింది ధనసహాయం దానితో వారు పునరావాసితులవుతారు శరణార్థులను పునరావాసితుల్ని చేసేప్రణాళికలను నిర్వహించడానికి డబ్బు కావాలి అందుకు "పునరావాసపు పన్ను లేక పెట్టుబడి పన్ను" అని ప్రత్యేకంగా ఒక పన్నును విధించి ధనాన్ని సేకరించాలి" అని ఆయన సూచించారు మూడు సంవత్సరాలలో గాక ఇప్పుడే ప్రభుత్వం 100 కోట్ల రూపాయలను ఇవ్వాలన్నాడు. పాకిస్తాన్‌లో విడిచి వచ్చిన ఆస్తులకు శరణార్థులు కోరుతున్న నష్ట పరిహారాన్ని ఇప్పుడే చెల్లించాలని. దానితో చాల మంది పునరావాసితులు కాగలరని ఆయన అన్నారు

శరణార్థులు దయదలచి భిక్షంపెట్టబడవలసినవారు కాదని, ఇండియాస్వాతంత్ర్య యుద్ధంలో బాధితులైనవారుగా వారు చూడబడాలనీ, వారిని పునరావాసితుల్ని చెయ్యడం ప్రభుత్వ ప్రథమ ధర్మమని ఆయన వక్కాణించారు మన శరణార్థులు తిరిగి పాకిస్తాన్‌కు పోయే అవకాశమే లేదన్నాడు.

మద్రాసుకువచ్చిన శరణార్థులు మద్రాసీలే అవుతారనీ, మద్రాసు సంపదపైవారికికూడా హక్కున్నదనీ, కాగా వారిని పరాయివారుగా చూడవద్దనీ మద్రాసు ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశాడు.

ఉత్తరాదివారిపై ద్వేషం

తర్వాత సింధు శరణార్థుల సంఘంఅధ్యక్షుడు శ్రీ పి ధర్మదాస్ మాట్లాడుతూ మద్రాసుకు ఆహ్వానించబడిన 10 వేల మంది శరణార్థులలోను 4,500 మంది మాత్రమే ఇంతవరకు వచ్చారనీ, వచ్చినవారిలో ఇక్కడి పరిస్థితులు అనుకూలంగా లేక కొందరు తిరిగి వెళ్లిపోయారనీ అన్నాడు లోగడ మద్రాసులో ఉత్తరాదివారిమీద వ్యతిరేక ప్రచారం ప్రారంభమయిందనీ శరణార్థులు స్త్రీలు-బిడ్డలు అవమాన పరచబడుతున్నారనీ ఆయన వాపోయాడు దయయుంచి తమపై వ్యతిరేక ప్రచారాన్ని, ద్వేషాన్ని మానవలసిందిగా ఉన్నమ నాయకులను కోరాడు.

శరణార్థుల సహాయక సంఘ అధ్యక్షుడు శ్రీ రామస్వామినాయుడు మహాసభను ప్రారంభిస్తూ, మద్రాసు శరణార్థుల సహాయసంఘం చేసినపనిని గురించి వివరించారు దక్షిణాదివారెప్పుడూ శరణార్థులకు సహాయం చేస్తూనే వున్నారన్నాడు. లోగడ కొందరు కులతత్వవాదులు ఉత్తరాదివారిపై వ్యతిరేకప్రచారాన్ని సాగించడం ప్రారంభించడాన్ని ఆయన ఖండించాడు.

శరణార్థుల సమస్యలకు సంబంధించిన అనేక తీర్మానాలు ఈ మహాసభలో ఆమోదించబడ్డాయి

పనిమనిషి తగవులో కత్తిపోట్లు

వెంకటగిరి, అక్టోబర్ 24—

వెంకటగిరికి సమీపంలో గల ఆత్తివీరం గ్రామంలో 22 వ తేదీ రాత్రి పనిమనిషి విషయమై ఇద్దరు వ్యక్తులు తగవులాడుకొన్న సందర్భంలో చింతా పిచ్చిరెడ్డి అనే వ్యక్తి రెండు మూడు కత్తిపోట్లకు గురియై అపాయస్థితిలో వెల్లూరుకు తీసికొని పోబడినట్లు తెలుస్తున్నది. కాలాయపల్లి పోలీసులు ఈ విషయం దర్యాప్తు చేస్తున్నారు

ఉద్యోగులు

మద్రాసు, అక్టోబర్ 25—

మాన్యుఫాక్చరింగ్ కెమిస్ట్‌గా తాత్కాలికంగా పనిచేస్తున్న శ్రీ వి. ఎస్ అనంతనారాయణన్‌కు నిన్నటినుంచి 59 రోజుల సెలవు మంజూరుచేయబడింది. ఆయన స్థానంలో శ్రీ కె దొరస్వామి (వాడువట్టం) పనిచేస్తారు.

విదేశాలలో ఉన్నత విద్య నభ్యసించివచ్చిన శ్రీ టి వెంకటరమణ రెడ్డిగారు అనంతపురం ఇంజనీరింగ్ కాలేజీలో సర్వేయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా శ్రీ ఆర్ రామచంద్రన్ స్థానే పనిచేస్తారు.

అక్కౌంట్స్ ఆఫీసర్ శ్రీ జె ముకుందరావుగారు సేలంలో లోకల్‌ఫండ్ అక్కౌంట్స్ అసిస్టెంట్ ఎగ్జామినర్‌గా నియమించబడినారు శ్రీ పి వి నరసింహన్‌గారు శ్రీ జె ముకుందరావుగారి స్థానే పనిచేస్తారు

రేడియో

(శనివారం, అక్టోబర్ 28)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 6.55 ప్రాతఃస్మరణం; 7.0 తెలుగున వార్తలు; 7.15 సి పి రాధ, జయలక్ష్మి (రికార్డులు); 7.30 జె రాధాకృష్ణమూర్తి, 8.0 అంగ్లమున వార్తలు; 8.15 శ్రోతలు కోరిన పాటలు (రికార్డులు).

మధ్యాహ్నం 1.0 చిత్రవాణి (రికార్డులు); 1.30 అంగ్లమున వార్తలు; 1.40 హిందీలో వార్తలు; 1.50 తెలుగున వార్తలు, 4.0 బొమ్మరిల్లు నిర్వహణ: పి మాధవశర్మ, పిలుపు పాట అట్లతద్ది—నాటిక, ఉయ్యాల పాట, తపాలసంచి, చిలుక పలుకులు.

సాయంత్రం 5.30 జె రాధాకృష్ణమూర్తి 6.0 అంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6.20 గీతమంజరి (రికార్డులు); 6.30 "గ్రామస్థుల కార్యక్రమం" బంగారు తెనుగువేల మాగాణి భూములు—ప్రసంగము. కొమ్మలో కోయిలా—యెంకిపాట, విశేషాలేమిటి: ప్రకటనలు, ధరలు, వాతావరణం, 7.0 తెలుగున వార్తలు, 7.15 "గ్రామస్థుల కార్యక్రమం"; 7.30 ఉభయ కుశలోపరి—శ్రోతల ఉత్తరాలకి జవాబులు; 7.45 మద్రాసు వలె, 9.0 అంగ్లమున వార్తలు; 9.15 గానసుధ (రికార్డులు); 9.30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఎ)

211.3, 31 28 మీటర్లలో ఉదయం 7.0 స్వాగతం; 7.30 సి కె లక్ష్మీదేవి (గాత్రపాట); 8.0 అంగ్లమున వార్తలు.

211 3,41.32 మీటర్లలో మధ్యాహ్నం 1.0 మహిళామండలి కార్యక్రమం; 1.30 అంగ్లమున వార్తలు; 1.40 హిందీలో వార్తలు; 1.50 ఫిలిం సంగీతం (రికార్డులు); 2.10 మద్రాసు "బి వలె; 2.15 టి ఎన్. కల్యాణం (గాత్రపాట), 2.45 గానమంజరి (రికార్డులు); 4.0 మద్రాసు 'బి"వలె

211 3, 49 30 మీటర్లలో సాయంత్రం 6.0 నుండి 7.0 వరకు 270 3 మీటర్లలో 5.30 తిరుపతి ఎస్. కృష్ణమూర్తి, 6.0 అంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు, వాతావరణం, వాణిజ్య వార్తలు (అంగ్లమున); 6.20 అఖిల శంకరన్; 7.0 గీతమంజరి (రికార్డులు); 9.0 అంగ్లమున వార్తలు, 9.30 మద్రాసు "బి"వలె; 10.0 పాశ్చాత్య సంగీతం (రికార్డులు); 10.30 ప్రసార సమాప్తి.

(బి)

270 3, 41 32 మీటర్లలో ఉదయం 7.0 తెలుగున వార్తలు; 7.15 ఎస్. వి పార్థసారథి (రికార్డులు); 7.30 బాలానందం నిర్వహణ: న్యాపతి కామేశ్వరి; 8.0 మద్రాసు "ఎ"వలె

270 3, 41.28 మీటర్లలో మధ్యాహ్నం 1.0 గీతమాలిక (రికార్డులు); 1.30 మద్రాసు "ఎ"వలె 1.40 "ఫిలిం సంగీతం" 1.50 తెలుగున వార్తలు, 2.0 విలయవిద్వాంసుడు (వేణువు) 4.30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు).

270.3, 60.98 మీటర్లలో సాయంత్రం 6.0 నుండి 7.0 వరకు. 60 98 మీటర్లలో 5.30 మద్రాసు "ఎ"వలె, 6.20 'సాయం సంగీతం" (రికార్డులు): 6.30 "గ్రామస్థుల కార్యక్రమం": బంగారు తెనుగు నేల: మాగాణి భూములు—ప్రసంగము కొమ్మలో కోయిలా: యెంకిపాట విశేషాలేమిటి? ప్రకటనలు ధరలు, వాతావరణం; 7.0 తెలుగున వార్తలు, 7.15 "గ్రామస్థుల కార్యక్రమం" 7.30 నూనె గింజలు: పారిశ్రామిక ప్రయోజనాలు-ప్రసంగము. జె సత్యనారాయణ; 7.45 మద్రాసు "ఎ"వలె, 9.30 ఎస్. జి కిట్టప్ప (రికార్డులు): 9.45 రావు బాలసరస్వతీదేవి-ఆర్కెస్ట్రా సహా, 10.0 కాఫీ నా తంగీతము (రికార్డులు); 10.30 ప్రసార సమాప్తి

హైదరాబాద్

411 0 మీటర్లలో: ఉదయం 6.55 ప్రాతఃస్మరణ్: 7.0 తెలుగునవార్తలు: 7.15 యు కృష్ణమూర్తి 7.45 విలయ విద్వాంసుడు (వయొలిన్) 8.0 అంగ్లమున వార్తలు 8.10 బిస్మిల్లా పార్టీ (షహనాయ్‌సర్ గుణ్‌కలీ), 8.45 మోహన్‌తారా అజీజ్ క్వా (భైరవికి తుమ్రీ); 9.0 ఉర్దూలో వార్తలు

మధ్యాహ్నం 12.30 మజలిస్. గీత్ (రికార్డులు): 12.50 మహారాష్ట్రమున వార్తలు 1.0 రసూలన్‌బాయ్, రోషనారా (రికార్డులు); 1.10 రసాంబుధి (రికార్డులు); 1.30 అంగ్లమున వార్తలు, 1.40 ఎమ్. ఎస్ సుబ్బులక్ష్మి (రికార్డులు) 1.50 తెలుగున వార్తలు

సాయంత్రం 5.30 కన్నడమున కార్యక్రమం: 6.0 అంగ్లమునవార్తలు; 6.10 స్థానికప్రకటనలు: 6.20 బిస్మిల్లా పార్టీ (షహనాయ్‌సర్‌పీలు); 6.35 ఆప్ కా ఎత్రమిలా—శ్రోతల ఉత్తరాలకి జవాబులు. 6.45 'గ్రామసీమ' కె లక్ష్మణస్వామి (గీతావళి); 7.0 తెలుగున వార్తలు; 7.10 "గ్రామసీమ" గృహ సమస్య—సంభాషణ పద్మావతి—కె లక్ష్మణస్వామి, రతియ పారే—అష్టపది, విశేషాలు మార్కెట్‌ధరలు, వాతావరణం, 7.45 కన్నడమునవార్తలు, 8.0 ఉర్దూలోవార్తలు, 8.15 ఉర్దూలో ప్రసంగము 8 30 మోహన్ తారా అజీజ్ క్వా (ఖ్యాల్ శంకరా) 8.45 యు. కృష్ణమూర్తి (వయొలిన్): 9.0 అంగ్లమున వార్తలు; 9.15 హిందీలో వార్తలు; 9.30 మోహన్‌తారా అజీజ్ క్వా, బిస్మిల్లా పార్టీ షహనాయి (సంగీత ఎవ), 10.15 ప్రసార సమాప్తి.

అనవమానాలో ఆడపిల్లలకు క్లబ్బు నిర్మాణం

మద్రాసు అక్టోబర్ 24—

సాంఘిక, సాహిత్య, క్రీడారంగాలలో ఆడపిల్లలు అమితోత్సాహంతో పాల్గొనడానికి అవకాశమిచ్చే ఒక క్లబ్బు గాంధీనగర్‌లో (అడయార్ సెన్సస్) నిర్మించబడింది దీనికి శ్రీమతి గిరిజ అధ్యక్షురాలుగాను శ్రీమతి ఆర్ టి మంజరి శ్రీమతి కార్యదర్శినులుగాను ఎన్నుకోబడినారు పదుగురు సభ్యురాండ్రతో ఒక సంఘం ఏర్పాటుచేయబడింది.



విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ వ్యవహారాలు

స్థానిక స్వపరిపాలనశాఖా మంత్రివద్దకు కొందరు కౌన్సిలర్ల రాయబారం

(మన విలేకరి) విజయవాడ, అక్టోబర్ 26 —

విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ క్రమవిరుద్ధంగా వ్యవహరిస్తున్నందున దానిని వెంటనే రద్దు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరేనిమిత్తం గత రాత్రి ఒక రాయబారవర్గం మద్రాసుకు బయలుదేరి వెళ్ళింది.

మున్సిపల్ కౌన్సిలర్స్ శ్రీ పోతిన గణపతిరావు డాక్టర్ జంధ్యాల దక్షిణామూర్తి, శ్రీ ఇనటూరి కోటేశ్వరరావు, శ్రీ గుడివాడ పేర్రాజు, శ్రీ ముద్దా నారాయణశర్మగార్లు ఈ రాయబార వర్గంలో సభ్యులుగా వున్నారు వీరు మద్రాసు సాధిక పరిపాలనాశాఖామంత్రి శ్రీ కె చంద్రమౌళిగారిని సందర్శించి తమ అభ్యర్థనను నివేదించగలరు

మున్సిపల్ కౌన్సిల్ లోను, మున్సిపల్ కాంగ్రెసుపార్టీలోను రెండువర్గాలు వున్న సంగతి ఈ రెండువర్గాలు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుకు సంబంధించిన రెండు వర్గాలకు సన్నిహితంగా ముడిపడివున్న సంగతి అందరికి తెలిసినదే

ఈ వరాల మూలంగా కౌన్సిల్‌లో చాలా ముఖ్యమైన తీర్మానాల సందర్భంలో కూడా మినిట్సు పుస్తకంలో విభిన్నాభిప్రాయాలు పొందుపరచబడినాయి మున్సిపల్ వ్యవహారాలు క్రమ విరుద్ధంగా వున్నాయనీ, ఛైర్మన్ డాక్టర్ టి వి ఎస్ చలపతిరావుగారి ఆధ్వర్యాన చట్ట విరుద్ధంగా కమిషనర్ అధికారాలను కూడా కౌన్సిల్ భుక్తిపరుచుకుంటున్నదని ఆరోపిస్తూ మినిట్సు పుస్తకంలో వ్రాయ బడిన విభిన్నాభిప్రాయాల ఫలితంగా లోకల్‌బోర్డు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్, లోకల్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ఎర్సనల్ అసిస్టెంటు విచారణ జరిపారు పర్యవసానంగా తుదకు మున్సిపల్ కౌన్సిల్‌కు ప్రభుత్వం ఒక రహస్య ఉత్తరువును పంపింది

ఈ ఉత్తరువులో కౌన్సిల్ క్రమవిరుద్ధంగా వ్యవహరించిన పద్నెందు అంశాలు పేర్కొనబడి ఇకముందు జాగ్రత్తగా వ్యవహరించవలసినదిగా కౌన్సిల్ హెచ్చరించబడినట్లు చెప్పబడుతున్నది

ఈ జి ఓ కు పిమ్మటకూడా కౌన్సిల్ పూర్వం వలెనే క్రమవిరుద్ధమైన తీర్మానాలు చేస్తున్నదనీ, అందుచేత కౌన్సిల్ రద్దుచేయబడాలని తాము కోరుతున్నామనీ రాయబారవర్గంవారుఅంటున్నారు

ప్రభుత్వ ఉత్తరువులో పేర్కొనబడిన అంశాలు క్రమ విరుద్ధం ఎంతమాత్రం కావని తాను రుజువు చేయగలననీ ఆ కారణంగా జి ఓ. రద్దు చేయబడాలని కోరుతూ ఛైర్మన్‌గారు స్థానిక పరిపాలనా మంత్రిగారికి నివేదించినట్టుకూడా తెలుస్తున్నది

కర్ణాటక సంగీతసభ స్థాపన

విజయవాడలో

విజయవాడ, అక్టోబరు 22 —

కర్ణాటక సంగీతంలో అభిరుచి దానియెడ అభిమానం కలిగించాలనే ఆశయంతో పురప్రముఖులు పలువురు స్థాపించిన కర్ణాటక సంగీతసభకు నిన్న డాక్టర్ కోనేటి నాగయ్యగారి గృహంలో ప్రారంభోత్సవం జరిగింది. సభ కార్యదర్శి శ్రీ సంధ్యావందనం శ్రీనివాసరావుగారు సభను స్థాపించడంలో గల ఉద్దేశాలను వివరించారు. శ్రీ యస్. యస్. రామచంద్రన్ సభకు అధ్యక్షత వహించారు

ఉపాధ్యక్షుడు శ్రీ పాటిబండ సుందరరావుగారు ఈ ఉద్యమం సఫలవం కాగలదని ఆశిస్తున్నన్నారు ముఖ్యంగా విజయవాడలో స్థాపించబడ్డ ఆలిండియా రేడియో కేంద్రం కర్ణాటక సంగీతంయెడ ప్రజలకు అభిమానం గలగడానికి దోహదం మిచ్చిందన్నారు.

దక్షిణాదివారిలో సంగీత సాధనకు కావలసిన వేర్పు ఓపు, శిక్షణ గలవని, తెలుగువారిలో యువిచాలావరకులోపించినవనిఅన్నారు మరికొంతకాలం మనం ఆశ్రద్ధచేస్తే మనకుటొత్తిగా క్రాప్రసిద్ధ సంగీతంచేపమిటో తెలియకుండా పోగలదన్నారు వేరు మనకుగల అవకాశాలను వినియోగ పరచుకొనిమనం కర్ణాటక సంగీతాన్ని పోషించాలన్నారు శ్రీ కూడా తోడ్పడితేనేగాని ఈ ఉద్యమం జయప్రదం కాజాలదని చెప్పారు

శ్రీ వారువల్లి రామకృష్ణయ్య గారు మాట్లాడుతూ ఇదివరకు యిక్కడ అనేక సంగీత పరిషత్తులు స్థాపించబడ్డాయని, అవి ఇమ్మాద్రం శాశ్వతంగా కొనసాగకపోవడానికి కారణం స్థానికంగా తగినంత సహాయం లభించక పోవడమేనని చెప్పారు. త్యాగరాజ సంగీత పరిషత్తు మొదలయిన సంస్థల విషయంలో తమ ప్రయత్నాలన్నీ ఏటికి ఎదురీత అయిందన్నారు, తన ఉదేశంలో విజయవాడలో సంగీత కళాకారులను పోషించి ఆంధ్రులకు అనేకులకు సంగీతంలో ఎర్పికమచేసే అవకాశం కల్పించాలని చెప్పారు. ఇందు నిమిత్తం కళాశాల స్థాపనకు చేస్తున్న కృషికి తోడ్పడ వలసిందిగా విజ్ఞప్తి చేశారు

శ్రీ దంటు శ్రీనివాస శర్మగారు మాట్లాడుతూ దక్షిణాదివారికి సంగీతంయెడ గలఅభిరుచిని మన వారికి కర్ణాటక సంగీతసభద్వారా కలిగించవచ్చునని, పాటపాడడంచేత కాకపోయినా కనీసం మంచి పాటనువిని ఆనందించడమైనా నేర్పడానికి ఈ సభవారు కృషి చేయగలరని ఆశిస్తున్నానని అన్నారు.

తర్వాత శ్రీ శ్రీనివాసరావుగారు కొంతసేపు సంగీత కచ్చేరి చేశారు వందన వాదకంతో సభ ముగిసింది.

సభాకార్యవర్గం దిగువ పేర్కొన్నసభ్యులతో ఏర్పడింది:— శ్రీ ఎస్. యస్ రామచంద్రన్ (అధ్యక్షులు) శ్రీయుతులు చుండూరు వెంకటరెడ్డి పాటిబండ సుందరరావు (ఉపాధ్యక్షులు) శ్రీయుతులు సంధ్యావందనం శ్రీనివాసరావు, యస్. గోపాలన్ (కార్యదర్శులు). శ్రీ వి కృష్ణమూర్తి (కోశాధికారి), శ్రీమతి సుభద్రా శ్రీనివాసన్, శ్రీయుతులు విజయకృష్ణ డి రామస్వామి చౌదరి, వల్లూరి గోపాలకృష్ణయ్య డి సీతాపతిరావు (సభ్యులు)

తెలుగునాడు

పోలవరం

శ్రీ పునులూరి కోదండరామయ్యగారు టూర్సు, పశ్చిమ గోదావరి జిల్లాలోని సుమారు 35 గ్రామాలలో అక్టోబర్ 8 వ తేదీనుంచి సంచారంచేసి బహిరంగసభలలో నియోజక వరాల విభజనను గురించి నాసిక్ కాంగ్రెసు తీర్మానాలను గురించి,పార్లమెంటులోని బిల్లులను గురించి ఉపన్యసించి పోలవరం చేరారు. 27 వ తేదీన మద్రాసులో బయలుదేరి భద్రాచలం, నూగూరు తాలూకాలలో సంచారం చేస్తారు

ఏలూరు

పశ్చిమ గోదావరిజిల్లా నాన్-గెజెటెడ్ ఆఫీసర్ల సంఘ నూతన గృహ ప్రవేశ మహోత్సవం జరిగింది పశ్చిమగోదావరి జిల్లా మర్చెంట్సు అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కట్టా సుబ్బారావుగారు నూతన భవన ద్వారాన్ని తెరచి గృహ ప్రవేశం చేశారు పురప్రముఖులు, ఉద్యోగులు చాలామంది ఉత్సవంలో పాల్గొన్నారు

ఆ సందర్భంలో జరిగిన సభకు సంఘాధ్యక్షులు శ్రీ బడేటి వెంకటరత్నంగారు అధ్యక్షత వహించారు శ్రీ సోమంచి లింగయ్యగారు సమావేశాన్ని ప్రారంభించారు. ఆహ్వానసంఘకార్యదర్శి మహమ్మద్ హబీబుల్లాఖాన్ సంఘనివేదికను చదివారు.

శ్రీయుతులు కట్టా సుబ్బారావు యం కోటయ్య నాయుడు, చింత సోమరాజు, కడవులపల్లి సుబ్రహ్మణ్యంగార్లు కూడ ఈ సంఘాన్ని ఆశీర్వదిస్తూ మాట్లాడారు అతిథులకు సంఘంవారు అల్పాహారవిందు చేశారు

శ్రీ జి వెంకటేశ్వరరావుగారి వందనసమర్పణతో, కాస్మొపాలిటన్ క్లబ్‌వారి "వాపస్" నాటకప్రదర్శనంతో కార్యక్రమం ముగిసింది.

గూడూరు

గడచిన జూన్ 10 వ తేదీన కోవూరు బజారులో కంభం వాస్తవ్యుడు రెవిడెంట్ జాన్ నిమార్టిన్‌గారి కారుక్రిందపడి మరణించిన గూడూరు వాస్తవ్యుడు పైడాల సుబ్బరామయ్య అనే రజకుని భార్య సుబ్బమ్మకు ఆ కారును ఇన్సూర్ చేసుకున్న హెరాక్యులిస్ ఇన్సూరెన్సు కంపెనీ (మద్రాసు) వారు నష్టపరిహారం క్రింద రు 1,500 యిచ్చినారు సుబ్బమ్మ తరఫున న్యాయవాదిగా శ్రీ పి వి రెడ్డిగారు పనిచేశారు

నేతేరు

చీపురుపల్లి తాలూకా నేతేరు గ్రామంలో శ్రీ గంటుకు లచ్చిలింగం గారి అధ్యక్షతను గ్రామ కిసాన్ కాంగ్రెసు సమితి ఏర్పాటు చేయబడినది శ్రీ పమ్మిన సత్యనారాయణ గారు కార్యదర్శిగాను తొమ్మండుగురు కార్యవర్గ సభ్యులుగాను ఎన్నుకోబడ్డారు

బందరు

నెల్లూరు డ్రెమెటిక్ అకాడమీ స్థాపకులు వరర చంద్రశేఖరంగారు తమ బృందంతో ఆయుర్వేదజనాదు సానిక గవర్నమెంటు అనుమతిలో రోగులవినోదం నిమిత్తం, కృష్ణాజిల్లా లుప్రిజర్వేషన్ ఆధ్వర్యాన ప్రదర్శనాలు యిచ్చారు జిల్లా అధ్యక్షులు శ్రీమతి శీలానాయక్, జిల్లా కలెక్టర్ శ్రీ పి యం నాయక్ ఆసుపత్రి డాక్టర్లను ప్రదర్శనాలను తిలకించారు జిల్లా డాక్టరు శ్రీ సన్నపేసు కృష్ణారావుగారు ఉత్సాహంతో ప్రదర్శకులకు కావలసిన ఏర్పాట్లు చేశారు, పండుగనాడు రోగులు ప్రదర్శనాలు తిలకించి అమితానందమును పొందారు

రాయచోటి

రాయచోటి లోకల్ ఫండ్ ఆసుపత్రిని గవర్నమెంటు ఆసుపత్రిగా మార్పించడానికి తలపెట్టి కొందరు పురప్రముఖులు ఈ నెల 20 వ తేదీన లోకల్ ఫండ్ ఆసుపత్రి ఆవరణలో ఒక సభ జరిపారు ఆ సభకు వీరబల్లె వాస్తవ్యులయిన శ్రీ కె శ్రీనివాస రావు అధ్యక్షత వహించారు. డాక్టర్ యం వి గంగాధర శివా యం. పి. డి ఏమ్ కృష్ణమూర్తి (సెక్రెటరీ, లోకల్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ). కాకుమాని కృష్ణమూర్తి శెట్టి (కార్యదర్శి శ్రీ గాంధీ హరిజన హాస్టల్) మున్నగు ప్రముఖులు ఈ పురమున గవర్నమెంటు ఆసుపత్రి ఉండవలసిన అగత్యాన్ని గురించి మాటాడారు రాయచోటి హాస్పిటల్ కమిటీ పేరుతో ఒక కమిటీని సభలో ఏర్పాటు చేశారు.

టెక్కలి

స్థానిక ఉన్నత పాఠశాల సహోపాధ్యాయుడు శ్రీ పార్నంది సుబ్బారావుగారు కోట బొమ్మాళికి బదిలీకాబడిన సందర్భంలో హైస్కూలు ఉపాధ్యాయవర్గం ఆధ్వర్యాన సభజరిపి తేనీటి విందుచేసి వీడ్కోలు సన్మానం జరిపారు ఈ సభకు ప్రధానోపాధ్యాయుడు శ్రీ మళయాళ సాంబశివరావుగారు అధ్యక్షత వహించారు శ్రీయుతులు వడ్లమాని సుబ్బారావు (కార్యదర్శి). దేవరాజు నారాయణమూర్తి (యం ఏ బి యిడి) మున్నగువారు అతిథి గుణగణాలను ప్రశంసించారు.

తిరుపతి

తిరుపతి అమెచ్యూర్సు సంఘ వార్షికోత్సవం "అశోక" సంపాదకులు శ్రీ కడప మునిరత్నంగారి అధ్యక్షతను జరిగింది. కార్యదర్శి శ్రీ శేషాద్రి వార్షిక నివేదికను చదివారు రాబోవు సంవత్సరానికి శ్రీ కృష్ణారావు అధ్యక్షులుగాను, శ్రీ వెంకోబరావు, శ్రీ శేషాచార్లు కార్యదర్శులుగాను, కె సి రంగస్వామి కె శ్రీనివాసన్, యస్ ముస్తుకృష్ణయ్య, శంకర్‌లాల్, కె రామచంద్రన్, కార్యనిర్వాహక సభ్యులుగాను ఎన్నుకోబడ్డారు

పాయకరావు పేట

22 వ తేదీని పాయకరావు పేటలోని సరోజినీ సినిమా హాలులో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ వనుమంత్రి వీరభద్రస్వామి (యం యల్ సి) గారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది గ్రామపంచాయతీ బోర్డువారు, గ్రామ కాంగ్రెస్ సంఘంవారు అధ్యక్షునికి సన్మాన పత్రాలు సమర్పించారు ఆదికాలోత్సవానికి ప్రభుత్వం కలుగజేసిన సౌకర్యాలను పూర్తిగా వినియోగించుకొనవలసిందిగా శ్రీ వీరభద్రస్వామిగారు సభికులకు ప్రబోధం చేశారు కంట్రోల్సు విధింపుకే నాసిక్ కాంగ్రెస్ మహాసభ తీర్మానించింది నంమున వాటిని తొలగించవలసిందని ప్రజలు ఆందోళన చెయ్యరాదని అధ్యక్షులు చెప్పారు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ యం సూర్యనారాయణమూర్తిగారు శ్రీ బి వి అప్పారావుగారు కూడా ప్రసంగించారు.

గుంటూరు

గుంటూరు నాట్యసమితి కార్యవర్గ సమావేశం ఈ నెం 24 వ తేదీన ఆంధ్రవిశ్వవిద్యాలయ వైసేటు సభ్యులు శ్రీ వై అద్దయ్యగారి అధ్యక్షతను జరిగింది సమితికి స్వంత భవనం నిర్మించడానికి అవసరమైన ధనం వసూలు చేయుటకుగాను, నవంబరు 5 వ తేదీన "నాయకురాలు" నాటకాన్ని గుంటూరులో ప్రదర్శించటానికి తీర్మానించారు.

రాజంపేట

ఈనెల 12 వ తేదీనుంచి 20 వ తేదీవరకు ఇక్కడ కన్యకాపరమేశ్వరీ ఆలయంలో దసరా ఉత్సవాలు వైభవంగా జరిగాయి విజయదశమిరోజు మధ్యాహ్నం ఆర్యవైశ్య యువజన సంఘంవారు మేళతాళాలు ఎచ్చట ఆనవసరం లేకుండా పోలీసు బందోబస్తుతో ఊరేగింపు జరిపారు స్థానికాధికారులు ఊరేగింపువెంటవున్నారు ఈ సంవత్సరం స్థానిక ముస్లింలు మొహరం పండుగ చేయలేదు.

అమలాపురం

అమలాపురం పోస్ట్‌మెన్ అండ్ లోయర్ గ్రేడ్ స్టాఫ్ సంఘ సర్వసభ్య సమావేశం ఇటీవల జరిగిన సందర్భంలో నూతన సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకొబడింది. కొంత కాలంగా టపా సాయంత్రం వాటుగు గంటలకు లోపుగా రావడం లేదు గనుక, శీతకాలంలో పగటి ప్రొద్దు తక్కువ గనుక రెండవ సారి బట్వాడా ఏర్పాటును తీసివెయ్య వలసిందిగాను అధికారులను కోరుతూ తీర్మానం చేశారు సార్టింగ్ పోస్ట్‌మన్‌ను నియమించ వలసిందిగా పెంపరదిగా పోస్ట్‌మెన్‌కు కూడా యూనిఫారాలు, గొడుగులు వప్లయి చెయ్యవలసింది గాను కోరుతూ తీర్మానాలు చేశారు.

నందిగామ

నందిగామరోగుల గవర్నమెంటు ఆసుపత్రిని వృద్ధిచేసి, ఇంకా యెక్కువమంది రోగులు చికిత్స పొందే సదుపాయాలు కలుగచేసి సబ్ అసిస్టెంటు సర్జను క్రింద వుండే ఆసుపత్రిగా చెయ్యవలసిందిగా కోరుతూ, మద్రాసు శాసనసభ్యులు శ్రీ కొల్లిపర సూరయ్య, నందిగామ తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ రేపాల బుచ్చి రామశేషయ్య శ్రీ అడుసుమిల్లి సూర్యనారాయణగారు ఆరోగ్యశాఖా మంత్రి అర్ధాంశాఖామంత్రి, సర్జన్ జనరల్‌లవద్దకు రాయబారం వెళ్ళి మెమొరాండంలు సమర్పించారు రాయబారుల కోర్కెను విచారించి సాధ్యమైన సహాయం చెయ్యగలమని మంత్రులు చెప్పారు

పొన్నూరు

దక్కేర జ్లా-మార్కెట్లు వ్యాపారం చేశాడనే ఆరోపణపై ఆలపాటి భావనారాయణ అనే వర్తకుని పోలీసులు కిందికోవుంచి కొన్ని గంటలయిన తర్వాత విడుదల చేసినట్లు తెలుస్తున్నది

ఆంధ్రరాష్ట్ర రాటిబిల్లుపు పారిశ్రామిక కార్మికసంఘ వార్షిక మహాసభ నవంబర్ రెండవ వారంలో జరుగుతుంది.





మడకశిర తాలూకాకు విద్యుచ్ఛక్తి సరఫరా

మద్రాసు ముఖ్యమంత్రికి కాంగ్రెస్‌కమిటీ అభ్యర్థన

(మన విలేకరి) హిందూపురం, అక్టోబర్ 24 —

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పూసపాటి కుమారస్వామి రాజాగారు 23 వ తేదీ పుదయం హిందూపురంనుంచి మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, శాసనసభ్యులు శ్రీ కల్లూరు సుబ్బరావుగార్లతో కలిసి మడకశిరకు వెళ్లారు త్రోవలో కల్లుమరి గ్రామం ప్రజలు మంత్రులకు స్వాగతమిచ్చి వ్యవసాయానికి విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యవలసిందని కోరారు

బుళసంద్రం గ్రామంవద్ద ముఖ్యమంత్రికి ఘన స్వాగత మివ్వబడింది దానిలో విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యవలసిందనీ, చెరువులను మరమ్మతు చెయ్యవలసిందనీ విజ్ఞప్తి చేశారు. గ్రామస్థుల తరపున శ్రీ లక్ష్మీనరసేగౌడుగారు 1 6 రూపాయలు అస్సాం బాధితుల సహాయనిధికి సమర్పించారు

మడకశిరలోని ఉన్నతపాఠశాల మైదానంలో బహిరంగసభ జరిగింది తాలూకా కాంగ్రెస్ సంఘంవారు ముఖ్యమంత్రికి సన్మానపత్రం సమర్పించారు ఈ తాలూకాకు విద్యుచ్ఛక్తి సరఫరా చెయ్యబడగలదని చాలాకాలంగా చెబుతున్నారేగాని యింతవరకు ఆ సౌకర్యం కలగనేలేదనీ, యిప్పుడు హిందూపురానికి కలుగజేసిన విద్యుచ్ఛక్తి సౌకర్యాన్ని ఈ గ్రామానికికూడా కలుగచెయ్యవలసిందని అర్థించారు ఊటబావులను త్రవ్వించవలసిందనీ, తాలూకాలో ఎండ్లకోటలు పెంచడానికి నైసర్గిక పరిస్థితులు అనుకూలంగా వున్నందున కోటల బావులకు సబ్సిడీ యివ్వవలసిందనీ, సుమారు 40,000 రూపాయలు ఖర్చుచేసి కొంతవరకు నిర్మించిన పాఠశాల భవనాన్ని పూర్తిచెయ్యవలసిందనీ స్థానిక ఆసుపత్రిని అభివృద్ధిపరచవలసిందనీ ఈ గ్రామానికి తంతి సౌకర్యాలు కల్పించవలసిందనీ రాయలసీమ ప్రత్యేక పరిస్థితులను గమనించి బావులకు వెయ్యి రూపాయల సబ్సిడీ యివ్వవలసిందని బావుల సబ్సిడీ కింద లోగడ యిచ్చిన డబ్బును వసూలు చెయ్యడం ప్రస్తుతానికి నిలుపు చలచేసి బావులను పూర్తి చెయ్యడానికి ఆరునెలలు గడువు యివ్వవలసిందని కోరారు

శ్రీ కుమారస్వామి రాజాగారు సన్మాన పత్రానికి సమాధానమిస్తూ, చెన్నపురికి వెళ్లిన తరువాత ఆయాశాఖల మంత్రులను, అధికారులను కలుసుకొని తమ కోరికలను సాధ్యమైనంత త్వరలో తీర్చడానికి ప్రయత్నిస్తానని చెప్పారు

తరువాత మంత్రులు పెనుకొండ తాలూకాలోని వరదబాధిత ప్రాంతాలను చూడడానికి వెళ్లారు

అనంతపురం జిల్లాబోర్డు సభామందిరం

శ్రీ పి. యస్. కుమారస్వామి రాజాగారిచే ప్రారంభోత్సవం

అనంతపురం, అక్టోబర్ 24 —

నూతనంగా నిర్మించబడ్డ అనంతపురం జిల్లాబోర్డు సభామందిరానికి మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి యస్. కుమారస్వామిరాజాగారు ప్రారంభోత్సవం చేశారు. ప్రజలకు సౌకర్యాలు కలుగచెయ్యడంలో జిల్లా బోర్డులు నిర్వహించవలసిన పాత్రను గురించి ఉపన్యసించారు ఈ సందర్భంలో ఆయన యిలా చెప్పారు.

"స్థానిక సంస్థలవద్ద ఎంత ధనాధికంవున్నదన్న అంశంపై గాక, స్థానిక సంస్థలను నిర్వహిస్తున్నవారిలో సేవా సక్తత, ప్రజా సంక్షేమ కాంక్ష ఎంతవరకు ఉన్నదన్న అంశంపైనె వరిపాలనాదక్షత ఆధారపడుతుంది. ఈ విషయంలో అనంతపురం జిల్లాబోర్డువారు ఎంతో గర్వించవచ్చు. ఇలా ఎరిమితమైన సాధన సంపత్తితో వారు గొప్ప ఫలితాలను సాధించగలగడమే గర్వకారణం

నగరి గ్రామ సౌభాగ్య సంఘం సంస్థాపన

నగరి, అక్టోబర్ 23 —

నగరి గ్రామ సౌభాగ్య సంఘ ప్రారంభోత్సవం నేడు శ్రీయుతుల ఆనం కన్నయ్య నాయుడుగారిచే స్థానిక యువజన కాంగ్రెస్ సేవా సంఘ భవనమువద్ద జరుపబడింది శ్రీ తిరుగానితైన సుబ్రహ్మణ్యం (సౌభాగ్య సంఘం అధ్యక్షులు) గారు సౌభాగ్య సంఘం ముఖ్యోద్దేశాలనుగురించి వివరిస్తూ, ప్రతినెల ఈ సంఘ సమావేశము జరుపబడుననీ, గ్రామాభివృద్ధిని గురించి పరస్పరం దర్చించుకొని పురోభివృద్ధి పథకాలు తయారుచేసుకొని గ్రామ సౌభాగ్యాన్ని పెంపొందించుకోడానికి గ్రామస్థులందరు ఈ సంఘంలో సభ్యులుగా చేరాలనీ కోరారు.

తర్వాత శ్రీయుతుల ఎన్. రాజమాణిక్యం మొదలి, గోపాలయ్యగార్లు ఉపన్యసించారు

శ్రీయుతుల ఆనం కన్నయ్యనాయుడుగారు ప్రసంగిస్తూ, యీ సంఘంవల్ల గ్రామం అతిశీఘ్రంలో అభివృద్ధిలోకి రాగలదనీ, మహాత్ముని ఆశయాలకు అనుగుణంగా సంఘం నిర్వహింపబడగలదనీ, యిటి సంఘాలు ప్రతిగ్రామంలోను వుండడం అవసరమనీ చెప్పారు.

శ్రీయుతుల తిరుగానితైన సుబ్రహ్మణ్యం, ఎస్ రాజమాణిక్యం, ఎస్ జి సెయిమార్ మొదలి, కె ఆర్ కుమారస్వామిశెట్టి ఎస్ మునిరత్నంనాయుడు, ఎమ్ కృష్ణమూర్తిఅయ్యంగారు ఆర్ అంగప్పన్, కె దేశయ్య సంజీవి (హరిజన్) గార్లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

తెనాలి అక్టోబర్ 23 —

ఆంధ్రరాష్ట్ర సహకార సంఘాల ప్రతినిధుల 17 వ మహాసభ లోగడ నిర్ణయించబడ్డట్టు నవంబరు 19 20 వ తేదీలలో గాక, నవంబర్ 26 27 తేదీలలో (ఆది, సోమ వారాలలో) జరుగుతుందని, మహాసభకు నాయకులు ప్రముఖులు హాజరు కావడానికి వీలుగా ఈ మార్పు చెయ్యబడిందని ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్యగారు తెలియజేస్తున్నారు

కార్మిక వ్యవహారాల బిల్లు

ప్రభుత్వంతో సహకరించ వలెనని కార్మికులకు ఆంధ్ర నాయకుల విజ్ఞప్తి

మద్రాసు, అక్టోబర్ 26 —

ఇండియా ప్రభుత్వం తల పెట్టిన కార్మిక వ్యవహారాల బిల్లు యజమానుల విరంకుశ ప్రవర్తనను అరికట్టుతుందని కార్మికజనం ఆ బిల్లుకు మద్దతునిచ్చి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు తగు విధంగా చేయూత నివ్వాలని నిన్నసాయంకాలం రాయపేట (చెన్నపురి) లోని కాంగ్రెస్ మైదానంలో జరిగిన కార్మిక సభలో ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులు ఆచార్య ఎన్ జి రంగాగారు, ఇండియా పార్లమెంటు డిప్యూటీ స్పీకర్ శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ విజ్ఞప్తి చేశారు

మోటారు కార్మికులు, కార్పొరేషన్ కార్మికులు, ఆనుపత్రులలో పనిచేసేవారు పాల్గొన్న ఈ పెద్ద సభకు శ్రీ టి. ఎస్ రామానుజం అధ్యక్షత వహించారు

పేట బస్సు కార్మిక సంఘం అధ్యక్షుడు శ్రీ సీతారామ నాయుడుగారు నాయకులకు స్వాగతం చెప్పారు

ఆరంభంలో శ్రీ అనంతశయనం అయ్యంగార్ ప్రసంగిస్తూ ప్రతి కార్మికుడు విధిగా కార్మిక సంఘంలో సభ్యత్వం స్వీకరించడానికి ప్రభుత్వం దటం అనుమతించాలని సూచించారు ఫ్యాక్టరీకొక కార్మిక సంఘం మాత్రం వుండేటట్లు చూడవలసిందనీ, ఫ్యాక్టరీకి సంబంధించని వివాదాలకి సభ్యత్వం యివ్వవలదని. సమ్మెలే కార్మిక వివాదాల పరిష్కారానికి ఏకైక మార్గమనే తలంపును విసర్జించవలసిందని సలహాయిచ్చారు

కార్మికులకు యజమానులకు ఉన్ననమయ్యే వివాదాలు దేశానికి ఎంత అరిష్టమో ఆచార్య రంగాగారు వివరించి బొంబాయి బట్టల మిల్లు కార్మికుల సమ్మెను ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు కార్మిక వ్యవహారాల బిల్లు యజమానుల. కాపిటలిస్టుల నిరంకుశ విధానాన్ని నిర్మూలించగలదని. కార్మికుల వాదాన్నే అది ఎక్కువగా బలపరుస్తుందని కార్మికులకే కాక మొత్తం భారత దేశానికే అది క్షేమకరమని వక్కాణించారు.

దేశ క్షేమాన్ని కాంక్షించి స్వాతంత్ర్యాన్ని పరిరక్షించాలని విశాలంగా కుతూహలపడుతుంటే బిల్లుకు మద్దతునిచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తోడ్పడవలసిందని కార్మికులకు ఉద్బోధించారు

శ్రీ బి ఎస్ మూర్తి ప్రభృతులు ప్రసంగించిన పిమ్మట కార్మికుల వాంఛితాలకు సంబంధించిన కొన్ని తీర్మానాలు చేయబడినవి

శ్రీ ప్రకాశంగారి ఢిల్లీ ప్రయాణం

అక్టోబర్ 31 వ తేదీన

మద్రాసు, అక్టోబర్ 25 —

ఆంధ్ర కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశం రేపు సాయంత్రం 5 గంటలకు శ్రీ టంగుటూరి ప్రకాశంగారి ఇంటిలో జరుగుతుంది

అక్టోబర్ 31 వ తేదీ ఉదయం విమానంలో శ్రీ ప్రకాశంగారు ఢిల్లీ వెళ్లగలరని తెలుస్తున్నది.

నెల్లూరుకు శ్రీ ప్రకాశం పంతులుగారి ఆగమనం

నెల్లూరు, అక్టోబర్ 24 —

శ్రీ టంగుటూరు ప్రకాశంపంతులుగారు నిన్న యిచ్చటికి కలకత్తా మెయిలులో వచ్చారు స్థానిక కాంగ్రెసువాదులు శ్రీ కటికనేని కల్యాణరావు, బి వి కొండయ్య, ముత్తరాజు గోపాలరావుగారలు వారిని రహదారి బంగళాలో కలుసుకొని, నూతన రాజ్యాంగం ప్రకారం మద్రాసు ప్రభుత్వంవారు ఏర్పాటుచేసిన నియోజకవర్గాల విషయంలో కేవలం పార్టీలాభాలను దృష్టిలో వుంచుకొని చేయబడినవని, అనవసరంగా తాలూకాలు, ఫిర్కాలు విభజించబడినవని ఆక్షేపించారు

శ్రీ పంతులుగారు వారిని 26 తేదీకి మద్రాసుకు వచ్చి లిమిటేషన్ కమిటీవారికి సదరు ఆక్షేపణ తెలుపమని సలహా యిచ్చారు

అస్సాం గవర్నరు నిధికి నెల్లూరు జిల్లాలో విరాళాలు

నెల్లూరు, అక్టోబర్ 17 —

అస్సాం బాధితుల సహాయార్థం గవర్నర్ నిధికి విరాళాలను వసూలుచేసే నిమిత్తం నియమించబడ్డ నెల్లూరు జిల్లా సంఘసభ్యులు కలెక్టర్ శ్రీ ఓబులరెడ్డి గారి అధ్యక్షతను 16 వ తేదీన సమావేశమైనారు విధికి విరాళాలిచ్చిన వారిపేర్లను వారిచ్చిన విరాళాలను వారానికి ఒకసారి ప్రకటించవలసిందిగా ముఖ్యదినపత్రికల సంపాదకులను కోరుతూ తీర్మానంచేశారు ఆ విధంగా చెయ్యడంచేత విధికి విరాళాలివ్వడానికి యితరులకుప్రోత్సాహం కలుగగలదని తీర్మానంలో వివరించారు నెల్లూరు జిల్లాలో దిగువపేర్కొన్నవారు విరాళాలిచ్చారని కూడా తెలియచేశారు.

జనాబ్ సౌదాగర్ మహబూబ్ ఖాన్‌సాహెబ్	రు 500/-
శ్రీ తిక్కవరపు రామారెడ్డిగారు	రు 250/-
శ్రీ యస్ బాలకృష్ణా రెడ్డిగారు	రు 116/-
శ్రీ వి సంజీవి చెట్టి	రు 25/
నెల్లూరు జిల్లా రిజిస్ట్రేషన్ శాఖోద్యోగులు	రు 2)/-
లోగడ వసూలైనది	రు 601/-
మొత్తం	1,517

ఏలూరు అక్టోబర్ 24 —

లోగడ జరిగిన చింతలపూడి తాలూకా కాంగ్రెసు కార్యవర్గ ఎన్నికలవివాదంపై శ్రీ బుర్రా నారాయణరావుగారు ఎన్నికయినటు జిల్లా కాంగ్రెసు న్యాయస్థానం ఎరోకంగా ఇచ్చిన తీర్పుపై శ్రీ పులిపాటి శ్రీరాములుగారు రాష్ట్ర ఎన్నికల న్యాయస్థానంవారికి అప్పీలు చేయగా. తమ విచారణ పూర్తిఅయ్యేవరకు క్రిందికోర్టు ఉత్తరువును నిలుపు దలచేసినట్లు తెలుస్తున్నది

విపణి వీధి

మద్రాసు, అక్టోబర్ 26 —

	అమ్మకం వస్తు	రు. అ. పై.
పవరం చిల్లరధర	....	75.10.0
పొట్లా బంగారం	....	110. 8.0
సూపా బంగారం	....	108. 8.0
వెండి పందతులాలు	....	163 8.0
వెండి చిల్లర ధర	....	1.14.0

వేరుశెనగ గింజలు

(531 పౌనుల) మెషిన్ వరకు (కోరమాండల్)		200. 0.0
వేరుశెనగ నూనె బజారు ధర		
3% ఎస్.ఎఫ్. ఎ. రెడి		400. 0.0
నవంబర్ 3%		382. 0.0
నవంబర్, డిసెంబర్	375. 0.0	376. 0.0
డిసెంబర్		370. 0.0
డిసెంబర్, జనవరి	368. 0.0	370. 0.0
జనవరి	36). 0.0	367. 0.0

ఆముదం

"వరసారావుపేట్ట" (500 పౌన్ల)	350. 0.0	355. 0.0

దిగుమతులు

కొబ్బరినూనె

37½ పౌన్లుగలడబ్బా 1 కి	40. 8.0	41. 0.0

పంచదార

"నెల్లి కుప్పం" (2 అందరు)		89. 7. 1
"మత ఎవోరియా"	..	92. 0.11
ఆయాం		93. 2. 6
"తయ్యూరు"	..	93. 2. 6

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 25 —

	అమ్మకం వస్తు	రు.అ.పై.
పొట్లా బంగారం	....	109. 4.0
వెండి 100-తులాలు	....	181.10.0
పవరము	....	76. 0.0

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

బొంబాయి, అక్టోబర్ 26 —

	ఓపెనింగ్ ధరలు	క్లోజింగ్.
టాటా డిఫర్డు	1740. 0.0	1735.0.0
.. ఆర్డినరీ	334. 0.0	333. 0.0
డైయింగ్సు	9(8.12.0	950. 0.0
కోహినూర్సు	31). 8.0	316. 4.0
స్వదేశీ	284. 8.0	284. 0.0
సెంచరీ	248. 0.0	247. 0.0
ఇండియా యునైటెడ్	12. 5.6	12. 9.0
.. .. (డిఫర్డ్)	1.14.6	1.15.0
అపోలో	3. 1.0	3. 0.0
బర్మాషెల్	507. 8.0	515 0.0
సిమెంట్సు	171.12.0	174. 8.0
సిందియా	14. 7.6	14. 4.0
ఇండియన్ ఐరన్	3.. 5.6	31. 5.0
బెంగాల్ స్టీల్	21 11.0	21 11.0
టాటా కెమికల్సు	13. 8.0	13.10.0
బర్మాకార్పు	3. ..0	3. 0.0
ఇండియన్ హ్యూమ్ పైప్	2.13.0	2.12.0
ఇండియా స్టీమ్ షిప్	7. 8.0	7. 9.0
హిందుస్థాన్ మోటార్సు	6. 0.0	6. 0.0
మైసూర్ బ్యాంక్	45. 8.0	45. 8.0
బి. బి. స్పిన్నింగ్	—	1. 9.0
బి. బి. వి.	8.13.0	9. 0.0
విక్టోరియాన్	1.12.0	1.14.0
.. (ప్రెఫరెన్సు)	—	3 12.0
పిన్నే	—	—

ఢిల్లీమార్కెట్ ధరలు

[అమ్మినర్ బరియాపూర్, గడోడియా మార్కెట్]

ఢిల్లీ, అక్టోబర్ 25 —

గుర్యాను (84½ పౌనుల)

	మణుగు 1 కి రు.	530 —
లవంగాలు	..	17) —
గోంది	..	210 —
మూలశులు	..	130 — 140
చక్కెర	..	89 — 118
ఏనుపు (ఈరోడ్)	..	60 —
.. (నిజామాబాద్)	..	4) — 8
.. (దువాలు)	..	46 — 8
పచ్చకొబ్బరి	..	— 90
నగుఖియ్యం	..	58 —
మిర్చి	..	80 — 110
పిరికరా	..	70 — 87
నవియూంం	..	9) — 100
వాము(తియ్యాలు)	..	2(— 55
రోంం	..	65 —
ఎందులు	..	40 — 44
మామిడిపట్టు	..	30 — 70
గనగనాలు	..	76 — 77
బాదం	..	95 — 140
కిస్‌మిస్	..	140 —
జీడిపప్పు	..	147 — 151

న్యూయార్క్ ప్రత్తి (మార్పు)

న్యూయార్క్ అక్టోబర్ 25 —

నేటి ఓపెనింగ్	....	39.62
నేటి క్లోజింగ్	....	39.50

1950 అక్టోబర్ 27 శుక్రవారం

వికృతినామ సంవత్సర

ఆశ్వయుజ బహుళ విదియ

విదియ తె. 3.45 గంటలవరకు

భరణి నక్షత్రం ప. 11.51 గంటలవరకు

వర్జ్యం : రా. 1.7 నుండి 2.56 గంటలవరకు

NARLA VENKATESWAR RAO at the Edited, Printed and Published by Indian Express Press Old Madras Club Compound, CLUB HOUSE Mount Road, Madras.

హైదరాబాదులో గ్రామ పంచాయితీల ఏర్పాటు

త్వరలో ఎన్నికలు జరగగలవని మంత్రి శ్రీ ఫూల్‌చంద్ గాంధీ ప్రకటన

మహబూబాబాదు, అక్టోబరు 23—

హైద్రాబాదు ఆరోగ్య స్వపరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఫూల్‌చంద్ గాంధీగారు కెప్టెను నంజప్ప, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మకంటి సత్యనారాయణరావుగార్లతో ఇచ్చటకు వచ్చి స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ క్లినిక్కును సందర్శించారు తదుపరి జూబ్లీ టాకీసుహాలులో డాక్టర్ గోపాలరావుగారి (తాలూకా కాంగ్రెస్ అధ్యక్షులు) అధ్యక్షతను జరిగిన బహిరంగసభలో తాలూకా కాంగ్రెస్, టౌన్ కాంగ్రెస్ వైశ్య యువజన ఎంఎం వర్తక సంఘం ఆయుర్వేద సమితి మున్నగు సంస్థల పక్షాన మంత్రిగారికి స్వాగత పత్రాలు సమర్పించబడినవి మంత్రిగారు స్వాగత పత్రాలకు కృతజ్ఞత తెలుపుతూ ఇలా ఉపన్యసించారు మహబూబాబాద్ తాలూకు కమ్యూనిష్టులకు భూస్వామ్య బ్లాకు మార్కెటు వరాలకు ప్రధానమైన కేంద్రంగా ప్రసిద్ధి కెందినది క్యాప్టెన్ నంజప్పగారు ఇచ్చటి అవ్యవస్థను అంతమొందించుటకు నియమింపబడినారు వారికార్య దక్షతవల్ల కొంతవరకు శాంతి ఏర్పడినది హింసాత్మక చర్యలను సాగించే కమ్యూనిష్టు హంతకులను మనసుండి దూరంచేయాలి విరుబయటి దేశమగు రష్యాకు మనలను బానిసలను జేయుడానికి సంసిద్ధులైనారు మన భారత దేశానికి రష్యా కమ్యూనిజంగాని, బోషనిజంగాని అవసరంలేదని ప్రజలందరికి తిండి, గుడ్డ, విద్య అందజేయుటయే ముఖ్యమని గాంధీగారు చెప్పారు గాంధిగారి ఉద్దేశ్యాలను ఆచరణలో పెట్టడమే మా కర్తవ్యం కొద్దికాలంలో గ్రామపంచాయతీల ఎన్నికలు జరుగుతాయి ఈ పంచాయతీ కమిటీలకు చాలా అధికారాలు ఇవ్వబడినవి ప్రస్తుతం గ్రామాదులకు చక్కెర, యనుము, సిమెంటు యిత్యాది వస్తువుల పర్మిట్ల అధికార్లు. బ్లాకు మార్కెటు వర్తకుల దయాదాక్షిణ్యములపై ఆధారపడివుంది. వైద్య సౌకర్యాలు ఏమాత్రం లేవు పంచాయతీ కమిటీకి యీ బాధలను తొలగించు అధికారాలు ఉన్నవి వారు సహకార సంఘములు నెలకొల్పుకొన వచ్చును ఇందుకు ప్రభుత్వం ధనసహాయం చేస్తుంది చిన్నచిన్న సివిల్, క్రిమినల్ కేసుల విచారణాధికారం వుంటుంది మాల్గుజారిలో నూటికి 15 రూపాయిలు కమిటీ ఖర్చుపెట్టుకొనుటకు అధికారం వున్నది ఈ విధముగా కూడినధనముతో గ్రామాలను స్వర్గతుల్యంగా మార్చవచ్చును కాని, వీటిని నిర్వహించేవారు నిస్వార్థపరులై ప్రజాసేవే లక్ష్యంగా గలవారై వుండాలి

"జమీందారీ, కమ్యూనిస్టు, మతవర్గాలను అంతమొందించాలి అలోపతి వైద్యావికయ్యే పెద్ద ఖర్చులు మనం భరించలేకుండా వున్నాం కావున ఆయుర్వేద వైద్యాన్ని ప్రోత్సహించాలి. ప్రతి అయిదు గ్రామాలకు ఒక సంచార ఆస్పత్రి నెలకొలప ప్రయత్నించుచున్నాం. ఈ సందర్భంలో కెప్టెన్ నంజప్పగారు మాకు చేదోడువాదోడుగా వున్నారు ఎలక్ట్రిసిటీ, నీళ్ళసంపుల విషయంలో స్థానిక మున్సిపల్‌వారు ప్రజల సహకారంతో కృషిచేయాలని, ప్రభుత్వం కూడా కొంత తోడుపడగలదని చెప్పారు.

తదుపరి బొమ్మకంటి సత్యనారాయణరావుగారు మంత్రిగారి హిందీ వుపన్యాస సారాంశాన్ని తెలుగులో చెప్పారు.

కెప్టెను నంజప్పగారు మాట్లాడుతూ కాకతీయుల కాలంలో వీరత్వమును ప్రకటించిన తెలంగాణావారు కమ్యూనిష్టులను ఎదుర్కొనుటకు సిద్ధం కావాలని హెచ్చరించారు.

హైదరాబాదులో మొహరం పండుగ

సికిందరాబాదు, అక్టోబరు 23—

హైదరాబాదు సంస్థానంలో మొహరం పండుగ శాంతంగా గడిచిపోయింది. ఉత్సవాలు, ఊరేగింపులూ వైభవంగా జరిగాయి ఎప్పటిరీతిగానే నిజాం, ఆయన కుటుంబం కూడా ఉత్సవాలలో పాల్గొన్నారు

బ్రిటిష్, అమెరికన్ రచయితలు

డాక్టర్ ఆర్ యు హింగరానీ నాయకత్వం క్రింద కొందరు బ్రిటిష్ అమెరికన్ రచయితలు, వైద్యులు నేడిక్కడికి వచ్చారు. కేవలం దేశదర్శనా పేక్షతోనే వారు ఈ పర్యటనకు పూనుకొన్నారట

ఔరంగాబాద్ జిల్లాలోని అజంతా, ఎల్లోరాగుహలను వారు రేపు దర్శించ నున్నారు

ఇక్కడ గల పత్రికా రచయితలతోను, స్థానిక వైద్యులతోను వారు సంప్రదించారు.

హైదరాబాద్ ఆంధ్ర కాంగ్రెస్ అధ్యక్షుని పర్యటన

హైదరాబాద్, అక్టోబర్ 22—

హైదరాబాద్ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులగు శ్రీ కొండా వేంకటరంగారెడ్డిగారు 20 వ తేదీ రాత్రి ఎక్స్‌ప్రెస్‌లో వరంగల్ వెళ్లారు. అచ్చట కౌలుదార్లకు భూస్వాములకు మధ్య తగాదాలను పరిష్కరించేసి హైదరాబాద్‌కు తిరిగివస్తారు 27 నుంచి నవంబర్ 1 వ తేదీవరకు రాయచూరు జిల్లాలోను, రెండవ తేదీనుంచి 8 వ తేదీవరకు మెదక్ జిల్లాలోను పర్యటించి నవంబర్ 10 వ తేదీన పార్లమెంటు సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఢిల్లీకి బయలుదేరి వెళతారు

కమ్యూనిష్టు పార్టీ రద్దుచేయుట, ధరల పెరుగుదలకు నిరసన సూచకంగా సిడ్నీలో ఉక్కు కార్ఖానాలలో పనిచేసే 14 000 మంది శ్రామికులు బుధవారంనాడు సమ్మె చేశారు.

అఖిల హైదరాబాద్ ద్వితీయ వైద్య మహాసభ

ఆరోగ్య శాఖామంత్రిచే ప్రారంభం

వరంగల్, అక్టోబర్ 22—

ఈరోజు అఖిలహైద్రాబాదు ద్వితీయవైద్యమహాసభకు ప్రారంభోత్సవం చేయుటకుగాను ఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఫూల్‌చంద్ గాంధీగారు ఇచ్చటకు విచ్చేశారు. వారికి ఖాజీపేట స్టేషన్‌లో కెప్టెన్ నంజప్ప, తెలంగాణాప్రాంత స్పెషల్ కమీషనర్ రాంనారాయణ తాలూక్‌దారు, ఓబులరెడ్డి డి యస్, పి ఇంకా ఇతర ప్రభుత్వోద్యోగులు బొమ్మకంటి సత్యనారాయణ (వరంగల్ జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు) హయగ్రీవాచారి మొదలగు కాంగ్రెస్ కార్యకర్తలు, స్థానిక వ్యాపారస్థులు స్వాగతం ఇచ్చారు

తర్వాత వారు కొద్దికాలం, హన్మకొండ ముసాఫిర్ బంగళాలో విశ్రమించి, అఖిల హైద్రాబాద్ రెండవ వైద్య మహాసభను ప్రారంభించడానికి సివిల్ దవాఖానాకు (హన్మకొండ) విచ్చేశారు ఆ సమావేశానికి శ్రీయుత రాజాబహదూర్ కె యస్ వాఘరే అధ్యక్షత వహించారు మంత్రిగారు సభను ప్రారంభించుతూ వైద్యశాస్త్ర ప్రాశస్త్యాన్ని విపులంగా బోధించారు తర్వాత వారు అజంజాహామిలును సందర్శించారు అచ్చట కార్మికులు, వైద్య సహాయం కావాలని కోరగా తగుప్రయత్నం చేసి సౌకర్యం కలుగచేస్తామన్నారు. తర్వాత, సాకాలం-మహబూబాబాద్ వెళ్లి తిరిగి సాయంత్రం వరంగల్ వచ్చారు. రేపు ఖమ్మం వెళ్లనున్నారు

క్షయ, కుష్టువ్యాధుల నివారణకు తోడ్పడండి

హైదరాబాదు వైద్యమండలికి శ్రీ ఫూల్‌చంద్‌గాంధీ విజ్ఞప్తి

వరంగల్, అక్టోబర్ 22—

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హైదరాబాదు శాఖ ద్వితీయ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ, క్షయ, కుష్టు వ్యాధుల నివారణలో ప్రభుత్వానికి సలహాల ద్వారాను, ఇతర విధంగాను తోడ్పడాలని హైదరాబాదు ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ ఫూల్‌చంద్ గాంధి అర్థించారు పుష్టికరమైన ఆహారం లేకపోవడం, అపరిశుభ్ర పరిసరాలలో నివసించడం మూలంగా వ్యాధులు నానాటికి హెచ్చుతున్నవనీ, క్షయవ్యాధిగ్రస్తులకు ప్రభుత్వం చేసే సహాయం చాలా స్వల్పంగానే వుందనీ అందుకు కావలసిన మందులు కూడా తగినన్ని లభించడంలేదనీ, ప్రభుత్వ సహాయాన్ని విస్తృతం చేసే విధానాలను గురించి డాక్టర్లు సలహాలు యివ్వాలనీ ఆయన కోరారు

కుష్టు వ్యాధికూడా నానాటికి ఎక్కువగా వ్యాపించుతున్నట్లు తమకు రిపోర్టులు వస్తున్నాయనీ ఆర్థికచిక్కులమూలంగా వీరందరికీ ప్రత్యేక చికిత్సాలయాలలో వసతి కల్గించడం కష్టంగా వుందనీ చెప్పారు.

వ్యాధి సామాన్యంగా ఉన్నప్పుడు ప్రత్యేక చికిత్సాలయాలకు పంప నక్కరలేదనీ నప్పటికీ అంటు వ్యాధిగా పరిణమించి నపుడు మాత్రం అవసరం కాగలదనీ, గ్రామాలలో ఎక్కడెక్కడో చెదిరి వున్న రోగుల నందరినీ ఒక చోటికి చేర్చడం చాలా కష్టమైన పని అనీ కొన్ని సందర్భాలలో ఒక రిద్దరు రోగుల ద్వారా మొత్తం ప్రాంతం ప్రమాదానికి లోనుగావడంకూడా సంభవమనిచెప్పి, పైన పేర్కొన్న వివిధాంశాలను పరిశీలించి కుష్టురోగ వ్యాప్తి నివారణకు ఇతోధిక శ్రద్ధ వహించవలసి వున్నదని కూడా ఆయన చెప్పారు.

ఇంతే కాకుండా ప్రస్తుతం మనం నెదుర్కొనే ఇతర ఆరోగ్య సమస్యలను కూడా యోచించి ఆచరణ యోగ్యమైన సూచనలు చేయాలనికోరారు వైద్య సహాయంతో ప్రభుత్వం అన్నివిధాల సహకరించగలదని మంత్రిగారు వాగ్దానం చేశారు.

సంస్థానంలోని వివిధ ప్రాంతాలనుండి దాదాపు 200 మందిప్రతినిధులు మహాసభలో పాల్గొన్నారు.

యునాని, ఆయుర్వేద వైద్యాలలో శిక్షణ

నిజాం సంస్థానంలో త్వరలో కేంద్రాల స్థాపన

(మన విలేకరి)

ఖమ్మంమెట్టు, అక్టోబర్ 25—

యునాని, ఆయుర్వేద వైద్య విధానాలలో శిక్షణయిచ్చే నిమిత్తం సంస్థానంలో త్వరలో ప్రత్యేక కేంద్రాలు నెలకొల్పబడుతవని హైదరాబాద్ ప్రభుత్వం ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఫూల్‌చంద్ గాంధి నేడు యిక్కడ వెల్లడించారు.

శ్రీ గాంధి ఆయన సతిమణి శ్రీ బొమ్మకంటి సత్యనారాయణరావుగారు మరికొందరు కాంగ్రెస్ నాయకులు నేటి వుదయం యిక్కడకు వచ్చారు

పట్టణ కాంగ్రెస్ సంఘంవారు మంత్రికి విందు చేశారు

అనంతరం మంత్రి స్థానిక వైద్యశాలను కార్మిక వసతి గృహాలను సందర్శించారు.

ఆంధ్ర బాలిక హైస్కూలులో జరిగిన మిత్రరాజ్యసమితి దినోత్సవంలో పాల్గొన్నారు

సాయంకాలం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యాన గాంధిచౌక్‌లో బహిరంగసభ జరిగింది పెక్కు సంఘాలవారు మంత్రికి సన్మానపత్రాలు సమర్పించారు.

వైద్య సదుపాయాల వృద్ధి

శ్రీ ఫూల్ చంద్‌గాంధి సభలో ఉపన్యసిస్తూ సంస్థానంలో 2 000 గ్రామాలకు 200 ఆసుపత్రులు మాత్రమేవున్నవని అక్కడైనా వైద్య సదుపాయంతగినంతగా లేదనే ఒప్పుకొనక తప్పదు అన్నారు వైద్య సదుపాయాలను వృద్ధి చేయడానికిశాయశక్తులా కృషిచేస్తానని హామీయిచ్చారు

వరంగల్లు జిల్లాలోని 180 [illegible] ఆయుర్వేద వైద్యం గరిపే 12 సంచార వైద్యశాలలను ఏర్పాటుచేయాలని ప్రభుత్వం తలపోస్తున్నట్లు తెలుస్తున్నది, ఈ ప్రణాళికను అమలు పరచడానికి

"కాటకంనుంచి ప్రజలను కాపాడలేకపోతే నేను రాజీనామా చేస్తాను"

—బీహార్ ఆహార శాఖామంత్రి ప్రకటన

పాట్నా అక్టోబర్ 25—

ఆహారధాన్యాలు, బట్టలు బ్లాక్ మార్కెట్ చేసినందుకు 40 మంది వర్తకులను డిటెన్షన్‌లో వుంచడానికి బీహారు ప్రభుత్వం ఉత్తరువులు జారీ చేసింది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పెద్ద వ్యాపారస్తులు కొందరు వీరిలో వున్నారు.

పోలీసులు దాడిచేసినప్పుడు పారిపోయి తప్పించుకు తిరిగిన అనేక మంది వర్తకులు ఇప్పుడు అధికారులకు స్వాధీనమైనారు

డిటెన్షన్‌లోవున్న వారు కాక, దొంగ నిల్వలు చేసిన నేరంకింద, మరి 55 మందిని ప్రజారక్షణ చట్టం కింద పోలీసు బందోబస్తులో వుంచారు

కాన్పూర్‌లోని బ్లాక్ మార్కెటీర్లకు సంబంధించిన పేర్ల పట్టికను జిల్లా అధికారులు జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు త్వరలో నేరేరికి సంబంధించిన పూర్తి వివరాలు, సాక్ష్యం సేకరించి తగిన ఉత్తరువుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి పంపిస్తారట

ఈ పేర్లపట్టిక చాలా పెద్దదని, అనేకమంది లక్షాధికారులు, మిలు యజమానుల పేర్లు దీనిలో వున్నట్లు తెలుస్తున్నది.

వస్త్రాల వ్యాపారంలో బ్లాక్ మార్కెట్‌కు అవకాశం లేకుండా చేయడానికి తగినకృషి జరపాలని కాన్పూర్ బట్టలవ్యాపారస్తులు నిన్నను సమావేశమై ఒక కమిటీని నియమించారు ఈ కమిటీలో సభ్యులుగాచేరి ఏ విధమైన ఫిర్యాదులు లేకుండావున్న చిలర వరకులతోనే వ్యాపారం చేయాలని కూడా టోకు వర్తకులు తీర్మానించుకున్నారు

నాలుగులక్షల రూపాయలు వ్యయం కాగలదని అంచనా వేయబడింది

వైద్యసంఘ సమావేశం

వరంగల్లు, అక్టోబర్ 25—

భారత వైద్య సంఘం హైదరాబాద్ శాఖ సమావేశం నేడు యిక్కడ జరుపబడింది

ఉద్యోగుల వేతన ప్రమాణం తగ్గించాలని వ్యయకర్తన సంఘం చేసిన సిఫారసు అభివృద్ధి నిరోధకమైనదని విమర్శిస్తూ సభవారు ఒక తీర్మానం చేశారు తీర్మానాన్ని ప్రతిపాదించినప్పుడు డాక్టర్ జి ఎస్, మెల్కోటేగారు ఉపన్యసిస్తూ జీతాలు తగ్గించడంవల్ల ఉద్యోగుల సామర్థ్యం క్షీణించి లంచగొండితనం, అవినీతి పెచ్చుపెరిగిపోతుందని చెప్పారు

ఆరోగ్య రక్షణకు ప్రజాసామాన్యం ఇతోధికంగా శ్రద్ధ వహించేటట్లు చూడవలసిందని వైద్యప్రముఖులను ఉద్బోధిస్తూ సభవారు మరొక తీర్మానం చేశారు

నిజాం లెజిసేచర్‌కు కాంగ్రెస్ సభ్యులు

నవంబర్ 26 న స్టేట్‌కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

సికింద్రాబాద్, అక్టోబర్ 25—

హైదరాబాద్ లెజిస్లేచర్‌కు, ఇండియా పార్లమెంటుకు కాంగ్రెస్ అభ్యర్థులను ఎన్నుకొనగల పార్లమెంటరీ బోర్డును ఏర్పరచే నిమిత్తం నవంబర్ 26 వ తేదీని హైదరాబాద్ స్టేట్‌కాంగ్రెస్ కార్యవర్గం యిక్కడ సమావేశం కానున్నది

ఎన్నికల నిర్వహణకు, ప్రచారానికి పెక్కు పార్లమెంటరీ సంఘాలను నియమించాలని కూడా కార్యవర్గం తలపోస్తున్నట్లు తెలుస్తున్నది

కార్యవర్గ నిర్ణయాలను అమలపరచే నిమిత్తం డిశెంబర్ మాసాంతంలోకాని, జనవరి మాసారంభంలోకాని అఖిల హైదరాబాద్ కాంగ్రెస్ సంఘం సమావేశం కానున్నట్లు కూడా తెలుస్తున్నది.

స్టేట్ కాంగ్రెస్ అధ్యక్షుడే పార్లమెంటరీబోర్డు అధ్యక్షుడుగా వ్యవహరించగలడట.

తూర్పుబెంగాల్ శరణార్థులు

హైదరాబాద్‌కు వలసరావడానికి వైముఖ్యం

హైదరాబాద్, అక్టోబర్ 25—

తూర్పుబెంగాల్ శరణార్థులు 50 000 మందికి పునరావాసాలు కల్పించడానికి హైదరాబాద్ ప్రభుత్వం నిర్ణయించి, ముందు నిజామాబాద్‌లోని మూడు తాలూకాలలో వ్యవసాయ యోగ్యమైన భూములు యివ్వడానికి సంకల్పించింది అయితే హైదరాబాద్‌కు రావడానికి శరణార్థులు సమ్మతించనందున ప్రభుత్వం తమ సన్నాహాలను విరమించుకొన్నట్లు తెలుస్తున్నది.

లాలా అచ్చూరామ్ రాక

సికిందరాబాద్, అక్టోబర్ 25—

శరణార్థుల ఆస్తిపాస్తుల నిర్వహణాధికారి లాలా అచ్చూరామ్ ఢిల్లీనుంచి విమానంలో నేడు యిక్కడకు వచ్చారు అక్టోబర్ 28 న బెంగుళూరుకు బయలుదేరి వెళ్ళగలరని తెలుస్తున్నది

సిరిపూర్ మిల్లులో న్యూస్‌ప్రింట్ తయారీ నిలుపుదల

సిరిపూర్ మిలులో సంవత్సరంపాటు పత్రికలకు ఉపయోగించే కాగితం (న్యూస్ ప్రింట్) ఉత్పత్తి చేయబడదని మిల్లుడైరెక్టర్ తెల్పుతున్నారు.

మిలుకు విద్యుచ్ఛక్తి సరఫరా చేసే యంత్రాగారం నెలకొల్పబడుతున్నదట ఇది పూర్తి అయితే కాని న్యూస్ ప్రింట్ తయారు కాకాలదని ఇందుకు దాదాపు సంవత్సరం పట్టవచ్చునని తెలుస్తున్నది.

ఇండియా, పాకిస్థాన్‌లతో జర్మని ఒడంబడిక

రాయబారవర్గ నాయకుని వివరణ

బోన్, అక్టోబర్ 24—

ఇండియా, పాకిస్థాన్‌లతో వాణిజ్య ఒడంబడికల విషయమై రాయబారాలు జరిపేందుకు ఆ దేశాలకువెళ్లివచ్చిన పశ్చిమ జర్మనీ వాణిజ్య రాయబారవర్గ నాయకుడు నేడు పత్రికావిలేకరులతో మాట్లాడుతూ ఆ దేశాలలో తమపట్ల చాలా ఆదరణ చూపబడిందని అన్నాడు

తాను ఆ దేశాలతో చేసుకొనవలసివున్న ఒడంబడికలను మిత్రరాజ్య ఆక్రమణ సైనికాధికారులు ఆమోదించవలసి వున్నదని అందుచేత ఆ ఒడంబడికల వివరాలను తాను వెల్లడించజాలనని కూడా ఆయన అన్నాడు.

బీహారులో 95 మంది పెద్ద వ్యాపారుల డిటెన్షన్

—దొంగ నిల్వలు, దొంగ వ్యాపారం ఆరోపణలపై

పాట్నా, అక్టోబర్ 25—

ఆహార క్లిష్టతను పరిష్కరించడంలో ప్రజలకు సహాయం చేయలేనప్పుడు, తాను తన పదవికి రాజీనామా చేయగలనని బీహారు ఆహారశాఖామంత్రి శ్రీ అనుగ్రహనారాయణసిన్హా నేడు ప్రకటించాడు.

రాష్ట్ర ఆహార పరిస్థితి గురించి స్వయంగా తెలుసు కొనడానికి ప్రయత్నిస్తూ ఇంతవరకు ఆయన గయ, భగల్పూర్, మాంఘిర్ జిల్లాలలో పర్యటన చేసి వచ్చినసిమ్మట ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో మాట్లాడుతూ పరిస్థితులు నానాటికి విషమిస్తున్నవని. ఈ విషయం ఎప్పటికప్పుడు ఇండియా ప్రభుత్వానికి పూర్తిగా తెలియజేయబడుతున్నదని తెలియజేశారు.

ఆహారశాఖామంత్రిగా ప్రజలకు తగినసహాయం చేయలేనప్పుడు తాను ఆ పదవిలో వుండటంలో అర్థంలేదని, రాష్ట్రంలోని ప్రజలందరిదృష్టి తన మీదనున్నప్పుడు, వారికి కావలసినసహాయం చేయనైనాచేయాలి లేదా ఆ పదవినుంచి తొలగిపోవడమైనా జరగా లన్నారు

బీహారు మంత్రివర్గం గతరాత్రి సమావేశమై రాష్ట్ర ఆహారపరిస్థితిగురించి చర్చించిందికాని తుదినిర్ణయానికి రావడంజరగలేదు

స్థానిక పరిస్థితులనుబట్టి చేయగలపూర్తి సహాయం ప్రజలకు చేయవలసిందని వివిధజిల్లాలలోని ఆఫీసర్లకు తాఖీదులు పంపించబడినవని కూడా మంత్రి శ్రీ సిన్హా చెప్పారు

రాష్ట్రం అంతటాలేదా కొంతభాగంలో కరువు ఏర్పడినట్టు ప్రకటించడాన్ని గురించి ప్రభుత్వం ఇంకా తుదినిర్ణయానికి రాలేదన్నారు పరిస్థితులను గమనిస్తున్నారని, వచ్చే 15 రోజులలోగా వర్షాలు పడితే ఆపని పంటలో కొంతభాగం దక్కగలదనే ఆశవున్నందున వచ్చే రెండు వారాలు పాటు కూడా ప్రభుత్వం పరిస్థితులను గమనిస్తూ వుంటుందనికూడా ఆయన అన్నారు.

వర్షాలు కురిసే సందర్భంలో రాబిపంట కూడా బాగా రాబడిపొందగలదని విశ్వసించబడుతున్నది.

పాట్నా, షహబాద్ జిల్లాలలో కొన్ని చోట్ల వర్షాలు పడినట్లు వార్తలు వచ్చినవి.

ఆకలిచావుల వార్తలు

షహబాద్‌లో నలుగురు, సహర్సాలో ముగురు భగల్పూర్‌లో ఆరుగురు, దర్భంగలో నలుగురు, సంతాల్ పరగణాలోనలుగురు మొత్తం 21 మంది అన్నంలేక చనిపోయారని కొన్ని పత్రికలు చేసిన ప్రకటనను బీహారు ప్రభుత్వం నేడు ఖండించింది

జిల్లాలవారిగా ఈమరణాలనుగురించి ప్రభుత్వం దర్యాప్తు జరిపించగా, కలరా, వాంతులు మొదలగు వ్యాధులవల్ల వారు చనిపోయినట్లు స్పష్టపడిందని వివరంగా ప్రకటనచేసిందికూడా దర్భంగజిల్లాలో చనిపోయిన ఒకరు బలహీనతవల్ల మరణించినట్లు ధృవపడిందని కూడా వివరణ జరిగింది.

రబ్బరు, తేయాకు ఎస్టేట్లలో సింహళేతరులకు ఉద్యోగాలు

యజమానులతో ఒడంబడిక

కొలంబో, అక్టోబర్ 24—

సింహళదేశంలోని రబ్బరు, తేయాకు తోటలలో సింహళేతరులకు ఉద్యోగాలు ఇవ్వడానికి సంబంధించినంతవరకు, తోటల యజమానుల ప్రతినిధులతోను, తోటల కార్మికుల యూనియన్ ప్రతినిధులతోను తాత్కాలికంగా తాను ఒక ఒడంబడిక కుదుర్చుకున్నట్లు స్టేట్ మంత్రి మిస్టర్ ఎ. ఇ గుణసింహా నేడు విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు:

ఆ ఒడంబడిక ననుసరించి తమకు క్రింద పేర్కొన్న మూడు అంశాలపై ఏకాభిప్రాయం కుదిరిందని ఆయన ప్రకటించారు:

(1) ఈ క్షణంనుంచి కొత్తగా ఇచ్చే ఉద్యోగాలన్నింటిని సింహళ పౌరులకు మాత్రమే ఇవ్వాలి

(2) వచ్చే అక్టోబర్ 24 వ తేదీలోగా సింహళ పౌరసత్వానికి దరఖాస్తుపెట్టనివారు తప్ప మిగతా సింహళేతర ఉద్యోగులందరూ 60 వసంవత్సరాలు రాగానే రిటైర్ కావాలి

ఎస్టేటు డిస్పెన్సర్స్‌కు మాత్రం, సింహళ పౌరులు లభించేవరకు ఇది వర్తించదు.

దీనిని యజమానుల సమాఖ్య కౌన్సిల్ ధృవపరచవలసి వున్నది ఇందువల్ల గుమాస్తాలకు, సాంకేతిక శాఖలో పనిచేసే వారికి, రబ్బరు తేయాకు ఉత్పత్తి చేసేవారికి, ఇంజను డ్రైవర్లకు వర్తిస్తుంది యూరోపియనులకు ఇది వర్తించదు

రిజిస్ట్రేషన్ ద్వారా పౌరులైన వారిపట్ల ఎంతవరకు ప్రభుత్వ విధానం ఏమిటో విపులంగా తెలియపరచవలసిందని ఇండియా ప్రభుత్వం కోరినట్లు అభిజ్ఞ వర్గాలనుంచి తెలుస్తున్నదికూడా.

జోగేంద్రనాథ్‌మండల్‌కు ఆకాశరామన్న లేఖలు

పాకిస్థాన్‌పై దుష్ప్రచారం సాగిస్తే చంపుతారట

కలకత్తా, అక్టోబరు 25—

ఇటీవల పాకిస్థాన్ కేంద్ర మంత్రివరం నుంచి రాజీనామా చేసిన జోగేంద్రనాథ మండలకు నేడు ఒక ఆకాశ రామన్న ఉత్తరం వచ్చింది.

న్యూఢిల్లీలోని కాంగ్రెసు పరిపాలకులతో చేయికలిపి, పాకిస్థాన్ ప్రభుత్వంపైనగాని, ముస్లింలీగ్ పైనగాని దుష్ప్రచారానికి ఒడిగట్టగల పక్షంలో ఆయన ప్రాణాలు తీయగలనని ఆ లేఖకుడు బెదరించాడు

ఇది ఇంగ్లీషులో టైపు చేయబడివున్న లేఖ. "తూర్పు తీరంలోని అగ్ర రంగంలోని ఒకస్థావరం"లో పోస్టు అయి వచ్చినట్లు ముద్రలు తెలుపుతున్నవి

ఆయన ఏమి చేస్తున్నదీ, తాము చూస్తున్నామనీ ఆయనను వెన్నంటి వుండగలమని కూడా ఆ లేఖను వ్రాసినవారు పేర్కొన్నారు

ఒక గజదొంగ ముజఫర్‌పూర్ రాణాలో పోలీసుల గస్తీలోవుంది. కావలా కాస్తున్న పోలీసులను కాల్చి చంపి పారిపోయాడు.

ఒరిస్సాలో ప్రతిపల్లెకు విద్యుచ్ఛక్తి సరఫరా

కొన్ని నెలలలో జరగగలదని శ్రీ హరేకృష్ణ మెహతాబ్ అభిభాషణ

(మన విలేకరి)

బరంపురం, అక్టోబరు 23—

ఇండియా ప్రభుత్వ పరిశ్రమల మంత్రి శ్రీ హరేకృష్ణ మెహతాబ్ నిన్న యిచ్చటికి వచ్చారు ఆయన రాకను పురస్కరించుకొని యిక్కడ ఆనందోత్సవాలు ఏర్పాటు చెయ్యబడినవి నవీన సాహిత్య పరిషత్, పంజా ఇంజనీరింగ్ వర్కుల్స్, ఖల్లికోట కాలేజీ విద్యార్థులు, గంజాం డిస్ట్రిక్ట్ సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకి, ఛేంబర్ ఆఫ్ కామర్సు వగైరా సంస్థలవారు మంత్రికి సన్మానపత్రాలు సమర్పించారు. విద్యార్థుల నుద్దేశించి ఇంగ్లీషులోను, బహిరంగ సభలో ఓఢ్రంలోను మంత్రి ఉపన్యసించారు. సభకు విశ్వనాథదాసుగారు సభకు అధ్యక్షత వహించారు శ్రీ హరేకృష్ణ మెహతాబ్ తన ఉపన్యాసంలో గృహపరిశ్రమలను పిల్లలైనంత వరకు పోషించి దేశకళ్యాణానికి తోడ్పడవలసిందిగా ప్రబోధం చేశారు

వచ్చే ఎన్నికలలో ఎవరు గెలుస్తారనే విషయం ప్రజలు ఎవరిని బలపరుస్తారనే విషయంపై ఆధారపడి వుంటుందని, కనుక ప్రజలు బాగా ఆలోచించి తమకు ఉపయోగపడేవారినే ఎన్నుకోవలసిందని హెచ్చరించారు మరికొన్ని నెలలలో విద్యుచ్ఛక్తి సరఫరా ఒరిస్సా రాష్ట్రంలోని ప్రతి పల్లెకు చవుకగా స్వల్పం చార్జీకి సరఫరా చెయ్యబడగలదని, అందుచేత రాష్ట్రంలో మారు మూలలకు పరిశ్రమలనా నెలకొల్పి అభివృద్ధి చేసుకొనవచ్చునని, ఆ విధంగా దేశాన్ని సుభిక్షంగా చేసుకో వచ్చునని మంత్రి చెప్పారు.

రాత్రి విందు ఏర్పాటు చెయ్యబడింది కాని, మెయిలుకు వేళ అయిపోవుటచే అందుకు హాజరు కాజాలక పోయినారు కలకత్తా మీదుగా ఆయన ఢిల్లీకి రాత్రి ప్రయాణమై వెళ్లారు

షెడ్యూల్డు కులాల అభివృద్ధికి ప్రత్యేకాధికారి

శ్రీ లక్ష్మీదాస్ శ్రీకాంత్ నియమించబడవచ్చునట

(మన విలేకరి)

న్యూఢిల్లీ అక్టోబర్ 25—

ఇండియా రాజ్యాంగచట్టం 338 ఆర్టికల్ ప్రకారం షెడ్యూల్డుకులాల షెడ్యూల్డుజాతుల అభివృద్ధికోసం శ్రీ లక్ష్మీదాస్ శ్రీకాంత్ స్పెషల్ ఆఫీసరుగా నియమించబడనున్నాడని నమ్మకంగా తెలుస్తున్నది అతడు బొంబాయి శాసనసభ్యుడు భిల్ సేవాసంఘానికి సంబంధించినవాడు.

ఈ పదవిని స్వీకరించవలసిందిగా కోరబడి, శ్రీ లక్ష్మీదాస్ శ్రీకాంత్ గత వారం ఇండియా ప్రెసిడెంటును దర్శించి వచ్చాడనికూడా తెలుస్తున్నది

షెడ్యూల్డుకులాలకుజాతులకు రాజ్యాంగచట్టంలో చేకూర్చబడ్డ రక్షణలు వాస్తవికంగా ఏ విధంగా అమలు పరచబడుతున్నాయో పరిశీలించి ప్రెసిడెంటుకు నివేదిస్తూ వుండడమే ఈ అధికారి నిర్వహించవలసిన ప్రధానవిధి ఈ విధులలో ఆంగ్లో ఇండియనుల ఇతర వెనుకబడినకులాల సంక్షేమ పర్యవేక్షణ కూడ చేర్చబడవచ్చు

రాజ్యాంగచట్టం 340 ఆర్టికల్‌కింద ప్రెసిడెంటు నియమించవలసిన కమిషన్ ఈ కర్తవ్యాలన్నీ నిర్వహిస్తుంది ఆటి కమిషన్ నియమించబడిన తర్వాత ఈ షెడ్యూల్డు తరగతుల కష్టనిష్ఠూరాలనన్నిటిని విచారించి వాటిని తొలగించడానికి ప్రయత్నిస్తుంది

ఈ ప్రత్యేకాధికారి పదవికి నియోగించడానికి షెడ్యూల్డు తెగలనుంచి సమర్థుయినవారెవరూ లేకపోవడం వల్ల, వారి అభివృద్ధికి చిరకాలంగా కృషిచేస్తున్న శ్రీ శ్రీకాంత్‌ను ఆ పదవికి నియమించడానికి ప్రభుత్వం నిశ్చయించిందట

తగరం ఉత్పత్తి, వినియోగ సమస్య

మిత్రరాజ్యసమితి ఆధ్వర్యాన సభ

జీనీవా, అక్టోబర్ 25—

నేడు ఇచ్చట మిత్రరాజ్యసమితి ఆధ్వర్యాన తగరం ఉత్పత్తి వినియోగదారుల ప్రపంచ మహాసభ సమావేశమైనది.

ఈ సభలో 15 దేశాలప్రతినిధుల ఉపసంఘం తయారుచేసిన ప్రణాళిక పరిశీలను ప్రతిపాదించబడింది ఈ ఉపసంఘంవారి ప్రణాళికను ప్రపంచ దేశాలలో తగరం అత్యధికంగా ఖర్చు చేసే అమెరికా వ్యతిరేకించింది

మహాసభకు ముఖ్యార్ జార్జి పీటర్ ([illegible]) అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డారు. ఇండోనీసియా, కెనడా ప్రతినిధులు తగరం ఉత్పత్తిదారుల తరఫున, వినియోగదారుల తరఫున ఉపాధ్యక్షులుగా ఎన్నుకైనారు

తగరం ఉత్పత్తి పంపకాలను ధరలను క్రమబద్ధం చేసే పరిమితం ఉత్పత్తి వినియోగాలకు సంబంధించి అంతర్జాతీయ ఒడంబడికను చేసుకునే విషయంలో బ్రిటన్ సుముఖంగా వుందనీ ఇలాంటి ఒడంబడికను మలయా తరఫున బ్రిటన్ బలపరచగలదనీ ఈ సందర్భంలో అమెరికాపై ఖరి బడుగు దేశాలు అంతర్జాతీయ సహాయం అందజేయుడానికే పానికు ప్రతికూలంగా వుందనీ బ్రిటిష్ ప్రతినిధి సర్ హెర్బర్ట్ వింటన్ సమావేశంలో చెప్పారు

సర్ జేమ్స్ హెల్మోర్ సభను ప్రారంభిస్తూ, సరుకుల ఉత్పత్తి వినిమయాలకు సంబంధించి అంతర్జాతీయ పరిశీలక సంఘంచే ప్రథమంగా సిద్ధపరచబడిన ఒడంబడికను ఈ సమావేశం పరిశీలించవలసివుందని పేర్కొన్నాడు

ఇండియా ప్రతినిధి శ్రీ ఎ వెల్లోడి ప్రసంగిస్తూ, తమదేశం తగరాన్ని ఖరీదుచేసే దేశమని అందరికీ తెలిసినదేననీ అయినప్పటికీ ఆర్థిక తదితర రంగాలలో తన పొరుగుదేశాల సర్వతో ముఖాభివృద్ధిపట్ల ఇండియా శ్రద్ధవహించివుందనీ విశదం చేశారు

మహాసభ కృషిని తాము పూర్తిగా బలపరచగలమని బెల్జియం, బెల్జియంకాంగో, బొలీవియా, ఈజిప్ట్, ఫ్రాన్స్, హాలెండ్, ఇటలీదేశాల ప్రతినిధులు స్పష్టం చేశారు

అంతట సమావేశం రేపటికి వాయిదాపడింది

అధునిక వంటకాల్లు రుచిగా, తాజాగా తయారుచేసేందుకు నవీన సాధనం

★

తుషార్

విటమిన్సు గల వనస్పతి

★

తుంగభద్రా ఇండస్ట్రీస్ లిమిటెడ్., కర్నూలు.



ముఖ్యమైన డిస్ట్రిబ్యూటర్లు:

తమిళనాడు, ఆంధ్రదేశము, మద్రాసు- మెస్సర్సు టి. కన్న అండ్ కంపెనీ, ఛలిలిమాన్సను - 35 మౌంటురోడ్డు, మద్రాసు.

మైసూరు స్టేటు- మెస్సర్సు నెట్టాకులప్ప నారాయణస్వామి అండ్ కంపెనీ, 200, సుల్తానాపేట - బెంగుళూరు సిటీ

హైదరాబాద్ సంస్థానం- మెస్సర్సు కాసర్‌మల్ అండ్ కంపెనీ, 8568/1 అండ్ 2 జేమ్సు వీధి, సికిందరాబాదు

భోజన సమయపు బాధనా?

ఈరీతి తొలగించుకొనుడు...



"బిస్‌మాగు" ఎట్లు బాధనుండి శమనము తెచ్చును

అనేక వుదర సంబంధమైన వేదనలకు ముఖ్యకారణమైన అనవసరపు ఆసిడ్‌యొక్క దుష్పరిణామమును "బిస్‌మాగు" మొదలు తొలగించును తక్షణమే పనిజేసి పునశమనము కలుగజేసినదరువాత "బిస్‌మాగు" వందలి ఇతర ఔషధులు పనిచేయ నారంభించును ఒకటి అనిసు కలయిక జాడననను మరియొకటి వుచ్చిన వుదరబారలను కాపాడును మరియు గుణము పొందజేయును

మీరు భుజించిన ఆహారము కడుపునందు పొంగి జీర్ణముకాక మిమ్ములను ప్రతి భోజనానంతరము బాధించుచున్నదా? తక్షణమే శమనము పొందవలయునన్న యిదే మార్గము సమీపములోనున్న కెమిస్టు లేక వ్యాపారుని వద్దనుండి ఒక సీసా "బిస్‌మాగు" తెప్పించుము ఒక టీస్పూనంత (4 లేక 5 మాత్రలు) కొంచము నీళ్లలో తీసికొనుము తక్షణమే కడుపునందలి అనవసరపు ఆసిడుయొక్క దుష్పరిణామమును తొలగించి వుచ్చిన వుదరబారలకు శమనము కలుగజేయును యెడతెగకుండ, పుంకమనిముజేయు ఈ 'బిస్‌మాగు' రోజను కొన్నిరోజులు ఒప్పక ప్రతి భోజనానంతరము తీసుకొనుడు



బిస్‌మాగు

పొడిగాను మాత్రలు గాను అమ్మబడును.

"బిస్‌మాగు" యిది క్రైమానర్సు వారి ఏజన్సి

Regd. No M 3938. ANDHRA PRABHA. MADRAS ★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 250
6 పేజీలు వెల :: :: ఒక అణా
మద్రాసు: శనివారం
28-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 802492

కడకు కాఫీ హోటల్

బ్రస్సెల్స్, అక్టోబర్ 28—

గత జనవరిలో దక్షిణ మొలుకాస్‌లో విప్లవం జరిపి ప్రపంచమంతా పేరుగాంచిన టర్కో వెస్టర్లింగ్ ఇక్కడ నైట్‌క్లబ్ పెట్టుకోడానికి సన్నాహాలు చేస్తున్నాడు. ఆయనకు బెల్జియం పారిశ్రామిక వేత్త పెట్టుబడి పెట్టుతున్నాడు.

బ్రిటిషు కామన్సు సభ నూతన భవనం ప్రారంభోత్సవం

లండన్, అక్టోబర్ 26—

జర్మన్ విమానదాడుల వలనగా 1941 లో విధ్వంసమైన కామన్సు భవనానికి బదులుగా నిర్మించబడిన నూతనభవనానికి నేడు ఆరవ జార్జి రాజు ప్రారంభోత్సవం జరిపారు

అయితే, బ్రిటిషురాజు కామన్సుభవనంలో ప్రవేశించరాదని సాంప్రదాయ సిద్ధమైన నిషేధం వున్నందున, ఈ వుత్సవం 900 సంవత్సరాల క్రిందట నిర్మించబడిన వెస్ట్‌మినిస్టర్ హాలులో జరుప బడింది దీనిలోనే జార్జిరాజు పూర్వీకుడు ఒకటవ చార్లెస్‌తల కొట్టబడింది.

ప్రపంచంలోని 26 కామన్ సభలకు చెందిన ప్రముఖులు ప్రారంభోత్సవానికి హాజరై, జార్జి రాజు సరసనే ఆసీనులయారు కామన్వెల్త్ చరిత్రలో ఇది అపూర్వమైన ఉత్సవం

నూతన కామన్సు సభాభవనం, స్వాతంత్ర్యం పట్ల కామన్వెల్త్ రాజ్యాలకు గల విశ్వాసానికేమి, వాటి మధ్య గల సన్నిహితత్వానికేమి చిహ్నమని జార్జిరాజు తన సందేశంలో పేర్కొన్నారు

ప్రారంభోత్సవానికి మొత్తం 1700 మందిఅతిథులు హాజరయారు, నూతన భవనంలో ప్రధాని అట్లీ ప్రథమ ఉపన్యాసం చేస్తూ, కామన్వెల్తు ప్రతినిధులకు స్వాగతం చెప్పడానికై ఒక ప్రతిపాదన చేశారు

కన్సర్వేటివ్ నాయకుడు విన్‌స్టన్ చర్చిల్‌దానిని బలపరచడానికి లేవగా సభావదులు హర్షధ్వానాలు చేశారు

టిబెట్‌పై చైనా దండయాత్రపట్ల ఇండియా ఆందోళన

పెకింగ్‌కు తన ఆశ్చర్య విచారాలను తెల్పవలసిందిగా అక్కడి భారత రాయబారికి ఆదేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 27—

టిబెట్‌పై చైనీస్ సేనలు దండయాత్ర ప్రారంభించినట్లు బయలుదేరిన వదంతుల పట్ల ఇండియా ప్రభుత్వం "మిక్కిలి ఆందోళనను" ప్రకటించింది. ఇందుకు తన ఆశ్చర్యవిచారాలను చైనీస్ ప్రభుత్వానికి తెలియ పరచింది,

ఈ సందర్భంలో నేడు ఇండియా విదేశాంగ వ్యవహారాలశాఖ ఈ క్రింది విధంగా ఒక పత్రికా ప్రకటన చేసింది:

"సరిహద్దును దాటి టిబెట్‌లోనికి పురోగమించవలసిందిగా చైనీస్ ప్రభుత్వం తనసేనలను ఉత్తరువు చేసినట్లు వెలువడిన వార్తనుబట్టి ఇండియా ప్రభుత్వం మిక్కిలి ఆందోళన చెందుతున్నది

"పరిస్థితి ఈ విధంగా పరిణమించినందుకు తన ఆశ్చర్యవిచారాలను చైనీస్ ప్రభుత్వానికి తెల్పవలసిందిగా పెకింగ్‌లోని తన రాయబారిని ఇండియా ప్రభుత్వం కోరింది ఈ విషయమై తన అభిప్రాయాలను ఢిల్లీలోని చైనీస్‌రాయబారి కార్యాలయానికి తెలియపరచింది కూడా "

"గంగా జలం"

కాన్పూర్, అక్టోబర్ 26—

పోలీసులకళ్లలో కారం చల్లి దొంగతనంగా మద్యవ్యాపారాన్ని సాగించడానికి ఇద్దరు ప్రయత్నించగా, వారిరువురిని అరెస్టు చేయడంతో పోలీసులు వారి ఆటకట్టించారు

గంగానదీ జలమన్న పేరుతో జిన్ (ఒక రకమైన విదేశసారాయి)ను అమ్ముతూ వుండగా వీరిని పోలీసులు పట్టుకున్నారు

గంగానదిని, జిన్‌నుకూడా వీరు విల్వవుంచుకొని, ఏదికావాలన్నవారికి అది అమ్ముతున్నారట అయితే గంగానదిని అడిగినవానికి పొరపాటున వారు జిన్ యివ్వడంలో వారిగుట్టు బయటపడింది ఆ కొన్న వ్యక్తి ఈ సంగతి పోలీసులకు రిపోర్టు చేయగా వెంటనే దొంగవ్యాపారు లిద్దరినీ పోలీసులు అరెస్టుచేశారు

ఈ సందర్భంలో కొంత జిన్, గంగానది వున్న 12 బుడ్లు పోలీసులకు దొరికినవి

ఎదురుపడ్డవాడే పెండ్లికొడుకు

వ్యంగ్‌యాంగ్ అక్టోబర్ 26—

ఒక అమెరికన్ సివిల్ వ్యవహారాల అధికారి నేనిక్కడ ఒక వీధిలో వెళుతూ తనకు కనుపించిన మొదటి కొరియన్‌ను వ్యంగ్‌యాంగ్ మ్యునిసిపాలిటీని ఏర్పాటు చెయ్యవలసిందని కోరాడు

ఈ కొరియన్ పౌరుడు చుంగ్‌ద్యూక్‌రిమ్ (వయస్సు 60 సంవత్సరాలు) ఇదివరలో ఉపాధ్యాయుడుగా పనిచేసి, ప్రస్తుతం ఒక హోటలు నడుపుతున్నాడు పైన పేర్కొన్న విధంగా ఇప్పుడు వ్యంగ్‌యాంగ్ మేయర్ అయ్యాడు

కొరియాలో చైనీస్ సైనికులచే ఒక దక్షిణ కొరియన్ దళం చక్రబంధం?

—ఉత్తర కొరియన్‌ల తీవ్ర ప్రతిఘటన

టోకియో అక్టోబర్ 27—

మంచూరియా సరిహద్దుకు 30 మైళ్ళ దూరంలో అంగ్‌జంగ్‌వద్ద చక్రబంధం చెయ్యబడినదని తెలియవచ్చిన ఒక దక్షిణ కొరియన్ సైనిక దళానికి విమానాల ద్వారా సప్లయిలు అందించడానికి కొరియాలోని అమెరికన్ సైన్యాలు నేడు సన్నాహాలు చేస్తున్నవి సరిహద్దును దాటివచ్చిన మూడు చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు దక్షిణ కొరియన్ సైన్యాన్ని చక్రబంధం చేసినవని, చైనీస్ కమ్యూనిస్టునని చెబుతున్న ఒక యుద్ధ ఖైదీ అష్టమ అమెరికన్ సైనిక కార్యాలయం వారికి చెప్పాడు.

మంచూరియా సరిహద్దుకు నొక్కివేయబడుతున్న ఉత్తర కొరియన్ సైనికులు ముందుకుగు వేస్తున్న మిత్రరాజ్య సైనికులను నేడు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారని అష్టమ అమెరికన్ సైనిక కార్యాలయ ప్రతినిధి పోరులో వెల్లడించాడు వాయవ్య, ఈశాన్యరంగాలు రెండింటిలో కూడా

(మిగత 2 వ పేజీలో)

పెకింగ్ ప్రాతినిధ్యం అమెరికాకు లాభకరం

ఓవెన్ లాటిమోర్ సూచన

టోలెడ్ (ఓహియో) అక్టోబర్ 26—

మిత్రరాజ్య సమితిలో కమ్యూనిస్టు చైనాకు ప్రాతినిధ్యం లభించడం అమెరికాకు ప్రయోజనకరంకాగల విషయం రాకపోదని దూరప్రాచ్య వ్యవహారాలలో కూలంకష పరిజ్ఞానంగల మిస్టర్ ఓవెన్ లాటిమోర్ నిన్న రాత్రి ఇక్కడి మిత్రరాజ్య సంఘ సమావేశంలో పేర్కొన్నారు

అయితే చైనా సమస్యను అమెరికా ముందుకు తేరాదనీ ఈ బాధ్యతను ఆసియా రాజ్యాలే వహించాలనీ కూడ ఆయన అన్నారు

టిబెట్ తూర్పు సరిహద్దున వివాదగ్రస్త ప్రాంతాలలో చైనా సేనల ప్రవేశం

ఢిల్లీకి పెకింగ్ ప్రభుత్వం పంపిన వర్తమానం

యు. పి. సరిహద్దులో ముందు జాగ్రత్త సన్నాహాలు

న్యూఢిల్లీ అక్టోబర్ 26—

టిబెట్ తూర్పుసరిహద్దు పొడుగునాగల వివాదగ్రస్త ప్రాంతాలలోకి "తమ సేనలు కొన్ని తరలించబడినమాట వాస్తవమే"నని అంగీకరిస్తూ కమ్యూనిస్టు చైనా ఇండియాకు వర్తమానం అందజేసినట్లు నేడు అధికారవర్గాలద్వారా తెలుస్తున్నదని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ అమెరికా విలేకరి వ్రాస్తున్నాడు.

అయితే చైనీస్‌కమ్యూనిస్ట్ సేనలు టిబెట్‌పైనే దండయాత్ర జరిపినట్లు టిబెట్ నుంచిగాని, పెకింగ్ నుంచిగాని తమకు ఇంకా ఎట్టి వర్తమానం చేరలేదని ఒక ఇండియా ప్రభుత్వ ప్రతినిధి తెలియజేశారు పెకింగ్‌లోని ఇండియా రాయబారివద్ద నుంచి ఈ దండయాత్ర వార్తను ధ్రువపరుస్తూగాని, వివరిస్తూగాని రూఢిమైన సమాచారం అందే వరకు ఈ విషయమై ఇండియా అనుసరించ గల వైఖరి నిర్ణయింప బడదనికూడా అతడు వివరం చేశాడు

టిబెట్‌పై దండయాత్ర జరిగినట్లు ఇప్పటి చైనీస్ రాయబారి కార్యాలయానికి కూడా ఎట్టి వర్తమానం రాలేదు అయితే టిబెట్ తూర్పుసరిహద్దు పొడుగునా గల వివాదగ్రస్తమైన ఒశ్చిమ సికాంగ్ ప్రాంతానికి కొన్ని సేనలు తరలించబడినమాట వాస్తవమే నని ఈ కార్యాలయం వారు తెలియచేశారు

ఈలోగా, దండయాత్రనుగురించిన వార్తలను వార్తా పత్రికలలో చూసిన పిమ్మట ఇండియా ప్రభుత్వం ఆ వార్తలు యెంతవరకు నిజమో వివరంగా తెలియజేసువలసిందిగా పెకింగ్‌ను కోరిందని ఒక ప్రభుత్వ ప్రతినిధి వివరం చేశాడు

విదేశాంగ వ్యవహారాల పరిశీలనకై ఇండియా మంత్రివర్గం నియమించిన ఉపసంఘం నేటి ఉదయం సమావేశమై టిబెట్ తాజాపరిస్థితిని గురించి చర్చించినట్లు విశ్వసనీయవరాల ద్వారా తెలుస్తున్నది

కనీసం ఒకవారంరోజులైనా పడుతుందన్న మాట.

కాలింపాంగ్, లాసాలమధ్య టెలిగ్రాఫ్ సర్వీసులు "యథాప్రకారం" పనిచేస్తున్నవని ఇక్కడి అధికారులు తెలియజేశారు

టిబెట్‌పై చైనీస్ సేనలు దండయాత్ర ప్రారంభించిన వార్తను పెకింగ్‌అధికారరీత్యా ధ్రువపరచినట్లుతెల్పగానే ఇక్కడి ఒకఅనధికార ప్రముఖుడు నమ్మలేక అమిత విస్మయాశ్చర్యాలను ప్రకటించాడు

ఒకవైపున పెకింగ్ ప్రభుత్వంతో సంప్రతింపులకై టిబెటన్ ప్రతినిధివర్గం ప్రయాణమై వెళుతూవుండగా మరొకవైపున ఈ విధంగా దండయాత్ర ప్రారంభం కావడం అసంభవమని అతడు అన్నాడు

పెకింగ్ టిబెట్‌ల మధ్య సంప్రతింపులు ఫలించినా, విఫలమైనా చైనీస్ సేనలు సరిహద్దు ప్రాంతాలలో సంఘర్షణలు, ప్రతిఘటన లేకుండా టిబెట్‌లో ప్రవేశించగలడం మాత్రం దుర్లభమనీ చైనీస్ సేనలులాసాకు వాయవ్యంగా వున్న సింకియాంగ్ వైపునుంచిగాని జ్యేకుండో వైపునుంచిగాని, టిబెట్‌కు వాయవ్యంగావున్న నాక్‌చుకా వైపునుంచిగాని- మొత్తం మూడు మార్గాలద్వారా టిబెట్ ప్రవేశించవచ్చుననీ వీటిలో పర్వత సంస్థుల అవరోధం ఎక్కువగా లేనందున నాక్‌చుకా మార్గంద్వారా అయితే 500 మైళ్లలోవున్న లాసాను సులువుగా చేరవచ్చునని కూడా అతడు వివరించాడు.

ఒక ప్రశ్నకు సమాధాన మిస్తూ అతడు ఇలా తెలియజేశాడు

"పంచన్‌లామా వుండే కుంబుం ప్రధాన కార్యస్థానంగా పనిచేస్తున్న స్వతంత్ర టిబెటన్ ప్రభుత్వంచే నిర్మించబడిన టిబెటన్ ప్రజాసైన్యం చైనీస్ సైన్యం వలెనే సహాయాలు లేకుండా టిబెట్‌లో ప్రవేశించజాలదు

'యేమునది ఒడ్డునగల రివోచేకు ఎదురుగా ఆగ్నేయ టిబెట్‌లోగల చామ్‌డో దుర్గంలో టిబెటన్ సేనలు నిల్పబడివున్నవి చైనీస్ సేనలు లాసాను చేరాలంటే ఈ దుర్మార్గంగుండాకూడా రావచ్చు అయితే పర్వతపంక్తులతోనిండి సంతతం మంచుతో కప్పబడివుండే ఈ మార్గం దుర్గమమైనదని చెప్పవలసివున్నది

లాసాతో వర్తక వాణిజ్య సంబంధ బాంధవ్యాలుగల ఒక భారతీయ వర్తక ప్రముఖుడు టిబెట్‌నాణెం 'శాంగ్'విలువ ఆకస్మికంగా తగ్గిపోవడమే టిబెట్‌లో పరిస్థితి విషమించిందనడానికి దాఖలాఅనీ పైగాఇటీవల కొన్నిరోజులుగా యాపాయి దానితో మారకం విలువ హెచ్చుతున్న దేగాని, తగలేదనీ మార్కెట్టులో ధరలు నిలకడగానే వున్నవనీ వివరం చేశాడు

దండయాత్ర జరిగినట్టు లాసాకు తెలియదట

కాలింపాంగ్, అక్టోబర్ 28—

చైనీస్ సేనలు టిబెట్‌లో ప్రవేశించినట్లు టిబెట్ ప్రభుత్వానికి ఇంతవరకు తూర్పు సరిహద్దులనుంచి ఎట్టి వర్తమానం చేరలేదని ఒక టిబెటన్ ప్రభుత్వ ప్రతినిధి నేడిక్కడ వివరం చేశాడు

"టిబెట్ పరిహద్దుల పొడుగునా వైర్లెస్ స్టేషను నెలకొల్పబడివున్నవి టిబెట్ పైకి చైనీస్ సేనలు తరలించబడినట్లయితే ఆ సంగతి వెంటనే లాసాకు తెలుస్తుంది మా మాతృదేశంపై దండయాత్ర జరిగినటయితే ఆ విషయం ప్రపంచానికి ముందుగా మాద్వారానే తెలియవలసివున్నది పైగా లాసానుంచి నాకుఇప్పుడే ఒక టెలిగ్రాంఅందింది దానిలో టిబెట్ పరిహద్దులన్నీ కూడా ప్రశాంతంగా వున్నవనీ ఎక్కడా ఎట్టి సంఘర్షణలు జరగలేదనీ స్పష్టంగా తెల్పబడింది

సరిహద్దులలోని వైర్‌లెస్ స్టేషన్‌లనుంచి లాసాకు వార్తలు చేరడానికి సర్వసాధారణంగా మూడునుంచి ఆయిదు రోజులవరకు పడుతుంది లాసానుంచి ఆ వార్తలు కాలింపాంగ్ చేరడానికి రెండుగ్గురు రోజులు పడుతుంది మొత్తంమీద సరిహద్దులనుంచి కాలింపాంగ్‌కు వార్తలు చేరాలంటే

చైనా సంసిద్ధత

హాంకాంగ్ అక్టోబర్ 26—

టిబెట్‌లో ప్రవేశించడానికి చైనీస్ కమ్యూ

(మిగతా 2 వ పేజీలో)

ఉత్తర అట్లాంటిక్ ప్రాంతానికి సుప్రీం కమాండర్

సైన్యాధికారులమధ్య ఏకాభిప్రాయం కుదిరిందట

వాషింగ్‌టన్, అక్టోబర్ 27—

విపరీత విపత్కర పరిస్థితులలో ఉత్తరఅట్లాంటిక్ ప్రాంతమంతా సంరక్షించడానికి తీసుకోవలసిన ముఖ్య చర్యలపై తమకు ఏకాభిప్రాయం కుదిరిందని ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల సైనిక ప్రధానాధికారులు గతరాత్రి ప్రకటించారు

యూరోపు ప్రాంతం అంతకీ నియమింప బడగల సుప్రీం కమాండరను నియమించడానికి అట్టి నియామకం జరిగిన నప్పుడు ఆయన విధులను గురించి మిలిటరీ స్టాండర్డైజేషన్ సంస్థను నెలకొల్పడానికి ఉత్తర అట్లాంటిక్ ప్రాంతం సమష్టి రక్షణకు ఏయే రాజ్యం ఎంతెంత సైన్యాన్ని సంపాదలెవన్న అంశాన్ని గురించి కూడా తమ మధ్య ఏకాభిప్రాయం కుదిరిందని వారు ప్రకటించారు

ఈ సందర్భంలో వీరి సిఫారసులన్నీ రేపు శనివారంనాడు వాషింగ్‌టన్‌లో సమావేశం కానున్న ఉత్తర అట్లాంటిక్ రక్షణ మంత్రుల సమాలోచనలకు ప్రతిపాదించబడగలవు అప్పుడు తమ సిఫారసులతోసహా ఈ సూచనలను ఉత్తర అట్లాంటిక్ కౌన్సిల్‌కు అందచేయగలరు

వచ్చే జనవరినాటికి బహుశా ఉత్తర అట్లాంటిక్ రక్షణకు ప్రధాన కార్యస్థానం కూడా ఏర్పరుచబడగలదనే అభిప్రాయాన్ని అమెరికాప్రభుత్వ ప్రతినిధి ప్రకటించాడు

మిస్టర్ షిన్వెల్ వాషింగ్‌టన్ ప్రయాణం

లండన్ అక్టోబర్ 26 —

బ్రిటన్ రక్షణమంత్రి మిస్టర్ ఇమాన్యుయెల్ షిన్వెల్ నేటిరాత్రి విమానంలో వాషింగ్‌టన్‌కు బయలుదేరివెళ్లాడు ఈయన శనివారంనాడు అక్కడ జరుగనున్న ఉత్తర అట్లాంటిక్ దేశాల రక్షణమంత్రుల సమావేశంలో పాల్గొంటాడట.

సమష్టి రక్షణ దళాలలో జర్మన్ సైన్యాలను చేర్చడానికి బ్రిటన్ సిద్ధాంతరీత్యా ఆమోదించినదని ఏమైనా ఈ విషయమై తాము వాషింగ్‌టన్‌లో చర్చించగలమని ఆయన విలేకరుల గోష్ఠిలో ప్రకటించాడు

అమెరికాలో సినిమాశాలల నిర్మాణంపై నిషేధం

రక్షణశాఖ అవసరాలకు ప్రాధాన్యం

వాషింగ్‌టన్ అక్టోబర్ 26—

దేశరక్షణశాఖ అవసరాలదృష్ట్యా వినోదశాలలు వంటి కేంద్రాల నిర్మాణంపై అమెరికా ప్రభుత్వం నిషేధాజ్ఞలను జారీచేసింది

ఆయుధ నిర్మాణానికి అవసరమైన వస్తువులను నిలవచేయడంకోసం నేషనల్ ప్రొడక్షన్ అథారిటీ ఈనిషేధాజ్ఞలను నేషనల్ ప్రొడక్షన్ అథారిటీ అమలు జరిపింది

అన్నిరకాల నాటకాలు సినిమాశాలలు వినోదశాలలు ఎండెవ్యుగురాలు ఎరుగగేలాటలు గోల్ఫ్ ఆట మైదానాలు నైట్‌క్లబ్బులు స్కేటింగ్ రింకులు వేసవి విడిదిలతోపాటు మొత్తం సంబంధించినవారు రకాల భవనాలు నిషేధించబడినాయి

దేశంలో ఉత్పత్తయ్యే ఉక్కు-అంతటి సుక్కు భాగాన్ని నిర్మాణానికి వినియోగించవలసిందని త్వరలో మరొక ఉత్తరువు జారీకాగలదని భావించబడుతున్నది.

డిసెంబర్‌వరకు గడవాలంటే మరొక 1,10,000 టన్నుల ఆహారధాన్యాలను ఢిల్లీ కేటాయించక తప్పదట

చెన్నరాష్ట్ర ఆహార సలహాసంఘ సమావేశంలో ప్రభుత్వ కార్యదర్శి ప్రకటన

బియ్యం రేషన్ పెంచడం ఇంతలో సాధ్యం కాబోదని కూడా విశదీకరణ

మద్రాసు అక్టోబర్ 27—

రాష్ట్రంలో ఆహార పరిస్థితి ఇప్పటికీ ఏమంత సంతృప్తికరంగా లేదనీ, గోదావరి జిల్లాలో ఇటీవలి అధిక వర్షాలవల్ల, బసంగి, రసంగివంటి పిదప ధాన్యం కొంత నష్టమైనట్లు రిపోర్టులు వస్తున్నాయనీ, పెద్ద పంట మాసూళ్ల సక్రమంగా పూర్తియయ్యేవరకు బియ్యం రేషన్ పెంచడం సాధ్యంకాదనీ నేడు సెక్రెటేరియట్‌లో సమావేశమైన రాష్ట్ర ఆహార సలహాసంఘ సమావేశంలో ప్రభుత్వ కార్యదర్శి శ్రీ యం ఎ కుత్తాల లింగంపిళ్లై నివేదించారు

ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజా సమావేశాన్ని ప్రారంభించారు

నేడు సమావేశమైన రాష్ట్ర ఆహార సలహా సంఘ సభలో ఆహారశాఖ కార్యదర్శి శ్రీ యం ఎ కుత్తాలింగంపిళ్లై ప్రస్తుతం రాష్ట్రంలోగల ఆహార పరిస్థితిని వివరిస్తూ ఒక నివేదిక సమర్పించారు అందులో వివిధ కారణాలచే పంటలు దెబ్బతిన్నందున ఈ సంవత్సరం ఆహార పరిస్థితి చాలా అసంతృప్తికరంగా వుందనీ గతనవంబరు మొదలుకొని సెప్టెంబరు ఆఖరులోగా 9 27 304 టన్నుల బియ్యం మాత్రం సేకరించబడిందనీ గత సంవత్సరం ఇదే కాలంలో 12 58 262 టన్నులు సేకరించబడిందనీ గత సంవత్సరం అక్టోబరు ప్రారంభంలో 2 14 70 టన్నుల బియ్యం చేతిలో నిల్వవుండగా ఈ సంవత్సరం 70 700 టన్నులు మాత్రమే కలదనీ నివేదికలో వివరించబడింది

క్రిందటి సమావేశంలోఅప్పటి పరిస్థితులదృష్ట్యా బియ్యంరేషన్ 8 ఔన్సులనుంచి ఏడు ఔన్సులకు తగ్గించడానికి సభ్యులు అంగీకరించారనీ కాని దర్శిలా కొన్ని జిల్లాలలో వర్షాభావం మూలంగా త్రాగడానికి కూడా నీరు దొరకని స్థితి ఏర్పడి ముందేమి కానున్నదో అనే భయంకొద్దీ రైతులు మామూలుగా ధాన్యం అమ్మడానికి యిష్టపడకపోవడంతో ధాన్య సేకరణ విపరీతంగా పడిపోయిందనీ జూన్‌లో వారానికి 15,000 టన్నుల ధాన్యం సేకరించబడగా జూలైలో ఎగానికిపైగా తగిపోయిందనీ 1949 జూలైలో 62 000 టన్నులు సేకరించబడగా ఈ ఏడు జూలో 34,000 టన్నులు మాత్రమే లభించిందనీ ఇండియా ప్రభుత్వం మన రాష్ట్రానికి యిచ్చే ఆహార ధాన్యాల కోటా మూడు లక్షల టన్నులనుంచి 1 1/2 లక్షల టన్నులకు పెంచినప్పటికీ పరుకు అప్పటికే చాలా స్వల్పంగా మాత్రమే మనకు చేరడం మూలంగాను మన చేతిలో నిలవలు వారానికి 15 వేల టన్నుల నుంచి 20 వేల టన్నులవరకు తరిగిపోవడం ప్రారంభించడం మూలంగాను, బియ్యం తినేవారి రేషన్‌లో బియ్యంభాగం ఏడు ఔన్సులనుంచి ఆరుఔన్సుల వరకు తగ్గించవలసి వచ్చిందనీ చిరుధాన్యాలుతినే వారి రేషన్‌లో బియ్యంభాగం నాలుగు ఔన్సుల నుంచి మూడు ఔన్సులకు రెండు ఔన్సులకు ఒక ఔన్సుకు కూడా తగ్గించవలసి వచ్చిందనీ ఈ ఏడు గత ఆగస్టు 14వ తేదీనుంచి అమలు జరిగిందనీ ఇలా బియ్యంరేషన్ తగ్గించబడినప్పటికీ మిగత భాగం గోధుమలు, మెట్టధాన్యాలలో యివ్వడంద్వారా మొత్తం రేషన్ 12 ఔన్సులకు తగ్గకుండా ఉండడానికి ప్రభుత్వం కృషిచేస్తూ వచ్చిందనీ విశదీకరించబడింది

ధాన్యసేకరణ కృషి

నివేదికలో ఇంకా క్రింది అంశాలు పేర్కొనబడినాయి

"ధాన్య సేకరణకు తీవ్రంగా కృషిచేయాలని 50 ఎకరాలు అంతకుపైన మాగాణి భూమిగల పెద్దరైతులను కలుసుకుని వారి వద్దగల మిగులు ధాన్యం యావత్తు సేకరించవలసినదిగాను ప్రభుత్వం జిల్లా కలెక్టరుకు ఆదేశించింది మిగులు జిల్లాలలో ధాన్యసేకరణకు రైతులను ప్రోత్సహించవలసినదిగా కాపరసభ్యులకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేయబడినది ఫలితంగా కొంత అభివృద్ధికనబడినా ఈ సంవత్సరం సెప్టెంబర్ ఆఖరులోగా 13 66 000 టన్నులధాన్యం సేకరించబడాలని ఆదిలోనిర్ణయించబడినప్పటికీ 9 27 304 టన్నులు మాత్రం సేకరించబడింది ఆ నాటికి మిగులు జిల్లాలలోనుంచి 5,65 000 టన్నుల ధాన్యం తరుగు ప్రాంతాలకు పంపవలసివుండగా 4 22 165 టన్నులు మాత్రం పంపబడింది నిర్ణయించబడిన మొత్తంలో తూర్పు గోదావరి నూటికి 48 వంతులు పశ్చిమ గోదావరి 63 వంతులు కృష్ణా 64వంతులు గుంటూరు 89 వంతులు నెల్లూరు 94 వంతులు తంజావూరు 88 వంతులు ఎగుమతి చేశాయి మెట్టధాన్యాలు నిరుటికంటె 77,160 టన్నులు మాత్రం అధికంగా సేకరించబడినవి

ఇప్పటి ఆహారదుస్థితి, ముఖ్యంగా బియ్యం కొరతను గురించి ఇండియా ప్రభుత్వానికి వివేదించబడగా విదేశాలలో న్యాయమైన ధరలకు బియ్యం సేకరించడానికి తాము పూర్తిగా కృషి చేస్తున్నామనీ బర్మాలో బియ్యం వెల్లె మొత్తం ఎగుమతికి సిద్ధంగా వున్నదని కొందరు మద్రాసు వర్తకులు తెలిపిన విషయం సరికాదనీ ఇండియా ప్రభుత్వం తెలియజేసింది అయినా మన రాష్ట్రానికి ఇచ్చేబియ్యం కోటాను 2.3 లక్షల టన్నులనుంచి 2.08 లక్షలకు పెంచింది ముఖ్యంగా వివిధ ప్రాంతాలనుంచి త్వరితగతిని బియ్యం రవాణాకు ఏర్పాట్లు చేయడంతో ఆగస్టు సెప్టెంబరు నెలలో పరిస్థితి కొంత అభివృద్ధి చెందింది

ఈ విధంగా జూలైలో 64 145 టన్నులు ఆగస్టులో 87 634 వేల టన్నులు సెప్టెంబర్‌లో 1 32 606 టన్నుల ఆహారధాన్యాలు రాష్ట్రం

(మిగతా 2 వ పేజీలో)

కాశ్మీర్ వ్యవహార పరిష్కారానికి బ్రిటన్ చేయనున్న సూచన

—భద్రతా సంఘ సభ్యులతో కొత్త సంఘం

లేక్‌సక్సెస్ అక్టోబర్ 26—

కాశ్మీర్ సమస్యను పరిశీలించి, ఇండియా, పాకిస్తాన్‌లమధ్య ఆ సమస్య విషయంలోగల వివాదాన్ని పరిష్కరించే నిమిత్తమై అయిదురాజ్యాల ప్రతినిధులు గలఒక సంఘాన్ని నియమించాలని బ్రిటన్ సూచించగా, అమెరికా దాన్ని బలపరిచిందని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు

భద్రతా సంఘంలో శాశ్వత సభ్యత్వం లేని రాజ్యాలు అనగా యుగోస్లేవియా క్యూబా ఈక్విడార్ నార్వేలు ఈ సంఘంలో వుండాలని బ్రిటన్ అభిప్రాయమట

శాశ్వత సభ్యత్వం కాకుండా ఎన్నిక ద్వారా సభ్యత్వం పొందవున్న అరబ్‌రాజ్యం ఇండియాకనుక అది ఈ సంఘంలో వుండరాదని బ్రిటన్ ఆలోచన అయితే ఈ సూచనలు ఒక తీర్మానం ద్వారా భద్రతాసంఘంలో ప్రతిపాదించాలా లేదా అన్న విషయమై బ్రిటన్ ఇంకా ఒక నిర్ణయానికిరాలేదనీ ఈ సూచనపట్ల ఇండియా వైఖరిని తెలుసుకోడానికి అది వేచివున్నదనికూడా తెలుస్తున్నది

ఇండియా పాకిస్తాన్‌ల మధ్య కాశ్మీర్ సమస్యపై సమాధానం కుదరడం అసంభవంగా కనిపిస్తున్న ఈ తరుణంలో ఆ సమస్యపై భద్రతా సంఘంలో సుదీర్ఘ చర్చలు సాగకుండా చేయడమే బ్రిటిష్ ప్రతిపాదన ముఖ్యోద్దేశ్యమని ఇప్పటికీ భద్రతా సంఘంలో, వివాదగ్రస్తమైన అనేక సమస్యలుండగా దీని పైననూడా పూర్తిగా వాదోపవాదాలు పెరగవివ్వడం మంచిది కాదన్న అభిప్రాయమే దీనికి మూలమని తెలుస్తున్నది

కాశ్మీర్ మధ్యవర్తి సర్ ఓవెన్ డిక్సన్ సూచించిన కొన్ని పరిష్కార మార్గాలను ప్రయత్నించడానికి కొత్త సాధనం తన ప్రతిపాదన ద్వారా ఏర్పడగలదని బ్రిటన్ భావిస్తున్నదట

ఈ సూచన అనధికృతంగా ఇండియా ప్రతినిధికి తెలియజేయబడిందని, పాకిస్తాన్ ప్రతినిధి ఇందుకు ఆమోదించినాడనికూడా అభిజ్ఞులు అంటున్నారు

ప్లెబిసైట్ నిర్వహణకు అవసరమైన సైన్యాల తరలింపు విషయమై ఇండియా పాకిస్తాన్‌లమధ్య ఒకపండిత సాధించడం అసంభవంగా పరిణమించిందని చెబుతూ ఈ విషయమై రాయబారాలు జరుపుటకొరకై ఆర్బిట్రేటర్‌కే వదలివేయవలసిందని తన నివేదికలో డిక్సన్ పేర్కొన్న విషయం లోకవిదితం అయితే ప్లెబిసైట్‌ను నిర్వహించేందుకు భద్రతా సంఘమే కృషి చేయాలని అంటూ అనేకమంది సభ్యులు డిక్సన్ ఎలహాను త్రోసిపుచ్చారట

భద్రతాసంఘం సిఫారసుచేసినవిధంగా స్వతంత్రంగా స్వేచ్ఛగా కాశ్మీర్‌లో ప్లెబిసైట్ జరగాలన్న విషయమై తమ దేశం వైఖరి సవలేకమైనా మారాదని పాకిస్తాన్ ప్రతినిధి అంటున్నారు

రేపు కాశ్మీర్ సమస్యపై చర్చ ప్రారంభమైనపుడు తామేవైఖరిని వహించాలన్నవిషయమై ఇండియా ప్రతినిధులకు ఇంకా ఢిల్లీనుంచి సలహాలు రాలేదు

కాశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణకు ఒడిగట్టిందన్న అసలు ఆరోపణను తిరుగతోడాలని, అప్పుడుగాని ఈ సమస్య ఆదినుంచి సరిగా పరిష్కారంగా సాగిరాదని ఇండియా ప్రతినిధులు కొందరు భావిస్తున్నారు

అయితే ఢిల్లీనుంచి సూచనలు వచ్చేవరకు తామేవైఖరిని దాల్చేదీ చెప్పలేమని కూడా వారు అంటున్నారు

గురువారం నాడు మంత్రాలయానికైనా ఢిల్లీ సూచనలు అందగలవని అనుకుంటున్నారు (యు పి ఎ)

బర్మాలో రష్యా రాయబారి

అలెగ్జాండర్ హివనోవిచ్ నియామకం

రంగూన్ అక్టోబర్ 26—

మిస్టర్ అలెగ్జాండర్ హివనోవిచ్ నెవరోవ్‌ను బర్మాలో సోవియట్ రష్యన్ రాయబారిగా నియమించడాన్ని తాము ఆమోదించినట్లు బర్మీస్ ప్రభుత్వం నేడు ప్రకటించింది

మిస్టర్ నెవెలియాన్ ఎశ్చిమ వైనాలోని ఉరుంచిలో గత నాలుగు సంవత్సరాల నుంచి సోవియట్ కాన్సల్ జనరల్‌గా వున్నాడు.

యెంపైర్ ఆఫ్ ఇండియా లైఫ్ అష్యూరెన్సు కంపెని, లిమిటెడ్
బొంబాయి
హోస్పేట నివాసస్థుడు చింతలపాటి మారుతి శరి. పాలిసీ నెం 270734 కనబడక తప్పిపోయి నది అందుచేత మరొక పాలిసీ యివ్వ వలెను ఏదైన ఆక్షేపణ యున్నయెడల ఈ ప్రకటన తేది నుండి యొక నెలలోగా తెలుపవచ్చును
బొంబాయి 11-10-50 — రోషన్ లాల్, జనరల్ మానేజరు

విజయ సింధూరము
స్త్రీల హిస్టీరియా వ్యాధులకు అమృతము
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ.

కావలెను
కావలెను: విజయవాడ హిగ్గిన్ బోదమ్స్ స్టాలులో పనిచేయుటకు అసిస్టెంటు కావలెను గణితము నందు అనుభవము, చురుకుదనము యుండి డిపాజిట్టు రూ 1000/- కట్టవలెను సర్టిఫికేట్లతో దరఖాస్తుల పంపవలెను బుక్‌స్టాల్ మానేజరు మెసర్సు హిగ్గిన్ బాదమ్సు విజయవాడ

కావలెను
ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంధ్రప్రభ దినపత్రికలు యీ క్రింది ప్రదేశములలో విక్రయించుటకు ఏజెంట్లు కావలెను —
1 కుర్దా రోడ్డు (ఒరిస్సా)
2 శృంగవరపు కోట } విశాఖపట్నం జిల్లా
3 పీరపట్టం }
మేనేజరు

ప్రకటన
హైదరాబాదు స్టేట్, వరసంపేటలో మా దిన పత్రికలు ఇండియన్ ఎక్స్‌ప్రెస్, ఆంధ్రప్రభ అమ్ముటకు ఏజెంటు కావలెను
మేనేజరు

టెండరు నోటీసు
పశ్చిమ గోదావరి కో ఆపరేటివు మార్కెటింగు ఫెడరేషనుకు సుమారు ఏబది వేల రూపాయల కిమ్మతు గల బిల్డింగును కట్టుటకు అనుభవము, సాంకేతిక పరిజ్ఞానము, పేరు ప్రతిష్ఠలు గల కంట్రాక్టర్లు టెండర్లు దాఖలు చేయబోవు చున్నారు టెండర్లు నవంబరు 15 వ తేదీ ఐదు గంటలలోపు గాని, అంతకు ముందుగాని యీ క్రింది వారికి అందునట్లు పంపవలెను టెండర్లు ది 20-11-1950 తేదీ మూడు గంటలకు పరిష్కారము చేయబడును టెండరు అంగీకరింపబడిన వెంటనే ఐదువేల రూపాయలు ధరావతు చెల్లించ వలయును ఐదు రూపాయలు చెల్లించిన యెడల టెండరు ఫారములు మొదలయినవి ఫెడరేషను ఆఫీసులో ఇయ్యబడును ఇట్లు,
ఏలూరు 26-10-50 — కలగర నాగభూషణ చౌదరి బి. ఏ బి యల్ ప్రెసిడెంటు, పశ్చిమ గోదావరి కో ఆపరేటివు మార్కెటింగు ఫెడరేషన్ లిమిటెడ్, ఏలూరు

కాశ్మీర్ సమస్యపై చర్చ తిరిగి వాయిదా

సెక్రెటరీ జనరల్ నియామకంగురించి చర్చ

లేక్‌సక్సెస్, అక్టోబర్ 26—

లోగడ అనుకున్నట్టే కాశ్మీర్ సమస్యపై చర్చ వాయిదా పడింది అయితే రేపటికి నిర్ణయించబడిన ఈ చర్చ—అనగా శుక్రవారంనాడు భద్రతాసంఘం కాశ్మీర్ సమస్యపైచర్చ జరపదు

మిత్రరాజ్యసమితి సెక్రెటరీ జనరల్ పదవికి మరొక క్రొత్త పేరును సూచింపగలవని రష్యా ప్రతినిధి జేకబ్ మాలిక్ సూచించగా అందుకు అధ్యక్షుడు ఆస్టిన్ ఆమోదించారు

అయితే ఈపదవికి ట్రిగ్వేలీ పేరుతప్ప మరెవరి పేరు ప్రతిపాదించబడినా దానిని వీటో చేయగలమని అమెరికా ప్రతినిధి వెలిబుచ్చినందున ఇందుపై రాజీ కుదరడం అసంభవమని చెప్పవచ్చు

కేంబ్రిడ్జి ఛాన్సెలర్ పదవికి ఎన్నిక

నెహ్రూ అభ్యర్థిత్వానికి ప్రమాదం

కేంబ్రిడ్జి అక్టోబర్ 26—

కేంబ్రిడ్జి యూనివర్సిటీ ఛాన్సెలర్ పదవికి పండిట్ నెహ్రూను అభ్యర్థిగా నామినేటు చేసే విమిత్తం 80 మంది సెనేటుసభ్యులు సంతకాలు చేసిన జాబితా నేటి రాత్రి యూనివర్సిటీలో సభ్యులకు దాఖలు చెయ్యబడింది దీనిపై సంతకం చేసిన ఒక సభ్యుడు ఇలా అన్నాడు:

"పండిట్ నెహ్రూ ఇందుకు ఆమోదించినట్లు మాకు తెలియరాలేదు కాని, నిబంధనల ప్రకారం నామినేషన్ దాఖలుచేసే ముందు అభ్యర్థి ఆమోదం తెలుపవలసిన అవసరంలేదు తన కిష్టంలేదని ఆయన తెలియచేస్తే తప్ప కనిపారంనాడు నామినేషన్ దాఖలు చెయ్యబడుతుంది"

గ్లాస్గోలోని స్కాట్స్‌టౌన్ నియోజకవర్గంలో బ్రిటిష్ పార్లమెంట్ వై ఎలక్షన్‌లో కన్సర్వేటివ్‌లు గెలిచారు పార్లమెంట్ లేబర్ పక్షం మెజారిటీ ఇంక ఎనిమిది మాత్రమే.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారంగల ఆంధ్రదినపత్రిక
1950 అక్టోబరు 28 శనివారం

పేర్ల మార్పులు

దీర్ఘకాలం పారతంత్ర్యంలో మునిగివుండి దేశం స్వతంత్రమైన ప్రారంభదశలో ప్రజోత్సాహం పరిపరివిధాల ప్రస్ఫుటమువడం అసహజం కాదు

గడచిన రెండు శతాబ్దాలలో చారిత్రికమైన, తదితరమైన అనేక కారణాలవల్ల మన దేశంలోని పట్టణాలపేర్లు, నదులపేర్లు, తక్కిన ప్రసిద్ధ స్థలాలపేర్లు అనేకంగా చిత్రవిచిత్రమైన మార్పులు చెందినవి వీటిలో ఉద్దేశపూర్వకంగా చేయబడిన మార్పులు కొన్ని. భాషా సాంకర్యంవల్ల, పాలకుల ప్రాబల్యంవల్ల వాటంతటవే మారినవి కొన్ని.

స్వాతంత్ర్యం వచ్చిన తరువాత వివిధ రాష్ట్రప్రభుత్వాలు తమతమ ప్రాంతాలలోని నదులు, నగరాయి మొదలైన వాటి పేర్లలో ఏర్పడ్డ ఈ వికారాలను సవరించి పూర్వ ప్రసిద్ధమైన పేర్లను పునరుద్ధరించినవి.

'బెనారస్'ను 'కాశీ' అని మార్చినా, 'గాంజిస్'కు 'గంగ' అనే పేరును పునరుద్ధరించినా, సిలోన్'ను 'లంకా'ద్వీపమని పిలిచినా, 'ట్రిచి'ని 'తిరుచిరాపల్లి' అని సవరించినా, 'వైజాగ్'ను 'విశాఖపట్టణ' మన్నా, 'బెజవాడ'ను 'విజయవాడ' అని క్రొత్తగా నామకరణం చేసినా, (బెజవాడ అన్నది కూడా ఆదినుంచి ప్రసిద్ధమై వస్తున్నపేరే అని ఒక వాదం లేకపోలేదు) ఈ మార్పు లన్నిటికీ పైన సూచించిన సూత్రమే కారణం

ఐతే, ఈ పేర్లను మార్చడంలో పూర్వాపరసందర్భాలు పాటించకుండా, ఔచిత్యాన్ని గుర్తించకుండా, స్థానిక, చారిత్రిక ప్రాముఖ్యతను తెలుసుకోకుండా, అవిచారితమైన నిర్ణయాలు చేయడం కొన్నిచోట్ల సంభవించడంచేత, ఇకముందైనా అలాంటివి జరగరాదనే వుద్దేశంతో దేశానికంతటికీ వర్తించే సమగ్రమైన ఒక విధానం నిర్ణయమయ్యేవరకు ఈ పేర్ల మార్పులు జరగరాదని ఇండియా ప్రభుత్వం ఈమధ్యనే ఒక ప్రకటన చేసింది.

ఇది ఇలావుండగా, చెన్నపట్టంలో వీధుల పేర్లేమిటి, వంతెనల పేర్లేమిటి, పార్కుల పేర్లేమిటి చిరకాల ప్రసిద్ధమైన వాటిని మార్చి క్రొత్త పేర్లు పెట్టేందుకై మద్రాసు కార్పొరేషను సభవారు ఒక కమిటీని నియమించారు ఆ కమిటి సూచించిన మార్పులలో ఏవో ఒకటి రెండు మాత్రమే అవసరంగాను, ఆక్షేపించదగనివిగాను కనిపించుతవి

తిరువల్లిక్కేణి శివారులో 'బార్బర్స్ బ్రిడ్జి' అనే పేరుతో ఒక వంతెన ఈనాటికున్నది ఈ పేరు తాలూకు పూర్వచరిత్ర విచిత్రం. ఆ వంతెన నిర్మించబడినప్పుడు 'హామిల్టన్ బ్రిడ్జి' అని దాని పేరట మిస్టర్ హామిల్టన్ ఏదో పెద్ద ఉద్యోగస్థుడు కాబోలు 'హామిల్టన్‌బ్రిడ్జి' అనడం సరిగ్గా చేతగాక జనసామాన్యం 'అంబటన్ వారాది' అని అంటూ వచ్చిందట (వారధి అనే సంస్కృతపదం తమిళుల నోట వారాది అయింది) 'అంబటన్' అంటే తమిళభాషలో మంగలి అని అర్థం. అందుచేత, మరికొంత కాలానికి 'అంబటన్ వారాది' ఇంగ్లీషులోకి తర్జుమా అయి మంగలివాని వంతెన' అనే అర్థంలో 'బార్బర్స్ బ్రిడ్జి'గా వెలసింది

ఇంకా ఇలాంటివే అసందర్భమైన పేర్లు మరికొన్ని వుండవచ్చు వాటిని మార్చడంలో అనౌచిత్యం' ఎంత మాత్రం లేదు మార్పు సహేతుకం కూడాను.

కాని, వీధులు, పార్కులు వగైరా పేర్లవిషయంలో మద్రాసు కార్పొరేషను ప్రత్యేకకమిటీ చేసిన ఇతర సూచనలు పైవిధంగా నిరాక్షేపణీయమైనవి కావు పైపెచ్చు. ఆ మార్పులను సూచించడంలో ప్రత్యేకం ఒక భాషకు చెందినవారి యెడల అభిమానం, అన్యులయెడ అసహనం కూడా గోచరిస్తున్నది

ఒకవేళ ప్రస్తుతం మద్రాసు కార్పొరేషనులో ఒక భాషకు చెందినవారి ప్రాబల్యం అధికంగా వున్నంత మాత్రాన తమ చిత్తం వచ్చినట్లు అధికారాన్నిట్లా దుర్వినియోగ పరచడం సబబా?

ఇటీవల మద్రాసులో చాలా వీధుల పేర్లు ఇంగ్లీషులో, తప్పితే అరవంలో మాత్రమే వ్రాయబడి వున్నవి సౌత్‌ఇండియన్ రైల్వే స్టేషను లన్నిటికీ—నగరంలో వున్నవాటికి సహా—ఇంగ్లీషు, అరవం పేర్లే పోసీ యస్ ఐ ఆర్. ప్రత్యేకం ఒక భాషాప్రాంతానికి సంబంధించినదేమో అనుకుంటే, సూళూరుపేట మొదలుకొని మద్రాసు సెంట్రల్‌స్టేషన్‌వరకు యం అండ్ యస్ యం. లైనుమీద వుండే స్టేషను లన్నింటికీ తెలుగు పేర్లు తొలగించి అరవం మాత్రం వుంచుతున్నారట.

మద్రాసు నగరంలో 'జనరల్ పోస్ట్ ఆఫీసు' మొదలైన ప్రధాన కార్యాలయాలమీద నైతం ఇంగ్లీషు, హిందీ, అరవభాషలు మూడింటిలో మాత్రమే పేర్లుంచినట్టు తెలుస్తుంది. స్థానికాధికారుల తలంపు లేమైనప్పటికీ, ఇండియాప్రభుత్వం యాజమాన్యాన నిర్వహించబడే శాఖలకు కూడా ఈ సంకుచితత్వం ఎలా వ్యాపించిందో, ఇందుకు బాధ్యులెవ్వరో అర్థంకావడం లేదు.

త్వరలో ఎన్నికలు రాబోతున్నందున, ఎన్నికలు పూర్తి అయ్యేవరకు వీధులపేర్లు మార్చవద్దని ఎలెక్షన్ కమిషనర్ చేసిన సూచనను అనుసరించి కార్పొరేషన్ సభవారు ప్రత్యేక ఉపసంఘంవారి పేర్ల మార్పులను ప్రస్తుతానికి అమలు జరపకుండా తీర్మానించారు. తాత్కాలికంగా వారించబడినప్పటికీ, మరి కొంత కాలానికైనా ఈ సమస్య మళ్లా తలయెత్తకమానదు. ప్రజలలో పరస్పర ద్వేషాలకు, అనేకమైన అనౌచిత్యాలకు తావివ్వకామానను మద్రాసువంటి ద్విభాషా, బహు భాషాప్రాంతాలలో ఈ చిక్కు మరీ హెచ్చు

అందుచేత, ఇండియా ప్రభుత్వం వారే లోగడ తమ ప్రకటన ప్రకారం సర్వ సమ్మతమైన ఒక విధానాన్ని నిర్ణయించేవరకు ఇట్టిమార్పులు జరగకుండా నిషేధించడం చాలా అవసరం రాష్ట్రప్రభుత్వంవారైనా ప్రమత్తులుగా ఉండదగిన విషయం కాదిది.

నియోజకవర్గ నిర్ణయ సలహా సంఘం

మంత్రులతో సంప్రతింపుల సమాప్తి

మద్రాసు అక్టోబర్ 27—

నియోజకవర్గ నిర్ణాయక పార్లమెంటరీ సలహా సంఘంవారు నేటి ఉదయం కాబినెట్ రూంలో మద్రాసు మంత్రివర్గ సభ్యులను కలుసుకొని రాష్ట్రంలోని వివిధ సంస్థలు, వ్యక్తులు తమకు చేసిన సూచనల దృష్ట్యా నియోజకవర్గనిర్ణయాలనుగురించి చర్చించారు చర్చ స్వేచ్ఛగా జరిగింది అందు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ శ్రీ వెంకటేశ్వరన్ కూడా పాల్గొన్నారు

ఏ ప్రాతిపదికపై ఏ ప్రాథమిక సూత్రాలను అనుసరించి రాష్ట్రప్రభుత్వం నియోజక వర్గాలను నిర్ణయించిందో ఎన్నికల శాఖమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు సలహాసంఘం వారికి వివరించినట్లు తెలుస్తున్నది.

తాము ఇండియా ప్రభుత్వానికి ఎంపగల నివేదికను గురించి మొత్తం మీద ఎలహా సంఘం వారు మంత్రి వర్గం వారికి సూచించారట రెండు గంటలసేపు మంత్రులతో చర్చ జరిపిన తర్వాత సలహా సంఘంవారు కాబినెట్ రూం నుండి తమ నివేదికను తయారు చేసుకోవడం మొదలు పెట్టారు

ఆ నివేదిక ఇండియా ప్రభుత్వానికి ఎంపబడుతుంది



బ్రిటన్ నుంచి ఎంపించబడిన మొదటి యాటంబాంబు సురక్షితంగా మాస్కోలో దిగింది యాటం శాస్త్రవేత్త ఎలాయనంపై

"ఫ్రీ ఇండియా" వ్యంగ్యచిత్రం

చెన్నరాష్ట్రంలో ఆహారస్థితి

(1వ పేజీ తరువాయి)

లోకి దిగుమతి అయినప్పటికీ పరిస్థితి సంతృప్తికరంగా వుందని చెప్పడానికి వీలులేదు ఈ నెల 7 వ తేదీ నాటికి చేతిలో బియ్యం 63 003 టన్నులు గోధుమ 13 493 టన్నులు మైదా 2 965 టన్నులు సెమోలినా 80 టన్నులు మొటధాన్యాలు 16 733 టన్నులు, మొత్తం 96 204 టన్నుల ఆహారపదార్థాలుమాత్రం నిల్వ ఉన్నవి ఇందులో బియ్యం మూడువారాలకు ఇతరాలన్నీ కలిపి రెండువారాలకు ఏ మాత్రమో కొంచెంపైగాను సరిపోతవి

మొత్తం రేషన్లు నిరుటికంటె తగ్గలేదు

"గత రెండునెలలలోను వాటకం పెరగడమే నిల్వలు తగ్గడానికి కారణం 1949 లో ఆగస్టు 8 వ తేదీనుండి అక్టోబరు 8 వ తేదీవరకు బియ్యం 3 16,088 టన్నులు చిరుధాన్యాలు 47,827 టన్నులు, గోధుమ 20 957 టన్నులు మొత్తం 3,84 872 టన్నులు ఖర్చుకాగా ఈ సంవత్సరం అదేకాలంలో బియ్యం 2 24 953 టన్నులు. చిరుధాన్యం 90,048 టన్నులు. గోధుమ 70 053 టన్నులు మొత్తం 3 85,054 టన్నులు ఖర్చు అయినవి ఈ అంకెలను గమనిస్తే ఈ ఏడు పంటలు దెబ్బతిని సేకరణ తగ్గిపోయినప్పటికి ప్రభుత్వం ఈ రెండు మాసాలలో బియ్యం రేషన్ తగ్గించినా మిగతా ఆహార పదార్థాలతో కలిపి నిరుటికంటె హెచ్చు ఆహారాన్ని ప్రజలకు అందించినట్లు విశదం కాగలదు

"అయినా, గ్రామ ప్రాంతాలలో రేషనింగ్ తగ్గుమైనదని, మొత్తం రేషన్ 12 ఔన్సులు యివ్వబడడం లేదని ఫిర్యాదులు వచ్చాయి ఈ ఫిర్యాదులను వెంటనే పరిశీలించి అవసరమైన చోట్ల లోపాలను సవరించడానికి ప్రభుత్వం కాయకష్టంలా కృషిచేసింది

శ్రీ తిరుమలరావుగారికి తెలిపిన వివరాలు

"ఇటీవల ఆహారశాఖ డిప్యూటిమంత్రి శ్రీ యం తిరుమలరావుగారు మద్రాసు వచ్చి నప్పుడు రాష్ట్రప్రభుత్వం ఆయనతో పరిస్థితులను చర్చించి ఆహారానికి సంబంధించి మన అవసరాలను వివరిస్తూ ఒక నివేదిక సమర్పించింది దీని ప్రకారం గత సెప్టెంబరు 9 వ తేదీ నాటికి రాష్ట్రంలో 71 614 టన్నుల బియ్యం, 7 603 టన్నుల గోధుమ 12,643 టన్నుల మెట్టధాన్యాలు నిల్వవున్నాయి కేంద్రప్రభుత్వం కోటాలో 81,314 టన్నుల బియ్యం 1 10 814 టన్నుల గోధుమ 69 687 టన్నుల మెటధాన్యాలు ఇంకా చేరవలసివున్నాయి రాబోవు డిసెంబరు ఆఖరులోగా 2 30 000 టన్నుల బియ్యం, 22 000 టన్నుల మెట్టధాన్యం స్థానికంగా సేకరించబడే అవకాశం వుంది

అయితే సెప్టెంబరు 9 వ తేదీనుండి డిసెంబరు ఆఖరువరకు 16 వారాలలో 3 43,000 టన్నుల బియ్యం, 1 00 000 టన్నుల గోధుమ 1 40 000 టన్నుల మెట్టధాన్యం మనకు కావలసివుంది ముందు జాగ్రత్తకోసం మరో 94 వేల టన్నుల బియ్యం 24 వేల టన్నుల గోధుమ 16 వేల టన్నుల మెట్ట ధాన్యం నిల్వవుండాలి

కాగా, డిశెంబరు ఆఖరులోగా 54 072 టన్నుల బియ్యం, 5,573 టన్నుల గోధుమ 31 000 టన్నుల మెట్ట ధాన్యం తక్కువ అవుతుంది

పిదప పంటలు దెబ్బతిన్నట్టు వార్తలు

'శ్రీ తిరుమలరావుగారికి తెలియజేసిన ఈ అంచనాలన్ని ఇకముందు కాలమానం బాగుండగలదనే వూహతో తయారుచేయబడినవి కాని ఇటీవలి అధిక వర్షాల మూలంగా ఉభయగోదావరులలో పిదప పంటలైన రసంగి ఐపంగి కొంతవరకు దెబ్బతిన్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి తంజావూరు జిల్లాలో దుబ్బవెంటనే విస్తీర్ణం నిరుటికంటె నూనికి 20 వంతులు తగ్గిపోయినట్లు తెలుస్తున్నది, ఏమైనా పై అంచనాల మేరకు ఈ ఏడు మనకు తక్కువయ్యే ఆహారాలను వెంటనే సప్లయిచేయించే ఏర్పాట్లు చేయాలని శ్రీ తిరుమలరావుగారిని మద్రాసు ప్రభుత్వం కోరింది ఇండియా ప్రభుత్వానికి ప్రత్యేకంగా ఒక లేఖకూడా వ్రాసింది

ఇండియా ప్రభుత్వం ఈ నెల మన బియ్యం కోటాను 13 000 టన్నుల నుంచి 18 000 టన్నులకు హెచ్చించింది ఇదిగాక 23 724 టన్నుల గోధుమ 24 160 టన్నుల ఎ... కేంద్ర ప్రభుత్వం ఈ ... మనకు యిస్తున్నది

"రేషను పెంచడం ఇప్పట్లో సాధ్యంకాదు"

వివిధ కారణాలవల్ల ధాన్యసేకరణ రోజురోజుకు కష్టతరంగా వుంది దిగుమతి చేసుకుంటున్న బియ్యం చాలా ఖరీదు పెట్టవలసి రావడమే కాక సులభంగా దొరికేదికాదు అందుచేత ధాన్యం మాదులు సక్రమంగా పూర్తి అయ్యేవరకు బియ్యం రేషన్ పెంచడం సాధ్యంకాదు డిసెంబరు సంక్రాంతి నెలల మధ్యగాని మాసూళ్లు జరగవు"

బడుగుదేశాల పురోభివృద్ధికి ఇండియా సూచన

లేక్‌సక్సెస్, అక్టోబర్ 27—

ఆయుధ నిర్మాణ వ్యయాన్ని తగ్గించి వెనుకబడివున్న దేశాల పురోభివృద్ధికి ఖర్చు పెట్టడకు ఒక నిధిని ఏర్పాటు చేసే పక్షంలో ప్రపంచ కల్లోలాలన్నింటికీ కారణభూతమైన అనర్థాన్ని సమూలంగా నిర్మూలించవచ్చునని ఇండియా ప్రతినిధివర్గం నాయకుడు శ్రీ బి. ఎన్ రావు నిన్న రాత్రి మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘ సమావేశంలో పేర్కొన్నారు

మరొక ఆంధ్ర కాంగ్రెసు వాదుల సభ

మద్రాసు అక్టోబర్ 27—

ఆంధ్ర కాంగ్రెస్ వాదులు కొందరితో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు నిన్న జరిపిన సమాలోచనల పర్యవసానంగా ఉత్పన్నమైన పరిస్థితి గురించి చర్చించేనిమిత్తం శ్రీ ఎమ్ వెంకటరాజు శ్రీ ఎమ్ నాగేశ్వరరావు శ్రీ టి బంరెడ్డి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శ్రీ పి వీరభద్రస్వామి శ్రీ ఏ వెంకటరెడ్డి శ్రీ పైడా వెంకటనారాయణ, శ్రీ జి వెంకటరెడ్డి, శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ప్రభృతులు అక్టోబర్ 28 వ తేదీ శనివారం ఉదయం 9-30 గంటలకు మద్రాసులోని మహాజనసభలో కొందరు రాష్ట్ర కాంగ్రెసు నాయకులతో సభ జరుపనున్నారు

మద్రాసు మంత్రులపై చేసిన ఆరోపణలను విచారించడానికి సెలెక్టుకమిటీని నియమించవలసిందిగా తాను లోగడ ప్రతిపాదించిన తీర్మానాన్ని తిరిగి ప్రతిపాదించ దలచానని శ్రీ ప్రకాశంగారు అసెంబ్లీ స్పీకర్‌కు అందజేశారని భావించబడుతున్న వర్తమానంపై కూడా సభలో చర్చించబడగలదని తెలుస్తున్నది.

లండన్, అక్టోబర్ 26—

లండన్‌లోని మాజీ పోలిష్ కాన్సల్ జనరల్ మున్సూర్ స్క్రిమిడర్ తన పదవికి రాజీనామా ఇచ్చి రాజకీయ శరణార్థిగా తనకు ఆశ్రయ మివ్వవలసిందని బ్రిటిష్ ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టాడని ప్రకటించబడింది

కొత్తపంట అంచనాలు

తర్వాత 1950-51 సంవత్సరం కొత్తపంట అంచనాలు వివరించబడాయి సెప్టెంబరులో లాస్ట్‌గారు పంపిన నివేదికల ప్రకారం రాష్ట్రంమొత్తంలో 10,120 000 ఎకరాల భూమిలో వరి పంట వేశారు ఇది నిరుటికంటె నూటికి 2 3 వంతులు తక్కువ మెట్టధాన్యం విస్తీర్ణం కూడా నిరుటికంటె నూటికి నాలుగువంతులు తక్కువ ఈ ఏడు మొత్తం 11 763,300 ఎకరాల భూమిలో మెట్ట ధాన్యాలు వేసినట్లు అంచనా మొత్తంమీద ప్రస్తుతం పైరులన్నీ బాగానేవున్నాయి. ఇటీవల అధిక వర్షాల మూలంగా తూర్పుగోదావరిలోను పశ్చిమ గోదావరిలో కొంతభాగం పైరులు నీటిలోమునిగి కొంత దెబ్బతిన్నాయి శ్రీకాకుళం విశాఖపట్నం, అనంతపురం, కడప చెంగల్పట్టు, చిత్తూరు మరికొన్ని దక్షిణ జిల్లాలలో వర్షాలు లేక పైరులు అంత సంతృప్తికరంగా లేవు

తర్వాత కిందటి సమావేశంలో చేయబడిన సూచనంపై ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరిస్తూ మొక్కజొన్నలపై ప్రస్తుత స్థితిలో కంట్రోలు రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వ విధానానికి వ్యతిరేకమే కాక సులభసాధ్యంగా కాదనీ విశాఖపట్నంజిల్లాలో ఎత్తివేయబడిన ఎరిక్‌పర్చేస్ ఎన్ స్టీవ్ జనరల్ ఆఫీసర్ పదవిని పునరుద్ధరించాలనే సూచనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ పేర్కొనబడింది

బంజరు భూములకు ఎక్కువ శిస్తేసంవత్సరంలో ఇప్పటి విధానమే ఉండవలెనని ప్రభుత్వం భావిస్తున్నది ... పట్టుకోవడానికి ప్రయత్నించాలని ...

టిబెట్‌పై దండయాత్ర

(1 వ పేజీ తరువాయి)

నిసులు తమ సన్నాహాలన్నింటినీ పూర్తి చేసుకొన్నారుగాని సరిహద్దులుదాటి టిబెట్‌లో ప్రవేశించడానికి కమ్యూనిస్టు సేనలు సంసిద్ధంగా వున్నట్టు ఇటీవల కమ్యూనిస్టు వార్తాసంస్థ ప్రకటించిన వార్త ప్రచారంకొరకు ప్రకటించబడినదేననీ ఇప్పటి విశ్వసనీయవర్గాలద్వారాతెలుస్తున్నది

కమ్యూనిస్టు సైన్యం వెమ్మదిమీద నైనప్పటికి టిబెట్‌కు విముక్తి కలిగించడంమాత్రం తథ్యమని ఇప్పటి రాజకీయ పరిశీలక వర్గాలలో విశ్వసించ బడుతున్నది

చైనీస్ ప్రభుత్వం సైనికచర్య తీసుకోవలసిన ఆగత్యం ఏర్పడడానికి టిబెటన్‌లే బాధ్యులని చైనీస్ ప్రభుత్వ సన్నిహిత వర్గాలవారు పేర్కొంటున్నారు

సెప్టెంబర్ 15 వ తేదీలోగా పెకింగ్‌కువచ్చి సంప్రతింపులు జరపవలసిందిగా కోరినా టిబెటన్ ప్రతినిధి వర్గానికి వ్యవధి యివ్వబడినప్పటికీ ఆ సదవకాశాన్ని టిబెట్ వినియోగించుకోలేకపోయిందని వారు వాదిస్తున్నారు

"ప్రావ్దా' వ్యాఖ్య

లండన్ అక్టోబర్ 26—

చైనీస్ కమ్యూనిస్టు సైన్యం టిబెట్‌లో ప్రవేశించవలసిందిగా ఉత్తరువు చేయబడినట్టు నేడు పెకింగ్ వార్తను ప్రకటిస్తూ సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా ఇలా వ్యాఖ్యానించింది

"ఈ శీతకాలంలో చైనా వీరులు సముద్రమట్టానికి సుమారు 15 వేల అడుగుల ఎత్తువున్న పర్వతభూములలో ఆతిపరాక్రమంతో పోరాడబోతున్నారు

ఆసియా ఖండంలో చైనా రిపబ్లిక్‌కు చెందికూడా వేరుగావుంటున్న కడపటి భూభాగానికి విముక్తి కలిగించడానికి చైనీస్ ద్వితీయసైన్యం ఉత్తరువు చేయబడింది.

"టిబెట్ ప్రజలతో కలిసిమెలిసి వర్తిస్తూ, వారి భాషలను నేర్చుకొని మైనారిటీలకు న్యాయంజరిగేటట్టు చూస్తూ టిబెటన్‌లకు సమస్తవిధాల సహాయపడుతూ క్రమశిక్షణతో మెలగవలసిందని సైనికులు అధికారులు కూడా ఆదేశించబడ్డారు"

'ప్రావ్దా' పైవిధంగా ప్రకటించినట్టు లండన్‌కు 'టాస్' ఏజెన్సీద్వారా వార్త చేరింది

యు. పి. సరిహద్దు రక్షణ బందోబస్తుకై ప్రభుత్వం కృషి

లక్నో అక్టోబర్ 26—

యు పి లోని ఆల్మోరా జిల్లా సమీపంలో ఇండియా టిబెట్‌ల మధ్య 250 మైళ్ల పొడుగున గల సరిహద్దు రక్షణ ఏర్పాట్లు ప్రబలతరం చేయబడవచ్చునని నేడిక్కడ తెలుస్తున్నది

టిబెటన్ సరిహద్దుకో ఇటీవల బందిపోటు దొంగలబాధ అధికమైపోయి భారతీయ వర్తకుల భద్రతకు భంగం కలుగుతున్నట్టు వస్తున్న వార్తలను పురస్కరించుకొని ఆల్మోరా జిల్లాలో పరిస్థితి పరిశీలించే నిమిత్తం యు పి ప్రభుత్వం ఒక ఉన్నతోద్యోగిని ఎంపింది ఆయన ఇటీవలనే టిబెట్‌కు వెళ్లి వచ్చేటప్పుడు ఆల్మోరా జిల్లాలో మూడువారాలపాటు పర్యటనచేసి తిరిగివచ్చారు

అక్కడ తాను కనుగొన్న పరిస్థితిపై త్వరలోనే ప్రభుత్వానికి ఒక నివేదికను సమర్పిస్తారు

చైనీస్ సేనలు అప్పుడే టిబెట్ అంతర్భాగాన్ని చేరినవా!

(మన ప్రత్యేక విలేకరి)

కలకత్తా అక్టోబర్ 26—

టిబెట్‌పై దండయాత్ర జరుపుతున్న చైనీస్ కమ్యూనిస్టు సేనలు చామ్‌డోకు వాయవ్యంగాను దాంగ్కా కిందుకు దక్షిణంగా వున్న రివోచే దాకా ప్రయాణమంత దూరంలో వున్నవని తెలుస్తున్నది రివోచేవద్ద నానా కమ్యూనిస్టు సేనల సంచలనం కలదని తెలుస్తున్నది ...

పాశ్చాత్యులకు ప్రమాదం లేదట

మాస్కో అక్టోబర్ 26—

ఒకవేళ చైనీస్ కమ్యూనిస్టులు టిబెట్‌ను ఆక్రమించుకున్నప్పటికీ అది తమ దేశాల క్షేమానికి హాని కలిగిస్తుందని ... ఇక్కడ పాశ్చాత్య రాయబారి ఒకరు ... అభిప్రాయపడ్డారు ...

అక్టోబర్ 11 వ తేదీని ... బయలుదేరినట్లు ... అధికారులు ... చర్య తీసుకోవడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ... బజారులో వర్తకుల వ్యాపారాలు తక్షణం ... అనుమతి ... ఏర్పాటు చేయవలసింది

చెణుకులు

'స్వామి ... మార్పుల వ్యాప్తం మార్పులు చూడమేందుకు యంత్రం'
—ఒక శీర్షిక

మార్పులు చూడేందుకంటె ప్రశ్నలకు అవసరాలు రాసేందుకు ఒక యంత్రం కనిపెట్టితే అసలు తంటా తీరిపోతుందిగా!

★

బీహారులో 95 మంది దొంగబజారు వ్యాపారస్థుల నిర్బంధం'
—ఒక శీర్షిక.

తక్కిన రాష్ట్రాలలో వారంతా సాధుసత్తములని అనుకోబొయ్యేరు!

★

"సాధువులు సన్యాసులు దేశసేవ చెయ్యాలి"
—బొంబై ప్రధానమంత్రి శ్రీ బి జి ఖేర్.

"దేశసేవ చేసినవారంతా సాధువులు సన్యాసులు కావాలి" అని అనేరు. కొంప మునుగుతుంది!

★

'ఆంధ్ర నాటక రంగోద్ధరణకు అవసరమైన సంస్కరణలు'
—ఒక శీర్షిక.

ఇంకెక్కడనైనా ఒకటి రెండు నాటకాల థియేటర్లు మిగిలివుంటే వాటిని సినిమా థియేటర్ల కింద మార్చడం ఒకటి

★

ప్రాణులకు హాని కలిగించేటంత సైన్యాన్ని ఐక్యసీకి అనుమతించం"
—జనరల్ ఐసెన్‌హోవర్.

ఎల్లలకు ఎలావంచాలో కోతికి ఆ మాత్రం తెలియకుండా వుంటుందీ!

★

"ఈజిలా ప్రతినిధిని అవడంచేత అనంతపురం మండలానికి ప్రభుత్వం కావించిన సౌకర్యాలు తెలియచెప్పడం నా ధర్మమని తలుస్తున్నాను"
—మంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు.

ప్రతి జిల్లాకు కూడా అనంతపురంలాగా ప్రభుత్వంలో ఒక మంత్రిని కలిగివుండే అదృష్టం పట్టాలిగదా!

★

"పలుచోట్ల మహాత్మగాంధి పటాలు ప్రతిష్ఠించి రకరకాల విగ్రహాలు నిర్మించి వారి ప్రబోధాలను మాత్రం ప్రజలు మరిచిపోతున్నారు
—శ్రీ సంజీవరెడ్డిగారే

పాతబోధలు మరిచిపోకపోతే క్రొత్తబోధలకు బుర్రలో తావెక్కడుంటుందీ!

★

"కంట్రోళ్లు అమల్లో వుండగానే ధరలు కృతిమించిరాగాన వద్దప్పుడు వాటిని తొలిగిస్తే మరింత పెరిగి ప్రజాజీవితమే దుర్భరం కావచ్చు
—ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజా.

ఉష్ణం ఉష్ణేనశీతలం అన్నన్యాయం చొప్పున పెరిగి పెరిగి ధరలు వాటంతటవే విరిగి కిందపడతవని కొందరి అభిప్రాయం కాబోలు!

కొరియా యుద్ధం

(1 వ పేజీ తరువాయి)

ప్రతిఘటన తీవ్రంగా జరుగుతున్నదన్నారు.

ఉత్తర కొరియన్ సైనికులు గుంపులుగా సరిహద్దును ఈశాన్యదిశలో దాటి మంచూరియాలోకి పోతున్నారనీ, అక్కడ ఉత్తర కొరియన్ సైన్యాలు పునర్నిర్మాణం చెయ్యబడుతున్నట్లు తెలుస్తున్నదనీ ఒక దక్షిణ కొరియన్ సైనిక కార్యాలయ ప్రతినిధి అన్నాడు

అంగ్‌జంగ్ వద్ద చక్రబంధం చెయ్యబడిన దక్షిణ కొరియన్ సైన్యానికి ఇతర దక్షిణ కొరియన్ దళాలు పన్నెండు మైళ్లదూరంలోవుంది.

అయితే 5 000 మంది చైనీస్ కమ్యూనిస్టులు కొరియాలో ప్రవేశించారనే వార్త అనేక పకంతులలో శాజావసంతి మాత్రమేనంటూ టోకియోలోని ఒక అమెరికన్ ప్రతినిధి విన్న అన్నాడు

అష్టమ సైనిక కార్యాలయం వారికి పైన పేర్కొన్న సమాచారం తెల్పిన చైనీస్ కమ్యూనిస్టు సైనికుడు ఉత్తర యూనిఫారం ధరించాడు. అయితే చైనీస్ కమ్యూనిస్టు సైనికులు ఎట్టి యూనిఫారమ్ దుస్తులు ధరించారో తెలియలేదు.

ప్రథమ దక్షిణ కొరియన్ డివిజన్‌కు ఎదురుపడిన ఒక యుద్ధఖైదీ కూడా చైనీస్ కమ్యూనిస్టులవునో కాదో సందేహాస్పదంగా వుంది అయితే వారు మొదట్లలలో భారీఫిరంగులతో ప్రతిఘటిస్తూ వస్తున్నారట

అమెరికన్ సైనికులపై రెండు విమానాల దాడులు

ఎవరికి చెందినవో తెలియని రెండు విమానాలు నిన్నరాత్రి స్యాంగ్‌యాంగ్ ఉత్తరాన 16 మైళ్లలో గల యాంగ్ వద్ద 24 వ అమెరికన్ డివిజన్ సైనికులపై బాంబులు జారవిడిచాయి

ఉత్తర కొరియాలో ఎక్కడో రహస్యంగా వున్న ఒక విమానాశ్రయంనుండి ఆ రెండు విమానాలు ఎగిరివచ్చి దాడి జరిపివుంటాయని ...

... ఉత్తరాన 30 ... ప్రథమ దక్షిణ కొరియన్ డివిజన్ ... మరొకరోజు ... ప్రతిఘటించింది ...

అమెరికాపై ఆరోపణ

టోక్యో అక్టోబర్ 27—

అమెరికన్‌లు కొరియాలో 5000 మంది ... నూతన ... నుంచి చెయ్యబడిన ... తిరిగి ఆరోపించబడింది.

ఇండో-చైనా యుద్ధం:

లావోకెపై వియత్‌మిన్ బలాల ఒత్తిడి

మరొక కోటనుంచి ఫ్రెంచిబలాల నిర్గమనం

సైగాన్ అక్టోబర్ 26—

ఉత్తరఇండో-చైనాలోని ఫ్రెంచిసేనల నూతన రక్షణశ్రేణి ఎత్తైనా ప్రాగ్భాగంలోని లావోకేకు చేరువనున్న థాన్ ఎమెట్ పతనమైన కొన్ని గంటలకు లోపుగానే రక్షణ శ్రేణికి ఇరుకొనల ఒకే సమయంలో ముట్టడులు జరపడానికి వియత్‌మిన్ బలాలు కేంద్రీకరించబడుతున్నవని తెలుస్తున్నది

థాన్‌ఫియాట్, లావోకేకు ఈశాన్యంగా మూడు మైళ్ల దూరంలోలోనే వున్నది వియత్‌మిన్‌ల ఒత్తిడి తీవ్రం కావడంవల్లనే ఫ్రెంచి సైనికులు ఈ కోటను ఖాళీ చేశారు

లావోకేపై వియత్‌మిన్‌ల ఒత్తిడి ఇంకా కొనసాగుతూనేవుందని ఇండో చైనా-చైనా సరిహద్దులో వియత్‌మిన్ అధీనంలోగల ప్రాంతాన సైనిక సంచలనం విశేషంగా సాగుతున్నదనీ ఈ ఎంచలనాన్ని ఎట్టి టోన్‌కింగ్ డెల్టా రక్షణ శ్రేణిలోని ఈశాన్య మధ్య భాగాలపై వియత్‌మిన్‌లు ప్రతిపెట్టిన కొత్త ముట్టడులు జరిపే సూచనలు కనిపిస్తున్నవనీ ఫ్రెంచి సైనిక పరిశీలకులు నేడు అన్నారు

ఎర్రనది దాని ఉపనది నేసీల సంగమ స్థానంలో ఫ్రెంచి సైన్యాలు కొత్త రక్షణ స్థానాలను ఏర్పాటు చేసుకొన్నవట

1953 నాటికి 9,00,000 సైన్యం

పారిస్ అక్టోబర్ 26—

1953 నాటికి తొమ్మిది లక్షల సైన్యాన్ని నిర్మించుకొనడానికి ఫ్రాన్సు ఉద్దేశించినట్లు ఫ్రెంచి రక్షణ మంత్రి జూలెస్ మోష్ నేడు ఇక్కడ పార్లమెంటు సమావేశంలో ప్రకటించాడు

అన్ని రంగాలలో యూరప్ క్షీణదశ

హెన్రీ స్పాక్ సంతాపం

కోపెన్ హాగన్ అక్టోబరు 24—

యూరోపు కౌన్సిల్ అధ్యక్షుడు మిస్టర్ పాల్ హెన్రీ స్పాక్ నేడు డేనిష్ బెల్జియన్ సొసైటీలో ప్రసంగిస్తూ నేటి యూరోపు అన్ని రంగాలలోను క్షీణదశలో వున్నదని అన్నాడు

యూరోపు ఇప్పుడు ఎంత క్షీణావస్థలో వున్నదీ జొత్యంరులు మాత్రమే చూడలేరనికూడా ఈ సందర్భంలో ఆయన అన్నాడు

ప్రపంచ రాజకీయకేంద్రం ప్రస్తుతంలో వాషింగ్‌టన్‌కు, మాస్కోకు మారిపోయిందని చెబుతూ, అమెరికాతో సమానంగా, సమాన హోదాలో ప్రపంచవ్యవహారాలను గురించి యూరోపు తన అభిప్రాయాలను ప్రకటించవలసి వున్నదని అన్నాడు

వివిధ యూరోపియన్ దేశాల సంప్రదాయాలలో గల భేదమే సమైక్య యూరోపు సాధనకు ప్రబలా టంకంగా వున్నదని అన్నాడు అయితే ఈ ఆటంకాలన్నిటిని అధిగమించగలమనే ఆశాభావాన్ని ఆయన వెల్లడించాడు

పౌరాష్ట్రం వియోజకవర్గాల విభజన సలహా సంఘం తన నివేదికను గురువారంనాడు ఇండియా ప్రభుత్వానికి అందజేసింది

కొరియా యుద్ధం తొలి వార్తలు

దక్షిణ కొరియన్ సేనలు మంచూరియా సరిహద్దు చేరినవట

టోకియో అక్టోబర్ 26—

దక్షిణ కొరియన్ సైనికులు మంచూరియా సరిహద్దును సమీపించారని, కొరియాలోని అష్టమ అమెరికన్ సైనిక కార్యాలయంవారు నేటిరాత్రి ప్రకటించారు

ఆరవ దక్షిణ కొరియన్ డివిజన్‌కు చెందిన ఒక దళం చోసానునుంచి ఉత్తరదిశగా కదిలి, యాలూనది దక్షిణతీరాన్ని చేరుకున్నదని అమెరికన్ ప్రకటనలో ఉదహరించబడింది ఉత్తర కొరియా, మంచూరియాల మధ్య యాలూనది సరిహద్దు. దక్షిణ కొరియన్‌లను ఉత్తర కొరియన్‌లు ప్రతిఘటించనే లేదట

మంచూరియా సరిహద్దును దక్షిణకొరియన్‌లు చేరుకోడానికి పూర్వం వారు 5000 మంది చైనీస్ కమ్యూనిస్టులను తారసిల్లినా రనేవార్త టోకియోలో ఇప్పటికీ ధ్రువపడలేదు

చైనీస్ కమ్యూనిస్టులు మంచూరియా సరిహద్దు పొడవునా చేర్చబడ్డారంటూ గత 24 గంటలలో టోకియోలో విపరీతంగా వదంతులు బయలు దేరాయి

'మంచూరియా సరిహద్దునుదాటి 20,000 మంది చైనీస్ కమ్యూనిస్టులు ఉత్తరకొరియాలో ప్రవేశించారు' అంటూ వచ్చినవార్తపై ఒక అమెరికన్ సైనికోద్యోగి వ్యాఖ్యానంచేస్తూ ఇటువంటివి 50 వార్తలు వచ్చాయి దీనిని కూడా నమ్మజాలము అని స్పష్టంచేశాడు

చోసాన్ పట్టణం యాలూనదికి కొలది మైళ్ళ దక్షిణాన విన్న దక్షిణకొరియన్‌లు వశపరుచుకున్న కోజాంగ్ పట్టణానికి 17 మైళ్ళ ఉత్తరాన వుంది

కొరియా యుద్ధం ప్రారంభమైన సరిగా నాలుగు నెలల ఒక రోజు తరువాత దక్షిణ కొరియన్‌లు మంచూరియా సరిహద్దును నేటిసాయంత్రం 6-50 నిమిషాలకు చేరుకున్నారు

యాలూనది దక్షిణ తీరాన్ని చేరుకొనడానికి పూర్వం వారు జరిపిన 20 మైళ్ళ తుది పురోగమనంలో ఉత్తర కొరియన్‌లు ప్రతిఘటించినట్లు ఒక వార్త తెల్పుతున్నది

సరిహద్దును చేరుకోగానే వారు రేడియోద్వారా సోల్ నగరానికి తమ విజయం వార్తను ఎంపారు సరిహద్దును చేరుకోడానికి పూర్వం దక్షిణకొరియన్‌లు వశపరుచుకున్న చోసాన్ పట్టణం, ప్యాంగ్‌యాంగ్‌కు ఉత్తరాన 120 మైళ్ళలో మంచూరియన్ నగరం ముక్డెన్‌కు 150 మైళ్ళలో వుంది

ఆరవ దక్షిణ కొరియన్ డివిజన్‌కు చెందిన అగ్రదళాలు సరిగా ఏ ప్రాంతంలో వున్నవో కనిపెట్టి రావలసిందని అష్టమ అమెరికన్ సైనిక కార్యాలయంవారు పర్యాలోకన విమానాలను పంపారు దక్షిణ కొరియన్ అగ్రదళాలుగల ప్రాంతంలో వాతావరణం దారుణంగా వున్నదట

మిత్రరాజ్య సైనికుల వశమైన ఉత్తరకొరియన్ రాజధాని ప్యాంగ్‌యాంగ్‌లో నేడుమంచుకురిసింది మరి ఉత్తరాన మంచు ఇంకా విపరీతంగా కురుస్తున్నదట

నేడొక అమెరికన్ సైనికకార్యాలయప్రతినిధి యిలా అన్నాడు:

'బ్రిటిష్ ఆస్ట్రేలియన్ సైనికులను పాక్చన్ వద్ద ఉత్తర కొరియన్‌లు చిన్న చెదురుగా ప్రతిఘటించారు రెండుగంటలసేపు పోరు సాగినపిదప ఉత్తర కొరియన్ ప్రతిఘటన పటాపంచలైపోయింది.'

పాక్చన్ పట్టణం సినాన్జుకు ఉత్తరానవున్నది బ్రిటిష్ సైనికులవెనుక వెనుతున్న 24 వ అమెరికన్ డివిజన్ సైనికులను ఉత్తర కొరియన్‌లు ప్రతిఘటించలేదు

తూర్పుతీరంలో పురోగమనం సాగిస్తున్న దక్షిణకొరియన్ కాపిటల్ డివిజన్ సైనికులు, హాంగ్‌నామ్‌కు ఉత్తరాన 30 మైళ్ళలో వున్నారంటూ ఇంతకుముందు వచ్చిన వార్తల విమ్మట మరేసమాచారం రాలేదు

మిత్రరాజ్య విమానాలు ఇప్పుడు కొరియా సరిహద్దులోపల దాడులు జరుపవలసిన పనిలేదట

కొరియా అంతటా చెదురుగావున్న ఉత్తర కొరియన్‌లను పట్టుకోడానికి చిన్న స్వల్పంగా సంఘర్షణలు జరిగాయి చంగ్‌జిన్, కాంగ్యే సన్‌చన్ మున్నగు ప్రాంతాలలో ఇప్పటికీ గల తగినంతమంది ఉత్తర కొరియన్‌లు శరణాగతి కావలసిందని హెచ్చరిస్తూ మిత్రరాజ్య విమానాలు కరపత్రాలను వెదజల్లాయి

ఉత్తరకొరియాకు దక్షిణ కొరియన్ అధికారులు

ఇప్పటికే వెడుతూనే వున్నారట

సోల్, అక్టోబర్ 24—

ఉత్తర కొరియాలోకి దక్షిణ కొరియన్ సివిల్ అధికారులను దక్షిణ కొరియన్ ప్రభుత్వం ఇప్పటికే ఎంపుతూనే వున్నది కాని సైనికాధికారుల హోదాపై వారికి సహాయంగా మాత్రమే వీరిని ఎంపుతున్నామని దక్షిణ కొరియన్ ప్రభుత్వం అంటున్నది

ప్రెసిడెంట్ సింగ్మన్‌రీ మెకార్థర్ ప్రతినిధి జనరల్ వాల్టన్ వాకర్‌లకు ఈ మధ్య జరిగిన సంభాషణలఫలితంగా దక్షిణకొరియన్ ప్రభుత్వం తన తొలి ధోరణిని మార్చుకున్నట్లు భావించబడుతున్నది ఉత్తరకొరియాపై తన ప్రభుత్వానికి అధికారంకలదనీ, అందుచేతనే అధికారులను అక్కడకు ఎంపుతున్నామనీ సింగ్మన్ రీ ఇంతకు పూర్వం ప్రకటించాడు

మంచూరియా సరిహద్దుకు అమెరికన్‌లు వెళ్ళరని

ట్రూమన్ స్పష్టీకరణ

వాషింగ్టన్, అక్టోబర్ 26—

'మంచూరియా సరిహద్దువరకు ఉత్తర కొరియాను దక్షిణ కొరియన్ సైనికులు ఆక్రమించగలరని నేను అనుకుంటున్నాను' అని ప్రెసిడెంటు ట్రూమన్ నేడు ప్రకటించాడు

తను ప్రతివారం జరిపే జర్నలిస్టుల గోష్ఠిలో ట్రూమన్ ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ పై విధంగా అన్నాడు.

ప్రెసిడెంటు ట్రూమన్ ఇంకా క్రిందివిధంగా వివరించాడు:

మంచూరియాతో గల ఉత్తర కొరియా సరిహద్దును దక్షిణ కొరియన్ సైనికులు తమ స్వాధీనంలో వుంచుకోగలరు అమెరికన్ సైనికులు సరిహద్దుకు మాత్రం వెళ్ళరు

మరొక ప్రశ్నకు ట్రూమన్ సమాధానమిస్తూ యిలా అన్నాడు:

'రష్యాలో యాటంబాంబుశక్తి పరిశోధన సందర్భంగా గత సంవత్సరం సెప్టెంబర్ 23 వ తేదీన ఒప్పు మరెప్పుడు ప్రేలుడు జరుపబడినట్లు నాకు తెలియదు

జపాన్‌పై గత యుద్ధం చివరి రోజులలో యాటంబాంబులు ప్రయోగించ బడగలవని జనరల్ మెకార్థర్‌కు ముందుగా తెలియదు యాటంబాంబులను ప్రయోగించ వలసిందని నేను ఉత్తరువు యిచ్చిన తరువాతనే మెకార్థర్‌కు తెలిసింది'

వచ్చే శీతాకాలంలో పశ్చిమ యూరప్‌కు రష్యావల్ల ప్రమాదం రాగలదని అమెరికా భావించడం లేదని, ఒక డచ్ విలేకరి ప్రశ్నకు ట్రూమన్ సమాధాన మిచ్చాడు

అమెరికన్ ఫైటర్ విమానం కూల్చివేత

చైనావైపునుంచి జరిగిన శతఘ్ని కాల్పుల ఫలితం

వాషింగ్టన్, అక్టోబర్ 25—

నిన్న ఒక అమెరికన్ విమానంపై కాల్పులు జరిగిన ఫలితంగా పైమానికుడు తన విమానాన్ని యెల్లో సముద్రంలో దించాడు వెంటనే ఒక మిత్రరాజ్యనౌక అతడిని పైకితీసింది

ఈ అమెరికన్ విమానంపై శతఘ్నికాల్పులను మంచూరియానుంచి చైనీస్ కమ్యూనిస్టులు చేసి వుండవచ్చు ఇంతకంటె వివరాలేవీ తెలియ రాలేదని ఒక అమెరికన్ సైనిక కార్యాలయ ప్రతినిధి అన్నాడు (యు పి ఏ)

ఉత్తర కొరియన్‌లకు చైనీస్ కమ్యూనిస్టు సాయం లభించిందని ... అమెరికన్ సైనిక కార్యాలయ ప్రతినిధి ... న్యూయార్క్ రేడియో బ్రాడ్‌కాస్ట్ ఒంది

యూరప్ రక్షణకు ప్రత్యేక సైన్యం

ప్రభుత్వ పథకానికి పార్లమెంటు ఆమోదం

పారిస్ అక్టోబర్ 26—

పశ్చిమ యూరప్ రక్షణకు ప్రత్యేకంగా సైన్యాన్ని నిర్మించాలన్న ప్రభుత్వ తీర్మానాన్ని ఫ్రెంచి పార్లమెంట్ నేడు ఆమోదించింది ఈ పథకానికి అనుకూలంగా 349 మంది, వ్యతిరేకంగా 235 మంది వోటు వేశారు

ప్రభుత్వ తీర్మానం రెండు భాగాలుగా పార్లమెంటులో ప్రతిపాదించబడింది ప్రధాన రాజకీయపక్షాలకు అంగీకారయోగ్యం కాగల తీర్మానాన్ని సిద్ధంచెయ్యడం నిమిత్తం చర్చ రెండు రోజులపాటు వాయిదా వెయ్యబడింది

ప్రత్యేకంగా కొత్త జర్మన్ సైన్యాన్ని నిర్మించరాదని జర్మన్ సైనికోద్యోగులను నియమించరాదని సూచించబడిన తీర్మానంలోని రెండవ భాగానికి పార్లమెంటు సభ్యులలో 402 మంది అనుకూలంగాను 168 మంది వ్యతిరేకంగాను వోటు వేశారు

ఆ తర్వాత తీర్మానానికి మొత్తంమీద 349 మంది అనుకూలంగాను 235 మంది వ్యతిరేకంగాను వోటువెయ్యడం జరిగింది

మంగళవారంనాడు తాను ప్రకటించిన ప్రణాళికలోని ప్రధాన సూత్రలకు అట్లాంటిక్ రాజ్యాలు ఆమోదించాలని పక్షంలో జర్మన్ సైన్య పునర్నిర్మాణానికి ఫ్రాన్సు అంగీకరించబోదని ప్రధాని రెనీ ప్లెవిన్ పార్లమెంట్‌లో పేర్కొన్నాడు

ప్రభుత్వపథకంపై కొనసాగిన చర్చకు ప్రధాని ప్లెవిన్ సమాధానమిస్తూ యూరప్ రక్షణలో జర్మనీ పాలొనడం విషయమై మూడు షరతులను పాటించాలని అన్నాడు.

మొదటిది: బొగ్గు ఉక్కు పంపిణీ ఒడంబడికపై ముందుగా సంతకాలు జరగాలి,

రెండవది: యూరప్ రక్షణకు ఒక మంత్రి నియమించబడాలి

మూడవది: ఈ రక్షణ మంత్రి యూరప్ అసెంబ్లీకి ప్రతినిధిగా వ్యవహరించాలి

ఫ్రెంచి ప్రణాళిక నిర్వహణ అసంభవం

డచ్ మంత్రిప్రకటన

న్యూయార్క్, అక్టోబర్ 26—

అఖిల యూరపియన్ రాజ్యాల ప్రభుత్వంక్రింద సమష్టి యూరపియన్ సైన్యనిర్మాణానికి ఫ్రాన్సు ప్రతిపాదించిన ప్రణాళికను నెరవేర్చడం రాజకీయ కారణాల వలన 'అసంభవ' మని నెదర్లెండ్స్ సైనికా యుద్ధకాలమంత్రి మిస్టర్ హెండ్రిక్ లారెన్టినస్ షోకబ్ అన్నాడు.

జర్మనీ ఆయుధ పునర్నిర్మాణం ఆవసరం కనక దానికి తాను అమోదిస్తానని కూడా మిస్టర్ షోకబ్ అన్నాడు.

నాలుగైదేళ్లవరకు రష్యా యుద్ధానికి దిగకపోవచ్చునట

పశ్చిమ యూరప్ రక్షణకు 50 నుంచి 55 వరకు సైనికదళాలు, 3,000 నుంచి 5,000వరకు విమానాలు అవసరమని అంతర్జాతీయ వ్యవహారాలను పరిశీలించే బ్రిటిష్ రాయల్ ఇన్‌స్టిట్యూట్ వారు నియమించిన పరిశీలకసంఘం నేడు లండన్‌లో ప్రకటించింది

ఈ అనధికార సంస్థకు చెందిన పరిశీలక సంఘం 'ప్రచ్ఛన్న యుద్ధంలో రక్షణ' అనే శీర్షికపై తయారుచేసిన నివేదికలో ఈ విధంగా పేర్కొన్నది:

యూరప్‌లోను, మధ్య ప్రాచ్యంలోను ఆసియాలోను కమ్యూనిస్టులలోను దీర్ఘమైన సంఘర్షణ కొనసాగించడానికి స్వతంత్ర రాజ్యాలు సిద్ధపడాలి

వచ్చే నాలుగైదు సంవత్సరాల వరకు రష్యా ఎట్టి దురాక్రమణ యుద్ధానికి దిగకపోవచ్చు అయితే ప్రచ్ఛన్న యుద్ధంమట్టుకు కొనసాగుతూనే వుండగలదు

"మరొకయుద్ధం అనివార్యమని ఆయుద్ధంకొనసాగించ లేకుండా కేపిటలిస్ రాజ్యాలను దుర్బలం చెయ్యడమే కమ్యూనిస్టుల ప్రచ్ఛన్న యుద్ధ లక్ష్యం

ప్రచ్ఛన్నయుద్ధం విఫలమయ్యేపక్షంలోనే రష్యా రాజీకి సిద్ధపడి సహకరించవచ్చు అప్పుడే మరొక ప్రపంచయుద్ధం నివారించబడగలదు కూడా."

పశ్చిమ జర్మనీకి ఫెడరల్ పోలీసు దళం

ఫెడరల్ పోలీస్‌దళాన్ని నిర్మించడానికి అవసరపరిస్థితులలో 11 పశ్చిమజర్మన్ రాష్ట్రాల పోలీస్‌లు 90,000 మందిని సమీకరించడానికి వీలుగాపశ్చిమ జర్మనీ పార్లమెంట్ తొలినిర్ణయాలను చేసింది

సోషల్‌డిమోక్రాటిక్ ప్రతిపక్షం ఈ సందర్భాన కొన్ని సవరణలను ప్రతిపాదించింది

అపరాధాల విచారణకు ప్రత్యేకంగా ఒకన్యాయస్థానాన్ని ఏర్పాటు చెయ్యడానికి కూడా పశ్చిమ జర్మనీ పార్లమెంటు నేడు నిర్ణయించింది

రష్యాలోని జర్మన్ ఖైదీలు

బాన్, అక్టోబర్ 26—

ఇప్పటికి రష్యాలో ఖైదీలుగా మ్రగ్గుతున్న వేలాది స్త్రీ పురుషులను పిల్లలను జర్మనీకి తిరిగి పంపివేయవలసినదిగా కోరుతూ తాము చేసే ప్రతిపాదనను సమర్థించవలసినదని ప్రపంచంలోని స్వతంత్ర రాజ్యాలను కోరుతూ పశ్చిమ జర్మనీ పార్లమెంటు నేడు ఒక విజ్ఞాపన చేసింది

జర్మన్ యుద్ధ దోషుల శిక్షలను తగ్గించినందుకు బ్రిటన్, అమెరికాలు యుద్ధ ఖైదీలను జర్మనీకి తిరిగి పంపించివేసినందుకు యూగోస్లావియాను చాన్సెలర్ ఎడెన్యువర్ అభినందించాడు

రష్యాకు అమెరికా సమాధాన మివ్వవచట

వాషింగ్టన్ అక్టోబర్ 26—

పశ్చిమ జర్మనీలో ప్రత్యేక సైన్య నిర్మాణ ప్రయత్నాన్ని తాను సహించబోనంటూ రష్యా ఇటీవల అందజేసిన ఆక్షేపణను అమెరికన్ విదేశాంగ శాఖ ముప్పదాళలా చెయ్యగలదనీ, యూరప్ సైన్య నిర్మాణం విషయమై ఫ్రాన్సు చేసిన సూచనకు అమెరికా ఇంకా జవాబివ్వలేదని యునైటెడ్ స్టేట్స్ ప్రభుత్వోద్యోగులు అన్నారు

జర్మనితో యుద్ధ పరిసితి

సాధ్యమైనంత త్వరలో జర్మనీ దేశాల మధ్య యుద్ధపరిసితి తొలగిగేటు ప్రకటించ బడగలదని కెనెడియన్ ప్రభుత్వం నేడు ప్రకటించింది.

'యాంటీ—యాటం' మాత్రలు

లండన్ అక్టోబర్ 26—

యాటంబాంబుల దాడి జరిగినప్పుడు వెలువడే రేడియో ధార్మిక కిరణాల ప్రభావానికి గురియైనవారికి రక్షణ ఇవ్వగల 'మాత్రలను బెర్క్‌షైర్‌లోని హార్వెల్ పరమాణుశక్తి పరిశోధనాగారంలోని వైజ్ఞానికులు తయారు చేశారు

అనేక రకాల పదార్థాల రసాయనిక లక్షణాలు ఇక్కడ, ఇందుకోసం సమగ్రంగా పరిశీలింపబడడమే కాకుండా కొంత వరకు రక్షణ కలిగించగల మాత్రలుకూడా తయారు చేయబడినవి

వైద్యశాస్త్రంలో పరిశోధనలకు నోబెల్ బహుమానం

ఇద్దరు అమెరికన్‌లకు ఒక స్విస్ డాక్టర్‌కు

స్టాక్‌హోమ్ అక్టోబర్ 26—

శరీరశాస్త్రం వైద్యశాస్త్రంలో విశిష్టమైన కృషి చేసినందుకు ప్రతిఏటా ఇవ్వబడే నోబెల్ బహుమానం ఈ ఏడాది ఇద్దరు అమెరికనులకు ఒక స్విస్‌కు కలిపి సంయుక్త బహుమానంగా ఇవ్వబడింది

ఈ ముగురిలో ఎవ్వరో ఒకరిని ఎన్నుకోవడానికి బహుమాన నిర్ణేతలు రోజులా ప్రయత్నించారు కాని ఒక నిర్ణయానికిరాలేక చివరకు ముగ్గురికీ ఇవ్వడానికే నిర్ణయించారు.

అమెరికాలో రోచెస్టర్‌లోని మేయో క్లినిక్‌కు చెందిన డాక్టర్ ఎడ్వర్డు కెండాల్, డాక్టర్ ఫిలిప్ యస్ హెంచ్, స్విట్జర్లండుకు చెందిన ప్రొఫెసర్ టాడెస్ రీచెన్‌కు ఈ సారి ఈ బహుమానం ఇచ్చినట్లు ప్రకటించబడింది

కాబూల్-కరాచీ వివాదం

పరిష్కారానికి బ్రిటన్ ప్రయత్నాలు

(మన విలేకరి)

న్యూఢిల్లీ అక్టోబర్ 26—

పాకిస్తాన్ ఆఫ్ఘనిస్తానుల మధ్య చెలరేగుతున్న ప్రచారయుద్ధాన్ని విరమింప చేయడానికి బ్రిటిష్ ప్రభుత్వం పూనుకున్నదని అభిజ్ఞ వర్గాలనుంచి తెలుస్తున్నది ఈ సందర్భంలో సరిహద్దు జాతులలో విశేష ప్రచారంపొందిన పఖ్తూనిస్తాన్ ఉద్యమాన్ని ఆఫ్ఘనిస్తాన్ బలపరుస్తున్న సంగతి పాఠకులకు విదితమే

ఇది ఇలావుండగా పఖ్తూనిస్తాన్ ఉద్యమంతో సంబంధం కల పఠానులందరిని అణచివేయడానికి పాకిస్తాన్ ప్రయత్నంచేస్తూ ఆ వంకమీద ఖాన్ సోదరులను మరి పెక్కుమంది రెడ్‌షర్టు వాలంటీర్లను డిటెయిన్ చేసింది

ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్‌ల మధ్య నానాటికి తీవ్రతరమవుతున్న ప్రచారయుద్ధాన్ని ముగింపు చేసుకోవలసిందని ఉభయదేశాలపై రాజకీయంగా ఒత్తిడి తీసుకురావడం జరిగింది కాని మొన్నమొన్నటివరకు డురాండ్ శ్రేణికి ఇవ్వలివైపు బ్రిటిష్ ప్రభుత్వం వారసురాలుగా పాకిస్తాన్‌నే బ్రిటన్ సమర్థిస్తూ వుండేది ఈ సందర్భంలో పాకిస్తాన్ వైఖరిని సమర్థిస్తూ బ్రిటిష్ పార్లమెంటులో ప్రభుత్వం కొన్ని ప్రకటనలుకూడా చేసింది పాకిస్తాన్ కోరికపై ఇరాన్ షా జోక్యం కలిగించుకున్నప్పటికీకూడా ఆఫ్ఘనిస్తాన్ తన పట్టుదలను ఏమీ సడలించుకో లేదు

ఈ సందర్భంలో పఖ్తూనిస్తాన్ ఉద్యమం ఈ నాటిదికాదని, బ్రిటిష్ వారి నాటినుంచి వున్నదని ఆఫ్ఘనిస్తాన్ వాదిస్తున్నది

అంతర్జాతీయ పరిస్థితుల ప్రాబల్యం వల్ల ఆఫ్ఘనిస్తాన్‌పై నానాటికి రష్యావలుకుబడి హెచ్చు కావడం వల్ల పాక్-ఆఫ్ఘన్ వివాద పరిష్కారం కోసం బ్రిటిష్ ప్రభుత్వం స్వయంగా కృషి చేయడం ప్రారంభించింది అందుకోసమే ఇప్పుడు కాబూల్‌లో ఉన్నతస్థాయిని రాయబారాలు జరుగుతున్నవి

ఈ సందర్భంలో న్యూఢిల్లీలోని ఆఫ్ఘన్ రాయబారి డాక్టర్ నజీబుల్లాఖాన్, బ్రిటిష్ డిప్యూటీ కమిషనర్ మిస్టర్ ఫ్రాంక్ రాబర్ట్సు గతవారంలో కాబూల్‌కు వెళ్లినట్లు భావించబడుతున్నది

డాక్టర్ రాల్ఫ్‌బంచ్

హార్వర్డ్ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్‌గా నియామకం

మసాచూసెట్స్ అక్టోబర్ 25—

పాలస్తీనాలో మిత్రరాజ్యసమితి మధ్యవర్తి డాక్టర్ రాల్ఫ్‌బంచ్ హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో గవర్నమెంటు ప్రొఫెసర్‌గా నియమించబడ్డట్టు నేడు ప్రకటించబడింది

ఈ విశ్వవిద్యాలయం చరిత్రలో ఈ ఉద్యోగానికి నియమించబడ్డ తొలి నీగ్రో ఈయనే నోబెల్ శాంతి బహుమానం పొందిన డాక్టర్ బంచ్ ప్రస్తుతంలో మిత్రరాజ్యసమితి ట్రస్టీషిప్ కౌన్సిల్‌కు సీనియర్ డైరెక్టర్.

మరొక మిత్రరాజ్య సంస్థ సభకు రష్యా హాజరు

—వాకౌట్ జరిపిన తొమ్మిది నెలలకు

లేక్‌సక్సెస్, అక్టోబర్ 26—

తొమ్మిది మాసాలపాటు బహిష్కరించిన పిమ్మట అగ్రరాజ్య పంచకం సైనికోద్యోగుల సంఘ సమావేశానికి రష్యా నేడు తిరిగి హాజరైంది

అంతర్జాతీయ సైన్య నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చెయ్యడమే ఈ సంఘం బాధ్యత దీనిలో బ్రిటన్, అమెరికా రష్యా ఫ్రాన్సు నేషనలిస్ట్ చైనాలకు సభ్యత్వం కలదు

అంతర్జాతీయ సైన్యానికి ఈసంఘంలో సభ్యత్వం కల ప్రతిరాజ్యం సమానంగా సైనిక దళాలను సమకూర్చవలసి వున్నందున రష్యా వాకౌట్ మూలంగా సంఘం కార్యకలాపాలలో ప్రతిష్టంభన ఏర్పడి వున్నది

మిత్రరాజ్యసమితికి ప్రత్యేక సైన్యాన్ని సమకూర్చడం సమస్యను పరిష్కరించడం నిమిత్తం దర్చలను పునః ప్రారంభించవలసినదిగా అగ్రరాజ్యపంచకం సైనికోద్యోగుల సంఘాన్ని కోరుతూ మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘం ఇటీవలనే ఒక తీర్మానాన్ని ఆమోదించింది

ఈ తీర్మానాన్ని రాజకీయ సంఘం ప్రతిపాదించినది రష్యా సూచనపైనే కూడా

నేను కూడా అయిదు అగ్రరాజ్యాల సైనికోద్యోగుల సంఘసమావేశంలోను నేషనలిస్ట్ చైనా ప్రతినిధివుండడానికి సోవియెట్ ప్రతినిధి ఆక్షేపించాడు

"అప్రతిష్ఠాకరమైన కోమిన్‌టాంగ్ ప్రతినిధి" అని సోవియెట్ సభ్యుడు పేర్కొన్నాడు

ఏమైనప్పటికి ఇటుపైన ప్రతి సమావేశానికి రష్యా హాజరౌతూ వుండగలదని ఆయన అన్నాడు తరువరి సమావేశం వాయిదా వేయబడింది.

అఖిల జర్మని రాజ్యాంగ నిర్మాణ సంఘం

ప్రాగ్ ప్రతిపాదనకు అచిసన్ తిరస్కృతి

వాషింగ్టన్, అక్టోబర్ 25—

తాత్కాలిక అఖిల జర్మనీ ప్రభుత్వ స్థాపనను పొలభ్యం చేసే నిమిత్తం ఒక రాజ్యాంగ చట్ట నిర్మాణ సంఘాన్ని నియమించాలని సోవియెట్ కూటమిలోని రాజ్యాలు చేసిన ప్రతిపాదనను, అమెరికన్ విదేశాంగమంత్రి అచిసన్ త్రోసిపుచ్చాడు

జర్మనీ రాజ్యాంగ చట్టనిర్మాణ సంఘాన్ని నియమించాలనీ, దానిలో తూర్పు పశ్చిమ జర్మనీలకు సమాన ప్రాతినిధ్యం వుండాలనీ తూర్పు యూరప్ రాజ్యాల విదేశాంగమంత్రులు గత శనివారం ప్రాగ్‌లో సమావేశం జరిపిన పిమ్మట ప్రకటించారు

"తూర్పు జర్మనీలో బందీలుగా వున్న 180 లక్షల మంది జర్మన్‌లకు", పశ్చిమ జర్మనీలో వున్న 470 లక్షల మంది స్వతంత్ర ప్రజలతో సమాన ప్రాతినిధ్యం వుండాలనడం ప్రధాన ప్రజాస్వామిక సూత్రాలకే విరుద్ధమని అచిసన్ విమర్శించాడు.

జపాన్ శాంతి సంధికి సన్నాహాలు

డ్యూలెస్‌తో అచిసన్ చర్చ

వాషింగ్టన్, అక్టోబర్ 25—

జపాన్ శాంతిసంధి పరిష్కారానికి జరగవలసిన ఏర్పాట్లనుగురించి విదేశాంగశాఖ రిపబ్లికన్ సలహాదారు మిస్టర్ జాన్‌ఫాస్టర్ డ్యూలెస్‌తో సంభాషించారని యునైటెడ్‌స్టేట్స్ విదేశాంగ మంత్రి మిస్టర్ డీన్ అచిసన్ నేడు అన్నాడు

అయితే ఈ సన్నాహాల పరిణామంపై తాను ఎట్టి వ్యాఖ్యానాన్ని చెయ్యజాలనన్నాడు

తమ రక్షణ సన్నాహాలను సమన్వయించడం విషయమై అవలంబించదగు విధానాన్ని గురించి అమెరికా కెనడాల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగినవని ఈ సందర్భంలో ఒడంబడికపై రేపు సంతకాలు జరుగగానే ఆ ఉత్తర ప్రత్యుత్తరాలు ప్రకటించబడగలదని మిస్టర్ అచిసన్ అన్నాడు.

పాకిస్తాన్ రాజ్యాంగం ప్రాతిపదికల నివేదికను విమర్శిస్తూ అవామీ ముస్లింలీగ్ కార్యదర్శి మిస్టర్ కాంసర్ హుక్కు ఒక ప్రకటన చేసినట్లు ఢాకా వార్త

శీఘ్రంగా పాలస్తీనా వివాద పరిష్కారం

ఆరబ్-యూదు చర్చలకు సామరస్య సాధక సంఘం సూచన

లేక్‌సక్సెస్, అక్టోబర్ 25—

తమవివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి మిత్రరాజ్యసమితిఆధ్వర్యంలో వెంటనే చర్చలను జరపవలసినదిగా ఆరబ్‌లకు యూదీయులకు జనరల్ అసెంబ్లి ఆదేశించవలెనని మిత్రరాజ్యసమితి నియమించిన పాలస్తీనా సామరస్య సాధకసంఘం నేటిరాత్రి సిఫారసుచేసింది

ఇజ్రాయల్‌పై ఆర్థిక దిగ్బంధన

ఇజ్రాయల్‌పై తాము కొనసాగిస్తున్న ఆర్థిక దిగ్బంధనను తీవ్రం చెయ్యడానికి అరబ్ రాజ్యాలు యోచిస్తున్నవని, ఈ సందర్భాన అరబ్ లీగ్ త్వరలోనే కొన్ని నిర్దిష్ట ప్రతిపాదనలను సిద్ధం చెయ్యగలదని బాగ్దాదులోని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు



తయారుచేయు వారు
దీ ఈస్ట్ ఏషియాటిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, మద్రాసు.
EAC 17 TG

జర్మనీవారిచే తయారుచేయబడిన 10 ఔన్సుల బాటిల్సు కొద్దిగనే యున్నవి


సోడానీటి వ్యాపారమునకు కావలసిన మీఅవసరాలన్నింటికి —
ఏనుగ మార్కు గట్టి చేతిమిషన్లు, విడి భాగములు, ఎసెన్సులు, సాక్రిన్, కలర్లు గ్యాస్‌సిలెండర్లు సింథటిక్ మరియు నూనెవస్తువులు టోకుగాను, చిల్లరగాను నరసమైన వెలలకు దొరకును.
★
సోల్ ఏజంట్లు:
ది సర్దార్ కార్బానిక్ గ్యాస్ కంపెనీ లిమిటెడ్
★
వివరములకు వ్రాయుడు:
ఓధవ్‌జీ లోవ్‌జీ & కంపెనీ
114-బి, ప్రిన్‌సెస్ వీధి, బొంబాయి 2
ఫోను: 21464 తంతి: హ్యామోల్

కాలిన గాయములు, కోతలు, వ్రణములు..
బర్నాల్ శాంతపరచును మరియు ఇది ఒక అంటిసెప్టిక్ అంజనము, పుండ్లను గుణముచేయు త్వరితముగా కుదుర్చుటకు సహాయపడును కంటికి సురక్షితమైన అంజనము ఒక ట్యూబ్‌ను ఎల్లప్పుడు మీ దగ్గర ఉంచుకొనండి
బర్నాల్‌ను పూయండి
-అది త్వరగా కుదుర్చును

దానిని మీరు నమ్మవచ్చును-అది బూట్స్‌వారిచే తయారుచేయబడినది

ఆస్త్మా, రొంప, బ్రోంకైటీస్...
రెజెసాన్ ఆస్త్మా నివారిణి యొక్క ఉపశమనముచేసే పొగ ఆస్త్మాయొక్క బాధకరమైన లక్షణములను త్వరితముగా నివారణచేయును. గొంతునొప్పి, దగ్గు, జలుబు మరియు ఇతర రొమ్ము బాధలకుకూడ ఇది దివ్యమైనది
త్వరగా శ్రమనివారణమును పొందుటకు

పొడిని కాల్చండి ఉపశమనముచేసే దాని పొగను లోపలకు పీల్చండి

B.LOM.16163.TL

పంచదారచెరకు ఉత్పత్తి హెచ్చింపు

ప్రభుత్వం నిర్ణయం

మద్రాసు అక్టోబర్ 27—

చెన్నరాష్ట్రంలో పంచదార చెరకు ఉత్పత్తిని కనీసం నూటికి 20 వంతులకైనా హెచ్చించే తలంపుతో రాష్ట్రంలో నాలుగు కేంద్రాలలో చెరుకు పంటను గురించి ఆధునిక శాస్త్ర పరిశోధనలను రైతులకు ఎరిగించేందుకై ప్రచారక శాఖలను మద్రాసు ప్రభుత్వం నెలకొల్పదలచింది.

సర్కారు జిల్లాలలో సామర్లకోట, రాయలసీమలో హోస్పేటలలో చెరివకటి, దక్షిణాదిన రెండు ప్రచారక శాఖలు నెలకొల్పబడగలవు

పల్లెలలోని పాఠశాలల అభివృద్ధి

విద్యా వారోత్సవ సందర్భంలో గవర్నర్ ఉద్బోధ

మద్రాసు అక్టోబర్ 26—

20 వ విద్యా వార్షికోత్సవానికి నేటి సాయంకాలం మ్యూజియం థియేటరులో (చెన్నపురి) గవర్నర్ భావనగర్ మహారాజా ప్రారంభోత్సవం చేశారు మద్రాస్ టీచర్స్ గిల్డ్ ఏర్పాటు చేసిన ఈ వుత్సవానికి భావనగర్ మహారాజా మంత్రి శ్రీ కె మాధవమీనన్, శ్రీ ఎ వి షెట్టిగారలు డాక్టర్ ఆర్ ఎమ్ అలగప్ప చెట్టియార్ ప్రముఖ విద్యావేత్తలు హాజరయినారు

భావనగర్ మహారాజా తన ప్రసంగంలో పల్లెపట్టులలోని పాఠశాలల గురించి ప్రస్తావించి చాలా చోట్ల వాటి నిర్వహణ సంతృప్తికరంగా లేదని ఆటస్థలాలు పఠనాలయాలు బొత్తిగా లేవని అన్నారు పాఠశాలలను ఆకర్షవంతం చేసి పిల్లలను పాఠశాలలకు పంపడంవల్ల చాలా ప్రయోజనాలు కలవని వారి తలి దండ్రులు విశ్వసించేటట్లు చేస్తే తప్ప నిర్బంధ ప్రాథమిక విద్య అమలు వరచి ప్రయోజనం వుండదని కూడా అన్నారు

ప్రతి పాఠశాలకు మంచి ఆవరణ తోట ఆటస్థలం విధిగా వుండాలని వక్కాణిస్తూ వీటిని ఏర్పాటు చెయడానికి యజమానులు అధికారులు పూనుకోవాలని ఉద్బోధించారు

దక్షిణ భారత ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు శ్రీ ఎస్ నటరాజన్ వందన సమర్పణతో నేటి సమావేశం సమాప్తమైనది

కమ్యూనిస్టుల విడుదల

మద్రాసు, అక్టోబర్ 26—

కమ్యూనిస్టుపార్టీతో సంబంధాలను పూర్తిగా త్రెంచివేసుకున్నట్టు ఈ క్రిందివారు హామీ యిచ్చినందున వారిని విడుదల చేసినట్టు నేడు ప్రకటించబడింది శ్రీ బజ్జంకి బ్రహ్మచారి, ఉలి రత్నాచారి (కృష్ణాజిల్లా)

నేపాల్‌లో ప్రజోద్యమం

తుది నిర్ణయానికై త్వరలో సమావేశం

లక్నో, అక్టోబర్ 27—

నేపాల్‌లో ప్రజోద్యమం ప్రారంభించే విషయమై ఒక నిర్ణయానికి రావడానికిగాను వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నేపాల్ నాయకుల సమావేశాన్ని వచ్చే శీతకాలంలో జరుపనున్నావని నేపాల్ కాంగ్రెస్ అధ్యక్షుడు రెగ్మి ప్రకటించాడు

ఉల్లిపాయల ఎగుమతి

మద్రాసు అక్టోబర్ 26—

ఉల్లిపాయల వర్తకుల సంఘం తరపున నేడొక రాయబారవర్గం సివిల్ సప్లయిల శాఖ డైరెక్టర్ శ్రీ యస్ వి అరుణాచలంగారిని కలుసుకొని చెన్నరాష్ట్రంనుంచి ఉల్లిపాయల ఎగుమతి కోటాను పెంచవలసిన ఆవశ్యకతను వివరించింది

రాయబారవర్గం చెప్పినదానిని పరిశీలించగలనని శ్రీ అరుణాచలం వాగ్దానం చేశారు

చేనేత పరిశ్రమపై అమ్మకం పన్ను

మినహాయించాలనే సూచన: సలహాసంఘం పరిశీలన

మద్రాసు, అక్టోబర్ 25—

అమ్మకంపన్ను సలహా సంఘంవారు నేడు సెక్రటేరియట్‌లో ఆర్థికమంత్రి శ్రీ బి గోపాలరెడ్డిగారి అధ్యక్షతన సమావేశమైనారు

సమావేశంలో మొదట వెండి బంగారు వర్తకులపై విధించబడుతున్న లైసెన్సు రుసుం తగ్గించాలనే సమస్యపై కొంతవరకు చర్చించారు ప్రస్తుతం ఈ లైసెన్సు ఫీజు వెయ్యి రూపాయలు వుంది ఈ సమస్యపై ప్రభుత్వం మరి కొంత పరిశీలన జరపగలదని తెలుస్తున్నది

మధ్యాహ్నం సమావేశంలో అమ్మకం పన్ను శాఖకు సంబంధించి వివిధ వాణిజ్య సంస్థలు వ్యక్తులు చేసిన సూచనలు పరిశీలింపబడినవి

చేనేత వ్యాపారానికి అమ్మకం పన్ను చట్టంలోని కొన్ని నిబంధనలు వర్తింప చేయరాదనే అంశంపై చర్చ జరిగింది ఈ చర్చ అసంపూర్తిగానే విరిచిపోయింది

చేనేత వస్త్రాలను అమ్మకం పన్ను నుంచి మినహాయించాలనే సమస్యపైనే సభ్యులు ఎక్కువ కాలం చర్చించినట్టు తెలుస్తున్నది

చేనేత పరిశ్రమ చాలా దుస్థితిలో వున్నందున అమ్మకం పన్నునుంచి మినహాయించడమే కాక లైసెన్సు రుసుంకూడా రద్దుచేయాలని పలువురు గట్టిగా వాదించినట్టు తెలుస్తున్నది.

అధికార వర్గాలలో మాత్రం చేనేత పరిశ్రమకు ఇప్పటికే ప్రత్యేకాదరణ చూపబడుతున్నదనీ మిల్లు గుడ్డలమీదవలె చేతులుమారినప్పుడల్లా చేనేత వస్త్రాలపై పన్ను విధించబడకుండా ఒక్కసారి మాత్రమే విధించబడుతున్నదనీ అంటున్నారు

చేనేత వర్తకంపై అమ్మకం పన్ను ద్వారా సాలీనా 15 లక్షల రూపాయల ఆదాయం వస్తున్నట్టు అంచనా వేయబడింది

"దీనజన బాంధవుడు రాజెన్ బాబు"

భావనగర్ మహారాజా జోహార్లు

మద్రాసు, అక్టోబర్ 26—

ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ దీనజనాభ్యుదయానికి చేసినసేవ అపారమని, అందరి నాయకులలోకి ఆయన మిన్నగా అభిమానపాత్రుడు కావడానికి కూడా కారణమదేనని మద్రాసు గవర్నర్ భావనగర్ మహారాజా నిన్నసాయంకాలం సైదాపేటలో చెంగల్పట్టు జిల్లాబోర్డు కార్యాలయంలో రాజేన్‌బాబు చిత్రపటాన్ని ఆవిష్కరించిన సందర్భంలో పేర్కొన్నారు పదిహేనేళ్ళ క్రితం బీహారులో భూకంపం వచ్చినప్పుడు ఆర్తులకు రాజెన్‌బాబు చేసిన సేవను ఈ సందర్భంలో వివరించారు

గాంధీజీ ప్రబోధించిన సత్యాహింస ధర్మాలను రాజెన్‌బాబు నిత్యజీవితంలో తు చ తప్పకుండా అనుసరిస్తున్నారని వక్కాణించారు భారత రాజ్యాంగ పరిషత్తు అధ్యక్ష పదవిని నిర్వహించినప్పుడు, ఇండియా ప్రెసిడెంట్‌గా వుంటున్నప్పుడు భారత ప్రజాకోటి ఆయనపట్ల అచంచల భక్తి విశ్వాసాలను ఆదరాభిమానాలను ప్రదర్శించిందని ప్రదర్శిస్తున్నదని చెప్పారు

జిల్లాబోర్డు రాష్ట్రప్రభుత్వం నుంచి ధనసహాయం కోరడం గురించి ప్రస్తావించి అధికారులు సానుభూతితో ఈ అభ్యర్థనను పరిశీలించగలరనే ఆశాభావాన్ని ప్రకటించారు

జిల్లాబోర్డు అధ్యక్షుడు శ్రీ ఎ. కె రామస్వామి మొదలియార్ సభారంభంలో భావనగర్ మహారాజాకు సన్మానపత్రం సమర్పిస్తూ చెన్నరాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి ఆయన చేస్తున్న నిర్విరామకృషిని ప్రస్తుతించారు సన్మాన పత్రాన్ని రజత పేటికలో పెట్టి ఆయనకు సమర్పించారు

జాతీయగీతాగానంతో సభ సమాప్తమైనది

ఆహార పదార్థాలను కల్తీ చేస్తున్నవారిని కఠినంగా శిక్షించడానికి రాష్ట్ర ఆహారశాఖామంత్రి రూపొందించిన బిల్లును బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆమోదించింది

సింధియా స్టీమ్ నేవిగేషన్ కంపెని

లిమిటెడ్

మేనేజింగు ఏజెంట్లు:

ఈస్టర్న్ షిపింగు కార్పొరేషన్ లిమిటెడ్

★

మద్రాసు - నాగపట్నంనుండి మలయాకు ప్రయాణము.

"యస్. యస్. జలగోపాల్"

ఇండియా మలయా దేశాల మధ్య ప్రధమంగా ప్రయాణంచేసే భారతీయ నౌక

30-10-1950 న మద్రాసు నుండి ★ 31-10-1950 న నాగపట్నము నుండి

బయలుదేరి మలయాకు పోనున్నది

సింగపూరు, పినాంగుకు టిక్కెట్లు ఇవ్వబడును

మొదటి రెండవ క్లాసుల సాధారణ ప్రయాణీకులకు వసతులు తగినంత గలవు శాఖాహారులకు, మాంసాహారులకు వేరువేరుగా భోజన వసతులు ప్రత్యేకముగా ఏర్పాట్లు చేయబడినవి

సింగపూరు, పినాంగు, స్వీటన్‌హామ్‌రేవుకు సరుకులుకూడా తీసికొని పోబడును

తే 30-10-1950 ది మధ్యాహ్నము 2 గంటలకు నౌకలో ప్రవేశము

పూర్తి వివరములకు వ్రాయండి:

ఏజెంట్లు

కే. పి. వి. షేక్ మహమ్మద్ రౌథర్ అండ్ కంపెని

41, లింగిచెట్టి వీధి, మద్రాసు-1 అండ్ పండసాల, నాగపట్నం

తంతి: EASTSHIPCO (మద్రాసు అండు నాగపట్నం)   ఫోను { 4972/3 మద్రాసు; /02 నాగపట్నం }

భార్యపై "అత్యాచారం"

—తిరునాళ్లలో భర్తకు జరిగిన దేహ శుద్ధి

ఆగ్రా అక్టోబర్ 26—

భార్యపై "అత్యాచారం" జరిపినందుకు ఇక్కడ ఒక భర్తను పట్టుకుని చితకకొట్టారు ఇది విస్తారమనిపిస్తున్నప్పటికి ఆశరాలా జరిగింది.

ధర్మపత్ని సమేతంగా దసరా తీర్థంలో పాలొనడానికి బయలుదేరిన ఒక గ్రామస్థుడు ఇసుకవేస్తే రాలకుండావున్న జనం మధ్యఎడి తన భార్య తప్పిపోకుండా జాగ్రత్తకోసం ఆమె సిగమును తన చేతులతో గట్టిగా పట్టుకొని ఆ జనసంపోహంలో నడిపించుకొనితీసుకువెళుతున్నాడట కొందరు దీన్నిచూచి ఎవరో ముష్కరుడు పోకమానవతిపై అత్యాచారం జరుపుతున్నాడని భావించి నా భర్త నా భర్తను రక్షించండి మొరో అని భార్య అరుస్తున్నా వినిపించుకోనక అతనిమీదపడి చితుకకొట్టారు

కడకు ఆ ఆసామికి ప్రాణం మీదికివచ్చి స్పృహతప్పి క్రిందపడ్డాక ఆయన భర్తే వదలిపెట్టండి అని భార్య చేస్తున్న ఆక్రందనాలు వారి చెవుకెదికి అతడిని విడిచిపుచ్చారట. (యు పి ఐ)

వరంగల్లులో గాంధీజీ పేర వైద్యాలయ నిర్మాణం

శ్రీపూల్‌చంద్ గాంధీచే శంకుస్థాపన

వరంగల్లు అక్టోబర్ 26—

పటేల పౌరులవద్ద సేకరించిన విరాళాల తాలూకు 2 86,000 రూపాయలతో వరంగల్లులో గాంధి మహాత్ముని స్మారక చిహ్నంగా ఒక వైద్యశాల నిర్మించబడుతున్నది హైదరాబాద్ ప్రభుత్వం ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ పూల్‌చంద్ గాంధి ఈ వైద్యశాలకు నిన్న శంకుస్థాపన చేశారు

కమ్యూనిస్టు డిటెన్యూల విడుదలకు అర్జీలు

హైదరాబాద్ హైకోర్టులో ఐదుగురి తరపున దాఖలు చేయబడినవట

సికిందరాబాద్, అక్టోబర్ 26—

నిజాం కమ్యూనిస్టు డిటెన్యూలు శ్రీ గురవారెడ్డి (స్థానిక కళాశాలలో లెక్చరర్) మరి నలుగురి విడుదల నిమిత్తం నేడు హైదరాబాద్ హైకోర్టు డివిజన్ బెంచికి హెబియస్ కార్పస్ దరఖాస్తులు సమర్పించబడినవి

తమను డిటెయిన్ చేసి సంవత్సరం దాటిపోయిందని డిటెన్షన్ కారణాలు అంద జేయడంలో అన్యాయం జరిగిందని అందువేళ భారత రాజ్యాంగం ప్రకారం తమను విడుదల చేయాలని అర్జీదారులు న్యాయస్థానానికి నివేదించారు

స్పెషల్ ట్రిబ్యునల్స్ నిర్మాణం

లాయిక్ ఆలీ మంత్రులకేసు ముద్దాయిల అర్జీపై హైకోర్టులో వాదనలు

సికిందరాబాద్ అక్టోబర్ 26—

స్పెషల్ ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటుచేస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు చటవిరుద్ధమని లాయిక్ అలీ మంత్రులకేసుకు సంబంధించిన కొందరు ముద్దాయిలు పెట్టుకున్న అర్జీపై నేడు హైదరాబాద్ హైకోర్టులో ఫుల్‌బెంచి విచారణను పునఃప్రారంభించినప్పుడు అడ్వొకేట్ జనరల్ శ్రీ రాజారామ్ అయ్యర్ ప్రభుత్వంపక్షాన వాదనలచేస్తూ స్పెషల్ ట్రిబ్యునల్స్ నిర్మాణం భారతరాజ్యాంగం 14 వ సూత్రానికి అనుగుణంగానే ఉన్నదని వక్కాణించాడు

పోలీసుచర్య అనంతరం విచారణ జరపవలసిన కేసులు కుప్పలుతిప్పలుగా వున్నందున స్పెషల్ ట్రిబ్యునల్స్‌ను నిర్మించవలసివచ్చిందని, ఇవి అదనపు న్యాయస్థానాలు గానే పరిగణించాలని అన్నాడు. తమపై పెట్టబడిన అభియోగాన్ని స్పెషల్ ట్రిబ్యునల్సు విచారించకుండవల్ల న్యాయస్థానాలలో తాము పొందె సదుపాయాలు లోపమౌతున్నవని ముద్దాయిలుచేసినవాదాన్ని ప్రస్తావించి స్పెషల్ ట్రిబ్యునల్సయినా న్యాయస్థానాలైనా ఒకే న్యాయధర్మ సూత్రాల ప్రకారం విచారణ సాగిస్తున్నవని వక్కాణించాడు విచారణవిధానంలో ఒకటిరెండు మార్పులువున్నా ముద్దాయిల హక్కులను అవి భంగపరచడం లేదన్నాడు

ఒక న్యాయస్థానం విచారణకు తన యెదుట వచ్చినకేసును ఎంపే అధికారం ఒక వ్యక్తికి (హైదరాబాద్ ముఖ్యమంత్రిని) కట్టబెట్టడమే ముద్దాయి తరపున చేయబడిన ఆక్షేపణను ప్రస్తావించి ముఖ్యమంత్రి అంతటివానికి ఈ అధికారం ప్రదానం చేయడం చట్టవిరుద్ధం కాజాలదన్నాడు

అంతటితో నేటికి కేసు విచారణ పూర్తి అయింది

స్పెషల్ జైలు మూసివేత

షోయబుల్లా హత్యకేసు లాయిక్ అలీ మంత్రులకేసు వీటివంటి దురంతం కేసులకు సంబంధించిన ఖైదీలు మిసర్ కాశింరజ్వీ ప్రభృతులు ఇంతవరకు నిర్బంధించబడిన తిరుమలగిరిలోని స్పెషల్ జైలు నేడు మూసివేయబడింది అక్కడి ఖైదీలందరూ చంచలగూడాలోని హైదరాబాద్ సెంట్రల్ జైలుకు పంపబడినారు

సవరణ

నిన్నటి "ఆంధ్రప్రభ" ఎనిమిదవ పేజీలో బీహారుకు సంబంధించిన రెండువార్తలకు శీర్షికలు తారుమారుగా పడినసంగతిని గమనించిన పాఠకులకు జరిగిన పొరపాటును క్షమాపణ చెబుతున్నాము నిన్న ఈ విషయాన్ని గమనించనివారు ఏమి పొరపాటు జరిగిందని పాతపత్రికను తీసి వెదకడం లేనిపని విసుగు కల్పించుకొనడం కాగలదని కూడా మనవిచేస్తున్నాము

—ఎడిటర్ ఆంధ్రప్రభ

నవాబ్ రాజలాంఛనాల్లో మరొకదానికి స్వస్తి

నగర సంచారమప్పుడు పోలీసు బందోబస్తు వుండదట

హైదరాబాద్ అక్టోబర్ 26—

నిజాం నవాబు హైదరాబాద్ నగరాన్ని కారులో చుట్టివచ్చినప్పుడు ఆయనకోసం ప్రత్యేకంగా పోలీసు బందోబస్తు చేసే ఆచారానికి వచ్చే నవంబర్ ఒకటవతేదీ నుంచి స్వస్తి చెప్పాలని హైదరాబాద్ ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తున్నది

ప్రస్తుతం నవాబు నగరాన్ని సందర్శించేటప్పుడు ప్రత్యేకంగా ఏడుగురు సబ్ ఇన్స్పెక్టర్లు 20 మంది హెడ్‌కానిస్టేబిల్స్ 200 మంది కానిస్టేబిల్స్ గస్తీకి వినియోగించబడుతున్నారు

మహబూబాబాద్‌లో ఆయుధాల జప్తు

ఖమ్మంమెట్టు, అక్టోబర్ 25—

మహబూబాబాద్ పోలీసు డిప్యూటీసూపరింటెండెంట్ శ్రీ టి వి శ్రీనివాసరావుగారు కర్నల్ సింగ్ తోడ్పాటుతో నటరాజపల్లి గ్రామంపై దాడిచేసి కొంత ఆయుధ సామగ్రి స్టెన్ తుపాకి గుండ్లను, కల్లు గీతగీసే కె వెంకటనారాయణ గారి దగ్గరనుంచి స్వాధీనం చేసుకున్నారు ఈయనను వరంగల్లు జైలుకు డిటెన్యూగా పంపించారు. ఈయనను ప్రభుత్వం ఇదివరకు కూడా డిటెన్యూగా నిర్బంధించింది కాని రివిజ్ కమిటీ శిఫారసుపై విడుదల చేసింది

ఖమ్మంమెట్టు తాలూకాలో ఎర్లపూడి కేంద్రానికి చెందిన హరనాద్ సింగ్ సుబేదార్ ఆనాంధ వీయ వ్యక్తులతో కలిసిమెలిసి తిరుగుతున్నందుకు సస్పెండు చేయబడాడు

ఈ గ్రామంపై ఇదివరలో కమ్యూనిస్టులు దాడిచేసిన నలుగురు అమాయకులను చంపివేసిన సంగతి పాఠకులకు విదితమే

పోలీసు ఉద్యోగులకు తాఖీదు

పోలీసు ఉద్యోగులు జమీందార్ల ఇళ్ళలో విందులతో కాలక్షేపం చేసివెయ్యకుండా కమ్యూనిస్టు అత్యాచారాలను అరికట్టడానికి కృషిచెయ్యాలని హైదరాబాదు ప్రభుత్వం తన పోలీసు ఉద్యోగులకు తాఖీదు పంపినట్లు తెలుస్తున్నది

ధరల నిర్ణయ సలహా సంఘ సభ్యులు

ఢిల్లీ అధికార ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబర్ 26—

సరుకుల ధరలు సప్లయి ఆర్డినెన్సును అమలు జరపడంలో తగిన సలహాలు చెప్పడానికి ఈ కింది సభ్యులతో కూడిన ధరల నిర్ణయ సలహా సంఘాన్ని ఇండియా ప్రభుత్వం నేడు నియమించింది

శ్రీ భరత్‌రాం; శ్రీ టి వి రామలింగం చెట్టియార్ శ్రీ డి కోస్టా మిస్టర్ ఎల్‌కిన్స్ శ్రీ రతిలాల్ గాంధీ శ్రీ ఎ డి గోర్వాలా శ్రీ ప్రభుదయాల్ హిమ్మత్‌సింగ్ శ్రీ ఎస్ సి జైన్, శ్రీ తులసీదాస్ కిలాచంద్ శ్రీ ఎమ్ ఆర్ మసాని శ్రీ పి ఎ నరియల్‌వాలా శ్రీ రోహిత్‌పి శ్రీ యస్ డి షాకర్, మిస్టర్ సింక్లేర్, శ్రీ మను సుబేదార్

ఈ సలహా సంఘం మొదటి సమావేశం అక్టోబరు 31 వ తేదీన న్యూఢిల్లీలో జరుగుతుంది

సప్లయిల ఆర్డినెన్స్ ప్రకారం ప్రభుత్వం తీసుకున్న చర్యలను గురించి ఈ సమావేశంలో పర్యాలోకన జరుగుతుంది ఈ ఆర్డినెన్సు షెడ్యూలులో పేర్కొనబడిన వస్తువులకు ధరల నిర్ణాయక సమస్యనుగురించి కూడా ఆలోచిస్తారట

సరుకులకు నిర్ణయించబడిన ధరలను సరుకుల నిల్వలను ఎప్పటి కప్పుడూ మార్కెట్‌లోనివారికి తెలిసేలాగ ప్రకటించడం ఎలాగనే సమస్యను గురించి కూడా దర్శించగలరని తెలుస్తున్నది.

కొత్త సభ్యులవల్లనే కాంగ్రెసుకు పుష్టి

ఒరిస్సా ముఖ్యమంత్రి సూచన

బరంపురం అక్టోబర్ 25—

తమ ప్రాబల్యం తగ్గిపోతుందనే భయంతో కొందరు పాతకాపులు ప్రతిఘటించినాసరే లెక్కచెయ్యకుండా కాంగ్రెస్ ఎన్నికలోకి కొత్త సభ్యులను చేర్చుకోవాలని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ నవకృష్ణ చౌదరి నిన్న బహిరంగసభలో ఉపన్యసిస్తూ చెప్పారు

స్వాతంత్ర్యంకోసం కాంగ్రెస్ పోరాటం సాగించిన ప్రతిసందర్భంలోను కొత్త సభ్యులు చేరడం వల్ల సంస్థకు పుష్టి చేకూరిందని ఆయన అన్నారు

ప్రెసిడెంట్ ప్రసాద్ షిల్లాంగ్ ఆగమనం

భూకంపం కలిగిన ప్రాంతాలలో పర్యటనం

గౌహతి అక్టోబర్ 26—

భూకంపంవల్లను వరదలవల్లను దెబ్బతిన్న ప్రాంతాలలో మూడు రోజులపాటు పర్యటనచేసే నిమిత్తం ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేడే సాయంత్రం యిక్కడకు వచ్చారు ఆయన ప్రభుత్వానికి వెళ్తుంటే అనేకమంది ప్రజలు—ముఖ్యంగా కొండజాతివారు మార్గమధ్యంలో గుమిగూడి జయజయ ధ్వానాలతో ఘనస్వాగతమిచ్చారు కల్లోలిత ప్రాంతాలను ప్రెసిడెంట్ ప్రసాద్ విమానంనుంచి పరిశీలించి శనివారం నాడు దిబ్రూగర్ చేరుకొంటారు ఆదివారంనాడు ఆయన కలకత్తాకు తిరిగివస్తారు ప్రెసిడెంట్ రాగానే అస్సాం గవర్నర్ మిస్టర్ జయరామ్‌దాస్ దౌలత్‌రామ్ ఆయనను పుష్పమాలాలంకృతుజ్ఞి చేశారు

అస్సాం రైఫుల్స్ సైనికులు చేసిన సైనిక వందనాన్ని ప్రెసిడెంట్ స్వీకరించారు వాతావరణం సరిగా లేనందువల్ల ఆయన గౌరవార్థం నేడు యేర్పాటు చెయ్యబడ్డ స్వాగతసభ నేటిసాయంత్రం వాయిదా వెయ్యబడింది శనివారం ఉదయం ఆయనకు పౌరసమ్మానం చెయ్యబడుతుంది

పాట్నాలో విరామం

పాట్నా అక్టోబర్ 25—

ప్రెసిడెంట్ ప్రసాద్ నేటి ఉదయం ఢిల్లీనుంచి అస్సాం వెళ్తూ ఇక్కడ దిగి కొద్దిసేపు గడచిన తర్వాత పవరివారంగా తిరిగి అస్సాంకు బయలుదేరారు బీహారులోని ఆహారపరిస్థితిని గురించి బీహార్ ఆహారమంత్రితో ఆయన కొద్దిసేపు చర్చించారు

కలకత్తా ముస్లిముల నిర్ణయం

కలకత్తా అక్టోబరు 26—

ప్రెసిడెంట్ ప్రసాద్ కలకత్తా వచ్చినప్పుడు ఆయనకు స్వాగతం యేర్పాటుచెయ్యాలని కలకత్తా ముస్లిములు నిర్ణయించారు ఇందునిమిత్తం ఒక కమిటీ యేర్పాటు చెయ్యబడింది

భోపాల్ నవాబ్ విరాళం

న్యూఢిల్లీ అక్టోబర్ 26—

అస్సాంలో సహాయ కార్యకలాపాలనిమిత్తం భోపాల్ నవాబ్ ప్రెసిడెంట్ ప్రసాద్ పేరట 50 000 రూపాయలను పంపించారు

రైల్వేశాఖలో అవినీతి, లంచగొండితనం

నిర్మూలించబడాలని కాంగ్రెస్ అధ్యక్షుని సలహా

అలహాబాద్ అక్టోబర్ 26—

రైల్వే ఉద్యోగులు నైతిక హోదాను పెంపొందించుకొని తమ శాఖకు వచ్చిన అపకీర్తిని తొలగించుకోవాలని సంఘవిద్రోహ చర్యలకు పాల్పడే సహచరులను బహిష్కరించడం ద్వారా ఇప్పుడున్న దుస్థితిని నిర్మూలించాలని నేడిక్కడ అఖిల భారత రైల్వే గుమాస్తాల సంఘంవారు ఏర్పాటు చేసిన మహాసభలో మాట్లాడుతూ కాంగ్రెస్ అధ్యక్షుడు టాండన్‌జీ హెచ్చరించారు

ఈ సంఘానికి దేశమంతటా 40 శాఖలు 40 000 మంది సభ్యులు కలరట

రైల్వేశాఖ అవినీతికి లంచగొండితనానికి పేరుపొందడం దురదృష్టకరమని చెబుతూ టికెట్ కలెక్టర్లు సామాను గుమాస్తాలు చాలామంది మోసగాళ్ళేనని తనకు స్వానుభవంలో వున్న సత్యమని టాండన్‌జీ చెప్పిందారు. వారు పేద అమాయక ప్రయాణికులను పీడించి తమ జీతాలకంటె మూడు, నాలుగు రెట్లు డబ్బును ఆర్జిస్తారన్నారు

అట్టివారు సంఘానికి శత్రువులని వక్కాణిస్తూ వారిపట్ల కఠినంగా వ్యవహరించవలసి వుంటుందని ఆయన ఉద్ఘాటించారు అట్టి మోసగాళ్ళను శిక్షించడంలో ప్రభుత్వానికి తోడ్పడవలసిందిగా ఆ సంఘంవారిని కోరారు.

రైల్వేపనివారల కష్టనిష్ఠూరాలను తొలగించడానికి తనకు చేతనైనదంతా చేస్తానని టాండన్‌జీ హామీ యిచ్చారు.

గత యుద్ధం కారణంగా ద్రవ్యోల్బణ దానికారణంగా ధరలలో విపరీతమైన పెరుగుదల ఏర్పడ్డాయని చెబుతూ ధరలతోపాటు మధ్యతరగతి వారి రాబడి పెరగలేదని కాగా మధ్యతరగతివారికష్టాలు ఎక్కువైనాయని ఆయన వివరించారు

మధ్యతరగతి ప్రజలలో అధికసంఖ్యాకులు ప్రభుత్వోద్యోగులేనని అధికధరలకు అనుగుణంగా వారిజీతాలు పెంచబడలేదని ఈ విషయంలో ప్రభుత్వం తగినచర్యలు తీసుకోవలసి వున్నదని ఆయన వక్కాణించారు

ఒరిస్సాలోని తెలుగు పిల్లలకు తెలుగులోనే విద్యాబోధ

గుణుపురం, అక్టోబరు 27—

శ్రీ ప్రహరాజా సన్యాసిరాజుగారు యిలా తెలియజేస్తున్నారు

ఒరిస్సాలో తెలుగు విద్యార్థులకు విద్యాబోధ తెలుగులోనే చేయించడానికి ఏర్పాట్లు చెయ్యబడ్డట్టు విద్యామంత్రివద్దనుంచి నాకు సమాచారం వచ్చింది స్కూలు విద్యార్థుల మొత్తం సంఖ్యలో తెలుగు విద్యార్థులు మూడవ వంతుగా వున్నచోట ఈ ఏర్పాటు అమలు జరపబడుతుంది

గంజాం కోరాపుట్టి జిల్లాలలో స్కూలుకు పోవు బాలబాలికల తల్లి దండ్రులు సంరక్షకులు స్కూళ్ల అధికారులను కలుసుకొని కొత్త ఏర్పాటును సాధ్యమైనంత శీఘ్రంగా అమలు జరపమని కోరవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను ఉత్కళ్ యూనివర్సిటీ వారిని కూడా ప్రభుత్వం నిర్ణయించిన విధానాన్ని అమలుజరపవలసిందని కోరవలసి వున్నది'

రేడియో

(ఆదివారం, అక్టోబర్ 29)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 6 55 ప్రారంభం; 7 0 తెలుగున వార్తలు; 7-15 బి యస్ రాజయ్యంగార్; 7 30 వినుకిడి నిక కథానిక రచన: అరవి జొన్నచేను గీతము రచన: పింగళి కాటూరి అపూర్వ బ్రహ్మచర్యం (భాగము 1) వీరేశలింగం ప్రసారం 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 విజయవాడ రేడియో ఆర్కెస్ట్రా 8 30 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 1-0 కల్పాంత-కోరిన పాటలు (రికార్డులు) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 హిందీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు 2 0 ప్రసార సమాప్తి

4-0 పేంటము ఇలాంటి నిత్యజీవితములో ఇంటాయన జోక్యము పసివాని-ప్రసంగము కస్తూరిరంగ రంగా-జానపదగీతం కథా వికసనితాలోకము 4 30 ప్రసార సమాప్తి

సాయంత్రం 5-30 ఎమ్ వేదకుమారి; 6-0 ఆంగ్లమున వార్తలు; 6.10 స్థానిక ప్రకటనలు వాతావరణం; 6-20 గీతమంజరి (రికార్డులు) 6-30 "గ్రామస్థులకార్యక్రమం", 7-0 తెలుగునవార్తలు 7.15 "గ్రామస్థుల కార్యక్రమం; 7 30 ఎమ్ వేదకుమారి; 8-0 నేమనూరి కృష్ణమూర్తి టి కేశవులు (వయొలిన్) వి రామమోహనరావు: మృదంగం; 9-0 ఆంగ్లమున వార్తలు 9 15 గానసుధ; (రికార్డులు) 9 30 ప్రసార సమాప్తి

మద్రాసు

(ఎ)

211 8 31 28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం, రామ్నాడ్ శ్రీనివాసయ్యంగార్; కీర్తనలు 7-15 తమిళము వార్తలు 7-30 ఉదయగానం (రికార్డులు); 8-0 ఆంగ్లమున వార్తలు 8-15 ప్రసార సమాప్తి

211 8 41 32 మీటర్లలో మధ్యాహ్నం 1-0 వి కీల—ఎ ఐ ఆర్ ఆర్కెస్ట్రా సమ. 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 సినిమాసంగీతం (రికార్డులు); 2-0 తమిళము వార్తలు, 2-10 గానమంజరి (రికార్డులు 2-30 తిరుచ్చివలె, 3 0 ఇసైసంగీతం—సినిమా పిలిం కార్పోరేషన్‌వారి శకుంతల చిత్రం నటీనటులు: టి ఆర్ రాజకుమారి టి ఆర్ మహాలింగం కె సారంగపాణి; 4-0 కారాట్ మలయాళమున నాటకం 4 15 వసి మల్లిగె—కన్నడమున కార్యక్రమం, 4-30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు); 5 0 ప్రసార సమాప్తి

211 8 49 30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7 0 వరకు 270 8 మీటర్లలో 5-30 ఎస్ కుప్పుస్వామి 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం (ఆంగ్లమున); 6-15 ఎమ్ ఎస్ మోహనాంబాళ్ 6-45 ఎస్ నటరాజన్, 7-15 తమిళమున వార్తలు; 7-30 గీతమంజరి (రికార్డులు); 7-45 మద్రాసు "బి" వలె 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 వి ఎమ్ కృష్ణమూర్తి; 9 45 పాశ్చాత్య సంగీతం (రికార్డులు); 10 30 ప్రసార సమాప్తి

(బి)

270 8 41 32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 అనంతలక్ష్మీ శఠగోపన్ (రికార్డులు); 7-30 పిల్లల కార్యక్రమం (తమిళము) 8 0 మద్రాసు 'ఎ' వలె; 8-15 ప్రసార సమాప్తి

270 8 41 .8 మీటర్లలో మధ్యాహ్నం 1-0 మద్రాసు ఎ వలె 1-40 పిలిం సంగీతం (రికార్డులు) సరోజినిదేవి టి జి కమలాదేవి రాజకుమారి 1 50 తెలుగున వార్తలు 2-0 నిలయ విద్వాంసులు; 2 15 నిసువు సర్వహారి నాయనరావు 3-1 మద్రాస్ "ఎ" వలె 4-0 ఎమ్ ఎస్ సుబ్బలక్ష్మి (రికార్డులు) 4 30 మద్రాస్ ఎ వలె, 5-0 ప్రసార సమాప్తి

270 8, 60 98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 60 98 మీటర్లలో 5-30 మద్రాసు ఎ వలె 6-20 సాయం సంగీతం (రికార్డులు); 6-30 గ్రామస్థుల కార్యక్రమం" 7-0 తెలుగున వార్తలు; 7-1 గ్రామస్థుల కార్యక్రమం 7-30 మద్రాసు ఎ వలె; 7 45 రావ జయలక్ష్మి; 8-30 తిరువట్లూర్ సుబ్రమణ్యం ఎమొలిన్ 9-0 మద్రాస్ ఎ వలె 9 45 శ్రోతలు కోరిన పాటలు (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి.

హైద్రాబాద్

411 0 మీటర్లలో: ఉదయం 6.55 ప్రారంభం; 7-0 తెలుగున వార్తలు; 7-15 టి టి కృష్ణ 8-0 ఆంగ్లమున వార్తలు; 8-15 భజనావళి (రికార్డులు) 8-30 క్యాల్ జౌస్‌కు ఖ్వెష్ సుమి వాఫిక్ అహ్మద్‌ఖాన్, ఉమూరో 9-15 బాలవినోదం - నిర్వహణ అన్నయ్య ... 10-30 ప్రసార సమాప్తి

మధ్యాహ్నం 12-30 అమెరికన్ గీత్ (రికార్డులు); 12 50 మహారాష్ట్రమున వార్తలు; 1-0 ఐచ్ఛిక ప్రోగ్రాం 1-30 ఆంగ్లమున వార్తలు, 1.40 సినిమా (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు

సాయంత్రం 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం; 6-0 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు 6-20 ఘజల్ వాఫిక్ అహ్మద్‌ఖాన్; 6-30 శ్రోతల ఉత్తరాలకు జవాబులు 6-45 "గ్రామసీమ (గీతాలు); 7-0 తెలుగున వార్తలు; 7-15 గ్రామసీమ హైదరాబాద్‌లో వస్త్రాభివృద్ధి 7-45 కన్నడమున వార్తలు 8 0 ఉర్దూలో వార్తలు ... 9-30 ప్రసార సమాప్తి

శరీరానికి స్వచ్ఛమైన ఉన్ని ప్రశస్తి సిద్ధమైన ఉత్తమోత్పాదిన అందుకనే సుప్రసిద్ధమైన లాల్-ఇమ్లి పనోత్పత్తిలో స్వచ్ఛమైన మేలురకం ఉన్నినే ఉపయోగిస్తారు ఎల్లప్పుడు గల మేలురకపు బట్టలు కొట్లలో శ్రమముగా కొనుక్కోండి

ట్వీడ్లు
ఉన్నిదారాలు
ఫ్లానల్లు
లోహియి రగ్గులు
కంబళ్లు
అల్లిన చొక్కాలు
అల్లికపు ఉన్నిదారాలు
మొదలగునవి

కొని మీరు కొనునవి లాల్-ఇమ్లీ ట్రేడ్ మార్కు చూచి కొనాలి

TRADE MARK

Made only by

ఏకైక ఉత్పత్తిదార్లు: కాన్పూర్ ఉలన్ మిల్స్ కంపెనీ, కాన్పూర్ యు పి

లాల్ ఇమ్లి ఏజెంట్లు
మెస్సర్స్ కపూర్‌చంద్ అండ్ బ్రదర్స్ (బెంగుళూరు) లిమిటెడ్ చిక్కపేట బెంగుళూరు
మెస్సర్స్ ఎస్ ఎస్ వజీరుద్దీన్ అండ్ సన్స్
విజయవాడ

ధరలలో మరొకమారు తగ్గింపు

భోజనపు పళ్లెములు, సాదా పళ్లెములు ధరలు 1-1-1950 నుండి తగ్గించబడినవి
మెరుగు గ్యారంటీ ఇవ్వబడును
స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రలు



ప్రతి ఇంటికి, హోటలుకు, హాస్పిటలుకు ఫలహార శాలకు కావలసిన పూర్తిసామగ్రి

మిక్కిలి అందమైనవి అయినా పరిశుభ్రమైనవి ఆరోగ్యకరమైనవి ఎక్కువకాలము మన్నును

ఆంధ్ర జిల్లాలకు ఏజెంటు
శ్రీ ప్రభు ఏజెన్సీస్
జాంపేట రాజమండ్రి.

కుష్టు ★ బొల్లి

వగైరా మేహవ్యాధులు సెగ వగైరా వ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితం. వి రెడ్డి అండ్ కో., ధన్వంతర్యాశ్రమము గోపాలపురం తూర్పు గోదావరి జిల్లా

శాసనసభలలో రాయలసీమకు ప్రాతినిధ్యం

హెచ్చు చేయాలని నియోజక వర్గాల విభజన సలహా సంఘానికి సూచన

మద్రాసు అక్టోబరు 26—

శ్రీ కడప కోటిరెడ్డి, శ్రీ కె పందారి శ్రీ ఎస్ నాగప్పగారలు మరి కొందరు రాయలసీమ శాసనసభ్యులు నేడు నియోజకవర్గాల విభజన సలహా సంఘానికి నియోజకవర్గాలపై తమ అభిప్రాయాలను ప్రకటిస్తూ మద్రాస్ అసెంబ్లీలో రాయలసీమవారికి అదనంగా మరొక్క స్థానమైనా వుండాలని (స్థానాలను 40 నుంచి 46 కు పెంచమని) కోరారు ఆంధ్రదేశాన్నంతా ఏక ఖండంగా పరిగణించి సర్కార్ జిల్లాలకంటె రాయలసీమకు తక్కువజనాభా ప్రాతిపదికపై నియోజకవర్గాలను నిర్ణయించవలసిందని అభ్యర్థించారు ఇందువల్ల సెంబ్లీలో మరి తొమ్మిది పదిస్థానాలు, ప్రజాప్రతినిధుల సభలో మరికొన్ని స్థానాలు రాగలవని చెప్పారు

రాయలసీమ హరిజనులకు కనీసం రెండు స్థానాలైనా వుండాలని శ్రీ ఎస్ నాగప్ప గారు అన్నారు ఇలా చేయనిపక్షంలో ఒకే హరిజన సభ్యుడు రాయలసీమ మొత్తానికి ప్రాతినిధ్యం వహించే ఏర్పాటు చేయాలన్నారు వీలైనంతవరకు ప్రజా ప్రతినిధుల సభలో రాయలసీమ ప్రతినిధులు జిల్లా కొకరుచొప్పున వుండేటట్లు చేయాలని చెప్పారు

ఆంధ్ర క్రైస్తవుల కోరిక

ఆంధ్ర క్రైస్తవసంఘం తరపున దాని అధ్యక్షుడు మిస్టర్ సామ్యూల్, (ఎమ్ ఎల్ ఏ) మరికొందరు నియోజకవర్గాల నిర్ణయ సలహాసంఘానికి తమ నివేదికను సమర్పిస్తూ జనాభాను అనుసరించి క్రైస్తవులకు స్థానాలు కావాలన్నారు బహుసభ్య నియోజకవర్గాలద్వారా అట్టిది సాధ్యం కాగలదన్నారు కనీసం క్రైస్తవులు ఎక్కువగా వున్న కృష్ణా, గుంటూరు జిల్లాలలోనైనా బహుసభ్యనియోజకవర్గాలు, క్యుమ్యులేటివ్ వోటింగు పద్ధతి కావాలన్నారు

ఆదిమవాసుల తరపునకూడా శాసన సభలలో అధిక ప్రాతినిధ్యం కావాలని కోరబడింది

కౌన్సిల్ సభ్యుడు శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు ఒక నివేదికను సమర్పిస్తూ, ఏదో విధంగా రాయలసీమకు తగిన ప్రాతినిధ్యం చేకూరేలాగ చూడాలన్నారు బహు సభ్య నియోజక వర్గాలు, డిస్ట్రిబ్యూటివ్ వోటింగు పద్ధతి కావాలన్నారు పట్టణాలకు ప్రత్యేక ప్రాతినిధ్యం కావాలన్నారు షెడ్యూల్డు కులాల నియోజక వర్గాలు జనరల్ నియోజక వర్గాలతో సంబంధించి వుండకూడదన్నారు.

రాయలసీమ మహాసభ తరపున కూడా ఒక నివేదిక సమర్పించబడింది. - రాయలసీమకు కేంద్రంలోను, రాష్ట్రంలోనూకూడా తగిన ప్రాతినిధ్యం ఇవ్వబడలేదని అందు ఆరోపింపబడింది శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం రాయలసీమకు ఇంకా ఎక్కువ స్థానాలు రావలసి వున్నదన్నది

రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయుల తరపున కౌన్సిల్లో ఒక స్థానం కావాలన్నది

ఆంధ్రరాష్ట్ర డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్

ఆంధ్రరాష్ట్ర డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ తరపున దాని ప్రధాన కార్యదర్శి శ్రీ వక్కా చినవెంకయ్యగారు పదరు సలహా సంఘానికొక నివేదికను సమర్పిస్తూ, జనాభానుబట్టి హరిజనులకు ప్రత్యేకించబడ్డపార్లమెంటు స్థానం పశ్చిమగోదావరి కృష్ణా జిల్లాలకు కావాలనికోరారు. పశ్చిమ గోదావరి జిల్లా (హరిజన) జనాభాకంటె శ్రీకాకుళం జిల్లా జనాభా చాల తక్కువ అని, అందువల్ల హరిజన పార్లమెంటు స్థానం శ్రీకాకుళం జిల్లాకు మార్చబడరాదని ఆయన వాదించారు

కృష్ణజిల్లా పవర్ల కాంగ్రెసు నాయకులు తమ జిల్లాకు హరిజన స్థానమే అక్కరలేదంటున్నారని విమర్శిస్తూ కృష్ణజిల్లా దేశానికి నడిబొడ్డుగా వున్నదని, అక్కడ హరిజన స్థానం వుండడం అన్ని విధాలా మెరుగని ఆయన తెలియజేశారు

సాక్ష్యసేకరణ సమాప్తి

నియోజక వర్గ నిర్ణయాల విషయంలో సాక్ష్య సేకరణను సలహాసంఘం నేటి సాయంత్రం ప్రొద్దుపోయిన తర్వాత ముగించింది

రేపు ఉదయం తాము మద్రాసు మంత్రులను కలుసుకుని విషయాలు చర్చించనున్నామని శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఆంధ్రప్రభ ప్రతినిధికి చెప్పారు

ఈ విషయాలను తర్వాత మద్రాసు మంత్రివర్గం చర్చిస్తుంది

మంత్రులతో చర్చించిన తర్వాత నియోజకవర్గాలను తుదిసారిగా నిర్ణయించడానికి ఈ సలహా సంఘం పూనుకొంటుంది

రేపల్లె పట్టణకాంగ్రెస్ అధ్యక్షునికి కారు ప్రమాదం

రేపల్లె అక్టోబర్ 2[illegible]—

రేపల్లె పట్టణకాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కొల్లూరు పొంటమూర్తిగారు తమ స్నేహితులతో కారులో తెనాలి నుంచి రేపల్లెకు వస్తుండగా మధ్య దోవలో సాయంత్రం సమయంలో ప్రమాదవశాత్తు కారు కాల్వలో పడ్డ సందర్భంలో పొంటమూర్తిగారికి ఒకచెవికి బాగా గాయమైనది ప్రయాణము చేస్తున్న మిగతావారికి చిన్న దెబ్బలుతగిలినవి అందరు చికిత్సపొందుచున్నారు

అస్సాం భూకంప నిధి

హుమారు పంచాయతి బోర్డు విరాళం

(మన విలేకరి)

గుంటూరు అక్టోబరు 4—

గుంటూరు పంచాయతీబోర్డు సమావేశంలో 100/- రూపాయలు అస్సాం భూకంప నిధికి విరాళము ఇవ్వడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు

యావదాంధ్రదేశంలో కాంగ్రెస్ కార్యకర్తల ప్రతినిధుల సమావేశం

—నవంబర్ 4 వ తేదీని గుంటూరులో

మద్రాసు అక్టోబర్ 27—

ఆంధ్ర దేశ కాంగ్రెస్ వ్యవహారాలను గురించి చర్చించడం కోసం నవంబర్ నాలుగవ తేదీని గుంటూరులో యావదాంధ్ర దేశంలోని కాంగ్రెస్ కార్యకర్తల ప్రతినిధులతో ఒక సమావేశాన్ని జరపడానికి గతరాత్రి మౌంట్ రోడ్డులో ని. గవర్నమెంటు హౌస్ ఎస్టేటులో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి ఇంట సమావేశమైన దాదాపు 60 మంది కాంగ్రెస్ కార్యకర్తలు తీర్మానించారు ప్రకాశం పంతులు గారి ఇంట జరిగిన ఈ సమావేశానికి కొంతమంది శాసన సభ్యులు కూడా హాజరయ్యారు

గుంటూరులో జరుగగల ఈ సమావేశంలో ఆంధ్రదేశ కాంగ్రెస్ వ్యవహారాలను గురించి చర్చించి ఆంధ్రదేశంలో కాంగ్రెస్ వ్యవహారాల పట్ల కలుగుతున్న ఏవగింపును తొలగించడానికి తీసుకోవలసిన చర్యలను గురించి తగునిర్ణయాలు చేయగలరని తెలుస్తున్నది

ఆంధ్రదేశంలోని కాంగ్రెస్‌వాదుల తరపున శ్రీ ప్రకాశం పంతులుగారు త్వరలో ఢిల్లీకివెళ్ళి ఆంధ్రదేశపు పరిస్థితులను కాంగ్రెస్ అగ్రనాయకులకు ముఖ్యంగా సర్దార్‌పటేల్‌కు తెలియపరచి, ఈ పరిస్థితి చక్కబరచడానికి తగుచర్యలు తీసుకోవలెనని నేటి సమావేశంలో నిర్ణయించబడింది

ప్రస్తుత కార్యక్రమాన్ని అనుసరించి శ్రీ ప్రకాశం పంతులు ఢిల్లీకి వెళ్లి గుంటూరు సమావేశం వేళకు తిరిగి రాగలరనే భావించబడుతున్నది

ఆంధ్రదేశ కాంగ్రెస్ వాదులలో కలిగిన కలతలకు అవినీతికి తదితర దురవస్థలకు శ్రీ కళా వెంకటరావుగారే బాధ్యుడని అభిప్రాయ పడుతూ, అట్టివారు కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించబడడం శోచనీయమని ఈ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది రాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి ఎన్నికలు జరిగే వరకు ఆంధ్ర దేశంలో కాంగ్రెస్ వ్యవహారాలను నిర్వహించడానికి శ్రీ యస్ కె పాటిల్‌కు సలహా ఇవ్వడానికి నియమించబడ్డ అడ్‌హాక్ సలహా సంఘానికే రాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి ఎన్నికలు జరిపే బాధ్యత అప్పగించవలెనని, ఇతర రాష్ట్రాలలోని కాంగ్రెస్‌వాదుల తోడ్పాటుతో శ్రీ యస్ కె పాటిల్ స్వయంగా ఈ బాధ్యతను నిర్వర్తించ బూనుకోవడం కంటె ఇదే మేలని ఈ సమావేశం అభిప్రాయపడింది

ఈ సమావేశానికి శ్రీ నడింపల్లి నరసింహారావు, తెన్నేటి విశ్వనాథం, బి యస్. మూర్తి, అయ్యదేవర కాళేశ్వరరావు పంతులు, బులుసు సాంబమూర్తి పి తిమ్మారెడ్డి కె కోటిరెడ్డి ఆర్ వెంకటరెడ్డి, యస్ నాగప్ప, కె లింగరాజు ప్రభృతి ప్రముఖులు పెక్కుమంది హాజరైనారు

ఈ సమావేశానికి శ్రీ ప్రకాశం పంతులుగారు అధ్యక్షత వహించారు శ్రీ ప్రకాశం పంతులుగారు ప్రసంగిస్తూ దేశంలో ఇటీవల రాజకీయ సంఘటనలను గురించి ప్రస్తావించి, కాంగ్రెస్ రాష్ట్రపతిగా బాబూ టాండన్ ఎన్నుకోబడడంవల్ల కాంగ్రెస్‌లో కుళ్లును కడిగివేసి కాంగ్రెస్‌ను శుద్ధిచేయడాన్ని గురించి బాబూ టాండన్ ఇదివరలో విశేషంగా ప్రసంగించి వుండడంవల, ఆంధ్రుల మనస్సులలో పెక్కు ఆశలు చిగురెత్తినవని అయితే ఆయన తన వర్కింగ్ కమిటీని నియమించుకున్న తీరు పెక్కుమందికి అతి తీవ్రమైన ఆశాభంగం కలిగించిందని నొక్కి వక్కాణించినట్లు తెలుస్తున్నది శ్రీ కళా వెంకటరావుగారినే తిరిగి కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించడంవల్లనే ఆంధ్రదేశంలో రాజకీయ పరిస్థితి మరింత క్లిష్టమైనదని కూడా శ్రీ ప్రకాశంపంతులుగారు చెప్పినట్లు తెలుస్తున్నది

ఆంధ్రదేశంలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవడం కోసమే తాను కొన్ని జిల్లాలలో పర్యటించాననీ అయిదు జిల్లాలలో కాంగ్రెస్ కార్యకర్తలను కలుసుకున్నాననీ జిల్లాలో ప్రజాభిప్రాయము కాంగ్రెసు చాలావరకు వ్యతిరేకంగావున్నదని ఇంతవరకు ఓపికపట్టి వుండవలసిందని తాను ప్రజలకు సలహా చెబుతూ వచ్చాననీ ప్రస్తుత పరిస్థితులపై కాంగ్రెస్ కార్యకర్తల అభిమతాన్ని తెలుసుకోవడం కోసం భవిష్యత్కార్య విధానాన్ని నిర్ణయించడం కోసమే ఈ సమావేశం ఏర్పాటు చేయబడిందని కూడా శ్రీ ప్రకాశంపంతులుగారు వివరించినట్లు తెలుస్తున్నది

ఈ సమావేశంలో పెక్కుమంది సభ్యులు ప్రస్తుతరాజకీయ పరిస్థితులపై తమ తమ అభిప్రాయాలను తెలియజేసినట్లు తెలుస్తున్నది వీరిలో చాలామంది దేశంలో కాంగ్రెస్‌వ్యవహారాలను ముఖ్యంగా ఆంధ్రలో కాంగ్రెస్ పరిస్థితిని అతి తీవ్రంగా విమర్శించారని తెలుస్తున్నది ఇప్పటి పరిస్థితులను త్వరలో ఏదివిధంగాను చక్కబరచకపోతే తామందరూ ఒక్కుమ్మడిగా రాజీనామాలిచ్చి త్వరలో జరుగనున్న జనరల్ ఎన్నికల దృష్ట్యా [illegible] కాంగ్రెస్ ను ఏర్పరచవలెనని సూచించినట్లు తెలుస్తున్నది అయితే కాంగ్రెస్‌లోనే వుండి జరుగుతున్న అన్యాయాన్ని, అవినీతిని తీవ్రంగా ఎదుర్కోవాలని ప్రకాశం పంతులుగారికి సహా ఈ సమావేశానికి వచ్చిన ఒక వర్గం వారు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది

ఆంధ్రదేశంలో కాంగ్రెస్ వ్యవహారాలు ఇంతగా విషమించడానికి ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు ఆచార్య రంగాగారికి ఏమి బాధ్యత లేదని ఒక వర్గంవారు చేసిన వాదాన్ని ఇంకొక వర్గం అంగీకరించలేదు

ఆంధ్రదేశపు కాంగ్రెస్ వాదులలో ముఖ్యులకు [illegible] ప్రకాశం పంతులుగారు [illegible] తెలుస్తున్నది [illegible]

భార్యను కొట్టి చంపిన ఆరోపణపై భర్త అరెస్టు

అందుకు సహాయపడ్డ మరొక స్త్రీ నిర్బంధం కూడా

(మన విలేకరి)

విజయవాడ అక్టోబరు 22—

వెంకమ్మను చనిపోయేటంత ప్రమాదకరమైన దెబ్బలుకొట్టాడనే ఆరోపణపై ఆమె భర్త మాలెంపాటి గోపాలకృష్ణయ్యను ఎయిపురేటి మంగమ్మను కొత్తపేట పోలీసు సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ టి సుబ్బయ్యగారు ఇండియన్ పీనల్‌కోడ్ 312 సెక్షన్ క్రింద అరెస్టుచేశారు

10 వ తేదీ వుదయం తన భార్య అయిన వెంకమ్మను గోపాలకృష్ణయ్య మంగమ్మతో కలిసి ప్రమాదకరమైన దెబ్బలుకొట్టినాడట ఆమెను గవర్నమెంటు ఆసుపత్రిలో చేర్చగా ఆమె 18 వ తేదీన చనిపోయిందట ఇందుపై పోలీసులకు రిపోర్టురాగా పోలీసులు మంగమ్మను గోపాలకృష్ణయ్యను అరెస్టుచేశారు

ఏక సభ్య నియోజకవర్గాలే ఖాయం కావచ్చునట

—ఎన్నికల విషయంలో ఢిల్లీకి వివిధ సూచనలు

(మన ప్రత్యేక విలేకరి)

న్యూఢిల్లీ అక్టోబర్ 26—

నియోజకవర్గాల వోటింగు పద్ధతి మొదలైన విషయాలను గురించి తుది నిర్ణయం పార్లమెంటే చేస్తుంది ఎన్నికల బిలు పార్లమెంటులో ఆమోదింప బడినప్పుడే ఈ విషయాలన్నీ నిర్ణయించబడతాయి అయితే ఇప్పుడు మనకు రూఢిగా తెలుస్తున్నదేమంటే సర్వత్రా నియోజకవర్గాలు ఏక సభ్యాలుగానే వుంటాయని అంటే ఒక నియోజకవర్గంలో ఒక సభ్యుడు మాత్రమే ఎన్నుకోబడవలసివుంటుంది ఒకవోటరుకు ఒక వోటుమాత్రమే వుంటుంది ఆ ఒక్క వోటును పోటీ చేస్తున్న అభ్యర్థులలో ఎవరో ఒక్కరికి మాత్రమే వెయ్యవలసివుంటుంది

షెడ్యూల్డు కులాల షెడ్యూల్డు జాతులవారికి స్థానాలు ప్రత్యేకించబడిన చోట్ల మాత్రం బహుసభ్య నియోజకవర్గాలుంటాయి అంటే ఒక నియోజకవర్గంలో ఇద్దరు సభ్యులు ఎన్నుకోబడవలసి వుంటారు. ఒకొక్క వోటరుకు రెండేసి వోట్లుంటాయి :

ఎన్నికల బిల్లు చిత్తుప్రతులు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు పంపబడ్డాయి అన్ని రాష్ట్ర ముఖ్య మంత్రులతోను, చీఫ్ ఎలక్షన్ కమీషనర్ శ్రీ సుకుమారసేన్ ఈ విషయంలో చర్చలు జరిపారు

ఏకసభ్య నియోజక వర్గాలలో ఒకేవోటుపద్ధతి బహుసభ్య నియోజక వర్గాలలో క్యుమ్యులేటివ్ వోటింగుపద్ధతి బాగుంటుందని బహుసంఖ్యాకులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తున్నది

రిజర్వుడు స్థానాలను మినహాయించగా ఎన్ని జనరల్‌స్థానాలు వుంటాయో అన్ని నియోజకవర్గాలుగా రాష్ట్రాన్ని విభజించాలని, అన్ని నియోజక వరాలు ఏకసభ్యాలుగా వుండాలని రిజర్వుడు స్థానాలు గల చోట్ల ద్విసభ్య నియోజకవర్గాలు ఏర్పాటు చేయబడాలని ఒక సూచన చేయబడినట్లు తెలుస్తున్నది

షెడ్యూల్డు కులాలు జాతులు ఎక్కువ సంఖ్యలో వున్న ప్రదేశాలలో వారికి ఏకసభ్య నియోజక వర్గాలే ఏర్పాటుచేయవచ్చునని కాని అన్ని కులాల ప్రజలు కలిసివున్నచోట ద్విసభ్య నియోజకవరాలు తప్పవని ఆ సూచన పేర్కొంటున్నది

రాష్ట్ర ప్రభుత్వాల ఇతర సంస్థల సలహాలన్నీ బాగా ఆలోచించిన మీదటనే పార్లమెంటు తుది నిర్ణయం చేస్తుంది

ఎన్నికలు 1951 ఏప్రెల్‌లో జరగాలని పండిట్ నెహ్రూ పట్టుదల

మద్రాసు అక్టోబర్ 27—

ఎన్నికలను 1951 ఏప్రెల్ నెలలో జరిపితీరాలని పండిట్ నెహ్రూ పట్టుదలతో వున్నాడని నిన్న సాయంకాలం తమ గౌరవార్థం ఆంధ్ర వాణిజ్య మండలి వారిచ్చిన అల్పాహారవిందు సందర్భంలో మాట్లాడుతూ మద్రాసు నియోజక వర్గ నిర్ణాయక పార్లమెంటరీ సలహా సంఘం అధ్యక్షుడు శ్రీ అనంతశయనం అయ్యంగార్ వెల్లడించారు

ప్రజలతో సంబంధం పెట్టుకొని ప్రజాప్రతినిధులుగామారి శాసనసభలలోకి రావడానికి ప్రయత్నించవలసిందిగా వ్యాపారస్థులకు శ్రీ అయ్యంగార్ సలహా ఇచ్చారు

డాక్టర్ పట్టాభి సీతారామయ్య శ్రీ ఎస్ వెంకటేశ్వరన్ (రాష్ట్ర ఎన్నికల కమీషనర్), శ్రీ ఆర్ పార్థసారథి (ప్రజా శాఖా కార్యదర్శి) మొదలగు ప్రముఖులు విందులో పాల్గొన్నారు

ఆంధ్ర వాణిజ్య మండలి అధ్యక్షుడు శ్రీ గుంటూరు నరసింహారావుగారు అతిథులకు స్వాగతం చెప్పుతూ [illegible] నియోజక వర్గాల [illegible] ఏకసభ్య నియోజక వర్గాలుగా చెయ్యాలని లేకపోతే వ్యాపారస్థులు శాసన సభలకు వెళ్లే అవకాశాలు వుండవని అన్నారు వీరైనంత మంది వ్యాపారస్థులు తమ అభిప్రాయాలను [illegible] కాంగ్రెసు సాధ్యమైనంత వరకు [illegible]

శ్రీ అనంతశయనం అయ్యంగారు జవాబు చెప్పుతూ దానికి పరిష్కారమిదే [illegible] వ్యాపార [illegible] ప్రజలు [illegible] వున్నారు [illegible]

[illegible] దిగుమతి వ్యాపారం పత్రములుగా

జరగాలని అంటూ మద్రాసు రాష్ట్రానికి 20,000 కార్లు అవసరమై వుంటే అంతమట్టుకు కార్ల దిగుమతి లైసెన్సు మద్రాసుకే ఇవ్వబడాలని లేకపోతే బొంబాయి నగరమో కలకత్తా నగరమో మద్రాసు డబ్బును దోచుకునే పరిస్థితి ఏర్పడుతుందని శ్రీ అయ్యంగార్ హెచ్చరించారు.

దిగుమతి లైసెన్సులు ప్రాంతీయ పద్ధతిపై ఇవ్వబడాలని తాను అంటున్నప్పుడు ఉత్తరాది వారికి వ్యతిరేకంగా మద్రాసులో ప్రారంభించబడ్డ ఉద్యమాన్ని బలపరుస్తున్నానని ఎవరూ భ్రమపడ కూడదని అయ్యంగార్ నవ్వుతూ అన్నారు. ఆ ఉద్యమం చాల చెడ్డదన్నారు దేశమంతా ఒకేజాతి అని దానికి ఉత్తర దక్షిణ భేదాలు లేవని వక్కాణించారు ఉత్తరాదివారిని బహిష్కరించాలనే ఉద్యమం గ్రుడ్డి వారిచే ప్రారంభించబడిందన్నారు దక్షిణాది వారిపై ఉత్తరాది వారికి ద్వేషంలేదని దేశమంతటా దక్షిణాది వారు అనేక రంగాలలో పనిచేస్తున్నారని, రేపు ఇటువంటి వుద్యమమే ఉత్తరాది వారిచే ప్రారంభింపబడితే దక్షిణవారి పని ఏమౌతుందో ఆలోచించుకోమని ఆయన ఉద్బోధించారు

మైనంపాడు దాడికేసు

11 మంది అరెస్టు : 16 మందిపై చార్జిషీటు దాఖలు

ఒంగోలు, అక్టోబర్ 25—

ఒంగోలు తాలూకా, మైనంపాడులో గత మాసంలో జరిగిన దాడి సందర్భంలో యిప్పటికి 11 మంది అరెస్టు చెయ్యబడ్డారు

ఒంగోలు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ 16 మందిమీద ఒంగోలు సెషనరీ సబ్‌మేజిస్ట్రేటు కోర్టులో ప్రొవిజనల్ చార్జిషీటు ఇండియన్ పీనల్‌కోడ్ 148, 149 302 395 396 397 4'7 461, సెక్షన్ల క్రింద దాఖలు చేశారు వారిలో అరెస్టు చెయ్యబడ్డ 11 మందిగాక మిగిలిన ఆయిదుగురు అజ్ఞాతవాసంలో వున్నారు వారిలో మాదాల నారాయణస్వామి మద్దెల శేషశీలు, నల్లూరు అంజయ్యలు వున్నారు

జామీన్ పిటిషన్ త్రోసివేత

ప్రస్తుతం రిమాండులో వున్నవారిని జామీన్ మీద విడుదల చెయ్యవలసిందిగా శ్రీ యల్లంరాజు సుందరరావుగారు దాఖలు చేసిన పిటిషన్ 17 వ తేదీ త్రోసివెయ్యబడింది

గంజినాలెంలో అగ్నిప్రమాదం

అయిదువేల రూపాయల నష్టం

[illegible] అక్టోబర్ 25—

మొన్నరాత్రి గంజినాలెంలో అగ్నిప్రమాదం సంభవించి 13 యిండ్లు తగులబడిపోయినవి సుమారు 7000 రూపాయల నష్టమైనట్లు అంచనా వెయ్యబడింది ప్రాణనష్టం కలగలేదు ఒక యింటిలోయున్న 2000 రూపాయల నోటు కాలిపోయినవని తెలుస్తున్నది ఒక ప్రాథమిక పాఠశాల, బల్లలు రికార్డులతోసహా తగులబడిపోయినవి అగ్నిబాధితులు గ్రామస్థుల (చేనేత కార్మికులు) అన్నదానం చేశారు పేరాల డిప్యూటీ తహశీలుదారు కె లక్ష్మయ్యగారు బాధితులైన వారికి ఇంటికి 2½ రూ రొక్కం 4 తాటాకులున్నూ, 2000 తాటియాకులు సహాయము చేయవలెనని అధికారులకు సిఫారసు చేశారు

గండేపూడి గ్రామంలో దొమ్మీ : ఒకని మరణం

(మన విలేకరి)

గుడివాడ అక్టోబరు 25—

గుడివాడకు ఆరు మైళ్ళ దూరంలోగల గండేపూడిగ్రామంలో చిన్న పెద్దపొమ్మి జరుగగా దానావిషయమై [illegible] అనే వ్యక్తి [illegible] మరణించాడు [illegible]

వేమూరి [illegible] వ్యక్తి [illegible] గాయపడినవారందరు కొప్పు వెలమకులజులు

ఈ దొమ్మిలో కర్రలు బల్లెములు యథేచ్ఛగా ఉపయోగించబడినట్లు తెలుస్తున్నది

కృష్ణాజిల్లా ఆహార పరిస్థితి కుదుటపడుతున్న సూచనలు

త్వరలో రేషన్ సప్లయి హెచ్చించగలమని అధికారుల ఆశాభావం

(మన విలేకరి)

విజయవాడ అక్టోబర్ 26—

ప్రభుత్వం దూరదృష్టిని ప్రదర్శించకుండా కృష్ణాజిల్లానుంచి 60 000 టన్నుల బియ్యం ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయడంతో స్థానికంగా ఆహారధాన్యాల విషయంలో ఏర్పడిన క్లిష్టపరిస్థితులు ధాన్య సేకరణ ఫలితంగాను కొత్తపంట ధాన్యం బాగావుండి మార్కెట్టుకు సిద్ధంగావుండడంతోను చాలావరకు సర్దుబాటైనవి

గడచిన రెండువారాలలోను తలకు రోజుకు ఎనిమిదేసి ఔన్సుల చొప్పున వారానికి రెండు మూడురోజుల రేషన్ మాత్రం సప్లయిచేయబడింది కాని త్వరలో ఈ రేషన్ హెచ్చించడం సాధ్యం కావచ్చునని అధికారులు ఆశాభావం ప్రకటిస్తున్నారు ఇప్పటికే మద్రాసునుంచి 300 టన్నుల బర్మాబియ్యం, పశ్చిమ గోదావరినుంచి 200 టన్నులు మధ్య ప్రదేశ్‌నుంచి 300 టన్నులు గుంటూరు జిల్లానుంచి ప్రత్యేకించబడిన 300 టన్నులలోను 40 టన్నుల బియ్యం కృష్ణాజిల్లాకు దిగుమతి అయినవి మధ్య ప్రదేశ్‌నుంచి మరొక 200 టన్నుల బియ్యం త్వరలో రాగలదని భావింపబడుతున్నది

ప్రస్తుతం జిల్లాలో ధాన్యసేకరణ వారానికి 100 టన్నులకు పడిపోయింది జిల్లాలో వారానికి కావలసిన సరుకు వెయ్యిటన్నులు కాగా మిగిలిన తొమ్మిది వందల టన్నుల బియ్యం దిగుమతులద్వారానే సమకూర్చవలసివుంది

నవంబరు ఆఖరుకు పినన, పంట, జనవరి ఆఖరుకు పెద్దపంట ధాన్యం చేతికి రాగలదని భావించబడుతున్నది ఈసారిగా వరదలు, తుపానులబెడద లేకపోతే పెద్దపంట ధాన్యం కూడా పుష్కలంగా పండగలదనే ఆశిస్తున్నారు.

పొన్నూరులో ఇద్దరు ఇనపవర్తకుల అరెస్టు

(మన విలేకరి)

పొన్నూరు, అక్టోబర్ 23—

తమ స్వంతానికి ఇనుప చువ్వలు కావలెనని చెబుతూ కొనుగోలుచేసి రైతులవలె బ్లాక్‌మార్కెటింగ్ నిర్మూలనశాఖ పోలీసు వారు యిప్పటికి వచ్చి ఇనుము వ్యాపారస్థులు కవమర్లపూడి వెంకట సుబ్బయ్య, ఆయన రెండవ కుమారుడు మాధవరావులను గత రాత్రి అరెస్టు చేశారు

బ్లాక్‌మార్కెట్ రేటుకు ఖరీదుచేయబడిన ఇనప చువ్వలు, సంతకాలుచేయబడి అరెస్టు చేయబడిన వారికి నేరస్థులకు యివ్వబడినవని చెప్పబడే కరెన్సీ నోట్లు జప్తుచేయబడినవని తెలుస్తున్నది

అరెస్టుచేయబడినవారి కొట్టు, గోడవును రెండూ సీలు చేయబడినవి పైయిద్దరు స్థానిక సబ్‌జైలునందుంచబడినారు. పోలీసు దర్యాప్తు జరుగుచున్నది.

సి. ఐ. డి. పేరుతో మోసం

ఒక వ్యక్తి తాను సి ఐ. డి నని చెబుతూ గుడ్డల బ్లాకుమార్కెటు చేస్తున్నందుకు వర్తకులను అరెస్టు చేస్తానని బెదిరిస్తూ ధనము అపహరించయున్నాడని యిప్పుడే తెలిసింది పోలీసువారికి వచ్చిన వర్తమానంమీద ఆ వ్యక్తిని పట్టుకోడానికి స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టరు దుకాణ దారులను పిలిపించి దర్యాప్తుచేస్తున్నట్లు తెలుస్తున్నది.

విశాలాంధ్ర మహాసభ కార్యవర్గ సమావేశం

చెన్నపురిలో 28 వ తేదీని

విజయవాడ అక్టోబర్ 26—

విశాలాంధ్ర మహాసభ కార్యవర్గ సమావేశం చెన్నపురిలో ఈ నెల 28వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు మౌంటురోడ్ నందలి గవర్నమెంటు హౌసులో శ్రీ ప్రకాశం పంతులుగారి బసలో జరుగుతుంది నాటి సభకు డాక్టర్ పట్టాభి మంత్రి శ్రీ గోపాలరెడ్డి అనంతశయనం అయ్యంగార్ యిత్యాది ప్రముఖులు తెలంగాణా ఒరిస్సా రాయలసీమ ప్రాంతాల ప్రముఖులు వస్తారు ముఖ్య సమస్యలన్నిటిని చర్చించి రాష్ట్రసాధనకై నిర్దిష్ట కార్యక్రమ మనుసరించు పథకము నిర్ణయించ బడగలదు కాన కార్యవర్గ సభ్యులు ప్రత్యేకాహ్వానితులును తప్పక విచ్చేయ గోరుచున్నాను అని డాక్టర్ ప్రకాశచంద్ర శతపథి (కార్యదర్శి విశాలాంధ్ర మహాసభ) గారు వ్రాస్తున్నారు

ఖాదీ సాహిత్య సంఘసభ్యుల పర్యటన కార్యక్రమం

విజయవాడ అక్టోబరు 24—

ఆంధ్ర రాష్ట్ర ఖాదీ ప్రచార సంఘ కార్యదర్శి శ్రీ ఉన్నవ రాజగోపాల కృష్ణయ్యగారు యిలా వ్రాస్తున్నారు

అఖిలభారత ఖాదీ సాహిత్య సమ్మేళనం [illegible] దేశంలో పర్యటనచేస్తున్న ఖాదీ సాహిత్య సంఘసభ్యులు క్రింది కార్యక్రమం ప్రకారం ఆంధ్రదేశంలో పర్యటన చేస్తారు ఖాదీ ప్రచారకులు, ఖద్దరు ప్రేమికులు, భాషాభిమానులు ఈ కార్యక్రమాన్ని ఫలప్రదం చెయ్య గోరుచున్నాను

అక్టోబర్	28 వ తేదీ	చిత్తూరు
,,	29 ,, ,,	తిరుపతి
,,	30 ,, ,,	తెనాలి
,,	31 ,, ,,	గుంటూరు
నవంబర్	1 ,,	విజయవాడ



అన్ని పొలాలను, బీడు భూములను సాగుచేయండి

అధికాహారోత్పత్తి చేయండి

AC 133 T6





కాంగ్రెసు నియమావళి సవరణ: సూచనలను కోరుతూ రాష్ట్ర సంఘాలకు ఎ. ఐ. సి. సి. సర్క్యులర్

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 —

నాసిక్ మహాసభ చేసిన తీర్మానానికి అనుగుణంగా కాంగ్రెసు నియమావళిని సవరించడానికి తగు సూచనలు చేయవలసిందిగా కోరుతూ రాష్ట్ర కాంగ్రెసు సంఘాలకు ఆల్ఇండియా కాంగ్రెసు కమిటీ కార్యాలయం సర్క్యులర్ పంపించింది.

ప్రస్తుతం అమలులోగల కాంగ్రెసు నియమావళిని అనుసరించడంలో తాము ఎదుర్కొనవలసి వస్తున్న చిక్కులను వివరించవలసిందిగా కూడా ప్రతి రాష్ట్రకాంగ్రెసు సంఘం ఇందులో అర్థింపబడింది

ఈ సర్క్యులర్ను పంపిన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ మోహన్లాల్ గౌతమ్ దానిలో ఈ కింది విధంగా పేర్కొన్నారు. —

"కాంగ్రెసు నియమావళిని అమలుజరపడంలో కొన్ని చిక్కులు కనిపించివని మీకుకూడా అట్టి చిక్కులు ఎదురైనవని నా నమ్మకం ఇందుచేతనే కాంగ్రెసు నియమావళిని సవరించడానికి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీకి నాసిక్ కాంగ్రెస్ మహాసభ అధికార మిచ్చినసంగతి మీకు తెలిసిందే ఇందుకుగాను ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీకి కొన్ని సూచనలను వర్కింగ్ కమిటీ పంపించవలసివున్నది అటి సూచనలను చేయడానికి ముందుగా రాష్ట్ర కాంగ్రెసు సంఘాల సలహాలను వర్కింగ్ కమిటీ తీసుకోవాలని భావించబడింది. ఇందుకోసంగాను కాంగ్రెస్ నియమావళిని అనుసరించడంలో మీరు ఎదుర్కొనవలసి వస్తున్న చిక్కులను వివరిస్తూ వాటిని పరిష్కరించడానికి మీకు తోచిన సలహాలనుకూడా వెంటనే పంపించడం అవసరం

"నియమావళి సవరణగురించి నాసిక్ మహాసభ చేసిన తీర్మానాన్ని మీరు చూచేవుంటారు ఈ కింది విషయాలనుగురించి వర్కింగ్ కమిటీ సూచనలు చేయవలసి వున్నది"

"(1) దునుముతో ప్రాథమిక సభ్యత్వ విధానాన్ని పునరుద్ధరించడం: (2) కేంద్ర విధాయక సంఘం, కేంద్ర క్రెడెన్షియల్ కమిటీల నియామక సమస్య (3) అసాధారణ పరిస్థితులలో వ్యవహరించడానికి వర్కింగ్ కమిటీకి తగు అధికార ప్రదానం (4) శాసన సభలకు పార్లమెంటరీ వ్యవహారాలలో పాల్గొనడానికిగాను సభ్యులను ఎన్నుకొనడానికి తగు విధానం"

"మారిన నియమావళిని అమలు జరపడంలో మీరు ఎదుర్కొనవలసి వస్తున్న చిక్కులను గురించిన వివరణ మాత్రమేగాక, పైన పేర్కొనబడిన నాలుగు అంశాల పైన కూడా మీ సలహాలు కావాలి.

నవంబరు మాసాంతానికల్లా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీకి తన సూచనలను వర్కింగ్ కమిటీ పంపవలసి వున్నది కనుక ఎంత ఆలస్యమైనా నవంబర్ 10 వ తేదీకి మీ సలహాలు సూచనలు ఈ కార్యాలయానికి చేరేటట్టుగా చూడాలని ప్రత్యేకంగా అర్థిస్తున్నాను"

ఎ. ఐ. సి. సి. సభకు పంజాబు ఆహ్వానం

జలంధర్ అక్టోబర్ 26 —

పంజాబు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ నేడు సమావేశమై ఈసారి ఆల్ ఇండియా కాంగ్రెసు కమిటీ సమావేశాన్ని పంజాబులో జరుపుకొనవలసిందిగా ఆహ్వానించడానికి ఏకగ్రీవంగా నిర్ణయించింది నేటి సాయంత్రమే పంజాబు కాంగ్రెసు కార్యదర్శి ఈ ఆహ్వానాన్ని కాంగ్రెసు అధ్యక్షుడు బాబూ టాండన్కు పంపించారు

అమృతసర్, వాటో రోహటక్, ఫిరోజ్పూర్ కాంగ్రెస్ సంఘాలు తమ తమ నగరాలలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశాన్ని జరుపుకొనవలసిందిగా ఆహ్వానించవలసిందని పంజాబు రాష్ట్ర కాంగ్రెస్ సంఘాన్ని కోరినవి

బ్రిటిష్వారి హయాములో గ్రామాలలో అవతరించిన జైలు దారీ పదవులను రద్దుచేయ వలసిందిగా ప్రభుత్వానికి వర్కింగ్ కమిటీ సిఫారసు చేసింది స్వాతంత్ర్యం సిద్ధించిన వెంటనే ఈ పదవులు రద్దుచేయబడినవి గాని తిరిగి అవి పునరుద్ధరించ బడినవి.

మద్రాసు అక్టోబర్ 27 —

ఇండియా ప్రభుత్వంలో పోస్టు పోలియోశేఖ మంత్రి శ్రీ చక్రవర్తి రాజగోపాలాచారిగారు నేటి వుదయం మద్రాసు నుంచి విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు

గవర్నర్ భావనగర్ మహారాజా, మంత్రులు ప్రముఖ అధికార అనధికారులు మీనంబాకం విమానాశ్రయంలో ఆయనకు వీడ్కోలు యిచ్చారు

రఫీ అహమ్మద్ కిద్వాయ్!

వర్కింగ్కమిటీ సభకు వచ్చిన ఆహ్వానం నిరాకృతి

(మన విలేకరి)

అలహాబాద్, అక్టోబర్ 26 —

నవంబరు నాలవతేదీన జరుగనున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశానికి హాజరు కావలసిందిగా అధ్యక్షుడు టాండన్ పంపిన ఆహ్వానాన్ని ఇండియా రవాణాల శాఖమంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్ నిరాకరించినారని, ఆ విధంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయానికి తెలియజేసినారని తెలుస్తున్నది.

ఆహారం కొరతకు పరిష్కార మార్గం

వాణిజ్య పంటలను ఇతోధికంగా ఎగుమతి చేసి తిండిగింజలు దిగుమతి చేసుకోవాలని సూచన

మద్రాసు అక్టోబర్ 26 —

వాణిజ్య పంటలను ఇతోధికంగా పండించి ఆహారధాన్యాలను దిగుమతిచేసే షరతుపైనే వాటిని విదేశాలకు ఎగుమతి చేసినట్టయితే ఇప్పటి కొద్దిపాటి తిండిగింజల కొరత తీరిపోగలదని శ్రీ టి ఏ రామలింగ చెట్టియార్ నేడు పచ్చయప్ప కళాశాలలో జరిగిన భారత వ్యవసాయార్థిక సంఘం సభకు అధ్యక్షత వహించిన సందర్భంలో వక్కాణించారు

హక్కు భుక్తాలను యివ్వవలసివున్న భూములైనా చాలా కొద్దిగా వున్నవని, ఆహారం విషయంలో దేశం స్వయంసమృద్ధం కావడానికై చేస్తున్న ధనసహాయం వాణిజ్య పంటలు పండించే వారికంటె చిన్న రైతులకు అందుతున్నదని పేర్కొన్నారు అందుచేత వాణిజ్యపంటలు ఇతోధికంగా పండించడానికి ప్రోత్సాహ ప్రోద్బలాలు యివ్వడం అత్యవసరమన్నారు. ఆహారధాన్యాలు దిగుమతిచేసే పక్షంలోనే వాణిజ్యపంటలను ఎగుమతి చేస్తే ఆహార సమస్య సులభంగా పరిష్కారం కాగలదని వక్కాణించారు

పిమ్మట శ్రీ వి. రామమూర్తి శ్రీ కె జి శివస్వామి ప్రొఫెసర్ విశ్వనాథన్గారలు ఉపన్యసించారు

ప్రజా కాంతి భద్రతల నిర్వహణకు అభ్యంతరకరమైన చర్యలతో సంబంధం కలిగివున్నారనే కారణంతో ముజఫర్పూర్ జిల్లా రాసుకపూర్ గ్రామస్థులపై బీహార్ప్రభుత్వం రు 1 551 లు సాముదాయకజరిమానా విధించింది ఆ ప్రాంతంలో నివసించే ప్రభుత్వోద్యోగులు పెన్షన్ దారులు జరిమానానుంచి మినహాయించబడ్డారు

నీటి వనరుల అభివృద్ధి: విద్యుచ్ఛక్తి ఇతోధికోత్పత్తి

1,900 కోట్లు వ్యయం కాగల పంచ దశవర్ష ప్రణాళికలను ప్లానింగ్ కమిషన్ సిద్ధపరచిందట

న్యూఢిల్లీ, అక్టోబర్ 26 —

ఇండియాలో ఇతోధికంగా ఇరిగేషన్ సౌకర్యాలను కలిగించడానికేమి, విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చెయ్యడానికేమి ప్లానింగ్ కమిషన్ ఒక పంచదశ ప్రణాళికను రూపొందించి, దానిని అమలుపరచడానికి అవలంబించవలసిన సాధన విధానాలనుకూడా సూచించింది గడచిన మూడు రోజులనుంచీ యిక్కడ సమావేశమౌతున్న సెంట్రల్ ఇరిగేషన్ బోర్డు సమావేశానికి ఈ నివేదికను ప్లానింగ్ కమిషన్ నేడే అందజేసింది.

ఇరిగేషన్ విషయంలోను, విద్యుచ్ఛక్తి విషయంలోను ఇదివరకే అమలు పరచబడిన పథకాలతోపాటు ఈ ప్రణాళికకూడా పూర్తి అయిన ట్టయితే 4 20,00,000 ఎకరాల నేలకు నీటి సౌకర్యాలు కలుగుతాయనీ మరి 1 40 00 000 టన్నుల ఆహారపదార్థాలు ఉత్పత్తి చెయ్యబడగలవనీ అంచనా వెయ్యబడుతున్నది ఇది కాక 70 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి కూడా ఉత్పత్తి కావచ్చునట

ప్రస్తుతం దేశంలోని వివిధ ప్రాంతాలలో 135 ప్రణాళికలు అమలు పరచబడుతున్నవి వీటికి మొత్తం 590 కోట్ల రూపాయలు వ్యయమౌతుందట వీటిలో 12 బృహత్ప్రణాళికలు వీటికి 10 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. మధ్యతరగతికి చెందిన ప్రణాళికలు 24 అంతకంటె చిన్న ప్రణాళికలు 99 వీటికి రెండు కోట్ల రూపాయల ఖర్చు అవుతుంది

ఈ ప్రణాళికలన్నీ ఆరునుంచి ఏడు సంవత్సరాల లోపల పూర్తి అవుతాయి వీటి మూలంగా 1 29 00,000 ఎకరాలు కొత్తగా సాగులోకి వస్తవి ఇందువల్ల 43 00 000 టన్నుల ఆహారధాన్యాలు అదనంగా పండుతవి, 20 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది

ఇప్పుడున్న ప్రణాళికలు మాత్రమే కాక, మరి 122 ప్రాజెక్టులు కూడా వున్నవి వీటిని గురించి పరిశోధనలు సాగుతున్నాయి వీటి నిమిత్తం 1300 కోట్ల రూపాయలు వ్యయం కాగలదని అంచనా వెయ్యబడింది

ఈ ప్రణాళికలన్నీ అమలు జరగవలసిందేనని ప్లానింగ్ కమిషన్ సిఫారసు చేసింది కమిషన్ చేసిన సిఫారసులు ఇంకా కింది విధంగా వున్నాయి:—

"ఇరిగేషన్ ప్రణాళికలకు అందుకు సంబంధించిన విద్యుచ్ఛక్తి ప్రణాళికలకు అత్యంత ప్రాముఖ్యమివ్వాలి వీటి నిమిత్తం 590 కోట్ల రూపాయలకు పైగా కేటాయించి పెట్టాలి ఇప్పుడున్న ఆహార పదార్థాల కొరతను తీర్చడం, హీనంగావున్న జీవన ప్రమాణాన్ని హెచ్చించడం, రైతుల జీవిత పరిస్థితులను చక్కదిద్దడం అప్పుడు సంభవమౌతుంది.

నీటి వనరులను కల్పించే నిమిత్తం తలపెట్టిన పథకాలను, విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే నిమిత్తం తలపెట్టిన పథకాలను పూర్తిచేసే నిమిత్తం ప్రతి రాష్ట్రప్రభుత్వం ఒక పంచదశవర్ష ప్రణాళికను రూపొందించాలి ఈ కార్యక్రమంలో ఒక భాగంగానే, ఇంకా అవసరమైన పరిశోధనలను జరిపించాలి అవసరమైనచోట్ల అంచనాలను పునర్విచారించాలి ప్రణాళికలు ప్రారంభించబడక పూర్వమే ఈ పని సాగిపోవాలి శీఘ్రంగా ఫలితాలనిచ్చే ప్రణాళికలకు, తక్కువవ్యయంతో పూర్తి అయ్యే ప్రణాళికలకు ప్రాముఖ్యమివ్వాలి

"రాష్ట్రప్రభుత్వాలు ప్రణాళికలను రూపొందించేటప్పుడు తాము అమలుపరచలేని ప్రణాళికలను వేరుగా పేర్కొనాలి వాటిని అమలుపరచడం కేంద్రప్రభుత్వానికి సాధ్యమౌతుందేమో పరిశీలించబడుతుంది అట్టి ప్రణాళికల నిమిత్తం తామెంత ఖర్చు పెట్టడానికి సిద్ధంగా వున్నవో కూడా తెలియజెయ్యాలి

మొత్తంమీద, వచ్చే 15 సంవత్సరాలలోను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి, సాలుకి 100 కోట్ల రూపాయలను వాటి నిమిత్తం ఖర్చు పెట్టవలసి వుంటుంది

ప్రతి రాష్ట్ర ప్రభుత్వం ఇరిగేషన్ అభివృద్ధి నిమిత్తం ఒక నిధిని నెలకొల్పాలి ప్రతి సంవత్సరం తన ఆదాయంనుంచి కొంత సొమ్మును ఈ నిధికి చెల్లిస్తూ వుండాలి ఈ ప్రణాళికల నిమిత్తం కేంద్రప్రభుత్వం మంజూరు చేసేసొమ్మునుకూడా ఆ నిధిలో కలపాలి అప్పుడు, జాగ్రత్తగా ప్లానింగ్ చేసుకొని డబ్బు ఇబ్బంది అవుతుందన్న సంకోచంలేకుండా, సమర్థతతో పని ముగించుకోవచ్చు ఈ నిధికి రాష్ట్రాలు సాలీనా, సగటున కిందివిధంగా సొమ్ము చెల్లించాలి మద్రాసు 24 కోట్లు, బొంబాయి 14 కోట్లు; బీహార్ 13 కోట్లు మధ్యప్రదేశ్ 11 కోట్లు; ఉత్తరప్రదేశ్ 9 కోట్లు, పశ్చిమ బెంగాల్ ఎనిమిది కోట్లు హైదరాబాద్ ఎనిమిది కోట్లు; రాజస్థాన్ అయిదుకోట్లు; కేరళం అయిదుకోట్లు; ఒరిస్సా నాలుగు కోట్లు; మధ్యభారత్ - మూడు కోట్లు; మైసూరు రెండు కోట్లు; పాటియాలా ఒక కోటి

నీటి తీరువను క్రమపద్ధతులలో విధించాలి పండిన పంటనుబట్టి సరఫరా చెయ్యబడిన నీటినిబట్టి అందువల్ల రైతుకి కలిగిన ప్రయోజనాన్నిబట్టి దీనిని విధించాలి ఇరిగేషన్ సౌకర్యాల మూలంగా పండగల అదనపు పంట పైకూడా పన్నును విధించాలి

ఇరిగేషన్ సౌకర్యాల మూలంగా భూమి విలువ పెరిగినందుకు కూడా భూస్వాములపై ఒక అభివృద్ధి పన్నును విధించాలి అయితే ఇది ఒక్కసారి మాత్రమే విధించబడుతుంది ఇందు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వాలే తగు శాసనాలను నిర్మించుకోవలసి వుంటుంది

పంచదశ వర్ష ప్రణాళికలో చేర్చబడినప్పటికీ ఇంతవరకు ఆరంభం కాని ప్రణాళికలు ఇవి -

బీహార్లోని కోసీ డామ్ (160 కోట్లు) ఆంధ్ర దేశంలోని రామపాదసాగర్ (129 కోట్లు) కృష్ణ పెన్నార్ (120) ప్రాజెక్టు పశ్చిమ బెంగాల్లోని గంగా బారేజ్ (100 కోట్లు) ఇవికాక మరి కొన్ని పెద్దప్రణాళికలు తలపెటబడాయి బొంబాయిలో ఏడు, మధ్య ప్రదేశ్లో అయిదు ఉత్తర



ఆసియా భవిష్యత్తు: తన కృషిపై నెహ్రూ వివరణ

లండన్, అక్టోబర్ 25 —

విశేషప్రచారంకల లిబరల్ వారపత్రిక పిక్చర్ పోస్ట్" విలేకరి చేసిన ఇంటర్వ్యూలో పండిట్ నెహ్రూ ప్రసంగిస్తూ, తాను ఇండియాకు ప్రధాన మంత్రి అయినప్పటికీ, వచ్చే సంవత్సరంలో ఇండియా కానీ ఆసియా కానీ ఎలా మారిపోతవో తానేమాత్రం చెప్పలేనని వక్కాణించారు ఈ ఇంటర్వ్యూ వివరాలు ఈవారం పత్రికలో ప్రకటించబడినాయి

పండిట్ నెహ్రూ ఇంకా కింది విధంగా అన్నారు:—

"భవిష్యత్తు ఎలావుండాలని నేను కోరుకొంటున్నానో నాకు తెలుసు నా శక్తిసామర్థ్యాలన్నిటినీ వినియోగించి నేను నా విధినిర్వర్తిస్తాను నాకు విజయం కలిగితే మంచిదే లేకపోతే నా శక్తి కొలదీ పాటుపడిన వాణ్ణి అవుతాను ఈ నవీన ప్రపంచంలో యిప్పుడున్న అనుకతణమే విలసిస్తే వెయ్యాలి లేకపోతే అధికొత్తసమస్యలను సృష్టిస్తాయిని మన నైతిక ప్రవృత్తి సన్నగిలుతుంది మన భవిష్యత్తు అస్థిరమౌతుంది."

కెప్టెన్ ఎస్. ఎస్. రావు అస్తమయం

నిజాం వైద్యప్రముఖులు

బొంబాయి అక్టోబర్ 27 —

కెప్టెన్ ఎస్ ఎస్ రావుగారు నిన్న యిక్కడ హృద్రోగం మూలంగా పరమపదించారు. వీరి వయస్సు 44 సంవత్సరాలు హైదరాబాద్ సంస్థానంలోని ఒక పేపర్ మిల్లులో మెడికల్ ఆఫీసర్గా పనిచేస్తున్నారట

గత యుద్ధంలో భారత సైన్యంలో చేరి దూర ప్రాచ్య దేశాలన్నింటిలోను పనిచేశారు.

పంచాయితి బోర్డుల ఎన్నికల వాయిదా

మద్రాసు అక్టోబర్ 28 —

పంచాయతీ బోర్డుల ఎన్నికలను మరొక ఐదు మాసాల వరకు వాయిదా వేస్తూ ప్రస్తుతం గల బోర్డుల కాలపరిమితిని 1951 సంవత్సరం ఏప్రిల్ ఒకటవ తేదీవరకు పెంచుతూ నేడు మద్రాసు ప్రభుత్వం ఉత్తరువు జారీ చేసింది

గోదావరి జిల్లాలో ఇరిగేషన్ మంత్రి పర్యటన కార్యక్రమం

మద్రాసు అక్టోబర్ 25 —

ఇరిగేషన్మంత్రి శ్రీ భక్తవత్సలంగారు అక్టోబరు 29 వ తేదీరాత్రి మద్రాసునుంచి బయలుదేరి ఆంధ్రజిల్లాలలో పర్యటించి గోదావరి జిల్లాలో ఇరిగేషన్ సమస్యలకు సంబంధించిన విజ్ఞాపనలను, రాయబారాలను స్వీకరిస్తారు

సోమవారంనాడు ఏలూరు చేరి అక్కడ వ్యవసాయదారుల ప్రతినిధులను కలుసుకుని వారిచ్చే పిటిషన్లు తీసుకుంటారు ధర్మాజీ గూడెం వద్ద తమ్మిలేరు ప్రాజెక్టు డామ్ స్థలాన్ని సందర్శించి చింతలపూడి తాలూకా రైతు మహాసభకు మంత్రిగారు హాజరౌతారు తర్వాత జిల్లేరు ప్రాజెక్టు ప్రదేశాన్ని తిలకించి జంగారెడ్డి గూడెంలో పోలవరం తాలూకా ఇరిగేషన్ సమస్యలపై స్థానిక ప్రముఖులతో సంభాషిస్తారు.

మంగళవారంనాడు మంత్రిగారు భీమవరం తాలూకా రైతు ప్రతినిధులను కలుసుకుని మధ్యాహ్నపురి వద్ద మొగల్తుర్రు మురుగు కాల్వను భగ్నేశ్వరం మురుగు కాల్వను పరిశీలిస్తారు

అనంతరం నక్కలకాల్వ పంపేనకు ప్రారంభోత్సవం జరిపి పెనుమదంలో నర్సాపురంతాలూకా రైతు ప్రతినిధులను కలుసుకుంటారు

బుధవారం నాడు తణుకు కొవ్వూరుతాలూకాల రైతు ప్రతినిధివర్గాలను కలుసుకున్న పిమ్మట అమలాపురం వెళ్లి అచ్చట గోదావరి సెంట్రల్ డెల్టా నీటి పారుదల సమస్యలను గురించి చర్చలు జరుపుతారు

గురువారంనాడు రామచంద్రపురంవద్ద కోరింగ దీవి ప్రాజెక్టు ప్రదేశాన్ని దర్శించి మరునాడు కాకినాడలో ఈస్టరన్ డెల్టా ఇరిగేషన్ సమస్యలపై చర్చ జరుపుతారు తర్వాత ఇంజనీరింగ్ కాలేజీని సందర్శిస్తారు

మంత్రిగారు నవంబరు నాలవ తేదీకి తిరిగి మద్రాసు వస్తారు

తప్పించుకొని పారిపోయిన బ్రిటిష్ యాటం సైంటిస్టు ఇంటిని లండన్ పోలీసులు బుధవారం నాడు సోదాచేసి పెద్ద పెట్టెను తీసుకొని వెళ్లారని లండన్ వార్త.

విపణి వీధి

మద్రాసు అక్టోబర్ 26 —

అమ్మకం వస్తువు		రు అ పై
వవరం చిల్లరధర	....	75- 8-0
పాట్లా బంగారం	....	109- 2-0
మూసా బంగారం	....	108- 0-0
వెండి పందకులాలు	....	182- 0-0
వెండి చిల్లర ధర	....	1-13-6

వేరుశెనగ గింజలు

(531 వీసెలు) మెషిన్ సరకు (కొరమాండల్)	197- 0-0	198- 0-0
వేరుశెనగ నూనె బజారు ధర		
3% ఎస్ ఎస్ ఏ.డెడి		397- 0-0
నవంబర్ 3%	377- 0-0	378- 0-0
నవంబర్, డిసెంబర్		374- 0-0
డిసెంబర్	368- 0-0	369- 0-0
డిసంబర్, జనవరి		366- 0-0
జనవరి		363- 0-0

ఆముదం

'వరసాలాపుపేట్టు" (500 పౌన్లు)	350- 0-0	355- 0-0
తిరువత్తూరు		340- 0-0

కొబ్బరినూనె

37½ పౌన్లుగలదాన్ని 1 కి	41- 0-0

పంచదార

'నెల్లి కుప్పం" (2 అందరు)		89- 7- 1
మహి పాలియా"	..	92- 0-11
"ఉయ్యూరు"	..	90-12- 3
'తారామారి"	..	93- 2- 6

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 27 —

అమ్మకం వస్తువు		రు అ. పై
పాట్లా బంగారం	....	108- 8-0
వెండి 100-తులాలు	....	181- 0-0
నవరసు	....	75- 0-0

బొంబాయి స్టాక్ ఎక్స్ఛెంజి

బొంబాయి అక్టోబర్ 27 —

	ఓపెనింగ్ ధరలు	క్లోజింగ్.
టాటా డిఫర్డు	1737- 8-0	1733-12-0
.. ఆర్డినరీ	333- 0-0	332- 0-0
డైయింగ్స్	950-12-0	950- 0-0
కోహినూర్స్	316- 4-0	316- 0-0
స్వదేశీ	284- 8-0	284- 8-0
సెంట్రల్	247- 0-0	247- 0-0
ఇండియా యునైటెడ్	12- 9-0	12- 8-6
.. .. (డిఫర్డ్)	2- 0-6	1-15-0
అపోలో	3- 2-0	3- 4-0
బర్మాన్	515- 0-0	511- 4-0
సిమెంట్స్	172- 0-0	171- 4-0
సింధియా	13- 4-0	14- 2-6
ఇండియన్ ఐరన్	31- 4-0	31- 6-0
బెంగాల్ స్టీల్	21-12-0	21 11-0
టాటా కెమికల్	13-14-0	14- 0-0
బర్మాశెల్స్	3- 0-0	3- 1-0
ఇండియన్ పవర్	2-12-9	2-13-0
ఇండియా స్టీమ్ షిప్	7- 8-0	7- 8-6
హిందు మోటార్స్	6- 0-0	6- 0-0
యుకో బ్యాంక్	—	45-12-0
వి. పి. స్పెలర్	—	1- 8-0
వి. బి. వి.	9- 0-0	9- 0-0
విక్టోరియాన్	1-14-0	1-14-0
.. (ప్రిఫరెన్స్)	3-12-0	3-12-0
ఫిన్లే	—	258-0-0
వింకో	—	238-12-0

ఢిల్లీమార్కెట్ ధరలు

[ఖస్పిరర్ ఖరియామల్, గడోడియా మార్కెట్ ఢిల్లీ, అక్టోబర్ 26 —

నిర్యాతు (84½ వీసెల)		
	మణుగు 1 కి రు	52 —
లవంగాలు	..	165 —
గోంద	..	212 —
యాలకులు	..	130 — 140
పక్కలు	..	89 — 118
పసుపు (ఈరోడ్)	..	60 —
.. (నిజామాబాద్)	..	46 —
.. (దుగ్గిరాల)	..	48 —
టిన్తూర్ కొబ్బరి	..	8 — 89
నగువియ్యం	..	68 —
మిర్చి	..	80 — 110
జీలకర్ర	..	70 — 87
ధనియాలు	..	85 — 100
సాము(కర్నూలు)	..	27 — 58
సోంపు	..	65 —
వంటలు	..	40 — 44
మామిడివరుగు	..	30 — 70
గసగసాలు	..	76 — 77
బాదం	..	95 — 140
కిస్మిస్	..	120 —
జీడిపప్పు	..	147 — 101

న్యూయార్కు ప్రత్తి (మార్చి)

న్యూయార్కు, అక్టోబర్ 26 —

నేటి ఓపెనింగ్	....	39 61
నేటి క్లోజింగ్	....	39 60

1950 అక్టోబర్ 28 శనివారం

వికృతనామ సంవత్సర

ఆశ్వయుజ బహుళ తదియ

తదియ తె. 6-37 గంటలవరకు

కృత్తిక నక్షత్రం ప. 2 20 గంటలవరకు

వర్జ్యం : లేదు.

శ్రీ కళా వెంకటరావుగారు

మద్రాసు, అక్టోబర్ 27 —

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు నేటి వుదయం విమానంలో ఢిల్లీ నుంచి ఇక్కడికి వచ్చారు



సప్లయిలలో ఏదైనా ఆటంకములున్నయెడల, జనరల్ రేడియో అండ్ అప్లయన్సెస్ లిమిటెడ్ 1/18 మౌంటురోడ్డు మద్రాసు వారి సహాయము కోరుడు

అన్ని రకాల కుట్టుమిషన్లకు తగినసామాను యున్నూ, సైలరు కత్తెరలున్ను మావద్ద దొరుకును.



ఎస్. జాఫర్ ఆలీ అండ్ కంపెనీ,

(ప్రభాత్ టాకీసు ప్రక్కన)

98 బ్రాడ్వే. :: మద్రాసు.

అద్భుతమైన కానుక

మీరు వంద సంవత్సరాలు నిజంగా జీవించాలని వుంటే, యీ అద్భుతమైన పుస్తకాన్ని చదవండి ఈ నాటి పుస్తకాలలోకెల్ల శ్రేష్ఠమైనది. ఉచిత కాపీకై వ్రాయండి హిందీ మూడు రోజులలో నేర్చు కొనుట కుపయోగించు "సెల్ఫ్-హిందీ-టీచరు కూడా లభించును ధర 2-8 రూ.

మీరు మూడు రోజుల్లో గురువులేకుండా హిందీ మాట్లాడను వ్రాయను, చదువను నేర్చుకోవాలంటే వెంటనే మా "సెల్ఫ్-హిందీ టీచరు" పుస్తకానికి వ్రాయండి అది చాలా సులభమార్గము బోధించును

INDIAN BOOK DEPOT (A.P.M.)
Putlighar, Amritsar

టెండరు నోటీసు

నంద్యాల కాటన్ అండ్ గ్రౌండునట్ మార్కెట్ కమిటీ, నంద్యాల ఆర్ యస్.

తేదీ 15-11-1950 సాయంత్రము 5 గం॥ లోపుగా చేరునట్లు నంద్యాల కాటన్ అండ్ గ్రౌండు నట్ మార్కెట్టు కమిటీ స్థలములో క్రింద వివరించిన కట్టడములు వగైరా నిర్మించుటకు దిగువ సంతకము చేసినవారిచే టెండర్లు కోరబడుచున్నవి:—

(1) 124'- 6"×43'- 0' కొలతలుగల గదులు రెండు భాగములుగా అనగా ఒక్కొక్కటి 60'×40' లోపలి కొలతలు ఉండునట్లున్నూ వీటికిముందు 10' వెడల్పుగల వరండాయున్నూ, కోటా వేయుటకు ప్లాటుఫారం స్కేలున్నూ పరిసరములు శుభ్రముచేసి చదును చేయుట—మొత్తం ఎస్టిమేటు రు 49 000/-

(2) సి హెచ్ బి సైజు డిజైన్ నెం 193, మేరకు 8 తొట్లుగల సాయఖానా ఒకటి — ఎస్టిమేటు రు 2 400/-

(3) 10' వెడల్పు 4' లోతుగల ఎరువుగుంతు కట్టుటకు రు 500/-

(4) 18' వెడల్పు—గల రోడ్లువేసి ప్రక్కల కాలువలు చదునుచేయుట — ఎస్టిమేటు రు 5,500/-

షరా —(ఏ) టెండరు ఫారములు ఒక్కొక్కటి రు 1/- ల యిచ్చుటకు కమిటీ ఆఫీసు నుంచి తెప్పించుకొనవలెను

(బి) ప్లానులు వగైరా ఆఫీసు పనిచేయు కాలములో కమిటీ ఆఫీసులో చూడవచ్చును

(సి) కంట్రాక్టు షరతులు జి ఓ నం 3 010 (డెవలప్మెంటు) తేదీ 4-1-43 మేరకు వర్తించును

(డి) కట్టడములకు కావలసిన ఇనుము ఉక్కు కమిటీవారిచే కంట్రోలు ధరలకు సప్లయి చేయబడి కంట్రాక్టు మొత్తములో తగ్గించబడును

(ఇ) ఎస్టిమేటు మొత్తములో 2% ప్రతి టెండరు వెంట నగదుగా డిపాజిట్టుచేయవలయును అంగీకరించబడని టెండర్ల డిపాజిట్లు వాపసు చేయబడును

నంద్యాల } ఎ యస్ చెట్టి,
తేదీ 12-10-50 } ఛైర్మన్.

NARLA VENKATESWAR RAO at the Edited Printed and Published by "Indian Express Press Old Madras Club Compound, CLUB HOUSE Mount Road, Madras.

★ ★ ★ ★
ఆదివారం
Regd No M 4475 ANDHRA PRABHA, MADRAS THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 12 సంచిక 43
12 పేజీలు వెల :: రెండణాలు
మద్రాసు: ఆదివారం 29-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807493

హైదరాబాద్ లో దొంగ వ్యాపారుల నిర్బంధం

సికిందరాబాద్, అక్టోబర్ 28—

దొంగ వ్యాపారులపై కఠినచర్యలు తీసుకొనడానికి హైదరాబాద్ ప్రభుత్వం నిర్ణయించిన పర్యవసానంగా గుల్బర్గాలో 12 మంది వర్తకులు, కరీంనగర్ లో జె రాములు అనే అతడు అరెస్టు చేయబడినట్లు వార్తలు వచ్చినవి

ఇండో-చైనాపైకి కూడా పెకింగ్ సేనలు నడవనున్నవా?

వియత్‌మిన్‌కు సహాయంగా వెళ్లవలసిందిగా 30 వేల సైనికులకు మావో ఉత్తరువు చేశాడని వర్తమానం

పరిస్థితి అతి విషమమని వియత్‌నామ్ అధిపతి గగ్గోలు

తైపే, (ఫార్మోజా) అక్టోబర్ 27—

వియత్‌మిన్ గెరిల్లాలకు సాయంచెయ్యడం నిమిత్తం ఇండో-చైనాలో ప్రవేశించవలసినదిగా మావ్ సే-టుంగ్ 30,000 మంది చైనీస్ కమ్యూనిస్టు సైనికులకు ఉత్తరువు చేసినట్లు "చైనా నడిగడ్డనుంచి వచ్చినవార్తలు తెలుపుతున్నవని" తైపే పత్రికలు నేడు ప్రకటించినవి

ఇండో-చైనాలో ప్రవేశించినది చైనా సరిహద్దులో కేంద్రీకరించబడివున్న జనరల్ లియూపోచెంగ్ నాయకత్వంలోని రెండవ కమ్యూనిస్టు సైనిక దళాలేనని ఈ వార్తలు సూచిస్తున్నవి

ఫ్రెంచివారి ఆధ్వర్యాన ఏర్పడిన వియత్‌నమీస్ ప్రభుత్వనాయకుడు బావోడై నేడు దలాట్‌లో ఒక ప్రకటనచేస్తూ ఉత్తర ఇండో-చైనాలోని సైనిక పరిస్థితి "మహా విషమంగా" వుందని అన్నారు

చైనా సరిహద్దులో రక్షణబాధ్యత వహించడానికి వియత్‌నమీస్ జాతీయసైన్యం సిద్ధంగా వున్నదని ఆర్థిక సమస్య ఆయుధాలసమస్య తీరడంతో కొత్త వియత్‌నమీస్ సైన్యం రూపొందగలదని బావోడై అన్నాడు

నూతన వియత్‌నమీస్ సైన్య నిర్మాణాన్ని శీఘ్రంగా కొనసాగించడాన్నిగురించే మూసీ అన్నాం చక్రవర్తి గత బుధవారంనాడు ఫ్రెంచి హైకమీషనరు జనరల్ జూయిన్‌తో సంభాషించారు. వియత్‌నమీస్ పటాలాలు ప్రస్తుతం ఫ్రెంచి సైన్యాలలో కలిసి వున్నవి.

వియత్‌నమీస్, ఫ్రెంచి అధికారులు ఇతర మిత్రరాజ్యాల అధికారులు ఇండో-చైనా పరిస్థితిని త్వరలోనే సమగ్రంగా పరిశీలించవలసి అవసరమైన చర్యలను గైకొనగలరనికూడా బావోడై అన్నాడు

గత శుక్రవారం చక్కే దగ్గర జరిగిన సంకులంలో గాయపడ్డ ఫ్రెంచి సైనికులతోపాటు ఒక వియత్‌మిన్ ప్రతినిధి ఫ్రెంచి రెడ్‌క్రాస్ విమానములో హనోయికి వచ్చి మూడు గంటలు సేపు వున్నాడని సైగాన్‌లో నేడు అధికార పూర్వకముగా ప్రకటించబడింది

అయితే ఈ ప్రతినిధి ఫ్రెంచి ఉద్యోగులలో ఏమి సంభాషించిందీ ఎవరికీ తెలియదు

ఫ్రెంచి శతఘ్ని విమానదళాలు సరిహద్దులో రెండుచోట్ల కేంద్రీకరించబడివున్న వియత్‌మిన్ బలాలపై అగ్నివర్షం కురిపించినట్లు సైగాన్‌లోని ఫ్రెంచి సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది

లావోకేకు అభిముఖంగా ఎర్రనది దక్షిణ తీరంలోని వంతెన ముఖాన్ని ఫ్రెంచి సేనలు ఇంకా అంటి పెట్టుకొనే వున్నవని ఒక సైనిక ప్రతినిధి అన్నాడు

వియత్‌మిన్ బలాలు చైనాలోని యునాన్ రాష్ట్రానికి ఎర్రనది లోయకూ మధ్యగలమార్గాన్ని కాపాడే లావోకేకు తూర్పుగాను టోన్‌కింగ్ జిల్లాకు తూర్పున లాంగ్సన్ దిన్‌లాఫ్‌లకు మధ్యగాను కేంద్రీకరించబడివున్నవి

దిన్‌లాఫ్‌కు ఫ్రెంచివారు అదనపు బలాలను పంపిస్తున్నారని ఒక ఫ్రెంచి సైనిక ప్రతినిధి అన్నాడు

ఫ్రెంచి విమానాలు నిన్న లాంగ్సన్‌పై దాడి జరిపినవి

లావోకేకు మైలు దూరంలోని కోటపై ముట్టడి

సైగాన్ అక్టోబర్ 28—

ఉత్తర ఇండోచైనాలోని ఫ్రెంచి వారి సైనిక స్థావరంలో లావోకేకు కేవలం రెండు మైళ్ల దూరంలోని హెవిప్పిన్ కోటపై వియత్‌మిన్ బలాలు ముట్టడి జరుపుతున్నట్లు ఒక ఫ్రెంచి సైనిక ప్రతినిధి నేడు అన్నాడు

తక్షణ ప్రమాదం లేదు

ఇండో-చైనా యుద్ధరంగాలలో పర్యటనచేసి నేడు హనోయ్‌కు తిరిగివచ్చిన జనరల్-జూయిన్ "ఇండో-చైనాలో గండిపూడినట్లే తక్షణ ప్రమాదమేమీలేదు అని పత్రికా ప్రతినిధులతో అన్నాడు.

డెన్మార్క్‌లో కొత్త మంత్రివర్గ నిర్మాణం

లిబరల్ పార్టీ నాయకునకు ఫెడరిక్ రాజు ఆదేశం

కోపెన్‌హాగన్ అక్టోబర్ 27—

నూతనమంత్రివరాన్ని ఏర్పాటుచెయ్యవలసినదిగా డెన్మార్క్ ఫ్రెడరిక్ లిబరల్ పార్టీ నాయకుడు మిస్టర్ ఎరిక్ ఎరిక్సెన్‌ను నేడు కోరాడు

హాన్స్ హెడ్‌టాఫ్ సోషలిస్టుమంత్రివర్గంస్థానే తాను తాత్కాలికంగా ఏర్పాటు చెయ్యదలచుకొన్న మితవాద మంత్రివర్గంలో చేరవలసినదిగా మిస్టర్ ఎరిక్సెన్ కన్సర్వేటివులను కోరుతాడని అనుకొంటున్నారు

బర్మాలో ఏడు గ్రామాల పునరాక్రమణ

ప్రభుత్వసేనల విజయం

రంగూన్, అక్టోబర్ 27—

రంగూన్‌కు ఉత్తరంగా 80 మైళ్ల దూరంలోని ఏడు గ్రామాలను బర్మీస్‌ప్రభుత్వ సైన్యాలు పునరాక్రమించుకొన్నవి

ఇంతవరకు ఈ గ్రామాలు విప్లవకారుల ఆధీనంలో వున్నవి

ప్రభుత్వ బలాలచే చెల్లా చెదరు చెయ్యబడిన కమ్యూనిస్టు విప్లవ కారులు గత నెల రోజులనుంచీ పెగూ జిల్లాలో పునసమాయత్త మౌతున్నట్లు తెలుస్తున్నది.

పసగల తెలుగు గడ్డపై తక్కువ తిన్నవారెవరు?

కళావారిని తొలగించాలని శ్రీ ప్రకాశం వర్గం కోరగా, ప్రకాశంగారిపై క్రమశిక్షణ చర్య తీసుకోవాలని కళా వర్గంవారి సమావేశంలో తీర్మానం

మద్రాసు, అక్టోబర్ 28—

కొందరు మద్రాసు మంత్రులపై ఫిర్యాదులకు సంబంధించిన తీర్మానాన్ని తిరిగి ప్రతిపాదించడం ద్వారా కాంగ్రెస్ హైకమాండు ఉత్తరువుకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ కాంగ్రెస్ ప్రతిష్ఠకు క్రమశిక్షణకు శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులుగారు భంగం కలిగిస్తున్నారనే తమ నిశ్చితాభిప్రాయాన్ని ప్రకటిస్తూ ఆయనపై క్రమశిక్షణచర్య తీసుకోవాలని ఆలిండియా కాంగ్రెస్ వర్కింగ్ కమిటీని కోరుతూ నేటి ఉదయం మద్రాసు మహాజనసభ హాలులో సమావేశమైన ఆంధ్రా కాంగ్రెస్ వర్కర్ల సభవారు తీర్మానించారు

కొందరు కాంగ్రెస్ మంత్రులపై చేయబడిన ఈ ఆరోపణలు అన్యాయం అక్రమమైనవని పేర్కొంటూ శ్రీ ప్రకాశం పంతులుగారు ఈ విషయంలో తీసుకొంటున్న చర్యలను తీవ్రంగా ఖండించారు।

(మిగతా 2 వ పేజీలో)

సైన్యానికి పెకింగ్ ఉత్తరువు

పణిక్కర్ నివేదిక

అయితే, టిబెట్‌లో ప్రవేశవార్త ఇంకా ధ్రువపడలేదట

న్యూఢిల్లీ, అక్టోబర్ 28—

టిబెట్‌లో ప్రవేశించవలసిందిగా చైనీస్ సైన్య దళాలకు ఉత్తరువు చేయబడిన మాట నిజమేనని పెకింగ్‌లోని ఇండియా రాయబారి సర్దార్ కె. ఎమ్. పణిక్కర్ ధ్రువపరిచినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలియవచ్చిందని యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నారు.

అయితే, చైనీస్ దళాలు టిబెట్‌లో ప్రవేశించినట్టు వచ్చినవార్త మాత్రం ఇంకా ధ్రువపడలేదు

టిబెట్ దండయాత్ర పట్ల తన "ఆశ్చర్య విచారాలను" తెల్పుతూ నిన్న ఇండియా పంపిన లేఖకు పెకింగ్ నుంచి ఇంతవరకు ఇంకా సమాధానం రాలేదు.

కాగా ఏర్పడిన పరిణామం దృష్ట్యా ఇండియా ప్రభుత్వం చైనాఎడ్ల తన విధానాన్ని మార్చుకోవచ్చునని అనధికార వర్గాలద్వారా తెలుస్తున్నది

అయితే ఒక లేక్‌సక్సెస్ వార్త సూచిస్తున్నట్టు ఈ సందర్భంలో ఇండియా తన విధానాన్ని ఆకస్మికంగా మార్చివేయకోబోదని ఈ వర్గాలవారు విశదీకరిస్తున్నారు కూడా (యు పి ఐ)

డాక్టర్ ప్రసాద్

గౌహతికి రాక

గౌహతి అక్టోబర్ 28—

ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ నేటి ఉదయం 10-30 గంటలకు షిల్లాంగ్‌నుంచి గౌహతికి వచ్చారు

తూర్పుబెంగాల్‌లో ఈ సంవత్సరం ఆఖరుకు రెండవరేవు కేంద్ర నిర్మాణం పూర్తికాగలదని తెలుస్తున్నది

టిబెట్‌పై దండయాత్ర సందర్భంలో చైనాకు ఇండియా హెచ్చరిక

"మిత్రరాజ్యసమితిలో మాకు ప్రాతినిధ్యమిప్పించడానికి చేస్తున్న మా ప్రయత్నాలను విరమించవలసివస్తుంది"

(మన ప్రత్యేక విలేకరి) న్యూ ఢిల్లీ అక్టోబర్ 27—

విదేశాంగ వ్యవహారాల పరిశీలనకై ఇండియా మంత్రివర్గం నియమించిన ఉపసంఘం గడచిన రెండురోజులుగా సమావేశాలు జరుపుతున్నది. టిబెట్‌లో చైనీస్‌సేనల ప్రవేశంవల్ల ఉత్పన్నమైన పరిస్థితినిగురించి, కాశ్మీర్ సమస్యా పరిష్కారార్థం ఐక్యరాజ్యాల ఉపసంఘాన్ని నియమించాలనే బ్రిటిష్ సూచనపై భద్రతాసంఘంలో జరగగల చర్చ సందర్భంలో అనుసరించవలసిన వైఖరికి సంబంధించి ఇండియా ప్రతినిధి శ్రీ బి. ఎన్. రావుకు పంపవలసిన ఉత్తరువులను గురించి ఈ సమావేశాలలో చర్చలు జరుపుతున్నవని విశ్వసించబడుతున్నది

టిబెట్ భవితవ్య సమస్య శాంతియుతంగానే పరిష్కరించబడగలదని ఇంతకుముందు పెకింగ్ ప్రభుత్వం ఇండియాకు హామీ ఇచ్చివున్నందున, ఇప్పుడు ఆకస్మికంగా టిబెట్‌పై దండయాత్రకు నిశ్చయించడంద్వారా నవచైనా తనకు అపచారం చేసినట్టు ఇండియా భావించడం సహజమే నవచైనా యిచ్చిన హామీల నన్నింటిని ఆమోదించి ఇండియా వాటిని టిబెటన్ అధికారులకు అందజేసే వుంటుంది కూడా టిబెట్ భవితవ్య సమస్యపై టిబెట్ చైనాలమధ్య మధ్యవర్తిత్వాన్ని నెరపడమే కాకుండా ఇండియా బ్రిటిష్ ప్రభుత్వానికి నచ్చజెప్పి టిబెట్ ప్రతినిధివర్గానికి పెకింగ్‌కు ప్రయాణ సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయించిన సంగతి పాఠకులకు విదితమే

ఆకస్మికంగా శరవేగంతో వచ్చిన ఈ పరిణామాలను గురించి చైనీస్ ప్రభుత్వంగాని, పెకింగ్‌లోని ఇండియా రాయబారిగాని ఇండియా ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియపరచనందుకు ఇచ్చటి రాజకీయ పరిశీలక వర్గాలవారు విమర్శిస్తున్నట్టు తెలుస్తున్నది

చైనాలోని పరిస్థితులను గురించి తెలుసుకొనడానికి ఇండియా ప్రపంచానికి ఒక గవాక్షం వలె పనిచేస్తున్నదని పండిట్ నెహ్రూ సగర్వంగా చెబుతూ వచ్చేవాడు కాని ఇప్పుడు టిబెట్ దండయాత్ర ఫలితంగా ఏర్పడిన పరిస్థితులతో ఆ ఆత్మవిశ్వాసానికి ఒక విధంగా విఘాతం ఏర్పడిందని భావించబడుతున్నది టిబెట్ తరఫున పెకింగ్ ప్రభుత్వంతో ఇండియా సంప్రతింపులు జరుపుతున్నందున టిబెట్ భవితవ్య సమస్య సంతృప్తికరంగా పరిష్కరించబడేటట్లు చూడవలసిన ప్రత్యేక బాధ్యత ఇండియాపైవున్నది. పైగా, చైనా వరాకయాలను గురించి ప్రపంచానికి నచ్చచెబుతూ ఇండియా మిత్రరాజ్యసమితి పెకింగ్ ప్రభుత్వాన్ని గుర్తించేటట్టు చేయడానికి గట్టిగా కృషి చేస్తున్నది కూడా

నేటి మధ్యాహ్నం వెలువడిన ఇండియా ప్రభుత్వ ప్రకటనలో చైనాకు ఆశ్చర్య విచారాలు తెలియజేయ బడ్డాయని పేర్కొనబడింది కాగా టిబెట్‌పై దండయాత్ర పట్ల ఇండియా విరసనను, ఆక్షేపణను సున్నితంగా తెలియజేసే ఉద్దేశంతో ప్రకటనలో పై పదాలు జాగ్రత్తగా వాడబడినవని ఇచ్చట అభిజ్ఞవర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు

కాశ్మీర్ సమస్య

ఇంక కాశ్మీర్ సమస్య; ఈ సందర్భంలో పండిట్ నెహ్రూ శ్రీనగర్‌కు ప్రయాణం పెట్టుకోవడం ముఖ్యంగా గమనించదగిన విషయం. మరొక అయిదు రాజ్యాల సంఘనియామకం ఇండియాకు యిష్టం లేదు. అయితే కడకు భద్రతాసంఘం అట్టి ఉపసంఘాన్ని నియమించడానికే నిర్ణయించే పక్షంలో ఈ శాంతిసాధన కృషికి ఇండియా అడ్డువిరుపు చెప్పకోలేదు

కాశ్మీర్‌పై పాకిస్తాన్ దురాక్రమణ జరిపిందని కనుక ఈ సమస్యపై పాకిస్తాన్ ఆ వైఖరితోనే తన విధానాలను రూపొందించు కొంటున్నదనీ సర్ ఓవెన్ డిక్సన్ తన నివేదికలో ప్రధానంగా పేర్కొన్న అంశాన్ని గుర్తించి భద్రతా సంఘం తదనుగుణంగా కాశ్మీర్ సమస్యను పరిష్కరించగలదని ఇండియా ఆశిస్తున్నది ఇంతవరకు ఈ వాస్తవ పరిస్థితిని ధైర్యంగా ఎదుర్కోడానికిభద్రతా సంఘం నిరాకరిస్తున్నది

ఇండియామంత్రివర ఉపసంఘం నేటి సాయంకాలం ఉపప్రధాని సర్దార్ పటేల్ గృహంలోసమావేశమైందని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నారు

ఈ సమావేశానికి ప్రధాని నెహ్రూ శ్రీ సి రాజగోపాలాచారి శ్రీ ఎన్ గోపాలస్వామి అయ్యంగార్, విదేశాంగ శాఖకుచెందిన ఉన్నతోద్యోగులు హాజరైనారు.

టిబెట్ కాశ్మీర్ సమస్యలతోసహా విదేశాంగ వ్యవహారాలను గురించి చర్చజరిగినట్టు తెలుస్తున్నది

యునైటెడ్‌ప్రెస్ ఆఫ్ అమెరికా విలేకరి ఇలా వ్రాస్తున్నాడు:

టిబెట్‌పై దండయాత్ర ప్రారంభమైనట్టు వెలువడిన ప్రకటనపై నెహ్రూ ప్రభుత్వం కమ్యూనిస్టు చైనాకు తనఆక్షేపణను తెలియజేసింది ఈసందర్భంలో ఇండియా తీసుకోవలసిన చర్యను గురించి చర్చించే నిమిత్తం ఇండియా మంత్రి

మిత్రరాజ్యసమితిలో పెకింగ్ ప్రాతినిధ్య సమస్య

ఇండియా హెచ్చరిక

లేక్‌సక్సెస్, అక్టోబర్ 27—

టిబెట్‌పై సైనిక దండయాత్ర జరిగినట్టు వస్తున్నవార్తలు మిత్రరాజ్యసమితిలో నవచైనాకు ప్రాతినిధ్య మిప్పించడానికి తాను చేస్తున్న కృషికి అవరోధంగా పరిణమించవచ్చునని ఇండియా పెకింగ్ ప్రభుత్వాన్ని హెచ్చరించినట్టు నేడిచ్చట విశ్వసనీయవర్గాలద్వారా తెలుస్తున్నది

దండయాత్ర జరిగినమాట వాస్తవమేనని ధ్రువపడినట్టయితే మిత్రరాజ్యసమితిలో కమ్యూనిస్టు చైనా ప్రాతినిధ్య సమస్యఎడ్ల తాను ప్రస్తుతం అనుసరిస్తున్న సానుభూతి వైఖరిని ఇండియా మార్చుకోవలసి రాగలదని పెకింగ్ ప్రభుత్వానికి స్పష్టంచేయవలసిందిగా అచ్చటి ఇండియా రాయబారి ఆదేశించబడినట్టు తెలుస్తున్నది

దౌర్జన్యప్రయోగం ద్వారా కాకుండా శాంతియుత సంప్రతింపులద్వారానే టిబెట్ భవితవ్య సమస్య పరిష్కరించబడగలదని తనకు చేసిన బాసను ఈ సందర్భంలో ఇండియా ప్రభుత్వం పెకింగ్ ప్రభుత్వానికి జ్ఞప్తికి తెచ్చినదట

వర్గానికి చెందిన ప్రధాన సభ్యులతో ఒక అత్యవసర ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయబడింది

పోర్టుఫోలియోలేని మంత్రి శ్రీ సి రాజగోపాలాచారిని ప్రధాని నెహ్రూ మద్రాసునుంచి జరూరుగా పిలిపించడాన్నిబట్టే ఈ సమావేశానికి ఎంతటి ప్రాముఖ్య మివ్వబడుతున్నదో స్పష్టమౌతున్నది

పెకింగ్‌కు ఢిల్లీ లేఖ

సర్దార్ పణిక్కర్ అందజేశాడట

న్యూఢిల్లీ అక్టోబర్ 27—

పెకింగ్‌లోని ఇండియా రాయబారి సర్దార్ కె ఎమ్ పణిక్కర్ టిబెట్‌పై దండయాత్రపట్ల ఇండియా ఆశ్చర్య విచారాలను తీవ్రమైన పదాలతో వ్యక్తీకరిస్తున్న ఒక 'లేఖను' నేడు చైనీస్ ప్రభుత్వానికి అందజేసినట్టు అభిజ్ఞవరాలద్వారా తెలుస్తున్నది

అయితే రాయబారి కార్యాలయాల పరిభాషలో దీనిని ఆక్షేపణలేఖ అనవచ్చునో కూడదో చెప్పడం కష్టమే అయినప్పటికీ, టిబెటన్ ప్రతినిధి వర్గంతో సంప్రతింపులు పూర్తికాకమునుపే పెకింగ్ ప్రభుత్వం ఇటి చర్యకు పూనుకొనడం మిక్కిలి శోచనీయమని మాత్రం దానిలో బాహాటంగానే తెల్పబడినట్టు తెలుస్తున్నది

"టిబెట్‌లో ఇంపీరియలిస్టులు ప్రవేశించకుండా ఈ చర్య తీసుకోబడుతున్నది అని ఈ సందర్భంలో చైనీస్ తెల్పుకున్నసాకు ఇక్కడ ఎవరూ నమ్మడం లేదు

టిబెట్‌పై దండయాత్ర జరిగినటు వెలువడిన వార్తలపై బయలుదేరిన సందడులను ప్రముఖంగా చర్చించి ఈ పరిణామంపై వివిధరాయబారి కార్యాలయ

(మిగతా 11 వ పేజీలో)



చక్రబంధంలోని దక్షిణ కొరియన్ సైనికులు తప్పించుకున్నారట

—తిరిగి ఉత్తర కొరియన్‌ల వెనుకంజ

టోకియో, అక్టోబర్ 28—

నిన్న అన్‌జంగ్‌వద్ద చక్రబంధంలో చిక్కుకొన్న దక్షిణ కొరియన్‌లు తప్పించుకు పోయారు, ఉత్తరకొరియన్ సైన్యాలు దుర్బలస్థితికివచ్చిన ఫలితంగా వెనుకకు కదలుతున్నవి

నిన్న అన్‌సాన్‌వద్ద ప్రథమ కొరియన్ డివిజన్‌పై ముట్టడిజరిపిన ఉత్తరకొరియన్ సైన్యం నేడు పశ్చిమ దిశకు వెనుకంజ వేస్తున్నది అన్‌సాన్ పట్టణం యాలూనదికి దక్షిణాన 40 మైళ్ళలో వుంది

చైనీస్ కమ్యూనిస్టు సైనికులు ఉత్తర కొరియాలోకి వచ్చారనే వార్తలు నిరాధారమైనవని ఒక అమెరికన్ సైనిక కార్యాలయ ప్రతినిధి అన్నాడు యుద్ధఖైదీలు చెప్పినవి తప్పుడు సమాచారాలని తేలిందట

అన్‌జంగ్ రంగం పోరాటంలో దక్షిణ కొరియన్‌లకు 21 మంది యుద్ధఖైదీలు పట్టుబడ్డారు అయితే వారు ఉత్తరకొరియన్‌లో చైనీస్‌కమ్యూనిస్టులో గుర్తు తెలియలేదట

అన్‌సాన్‌నుంచి వాయవ్య ఈశాన్య దిశలుగా ముందుకుసాగుతున్న ప్రథమ దక్షిణ కొరియన్ సైనికులను నిన్నరాత్రి ప్రతిఘటించారట.

సహాయంతో మంచూరియాలోని యుద్ధ సాధనాల యంత్రాలు పనిచేస్తున్నాయి

రెండవ దక్షిణ కొరియన్ సైన్యాధ్యక్షుడు ఈ విషయం గురించి ఒక ప్రకటన చెయ్యగా, అతడి అమెరికన్ సలహాదారులు దానిని ఆమోదించారని అగ్రరంగం నుంచి వచ్చిన వార్తలు తెల్పుతున్నాయి

మంచూరియా సరిహద్దు యాలూనదికి ఆగ్నేయంగా 45 మైళ్లలో అన్‌సాన్‌వద్ద చైనీస్ సైనికులు ప్రతిఘటిస్తున్నారు ఇక్కడ గత పదిహేను రోజులనుంచి దక్షిణ కొరియన్‌లు తీవ్రంగా పోరాటం జరుపుతున్నారు

కొరియాకే కాక మంచూరియా సైబీరియాలకు కూడా ఎలక్ట్రిసిటీని సప్లయిచేస్తున్న యంత్రాలను స్విసోకు ఆనకట్టను దక్షిణ కొరియన్‌లు పట్టుకోదలచారని కూడా అతడు తన ప్రకటనలో పేర్కొన్నాడు

స్విసోకు ఆనకట్టను దక్షిణ కొరియన్‌లు పట్టుకున్నట్లయితే చైరెన్ మొక్డెన్‌లలోని పరిశ్రమలకు విపరీతనష్టం వాటిల్లగలదు

స్విసోకు డామ్ యాలూనదిపై మంచూరియా వైపున్నది జపాన్‌వారు దీనిని1937 లో నిర్మించారు. ఈ డామ్ మీటలను కొరియావైపు పెట్టారు అయితే ఈ మీటలు కొరియావైపునుండి మార్చబడి వుండవచ్చు

మంచూరియా సరిహద్దులోని చైనీస్ సైనిక దళాలు బలీయం చెయ్యబడుతున్నట్లు నేడు పెకింగ్‌లో విశ్వసనీయంగా తెలుస్తున్నదని ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి తెల్పుతున్నాడు

గత కొలది వారాలుగా అనేకమంది టెక్నీషియనులు మంచూరియా సరిహద్దుకు పంపబడు

యాలూనది వివాద గల ఎలక్ట్రిసిటీ యంత్రాలు

రక్షణకై 40,000 మంది చైనీస్ కమ్యూనిస్టులు పంపబడ్డారట

టోకియో అక్టోబర్ 27—

యాలూ నదిమీదగల పెద్ద ఎలక్ట్రిసిటీ యంత్రాలు మిత్రరాజ్య సైన్యాలచేతపడకుండా కాపాడుకొనడానికై 40,000 మంది చైనీస్ కమ్యూనిస్టులు ఉత్తర కొరియాకు పంపబడ్డారని ఇక్కడికి చేరిన కొన్ని ధ్రువపడని వార్తలు తెల్పుతున్నాయి

యాలూ నదిమీదగల ఎలక్ట్రిసిటీ యంత్రాల

స్టర్లింగ్ దేశాలతో జపాన్ వాణిజ్య సంధి

త్వరలోనే సంతకాలు

టోకియో, అక్టోబర్ 27—

స్టర్లింగ్ ప్రాంతంలో 18 60,00 000 పౌనుల విలువమేరకు వాణిజ్యం వ్యాపారం చెయ్యడానికి జపాన్‌కు అవకాశమిచ్చే ఒక కొత్త వాణిజ్య ఒడంబడికపై జపాన్ త్వరలోనే సంతకం చెయ్యగలదని టోకియో పత్రికలు నేడు ప్రకటించినవి

ఈ ఒడంబడిక ఒక ఏడాదివరకు అమలులో వుండగలదు

ఈ ఒడంబడిక వల్లగా జపాన్ స్టర్లింగ్ దేశాలకు మూడుకోట్ల పౌనుల విలువగల వస్త్రాలను, నూలును ఎగుమతి చెయ్యగలదు.

1951 జూన్ 30 వ తేదీలోపుగా జపాన్‌శాంతి ఒడంబడికపై సంతకాలు జరిగితే ఈ వాణిజ్య ఒడంబడిక రద్దుకాగలదట

కామన్వెల్తులోని స్టర్లింగ్ దేశాలతోపాటుబ్రిటన్ రాయబారాలు జరుపుతున్న ఈ ఒడంబడికలో పాకిస్థాన్ బర్మాలు చేర్చబడలేదు

జపాన్ శాంతిసంధికి అమెరికా సూచనలు

రష్యా పరిశీలన

లేక్‌సక్సెస్, అక్టోబర్ 27—

జపాన్ శాంతిఒడంబడిక విషయమై అమెరికా చేస్తున్న ప్రతిపాదనలను విదేశాంగశాఖ సలహాదారు మిస్టర్ జాన్ ఫాస్టర్ డ్యూలెస్ సోవియెట్ ప్రతినిధి మిస్టర్ జాకబ్ మాలిక్‌కు నిన్నరాత్రి వివరించాడని, ఈ ప్రతిపాదనలను రష్యా పరిశీలించిన పిదప మరొక సమావేశం జరగవచ్చునని యునైటెడ్‌స్టేట్స్ప్రభుత్వప్రతినిధి నేడు అన్నాడు

జయపూర్‌లో ఖగోళపరిశోధనశాల నిర్మాణం గురించి పరిశీలించేందుకై రాజస్థాన్‌ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమించింది.

మన్నారని, మంచూరియన్ పరిశ్రమల రక్షణకు విశేషంగా జాగ్రత్తలు వహించబడుతున్నాయని కూడా అతడు అంటున్నారు

రెండునెలల క్రిందట ఉత్తర కొరియన్‌లకు పరాజయం ప్రారంభమైనప్పటి నుంచి మంచూరియా సరిహద్దులోని పరిశ్రమల కార్మికులు పనుటుంటారుగా వెనక్కి పంపివేయ్యబడుతున్నారట

కొరియా పునరుద్ధరణ

సంఘ నిర్మాణానికి ఇండియా, పాకిస్థాన్‌ల సమర్థన

లేక్‌సక్సెస్ అక్టోబర్ 27—

స్వతంత్ర, సమైక్య ప్రజాస్వామిక కొరియాను నిర్మించడానికై కొరియన్ పునరుద్ధరణ సంఘ నియామకాన్ని నేడు ఇండియా, పాకిస్థాన్‌లు బలపరచాయి

ఈ సంఘం ఏజంటు—జనరల్ కొరియన్ కమీషన్ కంట్రోలులో వుండాలని ఇండియా ప్రతినిధి ఆర్ కె సక్సేనా పాకిస్థాన్ ప్రతినిధి ఆలీ అక్బర్, సాంఘిక వ్యవహారాల సంఘం చర్చలలో అన్నారు.

శ్రీ వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

ప్రశస్తమైన ఆయుర్వేదౌషధములు లభించును

ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 3-8-0
స్టీమ్ ఇంజన్ డ్రైవింగ్ రు 3-8-0
మెకానిక్స్ గైడ్ రు 3-8-0
ఈ తెలుగు పుస్తకముల వలన గవర్నమెంటు పరీక్షలు సులభముగా గెలుపొందవచ్చు క్యాటలాగు ఉచితము కోటయజ్ఞనామశర్మ యం ఇ తింతగుంటపాలెం బందరు (కృష్ణాజిల్లా)

అరువు సహాయం

వస్త్ర విధానంపై సొమ్ము అరువు పంపేవారు వచ్చును ఒక సర్కారు బాండున్ను మెంబరు దరఖాస్తును రు 4-0-0 పంపినచో దానిని పూర్తిచేసి పంపిన వెంటనే మీరు కోరిన అరువు సొమ్ము ముట్టగలదు

RELIABLE CIRCULATION CO,
Post Bag 64 CALCUTTA 1

"ఎవరెస్టు" బ్రాండ్ ఆస్‌బెస్టాస్-కారుగేటెడ్ షీట్లు

సిద్ధంగానున్న స్టాకునుంచి కంట్రోల్ ధరలకు లభిస్తాయి

సిమెంటు పలకలు, గొట్టాలు, స్నోసెమ్ డెకరేటివ్ వాటర్‌ప్రూఫ్ డిస్టెంపర్లు. రంగు సిమెంట్లు కూడా లభిస్తాయి

వివరాలకు:—
ఓ శేషగిరిరావు అండ్ బ్రదర్స్, పోస్ట్‌బాక్స్ 14 విజయవాడ 1
(ఉత్తర సర్కారులలో సోల్ డిస్ట్రిబ్యూటర్లు)

బర్మా బియ్యం కొనుగోలు సమస్య

నాసిరకం నూకలుమాత్రమే అమ్మచూపుతున్నారట

శ్రీ తిరుమలరావుగారి విశదీకరణ

మద్రాసు అక్టోబర్ 28—

బర్మానుంచి బియ్యం కొనుగోలు చేసే సందర్భంలో వచ్చిన వాదనను గురించి ఇండియా ప్రభుత్వం ప్రధానంగా ఆలోచిస్తున్నదని కేంద్ర ఆహారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు వేడిద్భుక చెప్పారు ఈ విధానికి అనుగుణంగా ఇచ్చటి ప్రజలకు నచ్చే బియ్యం మాత్రమే బర్మానుంచి ఇప్పటివరకు దిగుమతి చేసుకున్నామని అన్నారు

బర్మాలో చాలాబియ్యం అమ్మకానికి సిద్ధంగా వుందని, ఇండియా అచ్చటినుంచి హెచ్చుగా బియ్యం దిగుమతి చేసుకోవచ్చునని కొందరుచేసిన ప్రకటనలను గురించి ప్రస్తావిస్తూ బర్మా టెండర్ల ద్వారా అమ్మేవరుకు నాసిరకం నూకలనీ మంచి బియ్యం మాత్రమే కొనాలని ఇండియా ప్రభుత్వం ఉద్దేశమైనందున ఆవరుకుకోవం టెండర్లు పెట్టడానికి ప్రభుత్వం ఇష్టపడలేదని ఆయన వివరం చేశారు ఇటీవల కొచ్చిన్‌కు చేరినబియ్యం నాణెంగా వున్నాయన్నారు

గురవారెడ్డి విడుదలకు హైకోర్టు ఉత్తరువు

నిజాం కమ్యూనిస్టు డిటెన్యూ

సికిందరాబాద్, అక్టోబర్ 28—

నిజాం కమ్యూనిస్టు డిటెన్యూలు శ్రీ గురవారెడ్డి (నాసిక కళాశాలలో లెక్చరరు) మరి మునుగురి విడుదలకై పెట్టుకోబడిన హెబియస్ కార్పస్ దరఖాస్తులను ఆమోదిస్తూ వారిని విడుదలచేస్తూ హైదరాబాద్ హైకోర్టు నిన్న ఉత్తరువు చేసింది

హైదరాబాద్‌కు శ్రీ వెల్లోడి పునరాగమనం

హైదరాబాద్ ముఖ్యమంత్రి శ్రీ ఎమ్ కె వెల్లోడీ బెంగుళూరునుంచి నేటి ఉదయం హైదరాబాదుకు తిరిగి వచ్చారు. క్రిందటి ఆదివారమే ఆయన బెంగుళూరు వెళ్లారు.

పోస్టుమాస్టర్ అరెస్టు

సేవింగ్స్‌బ్యాంకీలో వెయ్యమని ఒక వ్యక్తి యిచ్చిన 450 రూపాయలను దుర్వినియోగపరచినేరానికి బోవెన్‌పల్లి (సికిందరాబాదు) పోస్టుమాస్టర్ మహమ్మద్‌ను పోలీసులు అరెస్టు చేశారు

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ తమ గృహంలో ఆదివారంనాడు విందు చేశారు. ఈ విందులో ప్రెసిడెంటు రాజేంద్రప్రసాద్ సర్దార్ పటేల్ ఇతర కేంద్ర మంత్రులు విదేశ రాయబారులు సైనిక శాఖాధికారులు ప్లానింగ్ కమిషన్ సభ్యులు కొందరు పార్లమెంట్ వ్యవహారాలతో సంబంధంవున్న ప్రతినిధులు ప్రభుత్వ ఉన్నతాధికారులు, మరెందరో అతిథులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ
అనన్య ప్రచారం గల ఆంధ్రదినపత్రిక
1950 అక్టోబరు 29 ఆదివారం

కనీస ధర్మం

"ఆరు ఔన్సులు బియ్యం. ఆరు ఔన్సులు ఇతర ధాన్యం చొప్పున ప్రస్తుతం అమలులో వుండే 12 ఔన్సుల రేషనును మరికొంతకాలం నెట్టడానికే 51,000 టన్నుల బియ్యం, 57,000 టన్నుల గోధుమలు వగైరా ఇతర ధాన్యం, ఇండియా ప్రభుత్వాన్ని అర్థించవలసి వస్తుంది ఈ సరుకును వెంటనే మనకు అందజేయవలసిందిగా ఇండియా ప్రభుత్వంవారికి విన్నవించుకొని వున్నాం ఈ పరిస్థితిలో, డిసెంబరు - ఫిబ్రవరీల మధ్య కొత్త పంట వచ్చేవరకు ప్రస్తుతమున్న రేషను ఎక్కువ చేసేందుకు ఏమాత్రం అవకాశంలేదు అంతవరకు మన ఆహార సమస్య తీవ్రంగా వుండక విధిలేదు దురదృష్టవశాత్తు సకాలవర్షాలు కురిసి ప్రకృతి మనపై పాయపడక పోవడం చేత అసంతృప్తికరమైన పరిస్థితులను నేడు మనం ఎదుర్కొనక తప్పదు."

మద్రాసు ప్రధానమంత్రి శ్రీ కుమారస్వామి రాజాగారు పై మాటలలో మన రాష్ట్ర ఆహార పరిస్థితిని దాపరికం లేకుండా, ఉన్నదున్నట్టు, బయటపెట్టేశారు ఇందుకు ముఖ్యమంత్రిగారిని అభినందించవలసిందే.

కొత్తపంట వచ్చిన తరువాతైనా ఇప్పటి పరిస్థితిలో విశేషం మార్పుండుందని ఆశించేందుకు అవకాశ ముండదని మా వూహ తెలుగు దేశంలో కోస్తాజిల్లాల విషయం మాత్రం అలావుంచి, గత సాలులో తుపానువల్ల వరిపంట యావత్తూ తుడిచిపెట్టుక పోయినప్పటికి తుపాను దెబ్బ తగలని కొద్ది ప్రాంతాలలోనైనా మిక్కుటంగా పండింది ఈ యేడు అధిక వర్షాలవల్ల నాటిన క్యర లూడిపోయినవి వరి దుబ్బు చెయ్యలేదు పంటస్థితి ఇప్పటికే ఇలావుంటే ఇక ఫలితం ఎలా వుంటుందో చెప్ప నక్కర లేదు.

దక్షిణాదిని చెంగల్పట్టు, దక్షిణ, ఉత్తరార్కాటులు, సేలం, కోయంబత్తూరు, తిరుచిరాపల్లి, మధుర, తిరునెల్వేలి జిల్లాలతోబాటు విశాఖపట్నం, గుంటూరు, కర్నూలు, బళ్లారి, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకు వర్షాలు తక్కువౌటం చేత పంటలు దెబ్బతిన్నవి

ఈ స్థితిలో కొత్తపంట వచ్చి మనకేదో నెత్తికెత్తబోతుందని ఆశపెట్టుకోడం ఉత్త భ్రమ తప్ప మరోటి కాదు.

ఈ నెల 7 వ తేదీనాటికి రాష్ట్రం మొత్తంమీద బియ్యం నిలవ 63,000 టన్నులు, గోదుమలు 13,423 టన్నులు, మైదా 2,965 టన్నులు, పెమోలినా 80 టన్నులు, ఇతర కాయ ధాన్యాలు 16,733 టన్నులు. అన్నీ కలిసి మొత్తం 96,204 టన్నులు

బియ్యం మూడువారాలకు పైగా గాని, ఇతరధాన్యం రెండువారాలకు మించిగాని రావని ప్రభుత్వాధికారులు లంచనా వేస్తున్నారు. అటుపిమ్మట ఈ రాష్ట్రంలోని ప్రజలు చేయవలసింది ఏమిటి? ఈ ఆరౌన్సుల బియ్యానికైనా నోచుకోకుండా నోట్లో వేలుకొని కూర్చోవలసిందేనా, గత్యంతరం ఏమైనా వుందా?

గ్రామాలలో ఇప్పుడుండే పద్ధతి మార్చి బస్తీలలోవలె పూర్తి రేషనింగ్ అమలు జరపడమన్నది అసాధ్యం. అందువల్ల పరిస్థితిలో విశేషమైన మార్పు రావాలన్నది కూడా లేదు ప్రభుత్వంవారు అనుసరిస్తున్న ధాన్య సేకరణ విధానం ఇప్పటికే దూకును ఎండగట్టి అపును పిండుతున్న సామెతగా తయారైంది

అందువేత, ఇండియా ప్రభుత్వం మొక్కటే ఈ విషమసమస్యను పరిష్కరించ గలుగుతుంది అనేక రాష్ట్రాలలో అనేక సమస్యలను ఇండియా ప్రభుత్వం ఎదుర్కొనవలసి వస్తున్నదని, ఆహారదినుసులమీద ఏటేటా కోట్లకుకోట్లు విదేశాలకు కుమ్మరిస్తున్నదని, 1951 తో దేశాన్ని స్వయంసమృద్ధంగా చేయడానికి సంకల్పిస్తున్నదని మాకు తెలియక పోలేదు.

కాని, ఎన్ని కబుర్లు చెప్పినా మనిషి బతకాలిగదా? బతికేటందుకు ఒక్కపూటైనా తిండి తినాలిగదా? అమ్మాత్రంవాడా ప్రభుత్వం చెయ్యక పోతే ప్రజ లేమౌతారు? అందువేతనే బీహారులో ఉదయించిన ఆహార క్షామాన్ని తీర్చలేకపోతే మంత్రి పదవికి రాజీనామా ఇచ్చి అవతలికి తొలగుతానని ఆ రాష్ట్రి ఆహార శాఖామాత్యుడు మొన్న ప్రకటించాడు.

అంతమాటన్నా అనకపోయినా, మన ప్రభుత్వంకూడా రాష్ట్ర పరిస్థితిని కేంద్రమంత్రులకు నచ్చచెప్పి, స్వయంసమృద్ధి గడుపుమాట ఏమైనప్పటికీ ప్రజలు పస్తులు పడుకోకుండా వుండేటట్టు చూడాలి ఇబ్బందో సబ్బందో అవసరమైనంతవరకు ఇతర దేశాల నుంచైనా ధాన్యం దిగుమతి చేసి ప్రజల కందించాలి ఇది కనీస ధర్మం.

బొంబాయిలో ప్రాబల్య స్థాపనకు కమ్యూనిస్టుల కృషి

మొరార్జి దేశాయ్‌వివరణ

పూనా అక్టోబర్ 27—

చెన్నరాష్ట్రం, హైదరాబాద్‌లలో తమకు గల స్థావరాలతోపాటుగా, అహమ్మదునగర్ జిల్లాను కూడాతమ కేంద్రంగా చేసుకోడానికి కమ్యూనిస్టులు ప్రయత్నించినారని నేను భావిస్తాయి అని బొంబాయి హోం శాఖామంత్రి శ్రీ మొరార్జిదేశాయ్ నేడు వెలిబుచ్చారు దేశంలో కల్లోలం ప్రజ్వలింప చేయడమే వీరి చర్యల అంతర్యమనికూడా అన్నారు

గత ఏప్రిల్‌లో ప్రభుత్వం వసూలు చేసిన సాముదాయక జరిమానాలను వాపసు ఇవ్వాలని ఒక సభ్యుడు చేసిన ప్రతిపాదనను ప్రతిఘటిస్తూ పై విధంగా శ్రీ మొరార్జిదేశాయి అన్నారు

రాష్ట్రీయ స్వయం సేవక సంఘం: ఎన్నికలు

గోల్వాల్‌కర్ వివరణ

బొంబాయి అక్టోబర్ 28—

రాష్ట్రీయ స్వయం సేవక సంఘం సరాసరి ఎన్నికలలో పాలొనబోదని దానికి రాజకీయాలు ఉండు లేకపోవడమే దీనికి కారణమని వివరిస్తూ అయితే సభ్యులు ఎన్నికలలో పాల్గొనడానికి సంఘం అభ్యంతరాలు చెప్పబోదని సంఘనాయకుడు శ్రీ గోల్వాల్కర్ అన్నారు

పండిట్ నెహ్రూ

శ్రీనగర్ ఆగమనం

శ్రీనగర్ అక్టోబర్ 28—

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ నేటి ఉదయం 9-40 గంటలకు విమానంలో ఇక్కడకి వచ్చారు

ఆయన ఇక్కడ రెండు రోజులు వుంటారు విమానాశ్రయంవద్ద యువరాజు కరణ్‌సింగ్ కాశ్మీర్ ముఖ్యమంత్రి అయిన మేజర్ జనరల్ మహాదేవ్ సింగ్ కాశ్మీర్ మంత్రులు మున్నగువారలు అనేకమంది స్వాగత మిచ్చారు

శ్రీ మవ్‌లంకర్

లండన్ అక్టోబర్ 27—

నిన్న కామన్స్ సభ కొత్తభవనం ప్రారంభోత్సవం చాలా వైభవంగాను [illegible] జరిగిందని ఇండియా పార్లమెంట్ స్పీకర్ శ్రీ జి వి మవ్‌లంకర్ అన్నారు.

అక్టోబర్ 31 వ తేదీన ఆయన ఇక్కడినుంచి బయలుదేరి ఢిల్లీ వెళుతున్నారు

బొంబాయిరాష్ట్ర సరిహద్దులలో మద్యనిషేధ చట్టానికి భంగపరచిన నేరాలను నిరోధించే మార్గాలను గురించి చర్చించే నిమిత్తం మధ్యప్రదేశ్ మధ్యభారత్ రాజస్థాన్, హైదరాబాదు సౌరాష్ట్రం మున్నగు పరిసర రాష్ట్రాల ముఖ్యమంత్రులను బొంబాయి ముఖ్యమంత్రి ఆహ్వానించినట్లు పూనా వార్త ఈ సమావేశం నవంబరు 14 వ తేదీన జరుగుతుంది.

రామరాజ్య శోభ!



ఆహారధాన్యాలకు దెబ్బతగిలే విధంగా జనపనార, ప్రత్తి పంటలను మున్షి ప్రోత్సహించదలిచాడా?

("శంకర్స్ వీక్లీ" సౌజన్యంతో)

తక్కువ తిన్నవారెవరు?

(1 వ పేజీ తరువాయి)

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీని రద్దుచేస్తూ రాష్ట్ర కాంగ్రెస ఎన్నికల నిర్వహణకు శ్రీ ఎస్ కె పాటిల్‌ను ప్రత్యేకంగా నియమించినందుకు కాంగ్రెస్ హైకమాండును అభినందిస్తూ మరొక తీర్మానాన్ని కూడా చేశారు సాధ్యమైనంతత్వరలో రాష్ట్ర కాంగ్రెస్ ఎన్నికలను జరిపించి, నూతన కమిటీ నిర్మాణానికి పూనుకోవలసిందని శ్రీ పాటిల్‌ను ఈ తీర్మానంద్వారా విజ్ఞప్తి జరిగింది

రాష్ట్ర కాంగ్రెస్ కమిటీలో ఇదివరకు అధికారవర్గంలోవుండి, అనేక అక్రమాలు అన్యాయాలు కారణభూతులై అనేక కాంగ్రెస్ కమిటీలు తదితర కాంగ్రెస్ సంస్థల విశ్వాసాన్ని కోల్పోయినవారికి రాష్ట్రకాంగ్రెస్ కమిటీ ఎన్నికలం ఎలాంటిసంబంధం లేకుండా చూడాలని కూడా ఈ విజ్ఞప్తిలో పేర్కొనబడింది

దేశం కోసం అనేక త్యాగాలు చేసి కాంగ్రెస్ సంస్థకు సేవచేయాలని రెవిన్యూమంత్రి పదవికి రాజీనామాచేసి గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ కార్యదర్శి పదవిని సమర్థతతో నిర్వహించిన శ్రీ కళా వెంకటరావుగారు తిరిగి కాంగ్రెస్ కార్యదర్శిగా నియమింపబడినందుకు ఆయనను అభినందిస్తూ మరొక తీర్మానం చేస్తూ ఆయన నాయకత్వంమీద పూర్తి విశ్వాస ప్రకటన జరిగింది.

ఈ సభవారు ఆమోదించిన మరొక తీర్మానంలో ఆంధ్ర కాంగ్రెస్ వాదులలో నేటి అనైక్యతకు కారణం ఆచార్యరంగాగారేనని విమర్శిస్తూ ఆయన కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలమీద వాటి విధానాలమీద వ్యతిరేక ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని ఆరోపించారు ఈ విషయాన్ని కూడా కాంగ్రెస్ హైకమాండు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు

దాదాపు 175 మంది ఆంధ్ర కాంగ్రెస్‌వాదులు అనేకమంది శాసనసభ్యులు పాల్గొన్న ఈ సమావేశానికి శ్రీ కల్లూరి సుబ్బారావుగారు అధ్యక్షత వహించారు

శ్రీ మండెల వెంకటరాజుగారు సభికులకు ఆహ్వానం చెబుతూ ఈ సమావేశం లక్ష్యంను గురించి వివరించారు

శ్రీ కల్లూరి సుబ్బారావుగారు ఆంధ్ర కాంగ్రెస్ "వాతావరణాన్ని" గురించి పర్యాలోకన చేశారు నేటి ప్రతిష్టంభనకు కారణాలను వివరించారు ఆంధ్రదేశంలో రాజకీయంగా గల ఒడుదుడుకులు సమసిపోయినప్పుడే పరిస్థితులు స్థిమితపడగలవన్నారు

ఆంధ్రపుత్రుడెవరైన అదృష్టవశాత్తు ఉన్నత స్థానాన్ని అలంకరిస్తే స్థానిక తగాదాలు చిన్న చిన్న అభిప్రాయభేదాలు కారణంగా, ఉన్నత పదవులలోవున్న తమవారిని కిందికి దించడానికి ఆంధ్రులే ప్రయత్నించడమనేది దేశభక్త కొండ వెంకటప్పయ్యగారినుంచి శ్రీ దుగ్గిరాల గోపాలకృష్ణయ్యగారివరకు గల ఆంధ్రదేశ కాంగ్రెస్ రాజకీయ చరిత్రను చూస్తే స్పష్టపడుతున్నదని ఇది చాల విచారకరమైనవిషయం అన్నారు ఈనాడు శ్రీ కళావెంకటరావుగారికి కూడా అదే స్థితి వచ్చిందని ఇలా అన్నారు

డాక్టర్ పట్టాభిగారు రాష్ట్రపతిగా వున్నప్పుడు శ్రీ వెంకటరావుగారు కార్యదర్శిగా వస్తే, ఆ పోస్టుకు ఆయన తగడని కొందరు ప్రచారం చేశారు నిజం ఏనాటికైనా బయట పడుతుంది కదా బాబూ టాండన్ రాష్ట్రపతిగా వచ్చిన వెంటనే శ్రీ వెంకటరావుగారికే కాంగ్రెస్ హైకమాండులో స్థానం వుండ నాదదని మరికొందరు ఢిల్లీగాముల పంపించారు చేయవలసిం దంతా చేశారు అయినా మన వెంకటరావుగారికి ఆ పదవిని తిరిగి శ్రీ టాండన్ యివ్వడంతో శ్రీ వెంకటరావుగారి ప్రతిభను వారు గుర్తించ లేక వ్యతిరేక ప్రచారం ప్రారంభించారు

ఆంధ్రకాంగ్రెస్‌వాదులలోని చీలికలనుగురించి ప్రస్తావిస్తూ శ్రీ సుబ్బారావుగారు ఇలా అన్నారు

ఆంధ్ర కాంగ్రెస్ నేటి శోచనీయస్థితికి శ్రీ ప్రకాశంగారు ఆయన అనుచరులు ప్రధాన కారణం శ్రీ ప్రకాశం నాయకత్వాన మొదటి కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పడడంతో చీలికలు ప్రారంభమైనవి మహాత్మాగాంధీ అభీష్టానికి విరుద్ధంగా శ్రీ ప్రకాశంగారు ప్రధాని కాదలచారు కాంగ్రెస్ [illegible] అనేకమంది చేశారు శ్రీ రాజగోపాలాచారిగారికి దక్షిణాది నాయకత్వం లేకుండా చేయడంలో తమిళ నాయకులు శ్రీ ప్రకాశంగారు సహాయం చేశారు

శ్రీ ప్రకాశంగారు ప్రధాని అయిన తరువాత కూడా ఆంధ్రలో కాంగ్రెస్‌వాదుల ఐక్యతను గురించి ఆలోచించలేదు అంతేకాదు తనకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారనుకునే కాంగ్రెస్‌వారినందరినీ అణచివేయడానికి తన శక్తినంతా ఉపయోగించారు మంత్రివర్గ నిర్మాణం విషయంలో శ్రీ నాడార్‌తో చేసుకున్న ఒడంబడికను కాదని తమిళనాడు కాంగ్రెస్ వాదుల అండలేకుండా చేసుకున్నారు

"ఇన్ని వ్యవహారాలు జరిగినా ఆంధ్రదేశంలోని కాంగ్రెస్ వాదులు గత 25 సంవత్సరాలుగా ఆయనతో ఎలాకలిసి పని చేశారో అలాగే పని చేశారు కాని వ్యతిరేకంగా వుండలేదు

"ఆంధ్ర కాంగ్రెస్‌వాదులలో ఐక్యతను సాధించమని తమిళనాయకులు విజ్ఞప్తిచేసినా వారి సలహాలను ఆయన వినిపించుకొనలేదు చివరకు ఆయనను ప్రధానిపదవి లేకుండాపోవడానికి ఇతరులెవ్వరూ కారకులుకారు ఆయన, ఆయన సహచరుల చర్యలు ఆ పరిణామాలను తెచ్చినవి

దీనిలో కాంగ్రెస్ హైకమాండు జోక్యం కలిగించుకొనదలచింది దీనికి కూడా శ్రీ ప్రకాశం సంఘంవారు నిరాకరించారు అందువల్ల కాంగ్రెస్ పార్టీలో మెజారిటీ సభ్యుల సంతకాలతో అవిశ్వాస తీర్మానం వస్తే తాము జోక్యం కలిగించుకొనగలమని హైకమాండ్ కోరడం జరిగింది అయినప్పటికి మెజారిటీ అభిప్రాయాన్ని శ్రీ ప్రకాశంగారు తిరస్కరించడానికి ప్రయత్నించారు ప్రథమంలో తనకు హామీ చేసినవారిమాట కాదన్నారు చివరకు దేశంలో పర్యటన చేస్తూ అందరిపై ఆరోపణలు ప్రారంభించారు

ఆంధ్ర శాసన సభ్యులలో అభిప్రాయ భేదాలున్నా కిందటేడు ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ కమిటీలో ఏకమత్యంతో వ్యవహరించాలని అందరూ నాంధించారు ఆచార్య రంగా అధ్యక్షులుగా ఎన్నుకోబడిన విజయవాడ సమావేశం అనంతరంకూడా ఆయనతో కలిసి పని చేసిన ఒక యువక కాంగ్రెసు వాదిని రాష్ట్ర అధ్యక్షునిగా పుంచమని విజ్ఞప్తి చేశారు కాని, ప్రకాశంగారు తన పంథా వీడలేదు మద్రాసు ప్రధానిగావుండి సరాసరి విజయవాడవచ్చి శక్తి అంతా ఉపయోగించి ఆచార్య రంగా దేశంలో లేకపోయినా ఆయననే రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నిక చేయించారు ఆచార్య రంగాగారిమీద ప్రేమ అభిమానం వుండి ఆయన ఇలా చేయలేదు వ్యతిరేకంగా పనిచేశారని తాను అనుకుంటున్నవారికి స్థానం లేకుండా చేయడానికే ఆయన ఇలా చేశారు

'శ్రీ ప్రకాశంగారు పెద్దలు ప్రజానాయకులు ఆచార్యరంగా తెలివిగలవారు సహజ నాయకులు కాని శ్రీ ప్రకాశంగారు ప్రజాప్రతినిధులుగావున్న తనవారిని విశ్వసించకపోవడం, ఆచార్యరంగాగారు జాతీయ అంతర్జాతీయ 'రంగాలలో' దృష్టిని కేంద్రీకరించడంతో చిక్కులు వచ్చినవి రాష్ట్ర వ్యవహారాలలో పూర్తిగా నిమగ్నులు కాలేక పోయారు దానితో కొన్ని వాయాగ్రహాలు ముందుకు రావడం జరిగింది రాష్ట్రకాంగ్రెస్ నిర్వహణ వారి చేతులలో పడింది వీరిలో కొందరు అదిలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా కూడా పని చేశారు

ఈ విధంగా శ్రీ ప్రకాశంగారు అధికారంలో వున్నప్పుడు అటు కాంగ్రెస్ సంస్థ ఇటువాటి పార్లమెంటరీ వ్యవహారాలు రచ్చకెక్కినవి

ఇలాంటి స్థితిలో శ్రీ కళా వెంకటరావువంటి వారు తదితరులు కలిసి ఆంధ్రలో కాంగ్రెసు ప్రతిష్ట కాపాడటానికి ఏదో ఒకటి చేయాలని పూనుకొనడం సహజం. శ్రీ ప్రకాశంగారి ప్రతిష్ట పడిపోవడాన్ని గురించి ఎవరూ కాదనరు అయితే ఆది కృతిమించిన కొండికాజాడదు చివరకి ఈనాడు కూడా ఆంధ్రకాంగ్రెసులోని యువకులను అణగద్రొక్క అనేకభిప్రాయాన్ని శ్రీ ప్రకాశం గారు వదలుకునే పక్షంలో అందరూ ఆయన నాయకత్వాన్ని ఆమోదించడానికి సిద్ధంగావున్నారు ఈ విషయాన్ని ఆయన ఎంత త్వరగా గుర్తిస్తే మనం అంత త్వరగా బాగుపడతాం

తరువాత శ్రీ కళా వెంకటరావుగారి నాయకత్వంమీద తమకు విశ్వాసం కలదని ఆయనను కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించినందుకు ఆంధ్ర ప్రజానీకం ఆనందం చెందుతున్నదని ప్రకటించారు

శ్రీ ఎలంరాజుగారు రాజమండ్రి సమావేశం నాటినుంచి ఆంధ్ర కాంగ్రెస్ రాజకీయాలు రచ్చ కెక్కినవన్నారు ఇవి కేవలం నాయకమ్మన్యుల మధ్య వివాదంమాత్రమే నన్నారు శ్రీ ప్రకాశం గారు తమ నియంతృత్వభోరణిని వదలుకుంటే అంతా ఆయనకింద పనిచేయడానికి నేటికీ సిద్ధమే నన్నారు

వచ్చే ఎన్నికలనైనా దృష్టిలో వుంచుకొని ఆంధ్ర నాయకులు ఏకం కావాలని శ్రీ వి నాగన్నగారు చెప్పారు

శ్రీ రామచంద్రుని వెంకటప్పగారు శ్రీ ప్రకాశంగారివంటివారే కాంగ్రెస్‌కు మరొక కాంగ్రెస్ స్థాపనకు పూనుకొనడం చూస్తే స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ఆ సంస్థ ఎంత బలహీన స్థితికి వచ్చిందో బోధపడుతున్నదన్నారు స్వాతంత్ర్యం సాధించినతరువాత తనకు తానుగా కాంగ్రెస్ రద్దు కావాలని గాంధీజీ చెప్పిన మాటలను సభవారికి గుర్తు చేశారు

శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు తామే ప్రజ తామే నాయకులు తామే దేశం అనుకొనే కొందరి నాయకులవల్ల ఆంధ్ర కాంగ్రెస్‌కు నేటి స్థితి వచ్చిందన్నారు వారే కాంగ్రెస్ క్రమశిక్షణను కాదని ఇతరులకు మార్గం చూపారన్నారు ఆచార్య రంగాగారి హయాములో ఆరు జిల్లా కాంగ్రెస్ కమిటీలు రద్దుకావడం చూచినప్పుడు చివరకు రాష్ట్రకమిటీయే రద్దుకావడానికి గల కారణాలు అర్థం కాగలవన్నారు ఇప్పటికైనా ప్రజాస్వామిక పద్ధతిలో రాష్ట్ర కమిటీ నిర్మాణానికి నాయకులు పూనుకొంటారా? లేదా? అని ప్రశ్నించారు

జిల్లాబోర్డు ఎన్నికల ఫలితాలనుబట్టి చూస్తే ప్రజలకు కాంగ్రెసుమీదకల భక్తివిశ్వాసాలర్థం కాగలవని కొన్ని ప్రాంతాలలో కాంగ్రెసుకు [illegible] సంభవించినా అది కాంగ్రెసు లోని [illegible] తప్పుకాని ప్రజల తప్పుకాదని అన్నారు

మాజీ మంత్రి శ్రీ వి కూర్మయ్యగారు ఈనాడు రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ అదిలో కాంగ్రెస్‌ను వ్యతిరేకించినవారిచేతులలో వున్నందున ఈ చిక్కులు వచ్చిన వన్నారు అంతే కాకుండా కాంగ్రెస్‌లోనే అనేక వర కాంగ్రెస్‌లు ఏర్పడటం ప్రజలలో తికమక వచ్చిందని అన్నారు డాక్టర్ పట్టాభి శ్రీ ప్రకాశం ఆచార్య రంగాగార్లు ఆశ్రమవాసం పుచ్చుకొని కాంగ్రెస్ సంస్థను ఆంధ్ర యువకులకు అప్పగింత పెట్టాలన్నారు

శ్రీ వీరభద్రస్వామి శ్రీ బ్రహ్మానంద రెడ్డి శ్రీ జి సన్యాసిరావు శ్రీ దిండెంకయ్య, శ్రీ [illegible] ఎతి రాజు గారు కూడా తీర్మానాలను సమర్థిస్తూ ఉపన్యాసాలు చేశారు కాంగ్రెస్‌లో క్రమ శిక్షణ నెలకొల్పబడాలని హెచ్చరించారు

శ్రీ తిరుమలరావుగారు కేంద్రంలో డిప్యూటీ మంత్రిగా నియమించబడినందుకు తమ సంతోషం తెలియజేస్తూ ఒక తీర్మానం రాజకీయ బాధితులకు త్వరగా భూములు యిప్పించాలని మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ మరొకతీర్మానం చేశారు

శ్రీ కల్లూరి సుబ్బారావుగారి తుదిపలుకులతోను శ్రీ అల్లూరి సత్య నారాయణ రాజుగారి అభినందనలతోను సభ ముగిసింది

కాంగ్రెసులో క్రమశిక్షణ

శ్రీ కళా వెంకటరావుగారి హెచ్చరిక

మద్రాసు అక్టోబర్ 28—

కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకటరావుగారు నిన్న సాయంకాలం మద్రాసు యువజన కాంగ్రెస్‌వారు ఏర్పాటుచేసిన విందులో మాట్లాడుతూ కాంగ్రెస్‌లో క్రమశిక్షణ కాపాడడానికి తగిన కట్టుదిట్టాలు చేయవలసిన ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు

దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత కాంగ్రెస్‌సంస్థ వివిధ వర్గాలకు కూడలి (ప్లాట్ ఫారం)గా కాక విస్పష్టమైన కార్యక్రమం కలిగిన ఒక పార్టీగా రూపొందిందని, దేశంలో త్వరలో ఎన్నికలు జరుగనున్నవి కనుక ఈ విషయాన్ని కాంగ్రెస్ వాదులు గుర్తించి వారి క్రమశిక్షణకు కట్టుబడివుండానికి పూనుకోవలసి వుంటుందని కూడా ఆయన హెచ్చరిక చేశారు

ఇండియా ప్రభుత్వ ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని దృష్టిలో వుంచుకొని వచ్చే ఎన్నికల నాటికైనా ఆంధ్ర కాంగ్రెస్ నాయకులు సమైక్యంకావడం అవసరమని ఒక్కి వచ్చేశారు

మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు అనేకమంది ఆంధ్ర శాసన సభ్యులు అనధికారులు ఈ విందులో పాల్గొన్నారు

డాక్టర్ కె వి స్వామిగారు అతిథులకు నాయకులకు స్వాగతం చెప్పి వన్యమనస్కతం సమర్పించారు వేదాంతకవిగారు కొన్ని పద్యాలుపాడారు

తరువాత డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు వెంకటరావుగారు తన కార్యదర్శి పదవిని చక్కగా నిర్వహించాలని ఆశీర్వదించారు.

శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు మాట్లాడుతూ శ్రీ కళా వెంకటరావుగారు స్వశక్తివల్ల తిరిగి కాంగ్రెస్ కార్యదర్శి కాగలిగారన్నారు ఆయన సునిశితమైన కార్యనిర్వహణా సామర్థ్యం కేంద్ర నాయకులు గుర్తించారని ఈ విషయం తెలియనివారు శ్రీ వెంకటరావుగారిని గురించి మరొక రకమైన ప్రచారం చేస్తున్నారని విమర్శించారు ఢిల్లీలో అఖిలిండియా కాంగ్రెస్ కమిటీ కార్యాలయాన్ని సమర్థతతో చక్కగా ఆయన నిర్వహించడాన్ని ప్రశంసించారు ఉన్నతోద్యోగులతోకూడిన రాష్ట్రప్రభుత్వ కార్యాలయాల తీరు కోసం బి ని పి ఆఫీసును కూడా నడిపించడం గురించి అగ్రనాయకులు ఆయనను తిరిగి కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించడం ఆంధ్రులకు గర్వకారణమన్నారు

తెలివితేటలలో మనం ఏ ప్రాంతంవారికీ తీసిపోము కాని మన మేధావంతులను మనం గుర్తించక పోగా ఇతరులు గుర్తించి, ఉన్నతస్థానాలను అలంకరింప చేస్తున్నప్పుడు, మనవారితోపాటు పూజ్యులైన ఇతర ప్రాంతాల పెద్దలను విమర్శించడం, తెగనాడడం మనకు న్యాయంకాదు అలా చేయడం మన జాతికి అప్రతిష్ట తీసుకొని రావడమే కాగలదు'' అని కూడా హెచ్చరించారు

తరువాత శ్రీ కళా వెంకటరావుగారు మాట్లాడుతూ తనను ఇంత ఉన్నత స్థితికి తెచ్చిన డాక్టర్ పట్టాభిగారికి నమోవాకాలర్పించారు పెద్దల దీవెనలతో పిన్నల ప్రోత్సాహంతో, కాంగ్రెస్ క్రమశిక్షణకు లోబడి వ్యవహారాలు నడుపడం ద్వారా, తన తలిదండ్రుల, తన గురువుల చేసుకున్నతపస్సు ఫలితంగా తిరుగులేని వారికి అందరి ఆశీర్వచనాలు కోరారు

తరువాత కాంగ్రెస్ సంస్థను గురించి దేశరాజకీయాలను గురించి మాట్లాడుతూ ఈ కింద విధంగా ప్రసంగించారు

అనేకవర్గాలవారు వివిధాభిప్రాయాలు కలవారు ఇంతవరకు కాంగ్రెసలోచేరి దానిని ఒక ప్లాట్‌ఫారంగా ఉపయోగించుకొని, ఒక కార్యక్రమానికి కట్టుబడి వ్యవహరించారు

చారిత్రక పరిణామాలవల్ల కాంగ్రెస్ సంస్థ ఒక పార్టీగా రూపొందవలసి వచ్చింది ఇంతవరకు కాంగ్రెస్ ఒక ప్లాట్‌ఫారం అనుకొనే వారంతా కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణకు కట్టుబడివుండటం కష్టమైపోతున్నది, కాంగ్రెస క్రమశిక్షణకు లోబడి వుండేవారు వున్నంతవరకు ఎన్ని చిక్కులు వచ్చినా తట్టుకొనడం సులభం కాగలదు

త్వరలో ఎన్నికలు జరగబోతున్నవి అధికారంలో వున్న కొందరు కాంగ్రెసువారి లోపాలను తప్పులను అవకాశంగా తీసుకొని అనేకమంది వ్యక్తులు సంస్థలు పార్టీలు ఈనాడు కాంగ్రెస్‌ను దుయ్యబడుతున్నవి కొందరి కాంగ్రెస్ వాదులకు కూడా దీనిలో పాలులేకపోలేదు

కాంగ్రెస్ నూటికి నూరు పాళ్లు స్వచ్ఛందంగాను, గాంధీజీ ఆశయాలు అనుగుణంగాను నడుస్తున్నదని చెప్పను కాని విమర్శించడం అనేదానికి ఒక పరిమితి వుండాలి చిన్న విషయాలను పెద్దవి చేసి, ప్రచారంచేయడం ఎవరికి మంచిది కాదు

"ఉదాహరణ: తూర్పు పంజాబులో జరిగిన

(మిగత 11 వ పేజీలో)

చెణుకులు

"విమానాలద్వారా విత్తనాలు చల్లే యంత్రం"
—ఒక శీర్షిక.

అందుకే ఈ భూమండలం చాలక మానవుడు చంద్రమండలం కోసం పరుగెత్తుతున్నాడు!

★

'ఆంధ్రలో కాంగ్రెసుకు అత్యంత ప్రమాదకర పరిస్థితి ఏర్పడే సూచనలు'
—ఒక శీర్షిక.

నిండా మునిగిన వారికి చలి భయమా!

★

"నైజాం నవాబుకు పోలీసురక్షణ నిలుపుదల"
—ఒక వార్త.

నవాబుగిరీ నిలుపుదల కానంతవరకు ఎన్ని నిలుపుదలలైనా నిలువ్నాడు నవాబు!

★

'హిందూపురంలో ఉన్న ముస్లిం స్త్రీలు సినిమాలు చూడరాదని ఆ పూరి ముస్లిం పురుషులు సభ చేసి తీర్మానించారట'
—ఒక వార్త

రాజును చూచిన కంటితో మొగుణ్ణి చూచినట్లుంటుందనా?

★

"తొమ్మిది నెలలనుండి తాను బహిష్కరించిన అగ్రరాజ్య నైతిక సంఘ సమావేశంలో రష్యా నేడు పాల్గొన్నది.
ఒక వార్త.

పుష్పాహవాచనం చేసిం తరవాతనే సభలో అడుగు పెట్టిందా?

★

'ముస్లిం లీగుకు వ్యతిరేకంగా కొత్త పార్టీలు లేవదియ్యడం ఎవికిరాను
—పాక్‌మంత్రి మిస్టర్ లియాకత్

ప్రజాస్వామిక రాజ్యానికి పునాది రాళ్లు కాదో!

కార్యవర్గ నిర్మాణంలో ఆంధ్రుల ఆశలన్నీ నిరాశలైనవని కొందరు కాంగ్రెస్ వర్కర్ల వల్లి శ్రీ ప్రకాశంగారి ప్రసంగం
—ఒక వార్త

ఈనాడు గాదు, ఆంధ్రులలో అంతఃకలహాలు ఉదయించినప్పుడే ఆంధ్రుల ఆశలు అడుగంటాయండి స్వామీ!

★

ఆ విషయం ప్రాముఖ్యంలోకి వచ్చినప్పుడు అందరూ కలిసి తిలోక దుఃఖం వేస్తే మన రాష్ట్రం మనకు వస్తుంది"
—ఆంధ్రరాష్ట్రాన్ని గురించి శ్రీ కళా వెంకటరావుగారు

తిలోక రాయివేస్తే!

★

"ఎన్నికలప్పుడు చేసుకున్న ఒప్పందం ఫలితంగా గుంటూరుజిల్లాబోర్డు అధ్యక్షుని రాజీనామా"
ఒక వార్త

అందుకే (అక్కడక్కడ రైల్లు పట్టాలు తొలగుతున్నా) సూర్యచంద్రులు టింకా గతులు తప్పడం లేదు!

ఆంధ్ర ప్రభ వివిధవ్యాసానుబంధం

చరిత్ర గర్భంలో మరుగుపడుతున్న తోలుబొమ్మలాటల వైచిత్ర్యం

డాక్టర్
వి. వి. పతి

మన కన్నుకు సినీమాలు ఎలాగో మన పూర్వులకు తోలుబొమ్మలాటలు అలాగని చెప్పాలి కథలను గాథలను ప్రచారం చెయ్యడానికి మానవ కోటి ఆదినుంచీ ఏదో ఒక సాధనాన్ని అవలంబిస్తూనే వచ్చింది మానవుని యాంత్రిక విజ్ఞాన ఫలితంగా అవతరించిన థియేటర్లు రేడియోలతో పాటు ఈ నాటికీ ప్రాచ్యదేశాలలోని అనేకప్రాంతాలలో తోలుబొమ్మలాటలకు అపారమైన ప్రజాదర మున్నది.

థియేటర్లలో కానీ, దేవాలలో కానీ, బహిరంగ స్థలాలలో కానీ చలన చిత్రాల ప్రదర్శనం ప్రారంభం కావడానికి కొన్ని శతాబ్దాల పూర్వము ఆంధ్ర కర్ణాటక ప్రజలు, రంగురంగులతో తోలుబొమ్మలాటలను ప్రదర్శించడంలో నేర్పు గడించారు ఈ ప్రాంతాలలో ఈ నాటికీ ఇవి నిలిచివున్నవి అందువల్ల చలనచిత్రాల మహత్యం ఒక్క 20 వ శతాబ్దానిది మాత్రమే కాదని భారతీయులు భావిస్తారు

ఈ తోలుబొమ్మ లాటలను ప్రదర్శించేవారు. —పురుషులతో పాటు స్త్రీలు పిల్లలుకూడా— వివిధ ప్రాంతాలలో పర్యటిస్తూ, తమ ప్రదర్శనాల మూలంగా, జనానికి వినోదంకూరుస్తూ భుక్తి గడుపుకొనేవారు వా రెక్కడకు వెళ్ళినా అక్కడి ప్రజలందరు వారిని చూడవచ్చేవారు కాంప్లిమెంటరీ టిక్కెట్లతో వచ్చే ప్రేక్షకులకు తమ ఆటలు చూపించేవారు కాదు. పైన ఈ తోలుబొమ్మలాటలవల్ల వర్షాలు కురుస్తవనీ, సౌభాగ్యం సిద్ధిస్తుందనీ గ్రామీణులు నమ్మేవారు వీనికి. అనావృష్టి యేర్పడినప్పుడు గ్రామీణులు ప్రత్యేకంగా దక్షిణిచ్చి తోలుబొమ్మలాటలను ఆడిస్తారు రాత్రి కాగానే ఆట ప్రారంభమై తెల్లవార్లు సాగుతుంది సాధారణంగా మత విషయిక గాథలే-ముఖ్యంగా రామాయణ మహాభారతాలలోని ఇతివృత్తాలే ఎక్కువగా ప్రదర్శించబడుతూ వుంటాయి బహిరంగ స్థలంలోనే ఇవి జరుగుతాయి వెదుళ్ళతోను కొబ్బరి ఆకులతోను తాటాకులతోను కట్టబడ్డ పందిరిలో వీటిని జరుపుతారు పేడలో మూడు ఎక్కాల పొల్ల గుడ్డలు కడతారు నాలుగది మాత్రం తెల్ల వస్త్రం వుంటుంది ఇదే తెర అన్నమాట. ఈ తెర, నేలపైనుంచి నాలుగయిదు అడుగుల ఎత్తున వుంటుంది ఈ తెరపైనే తోలుబొమ్మల నీడలు పడతవి సేజి కప్పుకూడా తాటాకులతోనే నిర్మించబడుతుంది

తెర వెనక అయిదు ఆరుగుల దూరంలో వరుసగా ఆముదం దీపాలు వుంటాయి ఈ దీపాల మూలంగానే బొమ్మల నీడలు తెర పైన పడతాయి తెరవెనక ఇద్దరు ముగ్గురు సూత్రధారులుండి ఈ బొమ్మలను ఆడిస్తారన్నమాట ఒక పక్కన ఈ బొమ్మలను ఆడిస్తూనే మరొక పక్క ఆ బొమ్మల సంభాషణలకు అనుగుణంగా సంభాషణలలో కూడా పాల్గొంటూ వుంటారు సాధారణంగా ఒక స్త్రీ పాట పాడుతూ వుంటుంది పాటతోపాటు ఆ పాటను గురించి సముచిత వ్యాఖ్యానం కూడా చేస్తూవుంటుంది స్త్రీల పాత్రలు మాటాడవలసి వచ్చినప్పుడు ఈ స్త్రీ యే సంభాషణలు జరుపుతుంది ఆధునాతన చలన చిత్ర నిర్మాణంతో పరిచయమున్నవారికి తెలుసుంది—తోలుబొమ్మలాటలోని ఈ స్త్రీ నిర్వహించే కార్యకలాపాలకు. పాశ్చాత్య చిత్రాలలోని కంటిన్యుయిటీ గరల్ కు ఎంతో సామ్యం వున్నదని

తోలు బొమ్మలాటల ప్రదర్శకులు కథలోని ప్రాత్రల తరఫున సంభాషణలలో పాల్గొంటూ, నృత్యగీతాలను ఆలాపిస్తూ, తెర వెనక ఎం హంగుచేస్తూ ఉండే స్త్రీని ఈ చిత్రంలో చూడవచ్చు

తెరమీద ఆడే బొమ్మలన్నిటినీ తోలుతోనే తయారుచేస్తారు వివిధ వర్ణాలతో ఇవి చాలా నేర్పుగా తయారు చెయ్యబడతాయి బొమ్మలకు అవయవాలన్నీ చాలా పదునుగా అతికించబడి వుంటాయి అందుకనే వాటినే ఎటువడితే అటు తిప్పడానికి వీలుంటుం దన్నమాట ప్రతి బొమ్మకు ఒక కర్ర తగిలించబడి వుంటుంది ఈ కర్ర సహాయంతోనే సూత్రధారి వాటిని ఆడిస్తూ వుంటారు అవయవాలను బొమ్మలను కలిపే దారాలతోను ఈ కర్రతోను బొమ్మలను ఆడిస్తూ, సరిగా మానవశరీరం కదిలినట్లుగానే ఆ బొమ్మలను కదిలించడంలో సూత్రధారి చాలా ప్రావీణ్యం ప్రదర్శిస్తారు

ఇక ఈ బొమ్మల నిర్మాణంలో కూడా కళాసౌష్ఠవం కనబడుతుంది ఆయా పాత్రల స్వభావ స్వభావాలకు తగినట్లుగా వేషాన్ని కల్పించడంలోను అలంకరించడంలోనూ ఎంతో విన్నాణం చూపుతారు ఒక్కొక్క ఆటలో ఒక్కొక్కప్పుడు బొమ్మనే అనేక పరిమాణాలలో చూపించవలసివస్తుంది ఈ బొమ్మల పరిమాణం ఒక అడుగునుంచి ఏడు అడుగులవరకు కూడా వుంటూవుంటుంది ఈనాడు మన చలనచిత్రాలలో క్లోజప్పులు "లాంగ్ షాట్లు" చూపిస్తున్నట్లుగానే పైన చెప్పిన వివిధ పరిమాణాలలో ఆనాడు కూడా ఆ 'ఎఫెక్టు'ను కలిగించే వారన్నమాట. అనేకమంది పాత్రలు కానీ,—గుంపులు గుంపులుగా కానీ పాల్గొనవలసి వచ్చే దృశ్యాలలో నాలుగైదుబొమ్మలను కలిపి గుచ్చెత్తి తెరకు ఎడంవైపున, కుడివైపునకూడా వాటిని అమర్చేవారు వెనకనున్న దీపాలకాంతి వాటిపై పడగానే రంగురంగులలో "మాస్ షాట్" చూచినట్టుగా వుండేది—ప్రేక్షకులకు

మన పూర్వకాలపు నాటకాలన్నిటివలెనే తోలుబొమ్మలాటకూడా ప్రార్థనగీతంతో ప్రారంభమౌతుంది ఈ గీతాన్ని పైచెప్పిన స్త్రీమే పాడుతుంది సాధారణంగా వినాయకుని ప్రార్థన చేస్తూ వుంటారు—మరి ఆయనే కదా విఘ్నాలకు ఈశ్వరుడు! ఏ లంకాదహనమో ఆడతారనుకోండి ముందుగా రావణాసురుడు సీతను అపహరించిన విషయం ఉపోద్ఘాతప్రాయంగా చెబుతారు ఆ చెప్పిన దానిని బొమ్మలద్వారాకూడా చూపిస్తారు ఆ సీతాపహరణం జరిగిన తర్వాత రామదూత అయిన హనుమంతుడు లంకకువెళ్ళి సీత నిర్బంధంలోవున్న స్థలాన్ని కనుగొన్నట్లు చూపిస్తారు రాముడు గుర్తుగా యిచ్చిన ఉంగరాన్ని హనుమంతుడు చెటుపైనుంచి కిందకు పడవేస్తాడు సీత దానిని చూచి తన ఉంగరాన్ని అతడికిచ్చి తిరిగి రామునివద్దకు పంపుతుంది అంతటితో ఉపోద్ఘాతం ముగుస్తుంది

ఇక తర్వాత, అసలు కథ ప్రారంభమౌతుంది కాని ఈ ఆగమనానికి ముందు తెర మధ్య తెరపై ఒక నర్తకి ప్రత్యక్షమౌతూ వుంటుంది తెరవెనుక వుండే స్త్రీ ఈ నృత్యానికి అనుగుణమైన ఒక గేయాన్ని పాడుతుంది, దానికి తగట్టు తాళం వేస్తారు ఆ తరుణంలో తెరపై కదిలాడే బొమ్మ ఉత్తమ సంప్రదాయాల ప్రకారం భరతనాట్యం చేస్తున్నట్లుగానే వుంటుంది. ఈ నృత్యం తర్వాత వినోదంకొరకు కొంత

తోలుబొమ్మల ప్రదర్శనాన్ని మొదట కల్పిస్తున్నది భారత దేశమేనని ఇప్పటికి పరిశోధకులు నిర్ణయించారు. రాజుల రీవి, దర్పం ఉట్టిపడేటట్టు బొమ్మలను తయారు చెయ్యడంలో నిర్మాతల సామర్థ్యం ఈ చిత్రంలో వ్యక్తమౌతున్నది

తమాషా చూపించేవారు ఇదికూడా కథకు సంబంధించని విషయమే. తోలుబొమ్మలాటలో వినోదం కల్పించేనిమిత్తం ఏర్పాటుచెయ్యబడ్డ పాత్ర—కేతిగాడు తెరపై అవతరించగానే ఉన్న ప్రేక్షకులందరు ఒక్కసారి ఘొల్లుమన్నా రన్నమాటే ఈనాడు చలనచిత్రాలలో చార్లీచాప్లిన్ కు ఎంత ప్రసిద్ధివున్నదో ఆంధ్రదేశంలో కేతిగాడికి అంత ప్రసిద్ధివున్నది వీడితోపాటు మరొకపాత్రకూడా వస్తుంది వీ రిద్దరికీ జరిగే చమత్కార సంభాషణతో ఆటచూచే వారందరికీ పొట్టచెక్కలవుతుంది ఒక్కొక్కప్పుడు వీరి చమత్కారం అసభ్యంగా వుండడంకూడా కద్దు కాని వీరిదర్శకాస్తతీవ్రంగా సాగుతున్న సమయంలో ఉన్నట్టుండి ఒక కొత్త పాత్ర అవతరించడం జరుగుతుంది. సినిమాలలో చూపించే పాప్—వైప్ వలెనే ఈ ఏర్పాటు కూడా చాలా హృద్యంగా వుంటుంది అయితే ఇంతకూ ఆ వచ్చిన కొత్త పాత్ర ఎవరూకాదు— కేతిగాడి భార్యే! పెళ్లాంచేతిలో వీడు కీలుబొమ్మ పాపం అంతకుముందు వరకు ఏవో ప్రగల్భాలు పలుకుతున్నవాడు కాస్తా భార్య రాగానే ప్లేటు మార్చేస్తాడు ఆమెను చూడగానే గడగడలాడి పోతాడు చూస్తున్న ప్రేక్షకులు ఒకటే నవ్వు! అందులో ఆ మహిళల్లోలు తర్జన చెవిపట్టుకొని దావదితకకొడుతుంటే వీరి హర్షధ్వానాలు మిన్ను ముట్టుతాయి ఇంతవరకు అక్కడవున్న రెండవ వ్యక్తి తెరపైనుంచి దల్లగా తప్పుకొంటాడు. కేతిగాడు భార్యను బతిమాలి, కాళ్లావేళ్లా పడతాడు భార్యముందు గంభీరంగా నడుస్తుంటే ఆమె వెనక వంగి వంగి వెళ్తున్న కేతిగాణ్ణిచూచి ప్రేక్షకులు విపరీతంగా నవ్వుతూ వుంటారు ఎంచ్ జాదీలకంటె కూడా మన కేతిగాడు చాలా ప్రాచీనకాలానికి చెందినవాడు శతాబ్దాలపాటు ఆంధ్ర ప్రేక్షకులను కవ్వించి, నవ్వించి, మెప్పు పొందిన దిట్ట

ఇక మళ్ళీ హాస్యాన్ని కాస్త అవతలపెట్టి అసలు కథకొ వదతాం ఆటలో రెండవ భాగం ప్రారంభమౌతుంది రావణుని దర్బారులో హనుమంతుడు కనబడతాడు మొదటి అల్పకాయుడుగా వున్న ఆ వానర శ్రేష్ఠుడు, ఇంతలోనే స్థూల రూపం దాలుస్తాడు ఉన్నట్టుండి మహాకాయుడవుతాడు, సంభాషణలవల్లను, సూత్రధారులు కల్పించే చిత్రవిచిత్ర ధ్వనివిశేషాలవల్లను ఈ ఘట్టం మహోద్రిక్తమౌతుంది అనంతరం హనుమంతుడు లంకాదహనం చేసి చక్కాపోతాడు రాముని అభీష్టం నెరవేరుతుంది రావణ వధ జరుగుతుంది లంకాదహన దృశ్యాన్ని తెరపైచూపడం అంతసులభసాధ్యమైన పనికాదు, కాని బహువిధ వర్ణాల సముచిత సమ్మేళనంతో అద్భుత ప్రజ్ఞావిశేషంతో వారు ఈ దృశ్యాన్నికూడా చాలా వాస్తవికంగా చూపించేవారు తెరవెనకవుండే స్త్రీ గీతాలను పాడుతూ వుండగా ఆట ముగింపుకు వస్తుంది ఆ గీతాలను ఆమె శతాబ్దాలతరబడి పాడుతూనేవున్నది భారత మహిళలకు ఆదర్శప్రాయురాలైన సీత అపహరణాన్ని చిత్రించే కథ ఇది ఆమె కంఠస్వరం నిలిచిపోగానే బొమ్మలు అంతర్థానమౌతాయి అప్పటికే తెలతెలవారుతూవుంటుంది.

సాంప్రదాయికంగా సంక్రమించిన ఈ తోలుబొమ్మలాట"ను కులవిద్యగా పోషించుకొంటూ చరిత్రనో పురాణాన్నో కథలనో తెరపై చిత్రిస్తూ వినోదంకలిగించే ఈ మహనీయులను ప్రజానీకం మెచ్చుతూ గౌరవిస్తూ, ఆదరిస్తూనే వుంటుంది అధునాతనపు సినీమాలువచ్చిన తర్వాత కూడా తోలుబొమ్మలాటలు ఇప్పటికి నిలిచివున్నాయి ప్రజాహృదయాలకు సన్నిహితమైన గాథలను ప్రజాహృదయాలను చూరగొనేటట్లు ఇవి చిత్రించడమే దానికి కారణం

రంగు రంగులతో జరిగే తోలుబొమ్మలాటలు ఇతర దేశాలలోకూడా చిరకాలంనుంచీవర్ధిల్లినాయి. టర్కీలోదీనిని "ఖారాగేజ్" అంటారు ఇండొనేషియాలో 'వయాంగ్' అంటారు వయాంగ్ ఆటలు హిందువుల పురాణగాథలనే చిత్రిస్తాయి ఏమైనా, దేశీయ కళలపట్ల ఇప్పుడిప్పుడే తిరిగి ఆదరం ఎక్కువ అవుతున్నది కనక తోలుబొమ్మలాటలు తిరిగి ప్రచారంలోకి వస్తుందని ఆశించవచ్చునా!

ఇప్పుడు ఇండొనేషియాగా వ్యవహరించబడుతున్న యవద్వీపంలో ఏన తోలు బొమ్మలాటలకు వచ్చిన ప్రచారం ఇంతింతకాదు మన తోలుబొమ్మలను నిర్మించే పద్ధతిలోనే, జావాలో నిర్మించబడిన ఒక బొమ్మనమూనా. "మైరాక్లీన్" అనే స్వీడిష్ చిత్రకారిణి గీసినబొమ్మ ఇది తెలుగుదేశాల తోలుబొమ్మల ప్రభావం విదేశాలపై ఎలాపడిందో దీనినిబట్టి ఊహించుకోవచ్చు

పరమాణు వైజ్ఞానికుల ప్రభుభక్తి

లండన్, అక్టోబర్ 27— బ్రిటన్‌లోని హార్వెల్ పరమాణు పరిశోధన కేంద్రంలో పనిచేస్తున్న ఇటాలియన్ విజ్ఞాని ప్రొఫెసర్ బ్రూనో పాంటికార్వో. ఫిన్లాండుకువెళ్ళి అక్కడినుంచి విచిత్రంగా అంతర్ధానమైపోయిన తరువాత, బ్రిటన్‌లోని పరమాణుశక్తి పరిశోధనాగారాలలో పని చేస్తున్న విదేశీయ వైజ్ఞానికులందరూ బ్రిటన్ ఎడ తమ భక్తివిశ్వాసాలకు చిహ్నంగా తమ పాస్‌పోర్టులన్నింటిని ప్రభుత్వానికి తిరిగి ఇచ్చివేశారు

ఈ సందర్భంలో ప్రస్తుతం బ్రిటన్‌లో పరిశోధనలు కొనసాగిస్తున్న విదేశీయ విజ్ఞానుల పుట్టుపూర్వోత్తరాలను గురించి. ప్రభుత్వం తిరిగి విచారణ జరుపగలదని తెలుస్తున్నది

"విద్యార్థుల విముక్తి సైన్యం"

ఆగ్రా అక్టోబర్ 27— తాజ్‌మహల్ దగ్గర రౌడీతనం ప్రదర్శించినందుకు అరెస్టు చెయ్యబడ్డ విద్యార్థులను "విద్యార్థుల విముక్తి సైన్యం" పేరుతో కొందరు పోలీసు స్టేషన్‌లో ప్రవేశించి విడుదల చేశారని ఒక వార్త వెల్లడిస్తున్నది

విడుదల చేసిన వారిని, చేయబడినవారిని పట్టుకోవడం కోసం పోలీసులు వెదుకుతున్నారు

బ్లాక్‌మార్కెట్ నిర్మూలన సమితి

కాన్పూర్, అక్టోబర్ 28— ఇక్కడ ప్రముఖులైన ఒక వందమంది వర్తక వ్యాపారులు నేడొక సమావేశం జరిపి "బ్లాక్ మార్కెట్ నిర్మూలన సమితి" అనే పేరుతో ఒక సంస్థాన్ని స్థాపించడానికి నిర్ణయించారు. బ్లాక్ మార్కెట్‌ను నిర్మూలించడంలో ఈ సమితి తీవ్రంగా కృషి చేస్తుందట





—ఐదు ప్రశ్నలు—

5 ప్రశ్నలు వ్రాసి కవరులోవుంచి సీలువేసి పంపిన దేవీ మహామహిమచే సరియైన ఫలితములు వ్రాసి పగలగొట్టని మీ సీల్డు కవరుతో సహా వి.పి. చేయుటకు రు. 2-0-0

శుక్రనాడి జోతిషమందిరం - బెంగుళూరు 2

కావలెను

గ్యారంటీ చాయగల సిల్కు చీరలు అమ్ముటకు ఏజంట్లు కావలెను. ఆర్డరుకై పుస్తకము శాంపిల్సు ఉచితంగా పంపబడును. తెలియువారు నేడే వ్రాయుడు

WESTERN TEXTILES,
LUDHIANA (14)

రూ. 1,000 పొందండి!

సునాయాసంగా ఆర్జించినచో మీరు రూపాయలు పొంద గలుగుదురు. నేడే ఈ విలాసానికి వ్రాయండి —

CALICO SILK CO, Post Box 106 CALCUTTA-1

ప్రపంచం పోకడ

సరికొత్త పద్ధతులలో ఒక యువతిని ఎత్తుకొనిపోవడానికి బర్మాలో అయిదుగురు యువకులు చేసిన ప్రయత్నం విఫలమయింది. బందిపోటు జరిపిన నేరానికి రంగూన్ హైకోర్టు వారికి శిక్ష విధించింది. దీనికంతకు నాయకుడైన కావుంగ్ మూ అనే వ్యక్తి ఖామో డిప్యూటీ కమిషనర్ కుమార్తెను ప్రేమించాడు. తలిదండ్రులు బయటకు వెళ్ళిన సమయంచూచి, ఆమెను అపహరించుకుపోవాలని వ్యూహం పన్నారు. ఒక పెద్ద యుద్ధానికి తయారైనట్లుగా, అతడు అతడి మిత్రులు పన్నాహాలు చేశారు తుపాకులను, ఇతర ఆయుధాలను జీపులను తీసికొచ్చి అడ్డమొచ్చినవారిని అవసరమైతే కాల్చడానికికూడా సిద్ధపడి సాగించిన ఈ ప్రయత్నం తుదకు విఫలమయింది. జడ్జి ఇతనిపట్ల సానుభూతి చూపించాడు. విఫలమైన ప్రేమే అతణ్ణి ఈ పనికి పురికొల్పిందని ఆయన పేర్కొన్నాడు.

* * *

మిస్టర్ ఆల్‌ఫ్రెడ్ స్ట్రాక్‌లింగ్ అనే లండన్ పౌరుడు గత సంవత్సరం మరమ్మతుచేసే కార్ఖానాలో 1913 నెలూన్ మోడల్‌కారును వది పౌండ్లకు కొని ప్రస్తుతం దానినే ఉపయోగిస్తున్నాడు. ఆఫీసుకు వెళ్ళాలంటే ప్రతిరోజు దానిమీదనే వెళ్తాడు. అప్పుడప్పుడు పారిస్‌కు కూడా దానిమీద వెళ్తూ వుంటాడు. మొన్న ఒక అమెరికన్ పౌరుడు ఈ కారును చూచి దానిని ఇచ్చేస్తే అప్పటికప్పుడు రెండువేల పౌన్లను ఇమ్మరిస్తానని చెప్పాడట. కాని, స్ట్రాక్‌లింగ్ దానిని వదలదలచలేదు. కొన్నప్పటినుంచీ ఒక్కనాడుకూడా అది మూల పడలేదట.

* * *

పరమాణుయుగానికి తగినట్టుగా బ్రిటిష్ నౌకాశాఖ కొత్తరకం జలాంతర్గాములను నిర్మించింది. వీటిపేరు కిల్లర్సు. వీటి నిర్మాణం పూర్తి అయినందున వచ్చే నెల మహాసముద్రాలలో నడిపించి చూస్తారట. అలాగే అతివేగంగా నడిచే డిస్ట్రాయర్ నౌకను పునర్నిర్మించడం ద్వారా, జలాంతర్గాముల ధాటకు ఆగేటట్టుగా "రిలెంట్ లెస్" అనే నౌక నిర్మించబడింది. ఇది రష్యన్ జలాంతర్గాములదాడికి తట్టుకో గలదని భావించబడుతున్నది. ఈమాదిరి నౌకలు ఇంకా అనేకం నిర్మించబడతాయట.

* * *

అంటార్కిటిక్ యాత్రకై వెళ్ళిన బ్రిటిష్ నార్వేజియన్, స్వీడిష్ దేశీయులు మాడ్‌హేమ్‌నుంచి పంపిన రేడియో వర్తమానాన్ని ఒక నార్వేజియన్ రేడియో అమెచ్యూర్ వినగలిగాడట. మాడ్‌హేమ్ నుంచి వచ్చే వర్తమానాన్ని వినడం అన్నివేళలా సాధ్యంకాదు.

* * *

వీటిలో అతివేగంగా ప్రయాణించగల వ్యక్తులలో లండన్‌లోని మిస్టర్ వార్మన్ బక్లీ తృతీయస్థానం ఆక్రమించుకొన్నాడు. పూర్వం ఈ స్థానం ఇచ్చిలీది. మిస్టర్ బక్లీ మూడుగంటలలో 134.48 మైళ్లను ప్రయాణించగలిగాడు.

* * *

"బ్రాంకిటీస్ ఇన్‌ఫ్లూయెంజా" వ్యాధులను గురించి దీర్ఘకాలం పరిశోధనలు సల్పడానికి షెఫీల్డ్ యూనివర్సిటీలోని ప్రొఫెసర్ సి. హెచ్. స్టువర్ట్ - హారిస్ చేస్తున్న యత్నంలో ఐచ్ఛికంగా సహాయ పడడానికి వేలాదిప్రజలు అంగీకారం తెలిపారు.

ఈ ప్రొఫెసర్ నాయకత్వం కింద కొంతమంది డాక్టర్లు అలా అంగీకారం తెలిపే వ్యక్తుల జాబితాలను తయారు చేస్తారు. తమ జబ్బులను గురించి, దీర్ఘకాలం పరిశోధనలు సల్పుతూ వుండడానికి వారె డాక్టర్లకు అనుమతిస్తారు. వారి ఊపిరితిత్తులు, గుండెకాయలు ఎలా మారుతున్నాయో, వాటి స్థితగతులు ఎలా వున్నవో పరిశీలిస్తూ, ఈ డాక్టర్లు పరిశోధనలు సాగిస్తారన్నమాట.

* * *

పారిస్ మహానగరంనుంచి తప్పిపోయిన ముగురు పిల్లలు విదేశాలకు కొనిపోబడకుండా అప్రమత్తతతోవుంది. వారిని తిరిగి పారిస్ పంపించవలసిందని ఫ్రెంచి సరిహద్దులలో వున్న అధికారులకు రేవులకు, విమానాశ్రయాలకు తాఖీదు లివ్వబడినాయి. ఆ పిల్లలు పారిస్‌లోనే వుండాలాలేక కమ్యూనిస్టులుగా పెంచబడే నిమిత్తం వారిని యుగోస్లేవియా వెనక్కు (రష్యన్ కూటమిలోకి) పంపవచ్చునా అన్నవిషయమై కోర్టువారి తీర్పు వచ్చేవరకు ఈ పిల్లల భవితవ్యం తేలకూడదని అధికారులు అభిప్రాయ పడుతున్నారు.

వీరు ముగురు కోటీశ్వరుడైన గ్రీక్ కమ్యూనిస్ట్ స్ట్రాటిస్ జెర్వినిస్ పిల్లలు. ఆయన అలెగ్జాండియాలో బోలెడు డబ్బు సంపాదించాడు. ఆయన ఆయన ఎరిణియా మాదిన రష్యన్ వనితకూడా గత సంవత్సరం చనిపోయారు. జెర్వినిస్ విల్లురాస్తూ తన ఆస్తి యావత్తూ తన పిల్లలకు సంక్రమించాలని బుకారెస్ట్‌లో నివసించే ఒక గ్రీక్ కమ్యూనిస్ట్‌వారికి సంరక్షకుడుగా వుండాలనీ పేర్కొన్నాడు. కాని ఈయన బావమరది గ్రీక్ అడ్మిరల్ జార్జి రాలీ (రిటైర్) ఇందుకు ప్రతిఘటిస్తూ దావావేశాడు. ఈ పిల్లలు గ్రీస్‌కు కొనిపోబడి అక్కడ గ్రీక్ పిల్లలుగానే పెంచబడాలని ఆయన వాదం. ఈ లోపల పిల్లలు మాయమయ్యారు.

బ్రిటన్‌లోని కొందరు చిత్రకారులు శిల్పులు చేసినకళాసృష్టిని పరిశీలించడానికిలండన్‌లోని పిల్లలకు అవకాశం చిక్కుతున్నది. పాఠకాలం ప్రయోజనం నిమిత్తం వచ్చేనెల జరగబోయే ప్రత్యేక ప్రదర్శనానికి కళాకారులు ఆహ్వానించ బడతారట. హెడ్‌మాస్టర్లు ఉపాధ్యాయులు విద్యార్థుల ఉత్సాహాన్ని గుంపులుగుంపులుగా పిల్లలు ఈ ప్రదర్శనానికి వెళ్తారు. తమ పాఠశాలలో ఏ బొమ్మలు పెడితే బాగుంటుందో వీరు నిర్ణయించుకొని వాటిని తెప్పించుకుంటారు.

(గ్లోబ్, రెప్స్, పి.టి.ఐ. వార్తలు)

యాల్టా, పోట్స్‌డంసంఘుల అక్షరాల పరిపాలించినపుడే ప్రపంచానికి శాంతి, భద్రతలు

—చెక్ ఉప ప్రధానమంత్రి హెచ్చరిక

ప్రాగ్ అక్టోబర్ 27—

యాల్టా, పోట్స్‌డం ఒడంబడికలను అక్షరాలా పాలించడంవల్లనే ప్రపంచానికి శాంతిభద్రతలు నిశ్చయంగా లభించగలవని జర్మనీకి పొరుగు రాజ్యంగా చెకోస్లోవాకియా భావిస్తున్నదని చెక్ - ఉపప్రధాని జడెనెక్ - ఫీర్లింగర్ చెక్-పార్లమెంట్‌కు చెందిన విదేశ వ్యవహారాలసంఘ సమావేశంలో నేడు పేర్కొన్నాడు.

పశ్చిమ జర్మనీ ఆయుధ పునర్నిర్మాణానికి బ్రిటన్ అమెరికా, ఫ్రాన్సులు పూనుకొనడాన్ని చెకోస్లావాకియా, దాని మిత్రరాజ్యాలు చూస్తు ఊరుకోజాలవని మిస్టర్ ఫీర్లింగర్ అన్నాడు.

న్యూయార్కులో బ్రిటిష్ అమెరికన్ ఫ్రెంచి విదేశాంగ మంత్రులు చేసిన ప్రకటన సమైక్య ప్రజాస్వామిక శాంతి ప్రజారాజ్యంగా జర్మనీని రూపొందించడానికి పాశ్చాత్య రాజ్యాలు ఒప్పందం పట్ల బాధ్యతలకు పూర్తిగా భిన్నమని యూరప్‌లో మరొక కొత్త ప్రమాదానికి, ఒక కొత్త యుద్ధానికి అది దారితీయగలదని కూడా చెక్ ఉపప్రధాని అన్నాడు.

యూరపియన్ సైన్యానికి ఫ్రాన్సు ప్రణాళిక

జర్మన్ ప్రజలకు సమ్మతం కాజాలదట

బాన్, అక్టోబర్ 27—

యూరప్ రక్షణకు ప్రత్యేక సైన్యాన్ని నిర్మించడం సందర్భంలో ఫ్రాన్సు ప్రతిపాదించిన ప్రణాళిక జర్మన్ ప్రజల మనస్తత్వానికి సరిపడదనీ దానికి వారు అంగీకరింపజాలరనీ పశ్చిమజర్మన్ ప్రభుత్వ న్యాయమంత్రి థామస్ డెహ్లర్ నేడు ఇక్కడ అన్నాడు.

సైనికంగా జర్మనీ సహాయాన్ని కనక పశ్చిమ యూరపియన్ రాజ్యాలు కోరేపక్షంలో అవి జర్మనీని తమతోపాటు సమానరాజ్యంగా పరిగణించాలని ఆయన అన్నాడు.

సాంకేతికంగాకూడా ఫ్రెంచి ప్రణాళిక విశిష్టమైనది కాదని, ఆచరణకు సాధ్యపడదనీ డాక్టర్ డెహ్లర్ అన్నాడు.

జర్మనీపట్ల భయంతోనే ఈ పథకం నిర్మించినట్లు కనిపిస్తుంది. గడిచిన రోజులమాట ఇప్పుడు ప్రస్తావించడం అనవసరం. మనకు కావలసినది ముందు సంగతే" అని ఆయన అన్నాడు.

యూరప్ సైన్యంలో భాగంగా జర్మన్ సైన్య నిర్మాణం

న్యూయార్కు, అక్టోబర్ 27—

యూరప్ రక్షణ సైన్యంలో భాగంగా పశ్చిమ జర్మని ఆయుధ పునర్ధారణకు తాము సుముఖులమని జర్మనీలోని మాజీ అమెరికన్ మిలిటరీ గవర్నర్ జనరల్ లూసియస్ క్లే నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధులతో అన్నాడు.

పశ్చిమ జర్మనీకి పాశ్చాత్య రాజ్యాలు సమానప్రతిపత్తితో పరిగణించకపోతే జర్మన్ సైనికులు యోధత్వాన్ని ప్రదర్శించలేరని జర్మన్ పౌరులు ప్రజాస్వామికవాదులు కాజాలరని కూడా ఆయన అన్నాడు.

రడార్‌నిపుణుని అంతర్ధానం

ఫాంక్‌ఫర్ట్ అక్టోబర్ 27—

జర్మనీలోని బ్రిటిష్ ఆక్రాంతమండలంనుంచి రడార్, రాకెట్‌నిపుణుడు డాక్టర్ వాల్టర్‌జిమర్‌మన్ మాయమైనట్లు వెలువడిన వార్తలు నిజమేనని పశ్చిమ జర్మన్‌పోలీసులు నేడుధృవపరిచారు.

నాలుగు వారాలక్రితం మాయమైన ఈ వైజ్ఞానిక వేత్తను రష్యనులు అపహరించివుండవచ్చునన్న వార్తల నిజానిజాలను పరిశీలిస్తున్నామని బ్రిటిష్ అధికారులు నేడు అన్నారు.

మిత్రరాజ్యసమితిలో సభ్యత్వార్హత

బ్రిటన్, క్యూబాల సూచనకు రష్యా ప్రాతికూల్యం

లేక్‌సక్సెస్ అక్టోబర్ 26—

మిత్రరాజ్యసమితిలో ప్రాతినిధ్యానికి సంబంధించిన షరతులను సూచిస్తూ బ్రిటన్, క్యూబాలు చేసిన ప్రతిపాదనలకు రష్యా నేడు ప్రాతికూల్యాన్ని వెలిబుచ్చింది.

ఇది కేవలం రాజకీయ విషయమని కొందరు అనుకొంటున్నట్లు న్యాయానికి సంబంధించినది కాదని సోవియట్ ప్రతినిధి ముష్యూర్ జాకోబ్ మాలిక్ మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘ సమావేశంలో అన్నాడు.

ఏ దేశంలో సైనా ప్రజలపై పూర్తిగా విస్తృతంగా అధికారం నెరపే ప్రభుత్వాలు నియమించిన ప్రతినిధులను మాత్రమే గుర్తించాలన్న సూత్రం ప్రాతిపదికగా జనరల్ అసెంబ్లీయే ఈ సందర్భంలో ఏ నిర్ణయమైనా చెయ్యాలి అని కూడా ముష్యూర్ మాలిక్ అన్నాడు.

శాంతిస్థాపనకు గ్రీస్ ప్రతిపాదన

లేక్‌సక్సెస్ అక్టోబర్ 27—

శాంతిస్థాపనకు నెదర్లెండ్స్ చిలీ ఇండియాలు ప్రతిపాదించిన తీర్మానాలలోని అంశాలతో యుక్తరాజ్యసమితి రాజకీయ సంఘ సమావేశంలో గ్రీస్ నేడిక్కడ ఒక కొత్తతీర్మానాన్ని ప్రతిపాదించింది.

రష్యా తీర్మానానికి ఎదురు ప్రతిపాదనగానే చిలీ నెదర్లెండ్స్ మొదలైన రాజ్యాలు ప్రత్యేకంగా తీర్మానాలను ప్రతిపాదించినవి.

కొరియా ఆర్థిక పునర్నిర్మాణానికి ఉపసంఘం ఏర్పాటు

అమెరికా, ఆస్ట్రేలియాల ప్రతిపాదన

లేక్‌సక్సెస్ అక్టోబర్ 28—

కొరియాను స్వతంత్ర సమైక్య ప్రజాస్వామిక దేశంగా రూపొందించడానికి కృషిచేసే నిమిత్తం రాజకీయ సంఘాన్ని నియమించడంతోపాటు ఆర్థిక పునర్నిర్మాణానికి ప్రత్యేకంగా ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని ఆస్ట్రేలియా అమెరికాలు నేడు మిత్రరాజ్యసమితి ఆర్థిక సాంఘిక సమస్యల సంఘంలో ప్రతిపాదించాయి.

ప్రధాన ఆర్థిక సంపిణీ సమస్యలపై సలహాలివ్వడం నిమిత్తం ఒక అయిదు రాజ్యాల ఉపసంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని కూడా ఇవి అన్నాయి.

"శాంతి నిధి"- ఇండియా సూచనకు చిలీ ప్రతినిధి హర్షం

లేక్‌సక్సెస్, అక్టోబర్ 27—

బీదదేశాల పురోభివృద్ధికి ఆయుధ రక్షణవ్యయం తగ్గింపుమూలంగా కూడబెట్టిన ద్రవ్యంతో ఒక "శాంతినిధి"ని ఏర్పాటు చెయ్యాలన్న ఇండియా ప్రతిపాదనను చిలీ ప్రతినిధి మిస్టర్ జాకబ్ షాప్పన్ మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘసమావేశంలో నేడు అత్యుత్సాహంతో సమర్థించాడు.

ఇండియా తీర్మానం తీవ్రంగా యోచించదగినదని, అయితే దాని నామోదించదగు అధికారం రాజకీయ సంఘానికి కలదా అనే తాను సందేహిస్తున్నాననీ ఆయన అన్నాడు.

యుద్ధ ప్రచారానికి వ్యతిరేకంగా ఆమోదించిన తీర్మానాలను పునరుద్ఘాటిస్తూ ఆ ప్రచారమేమో నిర్దిష్టంగా పేర్కొనవలెనని కూడా చిలీ ప్రతినిధి అన్నాడు.

అగ్రరాజ్యాల పందకం మధ్య శాంతిసాధన నిమిత్తం ఒడంబడిక జరగాలనీ సాయుధ బలాలు తగ్గించాలని యూఎంబాంబు నిషేధించాలని యాచిస్తూ రష్యాచేసిన ప్రతిపాదనపై చర్చపునః ప్రారంభమైన సందర్భంలో పాకిస్తాన్ విదేశాంగ మంత్రి సర్ మహమ్మద్ జఫ్రుల్లాఖాన్ ప్రసంగిస్తూ శాంతి స్థాపనకు, శాంతి పరిరక్షణకు జరిగే విజ్ఞాపనలు కన్నిటికీ పాకిస్తాన్ అనుకూలంగా వోటు వెయ్యగలదని అన్నాడు.

శాంతిస్థాపనావశ్యకతను ఉద్ఘాటిస్తూ ప్రతి సంవత్సరం జనరల్ అసెంబ్లీలో తీర్మానాలు జరగడమేగాని అవి కార్యరూపం ధరించడంలేదని ఇరుగు పొరుగు ధర్మంలో ప్రపంచ దేశాలన్నీ సఖ్యతగా మెలగే విధానాన్ని పేర్చుకోవాలని కూడా సర్ జఫ్రుల్లాఖాన్ అన్నాడు.

నేటి సమావేశంలో ముందుగా చెక్ ప్రతినిధి మిస్టర్ విలియం సిరోకీ ప్రసంగిస్తూ రష్యా ప్రతిపాదనను సమర్థించాడు. ప్రపంచాధిపత్యం కోసం జర్మనీ సైనిక పాటవ పునరుద్ధరణకు యత్నిస్తున్నదని ఆయన పాశ్చాత్య రాజ్యాలను నిందించాడు.

సోవియట్ ప్రతిపాదన శాంతిస్థాపనకు మార్గం చూపిందని ఉక్రెయిన్ ప్రతినిధి ప్రొఫెసర్ ఏ.ఎం. బరనోవస్కీ అన్నాడు.

బొలీవియా ప్రతిపాదనననుసారం చేస్తుకొనవలసిన విధంగా అగ్రరాజ్యాల తీర్మానాన్ని సవరించాలని ఆర్జెంటీనా క్యూబాలు ప్రతిపాదించాయి. సమావేశం రేపటికి వాయిదా వేయబడింది.

శాంతి నిధి ఏర్పాటుకు శ్రీ బి. ఎన్. రావు సూచన

ఆయుధ నిర్మాణ వ్యయాన్ని తగ్గించి, తన్మూలంగా కూడా బెట్టిన ద్రవ్యంతో బడుగు దేశాల అభివృద్ధి నిమిత్తం ఒక శాంతి నిధిని ఏర్పాటు చెయ్యవలెనని సూచిస్తూ విన్నటి సమితి రాజకీయ సంఘ సమావేశంలో ఇండియా ప్రతినిధి శ్రీ బి. ఎన్. రావు ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు.

(శ్రీ బి. ఎన్. రావు ప్రసంగాన్ని విన్నటి ఆంధ్రప్రభ"లోనే సంగ్రహంగా ప్రకటించాము. పూర్తి పాఠమిది. —ఎడిటర్)

పరమాణుశక్తి కంట్రోల్ పైన ఆయుధ నిర్మాణ వ్యయం తగ్గింపుపైన రష్యా ప్రతిపాదించిన తీర్మానంపై చర్చ జరిగిన సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ బి. ఎన్. రావు ఇంకా ఈ విధంగా అన్నాడు.—

"యుద్ధాలకు, యుద్ధ సన్నాహాలకు మనం ప్రస్తుతం ఎంతెంత పెద్ద మొత్తాలను ఖర్చుపెడుతున్నదీ ఎప్పుడైనా ఒకసారి ఆలోచించామా అని నేను ఆశ్చర్యపడుతూ వుంటాను.

ఒక్క యాటంబాంబు తయారుచేయడానికి కావలసిన సాధన సంపత్తికి 240 కోట్ల డాలరు కావాలని అంచనా వెయ్యబడుతున్నది. ఈ మొత్తం మీద సాలీనా వచ్చే వడ్డీ డబ్బుతో మిత్రరాజ్యసమితి సంస్థను పూర్తిగా నిర్వహించవచ్చు.

ఒక్క హైడ్రోజన్ బాంబు నిర్మాణానికి పది కోట్ల డాలర్లు ఖర్చు అవుతుంది. హైడ్రోజన్ బాంబును మీటగా ఉపయోగించడానికి ఒకయాటం బాంబు అవసరం.

విధ్వంసక దర్శల నిమిత్తం వెచ్చించే ఈ బ్రహ్మాండమైన మొత్తాలలో కొంతభాగాన్ని కనక వెనుకబడివున్న దేశాల అభివృద్ధి నిమిత్తం వ్యయపరచినట్లయితే ప్రపంచ కల్లోలాలన్నిటికీ కారణభూతమైన అనర్థం సమూలంగా తుడుచుకుపోయివుండేది.

అయితే పరమాణుశక్తి లక్ష్యం వినాశనమే కాదు. అయుశక్తినుంచి ఉత్పత్తిచేసే కొన్ని పదార్థాలు ఇంతవరకు చికిత్సకు అతీతమైన కొన్ని వ్యాధుల నివారణలో మహిమంత్రాల మాదిరిగా పని చేస్తున్నవని ఇటీవలనే ఒక ప్రసిద్ధ అమెరికన్ ప్రముఖుడు అన్నాడు.

యుద్ధానికి పోవి రక్షణ యుద్ధానికే అవసరంకొ ఖర్చు పెడుతున్న ఏ మొత్తంలో ఒక అంశం మాత్రమైనా మానవజాతి పేదరిక వ్యాధి రోగాలను పోగొట్టడం నిమిత్తం వ్యయపరచరాదా?

రాజకీయ సంఘం సమావేశం ఇండియా నెదర్లెండ్స్, బొలీవియాలు ప్రతిపాదించిన తీర్మానాలను వచ్చిన ఏ విధంగా నెదర్లెండ్స్ మునసాయిదా ఉపయుక్తంగా కనిపిస్తున్నది. దీనిలో ఇండియా తీర్మానాంశాలను చేర్చవచ్చు.

తీర్మానాలపై చర్చ జరపడం కొన్నిటిని ఆమోదించడం, కొన్నిటిని తిరస్కరించడం, ఆ తర్వాత ఆ తీర్మానాల విషయంలో ఏ కృషి చెయ్యక ఊరుకోవడం పరిపాటి అయిపోయింది.

"ఈ పరిస్థితిలో కొంతవరకు ఫలప్రదం కావడానికిగాను మనం తీర్మానాల నామోదించడం యుక్తం కాదని నేను భావిస్తున్నాను.

"దీనికి నేను ఒక ప్రతిపాదన చెయ్యగోరుతున్నాను.

'ఇంటిదూరోపున్న మూడు ఆసియాదేశాలు ఇతర దేశాల ప్రజలు సన్నిహిత మహోద్యమనిషా ఒక్కటే అని ఆకలి కోరానుగొల్ల ప్రజల జీవిత ప్రమాణం లోని హీనస్థితి.

దురాక్రమణ నెదుర్కొనడంలో మిత్రరాజ్యసమితి కృషి పొత్తైన చర్యలను తీసుకొనే సందర్భంలో మనం కొన్ని తీర్మానాలను ఆమోదించి వున్నాం.

"ఈ తీర్మానాలను అమలు జరపడం అవసరం. వీటిని అమలు జరిపే సందర్భంలోనే ఆయుధ నిర్మాణవ్యయాన్ని తగ్గించి బడుగు దేశాల అభివృద్ధి నిమిత్తం ఒక శాంతి నిధిని ఏర్పాటుచేయడం సమంజసం కాగలదు.

"ద్వితీయ ప్రపంచ సంగ్రామంవల్ల ఒక్క అమెరికాకు 13,000 కోట్ల డాలర్లు ఖర్చు అయింది.

యుద్ధప్రచారాన్ని, యాటంబాంబును నిషేధించాలని అగ్రరాజ్యాలమధ్య ఒడంబడిక జరగాలని సంఘం ముందున్న ఇతర తీర్మానాలు యాచిస్తున్నవి.

"ఈ సమస్యలపై అగ్రరాజ్యాల మధ్య ఒడంబడిక లేనంత కాలం రాజకీయ సంఘం ఏ తీర్మానాన్ని ఆమోదించినప్పటికీ లాభం వుండబోదు."

"ప్రపంచ సద్భావం పునరాగమనానికై రష్యాకు సముయం మించలేదు"

రాజకీయ సంఘంలో బ్రిటన్ సలహా

లేక్‌సక్సెస్ అక్టోబర్ 26—

గత యుద్ధానంతరం రష్యా పొందిన సద్భావాన్ని పునఃస్థాపించుకోవడానికి అది యోచించుకొనే నిమిత్తం ఇప్పటికీ సమయం మించి పోలేదని నేడు మిత్రరాజ్య సమితిలో సోవియట్ యూనియన్‌కు బ్రిటన్ చెప్పింది.

మునుపటి శాంతిసాధనకు అనుసరించదగు పద్ధతులపై రాజకీయ సంఘంలో చర్చలో బ్రిటిష్ ప్రతినిధి కెన్నెత్ యంగర్ మాట్లాడుతూ గత యుద్ధానంతరంనుంచి రష్యా అనుసరిస్తున్న విధానంనుంచి దానాదేవి వివరించాడు.

రష్యాకు కనీసం నెరికి పాటవమైనా వున్న వ్యక్తులు దానితో సంభాషణలు జరపడం అసాధ్యమని పాశ్చాత్యరాజ్యాలు గ్రహించాయని అతను వివరించారు కాని కూడా పేర్కొన్నాడు.

రష్యాకు ఇప్పుడు 2,000కుపైగాజుజులున్నాయి 40 లక్షల మందికిపైగా సైనికులున్నారు అందుచేత ప్రపంచరాజ్యాలు సాయుధబలాలలో మూడింట ఒక వంతును తగ్గించాలనే రష్యన్ ప్రతిపాదనలో ఎంత మోసమున్నదో యోచించండి.

బడుగుదేశాలలో ఆరోగ్య విద్యాభివృద్ధులకు మిత్రరాజ్యసమితి పనిచేయాలనే కార్యక్రమం పెనుపెట్టాగా రష్యా ఒక సలహాకైనా చెప్పలేదు. పోనీ ఒక నిపుణుడ్నైనా పంపలేదు. కనీసం ఒక నాయికైనా పంపలేదు.

అగ్రరాజ్యాలు శాంతి ఒడంబడిక చేసుకోవాలి. అగ్రరాజ్యాల సాయుధబలాలలో మూడింట ఒకవంతును తగ్గించాలి. యాటంబాంబును నిషేధించాలి. రష్యా ప్రతిపాదించిన తీర్మానంపై చర్చ సందర్భంలో బ్రిటిష్ ప్రతినిధి రష్యాను నైతికంగా విమర్శించడానికి పూర్వం అమెరికన్ ప్రతినిధి వారెన్ ఆస్టిన్ సోవియట్ తీర్మానాన్ని ప్రతిఘటించాడు.

చైనా యుద్ధంలో ప్రవేశించినందువల్ల నెదర్లెండ్స్ ప్రతినిధి రష్యా విధానాన్ని ఫ్రెంచి ప్రతినిధి కూడా ఖండించారు. కమ్యూనిస్టు తీర్మానాన్ని ప్రతిఘటించారు.



నేషనల్ ఎకో ప్రముఖ్

6 వాల్వుల 5 పిన్ మోడల్
5 వాల్వుల ఎ.సి./డి.సి. మోడల్

రేడియోలోమాట్టి సూటిగా వెర్రించేందుకు మొత్తము మాకరింపు సెంచి కారు

ప్రత్యేక RA ప్రతినిధులు

జనరల్ రేడియో & అప్లయన్సెస్ లిమిటెడ్
బొంబాయి కలకత్తా మద్రాసు న్యూఢిల్లీ

వస్తుయులలో ఏదైనా ఆటంకముదున్న యెడల జనరల్ రేడియో అండ్ అప్లయన్సెస్ లిమిటెడ్ 1/18 మౌంటురోడ్డు మద్రాసు వారి సహాయము కోరుడు

కావలెను

ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంధ్రప్రభ దినపత్రికలు యీ క్రింది ప్రదేశములలో విక్రయించుటకు ఏజెంట్లు కావలెను:—

1 కుర్దా రోడ్డు (ఒరిస్సా)
2. శృంగవరపు కోట } విశాఖపట్నం జిల్లా
3 పీరపట్టం

మేనేజరు

(బహిష్టు) ఏ హేతువువలన ఆగిపోయినను, విరసాయమైన ఋతుప్రవర్తిని (గవర్నమెంటు రిజిస్టర్డు) సేవించినచో ఒక్క రోజులో తిరిగి యధాప్రకారము మొదలు పెట్టును రు. 5-0-0 సంతాన నిరోధమునకు వర్తుతి తాత్కాలికము రూ. 3. ఎల్లకాలము రూ 6-0-0 వి పి అణాలు 14.

(ఒరుబీజము) పిచ్చుకాయవాపు, బూరికాలు ఒరు బీజము, వాతరోగము, వి హెచ్. ఆయిల్‌తో వెంటనే నివారించబడును. మొద్దుబారుట, వాపు, వాపు, శీఘ్రమే పోవును రు 3 లోనికి మందు రూ. 4

KAVIRAJ R N CHAKRAVARTY (A M) Bhowanipore CALCUTTA 25

స్టాకిస్టు:— మెస్సర్సు అప్పా అండ్ కంపెనీ 286. నేతాజీ సుభాష్‌చంద్రబోస్ రోడ్డు, మద్రాసు

ఎస్టేటు అబాలిషన్ ట్రిబ్యునల్ ఆఫీసు
విజయనగరం
ఓ పి నెం. 196-50.

శ్రీ రాజా ఆర్ వి యం మురళీ కృష్ణారావుగారు — పిటీషనరు
శ్రీ మహారాజా ఆఫ్ పిఠాపురం — రెస్పాండెంట్

1948-26 మద్రాసు ఆక్టు 54-ఎ సెక్షన్ క్రింద అడ్వాన్సుగా డిపాజిట్టు చేయబడిన మొత్తం నుంచి రెస్పాండెంటు గారి వల్ల పిటీషనరుకు నెల 1 కి రు 2000/- చొప్పున మెయింటెనెన్సు అలవెన్సు యిప్పించవలెనని దాఖలు చేసిన పిటీషను నోటీసు నిమిత్తం ది 5-12-50 వ తేదీ వాయిదా వేయబడినది. ఆక్షేపణలు ఉన్న యెడల వాయిదా రోజు పగలు 11 గంటలకు విజయనగరం ఆఫీసులో తెలుపుకో వలెను.

వి వేదాంతాచారి పిటీషనరు అడ్వకేటు

ఎస్టేటు అబాలిషన్ ట్రిబ్యునల్ ఆఫీసు
విజయనగరం
ఓ పి నెం. 195-50

శ్రీ రాజా ఆర్ వి యం పీలాద్రి రావుగారు — పిటీషనరు
శ్రీ మహారాజా ఆఫ్ పిఠాపురం — రెస్పాండెంట్

1948-26 మద్రాసు ఆక్టు 54-ఎ సెక్షన్ క్రింద అడ్వాన్సుగా డిపాజిటు చేయబడిన మొత్తం నుంచి రెస్పాండెంటు గారి వల్ల పిటీషనరుకు నెల 1 కి రు 2000/- లు చొప్పున మెయింటెనెన్సు అలవెన్సు యిప్పించవలెనని దాఖలు చేసిన పిటీషను నోటీసు నిమిత్తం ది 5-12-50 తేదీ వాయిదా వేయబడినది. ఆక్షేపణలు ఉన్న యెడల వాయిదా రోజు పగలు 11 గంటలకు విజయనగరం ఆఫీసులో తెలుపుకో వలెను.

వి వేదాంతాచారి పిటీషనరు అడ్వకేటు



ఎలెక్ట్రోనియా రేడియో

ELECTRONIA E
Model 54 A — AC
Model 54 D — AC/DC

మెస్సర్సు ఏ వి థామస్ అండ్ కంపెనీ, (ఇండియా) లిమిటెడ్.

ఎలెక్ట్రోనియా రేడియో అడ్వర్టైజింగు:-

వెనీర్డ్ ప్లయివుడ్ కాబినెట్	—	ఆల్ వేవ్-3 బాన్డ్లు.
వేరియబుల్ టోన్ కంట్రోలు	—	లార్జ్-లిట్ డయల్.
పూర్తిగా ట్రాపికలైజెడ్	—	లిస్టు ధర రూ 395/-

బ్యాటరీ ఆపరేటెడ్ రేడియోలుకూడ గలవు

ఏ వి. థామస్ అండ్ కో (ఇండియా) లిమిటెడ్.
2/21 ఫస్ట్ లైన్ బీచ్ మద్రాసు-1
P B No 1603 PHONE 4518

వస్తుగుణ ప్రకాశిక

గ్రంధకర్త భిషగ్వర, పీటూరి వాసుదేవశాస్త్రిగారు

ద్వితీయముద్రణము - 320 నూతన విషయములతో - 1196 పేజీలు గ్లేజు కాగితము- క్యాలికోబైండు ఇందు వస్తువుల స్వభావము గుణములు వివరణములు ప్రయోగములు చక్కగా నిరూపింపబడినవి

వెల రు 8-0-0 పోస్టేజి రు 1-0-0

సరస్వతీ ఇంగ్లీషు-తెనుగు పాకెట్టు డిక్షనరీ

ద్వితీయముద్రణము - సుమారు 17000 ఇంగ్లీషు పదములకు సులభమగు తెలుగు అర్థములు - బాలబాలికలకుమిక్కిలి ఉపయోగకరము గ్లేజు కాగితము - క్యాలికోబైండు

వెల రు 4-0-0 పోస్టేజి రు 0-8-0

ఆంధ్ర రచయితలు

గ్రంధకర్త మధునాపంతుల సత్యనారాయణశాస్త్రిగారు

19 వ శతాబ్దములో జన్మించిన నూరుగురు ప్రసిద్ధాంధ్ర రచయితల జీవిత - రచనా సమీక్షలుగల మనోహర గ్రంథము

వెల రు 6-0-0 పోస్టేజి రు 0-12-0.

పబ్లిషర్స్, అద్దేపల్లి అండ్ కో, సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి-

చెడిన రక్తముచే బాధపడు చుండుకు? అద్భుతంగా రక్తశుద్ధిచేయు ఆయుర్వేద

సరిబాది సర్సా

సేవించుడు

సాధారణంగా సిఫిలిస్ గనేరియా గ్లీట్ గౌట్ రుమాటిజమ్. ఎగ్జిమా, గజ్జి పుండ్లు పొడుపులు దిగుడు పొక్కులు యివి రక్తముతో కలిసిపోయి యుంటాయి

సరిబాది సర్సా రక్తశుద్ధిచేయునని అనేక సంవత్సరములుగా ప్రపంచములో ప్రసిద్ధిచెందినది. లివర్‌ను బలపరచి మలబద్ధకమును పోగొట్టి పుండ్లు పొడుపులు మొదలైనవాటిన్ల చేయుక్రిములను పోగొట్టి రక్తము శుద్ధిచేసి వ్యాధులను పోగొట్టును

మాజిస్ట్రేరపు విశ్వచర్మ వ్యాధులను యాంటిక్స రసతో కలిపి వాడిన సర్సా సేవించిన సంపూర్ణ సౌఖ్యము కలుగును

సాధన ఔషధాలయ

అధ్య - డాక్టర్ నాగేశ్ చక్ర (లండన్) ఎం. ఎస్
చంద్రఘోష్ ఎం ఏ (అమెరికా) లోగడ ఢాకా
ఆయుర్వేద శాస్త్రి ఎఫ్ సి ఎస్ ప్రాయిరీ కాలేజీలో కెమిస్ట్రీ



బ్రాంచి ఏజెన్సీలు ఇండియా పాకిస్తానులందంతట గలవు
మద్రాసు బ్రాంచి: 17-ఏ బ్రాడ్వే
మైసూరు బ్రాంచి 110 సంతపేట
బెంగుళూరు సిటీ బ్రాంచి: సిల్వర్ జూబిలీ పార్కు రోడు

మద్రాసు రాష్ట్రము దక్షిణ ఇండియా సేల్సు కొల ఏజెంట్లు:
శ్రీ వివాస మెడికల్ అండ్ ఫ్యాన్సీ మార్ట్ తెనాలి గుంటూరు జిల్లా

మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు

హెడ్ ఆఫీసు 107 108 బ్రాడ్వే, మద్రాసు — బ్రాంచ్ 11 మంగేశవీధి టి నగర్

రాజా మలక తైలము — 4116 ఫోను 88046 — కేశవృద్ధికి మెదడునకు చల్లదనమును కలుగజేయును

స్పెషల్ మలబార్ చికిత్సలు ధారా పిళిచ్చిల్ నవరక్కిళి

వాతరోగములకును ఉన్మాదములకును ప్రత్యేక చికిత్సలు, క్యాటలాగు ఉచితముగ పంపబడును

ప్రఖ్యాతిగాంచిన
కొడనాడ్ తోటలలో పెంచ
బడి, ప్యాక్ చేయబడినవి

K.T.E
CONGOU

ఈ శ్రేష్టమైన నీలగిరి
తేయాకుకు క్రొత్తగా
ప్యాక్ చేయబడిన తేయా
కువలెనే సౌష్ఠవము,
సువాసన కలదు.

SOLE AGENTS THROUGHOUT INDIA
SPENCER & CO LTD. MADRAS

సోవియట్ డిప్యూటీ ప్రధాని మొలటావ్ ఇటీవల ప్రాగ్‌లో జరిగిన తూర్పు యూరోపియన్ రాజ్యాల విదేశాంగమంత్రుల సమావేశానికి హాజరైనపుడు చెక్ ప్రధాని ఆంటానిన్ జాపోటోకాతో మాట్లాడుతూవుండగా తీసిన ఫోటో

స్పెయిన్‌తో మిత్రరాజ్యాల రాజకీయ సంబంధాలు

—మిత్రరాజ్య సంస్థలో విపుల చర్చ

లేక్‌సక్సెస్ అక్టోబర్ 27—

స్పెయిన్‌తో మిత్రరాజ్యాలు రాజకీయ సంబంధబాంధవ్యాలను పునరుద్ధరించుకోవలసిందని మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీకి సిఫారసు చెయ్యడం సమస్యపై, 60 రాజ్యాలుగల ప్రత్యేక రాజకీయ సంఘంలో నేడు సమగ్ర చర్చలు ప్రారంభమయాయి

స్పెయిన్‌తో తమ రాజకీయసంబంధ బాంధవ్యాలను మిత్రరాజ్యాలు పునరుద్ధరించుకోవాలనే తీర్మానాన్ని ఏడు లాటిన్ అమెరికన్ రాజ్యాలు ప్రతిపాదించాయి

ఈ తీర్మానం ఆమోదించబడినట్లయితే, మాడ్రిడ్‌లో మిత్రరాజ్యాలు తమ రాయబారులను నియమించరాదని 1946 లో జనరల్ అసెంబ్లీ చేసిన నిషేధం రద్దుకాగలదు అంతర్జాతీయ సంస్థలలో సభ్యత్వం యివ్వరాదని స్పెయిన్‌పై గలనిషేధం కూడా తొలగించబడగలదు

తీర్మానాన్ని ప్రతిపాదించిన రాజ్యాలలో ఒకటైన డొమినికన్ రిపబ్లిక్ ప్రతినిధి డయజ్ ఓర్డోనెజ్ యిలా అన్నాడు —

"జనరల్ అసెంబ్లీవారు 1946 లో స్పెయిన్‌పై తీర్మానం చేసినప్పటినుంచి నేటివరకు చాలా సంఘటనలు జరిగాయి మనకు సహాయపడగల వారిని హృదయపూర్వకంగా ఆహ్వానించడం ఆత్యవసరం

"మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం యివ్వకాలమని ఎవరికీకూడా చెప్పరాదు టెక్నికల్ సంఘాలైన మిత్రరాజ్యసమితి ప్రత్యేక సంస్థలలో ప్రాతినిధ్యాన్ని పొందడానికి స్పానిష్ ప్రజలకు హక్కు కలదు

పాకిస్థాన్ ప్రతినిధి సర్ జఫ్రుల్లాఖాన్ నేటి ఉపన్యాసకులలో చివరివాడు. స్పెయిన్ విషయమై 1946 లో జనరల్ అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని రద్దుచెయ్యగల ఏడురాజ్యాల తీర్మానాన్ని బలపరుస్తున్నానని చెప్పారు

మిత్రరాజ్యసమితి కృషిలో స్పెయిన్ పాల్గొనలని దాని నాహ్వానించడం ప్రయోజనకరం కాగలదని తమది సుస్థిర ప్రభుత్వమని స్పానిష్ ప్రభుత్వం ఋజువు చేసుకున్నదనీ ఎవరిమీనను అది దురాక్రమణ జరపడానికి యత్నించలేదనీ లేదా దురాక్రమణ జరిపేవారికిచ్చిన చేరలేదనీ పాకిస్థాన్ ప్రతినిధి చెప్పారు

తీర్మానానికి ఇండియా మద్దతు

న్యూఢిల్లీ అక్టోబర్ 28—

స్పెయిన్‌కు మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం యివ్వవలెనైన ఉద్దేశించబడిన ఏడు రాజ్యాల తీర్మానాన్ని ఇండియా బలపరచగలదని తెలుస్తున్నది

ట్రూమన్ చతుర్యాత్ర ప్రణాళిక పరంగా ఇరాక్‌కు సహాయం

బాగ్దాద్, అక్టోబర్ 25—

ప్రెసిడెంట్ ట్రూమన్ చతుర్యాత్ర ప్రణాళిక కార్యక్రమం పరంగా ఇరాక్‌కు 5,00,000 నుంచి 10,00,000 డాలర్ల వరకు లభ్యం కాగలవని ఈ సహాయంతో దేశాన్ని ఆర్థికంగాను, పారిశ్రామికంగాను అభివృద్ధి చెయ్యడానికిగల అవకాశాలను పరిశీలించడంకోసం 30 లేక 40 మంది విదేశ టెక్నీషియనులను నియమించడానికి ఇరాక్ ఉద్దేశిస్తున్నదని బాగ్దాద్‌లోని ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు

పునర్నిర్మాణాభివృద్ధుల ప్రపంచ బ్యాంకి కూడా అయిదుగురు నిపుణులను ఇరాక్‌లో పారిశ్రామికాభివృద్ధికి గల అవకాశాల పరిశీలన నిమిత్తం పంపిస్తున్నదట

వాది తార్తార్ ప్రాజెక్టు నిర్మాణానికి అంతర్జాతీయ బ్యాంకి 1,20,00,000 డాలర్ల ఋణం ఇచ్చింది అయిదేళ్లలో ఈ ప్రాజెక్టు పూర్తి అయితే వరద లతో యకరాలు సేద్యానికి రాగలదు

మరొక అట్లాంటిక్ రాజ్యాల సమావేశం

నవంబర్ 13 వ తేదీ జరగవచ్చు

వాషింగ్టన్ అక్టోబర్ 27—

రక్షణ సన్నాహాలను చేసుకొనడంలో వాణిజ్య నౌకలు నిర్వహించవలసిన బాధ్యతలను గురించి చర్చించడం నిమిత్తం ఉత్తర అట్లాంటిక్ రాజ్యాలు నవంబర్ నెల 13 వ తేదీని సమావేశం కావడానికి యోచిస్తున్నవని యునైటెడ్ స్టేట్స్ విదేశాంగశాఖ నేడు ప్రకటించింది

వాణిజ్యనౌకల విషయమై ఉత్తర అట్లాంటిక్ రాజ్యాల ప్రణాళికల నిర్ణాయక సంఘం జరిపే సమావేశాలలో ఇది రెండవది కాగలదు మొదటి సమావేశం గత జూన్ నెలలో లండన్‌లో జరిగింది.

బ్రిటన్ మరొక 'పెరల్ హార్బర్' కావచ్చు

హోమ్‌శాఖ రక్షణ నిపుణుని హెచ్చరిక

లండన్ అక్టోబర్ 27—

"పెరల్ హార్బర్" దాడివలె బ్రిటన్‌పై హఠాత్తుగా దాడి జరుగవచ్చునని బ్రిటిష్ ప్రభుత్వం హోమ్‌శాఖ కార్యాలయంలో యుద్ధ రక్షణశాఖ ప్రధానాధికారి సర్ జాన్ హోడెల్ నేడు, బ్రిటన్‌లోని స్థానికాధికారులందరిని హెచ్చరించాడు.

బ్రిటిష్ ప్రభుత్వం తలపెట్టిన పౌరరక్షణ విధానాలను ఎప్పటికప్పుడు స్థానికాధికారులకు జిల్లాఅధికారులకు తెలియపరచడం కోసం హోమ్‌శాఖ నిపుణులు రచించిన గ్రంథంలో ఆయన ఇలా వ్రాశాడు —

పెరల్ హార్బర్ ఉదంతం మన ఎరుకలో రెండు పార్లు జరిగింది మూడవ సారి సైతం అదే పద్ధతి ప్రయోగించబడదనే హామీ ఏమీ లేదు

బ్రిటన్ యాటం బాంబుల దాడికి సైతం సర్వవిధాలా సన్నద్ధంగా ఉండాలని గత యుద్ధంలో సర్వత్రా ఉపయోగించబడిన "యాండర్సన్ విమానదాడి రక్షణాశ్రయం బాంబు ప్రేలిన చోటికి సమీపంలో అయినా బాంబుదాడినుంచి ప్రజలకు రక్షణ ఇవ్వగలదని బ్రిటిష్ నిపుణుడు ఆ గ్రంథంలో పేర్కొన్నాడు

"పారిశ్రామికంగా ఇండియా అభివృద్ధిచెందకపోతే ముప్పు"

సర్. సి. పి. హెచ్చరిక

లండన్ అక్టోబర్ 26—

భారతదేశం శీఘ్రంగా పారిశ్రామికాభివృద్ధిని సాధించలేకపోయిన పక్షంలో, ఆయవ్యయాలు సరిపోయేటట్టు చెయ్యడం అన్ని అవసరాలను తీర్చగలగడం అసాధ్యమౌతుందని సర్ సి పి రామస్వామి అయ్యర్ నేడిక్కడ వక్కాణించాడు ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో ఆయన ప్రసంగిస్తూ పారిశ్రామికంగా అభివృద్ధి చెందవలసిన్నది కేవలం భారతీయ సమస్యమాత్రమేకాదనీ అది ప్రపంచమంతటినీ యెదుర్కొంటున్న సమస్యయనీ పేర్కొన్నాడు

ఎడింబరోలో జరుగుతున్న పి ఇ ఎన్ సమావేశానికి హాజరయ్యే నిమిత్తం ఆయన నెల రోజులకిందటనే యిక్కడకు వచ్చాడు ఇక్కడి పారిశ్రామిక కేంద్రాలలోను విశ్వవిద్యాలయాలలోను ఆయన ఈ నెలరోజులనుంచి చాలా ఉపన్యాసాలిచ్చారు

మిస్టర్ అట్లీతో సర్ సి. పి. రామస్వామి అయ్యర్ సమావేశం

లండన్, అక్టోబర్ 28—

సర్ సి పి రామస్వామి అయ్యర్ నిన్న బ్రిటిష్ ప్రధాని మిస్టర్ అట్లీని కలిసికొని సుదీర్ఘంగా సంభాషించాడు 25 సంవత్సరాలనుంచి మిస్టర్ అట్లీతో ఆయనకు పరిచయం వున్నది ఫ్రాంసుకు వెళ్లబోయేముందు ఆయన తక్కిన బ్రిటిష్ మంత్రులను కూడా కలిసికొంటాడట ఫ్రాన్స్‌లో ఆయన ఆగాఖాన్‌తో కొంతకాలం గడుపుతాడు నవంబర్ మొదటివారానికి ఆయన ఇండియాకు తిరిగి రావచ్చు

రాజేంద్ర సింహ్‌జీ

విశాఖపట్నం అక్టోబర్ 28—

దక్షిణ రంగ సర్వసైన్యాధిపతి లెఫ్టినెంట్ జనరల్ రాజేంద్రసింహ్‌జీ ప్రాంతీయ సైన్యాధిపతి మేజర్ జనరల్ రుద్రాతో కలిసి మద్రాసునుంచి ప్రత్యేక విమానంమీద నేడిచ్చటికి వచ్చారు

ఇక్కడకు వచ్చినవెంటనే సింధియా నౌకా నిర్మాణ కేంద్రాన్ని తదితర మిలిటరీ కేంద్రాలను పరిశీలించారు కేవలం సందర్శనార్థమై ఇక్కడికి వచ్చానని తిరిగి మధ్యాహ్నం బయలుదేరి వెడతానని ఆయన పత్రికావిలేకరులతో చెప్పారు.

అజేయమైన విమానదళ నిర్మాణానికి అమెరికా కృషి

న్యూయార్క్, అక్టోబర్ 26—

అమెరికా విమానదళశాఖ కార్యదర్శి మిస్టర్ థామస్ ఫిన్ లెటర్ న్యూయార్క్ హెరాల్డ్ ట్రిబ్యూన్ ఫోరమ్‌లో ప్రసంగిస్తూ సుస్థిర శాంతి స్థాపన జరిగేవరకు అమెరికా తన కృషిని సడలించబోదని అన్నాడు

మిత్రరాజ్యసమితి ద్వారా చేసిన ఏర్పాట్లు భగ్నం కాబోవని నమ్మకం కలిగేవరకు అమెరికా తన బలసంపదలను పెంపొందించుకోవలసే వున్నదని ఆయన అన్నాడు

ఈ సందర్భంలో నౌకా, వైమానిక పదాతిదళాల సంయుక్త సామర్థ్యాన్ని ఇకోరికంగా పెంపు చేయడంకోసం అమెరికా గట్టి ప్రయత్నమే చేస్తున్నదని ఆయన అన్నాడు

ముందుముందు దురాక్రమణకు పూనుకోదలచినవారు జాగ్రత్తగా ఆలోచించి మరీ ఆపనికి పూనుకోవలసి వచ్చేటట్టు వారికి దక్కని గుణపాఠాన్ని నేర్పడానికి అనువైన పద్ధతిలో తన శక్తిసామర్థ్యాలను పెంపొందించుకోవడానికి అమెరికా కృషి చేస్తున్నదని ఆయన అన్నాడు

శత్రు విమానాలు అమెరికాపై యాటంబాంబుల దాడి చెయ్యకుండా తగు కట్టుదిట్టాలు చెయ్యడం

అమెరికా సేనలు ఎక్కడ వున్నా వాటికి తగు రక్షణ కల్పించడం

యుద్ధమే వచ్చేటట్టయితే దురాక్రమణకు పూనుకున్న దేశంలోని కీలక స్థానాలపై యాటంబాంబుల వర్షాన్ని కురిపించడం, లక్ష్యంగా అమెరికా తన వైమానిక బలాన్ని పెంపొందించుకోదలచిందని ఆయన అన్నాడు

అమెరికాలో కమ్యూనిస్ట్ ప్రచారకుల అరెస్టు

పేర్లను నమోదు చేయించుకోవాలనే గడువుపట్ల కమ్యూనిస్టుపార్టీ నిరసన

వాషింగ్టన్, అక్టోబర్ 25—

అమెరికాలోని కమ్యూనిస్టులు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని పెట్టబడిన గడువుతో తమ కేమి ప్రసక్తిలేదని నేడు అమెరికన్ కమ్యూనిస్టుపార్టీవారు ప్రకటించారు

కొత్తగా చెయ్యబడిన దేశీయ భద్రతా చట్టం ప్రకారం కమ్యూనిస్టులు తమ పేర్లను నమోదు చేయించుకోడానికి మూడురోజుల గడువు యివ్వబడింది గత సోమవారంతో ఈ గడువు అంతరించింది కూడా

ఇది యిలావుండగా కమ్యూనిజం ప్రచారానికై చురుకుగా పనిచేస్తున్నారని ఆరోపించబడిన విదేశీయులను న్యాయశాఖవారు పట్టుకొంటూవున్నారు

హాలీవుడ్‌లో జాగ్రత్తలు

న్యూయార్క్, అక్టోబర్ 24—

హాలీవుడ్ ఫిలిం స్టూడియోలలో కమ్యూనిస్టులకు తావులేకుండా శ్రద్ధవహించబడుతున్నది అమెరికాపట్ల భక్తివిశ్వాసాలు కలిగివుండగలమనీ కొరియా యుద్ధానికి రష్యా కారణమని విశ్వసిస్తున్నామనీ మార్క్స్, లెనిన్, స్టాలిన్ సిద్ధాంతాలు నియంతృత్వానికే దారితీసినవని ఋజువైనదని ఒక ప్రమాణపత్రం తయారుచెయ్యబడింది

ఫిలిం స్టూడియోలలోని నటీనటులేమి కార్మికులేమి, తదితరులేమి పైన పేర్కొన్న ప్రమాణాన్ని స్వీకరించాలని యజమానులు కోరగలరు

బ్రిటిష్ ప్రాంతంనుంచి జర్మన్ విజ్ఞాని అంతర్ధానం

రష్యన్‌లు ఎత్తుకుపోయినట్టు వదంతులు

ఫ్రాంక్‌ఫర్ట్, అక్టోబర్ 27—

జర్మనీలో రాకెట్—రాడార్ నిపుణుడు డాక్టర్ వాల్టర్—జి మ్మ ర్ మా న్, బ్రిటిష్ ఆక్రమిత జర్మనీనుంచి అంతర్ధానమై పోయాడని పత్రికలు ప్రకటించిన వార్తను ఎశ్సెను జర్మనీ పోలీసులు నేటిరాత్రి ధృవపరిచారు ఎక్కడికి పోయాడో ఏమిటో తెలియకుండానే ఈయన నాలుగు వారాల క్రితమే అంతర్ధానమై పోయాడని గొస్లెర్ జెన్‌లోని పోలీసు ప్రధాన కార్యాలయం వారు నేడు ప్రకటించారు.

బహుశా ఈయనను రష్యన్‌లు ఎత్తుకొనిపోయివుండవచ్చునన్న వదంతులను గురించి దర్యాప్తు జరుగుతున్నదని బ్రిటిష్ ప్రభుత్వాధికారులు ప్రకటించారు

ఇండో-పాక్ సరిహద్దు సంఘర్షణ

అమృతసర్ సమీపంలో

జలంధర్, అక్టోబర్ 27—

అమృతసర్ సమీపంలో ఇండియా, పాకిస్తాన్ల సరిహద్దులోగల వస్తుహవద్ద పాకిస్తాన్ ఇండియన్ గస్తీ పోలీసుదళాల మధ్య సంఘర్షణ జరిగింది

సరిహద్దుదాటివచ్చి అయిదుగురు పాకిస్తానీలు పశువులను తోలుకొని వెళుతున్నట్టు సమాచారం తెలిసి ఇండియన్ పోలీసు దళం వకటి ఆ ప్రాంతానికి పరుగెత్తింది అప్పటికి తుపాకులు కలిగివున్న ఇద్దరు పాకిస్తానీలు తమ సరిహద్దులోనికి పారిపోతూ ఇండియన్ పోలీసులపై కాల్పులు సాగించారు అందుచేత తిరిగి వారిపై ఇండియన్ పోలీసులు కాల్పులు సాగించారు. తుపాకులు లేకుండావున్న ముగురు పాకిస్తానీలను ఇండియన్ పోలీసులు బంధించారు.

ఎన్నికలు జరుగదగు తేదీలను గురించి వర్కింగ్‌కమిటీ చర్చ

నవంబర్ 4 వ తారీఖున జరిగే సమావేశంలో

న్యూఢిల్లీ అక్టోబర్ 27—

నవభారత రాజ్యాంగంకింద జరుగగల ఎన్నికలను గురించి నవంబరు నాలవ తేదీన సమావేశమయ్యే కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ చర్చించగలదని తెలియవస్తున్నది

వివిధ రాష్ట్రాలకు చెందిన వర్కింగ్ కమిటీ సభ్యులు వచ్చే ఎన్నికలలో పోటీ చేసేటప్పుడు తమకు యెదుర్కొనగల సమస్యలను గురించి కమిటీకి వివరించగలరట వర్కింగ్ కమిటీ వాటిని గురించి చర్చించి ఎన్నికల సన్నాహాలను ఎలా జరపాలో రాష్ట్రకాంగ్రెస్ సంఘాలకు ఉత్తరువులు జారీ చెయ్యగలదట

ఎన్నికలు ఏయే తేదీలలో జరిపితే బాగుంటుందోకూడా వర్కింగ్‌కమిటీ సూచించవచ్చు వర్కింగ్‌కమిటీ ఈ విషయంలో ఇదమిత్థమైన నిర్ణయం చేస్తేనేతప్ప ఎన్నికలు జరుగగల తేదీలను గురించి ఇండియాప్రభుత్వం అధికారికమైన ప్రకటన చెయ్యదని తెలుస్తున్నది వచ్చే వేసవి కాలంలోపల ఎన్నికలు పూర్తికాకపోతే ఇక వర్షాకాలం ముగిసేవరకు—అంటే ఆరునెలలపాటు తన్నమాట—వాయిదా వెయ్యవలసివస్తుందనే విషయాన్ని దృష్టిలో పెట్టుకొని వర్కింగ్ కమిటీ తేదీల నిర్ణయం చేస్తుంది

కాంగ్రెస్ కొత్తనిబంధనావళి అమలు గురించి ఆయా రాష్ట్ర కాంగ్రెస్ సంఘాలు చెయ్యగల సూచనలను పరిశీలించే నిమిత్తం వర్కింగ్ కమిటీ అయిదుగురు సభ్యులతో ఒక సంఘాన్ని నియమించగలదనికూడా తెలుస్తున్నది ఆ సూచనలను దృష్టిలో పెట్టుకొని నాసిక్ కాంగ్రెస్ చేసిన తీర్మానానుసారం నిబంధనావళికి ఈ సంఘం సవరణలు చెయ్య వలసివుంటుందికూడా. వర్కింగ్ కమిటీ ఈ సవరణలన్నిటినీ రాష్ట్ర సంఘాలకు, అఖిలిండియా కాంగ్రెస్‌కమిటీ సభ్యులకు సర్క్యులేట్ చేస్తుంది ఆటుపిమ్మట ఈ సవరణలను ఆమోదించడానికి ఏ డిసెంబర్‌మధ్యలోనో అఖిలిండియా కాంగ్రెస్‌కమిటీ ప్రత్యేక సమావేశం జరుగుతుంది

అహమ్మదాబాద్‌లో సర్దార్ పటేల్

అయిదురోజులు మకాం

అహ్మదాబాద్, అక్టోబర్ 28—

ఇండియా డిప్యూటీ ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ నేటి ఉదయం స్పెషల్ విమానంలో ఇక్కడికి వచ్చారు ఉదయం 10-30 గంటల కల్లా ఆయన స్పెషల్ విమానం ఇక్కడికి చేరింది వివిధ సంస్థల తరపున దాదాపు 100 మంది ప్రతినిధులు ఆయనకు స్వాగత మిచ్చారు

ఆయన ఇక్కడ అయిదు రోజులు వుంటాడు. ఈ అయిదు రోజులు సేట్ కస్తూరి భాయ్ బంగళాలో మకాం చేస్తాడు

సర్దార్ పటేలుకు ఆరోగ్యం సరిగా లేనందున ఆయన సందర్శనార్థమై మూగవలదని ప్రజలకు కాంగ్రెసు కమిటీ వినతి చేసింది

పాకిస్తాన్‌లో లీగ్‌కు ప్రతిపక్షాల స్థాపన

ప్రయత్నాలు విఫలంకాగలవని లియాకత్ ఆలీ జోస్యం

లాహోరు అక్టోబర్ 27—

ముస్లిం లీగ్‌ను ప్రతిఘటించగల నూతన రాజకీయ పక్షాలను స్థాపించడం పాకిస్తాన్ ఉత్తమ ప్రయోజనాలకు భంగకరమని, పాకిస్తాన్ ప్రధాని లియాకత్ అలీఖాన్ నిన్న యిక్కడ అన్నాడు

పంజాబులో ముస్లిం లీగ్ నుంచి కొందరు ప్రముఖులు రాజీనామా యివ్వడం గురించి లియాకత్ అలీఖాన్ ప్రథమ పర్యాయం ప్రస్తావించి వీరు నూతన రాజకీయ పక్షాన్ని స్థాపించడానికి చేస్తున్న ప్రయత్నాలు విఫలం కాగలవన్నాడు

గత రెండు రోజులలో ఆయన పర్యటనచేసిన ప్రాంతాలలో క్రింది విషయాలను పేర్కొన్నాడు

కాశ్మీర్ ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోడానికై స్వేచ్ఛగా న్యాయసమ్మతంగా ప్లెబిసైటును జరపడం మాత్రమే కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి మార్గం

పొరుగునగల మునిసిరాజ్యం ఆఫ్ఘనిస్తాన్‌తో సోదరభావాన్ని పెంపొందించుకోడానికి పాకిస్తాన్ తన శాయశక్తులా ప్రయత్నించగలదు కాని ఆ దేశం పరిపాలకులు పాకిస్తాన్ ఎడల వైరుధ్య భావంతో ప్రవర్తిస్తారు"

పదివేలరూపాయల దొంగబియ్యం జప్తు

కాశీ అక్టోబర్ 8—

పదివేలరూపాయల ఖరీదుచేయుగల బియ్యం హిసదేవీ తాలూకాలోని ఒక గ్రామంలో నేడు పోలీసులచే జప్తుచేయబడినవి

ఈ బియ్యం ఏవోర్‌కు దొంగతనంగా రవాణా చేయబడుతుండగా జప్తుచేయబడినవి

ఢిల్లీ, బొంబాయిల మధ్య జనతా ఎక్స్‌ప్రెస్

బొంబాయి అక్టోబర్ 28—

ఢిల్లీ, బొంబాయిల మధ్య నారాని కొకసారి, మూడవతరగతి పౌకర్యాలతో జనతా ఎక్స్‌ప్రెస్ నడుస్తుందని ఈ సర్వీసు 1950 నవంబరు 1 వ తేదీనుంచి ప్రారంభమవుతుందని తెలుస్తున్నది అది ఢిల్లిలో శుక్రవారం, బొంబాయిలో బుధవారం బయలుదేరుతుంది.

మీకు కావలసింది పొందండి
లేదంటే బహూమానము రు 1000/-



ఏమి లేదకున్నా, ఇక్కట్టులో నున్నా దుఃఖంలో వున్నా పరీక్షయందపడ్డు మరియు పోయిన వస్తువులు రాబట్టి కొనేందుకు పరీక్షల్లో ప్యాసైయ్యేందుకు మీ కోరికలు చెల్లించుకొనుటకు విరోధిని సాధించేందుకు వెంటనే మా మాజిక్ ఉంగరానికి వ్రాయండి దీనికి మాంత్రిక శక్తులు కలవు విలువ రు 12/- 3 ఉంగరాలు రు 2/4/- ఉంగరం పనిచేయకుంటే రు 1000/- బహూమానం

Shree Mahamuni Jyotish Ashram
A.R.M. Putli Carm, Amritsar

ఇంగ్లీషు తెలుగు డిక్షనరీ.

13 వేల పదములు గలిగి 800 పేజీలపుస్తకము పూర్తి క్యాలికో బైండు వెల 4/8/- పోస్టేజి ప్రత్యేకం వ్యాపారస్తులకు కమిషన్ యివ్వబడును వలయువారు బాలసరస్వతీ బుక్ డిపో, పోష్టుబాక్సు నెం 3 కర్నూలు

గాంధి హొమియో హాల్
మేజస్ట్రేటు కోర్టువద్ద, కాకినాడ
అనేక యోగ్యతాపత్రములుపొంది చౌకఅయిన మా 72 రకముల హోమియో సిదౌషధములను అన్నివ్యాధులకు ఉపయోగింపుడు
అంతటా స్టాకిస్టులు కావలెను



మెన్సు: నిలిచిపోయినదా రుతూదయని"
పేటంటుమందు ఒక రోజులో మామూలు స్రావము కలిగించును చెడ్డచేయదు ఏకారణముచేతనైనను యిక్కట్టు కలిగినపుడు గ్యారంటీ చికిత్స
రు 5/- మేలు రు 20/- వి పి 0-14-0

ఆస్మా, దగు జలుబు శ్వాసనాళముల వ్యాధులు రోజా స్వాస్ బజా వాడిన శాశ్వతముగా నివారణయగును గ్యారంటీగలది
రు 4/- వి పి ఖర్చు 0/14/0

KAVIRAJ S K CHAKRAVARTY (A.P.), 126 2 Hazra Road Calcutta-26
Stockist MILTON & MILLER 15 Broadway MADRAS
SHAH & CO Mangalore

GIVE NEW LIFE TO YOUR SKIN!

మీ శరీర చర్మము మరి కొంత కాలం అందంగా వుండేందుకు మలబారు లింఢా పద్ధతి అవలంభించండి: ఈ సబ్బు భారత దేశములో శరీర కాంతి నినుమడించే సబ్బులలోకెల్లా శ్రేష్ఠమైనదని పేరుపొందింది మలబారు లింఢా వేలకువేల సంసారులచే మనస్ఫూర్తిగా ఆహ్వానించ బడుతూంది.

MALABAR
LIMDA
THE SUPER SKIN TOILET
SOAP

MALABAR — ఇంకా ఇతర పేర్లు దుగాంచిన రకాలు

చందనము	—కమ్మని వాసనకలది - చల్లదనాన్నిచ్చేది
వట్టివేరు కస్తూరి హాలీవుడ్	—అందరి అభిరుచికి తగినట్లుగా సువాసనకలిగి వున్నది.
రోజ్	—తాజా రోజావలెనే వాసన గలది
గ్లోరి	—నిజంగా సబ్బులోకెల్లా మేలుబంతి
ఆజాద్	—తక్కువధర - అయినా మంచి గుణము నిచ్చేది.
కోల్‌తారు	—చర్మ వ్యాధుల నరికట్టే కార్బాలిక్ సబ్బు

VEGETABLE SOAP WORKS, CALICUT.
PROPS SAIT N P. & CO, LTD. P B. No 36. CALICUT
3/21 CHINA BAZAR ROAD MADRAS.I 94/96 PRINCESS STREET, BOMBAY. 2

మీ భవిష్యతు చెప్పటానికి
మేము జ్యోతిష్కులం కాదు

....కాని మీ భవిష్యతు మాత్రం
మేము నిశ్చయంగా కాపాడగలం!

జ్యోతిష ఫలితాలు తప్పిపోవచ్చును కాని భవిష్యతుకు మా రక్షణమాత్రం నిశ్చయమైనది మీ బిడ్డల చదువు విషయంలోగాని, ఒడుదుడుకులతో కూడిన మీ వ్యాపార విషయములోగాని, మీకుగాని మీ ఆస్తికిగాని ప్రమాదవశాత్తు ఏర్పడగల నష్టం విషయములోగాని, రక్షణ కల్పించటానికేగాని మీకుగాని మీ భార్యకుగాని భవిష్యఆదాయం ఏర్పరచటానికేగాని ఇలాంటి మీ భవిష్యదవసరాలన్నిటి విషయంలోను మానాలిసీలు అమోఘమైన జ్యోతిషఫలితాలంత నమ్మకమైనవి కాదా వాటికన్న ఎక్కువ నిశ్చయమైనవి

పృథ్వీ
ఇన్సూ్యరెన్సు కంపెని లిమిటెడ్.
పృథ్వి బిల్డింగ్సు
364-366, నేతాజీ రోడ్డు,
మదరాసు 1

పాతవాటికి క్రొత్త టైర్లు

ఏనుగు మార్కు



రిబిల్టు టైర్లు

మీ పాత టైర్లు వాల విలువగలవి, మూల పడవేయక మాకు వప్పజెప్పండి, క్రొత్తవిగా తయారుచేసి స్వల్ప ధరలకు యిప్పించెదము

గ్యారంటీ గల పనితనము.

దక్కన్ టైర్ రిట్రెడింగు కంపెని.

డిస్టిలరి రోడ్డు, రాణిగంజ్ సికిందరాబాదు
గౌలిగూడ చామన్ హైదరాబాదు

మావద్ద జ్యోతి రహాట్లు, జ్యోతి చెరకు గానుగులు, జ్యోతి పొగాకు బేరనులు, షెల్లర్లు, చమురు రాట్నములు, పిల్లరు ప్రెస్సులు, పప్పురాట్నములు అమ్మకమునకు సిద్ధముగా యున్నవి
కావలసినవారు ఈదిగువ అడ్రసుకు వ్రాయవలెను
చోడే సన్యాసిరావు & కో
(యింజనీయర్సు) పోసు బాక్సు నెం 67, మెయిన్ రోడ్డు, కాకినాడ

ప్రశ్న మిథవిష్యత్ప్రశ్నలు ౦ 8 రూ 2 ఒక సంవత్సర మాసాంత్ర ఫలం రూ 6 వి పి ఎప్పు ప్రత్యేకం జననకాలం లేక పేరు సుమారు వయస్సు వృత్తి. జాబువ్రాయుకాలంతో విశదంగా వ్రాయండి
జ్యోస్యం వి కే కృష్ణమాచార్య మద్రాసు 5

ఆయుర్వేదాచార్య
శిష్టాసుబ్రహ్మణ్యశాస్త్రిగారి
పంచబాణ రసాయనము
(ఇంద్రియ బలమునకు దివ్యౌషధం)
10 రోజులకు 20 మాత్రలు రు 5-0-0
క్యాటలాగు వుచితము
ఆంధ్ర రత్న ఆయుర్వేద నిలయము
బ్రాడిపేట గుంటూరు

సెప్టిక్ క్యూర్ రిజిస్టర్డు పుళ్ళు, బొబ్బలు సర్వరోగాలకు కుఠారం
హెడ్డాఫీసు, బాపట్ల, ఆంధ్ర దేశం

సినిమా నటులు!
సినిమా దలన చిత్రములో నటించి నెలకు 100 మొదలు 1500 వరకు సంపాదించదలచిన మాకు వ్రాయుము ఎక్కువ చదువులేకున్నను సంగీతము, నాట్యములు పరిచయము లేకున్నను ఫరవాలేదు ఫ్రీగా పుస్తకము వ్రాయవచ్చు
ఇంగ్లీషులో వ్రాయండి
డైరెక్టరు
BOMBAY FILM SERVICE,
(APM) Box No 5 Jullunder City

గనోక్యూర్
అన్నిసెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మశీ రాజమండ్రి

ఒక గంటలో యౌవ్వనము
కామస్తంభన
రతిక్రీడయందు సాటిలేని ఆనందమిచ్చును పలుచబడిపోయిన వీర్యము గట్టిపరచును విరాళచెందిన వృద్ధులయందు శక్తి, ఉత్సాహము నిచ్చును డబ్బా వెల రు 2-8-0
మదన మంజరి ఫార్మసీ
184 చైనాబజారురోడ్డు మద్రాసు
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు, వాస్తురోడ్డు
రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో, మెయిన్‌రోడ్డు
నెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్డు

రు. 300/- మొదలు రు. 500/-
సంపాదించ వలెనంటే వివరములకు వ్రాయండి మీ విరామసమయాల్లో పని చేసి నెలకు రు 300/- మొదలు 500/- వరకు సంపాదించవచ్చును
SWISS WATCH SUPPLIERS
(APM) Putlighar AMRITSAR.

బహిష్టు
ఏ కారణం వలన ఎంత కాలంగా నిలిచిపోయినా మంటకి రేచనిని ఉపయోగిస్తే, 24 గంటలలో నిరపాయంగా సులభంగా బహిష్టు అవవచ్చు అమోఘంగా పని చేస్తుంది కాంట్రాక్టు వ్రాసిఇస్తాము గవర్నమెంటు రిజిస్టర్డు, గ్యారంటీడ్ రు 6-0-0
"దంపతి-సఖ" మీ ఇష్టానుసారం సంతాన నిగ్రహం అమోఘంగా పని చేస్తుంది నిరపాయమైనది; శాశ్వత గుణమిచ్చేది రు 6-0-0 తాత్కాలిక గుణ మిచ్చేది రు 3-0-0
వి పి ఖర్చు 14 అణాలు ప్రత్యేకం
శక్తి "మదనవిలాస్ రసాయన్ వీర్య" నష్టతను, నరాల దౌర్బల్యం, శక్తిహీనత, మందగొట్టతనం మున్నగువాటిని అత్యద్భుతంగా పారదోలుతుంది 7 రోజులు ఉపయోగిస్తే చాలు దాంపత్య సౌఖ్యాన్ని అనుభవించండి వెల రు 3-0-0
KAVIRAJ M KABYATIRTHA,
70 Cornwalis Street Calcutta-6

యాటంబాంబు విధ్వంసక శక్తి
—మరికొన్ని వివరాలు

[యాటంబాంబుల దాడి జరిగితే ఆ విలయంనుంచి మానవాళిని రక్షించడానికి ఉపాయ మేమీ లేదని పేరుమోసిన వైజ్ఞానికులు పెక్కుమంది ప్రకటించారు. అయినా, ముందుగానే తగు కట్టుదిట్టాలు జాగ్రత్తగా చేసినట్టయితే చాలామందికి ప్రాణాపాయం రాకుండా కాపాడవచ్చునని వివరిస్తూ, తన పౌర రక్షణ శాఖోద్యోగులకోసమని అమెరికా ప్రభుత్వం ఇటీవల ఒక కరపత్రాన్ని ప్రకటించింది ఆ కరపత్రంలో పొందుపరుపబడిన సాంకేతిక విషయా లన్నింటిని చక్కని భాషలో సామాన్య ప్రజలందరికి అర్థమయ్యేట్టు "విలియం లారెన్స్" 'న్యూయార్క్ టైమ్స్' పత్రికలో కొన్ని వ్యాసాలు వ్రాశాడు. "న్యూయార్క్ టైమ్స్" సౌజన్యంతో ఆ వ్యాసాలను "ఆంధ్రప్రభ" వారం వారం ప్రచురిస్తున్నది ఆ వ్యాస పరంపరలో ఇది ఐదవ వ్యాసం. —ఎడిటర్]

జపాన్‌లో యాటంబాంబు ప్రేలింది అప్పుడు గమనించిన అంశాలను బట్టి కొన్ని సంగతులను నిర్ధరించడానికి అవకాశం కలిగింది

మామూలు యాటంబాంబు గాలిలో ప్రేలడంవల్ల ఏయే పరిస్థితులలో ఎంతటి విధ్వంసన కలుగుతుందో ఆ వివరా లన్నింటిని తెలుసుకోవడానికి వీలు కలిగింది మామూలుగా 20 000 టన్నుల ట్రైనైట్రో టోలూన్‌కు తుల్యమైనబాంబు ప్రేలిందనుకోండి బహుశా ఈ బాంబు సాధ్యమైనంత హెచ్చు ప్రమాదాన్ని కలిగించగల బావులోనే ప్రేలిన దనుకోండి, అప్పుడే ఏయే దశలలో, ఎంతెంత ప్రమాదం కలుగగలదో. అది ఎంతెంత దూరం వ్యాపించగలదో క్రిందివిధంగా అంచనా కట్టబడింది

1 సరిగా భూమ్యుపరితలంమీదనే బాంబు ప్రేలినప్పుడు చుట్టూ దాదాపు అరమైలు వైశాల్యంగల ప్రాంతంలో గల సర్వమూ ధ్వంసమై పోతుంది.

—మిస్టర్— విలియం లారెన్స్

అంటే దాదాపు ఒక చదరపు మైలులో నాలుగింట మూడువంతులప్రాంతానికి గట్టిదెబ్బ తగులుతుంది

2 ఆ ప్రాంతంలో ఉన్న కట్టడాలన్నీ నేల కూలడమో, నేల కూలినంత పనో జరుగుతుంది ఇట్టి ప్రమాదం బాంబు ప్రేలినచోటినుంచి చుట్టూ దాదాపు ఒక మైలుకు పైచిలుకు దూరం వైశాల్యంగల ప్రాంతంవరకు కలుగడం శక్యం దీని విస్తీర్ణం దాదాపు నాలుగు చదరపు మైళ్లవరకు ఉండవచ్చు ఈ మధ్య ప్రాంతంలో విధ్వంసం హెచ్చుగా ఉంటుంది. భవనాలు పడిపోవడం మాత్రం తథ్యం.

3 పైన పేర్కొన్నదానికంటె కొంచెం తక్కువ విధ్వంసం కలుగవచ్చు ఈ ప్రాంతంలో ఉన్న ఇళ్లు పూర్తిగాపడిపోవచ్చు లేదా మరమ్మతు చేసేవరకు అవి తిరిగి వానయోగ్యం కావు. ఇట్టి ప్రమాదం బాంబు ప్రేలిన చోటికి చుట్టూ పదమూడు వర్లాంగుల దూరంవరకూ వ్యాపించవచ్చు అంటే దీని విస్తీర్ణం దాదాపు ఎనిమిది చదరపుమైళ్లు ఉండవచ్చు

4 ఇంక బాంబుప్రేలినచోటుకు చుట్టూ రెండు మైళ్లవరకు ఒకమాదిరిగా అన్నీ ధ్వంసమవుతాయి

ఈ విధ్వంసప్రభావం వ్యాపించగల విస్తీర్ణం దాదాపు 12 చదరపు మైళ్లు ఉంటుంది ఇందువల్ల గోడల గిలాబీపెచ్చు లూడిపోవడం కిటికీ తలుపులు పగిలిపోవడంకంటె కొంచెం హెచ్చు ప్రమాదం ఉంటుంది

5. ఇంక మనం ప్రత్యేకంగా ప్రస్తావించవలసింది స్వల్పతమమైన విధ్వంసకశక్తి ప్రభావం. ఇందువల్ల గోడలకు బెల్లులు ఊడిపోవడం, కిటికీ తలుపులు బ్రద్దలుకావడం సంభవం. బాంబు ప్రేలినచోటుకు చుట్టూ 200 చదరపుమైళ్ల దూరంవరకు వ్యాపిస్తుంది. ఇంతకీ ఎంతదూరంలో ఉన్న భవంతులకు ఇట్టిస్వల్ప ప్రమాదాలు కలిగాయన్నది బాంబు ప్రేలినప్పటి వాతావరణ పరిస్థితులనుబట్టి కూడా మారుతూఉంటుంది ఈ ప్రమాదంముఖ్యంగా వాయుమండలం అడుగుభాగంలో ఇన్‌వర్షన్ టెంపరేచర్, కలుగగల పరిస్థితులలో చాలా హెచ్చుగా ఉంటుంది

జపాన్‌ను సందర్శించిన బ్రిటిష్ వైజ్ఞానిక ప్రతినిధివర్గం హిరోషిమా నాగసాకీ నగరాలలో యాటంబాంబు ప్రేలడంవల్ల కలిగిన ఫలితాలను గురించి తమనివేదికలో ఇలా వ్రాసింది

1. లండన్ వంటి మహానగరంలో బాంబు ప్రేలితే, అది ప్రేలినచోటుకు చుట్టూ 3000 అడుగుల దూరంలో గల మామూలు ఇళ్ళన్నీ ఒక్కపెట్టున ధ్వంసమై పోయిఉండేవి

2 బాంబు ప్రేలినచోటుకు చుట్టూ 5280 అడుగుల దూరంలో గల భవంతులన్నీ మరమ్మతు చెయ్యడానికి వీలులేకుండా తుక్కు అయిపోతాయి

3 చుట్టూ 7920 అడుగుల దూరంలో పెద్ద మరమ్మతు చేసుకుంటే గాని వానయోగ్యం కాజాలనివిధంగా ఇళ్లన్నీ దెబ్బతింటాయి

4 చుట్టూ 1,32 000 అడుగుల దూరంలో చిన్నచిన్న మరమ్మతులు చేసుకుంటె గాని ఇవి వానయోగ్యం కాజాలనంతగా దెబ్బతింటాయి

నాగసాకిలో పారిశ్రామిక ఉత్పత్తి కొనసాగించే ఉక్కు భవనాలు చాలా ఉన్నాయి ఇక్కడి ఇళ్లన్నీ ఇంచుమించు అమెరికాలో భవంతుల వలె గట్టిగాతట్టుకొనేట్టుగా కట్టబడినవే అని చెప్పవచ్చు ఇక్కడ బాంబు ప్రేలగానే మొట్టమొదట్టి తాకిడికి స్తంభాలు పడిపోయాయి తుంటు రేకులు లేదా రాతి సిమెంటు కప్పులన్నీ ఒక్కదెబ్బన ఎగిరిపోయాయి ఈ సవి వెంటనే జరగనందున చూరువసాలపై. వెలిపెలపై గాలి ఒత్తిడి ఎక్కువైంది దాదాపు ఆరువేల అడుగుల దూరం వరకు చెప్పలేనంత నష్టం కలిగింది

ఇలాంటి భవంతులలో ఉండే లోపాలు బోలెడన్ని బాంబు ప్రేలిన చోటికి సమీపంలో ఉన్న భవంతులు అన్నీ ఆ అదురుకు రెండోవైపుకు ఒరిగిపోయాయి ఇంక పొడుగ్గా ఉండే స్తంభాలు ఈ అదురుకు ఆగలేక పోయాయి మరి కొన్ని సందర్భాలలో పూర్తిగా వంగిపోయాయి అందువల్ల వెలిపెలు శృంగిపోయాయి దాంతో భవనాలు నేల కూలాయి

ఇంక నాగసాకిలో ప్రజారోగ్యపు ఏర్పాట్లు అమెరికాలో 30 000 జనాభాగల నగరానికి సరిపడగల ఏర్పాట్లకంటెని అయితే అక్కడ మురుగు కాలవలు మాత్రం పైకే వుంటాయి నిప్పులను ఆర్పడానికి అవసరమైన మంచినీటి సరపరాలకు అపారమైన నష్టం కలిగింది అయితే భూగర్భంలో ఉండే "మెయిన్స్" చెడిపోవడంవల్ల ఈ నష్టం కలుగలేదు ఇళ్ళల్లో వుండే నంపుగొట్టాలన్నీ పగిలిపోవడంవల్ల రిజర్వాయర్‌లో నీటి ఒత్తిడి శక్తి తగ్గిపోయింది

యాటంబాంబు ప్రేలిన చోటునుంచి చుట్టూ రెండువేల అడుగులదూరంలో అక్కడక్కడ అడుగులోతు గుంటలు పడ్డాయి ఇందువల్ల 12 అంగుళాల లోతు ఇనుముతో తయారుచేయబడ్డ నీటిగొట్టాలు (మూడుఅడుగుల రకానికి లోపు) బాగా దెబ్బతిన్నాయి ఇందుకు కారణం 'వర్టికల్ డిస్‌ప్లేస్‌మెంటు" సరిగా వుండకపోవడమే కావచ్చు

రిజర్వాయర్లకు అంత పెద్దదెబ్బ తగులలేదు అలాగే నీటిని శుద్ధిచేసే యంత్రాలకుకూడా అంత నష్టం కలుగలేదు ఇందుకు కారణం అవి బాంబు ప్రేలినచోటికి చాలాదూరంలో వుండటమే

"యుటిలిటిపోల్స్" చిన్నదెబ్బకి, అదురుకి పూర్తిగా ధ్వంసమైపోయాయి. ఇంక పైభాగంలో వుండేవి దాదాపు 10,000 అడుగులదూరంవరకు ధ్వంసమైపోయాయి. ఇంక భూగర్భంలో వున్న ఎలెక్ట్రికల్ మెయిన్స్‌కు ఏమీ దెబ్బతగులలేదు కేవలం విధ్వంసంవల్ల "స్విచ్‌గేరులు, ట్రాన్స్‌ఫార్మరులు" ఏమీచెడలేదు అయితే ఆ తరువాత జరిగిన వాటివల్ల అవి ధ్వంసమైపోయాయని చెప్పవచ్చు అంటే ఇండ్లు కూలిపోవడం, లేదా తెక్కాదారం పడడం ఇలాంటివాటివల మాత్రమే ఇవి చెడిపోయాయని చెప్పవలసివున్నది ఇంక నిప్పువల్ల మోటార్లు, జనరేటరు ధ్వంసమైపోయాయి.

యాటంబాంబు ప్రేలినప్పుడు ఉత్పత్తిల్లే బ్రహ్మాండమైన విధ్వంసకశక్తి ఫలితంగా 6000 అడుగులదూరంలో 'గేస్ కంటెయినర్స్" పగిలిపోయాయి దాంతో అందులోనుంచి బయటకు వస్తున్న గాలి అంటుకొని మండటం ప్రారంభించింది కాని. ప్రేలుడు ఏమీ జరగలేదు "గేస్ మెయిన్స్'కు పెద్దనష్టం ఏమీ కలగలేదు మంటలవల్ల, విధ్వంసకశక్తివల్ల ట్రాములన్నీ దెబ్బతిన్నాయి, బస్సులు, మోటారుకార్లు మొత్తంమీద విధ్వంసకశక్తి ప్రభావంవల్లనే తుక్కుఅయిపోయాయి అక్కడక్కడ మండిపోయాయికూడా మాటవరుసకు ఒక ఉదాహరణ బాంబుప్రేలిన చోటికి 3000 అడుగులదూరంలోవున్న ఒక అమెరికన్ తయారీ మోటారు గట్టిదెబ్బ తినడమే కాకుండా మండిపోయింది ఇంక ఆరువేల అడుగుల దూరంలోవున్న కారు కొంచెం దెబ్బతింది: అంతే

గుహలలో చాలాభాగం బాంబులదాడినుంచి ఆత్మరక్షక సాధనాలుగా. విమానదాడి రక్షణాశ్రయాలుగా ఉపయోగపడుతూ వుండేవి అయితే ఇందులో కర్రని. కొంతవరకు భూమిలో పాతిపెట్టబడిన రక్షణాశ్రయాలుకూడా వుండేవి. వాటికింద పదెనిమిది అంగుళాల దళసరి మట్టిచల్లేవారు ఇవి అంతపటిష్ఠంగా నిర్మించబడినవి కావు అయినా 900 అడుగులదూరంలోవున్న ఇవి కొన్ని ఈ దెబ్బకు తట్టుకోగలిగాయి యాటంబాంబు ప్రేలిన చోటికి అరమైలుకు అవతల ఉన్నవి ఏమి దెబ్బతినలేదు

కొయ్యవంతెనలు అనేకచోట్ల పూర్తిగా దగ్ధమైపోయాయి కాని ఉక్కు కమ్ముల వంతెనలకు అంత గట్టి ప్రమాదం ఏమీ కలగలేదు బాంబు ప్రేలినచోటికి 260 అడుగులదూరంలో మాత్రమే ఉన్న ఒక ఉక్కు కమ్ముల సిమ్మెంటు వంతెనను చూస్తే పైకి ఏమీ దెబ్బ తగలనట్టే కనిపించింది కాని ఏదో ప్రక్కకి కాస్త వంగిపోయింది

ఇక్కడికి ఇంకా దూరంలో ఇతర వంతెనలు ముక్కలూకి కొంచెం దూరంగా ఎన్నాయి

ఒక వంతెన ఉంది దానిమీద చివరన సిమ్మెంటు పలక యాటంబాంబు ప్రేలడంవల్ల అనునున ప్రవహించే నీటిలో కలిగిన సంక్షోభం ఫలితంగా ఉక్కు కమ్ములనుంచి ఊడి ఎక్కడికో ఎగిరిపడింది

యాటంబాంబు ప్రేల్చడంవల్ల జపాన్‌లో ఎలాంటి ఫలితాలు కలిగాయో అమెరికాలో సైతం అలాంటి విధ్వంసమే జరుగవచ్చు అయితే అక్కడికి ఇక్కడికి కొద్దిగా తేడా లేకపోలేదు అమెరికా నగరాలన్నింటి పరిసరాలలో పెద్ద పెద్ద బ్రిడ్జీలు చాలా ఉన్నాయి జపాన్‌లో చిన్న చిన్న వంతెనలకు కలిగిన నష్టం చూచి అమెరికాలోని పెద్ద వంతెనలకు కలుగ గల నష్టాన్ని అంచనా వెయ్యడానికి వీలులేకపోతున్నది

అమెరికాలో భవనాలన్నీ అనేక అంతస్తులతో చాలా ఎత్తుగా ఉంటాయి సర్వసాధారణంగా చదరపు అడుగుకి పదిహేను పౌనుల గాలి ఒత్తిడికి తట్టుకోగల రీతిలో అవి నిర్మించబడ్డాయి అంటే ఆరు అంతస్థుల సిమ్మెంటు మేడ ఉందనుకోండి గాలికి గల ఈ ఒత్తిడి శక్తి నిలువుగా దాని బరువులో నూటికి రెండు వంతుల బరువుకు తుల్యంగా ఉంటుంది

ఈ లెక్కని చూస్తే జపాన్‌లో భూకంపాలకు తట్టుకోగల పద్ధతిలో కట్టిన భవనాలకంటె అమెరికన్ భవనాలు చాలా బలహీనమైనవనే చెప్పవచ్చు అయినా ఈ విషయంలో వీటిని జపాన్ భవనాలతో అంతగా పోల్చిచెప్పడానికి లేదు ఎందుకంటే చాలావరకు అమెరికన్ భవనాలు, అడుగుకు పదిహేను పౌనుల గాలిఒత్తిడిని ఆపగల వాటికంటే కూడా ఎక్కువ సైకాల్యాన్ని కలిగిఉంటాయి

అమెరికా పడమటి భాగంలోఉన్న పదకొండు రాష్ట్రాలలోని ప్రభుత్వ వాస్తు నియమావళిని అనుసరించి భూకంపంకు ఆగగలరీతిలో, మొత్తం బరువులో నూటికి రెండు లగాయతు పదహారు వంతుల వరకు భూకంపం పీడనాన్ని భరించగల రీతిలో నిర్మించబడాలనే నియమం ఒకటి ఉన్నది ఈ ప్రాంతంలో మూడు "భూకంపం" ప్రాంతాలు ఉన్నాయి పసిఫిక్ సముద్రతీరప్రాంతం ఇలాంటి వాటిల్లో ఒకటి

ఇక్కడ వాస్తు నియమావళి ప్రకారం భూమూలగాకంటె కనీసం మూడోవంతు అయినా ఎక్కువగా గాలి ఒత్తిడికి ఆగగలిగేటట్టు భవనాలను నిర్మించవలసివున్నది. ఇలాంటి భవనాలకు విరోధకశక్తి సహజంగానే చాలా హెచ్చుగా ఉంటుంది ఇంక ఎన్నో అంతస్తులు ఉండే భవంతులు, ఆస్పత్రులు వగైరా భవనాలలో ఉక్కు చట్రంమీద దీని ప్రభావం మామూలుగా సిమ్మెంటు భవనాలమీద ఉన్నంతవరకు ఉండవచ్చు అయితే ఉక్కు సిమెంటుకంటె ఎక్కువ పటిష్ఠమైనది కదా ఆ కాస్త తేడా ఉంటే ఉండవచ్చు అందుచేత ఉక్కుచట్రాలతో నిర్మించబడ్డ ఎత్తయిన పెద్ద పెద్ద భవనాలకు అట్టే అంతప్రమాదం ఉండకపోవచ్చు

అమెరికాలో ఉక్కు పరిశ్రమాగారాల భవనాల విషయంలో అభిప్రాయాలను లెక్కలోకి తీసుకుంటే జపాన్‌లోని భవనాలకంటె గొప్పవి కాదు ముఖ్యంగా రంపపు పళ్లరూపంలో అమర్చబడినవాటికప్పులు బాంబు ప్రేలినప్పుడు ఉప్పతిల్లే విధ్వంసకశక్తి ఫలితంగా ఇట్టే తుక్కుఅయిపోతాయి

అమెరికాలో సర్వసాధారణంగా కట్టబడే కొయ్యకప్పు భవనాలమీద 500 పౌనుల బాంబులు దగ్గరగాను దూరంగాను ప్రేల్చి వాటిఫలితం ఏమిటో పరిశీలించబడింది ఇవన్నీ సుమారైలాడు గులదూరం దాటినతరువాత విధ్వంసకశక్తి తాకకు తట్టుకోగలిగాయి

యాటంబాంబు ప్రేలినప్పుడు ఉప్పతిల్లే విధ్వంసక శక్తివల్ల ఎలాంటి ఫలితాలు కనబడతాయో ప్రత్యక్షంగా చెప్పడానికి వీలులేదనుకోండి అయినా ఈ విధ్వంసకశక్తి బాంబు ప్రేలిన చోటికి చుట్టూ 7000 అడుగుల దూరానికి మించి ఉండకపోవచ్చునని భావించబడింది అయినా ఇది నాగసాకిలో కంటె కొంచెం తక్కువ అక్కడ దాదాపు 8500 అడుగులవరకు ఈ విధ్వంసకశక్తి ప్రభావం కనబడింది

రష్యాకు పారిపోయినాడని భావించబడుతున్న యాటం శాస్త్రవేత్త ప్రొఫెసర్ బ్రూనో పొంటికార్వో. అదృశ్యం కావడానికి పూర్వం ఇటలీలోని ఇస్ప్రియాలో ఆయన వున్నపుడు తీసిన ఫోటో

స్వీడన్‌కు సోవియెట్ ఇంజనీర్ పలాయనం

స్టాక్‌హోమ్ అక్టోబర్ 27— సోవియెట్ ఇంజనీర్ ఇవాన్ మికిటిన్ మార్కిన్, రష్యా వాణిజ్య ప్రతినిధివర్గంతో ఫిన్లాండుకు వచ్చినప్పుడు చల్లగా స్వీడన్‌లోకి జారిపోయాడు అక్కడ తనకు ఆశ్రయం ఇవ్వవలసిందిగా స్వీడన్ ప్రభుత్వాన్ని కోరాడు ఆయన ఎక్కడికో ఒక రహస్య స్థలానికి పంపించబడ్డాడట ఆయన ఉంటున్నచోటును స్వీడిష్ పోలీసులు భద్రంగా కాపలా కాస్తున్నారట

మొదట ఉత్తర ఫిన్లాండుకు వెళ్లి అక్కడినుంచి ఆయన స్వీడన్‌లోకి వెళ్లాడు

అమెరికాలో ఎన్నికల పిమ్మట పెకింగ్ గుర్తింపు

స్టాసెన్ ప్రకటన నిరాధారమని ప్రెసిడెంట్ ట్రూమన్ ఖండన

వాషింగ్టన్, అక్టోబర్ 28— ఎన్నికలకు పిమ్మట అమెరికన్ ప్రభుత్వం చైనీస్ కమ్యూనిస్ట్ ప్రభుత్వంతో చేతులు కలపగోరినట్లు మిస్టర్ హెరాల్డ్ స్టాసెన్ చేసిన ప్రకటనకు ఆధారంగా తాము ఎట్టి లోగట్టాను యివ్వలేదని రిపబ్లికన్‌పార్టీ అభ్యర్థి నుంచే ఆయన ఏ సమాచారాన్నైనా సేకరించి వుండవచ్చునని ప్రెసిడెంట్ ట్రూమన్ నేడు అన్నారు

హెరాల్డ్ స్టాసెన్ ప్రకటన

ఫిలడల్ఫియా అక్టోబర్ 26— నవంబర్‌లో కాంగ్రెస్ ఎన్నికలకు పిమ్మట మిత్రరాజ్యసమితిలో చైనీస్ కమ్యూనిస్టు ప్రభుత్వానికి ప్రాతినిధ్యమిచ్చే సందర్భంలో అమెరికా ఎట్టి అభ్యంతరం చెప్పక పోవాలని గోరినట్లు తాను విశ్వసించానని 1948 లో అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిగా పోటీచేసిన హెరాల్డ్ స్టాసెన్ నేడు ఇక్కడ రేడియోలో ప్రసంగించిన సందర్భాన వెల్లడించారు

ఈ సంగతి తనకు ప్రెసిడెంట్ ట్రూమన్‌నుంచే తెలిసినట్లు ఆయన సూచించారు

అలా జరిగివున్నట్లయితే కొరియాలో యుద్ధం తప్పివుండేదనీ, మిత్రరాజ్యసమితిలో అగ్రరాజ్యంగా వీటో అధికారంతో చైనాకు ప్రాతినిధ్యం లభించివున్న పక్షంలో ఇండో-చైనాలోని కమ్యూనిస్టులకు మరింతగా చైనా సహాయంచేసి వుండేదనీ, దీనితో ఇండోచైనాలో పూర్తిగా కమ్యూనిస్టుల ప్రాబల్యానికి అంగీకరించడమో ఫ్రెంచివారి సంపూర్ణపరాజయాన్ని వీక్షించడమో లేక ఇండోచైనా రక్షణకు అమెరికా సైన్యాలను బలిపెట్టడమో మన కర్తవ్యమై వుండేదని మిస్టర్ స్టాసెన్ అన్నారు.

ఇండో-చైనాకు స్వాతంత్ర్య మిచ్చే విషయంలో ఫ్రెంచివారు నిర్దిష్టంగా ఒక గడువు పెట్టి తదనుగుణంగా వారికి పరిపాలనార్హత కలగడగు శిక్షణనిచ్చి వుండడం మేలని, ఫిలిప్పైన్స్‌లో అమెరికా అనుసరించిన మార్గమే ఇండో-చైనాలో ఫ్రెంచివారికి అనుసరణయోగ్యమై వుండేదని కూడా మిస్టర్ స్టాసెన్ అన్నారు

చైనాపై అమెరికన్ విమానాల దాడులు

మిత్రరాజ్యసమితికి మరొకసారి చౌ-ఎన్-లై ఫిర్యాదు

లండన్, అక్టోబర్ 27— కొరియాలోని అమెరికన్ విమానాలు చైనా పరిహద్దు నతిక్రమిస్తున్నవని చైనా విదేశాంగ మంత్రి చౌ-ఎన్-లై మిత్రరాజ్యసమితికి మరొకసారి ఫిర్యాదుచేశాడని నిన్నరాత్రి న్యూచైనా వార్తా సంస్థ ప్రకటించింది

అక్టోబర్ 13, 25 తేదీల మధ్య అమెరికన్ విమానాలు అనేకసార్లు చైనా భూభాగంపై బాంబులు వేశాయనీ. మరతుపాకులతో కాల్పులు చేశాయనీ. భద్రతా సంఘంవారు అమెరికాపై వెంటనే చర్య తీసుకోవాలనీ చౌ-ఎన్-లై తన ఫిర్యాదులో పేర్కొన్నారు

యుద్ధజ్వాలలు విస్తృతం కాకుండా నివారించే నిమిత్తం' కొరియానుంచి అమెరికన్ సైన్యాల్ని తరలించాలని కూడా చౌ-ఎన్-లై పునరుద్ఘాటించాడు.

శుభవార్త
ఔషధములు, ఆపరేషన్లు లేకుండ యెట్టి వ్యాధులైనను, నయము కాగలవు త్ర్యంబది శ్రీ యోగీశ్వరుల వారిని సంప్రదించుడు 0-12-0 పోష్టుబిళ్లలకు ఆశ్రమనివేదిక పంపబడును
శ్రీ యోగాశ్రమము
దాక్షేర



త్వరలో పూర్ణారోగ్యము పొందాలంటే?
యిదే మార్గము
రస, విష, గంధకాదులు, వెగటు, వాంతి వికారములేని దివ్యౌషధము.
15 రోజులలో గుణ నిరూపణ
కుష్ఠు, బొల్లి, సుఖ రోగములకు
గ్యారంటీ చికిత్స
ఇంగ్లీషు తెలుగు, తమిళం, ఒరియా భాషలలో కేటలాగుఉచితం.
అమృత పార్మశీ
చర్మరోగ చికిత్సాలయము
బ్రాంచి:— రాజమండ్రి గోదావరి స్టేషను ఎదుట
హె. అ. మారుటేరు ప. గో జిల్లా

సౌందర్యమునకు ఆధునిక మార్గము
అనుదినం హిమానీగ్లిసరిన్ సబ్బు వాడితే తప్పక ఆరోగ్యాన్ని ఆందమైన, మృదువైన చర్మాన్నిస్తుంది.
అనేక సంవత్సరాలుగా యీ సబ్బు ఆదర్శమైనదిగా వాడబడుతున్నది

హిమానీ లిమిటెడ్ కలకత్తా
డిస్ట్రిబ్యూటర్లు. గోవిందరామ్ బ్రదర్సు అండ్ కంపెనీ,
284, మింటువీధి, మద్రాసు

ఎక్కడచూచినా జలుబులూ, జ్వరాలూ, గొంతుపుండు బాధలవల్ల ప్రజలు బాధపడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈలాటి బాధలు పొడసూపడంతోనే 2 'ఆస్ప్రో' బిళ్లలను వేడి వేడిపానీయంతో పుచ్చుకోండి మరల పడుకునే ముందుకూడా అలాగే మరొకసారి చేయండి
ఆలస్యంచేయక 'ఆస్ప్రో' పుచ్చుకుంటే, ఏ బాధగానీ, నొప్పిగానీ మీదరి దాపుకు రాదు
1½ అణాలకు 3 బిళ్లలు
15 అణాలకు 30 బిళ్లలు
పుచ్చుకొని జలుబును వెళ్లగొట్టండి

డక్కా ఔషధాలయం లిమిటెడ్
ప్రసిద్ధిచెందిన ఆయుర్వేద ఔషధములు
56 సి బీడన్ వీధి. కలకత్తా. 6.
ఆంధ్రదేశమునకు సోల్ ఏజెంట్లు:
శాస్త్రి డిస్పెన్సరి, ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఏజెంట్లు:
ధనలక్ష్మి అండ్ కో—తెనాలి దుర్గా మెడికల్‌హాల్—గుంతకల్.
నీలకంఠ మెడికల్ స్టోర్సు—బళ్లారి దీనబంధు డిస్పెన్సరి—అనంతపురం.
వి జి యస్ ఎంపోరియం—నర్సారావుపేట

రూపవాణి

ప్రపంచంలో నేమి భారతదేశంలో నేమి ప్రతి జాతికి ఒక విశిష్టత వుంది ఇక్కడ తమిళులకు కార్యదక్షత గుజరాతీలకు వాణిజ్య మనః ప్రవృత్తి బెంగాలీలకు భావుకత విశేషం ఆంధ్రులకు ఎటువంటి విశిష్టత లేకపోవడం లోపమే కావచ్చుగాని వారి విశిష్ట లక్షణంమాత్రం నవ్యత్వం నిత్య నూతనత్వం కవితలో వారిది క్రొత్త పోకడ దానికి 2000 ఏండ్ల నాటి హాలుడు గాథా కథాకల్పనంలో వారిది క్రొత్తదనం దానికి గుణాఢ్యుడు నిదర్శనం లలిత కళలలో వారిది నూతన పథం దానికి అజంతా అమరావతి, ఎల్లోరాలే తార్కాణలు వాస్తుశాస్త్రం లోను వారి తీరే వేరు అంబరచుంబి విజయ నగర గోపురాలు సుదీర్ఘ సువిశాల కళ్యాణ మంటపాలు దీని ఉదాహరణలు అనాదిగా ఆంధ్రజాతికి వున్న ఈ నవ్యతావరణం శ్రీపతిగారిలో మాత్రం లోపమౌతుందా? వారు లలితకళలలో నూతనత్వం చూపిన ఆంధ్రజాతి ప్రతినిధి శ్రీపతిగారే నేడు చలనచిత్రకళలో నవకారంభకులైనారు.

"గాంధీజీ జీవిత చరిత్ర"లో ఒక ప్రముఖఘట్టాన్ని బిర్లా భవనంలో షూట్ చేస్తున్న డాక్టర్ పతిగారు

★★ డాక్టర్ పి. వి. పతి

—ఇండియాలో "డాక్యుమెంటరీ" నిర్మాత

జ్ఞానతృష్ణ

పతిగారి జననం చెన్నపురిలో. 1906 జూన్ మాసంలో కళాప్రపూర్ణమైన వాతావరణం లోనే ఆట పాటలు తండ్రి కృష్ణశర్మగారికి గ్రామఫోన్ కంపెనీలో పని తల్లి సుబ్బాయమ్మగారు చిత్రకళా రాధకురాలు ఆమె చిత్రలేఖనం పతిగారి లేత మనసులో లలితకళా బీజాలు నాటినవి ఆమె అనేక లలితకళా ప్రదర్శనాలను ఏర్పాటుచేసి తన యువకుడూ వెంటతీసుకొనిపోయేవారు కాళిదాసు శకుంతలం మున్నగు మహానాటకాలను చిత్రాలుగా రచించి బోధించేవారు ఆ మహాతల్లి చల్లని చేతి చిత్రాలు, తియ్యనిపలుకులు వారిహృదయక్షేత్రంలో నాటినబీజాలకు అమృతంపోసి అంకురింప చేశాయి. క్రమంగా పతిగారిలోనూ తన ఆశయాలు చిగురించినవి లలితకళలను ధ్యానంచేస్తూ స్కూలు ఫైనల్‌వరకు గడిపేశారు పచ్చయప్ప కాలేజీలో ఇంటర్మీడియట్ తరగతిలో ప్రవేశించక తప్పింది కాదు అయినా, కాలేజీలకంటె కళలమీదే వారి మనసు చదువుమీద విరక్తి, పరాకాష్ఠనందుకొన దానికి సంవత్సరమైనా పట్టలేదు ఈ పరిణామం పతిగారి కెంత ఆనందకరమో తండ్రిగారికికూడా అంత ఆహ్లాదకరమైంది. వెంటనే చలనచిత్ర కళలో శిక్షణపొందడానికి బొంబాయి పంపారు

పతిగారి జ్ఞానతృష్ణ పరవళ్లుత్రొక్కసాగింది ఆరేడునెలలు వాడియా మూవీటోన్, నేషనల్ స్టూడియోస్‌లలో అప్రెంటిస్‌గా అన్ని శాఖలలో పనిచేశారు నేర్చుకొన్నది అంతగా కనిపించలేదు క్రొత్తగా ఆర్జించవలసిన విజ్ఞానంమాత్రం పొగరంగా కనిపించింది అప్పుడు ఇండియాలో నిర్మింపబడుతున్న చిత్రాలలో అధికం స్టంటులు సినిమాను కళగా ఆరాధించేవారు అల్పం పాశ్చాత్య దేశాలకు కళాభ్యసనం చేయాలనే కుతూహలం వున్నవారు అత్యల్పం సినిమాకు భవిష్యత్తు రూపొంగా కల్పించిన ఈ విషమస్థితిలో పతిగారు సాహసించి విదేశాలకు విజ్ఞానార్జనమిత్తం పయనమైనారు

ప్యారిస్‌లో శిక్షణ

1929వ సంవత్సరం జూలై, ఆగస్టుమాసాల మధ్య మాటది బొంబాయినుంచి తిన్నగా ప్యారిస్ చేరుకొన్నారు "స్కూల్ ఆఫ్ సినిమెటోగ్రఫీ"లో పట్టా పొందారు తదనంతరం లెబరేటరీ టెక్నిక్, ఫిల్ము ప్రాసెసింగ్, ప్రింటింగ్ ఎడిటింగ్‌లలో కొందినెలలు సంవత్సరం పాటు వెస్టెరన్ ఎలక్ట్రిక్ రికార్డింగ్ సిస్టంలోను శిక్షణపొందారు ఈ శిక్షణాకాలంలో డాక్యుమెంటరీ చిత్రాలు విద్యా విజ్ఞాన ప్రబోధకచిత్రాలు తరచుగా ప్రదర్శింపబడేవి పతిగారి భావనాపథంపై వాటి ప్రభావం బాగా ప్రసరించింది నిత్యజీవితంపై వాస్తవికతపై వారిదృష్టి మరలింది వాస్తవిక జగత్తుకు సెల్యులాయిడ్‌లో శాశ్వత రూపమిచ్చి నట్టయితే ఇప్పటికాలం వారికది విజ్ఞాన దాయకం కాగలదని భావితరాలవారికది చారిత్రకాధారం కాగలదని క్రమంగా విశ్వసించారు

1930-33 మధ్య గోమొ స్టూడియోస్ లో "సెకండ్ కెమెరామన్"గా పనిచేస్తూ వచ్చారు ఆ దేశాలంలో ప్యారిస్ యూనివర్సిటీకి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ సివిలిజేషన్‌లో లెక్చర్లకు హాజరయ్యేవారు 1933 లో 'భారత నాటకరంగం—ప్రధానంగా ఆంధ్రనాటకరంగం' అనే అంశంపై ఫ్రెంచిభాషలో థీసిస్ సమర్పించి డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డాక్టరేట్)డిగ్రీ పొందారు

1932 వ సంవత్సరంలో సిటీ ఆఫ్ ప్యారిస్ అనే వేయిఅడుగుల డాక్యుమెంటరీ చిత్రాన్ని స్వంతంగా పరసహాయం లేకుండా నిర్మించారు ఇంతకుపూర్వం ఏ విదేశంలోనో భారతీయుడు డాక్యుమెంటరీ చిత్రాన్ని తీయలేదు ఏ దేశంలో ఓంప్రథమంగా విజ్ఞాన ప్రబోధక చిత్రం నిర్మించిన విశేషగౌరవానికికూడా పతిగారు పాత్రులైనారు

ప్రపంచ పర్యటన

విద్యాసంస్థలు సెలవలు యిచ్చిన సమయమే అనువుగా చూచుకొని ఆకాలవకాశ యూరప్ పర్యటన చేసేవారు 1933 లోగా ఇంగ్లండు, జర్మనీ ఆస్ట్రియా ప్రాగ్ ఇటలీలోని నేపుల్స్ రోమ్ ఫ్లారెన్సు మరి మూడు పెద్ద నగరాలు స్విట్జర్లెండు సందర్శించి స్టూడియోలలోని అధునాతన విధానాలను శాస్త్ర విశేషాలను ఆకళింపుచేసుకొన్నారు

1932 వ సంవత్సరాంతంలో మిస్టర్ హొరెస్ ఆష్టన్ "సహారా ఎడారి పై గొప్ప డాక్యుమెంటరీ చిత్రం నిర్మించ సంకల్పించారు అప్పుడే యూరప్ పర్యటననుంచి ప్యారిస్‌కు తిరిగివచ్చిన డాక్టర్ పతిగారిపై ఆయన దృష్టి పడింది

ఆయనకు అసిస్టెంట్ కమేరామన్‌గా పనిచేయడానికి పతిగారు అంగీకరించారు ఉభయులూ ఫ్రెంచి ఉత్తర ఆఫ్రికాలోని అల్జీరియాకు పయనమై వెళ్లారు స్వర్ణకళా ప్రపంచం' సహారాలో ఎండలను సుడిగాడ్పులను, దూళిమహావాన్ని క్రీడగా గణించి ఉభయులూ ప్రకృతిశోభను సెల్యులాయిడ్‌లో బంధించారు "ఒకసంసారానికి సరిపోయే సరంజాముతో గాడిదలపై తామున్నను చేసిన విహారం మరపుకు రాదంటారు పతిగారు అక్కడి ప్రజానీకపు జీవిత విధానాలు పతిగారిని మిక్కుటంగా ఆకర్షించాయి వాస్తవ విషయ చిత్రణపై వారి మనస్సు సుస్థిరంగా లగ్నమైంది ఈ చిత్రనిర్మాణసమయంలోనే—అల్జీరియా సందర్శనే—వారి జీవితాన్ని డాక్యుమెంటరీ చిత్రాలకు అంకితం చేయడానికి ప్రముఖంగా కారణమైంది

డాక్యుమెంటరీల నిర్మాణంలో పతిగారు పరిపూర్ణమైన శిక్షణ పొందింది కూడా మిస్టర్ ఆష్టన్ అన్నదే వారికి గురుతుల్యుడు

అల్జీరియాలో పని పూర్తికాగానే (1933 సంవత్సరాంతానికి) ప్యారిస్‌కు తిరిగి వచ్చారు తర్వాత కొద్ది రోజులకు ప్యారిస్‌లోనే వలస రాజ్యాల వస్తుప్రదర్శనం పెద్ద ఎత్తున జరుపబడింది ఈ ప్రదర్శనపై పతిగారు 1000 అడుగుల డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మించారు సౌందర్యారాధకులు ప్రదర్శనను స్వయంగా చూచినట్లు కెమెరాను వేర్వేరు కోణాలలో నడపించి తెరపై ఆ ప్రదర్శనను రసవత్తరం చేశారు

1935 సంవత్సరంవరకు ఫ్రాన్సులోనే స్టాక్ షాట్స్'గా పనికిరాగల దృశ్యాలను తీస్తూ ఒక్కొక్కప్పుడు కోరి ఎవరికైనప్పుడు స్టూడియో కెమెరామన్‌గా పనిచేస్తూ వచ్చారు

ఫ్రెంచి యువతితో వివాహం

ఫ్రాన్సులో వుండగానే విద్యాధికురాలైన వనితను (ఫ్రెంచి దేశస్థురాలు) పరిణయమాడారు పతిగారి పిల్లలు యిప్పుడు ఫ్రాన్సులోనే విద్యాభ్యాసం చేస్తున్నారు

1935 సంవత్సరం మధ్యలో ఫిలింకళ లన్నింటితోను పరిపూర్ణవిజ్ఞులై మాతృదేశానికి మరలివచ్చారు అప్పటికే భారతదేశంలో చలనచిత్రాలను వ్యాపారానికి దుర్వినియోగం చేయడం ప్రారంభమైంది అప్పటికి శైశవదశలో వున్న స్టూడియోలు (ప్రభాత్ ఫిలిం కంపెనీలు తప్ప) కళామయ చిత్రనిర్మాణానికే యావచ్ఛక్తిని వినియోగించినవి అయినప్పటికీ స్టూడియోలు పెరుగుతున్నా ఒకరికి మరొకరు పోటీ చిత్రనిర్మాణాన్ని...

...లను అక్కడక్కడ గ్రాఫులతో పటాలతో మరింత ఆకర్షణీయం చేస్తూ పొందికగా 1000 అడుగులలో చిత్రం పూర్తి చేశారు

ఫ్రాన్సుకు రైలుమార్గాలు (బ్రిటన్‌కు మత్స్య పరిశ్రమ అమెరికాకు విజ్ఞానశాస్త్రపరిశోధన సోవియట్ రష్యాకు అక్టోబర్ విప్లవం లాగే ఈ డాక్యుమెంటరీ లైతే భారతదేశానికి ఎంతోఅంతప్రథమ విద్యాప్రబోధక చిత్రమైంది

1937 వ సంవత్సరంలో పతిగారు 10 రీళ్లలో డాక్యుమెంటరీగా తీసిన 'బికనీర్ మహారాజా స్వర్ణోత్సవం బికనీర్ చరిత్ర ఆ సంస్థానానికి చారిత్రక పవిత్ర విధి' (హిస్టారికల్ డాక్యుమెంట్) అయింది

తొలి టాకీ వార్తాచిత్రం

1938 లో పతిగారు చలనచిత్ర చరిత్రలో మరొక యుగం ప్రారంభించారు ఆ సంవత్సరంలో జరిగిన హరిపుర కాంగ్రెస్ ను 'టాకీ వార్తాచిత్రం'గా నిర్మించారు. భారతదేశాని కది మొట్టమొదటి టాకీవార్తా చిత్రం. 52 ఎడ్ల జతల రథంపై రాష్ట్రపతి ఊరేగింపు దృశ్యాన్ని లక్షలాది ప్రేక్షకులు పాల్గొన్న మహాసభ తదితర దృశ్యాలను 'టాప్ షాట్స్,' 'లాంగ్‌షాట్స్' తో మనోజ్ఞంగా చిత్రించారు అంతటి సమూహంలోను పతిగారి కెమెరా సుభాష్ బాబును "క్లోజప్" లో 'క్యాచ్' చేసింది మహాసభలో రాష్ట్రపతి సుభాష్‌బాబు మహాత్మగాంధి ఉపన్యాసాలను రికార్డుచేశారు చిత్రంవిడుదలైనంతవరం తెరపై నాయకులు ప్రసంగించడం తొలుదొల్త విన్న ప్రజానీకం ఆనందానికి అవధులు లేకపోయినవి

1936—38 మధ్య సుదీర్ఘ పర్యటనలుచేసి రమణీయ ప్రకృతిని, చారిత్రక ప్రదేశాలను ప్రాచీనసంపదలను యాత్రాస్థలాలను ఫిల్ముతీసి చిన్నచిన్న డాక్యుమెంటరీలుగా విడుదలచేశారు ఈ సమయంలోనే ఫీచర్ ఫిల్ములకు (ఇప్పుడు మామూలుగా విడుదలౌతున్న కథా ప్రధాన సుదీర్ఘ చిత్రాలు) వినియోగించగల 'స్టాక్ షాట్స్' ను (భూకంపం అగ్నిప్రమాదం, విమానయానం వరదలు మున్నగు అసాధారణ దృశ్యాలు) సేకరిస్తూవుండేవారు ఫిలిం నిర్మాతలకు ఎట్టి అసాధారణ ఘట్టాలు అవసరమైనా పతిగారివద్ద లభించేవి

"గాంధీజీ గాథ"

వాటి సేకరణపిమ్మట పతిగారు భారతదేశానికే కాక సమస్త ప్రపంచానికి సమర్పించిన అమూల్యమైనకానుక గాంధీజీ జీవితచరిత్ర

1937 నుంచీ పతిగారు గాంధీజీకి సన్నిహిత సహచరులైనారు గాంధీపూర్వ జీవితానికి సంబంధించిన అనేకవిషయాలను వస్తువిశేషాలను సేకరిస్తూవచ్చారు బాపూజీ నడిపిన మహోద్యమాలనేకాక ఆయన పాల్గొన్న ప్రతికార్యక్రమాన్నీ ఫిల్ముతీస్తూవచ్చారు ఈ రీతిని ఐదేండ్లు నిర్విరామంగా పరిశ్రమించారు సేకరించినే భాగాలను పొందికగా 12 రీళ్ళకూర్చి మహాత్మా గాంధీ అనే డాక్యుమెంటరీ ఫిల్ముగా తెలుగు తమిళభాషలలో విడుదలచేశారు రెండింటికీ పతిగారే దర్శకులు

నాడు పతిగారే పూనుకొని పుంకకపోతే నేడు మహాత్ముని మహనీయ గాథను వెండితెరపై చూచే భాగ్యం మనకు లేకపోయేది భారతదేశచరిత్రకు గాంధీజీవితచరిత్రకు అవినాభావం కలదు కాబట్టి పతిగారు జాగ్రత్తగా భారతదేశచరిత్రనే డాక్యుమెంటరీగా తీశారని చెప్పాలి మాతృదేశానికి నాయకులు రాజకీయ రంగంలో చేసిన సేవను పతిగారు ఫిల్ము రంగంలో చేశారు వీరికృషి అనన్యం

1941 పిమ్మట యిప్పటివరకు పాతిక డాక్యుమెంటరీ చిత్రాన్నా నిర్మించివుంటారు ఇండియా ప్రభుత్వం అభ్యర్థనపై నిర్మించిన 'స్వర్ణ ప్రవంతి" (ది గోల్డెన్ రివర్. కావేరి), ప్రథమ స్వాతంత్ర్యోత్సవాలు, యునైటెడ్ ఆర్టిస్ట్స్ కార్పొరేషన్ కోరికపై నిర్మించిన ఎలాంగ్ ది జమ్నా' (యమునా నదీ తీరంలో) ముఖ్యంగా పేర్కొనదగినవి.

మిత్రరాజ్య సమితి ప్రపంచవిజ్ఞానసమితి పాల్ జీన్స్‌చే నిర్మించుచున్న నాలుగు డాక్యుమెంటరీ చిత్రాలకు ఛాయాగ్రాహణ దర్శకుడుగా కూడా వున్నారు

పతిగారు దేశ విదేశాలలో నిర్మించిన డాక్యుమెంటరీ చిత్రాలకు స్వయంగా 'స్టోరీ'(చిత్రాంశం గత చరిత్ర. (వస్తుత చరిత్ర) స్క్రిప్టు' (చిత్రాంశాల వివరణ) వివరిస్తారు బొంబాయిలోని ఒక డాక్యుమెంటరీ యూనిట్‌కు భారతీయ నృత్యాలు . పాన పికాడి"అనే చిత్రాలకు స్క్రిప్టు వ్రాసి యిచ్చారు

1948వ సంవత్సరంలో "గాంధీ జీవిత చరిత్ర చిత్రాన్ని హిందీలోకూడా తీశారు బొంబాయి ప్రభుత్వం దృశ్య విద్యా శాఖకు రెండు సంవత్సరాలు సలహాదారుగా వ్యవహరించారు.

ఆంధ్ర చరిత్ర

ప్రస్తుతం ఆంధ్ర సమగ్ర చరిత్ర పరిశీలనలో నిమగ్నులై వున్నారు ఆంధ్రుల జీవితానికి శోభ నిచ్చిన జానపద నృత్యాలు గేయాలు శిల్పం వాస్తు

(మిగత 9 వ పేజీలో)

బొంబాయి ఫిల్మ్‌కార్ లిమిటెడ్ వారి ఛోటా భాభి చిత్రం త్వరలోనే మదరాసులో విడుదల కానుంది ఈ చిత్రంలో నర్గిస్ శ్యామ్ కరన్ దివాన్ యాకూబ్ మున్నగు నటీనటులు అభినయించారు

* * *

బొంబాయి సంసార్ మూవీటోన్ వారి ఆహుతి లేక ఆహోతి కుర్బానీ అనే చిత్రం విడుదల చెయ్యబడింది ఈ చిత్రంలో ముంతాజ్ శాంతి నవ ప్రధాన భూమికలు నిర్వహించారు

* * *

నర్గిస్, త్రిలోక కపూర్ సీలం, అభినయించిన నర్గిస్ ఆర్ కన్‌సర్న్స్ వారి ప్యార్-కి-బతెన్" చిత్రం త్వరలోనే విడుదల కానుంది

దిగంబర సామియార్

తమిళ చిత్రం

సేలం మాడరన్ థియేటర్స్‌వారు శ్రీ వడువూర్ దొరస్వామి అయ్యంగారు రచించిన నవలను అనుసరించి ఈ చిత్రాన్ని తయారుచేశారు

దిగంబర్‌సామియార్ అనే సన్యాసి ఒక అమాయకబాలిక తాను ప్రేమించినవానిని పెళ్లిచేసుకొనకుండా మరొకనికి పెళ్లిచెయ్యడానికి ఒక లాయరు తన కావడానులతో పన్నిన కుతంత్రాలనుచి ఆ యువతిని కాపాడి ముందు ప్రేమించిన యువకునికే పెళ్లిచేయించడం ఈ చిత్రంలోని కథాంశం

దీనిని శ్రీ టి సుందరం విశిష్టంగా డైరెక్టు చేశారు. చిత్రంలో కథానాయిక భూమికను శ్రీమతి ఎం ఎస్ ద్రౌపది దిగంబరసామియార్ భూమికను శ్రీ ఎం ఎన్ నంబియార్లు సమర్థంగా నిర్వహించారు పెక్కు హాస్య సన్నివేశాలతో జనరంజకంగా వున్న ఈ చిత్రంలో లలిత పద్మినుల నృత్యం ఒకవిశేషం

నవంబరు సంచిక ఈ నెల 31 వ తారీఖున మీ వూళ్లో వుంటుంది.

అంజలి

ఎడిటర్ :— పి సుందరం

52 పేజీలు వెల 8 అణాలు మాత్రమే

శ్రీమతి అంజలీదేవి యొక్క ముఖ చిత్రంతో విజ్ఞానం వెదజల్లే కథలతో అందమైన ఫోటోలతో సినిమా విషయాలతో రతిపతిగారి సమాధానాలతో ఆకర్షణీయంగా వెలువడుతుంది,

అన్నిచోట్లా ఏజెంట్లు కావాలి

ఏజెంట్లులేని చిన్న పల్లెలలో వున్నవారు మాకు రూ 3 పంపి 6 కాపీలు తెప్పించుకోవచ్చు:

వివరాలకు — మేనేజర్

అంజలి

11 కుమరప్ప మేస్త్రీ వీధి మద్రాసు-1

మద్రాసు రాష్ట్రీయ వేరుశనగ వ్యాపారస్థుల, నూనె మిల్లుల స్వంతదార్ల, ప్రథమ సమావేశము

విల్లుపురం, దక్షిణ ఆర్కాడు జిల్లా

మద్రాసు రాష్ట్రీయ వేరుశనగ వ్యాపారస్థుల నూనె మిల్లుల స్వంతదార్ల ప్రథమ సమావేశము 12-11-50 ఆదివారంనాడు దక్షిణ ఆర్కాడు జిల్లా విల్లుపురంలో జరుగును

గౌరవనీయులు శ్రీయుత వి గోపాల రెడ్డి గారు, ఆర్థికమంత్రి అధ్యక్షత వహింతురు

మద్రాసు సీడ్సు & ఆయిల్ అసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీయుత మద్ది సుదర్శనం యం యల్ సి గారు సభకు ప్రారంభోత్సవము జరుపుదురు

కావున వేరుశనగ వర్తకులు, నూనె మిల్లుల స్వంతదార్లందరున్నూ యీ సమావేశములో పాల్గొన వలసినదిగా కోరడమైనది తీర్మానములు పంపేవారు ఎం గోయినారు తే 5-11-50 దిలోగా పంప వలసినది

ఏ డి యల్ యం	పి యం బాబు
అరుమైనాథం పిళ్లై	రెసెప్షన్ ఛెర్మెన్ ఆహ్వాన సంఘము
వి రామామణి నాదార్.	యం గోపాల స్వామి చెట్టియార్
కోశాధ్యక్షులు	వైస్ ఛెర్మెన్



రాబోవు చిత్రము

దిల్‌సాద్ - హైద్రాబాదు

ఫిలిమ్‌కార్ వారి

ఛోటిభాభి

తొమ్మండుగురు ప్రథమశ్రేణి తారాగణము నటించిన ఉత్తమ చిత్రము

నర్గీస్ ★ శ్యామ్ ★ కరన్‌దివాన్ ★ కుల్‌దీప్ కౌర్ ★ యాకూబ్ గ్యాని ★ గులాబ్ ★ సురయా చౌదరీ అండ్ బేబీ తబసుమ్

త్వరలో

ప్రభాత్ — బెంగుళూరు

ప్రభాత్ — మద్రాసు

డిస్ట్రిబ్యూటర్లు:

రాజ్‌శ్రీ పిక్చర్సు లిమిటెడ్ మద్రాసు-2

బెంగుళూరు, విజయవాడ, సికిందరాబాదు మరియు గుంతకల్లు

వర్తకులకు **రసాయని,** మంచి కమిషన్

నిమిషాల్లో గుణం

నల్లమందు అలవాటు బాధలను పోగొట్టి

నూతనోత్సాహముఇచ్చును తులం రు 3-0-0

... ఔషధాలయం ... పిఠాపురం M.S.M.RY

బ్రాంచిలు — 1 ఏలూరు, 2 మండపేట 3 రాజమండ్రి 4 తణుకు, 5 పెద్దాపురం 6 తుని 7 కాకినాడ, 8 పెనుగొండ 9 తాడేపల్లిగూడెం 10 పాలకొల్లు

रायल हिन्दी-तेलुगु शब्द कोष

522 పుటలు - 23,000 పదములు - 1700 జాతీయములు

క్రౌన్ 1/8 సైజు తెల్లని గ్లేజు కాగితము స్తుతమగులచ్చు క్యాలికో బైండు

రాయల హిందీ-తెలుగు శబ్దకోష్	5-0-0
రాయల హిందీ - తెలుగు ప్రైమరు (అపూర్వ)	0-6-0
రాయల హిందీ - తెలుగు ఏహిలీ కితాబ్	0-9-0
రాయల హిందీ - తెలుగు దూసరీ కితాబ్	0-12-0
Approved by the TBC Madras, Page 144. 23-5-1950	
రాయల హిందీ కహానియా మొదటి భాగము	0-6-0
రాయల హిందీ కహానియా 2 వ భాగము	0-8-0
రాయల హిందీ కహానియా 3 వ భాగము	0-8-0
రాయల ఆంగ్లో-తెలుగు ప్రైమరు (అక్షరములు నేర్చుకొనుటకు)	0-6-0

హిగిమ్ బాథమ్స్ బుక్‌స్టాల్స్ అన్నిటిలోను పుస్తక విక్రేతలవద్దను దొరకును

రాయలు అండ్ కో., పోస్టుబాక్సు నెం. 41, కడప.



డిస్ట్రిబ్యూటర్లు:

ఆంధ్ర, సీడెడ్, నైజాంలకు · పూర్ణా పిక్చర్సు లిమిటెడ్, బెజవాడ. మైసూరు, తమిళనాడులకు · తల్లం రిలీజు

అమృతాంజనం



ఈ క్రిందివారివద్ద దొరుకును
1. రాధాకృష్ణ మెడికల్‌స్టోర్సు. శింగరాయకొండ
2 శుభ మెడికల్‌స్టోర్సు. బాపట్ల.
3. ఆంజనేయ మెడికల్‌స్టోర్సు. నూజివీడు
4 సాంబశివ మెడికల్‌స్టోర్సు. ఏలూరు
5 వేలు మెడికల్‌స్టోర్సు. పెద్దాపురం
6. లక్ష్మీ మెడికల్‌స్టోర్సు. రామచంద్రాపురం
7. పీలం అండ్ కంపెని. మెయిన్‌రోడ్డు. విశాఖపట్నం

ZANDU

ప్రకటన

హైదరాబాదుస్టేట్ వరసంపేటలో మా దిన పత్రికలు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంధ్రప్రభ అమ్ముటకు ఏజెంటు కావలెను

మేనేజరు



ఏజెంటు:— సీతారామ జనరల్ స్టోర్సు. బరంహంపురం అండ్ సికిందరాబాదు

కాక్‌టైకము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకము ధర రు 1-8-0 పోస్టుఖర్చులు అ 6 రు. 1-14-0 మనియార్డరు చేయవలెను వి పి లేదు జై హింద్ బుక్ డిపో. అరుణాచల మొదలివీధి 28 మద్రాసు

నారసింహ లేహ్యము

(బంగారు చేరినది)



మేహములు, విక్కాక విస్పత్తువ, శుక్లనష్టము, అతిమూత్రము పాలుమాలిక మొదలగువానిని నివారించి మిక్కిలి బలమును ఎర్రవృద్ధిని ధాతుపుష్టిని కలిగించుటలో అత్యుత్తమమైనది 2 డబ్బీలు వాడను 20 తులములు డబ్బీ రు 3-4-0 వి పి చార్జి ప్రత్యేకం

పి. సి ఏ. అండ్ కంపెనీ,

ఆయుర్వేద వసూజం. పెరిదేపి వెల్లూరు జిల్లా

మెషీనుపై తయారుచేయబడిన అన్ని రకములు వాణ్యమయిన

"లక్ష్మీ బ్రాండ్"

అల్యూమినియం పాత్రలు దొరుకును వివరాలకు దయచేసి క్రింది అడ్రసుకు వ్రాయుడు

ది మహాలక్ష్మి మెటల్ వర్క్సు,

విజయవాడ 2.



రాష్ట్ర ప్రభుత్వాలకు ఏ పన్నులవల ఎంత ఆదాయం వస్తున్నదీ తెలుసుకుంటేనే గాని మనం ఎంత పన్ను ఎలా ప్రభుత్వానికి చెల్లిస్తున్నదీ అర్థంకాదు

ఇండియన్ యూనియన్‌లోని రాష్ట్రాలకు ఈ క్రింది పన్నులవల ఆదాయం వస్తుంది:—

భూమి శిస్తు ఆదాయం పన్నులు. అమ్మకం పన్ను. మోటారుబండ్లపన్ను. స్టాంపు డ్యూటీ రిజిస్ట్రేషన్. అడవులు. ఇరిగేషన్. విద్యుచ్ఛక్తి. మద్యనిషేధంవల్ల ఎక్సైజు ఆదాయం అంతా పోయింది

మోటారుబండ్ల చటంవల్ల మద్రాసు ప్రభుత్వానికి 189 లక్షల 31 వేలు ఆదాయం వచ్చింది మొత్తం రాష్ట్రం రెవిన్యూలో ఇది నూటికి 3 4 వంతులుగా వున్నది తలసరిని మన రాష్ట్రంలో 0-5-7 చొప్పున ఈ పన్ను చెల్లించబడుతున్నది

స్టాంపు డ్యూటీవల మద్రాసు ప్రభుత్వం ఆదాయం 437 లక్షల 82 వేలు; మొత్తం రాష్ట్రం రెవిన్యూలో నూటికి 7 85వంతులుగా ఇది వస్తున్నది తలసరిని 0-13-0 చొప్పున ఈ పన్ను వస్తుంది ఇంక మిగిలినవానిలో అడవులమీద ఆదాయం రిజిస్ట్రేషన్ ఇరిగేషన్. విద్యుచ్ఛక్తి ఆదాయం అనేవాటిని పన్నులుకాని రివెన్యూ అంటారు

మద్రాసు ప్రభుత్వానికి అడవులమీ వచ్చే ఆదాయం 148 లక్షల 18 వేలు మొత్తం రెవిన్యూలో 2 66 వంతులుగా ఇది వుంది

రిజిస్ట్రేషన్ ఫీజులవల మద్రాసు ప్రభుత్వం ఆదాయం 86 లక్షల 64 వేలు తలసరిని 0-2-7 చెల్లించబడుతున్నది మొత్తం రాష్ట్రప్రభుత్వం రెవిన్యూలో 1 ౬౦ వంతులుగా వుంది

ఇరిగేషన్‌వల్ల (సీటి తీరువా) ప్రభుత్వం ఆదాయం 210 లక్షలు మొత్తం రెవిన్యూలో 3 86 వంతుగా వుంది సరాసరిని ఎకరాకు 2-3-6 చొప్పున పనూలు జరుగుతున్నది

విద్యుచ్ఛక్తివల ఆదాయం మొత్తం రాష్ట్రం రెవిన్యూలో 1 93 వంతుగా వుంది. మొత్తం ఆదాయం 108 లక్షల ఆరు వేలు తలసరిని 0-3-3 చెల్లించబడుతున్నది.

మిలిగిన ఆదాయం పన్ను అమ్మకం పన్ను. భూమి శిస్తులు ఈ నాడు రాష్ట్రాలలో ప్రధాన ఆదాయాలుగా వున్నవి వీటిని గురించి కొంచెం వివరంగా పరిశీలిద్దాం —

అమ్మకంపన్ను

అమ్మకం జరిగిన సరుకు మొత్తంమీద రూపాయికి ఇంత అని ఈ పన్ను విధించబడుతుంది మద్యనిషేధంవల్ల వచ్చిన రెవిన్యూను భర్తీ చేయడానికి ప్రారంభంలో ఈ పన్ను ఉద్దేశించబడింది దీనిని వసూలుచేయడం చాలా సులభం సంఘంలోని ప్రతిఒక్కరూ దీనిని సమానంగా భరిస్తున్నారు అయితే బీదవారికి ఈ పన్ను ప్రాణాంతకంగా వున్నదని నిత్యజీవిత వస్తువుల ధరలు ఈ పన్నువల్ల మరింతగా పెరిగిపోతున్నవని వాదన జరుగుతున్నది ఉదాహరణ. ఆహారధాన్యాలు; పాలు: కటేలాలు

ప్రథమంగా 1939-40 లో చెన్న రాష్ట్రంలో ఇది ప్రవేశ పెట్టబడింది 1942-43 లో బొంబాయి 1943-44 లో బీహారు. 1947 48 లో సి పి అస్సాం. ఒరిస్సాలు; 1948-49 లో యు పి కూడా ఈ పన్నును విధిస్తున్నవి

ధన కనక వస్తువాహనాలు

★ మనం చెల్లించే పన్నులు

ఈ పన్ను ద్వారా మద్రాసు ప్రభుత్వానికి 1939 40 ఆర్థ సంవత్సరంలో వచ్చిన ఆదాయం 33 లక్షల 99 వేలు 1949-50 లో దీనివల్ల రెవిన్యూ 12 కోట్ల 40 లక్షలు 1941—43 లో దీనివల్ల బొంబాయి ఆదాయం 11 లక్షల 34 వేలు అయితే 1949-50 లో 682 లక్షల 59 వేలు వచ్చింది యు పి లో నాలుగు కోట్ల రూపాయలతో ప్రారంభమై ఆరుకోట్ల వరకు పెరిగింది 1941-42 లో బెంగాల్‌లో దీని ఆదాయం 15 లక్షల 62 వేలనుంచి నాలుగు కోట్లవరకు హెచ్చింది ఒరిస్సాలో అయిదులక్షల 61 వేల నుంచి 57 లక్షలవరకు పెరిగింది 1947-48 లో అస్సాంలో ఈ పన్ను విధించబడింది ఈ ఏడాది 20 లక్షలు వస్తుందని అంచనా సి పి లో 62 లక్షల 48 వేలతో ప్రారంభమై 232 లక్షల 43 వేల వరకు పెరిగింది తూర్పు పంజాబులో దీని ఆదాయం 101 లక్షలు

పై రాష్ట్రాల మొత్తం ఆదాయంలో అమ్మకం పన్నువల్ల వచ్చేఆదాయం నూటికి మద్రాసులో 23 35 వంతులు బొంబాయిలో 14 వంతులు పశ్చిమ బెంగాల్‌లో 12-6 వంతులు సి పి. లో 12 వంతులు యు పి బీహారులలో 10 8వంతులు. ఒరిస్సాలో 6 4 వంతులు తూర్పు పంజాబులో 6-34 వంతులు అస్సాంలో 2 24 వంతులుగా వుంది

తలసరిని కట్టే ఈ పన్ను మద్రాసులో 2-5-0 బొంబాయిలో 2-15-1. పశ్చిమ బెంగాలులో 1-14-2 సి పి లో 1-4-5 యు పి 1-0-1 తూర్పు పంజాబులో 0-14-0 బీహారులో 0-10-9. ఒరిస్సాలో 0-1-8 అస్సాంలో 0 2-11. గా వుందని లెక్కవేశారు

ఈ పన్ను మంచి మినహాయించబడే సరుకులు తక్కువగావుండటంవల్లను. ధరలు పెరుగుదల హెచ్చుగావుండటంవల్లను అమ్మకంపన్నువల్లఆదాయం హెచ్చుతున్నదని చెప్పబడుతున్నది ఈ పన్ను రేటును ఇంక ఏమాత్రం పెంచినా చిక్కులు తప్పవని ఆర్థిక వ్యవహర్తలు హెచ్చరిస్తున్నారు

ఆదాయం పన్ను

వ్యక్తిఆదాయంమీద నూటికి ఇంతఅని చొప్పున విధించేది ఈ పన్ను ఆదాయం పెరిగినకొలది ఈ పన్ను రేటు హెచ్చుతుంది; దీనిని కేంద్రప్రభుత్వం వసూలుచేస్తుంది దేశం మొత్తంమీదవచ్చే ఈ ఆదాయాన్ని ఏ రాష్ట్రానికి ఎంత పంచి యివ్వాలనే విషయాన్నిగురించి శ్రీ దేశముఖ్ (నేటి ఆర్థిక మంత్రి) ఒక "అవార్డు" చెప్పారు దీని ప్రకారం రాష్ట్రాలకు ఆదాయంపన్ను కోటావస్తుంది. అంతకుముందు నీమియర్ అవార్డు అమలులో వుండేది

1949-50 లో ఈ అవార్డు ప్రకారం 1949 50 లో మద్రాసుకు 789 లక్షల 30 వేలు బొంబాయికి 920 లక్షల 80 వేలు పశ్చిమ బెంగాలుకు 562 లక్షల 80 వేలు సి పి కి 245 లక్షలు యు పి కి 933 లక్షల 15 వేలు. తూర్పు పంజాబుకు 204 లక్షల 20 వేలు. బీహారుకు 599 లక్షల 67 వేలు అస్సాంకు 157 లక్షల 20 వేలు ఒరిస్సాకు 146 లక్షల 55 వేలు వచ్చినవి

తలసరిని లెక్కవేస్తే బొంబాయిలో 3-15-6 (హెచ్చు) సి పి 1-5-6 (తక్కువ)చెల్లించబడుతున్నది పశ్చిమ బెంగాలులో 2-10-9 తదితర రాష్ట్రాలలో మొత్తంమీదు 1 8-0 చొప్పున ఆదాయంపన్ను చెల్లించబడుతున్నది

ఆదాయం పన్ను విధించానికి గాను. వ్యక్తుల. కుటుంబాల కంపెనీల ఆదాయాలను రెండు రకాలుగా విభజించి లెక్క వేస్తారు ఒకటి కష్టపడి సంపాదించిన ఆదాయం రెండోది నాలు రోజు వేతనాలు స్థిరదు ఫీజులు వగైరాలు దాని కింద చేరతవి దీని మీద తక్కువ రేటు వసూలు చేస్తారు రెండు: కష్టపడి సంపాదించని సొమ్ము ఎప్పేట్ల మీద వచ్చే ఆదాయం కంపెనీల డివిడెండ్లు వగైరాలు దీనిమీద మరొక రకం రేటు వసూలు చేస్తారు నమిష్టి హిందూ కుటుంబం ఆస్తిమీద వచ్చే ఆదాయానికి మరొక రేటు వుంటుంది.

భూమిశిస్తు

భూమిశిస్తువల్ల వచ్చే ఆదాయం ఒకప్పుడు రాష్ట్రప్రభుత్వాల ఆదాయానికి ఆయువుపట్టుగా వుండేది కాని ఈ నాడు దీని ప్రాధాన్యతలేకుండా పోయింది దేశంలో వ్యవసాయ పరిస్థితి అధోగతికి రావడమే దీనికి కారణం

దీనివల్ల మద్రాసులో అయిదుకోట్ల 30 లక్షలు. బొంబాయిలో నాలుగుకోట్లు యు పి లో ఆరుకోట్ల 80 లక్షలు. సి పి లో మూడున్నర కోట్లు వస్తున్నది.

తలసరిని లెక్కవేస్తే ఒరిస్సాలో 0-13-5 అస్సాంలో 3-0-3; మద్రాసులో 1-12-3. యు పి లో 1-13 0; పశ్చిమబెంగాలులో 1-14 11. బొంబాయిలో 1-7-1 పంజాబులో 1-6-0. సి పి లో 1 6-10. బీహారులో 0-12 6 ఈ పన్ను చెల్లించబడుతున్నది

ఇన్నీరకాల పన్నులకింద మన రాష్ట్రప్రభుత్వం తలసరిని మనవద్ద సాలీనా 10-5-7 వసూలు చేసి 10-5-5 ఖర్చుచేస్తుందని నిపుణులు అంచనా వేశారు

తలసరిని మనదగిర వసూలుచేసే మొత్తాలు:- భూమిశిస్తు ఎకరాకు 1-12 0; అమ్మకంపన్ను 2-5-0; మోటారుపన్ను 0-5-7; స్టాంపుడ్యూటీ 0-13 0; రిజిస్ట్రేషన్ ఫీ 0-2-7 ఇరిగేషన్ (ఎకరాకు) 2-3-6; విద్యుచ్ఛక్తి 0 3-3;

తలసరిని మనకింద ఖర్చుచేసే మొత్తాలు:—

సెక్యూరిటీ సర్వీసులు (శాంతిభద్రతలకు) రు 2 11-4. సాంఘిక సర్వీసులు 2 6 ౧; విద్య 1-11-11 మెడికల్ సహాయం 0-7-౼ ప్రజారోగ్యం 0-3-0; అభివృద్ధి సర్వీసులు 2-8-0; వ్యవసాయం ఎకరాకు 0-1 3; పశుసంపద 1-12-10; పరిశ్రమలు 0-7-7; సివిల్ వర్క్సు 1-5-3

ఈ అంకెలనుబట్టి మన ప్రభుత్వాల ఆర్థిక వ్యవస్థ ఎంత వెనకబడివుందో దానివల్ల మనకు కలిగేల ప్రయోజనం ఏమిటో సులభంగా గ్రహించవచ్చు

—నరసింహారావు

ఎమ్. ఎస్. ఎమ్ రైల్వే పనివారల మహాసభ

కార్మికులకు వసతి, కడుపునిండే తిండి సమకూర్చాలని

శ్రీ గురుస్వామిగారి ఉద్ఘాటన

మద్రాసు. అక్టోబర్ 27—

కార్మికులకు నేడు ముఖ్యంగా కావలసింది తినతిండి తల దాచుకొనేందుకు వసతి ప్రభుత్వం ఈ రెండింటినీ సమకూర్చ నంతవరకు కార్మిక లోకంలో అశాంతి తగ్గకపోగా నానాటికి తీవ్రతరమౌతుంది 'అఖిల ఇండియా రైల్వే పనివారల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. గురుస్వామిగారు నేటిసాయంకాలం యిక్కడ ఎమ్ ఎస్ ఎమ్ రైల్వే పనివారల సంఘం 23 వ వార్షిక సభకు అధ్యక్షత వహించిన సందర్భంలో వక్కాణించారు

ఇండియా ప్రభుత్వం తలపెట్టిన కార్మిక వ్యవహారాల బిలు ట్రేడ్ యూనియన్ల బిల్లు కార్మికోద్యమంపై దెబ్బతీస్తవని పేర్కొన్నారు కార్మికులు సంఘటితులై రానున్న విషమ పరిసితులను ఎదుర్కొనడానికి సంసిద్ధులు కావాలని ఉపోద్ఘాటించారు

నువ్వుల సాగు తగ్గుదల

మద్రాసు అక్టోబర్ 28—

ఈ సంవత్సరం చెన్నరాష్ట్రంలో నువ్వు పంట తగ్గిపోయిందని వివరిస్తూ మద్రాసు ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది

ఈ సంవత్సరం సెప్టెంబర్ 25 వ తేదీ నాటికి 3 94 700 ఎకరాలలో మాత్రమే నువ్వు సాగయిందని గత సంవత్సరం 4 48 300 ఎకరాలలో సాగయిందని ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు లేకపోవడమే దీనికి కారణమని కూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది

అయితే పశ్చిమ గోదావరి. అనంతపురం తిరునెల్వేలి జిల్లాలలో వెనుటికంటె ఎక్కువ సాగయిందని కృష్ణా నెల్లూరు చెంగల్పట్టు చిత్తూరు ఉత్తరార్కాటు సేలం కోయంబత్తూరు మధుర జిల్లాలలో వర్షాభావంవల్ల పంట తగ్గిపోయింది

గ్రహస్థితి:

కన్యలో శని. కేతువు; తులలో సూర్య. బుధ శుక్రులు. ధనుస్సులో కుజుడు. కుంభంలో గురువు. మీనంలో రాహువు. చంద్రుడు వృషభ మిథున. కటక. సింహాలలో.

• • •

బంగారంధర ఈ వారం మొదటి మూడు రోజులు మందీలో వుంటుంది చివరమూడురోజులలో ముందుకన్నా కొంత తేజీవస్తుంది

• • •

వేరుశెనగపప్పుధర గతవారంకన్నా కొంచెం తగ్గి వారం చివరరోజులలో పెరుగుతుంది నూనెధర నిలకడగా వుంటుంది

[అక్టోబరు 29 వ తేదీ ఆదివారంనుండి నవంబరు 4 వ తేదీ శనివారంవరకు]

మేషం [అశ్విని భరణి కృత్తిక 1 వ.పా]

డబ్బు వృత్తి ఉద్యోగం మొదలయిన అన్ని విషయాలలోనూ ఈ వారం చాలా ప్రోత్సాహకరంగానే కనబడుతుంది మామూలు సౌఖ్యాలకు. హంగులకు లోపంవుండదు బంధు. మిత్రుల తృప్తికోసం ఖర్చులుకూడా బాగానే అవుతవి ఈ విధంగా హాయిగా కాలక్షేపం కావడంచూచి సహించని కొందరు ప్రతిఅడుగునా యేవో ఆటంకాలు చిక్కులు కలిగిస్తూ పోతూవుంటారు వాటిని విజ్ఞతతో నివారించుకోవటం మీ కర్తవ్యం అతి కొద్దిరోజులలోనే మంచిరోజులు చూడగలరు కుటుంబంలో అనారోగ్యాలు కలతలు మొదలయిన అశాంతి వాతావరణం చెలరేగుతుంది కోర్టు వ్యవహారాలలో ధనహాని ప్రతికూలత కనబడవచ్చు ప్రయాణాలలో హెచ్చరికగా ఉండాలి 1 2 3 లలో శుభవార్త మిత్రులవల్ల మనశ్శాంతి

వృషభం [కృత్తిక 2, 3, 4 పా. రోహిణి. మృగశిర 1, 2 పాదాలు]

కార్యభారంలో చాలా శ్రమగా వుంటుంది యే పనిని గురించి యే ఆలోచన తలపెట్టినా. దానికి వెంటనే విఘ్నకు లక్షణాలు కనబడుతూ వస్తవి అందువల్ల మనఃస్థిమితం తగ్గుతుంది దేహారోగ్యం బాగుండదు కుటుంబంలో భార్యాపిల్లల మూలంగా కూడా అశాంతిగానే వుంటుంది డబ్బు ఆదాయం అంత తృప్తికరంగా ఉండదు వృత్తి ఉద్యోగాలలో అల్పపు మనుష్యులవల్ల ఇబ్బందులు వస్తవి ఈ వారం ఆరంభంలో త్రిప్పట ఎక్కువ అనుకొన్న పని యేదీ నెరవేరదు కోర్టు వ్యవహారాలలో అనుకూలత తక్కువ స్పెక్యులేషన్ వ్యాపారంలో దిగరాదు అపులుగా వుంటున్న వారితో విరోధం యేర్పడవచ్చు 30, 31, 1 లో ప్రయాణాలు. కొద్ది డబ్బురాబడి అధికారులవల్ల ధైర్యం

మిథునం [మృగశిర 3, 4, పా ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు]

ఈ వారం గ్రహబలం అంతతృప్తికరంగా ఉన్నట్టు తోచదు ప్రతివారూ మీ వల కార్యార్థులే ఉపయోగం పొందినప్పటికీ మి ఎడ అసంతృప్తిగా చూసారు వ్యసనంలో వ్యతిరేకులు యెక్కువమంది యేర్పడతారు ఒకరిద్దరు స్నేహితులు మాత్రం మీకు ధైర్యం కలిగించి సమయానికి తగినట్లు సాయంచేస్తారు ఒక బంధువు మీకు అనుకూలంగా కనబడుతూనే అపకారంచేస్తాడు వారం ఆరంభంలో డబ్బు ఇబ్బంది కనబడినా రెండు. మూడురోజుల తరువాత ధారాళంగా అవసరమయినంతడబ్బు చేతికి అందుతుంది. పుణ్య

కర్కాటకం [పునర్వసు 4 పా. పుష్యమి. ఆశ్లేష]

కార్యాలు నెరవేరుతవి వ్యాపార ఉద్యోగాలలో సాధారణమైన అభివృద్ధి ఉంటుంది 2 3 లలో కలహ ప్రసంగాలు; అనారోగ్యం; పెద్దగాలాభం, ఖర్చు

ఈ వారం అనవసరంగా ఆత్రంతో అసాధ్యమైన పనులకై ప్రయత్నించి, యేదయినా చిక్కు కలిగితే చికాకు పడటం మంచిదికాదు పెద్ద లాభాలను ఆశించి చేసిన ప్రయత్నాలలో అకస్మాత్తుగా చిక్కులు యేర్పడగలవు అప్పులలోనే శత్రువులు యేర్పడుతారు మనస్సు ధైర్యం నెమ్మదుతుంది ఈ వారం ప్రయాణాలు త్రిప్పట యెక్కువ. కార్యానుకూలత ఉండదు డబ్బు యిబ్బందులు కూడా యెక్కువగానే ఉంటవి ఇష్టమన్నవారి చేతినుంచి సమయానికి డబ్బు అందదు ఈ చిక్కుల మూలంగా శుభ సంతోష కార్యాలకు యిబ్బంది యేర్పడుతుంది స్థిరాస్తి కొనటం నగలు కొనటం మొదలయిన ఆలోచనలు నెరవేరవు వ్యాపార వృత్తులలో అనుకూలం తక్కువ 29 30, 31లలో త్రిప్పట యెక్కువ. అనారోగ్యం. యితరులవల్ల వంచన

సింహం: [మఘ పుబ్బ ఉత్తర 1 పా]

మీ ఆలోచనలకు అవసరమయిన మనుష్య సహాయం డబ్బు సరఫరా ఉంటే యీ వారం యెంతో లాభం రావచ్చుకాని ప్రస్తుతం ఉన్న గ్రహసంచారస్థితి అందుకు చాలా వ్యతిరేకంగా ఉండటంవల మీ పట్ల పరిపూర్తమైన ఆదరాభిమానాలు కలవారివల్ల కూడా మీకు సాయం జరగదు చేతిలో ఉన్న డబ్బు ఎలుకుబడి కూడా సమయానికి అక్కరకురావు విచిత్రమయిన ఆటంకాలు యేర్పడుతవి కుటుంబంలో యెంత డబ్బుఎచ్చినా చాలదు తప్పనిసరి పుణ్య కార్యాలు కొన్ని నెరవేరుతవి కొంతకాలం తరువాత చేతికిరాగల కొద్ది ధనలాభం ఒకటి యేర్పడుతుంది విలాసాలకు వినోదాలకు యిది కాలంకాదు నగలు వస్త్రాలు మొదలైనవి కొనలేరు కోర్టు వ్యవహారాలలో అతి ప్రయాసమిన అనుకూలత కలిగే సూచనలున్నవి కుటుంబంలో శాంతి వుండదు 31,1 2, లలో ప్రయాణాలు అధికారులవల్ల శుభవార్త కొద్ది డబ్బురాబడి

కన్య [ఉత్తర 2 3, 4 పా హస్త చిత్త 1 2 పా]

ప్రతి రోజూ కొంత అసంతృప్తికర సంఘటనతోనే కాలం గడుస్తుంది ఆరోగ్యం బాగుండదు ఏ పనీ ఉత్సాహంతో ధైర్యంతో చేయలేరు కాని మీ కెంతగా ఇష్టం లక పోయినా యింటిలో కొన్ని సంతోష కార్యాలవంటివి నెరవేరి అందు మూలంగా ధన వ్యయం అవుతుంది బంధువులలో ఒకరు విరోధిస్తారు. దూర ప్రయాణాలు ఈ వారం నెరవేరటం కష్టం కుటుంబంలో సౌమ్యత శాంతి తక్కువ మీ పరిస్థితి యిలా ఉంటే చిక్కులలో వున్న బంధువు ఒకరు మీ నెత్తినపడతారు ఉద్యోగ వ్యాపారాలలో కాస్త అనుకూలత కలగబోతూ ఉంటే కూడా వుండేవారే ఒకరు దానిని భంగ పరుస్తారు 1 2. 3 లలో అతి శ్రమ మీద ధన లాభం కుటుంబంలో మితిమీరిన ఖర్చులు చిన్న ప్రయాణాలు

తుల [చిత్త 3 4 పా స్వాతి విశాఖ 1 2, 3 పా]

ఈ వారం అంత అనుకూలమయినదికాదు ప్రతిపనీ ఆలస్యం అవుతుంది ఉపయోగంలేని త్రిప్పట ఖర్చులూ అధికం బంధువర్గంలోని వారివల్ల మనస్సుకు అశాంతి యేర్పడతుంది పిల్లల ఆరోగ్యంకూడా బాగుండదు రేసు దట్టా వ్యాపారంవంటి సాహసవృత్తులలో దిగితే అనుకూలం వుండదు ప్రయాణాలు సాగుతవి కాని పనులు నెరవేరడం జరగదు వృత్తి ఉద్యోగాలలో యీ వారం స్థిమితం తక్కువ ఒకరోజు అతి ఉత్సాహం మరొకరోజు అతి నిరుత్సాహం కోర్టు వ్యవహారాలలో అనుకూలం కలిగే సూచనలు తెలుస్తవి 29 30, 31 లలో వృత్తిలో గౌరవ లాభాలు. పుణ్యకార్యాలు; నగలు. వస్త్రాలు లాభం

వృశ్చికం [విశాఖ 4 పా అనూరాధ, జ్యేష్ఠ]

కొందరు మిమ్ములను రెచ్చగొట్టి వివాదాలకు. వ్యవహారాలకు దించడానికి ప్రయత్నించవచ్చు మీరు కోపం తగ్గించుకొని సావ్యమయినంతవరకు వ్యవహారాలు చక్కారే ప్రయత్నం చూడండి యీ వారం డబ్బు ఖర్చు బాగానే అవుతుంది అయినా దానివలని మంచితనం యేమీ కనబడదు ప్రయాణాలలో చాలా జాగ్రత్తగా వుండాలి దేహారోగ్యం కూడా సరిగా ఉండదు సిరాస్తి కొనటం మొదలైన భారమయిన పనులు యీ వారం పైన పెట్టుకొనవద్దు పిల్లల వల వ్యయం ప్రయాన అధికం వ్యాపార ఉద్యోగాలలో ముందున్నంత అనుకూలం ఉండదు స్థానం మార్పులు రాగల అవకాశాలున్నవి 30 31 1 లలో ప్రయాణాలు అనారోగ్యం ప్రయోజనంలేని సాహసం

ధనుస్సు [మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1 పా]

ఈ వారం కూడా గ్రహబలం బాగానే ఉంది ప్రతిపని మీరు అనుకొన్నట్లుగా నెరవేరుతుంది బుద్ధిసుఖుడనం బాగా వుంటుంది బంధు మిత్రులతో హాయిగా కాలక్షేపం జరుగుతుంది ఈ వారం డబ్బు ఖర్చు మామూలుకన్నా యెక్కువగానే అయినా అనుకొన్న ప్రకారం తృప్తికరంగా అవుతుంది సునసుకు బాధపుండదు వృత్తి ఉద్యోగాలలో మరొక మెట్టు పైకిపోయే అవకాశాలు కంట ముందర కనబడుతూ ఉన్నా ఆటంకాలున్నూ యేర్పడతవి ఈ వారం పుణ్యకార్యాలు నెరవేరుతవి స్థిరాస్తి కొనడం నగలు కొనడం మొదలయిన ప్రయత్నాలు నెరవేరగల సూచనలు కూడా ఉన్నవి ఇతరులవల్ల రావలసిఉన్న డబ్బు సులభంగా చేతికి వస్తుంది 30 31 2 3 లలో ప్రయాణాలు డబ్బురాబడి మిత్రులతో ఆనందం

మకరం [ఉత్తరాషాఢ 2, 3,4, పా శ్రవణం ధనిష్ఠ, 1, 2 పా]

గడచిన రోజులకన్నా మంచిరోజులు ముందు చాలావరకలో రాగలవనే ఆశలు అవకాశాలు కనబడుతవి డబ్బు విషయంలో యినివరకున్నంత యిబ్బందిఉండదు ఈ వారంలో అతిముఖ్యమయిన ప్రయాణం ఒకటి నెరవేరుతుంది యంత్రాలు వాహనాలు మొదలయినవాటివల్ల ఈవారండబ్బు ఖర్చుఅవుతుంది ఆ పైవరంలో ఒకరితోసంబంధం తెగిపోయే సూచనలున్నవి. పొత్తికదుపు భాగంలో దారుణమయిన బాధకలిగే సూచనఉంది కాబట్టి ముందుముందే తగుజాగ్రత్త తీసుకొనండి ఉద్యోగ వృత్తులలో స్థానం మార్పులతో కూడిన అభివృద్ధి వస్తుంది 3 4 లో కుటుంబంలో అశాంతి త్రిప్పట వృత్తి విషయమై మంచివార్తలువినడం

కుంభం [ధనిష్ఠ 3, 4 పా, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పాదాలు]

మీరు మీ ఆస్తుల-విషయమై యెంతశ్రద్ధ, ఆదరం చూపుతున్నా ఎప్పటికప్పుడు ఏవోకొన్ని కొత్త చిక్కులు తలయెత్తుతూ వుండడంవల్ల అశాంతి ఎక్కువ యెంతకని ఓర్పువహించడం ఉపయోగానికి రానిఖర్చులున్నూ యెక్కువే శుభకార్యపు ఆలోచనలు దగరకు అనుకూలంగా వస్తున్నట్లే కనబడుతూ, ఆలస్యం అవుతవి వృత్తి ఉద్యోగలలో యీ వారం కొంత అనుకూలంగానే వుంటుంది ఆదాయంమాట యెట్లావున్నా కార్యతలు గౌరవం పెరుగుతవి కోరుకచేసే వ్యవహారాలలో ధనం యెక్కువగా ఖర్చయినా అనుకూలత కలుగుతుంది వారం రెండవభాగంలో నగలు మొదలయినవి కొనగలరు 2 3 లో అజీర్తిదోషం స్వంతవారితో కలతలు. అశాంతి సాధు వక్తుల సహవాసం

మీనం [పూర్వాభాద్ర 4 పా ఉత్తరాభాద్ర రేవతి]

ఈ వారం కుటుంబంలో అశాంతి యెక్కువ తరచు ఇంట్లో ఎవరో ఒకరు అనారోగ్యంతో బాధపడుతూ ఉంటారు ధనం విశేషంగా ఖర్చవుతుంది అప్పులతో ప్రతి చిన్నవిషయంలోనూ తగాదావస్తుంది. వృత్తిలో కొంత బాగున్నట్లు కనబడుతుంది. కాని తగినంతస్థిమితం చిక్కదు ఉద్యోగంలో పెరుగుదల తప్పకవస్తుంది కోర్టు వ్యవహారాలలో యీ వారం యెక్కువ అనుకూలం లేదు స్థిరాస్తి దానివల్ల ఆదాయలాభాలు పెరిగే సూచనలున్నవి వారం మధ్యకాలంలో విలువయిన వస్తువులు పోయే సూచనలు కనబడుతున్నా మీ జాగ్రత్తవల్ల కాపాడుకోవచ్చు ఎదురుచూస్తున్న శుభవార్తరాను 1 2 3లో పుణ్యకార్యాలు విలాస వినోదాలు మనశ్శాంతి

—నామాల సుబ్బరాయశాస్త్రి.

147. మింట్‌స్ట్రీట్. మద్రాసు.



అందమునకు

వర్చస్సునకును

రవి ట్రాన్స్పరెంటు గ్లిజరైన్ సోప్ వాడండి

సోల్ ఏజెంట్లు

THE NEW STAR & CO Tondiarpet (No 6 Bus Terminus) MADRAS-21

విజయ కమ్మర్షియల్ బ్యాంకు లిమిటెడ్

హెడ్డాఫీసు. —విజయవాడ

బ్రాంచీలు —గవర్నరుపేట [విజయవాడ] నూజివీడు, మంగళగిరి. కొవ్వూరు ఏలూరు తణుకు తెనాలి.

సేవింగ్స్ డిపాజిట్లు

వందరూపాయలకుపైన ఎంత మొత్తమైననూ వడ్డీకి అంగీకరించబడును

సం॥నకు నూటికి రు 4—0—0 యివ్వబడును

రు. 10,000 లు అంతకుపైన మొత్తములకు ప్రత్యేక రేట్లు యివ్వబడును.

యం. సూర్యనారాయణ,

మేనేజింగ్ డైరెక్టరు

40 ... 1-8-0

లోహాభ్రక సింధూర ...తో ... భస్మములతో తయారు చేయబడిది

ఈ లేహ్యము. స్త్రీ పురుషాదుల సమస్త సుఖవ్యాధులవలన కలుగు బాధలను శరీరమున బయలుదేరు పొడలు (మచ్చలు) మరియు మూత్రముతో గలసిపోయెడి ఉదకమేహము మొదలగు 20 మేహములను 18 కుష్ఠువులను స్త్రీల బహుకాల కుసుమ, మూఢగర్భము, నష్ట సంతానము గర్భవిచ్ఛిత్తు జన్మించిన శిశువు 4 మాసములు మొదలు 4 సంవత్సరములలోపల నష్టపోవుట ఇట్టి దోషము లన్నిటినిమాన్పి చక్కని సంతానములు కలుగజేయును ఈ లేహ్యము జీవితాశ వదలుకొనిన రోగులు సేవించి పూర్ణారోగ్యమును పొందియున్నారు

మా బ్రాంచి ఆఫీసులు లేనిచోట్ల బ్రాంచీలు యివ్వబడును.

శ్రీ భుజంగరావు వైద్యశాల

హెడాఫీసు తాళ్ళరేవు తూ॥ గోదావరి.



నరములు దుర్బలత్వము పోగొట్టుటకు

శుక్రశక్తి ఉత్సాహము బలము శక్తి. వీర్యము ధర పెద్దసైజు రు 6 చిన్నసైజు 4/- వి పి 0-14-0

ఆని రకముల ఆయుర్వేద మందులు లభించును

DACCA OUSHADHALAY LTD (A M)
56 C Beadon St Calcutta-,

ఆంధ్ర దత్తమండలాలకు సోల్ ఏజెంట్లు:— మెస్సర్సు శాస్త్రి డిస్పెన్సరి-టంకురోడ్డు. వెల్లూరు.

ఏజెంట్లు:— మెస్సర్సు ధనలక్ష్మి అండ్ కంపెనీ తెనాలి

రిజిస్టర్డు అనాస ఆముదము రిజిస్టర్డు

రిజిస్టర్డు పేటెంట్ నెం 108076 రు)

అనేక మూలికలుచేర్చి తయారుచేయబడినది

చంటిబిడ్డలకు దీనిని ప్రతిదినము పుట్టిననాటినుండి వాడినచో. దగ్గు. ఉబ్బసము కడుపుకోని బల్లలు ఉదరము అజీర్ణము. మున్నగు సమస్త అనాస వ్యాధులు పోవుటయేగాక రాకుండ కాపాడును

నకిలీలనుచూచి మోసపోవద్దు

వర్తకులకు వైద్యులకు మంచి కమిషన్ యివ్వబడును

వైద్యశాస్త్రి రఘుపతి సత్యనారాయణ శర్మ అండ్ సన్స్,

వైద్యవిద్వాన్ వెంకట సూర్యనారాయణ శర్మ,

శ్రీ శర్మద వైద్యశాల, శ్రీకాకుళము

కొచ్చిన్ రేవుకు 40 వేల టన్నుల బియ్యం చేరిందట

త్వరలో మరి కొంతసరుకు రాగలదని రాష్ట్ర ఆహార సలహా సంఘసభలో శ్రీ తిరుమలరావుగారి ప్రకటన

మద్రాసు, అక్టోబర్ 28—

ప్రస్తుతం 40,000 టన్నుల బియ్యం కొచ్చిన్ రేవుకు చేరివుందనీ థాయిలాండ్, బర్మా, ఈజిప్టు దేశాలనుంచి మరికొంత బియ్యం త్వరలో రాగలవని భావిస్తున్నామనీ నిన్న పునయం సమావేశమైన చెన్నరాష్ట్ర ఆహారవిషయక సలహాసంఘసభలో ఇండియా ఆహారశాఖ డిప్యూటీమంత్రి శ్రీ యం తిరుమలరావుగారు ప్రకటించారు

ఈ సమావేశానికి ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజా అధ్యక్షత వహించారు రాష్ట్రంలో ప్రస్తుత ఆహార పరిస్థితిని సమగ్రంగా చర్చించిన పిమ్మట ఇప్పటి గడ్డు పరిస్థితిని పరిష్కరించదగు మార్గాలను గురించి, ఇతోధికోత్పత్తికి తీసుకోదగిన చర్యలను గురించి సభ్యులు కొన్ని సూచనలు చేశారు.

రాష్ట్రంలో నీటి పారుదల సౌకర్యాలను పెంపొందించడానికి ప్రభుత్వం చేస్తున్న కృషిని సభ్యులు ప్రశంసించారు. ఎప్పటా కృష్ణా గోదావరులవంటి జీవనదుల జలాన్ని సద్వినియోగం చేసుకోగలిగేవరకు ఈ కృషి సమగ్రం కానేరదని సూచించారు. రామపాదసాగర ప్రాజెక్టు కృష్ణా పెన్నార్ ప్రాజెక్టు ప్రణాళికలు త్వరలో అమలు జరపాలని కోరారు.

గ్రామ ప్రాంతాలలో రేషనింగ్ కొనసాగించే విషయంలో సభ్యులు భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చారు

రసాయనకపు ఎరువుల వినియోగంలో రైతులు చాలా ఉత్సాహం ప్రదర్శించినందున వాటి సంపకం ఎక్కువ చేయాలని సూచించబడింది

అధికోత్పత్తి ప్రణాళికలు జయప్రదమైనందుకు శ్రీ యస్ వి రామమూర్తిగారు అభినందనలు తెలిపారు అధికాహారోత్పత్తి ఉద్యమం ప్రజలలో నూతనోత్సాహాన్ని ఆసక్తిని రేకెత్తించిందనీ, ఈ ఉద్యమం లేకపోతే పరిస్థితులు మరింత అధ్వాన్నంగా వుండేవనీ శ్రీ రామమూర్తిగారు పేర్కొన్నారు

పిమ్మట ఇండియా ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు ప్రసంగిస్తూ, చెన్నరాష్ట్ర ఆహార పరిస్థితి ప్రమాదకరంగా వుందనే అంశం ఇండియా ప్రభుత్వానికి తెలిసే వుందని చెప్పారు ప్రస్తుతం 40 000 టన్నుల బియ్యం కొచ్చిన్ రేవుకు చేరిందనీ బర్మా, సయాం ఈజిప్టుల నుండి త్వరలో మరికొంత బియ్యం రాగలదని భావిస్తున్నామని ఆయన సభలో ప్రకటించారు ఇప్పుడు వచ్చిన సరుకు నాసిరకంగావుందనీ ధర కూడా సరసంగా వుందనీ తెలిపారు

ఏమైనా దేశంలో ఆహారంకొరత ఎక్కువకాలం వుండబోదని కేంద్రప్రభుత్వం రాష్ట్రప్రభుత్వాలు కూడా ఈ సమస్య పరిష్కరించడానికి సకల ప్రయత్నాలు చేస్తున్నాయనీ శ్రీ తిరుమలరావుగారు వివరించారు.

అంతట సమావేశం విరమించబడింది తిరిగి మధ్యాహ్నం 2.30 గంటలకు సమావేశం జరుగుతుంది

ధాన్య సేకరణలో పాలేళ్ల అవసరాల అంచనా

కలెక్టర్ల సమావేశంలో చర్చ

మద్రాసు అక్టోబర్ 27—

రాష్ట్రంలో రైతులవద్ద పనిచేసే పాలేళ్ల జీతగాళ్లకు అవసరమైన ధాన్యాన్ని మినహాయించి మిగులు ధాన్యాన్ని నిర్ణయించేప్పుడు వారికివ్వవలసిన వేసే సొక్కాలను సరిగా అంచనా వెయ్యడం అవసరమని గత రెండు దినాలుగా ఇక్కడ సమావేశమవుతున్న కలెక్టర్లు వివిశేషన్లలయి కాళ అభిప్రాయం అంగీకరించారు

అయితే రైతుకు ఎంతమంది పాలేర్లు కావాలో కలెక్టరు ఖచ్చితంగా చెప్పలేకపోయారు. కాని వచ్చే కోతలకు ముందుగానే ఈసంగతిని నిరాంతంగా తేల్చాలనికూడా ఈ సమావేశంలో అంగీకరించబడింది

మిగులు జిల్లాలలో సైతం రేషనింగ్ అమలు జరపడాన్ని గురించి కలెక్టర్ల అభిప్రాయాలను తెలుసుకోవడంకోసం చర్చ జరిగింది

మిగులు జిల్లాలలో రేషనింగ్‌ను అమలుజరిపే టట్లయితే అక్కడి ప్రజలకు ఆహారధాన్యాలు తప్పక లభ్యంకాగలవనే హామీయేలేకుండా ప్రజల అవసరాలకుపోను మిగతాధాన్యంఅంతా సేకరించడానికి అవకాశం కలుగగలదని ఒక వర్గంవారు భావిస్తూఉండగా ఈ జిల్లాలలో రేషనింగ్‌ను అమలుజరపడం సాధ్యంకాదని, ధాన్య సేకరణకు అది తోడ్పడకపోగా విఘాతంగాకూడా దిని పరిణమించగలదని మరికొందరు అభిప్రాయ పడ్డారు.

ఈ విషయమై రాష్ట్ర ఆహార సలహాసంఘం అభిప్రాయాలను తెలుసుకొని ప్రభుత్వమే ఒక నిర్ణయం చేయాలని నిర్ణయించబడింది

అంతట ప్రభుత్వ వాణిజ్యసంఘం సలహా ప్రకారం మిగులు జిల్లాలలో ధాన్యపు గాదెల నిర్మాణాన్నిగురించి చర్చించారు

"ఈ సందర్భంలో తరుగు జిల్లాలలో సైతం చిన్నచిన్న ధాన్యపుకొటలు నిర్మించడంకూడా అవసరమని వీరు అభిప్రాయపడ్డారు సాధ్యమైనంతవరకు ధాన్యపు వర్తకులకు తదితరులకు ఈ విషయమై ప్రభుత్వమే తగు సహాయం చెయ్యవలెనని ఇతరు లెవ్వరూ ముందుకు రాకపోతే ప్రభుత్వమే వారికి సహాయం చెయ్యవలెననికూడా వీరు సిఫారసు చేశారు

ఇంక ధాన్యం జొన్నలు ఎంతెంత సేకరించవలెనో గరిష్ఠ ప్రమాణం నిర్ణయించినాఅది తాత్కాలికమే కాగలదని, దీనిని కోతలకాలంలో తిరిగి పరిశీలించవలసివున్నదని వారు అభిప్రాయపడ్డారు

ఈ ఏడాది రెండు లక్షల టన్నుల జొన్నలను సేకరించవలదామని సివిల్ సప్లయిశాఖఅధికారులు సూచించగా ఇప్పుడప్పుడే ఈ గరిష్ఠ ప్రమాణం నిర్ణయించబోవడం వాస్యంకాదని కలెక్టర్లు అభిప్రాయపడ్డారు

ఆ తరువాత ధాన్యసేకరణ, మొత్తం పంటలాబడి అంచనాలను లెక్కకట్టే పద్ధతినిగురించి ఈ సమావేశంలో చర్చించబడింది

ఇన్‌ఫార్మల్ రేషనింగ్

రద్దుచేయాలనే అభిప్రాయం ప్రజలలో బలపడుతున్న సూచనలు కలవని ముఖ్యమంత్రి ప్రకటన

మద్రాసు అక్టోబర్ 28—

నిన్న సెక్రటేరియట్‌లో జరిగిన చెన్నరాష్ట్ర ఆహార సలహాసంఘం నాలవ సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ కుమారస్వామిరాజా ప్రసంగిస్తూ గ్రామ ప్రాంతాలలో ఇన్‌ఫార్మల్ రేషనింగు వివరమైనందున దానిని రద్దు చేయాలనే అభిప్రాయం ప్రజలలో బలపడుతున్నట్లు కన్పించుచున్నదని. ఇతోధిక ధాన్యసేకరణ వల్ల కూడా ప్రభుత్వంఎడల అసంతృప్తి దురభిప్రాయం పెంపొందుతున్నట్లు వివిధ ప్రాంతాలలో తాము పర్యటించిన సందర్భంలో విదేదించబడింది. పెద్దపట్టణాలకుమాత్రం రేషనింగు పరిమితం చేస్తే ధాన్యసేకరణ అవసరంకూడా వుండదని కొందరు సూచించారని తెలిపారు. ఈ సమస్య చాలా వివాదాస్పదమైనదని, పైగా గ్రామ ప్రాంతాలలో రేషనింగు రద్దు చేయడమనేది గడచిన ఆగస్టులో ఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశ నిర్ణయాలకు విరుద్ధమని చెప్పారు

పిమ్మట సభ్యులకు అందజేయబడిన నివేదికలోని ముఖ్యాంశాలను వివరించి సభ్యులు గ్రామ ప్రాంతాలలో తమకుగల అనుభవం దృష్ట్యా ప్రస్తుత క్లిష్టపరిస్థితులను సమగ్రంగా చర్చించి తగిన సలహాలు యివ్వాలని కోరారు. లోగడ 1947లో రేషనింగు ఎత్తివేసినప్పటి అనుభవాన్ని సభ్యులు దృష్టిలో వుంచుకోవాలన్నారు

ముఖ్యమంత్రి ప్రసంగం ముగిసినపిమ్మట రేషనింగు అమలుజరుగుతున్న విధానాన్ని ముఖ్యంగా గ్రామ ప్రాంతాల రేషనింగ్‌ను గురించి సభ్యులు చర్చించారు. రేషన్‌డిపోలద్వారా సంయుత్‌యిబడే ఆహార ధాన్యాల నాణ్యతను గురించి ప్రస్తుతస్థితిని నివారించి ఆహార ధాన్యాల ఉత్పత్తిని అధికం చేసేనిమిత్తం తీసుకోదగిన చర్యలను గురించి సమావేశంలో చర్చించారు

కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రానికి వెంటనే ఇతోధికంగా ఆహారధాన్యాలను కేటాయించి తోడ్పడవలసిన ఆగత్యాన్ని గురించి పలువురు సభ్యులు నొక్కి చెప్పారు

నిన్నటి సమావేశానికి పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ యం భక్తవత్సలం ఆహారశాఖమంత్రి మిస్టర్ రోచ్ విక్టోరియా వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఎ బి షెట్టి, రెవెన్యూ మంత్రి శ్రీ హెచ్ సీతారామరెడ్డి ఆహార వ్యవసాయశాఖల అధికారులు హాజరైనారు సలహాసంఘ సభ్యులు మొత్తం 43 మందికి 42 మంది సమావేశంలో పాల్గొన్నారు

రైలుకిందపడి ఎరువులకాపరి మరణం

మధిర అక్టోబర్ 26—

నిన్నసాయంత్రం విజయవాడకు పోయే (2) పాసెంజర్ బండి క్రింద పుల్లప్ప అనే ఎరువుల కాపరి (వయస్సు 1) సంవత్సరాలు), ప్రమాదవశాత్తుపడి మరణించాడు.

రాజకీయ బాధితులకు భూముల మంజూరు

డిసెంబరు ఆఖరులోగా కార్యక్రమం పూర్తిచెయ్యవలసిందిగా గుంటూరుజిల్లామహాసభ అభ్యర్థన

గుంటూరు అక్టోబర్ 17—

గుంటూరు జిల్లా రాజకీయ బాధితుల మహాసభ ఇటీవల గుంటూరు తాలూకా కాంగ్రెస్ కార్యాలయంలో శ్రీ బాచిన సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగింది జిల్లాలోని వివిధ తాలూకాల నుంచి రాజకీయ బాధితులు సమావేశానికి హాజరైనారు రాజకీయ బాధితులకు భూములను మంజూరు చెయ్యడంలో ప్రభుత్వం విలంబన చేస్తున్నందుకు శ్రీ సుబ్బారావుగారు విమర్శించారు. బాధితులకు భూములను మంజూరుచెయ్యడం విషయమై సలహాలివ్వడంలోను దరఖాస్తులు తీసుకోడంలోను సలహాసంఘంవారు పార్టీ తత్వాన్ని అవలంబిస్తున్నారని శ్రీ సుబ్బారావుగారు ఆక్షేపించారు

1947 సంవత్సరంలో జరిగిన రాష్ట్రమహాసభలో చెయ్యబడ్డ తీర్మానాన్ని పునరుద్ఘాటిస్తూ డిసెంబరు నెలాఖరులోగా భూముల మంజూరు కార్యక్రమాన్ని పూర్తిచెయ్యవలసిందని, సేద్యం చేసుకోలేని వారికి రొఖ్ఖం యివ్వవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానంచేశారు.

రాజకీయ బాధితులకు భూములను మంజూరు చెయ్యడంలో అనధికార సలహా సంఘసభ్యుల బాటలు విని కలెక్టర్ విచక్షణ చూపుతున్నారని విరసన తెలియజేస్తూ రాష్ట్రకాంగ్రెస్, జిల్లా కాంగ్రెస్‌వారు సిఫార్సుచేసిన వారిదరఖాస్తులను మన్నించవలసిందిగా రెవెన్యూ బోర్డువారిని అభ్యర్థిస్తూ మరొక తీర్మానంచేశారు

మద్రాసు ముఖ్యమంత్రివద్దకు రెవెన్యూమంత్రి వద్దకు జిల్లాకలెక్టర్‌వద్దకు రాయబారం వెళ్లడానికి శ్రీయుతులు బాచిన సుబ్బారావు దుర్వూరి విరయ్య, కె యల్ నర్సింహార్లతో ఒక కమిటీ నియమింపబడింది

వెంకటగిరిలో బియ్యం కరువు

వెంకటగిరిటవున్ అక్టోబర్ 25—

వెంకటగిరిలో ఈ వారంలో రెండు రోజులకు మాత్రమే బియ్యం షాప్ యిచ్చారు రేషన్‌షాపులు ఈ రోజున తెరవనేలేదు అందువల్ల ఈ వూరి ప్రజలు చాలా ఆందోళన పడుతున్నారు ఈ విషయమై టూర్సుపేట శ్రీ కలిపెంమ్మ దేవాలయం వద్ద బహిరంగసభ జరిగింది ఈ వూరికి కావలసిన బియ్యం రవాణా చెయ్యవలసిందిగా స్థానికాధికారులను కోరుతూ తీర్మానం చేశారు

శ్రీకాకుళం జిల్లాలో క్షామలక్షణాలుప్రారంభం

వెంటనే ప్రభుత్వం చర్య తీసుకోవలసిందిగా అభ్యర్థన

నారువ, అక్టోబర్ 28—

ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గౌతు లచ్చన్న (యం యల్ ఏ, ఆంధ్ర రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కొర్ల హరికృష్ణ చౌదరిగార్లు శ్రీకాకుళం జిల్లాలోని ఆహార పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికి జిల్లాలో పర్యటనచేసి మద్రాసు మంత్రులందరికి క్రిందివిధంగా టెలిగ్రామ్‌లు యిచ్చారు.

"పాలూరు, బొబ్బిలి పార్వతీపురం, పాలకొండ శ్రీకాకుళం, టెక్కలి సోంపేట తాలూకాలలో మేము 20 వ తేదీనుంచి 25 వ తేదీ వరకు పర్యటన చేశాము. 26 వ తేదీని ఇచ్చాపురం వెళ్లాము 21 వ తేదీని శ్రీకాకుళంలో కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్‌సంఘాల సంయుక్త యాజమాన్యాన జిల్లా ఆహారవిషయకసమావేశం జరిగింది. జిల్లా అంతటా ఆహారపరిస్థితి కడు విషమంగా వున్నది పెద్దగ్రామాలలో ప్రజలకు యివ్వవలసిన రేషన్‌లో నూటికి 60 వంతులు 70 వంతులు మాత్రమే సప్లయిచెయ్యబడుతున్నది కొన్నిగ్రామాలలో నిర్ణీతమైన రేషన్‌లో సగంకూడా యివ్వడం లేదు మరికొన్ని గ్రామాలలో రేషన్ అసలే యివ్వడంలేదు

ఇదిగాక అనేక మందికి నేటి వరకు రేషన్ కార్డులు యివ్వలేదని ప్రజలు ఆందోళన చేస్తున్నారు ఎన్నిసార్లు అధికారులకు ఈ విషయం తెలియజేసినా వారు చర్యతీసు కోవడం లేదట బియ్యము యివ్వడానికి లోగడ నిర్ణయించి యిచ్చిన రేషన్ కార్డులను కేవలం జొన్నలకేఇచ్చే కార్డులుగాను, కొంత బియ్యం కొంత జొన్నలు యిచ్చే కార్డులుగా మార్పు చేశారట అనేక చోట్ల వర్తకులు రేషన్ తిన్నగాయివ్వకుండా ధాన్యాన్ని బ్లాక్ మార్కెట్టులో అమ్ముకుంటున్నారు

"బ్లాక్ మార్కెట్టులో రెండున్నర మణుగుల బియ్యం బస్తా 165 రూపాయల చొప్పున అమ్ముతున్నారు

కొన్నిచోట్ల యిచ్చే రేషన్ ధాన్యం బొత్తిగా తిన యోగ్యం కాకుండా వున్నవి ఈ కారణం చేత అనేకమంది ఎక్కువపలసివారవుతున్నారు ఇక్కడి ప్రజల అవసరా లేమిటో స్థానిక వినియోగానికి ఎంతధాన్యం వున్నదో సరిగా తెలుసుకోకుండా వేలకొలది టన్నుల ధాన్యాన్ని బలాత్కారంగా యిక్కడ సేకరించి యితర ప్రాంతాలకు ఎగుమతి చెయ్యడంవల్ల యిక్కడ యింతఘోరంగా పరిస్థితి విషమించింది రైతులవద్ద ధాన్యమంతా ఉద్యోగులు తుడుచుకుపోవడం చేత ఈ చివరికి ధాన్యంపండించిన రైతులు ఉపవాసం తినవలసి వస్తున్నది. కొందరు పేలపిండిగ పప్పు తింటున్నారు కొందరికి ఒంటిపూట తిండికి కూడా బియ్యం దొరకడంలేదు పేదసాదలు ఎదుర్కొంటున్న పాట్లు హృదయవిదారకంగా వున్నది పస్తులవల్ల ప్రజల ప్రాణాలు కోల్పోవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నవి

మొదులవలనే వందలకొలది, వేలకొలది ప్రజలు ఎన్నుండి మల మల మాడి పోయి దిక్కులేని చావు చనిపోవచ్చు లేదా ఆత్మ రక్షార్థం ప్రజలు మరొక మార్గం త్రొక్క వచ్చు ఏదైనా యాదృచ్ఛికమే ఈ పరిస్థితులకు తోడు ఈ సంవత్సరం పంటనష్టం విశేషంగా జరగగలదు వర్షములేవు ఇరిగేషన్ వసతులు కల్పించబడలేదు

"వెంటనే ప్రభుత్వం ఆహార ధాన్యాలను చాలినంతగా యిక్కడికి సరఫరాచేసి, ఇరిగేషన్ వసతులు కలుగజేసి కరువుపనులు కల్పించి క్షామ ప్రమాదాన్ని నివారించవలసిందిగా అర్థిస్తున్నాము

నిడదవోలులో 600 బస్తాలు బుడం ధాన్యం సేకరణ

(మన విలేకరి)

నిడదవోలు, అక్టోబర్ 24—

నిడదవోలు సమీపగ్రామమైన విఘ్నేశ్వరం, గోపవరం మద్దూరు గ్రామాలపై, కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, స్పెషల్ డిప్యూటీ తహసీల్దార్ తాలూకా సప్లయి ఆఫీసర్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఫిర్కా సప్లయి ఆఫీసర్ దాడిచేసి సుమారు 600 బస్తాల బుడం ధాన్యాన్ని సేకరించారు

మసనూరు కో ఆపరేటివ్ స్టోర్సు అధ్యక్షుని అరెస్టు

(మన విలేకరి)

తిరుపతి అక్టోబర్ 28—

తిరుపతి సమితంలోవున్న మసనూర్‌లో కో-ఆపరేటివ్ స్టోర్సు అధ్యక్షుడు డి కె యస్ భారతి అనే ఆయనను కనకమ్మసత్రం పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యస్ ఎ రాజారావుగారు అరెస్టు చేశారు భారతి స్టోర్సుకు 8 900 రూపాయలు దుర్వినియోగంచేసినట్లు ఆయనపై నేరమారోపించ బడింది.

తెలంగాణాలో ఇద్దరు దుండగుల వధ

పోలీసు ఔట్‌పోస్టుపై దాడి వివరాలు

సికిందరాబాద్ అక్టోబర్ 27—

నల్లగొండ జిల్లా మిర్యాలగూడెం తాలూకాలో ఒక గ్రామంలో అక్టోబర్ 24 వ తేదీరాత్రి ఇద్దరు దుండగీండ్ర వధించబడినారని ఇక్కడికి చేరిన వర్తమానంవల్ల తెలుస్తున్నది

అక్టోబర్ 23 వ తేదీన జనగాం తాలూకాలో కుమారయ్య, నారయ్య అనే ఇద్దరు గ్రామస్థులను సంఘ విద్రోహులు వధించినట్లు కూడా తెలుస్తున్నది

పోలీసు ఔట్‌పోస్టుపై జరిగిన దాడి

గుల్బర్గా జిల్లా తాండూరుసమీపంలోగల పోలీసు ఔట్ పోస్టుపై గత వారంలో జరిగిన దాడి వివరాలు ఇప్పుడు తెలిసినవి

ఈ దాడి వార్తను ఆనాడే ఆంధ్రప్రభ ప్రకటించింది

ఈ దాడిని కమ్యూనిస్టులే జరిపించినారని ఆ జిల్లాలో దట్టంగా అడవులు వున్నందున వాటి అండతో ఎవ్వరికీ తెలియకుండా వారు ప్రవేశించగలిగినారని అకస్మాత్తుగా ఔట్ పోస్టుపై దాడి చేసినారని తెలుస్తున్నది

ఈ దాడిలో 40 మంది పాల్గొన్నారని వారివద్ద సైన్ తుపాకులతో పాటు అధునాతనమైన ఆయుధాలు అనేకం కలవని తెలుస్తున్నది

తాండూరుకు 8 మైళ్లదూరంలో వున్న అనంతవరం అనే గ్రామానికి సంబంధించినదట ఈఔట్‌పోస్టు దాడి చేసిన వారిని పోలీసులు ప్రతిఘటించినారని అనేక గంటలసేపు జరిగిన సంఘర్షణలో కమ్యూనిస్టులు ముగ్గురు మరణించినారని, నలుగురు పోలీసులకు గాయాలు తగిలినవని చనిపోయినవారిని కమ్యూనిస్టులే మోసుకొనిపోయినారని తెలుస్తున్నది

ఈ సందర్భంలో ఔట్‌పోస్టునుంచికూడా తుపాకులను కమ్యూనిస్టులు ఎత్తుకొనిపోయారు

హైదరాబాద్ రెవిన్యూమంత్రి శ్రీ శేషాద్రిగారు ఆ గ్రామానికివెళ్ళి ఆ గ్రామస్థులకు ధైర్యం చెప్పి వచ్చారు

శ్రీకాకుళం జిల్లాబోర్డు ఎన్నికలు

జిల్లా కాంగ్రెసుకు అభ్యర్థుల దరఖాస్తు గడువు

(మన విలేకరి)

శ్రీకాకుళం అక్టోబర్ 24—

శ్రీకాకుళం జిల్లాబోర్డుకు జరగనున్న ఎన్నికలలో కాంగ్రెసు తరపున అభ్యర్థులను నిలబడానికి నిన్న సమావేశమైన ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసు కార్యవర్గ సభలో నిర్ణయించారు అభ్యర్థులు తమ దరఖాస్తులను నవంబరు 1 వ తేదీనాటు గాని అంతకులోగాని జిల్లా కాంగ్రెసు కార్యాలయానికి పంపాలని కోరబడ్డారు దరఖాస్తుఫారాలు కాంగ్రెసు కార్యాలయంలో లభిస్తాయి జనరల్ స్థానాల అభ్యర్థులు 60 రూపాయలు రుసుము చెల్లించాలి

అభ్యర్థుల యోగ్యతలను వివరించే నిమిత్తం జిల్లాకాంగ్రెసు కార్యవర్గంవారు నవంబరు మూడవ తేదీన పాలకొండ, నాలుగవ తేదీన టెక్కలి పట్టణం లోను నాలవ తేదీన పార్వతీపురం, శ్రీకాకుళం, సోంపేట పట్టణాలలోను ఆరవతేదీన నరసన్నపేట బొబ్బిలి ఇచ్చాపురంలకు ఏడవ తేదీన పాలూరు పాత పట్నంలలోను పర్యటిస్తారు అభ్యర్థులు తమ దరఖాస్తులను గడువులోగా పంపాలని ఉత్తర విశాఖజిల్లా కాంగ్రెసు కార్యదర్శి ప్రకటిస్తున్నారు

'ముస్లిమ్ లీగ్ మనుగడ ముస్లిమ్‌లకే హానికరం'

జమయత్-ఉల్-ఉలేమా కార్యదర్శి మిస్టర్ మొహిద్దీన్ ఆదాని హెచ్చరిక

ఏలూరు అక్టోబర్ 25—

ఇండియాలో ముస్లింలీగ్ యింకా తన కార్యక్రమాలను నిర్వహించడం ముస్లిముల క్షేమాభివృద్ధికే భంగకరం అని జమయత్-ఉల్-ఉలేమా ఆంధ్రశాఖ ప్రధానకార్యదర్శి మిస్టర్ మహమ్మద్ మొహిద్దీన్ ఆదాని మొహారం ఎంయిగనారు జమయత్ పర్కార్లసమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించారు ఇకముందుకూడా ముస్లింలీగ్ తన కార్యక్రమాన్ని కొనసాగించేటట్లయితే దానికి పోటీగాఏర్పడిన హిందూమహాసభవంటిసంస్థలు బలపడగలవని, వాటివల్ల ముస్లిమ్‌లకు అపకారం జరగగలదనీ ఆయన చెప్పారు

లీగ్‌తో సంబంధం వదులుకున్న ముస్లిమ్‌నాయకులను మిస్టర్ మహమ్మద్ మొహిద్దీన్ ఆదాని అభినందించారు జమయత్-ఉల్-ఉలేమాలో చేరవలసిందిగా ఆయన ముస్లిములకు విజ్ఞప్తిచేశారు

చెన్న రాష్ట్రంలో అల్ప సంఖ్యాకులుగావున్న ముస్లిములు తమ యెడ విశేషమైన ఆదరణ చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంఎడల కృతజ్ఞులై వుండాలని మిస్టర్ మహమ్మద్ మొహిద్దీన్ ఆదాని చెప్పారు

కాంగ్రెస్ అధ్యక్షునికి ఏలూరు మునిసిపల్ కౌన్సిల్ సన్మానం

ఏలూరు అక్టోబర్ 27—

కాంగ్రెస్ అధ్యక్షుడు బాబు పురుషోత్తమదాస్ టాండన్ ఇక్కడికి వచ్చినపుడు ఆయనకు సన్మానం చెయ్యడానికి ఏలూరు మునిసిపల్ కౌన్సిల్‌వారు నిన్న సమావేశమై తీర్మానించారు

నవవస్తి ఆరోగ్యానికి భంగకరమైనందున దాని ఉత్పత్తిని విక్రయాన్ని నిషేధించ వలసిందిగా ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానం చేశారు

పశ్చిమ గోదావరిజిల్లా ఆంధ్ర వైద్యమండలి, ఆరోగ్యప్రచారసభ సమావేశం 29 వ తేది ఆదివారమధ్యాహ్నం రెండుగంటలకు తాడేపల్లిగూడెం తాలూకా జగన్నాథపురంలో జరుగుతుంది

పర్మిటు లేకుండా రవాణా చెయ్యబడుతున్న జింకురేకుల జప్తు

ముగ్గురి అరెస్టు

బందరు అక్టోబరు 24—

నిన్నఒక లారీలో పర్మిట్టు పొందకుండా ఉప్పు పేరు మీదుగా పశ్చిమ గోదావరి జిల్లాకు ఎగుమతి చేస్తున్న ఒకటిమ్మ (కంబోలు) జింకురేకులను బందరు రాబర్టుసన్‌పేట స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి కృష్ణమూర్తిగారు ఆయనసిబ్బంది పట్టుకొని స్టేషన్‌లో వుంచారు.

పరుకు యజమాని బందరు సర్కిల్పేట వాస్తవ్యుడు కాల్గారి గోవిందరాజులు లారీ డ్రైవరు ఎ నరసింహం పరుకు తీసుకొని వెళుతున్న పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా ల్లింపల్రు కాపురస్తుడు వడాల వెంకయ్య కుమారుడు పోలురాజు అరెస్టు చెయ్యబడ్డారు గోవిందరాజులు ఇంటిలో మరొక అరటిమ్మ రేకులు దొరికినవి ఇవి వల్లపల్లిలోని ఒక ఫ్యాక్టరీపేర పర్మిట్టుపై తీసుకోబడినవి

(7 వ పేజీ తరువాయి)

శాస్త్రం ఆధారంగా మూషికీల్ల డాక్యుమెంటరీ చిత్రాన్ని నిర్మించ సంకల్పించినట్లు కూడా తోస్తున్నది

సర్వతోముఖ ప్రతిభాశాలి

సినిమా రంగంలోనే కాక సాహిత్యరంగంలో కూడా పతిగారిది అందెవేసినచేయి పత్రికా రచనలో ముఖ్యంగా చిత్రాధార రచనాపారంగంలో (పిక్టోరియల్ జర్నలిజం) వీరి ప్రజ్ఞా ప్రాభవాలు విశేషం భారతదేశ చరిత్ర సంగ్రహ స్వరూపమనదగు "పిక్చర్స్ అండ్ పెన్ పిక్చర్స్ ఆఫ్ ఇండియా" అనే ఉద్గ్రంథాన్ని ఆంగ్లంలో రచించారు దీనికి తమిళభాషాంతరీకరణ కూడా చేయబడింది ఇప్పుడు ఆంధ్రుల సమగ్ర చరిత్ర సచిత్రాలతో గ్రంథరూపంలో సమర్పించడానికి ఉద్యమించుతున్నారు. భారతదేశంలోని ప్రముఖపత్రికలకేకాక లండన్ టైమ్స్(ఇండియన్ ఇంజనీరింగ్ సప్లిమెంట్) ఫ్రెంచిపత్రికలు వీరి వ్యాసరాజాలతో విరాజిల్లినవి వీరు విరచించిన చిత్రపటాధార చరిత్రలు బొంబాయి కలకత్తా, ఢిల్లీ, మద్రాసు, అలహాబాదు మున్నగు నగరాల నుంచి వెలువడే ప్రముఖ పత్రికలలో ప్రచురితమైనాయి ప్రచురిత మౌతున్నవి కూడా ఈ చరిత్రలలో కాశ్మీర్ మొదలు కన్యా కుమారివరకు కరాచీ మొదలు మణిపూర్ వరకు కల ప్రధానమైన మణిలీలన్నీ వర్ణిత మైనవి వీటన్నింటిని స్వయంగా సందర్శించారు. భారతదేశం మొత్తంపై వీరు సందర్శించని ప్రదేశంలేదు పరికించని రమణీయ ప్రకృతిలేదు చూడని చారిత్రక విశేషంలేదు చిత్రరూపంగా (అది చలనచిత్రంగానైనా ఛాయాగ్రహణచిత్రంగానైనా) తీయని విచిత్రంలేదు కెమెరాతోనే దృశ్యాలపై వ్యాఖ్యానం చెప్పించే నైపుణిలో వీర సమానులు కెమెరా కదలికతోనే నవరసాలు గుప్పించే ప్రజ్ఞానిధి వీరు ఇందుకు "యమునా నదీతీరం" "కుర్వాంది రోడ్డు" టికపీర్ స్వర్ణోత్సవ చేతార్కాణాలు

పతిగారు బహుభాషా కోవిదులు ఫ్రెంచి హిందీ సంస్కృతం, ఆంగ్లం తెలుగు, తమిళ భాషలలో వీరి పరిజ్ఞానం విశేషం

బహుముఖ ప్రతిభాశాలియైన పతిగారు నిరాడంబర జీవి పరిశుద్ధహృదయులు సచ్చరిత్రులు యథార్థమైన ప్రశంసలు సయితం పెడచెవినిబెట్టి సతతం సత్కళా ప్రదానానికి విధానం అల్లుకొనే ఆదర్శప్రాయులు

దాదాపు అర్థశతాబ్దం నిరంతరకృషి పిమ్మట కూడా భారతీయ చలనచిత్రాలకు బ్రిటన్, అమెరికాలవంటి అభ్యుదయ దేశాలలో బహిరంగ ప్రదర్శనభాగ్యం లభించనందుకు వీరు పొందుతున్న ఆవేదన దావాగ్నికంటె దారుణం అధికం చలనచిత్ర ప్రపంచపటంలో భారత దేశానికి గౌరవస్థానం లభించనిదే వీరిలోని అశాంతి చల్లారదు ఆ ఆశయసాధనకే అహరహంకృషి చేస్తున్నారు నేడు కాకపోతే రేపైనా గమ్యంచేరుకో గలననే విశ్వాసం వీరిలో ప్రగాఢంగా కానవస్తుంది

—సుబ్బారావు



మలినముగానున్న కత్తిముక్క నిరపాయమైనదిగా అగుపడును. అయితే

ఈ చేతులు మెఱుగైయున్న అపాయమును పట్టుకొనుచున్నవి!

మలినములోని అగోచరమైన క్రిములనుండి

తఱచు లైఫ్‌బాయ్‌తో కడగండి

లైఫ్‌బాయ్ సబ్బు

మలినములోని క్రిములనుండి మిమ్ములను రక్షించును!

L.141 169 TL

గవర్నమెంటు రిజిష్టరు నెం. 682 అపూర్వ కానుక

రూ. 20,000 పైగా తప్పక గెలువండి

ప్రతి సరియైన సొల్యూషన్‌కు	రూ 2000	గ్యారంటి
ప్రతి మొదటి రెండు వరుసలు సరియైన సొల్యూషన్‌కు	రూ. 200	,,
ప్రతి మొదటి వరుస సరిఅయిన సొల్యూషన్‌కు	రూ 50	,,
ప్రతి మొదటి రెండు అంకెలు సరిఅయిన సొల్యూషన్‌కు	రూ 25	,,

వసూళ్లకు కరెక్టుగా రాబడిన సొల్యూషన్సుకు సంబంధములేకుండా పై బహుమతులు యివ్వబడును.

ముగింపు తేది 11-11-50 ఫలితములు 23-11-50

ప్రవేశరుసుము — ఒక్క ఎంట్రీకి రు 1-0-0

6 ఎంట్రీలకు రు 5-0-0, 15 ఎంట్రీలకు రు. 10-0-0, 60 ఎంట్రీలకు రు. 35.

66

ఈ గళ్లల్లో 9 మొదలు 24 వరకు అంకెలువేసి నిలువుగా, అడ్డముగా, ఆయమూలగా ఎటు కూడినా 66 వచ్చేటట్లు ఉంచవలెను ప్రతి అంకె ఒకమారే వాడవలెను మా కరెక్టు సొల్యూషన్ ప్రీమియరు బ్యాంకు ఆఫ్ఇండియా లిమిటెడ్ మద్రాసు లో డిపాజిట్టు చేయబడియున్నది మనియార్డరు రశీదులు లేక క్రాసుచేయని పోస్టలు ఆర్డరుతో ఎన్ని ఎంట్రీలైననూ తెల్లకాగితముపై వేసి పంపవచ్చును అంకెలు మీ పేరు చిరునామా పెద్ద అక్షరములతో వివరంగా వ్రాయుండి ఈ విషయములో ఉత్తరప్రత్యుత్తరాలు చేయకూడదు మేనేజరు తీర్మానము అంతిమ కట్టుబడ్డమైనది కి సొల్యూషన్‌కు 0-4-0 పంపవలెను

COMPETITION NO 9

VIJAYALAKSHMI (A)

1|1 PERIANNA MAISTRY ST MADRAS 1

చలికాలంలో కలిగే దగ్గులు ప్రమాదం చెయగలవు!

సిరోలిన్ 'రోచ్'తో వాటిని ఆపుడు..

సురక్షితముగా తీసికొనదగిన కుటుంబ ఔషధము!

అవును, చలి కాలంలో కలిగే దగ్గులను అరికట్టుటకు కుటుంబములో అందరూ సురక్షితముగా సిరోలిన్ 'రోచ్' ని పుచ్చుకొనవచ్చును—పిల్లలు కూడా, ఎందుకంటే సిరోలిన్ 'రోచ్' లో ప్రమాదకరమైన మందు దేనిని లేదియు లేవు అది సౌమ్యముగా ఉపశమనను నిచ్చుటచే దగ్గులు త్వరగా ఆగిపోవును, గొంతునొప్పి తగ్గును, శ్లేష్మముతెగి బయటికి వచ్చును పుచ్చుకొనుటకు రుచికరమైనది కూడా— పిల్లలు దీనిని చాలా యిష్టపడతారు మీ ఇంటిలో సిరోలిన్ 'రోచ్' ని సిద్ధముగా నుంచుకొనుడు —నేడే ఒక సీసాను కొనుడు!

SIROLIN REGISTERED 'ROCHE'

రోచ్ తయారుచే

VB 4236 TC

[illegible]

మద్రాసు అక్టోబర్ 27—
దక్షిణ భారతంలో పర్యటన ముగించుకొని హిందీ పద్మావ రాయబారవర్గంవారు నేటి ఉదయం చెన్నపట్నానికి తిరిగి వచ్చారు. మధ్యాహ్నం చింతాద్రిపేట హైస్కూలును సాయంకాలం హిందీ ప్రచారసభను సందర్శించారు

* * *

నేటి సాయంకాలం బ్రాడ్వేలోని దేవిష్ మిషన్ రీడింగ్ రూమ్‌లో జరిగిన సభలో శ్రీ ఎమ్ రత్న స్వామి ప్రసంగిస్తూ, స్వతంత్ర భారతంలో ప్రతి పౌరుడు స్వీయహక్కుల రక్షణార్థం కాయకష్టం పాటుపడాలని ఉద్బోధించారు ప్రజాస్వామిక సూత్రాలు అనుసరించబడే దేశంలో పటిష్ఠప్రతిపక్షం అత్యావశ్యకమని సభాధ్యక్షులు శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారు వక్కాణించారు

* * *

అస్సాం బాధితుల సహాయార్థం గిండీ ఇంజనీరింగ్ కాలేజి లలితాకళాల సభ్యులు నేటిరాత్రి మ్యూజియమ్ థియేటర్‌లో వినోదప్రదర్శనం జరిపారు 2,000 రూపాయలు వసూలైనట్లు తెలుస్తున్నది

* * *

నేటి సాయంకాలం వివేకానంద కాలేజి విద్యార్థులసభలో ఇండియా పార్లమెంటు డిప్యూటీ స్పీకర్ శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ ఉపన్యసిస్తూ, దేశ సమైక్యతాసాధనకు పాటు పడవలసిందని విద్యార్థులను ఉద్బోధించారు ద్రావిడస్థాన్ నిర్మాణం రాజకీయంగా, ఆర్థికంగా దుస్సాధ్యమని వక్కాణించారు

* * *

చెన్నరాష్ట్ర మోటారు, సాధారణ పరివారం ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ ఎమ్ శీతారామ నాయుడుగారు గురువారంనాడు శ్రీ కె కామరాజ నాడార్‌ను, ఆచార్య ఎన్ జి రంగాగారిని కలుసుకొని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ టిక్కెట్టుపై కొందరు మోటారు కార్మికులు పోటీ చేయడానికి అవకాశం కల్పించవలసిందని కోరారు

* * *

చెన్నపురి స్కూళ్ళలో దేశభాషలు బోధించే ఉపాధ్యాయులు అక్టోబర్ 30 వ తేదీ సోమవారం నాడు ఎస్ప్లనేడ్‌లోని వై ఎమ్ సి ఏ భవనంలో సమావేశమై తమ కష్టనిష్ఠూరాలనుగురించిత్వరలో తొలిసారిగా జరుగనున్న దేశభాషా పండితుల మహాసభకు సన్నాహాలు చేయడం గురించి చర్చిస్తారు.

* * *

మద్రాసు మహాజనసభ అధ్వర్యాన అక్టోబర్ 29 వ తేది సాయంకాలం 5-30 గంటలకు మహాజనసభ హాలులో (మౌంట్‌రోడ్డు) బహిరంగ సభ జరుపబడుతుంది శ్రీ కె భటగోపన్ అధ్యక్షత వహిస్తారు శ్రీ కళా వెంకట్రావు, శ్రీ మొసలికంటి తిరుమలరావు ప్రభృతులు ఉపన్యసిస్తారు

ఒక చేనేత పారిశ్రామిక రాయబారవర్గం ఊరేగింపుగా బుధవారంనాడు కౌన్సిల్ భవనం వద్దకు వెళ్లగా వారిని అచ్చట పోలీసులు నిలువువేశారు దర్మిలావారు బొంబాయి వచ్చాయి. కార్మిక, ఆర్థిక శాఖామంత్రులను సందర్శించారు

ద్రావిడ కజగంపై తీవ్రచర్యలు

అవసరమని ప్రభుత్వానికి కామరాజనాడార్ హెచ్చరిక

మద్రాసు అక్టోబర్ 28—
ద్రావిడకజగం. ద్రావిడమున్నేత్ర కజగం-ఈ రెండు సంస్థల చర్యలు కొన్నింటివల్ల కల్లోలం ఏర్పడగల ప్రమాదం కానవస్తున్నది కనుక ఆ చర్యలను నిరోధించవలసిందిగా విన్న పెద్దునాయకన్ పేటలో జరిగిన సభలో ఉపన్యసిస్తూ తమిళనాడు కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కామరాజనాడార్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు

తమ విధానాన్ని మార్చుకోవలసిందని ఆ రెండు సంస్థలకు సలహానిస్తూ వచ్చే ఎన్నికలలో ఎవరికెంత ప్రాబల్యంవున్నదీ తేలిపోగలదని కాంగ్రెస్‌పై దుష్ప్రచారం చేసిన ఫలితమేమీ వుండబోదనికూడా అన్నారు

రిజర్వుబ్యాంకి భవనం

ఐలెండ్‌గ్రౌండ్స్ మైదానంలో నిర్మించబోరట

మద్రాసు అక్టోబర్ 28—
చెన్నపురిలో గల ఐలెండ్‌గ్రౌండ్స్ మైదానంలో రిజర్వుబ్యాంకికి భవనాలను నియమించాలన్న ఆలోచన విరమించబడినట్లు తనకు రిజర్వుబ్యాంకి గవర్నర్ రామారావుగారు తెలియచేసినట్లు నేడు మద్రాసు కార్పొరేషన్ సమావేశంలో మేయర్ డాక్టర్ చెరియన్ వెల్లడించారు.

గుంటూరు జిల్లాలో మంత్రి చంద్రమౌళిగారి పర్యటన

మద్రాసు అక్టోబర్ 27—
స్థానిక స్వపరిపాలనా శాఖా మంత్రి శ్రీ కె చంద్రమౌళిగారు 29 వ తేదీ ఆదివారం సాయింత్రం కలకత్తా మెయిల్‌లో బైలుదేరి తెనాలి వెళతారు అక్కడినుంచి అనేక ప్రదేశాలలో పర్యటనచేస్తూ మంగళవారంనాటికి గణపవరం చేరి అక్కడ గాంధీజీ చిత్రపటాన్ని ఆవిష్కరిస్తారు. నవంబరు 1,2 తేదీలలో ఆయన గుంటూరులో వుంటారు, మూడవ తేదీని దొప్పలపూడిలో జరిగే రైతు మహాసభకు హాజరై, తెనాలి మీదుగా ఐదవ తేదీ ఉదయానికి తిరిగి మద్రాసుకు వస్తారు

"అంగ్లో బ్యాపిటానో" అనే ఇంగ్లీషు వార్తాపత్రిక ఇండియాలోగల ఆర్థిక పరిస్థితులపట్ల ప్రజలలో అసంతృప్తిని వ్యాపింపచేసేట్లు ప్రచారం కొనసాగిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసుననీ గోవా ఇండియాలో చేరరాదని కూడా ఆ పత్రిక ప్రచారం చెస్తున్నదనీ ఈసందర్భంలో తీసుకోదగిన చర్యనుగురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదనీ బుధవారంనాడు బొంబాయి అసెంబ్లిలో ఒక ప్రశ్నకు హోం మంత్రి శ్రీ మురార్జీ దేశాయి సమాధానమిచ్చారు

బీహార్‌లో కటకం: అనావృష్టివల్ల పంటలు మాడిపోతున్నవట

పాట్నా, అక్టోబర్ 27—
ఇప్పటికీ వర్షాలు కురవనందున బీహార్‌లో ప్రస్తుతం చేలలోవున్న పంటలు ఎండిపోతున్నవి రాష్ట్రం మొత్తంలోగల 53 డివిజనులలో నాలుగింట మాత్రం 15 రోజులక్రితం కొంచెంగా వర్షపు జల్లుపడింది

ఇప్పుడు రాష్ట్రం మొత్తంలో చేలలోవున్న పంటలస్థితి చాలా హీనంగా వున్నట్లు అధికార ప్రకటనలద్వారా వివరించబడింది

పంటచేలన్నీ వర్షాభావంవల్ల ఇల కరుచుకుపోతూ వుండగా, రాబోయంటకు రాష్ట్రంలో ఎక్కడా విస్తులే పడలేదనీ, అల్లా కరణ్ రాంచీలలో తూర్పు మిగతా ప్రాంతాలలో ఎద్దులకు గడ్డి సరిపడివున్నట్లు వార్తలు వస్తున్నవనీకూడా ఈ ప్రకటనలో పేర్కొనబడింది

ఇటీవల రాష్ట్రంలో వరదలవల్ల నష్టపడిన వారికి సహాయంచేసేనిమిత్తమై బీహార్‌ప్రభుత్వం ఒక కోటి రూపాయలవరకు మంజూరుచేసినట్లు తెలుస్తున్నది,

ఇటీవల రాష్ట్ర ఆహారపరిస్థితిగురించి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తన సహోద్యోగులను తాను విమర్శించినట్లుగా ఒక వార్తాసంస్థ పంపినవార్తను ఖండిస్తూ బీహార్ ఆహారశాఖామంత్రి శ్రీ అనుగ్రహనారాయణ సిన్హా నేడొక ప్రకటన చేశారు

మంత్రివర్గంలో విభేదాలు వున్నవని తాను చెప్పినట్టుకూడా ఆ వార్తలో వున్నదని కటక్ ప్రాంతాల పర్యటనమంచి తాను తిరిగిరాగనే ఆ వార్తను చూచి తను ఆశ్చర్యపడినానని వివరిస్తూ ఈ ప్రకటనలో ఇంకా కిందివిధంగా పేర్కొన్నాడు.

బీహార్‌లో ఆహార పరిస్థితి విషమంగా వున్నమాట వాస్తవమే నా చేతనైనంతవరకు దానిని పరిష్కరించడానికి యత్నిస్తున్నాను ఇందులో ప్రభుత్వంలోని అన్నిశాఖల సహకారం అవసరం ఆ సహకారం లభిస్తూనే వున్నది పరిస్థితి చెయిదాటిపోయిందని తోచినా, నా చేతకాలేదని తోచినా మంత్రిపదవిలో వుండేందుకు హక్కులేనేలేదు "

ఈ విషయాన్నే తాను అనాడు పత్రికావిలేకరులతో అన్నానని, అంతకుతప్ప మంత్రివర్గంలో కలతల ప్రసక్తి లేనే లేదన్నాడు.

బీహార్‌కు కేంద్ర సహాయం గురించి శ్రీ మున్షీ ప్రకటన

న్యూఢిల్లీ, అక్టోబర్ 26—
బీహార్ రాష్ట్ర ఆహార పరిస్థితి అతిక్లిష్టంగా వున్నదని ఆ రాష్ట్ర ఆహార శాఖామంత్రి శ్రీ అనుగ్రహనారాయణసిన్హా చేసిన ప్రకటనకు జవాబు చెపుతూ, ఇంతలోనే పరిస్థితి అంత క్లిష్టం కావడానికి తాను ఆశ్చర్య పోయానని ఇండియా ఆహార శాఖామంత్రి శ్రీ మున్షీ అన్నాడు 15 రోజులలో సప్లయిలు అందితే భర్తీ లేదని మొన్న మంగళవారంనాడే తనకు శ్రీ సిన్హా మాట ఇచ్చాడనీ, ఇంతలోనే ఇటి ప్రకటన చెయ్యడం ఆశ్చర్యంగా వున్నదనీ అన్నాడు

వర్షాలు లేకపోవడంవల్ల పంటలుపాడై పరిస్థితి క్లిష్టం అయినదని అంటూ, ఈ యేడాది పొడుగునా ఇండియాకు ప్రతివారమూ ఏదో అనుకోని దెబ్బతగులుతూనే వున్నదని ఆయన వాపోయాడు.

ఉత్తర బీహార్‌లో ఇంత హఠాత్తుగా వర్షాలు ఆగిపోయి పంటలు మాడిపోతాయని ఎవరూ వూహించనైనాలేదని అంటూ, వెంటనే వీలైనంత సహాయాన్ని కేంద్రప్రభుత్వం చేయగలదని హామీఇచ్చాడు బీహారుకునవంబరుకోటా 25,000 టన్నులలోను 20 వేల టన్నుల ఆహారాన్ని ఇప్పుడే పంపగలమన్నాడు

బీహారుకు 18,500 టన్నుల ఆహార ధాన్యాలను అదనంగా మంజూరు చేసినట్లు ఒక ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

మైసూరులో పంటల పరిస్థితి

బెంగళూరు అక్టోబర్ 27—
మైసూరు స్టేట్‌లో నిరుటికంటె పంటల పరిస్థితి ఈ యేడు బాగున్నదని ఒక ప్రకటన తెలుపుతున్నది.

మైసూర్ స్టేట్‌లో ముఖ్యపంటలు వరి రాగి ఈ రెండు కూడా మంచి స్థితిలో వున్నాయి 7,50,000 ఎకరాలలో వరి, 20 లక్షల ఎకరాలలో రాగి పండించబడుతున్నది

ఈ సంవత్సరం 40 వేల టన్నులవరకు వరిధాన్యం, 10 వేల టన్నులవరకు రాగులు పండగలవని అంచనా వేయబడుతున్నది

ప్రతిరైతుకూ శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులు

నేర్పబడాలని మిస్టర్ డాడ్ హెచ్చరిక

నాగపూర్ అక్టోబర్ 27—
ఇండియాను ఆధునిక వ్యావసాయక దేశంగా రూపొందించాలంటే, ప్రతి రైతుకూ ఆధునిక శాస్త్రీయ పద్ధతులు నేర్పబడాలి అని 'కృషిక్' అనే హిందీ పత్రిక దీపావళి సంచికకు ఒక సందేశాన్ని పంపుతూ, మిత్రరాజ్యసమితి ఆహార, వ్యావసాయకశాఖ డైరెక్టర్ జనరల్ మిస్టర్ మారిస్ డాడ్ వక్కాణించారు.

ఇండియాలో నేడు వ్యవసాయరంగంలో జరుగుతున్న పరిశోధనలు మొత్త ఆసియాఖండంకూ లాభప్రదం కాగలవని అంటూ ఆ పరిశోధన ఫలితాలు ప్రతి రైతుకూ అందజేయబడాలన్నాడు.

భారతీయరైతు చాల మంచివాడని తనభూమిని ప్రాణప్రదంగా ప్రేమిస్తాడని ప్రశంసిస్తూ లాభకరంగాను ఆచరణయోగ్యంగాను వుండే విధానాలను అవి ఎంత అమూల్యమైన వయినా అతడు అమలుపరచగలడన్నాడు

అత్యవసర ఆహార నిల్వలు

వాషింగ్టన్, అక్టోబర్ 2?
ప్రపంచంలో ఆహార పరిస్థితి నేటున్నంత క్లిష్టంగా మరెప్పుడూ లేదని మిస్టర్ డాడ్ నేడు ప్రపంచ ఆహార వ్యావసాయక సంస్థ 18 దేశాల కౌన్సిల్ సమావేశంలో మాట్లాడుతూ హెచ్చరించాడు.

అందువల్ల అవసరానికి పనికివచ్చేటందుకు ఒక ప్రపంచ ఆహార నిధిని కూడబెట్టాలని ఆ నిధంగా నిల్వచేయబడే ఆహారాన్ని అవసరానికి తగినట్టుగా వివిధ దేశాలకు పంపిస్తూ వుండాలనీ, అట్టి పంపకం కార్యక్రమాన్ని నిర్వహించే అధికారం ఒక అంతర్జాతీయ సంస్థ చేతిలో వుండాలని ఆయన సూచించాడు

ఏ దేశానికి ఏ ఆహార పదార్థం కొరత ఏర్పడుతున్నదో మొదలైన విషయాలు పరిశీలించబడాలన్నాడు

కేంద్ర కార్యాలయం మార్పు

ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ కేంద్ర కార్యాలయం వాషింగ్టన్‌నుంచి రోం నగరానికి (ఇటలీ) మారడం 1951 ఫిబ్రవరి నెల 17 వతేదీ నుంచి ప్రారంభమై ఏప్రిల్ 15 నాటికి పూర్తికాగలదని ఆసంస్థ డైరెక్టర్ జనరల్ మిస్టర్ డాడ్ ప్రకటించారు ఈ విషయంలో ఇటలీ ప్రభుత్వంతో జరగవలసిన ఒడంబడికపై ఈ సమావేశ కాలంలోనే సంతకాలు జరగగలవన్నారు

ఇప్పుడు 21 దేశాలలో 4?0 800 డాలర్లతో నిర్వహించవలసిన ప్రాజెక్టులు తమ చేతిలోవున్నాయని (ఆసియాలోని ఇన్‌స్టిట్యూట్ లేటిన్ అమెరికాలోని శిక్షణకేంద్రంగాక) అవన్నీ 1951 నుంచి మరుతుగా అమలుపరచబడగలవని ఆయన అన్నాడు

పైనుంచి విత్తనాల చల్లిక

సిడ్నీ అక్టోబర్ 26—
పైనుంచి వరి విత్తనాలను చల్లేఅపూర్వసాధనం ఇక్కడ కొత్తగా కనిపెట్టబడింది అందుకోసం ప్రత్యేక సదుపాయాలు చెయ్యబడిన విమానం మంచి ఈ చల్లిక జరుగుతుంది న్యూసౌత్‌వేల్సులోని వాకూల్ ఇరిగేషన్ ప్రాంతంలో ఒక 50 ఎకరాల మడిలో విత్తనాలు చల్లబడి పరిశోధన గావించబడింది ఫలితాలు అమోఘంగా వున్నాయి

ఈ విమానయంత్రంద్వారా బాగా మొలకెత్తగల వరి విత్తనాలను సులువుగా చల్లవచ్చునట అందువల్ల స్వల్పకాలిక పంటలకు సులభమార్గం ఏర్పడుతుందట.

భూమి అమరకం సమస్య ప్రాధాన్యత

వాషింగ్టన్, అక్టోబర్ 27—
18 రాజ్యాలకు సభ్యత్వంగల ఆహార, వ్యవసాయ సంస్థ సమావేశంలో పాకిస్తాన్ ప్రతినిధి మహమ్మద్ ఖాన్ మాట్లాడుతూ భూమి అమరకం సమస్యపట్ల అత్యంత శ్రద్ధ వహించాలని అలా కాని పక్షంలో ఆహార సమస్యం పరిష్కారం సంభవం కాదని హెచ్చరించారు

భూమి అమరకం సంస్కరణలలో ఈ సంపద ప్రాధాన్యతగురించి బ్రాజిల్, కెనడా, ఇటలీ ప్రతినిధులుకూడా హెచ్చరించారు

కొచ్చిన్, తిరువాన్కూర్‌లో ఆహార పరిస్థితి

ఇతరరాష్ట్రాలకంటె మెరుగని శ్రీ మొసలికంటి తిరుమలరావుగారి అభిభాషణ

మద్రాసు అక్టోబర్ 28—
ఇండియా ప్రభుత్వం ఆహారశాఖా డిప్యూటి మంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు మైసూర్ సంస్థానంలోను, కొచ్చిన్-తిరువాన్కూర్ యూనియన్‌లోను ఆహారపరిస్థితిని స్వయంగా పరిశీలించి విన్న సాయంకాలమే తిరువేంద్రం నుంచి యిక్కడకు వచ్చారు

పత్రికాప్రతినిధులతో ఆయన గోష్ఠి జరుపుతూ కొచ్చిన్-తిరువాన్కూర్ యూనియన్‌లో ఆహారపరిస్థితి మిగిలిన రాష్ట్రాలకంటె చాలా మేలుగా వున్నదన్నారు పెక్కు రాష్ట్రాలు తమకు ప్రత్యేకించే ఆహారధాన్యాల కోటా చాలడంలేదని ఎజ్జిప్తిచేస్తున్నవని ఇందుకు ప్రభుత్వం ఏమీచేయగలదని అన్నారు పీకైనంతగా, సాధ్యపడినంతగా తిండిగింజలు పంపుతునే వున్నదని చెప్పారు

శ్రీ తిరుమలరావుగారు అక్టోబర్ 31 వ తేదీన ఢిల్లీకి విమానంలో బయలుదేరి వెళతారు

ఇండియాకు ఆహార ధాన్యాల దిగుమతి

ఇంకా కొనసాగ గలదని సయాంకు వాగ్దానం

బ్యాంగ్‌కాక్ అక్టోబర్ 26—
ఇండియా ప్రభుత్వం దిగుమతులను పూర్తిగా వదలివేయ దలచుకొనలేదని అక్టోబర్ మాసారంభంలో సయాంను దర్శించిన ఇండియా వాణిజ్య రాయబారవర్గనాయకుడు శ్రీ పి ఏ నరియల్‌వాలా అన్నాడు

ఆహారం విషయంలో స్వయం సమృద్ధిని సాధించడానికి ఇండియా ప్రభుత్వంచేస్తున్న ఎన్నొ ప్రనుని వివరిస్తూ సయాంతోను బియ్యం ఎగుమతిచేసే మరికొన్ని దేశాలతోను వాణిజ్యవ్యాపారం కొనసాగడానికి ఇండియా కొంతవరకు బియ్యం దిగుమతి చేసుకొంటూ వుండగలదనికూడా నరియల్‌వాలా అన్నాడు

సయాం నేటు కలపపై నూరింట 80 పంతున పున్న దిగుమతి సుంకాన్ని తగించవలసినదిగా ఈ ప్రతినిధివర్గం ఇండియా ప్రభుత్వానికి నచ్చచెప్పవచ్చునని తెలుస్తున్నది ఈ సంఘానికి బయవడే పెక్కుమంది సయాం కలప వర్తకులు టేకు ఎగుమతికి ఒంకుతున్నారట.

ఆంధ్రలోని హరిజన విద్యార్థి వసతి గృహాలకు గ్రాంట్లు

హెచ్చుచేయాలని మంత్రులవద్దకు రాయబారం

మద్రాసు, అక్టోబర్ 26—
ఆంధ్ర దేశంలోని హరిజన హాస్టల్స్ మేనేజర్లు శ్రీ వి వి కేశవరావు (పార్లమెంటుసభ్యులు) గారి నాయకత్వాన నేటి మధ్యాహ్నం మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి ఎస్ కుమారస్వామిరాజాగారివద్దకు రాయబారం వెళ్ళారు ఆర్థిక శాఖామంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారిని, పబ్లిక్ వర్క్సు శాఖా మంత్రి శ్రీ భక్తవత్సలం, హరిజన శాఖా మంత్రి శ్రీ వి పరమేశ్వరన్ గారలను కూడా కలుసుకున్నారు వారందరికి మెమొరాండం సమర్పించారు కూడా

హరిజన వసతి గృహాలకు నిరుటికంటె అదికంగా నూటికి 20 చొప్పున గ్రాంటు యిస్తామన్న ప్రభుత్వంతత్తర్వు సరికాదని తమిళ జిల్లాలలోని వసతిగృహములకువిద్యార్థులందరికి గ్రాంటుయిచ్చుచున్నారనియు, ఆంధ్రదేశములో మాత్రం నూటికి 20 అనే నిర్బంధం పెట్టడం చాల అన్యాయమని రాయబారవర్గ సభ్యులు మంత్రులకు నివేదించారు

వసతి గృహములకు పూర్తి గ్రాంటు యివ్వవలెనని కోరారు తమిళ జిల్లాలలో యెక్కువ లేబర్ స్కూళ్ళు వున్నవి గనుక ప్రభుత్వం వారు వాటిని లెక్కలోకి తీసికొనకుండా తమిళ జిల్లాలకు గ్రాంటు ఎక్కువ యివ్వడం న్యాయం కాదని అన్నారు ఆంధ్రలోని వసతి గృహములు కూడా అరవ దేశములోని వసతి గృహములకిచ్చునట్లే గ్రాంటు యివ్వవలెనని అభ్యర్థించారు,

ఈ విషయం తప్పక ఆలోచించి న్యాయం కలిగించెదమని ముఖ్యమంత్రి వాగ్దానం చేసినట్లు తెలుస్తున్నది హరిజనమంత్రి రాయబారుల అభ్యర్థనలకు జవాబిస్తూ బాలికా వసతి గృహములకు పూర్తిగా గ్రాంటు యిచ్చెదమని బాలురకు నిరుటికంటె నూటికి 20 మించి యెక్కువ యిచ్చుటకు డబ్బు లేదనియు బాగుగా నడిపేవాటికి యెక్కువగా గ్రాంటు యిచ్చుటకు ఆలోచించెదమని చెప్పినట్లు తెలుస్తున్నది శ్రీ గోపాలరెడ్డి శ్రీ భక్తవత్సలం గారలు మెమొరాండములోని విషయములను ఆలోచించి ఆంధ్రలోని హరిజన వసతిగృహాలకు గ్రాంటు యిచ్చుటలో న్యాయం కలిగేటట్లు చేసెదమని చెప్పినారట

విదేశాలనుంచి పత్తి దిగుమతి

కొన్ని షరతులపై స్వేచ్ఛగా లైసెన్సులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 26—
మారకపు సౌలభ్యంగల దేశాలనుంచి స్వేచ్ఛగా పత్తిని దిగుమతి చేసుకోడానికి లోగడ ఇస్తున్నట్టె ఇకముందుకూడా విరివిగా లైసెన్సులు యిస్తూ వుండడానికే ఇండియా ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడు ప్రకటించబడింది

హైందవ మత, సంస్కృతుల పునరుద్ధరణ

డబ్బి వెంకటరమణయ్యగారి విరాళంతో నిధి సంస్థాపన

కాకినాడ అక్టోబర్ 23—
శ్రీ కింబి రామనా చార్యులుగారు ఇలా వ్రాస్తున్నారు:
విశాఖపట్టణ వాస్తవ్యులు శ్రీ డబ్బి వెంకటరమణయ్యపంతులుగారు యిచ్చిన తొమ్మిదివేల రూపాయల మూలధనంతో శ్రీ భద్రాచల భక్త రామదాస, భక్తత్యాగరాజనిధి నెలకొల్పబడింది ఈ విరాళంపై సాలీనావచ్చేఆదాయం హిందూమత సంస్కృతికి సంబంధించిన ఉపన్యాసములు చేసే వారికి,కమిటీ వారిచే నిర్ణయింపబడిన ఉత్తమ వ్యాస కర్తలకు పారితోషక మివ్వబడుతుంది ఉపన్యాసములుగాని వ్యాస పరీక్షలుగాని కాకినాడలోని తూర్పు గోదావరి జిల్లా సంఘం వారి యాజమాన్యమున ప్రతి సంవత్సరము శ్రీరామనవమికి ముందు జరుపబడుతవని వివరాలు ముందు పత్రికలలో ప్రకటింపబడునని విన్నవిస్తున్నాము "

జర్నలిస్టుల సంఘం

ఢిల్లీసభ ఏర్పరచవచ్చునట

న్యూఢిల్లీ, అక్టోబర్ 26—
న్యూఢిల్లీలో ఈ వారాంతంలో జరుగనున్న వర్కింగ్ జర్నలిస్టుల (పత్రికలలో పనిచేసే జర్నలిస్టుల) మహాసభ ఇండియాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికి కలిపి ఒక సంస్థను ఏర్పాటు చేయవచ్చునని, అది ఇండియన్ జర్నలిస్టుల ఫెడరేషన్" అని వ్యవహరించబడవచ్చునని తెలుస్తున్నది

తొలిసారిగా జరుగనున్న ఈ మహాసభకు నేషనల్ హెరాల్డ్'' సంపాదకులు శ్రీ ఎన్. చలపతిరావుగారు అధ్యక్షత వహిస్తారు ఇండియా మొత్తంపైనుంచి 75మంది ప్రతినిధులు, 7? మంది పరిశీలకులు మహాసభలో పాల్గొనగలరని తెలుస్తున్నది

జనాభాలెక్కల కమిషనర్ శ్రీ యస్ మేన్ 2? వ తేదీన ఢిల్లినుంచి విమానంలో గ్వాలియర్ వెళ్లారు ఆయన 27 వ తేదీన ఉజ్జయిన్ 28 వ తేదీన ఇండోర్ నగరాలను సందర్శించి సాంఖ్యాకారులతో జనాభాలెక్కల సేకరణను గురించి చర్చిస్తారు

రేడియో

(సోమవారం, అక్టోబర్ 30)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 6.55 ప్రాతఃస్మరణం; 7-0 తెలుగున వార్తలు; 7-15 జి ఎస్. బాలసుబ్రమణ్యం (రికార్డులు); 7-30 కోకా సత్యవతి (వీణ) 8-0 అంగ్లమున వార్తలు; 8-15 వై శారదాదేవి (గీతావళి).

మధ్యాహ్నం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 "చిత్రవాణి" (రికార్డులు) 1-30 అంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు; 2.0 విలయ విద్వాంసుడు (క్లారొనెట్); 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం

సాయంత్రం 5-30 కొర్నెపాటి వెంకటేశ్వరరావు; 6-0 అంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 వై శారదాదేవి (భావగీతాలు); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం" పౌరధర్మములు: బజారులలో, సంతలలో—ప్రవంగము సవ్యకావ్య పఠనము రచన: వేదుల, విశేషాలేమిటి? ప్రకటనలు ధరలు, వాతావరణం; 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం"; (గీతావళి); 7-30 తారావళము (రికార్డులు); 7-40 అభిమాన రచనా విద్యాగోష్ఠి: నా ఉత్తమ కథానిక పాల్గొనువారు: రచయిత కొడవటిగంటి కుటుంబరావు విమర్శకుడు: పిల్లలమర్రి హనుమంతరావు చదువరి; 8-0 కొర్నెపాటి వెంకటేశ్వరరావు; 8-30 కోకా సత్యవతి (వీణ) 9-0 అంగ్లమున వార్తలు; 9.30 ప్రసార సమాప్తి

మద్రాసు

(ఎ)

211 3. 31 28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 టి ఎస్ జ్ఞానాంబాళ్ (రికార్డులు); 8-0 అంగ్లమున వార్తలు

211 3. 41 32 మీటర్లలో మధ్యాహ్నం 1-0 మహిళామండలి; 1-30అంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు; 1-50 ఫిలింసంగీతం (రికార్డులు); 2-10 మద్రాస్ "బి"వలె, 4-30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు)

211 3. 49 30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు 270 3 మీటర్లలో 5-30 వి. ఆర్. గజలక్ష్మి; 6-0 అంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; (అంగ్లమున); 6-20 ఆర్ శ్యామలాదేవి (వీణ); 7-0 గీతమంజరి (రికార్డులు); 7-50 సురైయా, రఫీ (రికార్డులు) 8.0 మద్రాసు "బి"వలె; 8-30 మోనూరు ఎం కృష్ణమూర్తి. పాట; 9.0 అంగ్లమున వార్తలు; 10-30 ప్రసార సమాప్తి

(బి)

270 3. 41 32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ (రికార్డులు); 7-30 మద్రాసు "ఎ"వలె

270 3. 31 28 మీటర్లలో మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 శాస్త్రీయ సంగీతం (రికార్డులు); 1-30 మద్రాసు "ఎ"వలె, 1-40 ఫిలిం సంగీతం(రికార్డులు); 1-50 తెలుగున వార్తలు, 2.0 విలయ విద్వాంసుడు (క్లారొనెట్; 2-15 మద్రాస్ "ఎ వలె, 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-30 మద్రాస్ "ఎ వలె

270 3. 60 98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 60 98 మీటర్లలో 5-30 మద్రాసు "ఎ"వలె, 6-15 "సాయం సంగీతం" (రికార్డులు); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం"; పౌర ధర్మములు: బజారులలో, సంతలలో—ప్రవంగం సవ్యకావ్య పఠనం, రచన: వేదుల విశేషాలేమిటి: ప్రకటనలు, ధరలు, వాతావరణం 7-0 తెలుగున వార్తలు 7-15 "గ్రామస్థుల కార్యక్రమం" 7-30 జంత్ర సమ్మేళనం: 8-0 పద్మిని హేమమాలిని; 8-30 మద్రాస్ "ఎ వలె; 9-15 అమూల్యం-సంగీత రూపకం; 9-30 ఎస్ ఆర్ సీతాపతి (వయొలిన్); 10-0 సినిమా పాటలు (రికార్డులు): 10-30 ప్రసార సమాప్తి

హైద్రాబాద్

411 0 మీటర్లలో: ఉదయం 6-56 ప్రాతఃస్మరణ్: 7-0 తెలుగున వార్తలు; 7-15 వీణ శేషాచార్యులు (వీణ); 7-40 అట్టూరి వెంకటేశ్వరరావు (మృదంగం) 8-0 అంగ్లమునవార్తలు 8-15 వీణ శేషాచార్యులు (వీణపై భైరవిరాగం) పి కుప్పుస్వామి (వయొలిన్); 8-30 మోహనతారా అజిన్‌క్యా (ఖ్యాల్ మియాన్ కీ తోడి) 8-50 హుస్సేన్ అలీ (ఘజల్, గీత్); 9.0 ఉర్దూలో వార్తలు

మధ్యాహ్నం 12-30 అక్తరీబాయ్ రోషనారా (రికార్డులు); 12-50 మహారాష్ట్రమున వార్తలు 1-0 మహిళా సమాజం నిర్వహణ లలితాదేవి; 1-30 అంగ్లమున వార్తలు; 1-40 నాదస్వరం (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు

సాయంత్రం 5-30 కన్నడమున కార్యక్రమం 6-0 అంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 హుస్సేన్ అలీ (దాద్రా); 6-30 మోహన్‌తారా అజిన్‌క్యా (నాట్య నాటకల్యాణ్) 6.45 "గ్రామసీమ" బి లలితాదేవి, కర్ణాటక సంగీతం, పల్లె పాటలు; 7-0 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ సారంగధర చరిత్ర—వీధి నాటకం విశేషాలు; 7-40 కన్నడమునవార్తలు; 8-0 ఉర్దూలో వార్తలు; 8-15 మేరీతో షామత్ ఆయీ పురానీ మోటార్ ఖరీదీ—ఉర్దూలో ప్రసంగం; 8 30 వీణ శేషాచార్యులు (వీణ); 9-0 అంగ్లమున వార్తలు; 9-15 హిందీలో వార్తలు; 9-30 మోహన్‌తారా అజిన్‌క్యా (ఖ్యాల్ బిహాగ్) 9-40 ఆప్కీ పసంద్ (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి

మద్రాసు అక్టోబర్ 27—
చెన్నపట్నంలోని ప్రముఖకళాశాల అయోలా కాలేజీ నేడు రజతోత్సవం జరుపుకొన్నది మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి ఎస్ కుమారస్వామిరాజా ఉత్సవాన్ని ప్రారంభించారు క్రైస్తవ మతాచార్యులు మత ప్రబోధకులు మంత్రులు హైకోర్టు జడ్జీలు ప్రముఖ అధికార అనధికారులు హాజరైనారు రజతోత్సవాల సందర్భంగాఏర్పాటు చేయబడిన విజ్ఞాన శాస్త్ర చిత్రకళా ప్రదర్శనలను కూడా ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం చేశారు

ఆముదం నూనెలను గురించి
ఆముదం నూనెలు అనేకం వున్నవి కాని స్వస్తిక్ వారి మెడిసినల్ కాస్టర్ ఆయిల్‌ది అగ్రస్థానం ఇది రుచి, రంగు, వాసనలేనిది భారతదేశంలో అత్యుత్తమమైన ఆయిల్ రిఫైనరి (నూనె పరిశుద్ధి చేసే యంత్రం) లో ఆధునికమైన శాస్త్రపద్ధతులతో తయారు చేయబడినది
స్వస్తిక్ వారి నాణ్యమైన ఇతర వస్తువులలో కొన్ని పరిమళ ఆముదం కాంతి సబ్బు, స్వస్తిక్ షేవింగ్ స్టిక్ బట్టల సబ్బులు గోశాలిక్ బ్రాండు శనప్పుల మొదలగునవి
స్వస్తిక్ వారి మెడిసినల్ కాస్టర్ ఆయిల్
నాణ్యతకు పాటిరేది
స్వస్తిక్ ఆయిల్ మిల్సు లిమిటెడ్ బొంబాయి
సేల్సు డిపోలు
బెంగళూరు సిటి. అర్కాట్ శ్రీనివాచారిరోడ్డు.
మదరాసు. 14 ప్రింగర్సు వీధి బ్రాడ్వే.
దేవాంగిరి. మండి పేట.
మధుర వెం 18, నార్తుచిత్రై స్ట్రీట్
విశాఖపట్టణం 20/125, థాంప్సన్ వీధి
కొచ్చిన్. కల్వెట్టి రోడ్డు.
హైద్రాబాద్ (దక్కన్) బి 2. బ్లాక్ 4 షారహె ఉస్మాని సుల్తాన్‌బజార్.
మంగుళూరు. 20/165, ఏరేష్ వాలయ్య రోడ్డు

లుకోనా

స్త్రీల వెల్లకుసుమ వ్యాధికి దివ్యౌషధము రెండు రోజులలో గుణమిచ్చును.
... డ్రగ్ స్టోర్స్ విజయవాడ

GEC ★ GEC ★ GEC
వినండి! విని ఆనందించండి

జి ఇ సి
బి సి 4987 5 వాల్వు
బ్యాండు స్ప్రెడ్
ఏ సి మోడల్ రు 495/-
బి సి 4987
ఏసి/డిసి మోడల్ రు 520/-
G.E.C. రేడియో
మీ అభిరుచులకు తగినట్లు ఇతర మోడల్సు స్టాకు గలవు
ప్రతి జి ఇ సి రేడియో 12 నెలలు గ్యారంటీ ఇవ్వబడును
ఫోన్ 86506 టెలిగ్రాం RADSALES
[illegible]
111 A యెల్లంతుల రోడు బెజవాడ
GEC ★ GEC ★ GEC

దిపళని యునైటెడ్ కార్పొరేషన్ లిమిటెడ్
21/22 లింగిసెట్టివీధి, మద్రాసు 1
స్థాపితము 1943
బహుమతి చీటి
50 నెలలు నెలకు రు. 5/-
లెక్కలేని సదుపాయాలు
★ తప్పనిసరిగా విల్వచేయుట
★ సులువైన వసతికరమైన వాయిదాలు
★ నెలచీట్లు ఎత్తునపుడు బహుమతి వచ్చుట కవకాశము
★ చెల్లించిన సొమ్ముపై అప్పులిచ్చుట
★ బహుమతిపొందినవారు చందాకట్టనక్కరలేదు
★ మిగతా మెంబర్లు కడపట, వారి పూర్తిసొమ్ము 7½% వడ్డీతో పొందుదురు
మెంబరు కాగలందులకు ప్రవేశ రుసుము ఎనిమిది అణాలుతోసహా
మొదటినెల చందా రు 5/- తక్షణంపంపండి.

లల్లూరాం అండ్ కో
స్థాపితము 1928
ఇనుపపెట్టెలు డక్కుబీరువాలు కొక్కుపెట్టెలకు ప్రసిద్ధి
హిందూహైస్కూలు వద్ద విజయవాడ
LALLURAM & CO
NEAR HINDU HIGH SCHOOL VIJAYAWADA 1

కెమెరాలు
అన్నిరకముల కెమెరాలు ఫోటో సామానులు దీపావళికి తగ్గింపు ధరలకు అమ్ముచున్నామని చెప్పుటకు సంతసించు చున్నాము
మూర్తి అండ్ కో. (కెమెరా హవుస్)
బిసెంటు రోడ్డు విజయవాడ 2

ధాతుశక్తి
దౌర్బల్యమును నశింపజేసి వీర్య వృద్ధి రక్తపుష్టి బలమును కలుగజేయు నిరపాయకరమైన అద్భుతమగు బలవర్ధ కౌషధము పత్యము లేదు
20 రోజులకు 40 బిళ్లలు రూ 6-0-0
40 రోజులకు 80 ,, రూ 11 0-0.
శ్రీ కృష్ణా ఫార్మసీ ఇన్నీసుపేట, రాజమండ్రి
సంహా నిచ్చువారు
డాక్టర్ వి సాంబశివరావు ఎల్ ఐ యమ్

ప్రింటువేసిన చీరలు
మిల్లువస్త్రములు, ఆర్టుసిల్కు.
వినన్ అండ్ కాటిన్
★
వ్యాపార వివరములకు వ్రాయండి
లా అండ్ కంపెని (మద్రాసు) లిమిటెడ్
232, వాల్‌టాక్సురోడ్డు, మద్రాసు 3.

తాజా వార్తలు

మద్రాసు అక్టోబర్ 28—

గ్రామ ప్రాంతాలలో ప్రజలకు పూర్తి రేషను సప్లయి చేయడం ఆదరణసాధ్యంగా లేనందున ప్రస్తుతం అమలులోవున్న ఇన్‌ఫార్మల్ రేషనింగును రద్దు చేయడమే మంచిదని నేటి మధ్యాహ్నాం జరిగిన చెన్నరాష్ట్ర ఆహార సలహా సంఘ సమావేశంలో అందరు ఏకగ్రీవాభిప్రాయాన్ని వెలిబుచ్చినట్లు తెలుస్తున్నది

చెన్నపురి సమీపంలో పోలీసు కాల్పులు

ముగ్గురికి గాయాలు

మద్రాసు అక్టోబర్ 27—

చెంగల్పట్టు జిలా పోలీసు అధికారులు అమలులో పెట్టిన 144 వ సెక్షను ధిక్కరించి పూనమల్లి ఏరియాలోని కున్రత్తూర్ గ్రామంలో కొందరు అల్లరిచేయగా వారిపై పోలీసులు కాల్పులు జరిపారు ముగ్గురికి గాయాలు తగిలినవి ఇద్దరు మద్రాసులోని ఆసుపత్రిలో ప్రవేశపెట్టబడినారు ఇది మద్రాసుకు సమీపంలోవున్న గ్రామం

దీపావళికి హెచ్చుపంచదార సప్లయి

మద్రాసు, అక్టోబర్ 28—

దీపావళికి అదనంగా పంచదార రేషన్ యివ్వాలని రెవిన్యూ బోర్డువారు రేషనింగ్ అధికారులకు ఉత్తరువులు జారీ చేశారు

పండుగాపాయలకుపై ఆదాయం కలవారికి అరవీసెడు అంతకు తక్కువ ఆదాయం కలవారికి పదాసేరు ఎందదార అదనంగా యిస్తారు. దీపావళికి కొన్నిరోజులు ముందుగా ఇలా యిస్తారు

అహమ్మదాబాద్‌లో సోమ మంగళవారాలలో జరిపిన సోదాలఫలితంగా రెండువేల దొంగరేషన్ కార్డులు దాచి వుంచబడిన ఆహారపదార్థాలు దొరికినవని ఇంకా ఈ వారమంతా సోదాలు జరగగలవని ప్రకటించబడింది



ఇటీవల వేక్‌దీవిలో ట్రూమన్, మెకార్థర్‌లు రహస్యంగా చర్చించినప్పటి చిత్రం

టిబెట్‌పై చైనా దండయాత్ర

(1 వ పేజీ తరువాయి)

యాలద్వారా జరుగుతున్న ఉత్తరప్రత్యుత్తరాలపై ఇప్పుడు అందరి దృష్టి కేంద్రీకృత మౌతున్నది

టిబెట్‌పై సర్వాధిపత్యం చైనాకే కలదని అంగీకరించిన ఇండియా ఈ విషయంలో జోక్యం కలిగించుకొని ప్రత్యేకంగా చేయుగలిగినదేమీ లేదిమాట నిజమే అయినప్పటికీ పూర్వంజరిగిన ఒడంబడిక ప్రకారం టిబెట్ సంపూర్ణ స్వపరిపాలనాధికారానికేమీ భంగంరాని పద్ధతిని టిబెట్ భవితవ్య సమస్యను పరస్పర సామరస్య పూర్వకంగా పరిష్కరించుకొనవలసిందిగా నవచైనా ప్రభుత్వానికి ఇండియా గట్టిగా సలహా యిచ్చివున్నందున ఇప్పుడు అందుకు విరుద్ధంగా "దండయాత్ర" ప్రారంభమైనట్లు వస్తున్నవార్తలు ఇక్కడ అధికారవర్గాలకు అమిత ఆందోళన కలిగిస్తున్నవి

పెకింగ్ ప్రభుత్వం ప్రస్తుతం తీసుకున్న చర్య ఆ ప్రభుత్వం ఇండియాకు యిచ్చిన హామీలకు పూర్తిగా విరుద్ధంగా వున్నదని ఇక్కడ ఎరిగ చెందబడుతున్నది.

"పిచ్చుకపై బ్రహ్మాస్త్రం"

చైనాచర్యపై డాక్టర్ రామమనోహర్ లోహియా హెచ్చరిక

లక్నో, అక్టోబర్ 26—

టిబెట్‌పై చైనా దండయాత్రను తీవ్రంగా విరసిస్తూ సోషలిస్టు నాయకుడు డాక్టర్ రామమనోహర్ లోహియా అది కేవలం పిచ్చుకమీద బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించడమే"నని పేర్కొన్నారు

ఆయన ఈ విషయమై పత్రికా ముఖాన ఒక ప్రకటన చేస్తూ ఇంకా క్రింది విధంగా వివరించారు:

చైనా టిబెట్‌పై దండయాత్ర ప్రారంభించింది అంటే పిచ్చుకమీద బ్రహ్మాస్త్రం ప్రయోగించబడిందన్నమాట

టిబెట్ ప్రస్తుత పరిపాలకులు అభివృద్ధి విరోధకంగా, నిరంకుశంగా ప్రవర్తిస్తూ వుండవచ్చు; లేకపోవచ్చు కాని విదేశీయుల ఆధిపత్యం బాధ లేకుండా అది సర్వస్వతంత్ర రాజ్యంగా వుండాలన్నది మాత్రం నిర్వివాదాంశం. ఒక దేశపు అంతరంగిక వ్యవహారాలను- అవి అన్యదేశ ప్రభుత్వ సుస్థిరత్వానికి ఏ విధంగాను భంగకారణం కాకపోయినప్పటికీ—దానిపై దండయాత్ర జరపడానికి సాకుగా తీసుకోవడమే న్యాయమంటే ఇప్పుడు టిబెట్‌పై చైనా దండయాత్ర జరిపింది, రేపు అమెరికా రష్యాపైన, రష్యా ఇండియాపైన ఇలాగే ఒకదేశం మరొకదేశంపై జంకు గొంకు లేకుండా దండయాత్రలు ప్రారంభించి అనతికాలంలో ప్రపంచమంతా సంకుభిశమై పోగలదనడానికేమీ సందేహంలేదు

"కొరియాయుద్ధం కేవలం అటాంటిక్ రాజ్యకూటానికి సోవియెట్ రాజ్యకూటానికి మధ్య జరుగుతున్న యుద్ధం గనక, ఆ విషయంలో నేను ఉత్తరకొరియా పక్షంగాని దక్షిణకొరియా పక్షంగాని వహించి వాదించడానికి విరాకరించాను

కాగా, ఇప్పుడు టిబెట్‌పై రెండింటిలోను ఏ రాజ్యకూటానికీకూడా చెందదు కనుక టిబెట్ ప్రజలు 30 లక్షలమందికి విముక్తి కలిగించే నిమిత్తమే ఈ దండయాత్ర ప్రారంభమైందనడం పూర్తిగా అర్థరహితమైన మాట చైనా ప్రజల ఎడ్ల మనకు గల స్నేహాభిమానాలు ఎప్పుడూ తగ్గవు అయినప్పటికీ ప్రస్తుత చైనా ప్రభుత్వానికి ఈ దండయాత్ర ఫలితంగా కలిగిన కళంకం అచంద్రార్కంగా విలిచిపోగలదనే మన దృఢ విశ్వాసాన్ని ప్రకటించడానికి మనం ఎంతమాత్రం సందేహించకూడదు

"కొరియాలో ఓడించబడిన సోవియెట్ కూటం ఇప్పుడు టిబెట్‌ను జయించడంద్వారా తన ప్రతిష్ఠను నిలబెట్టుకోడానికి ప్రయత్నిస్తూ వుండవచ్చు అయితే దీనివల్ల సోవియెట్ కూటపు విదేశాంగ విధానానికి బాసటగా వుండకుండా తాను స్వేచ్ఛను సంపాదించుకోవలసిన అగత్యాన్ని చైనా గుర్తించవలసివున్నది కూడా

"తన పశ్చిమ సరిహద్దును బలపరచుకోడానికే ఈ చర్య తీసుకుంటున్నానని చైనా సాకు చెప్పి ప్రపంచాన్ని వంచించాలని చూస్తున్నది దీనికి సమాధానం చైనాతో కంటె కాషాపాంపక్ష్మభిత ఈ వ్యాది విషయాలలో ఇండియాతోనే ఎక్కువ సన్నిహిత సంబంధబాంధవ్యాలు గలదేశం టిబెట్ కనుక ఈ దండయాత్రద్వారా చైనా అంతర్జాతీయ న్యాయాలను ఉల్లంఘించడమేకాకుండా ఇండియాకుకూడా ఎనలేని ద్రోహం అపచారం చేసిన దౌతున్నది

"టిబెట్‌పై అప్పుడే దండయాత్ర ప్రారంభ మైంది ఈ సమయంలో మనం నేపాల్ సంగతిని విస్మరించకూడదు ఏడాది క్రిందటే ఈ విషయం నేను గుర్తుకు తెచ్చానుకూడా.

"ఇంకా ఆలసించినట్లయితే ప్రమాదంతప్పదు నేపాలీ ప్రజలు ప్రజాస్వామ్యంకోసం కొనసాగిస్తున్న పోరాటానికి ఇండియాప్రజలు హృదయపూర్వకంగా సహాయ సహకారాలను అందజేయవలసివున్నది."

టిబెట్ దండయాత్ర పట్ల అమెరికా సంచలనం

న్యూయార్క్ అక్టోబర్ 27—

"ఆసియాలో కమ్యూనిస్టు ఎత్తుకు' సంబంధించి కొరియా, ఇండో-చైనాల తరవాత టిబెట్ వార్తలకు అత్యంత ప్రాముఖ్యమిచ్చి నేను అమెరికన్ పత్రికలన్నీ ప్రకటించినవని న్యూయార్క్ నుంచి ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నాడు.

పెకింగ్ సేనలు లాసాపైకి పురోగమించగల ప్రమాదం లేకపోలేదని, కమ్యూనిస్టు చైనాతో స్నేహ సద్భావాలతో వర్తించడానికి ఇండియా విశ్వయించుకోడానికి టిబెట్ సమస్య ఒక ప్రధాన కారణమనీ వివరిస్తూ కొన్నాళుగా వార్తా పత్రికలు సూచనలు చేస్తూనే వున్నవి కూడా

టిబెట్‌పై దండయాత్ర ప్రారంభమైనదనే వార్తలను అమెరికన్ పత్రికలు ఇంతవరకు వేరెట్టి వివరాలను, వాఖ్యలను ప్రకటించలేదు వివిధ సర్వాలద్వారా వస్తున్న వార్తలమాత్రం ఒకచోట ప్రచురించబడుతున్నవి వాటనిబట్టి టిబెట్ లోను, దాని పరిసర ప్రాంతాలలోను పరిస్థితి ఎంతవరకు విషమించినదో పాఠకులు ఊహించుకోవలసివున్నది

టిబెట్ పీఠభూమి హిమాలయ పర్వతప్రాంతం, ఇండియా కామన్‌వెల్త్ అను ప్రస్ఫుటీకరిస్తూ పెద్దపెద్ద మ్యాపులను అనేక పత్రికలు ప్రచురిస్తున్నవి

టిబెట్‌పై దండయాత్ర జరగడమే నిజమైనట్లయితే "అది పెకింగ్ ప్రభుత్వంతో సరస సల్లాపాలను నెరపుతున్న నెహ్రూ ప్రభుత్వానికి పెద్ద చిక్కునే తెచ్చిపెట్టగల"దని నేడు న్యూయార్క్ టైమ్సు" పత్రిక ప్రకటించింది.

మొత్తంమీద ఇప్పటి పత్రికలు టిబెట్ పరిస్థితిపై సంపాదకీయ వ్యాఖ్యలను ప్రకటించడం ఇంకా ప్రారంభించక పోయినప్పటికీ, ఆ వార్తలకు పెట్టే శీర్షికల ద్వారా "దండయాత్ర జరగడం నిజమే అయితే ఆసియాలో కమ్యూనిస్టు రాజ్యాలతో రాజీ పడాలనే నెహ్రూ విధానంవల్ల ఈ విసంగా చేటు మూడగల"దని ద్యోతకం చేస్తున్నవి.

టిబెట్‌పూర్వ చరిత్ర

న్యూఢిల్లీ, అక్టోబర్ 28—

కమ్యూనిస్టు చైనా టిబెట్టుకు కలిగిస్తామన్న విముక్తి"తో 36 సంవత్సరాల నుండి టిబెట్టు అనుభవిస్తూ వస్తున్న "స్వాతంత్ర్యం' అంతమవుతుంది

4,70,000 చదరపు మైళ్ల వైశాల్యం గల ఈ హిమాలయదేశం రెండు కళాద్దాల నుండి అటు బ్రిటిష్ వాళ్లకూ, ఇటు చైనావాళ్లకు కన్నెర్రగా వుంది

టిబెట్‌పై చైనా కోరుతున్న సర్వాధికార సమస్యను ఈ దండయాత్ర పరిష్కరించడమే కాక 30 లక్షల టిబెట్‌ప్రజలపై దలైలామా ఆధిపత్యాన్ని అంతంచేస్తుంది 1939 లో కవిపెట్టబడ్డ ఈ దలైలామాయే చివరి దలైలామా కాగలడు మతప్రాధాన్యతగల పరిపాలనకు ఇంతటిలో స్వస్తి జరగగలదు

పశ్చిమ చైనాలోని చిన్‌గైలో ప్రవాసం అనుభవిస్తూవున్న పంచన్‌లామాను టిబెట్‌కు అధిపతిగా పెకింగ్ నిలబెట్టవచ్చు 13 సంవత్సరాల వయస్సుగల ఆ పంచన్‌లామా టిబెట్‌కు వెళ్లడానికి సన్నద్ధుడవుతున్నట్లు కూడా వినికిడి అయితే కమ్యూనిస్టు చైనాలో స్వతంత్రమైన ఒక రాష్ట్రంగానే టిబెట్‌ను ఉంచడానికి పెకింగ్ ఇష్టపడుతుంది

టిబెట్‌ను ఆక్రమించుకోవడంతో ప్రపంచపు నడి కప్పుపైనే తన జెండాను కమ్యూనిస్టు చైనా ఎగురవేయ గలుగుతుంది ఇప్పటికి 13 శతాబ్దాల నుంచి మంచూ సామ్రాజ్యం, నేపాల్ జిగీషాపరులు దలైలామా మున్నగు వారు తమ తమ జెండాలను ఈ నడికప్పుపై ఎగురవేసి వున్నారు

ఏడవ శతాబ్దంలో టిబెట్ ఒక శక్తిసంపన్నమైన సామ్రాజ్యంగావుండేది చైనానుంచి కప్పంకట్టించుకునేది ఆ మహాస్థితినుండి 17 వ శతాబ్దం వచ్చేటప్పటికి చైనా మంచూ సామ్రాజ్యంలో దక్షిణపు రాష్ట్రంగా వుండవలసిన దుస్థితికి టిబెట్ దిగజారిపోయింది

ఆరవ దలైలామా స్థానానికి వారసుల విషయంలో మంగోలులకు టిబెటియన్‌లకు పేచిరాగా దానిని పరిష్కారం చెయ్యడానికి మంచూప్రభుత్వం లాసాకు తన అధికారులను సైన్యాన్ని పంపింది ఆ అధికారులు సైన్యం 1912 వరకు కూడ టిబెట్‌లో వున్నారు 1912 లో టిబెటనుండే ఆ అధికారులు సైన్యం తరిమివేయ బడ్డారు

ఈలోగా 18 వ శతాబ్దంలో అప్పటి టిబెట్ రీజెంటుతో వారన్ హేస్టింగ్సు సంప్రదింపులు జరిపి, స్నేహ సంబంధాన్ని నెలకొల్పారు ఆ స్నేహం పెరిగి 1914 లోని ఒడంబడికగా రూపొందింది ఆ కాలంలోనే టిబెట్‌ను గురించి దలైలామాకు రష్యాజారుకు మధ్య కొద్దిపాటి సంప్రదింపులు కూడా జరిగాయి

ఆధునిక టిబెట్ చరిత్రలో బ్రిటన్‌మంచి మధ్యవర్తిత్వాన్ని నిర్వహించింది 1918 లో టిబెట్‌కు చైనాకు మధ్య రేగవలసిన శతృత్వాన్ని అది అరికట్టగలిగింది, 1949 వరకు రాజకీయ రంగంలో అధికార స్వాతంత్య్రం నిలబెట్టబడుతూనే వచ్చింది కాని 1949 లో చాంగ్-కై-షేక్ కమ్యూనిస్టులకు చైనా భూభాగాన్ని విడిచిపెట్టి పైరొంలగగానే జాతీయ చైనా రాయబార వర్గం లాసానుంచి తొలగించబడింది

లాసాలో తన రాయబారవర్గాన్ని నిలుపుకొంటూ వస్తున్నది ఒక్క ఇండియా మాత్రమే చైనా టిబెట్‌ల మధ్య మధ్యవర్తిగా కూడా ఇండియా వ్యవహరిస్తూ వస్తున్నది.

రష్యన్ యురేనియమ్ ఫ్యాక్టరీ

వాషింగ్టన్, అక్టోబర్ 28—

ఉత్తర కొరియాలోని హంగ్‌నామ్‌లో విచిత్రమైన ఒక ఫ్యాక్టరీ మిత్రరాజ్య సేనలకు కనుపించిందని అది ముడి యురేనియంను శుద్ధిచేసేదని. రష్యాకు చెందినదని విశ్వసనీయమైన వర్గాలద్వారా తెలుస్తున్నది. అయితే ఈ ఫ్యాక్టరీలో యాటం ఆయుధాల ఉత్పత్తి కావడంలేదట (యు పి ఐ)

అస్సాం రాష్ట్రంలో దౌర్జన్యవాదుల ఆటకట్టు

నాయకులందరూ అరెస్టు చేయబడ్డారట

న్యూఢిల్లీ అక్టోబర్ 27—

ఇండియా ప్రభుత్వం పర్యుక్స్ మైన్స్, పవర్ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ యస్ యన్ బురగోహన్ నేడు ఒక ప్రకటన చేస్తూ ఉత్తర అస్సాంలోని శివసాగర్ సబ్ డివిజన్‌లో రివల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ సభ్యుల విద్రోహ చర్యలు చాలావరకు అరికట్టబడినవని అన్నాడు

ఆ ప్రాంతంలో దారిదోపిడీలు, సాయుధసంఘర్షణలు, హత్యలు విపరీతంగా జరగడంతో గత జూన్‌నెలలో ఇది 'కల్లోలప్రాంతంగా' ప్రకటించబడిన సంగతి పాఠకులకు విదితమే.

ఆ ప్రాంతంలోని గ్రామాలలో గ్రామస్థులేఆత్మరక్షణ దళాలను ఏర్పాటుచేసుకొని, రివల్యూషనరీ కమ్యూనిస్టుపార్టీ సభ్యులను పట్టి పోలీసులకుఅప్పగిస్తున్నారని ఆయన అన్నాడు

అయితే ఈ పీడ తిరిగి తలఎత్తకుండాజాగ్రత్తలు, ప్రభుత్వం అప్రమత్తులై ఉండాలని ఆయనహెచ్చరించాడు.

ఇండియన్ కంపెనీల చట్టం పునరుద్ధరణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 27—

ఇండియన్ కంపెనీల చట్టాన్ని పునరుద్ధరించే విషయమై విచారించేందుకుగాను ఇండియా మాజీ మంత్రి శ్రీ సి హెచ్. భాభా అధ్యక్షతన ఒక సంఘాన్ని ఇండియా ప్రభుత్వం నెలకొల్పింది. ఏప్రిల్‌నెలాఖరులోగా నివేదికను సంపించవలసిందిగా ఈ సంఘం అర్థించబడింది

(2 వ పేజీ తరువాయి)

ఉక్కు పర్మిట్ల అల్లరి దీనిని గురించి దర్యాప్తు జరిగింది ప్రచారం జరిగినంతగా లోటు కనిపించలేదని ధృవపడింది.

"కొందరు మద్రాసు మంత్రులపై ఆరోపణలలో కూడా ఇదే ధోరణి; ఈ ఆరోపణలన్నింటిని డాక్టర్ రాజేంద్రప్రసాద్ వంటివారు సమగ్రంగా పరిశీలించి 62 పేజీల తీర్పు చెప్పారు అయినప్పటికీ ఇంకా కొందరు వాటిని గురించి అల్లరి ఆందోళన చేస్తున్నారు నూతన రాజ్యాంగం ప్రకారం తుది అప్పీలు దాఖలు చేయవలసింది సుప్రీం కోర్టులో ఆ సుప్రీంకోర్టుపై అప్పీలు చేయాలంటే ఇంక భగవంతునివద్దకు వెళ్లవలసిందే?

"కాంగ్రెసు క్రమశిక్షణను అనుసరించడం అనుసరించకపోవడం అనేది తమ అభీష్టంమీద ఆధారపడివున్నదనే ధోరణిలో కొందరు మాట్లాడుతున్నారు వ్యవహారాలు చేస్తున్నారు మరొకకాంగ్రెసువాది కూడా వీరిలాగే వ్యవహరిస్తే అది మహా పాపమని లోకవిరుద్ధమని ప్రచారం చేస్తున్నారు

"1931 లో కౌన్సిల్సును కాంగ్రెస్ బాయకాట్ చేసినప్పుడు ఒకరు సభ్యులుగా ఎన్నిక కావచ్చు మరొక వ్యక్తి అలాగే చేస్తే, అది పాపకార్యం

'సహాయ నిరాకరణోద్యమం సాగుతుండగానే ఒకరు ప్రాక్టీసు తిరిగి ప్రారంభించవచ్చు మరొకరు అలాచేస్తే వారు కాంగ్రెస్‌ను ధిక్కరించిన వారుగా జమకడుతున్నారు

"తమ ఇష్టం ప్రకారం నిర్ణయించుకుంటున్న ఇలాంటి కాంగ్రెస్ నిబంధనల తీరు వ్యవహారాలు కాంగ్రెస్ సౌష్ఠవానికి భంగం కలిగిస్తున్నవి ఏకొందరికో వుండే అనేక సౌకర్యాలతో పాటు ఇలాంటి సౌకర్యాలను కూడా పూర్తిగా తొలగించవలసిందే

కొంతమంది ఏవో అసంతృప్తులు పెట్టుకొని "ప్రజాకాంగ్రెస్', జనకాంగ్రెస్" అంటూ ఏర్పరచాలని ప్రయత్నిస్తున్నారు వీరికి ఒక ప్రత్యేక దృక్పథంవుంటే, నాయకత్వ సంబంధమైన ఆకాంక్షలు, ఉక్రోషాలు లేనప్పుడు ప్రత్యేక కార్యక్రమంతో ఒక రాజకీయ పార్టీని నిర్మాణం చేసుకొనవచ్చును కదా? కాంగ్రెస్‌అనే పేరును తగిలించుకొనడం దేనికి? ఈనాడు దేశంలోవున్నది ఒక్కటే ఒక కాంగ్రెస్ అది జాతీయ సంస్థ ఎవరూ దీనిని కాదనలేరు ఈ కాంగ్రెస్‌అనే పదాన్ని తాము కూడా వుంచుకొనదలచడంలోనే వారి బలహీనత తెలుస్తున్నది యు పి లో జరిగిన ప్రయత్నాల ఫలితం అందరికీ తెలుసు?

స్వాతంత్ర్యపోరాటం నడిపిన పెద్దలు వయోవృద్ధులైనారు ఈనాడు కాంగ్రెస్ నాయకులుగా వున్నవారిలో చాలామందికి తలనెరిసింది ఇంక యువకులు ముందుకువచ్చి బాధ్యతలు స్వీకరించవలసిన సమయం వచ్చింది యువకులు కోరితే ఈనాడే మేము వైదొలగగలం కొందరికివలె మేము వారికి చిక్కులు కలిగించము

తరువాత డాక్టర్ కె వి స్వామిగారి అభివందనాలతో సభ ముగిసింది

విపణి వీధి

మద్రాసు అక్టోబర్ 28—

అమ్మకం సన్ను		రు. అ. పై
సవరం చిల్లరధర	..	75-1[illegible]-0
పాట్లా బంగారం	....	109- 6-0
మూసా బంగారం	....	108- 2-0
వెండి పందతులాలు	....	182- 8-0
వెండి చిల్లర ధర	....	1-14-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషిన్ వరకు (కోరమాండల్)		184- 0-0
వేరుశెనగ నూనె జటాకు ధర		
3% ఎస్ ఎఫ్ ఏ రెడి	395- 0-0	397- 0-0
నవంబర్ 3%	385- 0-0	39[illegible]- 0-0
నవంబర్, డిసెంబర్		375- 0-0

కొబ్బరినూనె

37½ పౌనుగండన్నా 1 కి	41- 0-9

పంచదార

నెల్లికుప్పం" (2 అందరు)		89- 7- 1
మణి ఎోలియా"	..	92- 0-11
ఉయ్యూరు	..	90-12- [illegible]
తారానూరి"	..	93- 2- 6

బొంబాయి మార్కెట్

బొంబాయి అక్టోబర్ 28—

అమ్మకం సన్ను		రు. అ. పై
పాట్లా బంగారం	....	108- 9-0
వెండి 100-తులాలు	..	180-14-0
సవరను	....	75-14-0

ఢిల్లీమార్కెట్ ధరలు

[ఇస్సీరర్ కురియామల్, గడోడియా మార్కెట్] ఢిల్లీ, అక్టోబర్ 28—

నిరయ్యల (84½ పౌనుల)

	మణుగు 1 కి రు	525—
లవంగాలు	..	168—
శొంఠి	..	212—
యాలకులు	..	130—140
పక్కాలు	..	90—118
పసుపు (ఈరోడ్)	..	60—
,, (నిజామాబాద్)	..	46—
,, (దుగ్గిరాల)	..	48—
ఆప్యూర్ కొబ్బరి	..	8[illegible]— 89
నగ్గునియ్యం	..	67—
మిర్చి	..	80—110
జీలకర్ర	..	70— 87
ధనియాలు	..	80—100
బాదం(కయ్యాలు)	..	27— 68
సోంపు	..	65—
ఎంతులు	..	40— 44
మామిడివరుగు	..	30— 70
గసగసాలు	..	76— 77
బాదం	..	95—140
కిస్‌మిస్	..	140—
జీడిపప్పు	..	147—151

న్యూయార్క్ ప్రత్తి (మ్యాప్)

న్యూయార్క్, అక్టోబర్ 28—

నేటి ఓపెనింగ్	....	39 96
నేటి క్లోజింగ్	....	40.40

1950 అక్టోబర్ 29 ఆదివారం

వికృతినామ సంవత్సర ఆశ్వయుజ బహుళ చవితి

చవితి పూర్తిగా

రోహిణి నక్షత్రం సా॥ 10 గంటలవరకు

వర్జ్యం: ఉ॥ 8.10 నుంచి 9.07 గంటలవరకు

అస్సాం ప్రజలకు డాక్టర్ ప్రసాద్ హామీ

షిల్లాంగ్, అక్టోబర్ 27—

ఇండియా అధ్యక్షుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ షిల్లాంగ్ మునిసిపాలిటీ సమర్పించిన సన్మానపత్రానికి జవాబు చెబుతూ, సైనకంగా అస్సాం రాష్ట్రం ఇండియాకు సింహద్వారం వంటిదని బర్మా, టిబెట్ పాకిస్తాన్ దేశాల సరిహద్దుల మధ్య ఉన్నందున దేశపు సరిహద్దులను శత్రువుల బారినుంచి కాపాడవలసిన ప్రత్యేక బాధ్యత అస్సాం ప్రజలకు కలదని ఉద్బోధించాడు

మాతృదేశరక్షణకు అస్సాం ప్రజలు ఎన్నడూ కర్తవ్య నిర్వహణకు వెనుకంజ వేయరనే ఆశాభావాన్ని ప్రకటిస్తూ దేశ సమైక్యతను దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రజలందరికీ కలదని డాక్టర్ ప్రసాద్ ఉద్బోధించాడు

"స్వాతంత్ర్యం సిద్ధించిన నాటినుంచి దేశం ఎన్నో క్లిష్ట పరిస్థితులను అధిగమించిందని, ఈమధ్యకాలంలో ప్రభుత్వం ఎన్నో విషమ సమస్యలను ఎదుర్కోవలసి వచ్చిందని అయినా ప్రజలకు సౌఖ్యాన్ని కలిగించడంకోసం ప్రభుత్వం శక్తి వంచన లేకుండా ప్రయత్నించిందని ఆయన అన్నాడు

త్వరలో రానున్న జనరల్ ఎన్నికలను గురించి ప్రస్తావించి అర్హులైన వారినే కేంద్ర రాష్ట్ర శాసన సభలకు ఎన్నుకోవలసిందని ప్రజలను హెచ్చరించాడు

ఇటీవల అస్సాంకు సంభవించిన ఆపదలను గురించి ప్రస్తావించి అట్టి మహా ఆపత్కాలంలో ప్రజలకు అపూర్వమైన సేవచేసినందుకు ఆయన సేవలకు కాంగ్రెసు సంఘాలకు తన కృతజ్ఞతను తెలియచేసినాడు ఈ సందర్భంలో అస్సాం ప్రజలకు ప్రభుత్వం తన శక్తి వంచన లేకుండా సహాయం చేయగలదని ప్రెసిడెంట్ ప్రసాద్ హామీ ఇచ్చాడు

అస్సాం ప్రజలు సమైక్యంగా జీవిస్తున్నందుకు డాక్టర్ ప్రసాద్ తన ఆనందాన్ని వెలిబుచ్చాడు

మొదట్లో వర్షం కురిసినా అనేక వేలమంది ప్రజలు ఈ సభకు వచ్చారు

షిల్లాంగ్ మునిసిపాలిటీ ఎక్స్-అఫీషియో అధ్యక్షుడు డిప్యూటీ కమీషనర్ యు సి రాయ్ డాక్టర్ ప్రసాద్‌కు సన్మానపత్రం సమర్పించాడు.

అనేక ప్రశ్నలకు ఒకటే జవాబు!

నీవు వాసన చమురు ఉపయోగించెదవా?

అవును, ఉపయోగించెదవు

అది నీకు అందమైన వెంట్రుకల నిచ్చుచున్నదా?

అది నీకు సుఖము కలిగించుచున్నదా?

అది వెంట్రుకలు తెల్ల బారుటను అడ్డగించుచున్నదా?

అది నిన్ను ఎటువంటివారి మధ్యకూడా వుండునట్లు చేయుచున్నదా?

"ప్రెసిడెంటు వెజిటబుల్ హేరాయిల్" కొని ఉపయోగించుటకు ప్రారంభించు.

ఈ "ప్రెసిడెంటు వెజిటబుల్ హేరాయిల్" అనేకులకు పై చెప్పిన ఆనంద సౌఖ్యము లనేకులకిచ్చినది.

కాబట్టి నీవుకూడ ఎందుకు ప్రారంభించకూడదు?

RATHOD TRADING COMPANY
Manufacturing Perfumers,
21 Tholasingam Street
Sowcarpet Madras-1
Telegrams VEGETABLE,
Phone 2684

ఏజంట్లు కావలయును

ట్రైంక్ కంపెనీ తరపున 25% కమిషను మీద పెర్మనెంటు ఏజంట్లు కావలయును వివరములకు నేడే వ్రాయుము

TRY LUCK COMPANY (Regd)
Uppada E Godavari Dist (S India)



సగము ధరకు యివ్వబడెను నిర్ణయించిన గడియారాల్లో 200 మాత్రమే మిగిలిపోయి ఉన్నవి ప్రతిగడియారం 10 సం॥ లు గ్యారంటీ ఫ్రీ సర్వీసు సేవ పెన్షెందు దిజైను రూ. 19 యొవర్ లాస్టు రోల్డుగోల్డు రూ 23 15 జ్యూయిల్సు రూ 39 ఎక్స్‌ట్రా రోల్డుగోల్డు రూ 49/8 పేవర్ మాడెల్ కలుపు రూ 9

UNITED WATCH CO (A P)
Post Bag No 6715 Calcutta-7.

బహిష్టు ఆగినదా? విచారపడవద్దు. హెచ్చరిక..ఆగాధీయమైన మందులను వాడవద్దు పేరొందినవైద్యుని(గవర్నమెంటు రిజిష్టర్డు) రజో-నియోమోది" తీసికొనుడు నిరపాయమైనది ఎటువంటి పరిస్థితులలోను 4 5 మాసములుగా నిలిచిపోయినను 24 గంటలలో తిరిగి క్రమముగా ప్రారంభమగును గ్యారంటీ యివ్వబడును ఖరీదు రు 6—0—0 వి పి అ 0—10—0లు 'రోదకి' వంకాన విగ్రహమునకు శ్రేష్ఠమైన మందు ఒక మారె కడుపులోనికి తీసుకొనవలెను ఆరోగ్యం, బహిష్టు మామూలుగా వుండును వైద్యుంచేశాను, ప్రజలచేత పొగడబడినది గ్యారంటీ యివ్వబడును ఖరీదు శాశ్వతమునకు రు 6/- తాత్కాలికము రు 3/- వి పి అ 14 అణాలు యింగ్లీషులో వ్రాయుము KAVIRAJ—M BHATTACHARYA (AM) KAVYA VYAKARANTIRTHA VISHAGACHARYA 120 1 1 Upper Circular Road Calcutta-8.

ట్రేడుమార్కు ప్రకటన

ఈ క్రింద వివరింపబడిన ట్రేడుమార్కులు మహాకోసల్ రోలర్ ఫ్లోర్ అండ్ రైస్‌మిల్సు, రైపూర్ (మధ్యప్రదేశం) వారికి చెందినవనియు, వాటిని బహుకాలముగా వీరు ఉపయోగించుచున్నారనియు ఇందుమూలముగా, సమస్త ప్రజలకు, వ్యాపారసంస్థలకు వగైరాలకు తెలుపబడమైనది.

1. 'కమల్‌బ్రాండ్' అను పదములు ఒక కమలముబొమ్మ గ్రామ్‌ఫ్లోర్‌కు సంబంధించినది

2. 'సింహా బ్రాండ్' అను పదములు, ఒక సింహముబొమ్మ లాక్‌ఫ్లోర్‌కు సంబంధించినది

3 'హంసబ్రాండ్' అను పదములు, ఒక హంసబొమ్మ పీస్‌ఫ్లోర్‌కు సంబంధించినది

పైట్రేడు మార్కులను నెం 135647, 137059 137060 దుగా రిజిష్టరు చేయకోరుచూ 1940 ఎం॥ ట్రేడ్‌మార్కు చట్టప్రకారము దరఖాస్తులు దాఖలు అయియున్నవి

పై ట్రేడుమార్కులలో యేదైననుగాని, వీటిని అనుకరించు ట్రేడు మార్కులనుగాని ఎవరైనను వాడినచో, అట్టివారు అందువలన కల్గునష్టములకు ఇన్డియన్ పీనల్‌కోడ్‌ప్రకారం తీసుకొను చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలముగా హెచ్చరించడమైనది

భావాదాప్లకూడా ఈ విషయమును గమనించి, వ్యాపార వరకులను కంపెనీ ప్రొప్రయిటర్లకుగాని, వారి ఆర్జీలకుగాని ఎరుకపర్చవలసినదిగా కోరడమైనది

దట్ట్య యస్ కవి (అడ్వొకేట్)
దిట్ట్య పి సి కేర్ బి ఏ
(ఆనర్సు) యల్ యల్ బి
ట్రేడ్‌మార్కు అటార్నీస్,
సర్వెంట్సు ఆఫ్ ఇండియా
సొసైటీ బిల్డింగ్సు
సాండ్‌హర్స్టురోడ్డు బొంబాయి-4

పార్కేసోప్పు అండ్ కాస్మెటిక్సు
కోయంబత్తూరు
వారికి మద్రాసు, ఆంధ్ర జిల్లాలు, హైదరాబాదు (దక్కన్) కు సోల్ ఏజెంట్లుగా
మెసర్సు ఆర్ ఎస్ రాజన్
43 బందర్‌స్ట్రీట్ మద్రాసు 1
వారిని ఏర్పాటు చేసితిమని ఎంతో సంతోషపూర్వకముగా ప్రకటించుచున్నాము





సకల రోగబాధలు నివారించి ఆయురారోగ్యములు నిచ్చును మందునకు అర్డరుయిచ్చువారు రు 1/- అడ్వాన్సు పంపవలెను

శ్రీ రామచంద్రా యుర్వేదాశ్రమమ్,

ధాజవైద్య నరసింహం వంకులు హెచ్ వి వి అండ్ సన్సు రామచంద్రపురం తూ॥ గో జిల్లా బ్రాంచి - అనపర్తి



అల్లపుం

S S SYED IBRAHIM ROWTHER SON,
Exporters & Importers
H O PATTAMBI (S Malabar) Estd 1906 Branch DINDIGUL
Telegram THREFYES

సంవత్సరము పొడుగున అల్లము కావలసినంత పరిమాణములో ఎగుమతిచేయగలము కూరగాయల వర్తకులు రాబోవుదీపావళి అమ్మకమును ముందుగానే గమనించి కావలసిన సరుకు వ్రాయగోరినాము పెల్లా కొటిస్, మిరియాలు, శొంఠి వక్కలు, కొబ్బరి, పసుపు వగైరాయి"లనా మావద్ద లభించును వివరములకు వ్యాపార షరతులకు వ్రాయండి మా ఏజెంట్లు లేనిచోట, ఏజెంట్లు కావలెను (ఇంగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరములు వ్రాయండి)

నేటి చలన చిత్రాలకు ఒరవడి - మన తోలుబొమ్మలాట



భారతీయ జానపదులను ఉర్రూతలూగించె గాధ రామాయణం. చిత్రంలో కనబడేవి సీతారాముల అమృతమూర్తులు.

పాశ్చాత్య సినిమా ప్రేక్షకులను ఛార్లీ చాప్లిన్ మురిపించినదానికంటె, ఆంధ్ర ప్రేక్షకులను వెయ్యిరెట్లు నవ్వింపగల కేతిగాడు— భార్యవస్తున్న అలికిడివింటే చాలు. హడల్ !

సీతాపహరణానికి పాల్పడి తనకు, లంకకు కూడా చేటు తెచ్చుకొన్న రావణాసురుడు. "లంకాదహనం" ఆటను ఆడినప్పుడు ఈ బొమ్మను ప్రదర్శిస్తారు అలంకార వైచిత్ర్యాలలోని సూక్ష్మ వివరాలయందు సయితం కళా సౌష్ఠవం కొరవడకుండా వుండేటట్లు, ఈ బొమ్మల నిర్మాతలు ఎంత శ్రద్ధ తీసికొనేవారో, పాత్ర స్వరూప స్వభావాలకు అనుగుణంగా బొమ్మను నిర్మించడంలో వారి కౌశలం ఎట్టిదో దీనివల్ల విదితమౌతున్నది.

ఇప్పటి చలనచిత్రాల ప్రదర్శనంలోవలెనె, తోలుబొమ్మలాటలో ' క్లోజప్ ' యిచ్చిన దృశ్యం. ఈ విషయంలో మన పూర్వీకులు చూపిన చాతుర్యానికి నేటి పాశ్చాత్య మేధావులు సయితం విస్తుపోతారనడంలో సందేహంలేదు.

తోలు బొమ్మలాటలో నృత్యప్రదర్శనం చేసే "నటి." ఈ బొమ్మతో వివిధ భంగిమాలను ప్రదర్శింప జెయ్యడంలో నిర్వాహకుల ప్రావీణ్యం అత్యద్భుతం.



ఆంధ్రదేశంలో తోలుబొమ్మలవలె ఉత్తర భారతంలో ఉపయోగించబడే ఈ బొమ్మలు కొయ్యతో చెయ్యబడుతాయి ఆంధ్రదేశంలో ఇవి అరుదుగా కనబడుతవి

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO, at the Indian Express Press, Old Madras Club Compound, CLUB HOUSE Mount Road, Madras.

Regd No. M 3938. ANDHRA PRABHA, MADRAS ★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 251
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: సోమవారం
30-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807494

వెయ్యి మంది నిరాహార దీక్ష

బాలర్ ఘాట్ (పశ్చిమబెంగాల్) అక్టోబర్ 28 —

స్థానిక కాంగ్రెస్ నాయకుడు శ్రీ సరోజరంజన్ ఛటర్జీ, పరిసర గ్రామసీమలనుంచి వచ్చిన మరి 1000 మందిరైతులు నేడిక్కడ నిరాహార దీక్షను ప్రారంభించారు

బాలర్ ఘాట్ ప్రాంతంలో కొన్నాళ్లుగా తిండికొరత ఏర్పడివుంది. ఈ ప్రాంతానికి వెంటనే 20,000 మణుగుల సర్లరు సప్లయి చెయ్యాలని వారు అధికారులను కోరుతున్నారు దానిని సాధించడానికే వారి ఈ నిరశనవ్రతం

స్వీడన్ రాజు గస్టావ్ మృతి

స్టాక్ హోం, అక్టోబర్ 29 —

స్వీడన్ రాజు గస్టావ్ నేడు ఇక్కడ మరణించారు

92 ఏళ్ల వయస్సు గల గస్టావ్ రాజు మొన్న జరిగిన మంత్రివర్గ సమావేశంలో పాల్గొన్న తర్వాత పడిపోయి, తీవ్రమైన అస్వాస్థ్యంతో బాధపడ్డారు

కాశ్మీర్ వివాద పరిష్కారంలో విలంబనపట్ల నెహ్రూ అసంతృప్తి

సమస్య సత్యస్వరూపాన్ని అర్థం చేసుకోడానికి ఇప్పటికైనా ప్రయత్నం కనబడదని విమర్శ

భావి నిర్ణయానికి రాజ్యాంగ సభ ఏర్పడాలన్న సూచనకు సమర్థన

శ్రీనగర్, అక్టోబర్ 28 —

కాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించడానికి వయోజన వోటింగ్ పద్ధతిపై ప్రజాపరిషత్తును సమావేశపరచవలసిందిగా తన ప్రభుత్వాన్ని కోరుతూ నేటి మధ్యాహ్నం కాశ్మీర్ జాతీయ మహాసభ చేసిన తీర్మానాన్ని ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ హర్షించారు మిత్రరాజ్యసమితి కాశ్మీర్ సమస్యను ఇంకా విచారిస్తూ వుండగా, ఇప్పుడు జాతీయ మహాసభ ఇట్టి పర్య జరపడాన్ని కొన్ని దేశాలు విమర్శించవచ్చునని, దానికి భయపడవలసిందేమీ లేదని ఆయన అన్నాడు.



కాశ్మీర్ జాతీయ మహాసభ సాయంత్రం సమావేశంలో మాటాడుతూ భద్రతాసంఘం కాశ్మీర్ సమస్యను శాంతంగా విచారించలేకుండా వున్నదని పండిట్ నెహ్రూ అన్నారు కొరియా సమస్య, అమెరికా, రష్యా సంబంధాలు మొదలైన ప్రపంచ సమస్యలు భద్రతాసంఘాన్ని ఎటుకుని పీడిస్తూవుండడం వల్ల కాశ్మీర్ సమస్యను అది మనస్ఫూర్తిగా చర్చించడానికి అవకాశం చిక్కడం లేదన్నారు

మనకు ఇంత స్పష్టంగాను సులభంగాను కనిపిస్తున్న కాశ్మీర్ సమస్య అంత అయోమయంగాను కష్టంగాను మిత్రరాజ్యసమితికి ఎందుకు కనిపిస్తున్నదో అర్థం కావడం లేదని పండిట్ నెహ్రూ అన్నాడు కొద్ది రోజులలోనే ఒక నిర్ణయం జరుగుతుందని తానను కొన్నానని మూడు సంవత్సరాలైనా ఇంకా ఒకదారీ తెన్నూ ఏర్పడలేదని ఆయన విమర్శించాడు

కాశ్మీర్ పాకిస్థాన్‌కు పోరాదు

"చివరకు కాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించేది కాశ్మీర్ ప్రజలే అదే ఇండియా కోరిక" అని నేడు కాశ్మీర్ జాతీయ మహాసభ పర్కర్ల మహాసభలో మాట్లాడుతూ పండిట్ నెహ్రూ ఉద్ఘాటించాడు

అయితే పాకిస్థాన్‌ను గనక వరించటయితే కాశ్మీర్ దేశానికి సర్వనాశనం తప్పదని ఆయన హెచ్చరించాడు

"ఇండియాలో కాశ్మీర్ ఒక భాగంగా వుండాలని వాకోరిక. ఇండియా, కాశ్మీర్‌ల మధ్య స్నేహభావం, సత్సంబంధం వుండాలని నా ఆశయం కాశ్మీర్ దేశస్థునిగాను, భారతీయునిగాను నేను కాశ్మీర్ ఇండియాలోనే వుండాలని కోరుతున్నాను కాశ్మీర్ పాకిస్థాన్‌కు పోవడం నాకు ఇష్టంలేదు పాకిస్థాన్‌ను వరిస్తే కాశ్మీర్ సర్వనాశనాన్ని కోరితెచ్చుకొన్నట్టే అవుతుంది కాశ్మీర్ నాశనం కావడం నాకిష్టంలేదు" అని పండిట్ నెహ్రూ అన్నాడు

ఆయన తన 60 నిమిషాల ప్రసంగంలోను కాశ్మీర్ సమస్యను విపులీకరించాడు. భద్రతా సంఘానికి ఫిర్యాదు చెయ్యబడినవాటినుంచి నేటివరకు జరిగిన విషయాలనుగురించి ఆయన వివరించాడు ఇండియా తాటస్థ్య విధానం గురించి విశదీకరించాడు

కాశ్మీర్ సమస్యను పరిష్కరించడంలో మిత్రరాజ్యసమితి చేస్తున్న అనవసర ఆలస్యంపట్ల ఆయన ఆశ్చర్యాన్ని ప్రకటించాడు

కాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించేందుకు ప్రజాపరిషత్తును ఏర్పరచడానికి జాతీయ మహాసభ నిన్న చేసిన తీర్మానంపట్ల హర్షాన్ని ప్రకటిస్తూ, ప్రజాపరిషత్తు ఎన్నికలు వయోజన వోటింగుపై జరపటంవల్ల ప్రజల వాంఛితాలు స్పష్టంగా తెలియడానికి వీలున్నదని ఆయన అన్నాడు

భద్రతా సంఘంలో ఈ సమస్య ఇంకా అపరిష్కృతంగా వుండగా ఇంతలో ఈ విధంగా ప్రజాపరిషత్తును సమావేశ పరచడానికి నిర్ణయించడం మంచిది కాదని కొన్ని దేశాలు విమర్శించ వచ్చునని. అయితే కాశ్మీర్ ప్రజలు ఇలా ఎందిగ్ధ స్థితిలో చిరకాలం పడివుండడం సాధ్యంకాదని అందువల్ల భద్రతా సంఘంలో ఈ సమస్య పరిష్కారాన్ని ఎదురు చూస్తున్నదనే విషయాన్ని లెక్కచెయ్యక తమ భవిష్యత్తును తామే నిర్ణయించుకోడానికి కాశ్మీర్ ప్రజలు నిశ్చయించుకోవడం కర్తవ్యమని ఆయన ప్రకటించాడు

ఎన్నికలు

ఇండియాలోకూడా ఇక ఏడునెలలలో ఎన్నికలు జరగనున్నాయని చెపుతూ ఇండియా చరిత్రలో 18 కోట్ల వోటర్లవరకు ఎన్నికలలో పాల్గొనడం ఇదే మొదటిసారి అన్నాడు; ఎన్నికల కార్యక్రమం త్వరత్వరగా పూర్తిచేయబడుతున్నదన్నాడు వోటరజాబితాలు ముద్రించడానికి కాగితం చాలినంత దొరకడంలేదన్నాడు ముద్రణాలయాలుకూడా లభించడం లేదన్నాడు

ఆయుమానాలు పూర్వం తను కాశ్మీర్ వచ్చినప్పుడు రెండే రెండు విషయాలు తమను చెప్పవున్నానని ప్రాకులాడిత్తా ఇండియాలో కలిసివుండడం మంచిదనితోస్తే కలిసివుండడం లేకపోతే విడిపోవడం తప్ప కాశ్మీర్‌కు మూడోమార్గం లేదన్నాడు కాశ్మీర్ ఇండియాను వ్యావియుంవంటి దని చెపుతూ కాశ్మీర్‌ను ఇండియా వదులుకోజాలదన్నాడు రెండుదేశాలమధ్య అవినాభావ సంబంధమున్నదన్నాడు ఈ సంబంధమే ఇండియాతో కాశ్మీర్ కలియడానికి దారి చూపిందనీ అయితే యీ కలయికను కాశ్మీర్ ప్రజాపరిషత్తు ఆమోదించవలసివున్నదని ఆయన అన్నాడు దేశ విభజనతర్వాత ద్విజాతిసిద్ధాంతాన్ని ఇండియా ఆమోదించలేదని అందువల్ల మత విషయాలు ప్రజలరాజకీయ దృష్టిని మలినపరచకూడదని ఆయన హెచ్చరించాడు కాశ్మీర్ ప్రజల నిర్ణయం ఇండియాకు, పాకిస్థాన్‌కుకూడా చాల ముఖ్యమైనది కాగలదన్నాడు

ఇతర దేశాల దృక్పథం

కాశ్మీర్ సమస్యపట్ల ఇతర దేశాలు కొన్ని ప్రకటిస్తున్న సంస్కృతిపు దృక్పథానికి పండిట్ నెహ్రూ ఆశ్చర్యాన్ని ప్రకటించాడు ఈ సమస్యలో గల ఆంతర్యాన్ని పవిత్రతను అట్టి దేశాలు గుర్తించడం లేదని ఏ అవర్గాలమీద ఈసమస్య ఆధారపడివున్నదో ఆదేశాలు అర్థం చేసుకోవడం లేదని ఆయన విమర్శించాడు కాశ్మీర్ ప్రజల్లో నూటికి 82 మంది ముస్లింలు కాబట్టి అది పాకిస్థాన్‌కు చెందాలని కొన్ని పరదేశాలు భావిస్తున్నాయనీ అది చాల శోచనీయమని ఆయన అన్నాడు పైగా కాశ్మీర్‌లో తమకు కావలసిన సైనిక మొదలైన ప్యాక్టులు కూడా ఆయా దేశాలకు వున్నాయన్నాడు

అమెరికా ఇంగ్లండు వంటి దేశాలు ఈ సమస్యను స్వార్థదృష్టితో చూస్తున్నాయని అందుకే దీని పరిష్కారం ఇంతకష్టం అవుతున్నదనికూడా ఆయన ప్రకటించాడు

మిత్రరాజ్య సమితి అలసత్వం

కాశ్మీరు సమస్యను మిత్రరాజ్య సమితి సత్వరంగా పరిష్కరించడానికి పూనుకోవడం లేదని విమర్శిస్తూ ఒక విషయంలో 24 గంటలలో ఒక నిర్ణయం తీసుకోగలిగిన భద్రతాసంఘం మూడు సంవత్సరాలైనా కాశ్మీర్ సమస్యను పరిష్కరించలేకపోవడం ఆశ్చర్యకరమని పండిట్ నెహ్రూ అన్నాడు

మునుపు ఈ విషయంలో భద్రతాసంఘానికి ఫిర్యాదు చేసినప్పుడు 20 రోజులలో నిర్ణయం చేయగలదని తాను తలంచానని మూడుసంవత్సరాల అనంతరం ఈనాడు ఈ సమస్యా పరిష్కారానికి దారి, తెన్నూ కూడా కనిపించకుండా పోయిందని ఆయనఅన్నాడు కాశ్మీర్ సమస్యపట్ల మిత్రరాజ్యసమితి దుకాణదారు దృక్పథాన్ని ప్రదర్శించిందన్నాడు

ఈ విషయంలో అది తన అశక్తతను ప్రదర్శించినా మిత్రరాజ్యసమితి ఉండవలసిన సంస్థ అని గతంలో అది కొంత మంచిపని చేసివున్నదని ఆయన పేర్కొన్నాడు

పాకిస్తాన్ ప్రదర్శిస్తున్న మహోన్మాదాన్ని గురించి మాట్లాడుతూ కాశ్మీర్‌కోసం ఇండియాతో

(మిగతా 2 వ పేజీలో)

కమ్యూనిస్ట్ చైనా టిబెట్‌పై ముట్టడి చేసిన విషయం దలైలామాకు తెలిసిందట

—లాసాలో విపరీతంగా ఆందోళన

న్యూఢిల్లీ అక్టోబర్ 28 —

చైనీస్ సైన్యాలు తమ దేశంపై ముట్టడి జరిపిన సంగతి టిబెట్ ప్రభుత్వానికి ఇప్పుడు తెలిసిందని, టిబెట్ రాజధాని లాసానుంచి వచ్చిన వార్తలు తెల్పుతున్నాయి

టిబెట్‌పై ముట్టడి జరపవలసిందని కమ్యూనిస్టు చైనాలోని రెండవ సైన్యానికి ఉత్తరువు చెయ్యబడిందనీ, టిబెట్ ఇప్పటి "విదేశీయుల ఇంపీరియలిజం ప్రాబల్యంలో" వున్నదనీ అనధికార కమ్యూనిస్టు వర్గాలవారు ప్రకటించిన వార్తలో కలదు

టిబెట్ మీద ముట్టడిజరిపిన చైనీస్ కమ్యూనిస్టు సైనికుల సంఖ్య మాత్రంతెలియలేదు కమ్యూనిస్టు సైనికులు దుర్గమమైన సికంగ్‌రాష్ట్రంలోని ఏ పర్వత ప్రాంతాలపై ముట్టడిజరిపారో, వారు ఉపయోగిస్తున్న ఆయుధాలేట్టివో కూడా తెలియ లేదు

ఏమైనా దలైలామా రాజధానిలో విపరీతంగా ఆందోళన ఉద్రిక్తపరిస్థితి ఏర్పడినట్లు మాత్రం స్పష్టమౌతున్నది

టిబెట్‌నుంచి ప్రజలు తరలి పోతున్నారేమో కూడా ఎట్టి సమాచారాలు రాలేదు ఒకవేళ ప్రజలు వెళ్ళిపోతున్నప్పటికీ వారు ఇండియా సరిహద్దు స్థావరాన్ని చేరుకోడానికి మూడు వారాలు అష్టకష్టాలతోనైన ప్రయాణం చెయ్యవలసి వుంటుంది

కమ్యూనిస్టు వర్గాలద్వారా వచ్చిన ఇతర సమాచారాలు క్రింది విధంగా తెల్పుతున్నాయి:

టిబెట్ యథాపూర్వక పరిస్థితివల్ల చైనా పీపుల్స్ రిపబ్లిక్‌పై దురాక్రమణ జరపడానికి అది అనుకూలంగా వుంది టిబెట్ పరిస్థితి అమెరికన్ ప్రయోజనాలకు ఉపకరిస్తున్నది

'చైనీస్ కమ్యూనిస్టులు టిబెట్‌పై ముట్టడి జరపడానికి అమెరికన్, బ్రిటిష్ తంత్రాలు ముఖ్య కారణం''

అయితే ఈ తంత్రాలను వివరించలేదు

టిబెట్ ఆత్మరక్షణకు ఎట్టి రక్షణ సన్నాహాలు కలవో అగమ్య గోచరంగావుంది అయితే కమ్యూనిస్టు ముట్టడిని దలైలామా సైనికులు నిరోధించడం చాలా కష్టమని అభిజ్ఞ వర్గాలవారన్నారు

చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు మూడు నాలుగు వారాలలో లాసాలో వుండగలవట కాని తీవ్రంగా మంచుకురవడం మంచుకొండలు విరిగి పడుతూ వుండడం మున్నగు ఆటంకాలవల్ల కమ్యూనిస్టుల పురోగమనం కొన్ని నెలలవరకు విలంబన కావచ్చునట

ఇది యిలా వుండగా, రాజకీయ వరాల వారు నిన్న ఇండియా పంపిన అసమ్మతికి పెకింగు నుండి ప్రత్యుత్తరం రావలసే వుంది' అని అంటున్నారు

కాని చైనాపట్ల ఇండియా విధానం పూర్తిగా మారి పోగలదనే సూచనను అభిజ్ఞ వర్గాలవారు త్రోసివేస్తున్నారు

కమ్యూనిస్టు చైనాకు మిత్రరాజ్యసమితిలోనేమి దానికి సంబంధించిన ఇతర సంస్థలలో నేమి సభ్యత్వం యివ్వాలంటూ ఇండియా గట్టిగా కోరడానికి వాస్తవ స్థితిగతులే ప్రాతిపదిక అనీ, అందుచేత అది టిబెట్‌పై ముట్టడి జరిపినదనే కారణాన్ని పురస్కరించుకొని ఇండియా తన విధానాన్ని మార్చుకోదనీ అంటున్నారు.

అయితే, మొత్తంమీద చైనా పట్ల ఇండియా అనుసరించదగల విధానం పెకింగ్ ప్రత్యుత్తరం మీద ఆధారపడి వుంటుందట

చైనాపట్ల ఇండియా ఎదామైత్రి పూర్వక వైఖరిని కలిగి వున్నదనీ మిత్రరాజ్య సమితిలో చైనాకు స్థానాన్ని సంపాదించి పెట్టడానికి అది ప్రయత్నాలు చేస్తున్నదనీ టిబెట్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకోగలమని చైనా వాగ్దానం చేసినదని దానికి విరుద్ధంగా ముట్టడి జరుపుతున్నదని మున్నగు విషయాలు పెకింగ్‌కు ఇండియా పంపిన అసమ్మతిలో పేర్కొనబడ్డాయని ఇప్పుడు తెలియవచ్చింది

పాశ్చాత్యరాజ్యాలవైపు ఇండియా మొగ్గగలదా?

[illegible]

టిబెట్‌పై చైనీస్ కమ్యూనిస్టుల ముట్టడి [illegible]

(మిగతా 2 వ పేజీలో)

కేంబ్రిడ్జి యూనివర్సిటీ ఛాన్సెలర్ పదవి

నెహ్రూ తరపున నామినేషన్ పత్రం దాఖలు చేశారట

కేంబ్రిడ్జ్, అక్టోబర్ 28 —

కేంబ్రిడ్జి యూనివర్సిటీ ఛాన్సెలర్ పదవికై ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూను ఎన్నుకోవాలనే నామినేషన్ పత్రం నేడు దాఖలు చెయ్యబడింది

కాని, పండిట్ నెహ్రూ నిజానికి పోటీ చెయ్యడానికి అంగీకరించాడో లేదో ఇంకా తెలియదు.

లార్ట్ టెడ్డర్ నామినేషన్ పత్రం కూడా దాఖలు చెయ్యబడింది

నెహ్రూ టెడ్డర్‌లలో ఎవరూ విరమించుకొనక పోయినప్పటికీ నవంబర్ 10 వ తేదీన ఎన్నికలు జరగగలవు

యూనివర్సిటీ నిబంధనల ప్రకారం ఛాన్సెలర్ పదవికి పోటీ చెయ్యవలసిందనే ఆహ్వానానికి పోటీ చేసే వ్యక్తి సమ్మతించ నవసరం లేదు

పశ్చిమ బెర్లిన్‌లోని బ్రిటిష్ మండలంలో రష్యనుల అధికారంలోవున్న బెర్లిన్ రేడియోకు బుధవారంనుంచి విద్యుచ్ఛక్తి సరఫరా తగ్గించబడగలదని పశ్చిమ బెర్లిన్ పవర్‌కంపెనీ ప్రతినిధి నేడు అన్నాడు

మహా సరస్సుగా మారిన మరుభూమి

ఎడిలెయిడ్, అక్టోబర్ 28 —

ఇదివరలో వట్టి ఎడారిగాఉండే ప్రాంతం హఠాత్తుగా ఒక మహా సరస్సుగా మారిపోయింది ఈ ప్రాంతాన్ని సందర్శించడానికి వెళ్ళిన కొంతమంది పరిశోధకులు ఏడు రోజులపాటు ఈ 'కొత్త ప్రపంచం' లో ఉండి ఇక్కడికి తిరిగి వచ్చారు

కొలది మాసాలకు పూర్వం వట్టి చవిటి ఎడారిగా ఉండే నాలుగువేల చదరపుమైళ్ల ప్రాంతంఅంతా ఇప్పుడు మహా సరస్సుగా మారిపోయిందట ఇది మధ్య ఆస్ట్రేలియాలో సముద్ర మట్టానికి 39 అడుగులు క్రిందుగా ఉన్నది ఈ సరస్సుపేరు "లేక్ఐర్" ఇటీవల ఆస్ట్రేలియాలో నదులన్నింటినీ కదిలించి ఎరుగనంత ప్రళయంగా వరదలు రాగా, ఆ తరువాత ఈ సరస్సు కనబడింది దీని చుట్టుప్రక్కల అంతా చెట్లు చేమలు అప్పుడే దట్టంగా పెరిగిపోతున్నాయి ఇక్కడ అప్పుడే కుందేళ్ల కాపరం పెట్టాయి ఒక్కసారిగా పెరిగిన పచ్చికను, లేత మొక్కలను కొరికివేసే మిడతల మహమ్మారి కూడా అప్పుడే ప్రత్యక్షమైంది.

ఈ సరస్సు మధ్యన గల ఒక దీవిలో అతి విచిత్రమైన పరికొత్తరకం పాము ఒకటి ఈ పరిశోధకుల కంటబడగా వారు దానిని ఎడిలెయిడ్‌కు తీసుకు వచ్చారు ఇట్టి పాము ఆస్ట్రేలియాలో ఇదివరకు ఎన్నడూ లేదని ఇక్కడి వైజ్ఞానికులు అన్నారు

టిబెట్ విషయంలో ఢిల్లీ అభిప్రాయాన్ని పెకింగ్ ఖాతరు చేయబోదట

ఇది ఆంతరంగిక సమస్యయని, విదేశాల జోక్యం సహించరానిదని భావిస్తున్నదట



దలైలామా

పెకింగ్ అక్టోబర్ 28 —

టిబెట్ పట్ల కమ్యూనిస్టు చైనా ప్రభుత్వ చర్య సందర్భంగా ఇండియా ప్రభుత్వం తెల్పిన అభిప్రాయాలను లక్ష్య పెట్టక పోవచ్చునని పెకింగ్‌లో భావించబడుతున్నది

"ఆశ్చర్యం, విచారాలను" తెల్పుతూ ఇండియా పంపిన అసమ్మతికి పెకింగ్ ప్రభుత్వం తన సమాధానాన్ని త్వరలో పంపక పోవచ్చునట కూడా

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా ప్రత్యేక విలేకరి ఎం. శివరాం ఇంకా క్రిందివివరాలు తెల్పుతున్నాడు

టిబెట్‌పై చైనాముట్టడిగురించి, ఇండియా పంపిన అసమ్మతిగురించి నేడు చైనీస్ కమ్యూనిస్టు విదేశమంత్రివర్గం వారు ఎట్టివ్యాఖ్యానం చెయ్యబోమన్నారు

ఇండియా అసమ్మతి గురించి "పెకింగ్‌లో అత్యున్నతవరాలలో యోచించ బడుతున్న"దని తెలుస్తున్నది

ఇండియా ప్రభుత్వం నోటునుగురించి అధికారవరాలవారిని వాకబుచెయ్యగా, వారు ఎట్టి అభిప్రాయాలను వెల్లడించలేదు త్వరలో పెకింగ్ ప్రభుత్వం సమాధానాన్ని కూడా పంపకపోవచ్చు

టిబెట్‌పై చైనా ముట్టడి వార్తలు ఇప్పటికీ చైనీస్ పత్రికలలో ప్రకటించబడడంలేదు టిబెటును విముక్తి చెయ్యడానికి, చైనీస్ సైన్యం దానిలో బుధవారంనాడు ప్రవేశించినదని తప్ప యుద్ధం గురించి మరెట్టి ప్రకటనలు వెలువడలేదు

టిబెట్‌పై చైనా ముట్టడి కేవలం ఆంతరంగిక విషయమనీ అందుచేత విదేశీయులు దానిని గురించి వాకబు చెయ్యడంగాని, జోక్యం కలిగించుకొనడంగాని అవసరంలేదనీ చైనీస్ కమ్యూనిస్టు ప్రభుత్వం భావిస్తున్నట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలుస్తున్నది

టిబెట్‌పై తనకు సర్వాధికారం కలదని చైనీస్ ప్రభుత్వం తలపోస్తున్నది అందుచేత టిబెట్‌ను ఏవిధంగా విముక్తిచెయ్యడమో ఏవిధంగా చైనాను సమైక్యపరచుకొనడమో దానికి సంపూర్ణ స్వేచ్ఛకలదట

'ఇండియాగాని మరేదేశంగాని చైనా ఆంతరంగిక చర్యనుగురించి ప్రశ్నించడానికి అధికారం లేదని చైనీస్ ప్రభుత్వం అభిప్రాయం '

బ్రిటన్ వైఖరి

లండన్ అక్టోబర్ 28 —

టిబెట్‌పై ముట్టడి జరపడానికి చైనీస్ కమ్యూనిస్టులు [illegible] చేయనున్నామని పెకింగ్‌కు ఆశ్చర్య విచారాలను తెల్పినఇండియాప్రభుత్వం అసమ్మతిలోని అంశాలు మొత్తంమీద బ్రిటిష్ ప్రభుత్వానికి ఆమోదకరంగా వున్నాయనీ నేడొక విదేశాంగ కార్యాలయం ప్రతినిధి అన్నాడు

ఇండియా పంపిన అసమ్మతి పాఠం బ్రిటిష్ ప్రభుత్వానికి ముందుగా తెలియదు అయినప్పటికి పెకింగ్‌కు అది అసమ్మతి తెల్పదలచినదని బ్రిటన్‌కు ముందుగా తెలుసు

ప్రస్తుత పరిస్థితిపై ఇండియాతో బ్రిటన్ సంప్రతించినదని ఇక్కడి రాయబారుల వర్గాలవారంటున్నారు

టిబెట్ పట్ల బ్రిటన్ అనుసరిస్తున్న వైఖరికి 1912 లో చైనాతో జరిగిన ఒడంబడిక ఆధారం, దాని ప్రకారం టిబెట్‌పై చైనాకు సర్వాధికారం వున్నప్పటికి టిబెట్‌కు సంపూర్ణ స్వపరిపాలనాధికారం కలదు

ప్యాస్‌పోర్టులు అవసరంలేదని ప్రకటన

న్యూఢిల్లీ అక్టోబర్ 28 —

టిబెట్ నేపాల్ భూటాన్ ప్రజలకు ప్యాస్‌పోర్టు నిర్బంధాలు వర్తించవనీ, ఇండియాలోకి ఆ దేశాల ప్రజలు విమానాలలో ఎట్టి నిర్బంధాలు లేకుండా రావచ్చునని అధికార ప్రకటన వెలువడింది

కాని, ఆమూడు దేశాలలోని వారు నేల మార్గం ద్వారా ఇండియాకు రావడానికి ప్యాస్‌పోర్టు నిర్బంధాలు వర్తించగలవట

మిగిలిన విదేశీయులందరికి ప్యాస్‌పోర్టు నిర్బంధాలు వర్తించగలవు

దలైలామా చైనా జయించినప్పటికీ టిబెట్‌లోనే వుండగలడట

శ్రీనగర్ అక్టోబర్ 27 —

ఒకవేళ టిబెట్ కమ్యూనిస్టు పరిపాలన క్రిందకు వచ్చినప్పటికీ దలైలామా టిబెట్‌లోనే వుండిపోవచ్చునని లడఖ్ పెద్ద లామా [illegible] నేడిక్కడ ప్రకటించాడు

కాశ్మీర్ జాతీయ మహాసభ కౌన్సిల్ సమావేశంలో పాల్గొనే నిమిత్తం కౌశిక్ శ్రీనగర్ వచ్చాడు

ఆయన ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నాడు:

"ప్రస్తుతం ప్రభుత్వం ప్రజల ప్రాథమిక అవసరాలకు లోటురాకుండా చూడగలనని హామీ నివ్వగల పక్షంలో టిబెట్ కమ్యూనిస్టు ప్రభుత్వం ప్రభావానికి లడఖ్ ప్రజలు లోబడబోరని నా అభిప్రాయం

'ప్రస్తుత పరిస్థితులలో కాశ్మీర్‌తో కలిసి వుండాలనే లడఖ్ ప్రజలు వాంఛిస్తున్నారు కాని కాశ్మీర్ పాకిస్థాన్‌లో విలీనమైపోయినట్టయితే ఇండియా స్వీకరించడానికి సంసిద్ధతను ప్రకటించే మాటవుంటే లడఖ్ ప్రజలు ఇండియాతో కలిసి వుండాలని కోరుతున్నారు"

ఇండియా వైఖరి ఏమిటి?

వాషింగ్టన్ వర్గాలలో నిరీక్షణ

వాషింగ్టన్, అక్టోబర్ 28 —

చైనీస్ సేనలు టిబెట్‌లోకి ప్రవేశించడం సందర్భంగా అమెరికా తీసుకోగల చర్య, ఇండియా ధోరణిపై ఆధారపడి వుండగలదని నేడిక్కడ భావించబడుతున్నది.

రెండు ప్రశ్నలకు సమాధానాలను గురించి యోచించడం ముఖ్యమని పరిశీలకులు తలపోస్తున్నారు ఆ ప్రశ్నలు యివి

ఒకటి - తనకు సహాయపడవలసిందని టిబెట్ ప్రభుత్వం కోరినట్లు తెలుస్తున్నది అప్రకారం, దానికి సహాయపడడానికి ఇండియా నిశ్చయించుకోగలదా ?

రెండు — మిత్రరాజ్యసమితి భద్రతా సంఘానికిగాని జనరల్ అసెంబ్లికి గాని టిబెట్‌పై దురాక్రమణ జరిగినదని ఇండియా ఫిర్యాదు చెయ్య దానికి నిశ్చయించుకోగలదా ?

మూడు పశ్చిమ రాజ్యాలమధ్య 'అప్రకటిత యుద్ధం' పట్ల ఇంతవరకు తాటస్థ్యవిధానం అనుసరిస్తూ వచ్చిన ఇండియా ప్రభుత్వం చైనా ప్రభుత్వానికి పంపిన అసమ్మతి ఫలితం ఏమికాగలదో నని అధికార వరాలవారు శ్రద్ధగా ఎదురు చూస్తున్నారు

పెకింగ్‌కు ఇండియా అసమ్మతిని పంపినందున అమెరికా నాయకత్వానగల నాన్ కమ్యూనిస్టు రాజ్యాల కూటమికి అది విస్పందేహంగా సన్నిహితం కాగలదని భావించబడుతున్నది

టిబెట్‌లోకి చైనీస్ సేనలు ప్రవేశించినవార్త ప్రచురించినయెడల మిత్రరాజ్యసమితిలో చైనాకు సభ్యత్వం యివ్వాలనే ఇండియా పట్టుదల విధిగా తగ్గిపోగలదంటున్నారు

చైనాకు మిత్రరాజ్యసమితిలో సభ్యత్వం యివ్వరాదని ఇతర ప్రతినిధుల పట్టుదల కూడా హెచ్చగలదు

చైనాలో కమ్యూనిస్టులు అధికారానికి వచ్చిన మొదటి రోజులలో అమెరికన్ ప్రభుత్వం క్రింది విధంగా స్పష్టం చేసింది

'అంతర్జాతీయంగా చైనా సత్ప్రవర్తనపై దానిని అమెరికా గుర్తించడం ఆధారపడి వుంటుంది

ఉత్తర కొరియన్‌లకు చైనీస్ కమ్యూనిస్టులు సహాయ పడుతున్నారనే వార్తలు చేరిన నిమ్మటనే వారు టిబెట్‌పై దండయాత్ర చేశారనే వార్తలు వచ్చినందున కమ్యూనిస్టు చైనాను అమెరికా రాజకీయంగాగాని మిత్రరాజ్యసమితి ద్వారా గాని గుర్తించకుండా ప్రజలు ఇతోధికంగా ప్రతిఘటించగలరని ఇక్కడ భావించబడుతున్నది

స్పెయిన్‌లో విదేశ రాయబారుల నియామకం

లేక్‌సక్సెస్ అక్టోబర్ 28 —

స్పెయిన్‌లో రాయబారుల నియామకాన్ని నిషేధిస్తూ మిత్రరాజ్యసమితి 1946 లో చేసిన నిర్ణయాన్ని రద్దుచెయ్యాలనడానికి తోడే తీర్మానంపై రాజీ పోదెయ్యాలని బ్రిటన్ నేడి వార్త ప్రకటించింది.

చూడండి: చదవండి ::
మీ బ్రతుకు నీటిబుడగవంటిది మరణము తప్పదు పాపమే కారణము దేవుడు లోకమును ప్రేమించి, కాగా తన ఏకకుమారుని యందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు క్రీస్తును అనుగ్రహించెను కావున క్రీస్తునునమ్మి జీవము పొందండి యోహాన్ 3:16

ప్రకటన

జయపూరు (ఒరిస్సా) లో మా దినపత్రికలు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంధ్రప్రభ తన స్వంత శాఖాపై అమ్మటకు శ్రీ జవకం పార్వతీశ్వరరావు స్థానే 1-11-1950 నుండి పరశురామ్ న్యూస్ ఏజన్సీ శ్రీ యన్ నారాయణమూర్తిగారిని నియమించడమైనది

మేనేజరు

The only shop for fitting Waterproof Watch Glass by Machine
చౌదరి అండ్ కో.
పార్కు-రోడ్డు : విజయవాడ
అన్నిరకముల గడియారములు
1 సం॥ గ్యారంటీపై రిపేరు చేయబడును.

న్యూయార్కు ప్రత్తి (మార్పు)

న్యూయార్కు, అక్టోబర్ 28 —

నేటి ఓపెనింగ్	....	40 72
నేటి క్లోజింగ్	....	40 60

1950 అక్టోబర్ 30 సోమవారం

వికృతినామ సంవత్సర
ఆశ్వయుజ బహుళ చవితి
చవితి ఉ॥ 7-29 గంటలవరకు
మృగశిర నక్షత్రం రా॥ 7 34 గంటలవరకు
వర్జ్యం: తె. 4 46 గంటలవరకు

సబర్మతి ఆశ్రమం ప్రావిత్ర్యం

సర్దార్ పటేల్ వివరణ

అహమ్మదాబాద్, అక్టోబర్ 29 —

గాంధిమహాత్ముడు, కస్తూరిబా, మహదేవ్ భాయ్‌లు వెళ్లిన చోటుకు చేరాలని విజంగా ఎంతగానో ఆందోళన చెందుతున్నప్పటికీ ఇంకాకొన్ని సంవత్సరాలు బ్రతికి తీరాలని తను అభిలషిస్తున్నానని, దేశానికిసేవ చేయడం కోసమే మరి కొంత కాలం బ్రతకాలని అనుకుంటున్నానని నేడు సబర్మతీ ఆశ్రమవాసుల సభలో ఉపన్యసిస్తూ సర్దార్ వల్లభాయి పటేల్ అన్నాడు.

సబర్మతీ ఆశ్రమాన్ని సందర్శించి, తన గురుదేవుడు గాంధీజీని సన్మరించడానికి సర్దార్ పటేల్ నేటి ఉదయమే అహమ్మదాబాద్ నుంచి ఇక్కడికి వచ్చాడు

ఈ సందర్భంలో జరిగిన ఆశ్రమవాసుల సభలో సర్దార్ పటేల్ ఈ క్రిందివిధంగా ఉపన్యసించాడు:-

"ఓపిక తగ్గిపోతున్నది, అవయవాలు ఉడిగిపోతున్నాయి అనేక ప్రాంతాలకు వెళ్లాలని, అనేకం చూడాలని వున్నది అయితే, సాధ్యమైనంత వరకు శక్తి ఉడిగిపోకుండా ఇంకా కొంతకాలం నేను, జాగ్రత్తపడాలి, గాంధీజీ కస్తూరిబా, మహాదేవదేశాయ్‌లు వెళ్ళినచోటుకే వెళ్లాలని త్రికరణశుద్ధిగా నేను వేగిర పడుతున్నానుగాని, ఇంకా కొంతకాలం బ్రతకాలని కూడాఅనుకుంటున్నాను వారి కోరిక పైనే (గాంధీజీ వద్ధుల కోర్కె పైనే) వారు అసమగ్రంగా విడిచిపోయిన కార్యక్రమాన్ని పూర్తి చేయడానికే ఇంకా కొంతకాలం బ్రతకాలని అనుకుంటున్నాను ''

స్పష్టంగా, మాటలు అది. తూచి మెల్లిగా అంటూ సర్దార్ పటేల్ ఇంకా క్రిందివిధంగా ఉపన్యసించాడు

"సమస్త భారత దేశానికి సబర్మతీ ఆశ్రమం పుణ్యక్షేత్రం ఇక్కడికి వచ్చిన ప్రతివాడు తన పాపాలను ప్రక్షాళితం చేసుకో గలడు

"ఇక్కడికి రాగానే ప్రెసిడెంట్ రాజేంద్ర ప్రసాద్ చింతాక్రాంతుడై నాడు పొంగి పొరలి వచ్చినదుఃఖసముద్రంలోఆయన మునిగిపోయాడు

"ఇండియాలో ఆయనవుమించి మహాపురుషుడు లేడు అయినప్పటికీ, ఆయన కూడా ఈ క్షేత్ర పావిత్ర్యతకు దలించక తప్పలేదు ఆయన హృదయం ద్రవించింది అంటే భారతావని హృదయమే ఇది అన్నమాట భారతావని ముప్పది సంవత్సరాల చరిత్రకు ఇదే కేంద్రం ఈ ఆశ్రమంలో ఎన్ని ఆశ్మలు ఆధ్యాత్మిక పరిణతిని పొందినదో ఈ ఆశ్రమం హరిజన ఆశ్రమంగా ఎలా మారిపోయిందో వివరించవలసిన బాధ్యత నవభారత చరిత్రకారునిదే

"ఈ ఆశ్రమాన్ని హరిజన ఆశ్రమంగా మార్చడం మనందరిని హెచ్చరించడమే ఈ పవిత్రస్థలంలో తూర్పునేందుకు తన అధికారాన్ని మనం పొందవలెనంటే దేశంలో ఏమాత్రమూ నైనా అస్పృశ్యతలేకుండా మనం చేయాలి ఈ లక్ష్యసాధనకే ఈ హరిజనాశ్రమం అవతరించింది గాంధీజీనుంచి పొందిన వారసత్వాన్ని మనం రక్షించుకోవాలి ఆయన కృషికి ప్రతిరూపమైన ఈ ఆశ్రమాన్ని ఆయన లక్ష్యాలకు సిద్ధాంతాలకు అనుగుణంగా ఈ ఆశ్రమంవృద్ధి పొందేటట్లు మనం చూడాలి '

1930 సంవత్సరం సబర్మతీ ఆశ్రమాన్ని హరిజన ఆశ్రమంగా గాంధీజీ మార్చిన సంగతి "ఆంధ్రప్రభ పాఠకులకు విదితమే.

కొరియా యుద్ధంలో చైనీస్ కమ్యూనిస్టులు పాల్గొంటున్నారా?

మెకార్థర్ కార్యాలయానికే సరిగా తెలియడం లేదట

టోకియో అక్టోబర్ 28 —

చైనీస్ కమ్యూనిస్టులు కొరియా యుద్ధంలో ప్రవేశించారనే వార్తలను గురించి మెకార్థర్ కార్యాలయానికిచెందిన గూఢచారులు ఇప్పుడప్పుడే ఏ సంగతీ చెప్పమంటున్నారు. కాని, కొరియా యుద్ధ పరిస్థితి ఆందోళనకరంగా లేదని వేరొక ప్రతినిధి అన్నాడు

మంచూరియా సరిహద్దుకు తూర్పుగా 50 మైళ్ల దూరంలోని ఉన్‌సాన్ ప్రాంతంలో సుమారు 40,000 మంది చైనీస్ కమ్యూనిస్టులు దక్షిణ కొరియన్‌లతో యుద్ధానికి తలవడ్డట్టు వ్యాపించిన వార్తలు నిజమని ధృవపరచడానికిగాని, కాదని తోసిపేయడానికిగాని అనువైన స్థితిలో తాము లేమని ఒక గూఢచారిశాఖ ప్రతినిధి అన్నాడు

వీరు మంచూరియాలో జన్మించిన ఉత్తర కొరియనులే అయివుండవచ్చునని అనుకొంటున్నానని ఇతడు అన్నాడు అయితే ఉన్‌సాన్ ఓంగ్ జంగ్‌లకు ఉత్తరంగా 10 మైళ్ల దూరంలో మొదటి దక్షిణ కొరియన్ సైనికదళం చైనీస్ కమ్యూనిస్టులతో భీషణంగా పోరుతున్నదనే వార్తమాత్రం ఈ ప్రతినిధి ధృవపరచలేక పోయాడు

చంగ్‌చన్ వంతెనపై దాడికి విఫలయత్నం

ఏ దేశానిదో గుర్తు తెలియని ఒక విమానం నేటిరాత్రి చంగ్‌చన్ నదిపైనెగల వంతెనపై బాంబులు వేయడానికి యత్నించింది కాని, ఆ ప్రయత్నం నెరవేరలేదు, బాంబులు నదిలోనే పడ్డాయి

కొరియా మంచూరియా సరిహద్దు వైపుగా పురోగమిస్తున్న బ్రిటిష్ దళాలకు ఈ వంతెనమీదుగానే సరఫరాలు అందవలసి వుంది

బ్రిటిష్ సైనిక దళాల మందపురోగమనం

ఉత్తర కొరియన్‌ల ప్రతిఘటనను చెదగొట్టిన పిదప బ్రిటిష్ కామన్‌వెల్తు పటాలం కిసాన్‌కు పశ్చిమంగా అయిదారు మైళ్లదూరంలో రోడ్డు మీదుగా మెల్లగా మంచూరియా సరిహద్దు వైపు వెళుతున్నారు.

జంగ్‌జంగ్‌కు ఉత్తరంగా కొన్ని మైళ్ల దూరంలో చక్రబంధంనుంచి తప్పించుకున్న దక్షిణ కొరియన్ బలాలలో కొన్నిదక్షిణ దిశను ఉన్‌సాన్ వైపుగాను కొన్ని ఉత్తర దిశగాను పురోగమించనారంభించినవి

జపాన్ నుంచి విమానాల ద్వారా సరఫరాలు

కొరియాలో అష్టమసైన్య ప్రధాన కార్యాలయం. అక్టోబర్ 28 —

పశ్చిమ బెర్లిన్‌కు విమానాలద్వారా సరఫరాలందించినట్లుగా జపాన్‌నుంచి కొరియాకు రోజూ 1 000 టన్నుల సరఫరాలు విమానాలద్వారా. సోల్. వ్యంగ్‌యాంగ్ విమానాశ్రయాలకు గొని రాబడుతున్నకనీ, రవాణామార్గాల విచ్ఛేదనే దీనికి కొరియాలోని అమెరికన్ అష్టమసైన్య ప్రధాన కార్యాలయం నేడు ప్రకటించింది

దక్షిణ కొరియన్ పార్లమెంటు వాయిదా

సోల్, అక్టోబర్ 28 —

దక్షిణ కొరియన్ పార్లమెంట్ సభ్యులు 210 మందిలోను నేడు 62 మంది మాత్రమే హాజరై కోరముకు ఇంకా 43 గురు తక్కువైనందునపార్లమెంట్ సమావేశం రేపటికి వాయిదా వెయ్యబడింది ప్రయాణ సౌకర్యాలు లేకపోవడమే దీనికి కారణమట.

కొత్తకరెన్సీనోట్ల చలామణి

దక్షిణకొరియన్ ప్రభుత్వం నవంబర్ మూడవ తేదీలోగా కరెన్సీ నోట్లను బ్యాంకులలో డిపాజిట్ చేసి కొత్త కరెన్సీ నోట్లను తీసుకోవలసిందని ఇన్‌ఫ్లేషన్‌ను అరికట్టడమే ఈ చర్యలక్ష్యమని దక్షిణ కొరియన్ ప్రభుత్వం నేడు ఒక ఉత్తరువు చేసింది.

అఖిల జర్మనీ రాజ్యాంగ పరిషత్తు

జర్మన్ ప్రజలకు సోషలిస్ట్ యూనిటీపార్టీ వినతి

బెర్లిన్, అక్టోబర్ 27 —

ప్రాగ్‌లో ఇటీవల తూర్పు యూరపియన్ రాజ్యాల విదేశాంగ మంత్రులు నిర్ణయించిన విధంగా అఖిల జర్మన్ రాజ్యాంగ పరిషత్తు నిర్మాణానికి అవసరమైన చర్యలన్నిటిని తాను సమర్థిస్తానని తూర్పు జర్మన్ (కమ్యూనిస్ట్) సోషలిస్టు యూనిటీపార్టీ నేడు ప్రకటించింది

ఈ సందర్భంలో పార్టీ కార్యదర్శి హెర్ వాల్టర్ ఉల్‌బ్రిట్ జర్మన్ ప్రజలందరకు ఒక విజ్ఞాపనచేస్తూ రాజ్యాంగ పరిషన్నిర్మాణానికి కృషి చెయ్యవలసినదిగా కోరాడని తూర్పుజర్మనీ న్యూస్ ఏజన్సీ నేటిరాత్రి ప్రకటించింది

తూర్పు పశ్చిమ జర్మనీల రాజకీయ నాయకులు ఇటీవల ఆరుగంటలపాటు ఒక రహస్య సమావేశం జరిపి సమైక్య ప్రజాస్వామిక దేశంగా జర్మనీని రూపొందించడానికి కావలసిన చర్యలను గురించి చర్చించినట్లు న్యూవెస్ డ్యూష్‌లాండ్" పత్రిక ప్రకటించింది

న్యూఢిల్లీ అక్టోబర్ 28 —

నేపాల్‌లోని పల్పాన జిల్లాలోని డాంగా ప్రాంతంలో ఇండియా ప్రభుత్వం భూగర్భ పరిశోధనలు జరిపిన పరిశీలనల ఫలితంగా అక్కడ బొగ్గు సున్నపురాయి, గ్రాఫైట్, కార్బొనేషియస్ షేల్స్, ఇనుము, కాపర్ పైరిటెస్ ఖనిజాలు పుష్కలంగా దొరకగలవని తేలింది

నెహ్రూ, పటేల్ కుసుమాలు

అహమ్మదాబాద్ అక్టోబర్ 28 —

ఇండియా డిప్యూటీ ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇక్కడికి వచ్చినప్పుడు కొత్త పుష్పం ఒకటి వెలిసింది.

ఆ విచిత్ర కథనం ఇది:—

పండిట్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, తదితర కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు అహమ్మద్‌నగర్ కోట జైలులో బ్రిటిష్‌వారి హయాములో బంధింపబడి వున్నప్పుడు శ్రీ బి ఏ పటేల్ అనే ఆయన అహమ్మద్ నగర్ మునిసిపల్ కమీషనర్ పదవులకు,జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేటు పదవిని నిర్వహిస్తున్నాడు ఆ రోజులలో భారత నాయకు లిరువురికి జైలులో ఎంతగా సౌకర్యాలు కల్పించడానికి వీలయితే అంతగా కలెక్టర్ పటేల్ సమకూరుస్తూ వుండేవాడు

ఆ జైలునుండి విడిచిపెట్టబడినపుడు, వారిరువురు కలెక్టర్ పటేల్‌కు నిర్బంధితుల కానుకగా రెండురకాల ఇంగ్లీషు పుష్పాల విత్తులు ఇచ్చారు ఈ రెండు రకాల పుష్పాలకు తదనంతరం వారిరువురిపేర్లు పెట్టాలని సంకల్పించబడింది. ఆ ప్రకారమే కలెక్టర్ పటేల్ పండిట్ నెహ్రూ అనుమతిపొంది ఆనాడు ఆయన తనకు బహూకరించిన విత్తనానికి జవహర్ జిని' అని నామకరణం చేశాడు

సర్దార్‌పటేల్ ఇచ్చిన విత్తులకు ఆయన పేరు పెట్టడానికి ఇప్పటివరకు ఆయన అనుమతి సంపాదించడానికే వలనుపడలేదు

నేడు సర్దార్‌పటేల్ ఇక్కడికి రాగానే, ఈ కథంతా ఆయనకు చెప్పి ఆ పుష్పాలకు 'వల్లభకీర్తి" అని నామకరణం చేయడానికి ఆయన అనుమతిని పొందారు

ఆనాటి ముచ్చట్లన్నింటినీ సర్దార్‌పటేల్ ఎంతో శ్రద్ధగా విన్నాడు (యు పి ఐ)

నియోజకవర్గ నిర్ణాయక సంఘ కార్యక్రమం ముగింపు

మద్రాసు, అక్టోబర్ 28 —

శ్రీ అనంతశయనం అయ్యంగారి అధ్యక్షత క్రింద రాష్ట్రనియోజకవర్గ నిర్ణయకసంఘం నేడు సమావేశమై తమిళనాడు, రాయలసీమ ప్రాంతాల నియోజక వర్గాల విషయంలో తుది నిర్ణయాలను చేసినట్టు తెలుస్తున్నది, రేపటి సమావేశంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన కార్యక్రమాన్ని ముగించి వెయ్యగలదట

మొత్తం కార్యక్రమమంతా రేపటితోముగియగలదని అందువల్లనే, ఢిల్లీలో 30, 31 తేదీలలో జరగగల ఎలక్షన్ కమీషనర్ల సమావేశానికి హాజరు కావడానికి రేపుఉదయం బైలుదేరి వెళ్లవలసిన శ్రీఎన్ వెంకటేశ్వరన్ రేపు రాత్రి విమానంలో బైలుదేరివెళ్లడానికి నిశ్చయించుకొన్నారు.

డిబ్రుగర్‌లో రాజేంద్రబాబు

డిబ్రుగర్, అక్టోబర్ 28 —

ప్రెసిడెంట్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ డిబ్రుగర్ మునిసిపల్ పార్కులో పదివేలమంది సభలో ఉపన్యసిస్తూ ప్రకృతి సిద్ధంగా సంభవించే ప్రమాదాలను ధైర్యంతో ఎదుర్కొని పోరుగువారికి సహాయపడవలసిందని అక్కడివారికి విజ్ఞప్తి చేశారు భూకంప ప్రాంతాలలో బాధితులకు సహాయం చేస్తున్నవారిని ప్రశంసించారు బ్రహ్మపుత్ర పడవ ప్రమాదంలో మరణించినట్టు భావించబడుతున్న డిబ్రుగర్ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి డిప్యూటీ కలక్టరు మొదలగువారి కుటుంబాలకు తన సానుభూతిని ప్రకటించారు.

భూకంపం, వరద బాధితులపట్ల సానుభూతి ప్రకటిస్తూ ఈ ప్రమాదాల నివారణ మార్గాలను శాస్త్రజ్ఞులు ఇంకా పూర్తిగా కనిపెట్ట లేదన్నారు వచ్చే వర్షాకాలంలో డిబ్రుగర్ వాస్తవ్యుల పరిస్థితి ఏమౌతుందో నని తాను ఆందోళన చెందుతున్నాన్నారు అస్సాం అధికారులు, మిలిటరీ వారిని అభినందించారు కూడా

మార్వారీ సంఘంవారు ఆరువేల రూపాయలను పడవ ప్రమాదంలో మరణించిన ఆరుగురు సాంఘిక సేవకుల కుటుంబాలకు బహూకరించడానికి యిచ్చారు వీరి కుటుంబాలను అస్సాం గవర్నరు ముఖ్యమంత్రి కలుసుకొని ఉపశమన వాక్యాలు చెప్పారు కూడా

షిల్లాంగ్‌నుండి నేటి మధ్యాహ్నం డాక్టర్ రాజేంద్రప్రసాద్ యిచ్చటకు వచ్చినప్పుడు ఘనమైన స్వాగతం యివ్వబడింది అధికారులు అనధికారులు దాదాపు వెయ్యిమంది మోహన్‌బారి విమానాశ్రయం వద్ద ఆయనకు స్వాగతం యిచ్చారు

డాక్టర్ రాజేంద్రప్రసాద్ సైనిక వందనాన్ని స్వీకరించిన తరువాత గవర్నరు శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం, ముఖ్యమంత్రి మిస్టర్ మేథీ ప్రాంతీయ సైన్యాధిపతితో కలిసి గవర్నరు భవనానికి వెళ్లారు రోడ్డు వెంట అనేకమంది వారిని తిప్పి నిలబడి హర్షధ్వానాలు చేశారు

శనివారం ఉదయం డాక్టర్ రాజేంద్రప్రసాద్ షిల్లాంగ్‌నుంచి గౌహతి వచ్చారు అస్సాం రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు, శ్రీ సిద్ధీనాథశర్మ సమర్పించిన సన్మానపత్రానికి ఆయన సమాధానం చెబుతూ ప్రజలందరూ గర్వపడదగిన రాజ్యాంగాన్ని భారత నాయకులు తయారుచేశా రన్నారు ఈ రాజ్యాంగాన్ని ఏదృక్పథంతో ప్రజలు అమలుపరచ గలరనేది ముఖ్య విషయమని కూడా ప్రకటించారు ప్రజలు తమ హక్కులతోపాటు బాధ్యతలనుకూడా స్వీకరించాలన్నారు

స్వాతంత్ర్యం సిద్ధించినందున తమ ఆశయాలన్నీ సిద్ధించినట్లుగా ప్రజలు తలపోయరాదని కూడా రాజేంద్ర బాబు ఈ సందర్భంలో హెచ్చరిక చేశారు

కృష్ణా-పెన్నా ప్రాజెక్టు నిర్మాణం

కావేరిశాఖ కొల్లడం నదిగాని కలుపుతూ కాలవ త్రవ్వడానికి విశాలాంధ్ర మహాసభ అసమ్మతి

మద్రాసు, అక్టోబర్ 29 —

విశాలాంధ్ర మహాసభ కార్యవర సమావేశం ఆదివారం సాయంత్రం 5 గంటలకు మద్రాసు గవర్నమెంటు హౌస్‌లో శ్రీ ప్రకాశం పంతులు గారి బసలో శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారి అధ్యక్షతను జరిగింది సభకు శ్రీ టంగుటూరు ప్రకాశం పంతులు, శ్రీ బులుసు సాంబమూర్తి, డాక్టర్ ప్రకాశచంద్ర శతపథి (కార్యదర్శి విశాలాంధ్ర మహాసభ), న్యాయపతి నారాయణమూర్తి (విజయప్రభ సంపాదకుడు) భావరాజు వెంకట కృష్ణారావు బి యస్ మూర్తి (ఎమ్ ఎల్ ఏ.) క్రొవ్విడి లింగరాజు. (ఎమ్ ఎల్ ఏ) కె. కామేశ్వరమ్మ బాలాంత్రపు సత్యనారాయణ, పయిసిపాటి సుబ్బరామశాస్త్రి కె రామలింగేశ్వరరావు కె రంగనాధాచారి, మర్ల అప్పయ్య శాస్త్రిగార్లు హాజరయ్యారు

శ్రీ కాళేశ్వరరావు పంతులుగారు ప్రసంగిస్తూ ఇదివరకు చాలాకాలంనుంచి, మద్రాసు రాష్ట్రంలోని ఆంధ్రులు, మద్రాసురాష్ట్రంలోని ఆంధ్ర జిల్లాలను ప్రత్యేకంగా చేర్చి ఆంధ్ర రాష్ట్రం యేర్పాటు చేయవలెనని మాత్రమే. ఆందోళన చేయుచున్నామని ఒరిస్సాలో కొంత ఆంధ్రభాగమును చేర్చడంవలన దానిని తిరిగి కొత్త ఆంధ్రరాష్ట్రంలో చేర్చవలెననికూడా కోరుచున్నామని ఇటీవల 1948 సం॥ లో పోలీసు చర్యవల్ల హైదరాబాదు సంస్థానమును ఇండియా యూనియన్‌తో చేర్చిన పిమ్మట నైజామును రాజ ప్రముఖ్‌గా మార్చి హైదరాబాదు రాష్ట్రమును తక్కిన మద్రాసు రాష్ట్రములతోపాటు (స్టేట్సుతోపాటు) ఒక స్టేటుగా చేయుటవల్ల బ్రిటిష్ ఇండియా స్వదేశ సంస్థానాలు అనుభేదం పోయి ఒకే ఇండియన్ యూనియన్ క్రిందికి అన్ని ఆంధ్రప్రాంతములు వచ్చుటవలన హైదరాబాదు సంస్థానాన్ని విచ్ఛిన్నంచేసి, తెలంగాణా జిల్లాలనుకూడా మద్రాసు ఒరిస్సా, మధ్యప్రదేశ్, మైసూరు సంస్థానాలలోని ఆంధ్ర ప్రాంతాలతో కలిపి, ఏకఖండమైన విశాలాంధ్ర రాష్ట్రాన్ని స్థాపించుటకు అవకాశం కలిగినదని అందువల్ల విశాలాంధ్ర స్థాపనమే ఆంధ్రులందరి గమ్యస్థానమని, అందుకోసమే 1949 నవంబరు 26 వ తేదీన విజయవాడలో విశాలాంధ్ర మహాసభ స్థాపించబడినదని పిమ్మట ఓరంగల్లులో జరిగిన విశాలాంధ్ర మహాసభ స్థాయిసంఘ సభ సమావేశంలో విశాలాంధ్ర రాష్ట్ర స్థాపన కొరకై కృషి చేయడానికి తీర్మానించ బడిందని, అందు హైదరాబాద్ సంస్థానంలోని, మహారాష్ట్ర కర్నాటక నాయకులు కూడా, తమ ఆమోదాన్ని తెలిపారని చెప్పారు విశాలాంధ్ర రాష్ట్రంలో అంతర్భాగంగా వెంటనే ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రరాష్ట్రానికి తాత్కాలికంగా మద్రాసు నగరాన్నే రాజధానిగానున్నను విశాలాంధ్ర రాష్ట్రానికి హైదరాబాదు నగరమే రాజధాని కావలయునెయయు మద్రాసు నగరం ఆంధ్రులకు తమిళులకు సమష్టి నగరంగా యుండవలెనని, వరంగల్ సభలో ఈ ధోరణిలో ఒక తీర్మానం కూడ ఆమోదించబడిందని వివరించారు పిమ్మట1950 సంవత్సరం మార్చి నెలలోవిజయవాడలో జరిగిన హైదరాబాదు స్టేటు కాంగ్రెసులో నిజామును తొలగించి హైదరాబాదు సంస్థానాన్ని విచ్ఛిన్నం చేసి, తెలంగాణా ప్రాంతాన్ని మిగిలిన ఆంధ్ర ప్రాంతంలో కలిపి, విశాలాంధ్ర రాష్ట్ర స్థాపన చేయవలెనని, ఇతులనేకర్ణాటక జిల్లాలను మిగిలిన కర్ణాటక జిల్లాలతోను మహారాష్ట్ర జిల్లాలను మిగిలిన మహారాష్ట్ర జిల్లాలతోను చేర్చవలయునని యీ యోగం కూడ తీర్మానించబడెనని ఆయన పేర్కొన్నారు ఇంతేగాక. 1950 జనవరి 4 వ తేదీన మద్రాసులో జరిగిన ఆంధ్రరాష్ట్ర కమిటీ మద్రాసు నగరమే త్వరలో ఏర్పడనున్న ఆంధ్ర రాష్ట్రానికి తాత్కాలిక రాజధానిగా ఉండాలని తీర్మానించింది అని, హైదరాబాదు శాశ్వత రాజధాని కానగునని ఏకగ్రీవంగా తీర్మానించినదని ఆ సభలో రాయలసీమ సభ్యులుకూడ అందుకు అంగీకరించినారని కూడా ఆయన వివరించారు. విశాలాంధ్ర స్థాపనకోసం ఇప్పటినుంచి తీవ్రమైన కృషిని చేయవలసియున్నదని, ఆయన హెచ్చరించారు

ప్రకాశం పంతులుగారి ప్రసంగం

ఆంధ్ర కేసరి ప్రకాశం పంతులుగారు మాట్లాడుతూ, ఆంధ్రులలో ఐకమత్యము పట్టుదల నశిపోవుచున్నవని వాటిని పునరుద్ధరించి ఆంధ్ర ప్రజలలో నవ చైతన్యాన్ని కలిగించేలాగ విశాలాంధ్ర మహాసభ తన కార్యక్రమాన్ని నిర్ణయించి కృషి చేయవలసిందని హెచ్చరించారు. పట్టుదలతో పనిచేస్తేనేకాని, విశాలాంధ్రరాష్ట్ర స్థాపన జరుగదని ఆంధ్రరాష్ట్రమును అందురే సంపాదించుకొనవలయును గాని పైవారెవరో ఇస్తారని ఆశించుకొని చూస్తూఉండడం పొరబాటు అని ఇంతేగాక ఆంధ్రులకు అత్యవసరమైన తుంగభద్ర కృష్ణా పెన్నార్, మాచ్‌ఖండ్, ప్రాజెక్టులను తక్షణమే పూర్తి చేయవలసిందని ఆంధ్రులు ప్రభుత్వాన్ని వత్తిడి చేయాలని హెచ్చరించారు.

సాంబమూర్తిగారి ప్రసంగం

శ్రీ బులుసు సాంబమూర్తిగారు ఉపన్యసిస్తూ ఆంధ్రప్రజల దైనందిన జీవితావసరములు ముఖ్యమూ ఆహార ఆర్థిక సమస్యల నైకొని వాటిని పరిష్కరించడానికి కృషి చేయడం మూలంగా ప్రజల ఆదరాభిమానములు బడసి తద్వారా విశాలాంధ్ర రాష్ట్ర ప్రచారం జరిపి కృతకృత్యులు కావలసినవని హెచ్చరించారు విశాలాంధ్ర మహాసభ కార్యదర్శి డాక్టర్ ప్రకాశచంద్ర శతపథిగారు యిప్పటివరకు జరిగిన విశాలాంధ్ర మహాసభకార్యక్రమమును సమీక్షిస్తూ విశాలాంధ్ర భావం సకలాంధ్ర ప్రజలలో గాఢంగా హత్తుకొనినదని ఆ భావం వ్యాప్తిజేసి ప్రజల ఆదరాభిమానములు పొందగలిగిన విశాలాంధ్ర మహాసభ యింతవరకు కార్యక్రమం జరిపిందినదని యిందుకు విశాలాంధ్ర ప్రజల అవసరములను యీ ఆశయసాధనకు కృషి చేయగలరని అన్నారు శ్రీ భావరాజు వెంకటకృష్ణారావు. శ్రీ బి ఎస్ మూర్తిగార్లు ఉపన్యసించిన పిదప క్రింద తీర్మానాలు యేకగ్రీవంగా ఆమోదించబడ్డారు

1 తెలుగుభాష మాట్లాడే యేకఖండంగా నున్న దేశంలో యావత్తూ ప్రత్యేక విశాలాంధ్ర రాష్ట్రంగా స్థాపించుకొనుటకు దీక్షతో పూనికగొని ఉత్సాహముతో పని చేయగలందులకు యువభావాను యావదాంధ్ర ప్రజలను కోరుచున్నారు ఈ పనిని నిర్వహించడానికి వందల కొలది స్వచ్ఛంద సేవకులు కావలసివున్నది కనుక యిందుకు సిద్ధముగా నున్నవారు తమ పేరును కార్యదర్శి విశాలాంధ్ర మహాసభ విజయవాడ అనే చిరునామాకు తెలుపగోరుచున్నారు

2 రాబోవు విశాలాంధ్ర రాష్ట్రంలో గ్రామ పంచాయితీ రాజ్యం అగ్రస్థానం వహించును గాన ప్రజారాజ్య పంచాయితీలను వెంటనే బహిరంగ సభలలో స్థాపించుకొని, ఆహారసమస్య మున్నగు అత్యవసరమైనదైనందిన సమస్యలను నిర్వహించుటకు పూనుకొనవలసిందని అట్టి పంచాయితీలు స్థాపించిన గ్రామాలు ప్రజారాజ్య గ్రామపంచాయితీలు యేర్పాటు చేసినవెంటనే పంచాయితీ అధ్యక్షులు విజయవాడ విశాలాంధ్ర కార్యాలయానికి పత్రికలకు తెలుపగోరుచున్నాము నవంబరు 26వ తేదీన విశాలాంధ్ర ఉద్ఘాటన దినంగా పరిగణించి ఆరోజున పైకార్యక్రమమును ఉత్సాహంతో నిర్వర్తించ వలసిందిగా కోరుతూ తీర్మానించిడమయినది.

3 కృష్ణా, పెన్నార్, రామపాదసాగర్, తుంగభద్రా, వంశధారా నాగావళి, గండికోట, యేలేరు మున్నగు ఆంధ్రదేశమునందలి ప్రాజెక్టుల నిర్మాణాన్ని సత్వరంమే జరిపేటట్లు ఆ ధులెల్లరూ ప్రభుత్వంపై ఒత్తిడి తేవలసిందిగా యీ సభవారు కోరుచున్నారు

4 కృష్ణా పెన్నార్ ప్రాజెక్టును రాయలసీమ జిల్లాలకును నెల్లూరు మండలమునకు పూర్తిగా ఉపయోగపడునటుగా నిర్మించవలెనని యిప్పుడు మద్రాసు ప్రభుత్వం తలపెట్టినట్లుగా, దానిని అరవజిల్లాలకు తీసుకొనిపోయి కావేరినది, శాఖయగు కొల్లడం నదిలో దీనిజలం కలుప ప్రయత్నించుట అక్రమమని అటుల చేయకూడదని యీసభవారు మద్రాసు ప్రభుత్వమునకు తెలియజేయుచున్నారు

టిబెట్

(1 వ పేజీ తరువాయి)

సదరుబట్టి పాశ్చాత్య రాజ్యాలవైపు ఇండియా మొగ్గగలదనీ ఆసియా రాజ్యాలలో బలాబలాల తారుమారు కాగలదనీ నేడు రాయబారులవర్గాలలో భావించబడుతున్నది.

"టిబెట్‌పై ముట్టడి జరిగినదనే వార్తలను ఇటీ అధికారవర్గాలవారు ఆగ్రహపూరితులు కాలేదు పోతే, సరిగా టిబెట్‌లోకి చైనీస్ కమ్యూనిస్టులు వెళ్ళలేదనీ, వారు యాంగ్సీనదిని దాటి తమకు చెందినదని టిబెట్ అంటున్న ప్రాంతంలో ప్రవేశించారనీ అధికారవర్గాలవారు అంటున్నారు

'టిబెట్ తూర్పు సరిహద్దు విషయమై గల తగాదాలను పరిష్కరించడానికి టిబెట్, చైనాల మధ్య సంభాషణలు జరపడానికి గతంలో ఇండియా బ్రిటన్‌లు యత్నించాయి

"కాని సికింగ్ రాష్ట్రంపై టిబెట్‌కు అధికారం కలదని ఇదివరలో చైనాలోని ఏ ప్రభుత్వం అంగీకరించలేదు ఈ రాష్ట్రం యాంగ్సీనదికి పశ్చిమానవుంది అయితే అది చైనాలోవున్నదన్నట్టుగా యూరపియన్‌ల దేశపటాలలో కనిపిస్తుంది

తూర్పు పశ్చిమరాజ్యాల వివాదాలలో మధ్యమార్గాన్ని అనుసరించడానికి ఇండియా ప్రయత్నిస్తూ వచ్చింది కాని, టిబెట్‌మీద చైనా ముట్టడి జరిపిన ఫలితంగా, పాశ్చాత్యరాజ్యాలకు ఇండియా మరింత సన్నిహితం కాగలదని ఇక్కడ భావించబడుతున్నది '

ఇండియా వైఖరి

డాక్టర్ కేస్కార్ వివరణ

ఆట్టావా, అక్టోబర్ 27 —

"టిబెట్ స్వపరిపాల నాధికారానికి కమ్యూనిస్టు చైనా స్వస్తి చెప్పినట్టయితే ఇండియా హర్షించ జాల"దని ఇండియా విదేశాంగ మంత్రి డాక్టర్ బి వి కేస్కార్ నేడిక్కడ ఒక విలేకరుల గోష్ఠిలో స్పష్టం చేశాడు

టిబెట్‌పై చైనీస్ సేనలు దండయాత్ర ప్రారంభించినట్టు వెలువడిన వార్తపై వ్యాఖ్యానిస్తూ ఆయన ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నాడు:

"ఈ వార్త విని తాను మిక్కిలి ఆందోళన చెందుతున్నట్టు ఇండియా ప్రభుత్వం అప్పుడే చైనాకు తెలియపరచింది కూడా '

అయితే, టిబెట్‌కు ఇట్టి ప్రతిపత్తి వుండాలని లాసాకుగాని, టిబెట్ జోలికి పోవలదని పెకింగ్‌కు గాని సూచించ బూనడం తన హద్దును అతిక్రమించడమే కాగలదని ఇండియా భావిస్తున్నది

తమ విభేదాలను శాంతియుతంగా పరిష్కరించుకో వలసిందిగా ఆ రెండు దేశాలకు కూడా ఇండియా లోగడ సలహానిచ్చింది

ఏదో కొంత స్వపరిపాలనాధికారాన్ని నిలబెట్టుకున్నప్పటికీ టిబెట్ ఎన్నడూ సర్వస్వతంత్ర రాజ్యంగా పరిగణించబడి వుండలేదు అందువేత ఈ విషయంలో జోక్యం కలిగించుకొన జాలదు పూర్వం టిబెట్ స్వపరిపాలనాధికారాన్ని చైనా గుర్తించింది "

నాగజాతివారికి ప్రత్యేక ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ అక్టోబర్ 27 —

ఇండియా పార్లమెంటులో నాగజాతివారికి ప్రత్యేకప్రాతినిధ్యం కలిగించడానికి రాజ్యాంగ చట్టంలోత్యాగల ప్రతిబంధకాన్ని తొలగిస్తూ నేడు ఇండియా ప్రెసిడెంటు ఒక ప్రకటనను చేశాడు.

నెహ్రూ హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

మత యుద్ధాన్ని జరుపుతామని పాకిస్థాన్ నాయకులు పత్రికలు చేస్తున్న నిరంతర ప్రచారాన్ని పండిట్ నెహ్రూ ఖండించాడు

"ఇండియాతో యుద్ధం చేస్తా" మని చాటుకోవడం పాకిస్తాన్ నాయకులకొక వ్యాపారంగా తయారయిందని ఆయన విమర్శించాడు

అయితే ఇవి ధైర్యవంతులైన శక్తివంతులైనవారు చెయ్యవలసిన పనిమాత్రం కాదు ఈ బెదరింపులకు జడిసి కాశ్మీర్‌ను ఇండియా విడిచిపెట్టుకోదు కాశ్మీర్ పట్ల తన విధానాన్ని మార్చుకోదు మా స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు భంగం వాటిల్లే పక్షంలో మా సర్వశక్తులు వినియోగించి అట్టి ప్రమాదాన్ని ఎదుర్కొంగలం' అని పండిట్ నెహ్రూ వక్కాణించాడు

జాతీయ మహాసభ కార్యవర్గ సభ్యులతో కబుర్లు

జమ్మూ, కాశ్మీర్ జాతీయమహాసభ కార్యవర్గ సభ్యులతో కలిసి పండిట్ నెహ్రూ అనేకవిషయాలను గురించి మాట్లాడాడు

లోగడ వచ్చినవరదలు, వాటివల కలిగిన నష్టం మొదలైన విషయాలను గురించి కూడా ఆయన పరామర్శించాడు వరదబాధితులకు అన్నవస్త్రాలను ఆయన ఢిల్లీనుంచి తీసుకువెళ్లాడు వరదలను అరికట్టడానికి కాశ్మీర్ వేసిన పంచవర్ష ప్రణాళికను గురించికూడా ఆయన చర్చించాడు.

పండిట్ నెహ్రూ తిరిగి సోమవారం ఉదయం ఢిల్లీకి వెళతాడు

కాశ్మీర్ భవిష్యత్తు నిర్ణయానికి ప్రజా పరిషత్తు

కాశ్మీర్ జాతీయ మహాసభ తీర్మానం

శ్రీనగర్, అక్టోబర్ 28 —

వయోజన వోటింగ్ పద్ధతిపై ఎన్నుకోబడిన అన్ని దృక్పథాలకు చెందినసభ్యులతోకూడిన ప్రజా పరిషత్తును సమావేశపరచి, దానిద్వారా కాశ్మీర్ భవిష్యత్తును నిర్ణయించడానికి తగిన ఏర్పాట్లను చెయ్యవలసిందిగా అబ్దుల్లా ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ, జమ్మూ కాశ్మీర్ జాతీయ మహాసభ నేడొక తీర్మానాన్ని ఆమోదించింది

కాశ్మీర్ వివాదాన్ని పరిష్కరించడంలో ఆలస్యం చేస్తున్న మిత్రరాజ్య సమితి విధానాన్ని ఆ తీర్మానం ఖండించింది

కాశ్మీర్ సంప్రదాయాలకు అనుగుణ్యంగా, జాతీయ మహాసభ ఆదర్శాల ననుసరించి ఒక రాజ్యాంగ చట్టాన్ని నిర్మించాలనికూడా ఆ తీర్మానం పేర్కొన్నది

కాశ్మీర్ సమస్యను పరిష్కరించడంలో మిత్రరాజ్యసమితి పొందుతున్న అపజయాలకు కారణం, అది పాకిస్తాన్‌కు ఇస్తున్న అనవసర ప్రాధాన్యతేనని ఆ తీర్మానం వక్కాణించింది సందిగ్ధస్థితిలో ఎంతోకాలం ప్రజలు వుండజాలరని, అందువల్ల ఈ చర్య తీసుకోవలసిన అవసరం కలిగిందని ఆ తీర్మానం వాకొన్నది

ఈ సందర్భంలో సర్ ఓవెన్ డిక్సన్ అవలంబించిన కొత్త విధానాన్ని ఆ తీర్మానం ఖండించింది ఆ విధానం మిత్రరాజ్య సమితి నిర్దేశించిన ప్రాథమిక సూత్రాలకే విరుద్ధమన్నది

కాశ్మీర్‌పై పాకిస్తాన్ దురాక్రమణ జరిపిందని ఒప్పుకుంటూ దురాక్రమణదారుకు సమానభాగాన్ని పంచిపెట్టాలని సర్ డిక్సన్ అనడం స్వవచనఘాతమని ఆ తీర్మానం ఖండించింది దొంగకు సమానభాగ మేమిటని ప్రశ్నించింది

కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయహక్కుకు సర్ డిక్సన్ అభిప్రాయాలు వ్యతిరేకంగా వున్నాయని, దేశవిభజన పనికిరాదని ఆ తీర్మానం ప్రకటించింది

కాశ్మీర్ ప్రధాని షేక్అబ్దుల్లా, తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, వచ్చేఏడు నేషనల్ అసెంబ్లీ ఎన్నికలు జరగగలవని అన్నాడు. ఈ సందర్భంలో వోటర్ల పట్టికను తయారు చేయవలసిందని తాను జిల్లా అధికారులకు ఉత్తరువులు జారీ చేయగలనని ఆయన అన్నాడు

ఇటీవల వరదలవల్ల దెబ్బతిన్న రోడ్ల మరమ్మతుకు తన ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు మంజూరు చేసిందని జనరల్ కౌన్సిల్‌లో కొందరు సభ్యులు అడిగిన కొన్ని ప్రశ్నలకు ఆయన జవాబు చెపుతూ అన్నాడు.

నేషనల్ కాన్ఫరెన్స్ నియమావళిని సవరించడానికి ముగ్గురితో ఒక ఉపసంఘం నియమించబడింది

ఈ తీర్మానాన్ని రెవిన్యూమంత్రి మిర్జా అఫ్జల్‌బేగ్ బలపరిచాడు ఆ తరువాత దానిని సమర్థిస్తూ ఉపప్రధాని బక్షీ గులాం మహమ్మద్ ఉపన్యసించాడు

"మాంచెస్టర్ గార్డియన్" హెచ్చరిక

మాంచెస్టర్, అక్టోబర్ 27 —

భద్రతా సంఘం కాశ్మీర్ సమస్యను త్వరలో ఇదో అదో తేల్చివెయ్యాలనిసూచిస్తూ మాంచెస్టర్ గార్డియన్ పత్రిక నేడొక వ్యాసాన్ని వ్రాసింది ఈ సమస్యపై చర్చను తిరిగి వెంటనే ప్రారంభించాలన్నది

'పాకిస్తాన్‌తో శాంతిగా వుండాలని ఇతరపెద్ద సమస్యలను పరిష్కరించుకోవాలని తహతహపడుతూ కాశ్మీర్ లోయను విడిచిపెట్టుకోడానికి సిద్ధపడే ప్రజలు కొందరు ఇండియాలో వున్నారు వారికి తగిన వాతావరణాన్ని ఇండియాలో కల్పించవలసివుంది" అని ఆపత్రిక వ్రాసింది కాశ్మీర్ సమస్యతోపాటు శరణార్థుల ఆస్తిసమస్య పరిష్కరించబడాలన్నది ఇరుదేశాలలోని స్థిరాస్తుల విషయంలోను స్వేచ్ఛగా వ్యవహరించుకోడానికి ఆయా సొంతదారులైన శరణార్థులకు అవకాశం కల్పించాలని, ప్రభుత్వ జోక్యం ఏమీ వుండరాదని ఆపత్రిక సలహా నిచ్చింది

మద్రాసు అక్టోబర్ 28 —

బర్మానుండి తిరిగివచ్చిన దక్షిణాది భారతీయుల సమస్యలనుగురించి పరిశీలనకు బర్మా ఇండియన్ కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ హెచ్ సుబ్రహ్మణ్యం త్వరలో పర్యటన ప్రారంభిస్తారట.

రేడియో

(మంగళవారం, అక్టోబర్ 31)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 6-55 ప్రాతఃస్మరణం 7-0 తెలుగున వార్తలు; 7-15 ఎస్ వి వసంతకోకిలం (రికార్డులు); 7-30 ది సూర్యప్రభ (వయొలిన్); 8-0 ఆంగ్లమునవార్తలు 8-15 మరుగంటి రంగనాథ

మధ్యాహ్నం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 చిత్రవాణి (రికార్డులు) 1-30 ఆంగ్లమున వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగున వార్తలు; 2-0 వినయ విద్వాంసుడు (సితార్); 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం

సాయంత్రం 5-30 ది సూర్యప్రభ (వయొలిన్); 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 గీతమంజరి" (రికార్డులు); 6 30 "గ్రామస్థుల కార్యక్రమం ; అనుగురే అందునా—భక్తిగీతం వ్యవసాయగోష్ఠి విశేషాలేమిటి? ప్రకటనలు ధరలు, వాతావరణం; 7-0 తెలుగున వార్తలు; 7.15 "గ్రామస్థుల కార్యక్రమం"; 7-30 సమాపిసి వియోగం—రూపకం రచన: వి శివరామారావు 7-45 మద్రాస్ వలె; 9-0 ఆంగ్లమున వార్తలు; 9-30 ప్రసార సమాప్తి.

మద్రాసు

(ఏ)

211.3, 31 28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం; 7-30 ముడికొండాన్ ఎస్ వేంకటస్వామి; 8-0 ఆంగ్లమున వార్తలు

211 3, 41 32 మీటర్లలో మధ్యాహ్నం 1-0 మహిళామండలి కార్యక్రమం; 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు, 1-50 సినిమా సంగీతం (రికార్డులు); 2-10 మద్రాస్ "బి వలె; 4-30 పాశ్చాత్య సంగీతం (రికార్డులు)

211 3, 49 30 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు 270 3 మీటర్లలో 5-30 ఎస్ రాజం (వయొలిన్); 6-0 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; (ఆంగ్లమున); 6-20 సెంకోట వి గంగాధరన్; 7-0 గీతమంజరి (రికార్డులు); 7-45 జి ఎన్. బాలసుబ్రహ్మణ్యం టి ఎన్ కృష్ణన్ (వయొలిన్), ఎస్ వి ఎస్ నారాయణన్ (మృదంగం), టి ఎస్ విల్వాద్రి అయ్యర్ (ఘటం); 9-0 ఆంగ్లమున వార్తలు; 9-15 హిందీ పాఠము 9-30 మద్రాసు బి వలె, 10-0 వాద్య సంగీతం (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి

(బి)

270 3, 41 32 మీటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు; 7-15 అంబేలు మంగాళ్ (రికార్డులు); 7-30 మద్రాసు ఏ'వలె

270 3, 31 28 మీటర్లలో మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం; 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 గీతమాలిక (రికార్డులు); 1-30 మద్రాసు ఏ'వలె, 1-40 సినిమా సంగీతం (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు; 2-0 వినయ విద్వాంసుడు (సారంగి); 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-30 మద్రాస్ ఏ వలె

270 3, 60 98 మీటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు; 60 98 మీటర్లలో 5-30 మద్రాసు "ఏ'వలె, 6-20 "సాయం సంగీతం" (రికార్డులు); 6-30 "గ్రామస్థుల కార్యక్రమం"; అనుగురే అందునా—భక్తిగీతం, వ్యవసాయగోష్ఠి విశేషాలేమిటి? ప్రకటనలు ధరలు వాతావరణం 7-0 తెలుగున వార్తలు; 7-15 గ్రామస్థుల కార్యక్రమం" ఆధ్యాత్మ రామాయణ కీర్తనలు; 7-30 దళపతిచిత్ర సమీక్ష—వి ఉమామహేశ్వరరావు; 7-45 మద్రాస్ ఎ వలె 9-30 ఎస్ ఆర్. జానకిరామన్; 10-0 మద్రాస్ "ఏ'వలె; 10-30 ప్రసార సమాప్తి

హైద్రాబాద్

411.0 మీటర్లలో: ఉదయం 6-56 ప్రాతఃస్మరణ: 7-0 తెలుగునవార్తలు; 7-15 రత్నమాలా; 7-50 వీణావాదం వీణ (రికార్డులు); 8-0 ఆంగ్లమున వార్తలు, 8-15 హఫీజ్ అహ్మద్‌ఖాన్ (ఖ్యాల్ గుర్జారీతోడి); 8-40 క్వమర్ జహాన్ (దాద్రా); 8-50 హఫీజ్ అహ్మద్‌ఖాన్ (ఖ్యాల్ బిల్వాల్); 9-0 ఉర్దూలో వార్తలు

మధ్యాహ్నం 12-30 సైగల్, సుబ్బలక్ష్మి (రికార్డులు); 12-50 మహారాష్ట్రమున వార్తలు; 1-0 రవిశంకర్, అలీ అక్బర్‌ఖాన్ (రికార్డులు); 1-10 ప్రేమాంజలి (రికార్డులు) 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 జంత్ర సమ్మేళనం (రికార్డులు) 1-50 తెలుగున వార్తలు

సాయంత్రం 5-30 మహారాష్ట్రమున కార్యక్రమం, 6-0 ఆంగ్లమున వార్తలు, 6-10 స్థానిక ప్రకటనలు; 6-20 హఫీజ్ అహ్మద్ ఖాన్; 6.30 క్వమర్ జహాన్ (దాద్రా గీత్) 6-45 [illegible] హరిశ్చంద్రరావు (గీతావళి); 7-0 తెలుగున వార్తలు, 7-15 గ్రామసీమ గ్రామాభివృద్ధి గ్రామ వినోదాలు-సంభాషణ, రచన: వి మాణిక్యరావు రామనామ సంకీర్తన—ఎ హరిశ్చంద్రరావు విశేషాలు, మార్కెట్ ధరలు వాతావరణం;7-45 కన్నడమున వార్తలు; 8-0 ఉర్దూలో వార్తలు; 8-15 శాస్త్రీయ విజ్ఞానము—దాని సరిహద్దులు: [illegible] 8 30 ఉర్దూ— హిందీలో [illegible] 8 40 శంకరరావు (సితార్ [illegible]); 8-55 క్వమర్ జహాన్ (ఘజల్, గీత్); 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీలో స్పెషల్‌వార్తలు, 9-30 ప్రతిష్ఠాపనము—నాటిక రచన [illegible] శ్రీరామశాస్త్రి 9-55 హఫీజ్ అహ్మద్‌ఖాన్ (తుమ్రి దాద్రా), 10-30 ప్రసార సమాప్తి

1949 జూలై నుండి 1950 జూన్ 30 నాటికి బొంబాయి నగరంలో కాని ఎనిమిది జిల్లాలలో కాని శాంతిభద్రతలు నెలకొల్పడానికి బొంబాయి పోలీసులు [illegible] 28 మంది చనిపోయారని 27 మంది గాయపడ్డారని హోంశాఖామంత్రి శ్రీ మొరార్జిదేశాయ్ బొంబాయి అసెంబ్లీలో చెప్పాడు.

రష్యా సైనిక బలసంపత్తి వెల్లడించడానికి షరతు

రాజకీయ సంఘంలో విషిన్స్కీ ప్రకటన

అగ్రరాజ్యాలు తమ సైనిక సంపదలో మూడవ వంతు తగ్గింపుకు ఆమోదించాలని వివరణ

లేక్‌సక్సెస్, అక్టోబర్ 28 — తమ సాయుధబలాలలో మూడింట ఒకవంతు తగ్గించివేయడానికి అగ్రరాజ్యాలు సమ్మతించేపక్షంలో తన సాయుధబలాలను గురించి రష్యా యథార్థమైన లెక్కలు ఇవ్వగలదని సోవియెట్ విదేశాంగమంత్రి మిస్టర్ ఆండ్రీ విషిన్‌స్కీ నేడు మిత్రరాజ్యసమితి రాజకీయ సంఘానికి వాగ్దానం చేశాడు.

ఆయుధాల తగ్గింపు విషయమై ప్రస్తావిస్తూ విషిన్‌స్కీ ఈ విధంగా అన్నాడు

"అగ్రరాజ్య పంచకం తన సాయుధ బలాలను మూడింట ఒకవంతు తగ్గించి వెయ్యాలనే సూత్రానికి మీరు సమ్మతించే పక్షంలో మా సాయుధ బలాల వంగతి పున్నదున్నట్లుగా చెప్పి వేయగలవని — ఆ చెప్పినది అక్షరాల నిజమని సర్వ విధాల నిరూపించ గలనని మనఃపూర్వకంగా వాగ్దానం చేస్తున్నాను"

రష్యా అమెరికాల మిలిటరీ బడ్జెట్‌లను గురించి చర్చిస్తూ అమెరికా సైనిక వ్యయం సోవియెట్ సైనిక వ్యయం కంటె అనేక రెట్లు హెచ్చు అన్నాడు.

దీనికి ముందు కొరియా యుద్ధంలో మిత్రరాజ్యసమితి సైన్యాల జాపనీస్ సైనికులను పంపుతున్నారంటూ చైనీస్ కమ్యూనిస్టుల చేసిన ప్రకటనలు నిజమని విషిన్‌స్కీ ధృవపరిచాడు

కొరియాలో యుద్ధం ప్రారంభించినది ఉత్తర కొరియనులే అని నిరూపించడానికి యునైటెడ్ స్టేట్స్ ఎట్టి నిదర్శనలూ చూపలేదని, చైనీస్ కమ్యూనిస్టుల ఆరోపించిన విధంగా జాపనీస్ సైనికులను ఉపయోగించడం జపాన్ యుద్ధానంతర ప్రతిపత్తికి భిన్నమని విషిన్‌స్కీ అన్నాడు

ఆసియా శాంతిసంధి

రష్యాకు వ్యతిరేకంగా పెక్కుమంది అమెరికన్ నాయకులు చేస్తున్న ప్రకటనలపట్ల తీవ్రమైన ఆక్షేపణ తెలియజేశాడు ఆ తర్వాత ఆస్ట్రియా శాంతి ఒడంబడికనుగురించి ఇలా అన్నాడు :

"ఆస్ట్రియాలోని బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి అధికారుల ఆస్ట్రియన్ సైన్యాలను తగ్గించి వేయడానికిగాని వాటికర్వ నిర్మూలనమునకుగాని తగిన చర్యలను తీసుకొనలేకపోయారు ఇప్పటికి ఆస్ట్రియన్ ప్రభుత్వంలో కొందరు ఫాసిస్టులు ఉన్నతపదవులలో వున్నారు

"ఆస్ట్రియన్ సైన్యాల పునర్నిర్మాణం జరుగుతున్నది ఆయుధాలు సరఫరాచెయ్యబడుతున్నవి ఆస్ట్రియాలో క్రొత్తవిమానాశ్రయాలు నిర్మించబడుతున్నవి ఇవి అన్నీ అగ్రరాజ్య చతుష్టయ విదేశాంగ మంత్రుల ఒడంబడికలకు పూర్తిగా విరుద్ధం"

"ఆస్ట్రియాతో శాంతి ఒడంబడిక చేసుకొంటే ఆ ఒడంబడిక షరతులు అమలుజరప బడగలవనే హామీ ఏదీ లేకుండా, సంతకాలు చెయ్యడం అవివేకమే కాగలదు

"ఇక యాటంబాంబుల కంట్రోల్ విషయం విషయంలో రష్యా ప్రతిపాదించిన పథకమే పరిష్కారమైనది అమెరికన్ ప్రణాళిక యాటంబాంబుల నిషేధాన్ని గురించి ఎట్టి సూచన చెయ్యలేదు

"యాటంబాంబును ఎప్పటికీ నిషేధించాలనే కోరిక మీకులేదనే మాఅనుమానం"

అక్రమణ సమాప్తికి ఆస్ట్రియా సూచన

వియెన్నా, అక్టోబర్ 27 — ఆస్ట్రియాలో అగ్రరాజ్యాలో కొనసాగిస్తున్న ఆక్రమణ విధానాన్ని సాధ్యమైనంత త్వరలో ముగించవలసినదనీ ఈ ఆక్రమణ అసమంజసమనీ ఛాన్సెలర్ లియోపోల్డ్ ఫిగీ నేటి రాత్రి అన్నాడు

బెర్లిన్‌కు పండిట్ నెహ్రూ కానుక

బెర్లిన్, అక్టోబర్ 27 — ఇండియా ప్రభుత్వం తరపున ఓ డిట్ నెహ్రూ బెర్లిన్ నగరానికి అనుమానం ఏను వృంఒక కరిణిని బహూకరించాడు

ఈ ఏనుగుపిల్లను బొంబాయి కు ఇండియా ప్రభుత్వం తీసుకువచ్చి హేంబర్గ్ ‌లో ప్రదర్శనాలయం ప్రతినిధి స్వాధీనం చేస్తూ ఆది డిసెంబర్‌నాటికి బెర్లిన్‌కు చేరగలనట

ఉదయశంకర్‌కు అమెరికాలో జోహార్లు

న్యూయార్క్, అక్టోబర్ 26 — భారతీయ సాంస్కృతిక సంఘసానిఎన నిధి నిమిత్తం నిన్న రాత్రి యిక్కడ భారతీయ నృత్యకళాప్రదర్శనం జరపబడింది ప్రాక్పశ్చిమ దేశాల సంఘం అమెరికాలోని ఇండియాలీగ్ ఆధ్వర్యాన జరిగిన ఈ ప్రదర్శనంలో అమెరికన్ యువకులు కూడా పాల్గొని సహకరించారు

ప్రదర్శనాన్ని రెండు భాగాలు చేశారు మొదటి భాగంలో స్థానిక భారతీయ యువకులు (అమెచ్యూర్లు) పాల్గొన్నారు వీరు మణిపూర నృత్యం ప్రదర్శించారు భారతీయ గీతాలను పాడారు రెండవభాగంలో అమెరికన్ వర్తకులు పాల్గొని భారతీయ నృత్యాలనే ప్రదర్శించారు

ఈ సందర్భంలో ప్రసిద్ధ భారతీయ నర్తకుడైన ఉదయశంకర్‌కు జోహార్లు అర్పించబడ్డాయి

ప్రసిద్ధురాలైన అమెరికన్ నర్తకి యూత్ సెయింట్ డెనిస్ మాటాడుతూ భారతీయ నృత్యాన్ని అమెరికా ప్రేక్షకులు ఆదరించేటట్లు చేయడానికి శ్రీ ఉదయశంకర్ చాలావరకు కారణమని పేర్కొన్నది

సోవియెట్ మంత్రివర్గంలో మార్పులు

లండన్, అక్టోబర్ 28 — సుప్రీం సోవియెట్ ప్రెసిడియంవారు (ప్రభుత్వ మండలి). కంట్రోల్‌శాఖ ఉపమంత్రి పదవినుంచి ఆన్వనత కారణంగా మెఖిస్‌ను తప్పించారని నేడు లండన్ చేరిన టాస్‌వార్త తెల్పుతున్నది అతడి స్థానే మెర్కులావ్‌ను నియమించారట

వ్యవసాయపు పరుకుల విల్వలశాఖ ఉపమంత్రి పదవినుంచి డ్వినస్కీని తప్పించి, మరొకపదవికి నియోగించారని, అతడి స్థానే పోనోమరెన్కో నియమించబడ్డాడని కూడా టాస్‌వార్త తెల్పుతున్నది

ఇండియన్ యూనియన్‌లో వున్న 515 విద్యుచ్ఛక్తి సంస్థలనుంచి సెంట్రల్ ఎలెక్ట్రిసిటీ కమిషన్‌కు వచ్చిన వర్తమానాన్నిబట్టి 1950 జూలైలో 4,440 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి జరిగినట్లు తెలుస్తున్నది గత ఏడాదితో పోల్చినప్పుడు 120 లక్షల కిలోవాట్లు పెరుగుదల కనిపించింది

ఆంగ్లో-ఈజిప్షియన్ సంధి రద్దుఅయినట్లు కెయిరో భావన

కెయిరో, అక్టోబర్ 28 — 1936 లో జరిగిన ఆంగ్లో ఈజిప్షియన్ ఒడంబడిక రద్దు అయిపోయినట్లుగానే ఈజిప్టు భావిస్తున్నదని ఈజిప్షియన్ ప్రభుత్వ తాత్కాలిక విదేశాంగమంత్రి ఇబ్రహీం ఫరాక్‌బే నేడు ఇక్కడ "అల్ అహ్రామ్" పత్రికా విలేకరితో జరిపిన ఇంటర్వ్యూలో పేర్కొన్నాడు.

ఈ ఇంటర్వ్యూ సందర్భాన ఫరాక్‌బే ఇంకా ఇలా అన్నాడు :

"ఈజిప్టులోని రాజకీయ పక్షలన్నీ కూడా ఈ ఒడంబడిక రద్దయిపోయినట్లుగానే ప్రకటించినవి.

"ప్రస్తుత పరిస్థితుల పరంగా ముఖ్యంగా చిన్న రాజ్యాల శ్రేయస్సు విషయమై మిత్రరాజ్యసమితి సూచించిన హామీల దృష్ట్యా ఆంగ్లో-ఈజిప్షియన్ ఒడంబడిక రద్దయిపోయినట్లుగానే ఇప్పుడు అధికారంలోవున్న వాఫ్డిస్ట్ ప్రభుత్వం భావిస్తున్నది

"బ్రిటన్, ఈజిప్టులమధ్య ఇప్పుడు ఏర్పడివున్న సంబంధాలే కనక ఇంకా కొనసాగేపక్షంలో ఆ ఒడంబడికను రద్దు చెయ్యడానికి అవసరమైన చర్యలను మేమే తీసుకొంటాము

ఈజిప్టు సక్రమమైన మార్గంలో నడుస్తూ వుండగా బ్రిటన్ దొంకతిరుగుడు మార్గంలో నడుస్తున్నది

"తన జాతీయాశయాలను ఈజిప్టు వదులుకొంటుం దనుకోవడం ఊహాగానమే కాగలదు

"ఉభయ దేశాలమధ్య ఇప్పుడు జరుగుతున్న రాయబారాలు ఫలించకపోయినపక్షంలో బ్రిటన్‌కు వ్యతిరేకంగా చర్యలకు రెండుకోట్ల మంది పంచమాంగదళ సభ్యులు సిద్ధంగా వున్నారని రాయబారాలు జరపనిదే ఈజిప్టులో ఎవ్వరూ కనిపించరని ప్రధాని నహాస్ పాషా హెచ్చరించివున్నాడు

1936 లో బ్రిటన్ ఈజిప్టుల మధ్య జరిగిన ఒడంబడిక కాలపరిమితి20సంవత్సరాలు ఈజిప్టులో బ్రిటిష్ సైన్యాలనునికికి సూడాన్‌పై ఆంగ్లో ఈజిప్షియన్ సంయుక్త పరిపాలనకు అవకాశమిచ్చింది

పది సంవత్సరాలకు పిమ్మట ఈ ఒడంబడిక పునరించబడాలని కూడా ఒక షరతు పేర్కొనబడింది ఆ పునరణవిషయంలోనే రెండు దేశాల మధ్య ఇప్పుడు విభేదాలు ఏర్పడినవి.

ఈజిప్టునుంచి బ్రిటిష్ సైన్యాలు నిర్గమించాలని ఈజిప్టు పట్టుబట్టడంవల్లను సూడాన్ ప్రజలకే తమభవిష్యత్తును నిర్ణయించుకొనే అధికారంవుండాలని బ్రిటన్ పట్టుపట్టడంవల్లను ఉభయదేశాల సంప్రతింపులలోను ప్రతిష్టంభన ఏర్పడ్డది.

పిలిప్పీన్స్‌కు ట్రూమన్ హెచ్చరిక

ఆర్థిక సహాయానికి షరతు

వాషింగ్టన్ అక్టోబర్ 28 — అమెరికానుంచి ఆర్థికసహాయాన్ని పొందడానికి ముందు ప్రభుత్వ శాఖలలోను పరిపాలన విధానాలలోను ముఖ్యమైన మార్పులు చెయ్యవలసిఉంది ప్రెసిడెంట్ ట్రూమన్ ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఎల్పిడో క్విరినోను నేడు హెచ్చరించాడు

ఫిలిప్పీన్స్ పరిస్థితిని పరిశీలించి వచ్చిన ఒక అమెరికన్ ప్రతినిధివర్గం ఫిలిప్పీన్స్‌కు యునైటెడ్ స్టేట్స్ 25కోట్ల డాలర్ల సహాయం అయిదేళ్ల వ్యవధిలో చెయ్యవలసినదని ప్రెసిడెంట్ ట్రూమన్‌కు సూచించింది.

ఖర్చుకు తగిన రాబడికోసం పన్నులను నూరింట 60 వంతుల వరకు హెచ్చించవచ్చునని కూడా ఈ ప్రతినిధివర్గం సిఫారసు చేసింది

యునైటెడ్‌స్టేట్స్ నుండి ఫిలిప్పీన్స్ స్వాతంత్ర్యం పొందినపిమ్మట నాలుగేళ్ల మూడు మాసాలకు వెలువరించబడిన ఈ నివేదికలో ప్రభుత్వోద్యోగులలో లంచగొండితనం, అసమర్థత కనిపిస్తున్నవని ఈ పరిస్థితి కమ్యూనిస్టుల ప్రాబల్యంగల హుక్‌బలాప్ గెరిల్లాల ఉద్యమం స్వప్రయోజనసిద్ధికి వీలుగా ఉపయోగించుకొంటున్నదని పేదవారి ప్రమాణాన్ని హెచ్చించడానికి వీలుగా ఉత్పత్తులను కూడా హెచ్చించాలనీ మాజీ కోశాంగమంత్రి మిస్టర్ డేనియల్ బెల్ నాయకత్వాన రెండునెలలు ఫిలిప్పీన్స్‌లో పర్యటన జరిపివచ్చిన ప్రతినిధివర్గం అన్నది

బొంబాయిలోని శరణార్థుల సమస్యలను గురించి ప్రధాని నెహ్రూ వచ్చే నెలలో బొంబాయికి వచ్చినప్పుడు స్వయంగా పరిశీలించగలరని అంధ్రవార సేవాసమితి కార్యదర్శి ఒక ప్రకటన చేసినట్లు బొంబాయి వార్త

పాశ్చాత్య రాజ్యాల సమష్టి సైనికబలం

దురాక్రమణ నెదుర్కొనడానికి తగినంతగా లేనేలేదు

జనరల్ మార్షల్ ప్రకటన

వాషింగ్టన్ అక్టోబర్ 28 — పాశ్చాత్య రాజ్యాల సమష్టి సైనికబలం దురాక్రమణను ఎదుర్కొనగలిగేటంతగా లేనేలేదని విపరీతంగా నష్టపడకుండా యునైటెడ్ స్టేట్స్ రక్షణమంత్రి జనరల్ జార్జి మార్షల్ ఉత్తరఅట్లాంటిక్ రాజ్యాల రక్షణమంత్రుల సమావేశంలో నేడు పేర్కొన్నారు

ఈ సందర్భంలో ఇంతవరకు జరిగిన సన్నాహాలు సముచితమైనవే కావచ్చు కాని కొరియాలో దురాక్రమణకు ప్రోత్సహించినవారిని ఆదిలోఎదుర్కొనగా నష్టపడకుండా వెనుకంజ వేయించడానికి తగినంతగా పాశ్చాత్యరాజ్యాలు అన్నింటికి సైనికబలం లేదనిచెప్పవచ్చు ఇదిపెద్దలోటు ఈలోటును సాధ్యమైనంత త్వరలో తీర్చుకొనడమే మన కర్తవ్యం

దురాక్రమణ ఏ రూపంలో ఎదురైనప్పటికి జయప్రదంగా ఎదుర్కొనడానికి అవసరమైనంతగా సాయుధ బలాలను నిర్మించుకుంటున్నామని అట్లాంటిక్ రాజ్యాల ప్రజలకేమి మనకు వ్యతిరేకంగా కుట్రలు ఎన్నెవారికేమి రుజువుచెయ్యాలి.

"గత సంవత్సరం ప్రపంచరాజ్యాల చరిత్రలో ఒక విధంగా ప్రాధాన్యం వహించగలదు కమ్యూనిజం భయాన్ని పాశ్చాత్యరాజ్యాలు ఓర్జించగలిగడమే గొప్ప విశేషం.

"కొరియాలో సంభవించిన విజయాన్ని మనం పర్యవసానంగా భావించరాదు ఆర్థిక పౌష్టవం అధిక సైనిక బలం — ఇవే కమ్యూనిస్టుల పోటీని ఎదుర్కొనదగు శక్తిస్తోమతలను ధైర్యాన్ని మనకు సమకూర్చినవి విజయం మూలంగా మనం అలక్ష్యానికి తావీయరాదు అసలు పంఘర్షణ ఇప్పుడే ప్రారంభమై వుండవచ్చు

"రక్షణ నిమిత్తం మనం చేస్తున్న కోటానుకోట్ల డాలర్ల వ్యయం అనవసరం కాదు అవసరం ఈ సంగతిని ప్రతిరక్షణమంత్రి తమ పార్లమెంటుకు నచ్చచెప్పాలి"

యూరప్‌లో స్వేచ్ఛా వాణిజ్యం

పారిస్ సభాచర్చల ఫలోన్ముఖత

పారిస్, అక్టోబర్ 27 — ఒక దేశంతో మరొక దేశం వర్తకం చేసుకొనే విషయంలో గల నిర్బంధాలను 1951 సంవత్సరారంభం నాటికి నూరింట 75 వంతుల వరకు తగ్గించివేయడం విషయమై మార్షల్ ప్రణాళికలో పాల్గొంటున్న 18 యూరపియన్ రాజ్యాల కార్యవర్గం నేటి చర్చలలో ఒడంబడికకు చాలా దగ్గరగా వచ్చినట్లు తెలుస్తున్నది

ఒడంబడిక ఏరూపంలో వుండాలన్న సంగతి ఇక తేలవలసి వున్నదని ఐర్లెండ్ విదేశాంగ మంత్రి మిస్టర్ సీన్ మెక్‌బ్రయిడ్ అన్నాడు

'నింటో' పూజా వేదికలు

బాగ్దాద్‌కు పదిమైళ్లలో దొరికినవట

బాగ్దాదు అక్టోబర్ 25 — బాగ్దాద్ నగరానికి పదిమైళ్ల దూరంలో దిలానది ఎడమగట్టునకల ఖఫాజీప్రాంతంలో ప్రాచీనమైన నింటో దేవాలయానికి చెందిన నాలుగు పూజావేదికలను పురాతత్వ పరిశోధకులు కనుగొన్నారట నాలుగువేల సంవత్సరాలక్రితం ఇరాక్‌లో నివసించిన ప్రాచీన సెమెటిక్ జాతులకుచెందిన అమోరిటీలు అకాడియనులు ఈ నింటోను పూజించేవారట

ఇక్కడ పూసలు చిన్నచిన్న రాతివిగ్రహాలు తదితర ప్రాచీన చిహ్నాలుకూడాఎన్నో దొరికినవట

దక్షిణాఫ్రికా భారతీయ సమస్యపై లేక్‌సక్సెస్‌లో తిరిగి రౌండ్‌టేబిల్ సభ?

(ఆంధ్రప్రభ ప్రత్యేకవిలేకరి) న్యూఢిల్లీ, అక్టోబర్ 28 — దక్షిణాఫ్రికా భారతీయుల స్థితిగతులను గురించి ఇండియా, పాకిస్థాన్, దక్షిణాఫ్రికా ప్రతినిధులమధ్య లేక్‌సక్సెస్‌లో రౌండ్‌టేబిల్ సంప్రతింపులు జరగడం సంభవమేనని ఇక్కడి అభిజ్ఞవర్గాలనుంచి తెలుస్తున్నది.

ఈ రౌండ్‌టేబిల్ సమావేశంలో జరిగే ఏక గ్రీవ నిర్ణయాలను అమలు జరపడానికి దక్షిణాఫ్రికా యూనియన్ తగు శాసనాలను ఆమోదించగలదని, దానితరపున, మధ్యవర్తిత్వం చేస్తున్న పాకిస్థాన్ ఇండియా ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది ఈసారి ఈ రౌండ్ టేబిల్ సంప్రతింపులు లేక్‌సక్సెస్‌లోని మూడుదేశాల ప్రతినిధి వర్గాలమధ్య జరగాలని ప్రతిపాదించబడింది

దక్షిణాఫ్రికా భారతీయ సమస్యను మిత్రరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఎజెండానుంచి తొలగించడానికి దక్షిణాఫ్రికా ప్రయత్నించక పోయినట్లయితే, ఈ ప్రతిపాదనను తాను ఆమోదించగలనని ఇండియా తెలియపరచినట్లు తెలుస్తున్నది

ఇక్కడి భారతీయులకు ఎంతో ఆందోళనను కలిగిస్తున్నవని అన్నాడు

ఇండియా ఈ సంభాషణలలో పాల్గొనకుండా చేసిన జాతి ప్రాంతాలబిల్లు ఇప్పుడు అమలులో వున్నదని చెబుతూ, ఈ పరిస్థితిలో తిరిగి సంప్రతింపుల ప్రారంభించడమంటే మిత్ర రాజ్య సమితి సమర్థమైన చర్యలు తీసుకోవడంలో విలంబన జరగడమేకాని అన్యంకాదని డాక్టర్ దాదూ సూచించాడు

ఈ పరిస్థితిలో దక్షిణాఫ్రికాలో ప్రబలంగా పోతున్న ఫాసిస్టు ప్రమాదాన్ని తొలగించడానికి తక్షణమే తగుచర్యలు తీసుకోవలసిందని విజ్ఞప్తి చేశాడు.

జాతిప్రాంతాల బిల్లు అమలుకు సన్నాహాలు

(మన విలేకరి)

జోహానెస్‌బర్గ్, (విమాన టపాద్వారా) జాతిప్రాంతాల బిల్లును అమలు జరపడానికి ప్రభుత్వమూ, స్థానిక యూరపియన్ వర్గాలవారు గట్టి సన్నాహాలు చేస్తున్నారు భారతీయులకు ప్రత్యేకించదగిన అనువైన చోటుకోసం అన్వేషణ సాగించడమే కాకుండా ఇందుకు సంబంధించిన లెక్కల వివరాలన్నింటిని అధికారులు సేకరిస్తున్నారు జాతి ప్రాంతాల బిల్లు అశయాలను సంగ్రహంగా వివరిస్తూ స్థానికసంస్థల ఉపయోగం కోసం ప్రభుత్వం ఒక చిన్న కరపత్రాన్ని ప్రకటించింది కూడా.

ఆర్థికంగా భారతీయులను అణిచివేయ్యడం కోసం పోయెద్దు బ్రిటన్‌లు ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు యూరపియన్ ప్రాంతాలలోని భారతీయుల అస్తులను, బిల్లు అమలు జరిగిన తరువాత వాటంగా కాజెయ్యాలని ఎవ్వరు కొనడానికి ముందుకు రావనంలేదు అరవైఏళ్ళనుంచి భారతీయులు నివసిస్తున్న ప్రాంతాలలో కూడావారి అస్తులకు ఏమీ రక్షణలేకుండాపోయిందిడర్బన్ నగరాన్ని వివిధ జాతి ప్రాంతాలుగా విభజించడానికి దాని మేయర్ అప్పుడే ఒక ఉపసంఘాన్ని కూడా నియమించాడు

తమ నగరంలో భారతీయుల పరిస్థితుల పరిశీలనకు 750 పౌనులు కావాలని జోహాన్స్‌బర్గ్ మునిసిపాలిటీ ప్రభుత్వాన్నికోరింది ప్రిటోరియాలో మునిసిపాలిటీ, భారతీయుల స్థితిగతుల విచారణకు భారతీయులకు బద్ధశత్రువైన డాక్టర్ ఆల్బర్ట్ హెర్జ్‌హాగ్ అధ్యక్షతన ఒక ఉపసంఘాన్ని నియమించింది

ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలవల్ల భారతీయులకు మనశ్శాంతి రక్షణ ఏమీ ఉండడం లేదు

జాతిప్రాంతాల బిల్లుపట్ల ఆఫ్రికన్‌లకు కూడా తీవ్రమైన ఆశాభంగం కలిగింది

బసూటోల్యాండ్‌ను దక్షిణాఫ్రికాలో చేర్చడానికి బసూటో నేషనల్ కౌన్సిల్ తన అసమ్మతిని తెలియపరిచింది.

జాతిప్రాంతాల బిల్లుపై డాక్టర్ డాంగెస్ ప్రకటన

ఆఫ్రికన్ కాంగ్రెస్ ఖండన

జోహానెస్‌బర్గ్ అక్టోబర్ 28 — ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మిస్టర్ వాల్టర్ సిసులూ నేడు ఒక ప్రకటన చేస్తూ, ఆఫ్రికన్ ప్రజలందరూ జాతి ప్రాంతాల బిల్లును మనస్ఫూర్తిగా బలపరుస్తున్నారని న్యూయార్క్‌లో యూనియన్ అంతరంగిక వ్యవహారాల శాఖామంత్రి డాక్టర్ డాంగెస్ చేసిన ప్రకటన చూచి ఆఫ్రికన్‌వారులు విస్మేరపడ్డారని అన్నాడు

న్యూయార్క్‌లో ఒక దక్షిణాఫ్రికా విలేకరితో మాట్లాడుతూ డాక్టర్ డాంగెస్ ఈ ప్రకటన చేశాడట

ఈ ప్రకటనను 80 లక్షల మందికి ప్రాతినిధ్యం వహించే ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ తీవ్రంగా నిరసిస్తున్నదని ఆయన అన్నాడు

మలాన్ హావెంగా ఒడంబడిక

గార్డియల్ పత్రిక విమర్శ

మాంచెస్టర్ అక్టోబర్ 28 — లిబరల్ పత్రిక మాంచెస్టర్ గార్డియన్ నేడు మాలాన్ హావెంగా ఒడంబడికను విమర్శిస్తూ నేడు ఒక సంపాదకీయాన్ని ప్రచురించింది.

ఈ ఒడంబడికవల్ల కార్యహంకార విధానం మరొక అడుగు ముందుకువేసి నట్టేనని ఆ పత్రిక విమర్శించింది

ట్రిగ్వేలీకి డాక్టర్ దాదూ వినతి

తిరిగి రౌండ్‌టేబుల్ సంభాషణలు జరగరాదని సూచన

పీటర్ బర్గ్ అక్టోబర్ 27 — దక్షిణాఫ్రికా భారతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ దాదూ మిత్రరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ట్రిగ్వేలీకి ఒక తంతివార్తను పంపుతూ యూనియన్‌లో భారతీయుల పరిస్థితినిగురించి ఇండియా పాకిస్థాన్ దక్షిణాఫ్రికా ప్రభుత్వాల మధ్య తిరిగి సంప్రతింపులు జరుగగలవనేవార్తలు

మధ్య వియత్‌నామ్‌లో ఫ్రెంచి మంత్రి పర్యటన

లావోకే చేరువగా సంఘర్షణలు

సైగాన్, అక్టోబర్ 28 — వియత్‌నామ్‌తోపాటు ఇండో చైనాలోని అసోసియేట్ రాజ్యాలైన లావోస్, కంబోడియాలలో మూడు రోజుల పాటు పర్యటన చేసిన పిమ్మట ఇండో చైనా అసోసియేట్ రాజ్యాల శాఖా మంత్రి మిస్టర్ జీన్‌లెటోర్నూ నేడు సైగాన్‌కు తిరిగి వచ్చాడు

మిస్టర్ లెటోర్నూ రేపు విమానంలో మధ్య వియత్‌నామ్‌కు వెళ్లి తిరిగి టోన్‌కింగ్ డెల్టాలో సైనిక పరిస్థితి పరిశీలనకు వెడతాడని అనుకుంటున్నారు

కంబోడియా రాజధానికి వెళ్లినపుడు లెటోర్నూ సిహనోక్ రాజుతో రెండున్నరగంటల పాటు సంభాషించాడు

ఇండో-చైనాలో ఇప్పుడు ఏర్పడివున్న పరిస్థితుల దృష్ట్యా కంబోడియా పార్లమెంటుకు ఎన్నికలు జరపడానికి బదులు సభ్యులను నామినేట్ చెయ్యడం యుక్తమని సిహనోక్ రాజు. ఎన్నికలు జరగాలని రాజకీయపక్షాలు వాదించడం మూలంగా ప్రతిష్టంభన ఏర్పడినట్లు తోస్తుంది.

లావోకేకు దగ్గరగా వియత్‌మిన్ ముట్టడులు

చైనా సరిహద్దులోని ఫ్రెంచి సైనిక స్థావరం లావోకేకు తూర్పున తొమ్మిది మైళ్ల దూరంలోని థాన్‌పియట్ చుట్టూ కేంద్రీకరించబడుతున్న వియత్‌మిన్ బలాలు లావోకేకు ఉపసంహరించబడుతున్న ఫ్రెంచి సైనికులపై ముట్టడులు జరిపినవని ఒక ఫ్రెంచిసైనిక ప్రతినిధి అన్నాడు

ఫ్రెంచి విమానాలు మాంకాకు ఈశాన్యంగా 40 మైళ్ల దూరంలో కేంద్రీకరించబడుతున్న వియత్‌మిన్ బలాలపై దాడి జరిపినవి

ఉత్తర టోన్‌కింగ్ రంగంలో దాడులు జరపడం నిమిత్తం 40 అమెరికన్ విమానాలతో ఒక ఫ్రెంచి విమాన వాహకనౌక నేడు సైగాన్‌కు గొవి వచ్చింది.

లావోకేనుంచి పౌర నిర్గమనం

సైగాన్, అక్టోబర్ 29 — లావోకేనుంచి పౌరులందరు ఖాళీచేశారని, లావోకేకు అభిముఖంగా ఎర్రనదీతీరంలోని హాన్‌క్విన్‌కోట ప్రాంతంచుట్టూ వియత్‌మిన్ బలాల ముట్టడులు తీవ్రరూపం ధరిస్తున్నవని ఒక ఫ్రెంచి సైనిక ప్రతినిధి నేడు అన్నాడు

ఇండియాలో టెలిఫోన్ వర్క్‌షాపులు

జబ్బల్‌పూర్ అక్టోబర్ 29 — ఇండియాలోని మూడు టెలిఫోన్ వర్క్‌షాపులను స్వాధీనం చేసుకొని నిర్వహించడానికి ప్రత్యేకంగా బోర్డు నెలకొల్పబడ వచ్చునని వార్తా సౌకర్యాల మంత్రి మిస్టర్ రఫీ అహమ్మద్ కిద్వాయ్ నేడిక్కడ చెప్పారు.

అలీపూర్ బొంబాయి, జబ్బల్‌పూర్‌లలో ఈ వర్క్‌షాపులున్నవి ప్రతివిషయానికి ఢిల్లీమీద ఆధారపడకుండా వుండాలని పరిపాలనలో వికేంద్రీకరణ అవసరమని కూడా ఆయన చెప్పారు

1947 ఏప్రిల్‌లో ప్రకటించబడిన పేదతాల అవార్డు త్వరలో అమలుజరగగలదని కూడా ప్రకటించారు

హిందీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల సభ

పాట్నా, అక్టోబర్ 28 — పాట్నా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ సారంగధర సిన్హా అధ్యక్షతన హిందీ ప్రాంతాల యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల సమావేశం ఇక్కడ ప్రారంభమైంది.

హిందీని బోధనాభాషగా చేసి హిందీలోనే విద్యార్థులకు సకల విషయాలు బోధించేందుకు అనుసరించవలగు విధానాన్నిగురించి చర్చ జరుగుతున్నది.

ఈ సభ రెండు రోజులు జరుగుతుంది

నాగపూర్ అక్టోబర్ 28 — ప్రెసిడెంటు డాక్టర్ రాజేంద్రప్రసాద్ డిశంబరు 26 వ తేదీన నాగపూర్ విశ్వవిద్యాలయంలో స్నాతకోపన్యాసం చేస్తారు.

ధనుర్మాస దక్షిణ దేశయాత్ర
రామేశ్వరం వరకుమాత్రం
ముక్కోటి ఏకాదశికి శ్రీ రంగనాథస్వామి ఉత్సవదర్శనం
1950 సం॥ డిశంబరునెల 12-తేదీ (మార్గశిర శుద్ధ తదియ) ఉదయం మా 3 వ రామేశ్వర యాత్ర క్యారేజి రాజమండ్రినుంచి బయలుదేరును.

రామమూర్తి యాత్రా స్పెషల్ క్యారేజ్

ప్రస్తుతం మా 1 వ కాశీయాత్ర నవంబరు 30 వ తేదీతో ముగియుచున్నది ఇంకొక పార్టీ కార్తీకమాసంలో బయలుదేరవలెనని మమ్మును కోరియున్నారు గాని పనరావంబుగలకే కాశీలోచేరి ప్రారంభమయినది గాన కార్తికమాసంలో కాశీ, హరిద్వారం యాత్ర సాధ్యముకాదని మా మిత్రులకు తెలుపుచున్నాము

మాఘ శుద్ధములో పండరీపురం బొంబాయి, నాసిక, ఢిల్లీ, హరిద్వారం మార్గంగా శివరాత్రికి కాశీకి చేరేలాగున స్పెషలు క్యారేజి ఏర్పాటుచేసియున్నాము

ప్రస్తుతం రామేశ్వర యాత్రకు

3 వ క్లాసు రైలుటిక్కెట్టు, భోజనం, వైద్యసహాయం పత్రములు ఖర్చు సహా రూ 135 లు మాత్రం.

ఇంటరు క్లాసులో రాదలచినవారికి 3 వ క్లాసు పెట్టెలో సామాను వుంచి ఇంటరు సీటు ఏర్పాటుచేస్తూ తీసుకెళ్ళుటకు అదనంగా 65 రూపాయలు కట్టవలయును

వివరములకు మా నూతన ప్రకారం నగం చార్జీ

కాకినాడ, గాంధీ నగరం, (మార్కెట్టు వెనుక) — కళా రామమూర్తి. ఎం. ఏ. (అర్గనైజరు)



Zam-Buk నొప్పులు, పోట్లు, ఈడ్పులు వెంటనే పోగొట్టును

హాయినిచ్చును, లోపలిబాధనుకూడా తగ్గించునది

జాంబక్‌లో పరిశుద్ధిచేయబడిన ఔషధ మూలికల మిశ్రమముగా గలవు అవి చర్మము లోపలికి బాగుగా ఇంకును వెంటనే కండరముల నొప్పులు, కీళ్ల నొప్పులు నరముల యీడ్పులు, పోట్లు అవయముల ముద్దకట్టు, వగైరా బాధలన్నిటిని పోగొట్టును జాంబక్, దెబ్బలకు, పొక్కులకు, చిప్పు బొబ్బలకు, పురుగుకాటుకు మూలవ్యాధికి వగైరాలకు కూడా ఉత్తమమైన మందు ఇందులో కొవ్వు ఎంత మాత్రం కలియదు

జాంబక్ ప్రపంచములో ఉత్తమమైన చర్మలేపనము

ఏజెంట్లు : దాదా అండ్ కంపెనీ, నైనియప్పనాయక్ వీధి, మద్రాసు

తక్షణమే డెలివరి!

దట్టమైన, నమ్మకమైన, తక్కువ ఖర్చులో మెరీన్ డీసెల్ పవర్ మీకు కావలసినచో ఇదిగో — జనరల్ మోటార్స్ మెరీన్ డీసెల్ ఇంజన్లు, 2-6 సిలిండర్ యూనిట్లలో!

నాణ్యపు విలువ తగ్గింపుకు పూర్వమున్న ఖరీదుకే

బొంబాయిలోని స్టాకునుండి లభించగలవు.

పూర్తి వివరములకు వ్రాయుడు:

జనరల్ మోటార్స్ ఇండియా లి.

ఫాస్‌బెరి రోడ్, సివ్‌రి, బొంబాయి

GM GENERAL MOTORS DIESEL POWER

ఎక్కువ స్థలము పట్టకుండ, దట్టమైన డీసెల్ పవర్

డి. డి. మలామ్

బట్టలు చెడవు గుణమువిచ్చును చర్మవ్యాధులకు, గజ్జి, తామర, దురదలు, పుండ్లు వీట్లకు పంజీవినింటిది.

హోల్‌సేల్ ఏజెంట్లు :
మహాత్మా అండ్ కంపెనీ,
బోరబాంకో, కలకత్తా-7
ఫోన్ : బి బి 4101 తంతి : మలాండెబో

డిస్ట్రిబ్యూటర్లు :
రాజా మెడికల్ స్టోర్సు,
విజయనగరం సిటీ

Regd No C D L 511.

రూ. 10,000 ఖరీదు చేయగల గడియారాలు ఉచితం



మా జవారి-హసన్ (రిజిస్టర్డు)ను సర్వదా వాడితే అవసరముగా పెరుగుతూ కలిరానికి అందంతగ్గించే వెంట్రుకలు రాకుండా పోరాయి తిరుగా పుటమరించవు ఈ మందు వాడినందువలన ప్రమాదంలేదు ఒక సీసా క్రయము రు 1-10-0 మూడు సీసాలు రు 5.0.0

ఈ మందును ప్రచారములో పెట్టేందుకై 12 సం॥ లు ఆంజానికి మన్నికకు గ్యారంటీ గల అందమైన ఫ్యాన్సీ చేతి గడియారాన్ని ఉచితంగా ఇవ్వదలచినాము అందుతో కూడా రెండు అమెరికన్ న్యాగోలు రింగులు లాకెట్‌గల ఒక గొలుసు ఒక సీసాతోనే వారికి పంపుతాము మూడు సీసాలుకొంటే పైన చెప్పినమాదిరి గడియారాలు 4, గాజులు 4 ఉంగరాలు 2 ఒకజత కమ్మలు లాకెట్‌గల ఒక గొలుసు పంపుతాము, నచ్చకపోతే ఖరీదువాపసు ఇవ్వబడును పుత్తరప్రత్యుత్తరములు ఇంగ్లీషులో వ్రాయండి,

NAVJIWAN PHARMACY (APM) Azad Nagar AMRITSAR.



ఉచితము

మా ఫౌంటెన్ కలాలు స్విస్ తయారు 1950 మోడలు గడియారాల ప్రచారంలోకి తెచ్చేందుకు మేము పది వేల డైరీ క్యాలెండరులు ఉచితముగా ఇవ్వదలచినాము. వెంటనే మాకు వ్రాసి డైరీని పొందండి

SWISS WATCH SUPPLIERS (A.P.M.)
Putlighar Amritsar

సోనాల్

సమస్త చర్మ వ్యాధులను నివారించును
వివరములకు
గ్యారిజన్ కామర్సు
బకింగుహామ్‌పేట. విజయవాడ

కావలెను

క్రొత్తగా మేము దిగుమతిచేసికొన్న రకరకాల ఫౌంటెన్‌కలాలు, చేతి గడియారాలు ఇండియా అంతటా విక్రయించేందుకు నెల 1 కి రూ 300/- మొదలు 600/- అలవెన్సు లేక కమీషన్‌పై ఏజెంట్లు కావలెను. పాంప్లెట్లు: షరతులు, వగైరాలు వెంటనే వ్రాయండి

LAWRENCE BROTHERS
71, Nagdevi Cross Lane (A.P.M.),
BOMBAY-3

నెరిసిన వెంట్రుకల ఔషధము

రంగు పూయనక్కరలేదు ఆయుర్వేద చికిత్స తెల్లని రంగును మార్చి శాశ్వతముగా వెంట్రుకలకు నలుపు నిచ్చును గుణం కానిచో, డబ్బు వాపసు చేయబడును తెలుపు కొంచమై యుండిన రు 2-8-0. 3 at a time Rs. 6-8-0 మధ్యరకమై యుండిన రు 3-8-0 3 bottles at a time Rs. 9. పూర్తిగా యుండిన రు 5/- 3 at a time Rs. 12/-

Vijoy Laboratories (N 125)
P O Manoharpur (Singhbhum)

శ్రీ బాపట్ల సబ్‌కోర్టులో

ఓ. పి 62 ఆఫ్ 1950.

పిటీషనరు—పిల్లుట్ల పిచ్చమ్మ

ఎదిరి

1 వ రెస్పాండెంటు—పిల్లుట్ల శేషయ్యగారి కుమారుడు సత్యనారాయణకు

పోకిన్ అదారప్పన్ వీధి, జి టి మద్రాసు

పై నంబరు దావాను పావరుగా అంగీకరించబడి పిటీషనరు కోరినందుకు నీకుగల ఆక్షేపణలు పై కోర్టువారికి వాయిదాఅయిన తేది 7-11-1950 లోపలగాని వకీలుగారి ద్వారాగాని హాజరయి మనవి చేసుకోవలయును. లేనియెడల నీపరోక్షమందు భయిసలు చేయబడును

పిటీషనరు అడ్వకేటు,
శ్రీ నోరి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు

శ్రీ రాజమండ్రి ప్రిం॥ స్మాలుకాజు కోర్టులో

స్మాలుకాజు నెం 535/1950.

శీలంశెట్టి నారాయణమూర్తి—వాది

1. యేలూరు వెంకటేశ్వర్లు
2. మంకర వీరబ్బాయి } ప్రతివాదులు

ప్రతివాదులు వాదిపేర ది 15 7-1947 సం॥ని రూ 390 లకు వ్రాయించియిచ్చిన ప్రోనోటు కా॥ అసల్ ఫాయిదాలు మొత్తం రాబట్టుకొనుటకు యీ దావాదాఖలు చేయబడినది యందురు 2 వ ప్రతివాదికి ఆక్షేపణలున్నయెడల స్వయంగాగాని ప్లీడరు ద్వారాగాని యీకోర్టులో ది 4-11-1950 ని ఉదయం 11 గంటలకు హాజరై మనవిచేసుకోవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును

రాజమండ్రి } సి. వి. కృష్ణారావు.
5 10-50 } వాదితరపు వకీలు

బహిష్టు ఆగినదా! దేశీపిల్సు (రిజిస్టర్డ్)

ఏకారణమువల్లనైనను, యెన్ని నెలలుగా ఆగిన బహిష్టును గ్యారంటీగాను వెంటనే జారీ చేయును. నకిలీమందులు సేవించి మోసపోకండి. ధర రు 3/8 స్పెషల్ రు 10/8 పోసుబడ్డు వేరు

గర్భనిరోధం! సంతానము కోరని వారికి (స్పెక్ పిల్సు)

12 రోజులు సేవించిన శాశ్వతముగా 6 సం లకు గర్భము కలుగదు బహిష్టు అవుతుంటారు (స్పెక్ జెల్లి) టెంపరరీగా సంతానం కలుగదు పిల్సు రు 12/- జెల్లి రు 6/8/- (పోసేజివేరు

SEENU & COMPANY
Post Box No 1638 (A) Madras-1
బ్రాంచి: 134 సిరంగూన్ రోడు సింగపూర్)
Ceylon Agent — New Colombo Medical Stores Colombo-11

పార్వతీపురం తాలూకాలో ఆహార పరిస్థితి

వారంలో రెండు రోజులకు కూడా రేషన్ ఇవ్వడం లేదట

పార్వతీపురం, అక్టోబరు 27—

పార్వతీపురం పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వారణాసి సుందరనారాయణగారు క్రింది విధంగా తెలియజేస్తున్నారు:

"కొన్ని నెలలుగా పార్వతీపురం తాలూకాలో ఆహార పరిస్థితి దారుణంగా వున్నది వారంలో రెండు రోజులకు కూడా రేషన్ యివ్వడంలేదు బ్లాక్‌మార్కెట్టులో శేరు రూపాయి ఎనిమిదణాల చొప్పున అమ్ముతున్నారు గత్యంతరం లేక కడుపునింపుకోడం కోసం చింతగింజలు, తుంపలు, వేరుసెనగపప్పు ఆకులు తినడంవల్ల ప్రజల ఆరోగ్యం చెడిపోతున్నది పరిస్థితి నానాటికి విషమిస్తున్నది. స్థానికాధికారులు పరిస్థితి తీవ్రతను గమనిస్తున్నట్టులేదు. వర్షాభావంవల్ల ఈయేడు పంటపాడైనది ప్రజలు ఆందోళనచెందుతున్నారు ప్రభుత్వం ఇప్పటి ప్రజల అగచాట్లను తెలుసుకొని వెంటనే ఆహారధాన్యాలు రవాణా చేయించి వారినంతగా ప్రతివారం రేషన్ యిచ్చేఏర్పాటు వెంటనే చెయ్యవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను

ఇచ్ఛాపురం తాలూకాలో పేదల యిక్కట్లు

బియ్యం దొరక్క యితర ప్రాంతాలకు వలసపోతున్నారట

ఇచ్ఛాపురం, అక్టోబరు 27—

ఇచ్ఛాపురం తాలూకా హరిజన సంఘ కార్యదర్శి శ్రీ తుగాన నారాయణగా రిలా వ్రాస్తున్నారు:

"ఇచ్ఛాపురంతాలూకాలో కాశీగం, హరిపురం తేలుకుంచి, బొడ్డకాశి ముష్ణగు గ్రామాలలో నివసించే పేదలు తిండిగింజలు దొరక్క పడే యిబ్బందులు వర్ణనాతీతంగా వున్నాయి దినమంతా కష్టించి ఒక రూపాయి తెచ్చుకుని రేషన్‌డిపోకు వెడితే అక్కడ బియ్యం లేవంటున్నారు ఎవరికైనా బ్లాక్ మార్కెట్‌లో రూపాయికి ఒకశేరు బియ్యం దొరికినా అవి ఒకపూటకే చాలడంలేదు. రెండో పూట నిరాహారమే

"ఈ కష్టాలు భరించలేక పైనాలుగ్రామాల నుంచి దాదాపు 70 కుటుంబాలవారు కొంపాగోడి వదలి యితరప్రాంతాలకు వలసపోయారు వీరిలో కొందరు కలకత్తాకు వెళ్లారు అక్కడ తలదాచుకోడానికి చోటులేక చెట్లక్రింద కాలక్షేపం చేస్తున్నారు ఇదివరకే అక్కడ స్థిరపడిన ఆంధ్రులు కొందరు చందాలువేసుకుని వారికి కొంత సహాయం చేశారు.

"స్వగ్రామంలో తిండిగింజలు దొరక్క, యితర ప్రాంతాలలో పనులు దొరక్క వీరు పడే బాధలు భరించరానివిగా వున్నాయి ప్రభుత్వం వారు కనికరించి గ్రామాలలో మిగిలినవారికైనా తగినంత బియ్యం సప్లయిచేయించాలని, పూర్తి పని కల్పించాలని నా ప్రార్థన "

నిడదవోలులో ఆహారపరిస్థితి

నిడదవోలు, అక్టోబరు 24—

ఈ వారంలో బియ్యం రేషన్‌షాపులు ఖాళీగా వున్నాయి గత వారంలో చిల్లర వర్తకులకు మామూలుగా యిచ్చేకోటాలో సగానికి మాత్రమే పర్మిట్లు ఇచ్చినట్లుగా తెలుస్తున్నది. ఈ గ్రామంలో పది మిల్లులు ఉన్నవి, వాటిలో సరకు ఏమ్మాలేనట్టు మిల్లర్లు చెప్పారు ఈ వారంలో చిల్లర వర్తకులకు బియ్యం పర్మిట్లు అధికారులు ఒక రోజు ఆలస్యంచేసి యిచ్చినట్లు తెలియవచ్చింది

కూనవరంలో బియ్యం కరువు

కూనవరం, అక్టోబరు 25—

భద్రాచలం తాలూకా కూనవరంలో రెండు రోజులకు సరిపడే బియ్యం మాత్రమే నిల్వవున్నదనీ యింతలో బియ్యం వచ్చే సూచనలు కూడా కన్పించనందున ప్రజలు ఆందోళనపడుతున్నారనీ తాలూకా కాంగ్రెసుకార్యదర్శి శ్రీ దీకొండ వెంకటప్పయ్యగారు వ్రాస్తున్నారు

చీపురుపల్లి తాలూకాలో ఆహార పరిస్థితి

రక్షణ సహాయానికి కాంగ్రెస్ కార్యవర్గం అభ్యర్థన

చీపురుపల్లి, అక్టోబరు 28—

చీపురుపల్లి తాలూకా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం 27 వ తేదీన జరిగింది

కంట్రోల్సు విఫలమైనందున వాటిని రద్దు చెయ్యవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానంచేశారు వర్షాలు సరిగా కురియనందున పంటలనష్టం విశేషంగా కలిగిందని, ఈ తాలూకాలో జొన్నల సేకరణను నిలుపుదల చెయ్యవలసిందనీ కోరుతూ తీర్మానంచేశారు

వెంటనే యితర ప్రాంతాలనుంచి ఈ తాలూకాకు ధాన్యం దిగుమతి చేయించి గ్రామాలలోని ప్రజలందరికీ తిండిగింజలు సరఫరా చెయ్యవలసిందిగా విజ్ఞప్తి చేశారు కంట్రోల్సును అమలు పరచడంవల్ల నిర్బంధంగా ధాన్యం సేకరించడంవల్ల ప్రజలు ఇబ్బందులపడవలసినపరిస్థితులు ఏర్పడ్డవని, ఆకలి మరణాలు కూడా సంభవించే సూచనలు కనబడుతున్నవని తీర్మానంలో తెలియజేశారు పంటలనష్టం కలిగినవారికి శిస్తు రెమిషన్ యివ్వవలసిందిగా అర్థించారు తగుపు పనులు ప్రారంభించవలసిందిగా అర్థించారు

చీపురుపల్లిని పార్వతీపురం డివిజన్‌తో చేర్చడం అన్యాయంకాబట్టి, శ్రీకాకుళం డివిజన్‌లో చేర్చవలసిందని కోరుతూ మరొక తీర్మానం చేశారు

ఈ విషయాలను గురించి శ్రీకాకుళం జిల్లా కలెక్టరుకు స్వయంగా తెలియజెయ్యడం నిమిత్తం చీపురుపల్లి తాలూకా అధ్యక్ష కార్యదర్శులను రాయబారం పంపడానికి తీర్మానించారు

వెల్లంకిలో బుధవారంనాడు పోలీసులు ఒక పెద్ద షావుకారుయింటిని సోదాచేసి 10 బస్తాల గోదుమ గోదుమపిండి, మైదా, బియ్యం పట్టుకొన్నారు.

హైదరాబాద్ లేఖ

ప్రభుత్వం ఖర్చుల తగ్గింపు

ముఖ్యమంత్రి వెల్లోడీ మార్గదర్శకత్వం

వ్యయకర్తన సంఘం నివేదిక అధికారరీత్యా ప్రకటించబడకపోయినప్పటికీ ఆ సిఫారసులు అమలుపరచబడుతున్నాయనడానికి తగ్గ ఆధికారాలు లేకపోలేదు అయితే ప్రభుత్వ కాలు ఈ విషయాన్ని కచ్చితంగా పేర్కొనడం లేదు గత వారం నేను తెలియజేసినట్టు, "నేటి హైదరాబాద్" పత్రికను ప్రభుత్వం విలిపివేసింది డబ్బును పొదుపుచేసే నిమిత్తం ఈ చర్య తీసికొన్నామని మాత్రం ప్రభుత్వం రెండు ముక్కలు ప్రకటించింది

"ముఖ్యమంత్రి శ్రీ ఎమ్ కె వెల్లోడి వ్యయకర్తనంలో తక్కిన మంత్రులకు, ప్రభుత్వోద్యోగులకు మార్గదర్శకు డయ్యాడు ఆయన ఇంతవరకు బోలారం రెసిడెన్సీలో బసచేసేవాడు హైదరాబాద్‌లోని షామంజిల్‌కు 14 మైళ్ళ దూరంలోగల ఈ బసకు రావడానికి పోవడానికి ఎంతోసేపు పట్టేది. ఖర్చుకూడా ఎక్కువగానే వుండేది ఇప్పుడు ఆయన అక్కడ నుంచి బీగంపేటలోని గ్రీన్‌ల్యాండ్సుకు మారరు ఈ రోడ్డులోనే మరి యిద్దరు మంత్రులు—శ్రీ శేషాద్రి, శ్రీ పూల్‌చంద్ గాంధి కూడా బస చేస్తున్నారు తన బస మార్పువల్ల కొంత డబ్బు కలిసిరాగలదని శ్రీ వెల్లోడి నాకు తెలియజేశారు ఇంట్లోకూడా ఖర్చు తగ్గించడానికి ముఖ్యమంత్రి సతీమణి చాలా ప్రయత్నిస్తున్నదట

ముఖ్యమంత్రి ప్రవేశించిన ఈ కొత్త బస విషయంలో కొంత చెప్పవలసి వున్నది మొదట సర్ థియోడార్ టాస్కర్, అనంతరం మిస్టర్ గ్రిగ్సన్ ఈ భవనంలో వుంటూ వుండే వారు దేశ విభజన జరిగిన తర్వాత మిస్టర్ గ్రిగ్సన్ పాకిస్తాన్ వెళ్లి అక్కడనే కాలధర్మం చెందారు. 1946 మార్చిలో ఒక మసీదు పడగొట్టబడిన విషయమై ముస్లిములకు క్రైస్తవులకు వివాదం వచ్చింది. అప్పుడు షామంజిల్‌పైన ఈ గ్రీన్‌ల్యాండ్సుపైన దాడులు జరిగినాయి షామంజిల్‌లో అప్పటిలో ముఖ్యమంత్రి ఛతారీ నవాబుపై దుండగులు చెయ్యి చేసుకొన్నారు ఆయన భవనానికి నిప్పుటించారు ఈ ఆందోళన అంతా జరిపింది ఇత్తెహాదుల్ ముస్లిమీన్. అనంతరం ఈ మూక "గ్రీన్‌ల్యాండ్సు"కు వెళ్లి, దానినికూడా తగలబెట్టింది, నాటి మంత్రివర్గంలో పోలీసుశాఖ సభ్యులైన మిస్టర్ గ్రిగ్సన్ ప్రాణాలతో తప్పించుకొన్నాడు. ఈ రెండు భవనాలుకూడా తర్వాత పునర్నిర్మించబడినాయి

ధాన్యపు నిల్వలశాఖ

ఆహారధాన్యాలను, దిగుమతి చెయ్యబడుతూ వుండే ఆహారపదార్థాలను నిల్వచేసి, పంపకం చేస్తూవుండే సహకార వాణిజ్య సంస్థల విషయమై ప్రస్తుతం హైదరాబాదు ప్రభుత్వం తీవ్రంగా ఆలోచిస్తున్నది ప్రభుత్వం ఆధ్వర్యంక్రింద ఇది ఒక ప్రయివేటు సంస్థగా నెలకొల్పబడి, తర్వాత ప్రభుత్వ వ్యవస్థలో ఒక భాగంగా పరిణమించింది అయితే ఇది పూర్తిగా ప్రభుత్వవ్యవస్థయని చెప్పడానికి వీలులేదు, సప్లయిశాఖామంత్రి దానికి ఎక్స్-అఫిషియో అధ్యక్షుడు అనంతరం ఇదిసహకార సంస్థగా మార్చబడింది అయితే ప్రజలు దీనిలో షేర్లు కొనడానికి వీలులేదు ప్రభుత్వం దీనికి 8 48,00 030 రూపాయలను పెట్టుబడిగా యిచ్చింది. పైన సాలీనా 60 లక్షల రూపాయలను సబ్సిడీగా యిచ్చింది అయినప్పటికీ ఈ సంస్థ ఖర్చులు విపరీతంగా పెరిగిపోయినాయి ఇందువల్ల ధాన్యసేకరణ ధరలకు, అమ్మకం ధరలకు వ్యత్యాసం హెచ్చిపోయింది

రాయచూర్ జిల్లాలో 120 శేర్లను రు25-8-0కు కొంటున్న జొన్నలను, 38 14-0 కు అమ్ముతున్నారు ఈ ప్రాంతానికి పొరుగునే వున్న బొంబాయి రాష్ట్రంలో రూ 32-6-0 కు కొని, 33-40 కు అమ్ముతున్నారు పత్రికా ప్రతినిధుల సమావేశాలలో ఈ విషయమై చాలాసార్లు ప్రశ్నించినా, ఇంతవరకు అతీ గతీ కనుక్కున్న నాధుడు లేడు. వ్యయకర్తన సంఘం అధ్యక్షుడైన మిస్టర్ డొర్నాలా ఈ సంస్థ తాలుకు వ్యవహారాలను పరిశీలించడానికి నియమించబడ్డాడని మొన్ననే ముఖ్యమంత్రి ప్రకటించడం జరిగింది. అసలు వ్యయకర్తన సంఘం ఇదివరకే, 8,48,00 000 రూపాయల పెట్టుబడిని ప్రభుత్వం తీసేసుకోవాలని సిఫారసు చేసింది

అయితే ఈసంస్థ విషయంలో ఇంకాతీవ్రమైన చర్యలు కూడా తీసికోబడవచ్చు ధాన్యం కొనుగోలు జరిగేటపుడు, 1947 వ సంవత్సరంలో ఈ సంస్థకు చెందిన పెక్కు లక్షల రూపాయలు హజామత్ అయినాయని తెలుస్తున్నది ఒక కోటీశ్వరుడు. అతడి పరివారం ఈ కేసులో ఇరుక్కొని వున్నారటకూడా దానిపై ప్రస్తుతం క్రిమినల్ కోర్టులో విచారణ జరుగుతున్నందున, ఇంతకంటె చెప్పడానికి వీలులేదు

ఇవన్నీ కూడా దర్యాప్తులో బయటపడతాయి తిరిగి ఆహారధాన్యాలను నిల్వచేసి పంపకం జరిపేసనికి ఈ సంస్థను అనుమతించేముందు దాని నిర్మాణంలో తీవ్రమైన మార్పులను చెయ్యవచ్చు అసలు హైదరాబాద్ మంత్రులనేకమంది ఈ సంస్థను రదుచెయ్యాలని తలపోస్తున్నారట ధాన్యసేకరణ కార్యక్రమాన్ని ఎలాగూ రెవిన్యూ ఉద్యోగులే నిర్వర్తిస్తున్నారనీ ఇక వీరల్లాచేసేది ధాన్యాన్ని నిల్వచెయ్యడమేననీ మంత్రులు వాదిస్తున్నారు

తొలి రోటరీ యంత్రం

హైదరాబాద్‌లోని ఆంగ్ల పత్రికలు మొదటి నుంచీ పెక్కు అవరోధాలను యెదుర్కొంటున్నాయి ఇక్కడ 19 ఉరుదు దిన పత్రికలు వున్నప్పటికీ తెలుగులో మాత్రం ఒక్కటే దిన పత్రిక వున్నది కర్నాటక మహారాష్ట్ర భాషలలో అసలేలేదు ఒకప్పుడు ఇంగ్లీషులో ఆరు ఇంగ్లిష్ దినపత్రికలు ఉండేవి వాటిలో మూడు అంతరించి పోయినాయి మిగిలిన వాటికైనా ఇంతవరకు రోటరీ యంత్రం లేదు. మొన్ననే ఒక పత్రిక రోటరీ యంత్రాన్ని తెప్పించింది. విద్యాశాఖామంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారు దానికి ప్రారంభోత్సవం జరిపారు ఇకముందు ఆంగ్ల పత్రికలు ఇంకా అభివృద్ధి చెందవచ్చు

ఈ మధ్య కొంతమంది స్త్రీలు వాలంటీర్లుగా బయలుదేరి హైదరాబాద్‌లోను, సికిందరాబాద్‌లోను గల ఆసుపత్రుల లోని బీద రోగులకు ఉపచారాలు చెయ్యడంద్వారానూ వారికి ఔషధాలను వస్త్రాలను ఉచితంగా సరఫరా చెయ్యడం ద్వారాను ఎక్కువ సేవచేస్తున్నారు వీరు దాదాపు 80 మంది వుంటారు వీరికి కావలసిన సొమ్ము ప్రజలవద్ద నుంచి విరాళాల ద్వారా వసూలు చెయ్యబడుతుంది అయితే ఈ మహిళామణులు చేస్తున్న అమూల్య సేవకు తగినంత ప్రచారం జరగలేదు

బెంగాల్ అస్సాం సహాయనిధులకు హైదరాబాద్‌లోనాగానే విరాళాలు లభిస్తున్నాయి బెంగాల్ నిధికంటె అస్సాం నిధికి ఎక్కువ సొమ్ము వస్తున్నది ఇంతవరకు అయిదు లక్షలు రూపాయలు విరాళమివ్వబడింది నిజాం నవాబ్ అందరికంటె ఎక్కువ విరాళ మిచ్చాడు విరాళాలు సేకరించే నిమిత్తం రేసుకోర్సులు కూడా నిర్వహించబడుతున్నాయి అస్సాం నిధి అస్సాంకు పంపబడుతుంది, బెంగాల్ నిధి హైదరాబాద్‌కు వచ్చే బెంగాల్ శరణార్థుల నిమిత్తం ఖర్చుపెట్టబడుతుంది.

నిజాం నవాబుచే ధిక్కరించబడిన ఉత్తరువు

ఒకప్పుడు నిజాం నవాబు ధిక్కరించిన ఉత్తరువు సంగతి విచిత్రమైనది ఒకటి వున్నది 1860 లో నవాబ్ అఫ్జల్-ఉద్-దౌలా తనకు ప్రదానం చేయబడిన జి సి యస్ ఐ బిరుదాన్ని దానికి సంబంధించిన నక్షత్ర పతకాన్ని కాలర్‌ను ధరించడానికి నిరాకరించాడు ఆ రోజుల్లో ఎంత డబ్బు వెదజల్లినా ఇట్టి బిరుదాన్ని సంపాదించడం అసంభవమని చరిత్రకారుని అభిప్రాయం అట్టిపతకాన్ని స్వీకరించేందుకు మారుగా దానిని నిజాం నవాబు నిరాకరించాడు అయితే అంతటితోనే అది పోలేదు

ఈ సంగతి హైదరాబాద్ ప్రజానీకానికి తెలియగానే ఆ బిరుదాన్ని ఆమోదించవలసిందిగాకోరుతూ వినాదాలుచేస్తూ బజార్ల వెంట ప్రదర్శనాలు ప్రారంభించారు

ముస్లిం న్యాయశాస్త్రప్రకారం ప్రతిమలను ధరించడానికి వీలులేదు. అందులోనూ వాటిని చేయించి ధరించడానికి అసలే వీలులేదు కాబట్టి ఆ బిరుదుతోపాటు విక్టోరియామహారాణి చిత్రపును ధరించేందుకు వీలులేదని చెప్పకానికే అవకాశంలేక పోయింది,

ఇంతేకాక గవర్నర్ జనరల్ క్యాంపులోవున్న ఒక గుమాస్తా బిరుదుతోపాటు వుండే 'పేలర్‌కు' తర్జుమాచేస్తూ దానినలకిచ్చే కాలర్ అని వ్రాశాడు

ఇట్టి స్థితిలో నిజాం నవాబుచేత ఆ బిరుదును ఆమోదింపజేయడం అసాధ్యమై పోయింది నవాబు కుటుంబీకులు, మంత్రులు అందరూ చెప్పవలసి వచ్చింది విక్టోరియా మహారాణి భర్త ప్రిన్స్ కాన్సార్ట్‌కుకూడా ఈ బిరుదు యివ్వబడిందని ఎవరో చెప్పగా, ఆమాట వెంటనే ఆయనకువచ్చి బిరుదును పుచ్చుకొంటా నన్నాడట

హైదరాబాద్‌లో అధిక ఆహారోత్పత్తి కృషి

మిరాక ప్రణాళిక మంజూరు

హైదరాబాద్, అక్టోబరు 27—

వరిపంటకు మేలురకం విత్తులు సరఫరాచేసే సంస్థానంలో పొలాకు ఏర్పడే 60 వేల టన్నుల బియ్యం కొరతను మూడేండ్లలోపల భర్తీ చేయడానికి ప్రభుత్వం ఒక ప్రణాళికను మంజూరు చేసింది.

జాగీర్ల ఆదాయం

జాగీర్ల ఆదాయంపై ప్రభుత్వానికి సమర్పించవలసిన నివేదికలకు 1950 డిసెంబర్ 31 వ తేదీ తుది గడువుగా నిర్ణయించబడింది గడువులోపల జాగీర్దార్లు నివేదికలు సమర్పించకపోతే లభ్యమైన రికార్డులబట్టి నష్టపరిహారం నిర్ణయించబడుతుందని ప్రభుత్వం ప్రకటించింది

సర్ మాంక్టన్ ఆదాయం

హైదరాబాద్ ప్రభుత్వం మాజీ సలహాదారు సర్ వాల్టర్ మాంక్టన్ ఆదాయాన్ని లెక్కకట్టవలసిందిగా ఆదాయపు పన్నుశాఖ కమిషనర్ ఉత్తరువు చేశారు

సర్ మాంక్టన్ సంస్థాన ప్రభుత్వం సలహాదారుగా వున్నప్పుడు ఆ పేరు చెప్పి ఈ పేరుచెప్పి చాలా ఆర్జించాడని, దానిపై పన్ను విధించవలసివున్నదని చెప్పబడుతున్నది

స్వాధీనం చేసుకున్న ఆస్తిపాస్తులు తిరిగి అప్పగింత

మీర్ లాయిక్ ఆలీ సోదరిమణులు మిసెస్ అరిఫుద్దీన్, షౌకత్ ఉన్నీసా ల ఆస్తిపాస్తులను ప్రభుత్వం తిరిగి వారిపరం చేసింది. లాయిక్ ఆలీ పరారీ అనంతరం ప్రభుత్వం వాటిని క్రయవిక్రయాలకు వీలులేకుండా స్వాధీనం చేసుకున్న విషయం పాఠకులకు విదితమే

మహానదిపై వంతెన

సాంబల్‌పూర్ అక్టోబరు 27—

మహానదిపై రైలు-రోడ్డు బ్రిడ్జికి ఇండియా ప్రభుత్వం వర్క్సుశాఖామంత్రి శ్రీ గాడ్గిల్ నేడు ప్రారంభోత్సవం జరిపారు

అధికాహారోత్పత్తి ప్రణాళికల అమలు

అనుభవజ్ఞుల సూచనల

భీమవరం అక్టోబరు 24—

గొల్లవానితిప్ప ఫీల్డు లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీ మేనేజర్ కడలి నరసింహమూర్తిగా రిలా వ్రాస్తున్నారు:

నెలూరు, గుంటూరు జిల్లాలకు సంబంధించిన 'జాజి ఎదుగు, ఉండవల్లి' ఇరిగేషన్ స్కీములకు మదరాసు మంత్రివర్గ ఆహార సమన్వయ సంఘం 2156 యకరములకు 7 31 830 రూపాయలు ఖర్చుపెట్టుటకు ఆమోదించినట్టు ఈ నెల 18 వ తేదీ ఆంధ్రప్రభ'లో ప్రకటించబడి వున్నది ఈ స్కీముద్వారా సాలీనా 1,000 టన్నుల బియ్యం మాత్రమే ఉత్పత్తి కాగలదని అంచనా వేయబడినది

"మా సొసైటీకి సంబంధించిన బొండాడలంక భూమి మొత్తం 2,400 యకరాలకు ఇరిగేషన్ సౌకర్యాలు కలిగించిన సాలీనా 2 పంటలకు 2 000 టన్నుల బియ్యం ఉత్పత్తికాగలదు సదరుభూమి సి ఎ డి కంపెనీ కె సర్వాసయ్య గొల్లవానితిప్ప ఫీల్డులేబర్ కో-ఆపరేటివ్ సొసైటీల యాజమాన్యాన ప్రతిసంవత్సరం ఇంజనులతో నీటి సప్లయి జేసుకొని అధికవ్యయంతో ఎంత కృషి చేసినప్పటికీ ఇరిగేషన్ సౌకర్యాలు బొత్తిగా లేనందున ఫలితం కలగడంలేదు ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించవలసినదిగా ప్రభుత్వంవారిని అనేకసారులు కోరగా మా డెల్టా సూపరింటెండెంటు ఇంజనీరు వచ్చి యావత్తు భూమిని పరిశీలనచేసి భీమవరంతాలూకా బొండాడ ముదుగు కాల్వ, పాత యనమదుర్రు ముదుగు కాల్వ కలిసేచోట రెగ్యులేటర్ కట్టుటకు ప్లానును ఎస్టిమేట్లు తయారుచేయించినారు ఈ రెగ్యులేటర్ కట్టుటకు 64 000 రూపాయలుఖర్చుకాగలవనీ. ఈ మొత్తంపై మూడు కంపెనీలు భరించినచో గవర్నమెంటువారు ముందు కార్యక్రమం ఆలోచించెదరనీ మాకు తెలియజేసినారు

"ఒకవైపున 1,000 టన్నుల బియ్యం వుత్పత్తి అయ్యే స్కీములకు 7,31,830 రూపాయలు ఖర్చు పెట్టుటకు ఆమోదించుట రెండవ వైపున 2,000 టన్నుల బియ్యం సాలీనా వుత్పత్తి అయ్యే స్కీములకు 64 000 రూపాయలైనా ఖర్చుపెట్టుటకు ప్రభుత్వం నిరాకరించడం చాలా హాస్యాస్పదంగా వున్నది అధికాహారోత్పత్తిని ప్రోత్సహించడంలో కూడా ప్రభుత్వం పాక్షిక విధానం అవలంబించడం చాలా శోచనీయమైన విషయం ప్రభుత్వ అధికాహారోత్పత్తి విధానం సఫలం కావాలంటే తక్కువ వ్యయంతో ఎక్కువ వుత్పత్తి కాగల స్కీములను ముందు ప్రోత్సహించడం అవసరం కాన ప్రభుత్వంవారిబాధ్యతపైన బొండాడ ముదుగు కాల్వ పాతయనమదుర్రు ముదుగు కాల్వ కలిసే చోట వెంటనే రెగ్యులేటర్ నిర్మించి 2 400 ఎకరాలకు నీటిపారుదల సౌకర్యాలు కలిగించ కోరుతున్నాను

రామరాజపాలెం కాల్వ స్కీము ఫలితాలు

బందరు తాలూకా మడక వాస్తవ్యులు శ్రీ సింగరాజు వెంకటరావుగా రిలా వ్రాస్తున్నారు:

"బందరు తాలూకాలో గల రామరాజపాలెం కాల్వ క్రింద 1,500 యకరాల భూమి అదనపు సాగుచేయుటకు ఒక స్కీము తయారుచేసి, అది అమలులో పెట్టగలందులకు అధికారులు క్రిందటి సంవత్సరం కాల్వకు అడ్డంగా ఒక రెగ్యులేటరును కట్టి 4½ × 3 అడుగుల ద్వారం మాత్రం వదలి మిగతాది మూసివేసినారు అట్లు చేయుట వలన రెగ్యులేటర్ దిగువగల బల్లిపర్రు, మడక, జింజేరు, తాళ్లపాలెం వగైరా గ్రామాలలోగల పాత సాగుకు, 400ఎకరాలకుసకాలంలో నీరు సప్లయికాక చెప్పరాని నష్టం కలుగుచున్నది. ఇందువల్ల సంవత్సరానికి కనీసం 2,000 టన్నుల వరిపంట నష్టం కాగలదని చెప్పుటకు ఎట్టి సంకోచంలేదు "కొండనాలుకకు మందువేస్తే వున్న నాలుక వూడిన" సామెతను. ఈ అధికోత్పత్తికి కొత్త స్కీము వలన దానికి 4 రెట్లు పాతసాగుకు అపరిమితమైన నష్టం కలిగినది అధికోత్పత్తి స్కీముల అమలువిషయంలో ఈలాంటి లోపాలు జరగకుండా శ్రద్ధవహించాలని కోరుతున్నాను "

గొట్టం బావుల నిర్మాణానికి 1,50,00,000 రూపాయల ఋణం మంజూరు చేయవలసిందని ఇండియా ప్రభుత్వాన్ని బొంబాయి ప్రభుత్వం త్వరలో కోరనున్నట్లు తెలుస్తున్నది గొట్టంబావుల నిర్మాణం ద్వారా సాలుకు అదనంగా లక్ష టన్నుల ఆహారధాన్యాలను ఉత్పత్తిచేయాలని ప్రభుత్వం తలపోస్తున్నట్లు బొంబాయి వార్త.

పశ్చిమ గోదావరిలో ఆహార ధాన్యాల నిల్వలు

జిల్లా ఆహార కమిటీ సమావేశంలో కలెక్టరు వివరణ

(మన విలేకరి)

ఏలూరు, అక్టోబరు 27—

పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ నెల 21 వ తారీఖునాటికి ధాన్యసేకరణ ఏజెంట్లవద్ద రెండు వారాలకు సరిపోయే 2346 టన్నుల బియ్యం నిల్వవుందని నిన్న సాయంకాలం కలెక్టరు ఆఫీసులో జరిగిన పశ్చిమ గోదావరి జిల్లా ఆహార సంఘ సమావేశమునకు అధ్యక్షత వహించిన జిల్లా కలెక్టరు శ్రీ జే పి ఎల్ గ్విన్‌గారు తెలియజేశారు.

సుమారు రెండు మాసాలకు సరిపోయే 427-7 టన్నుల గోధుమలు 132-7 టన్నుల మైదా కూడా జిల్లాలో నిల్వవుందని తెలిపారు

జిల్లాలో గ్రామలెక్కల రీత్యా 1,34 195 టన్నుల బియ్యం సేకరించవలసివుండగా రెవిన్యూ బోర్డు వారు 1 60 000 టన్నుల కోటా నిర్ణయించినారనీ ఈ కోటాకు మించుమనె ఈ నెల 21 వ తారీఖువరకు 1 14 702 టన్నుల బియ్యం అంటే కోటాలో నూటికి 69. 8 వంతున సేకరించబడినదని చెప్పారు

తరుగు జిల్లాలకు రవాణా చేయవలసిన 1,10,000 టన్నుల బియ్యం కోటాకు మించుమనె ఈనెల 21 వ తారీఖు వరకు 71, 252 టన్నులు అంటే నూటికి 54 వంతులు రవాణా చేయబడినదని తెలియజేశారు

జిల్లా ఆహార కమిటీ సభ్యులు ఏలూరులో గత వారంలో బియ్యపు సప్లయి లేకపోవుటకు గల కారణములను గూర్చి తర్కించారు.

దానిపై జిల్లా సప్లయి ఆఫీసరుగారు తమ లెక్కల ద్వారా పూర్తి వివరాలను సభ్యులకు తెలియజేస్తూ తమ అంచనా ప్రకారం అక్టోబరు నెలాఖరు వరకు బియ్యం సరిపోవలసివుండగా గత వారంలో ఏలూరులో సప్లయి సరిగ లేని కారణాలనుగూర్చి విచారిస్తున్నామనీ, అయినా తాము వెంటనే 40 లారీలబియ్యమును ఏలూరుకు పంపినామనీ రైసుపూల్ సంఘంవారిద్వారా రేషన్ షాపులలో నిల్వలను వృద్ధిచేయడానికి ప్రత్యేకమైన కట్టుదిట్టాలు చేస్తున్నామనీ చెప్పారు

జిల్లా సప్లయి అధికారి రిపోర్టును సభ్యులు అంగీకరించారు వచ్చే సమావేశం నవంబరు 22 వ తారీఖున భీమవరంలో జరుపుటకు నిర్ణయించారు

ఆహారోత్పత్తి కమిటీ సమావేశం

తర్వాత జరిగిన ఆహారోత్పత్తి కమిటీ సమావేశంలో జిల్లాలో అధికాహారోత్పత్తికి సంబంధించిన వివిధ ప్రణాళికలనుగూర్చిన పూర్తివివరాలను కలెక్టరు సభ్యులకు తెలియజేశారు.

ఇంతవరకు జిల్లాలో 13 ఇరిగేషన్ సదుపాయములకు సంబంధించిన స్కీములు పూర్తిగావించబడినవనీ ఇంకా 12 ఇతర స్కీములకు సంబంధించిన పనులు జరుగుచున్నవనీ చెప్పారు చెరువుల అభివృద్ధి మరమతులు, మైనర్ ఇరిగేషన్ పనులు బావుల సబ్‌సిడీ ప్రణాళికలక్రింద జిల్లాలో జరుగుచున్న కృషిని వివరించి వీటివలన సుమారు 14,000 ఎకరాల భూమి సరి సాగుక్రిందకు అదనంగా రాగలదని తెలియజేశారు వాయిదాలమీద తీర్చుకునే పద్ధతిని రైతులకు మరనాగళ్లను సప్లయి చేయించవలసినదిగా ప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ తీర్మానించారు.

రాబోవు సమావేశం నవంబర్ 22 వ తారీఖున భీమవరంలో జరుపుటకు నిశ్చయించారు

గుడివాడ రైల్వేస్టేషన్‌కు ఇతోధిక సౌకర్యాలు

శ్రీ మోటూరు సత్యనారాయణగారికి విజ్ఞప్తి

మన విలేకరి)

గుడివాడ, అక్టోబరు 24—

ఇండియా పార్లమెంటుసభ్యులు కేంద్ర రైల్వే సలహాసంఘ సభ్యులు, శ్రీ మోటూరు సత్యనారాయణగారు నిన్నసాయంకాలం గుడివాడ వచ్చిన సందర్భంలో రైల్వేఅధికారులు స్టేషన్‌లో వారిని కలుసుకొని, స్టేషన్‌లో స్త్రీలకు వైటింగ్‌రూమ్ పట్టణంలో ఒక బుకింగ్‌ఆఫీసు, మరొక పార్సిల్ రూమ్ ఏర్పాటుచెయ్యవలసిన ఆవశ్యకతనుగురించి వారికి విన్నవించారు

తాను ఈ విషయాలు రైల్వేబోర్డుతో చర్చించి సాధ్యమైన ఏర్పాటు చేయించడానికి ప్రయత్నిస్తానని శ్రీ సత్యనారాయణగారు చెప్పారు శ్రీ సత్యనారాయణగారు నిన్న మధ్యాహ్నం నాగపూరు నుంచి ఇచటికివచ్చి వెంటనే స్వగ్రామమైన దొండపాడువెళ్ళి తిరిగి సాయంకాలంవచ్చి మెయిలులో మద్రాసు వెళ్లారు

నెల్లూరు జిల్లాలో నూలు పంపకం

సలహాసంఘం సూచనలు

నెల్లూరు అక్టోబరు 26—

నెల్లూరు జిల్లాలోని నూలు సరఫరా సలహాసంఘాలను ప్రతినిధుల సమావేశం జిల్లా చేనేత కాంగ్రెస్‌సంఘం యాజమాన్యాన శ్రీ టి రంగయ్యగారి అధ్యక్షతను జరిగింది

జిల్లాలో ఎక్కడికక్కడ నూలు సరఫరా సరుకులను ఏర్పాటు చెయ్యడానికి సంబంధించినంతవరకు తమ ప్రతిపాదన లన్నిటని ఆమోదించినందుకు ఈ సంఘంవారు జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞత తెలియజేశారు సెప్టెంబరు కోటా పంపకానికి సంబంధించినంతవరకు లోగడ జారీచేసిన ఉత్తరువులను నిలుపుచేసి ఈ నెలాఖరులోగా జారీ చెయ్యబడగల ఐడెంటిటీ కార్డులు ఆధారంగా నూలుపంపకం చెయ్యడానికి వెంటనే తగు ఏర్పాటులు చెయ్యవలసిందని కలెక్టర్‌ను కోరారు.

నెల్లూరుజిల్లా చేనేత కాంగ్రెస్ మహాసభలో చేసినతీర్మానాన్ని అనుసరించి నెల్లూరుజిల్లా నూలు సరఫరా కేంద్ర సలహా సంఘాన్ని దిగువ సభ్యులతో నియమించవలసిందిగా కలెక్టర్‌ను అర్థిస్తూ తీర్మానం చేశారు.

నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆయన లేనప్పుడు, ఆయన పర్సనల్ అసిస్టెంటు అధ్యక్షుడు (అధికారహోదాలో) నెల్లూరుజిల్లా టెక్స్‌టైల్‌కంట్రోల్ ఆఫీసర్ కార్యదర్శి (అధికార హోదాలో). శ్రీయుతులు టి రంగయ్య జిల్లా చేనేత కాంగ్రెస్ అధ్యక్షుడు). టి రామ కృష్ణయ్య (జిల్లా చేనేత కాంగ్రెస్ కార్యదర్శి) యన్ గోపాలకృష్ణయ్య (నెలూరు) కర్రా రామశేషయ్య (చెన్నూరు) వి. పాపయ్య (వెంకటగిరి). పిచ్చిక సుబ్రహ్మణ్యం (కొవ్వూరు) ఆర్ మహానందచౌదరి(కురిచేడు). బుద్ది చిన భద్రయ్య (కోవూరు). రామవాదం కోటయ్య (కందుకూరు). పి లక్ష్మయ్యగుప్త (నెల్లూరు). వేరేళ్ల రామసుబ్బయ్య (కావలి) గార్లు సభ్యులు

జిల్లా చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం

నెలూరు జిల్లా చేనేత కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం 25 వ తేదీన నెల్లూరు జిలా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకిలో శ్రీ టి రంగయ్యగారి అధ్యక్షతను జరిగింది నూలు ఇన్‌ఫార్మల్ స్కీమును సక్రమంగా అమలుపరచడంలో వ్యయ ప్రయాసలను గమనించి జిల్లా సంఘానికి విరాళాలు ధారాళంగా యివ్వవలసిందిగా చేనేత పారిశ్రామికులకు మాస్టర్ వీవర్లకు విజ్ఞప్తిచేశారు.

కార్యకర్తల సౌలభ్యం కోసం నెల్లూరులో కార్యాలయాన్ని నెలకొల్పడానికి తీర్మానంచేశారు.

సంఘ కార్యక్రమంలో సహాయపడే నిమిత్తం జిల్లా సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శి సహాయకార్యదర్శులతోను సభ్యుడు శ్రీ ఎం వెంకటప్పయ్యగారితోను కలిపి ఒక ఉపసంఘాన్ని స్థాపించారు. నూలు ఇన్‌ఫార్మల్ రేషనింగ్ స్కీమును జయప్రదంగా అమలు జరపడానికి పూర్తిగా తోడ్పడవలసిందని కోరుతూ ఈ సందర్భంలో టెక్స్‌టయిల్ అధికారులతో సంప్రదింపులు, ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడానికి ఉపసంఘంవారికి పూర్తి అధికార మిచ్చారు

నెలూరుజిల్లా నూలుసరఫరా కేంద్ర సలహాసంఘాన్ని నియమించడం విషయమై కేంద్ర నూలు సరఫరా సంఘం చేసిన తీర్మానంవంటి తీర్మానం చేశారు.

మోరంపూడి పంచాయతీ బోర్డు సభ్యుల ఎన్నిక

మోరంపూడి, అక్టోబరు 28—

తెనాలి తాలూకా దుగ్గిరాల ఫిర్కా మోరంపూడి గ్రామంలో నిన్న ఈ కింది ఆరుగురు పంచాయితీ బోర్డు సభ్యులుగా ఎన్నుకొనబడినారని శ్రీ జంపాల గోపాలరావుగారు వ్రాస్తున్నారు

(1) శ్రీయుతులు మెట్ల సీతారామ శాస్త్రి, (2) వీరమాచనేని వెంకట్రావు, (3) కొంగర గోపాలరావు, (4) పెనుమల్లి రాఘవరెడ్డి, (5) చింతమనేని నాగేశ్వరరావు, (6) పులి రామస్వామి గారలు ఖాళీ అయిన ఆరు స్థానాలకు మొత్తం తొమ్మిదిమంది పోటీ చేసినారని, వారిలో మెజారిటీ ఓట్లు వచ్చినందున పై ఆరుగురు ఎన్నికైనట్టు ప్రకటించబడిందనికూడా శ్రీ గోపాలరావు గారు పేర్కొన్నారు

123 persons are awarded Prizes in our Competition No 36

1st Prize winners (1) V R Swamy Tinnevelly (2) Mrs Sulochana Salem (3) R Aluddin H Bad Dn (4) S Jottanand Saharanpur (5) G S M Vallipuram Ceylon (6) Bulkhand Agra (7) P T Bhaskaran Bombay (8) R Gianchand Jaipur (9) Ballishan Kashmir (10) S H Singh Kangra (11) M Sharma Nasik (12) R Wadhwan Amritsar (13) Miss S Mohpatra Orissa (14) M Singh Jamshedpur (15) S P Vanjari Kandesh (16) S M M Hussain Moradabad (17) R Kalyani Tanjore (18) Mrs Ranganayakamma, Waltair (19) G A Kumar Quilon (20) D P Sharma Delhi (21) R B Subramaniam Madras (22) R C Varma Bareilly (23) B K Rajput Gwalior (24) D Bhimayya Kalyan (25) K C Swamy Coimbatore (26) A N Swamy Allanabad (27) R T Swamy Nagpur (28) M Ramanna Kolar (29) M L Bhosle Poona (30) P T Sundaram Cuddalore (31) D Souza Wadala (32) O P Gupta Dehra Dun (33) B N Srivatsava Sahdol (34) Inderpal Singh 56 APO (36) B R K Rajput Jullundur and 56 others In addition 26 persons are awarded IIIrd prize and 6 the Vth prize

Full particulars are published in the RAINBOW dated 25-10-50



గెలవండి! రూ. 25,000 గెలవండి!

గవర్నమెంటు రిజిస్టర్డ్ కంపెనీ నెం. 249 :: పోటీ నెం. 38

దీనియొక్క సీలు ఆన్సరు (ది ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్) లో ఉంచబడినది మా సీలు ఆన్సరుకూ సరిపోయే కరెక్టు సొల్యూషనుకు మొదటి బహుమతి రూ 12,000. మొదటి రెండువరుసలు కరెక్టుగా ఉన్నవారికి రెండవ బహుమతి రూ 7 000 మొదలు వరుస కరెక్టుగా పంపినవారికి మూడవ బహుమతి రూ 3 000 మొదటి మూడు నంబర్లు కరెక్టుగా పంపినవారికి నాలుగవ బహుమతి రూ 2,000. మొదటి రెండు నంబర్లు కరెక్టుగా నున్నవాటికి అయిదవ బహుమతి రూ 1,000 వరుస క్రమమున యివ్వబడును

పోస్టు ముగింపు తారీఖు 13-11-50 ఫలితము: 27-11-50

ప్రవేశరుసుము 1 చతురముకు రూ 1/-, 6 చతురములకు రూ 5/-

226

కనుపరచిన చతురములలో 49 మొదలు 64 వరకు గల అంకెలను వాటిని నిలువు అడ్డము ఐ మూలలుగా కూడినచో మొత్త మెటుచూచినా 226 రావలెను ప్రవేశరుసుము మనియార్డరు ద్వారాగాని, లేక క్రాస్‌చేసిన పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవచ్చును ఒక అంకెను ఒకేసారి వాడవలెను మనియార్డరు రశీదు సొల్యూషనుతో గూడా జతపరచి పంపవలెను ఎన్ని చతురములనైనను తెల్లకాగితముపై వ్రాసి పంపవచ్చును వసూలు కాబడిన సైకము మొత్తము ననుసరించి బహుమతులు పంచబడును పోటీ విషయములో కంపెనీ మేనేజరు తీర్చే తీర్పే న్యాయమైనది చట్టసమ్మతమైనది బహుమతులపట్టీ కోరువారు Rainbow అనే ఇంగ్లీషు పక్షపత్రికలో చూచుకొనవచ్చును దొరకనిచోట 4 అణాల తపాలా బిళ్లలను పంపినచో జాబితాను పంపగలము మీ విలాసము చక్కగా వ్రాయవలెను

THE RAINBOW COMPETITION NO 38 306 (1), Mint Street, Madras-1.

ఆంధ్ర రాష్ట్ర ధాన్యోత్పత్తిదార్ల మహాసభ

అక్టోబరు 31 వ తేదీని

విజయవాడ అక్టోబర్ 25—

ఆంధ్ర రాష్ట్ర రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ గొ్రైపాటి వెంకటసుబ్బయ్యగారు యిలా వ్రాస్తున్నారు:

"ఈ నెల 31 వ తేదీ విజయవాడలో ఆంధ్ర రాష్ట్ర ధాన్య ఉత్పత్తిదారుల మహాసభ జరుగనున్నది

"ప్రభుత్వం కోట్లు ఖర్చుపెట్టి అధికాహారోత్పత్తి కార్యక్రమం సాగిస్తున్నది కాని తగినంతగా ఫలితం దక్కడంలేదు కారణం ఆహారపదార్థములను ఉత్పత్తిచేసే కృషీవలునకు గిట్టుబాటు అయిన ధర ప్రభుత్వ మివ్వలేకపోవడమే. అంతేగాక, త్వరితగతిని నీటి, ముదుగువసర్లు ఎరువులవల్లయు, మంచి విత్తనములు, రైతుకు పెట్టుబడి తెగుళ్ల నివారణకు మారాలు ఏర్పాటుచేసి, తగినంతగా సహకరించుటలేదు

"మెట్టభూములలో పండే ఆహార ధాన్యాలు కాపులక్రింద పాగుదు, చెరువుల సాగుదు దెలా పాగుదు వివిధ రీతుల ఆహార పదార్థములు పండించే రైతుకు క్రమముబట్టి వేరు వేరుగా ధరలు నిర్ణయించాలి గిట్టుబాటు అయిన ధర యివ్వకుండా పండిన ధాన్యాన్ని కసువులేకుండా తినడానికి వీలులేకుండా కంట్రోల్సు ద్వారా నిర్బంధ విధానంతో ధర తగ్గించియిచ్చి రైతులను ఏడిపించి ధాన్యసేకరణ సాగిస్తున్నది ప్రభుత్వం

"మరల పంట రాబోతున్నది క్రమముబట్టి మనకెంతధర కావలెనో ధాన్యసేకరణ విధానం వలన మనం ఎదేవాదులు. అధికాహారోత్పత్తికై రయితుకు అవసరమైన సహకారం లేకపోగా జోనల్‌సిస్టం పెట్టాలని ప్రభుత్వపు ఆలోచనలో వున్నట్లు తెలుస్తున్నది అందువలన మనకుఏర్పడగల నష్టకష్టములు చర్చించి కొన్ని నిర్ణయాలు చేసి మన కోర్కెలు ప్రభుత్వమునకు అందించడానికి ఈమహాసభ ఉద్దేశింపబడింది కాన, ఆంధ్ర జిల్లలలోని మెట్టరైతులు, నూతి, చెరువు, డెల్టా, సాగులద్వారా ధాన్యోత్పత్తి చేయులలో ఎకరం ఒకటికి ఎంత ఖర్చు అవుతున్నది? ప్రస్తుతం ధర పైన ఎంత కోరాలి? అవసరమైన వ్యవసాయపు జమాఖర్చులతో పహా పెద్ద చిన్న రైతులు మహాసభకు దయచేసి సభను జయప్రద మొనర్ప గోరుతున్నాను.

"ప్రతి జిల్లానుంచి 50 మంది ప్రతినిధులు హాజరుకావాలి ప్రతినిధి రుసుము రెండు రూపాయలు, ప్రతినిధులందరు 30 వ తేదీ రాత్రికే విజయవాడ చేరాలి ఉదయం విషయ నిర్ణయసభ జరుగుతుంది వ్యవధి తక్కువలో యిదియే ఆహ్వానంగా భావించి దయచేయగోరుతున్నాను"

హరిజన బాలబాలికలకు వస్త్ర బహూకరణ

బళ్ళారి పట్టణంలో

బళ్ళారి, అక్టోబర్ 20—

"విజయ దశమి" ఉత్సవ సందర్భంలో బళ్లారి సెంట్రల్ కో-ఆపరేటివ్ స్టోర్సు అధ్యక్షులు శ్రీ హెచ్ లింగారెడ్డిగారి కోర్కె మేరకు రమారమి వంద హరిజన బాలబాలికలకు, స్టోర్సు అవరణంలో, జిలా కలెక్టర్ శ్రీ జి రామిరెడ్డిగారు, దుస్తులు, గుడ్డలు పంచి పెట్టారు.

శ్రీయుతులు గురుదూరు పద్మనాభ శ్రేష్టి ముల్లంగి గూళవ్వ, యస్ సి వి శెట్టి (స్టోర్సు డైరెక్టర్లు) మునిసిపల్ కమిషనర్ పై గురునా రెడ్డి రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ మొదలగువారు హాజరైవారు ఫలాహారాదులుకూడా ఎందబడినవి

బ్యాంకింగ్ సిండికేట్ రజతోత్సవం

కెనరా ఇండస్ట్రియల్ బాంకింగ్ సిండికేటు బళ్ళారి బ్రాంచివారు నిన్న, శ్రీ గుడుదూరు తిమ్మప్పశ్రేష్ఠిగారి అధ్యక్షతన తమ సంస్థ రజతోత్సవాన్ని వైభవంగా జరిపారు

డిస్ట్రిక్ట్‌బోర్డు అధ్యక్షులు వై మహాబలేశ్వరప్ప జి పద్మనాభ్ ఏకాంబ్రప్ప రాయలసీమ బ్యాంకి అధ్యక్షులు హెచ్ లింగారెడ్డిగార్లు శ్రీమతి డాక్టర్ కమలా మాకినాన్ యస్ వి దలంగారు జి నాగరాజశెట్టి సి భీమప్పచౌదరి మున్నగు ఎందరో ప్రముఖులు ఉత్సవంలో పాల్గొన్నారు

కవి సన్మానం

(మన విలేకరి)

ప్రొద్దుటూరు, అక్టోబరు 24—

నిన్న సాయంకాలం శ్రీ అగస్త్యేశ్వరాలయంలో శ్రీ శివభారత గ్రంథకర్త మహాకవి బ్రహ్మశ్రీ గడియారం వేంకటశేష శాస్త్రిగారి అధ్యక్షతను జరిగిన సభలో స్థానిక సువర్ణ రజత వస్తు నిర్మాణ సంఘంవారు బహూకరించిన (సుమారు రు 600/- లు విలువగల) సువర్ణగండ పెండేరంతో అధ్యక్షులవారు శ్రీ మహ్గద్వాల ఆస్థానకవియును, "సారంగధరీయ" మనే శృంగార కావ్యాది బహుగ్రంథకర్తయు నగు బోడిలవీటి నివాసి బ్రహ్మశ్రీ కవిసింహ పోకూరు కాశీపత్యవధానులవారిని సత్కరించారు. అధ్యక్షులు కవిగారి ప్రతిభావిశేషాలను ప్రశంసించారు.

తరువాత శ్రీ కాశీపత్యవధానులవారు చిత్ర కవిత్వ ప్రదర్శనతో సభికుల నానందపరిచారు

ఈ సందర్భమున బ్రహ్మశ్రీ కావ్య కళానిధి దీ రాజశేఖర శతావధానిగారు ప్వరివ్వతీ పుత్ర శ్రీమాన్ ఎట్టపర్తి నారాయణాచార్యులు, కవిరత్న బాలకవి సుబ్బారెడ్డి సాహిత్య విద్యారసపోషణ బిరుదాగ్ని నారాయణరాజు బాలకవి వి సుబ్బన్న, గణితబ్రహ్మ పంజీవరాయాచార్యులు మున్నగు కవి, పండితులు, కవిగారి ప్రజ్ఞా విశేషాలను పొగిడారు

శ్రీమత్పుష్పగిరి చంద్రమౌళీశ్వర పీఠాధ్యక్షులగు జగద్గురు శంకరాచార్య స్వాములవారును కంది పెలమంచ్రెై శ్రీ నీలబ్రహ్మేంద్రస్వాముల మరాధ్యక్షులగు శ్రీ శ్రీనివాసస్వాములవారును ఆశీర్వాదపూర్వకంగా కవిగారికి ఫలమంత్రాక్షత సత్కారదనాలను పంపారు

పిమ్మట కవిగారిని గజారోహణ మొనరించి పట్టణవీధులగుండా ఊరేగించారు.

"అధికోత్పత్తికి అందరు కృషి చేస్తే 20 ఏళ్లలో రామరాజ్య స్థాపన"

శ్రీ వెంకట్రావుగారి అభిభాషణ

అమలాపురం, అక్టోబర్ 28—

కీర్తిశేషులైన శ్రీ డి రామసోమయాజులు (శ్రీ కళావెంకట్రావుగారి మామగారి సోదరుడు) గారికి ధర్మోదకాలు యిచ్చే సందర్భంలో కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు 22 వ తేదీరాత్రి ముఖ్యమంత్రిలు రాజమహేంద్రవరంమీదుగా వచ్చారు ఈ సందర్భంలో ఆయన అమలాపురంలోని యస్ కె సి సి బ్యాంకిలో కొంతసేపు మకాంచేశారు ఆయనవద్దకు రాయబారంవెళ్లి తమసమస్యలను తెలియజేశారు వారందరికి శ్రీ వెంకట్రావుగారు సముచితరీతిని సమాధానం చెప్పారు.

24 వ తేదీ ఉదయం ఆయన గెద్దనాపల్లికి వెళ్లారు వి జగన్నాధరాజు సోదరులు ఆయనకు అల్పాహారవిందు చేశారు తరువాత వాయాద్రిశం తీశారు అక్కడనుంచి వెంకట్రావుగారు తన పరివారంతో కందికుప్ప గ్రామం వెళ్లి అక్కడ కొత్తగా స్థాపించబడ్డ బోర్డు సెకండరీస్కూలు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు ఆ సందర్భంలో మేళతాళాలతో పెద్ద ఊరేగింపు జరిగింది అమలాపురం యస్ కె సి సి బ్యాంకి అధ్యక్షుడు శ్రీ పెన్మత్స సత్యనారాయణరాజుగారు జాతీయ పతాకను ప్రతిష్ఠించారు పిమ్మట శ్రీ వెంకట్రావుగారు స్కూలుకు ప్రారంభోత్సవం చేశారు.

తరువాత స్కూలు ఆవరణలో తూర్పుగోదావరి జిల్లాబోర్డు అధ్యక్షుడు శ్రీ మారిన వరనన్నగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది అధ్యక్షుని, వెంకట్రావుగారిని, సత్యనారాయణరాజుగారిని శ్రీ నూకల సత్యనారాయణమూర్తిగారు పుష్పమాలాలంకృతులను చేశారు ప్రార్థనానంతరం వెంకట్రావుగారికి స్థానిక హరిజనులు, స్కూలు కమిటీ వారు, ఉపాధ్యాయులు, విద్యార్థులు సన్మానపత్రాలు సమర్పించారు స్కూలు హెడ్‌మాస్టర్ శ్రీ బొరుసు గున్నయ్యగారు జూన్ 27 వ తేదీనుంచి స్కూలు తరపున నిర్వహించబడ్డ కార్యకలాపాలను వివరిస్తూ ఒక నివేదికను చదివారు

అనంతరం శ్రీ కళా వెంకట్రావుగారు తనకు చేసిన సన్మానానికి కృతజ్ఞతను తెలియజేస్తూ గంటసేపు ఉపన్యసించారు ఆయన తన ఉపన్యాసంలో క్రిందివిధంగా చెప్పారు:

"ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో నిరక్షరాస్యతను పూర్తిగా నిర్మూలించడం ప్రభుత్వానికి సాధ్యమైన పనికాదు ప్రభుత్వం ప్రజలకు ఏదైనా మేలు చెయ్యదలచుకుంటే ప్రజలపై అధికంగా పన్నులు విధించవలసి వుంటుంది మనది పేదదేశం. ఇప్పటికే ప్రజలు అనేక చిక్కులు పడుతున్నారు అందుచేత ఇటువంటి విద్యాసంస్థలను నెలకొల్పడానికి, వాటిని పోషించడానికి ప్రజలు తమకు చేతనైన సహాయం చేయవలసిందిగా కోరుతున్నాను

"ప్రస్తుత విద్యావిధానం సరైనది కాకపోవడం వల్ల నిరుద్యోగ సమస్య అధికమవుతున్నది జీవనోపాధికి, చేతివృత్తులను వృద్ధిచేయడానికి, ఉత్పత్తి అధికంగా జరగడానికి వీలుగా బాలబాలికలకు వృత్తివిద్య నేర్పడం వారికి దేశానికి కూడా లాభదాయకం జిల్లాబోర్డు అధ్యక్షుడు తన అధీనంలో వున్న అన్ని స్కూళ్లలో నూతన విద్యావిధానం ప్రవేశపెట్టినప్పుడే ఈ పని సాధ్యమవుతుంది"

అమలాపురంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ తన ఉపన్యాసంలో పేర్కొన్న అంశాలను శ్రీ వెంకట్రావుగారు విమర్శించారు బంజరుభూమి ఎంతవున్నదో తెలుసుకోకుండా ప్రతి కుటుంబానికి 12½ యకరాల చొప్పున భూమియివ్వాలని చెప్పడం హాస్యాస్పదమన్నారు చెన్నరాష్ట్రం జనాభా ఆరు కోట్లుఅని ప్రతి కుటుంబానికి 12 1/2 యకరాల చొప్పున యింతమందికి భూమి పంచియివ్వడం అసాధ్యమైనపని అని తెలియజేశారు సోషలిస్టులు అధికారంలోకి వచ్చినతర్వాత దాల్మియాలు, బిర్లాల వద్ద ఉన్న డబ్బు అంతటినీకూడా స్వాధీనం చేసుకొని ప్రజలందరికి పంచి పెడుతారనుకున్నప్పటికి మనిషికి ఒక్క రూపాయకూడా రాదన్నారు అందుచేత అందరు కష్టపడి అధికోత్పత్తిని సాధించడానికి కృషి చెయ్యవలసిందిగా శ్రీ వెంకట్రావుగారు ప్రబోధం చేశారు గ్రామస్థులు అందరూ తమ తమ గ్రామాలలో ఉత్పత్తి చెయ్యబడ్డ వస్తువులను ప్రోత్సహించాలని చెప్పారు ఏ వస్తువుకూ మనం విదేశాలమీద ఆధారపడకుండా మన దేశాన్ని స్వయంసమృద్ధం చేసుకోవాలని చెప్పారు ఉత్పత్తి అధికంగా జరగకుండా కంట్రోల్సును తొలగించడం క్షేమకరంకాదన్నారు అధికోత్పత్తిని సాధించడానికి యిప్పటినుంచి అందరు కృషి చేస్తే 20 సంవత్సరాలలో దేశాన్ని సుభిక్షంచేసి, రామరాజ్యం నెలకొల్పగలమని ఆయన హెచ్చరించారు వచ్చే ఎన్నికలలో ప్రజలందరు కాంగ్రెసునే బలపరచగలరని తాను విశ్వసిస్తున్నానన్నారు

అధ్యక్షుడు తన ప్రసంగంలో ఈ సంవత్సరం బోర్డు తరపున అయిదు హైస్కూళ్లలోను, ఆరు మిడిల్ స్కూళ్లలోను, వృత్తి విద్య ప్రవేశ పెట్టబడిందని, వచ్చే సంవత్సరం మిగిలిన స్కూళ్లలో వృత్తి విద్య ప్రవేశ పెట్టబడగలదని తెలియజేశారు జమీందార్ల ఎస్టేట్ల రద్దుకు, కందికుప్ప గ్రామం రైతులకు శ్రీ కళా వెంకట్రావుగారు చేసిన సేవకు కృతజ్ఞత తెలియజేస్తూ గ్రామస్థుల సమ్మతిపైన, స్కూలు కమిటీవారి ఆమోదంపైన స్కూలుకు "కళా వెంకట్రావు హైస్కూలు" అని నామకరణం చెయ్యడానికి నిశ్చయించబడిందని ఆయన తెలియజేశారు

సాయంత్రం శ్రీ వెంకట్రావుగారు ముక్తేశ్వరంలో బోర్డు మిడిల్ స్కూలుకు ప్రారంభోత్సవం చెయ్యడానికి సపరివారంగా వెళ్లారు రాత్రికి అమలాపురంలో మకాం చేశారు 25 వ తేదీ ఉదయం ఆయన మలికిపురం, రాజోలు వెళ్లారు

అజ్ఞాతవాసంలోని కమ్యూనిస్టు అరెస్టు

చీరాల అక్టోబర్ 25—

వరశాయిపాలెం దాడిసందర్భంలో పోలీసులకు దొరకకుండా తప్పించుకు తిరుగుతున్న కోసూరు నాగభూషణం అనే కమ్యూనిస్టును చీరాల పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్ శేషగిరిరావుగారు అరెస్టుచేసి బాపట్ల సబ్-జైలుకు రిమాండు కు పంపారు

తెలుగునాడు

గుంటూరు

గుంటూరు మండలోపాధ్యాయ సంఘీక వరిషత్తు యాజమాన్యమున విజయదశమి నాడు చిత్తూరుసంస్కృత ప్రదారిణీ సంఘ శాఖ ప్రారంభింపబడినది శ్రీ రాయప్రోలు లింగన సోమయాజులుగారు ప్రారంభకులు శ్రీయుతులు జమ్మలమడక మాధవరాయశర్మ, నోరి నరసింహశాస్త్రి, కోటంరాజు సత్యనారాయణ శర్మ, నేతి సుబ్బారావుగారలు వీరరాఘవశాస్త్రి గారు అధ్యాపకులుగా నుండి విద్యార్థుల తరగతులను ఉదయం సాయంకాలం లోకబంధు పఠనాలయంలో నడుపుచున్నారు

నంద్యాల

అస్పృశ్యతా నిర్మూలన సహాయనిధిని వసూలు చేయుటకుగాను శ్రీ యస్ కృష్ణస్వామి (బి ఏ యస్) గారి అధ్యక్షతను 32 మంది అధికార అనధికార సభ్యులుగల నంద్యాల డివిజన్ సంఘం శనివారం సాయంత్రం తాలూకా కచేరీలో అసిస్టెంట్ కలెక్టర్ అధ్యక్షతను జరిగిన సభలో ఏర్పాటుచేయబడింది అసిస్టెంట్ కలెక్టర్ జిల్లా మునసబు శ్రీ జి యస్ రెడ్డి యస్ యం రహ్మతుల్లా, శ్రీ కె నరసింగరావు, శ్రీ కైప రాధాకృష్ణమూర్తి, శ్రీ జి బాలన్న మున్నగువారు సభ్యులు తహసీల్దారుగారు సమావేశకర్త భూరింపబాధితులకు నాటక ప్రదర్శనలద్వారా విరాళాలు సేకరించడానికి నిర్ణయించారు

చీరాల

ఈ నెల 18 వ తేదీ రాత్రి చీరాల మునిసిపల్ కమిషనర్ షేక్ షరీఫ్ సాహెబ్ ఇంట్లో దొంగలుపడి రెండువేల రూపాయలు కిమ్మతు చేసే వెండిసామానులు ఎత్తుకుపోయినారు షరీఫ్ పోలీసువారికి రిపోర్టు చెయ్యగా, దర్యాప్తు చేసి అనుమానంమీద ఇద్దరిని అరెస్టు చేశారు దొంగిలింపబడ్డ వస్తువులను పోలీసువారు పట్టుకున్నట్లు తెలుస్తున్నది. పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు

* * *

చీరాల పట్టణ జాతీయ చేనేత కాంగ్రెసు వర్కర్ల సమావేశం 24 వ తేదీని జరుపబడింది నూతన సంవత్సరానికి కార్యవర్గం ఎన్నుకోబడింది

రేపల్లె

రేపల్లె తాలూకా తహసీల్దార్ శ్రీ యం సుబ్రహ్మణ్యంగారిని వినుకొండతాలూకా తహసీల్దార్‌గా బదిలీ ఉత్తరువు వచ్చినసంగతి విని తాలూకాలోని ప్రజలు విచారిస్తాహం తెలియజేశారు ఆయన నిష్పక్షపాతంగాను, ప్రజామనరంజకంగాను తన విధిని నిర్వహిస్తున్నాడని పేరుపొందారు మూడు రోజులనుంచి వందలకొలది ప్రజలు తహసీల్దార్‌ను సందర్శిస్తున్నారు

క్షయవ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కృతనిశ్చయం

మదనపల్లి శానిటోరియం వార్డుకు ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి వివరణ

మదనపల్లి అక్టోబర్ 26—

మదరాసు ముఖ్యమంత్రి, శ్రీపి యస్. కుమారస్వామిరాజాగారు నిన్న అనంతపురంజిల్లాలో పర్యటనచేసి, కదిరినుంచి యిక్కడికి వచ్చారు ఆయనకు జిల్లా కలెక్టర్ శ్రీ జి రామచంద్రన్, జిల్లా పోలీసు సూపరెండెంటు శ్రీ ఆళ్వారునాయుడుగారు శ్రీ సుబ్రహ్మణ్యంగారు, శ్రీ టి కె టి యస్ ఆర్ తాతాచారి (ఎమ్ ఎల్ ఎ) గారు శ్రీ నాదముని రెడ్డి (ఎమ్ ఎల్ ఎ.) గారు మున్నగు అనధికారులు స్వాగతమిచ్చారు

పిమ్మట రాజాగారు ఇక్కడికి తొమ్మిది మైళ్ల దూరానవున్న బుసివారి పాఠశాలను సందర్శించారు అక్కడ పాఠశాలప్రిన్సిపాల్ మిస్టర్ ఎఫ్ జి పియర్ మిన్ పెయిన్ తదితరులు స్వాగతమిచ్చారు ముఖ్యమంత్రి వ్యవసాయక పాఠమును పాఠశాలను దాదాపు ఒక గంటసేపు పరిశీలించారు మిస్టర్ పి యర్స్ పాఠశాలలో బేసిక్ విద్యాపద్ధతిని అనుసరించి పాఠములు నేర్పబడునని, త్వరలోనే పిల్లలకు ఒక వర్క్‌షాప్‌ని, వ్యాపసాయిక శిక్షణ యివ్వడానికి ఒక శిక్షణాలయాన్ని నిర్మింపదలచామని చెప్పారు ముఖ్యమంత్రికి అల్పాహారవిందు చెయ్యబడింది

అనంతరం శ్రీ కుమారస్వామిరాజాగారు, మదనపల్లికి నాలుగుమైళ్ళ దూరమునవున్న శానిటోరియంకు మోటారుకారులో వెళ్లారు అక్కడ శానిటోరియం సూపరెండెంటు డాక్టర్ ముల్లర్ తదితరులు మంత్రికి స్వాగతమిచ్చారు పిమ్మట మంత్రి శానిటోరియంలోని వార్డులను తదితర శాలలను పరిశీలించారు అక్కడనుంచి మదనపల్లెకువచ్చి, మదనపల్లెలో శ్రీ రాజకుమారి అమృతకౌర్ క్షయనివారణ ఆసుపత్రిలో నూతనంగా నిర్మింపబడిన 20 పడకలుగల ఒకవార్డుకు ఆసుపత్రిలో నెలకొల్పబడిన విద్యుచ్ఛక్తి డైనమోకుమీట నొక్కి-ప్రారంభోత్సవంచేశారు, ఆ సందర్భంలో మంత్రి కుమారస్వామిరాజాగారు యిలా చెప్పారు:—

"యూనియన్ మిషన్‌వారు ఈక్షయ నివారణోద్యమానికై చేస్తున్న కృషి ప్రశంసనీయమైనది ఈ శానిటోరియంలో వేలకొలది రోగులు చికిత్స పొంది స్వస్థత చెందుతున్నారు కొన్ని సంవత్సరాలలోనే ఈ సంస్థ హిందూ దేశంలోగల శానిటోరియంలు అన్నిటికంటె మిన్న అనిపించుకొన్నది క్షయనివారణ నిర్మూలనకు ప్రభుత్వం ఒక పెద్ద ప్రణాళికను పెట్టింది

క్షయవ్యాధి నిర్మూలనకు ప్రభుత్వంతోపాటు స్థానికసంస్థలు కూడా ఎక్కువ శ్రద్ధవహిస్తున్న పని అందులో ముఖ్యంగా మదనపల్లె శానిటోరియం వారు ఎక్కువ శ్రద్ధవహిస్తున్నారని ఇట్టి సంస్థలు కేవలం ప్రభుత్వపు ద్రవ్యంతో పడపడం కష్టమని, ధనికప్రజలు విరాళాలను విరివిగా ఇచ్చి ఈ సంస్థలను ప్రోత్సహించి అభివృద్ధిపరచాలని చెప్పారు:

డాక్టర్ ముల్లర్ అభివందనాలతో సమావేశం ముగిసింది.

మంత్రి పిమ్మట స్థానిక పంచాయితీబోర్డు ఆవరణలో మదనపల్లె తాలూకా పట్టణ కాంగ్రెస్ సంఘాల యాజమాన్యాన జరిగిన బహిరంగ సభలో ఉపన్యసించారు. సభకు శ్రీ యం వి పావన్నగుప్తాగారు (పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు) అధ్యక్షత వహించారు మంత్రికి తాలూకా తరపున శ్రీ టి జి గుప్తాగారు, పట్టణం తరపున శ్రీ యం వి, పావన్నగుప్తాగారు స్వాగతం చెప్పి ఆయనను పుష్పమాలాలంకృతుని చేశారు

మదనపల్లి పంచాయితీబోర్డు తరపున శ్రీ యం వి పావన్నగుప్తాగారు, తాలూకా పట్టణ కాంగ్రెస్ సంఘముల తరపున శ్రీ టి జి గుప్తాగారు స్థానిక హిందీ ప్రేమమండలి తరపున శ్రీ టి కన్నయ్యగారు తాలూకా హరిజనుల తరపున శ్రీ సి దాస్ గారు ఎండ ఎందాయితెబోర్డు హరిజనులతరపు శ్రీ పేమన్నగారు ఉపాధ్యాయుల తరపున భారత ఉపాధ్యాయసంఘ ఉపాధ్యక్షుడు ప్రొ॥ ఇ యస్. సుబ్రహ్మణ్యముగారును మంత్రికి స్వాగత పత్రాలు సమర్పించారు.

పిమ్మట పంచాయితీబోర్డువారు, తాలూకాపట్టణ కాంగ్రెస్ సంఘములవారు మంత్రికి వివిధ వ్రాతమూలకంగా సమర్పిస్తూ మదనపల్లి పట్టణమునకు, పరిసర గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని, పట్టణంలోని మురుగు కాల్వల స్కీమును మంజూరు చేయాలని, విద్యుచ్ఛక్తిని, మైసూరు రాష్ట్రంనుంచి కాని, థర్మల్ స్టేషను స్థాపించి గాని వెంటనే సరఫరా చేయాలని, ఒంగోలు నుంచి, వెల్లూరు, కదిరి కడప, రాయచోటి, మదనపల్లిగుండా బెంగుళూరుకు రైలుమార్గం వేయించాలని, చెరువుల జలాధారముల మరమ్మతు చేయాలి రైతులకు కానుగ, నగిరా అమరాయి చెట్లు యేలము వేయవలెనని, ఆహారపదార్థాలు పండించక వ్యాపార పంటలకు ప్రాధాన్యమిస్తుండడంచేత ఆహారపదార్థములనే పండించేటట్లు నిర్బంధించడం అవసరమన్నారు మదనపల్లిలో "ఏ" తరగతి కోశాలయమును నెలకొల్పాలని, కంట్రోల్సును తొలగించాలని కోరారు

ఉపాధ్యాయులకు లెజిస్లేచర్‌లో గల ఆరు సీట్లలో నాలుగు సమీకలకు, రెండు ఆంధ్రులకు, ప్రత్యేకించడం అవసరమని, ఉపాధ్యాయులందరు ఏకకూటంగా ఉండాలని ప్రొఫెసర్ ఇ యస్ సుబ్రహ్మణ్యంగారు చెప్పారు

పిమ్మట మంత్రి సమాధానమిస్తూ ఉపాధ్యాయులకు వారి జనాభానుబట్టి సీట్లు యివ్వరాదని మరే ఇతర అంశాలను గణనకు తీసుకోలేదని, పేద వాదలకు కూలీ జనులకు పట్టణవాసులకు ప్రాణాలను నిలపడం కోసమే ధాన్యసేకరణ ధరల కంట్రోల్సు అమలుపరచవలసివచ్చిందని చెప్పారు

మదనపల్లెకు విద్యుచ్ఛక్తి సరఫరాచెయ్యడం విషయమై ముచ్చటిస్తూ మైసూరురాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు ప్రారంభించి, త్వరలోనే విద్యుచ్ఛక్తిని సరఫరాచెయ్యడానికి ప్రయత్నిస్తామని, జలాధారాలు, చెరువుల మరమ్మత్తులు చెయ్యడానికి ప్రత్యేకనిబ్బంది పనిచేస్తున్నదని, హరిజనాభ్యుదయానికై ప్రత్యేకశాఖ నిర్మింపబడినదని, హరిజనులకు విద్య భోజనవసతి తదితర సౌకర్యాలు ప్రభుత్వం కలుగచేస్తున్నదని చెప్పారు పిమ్మట విద్యావిషయంలో ఇప్పుడే ప్రభుత్వ ఆదాయంలో బదవవంతు ఖర్చు పెడుతున్నదని, ఇండియా ప్రభుత్వం యుద్ధకాలంలో తీసివేసిన రైల్వే లైనులను ఇంకను పునరుద్ధరించలేదని కొత్త లైనులను ఇప్పుడు వేయుటకు ప్రయత్నిస్తుందని చెప్పారు ఆహారధాన్యాలనే పండించాలని ప్రభుత్వం నిర్బంధిస్తే చిక్కులు ఏర్పడగలవన్నారు వ్యాపార పంటలకు ఎక్కువ పన్నులను విధించడంవల్ల వాటికి ప్రోత్సాహం తగ్గిపోగలదన్నారు

పిమ్మట శ్రీ ఓలేటి వెంకట కృష్ణయ్యగారు మంత్రి శేఖరులు బహిరంగసభలో ఉపన్యసించి నందులకు పట్టణప్రజలను కొంత తృప్తిగలిగినదని అభివందనాల సమర్పించారు

మంత్రికి స్థానిక,తాలూకా కాంగ్రెస్‌కమిటీ కార్యదర్శి శ్రీ టి వి సుబ్బారావుగారిని యువజన కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కృష్ణగుప్తా (యువజన కాంగ్రెసు అధ్యక్షుడు) గారిని తదితరులను ఎరుకపరచారు

జామీనుపై ఇనుంవర్తకుల విడుదల

పొన్నూరు అక్టోబర్ 25—

పొన్నూరులో అరెస్టుచెయ్యబడ్డ ఇనుం వర్తకులు జర్లపూడి వెంకటసుబ్బయ్య సూరవరపు [illegible] లను స్థానికపోలీసువారు బేడీలువేసి మొన్న సాయంకాలం బాపట్ల ఆసిషనల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటువద్ద హాజరుపరచడానికి తీసుకువెళ్ళారు వారు ఈరోజు వుదయం జామీనుమీద విడుదల చెయ్యబడ్డారు.

బంజరుభూములు

మదనపల్లి ఫిర్కా హింద్ కిసాన్ పంచాయత్ సభ తీర్మానం

మదనపల్లి అక్టోబర్ 23—

22 వ తేదీ రాత్రి 8 గంటలకు మదనపల్లి ఫిర్కా హింద్ కిసాన్ పంచాయత్ మహాసభ శ్రీ సి కె నారాయణరెడ్డిగారి అధ్యక్షతను వేంపల్లి గ్రామంలో జరిగింది సభకు చుట్టుపట్ల పది గ్రామాలనుంచి రైతులు వచ్చారు సభను ప్రారంభించిన శ్రీ గడ్డిమిట్ట బి కె రెడ్డిగారు కిసాన్ పంచాయత్ విధానాన్ని గురించి భూమిని సంపకం చెయ్యవలసిన విధానాన్నిగురించి ధాన్యసేకరణ విధానం వల్ల పేద రైతులకు జరుగుతుండే అన్యాయాలను గూర్చి ప్రసంగించారు

పిమ్మట శ్రీ మలూరు ఎల్లారెడ్డిగారు గ్రామాలలోని రైతుల దుస్థితి గురించి చెబుతూ రైతులు కిసాన్ పంచాయితీలలో చేరి తమ హక్కుల కోసం కష్టాల నివారణకోసం కృషి చేయవలసిందిగా హెచ్చరించారు

చిత్తూరుజిల్లా హింద్ కిసాన్ పంచాయత్ ఆర్గనైజర్ శ్రీ యస్ రాధాకృష్ణగారు ఉపన్యసిస్తూ కాంగ్రెసు ప్రభుత్వాలు పేదరైతు కూలీల క్షేమానికి భంగకరంగా అవలంబిస్తున్న విధానాలను తీవ్రంగా విమర్శించారు

మద్రాసు, బీహార్ యు పి తూర్పుపంజాబు మున్నగు రాష్ట్రాలలో కాంగ్రెసు మంత్రులపై చేసిన ఆరోపణలను గురించి న్యాయ బహిరంగ విచారణ జరపక పోవడం అన్యాయమని, సంస్థానాధికులకు పాలీనా కొన్ని లక్షలు మనువు చెల్లించడం అనవసరమని చెన్నరాష్ట్రంలో విద్య ఆరోగ్య శాఖలకంటే పోలీసుశాఖకు ఎక్కువ ధనం ఖర్చుపెట్టడం శోచనీయమని, రాజకీయ బాధితులకు పేదరైతులు సేద్యం చేసుకుంటున్న భూములను మంజూరు చెయ్యక, పెద్ద భూస్వాముల భూములను యివ్వడం న్యాయమని చెప్పారు

తాలూకా వ్యవసాయ శాఖ ఆఫీసులలో ఇనుపపనిముట్లు పెద్ద రైతులకేగాని పేదవారికి దొరకడం దుర్లభంగా వున్నదని పేదరైతులకు కూడా అందజేయించ వలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేశారు

మదనపల్లి తాలూకా వేంపల్లి మున్నగు గ్రామాలలో కూలీచేసుకొని బ్రతికే ప్రజలకు భూములను దున్నవిరోజులలో ఎండు కట్టెలు తెచ్చుకోవడానికి లైసెన్సు యివ్వవలసిందిగా అటవీ శాఖాధికారులను కోరారు

రేషన్ కార్డులు యివ్వని పేదరైతులకు రేషన్ కార్డులు వెంటనే యిప్పించవలసిందిగా అర్థించారు

చిరకాలంగా సాగు చేసుకుంటున్న హరిజనులకు యితర పేదరైతులకు బంజరు భూములను వెంటనే ఎట్టా యివ్వవలసిందిగా అభ్యర్థించారు

ధాన్యసేకరణోద్యోగులు భూస్వాముల వద్ద గాక, పేద రైతులవద్దనుంచి వారు విత్తనాలకు దాచి వుంచుకున్న ధాన్యాన్ని కూడా తీసుకుపోవడాన్ని అరికట్టవలసిందని, మీరు తక్కువ కొంతలు కొలుస్తున్నారనీ వారు సరైన కొలతలు కొలిచేటట్లు చర్య తీసుకోవలసిందని కోరుతూ తీర్మానం చేశారు

మదనపల్లికి విద్యుచ్ఛక్తి

సరఫరా చెయ్యాలని పౌరసభలో తీర్మానం

మదనపల్లి అక్టోబర్ 23—

మదనపల్లి పట్టణ కాంగ్రెస్ సంఘం యాజమాన్యాన శనివారం పంచాయితీబోర్డు ఆవరణలో శ్రీ యం వి పావన్నగుప్తాగారి అధ్యక్షతను సభ జరిగింది జిల్లా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి శ్రీ సూరి రాధాకృష్ణయ్యగారు ప్రసంగిస్తూ మదనపల్లిలోని మురుగుకాల్వలు సరిగాలేవని, అవి సరిగా లేకపోవడంవల్ల, అంటువ్యాధులు వ్యాపింపగలవని, రేషన్ దుకాణాలు జనాభాకు తగినన్ని లేవని మదనపల్లికి కనీసం పది దుకాణాలైనా అవసరమని చెప్పారు

పిమ్మట అధ్యక్షులు మాట్లాడుతూ, మదనపల్లె ప్రపంచ ఖ్యాతి బడసినప్పటికీ యింతవరకు విద్యుచ్ఛక్తి సరఫరా కానందున, వ్యవసాయాభివృద్ధి కలుగలేదని చెప్పారు కనుక ప్రభుత్వం మదనపల్లికి విద్యుచ్ఛక్తి ప్రణాళికను వెంటనే అమలుజరపాలని కోరారు

తరువాత శ్రీ డి మునిస్వామిగారు మాట్లాడారు విద్యుచ్ఛక్తి సరఫరా స్కీమును వెంటనే అమలుపరచాలని రేషను దుకాణాలను ఎక్కువ చెయ్యాలని కోరుతూ తీర్మానాలు చేశారు ఈ విషయాలను గురించి మాట్లాడడానికి శ్రీ రాధాకృష్ణయ్యగారిని రాయబారం పంపడానికి తీర్మానం చేశారు

మంత్రివద్దకు రాయబారం

మద్రాసు అక్టోబర్ 28—

మదనపల్లి పౌరసభవారం జారీక్రితం చేసిన తీర్మానం ప్రకారం చిత్తూరు జిల్లా కాంగ్రెస్ సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. రాధాకృష్ణయ్యగారు క్రిందటి మంగళవారంనాడు మద్రాసులో మంత్రి శ్రీ ఎమ్ భక్తవత్సలంగారిని కలుసుకొని మదనపల్లికి వెంటనే విద్యుచ్ఛక్తి సదుపాయాలు కలుగజేయాలని కోరారు విద్యుచ్ఛక్తి పరికరాలు కొరవడినందున రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి సదుపాయాలను వృద్ధి చేయలేకుండా వున్నామని, పరికరాలు అందగానే మదనపల్లికి ముందు ప్రాధాన్యం యిస్తామని మంత్రి హామీ యిచ్చినట్లు తెలుస్తున్నది

గుంటూరు జిల్లాలో ఆచార్య రంగా పర్యటన

గుంటూరు అక్టోబర్ 24—

గుంటూరు జిల్లా కిసాన్ సమితి అధ్యక్షుడు శ్రీ కల్లూరి వీరయ్యగారు యిలా తెలియజేస్తున్నారు:

ఆచార్య రంగాగారు వినుకొండ వెళ్ళారు. సత్తెనపల్లి తాలూకాలోని కమ్యూనిస్టులు దాడి చేసిన ప్రాంతాలలో ఈ నెల 29 వ తేదీని పర్యటనచేస్తారు ఫిరంగిపురం, సాతులూరు, కొన్నెంగద్ద నదిగడ్డ నాయుడుపాలెం, మున్నగు గ్రామాలలో బహిరంగ సభలలో ఆయన ఉపన్యసిస్తారు 30 వ తేదీని కారంపూడి, దుర్గి, గుత్తికొండ మాచెర్ల రెంటచింతల, సత్తెనపల్లి గ్రామాలలో పర్యటన చేస్తారు ఆయా గ్రామాలవారు ఆచార్య రంగాగారికి మెమోరాండంలు సమర్పించవలసిందని, బహిరంగ సభలకు హాజరుకావలసిందని కోరుతున్నాను"

వెనుకబడిన జాతుల స్థితిగతుల పరిశీలక సంఘం నియామకం

కాంగ్రెస్ అధ్యక్షునికి తూర్పుకృష్ణా మహాసభ విజ్ఞాపన

(మన విలేకరి)

బందరు అక్టోబర్ 25—

తూర్పుకృష్ణాజిల్లా వెనుకబడినజాతులమహాసభ బందరు మచ్చులచావడి ఆవరణలో 22 వ తేదీన గుడివాడ వాస్తవ్యులు ఆంధ్రరాష్ట్ర గౌడమహాజనసంఘాధ్యక్షులు శ్రీ బత్తిన మార్కండేయులుగారి అధ్యక్షతక్రింద జరిగింది

ఉదయం తొమ్మిది గంటలకు రైల్వేస్టేషన్ వద్దనుంచి పట్టణవీధులలో ఊరేగింపు జరిగింది మధ్యాహ్నం 3 గంటలకుమహాసభ ప్రారంభమైంది ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ దాలిపర్తి పిచ్చిహరిగారు ప్రతినిధులకు స్వాగతం చెప్పారు శ్రీ పెదసింగు నాగేశ్వరరావుగారు మహాసభను ప్రారంభించారు మహాసభకు అధ్యక్షతవహించిన శ్రీ బత్తిన మార్కండేయులుగారు తమ అధ్యక్షోపన్యాసంలో, వెనుకబడిన జాతులవారు ఆర్థికంగా, రాజకీయంగా, వైజ్ఞానికంగా, సాంఘికంగా, అభివృద్ధి చెందాలంటే ఐకమత్యంగా వుండాలని చెప్పారు విద్యారంగంలో అగ్రజాతులతో సమానంగా ముందుకు పోయినప్పుడే దేశ సమాజంలో వారికి గౌరవస్థానం లభించగలదన్నారు. రాబోయే శాసనసభల ఎన్నికలలో వెనుకబడిన జాతుల వారి హక్కులను కాపాడే అభ్యర్థులకే తమవోట్లు యివ్వాలని రాష్ట్రంలో నూటికి 50 మందికిపైగా వెనుకబడిన జాతులప్రజలుండగా కమ్యూనల్ జి వో ప్రకారం ప్రభుత్వోద్యోగాలలోను సాంకేతిక కళాశాలలోను, ప్రతి 14 స్థానాలకు రెండు స్థానాలు మాత్రమే వెనుకబడినజాతులకు యివ్వడం గర్హించదగ్గ విషయ మన్నారు

తరువాత, కమ్యూనల్ జి వో కు అవకాశం వుండేరీతిని రాజ్యాంగచట్టాన్ని సవరించాలని, వెనుకబడిన జాతుల హక్కులను కాపాడేందుకు భారతరాష్ట్రపతి వెనుకబడినజాతుల పరిశీలక సంఘాన్ని వెంటనేనియమించాలనీ, ప్రతిజిల్లాలోను వెనుకబడినజాతుల వెల్ఫేరు కమిటీలను మద్రాసు ప్రభుత్వం నియమించాలనీ వెనుకబడిన జాతుల విద్యాభివృద్ధికి మద్రాసుప్రభుత్వం మంజూరుచేసిన అయిదులక్షల రూపాయలను ఈ సంవత్సర అదనపు బడ్జెటులో కనీసం 25 లక్షలకు హెచ్చించాలనీ వెనుకబడినజాతుల కోటదార్ల హక్కులను రక్షిస్తూ కోటచట్టాన్ని వెంటనే మద్రాసు శాసనసభలో ప్రవేశపెట్టాలని, భూములులేని వెనుకబడినజాతుల ప్రజలకు బంజరు పోరంబోకులను ఫీల్డ్‌లేబర్ కో-ఆపరేటివ్‌సొసైటీలక్రింద వెంటనే మంజూరు చేయాలని కోరుతూ తీర్మానాలుచేశారు

పిమ్మట వివిధజాతుల ప్రతినిధులతో తూర్పుకృష్ణాజిల్లా వెనుకబడిన జాతులకమిటీ ఎన్నుకోబడింది

అధ్యక్షుడు:— శ్రీ పెదసింగు నాగేశ్వరరావుగారు ఉపాధ్యక్షులు — శ్రీ అంకెం వెంకటపతిగారు ప్రధాన కార్యదర్శి — శ్రీ పెనమాల వెంకటేశ్వర్రావుగారు, సహాయ కార్యదర్శి:— శ్రీ కుందేటి వెంకటసుబ్బారావుగారు, కోశాధికారి: శ్రీ సిరుమోలు వెంకటసుబ్బారావుగారు

మంగళగిరి ప్రాంతంలో సెంట్రల్‌జెయిలు నిర్మించడానికి నిర్ణయం

మంగళగిరి, అక్టోబరు 26—

మంగళగిరి ప్రాంతంలో ఒక సెంటర్ జైలును నిర్మించడానికి మద్రాసుప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది స్థలనిర్ణయం చెయ్యడానికి గుంటూరుజిల్లా కలెక్టరు, శ్రీ యస్ ఆదిశదాను గారు డిప్యూటీ కలెక్టరు, స్థానిక డిప్యూటీ తహసీల్దారు మంగళగిరి కాజేపలి గ్రామం మధ్య, మంగళగిరి నంబూరు గ్రామాలమధ్య కొన్ని స్థలాలను చూచి వెళ్లారు

కృష్ణానదిలో పడవ తలక్రిందులు కాగా ఇద్దరి మరణం

మంగళగిరి, అక్టోబర్ 26—

సికింద్రాబాద్ ఏ బి యం మిషన్‌కు చెందిన మిస్టర్ క్యాష్‌పర్ కుటుంబంతో జీపుకారులో మద్రాసు వెళుతూ కారును పడవమీద ఎక్కించి కృష్ణానది (విజయవాడవద్ద) దాటుతుండగా పడవ తలక్రిందుకాగా అందరు నీటమునిగినారు

మిస్టర్ క్యాష్‌పర్, ఆయన కొమార్తె ఈదుకుంటూ పోసుచేరుకున్నారు ఆయన భార్య, చిన్నకుమారుడు కారులో చిక్కుపడి బైటకు రాలేక మరణించారు చనిపోయినవారి శవాలను మిస్టర్ క్యాష్‌పర్‌ను, ఆయన కొమార్తెను తాడేపల్లి పోలీసువారు గుంటూరు జిల్లా ఆసుపత్రిలో చేర్చారు ఆ పడవమీదవున్న పొగాకు పెండెల లారీ గూడా మునిగిపోయింది

మంగళగిరికి మునిసిపాలిటీ ఏర్పాటు చెయ్యవలసిందిగా పంచాయితీబోర్డు తీర్మానం

మంగళగిరి, అక్టోబర్ 26—

మంగళగిరి పంచాయితీబోర్డు సమావేశం నిన్న శ్రీ కె వెంకటరత్నంగారి అధ్యక్షతను సమావేశమై మంగళగిరి పంచాయితీబోర్డును, మంగళగిరి, బేతపూడి నవులూరు యర్రబాలెం, ఆత్మకూరు ఏరియాలతోకలిపి, మంగళగిరి మునిసిపాలిటీగా ఏర్పాటు చెయ్యవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు

నగరి ఫిర్కాలో మంత్రి పరమేశ్వరన్ పర్యటన

నగరి, అక్టోబర్ 28—

చెన్నరాష్ట్ర ఫిర్కా అభివృద్ధిశాఖామాత్యులు శ్రీ వి పరమేశ్వరన్ నగరి ఫిర్కాలోని కాకిపేట, ఆయూరు పన్నూరు తిన్నాంపుం, కీలంబాకం పరాపేట, వింజ గ్రామాలలో పర్యటనచేసి అచ్చట అమలుపరచిన అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించి సాయంత్రమే చెన్నపురికి వెడలారని తెలుస్తున్నది.

నాయకుల స్వార్థమే రాష్ట్రసిద్ధికి ఆటంకం

డాక్టర్ లంక సుందరంగారి ప్రసంగం

కాకినాడ అక్టోబర్ 19—

ప్రపంచ విఖ్యాత, ఆర్థిక రాజకీయ శాస్త్రవేత్త రచయిత డాక్టర్ లంకసుందరం (యం వి ఏ హెచ్ డి) గారికి సన్మానపత్రం సమర్పించుటకు శ్రీ ఈశ్వర పుస్తక భాండాగార భవనంలో పెద్ద సభ జరిగినది. శ్రీ కౌతా గోవిందస్వామిగారు సభ కధ్యక్షత వహించారు గ్రంథాలయ కార్యదర్శి శ్రీ భమిడిపాటి సూర్యనారాయణశర్మ గారు డాక్టర్ సుందరంగారికి సన్మానపత్రం సమర్పించారు శ్రీ కోటమర్తి రమణారావుగారు సుందరంగారినిగూర్చి సభికులకు ఎరుకపరచారు

డాక్టర్ సుందరంగారు ఉపన్యసించుతూ, ఈశ్వర పుస్తక భాండాగారం 30 సంవత్సరముల నుంచి కాకినాడకు చేస్తున్న సేవ మహత్తరమైనదన్నారు

ఆంధ్రజాతి ప్రశస్తినిగూర్చి మాట్లాడుతూ ఇలా చెప్పారు

"ఆంధ్రజాతి సమష్టిగా బ్రతికి సామ్రాజ్యాలను స్థాపించినది బర్మా మలయా, సయాం, ఇండోనీసియా మొదలగు దేశాలలో తెలుగువారి నిదర్శనాలు నేను చూచాను కాని ఇప్పుడు ఆంధ్రజాతి స్వప్రయోజన సాధన కొరకు ప్రయత్నించుచున్నది థార్ కమిటీ వచ్చినప్పుడు మన అగ్రనాయకులు కొంతమంది రహస్యంగా సాక్ష్యమివ్వవలసిన అవసరమేర్పడింది. ఎవరేమి సాక్ష్యమిచ్చారో తెలుసుకోవలసిన బాధ్యత ప్రజలపైవుంది ఒక్కొక్కరు ఒక్కొక్కవిధంగా సాక్ష్యమిచ్చుటచేతనే మనకు రాష్ట్రం రాలేదు

"నెహ్రూ ఆంధ్రులకు సంధిలేనా ఉన్న వన్నారు. రాష్ట్రం పరిహద్దు లేమిటో ముఖ్యపట్టణం ఏదో, రాయలసీమ తెలంగాణా ఏమి కావాలో ఆంధ్రులు ఏకకంఠంతో కేంద్రప్రభుత్వమునకు తెలుపుకో కలిగారా? జాతికేంద్రీకరణము కావాలి నాయకులలో ఐకమత్యము ఏర్పడితేనే గాని మనకు భవిష్యత్తులేదు 1923 లో కాకినాడ కాంగ్రెసునుంచి ఆంధ్రనాయకులు మనరాష్ట్రమును ముక్కముక్కలుచేసి నేటికి ఈ స్థితికి తెసుకు వచ్చారు ఢిల్లీలో ఒక పెద్ద బహిరంగసభలో నెహ్రూకి సమాధానమిచ్చే అవకాశం కలిగినపుడు ఆంధ్రరాష్ట్రమును కోరుట పాకిస్తానును కోరుటవంటిది కాదని చెప్పాను నెహ్రూ మనకు వ్యతిరేకికాదు

"మీ నాయకుల పరస్పర వ్యతిరేక వంధాల వలననే మీకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడలేదని నెహ్రూ చెప్పారు మన నాయకులు ఎన్నిరకాలైన రాయబారాలు నడిపారో మీకే తెలుసు. మనము జాతిఔన్నత్యాన్ని తగలపెట్టి జాతి గౌరవాన్ని అమ్ముకున్నాము లెక్కలు చూచుకుంటే మన రాష్ట్రమును మించినది లేదు. ప్రకాశం వంటివారు తమ కోరికలు సాధించలేనపుడు ఆయన శాసన సభలో ఉండవలసిన అవసర మేమిటి? జాతి ఉద్ధరణ చేయకూడదా? ఒక ఆంధ్ర నాయకుడు కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉండగా, మరొకఆంధ్రుడు కార్యదర్శియై ఉండగా, మరొక ఆంధ్రుడు వర్కింగు కమిటీ సభ్యుడుగా వుండగా, మన రాష్ట్ర కాంగ్రెసు రద్దు అయినది. ఇంతకన్న లజ్జాకరమైన విషయం లేదు బహునాయకత్వం స్వార్థపరత్వం ఇందుకు కారణమని వేరే చెప్పనవసరంలేదు

ఇపుడు మనం చేయవలసిన పని ఏమిటి? ఎన్నికలు వస్తున్నవి ఆంధ్ర ప్రజానీకం రాబోయే ఎన్నికలలో ఒక క్రమపద్ధతి అనుసరించాలి ఎన్నికలలో నిలబడే అభ్యర్థులకు 3 షరతులు పెట్టాలి 1 అభ్యర్థి రాష్ట్ర సముపార్జనకు కంకణం కట్టుకోవాలి 2 జాంతత్వముజాలకు అతీతుడుగా ఉండుటే కాక వాటిని నశింపచెయ్యాలి 3 ఆ పని చెయ్యలేకపోతే 6 మాసాలలో రాజీనామానిచ్చి వెనక్కు రావాలి అలా వారు రాజీనామా ఇవ్వకపోతే ప్రజలు వారిని అన్నివిధాలా వెలివెయ్యాలి, ఆంధ్రజాతి ఈ విధానము తప్పక గుర్తించాలి ఇంకోమార్గం కనబడదు ప్రజాభిప్రాయం కత్తిసాముగా పనిచేస్తే ప్రభుత్వం భయపడుతుంది అతిత్వరగా ప్రజలు ప్రభుత్వాన్ని తారుమారు చేయగలరు కనుక మనం మన బాధ్యతలను హక్కులను గుర్తించి రాబోయే ఎన్నికలలో మనజాతిఔన్నత్యమును నిలబెట్టాలి"

కార్యదర్శి శ్రీ భమిడిపాటి సూర్యనారాయణశర్మ వందన సమర్పణ చేస్తూ పండితులు గ్రంథాలయాల అభివృద్ధికి సుందరంగారివంటి ప్రతిభావంతులుతగిన శ్రద్ధ తీసుకోవాలనీ త్వరలోనే ఈశ్వర గ్రంథాలయమున "పిల్లల గ్రంథాలయ"మను శాఖ స్థాపించుటకు నిశ్చయింపబడినదనీ పౌరులు అందుకు కావలసిన ఆర్థిక సహాయం చేయాలనీ కోరారు

నాలుగు వేళ్ల నూలు జప్తు

తిరుపతి అక్టోబర్ 26—

పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ యం అరుణాచలంగారు నిన్న నగరిలో నాలుగు వేళ్ల నూలు స్వాధీనం చేసుకొన్నారు. ఇవి నెల్లూరుజిల్లానుంచి దిగుమతి చెయ్యబడినవి ప్రత్యేకంగా ఒక ఇల్లు బ్లాక్ మార్కెట్టు వ్యాపారం చేసేనిమిత్తం పనిచేస్తున్నట్లు తెలుస్తున్నది పోలీసువారు దర్యాప్తు చేస్తున్నారు

ఉరవకొండ "ప్రపంచశాంతి" కమిటీ సమావేశం

ఉరవకొండ అక్టోబర్ 23—

ఈ నెల 20 వ తేదీ మధ్యాహ్నం ఉరవకొండలోని ప్రపంచ శాంతి కమిటీ శ్రీ చంద్ర చిన బసణ్ణగారి అధ్యక్షతను సమావేశమై ప్రయత్నపూర్వకంగా వ్యాపింపజేయబడుతున్న తృతీయ ప్రపంచయుద్ధ వాతావరణాన్ని పోగొట్టి శాంతి వాతావరణాన్ని పెంపొందించవలసిన ఆగత్యాన్ని గురించి చర్చించారు శాంతి సంతకాల మిగిలిన కోటాను పూర్తిచెయ్యాలనీ కమిటీ ఖర్చులను కొంత "శాంతి నిధి"ని వసూలుచేయాలనీ తీర్మానించారు

కడప తాలూకాలోని 25 గ్రామాలలో దాదాపు 1 600 మంది శాంతి విజ్ఞప్తిపై సంతకాలు చేశారు వీరిలో పలువురు ప్రభుత్వోద్యోగులు కాంగ్రెసు ప్రముఖులు మేధావులు ఉన్నారు 185 మంది మహిళలు కూడా ఈ విజ్ఞప్తిపై సంతకాలు పెట్టారు

"కమ్యూనిస్టులతో తప్ప తక్కిన వామపక్షాలతో సోషలిస్టుల సహకారం"

తమ ఎన్నికల కార్యక్రమంపై శ్రీ అశోక్ మెహతా వివరణ

బొంబాయి అక్టోబర్ 27.—

వచ్చే ఎన్నికలలో సోషలిస్టు పార్టీ దాదాపు అన్ని రాష్ట్రాలలోను పెక్కు స్థానాలకు పోటీ చెయ్యగలదనీ పార్టీ తరపున మొత్తం 2,000 మందికిపైగా అభ్యర్థులు ఎన్నికకు నిలబడగలరనీ ఒక్క కమ్యూనిస్టులతో తప్ప తక్కిన వామపక్షాలతో కలిసి పనిచెయ్యడానికి సోషలిస్టులు సిద్ధపడతారనీ పార్టీ కార్యదర్శి శ్రీ అశోకమెహతా నేడిక్కడ జరిగిన పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రకటించారు.

సోషలిస్టుపార్టీ ఎన్నికల కార్యక్రమాన్ని వివరిస్తూ శ్రీ అశోక మెహతా ఇలా అన్నారు —

'ఎన్నికల ప్రచారంలో, సోషలిస్టుపార్టీ తరపున దాదాపు ఒక లక్షమంది కార్యకర్తలు పాల్గొంటారు. వీరందరు వివిధ నియోజకవర్గాలలో పని చేస్తారు. ఎన్నికల సమయంలో పార్టీ కార్యకర్తలు పార్టీ ప్రతినిధులు ఇండియా మొత్తంపై దాదాపు రెండు లక్షల బహిరంగ సభలలో ప్రసంగిస్తారు. ప్రజల వోటు విలువను తెలిసికొనేటట్లు చెయ్యడమే వీరి లక్ష్యం. ఎన్నికలకు సంబంధించిన కార్యకలాపాల నిమిత్తం చేసే పర్యటనలలో పార్టీ కార్యకర్తలు దాదాపు 4,00,000 మైళ్లు ప్రయాణించవలసి వుంటుంది. వివిధ విషయాలను గురించి తగిన పుస్తకాలను ప్రకటించే కార్యక్రమం కూడా చురుకుగా సాగుతున్నది. ఆయా దేశ భాషలలో మొత్తం మూడులక్షల పుస్తకాలు ప్రకటించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.

"మేము జరిపే సభలద్వారా దాదాపు రెండు కోట్లమంది ప్రజలకు మా అభిప్రాయాలు చెప్పగలమని ఆశిస్తున్నాం. పోస్టర్లు, ఊరేగింపులు, పాటలు, వివాదాలు, నాటకాలు, పుస్తకాలు మున్నగు ఇతర ప్రచార విధానాలద్వారా మరి ఎనిమిది కోట్ల మందికి ప్రచారం చెయ్యగలమని భావిస్తున్నాం. కార్యకర్తలద్వారా వలంటీర్లద్వారా సాధ్యమైనంత ఎక్కువ మందికి మా అభిప్రాయాలను తెలియ జెప్పడమే మా లక్ష్యం.

"దేశంలో సుహృద్భావం కలవారందరి సహకారాన్ని పొందాలని సోషలిస్టుపార్టీ ఆతురత పడుతున్నది. ఎన్నికలలో అది కాంగ్రెస్‌ను ప్రతిఘటిస్తుంది. అయితే కమ్యూనిస్టులతో కాని ఇతర విధ్వంసక శక్తులతో కాని చేతులు కలపదు. తక్కిన పార్టీలతో—ముఖ్యంగా కమ్యూనిస్టులు కాని వామపక్షాలతోను వర్గాలతోను సహకరిస్తుంది.

ఎన్నికలు 1951 ఏప్రిల్‌లోగా జరగవచ్చునని ప్రభుత్వ ప్రతినిధులు ఎలక్షన్ కమిషనరు సూచిస్తున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం విస్పష్టంగా ప్రకటిస్తేనే కాని ఆయా పార్టీలు తగు ఏర్పాటులు చేసికోడానికి వీలుండదు. ఎన్నికలలో వోటర్లను పోలింగ్ కేంద్రాలకు తీసికొచ్చే నిమిత్తం కార్లు బళ్లు మున్నగు రవాణా సాధనాలను వేటినీ ఉపయోగించకూడదని ప్రభుత్వం విశేషించాలి. అలా జరగకపోతే, పలుకుబడిగలవారు, ధనవంతులు ఎక్కువ ప్రయోజనం పొందడానికి వీలుంటుంది. ఆ సౌకర్యాలు లేనివారు వారికంటె వెనకబడవలసి వస్తుంది.

"ఫెల్‌స్పార్" ఖనిజం ప్రత్యేకలక్షణాలు

డాక్టర్ సి. వి. రామన్ అపూర్వ పరిశోధనలు

న్యూఢిల్లీ, అక్టోబర్ 27.—

ఇండియా వైజ్ఞానికులలో అగ్రగణ్యుడు సర్ సి. వి. రామన్ "ఫెల్‌స్పార్" స్ఫటికాల లక్షణాలను గురించి తెలుసుకోవడంకోసం పరిశోధనలు సాగిస్తున్నారు. ప్రస్తుతంలో ఆయన ఈ సందర్భంగా సాగిస్తున్న పరిశోధనలవల్ల ఖనిజశాస్త్రంలో కొత్తవిషయాలు పెక్కు తెలియగలవని భావించబడుతున్నది.

ఈ ఫెల్‌స్పార్ ఖనిజంలో ముఖ్యంగా ఉండేవి ఇసుక, సున్నం, సోడా. పరిశుభ్రమైన ఫెల్‌స్పార్‌కు రంగు ఏమీ ఉండదని భావించబడుతున్నది. కాని, ఇప్పటివరకు లభ్యమవుతున్న రకాలన్నింటికి కొంచెమో, గొప్పో రంగుఉంటున్నది. ఈ రకాలలో, సింహళదేశంలో దొరికే "మూన్‌స్టోన్" ముదురునీలం ఊదా లేదా తదితరవర్ణాలతో మెరిసిపోతూఉండే "లాబ్రడొరైట్" ప్రధానమైనవి.

వివిధదశలలో ఈ శిలలోని ముఖ్యభాగాలు ఒకదానికొకటి సంబంధంలేకుండా విడిపోవడంచేతనే వీనికి ఈ రంగులు వచ్చిఉండవచ్చునని సర్ సి. వి. రామన్ అభిప్రాయపడుతున్నాడు. ఈ సందర్భంలో ఇప్పటికే ఆయన చాలా పరిశోధనలు సాగించాడు. ఫెల్‌స్పార్‌కు సంబంధించిన వివిధ భాగాలను పరిశీలించినప్పుడు వివిధ ఖనిజాలు ఏవిధంగా ప్రకాశిస్తాయో తెలుసుకోవడానికి ఆయన చాలా కృషిచేశారు.

తన పరిశోధనలకోసమని డాక్టర్ రామన్ ప్రపంచం నాలుగు మూలలనుంచి కూడా రకరకాల ఫెల్‌స్పార్ ఖనిజాలను సేకరించారు. కొందరు భూగర్భశాస్త్రజ్ఞులతో సహా కొంతమంది వైజ్ఞానిక పరిశోధకులు గత కొంతకాలంగా బెంగుళూరులోని రామన్ లేబరేటరీలో పరిశోధనలు సాగిస్తున్నారు.

"షుగర్ టెక్నాలజీ" గురించికూడా త్వరలోనే తాను కొన్ని పరిశోధనలు సాగింపదలచానని డాక్టర్ రామన్ తెలియపరిచారు.

శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం

షిల్లాంగ్ అక్టోబర్ 28.—

అస్సాంలో భూకంపం సంభవించిన ప్రాంతాలలో తొమ్మిది రోజులపాటు పర్యటనచేసిన గవర్నర్ శ్రీ జయరాందాస్ దౌలత్‌రాం గతరాత్రి షిల్లాంగ్‌కు తిరిగివచ్చారు. వివిధప్రాంతాలలో పర్యటన చేసిన తరువాత విమానంమీద దాదాపు రెండువేలమైళ్ల ప్రాంతంలో సంభవించిన నష్టాన్ని ఆయన చూశారుకూడా.

జర్నలిస్టులకు శ్రీరామరక్ష

ట్రేడ్‌యూనియన్ పద్ధతులపై అఖిలభారత సంస్థ నిర్మాణమే

ఢిల్లీ సభలో శ్రీ చలపతిరావుగారి ఉద్బోధ

న్యూఢిల్లీ అక్టోబర్ 28.—

ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్టుల తొలి మహాసభ నేటి సాయంత్రం కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌హాలులో "నేషనల్ హెరాల్డ్" పత్రికా సంపాదకులు శ్రీ యం. చలపతిరావుగారి అధ్యక్షతను ప్రారంభమైంది.

ప్రస్తుత పరిస్థితులలో ఒక "ట్రేడ్ యూనియన్"గా ఏర్పడడమే జర్నలిస్టులకు శరణ్యమని, అప్పుడే పత్రికాధిపతులు, పత్రికలలో పనిచేసేవారి మధ్యగల సంబంధ, బాంధవ్యాలు, పరస్పర గౌరవం వృద్ధిచెందగలవని, అప్పుడే సమానస్థాయిలో పరస్పరం రాయబారాలు జరుపుకోవడానికి అవకాశం కలదని శ్రీ చలపతిరావుగారు నొక్కి వక్కాణించారు.

ట్రేడ్ యూనియన్ పద్ధతులలో సంఘటితం కావడంవల్ల జర్నలిజం గౌరవ ప్రతిష్ఠలు ఏమీ తగ్గిపోవని శ్రీ రావుగారు హెచ్చరించారు.

ఈ సమావేశానికి దాదాపు 500 మందికి పైగా జర్నలిస్టులు హాజరయ్యారు. అందులో 75 మంది భారత దేశంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతినిధులు. వీరే కాకుండా ప్రత్యేకాహ్వానంమీద వచ్చిన పెద్దలు పెక్కుమంది కూడా ఉన్నారు. వారిలో శ్రీ హరేకృష్ణ మెహతాబ్, శ్రీ యన్. యన్. బిగగోహన్, శ్రీ దేవదాస్‌గాంధీ ప్రభృతులు ప్రముఖులు.

వర్కింగ్ జర్నలిస్టుల ట్రేడ్ యూనియన్ స్థాపితం కావలెనంటే అది ఏవిధమైన రాజకీయ ప్రభావాలకు లోను కారాదని, వ్యక్తిగతమైన రాజకీయ అభిప్రాయాల కారణంగా ఎవ్వరినీ ఇందులో చేర్చుకోడానికి నిరాకరించరాదని శ్రీ చలపతిరావుగారు సలహా చెప్పారు.

ప్రస్తుతంలో జర్నలిజం పరిస్థితులు ఏమీ ప్రోత్సాహకరంగా లేవని ఆయన అంగీకరించారు.

వార్తాపత్రికా ప్రచురణ సహకార సంస్థ పరిణమించినప్పుడే అది వర్కింగ్ జర్నలిస్టులలో సర్వోత్సాహాన్ని రేకెత్తించగలదు. అప్పుడు కేవలము యంత్రప్రాయులుగా మారిపోవడమంటూ వుండదు.

ప్రజాసంపాదకులతోపాటు పత్రికను తీర్చి మెరుగులు దిద్దే బాధ్యత వీరికి ఉంటుంది.

జర్నలిజం ప్రస్తుతంలోవలె కేవలం అన్నంకోసంపాటు మరొక వృత్తిగా లేకుండా ప్రజాసేవా నిరతిని, ధర్మాభినివేశాన్ని పురికొల్పే పవిత్రమైన మహోద్యమంగా ఉండాలని శ్రీ చలపతిరావుగారు సూచించారు.

ఈ మహాసభ జరగడంవల్ల ఇంతవరకూ అవ్యవస్థితంగా ఉన్న ఒక వృత్తి సువ్యవస్థితం కావడం ప్రారంభమైందని శ్రీ చలపతిరావుగారు అన్నారు.

ప్రస్తుతం జర్నలిజం పరిస్థితులు ఏమి అంత ప్రోత్సాహకరంగా లేవని, అర్హులైన వారికి బాధ్యతలు అప్పగించబడడంలేదని, అనర్హులకు సర్వసౌకర్యాలు జరుగుతున్నవని ఆయన అన్నారు.

ప్రస్తుత ఆర్థిక పరిస్థితులలో పత్రికల వారు కొత్తబాధ్యతలను నిర్వహించవలసివస్తున్నదని పాతకాలంలో అయితే చీటికిమాటికి విదేశ పరిస్థితులపై రాసి వివరించడం తేలికగా ఉండేదని ఇప్పుడు ఆ పరిస్థితిఅంతా పూర్తిగా మారిపోయిందని శ్రీ చలపతిరావుగారు అన్నారు.

ప్రజలందరిని అక్షరాస్యులు చెయ్యడంలో పత్రికల వారిబాధ్యతలు అపారమని శ్రీ చలపతిరావుగారు అన్నారు.

ఇండియాలో పత్రికలకు సయితం, బ్రిటన్ జపాన్‌లలోవలె లక్షలమీద సర్క్యులేషన్ పెరగగల అవకాశాలు అపారమని అందువల్ల కాలక్రమేణ పత్రికలవారి బాధ్యతలు కూడా అపారం కాక తప్పదని ఆయన అన్నారు.

ఈ నాటి జర్నలిజం పరిస్థితులను గురించి ప్రస్తావించి జర్నలిస్టులకు సక్రమమైన శిక్షణ గరపడానికి అవకాశాలులేవని జర్నలిస్టులు రెక్కాడితేకాని డొక్కాడదని దుర్భర పరిస్థితులలో జీవించవలసివస్తున్నదని వారికి బ్రతుకే భారమైపోవడంచేత వృత్తిఎడ్ల వారికి మోజు తగ్గిపోయి గత్యంతరంలేక విధి నిర్వహణకు పూనుకుంటున్నారని ఇందువల్ల అసంతృప్తికరమైన పరిస్థితి ఏర్పడుతున్నదని శ్రీ చలపతిరావుగారు అన్నారు.

మన పత్రికలలో ప్రచురించబడే ఫోటోలన్నీ అమెరికన్ ఫోటోలని పరదేశాలలోని మన విలేకరులందరూ చాలావరకు విదేశీయులేనని భారతీయులు కలికానికైనా కనబడరని వార్తలను అందచేయడంలో ప్రచురించడంలో వానికి రంగులు దిద్దడం కొన్నింటిని త్రొక్కిపట్టడం వగైరా అక్రమాలకు ఆలవాలమైందని ఇక దేశభాషలలో ప్రచురించబడే పత్రికల పరిస్థితి మరింత హృదయ విదారకంగా ఉన్నదని ఆయన అన్నారు.

ఇంక పత్రికా రచయితల సౌకర్యాలను గురించి ప్రస్తావించి ఆయన ఇలా అన్నారు: మంత్రులు శాసన సభలు కోర్టు రాయబారులకు గల ప్రత్యేక సౌకర్యాలను గురించి వింటున్నప్పుడు జర్నలిస్టులకు గల సౌకర్యాలవల్ల ఇతరులకోసం పాటుపడుతూ గాడిద బ్రతుకు బ్రతకడమే"

కాని మరొకటి కనబడదు. తమ సౌకర్యాలేమిటో తెలుసుకుని వానిని లక్ష్యం చేసుకోవడే ఎవ్వరూ వాటిని పరిరక్షించుకోజాలరు.

పెద్దపత్రికల పోటీముందు చిన్న పత్రికలు బ్రతకలేకుండా ఉన్నవని జీతం పెరిగినా గౌరవం తగ్గడం జర్నలిస్టులకు వాంఛనీయంకాదని ఆయన అన్నారు.

అయితే వ్యక్తిగతంగా ప్రచురణకర్తలు కాదలచిన వారికి తగు అవకాశాలు లభించడంలేదని అందుచేత సహకార విధానం అవలంబించడమే గత్యంతరమని దేశంలో ఇందుకు ఎక్కువైన అవకాశాలు కలవని ఆయన వాదించారు.

ఇండియాలో పత్రికలపై ఇదివరకటినుంచి అమలులో ఉన్న అసంతృప్తి నియామావళిని ప్రభుత్వం సవరించలేకపోయిందని చెప్పి ప్రస్తుతం అమలులో ఉన్న కొన్ని పత్రికాశాసనాలు ఎంత అసందర్భంగా ఉన్నవో శ్రీ రావుగారు సోదాహరణంగా నిరూపించారు.

ఇండియాలో జర్నలిజం చిరకాలంగా అవ్యవస్థితంగా వున్నదని ఆవిషయమై ఇంతవరకు ఎవ్వరూ అంత శ్రద్ధ వహించలేదని అందువల్ల ఇంత అస్తవ్యస్తంగా తయారైందని ఆయన అన్నారు.

యువకులను జర్నలిజంలోకి ఆకర్షించాలంటే ఆరోగ్యకరమైన పరిస్థితులతోపాటు సుస్థిరమైన ఉద్యోగం కాగలదనే ఆశ వారిలో రేకెత్తించాలని శ్రీ చలపతిరావుగారు అన్నారు.

జర్నలిస్టులందరూ ఒక ట్రేడ్‌యూనియన్ వ్యవస్థగా సుసంఘటితం కావలసిన అవసరాన్ని గురించి నొక్కివక్కాణిస్తూ కొన్ని రాష్ట్రాలలో జర్నలిస్టు సంఘాలు ఈ పద్ధతిలో ఇదివరకే పని చేస్తున్నవని ఆయన అన్నారు.

ఇతర దేశాలలో వర్కింగు జర్నలిస్టుల ట్రేడ్ యూనియన్‌లు పెక్కుగలవని అందువల్ల వృత్తిగౌరవం ఏమీ తగ్గలేదని శ్రీ చలపతి రావుగారు వాదించారు.

ఈ సందర్భంలో ఆయన బ్రిటిష్ జర్నలిస్టుల నేషనల్ యూనియన్ చేస్తున్న అమోఘమైన సేవను గురించి ప్రస్తావించారు.

ముందుగా ఒక మొదలుపెట్టి నిరాడంబరంగా క్రమక్రమంగా సంస్థను కట్టుదిట్టంగా పెంచి పెద్దది చేయవలసిందని ముందు ఎంతో ఆటోపంగా ప్రారంభించి తరువాత వీసరపోవడం కంటె ఇదే మంచిదని శ్రీ చలపతి రావుగారు ప్రతినిధులందరికి విజ్ఞప్తి చేశారు.

ఏ పరిస్థితులలో అయినా వర్కింగ్ జర్నలిస్టులు ముందు తమవృత్తి శ్రేయస్సుకు ఆ తరువాత తమశ్రేయస్సుకోసం పని చేయవలసిందని ఆయన ఉపన్యసిస్తూ తమ ప్రసంగాన్ని ముగించారు.

ఈ సమావేశం జయప్రదం కావాలని కోరుతూ దక్షిణభారత జర్నలిస్టుల ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ రఘునాథయ్యర్, డక్కన్ హెరాల్డ్ సంపాదకులు శ్రీ పోతన్ జోసెఫ్, కొచ్చిన్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం, అస్సాం జర్నలిస్టులసంఘం, పాకిస్తాన్ వర్కింగ్ జర్నలిస్టులు శుభసందేశాలను పంపించారు. బ్రిటిష్ జర్నలిస్టుల నేషనల్ యూనియన్ కూడా ఒక సందేశం పంపించింది.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు సదస్యులందరికి స్వాగతం చెప్పినతరువాత శ్రీ చలపతిరావుగారు అధ్యక్షోపన్యాసం చేశారు.

అనంతరం "సెర్చ్‌లైట్" సంపాదకుడు శ్రీ కోటంరాజు రామారావుగారు దేశంలో ఏమూల నున్నా వర్కింగ్ జర్నలిస్టులు ఈ సంస్థను బలపరచగలరని అన్నారు.

ప్రస్తుతపు ధరవరలు మరికొంతకాలం ఇలా ఉంటే వర్కింగ్ జర్నలిస్టులు 'ఆకలియాత్ర' సాగించవలసివస్తుందని ఆయన అన్నారు.

అంతట సమావేశం మర్నాటి ఉదయానికి వాయిదా పడింది. నేటి సమావేశంలో ఎజెండాను అనుసరించి చర్చ జరుగుతుంది.

పాకిస్తాన్ ప్రతినిధి పాకిస్తాన్ అసోసియేటెడ్ ప్రెస్ విలేకరి మిస్టర్ ఇస్రా ఈ సమావేశానికి వచ్చారు.

సమావేశానంతరం భారత్ (బొంబాయి) పత్రికా ప్రతినిధి సభకు వచ్చిన వారందరికి అల్పాహార విందు చేశారు.

ఢిల్లీ కన్వెన్షన్ ఆహ్వాన సంఘాధ్యక్షుని సూచనలు

న్యూఢిల్లీ అక్టోబర్ 28.—

ఢిల్లీ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు రాజాజంగ్ బహదూర్ నేడు ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్టుల కన్వెన్షన్‌కు వచ్చిన ప్రతినిధులందరికి స్వాగతం ఇస్తూ దేశంలో జర్నలిస్టులు అందరూ ట్రేడ్ యూనియన్ పద్ధతులలో సంఘటితంకావాలని తమ హక్కులకోసం వృత్తి నిర్వహణలో ఇతోధిక సౌకర్యాలకోసం, కృషిచేయాలని హెచ్చరించారు.

ఈ సమావేశం ఢిల్లీలోని కానిస్టిట్యూషన్ క్లబ్ హాలులో జరుగుతున్నది. ఇదివరలో జర్నలిజం మనోహర ఆశయాలకు ఆలవాలమై ఉండేదని ఇప్పుడు అది ఒక వృత్తిగా పరిణమించిందని, ఇక అది ఒక వ్యాపారంగా దిగజారిపోతున్నదని ఆయన తన ప్రసంగంలో జర్నలిస్టు లందరినీ హెచ్చరించారు.

ఇటీవల సర్వసమయంలో జర్నలిస్టు లందరూ ట్రేడ్ యూనియన్ పద్ధతులలో ఒక వ్యవస్థగా సంఘటితమై జర్నలిజం జర్నలిస్టులు నైతికంగా పతనం చెందకుండా తగు చర్యలు తీసుకోవలసిన తరుణం వచ్చిందని ఆయన అన్నారు. ట్రేడ్ యూనియన్ పద్ధతులలో జర్నలిస్టులు సంఘటితం కావాలనే వాదనపట్ల ఇదివరలోగల వైముఖ్యాన్ని తొలగించుకోవలసిందని ఆయన సీనియర్ జర్నలిస్టు లందరికి విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత పరిస్థితులలో పత్రికల యజమానులు సైతం ట్రేడ్ యూనియనిజమును చూచి బెదిరిపోవలసిన పనిలేదని ఆయన లాస్కి వాక్యాన్ని ఉదాహరించారు.

అసలు వర్కింగ్ జర్నలిస్టుల కన్వెన్షన్ జరగాలని ప్రతిపాదించినది శ్రీ గోపీనాథ్ శ్రీవాస్తవ అని ఆయన విచారిస్తూ ఆయన మరణించక పోయినట్లయితే ఇప్పుడీ సమావేశం ఇదివరకు ఎప్పుడో జరిగివుండవలసి వున్నదని ఆయన అన్నారు.

1907 లో బ్రిటిష్ వర్కింగ్ జర్నలిస్టుల కృషి ఎక్కడ ప్రారంభమైందో ఇప్పుడు 1950 లో భారతీయ జర్నలిస్టులు తమకృషిని అక్కడ ప్రారంభించవలసి వచ్చిందని ఆయన అన్నారు.

ప్రాంతీయ భాషలలో ప్రకటింపబడుతున్న వర్కింగ్ జర్నలిస్టుల పరిస్థితులపట్ల ఆయన తన ఆందోళనను ప్రకటించారు.

ఉద్యోగం చీటికి మాటికి పోదనే హామీ వుండవలసిన ఆవశ్యకతను గురించి ఆయన నొక్కి వక్కాణించారు.

జర్నలిజంలో పెద్దపెద్ద పదవులలో ఉంటూ పెత్తనాలు చెలాయిస్తున్నవారు పెరుగుతున్నవారితో సహకరించి జర్నలిజం వృత్తి ఆర్థిక, సాంఘిక సోపానం పెంపొందించ చేయడానికి కృషి చెయ్యడం వారికేమి అవమానంకాదని ఆయన హెచ్చరించారు.

వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించి సంతవరకు దేశభాషల పత్రికలలో పని చేసేవారికి ఇంగ్లీషు భాషాపత్రికలలో పని చేసేవారికి మధ్య చూపబడుతున్న విచక్షణ పూర్తిగా అంతరించవలెనని ఆయన అన్నారు.

తమ హక్కులను పటిష్టం చేసుకోవడానికి తమ నియమాలను సంతృప్తికరంగా నిర్వర్తించడానికి జర్నలిస్టులు ట్రేడ్ యూనియన్ పద్ధతులలో సుసంఘటితం కావలసివున్నదని ఆయన అన్నారు.

తన ప్రసంగంలో సవిస్తారంగా ప్రస్తావించబడిన పెక్కు అంశాలను గురించి తగు నిర్ణయాన్ని చేయవలసిందిగా ఆయన ప్రతినిధులందరికి విజ్ఞప్తి చేశారు.

ఇండియా అభ్యున్నతి

—పండిట్ నెహ్రూ విభ్రాంతి

శ్రీనగర్ అక్టోబర్ 28.—

దేశ విభజనానంతరం ఉత్పన్నమైన అనేక ప్రబలతర సమస్యలు కాందిశీకుల సమస్య ఇంకా ప్రకృతి కల్పిస్తున్న అనేక ఘోర సమస్యలను ఎదుర్కొంటూ కూడా ఇప్పటికే ఇండియా పొందిన అభ్యుదయాన్ని పరిగణిస్తే తనకు నిజంగా ఆశ్చర్యంవేస్తూ వుంటుందని కాశ్మీర్ వాణిజ్యమండలి వార్షిక సమావేశంలో నేటి సాయంత్రం ఉపన్యసిస్తూ ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ వక్కాణించారు.

దేశంలో ఏ మూల విపత్తు సంభవించినా, దానికి తగు కారణం మరయకుండానే ప్రభుత్వాన్ని నిందించే స్వభావాన్ని విమర్శిస్తూ ఇతోధికంగా ఉత్పత్తిని ప్రజలు సాధించగలిగితే అన్ని చిక్కులు ఇట్టే పరిష్కారమై పోగలవని అన్నారు.

ధరల పెరుగుదల నిరోధం

అంతర్జాతీయ వాణిజ్యాభివృద్ధి దృష్ట్యా కూడా అత్యవసరమని మంత్రి శ్రీ శ్రీప్రకాశ్ వివరణ

న్యూఢిల్లీ అక్టోబర్ 28.—

ఇండియా వాణిజ్యశాఖామంత్రి శ్రీ శ్రీప్రకాశ్ నేడు ఎగుమతుల సలహా సంఘంలో ఉపన్యసిస్తూ దేశంలో ధరలు పెరగకుండా చూడవలసిన అవసరాన్ని నొక్కి వక్కాణించారు.

మారకంరేటు తగ్గింపువల్ల ఇండియా విదేశ వాణిజ్యంలో వచ్చిన సుముఖమైన మార్పులు వచ్చే కొన్ని నెలలోకూడా లాభప్రదంగా పరిణమించగలవనే అభిప్రాయాన్ని ప్రకటిస్తూ దేశంమొత్తంమీద ఆర్థిక సుస్థిరతకు భంగంలేకుండాను ఎగుమతుల వ్యాపారాభివృద్ధికి దోహదం కలిగించాలంటే దేశంలో ధరలు అనవసరంగా పెరగకుండా తగిన కట్టుదిట్టాలు చేయాలన్నారు.

ఆయన తన ఉపన్యాసంలో ఇలా అన్నారు —

రూపాయి మారకం తగ్గింపు జరిగిన తరువాత 1949 అక్టోబర్ నుంచి 1950 ఆగస్ట్ వరకు ఇండియానుంచి 953 కోట్ల రూపాయల సరుకులు ఎగుమతి జరిగినవి. 1948-49 లో ఇదేకాలంలో 360 కోట్ల రూపాయల సరుకులు ఎగుమతి జరిగినవి. మారక సౌలభ్యంకల ప్రాంతాలకు మారక దౌర్లభ్యంకల ప్రాంతాలకు కూడా ఎగుమతులు పెరిగినవి. నెలసరిని చూస్తే 1948-49 లో 33 కోట్ల రూపాయల సరుకులు ఎగుమతి కాగా ఇప్పుడు 42 కోట్ల రూపాయల సరుకులు ఎగుమతి అయినవి. ఇది మంచిదే అయినప్పటికి మనం కొన్ని జాగ్రత్తలు తీసుకోవలసివుంది.

విదేశ వాణిజ్యంలోకల నష్టాన్ని సరిదిద్దుకొనడానికి మారకంరేటు తగ్గించడం ఒక పద్ధతి చెప్పబడుతున్నది. దీనివల్ల దేశంలో ధరలు పెరుగుతవి. వీటిని కనక కట్టుదిట్టం చేయకపోతే త్వరలో విదేశాలలో మన సరుకుల ధర పెరిగి మార్కెట్ పడిపోతుంది. అందువల్ల ఎగుమతుల పెరుగుదల సందర్భంలోనే ధరలు పెరగకుండా చూడవలసిన అవసరం. దానికిగాను ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకున్నది. 1949 ప్రారంభంలో ఎగుమతుల కంట్రోల్పును సడలిస్తూ వచ్చారు. సంవత్సరాంతానికి దాదాపు అన్నిసరుకుల ఎగుమతులకు స్వేచ్ఛ యివ్వబడింది. ఈ నిబంధనలవల్ల ఎగుమతులు తగ్గిపోగలవని మారకంతగ్గింపు ఫలితాలు కనిపించకుండా పోగలవనే విమర్శ వుంది.

'మన ఎగుమతులు ఎంతగా పెంచగలిగినా దేశంలోని ఆర్థిక పోషణానికి భంగం కలగకుండా మాత్రంతోపాటు ఎగుమతుల వ్యాపారాభివృద్ధి దృష్ట్యా కొన్ని నిబంధనలు చేసినప్పుడు విదేశాలలో గిరాకీవల్ల దేశంలో మన సరుకుల ధరలు పెరగడం చివరకు ఎగుమతుల వ్యాపారం అపాయకరం కాగల పరిస్థితి వస్తుంది.

"ఎగుమతుల వ్యాపారం పోషణానికి దేశంలో ఆర్థిక వ్యవస్థ సుస్థిరతకు సక్రమమైన ధరలు అమలులో వుండేటట్లు చూడటం అత్యవసరం. కొనేవారు హెచ్చుగా వున్నప్పుడు ధరలు పెరగడం సహజమే కాని కొనేవారుతగినా పెరిగిన ధరలు తగ్గవు. అదిగాక మనం ముడి వస్తువులను మాత్రమేకాక కొన్ని సరుకులను కూడా ఎగుమతి చేస్తున్నామనే విషయం గుర్తుంచుకోవాలి.

దేశం మొత్తంమీద ముడి వస్తువుల కొరత వున్నప్పుడు మన ముడివస్తువులు స్వేచ్ఛగా ఎగుమతికి అవకాశం యిస్తే మనసరుకుల ఎగుమతి నానాటికి సన్నగిల్లుతుంది. కనక జనపనార సరుకులు దుప్పట్లు, వేరుసెనగనూనె మొదలగు వాటి ఎగుమతి దెబ్బతినే విధంగా ముడి జనపనార ముడిపత్తి ముడి ఉన్ని, వేరుసెనగ పప్పు ఎగుమతులు స్వేచ్ఛగా జరగడానికి సమ్మతించం. అందువల్లనే ఎగుమతుల వ్యాపారంపై కంట్రోల్పు అమలు జరుగుతున్నవి. ఇలా చేయడంవల్ల వెనక చేసుకున్న వాగ్దానాలు చెల్లించలేకపోవడం జరిగింది. ఈ విషయంలో మనకు రెండు చిక్కులున్నవి. ఒకటి: ఏవోమార్పులు కలగగలవని ఆశించి పెద్ద పెద్ద కంట్రాక్టుచేయడం. రెండు: కంట్రాక్టులేకపోయినా వున్నదని వాదించడం. అమ్మకందారులు కొనుగోలుదారు కలిసి పాతతారీఖులతో కంట్రాక్టులు సృష్టించడం జరుగుతున్నది. దానికిగాను కొన్ని నియమాలు అమలుజరపవలసి వచ్చింది. దీనివల్ల కొన్ని అసలు కంట్రాక్టులు కూడా తిరస్కరించక తప్పలేదు. ఈ చిక్కుతొలగించడానికి తగిన సలహాలు కావాలని కోరుతున్నాను.

ఇంక దేశంలో ధరల పెరుగుదలను అరికట్టడానికిగాను కొన్ని ఎగుమతి సరుకులమీద సుంకం విధించబడుతున్నది. సుంకాలు విధించడంవల్ల మన ఎగుమతులు దెబ్బతినగలవని రుజువుకాలేదు. కొన్నిసందర్భాలలో సుంకాలరేటు పెంచడం మంచిదని కూడా రుజువైంది.

విదేశాలలో మన సరుకులకు దేశంలో ధరలకంటె ఎక్కువగా వున్నప్పుడు గల తేడాను పూర్తిచేయడానికి ఎగుమతి సుంకాలు అవసరం. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయంగా రెవిన్యూవస్తుంది. కూడా వీనికి సంబంధించిన వర్తకుల సూచనలను ప్రభుత్వం శ్రద్ధగా పరిశీలిస్తుందని హామీ యిస్తున్నాను.

అవసరమైనప్పుడు ఎగుమతి సుంకాలను తగ్గిస్తున్నాం కూడా. దీనికి సిగిరెట్లు ఉదాహరణ.

"ముడివస్తువులు సన్నగిల్లుతున్న ఎగుమతికోటాలను గురించి సభవారు నిర్ణయించాలి. అలాగే దేశంలో వాడకన్నింటి పేరు పెరగవచ్చు చర్మాలు ఎగుమతులను గురించికూడా మనం ఆలోచించవలసివుంది. కొన్ని ఎగుమతి సరుకుల ఉత్పత్తికి కావలసిన ముడివస్తువులు దిగుమతి లైసెన్సులు యివ్వడాన్నిగురించి కూడా మనం చర్చించుకోవలసివుంది.

బెల్లం కంట్రోలు ధర వీశె 0-11-0

జిల్లా కలెక్టర్లకు మద్రాసు ప్రభుత్వం తాఖీదు

మద్రాసు అక్టోబర్ 28.—

బెల్లంధర ఇంపీరియల్ మణుగుకు 18 రూపాయలు మించకుండా అమ్మకం జరిగేటట్లు చూడవలసిందని జిల్లాకలెక్టర్లకు మద్రాసు ప్రభుత్వం తెలియజేసిందని ఈ కంట్రోల్ ధర అమలు జరిగేటట్లు చూడవలసిందని కూడా కోరిందట. ఇండియా ప్రభుత్వం ఈ ధరను అక్టోబర్ 25 వ తేదీన నిర్ణయించింది కనక ఆ నాటినుంచి ఇది అమలులోకి వస్తుందని చెప్పబడుతున్నది.

80 పౌనుల బరువుగల (ఇంపీరియల్ మణుగు) బెల్లం ఖరీదు 18 రూ. అయితే వీశె 0-11-0 చొప్పున అమ్మకం జరగవలసి వుంటుంది. ఇండియా ప్రభుత్వం ఈ ధర నిర్ణయించినా, అనేక మార్కెట్లలో బెల్లం ఖరీదు వీశె 1-10-0 అపైన కూడ అమ్ముతున్నది.

దొంగ నిల్వదారులపైదాడి

బీహారులో

బెల్లం దొంగ నిల్వదారులపై బీహారు రాష్ట్రం అంతటా గత శుక్రవారంనుంచి దాడి ప్రారంభమైనది. సప్లయి అధికారులు ఈ దాడులు చేయుచున్నారు.

పాట్నాలో కొందరి వర్తకుల వద్ద 300 మణుగుల బెల్లం [illegible].

బీహారులో బెల్లం బ్లాక్‌మార్కెట్ ధర మణుగుకు 36 రూ. వుంది.

అధికారులు స్వాధీనం చేసుకున్న సరుకును మణుగు 18 రూ. చొప్పున అమ్మివేశారని ప్రకటన జరిగింది.

సర్దార్ పటేల్‌పట్ల తమకు గల ప్రేమకు చిహ్నంగా ఆయన 76 వ జన్మదినోత్సవ సందర్భంలో కొంత కానుక సమర్పించడానికి నిర్ణయించి మొత్తం రూ. 110 లను సెంట్రల్ జైలు ఖైదీలు చందా చేసినట్లు తెలుస్తున్నది. జైలు అధికారుల అనుమతితో ఈ సొమ్ము గుజరాత్ రాష్ట్ర కాంగ్రెస్ సంఘానికి పంపిస్తారు.

ప్రకటన

ది హిందూస్థాన్ ఐడియల్ ఇన్సూరెన్సు కంపెనీ, బ్రాంచి ఆఫీసు విజయనగరం అగ్రహారంలో, నూతనముగా స్థాపించుచున్నామని మిత్రులందరికి సంతోషపూర్వకముగా తెలియపరచుచున్నాము. ఇప్పటికి 10 సం॥ పైగా ఈ కంపెనీలో ఇన్‌స్పెక్టరుగా పనిచేయుచున్న శ్రీ డి. సంగమేశ్వర రావుగారిని బ్రాంచి సెక్రటరీగా నియమించడమైనది.

30-10-50 తేదీ సాయంత్రం 4-30 గంటలకు బ్రాంచియొక్క ప్రారంభోత్సవం జరుపుటకు డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు, మాజీ కాంగ్రెస్ ప్రెసిడెంటు అంగీకరించిరి.

భీమా కంపెనీలకు సంబంధించిన లైఫ్, ఫైర్, మోటారు మొదలగు అంశముల సందేహములను మావద్ద నివర్తిచేసుకొనుడు.

ది హిందూస్థాన్ ఐడియల్ ఇన్సూరెన్సు కంపెని లిమిటెడ్
(స్థాపితము 1935)
హెడ్ ఆఫీసు మచిలీపట్టణం.

జర్మనీవారిచే తయారుచేయబడిన 10 ఔన్సుల బాటిల్సు కొద్దిగనే యున్నవి

సోడానీటి వ్యాపారమునకు కావలసిన మీ అవసరాలన్నింటికి —

"ఏనుగ మార్కు" గట్టి చేతిమిషన్లు, విడి భాగములు, ఎసెన్సులు, సాక్రిన్, కలర్సు, గ్యాస్‌సిలెండర్లు సింథెటిక్ మరియు అవసరమైన సామానులు టోకుగాను, చిల్లరగాను సరసమైన వెలలకు పొందుడు.

★

సబ్ ఏజంట్లు:
ది సర్దార్ కార్బానిక్ గ్యాస్ కంపెనీ లిమిటెడ్

★

వివరములకు వ్రాయుడు:
ఓధవ్‌జీ లోవ్‌జీ & కంపెనీ
114-బి, ప్రిన్సెస్ వీధి, బొంబాయి 2
ఫోను 2,464 - తంతి: ఫ్లామోట్



సర్వ హక్కులుగల నిర్మాతలు
నార్తు వెస్టు టానరీ కంపెనీ, కాన్పూరు, యు. పి.
Stronachs F118

ఏజంట్లు కావలయును

మా కార్పొరేషన్‌వారి వినియమనమయములో 2½% కమీషనుపై ఏజంటుగా పనిచేయుటకు యేజంట్లు కావలెను ప్రతిఊరా ఏజంటు కావాలి

వివరములకు
INDIAN CORPORATION
Uppada East Godavari District

హిందీ నేర్చుకోండి:

Self Hindi Teacher చదవండి ఉపాధ్యాయుడు లేకనే సులభముగాను నేర్చుకొనవచ్చును ఖరీదు రూ 3/ పోస్టేజి అదనం 0-7-0
DEEN BROTHERS ALIGARH-17

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the Indian Express Press, Old Madras Club Compound CLUB HOUSE Mount Road Madras

Regd No M 3938 ANDHRA PRABHA, MADRAS ★★★★ THE LARGEST CIRCULATED TELUGU DAILY

సంపుటి 13 సంచిక 252
6 పేజీలు వెల :: ఒక అణా
మద్రాసు: మంగళవారం
31-10-1950

ఆంధ్రప్రభ

ఎడిటర్: నార్ల వెంకటేశ్వర రావు 807495

టిబెట్ రాజధానికి 250 మైళ్లలో చైనా సేనలు

అయితే, లాసా చేరడానికి ఎంతలేదన్నా 15 రోజులు పట్టవచ్చునట

పండిట్ నెహ్రూ ఢిల్లీకి పునరాగమనం

న్యూఢిల్లీ అక్టోబర్ 30—
ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేటి ఉదయం కాశ్మీర్ నుంచి విమానంలో ఇక్కడికి తిరిగివచ్చారు. శ్రీనగర్ నుంచి ఇండియా ప్రధానివెంట ఆరోగ్యశాఖామంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్, బర్మా విదేశాంగమంత్రి కూడా బయలుదేరి వచ్చారు.

కాశ్మీర్ రాజ్యాంగపరిషత్తుకు త్వరలోనే ఎన్నికలు

—ప్రధాని షేక్ అబ్దుల్లా వివరణ

శ్రీనగర్ అక్టోబర్ 29—
కాశ్మీర్ భవితవ్య నిర్ణయానికై రాజ్యాంగపరిషత్తును ఏర్పాటుచేసే నిమిత్తం ఎన్నికలను జరపాలని జాతీయ మహాసభ చేసిన తీర్మానాన్ని అమలుపరచడానికి కాశ్మీర్ ప్రభుత్వం సన్నాహాలు జరుపబోతున్నదని ప్రధాని షేక్ అబ్దుల్లా నేడు ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరికి తెలియజేశారు.

ఈ విషయమై ప్రభుత్వం వేరుగా ఒక నిర్ణయం చెయ్యవలసిన అవసరమేదీ లేదనీ జాతీయ మహాసభ నుంచే ప్రభుత్వానికి ఆదేశం వచ్చిందనీ కాశ్మీర్ ప్రధాని వివరించారు. తన ఉత్తరువుల ప్రకారం స్థానికాధికారులు అప్పుడే ఓటర్ల జాబితాలను తయారుచేస్తున్నారని ఆయన ప్రకటించారు. వచ్చే వేసవికాలంలో ఎన్నికలు జరపాలని ప్రభుత్వం ఆశిస్తున్నదట.

"భారతావనికి తలమానికం కాశ్మీర్"

శ్రీనగర్ అక్టోబర్ 27—
కాశ్మీర్ [illegible] వనికి కిరీటమనీ [illegible] సౌందర్య నిలయంగా అది [illegible] ప్రసిద్ధి చెందిందనీ పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ వక్కాణించారు. దురదృష్టవశాత్తు ఇక్కడి ప్రజలందరు దారిద్ర్యపీడితులని చెబుతూ అయినప్పటికీ వారు కష్టాలన్నీ దాటి ఇది ధీరబల సంపదతో ఉండుగా [illegible] కాలం వచ్చినప్పుడు కుంగిపోకూడదని ఆయన అన్నారు.

నేపాల్‌లో అమెరికా సైనిక స్థావరం

మాస్కో అక్టోబర్ 29—
టిబెట్‌కు ఇండియాకు మధ్యనగల నేపాల్‌లో అమెరికా ప్రాబల్యాన్ని సంపాదించి దానిని తన మిలటరీ స్థావరంగా చేసుకొన్నదని అక్కడి నుంచి టిబెట్‌కు ఆయుధాలను గూఢచారులను పంపుతున్నారని "ప్రావ్దా" పత్రిక నేడు ప్రకటించింది.

కొందరు మంత్రులపై ఆరోపణల తీర్మానం

శ్రీ ప్రకాశంగారి చర్యను ఖండిస్తూ ఢిల్లీకి త్వరలో రాయబారం

విజయవాడ అక్టోబర్ 30—
కొందరు మద్రాసు మంత్రులపై చేయబడిన ఆరోపణలను గురించి అసెంబ్లీలో చర్చ జరగ[illegible] తిరిగి వోటును యిచ్చినందుకు శ్రీ ప్రకాశం పంతులుగారి చర్యను ఖండిస్తూ ఈ సందర్భంలో కాంగ్రెసు హైకమాండుతో సంభాషించే నిమిత్తం ఢిల్లీకి ఒక రాయబారవర్గాన్ని పంపడానికి నిన్న ఇక్కడ సమావేశమైన మంత్రివర్గానికిచెందిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యకర్తలసభలో తీర్మానించారు.

మరొక తీర్మానంతో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసును హైకమాండు రద్దు చేసినందుకు ఆమోదం తెలుపుతూ, ఆంధ్రలో త్వరలో కాంగ్రెసు పంచాయితీ ఎన్నికలను పూర్తి చేయాలని శ్రీ యస్. కె. పాటిల్‌ను కోరారు.

శ్రీ కళా వెంకటరావుగారు తిరిగి కాంగ్రెసు కార్యదర్శిగా నియమించబడినందుకు అభినందనలు తెలిపారు.

ప్రత్యేకాంధ్ర రాష్ట్రం నిర్మించబడడానికి తిరిగి కృషి సాగించాలని నిర్ణయిస్తూ ఆంధ్ర రాష్ట్రం ఏర్పడక పోవడానికి ప్రధానంగా ఎవరి చర్యలు కారణమో విచారించడానికి ఆంధ్ర రాష్ట్ర నిర్మాణాన్ని గురించి హై కమాండ్‌తో చర్చించడానికి శ్రీ కల్లూరి సుబ్బారావు (యం. యల్. ఏ.) సర్దార్ మరుపిళ్ల చిట్టి, శ్రీ అల్లూరి సత్యనారాయణ రాజు (యం. యల్. ఏ.), శ్రీ యం. వెంకటరాజు [illegible] ఒక కమిటీ నియమించబడినది.

కృష్ణాజిల్లావంటి మిగులు ప్రాంతాలలో ఆహార పరిస్థితి విషమించడానికిగల కారణాలను విచారించే నిమిత్తం ఒక కమిటీని నియమించాలని మద్రాసు ప్రభుత్వాన్ని కోరుతూ మరొక తీర్మానం చేశారు. ఆహారోత్పత్తి, ధాన్యసేకరణ, ఎగుమతులకు సంబంధించి తప్పుడు అంచనాలను తయారుచేసిన అధికారులను శిక్షించాలనికూడా కోరారు.

శ్రీ పి. గణపతిరావు, పి. అప్పలస్వామిగార్లు సభను సమావేశపరిచారు. శ్రీ మేకల రాముడు అధ్యక్షత వహించారు.

కాంగ్రెసు పట్ల శ్రీ ప్రకాశం వర్గం వైఖరి

గుంటూరు సభలో నిర్ధారణ కాగలదట
(మన విలేకరి)

గుంటూరు, అక్టోబర్ 30—
నవంబరు నాల్గవ తేదీన గుంటూరులో సమావేశంకానున్న ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యకర్తల సభకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈ సభ శ్రీ టి. ప్రకాశం పంతులుగారి అధ్యక్షతను హిందూకాలేజి ఆవరణలో జరుగుతుంది. శ్రీ శ కోటిరెడ్డిగారు సభను ప్రారంభిస్తారు. శ్రీ బి. సుబ్బరాజు రాజుగారు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు.

ఆచార్య రంగా, శ్రీ అనంతశయనం అయ్యంగార్, శ్రీ టి. విశ్వనాథం, శ్రీ బులుసు సాంబమూర్తి, శ్రీ ఎ. కాళేశ్వరరావు, శ్రీ వి. యస్. మూర్తి మున్నగు ఎందరో కాంగ్రెస్ నాయకులు సమావేశంలో పాల్గొనగలరని తెలుస్తున్నది.

నిన్న సాయంత్రం జరిగిన సర్కార్ల సభలో ఆహ్వానసంఘం ఏర్పాటు చేయబడినది. సమావేశ కర్త శ్రీ యస్. వి. యల్. నరసింహా రావుగారు ఒక ప్రకటన చేస్తూ ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘం రద్దుచేయబడ్డందువల్లను శ్రీ కళా వెంకటరావుగారు తిరిగి కాంగ్రెసు కార్యదర్శిగా నియమించబడినందునకాంగ్రెసుకో ప్రస్తుతం ఏర్పడ్డ పరిస్థితులను చర్చించి వాటిని సరిబాటు చేయడానికి సభలో ఒక కార్యక్రమం రూపొందించబడగలదని పేర్కొన్నారు.

సభలో శ్రీ ప్రకాశం పంతులుగారు తమ భావి కార్యక్రమాన్ని గురించి ఇప్పటి కాంగ్రెసు వ్యవహారాలపట్ల తమ వైఖరిని గురించి ఒక ప్రకటన చేయగలరనీ ఒక నూతన రాజకీయవర్గాన్ని నెలకొల్పగలరనీ కూడా చెప్పబడుతున్నది.

జెరూసలెం అక్టోబర్ 30—
ఇజ్రాయెల్ కార్మికసంఘానికి మంత్రివర్గాలకు మధ్య ఎన్ని ఒడంబడిక కుదిరింది.

రెండువారాలకు పూర్వం రాజీనామా యిచ్చిన డేవిడ్ బెన్ గురియన్ మళ్లీ మంత్రివర్గంలో ఈ రెండువారాలు ప్రాబల్యం వుంది.

ఈ రెండు ఎలకు ఎన్ని రాత్రి సంయుక్తంగా ఒక ప్రకటనచేస్తూ 1953లో ఎన్నికలు జరిగే వరకు మిశ్రమ ప్రభుత్వాన్ని సమర్థించడానికి అంగీకరించినట్లు తెలియజేశారు.

ఇండో-పాక్ వాణిజ్యానికి ముఖ్య ప్రతిబంధకం

న్యూఢిల్లీ అక్టోబర్ 30—
ఇండియా, పాకిస్థాన్‌లమధ్య నిధుల మారకానికి ఉభయపక్షాల ఆమోదాన్ని పొందిన క్రమబద్ధమైన ఒక విధానమంటూ ఏర్పడేవరకు ఇండియా, పాకిస్థాన్‌లమధ్య తిరిగి వాణిజ్యం ప్రారంభం కావడానికి వీలు లేదని దిగుమతి సలహా సంఘ సభలో మంత్రి శ్రీప్రకాశ్ అన్నారు.

'మరొక యుద్ధ నివారణకు గాంధీజీ చూపిందే రాజమార్గం'

—ప్రపంచ కార్మికులకు పటేల్ హితవు

అహమ్మదాబాద్, అక్టోబర్ 30—
ఇండియా ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ అహమ్మదాబాదు బట్టలమిల్లు కార్మికుల ప్రతినిధుల సమావేశంలో ఉపన్యసిస్తూ మూడవ ప్రపంచ మహాయుద్ధం ముంచుకురాకుండా ప్రపంచ కార్మికులు గాంధీజీ చూపిన శాంతి మార్గాన్నే అనుసరించవలసి వున్నదని అన్నారు.

పాశ్చాత్య దేశాలలో కార్మికోద్యమం అంత దౌర్జన్య విధానావలంబనకు అనువైనంగా ఉన్న [illegible] వారులో గాంధీజీ అమలు జరిపిచూపించిన కార్మిక విధానాలను ప్రపంచకార్మికులందరూ అనుసరించక పోతే తృతీయ ప్రపంచయుద్ధం తప్పక రావచ్చునని ఆయన హెచ్చరించారు.

అహమ్మదాబాదు బట్టల మిల్లుల కార్మికులు అయిదులక్షల రూపాయల వ్యయంతో స్వయంగా నిర్మించుకొన్న కార్మికసంఘం భవనంలో జరిగిన కార్మిక ప్రతినిధుల సమావేశంలో ఉపన్యసిస్తూ అక్రమంగా సమ్మెకు పూనుకొని అరవై రోజుల జీతాన్ని కోల్పోయి సమ్మెకాలంలో జీతాన్ని అడిగే ధైర్యం లేక ఎన్నో ఇబ్బందులపాలైన బొంబాయి బట్టలమిల్లుల కార్మికుల సంగతిని సర్దార్ పటేల్ ప్రస్తావించి సామరస్య పూర్వకమైన పరిష్కార మార్గాలన్నీ విఫలమై పోయినప్పుడే సమ్మెకు పూనుకోవలసిందని కార్మికులకు హితబోధ చేశారు. ఈ సిద్ధాంతాన్ని పాటించకపోవడంవల్ల పరిశ్రమకు ఎంతో తీవ్రమైన నష్టం కలుగుతున్నదని ఆయన అన్నారు.

కేవలం నినాదాలకు మోసపోవద్దని వర్గ పోరాటం కోసం పాటుపడేవారికి కార్మిక సంఘంలో ప్రవేశించడానికి అవకాశం ఇవ్వవద్దని సర్దార్ పటేల్ సలహా ఇచ్చారు.

ఈ భవనం దగ్గర కార్మిక సంఘాధ్యక్షురాలు శ్రీమతి అనసూయా బెన్ శరభాయి సర్దార్ పటేల్‌కు స్వాగతం ఇచ్చారు. గాంధీజీ స్థాపించిన ఈ సంఘానికి ఆయన లేనప్పుడు సర్దార్ పటేల్ కార్యదర్శి అని ఆమె అన్నది.

సర్దార్ పటేల్ ఆ సమావేశంలో ఇలా ఉపన్యసించారు:

"శ్రమపడవద్దని డాక్టరు వారిస్తున్నా వినకుండా నేను అహమ్మదాబాదుకు వచ్చాను. కార్మికులను కలుసుకోవడమంటే నాకు ఎప్పుడూ ఇష్టమే. అయితే కార్మికులందరినీ కలుసుకోవడం నాకు కష్టం.

అందుచేతనే కార్మిక ప్రతినిధుల సమావేశంలో నేడు ఉపన్యసించదలచాను. భారతీయ కార్మికులకు నేడు స్పష్టమైన మార్గదర్శకత్వం కావలసి వున్నది. ప్రపంచోద్యమాలలో పడికొట్టుకు పోకుండా వారిని కాపాడకపోతే అది వారికీ దేశానికీ కూడా పెద్ద అనర్థం కాగలదు.

బొంబాయి సమ్మెను గురించి ప్రస్తావించి సర్దార్ పటేల్ ఇలా అన్నారు:

బొంబాయి సమ్మె ఫలితాలను గమనించవలసిన తరుణం వచ్చింది. నేను దీనిని [illegible] వలసిందని బొంబాయి కార్మికులు [illegible] చేశారు. అదే కనుక జరిగి ఉంటే పరిస్థితి విషమించేది. సమ్మె చేయబోయే ముందు అది ఎంతవరకు సక్రమమో బొంబాయి కార్మికులు బాగా ఆలోచించి ఉండవలసింది.

గుల్జారీలాల్ నందావంటి కార్మిక శ్రేయోభిలాషులు మంత్రులుగా ఉన్న బొంబాయి ప్రభుత్వం కేంద్రప్రభుత్వం సమ్మెలను దిగకుండానే కార్మికులు న్యాయాన్ని పొందడానికి అవసరమైన కార్మిక శాసనాలను తయారుచేశారు.

[illegible] కోసం వారి [illegible] మధ్యవర్తి [illegible] పరిష్కరించుకొమని గాంధీజీ [illegible]

దేశంలో రెండురకాల ట్రేడ్ యూనియన్‌లు ఉన్నాయి. ఇందులో ఒక తరగతి వారి అభిమతం మధ్యవర్తిత్వం ద్వారా తమ వివాదాలను పరిష్కరించుకోవడం [illegible] కీయ లక్ష్యాలతో ఎవరైనా తమ్ము కార్మిక ప్రతినిధులుగా ప్రభుత్వం గుర్తించాలని కోరేవారు.

ఈ సమస్యపై సమ్మె చేయ వలసిందని వారు బొంబాయి బట్టల మిల్లుల కార్మికులను ప్రేరేపించారు. అరవై రోజుల పాటు బొంబాయి కార్మికులు పనిలోకి రాకుండా తమకు వచ్చిన బోనస్ కాస్తా ఖర్చు పెట్టేసుకున్నారు. అక్రమంగా సమ్మె చేయడంచేత సమ్మె రోజులకు కూడా జీతం ఇవ్వ వలసిందని కోరడానికి వారికి దమ్ములు లేవు.

దాంతో వారికి రెండునెలల జీతం పోయింది. ఇంక వారి చర్యలవల్ల కలిగిన విద్వేష ఫలితాలు ముందు ముందు ఏమేమి కలుగనున్నవో ఇప్పుడే చెప్పడం కష్టం. దేశంలో బట్టకు కరువుగా ఉన్నప్పుడు అరవై రోజులపాటు మిల్లులను మూసివేయడం ఘోరమైన అపచారం.

అనివార్యమైన పరిస్థితులలో ఇతర విధానాలన్నీ విఫలమైనప్పుడు సమ్మెచేసే హక్కు కార్మికులకు కలదు. ఈ సిద్ధాంతానికి భంగం వస్తే పరిశ్రమలకు ముప్పు తప్పదు. ఈ సిద్ధాంతాన్ని అనుసరించడంవల్ల అహమ్మదాబాదు కార్మికులు ఎంతో మేలు పొందారు. ఇప్పుడు ఈ విధానాన్ని గురించి ఇతరదేశాల కార్మికులకు బోధించడం కోసం వారి ప్రతినిధులు విదేశాలకు వెళుతున్నారు.

అహమ్మదాబాదులో గాంధీజీ ప్రారంభించిన కార్మికోద్యమం కేవలం అహమ్మదాబాదుకే పరిమితమై ఉండలేదు. అది సుదూర ప్రాంతాలకు కూడా వ్యాపించింది. పాశ్చాత్య దేశాలలోని కార్మికోద్యమం వల్ల మనకు కలుగగల ప్రయోజనం ఏమీ ఉండదని గాంధీజీ దూరదృష్టితో కనుగొనగలిగారు. పాశ్చాత్య పద్ధతి కార్మికోద్యమంవల్ల ఇప్పుడిప్పుడే పుంజుకుంటున్న మన పరిశ్రమలు దెబ్బతింటాయి. కార్మికులు శక్తిహీనులైపోతారు.

"కిసాన్ మజ్దూర్ రాజ్యం" నినాదాన్ని గురించి ప్రస్తావించి సర్దార్ పటేల్ ఇలా అన్నారు:

"యావజ్జీవితమూ కార్మిక శ్రేయస్సుకోసమే పనిచేసిన గుల్జారీలాల్ నందావంటి వారు ఏర్పరచే ప్రభుత్వంకన్నా ఉత్తమమైన కార్మిక రాజ్యం వేరే ఏముంటుంది? కొందరు మూర్ఖులైన కార్మికుల ప్రభుత్వాన్ని ఏర్పరచడం కార్మిక రాజ్యమనిపించు కుంటుందా? నాకంటె ఉత్తమ రైతు ప్రతినిధి మరొకడు ఎవ్వరు ఉంటారు? నాలో ప్రవహించేది కిసాన్ రక్తమే. అందుకనే ఇతరులకన్నా రైతు నిజమైన నేనే రైతులకు ఎక్కువ ప్రాతినిధ్యం వహించగలనని నా అభిమతం. కార్మికులు కర్షకులు కేవలం నినాదాలు విని మోసపోకూడదు. వర్గ సంఘర్షణ ప్రియులైన వారి చేతిలో తమ సంస్థలు పడకుండా కార్మికులు కర్షకులు జాగ్రత్త పడాలి. ప్రపంచ కార్మికోద్యమాలు ఇప్పుడు దౌర్జన్య విధానాలను అవలంబిస్తున్నవి. ఇందువల్ల ప్రపంచానికి వినాశం తప్పదు. మనం మాత్రం గాంధీజీ చూపించిన పద్ధతులనే అనుసరించాలి."

గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించక పోతే తృతీయ ప్రపంచ మహాయుద్ధం తప్పదని సర్దార్ పటేల్ హెచ్చరించారు.

స్థానిక "ప్రజా సైన్యం" కూడా ముట్టడిలో పాల్గొంటున్నదట

సహాయానికై ఇండియా ప్రభుత్వానికి దలైలామా ప్రభుత్వం విజ్ఞప్తి

న్యూఢిల్లీ అక్టోబర్ 30—
టిబెట్‌పై దండయాత్ర జరుపుతున్న చైనీస్ సేనలు రాజధానీనగరం లాసాకు ఉత్తరాన 250 మైళ్ల లోపుకు పురోగమించినట్టు ఇండియా విదేశాంగ వ్యవహారాల శాఖకు చేరిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

గడచినవారంలో చైనీస్ సేనలు "విమోచన చర్యలు" ప్రారంభించిన పిమ్మట వివాదగ్రస్తమైన సికాంగ్ ప్రాంతంలో తమకుగల రెండు సరిహద్దు సైనిక స్థావరాలను టిబెటన్‌లు ఖాళీచేసినట్టు కూడా తెలుస్తున్నది.

టిబెట్‌పై దండెత్తిన సేనలలో చైనీస్ ప్రభుత్వ సైనిక దళాలు, వాలంటీర్ దళాలు, స్థానిక దళాలు కలవని తెలుస్తున్నది.

అక్టోబర్ 22వ తేదీని లాసాకు 250 మైళ్ల దూరంలోవున్న లాఝాంగ్ ముట్టడిసేనలకు [illegible] అటుపిమ్మట అక్టోబర్ 27వ నేటికి కొంచెం ప్రతిఘటించడానికి ప్రయత్నించినప్పటికీ టిబెటన్‌లు లాసామార్గంలోగల షాస్‌హోను ఖాళీచేయవలసి వచ్చింది. ఇప్పటి టిబెటన్ ప్రభుత్వ దళాలు షాస్‌హోకు పశ్చిమంగా సుమారు 50 మైళ్ల దూరంలోనూ లాసాకు దాదాపు 110 మైళ్ల దూరంలోను గల పెంబాగోను [illegible] లాసాకు 2,500 అడుగుల ఎత్తునగల పర్వత భూములలో "పోరాటం" జరుగుతున్నది.

ప్రస్తుతం ముట్టడిసేనలు లాసాకు ఒంటెల మీద అయితే ప్రయాణానికి నెలరోజులు పట్టేటంత దూరంలో వున్నవనీ, వార్తాహరులైతే ఈ సేనలు వున్నచోటనుండి లాసాకు 15 రోజులలో చేరవచ్చునని తెలుస్తున్నది.

ముట్టడి సేనల సంఖ్యలకు వాటికిగల యుద్ధ సామగ్రికిగల వివరాలేమీ తెలియరావడంలేదు.

చైనీస్ సైన్యాలు తాము ప్రవేశించిన ప్రాంతాలలో సైనిక చర్యలను తీసుకోవడమే కాకుండా రాజకీయ ప్రచార యుద్ధాన్ని కూడా విశేషంగా కొనసాగిస్తున్నా"యని తెలుస్తున్నది.

ఈ ప్రాంతాలలోని ప్రజలు "విమోచన సైన్యం"లో చేర్చుకొంటున్నారు.

ప్రస్తుత ప్రభుత్వాన్ని కూలద్రోసి దలైలామాకు ఎదురు తిరగవలసిందిగా ప్రజలను ప్రేరేపిస్తూ టిబెటన్ భాషలో ముద్రించబడిన కరపత్రాలు విరివిగా పంచిపెట్టబడుతున్నవి.

చైనీస్ కమ్యూనిస్టు సైన్యానికి చెందిన అగ్రగామి దళాలు వాలంటీర్ దళాలు కూడా రహస్యంగా లాసావైపు చొరుచుకొని పురోగమిస్తున్నవని తెలుస్తున్నది.

ఈ క్లిష్టపరిస్థితిలో రాయబారి కార్యాలయం ద్వారానేకాకుండా ఇతరవిధాల చేయగల సహాయ సహకారాలను తనకు అందజేయవలసిందిగా కోరుతూ టిబెట్ ప్రభుత్వం ఇండియా ప్రభుత్వానికి మరొకసారి విజ్ఞప్తి చేసిందనే వార్తను నేడు ఇండియా విదేశాంగ వ్యవహారాల కార్యాలయం ధ్రువపరిచింది.

టిబెట్ కోరిన సహాయంలో సైనిక సహాయం పేర్కొనబడలేదని, దౌత్యపరమైన సహాయాన్ని అందజేయవలసిందిగా అది ఇండియా ప్రభుత్వాన్ని అర్థించిందని తెలుస్తున్నది.

పై సమాచారమంతా లాసాలోని ఇండియా ప్రభుత్వ ప్రతినిధిద్వారా విదేశాంగ వ్యవహారాల శాఖకు అందినట్టు యునైటెడ్ ప్రెస్ ఆఫ్ ఇండియా విలేకరి వ్రాస్తున్నారు.

టిబెట్‌పై చైనీస్ ద్విముఖ దండయాత్ర

లియూపోచెంగ్ నాయకత్వాన 50,000 మంది పురోగమనం

హాంగ్‌కాంగ్ అక్టోబర్ 30—
టిబెట్‌లో ప్రవేశించిన చైనీస్ సేనలు రెండు పాయలుగా చీలి ఒకటి దలైలామా వుండే టిబెటన్ రాజధానీ నగరం లాసాపైన రెండవది పంచెన్‌లామా స్థావరమైన షిగాచేపైన పురోగమిస్తున్నవని నేడిచ్చటి విశ్వసనీయ చైనీస్ వర్గాలకు చెందిన ఒక ప్రతినిధిద్వారా తెలుస్తున్నది.

చైనీస్ నైరుతి సైన్యాధిపతి జనరల్ ల్యూ పోచెంగ్ నాయకత్వం క్రింద 50,000 మంది సైనికులతో కూడిన సైన్యం [illegible] సికాంగ్ రాష్ట్రం నుంచి వారం రోజుల క్రిందటే టిబెట్ ప్రవేశించిందని అతడు వివరించాడు కూడా.

అతడు ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నాడు: చైనీస్ సేనలను టిబెటన్‌లు ప్రతిఘటిస్తా[illegible]ని తోడను పైదేశాల వారెవరూ సహాయం చేయకుండా వుండేపక్షంలో ప్రజా విమోచన సైన్యం మొత్తం టిబెట్ సంతను ఆయుధ వారాలలో ఆక్రమించుకొనగలదనడానికేమీ సందేహం లేదు.

టిబెటన్ ప్రతినిధి వర్గానికి పెకింగ్ ప్రభుత్వానికి మధ్య సంప్రతింపులు ఫలించలేదు. [illegible] లొంగిపోయినట్లు ప్రకటించవలసిందిగా పెకింగ్ లాసాను కోరగలదు.

పెకింగ్‌తో టిబెటన్ ప్రతినిధివర్గం సంభాషణలు ఫలప్రాప్తికావడానికి పూర్వమే లాసాను చైనీస్ దళాలు ఆక్రమించుకోగలవని భావిస్తున్నాము."

ఏదోవిధంగా రాజీ కుదర్చాలని లాసా అభ్యర్థన

కమ్యూనిస్టు చైనా ప్రభుత్వంతో తనకుగల పలుకుబడిని వినియోగించి, ఈ సమస్యను ఏదో ఒక విధంగా పరిష్కరించి చైనాతో తనకు రాజీ కుదర్చవలసిందిగా ఇండియా ప్రధాని నెహ్రూను టిబెటన్ ప్రభుత్వం అభ్యర్థించినట్టు నేడిక్కడ విశ్వసనీయంగా తెలుస్తున్నది.

తన పొరుగురాజ్యం చేసిన విజ్ఞప్తిని గురించి ప్రస్తుతం ఇండియా ప్రభుత్వం శ్రద్ధగా ఆలోచిస్తున్నదని తెలుస్తున్నది.

ఏమైనా టిబెట్ తరపున మిత్రరాజ్యసమితికి ఇండియా ఫిర్యాదు చేయబోదని తెలుస్తున్నది.

టిబెట్‌పై చైనీస్ సేనల దండయాత్రకు సంబంధించి క్రిందటివారంలో ఇండియా ప్రభుత్వం పంపిన లేఖకు ఇంతవరకు పెకింగ్ ప్రభుత్వం సమాధానం పంపలేదని తెలుస్తున్నది కూడా. (యు. పి. ఐ.)

చెన్నరాష్ట్రం నియోజకవర్గాలు

విచారణ సంఘం కార్యకలాపాల సమాప్తి

మద్రాసు అక్టోబర్ 30—
చెన్నరాష్ట్రం నియోజకవర్గాల విచారణ సంఘం నేడు సెక్రెటేరియట్‌లో ఏడుగంటలసేపు సమావేశమై శ్రీకాకుళం, విశాఖ, ఉభయ గోదావరి, కృష్ణ, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు ప్రభుత్వం సూచించిన నియోజకవర్గాలను వాటిపై శాసన సభ్యులు, తదితరులు చేసిన విమర్శలను విజ్ఞప్తులను సాకల్యంగా పరిశీలించింది. ఆమోదార్హమైన సూచనలను అమలు పరచడానికి నిర్ణయించినట్లు తెలుస్తున్నది. పెక్కు సందర్భాలలో ప్రభుత్వం ప్రతిపాదనలనే ఆమోదించినట్లుకూడా తెలుస్తున్నది.

విచారణ సంఘం కార్యక్రమం నేటితో ముగియ వచ్చినట్టేనని భావించబడుతున్నది. ఎన్నికల కమిషనర్ శ్రీ సుకుమారసేన్‌కు త్వరలో నివేదిక సమర్పించ నున్నట్లుకూడా తెలుస్తున్నది.

దీపావళికి ఎక్కువ చక్కెర

మద్రాసు, అక్టోబర్ 30—
దీపావళి పండుగకు ఎక్కువ చక్కెర సరఫరా చేయవలసిందిగా రేషనింగ్ అధికారులను ప్రభుత్వం ఆదేశించింది.

ఈ ఉత్తరవు ప్రకారం అక్టోబర్ 29వ తేదీనుంచి ఆరంభమైన వారంలో నూరు రూపాయలకు మించిన జీతంకలవారికి (కుటుంబానికి) అరవీశె చక్కెర, 100 రూపాయలలోపు జీతం తెచ్చుకొనే వారికి సవాశేరు చక్కెర అదనంగా యివ్వబడుతుంది.

ఉత్తర కొరియాలో ఓంగ్‌జున్ ప్రాంతంలో అతి భీషణ యుద్ధం

—మంచూరియాకు 50 మైళ్లలో సైనిక స్థావరం

కొరియాలో [illegible] ప్రధాన కార్యాలయం, అక్టోబర్ 30—
మంచూరియా సరిహద్దుకు 50 మైళ్ల దూరంలోని ఓంగ్‌జాన్ ప్రాంతంలో మిత్రరాజ్య సైన్యాలకు ఉత్తర కొరియన్‌లకు మధ్య భీషణసమరం కొనసాగుతూ వుంది.

ఏడవ దక్షిణ కొరియన్ డివిజన్ సైనికులు 24వ అమెరికన్‌డివిజన్ సైనికులు కూడా ఉత్తర కొరియన్‌ల ప్రచండ ప్రతిఘటన నెదుర్కొంటున్నారు.

మంచూరియా సరిహద్దువైపు [illegible] మిత్రరాజ్య సైన్యాల పురోగమన వేగాన్ని తగ్గించే ఉద్దేశంతో ఉత్తర కొరియన్ బలాలు నిన్న ఓంగ్ జంగ్ ప్రాంతంలో తీవ్రమైన ముట్టడి ప్రారంభించినట్టు మెకార్థర్ సేనాని ప్రధాన కార్యాలయం నేడు టోకియో నుంచి ప్రకటించింది.

మంచూరియా సరిహద్దుకు 50 మైళ్ల దూరంలోని ఓంగ్ జాంగ్ చుట్టూగల గురువారం నుంచి కొనసాగుతున్న పోరాటంలో ఆరవ దక్షిణ కొరియన్ డివిజన్ సైనికులు మూడింట ఒకవంతు నష్టపడ్డారని ఒక దక్షిణ కొరియన్ సైనిక ప్రతినిధి అన్నారు.

బలిష్ఠమైన ఉత్తర కొరియన్‌దళాలు ఇప్పటికీ ఉత్తరకొరియా ఎత్తైనభాగంలోని కొండ ప్రాంతాలలో పెక్కు కలవట.

ఓంగ్ జాంగ్ రంగంలో ఇప్పటికీ భీషణసమరం ప్రజ్వరిల్లుతూ వున్నది.

ఉన్‌సాన్ నుంచి చోంగ్ జాంగ్‌కు ఉన్ సాన్ నుంచి ఓంగ్ జాంగ్ వరకు పురోగమిస్తున్న మొదటి దక్షిణ కొరియన్ డివిజను సైనిక దళాలను ఉత్తర కొరియన్‌లు ప్రచండంగా ప్రతిఘటిస్తున్నారు.

ఉత్తర కొరియనులు తిరోగమించే సూచన ఏదీలేదు అని ప్రథమ అమెరికన్ సైన్యదళ ప్రతినిధి అన్నారు.

చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు యాలూనదీ తీరంలో మంచూరియా వైపున కేంద్రీకరించబడి వున్నవనీ ఇవి ఉత్తర కొరియాలో ప్రవేశించే సూచన ఏదీ కనిపించడంలేదనీ అభిజ్ఞ వర్గాలవారు అన్నారు.

ఇటీవలకు ఆగ్నేయంగా ఏడవ దక్షిణ కొరియన్ దళాన్ని టాక్మాన్‌కు పశ్చిమంగా 24వ అమెరికన్ డివిజను ఎదుర్కొని ఉత్తర కొరియనులు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారట.

24వ అమెరికన్ డివిజన్ సైనికుల రంగంలోని ఇద్దరు చైనీస్ సైనికులు ఖైదీలుగా పట్టుబడ్డారట.

[illegible] దగ్గర 27,000 మంది అమెరికన్ పదాతి సైనికులు దిగారు. వీరు ఉత్తర కొరియన్‌ల ప్రతిఘటన నెదుర్కొనలేదు. ఇవోన్ మంచూరియాకు 70 మైళ్ల దూరంలో వన్ సాన్‌కు ఎగువగా 100 మైళ్ల దూరంలో వున్నది.

ఈ పర్వంలో [illegible]

"మేము మంచూరియా సరిహద్దువరకు పోతాము. మమ్ము ఏ శత్రువైనా ప్రతిఘటించే పక్షంలో నాశనం చేస్తాము" అని పీర్ సేనాని అన్నారు.

అయితే మధ్యరంగంలో తమకు చేతులు మారిన ఓంగ్ జాంగ్ నుంచి ఉత్తరకొరియనులు గత నాలుగురోజులు [illegible] దక్షిణ కొరియన్‌లను వెళ్లగొట్టారు. దక్షిణ కొరియన్ బలాలు [illegible] ఎదుర్కొనడంతో ఈ రంగంలో మహాభీషణమైన సమరం జరుగుతూ వుంది.

కొరియా యుద్ధంలో చైనా కమ్యూనిస్టుల జోక్యం కానరావడం లేదట

టోకియో అక్టోబర్ 29—
కొరియా యుద్ధంలో చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు [illegible] జోక్యం కలిగించుకొన్నట్లు సూచన ఏదీ కనిపించడంలేదని మెకార్థర్ సేనాని ప్రధాన కార్యాలయ ప్రతినిధి నేడు అన్నారు.

ఈశాన్య వాయువ్య రంగాలలో ఖైదీలుగా పట్టుబడిన చైనీస్ కమ్యూనిస్ట్ సైనికులు [illegible] దక్షిణ కొరియన్ వర్గాలద్వారా [illegible] వచ్చిన వార్తలపై ఈ ప్రతినిధి ఏమీ వ్యాఖ్యానం చెయ్యలేదు.

కొరియా యుద్ధంలో మొత్తం 4,60,000 మంది ఉత్తర కొరియనులు ఖైదీలుగా పట్టుబడిగాని లొంగిపోయిగాని ఉండవచ్చునని [illegible] అన్నారు. మిత్రరాజ్య సైన్యాలతో ముఖాముఖి [illegible] ఉత్తర కొరియన్ సైనికుల సంఖ్యకంటె [illegible] 2 రెట్లు హెచ్చని ఈ ప్రతినిధి సూచించారు.

విద్యుచ్ఛక్తి యంత్రాగారాలకే పెకింగ్ యుద్ధానికి దిగాలి

[illegible] అక్టోబర్ 29—
చైనీస్ కమ్యూనిస్టు సైన్యాలు యాలూనదీ తీరంలోని విద్యుచ్ఛక్తి కేంద్రాలకోసమే యుద్ధానికి దిగవచ్చునని దక్షిణ కొరియన్ అమెరికన్ ఉన్నత సైనికోద్యోగులు నేడు అన్నారు.

ఈ కేంద్రాలలో పెద్దది కొరియావైపునే వున్నప్పటికీ మంచూరియాలోని చైనీస్ పరిశ్రమలకు అంటుంగ్ సెంగ్‌షు ముక్డెన్ డైరెన్ పోర్ట్ ఆర్థర్ మొదలైన పెక్కు మంచూరియన్ నగరాలకు యాలూనదీ తీరంలోని ప్రధాన విద్యుచ్ఛక్తి కేంద్రమే విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తుంది.

ఉత్తర కొరియన్ రక్షణల విచ్ఛేదన

కామన్వెల్త్ పటాలాల చర్య

మరొక రేవు పట్టణంపై 25,000 మంది అమెరికన్ సైనికుల ముట్టడి

టోకియో అక్టోబర్ 29—
విమానబలాల రక్షణలో బ్రిటిష్ ఆస్ట్రేలియన్ సైన్యాలు ఉత్తర కొరియనులు పర్వతాల ప్రాంతంలో ఏర్పాటు చేసుకొనివున్న రక్షణలను ఛేదించినవి.

ఉత్తర కొరియా - మంచూరియా సరిహద్దు ప్రాంతంలోని [illegible] కొన్నిమైళ్లుగాన [illegible] పోరాడవలసినదిగా ఉత్తరువు చెయ్యబడిన ఉత్తర కొరియన్‌ల దక్షిణ [illegible] పురోగమించిన బ్రిటిష్ ఆస్ట్రేలియన్ సైనిక పటాలం [illegible] పశ్చిమంగా 60 మైళ్ల దూరంలోని చోగ్వాలోనికి [illegible] చొచ్చుకుపోయినవి.

కొరియాలోని అమెరికన్ రాయబారి ఆగమనం

వాషింగ్టన్ అక్టోబర్ 29—
కొరియాలోని అమెరికన్ రాయబారి మిస్టర్ జాన్ మ్యుకియో కొరియా భావిసమస్యపై సంభాష

(మిగతా 6వ పేజీలో)

మద్రాసు- కార్పొరేషన్
నోటీసు

మద్రాసు కార్పొరేషన్ డివిజన్ 41 నుండి 50 వరకు చెందిన 5వ రేంజికోవి రోడ్లకు లాటరైట్ సప్లయిచేయుటకై సీలువేసిన టెండర్లు తేదీ 11 11 1950 మధ్యాహ్నం 3 గంటల వరకు కార్పొరేషన్ కమీషనరుగారు దాఖలుచేసికొందురు

టెండరు ఫారములు ఇతర వివరములు, అగ్రిమెంటు వగైరాలుగల సెట్టు 1కి రూ 3/- చెల్లించి కార్పొరేషన్ ఇంజనీరుద్వారా పొందవచ్చును

ప్రతి టెండరుతోబాటు కార్పొరేషన్ ఖజానాకు రు 200/ లు డిపాజిట్టుగా చెల్లించినట్లు రివిన్యూ డిపార్టుమెంటువారు జారీచేసిన రశీదు పంపుకొనవలెను ఇతర వివరములు మద్రాసు కార్పొరేషన్ ఇంజనీరు ద్వారా పొందవచ్చును

రిప్పన్ బిల్డింగ్సు తేదీ 28-10-50 } యస్ ఇ డి మాసిలామణి కమీషనరు-ఇన్-ఛార్జి

మద్రాసు కార్పొరేషన్
నోటీసు

కార్పొరేషన్ తాలూకు కనసర్వెన్సీ పిడ్లవాటకు 1-12-50 తేదీ మొదలు 31-7-1951 తేదీ వరకు అంతమయ్యే అర్థ సంవత్సరమునకు కావలసిన మేతరకం లాయు 2 20 000 పౌనులు సప్లయి చేయుటకై సీలువేసిన టెండరు 10-11-50 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు కార్పొరేషన్ కమిషనరుగారిచే దాఖలు చేసికొనబడును

టెండరు షరతులు వగైరా వివరములుగల టెండరు ఫారముసెట్టు 1 టికి రూ 3/- వంతున కార్పొరేషన్ హెల్తుఆఫీసరుకు చెల్లించి, పొందవచ్చును

టెండరు ఫారములో వసూలుపర్చిన డిపాజిట్టు మొత్తమును కార్పొరేషన్ ఖజానాలో చెల్లించి, వసూలురసీదును టెండరుకు జతపర్చి పంపవలెను.

నిర్ణయించబడిన టెండరు కంట్రాక్టు విలువ మీద పదవవంతు డిపాజిట్టుక్రింద చెల్లించి కంట్రాక్టు సక్రమముగా జరుపుటకై ఒక అగ్రిమెంటు వ్రాసియివ్వవలెను.

రిప్పన్ బిల్డింగ్సు మద్రాసు 28-10-50 } ఎస్ ఇ డి మాసిలామణి కమిషనరు ఇన్‌ఛార్జి

కొరియా యుద్ధం

(1 వ పేజీ తరువాయి)

లను జరపడం నిమిత్తం నేను ఇక్కడకు విమానంలో వచ్చాను

మిత్రరాజ్య సైన్యాలు ఉత్తర కొరియన్‌లకు పరాజయం సంపటించిన తర్వాత రాజకీయంగా గాని, ఆర్థికంగా గాని పెద్ద చిక్కులు ఎదుర్కొనవలె తన నమ్మకమని మిస్టర్ మ్యుకియో పత్రికా విలేకరులతో అన్నారు

మిస్టర్ మ్యుకియో కొరియా పరిస్థితిని గురించి విదేశాంగమంత్రి అచిసన్‌తోను ఆ తర్వాత మిత్రరాజ్యసమితి నియమించిన ఏడు రాజ్యాల ఉపసంఘంతోను సంభాషిస్తాడని విదేశాంగశాఖ ఉపమంత్రి మిస్టర్ డీన్‌రస్క్ అన్నాడు.

కొరియా పునర్నిర్మాణం
బాధ్యత వహించవలసినది మిత్రరాజ్య సమితేనట

న్యూయార్క్ అక్టోబర్ 30—

యుద్ధం మూలంగా విధ్వంసమైన కొరియా పునర్నిర్మాణానికి కాగల వ్యయాన్ని అంచనా వేయడానికి నిపుణులు అప్పుడే యత్నిస్తున్నారు

ఈ పునర్నిర్మాణానికి కొన్ని సంవత్సరాలు పట్టగలదని కొన్నికోట్ల డాలరు వ్యయం కాగలదని అనుకుంటున్నారు ఇప్పటికే 50 కోట్ల డాలర్ల వరకు ఖర్చుపెట్టిన అమెరికా పెంటగుల సమస్యను పరిశీలించాలనీ మైనప్పటికీ పునర్నిర్మాణ భారం వహించవలసినది మిత్రరాజ్యసమితేనని అమెరికన్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు

హంగ్నామ్ రసాయన కర్మాగారం

టోకియో అక్టోబర్ 30—

ఉత్తర కొరియాలోని హంగ్నాం దగ్గర వున్న అణుశక్తి పరిశోధనలకు పేరుపడ్డ రసాయనిక కర్మాగారాన్ని అమెరికన్ వైజ్ఞానికులు జెక్కి షియముల పరిశీలిస్తున్నారు

ఇటీవల విమానదాడులలో దెబ్బతిన్న ఈ పరిశోధనాగారంలో యాటంబాంబులను ఇతర ఆయుధాలను తయారు చెయ్యడానికి పనికివచ్చే మోనజైట్ అనే ఒక రకం ఇసుక తయారౌతుండట

దీనిని తమ ఆక్రమణ కాలంలో జపనీస్ నిర్మించారు (గ్లోబ్)

పాకిస్థాన్‌లో కాశ్మీర్ విలీనీకరణ సుహ్రవర్దీ కృషి

నెయిల్‌కోట అక్టోబర్ 27—

పాకిస్థాన్ అవామీ ముస్లింలీగ్ అధ్యక్షుడు మిస్టర్ సుహ్రవర్దీ నిన్న నిక్కడ ఒక బహిరంగ సభలో ప్రసంగిస్తూ కాశ్మీర్ సంస్థానాన్ని పాకిస్థాన్‌లో అంతర్భాగంగా మార్చడానికి తమ సంఘం అన్ని విధాల కృషిచెయ్యగలదని వక్కాణించారు ప్రజారక్షణ దళాలను రద్దుచెయ్యాలని ముస్లింలీగ్‌కు చెందని కార్యకర్తలను విడిచిపెట్టి విచారణ చెయ్యాలనీ తూర్పు బెంగాల్‌లో ను పరిపాలన రాష్ట్రంతోను ఎన్నికలు జరపాలనీ ఆయన పాకిస్థాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు

ఆంధ్రపత్రిక
అనన్య ప్రచారముగల ఆంధ్ర దినపత్రిక
1950 అక్టోబరు 31 మంగళవారం

ప్రత్యామ్నాయం లేదు

కాశ్మీర్ వివాదాన్ని ఇండియా మిత్రరాజ్యసమితి పరిష్కారానికి నివేదించిందంటే సమితి నిష్పాక్షికతలో గాని, న్యాయదృష్టిలో గాని ఇండియాకు అవిరళమైన విశ్వాసం వుండబట్టే

కాని ఇంతమించి మూడేండుగా కాశ్మీర్ సమస్య నానవేయబడిన విధం చూసినా, సమితి ప్రధాన పాత్రధారులైన బ్రిటను, అమెరికాల మనోవైఖరుల కనిపెట్టినా సమితి సర్వసమభావంలో ఇండియా విశ్వాసం సడలిపోయేందుకు ఇక జరగవలసిందేమంత ఎక్కువ లేదని విశదమౌతుంది

కొరియా విషయంలో భద్రతా సంఘం ఎంతటి ఆత్రాన్ని కనబరచిందో, ఎంతటి వాయువేగ మనోవేగాలతో తన గుణ్ణాలను తోలించో గమనించినవారికి, కాశ్మీర్ విషయంలో ఈ జాప్యం, ఈ నానుడు, ఈ గోడమీదిపిల్లి తత్వాన్ని ప్రదర్శించడానికి హేతువేమిటో అర్థం కాకపోదు.

ధర్మసూక్ష్మాల నన్నిటినీ తుంగలో దొక్కి కొరియావిషయమై ఇరవై నాలుగు గంటలలో నిర్ణయానికి రాజాలిన భద్రతాసంఘం కాశ్మీర్ సమస్యను రావణాబ్రహ్మకాష్టంలా మూడు దీర్ఘ సంవత్సరాలు కాలనిచ్చిందంటే, అమెరికా బ్రిటను వగైరాలు స్వప్రయోజనాన్నే ప్రధానంగా ఎంచుకోడం వల్లనేనని చెప్పక తప్పదు కాబట్టే, మిత్రరాజ్యసమితి న్యాయవర్తనంలో ఇండియా విశ్వాసం చలించినా, కాశ్మీర్ ప్రజలు సహనాన్ని కోల్పోయినా, తద్వారా ప్రపంచంలో సమితి ప్రతిష్ఠకు దెబ్బతగిలినా అందుకు బాధ్యత యావత్తూ సమితి ప్రధాన భాగస్వాములదే.

జమ్ము కాశ్మీర్ జాతీయ మహాసభ మొన్న శ్రీనగరులో చేసిన తీర్మానం మిత్రరాజ్యసమితి వైఖరి పట్ల కాశ్మీర్ ప్రజల విముఖతకూ అసహనానికీ నిదర్శనం కాశ్మీర్ ప్రజలపై చేయబడిన దురాక్రమణ బాధలను మిత్రరాజ్యసమితి ఇంతవరకు ఇంచుకంతైనా నివారించలేకపోయింది. పాకిస్థాన్ బిత్తరిగిసిన కొద్దీ భద్రతాసంఘం దానికి మరింత లోకువ అవుతూ రావడమే ఈ వైఫల్యానికి ముఖ్యహేతువు అని కూడా తీర్మానం ప్రకటించింది అందుచేత, భద్రతాసంఘంవారు తమ పనులన్నీ చక్కబెట్టుకొని తాపీగా ఎన్నడో కాశ్మీర్ విషయం తలపెట్టే వరకు ఆగలేమని చెబుతూ జమ్ము కాశ్మీర్ ప్రజల భవిష్యాన్ని నిర్ణయించేటందుకై వయోజన వోటింగ్ పద్ధతిపైన ప్రజాపరిషత్తును సమావేశ పరచవలసిందిగా జాతీయ మహాసభ తీర్మానించింది

సర్ ఓవెన్ డిక్సన్ సూచించిన పరిష్కారవిధానం ఇండియా పాకిస్థానులు రెంటికీకూడా అసమ్మతమైనప్పటికీ పాకిస్థాన్ దురాక్రమణ దోషాన్ని మరొకమారు నిరూపించేందుకు మాత్రం ఉపకరించింది భద్రతాసంఘం దీనిని కాదనేందుకు వీలులేదు దురాక్రమణకు పాల్పడ్డది పాకిస్థానేనని దోషనిర్ణయం చేసిం తరువాత కాశ్మీర్ సమస్యను సంబంధించిన జటిలత యావత్తూ రగిపోయినట్టే అప్పుడిక పరిష్కారానికి అటంకాలుండవేవుండవు

కాని, భారతప్రధాని పండిట్ నెహ్రూ వచించినటు కాశ్మీర్ సమస్యను భద్రతా సంఘంవారు స్వాభావికంగా గాక రంగు అద్దాలతో చూస్తున్నారు ఎవరికివారు ప్రపంచాధిపత్యానికై తాము వేసు కొన్న వ్యూహానికి ఈ పరిష్కారం ఎంతవరకు ఉపకరిస్తుందన్న యోచనతో మాత్రమే ఈ సమస్యను గురించి ఆలోచిస్తున్నారు తమ చదరంగపు ఎత్తులకు దీనినొక పావుగా వాడుకో దలచినంత వరకు కాశ్మీర్ వివాద పరిష్కారానికి ఎందరు మధ్యవర్తులను నియమించినా, మరెన్ని కమిటీలను ఏర్పరిచినా ఫలితం శూన్యమే

ఇక, జమ్ము కాశ్మీర్ ప్రజలు ఇతరులపై ఆధారపడక ప్రజాపరిషత్తు ద్వారా తమ విధిని తాము నిర్ణయించుకొనడం తప్ప మరొక ప్రత్యామ్నాయవిధానం లేదు.

స్టాక్‌హోం శాంతి విజ్ఞాపన
50 కోట్ల మంది సంతకాలు చేశారట

బొంబాయి, అక్టోబర్ 30—

యాటంబాంబు ప్రయోగాన్ని నిషేధించవలసిందిగా కోరుతూ, ప్రపంచ మొత్తానికి స్టాక్‌హోం నుంచి చేయబడిన శాంతివిజ్ఞప్తిపై ఇంతవరకు 50 కోట్ల మంది ప్రజలు సంతకాలు చేసినారని తెలుస్తున్నది.

ప్రపంచ శాంతి మహాసభలో పాల్గొనడానికి వచ్చిన చిలీ ప్రతినిధి మిస్టర్ పాబ్లోనెరూడా నేడు పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ పై సంగతి వెల్లడించారు ఈయన ప్రసిద్ధ కవిపుంగవుడు

దేశంనుంచి బహిష్కరించబడిన ఈ కవి పుంగవుడు ప్రస్తుతం ఇండియాలో పర్యటన చేయడానికై ఇక్కడికి వచ్చారు

యాటంబాంబుల నిషేధాన్ని అర్థిస్తూ శ్రీనగర్ నుంచి పండిట్ నెహ్రూ నేడు చేసిన ప్రకటన ప్రసక్తి తెచ్చి ఆయన ఏ దృష్టితో ఆ ప్రకటన చేసినాడో, ఆ దృష్టితోనే ప్రపంచ శాంతిపాదకవకు స్టాక్‌హోం శాంతి విజ్ఞాపన చేయబడిందని ప్రపంచ శాంతిపాదకుడు పండిట్ నెహ్రూ కృషి ఉపకరించగలదని తాము భావిస్తున్నామని కూడా అన్నారు

ప్రపంచ శాంతిద్రష్టి స్టాక్‌హోం శాంతి విజ్ఞాపనను సమర్థించవలసిందని ఇండియా ప్రజానీకానికి వినతి చేశారు

అట్లాంటిక్ రాజ్యాల రక్షణ
సమష్టిగా ఒకే ఒకశాఖ చాలునట

వాషింగ్టన్, అక్టోబర్ 29—

అట్లాంటిక్ రాజ్యాలరక్షణ విదేశాంగ శాఖలకు సమష్టిగా రెండు శాఖలు మాత్రమే వుండాలని మాజీ అమెరికన్ యుద్ధమంత్రి మిస్టర్ రాబర్టు పాటర్సన్ మరి పదిమంది అమెరికన్ మిలిటరీ నౌకాశాఖల నాయకులు నేడు అన్నారు

అట్లాంటిక్ యూనియన్ కమిటీలో సభ్యులుగా నున్నవారు యునైటెడ్ స్టేట్స్ రక్షణ మంత్రి జనరల్ జార్జి మార్షల్‌కు ఒక మెమోరాండం అందజేస్తూ వీరు ఇలా అన్నారు:

"అట్లాంటిక్ రాజ్యాలు సమకూర్చదగు సైన్యాలు రష్యాకు ఇప్పు డున్న 175 డివిజన సైన్యాన్ని మించకాలపు కమ్యూనిస్టు దురాక్రమణ ప్రమాదం పరిమితమైనది కాదు ప్రపంచ పరివ్యాప్తమైనది ఈ ప్రమాదాన్ని అరికట్టడానికి అంతర్జాతీయ సైన్యం చాలదు అసాధారణమైన సైనికబలం అవసరం అట్లాంటిక్ రాజ్యాలు రక్షణ సేనా విదేశాంగ వ్యవహారాలకై నా పన్నెండు శాఖలను అట్టిపెట్టుకొన నగత్యం లేదు పన్నెండు రాజ్యాల రక్షణకు ఒకశాఖ విదేశాంగ వ్యవహారాలకు ఒకశాఖ చాలు

బ్రిటిష్ బాంబర్ విమానాల అభివృద్ధి

లండన్ అక్టోబర్ 28—

రాడార్ సహాయంతో బాంబులను వేసే పద్ధతి వల్ల బ్రిటిష్ వైమానిక దళంలోని లోపాలు సగానికి సగం తగ్గిపోగలవని బాంబర్ కమాండ్ సర్వసేనాని సర్ హ్యూ లాయిడ్ గతరాత్రి ఒక సభలో ప్రసంగిస్తూ అన్నాడు లక్ష్యాన్ని కంటితో చూడకుండానే రాడార్ సహాయంతో బాంబులు విసరడంవల్ల ఈ శిక్షాకాలం ముగిసేసరికి బాంబులు వెయ్యడంలో కనబడే లోపాలను సగంవరకు తగ్గించి వేయగలమని ఆయన అన్నాడు

ఇదివరకటికంటె ఇప్పటి బాంబర్లు రెట్టింపు ఎత్తులో రెట్టింపు వేగంతో రెట్టింపుదూరం వెళ్లగలవని కొత్త విమానాలలో ఎగరవలసినంతే కుదుపులేకుండా కడుపులో చం కదలకుండా ఇంటో నాల్చున్నట్టుగా ఉంటుందని ఆయన అన్నారు

బర్మాలో అత్యవసరంగా కావలసిన మందులను కొని విమానంలో బర్మాకు పంపడానికి వాషింగ్టన్‌లోని ప్రాచ్య ఆర్థిక సహకార సాధన సంఘానికి అనుమతి యివ్వబడింది



కొరియాలో మిత్రరాజ్యసమితి కర్తవ్యమేమిటో దక్షిణ కొరియా ప్రెసిడెంట్ సింగ్మన్ రీ వివరించాడు
("నేషనల్ హెరాల్డ్" సౌజన్యంతో)

ఆషామాషీ

"ఉప్పులేనికూర ఉంటుందా?" అని ఇక ప్రశ్నించనక్కరలేదు ఉంటుంది:— కాదు ఉన్నది! టాండన్‌జీ స్వీకరించే ఆహారం గురించి వివరాలు విన్న తర్వాత ఉప్పులేని కూర మాత్రమే కాదు; ఇంకా ఏమి ఉన్నా ఉండవచ్చు ననిపించింది ఉప్పు పంచదార, నెయ్యి వెన్న పాలు, తేనె మున్నగు వాటిని ఆయన వివర్జించి 29 సంవత్సరాలయిందట పక్షు బంగారా దుంపలమీద, పళ్లమీద ఉంటాడట తింటే అప్పుడప్పుడు ఒక చపాతీ ముక్క కాని ఉడికీ ఉడకని—వడుకు కట్టిన అన్నంకాని కొద్దిగా తీసికొంటాడట

ఏమేమి వివర్జించినప్పటికి వక్కనుమాత్రం మినహాయించలేదు కనక మరేం భయపడ నక్కరలేదని భావిస్తారేమో; సాధారణంగా ఉపవాసం చేస్తున్నామని చెప్పుకొనేవారు ఇటువంటి కావుదారీలు పెట్టుకొంటూ వుంటారు ఏకాదశీవ్రతం చేసేవారు భోజనం చెయ్యరన్న మాట కాని, అంతకు రెట్టింపైనా చెల్లిస్తారు—ఉప్పుపిండి రూపంలోవున్న అల్పాహారాన్ని ఒక స్వాములవారు పుచ్చేవారు చిన్ననాడే అన్నాన్ని వదలిపెట్టేశానని ఆయన చెప్పేవారు ఏల వదలిపెట్టేశారని తెలియని పామరులు ఎవరైనా అడిగితే "అన్నం తిన్నవాళ్ల చనిపోతార"ని చెప్పేవారు 'అద్యతే అత్తిచ భూతాని' అన్నం తినబడడమే కాదు; తింటుంది కూడానని సమాసానికి విగ్రహం చెప్పారు అన్నం ఇతరులను తింటమేమిటని అడుగుతారేమో; అన్నం తినేవారే చనిపోతారు వాయు భక్షించేవే యోగులకు చావులేదు కనక అన్నం మనుష్యులను తింటున్నది; అందుకనే తానుదాన్ని వివర్జించానని వారు స్వామి అయితే దానికి బదులు "పగుడియ్యపు హల్వా"ను మాత్రం కొద్దిగా రెండు ప్లేటుకైతే స్వీకరిస్తూ వుండేవారు ఇది మాత్రం అన్నంవంటిది కాదుటండీ: 'అని అజ్ఞులు అడిగితే కాదు— అది పగుడియ్యపు హల్వా!' అని శిష్యులు కోప్పడేవారు

ఫలాహారం పేరుతో పళ్లాలకు పళ్లాలు చెల్లించే మనిషిమాత్రం కాదు టాండన్ ఒక్కపారి మాత్రం ఒకటో రెండో పళ్లు తీసికొంటాడట అంతే ఇక తక్కిన సమయాలలో తులసీదళం నోట్లోవేసికోవడం ఇంత తీర్థం ఉద్ధరిణతో మ్రింగడం తప్ప మరేమీ స్వీకరించడు

మహాపురుషుల చేష్టలు పామాన్యులకు అర్థంకావులెండి; వారుమహాపురుషులుకావడం, వీరు పామాన్యులు కావడం తప్ప దానికి వేరే కారణం కల్పించడు వివేకానంద చూడండి, ఆయన హేతువాది ప్రతివిషయాన్ని తార్కిక బుద్ధితో తరచిచూడాలంటాడు కొన్ని కొన్ని విషయాలలో, చాలా హేతుయుక్తమైన వైఖరిని అవలంబించే వాడు ఎక్కడనుంచో పోతెను మూఢాచారాలను ఎవరిందాడు వెనకపట్టిపోతున్న వాటిని కూడా మళ్లీ తీసికొచ్చి ప్రతిష్ఠించాడు అందుకనే రామమోహన్‌రాయ్ పందమైళ్ల ముందుకు తోసిన దేశాన్ని వివేకానంద రెండువందల మైళ్ల వెనక్కు లాక్కువెళ్లాడని అంటారు

శంకరుడు అద్వైతం బోధించాడు తన ప్రతి కథలను చిరించి తన సిద్ధాంతాన్ని ప్రతిష్ఠించడానికి దేశమంతా తీవ్రప్రచారం చేశాడు కాని ఇంత అద్వైతం చెప్పి వర్ణాశ్రమ వ్యవస్థను మాత్రం ఖండించలేదు ఆ సనాతనుదాచాలను కాదన పోవాలంచలేకపోయాడు ఎంత తార్కికుడు అయినప్పటికీ వేదప్రామాణికతను ధిక్కరించలేకపోయాడు

ఆంధ్రదేశంలో పీడితులకు పతితులకు వ్వేచ్ఛ కల్పించడానికి అనవరతం కృషచేసిన వెంకటరత్నం నాయుడుగారు బ్రాహ్మ్యోద్యమం వచ్చేసరికి దానిని ప్రతిఘటించారు ఇలాగే ఆరేడు ఎంతి గొప్పవారి ఎన్నో విషయాలలో ఎదురయ్యాయి టాయి అవి సామాన్యులలో కూడా కనబడుతూనే వుంటాయనుకోండి కాని వాటి నెవరూ పట్టించుకోరు చిన్నవాళ్లు చేసిన తప్పులనే పెద్ద వాళ్లు చేసినప్పుడు, అది చాలా ఘోరంగా భావింపబడుతుంది

"హిమాలయన్ బ్లండర్స్" చేశానని మహాత్ముడు అనేవాడు హిమాలయ పర్వతమంతటి మనిషి కనకనే ఆయన హిమాలయ పర్వతమంతటి తప్పులు చెయ్యకలిగేవాడు; అలాగే సామాన్యులలో కనబడే లోటుపాట్లకంటె పెద్దవాళ్లల్లో కనబడే స్వవచన వ్యాఘాతాలకే ఎక్కువ ప్రాధాన్యమిస్తారు

అసలు గాంధీజీ ఒకసారి "హరిజన్"లో రాశారు 'నాస్వవచన వ్యాఘాతాలు'' అనే శీర్షికతోనే ఒక వ్యాసం వ్రాశారు సాధారణంగా అవతార పురుషులలోను మహాపురుషులలోను కనబడే వైపరీత్యాలను వారి భక్తులు అన్వయించి చెబుతూ వుంటారు ఒక్కొక్కప్పుడు వారి తిక్కలకు పీడ అన్వయం చెప్పే తీరు విచిత్రంగావుండిహాస్యాస్పదంగా పరిణమించడము కూడా కద్దు అయితే, గాంధిగారుమాత్రం తనలో ఇతరులకు కనబడగల వైపరీత్యాలకు—ఇట్ట తలకు మోకాళ్లకు ముడిపెట్టినట్టుగా—సమాధానం చెప్పడానికి ప్రయత్నించలేదు "నా కిప్పుడు ఏదినిజమని స్ఫురిస్తే అది చెబుతాను వెనక చెప్పింది గుర్తుపెట్టుకోవి. ఇప్పుడు చెబుతున్నది దానికి అనుగుణమో కాదో ఆలోచించుకోవి. అన్నీ సర్దుకొని మాట్లాడడం నా చేతకాదు అంతర్వాణి చెప్పినట్టే నేను ప్రవర్తిస్తాను అని ఆయన వ్రాశారు ఇక అప్పీలు లేదుకదా! అయితే మరి గాంధీజీకి పిల్లలంటే విపరీతమైన మక్కువ కాని నిగ్రహం అవలంబించాడని అందరికీ ఉపోషించేవాడు ఈ రెండింటికీ సమన్వయం ఏమిటో తెలియదు

ఇంతకూ మహాపురుషులైన టాండన్‌జీ తీసికొనే ఆహారంలోని విశేష మేమిటో మరి పామాన్యులకు తెలియదనే చెప్పాలి ఆహారంవిషయంలో కొంతమంది ఇలా విచిత్రమైన పద్ధతులను అవలంబిస్తూ వుంటారు కేవలం ఆరోగ్య యాత్రాం దృష్ట్యా కొందరు తమ ఆహారాన్ని విరయించుకొంటారు గాంధిగారు ఆలాగే చేసేవారు టాండన్‌జీ తిండిని చూస్తే భయం వేసినట్టుగానే, గాంధీజీ ఆహారాన్ని చూచి కూడా చాలామంది భయపడడంకద్దు మేకపాలు వేరుసెనగపప్పు కూరలు ఉడికినవీ నిమ్మపండు, ఒక (ఒకటేసుమా!) నారింజతొన మొదలైనవి వుండేవి పైన ఎంత అన్నం తింటే ఆకలి తీరినట్టు తృప్తిపడతామో అందులో సగం మాత్రమే తినాలనేవాడు తెలుగు నుడికారంలో చెప్పాలంటే అర్ధాకలితో లేవాలన్నమాట; గాంధిగారిమీద ఎంత భక్తివున్నా ఈ భోజనం సంగతి తెలిస్తే ఆయనకు అతిథిగా వెళ్లడానికి ఎంతమంది అంగీకరిస్తారో! వెనకటికి ఒకాయనను "మేమెవెనక్కాయలను తిన వద్దా? అని అడిగితే వొద్దన్నారు దానికి వేరే కారణం ఏమీలేదట—గాంధిగారు దానిని తింటారు కనకనే మనం దానిని మానాలని చెప్పేవాడు "ఆయనకు, మనకు కుదరదండీ" అనే వాడు.

రాజకీయాలలో తిరిగిన గాంధీజీ టాండన్‌లు ఇలా మునులవలె, ఉడికీ ఉడకని వంటకాలమీద, అపక్వాహారంమీద మొగ్గు చూపితే, మహర్షి బిరుదాంకితుడైన రమణ భగవానుడు ఇడ్లెన్లు స్వీకరించేవారని చెబుతారు

రాజగోపాలాచారిగారు కూడా సూక్తులు చెప్పేటప్పుడు, ఋషి వలెనే చెప్పినప్పటికీ ఆహారం విషయంలో మాత్రం ఇటువంటి బాదరబందీ పెట్టుకోలేదు ఆయనకు మడియ కొకసారి కాఫీకప్పు నోటికి అందితే కాని అంటు పలకదు ఆయన చమత్కారమంతా ఆయన రాగే కాఫీలోనే వున్నదేమో ననిపిస్తుంది మద్రాసు ప్రధానిగా ఆయన మద్య నిషేధం పెట్టినప్పుడు ఎవరో అన్నారు— కాఫీని నిషేధించారంటే మాత్రం, ఈ రాజాజీ పనికిరాదు, ఇంకొక రాజాజీ రావలసిందేనని:

మరి మన పట్టాభిగారి ఆహారంలోకూడా ఒక విశేషం వున్నది ఆయన రాత్రి నిద్రపోయిన తర్వాత ఏ ఒంటిగంటకో లేచి, ఒక అరటిపండు తిని మళ్లీ పడుకొంటాడు ఏది వున్నా ఏది లేకపోయినా అదివుంటే మాత్రం వారికి మరి బాధలేదు అహమ్మద్‌నగర్ జైలులో వున్నప్పుడు ఒకరాత్రి ఆయనపక్కన బల్లపై పెట్టిన అరటిపండును ఎలక భక్షించిదట మామూలు వేళకు డాక్టరు గారు లేచి యథాప్రకారం చేతిని బల్లమీదకు పోనిచ్చేసరికి అది నానవరి ఎలిక నోట్లో ప్రవేశించింది లైటువేసి చూస్తేకాని, సంగతితెలియలేదు మరునాటినుంచి ఆ అరటిపండును ఒక సీసాలో బంధించిపెట్టేవారట కాని, ఆ రోజుమాత్రం ఆయనకు మరి నిద్ర పట్టలేదు:

—యోగానంద

బొంబాయిరాష్ట్రంలోని ఉత్తర, దక్షిణ సతారా జిల్లాలలో కలరా ఉధృతం తగ్గిందని బొంబాయి ప్రభుత్వం సోమవారంనాడు ప్రకటించింది ఈ నెల మొదటివారంలో దాదాపు 200 మంది కలరాకు మరణించారు

తాజావార్తలు

కాలింపాంగ్ అక్టోబర్ 30—

దలైలామా ఇక్కడకు వచ్చి తలదాచుకోవడం అసంభవమనీ నేపాల్‌కుగాని భూటాన్‌కుగాని పారిపోవడానికి అవకాశం కలదని తెలుస్తున్నది

"కాశ్మీర్ రాజ్యాంగసభ నిర్మాణం సమితి కృషికి వ్యాఘాతం కాదు"
టిబెట్ ముట్టడిగురించి ఇండియా ప్రధాని వైఖరి

శ్రీనగర్ అక్టోబర్ 29—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడు శ్రీనగర్‌లోని రాయిటర్ విలేకరితో ప్రత్యేకమైన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఎన్నికలద్వారా కాశ్మీర్‌లో రాజ్యాంగ పరిషత్తును ఏర్పాటు చెయ్యాలని నేషనల్ కాన్ఫరెన్స్ చేసిన తీర్మానం మిత్రరాజ్యసమితి చేస్తున్న కృషికి ఏ విధంగాను వ్యాఘాతం కాదనీ సమస్య పరిష్కారం కావడానికి ఈ ఎన్నికలు తోడ్పడ గలవనీ అన్నారు

టిబెట్ సమస్యను గురించి ముచ్చటిస్తూ చైనీస్ ప్రభుత్వం అభిప్రాయ మేమిటో ఇంకా స్పష్టంగా తెలియలేదని పండిట్ నెహ్రూ అన్నారు నవచైనా ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి అమెరికా ప్రయత్నిస్తున్నదని పెకింగ్‌కు భయం వున్న మాట వాస్తవమని ఫార్మోజా భవితవ్యం గురించి మెకార్థర్ ప్రకటనతో అది బలపడిందని కొరియాలో 38వ అక్షాంశరేఖను అమెరికన్ సేనలు దాటి ఉత్తర కొరియాలో ప్రవేశించడంతో అది మరింత ప్రబలిందని నాదా అన్నారు కొరియా యుద్ధం విస్తరించగలదని చైనా భయపడిందని అదే ఈ సమస్యలకు మూలకారణమని కూడా అన్నారు.

చెణుకులు

'మద్య నిషేధం ఉల్లంఘించినందుకు విధించిన జరిమానాల వల్ల ఒక్క నెలలోనే రు 8 000 ల ఆదాయం'

—ఏలూరు వార్త

ఇతర ప్రాంతాలు కూడా ఏలూరును అనుకరిస్తే మద్యనిషేధం వల్ల ప్రభుత్వానికి కలిగిననష్టం పూడవచ్చు నేమో!

★

"మదరాసులో బెల్లం అమ్మకం నిలుపుదల"

—ఒక శీర్షిక

ఇందుచేతనైనా ఈగల బాధ చీమల బాధ కొంత తొలగవచ్చునేమో!

★

"బెర్లిన్ నగరానికి పండిట్ నెహ్రూ ఒక ఏనుగ గున్నను బహూకరించారు"

—ఒక వార్త

అష్ట దిక్కులలో అష్ట దిగ్గజాలను నెలకొల్పుతున్నారేమో!

★

"విమాన రవాణా సంస్థలను ప్రభుత్వం ఇప్పుడు వశపరచుకోరాదు"

—ఒక శీర్షిక.

కాను "హనుమాన్" విషయంలో మద్రాసు ప్రభుత్వంవారి అనుభవం విన్న తరువాత మరీను

★

"ఆంధ్రరాష్ట్రాన్ని ఆంధ్రులే సంపాదించుకోవాలి''

—ఒక శీర్షిక

పోట్లాడుకున్నా ఆంధ్రులతో ఆంధ్రులే పోట్లాడుకోవాలి

★

"విమర్శలకు నేను లొంగుతాననే మాటకల్ల"

—మిస్టర్ లియాకత్ అలీ.

అసలు విమర్శే పుట్టకుండా అణిచి వేస్తే సరి!

★

"చెరుకు పండించే రైతులే చక్కెరఫ్యాక్టరీలు స్థాపించాలి"

—శ్రీ టి ఎస్ వెంకట్రామన్.

ఆ చక్కెరతో అరిశలు వండుకొని, వాటిని వారే భుజించనక్కరలేదూ!

పెకింగ్ పరిగణన
అమెరికా ప్రోత్సాహం పైనే బ్రిటన్ చర్య గైకొన్నదా?
హెరాల్డ్ స్టాసెన్ సూచన

వాషింగ్టన్, అక్టోబర్ 28—

కమ్యూనిస్టు చైనాను గుర్తించ వలసినదిగా యునైటెడ్ స్టేట్స్ విదేశాంగ శాఖ బ్రిటన్‌ను ప్రోత్సాహించడమే కాక తాను కూడా త్వరలో గుర్తించి తెరవెనుకనుంచి మావ్ సే-టుంగ్‌ను ఆశీర్వదించగలదని తెలియజేసిందని ఆరోపిస్తూ మిస్టర్ హరాల్డ్ స్టాసెన్ నిన్నరాత్రి ప్రెసిడెంట్ ట్రూమన్‌కు ఒక టెలిగ్రాము ఇచ్చాడు.

ఈ చర్య ఘోర తప్పిదం కాగలదని, ఆసియాకు సంబంధించిన ముఖ్య సమస్యలపై అమెరికా అనుసరించదగు విధానాన్ని గురువారం నాటి పత్రికా ప్రతినిధుల సమావేశంలో ప్రెసిడెంట్ ట్రూమన్ వివరించ లేకపోయాడనీ మిస్టర్ స్టాసెన్ అన్నాడు

ప్రెసిడెంట్ ట్రూమన్‌కు పంపిన తంతిలో మిస్టర్ స్టాసెన్ ఇంకా ఇలా ప్రశ్నించాడు

కమ్యూనిస్టు చైనాకోస్తాపై విధించబడివున్న ఆంక్షలను అమెరికన్ నసయి నౌకాదళం మీఉత్తరువుపై తొలగించి అమెరికానుంచి కమ్యూనిస్టు చైనాకు యుద్ధసామగ్రి రవాణా కావడానికి అవకాశమిచ్చిన మాట నిజమేనా?"

ముఖ్యమంత్రితో శ్రీ తిరుమలరావుగారి సంభాషణలు

మద్రాసు అక్టోబర్ 30—

ఇండియాప్రభుత్వం ఆహారశాఖ డిప్యూటి మంత్రి శ్రీ ఎమ్ తిరుమలరావుగారు నేటిపుదయం సెక్రటేరియట్‌లో ముఖ్య మంత్రి శ్రీ కుమారస్వామిరాజాను కలుసుకొని దాదాపు గంటసేపు సంప్రతింపులు జరిపారు

రాష్ట్ర ఆహార సలహా సంఘంలో ప్రధానంగా చర్చకువచ్చిన విషయాలనుగురించి ముఖ్యంగా గ్రామాలలో రేషనింగు రద్దును గురించి వీరు దీర్ఘంగా సంభాషణలు జరిపారని తెలుస్తున్నది

ఆహారశాఖ కార్యదర్శి శ్రీ సుత్రాం లింగం పిళ్లె కూడా ఈ సంప్రతింపులలో పాల్గొన్నారు

ఈ సంభాషణలు పూర్తిఅయిన తరువాత డిప్యూటీ మంత్రి శ్రీ తిరుమలరావుగారు పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అనేక ఇతర విషయాలతోపాటు రాష్ట్రం మొత్తంమీద గ్రామాలలో రేషనింగ్ రద్దును గురించికూడా తాము ముఖ్య మంత్రితో సంప్రతింపులు జరిపామన్నారు

ఇది ఆహార విధానానికి సంబంధించిన విషయం. సత్వరపడి ఏవిధమైన నిర్ణయం చేయడం కాని ముందుగానే అభిప్రాయ దృక్పథాన్ని ప్రకటించడంకాని తగదన్నారు ఫలితాలను దృష్టిలో వుంచుకొని అంతిమ నిర్ణయం చెయ్యాలన్నారు

గ్రామాలలో రేషనింగ్ రద్దుచెయడంలో గల చిక్కులను గురించి ఆయన ముఖ్యమంత్రికి వివరించినట్టు తెలుస్తున్నది

ఒక విలేకరి ప్రశ్నకు డిప్యూటీ మంత్రి సమాధానం చెబుతూ గ్రామాలలో రేషనింగ్ రద్దుచేయడంలో మొదటి చిక్కు ఆహార ధాన్యాల ధరలకు సంబంధించిన దన్నారు రెండు ధరలు" అమలులో వుండగల ప్రమాదం వుందన్నారు బస్తీలవారికి కావలసిన ధాన్యాలను కొనిపెట్టగా ధాన్యం సేకరణ పని సాగుతుందని మిగిలిన పంట ఎక్కడికిపోతుందనే సమస్య మరొక చిక్కుగా పరిణమించ గలదన్నారు

శ్రీ తిరుమల రావుగారు రేపు యిచ్చటినుండి బయలుదేరి న్యూఢిల్లీ వెళుతున్నారు.

"కాశ్మీర్ - ప్రపంచ రాజకీయాల చదరంగంలో ఒక పావు"

పాశ్చాత్యదేశాల వైఖరిపై నెహ్రూ తీవ్ర విమర్శ

శ్రీనగర్ అక్టోబర్ 28—

ఇండియా ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ సైనికోద్యోగుల సమావేశంలో ప్రసంగిస్తూ, ప్రపంచ రాజకీయాల చదరంగంలో కాశ్మీర్ ఒక పావుగా మారిపోయిందనీ ఇండియావలె కాకుండా పాకిస్తాన్ ప్రభుత్వం తమ పద్ధతులనే అవలంబిస్తున్నందువల్ల ప్రపంచ రాజ్యాలు దానిని సమర్థిస్తున్నవనీ వక్కాణించారు.

దురాక్రమణ పూర్వకమైన విధానాలను అవలంబించడం మన అభిమతం కాదు గడచిన 30 సంవత్సరాలనుంచీ మనం ఆరాధించిన ఆదర్శాలన్నిటికీ అట్టి విధానం విరుద్ధం అయితే మన స్వాతంత్ర్య రక్షణనిమిత్తం మనకు సమర్థమైన సైన్యం వుండితీరవలసిందే అదంతా మీ బాధ్యత అన్నమాట" అని కూడా ఆయన అన్నారు

ఆసియాలో కల్లోలం

'ఆసియాలో కల్లోల పరిస్థితులు యేర్పడ్డాయి చైనావంక చూడండి అక్కడ సాగిన విప్లవం 40 కోట్ల ప్రజలకు సంబంధించినది కొన్ని లోపాలున్నప్పటికీ చైనాలో ప్రస్తుతం బలీయమైన కేంద్రప్రభుత్వం యేర్పడివున్నది ఈ విప్లవం మూలంగా ప్రపంచం పరిస్థితులలో కూడా మార్పు వచ్చింది యూరప్‌కుగల ప్రాధాన్యం ఆసియాకు కలుగుతున్నది మన దీ కూడా ఆసియాలో ప్రధానమైన దేశం కనక, మన పరిస్థితులలో కూడా ఇందువల్ల కొంత మార్పు వచ్చింది

"రెండు యుద్ధాలు గడచిన పిమ్మట బ్రిటన్ ఇప్పుడు ద్వితీయ శ్రేణికి చెందిన రాజ్యంగా మారింది ఏ దేశపు ఆధిక్యమైనా అది పారిశ్రామికాభివృద్ధిపైనే ఆధారపడుతుంది బ్రిటిష్‌వారు ఇంకా అభివృద్ధిని సాధిస్తూనే ఉన్నారు బారిపద్ధమంది ఇండియా పాఠం నేర్చుకోవచ్చు"

"కాశ్మీర్ సమస్య ప్రసక్తి తెచ్చి, పండిట్ నెహ్రూ ఇలా అన్నారు:—

కాశ్మీర్ ప్రజలు కోరినందువల్లనే మన మిక్కడకు వచ్చాం ప్రపంచ శాంతి పరిరక్షణ దృష్ట్యా మాత్రమే మన మిక్కడ ప్రవర్తించాం మనం అవలంబించింది సక్రమ పథమేనని నా విశ్వాసం

"ఇకముందు యుద్ధంవస్తే సర్వనాశనం అయ్యేవరకు అది సాగవచ్చు ఇంగ్లండుతోసహా యూరప్ యావత్తు పూర్తిగా ధ్వంసమైపోతుంది ప్రపంచంలో ఇన్ని యాటంబాంబులుండగా యుద్ధం త్వరగా ముగిసిపోతుందనుకోవడం భ్రాంతి కోట్లాది ప్రజలు నశించిపోతారు కేవలం సైనిక విజయం కలగడం మాత్రం చాలదు గత ప్రపంచ సంగ్రామంలో మైత్రి నెరపుకొన్న రాజ్యాలు యుద్ధం ముగిసిన తర్వాత ఎలా ప్రవర్తించాయో చూస్తూనే వున్నాం"

పండిట్ నెహ్రూ నేటి ఉదయం శ్రీనగర్‌కు 10 మైళ్ల దూరంలోవున్న పాంపూర్‌కు వెళ్లారు ఇటీవల వచ్చిన వరదలవల్ల ఈ ప్రాంతం బాగా దెబ్బతిన్నది

వరద రావడానికి పూర్వం మొహల్లాగా వుండి ఇప్పుడు విధ్వంసమై పోయిన ఒక ప్రాంతాన్ని కూడా పండిట్ నెహ్రూ చూచారు ఇదివరకు ఇక్కడ 35 ఇళ్లు వుండేవి ఈ గ్రామీణులు సమున్నత ప్రాంతాలకు వెళ్లి ప్రభుత్వ సహాయంతో కొత్తగా ఇళ్లు కట్టుకొంటున్నారు

పండిట్ నెహ్రూతోపాటు ఆరోగ్యమంత్రి రాజకుమారి అమృతకౌర్, షేక్‌అబ్దుల్లా బక్షీ గులాం మహమ్మద్‌లు కూడా వచ్చారు

పాంపూర్‌లోని కుంకుమపువ్వు మాగాణాన్ని కూడా పండిట్ నెహ్రూ సందర్శించారు

అమెరికన్ పత్రికల విమర్శలు

పండిట్ నెహ్రూ జాతీయ మహాసభ కార్యవర్గ సమావేశంలో నిన్న ప్రసంగిస్తూ ఇలా అన్నారు:

'బొంబాయినుంచి ఒక వ్యక్తి ఇండియాకు విరుద్ధంగా వ్యాసాలు వ్రాస్తున్నాడు ఈ వ్యక్తి ఒకప్పుడు కాశ్మీర్‌లో డిఫెన్సులో వున్నాడు కాని, విరుద్ధుల అయిన తర్వాత ఇండియాపై దుష్ప్రచారం సాగించడం మొదలు పెట్టాడు ఇవి ఇండియాలోని కొన్ని వార పత్రికలలో ప్రకటించబడ్డాయి ఇవే పాకిస్తాన్‌లో చాలా ప్రముఖంగా ప్రకటించబడినాయి ఈ వ్యక్తి చేస్తున్నది కేవలం దేశద్రోహమని విస్పష్టంగా తెలుస్తూనే వున్నప్పటికీ ప్రభుత్వం అతడిపై ఎట్టిచర్య తీసుకోలేదు పత్రికా స్వాతంత్ర్యాన్ని ఖండించాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేకపోవడమే దీనికి కారణం కాని అటువంటి హీనమైన చేష్టలవల్ల అసలు సమస్య మారదు'

"నేను అవలంబిస్తున్న విదేశాంగ విధానం గురించి, అమెరికన్ పత్రికలలో విమర్శలు వస్తున్నాయి రెండు నెలల క్రితం ఈ పత్రికలే నేను ఆసియా నాయకుడననీ, ప్రపంచంలోని ప్రముఖ రాజనీతిజ్ఞులలో నేనొకడననీ ప్రకటించినాయి అయినప్పటికీ, ఈ పత్రికలు' కొన్ని నాకు మతి చెడిందని కూడా వ్రాయడానికి సాహసించినాయి అంటే నాకింతకుముందున్న వివేకం పూర్తిగా పోయిందనేనా? అటువంటి విమర్శలను నేను లెక్కపెట్టేవాణ్ణికాదు ఇప్పుడు విరిచిపోయినప్పటికీ ఇదివరకు నాపైన ఇండియా ప్రభుత్వంపైన, కాంగ్రెస్ నాయకులపైన సోవియట్ పత్రికలలో బహు తీవ్రమైన విమర్శలు చెయ్యబడుతూ వుండేవి

"అంతర్జాతీయ రంగంలో తాము చెప్పేపద్ధతిని ఇండియా అవలంబించకపోవడమే వీ రందరు పైవిధంగా విమర్శలు చెయ్యడానికి కారణం ఏదో ఒకపద్ధతిని గుడ్డిగా అనుసరించాలని వారివాదం అలా చెయ్యకుంటే మతగ్రంథాలను ప్రమాణంగా తీసుకొన్నట్లు రాజకీయరంగంలో అంధవిశ్వాసంతో వ్యవహరించినట్లు. దన్నుమాట ఏమిచెయ్యాలో ఏమిచెయ్యకూడదో చెప్పి శాసించడానికి ఇండియాకు "రాజకీయ పీఠాధిపతులు" అక్కరలేదు ఇండియన్ విదేశాంగవిధానంగురించి విమర్శించిన అమెరికన్ పత్రికల ఆంతర్యం తాము చెప్పినట్టుగా ఇండియా వ్యవహరించాలనే ఇంకో దేశంపై పూర్తిగాఆధారపడి పేరాలు అది చెలిసే చెల్లుతుందేమోకాని, భయంవల్లకానీ ఇతర కారణాలవల్లకానీ ఇండియా ఇతరులనుమాత్రంఅనుసరించబోదు ఏ విషయానికా విషయాన్ని వేరుగా ఆలోచించి మిత్రరాజ్యసమితి యాత్రాల దృష్ట్యా ఇండియా స్వతంత్రనిర్ణయమే చేస్తుంది

ఈ తరాలకి చెందినవారు విశేషంగా కష్టించి పనిచెయ్యవలసి వున్నదని రెండు రోజులకింతటనే చెప్పాను స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత అన్నీ సిద్ధించినట్టేనని వారు మిన్నకుండడానికి వీలులేదు. ఇతర దేశాలనుంచి మనం మంచి విషయాలన్నిటినీ నేర్చుకొంటూనే వున్నాం కానీ అలా నేర్చుకొనేటప్పుడు చెడు అంశాలను మాత్రం విసర్జించవలసి వుంటుంది'

కాశ్మీర్ సమస్య పట్ల మిత్రరాజ్య సమితి అవలంబించిన వైఖరిని ఖండిస్తూ నిన్న జాతీయ మహాసభ కార్యవర్గం చేసిన తీర్మానాన్ని గురించి తిరిగి ప్రస్తావిస్తూ పండిట్ నెహ్రూ ఇలా అన్నాడు: ఆ తీర్మానాన్ని నేను ఆసక్తితో చదివాను త్వరలోనే కాశ్మీర్‌లో ఎన్నికలు జరపాలన్న తీర్మాన భాగంతో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను

జాతీయ మహాసభ కార్యకర్తలు సమైక్యమై

పశ్చిమ జర్మనీ రక్షణకు పాశ్చాత్యరాజ్యాల సైన్యం

కర్ట్ షుమచర్ సూచన

ఫ్రాంక్‌ఫర్ట్ అక్టోబర్ 29—

పోలెండ్‌లోని విస్టులా నదికి తూర్పునగల పశ్చిమ జర్మన్ ఫెడరల్ రిపబ్లిక్ భూభాగాన్ని కాపాడడానికి అవసరమైనవన్ని సైన్యాలను పాశ్చాత్య రాజ్యాలు పశ్చిమ జర్మనీలో ఆట్టే పెట్టాలని పశ్చిమ జర్మన్ సోషలిస్ట్ నాయకుడు డాక్టర్ కర్ట్ షుమచర్ నేడు ఇక్కడ పేర్కొన్నారు

పశ్చిమ జర్మనీ దాడిని తేర్చివేయగల మొదటి యుద్ధంలో గెలుపొందడానికి చాలినంత సైన్యాన్ని పాశ్చాత్యరాజ్యాలు జర్మనీలో అట్టేపెట్టిన పక్షంలోనే పశ్చిమ జర్మనీ ఆయుధ పునర్నిర్మాణాన్ని సోషలిస్టులు సమర్థించగలరని డాక్టర్ షుమచర్ నేడు జరిగిన సోషల్ డెమొక్రాటిక్ పార్టీ సమావేశంలో అన్నారు

"బ్రిటన్ శ్రేయస్సుకే ప్రమాదం"

లండన్, అక్టోబర్ 30—

పశ్చిమ జర్మనీ ఆయుధ పునర్ధారణకు పాశ్చాత్య రాజ్యాలు చేసే ప్రయత్నం బ్రిటన్ భద్రతకు మొత్తం యూరప్ భద్రతకు కూడా ప్రమాదకరం కావచ్చునని బ్రిటిష్ కమ్యూనిస్ట్ పార్టీకి చెందిన రాజకీయసంఘం నేడు హెచ్చరించింది

వెనక చేంబర్లేన్ అనుసరించిన విధానం ద్వితీయ ప్రపంచ సంగ్రామానికి దారితీసింది

ఇప్పుడు అమెరికన్ యుద్ధప్రియులు జర్మనీ చీలికకు పశ్చిమ జర్మనీ ఆయుధ పునర్ధారణకు తృతీయ ప్రపంచ సంగ్రామానికి యోచనలు చేస్తున్నారు ఇటీవల ప్రాగ్ వద్ద చేసిన నిర్ణయాలే శాంతి స్థాపనకు దోహదమీయగలవు అని కూడా ఈ సంఘం అన్నది

స్వీడన్‌కు కొత్తరాజు గస్టావ్ ఆడాల్ఫ్

స్టాక్‌హోం అక్టోబర్ 29—

43 ఏళ్ళపాటు స్వీడన్‌ను పాలించిన గస్టావ్ రాజు మృతినొందడంతో ఆయన కుమారుడు యువరాజు గస్టావ్ ఆడాల్ఫ్ రాజైనాడు ఆడాల్ఫ్ లేడీ లూయీ లార్డ్ మౌంట్‌బాటన్ సోదరి.

ఆడాల్ఫ్ వయస్సు 68 సంవత్సరాలు

ఆడాల్ఫ్ కుమారుడు గస్టావ్ 1947 లో విమాన ప్రమాదంలో మరణించాడు కాగా స్వీడిష్ రాజ్యాంగ విధానం ప్రకారం యువరాజు మనుమడు నాలుగేళ్ల కారల్ గస్టావ్ యువరాజైనాడు

గస్టావ్‌రాజు 1907 డిసెంబర్ ఎనిమిదవ తేదీని ఆస్కార్‌రాజు స్థానేరాజ్యాధికారం వహించినప్పటినుంచి నేడు మరణించేవరకు ఎప్పుడు శిరస్సున కిరీటం ధరించి ఎరుగడు

అట్టావా అక్టోబర్ 29—

ఆన్‌ఫేషన్‌ను నివారించే నిమిత్తం ఉద్దేశించబడిన కంట్రోల్స్ నవంబర్ ఒకటవ తేదీ నుంచి అమలు లోనికి రాగలవని నేడు కెనేడియన్ ప్రభుత్వం ప్రకటించింది.

ప్రపంచానికి తమ సత్తాను చూపించడానికి ప్రజా సేవ చెయ్యాలి "ప్రకటనలు చేసేటప్పుడు అప్పుడు వుండకూడదు అని వాస్తవికతకు దూరంగా వుండకూడదు కూడా

షేక్ అబ్దుల్లాతో విందు

శ్రీనగర్, అక్టోబర్ 28—

వరద బాధిత ప్రాంతాలను చూచిన తర్వాత పండిట్ నెహ్రూ షాలిమార్ గార్డెన్‌కువెళ్లి షేక్ అబ్దుల్లాతో విందుకుడిచారు ఆ సమయంలో కాశ్మీర్ సంగీతం పాడబడింది

అనంతరం పండిట్ నెహ్రూ యువరాజుతోను యువరాణితోను టీత్రాగారు ప్రభుత్వ కళాశాల విద్యార్థినులు జరిపిన చౌచౌ ప్రదర్శనాన్ని చూడడంతో, పండిట్ నెహ్రూ కార్యక్రమం పూర్తి అయింది ఆయన రేపే ఢిల్లీకి వెళ్తారు

"కాశ్మీర్‌ను కల్లోలితం చెయ్యడమే పాకిస్తాన్ లక్ష్యం"

ప్రధాని నెహ్రూ అభిభాషణ

శ్రీనగర్ అక్టోబర్ 29—

ఇండియా ప్రధాని పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ నేడిక్కడ ప్రభుత్వ కళాశాల విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ, కాశ్మీర్‌లో అనైక్యాన్ని, కల్లోలాన్ని, విధ్వంసాన్ని కలిగించడమే పాకిస్తాన్ లక్ష్యమని వక్కాణించారు ఆయన ఇంకా కింది విధంగా అన్నారు:

పాకిస్తాన్ నాయకులు ఏమి చెబుతున్నప్పటికీ, కాశ్మీర్‌లో కల్లోలాన్ని సృష్టించడమే వారి ఆశయమని నా అభిప్రాయం, అసలు పాకిస్తాన్ అవలంబిస్తున్న దృక్పథమే తప్పు దీనిని విడనాడకపోతే, వారే నష్టపోతారు అయితే, తమ మార్గం మార్చుకోవలసిన బాధ్యత వారిదే, ఈ విధానాలనే కనక ఇంకా అవలంబించే పక్షంలో వారికి విధ్వంసం తప్పదని నా విశ్వాసం

ఇండియా లక్ష్యంమాత్రం ఇందుకు భిన్నమైనది సమైక్యాన్ని సౌభ్రాత్రాన్ని నెలకొల్పడమే మన ఆశయం పైన, కాశ్మీర్‌లోను ఇండియాలోను కూడా ఒక సిద్ధాంతంకోసం మనం పాటుపడుతున్నాం ఈ ఉభయప్రాంతాలలోని ప్రజలు ఒకరిఎడ్ల ఒకరికి ఎంతో ప్రేమాభిమానా లున్నవి

"అవిచ్ఛిన్నమైన సంస్కృతి సంప్రదాయాలు కల దేశం ఇండియా ఒక్కటేనని చెప్పవచ్చు విభిన్నజాతులు ఇండియాలో నివసిస్తూ వచ్చినప్పటికీ ఇక్కడి వైవిధ్యంలో ఏకత్వం నెలకొన్నది"

విద్యార్థులు విశాలదృక్పథాన్ని అలవరచుకోవడం అవసరమని చివరకు పండిట్ నెహ్రూ ఉద్బోధించారు.

టిబెట్‌పై దండయాత్ర కారణం: "పెకింగ్‌ను మిత్రరాజ్యసమితి చిన్నచూపు చూడ్డమే కావచ్చు"

శ్రీ బెనగల్ నరసింగరావు వాఖ్య

న్యూయార్క్ అక్టోబర్ 28—

తాను ప్రతిపాదించినట్లు చైనీస్ కమ్యూనిస్టులకు మిత్రరాజ్య సమితిలో ప్రాతినిధ్యమివ్వబడి వున్నట్లయితే టిబెట్‌పై దండయాత్ర జరిగివుండేది కాదేమోనని ఇండియా ప్రభుత్వం అభిప్రాయపడుతూ వుండవచ్చునని మిత్రరాజ్య సమితిలో ఇండియా ప్రతినిధివర్గ నాయకుడు శ్రీ బెనెగల్ నరసింగరావు నేడిక్కడ వివరించారు.

నేడు కొలంబియా బ్రాడ్‌కాస్టింగ్ సిస్టం విలేకరి ఇంటర్వ్యూచేయగా టిబెట్ సమస్యను గురించి ముచ్చటిస్తూ ఆయన ఇంకా క్రిందివిధంగా పేర్కొన్నాడు:

టిబెట్‌పై దండయాత్ర జరిగినట్టు అధికారరీత్యా ధ్రువపడుతూ నాకు ఇంకా ఎట్టి సమాచారం అందలేదు అయితే నవచైనా ప్రభుత్వానికి మిత్రరాజ్యసమితిలోసభ్యత్వమివ్వబడివున్ననాడు అది తన చర్యలన్నింటికి ప్రపంచ విచారణ సంఘం ముందు సంజాయిషీ చెప్పుకోవలసి వుంటుంది గనక ఇటి దండయాత్రకు పూనుకొని వుండేది కాదని ఇండియా ప్రభుత్వం అభిప్రాయపడవచ్చు"

"స్వతంత్ర టిబెటన్ దళాలు" సెప్టెంబర్‌లో నేప్రవేశించాయట

కాలింపాంగ్ అక్టోబర్ 29—

చైనీస్ కమ్యూనిస్టు సేనానుల నాయకత్వం క్రింద, రాజకీయ సలహాదారులతోసహా టిబెటన్ "ప్రజాసైనిక దళాలు" జ్యేకుండో నుంచి నాక్‌చుకా - లాసామార్గంగుండా టిబెట్ అంతర్భాగంలోకి' పురోగమించాయనీ చైనీస్ సేనలు మాత్రం ఇంతవరకు టిబెట్ అంతర్భాగంలో ప్రవేశించలేదనీ లాసానుంచి నేడు ఇక్కడకు వచ్చిన ఒక టిబెటన్ వర్తకుడు తెలియజేశాడు

ఈ వర్తకుడు సెప్టెంబర్ 26 వ తేదీని లాసా నుంచి బయలుదేరాడు అనాటికే ప్రజాసైనిక దళాలు నాక్‌చుకా మార్గంగుండా 100 మైళ్ళదూరం పరిహద్దునుదాటి టిబెట్ భూభాగంలోకి పురోగమించాయట

టిబెటన్ ప్రజాసైనిక దళాలు టిబెట్‌కు ఆగ్నేయభాగంలోగల ప్రధానమైన చామ్‌దో దుర్గాన్ని తప్పించుకొని జ్యేకుండోనుంచి దేమా నడిఫ్టున్నాల రివోచే వరకుకూడా పురోగమించినట్లు తెలుస్తున్నది అయితే ఈ సేనలు రివోచే వరకు వెళ్ళి ఆగి, పరిసరప్రాంతాలను ఆక్రమించుకొని టిబెట్ ప్రభుత్వ సైన్యానికి చెందిన ఒక డివిజన్‌చే రక్షించబడుతున్న చామ్‌దోదుర్గాన్ని దిగ్బంధనం చేశాయి ఈ చర్యతో చామ్‌దోనుంచి టిబెట్ రాజధాని లాసాకు ఇంక రక్షణ సహాయం అందడానికి వీలులేకుండా చేయబడిం దన్నమాట

టిబెటన్ ప్రజా సైనిక దళాలు' "స్వతంత్ర టిబెటన్ ప్రభుత్వ" ఆదేశాల క్రింద పనిచేస్తున్నట్లు చెప్పబడుతున్నది ఈ ప్రభుత్వానికి కుంబం లోని పంచన్ లామా పేరుకు అధిపతి విజానికి దీనిని "స్వతంత్రటిబెటన్ ప్రభుత్వం" వైస్ - ప్రెసిడెంట్ గేషి షెరాప్ గ్యాట్సో నాయకత్వం వహించినడుపుతున్నాడు ఈ సంవత్సరారంభంలో కుంబంలామాను పంచన్‌లామాగా గుర్తించడానికి టిబెట్ రీజెంట్ టాక్టా రింపోచే నిరాకరించడంతో ఈ "స్వతంత్రప్రభుత్వం" స్థాపించబడింది టిబెటన్ ప్రజాసైన్యంలో సుమారు నలభై యాభై వేలమంది సైనికులు వుంటారని అంచనా వేయబడింది వీరికి చైనీస్ కమ్యూనిస్టు సైన్యం శిక్షణనిచ్చి అవసరమైన ఆయుధ సామగ్రిని సప్లయి చేస్తున్నట్లు తెలుస్తున్నది

ఈ "ప్రజాసైనికదళాలు" కుంబం పంచన్ లామా పేరుచెప్పి రాజధానిపైకి పురోగమిస్తున్నందున వాటిని టిబెట్ ప్రభుత్వ సేనలు ప్రతిఘటించక పోవచ్చునని లాసానుంచి వచ్చిన వర్తకుడు తన అభిప్రాయం వెలిబుచ్చాడు పంచన్ లామా పట్ల ప్రధాన గురువులూ లామాలతోసహా ప్రజాసామాన్యం యావత్తు అమితభక్తి తాత్పర్యాలను ప్రదర్శిస్తుంది అందుచేత, కుంబం పంచన్ లామా పంపిన సేనలను ప్రతిఘటించడానికి ప్రభుత్వ సేనలు సహాయం గా రావు అని అతడు వివరించాడు.

ప్రజా సైనికదళాలు ఇతర మిత్రసైన్యాల సహకారంతో' తూర్పు ఉత్తర దిశలనుంచి టిబెట్‌లో ప్రవేశించాయని అక్టోబర్ 11 వ తేదీని సవచైనా న్యూస్ ఏజెన్సీ ప్రకటించింది

ప్రజా సైనిక దళాలు గాని చైనీస్ సేనలు గాని ఈ ఋతువులో టిబెట్‌లో ప్రవేశించడం అసాధ్యమని భావించడం పొరపాటని ఇప్పటి అభిజ్ఞవర్గాలవారు స్పష్టం చేస్తున్నారు

నాక్ చుకా మార్గంగుండా గాని, సింకియాంగ్-ట్యోక్ - లాసా మార్గం గుండాగాని ఈ సేనలు లాసాను సింగ్‌చేను కూడా చేరవచ్చునని వీరు తెల్పుతున్నారు

షామోక్‌డాంను కారకోరం కనుమలను చుట్టి జీప్ కారులు ఇతర తేలిక రకం శకటాలు ఖోటాన్ (సింకియాంగ్) నుంచి బయలుదేరి పీఠభూమిని చేరవచ్చునట ఉమంచీ ప్రాంతం నుంచి అప్పటి ప్రదేశమంతా పర్వతమయం అయి ఏండివున్నప్పటికీ ఖోటాన్ వరకు మోటారుకారు ప్రయాణం చేయడానికి వీలయిన రోడ్డు వున్నదనీ ఉత్తర టిబెట్‌లో విశేషంగా వ్యవసాయభూములు కలిగి ఉవిన్ని ఉత్పత్తి చేసే చాంగ్‌థాంగ్‌లోని ట్యోక్ ను ఆక్రమించుకోవడమే ఈ సేనల ప్రధాన లక్ష్యమని తెలుస్తున్నది

ట్యోక్‌కు లాసా 500మైళ్ళ దూరంలోవున్నది ఈ రెండు పట్టణాలకు మధ్య ప్రయాణానికి ఇబ్బంది ఏమి వుండదు పైగా టిబెట్ ప్రభుత్వసేనలు ప్రధానంగా తూర్పు టిబెటులో ఎకాంగ్ చింఘెూ ప్రాంతాలను ఆనుకొనివున్న 300 మైళ్ళ పొడుగునా కేంద్రీకరించబడివున్నవి

గాంగ్‌టోక్‌నుంచి గ్యాన్సే మీదుగా లాసాకుగల వర్తక మార్గ రక్షణకై పాత టిబెటన్ - బ్రిటిష్

ఒడంబడిక రీత్యా ఇండియాసేనలు నిల్పబడిన గ్యాన్సేనుదాటి అక్కడికి విమోచన సేనలు పంచన్ లామా సావరమైన సింగాచేను నేడు గా చేరగలవని తెలుస్తున్నది.

పెకింగ్‌కు రాయబారాలకై వెళ్ళనున్న ఏడుగురు సభ్యుల టిబెటన్ ప్రతినిధివర్గంవారు తాము దిగవిడిచివచ్చిన సామగ్రిని తెచ్చుకోడానికి నేడు కలకత్తానుంచి కాలింగ్‌పాంగ్‌కు బయలుదేరివెళ్లారు

"ఇండియాతో వాణిజ్యానికి అంతరాయం రాబోదు"

టిబెట్‌లో కమ్యూనిస్టుల ఆధిపత్యం కింద ప్రభుత్వం ఏర్పడే పక్షంలో రాజకీయ పరిణామాల కారణంగా తాత్కాలికంగా ఏవో కొన్ని అవరోధాలు వచ్చినా మొత్తంమీద ఇండియా టిబెట్ పశ్చిమ చైనాల మధ్య వాణిజ్యం యథాప్రకారంగానే కొనసాగగలదని తాను ఆశిస్తున్నానని లాసానుంచి వచ్చిన వర్తకుడు వివరం చేశాడు

ఇండో-చైనా యుద్ధం:

లావోకకు 2 మైళ్లలో వియత్‌మిన్ బలాలు

ఫ్రెంచి సైనికదళాలు ఖాళీచెయ్యలేదట

సైగాన్, అక్టోబర్ 29—

బలిష్ఠమైన వియత్‌మిన్ సైనికదళాలు నేడు ఉత్తర ఇండో చైనా సరిహద్దులోని సైనిక స్థావరం లావోకేకు రెండుమైళ్ళ దూరంలోవున్న ముట్టడులు జరుపుతున్నవి

లావోకేనుంచి పౌరులందరు ఖాళీచెయ్యబడ్డారు తంతివార్తలు నిలుపుచేయబడినవి కాని రేడియో ద్వారా మున్నుటు వార్తలు నడుపుతున్నవని ఫ్రెంచి సైనికులు లావోకేను ఖాళీ చేయలేదనీ ఒక ఫ్రెంచి మిలిటరీ ప్రతినిధి అన్నాడు

ఎర్రనదిలో ప్రయాణాల నిమిత్తం వియత్‌మిన్ బలాలు నిర్మించుకొన్న రెండు నావలను ఫ్రెంచి విమానాలు ధ్వంసం చేసినవి

లావోకేలోని ఫ్రెంచిబలాల రక్షణకు అవసరమైన చర్యలన్నిటిని ఫ్రెంచి సైన్యాధికారులు త్వరలో నే తీసుకోగలరని ఈ ప్రతినిధిఅన్నాడు

మూంకేకు పశ్చిమంగా 60 మైళ్ల దూరంలోని డిన్ లాప్‌కు కొన్ని మైళ్లదూరంలోని మిట్ట ప్రదేశంపై ఫ్రెంచి సైనికులు కొత్తగా ఒక రక్షణ స్థావరాన్ని ఏర్పాటుచేస్తున్నారని డిన్‌లాప్ రంగానికి అదనపు వియత్‌మిన్ బలాలు పంపబడుతున్నవని కూడ ఈ ప్రతినిధి అన్నాడు

హానోయ్‌కి దక్షిణంగా 15 మైళ్ల దూరంలోని హాపోంగ్‌కు దక్షిణ ఆగ్నేయ దిశలలోని వియత్‌మిన్ బలాలకు అధిక నష్టం కలిగిస్తూ ఫ్రెంచి సైన్యాలు ముందుకుపోతున్నవట

ఫ్రెంచి ప్రధాని ప్రకటన

ఇండో చైనాలోని యుద్ధపరిస్థితిపై తాను ఇప్పుడు ఏమి చెప్పజాలననీ అక్కడి యుద్ధ విధానంలో సంభవించిన మార్పులవల్లనూ అదనపు విమానాలను సరఫరాలను సాధ్యమైనంత ఎక్కువగా పంపదలచెనని ఫ్రెంచి ప్రధాని రెనేప్లెవెన్ నేడు పారిస్‌లో అన్నాడు

వాణిజ్య సుంకాల యూనియన్

సైగాన్ అక్టోబర్ 29—

ఇండో చైనాకు వాణిజ్యసుంకాల యూనియన్‌ను ఏర్పాటుచెయ్యడం విషయమై ఫ్రాన్సు వియత్‌నామ్ లావోస్, కంబోడియాల ప్రతినిధులు నిన్న 28 షరతులుగల ఒక తీర్మానాన్ని ఆమోదించారు

సుంకాల సమస్యకు సంబంధించిన సాంకేతిక వివరాలతో ఒక ఉపసంఘం అందజేసిన నివేదికను పరిశీలించి తదనుగుణంగా నిర్ణయాలు చెయ్యడానికి ఫ్రెంచిప్రభుత్వానికి ఇండో-చైనాలోని అసోసియేటు రాజ్యాల ప్రభుత్వాలకు మధ్య మరొక సమావేశం జరగాలని కూడా తీర్మానంలో పేర్కొనబడింది

శాండోవే తౌనగుప్‌ల పునరాక్రమణ

ఆరకాన్‌లో బర్మీస్ ప్రభుత్వ సైనిక దళాల విజయం

రంగూన్ అక్టోబర్ 28—

ఆరకాన్‌లో విప్లవకారుల ఆధీనంలో గల శాండోవేను కింకపట్టణం తౌన్‌గుప్‌ను బర్మీస్ ప్రభుత్వ సైన్యాలు నేడు పునరాక్రమించుకొన్నవి వీటి పునరాక్రమణతో ఆరకాన్ కోస్తా ప్రాంతం నుంచి విప్లవకారులు పూర్తిగా తరిమివేయబడినట్లే

ఈ చర్య సందర్భాన ప్రభుత్వ సైనికులు ఒక శతఘ్నినావను కొంత మందుగుండు సామగ్రిని కొన్ని పత్రాలను స్వాధీనం చేసుకొన్నవి

లండన్ అక్టోబరు 29—

తూర్పు జర్మనీ పోలెండ్‌ల సరిహద్దుగా ఓడర్ నీస్సేగీతను ఆదేశాల సరిహద్దుగా పరిగణించాలనే ఒడంబడికను ఫ్రెంచి అసెంబ్లి నేడు ఆమోదించింది ఈ ఒడంబడిక జూలైలో వార్సాలో సంతకాలు జరిగినవి

డాక్టర్లు రుజువు చేయగలరు, మీరు గూడా 14 రోజులలో ముఖ సౌందర్యమును కలిగియుండవచ్చును!

42 మంది డాక్టర్లు పామొలివ్‌తో సౌందర్యమును బడయు విధానమును అన్ని వయస్సుల లోను అన్ని విధములైన ముఖములను గలిగిన 1418 మంది స్త్రీలమీద పరీక్షించిరి ప్రతి ముగ్గురులోను ఇద్దరు స్త్రీలు 14 రోజులలో చక్కని ముఖసౌందర్యమును బడయగలిగిరి. మీరు చేయవలసినదేమనగా మీ ముఖమును పామొలివ్ సబ్బుతో కడుగుడు పుష్కలముగా వచ్చు దాని నురుగును ఒక నిముషమువరకు చర్మముమీద రుద్ది కడుగుడు ఇట్లు 14 రోజులు దినమునకు 3 సార్లు చేసినయెడల మీరుగూడా ముఖసౌందర్యమును పెంపు చేయవచ్చును

- నూతనముగా ప్రకాశించు ముఖ సౌందర్యము!
- నూనె తెర్డు తక్కువగును!
- ఎక్కువైన మృదుత్వము గలిగి ఏండిన చర్మముగూడ మెత్తగా యుండును
- ఎక్కువసేపు నిలచి యుండు
- పుష్ప పరిమళము

మీ ముఖమునుగూడా సౌందర్యవంతముగా చేయుడు నేడే ఒక పామొలివ్ సబ్బును గృహమునకు తీసుకవెళ్ళండి!



కేవలము సబ్బు మాత్రమే గాదు — సౌందర్యమును పెంపొందించును

క్రమమైన గంట చూపును ఎంత మోటుదనంగా వాడినా కూడా!

వెస్టెండు అల్‌ప్రూఫ్ "సోవర్‌ప్రైమా" అల్‌ప్రూఫ్ "సోవర్‌ప్రైమా" గడియారం రోజు వాడుతూనే వసుయాల్లోగాని, ఆటల సమయాల్లోగాని, ధరించినను చెడిపోకుండేట్లుతయారు చేయబడింది కుదిలింపు, నీరు, మరకలుకూ చెడిపోదు చేయబడింది తగినన్ని జ్యూయల్సు కలిగి, బలంగా, అందంగా చేయబడిన యీ గడియారాన్ని ధరించు టేసీవు గర్వింపదగిన విశేషము.

కుదుపుల నుండి తగిన రక్షణ గల షాకుప్రూఫ్ అండ్ వాటరుప్రూఫ్

వెస్టెండు 104 అల్‌ప్రూఫ్ "సోవర్ ప్రైమా" డబ్ల్యు ఇ సి టి ఎవరుబ్రైట్ స్టీలుకేసు రు 158

వెస్టెండ్ వాచ్ కంపెనీ
బొంబాయి కలకత్తా

WEST END WATCH Co.
BOMBAY CALCUTTA

పాండియన్ ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్

(ఇండియాలో స్థాపితము 1933)

హెడ్ ఆఫీసు: మదుర

ఉన్నత సేవచేయుచున్నవి

అగ్ని, నౌకా, మోటారు, ప్రమాదములు

మొదలగు భీమాలను నిర్వహించును

మొత్తము ఆస్తులు ... రూ. 76,00,000

బ్రాంచీలు:— బొంబాయి — అహమదాబాదు — కలకత్తా — నాగపూరు

చీఫ్ ఏజంట్లు: ఏ అండ్ ఎఫ్ హార్వి లిమిటెడ్, మదుర

కె. యం ఎస్ లక్ష్మణ అయ్యరు అండ్ సన్సు, లిమిటెడ్

మదుర తిండివనం, మద్రాసు నగరి బెజవాడ కాకినాడ విజయనగరము

నంద్యాల మునిసిపాలిటీ

యోగ్యతగల అభ్యర్థులనుండి యీ క్రింద కనుబరిచిన వుద్యోగములకు దరఖాస్తులు 9-11-50 వ తేదీవరకు, నంద్యాల మునిసిపల్ కమిషనరుగారికి పంపవలెనని తెలియజేయడమైనది

వరుస నెంబరు	ఉద్యోగముపేరు	కావలసినయోగ్యతలు	జీతముయొక్క స్కేలు
1	రెండవగ్రేడు తెలుగు పండితులు	ఓరియంటల్ టైటిల్ హోల్డర్సు	రు 40-1 1/2 70
2.	ఫిజికల్ ట్రెయినింగు ఇనస్ట్రక్టరు	హయ్యర్‌గ్రేడు సై. యం సి ఎ సర్టిఫికేట్ హోల్డరు	రు 50-2-70 2 1/2 -75
3.	ఫిజికల్ ట్రెయినింగు ఇనస్ట్రక్ట్రెస్	సెకండరిగ్రేడు మరియు ఫిజికల్ ఎడ్యుకేషన్ డిప్లొమా సర్టిఫికేట్ హోల్డరు	"
4.	రెండవగ్రేడు హిందీ పండితుడు	మూడవ ఫారము, ప్యాసయి హిందీలో విశారద ప్రచారక డిప్లొమా పొందియుండవలెను	రు 45 2-85
5	అప్పర్ సివిల్ గుమాస్తా	యస్ యస్ యల్. సి పరీక్షకు అర్హతఉండి వర్సులకు సంబంధించిన 1 వ పార్టు అకౌంటు టెస్టు ప్యాసయి యుండవలెను	రు 70 3 85-5-100
6	మేథమేటిక్స్ యల్. టి అసిస్టెంటు	మేథమేటిక్స్ యల్. టి లేక బి టి లు లేదా మేథమేటిక్స్ బి. ఏ లు	రు 75 5 145
7	పేరున సివిల్ అసిస్టెంటు ఎర్జిన్ 11 గ్రేడు		రు 150-10 23

ఎన్ బి — పురాతన్యముల పోష్టులకు రిప్లైకు పనసాద్యమంత కూడా అప్లికేషనులు పంపుకొనవచ్చును

మునిసిపల్ ఆఫీసు		బి వి నాయుడు,
నంద్యాల తేది 27-10-1950		కమీషనరు

మద్రాసు అక్టోబర్ 29—

హిందూ మహాసభ చెన్నైరాష్ట్ర కార్యదర్శి శ్రీ కె శివానందితేవార్ నేటి సాయంకాలం చింతాద్రిపేటలో జరిగిన ఒక బహిరంగ సభలో ఉపన్యసిస్తూ విద్వేష వైషమ్యాలే ద్రావిడ కజగం ఉద్యమానికి దారితీసినవని వక్కాణించారు శివాజి దేశీయ సేవాసంఘం ఆధ్వర్యాన జరిగిన ఈసభకు శ్రీ ఎస్ వి సీతారామయ్యగారు అధ్యక్షత వహించారు

* * *

అఖిలభారత శరణార్థి సంఘం అధ్యక్షుడు డాక్టర్ చొయిత్ గిద్వానీ గౌరవార్థం విందీ హిందూ మండలివారు నిన్న సాయంకాలం ఎమ్ యు సి గ్రౌండ్సులో విందు జరిపారు ఆ సందర్భంలో డాక్టర్ గిద్వాని ప్రసంగిస్తూ శరణార్థులకు పునరావాసాలు కల్పించడం నిమిత్తం కోడంబాకం సమీపాన 12 ఎకరాల భూమి సేకరించే విషయమై మద్రాసు ఇండియా ప్రభుత్వాలమధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతున్నట్లు వెల్లడించారు

* * *

ఇటీవల మైసూరు హైదరాబాద్ సంస్థానాలను సందర్శించివచ్చిన విసెంట్ థి యొ వా ఫి క ల్ సొసైటీ విద్యార్థులు ఏర్పాటుచేసిన చిత్రకళా ప్రదర్శనకు శుక్రవారంనాడు శ్రీ టి పి సంతాన కృష్ణనాయుడుగారు (విద్యా శాఖ డిప్యూటీ డైరక్టర్) ప్రారంభోత్సవం చేశారు

శ్రీ కళా వెంకట్రావుగారి సన్మానానికి సభ

కాంగ్రెస్ కార్యదర్శిగా నియమించబడిన సందర్భంలో

మద్రాసు అక్టోబర్ 30—

అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నుకొబడిన శ్రీ కళా వెంకట్రావు గారిని అభినందించడం నిమిత్తం నేటి సాయంకాలం మహాజనసభ హాలు(చెన్నపురి)లో బహిరంగ సభ జరుపబడింది ఇండియా ప్రభుత్వం ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు మద్రాసు మద్యనిషేధశాఖామంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిగారుకూడా హాజరై ఉపన్యసించారు ఈ సభకు శ్రీ కె శరగోపన్ అధ్యక్షత వహించారు

సభాధ్యక్షుడు ముందుగా ఆంధ్ర కాంగ్రెస్ నాయకులకు స్వాగతం చెప్పారు కాంగ్రెసు సంస్థ ఒక్కటే ఎశాభ్యుదయం సాధించగలదని నాయకులు నొక్కి వక్కాణించారు కాంగ్రెస్ ఎడల విశ్వాసం వహించి అభ్యుదయపథంలో పురోగమించవలసిందని భారత ప్రజానీకానికి విజ్ఞప్తి చేశారు

శ్రీ కళా వెంకట్రావుగారు నాసిక్ కాంగ్రెస్ మహాసభ గురించి తమ ప్రసంగంలో ప్రస్తావించి ప్రజలను కలవరపరచిన అనేక సమస్యలు సంచె హాలు మహాసభ తలగించి వేసిందన్నారు కాంగ్రెసు ప్రభుత్వాలపై చేయబడుతున్న విమర్శలను ప్రస్తావించి ఒక్క తడవలో దేశ పరిస్థితు లన్నింటిని చక్కబెట్టడం బ్రహ్మతరంకూడా కాదన్నారు సంస్థానాల విలీనకరణ శాంతి భద్రతల సంరక్షణ కాంగ్రెసు ప్రభుత్వాలు నిర్వహించిన మహత్తర కార్యాలని పేర్కొన్నారు

నేడు దేశానికి అత్యావశ్యకమైనది అధికోత్పత్తి దీనిని సాధించడానికి ప్రతిపౌరుడు సహకరించాలని వక్కాణించారు దేశశ్రేయస్సుకోరి కాంగ్రెస్ సంస్థలోను, కాంగ్రెస్ ప్రభుత్వాలతోను సహకరించవలసిందని ప్రజలకు విజ్ఞప్తిచేశారు

కొందరు కాంగ్రెస్ సభ్యులే కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం గర్హనీయమని శ్రీ తిరుమలరావు గారు వక్కాణించారు కాంగ్రెస్ వారు కొల్లిటి కీర్తిప్రతిష్ఠలపై మసిపూసి పాగిందయత్నిస్తున్నారని కొందరు ప్రచారం చేయడం ఖండించారు ఎండిట్ నెహ్రూ సర్దార్ పటేల్ రాష్ట్రపతిటాండన్ కాంగ్రెస్‌లో లీనమై మహావిముక్తలను ఎదుర్కొన్నప్పటివలె ఇప్పుడూ కాంగ్రెస్‌ను అప్రతిష్ఠపాలు చేయడమనేది కలలోని మాటని అన్నారు వచ్చే ఎన్నికలలో ప్రజాసామాన్యం కాంగ్రెస్‌ను బలపరచగలదని తాను విశ్వసిస్తున్నట్లు వెల్లడించారు

శ్రీ కళా వెంకట్రావుగారు కాంగ్రెస్ కార్యదర్శిగా తిరిగి నియమించబడడం దక్షిణ భారతానికి గర్వకారణమని శ్రీ నీలం సంజీవరెడ్డిగారు ఉద్ఘాటించారు.

జబ్బల్‌పూర్ అక్టోబర్ 27—

వచ్చే ఏడాదినుంచి వాండీ సెలి ఎంబర్ఫను ప్రవేశపెట్టి ఫలితాలు పరిశీలించి చూసేందుకు జరుగుతుందని ఇండియా ప్రభుత్వం వార్తా రాకపోకల శాఖామంత్రి మిస్టర్ రఫీ అహ్మద్ కిద్వాయ్ నే డిక్కడ బహిరంగపరచారు

ఎగుమతుల పెంపుకు అవసరమైతే సుంకాల తగ్గింపు: సలహాసంఘం సమావేశంలో వాణిజ్యశాఖ కార్యదర్శి హామీ

న్యూఢిల్లీ అక్టోబర్ 29—

ఎగుమతి సలహాసంఘం తొలి సమావేశం వాణిజ్య శాఖామంత్రి శ్రీ శ్రీప్రకాశ్ అధ్యక్షతను నేడు జరిగింది

ఈ సమావేశంలో ఇండియా ప్రభుత్వం ఎగుమతి విధానాన్నిగురించి సమగ్రమైన చర్చ జరిగింది రూపాయి విలువ తగ్గించడంవల్ల ఎగుమతి వ్యాపారంలో వచ్చిన మార్పులు నూలు నూలు బట్టలు, జనపనార సరుకులు, నూనె విత్తులు, ఎగుమతి సుంకాల విధింపు ఇండియా నుంచి ఎగుమతి కావలసిన వస్తువుల నాణ్యతను పెంచడానికి తీసుకోవలసిన చర్యలను గురించి ప్రధానంగా చర్చ జరిగింది

కీత్తనార గోతాలపై ఎగుమతి సుంకాన్ని ఇండియాప్రభుత్వం విధించకపోవల్ల మొత్తం ఎగుమతి సుంకాలన్నిటిపైన చర్చజరిగింది ఈ సందర్భంలో వాణిజ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎ సి దేశాయి ఇండియా ప్రభుత్వం ఎగుమతి సుంకాల విధానాన్ని వివరించారు

కొరియా యుద్ధంవల్ల ధరలు పెరిగిపోవడం వలనే ఇండియా ప్రభుత్వం కీత్తనారగోతాలపై ఎన్ను విధించవలసివచ్చిందని ఎగుమతి వ్యాపారాన్ని సర్వవిధాలా ప్రోత్సహించడమే ప్రభుత్వం అభిమతమని, ఎగుమతులు యథాతథంగా సాగడం కోసం అవసరమైతే సుంకాలు తగ్గించబడగలవని ఆయన హామీ ఇచ్చారు

జనపనార ప్రత్తిపంటలకు సంబంధించినంత వరకు ఇండియా స్వయంపోషకం కావలసిన ఆవశ్యకతను గురించి నొక్కి వక్కాణిస్తూ పెక్కుమంది వక్తలు ప్రసంగించారు

ఇండియా ప్రభుత్వం ఎగుమతి విధానం మరింత స్పష్టంగా ఉండాలని పెక్కుమంది సూచించినా ప్రస్తుత పరిస్థితులలో దీర్ఘకాలిక విధానం పనికిరాదని వారు అన్నారు

అనంతరం ఇండియానుంచి ఎగుమతి అయ్యే వస్తువుల నాణ్యాన్ని పెంచవలసిన ఆవశ్యకతను గురించి పెక్కుమంది వక్తలు ప్రసంగించారు

నూనెవిత్తుల దిగుమతికి సంబంధించి నంతవరకు ఇండియాప్రభుత్వ విధానాన్ని ఇంచుమించు అందరూ బలపరిచారు

వల్ల దానిలో సాంకేతిక నిపుణుల అవసరం హెచ్చిందని కూడా అన్నారు తనక కస్టమ్సు విధానం కంట్రోలు పద్ధతులు టారిఫ్ నిబంధనలకు నిర్వచనాలు చెప్పి అమలుపరచడంలో దేశంలోని ఆఫీసులన్నిటా ఒకే విధానాలను అమలుపరుస్తూ దీక్షతతో వ్యవహరించడానికి పూనుకోవాలని కోరారు

విదేశాలనుంచి వచ్చే సరుకుల విషయంలోనే కాకుండా విదేశ ప్రయాణీకులవల్లకూడా ఆఫీసర్లు ఎంతో వినయవిధేయతలను కనబరచి, దేశానికి పేరు ప్రతిష్ఠలు తెచ్చుకోవాలని రావాలన్నారు

పాకిస్తానుతో దాదాపు రెండువేలమైళ్ల సరిహద్దు కొత్తగా ఏర్పడినందున లాంచు కస్టమ్సు శాఖ పనికూడా పెరిగిందని పేర్కొన్నారు

టారిఫ్‌బోర్డు కాలపరిమితి పొడిగింపు

ఇండియన్ టారిఫ్‌బోర్డు కాలపరిమితిని మరొక ఆరునెలలు పొడిగించారని తెలుస్తున్నట్లు న్యూఢిల్లీనుంచి ఆంధ్రపత్రిక విలేకరి వ్రాశారు ఫిస్కల్ కమిషన్ సూచించినవిధంగా టారిఫ్ కమిషన్‌ను నియమించడానికి కావలసిన శాసనాన్ని ఈ ఆరు నెలలలోనూ వీరు రూపొందించగలరని తలంచబడుతున్నది కనక ఇప్పటి టారిఫ్ బోర్డు మేనెల వరకు ఇంకా పనిచేస్తుందన్నమాట

ప్రభుత్వంరక్షణ పొందుతున్న కొన్ని పరిశ్రమలు వాటికిగల ప్రత్యేక వసతిని ఆధారంగా తీసుకొని ధరలు పెంచుతున్నవారో లేక దిగుమతుల కంట్రోల్సు వల్ల మార్కెట్‌లో ఏర్పడిన క్లిష్ట కారణంగా ధరలు పెరుగుతున్నవా అనే విషయాన్ని ఇండియన్ టారిఫ్‌బోర్డు పరిశీలించిందని దాని అధ్యక్షుడు డాక్టర్ ఎల్ పి విన్నను బొంబాయిలో ప్రెస్‌ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరికి చెప్పారు

సైకిళ్ల విషయంలో అప్పుడే దర్యాప్తు ప్రారంభమైనది కుట్టుమిషనులు, మోటారు బ్యాటరీలు సోడాయాష్ డ్రై బాటరీలను గురించి కూడా దర్యాప్తు జరుగుతుందన్నారు

గత అయిదు సంవత్సరాలుగా (1945 నుంచి) బోర్డుచేసిన కృషినిగురించి ప్రస్తావిస్తూ రక్షణకోరిన 80 పరిశ్రమలను గురించి బోర్డు పరిశీలన జరిపిందనీ వీరి సూచన ప్రకారం 38 పరిశ్రమలకు ప్రభుత్వం రక్షణ యిచ్చిందనీ వాటిలో అల్యూమినం టెక్స్‌టైల్ మిషనరీ సోడాయాష్ పరిశ్రమలు ప్రధానమైనవని అన్నారు

ఈనాడు దేశంలో 30 పరిశ్రమలు ప్రభుత్వం రక్షణ పొందుతున్నవని వివరించారు ప్రభుత్వ రక్షణ నిరాకరించబడినవాటిలో రబ్బరు సరుకులు క్లోరోఫారం లివర్ ఎక్స్‌ట్రాక్ట్సు ముఖ్యమైనవని కలవన్నారు

కంట్రోలు చేయబడిన అనేక ముఖ్యమైన సరుకుల ధరలనుకూడా ఇండియా ప్రభుత్వం కోరికపై టారిఫ్ బోర్డు నిర్ణయించిందని చెప్పారు

రక్షణ సుంకాలవల్ల కేంద్రానికి 1943-48 లో అయిదుకోట్ల 31 లక్షల 66 వేల రూపాయలు 1949-50 లో ఏడుకోట్ల 03 లక్షల రెండువేల రూపాయలు ఆదాయం వచ్చిందని తెలియజేశారు.

ఇప్పుడు రక్షణపొందుతూ ఇంకా రక్షణ కావలెనని కోరుతున్న పరిశ్రమలు మూడు కలవనీ ఆరు పరిశ్రమలు కొత్తగా రక్షణకోరుతున్నవనీ మూడు కొత్త పరిశ్రమలకు రక్షణ కలిగించడాన్ని గురించి ప్రభుత్వానికి తమ నివేదిక అందజేస్తున్నామనీ చెప్పారు

టారిఫ్‌బోర్డు భవితవ్యాన్నిగురించి ప్రస్తావిస్తూ 1950 నవంబరు రెండవతేదీనాటికి దీనికి అయిదేండ్లునిండినవనీ ఇక ముందునిషయాన్నిగురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నదని అన్నారు ఫిస్కల్ కమిషన్‌వారు శాశ్వతంగా ఒక టారిఫ్ కమిషన్ వుండాలని సూచించినసంగతిని గుర్తుచేశారు

నవంబరు ఒకటవతేదీనుంచి ఇండియాలోని టెక్స్‌టైల్ మిల్లులు వున్న కదుళ్ళకు నూటికి పదివంతులు దొడ్డుర హెచ్చుచేసి పింజు ఉత్పత్తి ఉత్పత్తికి టెక్స్‌టైల్ ఉత్పత్తికి అనుమతించడం జరిగిందని ఇండియా ప్రభుత్వం టెక్స్‌టైల్ కమిషన్ నేడొక ప్రకటనచేసింది

దిగుమతి చేయబడుతున్న పింజుత్తికి గరిష్ఠ ధరలు నిర్ణయించడం జరగదనికూడా ఇండియా ప్రభుత్వం తీర్మానించినట్లు వాణిజ్యశాఖ నేడొక ప్రకటన చేసింది

సుంకాల వసూలు సమస్యలు

ఆర్థికమంత్రి శ్రీదేశముఖ్ అభిభాషణ

న్యూఢిల్లి అక్టోబరు 21—

కస్టమ్సు కలెక్టరు సెంట్రల్ ఎక్సైజు ఆఫీసర్ల సభలో ఆర్థికమంత్రి శ్రీ సి డి దేశముఖ్ ఉపన్యసిస్తూ సుంకాల విషయంలో దేశం అంతటికీ ఒకేపద్ధతి అమలుజరపడంతోపాటు ఉద్యోగుల సమర్థతలోకూడా అభివృద్ధిని సాధించవలసి వుంటుందని పేర్కొన్నారు

కస్టమ్సు నిర్వహణకు సంబంధించిన సాంకేతిక వ్యవహార సమస్యలను గురించి చర్చించడానికి ఈ సమావేశం ఏర్పాటు జరిగింది ఇలాంటి సమావేశం జరగడానికి ఇదే ప్రథమం కూడా

సెంట్రల్ రెవెన్యూబోర్డులో కస్టమ్సుశాఖ సభ్యుడు శ్రీ కె ఆర్ సి అయ్యంగార్ ఆర్థికమంత్రికి స్వాగతంచెబుతూ కస్టమ్సు శాఖవారు యుద్ధాపూర్వం సాలీనా 45 కోట్లరూపాయలు వసూలుచేశారని, 1949-50 లో ఆ మొత్తం 124 కోట్ల రూపాయలవరకు పెరిగిందన్నారు

ఆర్థికమంత్రి ఈ సమావేశానికి ప్రారంభోత్సవంచేస్తూ యుద్ధానంతరం పరోక్షపు పన్నులు పెరిగి తరువాత కస్టమ్సుశాఖ ఎక్సైజుశాఖ కలిసి, కేంద్రం రెవిన్యూలో సగానికి పైమొత్తాన్ని వసూలు చేస్తున్నవన్నారు ఇండియాలో వివిధ రేవులలోవుండి దేశ వాణిజ్య వ్యవహారాలను కనిపెడుతూ, ఎగుమతుల దిగుమతుల కంట్రోల్సు విదేశ మారకం నిబంధనల ద్వారాను అమలు పరుస్తూ కస్టమ్సుశాఖ వ్యవహారులు, ప్రజలకు చక్కని సేవ చేస్తున్నదన్నారు

దిగుమతుల కంట్రోల్సులోగల లోపాల పవర ణకు ప్రభుత్వం నియమించిన దర్యాప్తు సంఘం సూచనలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు

యుద్ధానంతరం కస్టమ్సు నిబంధనల నిర్వహణ చాలా చిక్కులతోకూడినపనిగా పరిణామం చెందిందని, అనేక కంట్రోల్సు అమలులో వుండటం



కోట్లకొలది జనుల బాధ నివారిణి

తలనొప్పి జ్వరము పండ్లనొప్పి వొళ్ళునొప్పి కీళ్ళనొప్పి మరియు నరములనొప్పినుండి శీఘ్రనివృత్తి

బాధపడువారందరికి అనాసిన్ శీఘ్రముగాను నిశ్చయముగాను బాధను తొలగించును ఎందువలననగా అనాసిన్‌లో నొప్పినరికట్టు గుణములుకల ఫినాసిటిన్ క్వినైన్ కాఫిన్, ఎసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్ గలవు మరియు యీ మాత్రలు ప్రతియొక్కరి అందుబాటులోగల వెలకు అమ్మబడుచున్నవి అందువల్ల నేడే అనాసిన్ ను కొని రేపటి వ్యాధులను ఎదుర్కొన సిద్ధపడుడు

పాకెట్టొకటికి అణాలు రెండు

14 మాత్రల ట్యూబులయందు

50 మాత్రల సీసాలందు

2 మాత్రల పాకెట్లయందు

ఇండియాలో తయారుచేయువారు

జియోఫ్రీమానర్స్ అండ్ కంపెనీ లి. బొంబాయి కలకత్తా మద్రాసు ఢిల్లీ

వైత్‌హాల్ ఫార్మసల్ కంపెనీ న్యూయార్క్ యు యస్ ఏ వారిచ్చిన అనుమతిపై

అనాసిన్

TRADE MARK REGISTERED

బిళ్లలు

అలిండియా వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్

ఢిల్లి సభ తీర్మానం

(మన విలేకరి)

న్యూఢిల్లీ అక్టోబర్ 29—

అలిండియా వర్కింగ్ జర్నలిస్టుల సభకు వచ్చిన 71 మంది ప్రతినిధులు నేటిఉదయం ఒక అలిండియా సంస్థను ఏర్పాటుచేసుకొనడానికి తీర్మానించారు దీని పేరు ఆల్ ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్సు దీని లక్ష్యం వర్కింగ్ జర్నలిస్టుల యోగక్షేమాలను పరిరక్షించడం

ఈ సంస ట్రేడ్ యూనియన్ వలె పని చేయాలా లేక ఒక అసోసియేషన్‌గా వుండాలా అనే విషయాన్ని గురించి నిన్న నేడు విషయ నిర్ధారణసభలో తీవ్రమైన చర్చ జరిగింది

అప్పుడే ఈ సమస్యను గురించి చర్చించరాదని మద్రాసు ప్రతినిధులు కోరారు చివరకు ఈ విషయాన్ని గురించి పరిశీలించడానికి ఫెడరేషన్ నియమావళి తయారుచేయడానికి ఒక కమిటీని నియమించే అధికారం ప్రెసిడెంట్‌కు యివ్వడంద్వారా ఈ వివాద పరిష్కారం జరిగింది

వర్కింగ్ జర్నలిస్టుల సైతిక ప్రవర్తనకు సంబంధించిన నియమావళి మొదలు విర్వందంగా ప్రావిడెంట్ ఫండ్ స్కీములు అమలుజరపాలనే తీర్మానాలు జరిగినవి

గత రెండురోజులుగా జరిగిన వర్కింగ్ జర్నలిస్టుల సమావేశంలో పత్రికల-వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించినవి డజనుకుపైగా తీర్మానాలు చేయబడినవి

పత్రికా స్వాతంత్ర్యానికి ప్రభుత్వాలు కలిగిస్తున్న ఆటంకాలను ఖండిస్తూ కోర్టులు ఈ విషయంలో చెప్పిన తీర్పులకు తమ సంతోషం తెలియజేశారు

ప్రెస్ సంఘ సంఘాలలో వర్కింగ్ జర్నలిస్టులకుకూడా ప్రాతినిధ్యం వుండాలని కోరుతూ ఈ విషయంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపడానికి శ్రీ చలపతిరావుగారికి అధికారం యిచ్చారు

ఫెడరేషన్ నియమావళి చిత్తుకు వివిధ రాష్ట్రాలకు ముందుగా అందజేసి 1951 మార్చి 31 నాటికి ప్రత్యేక సభ ద్వారా దానిని ఆమోదించేయాలని అధ్యక్షులను మరొక తీర్మానం ద్వారా కోరారు ఈలోగా ఫెడరేషన్ వ్యవహారాలు నిర్వహించడానికి ఒక కమిటీ నియామకానికి అధ్యక్షులకు అధికారం ఇచ్చారు

సర్వీసులలో రక్షణలేకపోవడం, ఎక్కువ పని గంటలు తక్కువ వేతనాలు నానాటికి నిరుద్యోగం పెరగడాన్ని గురించికూడా చర్చించి సభ వారు జీతాలు స్కేల్సు ఏర్పాటు చేయాలని కోరుతూ తీర్మానించారు

వర్కింగ్ జర్నలిస్టుల సిబ్బందికి వినాశనం చేసి తగిన శాసనం చేయించడానికి కృషి జరగాలని సూచించారు

అభినందన సందేశాలు పంపించిన అమెరికా బ్రిటిష్ జర్నలిస్టుల సంఘాలకు తమ అభినందనలు తెలియజేశారు

పాకిస్తానునుంచి వచ్చిన సాహార ప్రతినిధి మిసెస్ జావరీ ఈ సభలో మాట్లాడుతూ తన సోదర జర్నలిస్టుల తరపున సందేశం అందజేశారు

ఢాకాలో ఇండియన్ జర్నలిస్టుల అరెస్టులకు నిరసన తెలియజేశారు

పౌరస్వత్వాలకు అనుగుణంగా ఆయనిక సాంప్రదాయాల ప్రకారం ఇండియన్ పీనల్ కోడ్‌ను సవరించాలని ఆదివారంనాడు దినపత్రికల ప్రచురణ విరిపివేసి వారపత్రికల అభివృద్ధిని ప్రోత్సాహించాలని నాడా సూచించారు

జర్నలిజం గౌరవప్రదమైన ప్రయోజనకరమైన వృత్తిగా వుండేటట్లు చేయడానికి కృషి జరగాలని అధ్యక్షులు శ్రీ చలపతిరావుగారు చెప్పిన తుది పలుకులతో సభ ముగిసింది వివిధ ప్రతినిధివరం వాయుకులు దర్బిసైట్ సంపాదకులు శ్రీ రామారావుగారు సభకు ఏర్పాటుచేసినవారికి తదితరులకు అభివందనాలు తెలియజేశారు హైదరాబాదు రాజాజంగ్ బహదూర్ సింగ్ అభివందనాలతో జైహింద్ నినాదాలతో సభ ముగిసింది

మైసూరులో మలేరియా పరిశోధన కేంద్రం

తక్కువ ఖర్చుతో వ్యాధి నివారణకు పరిశోధనలు

బెంగుళూరు అక్టోబర్ 29—

మైసూరులోని హసాన్ జిల్లా హేమవతి నదీ మైదానప్రాంతంలో గల సాకలేశ్‌పూర్‌లో రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ వారి సహకారంతో మలేరియా వ్యాధినిరోధన కేంద్రాన్ని స్థాపించడానికి మైసూరు ప్రభుత్వం కృషిచేస్తున్నది

మలేరియా వ్యాధిని చాలా తక్కువ ఖర్చుతో నిరోధించడానికి మలేరియా వచ్చినవారికి కుదర్చడానికి తిరిగి ఆ వ్యాధి వారికి రాకుండా చేయడానికి గల అవకాశాలను గురించి కేంద్రంలో పరిశోధనలు జరుగగలవు.

విజ్ఞానం: భారతదేశ భవితవ్యం

డాక్టర్ రామన్ ఉద్బోధ

కాన్పూర్ అక్టోబర్ 28—

డాక్టర్ సర్ సి వి రామన్ నేడు కాన్పూర్‌లో విద్యార్థులు ఇచ్చిన సన్మాన పత్రానికి జవాబు చెబుతూ ఇండియా అభివృద్ధికి విజ్ఞానం విశేషంగా తోడ్పడవలసివున్నదని దేశ భవిష్యం విజ్ఞానంపై ఆధారపడి వున్నదని అన్నారు

విజ్ఞానం కులమత తత్వాలకు భాషా భేదాలకు అతీతమైనదని దేశకాలాల పరిమితులను అధిగమించినదని దేశం అభివృద్ధికి విజ్ఞానవంతులు ప్రధానపాత్ర వహించవలసివున్నదని అన్నారు

హైదరాబాదులో ప్రాంతీయ భాషలలో విద్యాబోధ

శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారి వివరణ

తిరుచిరపల్లి అక్టోబర్ 29—

హైదరాబాద్ సంస్థాన మంతటా సెకండరీ స్కూళ్ళలో ప్రాంతీయ భాషలో విద్య గరపడం క్రమేపీ అమలుపరచబడుతున్నదని ప్రాంతీయ భాషలలో మెట్రిక్యులేషన్ పరీక్ష 1952 ఏప్రిల్‌లో తొలిసారిజరుపబడుతుందని శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు (నిజాం రెవిన్యూ విద్యాశాఖలమంత్రి) నేడు యిక్కడ ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా విలేకరితో గోష్ఠి జరుపుతూ పేర్కొన్నారు

ఆయన మద్రాసులో జరిగిన దక్షిణ భారత విద్యాశాఖామంత్రుల సమావేశంలో పాల్గొని దక్షిణాపథంలోని ముఖ్య కేంద్రాలను సందర్శిస్తూ యిక్కడకు వచ్చారు

తెలంగాణాలో కమ్యూనిస్టు ప్రమాదం గురించి శ్రీ రామకృష్ణారావుగారు ప్రస్తావించి, అక్కడ శీఘ్రగతిని పరిస్థితి చక్కబడుతున్నదని చెప్పారు

నాందేడ్‌లో 26 మంది వర్తకులపై కేసు

ఆహార ధాన్యాల వ్యాపారంలో అక్రమాలుచేసిన ఫలితం

సికిందరాబాద్, అక్టోబర్ 29—

నాందేడ్‌లో ఆహార ధాన్యాల కంట్రోల్ ఉత్తరువుకు భిన్నంగా నడచిన 26 మంది వర్తకులపై అధికారులు కేసుపెట్టారు

షావుకారు యింట దోపిడీ, ఒకరి హత్య

భోకా గ్రామంలో సాయుధులైన దుండగుల దురాగతం

నాందేడ్ అక్టోబర్ 29—

సాయుధులైన దుండగులు కొందరు గతవారం భోకాగ్రామంలోని ఒక షావుకారు యింటిపైబడి ఒకరిని హత్యచేసి ఇద్దరిని తీవ్రంగా గాయపరచి 12 000 రూపాయల విలువచేసే ఆభరణాలతో పరారైనట్లు తెలుస్తున్నది

పత్తి కంట్రోల్

ఇటీవలనే హైదరాబాద్‌కు వర్తింపబడిన పత్తి కంట్రోలు ఉత్తరువు (1950) ప్రకారం సంస్థానము మొత్తంపైన ప్రెస్సులు యివ్వవలసిన అధికారం హైదరాబాద్ టెక్స్‌టైల్ కమిషనర్ వశం చేయబడినట్లు నేడు యిక్కడ అధికార రీత్యా తెలియ వచ్చింది

చిత్తూరు జిల్లాకు మరి రెండు రోడ్లు

శ్రీ భక్తవత్సలంచే జిల్లాబోర్డు కృషిప్రశంస

మద్రాసు అక్టోబర్ 30—

చిత్తూరు జిల్లాబోర్డు 36 000 రూపాయల వ్యయంపై నిర్మించిన తిరువలంగాడు—ఆర్కోణం, తిరువలంగాడు—ప్రాతాయిపెరంబదూర్ రోడ్లకు మంత్రి శ్రీ ఎమ్ భక్తవత్సలం నిన్న ప్రారంభోత్సవం చేశారు తిరువలంగాడులోని నటరాజాలయం వద్ద జరిగిన ఈ పుత్సవానికి చెంగల్పట్టు జిల్లాబోర్డు అధ్యక్షుడు శ్రీ వి ఎమ్ రామస్వామి మొదలియార్, ఉత్తర ఆర్కాట్ జిల్లా బోర్డు అధ్యక్షుడు శ్రీ ఎమ్ రామచంద్రా రెడ్డి ప్రభృతులు హాజరైనారు చిత్తూరు జిల్లాబోర్డు అధ్యక్షుడు శ్రీ ఎన్ పి వెంగళ్వరాయ నాయుడు మంత్రి మున్నగువారికి స్వాగతం చెప్పారు

శ్రీ భక్తవత్సలం కొత్తరోడ్లను రాకపోకలకు తెరుస్తూ రహదారి సౌకర్యాభివృద్ధికి చిత్తూరు జిల్లాబోర్డు చేసిన కృషిని ప్రశంసించారు

ఆ రెండురోడ్లు చిత్తూరు చెంగల్పట్టు జిల్లాలను చిత్తూరు ఉత్తర ఆర్కాట్ జిల్లాలను కలుపును

ప్రెసిడెంట్ ప్రసాద్

కలకత్తాకు ఆగమనం

కలకత్తా అక్టోబర్ 29—

ఇండియా ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ తన అస్సాం పర్యటనను ముగించుకొని నేటి సాయంత్రం 5 గంటలకు డమ్ డమ్ విమానాశ్రయానికి వచ్చారు

విమానాశ్రయంలో ప్రెసిడెంట్ ప్రసాద్‌కు గవర్నర్ డాక్టర్ కట్జూ ముఖ్యమంత్రి డాక్టర్ రాయ్ తదితర మంత్రులు పెక్కుమంది ఉన్నత ప్రముఖులు ప్రభుత్వ సైనికోద్యోగులు స్వాగతం ఇచ్చారు పశ్చిమ బెంగాలు సాయుధ పోలీసులు సైనిక వందనాన్ని విమానాశ్రయంలో ప్రెసిడెంట్ స్వీకరించారు

విమానాశ్రయం నుంచి ప్రెసిడెంట్ ప్రసాద్ ప్రభుత్వ భవనానికి వెళుతూ ఉండగా దోవకు ఇరుప్రక్కలా ప్రజలు గుమిగూడి వాద్యధ్వానాలు చేశారు

ఇక్కడ ఉండే మూడురోజులలోను ప్రెసిడెంట్ ప్రసాద్ తెరపిలేకుండా వివిధ కార్యక్రమాలలో పాల్గొన నున్నారు

దుబురాలియా ఆర్తరక్షణ కేంద్రం సందర్శన

కలకత్తా అక్టోబర్ 31—

ప్రెసిడెంట్ రాజేంద్రప్రసాద్ గవర్నర్ కైలాస నాథ్ కట్జూగారితోసహా ఇక్కడికి 60 మైళ్ళదూరంలో వున్న దుబురాలియా రాణాఘాట్ ఆర్తరక్షణ కేంద్రాలను సందర్శించబడడానికి నేటిఉదయమే ప్రత్యేక రైలులో వెళ్ళారు ఆయన సాయంత్రానికి కలకత్తాకు తిరిగి వస్తారు.

రేడియో

(బుధవారం, నవంబరు 1)

విజయవాడ

357 1 మీటర్లలో ఉదయం 6 55 ప్రాతఃస్మరణం 7-0 తెలుగున వార్తలు; 7-15 అనంతలక్ష్మి శఠగోపన్(రికార్డులు); 7-30 కర్రా ఉమామహేశ్వరరావు 8-0 ఆంగ్లమునవార్తలు; 8-15 గీతావళి వి ఎవాభిరామశర్మ

మధ్యాహ్నం 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం 1-0 చిత్రవాణి (రికార్డులు) 1-30 ఆంగ్లమునవార్తలు 1-40 హిందీలో వార్తలు; 1-50 తెలుగున వార్తలు; 2 0 విలయ విద్యాంసులు (వేణువు); 2 15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 4-0 ప్రాథమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం

సాయంత్రం 5-30 వి వీరభద్రరావు (వీణ); 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు, వాతావరణం; 6-20 భావగీతాలు వి పట్టాభిరామశర్మ 6-30 "గ్రామస్థుల కార్యక్రమం ప్రజారోగ్యము మురికిపీరు — పరిశుభ్రత — ప్రసంగం కాగితపు పడవ—గేయము విశేషాలేమిటి? ప్రకటనలు ధరలు, వాతావరణం 7-0 తెలుగున వార్తలు; 7-15 "గ్రామస్థుల కార్యక్రమం; గుణనిధి ఉపాఖ్యానము (కాశీఖండము) —పురాణకాలక్షేపము 7-30 లయబాను 7-4 పుస్తకపరిచయము —ప్రసంగము వి రామచంద్రరావు 8-0 కర్రా ఉమామహేశ్వరరావు (గాత్ర పాట) 8-30 వి వీరభద్రరావు (వీణ) 9-0 ఆంగ్లమునవార్తలు 9 15 ఆధ్యాత్మరామాయణం, సుగ్రీవమైత్రి షట్పదము-నిలయవిద్వాంసులు, 9-30 ప్రసార సమాప్తి

మద్రాసు

(ఎ)

211 3, 31 28 మీటర్లలో ఉదయం 7-0 స్వాగతం, 7-20 కొత్తూర్ అలిమేలుమంగమ్మ, (వీణ) 8-0 ఆంగ్లమున వార్తలు

211 3 41 32 మిటర్లలో మధ్యాహ్నం 1-30 ఆంగ్లమున వార్తలు; 1-40 హిందీలో వార్తలు, 1-50 ఫిలింసంగీతం (రికార్డులు); 2 10 మద్రాసు బి వలె, 4-30 పాశ్చాత్యసంగీతం(రికార్డులు)

411 3 48 30 మిటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు 270 3 మీటర్లలో 5-30 బందేఖాన్ (సారంగి), 6-0 ఆంగ్లమున వార్తలు 6-10 స్థానిక ప్రకటనలు వాతావరణం; వాణిజ్య వార్తలు (ఆంగమున), 6-20 సుందరి తెంగాత్రపాట); 7-0 గీతమంజరి (రికార్డులు 7-30 జంత్రసమ్మేళనము త్యాగరాజ ప్రహ్లాద భక్తవిజయం కీర్తనలు 8-0 కోటీశ్వరయ్యర్ కృతులు అనంతలక్ష్మి నాగరాజన్; 8-30 ఎల మూర్ కె వెంకటరామన్; 9-0 ఆంగ్లమున వార్తలు 9 10 మద్రాసు బి వలె 10 30 ప్రసార సమాప్తి

(బి)

270 3 41 32 మిటర్లలో ఉదయం 7-0 తెలుగున వార్తలు 7-15 కలక్కాడ్ రామనారాయణయ్యర్ (రికార్డులు); 7-30 మద్రాసు ఎ వలె

270 3 31 28 మీటర్లలో మధ్యాహ్నం 12-0 కార్మికుల కార్యక్రమం, 12-30 మాధ్యమిక పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం; 1-0 గీతమాలి (రికార్డులు); 1-30 మద్రాసు ఎ వలె 1-40 ఫిలిం సంగీతం (రికార్డులు) 1-50 తెలుగున వార్తలు 2-0 నిలయ విద్వాంసులు (గోటు వాద్యము) 2-15 ఉన్నత పాఠశాలా విద్యార్థుల కార్యక్రమం 4-0 ప్రాథమిక పాఠశాలావిద్యార్థుల కార్యక్రమం, 4-30 మద్రాస్ ఎ వలె

270 3, 60 98 మిటర్లలో సాయంత్రం 6-0 నుండి 7-0 వరకు 60 98 మీటర్లలో 5-30 మద్రాసు ఎ వలె, 6-20 సాయం సంగీతం (రికార్డులు) 6-30 'గ్రామస్థుల కార్యక్రమం' ప్రజారోగ్యము మురికిపీరు — పరిశుభ్రత — ప్రసంగము కాగితపు పడవ—గేయము విశేషాలేమిటి? ప్రకటనలు ధరలు, వాతావరణం: 7-0 తెలుగున వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం గుణనిధి ఉపాఖ్యానము (కాశీఖండము —పురాణకాలక్షేపము, 7-30 మద్రాసు ఎ వలె, 7-45 వర్తమాన భాషా రచనా చాతుర్యము— ప్రసంగము, గవని వెంకటకృష్ణరావు, 8-0 కవితాపఠనము—భారవి జీవితవిశేష వర్ణనాత్మక రూపకము 8-30 మద్రాసు ఎ వలె 9 30 వి విరంరావు (వేణువు); 10-0 కార్తీక సంగీతము (రికార్డులు); 10-30 ప్రసార సమాప్తి

హైద్రాబాద్

411 0 మీటర్లలో; ఉదయం 6-15 ప్రాతఃస్మరణ; (రికార్డులు); 7-0 తెలుగున వార్తలు, 7-15 ఎమ్ ఎస్ మహదేవన్ 7-30 ఎమ్ ఎస్ సుబ్బులక్ష్మి(రికార్డులు); 8-0 ఆంగ్లమునవార్తలు; 8-15 నిషర్ అహ్మద్ ఖాన్ (సుబహ్‌కా ఏక్ రాగ్) 8 45 సుశీలా కుండే (గీత్, భజన్) 9-0 ఉర్దూలో వార్తలు

మధ్యాహ్నం 12-30 (రికార్డులు); 12 50 మహారాష్ట్రమున వార్తలు 1-0 (రికార్డులు) 1-10 (రికార్డులు); 1-30 ఆంగ్లమున వార్తలు, 1-40 భావగీతాలు (రికార్డులు); 1-50 తెలుగున వార్తలు

సాయంత్రం 5-30 బచ్చోంకా ప్రోగ్రాం, 6-0 ఆంగ్లమున వార్తలు; 6-10 స్థానిక ప్రకటనలు 6-20 నిషర్ అహమ్మద్‌ఖాన్(మాల్కౌన్స్) 6 30 సుశీలా కుండే (గీత్), 6-45 గ్రామసీమ పరివర్తన —కథానిక రచన; బి కృష్ణారావు వేణువు (రికార్డులు); 7-0 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ యింకీ, బావుల పనిపాట్లు— సంగీతరూపకం విశేషాలు మార్కెట్ ధరలు వాతావరణం; 7-45 కన్నడమున వార్తలు; 8-0 ఉర్దూలో వార్తలు; 8 30 నిషర్ అహమ్మద్‌ఖాన్ (ఖ్యాల్ మాల్కౌన్స్); 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 హిందీలో వార్తలు; 9 30 (శ్రోతల కోరికలు (రికార్డులు) 10-30 ప్రసార సమాప్తి

కృష్ణానది నీటిమట్టం

విజయవాడ అక్టోబరు 28 —

నేటి వుదయం 8 గంటలకు కృష్ణానది ఆనకట్టపై నీటి మట్టం ఆరు అంగుళాలు వున్నది ఇది 3 17 అడుగులకు తగ్గ వచ్చుని అంచనా వేయబడుతున్నది



సప్లయిలలో ఏదైనా అంతరాయమున్నయెడల, జనరల్ రేడియో అండ్ అప్లయన్సెస్ లిమిటెడ్ 1/18 మౌంటురోడ్డు మద్రాసు వారి సహాయము కోరుడు

రూ. 1,000 సంపాదించండి!

మనాయాసంగా ఆర్జించినచో మీరు రూపాయలు పొంద గలుగుతారు నేడే ఈ విలాసానికి వ్రాయండి—

CALICO SILK CO Post Box 106, CALCUTTA-1.

30 సంవత్సరములుగ ఖ్యాతి పొందినది.

స్టేషనరీ వ్యాపారస్థులు అందరివద్ద దొరుకును.

అన్ని రకాల కుట్టుమిషన్‌లకు తగినసామాను ఎన్ను టైలరింగ్ కత్తెరలున్ను మావద్ద దొరుకును



ఎస్ జాఫర్ ఆలీ అండ్ కంపెనీ

(ప్రభాత్ టాకీసు ప్రక్కన)

98 బ్రాడ్వే :: మద్రాసు

అద్భుతమైన కానుక

మీరు వంద సంవత్సరాలు నిజంగా జీవించాలని వుంటే యీ అద్భుతమైన పుస్తకాన్ని చదవండి ఈ నాటి పుస్తకాలలోకెల్ల శ్రేష్ఠమైనది. ఉచిత కాపీకై వ్రాయండి హిందీ మూడు రోజులలో నేర్చు కొనుట కుపయోగించు "సెల్ఫ్-హిందీ-టీచరు కూడా లభించును ధర 2-8-0

మీరు మూడు రోజుల్లో గుజరాతీ బెంగాలీ హిందీ మాటాడను వ్రాయను చదువను నేర్చుకోవాలంటే వెంటనే మా సెల్ఫ్-హిందీ టీచరు పుస్తకానికి వ్రాయండి అది చాలా సులభమార్గము బోధించును

INDIAN BOOK DEPOT (A.P.M.) Putlighar, Amritsar



డజెన్ పుస్తకము

అనేక రకాల ఎంబ్రాయిడరీ నమూనాలు కలవు ధర రూ 3 0 0 పోస్టేజి 0 7-0 ఎంబ్రాయిడరీ మిషను రూ 8-0 పోస్టేజి 0-14-0 ఇంగ్లీషులో వ్రాయండి

DEEN BROTHERS ALIGARH-17

"చక్కెర ధరలపై కంట్రోల్ న్యాయమే": మద్రాసు ముఖ్యమంత్రి ప్రసంగం

స్వయం సమృద్ధి సాధనకు ఉత్పత్తిలో అధునికపద్ధతులను అవలంబించాలని ఉద్బోధ

చెన్నపురి, అక్టోబర్ 29—

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి. యస్ కుమారస్వామి రాజాగారు చెరుకు ఉత్పత్తిదార్ల సంఘం సప్తమ వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ ఆహార ధాన్యాలను పండించే రైతుకు ముష్టే ప్రతిఫలంపై కంట్రోల్స్ అమలులో వుండగా, చెరుకుపంట పండించేవారిపై సైతం అదే విధమైన కంట్రోలు, అజమాయిషీ అమలు జరగరాదని చెప్పడానికి తగు అవకాశంలేదని నొక్కి వక్కాణించారు

ఇటీవల బెల్లం ధర ఎంత విపరీతంగా పెరిగి పోయిందో తమ కందరకు తెలిసిన విషయమే నని వీటి ధరలను ఈ విధంగా పెరిగి పోనివ్వడం ఇతర ఆహార పదార్థాల ధరలపై కంట్రోల్ అమలులో ఉండటం చాలా అన్యాయమని ఆయన వివరించారు

ప్రస్తుత పరిస్థితులలో నిత్య జీవితావసరాలకు సంబంధించిన వస్తువులపై కంట్రోల్సు అమలులో ఉండక పోవడం సంఘ శ్రేయస్సుకు విరుద్ధమని శ్రీ కుమారస్వామిరాజా గారు హెచ్చరించారు

జీవనవ్యయ ప్రమాణం పెరగకుండా ఆర్థిక వ్యవస్థ భగ్నం కాకుండా చూడడంలో ప్రభుత్వం బాధ్యత అపారమని శ్రీ కుమారస్వామిరాజాగారు తన ప్రసంగంలో నొక్కివక్కాణించారు ఈ సందర్భంలో ప్రభుత్వం తన బాధ్యతను గుర్తించి నందువల్లనే ప్రభుత్వం పెక్కు నిత్యజీవితావసర వస్తువుల ధరవరలపై కంట్రోల్సును విధించి అమలు జరుపుతున్నదని ఆయన అన్నారు

మద్రాసురాష్ట్రంలో చెరుకు ఉత్పత్తిదార్లసంఘం సప్తమ వార్షికసమావేశం నేటి ఉదయం తొమ్మిది గంటలకు శ్రీ టి ఎస్ వెంకట్రామన్ అధ్యక్షతను ప్రారంభమైంది దీనిని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ పి ఎస్ కుమారస్వామిరాజాగారు ప్రారంభించారు

ఆయన తన ప్రారంభోపన్యాసంలో, మనదేశ జీవితంలో, రాష్ట్రం ఆర్థికవ్యవస్థలో పంచదార పరిశ్రమ ప్రాధాన్యాన్నివరించి అత్యంత ఆధునిక మైన పద్ధతులలో చెరుకును పండించడానికి ప్రయత్నించవలసిన అవసరాన్ని గురించి కూడా నొక్కి వక్కాణించారు.

పంచదార పరిశ్రమ అభివృద్ధికి వైజ్ఞానిక పరిశోధనలు జరిగి ఇక్కడి వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన కొత్త చెరుకు రకాలను సూచించడానికి ప్రయత్నించాలని ఆయన సూచించారు

పంచదార ధరల నిర్ణయాన్నిగురించి ప్రస్తావించి నిత్యజీవితంలో వాడకాన్నిబట్టి అందరికీ అందుబాటులో ఉండేటట్లు ధరలను నిర్ణయించాలని ఆయన అన్నారు

ధాన్యం వగైరా ఇతర ఆహారా లన్నింటి ధరలకు కంట్రోలు ఉండగా పంచదార బెల్లం వంటి వస్తువుల ధరలకు కంట్రోలు లేకుండా పెరిగిపోనివ్వడం అన్యాయమని ఆయన అన్నారు

పరిస్థితిని చక్కబరచడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న చర్యలను వివరించి, నిర్మాణాత్మకమైన విమర్శలను ప్రభుత్వం ఎప్పుడూ ఆహ్వానిస్తుందని ఆయన అన్నారు

అధ్యక్షుడు శ్రీ టి ఎస్ వెంకట్రామన్ ఉపన్యసిస్తూ ఎంత రక్షణ కల్పించినా పంచదార పరిశ్రమ సక్రమంగా అభివృద్ధి చెందజాలనందుకు తన అసంతృప్తిని వెల్లడించారు

చెరుకు ఉత్పత్తిదారులే పంచదార మిల్లులను స్థాపించాలని. ఎక్కువ వేడిప్రదేశాలైన మద్రాసు బొంబాయి రాష్ట్రాలలో చెరుకును చౌకగా, పుష్కలంగా పండించవచ్చునని, ప్రజలు, ప్రభుత్వం చక్కెర పరిశ్రమకు విశేష ప్రోత్సాహం కలిగించాలని ఆయన అన్నారు.

పంచదార బెల్లం ధరవరలను గురించి ప్రస్తావించి బెల్లంపై కంట్రోల్ ఉండడం చాలా అవసరమని తాను అభిప్రాయ పడుతున్నానని అన్నారు చౌకగా అధికోత్పత్తి సాగించడానికి వీలుగా చెరుకుపంటదారులు పంచదార పారిశ్రామికుల పట్ల ఉదారంగా ప్రవర్తించ వలసిందని ప్రజలూ ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు

ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసానికి పూర్వం ఆహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ ఇ వి సుందరరెడ్డి గారు సభ్యులందరికి స్వాగతం ఇస్తూ రైతులు ప్రభుత్వం సహకారంతో పంచదార మిల్లులవారు ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించడం సాధ్యమని ఆయన అన్నారు చెరుకుపంట పరిశోధన కృషిని ఇతోధికంగా సాగించవలసిన ఆవశ్యకతను గురించి ఆయననొక్కి వక్కాణించారు

అధికోత్పత్తిని సాగించడంకోసం ప్రభుత్వం చూపిన సౌకర్యాలను పంచదార పారిశ్రామికులు సవ్యంగా వినియోగించుకోలేదని. పైగా రైతులు చెరుకు సరఫరా చేయలేదని అన్యాయంగా రైతులపై ఫిర్యాదు చేశారని ఆయన అన్నారు

శ్రీ యన్ నాగన్న గౌడు ప్రసంగిస్తూ బెల్లం ధరలను వర్తకులే అన్యాయంగా పెంచివేశారని అన్నారు ఈ సందర్భంలో మూసల తరుణం లోనే ఈ చెరుకు ధరలను ప్రభుత్వం నిర్ణయిస్తే చివరకు తమకు ఎంతవచ్చేదీ రైతులకు ముందుగానే తెలియగలదని అన్నారు

శ్రీ ఆర్. దేవరాజరెడ్డి. షెరీఫ్. తిమ్మారెడ్డి, డాక్టర్ కె. సుబ్బరాజుగార్లు ప్రసంగించారు

మధ్యాహ్నం సమావేశంలో బెల్లం ఉత్పత్తి ధరలపై కంట్రోల్సును అమలుజరుపవలెనని ఒకసారి అమలుజరుపదలచినయెడల మొన్న నిర్ణయించిన ధరలను ఉత్పత్తి వ్యయం దృష్ట్యా పునర్నిర్ణయించవలసిందని ఈ సభవారు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు

నవంబర్ నెలాఖరునాటికి పంచదార మిల్లులవారు రైతులతో ముందుగా కంట్రాక్టు కుదుర్చుకోవాలని, ఖాకం కేంద్రాలను ఏర్పరచవలసిందని రైతులు అమ్మే బెల్లంపై అమ్మకంపన్ను వసూలు చేయవలదని. దేశావళీ పంచదారకు గరిష్ఠ ధరను నిర్ణయించవలసిందని. అది బెల్లం టోకు ధరకన్న కనీసం నాలుగు రూపాయలు ఎక్కువ ఉండాలని సూచిస్తూ తీర్మానించారు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాధికారులదగ్గరకి రాయబారం వెళ్లడానికి శ్రీ టి యస్ వెంకట్రామన్, ఆర్ నాగన్న గౌడ్, ఇ వి సుందరరెడ్డి ఆర్, దేవరాజరెడ్డి పి, యస్ రామచంద్ర అయ్యర్, కె. సుబ్బరాజు, పళనికుమారు పిళ్లె గార్లతో ఒక సంఘం నియమించబడింది

1950-51 సంవత్సరానికి చెరుకుధర టన్ను 52-4-0 నిర్ణయించబడాలని ఈ సభవారు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు

చెరుకు రైతులకు ఫ్యాక్టరీలచే కొంత పంచదారను ఇప్పించవలసిందని కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ తీర్మానించారు.

ఈ తీర్మానాలను ప్రభుత్వానికి వివరించడం కోసం రేపు సోమవారంనాడు తాము ముఖ్యమంత్రిని కలుసుకుంటున్నామని శ్రీ సుందరరెడ్డిగారు ప్రకటించారు ఆయన వందన సమర్పణతో సభ ముగిసింది

పాకిస్థాన్ అపరాలు

ఇండియాకు రవాణా అవుతుండగా నిలుపుదల

లాహోర్, అక్టోబర్ 28—

80 వాగనులమీద ఇండియాకు పంపించబడుతున్న 16 వేల బస్తాల అపరాలు వాఘా సరిహద్దులలో నిలిపివేయబడినట్లు విశ్వసనీయంగా తెలియవచ్చింది.

సెప్టెంబరు 30 వ తేదీతో రద్దుఅయిన ఇండో-పాకిస్థాన్ వాణిజ్య ఒడంబడిక ప్రకారం పాకిస్థాన్ వర్తకులు ఎగుమతిచేయగలమని వాగ్దానం చేసిన 60 వేల బస్తాల అపరాలలోను ఇవొక భాగమని చెప్పబడుతున్నది

గత నెలలో పంజాబులో వరదలు సంభవించడంవల్ల ఇండో-పాక్ వ్యాపారస్తులు చేసుకున్న కంట్రాక్టుల ప్రకారం సప్లయి జరగడానికి అవకాశాలు లేకపోయినవని తెలుస్తున్నది

పంజాబు ముస్లిం వ్యాపారస్తుల ఫెడరేషన్ కార్యదర్శి మిస్టర్ ఎమ్ కె మీర్ చేసినప్రకటనను బట్టి పాకిస్థాన్ వర్తకులు కొంత బయానాకూడా తీసుకొని వున్నందున అనుకున్న ప్రకారం సప్లయి జరగడానికిగాను ఇండియాకు అపరాల ఎగుమతిపై గలనిషేధాలను కొంతవరకు సడలించడం జరిగిందని. అయితే ఇండియావర్తకులు తమ ప్రభుత్వంద్వారా తగిన పర్మిట్లుపొంది, సరకును తీసుకొనలేకుండా వున్నారని తెలుస్తున్నది

గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షుడు రాజీనామా చేసినాడా?

(మన విలేకరి)

గుంటూరు అక్టోబర్ 28—

గుంటూరు జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ నల్లూరి రాజయ్య చౌదరిగారు తమ అధ్యక్షపదవికి రాజీనామా చేశారని త్వరలోనే జిల్లాబోర్డు కాంగ్రెస్ పార్టీ సమావేశమై మరొకరిని ఎన్నుకొనగలదని తెలుస్తున్నది

నలుగురు వర్తకుల అరెస్టు

(మన విలేకరి)

గుంటూరు అక్టోబర్ 29—

గుంటూరు పట్టణంలోని బట్టల వర్తకుడు పఠాన్ ఖాన్ను పాతులూరులో బట్టల వర్తకుడు గ్రంధి ఆంజనేయులను బ్లాక్ మార్కెట్ విక్రయాలకు సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీ సి సుందరం గారు సబ్ఇన్స్పెక్టర్ శ్రీ వి రాజశేఖరరెడ్డిగారు అరెస్టు చేశారు వారివద్ద 880 గజాల బట్ట స్వాధీనం చేసుకోబడింది

ఈ అధికారులు పేపుకుపల్లిగ్రామ కాపురస్తుడు బి ఆంజనేయులును. అతని తండ్రి కృష్ణయ్యను సిమెంటు బ్లాక్ మార్కెట్ ధరకు అమ్మిన ఆరోపణపై అరెస్టు చేశారు

శ్రీ మాజేటి గురవయ్యగారి మరణం

దాత, వర్తకప్రముఖుడు శ్రీ మాజేటి గురవయ్యగారు నిన్న సాయంత్రం బ్రాడీపేటలోని తన స్వగృహంలో దివంగతులైనారు ఈయన బ్రాడీపేటలో నూతనంగా నిర్మింపబడ్డ హైస్కూలుకు 50,000 రూపాయలు విరాళమిచ్చారు ఈయన మృతికి సంతాపసూచకంగా బ్రాడీపేటలోని దుకాణాలను మూసివేశారు

విజయవాడ మునిసిపల్ వ్యవహారాలు

చైర్మన్ ప్రకటన

విజయవాడ అక్టోబర్ 28—

విజయవాడ మునిసిపల్ చైర్మన్ డాక్టర్ టి వి యస్ చలపతిరావుగారు యిలా వ్రాస్తున్నారు:—

"విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ను రద్దు చెయ్యవలసిందని కోరడానికి కొందరు కౌన్సిలర్లు మద్రాసుప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్లినట్లు కొన్ని పత్రికలలో ప్రచురింపబడ్డది ఈ వార్త విజయవాడ మునిసిపాలిటీ రాజకీయాలను మొదటి నుంచి ఎరిగివున్న వారికెవ్వరికి ఆశ్చర్యం కలిగించదు ఇండియా రిపబ్లిక్లో ప్రజాప్రతినిధులచే ఎన్నుకోబడ్డ సంస్థను రద్దుచెయ్యవలసిందని కోరిన వారి మనస్తత్వం ఎటువంటిదో సులభంగానే ఊహించుకోవచ్చు

"ఇప్పటి కౌన్సిల్ ఎన్నుకోబడి సరిగా మూడేళ్లు అయింది మద్రాసుకు రాయబారం వెళ్లినమిత్రులు లోగడ కూడా ఒకసారి యిటువంటి పనేచేశారు గత ఎన్నికలలో పోటీ చెయ్యడానికి పీపుల్స్ కాంగ్రెస్ వర్కర్ల పార్టీ అనే పేరుతో కాంగ్రెస్ అధికారసభ్యులకు పోటీగా అభ్యర్థులను నిలబెట్టారు అందువల్ల ఎనిమిదిమంది కమ్యూనిస్టులు అభ్యర్థులుగా ఎన్నుకోబడ్డారు.

"మరొకవిధంగా అయితే వారు ఎన్నుకోబడ్డం సంభవమయ్యేది కాదు ఇంత జరిగినప్పటికీ అత్యధికసంఖ్యాకులు కాంగ్రెస్వారే ఎన్నుకోబడ్డారు వారిలో ఒకరు చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు నాటినుంచి రాజకీయపార్టీ భేదాలకు ముఠాతత్వాలకు ప్రాధాన్య మివ్వకుండా ప్రజాశ్రేయస్సుకే కౌన్సిల్ కృషిచేస్తూ వచ్చింది ఇంతవరకు కౌన్సిల్ చేసిన తీర్మానాలలో చాలా వరకు ఏకగ్రీవంగా ఆమోదింపబడ్డవే 700 ఇళ్లకు కుళాయి సౌకర్యం కలుగజెయ్యబడింది నీటి సరఫరా, డ్రెయినేజి సదుపాయాలను గురించి సమగ్ర పరిశీలన జరపడానికి ప్రత్యేకంగా ఒకసబ్ డివిజన్ ఏర్పాటుచెయ్యబడింది. పట్టణంలోని ముఖ్యమైన రోడ్లు సిమెంటు కాంక్రీటు చెయ్యడానికి త్రివర్ష ప్రణాళిక చురుకుగా యోజించబడుతున్నది విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ ప్రజాభిమానాన్ని చూరగొంటున్నది

చీరాల బజారులో చోరీ

మూడు దుకాణాల తలుపులు పగులగొట్టి కొంత రొక్కం, వస్తువుల అపహరణ

చీరాల, అక్టోబర్ 28—

పేరాల మునిసిపల్ పార్కుకు ఎదురుగావున్న బారు కొట్లలో దుర్గా మోటారుస్టోర్సు శ్రీ సాయిబాబా ఫాన్సీమార్టు కరాచీషాపుల తలుపులను ఎవరోపగులగొట్టిలోన ప్రవేశించి కొంత రొక్కం కొన్ని గడియారాలు తదితర సామానులు మొత్తం రు 1,668/-లు విలువగలవి 22 వ తేదీ రాత్రి తస్కరించినట్లు దుకాణదార్లు స్థానిక పోలీసువారికి రిపోర్టు యిచ్చారు స్టూవర్టుపేట మెంటులో అనుమానంమీద 14 యిండ్లను పోలీసులు సోదా చేశారు ఆయిదు యిండ్లలో యితర నేరాలకు సంబంధించిన ఆస్తులను కొన్నింటిని పోలీసువారు పట్టుకొన్నట్లు తెలియుచున్నది కేసు దర్యాప్తు జరుగుతున్నది

ఇక్కడికి 35 మైళ్ల దూరంలో గల నాగండ్ల గ్రామంలో ఒక ఎరువు భూమిలో పైరుచేసిన 41 గంజా మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకొని భూమి యజమాని గొడవర్తి కోటయ్యను అరెస్టుచేసి జామీనుమీద విడుదల చేశారు

రాకడ: పోకడ

మద్రాసు అక్టోబర్ 21—

మాజీ రాష్ట్రపతి డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు కాశీ ఎల్లుండికి మంత్రి మిస్టర్ కె ఎల్ పి రోషన్ ఎక్స్ప్రెస్ కలకత్తాకు బయలుదేరి వెళ్లారు

మంత్రి శ్రీ ఎమ్ భక్తవత్సలం ఈరాత్రి ఏలూరుకు పయనమై వెళ్లారు.

"పల్లెలలో ఇన్ఫార్మల్ రేషనింగ్ రద్దు ఇంతలో ఆచరణసాధ్యం కాదు"

—డిప్యూటీమంత్రి తిరుమలరావుగారి సూచన

మద్రాసు, అక్టోబర్ 30—

గ్రామాలలో అనధికారరీత్యా అమలుజరుపు తున్న రేషనింగ్ను ప్రస్తుతం రద్దుచేయడం అసాధ్యంకాదని కేంద్ర ఆహారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు శనివారంనాడు సమావేశమైన రాష్ట్ర ఆహార సలహా సంఘానికి తెలియజేశారని తెలుస్తున్నది

ఆయన మంగళవారం బయలుదేరి న్యూఢిల్లీ వెడుతున్నారు

మద్రాసు మహాజనసభలో నిన్న సాయంకాలం జరిగిన బహిరంగసభలో శ్రీ తిరుమలరావుగారు ఉపన్యసిస్తూ నవంబర్ నెలకు చెన్నరాష్ట్రానికి కేంద్రం 50 వేల టన్నులు కేటాయించిందని తెలియజేశారు దీనిలో 25 వేల టన్నుల బియ్యం, 13 వేల టన్నుల గోధుమలు, 12 వేల టన్నుల ఇతర ఆహారధాన్యాలు కలవన్నారు.

విదేశాలనుంచి ఇండియా ప్రభుత్వం దిగుమతి చేసిన 25 లక్షల టన్నుల ధాన్యాదులలోనూ మూడవవంతు (ఏడు లక్షల టన్నులు) దక్షిణాదికి కేటాయించబడినవన్నారు.

విదేశాల నౌకలు పసిఫిక్ ప్రాంతపు హస్తవిడిలో వుండటంవల్ల త్వరగా ఆహారధాన్యాల దిగుమతికి కొన్ని చిక్కులు కలవని అయినప్పటికి సప్లయిలను త్వరితం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ప్రకటించారు

దీనికితోడు వరదలు భూకంపాలవంటి ప్రమాదాలు కూడా మనకు చిక్కులు కలిగిస్తున్నవని తన విదారం తెలియజేశారు

ఆహార సమస్యా పరిష్కారానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు శక్తికొలది పనిచేస్తున్నవని కూడా వివరించారు

ఢిల్లీ సప్లయిచేసిన ధాన్యాలు

న్యూఢిల్లీ అక్టోబర్ 29—

అక్టోబర్ 22 వ తేదీతో అంతరించిన వారం రోజులలోనూ కేంద్ర ఆహారశాఖ లక్ష తొమ్మిది వేల టన్నులను తరుగు ప్రాంతాలకు సప్లయిచేసిందని నేడిక్కడ తెలియవచ్చింది వీటిలో మద్రాసుకు 21½ వేలటన్నులు, బొంబాయికి 30,650టన్నులు, బిహార్కు 8 850 టన్నులు. కేరళకు 8,200 టన్నులు అందినవి

"బీహారును కరువు ప్రాంతంగా ప్రకటించాలి"

పాట్నా బహిరంగసభలో తీర్మానం

ఢిల్లీకి డాక్టర్ లోహియా హెచ్చరిక

పాట్నా, అక్టోబర్ 29—

నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన బ్రహ్మాండమైన బహిరంగ సభలో సోషలిస్టు నాయకుడు డాక్టర్రామమనోహర లోహియా ఉపన్యసిస్తూ లాయడ్ అర్. (ప్రొఫెసర్ ఇన్స్టెన్ తమ పలుకుబడిని ఉపయోగించి ఇండియాకు వెంటనే ధాన్యాలు సప్లయి చేయించి, బీహారు, కొచ్చిన్, తిరువాన్కూర్ ప్రాంతాలవారు కరువుపాలపడకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు ప్రపంచం మొత్తం మీద తరుగు ప్రాంతాలకు ఆహారం సప్లయికిగాను కేంద్ర ఆహార నిధిని ఏర్పాటు చేయాలని ఇండియా మిత్రరాజ్య సమితికి విజ్ఞప్తి చేయాలని కూడా సూచించారు

ప్రజలు కరువువల్ల వందలకొలదిగా మరణించడం జరిగితే సోషలిస్టుపార్టీ హాండ్ కిసాన్ పంచాయత్కూడా నేటి ప్రభుత్వాన్ని తొలగించడానికి వచ్చే ఎన్నికలవరకు వేచివుండక అహింసాయుతంగా సత్యాగ్రహాన్ని ప్రారంభించగలదని కూడా ప్రకటించారు

ప్రస్తుతం అధికారంలో కల కాంగ్రెసు నాయకుల గత పర్యాయం జైళ్ళనుంచి వచ్చిన వెంటనే 1943 లో బెంగాల్ కరువులో ప్రజలు మలమల మాడి చావకుండా తమ ప్రాణాలు కాపాడుకొనడానికిగాను అధిక లాభార్జనపరులు దొంగ వ్యాపారులు, గాదెలను లూటీచేసి వుండవలసిందని ప్రకటించి వున్నారని ఇప్పుడుకనక బీహారు ప్రజలు ఆ సూచనను అమలుజరిపితే తుపాకి గుండ్ల ఆహ్వానం వారికి తప్పదని తనకు తెలుసని అన్నారు ప్రజలు ఈ మార్గాన్ని అవలంబించాలనడం తన అభిమతంకాదని అంటూ ప్రజలకి కనక నిజంగా ఏర్పడే ఈ విధంగా మలమలమాడి చావడానికి యిష్టంలేదన్నారు

ఇండియా ప్రభుత్వం ఆహార విధానాన్ని తీవ్రంగా ఖండిస్తూ 1951 నుంచి ఆహార ధాన్యాల దిగుమతి నిలిపివేస యుద్ధకాలంలో వలె ఆహార సమస్యా పరిష్కారానికి ప్రాముఖ్యం ఇస్తుందని రెండు సంవత్సరాల క్రిందట ఇండియా ప్రధాని ప్రకటించినా అధికాహారోత్పత్తి సాధన ప్రభుత్వం చేసినకృషి ఏమిటని ప్రశ్నించారు ప్రభుత్వం ఆహారశాఖం నిర్వహణా సామర్థ్యాన్ని పూర్తిగా కోల్పోయినదని అయినప్పటికీ ప్రధాని ఇంకా శ్రద్ధ తీసుకొనక తరుపు ఉన్నదంటున్నారని విమర్శిస్తున్నారన్నారు

అనావృష్టివల నష్టంరాకుండా చూడటానికి అయిదువేల ట్యూబు నూతులు తవ్వించాలని సోషలిస్టులు చేసిన సూచనను బీహారు ప్రభుత్వం ఆమోదించివుంటే నేడు ఈ చిక్కులు ఏర్పడివుండేవి కావన్నారు ప్రజలు ఆకలితో మరణిస్తున్నారా లేక ఆరోగ్యంలేక రోగాలవల్ల చనిపోయారా అనే పరిశీలనను ప్రభుత్వం చేపట్టకొనటం ఏహ్యకరమన్నారు

భూస్వామ్య విధానంలో మార్పు జరిగి, రైతు తన కష్టార్జితాన్ని అనుభవించడానికి ఏర్పాట్లు జరగనంతవరకు అధికోత్పత్తి జరగదన్నారు

బావులు త్రవ్వడం పంటలు కాపాడటం రైతులకు పంటలమాయాలలో సహాయం చేయడానికి పూనుకొనవలసిందని సోషలిస్టు పార్టీ సభ్యులకు ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు

వెంటనే బీహార్ రాష్ట్రాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి, రాష్ట్రం అంతటా రేషనింగ్ అమలు జరపాలని పనిలేనివారికి పనులు చూపించడానికి మైనర్ ఇరిగేషన్ పనులు ప్రారంభించాలని బాపావు 20 లక్షల టన్నులను ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేయాలని కోరుతూ ఈ సభలో తీర్మానాలు జరిగినవి

నెల్లూరుజిల్లా ఆహార పరిస్థితి

జిల్లా సప్లయి ఆఫీసరు వివరణ

(మన విలేకరి)

నెల్లూరు, అక్టోబర్ 28—

నెల్లూరుజిల్లా ఆహారసంఘం నిన్న ఉదయం కలెక్టరాఫీసులో జిల్లా కలెక్టరు శ్రీ బి భోగప్పగారి అధ్యక్షతను సమావేశమైంది

సభకు జిల్లాలోని డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా యింజనీయరు. సప్లయి ఆఫీసర్లు మున్నగువారంతా హాజరైనారు

జిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ ప్రకాశరావుగారు జిల్లా ఆహార పరిస్థితిని గురించి చెబుతూ, ఈ నెల 21 వ తేదీ నాటికి జిల్లాలో, 3143 టన్నుల బియ్యం, 245 టన్నుల గోధుమ, 40 టన్నుల మైదా 3 టన్నుల సెమోలినా, 430 టన్నుల మెటధాన్యం మాత్రం వున్నదని, యీ నిలవలు జిల్లాకు నవంబరు నెలాఖరుకు మాత్రమే చాలునుందని, మిగతా డిసెంబరు, జనవరి మాసాలకు అదనం 6200 టన్నులు కావలసివుంటుందని, సేకరించేధాన్యానికంటె ఖర్చు అయ్యే ధాన్యం యెక్కువ అవడంచేత నిలవలు నిర్మించడానికి సాధ్యం కాకపోయిందనీ, యిక పెద్దపెద్ద భూస్వాములవద్ద యేమైనా నిల్వలుంటే వారు తమంత తాముగా ఇస్తేగాని జిల్లాపరిస్థితి చక్కబడజాలదనీ చెప్పారు

శ్రీ కలెక్టరుగారు మాట్లాడుతూ, బహుశా పెద్ద రైతులవద్ద కొంతధాన్యం ఉండవచ్చుననీ యీ సందర్భంలో ఆహారకమిటీ సభ్యులు హృదయపూర్వకంగా ధాన్యసేకరణ ఉద్యోగులకు సహాయం చేసి మన జిల్లాకు కావలసిన ధాన్యాన్ని బయటనుండి తెప్పించుకోవలసిన అవసరం లేకుండా చేయవలసిందనీ విజ్ఞప్తి చేశారు.

బందరులో ఆహారపరిస్థితి

జిల్లాకలెక్టర్వద్దకు రాయబారం

బందరు, అక్టోబర్ 29—

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రాళ్ళపల్లి అచ్యుతరామయ్య, కన్స్యూమర్సు కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ పోతరాజు కోదండరామచలపతిరావు, పట్టణకాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ చిన్నకోట రామలింగం, శ్రీ చిన్నకోట వెంకటస్వామి నాయుడు మున్నగు పెద్దలు 25 వ తేదీని జిల్లా కలెక్టర్గారిని దర్శించి బందరు పట్టణంలో బియ్యందొరకని కారణాన మధ్యతరగతిప్రజలు, పాటకపుజన పడే ఇబ్బందులను వివరించారు

ప్రస్తుత పరిస్థితులలో అధికారులు చేయగలిగినది యావత్తూ చేస్తున్నారనీ. త్వరలో పరాయి ప్రాంతాలనుండి తగినన్ని ఆహారపదార్థాలు దిగుమతి కానున్నవనీ అవి వచ్చిన పరిస్థితి చక్కబడగలదనీ కలెక్టర్గారు చెప్పారు

బెల్లం కంట్రోలుని ప్రకటింపబడిన నాటి నుండి బందరు బజారులలో బెల్లం కరువు ఏర్పడని

చేనేతవారికిచ్చే రేషన్ను

ఇతర కష్టజీవులతోపాటు యివ్వాలని అభ్యర్థన

మండపాక, అక్టోబర్ 27—

చేనేత కార్మికులకు ప్రస్తుతం యిచ్చే రేషన్ చాలనందున ఇతర కష్టజీవులకు యిచ్చే రేషన్ను వీరికి కూడా యివ్వాలని కోరుతూ ఈ నెల 22 వ తేదీన మండపాలో శ్రీ లక్ష్మీనారాయణ పాణిగ్రాహిగారి అధ్యక్షతను జరిగిన చేనేత కార్మిక మహాసభలో తీర్మానించారు బియ్యపుగంజి లేకుండా నేతపని సాగదు కావున మనిషికి నెలకు అయిదు శేర్ల బియ్యం అదనంగా యివ్వాలని కూడా కోరారు ప్రతి మగ్గానికి కనీసం నెలకు 40 పౌనుల నూలు యివ్వాలని కోరారు

చేనేతవారు పేదవారైనందున నేసుకున్న బట్టలు అమ్మితేనేగాని వారు తిరిగి నూలు కొనగల పరిస్థితిలో లేరు కాబట్టి నూలు కోటా తీసుకొనడానికి మధ్య కనీసం 15 దినాలు వ్యవధి యివ్వాలని తీర్మానించారు

ఆచార్య రంగా, శ్రీ కళా వెంకట్రావుగార్లను వర్కింగ్ కమిటీ సభ్యులుగా తిరిగి నియమించినందుకు సభవారు రాష్ట్రపతికి అభినందనాలు తెలిపారు

సమ్మె సాగించిన బొంబాయి టెక్స్టైల్ మిల్లు కార్మికుల నిధికి 600 రూపాయలను ఒక టెలిగ్రాము ప్రతినిధి ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు పంపినట్లు తెలుస్తున్నది

దీపావళికి పటాసుల కొట్లల్లో "సింగం మార్కు" వాటినే కోరండి:

★

మత్తాపులు, పటాసులు, చిటపటాలు, వొత్తులు ప్రశస్తమైనవి.

ఎందుకనగా:

ప్రఖ్యాతి బొందిన పనివారిచే, గ్యారంటీగా అనేక రకములలో తయారు చేయబడినవి

★

నేషనల్ ఫైర్ వర్క్సు ఫ్యాక్టరీ

(పోస్టు బాక్సు నెం. 13) — శివకాశి

పరిక్రొత్తరకముగా తయారైన యస్. యస్. హెచ్. పి. వరుణ సెంట్రిఫ్యూగల్ పంపులు

100 అడుగుల ఎత్తులకు నీరుతోడుటకు మరియు 1700 ఆర్. పి. యం. లో వుపయోగించుటకు యీ క్రింది పరిమాణాల్లో లభించును.

2"×1½"; 2½"×2"; 3"×2½"; అండ్ 4"×3"



వివరములకు వ్రాయండి:

फ़ॉर्ज एण्ड ब्लोअर कं. (इन्डीया)

FORGE & BLOWER CO, SARANGPUR, AHMEDABAD-2

NB —Please correspond in English

హైసో సాండల్ సబ్బు

ప్రకటన

మా అభిమానులకు సర్వ ప్రజానీకానికి

మైసూరు గవర్నమెంటు సోప్ ఫ్యాక్టరీ బెంగుళూరులో జనరల్ మేనేజరుగా పనిచేసి రిటైరైన శ్రీ యం యస్ కృష్ణారావుగారి సహాయ సంపదను మా కంపెనీవారు సంపాదించుకొని, మేము క్రొత్తగా హైసో సాండల్ మరియు ఇతర సబ్బులు తయారుచేయుటకు పునఃప్రారంభించితిమని సంతోషపూర్వకముగా తెలియచేయుచున్నాము యీ సబ్బులు వాడుటకు సిద్ధముగా నున్నవి తయారుచేయు ఖర్చులధికమురైనను, ధరలు మాత్రము సరసముగానే నుంచుచున్నాము

టి యల్. కపాడియా.

(ఫార్) మెస్సర్సు కపాడియా అండు కంపెనీ మేనేజింగు ఏజెంట్లు

ది హైదరాబాద్ సోప్ & ఆయిల్ వర్క్సు లిమిటెడ్ (రెజ్యూసర్)

874 పెనిటెన్సి రోడ్డు - (హైదరాబాదు దక్కన్)



ప్రశస్తమైన గోలి, క్రౌన్ కార్కు సోడా బుడ్డీలు, ఎసెన్సులు, సోడా వ్యాపారమునకు కావలసినదంతయు దొరకు స్థలము-

సౌత్ ఇండియా ట్రేడ్ ఎక్స్పాన్షన్ కంపెని

8, తంబుచెట్టి వీధి — మదరాసు

ఫోను: 4745



పాత్రుడుగారి బాలసంజీవిని (Regd)

పిల్లల లివర్ & స్ప్లీను వ్యాధులను నివారించును.

డాక్టరు పిల్లా పాపయ్యపాత్రుడు & బ్రదర్,

11, దక్షిణ మాడవీధి, మైలాపూరు మదరాసు

కుంభకోణము బ్రాంచి: 7, సారంగపాణి కోవిల, తూర్పువీధి. | తిరుచినాపల్లి బ్రాంచి: 15, పుగళియనెర వీధి, తెప్పకుళం. P. O

విజయ ఢంకా

★

భారత చలనచిత్ర కావ్యములో అభ్యుదయ అధ్యాయం!

★

పూజ్య బాపూజీ దివ్య సందేశాన్ని ప్రజా బాహుళ్యానికి తెలియజేసే చిత్రం!

★

దరిద్రనారాయణుల దుస్థితి మూల రహస్యాన్ని వెలిబుచ్చే చిత్రం!

★

సంఘంలో క్రొత్త కదలికను కలిగించే చిత్రం!

★

పెక్కు దేశనాయకుల పొగడ్తలందు కొన్న కథారాజం!



(ప్యూనీర్ డైరెక్టర్: రాజా ప్రకాష్)

(రాజా ప్రకాష్ ఫిల్మ్స్) బాపూజీ (లేక) ప్రజారాజ్యం

(హిందీ, తెలుగు, అరవ భాషలలో)

Tamil Telugu World Rights Controlled by SRI KALA FILMS, Sagar Talkies Buildings—MADRAS-2

పాశ్చాత్యదేశాల పద్ధతులపై కార్మిక సంఘాల నిర్మాణం

—ఉపప్రధాని సర్దార్ పటేల్ వైముఖ్యం

అహమ్మదాబాద్ అక్టోబర్ 29—

పాశ్చాత్య రాజ్యాలల్లో అమలులోగల పద్ధతులపై ఇండియాలో ట్రేడ్ యూనియన్‌ల నిర్మాణాన్ని నేడు ఇండియా డిప్యూటీ ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ విమర్శించాడు.

అహమ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ జిల్లాబోర్డు కలిసి తనకు సమర్పించిన స్వాగత పత్రానికి సమాధానమిస్తూ పైవిధంగా సర్దార్ పటేల్ అన్నాడు.

మునిసిపల్ గాంధీహాలులో ఈ సమ్మానం జరిగింది.

దాదాపు 30 నిమిషాలసేపు ఈ సభలో ఉపన్యసిస్తూ అహమ్మదాబాద్ మునిసిపాలిటీ చైర్మన్ పదవిని 1924 నుంచి 1929 వరకు తను నిర్వహించిన రోజులలో బ్రిటిష్ ప్రభుత్వంతో ఆమునిసిపాలిటీకి వచ్చిన తగాదాల వాటికి సంబంధించిన సంఘటనలనుచెబుతూ ఇప్పటి ప్రభుత్వం వెనుకటి ప్రభుత్వం కంటె అధ్వాన్నమైన పనులు చేసినప్పటికీ ఆనాటివలె ఇప్పటి ప్రభుత్వంతో తగాదాలకు దిగవలదని మునిసిపల్ సంఘ సభ్యులకు సలహానిచ్చాడు

తమ అహమ్మదాబాద్ పౌరుడువేనని తనకు పౌరసమ్మానం తగదని చెబుతూ తమ మునిసిపాలిటీకి అధ్యక్షత వహించిన రోజులలో సమ్మె అంటే ఏమిటో తెలియదని అన్నాడు పాశ్చాత్య రాజ్యాలలోవలె ట్రేడ్ యూనియన్‌ల నిర్మాణాన్ని ఖండిస్తూ సర్దార్ పటేల్ ఇలా అన్నాడు —

"పాశ్చాత్య రాజ్యాలలోని ట్రేడ్ యూనియన్ ఉద్యమంలోగల లోపాలను ఇండియాకు చేరనివ్వకుండా చేసేందుకై అహమ్మదాబాద్‌లో టెక్స్‌టైల్ కార్మికుల సంఘాన్ని గాంధీజీ నిర్మించినపుడు యజమానులు, కార్మికులుకూడా ఆయనను విమర్శించినారని ఆయినా ఆయన తన పట్టు వదలలేదని అందరికి తెలిసిన విషయమే

ఇప్పటికి ఆయన కృషి ఎంత ప్రశంసాపాత్రమైనదో తేలింది

ఇప్పటి ప్రభుత్వానికి వెనుకటి ప్రభుత్వానికి గల తేడాలను వివరిస్తూ ఆరోజులలో మునిసిపాలిటీలు నిర్వహిస్తున్న విద్యాలయాలపై ప్రభుత్వానికి ఎంతమాత్రం కంట్రోల్ వుండరాదని పోరాడినామని

కాంగ్రెసు ప్రభుత్వం తొలిసారిగా బొంబాయి రాష్ట్రంలో అధికారంలోనికి రాగానే మునిసిపల్ విద్యాలయాలపై కంట్రోల్‌ను తిరిగి ప్రవేశపెటండని మునిసిపల్ విద్యాలయాలకు స్వేచ్ఛ వుండడం మంచిదికాదన్నదే దీనికి కారణమని అన్నాడు

ప్రభుత్వంతో ప్రజలకు విభేదాలు

కేంద్ర ప్రభుత్వం- వున్న సరాల ప్రజలకు గల విభేదాల సంగతి ప్రస్తావించి స్వాతంత్ర్య సిద్ధితో ఇట్టి స్వల్ప విభేదాలు అనివార్యమని అన్నాడు

ప్రజలకు పట్టణాలలోనే గాక పల్లెలలోకూడా విధాన సౌకర్యాలుకూర్చాలనిచెప్పినవిస్తూ, ప్రభుత్వం గ్రామసీమలనుంచి పట్టణాలకు విరివిగాసాగుతున్న వలసలను నిరసించి, పట్టణాల పారిశుద్ధ్యానికి బాధ్యత వహించవలసిన మునిసిపాలిటీలకు పూర్తిగా పన్నులు చెల్లించి, వాటి కృషిని దిగ్విజయం చేయాలని అన్నారు

నేడు సర్దార్ పటేల్ ఉపన్యసించినంత సేపు చలోక్తులు విసురుతూ ప్రేక్షకులను కడుపుబ్బ నవ్వించారు.

లాహోర్ నగరంలో లియాకత్ ఆలి సభలో గందరగోళం

లాహోర్, అక్టోబర్ 28 —

పాకిస్తాన్ ప్రధాని మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ నేడు ఒక సభలో ప్రసంగిస్తూ పాకిస్తాన్‌లో నిరంకుశత్వ సావన అనంతరం మయ్యేటటుగా కృషి చెయ్యడమే తన అభిమతమని అన్నాడు

అటు పాకిస్తాన్ ప్రధాని పదవిని, ఇటు లీగ్ అధ్యక్షపదవిని చేజిక్కించుకుని తాము నియంత కాదలచాడని కొందరు చేస్తున్న విమర్శలను గురించి ప్రస్తావించి మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ ఇలా అన్నాడు.

"ముందుముందు ఎప్పుడూ పాకిస్తాన్‌లో ఎవ్వరూ నియంత కాకుండా ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని పెంపొందించడమే నా అభిమతం"

ఈ సమావేశాన్ని రాష్ట్రీయ ముస్లింలీగ్ ఏర్పాటు చేసింది ఈ సభలో ఇరవై నిమిషాలసేపు పెద్ద గందరగోళం జరిగినందున లియాకత్ ఆలీఖాన్ తన ఉపన్యాసాన్ని మధ్యలో ఆపుచేయవలసివచ్చింది కొంతమంది లీగ్ వ్యతిరేక నినాదాలు చేయడంవల్లనే ఈ గొడవ బయలుదేరింది ఆతరువాత కలకలాన్ని ముస్లిం నేషనల్ గార్డులు అదుపు చేశారు

మిస్టర్ లియాకత్ ఆలీఖాన్ తిరిగి ఉపన్యసిస్తూ ప్రస్తుతం అందరూ క్రమశిక్షణతో వ్యవహరించవలెనని విజ్ఞప్తి చేశాడు

పంజాబు వరద బాధితులకోసం కేంద్రప్రభుత్వం మరొక కోటి రూపాయలు సహాయం చేయగలదని ప్రకటించాడు.

న్యూఢిల్లీ, అక్టోబర్ 29—

1950 జూలై నెలలో ఇండియన్ యూనియన్ నుంచి 515 విద్యుచ్ఛక్తి కేంద్రాలచే 4,444 లక్షల కిలోవాట్ గంటల విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేయబడిందని సెంట్రల్ ఎలెక్ట్రిసిటీ కమిషన్ ప్రకటించింది.

విద్యావిధానంలో మార్పు అవశ్యకత

గుజరాత్ విద్యాపీఠం స్నాతకోత్సవ సభలో సర్దార్ పటేల్ ఉపన్యాసం

అహమ్మదాబాద్, అక్టోబరు 29—

నేడు ఇండియా డిప్యూటీ ప్రధాని సర్దార్ వల్లభాయి పటేల్ గుజరాత్ విద్యాపీఠం ఏకాదశ స్నాతకోత్సవాన్ని జరుపుతున్న విద్యావిధానంలో తీవ్రమైన సంస్కరణలు అత్యవసరమని పేర్కొన్నాడు

1920 వ సంవత్సరంలో ఈ విద్యాపీఠాన్ని గాంధీజీ ప్రారంభించాడు 1930 సంవత్సరంలో పదవ స్నాతకోత్సవం జరిగింది అప్పుడు దానికి సర్దార్ పటేల్ ఛాన్సలర్ ఆ ఉత్సవానికి గాంధీజీ అధ్యక్షత వహించారు. అప్పటినుంచి ఈ పీఠం మూసివేయబడింది తిరిగి 1947 సంవత్సరం ఇది మహదేవదేశాయ్ సమాజ సేవావిద్యాలయం అన్న పేరుతో ఇది పునరుద్ధరించబడింది

విద్యాపీఠం చరిత్రను పరికిస్తే అనేక విషయాలు స్ఫురణకు రాగలవని చెబుతూ స్వాతంత్ర్యోద్యమంలో విద్యాపీఠానికిగల సంబంధాన్ని సర్దార్ పటేల్ సూక్ష్మంగా వివరించారు

పరస్వాతంత్ర్య పరిరక్షణాసక్తతను వివరిస్తూ ఇందుపై స్నాతకులు కృషిచేయాలని ఉద్బోధించారు.

ప్రస్తుత ప్రభుత్వంపై తరుచు వినవస్తున్న విమర్శల సంగతి ప్రస్తావించి ప్రజాస్వామ్య ప్రభుత్వంపై విమర్శలు చెలరేగుతూ వుండడం సహజమని చెబుతూ గుజరాత్ విద్యాపీఠంలో శిక్షణ పొందిన స్నాతకులందరూ ప్రభుత్వ కార్యకలాపాల నిర్వహణలో శిక్షణ పొంద వగునని సలహా ఇచ్చాడు

స్వాతంత్ర్యోద్యమంలో ముందెత్తున నిలచిన గుజరాత్, తిరిగి ఇప్పుడు దేశాభ్యుదయ సాధన కృషికి నాయకత్వం వహించాలని చెబుతూ విద్యారంగంలో ముందుగా కృషి చేయాలని సలహా ఇచ్చాడు

విద్యావిధానంలో అవసరమైన మార్పులు చేయడానికి అవకాశంలేకుండా వున్నదని ఇప్పటి కింకా మనలను వెన్నంటివస్తున్న వెనుకటి క్లిష్టసమస్యలే దీనికి కారణమని కూడా ఈ సందర్భంలో సర్దార్ పటేల్ అన్నాడు.

గుజరాత్ విద్యాపీఠానికి గాంధి స్మారకనిధి నుంచి పదిలక్షల రూపాయలు విరాళమివ్వబడినవని గుజరాత్ విద్యాపీఠం రిజిస్ట్రారు ప్రకటించాడు.

ఇండియా ప్రధాని పండిట్ నెహ్రూ, బొంబాయి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ భగవతి మున్నగు వారలు శుభసందేశాలు పంపించారు

ఆహార వ్యవసాయసంస్థ ప్రధాన కార్యాలయం

వాషింగ్టన్, అక్టోబర్ 29—

రోమ్ నగరంలో ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ ప్రధాన కార్యాలయాన్ని స్థాపించడానికి అంగీకరిస్తున్న ఒడంబడిక బిల్లు పాఠాన్ని ఆ సంస్థ నిన్న ధ్రువపరిచింది సోమవారంనాడు ఈ ఒడంబడికపై సంతకాలు జరగవచ్చు

పరిశ్రమలకు పెట్టుబడి

ప్రజాసామాన్యంచేతనే పెట్టించడం దేశానికిశ్రేయస్కరం కాగలదని నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ సూచన

జంషెడ్‌పూర్ అక్టోబర్ 28—

ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్ నేడు సమావేశమై దేశం మొత్తంమీద ఆదాయం నిల్వలకు ప్రచారాన్ని సాగించి, పారిశ్రామికాభివృద్ధికి అవసరమైన పెట్టుబడిని నిల్వ తేల్చడానికి కృషి చేయాలని సూచిస్తూ తీర్మానించింది.

ఇండియాప్రభుత్వం కార్మికశాఖ తయారుచేసిన కార్మిక బిల్లుల ప్రాతిపదికలనుసమర్థిస్తూ, కార్మికులను తగ్గించడానికి, పనినుంచి తొలగించడానికి తిరుగులేని అధికారాన్ని యజమానులకు ప్రతిపాదించగల క్లాజులను ఈ బిల్లులలో చేర్చడం పొరపాటని విమర్శిస్తూ, ఇట్టి పైఎరీత్యాలను సెలెక్టుకమిటీ తొలగించగలదనే ఆశాభావాన్ని వెల్లడిస్తూ కౌన్సిల్ మరొక తీర్మానం చేసింది

మిత్రరాజ్యసమితి, దాని శాఖాలు సంస్థలు ఆర్థిక, సాంస్కృతిక రంగాలలో సాధించిన కృషిని హర్షిస్తూ బడుగుదేశాల ఆర్థిక, రాజకీయ సాంఘిక సమస్యలపట అది ఇంకా ఎక్కువ శ్రద్ధ వహించాలని అర్థిస్తూ వేరొక తీర్మానం ఆమోదించబడింది.

విదారణ సంఘంగాని, వేజ్‌బోర్డుగాని ఆమోదించనిదే, కార్మికులను తగ్గించేందుకు యజమానులకు అవకాశం లేకుండా చేయాలని కోరుతూ ఇంకొక తీర్మానం ఆమోదించబడింది

మక్తా పద్ధతి రద్దుకు అభ్యర్థన

కార్మికులను మక్తా పద్ధతిపై నియమించడం కార్మికులకు ఎంతమాత్రం లాభదాయకం కాదు కనుక, ఇందుమూలంగా కార్మికులను దోచుకొనడానికి అవకాశం కలదు కనుక ఆ విధానాన్ని రద్దుచేయాలని ఇండియా ప్రభుత్వాన్ని కోరుతూ వేరొక తీర్మానం ఆమోదించబడింది

పారిశ్రామిక కార్మికులకు గృహవసతి, ఆరోగ్యం భీమావిధానం పాతకార్మికులకే తిరిగి ఉద్యోగాలు ఇవ్వడంలో తొలి అవకాశం వుండాలన్న విషయం గురించి ఇంకా అనేక తీర్మానాలు చేశారు

నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు పశ్చిమ బెంగాల్‌శాఖ సర్కార్ కాశీనాస్ బిసీ స్మృతికి నివాళం ప్రకటించబడింది

నేషనల్ ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ సమావేశం నేడు ప్రారంభమైనపుడు డెలిగేట్లకు స్వాగతము చెబుతూ, సమ్మెల ప్రోద్బల కారకులను విమర్శించి, నేడు దేశంలో పరిస్థితులు క్లిష్టంగా వున్న ఆదనుచూచి వీరు అనేక ఎత్తులు వేస్తున్నారని ఆహ్వాన సంఘాధ్యక్షుడు మైకేల్ జాన్ అన్నాడు

దేశంలోకల సాధన సంపత్తిని ప్రస్తుతం గల పరిశ్రమల కొరకు పూర్తిగా వినియోగించుకొనడానికి వీలుగా తగు విధానాలను తయారు చేయవలసిందిగా నేషనల్ ప్లానింగ్ కమీషన్‌ను కోరుతూ మరొక తీర్మానం చేయబడింది.

దేశం అవసరాలకు తగ్గట్టుగా పారిశ్రామిక ఉత్పత్తులను సాగించేందుకుగాను యజమానులు, కార్మికులు, వాడకందారుల ప్రతినిధులు గల పరిశ్రమల పరిశీలక సంఘాన్ని నెలకొల్పాలని కోరుతూ కౌన్సిల్ తీర్మానించింది

తమకు వచ్చిన ఆదాయంలో సాధ్యమైనంత నిల్వచేసుకొని పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన పెట్టుబడిని చేర్చడానికి ప్రోత్సహిస్తూ దేశం మొత్తంలో ప్రచారం చేయాలని ఇంకొక తీర్మానం చేయబడింది

ధరలను తగ్గించడంలో ప్రభుత్వం వైఫల్యం పొందినందుకు చింతను వెలిబుచ్చుతూ, జీవన వ్యయప్రమాణాభివృద్ధికి అనుగుణంగా కార్మికుల భత్యం పెంచడానికి కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఇంకొక తీర్మానం ఆమోదించబడింది.

పటేల్ సందేశం

బీహార్ కార్మిక నాయకుడు ప్రొఫెసర్ అబ్దుల్ బారీ స్మారకచిహ్నంగా ఆయన పేరుతో నెలకొల్పబడిన బారీనగర్‌లో నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మూడవ వార్షికసమావేశం నేటి ఉదయం ప్రారంభమైంది

సర్దార్ వల్లభాయ్ పటేల్ ఒక సందేశం పంపుతూ కార్మికులశ్రేయస్సును దేశశ్రేయస్సును కుంటుపడకుండా కార్మిక రంగంలో ధర్మంగా వ్యవహరించడం కష్టమని ఈ కృషిని తగు సమర్థతతో సాగిస్తున్నందుకు నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసును అభినందించాడు

షేక్ అబ్దుల్లా హరికృష్ణ మెహతాబ్ మున్నగు వార లనేకమంది కూడా సందేశాలు పంపించారు

వార్షిక సమావేశాన్ని ప్రారంభిస్తూ రాజకీయాలతో నిమిత్తం లేకుండా రాజకీయపార్టీల అజమాయిషీకి లోనుకాకుండా ట్రేడ్ యూనియన్‌లు వృద్ధిపొందాలని ప్లానింగ్ కమీషన్ డిప్యూటీ చైర్మన్ గుల్జారీలాల్‌నందా అన్నాడు

అధ్యక్షుడు శ్రీ కందూభాయిదేశాయ్ తన అధ్యక్షోపన్యాసంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమం రాజకీయాలతో ఎంతమాత్రం సంబంధం లేకుండా వృద్ధిగాంచాలని ఉద్బోధించాడు

ఆపువేళ మాండలు గల దీర్ఘోపన్యాసంలో ప్రభుత్వమేమి యజమానులేమి అలక్ష్యంచేసిన ప్రపంచవే కార్మిక జనాళి ఇంతవరకు ఎనోగములాగ గలిగినందుకు వారినభినందించాడు

ప్రభుత్వంగాని యజమానులుగాని తమ బాధ్యతలను గుర్తించకుండా ఉత్పత్తి నధికం చేయాలని నినాదాలను వల్లించినంత మాత్రాన ప్రయోజనం వుండబోదని హెచ్చరించాడు

తమ రాజకీయ లక్ష్యంవల్ల కార్మికులలో పాను మాకి వున్నంతమాత్రం చేతనే వారందరూ తమను నమ్మిన్నవారని చెబుతూ సోషలిస్టు పార్టీచేస్తున్న ప్రచారాన్ని ఖండించాడు

ఇన్‌ఫ్లేషన్‌ను నివారించడానికి ఆర్థిక పరిస్థితి సంక్షోభింపచేసినందుకు ప్రభుత్వాన్ని విమర్శించాడు

కీలక పరిశ్రమల అభివృద్ధికి పక్రమమైన ప్లానింగ్ అవసరమని చెబుతూ ప్రస్తుతం దేశంలో గల పెట్టుబడితోనే పెద్ద పరిశ్రమలను నెలకొల్పాలి అన్నారు

ప్రతి విషయంలోను కార్మికులు ప్రత్యక్షచర్యకు గడం గడం మంచిది కాదని విమర్శిస్తూ తీర్మాన వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం నెలకొల్పిన యంత్రం సామర్థ్యంతో వ్యవహరించడం లేదని విమర్శించి, అవసరమైతే ఇందుకు ప్రత్యక్ష చర్య జరపడానికి జాతీయ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు వెనుకాడబోదని అన్నాడు.

విమానాల సర్వీసుల నిర్వహణ

శ్రీ రాజ్యాధ్యక్షకమిటీ సూచనలు

న్యూఢిల్లీ అక్టోబర్ 29—

"విమానాల సర్వీసులునడిపే ఆపరేటర్ల సంఖ్య తగ్గించాలి సర్వీసుల క్రింద వ్యయం పరిమితం చేయాలి, ప్రభుత్వం ఆర్థిక సహాయం యిస్తూ వుండాలి పెట్టుబడి ఆస్తులమీద నూటికి పది వంతులు లాభం వుండేటట్టుగా లాభాల పంపిణీని, టిక్కట్టు ఛార్జీలను కంట్రోలు చేయాలి"

ఇండియాలో విమానాల సర్వీసుల దర్యాప్తు సంఘంవారు ఆ పరిశ్రమ పునర్నిర్మాణానికిగాను కేంద్ర ప్రభుత్వానికి చేసిన సూచనల సారాంశమిది

దేశంలోని విమాన సర్వీసులన్నీ ప్రభుత్వ సంస్థ ఆధ్వర్యంలో నడపడం సిద్ధాంతరీత్యా అనేకలాభాలున్నప్పటికీ ఆచరణరీత్యా చూస్తే ప్రస్తుతం ప్రయివేటుకంపెనీల ద్వారాకల సర్వీసులకు స్వస్తి చెప్పించడం మంచిదికాదనే అభిప్రాయాన్ని వారు ప్రకటించారు

కాగా పైనచేసిన సూచనలను అమలుజరిపిన అయిదు సంవత్సరాల అనంతరంకూడా విమానాల సర్వీసులకంపెనీలు నష్టంమీద నడుస్తున్నప్పుడు, వాటిని జాతీయం చేయడాన్ని గురించి ఆలోచనలు జరపవచ్చునని, ఒకవేళ ప్రభుత్వ ఆధిపత్యం క్రింద సర్వీసులు నడపాలంటే శాసన రీత్యా ఒక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయవలసి వుంటుందని కూడా ఈ కమిటీవారు సూచించారు తాము సూచించిన విధానాలను రెండు సంవత్సరాలకు పునఃపరిశీలన చేయాలన్నారు

విమానాల సర్వీసులు నడిపే కంపెనీలు అనేకం వుండటమే ఇప్పటి చిక్కులకు కారణమని కూడా వివరించారు.

విమానాల సర్వీసులకు లైసెన్సులు యిచ్చే బోర్డును పునర్నిర్మాణం చేయాలన్నారు

1950 ఫిబ్రవరిలో ఇండియా ప్రభుత్వం ఈ సంఘాన్ని నియమించింది బొంబాయి హైకోర్టు జడ్జి శ్రీ జి ఎస్ రాజాధ్యక్ష దీనికి అధ్యక్షుడు టారిఫ్‌బోర్డు అధ్యక్షుడు డాక్టర్ దే ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఆర్ నారాయణస్వామి వార్తా సౌకర్యాల శాఖ డిప్యూటీ కార్యదర్శి శ్రీ కె వెంకటాచలం సభ్యులుగాను వున్నారు. అనేకమంది నిపుణులు సలహాదారులుగావున్నారు వివిధ కంపెనీలు, పారిశ్రామికులు సలహాల తీసుకొన్న పిమ్మట సెప్టెంబరు 16 వ తేదీన ఏకగ్రీవంగా పైసూచనలతో నివేదిక తయారు చేశారు.

ఈ సంఘం సూచనల ప్రకారం విమానాల సర్వీసులు నడిపినప్పుడు 1953 జనవరి తరువాత ప్రభుత్వ ఆర్థిక సహాయం అవసరం లేదని కూడా వివరణ జరిగింది

ఇండియా ప్రభుత్వం వీరి సూచనలను పరిశీలిస్తున్నది త్వరలో తుది నిర్ణయాలు జరగగలవని తెలియచబడుతున్నది.

ధరల కంట్రోల్ ఆర్డినెన్స్

బొంబాయిపోలీసులకు విశేషాధికారాలు

బొంబాయి అక్టోబర్ 28—

వస్తువుల సరఫరా ధరవరల కంట్రోల్ ఆర్డినెన్సుక్రింద తగు చర్యలు తీసుకోవడానికి సరుకు జప్తుచేసుకోవడానికి బొంబాయిప్రభుత్వం ఇన్‌స్పెక్టర్ పైహోదాకల పోలీసు ఉద్యోగులందరికి ప్రత్యేకాధికారాలు ఇచ్చింది

ఈ అధికారాలను పురస్కరించుకొని పోలీసు ఉద్యోగులు తమ ఇష్టం వచ్చిన ఈ వర్తక గృహంలో జొరబడి, గదులు, బండ్లు, పాత్రలు నౌకలు విమానాలుఅన్నింటినిసోదాచేసి ఈ చట్టాన్ని ఉల్లంఘించిన సరుకుని స్వాధీనం చేసుకోవచ్చు వాటిని కోర్టులో దాఖలుచెయ్యడానికి తగు చర్యలు తీసుకొనే అధికారం కూడా వీరికి లభించింది

తుపానుబాధితుల సహాయనిధికి బర్మా ఆంధ్రుల విరాళం

రంగూన్ అక్టోబరు 24—

ఆంధ్రదేశంలోని తుపానుబాధితుల సహాయం నిమిత్తం బర్మాలోని ఆంధ్రులు సేకరించిన నిధి బాపతు 3,153 రూపాయల నాణెగణాలను గత నెల 30 వ తేదీని బర్మాలోని ఇండియా రాయబారికి అందజేశారని, నిధిసేకరణ సభ్యులు కన్వీనర్ శ్రీ వి యస్ భూషణంగారు తెలియజేస్తున్నారు ఈ సందర్భంలో ఆయన ఇప్పటు మూలద్దు అక్రమైజులే భరించారట విరాళాలిచ్చిన దాతల పేర్ల వివరాలు బర్మాలోని వార్తాపత్రికలలో అనంతరం ప్రకటించబడగలవని శ్రీ భూషణంగారు పేర్కొన్నారు.



మార్ఫక్ మోటరు చేసిస్‌లకు చమురే

నేటి మిక్కుటమైనబరువుమోయు లారీలను తయారుచేయువారు దృఢమైన పలుచని చమురును వాడమనెదరు. మార్ఫక్ ఘనమైన బరువులను చాల ప్రతికూల పరిస్థితులలో కూడ మోసికొనిపోగలదు.

ఎంత ఘనమైన భారమును దానిని పలుమి వెమలేదు!

CALTEX

కాల్టెక్స్ ఆటోమోటివ్ లుబ్రికెంట్

విపణి వీధి

మద్రాసు అక్టోబర్ 30—

అమ్మకం నమ్ము		రు అ పై
నవరం చిల్లరధర	....	75-10-0
పాట్లా బంగారం	....	109- 6-0
మూసా బంగారం	....	108- 0-0
వెండి పందకులాలు	....	182 8-0
వెండి చిల్లర ధర	....	1-14-0

వేరుశెనగ గింజలు

(531 పౌనులు) మెషీన్ పరకు (కోరమాండల్)	199- 0-0
వేరుశెనగ నూనె బజారు ధర	
3% ఎస్ ఎస్. ఎ. రెడి	392- 0-0
నవంబర్ 8%	380- 8-0
డిసెంబర్	370- 0-0
జనవరి	365- 0-0
జనవరి	360- 0-0

కొబ్బరినూనె

37½ పౌన్లుగలడబ్బా 1 కి	41- 0-0

ఆముదం

"వరహాలుపేట్టి" (500 పౌన్లు)	365- 0-0

పంచదార

"మత్‌సోరిజా" (2 అంకర్)		92- 6-11
"తియ్యాత"	..	90-12- 8
అయాం	..	93- 2- 6

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబర్ 30—

అమ్మకం నమ్ము		రు అ పై
పాట్లా బంగారం	....	108- 7-0
వెండి 100-తులాలు	....	180- 8-0
పవరము	....	75-14-0

ఢిల్లీమార్కెట్ ధరలు

[ఎక్స్‌చేంజ్ జరియామల్, గడోడియా మార్కెట్]

ఢిల్లీ, అక్టోబర్ 28—

నిర్యాస (84¼ పౌనుల) మణుగు 1 కి	రు	525—
లవంగాలు	..	188—
శొంఠి	..	212—
యాలకులు	..	130—140
పక్కలు	..	90—118
పసుపు (ఈరోడ్)	..	50—
,, (నిజామాబాద్)	..	46—
,, (దుగ్గిరాల)	..	48—
తిప్తూరు కొబ్బరి	..	80—89
సగ్గుబియ్యం	..	67—
మిర్చి	..	80—110
జీలకర్ర	..	70—87
ధనియాలు	..	80—100
వాము (కర్నూలు)	..	27—58
గోంధు	..	65—
ఎండుఖర్జూరం	..	40—44
మామిడివరుగు	..	30—70
గసగసాలు	..	76—77
బాదం	..	95—140
కిస్‌మిస్	..	140—
జీడిపప్పు	..	147—151

1950 అక్టోబర్ 31 మంగళవారం

వికృతినామ సంవత్సర ఆశ్వయుజ బహుళ పంచమి

పంచమి పగ 9-13 గంటలవరకు

ఆరుద్ర నక్షత్రం రా॥ 9 41 గంటలవరకు

వర్జ్యం: శేషం ఉ॥ 6-31 గంటలవరకు

సర్ సి. రామలింగారెడ్డి కళాశాల పాలకవర్గం అధ్యక్షుని ఎన్నిక

ఏలూరు, అక్టోబర్ 28—

నిన్న సాయంకాలం మునిసిపల్ ఆఫీసులో జరిగిన స్థానిక సర్ సి. రామలింగారెడ్డి కళాశాల పాలకవర్గ సమావేశంలో శ్రీ దామరాజు వెంకట్రావు పంతులుగారు ఏకగ్రీవంగా కళాశాల పాలకవర్గానికి అధ్యక్షులుగ ఎన్నుకోబడినారు

సమావేశానికి పాలకవర్గ అధ్యక్షులు శ్రీ ఆర్ వి రామారావు నాయుడుగారు అధ్యక్షత వహించారు

శ్రీ పెండ్యాల వెంకటరామకృష్ణ రంగారావు జమీందారుగారు శ్రీ దామరాజు వెంకట్రావుగారి పేరును అధ్యక్షపదవికి ప్రతిపాదించారు శ్రీ మాగంటి ఆంజనేయులుగారుబలపరిచారు మరొకరి పేరు సూచింపబడక పోవుట చేత అధ్యక్షులు శ్రీ రామారావు నాయుడుగారు శ్రీ దామరాజు వెంకట్రావుగారు పోటీలేకుండా ఎన్నుకొబడినట్లు ప్రకటించారు శ్రీముళ్ళపూడి తిర్మలప్రహ్మయ్య (మునిసిపల్ చైర్మన్) జిల్లాబోర్డు అధ్యక్షులు మాగంటి సీతారామదాసు ఆర్ వి రామారావు నాయుడుగార్లు నూతన అధ్యక్షులు శ్రీ వెంకట్రావుగారిని అభినందిస్తూ ముచ్చటించారు

శ్రీ దామరాజు వెంకట్రావుగారు ఉచితరీతిని సమాధానమిస్తూ తమ ఎన్నికకు తోడ్పడిన శ్రీరంగారావు జమీందారుగారు మొదలగు మిత్రులకు వందనములను అర్పించారు

ఈ సందర్భమున ఈ ఎన్నికకై సుమారు 25,000 రూపాయలవిరాళము లిచ్చి పాలకవర్గ సభ్యులుగ చేరిన శ్రీయుతులు వీరమాచనేని వెంకటనారాయణ, అలూరి నాసినుబ్బు, వంకినేని వెంకట చినసుబ్బయ్య, కూనపాటి వెంకట్రామయ్య, వంకినేని వెంకటరామ గోపాలకృష్ణ ఉయ్యూరు ఎర్నేనినారాయణ మాగంటి అంజనేయులుగార్లు ఎన్నికలో పాల్గొన్నారు

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి యస్ సుబ్రహ్మణ్యంగారి వందనసమర్పణతో సభ ముగిసినది.

LOOK! 6 yds SAREE Rs 3/12 only



సరసమైన ధరల్లో మా వద్ద అందమైన రకాల్లో కంటె కింపైన రంగులో శిల్కు నూలు చీరలు లభించును వి పి పి ద్వారా పంప బడును పోస్టేజి ప్యాకింగ్ 0 12-0 మాత్రమే అధనం

నమ్మకమైన రంగులు

171 నూలు చీర సాదాలేక రంగుది రు 3-12-0

102 నూలు చీర 6 గజాల రంగుది జరీ అంచుగలది రు 6-8-0

103 నూలు చీర 9 గజాల రంగుది లేక సాదా రు 9-0-0

104 శిల్కు చీర 6 గజాల సాదా రంగు రు. 7-4-0

105 శిల్కు చీర పూలుప్రింటు చేయబడినది రు. 8-8-0

స్పెషల్

రెండు చీరలు ఒకేదఫా ఆర్డరు యిస్తే పోస్టు ప్యాకింగు ఉచితము

మూడు చీరలు ఒకేదఫా ఆర్డరు యిస్తే పోస్టు, ప్యాకింగు ఉచితమే కాకుండా ఒక పెంటు పీసా ఉచితం

ATTRACTIVE GIFT MART

237 Girgaum BOMBAY-4

ADAPEX

ప్రకటన

ఇందుమూలముగా సర్వ జనులకు తెలియ చేయునదేమనగా: నా వివక్త సోదరుడయిన లేటు వేమూరి నృసింహశాస్త్రిగారి దత్త పుత్రుడయిన వెంకటగోపాలము భార్యయగు రాధా రుక్మిణమ్మ అమెభర్త సన్నిహితవారసులకు. అమె భర్తగారాలకు అన్పిదెందకుండా చేయవలసనే దురుదేశముతో పరాధీనములు చేయు ప్రయత్నములతో యుండినట్లు తెలియుచున్నది అటుల అమెచేయు పరాధీనములు (విక్రయములు) అమె అనంతరము అమె భర్తకు సన్నిహితవారసుడను, ఆయిన నేను జరుపబోవు ధర్మలకు బద్ధులు అగు దురని ఇందుమూలముగా తెలియచేయడమయినది.

వేమూరి యజ్ఞనారాయణవరదాసుల ప్రాత. సంతపేట ఒంగోలు

హైడ్రోసల్ఫేట్ అఫ్ అమెరికా సోడా ఓకలోనుండి దిగుమతి కానున్నది కావలసినవారు వివరములకు

నలిని ఏజెంసీస్ (ఇండియా)

39 సెకండులైన్‌బీచ్ మద్రాసు

రు. 100 బహుమానం

(గవర్నమెంటు రిజిస్టర్డు)

తెల్ల వెంట్రుకలను అంత మొందించండి! రంగులు వాడకండి మా ఆయుర్వేద సువాసన సెంట్రల్ మోహని ఆయిల్" 60 ఏళ్లదాకా నల్లగా ఉంచును ఇది మీ దృష్టిని వృద్ధిపరచి తలనొప్పిని కుదుర్చుతుంది కొన్ని వెంట్రుకలు తెల్లబడితే రు 2-0-0 తో ఒక సీసా మూడు ఒకసారి 6-8-0) కొనండి హెచ్చు తెల్లబడితే 8-0-0 పెట్టి (మూడు ఒకసారి 9-0-0)కొనండి. తలంతాతెల్లబడితే రు 5-0-0లది(మూడుఒకసారి రు 12) కొనండి ఇది అబద్ధమని ఋజువుచేసిన వారికి రు 100 బహుమానం పూర్త విశ్వాసానికి అణాన్నర స్టాంపు పంపి గ్యారంటీ తీసుకొనండి

Bharat Kalyan Aushadhalaya,

Post Bag No 6725 Calcutta.

ATTRACTIVE CHARMING WRIST WATCHES OF MODERN DESIGNS

GUARANTEED FOR 5 YEARS



LIMITED STOCKS GET YOUR REQUIREMENTS IMMEDIATELY

RS 5 EXTRA FOR ROLLED GOLD CASES

BANSAL BROS & CO.

KOTHI MEM ( ) DELHI 6

ప్రకటన

జయపూరు (ఒరిస్సా) లో మా దినపత్రికలు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆంధ్రప్రభ తన స్వంత ఖాతాపై అమ్ముటకు శ్రీ జనకం పార్వతీశ్వరరావు స్థానే 1-11-1950 నుండి పరశురామ్ న్యూస్ ఏజన్సీ శ్రీ యన్ నారాయణమూర్తిగారిని నియమించడమైనది

మేనేజరు

Edited Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express Press Old Marine Club Compound, CLUB HOUSE Mount Road Madras.